Accumulation, ac-cū-mū-lā'shon, *n. s.* పోగు, రాశి. he left a great * of debts విస్తారము అప్పుపెట్టి పోయినాడు. * of wealth బహు ధనము.

Accuracy, ac'cū-ra-cy, *n. s.* ఖండితము, పరిష్కారము, శుద్ధత. he wrote this with great * దీన్ని తప్పులు లేకుండా వ్రాసినాడు. a man of great * నిండా ఖండితమైనవాడు.

Accurate, ac'cū-rāte, *adj.* ఖండితమైన, పరిష్కారమైన, శుద్ధమైన. an * translation పరిష్కారమైన భాషాంతరము, సరియైన భాషాంతరము. an * copy శుద్ధప్రతి.

Accurately, ac'cū-rāte-ly, *adv.* ఖండితముగా, సరిగ్గా, పరిష్కారముగా. a copy written * శుద్ధముగా వ్రాసిన ప్రతి.

Accurateness, ac'cū-rāte-ness, *n. s.* ఖండితము, పరిష్కారత, శుద్ధత, సుబద్ధత. From the * of this account I saw his talent వాడు దీన్ని వర్ణించిన పరిష్కారతవల్ల వానిప్రజ్ఞ నాకు తెలిసినది.

Accursed, ac-curs'ed, *adj.* శపించబడ్డ, దౌర్భాగ్యమైన, చెడ్డ, పాపిష్ఠి.

Accusation, ac-cū-zā'shon, *n. s.* నిందమోపడము, నెపము, అపవాదము. they brought an * of theft against him దొంగిలించినాడని వాడిమీద ఫిర్యాదు తెచ్చినారు.

the Accusative case, *n. s* ద్వితీయావిభక్తి.

To Accuse, ac-cūze', *v. a.* నిందమోపుట. they accused me of going there అక్కడికి పోయినానని నామీద ఫిర్యాదు చేసినారు.

Accused, *adj.* నిందమోపబడిన. those who are * of doing this యీ పని చేసినారని అనబడ్డవాండ్లు. the accused ప్రతివాది, నేరము మోపబడ్డవాండ్లు.

Accuser, ac-cūz'ĕr, *n. s.* పిర్యాదీ, వాది. who is the * in this యీపని జరిగినట్టు చెప్పేవాడెవడు.

To Accustom, ac-cus'tom, *v. a.* అభ్యాసము చేసుట. అలవాటు చేసుట, వాడిక చేసుట, మరుపుట. he accustomed his son to swim కొడుకుకు యీత వాడిక చేసినాడు. he accustomed himself to drink సారాయి తాగమరిగినాడు.

Accustomed, ăc-cus'tomd, *adj.* అభ్యాసించిన. అలవాటుపడ్డ, వాడికపడ్డ, మరిగిన.

Ace, āce, *n. s.* ఒకటి. వంటి. in cards పకచుక్క. దీన్ని ఆసు అంటారు. I was within an * of falling నేను పడడానికి వగటి తప్పింది.

Acerbity, a-cĕr'bi-ty, *n.s.* చేదుపులుసు, [illegible]మ్యము.

Acescency, *n. s.* పులినేగుడము.

Acescent, a-ces'cent, *adj.* పులుసుగావుండే.

Acetous, a-cē'tus, *adj.* పులిసే.

Ache, āke, *n. s.* నొప్పి. heart * మనోవ్యథ. tooth * పండ్లపీపు. ear * చెవిపోటు.

To Ache, āke, *v. n.* నొచ్చుట, పిడుపుట, పీపుతీసుట. my legs * నా కాళ్ళు నొస్తవి, పీపులు తీస్తవి.

To Achieve, a-chēve', *v. a.* సాధించుట, పొందుట. he achieved the victory జయము పొందినాడు.

Achievement, a-chēve'ment, *n. s.* కార్యము, సాధించిన కార్యము. or ensigns armorial చిహ్నము. this was a great * యిది మహత్తైన కార్యము. his achievements are two lions వాడికి బిరుదు రెండు సింహములు.

Achilles, *n. s.* ద్రోణాచార్యులవంటి వక శూరుడు.

Achromatic, ac-rō-mat'ic, *adj.* వర్ణవిహీనమైన.

Acid, ac'id, *adj.* పుల్లని. * gruel పులిగంజి.

Acid, ac'id, *n. s.* పులుసు. * muriatic లవణద్రావకము. vitriolic * గంధకద్రావకము. nitrious * పెట్లుప్పు ద్రావకము.

Acidity, a-cĭd'i-ty, *n. s.* పులుసు.

Acidulated, *adj.* పులియబెట్టిన.

To Acknowledge, ac-nol'edge, *v. a.* ఒప్పుట, అంగీకరించుట. Please to * the receipt ప్రవేశము కనపరెను. I * that he is their father but అతడు వాండ్ల తండ్రి వాస్తవ్యమే గాని.

Acknowledged, *adj.* ఒప్పిన, అంగీకరించిన. or renowned ప్రసిద్ధమైన. It must be * that some of them are rich వారిలో కొందరు భాగ్యవంతులుగా వుండేది వాస్తవ్యమే. she is an * beauty అది అందకత్తె యని ప్రసిద్ధురాలైనది.

Acknowledgement, ac-nol'edge-ment, *n. s.* అంగీకారము, వొప్పుకోవడము. or receipt for money చెల్లుచీటి. * of a benefit కృతజ్ఞత, ఉపకారస్మృతి. * of a bow ప్రతివందనము. we make you these acknowledgements for our new dresses మేము కొత్తబట్టలు కట్టుకొన్నాము గనుక తమకు దండము పెట్టుతాము.

Acme, ac'mē, *n s.* శిఖరము ఊర్ధ్వభాగము, ఉగ్రావస్థము. the * of a disease రోగముయొక్క మహమ్మారము. the * of felicity అంతాతిశయము.

Acolyte, *n s.* శిష్యుడు.

Aconite, ac'ō-nīte, *n. s.* వక తరహా విషమూలిక.

Acorn, ā'corn, *n s.* [illegible] విత్తు, యిది Oak మొదలైన కొన్ని గొప్ప వృక్షములయొక్క కాయలు, వీటిని పందులు తింటవి.

Acoustics, a-coū'stics, *n. s.* ధ్వని విషయమైన శాస్త్రము.

To Acquaint, ac-quānt', *v. a.* యెరుక చేసుట, తెలియచేసుట. I acquainted him with this దీన్ని అతనికి తెలియచేసినాను. * thyself with god దేవుణ్ని తెలుసుకో.

Acquaintance, ac-quānt'ance, *n. s.* పరిచయము, యెరుక, నెళువు, యెరిగినవాడు, పరిచయము గలవాడు. he told a mutual * of ours తన్ను నన్ను యెరిగిన వకడితో చెప్పినాడు this shews his * with grammar యిందువల్ల అతనికి వ్యాకరణమందు పరిచయము కద్దని తెలుస్తుంది. they scraped * with me నన్ను పరిచయము చేసుకొన్నారు. he has many acquaintances అతనికి యెరిగినవాండ్లు శానామంది వున్నారు. they are acquaintances of

mine వాండ్లు నా తెలిసిన వాండ్లు. he has no * with English అతనికి ఇంగ్లీషు పరిచయము లేదు.

Acquainted, ac-quānt'ed, *adj.* యెరిగిన, పరిచయముగల I am not * with his name వాడిపేరు నాకు తెలియదు.

To Acquiesce, ac-qui-esce', *v. n.* వొప్పుకొని వుండుట, సమ్మతించుట, అంగీకరించుట, he aquiesced in this decision యీతీర్పుకు సమ్మతించినాడు.

Acquiescence, ac-qui-es'cence, *n. s.* సమ్మతి, అంగీకారము. In consequence of his * అతను వొప్పుకొన్నందున.

To Acquire, ac-quire', *v. a.* సంపాదించుట, ఆర్జించుట, or to learn గ్రహించుట, నేర్చుకొనుట. he acquired a name మంచిపేరు తెచ్చినాడు.

Acquired, *adj.* సంపాదించిన, ఆర్జించిన, గ్రహించిన, నేర్చుకొన్న.

Acquirement, ac-quire'ment, *n.s.* సంపాదించడము. After the * of this fortune యీ ఐశ్వర్యము వచ్చిన తరువాత, ప్రాప్తమైన తరువాత, After the * of this language యీ విద్యను గ్రహించిన తరువాత. in plural విద్య, పాండిత్యము. a man of great acquirements మహావిద్యావంతుడు, మహాపండితుడు.

Acquisition, ac-qui-sish'on, *n. s.* సంపాద్యము, ఆర్జన. personal * స్వార్జితము.

Acquisitiveness, *n. s.* సంపాదించే బుద్ధి. See under Craniology.

To Acquit, ac-quit', *v. a.* దోషములేదనుట నేరము లేదని తీర్చుట. or to behave ones self నడుచుకొనుట. he acquitted himself very well బాగా నడుచుకొన్నాడు. he acquitted them of the robbery వాండ్లమీద ఆ దొంగతనము లేదని తీర్పు చెప్పినాడు. I * you of a wrong intention in this యిందులో నీ దగ్గర దురాలోచన వున్నదని నేను అనలేదు. he acquitted them of the murder but he did not release them వాండ్లమీద ఖూని నేరము లేదని తీర్పు చెప్పినాడుగాని విడుదల చేయలేదు.

Acquittal, ac-quit'tal, *n. s.* దోషము లేదనడము, నేరము లేదని తీర్పివ్వడము.

Acquittance, ac-quit'tance, *n. s.* ఋణవిమోచనము, చెల్లుచీటి.

Acre, ākĕr, *n. s.* నాలుగువేల యెనమన్నూట నలభై గజాల చదర భూమి, దీన్ని వొక ఎకరా, లేక వొక కాణి అంటారు.

Acrid, ac'rid, *n. s.* వగరు, కారము, వెంగ్రదము.

Acridity, *n. s.* వగరు, కారము, వెంగ్రదము, తీక్ష్ణము, చురుకు. the * of the lime powder burnt his tongue సున్నపు వెంగ్రదముచేత నాలికె పొక్కింది.

Acrimonious, ac-ri-mōn'yus, *adj.* క్రూరమైన, పరుషమైన, కఠోరమైన. * language కర్ణకఠోరమైన మాటలు. * humours in the body శరీరములో వుండే విష నీరు.

Acrimoniously, *adv.* క్రూరముగా, కఠోరముగా.

Acrimony, ac'ri-mon-y, *n. s.* క్రూరత, పరుషత, కఠోరత, తీక్ష్ణత.

Across, a-cross', *adv.* అడ్డముగా. there is a bridge * the river ఆ యేటికి వంతెన కట్టివున్నది. a house * the river యేటికి ఆ తట్టువుండే బంగళా. they went * the river యేటిని దాటినారు. when I came * him అతను నాకు యెదురు పడ్డప్పుడు.

Acrostic, a-cros'tic, *n. s.* ఒక తరహా చిత్రబంధ కావ్యము, యిందులో ప్రతి చరణముయొక్క మొదటి అక్షరములు కూర్చి చదివితే ఒక మనిషి పేరుగాని ఒక వస్తువుయొక్కగాని పేరు అవుతున్నది.

To Act, act, *v. n.* ఆడుట, ప్రవర్తించుట, నడుచుకొనుట. I will * in conformity to your wishes తమ అభిప్రాయమున్ప్రకారము నడుచుకొంటాను. he acted as a minister మంత్రిగా ప్రవర్తించినాడు. he acted upon his own authority స్వతంత్రముగా ప్రవర్తించినాడు. when a watch is broken the hands do not * ఘటీయంత్రము పగిలితే ముండ్లు తిరగవు. this acted as a purge యిది భేదిమందుగా పుచ్చుకొన్నది. this medicine did not * on the fever యీ మందు ఆ జ్వరమును పట్టలేదు. she acted excellently in this comedy యీ నాట్యములో బహు ఘనముగా ఆడింది. she acted to me as a mother అది నాకు తల్లిమారు తల్లిగా వుండినది. their words acted upon him as a discouragement వాండ్ల మాటలు వాడికి అధైర్యమును చేసింది. he will not act without orders వుత్తరవులేక వాడు చేయడు, ప్రవర్తించడు. to * for another బదులుగా పనిచూచుట. he acted up to his principles. తన యోగ్యతకు అనుగుణ్య

ముగా నడిచినాడు. he acted up to his orders అతని వుత్తరవు చొప్పున నడుచుకొన్నాడు. the troops acted against them ఆ దండు, వాండ్ల మీద యుద్ధము చేసినది.

To Act, act, *v. a.* నటించుట, వేషము కట్టి ఆడుట. he acted the fool పిచ్చివేషము వేసుకొన్నాడు, పిచ్చివాడుగా నటించినాడు. Last night she acted the queen అది రాత్రి రాణివేషము కట్టింది. he acted the part of a father to them వాండ్లకు వాడు తండ్రివలె ప్రవర్తించినాడు, నడుచుకొన్నాడు. he acted the friend but in reality he was an enemy of mine వాడు స్నేహితుడుగా నటించినాడుగాని వాడు నిజముగా నాకు శత్రువు.

Act, act, *n. s.* క్రియ, పని. religious * కర్మము, వ్రతము. a rash * క్రూర కృత్యము. a noble * ఘనమైన కార్యము. an * in a play అంకము, అనగా నాటకములో ఒక భాగము. an * of parliament or government చట్టము. the * of God or the king దైవికము రాజికములు. while I was in the * of falling నేను పడుతూ వుండగా. I caught him in the * వాడు ఆ పని చేస్తూవుండగా పట్టుకొన్నాను.

Acting, *adj.* బదులుగా పని చేస్తూవుండే. the * judge ఒకరి బదులుగా పని చూస్తూవుండే న్యాయాధిపతి.

Acting, *n. s.* ఆట, నాట్యము, నర్తనము.

Action, ac'shon, *n. s.* క్రియ, చలనము, పని, కార్యము, ఆట. the hands of the watch are not in * ఆ ఘడియారము యొక్క ముండ్లు ఆడ లేదు, తిరగ లేదు. a good * సత్కర్మము, పుణ్యము. In law వ్యాజ్యము. he brought an * against them వాండ్లమీద వ్యాజ్యము తెచ్చినాడు. or Battle యుద్ధము. One * took place in the morning and one in the evening తెల్లవారి ఒక యుద్ధము జరిగినది సాయంకాలము ఒక యుద్ధము జరిగినది. the * of a medicine మందుయొక్క వ్యాపకము. or gesture అభినయము. he used much * in talking మాట్లాడడములో అభినయములు నిండా చేసినాడు. Dryden says "To an exact perfection they have brought The *action* Love: the *passion* is forgot." మోహము గురించిన అభినయమును దివ్యముగా వర్ణించి నాడు గాని మోహరసమును విడిచిపెట్టినాడు.

Actionable, ac'shon-able, *adj.* శిక్షవచ్చే, దండన వచ్చే. Opening another man's letter is * ఒకరి జాబును విచ్చితే శిక్ష కలుగును.

Active, act'ive, *adj.* క్రియగల, చలనముగల, చురుకైన, జాగ్రతగల, వుటంకమైన. an * horse చురుకైన గుర్రము. or busy పాటుపడే an * man చురుకుమనిషి, పాటుపడేవాడు. The volcano is not now * ఆ అగ్నిపురము యిప్పుడు మండలేదు. In grammar సకర్మకమైన. an * verb సకర్మక క్రియ. an * disease త్వరలో మనిషిని చంపే రోగము. charity is an * virtue : endurance and temperance are passive virtues ధర్మము ఆచరణ రూపమైన గుణము, సహనమున్ను మితమున్ను అనుభవరూపమైన గుణములు.

Actively, act'ive-ly, *adv.* చురుకుగా.

Activity, ac-tiv'i-ty, *n. s.* చురుకు, జాగ్రత. the * of fever or of a medicine వేగము. The fire is not in a state of * నిప్పు మండలేదు.

Actor, act'or, *n. s.* చేసేవాడు. a stage player నటి, ఆడేవాడు, వేషగాడు. We were actors in this business, and you were only spectators యీ పనిని చేసినవాండ్లు మేము, పూరికె చూచిన వాండ్లు మీరు.

Actress, act'ress, *n. s.* ఆటకత్తె, వేషకత్తె.

Actual, ac'tú-al, *adj.* నిజమైన, వాస్తవ్యమైన, యథార్థమైన, ప్రత్యక్షమైన. or present తాత్కాలికమైన, ప్రస్తుతమైన. this is * murder యిది సాక్షాత్తుఖూనిపని. this is * injustice యిది ప్రత్యక్షమైన అన్యాయము. the * holder of the land ప్రస్తుతము ఆ భూమిని అనుభవించేవాడు. the * cautery రక్ష, వాత.

Actually, ac'tú-al-ly, *adv.* నిజముగా, వాస్తవ్యముగా, యథార్థముగా, ప్రత్యక్షముగా.

Actuary, ac'tú-ar-y, *n. s.* or Accountant లెక్కలు తీర్పుచేసేవాడు.

To Actuate, ac'tú-āte, *v. a.* ప్రేరేపించుట. this actuated him to found a school వాడు పల్లికూటము పెట్టడానకు యిది ప్రేరేపకమైనది.

Actuated, *adj.* ప్రేరేపించబడ్డ. In doing this he was * by friendship స్నేహితమునుబట్టి దీన్ని చేసినాడు. * by terror భయమునుపట్టి. * by love for her దానియందు వ్యామోహముచేత.

Acumen, a-cū'men, *n. s.* సూక్ష్మబుద్ధి, కుశాగ్రబుద్ధి.

Acute, a-cūte', *adj.* క్రూరమైన, తీక్ష్ణమైన, చురుకైన, an * lawyer తీక్ష్ణబుద్ధిగల వకీలు. * pain పోటు, నొప్పి, an * disease త్వరలో చంపే రోగము, తక్షణము చంపే రోగము. * intellect తీక్ష్ణబుద్ధి. the * accent ఉదాత్త స్వరము. an * angle అంతర్లంబకాస్రము.

Acutely, a-cūte'ly, *adv.* క్రూరుగా, తీక్ష్ణముగా, సూక్ష్మముగా.

Acuteness, a-cūte'ness, *n. s.* క్రూరు, తీక్ష్ణత, చురుకు.

Adage, ad'āġe *n. s.* వాడుకగా అనేమాట, సామెత. there is an * that "doctors differ" వైద్యులు తలా వక మాట అంటారనడము వాడుకగా అనే మాటేగదా.

Adagio, a-dā'ġi-ō, *n. s.* in music విలంబితము.

Adam, *n. s.* ఆదిమపురుషుని నామము. the sons of * నరులు.

Adamant, ad'a-mant, *n. s.* వజ్రము, రవ, హీరము.

Adamantine, ad-a-man'tine, *adj.* అతి కఠినమైన. a man of * constitution వజ్రదేహి.

To Adapt, a-dapt', *v. a.* పొసగించుట, సరిపరచుట. he adapted his speech to their minds వాండ్ల మనస్సుకు తగినట్టు మాట్లాడినాడు.

Adapation, ad-ap-tā'shon, *n s.* సరిపరచడము, పొసగించడము, పొందిక, యిమిడిక.

Adapted, *adj.* తగిన, ఉపయుక్తమైన, యోగ్యమైన. this is * to many purposes యిది బహు పనులకు వుపయుక్తమైనది.

To Add, add, *v.a.* చేర్చుట, కూర్చుట. he added that they will come tomorrow వాడు మరిన్ని చెప్పినదేమంటే వాండ్లు రేపు వత్తురు. he added that he was astonished at this వాడు మరిన్ని చెప్పినదేమంటే, అందుకు తనకు ఆశ్చర్యమైనది. he added up the figures లెక్క కూర్చినాడు, వెరశివేసినాడు. Add to this, or, besides all this యింతేకాకుండా.

Adder, ad'dĕr, *n. s.* కట్లపాము. Deaf * మంత్రానికి లోబడని కట్లపాము, మాట వినని మూర్ఖుడు

To Addict, ad-dict', *v. a.* అలవరచుట, మరుపుట. he addicted himself to drinking, or to the bottle తాగ మరిగినాడు. they are addicted to stealing దొంగిలించ మరిగినారు. One who is addicted to women స్త్రీలోలుడు.

Addictedness, *n. s.* ఆశ, దురాశ, లోలత్వము.

Addition, ad-dish'on, *n. s.* కూర్చడము, చేర్చడము, వృద్ధి. In Arithmetic సంకలనము. he had an * to his family yesterday నిన్న వాడికి బిడ్డ పుట్టింది. In * to his former statement వాడు మునుపు చెప్పినది గాకుండా.

Additional, ad-dish'on-al, *adj.* అధికమైన, ఎక్కువైన. * expenses అధికవ్యయములు. * servants అధిక పనివాండ్లు.

Addle, addle, *adj.* అవిసిపోయిన, నిస్సారమైన, కలవరమైన. an * egg అవిసిపోయిన గుడ్డు. an * pated or * headed fellow కలవరపు మనిషి, పిచ్చివాడు.

Addled, *adj.* See Addle.

To Address, ad-dress', *v. a.* to prepare ఉద్యోగించుట, ఆయత్తపడుట, వకణ్ని చూచి, లేక, వకణ్ని గురించి చెప్ప నుద్యోగించుట. I addressed my remarks to my brother, but I took care that the rest should hear me మా అన్నను చూచి యీ మాటలు చెప్పినాను అయితే నేను చెప్పినది యితరులు వినవలెననే నుమీ. they utter abuse without addressing any one ఫలానివారని నిర్దేశించక తిట్టుతారు, ముఖ్యముగా తిట్టుతారు. he addressed us and spoke for an hour మాతో మళ్ళీ ఘడియసేపు మాట్లాడినాడు. Men * their prayers to God దేవుణ్ని గురించి మనుష్యులు ప్రార్థన చేస్తారు. To whom did he * the letter ఆ జాబుకు పై విలాసము యెవరి పేరట వ్రాసినాడు. he addressed a letter to me నాకు వక జాబు వ్రాసుకొన్నాడు. the beggar addresses his cries to you బిచ్చగాడు నిన్ను చూచి మొరబెట్టుతాడు. the priest addressed the congregation పాదిరి గుడికి వచ్చివుండే జనమును చూచి ప్రసంగించినాడు. She spoke for a long time but addressed nobody చానా సేపు మాట్లాడింది గాని వకరిని చూచి మాట్లాడిందని లేదు. To whom did she * her song యెవరు వినవలెనని పాడింది. he addressed a petition to them వాండ్లకు అర్జి వ్రాసుకొన్నాడు, లేక మనివి చేసుకొన్నాడు. I addressed myself to him and asked aid అతణ్ని చూచి సహాయము చేస్తావా అని అడిగినాను, లేక, సహాయము చేయవలెనని అతనికి వ్రాసుకొన్నాను. they addressed themselves to cross the river యేటిని దాట నుద్యోగించిరి, యత్నపడిరి Being engaged he did not * me; or, he did no * himself to me పనిలో వుండినందున నన్ను తలయెత్తి చూడలేదు. this book is addressed tot

children యిది పిల్లకాయలను గురించి చెప్పిన గ్రంథము. All these words are addressed to you యీ మాటలంతా నిన్నుగురించే.

Address, ad-dress', *n. s.* a petition మనివి, అర్జీ or speech ప్రసంగము, సంభాషణ. direction పై విలాసము. title వక్కాణ, బిరుదావళి. skill నిపుణత. Mode of behaviour మర్యాద, రసము. a man of good * సరసముగా, లేక, ఘనముగా మాట్లాడేవాడు. a man of mean*జబ్బురసముగా మాట్లాడేవాడు. he paid his addresses to her తన్ను పెండ్లి చేసుకొమ్మని దాన్ని ఉపసర్పించినాడు.

To Adduce, ad-dūce', *v.a.* ఉదాహరించుట, తెచ్చుట. he adduced ten authorities for this word యీ మాటకు పది ఉదాహరణములు తెచ్చినాడు. Can you * one proof of this యిందుకు ఒక రుజువు యివ్వగలవా.

Adept, a-dept', *n. s.* ప్రవీణుడు, నిపుణుడు, సమర్థుడు, జితపడ్డవాడు. he is an * in arithmetic లెక్కలో పూర్ణుడు.

Adequate, ad'e-quāte, *adj.* తగిన, యోగ్యమైన, సరియైన.

Adequately, ad'e-quāte-ly, *adv.* తగినట్టుగా.

To Adhere, ad-hēre', *v.n.* అంటుకొనుట, అనుసరించి వుండుట.the paint adheres to the skin వర్ణము చర్మములో అంటుకొంటున్నది. they adhered to him through all his troubles వాడికి వచ్చిన పాట్లకంత వాణ్ని కరుచుకొనే వుండిరి. he adhered to the rule చట్టమును అనుసరించినాడు.

Adherence, ad-hēr'ence, *n.s.* అంటుకొని వుండడము, అనువర్తనము or fixedness పట్టు. By the * of the skin to the flesh తోలు మాంసమును అంటుకొని వుండడమువల్ల. this shews their * to the law యిందువల్ల ఆ చట్టము మీద వాండ్లకు వుండే పట్టు తెలుస్తుంది.his*to the truth saved him వాడు నిజమును అవలంబించడము వాణ్ని కాపాడింది.

Adherent, ad-hēr'ent, *n. s.* అనుసరించినవాడు. అవలంబించినవాడు, ఆశ్రితుడు. he and his adherents వాడున్ను వాడితో చేరిన వాండ్లున్ను.

Adhering, *adj.* అంటుకొన్న, చేరిన, అనుసరించిన, ఆశ్రయించిన.

Adhesion, ad-hē'zhon, *n. s.* అంటుకోవడము; కరుచుకోవడము, బంధన the water destroyed the * of the gum నీళ్ళచేత ఆ బంకయొక్క బంధన పోయినది.

Adhesive, ad-hē'sive, *adj.* అంటుకొనే, కర్చుకొనే బంధనగల. * plaister కర్చుకొని వుండే ప్లాస్తిరి. glue is * వజ్రము బంధన గలది, కర్చుకొనేటిది.

Adieu, a-dū', *n. s.* దండము, దీవన, సలాము, ఒకరిని ఒకరు యెడబాసేటప్పుడు సెలవు తీసుకొని పొయ్యేవాడు, సెలవు యిచ్చి పంపించేవాడు యిద్దరున్ను చెప్పేమాట.he bade them*సెలవు పుచ్చుకొన్నాడు, సెలవు యిచ్చి పంపినాడు, పోయి వస్తా నన్నాడు, పోయిరా అన్నాడు. I bade * to these hopes నేను యీ ఆశను విడిచిపెట్టినాను. he bade * to the world సన్యసించినాడు. the same as good bye or farewell అనే మాటలకు సమానము. he uttered his last * చచ్చినాడు.

Adjacency, ad-jā'cen-cy, *n. s.* సమీపత్వము.

Adjacent, ad-jā'cent, *adj.* సమీపమైన, దగ్గిరి.

Adjective, ad'jec-tive, *n. s.* విశేషణము.

To Adjoin, ad-join', *v. n.* చేరివుండుట, యిరుగు పొరుగుగా వుండుట. his ground adjoins to mine వాడి నేల నా నేలకు చేరికగా వున్నది.

Adjoining, *adj.* చేరికగావుండే. In the * house పొరుగింటిలో, పక్కయింటిలో.

To Adjourn, ad-jurn', *v. a.* మరి ఒకవేళ జరిగిస్తామని తర్వాతానికి నిలుపుట నిలిపిపెట్టుట they adjourned from the house to the market ఆ యింట్లో చాలించి అంగట్లో పోయికూర్చుని జరిగించినారు. this debate was adjourned to the next day యీ ప్రసంగమును మరునాడు జరిగిస్తామని నాటి దినానికి నిలిపినారు.

Adjournment, ad-jurn'ment, *n. s.* మరిఒకవేళ జరిగిస్తామని తర్వాతానికి నిలిపిపెట్టడము.

To Adjudge, ad-judge', *v. a.* తీర్పుచేసుట, తీర్పు యిచ్చుట, విధించుట. they adjudged him this punishment వాడికి యీ శిక్ష విధించినారు.

To Adjudicate, ad-jû'di-cāte, *v. a.* తీర్పుచేసుట, తీర్పు యిచ్చుట, విధించుట.

Adjudication, ad-jŭ-di-cā'shon, *n.s.* తీర్పుచేయడము, తీర్పు యివ్వడము, విధించడము.

Adjunct, ad'junct, *n. s.* సంయోగించివుండేటిది, చేరివుండేటిది.

Adjuration, ad-jŭ-rā'shon, *n. s.* ఒట్టుపెట్టడము అనబెట్టడము, ఒట్టు, ఆన.

To Adjure, ad-jûre', *v. a.* ఒట్టుపెట్టుట, ఆనబెట్టుట he adjured me to do this నీవు యిట్లా చేయకపోతే నీకు ఒట్టు అన్నాడు.

To Adjust, ad-just', *v. a.* దిద్దుట, సవరించుట, క్రమముగా పెట్టుట.

Adjusted, *adj.* దిద్దిన, సవరించిన, క్రమపరచిన.

Adjustment, ad-just'ment, *n. s.* దిద్దుబాటు, సవరింపు.

Adjutancy, ad'jŭ-tan-cy, *n. s.* అజిటంట్ ఉద్యోగము

Adjutant, ad'jŭ-tant, *n. s.* దండులో అజిటంట్ అనే సొకరు. A sort of Crane బెగ్గురు అనే పెద్ద కొంగ.

Admeasurement, ad-mezh'ure-ment, *n. s.* కొలత.

To Administer, ad-min'is-tĕr, *v.a.* యిచ్చుట, చెల్లించుట, జరిగించుట. he administered the government ప్రభుత్వమును చెల్లించినాడు. to * an oath ప్రమాణము చేయించుట. they administered punishment శిక్ష చేసినారు. to * medicine మందు యిచ్చుట. to * consolation ఓదార్చుట. to * justice న్యాయమును నడిపించుట. he administered to the estate చచ్చినవాని ఆస్తినిగురించి అతను విచారించుకొన్నాడు.

Administration, ad-min-is-trā'shon, *n. s.* జరిగించడము, చెల్లించడము, విచారణ. * of government ప్రభుత్వమును జరిగించడము. During his * అతని ప్రభుత్వములో. * of justice న్యాయ విచారణ. Letter or power of * చచ్చినవాని ఆస్తిని గురించి న్యాయసభవారి ద్వారా వచ్చిన అధికార పత్రిక.

Administrator, ad-min-is-trā'tor, *n. s.* చచ్చినవాని ఆస్తిని గురించి న్యాయసభలో అధికారము తీసుకొన్నవాడు విచారణకర్త.

Administratorship, ad-min-is-trā'tor-ship, *n. s.* చచ్చినవాని ఆస్తిని గురించి న్యాయసభలో తీసుకొన్న అధికారము.

Administratrix, ad-min-is-trā'trix, *n. s.* చచ్చినవాని ఆస్తిని గురించి న్యాయసభలో అధికారమును తీసుకొన్న స్త్రీ.

Admirable, ad'mi-rable, *adj.* అద్భుతమైన, ఘనమైన, ఉత్తమమైన.

Admirable, ad'mi-rable, *interj.* భళి భళి, శాబాష్.

Admirably, ad'mi-rab-ly, *adv.* అద్భుతముగా, దివ్యముగా, ఘనముగా.

Admiral, ad'mi-ral, *n. s.* యుద్ధవాడలకు అధిపతి. * of the Red, * of the White, * of the Blue, Rear * యీనాలుగున్ను ధ్వజపటము యొక్క వర్ణభేదముచేత కలిగిన అధిపత్యము యొక్క భేదములు.

Admiralty, ad'mi-ral-ty, *n. s.* వాడలలో జరిగే కొట్టుతిట్లు మొదలయ్యె వ్యాజ్యములు తీర్చే న్యాయసభ.

Admiration, ad-mi-rā'shon, *n.s.* అద్భుతము, ఆశ్చర్యము.

To Admire, ad-mīre', *v. a.* ఆశ్చర్యపడుట.

Admirer, *n. s.* మెచ్చుకొనేవాడు he is an * of hers దాన్ని మోహించినవాడు.

Admiringly, ad-mir'ing ly. *adv.* ఆశ్చర్యపడి. మోహించి.

Admissibility, *n. s.* అంగీకారయోగ్యత. he proved the * of these accounts యీలెక్కల యొక్క అంగీకారతను రుజువు చేసినాడు.

Admissible, ad-mis'si-ble, *adj* అంగీకరించ యోగ్యమైన.

Admission ad-mish'on, *n. s.* ప్రవేశము, చేర్చుకోవడము, లోనికి రానివ్వడము, లోనికి రావడానకు శెలవు. After his * into the school వాడు పల్లెకూటములో ప్రవేశించిన తరువాత. Before the * of the water నీళ్లు లోగా రాకమునుపే. చొరడానకు మునుపే. he could not gain * లోగా ప్రవేశించడానకు వాడికి అవకాశము చిక్కలేదు. శెలవు చిక్కలేదు. the water gained * through the roof యింటి కప్పుగుండా నీళ్ళు దిగినది, ఉరిసినది. they refused him * వాణ్ని లోనికి రానివ్వమన్నారు. చేర్చుకోమన్నారు. or confession ఒప్పుకోవడము. అంగీకారము. On his * of these charges వాడు యీతప్పులను ఒప్పుకున్నందుకుగాను.

To Admit, ad-mit', *v. a.* చేరనిచ్చుట, లోనికి రానిచ్చుట. అంగీకరించుట ప్రవేశపెట్టుట. this hole would not * my hand యీరంధ్రములో నా చెయ్యి పట్టదు. I admitted him into my house వాణ్ని నాయింటిలోకి రానిస్తిని. I * that he is your son but you had no authority to do this వాడు నీకొడుకైనది సరే అయినప్పటికిన్ని నీవుదీన్ని చేయడానికి అధికారము లేదు. the roof admits water యింటికప్పులోనుంచి నీళ్లు లోనికి దిగుతుంది. the boat admits water ఆపడవలోకి నీళ్లు యెక్కుతుంది. the curtain admits mosquitos ఆతెరగుండా దోమలు లోనికి వస్తవి. he admitted a scholar ఒక పిల్లకాయను చేర్చుకొన్నాడు. Justice will not admit of this యిది న్యాయానికి ఒప్పదు. the time will not * of this యిందుకు అకాలము

కాలదు. this admits of no excuse యిందుకు సాకు పనికిరాదు. this admits of suspicion యిందుకు అనుమానము తట్టుతుంది. this admits of hope యిందుకు ఆశ కద్దు. this cannot be admitted యిది కారాదు, యిది కూడదు. Admitting for argument's sake that what you said was correct, still you had no authority to punish her నీవు చెప్పినది న్యాయ మని పెట్టుకున్నప్పటికిన్ని దాన్ని దండించడానకు నీకు అధికారము లేదు. Admitting that you wanted the house, was that any reason for your taking it by force? అయిల్లు నీకు యెంతకావలసివుండినా సరే, నీవు బలాత్కారముగా దాన్ని తీసుకోవడానకు అది ఒక కారణమౌనా. Admitting that he had no right to beat his wife, still you have no business to interfere వాడి పెండ్లాన్ని వాడు కొట్టడానికి స్వతంత్రము లేదనే పెట్టుకొన్నప్పటికిన్ని నీవు ఆ జోలికి పోవడానికి నిమిత్తము లేదు.

Admittance, ad-mit'tance. *n. s.* లోనికి రానివ్వడము, లోనికిరావడానికి సెలవు, ప్రవేశము. I cannot get * to him; or, into his presence అతని వద్ద నాకు ప్రవేశము చిక్కలేదు, అనగా, అతని వద్దకి పోగూడలేదు.

Admitted, *adj.* చేర్చుకోబడ్డ, రానిచ్చిన, అంగీకరించబడ్డ, ఒప్పుకొన్న. * but సరేగాని.

Admixture, ad-mix'ture, *n. s.* మిశ్రమము, కలుపు.

To Admonish, ad-mon'ish, *v. a.* బుద్ధిచెప్పుట, బోధించుట.

Admonition, ad-mo-nish'on, *n. s.* బుద్ధిచెప్పడము, బోధన, ఉపదేశము.

Admonitory, ad-mon'i-tor-y, *adj.* బుద్ధిచెప్పే, బోధించే. an * poem నీతికావ్యము, ఉపదేశగ్రంథము.

Ado, a-dû', *n. s.* శ్రమ, తొందర, యిబ్బంది. or Bustle అల్లరి, గత్తర. without any more * he paid the money ఆరూకలను అనాయాసముగా చెల్లించినాడు. I had much * to help laughing సంకటపడి నవ్వును అణుచుకొంటిని. he had much * to get food అన్నానికి నిండా శ్రమపడ్డాడు.

Adolescence, ad-o-les'cence. *n. s.* యౌవనము, యౌవనావస్థ.

Adolescent, *adj.* యౌవనావస్థగా వుండే.

Adonis, a-dō'nis, అతిసుందరమైన ఒక దేవుని పేరు.

To Adonize, ad'o-nize, *v. n.* సింగారించుకొనుట, సొగసుగా బట్టలు ఆభరణాలు తొడుక్కొనుట.

To Adopt, a-dopt', *v. a.* దత్తు చేసుకొనుట, అవలంబించుట. You have adopted his habits వాడినడతలు నీకు పట్టుబడ్డవి. he adopted my advice నేను చెప్పినబుద్ధిని అవలంబించినాడు. I adopted another method నేను మరిఒక మార్గమును పట్టినాను.

Adopted, *adj.* దత్తుచేసుకోబడ్డ, అవలంబించిన. an * son దత్తపుత్రుడు. the method * by them వారంష్లు అవలంబించిన మార్గము.

Adoption, a-dop'shon. *n. s.* దత్తు, స్వీకారము, అవలంబించడము. from your * of his sentiments వాడిభావము నీకు పట్టుబడ్డది గనక, వాడి బుద్ధే నీకున్ను వచ్చినది గనక. After his * of this plan వాడు యీయుక్తిని అవలంబించిన తరువాత, యీమాదిరిని పట్టినతరువాత.

Adoptive father, *n. s.* దత్తుచేసుకొన్న తండ్రి.

Adorable, a-dōr'a-ble, *adj.* పూజ్యమైన, పూజనీయమైన, పూజార్హమైన.

Adorably, a-dōr'a-bly. *adv.* పూజనీయముగా, పూజార్హముగా.

Adoration, ad-o-rā'shon, *n. s.* పూజ, అర్చన.

To Adore, a-dōre', *v. a.* పూజచేసుట, పూజించుట.

Adored, *adj.* పూజ్యమైన. పూజార్హమైన.

Adorer, *n. s.* పూజచేసేవాడు. an * of the sun సూర్యోపాసకుడు.

To Adorn, a-dōrn', *v. a.* అలంకరించుట, శృంగారించుట. she adorned herself with diamonds రవల సొమ్ములు శృంగారించుకొన్నది. he adorned the room with pictures ఆ గదిని పటములతో శృంగారించినాడు.

Adorned, *adj.* అలంకరించిన, శృంగారించిన. * with many virtues సకలగుణ సంపన్నుడైన.

Adornment, *n. s.* అలంకారము, శృంగారము.

Adrift, a-drift', *adv.* నీళ్ళమీద కొట్టుకొనిపొయ్యే, ఘాలికి కొట్టుకొనిపొయ్యే, విడిచిపెట్టి, దిక్కులేక. Word that is * నీళ్ళమీద విడిగా తేలేమాను. the boat is * పడవ ఘాలికి కొట్టుకొని పోతుంది. All the cotton is now * యిప్పుడు పత్తి అంతా ఘాలికి కొట్టుకపోయినది. he cut the boat * దారమును తెగ్గోసి పడవను యథేచ్ఛగా విడిచిపెట్టినాడు. he cut me * నన్ను నిరాధరముగా విడిచిపెట్టినాడు.

Adroit, a-drŏit', *adj.* చమత్కారమైన, నేర్పరియైన, నిపుణుడైన.

Adroitly, *adv.* చమత్కారముగా, నేర్పుగా, నిపుణతగా.

Adroitness, *n. s.* చమత్కారము, నేర్పు, నిపుణత.

Adry, a-drȳ', *adv.* దప్పికగా, దాహముగా. I am * నాకు దాహముగా ఉన్నది.

Adscititious, ad-çi-tish'us, *adj.* అధికమైన, ఉపరియైన, అన్యత్ర తెచ్చుకొన్న.

Adulation, ad-ù-lā'shon, *n. s.* ఇచ్చకము, ముఖస్తుతి, ఉబ్బగింపు.

Adulator, ad-ù-lā'tor, *or* ad'ù-là-tor, *n. s.* ఇచ్చకాలమారి, ముఖస్తుతి చేసేవాడు, ఉబ్బగించేవాడు, ఉబ్బించేవాడు.

Adulatory, ad'ù-là-tor-y, *adj.* ఉబ్బగింపైన, స్తోత్రమైన, ఉబ్బించే.

Adult, a-dult', *n. s.* వయసు వచ్చిన మనిషి, ప్రాయపు మనిషి. Both infants and adults పసివాండ్లున్ను వయసు వచ్చిన వాండ్లున్ను.

To Adulterate, a-dul'tĕr-āte, *v. a.* కలిపి చెరుపుట. the meal was adulterated with chalk ఆ పిండి సీమసున్నము కలిపి చెరపబడ్డది. the silver is greatly adulterated యీ వెండినిండా కలపడమైపోయినది. this Telugu is adulterated with Hindustani యీ తెలుగు తురకభాషా సంకరముగా వున్నది. adulterated silver కందు వెండి.

Adulteration, a-dul-tĕr-ā'shon, *n. s.* కలిపి చెరపడము, మట్టము చేయడము. to prevent the * of this silver యీ వెండి కలపడమై పోకుండా.

Adulterer, a-dul'tĕr-ĕr, *n. s.* జారుడు, ఒకని పెండ్లాన్ని పట్టేవాడు.

Adulteress, a-dul'tĕr-ĕss, *n. s.* వ్యభిచారి, జారస్త్రీ.

Adulterine, a-dul'tĕr-īne, *adj.* పరపురుషునికి పుట్టిన, జారజుడైన.

Adulterous, a-dul'tĕr-us, *adj.* రంకుగల, వ్యభిచారముగల.

Adultery, a-dul'tĕr-y, *n. s.* రంకు, వ్యభిచారము, జారత్వము.

Adust, a-dust', *adj.* యెండిన, కుష్కించిన.

To Advance, ad-vançe', *v. a.* ముందుకు తెచ్చుట, అభివృద్ధి చేసుట, పొడిగించుట, ముందుకుచాచుట, ముందు రూకలిచ్చుట, చెప్పుట. he advanced his hand చెయి చాచినాడు. he advanced this statement యీ సంగతి చెప్పినాడు. education advances the mind శిక్షచేత బుద్ధికుశలత వస్తున్నది. his assistance advanced the work అతడి సహాయము ఆ పనికి సానుకూలముగా వుండినది. he advanced this on the strength of your promise నీ మాట బలము పట్టుకొని దీన్ని చెప్పినాడు. the king advanced him రాజు వాడ్ని ముందుకు తెచ్చినాడు. he advanced me to this situation నన్ను యీ వుద్యోగములోకి పొడిగించినాడు. he advances money for every article ప్రతి సామానుకున్ను ముందు రూకలిస్తాడు. to * money for cultivation వారకమిచ్చుట, తక్కావి యిచ్చుట.

To Advance, ad-vançe', *v. n.* ముందుకు వచ్చుట, ముందుకుసాగుట, అభివృద్ధియౌట. he advanced some steps కొన్ని అడుగులు ముందరికి వచ్చినాడు, పోయినాడు. the day was now advancing యింతలో కానా ప్రొద్దాయెను.

Advance, ad-vançe', *n. s.* ముందుకు రావడము, అభివృద్ధి, ముందు రూకలు. in his * వాడు దివతలికి రావడములో. to prevent his * వాడు దివతలికి రాకుండా నిలపడానకు. his * in the service was slow వాడికి వుద్యోగము త్వరగా పొడగ లేదు. I observed no advance in his learning వాడికి విద్యలో అభివృద్ధి కానము. he made a rapid * in the language ఆ భాష వాడికి త్వరగా వచ్చినది. his rapid * in learning surprises me వాడివిద్యాభివృద్ధిని గురించి నాకు ఆశ్చర్యమౌతున్నది. she made advances to him వాడికి బులుపులు పెట్టింది, ఆశ కొలిపింది. he made advances to a reconciliation మళ్లీ సమాధానము చేసుకోవలెనని యత్న పడ్డాడు. Money paid in * for cultivation వారకము, తక్కావి.

Advanced, *adj.* ముందుకు వచ్చిన, ముందుకు సాగిన, ముందరనడిచిన, అభివృద్ధియైన, పొడిగిన, చాచిన, ముందు రూకలిచ్చిన, చెప్పిన. the boy is well * in grammar వ్యాకరణములో బహుదూరము చదివినాడు. Well * in age నిండా యేండ్లు చెల్లిన. * in rank వుద్యోగములో పొడిగిన. the work is now far * ఇప్పుడా పని బహుదూరము జరిగినది. the statement * by them వాండ్లు చెప్పినమాట. the * force ముందుగా పోయిన దండు. Money * to tenants to pay for seed వారకము, తక్కావి.

the money * for this యిందుకై ముందుగా యిచ్చిన రూకలు.

Advancement, ad-vancé'ment. *n. s.* అభివృద్ధి.

Advantage, ad-van'tâge, *n. s.* లాభము, ప్రయోజనము, ఉపయోగము, ఆదాయము, ఫలము. that will be no * అందువల్ల ఫలము లేదు. he let the* slipలాభమును విడిచిపెట్టినాడు,పోగొట్టుకొన్నాడు. he was born with the advantages of fortune and strength ఐశ్వర్యమున్ను కాయపుష్టిన్ని అనే విశేషములతోకూడా పుట్టినాడు. or opportunity సమయము. they took * of his weakness and robbed him వాడి అశక్తిని చూచుకొని దోచుకొన్నారు. he took * of my absence నేనులేని సమయము చూచుకొన్నాడు. he took * of me నన్ను మోసపుచ్చినాడు. In selling this house to me he took * of me by concealing its age ఆ ఇంటిని నాకు అమ్మడములో అది పాతదని తెలియచేయక మోసపుచ్చినాడు. Do you think that I would take an * of you నిన్ను మోసము చేతునను కొన్నావా. you should not give them such an * over you నీవు వాండ్లకు అట్లా యెడమివ్వరాదు. you have the * of me నీది పైచెయిగా వున్నది. I had the * of being taught by him ఆయన దగ్గర చదివినా నన్న అధిక్యము నాకు కద్దు. Being on the hill the enemy has the * over us కొండమీద వుండినందున శత్రువులు మాకు పైచెయిగా వుండిరి. he has some * over me in learning చదువులో అతను నాకు కొంచెము పైచెయిగా వున్నాడు. he appeared to great * in this business యీ పనిలో వాడి తేజస్సు బయటపడ్డది. వాడి ప్రభావము బయటపడ్డది. he sold the house to * ఆ యింటిని లాభముగా అమ్మినాడు, కిఫాయితుగా అమ్మినాడు. It appears to great * here యీ తట్టునుంచి చూస్తే అది బాగా కండ్లబడుతుంది. he arranged his arguments to much * వాడు జిద్దలుకట్టి మాట్లాడినాడు. శృంగారించి మాట్లాడినాడు.

To Advantage, ad-van'tâge, *v. n.* లాభము కలగచేసుట, ఫలము కలగచేసుట.

Advantaged, ad-van'tâgd, *adj.* లాభమును పొందిన, ఫలమును పొందిన.

Advantage-ground, ad-van'tâge-ground. *n. s.* పైవుగావుండే స్థలము.

Advantageous, ad-van-tâ'gus. *adj.* ప్రయోజనకరమైన, లాభకరమైన, ఫలకరమైన, ఆదాయమైన, ఉపయోగమైన, అనుకూలమైన. he made a very * marriage వివాహము చేసుకోవడమువల్ల వాడికి నిండా వుపయోగము.

Advantageously, *adv.* లాభముగా, ఉపయోగముగా.

Advantageousness, *n. s.* లాభము, ఫలము, ఆదాయము.

Advent, ad'vent, *n. s* ఆగమనము, అనగా క్రీస్తుమాస్సుండుకు ముందువచ్చే నాలుగు వారాలు.

Adventitious, ad-ven-tish'us, *adj.* that which happens సంభవించే, సంఘటించే, తటస్థించే, సంప్రాప్తమయ్యే, ఆగంతుకమైన, అవాంతరమైన. or extrinsic పై, బయటి. he effected this without * aid పై సహాయము లేదనే దీన్ని నెరవేర్చినాడు. she is an excellent woman; her beauty is an * circumstance అది మహోపకారాలు గాని అందము అవిహితము.

Adventitiously, *adv.* దైవికంగానే, తటంతటనే పాటూతుగా.

Adventure, ad-ven'tûre, *n. s.* దైవవశముగా సంభవించినపని, చరిత్ర, వృత్తాంతము, సాహసము, వింత, అతిశయము. a man of * సాహసుడు. I had an odd * yesterday నిన్న నాకొక అతిశయము సంభవించినది. this ring has had some curious adventures యీ వుంగరాన్ని గురించి కొన్ని వింతలు సంభవించినవి. Adventures of Robinson Crusoe రాబిన్సనుక్రూసో అనే వాని చరిత్ర. the adventures of Aniruddha అనిరుద్ధ చరిత్ర. the adventures of Stella and the Genius శంగాశాకలక్ విజయము, the adventures of Nala నళోపాఖ్యానము. At all adventures you must go there to-morrow యేమి సంభవించినా నీవు అక్కడికి పోవలసినది. యెట్లాగైనా పోవలసినది. in trade దేశాంతరముకు విక్రయార్థై పంపించిన సరుకు.

To Adventure, ad ven'tûre, *v. n* తెగించుట, సాహసము చేసుట. See To Venture.

Adventurer, ad-ven'tûr-ěr, *n. s.* సాహసి తెగించినవాడు. అనగా యిందులో మన అదృష్టము బయటపడదా అని వక పనికి తెగించినవాడు. Many adventurers joined the army కొన్నామంది తమ

కున్ను యేదయినా ఒక పని చిక్కదా అని తెగించి ఆ దండులో పోయి కలిసినారు.

Adventuresome, ad-ven'túre-sum, *adj*. సాహసమైన.

Adventurous, ad-ven'túr-us, *adj*. తెగువగల, సాహసముగల.

Adventurously, *adv*. తెగించి, సాహసముగా.

Adverb, ad'verb, *n. s.* క్రియావిశేషణము. Bravely ధైర్యముగా. well చక్కగా. correctly సుబద్ధముగా, యివి మొదలైనవి.

Adverbial, ad-verb'i-al, *adj*. క్రియావిశేషణ సంబంధమైన.

Adverbially, *adv*. క్రియావిశేషణము రీతిగా.

Adversary, ad'ver-sar-y, *n. s.* యెదిరి, శత్రువు, విరోధి. they separated the adversaries పోట్లాడే వాండ్లను తొలగదీసినారు

Adverse, ad'verse, *adj*. విరుద్ధమైన, విరోధమైన. ప్రతికూలమైన he is in*circumstances వాడు దుర్దశను పొందియున్నాడు. * times చెడ్డకాలము. * wind ప్రతికూలమైన గాలి యెదురు గాలి.

Adversely, ad'verse-ly, *adv* విరుద్ధముగా, దుర్దశగా. he is * situated వాడు దుర్దశలో వున్నాడు.

Adverseness, *n. s.* దుర్దశ. ప్రతికూలము.

Adversity, ad-vers'i-ty, *n. s.* దుర్దశ. దౌర్భాగ్యము, ఆపత్తు he is in * దుర్దశను పొందియున్నాడు. దరిద్రుడై వున్నాడు.

To Advert to, ad-vert', లక్ష్యము ఉంచుట ఉదాహరించుట. గమనించుట. I did not * to this నాకు దాని పైన గమనమే లేదు. Afterwards he adverted to the eclipse తర్వాత గ్రహణ విషయమెత్తినారు. ఉదాహరించినారు. Oho I did not * to this ఓహో నాకు యిది జ్ఞాపకము లేకపోయినది. adverting to చూచి. విచారించి. adverting to the orders formerly given ముందు చేసిన ఉత్తరవును యోచించి.

To Advertise, ad-ver-tise', *v. a.* తెలియచేసుట. ప్రకటనచేసుట, చాటించుట. I * you of this దీన్ని నీకు తెలియచేస్తాను he advertised a horse for sale ఒక గుర్రాన్ని అమ్ముతామని చాటించినాడు.

Advertisement, ad-ver'tise-ment *or* ad-ver-tise'-ment, *n. s.* ప్రకటన, ప్రకటన పత్రిక.

Advertiser, ad-ver-tis'ĕr, *n. s.* ప్రకటన చేసేవాడు.

Advice, ad-vice', *n. s.* బుద్ధి, ఆలోచన, బోధన. ఉపదేశము. or news సమాచారము.

Advisable, ad-vis'a-ble, *adj*. యుక్తమైన. I think this * యిది వుచితమని తోస్తున్నది.

To Advise, ad-vise', *v. a.* బుద్ధిచెప్పుట, ఆలోచన చెప్పుట. యెరుక చేసుట. he advised us of the enemy's approach శత్రుసేన సమీపించిన దని మాకు యెరుక చేసినాడు. "I wish I could * you of any change in this respect" యిందున గురించి విశేషము మరేమిన్ని లేదని తెలియచేసేటందుకు లేక పోయినదే యేమి చేతును.

Advised, ad-vis'ed, *adj*. ఆలోచనపూర్వకమైన.

Advisedly, ad-vis'ed-ly, *adv*. బుద్ధిపూర్వకముగా. ఆలోచించి, కావలెనని, వెనకముందు విచారించి.

Adviser, *n. s.* బుద్ధిచెప్పే మనిషి, ఆలోచన చెప్పే మనిషి. a medical * వైద్యుడు. a legal * లాయరు, వకీలు.

Advocacy, ad'vó-cacy, *n.s.* ప్రోద్బలము. On account of his * of their opinions వారి మతమునకు వీడు ప్రోద్బలముగా ఉండుటవల్ల

Advocate, ad'vó-cáte, *n. s.* ప్రోద్బలము చేసేవాడు. he is a great * for bathing స్నానము ముఖ్యమని వాదించేవాడు. I am no * for severity నేను క్రౌర్యము మంచిదనే వాడను కాను. or lawyer వకీలు the* general సర్కారుమంటు వకీలు. సర్కారు వకీలు.

To Advocate, ad'vó-cáte, *v. a.* వాదించుట. పక్షముగా మాట్లాడుట. I advocated his cause అతని పక్షముగా వాదించినాను, మాట్లాడినాను. he advocates bathing స్నానము ఆరోగ్యకరమని వాదిస్తాడు.

Advowson, ad-vow'son, *n. s.* గుడికి పాదరిని యేర్పరచే స్వతంత్రము.

Adytum, *n. s.* గర్భగృహము.

Adze, *n. s.* బాడిసె.

Aegle Marmelos, *n. s.* బిల్వఫలము. మారేడుపండు. Bengal quince *Be'l*.

Aera, *n. s.* శకము. the Christian * క్రీస్తియలవారి శకము.

Aerial, á-ē'ri-al, *adj*. వాయుసంబంధమైన, గాలి సంబంధమైన. the * bow ఇంద్రధనుస్సు.

Aerie or Aery, ā'er.é. *n. s.* పర్వతముమీద వుండే గూళిగూడు.

Aeronaut, ā'er-ó-nǎt, *n. s.* పొగగుమ్మటములో కూర్చొని ఆకాశమార్గముగా పొయ్యేవాడు.

Aerostation, a-er-o-sta'shon, *n. s.* పొగగుమ్మట మెక్కి పోవడము.

Aesthetic, *adj.* గోచరమైన, స్థూలమైన, దృష్టిగోచరమైన పొవయమైన, శ్రవణగోచర, దృష్టిగోచర.

Afar, a-far', *adv.* దూరముగా.

Afeard, a-ferd', *adj.* భయపడ్డ, ఝడిసిన.

Affability, af-fa-bil'i-ty, *n.s.* సౌలభ్యము, సౌమ్యము, తిన్ననిదనము, కలియగలుపు.

Affable, af'fa-ble, *adj.* సౌలభ్యముగల, సౌమ్యముగల, తిన్నని, కలియగలుపుగా వుండే.

Affably, af'fa-bly, *adv.* సౌలభ్యముగా, సౌమ్యముగా.

Affair, af-far', *n. s.* పని, కార్యము, వ్యవహారము. Affairs of state రాచకార్యములు. public affairs సర్కారు పనులు. domestic affairs యింటిపనులు. This word is used in scorn. Thus: The carriage is a poor affair. యీ బండి మంచిది కాదు, మహాబీదుగా వున్నది. పనికిమాలినది.

To Affect, af-fect', *v. a.* to act upon తగులుట, తాకుట, విరోధము చేసుట. హానిచేసుట. or to move కరిగించుట. these words affacted him యీ మాటలు వాడి మనస్సులో తాకినవి, If I take this medicine how will it * me యీ మందు తీసుకుంటే నన్ను యేమి చేసును. this does not * the question యిది ఆ యాక్షేపణకు సంబంధించదు. లగించదు. the arrival of those ships does not * the price of corn ఆ వాడలు రావడముచేత ధాన్యముయొక్క ధరకు వ్యత్యాసము చేయదు. Small type affects the eye సన్న అక్షరాలు కంటికి విరోధము చేస్తున్నవి. this climate affects the health యీ భూమి దేహానికి విరోధము చేస్తుంది. this will * his life యిది వాడి ప్రాణానికి హానిని చేసును. her curses do not * me దాని తిట్లు నాకు తాకవు, దాని తిట్లకు నాకు చింతలేదు. this affected him with fever యిది వాడికి జ్వరమును కలగ చేసింది. this medicine did not * the disease యీ మందు ఆరోగమును పట్టలేదు. he was not affected at her weeping దాని యేడ్పుకు వాడి మనసు కరగలేదు. this letter does not * the bond యీ జాబువల్ల ఆ పత్రానికి విరోధము లేదు. యీ జాబు ఆ పత్రాన్ని విరోధించదు. these papers do not * the transaction యీ దస్తావేజులు ఆ వ్యవహారమునకు సంబంధించలేదు. or to feign బేడిజము చేసుట, మారీచము చేసుట, నటించుట. he affected illness వొళ్లుకుదురులేదని మారీచము చేసినాడు. he affected to be my friend నాకు స్నేహితుడైనట్టు నటించినాడు. he affected ignorance about this యిందున గురించి యేమి యెరగనట్లు నటించినాడు.

Affectation, af-fec-ta'shon, *n. s.* (sham, pretence) బేడిజము, మారీచము, పైకి నటించడము, మాయ, వగలు, పోకిళ్ళు, వగాయలు, వొయ్యారము.

Affected, af-fect'ed, *adj.* or acted upon విరోధము చేసే, హానిచేసే. or moved, agitated కరిగిన. they who are * at this story యీ కథను విన్నందున వ్యాకులపడ్డవాండ్లు. this scale was affected even by a straw యీ త్రాసు గెడ్డిపుడకకైనా తాకనిది అనగా నిండా సున్నితమైనది. health which is * by trifles అతిసున్నితమైన దేహము. plants which are * by the rain వానచేత చెడిపోయిన చెట్లు, లేక, వానచేత రక్కొన్న చెట్లు. Eyes * by the smoke పొగలో కొట్టుబడ్డ కండ్లు. it is good to be zealously * in a good thing సత్కార్యమందు శ్రద్ధుడై ప్రవర్తించడము మంచిది. or feigned బేడిజమైన, మారీచమైన, * friendship కపటస్నేహము. An* woman కులుకులాడి, మాయలాడి, వొయ్యారి, గడ్డి. her * gait in walking దాని వొయ్యారపు నడ, కులుకునడ. * sleep దొంగనిద్ర. * sorrow నీలియేడ్పు. an * puppy పోకిళ్ళమారి. they are well * towards the government ఆ ప్రభుత్వమందు నిండా విశ్వాసము గలవారు. he is ill * towards them వాండ్లమీద ద్వేషముగా వున్నాడు.

Affectedly, af-fect'ed-ly, *adv.* బేడిజముగా, మారీచముగా, మాయగా.

Affecting, *adj.* వ్యసనకరమైన, దుఃఖకరమైన, పరితాపమైన. this is a very * story యిది మహావ్యసనకరమైన కథ. A regulation * that transaction ఆ వ్యవహారము గురించిన చట్టము.

Affectingly, *adv.* వ్యసనకరముగా, పరితాపముగా.

Affection, af-fec'shon, *n.s.* దనము, మోహము, మమత, ప్రేమ, వాత్సల్యము, విశ్వాసము దయ. a feverish * జ్వరకళ. he shewed much * towards them వాండ్లయందు నిండా విశ్వాసమును అగుపరచినాడు. mutual affection అన్యోన్య విశ్వాసము. a man devoid of natural * నిర్దయాత్ముడు. filial *, which signifies love towards a parent తలిదండ్రులమీద వుండే విశ్వాసము. paternal *, which

signifies love towards a child తలిదండ్రులకు బిడ్డలమీద వుండే విశ్వాసము, పుత్రవాత్సల్యము. fraternal * భ్రాతృవాత్సల్యము. conjugal * దారేషణము. a platonic * అనుభవము మాత్రము లేని అతివ్యామోహము, సంసర్గాపేక్షా రహిత వ్యామోహము. mental * or insanity వెర్రి. an * of the chest రొమ్మునొప్పి. a morbid * of the eyes నేత్రవిరోధము. an * of the head శిరోవ్యాధి, శిరోపద్రవము.

Affectionate, af-fec'shon-âte, *adj.* ప్రీతిగల, వాత్సల్యముగల, విశ్వాసముగల, మమతగల.

Affectionately, af-fec'shon-âte-ly, *adv.* ప్రీతిగా, దయగా, వాత్సల్యముగా, విశ్వాసముగా.

Affectioned, af-fec'shond, *adj.* దయగల, విశ్వాసముగల. kindly * దయారసము గలవాడై.

Affections, *n. s.* or passions రసములు, గుణములు, అనగా కామక్రోధాది గుణములు.

Affiance, af-fi'ance, *n. s.* నిశ్చితార్థము, పెండ్లి ముడుపు, ప్రధానము. or reliance నమ్మిక, విశ్వాసము.

To Affiance, af-fi'ance, *v. a.* నిశ్చితార్థము చేసుట, నమ్మికవుంచుట, విశ్వసించుట. he affianced his daughter to me అతని కూతురును నాకు నిశ్చితార్థము చేసినాడు.

Affidavit, af-fe-dā'vit, *n. s.* వ్రాతమూలకముగా చేసే ప్రమాణము.

Affiliation, af-fil-i-ā'shon, *n. s.* పుత్రస్వీకారము.

Affinity, af-fin'i-ty, *n. s.* సంబంధము, వియ్యము, బంధుత్వము.

To Affirm, af-ferm', *v. a.* చెప్పుట, స్థిరముగా చెప్పుట, నిర్ధారణ చేసి చెప్పుట.

Affirmable, af-ferm'a-ble, *adj.* చెప్పతగిన, రూఢమైన.

Affirmative, af-ferm'a-tive, *adj.* in grammar భావార్థకమైన, the * verb భావార్థకక్రియ. he answered in the * or he said yes అవునన్నాడు, కద్దన్నాడు. I asked him whether they were gone and he answered in the * వాండ్లు పోయినారా అని అడిగినందుకు పోయినారన్నాడు.

Affirmatively, af-ferm'a-tive-ly, *adv.* భావార్థముగా.

To Affix, af-fix', *v. a.* అంటించుట, తగిలించుట to * a seal ముద్రవేసుట. he affixed his signature చేవ్రాలు పెట్టినాడు. he affixed the paper to the wall ఆ కాకితాన్ని గోడమీద అంటించినాడు. they affixed a wrong meaning to this word యీ మాటకు అపార్థము చేసినారు.

Affix, af'fix, *n. s.* ప్రత్యయము, అంత్యప్రత్యయము. Ness & c. in goodness; badness & c.

Affixed, *adj* తగిలించిన, అంటించిన, వేసిన.

To Afflict, af-flict', *v. a.* బాధించుట, వేధించుట. he afflicted himself దుఃఖపడ్డాడు. వ్యాకులపడ్డాడు, బాధపడ్డాడు.

Afflicted, *adj.* బాధపడే. * with fever జ్వరముతో బాధపడే. he was * with blindness వాడికి నేత్రోపద్రవము కనిపించింది, గుడ్డివాడైనాడు.

Afflicting, *adj.* దుఃఖకరమైన, బాధించే.

Affliction, af-flic'shon, *n. s.* కష్టము, ఆపద, క్లేశము, బాధ, వ్యాకులము, వ్యసనము.

Afflictive, af-flict'ive, *adj.* దుఃఖకరమైన, వ్యసనకరమైన.

Affluence, af'flû-ence, *n. s.* సంపత్తు, భాగ్యము, పదవి.

Affluent, af'flû-ent, *adj.* భాగ్యవంతుడైన, ఐశ్వర్యవంతుడైన. he is in * circumstances వాడు భాగ్యవంతుడై వున్నాడు.

Affluently, *adv.* ఐశ్వర్యముగా, భాగ్యముగా.

Afflux, af'flux, *n. s.* సంపద, ప్రవహించడము.

To Afford, af-fōrd', *v. a.* యిచ్చుట, కలుగచేసుట, నిర్వహించుట, నిభాయించుట. will you * me time నాకు సావకాశమిస్తావా. I cannot * it so cheap నేను యింత చవుకగా యివ్వలేను. this afforded me an opportunity of reading the book ఆ పుస్తకమును చదవడానకు యిందువల్ల నాకు సమయము చిక్కింది. this food affords no nourishment యీ ఆహారము బలము కలగచేసేటిది కాదు. this hill affords a good view of the town యీ కొండమీదనుంచి చూస్తే ఆ పట్టణము బాగా అగుపడుతుంది. It afforded his eyes a charming treat అది వాడి కండ్లకు పండుగ అయినది. this afforded him some consolation యిది వాడికి కొంచెము వోదార్పును కలగచేసింది. this affords a reason for trusting him యిందువల్ల వాడిమాట నమ్మడానికి హేతువు కలిగినది. this field affords or yields much rice యీ పొలము వరి బాగా పండుతుంది. I cannot * the money నే నంత రూకలు

యివ్వలేను. he can afford to lose it అదిపోతే వాడికి బాధకము లేదు. the poor cannot * to buy fine clothes పేదవాండ్లు మంచిబట్టలు కొని నిర్వహించలేరు.

To Affranchise, af-fran'chise, *v. a.* విడుదల చేసుట, విమోచనము చేసుట, కాపుట.

Affray, af-frā', *n. s.* జగడము, గత్తర, కలహము.

Affrayed, *adj.* భయపడ్డ, దిగులుపడ్డ.

To Affright, af-frit'. *v. a.* బెదిరించుట, జడిపించుట, భయపెట్టుట.

Affright, af-frit', *n. s.* బెదరు, జడుపు, దిగులు, భయము.

Affrighted, *adj.* జడిసిన, బెదిరిన.

Affront, af-frunt', *n. s.* అమర్యాద, అవమానము, తిరస్కారము

To Affront, af-frunt', *v. a.* అవమానము చేసుట, తిరస్కరించుట, దేగేటట్టు చేసుట. Your letter affronted him very much నీ జాబు అతనికి నిండా అయాసమును చేసింది.

Affronted, *adj.* అయాసము పొందిన, రేగిన, అప్రమాపడ్డ. he was * at this యిందుకు ఆయాసపడ్డాడు. he thought himself * by them వాండ్లు తన్ను అమర్యాద చేసినట్టు అనుకొన్నాడు.

Affronting, *adj.* అవమానమైన, తిరస్కారమైన, అమర్యాదైన.

Affused, *adj.* పైన పోసిన, చల్లిన.

Affusion, af-fū'zhon, *n. s.* పైన పోయడము, చల్లడము.

Afield, a-fēld, *adv.* పొలములో బయట.

Afloat, a-flōt', *adv.* తేలుతూ. the ship is * ఆ వాడ తేలుతుంది. all the land is afloat ఆ నేలంతా పడి వెల్లువగా వున్నది. that transaction is still * ఆ వ్యవహారము యింకా పరిష్కారము కాలేదు. many rumours are * about this యిందున గురించి అనేక వదంతులు పుట్టివున్నవి.

Afoot, a-fŭt', *adv.* నడుమా. he came * పాదచారిగా వచ్చినాడు. the army was * all night ఆ దండు రాత్రి అంతా నడిచినది. he set the business * ఆ పనిని ఆరంభము చేయించినాడు, ఆ పనికి మొదలు పెట్టించినాడు.

Afore, a-fōre', *prep.* ముందర.

Aforesaid, a-fōre'sād, or Aforementioned, a-fōre'-men-shond, *adj.* ముందర చెప్పిన.

Aforetime, a-fōre'time, *adv.* పూర్వకాలమందు, పూర్వమందు.

Afraid, a-frād', *adj.* జడిసిన, భయపడ్డ. I was * జడిసితిని, వెరచితిని. this made them * యిందుకు జడిసిరి. I am * he is hurt వాడికి గాయము తగిలినదేమో. I am * he is gone వాడు పోయినాడేమో, I am * he will die వాడు చచ్చునేమో. I am * it is not enough అది చాలదేమో. I am * you thought so తమరు అట్లా తలచినారేమో. I am * I cannot come to-day నేడు నేను రాలేనని తోస్తుంది.

Afresh, a-fresh', *adv.* తిరిగీ, మళ్లీ, పునః.

Africa, *n. s.* ఆఫ్రికా దేశము.

Afront, a-front', *adv.* యెదురుగా యెదుట.

Aft, *adv.* వెనక, యిది సముద్రభాష. fore and * ముందూ వెనకా.

After, ăf'tĕr, *prep.* వెనక, వెంబడి, తర్వాత, పిమ్మట. * him వాడికి తర్వాత, వాడివెంట, వాడివెంబడిగా. after another manner మరి ఒక రీతిగా. they came there * him వాడు పోయిన తరువాత వాండ్లు వచ్చిరి, అతన్ని గురించి వచ్చిరి. Immediately * my arrival నేను వచ్చిన వెంటనే. the morning * the robbery ఆ దొంగతనము జరిగిన మరునాడు పొద్దయాన. In ten days * he went వాడు వెళ్ళిన పది దినములకు. I did it * the plan he gave me అతను యిచ్చిన మాదిరి ప్రకారము చేస్తిని. Five minutes * three మూడుఘంటల మీద అయిదు నిమిషములకు. the day * to-morrow యెల్లుండి. he was named * his grand father వాడికి తాత పేరు పెట్టినారు. * a time కొంచెము సేపటికి, కొన్నాళ్ళకు తర్వాత. word * word మాటమీద మాట. he is always * her యెప్పుడూ దానివెంబడి తిరుగుతూ వుంటాడు. one * another వకటికి తర్వాత వకటి, వకటి వెనక వకటి. task * task పనిమీదపని. time * time తేపకుతేప day * day ప్రతిదినము. year * year యేటాయేట, ప్రతి సంవత్సరము. man * man ప్రతిమనిషి. the day * మరునాడు.

After, ăf'tĕr, *adj.* తర్వాతి, వెనకటి, రెండో, ఉత్తర. an * thought వెనకటి తలంపు.

Afterages, ăf'tĕr-āg-ĕs, *n. s.* వెనకటి కాలము, ఉత్తర కాలము, పశ్చాత్కాలము.

Afterall, ăf-tĕr-ȃll', *adv.* మొట్టుకు, తుదకు, కడకు.

Afterbirth, *n. s.* మావి.

Afterclap, ăf'tĕr-clap, *n. s.* తర్వాత సంభవించిన అపాయము.

Aftercrop, ăf'tĕr-crop, *n. s.* రెండో భోగము, రెండో పంట.

Afterdinner, *n. s.* భోజనానంతరము.

Afterlife, *n. s.* వెనకటి కాలము, వెనకటి వయస్సు. you will be sorry for this in * యిందున గురించి అవతల యేడవబోతావు.

Aftermath, ăf'tĕr-math, *n. s.* కసువుయొక్క రెండో కోత.

Aftermost, *adj.* వెనకటి.

Afternoon, ăf-tĕr-nûn', *n. s.* మధ్యాహ్నోత్తరము, noon మధ్యాహ్నము. Forenoon మధ్యాహ్నపూర్వము. యిది శబ్దార్థము. ప్రయోగములో యిందుకు వ్యత్యాసముగా అర్థమౌతున్నది. యెట్లాగంటే. Breakfast కు తర్వాత. Dinner పర్యంతము. Morning or forenoon అంటారు, యిది వ్యవహారయోగ్యమైన కాలము. I called on him this morning నేటి దినము అయిన దర్శనానకు పోయినాను, Dinnerకు ముందు యెన్ని ఘంటలైనా సరి, morning అంటారు. Dinner కు తర్వాత, Evening అంటారు. Afternoon అంటే Dinner కు తర్వాత అస్తమాన పర్యంతము, యెవరికైతే రాత్రియప్పుడు భోజనము చేసే మర్యాద కలదో వారికి Afternoon అనే వ్యవహారము లేదు.

Afterpains, *n. s.* మావినొప్పి.

Afterpart, *n. s.* వెనకటి భాగము, ఉత్తరభాగము.

Aftertaste, ăf'tĕr-tāste, *n. s.* వెనకటిరుచి.

Afterthought, ăf'tĕr-thôt, *n.s.* వెనకపుట్టిన యోచన, తర్వాత పుట్టిన తలంపు.

Aftertimes, ăf'tĕr-timz, *n. s.* వెనకటి కాలము.

Afterwards, *adv.* తర్వాత, పిమ్మట, వెనుక, తదనంతరము.

Aga, a'ga, *n. s.* తురక సేనాధిపతి.

Again, a-gen', *adv.* మళ్ళీ తిరిగి, పునః. I did not abuse him అతన్ని నేను బదులుకు తిట్టలేదు. It is half as big * అది వకటికి వకటిన్నరంత పెద్దదిగా వున్నది. this house is as large * as the other యీ యిల్లు ఆ యింటికి రెండింతలు పెద్దదిగా వున్నది. over * మళ్ళీ ఒకసారి. * and * మాటిమాటికి, పదేపదే, మళ్ళీమళ్ళీ.

Against, a-genst', *prep.* మీద, పైన, యెదురుగా, విరుద్ధముగా, ప్రతికూలముగా. he swam * the stream ప్రవాహానికి యెదురు యీదినాడు. a charm * posion విషము దిగే మంత్రము. he set himself * us మాకు శత్రువుగా యేర్పడ్డాడు. Have this ready * to-morrow యిది రేపటికి సిద్ధముగా వుండవలెను. you must be ready * my arrival నేను వచ్చి చేరేటప్పటికి నీవు సిద్ధముగా వుండవలెను. they leaned their lances * the wall వాండ్లు యీటెలను గోడకు ఆనించినారు. he harbours ill will * me వాడు అంతర్యములో నామీద విరోధము పెట్టుకొన్నాడు. ants provide food * the rainy season చీమలు వానకాలమునకై మేతను జాగ్రతచేసి పెట్టుకొంటవి. he made a complaint * me నామీద ఫిర్యాదు చేసినాడు. a sin * god దేవుని విషయమై చేసిన పాపము. he spoke * me నాకు ప్రతికూలముగా మాట్లాడినాడు, విరోధముగా మాట్లాడినాడు. * the law న్యాయవిరోధముగా, చట్టవిరోధముగా. he laid this by * they returned వాండ్లు మళ్ళీ వత్తురని దీన్ని దాచిపెట్టినాడు, లేక, పెట్టిపెట్టినాడు. this was quite * the hair or * the grain యిది అత్యంత విరుద్ధముగా వుండెను. అత్యసహ్యముగా వుండెను. the house over * mine మా యింటికి యెదురుగా వుండే యిల్లు.

Agallochum, *n. s.* అగరుగంధపు చెక్క.

Agape, a-gâpe', *adv.* నోరుతెరుచుకొని.

Agaric, ag'a-ric, *n. s.* the mushroom కుక్కగొడుగు. Ainslie, I. 5.

Agast, *adj.* మానువడ్డ, వెంగుపడ్డ. he stood * మానై నిల్చినాడు.

Agate, ag'āte, *n. s.* వకతరహా రాయి, దీన్ని శిలావుంగరాలు మొదలైన వాటికి వేస్తారు.

Age, āge, *n. s.* వయస్సు, ప్రాయము, యీడు, ఆయుస్సు యుగము. at an early * బాల్యమందు. he was cut off in the flower of his * మంచి వయస్సులో వాడ్ని తుంచుకొని పోయినది. as you advance in * నీకు వయస్సు రాగారాగా. he is far advanced in * వాడికి నిండా యేండ్లు చెల్లింది. In the present * యీ కాలములో. In the former * పూర్వకాలములో. old * వృద్ధాప్యము. he is under * వాడికి వయస్సు రాలేదు, వ్యవహారయోగ్యమైన కాలము రాలేదు. he is of * వాడికి వయస్సు వచ్చింది. వ్యవహారదశ వచ్చింది. It is an * since I saw you నిన్ను చూచి బహు దినాలు

అయినది; I consider a day as an * during your absence నాకు నీవు లేనిదినము ఒక యుగముగా వున్నది. I have been waiting here this age ఐదు నేపటినుంచి కాచుకొని వున్నాను or ఐదుదినము లుగా కాచుకొని వున్నాను. they held that land from * to * వాండ్లు ఆ నేలను తరతరాలుగా అనుభవించిరి. the golden * కృతయుగము. the silver * త్రేతాయుగము. the brazen * ద్వాపర యుగము. the iron * కలియుగము.

Aged, āġ'ed, *adj.* వయసు చెల్లిన, ముసలి. * ten పదియేండ్లుగల. an * man ముసలివాడు. an aged woman ముసలిది. an * tree ముదురుచెట్టు.the * వృద్ధులు.

Agency, ā'ġen-ċy, *n.s.* మంత్రాంగము, మంత్రిత్వము, కర్తృత్వము, గుమాస్తాగిరి. this was effected thro, the * of his friends వాని స్నేహితుల వ్యాప కత్వముచేత యీపని తలకట్టినది. this is ascribed to his* యిది ఆతని ప్రాజాపత్యమువల్ల కలిగిన దని అంటారు. this is ascribed to preternatural * యిది ఒక ఉత్పాతమువల్ల కలిగిన దని అంటారు. a mercantile * వర్తకులు, వ్యాపారము.

Agent, ā'ġent, *n. s.* కర్త, కారకుడు. గుమాస్తా. వకీలు, వ్యవహారము చూచేవాడు, మంత్రి. he was the chief * in this business యీ పనిలో వీడు ముఖ్యుడు, ప్రముఖుడు. a free * స్వతంత్రుడు. he was a willing * in their hands వాండ్లు వాణ్ని యెట్లా ఆడిస్తే అట్లా ఆడుతూ వుండినాడు. I was an unwilling * in their hands నాకు ఇష్టము లేదు గాని వాండ్లు యెట్లా ఆడిస్తే అట్లా ఆడవలసి వచ్చింది. a mercantile *అడతిదారుడు. a chemical * సాధకము, సాధనము. * in grammar (the Nominative) కర్త.

To Agglomerate, ag-glom'ĕr-āte, *v. a.* గుండుగా చేసుట, వుంటగా చేసుట, చేర్చుట, కూర్చుట.

To Agglutinate, ag-glū'ti-nāte, *v. a.* అంటించుట

To Aggrandize, ag'gran-dīze, *v. a.* గొప్పచేసుట.

Aggrandizement, ag'gran-dize-ment, *n. s.* గొప్ప తనము, అభివృద్ధి.

To Aggravate, ag'gra-vāte, *v. a.* అతిశయము చేసుట, అధికము చేసుట. this excuse aggravates your crime యీ సాకు నీ తప్పును అతిశయము చేస్తుంది. Or to irritate, egg on to a quarrel, taunt, యెత్తిపొడుచుట.

Aggravated, *adj.* అధికమైన, అతిశయించిన. this is * injustice యిది మరీ అన్యాయము. అతి అన్యా యము.

Aggravation, ag-gra-vā'shon. *n. s.* అధికము చేయ డము, బలము చేయడము. this excuse is an * of your crime యీ సాకు నీ తప్పును మరీ అధికము చేస్తుంది.

Aggregate, ag'grė-gāte, *adj.* మొత్తమైన.

Aggregate, ag'grė-gāte, *n. s.* మొత్తము, జెరీ.

Aggression, ag-gresh'on, *n. s.* విరోధ మారంభము చేయడము, ముందుగా దుర్మార్గము చేయడము, ముందుగా చెయిమించడము.

Aggressor, ag-gress'or, *n. s.* మొదట చెయిమించిన వాడు, మొదట నోరుమించినవాడు, కలహ మారం భము చేసినవాడు.

To Aggrieve, ag-grēve', *v. a.* దుఃఖపెట్టుట. బాధిం చుట.

Aggrieved, ag-grēvd', *adj.* దుఃఖపడ్డ, అన్యాయము పొందిన.

Aghast, a-gâst', *adv.* ఆశ్చర్యపడి, బెరగుపడి. at these words he stood * యీ మాటలు విని మూనై నిలిచిపోయినాడు.

Agile, aġ'ile, *adj.* లాఘవముగల, చులకనైన, చురుకు గల. stags are very * లేండ్లు బహు లాఘవము గలవి.

Agility, a-ġil'i-ty, *n. s.* లాఘవము. with * లాఘ వముగా, చివుక్కున, చంగున.

Agio, ā'ġi-ȯ, *n. s.* వట్టము.

To Agitate, aġ'i-tāte, *v a.* కదిలించుట, కలియ బెట్టుట, కలవర బెట్టుట. this news agitated him యీ సమాచారముచేత కలవరపడ్డాడు. When they agitated this matter యీ సంగతిని వాండ్లు కది లించి నప్పుడు.

Agitated, *adj.* కదిలించిన, కలియబెట్టిన, కలవరపడ్డ.

Agitatedly, *adv.* కలవరముగా, తొందరగా.

Agitation, aġ-i-tā'shon, *n. s.* కదలడము, ఆల్లాటము, తొందర, కలవరము, అల్లోలకల్లోలము. In conse-quence of the * of this subject యీ సంగతిని కలియబెట్టినందువల్ల.

Agitator, aġ'i-tā-tor, *n. s.* కదిలించేవాడు, కలియ బెట్టేవాడు, ఎచ్చరించేవాడు.

Ago, a-gō', *adv.* కిందట, మునుపు, ముందర. Two or three days * రెండు మూడు దినాలకిందట, రెండు

మూడు దినాలకు ముందర. long * బహు దినాల కిందట, వానాసేపుకు ముందర.

Agog, a-gog', *adv.* ఆతురముగా, అభిలాషగా. these words set him * to go there యీ మాటలచేత వాడికి అక్కడికి పోవలెనని ఆతురము పుట్టినది. what makes you so * to abuse people మనుష్యులను తిట్టడానకు నీకింత వదటమేమి.

Agoing, a-gō'ing, *adv* పోతూ, చేస్తూ. he set the watch * ఆ గడియారమును తిరిగేలాగు చేసినాడు.

To Agonize, ag'ō-nīze, *v. a.* వేధించుట, బాధించుట, పీడించుట. this agonizing intelligence యీ దుఃఖకరమైన సమాచారము.

To Agonize, ag'ō-nize, *v. n.* వేదనపడుట, బాధపడుట. సంకటపడుట. But అల్లాడుట is the exact word.

Agony, ag'ō-ny, *n. s.* వేదన, యాతన, సంకటము, బాధ. the mortal * మరణవేదన.

Agrarian, a-grā'ri-an *adj.* పొలమును గురించిన, క్షేత్రవిషయమైన.

To Agree, a-grēe', *v. n.* ఒప్పుకొనుట, సరిపడుట, పొసగుట, గిట్టుట. they do not * well వాండ్లకు ఒకరికొకరికి పొసగదు. he did not * with us వాడికి మాకు సరిపడలేదు, గిట్టలేదు. this place does not * with him or with his health యీ భూమి వాడి వొంటికి సరిపడలేదు. we at last agreed upon one thing తుదకు ఒకటికి సమ్మతించినాము. the day is agreed on దినము యేర్పడ్డది, దినము కుదిరింది.

Agreeable, a-grēe'a-ble, *adj.* అనుగుణ్యమైన, తగిన, మనోజ్ఞమైన, యింపైన. this conduct was * to orders యిట్లా చేసినది, ఆజ్ఞకు అనుగుణ్యముగా వుండినది. If you are * we will go (this is base English for "if you are willing") నీవు మెచ్చితే మేము పోతాము. They were not * మెచ్చలేదు.

Agreeableness, *n. s.* ఇంపు. మనోజ్ఞత, పొంకము. from the * of this situation యీ స్థలము యొక్క రమ్యతవల్ల.

Agreeably, a-grēe'a-bly, *adv.* అనుగుణ్యముగా, రమ్యముగా. * to your orders తమ ఆజ్ఞ ప్రకారము. we were * surprized at his return అతడు తిరిగి వచ్చినాడు యిందుకు మేము ఆశ్చర్యపడి సంతోషించినాము.

Agreed, *adj.* ఇమిడిన, సరిపడిన, పొసగిన, గిట్టిన.

Agreement, a-grēe'ment, *n. s.* ఒడంబడిక, సమాధానము, పొందిక, ఇమిడిక. they came to an * సమాధాన పడ్డారు.

Agricultural, *adj.* వ్యవసాయ సంబంధమైన, సేద్య సంబంధమైన.

Agriculture, ag'ri-cul-tūre, *n. s.* కృషి, వ్యవసాయము, సేద్యము.

Agriculturist, *n. s.* కృషిచేసేవాడు. వ్యవసాయము చేసేవాడు, సేద్యము చేసేవాడు.

Aground, a-groūnd', *adv.* దరితట్టి, యెటూ తోచక. the ship ran * ఆ వాడ గట్టుతట్టినది. I am quite * regarding this యిందున గురించి యెటూ తోచక వున్నాను.

Ague, ā'gūe, *n. s.* చలిజ్వరము.

Aguish, ā'gū-ish, *adj.* చలిజ్వరముగల. I feel * to-day నాకు నేడు చలిజ్వరము తగిలినది. this is an * place యిది చలిజ్వర భూమి.

Ah, â, *interj.* అకటా, అయ్యో, అబ్బా

Aha, ă-hâ', *interj.* అహహ, ఓహో.

Ahead, a-hed', *adv.* ముందుమించి, ముందర. to send * ముందుగా సాగనంపుట, they were * వాండ్లు ముందుగా సాగివుండిరి. that ship was * of us మా వాడలకు ఆ వాడ ముందు మించిపోయి వుండినది.

To Aid, ād, *v. a.* సహాయము చేసుట. ఉపకారము చేసుట ఆదరించుట.

Aid, ād, *n. s.* సహాయము, ఉపకారము. ఆదరణ. medical * వైద్యము, చికిత్స.

Aid-de-camp, ād'dē-cāng, *n. s.* యేడికేంపు. అనగా. Governor, Commander-in-Chief వీర్ల యొక్క హస్తకుడు, యీ వుద్యోగములో తమ స్నేహితులు లేక, బంధువుల యొక్క కొమాళ్ళను పెట్టుకొంటారు, నిజానుచరుడని చెప్పను.

Aigrette, *n. s.* తురాయి. made of feathers పక్షి రెక్కలతో చేసిన తురాయి. set with precious stones రాళ్ళ తురాయి.

To Ail, āl, *v. a.* నొప్పిచేసుట, బాధించుట, పీడించుట, something ails him that he cannot sit still వాడి వొంటికి యేమో వచ్చింది వాడు కుదురుగా కూర్చుండలేదు. what ails him వాడికి వొళ్లు యేమి. Nothing ails me నా వొళ్లు యేమిలేదు. what ailed you to tell him వానితో చెప్పడానికి నీకు యేమి రోగము, నీకేమి పట్టింది.

Ailing, āl'ing, *adj.* నలుకువగా వుండే, రోగముగా వుండే, వ్యాధిగా వుండే.

Ailing, āl'ing, *n. s.* రోగము, నలి, నలుకువ.

Ailment, āl'ment, *n. s.* రోగము, నలుకువ, వ్యాధి.

To Aim, ām, *v. n.* and *v. a.* లక్ష్యము పెట్టుట, గురి పెట్టుట, యత్నపడుట. when you * your gun you must hold it properly నీ తుపాకిని గురిపెట్టేటప్పుడు క్రమముగా పట్టవలెను. what are you aiming at నీ యత్నమేమి. these words * at you యీ మాటలు నిన్ను గురించినవి. he aimed at the bird but shot the beast పక్షిమీద గురి పెట్టి మృగమును వేసినాడు

Aim, ām, *n. s.* లక్ష్యము, గురి, మూటి. or view యత్నము, ఉద్దేశ్యము what is your * in writing this letter to him యీ జాబును అతనికి వ్రాయడములో నీ యత్నమేమి. he took * at the bird ఆ పక్షిమీద గురిపెట్టినాడు.

Aimless, *adj.* లక్ష్యము లేని, ఉద్దేశ్యము లేని.

Air, ār, *n. s.* గాలి, వాయువు, ఆకాశము. he walked upon his hands with his legs in the * కాళ్ళు పైకి యెత్తుకొని, చేతులతో నడచినాడు. or mien ముఖజాడ, పోలిక. he shews great airs or he gives himself airs అహంకరిస్తాడు, పోకిళ్ళు పోతాడు. as light as * అతిలాఘవమైన. when the story got * యీ కథ బయట పడ్డప్పుడు. in music రాగము.

To Air, ār, *v. a.* ఆరబెట్టుట, గాలికి ఆరబెట్టుట, గాలి పోకనిచ్చుట. he aired the wet paper by the fire అతడి కాగితమును సెగన కాచినాడు.

Aired, *adj.* ఆరబెట్టిన, గాలికి ఆరబెట్టిన, యెండబెట్టిన damp paper * at the fire సెగన కాచిన తడికాకితము.

Airily, ār'i-ly, *adv.* ఉల్లాసముగా.

Airiness, *n. s.* గాలికి తెరపగా వుండడము. or gaity ఉల్లాసము. on account of the * of this room యీ యిల్లు గాలికి తెరపై నందున.

Airing, ār'ing, *n. s.* గాలికి ఆరబెట్టడము, గాలి పోక నివ్వడము. or jaunt గాలిసవారి, ఒలాతడము. he gave the books an * ఆ పుస్తకములను గాలికి ఆరబెట్టినాడు.

Airpump, ār'pump, *n. s.* వాయుయంత్రము.

Airt, (Scotch : a point of the compass) దిక్కు. all the airts the wind can blow అష్టదిక్కులు.

Airy, ār'y, *adj.* గాలికి తెరపగా వుండే. an * house గాలికి తెరపగా వుండే యిల్లు. thin or light తేలికైన, సన్నని. an * diet స్వల్పాహారము. * notions నిరాధారమైన తలంపు, ఒట్టి తలంపు.

Aisle, Īle, *n. s.* పక్కసాలు, అనగా మూడాగుడి మూడు సాలులుగా వుంటుంది. నడిమిసాలు nave అనబడుతున్నది. పక్కసాలు aisle అనబడుతున్నది.

Ait, āt, *n. s.* దివ్వ, లంక.

Ajar, *adv.* ఓరవాకిలిగా. the door was * ఆ తలుపు ఓరవాకిలిగా వుండినది.

To Ake, *v. n.* నొప్పుట, పీపులుతీసుట నకుపుట, See To Ache.

Akin, a-kin', *adj* సంబంధమైన, తుల్యమైన, సమానమైన. they are * to us వారు మాకు రక్తసంబంధులు this is * to theft యిది దొంగతనానికి సమానమైనది. Telugu is * to Canarese తెలుగు కన్నడానకు నిండా చేరిక.

Alabaster, al'a-bas-tĕr, *n. s.* అతిశుభ్రమైన, సున్నటి తెల్ల రాయి, దీనితో ప్రతిమలు చేస్తారు her * hand దాని తెల్లని చెయ్యి.

Alack, a-lack', *interj.* అయ్యో, అకటా.

Alackaday, a-lack'a-dā, *interj.* అయ్యో, అకటా,

Alacrity, a-lac'ri-ty, *n. s.* ఉల్లాసము, సంతోషము.

Alamode, a-la-mōde', *adv.* సరసముగా,

Alarm, a-lârm', *n. s.* భయము, దిగులు, గాబరా, అపాయమును తెలియచేయడము. I entertain no * for him అతన్ని గురించి నాకు భయము లేదు. or tumult అల్లరి, గత్తర. On his giving the * of fire నిప్పు అంటుకొన్నదని వాడు అరిచేటప్పటికి. he gave the * of the enemy's approach యిదుగో శత్రువులు వచ్చినారని అరచినాడు. I gave him the * వాడికి యెచ్చరిక చేసినాను. he sounded an * సన్నద్ధులు కమ్మని ఢాంకా వూదినాడు.

To Alarm, a-lârm', *v. a.* భయపెట్టుట, ఎచ్చరిక చేసుట.

Alarmed, *adj.* భయపడ్డ. they were * by the watchman తలారివాడు వాండ్లకు యెచ్చరిక చేసినాడు.

Alarming, a-lârm'ing, *adj.* భయంకరమైన, భయజనకమైన.

Alarmingly, *adv.* భయంకరముగా, భయజనకముగా..

Alarum, a-lar'um, *n. s.* ఎచ్చరిక చేసే తుత్తారా, ఎచ్చరిక చేసే గడియారము.

Alas, a-läs', *interj.* అయ్యో, అక్కటా, పాపము.

Alb, alb, *n. s.* పాదిరి తొడుక్కునే వక తరహా తెల్ల వుడుపు.

Albacore, *n. s.* లోనసముద్రములో వుండే ఒక తరహా చేప.

Albatross, *n. s* సముద్రమందు సంచరించే ఒక తరహా బ్రహ్మాండమైన పక్షి.

Albeit, ăl-bē'it, *adv.* అయినప్పటికిన్ని.

Albino, *n. s.* పుట్టుపాప.

Albion, *n. s.* ఇంగ్లండుదేశము, యిది కావ్యమందు వచ్చే శబ్దము

Albugo, *n. s.* కనుగుడ్డుమీద వడే పుష్పు

Album, *n. s.* ఒక తరహా పుస్తకము.

Alcaid, al-cād', *n. s.* కాజీ, తురక న్యాయాధిపతి.

Alcalde, *n. s.* కాజీ, తురక న్యాయాధిపతి.

Alchymical, *adj.* రసవాద సంబంధమైన.

Alchymist, al'ky-mist, *n. s.* రసవాదము తెలిసిన వాడు.

Alchymy, al'ky-my, *n. s.* రసవాదము, బంగారు చేసే విద్య.

Alcohol, al'co-hol (spirit), మద సారము మద్యము లోని సారాంశము.

Alcoran, al'co-ran, *n. s* కురాను, తురక వేదము.

Alcove, al-cōve, *n. s.* శయనాగారము.

Alder, âl'dĕr, *n. s.* వృక్షవిశేషము.

Alderman, âl'dĕr-man, *n. s.* పెద్దశెట్టి, పట్టణము కిమల ఒక తరహా Magistrate అధికారము కద్దు.

Ale, āle, *n s.* ఒక తరహా బీరుసారాయి.

Alehouse, āle'house, *n. s.* కల్లు అంగడి.

Alembic, a-lem'bic, *n. s* బట్టి.

Alert, a-lert', *adj.* జాగరూకతగల, చురుకైన. I wish you would be more * నీవు పరాకుగా వుండ రాదు. he was not on the * వాడు అజాగ్రతగా వుండినాడు, వాడు యేమరి వుండినాడు.

Alertly, *adv.* అజాగ్రతగా, చురుకుగా.

Alertness, జాగ్రత, చురుకు.

Alewife, *n. s.* కల్లు అమ్మేటిది.

Alexander, *n. s.* అలెగ్జాండర్ అనే రాజు.

Alexandrine, al-egz-an'drine, *n. s.* ఛందస్సులో వింటా నిడివిగా వుండే ఒక తరహా చరణము.

Algebra, al'ġē-bra, *n. s.* బీజగణితము.

Algebraical letters, al-ġē-brā'ic-al, *n. s.* బీజగణిత అక్షరములు.

Algebraist, al-ġē-brā'ist, *n. s.* బీజగణితజ్ఞుడు.

Alias, ā'lyas, *adv.* అథవా, కాకుంటే. his name is Ramaya * Rangaya వాడికి రామయ్య అనిన్ని, లేక, రంగయ అనిన్ని పేర్లు గలవు.

Alibi, *n. s.* మరివకచోట వుండడము, స్థలాంతరమందు వుండడము. he proved an * అపని జరిగినప్పుడు తాను స్థలాంతరమందు వున్నట్టు రుజువు చేసినాడు.

Alien, āl'yen. *n.* s. పరుడు, అన్యుడు.

Alienable, āl'yen-able, *adj.* పరాధీనము చేయతగ్గ. దానాదివినిమయములకు అర్హమైన. these lands are not * యీ నేలలు దానాదివినిమయములకు యోగ్యమైనవి కావు.

To Alienate, āl'yen-āte, *v. a.* తిప్పుట, పరాధీనము చేసుట, మనస్సు విరుచుట. they alienated him from me అతనికి నామీద మనస్సు విరిగేటట్టు చేసినారు.

Alienated, *adj.* తిప్పబడ్డ, పరాధీనమైన. the money was * ఆ రూకలు పరాధీనమైనవి. his affections were * వాడి మనస్సు విరిగింది, వాడి దయ తప్పింది.

Alienation, ā-lyen-ā'shun, *n s.* పరాధీనము మనస్సు విరగడము. * of mind చిత్తభ్రమ, బుద్ధిచాంచల్యము, on account of the * of the money ఆ రూకలు పరాధీనమైనందున.

To Alight, a-līt', *v. a.* దిగుట వాలుట.

Alight, a-līt', *adv.* రగులుతూ, మండుతూ. the fire is still * ఆ నిప్పు యింకా రగులుతూ వుంది. the candles are * దీపాలు మండుతూ వున్నవి.

Alike, a-like', *adv.* సరిగా, సమానముగా. these two things are * యీ రెండూ ఒకటే పోలికగా వున్నవి.

Aliment, al'i-ment, *n. s.* ఆహారము.

Alimental, al-i-ment'al, *adj.* ఆహారమును గురించిన.

Alimentary, al-i-ment'a-ry, *adj* భోజనసంబంధియైన. any * matter ఆహారము. the * canal, meaning, the bowels, *n. s.* పేగులు, అంత్రములు, కడుపు.

Alimony, al'i-mon-y, *n. s.* మొగుణ్ని విడిచి నిర్దోషురాలుగా వుండే భార్యకు పెట్టిన జీవనాంశము.

Aliquot part, al'i-quot pârt, *n.s.* మిగలక సరిపాలు పొయ్యే అంశము, అంటే ౨ కి ౧, ౬-౮-౧౬ సరిపాలు పొయ్యే అంశము.

Alive, a-live', *adj.* జీవముతో వుండే. he caught it * దాన్ని ప్రాణముతో పట్టుకొన్నాడు. would any man * have believed it దీన్ని ఒక ప్రాణి నమ్మునా. the cloth is all * with fleas ఆ గుడ్డ పేనులతో నిండి వున్నది. I am perfectly * to what you intend నీవుచేసే యత్నానికి నేను సిద్ధముగా వున్నాను. he is not * to the folly of his conduct వాడు చేసిన పిచ్చితనము వాడికి బాగా తెలియలేదు. he is not * to his own interests తన మేలును గురించి తాను జాగ్రత లేకుండా వున్నాడు. All the town is * about this feast యీ వుత్సవాన్ని గురించి వూరంతా దడదడలుగా వున్నది, వుత్సాహముగా వున్నది.

Alkalescent, al-ka-les'cent, *adj.* క్షారసంబంధమైన.

Alkali, al'ka-li, *n. s.* కారము, క్షారము. సౌవర్చలవణము.

Alkaline, al'ka-line, *adj.* క్షారసంబంధమైన.

All, âll, *adj.* అంతా, అన్ని, యావత్తు, సర్వమై, సమస్తమైన. * and sundry పిన్నాపెద్దా. By * means అన్నివిధాల. with * his wit వాడింత తెలిసినవాడై యుండిన్ని. he is lord of * ఆయనే సర్వేశ్వరుడు. * night రాత్రిఅంతా. * yesterday నిన్నటి దినమంతా. One and all అందరున్ను. after * మెట్టుకు, తుదకు, at * యెంత మాత్రము. * I pray for is this నేను వేడుకొనేదంతా యిదే. this is * I know నాకు తెలిసినది యింతే, యింతకు మించి నేను యెరగను. I am wet * over నేను శుద్ధముగా తడిసినాను, బొత్తిగా తడిసినాను. * through the country దేశములోనంతా. he was * in * to me అతడే నాకు దిక్కుగా వుండెను. her son is * in all to her ఆమెకు కొడుకే ప్రపంచము, అతిముఖ్యము. * at once I saw him coming యింతలో అతడు రావడము చూస్తిని. he was crawling on*fours దోగాడుతూ వుండినాడు. to gamble at * fours ఒకతరహా జూదమాడుట. they lost their * వారి యావత్తు సొత్తున్ను పోయినది. he left his * to us వాడి యావత్తు సొత్తున్ను మాకిచ్చి చచ్చినాడు. In * there were two hundred men వుండినదంతా యిన్నూరుమంది. * hail! శుభము శుభము.

To Allay, al-lā', *v. a.* ఉపశమనము చేసుట, శాంతి చేసుట, ఆర్పుట, మాన్పుట. this allayed the pain యిందుచేత నొప్పి తగ్గింది. మట్టుపడింది.

Allayed, *adj.* ఉపశమించిన, మట్టుపడ్డ, అణిగిన.

Allegation, al-lė-gā'shon, *n. s.* రూఢముగా చెప్పిన మాట. స్థిరముగా చెప్పిన మాట. or excuse సాకు, బహానా, పరిహారము.

To Allege, al-lege', *v. a.* చెప్పుట.

Alleged, *adj.* చెప్పిన, అన్న. the letter he is * to have sent అతడు పంపినానన్న జాబు. he is * to have consented అతను వొప్పినాడట.

Allegiance, al-lē'gance, *n. s.* ఆజ్ఞాధారకత్వము. I charged him on his * to follow me నీవు నాతో కూడా రాకుంటే నీకు రాజుమీద ఆన వున్నదన్నాను. She broke her * to her husband మొగుడి ఆజ్ఞను తోసివేసింది.

Allegorical, al-lė-gor'ic-al, *adj.* రూపకముగా వుండే.

Allegorically, *adv.* రూపకముగా.

To Allegorize, al'lė-gȯ-rize, *v. n.* రూపకముగా చెప్పుట.

Allegory, al'lė-gor-y, *n. s.* రూపకాలంకారము.

Allegro, al-lē'grȯ, *n. s.* ఒకతరహా దరువు. ద్రుత వాద్యము.

Allelujah, al-lė-lû'ya, *n. s.* కొన్ని కీర్తనలలో ప్రయోగించే పదము. మంగళము. జయజయదేవ అన్నట్టు.

To Alleviate, al-lē'vi-āte, *v. a.* ఉపశమనముచేసుట, శాంతిచేసుట, లఘువుచేసుట.

Alleviation, al-lė viā'shon, *n. s.* ఉపశమనము, ఉపశాంతి.

Alley, al'iė, *n. s.* సందు. A blind * ముట్టుసందు, * at marbles పెద్దగోలిగుండు.

Alliance, al-lī'ance, *n, s.* సంబంధము, చుట్టరికము. * by marriage వియ్యము. * with a foreign king విహితము, వొద్దిక.

Allied, *adj.* సంబంధము చేసిన, కలుసుకొన్న. కూడుకొన్న. the * kings ఒకటిగా కూడుకొన్న రాజులు, ఒకరి కొకరు సహాయముగా వుండే రాజులు. See To Ally.

Allies, *n. s.* విహితులు, అనుకూలులు, సహాయులు.

Alligation, al-li-gā'shon, *n. s.* గణితశాస్త్రములో వక సూత్రనామము.

Alligator, al-li-gā'tor, *n. s.* మొసలి, మకరి.

Alliteration, al-lit-er-ā'shon, *n. s.* ప్రతిశబ్దమునకు మొదట వచ్చిన అక్షరమే రావడము. as Beware of the Bear of Bradwardine.

Allknowing, *adj.* సర్వము యెరిగిన, సమస్తము తెలిసిన.

Allodium, *n. s.* స్వతంత్రము, మిరాశి.

To Allot, al-lot', *v. a.* విధించుట, నిర్ణయించుట, నిశ్చయించుట.

Allotted, *adj.* విధించిన, నిర్ణయించిన, నిశ్చయించిన.

Allotment, al-lot'ment, *n. s.* నిర్ణయము, విధి, భాగము, విభాగము.

To Allow, al-low', *v. a.* అంగీకరించుట, ఒప్పుకొనుట, యిచ్చుట. they allowed me ten rupees a month for this యిందున గురించి నెలకు పది రూపాయలు నాకు తెలవిచ్చినారు. why did you * him to go there వాణ్ని అక్కడ యేల పోనిచ్చినావు. I * that I am his brother but why am I to pay this money నేను అతని తమ్ముణ్ని సరే గాని నేను ఆ రూకలు యివ్వవలసినది యెందుకు. will you * that I am your master నీకు నేను యజమానుణ్ని అవునా కాదా. If you pay me the principal I will * the interest నీవు అసలు చెల్లిస్తివా వడ్డి విడిచిపెట్టుతాను. తోసివేస్తాను. you must * for my being a stranger నేను కొత్తవాణ్ని గనుక మీరు మన్నించవలసినది. I will buy the horse but you must * me for the saddle గుర్రాన్ని కొనుక్కొంటాను గాని వల్లము నాకు వూరికె యివ్వవలెను. Do you * of this యిట్లా చేయనిస్తావా. such language is allowed of in women యిట్లా అనడము స్త్రీలకు సహజము. Calidasa has an allowed superiority over other poets యితర కవులకన్నా కాళిదాసు అతిశ్రేష్ఠుడని ప్రసిద్ధము.

Allowable, al-low'a-ble, *adj.* ఒప్పుకోతగిన, అంగీకరించ తగిన, న్యాయమైన. his joy at this was very * యిందును గురించి వాడు సంతోషపడవలసినది సహజమే. న్యాయమే.

Allowably, *adv.* సహజముగా, తగినట్టుగా.

Allowance, al-low'ance, *n. s.* admission అంగీకారము. or deduction తోసియివ్వడము. you must make allowances for his youth పసివాడని మన్నించవలసినది. In this bargain he made me an * of ten rupees యీ బేరములో నాకు పది రూపాయలు తోసి యిచ్చినాడు. Pension భరణము, జీతము, వర్తన, గ్రాసము. the beggars received their * బిచ్చగాండ్లు తమ వర్తనము తీసుకొన్నారు. these men are on full * the others are on short * వీండ్లకు నిండు జీతము దొరుకుతున్నది కడమవాండ్లకు అర్ధగ్రాసము దొరుకుతున్నది. the government give him even horse * సర్కారువారు అతనికి గుర్రపు తెలవులు సహితము యిప్పిస్తున్నారు.

Alloy, al-lŏy', *n. s.* వెండి బంగారు వీటిలో కలిపే రాగి, సీసము మొదలైనవి. happiness without * నిష్కల్మషమైన సుఖము.

To Alloy, al-lŏy', *v. a.* మట్టము చేసుట, కలపడము చేసుట, వన్నె తక్కువ చేసుట.

Alloyed, *adj.* కలపడమైన, మట్టమైన, వన్నెతక్కువైన, * gold మట్టబంగారు. * silver కందువెండి. unalloyed gold అపరంజి unalloyed silver చొక్కమైన వెండి.

Allsouls, *n. s.* ఒక పండుగ.

Allspice, *n. s.* మిరియమువంటి వక తరహా సంభార ద్రవ్యము.

To Allude to, al-lūde', *v. a.* సూచించుట, ఉద్దేశించుట. the story that he alluded to వాడు సూచించిన కథ. Do you know what he alludes to వాడి వుద్దేశ్య మేమో నీకు తెలుసునా.

To Allure, al-lūre', *v. a.* ఆకర్షించుట, మోహింపచేసుట, మరులు కొలుపుట, రుచిచూపి యీడ్చుకొనుట. a bait allures fish యెర చేపలను ఆకర్షించును. the dog was allured by the thieves to leave his master దొంగలు ఆ కుక్కకు రుచిచూపి దాని యజమానుణ్ని విడిచి అవతలికి పొయ్యేటట్టు చేసినారు. I was allured by his promises అతని మాటలకు మోసపోతిని.

Allurement, al-lūre'ment, *n. s.* తీపి, సరసత, ఆకర్షకము, ఆశకొలిపేటిది, వ్యామోహజనకమైనది. she had many allurements దానియందు అనేక విలోభనములు వుండినవి, దానియందు అనేక సరసతలు వుండినవి. she used many allurements to him in vain వాడి దగ్గెర దాని తసుకులు పనికిరాలేదు.

Alluring, *adj.* ఆకర్షకమైన, మనోహరమైన, మనోజ్ఞమైన, మరులుకొలిపే, మోహజనకమైన.

Alluringly, *adv.* ఆకర్షకముగా, మనోహరముగా, మోహజనకముగా.

Allusion, al-lū'zhon, *n. s.* గురించినది, సూచన, జాడ. In our conversation he made no * to the marriage మా సంభాషణలో ఆ పెండ్లి యొక్క సూచనను వాడు యెత్తలేదు.

Allusive, al-lū'sive, *adj.* సూచకమైన.

Allusively, *adv.* సూచనగా.

Alluvial, al-lū'vi-al, *adj* ప్రవాహమువల్ల కలిగిన. * soil వొండు.

Alluvium, al-lū'vi-um, *n. s.* వొండు.

To Ally, al-ȳ', *v. a.* కూర్చుట చేర్చుట, సంబంధము చేసుట. he allied himself to our family మాతో సంబంధము చేసినాడు, వియ్యమందినాడు. five allied powers attacked France అయిదుమంది రాజులు వకటిగా కూడుకొని ఫ్రెంచిదేశము మీదికి పోయి పడ్డారు. this is allied to robberry దీన్ని దొంగతన మనవచ్చును.

Ally, al-lȳ', *n. s.* సహాయుడు సంబంధుడు they were allies వాండ్లు కలుసుకొని వుండిరి the allies కలుసుకొని వుండేవాండ్లు.

Almanack, âl'ma-nack, *n. s.* పంచాంగము.

Almighty, ăl-mit'y. *adj.* సర్వశక్తుడైన. the * or God * or * God సర్వశక్తుడు, దేవుడు.

Almirah, *n. s.* అల్మారా. See Press or Cabinet (the word is Portugueze).

Almond, â'mond, *n. s.* బాదాము బాదాముపప్పు * tree బాదామిచెట్టు. * cake made with almonds బాదాముపప్పు వేసి చేసిన ఫలహారము.

Almonds, â'monds, *n. s.* of the throat గొంతు కాయలు, యివి బలుబు చేస్తే పుబ్బుతవి.

Almoner, âl'mō-nĕr. *n. s.* రాజధర్మమును విచారించే వుద్యోగస్థుడు.

Almost, ăl-mōst'. *adv.* కొంచెము తక్కువ, దరిదాపు, దరిదాపుగా. * one month కొంచెము తక్కువ ఒక నెల. he is * dead కొనప్రాణముతో వున్నాడు, మృతప్రాయుడై వున్నాడు. * half అరవాసి It is * finished ముగియవచ్చినది. a fruit which is * ripe దోరపండు. he is an * Christian వాణ్ని క్రీస్తియుడగా దనవచ్చును.

Alms, âms, *n. s.* భిక్షము, ధర్మము. తిరిపెము. he subsisted on * ముష్టి యెత్తుకొని జీవించినాడు. * box వుండి, * deed ధర్మము.

Almshouse, âms'hoûse, *n. s.* సత్రము, ధర్మశాల, గంజిదొడ్డి.

Almug, *n. s.* శేకుచెట్టువంటి ఒక వృక్ష విశేషము.

Aloe, *n. s.* the plant కలబంద. the hedge * plant బ్రహ్మరాకాసిచెట్టు, బాగనారచెట్టు.

Aloes, al'ōs, *n. s.* the drug మూసాంబరము. a precious wood అగరుచెక్క. (గంధరసము SNT).

Aloft, a-loft', *adv.* పైన, పైగా, మీదుగున. from * పైనుంచి.

Alone, a-lōne', *adv.* ఒంటిగా ఏకాంతముగా. leave it * అది వుండేటట్టు వుండనీ. దాని జోలికి పోక. let me * నా జోలికి రావద్దు, నన్ను ఒంటవద్దు. or only మాత్రమే. we * did this మేము మాత్రమే చేస్తిమి I know this * యిది మాత్రమే నాకు తెలుసును యింతకు మించి నే నే మెరగను.

Along, a-long', *adv.* కూడా, వెంట, వెంబడిగా. he went * the shore తీరము వెంబడిగా పోయినాడు. come * రా, నడువు. కూడారా. go * పో, నడువు. కూడాపో Read * పూరికె చదువుతూ పో. I went * with him అతనితో కూడా పోతిని, వెంటపోతిని. all * I knew this would happen యిది యిట్లా జరుగపోతుం దని నాకు మొదటినుంచి తెలుసును. * side పక్కన, వాడిపక్కన యిది వాడ ఛాయ.

Aloof, a-lûf', *adv.* దూరాన, తొలిగి, వొదిగి. they stood * తొలిగివుండిరి, దూరముగా వుండిరి.

Aloud, a-loŭd', *adv.* బిగ్గర ఘట్టిగా.

Alpha, al'fa, *n. s.* గ్రీకుభాషలో అకారము. Omega దీర్ఘ ఓకారము, యివి గ్రీకు లిపిలో మొదటి కడపటి అక్షరము.

Alphabet, al'fa-bet, *n. s.* వర్ణమాల, అక్షరసమామ్నాయము. An * of logic తర్కసంగ్రహము, తర్కమునుయొక్క ప్రారంభము An * of electricity విద్యుచ్ఛాస్త్ర సంగ్రహము అనగా ఆ శాస్త్రప్రారంభము. He scarcely knows the * of law. ధర్మశాస్త్రసంగ్రహము సహితం వాడికి తెలియదు. ధర్మశాస్త్రము యెట్టిదో వాడికి తెలియదు.

Alphabetical, al-fa-bet'ic-al, *adj.* అక్షరక్రమమైన.

Alphabetically, *adv.* అక్షరక్రమముగా.

Alpine, *adj.* కొండలుగలిగిన. * country కొండలుగలిగిన దేశము. in the * regions of India పర్వత ప్రదేశములందు.

Alps, *n. s.* మహత్తైన పర్వతము. the * of India హిమవత్పర్వతము.

Already, ăl-red'y, *adv.* అప్పుడే. మునుపే పూర్వమే. In the year * mentioned పైన చెప్పిన సంవత్సరములో. I have * told you నీతో మునుపే చెప్పియున్నాను.

Also, âl'só, *adv.* కూడా, సహితము, మరిన్ని, యిది గాక. this * యిదిన్ని. I * నేనున్ను. he came here * యిక్కడికిన్ని వచ్చినాడు, వాడున్ను వచ్చినాడు.

Altar, âl'tar, *n. s.* బలిపీఠము, హోమగుండము.

To Alter, âl'tĕr, *v. a.* మార్చుట, వ్యత్యాసపరచుట, దిద్దుట. he altered my letter నేను వ్రాసిన జాబును దిద్దినాడు. he altered my coat నా చొక్కాయను వేరే విధముగా కుట్టినాడు. he has altered his hour of going to bed వాడికి నిద్రపోయేవేళను తప్పించి వేరే వేళను నియమించుకొన్నాడు. he has now altered his hand writing వాడు అక్షరాలు యిప్పుడు వేరే విధముగా వ్రాస్తాడు.

To Alter, âl'tĕr, *v. n.* మారుట, మారిపోవుట, వ్యత్యాసపడుట. his countenance altered వాడి ముఖము మారినది. his health altered for the better వాడి వొళ్లు కొంచెము గుణముగా వున్నది. his health altered for the worse వాడి వొళ్లు కొంచెము అవగుణముగా వున్నది.

Alteration, âl-tĕr-â'shon, *n. s.* మార్పాటు, వ్యత్యాసము, భేదము, వికారము, దిద్దుబాటు, సవరణ. what * shall I make నేనేమి దిద్దేది.

Alterative, âl'tĕr-a-tive, *n. s.* భేదికమైనది.

To Altercate, *v. a.* వాదించుట, పోట్లాడుట, జగడమాడుట.

Altercation, al-ter-câ'shon, *n. s.* వాగ్వాదము, వివాదము, పుర్లాట, జగడము.

Altered, *adv.* మారినట్టు, వ్యత్యాసమైనట్టు, వికారమైన. the house is now quite * ఆ యిల్లు యిప్పుడు వేరే విధముగా వున్నది.

Alternate, al-ter'nâte, *adj.* ఒకటి విడిచి ఒక. on * days దినము మార్చి దినము, దినము విడిచి దినము. these were * streaks of black and red ఒక నల్ల చారలు ఒక ఎర్ర చారలు యొకటొకటిగా వుండెను.

To Alternate, al-ter'nâte, *v. n.* మార్చి మార్చి చేసుట, ఒకటి విడిచి ఒకటి చేసుట. In this necklace pearl alternates with coral యీ కంఠలో ఒక ముత్యము ఒక పగడముగా గుచ్చివున్నది.

Alternately, al-ter'nâte-ly, *adv.* ఒకటి విడిచి ఒకటిగా, ఒకటి మార్చి ఒకటిగా.

Alternation, al-ter-nâ'shon, *n. s.* ఒకటి విడిచి వొకటి. on account of the * of the crops of sambha and karoo సంభాకు తరవాత కారు, కారుకు తరవాత సంభా యిట్లా క్రమముగా పండడము వల్ల.

Alternative, al-ter'na-tive, *n. s.* గత్యంతరము, వేరేగతి. I have no * నాకు వేరే విధి లేదు. he offered me an * యిది వద్దంటే వేరే దారి చూస్తానన్నాడు. each * is painful యెట్లు చేసినా ఉపద్రవమే.

Although, ăl-thō', *conj.* అయినప్పటికిన్ని. * he went వాడు పోయినప్పటికిన్ని. although he did not go పోకపోయినప్పటికిన్ని.

Altitude, al'ti-tûde, *n. s.* ఔన్నత్యము, ఉచ్ఛ్రత్వము.

Altogether, ăl-tŭ-geth'ĕr, *adv.* బొత్తిగా, శుద్ధముగా, యెంత మాత్రము, మొత్తముగా. * this will do మొత్తుకు యిది సరిపోవును. * it is ten rupees అంతా పది రూపాయిలు. this is * wrong యిది అన్నివిధాల తప్పు.

Alum, al'um, *n. s.* పటికారము.

Alvine, *adj* కడుపు సంబంధమైన. * excretion పురీషము.

Always, âl'wâs, *adv.* యెప్పుడున్ను, యెప్పటికిన్ని, యెల్లప్పుడు, నిరంతరము. he * laughs at this యిందుకు వాడు యెప్పుడు నవ్వుతాడు.

Am, am, the first person singular of the verb Be వున్నాను. I * to go there to-morrow రేపు నేను అక్కడికి పోవలసి వున్నాను.

Amain, a-mân', *adv.* బలముగా, బలిష్ఠముగా, వడిగా. he roared * బలముగా అరిచినాడు. the water rushed * నీళ్ళు వడిగా పారినది.

Amalgam, a-mal'gam, *n. s* (a compound of two or more metals, of which one is always mercury) రసమిశ్రితమైన లోహము.

To Amalgamate, a-mal'ga-mâte, *v. a.* మిశ్రమము చేసుట, లోహములను రసముతో మిశ్రమము చేసుట.

Amalgamation, *n. s* మిశ్రమము చేయడము, లోహములను రసముతో మిశ్రమము చేయడము. from the * of these two battalions యీ రెండు పటాళములు ఒకటిగా కలిసిపోవడము వల్ల.

Amanuensis, a-man-u-en'sis, *n. s.* ఒకడు చెప్పుతూ వచ్చేదాన్ని విని వ్రాసుకుంటూ వచ్చేవాడు. Being unwell I employ my wife as an * in writing this letter నాకు అశక్తముగా వున్నందున యీ

జాబును నేను చెప్పుతూ వస్తిని నాభార్య వ్రాస్తూ వచ్చినది.

Amaranth, am'a-ranth, *n. s.* వాడని పుష్పము. తెంగలువ.

Amaranthine, am-a-ran'thine, *adj.* వాడని.

To Amass, a-măss', *v. a.* కూర్చుట, చేర్చుట, కూడబెట్టుట. he amassed much money నిండా రూకలు కూడబెట్టినాడు.

Amassed, *adj.* కూడబెట్టిన.

Amateur, a-ma-tûr', *n. s.* అభిలాషి, ఆసక్తిగలవాడు, బలుపుగలవాడు, అనగా జీవనము నిమిత్తము కాకుండా వేడుకార్థమై చిత్రము సంగీతము మొదలైన వాటిని ఆసక్తిగా చేసేవాడు. he is an * painter వేడుకార్థముగా చిత్రము వ్రాసేవాడు.

Amatory, am'a-tor-y, *adj.* మోహసంబంధమైన, శృంగారమైన. an * poem శృంగార కావ్యము.

To Amaze, a-māze', *v. a.* ఆశ్చర్యపరచుట.

Amazed, *adj.* ఆశ్చర్యపడ్డ.

Amazedly, a-māz'ed-ly, *adv.* ఆశ్చర్యపడి.

Amazement, a-māze'ment, *n. s.* ఆశ్చర్యము, అద్భుతము.

Amazing, a-māz'ing, *adj.* ఆశ్చర్యమైన, అద్భుతమైన.

Amazingly, a-māz'ing-ly, *adv.* ఆశ్చర్యముగా, అద్భుతముగా.

Amazon, am'a-zon, *n.s.* యుద్ధము చేసే శూరత్వముగల స్త్రీ.

Ambassador, am-bas'sa-dor, *n. s.* రాయబారి, స్థానాపతి.

Ambassadress, am-bas'sa-dress, *n. s.* రాయబారియొక్క భార్య, దూతిక.

Amber, am'bĕr, *n. s.* ఒకతరహా పసుపువర్ణముగల రాయి. * coloured పసుపువర్ణముగల.

Ambergris, am'bĕr-gris, *n. s.* అంబరు అనే పరిమళ ద్రవ్యము.

Ambidextrous, am-bi-dex'trus, *adj.* చమత్కారమైన.

Ambient, am'bi-ent, *adj.* చుట్టుకొన్న, నాలుగుతట్లా వ్యాప్తమైన.

Ambiguity, am-bi-gû'i-ty, *n. s.* అర్థసందిగ్ధత, సందేహము.

Ambiguous, am-big'ú-us, *adj.* సందిగ్ధమైన, ద్వ్యర్థిగా వుండే. his language is * వాడిమాట రెంటాపడును, వాడిమాట పిండికి పడును, పిడుగుకూ పడును, యిటూ కాదు అటూ కాదు.

Ambiguously, *adv.* సందిగ్ధముగా, ద్వ్యర్థిగా.

Ambiguousness, *n. s.* సందిగ్ధత, ద్వ్యర్థి. without * స్పష్టముగా, తేటగా.

Ambition, am-bish'on, *n. s.* ఆశ, అత్యాశ, అదనాశ, గొప్పతనము కావలెననే ఆశ, అహమహమిక.

Ambitious, am-bish'us, *adj.* ఆశగల, అత్యాశగల, అదనాశగల, గొప్పతనము కావలెననే ఆశగల. he is * of this employment యీ వుద్యోగము కావలెనని ఆశపడుతాడు. an * man గొప్పవాడవలెననే ఆశగలవాడు, అదనాశగలవాడు.

Ambitiously, *adv.* ఆశగా, అత్యాశగా, గొప్పతనము కావలెననే ఆశగా.

Ambitiousness, *n. s.* ఆశ, అత్యాశ, గొప్పతనము కావలెననే ఆశ.

To Amble, am'ble, *v. n.* కుచ్చినడగానడచుట. an ambling nag కుచ్చినడగా నడిచే అచ్చుమట్టము, గునుకునడగల గుర్రము. an ambling nymph ముద్దుగా నడిచే చిన్నది, గనగున నడిచే పడుచు.

Ambrosia, am-brō'zhi-a, *n. s.* అమృతము, దేవతలయొక్క ఆహారము.

Ambrosial, am-brō'zhi-al, *adj.* అమృతమయమైన. దివ్యపరిమళము గల.

Ambulatory, am'bú-la-tor-y, *adj.* నడిచే, ఉలాతె.

Ambuscade, am-bus-cāde', Ambush. am'bŭsh, *n. s.* మాటు, పొంచు వేసుకొని వుండే స్థలము. the cat lies in ambush for the mouse యెలుకకై పిల్లి పొంచు వేసుకొని వున్నది. పొడువేసుకొని వున్నది.

Ameer or Emir, *n. s.* అధికారి, యిది తురక శబ్దము.

To Ameliorate, *v. a.* గుణపరచుట, బాగుపరచుట. Bathing ameliorated his health స్నానముచేత వాడికి వొళ్ళు గుణమైనది.

Amelioration. *n. s.* గుణము, ఉపశాంతి.

Amen, ā-men', *adv.* తథాస్తు, యిట్లా అవుగాక, ప్రార్థన ముగియగానే ఆమేన్ అని అంటారు.

Amenable, a-mē'na-ble, *abj.* ఉత్తరవాదియైన, లోబడ్డ, అధికారమునకు లోబడ్డ. they are not * to his authority వాండ్లు అతని అధికారానికి లోబడ్డ వాండ్లు కారు.

To Amend, a-mend', *v. a.* దిద్దుట, చక్కబెట్టుట, దోవకు తెచ్చుట, గుణపరచుట. this is wrong it

must be amended యిది తప్పు దీన్ని దిద్దుపాటు చేయవలెను, చక్కబెట్టవలెను.

To Amend, a-mend', *v. n.* చక్కబడుట లా గౌట, గుణపడుట. his health amended వాడికి వొళ్ళు గుణపడ్డది. their conduct amended వాండ్లు సన్మార్గమునకు వచ్చిరి, దోవకు వచ్చిరి.

Amendment, a-mend'ment, *n. s.* దిద్దుబాటు, గుణము, ఆరోగ్యము, సన్మార్గము. he made four amendments in that paper ఆ దస్తావేజులో నాలుగుచోట్ల దిద్దినాడు. I see no * in his health వాడికి వొళ్ళు యేమిన్ని గుణము కానము. his instruction produced some * among them వాడి శిక్షచేత వాండ్లు కొంచెము సన్మార్గమునకు వచ్చిరి.

Amends, a-mends', *n. s.* చెల్లు యీడు, బదులు సంభవించిన నష్టమునకు పరిహారముగా చేసిన ఉపకారము. an apology makes * for a fault తప్పుకు అపరాధక్షాపణ పరిహారమౌతున్నది. I will make you * for the loss you suffered నీవుపడ్డ నష్టానికి నీకు యీడు చేస్తాను.

Amenity, a-men'i-ty, *n. s.* సరసత, సద్భావము, రమణీయత. * of disposition సద్భావము.

To Amerce, a-merce', *v. a.* విధించుట, శిక్షవిధించుట, అపరాధము విధించుట. they amerced him in the sum of 10 rupees వాడికి పదిరూపాయలు అపరాధము విధించినారు.

Amercement, a-merce'ment, *n. s.* శిక్ష, దండన, అపరాధము.

America, *n. s.* అమెరికా అనే ఖండము, దేశము.

American, *n. s.* అమెరికా దేశస్థుడు.

Amethyst, am'e-thyst, *n. s.* ఒకతరహా రత్నము the oriental * ఒకతరహా కురువిందరాయి. the Occidental or common * ఒకతరహా స్ఫటికము. Oriental Topaz, emerald, and amethyst are only varieties of Sapphire. (Penny Cyclop.)

Amiability, *n. s.* మంచితనము, సరసత.

Amiable, a'mi-able, *adj.* సరసమైన, మనోహరమైన. she has an * disposition దాని మనసు మంచిది. he is an * person అతడు మంచివాడు, సరసుడు.

Amiableness, *n. s.* మంచితనము, సరసత.

Amiably, *adv.* మంచితనముగా, సరసముగా.

Amicable, am'i-cable, *adj.* విహితమైన, అనుకూలమైన, సమాధానమైన an * agreement రాజీనామా.

Amicably, am'i-cab-ly, *adv.* విహితముగా, అనుకూలముగా, సమాధానముగా.

Amid, a-mid', **Amidst,** a-midst', *prep.* మధ్య, నడమ. amidst the trees చెట్లనడమ. amidst this confusion యింత గందరగోళములో.

Amiss, a-miss', *adv.* తప్పుగా. he took this * యిందుకు అసహ్యపడ్డాడు. I took his words * వాడి మాటలకు తప్పు అర్థము చేసినాను. Is anything * with you? నీకు యేమి తొందరగా వున్నది. It is not * అది తప్పుకాదు It will not be * to tell him అతనితో చెప్పితే యేమి, అనగా అతనితో చెప్పితే దోషము లేదు.

Amity, am'i-ty, *n. s.* స్నేహము, విహితము.

Ammonia, మూత్రలవణము.

Ammoniac, am-mō'ni-ac, *n. s.* ఒకతరహా బంక, ఒకతరహా పువ్వు, దీన్ని నవాచారము అంటారు.

Ammoniacal, am-mo-ni'a-cal, *adj.* అమోనియా సంబంధమైన.

Ammunition, am-mu-nish'on, *n. s.* మందుగుండు మొదలైన యుద్ధసామాను, or food ఆహారము.

Amnesty, am'nes-ty, *n. s.* అపరాధమును క్షమించడము, మన్నింపు.

Among, a-mung', **Amongst,** a-mungst', *prep.* లో, మధ్య, నడుమ. he divided the money * them యీ రూకలను వాండ్లకు పంచిపెట్టినాడు. one * a hundred నూటికొకడు.

Amorous, am'o-rus, *adj.* కాముకమైన, మోహముగల. the dove is very * పావురాయికి కామమధికము.

Amorously, am'o-rus-ly, *adv.* కామముగా, మోహముగా.

Amorousness, *n. s.* కామము, మోహము.

To Amount, a-mount', *v. n.* అవుట, చెరశియౌట. It amounted to a hundred rupees చెరశి నూరు రూపాయలైనది, మొత్తము నూరు రూపాయలైనది. this amounts to murder [illegible]వివని అవుతున్నది. this amounts to a permission యిది వుత్తరవైనట్టే, యిది వుత్తరవుకు సమానమే. this amounts to a refusal యిందువల్ల పోవనన్నట్టు తెలుస్తుంది, ఈ వనడములో వరివనిస్తున్నది.

Amount, a-mount', *n. s.* మొత్తము, చెరశి, తేలినది.

Amour, a-mûr', *n. s.* సొగసుతనము. he carried on an * with her, దానితో సొగసుతనాలు చేసినాడు.

Amphibious, am-fib'i-us, *adj.* మిట్టను నీళ్లను జీవించే, * creatures కప్ప, పాము, తాబేలు, మొసలి మొదలైనవి, భూమిమీదనున్ను నీళ్ళలోనున్ను వుభయత్ర వసించేటివి.

Amphisbæna, *n. s.* రెండుతలపురుగు.

Amphitheatre, am-fi-thē'a-tĕr, *n. s.* నల్దిక్కులు అగుపడే వున్నత స్థానము. for fencing &c. సాము చేసే బయలు, రంగము.

Ample, am'ple, *adj.* విస్తారమైన, విశాలమైన.

Amplification, am-pli-fi-cā'shon, *n. s.* పెంచి చెప్పడము, ఉత్ప్రేక్ష, కొంచెమును గొప్పగా వర్ణించడము.

Amplified, *adj.* విస్తరించిన, పెంచి చెప్పిన.

To Amplify, am'pli-fȳ, *v. a.* విస్తరించుట, పెంచి చెప్పుట.

Amplitude, am'pli-tūde, *n. s.* విస్తారము, విశాలము.

Amply, am'ply, *adv.* విస్తారముగా, నిండా, చాలా.

To Amputate, am'pū-tāte, *v. a.* ఛేదించుట, అంగఛేదము చేసుట, వైద్యుడు కాలు చెయ్యి మొదలైన అంగమును ఛేదించుటను గురించిన మాట

Amputation, am-pū-tā'shon, *n. s.* అంగఛేదనము.

Amulet, am'ū-let, *n. s.* తాయెత్తు, రక్ష.

To Amuse, a-mūse', *v. a.* సంతోషపెట్టుట, ఉల్లాసపరచుట, వినోదపరచుట, వేడుకపరచుట. or to beguile యేమార్చుట, బేలుపుచ్చుట. he is not in earnest; he is only amusing you వాడు నిన్ను గురించి చేసేది వాస్తవ్యము కాదు ఆట్లాటకు. he amused himself with her దానితో ప్రొద్దుపుచ్చుకొన్నాడు. I was much amused at hearing this దీన్ని విని మహా నవ్వినాను. an amusing book వినోదమైన పుస్తకము, నవ్వించే పుస్తకము.

Amusement, a-mūse'ment, *n. s.* వినోదము, వేడుక ఉల్లాసము, ఆట్లాట, ప్రొద్దుపోక.

Amusive, a-mū'sive, *adj.* వినోదకరమైన, ఉల్లాసకరమైన, ప్రొద్దుపోకగా వుండే.

An, an, Article ఒక. * old man ఒకముసలివాడు. పాత యింగ్లీషులో, * you please అంటే, if you please అని అర్థము.

Ana, *n. s.* (sixteenth part, of a rupee &c.) అణా.

Anachronism, an-ac'rō-nism, *n. s.* కాలవ్యత్యాసముగా చెప్పడము, ఒక కాలమందు నడిచిన దాన్ని మరి ఒక కాలములో నడిచినట్టు కాలవ్యత్యాసముగా చెప్పడము. అనగా ద్వాపర యుగమందు వుండిన అర్జునుడు కలియుగమందు వుండిన టిపుసుల్తానుతో మాట్లాడినాడన్నట్టు కాల అసంగతముగా చెప్పడము.

Anagram, an'a-gram, *n. s.* ఒక శబ్దములో వుండే అక్షరములను వెనక ముందుగా వుంచడముచేత పుట్టే మరి ఒక శబ్దము, అనగా. our big hen అనే శబ్దములో వుండే అక్షరములను వెనక ముందుగా పెట్టితే. Neighbour అనే మాట పుట్టుతుంది.

Anakim, *n. s.* giants రాక్షసులలో ఒక కులము.

Analogical, an-a-loğ'ic-al, *adj.* సంబంధమైన, సమానమైన, తుల్యమైన

Analogically, *adv.* సంబంధముగా, సమానముగా, తుల్యముగా.

Analogous, a-nal'ō-gus, *adj.* సంబంధమైన, సమానమైన, తుల్యమైన.

Analogy, a-nal'ō-ğy, *n. s.* సంబంధము, సాదృశ్యము.

Analysis, a-nal'y-sis, *n. s.* విభజన, పరిశీలన, విమర్శ, of a sentence పదచ్ఛేదము.

Analytical, an-a-lyt'ic-al *adj.* విభజించే పరిశీలన చేసే

Analytically, *adv.* విభజనగా, విడివిడిగా.

To Analyze, an'a-lȳze, *v. a.* విభజించుట, పరిశీలన చేసుట.

Ananas, a-nā'nas, *n. s.* (pineapple) అనాసపండు.

Anarchy, an'ărc-y, *n. s.* అరాజకము, అనాయకము.

Anathema, a-nath'ē-ma, *n. s.* శాపము

To Anathematize, a-nath'ē-ma-tize, *v. a.* శపించుట.

Anathematized, *adj.* శపించబడ్డ, శాపగ్రస్తమైన.

Anatomical, an-a-tom'ic-al, *adj.* అంగఛేద సంబంధమైన.

Anatomist, a-nat'ō-mist, *n. s.* అంగఛేదము చేసి విమర్శించే వైద్యుడు.

To Anatomize, a-nat'ō-mize, *v. a* అంగఛేదము చేసి విమర్శించుట, విభజించి విమర్శించుట.

Anatomy, a-nat'ō-my, *n.s.* అంగఛేదము చేసి ఆ యా అంగవిన్యాసములను విమర్శించే విద్య.

Ancestor, an'ces-tor, *n. s.* మూలపురుషుడు, పూర్వీకుడు.

Ancestors, *n. s.* పెద్దలు పూర్వీకులు, కూటస్థులు.

Ancestral, an'ćes-trel, *adj.* పూర్వీకుల సంబంధమైన. he inherited the * estates వాడి పెద్దలాస్తి వాడికి వచ్చినది.

Ancestry, an'ćes-try, *n. s.* పెద్దలు. పూర్వీకులు. కూటస్థులు.

Anchor, ang'cor, *n. s* లంగరు. the beam of an * యానకర్ర. he weighed * లంగరు యెత్తినాడు తీసినాడు. he cast * లంగరు వేసినాడు. the ship was at * ఆ వాడకు లంగరువేసి వుంచినది a sheet * పెద్ద లంగరు. metaphorically జీవాధారము, ప్రాణాధారము. he is the sheet * of our hopes మాకు అతడే జీవాధారము. This is the * of my hopes యిదే నా ప్రాణాధారము పట్టు కొమ్మ.

To Anchor, ang'cor. *v. a* లంగరు వేసుట. the ship anchored here yesterday నిన్న వాడ యిక్కడ లంగరు [illegible].

Anchorage, ang'cor-áġe, *n. s.* వాడలు లంగరు వేసే ప్రదేశము. లంగరు వేయడానికి [illegible] సుంకలు.

Anchored, *adj.* [illegible].

Anchoret, ang'có-ret, Anchorite, ang'có-rite, *n. s* [illegible].

Ancient, án'shent, *adj.* [illegible] మైన. ప్రాచీనమైన. [illegible]. * history పూర్వకాలపు కథ.

Anciently, án'shent-ly, *adv.* పూర్వకాలమందు.

The Ancients, *n. s.* పూర్వీకులు. పూర్వకాలస్థులు.

And, and, *conj.* ము [illegible], న్ను. he * I went there వాడున్ను నేనున్ను పోతిమి, వాడు నేను పోతిమి. more * more మరి మరి. here * there అక్కడక్కడ. day * night రాత్రింబగలు. now * then అప్పుడప్పుడు. It fell down * broke పడి పగిలింది. he came * sat down వచ్చి కూర్చున్నాడు. Tell me * I will do it నాకు చెప్పితే చేస్తాను. God is a spirit * they that worship him must worship him in spirit * in truth దేవుడు ఆత్మ అయి వుండున అతన్ని పూజించేవాండ్లు ఆత్మలో సత్యముగా పూజించవలెను. * yet అయినా, అయినప్పటికిన్ని.

Andiron, and'I-urn, *n. s.* ఇంగ్లీషు యినపపొయ్యికి ముందర వాటివుండే యినప కమ్ములు.

Androgynal, an-droġ'y-nal, *n. s.* పురుషలింగము స్త్రీలింగమున్ను గలది. The * idol లింగము. శివలింగము.

Andropogon, *n. s.* కామంచికసువు;

Andropogon, muriaticum. The roots called వట్టి వేళ్ళు.

Anecdote, an'ec-dóte, *n. s.* పొడికథ, వృత్తాంతము, చరిత్ర.

Anemone, a-nem'ó-nė, *n. s.* ఒకతరహా పుష్పము.

Anent, a-nent', *prep.* గురించి.

Aneurism, an'ú-rism, *n. s.* నరముపుబ్బి నెత్తురు కట్టుకొనే కణితి మొదలైన రోగము.

Anew, a-nū', *adv.* కొత్తగా, తిరిగి, మళ్ళీ, పునః.

Angel, ān'ġel, *n. s.* దేవదూత. a lovely woman or child అతిసుందరవతి. అందముగా వుండే బిడ్డ. or coin అయిదురూపాయల బంగారు నాణెము.

Angelic, an-ġel'ic, Angelical, an-ġel'ic-al, *adj.* దివ్య or దివ్యమైన.

Anger, ang'gėr, *n. s.* కోపము.

To Anger, ang'gėr, *v. a.* కోపము వచ్చేటట్టు చేసుట, రేచుట.

Angered, *adj.* కోపించిన, రేచబడ్డ.

Angle, ang'gle, *n. s.* కోణము, మూల. having eight angles అష్టకోణములుగల.

To Angle, ang'gle, *v. n.* గాలపు మువ్వతో చేపలు పట్టుట. he angled in vain వాడు చేసిన ప్రయత్నము విఫలమైపోయినది.

Angler, *n. s.* గాలము వేసి చేపలు పట్టేవాడు.

Anglice, *adv.* ఇంగ్లీషు భాషలో. a curnam * a clerk కరణమనే మాటకు యింగ్లీషులో. a clerk అని అంటారు.

Anglicism, ang'gli-ćism, *n. s.* ఇంగ్లీషు భాషీయ్యము, ఇంగ్లీషు జాతియ్యము.

Anglicized, *adj* ఇంగ్లీషుభాష మర్యాదగా చేసిన.

Anglo-Indians, *n. s.* పరంగివాండ్లు, చటకారివాండ్లు.

Anglo-Saxons, *n. s.* వేయేండ్ల కిందట ఇంగ్లీషుదేశములో వుండే ఒక కులస్థులు.

Angrily, ang'gri-ly, *adv.* కోపముగా.

Angry, ang'gry, *adj.* కోపముగల, కోపముగావుండే. an * person కోపిష్టి. he was * కోపముగా వుండినాడు. an * ulcer మంటలుగా వుండే పుండు.

Anguish, ang'gŭish, *n. s.* వేదన, అరాటము, పరితాపము. he was then in * వాడప్పుడు నిండా అరాటపడుతూ వుండెను.

Angular, ang'gù-lar, *adj.* కోణములుగల, మూలలుగల.

Angularly, *adv.* కోణముగా, మూలగా.

Anights, a-nits', *adv.* రాత్రిళ్లు, రాత్రికాలములలో.

Animadversion, an-i-mad-ver'shon, *n. s.* ఆక్షేపణ, చీవాట్లు. they made no animadversions on his letter అతని జాబుమీద యేమిన్ని ఆక్షేపణలు చేయలేదు. they made some animadversions on his conduct వాడు చేసిన పనికి కొన్ని చీవాట్లు పెట్టినారు, దొబ్బులు పెట్టినారు.

To Animadvert, an-i-mad-vert', *v. n.* ఆక్షేపించుట, ఖండించుట, చీవాట్లు పెట్టుట. I did not * to his being there అతడు అక్కడ వున్నాడనే జ్ఞాపకము నాకు లేకపోయినది.

Animal, an'i-mal, *n. s.* జంతువు, ప్రాణి. by way of contempt పశువు, గొడ్డు.

Animal, an'i-mal. *adj.* జంతువైన, ప్రాణియైన, శరీర సంబంధమైన. the * creation జీవకోటి * life జీవము, ప్రాణము. * senses పంచేంద్రియములు. horn is an * substance కొమ్ము పశు సంబంధమైనది. the * frame శరీరము, దేహము * appetites కామక్రోధాదులు. * enjoyments దేహసుఖములు, digestion is an * function జీర్ణము కావడము శారీరకవ్యాపారము, దేహధర్మము. * spirits ఉత్సాహము, ఉల్లాసము. * instinct దేహస్వభావము. * food మాంసము. he abstains from * food వాడు మాంసమును వర్జించినాడు.

Animalcules, *n. s.* కండ్లకు అగుపడని సూక్ష్మపురుగులు.

To Animate, an'i-māte, *v. a.* ప్రాణమును కలగచేసుట. the soul animates the body ప్రాణము దేహమునకు చైతన్యమునుకలగచేస్తున్నది to urge ప్రేరేపించుట, ప్రోత్సాహపరచుట. Love animated him to do this మోహముచేత ప్రేరేపించబడ్డవాడై దీన్ని చేసినాడు. gratitude animates me to do this దీన్ని చేసేటట్టు కృతజ్ఞత నన్ను ప్రోత్సాహపరుస్తున్నది.

Animate, an'i-mate, *adj.* చేతనమైన, సజీవియైన, ప్రాణియైన. all things whether * or inanimate చేతనాచేతనములైన అన్ని వస్తువులు

Animated, an'i-nāt-ed, *adj* ప్రాణముగల, సజీవియైన, ప్రోత్సాహముగల, చురుకుగల, సరసమైన, that image looks as if it was * ఆ విగ్రహము సజీవిగా వున్నట్టు అగుపడుతున్నది. the child's face is * with joy ఆ బిడ్డ ముఖము సంతోషముచేత వికాసముగా వున్నది. an * picture తద్రూపముగా వుండే పటము. or urged ప్రేరేపించబడ్డ. he wrote it in an * style సరసముగా వ్రాసినాడు, దివ్యముగా వ్రాసినాడు. there was an * discussion మహత్తైన వివాదము జరిగినది.

Animating, *adj.* ఉత్సాహకరమైన. * intelligence ఉత్సాహకరమైన సమాచారము. * prospects సంతోషకరమైన ఆశలు.

Animation, an-i-mā'shon, *n. s.* జీవము కలగచేయడము, ధైర్యము ఉత్సాహము. suspended * మూర్ఛ. he spoke with great * మహోత్సాహముగా మాట్లాడినాడు.

Animosity, an-i-mos'i-ty, *n. s.* చలము, వైరము, పగ, ద్వేషము.

Anise, an'ise, *n. s.* సోంపు.

Anker, ang'kĕr, *n. s.* పది కలములు పట్టే పీపాయి.

Ankle, ang'kle, *n. s.* చీలమండ, * rings అందెలు. మువ్వలు, గజ్జెగొలుసు మొదలైనవి.

Anklet, *n. s.* పాదభూషణము.

Anna, *n. s.* (name of the fraction *one sixteenth*,) అణా. The Telugu name is వీసము.

Annalist, an'nal-ist. *n. s.* ఆయా సంవత్సరమందు జరిగిన చరిత్రను క్రమముగా వ్రాసేవాడు.

Annals, an'nals, *n. s.* ఆయా సంవత్సరమందు జరిగిన దాన్ని క్రమముగా వ్రాసిన చరిత్ర.

To Anneal, an-nēl', *v. a.* గాజును నిప్పు కాగనుచూపి పదును చేసుట.

To Annex, an-nex', *v. a.* కూర్చుట, చేర్చుట, జంటించుట.

Annexed, *adj.* కూర్చిన, చేర్చిన, జంటించిన. in the * account దీనితో కూడా చేర్చిన లెక్కలో.

To Annihilate, an-ni'hi-lāte, *v. a.* నాశము చేసుట పాడుచేసుట, నిర్మూలము చేసుట.

Annihilated, *adj.* నాశనమైపోయిన, పాడైపోయిన, నిర్మూలమై పోయిన, హతమైన.

Annihilation, an-nī-hi-lā'shon, *n. s.* నాశము, నిర్మూలము, పాడు, ధ్వంసము. but the true word is నిర్వాణము. q. v.

Anniversary, an-ni-ver'sa-ry, *adj.* యేటేటా వచ్చే, ప్రతి సంవత్సరము వచ్చే.

Anniversary, an-ni-ver'sa-ry, *n. s.* యేటా వచ్చేటిది ప్రతి సంవత్సరమున్ను వచ్చేది. * of birth పుట్టిన దినము. * of death తద్దినము. on the * of my arrival నేను వచ్చిన సంవత్సరానికి

Anno Domini, an-nó-dom'i-ni, *n. s.* క్రీస్తుపుట్టిన సంవత్సరము. A.D. 1842 క్రీస్తుపుట్టిన ౧౮౪౨సం॥

Annotation, an-nó-tā'shon, *n. s.* టీకా, వ్యాఖ్యానము.

Annotator, an'nó-tā-tor, *n. s.* వ్యాఖ్యాత, వ్యాఖ్యానము చేసేవాడు.

To Announce, an-nounce', *v. a.* చాటించుట, ప్రసిద్ధపరచుట, తెలియజేయుట. he announced their arrival to me వాండ్లు వచ్చినారని నాకు తెలియజేసినాడు.

To Annoy, an-nöy', *v. a.* బాధించుట, వేధించుట, పీడించుట, తొందర పెట్టుట, ఉపద్రవ పెట్టుట.

Annoyance, an-nöy'ance, *n. s.* బాధ, వేధ, ఉపద్రవము, తొందర. he felt much * at their knowing this యిది వాండ్లకు తెలిసినదని వాడు నిండా విచారపడ్డాడు.

Annoyed, *adj.* పీడింపబడ్డ, అసహ్యపడ్డ, తొందరపడ్డ, సంకటపడ్డ, హింసపడ్డ. I was * at him వాడిమీద నాకు అసహ్యము పుట్టినది.

Annoying, *adj.* అసహ్యమైన, బాధ, తొందరచేసే ఉపద్రవము చేసే.

Annual, an'nú-al, *adj.* యేటేటి, ప్రతి సంవత్సరమున్ను వచ్చే. the plantain is an * plant అరటిచెట్టు ఒక సంవత్సరములో పుట్టి పెరిగి గిట్టేటిది. he paid them an * visit సంవత్సరానికి ఒక మాటు వాండ్ల దర్శనానికి పోతూ వచ్చినాడు an * feast సంవత్సరపు పండుగ, ఉత్సవము.

Annually, an'nú-al-ly, *adv.* యేటా, ప్రతి సంవత్సరమున్ను.

Annuitant, an-nū'i-tant, *n. s.* వర్షాశనము తీసుకొనేవాడు.

Annuity, an-nū'i-ty, *n. s.* వర్షాశనము.

To Annul, an-nul' *v. a.* రద్దు చేసుట, కొట్టివేసుట, తోసివేసుట.

Annular, an'nú-lar, *adj.* వలయాకారముగా వుండే, గుండ్రముగా వుండే. యిది గ్రహణమును గురించిన మాట. an * eclipse వలయగ్రహణము.

Annulled, *adj* రద్దుచేయబడ్డ, కొట్టివేయబడ్డ, తోసివేయబడ్డ.

Annulling, *n. s.* రద్దుచేయడము.

Annunciation, *n. s.* తెలియచేయడము. ప్రకటన.

Anodyne, an'ó-dýne. *n. s.* ఉపశాంతి, ఉపశాంతియైన ఔషధము.

To Anoint, a-nôint', *v. a.* చరుముట, అంటుట, అభ్యంజనము చేసుట. అభిషేకము చేసుట.

Anointing, *n. s.* చరమడము, అంటడము, అభ్యంజనము, అభిషేకము.

Anomalous, a-nom'a-lus, *adj.* వ్యతిరిక్తమైన, వ్యత్యయమైన. విపరీతమైన.

Anomaly, a-nom'a-ly, *n. s.* వ్యతిరిక్తము, వ్యత్యయము. విపరీతము.

Anon, a-non', *adv.* యిదిగో, తక్షణము, మరి. I will come * యిదుగో వస్తిని.

Anonymous, a-non'y-mus, *adj.* పేరులేని అనామధేయమైన, వూరుపేరులేని.

Anonymously, *adv.* పేరు లేకుండా, వూరుపేరు లేకుండా.

Another, an-uth'ĕr, *adj.* మరివొక, వేరేవొక, యింకొక. * man's wife పరస్త్రీ, అన్యభార్య. * world పరలోకము. in * book గ్రంథాంతరమందు. that is one account this is * అది ఒక లెక్క యిది ఒక లెక్క. * time మళ్ళా, మళ్ళీ, మరి ఒక తేప. * picture same as this యీ పటమువంటి ఒకపటము. one way or * యే విధానైనా that's quite * thing అది వేరేక్కడ యిది యెక్కడ. he is * Milton వాడు రెండో కాళిదాసు.

Another, an-uth'er, *n. s.* మరివొకడు, వేరే ఒకడు, మరి ఒకటి. యింకొకటి. వేరే ఒకటి. one with * పరస్పరం, పరస్పరము, పరస్పరమీద. * yet మరి ఒకడు, మరి ఒకటి. they beat one * ఒకరిని ఒకరు కొట్టుకొన్నారు, one after * ఒకడొకడుగా, ఒకటొకటిగా. one goes and * comes ఒకడుపోతే మరి వకడు వస్తాడు. I told him one thing and he did * నేను ఒకటి చెప్పితే వాడు ఒకటి చేసినాడు.

To Answer, an'sĕr, *v. a.* ఉత్తరము చెప్పుట, జవాబు చెప్పుట, ప్రత్యుత్తరము వ్రాసుట. I called and the echo answered నేను పిలిచినందుకు ప్రతిధ్వని పలికినది అంతేగాని వేరే పలికేవారు యెవరున్ను లేక పోయిరి. his son completely answered his expectations వాడికోరికకు తగినట్టు వాడి కొడుకు ప్రయోజకుడైనాడు.

To Answer, an'sĕr, *v. n.* ఉపయోగించుట, ఉత్తరవాదమౌట. will this * యిది వుపయోగించునా. సరిపడునా పనికివచ్చునా, చాలునా. this will not * యిది పనికిరాదు. సరిపడదు, కూడదు. either way will * యెట్లైనా సరే. I will * for him వాడికి నేను వుత్తరవాదిని. he must * for the money ఆ రూకలను వాడు వుత్తరవాదము చేయవలెను. I will * for it they are gone వాండ్లు పోయినారన్న దానికి నేను వుత్తరవాదము చేస్తాను. It answers for a seat దీన్ని ఆసనముగా పెట్టుకోవచ్చును. this pillar answers to that one ఆ స్తంభానికి యీ స్తంభము జవాబుగా వున్నది, యీడుగా వున్నది. this plan will not * యీ యుక్తి సఫలము కాదు. యిది తలకట్టదు. the calculation did not * ఆ లెక్క సరిపడలేదు.

Answer, an'sĕr, *n. s.* ఉత్తరవు, జవాబు ప్రత్యుత్తరము. Question and * ప్రశ్నోత్తరములు. in * ప్రత్యుత్తరముగా.

Answerable, an'sĕr-able, *adj.* ఉత్తరవాదియైన, జవాబు చెప్పవలసిన I will be * for it అందుకు నేను ఉత్తరవాదిని. he laid out the money without any * advantage ఆ రూకలను వెలవు చేసినాడు గాని దానికి తగిన ఫలము లేదు.

Answering, *adj.* సరియైన, యీడైన, సమానమైన. In the year Vilambi * to 1838 ౧౮౩౮ రో సంవత్సరమునకు సరియైన విళంబి సంవత్సరములో.

Ant, ant, *n. s.* చీమ. black * నల్లచీమ. large black * గండుచీమ. కొండచీమ. red * యెర్ర చీమ. the fire *or tree* కొరివిచీమ. white ants చెదుళ్ళు. winged white ants వుసుళ్ళు. the great white * చెదుళ్ళగూడు. the large destructive white * గొర్రెచెద, లేడిచెద. a white * hill పుట్ట. the red earth in a white * hill పుట్టమన్ను. a winged sort of * రెక్కచీమ, * lion చీమపులి. the spider * కట్టెచీమ.

Antagonism, *n. s.* వైరము, శత్రుత్వము.

Antagonist, an-tag'ó-nist, *n. s.* వైరి, విరోధి, యెదిరి, శత్రువు. the * forces యెదిరిబలము.

Antagonistic, *adj.* యెదిరించిన, యెదటి. * power యెదటిబలము.

Antarctic, ant-ârc'tic, *adj.* దక్షిణదిక్కు సంబంధమైన. the * pole దక్షిణధ్రువము.

Ante, an'tè, *particle,* పూర్వ, అగ్ర, యిది లాటిన భాషలో అవ్యయము.

Antecedent, an-tè-cē'dent, *n. s.* సర్వనామశబ్దము చేత పరామృష్టమైన శబ్దము. అనగా. he brought the books, upon which I found my own mark యిందులో సర్వనామమైన, which అనే పదమునకు books అనేపదము antecedent అవుతున్నది. * to 1800 అనగా ౧౮౦౦ రో సంవత్సరమునకు పూర్వము * to his arrival వాడు చేరక మునుపు.

Antecedently, *adv.* పూర్వము, ముందుగా.

Antechamber, an'tè-chām-bĕr, *n. s.* ముందరికసవి, మొదటిగది.

To Antedate, an'tè-dāte, *v. a.* ముందరి తేది వేసుట. he antedated his letter వాడి జాబుకు ముందు తేది వేసినాడు, అనగా జరిగిన తేది ప్రాసి అయిదో తేది వేసినాడు.

Antediluvian, an-tè-di-lū'vi-an, *adj.* అనాదియైన, జలప్రళయమునకు పూర్వమైన. the antediluvians కృతయుగపుమనుష్యులు. See on కలియుగము and W. on Vish. p. lxv.

Antelope, an'tè-lòpe, *n. s.* జింక. the female goat * లేడి. the male* ఇర్రి. * eyed హరిణాక్షియైన.

Antemeridian, an-tè-mè-rid'yan, *adj.* మధ్యాహ్నపూర్వమైన.

Antennae, *n. s.* పురుగులయొక్క కొమ్ములు, లేక. మీసాలు.

Antepenultimate, *n. s.* శబ్దాంతమందున్నదే రెండు అక్షరములకు యివతలి అక్షరము. యేలాగంటే. dictionary అనే శబ్దములో A అనే అక్షరము.

Anterior, an-tē'ri-or, *adj* ముందర, పూర్వపు.

Anthem, an'them, *n. s.* ధ్యానశ్లోకము, కీర్తన.

Anther, *n. s.* కింజల్కము, పుష్పము నడుమవుండే జుంజురు.

Ant-hill, ant'hill', *n. s.* పుట్ట.

Anthology, an-thol'ógy, *n. s.* చాటుపద్యముల పుస్తకము.

St. Anthony's fire, *n. s.* ఒక తరహాగజ్జి.

Anthropophagi, an-thrò-pof'a-ġī, *n. s.* నరమాంస భక్షకులు, రాక్షసులు.

Anti, *prep.* హరింపచేసే, విరుద్ధమైన, ప్రతి. anti-venomous విషహరమైన. thus anti-venomous విషమును హరింపచేసే, విరిచే. anti-cholera వాంతి

బ్రాంతిని నివారణముచేసే. anti-braminical బ్రాహ్మణులకు ప్రతియైన, విరుద్ధమైన.

Antichamber, *n. s.* ముందరిగది, మొదటిగది.

Antichrist, an'ti-crīst, *n. s.* క్రీస్తువిరోధి.

Antichristian, an-ti-crist'yan, *adj.* క్రీస్తుమతము నకు విరుద్ధమైన.

To Anticipate, an-tic'i-pāte, *v. a.* ముందుగా తలచుట, ముందుమించుట, ముందుతీసుకొనుట, ముందు గ్రహించుట. I did not * this నా కిది తోచనే లేదు. the mother anticipates the child's wants బిడ్డకు కావలసినదాన్ని తల్లి ముందుగా యెరిగి జాగ్రతచేసి పెట్టుతున్నది. I * the objections which you may raise నీవు చేయబోయ్యే ఆక్షేపణలను ముందుగానే గ్రహించినాను. why should you * evil కీడు వస్తుందని యెందుకు యెంచుకోవలెను. we * happy results అనుకూలము కాబోతుందని యెదురు చూస్తున్నాము. he wanted to buy the horse but I anticipated him ఆ గుర్రమును వాడు కొనుక్కోవలెనని వుండినాడు అయితే నేనుముందు మించుకొంటిని. he anticipated the income of the next year వచ్చే సంవత్సరపు వచ్చుబడిని ముందుగా తీసుకొన్నాడు.

Anticipated, *adj.* ముందుగా భావించుకొన్న, ముందుగా గ్రహించిన, ముందు మించుకొన్న.

Anticipation, an-tic-i-pā'shon, *n. s.* ముందు మించడము, ముందుగా గ్రహించడము, అగామి చింత, ముందు రాబోయేదాన్ని గురించి మోద ఖేదములను చెందడము.

Antick, **Antic**, an'tic, *adj.* వికారమైన, కోణంగి యైన. * tricks కోణంగి చేష్టలు.

Antick, *n. s.* కోణంగి, కోణంగి తనము. to play anticks కోణంగి చేష్టలు చేసుట.

Antidote, an'ti-dote, *n. s.* విరుగుడు, పరిహారము, మాటు. an * for poison విషానికి విరుగుడు. this was an * to his fears వాడి భయానికి యిది పరిహారమైనది.

Antimonarchical, an-ti-mō-nârc'ic-al, *adj.* రాజప్రభుత్వము కారాదనే, రాజనేమాట కూడదనే.

Antimony, an'ti-mon-y, *n. s.* సురుమా. the sulphuret of * నీలాంజనము, కాటుకరాయి.

Antinomian, an-ti-nō'mi-an, *n. s.* మతదూరుడు.

Antipathy, an-tip'a-thy, *n. s.* అసహ్యత, వైరము, పగ, ద్వేషము.

Antiphlogistic, *adj.* ఉష్ణోపశమనమైన, కాకను అణిచే.

Antipodes, an-tip'ō-dēz, *n. s.* ప్రతిచరణులు, యెదురు పాదస్థులు, అనగా భూగోళము మీద మనము ఒకతట్టు వుండగా దీనికి సరిగ్గా అవతితట్టు వుండే వాండ్లయొక్క పాదములు మన పాదములున్ను యెదురెదురుగా వుంటవి గనుక వాండ్లు ప్రతిచరణులు అని అనబడుతారు.

Antiquarian, an-ti-quā'ri-an, **Antiquary**, an'ti quăr-y. *n. s.* పురాతన వృత్తాంతములు మొదలైన వాటిని విచారించేవాడు, బహుకాలాలనాటి వస్తువులను సంగ్రహించి పెట్టేవాడు.

Antiquated, *adj.* వాడికలేని, చెల్లని, తోపుడైన, వికారమైన. * words యిప్పట్లో చెల్లని మాటలు, * custom or usage యిప్పట్లో వాడికలేని మర్యాద. an * dress పూర్వకాలపు రీతిగా వుండే వుడుపు. this is an * claim యిది బహుకాలము చెల్లినందున చెల్లని వ్యాజ్యము.

Antique, an-tēk', *adj.* పూర్వకాలపు, పురాతన. * beauty పురాతన సౌందర్యము, అనగా అతి సౌందర్యము. his features were really * i. e. beautiful వాడు అతిసౌందర్యవంతుడు.

Antique, an tēk', *n. s.* బహుకాలాలనాటి వస్తువు.

Antiquity, an-tiq'ui-ty, *n. s.* పూర్వకాలము, ప్రాచీనత్వము, పూర్వకాలమునాటి వస్తువు, పూర్వకాలపువాండ్లు. this book is a great * యీ పుస్తకము బహుకాలాల నాటిది. this proves the * of this book యిందువల్ల యీ గ్రంథముయొక్క ప్రాచీనత్వము తెలుస్తున్నది.

Antiscorbutic, **Antiscorbutical**, an-ti-scor-bū'tic-al, *adj.* Scurvy అనే రోగహారమైన.

Antiscriptural, *adj.* బైబిలుకు విరుద్ధమైన, అశాస్త్రీయమైన.

Antiseptic, an-ti-sep'tic, *adj.* కుళ్ళిపోనియ్యకచేసే, చెడిపోనియ్యకచేసే.

Antisocial, *adj.* సహవాస భంజక, సహవాస వినాశక.

Antispasmodic, an-ti-spas-mod'ic, *adj.* శూలహారమైన, శూలరోగమును పోగొట్టే.

Antistrophe, an-tis'tro-fe. *n. s.* ఒకతరహా పద్యము.

Antithesis, an-tith'ē-sis, *n. s.* విపరీతము, విరుద్ధత, అనగా పదములకు, లేక, వాక్యములకు వుండే విరుద్ధము.

Antithetical, *adj.* విపరీతమైన, విరుద్ధమైన.

Antitype, an'ti-tȳpe, *n. s.* దృష్టాంతము, పురో సూచక వస్తువు. గురుతు.

Antlers, *n. s.* దుప్పికొమ్ములు.

Anus, *n. s.* అపానము. గుదము.

Anvil, an'vil, *n. s.* దాగిలి, పట్టెడ. that business is still upon the * ఆ పని యింకా ఆలోచనలోనే వున్నది.

Anxiety, anggz Ī'e-ty, *n. s.* చింత, వ్యాకులము. విచారము. ఆరాటము. వేదన. he shewed no* to please them వాడికి వాండ్లను సంతోషపెట్టవలెననే చింత లేదు.

Anxious, angksh'us, *adj.* చింతగల. విచారముగల. వ్యాకులముగల. తపించే. an * person విచారముగలవాడు. he was * to escape తప్పించుకొని పారిపోవలెననే విచారము గలవాడై వుండెను.

Anxiously, *adv.* చింతగా. విచారముగా. వ్యాకులముగా.

Anxiousness, *n. s.* చింత, విచారము. వ్యాకులము.

Any, an'y, *adj.* యెవడైనా, యేదైనా. at * place యెక్కడనైనా. at * time యెప్పుడైనా. at * rate యెట్లాగైనా, యేవిధానైనా, మెట్టుకు. Is that * great matter అది అంత గొప్పపనా. Is there * more యింకా వున్నదా. are there * other reasons వేరే హేతువులు యేవైనా కలవా. in * wise యెట్లాగైనా. * body or * one యెవడైనా. * one book యేదైనా ఒక పుస్తకము. * thing you like నీకు కావలసినది యేదైనా. this is * thing but right యిది బొత్తిగా అన్యాయము, యిది మహా అన్యాయము. this book is any thing but easy యీ గ్రంధము యెంతమాత్రము సులభము కాదు. this one is if * thing the oldest వాటికన్నా యిది కొంచెము పాతదేమో. I am * thing but well నాకు యెంత మాత్రము వొళ్ళు కుదురులేదు For * thing I know he is dead వాడు చచ్చినాడేమోనే నెరుగను. For * thing I care he my do so వాడు అట్లా చేస్తే చేయనీ నాకేమి.

Aorist, ā'o-rist, *adj.* అనిశ్చిత, తద్ధర్మ. the indefinite tense వుండును, కాబోలు.

Aorta, a-ôr'ta, *n. s.* హృదయమునకు యెడమ పార్శ్వమందు నెత్తురు యొక్క పెద్దనరము.

Apace, a-pāce', *adv.* త్వరగా, పడిగా, దినే దినే. నానాటికి. the child is growing * ఆ బిడ్డ త్వరగా పెరుగుతున్నది. నానాటికి పెరుగుతూ వున్నది.

Apart, a-pârt', *adv.* ప్రత్యేకముగా. విడిగా. పృథక్కుగా. he sat * కడగా కూర్చుండినాడు. the trees are wide * ఆ చెట్లు యెడము యెడముగా వున్నవి, joking * is this true యెగతాళి వుండనీ యిది నిజమా. Relationship * I consider him a good scholar వాడికి నాకు వుండే బంధుత్వము పడి వుండనీ వాడు మంచి పండితుడనే దాన్ని యోచిస్తాను. the garden * the house is not worth having తోట వుండనీ యిల్లు పనికిరాదు there were three families each * మూడు సంసారములు వేరే వేరేగా వుండినవి. * from this యిదిగ్గాక. యిదిమినహా.

Apartment, a-pârt'ment, *n. s.* అర. అంకణము. the women's * ఆడవాండ్లు వుండేకట్టు. అంతఃపురము.

Apathetic, *adj.* నిశ్చింతభావము గల. ఉదాసీనత గల.

Apathy, ap'a-thy, *n. s.* నిశ్చింతభావము. ఉదాసీనత.

Ape, āpe, *n. s.* కోతి. కోకలేని కోతి.

To Ape, āpe, *v. a.* అనుకరించుట. she apes the behaviour of an old woman ముసలిదానివలె నటిస్తున్నది.

Aperient, a-pē'ri-ent, *adj.* and *n. s.* భేదిచేసే. భేదికరమైన, భేదిమందు. It acted as an * యిది భేదిమందుగా వుపయోగించినది.

Aperture, ap'er-tūre, *n. s.* సందు, రంధ్రము. ద్వారము.

Apex, ā'pex, *n. s.* శిఖరము, మొన. when we reached the * of the hill కొండకొనకు పొయ్యేటప్పటికి.

Aphorism, af'o-rism, *n. s.* సూత్రము, వచనము.

Aphrodisiac, *adj.* and *n. s.* వీర్యవృద్ధికరమైన, వీర్యవృద్ధికరమైనమందు.

Apiary, ā'pi-ar-y, *n. s.* తేనెగూడు.

Apiece, a-pēce' *adv* తలా. they gave ten rupees * తలా పదిరూపాయలు ఇచ్చినారు. he gave us ten rupees * మాకు తలా పదిరూపాయలు యిచ్చినాడు.

Apis, నంది నందికేశ్వరుడి నామము.

Apish, āp'ish, *adj.* కోతిచేష్టలుగల, అనుకరించే.

Apitpat, a-pit'pat, *adv.* దడదడలుగా. my heart

went * at hearing this దీన్ని విని నా గుండె దడ దడ లాడింది, కొట్టుకొన్నది.

Apocalypse, a-poc'a-lypse, *n. s.* బైబిలులో కడపటి కాండయొక్క పేరు.

Apocalyptical, a-poc-a-lyp'tic-al, *adj.* పైన చెప్పిన కాండ సంబంధమైన.

Apocope, *n. s.* శబ్దము యొక్క అంత్యాక్షరలోపము

Apocrypha, a-poc'ry-fa, *n. s.* బైబిలులో చేరివుండే అప్రసిద్ధ కాండల యొక్క నామము, మిథ్యావని మత్తు.

Apocryphal, a-poc'ry-fal, *adj.* అప్రసిద్ధమైన, అనిశ్చితమైన, అబద్ధమైన. an * story కట్టుకథ. పుక్కిటి పురాణము.

Apogee, ap'ó-gee, *n. s.* సూర్యాది గ్రహాములు తమ చారమందు భూగోళమునకు దూరముగా వుండే స్థానము, లేక, కాలము. The quick apogee శీఘ్రోచ్చ sighrōchha-Colebr. 2, 401.

Apollo, *n. s.* సూర్యుడు, సాహిత్య సంగీత చిత్ర విద్యాధి దేవత.

Apollyon, *n. s.* ధ్వంసకుడు. నాశకుడు, యిది సైతాను పేరు.

Apologetic, a-pol-ó-get'ic, *adj.* అపరాధక్షాపక మైన.

Apologist, a-pol'ó-gist, *n. s.* అపరాధక్షావణ చేసుకొనేవాడు, సమాధానము చెప్పేవాడు.

To Apologize, a-pol'ó-gize, *v. a.* అపరాధక్షమ చేసుకొనుట, సమాధానము చెప్పుట. apologizing for the freedom I take అపరాధక్షమము.

Apologue, ap'ó-log, *n. s.* కథ, కట్టుకథ, నీతికథ.

Apology, a-pol'ó-gy, *n. s.* అపరాధక్షావణము, సమాధానము, సాకు. he would not listen to my * నేను చేసుకొన్న అపరాధక్షమమును అతను వినలేదు. this is a mere * for a harvest లిదపంట, ఒక పంటకాదు. this is a mere * for a carriage దీనికి బండి యని ఒక పేరు.

Apophthegm, ap'ó-them, *n. s.* ప్రసిద్ధమైనమాట. విశేషవచనము, పెద్దలు చెప్పిన విశేషము.

Apoplectic, ap-ó-plec'tic, *adj.* సన్నిపాత సంబంధమైన.

Apoplectical, *adj.* సన్నిపాత సంబంధమైన.

Apoplexy, ap'ó-plex-y, *n. s.* సన్నిపాతము, జన్ని, అకస్మికముగా స్మారకముపున్న చేతనమున్ను పోగొట్టి తీసుకొనిపొయ్యే జన్ని.

Apostacy, Apostasy, a-pos'ta-sy, *n. s.* స్వధర్మత్యాగము, మతభ్రష్టత్వము.

Apostate, a-pos'táte, *n. s.* మతభ్రష్టుడు.

To Apostatize, a-pos'ta-tize, *v. n.* మతభ్రష్టుడౌట, they apostatized, వాండ్లు స్వమతమును విడిచి భ్రష్టులైరి.

Apostle, a-posle'. *n. s.* క్రీస్తువుయొక్క ముఖ్యశిష్యుడు, మతప్రచారము చేయడానకై పంపబడ్డ గురువు.

Apostleship, *n. s.* గురుత్వము, గురువుయొక్క ధర్మము.

Apostolic, ap-ó-stol'ic, **Apostolical**, ap-ó-stol'ic-al, *adj.* గురుసంబంధమైన.

Apostrophe, a-pos'tró-fé, *n. s.* in spelling సంగ్రహాముగా వ్రాయడము, సంక్షేపముగా పలకడము, సంగ్రహాముగా వ్రాయడానకై వేసే గురుతు, యేలాగంటే cannot అనే శబ్దమునకు can't అని వ్రాసినట్టు. or a sudden address in a discourse కావ్యమందు ఒకడితో సంభాషణ చేస్తూవుండగా లటక్కున మరి ఒకడికై తిరిగి మాట్లాడడము.

To Apostrophize, a-pos'tró fize, *v. a.* ఒకడితో ప్రసంగిస్తూ వుండగా లటక్కున తిరిగి మరి ఒకడితో ప్రసంగించుట.

Apothecary, a-poth'é-car-y, *n. s.* మందుటంగడివాడు. apothecary's shop మందులంగడి.

Apotheosis, ap-ó-thē'ó-sis, *n. s.* దేవుణ్నిగా పెట్టుకోవడము. after his * వాణ్ని దేవుణ్నిగా పెట్టుకొన్న తరువాత.

To Appal, ap-pâl', *v. a.* భయపెట్టుట, దిగులు పరచుట, అదలేటట్టు చేయుట.

Appalled, *adj.* దిగులుపడ్డ, అదలిన.

Appalling, *adj.* భయంకరమైన, అదలేటట్టుచేసే.

Apparatus, ap-pa-rā'tus. *n. s.* ఉపకరణములు, సామాను, సరంజామాను, సామగ్రి. ploughing * కలపసామాను.

Apparel, ap-par'el, *n. s.* ఉడుపు, వస్త్రము, బట్టలు.

To Apparel, ap-par'el, *v. a.* తొడుగుట.

Apparelled, *adj.* తొడుక్కొన్న, ధరించిన, అలంకరించుకొన్న. he was poorly * చిరబట్టలు వేసుకొన్నాడు, చిరవేషము వేసుకొని వుండినాడు.

Apparent, ap-pā'rent, *adj.* అగుపడే, కనబడే, స్పష్టమైన, స్ఫుటమైన తప్పని. this is an * error యిది చూపుకు అబద్ధముగా వున్నది, పైకి అబద్ధ

ముగా వున్నది. * friendship పై స్నేహము, బాహ్యస్నేహము. the injustice of this is * యిందులో అన్యాయము స్పష్టముగా వున్నది. an heir * యువరాజు. సింహాసనమును యొక్క దానకు బాధ్యత గలవాడు. I will make this * దీన్ని తేట పరుస్తాను.

Apparently, ap-pē'rent-ly, *adv.* చూపుకు. పైకి.

Apparition, ap-pa-rish'on, *n. s.* భూతము. దయ్యము. పిశాచము.

To Appeal, ap-pēl', *v. n.* మొర పెట్టుకొనుట. చెప్పుకొనుట. ఫిర్యాదు చేసుకొనుట. చేసిన తీర్పు సమ్మతి లేక పై న్యాయాధిపతి వద్ద ఫిర్యాదు చేసుకొనుట. ఉత్తర సభకు పోవుట. I * to you or to your justice or to your mercy తమరే నాకు గతి. I appeal to you do you approve his conduct మీరు వినండి వాడు చేసినది మీకు బాగా ఉన్నదా I appeal to Johnson జాన్సన్ నిఘంటువును చూశాము దాంట్లో యెట్లావుంచే అట్లా చెప్పుకొంటాను.

Appeal, ap-pēl' *n. s.* మొర. ఫిర్యాదు పక న్యాయ స్థలములో చేసిన తీర్పు సమ్మతిలేక దానికి పైగా వుండే న్యాయస్థలములో ఫిర్యాదు చేసుకోవడము. ఉత్తర సభకు పోవడము.

To Appear, ap-pēr', *v. n.* అగుపడుట. కనబడుట. ప్రత్యక్షమౌట. It appears that they are not there వాండ్లు అక్కడ లేనట్టు అగుపడుతున్నది తోస్తున్నది. the small pox appeared అమ్మవారు కన్పించినది. so it appears అలాగే అగుపడుతుంది. the defendant did not * ప్రతివాది హాజరుకాలేదు. a curious book appeared last year పోయిన సంవత్సరము పక చోద్యమైన గ్రంథము పుట్టింది.

Appearance, ap-pēr'ance, *n. s.* అగుపడడము, ప్రత్యక్షము, రూపు, ఆకారము. at its first * it seemed to be new మొదట చూడగానే కొత్తదిగా అగుపడ్డది. there is no * of fever జ్వరము యొక్క జాడ కానము. as soon as he made his * వాడు హాజరు కాగానే. he made a noble * వాడు జంభముగా అగుపడ్డాడు. he did not make his * today యీవేళ అగుపడలేదు. he assumed the * of a friend స్నేహభావమును వహించినాడు. three years after his * on earth ఆయన భూమిలో అవతరించిన మూడేండ్లకు తరువాత. To all * this is a new one అన్నివిధాల చూపుకు యిది కొత్తదిగా వున్నది. To save appearances he paid the money ఆ రూకలను చెల్లించి మానము దక్కించు కొన్నాడు. His Appearance on earth, శరీరము. This is the phrase in the Introduction to Menu. See As Jron Nov. 1827 page 581.

To Appease, ap-pēse', *v. a.* శాంతిచేసుట. ఉపశమనము చేసుట. this water appeased his thirst యీ నీళ్ళు వాడి దాహమును అణిచింది, మాన్పింది. these words appeased his anger యీ మాటలు వాడి కోపమును అణిచింది.

Appeased, *adj.* శాంతి పొందిన. ఉపశమించిన, అణిగిన.

Appellant, ap-pel'lant, *n. s.* పై న్యాయాధిపతివద్ద ఫిర్యాదు చేసుకొన్నవాడు. the usual expression is అప్పీలువాది.

Appellation, ap-pel-ā'shon, *n. s.* పేరు. నామము.

To Append, ap-pend', *v. a.* తగిలించుట, చేర్చుట, కూర్చుట.

Appendage, ap-pend'āge, *n. s.* చేరినది, ఉపాంగము, ఉపకరణము, నిరర్థకమైన ఉపకరణము. that garden is an useless * to this house ఆ తోట ఆయింటికి నిరర్థకమైన ఉపభాగము: అనగా ఆ తోట ఆ యింటితో చేరిఉండడము వ్యర్థము. They think the tails and ears of the dogs useless appendages కుక్కలకు తోకలున్ను చెవులున్ను పనికిమాలిన అంగములని తలుస్తారు. a coach is an * of luxury రథము భాగ్యానికి అంగము. a traveller must free himself from all needless appendages ప్రయాణము పొయ్యేవాడు పనికిరాని పుపకరణములను విడిచిపెట్టవలెను.

Appended, *adj.* చేర్చిన.

Appendix, ap-pend'ix, *n. s.* చేరినది. an * to a book ఉపగ్రంథము, గ్రంథము యొక్క ఉపభాగము.

To Appertain, ap-per-tān', *v. n.* సంబంధించుట. that house appertains to him యీ యిల్లు ఆయనది. this appertains to medicine యిది చికిత్స సంబంధమైనది. all these * to the same affair యివి అన్ని ఆ వ్యవహారముతో చేరినవి. It appertains to a master to protect his servants సేవకులను రక్షించవలసినది యజమానుడ్ని పట్టినది.

Appertaining, *adj.* సంబంధించిన, చేరిన. * to this case యీ వ్యాజ్యముతో చేరిన.

Appertenance, ap-per'té-nance, *n. s.* ఒకటితో చేరినది.

Appetence, ap'pe tence, *n. s.* ఆశ, ఇచ్ఛ.

Appetite, ap'pé-tite, *n. s.* ఆకలి, తుత్తు. desire ఆశ, కాంక్ష. walking gives one an * నడవడము ఆకలిని కలుగజేస్తుంది. want of * మందము.

To Applaud, ap-plâd', *v. a.* స్తుతించుట, కొనియాడుట, మెచ్చుకొనుట. they all applauded what he said వాడు చెప్పిన దాన్ని అందరున్ను శ్లాఘించినారు.

Applause, ap-plâze', *n. s.* శ్లాఘన, మెప్పులు.

Apple, ap'ple, *n. s.* పండు, కాయ, రేగిపండు, సీమలోవుండే ఒకతరహా ముఖ్యమైన పండు. other sorts of fruit యింకా కొన్ని పండ్లకు యీ పేరు కద్దు, అనగా. custard * సీతాఫలము. the great red custard * రామాఫలము. the love * తక్కాళిపండు. the rose * అల్లోనేరేడుపండు, జంబునేరేడుపండు, రాజజంబుపండు. thorn * ఉమ్మెత్తకాయ. wood * వెలక్కాయ. * pie అప్పిలుపండు వేసి చేసిన ఫలహారము. in * pie order క్రమాక్రమగా. the * of the throat గొంతెకాయ. he kept her as the * of his eye దాన్ని కన్నుగా పెట్టుకొని వుండినాడు. this was the * of discord to them వాండ్లు కలహపడేది దీనికోసరమే, వాండ్ల కలహానికి మూలమిదే. that house has been the * of discord to three persons ఆ యింటికై ముగ్గురు పోటి చేస్తారు.

Appliance, ap-li'ance, *n. s.* సాధనము, ఉపకరణము.

Applicability, ap-pli-ca-bil'i-ty, *n. s.* యోగ్యత, ఉపయుక్తత. this shows the * of the rule యిందుచేత ఆ సూత్రము యొక్క వుపయోగము తెలుస్తుంది.

Applicable, ap'pli-cable, *adj.* తగిన, యోగ్యమైన, ఉపయోగమైన, పొందికైన.

Applicant, ap'pli-cant, *n. s.* అడిగేవాడు, కోరేవాడు.

Application, ap-pli-câ'shon, *n. s.* the act of putting వేయడము, పూయడము, చరమడము, లేపనము, పట్టు. after the * of this money to that purpose ఆ పనికి యీ రూకలు వినియోగమైన తరువాత. the * of a fable or text ఫలితార్థము, సారాంశము. this is a wrong * of the word యిది తప్పు ప్రయోగము. intense study శ్రద్ధ, ఆసక్తి. a request మనివి, అడగడము.

To Apply, ap-plȳ', *v. a.* వేసుట, పూసుట చరుముట, పొత్తుట, అంటించుట. he applied the cautery to the horse ఆ గుర్రానికి వాత వేసినాడు. he applied this word erroneously ఆ శబ్దమును తప్పుగా ప్రయోగించినాడు. he applied medicine to the wound ఆ పుంటికి మందు వేసినాడు. he applied plaister to the wall గోడకు సున్నము పూసినాడు. or to appropriate వినియోగపరచుట, ఉపయోగపరచుట. they applied this proverb to him యీ సామిత వాడికి సరియన్నారు. he applied himself to this study altho' he hated it దానిమీద వాడికి మనసు లేకపోయినా శ్రద్ధగా చదివినాడు. he applied himself to sanscrit సంస్కృతములో శ్రద్ధుడై వుండినాడు. the applied meaning of a word రూఢ్యర్థము, ప్రయోగికార్థము. as distinguished from the original sense ధాత్వర్థము, మూలార్థము.

To Apply, ap-plȳ' *v. n.* సరిపడుట, ఉపయోగించుట, చెల్లుట తాకుట If you will not * you cannot learn శ్రద్ధలేకుంటే నీకు రాదు. he applied to me for the money నన్ను ఆ రూకలు అడిగినాడు. that proverb does not * to him యీ సామిత వానికి తగదు. or to request అడుగుట, కోరుట. or to study మనసు వుంచుట, ఆసక్తమై వుండుట. this rule does not * here ఆ సూత్రము యిక్కడ వుపయోగించదు. he does not * to business పనిలో వానికి శ్రద్ధగావుండటము లేదు. your remarks do not * to me నీవు చెప్పిన మాటలు నాకు తాకలేదు.

To Appoint, ap-pôint', *v. a.* నియమించుట, నిష్కర్ష చేసుట, విధించుట, యేర్పరచుట.

Appointed, *adj.* నియమించిన, యేర్పరచిన.

Appointment, ap-pôint'ment, *n. s.* ఆజ్ఞ, నియామకము, నిర్ణయము, విధి. he made me a soldier and gave me my appointments (*plu.*) నన్ను సిపాయి వుద్యోగములో పెట్టి దానికి కావలసిన వుడుపు మొదలైనదంతా యిచ్చినాడు. After my * as doctor నన్ను డాక్టరుగా నియమించిన తరువాత. After he gained this * అతనికి యీ వుద్యోగము చిక్కిన తరువాత. he kept this * అతడు నియమించిన స్థలములో నియమించిన వేళకు.

సిద్ధముగా వుండినాడు. I have an * in town to-day నేడు పట్టణములో ఫలాని చోటికి ఫలాని వేళకు వస్తానని మాట యిచ్చివున్నాను. he broke his * ఫలాని చోటికి ఫలాని వేళకు వస్తానన్న మాట తప్పినాడు.

To Apportion, ap-pōr'shon, *v. a.* పంచిపెట్టుట, పంచియిచ్చుట.

Apposite, ap'pō-zite, *adj.* తగిన. యుక్తమైన, పొందికైన.

Appositely, ap'pō-zite-ly, *adv.* తగినట్టుగా, యుక్తముగా, పొందికగా.

Appositeness, *n. s.* తగివుండడము, పొందిక. this proves the * of the instance యిందువల్ల యీ దృష్టాంతము తగినదైనట్టు తెలుస్తున్నది.

Apposition, *n. s.* పొందిక, చేరిక.

To Appraise, ap-prāze', *v. a.* వెలమతించుట, వెల యేర్పరచుట.

Appraisement, *n. s.* మతించడము, వెల యేర్పరచడము. according to his * అతడు యేర్పరచిన వెల ప్రకారము.

Appraiser, ap prā'zer, *n. s.* వెల యేర్పరచేవాడు

Appreciable, ap-prē'shi-able, *adj.* యెంచతగిన, గణ్యమైన. between these two there is no * difference యీ రెంటికిన్ని భేదము యెంచదగిన దిగా వుండలేదు.

To Appreciate, ap-prē'shi-āte, *v. a.* యెంచుట, గణించుట, న్యాయముగా విచారించుట. you do not * the advantages you enjoy నీకు వుండే క్షేమమును నీవు యెంచలేదు. I fully * his merits వాడి యోగ్యత నాకు బాగా తెలుసును.

Appreciation, *n. s.* మతింపు, గణ్యత. తారతమ్యము.

To Apprehend, ap-prē-hend', *v. a.* to seize on or arrest పట్టుట, పట్టుకొనుట. to understand తెలుసుకొనుట, గ్రహించుట, కనుక్కొనుట. or to fear సందేహించుట, అనుమానించుట, భయపడుట. I * he is gone వాడు పోయినాడని తోస్తుంది. you have nothing to * నీవు భయపడవలసింది లేదు, నీకు మరేమి చింత లేదు.

Apprehension, ap-prē-hen'shon, *n s.* fear భయము, I entertain no apprehensions regarding him అతణ్ని గురించి నాకు భయములేదు. conception బోధ, అవగాహన గ్రాహ్యత. seizure పట్టుకోవడము. after the * of the thieves ఆ దొంగలు పట్టుబడ్డ తరువాత. this is quite beyond my * యిది నాకు యెంత మాత్రము అవగాహన కాలేదు.

Apprehensive, ap-prē-hen'sive, *adj.* గ్రాహకమైన. the * powers గ్రాహకశక్తి. I was * that he was dead వాడు చచ్చినాడని నాకు అనుమానముగా వుండెను.

Apprentice, ap-pren'tice, *n. s.* పని నేర్చుకొనే చిన్నవాడు, పనివాడు, అనగా వొడంబడిక వ్రాసి యిచ్చి కూడు గుడ్డకు వకడివద్ద వుండి పనినేర్చుకొనేవాడు.

To Apprentice, ap-pren'tice, *v. a.* పనినేర్చుకొనే కొరకై పిల్ల కాయను వకడివద్ద విడుచుట.

Apprenticeship, ap-pren'tice-ship, *n. s.* ఒకడివద్ద పిల్లకాయ కూటిగుడ్డకు వుండి పనినేర్చుకొంటానని వొడంబడిక మూలముగా యేర్పడి యుండే వాయిదా. During my * నేను వాడి క్రిందవుండి పని నేర్చుకొంటూ వుండగా.

To Apprize, ap-prize', *v. a.* తెలియచేసుట, యెరుకచేసుట. when I apprized him of this నేను దీన్ని వాడికి తెలియచేసినప్పుడు. I was not apprized of this యిది నాకు తెలిసివుండలేదు.

Approach, ap-prōch', *n. s.* దగ్గిరించడము, సమీపించడము.

To Approach, ap prōch', *v. a.* దగ్గిరికి వచ్చుట, దగ్గిరికి పోవుట, సమీపించుట, తటస్థించుట. this approaches to a lie యిది అబద్ధము రీతిగా వున్నది.

Approaching, *adj.* దగ్గిరించే, సమీపించే. his hour is now * వాడికి కాలము దగ్గిరించినది.

Approbation, ap-prō-bā'shon, *n. s.* అంగీకారము. this met with his * దీన్ని అతడు మెచ్చినాడు.

To Appropriate, ap-prō'pri-āte, *v. a.* to set apart నియమించుట, యేర్పరచుట. he appropriated this house to himself and the next one to his sister యీ యింటిని తనకు పెట్టుకొన్నాడు పొరుగింటిని తన అక్కకు నియమించినాడు. he appropriated the money unlawfully ఆ రూకలను అక్రమించుకొన్నాడు. he appropriated the money to other purposes ఆ రూకలను అన్యథా వినియోగపరచినాడు. they * this name to a particular tree ముఖ్యముగా ఒక చెట్టుకు యీ పేరు రూఢిగా చెప్పుతారు. the English * the word bird to a

partridge యింగ్లీషువాండ్లు పక్షియనే శబ్దమును కవుంజుకు రూఢిగా చెప్పుతారు.

Appropriate, ap-prō'pri-āte, *adj*. తగిన, అనుగుణమైన, రూఢియైన. he called it by its * name దానికి రూఢిగా వుండే పేరున పిలిచినాడు.

Appropriated, *adj*. నియమించబడ్డ, యేర్పరచబడ్డ, వినియోగపరచబడ్డ. the house * to the hospital ఆశుపత్రిగా నియమించబడ్డ యిల్లు.

Appropriately, *adv*. తగినట్టుగా, న్యాయముగా.

Appropriateness, *n. s.* పొందిక, యిమిడిక. this proves the * of the name యిందువల్ల ఆ పేరు యొక్క సార్థకనామధేయత తెలుస్తుంది.

Appropriation, ap-prō-pri-ā'shon, *n. s.* వ్రయము. యేర్పరచడము. this proves his * of the money యిందువల్ల ఆ రూకలు తాను వ్రయము చేసినట్టు తెలుస్తున్నది. తానే తిన్నట్టు తెలుస్తుంది. after the * of this name to him వానికి యీ పేరును పెట్టిన తరువాత. wrongful * దుర్వ్యయము.

Approval, ap-prûv'al, *n. s.* అంగీకారము after his * of this అతడు దీన్ని వొప్పుకొన్న మీదట. he offered a horse for my * యీ గుర్రము నీకు సమ్మతా యని అడిగినాడు.

To **Approve**, ap-prûve', *v. a.* అంగీకరించుట, మెచ్చుట, సమ్మతించుట. he will never * this అతడు దీనికి వొప్పుకొన్నటికి వొప్పడు. he approved himself a good servant మంచి పనివాడని పేరు వద్దాడు.

Approved, *adj*. ప్రసిద్ధమైన అంగీకరించబడ్డ. he is an * scholar అతడు ప్రసిద్ధమైన పండితుడు.

Approver, ap-prûv'ĕr, *n. s.* or kings evidence కడము తోడిల మీద సాక్షిగా పలికే వాడు.

To **Approximate**, ap-prox'i-māte, *v. n.* సమీపించుట, అభిముఖమౌట. అనురూపమౌట, సదృశమౌట.

Approximating, *adj*. సమీపించే, దగ్గరించే. war was now * యింతలో యుద్ధము తటస్థమైనది.

Approximation, ap-prox-i-mā'shon, *n. s.* సమీపించడము, దగ్గరించడము.

Appulse, ap'pulse, *n. s.* సంఘట్టనము.

Appurtenance, *n. s.* తత్సంబంధమైన సామాను.

Apricot, ā'pri-cot, *n. s.* ఒకతరహా పండు.

April, ā'pril, *n. s.* నాలుగో నెల. * fool యెగతాళికి యేమార్చబడ్డవాడు.

Apron, ā'purn, *n. s.* బట్టలు మురికి కాకుండా ముందర కట్టు పైన కట్టుకొన్న గుడ్డ. of a Bishop గొప్ప పాదిరి వేసుకొనే ఒకతరహా వుడుపు. of a cannon ఫిరంగిచెవిమూత.

Apropos, ă-pró-pō', *adv*. సమయానికి, వేళకు. he came * సమయానికి వచ్చినాడు. this was very * యిది యెట్లా సంభవించవలెననదో అట్లాగే సంభవించినది.

Apt, apt, *adj*. fit తగిన, అర్హమైన, ఉపయుక్తమైన. he is an * scholar అతడు చురుకుబుద్ధి గలవాడు they are * to drink వాండ్లకు తాగే గుణము కద్దు. an * phrase తగినమాట. glass is * to break గ్లాసు పగిలిపొయ్యేటిది. women are * to quarrel ఆడవాండ్లు జగడానికి యెక్కడ యెక్కడ అని వుంటారు. cold bathing is * to cause fever or we are * to get fever from cold bathing చల్ల నీళ్ళలో స్నానము చేస్తే మనకు జ్వరము వచ్చును. or, ready ఉచితమైన, యోగ్యమైన, సిద్ధమైన. quick చురుకైన. this thread is * to break యీ దారము తెగిపొయ్యేటిది. inclined ఇచ్ఛగల. children are * to get the small pox పిల్లకాయలకు అమ్మవారు పోయడము కద్దు. he is * to go to sleep in the middle of business పని చేస్తూ వుండగా అతడు నిద్రపొయ్యే స్వభావము కలదు.

Aptitude, ap'ti-tûde, *n. s.* యోగ్యత, ఉపయోగము, భావము స్వభావము. or cleverness బుద్ధిచురుకు.

Aptly, apt'ly, *adv* తగినరీతిగా, ఉపయోగముగా.

Aptness, apt'ness, *n. s.* యోగ్యత. ఉపయోగత. ఉపయుక్తత. ఔచిత్యము. in learning చురుకు బుద్ధి.

Aqua-fortis, aq-ûa-fŏr'tis, *n. s* పెట్లుప్పుద్రావకము, వెండి బంగారు కరిగే నిప్పుద్రావకము.

Aqua-marine, *n. s* ఒక తరహా పచ్చరాయి

Aquarius, *n. s.* కుంభరాశి.

Aquatic, a-qŭat'ic, *adj*. జలసంబంధమైన, జలచరమైన. * animals జలజంతువులు. * fowls జలపక్షులు. An * excursion జలవిహారము, అనగా పడవమీద యెక్కి వేడుకగా పోవటము.

Aquavitæ, aq-ŭa-vi'tè, *n. s.* బ్రాందీ సారాయికి ఒక పేరు.

Aqueduct, aq'ŭe-duct, *n. s.* కాలువ.

Aquery, *adj*. జలసంబంధమైన.

Aquiline, aq'ŭi-lȳne, nose *n. s.* గరుడముక్కు.

Arab, *n. s.* అరబ్బీవాడు, అరబ్బీగుర్రము.

Arab, *adj.* అరబ్బీదేశ సంబంధమైన. an * horse అరబ్బీగుర్రము. an * dog అరబ్బీకుక్క.

Arabesque, *adj.* చిత్రవిచిత్రమైన, వికారమైన, మశీదులు, గోపురములు, రథములు, పీటమీద. Ornaments in * నచ్చు లేక, రాతిపనిలో తురక మర్యాదగా పువ్వులు తీగెలుగా చేసిన చిత్రములు.

Arabian, *adj.* అరబ్బీదేశ సంబంధమైన.

Arabian, *n. s.* అరబ్బీదేశస్థుడు. The Arabian Nights Entertainments కథల పుస్తకము.

Arabic, ar'a-bic, *n. s.* అరబ్బీభాష. gum * తుమ్మబంక, గోందు.

Arable, ar'a-ble, *adj.* సాగుబడికి యోగ్యమైన. దున్నతగిన. * land సాగుబడికి యోగ్యమైన నేల.

Arbiter, âr'bi-tĕr, *n. s.* మధ్యవర్తి.

Arbitrarily, âr'bi-trar-i-ly, *adv.* తన మనస్సు వచ్చినట్టు. స్వేచ్ఛగా, యథేచ్ఛగా. నిరంకుశముగా. they decided it * తమ మనస్సు వచ్చినట్టుగా తీర్చినారు.

Arbitrariness, *n. s.* స్వేచ్ఛ, యథేచ్ఛ. నిరంకుశత్వము.

Arbitrary, âr'bi-trar-y, *adj* స్వేచ్ఛైన, యథేచ్ఛైన, స్వతంత్రమైన. నిరంకుశమైన. * conduct స్వేచ్ఛాప్రవృత్తి. an * prince నిరంకుశుడైన రాజు. he is an * man కామచారిగా వున్నాడు. depending on no rule నిబంధనలేని, కట్టులేని. this is an * meaning యిది స్వతంత్రమైన అర్థము, అనగా యిట్లా అర్థము కద్దు. యీ అర్థము యెట్లా వచ్చినదంటే అందుకు సమాధానము లేదని భావము this form of the verb is * యీ క్రియారూపమునకు నిబంధన లేదు.

To Arbitrate, âr'bi-trāte, *v. n.* తీర్చుట, తీర్పు చేసుట.

Arbitration, ăr'bi-trā'shon, *n. s.* మధ్యస్థము. they brought their suit to * వాండ్లు తమ వ్యాజ్యము మధ్యస్థమునకు తీసుకొని వచ్చిరి.

Arbitrator, âr'bi-trā-tor, *n. s.* మధ్యవర్తి. a jury of five arbitrators పంచాయతి వాండ్లు.

Arbitress, *n. s.* మధ్యవర్తిగా వుండే స్త్రీ.

Arbour, âr'bur, *n. s.* పొదరిల్లు. కుంజము, తోటలో పొదరిల్లువలె కట్టి తీగెలు పారవిడిచిన లతాగృహము.

Arbutus, *n. s.* ఒకతరహా చెట్టు.

Arc, ârc. *n. s.* అర్ధచంద్రాకృతి. విలువంపు, మండలములో ఒక భాగము.

Arcade, ăr-cāde', *n. s.* శాల, పంచపాళి.

Arcadia, *n. s.* ఒక దేశము పేరు, కావ్యములో యీ పేరు. అందానికి స్వర్గానికి సమానముగా వుదాహరిస్తారు. Botany Bay is a perfect Arcadia అనగా రెండో స్వర్గము వలెనే వున్నది. an Arcadian ఆ దేశస్థుడు.

Arcana, *n. s.* మర్మములు.

Arcanum, ăr-cā'num, *n. s.* మర్మము.

Arch, ârch, *n. s.* కమాను, వంపు, ఇంద్రధనురాకారము. విల్వంపు. వంపుకట్టడము a bridge of two arches రెండుకండ్ల వారధి. the * of heaven ఆకాశమండలము. The Musulmans build arches over their tombs. తురకలు తమ గోరీలమీద కమానులు కట్టుతారు The rainbow is a beautiful arch, ఇంద్రధనుస్సు ఒక అందమైన వంపు.

Arch, ârch, *adj.* waggish చమత్కారమైన. వింతైన, కుచోద్యపు an * boy చమత్కారము గల పిల్లకాయ. he made an * remark చమత్కారముగా ఒక మాట చెప్పినాడు. or chief ప్రధానమైన. ప్రబలమైన, ముఖ్యమైన. the * enemy ప్రబల విరోధి, అనగా సైతాను. an * deceiver మహా మోసగాడు. an * impostor మహా కపటి. * apostate మహా పతితుడు, యిది సైతాను పేరు.

To Arch, ârch, *v.a.* విలువంపుగా చేసుట. he arched his brows ఆశ్చర్యపడ్డట్టు పెద్ద కండ్లు చేసినాడు. the cat arched her back పిల్లి వీపును విలువంపుగా వంచినది.

Archaism, *n. s.* (using ancient language) ప్రాచీన భాష. ఆర్షము.

Archangel, ărc-ān'gel, *n. s* ప్రధానదూత.

Archbishop, ărch-bish'op, *n. s.* మహా గురువు, రాజగురువు.

Archbishopric, ărch-bish'op-ric *n s.* రాజగురువు యొక్క అధికారము, రాజగురువు యొక్క అధికారము కింద వుండే రాజ్యము.

Archdeacon, ărch-dēcn', *n. s.* రాజగురువుకు రెండోవాడు.

Archdeaconry, ărch-dēcn'ry, *n. s.* రెండో గురుత్వము, అతని చేతికింద వుండే దేశము.

Archduchess, ărch-duch'ess, *n. s.* ఆర్చిడ్యూక్కు యొక్క భార్య.

Archduke, ărch-dūke', *n. s.* ఒకతరహా రాజు.

Arched, *adj.* కమానుగా కట్టిన, విలువంపుగా చేసిన, విలువంపైన, అర్ధచంద్రాకారమైన. * roof కమానుకితిగా కట్టిన పై కప్పు.

Archer, ârch'ĕr, *n. s.* విలుకాడు.

Archery, ârch'ĕr-y, *n. s.* విలువిద్య ధనుర్విద్య.

Archetype, ârc'ē-tȳpe, *n. s.* మూలమూర్తి. ఆది మూలము

Arch-fiend, *n. s.* సైతాను.

Archiepiscopal, ărc-i-ē-pis'cō-pal, *adj.* ప్రధాన బిషపు సంబంధమైన.

Archipelago, ărc-i-pel'a-gō, *n s.* చిన్నచిన్న దీవులు గల సముద్రము.

Architect, âr c'i-tect, *n. s.* or builder కట్టేవాడు, శిల్పి. the great * ప్రపంచ సృష్టికర్త. he was the * of his own fortunes వాడి ఐశ్వర్యమునకు వాడే కారకుడు.

Architecture, ârc'i tec-tūre, *n. s.* యింటి మొదలైనవి కట్టే విద్య, వాస్తుశాస్త్రము. From the * of this house it seems to be built by a Masulman యీ యింటి కట్టుబడి పైపుడి చూస్తే తురకవాడు కట్టినట్టు తోస్తున్నది.

Architrave, ârc'i-trāve, *n. s.* తల్పమానము, స్తంభము యొక్క దిమ్మె.

Archives, ârc'ivz, *n. s.* ప్రాచీన దస్తావేజులు, దస్తావేజులు పెట్టేచోటు. local * దండకవిలె.

Archly, *adv.* చమత్కారముగా, చోద్యముగా.

Archness, *n. s.* చమత్కారము, చురుకుబుద్ధి.

Arcot, *n. s.* ఆర్కాటు అనే పట్టణము. South * మంజకుప్పము

Arctic, ârc'tic, *adj.* ఉత్తర సంబంధమైన ఉత్తరపు the * pole ఉత్తరధ్రువము the * circle ఉత్తర ధ్రువ ప్రాంత్యము

Arctures, *n. s.* స్వాతీనక్షత్రము.

Ardency, âr'den-cy, *n. s.* ఉద్రేకము, ఉగ్రము. from the * of his love అతిమోహముచేత.

Ardent, âr'dent *adj.* ప్రచండమైన, ఉగ్రమైన, తీక్ష్ణమైన, వేగమైన. * love అతిమోహము.

Ardently, âr'dent-ly, *adv.* ఆత్యాగ్రహముగా, ఆతురముగా.

Ardour, âr'dur, *n. s.* ఉద్రేకము, తీక్ష్ణత, చురుకు. the * of love మోహోద్రేకము.

Arduous, âr'dū-us, *adj.* కఠినమైన, కష్టమైన, దుష్కరమైన.

Arduousness, *n s.* కఠినము, కష్టము, దుర్ఘటము, ప్రయాస. from the * of this undertaking యీ ప్రయత్నము దుర్ఘటమైనందువల్ల.

Are, ăre, *or* âre, the plural of the present tense of the verb Be వున్నారు. where are you going యెక్కడికి పోతావు.

Area, ā're-a, *n. s.* ప్రదేశము, స్థలము. the * within a house ముంగిలి.

Arecanuts, *n. s.* వక్కలు పోకలు, వక్కలు. the * tree పోకచెట్టు. a mouthful of * ఒక విడెము. the word Areca, is corrupted from the Canarese అడికె adikeh.

Arena, *n. s.* స్థలము, ప్రదేశము, రంగము, జెట్టివాండ్లు సాముచేసే బయలు. he descended into the * of argument వాడు వివాదమునకు ఆరంభించినాడు.

Argand-lamp, *n. s.* ఒకతరహా దీపము.

Argent, âr'gent, *adj* ధావళ్యమైన.

Argilla, *n. s.* బంకమన్ను.

Argillaceous, âr-gil-lā'shus, *adj.* బంకమట్టి సంబంధమైన. * earth రేగడభూమి, బంకమట్టిభూమి.

To Argue, âr'gūe, *v. n.* తర్కించుట, వాదించుట, న్యాయము చెప్పుట. Logic is the art of arguing తర్కము, న్యాయశాస్త్రము, హేతువాదము చేసే శాస్త్రము.

Arguing, *n s* తర్కము, న్యాయము.

Argument, âr'gū-ment, *n. s.* తర్కము. a reason న్యాయము, హేతువు. a position advanced పక్షము. or contents సంక్షేపము, సంగ్రహము. the * of the Bharata is stated in the first book భారతము యొక్క సంక్షేపము ఆదిపర్వములో చెప్పియున్నది they held an * తర్కించినారు. he used his poverty as an * that I should excuse him నేను తన్ను మన్నించవలసిన దానికి తన పేదతనము హేతువుగా చెప్పినాడు. this is no * యిది ఒక హేతువు కాదు. the * he produced is very weak వాడు చెప్పిన న్యాయము బహు దుర్బలముగా వున్నది. he is your enemy, but that is no * for your committing murder వాడు నీ శత్రువై వున్నప్పటికిన్ని వాణ్ని నీవు చంపినందుకు శత్రుత్వము ఒక సమాధానము కాదు. argument

in favour of an act సాధకము. *against an act బాధకము. admitting for argument's sake that what he says is true వాడు చెప్పినది న్యాయ ప్రకారము వా స్తవమైె నప్పటికిన్ని.

Argumentation, ăr-gū-men-tā'shon, *n. s.* వాగ్వాదము, పోరు, రచ్చ.

Argumentative, ăr-gū-ment-a'tive, *adj.* తర్కించే, తార్కిక.

Argus, *n. s.* వెయ్యికండ్లు గలవాడు, యిది చెమలి పేరు he is a perfect *, or, he is * eyed వాడికి ఒకటిన్ని దాగదు.

Argute, *adj.* తీక్ష్ణ. తీక్ష్ణమైన.

Arian, *n. s.* యిది క్రీష్టియన మతములో ఒక భేదము.

Arid, ar'id, *adj.* యెండిన. శుష్కించిన. an * soil యెండిపోయిన భూమి.

Aridity, a-rid'i-ty, **Aridness,** *n. s.* శుష్కత్వము, ద్రవములేమి.

Aries, ā'yēz, *n. s.* మేషము. మేషరాశి.

Aright, a-rit', *adv.* సరిగ్గా. చక్కగా, తప్పక, తప్పులేక.

To Arise, a-rize', *v. n.* లేచుట. ఉదయించుట, పుట్టుట, కలుగుట. సంభవించుట. the bird arose పక్షి పైకి యెగిరింది. the sun arose సూర్యుడు వుదయించెను. the west wind arose పడమటి గాలి యెత్తింది. a poet arose ఒక కవి బయలు దేరినాడు. a question arises ఒక సందేహము పుట్టుతుంది. this arises from another cause యిది మరివొక హేతువువల్ల కలిగినది. they arose against him వాడి మీదికి లేచినారు. he arose from the dead చచ్చి బ్రతికినాడు.

Arisen, a-rizn', *adj.* లేచిన, పుట్టిన, ఉదయించిన.

Aristocracy, ar-is-toc'ra-sy, *n. s.* the great, the noble, the fashionable దొరలు. ప్రభువులు, రాజులు, అధికారులు. a kind of government (as opposite to monarchy) ఒక రాజు అని నియమము లేక ప్రభువులు చేసే రాజ్యభారము, దేశములో వుండే పెద్దమనుష్యులు చేసే రాజ్యభారము. The * of wealth ధనమదము. The * దొరలు. The * educate their sons in this manner దొరలు తమ బిడ్డలకు యీ క్రమముగా శిక్ష చెప్పుతున్నారు (ఇది దూషణ పదము).

Aristocrat, *n. s.* a proud tyrant తలకొవ్విన వాడు, గర్విష్ఠుడు.

Aristocratic, Aristocratical, ar-is-tō-crat'ic-al, *adj.* proud, tyrannical గర్విష్ఠుడైన, అభిజన మదముగల. * insolence అభిజనమదము, (ఇది దూషణ పదము).

Arithmetic, a-rith'mē-tic, *n. s.* గణితము, గణిత శాస్త్రము, లెక్క.

Arithmetical, ar-ith-met'ic-al, *adj.* గణితశాస్త్ర సంబంధమైన. * progression ఏకోత్తరవృద్ధి. the * superiority was on their side వాండ్లు సంఖ్యలో అధికముగా వుండిరి.

Arithmetically, *adv.* గణితశాస్త్ర ప్రకారము.

Arithmetician, a-rith-mē-tish'an, *n. s.* గణితజ్ఞుడు, గణితశాస్త్రము తెలిసినవాడు.

Ark, ârk, *n. s.* of the flood పెద్దవాడ. అనగా జల ప్రళయమందు నోవా, తన సంసారముతో కూడా అనేక జంతువులను పోషించినవాడ. a chest in which the law was kept దేవుని శాసనమును వుంచిన పెట్టె. దేవమందాసనము. is the word used in the Roman Catholic Telugu version of the old Testament. A common box; as, a meal * పెట్టె. పిండపోసే పెట్టె పెట్టె.

Arm, ârm, *n. s.* of the body చెయ్యి, బాహువు, భుజము. he came with a book under his * చంకలో పుస్తకము పెట్టుకొని వచ్చినాడు. he came with his wife on his * వాండ్లు ఆలుమగలు చేతులు గూర్చుకొని వచ్చిరి. lend me your * చెయ్యియియ్యి. the upper * సందిలి, రెట్ట. he took her in his arms దాన్ని కౌగిలించుకొన్నాడు. she took his * వాడి చెయ్యి గూర్చుకొన్నది. * of a tree పెద్దకొమ్మ. an * of the sea చెయ్యివలె వుండే సముద్రము, ఖాయి. the * of a balance త్రాసుకోల రంధ్రమునకు ఒక పక్క. * of a chair కురిచిచెయ్యి. an * chair చేతులు గల కురిచి. the length of the extended arms బారెడు. he kept them at arm's length వాడు వాండ్లకు చొరవ యివ్వలేదు, దగ్గర చేరనియ్యలేదు. I am just keeping fever at arm's length జ్వరము రానివ్వకుండా వుపాయముగా గడుపుతున్నాను. he was within arm's reach of me వాడు నా చేతికి అందే దూరములో వుండినాడు. a child in arms చేబిడ్డ. he received them with open arms అహో వచ్చిరా యని నిండా సన్మానించినాడు. with a strong * భుజబలము గలవాడై. the

priest made them over to the secular * పిండ్లను పాదిరి లౌక్యులైన అధికారుల చేతికి వొప్పగించినాడు. the * of Artillery ఫిరంగుల దళము. the arm of Cavalry తురుపుసవార్లు. in the plural ఆయుధములు. Both guns and small arms ఫిరంగులున్ను తుపాకులున్ను. side arms కత్తి, బాకు, పిస్తోలు మొదలైనవి. they flew to arms ఆయుధములు యెత్తుకొన్నారు. they took up arms on his behalf వాడికై జగడానకు పోయిరి. they came * in * చేతులు గూర్చుకొని వచ్చిరి. they were up in arms against him వాడి మీదికి యుద్ధానికి వచ్చిరి. a man at arms ఆయుధపాణియైన బంట్రోతు. coat of arms కులబిరుదు, ముద్ర, అనగా వెంకటగిరి, కాళహస్తి, తంజావూరు యీలాటి సంస్థానాలకు వారి వారికి సింహము, పంది, కటారి, అర్ధచంద్రుడు యీలాటి ముద్రలు వుంటవి. యీ ప్రకారమే Europe దేశస్థులైన దొరలలో ప్రతి వంశమునకున్ను ఒక ముద్ర వుంటుంది. ఆ ముద్రకు coat of arms అని పేరు.

To Arm, ârm, *v. a.* ఆయుధమును ధరింపచేసుట, ఆయుధమిచ్చుట. he armed his servants తన సేవకులకు ఆయుధము లిచ్చినాడు. he armed the cock with spurs ఆ కోడికి కత్తికట్టినాడు. I armed him with a letter వాడికి ఒక జాబును రక్షకముగా ఇచ్చినాను. the officer was armed with a warrant ఆ బంట్రోతు వారంటు అనే ఆయుధము గలవాడై వుండెను. the Magistrate is armed with authority against criminals ఖయిదీలను శిక్షించడమునకు మేజిస్ట్రీటువారికి అధికారము కద్దు. A cudgel armed with brass విత్తళిపొన్ను వేసిన కర్ర. the hawk is armed with claws డేగకు గోళ్లే ఆయుధముగా ఉన్నవి. he armed himself కవచము తొడుక్కున్నాడు, ఆయుధమును ధరించినాడు. he armed himself with a club దండమును ధరించినాడు. he armed himself with patience శాంతమును అవలంబించినాడు. as the dog attacked him he armed himself with a chair కుక్క పైబడ వచ్చే టప్పటికి కుర్చీతో కొట్టపోయినాడు.

To Arm, ârm, *v. n.* ఆయుధమును ధరించుట. he armed and came out ఆయుధములను తీసుకొని బయలుదేరినాడు.

Armada, ăr-mā'da, *n. s.* యుద్ధవాడల సమూహము, అనగా మున్నూరు యేండ్లకిందట యింగిలండుమీదికి వచ్చిన యుద్ధవాడల సమూహము యొక్క పేరు.

Armadillo, ăr-ma-dil'lō, *n. s.* ఉడుమువంటి ఒక జంతువు, దీని వొంటిమీద వెంట్రుకలు లేవు. దీన్ని తెలుగులో అలుక, అలుగ, అలువ యనిన్ని అంటారు. సంస్కృతములో సఖమృగమని యంటారు.

Armament, âr'ma-ment, *n. s.* సైన్యము, దండు, యుద్ధవాడలు.

Armed, *adj.* having hands చేతులుగల. having weapons ఆయుధములు ధరించిన. covered with armour జీరా వేసుకొన్న. four * చతుర్భుజుడైన. long * ఆజానుబాహువైన. an * force దండు.

Armenia, *n. s.* అరిమినియా యనే దేశము.

Armenian, *n. s.* అరిమినిదేశస్థుడు, అరిమినివాడు, అరిమినివాండ్ల భాష.

Armful, *n. s.* సందెడు. an * of straw సందెడుగడ్డి.

Armhole, *n. s.* చొక్కాయయొక్క చెయి సందు.

Armillary, âr'mil-lar-y, *n. s.* వలయాకారము.

Armistice, âr'mi-stice, *n. s.* or a truce యిన్నాళ్ళదాకా యుద్ధము చేయకూడదని ఉభయత్రులుగా నియమించుకొన్న కాలము.

Armless, *adj.* భుజములు లేని. చేతులు లేని.

Armlet, *n. s.* బాహుపురి. సందిటి కాయిత్తులు మొదలైన భుజ భూషణములు.

Armorer, âr'mor-ĕr, *n. s.* ఆయుధములు చేసేవాడు.

Armorial, ăr-mō'ri-al, *adj.* కులబిరుదు సంబంధమైన. * bearings కులబిరుదులు.

Armory, âr'mor-y, *n. s.* ఆయుధశాల, అస్త్రశాల.

Armour, âr'mur, *n. s.* కవచము, జీరా.

Armour-bearer, *n. s.* ఆయుధములు మోసేవాడు.

Armourer, *n. s.* ఆయుధములు చేసేవాడు.

Armouty, *n. s.* ఆయుధశాల, అస్త్రశాల.

Armpit, ârm'pit, *n. s.* చంక.

Army, âr'my, *n. s.* సేన, దండు.

Aroma, *n. s.* వాసన, గంధము.

Aromatic, ar-ō-mat'ic, *adj.* పరిమళమైన. సుగంధమైన. * powders గంధపొడి.

Arose, a-rōze', the past of the verb Arise లేచినది. ఉదయించినది, పుట్టినది. కలిగినది. See to Arise.

Around, a-round', *prep.* and *adv.* చుట్టూ. he looked * చుట్టూరు చూచెను. నల్దిక్కుల చూచెను.

To Arouse, a-rouze', *v. a.* లేపుట, నిద్రలేపుట.

ప్రేరేపించుట, రేచుట. this aroused him to a sense of his duty యిది వాడు చేయవలసిన పనిని చేసేటట్టు ప్రేరేపించినది. he went on till he aroused me i. e. enraged me నాకు కోపము వచ్చే వరకు చేస్తూవచ్చినాడు.

Aroused, *adj.* నిద్రలేచిన, మేలుకొన్న, రేగిన, ప్రేరేపించ బడ్డ. he was * by this యిందువల్ల వాడికి ఆగ్రహము వచ్చినది.

Arow, a-rō', *adv.* వరుసగా, పంక్తిగా.

Aroynt, a-rôynt', *interj.* ఛీ పో.

Arquebuse, âr'qŭe-buse, *n. s.* ఒకతరహా పూర్వ కాలపు తుపాకి.

Arrack, ar-rack', *n. s.* సారాయి. * shop సారాయి అంగడి.

To Arraign, ar-rān', *v. a.* తప్పుమోపుట. he arraigned them as thieves వాండ్లమీద వాండ్లు దొంగలనే ఫిర్యాదు తెచ్చినాడు.

Arraignment, ar-rān'ment, *n. s.* దావా, నేరము.

To Arrange, ar-rānge', *v. a.* క్రమపరచుట, సవరించుట, యేర్పాటుచేయుట, పరిష్కరించుట. he arranged matters with them వాండ్లతో రాజీ చేసుకొన్నాడు.

To Arrange, ar-rānge', *v.n.* ఏర్పడుట, క్రమపడుట, పరిష్కారమౌట. we arranged to go next day మరునాడు పోయేటట్టు యేర్పరచుకొన్నాము.

Arrangement, ar-rānge'ment, *n. s.* క్రమము, యేర్పాటు, పరిష్కారము.

Arrant, ar'rant, *adj.* చెడ్డ, దుష్ట. an * lie చెడ్డ అబద్ధము. an * rogue చెడ్డదొంగ.

Arras, ar'ras, *n. s.* చిత్రవిచిత్రమైన తెర, అనగా అలంకారానికై గోడ కనబడకుండా కట్టే చిత్ర విచిత్రమైన గుడ్డ.

Array, ar rā', *n. s.* of battle వ్యూహము, మోహరము. or dress ఉడుపు వేషము. the army stood in battle * ఆ దండు యుద్ధసన్నద్ధముగా నిలిచినది. in full * శృంగారముగా.

Arrayed, *adj.* క్రమపరిచిన, అలంకరించిన. * in order of battle వ్యూహముగా యేర్పడిన. she came * in silk పట్టుబట్టలు శృంగారించుకొని వచ్చింది. Sun arose arrayed in glory యశోభూషితుడై సూర్యుడు ఉదయించెను. he came * in arms ఆయుధములు ధరించుకొని వచ్చెను.

Arrear, ar-rēr', **Arrears,** *n. s.* నిలువ, బాకీ. the salary in arrears will be paid off నిలువ సంబళము చెల్లించబడును the work fell in * ఆ పని వెనక పడ్డది. after he brought up the arrears వెనకపడ్డ పనిని సరిచేసిన తరువాత.

To Arrest, ar-rest', *v. a.* నిలుపుట, అడ్డగించుట, అటంకము చేసుట, అడ్డము తగులుట, పట్టుకొనుట. this arrested my attention యిందుకు వెరగుపడితిని, ఆశ్చర్యపడితిని.

Arrest, ar-rest', *n. s.* అడ్డగింపు, అటంకము, అభ్యంతరము, పట్టుకోవడము. he made this request in * of judgment తీర్పుచేయడానికి అభ్యంతరముగా యీ మనవి చేసుకొన్నాడు.

Arrested, *adj.* అడ్డగించబడ్డ, అటంకము చేయబడ్డ, పట్టుకోబడ్డ. my attention was * at the sight చూచి వెరగు పడ్డాను.

Arret, ar-ret', *n. s.* ఆజ్ఞ, శాసనము.

Arrival, ar-rīv'al, *n. s.* వచ్చి చేరడము, ప్రవేశము, రాకడ. on its * అది చేరిన మీదట.

To Arrive, ar-rive', *v. n.* చేరుట, ప్రవేశించుట. he arrived at this result తుదకు యిట్లా నిశ్చయము చేసుకొన్నాడు.

Arrogance, ar'rō-gance, *n. s.* దురహంకారము, గర్వము, మదము, పొగరు.

Arrogant, ar'rō-gant, *adj.* దురహంకారముగల, గర్వముగల, పొగరు పట్టిన.

To Arrogate, ar'rō-gāte, *v. a.* వహించుకొనుట, తెచ్చుకొనుట. he arrogated this authority యీ అధికారమును తమకైన వేసుకొన్నాడు.

Arrow, ar'rō, *n. s.* బాణము, అంబు.

Arrow-root, *n. s.* మెట్టతామర, ఆరోరు. at Calcutta it is called సెంగారా sengarah. In Kalicut it is called Kooa కువ్వ. The word ఆరోరు, corrupted from the English name is alone in use.

Arse, *n. s.* గుద్ద.

Arsenal, âr'se-nal, *n. s.* ఆయుధశాల.

Arsenic, ârse'nic, *n. s.* పాషాణము. golden coloured * గౌరిపాషాణము. * realgar తెల్లపాషాణము. white oxide of * ఉల్లిపాషాణము. తెల్లపాషాణము. yellow sulphuret of * దొడ్డిపాషాణము.

Arson, *n. s.* యిల్లు తగులబెట్టిన నేరము.

Art, ârt, (the singular of the 2nd. person of the

present tense of the verb Be.) Thou * to do this నీవు యిది చేయవలసినది.

Art, ârt, *n. s.* science విద్య, శాస్త్రము. skill పాండిత్యము. dexterity నేర్పు. చమత్కారము. device కౌశల్యము. చతురత. manual arts వడ్ల, కమ్మర, కంసాల, సాల, కుమ్మర మొదలైన పనులు. cunning కాపట్యము, కృత్రిమము, తంత్రము, జిత్తు. trade వ్యాపారము, పని. the * of love రతిమంజరి, కామశాస్త్రము. the black * కూన్యము, తోడుబోతు, వంచకము. the fine arts శిల్పము, చిత్రము. he was * and part in this murder యీ ఖూనిపనికి వాడు సహాయుడుగా వుండినాడు.

Artery, âr'tĕr-y, *n. s.* నాడి, పెద్దనరము, ముఖ్యమైన నరము.

Artful, ârt'ful, *adj.* తంత్రమైన, కుత్రిమముగల, కపటమైన.

Artfully, ârt'ful-ly, *adv.* కపటముగా, తంత్రముగా.

Artfulness, *n. s.* కపటము, తంత్రము, గారడీతనము, మాయ, వంచన.

Artichoke, âr'ti-chōke, *n. s.* ఒకతరహా గడ్డ. దీన్ని చెన్నపట్టణములో వాటిచోకు అంటారు.

Article, âr'ti-cle, *n. s.* (a thing) పదార్థము. ద్రవ్యము, వస్తువు, సొమ్ము, సరుకు. a part of speech ఉపపదము. A, an, the అనే వుపపదములు. an * of food భోజనద్రవ్యము. a condition of a Covenant నియమము, నిబంధన, షరతు, ఒడంబడిక. a clause of an account పద్దు, సంగతి there is an * regarding the war in to-day's newspaper నేటి ప్రసిద్ధ పత్రికలో యుద్ధమును గురించి ఒక ప్రకరణము వున్న, ఒక పద్దు వున్నది. the articles of religion మతము యొక్క నిబంధనలు. an * of faith సిద్ధాంతము. this is an * of faith with them యిది వారి సిద్ధాంతము. articles of peace సమాధాన ఒడంబడిక. he was under articles to me నాకు ఒడంబడిక వ్రాసి యిచ్చి నా చేతికింద వుండినాడు. articles used in cookery వంటసామగ్రి. * of food భోజన సామగ్రి. articles of earthen ware కుండచట్లు, పెంకాండ్లు. In the * of death మరణావస్థయందు.

To Article, ârti-cle, *v. a.* వుంచుట, ఒడంబడిక మూలముగా వుంచుట. I articled the boy to him ఒడంబడిక మూలముగా ఆ పిల్లకాయను వాడి దగ్గర విడిచినాను.

Articular, ăr tic'ū-lar, *adj.* శరీరము యొక్క కీళ్ళ సంబంధమైన స్పష్టమైన, విశదమైన. * speech స్పష్టమైన మాట.

Articulate, ăr-tic'ū-lāte, *adj.* స్పష్టమైన, స్ఫుటమైన. an * sound అర్థవద్ధ్వని.

To Articulate, ăr-tic'ū-lāte, *v. n.* ఉచ్చరించుట. he could not * వాడు వుచ్చరించలేదు.

Articulately, ăr-tic'ū-lāte-ly, *adv.* స్పష్టముగా, స్ఫుటముగా.

Articulation, ăr-tic-ū-lā'shon, *n. s.* ఉచ్చారణ. of joints కీలు, గెణుపు. the articulations of a cane బెత్తము యొక్క గెణుపులు.

Artifice, âr'ti-fiće, *n. s.* యుక్తి, కుయుక్తి, ఉపాయము, తంత్రము.

Artificer, ăr-tif'i-ćĕr, *n. s.* పనివాడు, శిల్పి.

Artificial, ăr-ti-fish'al, *adj.* కృత్రిమమైన, కల్పితమైన, మాయయైన. a river is a natural stream but a canal is * యేరు దేవకృతమైనది కాలవ మనుష్య కృతమైనది. Rice, Cotton, &c. are natural productions, but Cloth, Paper &c. are * productions బియ్యము పత్తి మొదలైనవి దేవనిర్మితమైన వస్తువులు, గుడ్డ, కాకితము మొదలైనవి మనుష్య కృతమైన వస్తువులు. her beauty is not natural but * దానికి పెట్టు చాయే గాని పుట్టు చాయ లేదు. an * flower తగటుతో చేసిన పుష్పము. an * lake చెరువు. * gold విశ్వామిత్రమైన బంగారు. మాయబంగారు. an * pearl చిప్పముత్యము, ఉమ్మాయముత్యము. * diamond తోరమల్లి. the * globe మనుష్యులచేత చేయబడ్డ భూగోళము. * piety కపటమైన భక్తి. * politeness దొంగ వినయము. * wants అధికపోకిళ్ళు.

Artificially, *adv* కృత్రిమముగా, మనుష్యకృతముగా, నేర్పుగా. Lands * irrigated మనుష్యులచేత నీళ్లు కట్టబడ్డ భూములు.

Artillery, ăr-til'lĕr-y. *n. s* పిరంగులు. In this battle they use no * యీ యుద్ధములో వాండ్లు పిరంగులు వాడలేదు. Small arms and * తుపాకులున్ను పిరంగులున్ను. a piece of * పిరంగి ten pieces of * పది పిరంగులు the * of love శృంగార చేష్టలు, దుష్టులు యిత్యాది.

Artisan, ăr-ti-zan', *n. s.* పనివాడు, శిల్పి, అనగా వడ్లవాడు, కంసలవాడు, కమ్మరవాడు, కంచరవాడు, చిత్రగాడు పిండ్లు మొదలైన వాండ్లు.

Artist, âṛt'ist. *n. s.* పనివాడు, శిల్పి. అనగా వడ్లవాడు, కంసలవాడు, కమ్మరవాడు, కంచరవాడు. ముచ్చెవాడు వీండ్లు మొదలైన వాండ్లు.

Artless, âṛt'less, *adj.* సాధువైన, నిష్కపటియైన. or awkward మోటైన.

Artlessly, *adv.* సాధువుగా, నిష్కపటముగా.

Artlessness, *n. s.* సాధుత్వము, నిష్కాపట్యము. or awkwardness మోటతనము.

Arum, *n. s.* శివకరంటిక, పురుషరత్నము అనే పువ్వు. మగలింగమనే చెట్టు. the Canadi Dictionary says బలురక్కసిగడ్డ. and W. says కంద.

As, aś, *conj.* and *adv.* వలె. రీతిగా, ప్రకారము, అందున, గనక, వల్ల. just * all the rest of the country దేశముతోటిపాటు. he was to me * a brother నాకు తోడబుట్టిన వాడివలె వుండినాడు. I was to them * a servant వాండ్లకు ఒక పనివాడుగా వుంటిని. he took this money * a loan యీ రూకలను అప్పుగా తీసుకొన్నాడు. Help me now and I will do * much for you another time నాకు యిప్పుడు సహాయము చెయ్యి యింకొకవేళ నీకు నేను అంత మాత్రము చేస్తాను. half * much again ఒకటికి ఒకటిన్నర. * much again మరీ అంత. Twice * much again మరీ రెండింతలు. * usual యెప్పటివలె, యథారీతిగా. * for me I remained at home నేనైతే యింట్లోనే వుంటిని. I think * I did మునుపు నాకు యెట్లా తోచినదో అట్లాగే తోస్తున్నది you may do * you please నీ మనస్సు వచ్చినట్టు చెయ్యి. he did * he promised చెప్పిన ప్రకారము చేసినాడు I give it * it is అది యెట్లా వున్నదో అట్లాగే యిస్తాను. difficult * it was అది యెంత కష్టమైనప్పటికిన్ని. * it shall be convenient యెట్లా అనుకూలమో అట్లా, అనుకూలము చొప్పున. * you have done so నీవు అట్లా చేసినావు గనుక. * it was falling అది పడుతూ వుండగా. just * he came వాడు రాగానే. I spoke to each person and seated them * they came వాండ్లు ఒకరొకరుగా వస్తూ వుంటే ఒకరొకరితో మాట్లాడి కూర్చుండ పెట్టినాను. * I was coming నేను వస్తూవుండగా. * he says వాడు చెప్పే ప్రకారము. Better leave them * they are అవి యెట్లా వున్నవో అట్లాగే వుండనీ, వాటి తెరువుకు పోకు. Feverish * I was I went there జ్వరముతోనే అక్కడికి పోతిని. as to, as for అయితే, అయితేనో. * to this book it is of no use యీ పుస్తకము అయితే పనికిరాదు. as to which of them died first వాండ్లలో మొదట చచ్చినవాడు యెవడంటే. as if; or as though వలె. he looked * if he was ill వాడు వొళ్ళు కుదురులేని వాడివలె అగుపడెను. వాడికి వొళ్ళు కుదురు లేనట్టువలె అగుపడెను. he acts * though he was your enemy నీకు శత్రువైనట్టు నడుస్తాడు. she seemed * though asleep నిద్రపొయ్యేదాని వలె వుండెను. as yet యింకా, యిదివరకు. * yet he is alive యింకా బ్రతికి వున్నాడు. "*As, as*" యిది రెండుమాట్లు వచ్చినప్పుడు వేరే విధముగా అర్థమౌతున్నది * long * this దీనంత పొడుగు. * hot * fire నిప్పంత వేడి. * far * దాకా, మట్టుకు. వరకు, యెంత దూరమో అంత దూరము. * far * the town పట్టణము మట్టుకు. పట్టణము వరకు. there were * many * ten పది యింటి దాకా వుండినవి. I will tell you * much * I have seen నేను యెంత మట్టుకు చూచినానో అంతమట్టుకు చెప్పుతాను. * soon * he comes వాడు వచ్చిన తక్షణము వాడు రాగానే. * much * you can నీ చేతనైన మట్టుకు. * much * half అరవాసి. * much * that అంతే. * much * possible యథాశక్తి. he * well * I caught the fever నా తోటిపాటివాడికిన్ని జ్వరము వచ్చినది. It is * likely * not అవునో కాదో. * far * I know నాకు తెలిసిన మట్టుకు. * long * you remain here నీవు యిక్కడ వుండే పర్యంతము. a man * learned * he is వాడి అంతటి పండితుడు. * old * he is, he is still handsome వాడికి యిన్నియేండ్లైనప్పటికిన్ని యింకా అందముగానే వున్నాడు. speak so * to be heard వినేటట్టుగా మాట్లాడు. he has a house, such * it is వాడికి ఒక యిల్లు వున్నది అది యేమి యిల్లు. In wisdom as in beauty she was superior to all అందములో యెట్లాగో బుద్ధిలోనున్ను అట్లాగే అది అందరికిన్ని హెచ్చుగా వుండినది. he had four sons and * many daughters వాడికి నలుగురు కొడుకులున్ను అన్నిమంది కూతుర్లున్ను వుండిరి. As, (for instance) యేలాగంటే If a man (*for instance I) were to call him ఒకడు. ఒకవేళ నేను, వాణ్ని పిలిచినట్టైతే.

Asafœtida, as-a-fet'i-da, *n. s.* ఇంగువ.

Asarabacca, *n. s.* టట్టాకు అనే ఒక దినుసు.

Asbestos, as·bes'tost *n. s.* ఒక తరహా రాయి, దీన్ని పగలకొట్టితే నార నారగా వస్తుంది. దీనితో చేసిన గుడ్డ నిప్పులో వేస్తే కాలదు.

To Ascend, as-cend', *v. a.* యెక్కుట. పైకి యెక్కుట, యెగురుట. they ascended the rock కొండమీదికెక్కిరి. the balloon ascended to a great height పొగ గుమ్మటము బహు పొడుగుకు యెగిరింది. this history ascends to the flood యీ కథ జల ప్రళయ పర్యంతము పోతుంది. the smoke ascends పొగ లేస్తున్నది.

Ascendant, as-cend'ant, *adj.* ప్రబలమయ్యే. or superiority ప్రాబల్యము. he gained the * over them వాండ్లను లోపరచుకొన్నాడు, వాండ్లను వశ్యము చేసుకొన్నాడు వాండ్లను చేతికింద వేసుకొన్నాడు. his star is now in the * or, he is now lord of the * వాడికి యిప్పుడు సుప్రాయదశ, వాడికి యిప్పుడు మంచి యోగకాలము, తగ తగ అభివృద్ధి పొందుతున్నాడు, వానికి యిప్పుడు జయ కాలము.

Ascendency, as-cend'en-cy, *n. s.* ప్రధానత, ప్రాధాన్యము.

Ascension, as·cen'shon, *n. s.* ఆరోహణము. ఊర్ధ్వ గమనము.

Ascension-day, as-cen'shon-dā, *n s.* క్రీస్తుయొక్క స్వర్గారోహణ దినము.

Ascent, as-cent', *n. s.* ఎక్కుడు, ఉన్నతము, పొడుగు. easy of * యెక్కడానికి సులభమైన. difficult of * యెక్కడానకు కష్టమైన. * and descent యెక్కుడు దిగుడు.

To Ascertain, as-cer-tān', *v.a.* తెలుసుకొనుట, కను క్కొనుట, నిశ్చయించుట. విచారించుట.

Ascertained, *adj.* తెలిసిన. నిశ్చయమైన.

Ascetic, as-cet'ic. *n. s.* సన్యాసి.

Ascetic, as-cet'ic, *adj.* సన్యాసిగా వుండే.

Asceticism, *n. s.* మునివృత్తి, వైరాగ్యము.

Ascititious, as-ci-tish'us. *adj.* సంయుక్తమైన, అధికమైన.

Asclepias acida, (a certain plant) సోమలత.

Asclepias Gigantea, అర్కము జిల్లేడు.

To Ascribe, a-scribe', *v.a.* ఆరోపించుట, సంభవించిన దనుట. they * this to you యిది నీచేత వాండ్లకు సంభవించిన దంటారు. they * this book to him యీ పుస్తకమును అతడు చెప్పిన దంటారు. they * the cure to this medicine యీ మందుచేత గుణమైన దంటారు. he ascribed the glory to God యీ మహిమ దేవుడిదే నంటారు. a poem ascribed to him అతడు చెప్పినాడన్న ఒక కావ్యము.

Ash, ash, *n. s.* a kind of tree ఒకతరహా చెట్టు. of fire బూడిదె, భస్మము. ashes of live coal నిప్పుమీది నిగురు. It was burnt to ashes అది బూడిదై పోయినది. the ashes of his grandfather were deposited here యిది వాడి తాతను పూడ్చిన స్థలము. * colour బూడిదె వర్ణము.

Ashamed, a-shāmed', *adj.* సిగ్గుపడ్డ. I am quite * of you ఛీ పో.

Ashen, ashn, *adj.* made of ash-wood ఆషు అనే మానితో చేసిన.

Ashore, a shōre'. *adv.* గట్టున. తీరమందు. he went * తీరమునకు పోయినాడు. the ship ran * ఆ వాడ గట్టు తట్టింది. they hauled the boat * ఆ పడవను సముద్రములో నుంచి గట్టుకు యీడ్చిరి. after they came * దిగిన దినగానే.

Ashwednesday, ash-wenz'dā, *n. s.* ఒక వుపవాస దినము. క్రీస్తువులు వుపవాసముండే నలభై దినములకు మొదటి దినము.

Ashy, ash'y, *adj.* పాలిన. వసురు వచ్చిన, తెల్ల పారిన.

Asia, *n. s.* ఏషియా అనే భూఖండము.

Asiatic, *adj.* ఏషియా దేశ సంబంధమైన.

Asiatic, *n. s.* ఏషియా దేశస్థుడు.

Aside, a-side', *adv.* పక్కన. ఒరగా, కడగా. they set this will * యీ వుయిలును తోసివేసినారు. he laid the money * ఆ రూకలను కడగా పెట్టినాడు. he laid that plan * ఆ యుక్తిని విడిచిపెట్టినాడు. he spoke * పక్కకు తిరిగి రహస్యముగా మాట్లాడినాడు.

Asinine, as'i-nine. *adj.* గాడిదెవంటి. * conduct పిచ్చిపని, గాడిదెపని. an * face ఖరదృష్టి.

To Ask, ăsk, *v. a.* అడుగుట, వేడుకొనుట, విచారించుట. * yourself if this is just యిది న్యాయమో అన్యాయమో నీవే చెప్పు. I asked him to dinner వాడ్ని భోజనానికి పిలిచినాను. he asked them for a dinner అన్నము పెట్టుమని వారిని అడిగినాడు. they asked for their lives చంపవద్దని బతిమాలుకొన్నారు. I asked for him వాడు యెక్కడని విచారిస్తిని. She asked

God for children సంతానము కావలెనని దేవుణ్ని కోరింది.

Askance, a-skănce', *adv.* వక్రంగా. ఓరగా.

Askew, a-skū, *adv.* వంకరగా వంపుగా.

Asking, *n. s.* అడగడము. ప్రార్థన.

Aslant, a-slănt', *adv.* ఏటవాలుగా. వక్రంగా. ఓరగా.

Asleep, a-slēp', *adv.* నిద్రపోతూ. నిద్రగా. my leg is * నా కాలు తిమురుగా ఉన్నది. they fell * వాండ్లు నిద్రపోయిరి. while he was dropping * వాడికి కూరుకు పట్టుతూ వుండగా.

Aslope, a-slōpe', *adv.* ఏటవాలుగా. అదోకపాటుగా, ఒడ్డోరకముగా.

Asp, asp, *n. s.* కాలసర్పము. కట్లపాము.

Asparagus, a-spar'a-gus, *n. s.* తోటకూరభేదము, దీన్ని పిల్లగ్లాసు అంటారు. కాకపాలాకు వంటిది. See Grass.

Aspect, as'pect, *n. s.* దృష్టి. చూపు. రూపు. ఆకారము judging from the present * of affairs యిప్పుడు వ్యవహారము వుండే దశ చూస్తే, స్థితి చూస్తే. From his * I saw he was dying వాడి ముఖము చూస్తే చస్తాడని తెలిసినది.

Aspen, as'pen, *n. s.* వకచెట్టు. to tremble like an * leaf గాలి ఆకువలె గడగడ వణకుట.

Asperity, a-sper'i-ty, *n. s.* or roughness as of the skin గరుకు. నిష్ఠురత్వము. he used great * of language బహు క్రూరముగా మాట్లాడినాడు.

To Asperse, a-sperse'. *v. a.* దూషించుట. దూరుట.

Aspersion, a-sper'shon, *n. s.* దూషణ. దూరు.

To Badger, badġ'ěr, *v.a.* or plague రచ్చ బెట్టుట, ప్రాణమువిసిగించుట.

Badinage, పరిహాసము, యెగతాళి.

Badly, bad'ly, *adv.* చెరుపుగా, జబ్బుగా.

Badness, *n. s.* చెరుపు, చెడ్డతనము, దుష్టతనము. from the * of the writing ఆ వ్రాలు బాగా వుండనందున. from the * of the weather మబ్బు మంచాదము చినుకుచిత్తడిగా వున్నందున. from the * of the water ఆ నీళ్లు మంచివికానందున.

To Baffle, baf'fle, *v. a.* విఘాతము చేసుట, భంగము చేసుట, నిష్ఫలము చేసుట. he baffled me in this business యీ పనిలో నాకు భంగము చేసినాడు. or to confound కలతబెట్టుట, చీకాకుపరచుట. the style of this book baffles all my endeavours to understand it యీ గ్రంథము యొక్క శయ్య తెలుసుకోవడానికి నాకు సాధ్యము కాకుండా వున్నది. the scene baffled all description ఆ వేడుక వర్ణనకు అలవికాలేదు. this baffles all my conjecture యిందువల్ల వూహించడానికి కాలేదు.

Baffled, *adj.* విఘాతమైన, నిష్ఫలమైన, భంగపడ్డ.

Bag, bag, *n. s.* సంచి, తిత్తి, గోతాము. a * of rice గోనెడు బియ్యము. a gunny * గోనెసంచి. a pair of bullock bags కంట్లము, పెరికె. a nose * for feeding horses తోబరా. a * of musk కస్తూరికాయ. an ornament for the hair పూర్వకాలమందు గొప్పవారలు అలంకారానికి జడకిందుగా కట్టుకొన్న సంచి.

To Bag, bag, *v. a.* సంచిలో వేసుట. he bagged three birds మూడు పక్షులను కొట్టి సంచిలో వేసుకొన్నాడు.

Bagatelle, bag-a-telle', *n. s.* a trifle అల్పము, స్వల్పము, కొంచెము. a name of a game ఒక ఆట పేరు. this a mere *యిది వొట్టి అప్రయోజకము.

Baggage, bag'gāġe, *n. s.* సామాను, సరంజాము. his * filled ten carts అతని సామాను పదిబండ్లు నిండింది. she is a drunken * అది తాగుబోతు ముండ. a sly * సంగనాచి ముండ. in *plu.* Baggages అంజలు, గుడిసెవేట్లు.

Bagman, *n. s.* or hawker అకరు. or man that carries a bag మూటమోసేవాడు.

Bagnio, ban'yō, *n. s.* Bath స్నానము చేసే యిల్లు. or bawdy house భోగము దాని యిల్లు.

Bagpipe, bag'pipe, *n. s.* తోలుసుతి, తిత్తిసుతి, స్కాట్లండు దేశపు ఒక తరహా సన్నాయి.

Bagpiper, *n.s.* తోలుసుతి వూదేవాడు.

Bah, *interj.* ఛీఛీ అనేధిక్కారశబ్దము.

Bail, bāl, *n. s.* పూట, జామీను. పూటబడ్డవాడు. I stood * for him నేనువాడికి పూటబడితిని. personal * నఫరుజామీను. he found * వాడు జామీను యిచ్చినాడు. at circket పుల్ల, పుడక.

To Bail, bāl, *v. a.* పూటబడుట, జామీనుయిచ్చుట.

Bailable, bāl'a.ble, *adj.* జామీనుమీద విడవతగ్గ. a * offience జామీను తీసుకొని విడిచిపెట్టతగ్గ నేరము.

Bailiff, bā'liff, *n.s.* కోర్టుబంట్రోతు, సార్జంటు. the high * or Chief Magistrate పెద్దమేజిస్ట్రేటు అధికారి. the * or Superintendent of an estate వయిరుపచ్చ విచారించుకొనే మనిషియగాడు.

Bailiwick, bā'li-wick, *n.s.* సరహద్దు, తుకుడి, పేట.

To Bait, bāt, *v. a.* యెరబెట్టుట, యెరతగిలించుట. he baited the hook with a worm గాలానికి పురుగును యెరగా తగిలించినాడు. he baited the tiger trap పులిబోనులో యెరబెట్టినాడు. he baited his horse గుర్రానికి మజిలిలోదాణాపెట్టినాడు. he baited the bear ఆ ఎలుగ్గొడ్డుమీద కుక్కలను వుసుకొలిపినాడు.

To Bait, bāt, *v. n.* మజిలిలో దిగి భోజనముచేసుట. the men and their cattle were baiting మజిలిలో దిగి గొడ్లకు మేతవేసి తామున్ను భోజనము చేస్తూ వుండినారు. a baiting place దిగి భోజనముచేసే మజిలి.

Bait, bāt, *n. s.* ఎర, తిపి, మజిలిలో పెట్టేదాణా. they stopped to give * to their beasts గొడ్లకు దాణా పెట్టడానకై నిలిచిరి.

Baize, bāze, *n. s.* ముతకసకలాతు, గొంగళి.

To Bake, bāke, *v. a.* కాల్చుట. to * bread రొట్టెలను కాల్చుట. to * pots or bricks & c. ఆవము కాల్చుట. sugar baking బెల్లము కాచడము.

Baked, *adj.* కాల్చిన, వేపుడు. * rice వేపుడు బియ్యము. [రొట్టెలంగిడ్డంగి.

Bake-house, Bakery, *n. s.* రొట్టెలు కాల్చేయిల్లు,

Baken, bākn, *adj.* కాల్చబడ్డ.

Baker, *n. s.* రొట్టెలుకాల్చేవాడు. sugar * బెల్లముకాచేవాడు.

Baking, *n. s.* ఒక దడవ కాల్చినది.

Balance, bal'ance, *n. s.* a pair of scales త్రాసు, తక్కెడ. when you walk on a pole you must keep your * ఒకకొయ్యమీద నడిచేటప్పుడు యిటూ అటూ వొరగరాదు. keep your * or you will fall వొరిగితే పడుతావు సుమీ. an even weight సరితూనిక. * in a watch ఘడియారములో ఒక భాగము or remainder నిలువ. మిగత, బాకీ, అవశిష్టము. net * నికరమైన బాకీ. he struck the * బాకీ తేల్చినాడు. a * sheet జమాఖర్చులెక్క. Libra of the Zodiac తులారాశి. * of power సమాధికారము. * of trade సమవ్యాపారము. సమవర్తకము.

To Balance, bal'ance, *v. a.* నిలువకట్టుట. తూగేటట్టుచేసుట. he sat on that side to * the boat పడవ యీతట్టు వొరగకుండా సరిగ్గావుండడానకై ఆ తట్టుకూర్చున్నాడు. he balanced the account బాకీ తేల్చినాడు. I put in a weight to * it అది సరితూగడానకై కొంచెము బరువు పెట్టితిని. when he balanced the arguments ఆ న్యాయములలో తారతమ్యమును విచారించేటప్పటికి. the advantage balances the evil కష్టానికి తగినఫలము కలిగినది.

To Balance, bal'ance, *v. n.* అనుమానించుట. సందేహించుట. he balanced a long time శానాసేపు సందేహించినాడు.

Balanced, *adj.* సరితూగే. a * account బాకీ తేలిన లెక్క. this evil is * by that good యీ చెరుపుకు ఆ మంచికి సరిపోయినది.

Balcony, bal-cō'ny, *n. s.* వసార. ప్రాంతా, అందముగా వుండడానకై మిద్దె జనలకుముందర బయటికి వొత్తించి, యినుము, కొయ్య, లేక రాతిలో కట్టిన ప్రాంతా.

Bald, bâld, *adj.* బోడి, బట్ట, వెంట్రుకలు రాలిబట్టకట్టిన. of style జబ్బైన, నీరసమైన, పేలవమైన. a * head బోడితల, బట్టతల. a * style జబ్బుపాకము. this is a very * account యిదితలాతోకలేని సంగతి

Balderdash, bâl'der-dash, *n. s.* సంకరము. కొంకెకూతులు.

Baldness, bâld'ness, *n. s.* బోడి. of style జబ్బుతనము, పేలవము.

Bale, bāle, *n. s.* కట్ట. మూట. బస్తా. నగ.

To Bale, bāle, *v. a.* చల్లుట. బయిటికిచల్లుట, అనగా పడవలో, లేక, వాడలో పూరిననీళ్లను బయటికి చల్లుట.

Baleful, bāle'ful, *adj.* వ్యసనకరమైన, విషమైన చేటుదెచ్చే, నాశకారియైన. their * example ruined him వాండ్లకు వచ్చినచేటు వీడికిన్ని వచ్చినది. * influence నాశకారియైనశక్తి.

Balk, bâk, *n. s.* disappointment నిరాశ. a beam దూలము. between fields దున్నక తుండుగా నిలిచిపోయిననేల.

To Balk, Baulk, bâk, *v. a.* భంగముచేసుట, వ్యర్థముచేసుట నిష్ఫలముచేసుట. నిరర్థకము చేసుట. he balked my endeavours నా ప్రయత్నమును భంగముచేసినాడు.

Ball, bâll, *n. s.* గుండు. ఉండ. గోళము. or bullet గుండు. a * of thread కండె, నూలుండ, a * of flowers or cloths బంతి, చెండు. or dancing entertainment ఆట. విందుచేసి దొరలు దొరసానులు ఆడడము. he has now the * at his feet యిఖ మొదట వాడిదెబ్బదెబ్బ. యిఖమీద వాడిమాటకు యెదురులేదు.

Ballad, bal'lad, *n. s.* సామాన్యమైన పదము, నాటుపాట. A * singer కొల్లిబల్లి కథలవంటివి. నాటుపాటలవంటివి పాడేవాడు.

Ballast, bal'last, *n. s.* అడుగుబరువు. తాపి. అనగా వాడపొర్లకుండా వుండడానకై అడుగున వేసే రాయిరప్పు మొదలైన బరువు.

Ballasted, *adj.* అడుగుబరువుగల, అనగా వాడ పొర్లకుండా అడుగున రాయిరప్పు వేసి బరువుగావుండే.

Ballet, *n. s* a kind of dance performed by public actors వేషగాండ్లు ఆడే ఒకతరహా లజ్జలేని ఆట.

Balloon, bal-lōōn', *n. s.* పొగగుమ్మటము.

Ballot, bal'lot, *n. s.* ఉండలువేయడము, అనగా ఒకణ్ని ఒకసభలో ప్రవేశపెట్టడానకు సభలో వుండేదొరలు ప్రతిమనిషిన్ని ఒక పెట్టెలో తెల్ల వుండనైనా నల్లవుండనైనా వేస్తారు. తెల్లవుండలు నిండ్లావుంటే అతణ్ని ప్రవేశపెట్టుతారు, నల్లవుండలు అధికముగా వుంటే అతణ్ని ప్రవేశపెట్టరు, దీనికి Ballot అనిపేరు.

To Ballot, bal'lot. *v.a.* ఉండలు వేసుట, చీట్లువేసుట. they ballotted for him వాణ్నిసభలో ప్రవేశపెట్టడమును గురించి చీట్లువేసినారు. See Ballot, n.s.

Ball-room, *n. s.* నాట్యశాల.

Balm, bâm, *n. s.* consolation ఓదార్పు, ఉపశాంతి, ఉపశమనము. Medicine ఉపశమనమైన ఒకతరహా గాయపుతైలము. a certain fragrant herb పరిమళమైన ఒకతరహాచెట్టు.

Balmy, bâm'y, *adj.* పరిమళముగల, మనోహరమైన ఉపశాంతికరమైన. * breeze మలయమారుతము.

Balsam, bâl'sam, *n. s.* ఒక తరహా తైలము, ఒక తరహాచెట్టు. the flower గురివిందు, చిలకముక్కు పువ్వు. oil of * సాంబ్రాణితైలము.

Balsamic, bal-sam'ic, *adj.* పరిమళించే, సుగంధమైన.

Baluster, bal'-us-tĕr, Balustrade, bal us teāde', *n. s.* మిద్దెమీద, గోడలోనైన నాలుగుచెంపలలో నైనా కట్టే గ్రాది, చెయిపిడిగోడ.

Bamboo, bam-bû', *n.s.* (a word taken from the Malay language) వెదురు. a large * బొంగు. a long * గడ. the male * పోతువెదురు, ఘట్టి వెదురు. the female * పెంటివెదురు, బొంగు. * colour (an absurd word) చామనిచాయ, పండు వెదురు వర్ణము.

To Bamboozle, bam-bûzle', *v. a.* మోసపుచ్చుట, దగాచేసుట.

Ban, ban, *n.s.* or curse శాపము. or forbidding నిషేధించటము. Marriage banns పెండ్లినిగురించిన ప్రకటన. అనగా ఫలానివాడు ఫలానిదాన్ని పెండ్లాడబోతాడు దీనికి యెవరైనా ఆక్షేపించే వారు కద్దా అని పాదిరి చేసే ప్రకటన.

Banana, *n.s.* or plantain అరటిపండు.

Band, band, *n. s.* or bandage కట్టు, గాయకట్టు. there was a brass * round the top of the pillar స్తంభము యొక్క కొనకు ఇత్తడిపొన్ను వేసి వుండినది. a staff with iron bands యినుపకట్లు వేసినకర్ర. a hat * టోపిచుట్టూ కట్టిన నాడా. mourning bands worn at funeral బద్దె. కర్మము చేసేటప్పుడు వేసుకొనే బద్దె. a straw * or rope పెంటి. a * of gold lace సరిగెపట్టె, సరిగెనాడా. a snake with black bands నల్లకట్లపాము. connection or union సంబంధము. this marriage formed a * between the two families యీ వివాహముచేత రెండు కుటుంబములకు సంబంధము కలిగినది. or company గుంపు, తెగ, కూటము a * of thieves దొంగలగుంపు, దొంగలతెగ. a * of soldiers శిపాయీలదళము. of musicians మేళము. మేళగాండ్లజత. or cravat పాదుర్లు, లాయర్లు మెడకు కట్టుకొనే ఒక తరహాగుడ్డ. [కట్టు.

Bandage, band'āġe, *n. s.* కట్టు, గాయకట్టు, పుంటికట్టు.

Bandbox, band'box, *n. s.* తేలికైనపెట్టె, కాకితము తో, లేక, తేలికైన కొయ్యతోచేసిన చులకనైనపెట్టె.

Banded, *adj.* గుంపుగావుండే, చారలుగల.

Bandicoot, *n. s.* a great rat, పందికొక్కు.

Bandicoy, *n.s.* (a certain herb) బెండకాయ.

Bandit, *n. s.* బందిపోటు దొంగ.

Banditti, ban-dit'ti, *n. s. plu.* బందిపోటు దొంగలు.

Bandog, *n. s.* కావలికుక్క, దేవుకుక్క.

Bandy, ban'dy, *n. s.* a carriage or cart బండి.

To Bandy, ban'dy *v. a.* పుట్లచండాడుట, బదులుకు బదులు చేసుట, ప్రతికి ప్రతిచేసుట, యిదిరందము, తిట్టు, కొట్లనుగురించినమాట. they bandied the balls about చెండ్లాడిరి. they bandied compliments ఒకరిని ఒకరు వందనముచేసుకొన్నారు. they bandied blows ఒకరినిఒకరు కొట్టుకున్నారు.

Bandy, ban'dy, *adj.* or crooked వంకరైన.

Bandy-legged, *adj.* దొడ్డికాళ్లుగల.

Bane, bāne, *n.s.* poison విషము. evil చేటు, చెరపు. rat's * యెలుకపాషాణము.hares * మొసలిచేటు మొక్క. మొసలిచేదు.

Baneful, bāne'fŭl, *adj.* విషకారియైన, చెరుపైన, చేటైన, హానికరమైన. his * advice వాడుచెప్పిన దుర్బుద్ధి. a * custom దుర్వాడిక.

To Bang, bang, *v. a.* కొట్టుట, మోటుతనముగా కొట్టుట, బాదుట, ప్రహరించుట. he banged me నన్ను బాదినాడు. he went out and banged the door after him బయిటికిపోతూ తలుపును ధఢాలున మూసినాడు.

Bang, bang, *n. s.* దెబ్బ, మోటుదెబ్బ. the drug cannabis sativa గంజాయి, బంగి.

Bangles, *n.s.* the Indian word for bracelets కంకణములు, కడియాలు. or anclets అందెలు.

Banians, *n. s.* (An old word for *Hindus*) హిందువులు. banian tree మర్రిచెట్టు. An old word for *Shopkeepers* వర్తకులు, శెట్లు, కోమట్లు. a banian dress సాదావుడుపు. a banian day పొళ్లుకుదురు లేకుండా వుండేదినము. యీకాలమందు యీ మాట నిండా వాడికలేదు.

To Banish, ban'ish, *v. a.* వెళ్లగొట్టుట, దేశములో నుంచి వెళ్లగొట్టుట, దేశాంతరమునకు పంపివేసుట,

త్యజించుట. they banished him వాణ్ని పరదేశములో తీసుకొనిపోయి పెట్టినారు. he banished his wife పెండ్లాన్ని త్యజించినారు. he banished these hopes యీ ఆశలను విడిచిపెట్టినాడు. he banished himself from society అందరిని త్యజించి యేకాంతముగా వుండినాడు. smoke banishes mosketoes పొగచేత దోమలు పోతవి.

Banished, *adj.* వెళ్లగొట్టబడ్డ. దేశభ్రష్టుడైన. long * thoughts బహుదినాలుగా లేకుండా వుండిన జ్ఞాపకము.

Banishment, ban'ish-ment, *n. s.* వెళ్లగొట్టడము. దేశాంతమునకు పంపివేయడము. he is now in * దేశత్యాగియైవున్నాడు.

Bank, bangk, *n. s.* కట్ట, గడ్డ, ఒడ్డు, తీరము. he raised a * కట్ట వేసినాడు. my house is built on the banks of the river మాయిల్లు యేటి అంచున వున్నది. a little hill తిప్ప. దిబ్బ. మిట్ట. a * for money కోఠీ.

To Bank, bangk, *v. a.* కట్టవేసుట. they banked up the water నీళ్లను అడ్డకట్టినారు.

Banker, bangk'ĕr, *n. s.* కోఠీదారుడు, సాహుకారుడు, షరాబు.

Banking, *n.s.* కోఠీవ్యాపారము, సాహుకారీవ్యాపారము.

Bankinghouse, *n. s.* కోఠీ.

Bank-note, *n. s.* నోటు.

Bankrupt, bangk'rupt, *n.s.* దివాలెత్తినవాడు.

Bankrupt, bangk'rupt, *adj.* దివాలెత్తిన.

Bankruptcy, bangk'rupt-ĉy. *n. s.* దివాలుయెత్తడము.

Bankshall, *n. s.* రేవులో సరుకులు దించేగిడ్డంగి.

Banner, ban'nĕr, *n. s.* ధ్వజము, కొడి, టెక్కెము, పతాకము. after the * hoisted up కొడియెక్కించిన తరువాత. a silken * పట్టుకొడి.

Bannian, bann-yan', *n. s.* See Banians.

Bannister, *n. s.* మిద్దెమెట్లగ్రాది, చెయిపిడి.

Bannock, ban'nock, *n. s.* a kind of Scotch bread ఒకతరహారొట్టె.

Banns, *n. s.* See Ban,

Banquet, bang'qŭet, *n. s.* విందు.

Banqueting-house, *n. s.* విందుచేసేయిల్లు.

To Banter, ban'tĕr, *v. a.* యెగతాళిచేసుట, పరిహాసముచేసుట.

Banter, ban'tĕr, *n. s.* యెగతాళి, పరిహాసము.

Banterer, *n. s.* యెగతాళి చేసేవాడు.

Bantling, bant'ling, *n.s.* పిల్ల, యిది తిరస్కారశబ్దము

Banyan, *n. s.* See Banians.

To Baptise, bap-tīze', *v. a.* బాప్తిజించుట, బాప్టిజించుట, బాప్తిస్మమును చేయించుట, మజ్జనము చేయించుట. The usual phrase in the South, జ్ఞానస్నానముచేయించుట, is quite wrong. See Matt. 3. 11. Mark, 1. 4.

Baptism, bap'tism, *n. s.* బాప్తిస్మము. BNT. Or (with the French pronunciation) బాతేము, మజ్జనము. SNT.

Baptismal, bap-tis'mal, *a.* బాప్తిస్మ సంబంధమైన.

Baptist, bap'tist, *n.* బాప్తిస్తుడు, (మజ్జయితా SNT. బాప్తాయీజక BNT. స్నానకః. Rh. స్నాతకుడు. F.) The sect called Baptists, క్రీస్తు మతములో ఒక మత భేదము. John the * పూర్వకాలమందు వుండిన ఒక మహాత్ముడు.

Baptistery, bap'tis-ter-y, *n. s.* జ్ఞాన స్నానము చేయించే స్థానము.

To Baptize, bap-tīze', *v. a.* బాప్తిస్మమును చేయించుట, జ్ఞాన స్నానము చేయించుట.

Bar, bâr, *n. s.* కమ్మి, కంబి, పాశము. a window with iron bars యినుప కమ్ములు వేసిన కిటికీ. of door గడియ. అర్గళము. of a gate అడ్డకర్ర. or hinderance అడ్డి. అభ్యంతరము, ఆటంకము. consanguinity formed a * to the marriage వీడికి దాన్ని వివాహము చేయడానకు జ్ఞాతిత్వము ప్రతిబంధకముగా వున్నది. of a harbour ముఖద్వారమును మూసుకొనివుండే యిసుక దిబ్బ. In a song చరణము. place for prisoners in a court ఖైదిని నిలిపే స్థలము. he practises at the * అతను లాయరు పనిచూస్తాడు. In a tavern సారాయి అంగడిలో అమ్మేవాడు కూర్చుండే స్థలము. or stripe of colour చార. the tiger's skin has black bars పెద్దపులి తోలులో నల్ల చారలు వున్నవి.

To Bar, bâr, *v. a.* అడ్డగడియ వేసుట. he barred the door ఆతలుపుకు అడ్డకర్ర వేసినాడు, అడ్డగడియ వేసినాడు. or to hinder ఆటంకము చేసుట, అభ్యంతరము చేసుట. the length of time barred his claim కాలవిళంబము వాడి స్వాతంత్ర్యమునకు అడ్డి అయినది.

Barb, bârb, *n. s.* చిల్ల. శిట్ట. తగులు. a pointed iron with one * చిల్లకోల. or steed తురుకీ గుర్రము, యిది కావ్యమందు వచ్చేమాట.

Barbacan, bâr'ba-can, *n. s.* బురుజు, కోటగోడలో ఫిరంగులు పెట్టే స్థలము.

Barbarian, băr-bā'ri-an, *n. s.* a rude person అనఘ్యుడు, అమర్యాదస్థుడు a savage అడివి మనిషి, చెంచువాడు. the * kings చెంచురాజులు a cruel man క్రూరుడు, కిరాతకుడు, నిష్కంటకుడు. Dr. Johnson says (Boswell, 27 March 1772) "The mass of the Greeks and Romans were Barbarians: the mass of every people must be barbarous, where there is no printing, and consequently knowledge is not generally diffused: knowledge is diffused among the people by our newspapers. I am talking of the mass of the people. We see even what the boasted Athenians were. The little effect which Demosthenes's orations had upon them shews that they were barbarians." In I Cor. XIV. II. మ్లేచ్ఛ. SNT. and BNT. అన్యులు. R. మూఢుడు. F. [మైన.

Barbaric, băr-bar'ic, *adj.* చెంచువాండ్ల సంబంధ

Barbarism, bâr-bar-ism, *n. s.* in language యాచమాట, మిశ్రమభాష. [నిష్కంటకత.

Barbarity, băr-bar'i-ty, *n. s.* cruelty క్రూరత్వము.

Barbarous, bâr'bar-us, *adj.* rude, uncivilized మోటు. cruel క్రూర, నిష్కంటక. * language యాచమాటలు. * people క్రూరులు, అడివి మనుష్యులు. In Acts XXVIII. 2. అనర్యలోకా. SNT. అన్యజాతి. F. అన్యులు. R. [గా.

Barbarously, *adv.* అతి క్రూరముగా, నిష్కంటకము

Barbarousness, *n. s.* క్రూరత్వము. నిష్కంటకత్వము.

Barbecue, bâr'be-cūe, *n. s.* కోయకుండా వున్నది వున్నట్టే కాల్చినవంది.

Barbed, bârb'ed, *adj.* చిల్లులుగల. a * hook చిల్లులుగల గాలము. a * horse; or horse in armour జీరావేసిన గుర్రము.

Barbel, bâr'bl, *n. s.* ఒక తరహా చేప.

Barber, bâr'bĕr, *n. s.* కవరకుడు, మంగలవాడు.

Barberry, bâr'ber-ry, *n. s.* ఒక తరహా పండు.

Bard, bârd, *n. s.* కవీశ్వరుడు.

Bare, bāre, *adj.* ఉత్త, వట్టి. * walls వుత్తగోడలు. they left him * వాణ్ని నిలువుదోపుడుగా దోచుకొన్నారు. * shouldered భుజములు తెరుచుకొన్న. these labourers go with their bodies * యీ కూలివాండ్లు వొళ్లు తెరుచుకొనివుంటారు. అనగా పైన బట్ట వేసుకోక మొద్దులవలె తిరుగుతారు. this storm lift the garden * యీ ఘాలివాన తోటను బయలు చేసివేసింది. they lie on the * ground వట్టి నేలలో పండుకొన్నారు. By disease cattle look very * రోగముచేత గొడ్లుచిక్కివున్నవి. he held out his * arms చేతిమీద చొక్కాయలేక వట్టి చేతులను బయటికి చాచినాడు. * branches of a tree ఆకులు రాలి మొండిగా నిలిచే కొమ్మలు. he rode on the * back of the horse జీనిలేక వుత్త గుర్రముమీద సవారి చేసినాడు. this wound laid the bone * యీ పుండుచేత మాంసమంతా పోయి వట్టి యెముక నిలిచినది. the market is * of goods అంగట్లో సరుకులు లేక గుడిచిపెట్టినట్టు వున్నది. he left her * of money దానికి ఒక దుడ్డులేక విడిచిపెట్టి పోయినాడు. he walked * foot జోడులేక వుత్తకాళ్లతో నడిచినాడు. they all stood * or * headed అందరు టోపీలు తీసుకొని బోడి తలలతో నిలిచినారు. these insects cannot be perceived with the * eye యీ పురుగులు అద్దములేక వుత్త కండ్లకు అగుపడవు. they believed it on his * assertion వాడు వూరకె చెప్పినంతనే దాన్ని నమ్మినారు. your * promise is sufficient నీవు వుత్తమాట చెప్పితే చాలును. he paid the * principal వుత్త అసలు చెల్లించినాడు. he behaved to them with * civility వాండ్లకు మర్యాదగా నడిపించినానని అనిపించినాడు.

To Bare, bāre, *v. a.* తెరిచివేసుట. she bared her breast రొమ్ముమీద బట్ట తీసివేసినది. he bared his arm చేతిమీది చొక్కాయను తీసినాడు, తొలగతోసినాడు. he bared the sword కత్తిని దూసుకొన్నాడు. the Surgeon bared the vein నరముమీది తోలును దోచివేసినాడు.

Bare, bāre, the *past* of Bear నిభాయించినాడు, మోసినాడు, కన్నది. he *the blame నింద మోసినాడు. she * a son కొడుకును కన్నది. this is old English see To Bear, *v. a.*

Bare-faced, bāre'fāst, *adj.* సిగ్గుమాలిన, సిగ్గుచెడ్డ. * lie వచ్చి అబద్ధము.

Bare-facedly, *adv.* సిగ్గుమాలి, సిగ్గుచెడి.

Bare-foot, bāre'fŭt, *adv.* వట్టికాళ్ళతో, చెప్పులులేక

Bare-footed, *adj.* వట్టి కాళ్ళుగల, చెప్పులులేని.

Bare-headed, bāre-hed'ed, *adj.* వట్టితలగల, పాగా

లేని, టోపిలేని, బోడి.

Barely, bâre'ly, *adv.* or scarcely అరుదుగా, చాలీ చాలక. this is * enough యిది చాలీ చాలక వున్నది. he is * alive వాడికి ప్రాణము వున్నదో పోయినదో అనివున్నది. I had * arrived when he died నేను చేరిచేరక మునుపే చచ్చినాడు.

Bareness, *n. s.* లేమి, లేకవుండడము. from the * of the trees ఆకులులేక చెట్లు బోడిగా వున్నందున.

Bargain, bâr'gin, *n. s.* an agreement, ఒడంబడిక, ఒప్పందము, కరారు, బేరము. if you do not pay me the money to-day it is no * యీ వేళ రూకలు చెల్లించక పోతివా ఆ సరుకుకు నీకు సంబంధములేదు. he struck a * with us మాతో బేరము చేసినాడు. the thing purchased or sold కొన్న, లేక, అమ్మినసరుకు. when he brought his * home కొన్న సరుకును యింటికి తీసుకవచ్చే టప్పటికి. he bought the house at a good * యింటిని నయముగా కొన్నాడు. he bought it at a bad * దానికి అధిక వెల పెట్టినాడు, గిరాకిలో కొన్నాడు. you have a bad * నీవు చేసినయుక్తి పిచ్చి పోయినది. he made the best of a bad * యీ కాలానికి యిట్లా వుండవలసిన దనుకొన్నాడు. into the * సహితము కూడా, పైగా, సమేతు. he bought the house and the garden into the * ఆ యింటిని తోటతో కూడా కొనుకొన్నాడు. he is a liar and a drunkard into the * వాడు అబద్ధికుడే కాకుండా తాగుబోతున్ను.

To Bargain, bâr'gin, *v. a.* బేరము చేసుట. he bargained with me but settled nothing నాతో బేరము చేసినాడుగాని ఒకటి కుదరలేదు. I will employ you; but I * one thing, that you must come early నిన్ను పనిలో పెట్టుకొంటాను అయితే ఒకమాట; నీవు పుదయాన రావలెను. I cannot * with you నీతో నేను బేరము చేయలేను.

Bargaining, *n. s.* బేరము, కొనడము, అమ్మడము.

Barge, bârge, *n. s.* ఒక తరహా పెద్దపడవ, విహారమునకు, లేక, వ్యాపారమునకు ఉపయుక్తమైనది * man పడవవాడు.

Barilla, *n. s.* ఒకతరహాకారము, పుప్పు.

Bark, bârk, *n. s.* పట్ట, మానిపట్ట, వల్కలము. the inner * లోనిపట్ట. the outer * or day బొబ్బర, బరడు. a medicine జ్వరానికియిచ్చే బార్కు పట్ట చూర్ణము. or vessel చిన్నవాడ, పడవ. voice of a dog కుక్క మొరుగు.

To Bark, bârk, *v. a.* పట్ట వొలుచుట, పట్ట కొట్టుట.

To Bark, bârk, *v. n.* మొరుగుట, కుక్క కూసుట.

Barley, bâr'lè, *n. s.* బార్లి బియ్యము. * water బార్లి గంజి. * sugar ఒక తరహా మిఠాయి, యిది చక్కెర గోధుమపిండి కలిపి చేసినది.

Barley-corn, bâr'lè-côrn, *n. s.* బార్లి గింజ, అంగుళములో మూడో భాగము.

Barm, bârm, *n. s.* కాడి. దీన్ని రొట్టెలు మొదలైనవి పుబ్బడానకు పులుసుగా పెట్టుతారు, మిరుసారాయి చేయడములో దీన్నిన్ని పోస్తారు.

Barn, bârn, *n. s.* కణజము, కళంజము, ధాన్యకొటారు. [bird ఒక తరహా కాకు.

Barnacle, bâr'na-cle, *n. s.* ఒక తరహా నత్తగుల్ల. a

Barometer, ba-rom'è-tër, *n. s.* గాలి యొక్క ఎచ్చు తగ్గులను తెలియజేసే ఒక యంత్రము, దీన్ని గ్రామీటరంటారు.

Barometrical, bar-ò-met'ric-al, *adj.* గాలియొక్క హెచ్చు తగ్గులను తెలియజేసే యంత్రసంబంధమైన.

Baron, bar'on, *n. s.* రాజు, దొర, జమీందారు. ఒక తరహా కితాబు గలవాడు. The proper sense is యజమానుడు. Baronand Feme భార్యాభర్తలు. Baronet, Viscount అనే దర్జాలకు నడిమిదైన బారన అనే కితాబు గలవాడు.

Baroness, bar'on-ess, *n. s.* బారనుయొక్క భార్య.

Baronet, bar'on-et, *n. s.* ఒకతరహా కితాబుగలవాడు, అనగా Baron, Knight అనే కితాబులకు నడిమి కితాబు గలవాడు.

Barony, bar'on-y, *n. s.* Baron అనే రాజుయొక్క దేశము. Baron అనే కితాబు.

Barrack, bar'rack, *n. s.* సోజర్లు సిపాయిలు వుండే శాల, దీన్ని బారక్సు అంటారు.

Barrel, bar'rel, *n. s.* ఒక తరహా పీపాయి. or tube గొట్టము. the * of a gun తుపాకి గొట్టము. the belly of a horse గుర్రముయొక్క కడుపు.

To Barrel, bar'rel, *v. a.* గొట్టములో వేసుట.

Barrelled, *adj.* గొట్టముగల, నాళముగల. a double * gun రెండు గొట్టాల తుపాకి.

Barren, bar'ren, *adj.* గొడ్డైన, ఫలించని. or feeble నిరసమైన, బద్దైన. a * woman గొడ్రాలు. * land పండని భూమి, చవిటినేల, ఊసరభూమి. a * tree కాయనిచెట్టు. a * poet బద్దుకవి.

Barrenness, bar'ren-ness, *n. s.* గొడ్డుతనము, ఫలిం

చర పోవడము, నిరసము, బబ్బ్య. from the * of the soil ఆ నేల పండదు గనక.

Barricade, bar-ri-cāde', *n. s.* అడ్డు, అడ్డము, అటంకము, పగులను రానివ్వకుండా కట్టిన అడ్డకట్టు. the * built with bamboos round the camp kept the enemy in awe మా శిబిరానకు చుట్టూ వెదురుతో కట్టిన అలవరేత శత్రువులు అచిపుండిరి.

To Barricade, bar-ri-cāde', *v. a.* అడ్డు చేసుట, అటంకము చేసుట, అడ్డకట్టుట, దోవనుమూసుట. he barricaded the door with empty boxes లోగా యెవరిని రానియ్యకుండా ఖాళీ పెట్టెలను వేసి మూసినాడు. he barricaded the street యెవరిని పోనియ్యకుండా వీధిని అడ్డకట్టినాడు.

Barricado, bar-ri-cā'dō *n. s.* See Barricade.

Barricadoed, *adj.* అడ్డకట్టిన. అటంకము చేయబడ్డ.

Barrier, bar-ri-ĕr. *n. s.* తడ, అడ్డు, అటంకము హద్దు, సరహద్దు.

Barrister, bar-ris-tĕr, *n. s.* వకీలు.

Barrow, bar'rō, *n. s.* for carrying earth &c. ఒంటి చక్రపు చెయిబండి. a hillock తిప్ప. దిబ్బ.

Bartavelle, *n. s.* చకోరపక్షి.

To Barter, bâr'ter, *v. a.* మార్చుకొనుట, వినిమయము చేసుకొనుట.

Barter, bâr'ter. *n.s.* మార్చుకోవడము, వినిమయము చేసుకోవడము.

Basalt, *n. s.* ఒక తరహారాయి.

Base, bāse, *adj.* నీచమైన. తుచ్ఛమైన. అధమమైన. హేయమైన. * language దుర్భాష. * coin తప్పునాణెము. * fellow తుచ్ఛుడు. * metal మట్టలోహము. * ormixed Telugu ఆ భాసాంధ్రము. a man of base extraction పలు కులపువాడు. కుల గోత్రము లేనివాడు. * note in music మంద్రస్వరము. he sang the * వాడు మంద్రస్వరము పాడినాడు.

Base, bāse, *n. s.* అడుగు. పీఠము. ఆస్తిభారము. in music మంద్రస్వరము. on the * of friendship స్నేహమునుపట్టి.

To Base, bāse, *v. a.* ఆస్తిభారము వేసుట, ఆధారముగా చేసుట. this objection is based on the law యీ ఆక్షేపణకు చట్టము ఆధారముగా వున్నది. they based the pillar on the rock ఆ స్తంభమును రాతిమీద నిలిపినారు.

Base-born, bāse'bôrn, *adj.* పలుకులమైన, పలువిత్తైన.

Based, *adj.* ఆధారముగల.

Baseless, *adj.* నిరాధారమైన.

Basely, *adv.* నీచముగా, తుచ్ఛముగా, హీనముగా.

Basement, *n. s.* అడుగు మట్టము. అడుగు పీఠము, మూలము. * floor కరవరిక. అడుగు దరము.

Baseness, *n. s* నీచత్వము, తుచ్ఛత్వము, హీనత్వము, పోకిరితనము. పలవతనము. from the * of the silver వెండిమట్టమైనందున.

Bashaw, ba-shâ', *n. s.* పాదుషా. పాచ్చా. a proud man గర్విష్ఠుడు.

Bashful, bash'fŭl, *adj.* సంకోచముగల, కొంకుగల, సిగ్గుగల. బిడియముగల.

Bashfully, *adv.* సంకోచముగా, కొంకుగా, సిగ్గుగా, బిడియముగా.

Bashfulness, *n.s* సంకోచము కొంకు. సిగ్గు.బిడియము.

Basil, *n. s.* తులసిచెట్టు.

Basilicon, ba-sil'i-con, *n. s.* ఒక తరహా ప్లాస్తిరి.

Basilisk, bas'i-lisk, *n. s.* కాలకూటసర్పము. యీ సర్పము యొక్క దృష్టి దేనిమీద తగిలితే అది భస్మమై పోతుందని ప్రతీతి.

Basin, bāsn *n. s.* a vessel to hold water for washing నీళ్ళ పళ్లెము. a cup గిన్నె. a * or water కొలను. or small pond చిన్న గుంట. of harbour వాడలు నిలిచే రేవు. a * round the tree పాదు, ఆలవాలము. a * of tea గిన్నెడు తేనీళ్ళు. this town is built in a * of hills యీ వూరు కొండల నడిమి పల్లములో కట్టివున్నది. the basins of a balance త్రాసు తట్టలు.

Basis, bā'sis, *n. s.* ఆధారము. ఆస్పదము, మూలము, ఆస్తిభారము, బునాది. or pedestal పీఠము. of a column స్తంభము యొక్క అడుగు పీఠము.

To Bask, bāsk, *v. a.* చలికాచుకొనుట. cats * in the sun పిల్లులు యెండలో చలికాచుకొంటవి. he basked by the fire నిప్పుదగ్గిర చలికాచుకొన్నాడు. those who * in the royal favour రాజు యొక్క అనుగ్రహము గలవాండ్లు.

Basket, bās'ket, *n. s.* గంప, బుట్ట. గూడ. a flower * పూలబుట్ట. a very large and high * for storing grain గాదె. పాతర. a small * పుటిక. a * box మేదరపెట్టె. a round flat * తట్ట. a * for catching fish చేపలుపట్టేతిత్తి. a fish * చేపలువేసే బుట్ట. a winnowing * చేట, శూర్పము. a large winnowing * చాగర. a

small winnowing * used by children మొరెకు. a * boat పుట్టి, హరిగోలు. the * makers caste మేదరకులము.

Basketful, *adj.* గంపెడు, బుట్టెడు.

Basket-hilt, *n. s.* మూతకత్తిపిడి, అనగా చేతికి దెబ్బ తగలకుండా పై మూతగల కత్తిపిడి.

Bason, *n. s.* See Basin.

Bas-relief, bass-rē-lēf', *n. s.* ఉబుకుపని. the face that appears upon a rupee is in * రూపాయ మీద అగుపడే ముఖము వుబుకుపనిగా వున్నది.

Bass, bǎss, *n. s.* మంద్రస్వనము.

Bassia latifolia, *n. s.* the name of a tree యిప్ప చెట్టు, మధూకము.

Bassoon, bas-sûn', *n. s.* వూదేవాద్య విశేషము. ఒక తరహా వూదుకోవి.

Bass-viol, bāss-vī'ol, *n. s.* ఒక తరహా వీణె.

Bastard, bǎs'tard, *n.s.* వుంపుడుదాని కొడుకు, పెట్టుకొన్నదానికి పుట్టినవాడు, వేశ్యకు పుట్టినవాడు.

Bastard, bǎs'tard, *adj.* వుంపుడుదానికిపుట్టిన, జారజుడైన. a * son పెట్టుకొన్నదానికి పుట్టినవాడు. in a metaphorical sense విశ్వామిత్రమైన. కృత్రిమమైన. a * dialect సంకరభాష. the * mango అడివిమామిడి. the * orange అడవికిచ్చిలి. * coral మాయపగడము, మంటిపగడము. a bastard gem విజాతి రత్నము. విశ్వామిత్రమైన రత్నము. అనగా మాంచాతి కరకోకు తగుపులు మొదలైనవి. * florikin నేల నెమలిపిట్ట. the word puckally is a * word వకాళి యనేమాట ఒక దిక్కుమాలిన శబ్దము. * wit పిచ్చియుక్తి. * ochre మట్టగోపి. a * verse in a poem కొత్తగా చెప్పి చేర్చిన శ్లోకము.

To Bastardize, bǎs'tard-ïze, *v. a.* జారజుడని రుజువు చేసుట, పెట్టుకొన్నదానికి పుట్టినవాడని రుజువు చేసుట. they attempted to * the child పెండ్లి చేసుకోని దానికి పుట్టిన బిడ్డని రుజువు చేయను యత్న పడ్డారు.

Bastardy, bǎs'tard-y, *n. s.* జారజత్వము.

To Baste, bāste, *v. a.* వచనపొతూవుండే మాంసము మీద మిల్లితో కొంచెముకొంచెముగా నెయ్యిపోసుట. to sew slightly కుట్టు పోయుట, పోగు పోసుట, టాకావేసుట. to beat కర్రతో పులుముట, బాదుట.

Bastile, *n. s.* చెరసాల, బందేఖానా, యిందులో అతి క్రూరదండన జరిగేదని ప్రతీతి.

Bastinado, bas-ti-nā'dō, *n. s.* కర్రతో కొట్టడము, దెబ్బలు, కర్రతో అరికాలిమీద కొట్టేదనే తురకలు చేసే ఒక తరహా శిక్ష.

Bastion, bast'yon, *n. s.* బురుజు, కొత్తళము.

Bat, bat, *n. s.* గబ్బిలము. a large * called the flying fox బుసిపిట్ట, చీకురాయి. or stick used in games ఆటలో గుండుమీటే కర్ర. or brick * యిటిక రాయిపాడి. Bat-fowling ఘంట వేట, రాత్రిళ్లు ఆడే వేట.

Batch, batch, *n. s.* ఒకసారిలో కాల్చినది, ఒకతడవలో చేసినది. a * of bread ఒకసారిలో కాల్చి యెత్తిన రొట్టెలు. these bricks are all of the same * యివి అంతా ఒక సూళయిటికెలు. this is the best of the * వున్నంతల్లో యిది వాసి.

Batchelor, *n. s.* పెండ్లి లేనివాడు. * of arts శాస్త్రి.

To Bate, bāte, *v. a.* తగ్గించుట, తోసుట. I cannot * a penny నేను ఒక కాసుతోయను, విడవను.

Bath, bǎth, *n. s.* స్నానము. స్నానతొట్టి. స్నానము చేసే స్థలము, స్నానవాటిక. స్నానజలము. he took a * స్నానము చేసినాడు. she gave the child a * బిడ్డకు నీళ్ళుపోసినది. a warm * వేన్నీళ్ళు. a cold * చన్నీళ్ళు. [చేసినాడు.

Bathe, bāthe, *n.s.* స్నానము. he took a * స్నానము

To Bathe, bāthe, *v. n.* స్నానము చేసుట.

To Bathe, bāthe, *v. a.* స్నానము చేయించుట, తడుపుట. he bathed the wound పుంటిని తడిపినాడు. he bathed his hands in milk పాలులో చేతులు ముంచినాడు.

Bathed, *adj.* స్నానము చేసిన తడిసిన, తడిసిన, ముంచిన. cheeks * in tears కన్నీళ్ళ తడిసిన దవడలు. hands * in blood నెత్తురుతో తడిసిన చేతులు. * in dew మంచున తడిసిన.

Bathing, *n. s.* స్నానము.

Bating, bāt'ing, *prep.* వినహా, వినాయించి. * this యిది వినహా, యిదితప్ప.

Baton, *n. s.* సేనాధిపతి చేతివేత్రము, శింగోలు.

Batoon, ba-tûn', Battoon, *n. s.* సేనాధిపతి చేతి వేత్రము. శింగోలు.

Batta, *n. s.* (an Indian word) బత్తెము, రోజు.

Battalia, bat-tāl'ya, *n. s.* వ్యూహము, సేనావిన్యాసము. దండును నిలిపే క్రమము.

Battalion, bat-tal'yon, *n. s* పటాళము.

To Batten, bat'tn, *v. a.* See To Fatten *v. a.* they battened down the hatches వాడమీది తట్టుతెరిక

నీళ్ళు తలుపు సందులో దిగకుండా కీలుబావలు మూసి బిగించినారు.

To Batten, bat'tn, *v. a.* See To Fatten. *v. n.*

Batten, bat'tn, *n. s.* బద్ద, చట్టము. a * of bamboo వెదురుబద్ద.

To Batter, bat'tĕr, *v. a.* కొట్టుట, యిడియగొట్టుట, పడగొట్టుట. he battered the kettle with a stone రాతితో ఆ కాననుపగలకొట్టినాడు. they battered the walls with their guns గోడలను ఫిరంగులతో యిడియగొట్టినారు. the rams battered each others heads పొట్టేళ్లు ఢీకొట్టుకొన్నవి.

Batter, bat'tĕr, *n. s.* తోపు, అనగా గుడ్లు, పాలు పిండికలిపి చేసినది. they beat it to the consistency of * కాటుకవలె మెదిపినారు.

Battery, bat'tĕr-y, *n. s.* place for guns మోర్చా బురుజు. or beating కొట్టడము. he brought an action of * against them వాండ్లు తన్ను కొట్టినట్టు వాండ్లమీద ఫిర్యాదు తెచ్చినాడు. an electrical * మెరుపు ఫిరంగులకిరుగా యేర్పరచిన సీసాలు.

Battle, bat'tle, *n. s.* యుద్ధము, జగడము, పోట్లాట. he lost the * అపజయమును పొందినాడు. he gained the * జయించినాడు. The battle is won కోరిక సఫలమైనది, తంటా తీరినది, గెలిచి నదే. the boxers fought a * మల్లులు యుద్ధము చేసినారు. the cocks fought a * పుంజులు జగడము చేసినవి. he set the troops in * array దండును యుద్ధసన్నద్ధముగా నిలిపినాడు. there was a * royal among the women ఆ యాడవాండ్లు కొట్లాటకు అఘోరమైన జగడమైనది. a * axe యుద్ధ గొడ్డలి. he knows Sanscrit before hand and this is half the * in learning Telugu వాడికి మునుపే సంస్కృతము వచ్చియుండుటవల్ల తెలుగు నేర్చుకోవడములో సగము తొందర తీరినది. a line of * ship గొప్ప యుద్ధవాడ

To Battle, bat'tle, *v. n.* యుద్ధము చేసుట, జగడము చేసుట, పోట్లాడుట.

Battledore, bat'tle-dōr, *n. s.* చెండుతట్టేకర్ర, అనగా అతిరస వలకపలె కొంచెము బటువుగా తోలుకట్టి వుండే కర్ర.

Battlement, bat'tle-ment, *n. s.* మేలుగోడ, బురుజుపైగోడ, కోటకొమ్ము. దీని మరుగున సిపాయీలు వుండి ఫిరంగులు కాలుస్తారు.

Bauble, or Bawble, bâ'ble, *n. s.* గుల్లాగుఱ్ఱ, వనికిమాలినవస్తు, గుల్ల కాను చేయనిది. Bawbles bought at the fair తెండు చిలకలు గిలకలు మొదలైన కాసు చెయ్యని వస్తువులు.

the **Baubul tree**, *n. s.* తుమ్మచెట్టు, బబ్బూళి. (K).

Baulk, *n. s.* (between fields) పొలములో దున్నక విడిచిన తుండునేల. [నిరర్థకము చేసుట.

To Baulk, *v. a.* వ్యర్థము చేసుట, నిష్ఫలము చేసుట,

Baulked, *adj.* భంగమైన, భగ్నమైన, నిరర్థకమైన. Being * in these attempts యీ యత్నములు భంగమైపోయినందున. [పుల్ల.

Bavin, bav'in, *n. s.* (a bit of wood) కట్టె, పుడక,

Bawd, *n. s.* కుంటెనకత్తె.

Bawdry, *n. s.* కొంటెకూతలు, బండుబూతు.

Bawdy, *adj.* సిగ్గుమాలిన, కొంటె, బండ. * language బండకూతలు. * house గుడిశేటివాండ్లు వుండే యిల్లు. [బిడుట.

To Bawl, bâl, *v. n.* అరుచుట, కూసుట, బొబ్బ

Bay, bā, *adj.* యెఱ్ఱ, యిది గుఱ్ఱముయొక్క యెఱ్ఱ వర్ణమును గురించే ప్రయోగించబడుతున్నది.

Bay, bā, *n. s.* of the sea మూడుతట్లు భూమిగల సముద్రము. (in building) a * window పింటిబద్ద అగాడి మైగా వాత. the tiger was at * పులి నాలుగుతట్ల చిక్కుపడి వుండినది. the stag stood at * among the dogs ఆ జింక కుక్కలదండము చిక్కుకొని ప్రాణానకు తెగించి వుండినది. the cow kept the tiger at * ఆ యావు పులిని దగ్గర చేరనియ్యలేదు. we kept the enemy at * శత్రువులు మా మీద వచ్చి పడకుండా బందోబస్తుగా వుంటిమి, జాగ్రత్తగా వుంటిమి. I am keeping fever at * నేను జ్వరాన్ని రాకుండా పట్టుతున్నాను. the name of the laurel tree ఒక చెట్టు పేరు.

To Bay, bā, *v. n.* మొరుగుట. the dogs * at the moon చంద్రుడిన్ని చూచి కుక్కలు మొరుగుతవి.

Baya, (*See* Tailor bird.) [ముది.

Bayadere, *n. s.* (from the Persian word) బోగ

Bayonet, bā'on-et, *n. s.* సనియను. తుపాకి కొనను తగిలించే కాకు.

Bay-tree, *n. s.* ఒక వృక్ష విశేషము. he flourished like a green * కామర దింపముగా వుండెను. the Sanscrit metrical version of the Psalms says శ్యామవృక్షము. the Tamil version omits it.

Bazaar, Bazar, *n. s.* అంగడివీధి, సీమలోసామ్బ్రాణులు, పుస్తకములు, కాలువలు మొదలైనవి అమ్మే సంత

అంగళ్లుపెట్టే బ్రహ్మాండమైన ఒక యింటిని బజా రంటారు. that is a * report వదంతి, ఘాలి సమాచారము.

Bdellium, dell'yum, *n. s.* గుగ్గిలము. some Translators say గోమేధికము.

To Be, bē, *v. n.* ఉండుట, ఔట. I am a merchant నేను వర్తకుణ్ని. who is he వాడెవడు (this is often understood, not expreesed; as is shewn in the Telugu Grammar: thus,) this is his యిది అతనిది. there is a little wind కొంచెము గాలి వస్తుంది. there is a sound చప్పుడవుతుంది. There was a marriage here yesterday నిన్న పెండ్లి జరిగినది, సంభవించినది. this is to be given to him యిది అతనికి యివ్వవలసినది. you are to write it అది నీవు వ్రాయవలసినది. am I not to write నేను అది వ్రాయవద్దా. Is he there వున్నాడా he is wise బుద్ధిమంతుడు. how old are you నీకేన్నేండ్లు. while matters were thus యిట్లావుండగా. I have been there నేను అక్కడికి పోయివచ్చినాను. have you been to him వాడి దగ్గరికి పోయివుంటివా. there has been a dispute ఒక వాజ్యము జరిగినది. there was a question ఒక ఆక్షేపణ సంభవించినది. to be in pain సంకటపడుట, దుఃఖపడుట, చింతపడుట. Be it so అట్లా అయినప్పటికిన్ని. Well be it so మంచిది అట్లాగేకానీ. Be it night or be it day రాత్రిఅయినానరే, పగలుఅయినానరే. he is no more వాడు చచ్చెను. I will be off పోతాను, వెళ్లుతాను. come, be off! మంచిది పో. It is over అయిపోయినది. the suit is over ఆ వ్యాజ్యము తీరినది. Be pleased to do this దయచేసి దీన్ని చేయండి.

Beach, bēchs *n.s.* రేవు, వోడరేవు, సముద్రతీరము.

Beacon, bēcn, *n.s.* ఓడలకు రాత్రిళ్లు ఫలాని అపాయస్థలమని గురుతుతెలిసేటట్టు నిర్మించబడ్డవెలుతురుగల వున్నతస్థలము. or warning యెచ్చరిక. let him be a * to you అతడి గతిని చూచి నీవు యెచ్చరిక పడవలసినది.

Bead, bēd, *n.s.* పూస, మణి. beads పూసలు, గుండ్లు. he was counting his beads జపమాలికతో జపము చేసుకొంటూ వుండినాడు. a * of sweat చెమటబిందువు.

Beading, *n. s.* పూసకట్టుగా చేసిన కొయ్యపని.

Beadle, bēdle, *n. s.* ఒకతరహాబంట్రోతు, పేదా, తలారి.

Beadman, Beadsman, bēds'man, *n. s.* సన్యాసి. ఫకీరు.

Beagle, bēgle, *n.s.* ఒక తరహా వేటకుక్క.

Beak, bēk, *n.s.* పక్షిముక్కు.

Beaked, *adj.* ముక్కుగల.

Beaker, bēk'ĕr, *n.s.* గిండిచెంబు.

Beam, bēm, *n.s.* of wood దూలము. the * of a balance దండె, త్రాసుకోల. In trial this kicks the * పరీక్షలో యిది వెనక్కుఎగురుతుంది, weavers * నేతమాను తరిమాను. * of a plough నాగమాను. of light కిరణము.

To Beam, bēm, *v.n.* ప్రకాశించుట. beaming ప్రకాశించే. a beaming smile చిరునవ్వు.

Bean, bēn, *n.s.* చిక్కుడుకాయ. there are many kinds of this పెండకాయ, పొట్లకాయ మొదలైన కాయగూరలు.

To Bear, bār, *v. a.* to carry కొంచపోవుట, మోసుకొనిపోవుట. to support వహించుట, ధరించుట. they bore him to prison వాణ్ని జయిలుకు తీసుకొనిపోయినారు. I bore this message to him అతనికి నేను యీసమాచారము తీసుకొని పోతిని. they bore torches దివిటీలు పట్టినారు. this cart cannot * the weight యీబండి ఆబరువును తాళనేరదు. he bore this name వాడిపేరు యిది. he bore arms ఆయుధములను ధరించినాడు. to endure సహించుట, పడుట, తాళుట, నిర్వహించుట. I cannot * his conduct వాడినడతను నేను పడను వాడినడత నాకుసరిపడదు. your brother will * the brunt వచ్చేదాన్ని మీయన్న పడుకొనును. you will * the blame ఆ తప్పు నీకు వచ్చును. If I fail to do this let me * the blame దీన్ని నేను చేయక తప్పితే ఆతప్పు నాది. I cannot * it దాన్ని నేను తాళను. he bore the expense ఆ వెలపును తాను పడ్డాడు. to bring forth a child కనుట, ఈనుట, పిల్ల వేసుట. the tree bore much fruit యీ చెట్టు బాగాపండింది. * this in mind దీన్ని మనసులో పెట్టు మరిచిపోక. he bears them hatred వాండ్లమీద చలమునువహించి వున్నాడు. he bears sway or bears rule అధికారమును వహించినాడు. he bears very good character మంచిపేరు యెత్తినాడు. I can * witness of that దానికి నేను సాక్షి, అది నేను యెరుగుదును. he bore himself like a hero శూరుడై ప్రవర్తించినాడు. this

letter bears another date యీజాబులో వేరే తేది వున్నది. his passion bore him away కోప వరవశుడై నాడు. we will * your company నీతో కూడ వస్తాము. they bore him down or overthrew him వాణ్ని పోడగొట్టిరి. this bears out his assertion యిందువల్ల వాడు చెప్పినది స్థిరమౌతున్నది. this is borne out by two arguments యిందుకు రెండు వుదాహరణలు వున్నవి. that bears no proportion to this అది యెక్కడ, యిది యెక్కడ. he bears a resemblance to you వాడు నీపోలికగా వున్నాడు.

To Bear, bār, *v. n.* ఉండుట, వరుట, సహించుట. (in the sea language) పోవుట, వచ్చుట. this tree does not * యీచెట్టు కాయదు. the ship bore north of us ఆవాడ మాకు వుత్తరముగా వుండినది. the ship bore towards us, or, bore down upon us ఆవాడ మావైపై రావడానికి ఆరంభించినది. he bore up against these difficulties యీకష్టము లన్ని పడ్డాడు, సహించినాడు. this does not * upon the subject యిది ఆ శాఖకు సంబంధించదు. the gun bore upon them ఆ ఫిరంగి వాండ్లమీద పారడానికి వాటముగా వుండినది.

Bear, bār, *n.s.* ఎలుగ్గొడ్డు, భల్లూకము. the man is a perfect * మోటువాడు, మరాద తెలియనివాడు, అమర్యాదస్థుడు. Bearsply మోటుతనము. the stars called the great * సప్తఋషి నక్షత్రములు. the lesser * ఉత్తరధ్రువ నక్షత్రము.

Beard, bērd, *n.s.* దాడి, గడ్డము. * of corn వరిముల్లు, ధాన్యశూకము.

To Beard, bērd, *v.a.* దాడిపట్టి యీడ్చుట. to face యెదిరించుట. are you going to * the government రాజకముతో వివాదిని యెదిరించపోతావా.

Bearded, *adj.* దాడిగల.

Beardless, bērd'less *adj.* గడ్డముమీసములురాని, మీసకట్టురాని.

Bearer, bār'ĕr, *n.s.* మోసేవాడు. a * of a palankeen బోయి. the * of this letter యీజాబు తెచ్చేవాడు. a mace * వెండిబెత్తపువాడు. this tree is a good * యిదిబాగాకాచేచెట్టు.

Beargarden, bār'gārdn, *n.s.* కలహస్థానము. గందరగోళముగా వుండేస్థలము.

Bearing, bār'ing, *n.s.* or birth కావు, కాన్పు, ఈత. or purport సారాంశము, తాత్పర్యము. or ensign చిహ్నము. or point in the compass దిక్కు. పార్శ్వము. he took the bearings of the place అస్థలమువుండేదైఖరిని యంత్రములకుండా విమర్శించినాడు. in every * నల్దిక్కుల, అన్నివిధాల. or behaviour నడక, వైఖరి. a rose tree in full * విరగకాచిన రోజాచెట్టు. A tree in full * విరగపండిన చెట్టు. this conduct is past * యిది తాళకూడనినడత. or lordly port నీలుగు, నీటు, జంభము.

Bearing, bār'ing, *adj.* కనే. కాచే. పూచే. ఈనే. past * కాన్పువుడిగిన, కాపుడిగిన. a letter * postage టప్పాలు కూలియివ్వవలసినజాబు.

Bearish, *adj.* ఎద్దె, మడ్డి, మూఢ, మొండి.

Bearward, bār'wārd, *n.s.* ఎలుగ్గొడ్లను పెంచేవాడు.

Beast, bēst. *n.s.* మృగము, పశువు, గొడ్డు, జంతువు, జీవము.

Beastliness, *n.s.* పశుత్వము, రోత, అసహ్యము. జడతనము.

Beastly, bēst'ly, *adj.* రోతైన, అసహ్యమైన, బండ. * language బండమాట.

To Beat, bēt, *v. a.* కొట్టుట, మొత్తుట, బాదుట. they * the corn ఆ ధాన్యమును నూర్చుతారు. In knowledge of grammer he beats them all వ్యాకరణములో వాండ్లందరిని మించినాడు. he * them in argument తర్కములో వాండ్లను ఓడగొట్టినాడు, జయించినాడు. this beats me or this beats my understanding యిది నాకు దురవగాహముగా వున్నది. to * cloth in polishing it ఘట్టించుట. to * cotton దూదేకుట. they * drums తంబురు వాయించినారు. he * it to pieces నలగ్గొట్టినాడు, పొడిచేసినాడు. they * it to powder దాన్ని పొడిచేసినారు. they * the copper into leaf ఆ రాగిని రేకుగా కొట్టినారు. to * rice or mortar దంచుట. to * to dust చూర్ణముచేసుట. he * his brains about it all day నాడంతా దాన్ని గురించి చింతిస్తూ వుండినాడు. he * the hoof all day నాడంతా నడిచినాడు. he * the enemy back శత్రువులను తిరగ్గొట్టినాడు, మళ్లగొట్టినాడు. he * the price down వెలను తగ్గించినాడు. to * down or ram ఘట్టనచేసుట. to * down fruit to leaves పండ్లను, తేర ఆకులను రాల్చుట. he * the enemy off శత్రువులను తరమకొట్టినాడు. they * the dust off the sheet దుప్పటిదుమ్మును విదిలించినారు, దులిపి

వారు. they * out the iron bar యినుపకంబిని సాగకొట్టినారు. they * out his teeth వాడి పండ్లను రాలగొట్టినారు. he * a retreat పారి పోయినాడు. they * the rounds the whole night రాత్రి అంతా గస్తు తిరిగినారు. to *time in music తాళము వేసుట, మీటుట. he * up the jewel సొమ్మును నలగ్గొట్టినాడు. he * up the guard పారావాణ్ని యెచ్చరించి లేపినాడు. she * up the meal with butter వెన్నను పిండిని మరించి నది, వెన్నను పిండిని పలచనయ్యేటట్టు కలిపినది. he * up the enemy or he * up their quarters శత్రువుల మీద అకస్మాత్తుగా పోయి పడ్డాడు. I shall * up your quarters tomorrow రేపు మీ యింటికి వస్తాను.

NOTE:—సంఖ్యాలేక కొట్టడమునకు Beat అనివస్తుంది. సంఖ్యగా కొట్టడమునకు strike అని వస్తుంది. యేలాగంటే; the washerman beats clothes చాకలవాడుబట్టలను వుతుకుతాడు. the robbers* him severely దొంగలు వాణ్ని బాగా కొట్టినారు. he struck ten blows upon the door తలుపును పదితట్లు తట్టినాడు. he struck me అంటే నన్ను ఒక దెబ్బ కొట్టినాడని అర్థమిస్తుంది. he * me అంటే నన్ను బాదినాడు. వుతిమినాడు అని, చాలాదెబ్బలు కొట్టినట్టు అర్థమౌతుంది.

To Beat, bēt, *v.n.* అడుట, కొట్టుకొనుట the heart beats గుండెలు అదురుతుంది, రొమ్ముకొట్టు కొంటుంది. the puse beats ధాతువు అడుతుంది, నడుస్తుంది. the watch beats ఘడియారము కొట్టుకొంటుంది. the waves * against the shore కట్ట మీద అలలు కొట్టుతున్నవి. he was beating about తారాడుతూ వుండినాడు. he was beating about for an answer జవాబు చెప్పడానకు మిణకరిస్తూ వుండినాడు. Why are you beating about the bush? కావలసినదాన్ని ఫళిచ్చుమనిచెప్పక యెందుకు గుటికలు మింగుతావు. నీళ్లు నములుతావు?

Beat, bēt, *n.s.* దెబ్బ. to publish by * of drum తంబరకొట్టి ప్రసిద్ధపరచుట. during 50 beats of the pluse ధాతువు యాభై మాట్లు కొట్టడములో. or ward in a town తాణాసరహద్దు. the watchman was then on his * రోందు. *round* తిరుగుతూ వుండినాడు, అనగా నగరశోధన చేస్తూవుండినాడు.

Beat, bēt, the *pp* of To Beat. కొట్టినది.

Beaten, bētn, *adj.* కొట్టబడ్డ, దెబ్బలుపడ్డ. he went over the * ground of the Will ఆ వుయిలు రాశి తమును విడివిడిపడివుండేదాన్ని మళ్లీమళ్లీ చెప్పుతాడు. a * path నడిచి అరిగినదోవ. * gold అపరంజి. See to Beat.

Beater, *n.s.* కొట్టేవాడు. a cotton * or cotton cleaner దూదేకులవాడు. an earth * or rammer ఘట్టనపలక, దిమ్మిస. a gold * కుందనపు రేకులు చేసేవాడు. a rice * or pestle రోకలి.

Beatific, bē-a-tif'ic, **Beatifical** bē-a-tifi'c-al, *adj.* పరమానందమైన, దివ్యమైన. the * vision దైవ ప్రత్యక్షము, సాలోక్యము.

Beatification, bē-at-i-fi-cā'shon, *n. s.* చచ్చిన ఒక మహాత్ముణ్ని దేవతులలో కలపడము. Ten years aftar his * వాణ్ని దేవుణ్నిగా నియమించుకొన్న పదియేండ్లకు తరువాత.

Beatified, *adj.* ముక్తుడైన.

Beating, bēt'ing, *n.s.* కొట్టడము, తాడనము, ప్రహారము. of cotton ఏకడము. after this * యీ దెబ్బలు పడ్డతరువాత.

Beatitude, bē-at'i-tūde, *n.s.* మోక్షము, or Benediction, blessing, దీవన, ఆశీర్వాదము.

Beau, bō, *n.s.* నీటుగాడు, సొగసుగాడు, ఒయ్యారగాడు. The beau-ideal (more correctly, ideel, a French phrase,) తిలకము, రత్నము. This is the beau-ideal of a garden ఉద్యానవన తిలకము. It is the very beau-ideal of a commentary వ్యాఖ్యానమంటే యిదే వ్యాఖ్యానము. Tipu Sultan was the beau-ideal of a Musulman. టిప్పు సుల్తాను తురకల చూడామణిగా వుండెను.

Beauish, bō'ish, *adj.* నీటైన, వయ్యారమైన.

Beauteous, bū't'yus, *adj.* అందమైన, సౌందర్యమైన, యిది కావ్యశబ్దము.

Beautiful, bū'ti-fūl, *adj.* అందమైన, సుందరమైన. * weather మంచికాలము, హాయిగావుండేకాలము, అనగా మబ్బుమందారము చినుకుచిత్తడిలేక హాయిగా వుండేకాలము. this is a * demonstration దివ్యమైన ఉదాహరణ. This was a * trait of affection విశ్వాసమునకు యిదే దివ్యమైనగురుతు.

Beautifully, *adv.* అందముగా, సౌందర్యముగా.

To Beautify, bū'ty'-fy̆, *v.a.* అలంకరించుట, శృంగారించుట.

Beauty, bū'ty, *n.s.* అందము, సౌందర్యము, చక్కదనము. or handsome woman అందకత్తె, రూపవతి.

the beauties of a book, (as of Shakespeare) యొక్క వ్రాసిన స్వారస్యమైన పద్యమంజరి.

Beauty-spot, *n.s.* on the forehead తిలకము. dimple సిబ్బెము.

Beaver, bē'vĕr, *n.s.* an animal ఒకజంతువు. దీని బొచ్చుతో టోపీలు చేస్తారు. or hat టోపి. front of helmet ముఖమును కప్పుకొనియుండే తలటీరా యొక్క భాగము.

Beazle, or **Bezel,** *n. s.* మిద్దెటుంగరముయొక్క బొమ్మచ్చు.

Becafico, bec-a-fē'cō, *n.s.* ఒకతరహా నేలపెమలి.

To Becalm, bē-câm', *v. a.* ఘాలిలేకుండా చేసుట. the hill becalmed our ship ఆ కొండవల్ల మా వాడకు ఘాలి లేక పోయినది.

Became, bē-cāme', (the *past* of become) అయినది.

Because, bē-câse', *conj.* గనక, కాబట్టి, యేలనంటే. * he went పోయినాడు గనక. * of the heat యెండ అయినందున. I did this * of you నిన్ను గురించి దీన్ని చేస్తిని. * of his youth పసివాడై నందున.

Beck, beck, *n.s.* శిరఃకంపము, చెయిసొజ్ఞ. they are wholly at his * వాండ్లంతా అతని స్వాధీనము లో వున్నారు, వాడు యెట్లా ఆడిస్తే అట్లా ఆడు తున్నారు.

To Beckon, beckn, *v. a.* సైగచేసుట, చెయిసొజ్ఞ చేసుట. she beckoned him to go వాణ్ని రమ్మని చెయిసైగ చేసినది.

To Becloud, *v.a.* మంటారము చేసుట. the sun was beclouded సూర్యుణ్ని మబ్బు మూసుకొన్నది. grief beclouded her mind దానిమనసు వ్యసనగ్రస్తమైనది.

To Become, bē-com', *v.n.* అవుట he became king రాజైనాడు. she became his wife వాడికి పెండ్లాము అయినది. It became earth మన్నైపోయినది. he became bail for me నాకు పూటపడ్డాడు, జామీను వుండినాడు. they became friends స్నేహితులైనారు. he became a convert to that faith స్వమతమును విడిచి ఆ మతమును అవలంబించి నాడు, కులముచొచ్చినాడు. It became the costum అట్లా వాడిక అయిపోయినది. It became evident అది స్పష్టమైనది. It became hard ఘట్టిపడ్డది. his head became grey వాడితల నెరిసినది. It became requisite to do so అట్లా చేయవలసి వచ్చినది. the money which it became requisite for him to pay వాడు అచ్చుకోవలసివచ్చిన రూకలు. the leather became mouldy అతోలు బూజుపట్టినది. when it became visible అది కండ్లకు అగుపడ్డప్పుడు. It became warm వెచ్చనైనది, కాగినది. what will * of me నాగతి యేమి, నేనేమై పొయ్యేది.

To Become, bē-cum', *v. a.* తగుట, తగివుండుట, ఒప్పుట. this conduct does not * them యీ నడత వాండ్లకు తగదు.

Becoming, bē-cum'ing, *adj.* తగిన, యుక్తమైన, యోగ్యమైన, ఉచితమైన. this is not a * dress యిది తగినవేషము కాదు.

Becomingly, *adv.* యుక్తముగా, యోగ్యముగా, ఉచితముగా.

Bed, bed, *n.s.* పడక, శయనము, శయ్య. he went to * పండుకొన్నాడు. when the birds go to * పక్షులు పండుకొనేటప్పుడు. she was brought to * of a son మొగబిడ్డను కనింది. or * stead మంచము. or mattrass పీచుకమెత్త. or feather * పక్షి రెక్కలమెత్త. in a garden * మడి, పాదు. the * of a river యేటిగర్భము, నట్టేరు, మడుగు. they dig a canal out of the * of the river నట్టేటినుంచి ఒక కాలవ తీసినారు. a * of rocks బాపరాయి.

To Bedaub, bē-dâb', *v. a.* పూసుట, వరుముట. అలుకుట.

Bedaubed, *adj.* పూయబడ్డ.

Bedchamber, bed-chām-bĕr, *n.s.* పడకటిల్లు.

Bedclothes, bed'clōths, *n. s.* మంచముమీద పరచే దుప్పట్లు, బూర్నీసులు, పడకవుపుపు. they brought her in her * దాన్ని పడకవుకుపుతోనే తీసుకొని వచ్చినారు.

Bedded, *adj.* మంచము వేసిన. a double * room రెండుమంచములు వేసివుండేగది.

Bedding, bed'ding, *n.s.* పడక, పరుపు, మెత్త.

To Bedeck, bē-deck', *v.a.* అలంకరించుట, శృంగారించుట.

To Bedew, bē-dū', *v a.* తడుపుట.

Bedewed, *adj.* తడిసిన.

Bedfellow, bed'fel-lō, *n.s.* ఒకపడకలో కూడా పండు కొనేవాడు. those children are bedfellows ఆ బిడ్డలు ఒకపడకలో పండుకొనేవాండ్లు.

Bedight, bē-dīt', *adj* అలంకృతమైన.

To Bedim, *v a.* మబ్బుకమ్మేటట్టు చేసుట. మశిలచేసుట. మసకచేసుట. age bedimmed his eyes వృద్ధాప్యముచేత వాడికండ్లు మబ్బుకమ్మినవి.

To Bedizen, bē-dīzn', *v a.* శృంగారించుట. అలంకరించుట, యిది హాస్యములో వచ్చేమాట.

Bedlam, bed'lam, *n.s.* వెర్రివాండ్ల ఆస్పత్రి.

Bedlamite, bed'lam-īte, *n.s.* వెర్రివాడు.

To Bedrench, *v.a.* తడుపుట.

Bedrenched, *adj.* తడిసిన. I was * in the rain వానలో దొప్పదోగ తడిసినాను.

Bedrid, bed'rid, **Bedridden,** *adj.* మంచములో పడివుండే. పడ్డపడకగా పడివుండే.

Bedroom, *n.s.* పడకటి యిల్లు.

Bedropped, **Bedropt,** *adj.* చుక్కలుగల.
Velvet * with gold చుక్కలు చుక్కలుగా సరిగె బుట్టాలు వేసిన మొహమలు.

Bedstead, bed'sted, *n.s.* మంచము.

Bedtime, bed'tīme, *n.s.* పండుకొనేవేళ.

To Bedung, *v. a.* యేరిగి చెరుపుట. విష్ట వేసి చెరుపుట. the rats have bedunged all the place ఆ స్థలమంతా యెలుకలు పెంటికలు వేసి చెరిపినవి.

Bedunged, *adj.* యేరిగి రోతగా వుండే.

To Bedust, *v. a.* దుమ్ముచేసుట. My face is all bedusted నా ముఖమంతా దుమ్మైనది.

Bee, bēe, *n. s.* తేనీగ. Wild black bees that make no honey తుమ్మెదలు, తేంట్లు, భృంగములు. Bees wax మడ్డిమైనము. he was as busy as a * వాడు పనితీరక తణమైనా పూరికె వుండలేదు.

Beech, bēch, *n. s.* ఒక తరహా పెద్దవృక్షము. [చేసిన.

Beechen, bēchn, *adj.* యీ చెట్టుయొక్క కొయ్యతో

Beef, bēf, *n. s.* గోమాంసము. hung * యెండిన గోమాంసము.

Beefeater, bēf'ēt-ĕr, *n. s* (derived from beaufet a side board) రాజసముఖములో వుండే ఒక తరహా బంట్రోతు.

Beefsteak, *n. s.* కాల్చిన మాంసము.

Beehive, bēe'hīve, *n. s.* తేనెగూడు.

Beelzebub, *n. s.* the name of a devil ఒక తరహా దైతానుపేరు. This is rendered భూతరాజు in SNT and BNT. while R.F.P. and the Canarese versions retain the name untranslated. భేతాళుడు. *Betala* would perhaps be the best rendering.

Been, bēn, the *part* of Be వుండిన. have you * there అక్కడికి పోయివుంటివా, పోయివస్తివా. I have * to his house వాడింటికి పోయివుంటిని, పోయివస్తిని

Beer, bēr, *n. s.* బీరుసారాయి. దీన్ని బార్లీబియ్యపు గంజితో చేస్తారుగనక యవసురా అనవచ్చును.

Beestings, or **Biestings,** *n. s.* ముర్రుపాలు. జున్నుపాలు. [యోగ్యమైన ఒక తరహా గడ్డ.

Beet, bēt, *n s.* ఒకతరహా కందమూలము. తినదానకు

Beetle, bētle, *n. s.* an insect వీపున పెంకున్ను రెక్కలున్నుగల పురుగు. పేడపురుగు, లొద్దెంక. or rammer దిమ్మిస. * leaf See Betel. [లోమలు.

Beetling, *adj.* ఉబుకుగా వుండే. * brows మిట్ట కను

Beeves, bēvs, *n. s. plu.* పశువులు.

To Befall, bē-fâll', *v.a.* సంభవించుట. తటస్థించుట. ఘటించుట, పొసగుట. this has befallen us మాకిది సంభవించినది, తటస్థించినది.

To Befit, bē-fit', *v. a.* తగుట. తగివుండుట. this does not * you యిది నీకు తగదు. యోగ్యముగాదు.

Befitting, *Pn* తగిన, యోగ్యమైన.

To Befool, bē-fûl', వెర్రివాణ్నిగా అడించుట.

Before, bē-fōre', *prep.* and *adv.* (In *time*) ముందర, మునుపు, పూర్వము. The two words ముందు *Before,* and వెనక *After, sometimes* bear a sense opposed to that used in English. Thus ముందు చేస్తాను. *I will do it before,* denotes *I will do it presently*; ముందు వ్రాలు literally the "letters preceding," must be translated *The next syllables.* And వెనక or కిందట (after and under) denote *preceding.* Thus in the word నాగలి a *plough,* the letter గ being the middle syllable, the syllable నా is called కిందటి అక్షరము *the following syllable,* and లి is called ముందరి అక్షరము *the preceding* (lit : front) syllable. The words పిమ్మటివాండ్లు (See పిమ్మట) literally "those after him" denote *his progenitors* (compare Beschi, Shen Tamil Grammar, § lvii). Thus also, the word పిరిది or పిరిందిి *behind* frequently means before, ఆ పైని పంక్తిలో in the *next* line: lit: in the line above. ఆ పైగా thereafter. PHRASES : Ten days * his arrival వాడు చేరడానకు పది దినములకు మునుపు. *

now యింతకుమునుపు, ఏతత్పూర్వము. he died the day * ఆ తొలినాడు చచ్చినాడు. * I come నేను వచ్చేటందుకు మునుపు, నేను రాకమునుపు the day * he died వాడు చచ్చేటందుకు ముందు నాడు. the day * yesterday మొన్న. the day * that అటు మొన్న. the month * last పోయిన నెలకు అవతలి నెల. Friday * last పోయిన శుక్రవారానికి అవతలి శుక్రవారము. In the year Vicrama * last (i. e. more than sixty years ago) పోయిన విక్రమ సంవత్సరముగాక అవతలి విక్రమ సంవత్సరములో. * Christ క్రీస్తు పుట్టక మునుపు. you tell me what I knew * నాకు ముందర తెలిసినదాన్నే నీవు చెప్పుతున్నావు. In presence సమక్షమముందు, యెదట. they stood * him వాడి యెదట నిలిచిరి. In front of యెదట. there is a garden * my house నా యింటియెదట ఒక తోట వున్నది. they were going * వాండ్లు ముందరపోతూ వుండిరి. * and behind ముందు వెనక. he did this not setting God * his eyes దేవుడు వున్నాడని యెంచక దీన్ని చేసినాడు. go * ముందరపో. this boy is much * you in learning వాడు చదువులో నీకు నిండా మించివున్నాడు. * day తెల్లవారక మునుపు. * the eyes of all men అందరికండ్ల యెదట. * mentioned ముందర వ్రాసిన. ముందర చెప్పిన. he is * the world భాగ్యవంతుడుగా వున్నాడు.

Beforehand, bė-fōre'hand, *adv.* ముందుగానే, ముందు మించి. I was * with them వాండ్లకంటే నేను ముందు మించుకొన్నాను.

Beforetime, *adv.* పూర్వకాలమందు.

To Befoul, bė-foŭl', *v. a.* మురికిచేసుట, రోతచేసుట.

To Befriend, bė-frend', *v. a.* ఆదరించుట, పోషించుట, కాపాడుట, రక్షించుట. God befriends the poor దేవుడు బీదలను రక్షిస్తున్నాడు, దేవుడు బీదల పక్షముగా వుంటాడు.

To Beg, beg, *v. n.* భిక్షమెత్తుట. he was driven to * వాడికి భిక్షమెత్తుకోవలసి వచ్చినది. I begged off మన్నించవలెనని వేడుకొంటిని.

To Beg, beg, *v. a.* ప్రార్థించుట, వేడుకొనుట, బతిమాలుకొనుట, బిచ్చమెత్తుట. he begged the money of me ఆరూకలకై నన్ను బతిమాలుకొన్నాడు. May I * of you to do this తమరు దయచేసి దీన్ని చేయవలెను. he begs his bread or he begs alms తిరిపె మెత్తుకొంటాడు. I begged him off అతనికి శిక్షలేక తప్పిస్తిని. I tried to beg him off but I could not వాణ్ని తప్పించవలెనని యెంతపాటుపడ్డా కాకపోయినది. I * pardon or I beg your pardon మన్నించవలెను, క్షమించవలెను. యీ మాటను గద్దించడములోనున్న అంటారు.

Began, bė-gan', the *past* of Begin, ఆరంభించినది.

Begat, the *past* of Beget కన్నది. Abraham * Isaac అబ్రహాం యిజాకును కన్నాడు.

To Beget, bė-get', *v. a* కనుట, కలగచేసుట, పుట్టించుట. this begat a doubt యిందుచేత ఒక అనుమానము పుట్టింది. mirth begetting సంతోషజనకమైన

Begetter, *n. s.* కన్నవాడు, పుట్టించినవాడు, తండ్రి.

Beggar, beg'gar, *n.* భిక్షకుడు, యాచకుడు, తిరిపెమెత్తేవాడు, or pauper దరిద్రుడు, అతిదరిద్రుడు. he became a * అతిదరిద్రుడయినాడు. సన్యసించినాడు A bull beggar బండవాడు, బండపకీరు. (i. e. fakir.)

To Beggar, beg'gar, *v. a.* పేదవాణ్నిగా చేసుట, దరిద్రుణ్నిగా చేసుట. this splendour beggars all description యీడంభము వర్ణించ నలవికానిది. they played at * my neighbour వరులమ దోచుకోవడమనే ఒక తరహా కాకితాల ఆట.

Beggarliness, *n. s.* meanness క్షుద్రత, తుచ్ఛత, నీచత్వము. [దిక్కుమాలిన.

Beggarly, beg'gar-ly, *adj.* క్షుద్ర, నీచ, తుచ్ఛ,

Beggary, beg'gar-y, *n. s.* పేదరికము, దారిద్ర్యము.

Begging, *n. s* తిరిపె మెత్తడము, యాచకము.

To Begin, bė-gin', *v. n.* ఆరంభమౌట, మొదలుపెట్టుట, తలపడుట. he began to run పరుగెత్తసాగినాడు. the fruit began to ripen పండబారింది. the poem begins with these words ఆ కావ్యము యీ మాటలతో ఆరంభమౌతున్నది.

To Begin, bė-gin', *v. a.* ఆరంభించుట, మొదలుపెట్టుట, ఉపక్రమించుట.

Beginner, bė-gin'nĕr, *n. s.* ఆరంభించేవాడు, ఉపక్రమించేవాడు.

Beginning, bė-gin'ning, *n. s.* మొదలు, ఆరంభము, ఆది, మూలము, ఉపక్రమము. In the * మొదట, ఆరంభములో, ఆదిని. at the very * మొట్టమొదట. without any * or eternal అనాది. they rose from small beginnings కొద్దిగా వుండి గొప్ప

బడ్డారు.

Beginning, bè-gin'ning, *part*. ఆరంభించే. మొదలు పెట్టే. matters are * to mend పని చక్కబడే పైవుండిగా వున్నది. the fruit is * to ripen ఆ కాయ పండబారుతుంది. the prophets * from Moses మోషను మొదలైన భవిష్యద్వక్తలు, అనగా మోషను మొదలైన ఋషులు. Beginning at Jerusalem యరూశలేము పూర్వకముగా, యరూశలేము మొదలుకొని. SNT. 1841.

To Begird, bè-gerd', *v. a.* చుట్టుకొనుట, ఆవరించుకొనుట. they begirt the town ఆ వూరిని ముట్టడి వేసుకొన్నారు. he was begirded or begirt with a belt నడికట్టును కట్టుకొన్నాడు. he was begirt with a sword కత్తిని నడుముకు కట్టుకొన్నాడు.

Begone, bè-gone', *interj*. లేచిపో, ఫీపో, come * పోపో, లేచిపో. well * మంచిది లేచిపో.

Begot, bè-got', the *past* of Beget, కన్నది.

Begotten, bè-gotn', *P*. కన్న, జనిత.

To Begrime, bè-grime', *v. a.* మురికి చేసుట, మలినము చేసుట.

Begrimed, *adj*. మురికి అయిన, మలినమైన, మాసిన.

To Begrudge, *v. a.* పోతుందని యేడ్చుట. See To Grudge.

To Beguile, bè-gile', *v. a.* వంచించుట, మోసము చేసుట. he beguiled his time with reading చదువుతో ప్రొద్దుపుచ్చినాడు. he beguiled her దాన్ని వంచించినాడు.

Begun, bè-gun', *adj*. ఆరంభించిన.

Behalf, bè-hâf', *n. s.* పక్షము. they spoke on his * వాడి పక్షముగా మాట్లాడినారు. a witness on my * నా పక్షముగా వుండే సాక్షి. he went there on my * నాకై అక్కడికి పోయినాడు. Signed by me on * of my brother నా యన్నకై నా చేత చేవ్రాలు చేయబడ్డది.

To Behave, bè-hāve', *v. n.* నడుచుకొనుట, ప్రవర్తించుట. he behaved himself properly చక్కగా నడుచుకొన్నాడు. he behaved kindly towards her దానియందు విశ్వాసముగా నడుచుకొన్నాడు. a well behaved child సన్మార్గమైన బిడ్డ. an ill behaved child దుర్మార్గమైన బిడ్డ.

Behaviour, bè-hāv'yur, *n. s.* నడక, నడత, నడవడిక, ప్రవర్తన. rough * దౌర్జన్యము. manly * పెద్దమనిషితనము. good * మంచినడత. he is upon his good * యీసేవ తప్పితే యిందులో వాడి పని సరి. [దము చేసుట.

To Behead, bè-hed', *v. a.* తలకొట్టుట, శిరచ్ఛేదము చేసుట.

Beheld, bè-held', the *past* and *P* of Behold చూడబడ్డ. this was * by thousands దీన్ని అందరు చూచినారు. [నిరేమను.

Behemoth, bē'hè-moth, *n. s* ఒక తరహా మనుబోతు.

Behest, bè-hest', *n. s.* ఆజ్ఞ. ఉత్తరువు.

Behind, bè-hīnd', *prep*. వెనక, వెనకతట్టు. I found it * the box పెట్టెకు వెనకతట్టు అది చిక్కింది. they abused him * his back వాడు లేనప్పుడు వాణ్ని దూషించినారు. he who is * the curtain తెరచాటున వుండేవాడు, సూత్రధారి, కలహానికి మూలముగా వుండేవాడు.

Behind, bè-hīnd', *adj*. వెనకతట్టుగా.

Behindhand, bè-hīnd'hand, *adv*. వెనకబడి. వెనక చిక్కి. In reading he is * చదువులో వాడు వెనక బడ్డాడు. [దక్కించుట.

To Behold, bè-hōld', *v. a.* చూచుట, వీక్షించుట,

Behold, bè-hōld', *interj*. ఇదిగో చూడు, అదిగో చూడు. and * when they came మరిన్ని వారు వచ్చినప్పుడు, యిదుగో వాండ్లు వచ్చినప్పుడు.

Beholden, bè-hōldn', *adj*. చూడబడ్డ. or obliged ఉపకారబద్ధులైన. I am much * to him for this అతడు చేసిన యీ వుపకారమునకు నేను నిండా బద్ధుడైనాను.

Beholder, *n. s.* చూచేవాడు.

To Behove, To Behoove, bè-hûve', *v. a.* తగివుండుట, యుక్తముగా వుండుట. It does not behove you to do this దీన్ని నీవు చేయడానికి తగదు. It behoves you to go there నీవు అక్కడికి పోవడము యుక్తము.

Being, bē'ing, *part* of Be. ఉంటూ, అవుతూ. this * just యిది న్యాయముగా వున్నందున. న్యాయమైనందున. this * so యిది యిట్లావుండగా, from his * there వాడు అక్కడ వున్నందున. from his not * there వాడు అక్కడ లేనందున. from this * yours యిది నీది అయినందున. from this not * yours యిది నీది కానందున.

Being, bē'ing, *n. s.* existence వునికి, వుండడము. or a human * మనిషి, నరుడు. living * ప్రాణి, జీవి, జంతువు. there was not a * in the house

ఆ యింట్లో ఒక ప్రాణిలేదు. In him we live and move and have our * ఆయనలోనే బ్రతుకుతూ మెలగుతూ వుంటున్నాము. In a future state of * పరమందు. the supreme * దేవుడు. a social * నరుడు. wretched beings దిక్కుమాలిన పశులు. a despicable * దుష్టసంసారము or state స్థితి, విద్యమానము. well * కుశలము, క్షేమము. this does not affect his well * యిందువల్ల వాడి క్షేమమునకు ఒక వ్యాఘాతము లేదు.

Be it so, (thus placed by Johnson) కాని; అట్లా వున్న వ్వటికిన్ని.

Bel, *n. s.* the Indian tree called Aegle marmelos మారేడు. శ్రీఫలము. మారేడుచెట్టు.

Bel, *n. s.* an heathen god శివుడు. భైరవుడు.

To Belabour, bė-lā'bur, *v. a.* దుడ్డుకర్రతో బాదుట, పులుముట.

Belated, bė-lāt'ed, *adj.* చీకటిపడ్డ. he was * వాడు రావడానికి చీకటి పడ్డది.

To Belay, bė-lā', *v a.* తాటిని యిరుప్పు జారకుండా కట్టుట. or to waylay దోమగోపదానికై దోవ కట్టుట. or to thrash బాదుట, పులుముట.

To Belch, belsh, *v. n.* త్రేపుట, ఉమ్ముట. a mountain belching flames జ్వాలలను కక్కుతూ వుండే పర్వతము.

Belch, belsh, *n. s.* త్రేపు, ఉప్పు, తేనుపు.

Beldam, bel'dam, *n. s.* ముసిలమ్మ, యిరితిట్టుమాట.

To Beleaguer, bė-lēg'ėr, *v. a.* ముట్టడి వేసుకొనుట, చుట్టుకొనుట.

Belfry, bel'fry, *n. s.* ఘంటగూడు.

Belial, *n. s.* శివుడు. భైరవుడు.

To Belie, bė-lie', *v. a.* అబద్ధము చేసుట, అపదూరు పెట్టుట. he belied me నన్ను అపదూరు పెట్టినాడు. this proof belied his story యీ దృష్టాంతముచేత వాడు చెప్పినది అబద్ధమైపోయినది. My tongue belied my thought నేను తలచినది ఒకటి నా నోట వచ్చినది ఒకటి.

Belied, *adj.* అబద్ధమైపోయిన, అపదూరుపడ్డ. he is much * or he is a thief వాడు దొంగ అని ప్రతీతిగా వున్నది. She is much * or she killed her child అది తన బిడ్డను తానే చంపినట్టు వదంతిగా వున్నది. he was much * వాడిమీద నిందా అబద్ధాలు పుట్టినవి. his prediction was * by the event యీ సంభవించిన పనిచేత వాడు చెప్పినది అబద్ధమైనది.

Belief, bė-lēf', *n s.* నమ్మిక, ఎన్నిక, మతము. In my * he is dead వాడు చచ్చినాడని నాకు తోస్తున్నది. I came in the * that they were here వాండ్లు యిక్కడ వున్నారని నమ్మివస్తిని. In the Mahomedan * తురక మతములో. this is beyond * యిది నమ్మరానిది. worthy of * నమ్మతగిన. unworthy of * నమ్మరాని. my * was that it was already sent అది మునుపే పంపబడ్డదని ఎంచియుంటిని.

To Believe, bė-lēve', *v. a.* నమ్ముట. యెంచుట. తలచుట. I * he is gone పోయినాడని తోస్తున్నది. Do you * so నీకు అట్లా తోచిందా. * me he is gone వాడు పోయినాడు సుమీ. those who * or the faithful భక్తులు. I * so or perhaps so బహుశా, కాబోలు, యేమో. he made * to strike her దాన్ని కొట్టినట్టు అభినయించినాడు. he made * to assist me నాకు సహాయము చేసే వాడివలె నటించినాడు. this was all a make believe యిది అంతా వట్టి మాయ.

Believer, bė-lēv'ėr, *n. s.* నమ్మేవాడు, భక్తుడు, మనస్థుడు. [కాబోలు.

Belike, bė-līke', *adv.* or perhaps ఒకవేళ, యేమో,

Bell, bell, *n. s.* ఘంట, గంట. Morris bells ఆడే వాండ్లు కట్టుకొనే గజ్జలు. dumb-bells సాముచేసే వాండ్ల తిప్పేలోడ్లు. In poetry it signifies a flower or a bud పుష్పము, మొగ్గ. Bhattumūrtti bears the * among the Telugu poets ఆంధ్ర కవులలోకి భట్టుమూర్తి తిలకము. the * man ఘంటవాడు. అనగా తండోరా వేసేవాడు. చాటించేవాడు.

Belladonna, *n. s.* See Nightshade; వసనాభివంటి ఒక విషమూలిక.

Belle, belle, *n. s.* సువేష రసికయువతి, అందముగల రసికురాలైన పడుచు. [అలంకార శాస్త్రము.

Belles Lettres, bel-lā'tėr, *n. s.* సాహిత్య విద్య,

Belligerent, bel-lig'ė-rent, *adj.* యుద్ధముచేసే. the * powers యుద్ధముచేసే రాజులు.

Bellmetal, *n. s.* కంచు.

To Bellow, bel'lō. *v. n.* రంకెవేసుట, గర్జించుట, అరుచుట. the child was bellowing ఆ బిడ్డ ఘోరుమని యేడుస్తూ వుండెను.

Bellow, bel'lō, *n.s.* or roar రంకె. గర్జన, బొబ్బలు.

Bellows, bel'lōs, *n. s.* or a pair of bellows కొలిమి తిత్తి. two pair of * ఒక జోడు కొలిమి తిత్తులు.

Belly, bel'ly, *n. s.* కడుపు. the * of a lute కిన్నెర కాయ. a * god తిందిపోతు: this name is absurdly given to Ganesa, the god Janus or పిళ్లారి. pot bellied కుండోదరుడైన, పెద్ద పొట్ట గల. a big bellied woman గర్భిణి. he ate his * full కడుపునిండా మెక్కినాడు. he had his * full of fun వాడికి వేడుకతో కడుపునిండింది, వానికి కావలసినంత వేడుక అయినది. The prisoner pleaded her * తాను గర్భిణి అని మనవి చేసింది. అనగా వురితీసేటట్టు తీర్పు అయివుండి నప్పటికిన్ని తాను గార్భిణి గనక వురితీయకూడదని మనవి చేసింది.

To Belly out, *v. n.* ముందరికి వుబుకుట. for want of wind the sails do not * ఘాలి లేనందున వాడ చాపలు ముందరికి వుబకలేదు.

Belly ache, *n. s.* కడుపునొప్పి.

Belly-band, *n. s.* టంగువారు.

Belly-bound, *adj.* మలబద్ధకముగా వుండే.

Belly-worm, యేలిక పాము.

To Belong, be-long', *v. n.* సంబంధించుట. To whom does this * యిది యెవరి సంబంధమైనది. యిది యెవరిది. these people * to the temple వీండ్లు ఆ గుడి సంబంధమైనవాండ్లు, ఆ గుడివాండ్లు. Does this house * to you యీ యిల్లు నీదా. Vengeance belongs to God శిక్షించడము యీశ్వరుడి పని. To do this does not * to you యీ పని నీవు చేయవలసినది కాదు.

Belonging, *part.* సంబంధమైన. property * to him అతనిసొత్తు. some sheets * to that book ఆ పుస్తక సంబంధమైన కొన్ని కాకితాలు.

Beloved, be-luv'ed, *adj.* ప్రియమైన, యిష్టమైన. * friends ప్రియులు. My * Lord నా ప్రాణనాథ. My * ప్రియులారా. a * girl ప్రియురాలు. * of God దైవకటాక్షమునకు పాత్రుడైన.

Below, be-lō', *prep.* కింద. * the tree చెట్టుకింద.

Below, be-lō', *adv.* దిగువగా, కిందుగా, తక్కువగా. they sat * వాండ్లు కిందుగా కూర్చుండినారు. this translation is far * the original మూలానికంటే యీ భాషాంతరమునిండా తక్కువగా వున్నది. Such conduct is much * you యీ నడత నీకు యోగ్యముకాదు. while he is here * వాడు యీ భూమిలో వుండేటప్పుడు.

Belt, belt, *n. s.* నడికట్టు, దట్టి, దవాలి. a silver * round the waist worn by men వెండిబిళ్ళల మొలతాడు. worn by women వొడ్డాణము. of a Saddle టంగువారు.

Belvedere, *n. s.* శృంగార మంటపము.

Belwether, bel'weth-ĕr, *n. s.* పెద్దపొటేలు. మేకపోతు.

To Bely, *v. a.* See To Belie. [చేయుట,

To Bemire, bė-mīre', *v. a.* బురదిచేయుట, మలినము

To Bemoan, bė-mōn', *v. a.* యేడ్చుట. ప్రలాపించుట. దుఃఖించుట, శోకించుట, విచారపడుట he bemoaned his father తండ్రికై యేడ్చినాడు. they bemoaned their loss తమకు వచ్చిన నష్టానకై వ్యసనపడ్డారు.

Bench, bensh, *n. s.* బల్ల, బలంపీట, పదివన్నెండు అడుగులు నిడివి ఒక అడుగు వెడల్పుగా యెత్తుగా కాళ్ళుపెట్టివుండే పలక. a stone * నారుగుదిన్నె. a carpenter's bench వడ్లవాడు పనిచేసేబల్ల. a seat of justice న్యాయాసనము. he was raised to the * అతనికి న్యాయాధిపతి ఉద్యోగమైనది. the magisterial * పోలీసు అధికార్లు. the *, the kings *, the queens * యిది సీమలో ఒక న్యాయసభ.

Bencher, bensh'ĕr, *n. s.* ధర్మశాస్త్ర పాఠశాలలో ముఖ్యమైన విద్యార్థి. ఒక తరహా వకీలు.

To Bend, bend, *v. a.* వంచుట, ముడుచుట. he bent his head తలను వంచినాడు, వందనము చేసినాడు. he bent the bow విల్లును వంచినాడు. he bent his knee మోకాలును మడిచినాడు. when he bent his eyes upon them అతనిదృష్టి వాండ్లమీదికి పారినప్పుడు. he bent his brows బొమలు ముడిపెట్టినాడు. when he bent his mind to this business వాడి మనసునంతా యీ పనిమీద పెట్టినప్పుడు. or to subdue అణుచుట. I could not * his stubborn will వాడి మూర్ఖబుద్ధిని అణచలేను, వంచలేను. * down thine ear O God ఓ దేవుడా ఆలకించు. he bent his way to the hill కొండకు పొయ్యే దారిని పట్టినాడు. he bent his course to Benares కాశీ దారిని పట్టినాడు.

To Bend, bend, *v. n.* వంగుట, వాలుట. the beam bends దూలము వంగుతున్నది. here the river bends యిక్కడ యేరు వంకరగా పోతుంది. he bent backwards వెనక్కు వంగినాడు. he bent forwards ముందరికి వంగినాడు. his mind did not bend under all this trouble యింత తొందరకు వాడి మనసు చలించలేదు. the branches * over the tomb ఆ కొమ్మలు గోరిమీదికి వాలుతవి. or to yield లోబడుట.

Bend, bend, *n. s.* వంపు, వంకర. here the street makes a * ఆ వీధి యిక్కడ తిరుగుతుంది.

Bending, *n. s.* వంపు, వంకర, తిరుగుడు.

Bending, *adj.* వంపైన, వంగే, వాలే.

Beneath, bé-nēth', *adv.* క్రింద, అడుగున.

Beneath, bé-nēth', *prep.* తక్కువ, నీచత. he thought it * him to sell the horse, so he gave it away తన గుర్రమును అమ్మడము తక్కువ అని వూరికె యిచ్చివేసినాడు.

Benedicite, *n. s.* దీవించండి, దీవన, ఆశీర్వాదము.

Benedict, *n. s.* నాటకములో వుదాహరించబడ్డ ఒకని పేరు, పెండ్లి చేసుకో పొయ్యేవాడు. when I knew him he was a * నేను అతణ్ని యెరిగినప్పుడు పెండ్లి చేసుకోవలె నని వుండినాడు.

Benedictine, ben-é-dic'tine, *n. s.* ఒక తరహా పాదిరి.

Benediction, ben-é-dic'shon, *n. s.* దీవన, ఆశీర్వాదము. [దానము.

Benefaction, ben-é-fac'shon, *n. s.* ఉపకారము.

Benefactor, ben-é-fac'tor, *n. s.* ఉపకారి. * of a temple కైంకర్యపరుడు. [చేసేటిది.

Benefactress, ben-é-fac'tress, *n. s.* ఉపకారి, ధర్మము

Benefice, ben'é-fice, *n. s.* గుడి మాన్యము, క్షేత్రియము, గుడికి వచ్చే వరుమానము.

Beneficence, bé-nef'i-cence, *n. s.* ఉపకారము, అనుగ్రహము, కృప, దాతృత్వము. a man of * దాత.

Beneficent, bé-nef'i-cent, *adj.* ఉపకారియైన, దాతయైన. the * ఉపకారులు, ధర్మాత్ములు.

Beneficently, *adv.* ఉపకారిగా, ధర్మాత్ముడుగా, దాతగా.

Beneficial, ben-é-fish'al, *adj.* సఫలమైన, సార్థకమైన, ప్రయోజకమైన. Bathing is * to the health స్నానము చేయడము వొంటికి అనుకూలము.

Beneficially, *adv.* సఫలముగా, సార్థకముగా.

Beneficiary, ben-é-fish'a-ry, *n. s.* గుడిమాన్యమును అనుభవించే పాదిరి.

Benefit, ben'é-fit, *n. s.* ప్రయోజనము, ఫలము, లాభము, మేలు, ఉపకారము, హితము. what * will this do you యిందువల్ల నీకేమి ప్రయోజనము. God confers many benefits upon men దేవుడు మనుష్యులకు చేసేదన్ని వుపకారములే. he pleaded the * of Clergy తాను పాదిరియైనందున శిక్షించ కూడదని వాదించినాడు. Mr. Kemble took his benefit yesterday నిన్నటి రేతిరలో వచ్చినదంతా Kemble అనేవాడికి పోయినది, అనగా ఆటలో వారువారు చేసినదంతా, కడమవాండ్లకు పాలు లేకుండా, వాడికే చేరినది. Literally అతనికి లాభము దొరికినది.

To Benefit, ben'é-fit, *v. a.* ప్రయోజన పరచుట, లాభముచేసుట, హితముచేసుట. this punishment benefited them. యీ శిక్ష వాండ్లకు లాభమైనది.

To Benefit, ben'é-fit, *v. n.* ప్రయోజనమౌట, లాభమౌట, హితమౌట.

Benefited, *adj.* ప్రయోజనపడ్డ, ఫలమును పొందిన.

Benevolence, bé-nev'ó-lence, *n. s.* ధర్మ గుణము, ఉపకారము, దయ, కనికరము, ధర్మము. between man and wife దాంపత్య ధర్మము.

Benevolent, bé-nev'ó-lent, *adj.* ధర్మగుణముగల, దయాళువైన, ఉపకారియైన. * mind చల్లని హృదయము.

Bengal, *n. s.* బంగాళాదేశము. a * newspaper బంగాళాదేశములో అచ్చువేశిన ప్రసిద్ధపత్రిక. * letters అక్కడనుంచి వచ్చిన జాబులు. * rice బంగాళా బియ్యము. (never Bengali rice).

Bengalee, Bengali, *adj.* బంగాళాదేశ సంబంధమైన. a * బంగాళా దేశస్థుడు. a * newspaper గౌడ ప్రసిద్ధ పత్రిక. * letters గౌడ అక్షరాలు. the * language గౌడ భాష the * character గౌడ లిపి.

Benighted, *adj.* అస్తమించిన, వివేక శూన్యులైన, మూఢులైన, జడులైన. the * traveller నడిరేవలో చిక్కుబడ్డ బాటసారి. the * population పామర జనము. the *presidency అంధకార పట్టణము.

Benign, bé-nīn', *adj.* దయాళువైన, అనుకూలమైన, హితమైన. or wholesome ఆరోగ్యకరమైన.

Benignant, *adj.* దయాళులైన, దయారసముగల, అనుకూలమైన, ఆరోగ్యకరమైన.

Benignity, bé-nig'ni-ty, *n. s.* దయారసము, కృప, దయాళుత్వము.

Benignly, *adv.* దయగా, కృపగా.

Benison, ben'i-zn, *n. s.* దీవెన, ఆశీర్వాదము.

Benjamin, *n. s.* (benzoin) సాంబ్రాణి. or cloak గొగ్గి, కైరవానము.

Bent, bent, *n. s.* or crookedness వంపు. or tendency తత్పరత, ఆసక్తి, ఇచ్ఛ, అభిలాష, నిశ్చయము. he has a * towards making mischief వాడికి దుర్మార్గముందే ఆసక్తి.

Bent, bent, *adj.* వంగిన, వంపైన, వంకరైన. the spear was * ఆ యీటె వంకరగా వున్నది. he was * with age వాడికి వృద్ధాప్యముచేత గూనివంగినది. the silver plate is * or indented ఆ వెండితట్ట సొట్టపోయినది. or inclined తత్పరుడైన. ఆసక్తుడైన. he is * upon quarrelling జగడానికి సంకల్పము చేసుకొన్నాడు. చెరపడానకు కంకణము కట్టుకొన్నాడు. Being * upon injustice అన్యాయానకు ఆలయమై he is * on doing justice న్యాయతత్పరుడై వున్నాడు. Are you * on ruining yourself? నీకు నీవే చెడిపోవలెనని నీకు సంకల్పమా?

To Benumb, bė-num', *v. a.* తిమురుపట్టేటట్టు చేసుట, కొరడు పారేటట్టు చేసుట. the cold benumbed him చలిచేత వాడికాళ్ళు మానై పోయినది. Tarror benumbed her faculties భయముచేత మానై పోయినది.

Benumbed, *adj.* తిమురుపట్టిన, కొరడుపారిన. his hand was * by the blow దెబ్బచేత వాడి చెయ్యి మానై పోయినది.

Benzoin, *n. s.* సాంబ్రాణి.

To Bepraise, *v. a.* వెర్రి శ్లాఘన చేసుట.

To Bequeath, be-quēth', *v. a.* మరణకాలన పూర్వకముగా యిచ్చుట. My father bequeathed his property to me మా తండ్రి తన ఆస్తిని నాకు వ్రాసినాడు. In going away he bequeathed me a number of old accounts వాడుపోతూ యీ పాత లెక్కలను నా తలమీద వేసిపోయినాడు.

Bequeathed, *adj.* మరణకాలన పూర్వకముగా పెట్టిన.

To Bereave, bė-rēve', *v. a.* or Rob విహీనపరచుట లేకుండా చేసుట, దోచుకొనుట. he was bereaved of his children వాడు బిడ్డలను కోలు పుచ్చుకొన్నాడు. this affliction bereaved him of his senses యీ వ్యాకులముచేత వాడికి తెలివి తప్పింది. this bereft him of his life యిందువల్ల వాడి ప్రాణము పోయినది.

Bereavement, *n. s.* విహీనత, కోలుపోవడము.

Bereft, bē-reft', *adj.* విహీనమైన. కోలుపడ్డ.

Bergamot, ber'ga-mot, *n. s.* ఒక తరహా పండు. a fragrant water పన్నీరు వంటి పరిమళనీళ్ళు.

To Berhyme, bė-rȳme', *v. a.* అపారముగా వర్ణించుట.

Beri-beri, Berry ber'ry, *n. s.* (paralytic rheumatism) వుబ్బువాయువు. తిమురువాయువు. See proof in Telugu, apud Malcolmson On Beri beri page 4-5.

Berry, ber'ry, *n. s.* కాయ, పండు. అనగా కలివె, గొంజి మొదలైనటువంటి చిన్నచిన్న పండ్లు. brown as a * చామని చాయగల. Berry-berry See Beri-beri. [వరత.

Berth, *n. s.* or lodgement స్థానము, పట్టు. or bed

Beryl, ber'yl, *n. s.* or fine emerald గరుడపచ్చ. దీన్ని పిరోజా అని అంటారు. See Madras Journal (1840) XII. 171.

To Bescribble, *v. a.* గిరుకుట.

To Beseech, bė-sēch', *v. a.* వేడుకొనుట. బతిమాలుకొనుట, అనుకొనుట.

Beseechings, *n. s.* వేడుకోళ్ళు.

To Beseem, bė-sēm', *v. a.* తగుట, ఒప్పుట, యోగ్యముగా వుండుట. this does not * you యిది నీకు తగదు.

Beseeming, *adj.* తగిన, ఒప్పిన, యోగ్యమైన. this is not * యిది యోగ్యము కాదు.

To Beset, bė-set'. *v. a.* చుట్టుకొనుట, ఆవరించుకొనుట, పరివేష్టించుకొనుట. they * the town ఆ వూరిని ముట్టడివేసుకొన్నారు. he is * with difficulties వాడికి యెటూ సంకటముగా వున్నది.

Beset, bė-set'. *adj.* చుట్టుకోబడ్డ. పరివేష్టితమైన. he was hard * వాడు చాలా యిబ్బంది పడ్డాడు.

Besetting, *adj.* చుట్టుకొన్న, అనుసరించే, సహజమైన. drunkenness is thier * sin తాగుబోతు తనము వాండ్లకు వుండే సహజమైన రోగము. Inventing new phrases is the * sin of dictionary writers కొత్తవాక్యములను కల్పించడమనేది నిఘంటుకర్తలకు వుండే సహజమైన దుర్గుణము.

Beshrew it! bė-shrû', *interj.* దాని తలవుండు పగల, దాన్ని తగలపెట్ట.

Beside, bė-side', **Besides**, bė-sids', *prep.* పక్కన, చేర్పున. She lay down beside him అది వాడిపక్కన పడుకొన్నది. I was then beside the house అప్పుడు నేను ఆ యింటిపక్కన వుంటిని. beside himself స్వాధీనము తప్పిన. he must have been beside himself to do this అట్లా చేసినందుకు వాడికి తెలివి తప్పివుండవలసినది. Are you beside yourself? నీకేమి తిక్కపట్టినదా?

Beside, bė-side', **Besides**, bė-sids', *adv.* గాక, యింతేగాక, వినా. three besides this యిదిగాక

మూాడు. three besides him అతనుగాక ముగ్గురు. besides this యిదివినా.

To Besiege, bē-sēge', *v.a* ముట్టడి వేసుట, నాలుగు తట్లా చుట్టుకొని తొందర బెట్టుట. Visitors besieged his house దర్శనానికై వచ్చి వారియింటిని చుట్టుకొని వున్నారు.

Besieger, *n. s.* ముట్టడి వేసేవాడు.

To Besmear, bē-smēr', *v. a.* చరుముట. పట్టించుట, అలుకుట, పూసుట.

Besmeared, *adj.* చరిమిన, పట్టించిన, అలికిన, పూసిన.

Besmirched, *adj* మాసిపోయిన, మురికైయిన, పొగ చూరిన.

Besmutted, *adj.* మాసిన, మురికైయిన, పొగచూరిన.

Besom, bē'zom, *n. s.* చీపుకట్ట, పొరక.

Besotted, *adj.* తెలివితప్పిన, స్మారకములేని. how * he was to do this దీన్ని చేయడానికి వాడి కేమి జడత్వము పట్టింది. * ignorance ఒట్టి అవివేకము.

Besought, bē-sōt'. *past* and *part* of Beseech. వేడుకొన్నది, వేడుకోబడ్డ, బతిమాలుకోబడ్డ. he was * by us నాచేత వేడుకోబడ్డాడు.

Bespangled, *adj.* మెరిసేవాటిచేత అలంకరించబడ్డ. the awning was * with gold ఆ కురాళానికి బంగారు చుక్కలు పెట్టి కుట్టివున్నది. the sky is * with stars ఆకాశము చుక్కలచేత మెరుస్తున్నది

To Bespatter, bē-spat'tēr, *v. a.* మురికి చేసుట. I was bespattered with ink నామీద యింకి చెదిరింది. the horse gallopping by, bespattered me with mud ఆ గుర్రము నా పక్కగా పరుగెత్తినందున నా బట్టలమీదంతా బురద చెదిరింది. they bespattered his character వాణ్ని దూషించినారు. they stabbed the child in my arms and my clothes were bespattered with blood నా చేతిలో వుండిన బిడ్డను పొడిచినందున నా బట్టలమీద నెత్తురు చెదిరి మరకలైనవి. he was bespattered with abuse వాణ్ని నిండా తిట్టినారు, దూషించినారు.

To Bespeak, bē-spēk', *v. a.* మాట్లాడి పెట్టుకొనుట. this is the table which you bespoke yesterday నిన్న నీవు మాట్లాడి పెట్టుకొన్న మేజా యిదేను. to betoken సూచించుట, తెలుపుట. this heat bespeaks rain యీ యెండను చూస్తే వాన వచ్చేటట్టు వున్నది. his coming bespeaks good to you అతడు రావడము నీకు శుభసూచకముగా వున్నది. this bespeaks him your friend యిందువల్ల వాడు నీకు హితుడైనట్టు తెలుస్తుంది.

Bespoke, Bespoken, *adj.* మాట్లాడి పెట్టుకొన్న, మాట్లాడి నిర్ణయించుకొన్న.

Bespread, *adj.* పరచిన. the table was * with dainties ఆ మేజా ఆహారములచేత పరచబడి వుండెను.

To Besprinkle, bē-spring'kle, *v. a.* చిలకరించుట.

To Besputter, *v. a.* ఉమినీరు తుంపర తుంపరలుగా ఉమియుట. the child besputtered me ఆ బిడ్డ నామీద తుంపర తుంపరలుగా వుమిసినాడు. In reading he besputtered me వాడు చదవడములో నామీద తుంపరలు పడ్డవి.

Best, best, *adj.* సర్వోత్తమమైన, శ్రేష్ఠమైన, ముఖ్యమైన. Of all these horses this is the * ఈ గుర్రములలో యిది సర్వోత్తమమైనది. she is the * of women అది స్త్రీ తిలకము, నారీరత్నము. I did my * to please him వాడికి సంతోషము రావడానికై నాచేతనైనమట్టుకు చేసినాను. to the * of my knowledge నే నెరిగినమట్టుకు I did it to the * of may power దాన్ని నా శక్తివంచన లేకుండా చేసినాను. to the best of my belief నాకు తోచిన సంతర్క్యం. I made the * of my way there అక్కడికి నా చేతనైన త్వరగా పోయినాను. you must make the * you can of this వుండేదాన్ని పెట్టుకొని నీ శక్త్యనమట్టుకు సాగవేసుకో వలసినది. he made the * of a bad bargain వున్నదాన్ని పెట్టుకొని యథోచితము నడుపుకొన్నాడు. you have the * of it జయించినావు, గెలిస్తివి.

Best, best, *adv.* ఉత్తమముగా. he wrote it * అందరి కంటె వీడు బాగా వ్రాసినాడు. he came off * జయించినాడు. I like this * యిది నాకిష్టము. For some reason * known to himself, he carried my horse away నా గుర్రాన్ని తీసుకొని పోయినాడు ఆ హేతువ వాడికే తెలియవలెను. he came off second * ఓడిపోయినాడు.

Bestained, *adj.* కరియైన, మరకైన, మురికైన.

To Bestead, bē-sted', *v. a.* to supply. to profit ఫలపరచుట. It bestead me nothing my being his brother అతడికి తమ్ముడైనందున కేమి ఫలము లేదు. he was sore * వాడు నిండా యిబ్బంది పడ్డాడు, సంకటపడ్డాడు.

Bestial, best-yal', *adj.* పశుప్రాయమైన, రసాభాసమైన. * drunkenness చెడ్డ తాగుబోతు తనము.

Bestiality, best-yi-al'i-ty, *n. s.* filthiness పశు ప్రాయత. రోత, రసాభాసము.

To Bestir, bè-stĕr', himself, *v. a.* త్వరపడుట. you must * yourself నీవు త్వరపడవలసింది, నీవు త్వర చేయవలసింది.

To Bestow, bè-stō'. *v. a.* యిచ్చుట, దయచేసుట. he bestowed his name on the child ఆ బిడ్డకు తనపేరు పెట్టినాడు. to lay up చేర్చుట. he bestowed the goods in the house వాడు ఆ సామానులను ఆయింట్లో చేర్చి పెట్టినాడు. he bestowed his daughter on me తన కూతురిని నా కిచ్చినాడు. he bestowed his attention on this వాడిమనను నంతా దీనిమీదపెట్టినాడు. he bestowed no pains on this యిందునగురించి వాడు ప్రయాస తీసుకోలేదు.

Bestowal, *n.s.* యివ్వడము, ఈవి.

Bestower, *n.s.* యిచ్చేవాడు, త్యాగి.

To Bestrew, bè-strō', *v.a.* చల్లుట, వెదచల్లుట.

To Bestride, bè-stride', *v. a.* పంగటి కాళ్ల సందున వుంచుకొనుట or ride on యెక్కుట. he bestrid the horse గుర్రముమీదికి యెక్కినాడు. In drawing water he bestrid the well యీ కట్టమీద ఒకకాలు ఆ కట్టమీద ఒకకాలు పెట్టుకొని బావిలో నీళ్లు చేదినాడు.

Bet, bet, *n. s.* పందెము, పందెములో వొడ్డినవద్దు, పణము. he laid a * పందెము వేసినాడు.

Bet, *past* of Beat, కొట్టినది. he * or did beat కొట్టినాడు, యిది ప్రాచీనమే.

To Bet, bet, *v a.* పందెము వేసుట, పందెము పెట్టుట, వొడ్డుట.

To Betake, bè-tāke', ones self to *v. a.* ఆశ్రయించుట, అనుసరించుట, అవలంబించుట. he betook himself to his old trade తనమునుపటివర్తకమునే అవలంబించినాడు. he betook himself to reading చదువులో పడ్డాడు. they betook them or themselves to the hill కొండకు పారిపోయినారు, కొండను ఆశ్రయించినారు.-he betook himself to work తనపనికి తాను పోయినాడు.I betook myself to my room నాగదికి నేనువెళ్లితిని. they betook themselves to the king రాజును శరణుజొచ్చిరి, ఆశ్రయించినారు. he betook himself to flight పరుగెత్తిపోగినాడు.

Betel, or betel leaf, *n.s.* (or Areca, Paun) తమలపాకు, తాంబూలము. * nut వక్క. a * garden ఆకుతోట. the * vine తమలపాకుతీగె, * nut scissors or nippers to cut the nut అడకొత్తు, పోకొత్తు. * nut box అడపము, సంచెళ. Four sorts are called వొప్పులు, పానారము, అరంగాలు and వల్లగము.

To Bethink, bè-thingk', *n. a.* తలచుకొనుట. he bethought him of this దీన్ని తలచుకొన్నాడు.

To Betide, bè-tide', *v.a.* సంభవించుట, తటస్థించుట. ఘటించుట, కలుగుట. I cannot tell what will * me నాగతి యేమో నాకు తెలియదు. No evil betides you నీకు ఒక కీడున్ను రాదు.

Betimes, bè-tīmz', *adv.* పెందలకాడ, సమయానికి, వేగకు.

Betle, *n.s.* See Betel.

To Betoken, bè-tōkn', *v. a.* సూచించుట, సూచన చేసుట, ముందుగా తెలియచేసుట. this wind betokens rain యీగాలి, వానను సూచిస్తుంది.

Betook, bè-tŭk', the *past* of Betake.

Betorsed, *adj* అల్లాడే, డోలాయమానమైన.

To Betray, bè-trā', *v a.* చూపించి యిచ్చుట శత్రువులకు చూపించి యిచ్చుట, బయిటవేసుట, రట్టు చేసుట. they betrayed him to his enemies వాణ్ని శత్రువులకు పట్టియిచ్చినారు. he betrayed his love వాడిమోహము బయటపడ్డది. they betrayed their trust వాండ్లు ద్రోహము చేసినారు. he betrayed the secret ఆ రహస్యమును రట్టు చేసినాడు, బయిటవేసినాడు. she betrayed herself by laughing అది నవ్వినందున అక్కడ దాగి వున్న దని బయిటపడ్డది.

Betrayal, *n. s.* శత్రువులకు చూపించి యివ్వడము, బయిట వేయడము, రట్టుచేయడము.

Betrayed, *adj.* శత్రువులకు చూపించి యిచ్చిన, బయిట పెట్టిన, రట్టుచేసిన. he was * into these expressions యీ మాటలు వాణ్ని యెరగకుండా బయట వచ్చినవి. వాడినోరు జారి వచ్చినవి.

Betrayer, *n. s.* శత్రువులకు చూపించి యిచ్చేవాడు, ద్రోహి.

To Betroth, bè-troth', *v. a.* పయిడిముడుపు చేసుట, ప్రధానము చేసుట, నిశ్చితార్థము చేసుట.

Betrothed, *adj.* పయిడిముడుపు చేసిన, నిశ్చితార్థము చేయబడ్డ.

Betrothment, *n s.* పయిడిముడుపు, నిశ్చితార్థము.

Better, bet'ter, *adj*. మంచి. మేలైన, వాసియైన for your * security నీకు మరిభద్రమౌనకు. * times will come మంచికాలము వచ్చును. the *you write the * he will be pleased నీవు యెంతబాగా వ్రాస్తే ఆయన అంతసంతోషపడును. than కంటే, కన్నా. this is * than that దానికంటే యిది వాసి, యిది మేలు. he remained there * than two years అక్కడ రెండేండ్లకన్నా అధికముగా వుండినాడు. better and better మేలు మేలు, శుభము శుభము. మరిస్వారస్యము. he got the * of me నన్ను మోసపుచ్చినాడు, నన్ను గెలిచినాడు. you have changed it but not for the * నీవు దాన్నిమార్చినావుగాని దానివల్లవిశేషము యేమిన్ని లేదు. he was going there but thought * of the matter పోవలెనని వుండినాడుగాని మళ్లీ యేమో తలచుకొని మానుకొన్నాడు. he and his * half వాడున్ను, వాడియిల్లాలున్ను. he took it for * or worse నయనష్టానికి బాధ్యపడి దాన్ని యెత్తుకొన్నాడు. he thinks himself my betters వాకంటే తానే ఘనుడు అనుకొంటాడు. Prov. XII. 9 Better is he &c. కూటికి లేక గర్వపడేవానికన్న ఒకపనివాడుగలరోసుబడివాసి. [వేసేవాడు.

Better. bet'ter, *n.s.* he who lays a bet పందెము

Better, bet'ter, *adv*. బాగా, చక్కగా. for your * understanding నీకు బాగా తెలియగలందులకు. the more you study the better నీవు యంతబాగా చదివితే అంత మంచిది. So much the *మరిమంచిది, మరివాసి, మరిమేలు. She is * దానికి వొళ్లు కుదురుగా వున్నది, వాసిగా వున్నది. he is * now వాడికి యిప్పుడు వాసి,వాడికి వొళ్లు కుదురుముఖముగా వున్నది. you had * do it నీవు దాన్ని చేస్తే బాగా వుండును. * die than do this దీన్ని చేయ డానికంటే చావడము మేలు.

To Better, bet'ter. *v.a.* గుణపరచుట, ఫలపరచుట. he did this hoping to * himself తాను బాగు పడవలెనని దీన్ని చేసినాడు. bathing bettered his health స్నానము వాడికి ఆరోగ్యము చేసినది.

Bettermost, *adj*. ఉత్తమమైన, ఘనమైన.

Bettor, bet'tor, *n.s.* పందెమువేసేవాడు.

Betty, bet'ty. *n.s.* తలుపు పెల్లగించే ఒకతరహా ఆయుధము.

Between, be-twēn' *prep*. నడమ, మధ్య, సందున. Is there any difference * this and that దీనికిన్ని దానికిన్ని యేమైనా భేదముకద్దా. something has got * నడమ యేదోవకటి వున్నది. * us we have managed it వాడోనేనో మెట్టుకుదాన్ని సాధించినాము. the disagreement * their statements వాడు వీడు చెప్పినదాంట్లో వుండే అసంగతము.did you hear what passed * them? వారికి వీరికి జరిగినది విన్నావా? * the two houses ఆ రెండిండ్ల నడమ. the business * him and me వాడికి నాకు వుండే వ్యవహారము. *you and me he is a drunkard వాడు తాగుబోతు యీమాటమనయిద్దరిలోనే వుండవలసినది. you must settle this between yourselves దాన్ని మీలో మీరు తీర్చుకోవలసినది. he reads Telugu and writes * whiles తెలుగు చదువుతాడు యెడవేళలో వ్రాస్తాడు. * whiles అప్పుడప్పుడు, మధ్యమధ్య.

Betwixt, be-twixt', *prep*. నడమ. See Between.

Bevel, bev'el, *n. s.* ఒకతరహా కొలిచే ఆయుధము.

Beverage, bev'er-āge, *n. s.* పానము, పానకము, పానయోగ్యమైన రసద్రవ్యము. their only * is milk వాండ్లు తాగేది పాలే.

Bevy, bev'y, *n. s.* సమూహము, పక్షిసమూహము, స్త్రీసమాజము.

To Bewail, be-wāl', *v. a.* దుఃఖించుట, శోకించుట, విచారపడుట, అంగలార్చుట. he bewailed his son, or his son's fate. కొడుకు చచ్చినదానికి అంగలార్చినాడు.

To Beware, be-wāre', *v. n.* ఎచ్చరికగా వుండుట, భద్రముగా వుండుట,జాగ్రతగా వుండుట. you must * of eating fruit in fever. జ్వరములో నీవు పండ్లుతినకోవు భద్రము. you must * of telling him. వాడితోచెప్పేవునుమా, భద్రము వాడితో చెప్పబోయ్యేవు.

Bewailing, *n.s.* యేడ్పు, మొర, రోదనము.

Beware, be-wāre', *interj*. భద్రము, జాగ్రత.

To Bewilder, be-wil'der, *v. a.* చీకాకుపరచుట, కలవరపెట్టుట, దిగ్భ్రమపరచుట, గాబరాచేసుట.

Bewildering, *adj*. చీకాకుపరచే, దిగ్భ్రమపరచే.

Bewilderment, *n. s.* చీకాకు, చిక్కు, దిగ్భ్రమ, of love మోహపరవశత్వము. Ellanna, 3.200.

To Bewitch, be-witch', *v. a.* శూన్యముచేసుట, తోడుబోతుపెట్టుట. to charm. సొక్కించుట. మోహింపచేసుట, వలపించుట, వశ్యముచేసుట.

Bewilderd, *adj.* చీకాకుపడ్డ, కలవరపడ్డ, దిగ్భ్రమపడ్డ, గాబరాపడ్డ.

Bewitched, *adj.* శూన్యము పెట్టబడ్డ, మోహించిన, మరులుకొన్న, పిచ్చిపడ్డ. he was * at the sight of her beauty దాని అందాన్ని చూచి మరులు కొన్నాడు. you must have been * to do this నీవు పిచ్చిపట్టి దీన్ని చేసినావు.

Bewitching, *adj.* మనోహరమైన, వలపించే. a * girl మోహింపచేసే స్త్రీ. * looks వలపుచూపులు.

Bewitchingly, *adv.* మనోహరముగా, వలపించేటట్టుగా.

To Bewray, be-rā', *v. a.* విశ్వాసఘాతము చేసుట, చూపించి యిచ్చుట, బయిట పెట్టుట, ద్రోహము చేసుట.

Bey, *n.s.* టర్కీ-షువాండ్లలో వుండేదొర, సర్దారు.

Beyond, be-yond', *prep.* and *adv.* అవతల, మించి అతిశయించి. * the river యేటికి అవతల. * this యిదిగాక. they went * వాండ్లు మించి పోయి నారు. this disease is * cure యీ రోగము కుదురేది అసాధ్యము. he is now * hope అతను బ్రతుకుతా డని ఆశ లేదు. lost * all redress బొత్తిగా చెడిపోయిన. * all bounds అమితముగా. * doubt నిస్సందేహముగా. * what is herein stated యిందులో చెప్పినదిగాక. they went * (or over-reached) him వాడిన్ని మోసపుచ్చిరి. to go * or surpass మించుట. or defraud మోసము చేసుట. the sum that remained * the debt అప్పుపోగా నిలిచినరూకలు. he went * his depth నీళ్లలో నిలువులోతును మించిపోయినాడు. It is * my power అది నాశక్తికి మించి వున్నది * all dispute నిర్వివాదముగా. * measure అపారముగా.

Bezel, Bezil, *n.s.* వుంగరపుదిమ్మె, పొమ్మచ్చు. వుంగరపుగూడు.

Bezoar, bē'zōr, *n.s.* పామురాయి, తేలురాయి, విషహారియనే పేరుగల ఒకరాయి. గోరోచనము.

Bias, bi'as, *n.s.* పక్షము, పక్షపాతము, వొగ్గు. I saw his * in their favor అతడు వాండ్లతట్టు వొరిగివుండేటట్టు తెలిసింది. the * changes the direction of the bowl అగుండుకొంచము వంకరగా వుండుటవల్ల సరిగ్గా పారలేదు.

To Bias, bi'as, *v.a.* వొగ్గుట, వొరుగుట, పక్షముగా వుండేటట్టుచేసుట. పక్షపాతముగా వుండేటట్టుచేసుట. Relationship may * a judge బంధుత్వముచేత న్యాయాధిపతి పక్షపాతము చేయడము కద్దు. he was biassed in their favour అతను వాండ్ల యందు పక్షపాతముగా వుండినాడు.

Bib, bib, *n.s.* బిడ్డరొమ్ముగుడ్డ. అనగా బిడ్డలరొమ్ము బట్టలకు మురికి తగలకుండా మెడకు కట్టే రొమ్మున వేలాడవిడిచేగుడ్డ.

Bibber, bib'bĕr, *n.s.* Wine bibber తాగుబోతు.

Bibbing, *n.s.* తాగుబోతుతనము.

Bible, bible, (Literally *The books*) గ్రంథములు. The new Sanscrit edition says ధర్మపుస్తకము. other versions say క్రీస్తుమత గ్రంథము. *Names of the Books in the Bible*: as rendered in the Sanscrit. Canarese, Tamil, and Bengali versions. OLD TESTAMENT ఆదిభాగము, పాతనిబంధన. NEW TESTAMENT అంతభాగము,ధర్మపుస్తకశేషాంశః. (SNT.) Genesis ఆది పుస్తకము, మొదటిఆగమము. మోశేయొక్క మొదటికాండ. Exodus యాత్రా పుస్తకము. రెండో ఆగమము. రెండో కాండ. Leviticus లేవీయ పుస్తకము, మూడో ఆగమము. Numbers గణనాపుస్తకము, నాలుగో ఆగమము. Deut ద్వితీయవివరణ అయిదో ఆగమము. Joshua యెహోశూయ, యేశవా పుస్తకము. Judges విచారకర్తృవివరణ, న్యాయాధిపతుల పుస్తకము. Ruth రూథ్, రుత్తు. Sam. శిమూయేల్, శామువేల్. Kings రాజావళి, రాజులు. Chronicles వంశావళి, దినముల ఆగమము. Neh. నిహిమేయ, నెహెమీయ. Esther ఇస్తెరు, యేస్తరు. Job అయూబు, యోబుడు. Psalms గీతము, సంగీతములు. కీర్తనములు. Proverbs హితోపదేశము. శాలోమని వాక్యములు. సామితెలు. Eccl. ఉపదేశక, ప్రసంగియొక్క పుస్తకము, ప్రసంగియబోధనము. Song పరమగీత, సాలోమని ఉత్తమమైనపాట, శలోమోన కీర్తనము. Isaiah యిశయియ, యెశాయా. Jerem. యిరిమియ, యేరేమియ.Lamentations విలాపము యేడ్వడము, దుఃఖాలాపనము. Ezekiel యిశికేయల్. యెశికియే. Daniel దానీయెల్. Hosea హోశెయి. Joel యోయెల్. Amos ఆమొస్. Obad. ఓబదియ. Jonah యూనస్. Micah మీకా. Nahum నహూం. Habak హాబక్కూక్. Zeph. సిఫనియ. Haggai హగ్గయి Zechariah సిఖరియరు. Malachi. మలాఖి. Names of the Books of the *New Testament.* "ధర్మపుస్తకస్య శేషాంశః" (SNT.) Matthew మథి, మత్తయి. Mark మార్క,

మార్కు. Luke లూక్, లూకా. John యోహాను యోహాను. Acts ప్రేరితవారిక్రియలు, అపోస్తలచరితలు, Romans రోమీయ, రోమర. Cor. కొరింథీయ, కోరింథుల. Gal. గలాతీయ. Revelations ప్రకాశితభవిష్యద్వాక్యము, ప్రకటనము; బైబిలు పెట్టనవిశేషము, ప్రత్యక్షపు పుస్తకము.

Biblical, bib'lic-al, *adj.* బైబిలుసంబంధమైన.

Bibliographer, bib-li-og'ra-fĕr, *n. s.* గ్రంథములు, వ్రాసేవాడు, యిది కాకుండా, ఆయా గ్రంథముల యొక్క వుత్పత్తిస్థితులను వివరించివ్రాసేవాడు.

Bibliomania, *n. s.* పుస్తకాలపిచ్చి, ఒట్టిపుస్తకాల ఆడంబరము.

Bibulous, bib'i-lus, *adj.* పీల్చే, యీడ్చే. a brick is * యిటికరాయి నీళ్లను యీడ్చుకొంటుంది. * paper తడిపి పీల్చేకాకితము.

Bice, *n.s.* ఆకాశనీలవర్ణము.

To Bicker, bick'ĕr, *v. n.* పోరుపెట్టుట, కలహాము మాడుట.

Bickering, *n.s.* కలహాము, రచ్చ, పోరాటము.

To Bid, bid, *v.a.* to command ఆజ్ఞాపించుట. he bade them go వాండ్లను పొమ్మన్నాడు. he bade me be of good ఆనందముగా ధైర్యముగా వుండమనెను. to invite పిలుచుట. he bade us to dinner మమ్మును భోజనానికి పిలిచినాడు. to offer యిస్తాననుట. he * ten rupees for this at auction యేలములో దీన్ని పదిరూపాయలకు అడిగినాడు. he bade us farewell మాకు దండము పెట్టి పోయి వస్తానన్నాడు. he bade adieu to the world లోకానికి ఒకదండము పెట్టినాడు అనగా సన్యసించినాడు, చచ్చినాడు. he bade them defiance వాండ్లను తిరస్కరించినాడు. She bids fair to be a beauty యిది పెద్దపెరిగితే, అందకత్తెగా వుండును. he bids fair to be a good scholar వీడు ముందరికి మహాపండితుడుగా వుండబోతాడు.

Bid, bid, the *past* of Bid. See to Bid. Do as you are bid ఆజ్ఞప్రకారము చెయ్యి. Cannot you do as you are bid? చెప్పినప్రకారము చెయ్యి.

Bid, bid, *n.s.* వేలములో అడగడము.

Bidden, biddn, *adj.* ఆజ్ఞాపించబడ్డ, పిలువబడ్డ.

Bidder, bid'dĕr. *n.s.* వేలములో అడిగేవాడు.

Bidding, bid'ding, *n.s.* ఆజ్ఞ, పిలవడము, వేలములో అడగడము.

To Bide, bide, *v. n.* వుండుట. * here a while యిక్కడ కొంచెముసేపు వుండండి.

To Bide, bide, *v.a.* సహించుట, వోర్చుట, పడుట, యెదురుచూచుట. I * my time నేను సమయాన్ని నిరీక్షిస్తున్నాను. you must * God's time దేవుడు నిర్ణయించినకాలము వచ్చేవరకు తాళుకోవలెను.

Biennial, bĭ-enn'yal, *adj.* రెండు సంవత్సరాలకు ఒకమారువుండే. a * lease రెండేండ్లకు ఒకసారి చేసేగుత్త.

Bier, bēr, *n.s.* పాడె, కటిక, శవవాహనము.

Biestings, bēst'ings, *n.s.* జున్నుపాలు, చీముపాలు.

Bifurcated, bĭ-fur'cāt-ed, *adj.* పంగలుగా వుండే, పాయలుగా వుండే. a * branch పంగలకొమ్మ.

Big, big, *adj.* పెద్దదైన, గొప్పైన, లావైన. a * dog పెద్దకుక్క. you are bigger than me నాకంటే నీవు పెద్దవాడవు. after the child grew big బిడ్డ పెద్దపెరిగినతరువాత. as * as a cocoanut టెంకాయంత. he used * language అహంకరించి మాట్లాడినాడు, గర్వముగా మాట్లాడినాడు. She has a * belly: or, she is * with child అది కడుపుతో వున్నది. * with hope I visited him నిండా ఆశతో అతనిదర్శనము చేసుకొంటిని.

Bigamist, big'a-mist. *n.s.* రెండు పెండ్లాలు గలవాడు.

Bigamy, big'a-my, *n. s.* పెండ్లిమీద పెండ్లి చేసుకోవడము.

Bigbellied, *adj.* కడుపుతోవుండే, గర్భిణియైన.

Biggin, big'gin, *n.s.* a cup గిన్నె. a child's cap బిడ్డకుల్లాయి.

Bight, *n.s.* ఉచ్చు, ఉరి.

Bigly, *adv.* గర్వముగా అహంకారముగా.

Bigness, big'ness, *n.s.* లావు, వొమ్ము, వురువు.

Bigot, big'ot, *n.s.* దురభిమాని, మతవైరి, మూఢత్వముగా తనమతమే మతమనేవాడు, మతములో బహుదురాగ్రహము గలవాడు. they are great bigots అన్యమతస్థుల ముఖము చూడకూడదనే వాండ్లు.

Bigoted, big'ot-ed, *adj.* దురభిమానియైన, మతవైరములుగల, తనమతమే మతమనే.

Bigotry, big'ot-ry, *n. s.* మతవైరము, మతాగ్రహము, స్వమతవిషయకదురభిమానము.

Bilberry, bil'ber-ry. *n. s.* కోరిందపండ్లు, నల్లగుత్తిపండ్లు, వీటివంటి ఒకతరహా అడివి చిన్నపండ్లు.

Bilboes, bil'bōs, *n. s.* సంకెళ్లు, బొండకొయ్య, బొండమాను.

Bile, bīle, *n. s.* పిత్తము. పైత్యము. this stirred his * యిందుచేత వాడికి ఆగ్రహము వచ్చినది.

Bile, bile, *n. s.* a boil పుండు, గడ్డ.

To Bilge, bilge, *v. n.* వూరుట. చెమర్చుట, అనగా వాడలోకి నీళ్లువూరుట. Bilge water వాడలోకి వూరి కంపు కొట్టే నీళ్ళు. [పిత్తనరములు.

Biliary ducts, *n. s.* పైత్య సంబంధమైన నరములు,

Bilious, bil'yus, *adj.* పైత్య సంబంధమైన. * attack పిత్తవికారము. * vomiting పైత్యపువాంతి. a * fever పైత్యజ్వరము. the * humour పైత్య ప్రకృతి. [చేసుట.

To Bilk, bilk, *v. a* మోసముచేసుట, పితలాటకము

Bill, bill, *n. s.* a bird's * ముక్కు. or account లెక్క, చీటి. a * of exchange హుండి. a * of inditement ఫిర్యాదు. in parliament మనివి, అర్జీ. the * of rights యిది ఒక చట్టముపేరు. * of lading సరుకులపట్టి. * of mortality చచ్చినవాండ్ల పట్టి, ఖానెసుమారులెక్క. * of fare భోజన పదార్థములపట్టి. * of Sale విక్రయచీటి. or advertisement ప్రకటన కాకితము. a knife for hedging పాళకత్తి, మచ్చుకత్తి.

Billet, bil'let, *n. s.* చీటి. of wood వంట చెరుకు, మొద్దుకట్టె. a ticket for quartering soldiers విడిది చీటి, అనగా పోజరుకు ఫలానివాడు, యింట్లో చోటు యివ్వవలసిందని యిచ్చిన చీటి. a love letter నాయకుడు నాయికకి వ్రాసుకొనే చీటి.

To Billet, bil'let, *v. a.* సోజర్లుకు చోటిమ్మని చీటి వ్రాసుట. he billeted four soldiers upon me నలుగురు సోజర్లకు నా యింట్లో చోటిమ్మని వ్రాసినాడు.

Billet-doux, bil'lé-dû, *n. s.* a love letter నాయకుడు నాయికకి వ్రాసుకొనే చీటి.

Billiards, bill'yards, *n. s.* దంతపుగుండ్లాట, యిందులో నిమ్మపండ్లంత రెండు తెల్లదంతపు గుండ్లున్ను ఒక యెర్ర గుండున్ను వుంటుంది. వీటిని కోలకర్ర Cue or Mace అనబడుతున్నది.

Billingsgate, bil'lingsgāte, *n. s* యిది లండన్ పట్టణములో ఒక బజారుపేరు. * language బండుబాతు.

Billion, bill'yun, *n. s.* నూరు కోట్లు.

Billow, bil'lō, *n. s.* అల, సముద్రపు అల.

Billowy, bil'lō-y, *adj.* అలలుగల.

Bin, bin, *n. s.* కొట్టి, గాదె. corn * వడ్లకళంజము.

To Bind, bind, *v. a.* కట్టుట, బంధించుట they bound him with fetters వాడికి సంకెళ్లు వేసినారు. he bound the serpent with spells ఆ పామును తడకట్టినాడు. to * a book పుస్తకమును జిల్దు కట్టుట. this food binds the belly యీ ఆహారము మలమును బంధిస్తున్నది. they bound him over to prosecute వాడివద్ద ఫిర్యాదు ముచ్చలిక తీసుకొన్నారు. they bound him over to keep the peace దుష్టతనము చేయకుండా జామీనుపుచ్చుకొన్నారు. he bound himself by a curse to do this దీన్ని చేస్తానని వొట్టుపెట్టుకొన్నాడు. this ship is bound to Calcutta యిది కలకత్తాకు పొయ్యేవోడ. I am bound to confess it నేను దాన్ని వొప్పుకోవలసి వచ్చినది. I will be bound to say he is gone వాడు నిశ్చయముగా పోయివుండును. I am bound to him by many ties నేను అనేక విధాల అతనికి బద్ధుడై వున్నాను. I am your bounden servant నేను తమకు బద్ధుడైన దాసుణ్ని. [కట్టేవాడు.

Binder, *n. s.* కట్టేవాడు. a book * పుస్తకములు జిల్దు

Binding, bind'ing, *n. s.* జిల్దు. [పెట్టె.

Binnacle, bin'ō-cle, *n. s.* వాడలో కుంబాసు వుండే

Biographer, bī-og'ra-fēr, *n. s.* మనిషియొక్క కీర్తిని, లేక, చరిత్రను వర్ణించేవాడు.

Biographical, bī-ō-graf'ic-al, *adj.* మనిషియొక్క చరిత్ర సంబంధమైన. a * account of Sancara శంకర విజయము.

Biography, bī-ōg'ra-fē, *n. s.* చరిత్ర, ఒక మనిషి యొక్క చరిత్ర. the * of Nala నల చరిత్ర.

Bipartite, bip'ar-tīte, *adj.* ద్విభాగముగా వుండే. a * agreement యిద్దరుగా చేరి వ్రాసి యిచ్చిన వొడంబడిక, పరస్పరము వ్రాసుకొన్న వొడంబడిక. the Amaracosa (a certain Vocabulary) is tripartite అమర కోశము మూడు కాండలుగా వున్నది.

Biped, bī'ped, *n. s.* ద్విపాజ్జంతువు. or man పశుప్రాయుడైన మనిషి, ద్విపాత్పశువు.

Birch, bērch, *n. s.* ఒక తరహా చెట్టు. or twig చువ్వ, దీనితో పల్లెకూటపు పిల్లకాయలను కొట్టుతారు. he wielded the * twenty years యిరువై యేండ్లు పల్లెకూటము చెప్పినాడు.

Birchen, bērchn, *n. s.* Birch అనే మానితో చేసిన.

Bird, burd, *n. s.* పక్షి, పిట్ట. a chintz of bird's eye pattern బొట్లు బొట్లుగా వుండే చీటిగుడ్డ. a bird's

eye view ఒక తరహా చిత్రము, ఆకాశమునుంచి చూచే పక్షికి వూరు మొదలైనవి యే రీతిగా అగుపడుతున్నవో ఆదే రీతిగా వ్రాసిన పటము. the * that weaves a hanging bottle-shaped nest గిజిగాడు. the tailor * జీనువాయిపిట్ట. the maina * గోరింకపిట్ట. the paddy * కొంగ. the ice * see Goatsucker. A jail * బహుదినాలుగా బందే ఖానాలో పడివుండేవాడు.

Bird-lime, burd'līme, *n. s.* జిగురు, బంక. పక్షులను పట్టే పిసును.

Birth, berth, *n. s.* జన్మము, పుట్టుక. a man of * or a man of high * కులీనుడు. or childbed ప్రసూతి, ప్రసవము. a leper by * పుట్టుపాప. or employment ఉద్యోగము. this gave * to many disputes యిందువల్ల అనేక కలహములు పుట్టినవి. she gave * to a child అది బిడ్డ కన్నది. he had his * there అక్కడ పుట్టినాడు. new * పునర్జన్మము, పునర్జననము. a place in a ship స్థానము, ఉనికిపట్టు. the soldiers went to their respective births సోల్జర్లు వాండ్ల వాండ్ల స్థానానికి పోయినారు.

Birthday, *n. s.* పుట్టినదినము.

Birthplace, *n. s.* జన్మభూమి, పుట్టినచోటు.

Birth-right, berth'rīt, *n. s.* పుట్టుకచేత వచ్చిన స్వాతంత్ర్యము. this is my * యిది నా పిత్రార్జితము.

Biscuit, bis'kit, *n. s.* బిస్కొత్తు, చక్కిలము, పాలకాయవంటిది.

To Bisect, bī-sect', *v. a.* రెండుగా ఖండించుట, రెండుగా భాగించుట.

Bisection, *n. s.* రెండుగా ఖండించడము.

Bishop, bish'op, *n s.* ప్రధాన గురువు. పెద్దపాదిరి, (ధర్మాధిపతి. ST.). at Jerusalem the word is Vakeel ! See Robinson's Biblical Researches in Palestine 3 456. (A. D. 1841.) * at chess శకటము, రథము, వొంటె.

Bishopric, bish'op-ric, *n. s.* ప్రధాన గురుత్వము.

Bishops-weed, *n. s.* వోమపుచెట్టు, వోమము. ఖురాసానివామము. The Sansc. name is దీప్యము, కరాలము (Hyoscyamus). [లోహము.

Bismuth, bis'muth, *n. s.* తగరమువంటి ఒక

Bisnagur, *n. s.* అనగా విజయనగరము.

Bison, *n. s.* మనుబోతు, కారెనుము, కార్పోతు.

Bissextile, bis-sex'tile, *n. s.* or Leap-year అధిక సంవత్సరము, అనగా మూడేండ్లకు ఒకమాటు ఫిబ్రవరి నెలకు ౨౯ తేదులు వచ్చే సంవత్సరము.

Bister, *n. s.* a brown colour చామనిచాయ.

Bistoury, bis'tur-y, *n. s.* సస్త్రము చేసే కత్తి.

Bit, bit, *n. s* తునక, తండు, ముక్క, తునియ. there is not a * of reason in this యిందులో రవంతైనా న్యాయము లేదు. a * of glass అద్దపుతునక. a * of butter వెన్నపూస. a * of cloth గుడ్డ తునక, పేలిక. a * or piece of wood మాను, కర్ర, చెక్క. a * of ground కొంచెము నేల. a * of food కబళము. I have not eaten a * to-day నేను నేడు ఒక కబళమన్నా తినలేదు ఒక మెతుకన్నా తినలేదు. a little * రవంత. every * యావత్తు. a * of an account కొంచెము లెక్క. a * of a child కూన she did not stir a * అది రవంతైనా కదలలేదు. * by * he ate all of it రవంత రవంతగా దాన్ని అంతా తినివేసినాడు. To break to bits పొడిచేసుట. the * of a bridle కళ్ళెపు కమ్ములు. I have got the * but no bridle నోటికి వేసే యినప కళ్ళెము వున్నదిగాని దానికి తగిలించి యిచ్చేవారులేదు.

To Bit, bit, *v. a.* కళ్ళెము వేసుట, కళ్ళెము పెట్టుట.

Bitch, bitch, *n. s.* ఆడకుక్క. a * fox ఆడనక్క. a * wolf ఆడతోడేలు. a whore లంజ.

To Bite, bīte. *v. a.* కొరుకుట, కరుచుట, కుట్టుట. the snake bit the man వాడ్ని పాము కొరికింది. the flies * the horse గుర్రాన్ని యీగెలు కుట్టుతవి. the moskitoes bit me నన్ను దోమలు కుట్టినవి. the rats have bitten this table యెలుకలు యీ మేజను కొరికినవి. this mustard does not * యీ ఆవాలలో కారములేదు, యివి కారము చచ్చిన ఆవాలు. biting cold కరిచేచలి. మహాత్తైనచలి. biting sarcasm క్రూరమైన తిరస్కారము. he made a biting ramark వాడు అతి తీక్ష్ణమైన ఒక మాట చెప్పినాడు. or to cheat మోసము చేసుట. In selling me this horse he bit me యీ గుర్రమును నాకు అమ్మడములో మోసము చేసినాడు. they bit the dust చచ్చిరి. he made them * the ground వాండ్లను సంహరించినాడు.

To Bite, bīte, *v. n.* గాలములో పడుట. the fish * well to-day నేడు చాపలు విస్తారము గాలములో పడతవి. he was bitten with their opinions వాండ్ల గుణములు వీడికి బాగా పట్టుబడ్డవి.

Bite, bīte, *n. s.* కాటు.

Bitten, *adj.* కొరికిన.

Bitter, bit'tĕr, *adj.* చేదైన. the * melon వెర్రి పుచ్చకాయ. or cruel క్రూరమైన a * foe క్రూర శత్రువు. or intense అతి, చెడ్డ. he is in * grief వాడు అతివ్యాకులముగా వున్నాడు. this was a bitter disappointment యిది మహత్తైన భంగము. * cold చెడ్డచలి, పాడుచలి. bitters చేదైన కషాయము.

Bitterly, *adv* క్రూరముగా, అతిశయించి. he reviled her * దాన్ని నిండా తిట్టినాడు.

Bittern, bit'tĕrn, *n. s.* ఒకపాడిపక్షి. రాయికొరిచేగాడు అనే పక్షి. See Goatsucker.

Bitterness, *n. s.* చేదు. or malice చలము, పగ, విరోధము, వైరము. * of grief మహావ్యాకులము. the * of death చావు భయము.

Bitumen, bī-tū'men, *n. s* మట్టితైలము. also a crystallized foliated gypsum or stalactite శిలాజిత్తు.

Bituminous, bī-tū'mi nus, *adj.* మట్టితైల సంబంధమైన.

a **Bivalve shell**, *n. s.* కాకిచిప్ప, కప్పచిప్ప, ఆలిచిప్ప.

To Bivouack, biv'wak, *v. n.* రాత్రిపూట బయలులో పండుకొనుట. In the Ann. Reg. for 1809 p. 206. it is rendered a *Wake*.

To Blab, blab, *v. a.* బయట పెట్టుట, రహస్యమును బయట విడుచుట.

Blabbed, *adj.* బయటపడ్డ, బయలుపడ్డ.

Black, black, *n. s.* or Blackness నలుపు కప్పు. a blackamoor నల్లవాడు. అనగా సిద్దీవాడు. to wear * నల్లవుడుపు వేసుకొనుట. She wore * for one year అది యేడాదిదాక దుఃఖపుడుపు వేసుకొనివుండినది. Collyrium కాటుక.

Black, black, *adj.* నల్లని, నలుపైన. a large * ant గండుచీమ, కొండచీమ. a small black ant చలిచీమ. they beat him * and blue వాడి వొళ్లంతా కమిలి పొయ్యేటట్టు కొట్టినారు, కంది పొయ్యేటట్టుకొట్టినారు. the * art శూన్యము, వంపు, a very * crime అఘోరమైన పాపము. the * cock అడవికోడి. * earth రేగడభూమి. a * eyed girl కువలయలోచన. a * eye దెబ్బతాకి కమిలిన కన్ను. he has got a * eye వాడికన్ను దెబ్బతాకి కమిలి వున్నది. a handsome * girls (meaning an English girl of dark complexion: Addison's Tatler,) చామని చాయగా వుండేపడుచు. Charles II. of England is described as being a * man అతను చామని చాయగా వుండేవాడు. he looked * at me నన్ను చూచి ముకము మాడ్చినాడు.

Black pulse, (name of a sort of grain.) మినుములు.

To Black, black, *v. a.* నల్లగాచేసుట, నలుపెక్కేటట్టు చేసుట. by touching the pot I blacked my hands ఆ కుండను తాకినందున నా చేతులు మసి అయినది he blacked my shoes నా చెప్పులకు నల్ల వర్ణము వేసినాడు.

Blackamoor, black'a-mŭr, *n s.* అబ్సివాడు సిద్దీవాడు. this is never applied to the people of India.

Blackberry, *n. s.* కలివే పండ్ల వంటి ఒక తరహా అడివి పండ్లు.

Blackbird, black'burd, *n. s.* కోకిలవంటి పక్షి.

Blackbook, *n s.* పాప పురాణము.

Blackcattle, black' cat-tle, *n. s.* పశువులు, గొడ్లు.

To Blacken, blackn, *v. a.* నలుపుచేసుట, పేరు చెరుపుట, దూరుట. they blackened his reputation వాని కీర్తిని చెరిపినారు.

To Blacken, blackn, *v. n.* నల్లబడుట, నలుపగుట. when a man is hanged his face blackens గొంతు కొయ్యగాను మొకము నల్లగా పోతుంది.

Blackened, *adj.* నల్లబడ్డ. * with smoke పొగచూరిన.

Blackest, *adj.* మహా నలుపైన. the * wickedness చెడు దుర్మార్గము.

Blackguard, blag'gard, *n. s.* పోకిరి.

Blackguardism, *n s.* పోకిరితనము.

Blackguardly, *adv.* పోకిరితనముగా. [సాల.

Blackhole, *n. s.* or dungeon అతి నిర్బంధమైన చెర

Blacking, *n. s* చెప్పులకు పూసే కాటుక.

Blackish, black'ish, *adj.* కొంచెము నలుపైన, పొగురైన.

Black-lead, black'led, *n. s.* నల్ల సీసము.

Blackleg, *n. s* పోకిరి, జూదగాడు.

Blackletter, *n. s* పాత యింగ్లీషు అక్షరములు, ప్రాచీన యింగ్లీషు లిపి.

Blackmail, *n. s.* or protection money తమ్మును దోచుకోకుండా వుండడానకై కావులు పాళయగాండ్లకు యిచ్చే కట్టము.

Blackness, *n. s.* నలుపు, నైల్యము. from the * of the night రాత్రి అంధకారముగా వుండినందున.

Blacksmith, black'smith, *n. s.* కమ్మరవాడు కరములవాడు.

Blackstone, *n. s.* కఠినరాయి, నల్లరాయి.

Blackthorn, black'thôrn, *n. s.* ఒక తరహా అడవి [చెట్టు.

Blacktown, *n. s.* That part of Madras which is within the town walls. చన్నపట్టణము, అనగా ప్రహారికోటగా వుండే పట్టణము. the * and it's suburbs చెన్నపట్టణమున్ను దానిచుట్టూ పేటలున్ను.

Blacky, *n. s.* నల్లవాడు, యిది ప్రయోగించరాని శబ్దము.

Bladder, blad'dĕr, *n. s.* మూత్రపుతిత్తి. ఉచ్చబుడ్డ. దీన్ని గాలితో నిండించి మూతిని బిగించికట్టి నీళ్లలో వేసుకొని యీదుతారు. the gall * పైత్యపుతిత్తి. Sand in the * సికతామేహము. మూత్రకృచ్ఛ్ర రోగము.

Blade, blāde, *n. s.* of a weapon అలుగు. of grass &c. ఆకు. when corn is in the * పయిరు ఆకులు విడిచినప్పుడు. of an oar వడవతోనే కర్రయొక్క కొన ఆకు. Shoulder * రెక్క. a gay young * సొగసుగాడు. ధీరుడు. ఘట్టిచిన్నవాడు.

Bladebone, blāde'bōne, *n. s.* Shoulder-blade రెక్క.

Blain, blān, *n. s.* బొబ్బ, కురుపు.

Blamable, blām'a-ble, *adj.* నింద్యమైన. దూష్యమైన కారాని, చెడ్డ.

Blamably, *adv.* తప్పుగా. అతిగా. he was * severe వాడికి అంత క్రౌర్యము కారాదు. he was * negligent అతి అజాగ్రతగా వుండినాడు.

To Blame, blāme, *v. a.* తప్పుమోపుట. నిందమోపుట, నేరము పెట్టుట.

Blame, blāme, *n. s.* నింద, నేరము. తప్పు. this word has no plural.

Blameless, blāme'less, *adj.* నిరపరాధియైన, నిర్దోషియైన, తప్పులేని.

Blamelessly, *adv.* నిరపరాధముగా, నిర్దోషముగా, తప్పులేక.

Blamelessness, *n. s.* నిరపరాధిత్వము, నిర్దోషిత్వము.

Blameworthy, blāme'wur-thy, *adj.* నిందార్హమైన, దూష్యమైన.

To Blanch, blansh, *v. a.* తెలుపుచేసుట. or peel పొలుచుట. తోలుతీసుట. to * almonds బాదాములను తోలుపొలిచి తెల్లవప్పుచేసుట. Fear blanched his cheeks భయముచేత వాడి ముఖము తెల్లబడ్డది. Age blanched her head ముదిమిచేత దాని తల నెరసింది. blanched almonds తోలు పొలిచిన తెల్లబాదాంపప్పు.

To Blanch, blansh, *v. n.* తెల్లబారుట. their bones blanched in the winds వాండ్ల యెముకలు ఘాలిచేత తెల్లబడ్డవి.

Bland, bland, *adj.* శాంతమైన, సౌమ్యమైన, తిన్నని. మృదువైన. * language మృదువైన మాటలు.

Blandishment, bland'ish-ment, *n. s.* మృదు భాషణములు, తియ్యనిమాటలు, చల్లనిమాటలు. or fondling లాలన, బుజ్జగింపు.

Blank, blangk, *adj.* ఉత్త, వట్టి. unwritten వ్రాయని. * paper వట్టి కాకితము. వ్రాయని కాకితము. Leave a space * here యిక్కడ వ్రాయకుండా కొంచెము చోటువిడువు. a * cadjan book అతేఖము he looked very * వాడి ముఖము వెలవెలపోయినది. a poem written in * verse యతిప్రాసలేక చెప్పిన కావ్యము. a * cartridge గుండులేని తోటా. a * ticket వుత్త చీటి.

Blank, blangk, *n. s.* వ్రాయనిది, వ్రాయక విడిచిన స్థలము. he left blanks for the names పేర్లకుగాను వుత్తచోట్లు విడిచిపెట్టినాడు. his life is now a perfect * వాడు యిప్పుడు మిక్కిలి నిర్వ్యాపారుడైనాడు In a lottery ఉత్త చీట్లు.

Blanket, blang'ket, *n. s.* కంబళి, గొంగళి.

To Blare, *v. n.* అరుచుట.

Blaring, *adj.* అరిచే. వాగే.

Blarney, *n. s.* humbug వట్టి నోటిమాటలు, మాయ మాటలు బుజ్జగింపు మాటలు.

To Blaspheme, blas-fēme', *v. a.* (the literal meaning of this word is *misapplication* అప్రయోగము, దుష్ప్రయోగము.) to speak irreverently of God దేవుణ్ని గురించి అమర్యాదగా మాట్లాడుట, దైవదూషణచేసుట. SNT. and BNT. say నిందచేయుట. F. and R. say దూషించుట.

Blasphemer, *n. s.* దేవుణ్ని గురించి అమర్యాదగా మాట్లాడేవాడు. దూషణగా మాట్లాడేవాడు. (SNT. and BNT. నిందకుడు.)

Blasphemous, blas'fē-mus, *adj.* దేవుణ్నిగురించి అమర్యాదగా మాట్లాడే.

Blasphemously, *adv.* అమర్యాదగా, దైవదూషణగా. he spoke * దైవదూషణగా మాట్లాడినాడు.

Blasphemy, blas'fe-my, *n. s.* దైవదూషణ, దైవనింద. (F. and R. say దూషణము. SNT. and BNT. say ఈశ్వరనింద.) Observe, that the common Hindu expressions of adulation *"you are my father and my mother; you are my God,"* are blasphemy in the judgment of the English: this is * నీవు నా తండ్రి, తల్లి, నా దేవుడు అని వరులను అనడము తన తండ్రి, తల్లి, దేవుణ్ని అవమానము చేయడముగా వున్నది.

Blast, bläst, *n. s.* of wind ఘాలిదెబ్బ. he blew a * on the trumpet తుత్తార వూదినాడు. or Blight కాటుక, ధాన్యగింజలకు పట్టే కాటుక.

To Blast, bläst, *v. a.* ధ్వంసము చేసుట, నాశము చేసుట. this wind blasted the corn యీ ఘాలిచేత పయిరు నశించినది. the lightning has blasted this tree ఆ చెట్టుమీద పిడుగుపడి యెండిపోయినది. this blasted his hopes యిందువల్ల వాని యాశ విఫలమైనది.

Blasted, *adj.* ధ్వంసమైపోయిన, చెడిపోయిన. It was * by a curse శాపముచేత చెడిపోయినది. * ears of corn తాలు.

Blaze, blāze, *n. s.* జ్వాల, మంట. the house was in a * ఆ యిల్లు మండుతూ వుండెను. I saw a great * ఒక మంటను చూస్తిని. or splendour కాంతి, తేజస్సు. these words put him in a * యీ మాటలకు మండిపడ్డాడు. She was then in the * of beauty అప్పట్లో అది అందముతో వెలుగుతూ వుండెను. the * of his fame వాని కీర్తి యొక్క ప్రకాశము. the whole town was in a * with the news ఆ సమాచారము పట్టణమంతా యేక గుబగుబలుగా వుండినది.

To Blaze, blāze, *v. n.* మండుట, జ్వలించుట. or shine ప్రకాశించుట. the blazing noon మిట్ట మధ్యాహ్నము.

To Blaze, abroad, *v.a.* ప్రచురణము చేసుట, ప్రకటన చేసుట, ప్రసిద్ధ పరచుట. they blazed his charity abroad అతని ధర్మమును పొగిడిరి.

Blazing, *adj.* జ్వలించే, ప్రకాశించే, ప్రచురమైన.

To Blazon, b'āzn, *v. a.* వర్ణించుట. to paint a coat of arms వంశ బిరుదాంకమునకు వర్ణము పెట్టుట. they blazoned his fame abroad వాని కీర్తిని వర్ణించినారు.

Blazon, blāzn, **Blazonry,** blāzn'ry, *n. s.* వర్ణన.

To Bleach, blēch, *v. a.* తెలుపుచేసుట, చలవచేసుట. Age bleached her hair వృద్ధాప్యముచేత దాని తల నెరిసినది. to * cloth చలవచేసుట.

To Bleach, blēch, *v. n.* తెల్లబారుట. their bones bleached on the earth నేలపడివుండే వాండ్ల యెముకలు తెల్లబారినవి.

Bleached, *adj.* తెల్లబారిన, చలవచేయబడ్డ.

Bleak, blēk, *adj.* జిల్లుమనివుండే. a * wind పండ్లు కట్టుకొనిపొయ్యే చలి. a * place అతి శీతల ప్రదేశము.

Bleakness, *n. s.* అతి శీతలము.

Blear, blēr, *adj.* పుసులు కట్టిన, మసకగావుండే, మబ్బుగావుండే. * eyed అవిటికండ్లుగల, మబ్బుదృష్టిగల. * eyedness దృష్టి మాంద్యము.

Bleared, మాసిన. * with weeping యేడ్పుతో యెర్రబారిన. [మాట.

To Bleat, blēt, *v. n.* అరుచుట, యిది మేకనుగురించిన

Bleat, blēt, *n. s.* మేకకూత.

Bled, the *past* of To Bleed.

To Bleed, blēd, *v. n.* నెత్తురుకారుట, నెత్తురువచ్చుట. he bled much at the nose వాడికి ముక్కులో విస్తారము నెత్తురు కారింది. his heart bled to see her misery. దాని అఘోరముచూచి వాని గుండెలు పగిలినవి. he bled for us వాడు మా నిమిత్తమై చచ్చినాడు. he bled to the extent of thirty guineas వానికి ముప్పై గినీలుదాక చేయివదిలింది.

To Bleed, blēd, *v. a.* (or open a vein.) నెత్తురు తీసుట, కత్తివాటు వేసుట.

Blemish, blme'ish, *n. s.* కళంకము, దోషము. or defect కొరత. his character is without * వాని పేరుకువక తక్కువ లేదు.

Blemished, *adj.* కళంకముగల, దోషయుక్తమైన.

To Blench, blensh, *v. n.* జంకుట, సంకోచించుట.

To Blend, blend, *v. a.* కలుపుట, మిశ్రమము చేసుట.

To Blend, blend, *v. n.* కలుసుట, మిశ్రమమౌట.

Blended, *adj.* కలపబడ్డ, మిశ్రమమైన.

To Bless, bless, *v. a.* దీవించుట, అనుగ్రహించుట. to praise స్తుతించుట. Men * God, God blesses men మనుష్యులు దేవుణ్ని స్తుతిస్తారు, దేవుడు మనుష్యులను అనుగ్రహిస్తాడు. [The Hindus imagine it absurd that men should bless God.] God blessed them with a son స్వామివాండ్లకు ఒక

కొడుకును కృపచేసినాడు. God blessed his efforts అతని యత్నములను దేవుడు సానగూర్చినాడు. God * your Majesty దేవుడు తమను అనుగ్రహించు గాక. At last his native country blest his eyes తుదకు తన దేశమును మళ్ళీ చూచేటప్పటికి వాడి కండ్లపండుగ అయినది. * me! అయ్యో అయ్యో. * your simplicity! అయ్యో పిచ్చివాడా, యివి రెండున్ను తుచ్ఛ మాటలు.

Blessed, bless'ed, *adj.* శ్రీ, శ్రీమత్, శుభమైన, దీవించబడ్డ, పుణ్యమైన, దివ్యమైన, పావనమైన. that * book ఆ పావనమైన గ్రంథము. a * man or saint మహాపురుషుడు, సిద్ధుడు. a * day పుణ్యదివసము. * is the man that feareth God దేవుడికి భయపడేవాడు పుణ్యపురుషుడు. * are the merciful దయాగుణము గలవాండ్లు ధన్యులు. SNT. The other versions say భాగ్యవంతులు. he was * with a child స్వామి కటాక్షముచేత వాడికి ఒక బిడ్డ కలిగినది. his endeavours were * with success వాడి ప్రయత్నములు సఫలమైనవి. the * ముక్తులు. the realms of the * i. e. heaven పుణ్యలోకము, దేవలోకము. * bread ప్రసాదము.

Blessedness, bless'ed-ness, *n. s.* Happiness భాగ్యము, సౌఖ్యము, సుఖము. heavenly felicity ముక్తి, మోక్షము. sanctity పరిశుద్ధత, పావనత. single * వివాహములేక వుండడము, బ్రహ్మచర్యము, కన్నరికము.

Blessing, bless'ing, *n. s.* దీవెన, ఆశీర్వాదము. or benefit వరము, అనుగ్రహము, భాగ్యము, శ్రేయస్సు, శుభము మంగళము. the blessings that God bestowed upon us దేవుడు మాకు సానగిన వరములు. he is a * to the poor వాడు పేదలకు కల్పవృక్షము. the priest pronounced the * పురోహితుడు అనుగ్రహము చెప్పినాడు.

Blight, blīt, *n. s.* ruin చెరుపు, నాశనము. of plants తెగులు, చీడ, కాటుక.

To Blight, blīt, *v. a.* చెరుపుట, కాటుక బట్టి చెరుపుట.

Blighted, *adj.* చెడిన, కాటుకబట్టిచెడిన, చీడబట్టిచెడిన. he mourned his * hopes తన కోరిక భంగమైనందుకు యేడిచినాడు.

Blind, blīnd, గుడ్డి, అంధ. he became * వాడికి కండ్లు పోయినవి, గుడ్డివాడైనాడు. * at night రేచీకటిగల. a * man గుడ్డివాడు, అంధుడు. a * woman గుడ్డిది, అంధకురాలు. Men of * heart మూఢులు, జడులు, అవివేకులు. a * alley ముట్టుసందు. he was * to the consequences of this యిందుకు సంభవించబొయ్యేదాన్ని తెలియక వుండినాడు. * faith or zeal మూఢభక్తి. * man's buff దాగురుమూత, దాగిలిమూత.

To Blind, blīnd, *v. a.* గుడ్డిచేసుట, కండ్లను చెడగొట్టుట, అంధకారము చేసుట. this dust blinds me యీ దుమ్ముచేత నా కండ్లు తెలియలేదు. to deceive మోసముచేసుట. you cannot * me to the truth నాకు నిజము బయటపడకుండా చేయను నీవల్ల కాదు. the robbers blinded me దొంగలు నా కండ్లకు గంత కట్టినారు. blinded by pride గర్వాంధుడైన, గర్వముచేత మైమరచిన.

Blind, blīnd, *n. s.* (or venetian) అడుల తలుపు. or screne పేముతెర. horse blinds గుర్రపు కంటి కప్పులు. or pretext సాకు, నెపము. the letter was intended as a mere * ఆ జాబు పూరికె భ్రమపడేలాగు వ్రాసినది.

Blindfold, blīnd'fōld, *adj.* కండ్లకు గంతకట్టిన. he carried me * through the business ఆ వ్యవహారము నాకు తెలియనీయక నన్ను కొనే నడిపించినాడు. The Hindu girls are married * హిందూపడుచులు అజ్ఞానదశగా పెండ్లి చేయబడుతారు. I bought the horse * ఆ గుర్రాన్ని కండ్లుమూసుకొని కొన్నాను.

Blinding, *adj.* or dazzling కండ్లుచెదిరే.

Blindly, *adv.* గుడ్డితనముగా, అవివేకముగా, విచారించక. [అజ్ఞానము.

Blindness, blīnd'ness, *n. s.* గుడ్డితనము అవివేకము,

Blindside, blīnd'side, *n. s.* దోషము. Pride is his * వాడికివుండేదోషము గర్వము.

Blindworm, *n. s.* ఒక తరహా పాము.

To Blink, blingk, *v. n.* చీకరించుట.

To Blink, blngk, *v. a.* తప్పించుట. He blinked the question ఆ ప్రశ్నకు వుత్తరము చెప్పకుండా మాయచేసినాడు, సాకు వేసినాడు.

Blink, blingk, *n. s.* రెప్పపాటు.

Blinkers, *n. s.* గుర్రపు కండ్లమూతలు.

Bliss, bliss, *n. s.* బ్రహ్మానందము, పరమసుఖము, ఆహ్లాదము.

Blissful, bliss'ful, *adj.* ఆనందకరమైన, ఆహ్లాదకరమైన.

Blister, blis'tĕr, *n. s.* పొక్కు. or medicine to produce a * పొక్కుప్లాస్త్రి.

To Blister, blis'tĕr, *v. a.* పొక్కేటట్టుచేసుట. The sun blirtered my face యెండచేత నాముఖము పెట్లింది.

Blistered, *adj* పొక్కిన. *steel ఒకతరహా తెల్లపుక్కు. my feet are * with walking కాళ్లుబొబ్బలయినవి. [సంతోషముగావుండే.

Blithe, blīthe, *adj.* ఉల్లాసముగల, ఉత్సాహముగల,

Blitheful. *adj.* ఉల్లాసముగల, ఉత్సాహముగల, సంతోషముగావుండే.

Blithely, *adv.* ఉల్లాసముగా, ఉత్సాహముగా.

Blitheness, *n s.* ఉల్లాసము, ఉత్సాహము.

Blithesomeness, *n.s.* ఉల్లాసము, ఉత్సాహము.

To Blot, blōt, *v. a.* వాచేటట్లుచేసుట. Laziness bloated him సోమరితనముచేత వాడివొళ్లువూరింది.

Bloated, *adj.* వాచిన, వూరిన, వుబ్బిన. * with pride గర్వముచేత తలకొవ్విన.

Bloater, *n.s.* పొగలోకట్టి యెండపెట్టిన ఒకతరహాచేప.

Block, block, *n.s.* మొద్దు. a * of wood కొయ్య, మొద్దు, Some pictures, and books are printed from blocks of wood. కొన్ని పటములున్ను పుస్తకములున్ను కొయ్యమొద్దుపడి అచ్చులతో అచ్చువేస్తారు. A * cutter కొయ్యమొద్దులమీదపడెచ్చులు చెక్కేవాడు. carpenters's * దాలికర్ర, వడ్లవాడు కొయ్యచెక్కేటప్పుడు యెత్తుగాపెట్టుకొనే మొద్దు దుంగకొయ్య. * of stone రాతిబండ. the culprit was brought to the * ఆ నేరస్తునితల నరకబడ్డది. He escaped the * వానితలతప్పింది. a stumbling *అభ్యంతరము, ప్రతిబంధకము, భంగము he put this stumbling * in my way నాయత్నమును భంగపరచినాడు. a large pulley పెద్దకప్పి.

Blockade, block-āde', *n.s.* ముట్టడి, దోవమూయడము. they raised the * ముట్టడిని తీసినారు.

To Blockade, block-āde', *v.a.* ముట్టడివేసుట, దోవమూసుట. He blockaded the door with boxes పెట్టెలతో గడపమూసినాడు. [మతి.

Blockhead, block'hed, *n. s.* జడుడు, మొద్దు, మంద

Block-house, block'hoŭse, *n. s.* రాయితేకుండా కొయ్యమొద్దులతోకట్టినయిల్లు.

Blockish, block'ish, *adj* మందమతిఅయిన, జడుడైన.

Blockishness, *n.s.* జడత్వము. [ముద్ద.

Block-tin, block'tin', *n. s.* తగరపుగడ్డ, తగరపు

To Block up, *v.a.* అడ్డముగావేసుట. he blocked up the door with boxes ఆ గడపకు అడ్డముగా పెట్టెలను వేసినాడు.

Blonde lace, *n.s.* మహాతెలపొడుగైన సరవళ్లా.

Blood, blud, *n. s.* నెత్తురు, రక్తము. No * was shed on this occasion యీతరుణములో యెవరికిన్ని గాయముతగలలేదు. * of the grape i.e wine సారాయి. or kin బంధుత్వము. Brothers by * సయాంతోడ పుట్టినవాండ్లు. relations by * రక్తసంబంధముగల బంధువులు. one of base * నీచుడు, శుద్రుడు. a son of the full * ఔరస పుత్రుడు. gentle * సద్వంశము. one of gentle * మంచికులస్తుడు. సద్వంశస్తుడు. the * royal రాజవంశము. a prince of the * రాజవంశస్తుడు. or progeny సంతతి, సంతానము, వంశము. the price of * చంపినందుకుచెల్లు. or courage ధైర్యము. His * was up వానికి చెడు ఆగ్రహమువచ్చినది. a * horse శ్రేష్ఠమైన గుర్రము. bad * పగ, ద్వేషము. there is bad * between them వాండ్లయిద్దరికిన్ని ద్వేషముగావున్నది. this bred ill * between them యిందుచేతవారికి విరోధము పుట్టినది. In cold * నిశ్చింతగా, సునాయాసముగా. they murdered him in cold * వాణ్ని పగపురుగను నలిపినట్టు చంపినారు. hot * ఆగ్రహము. a man of * ఘాతకుడు, అతిక్రూరుడు. a deed of * హత్య. my *curdled at hearing this దీన్ని వింగానే నా గుండెఝల్లుమన్నది. his * is cooled by experience శాగిచలారిన పాలుగావున్నాడు. a fop or coxcomb బడాయికోరు. * hot గోరువెచ్చని, నులివెచ్చని. * red రక్తవర్ణమైన. a * hound వాసనచేత దొంగజాడను కనిపెట్టేకుక్క. * shot eyes యెర్రబారిన కండ్లు. * stone యమనా రాయి. ఒకతరహా యెర్రరాయి.

To Blood, blud, *v.a.* (This is not a good word.) See To Bleed.

Blooded, *adj.* or i.e. having * నెత్తురుగల. the patient was blood or * ఆ రోగికి నెత్తురు తీసినారు. cold * నిర్దయాత్మక, క్రూర. hot * రేగే, మండేపడే.

Bloodguilitiness, *n.s.* హత్యదోషము.

Blood heat, *n.s.* గోరువెచ్చన, నులివెచ్చన.

Bloodily, *adv.* క్రూరముగా.

Bloodiness, *n.s.* నెత్తురుగా వుండడము. from the

* of this battle యీయుద్ధములో చాలామంది చచ్చినారుగనుక.

Bloodless, *adj.* రక్తవిహీనమైన, నెత్తురుచచ్చిన, తెల్లపారిన. a * sacrifice సాత్విక పూజ. పిష్టపశుమేధము.

Bloodletting, *n.s.* కత్తివాటుచేయడము.

Bloodshed, blud'shed, *n.s.* ప్రాణహాని.

Bloodsheding, *n.s.* ప్రాణహాని. [భేదము.

Bloodstone, ఒకతరహా చెకముకరాయి. నల్లరాతి

Bloodsucker, *n.s.* (a sort of lizard) తొండ, పూసరవల్లి, సరటి. voracious wretch పీల్చేవాడు, దోచేవాడు.

Bloodthirstiness, *n s.* క్రూరత్వము, ఘాతుకత్వము.

Bloodthirsty, blud'therst-y, *adj.* క్రూరమైన, ఘాతుకమైన.

Bloodvessel, *n. s.* నరము.

Bloody, blud'y, *adj.* రక్తమయమైన. the * flux నెత్తురుభేది. or cruel క్రూరమైన, అఘోరమైన. * minded క్రూరహృదయముగల. a*battle అఘోరమైన యుద్ధము. a * sacrifice తామసపూజ. (compare unbloody సాత్విక).

Bloodyminded, *adj.* క్రూరమనస్సుగల.

Bloodysweat, *n.s.* నెత్తురుచెమట.

Bloom, blûm, *n.s.* మొగ్గ, పువ్వు. the prime of life బాల్యము, కౌమారము. he was cut off in the * of his age వాణ్ని పరితనములో తుంచుకొనిపోయినది.

To Bloom, blûm, *v.n.* పూచుట, వికసించుట.

Blooming, *adj.* నవయౌవనముగల. a * beauty నవయౌవనవతి.

Bloomy, blûm'y *adj.* వికసించిన, పువ్వులుగల.

Blossom, blos'som, *n.s.* మొగ్గ, పువ్వు.

To Blossom, blos'som, *v.n.* పూచుట, వికసించుట.

To Blot, blot, *v.a.* కొట్టివేయుట, తుడుపుపెట్టుట, పాటూకొట్టుట, పోగొట్టుట. you have blotted the paper నీవు ఆ కాకితమును శిరామరకలు చేసినావు. Blot this line out ఆ పంక్తినికొట్టివేయి, తుడుపుపెట్టు. this blots out his past offences యిందువల్ల వాడుయిదివరకుచేసిన తప్పులన్ని పోయినవి. this blotted out all his sins యిది వాడి పాపములన్నిటిని పోగొట్టినది.

Blot, blot, *n.s.* తుడుపు, పాటు, గిరుగు, మరక. Stain or disgrace కళంకము, మాలిన్యము, అపనింద.

Blotch, blotch, *n. s.* చమరకాయలు, కడి, మచ్చ, నిర్యము.

Blotted, *adj.* మరకతగిలిన. * out పాటూకొట్టిన, తుడుపుపెట్టిన, కొట్టివేయబడ్డ.

Blotting-paper, *n.s.* పూరేకాకితము.

Blow, blō, *n.s.* దెబ్బ, పెట్టు, ఆపద, ధక్కా. who gave the first *? ముందర చెయిమించినదెవడు? they came to blows గుద్దులాడసాగిరి. a * with the fist గుద్దు, పిడిగుద్దు. a * on the head with the knuckles మొట్టు, మొట్టికాయ. on the cheek చెంపపెట్టు, చెంపకాయ. this was a fatal * to him వాడికి యిదిఒకదౌర్భాగ్యము, ఆపద, ధక్కా. the cholera destroyed a thousand people at a*వాంతి భేది బహుమందిని ఒకదెబ్బనకొట్టుకొనిపోయినది. or bloom వికసనము. పూయడము. the flowers are now in full * యిప్పట్లో పువ్వులు బాగావికసించివున్నవి.

To Blow, blō, *v.n.* గాలికొట్టుట, విసురుట. which way was the wind blowing? యేగాలికొట్టుతూవున్నది? the storm blew over గాలివానతేలిపోయినది. the paper blew away ఆకాకితము గాలికొట్టుకొని పోయినది, or to bloom పూచుట, వికసించుట. Roses blow in May మే నెలలో రోజా పువ్వులుపూస్తవి. the flowers that are already blown మునుపే వికసించినపువ్వులు.

To Blow, blō, *v.a.* వూదుట. the explosion blew him over the wall రంజకము అంటుకొని వాణ్ని గోడకు అవతలవేసినది. He blew the conch or horn శంఖమును పూరించినాడు, కొమ్ముూదినాడు. He blew his nose ముక్కుచీదినాడు. He blew his brains out తలమెదడు చెదరేటట్టు పిస్తోలుతో తలను కాల్చుకొన్నాడు. He blew the light out దీపమును వూదివేసినాడు. they blew him away from the mouth of a gun వాణ్ని ఫిరంగివాతపెట్టినారు. the wind blew the papers away ఆకాకితాలు గాలికొట్టుకొనిపోయినవి. He was blown up with pride గర్వముచేత వుబ్బినాడు. He was blown up with drinking నిండానీళ్లు తాగివుబ్బినాడు. the house was blown up ఆ యింటికింద రంజకముపెట్టి కాల్చిలేర్లతోసినారు. He blew up the bladder వుచ్చబుడ్డను వుబ్బేటట్టు వూదినాడు, they blew up his passion వాడికిమరిన్ని ఆగ్రహము వచ్చేటట్టుచేసినారు. His

character was much blown upon వాడిపేరు నిండా చెడిపోయినది. the flesh was blown or fly blown ఆ మాంసము పాసిపోయినది యీటి బట్టినది. blowing weather యీదరఘాలి కొట్టే కాలము.

Blown, blōn, the *part.* of Blow.

Blowzy, blowz'y, *adj.* పెద్దయెఱ్ఱముఖముగల. పల్లెటూరి మోటుపడుచుల వర్ణనయందు వచ్చేమాట.

To Blubber, blub'bĕr, *v. a.* ముఖము వాచేటట్టు యేడుచుట.

Blubber, blub'bĕr, *n, s.* (fat of a whale) పెద్దచేప కొవ్వు. యిందుతో నూనె చేస్తారు.

Blubber-lip, *n.s.* లావుపెదివి.

Bludgeon, blud'ǵun, *n s.* దుడ్డుకఱ్ఱ, దండము. యిది దొంగచేతికఱ్ఱను గురించినమాట.

Blue, blūe, *adj.* నీలవర్ణమైన. dark * శ్యామవర్ణము. light * చామనిచాయ. the * sky నీలవర్ణమైన ఆకాశము. the * veins పచ్చనరాలు. * eyes నీలవర్ణమైనకండ్లు. He looked * వెలవెలపోయినాడు. యిది నీచ తిట్టుమాట. a * light in fire works మతాపు, పగులువత్తి. the * bell flower గంటెన పువ్వు. a * bottle fly గండీగ. పోతుటీగ. * stocking విద్యాంసురాలు యిది పరిహాసముగాచెప్పే మాట. [కండువ.

Blueness, *n.s.* నీలత్వము, ...లత్వము. * of a wound

Blue-pill, *n.s.* రసముతోచేసినపక మాత్ర.

Blue-vitriol, *n.s.* మయిలతుత్తము.

Bluff, bluff, *adj.* దాష్టీకమైన, తృణీకరమైన. a * rock నిట్టముగా నొడుదుడుకుగా వుండేమోటు కొండ.

Bluish, blū'ish, *adj.* కొంచమునీలవర్ణమైన.

To Blunder, blun'dĕr. *v.n.* పొరపాటుపడుట,తప్పుట. He blundered out that I was gone నేనుపోయినానని నోరుజారిచెప్పినాడు.

Blunder, blun'dĕr, *n s.* పొరపాటు. తప్పు.

Blunderbuss, blun'dĕr-buss, *n.s.* పెద్దతుపాకి. మూతి వెడల్పైనపొట్టి తుపాకి.

Blunderer, *n.s.* పొరపాటుపడేవాడు, తప్పేవాడు.

Blunder-headed, *adj.* జడుడైన, మూఢుడైన.

Blundering, *adj.* పొరపాటుపడే, తప్పే, మూఢుడైన.

Blunt, blunt, *adj* మొద్దైన. మొక్కపోయిన, మొండియైన. * knife మొద్దుకత్తి. పదనులేనికత్తి. * cartridge గుండులేనితోటా.

To Blunt, blunt, *v. a.* పదునుపోగొట్టుట, మొక్కచేసుట, మొద్దుచేసుట.

Blunted, *adj.* పదునులేని, మొక్కైన, మొద్దైన, మొండిపారిన. his sorrow was * by time దినాలుచెల్లినందు మనవాడివెసనం అరింది. He used blunt language కట్టివిరిచినట్టు మాట్లాడినాడు. He gave a blunt answer మోటుజవాబు యిచ్చినాడు.

Bluntly, blunt'ly, *adv.* మొద్దుగా, మోటుగా.

Bluntness, blunt'ness, *n.s* పదును లేనిమోటు, మొద్దుతనము, మోటతనము.

Blur, blur, *n.s.* కర, మరక, కళంకము, మాసినది.

To Blur, blur, *v.a.* మాపుట, కరచేసుట. మరకచేసుట. you have blurred the paper నీవు ఆ కాకితాన్ని మురికిచేసినావు, మాపినావు.

To Blush, blush, *v. n.* యెఱ్ఱబారుట, సిగ్గుపడుట. she blushed with shame సిగ్గుచేత దానిముఖము యెఱ్ఱబారింది. she blushed at this యిందుకు సిగ్గుపడ్డది.

Blush, blush, *n.s.* యెరుపు. సిగ్గు. at the first * this appears unjust పైకిచూస్తే అన్యాయము వలె తోస్తున్నది. [యెఱ్ఱటివిండు.

Blushing, *adj.* యెఱ్ఱపారిన, యెఱ్ఱని. a * apple

To Bluster, blus'tĕr, *v,n.* బడాయికొట్టుట, బంకాలు నరుకుట, ఉగ్రపడుట. blustering weather గాలి కాలము, blustering language బంకాలు.

Bluster, blus'tĕr, *n.s.* బంకము.

Boa, *n.s.* (a snake) దాసరిపాము, పెంజరిపాము. an article of female dress దొరసాన్లువేసుకొనే బొచ్చుమాల. [అడవిపంది.

Boar, bōr, మొగపంది. A * spear బల్లెము. A wild *

Board, bōrd, *n. s.* పలక, table మేజ, బల్ల. the festive * విందు. the royal * రాజయింటి భోజనము. subsistence కూటిశెలవు. I pay for his * వాడికూటిశెలవుకు యిస్తాను. entertainment విందు, పంక్తి భోజనము, గ్రాసము, భోజనము. In this school they furnish the boys with * and lodging యీపల్లికూటములో పిల్లకాయలకు గ్రాసనివాసములను యిస్తారు. boards of a book పుస్తకానికి రెండువక్కల వేసే పలకలు. a book in boards తోలులేకుండా ఉత్త కాకితముతో స్వల్పముగా బైండుచేసిన పుస్తకము. the boards నాటకశాలలో ఆడేటందుకు పలకలతో పేర్చినస్థలము. She went on the boards దాన్ని ఆటకువిడిచినారు. Council

ఆలోచనసభ. the * of Revenue ములికీసంగతిని విచారించే ఆలోచనసభ. the military * దండుక మామిసునేవిచారించే ఆలోచనసభ. on * a ship వాడలో. he went on * వాడయెక్కినాడు. he fell over * వాడమీదనుంచి నీళ్లలోపడ్డాడు. sea-board అనగా. sea-ward సముద్రపువైపు. Land * అనగా. Land-ward భూమివైపు. above * (without artifice) నిష్కపటముగా, బహిరంగముగా.

To Board, bōrd, *v.a.* పలకలువరుచుట, బల్లకూర్పు చేసుట. he boarded the room ఆయింటితలవరసకు బల్లకూర్పు వేసినాడు. or give food అన్నము పెట్టుట. I boarded him at my house వాడికి నాయింట్లో వణ్ణంపెట్టినాను. they boarded the ship తమవాడలోనుంచి శత్రువువాడకు దుమికినారు.

To Board, bōrd, *v.n.* or eat భోజనముచేసుట. he boarded ten days at my house నాయింట్లో పది దినాలు భోజనముచేసినాడు.

Boarded, *adj.* పలకలతోకాపిన, పలకలువరచిన.

Boarder, bōrd'ėr, *n. s.* పూటకూళ్లుతినేవాడు. in battle శత్రువాడమీద దూకేవాడు.

a **Boarding-house**, *n.s.* పూటకూటియిల్లు.

Boarding-school, *n.s.* కూడుపెట్టి చదువుచెప్పే పళ్లెకూటము.

Board-wages, bōrd-wāġ'ės, *n. s.* కూటిఖర్చు. [బత్త్యఖర్చు.

To Boast, bōst, *v. n.* జంభాలునరుకుట. జంభాలు కొట్టుట, బడాయికొట్టుట.

To Boast, bōst, *v.a.* కలిగివుండుట. he boasts a noble son వాడికి వక దొడ్డకుమారుడు వున్నాడు. this town * many rich merchant యీపట్ణములో అనేకగొప్పవర్తకులు వుంటారు. she boasts a royal sire దానితండ్రిరాజు. Sanscrit literature boasts a great antiquity సంస్కృతము అనాది.

Boast, bōst, *n.s.* జంభము, బడాయి, జల్లి.

Boaster, *n. s.* జంభాలుకొట్టేవాడు, బడాయికొట్టేవాడు. [కొట్టే.

Boastful, bōst'fŭl, *adj.* జంభాలునరికే, బడాయి

Boasting, *n.s.* జంభము, బడాయి.

Boastingly, *adv.* జంభముగా. బడాయిగా.

Boat, bōt, *n.s.* పడవ. దోనే. a basket * పుట్టి. a butter *, sauce *, or pap * గిన్నె.

Boat-hook, *n.s.* అంకుశంవంటి. చేపలనేపొడిచే వక తరహాయీటె.

Boating, *n.s.* పడవయెక్కి విహారముగా పోవడము.

Boatman, bōt'man. *n.s.* పడవవాడు.

Boatswain, bōt'swån, or bōsn, *n.s.* తండేలు.

To Bob, bob, *v.a.* యిటూఅటూవేలాడుట, వూగాడుట, తొలగతీసుకొనుట. she had a pearl bobbing at her nose దానిముక్కున ముత్యమువేలాడుతుండెను. he bobbed his head to avoid the blow ఆ దెబ్బను తప్పించుకోవడానకు తలను తొలగతీసుకొన్నాడు.

Bob, bob, *n. s.* కాయ. an ornament జూమికి, బులాకి, కుప్పె కుచ్చు, మొదలైనవి.

Bobbin, bob'bin, *n. s.* a kind of string ఒక తరహా అల్లికదారము. or pin మేకు.

Bobtailed, bob'tāld, *adj.* మొండితోక గలది.

Boddice, *n. s.* రవికె.

To Bode, bōde, *v. a.* సూచించుట, తెలియచేసుట. this bodes on good యిది అశుభమును సూచిస్తున్నది.

Bodice, bod'ice, *n. s.* రవికె.

Bodiless, bod'i-less, *adj.* శరీరములేని, శరీర విహీనమైన.

Bodily, bod'i-ly, *adj.* శరీరముగల, స్థూలరూపముగల. God appeared in * shape దేవుడు స్థూలరూపై అగుపడెను. mental pain and * pain మనోవ్యధ, శరీరబాధ. * strength శరీరబలము. * exertion కాయకష్టము. * fear మహత్తైన భయము.

Bodily, bod'i-ly, *adv.* బొత్తిగా, యావత్తు. he carried it off * దాన్ని అంతా వక దెబ్బగా అంటుకొని పోయినాడు.

Bodkin, bod'kin, *n. s.* దబ్బనము.

Body, bod'y, *n. s.* శరీరము, దేహము, కాయము. somebody యెవడో. anybody యెవడైనా. nobody యెవరులేదు. everybody అందరు. all over the * నిలువెల్లా. a dead * పీనుగ, శవము. the * was carried out of the town ఆ పీనుగ పట్ణానికి బయట తీసుకొని పోబడ్డది. a headless * కబంధము, మొండెము. or person మనిషి. she is a good * అది మంచి మనిషి. the old body will not agree ముసిలిది వొప్పదు. a busy * అధికప్రసంగి, దుర్వ్యాపారానికి పొయ్యేవాడు. principal part ముఖ్యమైన భాగము. the * of the people were in our favor, but a few were against us

జనమంతా మా పక్షముగా వుండినారుగాని కొందరు మాత్రము విరుద్ధముగా వుండిరి. a few troops have arrived, but the * of army not come yet కొంత సేన వచ్చిందిగాని ముఖ్యమైన దండురాలేదు. the body of the tree is sound, but the branches have perished కొమ్మలు పోయినవి అడుగు మొద్దు మాత్రము బాగా వున్నది. the * of the letter was in his hand writing ఆ జాబులో ముఖ్యమైన భాగమును సొంతముగా వ్రాసినాడు. the * of her gown was red, the skirt was white దాని గౌను నడుములమట్టుకు యెరుపున్ను కింది పావడ తెలుపుగా వుండినది. or assembly గుంపు, స్తోమము. they came in a * గుంపుగా వచ్చిరి. a * of travellers బాటసారులగుంపు. a * of police బంట్రోతుల గుంపు. a * of soldiers కాల్బలము. a * of friends ఆప్తవర్గము a * of horse గుర్రపు దళము. there was a large * of evidence బహుమంది సాక్షులువుండిరి a * of poetry కావ్య గ్రంథములు. a * of divinity వేదాంతసార సంగ్రహము. a * of law ధర్మ శాస్త్రము. a * of medicine వైద్యశాస్త్రము. the coach had a black * with a red carriage బండివయిపెట్టె నలుపున్ను అడుగు చట్టము యెరుపుగానున్ను వుండెను. the * of the church is old, the front is new ఆ గుడియొక్క ముఖ్యమైన భాగము పాతది ముఖమంటపము కొత్తది. the heavenly bodies సూర్యుడు, చంద్రుడు, నక్షత్రములు మొదలైనవి. or strength of wine కారము, సత్తువ. this wine has no body యీ సారాయిలో కారములేదు, చప్పగా వున్నది. or substance వస్తువు. wax is a soft * మయినము మెత్తని వస్తువు. glass is a brittle * గాజు పెళుచైన వస్తువు. this is a metallic * యిది వక లోహము. wood is an inflamable * కాష్టము దహనశీలమైనది, కొయ్య అంటుకొనేటిది. a particle or atomic * అణువు, కణము. she has a fine * of voice దానిది మంచి శారీరము. able bodied దృఢగాత్రుడైన, కాయపుష్టిగల. the bank burst and a large * or water broke out కట్ట తెగి విస్తారము నీళ్లుపోయినది. *BODY* అనే శబ్దమును తప్పుగా ప్రయోగిస్తారు, యేలాగంటే, వాడికి వొళ్లు కుదురులేదు, దానికి వొళ్లు కుదురుగా వున్నది, వారికి శరీరము కుదురులేదు. he is ill, she is well, they are unwell, యిట్లా అనకుండా his body is not well అంటే వాడి పీనుగ బాగా వుండలేదు. అని విరుద్ధముగా అర్థమౌతున్నదిగనుకయీలాటిస్థలములలో body అనగా శవము, మానము, పొట్ట, పేగులు, అని భావిస్తున్నది గనుక యీ శబ్దము బహు వదిలముగా ప్రయోగించవలసినది.

Body-clothes, bod'y-clōthz, *n. s.* విడి గుర్రమునకు పైనవేసే బురకా.

Body-guard, *n. s.* అంగరక్షక సేన. అనగా రాజు సమీపములోవుండే తురుపువాళ్లు.

Bodysnatchers, *n. s.* పాతిపెట్టిన పీనుగను తొవ్వి యెత్తుకొనేవాడు.

Bog, bog, *n. s.* బాడవనేల, బాడవపొలము, చితచితలాడే భూమి, బురదనేల.

To Boggle, bog'gle, *v. n.* సందేహించుట, సంకోచించుట, అజ్ఞాయించుట, అనుమానించుట, శంకించుట.

Boggling, *n. s.* సందేహము, అనుమానము, సంకోచము, శంక.

Boggy, *adj.* చితచితలాడే, బురదగావుండే.

Bog-house, *n. s.* (Johnson) మరుగు పెరడు, పాయఖానా.

Bohea, bō-hē', *n. s.* ఒక తరహా తేయాకు.

To Boil, bôil, *v. n.* కాగుట, వుడుకుట, పచనమౌట. To * over పొంగుట, మసలుట. I saw he was boiling with rage వాడు కోపములో మండుతూ వుండగా చూస్తిని. the water boiled away ఆ నీళ్లు యిగిరిపోయినది, యింకరకాగినది.

To Boil, bôil *v. a.* కాచుట, వుడకపెట్టుట, పచనము చేసుట.

Boil, bôil, *n. s.* కురుపు, గడ్డ, పుండు. a raja * (gangrene or carbuncle) రాచపుండు.

Boiled, *adj.* కాగిన, వుడికిన, పచనమైన. half * వుడికీ వుడకని. నసుజాయిగావుండే * water కాగి చల్లారిన నీళ్లు * rice అన్నము.

Boiler, bôil'ŏr, *n. s.* బాన, కాగు. a sugar * or vessel బెల్లముకాచే బాన. or merchant బెల్లపు వర్తకుడు.

Boiling, *adj.* వుడికే, కాగే. * water వుడుకునీళ్ళు. * bravery ఉత్సాహము.

Boisterous, bôis'tĕr-us, *adj.* ఘూకరించే, ఘోషించే, ప్రచండమైన, బ్రహ్మాండమైన. * sea ఘోషించే సముద్రము. * wind ప్రచండవాయువు. *

woman బొబ్బలు పెట్టేఆడది. Hunting and boxing are * amusements వేట, జట్టిపోట్లాట, యివి దొమ్మిపనులు.

Boisterously, bôis'tĕr-us-ly, *adv.* ఘోషించి, ప్రచండముగా, అరిచి, బిగ్గర, దొమ్మిగా.

Boisterousness, *n. s.* ఘోష, ఘుజ్రున, అరుపు, కూత, దొమ్మి.

Bold, bōld, *adj.* ధైర్యముగల, ఘట్టిగుండెయైన, సాహసముగల. a * round hand ధాటిగా బటువుగా వుండే దస్తూరి. a * hill నిట్టముగా వుండే కొండ. or impudent మొండి, తుంట. I made * to tell him that this was not lawful యిది న్యాయము కాదని అతనితో చెప్పేదానికి తెగించినాను, సాహసము చేసినాను. may I make * to come there నేను అక్కడికి వస్తాను అపరాధము క్షమించవలెను.

Boldly, bōld'ly, *adv.* ధైర్యముగా, నిర్భయముగా.

Boldness, bōld'ness, *n. s.* ధైర్యము, నిర్భయము. he has the * to ask this question తెగించి యీ మాటను అడిగినాడు.

Bole, bōle, *n. s.* (the trunk of a tree) అడుగు మాను, అడుగుమొద్దు, ప్రకాండము. Armenian * శోణమనే ఔషధము. Ainslie says సీమకావిరాయి.

Bolled, *adj.* గింజపట్టిన.

Bolster, bōl'stĕr, *n. s.* పెద్దదిండు, పెద్ద తలగడ.

To Bolster up, *v.a.* అండకట్టుట. he bolstered me up with false hopes నాకు వట్టి ఆశలు పెట్టినాడు. he bolstered up his cause with false witnesses తప్పు సాక్షులచేత వాడి వ్యాజ్యానికి బలము కట్టినాడు.

Bolt, bōlt, *n. s.* గడియ. or arrow అలుగులేని అంబు, అంపకట్టె. a * or thunder * పిడుగు ముక్క. a peg చీల, మేకు. a * of canvas నిండుకితనార చుట్ట. the horse made a bolt ఆ గుర్రము చెదిరి చంగున దుమికినది. he shot the * or he fastened the * గడియవేసినాడు. he drew the * గడియ తీసినాడు.

To Bolt, bōlt, *v. a.* గడియవేసుట, గడియపెట్టుట. She bolted the corn ఆ ధాన్యమును జల్లించినది. he bolted the fruit ఆ పండును లటుక్కున మింగినాడు, గుటుక్కున మింగినాడు, ఆతురముగా మింగినాడు. they bolted him in వాణ్ని లోపలవేసి గడియవేసినారు. I bolted him out వాణ్ని బయట తోసి గడియ వేస్తిని. he bolted out the secret ఆ రహస్యమును పదిరి బయట చెప్పినాడు, నోరుజారి చెప్పినాడు.

To Bolt, bōlt, *v. n.* చివుక్కున పోవుట, లటుక్కున వచ్చుట.

Bolus, bō'lus, *n.s.* పెద్దమాత్ర, లేహ్యము.

Bomb, bum, *n.s.* బొంబునుగుండు.

Bombproof, *adj.* బొంబునుగుండుదెబ్బతాకని, బొంబునుగుండుపారని. the house was * ఆ యిల్లుబొంబునుగుండు పారకుండావంపు కట్టడముగా కట్టివుండినది.

Bombproofs, *n s* బొంబునుగుండు పారకుండావంపు కట్టడముగాకట్టినయిండ్లు. [కాల్చుట.

To Bombard, bum-bärd' *v. a.* బొంబునుగుండుతో

Bombardier, bum-bar-dēr', *n. s.* బొంబునుగుండు కాల్చేవాడు.

Bombardment, bum-bärd'ment, *n. s.* బొంబును ఫిరంగులతో కాల్చడము the town suffered much from the * బొంబునుగుండ్లచేత ఆ వూరునిండా హతమైనది. [తరహానాణ్యమైనవల్లవట్టు.

Bombasin, bum-ba-zēn', or Bombazeen, *n.s.* ఒక

Bombast, bum-băst'. *n.s.* నిరర్థకశబ్దపుష్టి. నిరర్థకమైన పెద్దపెద్దమాటలు.

Bombastic, *adj.* నిరర్థకశబ్దపుష్టిగల.

Bombay, *n.s.* బొంబాయిఅనే పట్నము. Commonly called కొంకణదేశము. Concan.

Bombazine, *n.s.* See Bombasin.

Bombaketch, *n. s.* (a ship for bombs) బొంబును ఫిరంగులవాడ.

Bonafide, *adv.* (really, honestly, in truth) వాస్తవ్యముగా, నిశ్చయముగా, యథార్థముగా. Did he * sell you the horse నీవు ఆ గుర్రమునుకొనుక్కున్నందులో యేమిన్ని పిత్తలాటకములేదా.

Bond, bond, *n. s.* cord or chain తాడు, కట్టు, సంకెళ్లుమొదలైనబంధము. cause of union or link of connection బంధము, బంధకము, పాశము. a written obligation పత్రము, కరారునామా, ఒడంబడిక, ముచ్చలిక. this formed a * of affection between them వాండ్లయిద్దరికిన్ని వుండే ప్రేమకు యిదికారణమైనది. this severed the * of affection between them వాండ్లయిద్దరికిన్ని వుండినప్రేమకు యిదిభంగమైనది.

Bond, bond, *adj.* దాసులైన, బద్ధులైన.

Bondage, bond'áge, *n. s* or Slavery దాస్యము, గులాపుతనము. or captivity చెర, ఖైదు. or restraint కట్టు, బంధము, పాశము.

Bondmaid, bond'mād, *n.s.* దాసి, గులాపుది.

Bondman, bond'man, *n.s.* దాసుడు, గులాపువాడు.

Bondsman, bondz'man, *n.s.* జామీనుదారుడు, పూటబడ్డవాడు.

Bone, bōne, *n.s.* యెముక, అస్థి. the back * వెన్నుపూస. the cheek bones కటుమర్లు. the collar bones మెటకొంకులు, జత్రువు. a thin fish * చేపముల్లు. a stay * సన్నబద్ద, పలచనిబద్ద. a * or difficulty చిక్కు, తంటా, పీకులాట. the bone of contention కలహాస్పదము, వ్యాజ్యాస్పదము. I have a * to pick with him వాడికినాకు వకపీకులాటవున్నది. he gave them a * to pick వాండ్లకు వకపీకులాట పెట్టినాడు. they examined his accounts to the * వాడిలెక్కను సమగ్రముగా విచారించినారు. he made no bones of translating the letter ఆ జాబును భాషాంతరము చేయడానకువాడు అనుమానించలేదు.

To Bone, bōne, *v.a.* యెముకలులేకుండా తీసివేసుట, దొంగిలించుట.

Bonefire, or Bonfire, bon'fīre, *n. s.* భోగిమంట, చొక్కబానమంట, జయోత్సాహసూచకముగా కాల్చేమంట.

Boneless, bōne'less. *adj.* యెముకలులేని, శల్యవిహీనమైన. * gums దంతములులేని, పండ్లులేని.

Bonesetter, bōne'set-tĕr. *n. s.* యెముకనుచక్కగా తోసికట్టేవైద్యుడు.

Bonita, *n.s.* ఒకతరహా సముద్రపుచేప.

Bonmot, *n.s.* సరసము, ఛలోక్తి, పరిహాసోక్తి.

Bonnet, bon'net, టోపి, ఆడవాండ్లటొప్పి, లబ్బెకుల్లాయి. [అందమైన.

Bonny, bon'ny, *adj.* (a Scotch word) సొగసైన,

Bonus, *n.s.* or privilege బహుమానము. or fee, bribe లంచము. [గావుండే.

Bony, bōn'y, *adj.* అస్థిమయమైన, యెముకలగూడు

Booby, bû'by, *n.s.* a blockhead మందుడు, జడుడు, మూఢుడు. a bird వకతరహా సముద్రపుపక్షి.

Book, bŭk, *n.s.* పుస్తకము, గ్రంథము. he repeated it without * కంఠపాఠముగా చెప్పినాడు, ముఖస్థముగాచెప్పినాడు. a blank * అలేఖము. a great * or record దండకవిలె, a day * చిట్టా. or work ప్రబంధము. or poem కావ్యము. or treatise శాస్త్రము or chapter పర్వము, కాండ, సర్గ, an account book వహి, లెక్కపుస్తకము. or account లెక్క. he ran into my books నాకు అప్పుపడ్డాడు. they got into his good books వాడిదయ సంపాదించికొన్నారు. they got into his bad books వారియందు వాడిదయతప్పినది. * language కానిభాష, తిట్లు, బూతులు. you have borrowed a leaf out of his * వాడిగుణాలు నీకుపట్టుబడ్డవి.

To Book, bŭk, *v.a.* లెక్క పుస్తకములో దాఖలు చేసుకొనుట. [పుస్తకాలుకట్టేవాడు.

Bookbinder, bŭk'bīnd-ĕr, *n.s.* జిల్దుకట్టేవాడు,

Bookbinding, *n. s.* జిల్దుకట్టడము, పుస్తకాలుకట్టడము.

Bookcase, *n.s.* పుస్తకములుపెట్టే అల్మారా.

Bookish, bŭk'ish, *adj.* పుస్తకములమీద వడిచచ్చే, పుస్తకములపిచ్చిపట్టిన.

Bookkeeper, *n.s.* లెక్కపెట్టేవాడు.

Bookkeeping, bŭk'kēp-ing, *n.s.* లెక్కలుపెట్టేరీతి.

Booklearned, bŭk'lern-ed, *adj.* పండితుడైన, యుదియొగశాస్త్రమాట, [యుదియొగశాస్త్రమాట.

Booklearning, buk'lern-ing, *n. s.* పాండిత్యము,

Bookmaker, *n.s.* గ్రంథముచెప్పేవాడు. [వాడు.

Bookseller, bŭk'sel-lĕr, *n. s.* పుస్తకములు అమ్మే

Bookworm, bŭk'wurm, *n.s.* the insect రామబాణమనేపురుగు, చిమట. or student పుస్తకచారదస్తముపట్టినవాడు.

Boom, bŭm, *n.s.* of a ship దూలము, అనగావాడవెనకతట్టుతోకవలె నిడుపుగావుండేమాను.

To Boom, bûm, *v.n.* ఘుమునిధ్వనించుట. a booming sound ఘుమనేధ్వని.

Boon, bûn, *n.s.* వరము, అనుగ్రహము.

Boon, bûn, *adj.* pleasant సరసుడైన. a * companion సరసుడు.

Boor, bûr, *n.s.* మోటుమనిషి.

Boorish, bûr'ish, *adj.* మద్దియైన, మోటైన. * language ఎడ్డెమాటలు.

Boorishness, bûr'ish-ness, *n.s.* మద్దితనము, మోటతనము, ఎడ్డెతనము.

To Boose, bûze, *v.n.* తాగుబోతుగావుండుట.

To Boot, bût, *v. a.* and *n.* లాభముకలుగుట. It boots you nothing యిందువల్లనీకేమిన్ని లాభములేదు.

Boot, bût, *n.s.* a covering for the leg బూట్సు. part of a coach బండిలో సామాన్లు పెట్టుకొనే పెట్టె. to * (over and above) పైన, అదిగాకుండా, సహితము. you may take this to * దీన్ని సహితము యెత్తుకో. he knows English to * వాడికి యింగ్లీషు సహితము తెలుసును. seven-league boots worn by hermits on active duty యోగపాగలు.

Booted, bût'ed. *adj.* బూట్సులు వేసుకొన్న.

Booth, bûth, *n.s.* పందిలి. పాక, సంత. తిరునాళ్ల. మొదలైనవాటిలో అంగడివాండ్లు వేసుకొనేటిది.

Bootless, bût'less, *adj.* నిష్ఫలమైన, వ్యర్థమైన.

Boot-tree, *n.s.* బూట్సులుచేయడానకు కాలువలెచేసి వుండేకొయ్యలచ్చు.

Booty, bût'ty, *n.s.* కొల్లపెట్టబడ్డసొత్తు, దొంగసొత్తు. they were caught with their * దొంగసొమ్ముతోకూడా పట్టబడ్డారు.

Bopeep, bō-pēp', *n.s,* దాగురుమూతలాట, దాగిరబూచి. to play at * దాగురుమూతలాడుట.

Borax, bō'rax, *n.s.* వెలిగారము. టంకణము.

Border, bôr'dĕr *n.s.* అంచు. సరహద్దు. పొలిమేర. of a cloth కమ్మి. of flowers in a garden చదరగాపెట్టిన పూలచెట్లు.

To Border, bôr'dĕr, *v. n.* అంచునవుండుట. పొలిమేరగా వుండుట. Cuddapa borders upon the Mysore country కడప దేశము మైసూరు దేశమును ఆనుకొనివున్నది. his field borders upon mine వాడినేల నానేలతో చేరికగావున్నది. this borders upon murder యిది ఘాతుకపనితో చేరినది.

To Border, bôr'dĕr, *v.a.* అంచుపెట్టుట. he bordered the pond with stone ఆ గుంటకురాళ్లు కట్టినాడు. the cloth was bordered with yellow ఆ గుడ్డకు పసుపుఅంచు వేసివుండినది. the dish was bordered with gold ఆ తట్టయొక్క అంచుకు బంగారు వేసివుండినది.

To Bore, bōr, *v.a.* బెజ్జము వేసుట, తొలుచుట, దొలిచేసుట. thieves bored through the wall దొంగలుగోడకు కన్నము వేసినారు. the worm that bores wood కొయ్యను తొలిచేపురుగు. or to torment పీడించుట. he bored me about this యిందుకై నా ప్రాణాలుతీసినాడు. they bore their ears వాండ్లుచెవులు కుట్టుకుంటారు. he bored the pearl ఆ ముత్యానికి బెజ్జము వేసినాడు.

Bore, bōr, *n. s.* a hole రంధ్రము, బెజ్జము. or tiresome plague తొందర, పీడనము. or spring tide in the Calcutta river కొత్తనీరు, దీన్ని బాణమంటారు. Bore (supposed to be corrupted from the French *Bar* used regarding the Seine) is the English word used regarding the river Severn.

Boreal, bō'rē-al, *adj.* Northern ఉత్తరపు, కుబేరదిక్కు సంబంధమైన.

Boreas, bō'rē-as, *n. s.* ఉత్తరపు గాలికి అధిష్టాన దేవతపేరు. యిది కావ్యములందు వచ్చేమాట.

Borer, bōr'ĕr, *n. s.* a tool కంటాణము, బరమా, పిడిసాగ తొరపణము.

Born, bôrn, *adj.* పుట్టిన. the land in which he was * వాడి జన్మభూమి. first * జ్యేష్ఠుడైన, అగ్రజుడైన. youngest * కనిష్ఠుడైన. heirs * of his body తన కడుపునపుట్టిన వార్సుదార్లు. high * సత్కులప్రసూతుడైన. base * కులహీనుడైన, దుర్జాతుడైన. a * villain జన్మతః క్రూరుడు. a * fool పుట్టువెర్రి. * again పునర్జన్మించిన. పునర్జన్మమును పొందిన. అనగా ముక్తులు పుణ్యాత్ములు.

To be Born, bôrn, (*v. n. past*) పుట్టుట, జన్మించుట. he was * there అక్కడ పుట్టినాడు. After a son was * to him వాడికి వక పుత్రుడుకలిగిన తరువాత.

Borne, bōrne, *past part* of Bare మోసిన. the boxes were * on men's heads ఆ పెట్టెలు తలలమీద మోసుకొని పోబడ్డవి. after she had * a son అది వక కొమారుని కన్న తరువాత. borne away by passion కోపవరవశుడైన.

Borough, bur'ō, *n. s.* పేట, చిన్నవూరు. the * or Southwark యిది లండన్ పట్టణములో దక్షిణ భాగము.

To Borrow, bor'rō, *v. a.* (money) అప్పు తీసుకొనుట. ఋణముచేసుట. అరువుగా తీసుకొనుట. he borrowed some money on a verbal promise కొంత రూకలను చెయిబదులుగా తీసుకొన్నాడు. he has borrowed this from Johnson దీన్ని జాన్సన్ గ్రంథములోనుంచి తెచ్చుకొన్నాడు.

Borrowed, *adj.* అప్పుగా తీసుకొన్న, అరువుగా తీసుకొన్న. not our own పర, తెచ్చుకొన్న. * curls సవరము మొదలయిన దొంగ వెంట్రుకలు. Ornaments form a * beauty భూషణములచేత పెట్టు ఛాయ కలుగుతుంది.

Borrower, bor'rò-ĕr, *n. s.* అప్పు తీసుకొనేవాడు, చెయిబదులుగా తీసుకొనేవాడు.

Borrowing, *n. s.* అప్పు, యెరవలు.

Bosky, bos'ky, *adj.* అడివిగావుండే.

Bosom, bû'zom, *n. s.* రొమ్ము, మనస్సు, అంతర్యము. they do not cover their * వాండ్లు రొమ్ముమీద బట్టలు వేయరు. * friend ప్రాణస్నేహితుడు. or centre part నడిమి భాగము. గర్భము. My bosom's Lord నా ప్రాణనాథుడు. the * of the wood నట్టడివి. he was received into the * of our family వాణ్ని మానము సారములో చేర్చుకొన్నాము.

To Bosom, bû'zom, *v. a.* మనసులో పెట్టుకొనుట, దాచుట. he bosomed up his wrongs తానుపడ్డ అన్యాయములను తన మనసులోనే పెట్టుకొన్నాడు.

Boss, boss, *n. s.* గుబ్బ, గుబక, కాయ.

Botanic, bò-tan'ic, Botanical, bò-tan'ic-al, *adj.* ఓషధుల సంబంధమైన. a botanical garden నూతనమైన చెట్లను పెట్టి పెంచేతోట. మందు చెట్లు గల తోట.

Botanist, bot'a-nist, *n. s.* ఓషధి శాస్త్రజ్ఞుడు, ఓషధులను విచారించేవాడు.

Botany, bot'a-ny, *n. s.* ఓషధి శాస్త్రము.

Botch, botch, *n. s.* or patch అతుకు, మాసిక. or boil గడ్డ. కురుపు.

To Botch, botch, *v. a.* అతుకువేసుట, మాసిక వేసుట to do unskilfully అబందరగా చేసుట.

Botcher, botch'ĕr, *n. s.* అబందరగా చేసేవాడు.

Both, bōth, *adj.* and *conj.* ఉభయ, రెండు. * have arrived యిద్దరు చేరినారు. * parties ఉభయులు, ఉభయపక్షులు. యిరువర్లు. on * tides ఉభయ పక్షములయందున్ను. at * ends రెండు మొనల. It is often understood ; thus, * he and I came వాడూ నేను వచ్చితిమి.

Bother, *n. s.* తొందర.

To Bother, *v. a.* తొందర బెట్టుట.

Bots, bots, *n. s.* గుర్రము కడుపులో పురుగులు.

Bottle, bottle, *n. s.* బుడ్డి, సీసా, గాజుకుప్పె. a metal or skin * కుడ్డె. a * of wine చెంబెడు సారాయి. an ink * సిరాబుడ్డి. a * shaped gourd సొరకాయ * nosed బుర్రముక్కుగల.

To Bottle, bottle, *v. a.* బుడ్లలోకి పట్టుట, బుడ్లలో పోసుట.

Bottlescrew, bottle'scrû, *v. a.* దట్టాలు తీసే అయుధము.

Bottom, bot'tom, *n. s.* అడుగు, కింద, ఆధారము. Read to the * of the page ఆపక్క కడవెళ్లా చదువు. he is at the * of the business ఆ పనికి వాడే మూలము, కారణము. from top to * నిలువల్లా, యావత్తు. or posterios పిరుదులు. or bravery ధైర్యము, సత్తువ. or ship వాడ. a valley లోయ. of thread కండె. of a lane సందుకొన. or sediment గసి, మష్టు. he got at the * of the business ఆ వ్యవహారాన్ని సమగ్రముగా కనుకొన్నాడు. at the * of his heart వాడి అంతర్యములో. he appears an honest man but is a thief at * వాడు పైకి పెద్దమనిషిగా వున్నాడు లోపల దొంగ.

Bottomed, *adj.* ఆధారముగల. this castle is * on a rock యీ కోట, చట్టును ఆధారముగాచేసి కట్టివున్నది. broad * మంచి ఆధారముగల.

Bottomless, bot'tom-less, *adj.* అగాధమైన. the * pit నరకము.

Bottomry, bot'tom-ry, *n. s.* వాడను కుదువబెట్టి తీసుకున్న రూకలు.

Boudoir, *n. s.* a lady's private chamber నాయకి అలిగివుండే యిల్లు.

Bough, boŭ, *n. s.* కొమ్మ, రెమ్మ, శాఖ. the * of a cocoanut or palm tree &c. మట్ట.

Bought, bôt, the *past* and *part* of Buy కొన్నది. కొన్న. bought over or tampered with స్వాధీనము చేసుకొన్న. he bought my witnesses over నా సాక్షులను తన పక్షముగా తిప్పుకొన్నాడు.

Boulders, *n. s.* గుండ్రాలములు, ఒడ్డుగుండ్లు.

To Bounce, boŭnce, *v. n.* చివుక్కున యెగిరికొట్టుట, బుర్రున యెగిని పడుట. he bounced into the room ఆ యింట్లోకి దఢాలున దూరినాడు. to make a sudden noise దఢాలనుట. or to boast బంభాలు నరుకుట, బంభాలు కొట్టుట. bouncing boy నిండా బలిసిన పిల్లకాయ.

Bounce, boŭnce, *adv.* చివ్వున, చివుక్కున, చంగున, దఢాలున. or lie పట్టి అబద్ధము.

Bounce, boŭnce, *n. s.* దఢాలశబ్దము. or boast బంభము, గప్పు.

Bouncer, boŭnc'ĕr, *n. s.* బడాయిఖోరు, బంభాలు కొట్టేవాడు. or child నిండా బలిసిన పిల్లకాయ.

Bound, boŭnd, *n. s.* or Boundary boŭnd'a-ry, హద్దు, సరిహద్దు, మేర. or leap గంతు, కుప్పిగంతు, దుముకు. he crossed the river with a * ఆ యేటిని వక దాటులో దాటినాడు. Moderation మితము. Beyond all bounds అమితముగా. out of bounds హద్దుతప్పి. he went out of bounds హద్దుదాటి పోయినాడు. he went beyond all bounds and beat her వాడు హద్దుమించి దాన్ని కొట్టినాడు. Speaking within bounds he is fifty years old యెంత కొంచెముగా చెప్పినా వాడికి యాభై యేండ్లు వుండును, వాడికి కనీసము యాభై యేండ్లు వుండును. you do not keep passion within bounds నీవు కోపాన్ని మితములో పెట్టవు.

To Bound, boŭnd, *v. n.* or to leap దుముకుట, గంతు వేసుట. he bounded over the hedge ఆ వెలుగును యెగిసి దాటినాడు. the deer were bounding ఆ జింకలు గంతులువేస్తూ వుండినవి.

To Bound, boŭnd, *v. a.* హద్దు యేర్పరచుట, యెల్ల యేర్పరచుట. పొలిమేర యేర్పరచుట. the river bounds my land నా నేలకు ఆ యేరు హద్దుగా వున్నది. I bound all my expectations to this నేను యెదురుచూచినదంతా యిదే. the hills that * the plain ఆ బయలుకు హద్దుగావుండే కొండలు.

Bound, boŭnd, *past* and *part* of Bind కట్టిన. a book * in leather తోలుతో జిల్దు కట్టిన పుస్తకము. a ship * for Bengal బంగాళాకు పొయ్యే వాడ. whither are you * నీవు యెక్కడికి పొయ్యేవాడవు. a * hedge కత్తిరించి కట్టిన చెట్ల వెలుగు. I will be * to say he is gone వాడు నిజముగా పోయివుండును. And your petitioner as in duty * shall ever pray యిదే పదివేల దండములు

Boundary, boŭnd'a-ry, *n. s.* పొలిమేర, యెల్ల.

Bounden, boŭnd'en, *adj.* బద్ధమైన. It was your * duty to do this యిది నీవు అవశ్యము చేయవలసిన ధర్మము, భారము.

Boundless, boŭnd'less, *adj.* అమితమైన, అపారమైన, మేరలేని.

Boundlessness, *n. s.* అమితత్వము, అపారత్వము. from the * of this prospect యిదిదృష్టికిహద్దు లేనిబయలుగనుక.

Bounteous, boŭnt'yus. *adj.* దాతృత్వముగల, ఉదారత్వముగల.

Bounteously, boŭnt'yus-ly, *adv.* ఉదారత్వముగా.

Bounteousness, *n. s.* దాతృత్వము, ఔదార్యము.

Bountiful, boŭnt'ti-fŭl, *adj.* దాతృత్వముగల, ఉదారత్వముగల.

Bountifully, *adv.* దాతృత్వముగా, ఉదారత్వముగా.

Bountifulness, *n. s.* దాతృత్వము. ఉదారత్వము.

Bounty, boŭn'ty, *n. s.* దాతృత్వము. ఉదారత్వము, వితరణ, యీవి. Money advanced to soldiers & c. బహుమానము.

Bouquent, *n. s.* పూబంతి.

Bourn, bûrn, *n. s.* limit యెల్ల, పొలిమేర. brook చిన్నయేరు.

To Bouse, bûse, or Boose, *v. n.* to drink అమితముగాతాగుట.

Bousy, bûsy, *adj.* drunk తాగుబోతైన.

Bout, boŭt, *n. s.* తేప, తడవ, సారి. a wrestling * మల్లయుద్ధము.

Bouts rimės, *n. s.* సమస్య. యిచ్చినచంధాసు.

To Bow, bow, *v. a.* or to Bend వంచుట, వాల్చుట. he bowed his head తలవంచినాడు, వందనముచేసినాడు. they bowed their knees మోకాలించినారు * down thine ear అవధరించుము. ఆలకించండి. Poverty bowed him down దరిద్రమువాణ్ని అణిచినది, కుంగకొట్టినది. or beat cotton దూదేకుట. see bowed.

To Bow, bow, *v n.* వంగుట, వాలుట. he bowed to them వాండ్లకు దండముపెట్టినాడు. I * to your opinion మీయభిప్రాయమునకు లోబడుతాను.

Bow, bow, *n. s.* a salute వందనము దండము. to make a * దండముపెట్టుట. bō for arrows విల్లు. a pellet * వుండవిల్లు. a knot with bows దూముడి. She wore bows of ribbon on her shoulder అది భుజముమీదకుచ్చులు వేసుకొని వుండినది. the bows of a ship అనీం. (aneem) వాడ ముఖముయొక్క చంపలు. a bow used by cotton cleaners దూదేకుడుబద్ద. or fiddlestick పిడీలు వాయించేకొయ్య. Rain * ఇంద్రధనస్సు. * legged దొడ్డికాళుగల.

Bowed, *adj.* వంచిన, వంగిన, వాలిన. * down with grief వ్యసనముచేతకుంగిన. * cotton యేకినదూది.

Bowels, bow'els, *n s.* పేగులు his * were freely opened వాడికిచక్కగాభేది అయినది. a son of his own * కడుపునబుట్టినకొడుకు. In the * of the earth భూమధ్యమందు. or mercy అంతఃకరణ. having * compassion కడుపులో విశ్వాసము

గలవాడై. having his * moved with compassion వాడికడుపు మండినందున. his * yearned వాడికడుపుమండినది. వాడికి అయ్యోయనితోచినది.

Bower, bow'ĕr *n. s.* పొదరిల్లు. కుంజము. లతాగృహము. * anchor పకతరహాలంగరు. [ఖావి.

Bowery, bow'ĕr-y, *n.s.* (Indian word for a well)

Bowl, bōl, *n.s.* గిన్నె. కోగిలి. of a lamp ప్రమిదె. an earthen * మూకుడు. సానిక. the * of a tobacco pipe చిలుము, అనగా పొగతాగేసుంగాడి కొనను నిప్పువేసేచిలుము. in poetry కలశము. or ball గుండు. to play at bowls గుండ్లాడుట.

To Bowl, bōl, *v.a.* దొల్లించుట. I saw him bowling along వాడుగుడుగుడుమని దొల్లగాచూస్తిని, అనగా వాడుగుడుగుడుమని రాగాచూస్తిని.

Bowlderstones, *n.s.* గండశైలముల. కొండమీదనుంచి దొల్లిన బ్రహ్మాండమైన రాలుగుండ్లు. బడ్డుగుండ్లు.

Bowlegged, *adj.* దొడ్డికాళ్లుగల.

Bowler, bowl'ĕr. *n.s.* గుండ్లాడేవాడు.

Bowline, bow'line, *n.s.* తాడు. యిదివాడభాష.

Bowling-green, bowl'ing-grēn, *n.s.* గుండ్లాడేపసరిక బయలు.

Bowman, bō'man, *n s.* విలుకాడు.

Bowshot, *n.s.* బాణముపారేదూరము.

Bowsprit, bō'sprit, or Boltsprit, *n.s.* వాడ యొక్క ముక్కుదూలము, దీన్నిచౌదరికంబి అంటారు.

Bowstring, bō'string, *n.s.* నారి. అల్లె. శింజిని

Bow-window, *n.s.* అర్ధచంద్రాకారముగా బయిటికి మించియుండే అద్దాలగవాక్షి.

Bow-wow, *n.s.* కుక్కకూతకు అనుకరణశబ్దము.

Bowyer, bō'yĕr. *n.s.* విలుకాడు, విండ్లుచేసేవాడు.

Box, box. *n.s.* a chest పెట్టె. బరిణె, డబ్బి. a great chest భోషాణము. a strong * ఖజానాపెట్టె. a poor's * హుండి, భిక్షపాత్ర. అక్షయపాత్ర. a snuff * పొడిభరణి, పొడిడబ్బి. a pill * మాత్రలువేసే భరణి. a scent * అత్తరుడబ్బి. a dice * పాచికలాడేగొట్టము. seat in a theatre నాటకశాలలో వేడుకచూచేవాండ్లు కూర్చుండేటందుకు చుట్టూరు కట్టివుండేచిన్నఅరలు, వీటిని. Boxes అంటారు. the * tree పకతరహాచెట్టు. a cuff, as, he gave me a box on the ear చెన్నుచంపమీదకొట్టినాడు. * or * iron యిస్త్రీచేసే యినుపపెట్టె. coach * బండిలోబండితోలేవాడు కూర్చుండేచోటు. Christmass boxes పండుగబహుమానము.

To Box, box, *v.n.* గుద్దులాడుట, ముష్టియుద్ధముచేసుట. he boxed with me నాతోగుద్దులాడినాడు. boxing match ముష్టియుద్ధము. to * the compass దిక్కులపేళ్లుచెప్పుట.

Boxen, boxn, *adj.* బాక్సుఅనేమానితోచేయబడ్డ. అమానుతెల్లగావుంటుంది.

Boxer, box'ĕr. *n. s.* ముష్టియుద్ధముచేసేవాడు. మల్లుడు. గుద్దులాడేవాడు.

Boxing, *n.s.* ముష్టియుద్ధము, మల్లయుద్ధము.

Boy, bȏy, *n s.* మగబిడ్డ. పిల్లకాయ. చిన్నవాడు. come here my * యిక్కడరారాఅబ్బి. old * తంబూ a word used in calling to servants ఒరే a palankeen * బోయి. from this the English word is taken.

Boyhood, bȏy'hŭd, *n.s.* బాల్యము. పసితనము.

Boyish, bȏy'ish, *adj.* పసి. బాల్యపు. * acts పిల్లచేష్టలు.

Boyishly, *adv.* పసితనముగా, పిల్లతనముగా.

Boyishness, bȏy'ish-ness. *n.s.* పసితనము. పిల్లతనము, బాల్యము.

Bp, Contraction of Bishop.

Brab, *n.s.* a sort of Plum రేగుపండు.

To Brace, brāce, *v.a.* బిగించుట, బిగించికట్టుట. to * a bow ఎక్కుబెట్టుట, మోపెట్టుట. Cold air and bathing * the body చలిగాలిన్ని, చన్నీళ్లస్నానమున్ను దేహానికి బలమునుకలగచేస్తుంది.

Brace, brace, *n.s.* కట్టు బంధనము, బిగి, బిగుపు తాడు. a pair (of birds & c.) జత, జోడు. యుగ్మము. యీయర్థమందు బహువచనములేదు గనక. ten * అంజె, పది జతలు. ten braces అంజె. పదికట్లుఅని అర్థమౌతున్నది, అయితే. braces worn in clothing యిజారునుతొడుక్కొని భుజములకు తగిలించుకొనేనాడాలు. In printing types అనే సంజ్ఞ.

Bracelet, brāce'let, *n s.* కరభూషణము, కంకణము, కడియము, మురుగు. తోడా. గాజుమొదలైనవి.

Brachman, *n.s.* the old fashioned spelling of the word Brahman బ్రాహ్మణుడు.

Bracing, *adj.* బలకరమైన, బిగువిచ్చే. a * climate చలిదేశము, అనగా చలిచేత దేహమునకు బలకరమైనదేశము. a * wind చలిగాలి, దేహానికిబలమును కలగచేసేగాలి.

Bracket, brack'et, *n.s.* బాశ్శేడ్లు, పెద్దఘడియార ములు, పుంచడానికై గోడకుకొట్టి వుంచేకొయ్య బిమ్మె. a sign used in printing [ ] యిది వకతరహా కుండలీకరణము.

Brackish, brack'ish, *adj.* వుప్పైన, కారుమైన. * water వుప్పునీళ్లు. * soil చవిటినేల. this water tastes * యీనీళ్లువుప్పుగా వున్నది.

Brackishness, *n.s.* చవకలు.

Brad, brad, *n. s.* సన్నఅడి సన్నచీల, వల్లకి, బండి, మొదలైనవాటిలో గడ్డలనుబిగించే సన్నమేకు.

To Brag, brag, *v n.* బంభాలునరుకుట, గచ్చులు కొట్టుట. he bragged of his wealth తనఐశ్వర్య మునుగురించి బంభాలునరికినాడు.

Brag, brag, *n.s* బంభాలు, గచ్చులు, బల్లి. at cards వకతరహా కాకితాలాట.

Braggadocio, brag-ga-dō'shi-ō, *n.s.* బంభాలఖోరు, బడాయిఖోరు.

Braggart, brag'gart, **Bragger**, brag'gĕr, *n. s.* బంభాలఖోరు. బడాయిఖోరు.

To Braid, brād, *v a.* జడవేసుట, అల్లుట.

Braid, brād, *n.s.* జడ, అల్లిక.

Braided, *adj.* జడవేసిన, అల్లిన.

Brain, brān, *n.s.* మెదడు. or understanding బుద్ధి తెలివి. A mad * పిచ్చివాడు, వెర్రివాడు. hot brained తలకొవ్విన.

To Brain, brān, *v a.* పుర్రెపగలకొట్టుట.

Brainless, brān'les, *adj.* తెలివిమాలిన, పిచ్చి.

Brainpan, brān'pan', *n.s.* తలకాయ. యిదియొక హాస్యమాట.

Brainsick, brān'sick, *n. s.* పిచ్చి, వెర్రి.

Brake, brāke, అని గాని. Broke see Break.

Brake, brāke, *n. s.* డొంక, పొదలుగలవల్లము. the handle of a ship's pump పిడి. a smith's * లాడము కొట్టేటప్పుడు గుర్రముయొక్క కాళ్ళను యీడ్చి కట్టే కొయ్య.

Bramble, bram'ble, *n s.* వుప్పుడకంప, కోరిందకంప, గచ్చతీగె మొదలైన ముండ్లచెట్లు. I was then lying upon brambles నాకప్పుడు ముణక రాము లుగా వుండెను. యెటువుపోయుని నాప్రాణము గడ గడ వణుకుతూ వుండెను.

Bramin, *n s.* బ్రాహ్మణుడు, బాపనవాడు. బాపడు. * woman బాపనది. a * village అగ్రహారము.

Braminical, *adj.* బ్రాహ్మణ సంబంధమైన. the * thread జంధ్యము. Investiture with the thread ఉపనయనము. the * creed బ్రాహ్మణ మతము.

Braminy bull, నంది, నందికేశ్వరుడు.

Braminy duck, బాపనకోడి అనేపక్షి.

Bran, bran, *n. s.* తవుడు, పొట్టు, వుమక. * new కొత్త, అభినవ. a * new coat కొత్త చొక్కాయి, యిది నీచమాట.

Branch, bransh, *n. s.* కొమ్మ, రెమ్మ, మండ, శాఖ. a slender * చువ్వ, మల్లె. tendril of a vine వక్కతీగె. a forked * పంగలకొమ్మ. a double branched candlestick రెండుకొమ్ముల దీవపుశెమ్మె. part or division భాగము, అంశము, వర్గము. a river పాయ. a * of a ravine పాయగావుండే గండి. Bramins consider grammar to be a * of the Vedas వ్యాకరణము వేదములకు ఒక అంగ మని అంటారు. they are a * of the royal family రాజవంశములో వాండ్లది ఒక తెగ. a * post office చిన్న తపాలాపీసు. * schools కింది పల్లె కూటములు.

To Branch, bransh, *v. n.* కొమ్మ విడుచుట, రెమ్మ విడుచుట, వక్కతీగె విడుట. to * forth in speaking శాఖోపశాఖలుగా మాట్లాడుట.

Branching, *adj.* శాఖోపశాఖలుగావుండే, కొమ్మలు కొమ్మలుగావుండే. this stag has * horns దుప్పి కొమ్ములు శాఖోపశాఖలుగా వుంటవి

Branchless, bransh'less, *adj.* కొమ్ములులేని. a * tree మొండిచెట్టు, మోటుచెట్టు.

Branchy, bransh'y, *adj* కొమ్మలతో నిండివుండే.

Brand, brand, *n. s.* వాత, కుంకముద్ర. or fire * కొరివి, ఉల్కా. or stigma నేరస్థుడని తెలిసేటట్టు పొడిచిన పచ్చ మొదలయిన గురుతు. or sword ఖడ్గము, యిది కావ్యములో వచ్చేమాట.

To Brand, brand, *v. a.* వాతవేసుట, కుంకముద్ర వేసుట. నేరస్థుడి ముఖములో పచ్చ పొడుచుట, భ్రష్టుడ్నిగా చేసుట. they branded my name on the boxes ఆపెట్టెలమీద నా పేరుగల ముద్రను కాల్చివేయబడ్డది. they branded him with infamy వాడిమీద నింద కట్టినారు.

Branded, *adj.* వాతవేయబడ్డ, కుంకముద్ర వేయబడ్డ, నేరస్థుడని పచ్చపొడవబడ్డ. the casks were * with numbers ఆపీపాయలమీద నంబర్లు కాల్చివేయ బడ్డవి.

To Brandish, bran'dish, *v. a.* ఝళిపించుట, విసురుట, ఆడించుట. the snake brandishes its tongue పాము నాలికెను ఆడిస్తున్నది.

Brandy, bran'dy, *n. s.* బ్రాందియనే సారాయి.

Brangle, brang'gle, *n. s.* కలహము, వివాదము, వ్యాజ్యము.

Brazen, *adj.* See Brazen, యిత్తళితో చేసిన. a * cup యిత్తళిగిన్నె.

Brash, *n. s.* పొడి, చెక్క. stone * కత్తెర రాళ్ళ చెక్కలు.

Brasier, bră'zhĕr, Brazier, *n. s.* కంచరవాడు. a pan to hold fire in కుంపటి.

Brasil, or Brazil, bra-zēl, *n. s.* ఒక దేశము పేరు. the brazil cherry బుడ్డ మిరపపండు, బుడ్డబూసరపండు, తక్కాళిపండు. brazil wood యిసుమడి చెక్క, సురుగుడుమాను.

Brass, brăss, *n. s.* యిత్తళి. or impudence సిగ్గుమాలినతనము, మొండితనము.

Brassy, brăss'y, *adj.* యిత్తళి, చిలుముగల. this water has * taste యీ నీళ్లు చిలుముగా వుం కొట్టుతున్నది.

Brat, brat, *n. s.* పాపబిడ్డ, పాడుపిల్ల, యిది బిడ్డలను గురించిన తిరస్కారమైన మాట.

Bratty, bratties, *n. s.* వరట్లు. this is corrupted from the Tamil word (வரட்டி) varatty.

Bravado, bra-vā'dō, *n. s.* గర్వము, బడాయి, బంభము. he did out of mere * దీన్ని వొట్టి బంభానికి చేసినాడు.

Brave, brāve, *adj.* ధైర్యముగల, శౌర్యముగల, వీర్యముగల. noble దివ్యమైన, దొడ్డ. what a * house! యేమి దివ్యమైన యిల్లు O brave! శాబాసు.

To Brave, brāve, *v. a.* అలక్ష్యము చేసుట. తిరస్కరించుట. he praved the king's displeasure రాజు యొక్క కోపమును అలక్ష్యము చేసినాడు. he braved the consequences వచ్చేదిరానీ యని వుండినాడు. the marble has braved the weather for a thousand years వెయ్యేండ్లైనప్పటికిన్ని ఆ రాతికి చలనములేదు, హానిలేదు.

Bravely, brāve'ly, *adv.* ధైర్యముగా వీర్యముగా, పరాక్రమముగా.

Bravery, brāv'ĕr-y, *n. s.* ధైర్యము, శౌర్యము, వీర్యము.

Bravo, brâvō, *n. s.* కూలికిను కొని ఒకరిని చంపేవాడు, కూలికి చంపేవాడు, ఘాతకుడు, కటికవాడు.

Bravo, brâ'vō. *interj.* శాబాసు, భళా, భళి.

Bravura, *n. s.* గాన విశేషము.

To Brawl, brâl, *v. n.* జగడమాడుట, పోరుట, పోరాడుట, కలహమాడుట. in legal language ఘర్షణ చేసుట, వాగ్వాదము చేసుట.

Brawl, brâl, *n. s.* పోరు, రచ్చ, కలహము, ఘర్షణ.

Brawler, brâl'ĕr, *n. s.* రచ్చబెట్టేవాడు, పోరాడేవాడు, జగడమాడేవాడు.

Brawn, brân, *n. s.* fleshy part శరీరములో కండపట్టుగావుండే స్థలము. a kind of food పంది మాంసముతో చేసిన ఆహారము or boar మొగపంది.

Brawny, brân'y, *adj.* కండపుష్టిగల.

To Bray, brā, *v. a.* దంచుట.

To Bray, brā, *v. n.* కూసుట, యిది గాడిదె కూతను గురించిన మాట

Bray, brā, *n.s.* Braying గాడిదెకూత. the * of a trumpet కొమ్ము ధ్వని.

Brazen, brāzn, *adj.* యిత్తళి, యిత్తళితో చేసిన. or impudent సిగ్గుమాలిన, మొండిదైన. * faced సిగ్గుమాలిన, మొండి. * age ద్వాపరయుగము.

To Brazen, brāzn, సిగ్గులేక వుండుట. she brazened it out that I was wrong నేను తప్పినానని అది సిగ్గు శరములేక చెప్పినది.

Brazier, *n. s.* కంచరవాడు. a pan to hold fire in కుంపటి.

Brazil, *n. s.* See Brasil.

Breach, brēch, *n. s.* an opening, gap గండి, సందు. a quarrel or wrangling ఛిద్రము, కలహము. violation of law or promise తప్పడము, తప్పిపోవడము. * of faith or trust ద్రోహము, విశ్వాసఘాతకము. * of chastity పాతివ్రత్య భంగము. they have come to an open * వాండ్లు బయట పడి జగడమాడినారు.

To Breach, brēch, *v. a.* గండిచేసుట, సందుచేసుట. they breached the wall with cannon ఫిరంగి గుండ్లువేసి ఆ గోడలో సందుచేసినారు

Bread, bread, *n. s.* రొట్టె. he was locked up for a week on * and water వాడికి బుద్ధివచ్చేటట్టు వారం దినాలు ఒక గదిలో వేసి మూసిపెట్టి కూడు నీళ్లు పెట్టినారు. he gave them sixpence for *

and cheese వాండ్లకు గంజి మెతుకులకు అయ్యేటట్టు పావలా యిచ్చినాడు. or food అన్నము, గ్రాసము. Support or maintenance జీవనము, బ్రతుకు. he took away my * నా బ్రతుకు తెంచినాడు. నా కూటిలో రాయి వేసినాడు. daily * నానాటి బత్తెము. Give us this day our daily * నానాటి బత్తెమును నేటికి యివ్వవలెను. dry * పట్టె కూడు, శుష్కాన్నము. consecrated * ప్రసాదము. Loaves or loaves of * రొట్టెలు. Bread అనే శబ్దమునకు బహువచనము లేదుగనుక Breads అని యెంతమాత్రము అనకూడదు, అయితే Loaves of * రొట్టెలు. one loaf of * ఒకరొట్టె. Ten loaves of * పదిరొట్టెలు, యీ ప్రకారము చెప్పవచ్చునే గాని a *, one * అని చెప్పకూడదు.

Bread-corn, bred'corn, *n. s.* రొట్టెలు చేయడమునకు వుపయోగమైన గోధుమ మొదలైనది.

Bread-fruit, *n. s.* రొట్టెపండు, యిది పెద్దచెట్టు, దీన్ని నిప్పులో కాలిస్తే రొట్టె అవుతున్నది.

Breadth, breadth, *n. s.* వెడల్పు, విశాలము. height and * తులార్ధులు.

To Break, brāk, *v. a.* పగలగొట్టుట, విరగగొట్టుట, విరుచుట, తెంచుట. or to separate విభాగించుట. he broke the school into four classes ఆ పల్లెకూటపు పిల్లకాయలను నాలుగు భాగములు చేసినాడు. the river broke its banks ఆ యేరు కట్టను తెంచుకొన్నది. he broke the cord ఆ దారమును తెంచినాడు. the blow broke his head ఆ దెబ్బకు వాడి తల పగిలినది. If you say that again I'll break your head మళ్ళీ అంటివంటే తల పగలగొట్టుతాను. I never broke bread in his house నేను వాడి యింట్లో భోజనము చేసినదిలేదు. he did this to * the charm or spell దీన్ని చేసి ఆ మంత్రకట్టును విరిచినాడు. there was a heap of grass underneath which broke his fall వాడు పడ్డందున కింద కసువువామి వుండినందున దెబ్బ తక్కినది. Fever broke his health జ్వరముచేత వాడి వొళ్లు చెడిపోయినది. he is breaking his heart about her ఆమెనుగురించి వ్యాకులముతో కుంగుతున్నాడు. the horse has broken his knees ఆ గుర్రముపడి మోకాళ్ళు కొట్టుకొని పోయినవి. he broke his oath సత్యము తప్పినాడు. he broke the rule మూర్యాదభంగము చేసినాడు. I broke my shin నా కాలి గుర్రపు ముఖములో తగిలి గాయమైనది.

when he broke silence మాట్లాడేటప్పటికి. he did not * silence వాడు నోరు తెరవలేదు. this fever broke his strength యీ జ్వరము వాడి బలమును కుంగ కొట్టినది. he was in doubt how to * the subject to her యీ సంగతిని ఆమెతో యెట్లా ప్రస్తాపము చేసేదని అనుమానిస్తూ వుండినాడు. he broke it to pieces దాన్ని బద్దలు చేసినాడు. to break wind పిత్తుట, తేన్పువిడుచుట. he broke his vow ప్రతిజ్ఞ తప్పినాడు. he broke his word మాట తప్పినాడు. they broke the wall down గోడను యిడియగొట్టినారు. to * in మరుపుట. he broke the horse in to the carriage ఆ గుర్రమును బండికి మరిపినాడు. the thieves broke into the house దొంగలు తలుపులు పగలకొట్టి, లేక, కన్నమువేసి యింట్లోకి దూరినారు. to * off విరుచుట, విరగగొట్టుట. he broke a branch off the tree ఆ చెట్టులో వొక కొమ్మ విరిచినాడు. he broke open the box ఆ పెట్టెను పగలకొట్టి తెరిచినాడు. he broke open the letter ఆ కోటూ పగల కొట్టినాడు. he broke up the ground బీటిని తవ్వినాడు. he broke up the school by noon మధ్యాహ్నము పిల్లకాయలను విడిచిపెట్టినాడు. పళ్ళికూటము కలిసిపోయినది. he broke up his family సంసారాన్ని విచ్ఛిన్నము చేసినాడు. his death broke up the school అతను చచ్చినందున పల్లెకూటము ఛిన్నాభిన్నమై పోయినది. this will * you or cure you of telling stories యిందుచేత నీవు చాడి చెప్పే రోగము మానును.

To Break, brāk, *v. n.* పగులుట, విరుగుట, తెగుట, చిట్లుట, చితుకుట. the cup broke in pieces ఆ గిన్నె తునకతునకలైనది. the stick broke to pieces ఆ కర్ర తునక తునకలైనది. after he had broken with them వాండ్లకున్ను వీడికిన్ని విరోధము వచ్చిన తరువాత. his health is breaking నానాటికి కృశిస్తున్నాడు. he is much broken కుష్ఠించినాడు, కృశించినాడు. I think his heart will break with grief వాడి మనసు వ్యాకులముతో కుంగిపోవును. When the clouds broke మేఘములు విచ్చిపొయ్యేటప్పటికి. the horse broke away from me నా చేతిలోనుంచి గుర్రము విడబడి పారిపోయినది. when the boil broke గెడ్డ పగిలి నప్పుడు. when the dawn broke తెల్లవారేటప్పటికి. before morning broke తెల్లవారక మునుపు. the table

broke down మేజా విరిగినది. the branch broke down కొమ్మ విరిగినది. the horse broke down ఆ గుర్రము డీలుపడిపోయినది. he broke forth into song పాడసాగినాడు. he broke forth into abuse తిట్ట సాగినాడు. Sounds of music broke from the house ఆ యింట్లోనుంచి వాద్యఘోషము వింటు న్నది. When the thieves * in or * through దొంగలు జొరబడేటప్పటికి. the horse broke loose ఆగుర్రము తెంచుకొన్నది. విడబడ్డది. here the river breaks off యిక్కడ ఆ యేరు చీలుతుంది. they broke out of prison జెయిలులోనుంచి తప్పించుకొని పోయినారు. the blood broke out నెత్తురు వచ్చినది. I struck the tree the milk broke out ఆచెట్టును కొట్టినాను పాలువచ్చినది. a fire broke out in the market అంగడి వీధిలో నిప్పు బయలుదేరినది, అనగా అంగడి వీధితగులు కొన్నది. Last year a war broke out పోయిన సంవత్సరము ఒక యుద్ధము ఆరంభమైనది. a quarrel broke out ఒక జగడము పుట్టినది. when the disease broke out in the town ఆ వూరిలో ఆ రోగము కనిపించినప్పుడు. the small pox broke out అమ్మవారు పోసినది. he broke out in a rage వాడికి ఆగ్రహము వచ్చినది. thieves have broken out in this neighbourhood యీ ప్రాంత్యములో దొంగలు బయలుదేరినారు. when the sun broke out మబ్బువిడిచి యెండకాశేటప్పటికి. prickly heat broke out చెమరకాయలు లేచినవి. White-ants have broken out here చెదుళ్లు బయలుదేరినవి. when the sun's rays broke out through the darkness సూర్య కిరణములచేత చీకటి విచ్చేటప్పటికి. the school or assembly broke up పల్లికూటము, లేక, సభకలిసి పోయినది. when the village broke upon my view ఆవూరు నాకు కండ్లబడేటప్పటికి.

Break, brāk, *n.s.* తెంపు, భంగము, బీటిక. సందు, సందు. Before the * of day తెల్లవారకమునుపు. at midnight there was a * of moonlight అర్ధరాత్రిలో కొంచెము వెన్నెల వచ్చినది. or stop, pause నిలుపు. for teaching a horse గుర్రాన్ని మరపడానకు కట్టేబండి. a break training cattle బారకాడి.

Breakage, *n.s.* పగిలిపోవడము. Out of these bottles I lost six by * యీ బుడ్లలో ఆరు బుడ్లు నాకు నష్టము.

Breaker, brāk'ĕr. *n. s.* a wave, కొండమీద, లేక, యిసుకదిబ్బమీద కొట్టేఅల. a horse * చబుకుసవారు. a jaw * యినుపకనకలు, అనగా క్లిష్టమైన అతికఠినమైన పదము.

Breakfast, brek'făst, *n.s.* ప్రాతఃకాల భోజనము. సద్ది భోజనము.

To Breakfast, brek'făst, *v.n.* తెల్లవారి భోజనము చేసుట. సద్ది భోజనము చేసుట.

Breaking, *n s.* or failure తప్పడము, భంగము. or eruption వెలినది పోసినది. promise * ఆడి తప్పడము. Sabbath * ఆదివార వ్రత భంగము అనగా ఆదివారమునాడు శాస్త్రములో ప్రవర్తించడము. there was a * out on the skin చిరుములు చమరకాయలు యీలాటివి వుండినవి a * up of the constitution సన్నిపాతము

Breakwater, *n.s.* తరంగనిరోధకమైనది అనగా సముద్రములో అలలకు అడ్డముగా కట్టిన సేతువ.

Bream, brēm, *n.s.* ఒకతరహా చేప.

Breast, brest, *n s.* రొమ్ము, వక్షస్థలము, యెదస్తనము. an infant at the * చంటిపిల్ల. Milk from the * చనుబాలు. he was lying on his * బోర్లపడి వుండినాడు. the wall was * high ఆ గోడరొమ్ముల పొడుగు వుండినది or mind హృదయము. మనసు he made a clean * తాను చేసిన పాపమంతా యొప్పుకొన్నాడు. keep this in your own breast దీన్ని మనసులోనే పెట్టు. a * of mutton దాయిరొమ్మ.

To Breast, brest, *v a* యెదురించు. as he breasted the waves అలలకు యెదురీదినాడు

Breastpin, *n s.* రొమ్ము రొమ్ముపై వుంచుకొనే చెక్కు కొనే ఒకతరహా బంగారు గుండుసూది.

Breastplate, brest'plāt, *n. s* రొమ్ముకవచము రొమ్ముజీరా. వక్షస్త్రాణము. an ornament పతకము. the high priest's * పూర్వకాలమందు పురోహితుడు రొమ్మునకట్టుకొనే ఒకతరహా పతకము.

Breastwork, brest'wurk, *n.s* రొమ్ముపొడుగుగోడ లేక, గాడిమొదలైనది.

Breath, breth, *n.s.* వూపిరి. శ్వాసము. he suffers from shortness of * వుబ్బసముతో శ్రమపడుతాడు. he drew a deep * పెద్ద వూపిరివిడిచినాడు, నిట్టూర్పు విడిచినాడు. he is out of *

with running పరుగెత్తినందున రొప్పుతాడు. to take * గుక్క తిప్పుకొనుట. give me * and I will tell you సావధానముగా అడిగితే చెప్పుతాను. this is a mere waste of * యిది వొట్టి వాగ్వ్యయము. he spoke under his * పరులకు వినకుండా తిన్నగా మాట్లాడినాడు, I drew my first * there నేను అక్కడ పుట్టినాను. When he was at his last * వాడు కొన ప్రాణముతో వుండగా. he drew his last * there అక్కడ చచ్చినాడు. there was not a * of wind రవంతైనా గాలి లేక వుండెను. you say he is there and in the same * you say that he is dead వాడు వున్నాడంటావు, ఆ మాటతోనే చచ్చినాడంటావు. It was done in a * ఒక క్షణములో తీరింది. three was not a * of suspicion రవంతైన సందేహము లేదు. Before the least * of this scandal got wind యీ అపవాదము రవంతైనా బయిటపడక మునుపు. he wrote a poem and three letters all in a * ఒక కావ్యము మూడు జాబులు అంతా వొకదెబ్బన వ్రాసినాడు.

To Breathe, brēthe, *v.n.* and *v.a.* వూపిరి విడుచుట. Can you * in this room యీ యింట్లో నీకు వూపిరి తిరుగుతుందా. he breathes hard రొప్పుతాడు. As long as you * నీవు ప్రాణముతో వుండే వరకు. the best man that breathes లోకములో సర్వోత్తముడు. he breathed his last there అక్కడ చచ్చినాడు. he breathed vengeance against them వాండ్లకు కీడు చేయక విడుస్తానా యని అంటూ వుండినాడు. You must not * a word of this యిందులో ఒకమాటైనా బయిట పెట్టరాదు.

Breathing, brēth'ing, *n.s.* ఊపిరి, శ్వాసము. or accent in Greek grammar గ్రీకు భాషలో వొక గురుతు. a * picture సజీవమువలె వుండే పటము. a * sweat మహా స్వేద వమనము.

Breathless, breth'less, *adj.* out of Breath వూపిరి తిరగని. he was * with fear భయముచేత మూర్ఛిల్లినాడు or dead చచ్చిన. * haste అతిత్వర. * anxiety అతివ్యాకులము.

Bred, bred, the *past* and *part* of Breed. కలిగిన, జన్మించిన, పుట్టిన. Insects that are * in water నీళ్లలో పుట్టిన పురుగులు. he was bred up as a doctor అతనికి వైద్యము నేర్పినారు. Ill * అమర్యాదస్థుడైన, మోటు, మూర్ఖ. An ill * man అమర్యాదస్థుడు. well * మర్యాదస్థుడైన, నరసుడైన.

Brede, brēde, See Braid.

Breech, brēch, *n. s.* ముడ్డి, పిరుదులు. of a gun తుపాకి యొక్క కుందా, చెవి. of a cannon ఫిరంగి యొక్క ముడ్డి.

Breeched, *adj.* బట్ట కట్టే యీడుగల. ఇది మొగపిల్ల కాయలను గురించినమాట. he was then just * వాడికి అప్పుడే గోచి కట్టుకొనేదశగా వుండెను. a boy just * యెదిగే కుర్ర.

Breeches, brēch'ės, *n.s.* చల్లడము. In that house the wife wears the * అది మొగుణ్ని చేతికింద వేసుకొన్నది.

Breechings, *n.s.* ఫిరంగి మోకులు, ఫిరంగి కట్టేతాళ్లు.

To Breed, brēd, *v.a.* పుట్టించుట, ఉత్పత్తి చేసుట, కలగచేసుట. to bring up పెంచుట, సాకుట. to educate శిక్ష చెప్పుట. Familiarity breeds contempt చనువు అలక్ష్యమును కలగచేస్తుంది, అతి పరిచయము అవజ్ఞతను కలగచేస్తుంది. he bred these horses up for war యీ గుర్రాలను యుద్ధానికి మరిపినాడు. he bred me up as his son అతడు నన్ను తనబిడ్డగా పెంచినాడు. corn breeds insects గోధుమలలో పురుగులు పుట్టుతవి. Pools * musquitoes గుంటలవల్ల దోమలు పుట్టుతవి. this bred a dispute దీనివల్ల ఒక కలహము పుట్టినది.

To Breed, brēd. *v.n.* పుట్టుట, జన్మించుట, కనుట, పిల్లవేసుట. She breeds every year అది ప్రతి సంవత్సరమున్ను కంటున్నది. Goats breed twice a year మేకలు సంవత్సరానికి రెండుమాట్లు యీనుతవి. the birds bred in this place ఆ పక్షులు యిక్కడ పిల్లలు పెట్టినవి.

Breed, brēd, *n.s.* జాతి, కులము. a horse of good * మంచిజాతి గుర్రము. a horse of English * యింగ్లీషు గుర్రమునకు పుట్టిన గుర్రము. he is of a good * మంచివంశములో పుట్టినవాడు. a mongrel * సంకరజాతి.

Breeder, brēdėr, *n.s.* పిల్లవేసేటిది. a horse * గుర్రములు పెంచి అమ్మేవాడు. a pigeon * పావురాళ్లు పెంచి అమ్మేవాడు. a good * యీతాపిల్ల వేసేటిది.

Breeding, brēd'ing, *n.s.* education శిక్ష, పెంపకము. or manners మర్యాద, నడవడి. he shewed his * వాడి యోగ్యతను అగుపరచినాడు. Bad *

అమర్యాద. good * మంచి మర్యాద. he is a man of no * అమర్యాదస్థుడు. I will take care of their * వాండ్లకు శిక్షచెప్పడమును గురించి నేను జాగ్రత చేసుకుంటాను.

Breeding, brēd'ing, *adj.* గర్భిణియైన, కడుపుతో వుండే, చూలుగావుండే. a * woman గర్భిణిస్త్రీ.

Breeze, brēze, *n.s.* గాలి, పిల్లగాలి, మందమారుతము. the sea * సముద్రతీరపు గాలి. the land breeze వడగాట్పు. in sea language, a storm ప్రచండవాయువు, పెద్దగాలి. there was a * or quarrel between them వాండ్లలో ఒక కలహము పుట్టినది. or gad fly జోరీగ.

Breezy, brēz'y, *adj.* గాలిగల.

Brethren, breth'ren, *n s plu.* సహోదరులు. fellows or companions సంగాతులు, తనతోటిపాటివాండ్లు, పాదిరి ప్రజలతో ప్రసంగించేటప్పుడు. ప్రజలారా, జనులారా అనకుండా. my brethren సహోదరులారా, అంటాడు. he and his * in the faith తానున్ను తన మతస్థులున్ను. the carpenter went and consulted his *; or, his brother artificers ఆ వడ్లవాడు తనవంటివాండ్లతో ఆలోచించినాడు.

Breve, brēv, *n.s.* in music సంగీత శాస్త్రములో వాద్యస్వర విశేషము, హ్రస్వస్వరముయొక్క గురుతు.

Brevet, *n.s.* విశేషాధికార పత్రికె, అనగా దండులో ఒక దొరసంబళము తీసుకొని నియతముగా వుండే వుద్యోగము వుండగా విశేషముగా దానికి పై వుద్యోగమును కలగజేసే విశేషాధికార పత్రిక, అయితే ఆ విశేషవుద్యోగమునకు మర్యాద స్వతంత్రములు మాత్రమేగాని ముసుపటి వుద్యోగపు సంబళమేను. a captain who is major by * కేప్టెన్ సంబళము తీసుకొని విశేషాధికార పత్రికచేత మేజరు కితాబును పొందివుండేవాడు.

Breviary, brēv'ya-ry, *n.s* రోమన్ కెతోలిక్ మతమందు ప్రార్థనా సంగ్రహమనే పుస్తకము.

Brevier, brē-vēr', *n. s.* a small printing type సన్న అచ్చు అక్షరము.

Brevity, brev'i-ty, *n.s.* సంగ్రహాత, సంక్షేపత్వము. from the * of his style the book is difficult వాడు సంగ్రహముగా చెప్పడమువల్ల ఆ గ్రంథము కఠినముగా వున్నది. * is the soul of wit సంగ్రహాత, చమత్కారమునకు జీవముగా వున్నది.

To Brew, brû, *v.a.* కాచుట. Ale, Beer, Porter, సారాయీలను కాచుట. or to mingle కలుపుట, మిశ్రమము చేసుట. he brewed some punch కొంచ ముపానకము కలిపినాడు. to plot or contrive కల్పించుట, కలగచేసుట. there is a storm brewing ఘాలివాన ఆరంభమౌతున్నది. I saw there was a qurrel brewing ఒక జగడము కలిగేటట్టు నాకు తెలిసినది.

Brewage, brû'āge, *n. s.* కలపడము, కాచడము. this beer is of his * యిది వాడుకాచిన సారాయి.

Brewer, brû'ĕr, *n.s.* కాచేవాడు. Ale, Beer, Porter యీ మూడువిధాల సారాయి కాచేవాడు.

Brewhouse, brû'house, *n s.* సారాయి కాచేయిల్లు.

Briar, *n.s.* ముండ్లకంప, గచ్చుతీగె, ఉంగ్ర కంప.

Bribe, bribe, *n.s.* లంచము, పరిదానము.

To Bribe, bribe, *v.a* లంచమిచ్చుట, పరిదాన మిచ్చుట. they bribed him with a horse అతనికి గుర్రముకు లంచముగా యిచ్చినారు.

Bribery, brib'ĕr-y, *n. s* లంచము యివ్వడము, లంచము పుచ్చుకోవడము.

Brick, brick, *n.s.* యిటికె, యిటికరాయి. to make * యిటికరాళ్లు కోసుట. unburned or raw * పచ్చి యిటిక. a kind of loaf ఒక తరహా రొట్టె.

Brickbat, brick'bat', *n.s.* యిటికె రాయి ముక్క.

Brickdust, brick'dust', *n.s.* యిటికె రాయి పొడి. * colour కషాయ వర్ణము.

Brick-kiln, brick'kil', *n.s.* యిటిక ఆవము, యిటిక సూళ.

Bricklayer, brick'lā-ĕr, *n.s.* రాతిపనివాడు, తాపీవాడు, కొల్లత్తువాడు.

Brickmaker, brick'māk-ĕr, *n. s.* యిటికెలు కోసే వాడు.

Brick-work, *n.s.* యిటికెపని యిటిక కట్టు.

Bridal, brid'al, *adj.* వివాహ సంబంధమైన, పెండ్లి సంబంధమైన. * presents పెండ్లి చదివింపులు.

Bridal, brid'al, *n s.* వివాహము, పెండ్లి.

Bride, bride, *n.s.* పెండ్లి కూతురు. Bride's maids తోడు పెండ్లికూతుర్లు. Bride's men తోడు పెండ్లి కొడుకు.

Bridecake, bride'cāke, *n. s.* పెండ్లిఫలహారము, పెండ్లి కాగానే బంధువులకు, హితులకు యిచ్చేటి, పంపించే రొట్టెపలహారమిఠాయి.

Bridegroom, bride'grûm, *n. s.* పెండ్లికొడుకు, వరుడు.

Bridewell, bride'well, *n. s.* a house of correction సీమలో ఒక చెరసాల యొక్క పేరు.

Bridge, bridge, *n.s.* వారధి, వంతెన, సేతువ. the * end వారధికొన, అక్కడ బిచ్చపువాండ్లు కూర్చుంటారని ప్రసిద్ధము a bridge of boats పడవ వారధి. అనగా వారధివలె పడవలను వరసగా యేట్లో నిలిపి దానిమీద యేరును దాటుతారు. * of the roof మొగటి దూలము. of the nose ముక్కుదూలము. the * of a violin పీట, గుర్రము. బయినస, తంబుర పీఠము.

Bridle, bridle, *n.s* of a horse కళ్లెము లగాము. of a bullock ముక్కుదారము, ముఖతాడు. you put no * upon your tongue నీకు నోరుదురుకు. you should keep your passions under a * నీవు కామక్రోధాదులను అణచవలెను. a check నిర్బంధము, అటంకము. a * path or road ఒంటి గుర్రము పోతగ్గ దారి.

To Bridle, bridle, *v. n.* నిక్కుట, నిక్కిపడుట. he bridled up with pride గర్వముతో నిక్కిపడ్డాడు.

To Bridle, bridle, *v. a.* కళ్లెము పెట్టుట, లగాము వేసుట. యీడ్చిపట్టుట to restrain అణుచుట. he bridled up his horse కళ్లెమును యీడ్చిపట్టినాడు. they do not * their passions వాండ్లు కామక్రోధాదులను అణచరు.

Bridled, *adj.* కళ్లెముపెట్టిన, యీడ్చిపట్టిన. restrained అణచిన, నిర్బంధించిన.

Brief, brēf, *adj.* సంగ్రహమైన, సంక్షేపమైన, కొద్దియైన, a * story కథాసంక్షేపము. how brief is life! ఆయుస్సు యెంత అల్పము. యెంత కొద్దిది. To be *, you must repent or you will perish వెయిమాటలేల పశ్చాత్తాపము లేకుంటే నీవు చెడిపోదువు.

Brief, brēf, *n. s.* సంక్షేపము, సంగ్రహము, a lawyers * వ్యాజ్యసంగతి. In that cause he held a *for me; or, I gave him a * ఆ వ్యాజ్యములో అతడు నాకు లాయరుగా వుండెను.

Briefly, brēf'ly, *adv.* సంక్షేపముగా, సంగ్రహముగా, * they will not come వెయిమాటలేల వాండ్లు రారు.

Briefness, *n. s.* సంక్షేపత, సంగ్రహత. From the * of his life వాడి ఆయుస్సు అల్పమైనందున.

Brier, brī'ĕr, *n. s.* అడివి గులాబిపువ్వు, ముండ్లపొద.

Briery, brī'ĕr y, *adj.* ముండ్లుగల.

Brig, brig, *n. s.* రెండు స్తంభముల చిన్నవాడ, దోణె.

Brigade, bri-gāde', *n. s.* సైన్యములో ఒక భాగము, ఒక దళము.

Brigade Major, *n. s.* An Assistant to a Brigadier బ్రిగెడీరు అనేదండు దొరకు రెండోవాడు.

Brigadier, or Brigadier General, brig-a-dēr-gen'er-al, *n. s.* మేజరుజెనరలుకు కింది సేనాధిపతి.

Brigand, brig'and, *n.s.* దారిలో కొట్టి దోచే దొంగ.

Brigantine, brig'an-tine, *n. s.* ఒక తరహోవాడ.

Bright, brit, *adj.* ప్రకాశమైన, కాంతిగల, మెరిసే, తళతళలాడే. నిగనిగలాడే. clear తేటైన, పరిష్కారమైన, స్పష్టమైన. the lamp is not * ఆ దీపము ప్రకాశముగావుండలేదు. * sun shine మహాతైన యెండ. * white నిగనిగలాడే తెలుపు, * black నిగనిగలాడే నలుపు. he is very * వాడు తేటైన బుద్ధిగలవాడు. he has a * reputation స్వచ్ఛమైన కీర్తిగలవాడు. that is a * idea అదిమంచియుక్తి Sun * కోటి సూర్యప్రకాశమైన.

To Brighten, britn, *v. a.* మెరుగుపెట్టుట, నిగనిగలాడేటట్లుచేసుట. Rubbing brightens the colour రాయడముచేత ఆ వర్ణానికి మెరుగుపుట్టుతుంది. Joy brightens the heart సంతోషము మనస్సుకు ఉల్లాసము కలుగచేస్తుంది.

To Brighten, britn, *v. n.* నిగనిగలాడుట, తళతళమని మెరుసుట. నిర్మలముగా వుండుట. స్వచ్ఛముగా వుండుట. When the east brightens with day తూర్పు తెల్లవారేటప్పుడు. the east was now brightening యింతలో తూర్పుతెల్లవారినది. I saw her eyes brighten with joy దానికండ్లు ఆనందముచేత వుజ్వలిస్తుందని నాకు తెలిసింది.

Brightly, brit'ly, *adv.* ప్రకాశముగా, నిగనిగమని, తళతళమని.

Brightness, brit'ness, *n.s.* ప్రకాశము, కాంతి, తేజస్సు, మెరుగు.

Brilliance, Brilliancy, brill'yan-sy, *n. s.* ప్రకాశము, కాంతి, దీప్తి, మెరుగు.

Bsilliant, brill'yant, *adj.* ప్రకాశించే, కాంతిగల, నిగనిగలాడే, మెరిసే.

Brilliant, brill'yant, *n.s.* పట్టెలు తీర్చినరవకమలము.

Briliantly, *adv.* ప్రకాశముగా, కాంతిగా, తళతళమని.

Brim, brim, *n. s.* అంచు. he filled the cup to the * with milk ఆ గిన్నె అంచుమట్టుకు నిండాపాలు పోసినాడు. the tank was full to the * ఆ గుంట కొనమెట్టుదాకా నిండివుండినది. తటాకముగా నిండి వుండినది.

Brimful, brim'fŭl', *adj.* అంచులమట్టుకు నిండిన.

Brimmer, brim'mĕr, *n. s.* నిండినచెంబు. గిన్నెడు సారాయి.

Brimming, *adj.* నిండిన. a * cup నిండుగిన్నె.

Brimstone, brim'stōne, *n. s.* గంధకము.

Brinded, brin'ded, Brindled, brindld, *adj.* చారలుగల, పొడలుగల.

Brine, brīne, *n. s.* కారుపుప్పునీళ్లు.

To bring, bring, *v. a.* తెచ్చుట. తీసుకొనివచ్చుట, యెత్తుకొనివచ్చుట,పిలుచుకొనివచ్చుట. he brought an accusation or charge against me నామీద ఒక వ్యాజ్యము తెచ్చినాడు. they brought the ship to వాడను నిలిపినారు. she was brought to bed బిడ్డ కన్నది. a woman who is brought to bed బిడ్డ కనివుండే స్త్రీ. they brought the matter to a close ఆ పనిని తీర్చినారు, ముగించినారు. To bring the business to an issue I sued him ఆ పని పైసలా కావడానకై వాడిమీద వ్యాజ్యము వేస్తిని.when this matter was brought to light ఆ సంగతి బయుటపడ్డప్పుడు. his work was never brought to light అతని గ్రంధము వొకనాడున్ను ప్రసిద్ధపడలేదు. this brought him to his grave యిందువల్ల చచ్చినాడు. this brought him to the edge of the grave యిది వాడి ప్రాణాంత్యమునకువచ్చినది. this sickness brought him to his end యీ రోగము తో వాడు చచ్చినాడు. he brought the estate to the hammer ఆ సొత్తును యేలము చేసినాడు. they brought him to justice వాడికి శిక్ష అయ్యేటట్టు చేసినారు. after winter the sun brings trees to life చలికాలము పోయిన తరువాత సూర్యుడివల్ల చెట్లకు ప్రాణము లువస్తవి. when I bring this to mind దీన్ని నేనుజ్ఞాపకము చేసుకొన్నప్పుడు.I cannot now bring it to mind దాన్ని యిప్పుడుజ్ఞాపకమునకుతెచ్చుకోలేను.he brought them to nothing వాండ్లను బొత్తిగా చెరిపినాడు. this was brought to nothing అది చక్కబడలేదు. I brought it to his notice దీన్ని అతనికి తెలియచేసినాను. Extravagance brought him to poverty దూవరదిండితనముచేత దరిద్రుడైనాడు. this brought him to ruinయిందువల్ల చెడిపోయినాడు. When he was brought to his senses వాడికి స్మారకము వచ్చినప్పుడు. he brought the matter to a proper settlement ఆ సంగతిని పరిష్కరించినాడు. he brought them to terms వాండ్లను సమ్మతిపరచినాడు. he brought the prisoners to trial ఆ ఖైదీలను విచారణకుతెచ్చినాడు. he was at length brought to confess it తుదకువాడు దాన్ని వొప్పుకొనేటట్టుచేసినారు. God brought it to pass దేవుడట్లా జరిగేటట్టు చేసినాడు. he was brought to sell his house వాడికితన యింటిని అమ్ముకోవలసివచ్చినది. to bring about సాధించుట, చక్కబెట్టుట. he brought the marriage about ఆ పెండ్లిని వొనగూర్చినాడు. they brought their enemies down శత్రువులను సాధించినారు. they brought the price down వెల తగ్గించినారు. they brought his pride down వాడిగర్వము అణిచినారు. to bring forth కనుట, యీనుట. She brought forth a child అది బిడ్డకన్నది. the cow brought forth a calf ఆ యావుదూడవేసినది. he brought forth the prisoners ఖైదీలనుబయటికి తీసుకవచ్చినాడు. to * forth flowers పూచుట. to * forth fruits కాచుట. When the goods were brought forth ఆ సరుకులను బయటపెట్టినప్పుడు. he brought his friends forward తన స్నేహితులను ముందుకు తెచ్చినాడు. he brought her home దాన్ని యింటికి తీసుకవచ్చి చేర్చినాడు. he brought the charges homeఫిర్యాదును సాబీతుచేసినాడు.the offence was brought home to him వాడిమీద తప్పు పూర్తిగా రుజువైనది. to bring in లోనికి తెచ్చుట. they brought him in i.e into parliament వాన్ని పార్లమెంటులో చేర్చుకొన్నారు. this business brought him in a 1000 Rupeesయీవర్తకములోవాడికి వెయ్యిరూపాయిలుకలిసివచ్చినది. he brought in the kings name often మాటిమాటికి రాజు పేరును వుదాహరించినాడు. he brought them in contact వాండ్లకు సంధిచేసినాడు. he brought the two ships in contact ఆ రెండువాడలను ఒకటిగా చేర్చినాడు. they brought him in guilty వాడిమీద నేరము రుజువైనదన్నారు. they brought me into the business నన్ను ఆపనిలో కలిపినారు. they brought the land into cultivation ఆ నేలమునున్నిపయిరుచేసినారు. he brought

them into trouble వాండ్లకు శ్రమవచ్చేటట్టుచేసినాడు I brought him off వాణ్ని మోసుకొనివచ్చితిని, వాణ్ని తప్పిస్తిని. వాణ్ని విడుదల చేయించుకొని వస్తిని. he brought infamy on his family తన కుటుంబమునకు అపకీర్తి తెచ్చినాడు. to bring out బయిటికి తెచ్చుట. he brought out the total wrong తప్పుగా మొత్తము కట్టినాడు, వెరకీ కట్టినాడు. he brought them over in his boat తన పడవలో వాండ్లను తెచ్చినాడు. he tried to bring me over నన్ను వశపరుచుకొవలెనని చూచినాడు, లోపరచుకోవలెనని చూచినాడు. how could he bring himself to do this? దీన్ని చేసేటందుకు వాడికి తెంపు ఎట్లా కలిగెనో? As he could not bring himself to do so. అట్లా చేయడానికి వాడికి మనసురానందున. I could not * myself to drink the physic నేను ఆ సమాధానము చేసుకొన్నా ఆ మందును తాగడానికి నాకు బుద్ధి పుట్టలేదు. he at last brought himself to one meal a-day తుదకు దినానికి ఒకసారి భోజనము చేసేటట్టు వాడు చేసినాడు. how could he bring himself to say so? అట్లా అనడానికి వాడికి నోరెట్లా వచ్చినదో? at last we brought him to himself తుదకు వాడికి స్మారకము వచ్చేటట్టు చేసినాము. he brought them together వాండ్లందరిని చేర్చినాడు, పోగు చేసినాడు. he brought up his troops తన సైన్యమును ముందుకు నడిపించినాడు. he brought up the child very properly ఆ బిడ్డను క్రమముగా పెంచినాడు. the child brought up his dinner ఆ బిడ్డ తిన్నదాన్ని కక్కివేసినాడు, వాంతిచేసినాడు. When he brought up the subject వాడు ఆ సంగతి ప్రస్తావము చేసినప్పుడు. bring me word when he comes వాడు రాగానే నాకు సమాచారము చెప్పు.

Bringer, *n.s.* తెచ్చేవాడు. a * up ముందుకు తెచ్చేవాడు, తర్ఫీదు చేసేవాడు.

Brinjal, *n.s.* (the egg-plant) వంకాయ, వార్తాకము.

Brinjarries, (H.) a sort of Gypsies లంబాడివాండ్లు.

Brink, bringk, *n.s.* అంచు, కొన, గట్టు, వొడ్డు, తీరము. I was on the * of falling పడకుండా రవంతలో తప్పితిని. he is on the * of ruin వాడు చెడిపొయ్యేగతిగా వున్నాడు.

Briny, *adj* వుప్పగా వుండే. కారుగా వుండే.

Briony, *n.s.* ఒక మొక్క పేరు.

Brisk, brisk, *adj.* lively చురుకైన, వడిగల. a * wind చురుకైన గాలి. or gay ఉల్లాసమైన.

Brisket, bris'ket, *n.s.* మృగముయొక్క రొమ్ము, రొమ్ము మాంసము.

Briskly, brisk'ly, *adv.* చురుకుగా, వడిగా, ఉల్లాసముగా.

Briskness, brisk'ness, *n.s.* చురుకు, వడి, ఉల్లాసము.

Bristle, brisle *n.s.* పంది వెంట్రుక. A brush made of bristles వరాహకూర్చము. the bristles of his beard బిరుసైన గడ్డము,

To Bristle up, *v. n.* నిక్కపొడుచుకొనుట, రేగుట. he bristled up at these words యీ మాటలకు రేగినాడు.

To Bristle, brisle, *v.a.* నిక్కపొడుచుట.

Bristling, *adj.* నిక్కపొడుచుకొన్న, రేగిన.

Bristly, bris'ly, *adj.* బిరుసువెంట్రుకలుగల.

Bristol-stone, bris'tol-stōne, *n.s.* పుష్యరాగము, తెల్లపరమల్లి.

Britain, *n s.* దేశనామము. Great * అనగా England, Wales, and Scotland యీ మూడు దేశములకున్ను సముదాయనామము.

Britannia, *n.s.* యింగ్లీషు దేశమునకు కావ్యనామము, యిది స్త్రీలింగము. * metal ఒక తరహా సత్తు లోహము.

British, brit'ish, *adj.* యింగ్లీషు దేశ సంబంధమైన. * cloth సీమగుడ్డ. the * authorities యింగ్లీషు అధికారులు. the * Government యింగ్లీషు వారి ప్రభుత్వము.

Briton, *n.s.* యింగ్లీషువాడు, యిది కావ్యనామము.

Brittle, brit'tle, *adj.* పెళుచైన, పెట్టైన. glass is * గాజు పెళుచైనది, రవంత తప్పితే పగిలిపొయ్యేటిది. his temper is * వాడిగుణము పెళుచైనది.

Brittleness, brit'tle-ness, *n.s.* పెళుచుతనము, పెట్టతనము.

Britzka, *n.s* ఒక తరహా బండి.

To Broach, brōch, *v. a.* or Begin మొదలు పెట్టుట, ఆరంభించుట, తెరుచుట, బెజ్జమువేసుట. to * a cask పీపాయను తెరుచుట, పొడిచి తియ్యడానికి మొదలు పెట్టుట. the cask was broached yesterday and it is empty to-day ఆ పీపాయను నిన్న తెరిచి యెత్తడమునకు మొదలు పెట్టినారు, నేడు ఖాళీ అయిపోయినది. or to utter చెప్పుట, ప్రస్తా

వము చేసుట. he broached the subject ఆ సంగతిని ప్రస్తావము చేసినాడు.

Broad, brôd *adj*. వెడల్పైన, విశాలమైన. clear స్పష్టమైన. * moonshine చంద్రువెన్నెల. It was now *day యింతలో పట్టపగలైనది. there is a * distinction between these two యీ రెంటికిన్ని మహత్తైన భేదమున్నది. he gave me a * hint to go నన్ను పొమ్మని స్పష్టముగా సూచన చేసినాడు. * pronunciation యాచమాట. he has a *pronunciation యాచగా మాట్లాడుతాడు. విశాలముగా మాట్లాడుతాడు. he was * awake వాడు బాగా మేలుకొని వుండినాడు. * obscenity బండుబూతు. It is as * as it is long యెట్లైనాసరే, రెండూసరే.

Broad-axe, *n.s.* గండ్రగొడ్డలి.

Broad-cast, *adv.* వెడల్పుగా, వెదచల్లినట్టుగా. he sowed the field * ఆ పొలములో విత్తనము వెదచల్లినాడు.

Broad-cloth, brôd'cloth, *n.s.* సకలాతు. బనాతు.

To Broaden, brôdn, *v. n.* వెడల్పౌట. at this place the river broadens యిక్కడ యేరు వెడల్పౌతున్నది.

To Broaden, brôdn, *v. a.* వెడల్పు చేసుట. they broadened the road బాటను వెడల్పు చేసినారు.

Broadish, *adj.* కొంచము వెడల్పైన.

Broadly, *adv.* వెడల్పుగా, విశాలముగా, విస్తారముగా. the news was * spread ఆ సమాచారము బహుదూరము వ్యాపించినది. these two are * distinguished యీ రెంటికిన్ని భేదము విస్తారముగా వున్నది. he pronounced * యాచగా మాట్లాడినాడు.

Broadness, *n.s.* వెడల్పు, విశాలత.

Broadsie, brôd'sīde, *n.s* వాడయొక్క పక్క. the guns on one side వాడయొక్కపక్కన వుండే ఫిరంగులు. or volley పకపక్క ఫిరంగులను వకటేశా కాల్చడము. this was printed upon a * and was stuck on the wall దాన్ని పైపొరటన వ్రాశి గోడకు అంటించబడ్డది.

Broadsword, brôd'sōrd, *n.s.* పట్టాకత్తి.

Broadwise, *adv.* అడ్డముగా.

Brobdignag, *n. s.* రాక్షసదేశము, అక్కడి జనులు తాటిచెట్లంతపొడుగు వున్నారని కథ.

Brocade, brò-cāde', *n.s.* సరిగెబుట్టా వేసినపట్టు. gold brocade బంగారు తగిడి; బంగారుబుటేదారిపట్టు

Brocaded, brò-cād'ed *adj.* అలంకరించిన.

Brochure, *n.s.* (a French word) కుట్టిన చిన్నపుస్తకము.

Brock, brock, *n.s.* ఒక జంతువు పేరు. అనగా. Badger.

Brocoli, broc'ò-li, *n s.* ఒక తరహా కోసుకూర.

Brogue, brōg, *n. s.* a kind of shoe ఒక తరహా మోటు చెప్పులు. corrupt dialect యాచమాటలు.

To Broider, brôi'dĕr, *v.a.* పువ్వులు వేసుట.బుట్టాలు వేసుట.

Broidery, brôi'dĕr-y, *n.s.* పువ్వులు వేసేపని, బుట్టాపని.

Broil, brôil, *n s.* జగడము, కలహము, కలత, అల్లరి. roasted meat కాల్చిన మాంసము.

To Broil, brôil, *v a.* మాంసమును కాల్చుట. a broiling-heat మలమలమండే యెండ.

Broke, the *past* of Break, See To Break.

Broken, brōkn, *adj.* పగిలిన. విరిగిన, తెగిన, చిట్లిన, చితికిన. a * wall యిడిసిన గోడ. a * rope తెగినతాడు. her speech was*with sighs నడమ నడమ పెద్ద వూపిరి విడుస్తూ మాట్లాడినది. * pieces of stone జల్లి జల్లిరాడి. * victuals తిని మిగిలినది. మిగిలిన వుచ్ఛిష్టము. యెంగిలి. he speaks * English వాడు అభాస యింగ్లీషు మాట్లాడుతాడు. I had some * sleep నాకు నిద్రపట్టీ పట్టక వున్నది. * ground మెరకపల్లముగా వుండేభూమి. the captain was broken; or dismissed ఆ కేప్టను తోసివేయబడ్డాడు. a * down horse డీలైపోయిన గుర్రము. a horse that is properly * బాగా మరిపిన గుర్రము. a * knee'd horse మోకాలు విరిగిన గుర్రము. that merchant has broken వాడు దివాలా యెత్తినాడు. * hearted కుంగిన. heart * damsels వ్యసనముతో కుంగిన పడుచులు. a heart * with grief వ్యసనముతో కుంగిన, మనో వ్యాధితో కుంగిన. a * old man వుడిగిన ముసలివాడు. * in or trained మరిపిన, అలవరిచిన. the work is * off పని నిలిచిపోయినది. the conversation was * off సంభాషణ నిలిచిపోయినది. * periods చిల్లర దినములు. a * winded horse

రోమ్ము వగిలిన గుర్రము. a * down gentleman ఆ యుష్మద్దూరుడు, కుల భ్రష్టుడు. * grain నూకలు.

Broker, brō'kĕr, *n.s.* తరగిరి, అడతిదారుడు దలాలి.

Brokerage, brō'kĕr-ăge, *n.s.* తరుగు, అడతి.

Broking, *n.s.* తరగితనము.

Bronchial, bron'ki-al, *n s.* కంఠవిషయకమైన గళదేశీయమైన. the * artery మెడలో వుండే పెద్ద నరము.

Bronchocele *n. s.* గండమాల రోగము.

Bronze, brōnze, *n. s* ఒకతరహాకంచు, * colour మడ్డి పచ్చవర్ణము, గుడ్డిపచ్చవర్ణము ముదురుమామిడాకువన్నె.

Bronzed, *adj.* కందిన, కమిలిన his face was * with the sun యెండచేత వాడిముఖము కమిలినది.

Brooch, brûch, *n. s* ఒక భూషణము, పతకము.

To Brood, brûd, *v. a.* to sit on eggs గుడ్లుపొదుగుట. to * over తలపోసుకొనుట, చింతించు, ఆలోచించుట.

Brood, brûd. *n s.* పిల్లలు పక్షిపిల్లలు, సంతానము. A * hen పిల్లలకోడి. A * of chickens ఒక కాలు కోడిపిల్లలు.

Brook, brûk, *n. s.* చిన్నయేరు కాలువ.

To Brook, brûk, *v. a.* సహించుట, తాళుట. Unable to * such conduct అలాగటి నడకను సహించలేక.

Broom, brûm. *n. s.* చీపురుకట్ట. పొరకట్ట. name of a flowering shrub తంగేడువంటి వక చెట్టు

Broomstick, brûm' stick. *n s.* కర్ర, దుడ్డుకర్ర.

Broth, broth *n s.* చారు నీచుసీళ్లు మాంసము వేసి కాచిన చారు. Barley * బార్లిగంజి.

Brothel, broth'el, *n s.* లంజలుండేయిల్లు, లంజలగుడిశె.

Brother, bruth'ĕr *n. s.* తోడబుట్టినవాడు సహోదరుడు. elder * అన్న. Younger * తమ్ముడు. half brothers తల్లివొకటై తండ్రులువేరైన సహోదరులు. తండ్రివొకటై తల్లులువేరైన సహోదరులు. he consulted with his * workmen తనతోటి పాటిపనివాండ్లతో యోచించినాడు. My * servants నా తోటిపాటి పనివాండ్లు, నా సరి వుద్యోగస్థులు. "An attorney cannot live but by excluding from his confidence his * attorney" (Sumati) కరణము తనసరికరణము, మరి నమ్మక మర్మమీక మనవలె సుమతి।

Brotherhood, bruth'ĕr-hŭd. *n. s.* బరాదరి, సభ, వర్గము, తెగ. * of thieves దొంగలతెగ. * of monks సన్యాసులగుంపు.

Brother-in-law, *n. s.* బావమరిది. either a man's sister's husband or wife's brother బావమరిది. if older than one's self బావ. if younger than one's self మరిది. joint brothers-in-law; or, husband of the wife's sister షడ్డకులు.

Brotherly, broth'ĕr-ly. *adj.* సహోదర సంబంధమైన. * affection సహోదర వాత్సల్యము.

Brought, brôt. the *past* and *pa* of Bring తెచ్చినది, తెచ్చిన. See To Bring.

Brow, brow, *n. s.* కనుబొమ. * of a hill కొండయొక్క శిఖరము. he lived under the * of a hill కొండకింద నివాసముచేసినాడు. he lives by the sweat of his * నొసటి చెమటను వూడ్చివేసి బ్రతుకుతాడు.

To Browbeat, brow'bēt, *v. a.* వురిమిచూచుట, గద్దించుట.

Browbeating, *n. s.* గద్దింపు, బెదిరింపు. భర్జన.

Brown, brown, *adj.* చామనిచాయ వర్ణమైన, కపిలవర్ణము కోతివర్ణము, తవుడువర్ణము, లేడివన్నె, నక్కవన్నె. చక్కబెట్టి వర్ణమువేయనితోలువన్నె, ఊకువన్నె. యిటికవన్నె, యెండిన ఆకువన్నె, రాగివన్నె. Brown sugar. [పంచదార] బెల్లము చక్కెర, శర్కర. Reddish colour పింగళ వర్ణమైన, కొద్దెంకవరణమైన. whited * or whity * కోరాగుడ్డవన్నె, నాటు కాకితపు వన్నెగల. I spoke to him but he was in a * study and did not hear me నేను వాడితోచెప్పినానుగాని వాడు పరధ్యానముగా వుండినందున నేను చెప్పినది వాడికి వినలేదు.

Brownish, brown'ish, *adj.* మసరవన్నెగల, కోరావన్నెగల, కొంచెముయిటికవరణమైన.

Brownness, *n. s.* కపిలవరణము. See Brown.

To Browse, browse, *v. a.* ఆకుమేసుట, ఆనగాబంకు, యేనుగ, మేక, మొదలైనవిచెట్టుమీద ఆకు మేసుట.

Bruin, *n. s.* ఎలుగుబంటికి పెట్టుపేరు, కోతికి తిమ్మన్న అన్నట్టు.

To Bruise, brûise, *v. a.* నలగగొట్టుట, చిదగగొట్టుట, I bruised my hand నాచెయ్యి నలిగింది. In falling down I bruised my arm పడి భుజము

తోలు దోక్కొనిపోయినది. he bruised the tin pot by letting it fall ఆ చెంబు పడి చొట్టపోయినది. or pound దంచుట, తొక్కుట. he bruised the grain వడ్లను దంచినాడు.

Bruise, brûze, *n. s.* సొక్కు, సొట్ట, దోగుడు.

Bruised, *adj.* నలిగిన, చిదిగిన, దంచిన, దోగిన. * rice దంగుడుబియ్యము, దంచిన బియ్యము.

Bruit, brût, *n. s.* వదంతి, గాలి సమాచారము.

Bruited, *adj.* వదంతిగా వుండే.

Brumal, brŭ'mal, *adj.* Wintry, చలికాల సంబంధమైన. the * quarter చలికాలము.

Brunette, brŭ-nette', *n. s.* (A French word) యింగ్లీషువాండ్లలో కొంచము చామని చాయగా వుండే స్త్రీ, ఉపద్గౌరవర్ణ స్త్రీ.

Brunt, brunt, *n. s.* దెబ్బ, వురువడి, వేగము. they put bundles of straw between the boats to bear the * పడవలు ఒకటితో ఒకటి కొట్టుకోకుండా నడమ కసువుమోపులు వేస్తారు. If any thing goes wrong he will bear the * యేదైనా వ్యత్యాసము వస్తే ఆ దెబ్బను వాడు నిభాయించుకొనిపోను.

Brush, brush, *n. s.* బురుసు. made of bristles వరాహకూర్చము. a tooth * పండ్లుతోముకునే బురుసు. a painter's * తూలిక, ఈషిక, కుంచె or fox's * నక్కతోక. we had a * with the enemy శత్రువులకున్ను మాకున్ను కొంచెము యుద్ధమైనది.

To Brush, brush, *v. a.* తుడుచుట, బురుసుతో తుడుచుట. he brushed his hair బురుసుతో తల దువ్వుకొన్నాడు. the cat brushes her coat with her paws పిల్లి తన కాళ్లతో వొంటిని తుడుచుకొంటుంది. the bat brushed my face with his wings ఆ గబ్బిలము రెక్కలతో నాముఖముమీద కొట్టినది. She brushed the dust off her grown తన బట్ట దుమ్మును దులిపినది. he brushed up the account ఆ లెక్కలను సవరించినాడు. he brushed up the house against the marriage ఆ యింటిని పెండ్లికి శృంగారించినాడు.

To Brush, brush. *v. n.* తాకుట, తట్టుట, కంటి తీసుట పారిపోవుట. he brushed along the road ఆ తోటను పారిపోయినాడు. he brushed off కంటి తీసినాడు. he brushed past me నా పక్కన దూరి పోయినాడు. the ship brushed upon a sand bank ఆ వాడ యిసుకదిబ్బమీద తాకినది, కొట్టుకొన్నది.

Brushwood, brush'wŭd, *n. s.* గుట్టగుట్ట పొదలు, నరికినకొమ్మలు. A bundle of * కంపమోపు.

Brutal, brŭ'tal, *adj.* savage, coarse పశుప్రాయమైన, క్రూరమైన, నిష్ఠురమైన, కఠినమైన. * language పోకిరిమాటలు, బండమాటలు.

Brutality, brŭ-tal'i-ty, *n. s.* పశుత్వము, క్రూరత్వము, నిర్దయాత్మకత్వము, నిష్ఠురత్వము.

To Brutalize, brû'tal-ize, *v. a.* పశుప్రాయుడ్నిగా చేసుట, భ్రష్టుచేసుట, అసభ్యపరచుట, Drunkenness brutalizes men తాగడముచేత మనుష్యులు పశుప్రాయులౌతారు.

Brutalized, *adj.* పశుప్రాయమైన, భ్రష్టమైన, అసభ్యమైన.

Brutalizing, *adj.* పశుప్రాయమైన భ్రష్టమైన, అసభ్యమైన,

Brutally, *adv.* క్రూరత్వముగా, పశుప్రాయముగా, నిర్దయగా.

Brute, brûte, *n. s.* మృగము, పశువు, గొడ్డు. or wretch దుర్జనుడు, [illegible], పాతకుడు.

Brute, brûte, *adv.* పశుప్రాయమైన, జ్ఞానహీనుడైన, క్రూరమైన.

Brutish, brût'ish, *adj* పశుప్రాయమైన, కఠినమైన, క్రూరమైన. ignorent తెలివిమాలిన, మోటు, యెడ్డె. they lived in * ignorance పశుప్రాయులై యెడ్డెతనముగా నుండిరి.

Brutishly, *adv.* పశుప్రాయముగా, ఎడ్డెతనముగా. మడ్డితనముగా Savagely క్రూరముగా.

Brutishness, *n. s.* పశుప్రాయత, మూఢత్వము, జడత్వము.

Bryony *n. s.* యెటిపుచ్చకాయ. See Ainslie 2.21. and 2.4.25. This plant resembles the yam.

Bubble, bubble *n. s.* నీరుబుడ్డ బుద్బుదము. this life is a mere * యీజన్మము వట్టిమాయ. A vain project వట్టిమాయ. వట్టి బూటకము.

To Bubble, bubble *v. n.* నీరుబుడ్డ లేచుట.the water bubbles in boiling నీళ్లుకాగడములో బుడ్డలు లేస్తున్నవి. నీళ్లుపొంగుతున్నది. A bubbling stream బుడబుడమని పారే ప్రవాహము.

To Bubble, bubble, *v. a.* (delude) మోసముచేసుట.

Bubby, bub'by, *n. s.* చన్ను, కుచము, యిది అడగూడనిమాట.

Bubo, *n. s.* వడిసెగెడ్డ, అడ్డకర్రలు.

Buccaneers, buc'a-nérs *n. s.* అమెరికా దేశపు వాడ దొంగలు. వాడను దోచుకట్టి దోచేదొంగలు.

Bucephalus, *n s.* అతి శ్రేష్ఠమైన వక గుర్రము యొక్క పేరు, ఉచ్చైశ్శ్రవ మనవచ్చును.

Buck, buck, *n. s.* the male of deer, rabbits & c. మగది, దుప్పి, చెవుల పిల్లి, మొదలైన వాటిలో మగది. there was one * and three does మగది వకటిన్ని ఆడవిమూడున్ను వుండినవి. or handsome fellow సొగసుగాడు.

Buck-basket, buck'bȧs-ket, *n.s.* చాకలవాడి గంప.

Bucket, buck'et, *n.s.* బాల్డి, నీళ్లుచేదేకొయ్య తొట్టి. made of iron యేతపుబాన. made of leather తోక్కెన, మోటబాన.

Buckle, buckle, *n.s.* The English word alone is used బొక్కిసు, కొండి, చిలుకు.

To Buckle, buckle, *v. a.* బొక్కిసు తగిలించుట, బొక్కి తగిలించుట. he buckled the saddle on జీనిని బొక్కిసుతో బిగించినాడు.

To Buckle to, *v.n.* చేసుకొనుట, ప్రవర్తించుట.

Buckler, buck'lĕr, *n.s.* కేడెము, డాలు.

Buckram, buck'ram, *n. s.* బంధనికేక, మైనముతో అంటించి బిరుగా వుండేగుడ్డ.

Buckskin, *n.s.* మృగచర్మము, కృష్ణాజినము, జింక తోలు. he wore buckskins జింక తోలు చల్లడము ను వేసుకొన్నాడు.

Buckthorn, buck'thorn, *n. s.* పేరుచెట్టువంటి వక చెట్టు.

Buckwheat, *n s* ఒకరకపు గోధుమలు.

Bucolic, bù-col'ic, *n s.* గోపికాగీతల భేదము.

Bud, bud, *n.s.* మొలక, అంకురము. of a flower మొగ్గ. his hopes were nipped in the * వాడి ఆశలు మొదటనే భంగమై పోయినవి.

To Bud, bud, *v.n.* మొగ్గపెట్టుట, మొగ్గ యెత్తుట, చిగురు పెట్టుట, మొలక యెత్తుట.

Budding, *adj.* చిగిరించే, మొగ్గలు పెట్టే a * fruit పూ పిందె.

To Budge, budġe, *v. n.* తొలగుట, సొట్టుట, కదలుట. I desired him to make room but he would not * తొలగుమంటే తొలగడు. Am I to * for him వాడికై నేను తేలిపొయ్యేదా, తొలగి పోయేదా.

Budge, budġe, *n.s.* బొచ్చు.

Budgerow, *n.s* పెద్ద సవారి పడవ.

Budget, bud'ġet, *n. s.* సంచి, జోలె, జోల్నా, మూట, కట్ట. I have got a * of news for you నీకు చెప్పవలసిన సమాచారములు నిండావున్నవి, నీ తో వకగంపెడు సమాచారములు చెప్పవలసి యున్నది. the minister produced his * మంత్రి తన దస్త్రమును దాఖలు చేసినాడు.

Buff, buff, *n.s.* Leather యెనుము తోలు. yellowish colour గోంచెము పసుపువర్ణము, యెండు వెదురువర్ణము. a * coat తోలు వుడుపు. he was in * or naked వాడు దిగంబరముగా వుండినాడు.

Buffalo, buf'fa-lò, *n.s.* Female or she * యెనుము, బర్రె. male or he * యెనుప పోతు, దున్నపోతు. a wild * అడవిదున్న, కారుబోతు. the young female that has not yet calved పడ్డ. a * calf గేదె, బర్రె దూడ. * milk యెనుప పాలు.

Buffet, buf'fet, *n. s.* A blow గుద్దు. Beaufet or sideboard భోజనశాలలో వుంచిన పక్కమేజ, యిది పాత్రలు వుంచడానకు మాత్రము ప్రయోగమైనది. they went to buffets గుద్దులాడిరి.

To Buffet, buf-fet', *v.n.* గుద్దులాడుట. he buffeted with the waves అలలతో పోరాడి యెదరు యీది నాడు. he buffeted with many difficulties or with the world వాడు అనేక పాట్లు పడ్డాడు.

To Buffet, buf-fet', *v.a.* కొట్టుట, గుద్దుట.

Buffeting, *n s.* గుద్దులాట, పోరాట.

Buffoon, buf-fûn', *n. s.* హాస్యగాడు, పరియాచగాడు.

Buffoonery, buf-fûn'ĕr-y, *n. s.* హాస్యము, పరిహాసము.

Buffy, *adj.* గోంచెపు పసుపువర్ణమైన, ఉమత్తవర్ణమైన.

Bug, bug, *n.s* నల్లి, మత్కుణము.

Bugbear, bug'bâr, *n.s* వట్టి బెదిరింపు, బుజ్జ బెదిరింపు, బూచి. Prosody was the great * to those who attempted the study of Telugu తెలుగు చదవవలెనన్న వాండ్లకు ఛందస్సు వక పెద్ద పులిగా వుండెను.

Buggy, bug'gy, *n.s.* a gig వంటి గుర్రపు బండి.

Buggy, bug'gy, *adj.* నల్లులు పట్టిన.

Bugle, bûgle, **Buglehorn,** bûgle'hôrn, *n.s.* కొమ్ము, వకతరహా తుతారా. **Bugles, or, black** *shining*

beads దారపోన్లు బట్టలమీదపెట్టి కుట్టే ఒక తరహా నల్ల పూసలు.

To Build, bild, *v.a.* కట్టు. to * a wall గోడవేసుట, గోడ లేపుట. to * a ship వాడచేసుట he built castles in the air గాంతెమ్మ కోటకలు కోరినాడు. he built the beam into the wall ఆ దూలమును గోడలో పొదిగినాడు. I built upon his promise వాడి మాటను నమ్ముకొని వుంటిని.

Build, bild, *n.s.* or shape ఆకారము, నిర్మాణము.

Builder, bild'ĕr, *n.s.* కట్టేవాడు. నిర్మాణము చేసే వాడు. A coach * బండ్లు చేసేవాడు.

Building, bild'ing, *n.s.* కట్టడము, యిల్లు.

Built, bilt, the *past* and *p*ii of Build కట్టినది, నిర్మించిన.

Bulb, bulb, *n. s.* or knot, a round body or root గుండ్రమైనది గ్రంథి, ముడి, కాయ, గడ్డ. the * of the throat గొంతుకాయ.

Bulbous, bulb'us, *adj.* గుండ్రముగా వుండే. Onions &c. are * roots వుల్లిగడ్డ మొదలైనవి గుండుగా వుండేటివి.

Bulfinch, *n.s.* గోరింకవంటి వకతరహా పక్షి.

To Bulge, bulge, *v. n.* వుబ్బుగా వుండుట. వుబికి వుండుట. there was a part bulging out of the wall గోడలో ఒకచోట వుబ్బుగా వున్నది. See how his belly bulges out వాడిపొట్ట యెట్లా వుబ్బుకొని వున్నదో చూడు.

Bulk, bulk, *n.s.* లావు. గాత్రము. స్థౌల్యము. పరిమాణము. On account of the * of the book పుస్తకము గొప్పదిగనుక. From his * the horse could not carry him వాడి స్థౌల్యానికి వాణ్ని ఆ గుర్రము మోయ లేరదు. This illness diminished his * యీ రోగముచేత వాడి వొళ్లు కరిగింది. the majority or greatest part అధికాంశము. Some of them are Musulmans but the * of them are Hindus వాండ్లలో తురకలు కొందరే గాని శానామంది హిందువులుగా వున్నారు. the bulk of his books are old ones వాడి పుస్తకము లలో ముప్పాతిక పాలు పాతవి he sold the cotton by the * వాడు పత్తిని మొత్తముగా అమ్మినాడు. the sample is superior to the * మాదిరి చూపించినది మంచిదిగాని తెచ్చినవి మంచివి కావు. the ship broke * వాడ సరుకు కొంత దిగింది. the projecting part of a building ; a terrace called pial or pyall at Madras తిన్నె.

Bulkiness, *n.s.* లావు, గాత్రత. బృహత్వము, స్థౌల్యము. From the * of the book పుస్తకము లావైనందున.

Bulky, bulk'y, *adj.* లావైన, గాత్రమైన, స్థూలమైన a * man లావాటి వాడు. Cotton is more * than iron దూదినిండా పట్టేటిది యినుము కొంచెములో యిమిడేటిది.

Bull, bŭll, *n. s* యెద్దు, వృషభము. Bulls *plu.* యెడ్లు. a wild * గొరపోతు. * calf కోడె, కోడె దూడ. The sacred * or Apis నంది, నంది కేశ్వరుడు. a Papal * పోపుయొక్క ఆజ్ఞా పత్రిక అనగా ఆచార్యుల శ్రీముఖము. In composition గజ. thus, a *trout, a * finch, a * dog &c. గజ, పెద్ద. as, the great lime గజనిమ్మ పండు. a * frog గోదురుకప్ప, అనగా పెద్ద కప్ప. a * beggar గజదొంగ. a bull's eye or window గవాక్షి. the bull's eye in a target బాణములు వేసే గురిపలకలో వుండే నడిమిచుక్క. he took the * by the horns సాహసము చేసినాడు. or blunder మాటలలో పొరపాటు. అనగా he spent all the money and gave the rest to his brother రూకలనంతా ఖర్చుచేసివేసి కడమను అన్నకు యిచ్చినాడు. యీ వాక్యములో, రూకలనంతా, అన్న తరువాత కడమఅనడము మిక్కిలి అసంభవము గనుక దీన్ని యింగ్లీషు వారు. Bull అంటారు. Or in English They sat down forming a sort of semicircle round me (This occurs in a modern traveller). When this horse goes down hill he stumbles and when he goes up hill he stops (Johnson himself made this bull : See Boswell. VIII. 824). One of the most remarkable is Had you but seen these roads before they were made you would hold up your hands and bless marshal Wade !—Milton Prose 12. 1.92 uses Bull for Blunder.

Bullace, bŭl'lāce. *n.s.* కోరింద పండ్లు. వుండ్రకంప కాయలు.

Bull-baiting, bŭll'bāt-ing, *n.s.* వృషభము మీద కుక్కలను వుసికొలిపి అగచాట్లు పెట్టడము. The bullring యీ ఆట జరిగించే స్థలము.

Bull-dog, ఒక రీతి పెద్ద కుక్క.

Bullet, bŭl'let. *n.s.* తుపాకి గుండు. to play at long bullets పిరంగి గుండ్లతో ఆట్లాడుట.

Bulletin, bŭl'let-in, *n.s.* ప్రసిద్ధ పత్రిక. ప్రకటన పత్రిక.

Bullion, bŭll'yun, *n.s.* పాళము, ఖడ్డి. యిది వెండి బంగారును గురించిన మాట. gold * బంగారుఖడ్డి, బంగారు పాళము. silver * వెండి ఖడ్డి, వెండి పాళము. epaulettes are made of * దండుదొరల భుజాభరణములు వెండి బంగారుతో చేయబడుతవి.

Bullock, bŭl'lock. *n. s.* యెద్దు. a * load పెంటె.

Bullock heart apple, *n. s.* రామాఫలము.

Bully, bŭll'y, *n. s* గద్దించేవాడు, గుడ్లు బెదిరింపులు బెదిరించేవాడు, బంభాలకోరు. ఈ తప్పింకోమారు ప్రజలు పరిచేవాడు రొమ్ము చేసేవాడు.

To Bully, bull'y, *v a* బెదిరించుట. గద్దించుట. బుద్దు బెదిరింపులు బెదిరించుట, ధామ ధూము చేసుట, బంభాలుకొట్టుట రొమ్ముచేసుట.

Bullying, *n. s* గుడ్లు బెదిరింపు, రొమ్ము.

Bulrush, bŭl'rush, *n. s.* రెమ్ము జంబు.

Bulwark, bŭl'wurk, *n. s.* కోటకొమ్ము, బురుజు. metaphorically రక్షణము కాపు

Bum, *n. s* అసనము, నితంబము, పిరుదులు, ముడ్డి.

Bum, Bumbailiff, bum-bā'liff, *n. s.* బంట్రోతు. అప్పులవాండ్లను పట్టి పట్టే పని బంట్రోతు.

Bumboat, *n. s.* వాడవాండ్లకు కావలసిన వెచ్చము తీసుకొని పొయ్యే పడవ.

Bump, bump, *n. s.* దెబ్బ దద్దుపు పొడిపి. బొప్పి.

To Bump, bump, *v n.* కొట్టుకొనుట. the water being low the boat bumped on the sand నీరు తక్కువగా వుండినందున పడవ నేలకొట్టుకొని యూరవచ్చింది.

Bumper, bum'pĕr *n. s* పాత్రయినిండా పుచ్చేగిన్నె.

Bumpkin, bump'kin *n. s* పల్లెటూరివాడు, మడ్డి, యెద్దువాడు. యెద్దుపోడు.

Bun, *n. s.* A kind of tweet-bread ఒకతరహా మిఠాయి. ఉపవాస దినములలో తినేఫలాహారము.

Bunch, bunsh. *n s* cluster గుత్తి, గొత్తు. of fruit గెల. గెల. a * rasins or grapes ద్రాక్షగెల. a * of flowers పూలగుత్తి the Hindus wear their hair in a * on the back of their heads హిందువులు జుట్టు పెట్టుకొంటారు. a * of keys బీగము చెవులగుత్తి. A camel that has two bunches వీపులో రెండుమిట్టలుగలవొంటె. the * on the shoulders of a bull మూపురము.

Bunchy, bunsh'y, *adj.* గెలవలెవుండే. గొత్తుగావుండే.

Bundle, bun dle, *n. s.* కట్ట, మూట, మోపు.

To Bundle up, *v. a.* కట్టకట్టుట, మూటకట్టుట, మోపుకట్టుట.

Bung, bung, *n. s.* పీపాయిబిరడ

Bungalo, *n. s.* A kind of house బంగళా.

Bunghole, *n. s.* పీపాయినోరు.

To Bungle, bung'gle, *v. a.* and *v. n.* అబందర చేసుట. he did it in a bungling manner దాన్ని అబందరగా చేసినాడు.

Bungler, bung'gler, *n. s.* అబందరగాడు.

Bunn, bunn, *n s.* A kind of sweet bread ఒక తరహా మిఠాయి, ఉపవాస దినములలో తినేఫలాహారము.

Bunter, bun'tĕr. *n. s.* తొత్తు.

Bunting, bunt'ing, *n. s.* Cloth of which flags are made జండాలుకుట్టేవకతరహా సన్నకంబళి.

Buoy, bŭôy. *n. s.* లొయాకట్టె, లంగరుగురుతు, లంగరు మొదలైనవి మునిగిపోయినచోటు గురుతు తెలిసే నిమిత్తమై తేలికగావుండే కొయ్యకణతలకు చుట్టుకట్టి నీళ్లలో వేసిన గురుతు. the fisherman watch-ed the buoy చేపలు పట్టేవాడు తేలుమీదనే కన్ను పెట్టివుండినాడు.

To Buoy up, *v a.* తేలవిడుచుట ఆదరించుట. his words buoyed up my hopes వాడి మాటలవల్ల నాకు ఆశకలిగింది.

Buoyed up, *adj.* తేలిన. తేలే.

Buoyancy, bŭôy'an-cy. *n s* తేలిక. ఉల్లాసము. On account of the * of the wood కొయ్య తేలికైనందున. * of mind ఉల్లాసము.

Buoyant, bŭôy'ant *adj.* తేలికైన. *his spirits are * వాడికి ఉల్లాసముగా వున్నది. the corpse became * and floated ఆ పీనుగ తేలి నీళ్లపైకి తేలినది.

Bur, bur, *n. s.* అంట్రింతకు

Burden, burdn, *n. s.* బరువు, భారము. మోపు. * carried on the head నెత్తిమూట, నెత్తిబరువు. a ship of great * పెద్దవాడ. విస్తారముబరువు మోసేవాడ. the family was a great * to him యీ సంసారము వాడికి తల మోపుగావుండెను. * of a chorus పల్లవి. the * in the verses of Vemana is విశ్వదాభిరామ వినరవేమ. the * in Psalm

136 is "For his mercy endureth for ever." Life become a * to him వానికి ప్రాణము వానికి బరువాయెను. అనగా చావడము మేలని తోచెను. the * of grief దుఃఖభరము. Lest she should sink under the * of grief దుఃఖముతో కుంగి పోతోతున్నది.

To Burden, burdn, *v. a.* బరువెక్కించుట, మోయించుట, మోపేటట్టు చేసుట. he burdened them వాండ్లను మోసేటట్టు చేసినాడు. * not thyself above thy power మోయలేని బరువును పై వేసుకోక.

Burdened, *adj.* బరువుయెక్కించబడ్డ, బరువు వేయబడ్డ. after the cart was * ఆ బండికి బరువుయెక్కించిన తరువాత. after the ship was * వాడకు బరువుయెక్కిన తరువాత. being * with sorrow దుఃఖభరితుడై. being * with debts అప్పుల తొందరగలవాడై.

Burdensome, burdn'sum, *adj.* దుఃఖకరమైన. ఆయాసకరమైన.

Burdock, bur'dock, *n. s.* ఒక మొక్కపేరు, పెద్ద ఆకులుగల ఒకతరహా ముండ్ల చెట్టు.

Bureau, bū-rō', *n. s.* బీరువా. or closit రాజమొక్క అంతరంగకచేరి. cabinet council రాజమొక్క అంతరంగాలోచన. he was admitted into the * వాడు రాజుకు అంతరంగ ఆలోచన గాడైనాడు. the king was his friend but he was crushed by the bureaucracy రాజు అతనికి అనుకూలుడై నప్పటికిని అంతరంగ రాయసగాండ్లమూలకంగా వాడి పని సాగలేదు.

Burgamot, bur-ga-mot', *n. s.* See Bergamot.

Burgeois, *n. s.* a particular size of printing letter ఒక తరహా అచ్చు అక్షరము.

Burgess, bur'ǵess, *n. s.* పురవాసి, వకతరహా మిరాసీదారుడు, పెద్దకాపు.

Burgh, burg, or bur'rō, *n. s.* పురము, పూరు. కసుబా.

Burgher, burg'ĕr, *n. s.* పురవాసి మిరాసీదారుడు.

Burglar, *n. s.* కన్నపుదొంగ కన్నగాడు.

Burglary, burg'la-ry *n. s.* కన్నపు దొంగతనము. he committed * కన్నము వేసినాడు.

Burgomaster, burg'ō-măs-tĕr, *n. s.* పూరిపెద్ద.

Burgundy, *n. s.* the name of a country ఒక దేశము యొక్క పేరు. a wine ఆ దేశములో ద్రాక్షరసము తో చేసిన సారాయి.

Burial, ber'i-al, *n. s.* పూడ్చడము, భూస్థాపనము, సమాధిచేయడము. were you at the * అతణ్ని భూస్థాపన చేసినప్పుడు నీవుంటివా.

Burial-place, *n. s.* పూడ్చేస్థలము, సమాధిస్థలము, స్మశానము, రుద్రభూమి.

Burial-service, *n. s.* భూస్థాపన మంత్రములు.

Buried, *adj.* పూడ్చిన, సమాధిచేసిన, భూస్థాపితము చేసిన. * in darkness అంధకారగ్రస్తమైన. their origin is * in darkness వాండ్ల పుట్టుపూర్వోత్తరము తెలియలేదు. he was * in thought తదేక ధ్యానముగా వుండినాడు.

Burier, *n. s.* పూడ్చినవాడు పూడ్చేవాడు. స్థాపన చేసినవాడు

Burine, bŭr'ine. *n.s.* ముద్రచెక్కే శలాకు.

To Burk, *v. a.* రహస్యముగా చంపి పూడ్చివేసుట. they burked his letter అతని జాబును మాయచేసినారు.

Burker, *n. s.* రహస్యముగా చంపివేసినాడు.

Burlesque, bur-lesk', *adj.* పరిహాసమైన, హాస్యమైన, యెగతాళియైన.

Burlesque, bur lesk' *n. s.* యెగతాళి. పరిహాసము.

To Burlesque, bur lesk', *v. a.* హాస్యముచేసుట, పరిహాసము చేసుట. యెగతాళిచేసుట.

Burletta, bur-let'ta, *n. s.* ఒకతరహా నాటకము.

Burly, bur'ly, *adj.* or Bur లావాటి, స్థూలదేహియైన. or Blustering ముక్కెరలు వేసేటి

To Burn, burn, *v. a.* కాల్చుట. తగలబెట్టుట. to * to ashes బూడిదచేసుట, భస్మముచేసుట. to * black నల్లగా చేసుట. She burned the rice in cooking వంటచేయడములో అన్నమును మాడగొట్టింది. caustic burns the skin కారము తోలును తినివేస్తుంది. to * incense ధూపమువేసుట. the sun burns the face యెండచేత ముఖము కములుతుంది. Pepper burns the tongue మిరియాలు కారముగా వుంటుంది. to * the dead సంస్కారము చేసుట, దహనము చేసుట. the place where they * bodies స్మశానము. my horse being lame I burned or fired his leg గుర్రము కుంటినందున కాలికి వాత వేసినాను. they killed the pig and burnt off the hair పందినిచంపి వెంట్రుకలుమాడ్చి తీసివేసినారు.

To Burn, burn, *v. n.* కాలుట, మండుట, తగల బడుట, దహించుట. the flame burns brikht జ్వాలలు వేస్తున్నది. the lamp burns దీపము మండుతున్నది. the oils has buaned away నూనె యిగిరిపోయినది, తయించినది, యూన్చుకొని పోయి నది. the lamp has burnt out దీపము మండి ఆరి పోయినది. while he was burning with fever జ్వరముకాస్తూ వుండగా. the sore burns పుండు మండుతున్నది. he was burning with rage కోప ముతో మండిపోతూ వుండెను. he was burning with lust మోహముతో పడతపిస్తూ వుండెను. his bosom burnt to disobey. తిరగబడడానకు ఆతుర పడుతూవుండెను.

Burn, burn, *n.s.* నిప్పుగాయము, కాలిన గాయము.

Burning, *n. s.* కాలడము, మండడము, దహనము, కాక, మంట కానము. or actual cautery చుక, వాత the * of woman with her husband's corpse సహగమనము there were some heart-burnings between them వాండ్లకు సంస్పర్శము చలము వుండెను.

Burning, *adj* కాలే, మండే తపింపచేసే. the * heat of the sun మండమండూర్చే యెండ. a * wind నిప్పు గాలి. they were * for revenge పగతీర్చు కోవలెనని మండిపడుతూ వుండిరి. Burning coal, *n.s.* కట్టె నిప్పు, అంగారము. Burning place, *n s.* స్మశానము. Burning sensation, *n.s* మంట.

Burning-glass, burn'ing-glăss, *n.s.* సూర్య కాంత అద్దపు బిళ్ల, యెండలో పట్టితే నిప్పుబడే అద్దపుబిళ్ల.

To Burnish, bur'nish *v a.* మెరుగు పెట్టుట, చిలి చేసుట.

Burnish, bur'nish, *n.s* మెరుగు, చికిలి.

Burnished, *adj.* మెరుగుపెట్టిన చికిలిచేసిన, తళతళ మని మెరిసే. the wings of the fly are * యీగె యొక్క రెక్కలు నిగనిగలాడుతవి.

Burnt, burnt, *adj* కాలిన, మండిన. Rice * in cooking మాడు. my mouth is all *(as with lime &c.) నా నోరంతా పొక్కిపోయినది. land that it burnt up by the sun యెండచేత మాడిపోయిన భూమి. a place where bodies are * స్మశాన భూమి. * offering యజ్ఞము, హోమము.

Burr, burr *n.s.* అంటింతలు చికిలింతగడ్డి. they stuck to him like burrs వాణ్ని అంటింతలువలె కరుచుకొన్నారు, తగులుకొన్నారు. also the * tree or Banyan tree మర్రిచెట్టు.

Burrow, bur'rō *n. s.* బొక్క, బొరియ, కలుగు, బిలము.

To Burrow, bur'rō, *v.n.* వాసము చేయడమునకై, బొక్కచేసుట, కలుగుచేసుట, యిది యెలుకలు పందికొక్కులు చెవుల పిల్లులు మొదలైన వాటిని గురించిన మాట. crabs * in banks యెండ్ర కాయలు గని మట్టలో బొక్కలుచేసుకొని వుంటవి.

Bursar, burs'ar, *n.s.* ఖజానిచీ, పాఠశాల బొక్కస గాడు, పాఠశాలలో చదివేవాడు.

To Burst, burst, *v a.* విచ్చుట విరుసుట, పగులుట, పిగులుట, పిగిలిపోవుట, చిట్లుట, పెట్లుట. the pot * in pieces ఆ కుండ తునక తునకలుగా పగిలి పోయినది. his boots * వాడి బూట్సులు పిగిలి పోయినవి. When the boil * పుండు చితకగానే, గెడ్డ పగలగానే. the tank * ఆ చెరువుకట్ట యెత్తు కొని పోయినది. the river bursts into my lands ఆ యేరు తెంచుకొని నా నేలమీదికి వస్తున్నది. A fire burst out in the Town ఆ వూరిలో అగ్ని భయము కలిగినది. when the sun burst out సూర్యబింబము కనబడగానే. If you strike a flint, fire bursts out చకుముకి రాతినికొట్టితే నిప్పు పడుతున్నది. he * out in anger రేగినాడు. she * out a laughing పకపక నవ్వినది. she * out a crying భోరుమని యేడ్చినది. she * into tears యేడ్చసాగినది. A war * out ఒక యుద్ధము ఆరంభమైనది. when this in telligence * upon him పిడుగుపడ్డట్టు యీ సమాచారము వాడికి రాగానే. when the village * on my sight ఆవూరు నాకగుపడగానే. I was bursting with eagerness to see them వాండ్లను యెప్పుడు చూతుమూ అని ఆతురపడుతూ వుంటిని.

To Burst, burst, *v.a.* పగలగొట్టు తెంచుట. he * his bands కట్లను తెంచుకొన్నాడు. the convicts * their prison ఖైదీలు జయిలులోనుంచి తప్పించుకొని పరుగెత్తి పోయిరి. they * open the door తలుపును పగులగొట్టి తెరిచినారు. he * his boots in walking నడవడములో వాడి బూట్సులు పిగిలిపోయినవి.

Burst, burst, *n.s.* దెబ్బ, ఆకస్మికమైన దెబ్బ. a * of thunder దడీలున వచ్చిన వురుము. a * of rain

దడిలున వచ్చిన వాన. there was a great * of laughter పకపక నవ్వెను.

Burst, burst, *past* and *part.* చిదిసిన, చిట్లిన, విరిసిన, పిగిలిన, పగిలిన. the bank that was * తెగిన కట్ట.

Burthen, *adj.* బరువు, భారము. See Burden.

To Bury, ber'y, *v.a.* పూడ్చుట, పాతిపెట్టుట, భూస్థాపితము చేసుట. to hide or cover దాచుట, మరుగుచేసుట. It was buried in oblivion అది యన్నడో మరిచిపోయినది.

Burying-ground, *n.s.* స్మశానభూమి, రుద్రభూమి.

Bush, bŭsh, *n.s.* పొద. why do you beat about the * ముఖ్యమైన కార్యము చెప్పకుండా పూరికె యేల పెంచుతావు. Bush fighting దాగిచేసే యుద్ధము.

Bushel, bŭsh'el, *n.s.* తూము, ముప్పైరెండు శేర్లు పట్టే తూము. he hides his lamp under a * నిగుడుకొన్న నిప్పువలె వున్నాడు.

Bushy, bŭsh'y, *adj.* పొదలుగల, దట్టమైన. * hair చింపిరి తల. * beard చింపిరి గడ్డము. the * tail of a fox నక్క యొక్క చింపిరి తోక.

Busily, *adv* పని తొందరగా, నిండా పనిగా, చురుకుగా. this squirrel was * eating the grain ఉడత ధాన్యమును బహుచురుకుగా తింటూవుండినది. he is * engaged వాడు నిండా పనితొందరగా వున్నాడు.

Business, biz'ness, *n s.* పని, కార్యము, వ్యవహారము, ధర్మము, వ్యవసాయము, వర్తకము వ్యాపారము, సంగతి, ప్రమేయము, విషయము. About this businhss యీ విషయమును గురించి. A man in * వ్యవహారములో వుండేవాడు. they have left off * వాండ్లు వర్తకమును చాలించినారు. A man of * వ్యవహారస్థుడు. he is my man of * అతడు నా వ్యవహారమును చూచేవాడు. I will make it my * to do this దీన్ని నెరవేర్చడము నా పని. Is it not your * to support your mother? నీ తల్లిని కాపాడడము నీకు ధర్మము కాదా? they did his * వాడిపని కాజేసినారు, అనగా వాణ్ని చంపినారని అర్థము. Go about your * లేచిపో. నీపనికి నీవుపో. he went about his * వాడిపనికి వాడు పోయినాడు.

Busk, busk, *n.s.* బిగువుబద్ద, అనగా జాతిస్త్రీలు బిగువుగా వుండడమునకై ముందరతట్టున్ను వెనకతట్టున్ను నడుముకు దోపి కట్టుకునే తిమింగిలపు యెముకతో లేక వుక్కుతో చేసినబద్ద.

Buskin, busk'in, *n.s.* నాటకము ఆడే వేషగాండ్లు తొడుక్కునే ఒక తరహా బూట్సు. Buskined యీ బూట్సు వేసుకొన్న.

Buss, buss, *n.s.* (Shakespeare, and Spenser. F. Q. 8.10.46.) a kiss ముద్దు, యిది నీచశబ్దము. a boat for fishing & c. చేపలుపట్టే వాండ్ల పడవ. or Omnibus యిరువైమంది కూర్చుండ తగిన కూలి బండి.

To Buss, buss, *v.a.* (Shakespeare, and Spenser) To kiss ముద్దు పెట్టుట.

Bust, bust, *n.s.* అర్ధాకృతి ప్రతిమ. అనగా తల మొదలుకొని రొమ్ములమట్టుకు చేసిన రాతి ప్రతిమ.

Bustard, bus'tard, *n.s.* ఒకతరహా అడవికోడి, దీన్ని బట్టమేకపక్షి అంటారు.

To Bustle, busle, *v.n.* దడబిడలు చేసుట, గడిబిడి చేసుట.

Bustle, busle, *n.s.* గలభ, అల్లరి, సందడి, దడబిడలు, గడిబిడి. or lady's plumper పిరుదు దిండు, పిరుదులు గొప్పగా అగుపడడమునకై స్త్రీలు పిరుదుకు కట్టుకొనే దిండు.

Busy, bis'y, *adj.* పనిగావుండే. I am * just now నేను యిప్పుడు పనిగా వున్నాను. he is a * fellow or impertenant వాడు అధిక ప్రసంగి.

To Busy himself, *v.n* పనిగావుండు, పని పెట్టుకొనుట. he busied himself పనిగావుండెను. he stayed at home and busied himself in arranging his books పూరికె యింట్లో వుండినందున పుస్తకములు సవరించడమనే పని పెట్టుకొన్నాడు.

Busy, body, bis'y-bod-y, *n s.* అధిక ప్రసంగి, పరుల జోలికి పొయ్యేవాడు.

But, but, *conj.* అయితే, గాని, వినా, గాక, తప్ప, మాత్రము. there are * three men there అక్కడ ముగ్గురే వున్నారు. I called him but he did not come నేను వాణ్ని పిలిచినాను అయితే వాడు రాలేదు. నేను వాణ్ని పిలిచినాను గాని వాడు రాలేదు. You cannot * know this యిది నీకు తెలియక వుండనేరాదు. But that you are my brother I should have been very angry at this నీవు నా తమ్ముడు కాకుంటే యిందును గురించి నీ మీద నాకు నిండా కోపమువచ్చును. he has * one child వాడికివుండేది ఒకటే బిడ్డ. Be * advised, and I will settle the matter చెప్పినట్టువింటే ఆ సంగతిని పరిష్కారము చేస్తాను. It is * right to

tell him దీన్ని వాడితో చెప్పడము న్యాయమే. there is no doctor here * him యిక్కడ అతడు వినాగా వేరే వైద్యుడు లేడు. nobody * him said so వాడు కాకుండా మరియెవరున్ను చెప్పలేదు. there is no doubt * he will pay the money వాడు ఆ రూకలను చెల్లిస్తాడనడానకు సందేహము లేదు. he will not do it * at home యింట్లో గాక మరియెక్కడ చేయడు. I never go there * I meet him నేను యెప్పుడు పోయినా వాడు వుంటాడు. there was not a fruit * he ate it వాడు తినని పండు లేదు. In one hundred, ninety nine is the last * one నూటికి తొంభై తొమ్మిది ఒకటి కాక కడాపటిది. nothing * this యిది గాక మరేమిన్ని లేదు. I know nothing * this యింతకు మించి నేనేమి యెరుగను. I cannot * be astonished at your conduct నీవు చేసినదానికి నేను ఆశ్చర్య పడవలసిందే గాని వేరే లేదు. all * he వాడు తప్ప కడమ అందరున్ను. he did not come * just now యిదివరకున్ను రాలేదు యిప్పుడే వచ్చినాడు. he arrived * yesterday వాడు నిన్ననే వచ్చి చేరినాడు. who knows * they are brothers వాండ్లు అన్నదమ్ములేమో. he was no sooner dead but they carried him away చావగానే వాణ్ని యెత్తుకొని పోయినారు. * for him I should have died వాడు లేకుంటే, or లేకపోతే నేను చత్తును. * yet అయినప్పటికిన్ని. అయినా. who is a liar * he that denieth that Jesus is the CHRIST ? ఆ యేసు దేవుడు కాడన్న అబద్ధికుడే అబద్ధికుడు. 1 John 2. 22.

Butcher, bŭt'chĕr, *n. s.* కటికవాడు, కసాయివాడు. he is a perfect * i. e he is cruel పరమ ఛండాలుడు. Butcher's meat కసాయివాడు అమ్మే మాంసము. (యిందువల్ల పశువులుగాని చేపలుగాని కావని భావమౌతున్నది.)

To Butcher, bŭt'chĕr, *v. a.* గొడ్డువలె చంపుట, పశుప్రాయముగా చంపుట, వధ చేసుట.

Butcher bird, *n. s.* (the hargila or adjutant) బెగ్గురుకొంగ అనేపక్షి.

Butchered, *adj* పశుప్రాయముగా చంపబడ్డ, వధ చేయబడ్డ.

Butchery, *n. s.* కటికతనము. వధ. హత్య. సంహారము. at night a dreadful * took place రాత్రి వేళ అఘోరమైన హత్య జరిగినది. or butcher's shop కసాయివాడి అంగడి.

Butea, *n. s.* the name of a tree మోదుగచెట్టు, కింశుకము. (it has a bright scarlet flower).

Butler, but'lĕr, *n. s.* బొట్లరు, పుగ్రాణపువాడు. అన్నపానాదులు విచారించే పెద్దపనివాడు, సారాయి కొట్టుమీద వుండేవాడు.

Butt, butt, *n. s.* of a gun తుపాకియొక్క కుండా. or mark గురి, లక్ష్యము. he is the * of misfortune ఆపదకు ఆలయమైనవాడు, పాత్రమైన వాడు. యిరవైనవాడు. he was made the * of ridicule or he was their * వాణ్ని యెగతాళిపట్టించినారు. of a spear కుప్పె. అనగా యీటె కర్రయొక్క అడుగుకుప్పె. the back end of a Beam పిరుదు, అనగా దూలముయొక్క వెనకటి మొన. or a cask నూటయిరువై యారు గాలములుపట్టే పీపాయి. or measure యెనిమిది మణుగులు. దీన్ని సాగ్ మంటారు. In tumbling down he came full butt against me కాలుజారి నామీద వచ్చి పడిపోయినాడు.

To Butt, butt, *v. a.* కుమ్ముట, కొమ్ములతో పొడుచుట, ఢీకొట్టుట. the goat butted at me మేక కుమ్మవచ్చినది the goat butted him into the ditch ఆ మేక వాణ్ని పొడిచి కాలవలో తోసినది. many roads * down upon this యీ బాటకు నానా దోవలు అడ్డముపడ్డవి.

Buttend, *n. s* of a spear. యీటెయొక్క అడుగు కుప్పె.

Butter, but'tĕr, *n. s.* వెన్న. a pat of * వెన్న ముద్ద. melted or clarified * (ghee) నెయ్యి. ఘృతము. or flattery ఖుషామదు, యిది తుచ్ఛ ప్రయోగము.

To Butter, but'tĕr, *v. a.* వెన్న చరుముట. buttered bread వెన్న చరిమినరొట్టె.

Butter boat, *n. s.* ఒకతరహాగిన్నె.

Buttercup, *n. s.* ఒకతరహా పుష్పము.

Butterfly,, but'tĕr-flȳ *n. s.* ఆకుచిలక, సీతాకోక చిలక.

Buttermilk, but'tĕr-milk, *n. s.* మజ్జిగ.

Butterpot, *n. s.* వెన్నపెట్టే ఒకతరహాగిన్నె.

Butter-teeth, *n. s.* ముందుపండ్లు. మునిపండ్లు.

Butterwoman, *n. s.* గొల్లది.

Buttery, but'tĕr-y, *n. s.* వుగ్రాణము, ఆహారములు పెట్టే వుగ్రాణము.

Buttery, but'tĕr-y, *adj.* greasy జిడ్డైన

Buttock, but'tock, *n. s.* ముడ్డి, పిరుదు, పిర్ర. the buttocks నితంబము, శ్రోణి.

Button, buttn, *n. s* బొత్తాము, గుండి. or bud మొగ్గ.

To Button, buttn, *v. a.* బొత్తాము తగిలించుట, గుండి తగిలించుట. he buttoned his coat చొక్కాయ బొత్తాములను తగిలించుకొన్నాడు. unbuttoned బొత్తాములు తీసివేసిన, he unbuttoned his coat చొక్కాయ గుండీలను తీసివేసినాడు.

Buttonhole, buttn'hōle, *n. s.* బొత్తాములు తగిలించే రంధ్రము.

Buttress, but'tress. *n. s.* ఆండగోడ, ముట్టుగోడ.

Butyraceous, bū-ty-rā'shus. *adj* ఘృతసంబంధమైన

Buxom, bux'om, *adj.* ముద్దుగా వుండే, రసికత్వము గల. a * lass సొగసైన పడుచు.

Buxomness, *n. s.* సరసత, రసికత, ఉల్లాసము.

To Buy, bȳ, *v. a.* కొనుట, తీసుట. I bought him off లంచమిచ్చి వాణ్ని తప్పించినాను. they bought over my witness నా సాక్షులను లంచమిచ్చి లోపరచుకొన్నారు.

Buyer, bȳ'ĕr, *n. s.* కొనేవాడు.

Buzz, buzz, *n. s.* ఝుంకారము, ఝుం అనడము the * of bees తేనె యీగెల ఝుంకారము. a whisper గుసగుస. of a crowd గొలగొల, కలకలము. Report పదంతి.

To Buzz, buzz, *v. n.* ఝుంకారము చేసుట, ఝుం మనుట, దోమలు కూసుట.

To Buzz, buzz, *v. a.* to spread వ్యాపింపచేసుట, రట్టుచేసుట, రవ్వచేసుట. they buzzed this through the town దీన్ని వూరంతా రట్టుచేసినారు. ప్రసిద్ధము చేసినారు; విత్తినారు.

Buzzard, buz'zard. *n. s.* ఒకతరహా గూబ, యిది శవమునున్ను మలమునున్ను తినేటిది. a mean sort of hawk ఒక తరహా దిక్కుమాలిన డేగ. or a dunce మూఢుడు, జడుడు, కుంఠుడు.

Buzzed abroad, *adj.* రట్టుచేయబడ్డ, రచ్చైన, పదంతిగావుండే, ప్రచురము చేయబడ్డ.

Buzzing, *n. s.* ఝుంకారము, ఝుం మనడము.

By, bȳ, *prep.* వల్ల, చేత, నుంచి, గుండా, ద్వారా, దగ్గెర, ఒద్ద, చొప్పున. ప్రకారము. It was five feet * three అది పొడుగు అయిదు అడుగులు వెడల్పు మూడు అడుగులు వుండెను. he multiplied the number by four ఆ సంఖ్యను నాలుగింట గుణించినాడు. * whom is this poem, * Valmīke యీ కావ్యము యెవరుచెప్పినది. వాల్మీకి చెప్పినది. Take warn * him వాడిగతిచూచి నీవు జాగ్రత్తగా వుండు. he was sitting * her దానివద్ద కూర్చుండినాడు. the money I have * me నావద్ద వుండే రూకలు. I came * his house వాడి యింటి మీదుగా వస్తిని. he went * me నేను యిక్కడ వుండగా యిట్లా పోయినాడు. he was * birth a bramin వాడు జన్మతః బ్రాహ్మణుడు. he took me * the hand నా చెయ్యి పట్టుకొన్నాడు. he pulled the cow * the tail ఆ యావును తోక పట్టియీడ్చినాడు. he effected this * stratagem దీన్ని వుపాయము మీద సాధించినాడు. I effected this * means of my brother దీన్ని నాయన్న గుండా నెరవేర్చితిని. he entered * force బలాత్కారముగా చొరబడ్డాడు. * our law he must die మనచట్టప్రకారము వాడు చావవలసినది. I called him * name వాణ్ని పేరుపెట్టి పిలిచినాను. I know him * name వాడి పేరుమట్టుకు నాకు తెలుసును. his brother * name Ramaya రామయ్య అనేపేరుగల వాడిఅన్న. he sent the letter * post ఆ జాబును తపాలు మార్గముగా పంపినాడు. * what road will you go? నీవు యేతట్టు పోదువు. will you go * water or * land? నీళ్లమీద పోతావా లేక గట్టుమార్గముగా పోతావా. the cloth dried * the heat యెండకు బట్ట ఆరినది. I came here * his desire అతని వుత్తర్వు ప్రకారము యిక్కడికి వస్తిని. she was with child * him అది అతనికి గర్భమైనది. I swear * thee నీయాన. నీతోడు. he swore * God he would do this దీన్ని చేస్తానని దేవుడి మీద వొట్టు పెట్టుకొన్నాడు. he cursed me * his gods నా దేవతలు నిన్ను చెరుపుదురుగాక అన్నాడు. (1 Sam. XVII. 43.) It will be finished * (or before) the end of the month యీ నెలసరికి ముగుసును. * the time you arrive నీవు చేరేటప్పటికి. I made the box * the pattern ఆ పెట్టెను మాదిరి ప్రకారము చేసినాను he drank the water * measure వాడు నీళ్ళను కొలతగా తాగినాడు. he fell * the sword కత్తి వరుకుబడి చచ్చినాడు. he fell by me నా పక్కన పడ్డాడు. by writing to

him వాడికి వ్రాసినందున. * day light పగలు. he entered * day light పగలు వచ్చినాడు. * design ప్రయత్న పూర్వకముగా he came * night రాత్రి వచ్చినాడు, వచ్చి చేరినాడు. * night fall the people had all arrived సాయంకాలానికి అందరు వచ్చి చేరినారు. they will have arrived * this or * this time వాండ్లు యీ వేళకు చేరివుందురు. * profession he is a carpenter వాడివృత్తి వడ్లపని. * reason of these debts యీ అప్పులవల్ల. * all means అన్ని విధాల, ముఖ్యముగా, * all the circumstances అన్ని విధాల. day * day దినక్రమేణ, దినానికిదినము. he comes there day * day ప్రతిదినము అక్కడికి వస్తాడు. Two * two యిద్దరిద్దరుగా, రెండేసిగా. they arrived one * one ఒకరొకరుగా వచ్చి చేరిరి. Let them go one * one వాండ్లను ఒకరొకరినిగా పోనియ్యి. little * little కొంచెము కొంచెముగా, step * step అడుగడుగు. step * step or * degrees he became a learned man వాడు క్రమేణ పండితుడైనాడు. month * month they receive their wages నెలనెలకు సంబళము తీసుకొంటారు. he wrote it down word * word మాటకుమాట వ్రాసుకొన్నాడు. they were reckoned * thousands వేలకొలదిగా యెంచబడ్డవి. We must do as we would be done * ఒకరు మాకు చేయవలెనని యెట్లా కోరుతామో మనము ఒకరికి అట్లాచేయ వలసినది. * chance I saw him ఆకస్మికముగా అతన్ని చూస్తిని. he was * himself వాడు వొంటిగా వుండెను. I came * myself నేను వొంటిగా వస్తిని. he is older than me * four years నాకంటే వాడు నాలుగేండ్లు పెద్ద. they are brothers and * consequence they must know each other వాండ్లు అన్నదమ్ములు అయినందువల్ల ఒకరిని ఒకరు యెరిగి వుండవలసినది. he got it * heart అది వాడికి కంఠపాఠముగా వచ్చును, ముఖస్థముగా వున్నది. * right he would be king న్యాయప్రకారము వాడు రాజుకావలెను. * turns మార్చి మార్చి. * my watch it is four నా గడియార ప్రకారము నాలుగు గంటలు. * this time twelve months యిది మొదలుకొని సంవత్సరములోగా. at a house hard * నిండాసమీపముగా వుండేయింటిలో. this is harder * far దానికంటే యిది నిండా ప్రయాస. I will stand * you నీకు నేను వున్నాను.

By, bȳ, *adv.* దగ్గెర, సమీపాన, కడగా. were you * at the time? నీవు అప్పుడు వుంటివా. I was * నేను దగ్గెరవుంటిని. how did you come * this? యిది నీకు యెట్లావచ్చినది. the time is gone * సమయము మించిపోయినది. to lay * దాచిపెట్టుట, యెత్తిపెట్టుట. they set him * అతణ్ని వుపేక్ష చేసినారు. put it * దాచిపెట్టు. * and * కొంత సేపులో, కాస్తకాలే, తరువాత.

By-blow, *n. s.* మరుగుదెబ్బ, దొంగదెబ్బ. అనగా దొంగతనముగా పుట్టినబిడ్డ.

By-by, *n. s.* (bullaby) జోజో, చిచ్చి, లాలి, అనే మాటలు.

By-corner, *n. s.* ఒకమూల, దాగేస్థలము.

Bye, *adj.* మరుగైన, by a * way మరుగుదారిన. by the * ఓహో నాకుజ్ఞాపకము వచ్చినది.

Bye-ends, *n. s.* దొంగయుక్తి, స్వలాభము, స్వప్రయోజనము.

By-gone, *adj.* గతించిన. In * times గతించిన కాలములో.

By-lane, *n. s.* ఒక మూలగావుండేసందు గొంది.

Bylaw, bȳ'law, *n. s.* వారి వారిలో వుండే సంప్రదాయము, నిబంధన, ఆచారము, వాడిక, సాంగ్యము, కట్టుబాటు.

By-path, *n. s.* అడ్డబాట, యెడదారి, దొంగదోవ.

By-play, *n. s.* కపటము, కుత్సితము, కుయుక్తి. In this letter he made some * యీ జాబులో కొంత అన్యాపదేశముగా వ్రాసినాడు.

By-road, *n. s.* అడ్డదోవ, మరుగుదారి, దొంగదోవ.

By-room, bȳ'rûm, *n. s.* మరుగుగా వుండే అర, దొంగ అర.

By-stander, bȳ'stand-ĕr, *n. s.* దగ్గెర వుండేవాడు, పక్కనవుండేవాడు, సాక్షి. or others పరులు, లోకులు, మధ్యస్థులు.

By-street, *n. s.* ఒక గొందిలో వుండే వీధి.

By-way, *n. s.* అడ్డదోవ, మరుగుదారి, దొంగదోవ.

By-word, bȳ'wurd, *n. s.* సామెత, పొడుపుడుమాట. Tippoo has become a * among Hindus for a tyrant హిందువులలో క్రూరుడు అనడమునకు టీపు అని పేరు పోయినది, అనగా వీడు రెండో టీపు అంటే క్రూరుడని భావము.

C. అనగా Christ. BC. అనగా Before Christ క్రీస్తు పుట్టక మునుపు.

Cab, cab, *n. s.* i. e. Cabriolet ఒక తరహా వొంటి గుఱ్రపుబండి, or measure కొలత. యిది యింగ్లీషు శబ్దము కాదు, బైబిలులో మాత్రము ప్రయోగించబడి వున్నది.

Cabal, ca-bal', *n. s.* బందుకట్టు, కుట్ర, దురాలోచన. they joined in one * వాండ్లందరున్ను ఒక చెయ్యిగా వుండిరి.

To Cabal, ca-bal', *v. n.* కుట్రచేసుట, దురాలోచన చేసుట.

Cabala, *n. s.* or Cabalas, the Jewish secret art యెహూది వాండ్లలో పరంపరాగత ఇతిహాస సముచ్చయము, పరంపరగా వచ్చే గుప్తమైన ఐతిహ్యము.

Cabalist, cab'al-ist, *n.s.* యెహూది వాండ్ల యొక్క గుప్తవిద్య తెలిసిన పండితుడు, గుప్తమైన ఐతిహ్యములు తెలిసిన పండితుడు.

Cabalistic, cabalistical, cab-al-is'tic-al, *adj.* గుప్త, గుప్తమైన, గూఢార్థముగల, అతిమర్మమైన.

Cabbage, cab'bage. *n. s.* కోసుకూర.

To Cabbage, cab'bage, *v. a.* అపహరించుట, దొంగిలించుట, దర్జీ కత్తిరించడములో గుడ్డ తునకలు దొంగిలించుట.

Cabin, cab'in, *n. s.* చిన్నగుడిసె, వాడలో ఒక అర. the state * వాడలో భోజనశాల.

Cabinet, cab'in-et, *n. s.* a set of drawers బీరువ, అల్మారా. or chamber శృంగారమంటపము. * council రాజు యొక్క అంతరంగసభ. the * మంత్రులు, అంతరంగులు. a * minister అంతరంగుడైన మంత్రి. * edition of a book చిన్న పుస్తకము. * maker ముచ్చటైన వడ్లపని చేసే వాడు.

Cable, cable. *n. s.* అమారు, లంగరు తాడు, మోకు, మనిషి తొడ లావంత తాడు. a chain * లంగరు తాటికి బదులుగా లంగరుకు వేసే యినుపగొలుసు. a leather * వారితా One cable's length అనగా 800 అడుగులు.

Caboose, *n. s.* (a fire place, a stove) కుంపటి. a cook room వంటయిల్లు, కుశిని.

Cabriolet, *n. s.* ఒక తరహా వొంటిగుఱ్రపుబండి.

Cachew, *n. s.* or Cushoo-nut, ముంతమామిడి జీడిమామిడి. the kernals of the cushoo-nut ముంతమామిడిపప్పు.

Cachexiae, *n. s.* సన్నిపాతము, కాశిరోగాలు.

To Cackle, cackle, *v. n.* కోళ్లు కాతులు అల్లరిగా అరుచుట, తెల్లవారిఝాముున కూసే కూత కాదు. there were a dozen women cackling there అక్కడ పది మంది స్త్రీలు గొలగొల మాట్లాడుతూ వుండిరి. he will not stop his cackling వాడు అరవడము మానడు.

Cackle, cackle, *n. s.* కూత, అరవడము.

Cacophony, ca-cof'o-ny, *n. s.* వ్యంగ్యమైనధ్వని, అపశబ్దము, అపస్వరము.

Cacodemon, *n. s.* దుష్టభూతము, ప్రేతము, పిశాచము, దయ్యము.

Cactus, Indicus, the prickly pear & c. నాగజెముడు చెట్టు.

Cadaverous, ca-dav'e-rus, *adj.* పీనుగ ముఖము వద్ద, నెత్తురు చచ్చిన, పాలిన, పీనుగకంపుకొట్టే.

Caddy, or tea-caddy, *n. s.* శృంగారమైన తేయాకు పెట్టె.

Cadence, ca'dence, *n. s.* స్వరము యొక్క మూర్ఛన, అవరోహణము. or tone స్వరము, శయ్య. the * of this poem is very soft యీ కావ్యము యొక్క శయ్య నిండా మృదువుగా వున్నది.

Cadet, ca-det', *n. s.* దండు యొక్క ఉద్యోగములో ప్రవేశించిన కొత్త ఉద్యోగస్థుడు, ఫ్రెంచి భాషలో చిన్నవాడు అనే అర్థము యీ అర్థము యింగ్లీషులో లేదు.

Cadger, *n. s.* నాటు పురములోను ఏ సరుకు మొదలైనవి తెచ్చి అమ్మే కావడివాడు.

Cadi. ca'di, *n. s.* (meant for Kazi.) కాజీ తురక న్యాయాధిపతి.

Cadjan, *n. s.* (Indian word for palm-leaf) తాటాకు Anderson's Tamil grammer says this word is probably of Portuguese origin.

Caduceus *n. s.* దండము. Mercury's wand or snaky staff దేవదూత యొక్క సర్పయుక్తమైన దండ విశేషము.

Cæsar, *n. s.* రోమదేశపు ఒక రాజు పేరు. Cæsarian or Cæsarean operation గర్భిణి యొక్క గర్భమును ఛేదించి బిడ్డను బయటికి తీసే శస్త్రము.

Cæsura, ce-zu'ra, *n. s* ఛందశ్శాస్త్రములో, యతి, విశ్రమ స్థానము.

Cæteris paribus, ఉత్తరోత్తర సమములయిన పక్షమునందు See Ceteris.

Caftan, caf'tan, *n. s.* తురకలు వేసుకొనే ఒక తరహా చెల్లా.

Cag, cag, *n. s.* నాలుగైదు గాలనులు పట్టే చిన్న పీపాయి.

Cage, cāge, *n. s.* పంజరము. for beasts బోను. they caught the tiger in a trap and kept him in a * ఆ పులిని బోనులో పట్టి మరిఒక బోనులో పెట్టి సాకినారు.

To Cage, cāge, *v. a.* గూటిలో పెట్టుట, గూటిలో విడుచుట.

Caison, cās-sŭn', *n. s.* తుపాకి మందుతోనున్ను గుండుతోనున్ను నిండవుండే పెట్టె.

Caitiff, cā'tiff, *n. s.* దొంగ, దొంగగొడ్డు, పాడు జాడ, దౌర్భాగ్యుడు. where is the fox? have you found the * నక్క యెక్కడ, ఆ దొంగ గొడ్డు చిక్కినదా.

To Cajole, ca-jōle', *v. a.* వంచించుట, మోసపుచ్చుట, బుజ్జగించుట, పుసలాయించుట.

Cajolery, *n. s.* వంచన, మోసము, బుజ్జగింపు.

Cake, cāke, *n. s.* పేరాటము, పిండివంట, అపూపము, మిఠాయి. a * of wax మయినపు అడ. a * of copper రాగిబిళ్ల. a * of tamarind చింతపండు అడ. a * of colour వర్ణపు బిళ్ల, వర్ణపు ఖడ్డ. oil * or linseed oil * గానుగ పిండి the residue of the seed of the Bassia longifolia యిప్ప పిండి. a * of cowdung పిడక. the blood formed a * over the wound ఆ పుంటిమీద నెత్తురు గెడ్డకట్టుకొన్నది. పక్కు కట్టుకొన్నది. or fool వెర్రి ముకము.

To Cake, cāke, *v. n.* పేరుకొనుట, ముద్దకట్టుకొనుట, గెడ్డకట్టుకొనుట.

Calabash, *n. s.* సొరకాయ బుర్ర, దొన్నె. or gourd. సొరకాయ బుర్ర.

Calacca, *n. s.* a fruit కలివెకాయ, కలివెపండు.

Calamanco, cal-a-mang'cō, *n. s.* ఒక తరహా కంబళి.

Calamine, cal'a-mīne, *n. s.* తుత్తునాగమువంటి ఒక లోహము, మయిలుతుత్తము. See Ainslie Vol: I. p. 576.

Calamitous, ca-lam'i-tus, *adj.* దౌర్భాగ్యమైన, దుఃఖకరమైన, ఆపదైన.

Calamity, ca-lam'i-ty, *n. s.* ఆపద, అపాయము, దౌర్భాగ్యము, యిడుము, గండము.

Calamus, cal'a-mus, *n. s.* sweet flag వస.

Calash, ca-lash', *n. s.* ఒకతరహా చిన్న బండి.

Calathus, *n. s.* కలశము, దొన్నె.

Calcareous, cal-cā're-us, *adj.* నిగురమయ్యే, భస్మమయ్యే, సున్నమయ్యే. * particles నిగురు, భస్మము.

Calcedony, *n. s.* యొక్రవిస్ఫటికము.

Calcination, cal-ci-nā'shon, *n. s.* భస్మము కావడము, సున్నము కావడము, నిగురు కావడము. by * the stone became lime రాయి కాలి నిగురై సున్నమౌతున్నది.

To Calcine, cal-cīne', *v. a.* Calcinate భస్మము చేసుట, సున్నము చేసుట.

To Calcine, cal'cīne', *v. n.* భస్మమౌట, సున్నమౌట.

To Calculate, cal'cū-lāte, *v. a.* లెక్క బెట్టుట, యెంచుట, గణించుట. or to suppose తలుచుట, యెంచుట. I calculated on your going there నీవు అక్కడికి పోయినావనుకొన్నాను. you may safely * upon getting this యిది దొరుకునని నీవు స్థిరముగా నమ్మవచ్చును. this behaviour is calculated to displease them యీ నడత వాండ్లకు అసహ్యము పుట్టడానకు యోగ్యముగా వున్నది. his medicine is calculated to do you good యీ మందు నీకు అనుకూలము చేయడానికి తగి వున్నది. this house is ill calculated for a school యీ యిల్లు పల్లె కూటమునకు తగి వుండలేదు.

Calculation, cal-cū-lā'shon, *n. s.* లెక్క, యెన్నిక. or estimation మతింపు, యెన్నిక, వుద్దేశము.

Calculator, cal'cū-lāt-or, *n. s.* యెంచేవాడు. he is an expert * వాడు బాగా తీరిన గణికుడు.

Calculous, cal'cū-lus, *adj.* రాళ్ల సంబంధమైన. * secretions సంభవించిన రాయి, అనగా మూత్రద్వారములో అడుచుకొనే రాయి.

Calculus, *n. s.* the disease మూత్రకృచ్ఛ్ర రాయి. in mathematic మహాగణితములో వచ్చే ఒక పదము.

Caldera, *n. s.* (Pandanus Odoratissimus, a very common plant) కేతకి, మొగిలి చెట్టు. of which the female is గొజ్జంగి.

Caldron, cāl'dron, *n. s.* నీళ్లుకాచే బాన, కాగు, కొప్పెర, కడాయి, అండా.

Caledonia, *n. s.* Scotland అనే దేశమునకు కావ్యనామము.

Caledonian, cal-e-dō'nyan, *n. s.* A Scotchman. స్కాట్లండు దేశస్థుడు.

Calender, cal'en-dĕr, *n.s.* పంచాంగము. a list of criminals ఖైదీల పట్టీ. or mercer పట్టుఅమ్మే వర్తకుడు. or Fakeer బైరాగి.

To Calender, cal'en-dĕr, *v.a.* శంకుచేసుట, ఘట్టన చేసుట

Calends, cal'ends, *n.s.* రోమను దేశస్థులలో ప్రతి మాసము యొక్క మొదటి తేది.

Calenture, cal'en-tûre, *n.s.* ఒక తరహా జ్వరము.

Calf, câf, *n.s.* దూడ, ఆవు దూడ, గిత్త. a bull * కోడె దూడ. a buffalo * యెనప దూడ. a cow in * చూటి ఆవు. a book bound in * దూడ తోలుతో బైండు కట్టిన కాకితపుస్తకము. a block head ఐడుడు తెలివి మాలిన వాడు. * of the leg పిక్క జంఘ.

Caliber, Calibre, cal'i-bĕr, *n.s.* కొలత, ప్రమాణము, అధికారము, of a cannon ఫిరంగినోటి కొలత. of superior * ఘనమైన. a man of superior * అంశ పురుషుడు. మహా పురుషుడు. a man of that * ఆ పాటి మనిషి అంతటి వాడు.

Calico, cal'i-cō, *n.s.* చీటి గుడ్డ.

Calif, Caliph, câ'lif, *n.s.* ఖలీఫ, తురకలలో సేనాధిపతి.

Caligraphy, ca-lig'ra-fē *n.s.* ముత్యాలమువంటి అక్షరము, సొగసైన వ్రాలు.

Calipers, or **Callipers,** cal'li-pĕrs, *n.s.* పిరంగి నోరుకొలిచే కంబాసు.

To Call, câll, *v.a.* పిలుచుట కూసుట. to denominate పేరు బెట్టుట, అనుట, చెప్పుట. nothing took place that you could * injustice అన్యాయమన్నది యేమిన్ని సంభవించ లేదు. what do you * this in Telugu? తెనుగులో దీనికి పేరేమి. the head farmers are called Reddis పెద్ద కాపులు రెడ్లు అనబడతారు. he calls me his mother వాడు నన్ను తల్లి అంటాడు. he brought me a jumkhan (as rug) as it is called జంఖానా అనే ఒకటిని నాకు తీసుకొని వచ్చినాడు. he called me నన్ను పిలిపించినాడు, రప్పించినాడు. she called me names నన్ను తిట్టింది. he called a council about this యిందునగురించి సభకూర్చి ఆలోచించినాడు. * him అతణ్ని రమ్మను, అతణ్ని పిలువు. he called for me నన్ను రమ్మని చెప్పినాడు. he called for the accounts లెక్కలు తెమ్మన్నాడు. he called a meeting సభ కూర్చినాడు. I * you to witness that he did this వాడు యీపని చేసినది నీవు యెరిగివుండు దానికి నీవు సాక్షి. the ship called at Madras on her way to Calcutta ఆవాడ కలకత్తాకు పోవడములో చెన్నపట్టణపు రేవుకు పోయినది. I called him back to life వాణ్ని మళ్లీ బ్రతికించినాను. I will * for you at your house మీ యింటికి వచ్చి నిన్ను పిలుచుకొని పోతాను. to call for పిలుపించుట, తెమ్మని అజ్ఞాపించుట. he calls for you అతడు నిన్ను పిలుస్తాడు. he called for help రక్షించమని అరిచినాడు. he called the book in ఆ పుస్తకము మీద ఐరువెత్తి పెట్టి అడిగేటట్టు చేసినాడు. he called his debts in తనకు యివ్వవలసిన అప్పును వాండ్లు వాండ్లు చెల్లించి వేయ వలసిన దని ప్రకటన చేసినాడు. to call in old coin పాత నాణ్యమును కరిగి వేసుట. I called his account in question వాడి లెక్కనుగురించి సందేహించినాను. when he was beaten he called out కొట్టేటప్పుడు అరిచినాడు. when I * this to mind నేను దీన్ని జ్ఞాపకము చేసుకొన్నప్పుడు. to call out in a duel కాల్చుకొని చత్తాము రమ్మని పిలుచుట. they called out upon him అతణ్ని కూకలు పెట్టినారు, చీవాట్లు పెట్టినారు. to * over or examine పట్టీ ప్రకారము ఝడ్తీ చూచుట. I called him to account for his conduct నీవు చేసిన పనికి సమాధానము చెప్పుమని అడిగినాను. God called him to light దేవుడు వాణ్ని భూమిలో పుట్టించినాడు. I called him up వాణ్ని నిద్ర లేపినాను. I called the dogs off పయి బడకుండా కుక్కలను యివతలికి పిలిచినాను. they called upon him to do this దీన్ని చేయమని వాణ్ని వేడుకొన్నారు. I * upon you to answer this దీనికి నీవు జవాబు చెప్పవలసినది. I * upon or defy you to prove this దీన్ని నీవు రుజువు చేయగలవా, దీన్ని నీవు రుజువు చెయ్యగలవా చూతాము. when you go there you had better call on my brother నీవు అక్కడికిపోతే మంచిది మాఅన్నను పోయిచూడు. I called upon God to help me నన్ను రక్షించుమని దేవుణ్ని ప్రార్థిస్తిని. to * upon (pay a visit) దర్శనమునకు పోవుట, I called upon him this morning నేను తెల్లవారి అతని దర్శనమునకు పోయినాను. am I called upon to pay the money? ఆ రూకలను చెల్లించవలసిన భారము నాదా?

Call, câll, *n.s.* పిలుపు. I heard his calls వాడు కేకలువేసి పిలవడము విన్నాను. or occasion అక్కర. you had no * to do this దీన్ని చేయడమునకు నీకు యేమి పట్టినది. or visit దర్శనమునకు పోవడము. he passed his morning in calls వారికి తెల్లవారి అంతా దర్శనమునకు పోవడముతో సరిపోయినది. he came at a * పిలవగానే వచ్చినాడు. I made a * upon him for the money ఆ రూకలను యిమ్మని వాడిన్ని తగాదా చేసినాను. these two birds have different calls యీ పక్షికూత వేరు. ఆ పక్షికూత వేరు. he went to obey a * of nature: or he went to the necessary మలబాధకు పోయినాడు.

Callat, cal'iet, *n.s.* వేశ్య, లంజ.

Called, *adj.* పిలిచిన, పిలవబడ్డ.

Callender, *n.s.* See Callendar.

Calligraphy, *n.s.* అందమైన వ్రాలు, ముత్యాలము వంటి అక్షరములు.

Calling, câll'ing, *n.s.* పిలవడము. or employment వుద్యోగము, వృత్తి, పని.

Callipash, and Callipee, *n.s.* తాబేలు మాంసముతో చేసిన అపోరములు.

Callipers, cal'li-pĕrz, *n. s.* వకతరహా కుంబాసు.

Callipigis, Calipygis, నితంబిని నితంబవతి.

Callosity, cal-los'i-ty, *n. s.* కాయ, కిణము, నొప్పి లేకుండా గడ్డగా కట్టుకొనివుండే మాంసము.

Callous, cal'lus, *adj.* కాయకాచిన, కొరడుబారిన. he is quite * వాడికి యెంతచెప్పినా సోకలేదు. they are quite * to all moral feeling వాండ్లు నిర్దయాత్ములై వున్నారు.

Callousness, *n. s.* కాయ కాయడము, నిశ్చింత భావము, మొండితనము, మొద్దుతనము. from the * of the skin తోలుకాయ కాచినందున.

Callow, cal'lō, *adj.* లేత, అనగా రెక్కలు మొలవని, కూనఅయిన.

Callus, *n. s.* కాయ, కిణము, తోలుమీదకాచినకాయ. నొప్పి లేక గడ్డగాకట్టుకొన్న మాంసము,

Calm, câm, *adj.* still గాలిలేని. quiet శాంతమైన, నెమ్మది అయిన. It is very * to day నేడు గాలి లేకుండా వున్నది. Then the sea was * సముద్రము అలలు లేక నిశ్శబ్దముగా వుండెను, when it grew * గాలి అడిగినప్పుడు.

Calm, câm, *n. s.* గాలిలేమి. tranquillity శాంతము, నెమ్మది, నిమ్మళము. quiet అణుకువ. అమరిక. when it fell * గాలి అడిగినప్పుడు. we had storms and calms alternately మాకు ప్రచండమైన గాలిన్ని ఆకు అడకుండా గాలి నిలిచిపోవడమున్ను యిది విడస్తే అది, అది విడిస్తే యిదిగా వుండెను.

To Calm, câm, *v. a.* to still శాంతి చేసుట, మాన్పుట. when the waves were calmed అలలు అడిగినప్పుడు. he calmed her fears దాని భయమును శాంత పరచినాడు. calm yourself శాంతి తెచ్చుకో.

Calmly, câm'ly, *adv.* serenely గాలి లేకుండా. quietly నెమ్మదిగా, నిమ్మళముగా, శాంతముగా.

Calmness, *n. s.* గాలిలేమి. or quiet నెమ్మది, నిమ్మళము, శాంతము, దమనము. he received the news of their death with * వాండ్లు చచ్చినారని విని పూరికె తొణకకుండావుండినాడు.

Calomel, cal'ō-mel, *n. s.* The native preparations of mercury are all different from calomel. One of them is రసభస్మము.

Caloric, ca-lor'ic, *n. s.* A term expressing heat ఉష్ణము, తాపమునకు మూల కారణము, అగ్నిపరమాణువు.

Calorific, cal-ō-rif'ic, *adj.* ఉష్ణకారకమైన, తాకను కలగజేసే.

Caltrops, cal'trops, *n. s.* పల్లేరుముండ్లు, పల్లేరుముండ్ల వలెచేసిన వకతరహా ఆయుధము.

Calumnrate, ca-lum'ni-āte, *v. a.* దూరుపెట్టుట, అపవాదపరచుట, నిందపెట్టుట,

Calumniator, ca-lum'ni-āt-or, *n. s.* దూషించేవాడు, దూరుపెట్టేవాడు.

Calumnious, *adj.* అపదూరైన, అపవాదమైన.

Calumniously, *adv.* అపదూరుగా, అపవాదముగా.

Calumny, cal'um-ny, *n. s.* అపవాదము, దూషణ, చాడి, కొండెము, నింద. this is a mere * పూరికె వకడిమీద దూషణగా కట్టివిడిచిన మాటలు.

Calvary, *n. s.* క్రీస్తును చంపినకొండ.

Calve, câve, *v. n.* ఈనుట, దూడవేసుట. it was calved there ఆ దూడ అక్కడ పుట్టినది. the elephant calved యేనుగు పిల్ల వేసినది. a buffalo that has calved యీనినయెనుము. a cow about to * యీనమోపుదలగావుండే ఆవు.

Calvin, *n. s.* క్రైస్తుమతములో వక గురువుపేరు. Calvinism అతనియొక్క మతము పేరు. Calvinist అతని మతస్థుడు, అతని మతమును అవలంబించిన వాడు.

Calx, calx, *n. s.* భస్మము. సున్నము.

Calyx, *n. s.* గిన్నె, ప్రమిద, అనగా ప్రమిదవలె వుండే పువ్వు గర్భము.

Cambric, căm'bric, *n. s.* వకతరహా నాణ్యమైన సన్నబట్ట. దీన్ని కేంబ్రేకు అంటారు.

Came, past tense of the verb come వచ్చిన. See To Come.

Camel, cam'el, *n. s.* ఒంటె. లొటిపిట.

Camel's gall, a drug, పావుదార అనే ఒక మందు దినుసు.

Cameleon, Camelion, *n. s.* వూసరవెల్లి, తొండ, కృకలాసము. యీజంతువుకు గడియకు ఒకవర్ణము కలుగుతున్నది గనక. he is as changeable as the* వాడికి గడియకు వకగుణము, వాడిమాట నిలకడ లేదు, అని అంటారు.

Camelopand, *n. s.* పులిలొటిపిట అనే వక జంతువు. యిది యీదేశములో లేదు.

Cameo, *n. s.* ముద్ర ఆకారమైన రాతిబిళ్లలో మలిచిన, లేక పొగరపనివలె అచ్చులో కొట్టిన రూపు.

Camera, *n. s.* A chamber గది, యిల్లు.

Camera-obscura, cam'ĕ-ra-ob-scū'ra, *n. s.* చీకటియింటిలో బయటి వస్తువులు తల్లకిందులుగా ప్రతిఫలించడము, దృష్టి విద్యా సంబంధమైన యంత్ర విశేషము, అనగా పెద్దగవ్వ, లేక, తాబేలు ఆకారముగా వక గాజువున్నది, దానిమీద సూర్యకిరణములు ప్రసరించినప్పుడు దాని యెదటవుండే అన్ని వస్తువులున్ను తలకిందుగా దాని యెదుట ప్రతిఫలిస్తున్నవి.

Camlet, cam'let, *n. s.* మేక బొచ్చున్ను పట్టున్ను కలిపి వేసిన వక తరహాగుడ్డ

Camomile, cam'ŏ-mīle, *n. s.* చేమంతి చామంతి పువ్వు. చామంతి పువ్వువంటిది అనవచ్చును.

Camp, camp, *n. s.* దండుదిగిన స్థలము, శిబిరము. they went out to battle and returned to * యుద్ధమునకు పోయి మళ్లీ శిబిరమునకు వచ్చిచేరిరి. we left our * at sun set అస్తమానవేళ దండు దిగివుండే స్థలములోనుంచి బయలు దేరినాము. the soldiers pitched their * near the tank గుంట దగ్గెర దండుదిగినది, మొకాము చేసినది.

Campaign, cam-pāu', *n. s.* a large plain ప్రశస్తమైన బయలు మైదానము. season of war దండు బైలుదేరి యుద్ధముమీద వుండే మాసములు, దండయాత్ర, దాడి. I served three campaigns with him అతనితో కూడా మూడుమాట్లు దండుకుపోతిని.

Campaigner, *n. s.* దండయాత్ర చేసేవాడు. an old * అనేక దండయాత్రలు చేసినవాడు.

Camphire, cam'fir, *n. s.* కర్పూరము.

Camphorate, cam'fŏ-rāte, *n. s* and *adj.* కర్పూర రియ్యము. కర్పూరయుక్తము.

Can, can, *n. s.* చెంబు, గిన్నె, చెయిపిడిగల పాత్ర.

Can, can. *aux. v.* గల. you * do so or you may do so నీవు చేయగలవు. నీవు చేస్తే చేయవచ్చును. how * he pay this ? వాడు దీన్ని యెట్లా చెల్లించగలడు. whom * I trust but thee ? నిన్ను తప్ప నేను యెవరిని నమ్మగలను. *they come? వాండ్లు రాగలరా. I will do what I * నాచేతనయ్యేవని చేస్తున్నాను. as much as they * వారిచేత అయినంతమట్టుకు, వారి శక్త్యనుసారము. * it be so? అది అట్లావుండునా. do what you * to assist him నీచేత అయినమట్టుకు వానికి సహాయము చెయ్యి. I cannot do it దాన్ని చెయ్యలేను. as I could not do it దాన్ని చేయలేకపోతిని గనక. then he cannot be her brother అయితే వాడు దాని అన్నగా వుండనేరడు. aannot you swim? యీదనేరవా, యీద లేవా, యీద చేతకాదా. caunot you pay the money రూకలను చెల్లించలేవా.

Canaille, ca-nāille', *n. s.* నీచులు, క్షుద్రులు, క్షుద్రమూక.

Canal, ca-nal', *n. s.* పెద్దకాలవ, తవ్వినయేరు, కోడు.

Canary, ca-nā'ry, *n. s.* యిది వక ద్వీపముయొక్క పేరు. గనుక ఆ దేశపు సారాయికి Canary అనే ఆ దేశపు పేరే వచ్చినది. Canary-bird బంగారు వర్ణముగా వుండే మధుర స్వరముగల వకపక్షి.

Cancel, can'cel, *n. s.* కొట్టివేయడము, రద్దు చేయడము.

To Cancel, can'cel, *v. a.* రద్దుచేసుట, కొట్టివేసుట, పాటాకొట్టుట. [ ] యీ గుర్తుపెట్టుట. the order was cancelled ఆహుకుము రద్దుచేయబడ్డది. a cancelled leaf రద్దు అయిపోయిన కాకితము, తోసివేయబడ్డ కాకితము.

Cancer, can'cĕr, *n. s.* in the Zodiac కటకరాశి. a disease పుట్ట, కొరకు, పుండు. he has a * in his cheek వాడికి దవడమీద పుట్ట బెట్టింది, పుట్టవలె కురుపులేచింది.

Cancerous, can'cĕr-us, *adj.* కొరుకు సంబంధమైన, పుట్ట సంబంధమైన.

Candent, can'dent, *adj.* ధావళ్యమైన, ప్రకాశమానమైన.

Candid, can'did, *adj.* నిష్కపటమైన, నిష్కళంకమైన, స్వచ్ఛమైన. this is my * opinion యిది నా స్పష్టమైన అభిప్రాయము, తిరుగుళ్లు లేక నేను చెప్పేమాట యిది. a * disposition సద్భావము. a man of * disposition సత్వసంధుడు.

Candidate, can'di-date, *n. s.* ఉమేదువారు, ఉద్యోగము కోరేవాడు, అపేక్షించేవాడు. he was a * for the employment ఆ ఉద్యోగమును కోరేవాండ్లలో వీడు ఒకడుగావుండెను. those who are candidates for heaven ముక్తిని అపేక్షించేవాండ్లు.

Candidly, can'did-ly, *adv.* నిష్కపటముగా, నిష్కళంకముగా, దాచకుండా. I * confess that I disapprove your conduct altogether నేను దాచకుండా చెప్పుతున్నాను, నీనడక యెంతమాత్రమున్ను మంచిదికాదు.

Candied, *adj.* నీళ్లతాకలకుండా పంచదారతో పక్వము చేసిన. * sugar కలకండ.

Candle, can'dle, *n.s.* వత్తి, అనగా a wax * మైనపు వత్తి. a tallow * కొవ్వుతో చేసిన వత్తి. they were not fit to hold a * to him వాడి యోగ్యతనుచూస్తే వాడికి మషాల్ పట్టడానకుకూడా వీండ్లు యోగ్యులు కారు.

Candle-light, *n.s* దీపపు వెలుగు.

Candlemass, *n.s.* రోమన్‌కేతోలిక్ వాండ్లలో వక పండగ పేరు, యిది ఫిబ్రవరినెల రెండో తారీఖున వస్తున్నది.

Candle-stick, can'dle-stick, *n.s.* దీపస్తంభము, దీపపుకెమ్మె, మైనపు వత్తి వుంచేదిమ్మ.

Candour, can'dur, *v. s.* సరళత, నిష్కాపట్యము. he had the * to confess he was wrong తాను తప్పినట్టు సరసంగా వొప్పుకొన్నాడు.

To Candy, can'dy, *v.a* పండ్లు మొదలైన వాటిని చెడిపోకుండా వుండేటట్టు చక్కెరతో పాకము చేసుట. sugar candy కలకండ.

Cane, cāne, *n.s.* బెత్తము, పేము. a * bottomed chair బెత్తము అల్లిన కుర్చీలో. the bamboo * వెదురు. sugar * చెరుకు. a walking staff చేతకర్ర.

To Cane, cāne. *n.a.* బెత్తముతో కట్టుట.

Canibal, *n s.* నరమాంసమును తినేవాడు.

Canibalism, *n.s.* నరమాంస భక్షణము.

Canine, ca-nine', *adj.* కుక్క సంబంధమైన. the * species or race కుక్కలు. his * guide అతనికి దారి చూపే కుక్క. the * teeth కోరలు.

Canister, can'is-tĕr, *n.s.* డబ్బి, ముఖ్యముగా సీసముతో చేసిన వకతరహా పెట్టె యిందులో తేయాకు, చక్కెర, తుపాకిమందు మొదలైన వాటిని వుంచుతారు. Canister-shot సన్న గుండ్లను పెట్టెలోవేశి కాల్చేదెబ్బ, దీన్ని గ్రేప్‌షాట్ అని అంటారు.

Canker, cang'kĕr, *n.s.* an eating sore తినివేసిపొయ్యే పుండు, కొరుకుడు, కుళ్లు. there was a * in the fruit ఆ పండు కొంచెము కుళ్లివుండినది. grief is a * of the heart వ్యాకులము మనసును చెరిపి వేస్తున్నది.

To Canker, cang'kĕr, *v a.* తినుట. the worm cankers the flower పురుగు పుష్పములను తిని వేస్తున్నది.

To Canker, cang'kĕr, *v.n.* చెడిపోవుట, కుళ్లుట. a heart cankered with envy అసూయ గ్రస్తమైన హృదయము.

Cannibal, can'ni-bal, *n.s.* నరమాంస భక్షకుడు, నరమాంసమును తినేవాడు, వకతరహా చెంచువాండ్లు fish are cannibals పెద్ద చేపలు చిన్న చేపలను భక్షిస్తవి, అబలస్యకు లాళినోభుషాః. స్వకుల ఖాదినో మత్స్యాః.

Cannibalism, *n.s.* నరమాంస భక్షణము.

Cannon, can'non, *n.s.* పిరంగి. Cannon-ball or Cannon-shot పిరంగి గుండు.

To Cannonade, can-non-āde', *v. a.* పిరంగులు కాల్చుట. అనగా వక వూరిమీదనైనా, లేక దండు మొదలైన వాటి మీదనైనా పిరంగులు కాల్చుట.

Cannot, can'not, *aux. v.* చేయచాలను, చేయలేను, చేయవల్లకాదు, మొదలైనవి. I * do it చేయలేను. అది నావల్లకాదు. I * do this యిది నాకువశము కాదు. He * be dead చచ్చి వుండడు. they * be brothers వాండ్లు అన్నతమ్ములు కావడము శక్యము కాదు.

Canoe, ca-nûe', *n.s.* దోనె, యూతకాయ. a single * ముష్ఠ దోనె a double * సంగడి. vulgarly a Sangaree boat.

Canon, can'on, *n. s.* సూత్రము. వాక్యము. గురుసిద్ధాంతము, మరిన్ని గురువు, ఆచారి. the holy * అనగా బైబిల్. "Canon Law is nothing; never having had any parliamentary ratification This "Judge Blackstone has publickly declared." (See Rawland Hill's letter to David Simpson. in his Life, prefixed to his Plea for Religion.)

Canonical, ca-non'ic-al, *adj.* శాస్త్రనుజాయి, ధర్మశాస్త్ర ప్రకారము, సిద్ధమైన, సౌత్ర. (as apposed to శాంత్రిక్ apocryphal) ధార్మిక, ఆషల, శాస్త్రసిద్ధమైన In * hours అమృత ముహూర్తమునందు.

Canonically, ca-nen'ic-al-ly, *adv.* శాస్త్రీయతః, శాస్త్రప్రకారము.

Canonicals, can-non'ic-als, *n. s.* పూజా సమయమందు ఆచారి తొడుక్కునే వేషము.

Canonization, can-ô-ni-zā'shon, *n.s.* వకడు చచ్చిన ఐదినములకు వాడు అంశపురుషుడని కనుక్కొని తదాదర్య వాణ్ని దేవుణ్నిగా పూజించ వలెనని, నిజాయించటము. యిది రోమనకాథొలికు మతస్థుల సంప్రదాయము.

To Canonize, can'ô-nīze, *v.a.* వాణ్ని దేవుణ్నిగా పూజించవలెనని నిజాయించుట. See Canonization.

Canonized, *adj.* దైవాంశము పొందిన. To canonize అనేమాట చూచుకో. A * saint సిద్ధ పురుషుడు. అంశ పురుషుడు, సిద్ధస్త్రీ. దేవతలు అయినట్టు ప్రసిద్ధమైన పురుషులున్ను స్త్రీలున్ను, యిదిరోమనకేథోలిక్ మతములో కద్దు. Protestant మతములో లేదు. Hoosen and Hooseyn are canonized by the Musulmans తురకలు వీరిద్దరిని దేవాంశమును పొందినట్టు అనుకొంటారు. Sankarāchāri is canonized by the Bramins బ్రాహ్మణులు శంకరాచార్యులను దేవత్వమును పొందినట్టు భావిస్తారు.

Canonship, can'on-ship, *n.s.* యిది వకతరహా మాన్యము.

Canopied, *adj.* కురాశము కట్టిన. * with boughs శాఖాచ్ఛాదితమైన, కొమ్మలచేత కప్పబడ్డ.

Canopus, *n s.* అగస్త్య నక్షత్రము. (Warren).

Canopy, can'ô-py, *n.s.* కురాశము. పందిరి. వితానము. in the * of heaven ఆకాశమునందు. there was a * of clouds over the hill మొయిలు కట్టినవి. a * of smoke ఆకాశమును ఆవరించుకొని యుండే పొగ.

Cant, cant, *n.s.* పరిభాష, పితలాటకము, సాంకేతికశబ్దము, ముచ్చట, సుద్దులు, అనగా యిల్లు అనడమునకు తిరుమాళిఘ అనడము. this is Vaishnava * రూపాయి అనడమునకు బదులుగా బటువు అనడము. this is shopkeeper's * యిది కోమటివాండ్ల యొక్క భాష. The yoga sastram is mere * యోగ శాస్త్రమంతా వట్టి సుద్దులు. Or "whining pretension to goodness" (Johnson) మాత్రిచము, యేమంటే తనదగ్గర భక్తిలేనిదై భక్తి వున్నట్టు కట్టే వేషము. In his Dictionary Johnson calls these words "mere cant": Laudanum. Fascines, Nervous, Fib, and the verb to Virgin. In the Preface to his Hymns, Wesley (Works, Vol, XIV. p. 858) says, "Here the reader will find no cant expressions." (Ainsworth explains it, Sermonis fictitii usurpatio.)

Cant, cant, *n.s.* (or Auction, Johnson.) యేలము, వేలాము.

To Cant, cant, *v.n.* or act hypocritically మాత్రిచముగా చెప్పట. యేమంటె పితలాటకము చేయడము. a canting hypocrite వేషధారి, గుణము లేనిదై గుణము వున్నట్టు చేసే పితలాటకమని. Johnson (Boswell 15 June 1784, says Don't cant in defence of savages. Hudibras (1. 2. 268) says Armed. as heralds cant, and langued, Or, as the vulgar say, sharp fanged.

To Cant, cant, *v.a.* or toss యెగరవేసుట. యెగవొత్తుట.

Cantata, can-tā'ta, *n. s.* గీత విశేషము, గంభీరగానము.

Canteen, *n.s.* దండులో సారాయి. ఆహారము మొదలైనవి అమ్మే అంగడి. or large box కోపాణము. or vessel వక పెద్దచెంబు.

Canter, can'tĕr, *n.s.* అశ్వగమనములో వక భేదము.

Cantharides, can-thar'i-dēs, *n. s.* కుమారియిక్క మశీద, వకజాతి పురుగు. దీన్ని చూర్ణముచేసి

చిత్రమూలముపలె వాళ్లు పొక్కడమునకు పట్టిస్తున్నారు.

Canticle, can'ti-cle, *n.s.* పాట, గీతము, కీర్తన, రాగము.

Canto, can'to, *n.s.* ఆశ్వాసము, కాండ.

Canton, can'ton. *n.s.* తాలూకా, పరగణా, ఖండము.

Cantoned, *adj.* గారిసనగా వుంచిన.

Cantonment, *n.s.* దండువాండ్లు దిగినయిండ్లు, శిబిరము, గారిసనగా చేసిన స్థలము, శిపాయిల కొరకు కట్టినయిండ్లు.

Canvas, or Canvass, can'vass, *n.s.* కిత్తాను, కితనార, దీనితో వాడ చాపలున్ను డేరలున్ను చేస్తారు. the troops were under * అనగా డేరాలో వుండిరి. the ship was under * వాడచాప కట్టిపోతూ వుండెను, మరిన్ని యీకిత నారగుడ్డమీద పటములు వ్రాస్తున్నారు నముక. the glowing * అంటే దివ్యమైన ప్రతిమ. Or soliciting వక కార్యము కొరకు సమ్మతిని ప్రార్థించుట, అనగా his * occupied four days నాలుగు రోజులు మనుష్యుల దగ్గెర మనవి చేస్తూ వుండినాడు.

To Canvass, can'vass, *v.a.* to examine విచారించుట, కోరుట. he canvassed the whole town యిల్లిల్లు తిరిగి పూరంతా తన పక్షముగా వచ్చేటట్టు కోరినాడు.

Cany, cān'y, *adj.* (consisting of canes) పేముల మయముగా వుండే. a * spot పేములు బలిసిన స్థలము.

Canzonet, can-zo-net', *n.s.* వకతరహా పదము.

Caout-chove, (or Indian Rubber) రబ్బరు, దీన్ని వక చెట్టుపాలుతో చేస్తారు.

Cap, cap, *n.s.* కుల్లాయి, టోపి. or ferrule పొన్ను. or cover మూత. * of the knee మోకాలి చిప్ప. you see that the * fits you గుమ్మడికాయల దొంగ అంటె భుజములు పట్టి చూచుకొన్నట్టు నేను అన్నమాటకు వాడికి రోషము వసున్నది.

To Cap, cap, *v. a.* పొన్ను కట్టుట. he capyed the stick with brass ఆ కర్రకు విత్తళిపొన్ను కట్టినాడు. to cap verses ఒకడు చెప్పిన శ్లోకము యొక్క కొన అక్షరమును మొదటగల శ్లోకమును మరివకడు చెప్పడము.

Cap-a-pie, cap-a-pē'. *adv.* ఆపాదమస్తకముగా, నిలువెల్లా. he was armed * తల మొదలుకొని కాళ్లదాకా జీరా తొడుక్కొన్నాడు.

Cap-paper, *n. s.* వక తరహా ముతక కాకితము.

Capability, cā-pa-bil'i-ty, *n. s.* శక్తి సామర్థ్యము, యోగ్యత. on observing the capabilities of the house ఆ యింటియొక్క వైఖరి నిరాకరించగా.

Capable, ca'pa-ble, *adj.* సామర్థ్యముగల, శక్తిగల, ప్రాణగల, తగిన, అహమైన. he is not * of doing so వాడు అట్లా చేయగలవాడుకాడు. that ship is not * of containing 200 men ఆ వాడ యిన్నూరు మందిని పట్టేదికాదు.

Capacious, ca-pā'shus, *adj.* విశాలమైన, గొప్ప. a man of mind ప్రశస్తమైన బుద్ధిగలవాడు.

Capacity, ca-pać'i-ty, *n. s.* ability శక్తి. సామర్థ్యము, ప్రాణ. or size విశాలత. from the * of the house ఆ యిల్లు విశాలమైనందున, a ship of great * నిండా విశాలమైనవాడ. profession or occupation వుద్యోగము, వృత్తి. or qualification యోగ్యత. this business is beyond his * యీ పని వాడి యోగ్యతకు మించివున్నది. I doubt his * for this business యీ పనికి వాడు అహుడు అనడానకు నాకు అనుమానముగా వున్నది. he was there in the * of a doctor వాడు వైద్యవృత్తిలో వుండినాడు, వైద్యుడుగావుండినాడు.

Caparison, ca-par'i-son, *n. s.* గుర్రము యేనుగ వీటియొక్క ఆభరణములు, వీటియొక్క అలంకారములు.

Caprisoned, *adj.* అలంకరించబడ్డ, శృంగారించబడ్డ, యిది యేనుగ గుర్రము వీటినిగురించినమాట.

Cape, cape, *n. s.* నాలుకవలె సముద్రములో పారి వుండే భూమియొక్క కొన. the * of Good Hope యిండియా దేశమునుంచి సీమకుపొయ్యే దోవలో వుండే వకవూరు. * of a coat కోటుతో కలిసినట్టు మెడచుట్టూరు కుట్టివుండే నాలుగువేళ్ల గుడ్డ. a coat of four capes పీపులో వకటికింద వకటి నాలుగు వరసలుగా గుడ్డ విడిచి కుట్టిన చొక్కాయి.

Caper, ca'per, *n. s.* దుముకు, గంతు. capers or jumps దుముకులు, తాండవము. a sort of berry వకతరహాకాయ, దీన్ని వూరుగాయచేస్తారు.

To Caper, cā'pĕr, *v. n.* దుముకుట, తుళ్లుట, తాండవమాడుట.

Capias, cā'pi-as. *n. s.* వకతరహా వారంటు.

Capillary, cap'il-lar-y, *adj.* సన్నమైన, సూక్ష్మమైన, వెంట్రుకవంటిది.

Capital, cap'i-tal, *adj.* excellent దివ్యమైన, ఘనమైన. a * letter పెద్ద అక్షరము. or mortal ప్రధానమైన. * punishment వురితీయడము, చంపడము. a * offence మనిషి చావవలశిన కర్మము. ఖూనిపని వగైరా.

Capital, cap'i-tal, *inj.* శాబాసు, భళిభళి, మహామంచిది.

Capital, cap'i-tal, *n. s.* a city రాజధాని, ముఖ్యమైనవూరు. పట్టణము. wealth, stock, ధనము, భండారము, మూలధనము. his name was printed in capitals వాని పేరు పెద్ద అక్షరములతో అచ్చువేయబడ్డది.

Capitalist, *n. s.* భాగ్యవంతుడు, ధనికుడు.

Capitally, *adv.* ఘనముగా, దివ్యముగా. he was * convicted వాణ్ని వురితీసేలాగున తీర్పుఅయినది.

Capitatton, cap-i-tā'shon, *n. s.* ఖానషుమారి, ప్రజాసంఖ్య. or yearly tax levied పన్ను,

Capitol, cap'i-tol, *n. s.* రోమం దేశమందు పెద్ద వక బురుజు. అందులోవుండే దేవస్థానము.

To Capitulate, ca-pit'ū-lāte, *v. n.* రాజీపడుట వోడిపోయి బతిమాలుకొనుట, కౌలుచేయడము.

Capitulation, ca-pit-ū-lā'shon, *n. s.* కౌలు, రాజీ, వోడిపోవడము,

Capivi, *n. s.* (a drug) వక దినుసుపేరు, చలవ మిరియాలు.

Capon, cāpn, *n. s.* కబాదుకోడి.

Caprice, ca-prēce', *n. s.* చలచిత్తత, దిగ్భ్రమ. పిత్తోల్బణము.

Capricious, ca-prish'us, *adj.* చలచిత్తమైన, నిలకడలేని, నమ్మరాని, సాహసమైన, నియమములేని.

Capriciously, *adv.* చలచిత్తముగా, అనియమముగా.

Capriciousness, *n. s.* చలచిత్తత, చంచలభావము.

Capricarn, cap'ri-cörn, *n. s.* మకరరాసి, ముఖిక.

Capsicum, *n. s.* మిరపకాయ.

To Capsize, *v. n.* కుమరిల్లిపోవుట, తలకిందులుగా పడుట.

To Capsize, *v. a.* కుమ్మరించి వేయుట, తలకిందులుగా చేయుట.

Capstan, cap'stan, *n. s.* వాడవో లంగరుపైకి యీడ్చేటందుకు వుండేయంత్రము.

Capsular, cap'shŭ-lar, *adj.* కోశవత్తు. పెట్టెవంటిది.

Captain, cap'tin, *n. s.* అధికారి. పెద్ద, నాయకుడు. ప్రధానుడు, కప్తాను, సరదారుడు. * of a ship వాడ మల్లించే మరకాడు, వాడంగి. Captaion General సేనాపతి. the * of the robbers దొంగల పెద్ద.

Caption, cap'shon, *n. s.* పట్టుకోవడము.

Captious, cap'shus. *adj.* లేనిపోని ఆక్షేపణలు చేసే, పికులాడే, చిటికిమాటికి కోపగించే. a * fool ముసురుమూతి.

Captiously, *adv.* నిహేతుకముగా ఆక్షేపించే వూరక.

Captiousness, *n. s.* పికులాట, ఆక్షేపించే భావము, వుగ్రత.

TC **Captivate**, cap'ti-vāte, *v. a.* వశము చేయుట, వలపించుట, మోహము కొలుపుట.

Captivpted, *adj.* భ్రమపడ్డ, మోహవశుడైన, వలను కొన్న, he was quite * మోహపడ్డాడు, వలనుకొన్నాడు.

Captivating, *adj.* మనోహరమైన. ముద్దుగావుండే.

Captive, cap'tive, *n. s.* దాసులు బద్ధులు, కైదీలు. he took them * చిక్కించుకొన్నాడు, పట్టుకొన్నాడు. he was tagen * చిక్కినాడు, వాండ్లకు పట్టుబడ్డాడు.

Captivity, cap-tiv'i-ty, *n. s.* దాస్యము, చెర, కైదీగావుండడము.

Captor, cap'tor, *n. s.* జయించినవాడు. పట్టుకొన్నవాడు.

Capture, cap'tire, *n. s.* జయము. after their * వాండ్లు పట్టుబడ్డతర్వాత. after he made his * జయించినతర్వాత, పట్టుకొన్నతర్వాత.

To Capture, cap'ture, *v. a.* జయించుట. పట్టుకొనుట, చిక్కించుకొనుట.

Capuchin, cap-ū-shēn', *n. s.* a kind of kiar రోమను మతములో వకతరహా పాదిరి, సన్యాసులలో భేదము. a woman's cloak స్త్రీలు తొడుగుకొనే వకతరహా వేషము.

Caput mortuum, *n. s.* భస్మము, పిప్పి, ఉచ్ఛిష్టము, పనికిమాలినది.

Car, câr, or Carriage, *n. s.* వకతరహాబండి, రథము. the * festival రథోత్సవము.

Carbine, câr'bīne, *n. s.* పొట్టితుపాకి.

Carat, car'at, *n. s.* రత్న తులనార్థమైన పరిమాణవిశేషము, నాలుగు గురిగింజలయెత్తు, శతమానము.

Caravan, car-a-van', *n. s.* యాత్రికుల సమూహము. పధికులు, తండా, బిడారు. or waggon పెద్దబండి.

Caravansary, car-a-van'sa-ry, *n.s.* సత్రము, చావిడి.

Caraway, car'a-way, *n. s.* సోపు, సోపువంటి వక తరహా విత్తులు.

Carbine, câr'bine, *n. s.* చిన్నతుపాకి.

Carbinier, câr-bi-nēr' *n. s.* చిన్నతుపాకి వేసేటువుండువారు.

Carbon, *n. s.* బొగ్గు, లేక బొగ్గుయొక్క సారము.

Carbonic, *adj.* బొగ్గు సంబంధమైన. Carbonic acid దానియొక్క ద్రావకము. Carbonic acid gass దానియొక్క పొగ.

Carbonite, *adj.* బొగ్గు ద్రావకము కలిగిన.

Carboy, *n. s.* పన్నీరుపోసే పెద్దబుడ్డి, మేరువు, కూజా.

Carbuncle, câr'bung-cle, *n. s.* సూర్యకాంతము, మాణిక్యములలో వకభేదము. the tumour రాచపుండు.

Carbuncled, *adj.* రత్నాలు చెక్కిన. diseased. రాచపుండుగల.

Carcanet, câr'ca-net, *n. s.* కంటె, సరిపెణ, కంఠభూషణము.

Carcase, carcass, câr'cass, *n. s.* పీనుగ, శవము. the flesh of an entire ox తలలోక కాళ్లు తోలు వినాయించి శవము మాంసమున్ను యెముకలున్ను. the * of the deer weighed ten pounds, and the offal weighed eight pounds మృగము యొక్క కాళ్లు తల తోక తోలు యెనిమిదిపౌనులు వుండినవి, శవము మాంసమున్ను యెముకలున్ను పది పౌనులువుండినవి. phrase for the body దేహమనదమునకు యెగతాళిగా carcass అంటారు. the skeleton of a house కట్టీ కట్టకవుండే యిల్లు. పని తీరీతీరకవుండే యిల్లు.

Card, cârd, *n s.* నాలుగు అయిదు వకటిగా అంటించిన గట్టి కాకితము. used in games సీట్లు, ఆస్పేటు కాకితాలు. they were playing at cards వాండ్లు కాకితాలు ఆడుతూ వుండిరి. he has played his cards well వాడు బాగా నేరయించినాడు. a visiting * వకరి దొంరదర్శనమునకు పోయినప్పుడు ఆయన యింట్లోలేని పక్షమందు తాను వచ్చిపోయినట్టు తెలిశేలాగున యిచ్చి పొయ్యే చీటి. a * or teazle కుంచె, కురుమ దువ్వెన, యీ దువ్వెనతో గొంగ్రెలొచ్చును చక్క పెట్టుతారు. or advertisement ప్రకటన, చాటింపు, యిస్తిహారు.

To Card, cârd. *v.a.* యేకుట, ఏన్నుట.

Cardamoms, *n.s.* యేలకులు.

Cardinal, câr'di-nal, *adj.* ముఖ్యమైన, ప్రధానమైన. * points ముఖ్యమైన దిక్కులు, అనగా వుత్తర దక్షిణ తూర్పు పడమర దిక్కులు. * numbers వకటి, రెండు, మూడు మొదలైనవి, అయితే first, second, third మొదలైనవి ordinal numbers అనబడుతవి.

Cardinal, câr'di-nal, *n. s.* రోమను మతములో ప్రధానగురువైన పోపుచేతికింద వుండేఅధిపతి, పోపుచేతికింది, ధిగ్గజములలో వకడు.

Care, câre, *n.s.* (caution) ఎచ్చరిక, భద్రము, జాగ్రత. (charge) భారము, సంరక్షణ, విచారణ, వశము, కాపు. (oversight) పరామరిక. they are my * వాండ్లు నా రక్షణలో వున్నారు. these children were under his fostering * ఆ బిడ్డలు వాడి పరిపాలనలో వుండిరి. I commit this to your * దీన్ని నీ వశము చేస్తాను. (concern) చింత, విచారము, వ్యాకులము. grief శోకము, వ్యసనము. (heed or attention) పదిలము, జాగ్రత. If you do not take * you will be ruined జాగ్రత పడకుంటే చెడిపోదువు. Take *! పరాకు, భద్రము, జాగ్రత. you must take * of the dog కుక్క కరవకతుండి భద్రము, కుక్కను జాగ్రతగా చూచుకో. when I go you must take * of my horses నేనుపోతే నా గుర్రాలను నీవు విచారించుకో, పరామరించుకో. he looks * worn వాడి ముఖము చూస్తే యెండగొట్టు పడ్డట్టు వున్నది.

To Care, câre, *v.n.* చింతించుట, యెంచుట, విచారించుట, లక్ష్యము చేసుట. I do not * for it అది నాకు చింతలేదు, అదినాకు వద్దు. he does not * for my orders నా ఆజ్ఞలను లక్ష్య పెట్టడు. not caring for his oath వాని ప్రమాణమును లక్ష్యము చేయక. people whom he did not * for వానికి యిష్టములేని వాండ్లు, కాని వాండ్లు. what * I for him వాడు నాకు లక్ష్యమా. I did not * to tell him అది వాడితో చెప్పడానకు నేను యిచ్చించలేదు, అనగా నేను చెప్పలేదు. he did not * to go పొయ్యేటందుకు వానికి యిచ్చలేదు, అనగా పోలేదు.

To Careen, ca-rēn', *v.a.* వాడలను గు పాచిని కడిగి శుభ్రము చేసుట.

Career, ca-rēr', *n s.* పరుగు, గతి, నడత, గమనము. his * is run వానిపని తీరినది. during the whole of his * వాడు జీవించిన కాలములో నంతా.

Careful, cāre'fŭl, *adj.* జాగ్రతగల, జాగరూకతగల, మెళుకువగల, యెచ్చరికగల. Be careful ! శ్రద్ధము ! జాగ్రత.

Carefully, *adv.* శ్రద్ధముగా, జాగ్రతగా, పదిలముగా.

Carefulness, cāre'fŭl-ness, *n.s.* శ్రద్ధము, జాగ్రత, యెచ్చరిక.

Careless, cāre'less, *adj.* అశ్రద్ధగా వుండే, జాగ్రత లేని, నిశ్చింత అయిన.

Carelessly, *adv.* అశ్రద్ధగా, అజాగ్రతగా, నిశ్చింతగా.

Carelessness, *n.s.* అశ్రద్ధ, అజాగ్రత, నిశ్చింత.

To Caress, ca-ress', *v.a.* లాలించుట, ముద్దులాడుట, మురుసుట, బుజ్జగించుట.

Caress, ca-ress', *n.s.* లాలన, బుజ్జగింపు, మురిపెము.

Caressing, *adj.* సరసమైన, ముద్దుగా వుండే.

Caret, cā'ret, *n.s.* హంస పాది.

Cargo, cār'gō, *n.s.* వాడసరకు, వాడమీదికి యెక్కించిన సరుకు.

Caricature, car-i-ca-tūre', *n.s.* వికారముగా వ్రాసిన పటము. this history is a mere * యిది కథ కాదు, వట్టి వికారమైన వర్ణన. It is supposed that the tale of Harischandra is but a * of the book of Job హరిశ్చంద్ర కథ జోబ్ అనే గ్రంథములోనుంచి తెచ్చుకొన్నదిగా వున్నది. the * plant with green and white leaves బట్టపువ్వు చెట్టు.

Caries, cār'yēs, *n.s.* యెముకకైనా పల్లుకైనా పట్టిన పుప్పి.

Carious, cā'ri-us, *adj.* పుచ్చిన, పుప్పి బట్టిన.

Carle, *n.s.* పల్లెటూరివాడు, మూఖుడు.

Carman, cār'man, *n.s.* బండివాడు.

Carmelite, cār'mē-līte, *n.s.* వకతరహా సన్యాసి. వకతరహా బైరాగి.

Carminative, cār-min'a-tive, *n.s.* వాయువును పోగొట్టే ఔషధము.

Carmine, cār'mīne, *n.s.* యెర్రనివన్నె, కోడిజొందె వర్ణము, దాసాని పుష్పవర్ణము, దానిమ్మ పువ్వు వర్ణము.

Carnage, cār'nāje, *n.s.* సంహారము, వధ, నెత్తురు మడుగు.

Carnal, cār'nal, *adj.* ఐహిక సంబంధమైన, శరీరాభిమానముగల, కామ వికారముగల, ఇంద్రియ సంబంధమైన. In Rom. 8. 7. శరీరకేకర్ష్ణణియోచనరాగా. A†. In I Cor. 9. 11. carnal things సాంసారికస్య. A†. * desires ఈషణత్రయములు. మోహము, విరహము. * knowledge or * connection రతి, సంగమము.

Carnally, *adv.* రతిసంబంధముగా. he knew her * దాన్ని పొందినాడు, దానితో సంసర్గము చేసినాడు.

Carnal-minded, *adj.* పంచేంద్రియ బద్ధుడైన, ప్రకృతి బద్ధుడైన.

Carnal-mindedness, *n.s.* పంచేంద్రియ బంధకత్వము, ప్రకృతి.

Carnatic, *n.s.* కర్నాటక దేశము, కర్నాటక రాజ్యము.

Carnation, cār-nā'shon, *n.s.* రోజాపువ్వు వర్ణము. అనగా యీషద్రక్త వర్ణము, మరిన్ని వకపుష్పము పేరు.

Carnelian, *n.s.* కురువింద రాయి వుంగరములకు గడియారములకు వేసే యెర్ర రాయి.

Carnival, cār'ni-val, *n.s.* పర్వవిశేషము. సంభ్రమము, వుత్సవము, మొహర్రము వంటి పండుగ, హోళీ పండుగ వంటిది.

Carnivorous, cār-niv'ō-rus, *adj.* మాంసముతినే. the rat is * యెలుక మాంసమును తినేటిది.

Carol, car'ol, పదము, సంకీర్తనము, సువ్వాలు, పల్లవి, కిలకిలస్వరము.

To Carol, car'ol, *v.n.* పదములు పాడుట.

Carotid, *n.s.* మెడలో వుండే పెద్ద నరము. అది కోస్తే మనిషి చస్తాడు.

Carousal, ca-rouz'al, *n.s.* పెద్ద విందు.

To Carouse, ca-rouze'. *v. n.* తాగడము, తినడము, వుల్లాస పడడము.

Carp, cārp, *n.s.* వక తరహా చేప, గండు చేప, వక్క చేప, జేడిసెపీను, సత్తువమీను. శఫరము, దీని రూపు చందువా చేపవలె వుంటుంది.

To Carp, cārp, *v.n.* తెలిపోని ఆక్షేపణలు చేసుట.

Carpenter, cār'pen-tĕr, *n.s.* వడ్లవాడు. a certain insect కుమ్మరపురుగు, కులాలకీటకము.

Carpentry, *n.s.* వడ్ల పని.

Carper, *n.s.* తెలిపోని ఆక్షేపణలు చేసేవాడు, వృథాగా వాదాడేవాడు.

Carpet, cār'pet, *n.s.* జంబుఖానా, తివాసి, రత్నకంబళి. when he brought that subject on the * దాన్నివాడు ప్రస్తావము చేసినప్పుడు, వుదాహరించినప్పుడు. a Carpet-bag పెద్ద బట్టువా సంచి.

Carpeted, *adj.* జంబుఖానా పరచిన, రత్న కంబళ్లు వేసిన.

Carpetting, *n.s* జంబుఖానాలు, రత్న కంబళ్లు.

Carping, *n s.* దురాక్షేపణ, కుతర్కము.

Carpingly, *adv.* దురాక్షేపణగా, కుతర్కముగా.

Carraway, *n.s.* సోపువంటి విత్తులు.

Carriage, car'rĭāge, *n.s.* behaviour నడక, నడత, గమనము. భావన. or vehicle బండి. రథము, వాహనము. the body of a * బండి పరము, బండి యొక్క అయకట్టు. or carrying బరువు, మోపు, మోత. pay for carrying మోత కూలి. he paid the * for the articles ఆ సామానుల మోతకూలి యిచ్చినాడు. the troops were supplied with * ఆ దండుకు మోసుకొనిపొయ్యే వాటిన్నిటిని జాగ్రత చేసినారు, అనగా యెడ్లుబండ్లు పాలకీలు మొదలైనవి జాగ్రతచేయ బడ్డవి. there was no water * వాడగాని పడవగాని లేదు. Manners, behaviour, యిది ప్రాచీనమైన అర్థము, యేమంటె his * showed that he was displeased భావము చూస్తే వాడికి అసహ్యము వచ్చినట్టు అగుపడ్డది.

Carried, *adj.* తీసుకొని పోయిన, మోసుకొని పోయిన. he was * away by passion వాడు ఆగ్రహపరవశుడై వుండెను. It was * away by the stream అది ప్రవాహములో కొట్టుకొని పోయినది.

Carrier, car'ri-ĕr, *n.s.* మోసుకొని పొయ్యేవాడు బండ్లలోనేగాని నెత్తిమీద సామాను తీసుకొని పొయ్యే వాడు. a letter * జాబులు మోసేవాడు. or Carrier-pigeon కజీగాడు.

Carrion, car'ri-on, *n.s.* తినరాని మాంసము, నిషిద్ధమైన మాంసము. Eagles do not eat * గరుడపక్షులు పీనుగలను తినవు.

Carrot, car'rot, *n s.* గాజర గడ్డ.

Carroty, car'rot-y, *adj.* యెర్రని, లోహితమైన. యిది వెంట్రుకలను గురించిన మాట.

To Carry, car'ry, *v.a.* మోసుకొని పోవుట, వెంటబెట్టుకొని పోవుట. he carried me with him నన్ను వెంటబెట్టుకొని పోయినాడు. he carried his coat in his hand చొక్కాను చేతులో యెత్తుకొని పోయినాడు. or to gain జయించుట, గెలుచుట. or effect సాధించుట. జయించుట, నిర్వహించుట. he carried his point తనపట్టును నెరవేర్చినాడు. they carried the town by assault ఆ పట్టణమును లగ్గ యెక్కి జయించినారు. or bear ధరించుట. She carried the child on her hip ఆ బిడ్డను చంకబెట్టుకొని పోయినది. the horse carries his head very well ఆ గుర్రము తలను యెత్తుగా పెట్టుకొని పోతున్నది. he carries a sceptre in his hand చేతిలో సెంగోలును ధరిస్తాడు. అనగా రాజముద్రను ధరిస్తాడు. he always carries money in his pocket వాడు యేవేళా రూకలను జేబులో పెట్టుకొంటాడు. the wind carried the sound ten miles గాలిచేత ఆ ధ్వని ఆమడ దూరము పోయినది. this dog fetches and carries యీ కుక్క దేన్ని అయినా తెమ్మంటె తెస్తుంది, తీసుక పోతుంది. he carried arms ten years పదియేండ్లు శిపాయిగా వుండినాడు. to * away యెత్తుకొని పోవుట. కొంచపోవుట. he carried them away captive వాండ్లను చెరబట్టుకొని పోయినాడు. they besieged the town for ten days and at last carried it by the sword పది దినాలు ముట్టడి వేసుకొనివుండి తుదకు కత్తి రొత్తి జయించిరి. to * down దించుట. the stream carried the walls down ఆ ప్రవాహము గోడలను యిడియగొట్టినది. he carries himself wisely వివేకముగా ప్రవర్తిస్తున్నాడు. to * into execution జరిగించుట, నడిపించుట. నెరవేర్చుట. to * off తీసుకొనిపోవుట, తోలుకొని పోవుట. a fever carried him off జ్వరము వాణ్ని తుంచుకొని పోయినది. to * on జరిగించుట, సాగించుట, to * on trade వర్తకము జరిగించుట. he carried on the school for twenty years ఆ పల్లి కూటమును యిరువై యేండ్లదాకా జరిపించినాడు. they carried on the war for ten years పదియేండ్లు యుద్ధము చేసినారు. they carried the hedge round the garden తోట చుట్టూ కంచె వేసినారు. he carries himself as a friend స్నేహితుడై ప్రవర్తించినాడు. he carries tales చాడీలు చెప్పుతున్నాడు he carried the business through ఆ పనిని కొనసాగించినాడు. the Government carried him through గవర్నమెంటువారు వాణ్ని కడతేర్చినారు. he carried this bill through the House of Commons యీ చట్టమును పుట్టించేలాగున అందరును ఆమోదించేటట్టు చేసినాడు. I carried him through the Ramayanam వాడికి రామాయణము కడవెళ్లా చదివించినాను. the favour of God carried *him* through all these difficulties దైవకటాక్షము

చేత వాడికి అవదలన్ని తప్పినవి. hey carried up the wall ten feet ఆ గోడను పది అడుగుల పొడుగు లేపినాను. folly carries its punishment with it దుర్మార్గము శిక్ష వెంబడించేవుంటుంది. he carried it with a high hand దాన్ని దాష్టీకముగా జరిగించినాడు. (in arithmetic) write two and * one రెండువేసి వకటిన్ని వాళ్ళార్యా. he carried the sum forward or over ఆ మొత్తమును పైన వేసుకొన్నాడు. this carries no proof with it యిందుకు సాక్ష్యములేదు. this carried conviction to his mind యిందువల్ల వాడి మనసులో వుండే అనుమానము తీరింది. he carries every thing before him వాడికి అన్ని విధాలా జయముగా వున్నది.

Cart, cârt, *n. s.* బండి, యెద్దులబండి. కచ్చెబండి, a * load బండి బరువు. * rope బండితాడు. * wright బండ్లుచేసేవాడు.

To Cart, cârt, *v. a.* బండిమీద వేసుకొని పోవుట, బండిమీద పెట్టి వూరేగించుట, they * the dirt out of the town కుప్పను బండ్లమీద పట్నం బయటికి తీసుకొనిపోతారు. a carted rogue బండిమీద పెట్టి వూరేగించబడ్డ దొంగ.

Carte-blanche, cârte-blash', *n. s.* యిది ఫ్రెంచిమాట. అలేఖము. వ్రాయని కాకితము. తన చేవ్రాలుచేసి మనస్సు వచ్చినది వ్రాసు కొమ్మని యిచ్చిన కాకితము. he gave me * about this business యీ పనిని నీ మనసు వచ్చినట్టు చేసుకొమ్మని వుత్తరువు చేసినాడు.

Cartel, căr-tel', *n. s* దండులో వుభయ పక్షములలోనున్ను చెరబడి వుండేవాండ్లను విడుదలచేసే నిమిత్యమై వ్రాసుకొన్న రాజీనామా. they departed on * రాజీనామా ప్రకారము విడుదల అయినారు.

Carter, cârt'ĕr, *n. s.* బండివాడు, బండి తోలేవాడు.

Cartilage, car'ti-läge. *n. s.* గట్టినరము, దీన్ని వుపాస్థి నరమంటారు. the nose is formed of * ముక్కు గట్టినరమైవున్నది.

Cartilaginous, căr-ti-lag'i-nus, *adj.* గట్టి నరమయమైన, మెత్తని నరమువంటి.

Carting, *n. s.* బండితోలడము, బండికూలి.

Cart-load, *n. s.* బండిబరువు.

Cart-rope, *n. s.* బండితాడు.

Cart-rut, *n. s.* బండిపోయినజాడ.

Cartoon, căr-tûn', *n. s.* కాగితముమీద వ్రాసిన వక తరహా పటము.

Cartouch, căr-tûch', *n. s.* a case for balls గుండ్ల తోటా. * box తోటాలపెట్టె (H.)

Cartridge, cârt'ridge, *n. s.* తోటా. blunt * గుండు లేని వుత్త మందుతూటా. * paper వక తరహా ముతక కాకితము.

Cartwheel *n. s.* చక్రము.

Cartwright, cârt'rīt, *n. s.* బండ్లుచేసేవాడు.

To Carve, cârve, *v. a.* కోయుట. stone or wood తొలుచుట, చెక్కుట, మలుచుట. or meat కోసి పంచిపెట్టుట. in metal పోగర పనిచేసుట లోనాటు పనిచేసుట. he carved aut a good business for himself తన మట్టుకు మంచిపనిని యేర్పరుచుకొన్నాడు.

Carved, *adj.* తొలిచిన, లోనాటుపనిచేసిన. patterns in * work పోగర పనిమాదిరి.

Carver, *n s.* పోగర పనిచేసేవాడు, కాసెవాడు, శిల్పి. a * and gilder ముచ్చివాడు, చిత్రపని చేసేవాడు.

Carving, carv'ing, *n. s* లోనాటుపని, పోగరపని, చిత్రపని.

Casarino, or casuarina (A kind of tree. Ainslie 2.443) Ironwood? చౌకు చెట్టు.

Cascade, cas-cāde', *n. s.* కొండ కాలవ, సెలయేరు. నిర్ఝరము.

Case, cāse, *n. s.* condition స్థితి. విద్యమానము, సంగతి అవస్థ. or cover or covering పొర, గవిసెన. a * knife వరలోవుండే సూరకత్తి. మేజాకత్తి. a * for spectacles ముక్కద్దపుగూడు. a clock * పెద్ద గడియారము పెట్టివుండే చిట్టము. a watch * గెడియారముమూత. or box పెట్టె. a * of goods సరుకులు వేసేపెట్టె. a * bottle చౌకబుడ్డి. or suit వ్యాజ్యము. a * of theft దొంగతనమును గురించిన వ్యాజ్యము a * of murder ఖూనిని గురించిన వ్యాజ్యము. the cases of a noun విభక్తులు. keep it in * I come నేను వకవేళ వస్తును అవి పెట్టిపెట్టు. book * పుస్తకములు వుంచే అల్మార. in this * ; or matters being thus యిట్లావుండగా, యీ విషయమందు, It is the * యిది వాస్తవము. నిజమే. That's not the * అట్లా కాదు, ఆమాట నిజముకాదు, అబద్ధమే. the state of the case is that ఆ సంగతి వుండేస్థితి యేమంటె in that * ఆ పక్షమందు. అట్లావుండగా.

in both cases యెటైనా. యేవిధమైనా. in any * యెట్లా అయినాసరి. can it be the *? అది వాస్తవముగావుండునా? it is not the * అట్లా జరగనేలేదు. it was the * with me నాకున్ను అదే స్థితిగావుండెను? in * of death చచ్చిన పక్షమందు. such is the * వాస్తవ్య మింతె. అది విహితమె. వున్న సంగతి యింతె. in most cases బహుశా. he considered it a hard * యిది వక అన్యాయమని అతనికి తోచినది. In this school they read poetry, in the other schools this is not the * యీ పల్లి కూటములో కావ్యము చదువుతారు, కడమపల్లి కూటములలో అట్లాకాదు. you said they were brothers, this is not the * వాండ్లు అన్నతమ్ములు అన్నావు. అట్లాకాదు. these birds are as tall as a man in some cases యీ పక్షులలో వకటొకటి మనిషి పొడుగు వుండవచ్చును. they are in a bad * దురవస్థలో వున్నారు. the horse is in good * గుఱ్ఱము పుష్టిగా వున్నది. the horse is in bad * గుఱ్ఱము చిక్కి వున్నది. the children are taught Tamil, in some cases they learn it in one year పిల్లకాయలకు అరవము చెప్పుతారు. వకడొకడు వక సంవత్సరములో నేర్చుకోవడము కద్దు. such cases are common అట్లా సంభవించడము సహజము. not a single case occured యిట్లా వకనాటికిన్ని సంభవించలేదు.

To Case, căse, *v. a.* గవిసెన వేసుట. he cased the book in silk ఆ పుస్తకమునకు పట్టుగవిసిన వేసినాడు.

Cased, *adj.* గవిసెన వేసిన, పొరవేసిన. the oyster is * in a shell నత్తిగుల్లను గుల్ల మూసుకొని వుంటుంది. the cocoanut is *in a husk టెంకాయ పైన మట్ట మూసుకొని వున్నది.

To Casehardened, căse-hărdn', *v. a.* కాల్చి గట్టి చేసుట.

Casehardened. *adj.* ముక్కాకులు తీరిన. మొండిపడ్డ. మూర్ఖ.

Casemate, *n. s.* కోటగోడలో వుండేగది. దీన్ని బొంబురూ అంటారు.

Casement, căse'ment, *n. s.* కిటికీ.

Cash, cash, *n. s.* రొక్క రూకలు. నగదు. a* chest ఖజానా పెట్టె. a * keeper ఖజాంచీ, నరాపు.

To Cash, cash, *v. a.* రూకలు యివ్వడము. అనగా I cashed the bill for him వాడి హుండీకిరూకలు యిచ్చినాను.

Cashier, cash-ēr', *n. s.* ఖజాంచీ, సరాపు, బొక్కిసగాడు.

To Cashier, cash-ēr,', *v. a.* తోసివేసుట. వుద్యోగములోనుంచి తోసివేసుట, యిది దండుభాష.

Cash-keeper, *n. s.* సరాపు.

Cashew-nut, ca-shû'nut, *n. s.* జీడి మామిడికాయ, ముంత మామిడికాయ. the kernel of the * ముంతమామిడిపప్పు.

Cask, căsk, *n. s.* పీపాయి.

Casket, căsk'et, *n. s.* బరిణె, డబ్బి, సంపుటము, చిన్న సొమ్ములపెట్టె.

Casque, câsk, *n. s.* యినపటోపి. యిది కావ్యములో వచ్చేమాట.

Cassarina-tree, Casswary, *n. s.* సౌకు చెట్టు.

Cassia, cash'i-a *n. s.* కసింద చెట్టు. **Cassia-fistula,** *n. s.* రేలాకు. **Cassia-lignea,** *n. s.* ఆకుపత్రి.

Cassock, cas'sock, *n. s.* పాదిరీ నల్లపట్టువుడుపు.

Cassowary, *n. s.* పక్షివిశేషము. వెలుగు గొడ్డువలె వొల్లంతా వెంట్రుకలుగల గుఱ్ఱమెత్తు కొంగవంటి పక్షి.

To Caste, căst, *v. a.* వేసుట. in metal పోయుట. to * aside మూలదోయుట. to * away పారవేసుట. విడనాడుట. విసిరికొట్టుట. యెత్తి పారవేసుట. to *down పడవేసుట. to * forth చిమ్మివేయుట. in law దావా కొట్టివేయుట. to * light on వెలుతురు పడుచుట. they * it in his teeth దాన్ని వాడిమీద యెగతాళిగా కట్టినారు. to*into prison బందెఖానాలో వేయుట. to * off పారవేసుట, వదిలించుట, తోశివేయుట, తొలగదోయుట. to * up పయికి యెగరవేయుట. వెదజల్లేయుట. to * up earth as a worm does పురుగువలె భూమిలో వుండే మన్నును బయటికి తోసుట, చెక్కుట. he * up (vomited) his food వమనము చేసినాడు, కక్కినాడు. I * myself upon your goodness మీ పాదాల శరణుజొచ్చినాను. to * an eye దృష్టి వుంచుట, చూచుట. to * an eye over కటాక్షించుట, వక్రగంధమును గచ్ఛత్తుగా చూచుట. to * a spell over మంత్రము చేతకడగట్టుట. To * a nativity కోటివేసుట. జాతకమును వ్రాసుట. The

doctor * his water వైద్యుడు మూత్రపరీక్ష చేసి రోగమును నిశ్చయించినాడు.

To Cast, căst, *v. n.* కోసుట. తలచుట. he * about for an answer ప్రత్యుత్తరవు చెప్పడానకు యోచించినాడు. she * in her mind what this might be యిది యేమిటో అని సందేహించినది.

Cast, căst, *past part.* వేసిన. * away వాడముడిగిన, పనిచెడిన. * in metal పోసిన. పోతపనిగా చేసిన. in law వోడిన. * down వ్యసనా క్రాంతుడైన, చిన్నబోయివుండే. don't be * down ధైర్యము విడవక. * iron పోతపనిచేసిన యినుము. the * horses of a troop పటాలములో చెడిపోయిన గుర్రములు, పనికిరానివి. he was * away వాడి వాడ ముడిగి యేదో వక దీవిలో పోయి పడ్డాడు.

Cast, căst, *n.s.* వేత, వేయడము, వేసినంత దూరము. he has a * in his eye వాడి కన్ను మెల్లగా వున్నది. or caste కులము. See Caste. The * of the countenance ముఖభావము. ముఖజాడ.

Cast, căst, or Caste, *n. s.* కులము. జాతి, of the shoemaker * మాదిగ. half * సంకరజాతిగావుండే. he who has lost * కులములో వెలివేయ బడ్డవాడు, కుల భ్రష్టుడయినవాడు, కులముచెడ్డవాడు. the right hand * మహానాటుకాపులు, మొదలారి వగైరాలు. the left hand includes బేరివాండ్లు వగైరాలు. The word * meaning tribe is German.

Castanets, *n. s.* చిరతలు, కిరికిటలు, గజరా, చిటికెలు.

Castaway, căst'a-wā, *adj.* వాడముడిగిన, పనిచెడిన. he is a * వాడు దిక్కుమాలిన పక్షి, భ్రష్టుడు. అప్రయోజకుడు.

Caste, *n. s.* కులము, See Cast.

Castellated, *adj.* బురుజు రీతిగాకట్టిన, యేమంటే కొమ్మలుగల. చెన్నపట్నపు కాళీజుగోడ యీ రీతిగావున్నది.

Caster, *n. s.* వేసేవాడు. or spear బరిచి. or small wheel చిన్నచక్రము. a pepper * మిరియాల పొడివుంచే భరిణె.

To Castigate, cas'ti-gāte, *v a.* శిక్షించుట, గట్టిగా విచారించుట.

Castigated, (moderate) శాంతమైన. మితమైన.

Casting, (fusion) పోత, పోతపని.

Casting-net, căst'ing-net'. *n. s.* చేతివల, విసురువల.

Castle, căsle, *n s.* కోట. దుర్గము. బురుజు. దివ్యమయిన యిల్లు. గడి. (which the English call Gharri.) —a man at chess చదరంగపు కాయ. a seat on an elephant హావుదా యేనుగ. to build castles in the air గాలిమేడలు కట్టుట, నేను యిది చేస్తాను అది చేస్తాను, అని బ్రహ్మాండ మయిన పనులు మనసులో పూరికే ఆలోచించుట. castle-building వట్టి బులుపు. యిది సాధించి జయించ పోతానన్న తలంపులు.

Castled, *adj.* బురుజులుగల. అంబారివేసిన. he casteld the queen at chess మంత్రికి అపాయము రాకుండావుంటె అడ్డము పెట్టినాడు.

Castor, căs'tor, *n. s.* వక జంతువుపేరు, పునుగు పిల్లివంటిది. మృగమదము. or small wheel, under a couch &c.

Castor-oil, *n. s.* ఆముదము. the plant ఆముదపు చెట్టు, ఏరండము. the species used for medicine చిట్టాముదాలు. that used for lamp oil పెద్ద ఆముదాలు.

Castrametation, *n.s.* దండు దిగడానకు స్థలమేర్పరిచే శాస్త్రము.

To Castrate, cas'trāte, *v a.* విత్తులు కొట్టుట. కచ్చి కొట్టుట. a book కావ్యము చక్కపరుచుట, అనగా కొన్ని దుష్టమయిన శ్లోకములను తీసివేసి చక్కగా కుదుర్చుట.

Castrated, *adj.* విత్తులుకొట్టిన. కచ్చికొట్టిన. as a book కావ్యములో దుష్టమయిన శ్లోకాలను తీసివేసి చక్కగా కుదిర్చిన.

Casual, cazh'ū-al, *adj.* అకస్మాత్కమయిన. దైవాధీనమైన. a * expression అకస్మాత్తుగా చెప్పినమాట. a * guest అకస్మాత్తుగా వచ్చినవాడు, అతిధి.

Casually, *adv.* అకస్మాత్తుగా, తోచక, గుడ్డివేటుగా. యోచించక, దైవాధీనముగా.

Casuality, cazh'ū-al-ty, *n. s.* విపరీతము, దైవికము. we had six casualities మా దండులో ఆరుగురు చచ్చినారు. Return of casualities చచ్చిన వాండ్ల లెక్క.

Casuist, cazh'ū-ist, *n. s.* తర్కశాస్త్రి. తార్కికుడు, చమత్కృతి, దోషాదోష విషయక సందేహభంజకుడు. తర్కభంజక వేత్త.

Casuistry, cazh'u is-try, *n.s.* తర్కము, వ్యాజ్యము, సూక్ష్మము, దోషాదోష విషయక సందేహ భంజన విద్య.

Cat, cat, *n. s.* పిల్లి. pussy చిలి. or cross woman మొండిముండ. or town * గండుపిల్లి. or whip కొరడా, కోరా. Cat'seye వైడూర్యము. a wild* కావురుపిల్లి, అడివిపిల్లి. or civet * పునుగుపిల్లి. a pole * జవ్వాజిపిల్లి. as lame as a * పిచ్చుక, కుంటి, చప్పాడి. It was raining cats and dogs వాన యేనుగ తొండంలాగున కురుస్తుంది, గంతత ధారగా కురుస్తుంది. a * of nine tails ముండ్ల కొరడా, తొమ్మిదిబాళ్ల కొరడా. a cat's paw or base medium సాధనము. they made a cat's paw of him in their business యీ పనికి వాణ్ని ముందుకోసి తాము బాగుపడ్డారు. they made me a cat's paw in this business నన్ను అడ్డుపెట్టి గడ్డి తినిపించి తాము లాభాన్ని పొందినారు. he let the * out of the bag దాచవలసిన రహస్యము బయలుపరచినాడు.

Catachresis, cat-a-crē'sis, *n. s.* వైలక్షణ్యము. అసంగతము, అప్రయోగము, వుపమేయాకరణము.

Catachrestical, cat-a-cres'tic-al, *adj.* వైలక్షణ్యమైన. అన్యాయమైన.

Catacombs, cat'a-cōms, *n. s.* శవములను పాతిపెట్టే సమాధిస్థానము.

Catalque, *n. s.* గోరీమీద కట్టినది. మహాగ్రముతో అలాను పెట్టడానికు గోరీవలె కట్టిన చప్పరము.

Catalogue, cat'a-log, *n. s.* పట్టి. సూచీపత్రము. విశేషపత్రము.

Catamaran *n. s.* (a float used for a cane) కట్టుమరము. తెప్ప. అతిగోలు. a fire machine. See Hist. of Europe for 1804. వాడను తగలపెట్టడానికి నిప్పును గునుకొని పొయ్యే తెప్ప.

Catamountain. *n. s.* కావురుపిల్లి.

Cataplasm, cat'a-plasm, *n. s.* పలాస్త్రి, ప్రలేప విశేషము పాకంవంటి లేపనము.

Catapult, cat'a-pult, *n. s.* పిరంగివంటిది పక యంత్రము. పెద్దరాళ్లువేసే యంత్రము.

Cataract, cat'a-ract, *n. s.* ఆకాశగంగ, జలపాతము. కొండమీదనుంచి పడే ప్రవాహము. in the eye పొర, పటలము. The cataracts in the Nile are merely Rapids

Catarrh, ca-tärr', *n. s.* పడిశము, రొంప.

Catastrophe, ca-tas'trō-fē, *n. s.* ఘోరమైనపని, విపత్తు, దురవస్థ, దుర్గతి. the death of Ravana is the * of the Ramayanam రామాయణములో రావణవధ రామాయణము యొక్క అంత్యము. what a terrible * ! అయ్యో యేమి అఘోరము!

Catcall, cat'cāl, *n. s.* వికారమయిన స్వరంగల పెద్ద పిల్లంగ్రోవి.

To Catch, catch, *v. a.* పట్టుకొనుట, చిక్కించుకొనుట, తగిలించుకొనుట. This verb is generally expressed by neuter verbs governed by a Dative, as fallows; he caught cold వాడికి పడిశము పట్టింది. or fever వాడికి జ్వరము తగిలింది. I caught an ague నాకు చలివచ్చినది. to * a disease రోగము తగులుట. the house caught fire ఆ యిల్లు తగలబడ్డది. you have caught his habits or you have followed his example వాడి గుణములు నీకు పట్టుబడ్డవి. when I caught his eye అతని దృష్టి నామీద పారినప్పుడు. I caught him reading that paper వాడు ఆ కాకితము రహస్యముగా చదువుతూ వుండగా వాణ్ని పట్టుకొన్నాను. I caught her scolding them అది వార్ని తిట్టుతూ వుండగా పట్టుకొన్నాను. a drowning man catches at a straw మునిగిపొయ్యేవాడికి పూరిపుడక అడ్డము వచ్చినా మేలే, యేమి లేనివాడికి యెంతమాత్రముచిక్కినా సంతోషిస్తాడు. you must * your opportunity సమయము చూచి చేయవలసినది. when I caught his voice మాటల స్వనమువల్ల అతడేనని తెలుసుకొన్నప్పుడు. The difference did not * my attention ఆ వ్యత్యాసము నాకు అగుపడలేదు. he could not breath వానికి వూపిరి తిరగనేలేదు. the thorns caught my clothes నాబట్ట ముండ్లలో చిక్కుకొన్నది. to * breath వూపిరి తిప్పుకొనుట. when I caught the tune ఫలాని రాగమని నేను తెలుసుకొన్నప్పుడు. I caught at him అతణ్ని పట్టుకోపోయినాను. I do not * the meaning అర్థము నాకు తగలలేదు.

To Catch, catch, *v. n.* చిక్కుకొనుట, తగులుకొనుట, అంటుట. he caught the disease ఆ రోగము వాడికి అంటుకొన్నది.

Catch, catch *n. s.* తగులు. కొలికి. or catch, మీట, కొక్కి, కొండి. I made a * at it దాన్ని పట్టుకోబోయినాను. అది పడిపోతూవుండగా పట్టుకోపోయినానని అర్థము. in chorus ముగ్గురు నలుగురు కలిసి ఐకమత్యముగా, సువ్వి అని పాడినట్టు పాడడము. that is a great * అది దొరకడము దివ్యమే.

(Johnson). A * word ముందర పత్రములో మొదట వ్రాసే మాటను వెనక పత్రము చివరను వ్రాసుట.

Catching, *adj.* (as a disease) అంటు స్పర్శచేతవచ్చే. * disease అంటురోగము. the cholera is not * like small pox వాంతి భ్రాంతి అనేరోగము మశూచకమువలె స్పర్శచేత కలగదు. Catch penny బూటకమైనసొమ్ము.

Catch-pole, *n. s.* తలారివాడు, బంట్రోతు.

Cates, *n. s.* మేత, ఆహారములు.

Catechetical, cat-ė-ket'ic-al, *adj.* ప్రశ్నోత్తరములుగా యేర్పరచిన.

To Catachise, cat-kīse, or Catechize *v. a.* (To instruct by means of question) మతమును ప్రశ్నోత్తర క్రమముగా వుపదేశించుట. shall I submit to be catechized by him వాడు అడిగిన దానికెల్ల నేను వుత్తరువులు చెప్పతుందేదా.

Catechiser, *n. s.* గురువు, అనగా ప్రశ్నోత్తర క్రమముగా వుపదేశించేవాడు. or impertioner questinenr సంకటమైన ప్రశ్నలు పెట్టేవాడు.

Catechism, cat'ė-kism, *n. s.* ప్రశ్నోత్తర క్రమముగా వుండే సంగ్రహ గ్రంథము.

Catechist, cat'ė-kist, *n. s.* మతమును ప్రశ్నోత్తర క్రమముగా వుపదేశించేవాడు.

Catechu, (or Cutch, a drug) కాచు.

Catecbuman, cat-ė-cū'men, *n. s.* శిష్యుడు, అనగా ప్రశ్నోత్తర క్రమముగా వుపదేశించబడేవాడు.

Categorical, cat-ė-gor'ic-al, *adj.* ప్రశ్నకు సరి అయిన, పరిష్కారమైన, స్పష్టమైన. a* అక్షేపించే. a * answer సరిఅయిన వుత్తరము. చక్కని వుత్తరము.

Catagorically, cat-ė-gor'ic-al-ly *adv.* ప్రశ్నకు సరిగా, స్పష్టముగా, తెంకాయ పగలకొట్టినట్లు.

Category, cat'ė-gor-y, *n. s.* వర్గము, తరము, క్రమము. in Logic పదార్థము. The word తత్వము is also used, see instances in Wilson's Sankhya Karika § XXII page 79 "There are 25 tatwas. i. e. physical and metaphysical categories in the Sankhya System of Philosophy."

To Cater, cā'tĕr, *v. a.* యిడుట, అన్నానకు యిచ్చుట, కూటికి యిచ్చుట, పరిచారకముచేయుట.

Cater-cousins, *n. s.* విహితులు, ఆప్తులు, ఏకగ్రీవముగా వుండేవాండ్లు, దొత్తుగా భోజనముచేసి వుండేవాండ్లు.

Cateler, cā'tĕr-ĕr. *n. s.* భోజనము జాగ్రత చేసేవాడు. a comprador అనే పేరు చన్నపట్టములో కలదు.

Cateress, cā'tĕr-ess, *n.s.* భోజనముజాగ్రతచేసే స్త్రీ.

Catterpillar, cat'ĕr-pil-lar, *n. s.* పురుగు. జీడి పురుగు. the * which makes silk పట్టుపురుగు. various species are called గంబళిపురుగు, చీడ పురుగు, ఆకుపురుగు, అగ్నిమండలము.

To Caterwaul, cat'ĕr-wâl, *v. n.* గండు పిల్లులు జగడముగా అరుచుట, కావులించుట.

Catelwaulling, *adj.* అరచే, యిది పిల్లిని గురించిన మాట.

Cauterwaulling, *n. s.* కేకలు అరుపు.

Cates, cāts, *n. s.* భోజనము, ఆహారము, సుభోజనము.

Catgut, cat'gut, *n. s.* నరములతో చేసిన తంతి. దీనికి పిల్లి సంబంధము వాటిల్లలేదు.

Cathartick, *adj.* విరోచనకారి అయిన, భేదికరమైన.

Cathartic, *n. s.* భేదిమందు.

Catheads, *n. s.* లంగరు వేసేటప్పుడు ముక్కుదూలమునకు రెండు పక్కలుండే మ్రానులు.

Cathedral, ca-thē'dralt, *n s* పెద్దగుడి.

Catherine, *n. s.* యిది ఒక స్త్రీ పేరు. Catherine-wheel, *n. s.* ఒక తరహా చక్రబాణము.

Catheter, cath'ė-tĕr *n. s.* మూత్రకట్టు సిగుదించే సన్నపు గొట్టము.

Catholic, cath'ō-lic, *adj* universal, general. సాధారణమైన, సార్వతికమైన, సర్వగ్రాహ్యమైన, సర్వజనసమ్మతమైన సర్వసమమైన. the * religion యిది ఒక మతనామము. a medicine of * use or universal aplication అన్ని రోగాలను పట్టే మందు. a * or compreh-nsive treatise సర్వజన సమ్మతమైన గ్రంథము.

A Catholic, cath'ō-lic, *n. s.* కాతోలిక్ మతస్థుడు.

A Catholicon, ca-thol'i-con, *n. s.* అన్ని రోగములను పట్టేమందు.

Catkins, *n. s.* పుష్పముయొక్క పైరేకు.

Cat's-eye, *n. s.* (a stone) వైడూర్యమణి.

Cattle, cat'tle, *n. s.* పశువులు. twenty head of * యిరువై పశువులు. Black * or horned * పశు

పులు, గోష్ఠు. merchandize transported on * పెరికె వర్తకము.

Caudle, câdle, *n. s.* కాలింత కారము. a sort of punch.

Caught, cât, *adj.* చిక్కిన, చిక్కుకొన్న, పట్టిన తగులు కొన్న he is * వాడు దొరికినాడు, చిక్కినాడు. I was * నేను దొరికితిని, పట్టుబడితిని.

Caul, câl, *n. s.* a woman's head dress స్త్రీలు తలకు వేసుకొనే జాలాకార భూషణవిశేషము, దొరసానులు తలకు వేసుకొనే వల వంటి టోపి. fat in the belly వప. అనగా పేగులను మూసు కొని వుండే సన్నతిత్తి. a child's * అప్పుడే పుట్టిన పోతాపిళ్ళ శిశువు యొక్క ముఖముమీది సన్నతోలు దీనిని పిచ్చితనముగా దీనికి కాయిత్తువలె నిండా మాహాత్మ్యము చెప్పుతున్నారు.

Cauldron, *n. s.* కొప్పెర, కడాయి, అండా, కాగు.

Cauliflower, câl'i flow-ĕr, *n. s.* ముట్టకోసుకూర, పొట్లపువ్వు రూపుకలది.

To Caulk, *v. n.* అప్పును వేసుట. ఓడపవార. పీచును కీలులో తడిపి వాడ సందులలో పొదుగుట.

Casual, câ'z'al, *adj.* దైవికమైన. హేత్వర్థకమైన. యిచుకాగి వచ్చు, అనగా చేయించుట. వ్రాయించుట, యిప్పించుట, యిత్యాది.

Cause, câze, *n. s.* హేతువు, కారణము, నిమిత్తము, వ్యాజము, వివాదము. without * వూరికే. నిర్నిమిత్తము. * and effect కారణకార్యములు. efficient * నిమిత్తకారణము, కర్త, కారకుడు. for some * or other యేదో వొక హేతువచేత, యేదోవొక నిమిత్తముచేత. he pleads the * of the poor బీదవాండ్ల నిమిత్తమై మాట్లాడుతాడు. they have made common * with him వాండ్లు వాడి తోటి పాటుగా వున్నారు, వాండ్లు వాడు వొక చెయ్యిగా వున్నారు. I fought your * with the Governor గవనరువద్దికి పోయి నీ నిమిత్తము చాలా చెప్పినాను. It is due to the * of truth to add that I find my father was mistaken మా తండ్రి తప్పినాడు అని నేను చెప్పరాదుగాని యథార్థాన్ని పట్టి నేను చెప్పవలసివున్నది. With devotion worthy of a better * వాడికివుండే శ్రద్ధ ఘనమైనదే గాని వాడు ఆరంభించిన పని మంచిదికాదు.

To Cause, câze, *v. a.* చేయించుట, కలగ చేయుట, సంభవింప చేయుట. this caused him to go యించుచేత వాడు పోయినాడు. this caused him to revive యిందుచేత వాడు బ్రతికినాడు. I caused him to write వాడిచేత వ్రాయించినాను. rain causes fever వర్షముచేత జ్వరము సంభవిస్తుంది. to cause pain నొప్పి చేయుట.

Causeless, câze'less, *adj.* నిర్నిమిత్తమైన, నిష్కారణమైన, నిరహేతుకమైన.

Causelessly, *adv.* నిరహేతుకముగా, నిర్నిమిత్తముగా, నిష్కారణముగా, వూరికె.

Causer, *n.s.* కారకుడు, చేయించేవాడు, కర్త.

Causeway, câse'wâ, *n.s.* యెత్తుగా మన్ను పోసివేసిన బాట, కట్టమీది బాట.

Caustic, câs'tic, *n.s.* కారము, పుంటికిపెట్టే కారము. Lunar * కాడి కారము.

Caustic, câs'tic, *adj.* కారమైన, తీక్ష్ణమైన, క్రూరమైన. he used * expressions కారముగా మాట్లాడినాడు, కరుకుగా మాట్లాడినాడు.

Cauterization, *n.s.* కాల్చడము వాతవేయడము, చిటిక వేయడము.

To Cauterize, câ'tĕr-ïze, *v. a.* వాత వేసుట, కాల్చుట, చిటిక వేసుట.

Cauterizing-iron, *n.s.* వాత కోల.

Cautery, câ'tĕr-y, *n.s.* వాత. చిటికె రక.

Caution, câ'shon, *n. s.* (or security) పూట. or care వదిలము, హెచ్చరిక, జాగ్రత, మెళుకువ.

To Caution, câ'shon, *v.a.* హెచ్చరిక చేసుట, సూచన చేసుట, జాగ్రతగా వుండుమని చెప్పుట, మెళుకువ చేసుట.

Cautious, câ'shus, *adj.* యెచ్చరికగల, జాగ్రతగల, జాగరూకుడైన. a * man జాగరికుడు, జాగ్రతకల వాడు.

Cautiously, câ'shus-ly, *adv.* జాగ్రతగా, యెచ్చరికగా.

Cautiousness, câ'shus-ness, *n.s.* వదిలము, జాగ్రత, యెచ్చరిక.

Cavalcade, cav-al-câde', *n. s.* వదిమంది దొరలు గుర్రాలనుయెక్కి వినోదముగా పోవుట.

Cavalier, cav-a-lēr', *n.s.* రవుతు, గుర్రపు రవుతు, శూరుడు. * treatment సాహసము, దురహంకారము. గర్వము, డంబము. a tower or bastion బురుజు.

Cavalry, cav'al-ry, *n s.* తురుపు సవారులు, గుర్రాల దండు.

Cave, cāve, *n.s.* గుహ, బిలము.

Caveat, cā'vė-at, *n.s.* ఆటంకము, దురాయి, అనగా కోర్టులో విచారణ అవుతూవుండే వ్యాజ్యము నిలిచిపొయ్యేటట్టు వ్యాజ్యగాండ్లు యిచ్చే అర్జీ.

Cavern, cav'ĕrn, *n.s.* గుహ, పర్వతముకింద వుండే బ్రహ్మాండమైన గుహ.

Caviare, ca-vēre', *n. s.* వుప్పు చేప.

Cavil, cav'il, *n. s.* దురాక్షేపణ, పరికిమాలిన ఆక్షేపణ, కుశంక.

To Cavil, cav'il, *v. a.* దురాక్షేపణ చేసుట, పనికి మాలిన ఆక్షేపణ చేసుట, వెనుసులు వెతుకుట.

Caviller, cav'il-lĕr, *n s.* దురాక్షేపణ చేసేవాడు, కుశంకలు చేసేవాడు.

Cavilling, *n. s.* దురాక్షేపణ, కుశంక, వితండా వాదము.

Cavity, cav'i-ty, *n. s.* సందు, రంధ్రము, గుహ, తొర్ర.

To Caw, câ, *v. n.* కాకివలె కూసుట, యిది కాకిని గురించిన మాట.

To Cease, ċēse. *v.a.* మానుట, తీరుట, నిలిచిపోవుట, విడుచుట. this caused the pain to * దీనివల్ల నొప్పి తీరినది. the rain ceased వాన వెలిసింది. when the noise ceased సందడి అణిగినప్పుడు. they ceased from talking మాటలు చాలించుకొన్నారు.

To Cease, ċēse, *v.a* నివారణము చేసుట, చాలించుట.

Ceaseless, ċēse'less, *adj.* యెడతెగని, నిత్యమైన, తియ్యని, తీరని, వదలని.

Ceaselessly, *adv.* యెడతెగకుండా, తియ్యకుండా, విడవకుండా, వదిలకుండా.

Ceasing, *n s.* తీరడము, మానడము, నివర్తి కావడము, విడవడము, అణగడము. without * మానక, తీరక.

Cedar, ċē'dar, *n.s.* దేవదారు చెట్టు.

To Cede, ċēde, *v.a.* వోడినవాడై తన దేశమును వొప్పగించుట, వశము చేసుట, యిచ్చివేయుట.

Ceded, *adj.* వోడిన, వప్పగించిన, వశముచేసిన, యిచ్చి వేసిన. the * districts వోడి శత్రువులకు వొప్పగించి వేశిన తాలూకాలు, కడప, బళ్లారి జిల్లాలకు యీ పేరుకద్దు.

To Ceil, ċēl, *v.a.* లోకప్పు వేసుట.

Ceiling, ċēl'ing, *n.s.* లోకప్పు.

To Celebrate, ċel'ė-brāte, *v.a.* కొనియాడుట, స్తుతించుట, చేయుట, ఆచరించుట. to * a marriage పెండ్లి చేయుట. to * a feast ఉత్సవము చేసుట. to * a ceremony ప్రయోజనము జరిగించుట. to * the anniversary of a death తద్దినము పెట్టుట. he celebrated her beauty in song దాని అందమును గురించి పద్యములు చెప్పినాడు.

Celebrated, *adj.* ప్రసిద్ధమైన, ఘనమైన.

Celebration, ċel-ė-brā'shon, *n.s* ఆచరణము చేయడము, కొనియాడడము. I was present at the * of the marriage పెండ్లి జరగగా నేను వుంటిని. the annual * of a death తద్దినము పెట్టడము. * of a feast వుత్సవము జరిగించడము.

Celebrity, ċe-ler'ri-ty, *n.s.* పేరు, ఖ్యాతి, కీర్తి.

Celerity, ċė-ler'i-ty, *n.s.* త్వర, వేగము, జవము.

Celery, ċel'ĕr-y, *n.s* వకతరహా తోటకూర, దీన్ని పచ్చిగా తింటారు.

Celestial, ċė-lest'yal, *adj.* దివ్యమైన, స్వర్గ సంబంధమైన, ఆకాశ సంబంధమైన. * bliss మహానందము, పరమానందము. or supernatural weapon దివ్యాయుధము. the * empire చైనా దేశము, అనగా China. The * bodies సూర్య చంద్ర నక్షత్రాదులు.

Celibacy, ċel'i-bać-y, *n.s.* బ్రహ్మచర్యము, పెండ్లి కాకుండా వుండడము. "The Tin Trumpet" gives this definition:– "Celibacy, a vow by which the priesthood in some countries swear to content themselves with the wives of other men."

Cell, ċell, *n s.* a small room గది, కైదీని వేసేగది, సన్యాసి వుండే చిన్నమాళిగ, గుహ. in a beehive తేనెతెట్టెలో వుండే బొక్క; రంధ్రము. in a flower or fruit పుష్పమందు, కాయలందు విత్తువుండే స్థానము. of the ear చెవిబొక్క, కణాదరంధ్రము.

Cellar, ċel'lar, *n.s.* పాతర, నేలమాళిగ, ముఖ్యముగా యిండ్లకింద కట్టిన కొట్లు, వీటిలో వైనువుంచుతారు. or tavern చావడి.

Cellular, ċel'lū-lar, *adj.* అరలు అరలుగా వుండే, బొక్కలు బొక్కలుగా వుండే.

Cement, ċem'ent, *n.s.* గచ్చు, లప్పము, చింత అంబలి. metalic * నవాసారము.

To Cement, ċė-ment', *v.a.* సంతన చేసుట, గచ్చుతో సంతన చేసుట అంటించుట, అతికించుట.

Cemented, *adj.* గారె మొదలైనవాటితో సంతన చేసిన, దృఢమైన. their friendship was * by this marriage యీ వివాహము చేత వాండ్ల స్నేహము అతుకొన్నది.

Cemetery, ćem'é-těr-y, *n.s.* స్మశానము, సమాధి స్థలము. పీనుగులను పూడ్చేస్థలము.

Cenobite, *n.s.* సన్యాసి.

Cenotaph, ćen'ó-taf, *n s* వట్టిగోరి, శవమును పాతిపెట్టకుండా మర్యాదా నిమిత్తము జ్ఞాపకముగా కట్టిన గోరి.

Censer, ćen'sěr, *n.s.* ధూపకలశము, ధూపార్తి.

Censor, ćen'sor, *n.s.* ధర్మకర్త, న్యాయ విచారణ చేసేవాడు.

Censorious, ćen-sō'ri-us, *adj.* నిందించే, ఆక్షేపణలు చేసే, దూషించే, తప్పులు బట్టే. do not be so * యిట్లా దూషించడము కారాదు

Censoriousness, *n.s.* నిందించే స్వభావము.

Censorship, *n.s.* సమాచార పత్రికలో రాజుకు అసమ్మతమైన సంగతులు వేయకుండా చూచుకొనే అధికారము.

Censurable, ćen'shŭr-able, *adj* దూషిం చతగిన, కాని.

Censure, ćen'shŭre, *n.s.* ఆక్షేపణ, చీవాట్లు, నింద, దూషణ

To Censure, ćen'shŭre, *v.a.* చీవాట్లు పెట్టుట, దూషలు పెట్టుట, నిందించుట.

Census, *n s.* ఖానేసుమారు లెక్క, వకవూళ్లో వుండే జనుల సంఖ్య లెక్క.

Cent, ćent, అనగా Centum శతము, నూరు. ten per * నూటికి పది. దోకడాల ప్రకారము. * per * టిగా లెక్కపుగా నూటికి నూరురెట్లుగుణము. a certain coin పయిసా. or as meaning a centesimal certain part of a coin దోకడా. Note: Interest in England is reckoned *per annum*, on the year: but in India is usually reckoned *per mensem*, on the month: accordingly a bond at *one per* * in India is the same as at 12 per * in England. 50 per * was paid మాడలు చెల్లించినారు; because the మాడ is the half of any coin, particularly a half pagoda; or సగానికి సగము చెల్లించినారు. then (the మాడ being one twentieth) *they paid five per* * is మాపులు చెల్లించిరి. or నూటికి అయిదు చెల్లించిరి. one sixteenth of the principal is వీసము, అణా. (see Anna) and accordingly a *half anna share* is *one thirty second*: and a quarter anna share is one sixty fourth of the sum. In accounts an upright line denotes a quarter and a horizontal line a sixteenth. Thus S||⊥ denotes $7 + \frac{1}{2} + \frac{3}{16} (7\frac{11}{16})$ = Rupees 7-11-0.

Centaur, ćen'tăr, *n. s.* నరాశ్వము. అనగా నడుము పర్యంతము మనుష్యాకారము, దాని కింద నాలుగు కాళ్లతో గుర్రముయొక్క శరీరమున్న గల రాక్షసుడు. a female * కామధేనువువంటి వక దేవత.

Centenarian, *n. s.* నూరేండ్లవాడు.

Centenary, ćen'té-nar-y, *n. s.* నూరు this was the * of his victory వాడు జయించి యిది నూరో సంవత్సరము

Centesimal, ćen-tes'i-mal, *adj.* శతాంశమైన. he divided it into * parts దాన్ని నూరు భాగములుగా చేసినాడు.

Centinel, *n. s.* పహారావాడు. కావలివాడు, ద్వారపాలకుడు.

Centipede, ćen'ti-péde, *n. s.* కాళ్లజెర్రి, శతపది.

Cento, ćen'tó, *n. s.* బొంతకావ్యము, అనగా దానిలో వక పద్యము, దీనిలో వక పద్యముగా తెచ్చి కలుపుకొని చెప్పిన గ్రంథము.

Central, ćen'tral, *adj.* నడిమి. మధ్యస్థమైన. the * do ne గర్భగృహము.

Centrally, *adv.* నడుమన, నడుముగా. this was placed * దీన్ని నడుమన పెట్టినారు.

Centre, ćen'těr, *n. s.* మధ్యము. నాభి. a * post or pole నిట్రాయి, నడిమి స్తంభము. the very * నట్టనడుము.

To Centre, ćen'těr, *v. n.* కలిసివుండుట, నిలుచుట. all my hopes centered on him ఆయనే నాకు పట్టుకొమ్మ, ఆయనే నాకుదిక్కు, నామనసు అంతా ఆయనమీదనే వున్నది.

Centrical, *adj.* నడిమి.

Centrically, *adv.* నడాన, నట్టనడుమ.

Centrifugal, ćen-trif'ú-gal, *adj.* మధ్యత్యాగి, చక్రగమనవేగే మధ్యస్థల త్యాగకరణశీల. మధ్యస్థలాపకర్షిత, మధ్యాపజగామిభు, నడిమినుంచిపారే, వడిశలను తిప్పేటప్పుడు రాయి తిరగడమునకు చేతి

బలము కారణము గనుక ఆ బలము * force అని బడుతున్నది.

Centripetal, *adj.* మధ్యాకర్షిత. మధ్యాభిగామి, ఆకర్షణశక్తిగల, నడిమికి ఆకర్షించేశక్తిగల.

Centry, *n. s.* పహరావాడు. ద్వారపాలకుడు. I stood * నేను పహరామీద వుంటిని.

Centuple, ćen'tů-ple. *adj.* నూరంతలైన.

Centurion, ćen'tū'ri-on, *n. s.* సర్దారుడు. నాయకుడు, జమేదారుడు.

Century, ćen'tů-ry, *n. s.* నూరేండ్లు; యుగము, దీన్ని యింగ్లీషువారు వక యుగమంటారు. the nineteenth * యిప్పటి యుగము. అనగా ౧౮౦౦ సంవత్సరమునకు యిటీవల. In the last * పోయిన యుగములో, అనగా ౧౭౦౦ సంవత్సరము మొదలుకొని ౧౮౦౦ సంవత్సరమువరకు అయ్యేకాలము. అనగా పద్దెనిమిదో century.

Cephalic, ćė-fal'ic, *n. s.* తలనొప్పిమందు. అనగా వక తరహా నస్యపుపొడి.

Cerastes, ćė-ras'tėś. *n. s.* కొమ్ములుగల పాము, నాగభేదము.

Cerate, ćē'rāte, *n. s.* మయినముతో చేసినప్లాస్తరు.

Cerebrus, *n. s.* గండభేరుండ భేదము. or three headed dog త్రిశిరశ్శునకము. యీను నరక ద్వారపాలకుడని కవులు చెప్పడము.

Cerecloth, Cerement, ćēre'ment, *n. s.* మయినపుగుడ్డ, మయినపుజిడ్డి, ప్రేత వస్త్రమును దీనితో చేస్తారు.

Ceremonial, ćer-ė-mōn'yal, *n. s.* కర్మము, ఆచారము. ఉత్సవము. the ceremonials of a marriage పెండ్లి ప్రయోజనము. the ceremonials of a funeral కర్మాంతరములు మొదలైనవి.

Ceremonial, ćer-ė-mōn'yal, *adj.* కర్మములను గురించిన, కర్మసంబంధమైన. the * law కర్మకాండ. * impurity ఆశౌచము, సూతకము. * purification ఆశౌచనివృత్తి. సూతకనివృత్తి. ప్రాయశ్చిత్తము, శాంతి.

Ceremonially, *adv.* ఆచార ప్రకారముగా, కర్మకాండ ప్రకారముగా, విధిచోదిత ప్రకారముగా.

Ceremonious, ćer-ė-mōn'yus, *adj.* వుపచారమైన. మర్యాదగల, ఆచారముగల. in religion విధిచోదితమైన.

Ceremoniously, *adv.* మర్యాదగా, వుపచారముగా,

Ceremoniousness, *n. s.* గాంభీర్యము, డంబము, మర్యాద. From his * I saw that he was angry వాడి గాంభీర్యమువల్ల వాడు కోపముగా వుండేటట్టు కనుక్కొన్నాను.

Ceremony, ćer'é-mony, *n.s.* ప్రస్తుతము, ప్రయోజనము, కర్మము, మర్యాద, ఆచారము. a master of ceremonies పెత్తనగాడు, రాజదర్శనానకు వచ్చే వాండ్లను రాజు యెదటికి తీసుకొని పొయ్యేవాడు. funeral ceremonies ఉత్తర క్రియలు. * marriage * పెండ్లి ప్రయోజనము. with * వినయముగా, వుపచారముగా. without * or without standing on * అమర్యాదగా.

Certain, ćer'tin, *adj.* రూఢియయిన, వాస్తవమైన, సిద్ధమైన. a * man వకడు, వకానొకడు, ఫలాని మనిషి. in a * book ఫలాని పుస్తకములో, వకానొక పుస్తకములో. a * woman వొకతె, వొకానొకతె. to a * degree కొంతమట్టుకు. * persons కొందరు. I am * he went వాడు సిద్ధముగా వెళ్లినాడు. I am not * of that అందున గురించి నేను రూఢిగా చెప్పలేను. for * నిశ్చయముగా.

Certainly, ćer'tin-ly, *adv.* రూఢిగా, నిజముగా, వాస్తవముగా, మెట్టుకు, ముఖ్యముగా, అత్యముగా, తప్పకుండా, సరేనని. I * thought నాకు అట్లా తోచినది సుమీ. *n. s.* shall I go? *. నేను పోదునా, మంచిదివో, పదలసినదే, పోకయేమి.

Certainty, ćer'tin-ty, *n. s.* నిజము, నిశ్చయము, వాస్తవము, రూఢి.

Certes, ćer'tėś, *adv.* నిజముగా, సరేగదా, యిది ప్రాచీనమైన యింగ్లీషు.

Certificate, ćer-tif'i-cāte, *n.s.* నిర్ణయ పత్రిక. a * of good conduct యోగ్యతా పత్రిక. a general * signed by all present మహజరునామా.

To Certify, ćer'ti-fy̆, *v.a.* తెలియచేయుట, ప్రకటనచేయుట. they certified me of his death వాడు చచ్చినట్టు మాకు తెలియచేసినారు. after we were certified of this యిది మాకు తెలియవచ్చిన తరువాత.

Certiorari, ćer-shi-ō-ra'rī, *n. s.* కింది కోర్టులో వుండె వ్యాజ్యమును పై కోర్టుకు పంపించమని పుట్టిన హుకుము. ఉత్తరవు.

Certitude, ćer'ti-tůde, *n.s.* నిశ్చయము, రూఢి, నిర్ణయము.

Cerulean, ćé-rū'lé-an, *adj.* ఆకాశ వర్ణమైన, నీల వర్ణమైన. the * sky నీలమైన ఆకాశము.

Ceruse, ćē'ruse, *n.s.* సఫేదు భస్మము, ముఖమునకు పూసుకొనేటిది.

Cesarean, *n.s.* vide Cæsarean.

Cess, ćess, *n.s.* పన్ను, తక్సీమ. out of all * అమితముగా, అపారముగా, లెక్కలేక.

Cessation, ćes-sā'shon, *n.s.* నిలుపు, విరామము. * of labour శ్రమ తీర్చుకోవడము. labour without * విరామము లేనిపని. without any * విరామము లేకుండా, యెడ తెగకుండా, తెరపలేకుండా. rain without cessation తెరపలేని వాన.

Cession, ćesh'on, *n.s.* వప్పగింత, నివర్తనము, నిర్వహించలేక పరులకు వొప్పగించి వేయడము. after his * అతను దేశము యిచ్చి వేసినమీదట.

Cestus, ćes'tus, *n.s.* వడ్డాణము, రవికె, మొలనూలు, వలదినికి వశీకరణశక్తి కద్దని ప్రసిద్ధము.

Ceta, *n.s.* or whale సముద్రములో వుండే పెద్ద చేప.

Cetaceous, ćé-tā'shus, *adj.* సముద్రపు పెద్ద చేప సంబంధమైన. the * tribes పెద్ద చేపలు.

Ceteris, paribus, *adv.* యిది లాటిది కష్టము, కడమ వన్నీ సరిగా వున్నప్పటికిన్ని వేరేవిశేషము లేకుంటే. every animal is * fiercer when tied up or confined తక్కినవన్నీ సరిగా వుండే పక్షమందు బోనులో వేసిపెట్టే మృగమునకు క్రౌర్యము అధికము. అట్లా కట్టిపెట్టిన మృగమునకు క్రూరత్వ మధికము. I had rather live at Bangalore * than at Madras తక్కినవన్నీ సరిగా వుండే పక్షమందు పట్టణములో వుండడమునకంటే బెంగుళూరులో వుండడము మేలు. cotton lasts as long as hemp అన్నిసరిగ్గా వుండేపక్షమందు కితనారగుడ్డ యెన్నాళ్లు వుంటుందో నూలుగుడ్డామున్ను అన్నాళ్లు వుంటుంది.

Chace, *n.s.* See Chase.

Chaco, sha'ko, *n. s.* దండులో తొడుక్కునే వక కుళ్లాయి.

To Chafe, chāfe, *v. n.* రేగుట, అలుగుట, వొళ్లు మండుట, మండిపడుట. వొరుసుకొని పోవుట, కోపగించుకొని పోవుట. he chafed much at this యిందుకు కోపపడ్డాడు.

To Chafe, chāfe, *v.a.* రాచికాకవచ్చేటట్టు చేసుట. they then chafed her feet అప్పుడు దాని కాళ్లకు కాకవచ్చేటట్టు రాచినారు.

Chaff, chăff, *n.s.* పొట్టు, వుమక, తవుడు, పొల్లు. of oil seeds మూన. they were driven away like * before the wind గాలికి యెగిరేపొట్టువలె యెగిరిపోయిరి.

To Chaffer, chaf'ĕr, *v.n.* బేరమాడుట, నచ్చు బేరమాడుట.

Chaffinch, cha'finsh, *n. s.* పిచ్చికవంటి వకపిట్ట.

Chafing-dish, chāf'ing-dish, *n. s.* కుంపటి.

Chagrin, sha-grēn', *n. s.* మనస్తాపము, విసుకు, వేసట, అసహ్యము, చీదర.

Chagrined, *adj.* మనస్తాపముపడ్డ, చీదరపడ్డ, ఆయాసము పొందిన.

Chain, chān, *n. s.* గొలుసు, క్రమము, పరంపర. chains of fetters సంకెళ్లు. he brought them in chains వాండ్లను సంకెళ్లతో తెచ్చినాడు. a * of mountains వరుసగావుండే పర్వతములు. A * of ideas వకటిమీద వకటి తోచడము. measurement మహాను గొలుసు అనగా నేలను కొల్చే గొలుసు.

To Chain, chān, *v. a.* కట్టుట, గొలుసుతో కట్టుట, సంధించుట, తగిలించుట, సంకెలు వేయుట, కూర్చుకొనుట. they chained their hands in dancing చేతులు కూర్చుకొని ఆడినారు. he chained the elephant to the tree ఆ యేనుగను చెట్టుకు గొలుసుతో కట్టినాడు.

Chained, *adj.* కట్టిన, గొలుసుతో కట్టిన, తగిలించిన, సంధించిన సంకెళ్లు వేసిన, కూర్చుకొన్న.

Chain-pump, *n. s.* నీళ్లు చల్లే యినపతొట్ల గొలుసు యంత్రము.

Chain-shot, chān'shot, *n. s.* జంటగుండ్లు, జమిలి గుండ్లు, రెండు గుండ్లకు జారెడు గొలుసును తగిలించి ఫిరంగిలో వేసి కాలుస్తారు.

Chain-work, *n. s.* గొలుసుపని.

Chair, chār, *n.s.* కురిచీ. a sedan * నాల్కీ, టాంజా. at this meating he took the * యీ సభలో అతను సభా నాయకుడుగా వుండెను. a * of state గద్దియ, సింహాసనము. garden * మనిషి యీడ్చే వక తరహా చిన్నబండి.

Chairman, chār'man, (or President) *n. s.* సభా నాయకుడు. or bearer బోయి, పల్లకీ మోసే వాడు, కూలివాడు.

Chaise, shāise, *n. s.* బండి.

Chalcedony, *n. s.* యెర్రనిస్ఫటికము, పుష్యరాగము, కురివిందము, కురింజి.

Chaldron, châ'dron, *n. s.* కొలత, సుమారు వెయి శేర్ల ప్రమాణము.

Chalice, chal'ice, *n. s.* కలశము, పాత్ర, గిన్నె.

Chalk, châk, *n. s.* (white) శీమ సున్నము. or soapy pot stone like slate pencil బలపము. red * జాజువన్నె, యెర్ర కావిరాయి, గైరికము.

To Chalk, châk, *v. a.* శీమ సున్నముతో వ్రాసుట, శేక గురుతుపెట్టు. to * out ఆలోచించుట, యేర్పరచుట, యోచించుట. Patterns chalked on a floor రంగవల్లి, ముగ్గు. he chalked his face ముఖానికి సున్నము పూసుకొన్నాడు. he chalked up their names శీమ సున్నముతో వాండ్ల పేర్లను వ్రాసినాడు.

Chalk-pit, *n.s.* శీమ సున్నపు గని, శీమ సున్నము తవ్వే పల్లము.

Chalky, *adj.* తెల్లటి, శీమ సున్నమువంటి.

To Challenge, chal'lenge, *v a.* జగడానకు పిలుచుట, పిలుచుట. to object ఆక్షేపించుట. I * you to prove this యిది నిజపరుచు చూతాము. as a centry does పహరావాడు పలకరించుట, యెవరు అక్కడ అని యెచ్చరించుట. they challenged him for cruelty వాణ్ని క్రూరమైనపని జరిగించినాడని అన్నారు. to * a jury man ఆక్షేపించుట. యితడు మాకు అక్కరలేదని చెప్పుట. Conduct that challenges enquiry సందేహాస్పదమయిన నడక. Challenge strictly means an objection, ఆక్షేపణ. as, a * to a juryman Thus "This is a principal *." Coke on Litt. 1.157. b.

Challenge, chal'lenge, *n. s.* జగడానకు పిల్వడము, నీవు చెయ్యి చూతామని చెప్పడము. by a sentry పహరావాడు ఆ వచ్చేది యెవరు అని యెచ్చరించడము. I accept your * or defiance హో హో నాచేత కాదని అంటావా, రా చూతాము.

Challenger, *n. s.* జగడానకు పిలిచేవాడు, రా, వొక చెయ్యి చూతాము, అనేవాడు.

Chalybeate, ca-lyb'è-âte, *adj* కారమైన. * water, యిది వొకతరహా కారమైన నీళ్లు. శేదికి పనికివస్తున్నది.

Cham, cam, *n. s.* (of Tartary) టార్టరీ దేశాధిపతి.

Chamade, sha-mãde', *n.s.* వోడిపోయినామని తమకు తామే తంబురుకొట్టి మాచేసిన సంజ్ఞ. they beat the * వాండ్లు వోడిపోయినారు.

Chamber, chãm'bèr, *n.s.* గది, అర. upper * మిద్దె మీద వుండేగది. a * for audience or homage కొలువు కూటము. privy * రాణివాసము, అంతఃపురము. the council * రచ్చపట్టు, సభ. bed * పడకిల్లు. * maid దాది, దాసిక. * pot మూత్రభాండము. chamber-lie వుచ్చ. he made a * in the rock పర్వతములో బొర్ర చేసినాడు, గుహ చేసినాడు. the * of a gun తుపాకి గొట్టములో మందుండే స్థానము.

Chamberer, *n. s.* విటగాడు, విటపురుషుడు.

Chambering, chãm'bèr-ing, *n. s.* వ్యభిచారము, పడుపు.

Chamberlain, chãm'bèr-lin, *n. s.* రాజ గృహ కృత్యములు విచారించుకొనే దళవాయి.

Chameleon, ca-mè'lè-on, *n.s* తొండ, పూసరవెల్లి నరటము, కృకలాసము దీనికి ప్రతిక్షణ మందున్న వేరే వొక వన్నె వస్తుంది. he is as changeable as a * వాడికి నిమిషానకు వక గుణము.

Chamois, sha-môy', *n. s.* కొండ మేక.

Chamomile, *n. s.* చేమ తివటి వక చెట్టు.

To Champ, champ, *v. a.* కొరుకుట, నములుట. యిది గుర్రము కళ్లెమును కొరకడమును గురించిన మాట.

Champagne, sham-pãne', *n s.* వకతరహా సారాయి. commonly called Simpkin or Jumpwine !

Champaign, cham'pân, *n. s.* బయలు. మైదానము

Champignon, sham-pin'yon, *n. s.* See Mushroom.

Champion, cham'pi-on, *n. s.* రక్షకుడు, పక్షవాది, అపజయము కూరుడు. he is the great * for education వాడు విద్యా పక్షవాది, వాడు విద్యాసంరక్షకుడు.

To Champo, *v.a.* (or Shampoo, a Chinese word) పిసుకుట, వొత్తిపిసుకుట. (To knead, handle, clap.) Champoing, Shampooing అంగమర్దనము, సంవాహము.

Chance, chãnce. *n.s.* అదృష్టము, ప్రాప్తి, భాగ్యము యోగము, గతి, దైవఘటన. says D† in 1 Sam. 6.9. and Eccl. 9. 11.) by * అకస్మాత్ A†. హఠాత్తుగా, అవగాత్తుగా. Z. అదాట్టుగా, అకస్మాత్తుగా, తటస్థటనే, దైవాధీనముగా. there is every * of his coming వాడు బహుశా వచ్చును. I will take my * నా అదృష్టము చూతాము. only

give me a * నాకు రవంత అవకాశము మాత్రము యియ్యి. If by any * he should come here వాడు వొకవేళ యిక్కడికి వస్తే. in the * of his not coming వాడు రానిపక్షమందు, వాడు రాని యెడల. there is no * of his giving it వాడు యిచ్చేగతిగా వుండలేదు, వాడు యిచ్చేమాట కా నము. you give me no * నీవు అవకాశమివ్వడము లేదు. you have no * with him వాడు యెక్కడ నీవు యెక్కడ. a child has no * with a man బిడ్డ యెక్కడ పెద్దవాడు యెక్కడ. అనగా బిడ్డ పెద్దవాడికి యీడుగాదు. పెద్ద వాడితో పో రాడ నేరదు. have you calculated the chances of his being dead or absent వాడు చచ్చినమాటైనా, లేక, వెళ్లిపోయిన మాటైనా ఆలోచించు కొన్నావా. a * crop పడు మొదలు, పడుపరి. chance-medley అబుద్ధి పూర్వకముగా చేసిన నేరము, తన్ను యెరుగక వచ్చినతప్పు. a * guest అతిథి, అభ్యాగతుడు. All nature is but art unknown to thee? All chance direction which thou canst not see. (Pope, in Johnson's Dicty). ఆకస్మిక మనేది నీకగుపడని దైవసంకల్పమేను అనగా ఆకస్మిక మనేదెక్కడిది అంతా దైవ సంకల్పమే అయితే అదినీకు తెలియదు.

To Chance, chănce, *v.n.* సంభవించుట, తటస్థించుట, ఘటించుట, పొసగుట, వచ్చుట.

Chancel, chăn'cel, *n. s.* గర్భగృహము, హోమస్థానము.

Chancellor, chăn'cel-lor, *n. s.* పెద్ద న్యాయాధిపతి. * of the exchequer రివెన్యూ రాబడివగైరా వినియోగ సంగతులను విచారించే పెద్ద మంత్రి, అనగా వినియోగ వ్యవహారమునకు అధిపతి అయిన మంత్రి. Lord * సర్వాధ్యక్షుడైన న్యాయాధిపతి, రాజ గురువు.

Chancery, chan'cer y, *n.s.* సీమలో వుండే పెద్ద న్యాయసభ.

Chancre, shang'ker, *n.s.* పొక్కు, సవాయిపొక్కు.

Chandelier, shan-de-ler' *n. s.* కొమ్మలకొంమె, లస్తరు, పలకలుగా వుండే దీపస్తంభము.

Chandler, chănd'ler, *n. s.* మైనపు వత్తులు అమ్మే వాడు. tallow * కొవ్వు వత్తులు అమ్మేవాడు. Chandler's shop చిల్లర దుకాణము.

To Change, chānge, *v. a.* మార్చుట, తప్పించుట. he changed his clothes వేరేబట్టలు తొడుక్కొన్నాడు. he changed lodgings మరి వొక యింటికి కాపురము పోయినాడు. he changed his name మారుపేరు పెట్టుకొన్నాడు. he changed his religion తన మతమును విడిచి వేరే మతమునకు పోయినాడు. he changed his house into a shop యింటిని అంగడిగా చేసినాడు. he miraculously changed grain into pearls వాడు తన మహిమ చేత ధాన్యమును ముత్యాలుగా చేసినాడు he changed colour or countenance సిగ్గుచేతనైనా కోపముచేతనైనా వాడి ముఖము వివర్ణమైనది. Much money changed hands to day యీ వేళ చాలా వర్తకము జరిగినది, వ్యాపారము చాలా జరిగినది. he changed his mind వాడిమనసు వేరే అయిపోయినది. he changed the topic వేరే వొక ప్రస్తావము తెచ్చినాడు. the wood was changed into stone మానురాయి అయిపోయినది.

To Change, chānge, *v. n.* మారుట, భేదించుట, తిరుగుట, కాక, అయిపోవుట. the wind changed from north to south వుత్తరపు గాలి నిలిచి దక్షిణ గాలి తిరిగినది. as the mind or inclination విరుగుట. when his health changed for the better వాడివొళ్లు గుణపడ్డప్పుడు, వాడికి రోగము తిరుగు ముఖమైనప్పుడు. the cord changed into a snake తాడుపాము అయిపోయినది. From a friend he changed into an enemy అనుకూలిగా వుండినవాడు శత్రువైనాడు. the milk changed into curd పాలు పెరుగైపోయినది. the days when the moon changes are called అమావాస్య, పౌర్ణమి, కృష్ణాష్టమి, శుక్లాష్టమి. the moon changed yesterday నిన్న అమావాస్య, నిన్న పౌర్ణమి.

Change, chānge, *n. s.* మార్పు, వినిమయము, పరివర్తనము, వకటిని యిచ్చి మరి వకటిని తీసుకోవడము, బదలాయింపు. a * took place in his business వాడిపనిలో భేదము సంభవించినది. a * of linen వక దుస్తు బట్టలు. I have no change of clothes నాకు మారుబట్ట లేదు. * of form పరిణామము, మారురూపు, రూపాంతరము. * of dishes మారు వడ్డించడము. He is gone there for * of air నీళ్లసౌఖ్యానికి అక్కడికి పోయినాడు. a * of colour వైవర్ణ్యము, వర్ణము మారడము. or small coin చిల్లర నాణ్యము. Give me * for this note యీ నోటుకు రూకలు యియ్యి. Loss

upon * of money వట్టము. or place of meeting for merchants వర్తకులు కూడే స్థానము. * of the moon అమావాస్య, పౌర్ణమి.

Changeable, chānge'a-ble, *adj.* చంచలమైన, చపలమైన. అస్థిరమైన.

Changeableness, *n. s.* చాంచల్యము, చంచలత్వము, చపలత్వము, భ్రమ.

Changed, *adj.* మారిన, మార్చిన.

Changeless, *adj.* శాశ్వతమైన.నిర్వికారమైన, మారని.

Changeling, chānge'ling, *n. s.* అవిటిమనిషి కురూపి, పిచ్చివాడు. పుట్టువెర్రి. a sickly infant దేవతలు మంచి యోగ్యమైన బిడ్డను యెత్తుకొనిపోయి దానికిబదులుగా వొక పనికిమాలిన పిల్లను వుంచి పోయినట్టు కథకలదు.

Changer, *n. s.* మార్చేవాడు. money * సరాఫు.

Changing, *adj.* అస్థిరమైన. నమ్మరాని. a * bule tint వై డూర్యవర్ణము.

Channel, chan'nel, *n. s.* కాలువ, తూము. outlet అలుగు. means ద్వారము, ముఖాంతరము. the secretary is the * of communication మునిషీ ద్వారా వుత్తర ప్రత్యుత్తరములు జరుగుతూ వుంటవి. they made me the * for this business యీ పని నా ముఖాంతరముగా జరిగించినారు. Arm of the sea కయి. The sea between England and Ireland is called The Irish Channel. That between England and France is the British Channel.

Channelled, *adj.* కాలవగల. a road * by the rain వానకు కాలవగా కోసుకొని పోయిన బాట.

To Chant, chānt, *v. n.* పాడుట, చెప్పుట, చదువుట.

Chant, chānt. *n. s.* పాట, పదము. సంగీతము, గానము, దండకము.

Chanter, chānt'ĕr, *n. s.* పాటకుడు, గాయకుడు.

Chanticleer, chăn'ti-clēr, *n. s* కోడిపుంజు కోతిని తిమ్మడు అన్నట్టు యీ పేరు కావ్యములో పుంజుకు చెల్లుతుంది.

Chanting, *n. s.* పాట, గానము.

Chaos, ca'os *n.s.* సృష్టికిముసుపు పంచభూతములు మిశ్రమముగా వుండడము, ఏక సంకరము. కలగూరగంప, తల తోక లేక పడివుండేటిది, అవ్యాపన్నము. God made the world out of * కలగూరగంపగా వుండే పదార్థములలో నుంచి దేవుడు ప్రపంచమును సృష్టి చేసినాడు. a * of papers తల తోక లేక పడివుండే కాకితములు.

Chaotic, ca-ot'ic, *adj.* అవ్యాపన్నముగా వుండే, కలగూర గంపగా వుండే, గిలిబిలిగా వుండే. తల తోక లేక కాయగా వుండే, గజిబిజిగావుండే

Chap, chăp, *n. s.* అనగా chapter అధ్యాయము, సర్గ.

Chap, chăp, *n. s* బీటిక, పగులు. or fellow మనిషి, వొకడు. the chaps or jaws దవడలు. నోరు. యిది నీచ శబ్దము.

To Chap, chăp *v. a.* బీటికలు బాసేలాగు చేయుట.

Chapel, chap'el, *n. s.* చిన్నగుడి. A * at the entrance of a temple ముఖమంటపము.

Chaperon, *n. s.* పెద్ద ఆడిది. రక్షకురాలు, పెద్దదిక్కుగా వుండే స్త్రీ అనగా పడుచులను, విందు, పెండ్లి, వేడుకలు మొదలైనవాటిని చూడడమునకు పిలుచుకొనిపొయ్యే పెద్దతలగా వుండే ఆడిది.

Chapfallen, chăp'fâln, *adj.* ముఖము చిన్నబుచ్చుకొన్న, భంగపడ్డ.

Chapiter, chap'i-tĕr, *n. s.* బోదె. స్తంభముమీద వుండె కొండిగె.

Chaplain, chap'lin, *n. s.* గురువు, ఆచారి. పురోహితుడు.

Chaplainship, *n. s.* పౌరోహిత్యము.

Chaplet, chap'let *n.s.* మాలిక, పూలదండ, జపమాలిక.

Chapman, chap'man, *n. s.* వ్యాపారము చేసేవాడు. అనగా కొనేవాడు, అమ్మేవాడు. he wanted to sell his horse and soon found a * గుర్రము అమ్మవలెనని వుండగా కొనేవాడు చిక్కినాడు.

Chapped, *adj.* యెండిపోయిన, బీటికలుబాసిన, పగుళ్లు బారిన. the ground was * ఆ నేల బీటికలు బాసినది.

Chaps, *n. s. plu.* నోరు. యిది నీచమాట.

Chapter, chap'tĕr, *n.s.* అధ్యాయము, ఆశ్వాసము, మరిన్ని. a court గురువుల యొక్క సభ

To Char, chār, *v. a.* బొగ్గులు కాల్చుట.

Char, chār, *n. s.* a fish వకతరహా చేప.

Character, car'ac-tĕr, *n. s.* or mark అనవాలు, గుర్తు, చిహ్నము. a letter అక్షరము. a book in the Kanarese * కన్నడి అక్షరములతో వ్రాసిన

గ్రంథము. or reputation పేరు, కీర్తి, నాణ్యము, మానుషము. a man of good * యోగ్యుడు, పెద్ద మనిషి. a man of bad * అయోగ్యుడు, దుష్టుడు. he gave them a good * వాండ్లు యోగ్యులని చెప్పినాడు. he gave them a bad * వాండ్లు అయోగ్యులన్నాడు. he bears a good * యోగ్యుడని పేరెత్తినాడు. he gave his servant a * తన పనివాడికి యోగ్యతా పత్రిక యిచ్చినాడు. the * of the country is mountainous అది కొండల ప్రదేశము. or account సంగతి, వివరము. he gave me a bad * of the place అది మంచిభూమి కాదని నాతో చెప్పినాడు. or disposition స్వభావము, సహజగుణము, నడత. or person మనిషి. or personation వేషము. a humane * దయాళువైన వాడు. a public * ప్రసిద్ధుడు. a contemptible * పోకిరి. he is a sporting * వేటే పనిగా వుండేవాడు. he acted the * of Krishna కృష్ణ వేషము కట్టినాడు. he went there in the * of a Magistrate మేజిస్ట్రేటు అధికారమును పట్టి అక్కడికి పోయినాడు. he acted quite in * వాడు తన సహజగుణముతో ప్రవర్తించినాడు, వాడు తన స్వవృత్తి చొప్పున నటించినాడు. he acted quite out of * స్వవృత్తి తప్పి నడిచినాడు.

Characteristic, car-ac-tĕr-is'tic. *adj.* this is a bad vulgar substitute for Neat స్వభావమైన, సహజమైన, గురుతైన. he gave a * reply సహజమైన ప్రత్యుత్తరము చెప్పినాడు, తన, వాడు వొక వింతైన ప్రత్యుత్తరము చెప్పినాడు. Charity is characteristic of a good man ధర్మము యోగ్యుడికి లక్షణము.

Characteristic, car-ac-tĕr-is'tic, *n. s.* గురుతు, ఆనవాలు, లక్షణము, చిహ్నము

Characteristical, car-ac-tĕr-is'tic-al. *adj.* స్వభావమైన, సహజమైన, గురుతైన, లక్షణమైన.

Characteristically. *adv* స్వభావముగా, సహజముగా, గురుతుగా, లక్షణముగా.

To Characterize, car'ac-tĕr-īze, *v. a.* వర్ణించుట, చిహ్నముగా వుండుట, లక్షణముగా వుండుట. he charaterized them as very cruel వాండ్లు క్రూరులైనట్టు వర్ణించినాడు cruelty and cunning * the cat క్రూరత్వమున్ను కపటమున్ను పిల్లికి లక్షణము.

Charecterized, *adj.* చిహ్నముగా వుండె, లక్షణముగా వుండె, పేరుగల, ప్రసిద్ధమైన. the Hindus are * by patience హిందువులు శాంతులని ప్రసిద్ధము, హిందువులకు లక్షణము శాంతి.

Charade, shurard, *n. s.* ప్రశ్న, అనగా దీని భావమేమి తిరుమరేశ అనేతిరుగా వుండే విడికథ.

Charcoal, chär'cōl, *n. s.* బొగ్గు.

To Charge, chärge, *v. a.* వేయుట. to put in an account పద్దుకట్టుట, ఖర్చు వ్రాయుట. what do you * for this cloth? యీ గుడ్డకు యేమి వెలచెప్పుతావు. he charged me very high for this దీనికి అధిక వెల కట్టినాడు. అధిక వెల అడిగినాడు. he charged noting for doing this దీన్ని చేయడమునకు వాడు కూలిఅడగలేదు. to accuse మోపుట, నేరము మోపుట, తప్పుమోపుట. they charged him with the crime యీ నేరము వాడిమీద మోపినారు. I charged him with the theft వాడు దొంగిలించినట్టు ఫిర్యాదు తీసుకొనివచ్చినాను. to charge with adultery రంకు కట్టుట. to attack పైబడుట, దూకుట, తాకుట. the tiger charged us ఆ పులి మామీదికి పాకినది. the battalion charged the enemy పటాలము శత్రుదళము మీదపడ్డది. to entrust వొప్పగించుట వశము చేసుట. he charged us with the prisoners ఆ ఖైదీలను మావశము చేసినాడు. he charged me with the education of his sons తన కొడుకులకు చదువు చెప్పమని నాకు వొప్పగించినాడు. to load a gun మందుకూరుట, దాగుచేసుట. to command ఆజ్ఞాపించుట. to instruct బోధించుట. he stands charged with theft వాడిమీద దొంగతనము మోపివున్నది. we were charged by the Cavalry తురుపువచ్చి మామీదపడ్డది. I am charged with the care of a large family పెద్ద కుటుంబమును కాపుకట్టుకొన్నాను the gun was charged with two balls ఆ తుపాకి రెండు గుండ్లు దారుచేసివున్నది. clouds charged with lightning మెరుపుల మయముగా వుండే మేఘములు.

Charge, chärge, *n. s.* care. custody వశము, అధీనము. expense, cost వ్రయము, సెలవు, వెల, కూలి. he bore my charges నాకు పట్టిన సెలవు అతను పెట్టుకొన్నాడు. he got it free of charge వాడికి అది తేరకువచ్చినది. accuation, imputation నింద, నేరము, అపరాధము. a *false* * అపనింద,

అపోహము, అభాండము, తప్పు ఫిర్యాదు. he filed a * against them వాండ్లమీద ఫిర్యాదు వ్రాసి దాఖలు చేసినాడు. Onset or attack ఆక్రమణము, యెదిరింపు, ధాటి. he brought his spear to the * ఈటెతో పొడవవచ్చినాడు. Commission, trust conferred, భారము, బరువు. the prisoner was in my *; or, I was in * of the prisoner ఆ ఖైదీ నావశములో వుండినాడు. he was in * of the house; or, the house was in his * ఆ యిల్లు వాడివశముగా వుండినది I was in * of the school in his absence వాడు లేనప్పుడు నేను ఆ పల్లెకూటము చెప్పుతూ వుంటిని. his children are my * వాడి బిడ్డలు నా పోషణలో వున్నారు. of powder and ball in a gun ఘట్టించివుండే మందుగుండు దారు చేసివుండే మందుగుండు. he lodged the * in my leg వాడు కాల్చినగుండు నా కాలిలో పాతినది. he drew the * of his gun ఘట్టించివుండే మందుగుండును బైటతీసివేసినాడు. precept, command ఆజ్ఞ, a speech బిషపు గాని, న్యాయాధిపతిగాని చెప్పే బోధ. the judge delivered a charge to the jury న్యాయాధిపతి జూరీలకు బోధ చేసినాడు. he took * of the house ఆ యింటిని వొప్పగించుకొన్నాడు, వశము చేసుకొన్నాడు. he gave me * of the house ఆ యింటిని నాకు వొప్పగించినాడు

Chargeable, chârge'a-ble, *adj.* imputable మోపదగ్గ. this silk is * with duty యీ పట్టుకు సుంకము తీరవలసినది. this offence is * to his father యీ తప్పు వాడితండ్రిది. this is * to your own folly యిది నీ పిచ్చితనమువల్లనే సంభవించినది. as I wished not to be * to you నావల్ల మీకు బరువుపడ్డని, నావల్ల నీకు వ్రయము వద్దని.

Charger, châr'ger, *n. s.* or tray తాంబాళము. a war horse యుద్ధాశ్వము.

Charily, *adv.* పొదిమిగా, పదిలముగా, కరుతుగా, భద్రముగా.

Chariness, châ'ri-ness, *n. s.* పొదిమి, పదిలము, కరుతు. భద్రము.

Chariot, char'i-ot, *n. s* బండి. రథము. a divine car దేవయానము. విమానము, తేరు.

Charioteer, char-i-ot-ēr', *n. s.* సారథి.

Charitable, char'i-table, *adj.* దాతఅయిన, మంచి, దయాళువైన, ధర్మాత్ముడైన, పుణ్యాత్ముడైన. a * man దాత, వుపకారి. for * purposes ధర్మానికి. a * deed సత్క్రియ. this remark was not charitable యిది క్రూరమైన మాట.

Charitablenes, *n. s.* benevolence దాతృత్వము, ధారాళము.

Charitably, *adv.* ఉపకారముగా, ధర్మముగా. పుణ్యానికి, కనికరముగా. he * supposed that they did this unintentionally వాడు మంచివాడు గనుక అబుద్ధి పూర్వకముగా దాన్ని చేసినారని కొన్నాడు.

Charity, char'i-ty, *n. s.* love దయ. ప్రేమ, కరుణ, మంచితనము. benevolence దాతృత్వము, ధారాళము. alms భిక్షము, తిరిపెము, ధర్మము, ఉపకారము. * box అక్షయపాత్ర వుండి. * fund ధర్మ రూకలు. a * school ధర్మపల్లెకూటము, ధర్మబడి. * boy ధర్మపల్లెకూటములో చదువుకొనే పిల్లకాయ. the charties of life దాక్షిణ్యము, ప్రేమ.

Charlatan, shâr'la-tan, *n. s.* a cheat పండితంమన్యుడు, అనగా పండిత వేషము వేసుకొన్నవాడు, గారడీమారి. an ignorant doctor వైద్యుడని వేషము వేసుకొన్నవాడు.

Charles's-wain, châr'lz'éz-wān, *n. s.* సప్తర్షి నక్షత్రములు. ఏడుచుక్కలు.

Charm, chârm, *n. s.* a magic spell మంత్రము, కట్టు, కవనము, దయ్యము. he threw a * over them వాండ్లకు పొడివల్లినాడు. attraction ఆకర్షకము. my wife being dead every thing has lost its * నా పెండ్లాము చచ్చినందున నాకు అన్ని ఆశలు విడిచినవి. love throws a charm over every thing తాను వలచినది రంభ అన్నట్టు తానువలసినదే దివ్యము. this place has many charms for me యీ స్థలము నాకు అనేక విధాల రమణీయ్యముగా వున్నది. learning has no charms for him వాడికి చదువుమీద ఆశలేదు. something that pleases irresistably మనోహరమైనది, మరులు కొలిపేటిది, రంజకమైనది. she had many charms దానివద్ద అనేక స్వారస్యములు వుండినవి.

To Charm, chârm, *v.a.* మంత్రించుట, వలపించుట, మరులు కొలుపుట, మోహము కలుగచేసుట, రంజింపచేసుట. her voice charmed his ears దాని

మాట వాడికి శ్రవణానందముగా వుండెను. he says he can * away the tooth-acke మంత్రించి వలు నొప్పిని పోగొట్టుతానంటాడు.

Charmed, *adj.* మంత్రించిన, వలపించిన. a * ring మంత్రించిన వుంగరము. he bears a * life మంత్ర కవచము కలవాడై వున్నాడు. he was * at the sight of her దాన్ని చూచి సంతోషపడ్డాడు.

Charmer, chârm'ĕr, *n. s.* మాంత్రికుడు, సొగసు కత్తె, అందకత్తె, ముద్దులాడి. a snake * పాము మంత్రగాడు.

Charming, chârm'ing, *adj* సుందరమైన, ముద్దైన, మనోహరమైన, రమ్యమైన, మంచి. a * woman మనోహరమైన స్త్రీ. a charming child ముద్దుగా వుండేబిడ్డ. a * porm కావ్యచూడామణి.

Charmingly, *adv.* ముద్దుగా, రమ్యముగా, మనోహరముగా, సరసముగా.

Charnelhouse, châr'nel-hoŭse, *n. s.* శల్యాగారము అనగా మనిషి యెముకలను పోసిపెట్టేయిల్లు.

Charpoy, *n. s.* (bedstead) మంచము, నులకమంచము.

Charred, *adj.* కాలి నల్లబారిన.

Chared-wood, *n. s.* నిప్పులేక కాలి నల్లబడ్డకర్ర.

Chart, chârt. *n. s.* జలగోళపటము, భూమినిగురించి Map అనేటట్టుగా సముద్రమును గురించి Chart అటా పటము చెప్పవచ్చును.

Charter, châr'tĕr, *n. s.* రాజశాసనము. స్వతంత్ర పత్రిక.

To Charter, châr'tĕr, *v. a.* రాజశాసనమిచ్చుట, స్వతంత్ర పత్రిక యిచ్చుట వొడంబడిక చేసుట. the government chartered the ship సర్కారు వాళ్లు ఆ వాడను ఆ పనికి పెట్టుకొన్నారు.

Chartered, châr'tĕrd, *adj.* శాసన పూర్వకముగా యిచ్చిన, శాసనము పొందిన స్వతంత్రముగల.

Charter-party, *n. s.* రాజశాసనము కలవారు.

Charwoman, *n. s.* కూలిది, పనికత్తె.

Chary, chā'ry. *adj.* భద్రముగావుండే, పదిలముగా వుండే, ఎచ్చరికగల మితవయముచేసే.

To Chase, chāse, *v. a.* వేటాడుట, వెంటతగులుట, తరుముకొనిపోవుట. or drive away వెళ్లగొట్టుట పోగొట్టుట. he did this to * sleep away నిద్ర పోగొట్టడమునకై దీన్ని చేసినాడు. they hunted for the snake and when he was found they chased him out ఆ పామును వెతికి కండ్లపడగానే యింటికి దరిమినారు. to * metals మెరుగుపెట్టుట. నగాసు పనిచేయుట, పోగరపనిచేయుట, చెక్కుట, కట్టుట. See To enchase.

Chase, chāse, *n. s.* hunting వేట. తరుముకొని పోవడము. or seeking వెతకడము. I went there in * of him వాడ్ని వెతుక్కొని పోయినాను. they live by the * వాండ్లకు వేటేవృత్తి. or open space వేటాడేబయలు, మైదానము. stern chaser వాడ ముక్కు పిరంగి, తరిమి ముద్దిమీద కాల్చే ఫిరంగి.

Chasm, casms *n. s.* బీటిక, గండి, కనము, సందు. in a book గ్రంథపాతము. లోపము. chasms పగుళ్లు

Chaste, chāste, *adj.* పరిశుద్ధమైన, స్వచ్ఛమైన, వ్యభిచారములేని. కచ్ఛశుద్ధిగల. a * woman కచ్ఛశుద్ధి గలది, పతివ్రత, సుశీల. a * style పిచ్చిశృంగారము లేని శయ్య. the Sacuntala is written in a very * style శాకుంతలముయొక్క శయ్య మహా సరసముగా వున్నది. the * tree వావిలిచెట్టు.

Chastely, *adv.* పతివ్రతగా, పరిశుద్ధముగా, పిచ్చి శృంగారము, లేక, సరసముగా.

To Chasten, chāsn. *v. a.* దండించుట, శిక్షించుట.

Chastened, *adj.* శిక్షించబడ్డ, దండించబడ్డ, మితమైన, సరసమైన.

Chasteness, *n. s.* పాతివ్రత్యము కచ్ఛశుద్ధి, సరసత.

To Chastize, *v. a* శిక్షించుట, దండించుట.

Chastized, *adj.* శిక్షించబడ్డ, దండించబడ్డ a * spirit దీనభావము. శమము, దమము, a man of * spirit శమదమములు గలవాడు. a * style సరసమైన పాకము.

Chastizement, *n. s* శిక్ష, దండన. the loss of his son was a * to him కొడుకు చావడమే వాడికి శిక్ష గర్వభంగము.

Chastity, chas'ti-ty, *n. s.* పాతివ్రత్యము. కచ్ఛశుద్ధి. an offence against * వ్యభిచారము. From the * of his style వాడి శయ్యయొక్క సరసత చేత.

To Chat, chat, *v. n* ముచ్చట్లాడుట. he was sitting there chatting with his wife and sister and some friends వాడు అక్కడ కూర్చుండి తన పెండ్లాము తోడబుట్టినది యింకా కొందరు విహితులతో ముచ్చట్లాడుతూ వుండెను.

Chat, Chat, *n. s.* ముచ్చట, సల్లాపము.

Chatney, or Chutney, *n. s.* (pickle) వూరగాయ, "Greec sauce" is the English word.

Chattles, *n. s.* గృహోపకరణములు. యింటి సామాను, తట్టుముట్టు, జంగమములు. His goods and chattels వాడి సర్వస్వము, వాడి యావత్తు సొత్తున్ను.

To Chatter, chat'tĕr, *v. n.* వదరుట, వాగుట, ప్రేలుట. as the teeth with cold చలిచేత కొఱుకు పోవడము. the sparrows were chattering in the trees ఆ చెట్లలో పూరపిచ్చుకలు కిచకిచలాడుతూ వుండినవి. the monkey chatters కోతికూస్తున్నది.

Chatter, chat'tĕr. *n. s.* పిచ్చికూత, వదురు. the Hindustani word for an umbrella గొడుగు.

Chatter box, *n. s.* వదురుబోతు.

Chaterer, *n. s.* వదురుబోతు.

Chattering, *n. s.* వదురు, పిచ్చికూత.

Chattering, *adj.* వదిరే ప్రేలే.

Chatty, *adj.* సరసముగా మాట్లాడే, ముచ్చట్లాడె.

Chatty, *n. s.* (an earthen pot) కుండచట్టి.

To Chaw, *v. a.* నములుట, కొరుకుట.

Cha-droon, châ'dron. *n s.* పేగులు.

Chay, or chay-root, or choya-root, *n. s.* చిరివేరు. చాయవేరు.

Cheacoy, *n. s.* (a corruption of) శీకాయ.

Cheap, chēp, *adj.* చవుకైన, నయమైన అగ్గువైన. a * part of the country సుభిక్షముగా వుండె దేశము, అగ్గువగా వుండె దేశము. he bought it at a * rate దాన్ని నయముగా కొన్నాడు. when it grew or became * అది నయమైనప్పుడు. he bought the house * ఆ యింటిని నయముగా కొన్నాడు. In this country horses are dog * యీ దేశములో గుర్రములు కుక్కల మట్టికిగా వున్నవి. he holds them very cheap వాండ్లను అలక్ష్యపెట్టుతాడు.

To Cheapen, chēpn, *v. a.* బేరమాడుట, వెలతగ్గించి అడుగుట. he cheapened some cloths at my shop నా అంగడిలో కొన్ని గుడ్డలు బేరము చేసినాడు.

Cheaper, *adj.* నయమైన, అగ్గువైన, చవుకైన. when rice becomes * బియ్యము నిండా నయమైనప్పుడు.

Cheaply, *adv.* చవుకగా, అగ్గువగా, అలక్ష్యముగా, స్వల్పముగా. he spoke very * of them వాండ్లను నిండా అలక్ష్యముగా మాట్లాడినాడు.

Cheapness, chēp'ness, *n. s.* చవుక, అగ్గువ. from the * of this rice యీ బియ్యము చవుకైనందున.

To Cheat, chēt, *v. a.* మోసపుచ్చుట, వంచించుట, టక్కుచేసుట, పితలాటకము చేసుట, మాయచేసుట.

Cheat, chēt, *n. s.* మోసము, మాయ, పితలాటకము, వంచన, టక్కు, or rogue మోసగాడు, వంచకుడు, శేపుమూతి. "When I consider life, it is all a cheat." (Dryden, here quoted by Johnson) జీవము వట్టి మాయ.

Cheated, *adj.* మోసపోయిన, వంచించబడ్డ.

Cheater, *n. s.* దొంగ, మోసగాడు, వంచకుడు, మాయలమారి.

Cheating, *n. s.* మాయ, మోసము, వంచన, పితలాటకము.

To Check, check, *v. a.* ఆపుట, ఆటంకపరచుట, విఘ్నపరచుట, అణచుట, అణగకొట్టుట. or to chide మూకలపెట్టుట, నిగ్రహించుట or to compare accounts సంప్రతించుట to * inches షహా చెప్పుట.

Check, check, *n. s.* Stop, hinderance ఆటంకము, నిరోధము, విఘ్నము. his presence formed a * on conversation అతను వచ్చి వుండడము సంభాషణకు అడ్డంకి అయినది. I will set you as a * over them వాండ్లమీద నిన్ను పైవిచారణగా పెట్టుతాను She put a * on her grief ఆమె తన దుఃఖాన్ని కడుపులో అణచుకున్నది. he put no * on his grief పూర్తిగా దుఃఖపడ్డాడు. or bill హుండీ. or reprimand మూకలు, నిగ్రహము. Cloth woven in squares పచ్చీసుబట్ట, మల్లబట్ట. at chess షహా.

Cheked, *adj.* అడ్డతగిలిన, విఘ్నమైన, ఆటంకపడ్డ. his returning was * by rain వాడు మళ్ళీ రావడానకు వాన అడ్డంకియైనది.

To Checker, or Chequer, check'ĕr, *v. a.* పచ్చెలు పెట్టుట.

Checkered, *adj.* చిత్రవిచిత్రమైన, నానా వర్ణములుగల. They were dancing in the * shade కొంచెము నీడ కొంచెము యెండగా వుండే చోట ఆడుతూ వుండిరి. Life is all * with joys and with woes యెవడికిన్ని కొన్నాళ్లు సుఖము కొన్నాళ్లు దుఃఖము, కొన్నాళ్లు వెన్నెల కొన్నాళ్లు చీకటి.

Checkers, *n.s. plu.* చదరంగ పలక.

Checker-work, *n.s.* మళ్లుమళ్లుగా వుండేపని.

Checkmate, *n.s.* మాతు, యిది చదరంగములో చెప్పే మాట.

Cheek, chēk, *n.s.* దవడ, చంప. the inside of the * బుగ్గ, పుక్కిలి. of a fire place పొయ్యిగడ్డలు. పొక్కిలి రాళ్లు. a * wall దెవిగోడ.

Cheek-bones, *n.s.* దవడ యెముకలు, కటు మోరలు. he has high * వానికి కటుమోరలు వుబ్బుగా వున్నవి.

Cheek-tooth, chēk'tūth, *n.s.* దవడ పల్లు.

To Cheep, *v. n.* పిచికపిల్లలు యిరిచే రొదను గురించిన మాట.

Cheer, chēr, *n.s.* సరసము, భావము. entertainment భోజనము విందు. good * సంతోషము, సుభోజనము. gaity ఉల్లాసము. courage ధైర్యము. be of good * ధైర్యముగా వుండు. Sad * వ్యాకులము. what *! క్షేమమా. what *brother ఏమన్నా సెటా వున్నారు. they gave a * జయధ్వని అరిచినారు. when they saw him the whole army gave a * వానిని చూచి దండంతా జేజే యని అరిచినారు. they received him with cheers జయము జయమని అతన్ని తోడుకున్నారు.

To Cheer up, *v n* ధైర్యమును తెచ్చుకొనుట. * my friend నా ధైర్యము తెచ్చుకో. On receiving this letter she cheered up యీ జాబు చేరేటప్పటికి దానికి ధైర్యము కలిగినది. come * up ధైర్యము తెచ్చుకో.

To Cheer up ధైర్యపరచుట, ఉల్లాసపరచుట. this news cheered up her heart యీ సమాచారము విని దాని మనసు కుదిరినది.

Cheerer *n.s.* ఉల్లాసకారి.

Cheerful, cher'fŭl or chēr'fŭl, *adj.* ఉల్లాసమైన, ఉత్సాహమైన, ప్రసన్నమైన.

Cheerfully, *adv.* సరసముగా, సంతోషముగా, ఉత్సాహముగా.

Cheerfulness, cher'fŭl-ness, *n.s.* ఉల్లాసము, ఉత్సాహము, సొంపు, సరసము.

Cheering, *adj.* సంతోషకరమైన, ఉల్లాసమైన, ధైర్యమైన.

Cheerless, chēr'less, *adj.* ఉత్సాహములేని ఉల్లాసములేని, దిక్కుమాలిన, పాడైన.

[11]

Cheery, *adj.* సరసమైన, ముద్దైన.

Cheese, chēze, *n.s.* జున్నుగడ్డ, మరిన్ని. Damson cheese జున్ను గడ్డవలె చేసిన పండ్లలో మిఠాయి.

Cheese-cake, chēze'cake, *n.s.* పకతరవా మిఠాయి.

Cheese-monger, chēz'mung-gĕr, *n.s.* వెన్న జున్ను మొదలైనవి అమ్మేవాడు.

Cheese-press, *n.s.* జున్ను పిండే అచ్చుపీట.

Cheese-vat, *n.s.* జున్నుచేసే తొట్టి.

Cheetar or Cheetur, *n. s.* (a hunting leopard.) చిరతపులి, శివంగి, చిప్పంగి.

Chef d'ouvre, she'dūvu, *n. s.* ముఖ్యమైన పని. the Vasu Charitra is the * of Telugu poetry వసుచరిత్ర ఆంధ్ర కావ్య రత్నము. ఆంధ్ర చూడామణి.

Chemical, *adj.* రసవాద సంబంధమైన.

Chemise, shĭmīz *n.s.* ఆడవాళ్ల పడక వుడుపు, మొలగుడ్డ, లోపలి అంగవస్త్రము.

Chemist, kym'ist, *n s.* రసవాదము చేసేవాడు, మందు సరుకులు అమ్మేవాడు.

Chemistry, kym'is-try *n. s.* రసవాదము, రసగంధ పాషాణాదులను కట్టడము.

Cheque, check, *n s.* హుండీ.

Chequered, Checkered, *adj* నానావర్ణములుగల. See Checkered.

To Cherish, cher'ish, *v. a.* కాపాడుట, పోషించుట, రక్షించుట, పెంచుట. I cherished hopes of this యిది కలుగుతుందని నమ్మి వుంటిని. I would fain * a hope మంచి మనసుగా నమ్ముతున్నాను. he cherishes a friendly feeling towards me నా యందు స్నేహముగా వున్నాడు. he cherishes resentment పగము పెట్టి వున్నాడు.

Cherished, *adj.* పోషించబడ్డ, పెంచిన, పాలించిన. long * plan బహుదినములుగా వుండే యోచన.

Cherisher, *n.s.* పోషకుడు, రక్షకుడు, పాలకుడు.

Cherishing, *n.s.* పోషణము రక్షణము, పాలనము.

Cheroot, *n.s.* పొగచుట్ట.

To Cherrup, chirrup, *v n* పూరేపిచ్చుకవలె కూసుట, పిచికిచెప్పుట, కుక్కనుచూ, గుర్రమును, దా, అని ముద్దుగా పిలుచుట.

Cherrup, chirrup *n s.* పూరేపిచ్చుకకూత, కుక్కను, చూ, గుర్రమును, దా, అని పిలువడము, this news gave a * to his heart యిందువల్ల వాడి మనసు వుల్లాసమైనది.

Cherry, cher'ry, *n.s.* వకతరహా యెఱ్ఱని పండు, కొండ పండువలె యెఱ్ఱగా గుండ్రనైన వకతరహా పండు. * brandy యీ పండ్లతో చేసినసారాయి. * cheeked యెఱ్ఱని చెక్కిళ్లుగల * lipped బింబోష్ఠి యైన. the Brazil * బుడ్డమిరిని పండు.

Cherub, cher'ub, *n.s.* వకతరహా దేవదూత, గంధర్వుడు. the little * చిక్కిలి అందమైన బిడ్డ.

Cherubin, Cherubims, *n.s.* దేవదూతలు, గంధర్వులు. యిది నిత్య బహువచనము.

Cherubic, chĕ-rū'bic, *adj.* స్వర్గసంబంధమైన, దేవదూత సంబంధమైన. the * legions గంధర్వసేన.

Chervil, *n.s.* వకతరహా కసువు.

Chess, chess, *n. s.* చదరంగము, చతురంగము. The following are the phrases: the board పెట్టె, పలక. a move యెత్తు. a guard కాపు. a piece or man కాయ, కాయి. chessmen బలము. the king రాజు. the Queen మంత్రి. the tower, rook or castle యేనుగ. the bishop రథము, శకటము, ఒంటె. the knight గుర్రము. the pawn బంటు. they were playing at * చదరంగమాడుతూ వుండిరి.

Chess-board, chess'bōrd, *n. s.* చదరంగమాడే పలక.

Chess player, *n.s.* చదరంగమాడే వాడు.

Chest, chest, *n.s.* పెట్టె, ఖోషాణము. A * of drawers అల్మారా, బీరువ, సామానులు వుంచే పెట్టె. or breast రొమ్ము.

Chestnut, Chesnut, ches'nut, *n. s.* బాదామువంటి వకతరహా అడివికాయ. దీనిపప్పు కాల్చి తింటారు. horse *యిదే పెద్ద తరహా కాయ, దీనిపప్పు తినరు. * colour చెకుమూని వర్ణము. * hair పల్ల వెంట్రుకలు. a * horse పల్ల వర్ణమైన గుర్రము.

Chevalier, shev-a-lēr', *n. s.* క్షత్రియుడు. కొన్ని చోట్ల తురుపు సవారు అని అర్థము. the young * నూరు యేండ్లకిందట రాజ్యముగు గురించి యత్నము చేసిన వక పురుషుడు. యితనికి. The Pretender అనే పేరు ఉం.

[illegible], shev-ŏ-dĕ-frēze', *n. s.* [illegible] యుండకు పుచ్చారణమెవ్వోడి

[illegible] నములుట, చప్పరించుట to * [illegible] ంట, or think upon చింతించుట, తలపోసుట. chewing the cud నెమరు వెయ్యడము, చర్విత చర్వణము.

Chewed, *adj.* నమిలిన, నెమరు వేసిన.

Chicane, shi-cāne', Chicanery, shi-cān'ĕr-y, *n.s.* పినలాటము, కృత్రిమము, మోసము, తక్కిడి.

Chick, chick, *n. s.* కోడిపిల్ల, కొన్నిచోట్ల బిడ్డలను గురించిన్ని ముద్దుగా చెప్పుతారు.

Chicken, chick'en, *n. s* కోడిపిల్ల, కోడి. chickens కోడిపిల్లలు, కోళ్లు. (the vulgar word at Madras is [illegible] కోడి

Chicken-hearted, chick'en-hārt-ed, *adj.* భయస్థుడైన పిరికైన.

Chicken-pox, *n s.* తట్టు అమ్మవారు, చిన్న అమ్మవారు.

Chick-pea, *n.s.* శనగలు.

Chick-weed, *n. s.* [illegible]

Chicory, *n.s.* [illegible]

To Chide, chide, *v. a* [illegible] తిట్టు, [illegible] తిట్టు.

Chiding, *n.s.* [illegible]

Chief, chēf, *adj* ముఖ్యమైన, ప్రధానమైన, ఉత్తమమైన, శ్రేష్ఠమైన, గొప్ప. * Justice [illegible] [illegible]. the * gate of a palace * [illegible]. we entered by the * gate [illegible] పోతిమి. in * ముఖ్యముగా.

Chief, chēf, *n s.* [illegible] ముఖ్యుడు [illegible]. the * of an army మొ[illegible], నాయకుడు, సిరదారు.

Chiefly, chēf'ly, *adv* ముఖ్యముగా

Chieftain, chif'tin, *n s.* [illegible] మొ[illegible]గాడు, సేనాపతి.

Chieftainship, *n. s.* [illegible] మొ[illegible] తనము ప్రముఖత

Chilblain, chil'blān, *n. s.* శీతగాలిము [illegible] కాయలు [illegible] వంటి [illegible] రోగము, బొబ్బలు.

Child, child, *n.s* బిడ్డ, పసుకు, పిల్ల, పిల్లకాయ. his children [illegible] సంతతి [illegible] వంశము Child! or my dear! అబ్బాయి, అమ్మాయి, పిల్ల, వోసి. Ever since I was a * [illegible]నుంచి, నాకు బుద్ధి తెలిసిన నాటనుంచి. She is with * ఆమె గర్భముగా వున్నది. ఆమె కడుపుతో వున్నది. this expression is the child of caprice యిది అకార

బముగా పుట్టిన మాట. Ruin is the * of carelessness నాశనము అజాగ్రతవల్ల కలిగేటిది To translate this was mere child's play to him దీన్ని వాడు అవలీలగా భాషాంతరము చేసినాడు అనగా దీన్ని భాషాంతరము చేయడము వాడికి అతిసులభము. In scriptural phrase, a * of light జ్ఞానవంతుడు. తెలిసినవాడు. a * of wisdom బుద్ధిశాలి. జ్ఞాని. a * of peace శాంతుడు. దాంతుడు. a * of wrath కోప గ్రస్తుడు. a * of this world or a * of darkness or a * of sin అజ్ఞానుడు. బహిర్ముఖుడు. పాపాత్ముడు.

Childbearing child'bār-ing. *n. s.* ప్రసవము కానుపు.

Childbed, chīld'bed, *n. s.* ప్రసవము, కానుపు a woman in * బాలింతరాలు.

Childbirth, *n. s.* ప్రసవము, ప్రసూతి, కానుపు.

Childe, అనగా Knight కుమారుడు.

Childermass, *n. s.* [illegible]

Childhood, child'hŭd, *n. s.* బాల్యము. శైశవము. పసితనము ever since * చిన్నప్పటి నుండి second * రెండో బాల్యము, అనగా అతివృద్ధాప్యము. he is in second * అతివృద్ధాప్యము చేత బుద్ధిపోయి వున్నాడు [illegible]

Childish, chīld'ish *adj.* [illegible] a * whim [illegible]

Childishly, *adv.* [illegible]

Childishness, *n. s.* [illegible]

Childless, chīld'less, *adj.* బిడ్డలులేని. సంతులేని. he died * [illegible] చచ్చినాడు.

Childlike, *adj.* [illegible] a * simplicity బాల్యత్వము.

Children, *n. s. plu* బిడ్డలు సంతానము. These are the * of the Musulmans who came here three hundred years ago వీండ్లు మూన్నూరు యేండ్లకు మునుపు యిక్కడికి వచ్చిన తురకవాండ్ల వంశస్థులు.

Chill, chill, *adj.* జిల్లుమని వుండే. చల్లగా వుండే. [illegible] సమైన. this room is very * యీ యింట్లో జిల్లుమని వున్నది. this is a very * letter యిది విరసమైన జాబు. క్లాంతమైనజాబు. I feel * నాకు చలిపట్టుతుంది.

Chill, chill, *n. s.* చలి, శీతలము, శైత్యము. the * of a fever జ్వరముయొక్క చలి.

To Chill, chill *v.a.* చలవ చేయుట చల్లగా చేయుట. Age chills the blood వృద్ధాప్యము చేత మదము వుడిగి పోతుంది. this speech chilled him యీ మాటకు ముకానుపడ్డాడు.

Chilliness, chil'li-ness, *n. s.* శీతలము, శైత్యము, చలవ.

Chilling, *adj.* జిల్లుమని వుండే, చల్లగా వుండే. అఘోరమైన, భయంకరమైన. * wind గడగడవణికే చలి. * intelligence అఘోరమైన సమాచారము.

Chilly, chil'ly, *adj.* చలితో వణికే. a * woman చలితోవణికే స్త్రీ.

Chilly, chil'ly, *n. s.* or Capsicum మిరపకాయ. a small burning hot * or called bird's eye * సూదిమిరపకాయ. కొండ మిరపకాయ. గోలకొండ మిరపకాయ.

Chime, chime, *n.s.* [illegible] ఏకతాళము, కొన్ని [illegible] గంటకు వొకమాటు వక తరహా [illegible] కలుతున్నది. ముఖ్యము [illegible] chime అనబడుతున్నది. a * of bells [illegible] రాగము, [illegible] స్వరములు పలికేటట్టు చిన్నదిపెద్దదిగా యేర్పరచబడ్డ గంటల [illegible] నాదము.

To Chime, chime, *v. n* మోగించుట ఏకతాళముగా [illegible] మ్రోయుట, పొందికగావుండుట. They chimed in with him వాని మాటనే అనుసరించి [illegible]

Chimera, ki-mē'ra or kī-mē'ra, *n. s.* వట్టి భ్రమ, [illegible] దేహము. తోచినచిత్ర. శరభ మృగము.

Chimerical, ki-mer'i-al, *adj.* భ్రామికమైన, భ్రమవల్లపుట్టిన.

Chimney, chim'nē, *n. s.* పొగగూడు.

Chimney corner, *n. s.* సీమలో కుంపటిగూటి పక్కన పోయిగా కూర్చుండడానికై వుండే స్థలము.

Chimney piece, chim'nē-pēce, *n. s.* పొగగూటి అంచున శృంగారముగా కట్టిన చిన్నమిద్దె.

Chimney sweep, *n. s.* పొగగూడు కడిగే కూలివాడు.

Chimpanzee, *n. s.* వక తరహా కోతి.

Chin, chin, *n. s.* గడ్డము, చుబుకము. smooth chinned నున్నటి గడ్డముగల. double chinned మడతలుబడే గడ్డముగల.

China, chī'nă, or chā'nō, *n. s.* చైనాదేశము. earthen ware పింగాణి, గాజు. broken * పింగాణి పెంకు.

Chinaman, *n. s.* A Native of China చీనాదేశస్థుడు. Formerly, a seller of crockery పింగాణులు అమ్మేవాడు.

China-root, *n. s.* పరంగిచెక్క.

China-rose, *n. s.* వాసనలేని రోజాపుష్పము.

China-ware *n. s.* పింగాణి సరుకు.

Chincough, chin'cof, *n. s.* కక్కువాయి, మాంద దగ్గు.

Chine, chine, *n. s.* వీపు, వెన్ను, వెన్నుయెముకకు రెండుపక్కలవుండే మాంసము. of a roof వెన్ను బద్ద, వెన్నుపట్టె.

Chink, chingk, *n. s.* బీటిక, సన్నమైన సందు, పగులు.

To Chink, chingk, *v. n.* గలగలమనుట.

Chintz, *n.s.* కలంకారిగుడ్డ, చీటిగుడ్డ.

To Chip, chip, *v.a* చెక్కుట, మలుచుట, కక్కు వేసుట. to * off చివ్వివేయుట. Chipped, as china or glass తొర్రి, మొర్రి. a chipped cup మొర్రి గిన్నె.

Chip, chip, *n. s.* పేడు, చివ్వినపొట్టు. chips పేళ్లు, పొట్టు, చివ్వినపొట్టు. a * hat తుంగతో అల్లిన టోపి.

Chiromancy, kir'ō-man-cy, *n. s.* సాముద్రికము.

To Chirp, cherp, *v.n.* కూయుట, కిచకిచలాడుట, అనగా పిచ్చిక, పుసుత, యెలుక, వీటివలె కీచుకీచు మని కూసుట. a chirping sound కిచకిచ.

Chirping, *n.s.* కిచకిచలు.

Chirpingly, *adv.* కీచుకీచుమని.

To Chirrup, *v.n.* కూసుట, బిడ్డలను, కుక్కలను జూ యనిన్ని గుర్రములను దా అనిన్ని ముద్దుగా పిలుచుట. See To Cherrup.

Chirurgeon, kȳ-rur'ğon, *n s.* See Surgeon.

Chirurgical, kȳ-rur'ği-cal, *adj.* See Surgical.

Chisel, chiz'el, *n. s.* వులి, కొయ్యవులి, రాతివులి, చీరణము. టంకము.

To Chisel, chiz'el, *v. a.* వులితోచెక్కుట, వులితో మలుచుట.

Chiselled, *adj.* చెక్కిన, మలిచిన.

Chit, chit, *n.s.* (Note) చీటి. (child) పిల్ల, యిది తిరస్కారమైన మాట.

Chit-chat, chit'chat, *n. s.* ముద్దులు, ముచ్చట మాటలు.

Chit-gang, *n.s.* ఒకదేశము పేరు. * wood ఆ దేశపు మాను.

Chittah, cheetur, or leopard, *n.s.* చిరుతపులి.

Chitterlings, chit'tĕr-lings, *n.s.* పేగులు.

Chivalrous, *adj.* శౌర్యమైన, పరాక్రమము గల, వీరత్వముగల, అతిఘనమైన, *act శూరకృత్యము.

Chivalry, chiv'al-ry, *n.s.* శూరత్వము, శౌర్యము.

Chives, chiv', *n s.* కేసరములు, [illegible] ము.

Chlorosis, clō-rō'sis, *n.s.* పెండ్లికాని పడుచుల యొక్క వింహాతాపజ్వరము.

To Choak, chōke *v.n.* అడుచుకొనుట, కిక్కురుసుకొనుట. he choaked వాడికి గొంతులో అడుచుకొన్నది. See Choke.

To Choak, chōke *v.a.* అడుచుకు గొట్టుట, Carts choaked up the street వీధిలో బండ్లు కిక్కురుసుకొనివున్నవి. the channel is choaked with sand కాలవలో యిసుక అడుచుకొని వున్నది. See To Choke.

Chocolate, cho'ō-late, *n. s.* ఒకతరహా పానకము. * colour చామనచాయ చిగురువన్నె.

Choice, chôice, *n.s.* యిష్టము కోరుకొనడము, పసందు చేయడము. యేర్పాటు యెన్నుకోవడము, వరించినది. పసందు చేసినవస్తువు. the * or pick i.e. the best one శ్రేష్టము, ఉత్తమము these boys are the * of the school ఆ పలె కూటపు పిల్లకాయలలో శ్రేష్టులు. These mangoes are the * of the crop కాచిన పండ్లలో యీ మామిడి పండ్లు మొదటిరకము. * of a husband స్వయంవరము. She made her * of him అతణ్ని వరించినది. To make * of కావలసినది కోరుకొనుట. I have no * in the matter అది విడిస్తే చేరే గతిలేదు. I leave it to your * నీ యిష్టము, నీ మనసు యెట్లాగో అట్లాచెయ్యి. His * fell upon me వాండ్లలో నన్ను యేర్పరచుకొన్నాడు. this is your own * నీవు యిష్టపడునది యిదే. Which is your * నీకేది యిష్టము. Take your * నీకు యిష్టమైనదాన్ని యెత్తుకో. I have no * నా కంతా సరే, యేదీ సరే.

Choice, chôice, *adj.* ఉత్తమమైన, ఉత్కృష్టమైన, శ్రేష్టమైన. * pieces or the best parts మంచి తునకలు, సారాంశము. A * ruby శ్రేష్ఠమైన

రెంపు. మురటితరం రెంపు. The Sakontalam is a * piece of Sanscrit literature సంస్కృతములో శాకుంతలము శ్రేష్ఠమైన గ్రంథము.

Choicely, *adv.* పరిష్కారముగా, బాగా.

Choiceness, chôice'ness, *n. s.* శ్రేష్ఠత్వము. ఉత్కృష్టత్వము.

Choir, côir, or qüir, *n. s.* పాటకుల మేళము, గుడిలో పాటకులు నిలిచే స్థలము.

Chorister, *n. s* గాయకుడు. పాటకుడు. Feathered choristers శ్రావ్యమైన స్వరముగల పక్షులు.

To Choke, chōke, *v.a.* and *v.n* వూపిరి తిరగకుండా చేసుట, తిక్కుముక్కాడుట పొలమారుట. weeds choked the corn పయిరును కలుపు మూసుకొని అణచివేసినది. they choked the gun to the muzzle with sand ఆ ఫిరంగిలో నోటిదాక యిసుక పోసి కూరినారు. The dog made a noise as if choking ఆ కుక్క గొంతు కిక్కురుసుకొన్నట్టు అరిచినది. the people choked up the street ఆ వీధిలో జనము కిక్కిరుసుకొని వుండినది. నిండివుండినది. he was choked గొంతురేటివ్పుడు వాడికి గొంతులో అంటుకొన్నది. వాడికి పొర యెక్కినది, గొంతు పట్టుకొన్నది. I was nearly choked in the river యేటిలో మునిగి వూపిరి తిరగకుండా చావ పోయినాను. the corn was choked with weeds కలుపు మూసుకొని పయిరు అణగి పోయినది. the channel was choked with sand ఆ కాలవలో యిసుక కూరుకొన్నది. అడుచుకొన్నది. the street was choked with carts ఆ వీధిలో బండ్లు కిక్కిరుసుకొని వున్నవి. నిండివున్నవి. I was ready to choke with the smoke పొగలో వుక్కిరిబిక్కిరి గుడుచుకొని చావపోతిని. I was ready to * or to be choked with thirst దాహముచేత గొంతెండి చావబోతిని. She was ready to * with rage దానికి చచ్చేంత కోపము వచ్చినది, అనగా దాని కోపము మరిమరి పొడిగి దానితోనే చచ్చేటట్టు వుండెను.

Cholam, *n. s.* (a sort of millet) జొన్నలు.

Choler, col'ĕr. *n. s.* చలము, క్రోధము, ఆగ్రహము.

Cholera, or Cholera, morbus, *n. s.* వాంతి భ్రాంతి రోగము.

Choleric, col'ĕr-ic, *adj.* చలముపట్టిన. ఆగ్రహముగల, కోపిష్ఠియైన. a * man కోపిష్ఠి.

Cholum, *n. s* (a sort of grain) జొన్నలు.

To Choose, chûse, *v.a.* కోరుకొనుట, యేర్పరచుకొనుట, యేర్పరచి తీసుకొనుట. I do not * to do so నేను అట్లాచేయను. he chose this house అన్నిటిలోకి యీ యింటిని మెచ్చినాడు, you may go if you * నీకు యిష్టమైతేపో. Go and tell whom you * నీకు యిష్టమైన వాడితో పోయి చెప్పుకో. As he chooses వాడి మనసువచ్చినట్టు. For as many days as he chooses వాడి మనసు వచ్చినన్ని దినములు, He came because he chose to come రావలెనని వచ్చినాడు. Any one may catch these birds that chooses యీ పక్షులను యెవరు కావలిస్తే వారు పట్టుకోవచ్చును. he cannot * but pay it వాడు చెల్లించక విధిలేదు.

To Chop, chop, *v. a.* నరుకుట, తెగవేయుట, ముఖ్యముగా గొడ్డలితోనైనా ఖడ్గముతోనైనా నరుకుట. to mince తరుగుట, నుజ్జునుజ్జుగా కోయుట, కొందుట. he chopped the dog's tail off ఆకుక్కతోకను నరికివేసినాడు. the earth was chopped with the heat యెండకు నేల బీటికలు బాసినది. My hands were chopped with cold చలికి నా చేతులు పగుళ్లుబారినవి. to * cloth (an Indian word for to stamp) ముద్రవేసుట. ఛాపావేసుట. to * logic పిచ్చి తర్కవాదము చేసుట. chopping of logic తర్కవాదము. to swap మార్చుట, అనగా ముఖ్యముగా గుర్రమును యిచ్చి గుర్రమును మార్చుకొనుట.

To Chop, chop, *v.n.* change తిరుగుట. when the wind chopped about గాలి తిరిగినప్పుడు. a chopping boy దొడ్డ పిల్లకాయ, యిది నీచమాట. a chopping block దాతిమొద్దు, దాతిమాను. a chopping knife మాంసమునుకొందే కత్తి.

Chop, chop. *n. s.* cut నరుకు. a mutton * మాంసఖండము. A low word for food, a meal, భోజనము. A mutton chop వేల్చిన మాంసము. the chops, or inner cheeks పుక్కిళ్లు, నోరు, ముఖము. I saw him licking his chops వాడు తిండికి పురపురలాడుతూ వుండినాడు. Stamp ముద్ర.

Chop-fallen, *adj.* వెలవెలబోయిన. he was looked* వెలవెలపోయినాడు.

Chop-house, chop'house, *n.s.* పూటకూటియిల్లు.

Chopsticks, *n.s.* తిండిపుల్లలు. అనగా ముల్లు, గెరిటె వీటికి బదులుగా చీనాదేశస్థులు ఆహారము నోట్లోకి

యొగర వేసుకోవడమునకై వుపయోగించే సన్న వెండి. లేక దంతపుపుల్లలు.

Chopt, *adj.* తెగిన, తునిగిన, పగుల్లుబారిన, కీలికలుబారిన.

Choral, cō'ral, *adj.* పాటక సమూహా సంబంధమైన.

Chord, côrd, *n. s.* in music శ్రుతి, సుతి. in geometry క్షేత్రగణితములో అర్ధచంద్ర భేదకారిరేఖ.

Chorister, quir'is-tĕr, *n.s.* పాటకుడు, గాయకుడు.

Chorus, cō'rus, *n. s.* (of Singers) పల్లవి, దాశరథి కరుణాపయోనిధి, ఓ ప్సైకొర్స్యాణము. యేలేలో, యాలాగంటి వగైరాలు, యిట్లా చెప్పేవాండ్లు. They revile him in * ఏక వాక్యతగా తిట్టినారు, ఏకలిరున తిట్టినారు.

Chose, *past* of choose, కోరిన యేర్పచుకొన్నది. As far as he * యిష్టమైనదాకా. See To Choose.

Chosen, chōsn. *adj.* యేర్పరచబడ్డ. శ్రేష్ఠమైన, ఉత్తమమైన. * spirits ఉత్తమపురుషులు.

Chough, chuf, *n. s.* నీరుకాకి. సముద్రపుకాకి.

Choultry, *n. s.* (Indian word for a lodging place) సత్రము, చావిడి.

To Chouse, chouse, *v.a* మోసము చేసుట. వితలాకము చేసుట.

Chowry, or **Chaury,** *n. s.* or whisk వింజె. సురటి, చామరము.

Choya Root, *n. s.* చిరవేరు.

Chrism, crism, *n. s.* పరిశుద్ధ సంస్కార తైలము. దీన్ని రోమను కాతలికులవాండ్లు అవసాన కాలమందు ఆ యా అవయవములలో పరుముతారు.

Christ, *n. s.* క్రీస్తు. Mill in his Christa Sangita writes it క్రీస్తు. But క్రీస్తు is the usual spelling, In the Tamil versions it is spelt కిరస్తు.

To Christen, crisn, *v a.* నామకరణము చేసుట. he was christened John వాడికి జాను అని పేరుపెట్టినాడు.

Christendom, crisn'dom, *n. s* క్రీస్తియను మతము ప్రాబల్యముగా వుండేదేశము, అనగా Europe.

Christening, crisn'ing, *n. s.* నామకరణము. Were you present at the * బిడ్డకు పేరు పెట్టేటప్పుడు నీవు వుంటివా.

Christian, crist'yan, *n. s.* క్రీస్తుమతస్థుడు.

Christian, crist'yan, *adj.* క్రీస్తుమత సంబంధమైన, Generally it means pious as, * conduct సన్మార్గము. In Papist books జ్ఞాని. * kindness సద్విశ్వాసము.

Christianity crist-yi-an'i-ty, *n. s.* క్రీస్తుయాను మతము. the usual phrase జ్ఞానమార్గము. "*the way of knowledge.*" is entirely wrong.

To Christianize, crist'yan-ïze, *v.a.* క్రీస్తుమతమును వ్యాపింపచేసుట They say they have Christianized the country ఆ దేశములో క్రీస్తుమతమును వ్యాపింప చేసినామంటారు. he has Christianized the poem యీ కావ్యమును క్రీస్తుమతానుసారముగా తిప్పినాడు.

Christianname, *n.s.* గురువుగారు బిడ్డకు పెట్టేపేరు. What is your name? నీ యింటిపేరేమి. Johnson జాన్సను. What is your * ? నీ సొంత పేరేమి, Samuel సామియల్. అనగా అతనిపేరు Samuel Johnson.

Christmas, cris'mas. *n. s.* డిసెంబరునెల 25 తేది వచ్చే క్రీస్తుమతస్థుల పండుగ.

Christmas-box, *n. s.* క్రీస్తు మతస్థుల పండుగలలో చేసుకొనే సంతోషాలకు యిచ్చే బహుమానము, పండుగ బహుమానము.

Chromatic, cro-mat'ic, *adj.* వర్ణ సంబంధమైన, పూర్వకాలమందు గానవిషయము. వాద్య విషయము.

Chronic, cron'ic. Chronical, chron'ic-al, *adj.* దీర్ఘమైన, పాత. a * complaint దీర్ఘ వ్యాధి. దీర్ఘరోగము.

Chronicle, cron'i-cle *n. s.* పురాణము. ఇతిహాసము. చరిత్ర ఆయా కాలమందు జరిగిన రాజ్య వృత్తాంతము. Local chronicles or archives స్థలపురాణము, స్థలమాహాత్మ్యము.

To Chronicle, cron'i-cle, *v. n.* పురాణముగా రచించుట.

Chronicler, *n.s.* పురాణము రచించేవాడు.

Chronogram, cron'ó-gram, *n.s.* అనగా ఆ రయశాలివాహన శకాబ్దముల్ అద్రికజాగ్ని సోములగా తారణ వత్సరంబున అన్నట్టుగా సంవత్సరముల యొక్క సంఖ్యను టూకిగా తెలియచేసే వాక్యము. కాలనిరూపక సంకేత కావ్యవిశేషము.

Chronologer, *n.s.* ఆయా సంవత్సరములలో రాజ్యమును గురించి జరిగిన వృత్తాంతములను వ్రాసేవాడు.

Chronological, cron-ò-lòg'ic-al, *adj.* కాలజ్ఞమును గురించి అయా సంవత్సరములలో జరిగిన వృత్తాంత సంబంధమైన. a * history పురాణము. కాలజ్ఞమును గురించి అప్పుడప్పుడు జరిగిన వృత్తాంతము.

Chronologically, *adv.* సంవత్సర క్రమముగా. This book is written * యీ పుస్తకము సంవత్సర క్రమముగా వ్రాయబడివున్నది. he named the Kings * అయా కాలమందు వుండిన రాజులపేర్లను క్రమముగా చెప్పినాడు.

Chronologist, *n.s.* కాలజ్ఞమును గురించి అయా సంవత్సరములలో జరిగిన వృత్తాంతములను వ్రాసేవాడు.

Chronology, cró nol'ó gy, *n.s.* కాలవృత్తాంతము. అయా సంవత్సరములలో దేశములో జరిగిన వృత్తాంతము యొక్క ఆనుపూర్వి.

Chronometer, *n.s.* అతి శ్రేష్ఠమైన గడియారము.

Chrysalis, crys'a-lis, *n.s.* పురుగు విడిచి పోయే గూడు, అనగా పట్టు పురుగులు రెక్కలు రాక ముందు వుండే గూడు. That law is now in its * state ఆ చట్టము యింకా పుట్టి పుట్టకుండా వున్నది.

Chrysolite, crys'ó lite, *n.s.* పచ్చ రాయి. పచ్చ కాంతమణి. A† G† పచ్చ మణి.

Chrysoprasus, *n.s.* వైడూర్యము. G†. ఫిరోజా. C†. నీలపచ్చ రత్నము. A†

Chrystal, *n.s.* vide Crystal స్ఫటికము. a * glass స్ఫటికమువంటి నిర్మలమైన అద్దము. the * waves నిర్మలమైన నీళ్లు.

Chub, chub *n.s.* ఒక విధమైన చేప.

Chubby, *adj.* లావైన, బలిసిన. a * child బలిసిన బిడ్డ. * cheeks పుష్టిగా వుండే గుబ్బలు.

To Chuck, chuck, *v.a.* మెల్లగా పొడుచుట, వేళ్లతో కొట్టుట. to * up ఎగరవేయుట. he chucked her under the chin దాన్ని మెడమీద గడ్డము పట్టి కొట్టినాడు. he chucked me an orange ఒక నారింజపండు నాకు యెగరవేసినాడు.

Chuck-farthing, *n.s.* ఒక ఆట.

To Chuckle, chuckle, *v.n.* అపహాసముగా యింతపని చేసితినని గర్వించి నవ్వుకొనుట. you have no need to * over him వాణ్ని గెలిచినానని బోర్ల పడక.

Chuckler, *n.s.* (an Indian word for a cobbler or leather dresser) మాదిగవాడు.

Chum, *n.s.* సహవాసి, కూడా కాపురము వుండేవి ద్యార్థి, వొక యింట్లో కూడా భోజనము చేస్తూ వుండే విద్యార్థి కూడా కాపురముండేవాడు. Who is your * నీతో కూడా కాపుర ముండేవా డెవడు.

To Chum, *v.n.* కూడా కాపురము వుండుట, విద్యార్థులు కలిసి వొకయింట్లో కాపురము వుండుట.

Chump, chump, *n.s.* మొండి, తునక, మొద్దు.

Chunam, *n.s.* (lime, plaister) సున్నము, గచ్చు. fine * మెరుగు సున్నము

Church, church, *n.s.* (the building) గుడి, ఆలయము, దేవాలయము. a * bell గుడి గంట. a * living గుడిమాన్యము. As soon as we left the * మేము గుడి విడిచిరాగానే. or body of Christians క్రీస్తు మతస్థులు he took to the * or took orders పాదిరి అయినాడు. * establishment గుడి వాండ్లు, గుడి సంబంధము. he is a great ornament to the * వాడు గురుతిలకము. or Sect మతము. the * of England సీమరాజుమతము. the national * ఆ దేశమతము. * and state వైదికులు, లౌకికులు. this is a disgrace to the * యిది ఆ మతానికే అవమానము.

To Church, church, *v.a.* దీవించుట, అనగా బిడ్డనుకన్న దాన్ని, కొన్నిదినములకు తరువాత గుడిలో పాదిరి దీవించుట. the priest churched ten women పది మందిని యీ రీతిగా దీవించినాడు.

Courch-history, *n.s.* క్రీస్తుమతస్థులను గురించి అయా యుగములందు జరిగిన వృత్తాంతము.

Churchland, *n.s* గుడిమాన్యము.

Churchman, church'man, *n.s.* పాదిరి, క్రీస్తుమతస్థుడు. a high * తనమతమే మత మనేవాడు, నిండు మతస్థుడు.

Churchwarden, *n.s.* గుడి అధికారి, ధర్మకర్త, గుడి విచారణకర్త.

Churchyard, church'yârd, *n.s.* గుడి ప్రాకారము లోగా పీనుగలను పాతిపెట్టే స్థలము, సమాధి స్థలము. a * cough వల్లకాటిదగ్గు, పాడుదగ్గు. a * ghost కాటిదయ్యము. రుద్రభూమిలో సంచరించే దయ్యము.

Churl, churl, *n.s.* Clown పల్లెటూరి మోటువాడు, ఎడ్డెమనిషి. miser లోభి.

Churlish, churl'ish, *adj.* మోటైన, అమర్యాదగా వుండే. he gave a * reply అలిగి చెప్పినాడు.

Churlishly, churl'ish-ly, *adv.* మోటు తనముగా, లోభత్వముగా.

Churlishness, churl'ish-ness, *n s.* మోటుతనము, మూర్ఖత్వము, మొండితనము.

Churn, churn, *n.s.* మజ్జిగ చిలికే తొట్టి. a * staff కవ్వము.

To Churn, churn, *v.a.* మజ్జిగ చిలుకుట, చిలుకుట, తరుచుట, మథించుట. churning string కవ్వపు తాడు. a churning boar వురిమే అడవిపంది.

Chuse, See Choose.

Chutney, *n.s.* See Chatney.

Chyle, kȳle, *n.s.* అన్నరసము, ధాతుపోషక సార భాగము. Droz. దీన్ని ము శావడానకు సాధనముగా కడుపులో వుండేనీరు, దీన్ని జఠరాగ్ని యని యంటారు.

Chymical, *adj.* రస, గంధక, పాషాణాదులను పరీక్షించే శాస్త్ర సంబంధమైన.

Chymist, kym'ist, *n s.* రస, గంధక, పాషాణాదులను పరిక్షించేశాస్త్రి. he is a good * రస, గంధక, పాషాణాదుల గుణములను బాగా యెరిగినవాడు.

Chymistry, kym'is-try, *n.s.* రస,గంధక పాషాణాదులను పరీక్షించే శాస్త్రము.

Cicada, Cigala, *n s.* యీకరీడ అనే పురుగు.

Cicatrice, cic'a-trice, Cicatrix, *n.s* పుండు, లేక, గాయము మానిపోయిన తరువాత వుండే మచ్చ, క్షత చిహ్నము. Droz.

To Cicatrize, cic'a-trīze, *v.n.* గాయము మానడానికు ఆరంభించుట.

Cicerone, *n s.* చూపేవాడు, దేవస్థానము, రాజగృహము మొదలైన స్థలాలలో వుండే వింతలు, వేడుకలు చూపించి పొట్ట పోసుకొనేవాడు.

Cicisbeo, *n s.* స్త్రీ లోలుడు, అనగా పెండ్లి చేసుకొనే యిచ్ఛ లేక వూరకే ప్రసంగించి తిరిగే విటకాడు.

Cider, ci'der, *n.s.* అప్పిల్ పండ్ల రసములో చేసిన సారాయి.

Cidevant, *adj.* (Late) ముందరి. మునుపటి. The * clerk ముందరి కరణము.

To Ciel, *v. a.* యింటిలోగా, కయిలు, త్రావులు అగుపడకుండా గుడ్డ కట్టుట.

Cieling, *n. s.* యింటిలోగా, కయిలు, త్రావులు అగుపడకుండా కట్టినగుడ్డ.

Cigar, *n. s.* చుట్ట, పొగచుట్ట.

Cilice, *n. s.* కంబళి, గొంగళి, యిది సన్యాసులు వేసుకొనేటిది.

Cimeter, cim'e-ter, *n. s.* ఖడ్గము, యిది కావడ్డ కత్తి,

Cimmerian, *adj.* మహాచల్లని. darkness గాఢాంధకారము.

Cincture, cinct'ure, *n. s* దట్టి, నడికట్టు, ఆవరణము, the * of the town పట్టణము యొక్క ఆవరణము.

Cinder, cin'der, Cinders, *n s.* కట్టెనిప్పు, అంగారము బొగ్గు, of metal చిట్టెము. the body was burnt to * ఆ శవము బూడిదె అయినది.

Cinderwench, *n.s.* ముసిముండ, ద్యేజాసిముండ, మసిబి.

Cinnabar, cin'na-bār, *n. s* సింధూరము, ఇంగిలీకము, * of antimony రస సింధూరము.

Cinnamon, cin'na-mon, *n. s.* లవంగపట్ట, దాల్చిని.

Cinque, cingk, *n. s.* పేకంచ, అయిదు, యిది ఆటలో చెల్లే మాట,

Cinque-foil, cingk'foil, *n. s.* అయిదు రేకులుగల ఒక చెట్టు పువ్వు.

Cinque-ports, cingk'ports *n. s.* ఇంగ్లాండుకు దక్షిణముగా వుండే అయిదు రేవులు.

Cion, ci'on, *n. s.* అంకురము, మొలక, పల్లవము.

Cipher, ci'fer, *n. s.* సున్న, పూజ్యము, అంకె, అక్షరము. Initial letters of names అక్షరము లు మొదలైన వాటిని ఒకటితో ఒకటి మెలిపెట్టి చొరుగా వ్రాసే సంకేతాక్షరములు, or fool మూఢుడు. The art of writing in * అంకెలతో వ్రాసే విద్య. the letter was written in * ఆ జాబు సంకేతాక్షరములతో వ్రాయబడ్డది.

To Cipher, ci'fer, *v.n.* లెక్క వేయుట, యిది ముఖ్యముగా పిల్లకాయలు లెక్కలు నేర్చుకోవడమును గురించిన మాట. a ciphering book లెక్కలు వ్రాసి నేర్చుకొనే పుస్తకము.

Ciphering, *n s.* లెక్కలు నేర్చుకోవడము,

Circar, or Sircar, *n s.* సర్కారు. A Persian word for Government, District, division : state. Thus The Rajahmandry Sircar : that is, the Rajahmandry District. "The Circars"—or—"The Northern Circars" is a phrase formerly used for the northern part of the Telugu countries. The word ought to be disused.

Circe, *n.s.* మంత్రశాస్త్రాధిదేవత.

Circle, ċer'cle, *n. s.* వర్తులము, మండలము. కైవారము, గిరి, గుండ్రముగా వుండే ఆకారము. Company వర్గము. a * of friends ఆప్తవర్గము, మిత్రకోటి. a literary * విద్వాంసుల సమూహము. a family * కుటుంబము. Family * బంగము. He moves in the royal * రాజులయొక్క ఆప్తవర్గములో తిరుగుతున్నాడు. అనగా రాజును ఆశ్రయిస్తూ వున్నాడు. the * of the sciences శాస్త్రసమూహము. Authority అధికారము. Arguing in a * తిరిగా మరి న్యాయము. a magic * చక్రము, యంత్రము.

To Circle, ċer'cle, *v a.* చుట్టుకొనుట, చుట్టుతిరుగుట. he circled the temple గుడిని ప్రదక్షిణము చేసినాడు.

Circled, *adj.* చుట్టుకొన్న. * forests చుట్టు అడివిగల, నాలుగు తట్ల అడివిగల.

Circling, *adj.* చుట్టుకొనివుండే, నాలుగుతట్లా చుట్టుకొనివుండే ఆవరణము గావుండే

Circlet, ċer'clet, *n.s.* చక్రము, గుండ్రంగా వుండే ఆకారము. the gilded * on his brow కిరీటము.

Circuit, ċer'kit, *n s.* a round or part of the country మండలము, కక్ష్య, కైవారము, ప్రదక్షిణము, దేశసంచారము, దేశము, ప్రదేశము. a * judge దేశములో తిరిగే న్యాయాధిపతి he made a * to reach the house కొంచెము చుట్టుయిలు వచ్చి చేరినాడు.

Circuitous, ċer-cū'i-tus, *adj.* తిరుగుళ్లుగల, చుట్టైన. a * way చుట్టుదోవ.

Circuitously, *adv.* చుట్టుగా, తిరుగుడుగా, పరస్పరముగా, పరోక్షంగా, పరిహారిగా. he spoke * about this చక్కగా చెప్పకుండా తిరుగుడుగా మాట్లాడినాడు.

Circular, ċer'cū-lar, *adj.* గుండ్రని, వట్రువైన, బటువైన, వర్తులమైన * motion ప్రదక్షిణముగా తిరగడము. or * order పొట్టుపట్టుకుము.

To Circulate, ċer'cū-lāte, *v. n.* చుట్టుకొను, తిరుగుట. వ్యాపించుట, పారుట, చెల్లుట. the blood does not * ధాతువ ఆడదేదు. the air does not * here యిక్కడ గాలి కొట్టదేదు. this report circulates యీ సమాచారము పూర్ణంగా వ్యాపరించి వున్నది. the circulating medium చెల్లేసాధనము, అనగా రూకలు.

To Circulate, ċer'cū lāte *v. a* వ్యాపింపచేసుట, పారనంపుట అందరు చూచుకొనేలాగున పంపుట. this intelligence is circulated యీ సమాచారము వ్యాపరింపినది. They circulated this intelligence యీ సమాచారమును అందరు బహిరంగ పరచినారు. he circulated a story వాడు వొక కధ కట్టి విడిచినాడు.

Circulation, ċer-cū-lā'shon, *n s.* తిరగడము, చుట్టడము, వ్యాపించడము, చెల్లడము. he sent this letter in * యీ జాబును అందరు చూడడానకై పంపినాడు. money now in * ప్రస్తుతమందు చెల్లే రూకలు. this prevented the * of the news యిందువల్ల ఆ సమాచారము వ్యాపించలేదు. To prevent the * of the money ఆ రూకలు చెల్లకుండా వుండడానకై.

Circulator. *n. s.* అంతటికి యెరుక చేసేవాడు.

Circumambient, ċer cum-am'bi-ent, *adj.* నాలుగుతట్లా వ్యాపించే.

Circumambulate, ċer-cum-am'bū-lāte, *v a.* ప్రదక్షిణము చేసుట నాలుగుతట్లా తిరుగుట.

To Circumcise, ċer'cum-ċīse, *v.a.* సున్నతి చేసుట.

Circumcised, *adj.* సున్నతిఅయిన.

Circumcision. ċer-cum-ċizh'on, *n s.* సున్నతి

Circumference, ċer-cum'fē-rence, *n.s.* చుట్టు, కైవారము, పరిధి, మండలము కుండలము.

Circumflex. ċer'cum-flex, *n.s.* an accent over a letter ( ). ఉచ్చారణకు సూచకముగా అక్షరము మీద వేసే వంకర అడ్డగీత.

Circumjacent, ċer-cum-ja'ċent, *adj.* చుట్టూ వుండే. నాలుగు తట్లా వుండే, సమీపములోవుండే.

Circumlocution, ċer-cum-lō-cū'shon, *n.s.* వాగ్జాలము, వాక్యబాహుళ్యము. Droz. అవివేచిత వాగ్ప్రయోగము. (Menzies.) అనగా ముఖ్యమైన కార్యమును తెలియ చెప్పకుండా పూరికే పెంచిపెంచి తిరుగుళ్లుగా తెలియ చేయడము, మరుగు మాట, అనగా చచ్చినాడు అని అనకుండా పడిపోయినాడని గౌరవముగా అనడము.

Circumlocutory, ċer-cum-loc'ū-tor-y, *adj.* వాగ్జాలముగా వుండే. తిరుగుళ్లుగా వుండే.

Circumnavigable, *adj.* వాడమీద యెక్కి నాలుగు తట్లూ పోగల. an Island is * వాడమీద యెక్కి ప్రదక్షిణముగా పోకూడినదివి. India is not *

హిందుదేశము వాడమీద యెక్కి ప్రదక్షిణముగా రాకూడనిది.

To Circumnavigate, *v. a.* వాడమీద యెక్కి ప్రదక్షిణముగా పోవుట.

Circumnavigation, ċer-cum-nav-i-gā'shon, *n. s.* వాడమీద యెక్కి ప్రదక్షిణముగా పోవడము

To Circumscribe, ċer-cum-scribe', *v a.* హద్దు యేర్పరచుట, గిరిగీచుట. this work circumscribed my leisure యీ పనిచేత నాకు తీరికమట్టైతున్నది.

Circumscribed, *adj* హద్దు యేర్పరచబడ్డ. విశాలము లేని. యిరుకైనముగా వుండే. I am very much * for means నాచేత దుడ్డు లేక మహా సంకటపడు తున్నాను.

Circumspect, ċer'cum-spect, *adj.* జాగ్రతైన, యెచ్చరికగా వుండే. he is * వాడు మహాజాగ్రతగా వున్నాడు. వాడు తనమీద మాటరాకుండా, కాపాడుకొంటూ వున్నాడు.

Circumspection, ċer-cum-spec'shon, *n. s.* జాగ్రత. సావధానత. యెచ్చరిక, మెళుకువ.

Circumspeccly, *adv.* జాగ్రతగా, యెచ్చరికగా.

Circumspectness, *n. s.* జాగ్రత. సావధానత యెచ్చరిక.

Circumstance, ċer'cum-stance, *n.s.* సంగతి. మాట వైనము. వివరము. విశేషము. ప్రమేయము. ప్రసక్తి. పని. స్థితి. విద్యమానము. దశ. this * యిది. that * అది. a lucky * విశేషము మంచిపని. అదృష్టము. an unlucky * కానిపని. దుర్దశ, ఆపద. a remarkable * వొక చోద్యము, వొక విశేషమైన పని. the * of his confessing this is important అతడు దీన్ని వొప్పుకొన్నదే ముఖ్యము.

Circumstanced, ċer'cum-stanst, *adj.* సంభవించిన. Being thus * యిట్లా వుండగా, యిటువంటి పనికి. To a man so * యీ గతిగా వుండేవాడికి, యీ రీతిగా వుండేవాడికి, యీ దశలో వుండేవాడికి.

Circumstances, *n.s. plu* Particulars విశేషములు స్థితి విద్యమానము. he stated the * అందుకు గురించిన సంగతులు చెప్పినాడు, అంగుశెల్లా తెలియ చేశినాడు. From all the * మెట్టుకు. In these * యిట్లా వుండగా. Being prevented by * దానికి వక గతివచ్చి అడ్డిపడ్డందున. a man in good * కలిగిన వాడు. బాగావుండే వాడు. శ్రేయస్సుగా వుండేవాడు. he is in bad * వాడు దుర్దశను పొంది వున్నాడు. Do you know his * వాడికి ఆస్తి యెంతో నీకు తెలుసునా. వాడు వుండేస్థితి యెట్టిదో నీకు తెలుసునా. under any * యే విధానమైనా యెట్లాగైనా. under all * మెట్టుకు. ముఖ్యముగా, రాగాపోగా. under no * యెంతమాత్రము. as well as * would admit యథోచితముగా, కాలోచితముగా. కూడినమట్టుకు. he was driven by * to sell his house వాడు యిల్లు అమ్మకో వలసినగతి వచ్చినది.

Circumstantial, ċer-cum-stan'shal, *adj.* విశేషమైన వివరమైన. he gave a * description of this యిందునుగురించి వివరముగా వివరము చెప్పినాడు. he gave a * account వివరముగా చెప్పినాడు. This poet is tediously * యీ కవిచెప్పేవివరముతో ప్రాణము విసుకుతున్నది. * evidence వివరమైన సాక్ష్యము. Regarding this murder there is no direct evidence but plenty of * evidence యీ ఖూని గురించి నేరుగా సాక్షులు లేరుగాని న్యాయాలోచనకు అనేకసంగతులు వున్నవి గనుక పూర్తిగా సాబీతు అయినది.

Circumstantially, *adv.* విశేషముగా, వివరముగా, సమగ్రముగా.

Circumvallation, ċer-cum-val-lā'shon, *n.s* ఆవరణము, ప్రాకారము.

To Circumvent, ċer-cum-vent', *v. a.* మోసముచేసుట వంచనచేసుట.

Circumvented. *adj.* మోసపోయిన.

Circumvention, ċer-cum-ven'shon, *n.s.* మోసము, కపటము, కృత్రిమము, వంచన.

Circus, ċer'cus, *n. s.* రంగస్థలము అనగా మల్లుల పోట్లాట, పులిపేలు, గుర్రపు పందెములు విడిచే బయలు. the sports of the * రంగకేళి. అనగా మల్లయుద్ధము, సిపాయిల్లు, పులులు, యుద్ధము, గుర్రముల పందెము

Cissampelos Hexandria, *n.s.* కట్టుతీగె.

Cistern, ċis'tern *n.s.* నీళ్లతొట్టి, కుండు.

Cit, ċit, *n. s* యిది వర్తకులకు పరిహాసనామము.

Citadel, ċit'a-del, *n.s* కోట, దుర్గము.

Citation, ċī-tā'shon, *n. s* ఉదాహరణ శ్లోకము, ఉదాహరణ వాక్యము. ఉదాహరించడము, సమ్మను చెయ్యడము.

To Cite, ċite, *v.a.* సమ్మను చేయుట, ఆజ్ఞాపించుట, ఉదాహరించుట.

Citizen, ċit'i-zn, *n.s.* పౌరుడు, పట్టణస్థుడు, గ్రామస్థుడు, కాపు, సంసారి, శెట్టి, కోమటి, నివాసి. Citizens పౌరులు. Fellow * సమీపవాసి. A†. he was separated from his fellow citizens తమ వూరివాండ్లల్లోనుంచి వేరుపరచ బడ్డాడు. my fellow citizens మా పట్టణస్థులు, మా వూరివాండ్లు, ప్రతివాసి B†. a citizen of heaven స్వర్గవాసి. a citizen of the world స్వగ్రామాభిమానము లేనివాడు, అనగా ప్రపంచములో యెక్కడ వుండినా వొకటే ననేవాడు.

Citizenship, *n.s.* పౌరధర్మము, అనగా గ్రామస్వతంత్రము, గ్రామస్వామ్యము. By residing there one year he obtained * అక్కడ వొక సంవత్సర వాసము చేసినందున వాడు గ్రామస్థుడైనాడు. they deprived him of * వాడికి వుండిన గ్రామస్వామ్యమును పోగొట్టినారు.

Citron, ċit'ron, *n.s.* దూడి నిమ్మకాయ, దబ్బకాయ, తురంజిపండు, మాదీఫలము.

City, ċit'y, *n.s.* పట్టణము, నగరము, పట్నం, బస్తి, పెద్ద గ్రామము, వూరు.

City, ċit'y *adj* పట్టణసంబంధమైన, వూరిసంబంధమైన. the * authorities గ్రామపెద్దలు.

Civet, ċiv'et, *n. s* పునుగు, జవ్వాది, కస్తూరి, సంకమదము. * cat పునుగు పిల్లి, జవ్వాది పిల్లి, కస్తూరి పిల్లి.

Civic, ċiv'ic, *adj.* వూరిసంబంధమైన. * honours గ్రామములో కలిగిన గౌరవము, అనగా అధికారము. * crown వొకతరహా మాల, హారము, పురము రక్షించినవానికి యీ హారమును యిచ్చినారు.

Civil, ċiv'il, *adj.* మర్యాదస్థుడైన, శాంతుడైన, మంచి, సాధు. the Colonel was very * కర్నల్గారు మహా మర్యాదగా జరిగించినారు. he was * to me నా యెడల మర్యాదగా జరిగించినాడు. he was not * to me నా యెడల అమర్యాదగా జరిగించినాడు. the * authorities వూరిపెద్దలు, గ్రామ పెద్దలు. * war అంతఃకలహము, గ్రామ కలహము, అనగా కాపులు రాజుతో దెబ్బలాడి చేసే యుద్ధము, లేక, ఏకదేశస్థులు తమలో తామే కలహపడడము. During the * wars of England ఇంగ్లండు దేశస్థులు తమలో తాము పోట్లాడే సమయములో. * rights గ్రామ స్వతంత్రములు, మర్యాదలు. Among the Hindus marriage is a * rite, not a religious one హిందువులలో వివాహము లౌకికమేకాని వైదికము కాదు. Not Military or Clergy లౌకికులైన, అనగా దండు వుద్యోగస్థులు, పాదరీలుతప్ప కడమవాండ్లు, * employ గ్రామ వ్యవహారము, అనగా దండు వుద్యోగము, వైద్యము, పాదిరి వుద్యోగమున్నుకాక, దేశవిచారణ పోలీసు, ధర్మాధిపత్య అధికారము. * servants కలెక్టర్లు, మేజిస్ట్రేటు వగైరా అధికారస్థులు. (literally, అనూచానలు). A * suit అప్పుసప్పులు వగైరాలను గురించిన వ్యాజ్యము. * law ధర్మశాస్త్రములో యిది వొక కాండ నామము, యిది ముఖ్యముగా ఆస్తివిభజనను గురించిన వ్యవహారము, అయితే యిది యీ కాలములో చెల్లనము లేదు.

Civilian, ċi-vil'yan, *n.s.* వొక విశేషధర్మశాస్త్రవేత్త. a Government officer in India ఇండియా దేశములో వొకతరహా వ్యవహారి, అనగా దండు, వైద్యము, పాదిరి వుద్యోగములు తప్ప కలెక్టరు, మేజిస్ట్రేటు న్యాయాధిపతి మొదలైన వుద్యోగస్థుడు.

Civility, ċi-vil'i-ty, *n. s* మర్యాద, సన్మానము, మంచితనము, నాగరికము.

Civilization, *n s.* సంస్కారము, వివేకము, సన్మానము, సద్బుద్ధి నాగరికము. Do you call this * దీన్ని నీతి అంటావా. Devoid of * నీతి లేని, మూర్ఖ, మోటు. Education is a great promoter of * చదువు నీతిని అభివృద్ధి చేసేటిది. the Code * నీతి శాస్త్రము. Sir Thomas Munro says, "I do "not exactly know what is meant by civili- "zing the people of India. In the theory "and practice of good government they may "be deficient; but if a good system of agri- "culture, if unrivalled manufactures, if a "capacity to produce what convenience or "luxury demands, if the establishment of "schools for reading and writing, if the "general practice of kindness and hospitality; "and, above all, if a scrupulous respect "and delicacy towards the female sex are "among the points that denote a civilized "people—then the Hindus are not inferior "in civilization to the people of Europe."

To Civilize, ċiv'il-īze, *v. a.* నాగరికమును కలగచేసుట. they caught the savager and tried to *

them చెంచువాండ్లను పట్టివాండ్లకు నాగరికము కలగచేయవలెనని చూచిరి.

Civilized, *adj.* నాగరికముగల, మర్యాదస్థుడైన. * pursuits మానుషకృత్యములు. మానుషవ్యవహారములు.

Civily, *adv.* మర్యాదగా. సన్మానముగా నయముగా, మంచిమాటలతో, ఉపచారముగా. నాగరికముగా.

Clack, clack, *n.s.* చప్పుడు, కటకటమనేధ్వని. టక్కుటక్కుమనేధ్వని. లొడలొడ. I heard the * of a loom మగ్గము యొక్క చప్పుడు విన్నాను. What can stop the * of a woman's tongue ? దాని లొడలొడలు దేనివల్ల అణుగును, దాన్ని నోరు వాగకుండా వుండేటట్టు యేమి చేయకూడును. I wish you to stop your * నీ లొడలొడ చాలించు.

To Clack, clack, *v n.* చప్పుడౌట, టక్కుటక్కుమనుట, కటకటమనుట. లొడలొడమనుట.

Clad, clad, *adj.* ధరించిన. తొడుక్కొన్న. పరివేష్టితమైన. he was royally * వాడు రాజవేషమును వేసుకొన్నాడు. well * మంచిబట్టలు తొడుక్కొన్న. Ill * మంచి బట్టలులేని. unclad వస్త్రములేని, దిగంబర. She was * in silk ఆమె పట్టుబట్టలు తొడుక్కొన్నది. the tree was * with blossoms ఆ వృక్షము పుష్పభరితమై వుండెను. the ground * in green పసరికచేత కప్పబడ్డ నేల. Snow * heights మంచు మూసుకొన్న కొండలు. the Image was * with flames ఆ విగ్రహము జ్వాలావృతమై వుండెను. Her face was * with smiles దాని ముఖము చిరునవ్వు కులుకుతూ వుండెను the spirit * in flesh శరీరము ధరించిన ఆత్మ. దేహమెత్తిన జీవుడు.

To Claim, clām, *v.a.* అడుగుట తనదైనట్టు చెప్పుట, వ్యాజ్యముచేసుట, విల్లంగముచేసుట, కోరుకొనుట. he came and claimed the horse వాడు వచ్చి గుర్రము తనదని వ్యాజ్యము చేసినాడు. he claimed the horse but could not prove his right ఆ గుర్రము తనదని వ్యాజ్యము చేసినాడుగాని తనదైనట్టు రుజువుచేయలేక పోయినాడు. he claims notice as being the oldest of their poets తమ కవులలో వాడు మొదటివాడనేదే వాడికి వుండే విశేషము. this tree claims notice as being mentioned in the Vedas వేదములో చెప్పియున్నదనేదే యీ చెట్టుకు వుండే అధిక్యము. an infant claims constant attention బిడ్డను యేవేళ కని పెట్టుకొని వుండవలెను. this letter claims attention యీ జాబు వుపేక్షచేయ తగ్గది కాదు.

Claim, clām, *n.s.* దావా, బాధ్యత, మనవి, యోగ్యత, నిమిత్తము. When he preferred his * అతడు మనవిచేసినప్పుడు.

Claimant, clām'ant, *n. s.* వ్యాజ్యగాడు, తనదని వ్యాజ్యము చేసేవాడు, మనవిచేసేవాడు, కోరేవాడు, దాయాది.

Claimer, *n.s.* తనదని అడిగేవాడు, దావాదారుడు.

Clair-obscure, clāre-ob-scūre', *n. s.* చీకటి, మబ్బు యిది చిత్రవనిలో చీకటిగా కనిపించేటట్టు వ్రాసినది.

Clairvoyance, (a sort of magical cunning, like prophecying) జ్ఞానదృష్టి. యోగదృష్టి.

Clairvoyant, (he who thus is entranced and speaks) జ్ఞానదృష్టిచేత చూచి చెప్పేవాడు, యోగి,

Clam, clam *n.s.* నత్తగుల్ల. కాకిచిప్ప.

To Clamber, clam'bĕr. *v. n.* పాకుట, యెక్కుట, దీన్ని దాన్ని పట్టుకొని తడమాడుతూ యెక్కుట. he clambered over the wall ఆ గోడమీదికి పాకులాడుతూ యెక్కినాడు, కష్టపడి గోడయెక్కినాడు.

Clamminess, clam'mi-ness, *n. s.* పిసపిస, బంక, బంధన, జిగట పిసుసు. From the * of his skin I saw that the man was dying వొళ్లు పిసపిసలాడడముచూచి వాడు చస్తాడనుకొన్నాను.

Clammy, clam'my, *adj.* పిసపిసమని అంటుకొనే, బంకగావుండే, జిగటగావుండే, జిగురైన.

Clamorous, clam'or-us, *adj.* అరిచే, బొబ్బలు పెట్టే, కూతలుగా వుండె they were clamorous వాండ్లు పెద్దగొంతుపెట్టి అరుస్తూ వుండినారు.

Clamorously, *adv.* అరుస్తూ, బొబ్బలు పెట్టుతూ, కూతలుగా.

Clamorousness, *n.s.* కూత, బొబ్బలు, సందడి, అరుపు, రద్ది.

Clamour, clam'ur, *n. s.* కూత. బొబ్బలు. సందడి, రద్ది.

To Clamour, clam'ur, *v. a.* అరుచుట, బొబ్బలుపెట్టుట, రద్దిచేయుట, పెద్దగొంతు చేయుట. they clamoured the bells ఘంటలను దబదబ వాయించినారు.

Clamp, *n.s.* పెట్టెలు మొదలైనవాటికి వేసే మూలబందు, మూలతగడు.

To Clamp, *v.a.* మూలబందు వేయుట, మూలకగడు వేయుట.

Clan, clan, *n.s.* గోత్రము, కులము, వంశము, తెగ. Clansmen వొక కులస్థులు, వక తెగవాండ్లు. he was the chief of his * ఆ కులానకువాడె పెద్దగా వుండెను.

Clandestine. clan-des'tine, *adj* రహస్యమైన, గుప్తమైన. a * marriage దొంగపెండ్లి, గాంధర్వ వివాహము.

Clandestinely, clan-des'tine-ly, *adv.* రహస్యముగా, గుప్తముగా, గోప్యముగా, తెలియకుండా.

Clang, clang, *n.s.* గణగణమనేధ్వని.

To Clang, clang, *v. n.* గణగణమని ధ్వనించుట.

Clangour, clan'gur, *n s* గణేలనే శబ్దము.

Clank, *n.s.* గలగలమనేధ్వని. I heard the * of chains సంకెళ్ల ధ్వని విన్నాను.

To Clank, *v. n.* గలగలమని సంకెళ్లవలె ధ్వనించుట.

To Clap, clap, *v. a.* and *v. n.* తట్టుట, చప్పట్లు కొట్టుట. లటక్కున వేయుట, చేర్చుట. he clapped his hand upon the fly యీగమీదను లటక్కున అరిచెయ్యి వేసి మూసినాడు. To prevent my voice being heard she clapped her hand on my mouth నా మాట పరులకు వినబడుతుందని నా నోరు మూసినది. they clapped their hands చేతులు తట్టినారు. చప్పట్లు కొట్టినారు. he clapped his hat on his head లటక్కున టోపి వేసుకొన్నాడు. the cock clapped his wings కోడి రెక్కలు ఝాడించుకొన్నది they clapped the play ఆ యాటకు శాభాసని మెచ్చినారు. It was very loudly clapped మహా మెచ్చినారు. శాబాసని మెచ్చినారు. he clapped spurs to his horse; or, he clapped spurs గుర్రము పరుగెత్తేటట్టు చప్పాతు ముండ్లతో తట్టినాడు. I heard the door * తలుపు కొట్టుకొన్నది వింటిని. they clapped him in prison వాణ్ని కయిదులో వేసినారు. he clapped the money in his pocket ఆ రూకలను లటక్కున తిత్తిలో వేసుకొన్నాడు. he clapped in some words about me నన్నుగురించి కొన్నిమాటలను దూర్చినాడు. I clapped my name down నా పేరు లటక్కున వ్రాసినాను. he clapped hold of the sword లటక్కున కత్తిని పట్టుకొన్నాడు To * to-gether వకటితో వొకటి చేర్చుట. they clapped up a law suit వాండ్లు వొకవ్యాజ్యాన్ని బనాయించినారు. he clapped up a room at the end of his house యింటితో చేరినట్టుగా ఒక గుడిసె వేసినాడు. they clapped up a marriage దొంగ పెండ్లి చేసినారు. he clapped his seal upon the paper ఆ కాకితముమీద ముద్ర వేసినాడు. I have not clapped my eyes on him to-day వాడు నేడు నా కండ్లపడలేదు. he was clapped వాడికి శంకరోగము కలిగినది.

Clap, clap, *n.s.* చప్పట్లధ్వని. చప్పుడు. they received him with claps అతను వచ్చేటప్పటికి చప్పట్లు కొట్టిగెకొని సన్మానించిరి. a * of thunder ఉరుము. there were four claps of thunder నాలుగు బ్రహ్మాండమైన వురుములు వురిమింది. or disease శంకరోగము.

Clap-board, *n.s.* పూరారు పలక.

Clapper, clap'pĕr, *n. s.* of a Bell గంటయొక్క నాలుక. of a Mill ఒకతరహా మూత.

To Clapper-claw, clap'pĕr-claŵ, *v. a.* తిట్టుట, దూరుట.

Claptrap, *n.s.* తనకు శ్లాఘ వచ్చేటట్టు యుక్తిగా చెప్పడము.

Clareneux, or Clarencieux, clar'en-sû, *n.s.* వంశావళి పిమర్శ చేసేఅధికారి.

Claret, clar'et, *n s.* ఒకతరహా వైను సారాయి. * colour ఊకబంతిపూవర్ణము ఎరుపు వర్ణము.

Clarified, *adj* తేటపరచిన, శుద్ధమైన, నిర్మలమైన. * butter నెయ్యి. * sugar నిర్మలమైన చక్కెర.

To Clarify, clar'i-fy *v. a.* తేటపరచుట శుద్ధిచేసుట, నిర్మలము చేసుట. She clarified the butter నెయ్యి కాచినది.

Clarinet, clar'i-net, *n s.* సన్నాయి.

Clarion, clā'ri-on, *n s.* a trumpet వొక తరహా వూదేకొమ్ము.

To Clash, clash, *v. n.* వొకటి మీద వొకటి కొట్టుకొనుట, విరోధించుట. this clashes with the other statement యీ మాటకు ఆ మాటకు విరోధముగా వున్నది, యీమాట ఆమాటతో సంబంధించలేదు.

Clash, clash, *n. s.* వొకటిమీద వొకటి కొట్టుకోవడము తాకడము, దెబ్బ, సంఘర్షణ, విరోధము.

Clasp, clăsp, *n.s.* కొలికి, కొక్కెము. embrace కౌగిలి, ఆలింగనము. a * knife మడుపుకత్తి.

To Clasp, clăsp, *v.a.* కొలికి తగిలించుట. చిలికి వేసుట. to embrace కౌగిలించుట, ఆలింగనము చేసు

కొనుట. to * the hands in prayer అంజలి చేసుట. he clasped her hands వ్యసనముచేత దాని చెయ్యి పట్టుకొన్నాడు.

Class, clăss, *n. s.* వర్గము, కులము, తెగ, జాతి, తరగతి, తరము, భేదము. All classes పిన్నా పెద్దా అందరు. the higher classes శ్రేష్ఠులు, శ్రేష్ఠమైన కులస్థులు, కులీనులు. the middle * సామాన్యులు. the lower classes నీచులు.

To Class, clăss, *v. a.* తరగతిగా యేర్పరచుట. they * us as foreigners మమ్ములను అన్యులనుగా విచారిస్తారు. అన్యదేశస్థులైనట్టు అనుపించుకొన్నాము.

Classical, clăss'ic-al, *adj.* * శ్రేష్ఠమైన, సాంప్రదాయకమైన, మంచి, ప్రయోగసిద్ధమైన, ఘనమైన. a * poem మహాకావ్యము. a classical author కవీశ్వరుడు. Calidas is a * author కాళిదాసు మహాకవి. Vemana is not a * author వేమన సామాన్యకవి. * style మంచిశయ్య, ఘనమైన శయ్య. * phrase సుశబ్దము, శాస్త్రీయ్యమైన పదము * knowledge సాహిత్యజ్ఞానము. a * scholar సాహిత్యము కలవాడు, లాక్షణికుడు. * ground or celebrated spot ప్రసిద్ధమైన స్థలము.

Classically, *adv.* లక్షణయుక్తముగా, కావ్యరీతిగా. Benares is * called "Casi" బనారసనేపట్టణము కావ్యసరణిగా కాశీ అనబడుతున్నది.

Classick, *adj.* శ్రేష్ఠమైన. A * style of beauty పాంచాల పురుషుల రూపురేఖ.

Classick, *n. s.* మహాకవి the classicks సాహిత్యవిద్య, అనగా Greek, Latin భాషలు. the classicks of India గీర్వాణ కావ్యములు యిత్యాది,

Classification, *n. s.* యేర్పాటు తరగతి యేర్పరచడము.

Classified, *adj.* తరగతిగా యేర్పరచబడ్డ.

To Classify, *v. a.* తరగతిగా యేర్పరచుట.

Class-leader, *n s.* బడిపెద్ద.

To Clatter, clat'tĕr, *v. n.* చటచటమని చప్పుడౌట, వదరుట, పేలుట. the doors were clattering in the wind గాలిలో తలుపులు చటచటమని కొట్టుకొంటూ వుండినవి. As the horse gallopped I heard the clattering of the horse's hoofs, and that of the sword of the rider ఆ గుర్రము పరుగెత్తుతుండగా దాని గొరిశెలయొక్కయున్ను సవారికత్తియొక్కయున్ను చప్పుడు విన్నాను.

Clatter, clat'tĕr, *n.s.* చటచటమనే చప్పుడు, పటపటధ్వని, I wish you would cease your * నీ కూతలు నిలుపు.

Clause, clâse, *n.s.* a sentence వాక్యము. an article పద్దు, సంగతి, ప్రకరణము. a new * తాజా కలము.

Clave, clāve, the *past* of Cleave.

Clavicle, *n s.* కొరయెముక, జత్రు (W).

Claw, clâ, *n.s.* పక్షిగోరు, పులిగోరు, పిల్లిగోరు. of a crab, scorpion, or lobster కొండి, గిట్ట.

To Claw, clâ, *v.n.* గోళ్లతో బరుకుట,

Clawed, *adj.* గోళ్లుగల, బరికిన.

Clay, clā, *n.s.* బంకమన్ను, రేగడమన్ను. pipe * సుద్ద. a mortal * శరీరము, దేహము. clayed sugar పొకరహిత పంచదార.

Clay-cold, clā'cōld, *adj.* చచ్చి జిల్లుమనివుండే he touched a * hand చచ్చినదానిచెయ్యి అంటినాడు.

Clayey, clā'e, *adj.* బంకమంటి, రేగడమంటి, జిగట అయిన, బంకగా వుండే.

Claymore, *n.s.* పెద్దఖడ్గము, యిది యింగ్లీషు మాట కాదు.

Clean, clēn, *adj.* పరిశుద్ధమైన, నిర్మలమైన, సాపు. * water శుద్ధోదకము, మంచినీళ్లు. * hands కడిగిన చేతులు. Give me a * plate తుడిచిన, లేక కడిగిన కప్పు తీసుకరా. I want a clean sheet of paper తాజా కాకితము కే. you must wash the rice * బియ్యాన్ని బాగా కడుగు. Made * పరిశుద్ధమైన. * clothes చలవవస్త్రాలు, ధౌత వస్త్రములు, పుతికినబట్టలు. * dressed చలవబట్టలుగల. * birds or beasts శుచియైనపక్షులు, మృగములు, అనగా తినడానకు అర్హమైనవి. According to the laws of Manu some animals are * and some animals are unclean మనుస్మృతి ప్రకారముకొన్ని జంతువులు తినవచ్చును కొన్ని తినరానివి, అనగా కొన్ని పరిశుద్ధములు కొన్ని నిషిద్ధములు. they made a * riddance బొత్తిగా తుడుచుకొని పోయినారు. he took a * jump over the box ఆ పెట్టెను లాఘవముగా దాటినాడు. By * conveyance హస్తలాఘవముచేత. he cut off the head by one * blow తలను పొక్కదెబ్బలో నరికినాడు. * limbed (well shaped) అవయవ సౌష్ఠవముగల,అంగుగా వుండే. the country horses are

not * about the legs నాటు గుర్రములకు కాళ్లు శుద్ధము లేదు.

Clean, clēn, *adv.* బొత్తిగా, వొడారముగా, యావత్తు. this is * wrong యిది వొట్టి తప్పు. he came off * యివతలికి చెక్కుచెదరకుండా వచ్చినాడు.

To Clean, clēn, *v.a.* శుభ్రముచేసుట, బాగుచేయుట, ఉతుకుట, కడుగుట, తోముట, తుడుచుట. to * arms చికిలిచేయుట. to * cotton ఏకుట. a cotton cleaner దూదేకులవాడు. to * the head దువ్వుట, దిద్దుట. * my horse నా గుర్రమును తోము. to clean rice బియ్యము చెరుగుట.

Cleaning, *n.s.* పరిశుద్ధము, బాగుచేయడము, ప్రక్షాళనము.

Cleanlily, *adv.* పరిశుద్ధముగా, శుచిగా, నిర్మలముగా.

Cleanliness, clen'li-ness, *n.s.* పరిశుద్ధత, స్వచ్ఛత, నైర్మల్యము, శుచి.

Cleanly, clēn'ly, *adj.* నిర్మలమైన, శుభ్రముగా వుండే. the cat is very * పిల్లులు నిండా శుభ్రముగా వుండేటిది.

Cleanness, clēn'ness, *n.s.* పరిశుద్ధి, నైర్మల్యము. from the * of the water నీళ్లు నిర్మలముగా వుండేటందువల్ల.

To Clense, clense, *v. a.* శుభ్రము చేసుట, శుద్ధి చేసుట, బాగుచేసుట, కడుగుట. vide To Clean.

Cleansed, *adj.* శుద్ధిచేసిన, కడిగిన.

Cleansing, *adj.* శుద్ధిచేసే, నిర్మలము చేసే.

Clear, clēr, *adj.* నిర్మలమైన, స్పష్టమైన, తేటైన, విశదమైన, పరిష్కారము చేయబడ్డ. this is a * case యిది నిస్సందేహమైన విషయము. I will make it quite * to you నీకు విశదపరుస్తాను, తేటపరుస్తాను. If it is * to-morrow రేపు వాన వెలిస్తే. this is a * day యిది మబ్బు మందారము లేని దినము. She has a * complexion దాని ముఖము తేటగా వున్నది. * eyed తీక్ష్ణదృష్టిగల. a * fire పొగలేనిమంట. this is * gain యిది వట్టిలాభము. * headed వివేకియైన. this is * loss యిది వట్టి నష్టము. a * proof స్పష్టమైన దృష్టాంతము. నిస్సందేహమైన దృష్టాంతము. a * ruby విడికెంపు. స్వచ్ఛమైన కెంపు. the * sense or import ముఖ్యార్థము. * sight తీక్ష్ణదృష్టి, మంచిదృష్టి. a * sky నిర్మలాకాశము. * starched linen నిగనిగలాడేటట్టు దళముగా గంజివేసినబట్ట. A * voice తేటైన కంఠము. he made the road * అడవికొట్టి దోవ బాగుచేసినాడు. as soon as he saw the coast was * he ran away యెవరు అడ్డగించేవాండ్లు లేని సమయము చూచి పరుగెత్తి పోయినాడు. the cost is now * యిప్పుడు యెవరు అడ్డగించేవాండ్లు లేరు.

Clear, clēr, *adv.* పరిష్కారముగా, స్పష్టముగా, తేటగా, రూఢిగా, ప్రత్యేకముగా, విడిగా. * of all deductions ఖర్చులుపోగా, the boat fell * of the ship పడవమీద తగలకుండా తప్పి వచ్చినది. he got * of it దాన్ని విడిపించుకొన్నాడు. when we got * of the wood అడివి దాటగానే. the horse stepped * of the child బిడ్డను తొక్కకుండా అడుగు పెట్టింది.

To Clear, clēr, *v. a.* పరిష్కారము చేసుట, నవరించుట, తేటపరచుట, విశదపరచుట, తేల్చుట, వదిలించుకొనుట, ఖాలిచేయుట. he cleared the garden తోట ఖాలిచేసినాడు. or to desentangle చిక్కుదీయుట. he tried to * the leg but could not కాలు బోనులో తగులుకొని విడిపించుకొనేటందుకు చూచినాడు అయితే కూడక పోయినది. to * rice from water వార్చుట. * the road! దోవతియ్యి. he cleared the rope చిక్కుకొన్న తాడును విడిపించినాడు. he cleared the wall గోడను ఒకలాగున దాటినాడు. he did not clear the wall దాటడములో కాలు తాకినది. to * the throat by hawking ఖాండ్రించుట. he cleared the court చావిడిలో జనము లేకుండా చేసినాడు. * the table! మేజమీద యేమి లేకుండా యెత్తివేయి. this medicine clears the blood యీ మందుచేత నెత్తురు పరిశుద్ధమౌతున్నది. he brought these witnesses to * his character తన దోషమును బాపుకోవడమునకు యీ సాక్షులను తెచ్చినాడు. to * the sugar they mix this with it ఆ బెల్లము బాగా మష్టు పొయ్యేటందుకై దీన్ని కలుపుతారు. this nut clears water చిల్లగింజలవల్ల నీళ్లు నిర్మలమౌతున్నవి. the merchant cleared his goods వర్తకుడు సరకులకు హాశీలు చెల్లించినాడు. this word clears the meaning యీ మాటవల్ల అర్థము తేలుతున్నది. to * away లేకుండాచేయుట. he cleared away the trees చెట్లను కొట్టివేసినాడు. he cleared off the debt అప్పును తీర్చివేసినాడు. he cleared up my doubts నా సందేహము నివారణము చేసినాడు.

To Clear, clēr, *v.n.* తేటపడుట, తేరుట తెలిపోవుట, తీరిపోవుట. to * out a room ఖాలిచేసుట, యేమి లేకుండాచేసుట. the ship will * out tomorrow రేపు హాసీలు చెల్లించబడి వాడ విడుదల అవును. to * up as rain వెలిసిపోవుట.

Clearance, clēr'ance, *n. s.* విడుదలచీటి, రహదారి, పురజాచీటి, దీన్ని కిలింటు అని అంటారు. he made a complete * of the trees చెట్లు బొత్తిగా లేకుండాచేసినాడు.

Cleared, *adj.* తెలిపోయిన, తీరిపోయిన. these difficulties will be * up యీ తొందలు తీరిపోవును. when it * up వాన వెలిసినప్పుడు.

Clearing-nut, *n.s.* చిల్లగింజ. కతకము.

Clearly, *adv.* తేటగా. వయనముగా. పరిష్కారముగా. స్పష్టముగా, రూఢముగా.

Clearness, clēr'ness *n s.* తేట, నైర్మల్యము,స్పష్టత.

Clearsighted, *adj.* తీక్ష్ణదృష్టిగల. వివేకశాలియైన.

Clearsightedness, *n s.* తీక్ష్ణదృష్టి. వివేకము.

To Clearstarch, clēr'stârch. *v.a.* మినమినలాడేటట్టు చిక్కగా గుడ్డకు గంజిపెట్టుట.

Cleat, *n. s.* పీటకర్ర. అనగా వాడ మొదలైన వాటిమీద వుంచిన సామాను కదలకుండ వుండడమునకై ఆ సామానుకు దారము తగిలించి మెలిపెట్టి బిగించిన పీటకర్ర.

To Cleave, clēve, *v. n.* పగులుట, పగుల్లుబారుట. the ground cleft asunder భూమి పగుల్లు పారినది. to adhere అంటుకొనుట, పట్టుకొనుట. కదియుట. these things clove together యివి అంటుకొని వున్నవి. కలుసుకొని వున్నవి. they clove to him వారు వాణ్ని అనుసరించివున్నారు, వారు వాడితో కలిసివున్నారు. Through terror his tongue clove to the roof of his mouth భయముచేత నోట తడిలేకుండా వున్నది.

To Cleave, clēve, *v.a.* to split చీల్చుట, పగలకొట్టుట, పగుల్లు పారేటట్టుచేసుట, బద్దలుచేసుట. His arms * the stream వాడు నీళ్లను ఛేదించి వస్తున్నాడు. అనగా యీదుతాడు.

Cleaver, clēv'ĕr, *n.s* మచ్చుకత్తి. అనగా కసాయివాండ్లది. గండ్రగొడ్డలి.

Cleft, cleft, *adj.* పగిలిన. చీలిన. బద్దలైన.

Cleft, cleft, *n. s.* సందు, పగులు. చీలిక, జీర, రంధ్రము.

Clemency, clem'en-ċy, *n.s.* దయ. కృప, శాంతము, చల్లతనము. From the * of the climate యిది చలవభూమి గనుక.

Clement, *adj.* కృపగల. శాంతమైన, సౌమ్యమైన.

Clemently, *adv.* దయగా, కృపగా.

To Clench or Clinch, *n. a.* లోనికి మడుచుట. he clenched the nail ఆదిని కొట్టి కొనను లోనికి విడిచినాడు. he clenched his fist పిడికిలించినాడు.

a Clench or Clinch, *n. s.* in poetry శ్లేషవాక్యము.

Clergy, cler'ġy, *n.s* పాదిరిలు. the thief pleaded the benefit of * దొంగ తానుచేసినది మొదటి తప్పితము గనుక మన్నించవలెనని ఒక శ్లోకము చెప్పినాడు. యిది పూర్వకాలపు మర్యాద.

Clergyman, cler'ġy-man, *n.s.* పాదిరి. (i.e. Padre)

Clerical, cler'ic-al. *adj.* పాదిరి సంబంధమైన, శాస్త్రియ్యమైన. వైదిక. a * error చేతప్పు. వ్రాస్తదోషము, తప్పుఅక్షరాలు.

Clerk, clârk, *n s.* వ్రాసేవాడు, లేఖరి. జవాబునీసు. గుమాస్తా. or parish * పాదిరియొక్క హాస్తకుడు. a town * పారికరణము. గ్రామకరణము. * of the peace దేశపాండ్య. or learned man శాస్త్రి.

Clerkly, *adj.* శాస్త్రియ్యమైన. వైదికమైన.

Clerkship, clârk'ship, *n.s.* చట్టములుగాని, వర్తకసరణిగాని నేర్చుకొనేదశ. యిది లాయర్లు, వర్తకులు, పిల్లను గురించినమాట. During his * పైన చెప్పినట్టు విద్యార్థిగా వుండేటప్పుడు.

Clever, clev'ĕr. *adj.* గట్టి చురుకైన, తెలిసిన. నిపుణతగల. a * man గట్టివాడు, తెలిసినవాడు, కుశలుడు. ప్రయోజకుడు.

Cleverly, *adv.* గట్టితనముగా, చమత్కారముగా.

Cleverness, clev'ĕr-ness, *n.s.* గట్టితనము. సామర్థ్యము. నిపుణత, నైపుణ్యము, చమత్కారము. నేర్పు. సూక్ష్మబుద్ధి.

Clew, clū, *n s.* నూలుఉండ, నూలుకండె. or guide జాడ, పత్తా, పోలిక. The preceding verse gives a * to the meaning of these words పైశ్లోకము వల్ల యీ మాటలయొక్క అర్థము విడుతుంది. clew line దారము, పోగు.

To Clew up, *v.a.* వాడచాపలు మడిచివేయుట.

Click, click, *n. s.* కటుక్కు అనేశబ్దము, యిది ముఖ్యముగా గడియారము తిరిగేటప్పుడు గాని. తుపాకి చెవిని యీడ్చేటప్పుడుగాని కటుక్కు అనేశబ్దము.

To Click, click, *v. n.* కటుక్కుమనుట.

Clicker, *n. s.* దలాలి, తరగరి.

Client, cli'ent, *n. s.* వకీలును కోరుకొన్న వ్యాజ్యగాడు. my * నన్ను వకీలుగా కోరుకొన్నవాడు.

Cliff, cliff, *n. s.* కూచిగావుండే కొండ, మనుష్యులు యెక్కడానకు అసాధ్యమైన కొండ.

Climacteric, clim-ac-ter'ic, *n.s.* విశేషదశ, విపరీతదశ, అనగా మనిషియొక్క ఆయుస్సులోవచ్చే ఆ యాగండ సంవత్సరము. he has past his grand * వాడికి వృద్ధాప్యము వచ్చినది. when he reached his grand * వాడికి యెనభై ఒక సంవత్సరమైన తరువాత, వాడికి షష్టిపూర్తి అయిన తరువాత.

Climate, cli'mate, *n.s.* ప్రదేశము. దేశము, భూమి. That * did not agree with him ఆ భూమి వాడికి కాలేదు, ఆ నీల్లు వాడికి ఒంటలేదు. he is enured to the * ఆ దేశము వాడికి అలవడ్డది, ఆ నీల్లు వాడికి ఒంటిపోయినది. this * affects the health యీ నీల్లు దేహానికి వుపద్రవముగా వున్నది, యిది రోగభూమి.

Climax, cli'max, *n. s* ఔన్నత్యము, అభివృద్ధి, ఉత్తరోత్తరాభివృద్ధి. the * of beauty సౌందర్యతిలకము శృంగార తిలకము. His crimes had now reached their * వాడి పాపము మహా అతిశయించినది. The following spiteful stanza contains an instance of * అందుకు ఉదాహరణ ॥క॥ తలనుండు విషము ఫణికిని వెలయంగా తోకనుండు వృశ్చికమునకున్ । ఖలునకు నాలుక యందున్ । వెలమకు నిలువెల్ల విషము విస్తారముమహీశ॥. The snake has poison in its head, the scorpion in its tail, and the villain in his tongue: but a proud baron is venom all over. —Also in the following verse. The following instance is in the Bilhanam. శ్లో॥ కిమిందుః కిం పద్మం కిము ముకురబింబం కిముముఖం । కిమబ్జే కిం మీనౌ కిము మదనబాణౌ కిమదృశౌ । ఖగౌ వా గుచ్ఛౌ వా కనక కలశౌ వా కిముకుచౌ । తటిద్వా తారా వా కనకలతికా వా కిమబలా ॥ which is thus translated Canto 2 verse 56 సీ॥ చందురుబింబమో రాజీవమో మించుటద్దమో లేక నెమ్మొద్దు మొగమో । చెలువందు కల్వలో చేపలో మరుని బాణాలో లేక లోచనములో । కోకంబులో విరుగుత్తులో బంగారు కుండలో లేక వక్షోజ యుగమో । క్రొక్కారు మెరుగో మేలుకట్టెయోమను పైడి తీవయో లేక తెరవయో । యవుర యీ కళ యీశాని యీరమణిత । యీవిధంబులు నీకెక్కి కురత । నీ సుకృత ఫలితోన్నతి మెరుంగు । నీ తకుకు నిగ్గునీ చాయ తెలియగలడు॥

To Climb, clim, *v.a.* యెక్కుట. he climbed a tree చెట్టుమీదికి యెక్కినాడు. to * over a wall గోడమీదికి యెక్కుట, లగ్గయెక్కుట. to * up a rope దారము పట్టుకొని యెక్కినాడు.

Climber, clim'er, *n. s.* యెక్కేవాడు, తీగె.

Clime, clime, *n.s.* దేశము, ప్రదేశము See Climate *n. s.*

Clinch, clinsh, *n. s.* శ్లేషవాక్యము.

To Clinch, clinsh, *v. a.* అడిచికొట్టి దానికొనను వెనకకు మడుచుట. the clinched hand పిడికిలి, ముష్టి.

Clincher, clinsh'er, *n. s.* వెనకకు మడగకొట్టినబిల.

To Cling, cling, *v. n.* అతుక్కొని వుండుట, అంటుకొని వుండుట, కరుచుకొని వుండుట, పట్టుకొని వుండుట. I clung to the rock నేను కొండను కరుచుకొని వుంటిని. the child clung to his mother ఆబిడ్డ తల్లిని కరుచుకొని వుండెను. they * to their relations బంధువులను విడవక కరుచుకొని వుంటారు.

Clinical, clin'ic-al, *adj.* శయ్యా సంబంధమైన. a * lecture రోగియొక్క శయ్యదగ్గర వైద్యుడు తన శిష్యులకు ఆ రోగమునుగురించిచేసే ప్రసంగము.

To Clink, clingk, *v n.* ఖంగుమని మోగుట, అనగా అందెలు, మెట్టెలు, రాతిమీద వేసిన రూపాయి, సుత్తితో దాగలిమీద కొట్టేదెబ్బ. వీటియొక్కధ్వనికి యీమాట చెల్లుతున్నది. Stonecutters make a clinking noise రాతికమ్మరవాండ్లు ఖంగుఖంగుమని శబ్దముచేస్తూ వుంటారు.

Clink, clingk, *n.s.* ఘల్లుఘల్లుమనే శబ్దము, సంకెళ్లు మొదలైనవాటి శబ్దము, ఛేకము.

Clinquant, clingk'ant, *n.s.* కాకిబంగారు. In poetry జబ్బు పిచ్చి అలంకారము.

To Clip, clip, *v. a.* కత్తిరించుట. he clipped their accounts వాండ్ల లెక్కలను తగ్గించినాడు. he clips the king's English యీడగా మాట్లాడుతాడు.

Clipper, *n.s.* కత్తెర, అడకొత్తు. A kind of Ship అతిత్వరగా పొయ్యేవాడ. a money * రూకలు

రూపాయీలను వోరిచి వెండి బంగారు దొంగలించు కొనే వాడు.

Clippings, *n. s.* తునకలు.

Cloaca, *n. s.* బహిర్దేశము, కాలవ. Cloacina బహిర్దేశ శక్తినామము. a temple to Cloacina పాయఖానా, యిది యెగతాళీ మాట.

Cloak, clōk, *n. s.* గొగ్గి, శైత్యవానము, కప్పుకొనే టందుకైనా, చలికైనా వేసుకొనేటిది, వ్యాజము, వేషము, డంబము. under the * of night రాత్రి యనే మరుగులో. he uses his charity as a * for sin వాడు ధర్మము చేసేది వేషము. వాడు డాంబికముగా ధర్మము చేస్తాడు.

To Cloake, clōk, *v. a.* కప్పుట, మూసుట, మరుగు చేసుట. She was ready cloaked శైత్యవానము వేసుకొని సిద్ధముగా వుండినది. he cloaked his pleasure under the appearance of anger కోపముగా వుండినట్టు అగుపరచి సంతోషమును దాచినాడు.

Cloakbag, *n. s.* పెద్ద బట్వాసంచి.

Cloaked, *adj.* కప్పిన, మూసిన, మరుగుచేసిన, దాచిన.

Clock, clock, *n. s.* పెద్ద గడియారము. What's o'clock? or, what o'clock is it? యిప్పుడు యెన్నిగంటలు. It's twelve మధ్యాహ్నమైనది. It's one గంట అయినది. after 4 o'clock మూడు ఝాముల మీదట. the clocks of stockings మేజోడుమీది ఒకతరహా శృంగారమైన బుట్టాలు.

Clockcase, *n.s.* గడియారపు గూడు. గడియారపు చట్టము.

Clockwork, clock'wurk, *n.s.* కీలుపని, కీస, యుక్తి. a puppet moved by * కీలు బొమ్మ. It goes on like * నిరభ్యంతరముగా జరుగుతున్నది.

Clod, clod. *n. s.* మంటి గడ్డ, మంటి పెళ్ల. or Clodhopper or Clodpole మోటు మనిషి.

To Clog, clog, *v. a.* అభ్యంతర పరచుట, ఆటంకము చేసుట, యిబ్బంది పెట్టుట. this large family clogs him యీ పెద్ద కుటుంబము వాడికాళ్ళకు బంధాలుగా వున్నది. Gluttony clogs the intellect అతి భోజనము మనసుకు యిబ్బంది చేస్తుంది.

Clog, clog, *n.s.* పశువులకుకట్టే గుది, గుదికర్ర, లంకె. Clogs worn by English women ఆడవాండ్లు తొడుక్కొనే పాదుకలు. See Clogged.

Clogged, *adj.* తొందరపడే, గుది కట్టిన. the wheels were clogged with mud చక్రమును బురదమూసు కొన్నది. The Telugu is * with Hindustani తెలుగులో తురకమాటలు కలిసివుండడము మహా సంకటముగా వున్నది.

Cloister, clóis'tĕr. *n. s.* గుప్త ప్రార్థనాగారము, జపము చేసుకొనే యిల్లు. దేవస్థానములో చుట్టూ చాలుగా వుండే మంటపము, సన్యాసి మఠము, ఆశ్రమము, చావిడి.

Cloistered, *adj.* ఆశ్రమవాసిగా వుండే, మునివృత్తిలో వుండే.

Cloke, *n. s.* పొరువ శైత్యవానము. See Cloak *n.s.*

To Cloke, *v.a.* కప్పుట, మూసుట, మరుగుచేసుట. he cloked his wickedness under the guise of piety తన దుర్మార్గము దాగేటందుకు భక్తుడనే వేషము వేసుకొన్నాడు

To Close, clōse, *v. a.* మూసుట, ముగించుట. he closed his book పుస్తకమును మూసినాడు, కట్టినాడు. he closed the umbrella గొడుగును మడిచినాడు. to * a volume పుస్తకమును మడచుట, or finish a book పుస్తకాన్ని ముగించుట. this marriage closes the story యీ పెండ్లితో కథ ముగిస్తున్నది. he closed his accounts లెక్క తీర్చివేసినాడు. Before the bargain was closed బేరము కుదరకమునుపే. when the pleadings are closed వాది ప్రతివాదులు చెప్పడము తీరిన తరువాత. closing his hands in homage అంజలి బద్ధుడై. he closed his fist చెయ్యి ముడుచుకొన్నాడు. the hour for closing the post టప్పాలుకట్టే సమయము.

To Close, clōse, *v.n.* మూసుకొనుట, ముకుళించుకొనుట, ముగుసుట, సమ్మతించుట, వొప్పుట, కలుసుట, కలుసుకొనుట. the enemy closed upon him శత్రువులు వాడిపై బడ్డారు, దూకినారు. when the wound closed గాయము ఆరినప్పుడు, పూడినప్పుడు. he closed up to me వాడు నాతో కలుసుకొన్నాడు. to * with సమ్మతించుట. he closed with the offer ఆ మనివికి సమ్మతించినాడు. the robbers closed in with me దొంగలు నామీదికి కవిసినారు. closing or half shut ముకుళితమైన. the closing ceremony క్రియాంతము, నాగవల్లి.

Close, clōse, *adj.* ఇరుకైన, బిగువుగా వుండే. యిబ్బందిగా వుండే. they were in * discourse బహు ఆదరముగా మాట్లాడుతూ వుండిరి. a * fight

చెయ్యి చెయ్యికలిసిన యుద్ధము, ముష్టి యుద్ధము. * friendship అతిస్నేహము. * connection పొందిక. * woven తరుచుగావుండే. * writing యిమిడికగా వుండేవ్రాలు. a * translation మాట కుమాటగా చేసినభాషాంతరము. a close dress బిగువుగా వుండేవుడుపు. * confinement నిర్బంధమైన కయిదు. * prisoner నిర్బంధమైన పారాలో వుండేవాడు. a * cover బిగువుగావుండే గవిసెన. without air ఉక్కగా వుండే, ఉమ్మదముగావుండే. a * spot దారిలేని స్థలము, దోవదొంకలేని స్థలము. a *alley యిరుకుగావుండే ముట్టుసందు. he was so *he would not say a word వాడుతోటకని వాడు గనక నోరు తెరవడు. he was so * he would not give a penny వాడు లోభిగనుక నొక కాసైనా యివ్వడు. a * holiday అవశ్యమైన పండుగ దినము.

Close, clōse, *n. s.* conclusion అంత్యము, అవ్యాసగర్భము. at the * కడాపట. at the * of the month నెలసరికి. at the * of life ఆయుస్సుతీరేటప్పటికి. to come to a * తీరుట, ముగియుట, సమాప్తియౌట. when the business came to a * పని తీరేటప్పటికి. to bring to a * ముగించుట, సమాప్తి చేసుట. when the work drew to a * పని ముగియవచ్చేటప్పటికి. or enclosure ఆవరణము, పెరడు.

Close, clōse, *adv.* దగ్గర, సమీపమందు, చేర్పున యిరుకుగా, మరుగుగా, భంఙంపుగా. they sat * యిరకటముగా కూర్చుండినారు. the mob was very * గుంపు కిక్కిరిసుకొని వుండెను. he is * at his studies బహుశ్రద్ధగా చదువుతాడు. they passed * along the wall ఆగోడ చేర్పున పోయినారు. * by చేర్పున, సమీపమందు. his house is close by వాడియిల్లు సమీపములో వున్నది. to keep * దాగి వుండుట, దాచి పెట్టుట. they kept * to me నా పక్కన వుండినారు. they kept this marriage very * యీ పెండ్లిని బహుగుప్తముగా వుంచినారు. you must keep * for a few days కొన్నాళ్లు దాగివుండవలసినది. was the door * or, open ? తలుపు మూసి వుండెనా తెరిచి వుండెనా.

Closed, *adj.* మూసిన, ముకుళించుకొన్న, ముడుచుకొన్న, ముగిసిన, తీరిన. the door was * but not fastened వాకిలి మూసివుండినది గాని గడియ వెయ్యలేదు. speaking through his * teeth పండ్లు కరుచుకొని మాట్లాడుతూ.

Close-fisted, Close-handed, *adj.* లోభియైన, పిసినారిగా వుండే.

Closely, clōse'ly, *adv.* ఇరుకుగా, కిక్కిరిసి, యిమిడికగా, సమీపముగా, తరుచుగా. to follow * వెనువెంట వచ్చుట. he studies * విరామము లేకుండా చదువుతాడు. his head was * shaved వాడితల నున్నగా గొరగబడ్డది.

Closeness, clōse'ness, *n.s.* (nearness) దాపు, చేర్పు, సమీపము, యిబ్బంది, యిక్కట్టు; యిరుకు. of texture తరుచు, నేత తరుచు. as * of a hedge or veil సాంద్రము, దట్టము. want of air వుమ్మదము, వుక్క, వుడక పోయడము.

Close-stool, *n.s.* పాయఖానాలో వుండే వొకతరహా నాలుగుకాళ్ళపీట. Bishop Patrick, (in his discourse on Immoderate Grief, part VIII) says He was preferred by Cæsar to be ground of his * సీజరునేరాజు వాణ్ని పాయఖానా అధికారినిగా యేర్పరచినాడు.

Closet, cloz'et, *n s.* గది. అర. the king's * రాజు యేకాంతముగా వుండేగది. he was closeted up with the king for two hours రాజుతో యేకాంతముగా రెండు ఘడియలు మాట్లాడుతూ వుండినాడు. The water * పాయఖానా.

Clot, clot, *n.s.* గడ్డ, కదుము, ముద్ద.

Cloth, cloth, *n.s.* బట్ట, వస్త్రము, సెకలాతు. Plain white * తెల్ల. coarse * రెట్టు. * shoes సెకలాతు జోడు. a * cap సెకలాతు కుల్లాయి. one * వొకతరహా గుడ్డ. I observe that this is not all made of one * యీ థేరా అనేకతరహాల గుడ్డలతో కుట్టి వున్నది. * of gold సాదరా, జరిడి. * or broad * or woollen * యీ మూడుమాటలు, బనాతుకు, సెకలాతుకు, బూర్నీసుకు, సాధారణ నామములు. long * మూరకోక, కారదాపు. a man of his * ఆ కులస్థుడు, ఆ జాతిమనిషి, ఆ వుద్యోగములో వుండేవాడు. the * or Clergy పాదిరిలు. as he was one of the * వాడు పాదిరి గనుక. he is a disgrace to his * కులము పేరు చెరిపేవాడు. he had nothing but a * round his middle వాడికి మొలగుడ్డతప్ప మరియేమి లేదు. a small piece of * concealing the privities కౌపీనము, గోచి. బహువచనమందు. Cloths అనగా

గుడ్డలు, అనేకరకాల గుడ్డలు. Clothes అనగా, వస్త్రము, వేషము. a clean suit of clothes మడుపు, దుస్తు.

Clothed, *adj*. బట్టలు తొడుక్కొన్న, వస్త్రములు ధరించిన, పరివేష్టితమైన. he was well clothed వాడు మంచిబట్టలు తొడుక్కొన్నాడు. * in glory యశోభూషితుడైన. * in flesh శరీరమెత్తిన. * in darkness అంధకారగ్రస్తమైన. * in clouds మేఘ పరివృతమైన.

Clothier, clōth'yĕr, *n.s.* బట్టలుఅమ్మే వర్తకుడు, ముఖ్యముగా సెకలాతుగుడ్డలు అమ్మేవాడు.

Clothing, clōth'ing, *n. s.* బట్టలు, వస్త్రములు. a wolf in sheeps * గోముఖవ్యాఘ్రము.

Clotted, *adj*. గడ్డకట్టిన, అడలు కట్టిన, జడలు కట్టిన. * milk ఒకతరహా జున్ను. * blood పేరుకొన్న నెత్తురు. * blood on the wound పుంటిమీద గడ్డ కట్టిన నెత్తురు.

Cloud, cloŭd, *n.s.* మేఘము, మబ్బు, మొయిలు. the clouds are gathering మబ్బువేస్తూ వున్నది. clouds of smoke ధూమస్తోమము, విస్తారమైన పొగ. * of dust రేగిన దుమ్ము. or infamy అపవాదము, కళంకము. he was under a * అపవాదగ్రస్తుడై వుండినాడు. or flock గుంపు, సమూహము. a * of birds పక్షుల సమూహము.

To Cloud, cloŭd, *v.a.* చీకటిచేయుట, నల్లపరచుట. this clouded his prospects యిందువల్ల వానికి ఆశతప్పినది. when sorrow clouds the face ముఖము వ్యసనాక్రాంతముగా వుండే టప్పుడు.

Cloudcapt, cloŭd'capt, *adj*. మేఘములచేత ఆవరించబడ్డ, మేఘావృతమైన. a * mountain మేఘావృతమైన పర్వతము.

Cloudcompelling, *n. s.* మేఘాధిపతి, వరుణుడు.

Clouded, *adj*. మబ్బు మూసుకొన్న, మబ్బు కమ్మిన, చీకటి కప్పిన, మేఘావృతమైన, కళ తప్పిన.

Cloudily, *adv*. మబ్బుగా, చీకటిగా.

Cloudiness, *n.s.* మబ్బు, మొయిలు, చీకటి, మందారము. I saw from the * of his face that he was angry వాడి ముఖముయొక్క వికారము చూస్తే కోపముగా వుండినట్టు వుండెను.

Cloudless, cloŭd'less *adj*. మబ్బులేని, నిర్మలమైన. * weather మంచికాలము, మబ్బుమందారము లేని కాలము.

Cloudlessness, *n. s.* మంచి కాలము, మబ్బుమందారములేని కాలము.

Cloudtopt, *adj*. మేఘచ్ఛన్నమైన, మేఘావృతమైన.

Cloudy, cloŭd'y, *adj*. మబ్బుగావుండే, మబ్బు మందారముగా వుండే. * weather మబ్బు మందారముగా వుండే కాలము.

Clout, cloŭt, *n. s* తునక, గుడ్డతునక. యిది చంటిపిల్లలకు కట్టేగోచి. or patch అతుకు గుడ్డ. or blow దెబ్బ, పెట్టు. a beggar's clouts బిచ్చగాడి చింపి గుడ్డలు, గంత బొంత. Or mark గురుతు.

To Clout, cloŭt, *v. a* అతుకు వేసుట.

Clouted, *adj*. అతుకులు వేసిన. * cloth అతుకు వేసిన గుడ్డ. * shoes అతుకులువేసి కుట్టిన చెప్పులు. * cream ఒకతరహా పరమాన్నము.

Clove, clōve, the *past* of Cleave చీల్చినది, పగిలకొట్టినది.

Clove, clōve, *n.s* లవంగము. cloves లవంగాలు. a * tree ఆకుపత్రి చెట్టు, లవంగ చెట్టు. a * of garlick నీరుల్లి పాయ.

Cloven, clōvn, *adj* చీలిన, చీల్చిన, పగిలిన, పగలకొట్టిన బద్దలైన పాయలుగా ఒలచబడ్డ. * footed గిట్టలుగల. * footed animal ఆవు, మేక, జింక మొదలైనవి. ఇది క్రైస్తవులిరూపునకు he shewed the * foot అనగా, తన క్రూరగుణమును చూపినాడు.

Clower, clō'vĕr, *n s.* ఒకతరహా పరిమళమైన గడ్డి.

Clown, clown, *n. s.* మోటువాడు, పల్లెటూరివాడు, నాటుపురవువాడు. a sort of Actor హాస్యగాడు.

Clownish, clown'ish, *adj*. మోటైన మడ్డి, మూర్ఖ, చాదస్తుడైన చేతకాని.

Clownishly, *adv*. మోటతనముగా, మడ్డితనముగా.

Clownishness, *n. s.* మోటతనము మడ్డితనము.

To Cloy, clŏy, *v.a.* ముఖము కొట్టుట, చీదరచేసుట.

Cloyed, *adj*. ముఖము కొట్టిన, చీదర చేసిన. I was * నాకు ముఖము కొట్టినది, నాకు చీదరైనది. I felt quite * నాకు బొత్తిగా ముఖము కొట్టిపోయినది.

Cloying, *adj*. ముఖము కొట్టే, చీదర చేసే. * food ముఖము కొట్టే ఆహారము.

Club, club, *n. s.* A stick దుడ్డు కర్ర, లాటీ కర్ర, గుదియ. or hotel పూటకూళ్ళ యిల్లు. a * foot వంకర పాదము, ముడుచుకొని పోయిన పాదము.

* footed జన్మతః ముడుచుకొని పోయిన పాదము గల.

To Club, club, *v. a.* చందా వేసుట, చందా వేసుకొని భోజనానకు రూకలు యిచ్చుట we * ten rupees మేము పది రూపాయీలు చందా వేసుకొన్నాము. they cannot * ten books among them వాండ్లలో పది పుస్తకాలైనా దొరకనేరవు.

Clubhouse, *n. s.* పూటకూటి యిల్లు.

Club-law, club'lâ, *n.s.* దండ శాసనము.

Club-room, club'rûm, *n. s.* పూటకూటి యిల్లు.

To Cluck, cluck, *v n.* కోడి ఆహారమును చూచినప్పుడు, పిల్లలను రమ్మనుమని తెలిసేలాగున కూసుట, లొట్టలు వేసుట.

Clue, *n. s.* నూలుకండె. or guide జాడ, పత్తా, పోలిక. the preceding verse gives a * to the meaning of these words పై శ్లోకమువల్ల యీ మాటలయొక్క అర్థము వీడుతున్నది. See Clew

Clump, *n.s.* of trees పొద.

Clumsily, *adv.* మొద్దుగా, మోటుగా, మడ్డిగా.

Clumsiness, clum'si-ness *n s.* మొద్దుతనము మోటుతనము, మడ్డితనము.

Clumsy, clum'zy, *adj.* మొద్దుగా వుండే, మోటుగా వుండే, మడ్డిగా వుండే, చేతకాని.

Clung, clung, *past* and *part* of Cling అంటుకొన్నది, కరుచుకొన్నది, అంటుకొన్న, కరుచుకొన్న.

Cluster, clu'ter, *n. s.* గెల, చీపు. గుత్తి. అత్తము. of pearls ముత్యాల కుచ్చు. or crowd గుంపు, సమూహము.

To Cluster, clus'ter, *v. n.* గెల వేసుట. the locks that clustered round her face దాని ముఖము మీది ముంగురులు. clustering locks కుచ్చుకుచ్చుగా వుండే వెంట్రుకలు.

Clutch, clutch, *n.s.* పట్టినపట్టు. he got the estate into his clutches ఆ ఆస్తినివాడు నోట్లో వేసుకొన్నాడు. he got into their clutches వాడు వాండ్ల చేతిలో చిక్కుకొన్నాడు.

To Clutch, clutch, *v.a.* గట్టిగా పట్టుట, బిగ్గెరపట్టుట.

Clutter, *n.s.* అల్లరి, గొలగొలధ్వని, రొద, తొందర.

Clyster, glys'ter, *n. s.* ఔషధభేదము, ఆసనమునందు చిమ్మనగొట్టముతో ప్రయోగించే మందు. * pipe ఆసనములో మందు ప్రయోగించే చిమ్మనగొట్టము.

Co, or Con, సహ, కూడా. the prefix as in Coalition, సహవాసము. Co అనగా Company, as Johnson and Co. జాన్సను వర్తకులు.

Coach, cōch, *n. s.* ఒకతరహా బండి. * box బండి తోలేవాడు కూర్చుండే స్థానము. * house గాడి ఖానా.

Coachman, *n.s.* బండితోలే పనివాడు, సారథి.

Coadjutor, cō-ad-jû'tor, *n.s.* సహాయి, సహకారి ఉపకారి.

To Coagulate, cō-ag'ū-lāte, *v.n.* పేరుట.

Coagulation, cō-ag-ū-lā'shon, *n.s.* పేరడము.

Coagulam, *n.s.* పెరుగు.

Coal, cōl, *n. s.* రాతిబొగ్గు, అనగా మంటిలో తవ్వియెత్తేబొగ్గు. A coal, or, live * కట్టెనిప్పు, అంగారము. charcoal కట్టెబొగ్గు. * pit బొగ్గులు తవ్వే పల్లము. to haul over the coals క్రూరముగా విమర్శించుట. you will be hauled over the coals for this యిందుచేత నీకు మాటవస్తున్నది.

Coal-black, *n. s.* బొగ్గు నలుపు.

Coalery, *n. s.* బొగ్గులుతవ్వే పల్లము, గొయ్యి.

To Coalesce, cō-a-lesce', *v.n.* కూడుట, కలిసిపోవుట, కలుసుకొనుట, చేరుకొనుట, వకటిగా వుండుట, ఏకీభవించుట, క్షీరోదకన్యాయముగా వుండుట.

Coalescence, *n. s.* ఐకమత్యము, ఏకీభావము, కలిసిపోవడము, మేళనము.

Coal-heaver, *n. s.* బొగ్గులుతవ్వే కూలివాడు.

Coalition, cō-a-lish'on, *n.s.* ఐకమత్యము. ఏకీభావము, అంగీకారము. సమ్మతము.

Coarse, cōrse, *adj.* ముతకైన, ముదురుగా వుండే, మోటుగా వుండే, చక్కటి. * food మోటు తిండి, మడ్డి అన్నము. * grass దుబ్బులు. * hair బిరుసు వెంట్రుకలు. A * hand చెరని అక్షరము. * language మోటుభాష, మోటుమాట. * mortar ముతక సున్నము. * paper ముతక కాకితము. * rice ముతక బియ్యము. A * ruby గుడ్డి కెంపు. * people మడ్డి మనుష్యులు. * silver మట్ట వెండి. * sugar బెల్లము. A * translation జబ్బు భాషాంతరము. A * voice బొంగురుగొంతు.

Coarsely, *adv.* ముదురుగా, మోటుగా, మడ్డితనముగా, మోటుతనముగా.

Coarseness, cōrse'ness, *n. s.* ముదురు, జబ్బు, మోటుతనము, మొండితనము.

Coast, cōst, *n. s.* సముద్రతీరము. రేవు, కోస్తా. they spread this report through all their coasts యీ సమాచారమును వాండ్లు దేశములో నంతా ప్రచురము చేసినారు. go to his house and speak to him; but you must wait till the * is clear నీవుపోయి అతనితో మాట్లాడవలసినది అయితే అక్కడ వుండేవాండ్లు అవతలికి పొయ్యే దాకా కనిపెట్టి వుండవలసినది Finding the * clear I went and spoke to him యెవరులేనిది చూచి, తేక, సందడిలేని సమయము చూచి అయన దగ్గెరకు వెళ్ళి మాట్లాడినాను. the * of Coromandel నాగూరు నాగపట్ణము మొదలుకొని మచిలీ బందరు పర్యంతరము వుండే భూమికి యింగ్లీషువారు యీ పేరు పెట్టినారు. the * languages అరవము, తెలుగు, కన్నడభాషలు.

To Coast, cōst, *v. n.* వాడమీదయెక్కి రేవు ఒడ్డు నసే పోవుట. As we coasted along మేము తీరము నంటి వాడలో పోతూవుండగా. coasting vessels లోని సముద్రమునకు పోలేని చిన్న వాడలు.

Coaster, *n.s.* చిన్న వాడ.

Coat, cōt, *n. s.* or Covering కప్పు. పూత, పొర. * of fruit పెంకు, తోలు, చెక్కు. or husk of the cocoanut కొబ్బరికాయమట్ట. of skin; an integument పొర. a * of paint వర్ణముయొక్క ఒక పూత. Four coats of paint were put on the wall గోడకు నాలుగుపూతలు వర్ణము పూసినారు. He put a coat of tin over the copper రాగి మీద కళాయిపూసినాడు. There was a * of dirt over his skin అతని చర్మమీద మురికి ఒక పొరగా వుండినది. a * of mud పొర. the horse is losing his * ఆ గుర్రానికి వెంట్రుకలు రాలిపోతవి. a man's * or dress చొక్కాయి. a great * పై వచ్ఛదము, శిరవానము, గొగ్గి. coats or petticoats కోక, వొల్లె. a * of mail జీరా. కవచము. Coat of Arms. See Arms.

To Coat, cōt, *v. a.* పూసుట. he coated the wall with clay గోడకు మన్ను పూసినాడు. they coated the floor with cowdung నేలను పేడతో అలికి నారు. He coated the copper vessel with tin రాగిపాత్రకు కళాయి పూసినాడు. the fumes of the mercury coated the glass రసము వతంగించి నది. See Incrust.

Coatee, *n.s.* కుడతా.

Coating, *n.s.* పూత.

To Coax, cōx, *v. a.* పుసలాయించుట, బెల్లించుట. coaxing expressions పుసలాయింపు మాటలు, బెల్లింపు మాటలు.

Coaxing, *n. s.* పుసలాయింపు బెల్లింపు.

Cob, *n.s.* a sort of horse ఒకతరహా గుర్రపుతట్టు.

Cobalt, cob'alt, *n. s.* ఒక తరహా నల్ల కావిరాయి

To Cobble, cobble, *v.a.* పాతచెప్పులు బాగుచేయుట, అయినమట్టుకు చక్కపెట్టుట.

Cobbler, cob'blĕr, *n. s.* మాదిగవాడు. పాతచెప్పు లను బాగుచేసేవాడు, మోటుగావని చేసేవాడు.

Cobra de, capello, *n. s.* (the female, which has a hood) నాగుపాము, తాచుపాము. (the male, which has no hood). సారాయి పాము.

Cobweb, cob'web, *n. s.* బూజు. కరుడూవము. పిచ్చి సొమ్ము, బూటకమైనసొమ్ము. లేతయుక్తి.

Cocculus indicus, Coculus indicus, *n. s.* కాకమారి అనే ఒకవిషపుచెట్టు.

Cochineal, cuch'in-ēl, *n. s.* ఇంద్రగోప పురుగు, ఆరుద్ర పురుగు.

Cochin-leg, *n. s.* యేనుగకాలు అనేరోగము, పుట్ట కాలు.

Cock, cock, *n. s.* కోడిపుంజు. of a gun గుర్రము. * sparrow మొగపిచ్చిక. * crowing కోడికూసే వేళ, వేకువఝాము. a spout or spigot పీపాయి గండి అనగా పీపాయికి రంధ్రము చేసి అందులో ఒక యిత్తడి గొట్టాన్ని బిగించి దానికి మరపెట్టి వుంటు న్నది. ఆ మరను తిప్పితే లోగవుండేనీళ్లు, సారాయి మొదలైనవి బయిటికివస్తున్నవి దాన్ని మళ్లీ తిప్పితే నిలిచిపోతున్నది or penis లింగము. ప్రజాపతి. a weather * గాలి యీతట్టు కొట్టుతున్నదని తెలియ చేసేధ్వజము వంటి ఒక యంత్రము. he is a perfect weather * నిలకడ లేనివాడు, చపలచిత్తుడు. of hay వోదె, కసువువామి. to a ride a * horse పిల్లకాయలు ఆటలో గుర్రముమీద యెక్కినట్టు కర్రమీద యెక్కుట. a cock and bull story లేని పోనికధ, నీలివార్త, పుక్కిటిపురాణము. to tell * and bull stories పుక్కిటిపురాణాలు చెప్పుట. He was the * of the crew. the leader మొనగాడు, పెద్ద, సొగుసుగాండ్లలో దొడ్డవాడు. Did you observe the * of his turband వాడు పాగాదేసు కొన్న సొగుసుచూస్తివా. Cock-a-doodle కొక్కొ

రకోo యనేస్వనము. cock-a-hoop అల్లారు ముద్దు గావుండె, పులకాంకితమైన.

To Cock, cock, *v. a.* తుపాకి గుర్రాన్ని కొట్టన వేలు తో వెనకకు యీడ్చుట. He cocked the gun but did not fire it తుపాకి గుర్రమును కొట్టన వేలు తో వెనకకు యీడ్చినాడు గాని అదుగుబిసను వెల్తి కాల్చలేదు. the horse cocked his ears. ఆ గుర్రము చెవులను నిక్క బొడుచుకొన్నది.

Cockade, cock-āde', *n. s.* దండులో వుండె వాండ్లు టోపీలలో దోపుకొనే బెండుపూలతో చేసిన తురాయి.

Cockatoo, *n. s.* పెద్ద తెల్ల చిలక.

Cockatrice, cock'a-trice, *n. s.* a serpent ఒకతరహా కాముపాము, సర్పము, క్రూరుడు, పాపజీవి.

Cock-boat, cock'bōt, చిన్న దోనె.

Cock-chaffer, *n. s.* ఆకు చిలక, మిడత.

Cock-crowing, *n. s* కోడికూత, కోడికూసేవేళ.

To Cocker, cock'ĕr, *v. a.* లాలించుట.

Cock-fight, cock'fit, *n.s.* కోడిపందెము. See Cock-pit

Cockle, cockle, *n s.* (weed) గురుగాకు. shell fish ఆలిచిప్ప పురుగు. * shell ఆలిచిప్ప, నత్తగుల్ల, గవ్వ చిప్ప. the ribbed species నిగారి చిప్ప.

Cockloft, cock'loft, *n.s.* యింటిమీదనుండె చిన్న అర.

Cockney, cock'nē, *n s.* పిచ్చివాడు, పట్టణముల వాడు, అనగా London లో పుట్టి అక్కడనే పెరిగిన వాడు, మరిన్ని యింగ్లీషు భాషను యీచగా మాట్లాడెవాడు, వడ్లు కాచేచెట్టు యెటువంటిదని అడిగే వాడు. He is a mere * వాడు వట్టి కోమటి.

Cockpit, cock'pit, *n.s.* కోడి పందెము విడిచే స్థలము. In a ship యుద్ధవాడలో వుండె అసుపత్రి. or court చావిడి. or uproarious assembly అల్లరి మూక.

Cockroach, *n.s.* బొద్దింక, భరిణెపురుగు, బొందపురుగు, పరిణె పురుగు.

Cock's-comb, cocks'cōm, *n.s.* కోడిపుంజు యొక్క కొండె. or beau or gallant సొగసుగాడు, విట గాడు. a red flower పంచ పువ్వు.

Cockspur, *n. s.* ఒకతరహా పుష్పము.

Cocksure, cock'shûre, *adj.* దృఢముగా నమ్మిన. he was * of this యిది తనకు దొరుకుతున్నదని గర్వించి నాడు, యిది యెగతాళిమాట.

Cockswain, *n. s.* పడవవాండ్ల పెద్ద. తండేలు.

Cockup, (a sort of fish) పండు మీను.

Cocky, (pert, brave) గడుసైన, యిది యెగతాళి మాట.

Cocoa, cō'cō, *n.s.* ఒకతరహా చెట్టు, దీని కాయలని పిండి నీళ్ళలో వేసి పానకముగా తాగుతారు.

Cocoanut, *n s.* టెంకాయ, నారికేళము, కొబ్బరి కాయ the boughs మట్టలు. the ripe nut కొబ్బరి కాయ. the nut with the husk on or in the husk బొండెము. the water యెడనీరు, యెళనీరు. the kernel కొబ్బెర. the coat పీచు. the husk of the germ పాశె. the shell బుర్ర. the broken shell చిప్ప, పెంకు. a ladle made of half the shell అపక, అగప. * tree టెంకాయ చెట్టు. * oil టెంకాయ నూనె.

Cocoon, *n. s.* పిసిరికాయ.

Coculus, Indicus, *n.s.* కాకిమారి, నచ్చికొట్టె, నంజి గొట్టె.

Cod, cod, *n.s.* or pod కాయ. or fish గండు మీను అనే ఒక చేప. or testicle వృషణము.

Coddle, *n s.* కొన్ని కాయలను చోరువెచ్చని నీల్లలో వానవేయడము. or pet గారాబముచేసి చెరపడము.

Code, cōde, *n.s.* సంహిత, స్మృతి. చట్టముల పుస్తకము.

Codger, *n.s.* గొడ్డు, అనగా చేదస్తుడు. a cunning * తెలిసిన హరంజాదా. an old * ముసిలిపందు.

Codicil, cod'i-cil, *n.s.* ఉయిల్కాకితములో వ్రాసిన తాజాకలము.

Codpiece, *n.s.* కౌపీనము, దట్టి. యిది ప్రాచీన కావ్యములలో వచ్చేమాట.

Coefficient cō-ef-fish'ent, *n.s.* సహాయి, సహకారి కారణము, ఉపాదానకారణము, యిది మహాగణితములో వచ్చేవాక్యము.

Cœlebs, *n. s.* బ్రహ్మచారి భార్యలేనివాడు.

Cœliack passion, *n.s.* మహత్తైన గర్భశూలం, దీనివల్ల చస్తారు.

Cœmetery, *n. s.* స్మశానము. పాతేస్థలము.

Cœnobite, *n.s* సన్యాసి.

Coequal, cō-ē'qŭal, *adj.* తుల్యమైన, సరిసమానమైన.

To Coerce, cō-erce' *v. a.* నిర్బంధముచేయుట, బల వంతముచేయుట, బలాత్కారముచేయుట.

Coercion, cō-er'shon, *n. s.* నిర్బంధము, బలవంతము, బలాత్కారము.

Coercive, cō-er'cive, *adj.* నిర్బంధమైన, బలవంత మైన. * measures బలాత్కారము.

Coessential, cō-es-sen'shal, *adj.* సమతత్వముగల, సమభావముగావుండే, సమవస్తువుగావుండే.

Coeternal cō-ē-ter'nal, *adj.* సమనిత్యత్వముగల, సమనిత్యమైన.

Coeval, cō-ē'val, *adj.* సమకాలీనులైన, సమవయస్కులైన. his coevals అతని కాలమందు వుండినవాండ్లు, వాడీడువాండ్లు. these ten were coevals యీ పదిమంది వొకకాలపువాండ్లు.

To Coexist, cō-egz-ist', *v.n.* ఏకకాలమందువుండుట.

How can anger and pleasure * ? కోపమున్ను సంతోషమున్ను వొకటే కాలమందు యెట్లా కలుగును.

Cohexistance, *n.s.* ఏక కాలమందు వుండడము, సమకాలమందు వుండడము.

Coexistant, cō-egz-ist'ent, *adj.* ఏక కాలమందు వుండే.

Coffee, cof'fēe, *n.s.* కాఫివిత్తులు. * colour చామని చాయ, వొకతరహా నలుపు.

Coffee-house, cof'fee-house, *n.s.* భోజనము చేసే యిల్లు, పూటకూళ్ల యిల్లు.

Coffeepot, *n. s.* వొకతరహా గండిచెంబు.

Coffer, cof'fer, *n. s.* రూకలువుంచే పెట్టె. భోషాణము.

To Coffer up, *v. a.* దాచిపెట్టుట.

Coffin, cof'fin, *n. s.* పీనుగపెట్టె.

Coffined, *adj.* పీనుగపెట్టెలోపెట్టిన.

To Cog, cog, *v.n.* పితలాటకము చేసుట. to * the dice తనకు పందెము పడేటట్టు పితలాటకముగా పాచికలు దొర్లించుట.

Cog, cog, *n. s.* పల్లు, గడియారము మొదలైన వాటి చక్రము యొక్క పల్లు,

Cogency, cō'gen-cy, *n. s.* బలము. బలవత్తరము, దార్ఢ్యము. that argument has no * ఆన్యాయము దుర్బలముగా వున్నది. From the * of his reasoning అతడు చెప్పే న్యాయము నిరాఘాటము అయినది గనుక.

Cogent, cō'gent, *adj.* బలవత్తరమైన, దృఢమైన, నిరాఘాటమైన.

Cogently, *adv.* దృఢముగా, దార్ఢ్యముగా.

To Cogitate, *v. n.* యెంచుట, యోచించుట, తలపోసుకొనుట.

Cogitation, cog-i-tā'shon, *n. s.* యెన్నిక, తలంపు. తలపోసుకోవడము.

Cognate, *adj.* సంబంధముగల, చుట్టముగల.

Cognizable, cog'ni-zable, *adj.* విచారణ చేయడమునకు అర్హమైన. విచారించతగిన. Offences that are not * by the Magistrate మేజస్త్రీటు వారి అధికారానకు లోబడని తప్పితములు.

Cognizance, cog'ni-zance,' *n.s.* విచారణ, విమర్శ. to take * విచారించుట, విచారణచేసుట.

To Cohabit, cō-hab'it, *v. n.* సంసారము చేయుట. సంగమము చేయుట. he cocohabited with her దానితో పోయినాడు. the woman with whom he cohabited అతడు వుంచుకొన్నది.

Cohabitation, cō-hab-it-ā'shon, *n. s.* సంసారము. సంగమము. See Jeremy Taylor's Great Examplar Vol. 1 147.

Coheir, cō-ār', *n.s.* దాయాది, పాలివాడు, బాధ్యస్థుడు.

Coheiress, cō-ār'ess, *n.s.* దాయాదిది, పాలికత్తె.

To Cohere, cō-hēre', *v.n.* అతుక్కొనుట, అంటుకొనుట, సంలగ్నమౌట. this sentence does not * properly యీమాట సంబంధించదు, అన్వయించదు.

Coherence, cō-hēr'ence, **Coherency,** cō-hēr'ence-y, *n.s.* సంబంధము, సందర్భము, పొందిక, పట్టు.

Coherent, cō-hēr'ent, *adj.* సంబంధించిన, సందర్భమైన, పొందికైన.

Cohesion, cō-hē'zhon, *n.s.* సంబంధము, సంయోగము, ఐక్యము, అతకడము.

Cohesiue, cō-hē'sive, *adj.* అతుక్కొనే, అంటుకొనే, జిగటగావుండె.

Cohesiveness, *n s.* సంలగ్నత, సంయోగము.

To Cohobate, cō'hō-bāte, *v. a.* పునఃపాకము చేసుట, పునఃపచనము చేసుట, ఒక ద్రవములోనుంచి తీసిన ధృతిని ఆ పిప్పిలోనే పోసి మళ్లీ కాచుట.

Cohobation, *n. s.* పునఃపాకము, పునఃపచనము, ఒక ద్రవ్యములోనుంచి తీసిన ధృతిని ఆ పిప్పిలోనే పోసి మళ్లీ కాచడము.

Cohort, cō'hort, *n.s.* పటాలము.

Coif, cōif, *n.s.* వొకతరహా టోపి. యిది ప్రాచీన శబ్దము.

Coiffure, *n. s.* తలశృంగారము.

To Coil, côil, *v.a.* చుట్టుట. he coiled the rope అచారమును చుట్టగా చుట్టినాడు. the snake coiled itself up ఆ పాము చుట్టపెట్టుకొని వుండు కొన్నది.

Coil, côil, *n. s.* చుట్ట. or trouble తొందర, యిబ్బంది.

Coiled up, *adj.* చుట్టుకొన్న, చుట్టిపెట్టిన. coiled rope చారపుచుట్ట.

Coin, côin, *n.s.* నాణ్యము, నాణెము. bad * చెల్లని నాణ్యము. the dent made in assaying * సులాకి. he paid them in their own * వాండ్లు చేసిన అపకారానకు పీడు ప్రతి అపకారము చేసినాడు. వాండ్లు చేసనదానికి ప్రతిచేసినాడు.

To Coin, côin, *v.a.* నాణ్యములను చేసుట, రూపాయలు మొదలైన వాటిని చేసుట. or to invent, excogitate కల్పించుట. a coined word కల్పితశబ్దము, బనాయించినమాట.

Coinage, côin'âge, *n. s.* నాణ్యము వేయడము, ముద్రవేయడము. or invention కల్పన. money of that * ఆముద్ర రూకలు. a mere * of the brain పట్టిభ్రమ.

To Coincide, cô-in-cide', *v. n.* సందర్భించుట, సంధించుట, సంబంధించుట, లగించుట, సరిపడుట, పొప్పుట, సమ్మతించుట. the two dates do not * ఆ రెండు తేదులు పొకటికొకటి సరిపడవు.

Coincidence, cô-in'ci-dence, *n. s.* సందర్భము, సరిపడడము, సంబంధము. By a singular * his brother also was thereమరిన్ని సందర్భించిన దేమంటే వాడి తమ్ముడుకూడా అక్కడ వుండినాడు.

Coincident, cô-in'ci-dent, *adj.* సందర్భించిన, సరిపడిన, పొప్పిన.

Coined, *adj.* కల్పితమైన, బనాయించిన. a * word నిరాధారమైనమాట, అనుకరణశబ్దము.

Coiner, côin'er, *n. s.* కల్పించేవాడు, తప్పునాణెము వేసేవాడు.

Coining, *n. s.* నాణెములు వేయడము. తప్పు నాణ్యములు వేయడము. he was hanged for * తప్పు నాణెము వేసినందున గురించి వాణ్ని వురిదీశారు.

Coir, *n.s.* (Indian word) కాటినార.

Coition, cô-ish'on, *n. s.* రతి, సంగమము, సంయోగము.

Coke, côke, *n. s.* వొకతరహా బొగ్గు.

Colander, cul'an-der, *n. s.* జల్లెడ.

Cold, côld, *adj.* శీతలమైన, చల్లని, చలిపట్టే. * water చన్నీళ్లు. the dinner became * అన్నము చల్లగా పోయినది. or morose విరసమైన. the * fit of a fever or ague చలి, చలిజ్వరము. His blood ran * at hearing this యిది వినగానే వాడికిగుండె ఝల్లుమన్నది.

Cold, côld, *n.s.* చలి. or catarrch జలుబు, పడిశము, శైత్యము.

Cold-blooded, *adj.* క్రూరమైన, మొండి.

Cold hearted, *adj.* నిరకుగుణముగల.

Coldly, *adv.* విరసముగా.

Coldness, côld'ness, *n. s.* చలి, చల్లదనము, విరసము, వేరుబంధము.

Cole, *n.s.* వొక తరహా తోటకూర.

Colewort, côle'wurt, *n.s.* ఒక తరహా తోటకూర.

Colick, col'ic, *n.s.* కడుపునొప్పి, శూలనొప్పి.

To Collapse, col-lapse', *v. n.* అంటుకొనిపోవుట, యెండుకొనిపోవుట. after delivery, the belly is collapsed బిడ్డ కన్నతరువాత కడుపు వెన్నున అంటుకొనిపోయినది.

Collapse, col-lapse', *n.s.* అంటుకొని పోవడము. యెండుకొని పోవడము.

Collapsed, *adj.* అంటుకొని పోయిన, యెండుకొని పోయిన.

Collar, col'lar, *n.s.* మెడకు వేసుకొనేటిది. గలబంధనము, మాల, మాలిక. a dog * కుక్క మెడకు వేసినది of a coat ఇంగ్లీషువాండ్ల చొక్కాయ యొక్క మెడకప్పుగుడ్డ. To seize by the * మెడపట్టి గెంటించుట. she seized him by the* వాడి మెడ గుడ్డ పట్టుకొన్నది. దౌర్జన్యము జరిగించినది. A horse * బండిని యివ్వడానకు గుర్రపు మెడకు వేసే తోలవలయము, దీన్ని నరజా అని అంటారు. * bones జత్రువులు. మెడకొంకులు. a * of honour దండ, మాల. agold * worn by women close round the throat పట్టెడ, అడ్డిగెలు. a large gold * కంటె. a * of brown వొక తరహామాంసము.

To Collar, col'lar, *v. a.* మెడగుడ్డను పట్టుకొనుట, అనగా మెడపట్టి గెంటుట.

To Collate, col-lâte', *v. a.* సంప్రతించుట, సరిచూచుట, మొకాబిలా చేసుట. he was collated to that living ఆ మాన్యమును అనుభవించుకొని

ఆ గుడికి పాదిరిగా వుండేటట్టు వాణ్ని నియమించి నారు.

Collateral, col-lat'er-al, *adj.* తత్సంబంధమైన. పరస్పరమైన, పరభారిగావుండె. దాయాదులైన. * relations జ్ఞాతులు, దాయాదులు. * evidence పరస్పరముగా వుండె సాక్షి, ఉపసాక్షి, పై సాక్ష్యము, ఉత్తర సాక్ష్యము. * circumstances వేరే కొన్ని పరస్పరమైన సంగతులు. * security పై భద్రము.

Collaterally, *adv.* తత్సంబంధముగా, పరస్పరముగా, పర భారిగా, దాయాదిత్వముగా.

Collation, col-lā'shon, *n. s.* A meal ఫలహారము. of manuscripts సంప్రతించడము, మొకాబిలా చేయడము.

Colleague, col'lēg, *n. s.* తోటిపాటి వుద్యోగస్థుడు, జత వుద్యోగస్థుడు.

To Collect, col-lect', *v. a.* వసూలు చేయుట, రాబట్టుట, చేర్చుట, పోగుచేయుట సంగ్రహించుట, ఊహించుట. Do you * the import? నీకు అర్థమైనదా, భావము తెలిసినదా. he collected his thoughts ధైర్యము తెచ్చుకొన్నాడు. I * that they are brothers వాండ్లు అన్నదమ్ములని వూహిస్తున్నాను.

To Collect, col'lect, *v.n.* కూడుట, చేరుట, పోగౌట. the clouds collected మబ్బువేసినది. a boil collected కురుపులేచినది.

Collect, col'lect, *n. s.* సంక్షేపము, జపము. అనగా వొక తరహా ప్రార్థన.

Collected, *adj.* కూడిన, చేరిన, వసూలైన, కలిసిన, స్థిరబుద్ధిగావుండె, ఏకచిత్తముగా వుండె. Money that has been * వసూలైన రూకలు. he was in a * state వాడికి భ్రమతీరి తెలివిగా వుండినాడు. he was then * పిచ్చి విడిచిపోయి హాయిగా వుండినాడు.

Collectedly, *adv.* స్థిర బుద్ధిగా, స్థిమితముగా, ఏకచిత్తముగా, తెలివిగా, నిబ్బరముగా.

Collectedness, *n. s.* స్థిరము, స్థిమితము, ఏకాగ్రచిత్తత, నిబ్బరము.

Collection, col-lec'shon, *n. s.* కూడినది, సంగ్రహము, అనగా a * of paople గుంపు. of wealth ధనము. of money చందారూకలు of revenue వసూలు, వసూలు రూకలు. of verses శతకము. చాటు శ్లోకములు. or volume గ్రంథము. there was a * of blood నెత్తురుకట్టినది. బొప్పికట్టినది. there was a large * of water. అక్కడ నీళ్ళు నెల్లువ వుండినది. there was a * of dirt అక్కడ నిండా మురికి చేరివుండినది.

Collective, col-lect'ive, *adj.* ఏకమైన, ఏకముగా కూడిన, సముదాయమైన. the judgement of the * court యావత్తు మంది కూడి చెప్పిన తీర్పు. a * name సముదాయ నామము.

Collectively, *adv.* ఏకముగా, ఐక కంఠ్యముగా, వకటిగాకూడి. సముదాయముగా.

Collector, col-lect'or, *n. s.* పోగుచేసేవాడు, చేర్చేవాడు. సంగ్రహించేవాడు. a * of revenue పన్ను రూకలు వసూలు చేసేవాడు. this was the title used in the old Hindu Governments. A book * గ్రంథములు సంగ్రహించేవాడు.

Collectorate, *n.s.* కల్లా, పరగణా. తుకుడి, దేశము.

Collectorship, *n. s.* తాలూకా, తాలూకా అధికారము.

College, col'lēǵe, *n. s.* శాస్త్రపాఠశాల, విద్యాలయము. a * for monks మఠము. or hospital; as Greenwich College ధర్మచావిడి,ధర్మసత్రము, పించనువాండ్లు నివసించే సత్రము.

Collegian, col-lē'ǵi-an, *n.s.* శాస్త్ర పాఠశాలలో చదువుకొనేవాడు, విద్యార్థి.

Collegiate, col-lē'ǵi-āte, *adj.* శాస్త్ర పాఠశాల సంబంధమైన. * life బ్రహ్మ చర్యము, విద్యార్థిత్వము.

To Collide, col-lide', *v. n.* తాకుట, వొకటిమీద వొకటి కొట్టుకొనుట.

Collier, coll'yĕr, *n.s.* బొగ్గులు తవ్వేవాడు, బొగ్గులు అమ్మేవాడు. or ship బొగ్గులు తీసుకొని పొయ్యే వాడ.

Colliery, coll'yĕr-y, *n s.* బొగ్గులు తవ్వే పల్లము.

Colliquative sweat, *n.s.* వడుస్తూవుండే చెమట, మహత్తైన చెమట.

Collision, col-lizh'on, *n. s.* సంఘట్టనము, వకటితో వకటి కొట్టుకోవడము, తగలడము. or contention ఘర్షణ. They came in * ఘర్షణకు సంధించిరి. By doing this he came in * with his landlord యిందువల్ల అతనికిన్ని యజమానునికిన్ని ఘర్షణ సంభవించినది. * of sentiments అభిప్రాయ విరోధము.

To Collocate, col'lĕ-cāte. *v.a.* వుంచుట, పెట్టుట, ప్రవేశపెట్టుట.

Collocation, col-lō-cā'shon, *n.s.* కూడా పెట్టడము. చేరి వుండడము, కలిసివుండడము, ప్రవేశము.

Collops, *n.s.* కండలు, కండయొక్క ముదకలు.

Colloquial, col-lō'qŭi-al, *adj.* సామాన్యమైన, గ్రామ్యమైన. * language రూఢిగావుండేమాటలు. గ్రామ్యభాష, సామాన్యమైనభాష, అనగా కావ్యమందు రానిభాష.

Colloquially, *adv.* సరసముగా. సామాన్యముగా, మాట్లాడేరీతిగా, గ్రామ్యముగా.

Colloquy, col'lō--ŭy, *n.s.* సంభాషణ, సల్లాపము, సంవాదము.

Collusion, col lū'zhon, *n.s.* కుట్ర, దొంగయోచన, పక్షపాతము, పితలాటకము. మాయ. మోసము (యోగము Colebrooke.)

Collussive, col-lū'sive, *adj.* కుట్రయైన, పితలాటకమైన, మోసమైన.

Collusively, *adv.* కృత్రిమముగా, పితలాటకముగా, మోసముగా.

Colly-flower, *n. s* పకతరహా శ్రేష్ఠమైన కోసుకూర.

Collyrium, *n. s.* కాటుక, అంజనము.

Colon, cō'lon, *n. s.* పెద్దపేగు, పురీషస్థానము. in grammar మూడు నిమిషములు విలిపేలాగు చేసే గురుతు.

Colonel, cur'nel *or* cul'nel, *n. s.* సేనాధిపతి.

Coloneiship, *n. s.* సేనాధిపతిత్వము.

Colonial, cō-lōn'yal, *adj.* కొత్తవూరి సంబంధమైన. the * government కొత్తగా పరదేశములోపోయి చేరిన కాపుల సంరక్షణకొరకు సీమలోవుండే అధికారులు the * seecretary కొత్తగా అయాదేశములలో పోయి చేరి వూళ్లు కట్టుకొనివుండే కాపుల సంగతి విచారించే మంత్రి. See Colony.

Colonist, *n. s.* కొత్తగా వచ్చివుండేవాడు, స్వదేశము విడిచి దేశాంతరమందు వచ్చి నివాసముగా వుండేవాడు.

Colonization, *n. s.* బస్తిచెయ్యడము, కొత్తగా వచ్చి కాపురముండడము. After the * of America by the English ఇంగ్లిషువాండ్లు అమెరికా దేశమునకుపోయి చేరి వూళ్లు కట్టుకొన్న తరువాత See Colony.

To Colouize, col'ō-nīze, *v.a.* పేటచేయుట, కొత్తగా వచ్చి కాపురము చేయుట. అడివి కొట్టి కొత్తగా వూరు కట్టుకొని కాపురమువుండుట. See Colony.

Colonnade, col-o-nāde', *n. s.* ప్రాకారము పొడుగునా నిడుపుగా కట్టివుండే మంటపము, పసారా, పంచపాళి.

Colony, col'ō-ny, *n. s.* గ్రామము A plantation : whither people are sent to dwell : a company of people transplanted from one place to another with an allowance of land for tillage : a city or country where of the people once came from another country. (Ainsw.) వచ్చి చేరిన కాపులు. అనగా స్వదేశమును విడిచి కొత్తగా వచ్చి కొంత భూమిని ఆక్రమించుకొని వుండే కాపులు, పరదేశస్థులువచ్చి కొంత భూమిని ఆక్రమించి కొత్తగా కట్టుకొన్నవూరు. See Madras Journal 1844 page 128. (Metaphorically) a * of ants has taken possession of my room నాగదిలో కొత్తగా చీమలు పుట్టపెట్టినవి. a * is governed by its own laws యీ కొత్తగావచ్చి చేరినకాపులు స్వతంత్రులు, అనగా వాండ్లు అక్కడి రాజుయొక్క అధికారమునకు లోబడ్డవారు కారు.

Coloquintida, *n.s* వెర్రి పుచ్చకాయ.

Colossal, cō-los'sal, *adj.* బ్రహ్మాండమైన, మహాగాత్రమైన. అతిగాత్రమైన.

Colossus, cō-los'sus, *n.s.* బ్రహ్మాండమైన విగ్రహము, బ్రహ్మాండమైన ప్రతిమ. That * of literature Sam Johnson మహావిద్యావంతుడైన జాన్సను.

Colour, cul'ur, *n s.* వర్ణము. వన్నె, ఛాయ, రంగు. to lose * తెల్లపారుట, ఛాయయెత్తి పోవుట, వాడిపోవుట. he changed * వాడు ముఖము మార్చినాడు, వాడి ముఖము నల్లపడ్డది. a countenance devoid of * తెల్లపారిన ముఖము. * or pretext వ్యాజము, సాకు, మిష, వేషము. there was no * of doing so యిట్లాచేస్తారన్న పొడుకువ వుండలేదు. colours of flag కొడి. పతాకము, జండా. They fought under his colours ఆయన చేతిక్రింద వుండి పోట్లాడినారు. he painted the battle in glowing colours ఆ యుద్ధమును బాగా వర్ణించినాడు.

Note:—Words regarding colours bear different senses in different languages. The Telugus call blue and black by the one name నల్ల. yellow and green by the one name పచ్చ. red,

scarlet and brown by the one name యెఱ్ర. But white తెల్ల. and milk white పాలవంటి. are called by separate names. All these words therefore require specific phrases which will be found in the proper places. In English the names of colours are used for *dress*: thus: She was in red యెఱ్రబట్టలు తొడుక్కొన్నది. the bride is always in white పెండ్లికూతురికి యెప్పుడున్ను తెల్లబట్టలు తొడుగుతారు. He was in black నల్లవుడుపు వేసుకొన్నాడు. He came in blue నీలిబట్టలు తొడుక్కొన్నాడు.

To Colour, cul'ur, *v.a.* ఛాయవేసుట, రంగువేసుట అద్దుట, సాకు చెప్పుట, వర్ణించుట, శృంగారించుట.

To Colour, cul'ur, *v n.* సిగ్గుచేత ముఖము యెఱ్ర పారుట.

Colourable, cul'ur-able, *adj.* సాకుగల. వ్యాజము గల, శృంగారించిన.

Colourably, *adv.* సాకుగా, వ్యాజముగా, శృంగారించి.

Coloured, *adj.* చిత్రవిచిత్రమైన, నానా వర్ణమైన. higly * అతి శృంగారమైన. a * man or a man of colour పెట్టుయిండియా దేశపు వరంగివాడు. * clothes are clothes of the wearer's own choosing: neither black (as in the church or the law;) nor red, as required in the army. Plain dress, is the opposite word to * clothes.

Colouring, cul'ur-ing, *n. s.* చిత్రశాస్త్రము. వ్యాజము. మిష, వర్ణన, శృంగారము.

Colourist, cul'ur-ist, *n s.* చిత్రశాస్త్రమందు ప్రవీణుడైనవాడు. చిత్రకారుడు.

Colourless, *adj.* వివర్ణమైన. తెల్లపారిన, వెలవెల పోయిన.

Colporteur, *n. s.* వీధివీధికితెచ్చి పుస్తకములు అమ్మేవాడు.

Colt, cōlt, *n. s.* గుఱ్రపు పిల్ల. asse's * గాడిదెపిల్ల.

Colter, *n. s.* కర్రు.

Coltish, *adj.* తుంట.

Coltsfoot, *n.s.* ఒకమూలిక, దీనితో దగ్గుమందుచేస్తారు.

Colts-tooth, *n. s.* గుఱ్రపుపిల్ల యొక్క పల్లు. he has not yet shed his * వాడికి యిన్నేండ్లు వచ్చిన్ని పిల్లచేష్టలు మానలేదు.

Columbine, col'um-bīne, *n.s.* వేషములోవచ్చే ఒక పాత్రయొక్క పేరు, * అనే ఒక వేషము.

Column, col'um, *n. s.* స్తంభము, వరస. this dictionary is printed with two columns in the page యీ గ్రంథము పత్రములో రెండువరసలుగా అచ్చు వేయబడి వున్నది. a * of figures కత్తెము. a * of fire బ్రహ్మాండమైన మంట. a * of troops వరస, సిపాయీల వరస. the army was divided into two columns ఆ దండును రెండు వరసలుగా నిలిపినారు.

Colures, cō-lūrés', *n. s.* జ్యోతిషమందు వేసే చక్రములు.

Comate, cō-māte', *n. s.* చెలికాడు. హితుడు.

Comatose, *adj.* స్మృతితప్పిన. స్మారకముతేని.

Comb. cōm, *n. s.* దువ్వెన, చిక్కంటు, ఈర్పెన. honey * తేనెపట్టు, తెట్టె, తోన, తెర, పెర. of a cock కోడి కొండె కోడిజుట్టు. of white ants పుట్టకూడు.

To Comb, cōm, *v. a.* దువ్వుట. to * out nits ఈర్చుట.

To Combat, cum'bat, *v. n.* పోరాడుట, జగడమాడుట. యెదిరించుట. అడ్డమాడుట, వికటించుట, తలపడుట, తాకుట.

To Combat, cum'bat, *v. a.* అడ్డగించుట, ప్రతిఘటించుట, నిరోధించుట, మారాడుట.

Combat, cum'bat, *n. s.* పోరు, జగడము, యుద్ధము, కలహము. single * ఒకడితోఒకడు కత్తియెత్తుకొని చేసేయుద్ధము. They were put hors de combat చెయ్యాడకుండా నిలిచిపోయినారు, గాయములు పడ్డారు.

Combination, com-bi-nā'shon, *n. s.* యోగము, సంయోగము, సంసర్గము, మేళనము, ఏకీభావము, చేరిక, బందుకట్టు, కట్టుబాడు. or coalescence లీనము కావడము, కలిసిపోవడము. There was a * among the weavers. సాలెవాండ్లలో ఒక కట్టుబాటు వుండినది. From a * of circumstances I was obliged to sell my house. అన్నిఒకటిగా కూడినదిగనుక నాకు యిల్లు అమ్మవలసి వచ్చినది. It was a * of diseases నానా రోగములు కలిసి వుండినది.

To Combine, com-bīne', *v. a.* చేర్చుట, కలుపుట, కూర్చుట, జోడించుట, సంధించుట.

To Combine, com-bīne', *v. n.* కూడుట, చేరుట, చేరుకొనుట, కలుసుకొనుట, ఐకపడుట.

Combined, *adj.* చేరుకొన్న, కూడుకొన్న, కలుసుకొన్న, ఏకీభవించిన, కట్టుకొన్న. these circumstances * rendered him unfit for the office యివన్ని కూడినందున వాడు ఆ వుద్యోగమునకు తగనివాడైనాడు, అనర్హుడైనాడు.

Combinedly, *adv.* కూడా, ఒకటిగా, ఏకముగా, ఏకగ్రీవముగా, ఏకీభవించి.

Combustibility, *n.s.* కాలేస్వభావము, కాలేగుణము.

Combustible, com-bus'ti-ble, *adj.* కాలే, అంటుకొనే, రంజకమువలె అంటుకొనే, నిప్పుసోకితె అంటుకొనే. the house was filled with combustibles యింట్లో యెతట్టుచూచినా నిప్పుసోకితే అంటుకొనేవస్తువులునిండి వుండినవి, అనగా బొగ్గు, చెక్కలు, కాకితము, బట్టలు వగైరా

Combustibleness, *n. s.* కాలేగుణము, నిప్పుసోకితె అంటుకొనే గుణము.

Combustion, com-bust'yon, *n. s.* దహనము, కాలడము. In a state of * కాలుతూవుండగా, దహనమౌతూ వుండగా.

To Come, cum, *v.n.* వచ్చుట, చేరుట, సంభవించుట, తగులుట. * what will, I will do this యెట్లా అయినాసరే నేనుచేస్తాను. when the butter comes వెన్నపడేటప్పుడు. Come ! మంచిది, సరి. Come ! Come ! సరేసరే, మెట్టుకు. Come ! what's the use of doing so? మంచిది దానివల్ల యేమి ప్రయోజనము. Come ! you are wrong మెట్టుకు తప్పినావు. Come! you must obey సరే నీవు అట్లా చేయవలె. Come ! tell me మంచిదిచెప్పు. to * across అడ్డము తగులుట, అడ్డము వచ్చుట. to * ashore గట్టుకు తట్టుట. the rope come as under తాడు తెగినది, మెలివీడిపోయినది. to * at అందుట, దొరుకుట, చిక్కుట. I could not * at it అది నా చేతికి అందలేదు, చిక్కలేదు. to * away యివతలికి వచ్చుట, వూడివచ్చుట. matter came away from the wound పుంటిలోనుంచి చీము బయిటికివచ్చినది. all her hair came away దానితల వెంట్రుకలన్ని రాలిపోయినవి. the juice came away రసము కారిపోయినది. to * back మళ్లుకొనుట, తిరుక్కొనుట, మళ్ళీవచ్చుట. he came behine us in nothing యే విషయములోనున్ను మాకు వాడు తక్కువకాలేదు. the board came between ఆ పలక అడ్డపడ్డది. to * by ఓరగావచ్చుట. How did he * by that money ? ఆ రూకలు వాడికి యెట్లావచ్చినది. How did he * by this sword ? వాడికి యీ కత్తి యెట్లావచ్చినది. to * down ఊడిపోవుట, దిగుట. when the house came down ఆ యిల్లు పడ్డప్పుడు. he came down to my house నా యింటిదాకా వచ్చినాడు. he came down with the price వాడుదానికి క్రయము చెల్లించినాడు. to * forth బయిటికి వచ్చుట. Forthcoming (as money) చేతవుండే, సిద్ధముగా వుండే, హాజరుగా వుండె. the money is forthcoming రూకలు సిద్ధముగా వున్నది. not forthcoming లేని, లేకపోయిన, సిద్ధముగా వుండని. the money is not forth coming రూకలు హాజరులేదు. when they came to trial the prisoner was not forthcoming విచారణ చేయవచ్చేటప్పటికి ఖైది హాజరులేక పోయినాడు. to * forward ముందుకువచ్చుట, చక్కపడుట. or thrive బాగుపడుట, దక్కొనుట. to * in or agree సమ్మతించుట, ఒప్పుకొనుట. when the ships came in contact వాడలు ఒకటితో వొకటి కొట్టుకొన్నప్పుడు. His father's death came in the way తండ్రి చావు వచ్చి అడ్డుపడ్డది. he came in for a reward వాడికి వొక బహుమానము చిక్కినది. he came in for punishment వాడికి శిక్ష తగిలింది when they came in front యెదట పడ్డప్పుడు. to * into చొరబడుట, కలుసుకొనుట, కూడుకొనుట. they came into the plot వాండ్లు ఆ కుట్రలో చేరినారు, కలిసినారు. to * into power అధికారాన్ని పొందుట It came into his head యిది వాడికి స్ఫురించినది. తోచినది. they came into my views నా బుద్ధి విన్నారు. when they came into posession of the property ఆ యాస్తి వాండ్లకు చిక్కినప్పుడు, స్వాధీనమైనప్పుడు. these poets do not * near him యీ కవులు వాడికి సరితూగలేకపోయిరి. when it came near దగ్గిరించినప్పుడు. I told you what would * of this యిందువల్ల యేమి కలుగునో దాన్ని నీతో చెప్పి వున్నాను. To * off ఊడుట వదులుట, తప్పించుకొనుట, విడిపించుకొనుట. he came off loser వోడినాడు. he came off with a slight punishment స్వల్ప శిక్షతో తప్పించుకొన్నాడు. To * on ఆరంభించుట కనిపించుట, సంభవించుట, తగులుట, పట్టుట. Fever came on జ్వరము తగ్గినది. Rain came on వాన పట్టింది. How does the work * on ? పని యెట్లా జరుగుతున్నది. when the

storm came on గాలివాన పట్టినప్పుడు. To * out బయిట పడుట, ప్రచురమౌట, తెలిసిపోవుట, దేశము నుంచి బయిలుదేరుట, పూడుట. when the tooth came out పల్లు పూడివచ్చినప్పుడు. the book came out ten years ago ఆ పుస్తకము ప్రచురమై పది యేండ్లైనది. when he came out with this story వాడు యీ కథను చెప్పినప్పుడు. To * over పక్షమౌట. పక్షములో చేరుట. they came over to us మా పక్షములో చేరినారు. To * right సరిపడుట, కుదురుట. They came round me నన్ను చుట్టుకొన్నారు. at last they came round తుదకు ఒప్పుకొన్నారు. To * short of or fail తప్పుట. he came short of it వాడు అది తప్పినాడు. To * TO దగ్గరికి వచ్చుట, వాడ నిలిచిపోవుట. To * to or amount to ఔట. తెరని తేలుట. the account came to ten rupees ఆ లెక్క పది రూపాయల దాకా అవుతున్నది. To come to the point ముఖ్యము యేమంటే. how came you to know this ? యిది నీకెట్లా తెలిసినది. what is * to you? నీకేమి పట్టినది. In time to * యికను, ఉత్తరోత్తర, మీదటికి, రాబొయ్యే కాలమందు. To * about or happen తటస్థించుట, సంభవించుట. at last they came to blows తుదకు పోట్లాడసాగిరి. I came to the same conclusion నాకున్ను అట్లాగే తోచినది. To * to an end ముగియుట, తీరుట, శాంతించుట. when the business came to an end పని ముగియగానే. they came to evil చెడి పోయినారు. they came to extremities పోట్లాడినారు కొట్లాడినారు. To * to good చక్కబడుట, ఫలించుట, నెరవేరుట, పనికివచ్చుట. To * to hand అందుట, దొరుకుట, చేరుట, చేతికి వచ్చుట. when the letter came to hand ఆ జాబు చేతికి అందినప్పుడు, చేరినప్పుడు. To * to a head as a boil మొనగా తేలుట when the boil came to a head గెడ్డ తేలినప్పుడు. as the small pox సేతులు పోసుట. To * to himself స్మారకము వచ్చుట, తెలివివచ్చుట. when he came to himself వాడికి స్మారకము వచ్చినప్పుడు. వాడికి తెలిసినప్పుడు. he came to his senses or to himself వాడికి తెలివి వచ్చినది, వాడికి స్మారకము వచ్చి వచ్చినది. If his father comes to the knowledge of this or If this comes to the knowledge of his father యిది వాడి తండ్రికి తెలిస్తే. To * to life పుట్టుట, అవతరించుట. Before they came to life వాండ్లు పుట్టక మునుపే. To * to light బయటపడుట, ప్రసిద్ధమౌట. when this came to light యిది బయట పడ్డప్పుడు. It came to nothing అది వ్యర్థమైనది, నిష్ఫలమైనది. తప్పిపోయినది. To * to an opinion తీర్పు చెప్పుట, శాననముగా చెప్పుట, భావించుకొనుట. they came to this opinion యిట్లా నిశ్చయించిరి. the opinion you came to మీకు తోచిన అభిప్రాయము. when they came to particulars వాండ్లు వయనము చెప్పినప్పుడు. To * to pass or to * about తటస్థించుట, సంభవించుట. It came to pass that his brother died సంభవించిన దేమంటే అన్న చచ్చినాడు. To * to terms సమాధాన పడుట, రాజీపడుట. at last they came to terms తుదకు సమాధానపడ్డారు. It comes to the same thing యెట్లైనా వొకటే, రెండూ ఒకటే, రెండూ సరే. when it came to view అది అగుపడ్డప్పుడు, కండ్లపడ్డప్పుడు. To * undone ఊడిపోవుట. the string came undone దారము వూడిపోయినది. To * up or equal సమానమౌట. they do not up to him in learning వాండ్లు చదువులో వాడికి సమానము కారు. when the grain comes up పయిరు మొలిచినప్పుడు. that topic came up ఆ సంగతి బయటపడ్డది. To * up with వచ్చి చేరుట, అందుకొనుట. when they came up with me నన్ను వచ్చి కలుసుకొన్నప్పుడు. the spirit came upon him వాడికి ఆవేశము వచ్చినది. when old age comes upon him వాడికి ముదిమి వచ్చినప్పుడు. the thieves came upon them దొంగలు వాండ్ల మీద వచ్చి పడ్డారు.

Comedian, co-mēd'yan, *n.s.* నటీ, నాటకము ఆడే వాడు, వేషగాడు, భాగవతుడు, అనగా లోకముది, లోగంవాడు.

Comedy, com'e-dy, *n. s.* నాటకభేదము. See Tragedy.

Comeliness, cum'li-ness, *n. s.* సొంపు, సొగసు, సౌందర్యము, లావణ్యము, ముద్దు, ఒప్పిదము.

Comely, cum'ly, *adj.* సొంపైన, సొగసైన, అందమైన, సుందరమైన, లావణ్యముగల, ముద్దుగా వుండే, ఒప్పిదమైన.

Come-off, *n. s.* సాకు, బహానా. this is a mere * యిది వట్టి సాకు

Comet, com'et, *n. s.* తోకచుక్క. ధూమకేతు.

Comfit, cum'fit, *n. s.* మిఠాయి. పుష్టికాయలంటివి మగియలు.

To Comfort, cum'fort, *v. a.* ఓదార్చుట, పూరడించుట, ఆదరించుట, ధైర్యము చెప్పుట. రక్షించుట.

Comfort, cum'fort, *n.s.* ఓదార్పు. పూరట, ఆదరణ, సుఖము, క్షేమము, నిమ్మళము, సాంత్వనము. A† they live in great * వాండ్లు హాయిగా వున్నారు. నెమ్మదిగా వున్నారు.

Comfortable, cum'fort-able, *adj.* సుఖమైన. హాయి హాయివుండె. a * house సౌఖ్యమైన యిల్లు. a * bed హాయిగావుండే పరుపు. the bird builds herself a * nest పక్షులు తమకు సౌఖ్యముగా గూడు కట్టుకొంటవి. * intelligence క్షేమ సమాచారము, మంచి సమాచారము. a * farmer భారి రయితు.

Comfortableness, *n.s.* సుఖము, హాయి. నెమ్మది.

Comfortably, *adv.* సుఖముగా, హాయిగా. నెమ్మదిగా.

Comforted, *adj* ఓదార్చబడ్డ, పూరడించబడ్డ, ఆదరించబడ్డ. She wept and refused to be * యెంత ఓదార్చినా వినకుండా యేడ్చినది.

Comforter, *n.s.* ఓదార్చేవాడు, పూరడించేవాడు, ఆదరించేవాడు.

Comfortless, cum'fort-less, *adj.* దిక్కుమాలిన, పాడైన, అనాదరమైన, ఆదరణలేని, తొందరపడే a * house సౌఖ్యము లేని యిల్లు.

Comic, com'ic, **Comical,** com'ic-al, *adj* హాస్యకరమైన, కుచోద్యమైన వికారమైన. The * almanac హాస్య పంచాంగము. యెగతాళి పంచాంగము.

Comicality, *n. s* హాస్యకరము, నవ్వించే గుణము, కుచోద్యగానితనము.

Comically, *adv.* హాస్యముగా, కుచోద్యముగా, వికారముగా.

Comick, *adj.* హాస్య నాటక సంబంధమైన హాస్యకరమైన. కుచోద్యమైన. నవ్వించే.

Coming, cum'ing, *n. s.* రావడము, రాకడ, ఆగమనము, ప్రవేశము. * in or comings in వరవు. వరుమానము.

Comity, *n.s.* మర్యాద, ఉపచారము.

Comma, com'ma *n. s.* చదవడములో రవంత నిలవవలసినచోట వేసే గురుతు (,).

To Command, com-mănd', *v. a.* ఆజ్ఞాపించుట, విధించుట, నియమించుట. he commands the army ఆ సేనకు అధిపతిగా వున్నాడు. ఆ దండు వాడిచేతి కింద వున్నది. this hill commands the fort ఆ కోట యీ కొండకు పల్లన వున్నది. యీ కొండ మీదనుంచి గుండువేస్తే కోటలో పడుతున్నది. the hill commands the pass ఆ కొండమీదనుంచి గుండువేస్తే ఆ కనములో పడుతున్నది ఆ కొండమీదనుంచి చూస్తే ఆ కనము కనపడుతున్నది. a servant cannot * his time పనివాడికి సమయము చిక్కదు. a child cannot * money బిడ్డకు రూకలు స్వాధీనము లేదు. You must * your passions నీవు కామక్రోధాదులను స్వాధీనములో వుంచవలెను. he cannot * his temper వాడు కోపమును పట్టలేడు, అణచలేడు. Those who are commanded to be punished శిక్ష విధించబడ్డ వాండ్లు. The Bramins are commanded by their books not to eat flesh బ్రాహ్మణులు తమ గ్రంథములవల్ల మాంసభక్షణ చేయకూడదని విధించబడి వున్నారు.

Command, com-mănd', *n s.* ఆజ్ఞ, అధికారము. విధి, శాసనము, సెలవు, ఉత్తరువు. స్వాధీనము. I came here at his * అతని సెలవు చొప్పున యిక్కడికి వచ్చితిని. he has great * of this language అతనికి యీ భాష స్వాధీనమై వున్నది. One who has the * of his passions జితేంద్రియుడు. at * or avai'able as money స్వాధీనముగావుండే. they are at his * వారు అతని స్వాధీనములో వున్నారు. Self * ధైర్యము. ఇంద్రియ నిగ్రహము. దమము, శాంతి. he has great self * వాడు బహు నిబ్బరముగా వున్నాడు he has no self * వాడు యింద్రియ బద్ధుడై వున్నాడు, వాడు చలచిత్తుడై వున్నాడు.

Commandant, *n. s.* అధిపతి. అధికారి, సేనాధిపతి, దళవాయి. the English or French word కుమ్మందాను is in familiar use.

Commander, com-mănd'ĕr, *n. s* అధిపతి, అధికారి, సేనానాయకుడు, దళవాయి, Commander-in-Chief సేనాధిపతి. * of a vessel వాడయొక్క సర్దారు, వాడ కపితాను. తండేలు. మరకాడు. Knight * దొరలకు రాజు యిచ్చిన వక ఖితాబు. (H.)

Commanding, *adj.* or grand, Noble. ఘనమైన, శ్రేష్ఠమైన, దివ్యమైన. She has a * figure అది

గంభీరమైనది. a * hill ఉన్నతమైన పర్వతము. the * officer కుమ్ముంటాడు.

Commandment, com-mănd'ment', *n. s.* కట్టడ, ఆజ్ఞ, విధి, శాసనము. at his * ఆయన ఆజ్ఞ ప్రకారము, ఆయన ఆజ్ఞాపించినందున.

To Commemorate, com-mem'ō-rāte, *v. a.* ఆచరించుట, కొనియాడుట, అనగా ఒక విశేషకార్యము గాని, మనిషిగాని వీటియొక్క జ్ఞాపకము వుండేటట్టుగా ఒక క్రియను ఆచరించుట. they commemorated the feast వారు వుత్సవము జరిగించినారు. he commemorates his father's death to-morrow రేపు తండ్రికి తద్దినము పెట్టబోతాడు. he commemorates his child's birth every year ప్రతి సంవత్సరము కుమారుడికి పుట్టిన దినము చేస్తాడు.

Commemoration, com-mem-ō-rā'shon, *n. s.* ఆచరించడము, కొనియాడడము. * of a feast ప్రతి సంవత్సరము చేసే పండుగ. * of a death శ్రాద్ధము, తద్దినము.

To Commence, com-mence', *v. a.* ఆరంభించుట, మొదలు పెట్టుట.

To Commence, com-mence', *v. n.* ఆరంభమౌట, మొదలుపెట్టుట. the rains commenced వర్షాకాలము వచ్చినది.

Commencement, com-mence'ment, *n. s.* ఆరంభము, మొదలు. from the very * ఆరంభించినది మొదలుకొని.

To Commend, com'mend', *v. a.* మెచ్చుకొనుట, పొగడుట, స్తుతించుట, అంగీకరించుట. to recommend సిఫారసు చేసుట. to entrust అప్పగించుట. his master commended him for this వాడు చేసినదాన్ని యజమానుడు మెచ్చుకొన్నాడు. As for a dictionery, commend me to Wilson's ! నిఘంటు అంటివా, వుల్సనుది, దివ్యము. as for mangoes, * me to the graft sort మామిడిపండ్లు అంటివా కట్టు మామిడిపండ్లు దివ్యము.

Commendable· com'men-dable, *adj.* మెచ్చతగిన, పొగడతగిన, అంగీకరించతగిన, ఒప్పుకోతగిన.

Commendably, *adv.* ఒప్పుగా, బాగా. he acted it * మెచ్చుకొనేటట్టుగా చేసినాడు.

Commendam, *n. s.* అమాని, యిది గుడిమాన్యమును గురించినమాట. this land is held in * ఆ అమానిగా వున్నది. ఖ ప్తిగా వున్నది.

Commendation, com-men-dā'shon, *n. s.* స్తుతి.

Commendatory, com-mend'a-tor-y, *adj.* పొగడతగ్గ, స్తుతించతగ్గ. * expressions మెప్పులు, స్తోత్రములు. a * letter సిఫారసు కాగిదము.

Commanded, *adj.* మెచ్చిన, మెచ్చుకోతగ్గ, స్తుతించిన. this house is * by its situation యీ యింటి విన్యాసము చూస్తే మెచ్చుకో తగ్గదిగా వున్నది. యీ యింటి సన్నివేశము మంచిది.

Commensurable, com-men'shŭ-rable, *adj.* తగిన, అనుగుణావుండే, తదనుగుణ్యమైన, సమానమైన. this labour has * advantages యీ తొందరకు తగిన ఫలము కద్దు.

Commensurate, com-men'shŭ-rāte, *adj.* తగిన, అనుగుణావుండే, తదను గుణ్యమైన, సమానమైన. I see no * advantage in this యిందుకు తగిన ఫలము కనుపించలేదు.

Commensuration, com-men-shŭ-rā'shon, *n. s.* సమానత్వము.

To Comment, com'ment, *v. a.* వ్యాఖ్యానము చేసుట, ఆక్షేపణచేసుట, ఆక్షేపించుట. he commented upon the text మూత్రమునకు వ్యాఖ్యానము చేసినాడు. he commented very unfavourably on this యిందున గురించి నిండా ఆక్షేపించినాడు.

Comment, com' ment, *n. s.* వ్యాఖ్యానము, టీక or remark ఆక్షేపణ. they made their comments with much freedom తమ మనసుకు వచ్చినట్టెల్లా ఆక్షేపించినారు.

Commentary, com'men-tar-y, *n. s.* టీక, వ్యాఖ్యానము, ఆక్షేపణ. Cæsar's commentaries సీజరు తానుచేసిన యుద్ధమును గురించి తానే వ్రాసిన చరిత్ర.

Commentator, com-men-tā'tor, *n. s.* టీక చేసినవాడు, వ్యాఖ్యానకర్త.

Commerce, com'merce, *n. s.* వర్తకము, వ్యాపారము. they hold no * with strangers వాండ్లు అన్యులతో సహవాసము చేయరు. the * of friendship స్నేహవ్యాపారము. the * of love కాముకవ్యాపారము. or sexual intercourse రతి, స్త్రీపురుష సంయోగము.

Commercial, com-mer'shal, *adj.* వర్తక సంబంధమైన, వ్యాపార సంబంధమైన. a * city వర్తకము బాగా జరిగే పట్టణము.

Commercially, *adv.* వర్తకముగా, వ్యాపారముగా.

Commination, com-mi-nā'shon, *n. s.* బెదిరింపు, శాపము.

Comminatory, *adj.* భయంకరమైన, శాపముగా వుండె. * clauses శాపములు.

To Commingle, *v. a.* కలుపుట, మిశ్రమము చేసుట, మేళనము చేసుట.

To Commingle, *v n.* కలిసిపోవుట.

Comminuted, *adj.* పొడిచేసిన, చూర్ణము చేసిన.

Comminution, com-mi-nū'shon, *n.s.* పొడి చేయడము, చూర్ణము చేయడము.

To Commiserate, com-mis'er-āte, *v. a.* జాలిపడుట, పరితాపపడుట. he commiserated the thief who was going to be hanged వురి దీయ బోయేదొంగను గురించి జాలిపడ్డాడు.

Commiseration, com-mis-er-ā'shon, *n. s.* జాలి, పరితాపము.

Commissariate, *n. s.* దండుకు రస్తు మొదలైనవి జాగ్రత చేసే వుద్యోగము,

Commissary, com'mis-sar-y, *n. s.* దండుకు భోజన సామగ్రి మొదలైన వాటిని జాగ్రత చేసేవాడు, దండుకు రస్తు మొదలైనవి సరఫరా చేసేవాడు.

Commission, com-mish'on, *n. s.* the act of doing చేయడము, జరిగించడము. after the * of this murder యీ ఖూని జరిగించిన తరువాత. he prevented the * of this crime యీ నేరము జరగకుండా అడ్డి చేసినాడు. sins of omission and of * అకరణే ప్రత్యవాయము, కరణే పాపము, కరణాకరణ ప్రత్యవాయములు, చేయక విడిచినందువల్లనున్ను చేయకూడనిదాన్ని చేసినందునున్ను వచ్చిన పాపములు he gave me a * to sell the horse గుర్రాన్ని అమ్మడానకు ఆజ్ఞ యిచ్చినాడు. or charge పని, వ్యవహారము, ఉద్యోగము. as you are going to town I will give you a * నీవు పట్ణానికి పోతున్నావు గనుక నీకు ఒకపని చెప్పుతాను. నాకు ఒకపనిచెయ్యి. they sold the goods on * తరుగు మాట్లాడుకొని సామానులను అమ్మి యిచ్చినారు. or Behest, order ఆజ్ఞ. he is in the *; or in the * of the peace మేజిస్ట్రేటు దొరలలో వీడు ఒకడుగా వున్నాడు. or letters patent ఉద్యోగ పత్రిక, సన్నదు. he received his commission from the king రాజువద్ద [illegible] వుద్యోగ పత్రిక దొరికినది. they took away his * వాని వుద్యోగము తీసివేసినారు. the King's power was then in *; or, in abeyance రాజుయొక్క అధికారము అప్పుడు చెల్లకుండా వుండెను, ఊరికే వుండెను. or fee, allowance వర్తన, రుసుము, తరుగు, కట్టడ. he paid the * upon the auction ఆ యేలములో రుసుము చెల్లించినాడు.

To Commission, com-mish'on, *v.a.* అధికారమిచ్చుట, ఉత్తరమిచ్చుట, నియమించుట, అధికారమిచ్చి పంపుట. he commissioned me to go there అక్కడికి పొమ్మని ఆజ్ఞాపించినాడు.

Commissioner, com-mish'on-ĕr, *n.s.* అధికారి. అధికారపత్రిక యిచ్చి పంపబడ్డ ప్రభువు.

Commissure, com-mish'ūre, *n.s.* సంధి, ముఖ్యముగా బ్రహ్మకపాల సంధి.

To Commit, com-mit', *v.a.* to deliver ఒప్పగించుట, అధీనము చేయుట. I * it to you దాన్ని నీపరము చేస్తాను. నీకు ఒప్పగిస్తాను. they committed his body to the earth వాణ్ని భూస్థాపనము చేసినారు they committed the body to the deep వాడలో చచ్చినవాణ్ని సముద్రములో పడవేసినారు. he committed the letter to the flames ఆ జాబును తగల పెట్టినాడు. or to do చేయుట, దుష్కర్మము చేయుట, జరిగించుట. to * to memory వల్లించుట, పాఠము చేసుట. he committed his thoughts to paper తోచినదాన్ని కాకితముమీద వ్రాసి పెట్టినాడు. he committed an error తప్పినాడు. they committed him to jail కయిదులో పెట్టినారు. he committed himself greatly in that matter ఆ పనిలో పిచ్చి అయిపోయినాడు. ఆ పనిలో గడ్డితిన్నాడు. you must not * yourself with him నీవు వాడిదగ్గిర బహుజాగ్రతగా వుండి తప్పించుకోవలెను.

Commitment, com-mit'ment, *n.s.* పారాలో పెట్టమని వుత్తరవు చేయడము.

Committal, *n.s.* పారాలో పెట్టమని వుత్తరవు చేయడము.

Committee, com-mit'tée, *n. s.* సభ, ఆలోచనసభ. they held a * వారు ఆలోచించుకొన్నారు, మాట్లాడుకొన్నారు. they appointed a * విచారించగ అందుకు నలుగురిని యేర్పరచినారు.

Committer, *n. s.* చేసేవాడు.

Commixture, com-mix'ture, *n.s.* మిశ్రమము, సంకరము.

Commode, com-mōde', *n. s.* a head dress శిరోభూషణము, స్త్రీల వొకతరహాభూషణము, యిది పూర్వకాలపుది. or dressing table మరిన్ని స్త్రీల యొక్క మేజ, యిది మహాపిచ్చిమాట. or necessary chair జలమలములు విసర్జించే పెట్టె.

Commodious, com-mōd'yus, *adj.* తగిన, అనుకూలమైన వసతిగా వుండే.

Commodiously, *adv.* హాయిగా, వసతిగా.

Commodiousness, com-mōd'yus-ness, *n. s.* వసతి, హాయి, సౌఖ్యము.

Commodity, com-mod'i-ty, *n. s.* goods, wares, articles సరుకు, సొమ్ము.

Commodore, com-mo-dōre', *n. s.* వాడలపెద్ద, అనగా పది పన్నెండు వాడలకు అధిపతిగా వుండేవాడు.

Common, com'mon, *adj.* సాధారణమైన, సామాన్యమైన. or ordinary మట్టమైన, జబ్బైన, నీచ. * rice మట్టి బియ్యము, ముతక బియ్యము. is this kind of fruit * there? యీపండ్లు అక్కడ సాధారణముగా వున్నవా. a * report వదంతి. his * abode వాడి వునికిపట్టు, వాడు యెప్పటికి వుండే స్థలము. a * fellow సామాన్యుడు. a * practice సాధారణమైన అలవాటు. a * saying సామెత. this is a * custom యిది లోకవాడుక. * life లోకనడత, లోకాచారము. or usual వాడుకైన సాధారణమైన. or public సముదాయమైన, పొదుకైన, పొత్తుగా వుండే. the * enemy దేశశత్రువు, సర్వశత్రువు. a * name సముదాయనామము Bird is the * name of the eagle and the crow పక్షియనేది గరుడాళ్వారికిన్ని కాకికిన్ని సముదాయమైన మాట. * to several persons అందరికిన్ని పొత్తుగా వుండే. their * dwelling ఉభయులకు పొత్తుగా వుండే యిల్లు. * nature or property స్వభావగుణము సహజగుణము. a * friend మధ్యవర్తి. God is the * Father; or Father of all లోకపితా. సర్వపితా. * consent సర్వసమ్మతి. సర్వజనసమ్మతి. * sense సహజమైన తెలివి, వివేకము. The * stock పొత్తుగా వుండే మూలధనము. this word is of the * gender యీ శబ్దము మూడు లింగములందున్ను వర్తించును. * cheating వచ్చుపువని, శేపుమారివని. a * informer చాడిఖోరు. a * cheat ప్రసిద్ధమైన దొంగ. a * pig వూరపంది. a * whore వూరలంజ. the * sewer or shore బహిర్భూమి, అందరు కాలవకు పొయ్యేచోటు. the * road అందరికిన్ని పొదువుగా వుండేబాట. In * సముదాయముగా, ఉమ్మడిని, ఏకగ్రీవముగా. they hold the land in * ఆ నేలను సముదాయములో పెట్టుకొన్నారు. a field held in * by several సముదాయ నేల. In * with the rest యితరులతోటిపాటు. In * with the rest of the country దేశముతోటిపాటు.

Note, in Acts X 14 "*common* (సామాన్యము) or unclean," for the word *common*, C correctly says, *sāmanya*, but all the other versions say "unclean or unclean," rendering *common* thus, ప్రతిషిద్ధ A; నిషిద్ధ B; అశుద్ధ G; అసహ్య H; పహ్యము P; (that is, disgusting:) while they render *unclean* thus; అపవిత్రము C. అశుచి A. B; అసహ్యము P.

Common, com'mon, *n. s.* సముదాయ నేల. the village * గ్రామకంఠము. బీడుగా వుండే గ్రామ సముదాయనేల.

the Commonalty, com'mon-al-ty, *n.s.* సామాన్యులు, ప్రజలు, లోకులు.

Commoner, com'mon-ĕr, *n.s.* సామాన్యుడు. In a college ధర్మానికి చదివే విద్యార్థి.

Common-law, *n. s.* Europe దేశములో వుండే వొకలాటిదు ధర్మశాస్త్ర పుస్తకము. అది యిప్పట్లో చెల్లదు.

Commonly, *adv.* వాడుకగా, పొదువుగా. బహుగా It is * reported అట, It is * reported that he is dead వాడు చచ్చినాడట. * called అనగా, వాడుకగా చెప్పే. Bhashyacarlu * called Ramanuja రామానుజులనే భాష్యకార్లు.

Commonness, *n. s.* వాడిక.

Commonplace-book, com-mon-plāce'bŭk, *n. s.* యదాస్తు పుస్తకము, చిల్లర పద్దులు వ్రాసుకొనే పుస్తకము.

Commons, com'mons, *n. s.* (dinner) బత్తెము. short * చిన బత్తెము. King, Lords and Commons రాజు, ఘనులు, సామాన్యులు, రాజున్ను పెద్దమనుష్యులున్ను సామాన్యులున్ను. The house of Commons సామాన్యులసభ. యిది యింగ్లీషు గౌనరుమెంటులో వొక భాగము.

Commonwealth, com'mon-welth, *n.s.*, a sort of government మహాజనాడు, ప్రజా ప్రభుత్వము. members of a * మహాజనాటి వారులు. the * of letters విద్వాంసులు. or welfare of the country దేశసుఖము, ప్రజాక్షేమము. See *Weal.*

Commotion, com-mō'shon, *n. s.* కలహము, కలత, అల్లరి, అల్లోలకల్లోలము, కొందలపాటు.

To Commune, com-mūne', or com'mūne, *v. a.* ముచ్చట్లాడుట, సల్లాపములాడుట, కలిసి మాట్లాడుకొనుట. In the Christian religion the literal meaning is to eat together పొత్తుగా భోజనము చేసుట, కూడి భోజనము చేసుట.

Communicable, com-mū'ni-cable, *adj.* చెప్పగల, తెలియచేయతగ్గ.

Communicate, com-mū'ni-cāte, *n. s.* సహభాగి, స్మరణార్థముగా యీశ్వర భోజనము చేసేవాడు, యిది క్రైస్తు మతసంబంధమైన మాట.

To Communicate, com-mū'ni-cāte, *v.a.* to impart యిచ్చుట, పంచి యిచ్చుట. intercourse communicates bad habits సహవాసముచేత దుర్వాడికలు పట్టుబడుతున్నవి. he communicated his wealth to the poor తనభాగ్యమును దీనలకు యిచ్చినాడు. or to make known తెలియచేసుట, యెరుకచేసుట. I communicated the intelligence to him by a sign యీ సమాచారమును వాడికి సౌజ్ఞచేత తెలియచేసినాను. to * a disease తగిలించుట, అంటించుట.

To Communicate, com-mū'ni-cāte; *v.n.* కూడుట, కలియుట, ఐక్యమౌట, మాట్లాడుట, సంభాషించుట, సహవాసము చేసుట. the two ponds * by a channel ఆ రెండు గుంటలకునడమ తూము వున్నది. These two houses * by a door యీ రెండిండ్లకు నడమ గడప వున్నది, దారి వున్నది. His garden does not * with mine. వాడితోటకున్ను నాతోటకున్ను మధ్య దోవలేదు. at the holy sacrament స్వామి భోజనము చేసుట.

Communicated, *adj.* కలిసిన, తెలిసిన, పట్టుబడిన, అంటిన. knowledge is communicated by books గ్రంథములచేత జ్ఞానము కలుగుతున్నది. the knowledge * by books గ్రంథములవల్ల కలిగిన జ్ఞానము the intelligence * by this letter యీ జాబువల్ల తెలిసిన సమాచారము. the disease * by these clothes యీ గుడ్డలవల్ల అంటిన రోగము. some diseases are communicated by touch స్పర్శచేత కొన్ని రోగములు అంటుతున్నవి, వస్తున్నవి.

Communication, com-mū-ni-cā'shon, *n.s.* intercourse, interchange సంబంధము, అన్యోన్యము, సహవాసము. passage or way దోవ, దారి. he added two bridges to complete the * రెండు వారధులు కట్టినందున దోవ నిరాటంకమైనది. by breaking the bridge he cut off the * వారధిని పడకొట్టినందున దారి లేకపోయినది. or imparting యివ్వడము, తెలియ చేయడము. information సమాచారము, సంగతి. a written * or letter జాబు. conversation సంభాషణ.

Communicative, com-mū'ni- ca-tive, *adj.* (familiar) కలియుగలుపుగా వుండే, వేరుబంధములేని, ధారాళమైన, మర్మములేని. He is very * వాడు నిండా కలియుగలుపు మనిషి, మర్మికాని వాడు.

Communicativeness, *n s.* or unreservedness ధారాళముగా వుండడము. వేరుబంధము లేమి, మర్మము లేమి, నిష్కాపట్యము.

Communion, com-mūn'yon, *n.s.* or being joined అన్యోన్య సంబంధము ఐకమత్యము, చేరిక, యోగము, సహవాసము. Church or sect సమయము, సమయస్థులు. of the LORD's supper సహభోజనము.

Community, com-mū'ni-ty, *n.s.* లోకులు, ప్రజలు, జనులు, జనకట్టు. he did this for the benefit of the * ప్రజలమేలుకై దీన్ని చేసినాడు, లోకోపకారముగా దీన్ని చేసినాడు. they form one * వాండ్లంతా ఏకగ్రీవముగా వున్నారు. వాండ్లంతా ఏక కట్టుగా వున్నారు. the * of wives as exemplified to the present day in the Malayala country అనేక భర్తృకత్వము. the name they bore in * సముదాయ నామము.

Commutable, com-mūt'a.ble, *adj.* మార్చతగ్గ, మార్చకూడిన.

Commutation, com-mū-tā'shon, *n. s.* or change మార్పు, మార్చడము. or exchange పరివర్తన, మార్చుకోవడము, బదలాయింపు.

To Commute, com-mūte', *v. a.* మార్చుట, పరివర్తన చేసుట, బదలాయించుట.

Compact, com'pact, *n. s.* or agreement ఒడంబడిక, ఉభయ సమ్మతి, నిర్ణయము.

Compact, com-pact′, *adj.* గట్టియైన, సాంద్రమైన, దట్టమైన, తరుచైన. brief సంగ్రహమైన, యిమిడికైన. this house is very * యీ యిల్లునిండా యిరకటముగా వున్నది. * body గట్టిసొమ్ము, దట్టమైనవస్తు, చిక్కనిది, పూటగలది. he packed the articles in a * form ఆ సరుకులను నిండా యిమిడికగా కట్టినాడు.

Compacted, *adj.* ఘనీభవించిన, ఘనీభూతమైన, ముద్ద కట్టుకొన్న. a cell where sweets * lie మధుపూరిత రంధ్రము.

Compactly, *adv.* గట్టిగా, దృఢముగా, దట్టముగా, సాంద్రముగా, తరుచుగా, యిమిడికగా.

Compactness, com-pact′ness, *n. s.* గట్టి, దృఢత, సాంద్రత, నిబిడత, యిమిడిక, కుదిరిక. from the * of the earth in this place యిక్కడ నేలచట్టువలె వుండేటందువల్ల. from the * of these goods యీసరుకులు యిమిడికగా వుండేటందువల్ల.

Compages, *n. s.* సంస్థానము. సంధింపు. (See mass) పిండము, పుంజము. a frame or system కట్టు.

Companion, com-pan′yon, *n.s.* చెలికాడు, కూడా వుండేవాడు, సహవాసగాడు, చెలికత్తె. he and his companions వాడున్ను వాడి చెలికాండ్లున్ను. she and her companions అదిన్ని దాని చెలికత్తెలున్ను. he had no companions వాడు వొంటిగా వున్నాడు, సహాయములేకుండా వున్నాడు. your brother and I were companions in the road నీ తమ్ముడున్ను నేనున్ను దోవలో కూడ డాస్తిమి. he came there with a female * అక్కడికి వక అడదాన్ని వెంటపెట్టుకొని వచ్చినాడు. where is the * to this earring? దీని జతపోగెక్కడ, రెండో పోగెక్కడ? these shoes are not companions యీ జోళ్లు జతగా వుండలేదు. where is the * to this picture యీ పటానికి జతగా వుండే పటము యెక్కడ. small book సంగ్రహమైన గ్రంధము. the * on board ship చిన్న నిచ్చెన.

Companionable, *adj.* సహవాస యోగ్యమైన.

Companionship, *n. s.* సహవాసము.

Company, cum′pa-ny, *n. s.* of persons జనము, గుంపు, సమూహము. I am always glad to be in his * అతనితో కూడా వుండడము నాకు యెప్పుడున్ను సంతోషము. he keeps bad * దుర్మార్గసహవాసము చేస్తున్నాడు. assembly సభ, సభికులు. or guests విందుకు వచ్చినవాండ్లు. he sees much * అడుగడుగుకు విందులు చేస్తాడు. persons accompanying కూడావచ్చే జనము. she came in * with him వాడితోకూడా వచ్చినది, వాణ్ని వెంబడించి వచ్చినది. they came in * వాండ్లంతా కూడా వచ్చినారు. In trade కోఠి, పాలివాపులు. a trading * పాలి వర్తకులు. The East India Company ఈష్టుయిండియాసభ. యిండియా దేశమును యేలే వర్తకుల సభ. వీండ్లు వర్తకమును మానుకొనిన్ని ఆపేరు పోలేదు. a * in a regiment పటాలములో ఒక కుంఫిని. the Steam * &c. వాడకు పొగ సామగ్రి సిద్ధముచేసే వర్తకుల సభ. they keep him *; or they keep * with him వాండ్లు వాడితోకూడా వుంటారు, వాండ్లు వాడితోకూడా సహవాసము చేస్తారు. To bear him * అతనితో సహవాసముగా వుండుట.

Comparable, com′par-able, *adj.* ఉపమానము చేయతగ్గ, పోల్చతగ్గ, తుల్యమైన, సమానమైన.

Comparative, com-par′a-tive, *adj.* తారతమ్యము చెప్పిన మేలైన, కంటే మేలైన, కంటేమించిన, తరమైన. the *; or the * degree తరప్రత్యయము. according to their * ages వారివారి వయస్సు తారతమ్య ప్రకారము. by its * excellence కడమవాటికంటే యోగ్యమైనందున. during a period of * good health కాస్త వాసిగా వున్నప్పుడు. from its * difficulty కడమవాటికంటే కష్టమైనందున from its * goodness వున్నంతలో మేలైనందున. from its * height this is called the king of hills అత్యౌన్నత్యమువల్ల యిది అచలేంద్రమనబడుతున్నది. he was a * stranger కడమవాండ్లకంటే వీడు కొత్త.

Comparatively, com-par′a-tive-ly, *adv.* ఇతరాపేక్షయా. వున్నంతలో, కడమ వాటికన్నా, కడమ చూస్తే. he was * a good scholar వున్నంతలో వీడు పండితుడు. this is * modern వున్నంతలో యిది కొత్తది this is * nothing ఇతరాపేక్షయా యిది ఒక సొమ్ముకాదు. I am now * well నాకు మునుపటికంటే యిప్పుడు వొళ్లు కాస్త వాసి. he is now * poor మునుపటికంటే యిప్పుడు దరిద్రుడుగా వున్నాడు. you are now * rich మునుపటికంటే నీవుభాగ్యవంతుడుగా వున్నావు.

To Compare, com-pāre′, *v.a.* పోల్చుట, తారతమ్యము విచారించుట, సరిచూచుట, ముకాబిలా చేసుట. to * a copy with the orginal సంప్రతించుట. In

poetry పోల్చుట, ఉపమించుట. he compared her face to the lily దాని ముఖమును పద్మముతో పోల్చినాడు.

To Compare, com-pāre′, *v.n.* పోలుట, సాటువోట cad I * with him? నేను వాడికిదీటా. సమా సమా, యీాడా.

Compare, com-pāre′, *n.s.* ఉపమ, సమానత్వము. beyond all * అసమానముగా.

Compared to, *adj.* తుల్యమైన, సమానమైన. it may be * to a river యిది యేటితో సమానమనవచ్చును. దీన్ని యేరనవచ్చును. * to him I am poor వాడికి నేనుదరిద్రుడన్ని.

Comparison, com-par′i-sn, *n s.* పోల్చడము, ఉప మించడము, సాదృశ్యము. సరిచూడడము, సంప్ర తించడము. on making a * వాటిని సరిపెట్టి చూడగా. on a * of accounts లెక్కలు సరి చూడగా, లెక్కలు సంప్రతించగా. What * can there be between this and that దీనికిన్ని దాని కిన్ని యేమి సామ్యము, సాటువ, యిది యెక్కడ అది యెక్కడ. beyond all * అసమానముగా. comparisons are odious పోల్చడము అసహ్య కరము. పోల్చపోతే చీదర పుట్టుతున్నది.

Compartment, com-pārt′ment, *n.s.* అర,అంకణము, యిల్లు. In a box గూడు. in a field మడి. in a chess board యిల్లు. in a beehive పొర.

To Compass, cum′pass, *v.a.* చుట్టుకొనుట, ఆవరించు కొనుట. the hills that * the town ఆ వూరును చుట్టుకొనివుండే కొండలు. or to effect సాధించు కొనుట. I cannot *this యిది నాకు అసాధ్యము, యిది నాకు అగోచరము. he could not * the business ఆపనిని సాధించలేదు. the mind of man cannot * the counsels of God దేవుని సంకల్పము మనుష్యులకు అగోచరము. they * sea and land (Matt. xxiii. 15.) సంచరిస్తున్నారు, ప్రదక్షిణము చేస్తున్నారు. A†.

Compass, cum′pass, *n. s.* సూదంటురాయిగుణము గల దిక్కులు చూపే సూదిగల యంత్ర విశేషము, దీన్ని కొంపాసుఅని అంటారు. the circle చక్రము, మండలము, ప్రదక్షిణము, చుట్టూరు, ఆవరణము, యెల్ల. within the * of the garden there are several wells తోట ఆవరణములోగా శానాభావులు వున్నవి. To keep within * హద్దులో వుంచుట, మితములో వుంచుట. you should keep your expenses within * నీవు మితవ్యయము చేయవలసి నది. within the * of man's life మనిషియొక్క ఆయుఃప్రమాణములో. within the * of one year వొక సంవత్సరములోగా. within the * of one hundred yards నూరు గజాలకు లోగా. within the * of the village ఆ వూరి యెల్లకులోగా. a pair of compasses కైవారమనే ఆయుధము. a point of the compass దిక్కు, దిశ, దిన్ని, సముఖా, అని వాడవాండ్లు చెప్పుతున్నారు. or power అధికారము, శక్తి, యోగ్యత. mysticism is quite beyond my * యోగశాస్త్రము నా శక్తికి మించినది, నాకు అసాధ్యము. the points of the * అష్ట దిక్కులు. they are thus named: N. కుబేర. NE. ఈశాన్య. E. ఇంద్ర. SE. అగ్ని. S. యమ. SW. నైరుతి. W. వరుణ. NW. వా యువు.

Compassion, com-pash′on, *n. s.* కనికరము, జాలి, పరితాపము, దయ.

Compassionate, com-pash′on-āte, *adj.* జాలిపడే, పరితాప పడే, విశ్వాసముగల, దయాళువైన.

To Compassionate, com-pash′on-āte. *v.a.* జాలి పడుట, పరితాపపడుట, కరుణించుట.

Compatibility, com-pat-i-bil′i-ty, *n.s.* సంబంధము, సాంగత్యము, సందర్భము, పొందిక. I do not see the * of his paying his debts and living in such luxury వాడి జంభానికిన్ని అప్పులు చెల్లించ డానకున్ను సంబంధము యెంతమాత్రము కనుపడ లేదు.

Compatible, com-pat′i-ble. *adj.* సంగతమైన, అను కూలమైన, తగిన, తగ్గ. It is * with both suppositions అది వుభయథా అనుకూలముగా వున్నది.

Compatriot, com-pā′tri-ot, *n. s.* స్వదేశస్థుడు. He and I were compatriots వాడు నేను వొక దేశ స్థులము.

Compeer, com-pēr′, *n.s.* సముడు, తనతో సమాన మైనవాడు, సహపాఠి.

To Compel, com-pel′, *v.a.* నిర్బంధించుట, బలవంత ము చేసుట. they compelled him to sign it వాడిన్ని చేవ్రాలు చెయ్యమని బలవంతము చేసినారు. I was compelled to go నేను పోవలసి వచ్చినది. I was compelled to ask him నేను అతణ్ని అడగ వలసి వచ్చినది.

Compendious, com-pend'yus. *adj.* సంక్షేపమైన, సంగ్రహమైన. a * grammar వ్యాకరణ సంగ్రహము.

Compendiously, *adv.* సంక్షేపముగా, సంగ్రహముగా, కొంచముగా, టూకీగా.

Compendiousness, *n. s.* సంక్షేపము, సంగ్రహము.

Compendium, com-pend'yum, *n.s.* సంగ్రహము, సంక్షేపము.

To Compensate for, *v.n.* ప్రతిచేసుట, ప్రతికారము చేసుట, యీడు చేసుట, వడ్డ నష్టమునకు చెల్లు యిచ్చుట. Its utility will * for its difficulty ప్రయాసకు తగిన ఫలము కలుగును. this compensates for the labour యిందువల్ల ప్రయాసకు తగిన ఫలము కలుగుతున్నది.

Compensating, *adj.* చెల్లుఅయ్యే, వడ్డ నష్టమునకు చెల్లు అయ్యే, యీడు అయ్యే, తగిన.

Compensation, com-pen-sā'shon, *n. s.* చెల్లు, వడ్డ నష్టమునకు చెల్లు, యీడు, బదులు. (H.) బహుమానము.

To Compete, *v.a.* పోరాడుట, ఊడాడుట. antelopes * with the wind in speed జింకలు వేగములో వాయువును తిరస్కరిస్తున్నవి.

Competence, com'pe-tence, **Competency,** com'pe-tenc-y, *n.s.* అర్హత, యోగ్యత. he attained a moderate * వానికి కొంచెముద్దు కూడినది.

Competent, com'pe-tent, *adj.* అర్హమైన, యోగ్యమైన, తగిన, యథోచితమైన, చాలిన, చాలినంత, కావలసినంత. Is it * to him to do so అట్లా చేయడము వాడికి యోగ్యమా. he is not * to this దీనికి వాడు యోగ్యుడుకాడు, తగడు. he has a * knowledge of the language ఆభాషలో వాడికి యథోచితజ్ఞానము వున్నది.

Competently, com'pe-tent-ly, *adv.* యథోచితముగా, తగుమాత్రముగా, బాగా, చాలా.

Competition, com-pe-tish'on, *n.s.* పోటి. he entered into * with them వాండ్లకు పోటిచేసినాడు. when two duties enter into *, we must consider which is most important రెండు పనులు వచ్చి తగులుకొన్నప్పుడు అందులో యేదిముఖ్యమో విచారించవలసినది.

Competitor, com-pet'i-tor, *n.s.* పోటి చేసేవాడు. they were competitors for her hand దాన్ని పెండ్లి చేసుకోవలెనని వాండ్లు పోటి చేసినారు; దాన్ని పెండ్లి ఆడడానకు నేనంటే నేనని వయిబడ్డారు.

Compilation, com-pi-lā'shon, *n. s.* సంగ్రహము, రచన, అయాగ్రంథములలోనుంచి యెత్తి రచించినది. a * of poetry కావ్య సంగ్రహము. a * of verses చాటుశ్లోక పుస్తకము, a * of rules సూత్ర సంగ్రహము, సూత్రమంజరి. during the * of this dictionary యీ నిఘంటు రచిస్తూ వుండగా. a worthless * పనికిమాలిన గ్రంథము, కుకావ్యము.

To Compile, com-pile', *v.a.* సంగ్రహించుట, చేర్చుట, పోగుచేసుట, రచించుట.

Compiled, *adj.* సంగ్రహించిన, పోగుచేసిన, రచించిన, చేసిన.

Compiler, *n. s.* సంగ్రహించేవాడు, రచించేవాడు, గ్రంథకర్త.

Complacence, Complacency, com-plā'cen-cy, *n.s.* ప్రసన్నత, సంతోషము, ఆనందము, ఉల్లాసము. he viewed them with * సంతోషముగా చూచినాడు. self-complacency అహంకారము.

Complacent, com-plā'cent, *adj.* ప్రసన్నమైన, సంతోషమైన, ఉల్లాసమైన. he looked at them with a complacent eye వాండ్లను సంతోషముగా చూచినాడు, అహ్లాదముగా చూచినాడు. self-complacent అహంకరించిన.

Complacently, *adv.* ప్రసన్నముగా, సంతోషముగా, ఉల్లాసముగా. self * అహంకరించి, అహంకారముగా.

To Complain, com-plān', *v.n.* మొరపెట్టుట, ఫిర్యాదు చేసుట, (H). he is always complaining of his ill luck వాడు యెప్పుడున్ను తన దౌర్భాగ్యమునుగురించి యేడుస్తూ వుంటాడు. the child is complaining బిడ్డకు వొళ్లు కుదురులేదు. he is always complaining వాడికి యెప్పుడున్ను రోగము. I have no reason to * of his conduct వాడు చేసినది అన్యాయ మనరాదు. he complains of head-ache and fever వాడికి తలనొప్పి జ్వరము వచ్చినదట. he complained against me to the police నామీద పోలీసులో ఫిర్యాదు చేసినాడు. they * of thirst వాండ్లకు దాహమౌతుందట.

Complainant, com-plān'ant, *n.s.* వాది, ఫిర్యాదీగాడు. ఫిర్యాది (H).

Complainer, *n.s.* మొరపెట్టుకొనేవాడు.

Complaint, com-plānt', *n. s.* or petition or charge మొర, ఫిర్యాదు (H). or illness వ్యాధి, రోగము.

Complaisance, com-plā-ṡanće', *n. s.* kindness, friendliness ఉపచారము, మర్యాద, వినయము, నమ్రత. he had the * to explain it దయచేసి అర్థము చెప్పినాడు, అనుగ్రహించి అర్థము చెప్పినాడు.

Complaisant, com-plā-ṡant', *adj.* ఉపచారమైన, మర్యాదగల, వినయముగల, నమ్రతయైన.

Complaisantly, *adv.* ఉపచారముగా, మర్యాదగా, వినయముగా, నమ్రతగా.

Compleat, Complete com-plēte', *adj.* సంపూర్తియైన, సంపూర్ణమైన, నెరవేరిన, ముగిసిన.

Complement, com'plė-ment, *n. s.* fullness పూర్తి, సంపూర్ణత. In mathematics, the * of an arc కోటి. In this regiment there are ten men short of the * యీ రిజిమెంటు పూర్తికావడానకు పదిమంది తక్కువగా వున్నారు. the * is a thousand వెయ్యి అయితే సంపూర్ణము. all the regiments are short of their * ప్రతిపటాలములో నున్న నియతమంది తక్కువ.

Complete, com-plēte', *adj.* సంపూర్ణమైన, పూర్తియైన, నెరవేరిన, ముగిసిన. Is it * అదిసంపూర్ణముగా వున్నదా?

To Complete, com-plēte', *v. a.* to accomplish సంపూర్ణముచేసుట, సమాప్తిచేసుట, ముగించుట, నెరవేర్చుట, తీర్చుట, కడచేయుట.

Completed, *adj.* సంపూర్ణమైన, సమాప్తమైన, తీరిన, ముగిసిన.

Completely, *adv.* పూర్తిగా, సంపూర్ణముగా, సమాప్తిగా, కడవెళ్లా, యావత్తు, తీర్తిగా.

Completeness, *n s.* పూర్తి, సంపూర్ణత. from the * of this account యీ లెక్కలో ఒకటిన్ని లోపము లేదుగనుక.

Completion, com-plē'shon, *n.s.* సంపూర్ణత, ముగియడము, నెరవేరడము, తీరడము, సమాప్తికావడము. this prevented the * of the work యిందువల్ల ఆపని సమాప్తికాలేదు. before the * of the cure తీరా స్వస్థము కాకమునుపు.

Complex, com'plex, *adj.* Not simple చిక్కుగావుండే, జటిలమైన, అస్పష్టమైన, క్లిష్టమైన.

Complexion, com-plekṡh'on, *n. s.* ముఖచాయ, ముఖకాంతి. a man of fair * తెల్లటి మనిషి. a man of dark * నల్లటిమనిషి. or constitution స్వభావము. a bilious * పైత్యప్రకృతి. a phlegmatic * శ్లేష్మప్రకృతి. from the * of affairs కార్యగతి చూస్తే.

Complexity, Complexness, *n.s.* చిక్కు, వికారము.

Compliance, com-plī'anće, *n. s.* అంగీకారము, సమ్మతి, ఒప్పుకోవడము. this prevented his * యిందువల్ల వాడు ఒప్పుకోలేదు. from his easy * వాడు తక్షణము ఒప్పుకొన్నందున. In * with your wishes తమ అభిప్రాయము చొప్పున, మీరు కోరిన ప్రకారము.

Compliant, com-plī'ant, *adj.* సులభుడైన, విధేయుడైన. a * simpleton యెత్తువారి చేతిబిడ్డ, యెవరు యెట్లా అడిస్తే అట్లా ఆడెవాడు.

Complicate, com'pli-cāte, *adj.* చిక్కైన, క్లిష్టమైన, సంకరమైన. a * disease ద్వంద్వ రోగము.

Complicated, *adj* చిక్కైన, క్లిష్టమైన, సంకటమైన, సంకరముగా వుండె. a * disease ద్వంద్వరోగము, సంకరవ్యాధి.

Complication, com-pli-cā'shon, *n.s.* చిక్కు, క్లిష్టము, కలత, సంకరము. a * of diseases పన్నిపాతము, ద్వంద్వ రోగము. a * of crimes పాపముల పుట్ట. a * of blunders తప్పుల తడక.

Compliment, com'pli-ment, *n. s.* ఉపచారోక్తి, మృదువచనము, ప్రియోక్తి, ప్రియభాషణము, వందనము, దండము, సలాము, ఆశీర్వచనము. you pay me a * పూరితే తమరు దయచేత కలవు యిస్తారు. with my compliments నా సలాములు చెప్పి. compliments of condolence దుఃఖోపశమనమైనమాటలు, ఉపచారము చెప్పడము. compliments of congratulation శుభవార్తలు. he presented his compliments దండము పెట్టినాడు, సలాము చేసినాడు. these are mere compliments వట్టి ముఖప్రీతి మాటలు. empty compliments శుష్కోపచారములు, ముఖప్రీతిమాటలు. at the beginning of a Hindu letter వక్కణ. We assert that the Hindus have no sense of shame: they return the compliment by saying we have no modesty at all మనము హిందువులకు సిగ్గులేదంటే మనకే సిగ్గులేదని అదేమర్యాద చేస్తారు, In compliment to your brother I will not punish you మీ యన్ననుచూచి నిన్ను శిక్షించక విడిచిపెట్టినాను. in * to your youth నీ వయస్సు

విచారించి, నీ వయస్సును చూచి. in * to your learning నీ విద్య చూచి. by way of * ఉపచారముగా. as a * గౌరవముగా.

To Compliment, com'pli-ment, *v.a.* ఉపచరించుట. in words ప్రియోక్తులు చెప్పుట. by acts ఉపచారములు చేసుట. or to praise స్తుతించుట. మెచ్చుకొనుట. the magistrate * ed me with a chair అధికారి నాకు కురిచి యిచ్చి మర్యాద చేసినాడు. I cannot * these people upon their probity వాండ్ల పెద్దమనిషితనమును గురించి ప్రస్తావము చేయడము యెందుకు, అనగా పెద్దమనుష్యులు కారు. I cannot * her on her beauty but she is a very good woman ఆమె అందము వడివుండనీ గాని మెట్టుకు ఆమె మహాయోగ్యురాలు.

Complimentary, *adj.* ఉపచారమైన. * phrases ఉపచారోక్తులు. * enquiries కుశలప్రశ్నలు.

Complines, *n.s.* కడపటి పూజ, యిది రోమను కాతో లిక్కువారి మాట.

To Complot, com-plot', *v.a.* దురాలోచన చేసుట, కుట్రచేయుట, కృత్రిమము చేయుట, కుయుక్తి చేయుట.

Complot, com'plot, *n.s.* దురాలోచన, కుట్ర, కృత్రిమము, కుయుక్తి.

To Comply with, *v.a.* సమ్మతించుట, ఒప్పుకొనుట, అంగీకరించుట. he complied with this యిందుకు సమ్మతించినాడు.

Complyer, *n.s.* అనుకూలముగా నడుచుకొనే వాడు, ఉచితజ్ఞుడు. a * with the times కాలోచితముగా నడుచుకొనేవాడు.

Component, com-pō'nent, *adj.* అవయవముగా వుండే, చేరివుండె, కూడివుండె, అంశీభూతమైన. * part కలిసివుండె అంశము, భాగము. he separated it into its * parts కలిసివుండిన వాటిని వేరే వేరేగా విభజించినాడు. charcoal is a * part in gun-powder తుపాకి మందులో బొగ్గుకూడా కలుస్తుంది, బొగ్గుకూడా కలిసిన ద్రవ్యము. in grammar ప్రత్యయము.

To Comport with, *v.a.* సరిపడుట, అనుకూలించుట, తగుట, ఒప్పుట.

Comportment, com-pōrt'ment, *n.s.* నడక.

To Compose, com-pōze', *v.a.* to make or form చేయుట, కల్పించుట, యేర్పరచుట, కుదిరించుట, రచించుట, కట్టుట. the crow *s her nest of sticks కాకులు పుల్లలతో గూండ్లు కట్టుకొంటవి. he * ed a basket of bulrushes తుంగతో వొక గంప అల్లినాడు. he * ed a council of four priests నలుగురు గురువులను ఆలోచన సభగా యేర్పరచినాడు. four priests * the council నలుగురు గురువులు ఆలోచన కర్తలుగా యేర్పడివున్నారు. or to compound కూర్చుట, చేర్చుట. to * in printing అక్షరాలు కూర్చుట, జోడించుట. in music స్వరకల్పన చేసుట. he mixed these four things to * the medicine యీ నాలుగువస్తువులు కలిపి ఆ మందు చేసినాడు he * ed a poem ఒక కావ్యము చెప్పినాడు. these * his family వాడికి వుండే సంసారము వీండ్లే. or to calm or quiet శాంతపరచుట. అణుచుట. * yourself భయపడవద్దు, ధైర్యము తెచ్చుకో, కోపము చాలించుకో, శాంతము తెచ్చుకో. he * ed her fears దాని భయమును నివారణము చేసినాడు. these words composed her grief యీ మాటలవల్ల దానికి దుఃఖోపశమనమైనది. to * a quarrel రాజీ చేసుట, సఖ్యపరచుట, సమాధానము చేసుట.

Composed, *adj.* made or formed చేసిన, కల్పించిన, రచించిన, కూర్చిన. this book is * of paper and leather యీ పుస్తకము కాకితముతోనున్ను తోలుతోనున్ను చేయబడి వున్నది. cloth is * of cotton గుడ్డ పత్తితో చేయబడుతున్నది. * of gems రత్నమయమైన. * of grass తృణమయమైన. or calmed ఉపశమించిన, శాంతమైన. a * heart నెమ్మది, శాంతమైన హృదయము. he meditated with a * heart నెమ్మదిగా ఆలోచించినాడు.

Composedly, *adv.* శాంతముగా, నిమ్మళముగా.

Composedness, *n. s.* శాంతము, శమనము, నిమ్మళము.

Composer, com-pōz'ĕr, *n.s.* చేసేవాడు, రచించేవాడు, గ్రంథకారుడు, కవి, పదాలు, దరువులు మొదలైన కవిత్వము చెప్పేవాడు.

Composite, com-poz'ite, *adj.* శిల్పశాస్త్రమందు అయిదు విధములు స్తంభములు గలవు వాటిలో అయిదో విధమైన. a pillar of the * order అయిదోతరహాగా వుండే స్తంభము.

Composition, com-pō-zish'on, *n.s.* mixture మిశ్రమము, మేళనము, మిశ్రితమైన వస్తువు. a medical * నానా వస్తువులు కలిపినమందు. honey enters into the * of this medicine యీ మందులో

చేసే కలుస్తుంది. or writing రచన, కవనము, కవిత్వము. this is the * of a real poet యిది సాక్షాత్కవికృతము. whose * is this? యిది యెవరు రచించినది. a * in prose వచనకావ్యము. in * with the verb క్రియాపదముతో కూడా. a * in verse పద్యకావ్యము. or compact రాజీ, సమాధానము or union చేరిక. this word "*pre*" is only used in * ప్ర, అనే ఉపసర్గ ఒక మాటతో సంయోగము గానే ప్రయోగించ బడుతున్నది. in * with కూడా, చేర్చి.

Compositer, com-poz'i-tor, *n. s.* అచ్చు అక్షరాలు కూర్చే పనివాడు.

Compos-mentis, *adj.* స్థిరబుద్ధిగల. when he was * వాడు స్థిరబుద్ధిగా వుండినప్పుడు. non-compos వెర్రి, చలచిత్తుడు

Compost, com'pōst, *n.s.* యెరువు, పెంట.

Composure, com-pō'zhūre, *n.s.* శాంతము, ఉపశమనము, తాలిమి, నెమ్మది, అమరిక, వోపిక.

Compotation, com-pō-tā'shon, *n.s.* కూడా తాగడము.

To Compound, com-pound', *v.a.* కలుపుట, మిశ్రమము చేసుట, కూర్చుట, కలియమూరుట. or to settle amicably రాజీ చేసుట, సమాధానము చేసుట. he *ed their difference వారి కలతను సమాధాన పరచినాడు. to * a felony or to * for a felony దొంగకు లంచమిచ్చి పోయినసొమ్మును రాబట్టుకొనుట.

To Compound, com'pound, *v.n.* రాజీపడుట, సమాధానమౌట.

Compound, com'pound, *adj.* కలిసిన, మిశ్రమమైన. a * phrase సమాసపదము. * metal మిశ్రితమైన లోహము, అనగా యిత్తడి, కంచు, సత్తువగైరా. * interest వడ్డీకి వడ్డీ.

Compound, com'pound, *n.s.* that which is mixed మిశ్రిత వస్తువు, కలిసిన పదార్థము. or liquor కలపడమైన సారాయి. pudding is a * of rice, milk and sugar పాయసము, బియ్యము, పాలు, శర్కర, వీట్లతో మిశ్రమమైనది. that man is a strange compound of wisdom and folly వాడు వొక విచిత్రమైన మనిషి. yard, enclosure, (an Indian word from the Malay *Campong*) యింటి ఆవరణము, ఆయకట్టు, పెరడు.

Compounded, *adj.* మిశ్రమమైన. this medicine is * of mercury and opium యీ మందులో పాదరసమున్ను నల్లమందున్ను కలిసి వున్నది.

To Comprehend, com-prē-hend', *v. a.* to understand గ్రహించుట, తెలుసుకొనుట, ఆకళింపు చేసుకొనుట. I dont * it అది నాకు బోధకాలేదు. అది నాకు అర్థము కాలేదు. or to contain కలిగివుండుట, అడగి వుండుట, యిమిడి వుండుట. this house comprehends a school and a shop యీ యింటిలో పల్లెకూటమున్ను అంగడిన్ని కూడా వున్నది. this district comprehends two hundred villages యీ తాలూకాలో యిన్నూరు గ్రామములు వున్నవి. this dictionary *s a grammar యీ డిక్షనేరిలో వ్యాకరణముకూడా వున్నది. the light shone in the darkness and the darkness *ed it not వెలుతురు చీకటిలో ప్రకాశించినది గాని చీకటి వెలుతురును గ్రహించలేదు, అనగా వెలుతురుకు యెడము యివ్వలేదు, (నజగ్రాహ SNT.)

Comprehended, *adj.* గ్రాహ్యమైన, తెలిసిన, అవగాహమైన, కలిగిన, చేరిన. his style is easily comprehended అతనిపాకము సులభముగా గ్రాహ్యమౌతున్నది, తెలుస్తున్నది.

Comprehensible, com-prē-hen'si-ble, *adj.* గ్రాహ్యమయ్యే, గోచరమయ్యే, తెలుసుకోతగిన. this is not * యిది అర్థమయ్యేది కాదు.

Comprehension, com-prē-hen'shon, *n.s.* understanding గ్రాహ్యము, తెలియడము, ఆకళింపు, అవగాహనము. this passes my * యిది నాకు అవగాహనమయ్యేది కాదు, అర్థమయ్యేది కాదు. that's quite beyond my * అది నాకు యెంతమాత్రము అవగాహనము కాలేదు.

Comprehensive, com-prē-hen'sive, *adj.* విశాలమైన, విస్తారమైన, ఘనమైన.

Comprehensively, *adv.* విశాలముగా, విస్తారముగా, ఘనముగా.

To Compress, com-press', *v.a.* అణుచుట, యిముడ్చుట, కుంచించుట, సంగ్రహము చేసుట. he compressed one hundred rules in one chapter నూరు సూత్రములను వొక అధ్యాయములో యిమిడ్చినాడు. he *ed all this story in one verse ఆ కథనంతా వొక శ్లోకములో యిమిడ్చినాడు.

Compress, com'press, *n.s.* గాయముమీద కట్టేగుడ్డ.

Compressible, com-press'i-ble, *adj.* యిమిడే. యిమిడ్చతగ్గ.

Compression, com-presh'on, *n.s.* అణుకువ, యిమిడిక. after * the cotton is weighed యిమిడ్చి కట్టినతరువాత దూదిని తూనిక వేస్తారు. compression of style సంక్షేపముగా చెప్పడము. సంగ్రహముగా చెప్పడము.

To Comprise, com-prize', *v.a.* కలిగి వుండుట. this paper comprises three accounts యీ దస్తావేజులో మూడు లెక్కలు కలవు, వున్నవి. His estate *s two villages and a lake వాని ఆస్తిలో రెండు గ్రామములున్ను వొక చెరువున్ను చేరివున్నవి. See Comprehend and Contain.

Comprised, *adj.* కలిగిన, యిమిడిన. items that are * in these accounts యీ లెక్కలో వుండేపద్దులు.

Comprising, *adj.* గల.

Compromise, com'pró-mīze, *n.s.* రాజీ, సమాధానము.

To Compromise, com'pró-mīze, *v.a.* రాజీచేసుట, సమాధానము చేసుట, పరిష్కరించుట. they compromised the matter ఆ సంగతిని రాజీచేసినారు. or to peril హానిచేసుట, అపాయము చేసుట. he *ed himself in this business యీ పనిలో తనకు హానితెచ్చుకొన్నాడు, యీ పనిలో మోసపోయినాడు. in this business my brother *ed me యీ పనిలో మా అన్నవల్ల మోసపోతిని. do not * yourself మోసపోవద్దు సుమీ. to avoid compromising you I did this నీకు హానిరాకుండా దీన్ని చేసినాను. in this business he *ed his character very much యీ పనిలో వాడిపేరుకు నిండా తక్కువ వచ్చినది. you have compromised me very much in this business యీ పనిలో నీ వల్ల నాకు నిండా హాని వచ్చినది. he was sadly *ed in this affair యిందులో వాడికి చెడ్డ తక్కువ వచ్చినది, చెడ్డ నష్టము వచ్చినది.

Compter, *n. s.* a prison లండనులో వుండే జెయిల్ఖానా పేరు.

Compting, See Counting.

Compting house, *n.s.* See Counting house.

Comptroll, See Contorl.

Comptroller, con-trōl'lĕr, *n.s.* See Controller.

Compulsatory, com-pul'sá-tor-y, *adj.* అవార్యమైన, అప్రతిహతమైన, బలాత్కారమైన, నిర్బంధమైన, ప్రబలమైన. this order is * అడ్డము అడకూడని వుత్తరవు.

Compulsion, com pul'shon, *n.s* బలవంతము, బలాత్కారము. నిర్బంధము.

Compulsive, com-pul'sive, **Compulsory,** com-pul'só-ry, *adj.* బలవంతమైన, బలాత్కారమైన, నిర్బంధమైన.

Compunction, com-pungc'shon, *n.s.* పశ్చాత్తాపము, యేల చేస్తినని చింతపడడము, పరితాపము, అనుతాపము, ఖేదము. వ్యాకులము.

Compunctious, com-pungc'shus, *adj.* పశ్చాత్తాపముగల, పరితాపముగల. * visitings పశ్చాత్తాపము, పరితాపము.

Compurgator, *n.s* ఉపసాక్షి. ఉత్తరసాక్షి. మంచి నడతను గురించిన సాక్షి. నేరస్థుడు కోరుకొన్న సాక్షి.

Computable, com-pūt'a-ble, *adj* గణనీయ్యమైన, యెంచతగ్గ.

Computation, com-pú-tā'shon, *n.s.* యెన్నిక, లెక్క, సంఖ్య, మతింపు. according to my * నాకు తోచినప్రకారము. నేను యెంచినదేమంటే.

To Compute, com-pūte', *v.a.* లెక్కపెట్టుట, యెంచుట, మతించుట.

Comrade, cum'rāde, *n. s.* కూడావుండేవాడు, సహవాసి. యిది దమ్ముడువాండ్ల మాటలు, యిప్పట్లో చెల్లదు. one of my comrades నా వాండ్లలో వొకడు. he told his comrades తనతోటిపాటి సోదరులతో చెప్పుకొన్నాడు. Comrades! listen to me వినండి తమ్ములారా.

To Con, con, *v a.* వల్లించుట. గట్టిచేయుట.

Con-amore, *adv.* వ్యామోహపడి అత్యాశగా, బహు అభిలాషగా యిది. Italian భాషాశబ్దము.

Concatenated, *adj.* పరంపరగా వుండే. అనుక్రమణికగా వుండే. మాలికగా కోయించిన. గొలుసుగా కూర్చినట్టు,ఒకటివెంబడి ఒకటి తగిలించిన యిది లెక్క, వర్ణన, ఉదాహరణ. వీట్లనుగురించిన మాట. a * description అనుక్రమణికగా చేసినవర్ణనము.

Concantenation, con-cat-é-nā'shon, *n. s.* వరస, మాలిక, అనుక్రమణిక, పరంపర. from * of circumstances సంభవించినవనుల క్రమమున, కార్యక్రమేణ. a * of idea భావక్రమము. అసగా సంస్కారము. ఒకటిమీద ఒకటి తోచడము. in * పరంపరగా, వరసగా, ఒకటిమీద ఒకటి.

Concave, cong'cāve, *adj.* తొర్లించని కుంకాయచిప్ప వలె అడోళపాటుపల్లముగా వుండే. ప్రమిదవలెపల్లపాటుగా వుండే. ప్రమిదయొక్కలోని పల్లమును. concave అని అంటారు, దానియొక్క బయటిపుబ్బును convex అని అంటారు. the concave of heaven ఆకాశము.

Concavity, con-cav'i-ty, *n s.* పలము. చొట్ట. సొట్ట. the poison lies in the * of the snake's tooth పాముయొక్క పంటినడిమి పల్లములో విషము వుంటున్నది.

To Conceal, con-ćēl', *v.a.* దాచుట. మరుగుచేసుట. he concealed himself దాగినాడు.

Concealed, *adj.* దాగిన, మరుగైన, అగుపడని. బయటపడని. It was * by the box పెట్టెచాటున వుండినది.

Concealment, con-ćēl'ment, *n.s.* దాచడము. మరుగు. చాటు. దాగేస్థలము. he kept it in * దాన్ని దాచిపెట్టినాడు. they are in * దాగి వున్నారు.

To Concede, con-ćēde', *v.a.* to admit ఒప్పుట. సమ్మతించు. అంగీకరించుట, అనుకూలించుట, మెచ్చుట. to grant or make over ఒప్పగించుట. విడిచిపెట్టుట. I * this సరే దీన్ని ఒప్పుకొన్నాను.

Conceite, con-ćēt', *n.s.* Fancy తలంపు. యెన్నిక. conception or idea అభిప్రాయము, తాత్పర్యము, or *vanity* (this word is quite different from *pride*) అహంకారము, దుర్గర్వము, బోర్ల పాటు, తలకిందులుపాటు. he is out of * with the house ఆ యింటిమీద వాడికి అసహ్యము పుట్టింది.

To Conceit, con-ćēt', *v.a.* or suppose తలచుట. యెంచుకొనుట. యిది ప్రాచీనకట్టడము యిప్పుడు చెల్లదు

Conceited, con-ćēt'ed, *adj.* అహంకరించిన బోర్లపడె. తలకిందలుపడే. a * man అహంకారి, బోర్లపడేవాడు.

Conceitedly, *adv.* అహంకారముగా. బోర్లపాటుగా.

Conceitedness, *n.s.* అహంకారము. గర్వము.

Conceivable, con-ćēv'a-ble, *adj.* యెంచతగ్గమైన. తలచతగ్గమైన. ఊహ్యమైన. See Inconceivable.

To Conceive, con-ćēve', *v.a.* to comprehend కనుక్కొనుట, తెలుసుకొనుట. or to imagine భావించుట, ఊహించుట, తలచుట, యెంచుకొనుట. I conceived it was wood అది కొయ్య అనుకొన్నాను. to admit in the womb గర్భంధరించుట. she *ed a child అది గర్భమైనది. to * hatred అసహించుట. to * love మోహించుట. to * mischief ద్రోహము తలచుట. he *ed displeasure against them వాండ్లమీద వాడికి అయానము పుట్టినది.

To Conceive, con-ćēve', *v. n.* తలచుట, తోచుట, కడుపుతో వుండుట. I conceived so నాకు అట్లా తోస్తున్నది. Before she *ed అది గర్భము కాక మునుపు.

Conceived, *adj.* భావించిన, ఊహించిన, తలచిన, గర్భము ధరించిన. a letter * in harsh terms క్రూరమైన మాటలుగల జాబు. after he was * in the womb అతడు తల్లి గర్భమందు పడ్డతరువాత. * in sin పాప సంభవుడైన.

To Concentrate, con-ćen'trāte, *v.a.* కూర్చుట. నడిమికి కూర్చుట, ఒకచోట కూర్చుట. he concentrated his forces upon this village నాలుగుతట్లును వుండే సేనను ఆ వూర్లో ఒకటిగా కూర్చినాడు. to concentrate the essence ద్రవ్యతీసుట. తైలము తీయుట. It is necessary to * your attention upon the work నాలుగుతట్ల పోనియ్యకుండా నీ మనసునంతా దానిమీద పెట్టవలసినది.

Concentrated, *adj.* నడమకూడిన. * thought తదేకధ్యానము, ఏకచింత. * spirit నికరముగా తీసిన ద్రవ్యతి.

Concentration, *n.s.* నడమ చేరడము, ఒకటిగా కూడడము. * of thoughts తదేకధ్యానము, ఏకచింత.

To Concentre, con-ćen'tĕr, *v. a* See To Concentrate.

Concentric, con-ćen'tric. *adj.* ఒండే చక్రముయొక్క ఒకేనవలె నాలుగుతట్లనుంచి నడిమికిచేరే. seven * circles ఒకటిలో ఒకటిగా వుండె సప్త కుండలములు, యేడుగర్లు. * circles on the thumb పెద్దవేలిలో వుండె చక్రములు.

Conception, con-ćep'shon, *n.s.* (in the womb.) గర్భమందు పడడము. (notion) యెన్నిక, తలంపు. I had no * of this or it is quite beyond my * యిది నాకు యెంతమాత్రము తోచలేదు.

Concern, con-ćern', *n.s.* or connection సంబంధము, నిమిత్తము, అక్కర. or affair వ్యాపారము, వ్యవహారము, పని, జోలి. this is no * of yours యిది నీ జోలికాదు, నీ పనికాదు, యిది నీకు నిమిత్తము

లేదు. or regret చింత, వ్యాకులము. or regard దయ.

To Concern, con-cern', *v.a.* to relate to సంబంధించుట. to affect with వ్యసనపడుట. It concerns me to hear of this యిది వినగా నాకు చింతగా వున్నది. this does not * you యిది నీకు సంబంధము లేదు, యిదినీకు పనికాదు. he was *ed in the theft ఆ దొంగపనిలో వాడున్ను కలిసినాడు. Be it known to all whom it may * యిది యెవరికి అక్కరో వాండ్లకు తెలియవలసినది. this concerns every one యిది అందరికిన్ని కావలసినది, అందరికిన్ని అక్కర పట్టినది. he *ed himself in the business ఆ పనికి వాడున్ను పూను కొన్నాడు. as far as I am *ed there is no difficulty నావల్ల ఒక తొందర అక్కరలేదు, నావల్ల అయితే అడ్డి లేదు. It *s him nearly అది వాడికి అతిముఖ్యము, యిదే వాడికి ప్రాణపదము. that does not * me అది నాతోలికాదు. why should you * yourself in this business దీన్ని యెందుకు యెత్తి నీతల మీద వేసుకొంటావు. why do you * yourself about his family వాడి సముసారము యొక్క యేడ్పు నీకేమి. this *s the school యిది పల్లి కూటముతో చేరినది.

Concerning, con-cern'ing, *prep.* గురించి, విషయమై, నిమిత్తము. * me నన్నుగురించి.

To Concert, con-cert', *v.a.* to plan ఆలోచన చేసుకొనుట, బందుకట్టు చేసుకొనుట, యేర్పాటు చేసుకొనుట. they *ed a marriage ఒక పెండ్లిని కుదిరించినారు.

Concert, con'cert, *n.s.* బందుకట్టు, సమ్మతి, యుక్తి, ఆలోచన. of music మేళము. they acted in * వాండ్లు బందుకట్టుగా ప్రవర్తించినారు, వారికి వీరికి వుండె యోచన ఒకటే. he acted in * with them వారికి లోబడి నడుచుకొన్నాడు. they wept in * వాండ్లందరు కూడి యేడ్చినారు.

Concerted, *adj.* యోచించుకొన్న, కల్పించుకొన్న.

Concession, cen-sesh'on, *n.s.* సమ్మతి, అంగీకారము. to make concessions ఒప్పుకొనుట. he made many concessions కొన్ని మాటలు ఒప్పుకొన్నాడు, కొన్నిటిని అంగీకరించినాడు.

Conch, conge, *n.s.* శంఖము, కంబు.

Conchoidal, *adj.* శంఖాకారమైన, కోరుగా వుండే, కూచిగా వుండే.

Conchologist, *n.s.* శంఖశాస్త్రి, శంఖపరీక్ష తెలిసినవాడు.

Conchology, *n.s.* శంఖశాస్త్రము, శంఖపరీక్ష.

To Conciliate, con-cil'yate, *v.a.* to gain సంపాదించుట. to reconcile సఖ్యపరచుట, సమాధాన పరచుట, పొందార్చుట. he conciliated their affection వారి ప్రీతిని సంపాదించుకొన్నాడు. he *ed them వారిని సమాధానము చేసినాడు.

Conciliated, *adj.* or gained సంపాదించిన. సమాధానపరచిన, సఖ్యపరచిన.

Conciliating, *adj.* సరసమైన, హితమైన, శాంతమైన.

Conciliation, con-cil-i-a'shon, *n.s.* సమాధానము, సాంత్వనము, సుహృల్లాభము, బుజ్జగింపు.

Conciliatory, con-cil'ya-tor-y, *adj.* సమాధానము చేసే, సహానము పెట్టే. * measures సామోపాయము.

Concise, con-cise', *adj.* సంక్షిప్తమైన, యిమిడికైన, క్లుప్తమైన.

Concisely, *adv.* సంక్షేపముగా. సంగ్రహముగా, యిమిడికగా, రెండు ముక్కలుగా.

Conciseness, con-cise'ness, *n. s.* సంక్షేపము, సంగ్రహము.

Concision, con-cizh'on, *n. s.* ఛేదనము, కోత, అపచ్ఛేత్తృత్వము. C†, కోపిక్లేశోనాస్తి. A† దుర్మార్గదల్లి ప్రవర్తిసువ వరిగె యెచ్చరికె యాయిరు. K† i.e. evil doers the same meaning is given in the Persian version.

Conclave, cong'clave, *n.s.* ధర్మసభ, అనగా Pope చేరికింది పాదుర్ల సభ.

To Conclude, con-clude', *v. a.* and *v.n.* to end ముగించుట, నెరవేర్చుట, తీర్చుట. before he concluded his letter జాబు ముగించక మునుపే. or to decide తీర్పుచేసుట, నిష్కర్ష చేసుట. they *d the bargain ఆ బేరమును కుదిర్చినారు. they *d a peace రాజీ చేసినారు, సమాధానము చేసినారు, పరచినారు. or to infer భావించుకొనుట, యెంచుకొనుట. I *d that he was dead వాడుచచ్చినాడనుకొంటిని. I * he is gone బహుశా పోయి వుండును. to * (or in conclusion) తుదకు, చివరకు, కడకు.

Concluded, *adj.* ముగిసిన. సమాప్తమైన, తీరిన. See To Conclude.

Concluding, *adj.* కడాపటి. * part ఉత్తర భాగము.

Conclusion, con-clū'zhon, *n. s.* or end ముగింపు. సమాప్తి. when it came to a * ముగిసినప్పుడు, తీరినప్పుడు. or determination తీర్పు. తేరుగడ. పరిష్కారము. తేలిన అభిప్రాయము, సిద్ధాంతము. or inference ఊహ, అనుమానము. in * తుదను, చివర, కడాపట.

Conclusive, con-clū'sive, *adj.* పరిష్కారమైన, ఖట్టి తేరుగడైన, తీరుమానమైన, తీర్చైన. pray look upon this letter as * యీ జాబును తెయ్యిజాబు లుగా విచారించుకోవలసినది.

Conclusively, *adv.* పరిష్కారముగా, తీర్పుగా.

To Concoct, con-coct', *v. a.* or to fabricate కల్పించుట, or to digest జీర్ణము చేసుట, అరిగించుట. in chemistry పక్వము చేసుట, శుద్ధిచేసుట. or to ripen పండబెట్టుట. he *ed a story ఒక కథను కల్పించినాడు.

Concocted, *adj.* పక్వమైన, జీర్ణమైన, పండిన.

Concoction, con-coc'shon. *n.s.* పక్వము. జీర్ణము.

Concomitant, con-com'i-tant, *adj.* and *n. s.* అనుసరించుకొని వుండే కూడా వుండే, విశేషమైన సహజమైన. this had many * advantages దీనితో కూడా యింకా కొన్ని ఫలములు కలవు. poverty was a * of his disease వాడి రోగముతోట పాటు దరిద్రమున్ను వుండినది.

Concord, cong'cord, *n.s.* or union అనుకూలము పొద్దిక, ఐకమత్యము, సమ్మతి. అంగీకారము. they live in * పొద్దికగా వున్నారు. in grammar పొందిక, అన్వయము. false * అనన్వయము. in music ఏకతాళము.

Concordance, con-cōrd'ance *n.s.* సూచి. అకారక్రమముగా వుండే సూచి.

Concourse, cong'corse, *n. s.* గుంపు మూక, సమూహము, ప్రజ.

Concremation, *n.s.* burning of a widow with her husband సహగమనము.

Concrete, cong'crete, *adj.* సంయుక్తమైన, కలిసిన, మిశ్రితమైన. both in the simple and in the * form ఒంటిగానున్ను సంయుక్తముగానున్ను.

Concretion, con-crē'shon, *n.s.* ఘనీభవించిన పదార్థము, అనగా ముత్యము, పుప్పొడి మొదలైనవి.

Concubinage, con-cū'bi-nāge, *n.s.* ఉంచుకోవడము, పెట్టుకోవడము. she lived in * with him అది వాడిదగ్గర చేరి వుండినది one who lives in * ఒకని దగ్గర చేరి వుండేటిది.

Concubine, coug'cū-bīne, *n. s.* వుంచుకొన్న స్త్రీ. పెట్టుకొన్న స్త్రీ, వుంపుడుకత్తె. In Judges XIX, 2, the expression is ఉపపత్నివేశ్యాచారము చేసినది. D†.

Concupiscence, con-cū'pi-sence, *n.s.* or lust గాడు, కామవికారము, ఇంద్రియవశత్వము. మోహము, కుత్సితాభిలాష says ఇంద్రియాణాంవశోద్భవక్. A†.

To Concur, con-cur', *v. n.* ఒప్పుట, సమ్మతించుట, ఉపయోగించుట, అనుకూలించుట. or to join చేరుట, కూడుట కలుసుట.

Concurrence, con-cur'rence, *n. s.* అనుకూలము, సమ్మతి, ఐకమత్యము.

Concurrent, con-cur'rent, *adj.* సమ్మతిగా వుండే, అనుగుణ్యముగా వుండే, అనుకూలమైన. * testimony అనుగుణ్యమైన సాక్షి, అనుకూలమైన సాక్షి, పొందికైన సాక్షి.

Concussion, con-cush'on, *n.s.* దెబ్బ, ఘాతము, ఒకటితో ఒకటి కొట్టుకోవడము. a * of the brain మెదడు అదరడము.

To Condemn, con-dem', *v.a.* to find guilty తప్పు కద్దని విధించుట. they *ed him to death వాణ్ని చంపవలసినదని తీర్పునారు. or to doom to punishment దండనకు అర్హుడని విధించుట. the prisoner was *ed ఆ దొంగకు శిక్షవిధించబడ్డది. or to pronounce unfit కాకనుట, నిషేధించుట పనికి రాదని తీర్చుట, లోపుడు చేసుట. they *ed this దీన్ని పనికిరాదని చెప్పినారు. I * your conduct నీవు చేసినది తప్పు. his friends *ed his false వాడి పిచ్చితనాన్ని గుంచి నలుగురున్ను ఛీ అన్నారు. or to censure దూషించుట. they *ed him వాణ్ని శిక్షించవలసినదని విధించినారు. your own words * you నీ మాటలే నిన్ను నేరస్థుడ్నిగా చేస్తున్నవి. he *ed their accounts వాండ్ల లెక్కలను పనికిరావన్నాడు, నిషేధించినాడు. hath no man *ed thee నిన్నుగురించి యెవరున్ను తీర్పుచెప్పలేదా neither do I * thee నేనున్ను నిన్ను గురించి తీర్పు చెప్పను. In John VIII. 2. దండించుట. A† B† ఆజ్ఞకు లోబడెటట్టు చేయను. G†, K†, విధించుట. P†. దోషయామి. C†. Hukm kardan. N†.

Condemnation, con-dem-nā'shon, *n.s.* దండనావిధి, శిక్షావిధి, పనికిరాదన్న తీర్పు, ఛీవాటు. In James, 5. 12. దండం A† C†; ఆజ్ఞ, F.

Condemnatory, con-dem'na-tor-y, *adj.* నిషేధమైన, దూషణైన. a * letter దూషణజాబు. ఛీవాట్ల జాబు. * classes in a law నిషేధకసూత్రములు.

Condemned, *adj.* తప్పుకద్దని విధించబడ్డ, దండనకు అర్హమని విధించబడ్డ, నిషేధించబడ్డ, తోపుడైన. a * culprit శిక్ష విధించబడ్డ నేరస్థుడు. * horses తోపుడైన గుర్రములు. See To Condemn.

Condensation, con-den-sā'shon *n. s.* ఘనీభవించడము, గట్టికావడము. by * steam becomes water ఆవిరి ఘనీభవించి నీళ్లు అవుతున్నది.

To Condense, con-dense', *v.n.* ఘనీభవించుట, సంగ్రహమౌట, పతంగించుట. steam is * ed into water ఆవిరి నీళ్లు అవుతున్నది.

Condensed, *adj.* ఘనీభవించిన, సంగ్రహమైన. a * narration సంగ్రహము.

To Condescend, con-dē-send', *v.n.* to deign దయచేయుట, అనుగ్రహించుట. * to tell me దయచేసి చెప్పండి. I spoke to him but he did not * to answer నేను మాట్లాడినానుగాని వాడు లొంగి వుత్తరువు చెప్పలేదు, అణిగి వుత్తరవు చెప్పలేదు. to bend or yield లొంగుట, అణుగుట. In Romans XII. 16. * to men of low state, మార్దవంవ్యవహారతః. A†.

Condescending, *adj.* అనుగ్రహించే, దయచేసే, నమ్రతగల, నిగర్వమైన.

Condescendingly, *adv.* నమ్రతగా, నిగర్వముగా, అనుగ్రహముచేసి, దయచేసి.

Condescension, con-dē-sen'shon, *n.s.* నమ్రత, నిగర్వము, అనుగ్రహము, దయ.

Condign, con-dīn' *adj.* తగిన, తగ్గ, యుక్తమైన, న్యాయమైన.

Condignly, *adv.* తగినట్టుగా, న్యాయముగా.

Codiment, con'di-ment, *n. s.* సాధకము, సంభారము, వ్యంజనము.

Condition, con-dish'on, *n. s.* స్థితి, విద్యమానము, అవస్థ, దశ. stipulation ఒడంబడిక, నిబంధన, నియమము. on * that you give this నీవు యిస్తేగా, నీవు యిచ్చేపక్షమందు. or rank in society పరువు. మట్టు. a man of * పెద్దమనిషి. a woman of * ఉత్తమురాలు. ill conditions దుర్మార్గములు. a horse that is in good * బాగాబలిసిన గుర్రము. the bullocks are in bad * యెద్దులు బక్క చిక్కినవి. good conditioned దృఢమైన, గట్టియైన. ill conditioned బక్కైన, బక్క చిక్కిన.

Conditional, con-dish'on-al, *adj.* ఒడంబడికగల, సోపాధికమైన. సనియమమైన. a * sale ఒక ఒడంబడికగల విక్రయము, అనగా ఫలానిపని ఫలాని విధముగా జరిగితే యీ విక్రయము సిద్ధమని అర్థము. in grammar the word if చేత్, స్తే, అయితే, కుంటే, అనగా పోతే, వస్తే, యిస్తే, చేస్తే. మొదలైనవి.

Conditionally, *adv.* ఒడంబడికగా.

To Condole, con-dōle', *v.n,* కూడా యేడ్చుట, ఒకరి దుఃఖమునుచూచి తానున్ను కూడా దుఃఖపడుట, విచారించుట, ఉపచారము చెప్పుట. they went to * with him on his wife's death వాడిపెండ్లాము చచ్చినందుకు వుపచారము చెప్పపోయినారు, విచారించ పోయినారు.

Condolence, con-dōl'ence, *n. s.* కూడా యేడ్వడము, ఉపచారము, విచారించడము.

Condor, *n.s.* a great eagle గూళి, సాళువడేగ.

To Conduce, con-dūce', *a n.* సహాయమౌట, అనుకూలమౌట, ఉపయోగమౌట ఉపబలమౌట. bathing conduces to health స్నానము దేహానికి అనుకూలమౌతున్నది. solitude conduces to pride ఒంటరిగా వుండడము గర్వానకు వుపబలమౌతున్నది.

Conducive, con-dūc'ive, *adj.* సహాయమైన, అనుకూలమైన, ఉపబలమైన, * to health ఆరోగ్యకారియైన.

Conduct, con'duct. *n.s.* నడత, ఆచారము. he approved their * వాండ్లు చేసినదాన్ని ఒప్పుకొన్నాడు. good * మంచినడక, సన్మార్గము. bad * దుర్మార్గము, చెడ్డనడక. manly * మానుష్యము. పెద్ద మనిషితనము. or management చేయడము, నిర్వాహకత. the * of the affairs was entrusted to him ఆకార్య నిర్వాహకమును వాడిమీద వుంచినారు. a safe * or passport రాదారి. a safe * or guard సంరక్షణగా తీసుకొనిపోయ్యే పారా, అంపుదోడు, దారిబడి, సహవాసము. they gave ten sepoys as a safe * for the money ఆ రూకలను తీసుకొనిపోయి వొప్పగించమని పది సిపాయీలను యిచ్చినారు. he went with her as a safe *, or guard వాడు దానికితోడుగా పోయినాడు.

To Conduct, con-duct', *v.a.* నడిపించుకొని పోవుట, దారిచూపుట, పిల్చుకొని పోవుట, తీసుకొని పోవుట, నడిపించుట, జరిగించుట. he conducts the school very well ఆ పల్లెకూటమును చక్కగా జరిగిస్తాడు he *ed himself very well నిండా చక్కగా నడుచుకొన్నాడు. he *ed himself very ill నిండా దుర్మార్గముగా నడిచినాడు.

Conductor, con-duct'or, *n. s.* యేలేవాడు, నాయకుడు, దారిచూపేవాడు, పిలుచుకొని పోయ్యేవాడు, నడిపించేవాడు, తోడు. for lightning యిల్లు మొదలైనవాటికి అపాయము రాకుండా పిడుగును ఆకర్షించుకొనే యినప శలాకు. a * for electricity యినపతంతి, గొలుసు మొదలైనది.

Conduit, cun'dit, *n. s* కాలువ, జలదారి.

Cone, cōne, *n.s.* శిరీటాకృతి, అరోకపాటు, కాయ. a fir * దేవదారు చెట్టుయొక్క కాయ.

Coney, *n.s.* చెవులపిల్లి, కుందేలు, యిది యిప్పుడు వాడిక లేనిమాట.

To Confabulate, con-fab'ū-lāte, *v. a.* ముచ్చట్లాడుట.

Confabulation, con-fab-ū-lā'shon, *n.s.* ముచ్చట, సల్లాపము, సంభాషణ, మాటలు.

Confection, con-fec'shon, *n.s.* మిఠాయి.

Confectionary, *n.s.* మిఠాయి. (H).

Confectioner, con-fec'shon-ĕr, *n.s* మిఠాయి చేసి అమ్మేవాడు.

Confederacy, con-fed'er-a-cy, *n. s.* సమయము, బందుకట్టు, సమాఖ్య. there was a * against Bonaparte బోనేపార్టు అనే రాజుమీద కట్టుకట్టినారు.

Confederate, con-fed'er-āte, *n s.* కట్టులో చేరినవాడు, సమాఖ్యలో చేరినవాడు. one of the confederates ఆ కట్టులో వొకడు.

Confederate, con-fed'er-āte, **Confederated**, *adj.* కట్టుకట్టుకొన్న, సమాఖ్య చేసుకొన్న, బందుకట్టు చేసుకొన్న.

Confederation, con-fed-er-ā'shon, *n. s.* బందుకట్టు, సమయము, సమాఖ్య.

To Confer, con-fer', *v.n.* మాట్లాడుకొనుట, ఆలోచించుకొనుట. he *ed with his friends తన స్నేహితులతో మాట్లాడు కొన్నాడు.

To Confer, con-fer', *v. a.* or to bestow యిచ్చుట, దయచేసుట, అనుగ్రహించుట. he conferred this upon me నాకు దీన్ని దయచేసినాడు. he conferred many favours upon them వాండ్లకు అనేక విధాల దయచేసినాడు.

Conference, con'fer-ence, *n. s.* సంభాషణ, గోష్ఠి.

To Confess, con-fess', *v.a.* ఒప్పుకొనుట, కర్దనుట, బయలుపరచుట. the prisoner *d that he was guilty కయిది నేరమును ఒప్పుకొన్నాడు. he *ed his sins తాను చేసినపాపమును చెప్పినాడు. (అంగీకరించుట. A†.) I * I was annoyed నాకు అసహ్యము వచ్చినది నుమీ. all those who *ed this religion యీ మతమును అంగీకరించిన వాండ్లందరు, యీ మతస్థులందరు. the priest *ed me నేను చేసిన పాపములన్ని గురువు ఆలకించి ప్రాయశ్చిత్తము విధించినాడు, యిది రోమను కేతోలిక్కు మతములో వుండే వొక ఆచారము.

Confessed, *adj.* వొప్పుకొన్న, ప్రసిద్ధమైన, బాహాటమైన. it must be * that this is true వెయ్యిమాటలేల యిది వాస్తవము

Confessedly, *adv.* ప్రసిద్ధముగా, బాహాటముగా, సాక్షాత్తుగా. he is * a fool వాడు సాక్షాత్తుగా పిచ్చివాడు.

Confession, con-fesh'on, *n. s.* ఒప్పుకోవడము. or creed మతము, సాక్ష్యము. a * (see Watson's Biblical and Theol. Dictionary) మతసంక్షేపము, గాయత్రివంటిది. the Roman Catholic phrase is పాపసంకీర్తనము. In Rom. X 10. పరిత్రాణార్థం వదనేన స్వీకర్తవ్యం. A†.

Confessional, con-fesh'on-al, *n.s.* రోమను కేతోలిక్కు గురువు కూర్చుండే ఆసనము, దానికి సమీపములో శిష్యులు మోకాలించి కూర్చుండి తాము చేసిన పాపములను అతని చెవిలో చెప్పుతారు.

Confessor, con'fess-or, *n s* రోమను కేతోలిక్కు పాదిరి. or convert to a creed మతావలంబి.

Confest, con-fest', *adj.* ఒప్పుకొన్న, స్పష్టమైన, సాక్షాత్కరించిన.

Confidant, con-fi-dănt', *n. s.* చెలికత్తె, చెలికాడు, అంతరంగుడు, అంతరంగురాలు.

To Confide, con-fide', *v.a.* ఒప్పగించుట, నమ్మి ఒప్పగించుట, అధీనముచేసుట, వశముచేసుట. he

*ed his wife to me వాడి పెండ్లాన్ని నాదగ్గెర నమ్మి వుంచినాడు.

To Confide, con-fide', *v.n.* నమ్ముట, విశ్వసించుట, he *s in God దేవునియందు నమ్మిక వుంచినాడు భరవసా వుంచినాడు.

Confidence, con'fi-dence, *n. s.* assurance నమ్మిక, నమ్మకము, విశ్వాసము, భరవసా, or boldness సాహసము ధైర్యము, తెంపు.

Confident, confi-dent, *adj.* సాహసముగల, నమ్మకముగల. a * man సాహసుడు. I am * he is gone వాడు పోయినాడని నాకు రూఢిగా వున్నది. I am * it was he that came ఆ వచ్చినది అతడేనని నాకు రూఢిగా వున్నది.

Confidential, con-fi-den'shal, *adj.* నమ్మకగల, విశ్వాసముగల, మర్మమైన, అంతరంగమైన. a * letter మర్మమైన జాబు, రహస్యమైన జాబు. secret and అతిరహస్యమైన. a * person అంతరంగుడు, తన మర్మమును యివ్వడమునకు అప్తుడు.

Confidentially, *adv.* నమ్మకముగా, విశ్వసించి.

Confidently, *adv.* నమ్మకముగా. or positively స్థిరముగా, నిశ్చయముగా.

Confiding, *adj.* సాధువైన.

Configuration, con-fig-u-ra'shon, *n. s.* నక్షత్రముల యొక్క విన్యాసము, నక్షత్రములు వుండేవైఖరి.

Confine, con-fine, *n.s.* యెల్ల, హద్దు.

To Confine, con- fine'. *v.a.* or to shut up అడచుట, బంధించుట, కట్టుట. to imprison కావలి వుంచుట. he *d the cow with a rope ఆ యావును తాటితో కట్టినాడు. he *d the water నీళ్లను కట్టినాడు. he *d the bird to a cage ఆ పక్షిని పంజరములో వేసినాడు. he *d the smoke in a balloon ఆ పొగను గుమ్మటములో అడిచినాడు. or to restrain నిర్బంధించుట. he *d himself to this statement వాడు యీ మాటకంటే వేరే యేమిన్ని చెప్పలేదు. he *d himself to the house వాడు యిల్లువిడిచి కదలలేదు. he to limit మట్టుపరచుట, మితముచేయుట. he did not * his anger to me వాడు నన్ను మాత్రము కోపించుకోవడముతో విడలేదు. he *d his expenses to 100 rupees ప్రయమును నూరు రూపాయలలోనికి దించినాడు. I * my remarks to him నేను కేవలము అతన్ని గురించే చెప్పినాను. he did not * his abuse to you వాడు నిన్ను మాత్రమే తిట్టలేదు. he did not * his kindness to this వాడు చేసిన విశ్వాసము యిదిమాత్రమే కాదు. they *d him to this book యీ పుస్తకముకాక వేరే తాకకూడదన్నారు. * yourself to this one business యీ పనే చూడు.

Confined, *adj.* కావలిలో వుంచబడ్డ, ప్రసవించిన, నిర్బంధమైన, మట్టుపడ్డ, యిరుకైన. he was * to his bed పడ్డపడకగా వుండినాడు. he was * to dry bread వాడు పట్టికూడు తినవలసి వచ్చినది. she was * అది నీళ్లాడినది, ప్రసవించినది. she was * of a son అది మగబిడ్డను కన్నది. a woman who has been * బాలింతరాలు. this house is very much * యీ యిల్లునిండా యిరుకుగా వున్నది.

Confinement, con-fine'ment, *n.s.* or imprisonment చెర, కావలి. or restraint నిర్బంధము, నిరోధము or child birth ప్రసవము, నీళ్లాడడము.

Confines, *n. s.* సరహద్దు, పొలిమేర, యెల్ల.

To Confirm, con-ferm', *v.a.* నిశ్చయించుట, రూఢిచేసుట, దృఢము చేసుట, స్థాపించుట, బలపరచుట. this *ed my suspicions యిది నా సందేహమును దృఢపరచినది.

Confirmation, con-fer-ma'shon, *n s.* స్థాపించడము, స్థాపన, దృఢపరచడము, రూఢిచేయడము. or proof దృష్టాంతము. this is a * of my suspicions నా అనుమానమునకు యిదే దృష్టాంతము. by a bishop ఉపదేశము.

Confirmatory, *adj.* ఉపబలమైన * statements వుపబలముగా చెప్పినది.

Confirmed, *adj.* నిశ్చితమైన. as a disease ముదిరిన. this order was not * by the government యీ వుత్తరవును గవర్నమెంటువారు స్థిరపరచినారుకారు. he is not yet * in the office వాడికి యింకా ఆ పని కాయముకాలేదు. before the boys were * ఆ పిల్లకాయలకు bishop యొక్క వుపదేశము కాకమునుపు.

To Confiscate, con-fis'cate, *v.a.* సర్కారులో చేర్చుకొనుట, జప్తిచేసుట.

Confiscation, con-fis-ca'shon, *n. s* జప్తి, దివానములో చేర్చుకోవడము.

Conflagration, con-fla-gra'shon, *n. s.* పెనుమంట, దావానలము, కార్చిచ్చు, మండడము, కాలడము. the whole town was in a * వూరంతా తగులుకొని మండుతూ వుండినది.

To Conflict, con-flict', *v.n.* పోరాడుట, విరోధించుట, విరుద్ధమౌట. his account * s with your's నీవుచెప్పేదానికి వాడు చెప్పేది విరుద్ధముగా వున్నది.

Conflict, con'flict. *n.s.* యుద్ధము, పోట్లాట, పోరాటము, విరుద్ధము, విరోధము.

Conflicting, *adj.* పోరాడే, విరోధించే, విరుద్ధమైన. a * wind యెదురుగాలి. * diseases ద్వంద్వరోగములు. * evils విరుద్ధమైన సంకటములు. * opinions విరుద్ధ అభిప్రాయములు

Confluence, con'flū-ence, *n. s.* సంగమము. the * of rivers నదీ సంగమము.

Confluent, con'flū ent, *adj.* కూడివుండే, సంగమమై యుండే. * small pox మశ్లెలు అనేకోగము.

Conflux, con'flux, *n. s.* of people గుంపు, సంఘము, సమూహము. of rivers సంగమము.

To Conform, con-fōrm', *v.n.* సొప్పుట, లోబడుట, అనుసరించుట, అనువర్తించుట, అనుగుణముగా నడుచుకొనుట. they * ed to the custom మామూలు ప్రకారము జరిగించినారు. he * ed to the order ఆజ్ఞ ప్రకారము చేసినాడు.

Conformable to, *adj.* అనుగుణమైన, అనుసరణైన, అనురూపమైన.

Conformably, *adv.* అనుగుణముగా, సొప్పున, ప్రకారముగా. * to your orders మీ ఉత్తరవు ప్రకారము.

Conformation, con-for-mā'shon, *n. s.* రూపము, స్వరూపము, ఆకృతి, ఆకారము, అవయవ విన్యాసము, అంగస్థితి.

Conformity, con-fōrm'i-ty, *n.s.* అనుసరణము, అనువర్తనము, అనుగుణ్యము. in * with his orders ఆయన ఉత్తరవు ప్రకారము.

To Confound, con-fou̇nd', *v.a.* or to mingle కలుపుట, మిశ్రమము చేసుట. or to dismay or stupify భ్రమ పరచుట, వెరగుపడేటట్టు చేసుట, వెక్కిపొయ్యేటట్టు చేసుట. or to disorder తారుమారు చేసుట, కలవర పెట్టుట, చీకాకు పరచుట. or to overthrow or destroy అపజయము పొందించుట. they * right with wrong మంచిని చెడు, చెడును మంచి అంటారు. In this book the author confounds the Hindus with the Musulmans యీ గ్రంథములో హిందువులమన్ను తురకలమన్ను వొకటి చేసినాడు. భేదము తెలియక భ్రమపడ్డాడు.

Confounded, *adj.* కలిసిన, కలవరపడ్డ, భ్రమపడ్డ, పాపిష్ఠి, అపజయముపొందిన. See To Confound.

Confoundedly, con-fou̇nd'ed-ly, *adv.* పాపిష్ఠితనముగా. యిది తిట్టుమాట.

Confraternity, con-fra-ter'ni-ty, *n.s.* brotherhood సంప్రదాయము, సమయము, బరాదరి. or a body of men united for some purpose సమాజము, తెగ.

To Confront, con-frunt', *v. a.* యెదురెదురుగా నిలుపుట. I * ed them and asked them వాండ్లను యెదురెదురుగా పెట్టి అడిగినాను.

To Confuse, con-fūze', *v.a.* కలుపుట, భ్రమపరచుట, చీకాకు పరచుట, కలవర పెట్టుట.

Confused, *adj.* కలిసిపోయిన, తారుమారుగా వుండే, కలవరకలవరగా వుండే, రసాభాసమైన, కలవరపడ్డ, చీకాకుపడ్డ.

Confusedly, *adv.* కలవరముగా, తారుమారుగా, తలతోక తెలియక.

Confusion, con.fū'zhon, *n. s.* భ్రమ, కలవరము, గత్తర, చీకాకు, కలవరగోళము, తత్తరపాటు, తారుమారు. of face సిగ్గు. a * of languages భాషాసాంకర్యము. * of ideas బుద్ధి వైకల్యము. * of mind తబ్బిబ్బు, తెలుపు మరుపు. * of castes జాతి సాంకర్యము. he put them to * వాండ్లను వోడగొట్టినాడు. భంగపరచినాడు. he threw all the books into * ఆ పుస్తకాలనంతా గందరగోళము చేసినాడు. తారుమారు చేసినాడు.

Confutation, con.fū-tā'shon, *n.s.* ఖండనము, ఆక్షేపము. this is a * of what he said వాడు చెప్పిన మాటకు యిది ఖండనము

To Confute, con-fūte', *n s.* ఖండించుట ఆక్షేపించుట, నిజముకాదని చూపుట.

Conge, cŏn'jē or, cŏn-jē', *n.s.* (a French word) a bow దండము, సలాము. or leave సెలవు, అనుజ్ఞ, ఉత్తరవు. I gave him his * సెలవు యిచ్చినాను తోసివేసినాను.

To Congeal, con-jēl', *v.a.* పేర పెట్టుట, పేరేటట్టు చేసుట.

To Congeal, con-jēl', *v.n.* పేరుట, పేరిపోవుట, ఘనీభవించుట, గడ్డ కట్టుట.

Congealment, con-jēl'ment, *n.s.* పేరడము, ఘనీభవించడము, గడ్డ కట్టడము.

Congee, *n.s.* (Indian word for gruel) కంజి, గంజి, the * house గంజి దొడ్డి.

Congelation, con-ǩē-lā'shon, *n. s.* పేరడము, ఘనీభవించడము. గడ్డకట్టడము.

Congenial, con-ǩēn'yal, *adj.* అన్యోన్యమైన, అనుకూలమైన, సొమ్పైన, సమ్మతమైన. this is very * to their minds యిది వాండ్లకు నిండా సమ్మతము, అంగీకారము.

Congenially, *adv.* అన్యోన్యముగా, అనుకూలముగా, సమ్మతముగా.

Conger, cong'gěr, *n.s.* a large eel, సముద్రములుగు పాములనే చేప.

Congeries, con-ǩēr'yēz, *n.s.* కుప్ప, రాశి. this book is a * of blunders యీ పుస్తకము అబద్ధాల తడక.

Congested, *adj.* అజీర్ణమైన, భారకించిన.

Congestion, *n.s.* పోగు, కుప్ప. the bowels were in a state of * కడుపులో మందముగా వుండినది.

To Conglomerate, con-glom'er-āte, *v.a.* and *v.n* ఘనీభవింప చేసుట, ఘనీభవించుట, గడ్డ కట్టేటట్టు చేయుట, గడ్డకట్టుట. కరుదు కట్టుట, వుండగా చుట్టుట.

Conglomerated, *adj.* ఘనీభవించిన, వుండగా చుట్టుకొన్న, కళవరపడ్డ. his senses are all * వాడి బుద్ధి మహా కలవరముగా వున్నది.

Conglomeration, *n.s.* ఘనీభవించడము, వుండగాచుట్టుకోవడము, కరుదు, మిశ్రమము కళవరము.

To Conglutinate, con-glū'ti-nāte, *v.a.* అంటించుట, బంకతో అంటించుట.

Conglutination, *n s.* అంటుకొని వుండడము కరుదుకొని వుండడము.

Congou, *n. s.* నల్ల తేయాకు.

To Congratulate, con-grat'ū-lāte. *v. a.* శుభము కొనియాడుట. సంతోషము కొనియాడుట, దీవించుట. he *d himself upon this యిందునగురించి వాడు అహంకరించినాడు.

Congratulation, con-grat-ū-lā'shon, *n.s.* దీవనము, శుభముకొనియాడడము, సంతోషముకొనియాడడము.

Congratulatory, con-grat'ū-la-tor-y, *adj.* దీవించే, శుభమును కొనియాడే, సంతోషమును కొనియాడే.

To Congregate, cong'grē-gāte, *v.n.* గుంపుకూడుట, చేరుట.

Congregation, cong-grē gā'shon, *n.s.* గుడికి వచ్చిన గుంపు, ప్రజ.

Congregational, *adj.* గుడిలో కూడిన గుంపు సంబంధమైన.

Congress, cong'gress. *n.s.* రతి, సంభోగము. meeting or parliament కూటము. సభ.

Congruent, cong'grū-ent. *adj.* ఒప్పిన, తగిన. యిమిడికైన, పొందికైన. అనుగుణ్యమైన.

Congruity, con-grū'i-ty, *n s.* ఒప్పు. అనుగుణము, అనుకూలము, యిమిడిక, పొందిక, పొసగుదల, ఐకమత్యము.

Congruous, cong'grū-us, *adj.* ఒప్పిన, అనుగుణ్యమైన, అనుకూలమైన, యిమిడికైన, పొందికైన, పొసగిన.

Conic, con'ic, *adj.* కూచిగా వుండే, కూచైన. * sections యిది మహాగణితములో ఒక ప్రకరణము.

Conical, con'ic-al, *adj.* కిరీటాకారమైన, కూచిగా వుండే. కోరుగా వుండే. ఒక దిక్కు పాటుగా వుండే.

Conjecturable, *adj.* ఊహింప తగిన, తోచే.

Conjectural, con-jec'tū ral, *adj.* ఊహించిన; అనుమేయించిన, యెంచిన.

Conjecture, con-jec'tūre *n s.* ఊహ, అనుమానము, యెన్నిక.

To Conjecture, con-jec'tūre. *v a.* ఊహించుట, అనుమేయించుట. యెంచుట, తలచుట. I * that they are brothers వాండ్లు అన్నదమ్ములని వూహించినాను, తలచినాను.

Conjeveram, *n s.* కంచి. the name of a town.

To Conjoin, con-jŏin'. *v a.* కూర్చుట, చేర్చుట, సంతన చేయుట.

Conjoined, Conjoint, *adj.* చేరిన, కలిసిన, సంయుక్తమైన, ఏకీభవించిన.

Conjointly, con-jŏint'ly, *adv.* చేరగా, చేరి, ఒక్కటిగా, యేకముగా.

Conjugal, con'jŭ-gal, *adj.* దాంపత్య భార్యాభర్తల సంబంధమైన, సాంసారిక, సంసార సంబంధమైన. * affection భార్యా భర్తలకు వుండే విశ్వాసము. * life or the * state సంసారము. * infidelity వ్యభిచారము, రంకు.

Conjugally, *adv.* సంసార రీతిగా.

To Conjugate, con'jŭ-gāte, *v.a.* (verbs) క్రియా రూపనిష్పత్తి చేయుట. he cannot * that verb ఆ క్రియకు రూపములు చెప్పలేడు.

Conjugation, con-jŭ-gā'shon, *n. s.* క్రియారూప నిష్పత్తి. క్రియామాలిక. In Telugu, verbs ending in యు are of the second * తెలుగులో యు అని అంతమందువచ్చే క్రియలు రెండో conjugation గా వుంటవి, అనగా, చేయు, పోయు, కోయు మొదలైనవి. there are ten *s of verbs in Sanscrit సంస్కృతములో క్రియలకు దశలకారములు వున్నవి.

Conjunction, con-junge'shon, *n. s.* union చేరిక, ఐక్యము. In grammar, the copulative * "*And*" అనే సముచ్చయము. the disjunctive * "*But, If*" అనే వైకల్పికావ్యయములు. A * of planets యోగము.

Conjuncture, con-jungt'ūre, *n.s.* సమయము, తరుణము, యోగము.

Conjuration, con-jŭ-rā'shon, *n.s* or oath శపథము, అభిమంత్రణము.

To Conjure, con-jûre', *v.a.* or to entreat ఒట్టు పెట్టుట, ఆనపెట్టుట, ప్రార్థించుట, బతిమాలుకొనుట. I * you to do this దీన్ని చేయకపోతే నీకు ఒట్టు, దీన్ని నీవు అవశ్యము చేయవలసినది.

To Conjure, cun'jŭre, *v.n.* and *v.a.* or to play tricks గారడీ విద్యలు చేసుట. he *d the money out of my pocket గారడీ విద్య చేసి నా జేబులో వుండే రూకలను మాయ చేసినాడు.

Conjurer, cun'jŭr-ĕr, *n s.* గారడీ విద్యలు చేసేవాడు. you are a perfect * యెటువంటి మర్మమును న్ను తెలుసుకొంటావు.

Conjuring, *n s.* (sleight of hand,) గారడీ విద్య.

To Connect, con-nect', *v.a.* చేర్చుట, సంబంధించుట, సంధించుట, సంతన చేసుట, పొందించుట.

Connected, *adj.* చేరిన, సంబంధించిన, సంధించిన. accounts * with this యిందులో చేరిన లెక్కలు. a * letter సంయుక్తాక్షరము. * by marriage వివాహ సంబంధముగల, వియ్యమందిన. how is he * with you వాడు నీకేమి కావలెను, వాడికి నీకేమి సంబంధము. people who are * with him వాడివాండ్లు, వాడికి కావలసినవాండ్లు. people * with the press అచ్చువాండ్లు. people * with trade వర్తకులు.

Connectedly, *adv.* చేరికగా, అనుబంధముగా, క్రమముగా, యెడతెగకుండా. to-day he speaks * నేడు బాగామాట్లాడుతాడు, తెలివిగా మాట్లాడుతాడు. he does not speak * తబ్బిబ్బులుగా మాట్లాడుతాడు.

Connection, *n. s.* సంబంధము, బంధుత్వము, సంధి, పొందిక, యిమిడిక, నిమిత్తము, బంధువుడు. grammatical * అన్వయము. or thread of a story కథాసరణి, కథాక్రమము, ప్రకరణము. the * of ideas ఉద్గ్రథనము. distant *s or cousins దాయాదులు. what * is he of your's? వాడు మీకేమి అవుతాడు, వాడికి మీకేమి బంధుత్వము. *s by blood జ్ఞాతులు, బంధువులు. she is a * of mine ఆమెకు నాకు బంధుత్వము కలదు. criminal * వ్యభిచారము, రంకు. carnal * సంభోగము. he had * with her వాడు దానితో పోయినాడు.

Connivance, con-nīv'ance, *n.s.* చూచి చూడనట్టుగా వుండడము, ఉపేక్ష. they did this with his * అతని వుపేక్షమీదనే వీండ్లు యీ దుర్మార్గమును చేసినారు.

To Connive at, *v.a.* చూచి చూడనట్టుగా వుండుట, ఉపేక్ష చేసుట. they *d at this villainy యీ దుర్మార్గమును వుపేక్ష చేసినారు, చూచి చూడనట్టుగా వుండినారు.

Connoisseur, con-nis-sûr', *n.s.* అనుభవశాలి, పరిచయముగలవాడు, పరీక్షగలవాడు, తెలిసినవాడు, యిది ముఖ్యముగా సంగీతము, చిత్రము, వీటిని గురించిన మాట.

Connubial, con-nū'bi-al, *adj.* వైవాహికమైన, వివాహ సంబంధమైన. * harmony or * happiness దాంపత్య సుఖము. * fidelity పాతివ్రత్యము. * infidelity వ్యభిచారము

To Conquer, cong'quĕr. *v.a.* గెలుచుట, జయించుట, సాధించుట, దేశము కట్టుకొనుట.

Conquered, *adj.* జయించిన.

Conqueror, cong'quĕr-or. *n.s.* జయించినవాడు, జయశాలి. the * of Mahisha మహిషాసురమర్దనుడు. the * of death మృత్యుంజయుడు.

Conquest, cong'quest. *n.s.* జయము, గెలుపు, జయించిన దేశము. she made many *s దాన్ని మోహించినవాండ్లు బహుమంది. I heard that she has made a * of him దానివలలో వొకడు పడ్డాడట.

Consanguinity, con-san-gŭin'i-ty, *n.s.* జ్ఞాతిత్వము, రక్తసంబంధము.

Conscience, con'shence, *n.s.* మనసు, వివేకము, న్యాయాన్యాయజ్ఞానము. my * tells me that I did wrong నేను చేసినది తప్పని నా మనసుకే తెలుస్తున్నది. he was troubled in * about this యేల చేస్తినని యిందుకు పరితాప పడ్డాడు. a pure * నిర్మలమైన మనసు. a bad * is a torment తాను చేసినది తనమనస్సునే కోస్తున్నది. his * was pricked యేల చేస్తినని వాడికే పశ్చాత్తాపము పుట్టినది, తాను చేసినది వాడి మనసుకే తెలిసినది. remorse of * పశ్చాత్తాపము he who possesses a good * సత్యసంధుడు. a man who is without * or, a man of no * దుర్మార్గుడు, పాపభీతి లేనివాడు. a man of tender * పాపభీతి గలవాడు. or justice న్యాయము, ధర్మము. this cannot in * be granted దీనికి అనుమోదించడము న్యాయము కాదు, ధర్మముకాదు. in truth సత్యముగా, యథార్థముగా. The Lord Chancellor is called keeper of the king's * లార్డు చాన్సెల్లరు రాజుకు గురువుగా వున్నాడు. real thought నిశ్చయము. on my * I believed him వాణ్ని మనఃపూర్వకముగా నమ్మితిని. do you in * think so నీవు సత్యముగా అట్లా యెంచితివా. had you the * to say so అట్లా అనడానకు నీకు నోరాడినదా. I should make a * of doing so అట్లా చేయడము నా మనసుకే అసమాధానముగా వుండును. అనగా నేను యెంతమాత్రమున్ను చేయను. the bramins make it a matter of * to drink wine but they made no * of burning women బ్రాహ్మణులు సారాయి తాగడము నిషిద్ధమంటారు గాని స్త్రీలను ప్రాణముతో కాల్చడము నిషిద్ధమనరు. have you the * (or audacity) to make such a demand ? దీన్ని అడగడానకు నీకు సిగ్గులేదా. నీకు మనసు వచ్చినదా. a pretty affair on my *! దొడ్డపని వచ్చినది సుమీ. I should make a * of telling him this దీన్ని వాడితో చెప్పుకుంటే నా మనసు తాళదు. ఒప్పదు. this was persecution for * sake వాండ్లు అతనిమీదచేసే క్రౌర్యము మతమును పట్టే. In Titus 1—15 "their mind and * are defiled," బుద్ధి మనసీ. A†. జ్ఞానము మనసు. B† బుద్ధియివేకశక్తి. C†. In Acts XXIV, 16. మనసు సాక్షి. F†.

Conscientious, con-shi-en'shus, *adj.* సత్యసంధుడైన, ప్రామాణికుడైన, పారమార్థికముగల. a * man పారమార్థికుడు.

Conscientiously, *adv.* ప్రామాణికముగా, పారమార్థికముగా.

Conscientiousness, *n. s.* ప్రామాణికత, పారమార్థికము.

Conscionable, con'shon-able, *adj.* న్యాయమైన, తగిన, యోగ్యమైన, తగిన.

Conscious, con'shus. *adj.* తెలిసిగల, జ్ఞానముగల, యెరిగిన తెలుసుకొన్న. * that what he said was false తాను చెప్పినది అబద్ధమని తెలిసి. a dead body is not * of any thing పీనుగకు వొకటిన్ని తెలియదు. వొకటిన్ని తోచదు.

Consciously, con'shus-ly, *adv.* యెరిగి, తెలిసి.

Consciousness, con'shus-ness, *n.s.* యెరుక, తెలివి, వివేకము. a corpse is without * పీనుగకు యేమి చేసినా దానికి తెలియదు. after the loss of * తెలివి తప్పిన తరువాత, స్మృతి తప్పిన తరువాత. this shewed his * of guilt యిందువల్ల వానికిన్ని వాడి మనస్సుకే తెలుసునని అనుమానిస్తున్నది. this shews his * of innocence యిందువల్ల నిరపరాధి అని తన మనస్సుకే తెలుసునని అగపడుతున్నది.

Conscript, con'script, *n s.* శిపాయీలలో దాఖలు చేసుకోవడముగల వాడు, కొత్తవాడు.

Conscription, *n s.* దాఖలము, దాఖలు చేయడము. అనగా శిపాయీలలో దాఖలు చేసుకోవడమునకై పట్టుకొనివచ్చి పిల్లకాయలను వెళ్లనుపట్టిలో దాఖలు చేయడము.

To Consecrate, con'se-crate, *v a.* సమర్పించుట, సమర్పణచేసుట, నివేదించుట, ప్రతిష్ఠ చేసుట, స్థాపించుట. he *d the rice or the bread ఆరగింపు చేసినాడు, నైవేద్యము చేసినాడు. they *d the temple to the god దేవాలయ ప్రతిష్ఠ చేసినారు. The bishop *d the ground or the church ఆ నేలను గాని గుడిని గాని దేవుడికని నియమించినారు. she consecrated the garland to the god ఆ దండను దేవుడికి సమర్పించినది. they usually * the first calf to the god మొదటి దూడను దేవుడికి విడుస్తారు. he *d himself to the business వాడికి ఆ దీక్షని అయిపోయినది. he consecrates every morning to prayer ప్రతిదినమున్ను

ప్రాతఃకాలమును దేవుని ప్రార్థనలో నే విని యోగ పరుస్తాడు. she consecrates all her time to her child దానికి యేవేళ బిడ్డతో నేసరి.

Consecrated, *adj.* or holy శ్రీ, సమర్పించిన, ప్రతిష్ఠ చేయబడిన, నియమించబడిన. * food ప్రసాదము, నాయనము. a bull * to the temple గుడికి విడిచిన వృషభము. a * mountain శ్రీశైలము, భద్రాచలము. * water తీర్థము. * flowers used in worship మంత్రపుష్పము.

Consecration, con-sē-crā'shon, *n.s.* సమర్పణ చేయడము, అర్పించడము.

Consecutive, con-sec'ū-tive, *adj.* ఒకటి వెంబడి ఒకటి క్రమముగా వచ్చే. పరంపరగా వచ్చే. the * governors ఒకరికొకరు ఒకరుగా వచ్చిన దొరలు. the * years ఒకటి వెంబడి ఒకటిగా వచ్చే సంవత్సరములు.

Consecutively, *adv.* ఒకటి వెంబడి ఒకటిగా, పరంపరగా.

Consent, con-sent', *n.s.* సమ్మతి, అంగీకారము, అనుమతి.

To Consent, con-sent', *v. n.* ఒప్పుట, సమ్మతించుట, అంగీకరించుట.

Consentaneous, con-sen-tā'ne-us, *adj.* సమ్మతిగా వుండే, అనుకూలమైన.

Consequence, con'sē-quĕnce, *n.s.* or effect ఫలము ఫలితార్థము, పర్యవసానము. this is a * of what you say నీవు చెప్పిన దానికి యిదే ఫలము. or inference అనుమానము. there is no knowing what will be the * of this యిందువల్ల యేమి సంభవించునో తెలియదు. drink this medicine; you need not fear the consequences యీ మందు పుచ్చుకో యేమి చేసునో అని భయపడవద్దు. this is the * of your bathing యిది నీవు స్నానము చేసినందుకు కలిగిన ఫలము. యిది నీవు స్నానము చేసినందున వచ్చినది. you will see the * యేమి కాబోతుందో చూడు. being blind to the *s యిందువల్ల వచ్చే విపత్తులు యెరుగక, రాబోయ్యేది తెలియక. in * or in * of this యిందువల్ల. in * of his coming here అతను యిక్కడికి వచ్చినందున. in * of his not coming అతను రానందున. or *Importance* గౌరవము, ఘనత. this is of great * or this is of the utmost * యిది అతిముఖ్యము. of no * స్వల్పమైన. this is of no * యిది అతిశయము కాదు, యిది ఒక గొప్ప కాదు. of what * is it? అది ఒక గొప్పా, అది ఒక అతిశయమా. a man of * ఘనుడు. a man of no * అల్పుడు.

Consequent, con'sē-quĕnt, *adj.* సంభవించే, కలిగే, పుట్టే. the * advantages అందువల్ల కలిగే ఫలములు.

Consequential, con-sē-quĕn'shal, *adj.* (happening,) సంభవించే (proud,) అహంకరించిన. he is very * వాడు బెడుఅహంకారి. conceited or pompous డాంభముగల, బడాయిగల.

Consequentially, *adv.* by reason thereof అందువల్ల, అయినందున.

Consequently, con'sē-quĕnt-ly, *adv.* కాబట్టి, గనక.

Conservative, con-serv'a-tive, *adj.* సంరక్షించే. యిది Tory అనే పేరుకు సమానమైనది.

Conservator, *n.s.* or guardian సంరక్షించేవాడు, పరిపాలకుడు. or arbitrator మధ్యవర్తి. See Memde Comines. Book IV. chap. XI Treaty No. 10.

Conservator, con-serv'a-tor-y, *n.s.* అద్దాల యిల్లు, అనగా గాలివాన యొక్క వుపద్రవము లేకుండా వృక్షములు, మొక్కలు పెరిగేటందుకు కట్టిన యిల్లు.

Conserve, con'serve, *n.s.* మిఠాయి, వరుగు, తేనె చక్కెర మొదలైన వాటిలో వేసి దినాలపేరట పెట్టిపెట్టిన పళ్లు కాయలు మొదలైనవి.

To Coserve, con-serve', *v.a.* See To Reserve, Retain.

To Consider, con-sid'ĕr. *v.a.* ఆలోచించుట, యోచుట, తలచుట, విచారించుట. he *ed me as a brother నన్ను తమ్ముడివలెగా భావించినాడు. I *ed this wrong యిది తప్పమనుకొంటిని, యిది తప్పని నాకు తోచినది.

To Consider, con-sid'ĕr, *v.n.* ఆలోచించుకొనుట, తలపోసుకొనుట, తలచుట. I * నాకు తోస్తుంది.

Considerable, con-sid'ĕr-able, *adj.* విస్తారమైన, బహు, నిండా, తగుపాటైన, ఘనమైన. this poem has * merit యీ గ్రంథము మహాస్వారస్యమైనది. a * distance మహాదూరము, కొంతదూరము.

after a * time చాలాదినములకు తరువాత, కొన్నాళ్లకు తరువాత. the difference is * వ్యత్యాసము కొంచెము కాదు. they are * merchants వాండ్లు, గొప్పవర్తకులు. a * sum బహురూకలు. a * loss బహునష్టము.

Considerably, con-sid'ĕr-ab-ly, *adv.* బహుశా శానా కొంతమట్టుకు, తగుపాటిగా.

Considerate, con-sid'ĕr-âte, *adj.* బుద్ధిమంతుడైన, వివేకముగల, నిదానస్థుడైన. he is very * అతడు నిండా బుద్ధిమంతుడు.

Considerately, con-sid'ĕr-âte-ly, *adv.* బుద్ధిశాలిగా, వివేకముగా, నిదానముగా.

Consideration, con-sid-ĕr-ā'shon, *n. s.* the act of considering విచారించడము, విచారణ, ఆలోచన. you have no * నీకు తెలివి లేదు. on full * బాగా విచారించి. he did it on full * వాడు బుద్ధిపూర్వకముగా చేసినాడు, వాడు కావలె నని చేసినాడు. to take into * ఆలోచించుట, విచారించుట. he took this into * దీన్ని ఆలోచించినాడు, విచారించినాడు. motive or reason కారణము, హేతువు. on this * యీ హేతువచేత. on every * అన్ని విధాల, సర్వత్ర. on any * యెంతమాత్రము. that is a minor * అది ముఖ్యము కాదు. for many *s అనేక హేతువులచేత. or bribe లంచము బహుమానము. a valuable * వెల. on no * will he consent వాడు యెంతమాత్రము ఒప్పడు. a man of * ఘనుడు, గొప్పవాడు. a man of no * అల్పుడు. he owned the bond but denied the * పత్రాన్ని ఒప్పుకొన్నాడు గాని రూకలు తీసుకోలేదన్నాడు.

Considered, *adj.* తలచిన, యెంచిన, విచారించిన, ఆలోచించిన, యోచించిన. it is * right అది న్యాయమని యెంచబడ్డది. nothing took place that could be * unjust అన్యాయమన్నది లేశమైనా సంభవించలేదు. all things considered or every thing being * రాగాపోగా. he was * a thief వాణ్ని దొంగగా విచారించినారు.

Considering, *adv.* (vide Johnson) చూచి, ఆలోచించి, విచారించి. *his youth అతని బాల్యమును చూస్తే, విచారిస్తే, యోచిస్తే.

To Consign, con-sin', *v.a.* ఒప్పగించుట, యిచ్చివేసుట, పరముచేసుట, స్వాధీనము చేసుట. they *ed his body to the deep వాడి కళేబరమును సముద్రముపాలు చేసినారు.

Consigned, *adj.* ఒప్పగించిన.

Consignee, *n.s.* మునీబు, అడతిదారుడు. who is your * నీ సరుకును యెవరికి వేసినావు.

Consignment, con-sin'ment, *n s.* అప్పగింత ఒప్పగింత.

To Consist, con-sist', *v.n.* కలిగివుండుట. property *ing of real and personal goods స్థావరజంగమాత్మకమైన ఆస్తి. his property *s of three fields and two houses వాడి ఆస్తి యేమంటే మూడు పొలములున్ను రెండు యిండ్లున్ను. his family *ing of seven persons యేడుమంది గల అతని సంసారము. to * with సరిపడుట, ఒప్పుట, సంబంధించుట. this does not * with what you said before ముందర చెప్పిన దానికిన్ని వెనక చెప్పిన దానికిన్ని సరిపడ లేదు.

Consistence, con-sist'ençe, **Consistency**, con-sist'enç-y, *n.s.* durability నిలకడ సందర్భము, సంబంధము. uniformity ఏకరీతి, అనుగుణ్యము. I admire the * of his conduct వాడి నడక ఏకరీతిగా వుండడమునకు ఆశ్చర్యపడుతాను. there is no * in this story యీ కథ అకటి ఏకటముగా వున్నది, అసంగతముగా వున్నది what is the * of being my friend and my enemy's friend? నాకున్ను నా శత్రువుకున్ను మిత్రుడుగా వుండడము యెట్టి సందర్భము. or degree of denseness చిక్కన, చిక్కదనము. when he had made the mortar of a proper * he put it on the wall ఆ గారను పక్వముగా కలిపిన తరువాత గోడకు పూసినాడు. they mix oil with the paint till they have brought it to a proper * వర్ణము బాగా పక్వానికి వచ్చేదాకా నూనెపోసి నూరుతారు. it was of a due * అది పక్వముగా వుండినది it assumed a * అది పక్వమైనది. when the wax is cooled to the * of paste మయినము చల్లారి పిండివలెనుకు వచ్చినప్పుడు. he shews no * వాడికి స్థిరబుద్ధి లేదు, వాడికి చపలగుణము.

Consistent, con-sist'ent, *adj.* ఏకరీతిగా వుండే, స్థిరమైన, అనుకూలమైన, అనుగుణ్యమైన, ఒప్పిన, పొందికగా వుండే. this is not * with your account యిది నీలెక్కకు విరుద్ధముగా వున్నది, అసందర్భముగా వున్నది.

Consistently, con-sist'ent-ly, *adv.* ఏకరీతిగా, అను గుణ్యముగా, సందర్భము గా.

Consolation, con-sō-lā'shon, *n.s.* వోదార్పు. పూ రార్పు. పూరడింపు. దుఃఖోపశమనము. సాంత్వ నము. it is a * that he died in his country's cause తన దేశము కొరకై చచ్చినాడు గనుక చింత లేదు.

Consolatory, con-sol'a-tor-y, *adj.* వోదార్చే, పూరిం చెడి, దుఃఖోపశమనమైన.

To Console con-sōle' *v.a* వోదార్చుట, పూర డించుట. సముదాయించుట, దుఃఖోపశమనము చేసుట. ఆదరించుట.

Consoled, *adj.* వోదార్చబడ్డ, పూరడించబడ్డ, he wept for ten days but was * at last పదిదినములు యేడ్చి తుదకు శాంతుడైనాడు.

To Consolidate, con-sol'i-dāte, *v.t.* ఘనీభావము చేసుట గట్టిపరచుట గట్టిపడేటట్టు చేసుట. కూర్చుట, చేర్చుట, ఒకటిగా చేసుట. the cold weather *s the butter చలికాలములో వెన్న గట్టిపడుతున్నది. they *d the charges of these schools యీ పల్లె కూటముల యొక్క ఖర్చులు యావత్తు ఒకలెక్క గానే చేర్చినారు. he *d the four regiments ఆ నాలుగు పటాలములను ఒకటిగా కలిపినాడు.

Consolidated, *adj.* ఘనీభవించిన, పేరిన, గట్టిపడ్డ, ఒకటిగానుచేర్చిన, పోగుచేర్చిన. *charges మొత్త ఖర్చులు the mercury was * into a pill రసము మాత్రగా కట్టబడ్డది.

Consolidation, con-sol-i-dā'shon, *n.s.* గట్టిపడ డము, గట్టిపరచడము, ఒకటిగా చేయడము పోగుగా చేర్చడము.

Consonance, con'sō-nance *n.s.* or agreement ఏక మత్యము, అనుకూలము, అనుగుణ్యము, పొందిక, యిమిడిక. In * with his orders అతని వుత్తరువు కు అనుగుణ్యముగా.

Consonant, con'sō-nant, *adj.* అనుకూలమైన, అను గుణ్యమైన, పొందికైన, యిమిడికైన.

Consonant, con'sō-nant, *n.s.* హల్లు. వ్యంజనము. అనగా, క, ఖ, గ, ఘ, యిత్యాది. B, C, D, F, &c.

Consonantly, *adv.* అనుకూలముగా, అనుగుణ్యముగా, పొందికగా, యిమిడికగా.

Consort, con'sort. *n.s.* సహాయి, భార్య, భర్త. his * అతని పెండ్లాము. her * ఆమె పెనిమిటి. this ship parted from her * యీ వాడ తనతో కూడావుండే వాడను విడిచిపెట్టవచ్చినది.

To Consort, con-sôrt' *v.n.* or to agree సంబంధిం చుట, సహవాసము చేసుట.

Conspicuity, con-spi-cū'i-ty, *n.s* ప్రకాశము, ప్రసిద్ధి, ప్రఖ్యాతి, స్పష్టత.

Conspicuous, con-spic'ū-us, *adj.* ప్రకాశమైన, స్పష్ట మైన, ప్రసిద్ధమైన. he was * for learning వాడు చదువులో ప్రసిద్ధుడు. or obvious to the sight అగుపడే, కనబడే. a * hill ప్రసిద్ధమైన కొండ, బహుదూరానికి అగుపడేకొండ. The Hindu women are as * for chastity as the Hindu poets are for lewdness హిందూకవులు పోకిరితన ములో యెంత ప్రసిద్ధులో హిందూ స్త్రీలు పాతి వ్రత్యములో అంతఘనులు.

Conspicuously, con-spic'ū-us-ly, *adv.* ప్రకాశము గా, ప్రసిద్ధముగా, స్పష్టముగా, అగుపడేటట్టుగా.

Conspicuousness, *n.s.* ప్రకాశత, ప్రసిద్ధత, స్పష్ట ముగా అగుపడడము. from the * of this fault యీ తప్పు ప్రసిద్ధమైనది గనక, ప్రత్యక్షముగా తెలి సేది గనక.

Conspiracy, con-spir'a-cy, *n.s.* కుట్ర, దురాలో చన, మద్రము, మంత్రాంగము, బందుకట్టు.

Conspirator, con-spir'a-tor, కుట్రలో చేరినవాడు, ద్రోహి.

To Conspire, con-spire', *v.n.* to plot కుట్రచేసుట, దురాలోచన చేసుట or to unite in good సహా యపడుట అనుకూలించుట. they all *d to praise him అందరు ఒకేమాటగా అతన్ని పొగడి నారు.

Constable, cun'sta-ble, *n.s.* బంట్రోతు, తలారి. వారంటు తెచ్చేబంట్రోతు. the high * of a country అధికారి, అధిపతి, ప్రభువు.

Constancy, con'stan-cy, *n.s.* నిలకడ, స్థిరత్వము, దృఢత్వము.

Constant, con'stant, *adj.* నిత్యమైన, నిరంతమైన. స్థిరమైన, శాశ్వతమైన. his * abode అతనినిరంత రనివాసస్థానము.

Constantly, con'stant-ly, *adv.* యెల్లప్పుడు, యెప్పు డున్ను, నిత్యము, నిరంతరము, తియ్యకుండా, మాటిమాటికి, సారెసారెకు.

Constellation, con-stel-lā'shon, *n.s.* నక్షత్రము. అనగా అశ్వన్యాది నక్షత్రములకు చెల్లేమాట, అయితే

ఒంటిమక్కగా వుండే నక్షత్రానికి యీమాట చెల్లదు. the 27 constellations అశ్వన్యాది యిరువైయేడు నక్షత్రములు. this poem is a * of beauties యీ కావ్యము శృంగారమంజరి. Sita is described as a * of virtues సీత సద్గుణములనిధి.

Consternation, con-ster-nā'shon, *n. s.* మహాత్తైన భయము, ప్రాణభయము, తల్లడము.

Constipated, *adj.* మలబద్ధమైన. he was much * వాడికి మలబద్ధకముగా వుండెను

Constipation, *n s.* మలబద్ధము. he suffered much from * మలబద్ధకము చేత నిండా సంకట పడ్డాడు. they drink this as a remedy against constipation మలము జారడానికై దీన్ని తాగుతారు.

Constituent, con-stit'ū-ent. *adj.* అవయవమైన సమవాయి కారణమైన, అవశ్యకమైన, స్వాభావికమైన. a * part అవయవము, సమవాయి కారణము. a roof is a * part of a house యింటికి కప్పు ఒక అంగము, అవశ్యకమైన భాగము. a stone or seed is a * part of every fruit పండ్లకు విత్తు ఒక అంగము, విత్తులేక పండ్లులేవు. bone, flesh, hair, skin, blood &c are * parts of the body యెముకలు మొదలైనవి శరీరమునకు అవశ్యకమైన భాగములు, అనగా యివి అన్ని కూడితే శరీరము. a handle and blade are * parts of a sword పిడి, అలుగు, లేక, కత్తిలేదు. wheels &c. are * parts of a carriage చక్రములు మొదలైనవి బండికి అంగములు. legs are * parts of a table మేజకు కాళ్లు అంగములు.

Constituent, con-stit'ū-ent, *n. s.* నియామకుడు, నియమించినవాడు. a member of parliament wrote a letter to his *s పార్లమెంటు అధికారత్వము యేర్పరచి పంపించిన కాపులకు జాబు వ్రాసినాడు.

To Constitute, con'sti-tūte, *v.a.* to produce కలగ చేయుట, కల్పించుట. to establish స్థాపించుట. to appoint యేర్పచుట, నియమించుట. as king పట్టాభిషేకము చేసుట. the king *d or made him minister రాజు వాణ్ని మంత్రినిగా నియమించినాడు. five individuals * this family యీ సంసారములో వుండేవాండ్లు అయిదు మంది, అయిదు మంది చేరి యిది ఒక సంసారముగా వున్నది.

Constituted, *adj.* నియమించబడిన, నిర్మితులైన, యేర్పరచిన. a * representative నియమించబడ్డ వకీలు.

Constitution, con-sti-tū'shon, *n. s.* the act of consituting నిర్మాణము, యేర్పాటు, నిబంధన. natural qualities ప్రకృతి, స్వభావము. It does not agree with my * అది నా శరీరమునకు గిట్టదు, సొంటదు. * or, temperament of body శరీరప్రకృతి, దేహతత్వము. a man of strong * దృఢగాత్రుడు, వజ్రశరీరముగలవాడు. a man of weak * నిస్త్రాణి, సత్తువలేనివాడు. his * is broken వానికి దేహపటుత్వము తప్పి పోయినది. his * is very delicate వాడిశరీరము మహా సున్నితమైనది. a bilious * పిత్త శరీరము, పైత్య ప్రకృతి this hot weather tells severely upon the * యీగాడ్పు కీళ్లన్నిటిని పీలుస్తుంది. a breaking up of the * సన్నిపాతము, జన్ని. he injured his * by drinking తాగడముచేత ఒళ్లు చెరుపుకొన్నాడు. or government దేశాచారము, రాజ్యనీతి. an established form of government దొరతనపు నిబంధన. a system of laws ధర్మశాస్త్రపద్ధతి. the *s or laws of Manu మనుస్మృతి. The *s of Logic తర్క సిద్ధాంతము.

Constitutional con-sti-tū'shon al. *adj* శరీరముతో పుట్టిన, జన్మసిద్ధమైన, నిత్యమైన. he took a * walk ఆరోగ్య ముకొరకు షికారు చేసినాడు. * disease పురాతనమైన రోగము, ముదిరిన రోగము. * weakness సంగదోషము. or legal న్యాయమైన, సహజమైన.

Constitutionalists, *n.s.* పూర్వనిబంధన ప్రకారము నడిచేవారమని రాజును ప్రతిఘటిగా వుండే Spain దేశపు కాపులు.

Constitutionally, *adv.* స్వభావతః, జన్మతః, సహజముగా.

To Constrain, con-strān', *v.a.* బలవంతము చేయుట, కడ్డాయము చేయుట, నిర్బంధించుట. terror *ed her to fly భయముచేత పారిపోయినది.

Constrained, *adj.* నిర్బంధించబడ్డ, బలవంతము చేయబడ్డ, బలాత్కారము చేయబడ్డ. I was * to make this request నేను యీ మనవిచేసుకోవలసి వచ్చినది. I was * to go there అక్కడికిపోవలసి వచ్చినది. he uses * expressions మనసువిడిచి మాట్లాడడు.

Constraint, con-strānt', *n. s.* నిర్బంధము, బలవంతము, కడ్డాయము. or restraint అటంకము, విరో

ధము. I saw that he spoke with * వాడు మనసు విడిచి మాట్లాడలేదు. self * దమము.

Constrictor, or Boa Constrictor, *n.s.* కొండచిలువ అనే పెద్దపాము, అజగరము. కొండచిలువ, రక్తపింజరపాము.

To Construct, con-struct', *v.a.* కట్టుట, నిర్మాణము చేసుట, కల్పించుట, యేర్పరచుట, విరచించుట. they *ed a fort here యిక్కడ ఒకకోట కట్టినారు. he *ed a new system కొత్త పద్ధతి కల్పించినాడు.

Construction, con-struc'shon, *n. s.* నిర్మాణము, యేర్పాడు, భావము. అభిప్రాయము. the * of the building కట్టడము the * of a tank చెరువు వేయించడము. of words పదవిన్యాసము. I did not put that * on what he said వాడు చెప్పినది విని నేను యీ భావము చేసుకోలేదు. I put a good * upon his words వాడిమాటలకు నేను మంచి అర్థము చేసుకొన్నాను. the * of a diagram ప్రోద్ధారము, చక్రము వేయడము.

Constructive, con-struct'ive, *adj.* భావించిన. క్రియ చేత కలిగిన, ఉత్తరోత్తర తెలియబడే, ఫలితార్థముగా వుండే. coining money is * treason తప్పుడునాణము వేయడమునకు రాజద్రోహము ఫలితార్థముగా వున్నది.

Constructively, *adv.* భావేన, తాత్పర్యతః, ఫలితార్థముగా.

To Construe, con'strŭe, *v. a.* అర్థము చెప్పుట, అన్వయించుట, అర్థము చేసుట, భావము చేసుకొనుట.

Consubstantial, con-sub-stan'shal *adj.* ఏకీభూతమైన, ఏకీభవించిన, సమవస్తువుగా వుండే.

Consubstantiality, con-sub-stan-shi-al'i-ty, *n. s.* ఏకీభూతత్వము.

To Consubstantiate, con-sub-stan'shi-āte, *v. a.* ఏకీభూతము చేసుట.

Consubstantiation, con-sub-stan-shi-ā'shon, *n. s.* ఏకీభూతత్వము, ఏకవస్తుత్వము, సమభావము. Droz. says క్రైస్తు మతస్థులు చేసే సాక్రిమెంటనే క్రైస్తు భోజనములో అభిమంత్రించబడ్డ రొట్టె, ఒయిను, సారాయి, వీటిని, కొందరు క్రైస్తుయొక్క సాక్షాత్ మాంస రక్తములనిన్ని, కొందరు తన్మిశ్రితమనిన్ని, కొందరు తత్ప్రత్యామ్నాయ మనిన్ని అంటారు, వీరిలో యిది తన్మిశ్రితమనేవారి మతము.

Consul, con'sul, *n. s.* (at foreign courts) మంత్రి, రాయబారి, వకీలు, అన్యదేశమందు తమవర్తకుల యొక్క సంరక్షణకొరకై యేర్పరచి వుంచిన అధికారి. a military commander సేనాధిపతి, అధికారి.

Consular, con'shŭ-lar, *adj.* అధిపతి సంబంధమైన. he obtained * rank అధికారి అయినాడు.

Consulate, con'shŭ-lāte, **Consulship,** con'sul-ship, *n. s.* అధిపత్యము, అధికారము.

To Consult, con-sult', *v.n* ఆలోచించుకొనుట, విచారించుకొనుట, మాట్లాడుకొనుట. they *ed about the marriage పెండ్లి జరిగించడానకై యోచించినారు.

To Consult, con-sult', *v.a.* అడుగుట, ఒకరిని బుద్ధి అడుగుట, ఆలోచించుట. he *ed his wife పెండ్లాన్ని ఆలోచన అడిగినాడు. to * a dictionary ఒకమాటనుగురించి డిక్షనేరి చూచుట. he *ed the calendar పంచాంగము చూచినాడు. they must * his convenience ఆయనకు యెట్లా అనుకూలమో దాన్ని వారు ఆలోచించవలసినది. you should * your own conscience నీకు నీవే యోచించు, నీకు నీవే ఆలోచించి చూచుకో. the walls never are straight because they * the bendings of the hill ఆ గోడలు కొండయొక్క వంపును అనుసరించి వున్నందున ఆ గోడలు యెంతమాత్రము సరిగ్గా వుండవు.

Consultation, con-sul-tā'shon, *n. s.* ఆలోచన.

Consumable, con-sūm'a-ble, *adj.* వాడ యోగ్యమైన, తినడానకు యోగ్యమైన. * commodities తిను బండములు, బియ్యము ధాన్యాది సరుకులు.

To Consume, con-sūme', *v. a.* పాడుచేయుట, భక్షించుట, నాశముచేసుట, వ్యయము చేసుట, దహించుట. fire consumed the house నిప్పు ఆయింటిని దహించివేసినది. disease consumes the body రోగము దేహమును క్షయింపచేస్తున్నది. these dictionaries *d 12 years of my life నా ఆయుస్సులో యీ నిఘంటువులకై పన్నెండేండ్లు పోయినవి. he *d his property in gambling తనఆస్తిని జూదములో పాడుచేసినాడు.

To Consume, con-sūme', *v.n.* అయిపోవుట, క్షయించిపోవుట, కాలిపోవుట.

Consumed, *adj.* అయిపోయిన, క్షయించి పోయిన, తినివేసిన, వ్రయమైన, దగ్ధమైన. all their provisions were now * యింతలో వాండ్లకు భోజన సామాగ్రీఅంతా అయిపోయినది. the stock of grain was * within 8 months ఆ ధాన్యము మూడు నెలలకు అయిపోయినది.

Consumer, *n. s.* శలవు చేసేవాడు, వ్రయము చేసే వాడు, తినేవాడు, అనుభవించేవాడు. the merchant pays only 10 rupees for these goods but the * pays 20 rupees యీ సరకుకు వర్తకుడు పది రూపాయీలే యిస్తాడు గాని అనుభోగి దానికే యిరువై రూపాయీలు పెట్టుతున్నాడు.

Consuming, *adj.* దహించే. a * fire ప్రళయాగ్నము, (సంహారకవహ్ని) A†. *grief కుంగ కొట్టే వ్యాకులము. or using అనుభవించే, వ్రయముచేసే.

To Consummate, con-sum'mate. *v. a.* కాజేయుట, తీర్చుట, పూర్తిచేయుట.

Consummate, con-sum'mate, *adj.* సిద్ధమైన, పూర్ణమైన, అతి. * injustice అతిదౌర్జన్యము. consummate iniquity అతిపాపము, మహాత్పాపము. * beauty అతి సౌందర్యము.

Consummated, *adj.* తీరిన. this marriage was never * పెండ్లి అయినది అలుమగలు కలియలేదు.

Consummately, *adv.* అతి. * beautiful అతి సౌందర్యమైన. * vile మిక్కిలి చెడ్డ.

Consummation, con-sum-mā'shon, *n.s.* ముగింపు, సంపూర్తి, సమాప్తి. this was the * of his hopes వాడు కోరిన దానికి ఫలమిదే. of marriage శోభనము.

Consumption, con-sum'shon, *n. s.* క్షయము. of money or stores వ్రయము. articles of * వ్రయము చేయదగిన వస్తువులు, శెలవు కావలసిన ద్రవ్యములు. articles of * in a family సంసారానికి కావలసిన సామిగ్రి. this rice is not enough for a month's * యీ బియ్యము నెలఖర్చుకు చాలకుండా వున్నది. or disease క్షయరోగము. pulmonary * రాజయక్ష్మ అనే రోగము.

Consumptive, con-sum'tive, *adj.* క్షయించే, నశించే, కృశించే. a * disease క్షయరోగము.

Contact, con'tact. *n s.* స్పర్శ, తాకడము. * conveys disease స్పర్శచేత రోగము వస్తున్నది. in * with అంటుకొని వుండే, తాకుకొని వుండే. they were placed in * అవి ఒకటితో ఒకటి తాకేటట్టుగా పెట్టబడ్డవి. to put in * ఒకటిని ఒకటి తగిలేటట్టుగా పెట్టుట. If two ships come in * వాడ మీద వాడ తగిలి. when they were in * ఒకటిని ఒకటి తాకుకొని వుండేటప్పుడు. to prevent * ఒకటితో ఒకటి అంటకుండా, ఒకటిమీద ఒకటి తగలకుండా.

Contagion, con-tā'gon, *n. s.* స్పర్శ, అంటు, సోకు. people say that cholera comes by * వాంతి భ్రాంతి స్పర్శచేత సంభవిస్తుందంటారు.

Contagious, con-tā'gus. *adj.* అంటే. a * disease అంటురోగము. a * fever అంటుచేసే విశ్వజ్వరము. their fears were * వాండ్ల భయము అందరికి అంటుకొన్నది. ... the laughter was * ఒకరిని చూచి ఒకరు అందరు నవ్విరి.

Contagiousness, *n. s.* స్పర్శశక్తి. this proves the *of the disease యిందువల్ల అది అంటురోగమని తెలుస్తుంది.

To Contain, con-tān'. *v. a.* పట్టుట, కలిగివుండుట, యిముడుట. this box will * all the clothes యీ పెట్టెలో ఆ బట్టలన్ని పట్టును this will not * all the rice ఆ బియ్యమంతా యిందులో పట్టదు. this envelope could not * the letter ఆ జాబు యీ లిఫాఫాలో యిముడదు. unable to * himself he burst into tears వ్యసనమును అణచలేక యేడ్చినాడు. unable to * himself he burst out a laughing పట్టలేక పకపక నవ్వినాడు.

To Contain, con-tān', *v. n.* అణుచుట. he could not * any longer but burst into tears వ్యసనము అణచలేక యేడ్చినాడు.

Contained, *adj.* పట్టిన, యిమిడిన. the things * in the box ఆ పెట్టెలో పట్టిన వస్తువులు.

Containing, *adj* గల. the box * the money ఆ రూకలుగల పెట్టె. the letter * the intelligence ఆ సమాచారముగల జాబు.

To Contaminate, con-tam'i-nāte, *v a.* అంటుచేయుట, అపరిశుద్ధము చేయుట, చెరుపుట, భ్రష్టుచేయుట. the touch of a dead body is supposed to * శవమును తాకితే అంటు అంటారు.

Contaminated, *adj.* అంటువడ్డ, భ్రష్టమైన, చెడిపోయిన.

Contamination, con-tam-i-nā'shon, *n. s.* అంటు, అశుచి, భ్రష్టత.

To Contemn, con-tem', *v.a.* అలక్ష్యము చేసుట, తృణీకరించుట. తిరస్కరించుట. ఉపేక్షించుట, చుల కనగా యెంచుట.

Contemned, *adj.* అలక్ష్యము చేయబడ్డ, తృణీకరించబడ్డ, తిరస్కరించబడ్డ. he was * అగౌరవము చేయబడ్డాడు.

To Contemplate, con-tem'pláte, *v. a.* to view or behold చూచుట, యోచించుట, ఆలోచించుట, తలచుట. he *d his children with pleasure బిడ్డలను సంతోషముగా చూచినాడు. when he *d this deed వాడు యీ కార్యమునుగురించి యోచించి నప్పుడు. I at that time *d going to Calcutta నేను అప్పట్లో కలకత్తాకు పోవలెనని యోచిస్తూ వుంటిని. do you * going there అక్కడికి పోవలెనని యోచనా.

Contemplation, con-tem-plā'shon, *n. s.* ఆలోచన, ధ్యానము.

Contemplative, con-tem'pla-tive, *adv.* ఆలోచనగా వుండే, ధ్యానముగా వుండే. a * life సన్యాసము, మునివృత్తి.

Contemporaneous, *adj.* ఏకకాలములో వుండే, సమకాలములో వుండే.

Contemporary, con-tem'pŏ-rar-y, *n.s.* సమకాలపు వాడు. సమాన కాలపువాడు. his contemporaries అతని కాలములో వుండినవాండ్లు. these poets were his contemporaries వీండ్లు అతని సమకాలపు కవులు.

Contempt, con-temt', *n. s.* అలక్ష్యము. తిరస్కారము ఉల్లంఘనము. he treated them with * వాండ్లను అలక్ష్యము చేసినాడు. he treated the law with * శాస్త్రమును అలక్ష్యము చేసినాడు.

Contemptible, con-temt'ible, *adj.* హేయమైన నీచమైన, అల్పమైన, తుచ్ఛమైన, దిక్కుమాలిన. he brought a * army స్వల్పమైనదండు తీసుకవచ్చి నాడు. a * wretch దిక్కుమాలిన గొడ్డు. a * horse పనికిమాలిన గుర్రము. * wages స్వల్పసంబళము.

Contemptibly, con-temt'i-bly, *adv.* తుచ్ఛముగా, అల్పముగా, నీచముగా, దిక్కుమాలిన రీతిగా.

Contemptuous, con-temt'ú-us, *adj* అహంకారమైన, గర్వమైన, తిరస్కారమైన. a * man గర్వి. * language అలక్ష్యమైన మాటలు, తిరస్కారపు మాటలు, he gave a * answer తిరస్కారమైన ప్రత్యుత్తరము చెప్పినాడు.

Contemptuously, *adv.* తిరస్కారముగా, అలక్ష్యముగా, అహంకారముగా, గర్వముగా.

Contemptuousness, *n.s.* అలక్ష్యము, అహంకారము.

To Contend, con-tend', *v.a.* పోరాడుట, కలహించుట. I * that this is false యిది అబద్ధమని వాదిస్తాను. I * that this is impossible యిది అసాధ్యమని వాదిస్తున్నాను. they *ed with him వాడితో పోరాడిరి.

Contender, con-tend'ĕr, *n s.* పోరాడేవాడు, జగడమాడేవాడు, వ్యాజ్యమాడేవాడు.

Contending, *adj.* పోరాడే. జగడమాడే. కలహమాడే, వ్యాజ్యమాడే. the * parties పోరాడేవాండ్లు. వాది ప్రతివాదులు.

Content, con-tent', *adj.* తృప్తిపొందిన, సంతుష్టిపొందిన, సమ్మతించిన, ఒప్పిన. my heart is now * యిప్పుడు నాయాశ తీరింది. యిక చాలు. the opulent are never * అతి భాగ్యవంతులకు యెన్నటికిన్ని తృప్తిలేదు. తనివిలేదు. he was quite * with 10 rupees పది రూపాయలతో మహాతృప్తి పొందినాడు, పది రూపాయిలే చాలు నన్నున్నాడు. was he * with that దానికి ఒప్పినాడా, సమ్మతించినాడా. were you * with their conduct వాండ్ల నడత మెచ్చినావా వాండ్లు చేసేది నీకు సరిగ్గా వుండినదా. not * with this యిదిన్ని చాలక. he was * to take this money యీ రూకలు తీసుకోవడానకు సమ్మతించినాడు.

Content, con-tent', *n. s.* తృప్తి, సంతుష్టి. తనివి. సమ్మతి. అంగీకారము, రాజీ, సమాధానము.

To Content, con-tent', *v. a.* తృప్తిపొందించుట, సంతుష్టి చేసుట. సంతోషపెట్టుట, సమ్మతిపరచుట, ఒప్పించుట. a little milk cantented the child రవంతపాలుతో ఆ బిడ్డపూరకవుండినది. will cakes * a man? మనిషికి ఫలహారము ఒక ఆహారమా. he *ed them వాండ్లను సమ్మతిపరచినాడు. do you think that this answer will * them? యీ జవాబు వాండ్లకు సమ్మతి పడుననుకొన్నావా. do you think that this conduct will * your master నీవు యిట్లా చేస్తే నీ యజమానుడు పూరక వుండుననుకొన్నావా. as all I said did not * them I came away నేను యెంతచెప్పినా వాండ్లు

ఒప్పనందున తేలిచ స్తిని. I do not want a new dress I shall * myself with this one నాకు కొ త్తవుడుపు యెందుకు యిదే చాలును. he *ed himself with writing one letter ఒక జాబు వ్రాసి యింతేచాలు ననుకొన్నాడు. he *ed himself with dry rice యీ వట్టికూడై నా దొరికిందే చాలు ననుకొన్నాడు.

Contented, con-tent'ed, *adj.* తృప్తిపొందిన, సంతుష్టి పొందిన, సమ్మతించిన, ఒప్పిన. * with little, and happy with more రవంతేచాలును విశేషమైతే మరిన్ని సంతోషమే. he shews a * disposition నిమ్మళముగా వున్నాడు, తొణకకుండా వున్నాడు. he is not * with this యిది వాడికి తృప్తిలేదు.

Contentedly, *adv* అడ్డమాడక, యింతేచాలునని, ఒప్పుకొని.

Contentedness, *n.s.* సమ్మతి, తృప్తి. this shews his * యిందువల్ల వాడు తృప్తి పొందినట్టు తెలుస్తున్నది.

Contention, con-ten'shon, *n.s.* పోరు, జగడము, ఘర్షణ, వ్యాజ్యము. this house was the bone of * యీ యిల్లు వ్యాజ్యానికి మూలముగా వుండెను. ఆ స్పదముగా వుండెను.

Contentious, con-ten'shus, *adj* కలహప్రియమైన, జగడగొండియైన, వ్యాజ్యమాడే, పీకులాడె. a * man కలహప్రియుడు. a * woman జగడగొండి.

Contentment, con-tent'ment, *n. s* సమ్మతము, తృప్తి, సంతోషము.

Contents, con-tents', *n. s. plu.* (that which is inside) లోనిది, లోగావుండేటిది. he asked what were the * of the cup గిన్నెలోనిది యేమిటని అడిగినాడు. * of a purse సంచిలో వుండేటిది. the * of a library పుస్తకశాలలో వుండే గ్రంథములు. the * of the sea సముద్రలో వుండే నీళ్లు మొదలైనది. when the gun was fired he received the * in his side తుపాకి కాల్చేటప్పటికి దానిలో వుండేటిది వాడిపక్కన దూసుకొన్నది, వేటు బయలెల్లిరి వాడిపక్కన దూసిపోయినది. the * of the box పెట్టెలో వుండేటిది. he emptied the box of its * పెట్టెను ఖాలిచేసినాడు. the * of the book ఆ పుస్తకములో వుండె సంగతులు. * of a letter సంగతులు, జాబులో వుండెటిది. the * of a chapter అధ్యాయ సంగ్రహము, సూచి.

To Contest, con-test', *v.a.* పోరాడుట, జగడమాడుట, వ్యాజ్యమాడుట, యెదురాడుట, తన్నుకొనుట. I do not contest this దీన్ని కాదనను.

Contest, con'test, *n. s.* పోరు, జగడము, యుద్ధము, వివాదము, వ్యాజ్యము. athletic * మల్ల యుద్ధము.

Contested, *adj.* వ్యాజ్యాస్పదమైన, వివాదాస్పదమైన, సందేహాస్పదమైన.

Context, con'text, *n s.* పూర్వోత్తర సందర్భము, ఔచిత్యము.

Contexture, con-tex'túre, *n s.* అల్లిక, నేత.

Contiguity, con-ti-gū'i-ty. **Contiguousness**, *n. s.* చేరిక, చేరువ, సామీప్యము. from the * of these two hills యీ రెండు పర్వతములు చేరికగా వున్నందున.

Contiguous, con-tig'ū-us, *adj.* చేరికగా వుండె. these two towns are * యీ రెండు పట్టణములు చేరికగా వున్నవి.

Continence, con'ti-nence, **Continency**, con'ti-nenc-y, *n. s.* జితేంద్రియత్వము ఇంద్రియనిగ్రహము, కామాది నిగ్రహము, కచ్ఛశుద్ధి. want of * వ్యభిచారము. he took a vow of * స్త్రీ ముఖము చూడకూడదని వ్రతము చేసుకొన్నాడు.

Continent, con'ti-nent, *adj.* ఇంద్రియ నిగ్రహముగల, కచ్ఛశుద్ధిగల.

Continent, con'ti-nent, *n. s.* మహాద్వీపము, అవిచ్ఛిన్నమైన ఖండము. Ceylon is near the * of India లంక జంబూద్వీపానికు సమీపముగా వున్నది. he passed from the island to the * ఆ లంకలో నుంచి దేశానకు పోయినాడు. the * of Europe యిది France, Germany, Spain ఆ ప్రాంత్యము లైన దేశములకు సమదాయనామము, గనక continental literature అయా దేశభాషలు. he went from England to the * యింగ్లాండు నుంచి దానికి సమీపముందు వుండే దేశానికి పోయినాడు. I lately made a tour on the continent యిటీవల దేశసంచారము పోయి వుంటిని.

Continental, *adj.* మహాద్వీప సంబంధమైన. Wesley (Journal, Feb. 1772) calls *sentimental* and * "no words but mere absurdities." Johnson omits them; but they now are in use.

Contingence, con-tin'gence, **Contingency**, contin'gen-cy, *n.s.* సంభవించేవని, అనిశ్చయము. you

must be prepared against contingencies యే వేళకు యేమి వచ్చునోఅని నీవు జాగ్రతగా వుండవలసినది. this rests on a mere * యిది అనుమానాస్పదముగా వున్నది. his brother's marriage is a mere * వాడికోడ బుట్టిన వానికి వివాహము అవుతుందో కాదో. property to be inherited from a father may be a certainty but that of a maternal uncle is a mere * తండ్రి సొత్తు కొడుకుకు వచ్చునదేని నిశ్చయమేగాని మేనమామ సొత్తు మేనల్లుడికి రావడము అనిశ్చయము.

Contingent, con-tin'ğent, *adj.* సంభవించే, ఘటించే. అనిశ్చితమైన. * charges అనిశ్చితమైన ఖర్చులు. సాదర్వారు ఖర్చులు. చిల్లర ఖర్చులు. a **Contingent**, con-tin'ğent. *n. s.* సంభవించేదని. అనిశ్చితము. The Hyderabad * నిజాంవారు సహాయముగా పంపించినసేన.

Continual, con-tin'ū-al, *adj.* నిత్యమైన. నిరంతరమైన. యెడతెగని. విడవని.

Continually, con-tin'ū-al-ly, *adv.* నిత్యముగా, నిరంతరముగా, యెడతెగకుండా. విడవక. మాటి మాటికి. పదేపదే.

Continuance, con-tin'ū-ance, *n. s.* వుండడము. వునికి. నిలకడ, నిత్యత్వము స్థిరత్వము. from their * here వాండ్లు యిక్కడ వుండడమువల్ల. from the * of the rain వాన విడవకుండా వుండడముచేత. it is not of long * అది బహుదినాలుగా వుండేది కాదు.

Continuation, con-tin-ū-ā'shon, *n. s.* ఉపభాగము. రెండోభాగము కొనసాగింపు. the Harivamsam is a * of the Mahabarat మహాభారతానికి హరివంశము పుత్రభాగము. హరివంశము భారతముతో చేరినది

To Continue, con-tin'ūe, *v. n.* వుండుట. యెడతెగకుండా వుండుట. you must * to write నీవు యింకా విడవకుండా వ్రాస్తూ వుండవలసినది. the weather *s cold యింకా చలివిడవలేదు. the work still *s యింకా అపని జరుగుతూవున్నది. letters * to be received జాబులు విడవకుండా వచ్చి చేరుతున్నవి. It *s in a line అది విడవక వరసగానే వుంటూ వున్నది. besides, *ed he, I do not know whether this is true యిది కాకుండా అది నిజమో అబద్ధమో నాకు తెలియదనిన్ని అన్నాడు. and I, *ed he, will help you మరిన్ని నీకు సహాయము చేస్తాననిన్ని అన్నాడు.

To Continue, con-tin'ūe, *v. a.* యెడతెగకుండా జరిగించుట, సాగించుట. God *s his mercies to us ఈశ్వరుని కటాక్షము మన యందు వుంటూనే వున్నది. he *s his studies వాడు చదువుతూనే వున్నాడు. విడవకుండా చదువుతూ వున్నాడు. why do they * this custom వాండ్లు యెందుకు ఆ వాడికనే పట్టుకొని వున్నారు.

Continued, *adj.* యెడతెగని, విడవని, నిరంతరమైన. a * line యెడతెగకుండా వుండేవరుస, పంక్రమము. * benefits విడవకుండాచేస్తూ వచ్చే వుపకారములు. a * fever విడవని జ్వరము. a long * war బహుదినాలు విడవకుండా జరుగుతూ వుండిన యుద్ధము.

Continuity, con-ti-nū'i-ty, *n. s.* అవ్యవధానత, యెడతెగకుండా వుండడము. వరుస. పరంపర, సాన్నిధ్యము.

Continuous, con-tin'ū-us, *adj.* యెడతెగని, వరంవరగా వుండే. a * range of hills యెడతెగని కొండలు, కొండల వరుస.

Continuously, *adv.* యెడతెగకుండా, విడవకుండా, పంక్రమముగా, వరుసగా, కలిసి.

To Contort, con-tôrt, *v. a.* వంకరచేసుట. విరుచుకొనుట he *ed his face ముఖము ను వంకరచేసు కొన్నాడు.

Contorted, *adj.* వంకరైన, వికారమైన.

Contortion, con-tôr'shon, *n. s.* వంకర, వికారము, యీడ్పు. his *s shewed the pain he suffered వాడికాళ్లు విరుపుల్లచేత వాడుపడిన సంకటము తెలిసింది. from the *s of the body I saw he had suffered great pain ఆ పీనుగ వంకరటొంకరగా వుండింది చూచివాడు నిండా బాధపడి చచ్చినట్టు కను కొన్నాను.

Contour, con-tûr', *n. s.* ఆకృతి. ఆకారము. కుదురు.

Contra, con'tra, *adv.* యెదురుగా. per * మారుగా, బెల్లుగా. we paid 100 Rupees but per * we gained 50 నూరు చెల్లించినాము సరే. దానికి ప్రతిగా యాభై వచ్చినది. బదులుగా యాభై వచ్చినది.

Contraband, con'tra-band, *adj.* తీసుకొని రాకూడని. నిషిద్ధమైన నిషేధింపబడ్డ. * goods తీసుకొని రాకూడదని నిషేధింపబడ్డ సరకులు. opium is a

* article in China చీనా దేశములోకి నల్ల మందు తీసుకొని పోకూడదని చట్టమున్నది.

To Contract, con-tract', *v.n.* ముడుచుకొని పోవుట, ఒప్పందము చేసుకొనుట. flowers * in the evening సాయంకాలము పుష్పములు ముకుళించు కొంటవి. In this disease the nerves * యీ రోగములో నరాలు యీడ్చుకొంటవి. he *ed for supplying the army with bullocks వాడు దండుకు యెడ్లను సరఫరా చేయడమునకు వొప్పుకొన్నాడు. I *ed with him for bullocks యెడ్లను సరఫరా చెయ్య గలందులకు వాడికి కవులు యిచ్చినాను.

To Contract, con-tract', *v.a.* కుంచించుట, సంకోచింప చేసుట. యిముడ్చుట, యిమిడించుట, అణుచుట, తగ్గించుట, తక్కువచేసుట, ఒడంబడిక చేసుకొనుట ఒప్పందము చేసుట. జట్టీకి యిచ్చుట. to * marriage పెండ్లి చేసుకొనుట to * alliance సంబంధము చేసుట. వియ్యమందుట. he *ed friendship with them వాండ్లతో స్నేహము చేసినాడు. you have *ed his habits వాడి గుణాలు నీకు పట్టుబడ్డవి. I *ed a loan or debt నేను అప్పు చేసినాను. I *ed a disease రోగము తగిలించుకొన్నాను. disease contracts the growth of a child రోగము బిడ్డను పెరగనియ్యదు. he *ed all this into one chapter దీన్ని అంతా ఒక అధ్యాయములో యిమిడ్చినాడు. when you * the eyes నీవు కండ్లను చీకరించినప్పుడు. to * the belly అక్కళించుట. he *ed his brows బొమలుముడి పెట్టినాడు. It is advisable to * his means of doing mischief దుర్మార్గము చేయడమునకై వుండే సాధనమును సంకోచము చేయడము యుక్తము. the snake *ed itself into a small compass ఆ పాము చవంతలో ముడుచుకొన్నది.

Contract, con'tract, *n. s.* ఒప్పందము, జట్టి, గుత్త, యిజారా, ఒడంబడిక, కర్గారు. he made a * for building a house for 1000 Rupees వెయ్యి రూపాయలకు ఒక యిల్లు కట్టుతానని గుత్తచేసుకొన్నాడు. he failed to keep his * కరారుతప్పినాడు. he took the * for grain కావలసినంత ధాన్యము వేస్తానని ఒప్పందము చేసినాడు. when he entered into a * ఒడంబడిక చేసుకొన్నప్పుడు he shewed me the * ఒడంబడికను చూపినాడు.

Contracted, *adj.* సంకుచితమైన, సంగ్రహమైన. తగ్గించిన, చేసిన, తీసుకొన్న. his arm was * by disease రోగమువల్ల వాడిచెయ్యి యీడ్చుకొని పోయినది. a * brow చిట్లించిన ముఖము. a man of * mind లోభి, కుత్సితుడు. a man of a very * intellect మూఢుడు, మూర్ఖుడు. the limbs of a dwarf are * మరుగుజ్జువాని అవయవములు కురుచనై వుంటవి. here a word is omitted, the sentence being * యిక్కడ ఒక శబ్దమును విడిచిపెట్టి వాక్యాన్ని సంకుచితము చేసినాడు. this syllable is * యీ అక్షరము లోపము.

Contractedly, *adv.* సంక్షేపముగా, సంగ్రహముగా, టూకీగా.

Contraction, con-trac'shon. *n. s.* సంక్షేపముగా, సంగ్రహము, యిముడ్చడము. of letters in writing సంక్షేపలిపి, సంకేతాక్షరము, పొడక్షరము. of a limb యిరుకు, పట్టు, యీడ్చుకొని పోవడము.

Contractor, con-tract'or. *n.s.* ఒప్పందగాడు, గుత్తదారుడు, యిజారాదారుడు.

To Contradict, con-tra-dict', *v. a* కాదనుట, తేవనుట, విరుద్ధముగాచెప్పుట, ప్రతిషేధించుట. అడ్డమాడుట. he *ed me నేనుచెప్పినది కాదన్నాడు. he *ed himself స్వవాక్యవిరోధము చేసినాడు, ముందుగా ఒకటి వెనక ఒకటి చెప్పినాడు. these letters * one another యీజాబులు ఒకటికొకటి విరుద్ధముగా వున్నవి. the apocryphal or *ed books ప్రతిక్షిప్తకాండలు అంగీకరించని కాండలు.

Contradiction, con-tra-dic'shon. *n.s.* కాదనడము, తేవనడము విరుద్ధము, వ్యాఘాతము, అసంగతము. వితండావాదము. this is a plain * of that అది యెక్కడ యిది యెక్కడ. this is a * of what he said before వాడుముందు చెప్పినదానికి యిప్పుడు చెప్పినదానికి విరుద్ధముగా వున్నది, అసంగతముగా వున్నది.

Contradictory, con-tra-dict'or-y, *adj.* విరుద్ధమైన, అసంగతమైన. వితండమైన. అడ్డమైన.

Contradistinction, con-tra-dis-tingc'shon, *n. s.* భేదము, లక్షణము, విశేషము.

To Contradistinguish, *v. a.* భేదముగువరుచుట. విశదపరుచుట.

Contradistinguished, *adj.* భేదముగువరచిన, విశదమైన. those people are Bramins whereas these are * as Musulmans వాండ్లు బ్రాహ్మణులు అయితే వీండ్లు తురకలు అయినట్లు భేదముగువడుతున్నది.

Contraries, *n.s. plu.* పరస్పరవిరోధములు, అసంబంధములు. arguing by * విరుద్ధహేతువులుపట్టి సాధించడము. "he refused my last request, so I think he will grant this one" this is called arguing by contraries. మునుపు అడిగినందుకు ఒప్పలేదు గనుక యిప్పుడు అడిగితే ఒప్పు నేమో.

Contrariety, con-tra-ri'e-ty. *n. s.* పరస్పర విరోధము, అసంగతము, విరుద్ధము, వ్యతిరేకము, వ్యత్యయము. from the * of their statements వాండ్లు చెప్పేది పరస్పరవిరుద్ధమైనందువల్ల.

Contrarily, con'tra-ril-y. **Contrariwise,** con'trar-i-wise. *adv.* విరుద్ధముగా, అసంగతముగా, అడ్డముగా.

Contrary con'trary-y. *adj.* విరుద్ధమైన, విరోధమైన, ప్రతికూలమైన, వ్యతిరిక్తమైన. * to his inclinations వానికి అసమ్మతముగా. he took a plan * to mine నాయుక్తికి వ్యతిరేకమైన యుక్తి చేసినాడు. a * wind యెదురుగాలి. those of the * side ప్రతిపక్షులు, ప్రతికక్షివారు. can you prove the *? అట్లా కాదని రుజువు చేయగలవా? for any thing I know to the * he is living there still అక్కడ వాడు యిప్పటికిన్ని ఉన్నాడనే వున్నాను they may be partners; I know nothing to the * వాండ్లు పాలి కాపులుగా వుండేటందుకు నేనేల్లాకాదనేది, దానికి అడ్డమైనా దేమిన్ని తెలియదు. on the * supposition కాని పక్షమందు, లేనిపక్షమందు. you say he is gone; on the * I know that he is here వాడు పోయినాడంటావు అట్లా కాదు వాడు యిక్కడ వున్నాడని నాకు తెలుసును. on the * అట్లా కాకుండా.

Contrast, con'trast. *n.s.* భేదము, పరస్పర భేదము, వైపరీత్యము, వ్యత్యాసము. there is a strong * between them అది యెక్కడ యిది యెక్కడ. వాండ్లు యెక్కడ వీండ్లు యెక్కడ, వీటికీవాటికి వుండే భేదము యింతంత కాదు.

To Contrast, con-trast', *v.a.* భేదము చూపుట, పరస్పరభేదమును పరచుట, తారతమ్యమును విచారించుట, వ్యత్యాసమును పరచుట, వైపరీత్యమును పరచుట, సమత్వములేదని అగుపరచుట. I will now * the conduct of these two men వీండ్ల యిద్దరి యోగ్యతలో తారతమ్యము విచారిస్తాను, వాడినడక యేలాగుంటిదో వీడినడక యేలాగుంటిదో విచారిస్తాను, చూపిస్తాను. your conduct contrasts (v. neut.) strangely with his. నీ నడక యెక్కడ వాని నడక యెక్కడ.

Contrasted, *adj.* విరుద్ధమైన, వ్యత్యాసమైన.

To Contravene, con-tra-vēne', *v. a.* ప్రతికూలించుట, ప్రతికూలము చేసుట, కొట్టుట. they fabricated that bond to * this one దీనికి ప్రతిగా వేరే పత్రము కల్పించినారు, యీ పత్రమును కొట్టేటట్లుగా వేరే పత్రమును కల్పించినారు.

Contravention, con-tra-ven'shon, *n.s.* విరోధము, ప్రతికూలము. in * of the bond అపత్రమును కొట్టేటట్లుగా, దానికి ప్రతికూలముగా, విరుద్ధముగా.

To Contribute, con-trib'ute, *v.a.* యిచ్చుట, ఒదుగుట, సహాయము చేయుట. they *d much money towards this యిందుకు బహురూకలను సహాయము చేసినారు. he *d his aid అతను సహాయము చేసినాడు. all these books * their aid యీ పుస్తకాలన్ని ఒదుగుతవి. all these things *d to ruin him వాడ్ని చెరపడానకు అన్ని కూడినవి, మూడినవి. all these * to shew that he is your friend యీ వ్యాపారములన్ని వాడు నీకు హితుడనడమునకు వుపబలమౌతవి.

To Contribute, con-trib'ute, *v. n.* సహాయమౌట, అనుకూలించుట. this *d to their downfall వాండ్లు యిందుచేత చెడిపోయినారు.

Contribution, con-tri-bū'shon, *n. s.* assistance సహాయము, అనుకూలము. of money &c. చందా, పన్ని, a * which is levied by force దండగ, తక్కినము. they laid the country under * వాండ్లు ఆదేశము కొల్లపెట్టినారు. వాండ్లు ఆదేశములో దండులు పట్టినారు. he sent a * to the newspaper అన్యాయము పేపరులో వేసే లాగున ఒకసంగతి వ్రాసి పంపించినాడు.

Contributor, *n.s* సహాయము చేసేవాడు, అనుకూలము చేసేవాడు, ఒదిగేవాడు.

Contributory, con-trib'u-tor-y *adj.* సహాయము చేసే, అనుకూలము చేసే ఒదిగే, ఉపయోగమైన.

Contrite, con-trīte, *adj.* అనుతాపముగల, పశ్చాత్తాపముగల.

Contrition, con-trish'on, *n.s.* అనుతాపము, పశ్చాత్తాపము, సంతాపము.

Contrivance, con-triv'anĉe, *n.s.* యుక్తి, ఉపాయము, యోచన, కల్పన.

To Contrive, con-trive', *v.a.* యుక్తిచేసుట, కల్పించుట, పన్నుట. how did you * to get into the house నీవు యేమి వుపాయముచేసి ఆ యింట్లోకి పోయినావు.

Contrived, *adj.* యుక్తిచేసిన, కల్పించిన, పన్నిన. well * బాగాయోచించిన, నిండాయుక్తిగా పన్నిన. ill * ఐబ్బైన, ఐబ్బుగా కుదిరిన.

Contriver, con-triv'ĕr, *n.s.* ఉపాయశాలి, ఉపమరి.

Control, con-trōl', *n. s.* ఆజ్ఞ, అధికారము, కర్తృత్వము, స్వాధీనము. they are in his * వాడికి వశ్యులై వున్నారు. they are not in my * వాండ్లు నాకుస్వాధీనములేదు. he kept them in * వాండ్లను తనకట్టులో వుంచుకొన్నాడు. rage beyond * అపరిమితమైన కోపము. beyond * అపరిమితముగా. the board of * యీస్టు యిండియా కంపినిమీదపై విమర్శచేసే అధికారుల సభ.

To Control, con-trōl', *v a.* యేలుట, అణుచుట, స్వాధీనము చేసుకొనుట, కట్టుబాటులో వుంచుట, ఖండించుట. he controlled the family very well ఆ సంసారాన్ని చక్కగా పట్టుకొని వచ్చినాడు. * your passions కోపమణుచు he controlled himself అణుచుకొన్నాడు.

Controllable, con-trōl'la-ble, *adj.* అణచదగిన, స్వాధీనమయ్యే, వశ్యమయ్యే.

Controlled, *adj.* అణచిన, స్వాధీనమైన, వశ్యమైన. can love be * by advice బుద్ధిచెప్పడము చేత మోహము అణుగునా.

Controller, con.trōl'lĕr, *n.s.* అణచేవాడు, యేలేవాడు, అధికారి, విచారణకర్త, లెక్కలను పరిశీలన చేసేవాడు. God is the * of kings రాజులను అణచేవాడు దేవుడు.

Controllership, con-trōl'lĕr-ship, *n s.* లెక్కలను విమర్శించే అధికారము.

Controversial, con-tró-ver'shal, *adj.* తార్కిక, తర్కించే వాదించే. * talk వాదు, వితండవాదము. a * book మతగ్రంథము, తర్కగ్రంథము, వాదగ్రంథము. * theology మీమాంస.

Controversy, con'tró-ver-sy, *n.s.* వివాదము, వ్యాజ్యము జగడము పోట్లాట. the matter is in * ఆ సంగతి వివాదములో వున్నది. without *; or, beyond all * నిర్వివాదముగా, నిరాక్షేపముగా.

To Controvert, con'tró-vert, *v.a.* లేదని వాదించుట, కాదని వాదించుట.

Controverted, *adj.* వివాదాస్పదమైన, వ్యాజ్యగ్రస్తమైన, సందేహాస్పదమైన. * texts in the Mahabharat are called వ్యాసఘట్టశ్లోకములు.

Controvertible, con-tró-vert'i-ble, *adj.* వివాదగ్రస్తమైన, వ్యాజ్యాస్పదమైన, సందేహాస్పదమైన.

Controvertist, con'tró-vert-ist, *n.s.* వాదించేవాడు, వ్యాజ్యగాడు, మీమాంసకుడు.

Contumacious, con-tū-mā'shus, *adj.* అణగని, మొండి, మూర్ఖముగల, తిరగబడే, పికులాడే. a * woman జగడగంటి.

Coutumaciously, *adv.* మూర్ఖముగా, మొండితనముగా.

Contumaciousness, *n.s.* మూర్ఖత్వము, మొండితనము, ఉల్లంఘనము.

Contumacy, con'tū-maĉ-y, *n.s.* మూర్ఖత్వము, చణగడము, చండితనము, ఉల్లంఘన.

Coutumelious con-tū-mē'l'yus, *adj.* పరుషమైన, నిష్ఠురమైన. * language తిట్లు దూషణ. * treatment అవమానము.

Contumeliously, *adv.* పరుషముగా, నిందగా. he was treated * వాణ్ని తిరస్కారము చేసినారు.

Contumely, con'tū-mē-ly, *n s.* దూషణ దుర్భాష, తిట్లు, అపనింద.

Contused, *adj.* నలిగిన నలగగొట్టిన.

Contusion, con-tū'zhon. *n.s.* కందు. చొట్ట, నొక్కు. he received a * from a blow వాడికి దెబ్బతగిలి దోగిపోయినది.

Conundrum, co-num'drum. *n s.* వ్యంగ్యము, ప్రశ్న, శ్లేష, విసికథ, విపరీతార్థముయ్యే వాక్యము, విరోధాభాసాలంకారము. యేలాగంటే. విచారదృక్ చారదృక్పర్యవసిత, పొకడు చారదృక్కుగామున్న విచారి దృక్కుగామున్న వుండడము విరోధము. విచారశబ్దానకు విమర్శ అనే అర్థముచేస్తే విరోధాభాసము.

Convelascence, con-va-les'ĉenĉe, *n. s.* స్వస్థము, నయము గుణము, కుదురు, తిరుగుముఖము, శాంతము. during my * నాకు వ్యాధి తిరుగుముఖముగా వుండేటప్పుడు.

Convalescent, con-va-les'ĉent, *adj.* లఘువుగా వుండే, గుణముగా వుండే, తిరుగుముఖముగా వుండే, తేరుకొనే, కోలుకొనే. he is * వాడికి రోగము

లఘువుగా వున్నది, తిరుగుముఖముగా వున్నది. I am still a * నేను యింకా పథ్యము విడవలేదు.

To Convene, con-vēne', *v.a.* కూర్చుట, చేర్చుట. he *d an assembly వాడు వొక సభను కూర్చినాడు. he *d his forces in the village నాలుగు తట్లావుండిన వాడి సేననంతా ఆ వూళ్లో చేర్చినాడు.

Convenience, con-vēn'yence, *n.s.* వయివు అనువు, సౌఖ్యము, సౌకర్యము, ఉపాయము, అయుధము, సాధనము, వసతి, వంటెంపు. * of time సందర్భము. come to me at your * నీకు అనుకూలమైనప్పుడు రా. he made a mere * of me వాడు నన్ను తన దాసుడిన్నిగా విచారించినాడు.

Convenient, con-vēn'yent, *adj* అనుకూలమైన, అనువైన, ఉచితమైన, యుక్తమైన, వైపుగా వుండే, వసతిగా వుండే. If it is * for you to do this దీన్ని చేయడమునకు నీకు అనుకూలముగా వుంటే. it is not * for him to come వాడు రావడానకు సరిపడలేదు. this is not *(seemly) యిది యోగ్యము కాదు, అనుకూలము కాదు, పనికిరాదు.

Conveniently, con-vēn'yent-ly, *adv.* వైయిగా, అనువుగా, అనుకూలముగా. the house stands very * for him ఆ యిల్లు వాడికి అనుకూలముగా వున్నది. వైయిగా వున్నది. can you conveniently come to-morrow రేపు రావడము నీకు తొందర లేదే రేపు రావడము నీకు అనుకూలమేనా. without difficulty సులభముగా.

Convent, con'vent, *n.s* మఠము, సన్యాసులు వుండే ఆశ్రమము. పుదాసీలు వుండే దిగాలయము. convent ఆరామ or lasting abode is the word used in some countries Buchanan, E. I. 8. 174 To go into a * or embrace the monastic life సన్యసించుట, మునివృత్తిని వహించుట.

Conventicle, con-ven'ti-cle, *n. s.* గుప్తసభ, చిన్న మతస్థులు యేర్పరచుకొన్న వొక తావిడి.

Convention, con-ven'shon, *n s.* సభ, కూటము. or agreement ఒడంబడిక, రాజీనామా.

Conventional, con-ven'shon-al, *adj.* సాంకేతికమైన, సాధారణమైన. a * phrase సాంకేతికవాక్యము, సంజ్ఞావాక్యము. a * term పరిభాష, సాంకేతిక పదము.

Conventionality, *n.s.* సాంకేతికము, పట్టికల్పన.

Conventionally, *adv.* సాంకేతికముగా, పరిభాషగా.

Conventual, con-ven'tū-al, *adj.* మఠసంబంధమైన. * observances మఠములో జరిగే ఆచారము.

To Converge, con-verge', *v.n.* ఒకచోట కూడుట, ఒకచోట చేరుట. in the middle of a spider's web all the lines * సాలెపురుగు నేసే వలలో అన్ని పోగులున్ను నడమనపోయి కూడుతవి.

Convergence, *n.s.* ఒకచోట కూడడము.

Convergent, con-verg'ent, *adj.* ఒకచోటకూడే, కలిసే.

Conversable, con-vers'a-ble, *adj.* వేరు బంధములేని, సాధుఅయిన, సరసుడైన.

Conversancy, *n.s.* ప్రవీణత, ప్రజ్ఞ, జ్ఞానము. from his * with logic తర్కములో ప్రవీణతగలవాడు గనుక. * with divinity వేదాంతజ్ఞానము.

Conversant, con'vers-ant, or con-vers'ant, *adj.* ప్రవీణతగల, నిపుణుడైన, తెలిసిన. he is * with logic వాడు తర్కమందు ప్రవీణుడు. a woman * with geography భూగోళశాస్త్రము తెలిసినస్త్రీ.

Conversation, con-ver-sā'shon, *n. s.* సంభాషణ, సల్లాపము, ఇష్టాలాపము, ముచ్చట, మాట్లాడడము. some * took place కొన్నిమాటలు జరిగినవి. to turn the * పులిమిపుచ్చుట, వేరే మరివొక ప్రస్తావన చేసుట. or behaviour నడక, ప్రవర్తన. carnal * సంభోగము, రతి. criminal * వ్యభిచారము, రంకు.

Conversational, *adj.* సంభాషణ సంబంధమైన. a * expression గ్రామ్యమైన మాట. this poem is written in a * style యీకావ్యము సంభాషణ సరణిగా వ్రాసి వున్నది.

To Converse, con-verse', *v.n* మాట్లాడుట, సంభాషించుట. they *d with me వాండ్లు నాతో మాట్లాడినారు. వాండ్లకు నాకు సంభాషణ జరిగినది. or to associate or to keep company సహవాసము చేసుట. he *d with men for 83 years ముప్పైమూడు సంవత్సరములదాకా మనుష్యులలో మెలిగినాడు.

Converse, con'verse, *n.s.* (intercourse) సంభాషణ, పరిచయము. or *Reverse* వ్యతిరేకము, విపరీతము, తల్లకిందులు. he states that the **Tantras are much esteemed but little studied;** I have reason to believe that the * of this would be true తంత్రములయందు నిండా గౌరవము వున్నప్పటి

కిన్ని అంతగా చదవడము లేదంటాడు, గౌరవము లేదుగాని చదవడము మెండని దానికి విరుద్ధముగా నాకు తోస్తుంది. (*Colebr.*)

Conversely, con-verse'ly, *adv.* విరుద్ధముగా, వ్యతిరేకముగా, తల్లకిందులుగా.

Conversion, con-ver'shon. *n.s.* మార్చడము, చేయడము, మతాంతరము. మతము విడిచి వేరే మతములో ప్రవేశించడము. after his * to the Christian religion కిరస్తు మతములో ప్రవేశించిన తరువాత. by the * of his house into a school ఆయింటిని పళ్లి కూటముగా చేసినందున. to prevent the * of this money to other purposes ఆ రూకలను వేరే పనులకు వినియోగపరచకుండా.

To Convert, con-vert', *v a.* మార్చుట, చేయుట. he *ed many people బహుమందిని తనమతస్థులగా చేసినాడు. బహుమంది తనమతమును అవలంబించేటట్టు చేసినాడు. his words *ed them నీడిమాటల వల్ల వాండ్లు తిరిగి, దోవకు వచ్చిరి. he *ed the house into a school ఆ యింటిని పళ్ళికూటముగా చేసినాడు. he converted the hat into a bag ఆ టోపిని సంచిగా చేసుకొన్నాడు. he *ed the jewel into money సొమ్ము అమ్మి రూకలు చేసుకొన్నాడు. he says he can * iron into gold యినుమును బంగారు చేస్తానంటాడు. he *ed them to his own opinions తనకు తోచినట్టు వాండ్లకున్ను తోచేటట్టు చేసినాడు. he *ed the charity fund to his own purposes ఆ ధర్మరూకలను స్వంత ప్రయము చేసుకొన్నాడు. he is *ed to their opinions వాడికిన్ని వీండ్ల బుద్ధే పట్టుబడ్డది.

Convert, con'vert, *n.s.* ఒక మతము విడిచి వేరే మతములో ప్రవేశించినవాడు. కులము చొచ్చినవాడు. a * to the Christian religion కిరస్తు మతములో ప్రవేశించినవాడు. I am now become a * to your opinion నీమాటే సరి అని నాకు యిప్పుడు తోచినది, నీవు చెప్పేదే సరి అని యిప్పుడు ఒప్పినాను.

Converted, *adj.* మారిన, తిరిగిన. మతము విడిచి వేరే మతములో ప్రవేశించిన, కులముచొచ్చిన. Luke 22 : 32. మనసుతిప్పుట F†. G†. పరివర్తితె A†.

Convertibility, *n s.* తిరిగేగుణము, యెట్లానంటే అట్లా అయ్యే గుణము. this proves the * of sand into glass యిందువల్ల యిసుక గాజు అవుతున్నదని తెలుస్తున్నది.

Convertible, con-vert'i-ble, *adj.* మారే, తిప్పగూడిన. యెట్లానంటే అట్లా చేయగూడిన. this walking stick is convertible into an umbrella యీ పూతకర్రను నిమిషములో గొడుగు చేయవచ్చును.

Convex, con'vex, *adj.* తాబేలువీపువలె వుబ్బుగా వుండే, బోర్లించిన ప్రమిద ఆకారముగా వుండే. బోర్లించిన మంగలగిన్నె ఆకారముగా వుండే. a * plate చల్లటిబిళ్ల.

Convexity, con-vex'i-ty, *n.s.* కూర్మపృష్ఠాకారము, తాబేలువీపురూపు.

Convexo-concave, *adj.* తాబేలు పెంకు ఆకారముగా వుండే, కూర్మపృష్ఠాకారమైన.

To Convey, con-vā', *v a.* తీసుకొనిపోవుట, తీసుకొని వచ్చుట, మోసుకొని పోవుట, సాగించుట. this conveys another meaning యిందుచేత వేరేవొక అర్థమౌతుంది. I will * them by sea వాటిని సముద్రముమీదుగా తీసుకవస్తాను. do these words * that meaning యీ మాటలు ఆ యర్థమును యిస్తున్నవా? he *ed me across the river నన్ను యేరు దాటించినాడు. the post will * this letter to you యీ జాబు నీకు తపాలులో వచ్చును. he *ed the estate to his brother ఆ యాస్తి తమ్ముడిపరము చేసినాడు. the wind *ed the smell to me ఆ వాసన నాకు గాలివాటుగా వచ్చినది. he *ed the intelligence to me నాకు తెలియచేసినాడు.

Conveyance, con-vā'ance, *n.s.* a horse &c. వాహనము, సవారి, పల్లకి, గుర్రము మొదలైనవి. a wheeled * బండి. he got into his * బండి యెక్కినాడు, పాల్కి యెక్కినాడు. or deed దానపత్రము.

Conveyancer, con-vā'anc-er, *n. s* or attorney లాయరు, అనగా దానపత్రములు, వుయిలాకితములు మొదలైనవాటిని వ్రాసి కుదిర్చే లాయరు.

Conveyed, *adj.* తీసుకొనిపోయిన, మోసుకొనిపోయిన, పంపిన, తెల్పిన, తెలియచేసిన.

To Convict, con-vict', *v. a.* నేరము స్థాపించుట, తప్పుమోపుట. your words * yourself నీ మాటలే నిన్ను నేరస్థుణ్నిగా చేస్తున్నవి.

Convict, con'vict, *n.s.* నేరస్థుడు, అపరాధి, ఖయిది.

Conviction, con-vic'shon. *n. s.* నేరము స్థాపించడము, తప్పు మోపడము. after his * వాడిమీద

నేరము యేర్పడ్డతరువాత. I am open to * నా మీద తప్పుచూపితే వొప్పుకొంటాను. a religious * మతానవలంబనము. వివేకము కలగడము. this does not carry * with it యిందువల్ల ఆ సందేహము తీరదు. their * that this was true led them to pay the money యీ మాట నిజమైనట్టు రూఢిగా నమ్మినారు గనుక ఆరూకలను చెల్లించినారు.

To Convince, con-vince', *v. a.* నమ్మేటట్టు చేసుట. వొప్పించుట. వొప్పు చెప్పుట. these words *d me that they were dead యీ మాటలవల్ల వాండ్లు చచ్చినారని నాకు నిశ్చయమైనది. I will * you that this is true యిది యథార్థమేనని నీవు వొప్పుకొనేటట్టు చేస్తాను. my words did not convince him of the truth నామాటలు వాడికి నిజమనిపించలేదు. his oath did not *me వాడు చేసిన ప్రమాణము చేసినా నాకు నిశ్చయము లేదు. నేను నమ్మలేదు.

Convinced, *adj.* నమ్మిన, వొప్పిన. I am * of my error నేను చేసినది తప్పేనని నాకు వొప్పినట్టాయెను. I am * you are wrong నీవు తప్పినావునని, నీవు తప్పినట్టు నాకు నిశ్చయము. are you * of this నమ్మినావా. యిది నీకు నిశ్చయమా. యిది అట్లెను గనుక. bring * of this I paid the money యిది నిశ్చయమని ఆ రూకలను చెల్లించినాను. I am * it was you that went నీవు వెళ్లినావని నీవే అని నాకు నిశ్చయము. he that's * against his will is of the same opinion still అసమ్మతిగా వొప్పుకొన్నవాడు వొప్పుకోనివాడే.

Convincing, *adj.* నమ్మేటట్టుచేసే. వొప్పించే. నిశ్చయమైన. this is not a * proof that he went there పోయినాడనడానికి యిది నమ్మతగిన రుజువుకాదు. this is a * proof of your folly నీ పిచ్చితనానికి యిది ప్రత్యక్షమైన సాక్ష్యము.

Convincingly, *adv.* వొప్పేటట్టుగా నమ్మేటట్టుగా, నిశ్చయముగా. the lawyer spoke * ఆ లాయరు తాను చెప్పేది సరేనని తోచేటట్టుగా మాట్లాడినాడు. he spoke, but not * వాడు మాట్లాడినాడు అయితే సరేనని వొప్పుకొనేటట్టుగా మాట్లాడలేదు.

Convivial, con-viv'yal, *adj.* సరసమైన. ఉల్లాసమైన. the Musulmans are very * పడిమందిగా తాగడము తుళ్లడము తురకలకు సహజము. he is very * అతడు మహా వుల్లాసపురుషుడు. a * meeting విందు. యిందులో తాగడము ముఖ్యము.

Conviviality, con-viv-i-al'i-ty, *n.s.* సరసము, ఉల్లాసము. ఉత్సాహము, వేడుక, తాగడము తుళ్లడము. at the marriage there was no * ఆ పెండ్లిలో యేమిన్ని వేడుకలు లేవు.

Convocation, con-vo-cā'shon, *n.s.* సభ, గోష్ఠి. he called a * to decide the case ఆ వ్యాజ్యమును తీర్చడానికు పాండిత్యంతా సభకూర్చినాడు. సభ E†. H†. సమాజోపా. B†.

To Convoke, con-vōke', *v.a.* సభ కూర్చుట.

Convoluted, con-vo-lūt'ed, *adj.* మెలిపడివుండే. పెనుసుకొనివుండే * shell అవర్తములుగల శంఖము. the * horns of the antilope మెలికలు మెలికలుగా వుండే యిఱ్ఱికొమ్ములు.

Convolution, con-vo-lū'shon, *n.s.* మెలి, అవర్తము.

Convolvulus, con-vol'vū-lus, *n.s.* నాకతరహా పుష్పము. See Ainslie 2.219.

Convoy, con'voy, *n.s* తోడు, అంపుదోడు, కావలి, మార్గసహాయముగా వచ్చేదళము. he gave us a * of ten men మాకు దారితోడుగా పదిమంది సిపాయీలను యిచ్చినాడు.

Convoyed, *adj.* accompanied సంరక్షణలో వచ్చిన. ten ships * by one frigate వొక యుద్ధవాడ వెంటవచ్చిన పదివాడలు. వొక యుద్ధవాడను అండ చేసుకొని వచ్చిన పదివాడలు. వొక యుద్ధవాడ యొక్క కాపు దారిలో కూడా వచ్చిన పదివాడలు. ten ships arrived * by one frigate వొక యుద్ధవాడను అండగా చేసుకొనివచ్చి చేరిన పదివాడలు.

To Convulse, con-vulse', *v.a.* విలవిలలాడించుట. గడగడవణికించుట. pain *d his face నొప్పివాడి ముఖమును వంకరటొంకరలుగా యీడ్చినది anger *d him కోపముచేత తన్నుకొన్నాడు. the war that now convulses that country యిప్పట్లో ఆ దేశమును గడగడలాడించే యుద్ధము.

Convulsed, *adj.* విలవిలలాడే. గడగడవణికే. * with rage కోపముతో తన్నుకొనే. * with fear భయముతో గడగడవణికే.

Convulsion, con-vul'shon, *n.s.* కంపము. a * of the earth భూకంపము. convulsions *plu.* ఉన్మాదు, యీడ్పు. she was in *s ఆమె విలవిలలాడుతూ వుండెను. they were in *s of laughter పక్కలు

పిసుక్కొని నవ్విరి. *s of weeping వెక్కి వెక్కి యేడ్వడము.

Convulsive, con-vu.'sive, *adj.* విలవిలలాడే, కొంకరలుపోయ్యే, వంకరటొంకరలుగా యీడ్చే.

Convulsively, *adv.* విలవిల, వంకరటొంకరలుగా యీడ్చుకొంటూ, కొంకరలుగా.

Cony, cun'y, *n. s.* గుంటచెవులపిల్లి.

To Conycatch, cun'y-catch, *v.n.* మోసము చేసుట, పితలాటకము చేసుట.

To Coo, cû, *v. n.* కూసుట, యిది పావురాయిని గురించినమాట. a cooing sound కపోతహూంకృతి, పావురాయిస్వనము.

Cook, cŭk, *n.s.* వంటవాడు, పాచకుడు.

To Cook, cŭk, *v. a.* వండుట, వంటచేసుట, పచనముచేసుట. he cooks for himself తానే వంట చేసుకొంటాడు. he cooked up a story వొక కథను కల్పించినాడు, కట్టి విడిచినాడు.

Cooked, *adj.* వండిన, పచనమైన. before the rice was * అన్నము పక్వము కాకమునుపే.

Cookery, cŭk'ĕr-y, *n.s.* వంటచేయుడము వంటపని, సూపశాస్త్రము. articles used in * బియ్యము పప్పు మొదలైన వంటసామగ్రి. utensils used in * వంటకు కావలసిన వుపకరణములు, పాత్రసామగ్రి.

Cooking, *n. s.* వంట. పాకము. this is of her * యిది దానివంట. యిది దానిచేతిపాకము.

Cook-maid, cŭk'mād, *n. s.* వంటకత్తె.

Cook-room, *n.s.* వంటయిల్లు వంటశాల.

Cool, cûl, *adj* నిబ్బరమైన. చల్లని. * water చన్నీళ్లు. a * breeze చల్లగాలి. పయరగాలి. it is pleasant to walk in the cool of the evening సాయంకాలము చల్లటిపూట నడవడము హాయిగా వుంటున్నది. he gave a * refusal నిబ్బరముగా కూడదన్నాడు. he gave a * consent రెండోమాట అనకుండా వొప్పుకొన్నాడు. నిబ్బరముగా వొప్పుకొన్నాడు. he wrote a * letter విరసముగా వొకజాబు వ్రాసినాడు. కట్టివిడిచినట్టు వొకజాబు వ్రాసినాడు. he gave them a * reception వచ్చిన వాండ్లను సరసముగా సైకొనలేదు. these brothers are * to each other యీ అన్నదమ్ములు ఒకరికొకరు సరిపడక వున్నారు.

To Cool, cûl, *v. a.* చల్లార్చుట, ఆరబెట్టుట, చల్లారబెట్టుట, శాంతింపచేయుట. he cooled the water with saltpetre ఆ నీళ్లు జిల్లుమని వుండడానకు పెట్లుప్పు నీళ్ళలో నీళ్ళబుడ్డి నిపెట్టి ఆ నీళ్ళను జిల్లుమని వుండేటట్టు చేసినాడు. he cooled the water in the air ఆ నీళ్ళను బయట గాలిలో పెట్టి జిల్లుమని వుండేటట్టు చేసినాడు. this defeat cooled his courage యీ అపజయమువల్ల వాడి ధైర్యము అణిగినది, యీ అపజయమువల్ల వాడికి భయము పుట్టినది.

To Cool, cûl, *v n.* చల్లారుట, ఆరుట, చల్లబడుట. after the fire cooled a little నిప్పు కొంచెము చల్లారిన తరువాత. before the milk cooled పాలారక మునుపు.

Cooler, cûl'ĕr, *n.s.* a vessel నీళ్ళను జిల్లుమని వుండేటట్టు చేయడానకు [illegible].

Cooling, *adj* చలవైన, మేహశాంతియైన. * diet ఉష్ణోపశాంతియైన ఆహారము. * medicine చలవ మందు.

Coolly, *adj* నిబ్బరముగా [illegible], నిశ్చింతగా. he * put the money in his pocket ఒక యిది [illegible] వేసుకొన్నాడు.

Coolness, cûl'ness *n.s.* [illegible], శీతలము, శాంతి, క్షమా[illegible]. a * exists between them వాండ్లలో [illegible] వుండేటట్టు [illegible].

Cooly, *n.s* (Indian word for a hired labourer) కూలివాడు. the fee paid him [illegible].

Coom, cûm, *n.s.* [illegible].

Coomb, cûm *n.s.* ధాన్యముకొలత [illegible] విశేషము, యిది మూడు [illegible] వుంటుది.

Coop, cûp, *n.s.* a cage for fowls or birds కోళ్లు మొదలైనవి మూసేగూడు

To Coop, cûp, *v. a.* [illegible] మూసుట. they cooped him up in a small cell వాణ్ని [illegible] వేసి మూసినారు

Cooped, *adj* [illegible]లో వేసి మూయబడ్డ.

Cooper, cûp'ĕr, *n.s* పీపాయిలు చేసేవాడు.

Cooperage, *n s* పీపాయిపని. పీపాయిలు చేసేచోటు, పీపాయిలు చేసేవాండ్లకు యిచ్చేకూలి, పీపాయిల [illegible].

To Co-operate, cō-op'ĕr-āte, *v.n.* ఒక పనికి కూడా సహాయపడుట అనుకూలపడుట. bathing co-operated in the cure స్వస్థము కావడానకు స్నానము అనుకూలించినది.

Co-operation, có-op-er-ā'shon, *n s.* ఒకపనికికూడా సహాయపడడము. అనుకూలము. this prevented my * యిందువల్ల నేను సహాయపడడానకు అభ్యంతరమైనది.

Co-operative, có-op'er-a-tive, *adj* [illegible] యుపడే అనుకూలమైన.

Co-ordinate, có-ōr'di-nāte, *adj* సమానమైన, తుల్యమైన. these four are * యీ నాలుగింటికి మూలము ఒకటే. the two æras are * యీ రెండు శకములున్ను ఒకేప్పుడే ఆరంభమయినవి. these two rivers are * యీ రెండు నదులున్ను ఒక కొండ [illegible] పుట్టినవి. యీ [illegible] ఉత్పత్తిస్థానము ఒకటే.

Co-ordinately, *adv.* సమానముగా, [illegible]

Coot, [illegible] *n s.* [illegible] the purple * or sultana * [illegible]

Cop, *n s.* [illegible]

Copáiva, *n.* [illegible]

Copal, *n s.* [illegible] See Ainslie 2. 452.

Coparceners, *n s.* share holders [illegible] వాండ్లు భాగస్థులు [illegible]

Coparcenery, *n s.* [illegible]

Coparceny, *n s.* [illegible] భాగము.

Copartner, có-pârt'ner, *n s.* [illegible] భాగస్థుడు.

Copartnership, có-pârt'nĕr-ship, *n.s.* [illegible] సామము.

Cope, cōpe, *n s.* a cloak పాదిరిల్లు వేసుకొనే ఒక [illegible] వానము. the * of heaven ఆకాశము, [illegible]

To Cope, cōpe, *v.n.* అడ్డమాడుట, యెదిరించుట, [illegible] can a child * with a man బిడ్డ పెద్దవానితో పోరాడగలుగునా, ఒకబిడ్డ పెద్దవాడికి యీడౌనా. no Telugu poet can * with Bhattumūrti భట్టుమూర్తి ముందర ఒక తెలుగుకవి నిలువలేడు. భట్టుమూర్తికి యే తెలుగుకవి యీడౌను?

To Cope, cōpe, *v. a.* to cover or roof పైకప్పు వేయుట. he coped the house with tiles ఆ యింటికి పెంకులు కప్పినాడు.

Copier, or Copiest, cop'i-ĕr, *n. s.* లేఖరి, ప్రతిప్రాసేవాడు, పుత్రిక ప్రాసేవాడు.

Coping, cōp'ing, *n. s.* (of a wall) మదురు.

Copious, cō'pi-us, *adj.* విస్తారమైన, యథేష్టమైన, నిండా, నిండా. there is a * supply of rice బియ్యము యథేష్టముగా పున్నది. that dictionary is very * ఆ నిఘంటులో లేని శబ్దము లేదు.

Copiously, cō'pi-us-ly, *adv.* విస్తారముగా, యథేష్టముగా.

Copiousness, *n.s.* విస్తారము, యథేష్టము, మెండు.

Copper, cop'pĕr, *n.s.* రాగి, తామ్రము. a * coin పైసా. I gave them some coppers వాండ్లకు కొన్ని పైసాలు యిచ్చినాను. * plate (a picture) రాగి అచ్చువేసిన పటము. a boiler హండా, [illegible] sulphate of * మయిలతుత్తము, copper-coloured [illegible]యైన. * nose యెర్రటిముక్కు.

Copperas, cop'pĕr-as, *n. s.* మయిలతుత్తము.

Coppersmith, cop'pĕr smith, *n.s.* కంచరవాండ్లు.

Coppery, cop'pĕr-y, *adj.* రాగి చిలుముగల. this water has a * taste యీ నీళ్లు చిలుముకంపు కొట్టుతుంది.

Coppice, cop'piće, or **Copse**, copse, *n.s.* గుట్టగుట్ట పొదలు గల అడివి.

To Copulate, cop'ú-lāte, *v.n.* సంభోగముచేసుట.

Copulation, cop-ú-lā'shon, *n.s.* రతి, సంయోగము.

Copulative, cop'ú-la-tive, *n.s.* A * Conjunction సముచ్చయార్థక అవ్యయము And, With మొదలైనవి.

Copy, cop'y, *n s.* పతి, పుత్రిక. I will set you a * in writing నీకు వరవడి పెట్టిస్తాను, మేలుబంతి పెట్టిస్తాను. a fair * చిత్తు చూచి చక్కగా వ్రాసిన ప్రతి. a rough * చిత్తు he wrote a * of verses regarding this యిందునుగురించి కొన్ని పద్యములు చెప్పినాడు. I want ten copies of the Ramayanam రామాయణము పది ప్రతులు కావలెను. he gave me a * ఆ పుస్తకానికి నాకు ఒక ప్రతి యిచ్చినాడు. he gave me a * of the print అచ్చువేసిన పటములలో నాకు ఒకటి యిచ్చినాడు.

To Copy, cop'y, *v.a.* యెత్తి వ్రాసుట, వేరే ప్రతి వ్రాసుట. to *fair చిత్తును చూచిచక్కగా యెత్తి వ్రాసుట. or to imitate అనుకరించుట. I see that boy copies you నీ నడత వాడికి పట్టుబడ్డది.

Copy-book, *n. s.* మేలుబంతి పుస్తకము.

Copy-hold, cop'y-hold, *n.s.* ఇంగ్లీషు ధర్మశాస్త్రములో ఒకతరహా భూస్వామ్యము. I hold this land in free hold and the other land in * యీనేల నా సొంతము ఆ నేలను స్వామిభోగానికి తీసుకొని యున్నాను. * land స్వామిభోగమిచ్చి అనుభవించేనేల, మాలుగుజారి భూమి అనవచ్చును.

Copy-right, *n. s.* గ్రంథస్వామ్యము. అనగా తాను అచ్చువేయించిన గ్రంథమును మరి ఒకరు అచ్చువేయకుండదనే స్వామ్యము.

Coquet, Coquette, co-ket', *n s.* తనుకులాడి వగలాడి, చిన్నెలాడి.

To Coquet, co-ket', *v.n.* to act the lover, to entice by blandishments తనుకులు చేసుట, వలపించుట, తేలించుట, లాలించుట. మోహముచూపి యేమార్చుట, మరులుకొలిపి మాయచేసుట. she coquetted with him a long time and disappointed him at last బహుదూరము వానికి మోహముచూపి తుదకు వాణ్ని మోసపుచ్చినది.

Coquettish, *adj.* తనికే, కులికే, టక్కులుచేసే.

Coquetry, co-ket'ry, *n s* తనుకు, కులుకు.

Coracle, cor'a-cle, *n.s.* (a small boat, so called in Cumberland) చిన్నపడవ తెప్ప, పుట్టి, దోనె.

Coral, cor'al, *n.s.* పగడము, ప్రవాళము మర్త్యభూమిని యెముకలు అంటారు. a * necklace పగడాలదండ. artsificial * లక్క పగడము. a child's * పండ్లు రానిబిడ్డలు నోట్లో వేసుకొని కొరికే పగడపు కాడగల గిలక.

Coral, cor'al, *adj.* పగడమువంటి, యెర్రని, her * lip దానికెమ్మోవి, దాని కెంపారు మోము. she of the * lip బింబోష్ఠి. * plant (a certain flower which resembles the Jack Spratt. See Ains'ie 2. p. 46.47 and Rox. 3.687) నేపాళవృక్షము

Corban, cor'ban, *n. s.* కానుక ప్రార్థనచేసుటకని యెత్తికట్టిన ముడుపు. [ఈశ్వరాయదత్తం. †.]

Corbel, *n.s.* బోదె, బోదెకట్టె.

Cord, cord, *n.s* తాడు, దారము, పగ్గము a hempen * మలక. a straw rope పెంటి, కసువు, పురి. a * of firewood కట్టెలమోపు. the Braminical * or thread జందెము.

To Cord, cord, *v.a.* కట్టుట, దారము తో కట్టుట.

Cordage, cord'age, *n.s.* తాళ్లు, పగ్గములు.

Cordelier, cor-de-ler', *n.s.* ఒకతరహా సన్యాసి. ఒకతరహా బైరాగి.

Cordial, cord'yal, *adj.* దయారసముగల, మనఃపూర్వకమైన, అంతఃకరణ పూర్వకమైన a * friend మనఃపూర్వకమైన స్నేహితుడు. a * medicine మయకమిచ్చేమందు.

Cordial, cord'yal, *n s.* a medicine మయకమిచ్చేమందు, this letter was a * to his heart యీ జాబువల్ల వానికి ధైర్యము వచ్చినది, వానికి ప్రాణము వచ్చినది. he sells cordials బ్రాంది మొదలైన వాటిని అమ్ముతాడు.

Cordiality, cord-yi-al'i-ty, *n s.* స్నేహము, సద్భావము. want of * వేరుబంధము, విరసము.

Cordially, cord'yal-ly, *adv.* మనఃపూర్వకముగా. I * hope so నేనట్లా నిండా నమ్మినాను.

Cordon cor'don *n s.* a line of troops ఘాటు, పారా, కావలా.

Corduroy, *n.s.* గుడిసెలు కుట్టే ఒకతరహా బట్ట.

Cordwainer, cord'wan-er, *n. s.* (a shoe-maker) మాదిగవాడు, చెప్పులు కుట్టేవాడు. యిది ప్రాచీన శబ్దము.

Core, core, *n.s.* హృదయము, మధ్యభాగము. the * of the heart అంతరంగము, లోనిమనసు. the * of a fruit విత్తు. the * of the wood of a tree చేవ. the * of a boil మొలక. the * of a plantain tree అరటి దొందె.

Corge, *n s.* (Indian word for 20 pieces of cloth) కోరా.

Coriander, co-ri-an'der, *n.s.* కొతిమిర, కొత్తిమెర, కుస్తుంబురు. * seeds ధనియాలు.

Corinth, cor'ran *n s.* ఒక దేశముపేరు. a corinthian ఆ దేశస్థుడు. the Corinthian order ఒక విధమైన కట్టడపు స్తంభములు.

Cork, cork, *n.s.* బుడ్డికి వేసే బెండుబిరడా. the * tree ఒకతరహా పెద్దమాను, దీనిపట్టతో బిరడాలు చేస్తారు.

To Cork, cork, *v a.* బెండుబిరడా వేసుట. he corked the bottle ఆ బుడ్డికి బిరడా వేసినాడు.

Corked, *adj.* బిరడావేసిన. a * bottle బిరడావేసిన బుడ్డి. this wine is * యీ సారాయికి బెండు బిరడా కంపు వచ్చినది.

Corking-pin, cork'ing-pin, *n.s.* దబ్బనము, శలాక, మేకు.

Corkscrew, *n.s.* థిమ్మెట్లు, బుడ్డిబిరడాను తీసే ఒక తరహా ఆయుధము.

Corky, *adj.* బెండువలె వుండే. బెండుకంపు కొట్టే. a * substance బెండువలె మెత్తగా వుండేటిది.

Cormorant, cŏr'mō-rant, *n.s.* సముద్రములో తిరిగే దేగవంటి వక పెద్దపక్షి, పెద్దగూడ కొంగవంటిది. పెద్ద తిండిబోతు, సర్వస్వాపహరము చేయువాడు, కావ్యమందు గండభేరుండపక్షికి సమానమైనది.

Corn, cŏrn, *n. s.* grain ధాన్యము. crop of * పయిరు, సస్యము. a grain of * గింజ. a head or ear of * కంకి. wild * నివ్వరి, నీవారము. seed * విత్తనాలు. empty ears of * తాలు, తప్పగింజలు. a * field చేను, మెట్టపొలము. a sheaf of * వన, వోదె. Indian * మొక్కజొన్నలు. a sore on the foot &c. కోవిపుండు, ఆణి A * cutter కోవిపుండుకోసే వైద్యుడు. The *-law ధాన్యమునుగురించి యేర్పడిన చట్టము a * mill గోధుమలు విసిరే తిరగలి గోధుములను పిండి చేసే యంత్రము.

To Corn, cŏrn, *v. a.* or to salt flesh ఉప్పువేసి పక్వము చేయుట. అనగా మాంసము వగైరాదినములు చెడకుండా వుండేటట్టు వుప్పువేసి పక్వము చేసుట.

Cornea, *n. s.* కనుగుడ్డులో తెల్లభాగము ఉన్నవి. ఒకటి కఠినమైనది. ఒకటి మెత్తనిది, యిది కఠినమైన భాగమునకు పేరు.

Cornel, cŏr'nel, *n.s.* ఒకతరహా ఫలవృక్షము.

Cornelian cor-nēl'yan, *n.s.* అకీకరాయి, యమునారాయి, శికాపుడు రాలకున్ను ముద్రలకున్ను వేసే సామాన్యమైన ఒకరాయి.

Corner, cŏr'nĕr, *n.s.* మూల, కోణము, దిక్కు. It was lying in a * అది ఒకమూల పడివుండెను. of the eye కడకన్ను, కొలికి, అపాంగము. of the mouth శెలివి. he turned the * వాడు ఆ మూల తిరిగినాడు. three cornered త్రికోణమైన. but the better word is ముక్కోణమైన. మోచేతి వంపుగా వుండే. corner stone మూలరాయి. కూడలిరాయి. నిట్రాయి. he was the *-stone of their faith వారి మతానకు ఆయనే నిర్వాహకుడు. they tied their handkerchiefs together cornerwise మూలతో మూలను ముడివేసినారు.

Cornet, cŏr'net, *n s.* సన్నాయి, కొమ్ము. తురుపు సవారాలో Lieutenantకు సమానమైన ఒక వుద్యోగస్థుడు.

Cornice, cŏr'niće, *n s.* బోదె, చూరు, దూలపీఠము.

Cornucopia, cor-nū-cō'pi-é, *n.s.* ధనప్రదకమండలము, శ్రీరామమూడ, కల్పవృక్షము అనే శబ్దము నకు సమానమైనది.

Cornuto, *n.s.* ఒక స్త్రీ చెడిపోయివుంటే దాని మొగునికి కొమ్ములు మొలిచినట్టు అంటారు అనగా పశుప్రాయుడైనాడని భావము.

Corny, cŏrn'y, *adj.* సస్యభరితమైన, సస్యసంపన్నమైన.

Corollary, cor'ol-lar-y, *n s.* a consequence అనువృత్తి అన్వయము, సిద్ధాంతము, ఫలితార్థము, భావము. స్ఫురణము.

Coromandel, The name given by Europeans to the eastern coast of the Indian Peninsula. It is a corruption of Carimanal కరిమణల్ a small fishing village about 20 miles north of Madras, which is now vulgarly called Coromandel by the English. The supposed Sanscrit root కురుమండలము Kuru-mandalam is plausible, but is wholly unknown to learned bramins. The coast of Coromandel చన్నపట్నపురాజ్యము, అనగా విశాఖపట్నము మొదలు రామేశ్వరము దాకా వుండే దేశం. Hamilton says it is a corruption of Chōladēsam but this is not correct.

Coronal, cor'ó-nal, *n.s.* కిరీటము.

Coronation, cor-ó-nā'shon, *n.s.* పట్టాభిషేకము.

Coroner, cor'ó-nĕr, *n. s* దుర్మరణము విచారించే అధికారి.

Coronet, cor'ó-net, *n.s.* ఒకతరహా చిన్న కిరీటము, చిన్న శిరోభూషణము.

Corporal, cŏr'pó-ral, *n s.* దండులో నాయకుడు, ముగ్గురు నలుగురు సిపాయిలకు పైవాడుగా వుండే సిపాయి.

Corporal, cŏr'pó-ral, *adj.* శరీరసంబంధమైన. pains and Pleasures which are mental are greater than those which are * శారీరక సుఖదుఃఖముల కన్నా మానసిక సుఖదుఃఖములు బలిష్ఠములుగా వుంటవి. అనగా దేహ సుఖదుఃఖములకన్నా మనసు యొక్క సుఖదుఃఖములు అధికము. * punishment దెబ్బలు.

Corporate, cŏr'pó-rāte, *adj.* కూడిన, గుంపుగా కూడిన, సభచేరిన, సమయము గాకూడిన. a body * గ్రామ

స్థులు, పూరిపెద్దలు. గ్రామసభికులు. అధికారస్థులు, నాటువాండ్లు.

Corporation, cor-pó-rā'shon, *n.s.* సభ, గ్రామసభ, అనగా సీమలో ప్రతి పట్టములో వుండే వర్తకులు రాజాజ్ఞమీద సర్కారుకు కొన్ని రుసుములు వసూలుచేసి దానికింగా వీధులు ఎక్కించ డము వంతెనలు కట్టించడము మొదలైనవి చేసే సభవారు. శిక్ష జరిగించేటందుకు వాండ్లకు మేజస్ట్రీటు అధికారము లేదు. for this, the Arabic phrase *misl* is the appropriate word. In the legal sense అధికారము

Corporeal, cor-pō'ré-al, *adj.* మూర్తిమత్తైన, మూర్తీకరించిన, సాకారమైన, శారీరకమైన, భౌతికమైన, ప్రపంచమైన, దేహభూతమైన. the * form స్థూలశరీరము. he appeared in * form దేహముతినాడు, అవతరించినాడు.

Corporeally, *adv* మూర్తిమత్వముగా, దేహరూపముగా.

Corps, cōr, *n.s* pronounced core దండు. ముఖ్యముగా విచారించవలసిన దేమంటే పూర్వము దండుకు corps అనేమాట కలిగియుండలేదు.

Corpse, cōrpse, *n.s.* శవము, పీనుగ, ప్రేతము.

Corpulence, cōr'pū-lence, **Corpulency,** cōr'pū-lenc-y, *n.s.* బలుపు, స్థూలత్వము. from his * he seemed heavy వాడు స్థూలముగా వుండినందున బరువుగా వుండునట్టు తోచినది.

Corpulent, cōr'pū-lent, *adj.* స్థూలమైన, బలిసిన, పెద్దపొట్టగల, లావాటి. a * man స్థూలదేహి.

Corpuscle, cōr'pusle, *n.s* అణువు, కణము, పరమాణువు. a * of water జలకణము.

Corpuscular, *adj.* అణుమాత్రమైన, అతిసూక్ష్మమైన.

Corracle, *n.s.* See Coracle.

To Correct, cor-rect', *v.a.* దిద్దుట, చక్కబెట్టుట, సవరించుట. he corrected this abuse యీ దురాచారమును మాన్పినాడు. or to counteract విరుచుట. buttermilk corrects the ill effects of mangoes మజ్జిగ మామిడిపండ్ల యొక్క దోషమును విరుస్తున్నది. they use brandy to * the bad properties of the water అక్కడి నీళ్ల దోషమును విరిచేటట్టుగా బ్రాందిని కలుపుతున్నారు. or punish శిక్షించుట. he corrected the boy ఆ పిల్లకాయను శిక్షించినాడు, అనగా కొట్టినాడు.

Correct, cor-rect', *adj.* శుద్ధమైన, సుశుద్ధమైన, తప్పులేని, చక్కని. he is a very * man వాడు నాగరికుడు. పద్ధతిగా నడిచేవాడు. it is * అది సరిగా వున్నది. you are * నీవు చెప్పినది సరే. నీవు చెప్పినది నిజమే. a * pronunciation మంచి వుచ్చారణ. a * copy శుద్ధప్రతి.

Correction, cor-rec'shon, *n.s.* Punishment శిక్ష. amendment దిద్దుబాటు. the house of * శిక్షాలయము, జైలుఖానా.

Correctional, *adj.* శిక్షించే. the bench are the * police: constables are the preventive Police శిక్షించే అధికారులు, బంట్రోతులు దుర్మార్గము జరగకుండా కాపాడేవారు.

Corrective, cor-rect'ive, *adj* [illegible] సవరించే శక్తిగల. విరుగుడైన.

Corrective, cor-rect'ive, *n.s.* విరుగుడు. butter-milk is a * for mangoes మామిడిపండ్లకు మజ్జిగ విరుగుడు.

Correctly, cor-rect'ly, *adv.* శుద్ధముగా, తప్పులేకుండా, దిద్దుబాటుగా, సరిగా.

Correctness, cor-rect'ness, *n.s.* శుద్ధముగా వుండడము, తప్పులేకుండా వుండడము. the * of this statement యీ సంగతియొక్క వాస్తవము, నిజము. I doubt the * of this యిది నాకు అనుమానముగా వున్నది. * of conduct సత్ప్రవర్తన, సదాచారము. the * of his conduct prevented this అతను సక్రమముగా నడిచినందున యిది తప్పినది.

Corrector, *n.s.* దిద్దేవాడు.

Correlative, cor-rel'a-tive, *adj.* పరస్పర సంబంధముగల. అన్యోన్య సంబంధముగల.

Correlevancy, *n.s.* పరస్పర సంబంధము.

Correlevant, *adj.* పరస్పర సంబంధముగల.

To Correspond, cor-ré-spond', *v.n.* to agree సరిపడుట, యిమడుట, పొందుట. this pillar does not * with that యీ స్తంభానికి ఆ స్తంభము దీటుపడలేదు. In the English language there is no word that corresponds with the word bramin యింగ్లీషులో బ్రాహ్మణుడనే శబ్దమునకు సరియైన శబ్దము లేదు. he corresponds with me అతనికి నాకు వుత్తర ప్రత్యుత్తరములు జరుగుతున్నవి.

Correspondence, cor-ré-spond'ence, *n.s.* or relation సంబంధము. I see no * between his com-

mand and your conduct వాడిఆజ్ఞకు నీనడతకు సంబంధము లేదు. వాడు చెప్పినది యెక్కడ నీనడత యెక్కడ. in war, all * with the enemy is forbidden యుద్ధములో శత్రువులతో వొక వ్యాపారమున్ను కూడదని నిషేధింప బడ్డది, శత్రువులతో [illegible]. or similarity యీడు, జత, జోడు, దీటు, [illegible]. or intercourse [illegible]. he has much * వాడికి నాలుగుతట్ల వుత్తర ప్రత్యుత్తరములు జరుగుతున్నవి. epistolary * ఉత్తర ప్రత్యుత్తరములు. they published his * వాడి జాబులను అచ్చు వేసినారు.

Correspondent, cor-rē-spond'ent, *adj.* [illegible], జతగావుండే, ప్రతిరూపమైన [illegible].

Correspondent, cor-rē-spond'ent, *n.s.* జాబులు వ్రాసేవాడు, స్నేహితుడు, [illegible]. is he a * of yours? వాడికీ నీకు ఉత్తర ప్రత్యుత్తరములు జరుగుతున్నవా, వాడు నీ [illegible].

Corresponding, *adj.* యీడైన, జతగా వుండే, తగిన, సదృశమైన, ప్రతిరూపమైన. the * parties ఉత్తర ప్రత్యుత్తరములు వ్రాసేవారు. they gave him the title of captain with * pay వాడికి [illegible] అనే పేరు యిచ్చి దానికి [illegible] యిచ్చినారు. a * term [illegible], ప్రతిశబ్దము. In the year 1845 * with Viswavasu [illegible] సంవత్సరమునకు సరియైన విశ్వావసునామ సంవత్సరములో.

Corridor, cor-ri-dōr', *n.s.* [illegible], [illegible].

Corroborant, cor-rob'ō-rant, *adj.* బలకరమైన, [illegible].

To Corroborate, cor-rob'ō-rāte, *v.a.* బలపరచుట, దృఢపరచుట. this *s my belief that he is dead యిందువల్ల అతను చచ్చినాడని నాకు బాగారూఢి అయినది.

Corroborated, *adj.* స్థిరపడ్డ, నిశ్చయమైన, రూఢమైన. this was * by his own words వాడి నోటిమాటవల్లనే యిది రూఢియైనది.

Corroboration, cor-rob-ō-rā'shon, *n.s.* ప్రమాణము, ఉదాహరణము, సాక్ష్యము, ప్రోద్బలము. this is a * of his statement వాడు చెప్పినదానికి యిది ప్రమాణము. in * of his testimony వాడి సాక్షికి పుష్టిగా.

To Corrode, cor-rōde', *v.a.* తినివేసుట, హరించుట. constant dropping of water will * a rock సదా నీళ్లు పడడముచేత రాయి అరిగి పోతున్నది. rust *s iron తుప్పు యినుమును తినివేస్తున్నది. grief *s the heart వ్యసనముచేత మనసు కుంది పోతున్నది.

Corroded, *adj.* తినివేసిన, హరించిన, క్షయించిన, అరిగి పోయిన, [illegible], కుళ్లిన, ముదిరిపోయిన.

Corroder, *n.s.* తినివేసేటిది, హరించేటిది.

Corrosion, cor-rō'zhon, *n.s.* తినడము, క్షయించడము, అరగడము, కరగడము. to prevent the * of rust తుప్పు యినుమును తినివేయకుండా, తుప్పు పట్టకుండా.

Corrosive, cor-rō'sive, *adj.* తినివేసే, అరగగొట్టే, క్షయింపచేసే. rust is * తుప్పు యినుమును తినివేసేటిది. care is corrosive చింత మనసును చెరపేటిది. corrosive sublimate ఉప్పు పాషాణము.

Corrosive, cor-rō'sive, *n.s.* తినివేసేమందు, [illegible]. costic is a * [illegible] మందు.

Corrugated, *adj.* or wrinkled ముడతలు పడ్డ.

To Corrupt, cor-rupt', *v.a.* చెరుపుట, భ్రష్టుచేసుట. these books * the mind యీ పుస్తకములు బుద్ధిని చెరుపుతున్నవి. evil communications * good manners, (1 Cor. XV. 33) కుసంసర్గేణ లోకానాం, [illegible] A†. or to bribe లంచమిచ్చి చెరుపుట. he tried to * the judge న్యాయాధిపతికి లంచమిచ్చి లోపరుచుకోవలెనని చూచినాడు.

To Corrupt, cor-rupt', *v.n.* చెడిపోవుట, కుళ్లిపోవుట, పుచ్చిపోవుట. to prevent the body from *ing [illegible] కుళ్లిపోకుండా.

Corrupt, cor-rupt', *adj.* చెడిపోయిన, చీకిపోయిన, కుళ్లిన, ముదిరిన, పుప్పిపట్టిన, లంచము తీసుకొన్న. or vicious దుర్మార్గమైన దుష్ట. * practices దుర్వ్యాపారాలు. a * judge లంచగొండైన న్యాయాధిపతి. a * word అపశబ్దమైన శబ్దము. a * phrase యీచమాట, గ్రామ్యము. * human nature పతితులు, అనగా మనుష్యులు.

Corrupted, *adj.* చెడిపోయిన, కుళ్లిన ముదిరిన, అపభ్రంశమైన. Sanscrit words * in Telugu are called తద్భవములు. * Telugu words అపభ్రంశపదములు. a * text అపపాఠముగా వుండే శ్లోకము.

Corrupter, *n.s.* చెరిపేవాడు. a * of man మనుష్యులకు దుర్బోధనచేసేవాడు.

Corruptible, cor-rupt'i-ble, *adj.* చెడిపొయ్యే, కుళ్లిపొయ్యే, నశించే, నశ్వరమైన A†.

Corruption, cor-rup'shon, *n.s.* చెడిపోవడము కుళ్లిపోవడము, పుచ్చడము, నశ్వరత్వము A†. from the * of men మనుష్యులు దుష్టులుగనుక this is a * of the sense యిది అపార్థము; or wickedness దుర్మార్గము. a law against * in judges న్యాయాధిపతులు లంచము తియ్యకుండా యేర్పడ్డ చట్టము. that word is a mere * అది వట్టి అభాసమైన పదము పిచ్చిపదము.

Curruptly, *adv.* దుర్మార్గముగా. అభాసముగా.

Corruptness, *n s* దుర్మార్గము. దుస్స్వభావము. దుర్నీతి.

Corsair, côr'sâr, *n.s.* దొంగవాడు దొంగవాడ పడవ.

Corse, cŏrse, *n s.* (poetical spelling for corpse.) plural corses పీనుగలు.

Corselet, *n. s.* రొమ్ముకవచము.

Corset, *n. s.* రవిక

Cortege, *n.s.* పరివారము, పరిజనము.

Cortes, *n.s.* Spanish దేశములో యీ మాట Court అనే అర్థము

Cortex, *n.s.* or bark పట్ట చెట్టుయొక్క పట్ట.

Corundum, *n. s.* sapphire, or adamantine spar కొరవిందము. కురంజిరాయి.

Coruscation, cor-us-cā'shon, *n.s.* మిణుగుర్లు అగ్నికణములు. మెరుపు.

Coryphoeus, *n.s.* the principal actor in a dance నాటకములో ప్రధాన నాయకుడు, ముఖ్యమైనవేషగాడు, నటపుంగవుడు. he is the * of Sanscrit learnig అతడు సంస్కృతములో అసమానపండితుడు. అసమానపురుషుడు.

Cosmetic, coś-met'ic, *n.s.* వొంటిమీద పూసుకొనే పరిమళద్రవ్యము, అంగరాగము, అత్తరు, పన్నీరు, చందనము. అరిసెము మొదలైనవి.

Cosmical, coś'mi-cal, *adj* relating to the world; rising or setting with the sun భూమండల సంబంధమైన, సూర్యుని సహిత వుదయాస్త ప్రాప్తమైనది. (Droz)

Cosmogony, coś-mog'o-ny *n.s.* జగత్సృష్టి. భువనోత్పత్తి.

Cosmography, coś-mog'ra-fē, *n. s.* జగత్సృష్టివివరణము, బ్రహ్మాండవర్ణనము విశ్వవర్ణనవిద్య భూగోళశాస్త్రము.

Cosmopolite, coś-mop'o-lite, *n.s.* స్వదేశాభిమానము లేనివాడు, భూమిలో యెక్కడ వుండినా నాకు వొకటే అనేవాడు.

Cossack, *n.s.* పరాకారివాండ్లవలె రషియా దేశమందు వుండే వొక కులము cossack trowsers పెద్ద యిజారు

Cosset, *n.s.* పోతపాలుపోసి పెంచిన గొర్రెపిల్ల.

Cost, cost, *n.s.* వెల, క్రయము తగులుబడి. పట్టుబడి, దండగ. the * price క్రయము రూకలు, కొను గోలు, పట్టుబడి. costs in a suit వ్యాజ్యపు ఖర్చులు, కోర్టు ఖర్చులు. you will find it true to your * నీకు అనుభవము అయినప్పుడు అది యిందుకు నీవు యేడ్వబోతావు you will find to your * that what I said is true నేను చెప్పినది నీకు అనుభవానికి వచ్చేటప్పుడు యేడవబోతావు సుమీ.

To Cost, cost *v a.* పట్టుట, తగులుట what did it *? అందుకు యెంతపట్టినది? it will * 10 rupees అందుకు పదిరూపాయీలు పట్టును. * what it may అందుకు యెంతపట్టినా పట్టనియ్యి. అందుకు యేమివచ్చినా రానియ్యి. it * him his life అది వాని ప్రాణముగా వచ్చినది. it * very little అది చవకగా వచ్చినది. it * a great deal అది ప్రియముగా వచ్చినది.

Costard, cos'tard, *n s.* తలకాయ. యిది ప్రాచీనశబ్దము.

Costermonger, *n.s.* వూరూరు చిల్లరసరుకులు పండ్లు మొదలైనవి అమ్ముకొని బ్రతికేవాడు.

Costive, cos'tive, *adj.* మలబద్ధముగా వుండే, బద్ధగోష్ఠిగా వుండే.

Costiveness, *n s.* మలబద్ధము, బద్ధగోష్ఠి.

Costliness. cost'li-ness, *n.s.* వెలపొడుగు.ప్రియము బహుమూల్యత. from the * of her dress దాని వుడుపునిండా వెలపొడుగైనందున.

Costly, cost'ly, *adj.* వెలపొడుగుఅయిన. a * horse వెలపొడుగు గుర్రము.

Costume, *n s.* వేషము.

Cot, cot, *n.s.* or **Cottage,** గుడిసె. (Indian or military word for) a bed మంచము, పరుపు. a swinging * వుయ్యాలమంచము.

Cote, *n. s.* (or sheep *) రాత్రిళ్లు మేకలను తోలిపెట్టే అలవ. a dove * పావురాళ్లగూడు. పావురాళ్లు పెంచడానకై కట్టినగూడు.

Cotemporaneous, *adj.* ఏకకాలమందు వుండే, సమకాలీనమైన. these nine poets were * యీ తొమ్మిదిమంది కవులున్న సమకాలీనులు.

Cotemporary, có-tem'pó-rar-y. *adj.* and *n s.* సమకాలీనులైన, ఏకకాలమందు వుండిన. he and my father were cotemporaries మా తండ్రి దినాలు అతని దినాలు సరిటి. * history యేవరి యెవ్వడు జరిగినది తత్కాలమందే వ్రాసిన గ్రంథము. వని జరుగుతూ వున్నప్పుడే వ్రాసిన గ్రంథము.

Coterie, or society స్నేహితుల విందుకూటము, సింప్లు వారానికి వొకసారి గాని నెలకు ఒకసారిగాని వొకచోట కూడి విందులు చేస్తారు.

Cotillon, cótill'yon, *n s* యేనిమిది మందిగా ఆడే వొకతరహా ఆట నృత్యవిశేషము.

Cotquean, cot'quēen, *n.s.* ఉద్యోగ కుమారస్త్రీల పనిచేసేవాడు. ఆడంగిరేకు

Cottage, cot'tāge, *n.s.* గుడిసె. కుటీరము.

Cottager, cot'tāg-ĕr, *n.s.* or **Cotter** గుడిసె వేసుకొని వుండేవాడు పేదవాడు.

Cotton, cot'tn, *n.s* (clear from the seed) దూది. not cleared పత్తి * thread నూలు. a * rope నూలు పగ్గము. నూలు తాడు. he wore a * jacket but a linen turband వాడు నూలుచొక్కాయి వేసుకొన్నాడు అయితే నారబట్ట పాగా వేసుకొన్నాడు. a * rag గుడ్డపేలిక * goods నూలు సరకులు. * cleaners, (the caste so called) దూదేకుల వాండ్లు. * ground రేగడభూమి, రేగడిమన్ను. the * plant ప్రత్తిచెట్టు. the * tree (the large tree so called) బూరుగచెట్టు. శాల్మలి. a bed stuffed with its down బూరుగదూదితల్పము.

Cottony, *adj.* దూదివంటి.

To Couch, couch, *v.n.* పండుకొనుట, దాగుట.

To Couch, couch, *v.a.* (or to lance) పొడవడానకు యీటెను వొగ్గుట. to couch the eye గుడ్డికంటిపొరలు తీసుట.

Couch, couch, *n.s.* మంచము, పడక పరుపు. శయ్య, పానుపు. he made his * on the rock బండమీద పండుకొన్నాడు.

Couchant, couch'ant, *adj.* శయనించిన, పండుకొన్న.

Cougar, *n.s.* (a leopard) వొకతరహా పులి.

Cough, cof, *n.s.* దగ్గు, కాసము.

To Cough, cof, *v.n.* దగ్గుట. to * up దగ్గి గెళ్లను వుమ్మివేయుట he coughed up blood వాడికి దగ్గితే నెత్తురు పడినది.

Could, cŭd *aux. v.* can గలను అనే మాటకు భూతకాలము. I gave him as much as I * నా చేత అయ్యేమట్టుకు యిచ్చినాను. reviling them as much as he * తనచేతనైనంత మట్టుకు వాండ్లను దూషించి if I * నాచేత అయ్యేదిగా వుంటే.

Coulter, cōl'tĕr, *n s.* నాగేటికర్రు.

Council, coŭ'ncil, *n.s.* సభము కూటము, ఆలోచన సభ. he called a * వొకసభ కూర్చినాడు. they held a * of war కష్టకాలము వచ్చినది యుద్ధము యేమి చేయవలెనని ఆలోచించుకొన్నారు. he held a * with his relations బంధువులను కూర్చి ఆలోచించినాడు. a member of * ఆలోచన సభలో వొకడు.

Counciller, *n.s.* ఆలోచన సభవారిలో వొకడు. a privy * రాజు యొక్క అంతరంగుడు.

Counsel, coŭn'sel, *n.s.* బుద్ధి. ఆలోచన, యోచన, బోధ bad * దుర్బోధన. they kept * వాండ్లు మర్మమును బయట చెప్పలేదు. he could not keep * వాడు రహస్యాన్ని బయట చెప్పక వుండలేదు. his * (lawyer) అతని పక్షముగా వుండే లాయరు గాని. లాయర్లుగాని.

To Counsel, coŭn'sel, *v.a.* బుద్ధిచెప్పుట, ఆలోచన చెప్పుట. యోచన చెప్పుట. they counselled him వాడికి దుర్బోధన చేసినారు.

To Counsel, coŭn'sel, *v n.* ఆలోచించుట. they counselled how to do this దీన్ని యెట్లా చేశామని ఆలోచించుకొన్నారు.

Counsellor, coŭn'sel-lor, *n.s.* మంత్రి. వకీలు. లాయరు, బుద్ధి చెప్పేవాడు Privy * ఆప్తుడు, అంతరంగుడు.

To Count, coŭnt, *v a.* యెంచుట లెక్కపెట్టుట, యెన్నికపెట్టుట. he *ed his beads జపమాలికతో లెక్కపెట్టుకొన్నాడు. they *ed this his doing యిది అతను చేసినట్టు అనుకొన్నారు, యెంచినారు. I *ed it wrong యిది అన్యాయమైనట్టు నాకు తోచినది. we *ed upon his kindness అతని యొక్క విశ్వాసమును గట్టిగా నమ్ముకుని వుంటిమి. I *ed it unjust అది అన్యాయమనుకొన్నాను.

Count, coŭnt, *n.s.* పెద్ద, వూరిపెద్ద, జమీదారుడు.

Countenance, coŭn'té-nance, *n.s.* ముఖభావము. ముఖధాతువు, ముఖవైఖరి, ముఖజాడ. through the light of his * ఆయన మూర్తివంతమువల్ల. he withdrew his * from them పరాఙ్ముఖుడై నాడు, దయ తప్పినది. he gave them his * వాడు వాండ్లకు ముఖమిచ్చినాడు. అనగా వాండ్ల కనుకూలుడైనాడు. he did not give them his * వాడు వాండ్లకు ముఖమివ్వలేదు. అనగా వాండ్లతో ప్రతిఘటించి వున్నాడు. his * fell అగ్రహావంద్రుడు. అలిగినాడు. they came to keep me in * నేను సిగ్గు పడకుండా నాకు సహాయముగా వచ్చినారు. he is out of * వాడి ముఖము చిన్నబోయినది. with a fallen * సిగ్గుపడి చిన్నబోయి. his * changed వాడికి మూడుముఖము పట్టినది.

To Countenance, coŭn'té-nance, *v.a.* ఆదరించుట. సహాయము చేసుట, కటాక్షించుట. పక్షకరించుట అభిమానించుట. he countenanced the fraud ఆ మోసాన్ని చూస్తూ వూరకే వున్నాడు ఆ కృత్రిమమును అనుకూలించినాడు.

Countenanced, *adj.* ఆదరించిన, అభిమానించిన పొప్పుకొన్న, అంగీకరించిన. the work was * by Government దీన్ని గవర్నరు మెంటువారు ఆదరించినారు * by scripture వేదసమ్మతమైన.

Counter, coŭntĕr, *n s.* (at cards) ఆటలో యెంచుకోవడానకు పెట్టుకొన్న సాధనముతో చేసిన కాయలు. or table in a shop ఆ గడవాడికనుకు పెట్టె. or counterfeit money తప్పునాణెము.

Counter, coŭnt'ĕr, *adv.* అడ్డముగా, ప్రతికూలముగా విరోధముగా. they ran * to him అడ్డగించినారు. a * document యెదురు పొడసబడిన కదపా a * petition అడ్డముగా యిచ్చిన అర్జీ, విరుద్ధముగా యిచ్చిన అర్జీ. a * suit యెదురు వ్యాజ్యము a * command మునుపటి వుత్తరవుకు విరుద్ధమైన వుత్తరవు.

To Counteract, coŭn-tĕr-act', *v.a.* ప్రతికూలించుట, ప్రతిఘటించుట, విరుచుట, అడ్డగించుట. the milk *ed the poison పాలుచేత విషము విరిగినది.

Counteraction, *n.s.* విఘాతము, ప్రతిఘటనము, ప్రతికూలము, పరిహారము.

Counterbalance, coŭn'tĕr-balance, *n s.* సరియెత్తు, పరిహారము, తుల్యము, యీడు. as a * అందుకు యీడుగా.

To Counterbalance, coŭn-tĕr-bal'ance, *v a.* సరితూగ చేసుట, సరియెత్తు చేసుట. his kindness counterbalanced the injury he did you వాడు పూర్వము చేసిన అపకారానికిన్ని యిప్పుడు చేసిన వుపకారానికిన్ని సరిపోయినది. this evil counterbalances all the good యీ అయాసమునకు ఆ మంచికి సరిపోయినది.

Countercharm, coŭn'tĕr-chărm, *n.s.* ప్రతి మంత్రము.

Countercurrent, *n s.* యెదురుపారే నీళ్లు.

Counterevidence, coŭn'tĕr-ev-i-dence *n.s.* యెదురుసాక్షి.

To Counterfeit, coŭn'-tĕr-fit, *v a.* వొకనివలె నటించుట. he counterfeited my brother and received the money నా తమ్ముడని పేరు పెట్టుకొని ఆ రూకలను తీసుకున్నాడు. or to forge సృష్టించుట. he counterfeited the coin తప్పునాణెము చేసినాడు. they counterfeited his signature వాడి చేవ్రాలుగా తప్పువ్రాలు చేసినారు. he counterfeited the deed ఆ పత్రము తప్పుపత్రము సృష్టించినారు. he counterfeited her voice దాని గొంతువలె మాటలాడినాడు.

Counterfeit coŭn'tĕr-fit, *adj.* (forged) సృష్టించిన, తప్పు, కృత్రిమమైన. a * signature తప్పుచేవ్రాలు. a * bond తప్పు పత్రము. * gold కాకి బంగారు. * coin దొంగనాణెము. a * ruby గరలొకులు a * diamond తోడుమల్లి తప్పు. * devotion మాయభక్తి.

Counterfeit, coŭn'tĕr-fit, *n s.* కల్పన విశ్వామిత్రము, మోసగాడు, వంచకుడు.

To Countermand, coŭn-tĕr-mănd', *v.a.* తిప్పి చేయుట మార్చి చేసుట, కొట్టి వేసుట he *ed the order ఆ వుత్తరువును కొట్టి వేసినాడు. he *ed the goods తెమ్మన్న సరుకులను మళ్లీ వద్దని పంపించి వేసినాడు. they *ed the troops ఆ దండును ముందర పొమ్మని మళ్లీ వద్దన్నారు.

To Countermarch, coŭn-tĕr-mărch', *v.a.* మళ్లుకొని పోవుట, తిప్పుకొని పోవుట. I *ed the thieves దొంగలకు అడ్డము తగిలినాను. they past the whole day in marching and *ing వారు ఆ దినమంతా రావడము పోవడముతోనే సరిపోయినది. he *ed his books యిక్కడి పుస్తకములను అక్కడ, అక్కడి పుస్తకములను యిక్కడ పెట్టినాడు.

Countermarch, coŭn'tĕr-mărch. *n. s.* తిప్పుకొని పోవడము, మళ్లుకొని పోవడము.

Countermark, *n. s.* యెదురుగురుతు. ప్రతిగురుతు రెండోగురుతు.

Countermine, coŭn'tĕr-mīne. *n.s.* ప్రతి సొరంగము, అనగా కోటగోడకింద శత్రువులు తవ్వే సొరంగమునకు అడ్డముగా కోటలో వుండే వాండ్లు తవ్వే సొరంగము. or contrivance యుక్తికి యుక్తి, ప్రతియుక్తి.

To Countermine, coŭn-tĕr-mīne', *v.a.* ప్రతియుక్తి చేయుట, ప్రతిఉపాయం చేయుట. శత్రువులు తవ్విన సొరంగమునకు ప్రతి సొరంగము తవ్వుట.

Counterpane, coŭn'tĕr-pāne, *n.s.* పలంగుపోసు, అనగా పరుపుపైన మంచముకు కప్పు తిగుల కుండా వేసిన చీటిగుడ్డ.

Counterpart, coŭn'tĕr-părt, *n s.* ప్రతి. బదులు. a * agreement కవులుకమ్మ ప్రతి నొసంగబడిన. his behaviour is just a * of yours నీ నడతకు ప్రతి వానినడత. the Iliad is a * to the Mahabharat మాలో యిలియాడు అనే కావ్యము యొంతో వాలో మహాభారతము.

Counterplot, coŭn'tĕr-plot, *n. s.* ప్రతికుట్ర, అడ్డ మైనయుక్తి.

Counterpoint, *n s.* సంగీతశాస్త్రములో వొక పద్ధతియొక్క పేరు.

Counterpoise, coŭn'tĕr-pŏĭze, *n s.* సరి తూకము సరిగా వెయ్యబడును.

To Counterpoise, coŭn-tĕr-pŏĭze', *v.a.* సరితూగే టట్టు చేసుట, సరితూకముగా బరువు పెట్టుట.

Counterpoison, *n s* విరుగుడు, ప్రతివిషము. విషానికి విషము. విషాన్ని విరిచేమందు.

Counterscarp, coŭn'tĕr scărp, *n.s.* కోట గోడచుట్టూ గండకము అటినట్టు యేటవాలుగా కట్టినగా వుండే ఒకకట్టడము.

Countersign, coŭn-tĕr-sīn', *n.s.* పారా మార్చుకోవ చ్చేవాడు చెప్పే ప్రతిసాంకేతికపు మాట. రెండో అధికారి చేవ్రాలు. the * is the answer to the watch word పారాలో వుండేవాడు చెప్పే సాంకేతికపు మాటకు పారా మార్చుకోవచ్చిన వాడు వుత్తరముగా చెప్పే ప్రతి సాంకేతికపు మాట.

To Countersign, coŭn tĕr-sīn', *v.a.* వయిర్వ్రాలు పెట్టుట.

Countersignature, *n.s.* వయిచేవ్రాలు. రెండోచేవ్రాలు, తానున్న వొప్పుకొన్నట్టు చేసే రెండో అధి కారిచేవ్రాలు.

Countertenor, coŭn-tĕr-ten'or, *n.s.* సంగీత శాస్త్రములో వొక పరిచ్ఛేదము యొక్క పేరు.

To Countervail, coŭn-tĕr-vāil', *v a.* యీడౌట, తుల్యమౌట. this evil does not * the advantage అంతఫలానికి యీ చెరుపు వొక యీడు కాదు.

To Counterwork, coŭn-tĕr-wurk', *v.a.* ప్రతియత్నము చేసుట, అడ్డగించుట, ప్రతిహతి చేసుట. ప్రతి ఘాతము చేసుట.

Countess, coŭnt'ess, *n s.* దొరసాని. రాణి. బీబి.

Counting, *n.s.* యెన్నిక. సంఖ్య.

Counting-house, *n s.* కొఠి. వర్తకులైనా సాహుకారులైనా వ్యాపారము చేసుకొనే కొట్టు. అనగా వర్తకుడి ఆఫీసు. he was educated for the * వాడు వర్తకములో పనుబడి వున్నాడు.

Countless, coŭnt'less, *adj.* లెక్కలేని. అమితమైన, అనేకమైన.

Countrified, *adj.* (rustic, boorish-blunt) మోటు గా వుండే * manners నాటు పురుషులవాడ్లు మర్యాదలు.

Country, cun'try *n.s.* and *adj.* దేశము. నాడు, సీమ, నాటుపురము, పల్లెటూరి. native * స్వదేశము. change of * or a foreign * విదేశము. the people, or population జనులు. a party in the * పరివిరోధము. he died for his * వాడు తన దేశముకొరకై ప్రాణమే విడిచినాడు. the * *as opposed to the town* నాటుపురము. పల్లె. (as) "he lives in the town but his brother lives in the * " వీడు పట్నములో వున్నాడు వీడి తమ్ముడు నాటుపురములో వున్నాడు. he is at present in the * వాడు ప్రస్తుతము పల్లెలోనే వు. పల్లెకు పోయినాడు. They are gone up the * నాటుపురానికి పోయినారు Up * people నాటు పురపువాండ్లు. when he comes down the * నాటుపురము నుంచి పట్నానికి వచ్చేటప్పుడు. a * gentleman నాటుదొర. a * man పల్లెటూరిమనిషి, నాటుపురపు వాడు a * woman నాటుపురపు స్త్రీ. he is my * man నా దేశస్థుడు. she is my * woman ఆమె మాదేశపుది. a * cart కట్టెలు మొదలైన సామాను తెచ్చేబండి. * language or vulgar expressions గ్రామ్యము. *

folks పల్లె టూరివాండ్లు. * arrack నాటుసారాయి. they are * cousions to us వాండ్లు మేము వొక దేశస్థులు. a country seat జాగీరు. the * began to assemble ప్రజలు కూడుకొన్నారు.

Country-born, *n.s.* or Eurasian East Indian సంకర జాతివాడు, చటకారివాడు. పరంగివాడు.

Country-dialect, *n. s.* దేశియ్యము, గ్రామ్యము, కూద్రమాటలు.

Country-goods, *n.s.* నాటు సరుకులు.

Country-greens, *n.s.* తోటకూర మొదలైనవి.

Country-horse, *n.s.* తట్టు, నాటుతట్టు,

Country-made, *adj.* నాటు, నాటుపురములో చేసిన.

Country-man, cun'try-man, *n.s.* నాటుపురపువాడు. పల్లెటూరిమనిషి, కాపు. he is a *of mine వానిది మాది వొక దేశము. my countrymen మాదేశస్థులు.

Country, coŭn'ty, *n.s.* రాజ్యము, జిల్లా, సుబా Count అనగా సుబేదారుడి యొక్క యిలాకాలో వుండే వొక దేశము. a * town కస్బా గ్రామము.

Coup-d'œil, *n.s.* a glance అలోకనము, దర్శనము.

Coup-de-grace, *n.s.* చచ్చే దెబ్బ, చావుపోటు.

Coup-de-main, *n.s.* ప్రబలమైన దెబ్బ వొకరికి తోచని దివ్యమైన యుక్తి యెత్తు, అనగా వొకదెబ్బలో తన యత్నము సఫలమయ్యేటట్టు చేసిన వొకరికి తోచని దివ్యమైన యుక్తి. he took the queen by a * వొకరికిన్ని తోచని ఒక యెత్తుతో లటక్కున మంత్రిని కొట్టి ఆట జయించినాడు.

Coup-de-soleil, *n s.* యెండగొట్టు, he died of * యెండ గొట్టుపడి చచ్చినాడు

Couple, cuple, *n.s.* జత, జంట, జోడు, రెండు, యిద్దరు. a married * దంపతులు, ఆలు మొగుడు. in dancing జంటగా ఆడే యిద్దరు. for dogs లంకె, కుక్కలను పెనవేసే గొలుసు.

To Couple, cuple, *v a* పెనవేసుట, జంటించుట, జోడించుట, జతచేసుట. he coupled the dogs కుక్కలను పెనవేసినాడు. coupled with what you said before this shews you are wrong నీవు ముందు చెప్పిన మాటానున్ను యిప్పుడు చెప్పిన మాటానున్ను జతపెట్టి చూస్తే నీవు చెప్పినది తప్పు అని తెలుస్తుంది.

To Couple, cuple, *v.n.* కూడుట, చేరుట, సంగమము చేసుట. some birds * in May కొన్ని పక్షులు వసంతఋతువులో కూడుతవి, సంగమము చేస్తవి.

Couplet, cup'let, *n.s.* శ్లోకము, పద్యము.

Courage, cur'ăge, *n.s.* ధైర్యము. a man of * ధీరుడు ధైర్యశాలి. he lost * వాడికి ధైర్యము తప్పినది. at last he had the * to taste it సాహసము చేసి దాన్ని చవిచూచినాడు.

Courageous, cur-ā'gus, *adj.* ధైర్యముగల, ధైర్యమైన.

Courageously, *adv.* ధైర్యముగా, తెగించి.

Courier, cûr'yer, *n s.* హర్కారా. సమాచారము తెచ్చేబంటు, ముఖ్యముగా యీ పేరుగొన్ని న్యూసుపేపర్లకు వచ్చినది.

Course, cōrse, *n.s.* గమనము. పోవడము, ప్రయాణము, ఆచారము, క్రమము, విధి. in the * of conversation మాటల్లో. in the * of time కాలాంతరమందు, పిమ్మట, తరువాత. in the * of the year ఆ సంవత్సరములోగా. in the * of two months రెండు నెలలలోగా. in the * of the week ఆ వారములోగా. a * of bricks in a wall ఒక యిటికవరుస. I never saw him in the * of my life వాణ్ని నా జన్మములో చూడలేదు. evil courses దుర్మార్గములు చెడుపోకలు. the house is in * of repair ఆ యిల్లుపోయిన చోటు వచ్చిన చోటు చక్కబెట్టుతారు. this is out of the ordinary * of events యిది వొక విపరీతము, యిది వొక విచిత్రము. యిది వొక చోద్యము, యిది వొక వింత. of * కాకేమి. of * you must go నీవు వెళ్ళకపోతే యెట్లా. నీవు అవశ్యముగా పోవలసినది. of course! aha! సరే, మంచిది. a matter of * సహజమే. these are merely words of * యివి సహజముగా చెప్పే మాటలు యివి పూరికే మర్యాదకు చెప్పే మాటలు, అనగా ఆ మాటలలో ఒక విశేషము లేదు. a water * కాలువ. the dinner was served in three courses మూడునాళ్లు మూడు విధాలుగా వడ్డించినాడు యిది ఇంగ్లీషు వారిలో నిత్యమైన మర్యాద, యేమనిషికి యేది యిష్టమో దాన్ని భోజనము చేస్తాడు. a race * గుర్రములను పందెమునకు విడిచే బయలు. courses క్రమములు. a ship's * వాడ చాపలోని కింది. అనగా పెద్దచాపలు. a woman's * రుతుకాలము. a woman in her courses రుతువైన స్త్రీ. కడగావుండే స్త్రీ In Ephes. 2. 2. *Alwr* సంసారము. A† B†.

To Course, cōrse, *v.a.* (in hunting) తరుముట. I coursed the hare కుందేలుమీద కుక్కను వుసు

గాలిపినాడు. విడిచినాడు. the dog coursed the hare కుక్క కుందేలును తరుముకొని పోయినది.

To Course, cōrse, *v.n.* to run పరుగెత్తుట. the horses coursed along గుర్రములు పరుగెత్తినవి. those dogs * well ఆ కుక్కలు బాగానే వేటాడుతున్నవి.

Courser, cōrs'ĕr, *n.s.* అశ్వరత్నము, యిది కావ్యములో వచ్చేమాట.

Coursing, *n.s.* వేట, కుక్కలను విడిచి ఆడే వేట.

Court, cōrt, *n.s.* సభ. కొలువుకూటము. ఆస్థానమంటపము. *, or *-yard in a house ముంగిలి ముంగిటియిలు. he drove his carriage into the * of the palace బండిని నగరుయొక్క ముంగిటిలోకి తోలినాడు. a * of justice న్యాయసభ న్యాయస్థానము. the * రాజపరివారము he made * to them వారిని మహాలాలించినాడు. he made great * to the general సేనాధిపతిని నిండా పుసక్కొస్తూ వుండినాడు. he was that time paying * to my daughter అప్పట్లో నాకూతురిని పెండ్లిచేసుకోవలెనని దాన్ని అనుసరిస్తూ వుండినాడు. a * poet ఆస్థానకవి. * leet వంశాయతి వాడు. * hand ... Act of Parliament మొదలయిన శాసనములున్ను ... యీ మోడిని వ్రాస్తారు. this ship conveyed the Portugueze * to Lisbon ఆ రాజు పరివారమును యీ వాడలోకి పోయినాడు.

To Court, cōrt, *v.a.* ఉపచ్చందించుట అనుసరించుట.

Courteous, curt'yus, *adj.* సరసమైన, మర్యాదగల, లలితమైన, నాగరికమైన. a * man సరసుడు, మర్యాదవరుడు, మంచివాడు, సద్భావముగలవాడు. A†. B†. not * మోటు. అమర్యాదైన.

Courteously, *adv.* మర్యాదగా, సరసముగా, లలితముగా.

Courteousness, *n.s.* మర్యాద. సరసత లాలిత్యము, మంచితనము. (దాక్షిణ్యం A† in Acts 27 3.)

Courtesan, Courtezan, cur-tēzan', *n.s* బోగముది. వేశ్య.

Courtesy, cur'tĕ-sy, *n.s.* మంచితనము. సరసత, మర్యాద, ఉపచారము. he is heir by * అభిమాన పుత్రుడు. by * Madras is the realm of the Nabob మర్యాదకు యీ దేశానికి నవాబు ప్రభువు, పేరుకు ప్రభువు. the Bishop is by * called "my lord" బిషప్పుకు న్యాయముగా మై లార్డు అనే కితాబు లేదుగాని మర్యాదకు అట్లా పిలుస్తారు.

Courthouse, *n.s.* న్యాయస్థలము. న్యాయసభ.

Courtier, cōrt'yĕr, *n.s.* రాజసభలో ప్రవర్తించేవాడు. సరసుడు, నాగరికుడు.

Courtliness, cōrt'li-ness, *n.s.* నాగరికము. సరసత.

Courtly, cōrt'ly, *adj.* సరసమైన, నాగరికమైన

Courtsey, *n.s.* (Pronunciation kurchy) a salutation by women ఇంగ్లీషు స్త్రీలు చేసేవందనము. See Curtsey.

To Courtsey, *v.a.* (Pronunciation kurchy) ఇంగ్లీషు స్త్రీలు వందనము చేసుట.

Courtship, cōrt'ship, *n.s.* ఉపసర్పణ, వివాహమును గురించి ఉపసర్పించడము.

Cousin, cuz'n, *n.s.* జ్ఞాతి, బంధువుడు, బంధువురాలు. (uncles, aunts తల్లిదండ్రుల తోడబుట్టిన వాండ్లు అనబడువారు బిడ్డలు కొడుకులు కూతుండ్లు Cousins అని అనబడుతారు. country cousins దూరబంధువులు. a cousin-german జ్ఞాతి.

Cove, cōve, *n.s.* దాగేస్థలము, మరుగు. దాటు సముద్రపు గొంది.

Covenant, cuv'ē-nant, *n.s.* ఒడంబడిక. F†. G†. నియమము. A†. D†. నిబంధనము.

To Covenant, cuv'ē-nant, *v.n.* ఒడంబడిక చేసుకొనుట. నియమించుకొనుట, నిర్ణయము చేసుకొనుట. I covenanted with myself to do this దీన్ని చేయవలెనని నిర్ణయము చేసుకొన్నాను.

Covenanted, *adj.* ఒడంబడిక చేసుకొన్న ఒడంబడిక యిచ్చిన నిర్ణీతమైన. * servants నిర్ణీకులు, ఒడంబడిక వ్రాసియిచ్చి పుకోర్టుములో వుండేవాండ్లు.

Covenanter, cuv'ē-nant-ĕr, *n.s.* ఒడంబడిక పుచ్చుకొనేవాడు.

Coventry, *n.s* the name of a town ఒక పట్నము యొక్క పేరు. they sent him to * వాడ్ని వెలివేసినారు వాడి ముఖమును యెవరున్ను చూడరు.

To Cover, cuv'ĕr. *v.a.* మూసుట, కప్పుట, కమ్ముట, దాచుట పొదుగుట. he *ed the book with paper ఆ పుస్తకానికి మురికి తగలకుండా పైన కాకితము వేసినాడు. he *ed the box with leather ఆ పెట్టెకు పైన తోలువేసినాడు. they *ed their bodies with paint ఒంటికి వర్ణము పూసుకొన్నారు. the flies *ed the food అన్నముమీద యీగలు ముసురుకొన్నవి. they *ed him with dirt వాడి

ఒళ్లు అంతా ముసిరి చేసినారు. they *ed him with curses వాణ్ని తిట్టి శపించినారు. they *ed him with blessings వాణ్ని పదివేల విధములుగా ఆశీర్వ దించినారు. forests * the country ఆ దేశమును అడివి మూసుకొన్నది. to * a house in యింటిమీద పై కప్పు వేసుట. he *ed the wall in గోడకు మరుగు పోసినాడు. he *ed the walls of his house with pictures వాడి యింటి గోడలకంతా పటములు తగిలించినాడు. to cover over మూసుకు వేసుకొనుట. to * up కప్పుట. మూసుట. the money will * the expense ఆ ఖర్చులకు యీ రూకలు చాలును. he *ed himself with glory కీర్తి భరితుడైనాడు. he *ed himself with shame నిందల పాలైనాడు. charity shall * the multitude of sins ధర్మముచేత అన్ని పాపములు కప్పి పోను, మరిగిపోను. to * (in copulation) యెద్దు గుర్రము, మొదలైనవి పలనుచేసుట యిది సంభోగమును గురించినమాట.

Cover, cuv'ĕr, *n.s.* మూత మసుకు, కప్పు, పివెన వానెవ, చాటు. దాగేస్థలము చిన్న అడివి. of a jar బిబ్బడము మూత. of a letter లిఫాఫా, మడిక. his letter gave * to one from my sister వాని చెల్లెలు వ్రాసిన జాబు అతని జాబులో మున్నూపు చేసి వుండేది. for a guest సామానుగా. అంగా యింగ్లీషు వారిలో భోజనము పడ్డించేముందు మేజామీద చిప్పలు ముళ్లు, కత్తులు మొదలైన వాటికి సిద్ధముగా వుంచి కప్పివుండే వుపకరణములు. there was a table laid with 20 covers యిరువై మంది విస్తరి మేజా పరిచి వుండినది. అనగా అన్నిన్ని సిద్ధముగా పెట్టియున్నది యింకా వడ్డించలేదని భావము. a forest డొంక. the fox was found in a cover ఆ నక్క వొకడొంకలో దొరికింది.

Covered, *adj.* మూసిన, కప్పబడ్డ, మూసుకొన్న. the ground was * with leaves యిక్కడ ఆకులు విస్తారము రాలి వున్నవి. it was * or concealed by the box అది పెట్టెచాటున వుండినది. a book * with leather తోలువేసిన పుస్తకము. It was * with leaves ఆకులతో దాచబడ్డది. the ship was * with waves ఆ వాడను అలలు అవరించినవి. a rupee * with gold leaf బంగారు మొలాము చేసిన రూపాయి. a ruby * throne రత్నఖచితమైన సింహాసనము. the plain was * with people ఆ బయలులో జనము నిండి వున్నది. the table was well * వంటకాలు వేసినారు. * with eruptions పేలిన. his face was * with boils వాడి ముఖమంతా కురుపులు. please to be * దయచేసి టోపి వేసుకో.

Covering, cuv'ĕr-ing, *n.s.* కప్పు, మూత, గవిసెన. of a mare or cow దాటడము.

Coverlet, cuv'ĕr-let, *n.s.* పలంగుపోషు.

Covershame, *n.s.* కౌపీనము, గోచి.

Covert, cuv'ĕrt, *n.s.* మరుగు, చాటు. డొంక.

Covert, cuv'ĕrt, *adj.* మరుగైన, అగుపడని, దాగిన, కపటమైన. a * meaning అర్థాంతరము, అన్యాపదేశము. a letter was written in * language సాంకేతికముగా వ్రాసినజాబు. * praise నిందాస్తుతి. a * sneer స్తుతినింద.

Covertly, *adv.* కపటముగా, మర్మముగా, సాంకేతముగా, అన్యాపదేశముగా.

To Covet, cuv'et, *v.a.* ఆశించుట, పరధనము, పరస్త్రీలను అపేక్షించుట.

Covetous, cuv'et-us, *adj.* ఆశపాతకుడైన. a * man దురాశపోతువాడు, లోభి పిసినారిగొట్టు.

Covetously, *adv.* దురాశగా, లోభిగా.

Covetousness, cuv'et-us-ness *n.s.* దురాశ, లోభత్వము, లుబ్ధత్వము.

Covey, cuv'ĕ *n.s.* మంద, గుంపు యిది అడవి పక్షులనుగురించిన మాట. a * of useless domesticks పదిమంది పనికిమాలిన నవుకర్ల గుంపు.

Cow, cow, *n.s.* ఆవు, గోవు. cows ఆవులు, గోవులు, పశువులు. * dung పేడ. sun-dried * dung యెండిన పిడక. a * herd గొల్లవాడు. a * house పశువుల కొట్టము, దొడ్డి. cow's tail (a particular ornament) చామరము. * pox టీక, అనగా అమ్మవారు పోయకుండా వుండడానికై చిన్నప్పుడు పొడిపించే టీక. దీన్ని గోమసూరకమనిన్ని అంటారు.

To Cow, cow, *v.a.* బెదిరించుట, అదలించుట.

Cowach, cowitch, *n.s.* ఒకమొక్క పేరు, దూలగొండి దురదగొండి, కండూరా, కపికచ్ఛు శూకశిమ్బి, పిల్లి అడుగు, దీన్ని పిల్లి అడుగుచెట్టు అని అంటారు.

Coward, cow'ard, *n.s.* పిరికి, పంద, భయస్థుడు.

Cowardice, cow'ard-ice, *n.s.* పిరికితనము, పందతనము, అధైర్యము.

Cowardly, cow'ard-ly, *adj.* పిరికైన. భయపడే.

Cowdung, *n.s.* పేడ.

Cowed, *adj.* బెదురుపడ్డ, భయపడ్డ, భయపడ్డ. * by misfortune ఆపదలచేత ప్రాణము కుంగిన.

To Cower, cow'ĕr, *v.n.* ఒదుగుట, కొలుగుట. he *ed to avoid the blow దెబ్బ తప్పించుకోవడానికై వంగినాడు.

Cowherd, cow'-herd', *n.s.* గొల్లవాడు.

Cow-hide, *n.s.* పశు చర్మము. In the slave drivers dialect. a whip కొరడా జాటీ.

Cowhouse, cow'house, *n.s.* పశువులదొడ్డి.

Cowkeeper, *n.s.* గొల్లవాడు.

Cowl, cowl, *n.s.* cover for the head ముసుకు

Cowlstaff, cowl'staff, *n.s.* నీళ్లకొట్టె బొంగు. అనగా నీళ్లకొట్టెని యిద్దరు యెత్తుకొని పోవడమునకై వాయములకు దూర్చేబొంగు.

Cowry, *n.s.* గవ్వ. a large * గోదురుగవ్వ.

Cowslip, cow'slip, *n.s.* ఒక తరహా పుష్పము. యిది వసంత రుతువులో పసిరిక బయలులో విస్తారము పుష్పించి వుంటున్నది.

Coxcumb, cox'cŏm, *n.s.* సొగసుగాడు, వగలాయి కోడు. a flower ఎర్రవర్ణమైన ఒకపుష్పం. or, cock's comb కోడిపుంజుకొసరు. Swift uses it for a fool, a blockhead వెర్రిముఖము.

Coxcombical, *adj.* పిచ్చిబడాయిగా వుండే.

Cox-swain, *n.s.* పడవనుకాపాడి త్రిప్పేవాడు.

Coy, cŏy, *adj.* సంకోచించిన బిడియముగల.

Coyly, *adv.* సంకోచముగా, బిడియముగా.

Coyness, cŏy'ness, *n.s.* సంకోచము, బిడియము.

Coz, *n.s.* (a cant word for cousin) తమ్ముడా. అన్నట్టు ఒకమాట. యిది cousin అనే శబ్దములో నుంచి పుట్టిన మాట.

To Cozen, cuzn, *v.a.* వంచించుట, మోసము చేసుట.

Cozenage, cuzn'ăge, *n.s.* వంచన, మోసము మాయ, పితలాటకము.

Cozener, cuzn'ĕr, *n.s.* వంచకుడు, మోసగాడు, మాయలమారి, కుతంత్రవాది.

Crab, crab, *n.s.* యెండ్రకాయ, పీత. as a sign of the Zodiac కర్కాటకము a land * మండ్రపీత. * apple ఒక తరహా పుల్లనికాయ. * tree తుమ్మ చెట్టువంటి ఒకచెట్టు. * lice గోచారి పేనులు, అంటు పేనులు.

Crabbed, crab'bed, *adj.* మూర్ఖుడైన, క్రూరుడైన, చిటచిటలాడే. ముసురు మూతియైన. a * style క్లిష్టమైన పాఠము. a * look మాడ్పుముఖము.

Crabbedly, *adv.* మూర్ఖముగా, క్రూరముగా, పెడసరముగా, చిటచిటలాడుతూ. he answered * మూర్ఖముగా ప్రత్యుత్తరము చెప్పినాడు.

Crabbedness, crab'bed-ness, *n.s.* మూర్ఖతనము, పెడసరతనము. చిరచిర, చిటచిట.

Crack, crack, *n.s.* బీటిక. పగులు. a * or noise చప్పుడి. పటపట అనే శబ్దము. the bough gave a loud * ఆ కొమ్మ పటపట విరిగినది. a * of the knuckles మెటికె.

Crack, crack *adj.* fine, grand ఘనమైన, శ్రేష్ఠమైన, అసలైన. he is a * shot అతను గురి తప్పక వేసే వాడు, బాగా వేసేవాడు.

To Crack, crack, *v.a.* పగలగొట్టుట, విరుచుట. he *ed the almonds బాదాం గింజలను పగలకొట్టినాడు. the flame *ed the glass మంటచేత ఆ గాజు పగిలినది. the sun *s the earth యెండకు నేల బీటికలు బారినది, పగుళ్లుబారినది. he *ed a cocoanut టెంకాయ కొట్టినాడు. she *ed a louse పేనుకుక్కినది to * the fingers మెటికెలు విరుచుట. if you do so I'll * your crown అట్లా చేస్తే నీ తలమీద కొట్టుతాను. no man can * logic without a teacher (Wesley's works XII. 398.) గురువులేనిదే తర్కము బోధకాదు. to * jokes హాస్యముచేసుట, యెకసక్కెములాడుట.

To Crack, crack. *v.n.* పగులుట, విరుగుట, విరిగిపోవుట, బీటికలు పాయుట, పేలుట, పెట్లుట, పటీలను a *ing sound విరిగేటప్పుడు పటపటమనే ధ్వని.

Cracked, *adj.* పగిలిన, విరిగిన, విరిసిన, బీటికలు బారిన, పెట్లిన, చిట్లిన. it is * అది విచ్చినది. బీటిక పారినది. a * pot బీటికపారిన కుండ. or silly చలచిత్తుడైన, మతిభ్రష్టుడైన.

Cracker, crack'ĕr, *n.s.* టపాసు, అవర్ధము.

To Crackle, crackle, *v.n.* చిటపట కాలుట, చురుచురుమని మండుట, చుఁయ్ యని శబ్దించుట. a paper or biscuit పెళపెళమనుట, చప్పుడౌట.

Cracknels, *n.s.* ఒక తరహా ఫలహారము, వడియములు, (కజ్జాయము F†. మోదకములు. D†)అనగా కుడుములు.

Cradle, crădle, *n.s.* తొట్ల, ఉయ్యాల. from the * అనగా ever since infancy శిశువుగా వుండే టప్పటి నుంచి, బాల్యాదారభ్యము. this was their * యిది వాండ్ల దేశము, వాండ్ల జన్మభూమి.

To Cradle, crādle, *v.a.* పోషించుట, కాపాడుట సంరక్షించుట.

Craft, craft, *n.s.* guile, యుక్తి, చమత్కారము. trade కులకాయకము, వృత్తి. art విద్య, కృత్రిమము, తంత్రము, కుట్ర. meaning ships వాడలు. small * చిన్నవాడలు.

Craftily, craft'i-ly, *adv.* కృత్రిమముగా, చమత్కారముగా, దొంగతనముగా, మోసముగా. to act * కపటము చేయుట, కృత్రిమము చేసుట.

Craftsman, crafts'man, *n.s.* పనివాడు, పంచాణముువాడు.

Crafty, craf'ty, *adj.* కపటమైన, కృత్రిమమైన, మాయలుగల. a * man వంచకుడు, మోసగాడు, మాయలమారి.

Crag, crag, *n.s.* ఒడుదుడుకుగా వుండే పర్వతము, పర్వతశిఖరము.

Cragged, crag'ged, **Craggy,** *adj.* ఒడుదుడుకుగా వుండే, రాతిగొట్టైన, నిమ్నోన్నతమైన, రాళ్లురప్పలవల్ల అసాధ్యముగా వుండే.

Cragginess, *n.s.* రాళ్లు రప్పలువల్ల అసాధ్యముగా వుండడము, నిమ్నోన్నతముగా వుండడము, రాతిగొట్టుగా వుండడము. on account of the * of the road ఆ దారి రాళ్లురప్పలుగా వుండేటందువల్ల.

Craggy, *adj.* See Cragged.

Craken, *n.s.* (a Prodigious marine monster) ఒక సముద్రమైన మత్స్యములకంటె పెద్దది. ఒక లంకకు సమానమైన ఒక మత్స్యము, తిమి. తిమింగలము, తిమితిమింగలము.

To Cram, cram, *v.a.* కూరుట, కుక్కుట, తురుముట అదుముట. the monkey crams the food into its Cheeks; *or,* the monkey crams its cheeks with food; or, the monkey crams itself కోతి ఆహారము బుగ్గలలో కూరుకొంటుంది. to prevent laughing he cram med his handkerchief into his mouth నవ్వుకు అణచడానకై రుమాలుగుడ్డను నోట్లో కూరుకొన్నాడు. he crammed all the books into the box పుస్తకములనంతా ఒక పెట్టెలో వేసి అదిచినాడు. he *m d himself పొట్టనిండా అదిచినాడు. I *med myself in ఇరికించుకొని లోనికి దూరితిని.

To Cram, cram, *v.n.* అపుముకొనుట, కూరుకొనుట, కొక్కుట.

Cram, cram, *n.s.* a fib, a lie అబద్ధము.

Crambo, cram'bo, *n.s.* సమస్య అడిగే ఆట.

Crammed, *adj.* కూరిన అదిచిన, కొక్కిన. all of us were * into one small room ఒకచిన్నఅరలో ఇక్కిరుసుకొని వుండినాము.

Crump, cramp, *n.s.* తిమిరివాయువు ముద్దవాయువు. యీాప్పు పట్లవ్యాధి. an iron * బందు.

To Cramp, cramp, *v.a.* సంకుచితపరచుట, ఆటంకము చేయుట poverty cramps his endeavours వాని ప్రయత్నములను దరిద్రము ఆటంకము పరుస్తున్నది.

Cramped, *adj.* ఇక్కిరిసిన, సంకుచితపరచబడ్డ. we were * for room స్థలము లేక ఇక్కిరుసుకొని వుండినాము. ఇబ్బంది పడ్డాము. a * hand ప్రాణాన్ని బిగపట్టుకొని వ్రాసిన వ్రాలు.

Cranberry, *n.s.* ఒకతరహా అడవికాయ.

Crane, crāne, *n.s.* or stork కొంగ, బకము, కొంగ పక్షి. Jerdon No. 208) the adjutant * కొంగ. the Indian * or cyrus సారసపక్షి. an engine పెద్దపెట్టెలు పీపాయిలు వగైరా యెత్తడానకై వుండే యంత్రము.

Craniologist, *n.s.* కపాలము యొక్క రూపుచూచి మనిషి యొక్క గుణములు ఇట్టివని చెప్పేవాడు.

Craniology, *n.s.* కపాలము యొక్క ఆకారమును చూచి మనిషి యొక్క గుణములను చెప్పే శాస్త్రము. The principal new phrases used by SPURZHEIM in this science (as it is called) would be thus ex'ressed in Sanscrit 1. Amativeness కామము. 2 Philoprogenitiveness శిశుదయ. 3. Concentrativeness ధీమ. 4. Adhesiveness సంసక్తి. 5 Combativeness యోధత. 6. Des ructiveness నాశన. 7. Secretiveness గుప్తత. 8. Acquisitiveness లోభత. 9. Constructiveness నిర్మాణత్వము. 30. Eventuality ఘటత. 35. Causality కారణత 19 Ideality కల్పన. 38. Alimentativeness బోషణత. The rest will be found in the proper places.

Cranium, crā'ni-um, *n.s.* కపాలము. పుర్రె.

Crank, crangk, *n.s.* గడియారములో వుండే చక్రము యొక్క వల్లు, ఇ.డి. కొక్కి. in wit భావగర్భమైన మాట, అన్యాపదేశమైన మాట.

Crank, crangk, *adj.* వెర్రిటముగా వుండే, జాలకుండా వుండే. this ship is very * యీ వాడ మహాలేగు వుగా వున్నది, అనగా యెక్కువ భారము చేత మునిగి పోతున్నదని భయముగా వున్నది.

Crankly, *adv* వెర్రిటముగా, బిగువుగా.

Crannied, cran'nėd, *adj* సందులుగొందులు గల, బొక్కలుగల.

Cranny, cran'ny *n. s* బీటిక, సందులుగొందులు, బొక్క, చీలిక.

Crape, crāpe, *n.s* నల్లనైన సెల్లా, నల్ల సెల్లా, మాత కములో యీగుడ్డను కట్టుకొంటారు.

Crapulence, crap'ū-lence, *n.s* అతిగాముగా తాగ డముచేత కలిగిన అరుచి, వెగటు.

To Crash, crash, *v.n.* కఠినమైన శబ్దించుట, ఫెళ్ళుమని శబ్దించుట, ఫెళఫెళమనుట I heard the thunder crashing over my head నాతలమీద పిడుగు దడ దడ మన్నది

Crash crash, *n s.* కఠినముమైన ధ్వని, ఫెళఫెళమనే ధ్వని. with a great * గడీలుమని, ఫెళఫెళమని. It came down with a * అది ఫెళఫెళమని విరిగి పడ్డది, దబాలున పడినది. there was a great * among the merchants వర్తకులు దివాలు యెత్తిపోయి నారు.

Crashingly, *n s.* ఫెళఫెళమని, గడీలుమని.

Cratæva religiosa, *n.s.* (the tree so called) ఉలిమిడి చెట్టు. the fruit శ్రీఫలము, మారేడు పండు.

Crate, *n.s* పెద్దగంప బుట్ట, బుడ్లు పెట్టే పెట్టె వెదురు కట్టు.

Crater, crā'ter. *n s.* అగ్ని కుండము భూమిలోనుండి అగ్నిపర్వతము వెలువడేకుండము యొక్క నోరు.

To Craunch, cranśh, *v a.* కరకరమని నములుట.

Cravat, cra-vat', *n s.* మెడకు కట్టుకొనే గుడ్డ.

To Crave, crāve, *v a.* బతిమాలుకొనుట, వేడుకొను ట, వేడుకొనుట I * your pardon అపరాధము.

Craven, crāvn, *n.s* ధైర్యము లేనివాడు, పిరికి వాడు, పోచ, పందముండ.

Craving, *adj.* ఆకాంక్షాగల. a * wretch అత్యాశకుడు, తొందరమనిషి. a * appetite తీరని ఆకలి.

Cravings, *n.s.* ఆకాంక్ష. the * of nature ఆకలి.

Craw, crâ, *n.s* పక్షి యొక్క కడుపు, పక్షికడుపులో ఆహారమునుంచేతిత్తి, తినిపొట్ట. there was some undigisted grain in the bird's * పక్షి కడుపు చీల్చిచూస్తే కొన్నిగింజలు అరగకుండా వుండినవి.

Crawfish, or Cray-fish, crâ'fish', *n.s.* గాజురొయ్య, ఒకతరహా చేప.

To Crawl, crâl *v.n.* పాకుట, దోగాడుట, జరుగుట, పారాడుట. the sight made me * all over యిది చూడగా నా ఒళ్ళుఝల్లుమన్నది.

Crayfish, *n.s.* See Crawfish.

Crayon, crā'un, *n. s.* చిత్రగాండ్లు వాడేబలపము వంటి వకతరహా పెన్సిల్, దీంట్లో యెరుపు, నలుపు, పచ్చ మొదలైన వర్ణములు కద్దు.

Craze, crāze, *n s.* (silliness) చలచిత్తత వెర్రితనము.

Crazed, *adj.* జర్జరిత, దుర్బలమైన, వెర్రి. the bridge is * యీవారధి గుమ్మరానిది.

Craziness, crāz'i-ness, *n.s.* బిబ్బు, దుర్బలము, వెర్రి.

Crazy, crāz'y, *adj.* దుర్బలమైన, వెర్రి. he is in * health వాడు అశక్తుడుగా వున్నాడు.

To Creak, crēk, *n s.* కిర్రుమనుట, కిరకిరలాడుట. the oil mill creaks గానుగ కిర్రుమంటుంది. creaking shoes కిర్రుమెట్లు, కిరుకుచెప్పులు. a creaking door కిర్రుకిర్రుమని కూసేతలుపు. a creaking sound కిర్రుమన్న ధ్వని.

Cream, crēm *n s.* మీగడ, వంటకారీ. or noblest part సారాంశము. the * of the joke was this ఆయెగతాళిలో వుండే స్వారస్యము యేమంటే.

To Cream, crēm, *v.n.* మీగడ కట్టుట. creaming oil మునుకు కట్టిన తిరుసారాయి.

Cream-coloured, *adj.* మీగడ వన్నెగల.

Cream-faced, crēm'fāst, *adj.* వెలవెల పోయిన ముఖముగల, తెల్లపారిన ముఖముగల.

Creamy, crēm'y, *adj.* మీగడవంటి.

Crease, crēse, *n.s.* ముడత, మడత, ఘంగు. అనగా కాకితము మొదలైన వాటిని మడిస్తే యేర్పడే మడత గురుతు at cricket. అడ్డగీత.

To Crease, crēse, *v.a.* మడత చేయుట, మడిచి గురుతు యేర్పడేటట్టు చేయుట.don't * your paper కాకితాన్ని మడిచి చెరపవద్దు.

Creased, *adj.* ముడతలుపడ్డ, మడిచిన.

To Create, cré.āte', *v a.* సృష్టించుట, నిర్మించుట, ఉత్పత్తిచేయుట, కలగచేయుట, కల్పించుట. this will

* a great confusion యిందువల్ల మహాకలవరము సంభవించును. this *s the difficulty యిందుచేత ఆ తొందర సంభవిస్తుంది. the king *ed him a baronet రాజు అతనికి బారోనెట్టు అఖ్యను యిచ్చినాడు.

Created, *adj.* సృష్టించిన. నిర్మితమైన. ఉత్పత్తి చేసిన కలగచేసిన, కల్పించిన.

Creation, cré-ā'shon, *n.s.* సృష్టి. నిర్మాణము, or world ప్రపంచము. the wonders of * ప్రపంచములోని వింతలు. there are no ghosts but of your own * దయ్యములని నీవు యెంచుకోవడమే గాని వేరే దయ్యములు లేవు. some years after his creation as a Nabob నవాబు అనే అఖ్య వాడికి వచ్చిన కొన్ని యేండ్లకు. the animate and inanimate * చరాచరములు. any thing produced కల్పన.

Creative, cré-āt'ive, *adj.* సృష్టించే. చమత్కారమైన. the * energy కల్పనాశక్తి, సృష్టించేశక్తి.

Creator, cré-āt'or. *n.s.* సృష్టికర్త అనగా దేవుడు.

Creature, crē'ture, *n. s.* ప్రాణి, జంతువు. జీవి. a rational * మనిషి. పుణ్యజనము. these are mere creatures of the attorney వాండ్లు ఆ లాయరు చేతికింద వుండే ఆశ్రితులు, జడవాలు an irrational * జంతువు. marine creatures సముద్రములోని జంతువులు. silly * వెర్రిముఖము. poor * దిక్కుమాలిన పక్షి. she is a fine * ఆమె మహాయోగ్యురాలు, ఆమె మహారూపవతి. * comforts శరీర సుఖములు, ముఖ్యముగా అన్న పానాదులను గురించి పరిహాసమైన మాట. look at that poor * at the gate పాపము తలవాకిట వుండేవాణ్ని చూడు. he is a new * 2 Cor. 5.17. (i e. formation) నవీనసృష్టి స్వరూపాభవతి. A†. కొత్తసృష్టి. F†.

Credence, crē'dence, *n.s.* or belief నమ్మిక, విశ్వాసము, పట్టు.

Credenda, cré-den'da, *n. s plu.* మత సిద్ధాంతము. the * of the Musulman faith తురకమత సిద్ధాంతము.

Credential, cré-den'shal *n.s.* అనవాలు, సాధకము, దస్తావేజు.

Credibility, cred-i-bil'i-ty, *n. s.* విశ్వసనీయత, ప్రామాణ్యత, సత్యత. this shews the * of the story యిందువల్ల ఆ కథనమ్మతగినదని తెలుస్తుంది. a proof of his * నమ్మికకు ఉదాహరణము. I doubt it's * అది నమ్మరాదని నాకు తోస్తుంది.

Credible, cred'i-ble, *adj.* నమ్మతగిన, విశ్వసనీయమైన,

Credibly, *adv.* నమ్మతగినట్టుగా. I am * informed that he did this వాడు దాన్ని చేసినాడని నిండా నమ్మకముగా చెప్పుతారు.

Credit, cred'it, *n. s.* నమ్మిక, నమ్మకము, ప్రామాణ్యము. esteem మాన్యము. ... his son does him great * కొడుకువల్ల వాడికి నిండా ప్రతిష్ఠ వచ్చినది I did this on the * of your letter నీ జాబు మీద నమ్మకముంచి యీపని చేసినాను. or honour కీర్తి, పేరు, ఘనము ప్రతిష్ఠ. he cannot get any credit at this place యీ స్థలములో వాడికి యెంత మాత్రము పరపతము పుట్టదు. trusting (as a debt,) or giving on * పరపత్తు. the * side in an account జమ. ... trifles brought on * బెత్తము. he has no * among the shop-keepers వర్తకులలో వాడికి మాన్యములేదు. అనగా వర్తకులు వాణ్ని నమ్మరు. you may carry this money to my * యీ రూకలు నాపేర జమకట్టు. he sold the cloth on * అప్పుకు యిచ్చినాడు. that man's * is entirely gone వాడి మానము పోయినది ... a man of * ప్రామాణికుడు. ... a man of no * అప్రమాణికుడు. I gave * to that report ఆ సమాచారాన్ని నమ్మితిని I gave you * for more sense ... వాడివని నేను ... they gave you * for this యిది నీ వల్ల వచ్చినదని అంటారు. don't give * to such stories అటువంటి మాటలను నమ్మకు.

To Credit, cred'it, *v. a.* నమ్ముట, విశ్వసించుట, జమకట్టుట. I will * you with the money ఆ రూకలను నీ పేర జమకట్టుకొంటాను.

Creditable, cred'it-able *adj.* గౌరవమైన. ఘనమైన. మాన్యమైన. యోగ్యమైన. he wrote a very * letter నిండా గౌరవమైన జాబు వ్రాసినాడు.

Creditably, cred'it-ab-ly, *adv.* మాన్యముగా, యోగ్యముగా, గౌరవముగా.

Creditor, cred'it-or, *n. s* అప్పు యిచ్చినవాడు. అప్పులవాడు, ఉత్తమర్ణుడు. he has many creditors అతను కానా మందికి బాకీపడ్డాడు, వాడికి కానా మంది అప్పువాండ్లు వున్నారు. he called his creditors

together పరిష్కారము చేసుకోవడానికై అప్పుడు వాండ్లను కూర్చి మాట్లాడుకొన్నాడు.

Credulity, cré-dū'li-ty, *n. s.* బిడ్డవలె అవివేకముగా, అవివేకము విచారించక చెప్పిని నమ్మే స్వభావము, నమ్మేగుణము. he shews great * వాడితో యేమిచెప్పినా దాన్ని నమ్ముతాడు. యెద్దు యీనిందంటే కొట్టాన కట్టమంటాడు.

Credulous, cred'ū-lus *adj.* బిడ్డవలె చెప్పినదాన్ని నమ్మే, సులభముగా నమ్మే.

Creed, crēd, *n. s.* or religion మతము. or articles of belief మతసిద్ధాంతము. according to his * all women are abominable స్త్రీలందరు పాపజీవులని వాడి మతము.

Creek, crēk, *n. s.* సముద్రపు చిన్నకైయ్యి.

To Creek, crēk. *v. n.* కిరకిరమనుట, కిచకిచమనుట. See To Creak.

To Creep, crēp. *v. n.* పాకుట, ప్రాకుట, అణుగుట, జారుట, మెల్లిగా పోవుట. they crept upon him మెల్లిగా వాడిదగ్గరకు వచ్చినారు. the plant crept over the wall ఆ తీగె గోడమీద పాకినది, యెక్కినది, అల్లినది. as a child పాకుట. they crept into his confidence పుపాయముగా వాడ్ని నమ్మించినారు. delight and terror make the flesh * సంతోషముచేత భయముచేత ఒళ్లు జలదరిస్తుంది, గుడుపాటు పుట్టును.

Creeper, crēp'ĕr, *n. s.* తీగె, లత.

Creeping, *adj.* పాకేటి, పాకే. a * thing పురుగులు మొదలయినవి. a * disposition నీచమైన గుణము.

Creese, *n. s.* or dagger. బాకు, కటారి.

Cremation, *n. s.* (burning) దహనము, కాల్చడము.

Creole, *n. s.* సంకరజాతివాడు. అనగా African వీడు దానికిన్ని తెల్లవాడికిన్ని పుట్టిన మనిషి.

To Crepitate, *v. n* (in burning) పటపటమనుట, చిటచిటమనుట.

Crepitation, crep-i-tā'shon, *n. s* (in burning) పటపట, చిటచిట.

Crept, (*past* of the verb to creep) అనే క్రియకు భూతకాలము, పాకినది, అల్లినది.

Crescendo, *n. s.* ఆరోహణము, యిది సంగీతశాస్త్రమందు వచ్చే శబ్దము.

Crescent, cres'ĕent, *n. s.* అర్ధచంద్రాకృతి, చంద్రరేఖ. the fortnight of the * moon is called శుక్లపక్షము. the * moon అర్ధచంద్రుడు.

Cress, cress, *n. s.* (water cresses) ఆదేలుకూర. this word rhymes to pieces, fleeces, nieces.

Cresset, cres'set, *n. s.* అఖండము, కొండమీద పెట్టిన పెద్ద దీపము.

Crest, crest, *n. s.* శిఖ, కొప్పు, జుట్టు, తురాయి. of a serpent నాగుపాము పడగ. of a mountain శిఖరము.

Crested, crest'ed, *adj.* శిఖరముగల, తురాయిగల. the hills were * with troops కొండశిఖరముమీద సైన్యము వుండినది.

Crest-fallen, crest'fâlln, *adj.* అపజయము పొందిన, ధైర్యము చెడిన, కుంగిన, యెదబడ్డ.

Cretaceous, cré-tā'shus, *adj.* సున్నపు. a * deposit పొడిసున్నము.

Crevice, crev'ice. *n. s.* బీటిక, పగులు. సందు.

Crew, crû *n. s.* గుంపు జనము. of a ship వాడవాండ్లు. he and his * అతనున్ను అతనిచేతికింద వుండే జనమున్ను.

Crewel, crû'el, *n. s.* కంబళిదారము, కంబళినూలు.

Crib, crib, *n. s.* (cradle, stable, chamber,) చిన్నగది, అర, గుడిశ, గూడు.

To Crib, crib. *v. a.* అపహరించుట. or confine మూసిపేయుట అడుచుట.

Cribbage, crib'bāge, *n. s.* ఒకతరహా కాకితాల ఆట.

Cribbing, *n. s.* దొంగతనము, ముచ్చతనము.

Cribble, *n. s.* (a sieve) జల్లెడ.

Cribriform, *adj.* (like a sieve) జల్లెడకంతలుగా వుండే.

Crick, crick, *n. s.* (in the neck) మెడపట్టు.

Cricket, crick'et, *n. s.* (insect) యిలకోడి, కీచురాయి, ఉప్పుమిడత. or game పెద్ద గుండ్లతో మైదానముమీద ఆడేఆట. or stool మూడు నాలుగు కాళ్లమూడైనా, నాలుకాళ్లైనాగల పీట.

Crier, cri'ĕr, *n. s.* డేలాం పాడేవాడు.

Crim, Con, *n. s.* (contraction for *Criminal Connection*) వ్యభిచారము, వ్యభిచారమును గురించిన వ్యాజ్యము.

Crime, crime, *n. s.* నేరము, ద్రోహము, దోషము, పాపము. he expiated his * on the scaffold వాడుచేసిన తప్పు, తూకుమానుతో తీరినది, అనగా వాడ్ని వురితీసినారని అర్థము. Is this my * యిది నాతప్పా.

Criminal, crim'-i-nal, *adj.* నేరముగల, దోషయుక్తమైన, పాపమైన, చెడ్డ. they consider this * దీన్ని పాపమంటారు. a * suit నేరస్థుల వ్యాజ్యము. a * court దొంగలను విచారణ చేసేకోర్టు. the * judge or, the Sessions Judge నేరస్థులను విచారించే న్యాయాధిపతి. * connection వ్యభిచారము, రంకు.

Criminal, crim'i-nal, *n.s.* నేరస్థుడు, పాపి, ద్రోహి.

Criminality, *n. s.* నేరము, అపరాధిత్వము, ద్రోహము. దుర్మార్గము. పాపము.

Criminally, *adv.* నేరముగా. తప్పుగా. ద్రోహముగా.

To Criminate, *v. a.* పాపారోపణము చేసుట. this letter criminates you యీ జాబువల్ల నీమీద నేరమువస్తున్నది. they tried to * me అపరాధము నా తలమీద కట్టిచూచినారు.

Crimination, crim-i-nā'shon, *n.s.* నేరము పెట్టడము, తప్పు మోపడము. అభినిందు. mutual * నీవు దొంగ నీవు దొంగ అని వీడికి వాడు వాడికి వీడు అనడము.

Crimp, crimp. *n.s.* దళారి. తుచ్ఛుడు, పోటుబాటుదారుని.

To Crimp, crimp, *v.a.* కొరడుట, నిజ్జనిజ్జగా కొరుకుట.

Crimped, *adj.* కొరడిన, నిజ్జనిజ్జగా కోసిన.

Crimson, crim'zn, *n.s.* రక్తవర్ణము, పువ్వన్నె, ముష్టిపండు వర్ణము

Crimson, crim'zn *adj.* రక్తవర్ణమైన

Crimsoned, *adj.* యెర్రబారిన, కందిన.

To Cringe, cringe, *v.n.* నక్క సైచ్యము చేయుట, వంగ్గిళ్లిదుచుట. he was found cringed up like a ball చెండువలె ముడుచుకొని వుండె దొరికినాడు.

Cringing, *n.s.* నక్క సైచ్యము.

Cripple, crip'ple, *n. s.* కుంటివాడు, అవిటివనిపి. by this fall he became a * for life యీ పడడముచేత మానినికుంటివాడై పోయెను.

To Cripple, crip'ple, *v. a.* కుంటివరచుట, మొండిచేయుట. this crippled his endeavours యిందుచేత అతని యత్నములు చెడిపోయినవి.

Crippled, *adj.* మొండి, కుంటి, చేతకాని.

Crisis, cri'sis, *n s.* సమయము, కాలము, తరుణము. just at that * ఆ యవసరములో. the disease is at the * ఆరోగ్యము మర్మముగా వున్నది. at the present * యిటువంటి సమయములో, తరుణములో. the * still continues యింకా ముమ్మరముగానే వున్నది.

Crisp, crisp, *adj.* పెళుసు అయిన, చక్కిలమువలె గరగరలాడె. curled as hair నొక్కులు నొక్కులుగా వుండే.

Crispness, *n.s.* గరగర లాడడము.

Criterion, cri-tē'ri-on. *n s.* లక్షణము, గురుతు, సూచకము.

Critic, crit'ic, *n s.* నిర్ణేత, పరీక్షకుడు. విధాయకుడు, అనగా ఒకడు చేసిన గ్రంథముమీద లబద్ధసుబద్ధములు యేర్పరిచి వ్రాసే పండితుడు. Appa Cavi and Peddi Bhatlu are celebrated critics అప్పకవిన్ని పెద్దిభట్లున్ను గ్రంథముల యొక్క నిగ్గును తేల్చేవాండ్లు, లాక్షణికులు. he is a * in horses వాడు అశ్వపరీక్ష తెలిసినవాడు. *A crux criticorum* విద్వాంసులకు గ్రాహ్యము కాని సందేహము, వ్యాసఘట్టము.

Critical, crit'ic-al, *adj.* శాస్త్రీయమైన, విశేషమైన, సూక్ష్మమైన, సందిగ్ధమైన, ఖండించే, ఆక్షేపించే. he has read Sanscrit but has not a * knowledge of that language సంస్కృతము చదివినాడు గాని అందులో వానికి శాస్త్రీయ జ్ఞానము లేదు. * times అపాయకాలము. * juncture దుస్థితి.

Critically, *adv.* exactly పరిపూర్ణముగా, సునిశితముగా, సూక్ష్మముగా.

To Criticise, crit'i-cīze *v a.* విమర్శించుట, పరిష్కరించుట, ఒకగ్రంథమును పరిశోధించి తప్పులు నొప్పులు కనిపెట్టుట. he *d their conduct severely వాండ్లు చేసిన పనిని గురించి తీవ్రముగా మాట్లాడినాడు.

Criticism, crit'i-cizm, *n s.* విమర్శ, తప్పులు నొప్పులు పరిశీలనము చేయడము, ఆక్షేపణ, ఖండనము. he made no criticisms upon you నీవు చెప్పినదాని మీద వాడు ఆక్షేపించలేదు, ఖండన చేయలేదు.

Critique, cri-tēk', *n.s.* విమర్శ, పరీక్ష, ఆక్షేపణ, ఖండన.

To Croak, crōk, *v.n.* కప్పలు కూయుట, మాలకాకులు కూసుట. or grumble మూల్గుట, పిచ్చి మొరపెట్టుట, అఘోరించుట.

Croak, crōk, *n.s.* కప్పకూత, మాలకాకి కూత.

Croaker, *n. s* నేడెమో రేపేమోయని పూరికే అఘోరించేవాడు.

Croaking, *n. s.* నేడెమో రేపేమోయని అఘోరించడము. యిది ముఖ్యముగా రోగము ను గురించిన మాట.

Croceous, crō'shus, *adj.* అరుణమైన, యెర్రని.

Crock, crock, *n. s* కొక పాత్ర.

Crockery, crock'ĕr-y, *n. s.* పింగాణి సరుకు, కుండ చట్లు, కుమ్మర స్వరూపాలు.

Crocodile, croc'ó-dile, *n. s.* మొసలి, మకరము. * tears నీలికన్నీళ్ళు.

Crocus, crō'cus, *n.s.* కుంకుమపువ్వు.

Croft, croft, *n. s.* పెరడు.

Crone, crōne *n.s.* ముసలిది, ముసలిదాని కి తిరస్కారార్థ పేరు.

Crony, crō'ny, *n. s* చెలికాడు, ఆప్తుడు. this word is generally used in jest యిది యెగతాళి మాట.

Crook, crük, *n. s.* దోటికర్ర, కొక్కెము. * back గూని.

To Crook, crük, *v. a.* వంచుట. he *ed his finger వేలువంచినాడు.

Crooked, crük'ed, *adj.* వంకర, వక్రమైన, కుటిలమైన. you have written it all * వంకరటింకరగా వ్రాసినావు a * lane వంకర టొంకర సందు * legs దొడ్డికాళ్ళు. meaning, who has a hump గూనివాడు a * mind కుటిలమైన మనసు. * councils దురాలోచన, దురాలోచన.

Crookedly, *adv.* వంకరగా.

Crookedness, *n. s.* వంకర, వక్రత, వక్రత.

Crop, crop, *n. s* of corn పయిరు, పంట, కోతకము a plentiful * of blunders తప్పులు a * of hair తల వెంట్రుకలు (అనగా తల వెంట్రుకలు పొడుగుగా వుండకుండా మొనగా కత్తిరించి వుంచిన) she wears a * దాని వెంట్రుకలు కత్తిరించుకొన్నది. a field bearing a second * రెండో కోత మళ్ళ పాపసేను. cropful కడుపునిండిన. the * or craw of a bird పక్షి యొక్క కడుపు, తిత్తిపొట్ట.

To Crop, crop, *v.a.* కోసుట, కోతకోసుట, పయిరు కోసుట, కత్తిరించుట.

To Crop out, *v.n.* (To project) ముందుకు తోసుకొని వచ్చివుండుట. a large stone cropping out of the wall ఒక పెద్దరాయిగోడలోనుంచి ముందుకు తోసుకొని వచ్చి వున్నది.

Cropful, *adj.* గొంతుదాకా నిండిన.

Cropped, Cropt, *adj.* కోసిన, కత్తిరించిన. not cropped, long haired తలపెంచిన. cropt in the bud. లేత ప్రాయములో తుంచుకొని పోయిన, భంగము పొందిన, చెడిపోయిన.

Cropsick, crop'sick', *adj.* వెక్కసముగా వుండే.

Crore, *n.s.* (an Indian word) కోటి, నూరులక్షలు.

Crosier, crō'zhi-ĕr *n.s.* వంకరకర్ర, కొక్కెము, దీన్ని పూర్వము సన్యాసులు పట్టుకొనేది.

Cross, cross, *n.s.* the literal sense, of crucifixion (A† and C† use the Latin word spelt క్రూసం *krusam*) F† and G† says శిలువమ్రాను H† says మరణ స్తంభము. a theif exposed on the * కొరత వేసిన దొంగ. a gold * స్త్రీలు వేసుకొనే శిలువవలె వుండే ఆభరణము. the wars between the crescent and the * తురకలకు కిరస్తు వాండ్లకు జరిగిన యుద్ధములు. metaphorically grief, affliction (A† and C† use కూశము the same word) శిలువను యెత్తుకోవడము. the wickedness of his children was a great * to him కన్నపుత్రులు దుష్టులుగా వుండడమే వానికి మంచి శాస్తి a mark in writing or printing అనగా + యీ గురుతు. a mule is a * between the horse and the ass గుర్రానికిన్ని గాడిదెకున్ను పుట్టినది కంచరగాడిదె.

Cross, cross, *adj.* transverse అడ్డమైన. a * beam అడ్డదూలము. a * road అడ్డముగా వచ్చేదోవ. to sit * legged పద్మాసనము వేసుకొని కూర్చుండుట a * line worn by Hindus on the forehead అడ్డబొట్టు. or adverse ప్రతికూలమైన, విరుద్ధమైన. as matters went * కార్యము ప్రతికూలమైనందున. * wind యెదురుగాలి. or peevish చిరాకుగా వుండే, చిరచిరలాడే a * face క్రూరమైన ముఖము. a * letter క్రూరమైనజాబు. or contradictory విరోధమైన. a * suit యెదురు వ్యాజ్యము. a * examination యెదురు సవాలు వేసి అడగడము. a * breed in horses &c. సంకరజాతి, మిశ్రజాతి. * reading పంక్తి భేదముగా చదవడము.

Cross, cross, *adv.* or across అడ్డముగా.

To Cross, cross, *v.a.* అడ్డమాడుట, అడ్డగించుట, విఘ్నము చేసుట, యెదిరించుట. to * a wall గోడ యెక్కి దిగుట. he *ed his arms చేతులు కట్టుకొన్నాడు. a thought *ed me నాకు ఒక

మాట తోచినది. the bridge that crosses the river ఆ యేటికి కట్టివుండే వారధి. they *ed the river ఆ యేటిని దాటినారు. draw a line and * it ఒక నిడుపుగీత గీచి దానిమీద ఒక అడ్డగీత వేయి. he has not *ed a horse this month యీ నెలలో వాడు గుర్రముమీద యెక్కనే లేదు. to * out writing పాటాగొట్టుట, గీచివేసుట, కొట్టివేయుట to * over దాటుట, తప్పించుట.

Cross-bow, cross'bo, *n.s.* కొయ్యతో తుపాకి ఆకారముగా చేసి దానికి తగిలించిన ఒకతరహా యినుప విల్లు దీని బిసనుఅదిస్తే అంబుగాని పుండగాని బహుదూరము పారుతుంది.

Cross-examination, *n.s.* యెదురు సవాలు వేసి విచారించడము.

To Cross-examine, *v.a.* యెదురు సవాలు వేసుట. అడ్డసవాలు వేసి విచారించుట, తన సాక్షికి తాను సవాలు వేసిన తరవాత యెదటి సాక్షివారి సవాలు వేసి అడుగుట.

Cross-grained, cross'g.ānd, *adj.* ముసురుమూతి యైన, పెడసరమైన, మూర్ఖమైన, మొండికొయ్యయైన. a * wretch మొండికొయ్య.

Crossly, *adv.* peevishly మూర్ఖముగా, మొండిగా, పెడసరముగా, ముసురు మూతిగా, కినిసిగా.

Crossness, cross'ness, *n.s.* మూర్ఖత మొండితనము, ముసురుమూతితనము, కినిసితనము.

To Cross-question, *v.a.* అడ్డసవాలు వేసుట, అడ్డప్రశ్నలు అడుగుట.

Cross-way, *n. s.* అడ్డదోవ, అడ్డదారి.

Cross-wise, *adv.* అడ్డముగా.

Crotchet, crotch'et, *n. s.* in music సంగీతశాస్త్రమందు అర్ధమాత్రను చూపేసంజ్ఞ. వ్రాతలో [ ] యీగుర్తులు. యివి కుండలీకరణమునకు తుల్యమైనవి. or freak పిచ్చితలంపు, వెర్రితలంపు, వెర్రిభ్రమ.

Crotchetteer, *n.s.* a whimsical man (Christian Observer Dec. 1844, page 721) తల కొవ్విన మూర్ఖుడు.

Crotolaria, *n.s.* (a plant. Ainslie 2.478) గిలిగిచింత చెట్టు.

Croton, *n.s.* (the purgative drug) నేపాళము.

To Crouch, crouch, *v.a.* నక్కుట. దాగుట. ఒదుగుట, పొంచుట, the dog *ed under my chair ఆ కుక్క నా కుర్చీకింద దాగినది.

Crouching, *adj.* పండుకొన్న, నక్కిన. a * tiger తల పైకెత్తుకొని పండుకొనివుండే పులి.

Croup, crŭp, *n.s.* (or Crupper) వల్లములో నుంచి గుర్రపు తోకకు తగిలించేవారు. a disease కంఠ వాయువ, కంఠవాయువ అడుపువాయువ, యిది చంటి పిల్లలకు వచ్చేరోగము.

Crow, crō, *n.s.* (the bird) కాకి. or the voice of the cock కోడికూత. an iron * గడ్డపార, యినుప కంబి. I have a *to pluck with you నీతో నాకు ఒక పీకులాట వున్నది. the king * యేట్రింతపక్షి, భారద్వాజము. a water * నీరుకాకి. Raven మాల కాకి, కాకోలము.

To Crow, crō, *v.n.* కోడికూసుట. to exult or be delighted ఆనందించుట, ఉప్పొంగుట.

Crow, or Crow bar, *n.s.* గడ్డపార, యినపకంబి.

Crowd, crowd, *n s* గుంపు, సమూహము, స్తోమము, in crowds గుంపులుగా.

To Crowd, crowd, *v.a.* గుంపు చేర్చుట, సంమర్దముగా చేయుట, కిక్కిరిసేటట్టు చేసుట. do not * me నామీద పడవద్దు. they *ed the house ఆ యింట్లో నిండినారు. he *ed his writing యిముడికగా వ్రాసినాడు, యిరికటముగా వ్రాసినాడు. they *ed sail వారిచేతనైన త్వరచేసినారు, అనగా వాడకువుండే చాపలన్నిటిని కట్టినారు.

To Crowd, crowd. *v.n.* గుంపు చేరుట, కిక్కిరుసుట.

Crowded, *adj.* గుంపుగా వుండే. ఒత్తుడుగా వుండే. కిక్కిరిసిన, సంమర్దముగా వుండే * trees దట్టముగా వుండే చెట్లు. కిక్కిరుసుకొని వుండే చెట్లు.

Crowdedly, *adv.* గుంపుగా ఒత్తుడుగా, కిక్కిరిసి.

Crown, crown *n s.* కిరీటము. or top శిఖరము, వయితట్టు. the top of the head నడినెత్తి, ఉచ్చి, మాడు పట్టు. the * of a hat టొపీ యొక్క పైది తట్టు. he fell down and crack'd his * పడి తల పగిలినది. of a mountain శిఖరము. of a wall మదురు. * or five shillings రెండున్నర రూపాయకు సమానమైన ఒక నాణెము. a half * రెండున్నర షిల్లింగు. or royal family రాజసంస్థానము. an heir to the * యువరాజు, రాజకుమారుడు. or superiority జయము, దొరతనము. or ornament అలంకారము. she was the * of her sex ఆమె స్త్రీ తిలకముగా వుండెను, ఆమె స్త్రీ రత్నముగా వుండెను. this was the * of his actions వాడుచేసిన పనులలో యిది ముఖ్యమైనది. the prosecutor on the

part of the * గవనరుమెంటు వశిలు. శేక. సర్కారు మనిషిగా వుండి వ్యాజ్యము జరిగించేవాడు. a * prisoner సర్కారు ఖయిది. the * lands సర్కారు భూమి, సర్కారు నేల.

To Crown, crown. *v.a.* కిరీటము పెట్టుట, పట్టము కట్టుట, పట్టాభిషేకము చేసుట. or finish సంపూర్ణము చేసుట. these endeavours were *ed with success యీ యత్నములు సఫలమైపోయినవి.

Crown-glass, crown'glăss', *n.s.* శ్రేష్ఠమైన అద్దము.

Crowning. *adj.* అతిముఖ్యమైన. శిఖరమైన.

Crown-post, *n.s.* నిట్రాయి.

Crow-pheasant, *n.s.* జముడుకాకి.

Crucible, crû'ĉi-ble. *n.s* మూస.

Crucifix, crû'ĉi-fix. *n. s.* కూలబడ్డ ఒక తారకుని మూర్తి, శిలువలో కొట్టినది కొట్టినట్టుగా చేసిన్నదే క్రైస్తు యొక్క ప్రతిమ.

Crucifixion, crû-ĉi-fiksh'on, *n. s.* శిలువమీద పెట్టి చీలలుకొట్టడము, కొరతవేయడము. అనగా † యీ ఆకారముగా వుండే కొయ్యమీద మనిషిని వెల్లవెకల పండబెట్టి చేతులను కాళ్లను చాచి ఆ చేతులలో కాళ్లలోను చీలలుకొట్టి ఆకొయ్యను నేల నిలవపాతడము

To Crucify, crû'ĉi-fy. *v. a.* శిలువవేసి చంపుట. కొరతను వేసి చంపుట.

Crude, crûde, *adj.* or raw meaning unboiled పచ్చి. వండని. అపక్వమైన. unripe పచ్చి, లేత, పక్వముకాని. not changed by any processor preparation పదును చేయని. or unprepared కోరా. * notions అల్పజ్ఞానము, అసంపూర్ణమైన జ్ఞానము. or unconcocted జీర్ణముకాని. అరగని. the iron was brought there in a * state ఆ యినుమును తవ్వినది తవ్వినట్టే తెచ్చినారు, కాచి పక్వము చేయకుండా మట్టితో కూడా వుండే మడ్డి యినుమును తెచ్చినారు. a * form in Sanscrit grammar ప్రకృతిరూపము. a * Sanscrit noun ప్రాతిపదికము.

Crudeness, Crudity, crûd'i-ty. *n.s.* పచ్చి. అపక్వత. అపరిపక్వతత్వము. జీర్ణముకాకుండా వుండడము. అజీర్ణ.

Crudle, *n. s.* (Johnson) See Curdle.

Cruel, crû'el, *adj.* క్రూరమైన, కఠినమైన. దారుణమైన. a * man క్రూరుడు, కటికవాడు.

Cruelly, *adv.* క్రూరముగా, కఠినముగా, దారుణముగా.

Cruelty, crû'el-ty, *n. s.* క్రూరత్వము. క్రౌర్యము, కటికతనము, నిష్ఠురత్వము.

Cruet, crû'et, *n.s,* ఒకతరహా చిన్న సీసా.

Cruise, crûse. *n.s.* or a kind of bottle ఒక తరహా బుడ్డి. or voyage ప్రయాణము. యాత్ర, వకవడ, వకసారి వెళ్లిరావడము. యిది దొంగ వాడలను యుద్ధవాడలను గురించిన మాట.

To Cruise. crûse. *v.a.* సముద్రములో వొక ప్రయాణముపోవుట. వొక సబురుపోవుట.

Cruiser, crûs'ĕr, *n.s.* దొంగవాడ, యుద్ధవాడ.

Crum, Crumb, crum, *n.s.* or morsel రొట్టె యొక్క పొడి వగైరా కణము. soft part of bread చోవి, అనగా రొట్టెలోపల వుండే మెత్తనిది. crumbs పొళ్లు. a * of comfort రవంత వుపశాంతి.

To Crumble, crum'ble, *v.a.* నలిచి పొడిచేసుట.

To Crumble, crum'ble, *v. n.* పొడి అవుట. తుత్తుము రౌట. మన్ను కొంచెము కొంచెముగా రాలుట, పొడిపొడిగా రాలుట. it has crumbled to dust అది పొడి అయిపోయినది. శిథిలమైనది

Crumbling, (*pl*) పొడిపొడిగా రాలే.

Crumpet, *n. s.* అప్పము. అట్టు, దోసె.

To Crumple, crum'ple, *v.a.* నలుపుట. she crumpled her handkerchief బాగా వుండిన రుమాలు గుడ్డను నలిచి వేసినది. he crumpled the newspaper ఆ న్యూస్పేపరును నలిపి వేసినాడు.

Crumple, crum'ple, *n. s.* నలగడము.

Crumpled, *adj.* నలిగిపోయిన వూచపోయిన. a cow with a * horn వూచపోయిన వొకకొమ్ముగల ఆవు.

To Crunch, *v.a.* or cranch కరకరమని నములుట.

Crupper, crup'pĕr, *n.s.* దుమిచి, జీనిలోనుంచి గుర్రపుతోకకు తగిలించేవారు.

Crural, crû'ral. *adj.* తొడిసంబంధమైన. జాంఘియ్యమైన.

Crusade, crŭ-sāde', **Crusado,** crŭ-sā'dō, *n. s.* a war for the cross మతాభిమానమును గురించి జెరూసలేం అనే పట్టణమును తురకలవద్దనుంచి గెల్చుకోవడానకు చేసిన యుద్ధము, సాహసమైన యత్నము.

Crusader, *n.s.* crusade అనే యుద్ధమునకు పొయ్యేవాడు.

Cruse, *n s.* కుప్పి, కాళికుప్పి.

To Crush, crush, *v.a.* నలుచుట, నలగకొట్టుట, అదుముట, అణచుట, అణగగొట్టుట, అణగదొక్కుట, ముంచుట.

Crush, crush, *n. s.* పొత్తుడు, నలిండము, సమ్మర్దనము.

Crushed, *adj.* నలిగిన, అణిగిన, ముంచిన.

Crust, crust, *n. s.* రొట్టెయొక్క విరుసుగా వుండే పయిత్తోలు, పిండివంటల యొక్క బిరుసైన పయితోలు. or covering పయిచిప్ప, గుల్ల, పైపెచ్చు. there was a * of blood over the wound గాయముమీద పొక్కు కట్టినది. the metal was found under a * of earth ఆ మంటిపొర కింద లోహము వున్నది. the crust of the teeth పండ్లకు కట్టే గారు.

To Crust, crust, *v.n.* పక్కు కట్టుట.

Crustaceous, crus-tā'shus, *adj* గుల్లగల, పెంకుగల. * fish గుల్లగల వొక పురుగు, శిపిచాపలు మొదలైనవి.

Crusted, *adj.* పక్కు కట్టిన. a crown * with rubies రత్నఖచితమైన కిరీటము.

Crustily, *adv* క్రూరముగా, కఠినముగా, మొండిగా.

Crustiness, *n s.* మొండితనము, చలము, క్రూరత్వము.

Crusty, crust'y, *adj.* క్రూరమైన, మొండి అయిన, చలపాదిన

Crutch, crutch, *n.s.* కుంటివాడు నడిచేటందుకు చంకకింద పెట్టుకొనే కర్ర, చంకకర్ర.

To Cry, crȳ, *v n.* అరుచుట, యేడ్చుట, కూసుట, కేకపెట్టుట. or say అనుట. come here cried he యిక్కడికి రా అని అన్నాడు. I * you mercy! అయ్యో, అయ్యో అపరాధము. to * out మొరపెట్టుట. to * out upon కాదనుట. ఛీ పొమ్మనుట, కూకలు పెట్టుట. to * avaunt ఛీ పొమ్మనుట. to * bo! పొమ్మని ధిక్కరించుట. to * shame on నీ భవిష్యమూరా అనుట. ఒయిసిమూర అని అనుట. ధిక్కరించుట తిరస్కరించుట. to * down దూషించుట. she was crying herbs through the town అది పట్టణములో వీధివీధి తిరిగి కూరాకో కూరాకో అని అమ్మినది. to * up పొగడుట. (as the seller at an action) యేలము పాడుట.

Cry, crȳ, *n.s.* కూత, కేక, మొర, యెలుగు, గొంతు. cries, ఏడ్పు. రోదనము. of defiance పొమ్మని తిరస్కరించడము.

Cryer, *n.s.* చాటించే బంట్రోతు. యేలంపాడేవాడు.

Crying, *n.s.* యేడ్పు. రోదనము అరవడము.

Crying, *pll* యేడుస్తూ. a * sin ప్రత్యక్షమైన పాపము a * evil మహత్తైన చెరుపు.

Crypt. *n.s.* గర్భగృహము. లోగుడి. కింది అర, గోరి.

Criptical, cryp'tic-a', *adj.* అతిరహస్యమైన గూఢమైన.

Crystal, crys'tal, *n.s.* స్ఫటికము. a * of salt వుప్పుపెళ్ల, వుప్పుకల్లు. the salt formed in crystals వుప్పుపంట కట్టినది, వుప్పులుగా కట్టినది.

Crystal, crys'tal, *adj.* స్ఫటికమువంటి, నిర్మలమైన, పరిశుద్ధమైన. the * spring మంచి నీళ్లు, తేటైన నీళ్లు, నిర్మలోదకము.

Crystalline crys'tal-line, or cris'tal-line. *adj.* నిర్మలమైన స్వచ్ఛమైన తేటగావుండే.

Crystallization, crys-tal-li-zā'shon, *n.s.* స్ఫటికము వలె గడ్డ కట్టుట. the rain prevented the * of the salt వాన వల్ల వుప్పుపుటము పోయినది, వుప్పు పంట కట్టలేదు.

To Crystallize, crys'tal-lize, *v a.* స్ఫటికము రీతిగా గడ్డకట్టుట. *d salt పూరిడి వుప్పు.

Cub, cub, *n.s.* కూన, గున్న, పిల్ల, నక్కపిల్ల. an unlicked * యెద్దువాడు, మోటువాడు

To Cub, cub, *v.n.* పిల్లలువేసుట ఈనుట, యిదిపులి, యెనుము. సింహము, తోడేలు, నక్క యింకా కొన్ని క్రూర జంతువులను గురించిన మాట. a cubbed tigress పిల్లవేసిన పులి. అనగా రేగి చిరచిర లాడుతూ వుండే పులి.

Cubation. cū-bā'shon, *n s.* See Incubation.

Cubbish *adj.* మూర్ఖ మొండి, మోటు.

Cube, cūbe *n.s.* పాచియొక్క ఆకారము. It was a perfect * నాలుగుతట్లా కొలత సరిగా వున్నది. a * of eighteen inches ఘనహస్తము. అనగా వెడల్పు. నిడుపు, యెత్తు. సరిగా మూరెడేసి వుండేటిది. * root ఘనమూలము, యిది మహాగణితమందు వొక శబ్దము.

Cubebs, *n.s.* వొక తరహా మిరియాలు.

Cubical, Cubick, *adj.* ఘనమైన. a * root ఘనమైన అడుగు. * measurment ఘన ప్రమాణము, అనగా

నిడుపు. వెడల్పు, యెత్తు, యీ మూటి యొక్క కొలత.

Cubit, cū'bit, *n.s.* మూర.

Cucking stool, *n.s.* (Johnson gives this word) దండుబజారి ముండ. గ్రామస్థులు చేసే ఒకతరహా శిక్ష.

Cuckold, cuck'old, *n.s.* the husband of an adulteress వ్యభిచారిణి యొక్క మగడు, చెడి పోయినదాని మగడు, భ్రష్ట భార్యాపతి.

To Cuckold, cuck'old, *v.a.* ఒకడి పెండ్లాన్ని చెరచి వాని మానానికి భంగము చేయుట. he *ed that man వాడి పెండ్లాన్ని చెయ్యిపట్టి వాడికి అవమానము చేసినాడు.

Cuckoldly, *adj.* మానహీనమైన అవమానమైన, తలవంపైన, అధమమైన.

Cuckoo, cŭck'ū, *n.s.* కోకిలము, కోయిల. * cry పిచ్చి ముద్దులు.

Cucumber, coŭ'cum-bĕr, *or* cû'cum-bĕr, *n.s.* దోసకాయ.

Cucurbitaceous, *adj.* దోసకాయ సంబంధమైన. * fruits దోసకాయలు మొదలైనవి.

Cud, cud, *n.s.* పశువులు నెమరుకు తిన్నకొనే ఆహారము. to chew the * నెమరు వేయుట. chewing the * నెమరు వెయ్యడము. or to meditate upon తల పోసుకొనుట.

To Cuddle, cud'dle, *v.n.* కౌగిలించి పండుకొనుట, దూరుట, యిది నీచమాట.

Cudding, *n.s.* కౌగిలింత, ఆలింగనము, దూర్చు.

Cudgel, cud'gel, *n.s.* దుడ్డుకర్ర, బడితె, గుదియకట్టె. he took up the *s for them వాండ్ల పక్షముగా మాట్లాడినాడు.

To Cudgel, cud'gel, *v.a.* కర్రతో కొట్టుట బాదుట.

Cue, cūe, *n.s.* or pig tail తోక. అనగా పూర్వము మగవాండ్లు వేసుకొనే వక తరహా జడ. at billiards గుండ్లతో ఆడే ఒక ఆటలో గుండ్లను తోసే పోటుకర్ర. or hint సైగ సంజ్ఞ. జాడ. they took their * from him వాడు వాండ్లకు సైగ చేసినాడు.

Cuff, cuff, *n.s.* or blow గుద్దు, పిడిగుద్దు, మొట్టికాయ, దెబ్బ. they came to fisty *s గుద్దులాడ సాగిరి. of a coat చేతిమీద వుండే ముడతి చొక్కాయి మడత. a red coat with black *s and collar మెడ ముంజేతులు నల్లగా వుండె యెర్రకోటు. hand *s చేతి సంకెళ్లు.

To Cuff, cuff, *v.a.* గుద్దుట. on the head మొట్టుట.

Cuirass, qŭi-rass', *n.s.* కవచము.

Cuirassier, qŭi-as-sēr', *n.s.* రౌతు. తురుపు సవారు, అనగా కవచమును వేసుకొన్న వాడు.

Cuishes, *n.s.* తొడలకు వేసుకొనే కవచము.

Culdees, cul'dēs, *n.s.* (Monks who in former ages lived in Scotland and Ireland) ఒక తరహా సన్యాసులు.

Culinary, cū'li-nary, *adj.* వంట సంబంధమైన. పాక సంబంధమైన. * art సూపశాస్త్రము. * articles వంటకు కావలసిన పాత్రసామగ్రి. * vegetables కూరగాయలు. * salt కూరవుప్పు.

To Cull, cull, *v.a.* or to choose, select యేర్పరచుట, యేర్పరచి యెత్తుకొనుట.

Culled, *adj.* యేర్పరచబడ్డ, యేర్పరచి యెత్తుకోబడ్డ.

Cullender, *n.s.* or sieve జల్లెడ, చిల్లులసిబ్బి. H. 5. 13.

Cullet, *n.s.* (broken fargments of glass &c.) చిల్ల పెంకులు, తునకలు, బద్దలు.

Cullion, *n.s.* పోకిరి తుచ్ఛుడు.

Cully, cul'ly, *n.s.* వూరకె నమ్మేవాడు, దొంగల చేత ఎన్నాళ్లైనా మోసపోయ్యేవాడు.

Culm, *n.s.* a kind of fossil cole ఒక తరహా రాతి బొగ్గు. a stem of grass గడ్డి మొదలైన వాటి కాడ, దుంటము.

To Culminate, cul'mi-nāte, *v.n.* ఉచ్చమౌట, సూర్యాది గ్రహములు నడి ఆకాశమునకు వచ్చుట. the star that was then culminating అప్పట్లో ఉచ్ఛమైన నక్షత్రము.

Culmination, *n.s.* ఉచ్చము, అనగా నక్షత్రము నడి నెత్తికి సరిగా రావడము.

Culpability, *n.s.* నేరము, అపరాధిత్వము. this proves his * యిందువల్ల వాడి నేరమని తెలుస్తుంది.

Culpable, cul'pa-ble, *adj.* నేరముగల, తప్పైన, దోషయుక్తమైన. a * partiality దురభిమానము.

Culpably, *adv.* నేరముగా తప్పుగా అన్యాయముగా. he was * careless of his childern వాడు తన బిడ్డలమీద పాపిష్టిపుపేక్ష చేసినాడు.

Culprit, cul'prit, *n.s.* నేరస్థుడు, అపరాధి, నేరము మోపబడ్డవాడు.

Culter, *n.s.* నాగటికర్రు.

To Cultivate, cul'ti-vāte, *v.a.* కృషిచేయుట, పయిరు పెట్టుట, వ్యవసాయము చేయుట, సాగుబడి

చేసుట, సేద్యము చేసుట. he * d their acquaintance వాండ్లను సెళవు చేసుకొన్నాడు, వాండ్లతో పరిచయమును అభివృద్ధిచేసినాడు.

Cultivated, *adj.* కృషిచేసిన, పయిరు పెట్టిన, వ్యవసాయము చేసిన, సాగుబడిచేసిన, సేద్యము చేసిన. a * language వ్యాకరణ శిక్షితమైన భాష. Sanscrit is not generally * among them వారిలో గీర్వాణము చదవడము అపరూపము. a man of * mind శాస్త్ర సంస్కారము గలవాడు. విద్వాంసుడు.

Cultivation, cul-ti-vā'shon, *n.s.* కృషి వ్యవసాయము, సాగుబడి, సేద్యము, పయిరు, పంట. dry * మెట్టసాగుబడి. బాడావంభము. wet * పల్లపుసాగుబడి, నీరారంభ, రొంపిపయిరు. మాగాణి. land in * దుక్కి పొలము. land left without * బీటిపొలము. mental * సాహిత్యము చదువులు, శాస్త్రము. people without * చదవనివాండ్లు. నిరక్షరకుక్షులు అజ్ఞానము లేనివాండ్లు

Cultivator, *n.s.* కాపు, రయితు, కృషికుడు, వ్యవసాయకుడు, సేద్యగాడు. a * of justice ధర్మ పరిపాలకుడు.

Culture, cul'tūre, *n s.* కృషి, వ్యవసాయము, సాగుబడి, సేద్యము.

Culverin, cul'vĕr-in, *n. s.* (a kind of cannon) ఫిరంగి, యిది ప్రాచీనశబ్దము.

To Cumber, cum'bĕr, *v.n.* తొందర పెట్టుట. సంకట పెట్టుట. చిక్కులు పెట్టుట యిబ్బంది చేసుట.

Cumbered, *adj.* సంకటపడే చిక్కులు పెట్టబడ్డ. యిబ్బంది పెట్టబడ్డ. he was * with a large family పెద్ద సంసారమును కాళ్ల కట్టుకొని వుండినాడు.

Cumbersome, cum'bĕr-sum, *adj.* తొందరైన, సంకటమైన, ఇబ్బందిగల, బరువైన, మోయకూడని, భారి, ప్రబద్ధమైన.

Cumbersomeness, *n.s.* తొందర, సంకటము, యిబ్బంది. ఇబ్బందిము. బరువు, భారము.

Cumbrance, *n s.* తొందర, సంకటము, యిబ్బంది, బరువు, భారము.

Cumbrous, cum'brus, *adj.* బరువైన, ప్రబద్ధమైన. See Cumbersome.

Cumbrously, *adv.* బరువుగా, ఇబ్బందిగా. she was so * adorned that she could not dance అది సొమ్ములు మోసుకొని ఆడలేక పోయినది.

Cumin, cum'in, *n.s.* జీలకర, జీలకర్ర.

Cumly, *n.s.* (Indian word for a blanket) గొంగళి, కంబళి.

Cummer, *n.s.* (French, *commere*) ముత్తైదువ, యిది ప్రాచీనశబ్దము.

Cummin seed, *n s.* జీలకర్ర, జీలకర.

To Cumulate, cū'mi-lāte, *v.a.* పోగుచేసుట.

Cumulation, *n.s.* పోగుచేయడము, పోగుకావడము.

Cumulative, *adj.* పోగైన.

Cunning, cun'ning, *adj.* artful ఉపాయముగల, తంత్రమైన. sly కపటమైన, వంచనైన, జిత్తులుగల. skilful ప్రవీణమైన, నిపుణమైన, కుశాగ్రబుద్ధిగల. a * man or rogue కపటి, తంత్రవాది (or conjurer) మంత్రగాడు, గారడీవాడు. the * woman మంత్రకత్తె.

Cunning, cun'ning, *n s.* artifice కపటము, వంచన, తంత్రము, టక్కు. skill ప్రవీణత, నిపుణత, చమత్కారము, నేర్పు.

Cunningly, *adv.* కపటముగా, వుపాయముగా, నేర్పుగా, టొక్కరితనముగా.

Cup, cup, *n.s.* గిన్నె, కలశము, చెంబు, పాత్ర, బటిక. a tea cup కోపా (కోప్పా) యిది యింగ్లీషు మాట. a * made of a leaf దొన్నె, దొప్ప. a * made of a cocoanut కొబ్బరిచిప్ప. the * of a lamp ప్రమిద. when they are in their cups సారాయి తాగి మయకమెక్కినప్పుడు.

To Cup, cup, *v a.* రాగిగిన్నెతో నొక్కదంపి చిటికె వేసుట. గిన్నె కరిపించి నెత్తురు తీసుట.

Cup-bearer, cup'bār-ĕr, *n.s.* రాజు దగ్గరవుండే పానకరసపరిచారకుడు.

Cup-board, cub'bōrd, *n.s* అలమారా.

Cupel, *n.s.* మూస.

Cupful, *n.s.* గిన్నెడు.

Cupid, *n.s.* మన్మథుడు.

Cupidity, cū-pi'di-ty, *n.s.* దురాశ, అత్యాశ, కామము, లోభము, మోహము.

Cupola, cū'pō-la, *n.s.* మసీదుమీద నైనా గోపురమీద నైనా వుండె గుమ్మటము, శిఖరము.

Cupper, *n.s.* గిన్నె కరిపించి నెత్తురు తీసేవాడు.

Cupping glass, *n.s.* నెత్తురు తియ్యడానకు ఒంటికి కరిపించే గిన్నె.

Cur, cur. *n.s.* వూరకుక్క, మాలకుక్క, దొంగకుక్క.

Curable, cū'a-ble, *adj.* స్వస్థమయ్యే. వాసియయ్యే, సాధ్యమైన.

Curacy, cū'ra-cy, *n.s.* ఒకకరహా పాదిరి వుద్యోగము, అందున గురించిన మాన్యము. గురుదక్షిణ అన వచ్చును.

Curate, cū'rate, *n.s.* రెండో పాదిరి. చిన్న పాదిరి, పాదిరికిబదులు వాడు.

Curative, *adj.* స్వస్థము చేయించే, వాసిచేసే, ఆరోగ్యకరమైన.

Curator, cu-rā'tor, *n.s.* సంరక్షకుడు, పెద్ద, అధ్యక్షుడు, పైవిచారణకర్త.

Curb, curb *n.s.* పెద్దకళ్లెము. metaphorically అటంకము, అడ్డి. he set a * upon his passions వాడు కామక్రోధాదులను అడచినాడు. you ought to set a * upon your tongue నీవు నోరు అడవవలెను. the * of a road, fountain or well అంచు.

To Curb, curb, *v.a.* అణచుట, నిలుపుట, అడ్డగించుట. I cannot * the horse ఆ గుర్రాన్ని కళ్లెము యీడ్చినప్పటికి నిలుపలేను. అట్లా అది నాకు స్వాధీనము కాలేదు. to * the appetite ఆకలి కట్టుట. ఆకలిని అణుచుట. he *ed his feelings వాడు మనశ్శాంతి కలిగియుండెను.

Curbed, *adj.* కళ్లెమువేసిన, అణచిన, ...వుండే, యింటి వనుదగ్గిర అడ్డముగా వుండే రాతిముక్క.

Curd, curd, *n.s.* పెరుగు. the cream of curds మీగడ. curds mixed with water మజ్జిగ, మట్టు, చల్ల.

To Curdle, curdle, *v.n.* పేరుకొనుట. తోడుకొనుట. at hearing this his blood *d యిది వినగానే వాని ఒళ్లు ఝల్లు మన్నది.

To Curdle, curdle, *v.a.* పేరబెట్టుట. తోడుబెట్టుట. *d milk పేరుకొన్నపాలు. the *d blood గడ్డకట్టుకొన్న రక్తము.

Curdy, *adj.* పెరుగుగా వుండే. పేరిన.

Cure, cūre *n.s.* స్వస్థము, గుణము వాసి, నయము, పరిహారము, కుదురుబాటు, గుణముచేయడము. or remedy విరుగుడు, చికిత్స or the benefice or employment of a curate పాదిరివృత్తి to effect a * వాసిచేసుట, గుణపరచుట.

To Cure, cūre, *v.a.* స్వస్థముచేసుట, వాసిచేసుట, గుణపరచుట, కుదిరించుట. this will * him of making such compalaints యిటువంటి ఫిర్యాదులు చేయకుండా దీనిచేత వాడికి బుద్ధివచ్చును to * a disease స్వస్థముచేసుట. మాన్చుట. he cured the wound ఆ పుండుని మాన్పినాడు. to * with salt వూరవేసుట, వూరబెట్టుట. or to * flesh or fish వుప్పువేసి అయినా పొగలోకట్టి అయినా మాంసము చేపలను బాగుచేసి వుంచుట. or to prepare tobacco or a hide పదును చేసుట.

To Cure, cūre, *v.n.* మానుట, మానిపోవుట, స్వస్థమౌట, వాసియౌట. గుణమౌట

Cured, *adj.* మానిన, మాన్పిన, స్వస్థమైన. వాసి అయిపోయిన. as flesh or fish చెడిపోకుండా వుప్పులో వూరవేసిన.

Cureless, cūre'less, *adj.* స్వస్థముకాని. మానని, అసాధ్యమైన. చక్కబెట్టరాదని.

Curfew, cur'fū, *n.s.* సాయంకాలపు గంట అనగా పూర్వకాలమందు సాయంకాలము యేడు. గంటని మీద గంట వేసిటప్పుడు యీ గంట వాయించగానే పూరిలో అందరు అగ్గి వగైరాన్ని చల్లారిచి వేసేదియని రాజనిబంధన కలిగియుండెను. In the year 1848 * law was proclaimed in Oporto.

Curiosity, cū-ri-os'i-ty, *n.s.* inquisitiveness, inclination to enquire తెలుసుకోవలెననే యిచ్ఛ యిదేమి అదేమి అని అడిగి తెలుసుకొనే బుద్ధి వది కోరక బుద్ధి, కుతుకము. a man of great * మహా వాదకుడు he did not gratify my * నేను అడిగినదాని వాడు తెలియచేయలేదు. have you any * to see it నీకు దాన్ని చూడవలెనని ఆశా. nicety delicacy సూక్ష్మము నాజూకు. accuracy, exactness శ్రేకు కచ్చితము. an object * a rarity వింత, వేడుక, వినోదము, ఆశ్చర్యము, అపూర్వము. ఆశ్చర్యము వింతైన వస్తువు. this book is a great * యిది వింతా అపూర్వమైన గ్రంథము. the curiosities of nature యీశ్వరుని యొక్క చిత్ర విచిత్రమైన సృష్టిలు. he is good man but his wife is a * వాడు సరేగాని వాడి పెండ్లాము వింతైన అడది. this sword is a great * యీ ఖడ్గమును గురించి ఒకవింత వున్నది.

Curious, cū'ri-us, *adj.* inquisitive, desirous of information తెలుసుకోవలెననే యిచ్ఛగల. యిదేమి అదేమని అడిగి తెలుసుకొనే బుద్ధిగల. వదికోరక బుద్ధిగల, కుతుకస్వత how * you are యిదేమి అదేమని యెందుకు వూరికె అడుగుతావు. I am not * about it అది యెటువంటిదో యని

అడిగి తెలుసుకోవలెననే యిచ్ఛ నాకు లేదు. I was * to know how this happened యిది యెట్లా సంభవించినదో తెలుసుకోవలెనని నాకు యిచ్ఛవుండినది. difficult to please full of care సూక్ష్మమైన, సున్నితమైన, జాగ్రతగల. these people are very curious about their food వీండ్లు భోజనములో సొంట్లు వెతికేవాండ్లు exact, nice, subtle శీకు అయిన, కచ్చితమైన. he is a * workman వీడు కచ్చితమైన పనిచేసేవాడు. a * examination శోధన కపరీక్ష, కచ్చితమైన పరీక్ష. elegant, neat, laboured, finished నాజూకైన, సుందరమైన rare వింతైన, వినోదమైన, వేడుకైన, అతిశయమైన, అపురూపమైన, ఆశ్చర్యమైన.

Curiously, *adv.* inquisitively తెలుసుకోవలెననే ఆశతో. oddly వింతగా, వేడుకగా, చోద్యముగా విపరీతముగా.

To Curl, curl, *v.a.* చుట్టలుపెట్టుట, మెలివేసుట, వడివేసుట, వడిగోలుట. to * the lip అతిశయముచేతనైనా కోపముచేతనైనా పెదివిని వెళ్ళబెట్టుట the heat *ed the paper యెండకు కాకితము చుట్టుకొన్నది. he is always *ing his whiskers వాడు యెవేళ మీసమును మెలిపెట్టుతూ వుంటాడు. the storm that *s the billows వానచుట్టలుగా అలలను లేపేగాలి.

To Curl curl, *v.n.* చుట్టుకొనుట, మెలిపడుట the hair of chiidern *s naturally బిడ్డల వెండ్రుకలు తనకు తానే చుట్టలు పడును. paper *s by reason of heat యెండకు కాకితము ముడుచుకొనుచున్నది.

Curl, curl, *n.s.* చుట్టు వెండ్రుకలు. curls కురులు. on the forehead ముంగురులు. of smoke పొగమోసులు.

Curled, *adj.* చుట్టలు చుట్టలుగా వుండే మెలిపెట్టిన, వడివేసిన, ముడుచుకొన్న.

Curlew, cur'lū *n s* ఒకతరహా సముద్రపు పక్షి క్రౌంచపక్షి ఉల్లంకాయ, నల్లకంకణము, వర్ల కంకణము, బలాకము.

Curliness, *n s.* చుట్టలు చుట్టలుగా వుండడము. from the * of the child's hair ఆ బిడ్డ వెండ్రుకలు చుట్టలు చుట్టలుగా వుండడమువల్ల.

Curly, *adj.* చుట్టలు చుట్టలుగా వుండే. the child's hair is * ఆ బిడ్డ వెండ్రుకలు చుట్టలు చుట్టలుగా వున్నవి.

Curmudgeon, cur-mudʹjon, *n.s.* పెద్దపిశినారిగొడ్డు. అతిపాతకుడు, పరమలోభి.

Currant,-bush, *n.s.* కలివిచెట్టువంటి వొక చెట్టు, యిందులో మూడుజాతులు కలవు, కొన్ని నల్లపండ్లు, కొన్ని యెఱ్ఱపండ్లు, కొన్ని తెల్లపండ్లు పండును. currants వీట్లోవుండే పండ్లు. a currant or dried grape యెండిన ఒక తరహా ద్రాక్షపండు.

Currency, cur'ren-cy, *n.s* చెలామణి చెల్లుబడి. this story had a long * యిది బహుదినాలుగా ప్రసిద్ధిగా వుండే కథ. a metallic * బంగారు నాణెము, వెండినాణెము, రాగినాణెము. from the * of this word యీ మాట ప్రసిద్ధమైనది గనక. laws regarding the * రూకల నాణ్యమును గురించిన చట్టములు.

Current, cur'rent, *adj.* చెల్లే, చెలామణి అయ్యే. generally received; common అట్టంకము లేకుండా అతికే, వాడుకైన, లోకరూఢియైన. this is the true meaning of the word but the * meaning is different యీ శబ్దమునకు వాస్తవమైన అర్థము యిది అయినప్పటికిన్ని లోకరూఢియైన అర్థము వేరే వున్నది. the * price కాలనిర్ణయము in the * year వర్తమాన సంవత్సరములో. in the * month [illegible]. the price * [illegible] Do you suppose that this excuse will be * యీ సాకు చెల్లునని తోస్తున్నదా. the * language there is Tamil ఆ దేశములో వాడుకభాష అరవము. a * epigram లోకరూఢిగా వుండే చాటుపద్యము ప్రసిద్ధమైన చాటుపద్యము.

Current, cur'rent, *n s.* ప్రవాహము, నడచి. the * of trade వర్తకపు నడచి. course జరగడము,నడత of air గాలి వీచుట. the under * of thought, the remote idea లోపలి భావన, లోని అభిప్రాయం.

Currently, *adv.* వాడుకగా సాధారణముగా, ప్రాయశః. this word is * explained an elephant యీమాటకు వాడుకగా యేనుగ అనే అర్థమౌతున్నది.

Curricle, *n.s.* ఒకతరహా బండి, రెండు గుఱ్ఱములు తోలే రెండు చక్రాలబండి. దీన్ని కరికలు బండి అంటారు.

Currier, cur'ri-ĕr, *n.s.* తోళ్లు పదను చేసేవాడు.

Currish, *adj.* కుంటైన, మూర్ఖమైన, కుక్కవలె వుండే.

To Curry, cur'ry, *v.a.* to dress leather తోలు పదును చేసుట. to beat or thrash బాదుట. or to rub a horse గుర్రాన్ని తోముట. గొరవముతో తోముట. or to try to gain favor తడితలు తోసి దయసంపాదించుట. బుజ్జగించుట.

Curry, cur'ry, *n.s.* (Tamil word for a stew) కూర * powder కూర పిండి, మసాలా.

Currycomb, cur'ry-cōm, *n.s.* గొరవము, ఖరారము.

Currystuff, *n.s.* సంబారము.

To Curse, curse, *v a.* తిట్టుట, దూషించుట, శపించుట. to afflict వేధించుట. బాధించుట. దుఃఖ పెట్టుట. * this rain యీ వాన మంచి. curse them వాండ్ల శపిస్తాను.

Curse, curse, *n.s.* శాపము, తిట్టు. or affliction బాధ, దుఃఖము. these locusts are a perfect * ఆ మిడతలు ఒక యీతిబాధ

Cursed, *adj.* stuck with a curse శపించబడ్డ, శాపగ్రస్తమైన. or vile దూష్యమైన, అతిపాపిష్ఠి పాడైన, చెడ్డ. a * fiend దుష్టపిశాచము. a * act అతిపాపిష్టి పని.

Cursedly, *adv.* (this is a vile tho' very common) పాడుగా. it was * hot నిండా యెండగా వుండెను * afraid నిండా భయపడినాడు.

Cursing, *n.s.* తిట్టు, దూషణ.

Cursive, *adj.* గొలుసుగా వుండే యిది వ్రాతను గురించిన మాట.

Cursorily, cur'sō-ril-y, *adv.* causually, by chance పైపైగా. not carefully పైపైగా.

Cursory, cur'sō ry *adj.* casual సమయమయిన పైపైనైన. at a * glance పైచూపుగా పైపైగా, చక్కగా చూడకుండా. a * observation పైపైగా చెప్పిన మాట వాక్యం చెప్పిన మాట, నోరుజారి చెప్పిన మాట

Curst, *adj.* or blasted శాపగ్రస్తమైన. or wicked చెడ్డ, దుష్ట, పాపిష్ఠి. a * cow పొడిచే ఆవు దుష్ట ఆవు

Curt, *adj.* or short సంగ్రహమైన సంక్షిప్తమైన he gave a * answer ఒక ముక్తసరిగా వుత్తరము చెప్పినాడు.

To Curtail, cur-tāl, *v a.* తగ్గించుట, మట్టుపరచుట. you must * your expenses నీవు వ్రయమును తగ్గించవలసినది.

Curtailed, *adj.* తగ్గించిన, తగ్గిన, తక్కువైన, మట్టుపడ్డ. his time is much * వానికి సావకాశము నిండా తక్కువైనది.

Curtailment, *n.s.* తగ్గింపు, మట్టు, సంగ్రహము.

Curtain, cur'tin, *n s.* తెర, పరదా. or * wall అడ్డ గోడ. a musquitoe * of gauze దోమతెర. of a tent కనాతు. we do not yet know what is behind the * మాకు యింకా మర్మము తెలియ లేదు. he drew the * over these transactions యీ సంగతులను గుప్తముగా వుంచివున్నాడు. he withdrew the * from their crimes వాండ్ల తప్పులను దాచకుండా బయిట పెట్టినాడు.

Curtained, *adj* ఆచ్ఛాదితమైన, కప్పబడ్డ. a heaven is * with clouds మేఘాచ్ఛాదితమైన ఆకాశము.

Curtainlecture, *n. s.* పెండ్లాము చేతి కసురుపాట్లు చీవాట్లు.

Curtsy *n s* ఇంగ్లీషు స్త్రీలు చేసే వందనము.

Curvature, curv'a-tūre. *n.s.* వంకర, వక్రత్వము.

Curve, curve. *n.s.* వంపు, ధనుస్సుయొక్క వంపు. వక్రము.

To Curve, curve *v a* వంచుట, వంపు చేయుట.

Curved. *adj.* వంకరైన, వంపుగా వుండే, వంగిన, వక్రమైన

To Curvet, cur-vet', *v n.* దుముకుట, దూకుట, యిది గుర్రమును గురించిన మాట.

Curvetting, *n s.* దుముకు, గంతు, యిది గుర్రము దుముకుటను గురించిన మాట.

Cushion, cŭsh'on, *n s.* కూర్చుండే మెత్త, బంతి, కుర్చీ మొదలైన వాటిలో వేసే చిన్న మెత్త. దిండు, తలగుడ్డ.

To Cushion, cŭsh'on, *v.a* కుర్చీ మొదలైన వాటికి మెత్తలు వేసుట విచారణకు రాకుండా అణచి వేసుట. they * ed his arguments వాడు చెప్పిన న్యాయములను అణగదొక్కి వేసినారు.

Cushioned, *adj.* మెత్త వేసిన యిది కుర్చీ మొదలైన వాటిని గురించిన మాట

Cushoo-nut, *n.s.* జీడిమామిడి విత్తు. ముంత మామిడి విత్తు. the kernel of the * జీడిపప్పు. ముంత మామిడిపప్పు.

Cusp, cusp, *n.s.* మొన అర్ధచంద్రవంక మొన.

Cuss-cuss, *n.s.* (the fragrant root of a kind of grass) వట్టివేరు, ఉశీరము.

Custard, cus'tard, *n.s.* కోడిగుడ్లు పాలు చక్కెర కలిపి చేసిన మిఠాయి.

Custard-apple, *n.s.* సీతాఫలము. the red sort called "bullock's heart" రామాఫలము.

Custody, cus'tò-dy. *n s.* కావలి. చెర. కయిదు, పారా, వశము, స్వాధీనము. సంరక్షణ. the child was left to the * of it's mother ఆ బిడ్డ తల్లి సంరక్షణలో వుండెను.

Custom, cus'tom, *n.s.* వాడుక. అలవాటు. అభ్యాసము, ఆచారము, మర్యాద, సంప్రదాయము. ధర్మము. local * దేశాచారము, Poundage (see that word) in shopping తరుగు, రుసుము. practice of buying of certain person కొనేవాడుక. I will give him my * అతని అంగట్లో బేహరము చేస్తాను కొనేవాడుక చేస్తాను. he opened a shop there which drew all the * of the neighbourhood వాడు అంగడి పెట్టినందున అక్కడి వాడుక అంతా వాడి అంగడికి తిరిగి పోయినది. or tax సుంకము తీరువ. * house సుంకపుచావిడి. పన్నుజా, సాయరు కచేరి. * house officer సుంకపు ఉద్యోగస్థుడు. the * of women is upon her స్త్రీల మర్యాదలో వున్నది. అనగా అది బహిష్టగా వున్నది.

Customarily, *adv.* వాడుకగా.

Customary, cus'tom-ar-y; *adj.* వాడుకైన సాధారణమైన. as is * యథారీతిగా, వాడుక ప్రకారము.

Customer, cus'tom-ĕr, *n.s.* వాడుకవాడు. వాడుకగా కొనేవాడు he has many customers వాడికి చాలామంది వాడుక వాండ్లు. వాడి అంగట్లో వాడుకగా కొనే వాండ్లు విస్తారము.

To Cut, cut *v.a.* కోసుట, నరుకుట. తెగ్గొట్టుట తెగవేసుట, చివ్వుట, చెక్కుట, కొట్టుట. this knife will not * యీ కత్తి తెగదు. to * betelnut ఒత్తుట. he * the limes into halves ఆ నిమ్మకాయలను రెండేసి బద్దలు చేసినాడు. to * greens తరుగుట. to * with scissars కత్తిరించుట. you must * your hair మంగలి వాడివద్ద వెంట్రుకలు కత్తిరించుకో. these words * him to the heart యీ మాటలు వాడి మనస్సులో గాఢముగా నాటినవి కోసుకున్నవి.the water has * the bank నీళ్లు కట్టను తెగకోసినది. to timber మానును కొట్టుట నరుకుట. that road *s my garden ఆ దారి నా తోట నడమ పోతున్నది. he * them or he cut their acquaintance వాండ్ల విహితము విడిచి పెట్టినాడు. he * my wages నా సంబళములో కొంచెము పట్టుకొన్నాడు. to * away చివ్వుట. the calf *s capers దూడ గంతులు వేస్తున్నది. to * down నరుకుట. to * down a man after being hanged వురితీసిన పీనుగను దించుట he * a queer figure వికారమైన వేషము వేసుకున్నాడు, మారు రూపు ధరించినాడు. he * a grand fingure in the world చాలా ప్రసిద్ధుడుగా వుండినాడు. to * a joke పరిహాసము చేసుట. the horse has * his knees ఆ గుర్రానికి మోకాళ్లు కొట్టుకొని పోయినవి. to * off నరకుట. తెగవేయుట. కొట్టివేసుట. he * off their entire army వాండ్ల దండునంతా ధ్వంసము చేసినాడు. నిర్మూలనాశనము చేసినాడు. disease * them off in youth రోగము వాండ్లను పడుచుతనములో తుడుచుకొని పోయినది. the river came in a flood and *us off from them యేరు వెల్లువ వచ్చినందున వాండ్లతో మేము కలిసేటందుకు లేక పోయినది. If you * off my pension what can I do నా సంబళము తీసివేస్తే నేమిచేసేది. this *s him off from all hope of success యిందు వల్ల వాడు కోరుతున్నదన్న ఆశలేక పోయినది. the final vowel of this word is * off యీ శబ్దమునకు అంత్యమందు వుండే అచ్చు లోపించినది. to * out or prepare సిద్ధము చేసుట. he * out two cups out of the ivory ఆ దంతములో తొలిచి రెండు గిన్నెలు చేసినాడు. he * a face out of the stone ఆ రాతిలో ముఖమును చెక్కినాడు. he * a piece out of the wood ఆ కొయ్యలో ఒక తునక నరుక్కొన్నాడు. he * me out నన్ను పోద కొట్టినాడు. I have work * out for the next 2 years నాకు యింకా రెండేండ్లకు పనిసిద్ధముగా వున్నది. to * to pieces బద్దలు చేయుట. * the matter short వెయ్యి యేల. వెయ్యి మాటలేల, తుదకు, మొత్తుకు he * the matter short ఆ సంగతిని ఒక దెబ్బలో తీర్చినాడు the child has * a tooth ఆ బిడ్డకు పల్లు మొలిచినది.

To Cut, cut, *v n.* మొలుచుట. యిది పంటిని గురించిన మాట. he * across the fields వాడు పొలములో అడ్డముగా పడి పారిపోయినాడు. they have * వారి యిద్దరికి మాటలు లేవు. పగ వచ్చినది. when the teeth are ready to * పండ్లు మొలిచే సమయములో. the horse *s యీ గుర్రము నడవడ

ముతో ఒక కాలు ఒక కాలికి కాకి గాయము అవుతున్నది.

Cut, cut, *adj*. కోసిన, ఛేదించిన, తెగిన, ఖండమైన, గాయమైన. the bank is * by the water నీళ్ల చేత కట్ట కోసుకొని పోయినది. * and dried సర్వ సిద్ధమైన, తయారైన. * off తెగిన. he was * off by a fever జ్వరముచేత చచ్చినాడు. he is a man evidently * out for the work యీ పనిని గురించే యితను పుట్టినవాడుగా వున్నాడు. he was * out of the job ఆపని వాడికి తప్పిపోయినది. * short తెగిపోయిన, తుంచినది. మొండి. he was * for the stone మూత్రద్వారములో అడుసుకొన్న రాతిని తియ్యడానకై వాడికి శస్త్రము చేసినారు. a well * nose పొగసైన ముక్కు. a sharply * eye or well shaped, of sharp form అందముగా వుండే కన్ను. these words are modern barbarisms.

Cut, cut, *n.s.* నరుకు, చీలిక, నక్కు, గాయము, పొడిచినగాయు. this was a cruel * యిది అతిక్రూరమైనపని. or picture పటము, బొమ్మ, అనగా పుస్తకములో అచ్చు వేసివుండే ప్రతిమ. he was dressed after the Mahratta * మరాటివేషము కట్టుకొన్నాడు. the * of one's face ముఖవైఖరి, ముఖరీతి, ముఖజాడ. a blow with a whip or stick దెబ్బ. he gave me a * నన్ను ఒక దెబ్బ కొట్టినాడు. a cross * అడ్డదోవ. this is a short * to the place యిది అక్కడికి దాపైనదారి. or piece తునక. or channel కాలవ.

Cutaneous, cū-tā'n'yus, *adj*. చర్మగతమైన, త్వక్సంబంధమైన. a * disease గజ్జిమొదలైనవి.

Cuticle, cū'ti-cle, *n.s.* పైతోలు, పూతోలు.

Cutlace, Cutlass, cut'lass, *n.s.* ఖడ్గము, కత్తి.

Cutler, cut'lĕr, *n.s.* ఖడ్గములు చాకులు చేసేవాడు, అమ్మేవాడు.

Cutlery, *n.s.* కత్తులు, చాకులు, కత్తిరి కోలు మొదలైన వస్తువులు.

Cutlet, *n.s.* వేపిన మాంసపుతునక, చోప.

Cutpurse, cut'purse, *n.s.* ముల్లె కత్తిరించేవాడు.

Cutter, cut'tĕr, *n.s.* ఒక తరహా చిన్న పడవ, యిందులో యిరువైమంది యొక్క పట్టును.

Cut-throat, cut'thrōt, *n.s.* గొంతులు కోసేవాడు, ఖూనీకోరు.

[17]

Cutting, cut'ting, *n.s.* చెట్టునుంచి కోసుకొన్న కొమ్మ, ముక్క.

Cutting, cut'ting. *adj*. తీక్ష్ణమైన. a * reflection మహాతీక్ష్ణ వ్యాకులము. a * thought గుండెలు కుళ్లేతలంపు. * expression తీక్ష్ణమైన మాటలు, కష్టమైనవి మాటలు.

Cuttle, cut'tle, *n.s.* యిది ఒకచేప పేరు. * fish bone సముద్రపు నురుగు అనే ఒక పదార్థము.

Cwt, *n.s.* One hundred weight అనేసంజ్ఞ, అనగా పదిమణుగులు.

Cycle, ćȳcle, *n.s.* శకము. the * or era of Salivāhana శాలివాహనశకము. the Hindu * of sixty years ప్రభవాది సంవత్సరములు. the Puranas are a * of the Hindu theology హిందుమతానకు పురాణము ఆధారము.

Cyclic, *adj*. పౌరాణిక. a * poem పురాణము. a * poet పురాణకర్త.

Cycloid, ćȳ'clôid, *n.s.* బహుళా గోళాకారముగా వుండేటిది.

Cyclopaedia, *n s.* సర్వశాస్త్ర సముచ్చయ మనేగ్రంథము, సర్వవిద్యా సంగ్రహమనే గ్రంథము, యిందులో సమస్తశాస్త్ర వివరములున్ను వున్నవి. this is alphabetically arranged యిది అక్షరక్రమముగా యేర్పరచబడి వున్నది.

Cyclopick, *adj*. రాక్షసకృతమైన, రాక్షసనిర్మితమైన, పర్వతములో తొలిచిన బ్రహ్మాండమైన గుడి మొదలైన మనుష్యులకు అసాధ్యమైన కృత్యముగా వుండే.

Cyclops, *n. s.* నొసటనే ఒంటికన్నుగల రాక్షసుడు.

Cyder, *n. s* See Cider.

Cygnet, ćyg'net, *n. s.* హంసపిల్ల, అడవి బాతుపిల్ల.

Cylinder, ćyl'in-dĕr, *n. s.* కోలగా గుండుగా వుండేటిది. రూలుకర్ర యొక్క ఆకారము గలది. గుండ్రమైన స్తంభమువంటిది. a hollow * గొట్టము, లొంగు తుపాకి గొట్టము మొదలైనవి.

Cylindric, ćy-lin'dric, **Cylindrical**, ćy-lin'dric-al, *adj*. కోలగా గుండుగా వుండే, రూలుకర్ర తీరుగా నైనా స్తంభము తీరుగా నైనా గుండ్రముగా కోలగా వుండే, పాత్రములవలె వుండే, పది ఆకారముగా వుండే.

Cymbal, ćym'bal, *n. s.* చేతాళము, చెయితాళము, a mere tinkling * వట్టి వదరుబోతు.

Cynic, Cynick, ćyn'ic, *n. s.* శాంత్రికుడు, సన్యాసి, వైరాగి, సిగ్గుమాలిన గొడ్డు, క్షుద్రుడు, క్రూరుడు, విరసుడు.

Cynical, ćyn'ic-al, *adj.* కుక్క బుద్ధిగల, క్రూర, మూర్ఖ, సిగ్గుమాలిన, మొండి, సన్యాసి యొక్క, వైరాగియొక్క గుణములుగల.

Cynicism, *n. s.* క్రూరభావము, క్రౌర్యము, క్షుద్రతనము, సిగ్గుమాలినపని, మొండితనము.

Cynosure, ćyn' (or) ćȳ'nō-sūre, *n. s.* ధ్రువ నక్షత్రము.

Cyon, *n. s.* మొక్క.

Cypher, *n. s.* అంకె, సున్న. he was a mere * వాడు వట్టి సున్న, వాడు వట్టి నిష్ప్రయోజకుడు a magic * మంత్రాక్షరము. the art of writing secretly సాంకేతికలిపి, దీని మర్మము తెలిసిన వాండ్లువినా మరి ఒకరు చదవరాని లిపి.

Cypress, ćȳ'press, *n. s.* నల్ల చీకటిమాను, తమాల వృక్షము, యిది ముఖ్యముగా శ్మశానములో వుండే వృక్షము, దీన్ని శోకవృక్షమని అంటారు.

Cyprian, *n. s.* భోగముది, లంజ.

Cyprus, ćȳ'prus, *n. s.* ఒక దేశముపేరు, యీ దేశమందు Venus అనగా రతీదేవి, పుట్టినట్టు కవులు చెప్పుతున్నారు గనుక a Cyprian ఆ దేశస్థురాలు, అనగా భోగముది అని భావిస్తున్నది.

Cyrus, *n. s.* (an Indian crane) సారసపక్షి. (See that word) పెద్దకొంగ.

Czar, or Tsar, zâr, *n. s.* ఋషియాదేశపు చక్రవర్తికి యీపేరు చెల్లుతున్నది, యిందుకు ఉచ్చారణ, జ్యారుఅని చెప్పుతారు. Czarina ఆయన యొక్క రాణి.

D as an abbreviation denotes Doctor; thus D.D. Doctor of Divinity; LLD. Doctor of Laws. M. D. Doctor of Medicine. D. అనే అక్షరము Do అనే మాటకు బదులుగా వుంటున్నది; as D' ye see? అనగా Do you see? అని అర్థము. D. a numeral letter, signifying 500.

To Dab, dab, *v. a.* ఒత్తుట. he inked the seal and dabbed it on the paper ముద్రకు మశి చరిమి ఆ కాకితము మీద ఒత్తినాడు. he dabbed the types with ink అచ్చు అక్షరాలమీద మశి బొట్లమును ఒత్తినాడు.

Dab, dab, *n. s.* ముద్ద. he put a * of cowdung on the wall పేడ వుంటను గోడమీద తట్టినాడు. he put a * of paint on my face and ran away నా ముఖము మీద వర్ణము పూసి పరుగెత్తి పోయినాడు, చరిమి పరిగెత్తి పోయినాడు. In low language గట్టివాడు, తెలిసినవాడు, యిది నీచ మాట. he is a * at English వాడు యింగ్లీషులో గట్టి వాడు.

To Dabble, dab'ble, *v. n.* to play in water నీళ్లలో ఆటాడుట, నీళ్లలో దేవులాడుట, బాగా తెలియని పనిని చేయపోవుట, చేతకాని పనికి తలపెట్టుకొనుట. he dabbles a little in poetry కొంచెనంచము కవిత్వము చెప్పుతాడు. he dabbles in medicine తెలిసీ తెలియక వైద్యము చేస్తాడు. I see he has been dabbling with these accounts వాడు యీ లెక్కలలో కొంచెము అధిక ప్రసంగము చేసి నట్టు తోస్తున్నది.

Dabbled, *adj.* తడిసిన. *in blood నెత్తురులో తడిసిన.

Dabbler, dab'blĕr, *n.s.* బాగా చేతకాని పనిలో చెయి పెట్టుకొనేవాడు, తనకే బాగా తెలియని పనిని చేయ నుద్యోగించేవాడు.

Dab-chick, *n. s.* బాతుపిల్ల.

Da Capo, *adv.* పునః, మళ్లీ, తిరిగి ఆరంభించుమన్న ఆజ్ఞ, యిది సంగీతశాస్త్రమును గురించిన మాట.

Dace, dāce, *n. s.* ఒక తరహా చిన్నచేప.

Dacoit, Decoit, *n. s.* (Hindustani word for a gang robber, a plunderer) బందిపోటుదొంగ.

Dacoity, Decoity, *n. s.* బందిపోటుదొంగతనము.

Dactyl, *n. s.* ఛందస్సులో, భగణము, అనగా ఒక గురువు రెండులఘువులు.

Dad, or Daddy, *n.s.* అప్ప, నాయన, తండ్రి. అప్పా. అయ్యా. యిది చిన్న పిల్లకాయలు తండ్రిని పిలిచే ముద్దు మాట, యిది కాప మాట.

Dædal, *adj.* చిత్రమైన. శృంగారమైన.

Daffodil, daf'fō-dil. *n.s.* ఒక తరహా అడివి పుష్పము.

Dagger, dag'gĕr, *n.s.* కటారి, బాకు. they are at dagger's drawing వారిలో ఒకరికొకరు గొంతులు కోసుకొనేటట్టు వున్నారు.

Daggled, *adj.* తడిసిన.

Dahlia, *n.s.* నానావర్ణములు గల ఒక తరహాపుష్పము యిందులో అనేక జాతులు కలవు.

Daily, dā'ly, *adv.* ప్రతిదినము, నిత్యము.

Daily, dā'ly, *adj.* ప్రతిదినపు, నిత్యమైన, రోజువారీ, దినందిన. he is in doubt about his * bread వాడికి నానాటికి కూటికి అనుమానముగా వున్నది. * account దినలెక్క. * allowance నానాటి బత్యము. * pay దినకూలి. * rites నిత్యకర్మములు. his * bread వాడి నానాటిభోజనము, వాడి యెప్పటి భోజనము. In Luke X. 8. ప్రత్యహం అస్మాకం ప్రయోజనీయ్యం భోజ్యం దేహి. A†. ప్రయోజనియ్య ఆహారం ప్రతిదినందేహి B†. ఖత్యమైన నిత్యం C†.

Daintily, dān'ti-ly, *adv.* రమ్యముగా. రమణీయ్యముగా, విలక్షణము గా, సొగసుగా, స్వారస్యముగా, యింపుగా. గరాగరికగా.

Daintiness, *n. s.* గరాగరిక, వైలక్షణ్యము, సొగసు, స్వారస్యము, యింపు. fastidiousness రాజసము, గర్వము. తినడములో బట్టలు కట్టడములో గర్వము.

Dainty, dān'ty, *adj.* or delicious రుచియైన, భోగ్యమైన. or delicate నాజూకైన, కోమలమైన.

Dainty, dān'ty, *n.s.* రుచిగల పదార్థము, తీపిగా వుండే వస్తువు.

Dairy, dā'ry, *n.s.* పాలు పెరుగు మొదలైనవి వుంచే యిల్లు. * produce పాడి. a * maid గొల్లది, మజ్జిగచేసేటిది. * man మజ్జిగచేసేవాడు.

Dais, *n. s.* (terrace or pial) అరుగు, తిన్నె.

Daisy, dā'zy, *n.s.* అడివిపట్టున వుండే ఒక సువాసనగల పుష్పము. daisied ఆ పుష్పాల మయముగా వుండే.

Dale, dāle, *n. s.* పల్లము. లోయ. రెండుకొండల సందున వుండేపల్లము. hill and * మెరకాపల్లము, నిమ్నోన్నత స్థలము.

Dalliance, dall'yance, *n. s.* acts of fondness, amorousness సరసము, ముద్దులాట, కేళి.

To Dally, dal'ly, *v.n.* ముద్దులాడుట, సరసమాడుట. or to delay కాలహరణము చేసుట, జాగుచేసుట, జాప్యముచేసుట. to play the fool పిచ్చివాణ్నిగా చేసుట. they merely dallied with him వాణ్ని పూరికె పిచ్చివాణ్నిగా ఆడించినారు.

Dallying, *n. s.* సరసమాడడము, ముద్దులాడడము, విహారము, విలాసము.

Dam, dam, *n. s.* or mother తల్లిమృగము, ఆడపులి, ఆడయేనుగ మొదలైనవి. or bank గట్టు, ఆనకట్టు, అలకట్టు, మడవ, ఒడ్డి, సేతువ.

To Dam up, *v. a.* మడవకట్టి నీళ్లు నిలుపుట.

Damage, dam'āge, *n. s.* నష్టము, హాని, చెరుపు, మోసము, చెడిపోవడము. damages బహువచన మందు, వచ్చిన నష్టమును గురించి అచ్చుకలసిన రూకలు. a suit for damages నష్టమునుగురించి తెచ్చిన వ్యాజ్యము.

To Damage, dam'āge, *v.a.* నష్టపరచుట, హానిచేయుట, చెరుపుట.

To Damage, dam'āge, *v. n.* నష్టమౌట, చెడిపోవుట.

Damaged, *adj.* చెడిపోయిన, పనికిమాలిన, శిథిలమైన. బద్దైన. * crockery ముక్కిచిప్పలు. cloth * by moisture చివికిపోయిన గుడ్డ. paper * by age కట్టుగడ కాకితములు.

Damascene, damzn, *n.s.* a plum, ఒకపండు. *adj.* (coming from the country of Damascus) దామాస్కు దేశపు. a * blade దివ్యమైన ఖడ్గము.

Damask dam'ask, *n s.* దమాసు. అనగా చెట్లువేసిన పట్టు, బుటేదారి శెల్లా. a * complexion తెల్లనైన గల ముఖము. * rose శ్రేష్ఠమైన రోజా పుష్పము.

Damasked, *adj.* బుట్టాలువేసిన. * figures పువ్వుల పని, యిది పట్టునుగురించి చిన్న ఖడ్గమును గురించి న్ని చెప్పే మాట.

Dame, dāme, *n.s.* అమ్మ. or lady దొరసాని. a noble * ఘనమైన స్త్రీ. a school * ఉపాధ్యాయురాలు.

Dammer, *n.s.* (a Malay word for rosin) గుగ్గిలము.

To Damn, dam, *v. a.* to condemn కాదనుట, అపరాధగ్రస్తుణ్నిగా చేసుట. దోషగ్రస్తుణ్నిగా చేసుట. or to ruin నాశనము చేసుట, దుర్గతి పొందించుట, అధోగతి చేసుట. or to curse తిట్టుట, దూషించుట, ధిక్కరించుట. your letter completely damns your conduct నీవు వ్రాసిన జాబువల్ల నీవు చేసినది మిక్కిలి తప్పౌతున్నది.

Damnable, dam'na-ble, *adj.* అతి, అతిపాపిష్ఠి, చెడ్డ దుష్ట.

Damnably, *adv.* అతి. పాపిష్ఠితనముగా.

Damnation, dam-nā'shon, *n.s.* శాసనము. దండన. In Matt. XXIII, XIV, 33. మహాదండం, నరక దండం. A†. వేదన, నరకాజ్ఞ G†.

Damnatory, dam'na-tor-y, *adj.* శపించే, the * clauses నిషేధించే శపథములు, శాపములు.

Damned, *adj.* or wicked అతిపాపిష్టమైన. or punished in hell నరకములో పడ్డ. In Mark XVI. 16. దండిత. A†. ఆజ్ఞకు లోనుపరచబడ్డ G†.

To Damnify, dam'ni-fy̆, *v.a.* నష్టపరచుట. this is a bad word. This damnified them యిందు వల్ల వారికి హాని సంభవించినది.

Damning, *adj.* అతిపాపిష్టమైన, విపత్తైన. this is a * proof of his guilt వాడు నేరస్థుడనేటందుకు యిదే పదివేల సాక్ష్యము, యింతకంటే వేరే సాక్ష్యమెందుకు.

Damp, damp, *adj.* చెమ్మగా వుండే, అర్ద్రముగా వుండే, తేమగా వుండే, చిత్తడిగా వుండే. * ground చిత్తడినేల, a * breeze వానగాలి, a * smell బూజు కంపు, వానుడువాసన.

Damp, damp, *n. s.* తేమ, చెమ్మ, చిత్తడి. this bad news cast a * over his hopes యీ చెడ్డ సమాచారము చేత వానికి ఆశతప్పినది. this cast a * over the assembly యీ చెడ్డ సమాచారము వల్ల వాండ్లకు వ్యాకులము తగిలింది.

To Damp, damp, *v. a.* తేమచేసుట, చెమ్మచేసుట. his spirits were *ed వాడు ఆయానపడ్డాడు. their ardour was not *ed వాండ్లకు ధైర్యము తప్పలేదు.

Dampness, *n. s.* తడి, తేమ, చెమ్మ, చిత్తడి.

Damsel, dam'ʒel, *n.s.* పడుచు, కన్య, చిన్నది, యువతి.

Damson, dam'ʒin, ... ఋ. పండువంటి ఒక పండు.

Dan, *n.s.* (an old English word for Noble) (శ్రీ) మత్; యిది ప్రాచీన కావ్యములో వచ్చేమాట. * Cupid (శ్రీ) మన్మన్మథుడు.

To Dance, dănce, *v.n.* ఆడుట, నటించుట, తాండవమాడుట. *v.a.* ఆడించుట, అనగా చంటిబిడ్డను చేతులమీద యెత్తుకొని ముద్దుగా కిందికిపైకి ఆడించుట. to * attendance వృథాగా తిరుగుట, నిష్ఫలముగా తిరుగుట. wind dances the boughs గాలి కొమ్మలను వూపుతవి.

Dance, dănce, *n. s.* ఆట, నటనము, నాట్యము, తాండవము. the torch-* పందసేవ, అనగా దివిటి పట్టుకొని ఆడుట. the stick * కోలాటము.

Dancer, *n. s.* ఆడేవాడు, ఆడేది, నటి. or a stress భోగముది. rope-dancers దొమ్మరవాండ్లు. a company of dancers మేళము మేళగాండ్లు.

Dancing, *n. s.* ఆట, కేళి, నర్తనము, నటనము. a * girl భోగముది, వేశ్య, దేవదాసి. a * master నట్టువుడు. a * school నాట్యశాల. the art of * నాట్యము, నృత్యము.

Dandelion, dan-dē-li'on, *n. s.* ఒక తరహా అడివి పువ్వు చెట్టు.

To Dandle, dan'dle, *v. a.* (a child) ముద్దుగా చేత యెత్తుకొని ఆడించుట.

Dandriff, Dandruff, dan'druff, *n. s.* చుండు.

Dandy, dan'dy, *n.s.* సొగసుగాడు, బడాయికోరు.

Danger, dăn'gĕr, *n. s.* మోసము, భయము, గండము, అపాయము, ఆపద, విపత్తు, ప్రమాదము. * of life ప్రాణగండము. this is a task of * యిది అపాయమైనపని. you are in * fever if you live in the forest నీవు అడివిలో నివాసము చేస్తే నీకు జ్వరము వచ్చునని భయముగా వున్నది. this will put your life in * యిందుచేత నీప్రాణానికి అపాయము వస్తున్నది. I was in * of falling నేను పడక తప్పితిని, పడబోతిని. he is in great * వాడి పని యిటో అటో అన్నట్టు వున్నది. he is in * of death వాడు బహుశా చచ్చును. he was in * of losing his appointment వాడికి వుద్యోగము పోయేటట్టు వుండెను. a shop-keeper is always in * of sin అంగటివాడికి పాపము యెక్కడ దొక్కడని కనిపెట్టుకొని వున్నది. Is he out of * ? వాడి ప్రాణానికి భయములేదా? he is not out of * బతుకుతాడని నిశ్చయములేదు. you may eat this without * నీవు దీన్ని తింటే మరేమిన్ని భయములేదు.

Dangerous, dăn'gĕr-us, *adj.* అపాయమైన, భయముగల, ఉపద్రవకరమైన, అపత్కరమైన. this will be * యిందుచేత అపాయము వచ్చును. a * road అపాయమైన మార్గము. a * bridge నమ్మరాని వంతెన. a * disease అపాయమైన రోగము, నమ్మరాని రోగము. he is a * man నమ్మరాని మనిషి. a little learning is a * thing అల్పవిద్యా విషం నిత్యం.

Dangerously, *adv.* అపాయముగా. he is * ill ఆ రోగము చేత వాడు చచ్చేటట్టు వున్నాడు.

Dangerousness, *n. s.* అపాయము

To Dangle, dang'gle, *v.n.* వేలాడుట, వేలాడుట, వికారముగా వేలాడుట. to dance attendance ముద్దిచుట్టుకొని తిరుగుట. she had a dangling

ornament at her nose ఆమె బులాకీ పెట్టుకొని వున్నది.

Dangler, dang'glĕr, *n.s.* ముద్దిచుట్టు తిరుగుతూ వుండేవాడు. a * about women ఆడవాండ్ల ముద్దిచుట్టుకొని తిరిగేవాడు.

Dank, dangk, *adj.* తేమగా వుండే, చెమ్మగా వుండే, చిత్తడిగా వుండే.

Dapper, dap'pĕr, *adj.* little and active మిరియపు గింజవంటి, చురుకైన, గట్టి. pretty, or neat ముద్దుగా వుండే.

Dapple, dap'ple. *n. s.* చిత్రవర్ణము, ఒకతరహా యెరుపు. యిది పశువుల వర్ణమును గురించిన మాట, గాడిదెకున్న పేరు.

Dappled, *adj.* చిత్రవర్ణమైన, నానావర్ణములు గల, గోరుయెరుపుగా వుండే.

To Dare, dāre, *v. n.* సాహసము చేసుట, తెగించుట, తెంపుచేయుట, ధైర్యము చేయుట. I did not * speak to him వాడితో మాట్లాడడానకు నాకు భయముతోచినది. how * you say so? యీ మాట యెట్లా అంటావు? how * you strike my child? నాబిడ్డను కొట్టడానకు నీకేమి ధైర్యము, అధికారము. I * say he is gone! అతను పోయినాడేమో, వాడు బహుశా పోయి వుండును. I * say it will rain! బహుశా వర్షము వచ్చును, వర్షము వచ్చునేమో. I * say not. I * say it is not so! అట్లా కాదోదు, అట్లా వుండదు.

To Dare dāre, *v.a.* పంతమాడుట, రా చూతామనుట. I * you to prove this దీన్ని నీవు రుజువు చెయ్యి చూతాము. I * you to come in లోగా వస్తివా చూడు. he dared me to strike him నన్ను కొట్టు చూతామన్నాడు.

Daring, dâr'ing, *adj.* సాహసమైన, తెగువగల, ధైర్యముగల.

Daring, dâr'ing, *n.s.* తెగువ, తెంపు, సాహసము, ధైర్యము.

Daringly, *adv.* తెగువగా, తెంపుగా, సాహసముగా, ధైర్యముగా.

Dark, dârk, *adj.* చీకటైన, అంధకారమైన. * weather మంచారము. a * lantern గుడ్డిలాందరు, ఘటదీపము, కుండలో పెట్టిన కాగడావత్తి. or obscure గూఢమైన, గుప్తమైన. this is a * expression గూఢమైన మాట. a man of * complexion నల్లనివాడు. * eyes కాటుకకండ్లు. * green కాటుకపచ్చ, కప్పుపచ్చ. * red నెత్తురు వన్నె. * brown నీలలోహితవర్ణము, పూదావర్ణము. * blue కప్పునీలివర్ణము. a * deed పాపిష్టిపని. the * passions కామక్రోధలోభమోహ మదమాత్సర్యములు, అనగా తామస గుణములు.

Dark, dârk. *n. s.* obscurity చీకటి, అంధకారము. he was sitting in the * చీకటిలో కూర్చుండినాడు. I am quite in the * about that అది నాకు శుద్ధముగా తెలియదు. they kept me in the * about this దీన్ని నాకు తెలియనిచ్చినారు కారు.

To Darken, dârkn, *v.n.* చీకటిపడచుట. the smoke *ed the place పొగచేత ఆ స్థలము చీకటి కమ్ముకొన్నది. this murder *ed (or sullied) the fame of Bonaparte యిందువల్ల అతని పేరు మాసిపోయినది.

Darkened, *adj.* చీకటిగా వుండే, అంధకారముగా వుండే. her face was with sorrow వ్యాకులము చేత దాని ముఖము తెలివితప్పి వుండినది, పెంకువలె వుండినది.

Darkish, *adj.* కొంచెమునల్లని.

Darkling, *adv.* చీకటిలో, అంధకారమందు, యిది కావ్యమందు వచ్చేమాట.

Darkly, *adv.* చీకటిగా. to see * లీలగా చూచుట.

Darkness, dârk'ness, *n. s.* చీకటి, అంధకారము. * came over my eyes నాకండ్లు మిరిమిట్లుగొన్నవి, ఒకటిన్ని తెలియకుండా పోయినది. utter * అంధతమసము. చెడ్డ చీకటి. a deed of * అతిపాపిష్టిపని.

Darling, dâr'ling. *adj.* ప్రియమైన, ముద్దుగావుండే. * object ముఖ్యమైన ఆశ

Darling, dâr'ling, *n. s.* ముద్దులబిడ్డ, బంగారుకొండ.

To Darn, dârn, *v. n.* రఫ్పు చేసుట.

Darnel, dâr'nel, *n. s* గురుగాకు, యిది పయిరుకు చెరిపే ఒకతరహా కలుపు.

Dart dârt, *n. s.* వేసుడుబరచి, చేబల్లెము, యీటె. బాణము. darts of love మన్మథబాణములు. he made a * at the bag సంచిని గుంజుకొనేటందుకై ఒడిసి పట్టుకోవచ్చినాడు, సంచిమీద అటుకునట్టుచెయ్యివేయ వచ్చినాడు. the snake made a * at me పాము నన్ను ఒడిసి పట్టుకోవచ్చినది. a hawk

made a * at the bird డేగ ఆ పక్షిమీదికి దూకి నది, దాన్ని తన్నుకొని పోయినది.

To Dart, dârt, *v.a.* వేయుట. as a sun beam ప్రసరింప చేయుట. she *ed a glance at him వాడి మీద కన్ను వేసినది. క్రూరముగా చూచినది.

To Dart, dârt, *v.n.* దూరుట, లటక్కున పైనపడుట, as lightning మెరుసుట. the dog *ed at me కుక్క నామీద లటక్కున వచ్చిపడ్డది. he *ed across the road ఝురాలున దోవకు అడ్డము పోయినాడు.

To Dash, dash, *v.a.* కొట్టుట. he *ed his head against the wall గోడమీద తలను కొట్టుకొన్నాడు. he *ed his foot against stone పోతూవుండగా కాలు రాతిమీద కొట్టుకొన్నది, రాతిమీద తగిలినది. he *ed his hand through the glass at me ఒక దెబ్బతో అద్దము నడిమికి దూండి చేసుకొని నా మీద చెయ్యి వేసినాడు. the waves *ed the ship against the rock అలలు వాడను తీసుకొనిపోయి ఆ కొండమీద కొట్టినది. he *ed the water in her face దాని ముఖముమీద నీళ్లు చల్లినాడు. he *ed the bottle to pieces ఆ బుడ్డిని విసిరికొట్టి తునక తునకలు చేసినాడు. he *ed off or out a letter, a poem, a plan, a picture &c, లటక్కున తలచుకొని, నిమిషములో వ్రాసినాడు. he *ed out a new plan లటక్కున ఒక కొత్తయుక్తిని కల్పించినాడు. to * out ఫాటాకొట్టుట, కొట్టివేసుట. he *ed out these three items యీ మూడు పద్దులను కొట్టివేసినాడు, ఫాటాకొట్టినాడు. In writing this paper, you have not *ed your T's నీవు యింగ్లీషు వ్రాయడములో టీ అనే అక్షరములకు అడ్డగీతలు వేయలేదు. or to mingle కలుపుట, మిశ్రమము చేసుట. or to depress అణగకొట్టుట. this news *ed his spirits యీ సమాచారము విని కుంగి పోయినాడు.

To Dash, dash, *v.n.* దూరుట, లటక్కున పోవుట, తాకుట. they *ed forward (in the attack) వాండ్లు ముందరగా దూకినారు. the horse *ed into my garden ఆ గుర్రము నాతోటలో జొరబడ్డది. the ship *ed against a rock ఆ వాడ నొక కొండమీద తగిలినది, కొట్టుకొన్నది. the ships *ed against one another ఆ వాడలు ఒకటి మీద ఒకటి కొట్టుకొన్నవి. the waves *ed over us మామీద అలలు కొట్టినవి. he *ed into the water నీళ్లలో దుమికినాడు. Here the poet dashes into another subject యిక్కడ కవి వేరేసంగతిలో దూకినాడు. he *ed thro' the river యేటిలో అడ్డము పడిపోయినాడు.

Dash, dash, *adv.* Suddenly లటక్కున, తటాలున, slap * గభీలున, లటక్కున.

Dash, dash, *n. s.* తాకు, దెబ్బ, పెట్టు. the * o waves అలల దెబ్బ. at one * నొకదెబ్బలో. or show డంబము, ఆంభము. that family cuts a great * వాండ్లు మహాడంబముగా వుంటారు. or infusion వాసన, జాడ. In his letter there was a * of madness వాడి జాబులో కొంచెము వెర్రితనము కూడా కలిగివున్నది. as that of the pen over the latter T అడ్డగీత. which is written over క,చ,త, &c. తలకట్టు. that which is written under ఖఘధభ &c. ఒద, ఒత్తు. or flourish used in accounts ఫాటా, సరియవేగురుతు.

Dashed, *adj.* కొట్టిన, కుంగకొట్టిన. his spirits were * at this news యీ సమాచారము వినగానే వాడు దిగులుపడ్డాడు, కుంగి పోయినాడు. You look quite * నీ వేమి ఖిన్నుడుగా వున్నావు.

Dashing, *adj.* కొట్టే. * waves కొట్టేఅలలు. or grand, noble డంబమైన, ఆంభమైన.

Dastard, däs'tard, *n. s.* పిరికి, పంద, కోచ, పిరవ.

Dastardly, däs'tard-ly, *adj.* పిరికైన, పందైన, కోచైన, పిరపైన.

Data, dā'ta, *n.s.* (Latin : this is plural : the singular is datum, which is the Sanscrit word దత్తం "that which is *given*"). మూలసిద్ధాంతము, ఉభయవాదులున్ను ఒప్పుకొనేవిషయము. If you deny my * how can I argue? నీవు మొదలే ఒప్పుకోకపోతే నేను పైన యేమి మాట్లాడేది. If we know the price of corn, the price of labour, and the demand of labour, from these three data we can calculate the proper amount of wages యీ మూడు మొదటి సిద్ధాంతములు తెలిస్తే న్యాయముగా సంబళ మింతైనదని చెప్పవచ్చును.

Date, dāte, *n.s.* a fruit ఖర్జూరపండు. *-tree ఖర్జూరపుచెట్టు. the wild *-tree ఈతచెట్టు. of time తేది. from that * అప్పటినుంచి. that custom is now out of * ఆ వాడుక యిప్పుడు లేదు.

To Date, dāte, *v. a.* తేది వేసుట. I * my recovery from last Sunday పోయిన ఆదివారము

మొదలు నాకు స్వస్థము కావడానకు ఆరంభము. this war dates from 1840 యీ యుద్ధము ౧౮౪౦ సం॥ లో ఆరంభమైనది.

Dated, *adj.* తేదిగల.

Dateless, dāte'less, *adj.* తేది లేని.

Dative, dā'tive, *adj.* కి,కు,కై, కొరకు, యిది కొన్ని చోట్ల షష్ఠీ విభక్తిగాను చతుర్థీ విభక్తిగానున్ను వుంటున్నది.

To Daub, dâb, *v.a.* పూసుట, అలుకుట. to paint coarsely వికారముగా చిత్రము వ్రాసుట. he *ed me with praise నన్ను పిచ్చిస్తోత్రములు చేసినాడు.

Daub, dâb, *n s.* పూత, మరక. this painting is a sad * యెద్దాదొడ్డిగా కారుమారుగా వ్రాసిన చిత్రము.

Daubed, *adj.* పూసిన, అలికిన.

Dauber, dâb'ĕr, *n.s.* మడ్డి చిత్రగాడు.

Daubing, *n.s.* పూత, లేపనము.

Daughter, dâ'tĕr *n.s.* కూతురు, కొమార్తె, పిల్ల. grand * మనుమరాలు. daughter's husband అల్లుడు. daughter's son దౌహిత్రుడు. See the word step.

Daughter-in-law, dâ'tĕr-in-lâ, *n.s.* కోడలు.

To Daunt, dânt, *v.a.* భయపరచుట, దిగులుపరచుట, బెదిరించుట, జడిపించుట.

Daunted, *adj.* భయపడ్డ, దిగులుపడ్డ, బెదిరిన.

Dauntless, dânt'less, *adj.* నిర్భయమైన, దిగులుపడని, బెదరని, ధీరుడైన, సాహసుడైన.

Daw, dâ, *n.s.* కాకివంటి ఒక పక్షి.

Dawb, see Daub.

Dawdle, *n.s.* పోమారిగొడ్డు, పోమారిస్త్రీ.

To Dawdle, *v.n.* జాప్యముచేసుట, ఆలస్యము చేసుట, జాగుచేసుట.

Dawdling, *n.s.* జాగు, జాప్యము, పోమారితనము. a * slut మందురాలు, జడురాలు, జాగుచేసేటది.

Dawk, *n.s.* (an Indian word for the post or mail.) టపాలు.

To Dawn, dân, *v. n.* తెల్లవారుట, అరుణోదయమౌట. as soon as it *ed తెల్లవారగానే. before it *ed or before day *ed తెల్లవారక మునుపే. when this hope *ed up him వాడికి యీ ఆశ పుట్టినప్పటికి.

Dawn, dân, *n.s.* అరుణోదయకాలము, వేకువ, ప్రాతఃకాలము, at * తెల్లవారి, అరుణోదయ కాలమందు. I rose before * నేను అరుణోదయానికి మునుపే లేచితిని, చీకటిలో లేచితిని. or beginning ఆరంభము. this was the * of his hopes వాడి ఆశకు యిదే ఆరంభము.

Dawning, *n.s.* ఉదయము, ఉదయకాలము.

Day, dā, *n.s.* దినము, పగలు, అహస్సు. a * of the lunar month తిథి. a * of the solar month తేది this shortened his days యిందువల్ల వాడి ఆయుస్సు మూడినది. the * is far advanced ప్రొద్దు చాలా యెక్కినది. * of the week వారము. the Lord's * ఆదివారము. three whole days త్రిరాత్రము. to-day నేడు, యీపొద్దు, యీ వేళ that * నాడు, ఆనాడు. yesterday నిన్న. the * before yesterday మొన్న. the * before that అటు మొన్న. to-morrow రేపు. the * after to-morrow యెల్లుండి. A holiday ఆటవిడుపు. an high * or holy * పుణ్యదినము, ప్రతిదినము. the great * of feast ముహూర్తదినము, విశేషదినము. the next * or the following * మరునాడు. this * ten years పదియేండ్లకు ముందర యీ దినము. this * last year పోయిన సంవత్సరము యీ దినము. on the alternate days దినము మార్చిన దినము. at an early * కొన్నాళ్ళకు. a * or two ago నిన్నవో మొన్నవో, రెండు మూడు దినములకు ముందు. in a day or two రెండు మూడు దినములలో. an every * affair సాధారణమైనపని. every * people సాధారణులు. all * long ఆ సాయము, పొద్దుగూకులు. in all my days నా ఆయుష్యులో. in my younger days బాల్యమందు, చిన్నప్పుడు. In his father's days తండ్రి కాలములో. In days of yore పూర్వకాలములో. in the face of * పట్టపగలులో - యిది సిగ్గుమాలిన పనిని గురించి చెప్పేమాట. from * to * అప్పటికి, నాటికి. * by * దినదినము, ప్రతిదినము. new years' * సంవత్సరాది. the other * మొన్న. కొన్నాళ్ళకిందట. every other * దినము విడచి దినము, దినము మార్చి దినము. * and night రాత్రి పగలు, అహోరాత్రము. at this time of * యిట్టి కాలమందు. at the last * or * of judgment ప్రళయకాలమందు. to gain the * జయించుట. he carried the *, he got the * or he gained the * జయించినాడు. I first saw the * here నేను యిక్కడ పుట్టినాను. the murder was

brought to the light of * ఆకూని బయటపడ్డది. these things will not bear the light of * యివి బయట రాగూడని సంగతి. half a day's work ఒకపూటపని. now-a-days యిప్పటిదినాలలో, యిప్పట్లో. he came a * after the fair పని మించిన తరువాత వచ్చినాడు.

Daybook, dā'bŭk, *n.s.* దినవహి, కడితము, కవిలె, రోజుచిటా.

Daybreak, dā'brāk, *n.s.* అరుణోదయము, వేకువ ఝూము, ప్రాతఃకాలము. before * తెల్లవారక మునుపు. after * తెల్లవారిన తరువాత.

Day-dream, *n.s.* భ్రమ, చలచిత్తము.

Day-labourer, *n.s.* కూలివాడు.

Daylight, dā'līt, *n.s.* పగలు. at * తెల్లవారినప్పుడు. by * పగటిలో.

Daysman, *n.s.* మధ్యవర్తి, యిది ప్రాచీనశబ్దము.

Dayspring, *n.s.* అరుణోదయకాలము, ప్రకాశము. తేజస్సు.

Daystar, dā'stâr, *n.s.* వేకువచుక్క, మరిన్ని కావ్య మందు సూర్యుడని అర్థముకలదు. the * of wit ప్రబోధ చంద్రోదయము. this is the name of a celebrated poem.

Daytime, dā'tīme, *n.s.* పగలు.

To dazzle, daz'zle, *v.a.* కండ్లు చెదరేటట్టు చేయుట. మిరుమిట్లుగొనేటట్టు చేయుట. the sun *ed me సూర్యుణ్ని చూచేటప్పటికి నా కండ్లు మిరుమిట్లు గొన్నది, చెదిరినది.

Dazzled, *adj.* కండ్లు చెదిరిన, మిరిమిట్లుగొన్న, భ్రమ పడ్డ, భ్రమించిన. Bats are * in the light గబ్బిలములకు వెలుతురులో కండ్లు చెదురుతవి.

Dazzling, *adj.* కండ్లు చెదిరేటట్టుచేసే, మిరిమిట్లుగొనే టట్టుచేసే. a * white కండ్లు చెదిరే తెలుపు. the * glory of his name అతని మహత్తైనఖ్యాతి.

Dazzlingly, *adv.* అతిప్రకాశముగా, తళతళమని, వళ వళమని.

Deacon, dēcn, *n.s.* (literally, a servant) పరిచారకుడు, సేవకుడు, దాసుడు. In the church ఒక తరహా పాదిరి. among merchants శెట్టి పెద్ద, కుల పెద్ద, మేస్త్రి. In 1 Tim. 3,8. పరిచారి A†. సేవకుడు. C†. A Bishop ధర్మాధ్యక్షుడు. A†. పరిచారకుడు. C†. కాపుకర్త. P†.

Dead, ded, *adj.* చచ్చిన, చనిపోయిన, మృతిబొందిన. a * body పీనుగ. a * tree యెండిపోయిన చెట్టు. or stupid మూఢ, మడ్డి. * to shame సిగ్గుమాలిన. the trade is very * ఆ వర్తకము మహా మట్టుగా వున్నది. the money lay * for three years ఆ రూకలు మూడు సంవత్సరములుగా పూరిగె పడి వున్నది, వుపయోగము లేక పడివున్నది. * red మడ్డి యెరుపు. the wine is * యీ సారాయిలో కారము పోయినది. a * loss శుద్ధనష్టము. the moon had a * appearance చంద్రుడు కళాహీను డుగా వున్నాడు. I am * beat (adverbially) నేను తొత్తిగా వోడినాను. we had a * calm మాకు శుద్ధముగా గాలిలేక పోయినది, ఆకు అడలేదు. a man who is civilly * ధర్మదూరుడు, భ్రష్టుడు, మృతప్రాయుడు, జీవచ్ఛవముగా వుండేవాడు. * drunk ఒళ్లు తెలియని సారాయిత్తు. a * faith పనికి మాలినభక్తి, క్రియాపర్యవసానము లేనిభక్తి, (quite separate from మూఢభక్తి simple faith.) a living faith సఫలమైనభక్తి, పనికివచ్చేభక్తి. * flesh దుర్మాంసము. * gold మెరుగుపెట్టని బంగారు. * silver మెరుగుపెట్టని వెండి. * goods గిరాకీ లేక పడివుండే సరకులు. I am half * కొనప్రాణ ముతో వున్నాను, నిండా అలిసివున్నాను. he made a * halt యెదలకి నిలిచిపోయినాడు. * lame శుద్ధకుంటి. the * languages యిప్పుడు లేని భాషలు, యిప్పుడు లోకులు సాధారణముగా మాట్లాడేవాడుక తప్పిన భాషలు. అనగా సంస్కృతము, ప్రాకృతము, గ్రీక్కు, లాటిన, హీబ్రూ, యీ భాషలలో సాహిత్యవిద్య మొదలైన శాస్త్రములు గలవు గాని లోకవ్యవహారములో చెల్లవందున, యిట్లా వ్యవహారములో చెల్లని భాషలకు a * language అని పేరు కలదు, మరిన్ని యింగ్లీషు తెలుగు మొదలైన ప్రస్తుతము సంభాషించే భాషలకు a living language అని పేరుకలదు. that law is now a * letter ఆస్మృతి యిప్పుడు చెల్లదు. * letters at the post office చేరవలసిన వాండ్లకు చేరక పూరిగె పడివుండే జాబులు. the land is a * level యీ ప్రదేశము పట్టమైదానము. a * secret పరమరహస్యము. * silence నిశ్శబ్దము. * sleep మడ్డినిద్ర, వొళ్లుమరిచిన నిద్ర. the live and * stock of a farmer వొక కాపు యొక్క గొడ్లున్ను కలప సామాన్లున్ను. a * wall పట్టగోడ, అనగా గడప, గవాకులు లేని నిడుపాటి గోడ. * weight అంత బరువు, దాపుబరువు. she is a * weight on my hands అది నాకు వొక తలమోపుగా వున్నది. In

the * of the night అర్ధరాత్రిలో, నిశిరాత్రిలో, మాటుమణిగిన వేళలో. If they hear of it you are a dead man వాండ్లది వింటే నీవు చస్తివి the * చచ్చిన వాండ్లు. He raised him from the * (Ephes. I. 20) is rendered స్మశానాన్ A†.

To Deaden, dedn, *v.a.* మాన్పరచుట, కొరడు పాలే టట్టుచేసుట, దుర్బలము చేయుట, తక్కువ పరచుట.

Deadened, *adj.* తక్కువపడ్డ, మాన్పడ్డ, శాంతిపొందిన.

Deadlift, ded'lift', *n.s.* దురవస్థ, గతిలేనికాలము, ఆరలేనిదశ. at a * సాగనప్పుడు.

Deadlights, *n.s.* కిటికెలు. మూతలు.

Deadly, ded'ly, *adj.* చంపే, చచ్చే. a * blow చావు దెబ్బ a * weapon చంపే ఆయుధము. a * poison చంపే విషయము. * hatred పరమవైరము. a * secret పరమరహస్యము. a * sin మహాపాతకము. * cold పాడుచలి.

Deadness, ded'ness, *n.s.* మొండితనము, మూర్ఖతనము, జడతనము, మాంద్యము, జడత, జబ్బు, జాడ్యము.

Dead-reckoning, *n.s.* వచ్చిన దూరము యొక్క లెక్క ఉజ్జాయింపు.

Deaf, def, *adj.* చెవిటి, చెవులువినని. a * man చెవిటివాడు, he turned a * ear చిత్తగించలేదు. he was * to my advice నా మాట వినలేదు, నా బుద్ధి వినలేదు.

To Deafen, defn, *v.a.* చెవుడు పరచుట.

Deafened, *adj.* చెవులు అడుచుకొన్న. I was * by the noise ఆ బ్రహ్మాండమైన ధ్వనిచేత నా చెవులు అడుచుకొన్నవి.

Deafening, *adj.* చెవులు అడుచుకొనేట్టుచేసే, ఉరుము వంటి.

Deafness, def'ness, *n.s.* చెవుడు.

Deal, dēl, *n. s.* a part భాగము. what a * of trouble యెంతశ్రమ. a good * విస్తారము, అనేకము, కొద్దిగొప్ప. a great * నిండా, మిక్కిలి, విస్తారముగా. a great * of wind నిండాగాలి. a great * of cloth విస్తారముగుడ్డలు. he is a great * better వాడికి నిండా వాసిగా వున్నది. at cards సీట్లాట ఆటలో ఒకసారి పంచిపెట్టడము. a sort of wood జాతికాయ మ్రాను వంటిది.

To Deal, dēl, *v.a.* పంచిపెట్టుట, వినియోగము చేసుట, నడిపించుట. he dealt the cards to us మాకు సీట్లాటలు పంచిపెట్టినాడు. he dealt me a blow నన్ను ఒక దెబ్బ కొట్టినాడు.

To Deal, dēl, *v.n.* వర్తకము చేయుట, వ్యాపారము చేయుట. he deals in precious stones వాడు రత్నాల వర్తకము చేస్తాడు. he deals in silks వాడు పట్టుబట్టల బేరము చేస్తాడు. he deals in abuse తిట్టుభోతు. he dealt (pronounced *Delt*) graciously with them వారియందు దయగా జరిగించినాడు. he dealt hardly or harshly with them వాండ్లయందు క్రూరముగా జరిగించినాడు. death-dealing (murderous) సంహారక శక్తిగల, మారకమైన, పాడు.

Dealer, dēl'ĕr, *n.s.* పంచిపెట్టేవాడు, వర్తకుడు. a * in silks పట్టుబట్టలు అమ్మేవర్తకుడు. a plain * సాధు, నిష్కపటి. a double * కపటి.

Dealing, dēl'ing, *n.s.* వర్తకము, వృత్తి, వ్యాపారము, పని, వ్యవహారము, నడక. double * మాయలు, కృత్రిమము, కాపట్యము.

Dealt, delt, *adj.* యేర్పరిచిన, యిచ్చిన, జరిగించిన, వ్యాపారము చేసిన.

Dean, dēn *n.s.* గురువు, ఒకతరహా పాదిరి, కులపెద్ద. of a trade శెట్టిపెద్ద.

Deanery, dēn'ĕr-y, *n.s.* గురువుండే యిల్లు, గురువు యొక్క వృత్తి, గురువు మాన్యము.

Dear, dēr, *adj* beloved ప్రియమైన, యిష్టమైన. the word * as applied to relations is thus translated: my * brother (elder brother) is రాజశ్రీ ఆర్యాది అన్నగారు. my * brother (younger) చిరంజీవులయిన నాతమ్ముడు. my * sister సౌభాగ్యవతి యగు నా చెల్లెలు or నా అక్కగారు. my * mother, my beloved mother మాతృశ్రీ తల్లిగారు. regarding a son, the expression is చిరంజీవులయిన. regarding a daughter, the expression is సౌభాగ్యవతియైన. my * sir రాజమాన్య రాజశ్రీ ఆర్యాది. my * madam మాతృశ్రీ యిర్యాది. Or costly ప్రియమగు వెలగల, గిరాకి అయిన, ప్రియమైన. This will make corn *dear*: or, it will cause the price of grain to *rise* యిందువల్ల ధాన్యపువెల తగ్గును [*lit*: wil *fall.*] the price is *low* ధాన్యపువెల తక్కువ వున్నది. The market price is quoted differently in India and in England. In Europe the variation is in the money given for a fixe

measure. In India the variation is in the quantity of grain obtainable for a fixed sum. Hence what we call a *fall* in the price of grain is called a *rise* in the price according to the Indian expression.—Dear-bought experience కష్టపడి సాధించిన వివేకము. అనగా శిక్ష చేత వచ్చినబుద్ధి, వ్యాకులము వచ్చినందున కలిగిన సదాచారము.

Dear, dēr, *n.s.* ప్రియమైనది, అనగా చిన్నవాడు, చిన్నది, యిది ముఖ్యముగా పిల్లలను గురించి చెప్పే మాట, మరిన్ని భార్యాభర్తలు ఒకరినొకరు పిలుచుకునేమాట. a * ముద్దుగా వుండేబిడ్డ, బిడ్డలు. the little dears బిడ్డలు. come here my * యిట్లారా అబ్బాయి యిట్లారా అమ్మాయి. O dear! అయ్యో యెయ్యో. O dear me! అయ్యో, అక్కటా, కటకటా, శివశివ, రామరామ, అన్నా, అక్కా.

Dearly, dēr'ly. *adj.* గిరాకిగా, ప్రియముగా. he paid * for his folly వాడి పిచ్చితనము చేత వాడి ప్రాణానికి వచ్చినది.

Dearness, *n.s.* గిరాకి, ప్రియము.

Dearth, derth, *n.s.* కరువు, దుర్భిక్షము, క్షామము, from the * of intelligence మాకు సమాచారము కరువు అయినందున.

Death, deth, *n.s.* చావు, మరణము. * was now approaching యింతలో కాలము సన్నిహితమైనది. to beat to * చావకొట్టుట. at the point of * అవసాన కాలములో. to put to * చంపుట. It is play to you but * to us యిది మీకు ఆట్లాట మాకు ప్రాణతల్లడము, పిల్లికి చెల్లాటము యెలుకకు ప్రాణసంకటము. he is now on his * bed వాడికి యిప్పట్లో కాలము సన్నిహితమైనది. a * blow చావుదెబ్బ. this was a * blow to the undertaking యెత్తిన పనికి యిదే చావుదెబ్బ, అనగా దీని వల్లనే చెడిపోయినది. this will be the * of him యిందువల్ల వానికి ప్రాణము తల్లడమవును. they are at *'s door వాండ్లకు కాలము తటస్థించినది. చావుబ్రతుకులమీద వున్నారని చచ్చేగతిగా వున్నారు. silent as * నిశ్శబ్దముగా వుండే.

Deathless, deth'less. *adj.* నిత్యమైన, శాశ్వతమైన, చావులేని, చిరంజీవియైన. * fame శాశ్వతమైనకీర్తి.

Deathlike, deth'like, *adj.* చచ్చియెత్తినట్టు వుండే, నిశ్శబ్దమైన, గాఢమైన. that * looking bird the adjutant దయ్యమువలె వుండేకొంగ, పాడుకొంగ. * sleep మొద్దునిద్ర. మహానిద్ర.

Deathsman, *n.s.* తూకుతీసేవాడు, వురితీసేవాడు, తలగొట్టేవాడు, తలవరి.

Deathwatch, deth'wŏtch, *n.s.* గోడయందు తొలిచే పురుగు. యిలకోడి, దీనిస్వనము వినబడితే చావుకు సూచకమని చెప్పుతారు.

To Debar, dē-bär'. *v.a.* నివారించుట, అడ్డిచేసుట, అభ్యంతరము చేసుట, రాయివేసుట.

To Debark, dē-bärk', *v.a.* వాడమీదనుంచి దించుట.

To Debark, dē-bärk', *v.n.* వాడమీదనుంచి దిగుట.

Debarkation, *n.s.* వాడమీదనుంచి దిగడము, దించడము.

Debarred, *adj* విఘ్నమును పొందిన, విఘాతమును పొందిన, నివారించబడ్డ, అడ్డపడ్డ, అభ్యంతరమైన. he was * the sight of his family వాడిని వాడి పెండ్లాము బిడ్డలను చూడనిచ్చినారు కారు. I was * from writing నేను వ్రాయడానకు అభ్యంతరము వచ్చినది. I was * from going there నేను అక్కడికి పోవడమునకు ఆటంకమైనది. you are not * from going నీవు పోవడానకు అభ్యంతరము లేదు.

To Debase, dē-bāse', *n.a.* అవమానము చేసుట, హీనపరచుట, హానిచేసుట, సంకరము చేసుట. he debased himself అపకీర్తి పాలైనాడు. he debased them వాండ్ల గౌరవమును చెరిపినాడు. he debased the gold with copper రాగిని కలిపి బంగారమును చెరిపినాడు.

Debased, *adj.* హీనముగా చేయబడ్డ, నీచమైన, సంకరమైన, కలపడమైన. * gold మట్టుబంగారు. as a dialect అభాసమైన. Telugu * with Hindustani తురకమాటలు కలిసి అభాసముగా వుండే తెలుగు.

Debasement, dē-bāse'ment, *n.s.* హీనత్వము. నికృష్టత. by mixture సంకరము, కలపడము.

Debatable, *adj.* వివాదాస్పదమైన, వ్యాజ్యాస్పదమైన, సందేహాస్పదమైన. the * land వ్యాజ్యాస్పదమైన పొలము కరకసా పొలము.

Debate, dē-bāte'. *n.s.* వివాదము, వ్యాజ్యము, పోరాటము, జగడము, కలహము

To Debate, dē-bāte', *v.a.* వాదించుట, వ్యాజ్యము చేసుట. they debated this question యిందును గురించి వాదించినారు, తర్కించినారు.

To Debate, dé-bāte', *v.n.* ఆలోచించుకొనుట, పర్యాలోచన చేసుట, చర్చించుట. he long *ed with himself వాడు చాలదూరము ఆలోచించుకొన్నాడు. they *ed regarding this దీన్ని గురించి వ్యాజ్యమాడినారు. he *ed whether he should go there అక్కడికి పోదామా వద్దా అని ఆలోచనగా వుండినాడు.

Debauch, dé-bâch', *n.s.* దుర్మార్గము, అనగా తాగడము, జారత్వము.

To Debauch, dé-bâch', *v.a.* చెరుపుట, స్త్రీని చెరుపుట. They *ed the witnesses with bribes లంచమిచ్చి చెరిపినారు.

Debauched, *adj.* vicious దుర్మార్గుడైన, పోకిరిఅయిన. * conduct పోకిరినడక. a * man కాముకుడు. she was * అది చెడిపోయినది. a *woman కాముకురాలు. a * poem పోకిరికావ్యము.

Debauchee, deb-ā-shēē', *n.s.* దుర్మార్గుడు, జారుడు, తాగుబోతు.

Debauchery, dé-bâch'ĕr-y, *n.s.* పోకిరితనము, తాగుబోతుతనము, జారత్వము, వేశ్యాలోలత్వము.

Debenture, dé-ben'ture, *n.s.* అప్పుపత్రము,

To Debilitate, dé-bil'i-tate, *v.a.* దుర్బలపరచుట, నీరసపరచుట, నిస్త్రాణపరచుట.

Debilitated, *adj.* దుర్బలుడైన, నీరసమైన, నిస్త్రాణగావుండే. a man * by illness రోగముచేత బలహీనముగా వుండేవాడు.

Debilitating, *adj.* బలహీనముచేసే. drunkenness is * తాగడము బలహీనము. తాగడముచేత బలహీనమౌతున్నది.

Debility, dé-bil'i-ty, *n.s.* నిస్సత్తువ, నిస్త్రాణ, బలహీనము.

Debit, *n.s.* బాకీ ఖర్చు. * and credit జమాఖర్చు. they put this to his *దీన్ని వాడిమీద ఖర్చు వ్రాసినారు.

To Debit, *v.a.* ఒకరిమీద ఖర్చువ్రాసుట.

Debonair, deb-ŏ-nār', *adj.* నాగరికమైన, సొగసైన, నయమైన.

To Debouche, *v.n.* బయలుదేరుట, కోటబిడ్డిదారిగుండాగాని అడివినందులోనుంచిగాని ఇటుక్కువ బయలుదేరివచ్చి శత్రువులమీదపడుట. this road debouches at a village యీదోవ వొకవూరికి కొంచపోయి విడుస్తున్నది.

Debris, *n.s.* చిల్లపెంకులు.

Debt, det, *n.s.* రుణము, అప్పు, బాకీ. a simple * చేబదులు. a * due to me నాకు రావలసిన అప్పు. to contract a * బాకీపడుట. to run into * or get into * అప్పులుపడుట. he is in * వాడు అప్పులవాడుగా వున్నాడు. he fell into * వాడు అప్పుపడ్డాడు. he is out of * వాడు యెవరికి బాకీ లేదు. he paid the * of nature చచ్చినాడు.

Debtor, det'or, *n.s.* అప్పుపడ్డవాడు, బాకీపడ్డవాడు, రుణస్థుడు. the * said of an account ఖర్చుఖరదు.

Debut, *n.s.* ప్రారంభము, ప్రవేశము. యిది ఫ్రెంచిమాట.

Decade, dec'āde, *n.s.* దశసంఖ్య.

Decadence, *n.s.* క్షయము, క్షీణము. during the * of the empire ఆ రాజ్యము క్షీణమౌతూవుండగా.

Decagon, dec'a-gon, *n.s.* దశకోణములు గలరూపు.

Decalogue, dec'a-log, *n.s.* దశశ్లోకి is the expression in the Chistian poem Vedanta Rasayanam దశశ్లోకీ, ఆజ్ఞలు, యిది బైబిలులో వొక కాండ.

To Decamp, dé-camp', *v.a.* లేచిపోవుట, పారిపోవుట. the dog * ed కుక్క పారిపోయినది. she *ed అది పారిపోయినది.

To Decant, dé-cant', *v.a.* పైపై తేటగా వంచుట, పైను సారాయిని వొకబుడ్డిలోనుంచి మరివొక బుడ్డిలోకి తేటగా పోసుట.

Decanter, dé-cant'ĕr, *n.s.* పైపై తేటగా పైను సారాయిని వంచిపోసేబుడ్డి.

To Decapitate, dé-cap'i-tāte, *v.a.* తలగొట్టుట, శిరచ్ఛేదము చేసుట, తలకోసివేయుట.

Decapitation, dé-cap-i-tā'shon *n.s.* తలగొట్టివెయ్యడము, శిరచ్ఛేదము.

To Decay, dé-cā',*v.n.* నశించుట, క్షయించుట, క్షీణించుట. కుళ్ళిపోవుట. పుచ్చిపోవుట, శిథిలమైపోవుట, వుడిగిపోవుట, when the teeth * పండ్లు పుచ్చేటప్పటికి. the fruit * ed ఆ కాయలు కుళ్ళిపోయినవి.

To Decay, dé-cā', *v.a.* నశింపచేసుట, క్షీణింపచేసుట, కుళ్లిపోచేసుట. water * s wood నీళ్ళల్లో మాను చివికిపోతుంది.

Decay, dé-cā, *n.s.* నాశనము, క్షయము, శిథిలము, కుళ్ళు, పుచ్చు. the decays of age and grief వృద్ధాప్యముచేతనున్ను వ్యసనముచేతనున్ను కలిగిన వైకల్యములు. he died of a

mere * of nature యీయంగ్లు శెల్లి వచ్చినాడు. ఆ శామార బ్రతికి వచ్చినాడు. the wood is gone to * ఆకొయ్య చివికిపోయినది.

Decayed, *adj.* క్షీణమైన, శిథిలమైన, పుడిగిన, కుళ్లిన, చెడిపోయిన. a * gentleman బాగా బ్రతికి నొచ్చి పోయివుండేవాడు. a * building శిథిలముగా వుండే యిల్లు. a * tooth పుప్పిపల్లు. his strength is much * వాడికి శానా బలము పుడిగిపోయినది.

Deccan, *n.s.* name of Southern India దక్షిణదేశము, ద్రవిడదేశము.

Decease, dė-ċēse', *n.s.* చావు, మరణము, నిర్యాణము.

To Decease, dė-ċēse', *v.n.* తీరిపోవుట, ముగుసుట, చచ్చుట. Before the lease * d గెడువు తీరక మునుపే.

Deceased, *adj.* చచ్చిన, చనిపోయిన, మృతమైన.

Deceit, dė-ċēt', *n.s.* మోసము, మాయ, వంచన కుయుక్తి, కృత్రిమము, టక్కు, పితలాటకము.

Deceitful, dė-ċētful, *adj.* మోసమైన, మాయగా వుండే, కపటమైన, నమ్మరాని.

Deceitfully, *adv.* మాయగా, మోసముగా, కపటముగా, కృత్రిమముగా.

Deceitfulness, *n.s.* మాయ, వంచన, కృత్రిమము, కపటము, పితలాటకము.

Deceivable, dė-ċēv'a-ble, *adj.* మోసపోతగ్గ, మాయకు లోపడే.

Deceivableness, *n.s.* మాయ, మోసము, మోసపోయ్యే తనము, మాయకు లోబడేతనము. In 2 Thes. 2,9, మిథ్యాలక్షణము. A†. ప్రవంచితవ్యత. C†.

To Deceive, dė-ċēve', *v.a.* మోసము చేయుట, వంచించుట, యేమార్చుట. they *d him regarding this దీన్ని అతనికి మరుగు చేసినారు.

Deceived, *adj.* మోసపోయిన, వంచించబడ్డ, యేమారిన. if I am not very much * he is dead చచ్చినాడని రూఢిగా తోస్తున్నది.

Deceiver, dė-ċēv'ěr, *n.s.* మోసగాడు, వంచకుడు, ప్రతారకుడు. A†.

Deceiving, *adj.* మాయగా వుండే, మోసముగా వుండే. * language మాయమాటలు.

December, dė-ċěm'běr, *n.s.* ఆంగ్లి సంవత్సరపు కడపటి నెల, ఇంగ్లీషుసంవత్సరపు కడపటి నెల. యిది మార్గశిరపుష్యమాసములలో వస్తున్నది.

Decemvirate, dė-ċěm'vi-râte, *n.s.* పదిమంది కూడిన సభ, యిది రోమునాదేశమందు పూర్వము కలిగివుండినది.

Decency, dē'ċen-ċy, *n.s.* మర్యాద, యోగ్యత, మానము. do it for *'s sake మానము విచారించి చెయ్యి.

Decent, dē'ċent, *adj.* తగిన, యోగ్యమైన, యుక్తమైన, సరమైన. this is very * hand-writing యిది తగుపాటివ్రాలు. he lived in a * house సాధారణమైన యింట్లో వుండినాడు, అనగా అంత గొప్పవాడు అంతకొద్దివాడని భావము.

Decently, dē'ċent-ly, *adv.* యోగ్యముగా, యుక్తముగా, సన్మానముగా.

Deception, dė-ċep'shon, *n.s.* మోసము, మాయ వంచన, పితలాటకము.

Deceptive, dė-ċep'tive, *adj.* మోసముచేసే, మాయయైన, పితలాటకముచేసే.

To Decide, dė-ċide', *v.a.* తీర్పుచేసుట, తీర్చుట, నిశ్చయముచేసుట, వగదెంచుట. he *d the question ఆ సంగతిని వగదెంచినాడు. this *s nothing యిందు వల్ల ఒకటిన్ని తీరదు. unable to * how to write this passage I omitted it యీవాక్యమును యెటూ వ్రాయజాలక తోచక విడిచిపెట్టినాను. he * d in his mind to go there అక్కడికి పోవలెనని మనస్సులో నిశ్చయించుకొన్నాడు.

Decided, *adj.* తీర్చిన, పరిష్కరించబడ్డ, నిశ్చయించబడ్డ. a man of * character స్థిరబుద్ధిగలవాడు. a * christian స్థిరభక్తుడు.

Decidedly, *adv.* తీర్పుగా, పరిష్కారముగా, నిష్కర్షగా.

Decider, *n.s.* తీర్పరి, తగవరి.

Deciduous, dė-ċid'ū-us, *adj.* ఆకులురాలే. the fig tree is * రావిచెట్టుకు ఫలానమాసములో ఆకురాలిపోవడము కద్దు.

Decimal, deċ'i-mal, *adj.* దశగణసంఖ్య, దశాంశమైన. * fraction గణితశాస్త్రములో దశగణకసంఖ్య అనే ఒకలెక్క.

Decimally, *adv.* దశాంశప్రకారముగా.

To Decimate, deċ'i-mâte, *v.a.* పదోదాన్ని కొట్టుట, పదోభాగమును కొట్టివేయుట. the cholera has * d the people వాంతిభ్రాంతి పదింటికి ఒకట్ని తీసుకొనిపోయినది. he *d his army వాడు సేనలో

చీట్లువేసి పదింటికి వొకణ్ని కొట్టివేసినాడు, అనగా చంపినాడని భావము.

Decimation, des-i-mā'shon, *n.s.* దండులో చీట్లువేసి పదిమందిలో వొకడికి శిక్ష విధించడము.

To Decipher, dē-sī'fĕr, *v.a.* భేదించి మర్మమును తెలుసుకొనుట గూఢభావమును తెలుసుకొనుట, విడదీయుట. I could not * it దాన్ని చదవలేకపోయినాను. దాన్ని విడతీయలేకపోయినాను.

Decision, dē-sizh'on, *n.s.* తీర్పు. పరిష్కారము, తెగడ.

Decisive, dē-sī'sive, *adj.* తీర్పైన, పరిష్కారమైన. this is a * proof యిది దృఢమైన దృష్టాంతము.

Decisively, *adv.* తీర్పుగా, పరిష్కారముగా, తెగదెంచి. to speak * తెగచెప్పుట.

Deck, deck, *n.s.* వాడయొక్క తలవరుస. a ship with three *s మూడు అంతస్థులుగలవాడ.

To Deck, deck, *v.a.* or to adorn అలంకరించుట, శృంగారించుట, or to floor వాడకు తలవరుస సంతనచేసుట.

Deckan, *n.s.* A name given to the south part of India దక్షిణదేశము.

Decked, *adj.* అలంకరించిన, శృంగారించిన. in a ship తలవరసగల. a two * ship or to two decker రెండుఅంతస్థులుగలవాడ.

Decker, *adj.* తలవరుసగల. a three * మూడుఅంతస్థులుగలవాడ.

Decking, *n.s.* శృంగారము, అలంకారము. in a ship పలకతలవరుసకూర్పువని.

To Declaim, dē-clām', *v.n.* ప్రసంగించుట. ఉపన్యసించుట, వుగ్గడించుట the lawyer *ed for two hours about this letter ఆ లాయరు యీజాబును గురించి రెండు ఘడియలు వుపన్యసించినాడు. to * against దూషించుట. దూరుట. they *ed against him వాణ్ని దూషించినారు. they *ed in this favour వాణ్ని శ్లాఘించినారు.

Declamation, dec-la-mā'shon, *n.s.* ప్రసంగము, ఉపన్యాసము.

Declamatory, dē-clam'a-tor-y, *adj.* ప్రసంగించే, ఉపన్యసించే. a * poet వూరికే వుపన్యసించేకవి. * style ఉద్రేక.

Declaimer, dē-clām'ĕr, *n.s.* ప్రసంగించేవాడు. ఉపన్యసించేవాడు, మాట్లాడేవాడు, a * against this custom యీవాడుకను దూషించేవాడు.

Declaration, dec-la-rā'shon, *n.s.* ప్రకటన, బయలుపరచడము, తెలియచేయడము, యెరుకచేయడము. the * of a witness or prisoner సాక్షిగాని కయిదిగాని చెప్పినమాట, వాఙ్మూలము. a solemn * in lieu of oath వొట్టు.

Declarative, dē-clar'a-tive. *adj.* ప్రకటించే, యెరుకచేసే.

Declaratory, dē-clar'a-tor-y, *adj.* ప్రకటన చేయతగ్గ, తెలియచేసే. యెరుకచేసే.

To Declare, dē-clāre', *v.a.* చాటించుట, బయటపెట్టుట, తెలియచేసుట. they *d themselves my enemies నాకు శత్రువులని బహిరంగముగా చెప్పినారు. I * he reads well బాగా చదువుతాడునుమీ, అదుగో బాగా చదువుతాడు. I * I will go and tell him యిదుగో పోయి అతనితో చెప్పుతాను. God *d himself in their favor దేవుడు వాండ్లపక్షమైనాడు. God *d himself against us దేవుడు మాకు ప్రతికూలమైనాడు. మాకు దైవానుకూలము తప్పినది. Fortune *d herself in their favor వారికి జయమైనది.

Declared, *adj.* ప్రకటనచేసిన, తెలియచేసిన, బయటపడ్డ. * enemies ప్రత్యక్షశత్రువులు.

Declension, dē-clen'shon, of nouns సుబంతశబ్దరూపనిష్పత్తి. In the Sanscrit language English grammarians call nouns ending in అ or ఆ, "nouns of the first *" and nouns ending in ఇ and ఈ are nouns of the 2nd * : nouns ending in ఉ and ఊ are "of the Third *." In Telugu grammar, words like తమ్ముడు are "of the first *." All the dictionaries finding it hard to translate, have substituted the word విభక్తి which signifies case: and in the Sanscrit noun there are eight cases in each *.

Declinable, dē-clin' a-ble, *adj.* రూపభేదక్రమముగల. a word not * అవ్యయము. రూపభేదములులేనిపదము. this word is * like the word *Sivah* శివశబ్దరూపమువలెనే యీశబ్దమునకు రూపనిష్పత్తి కద్దు.

Declination, dec-li-nā'shon, *n.s.* oblique motion వక్రగతి. the sun's northern * ఉత్తరాయణము, the sun's southern * దక్షిణాయనము.

To Decline, dē-cline', *v.n.* వంగుట, వాలుట, ఒరుగుట, తగ్గిపోవుట, క్షయించు. this year he *d

much in health యీసంవత్సరము వాడిశొక్కునిండా చెడిపోయినది, నిండా చిక్కిపోయినది. when the sun began to * పొద్దుతిరిగేటప్పటికి.

To Decline, dé-cline', *v.a.* అక్కరలేదని చెప్పుట, వద్దనుట, మానుకొనుట, విడిచిపెట్టుట. he *d answering the question ఆమాటకు ఉత్తరము చెప్ప నన్నాడు. he *d sitting down కూర్చోనన్నాడు. కూర్చుంటేదిలేదన్నాడు. he *d writting about it అందునగురించి వ్రాయనన్నాడు. he *d the examination తనకు పరీక్షఅక్కరలేదన్నాడు. I asked them to come but they *d నేను రమ్మన్నాను అయితే వారు రామన్నారు. In grammar, "to * a noun" శబ్దమునకు రూపభేదముల క్రమము చెప్పుట, శబ్దము యొక్క విభక్తులు చెప్పుట. how do you * this noun? యీశబ్దానకు రూపభేదక్రమము యెట్లాచెప్పుతావు. యీశబ్దానకువిభక్తియెట్లాచెప్పుతావు.

Decline, dé-cline', *n.s.* క్షయము, క్షీణగతి. in the * of life వయస్సు చెల్లినప్పుడు. the * and fall of Roman Empire రోమదేశపుక్షీణగతి యొక్క వర్ణనము, or consumption క్షయరోగము.

Declining, *adj.* వొరిగే, వాలే, క్షయించే, క్షీణించే, నానాటికితగ్గే. to rock the cradle of declining age వృద్ధులై నతలితండ్రుల పోషించుట. he was in a * state of health వాడిదేహము నానాటికి చెడిపోతూవుండెను. when the sun was * ప్రొద్దుతిరిగేటప్పటికి.

Declivity, dé-cliv'i-ty, *n.s.* దిగుడు, యేటవాలుగా వుండేస్థలము. acclivity and * యెగుడుదిగుడు.

To Decoct, dé-coct', *v.a.* కషాయముకాచుట, యిగరకాచుట. he *ed the ginger శొంఠికషాయము కాచినాడు.

Decoction, dé-coc'shon, *n.s.* కషాయము.

Decoit, *n.s.* (Indian word a gang robber) బందిపోటుదొంగ.

Decoity, *n.s.* (a gang robbery) బందిపోటు దొంగతనము.

Decollation, dec-ol-lā'shon, *n.s.* తల కోసివేయడము, శిరచ్ఛేదము.

To Decompose, dé-com-pōse', *v.a.* విడతీయుట, చివకచేసుట, శిథిలపరచుట. water *s many substances నీళ్ళచేత కొన్నిపదార్థములు కుళ్లిపోతవి. rust *s iron తుప్పు యినుమును తినివేస్తున్నది, శిథిలము చేస్తున్నది.

Decomposed, *adj.* విడగొట్టబడ్డ, చివికిన, శిథిలమైన. when we found the body it was quite * శవము మాకు దొరికినప్పుడు కుళ్లిపోయివుండెను.

Decomposition, *n.s.* చివికిపోవడము, శిథిలమైపోవడము. to prevent * చివికిపోకుండా, శిథిలమైపోకుండా.

Decorated, *adj.* శృంగారించబడ్డ, అలంకరించబడ్డ.

Decoration, dec-ō-rā'shon, *n.s.* శృంగారము, అలంకారము.

Decorous, dé-cō'rus, *adj.* తగిన, యుక్తమైన. It is not * యిది తగదు, యిది కూడదు.

Decorously, *adv.* యుక్తముగా, మర్యాదగా, మానముగా.

Decorum, dé-cō'rum, *n.s.* మానము, మర్యాద, వినయము.

To Decoy, dé-cōy', *v.a.* తిప్పుచూపి వలలో వేసుకొనుట, ఆశచూపి వంచించుట. the antelope that was sent to * Rama రాముణ్ని వంచించుటకై వంపబడ్డ జింక. they *ed him into the house and killed him వాణ్ని వుపాయముగా యింట్లోకి పిలిచి చంపినారు. this bird *s the others into the snare యీపక్షి మాయచేసి కడమపక్షులను వలలో పడేటట్టు చేస్తున్నది.

Decoy, dé-cōy', *n.s.* రుచిచూపివంచించడము, యేమరించడము, మోసముచేయడము, బోను వల. a * partridge వేట నేర్పి పెట్టుకొనివుండే కవుజు. a * duck అడవిబాతులను పట్టడానికై మరిపిపెట్టుకొనివుండే అడవిబాతు.

To Decrease, dé-crēse, *v.n.* తగ్గుట, క్షయించుట, తక్కువౌట, మట్టుపడుట. when the fever *s జ్వరము మట్టుపడేటప్పటికి. On the 4th day of the decreasing moon బహుళచతుర్థి, కృష్ణచతుర్థి.

To Decrease, dé-crēse'. *v.a.* తగ్గించుట, తక్కువచేసుట, మట్టుపరచుట.

Decrease, dé-crēse', *n.s.* తగ్గు, క్షయము, క్షీణగతి from the * of the population ప్రజలు క్షయించినందున. from the * of the business పని తక్కువైనందున. on occout of the * of the water నీళ్ళుతక్కువ కావడముచేత. Increase and * హానివృద్ధులు.

To Decree, dé-crēe', *v.a.* తీర్పుచేసుట, నిశ్చయించుట. they *d that the army should return సేన మళ్ళీ రావలసినదని ఆజ్ఞాపించినారు.

Decree, dé-crēe', *n.s.* తీర్పు, నిర్ణయము, ఆజ్ఞ. decrees of faith ధర్మ. దుర్ధర.

Decreed, *adj.* తీర్పుచేసిన, నిశ్చయించిన.

Decrement, dec'rē-ment, *n.s.* క్షయము.

Decrepit, dé-crep'it, *adj.* ముదిసిపోయిన, ఉడిగిన, దుర్బలమైన. those who are * with age యేండ్లు చెల్లినందున బలహీనులై వుండే వాండ్లు.

To Decrepitate, *v.a.* వేయించుట, చిటుకులుచేసుట.

Decrepitation, *n.s.* వేగడము, పెల్లడము, చిట్లడము.

Decrepitude, dē-crep'i-tude, *n.s.* జర. ముదిమి, అతివృద్ధావస్థము, దుర్బలము.

Decretal, dē-crē'tal, *n.s.* స్మృతి. the *s of Manu మనుస్మృతి.

To Decry, dé-crȳ', *v.a.* దూరుట, దూషించుట, నిందించుట.

Decuple, dec'ū-ple, *n.s.* దశగుణము. Colebr. in Amera: p. 787 says Numeration proceeds in * proportion సంఖ్యకు దశగుణోత్తరము క్రమాద్ధశగు ణోత్తరం.

To Dedicate, ded'i-cate, *v.a.* సమర్పించుట, అర్పణచేసుట, పేరుకట్టుట. he *d the poem to the king ఆ కావ్యమును రాజుమీద అంకితము పెట్టినాడు. to * an image సంప్రోక్షణచేసుట. he *d his land to the temple వాడి నేలను గుడికి యిచ్చినాడు. he *d himself to this work వాడు ఆదే పనిగా వున్నాడు. she *s herself entirely to her childern యే వేళ చూచినా దానికి బిడ్డమీదనే లోకము.

Dedicated, *adj.* సమర్పించబడ్డ, అర్పితమైన, అంకితము చేయబడ్డ, కృతి యిచ్చిన. the dancing girls were * to the pagoda భోగమువాండ్లను గుడికి విడిచినారు, ముద్ర వేసినారు.

Dedication, ded-i-cā'shon, *n.s.* సమర్పణ, అర్పణ, of an image సంప్రోక్షణ. of a temple ప్రతిష్ఠ. of a book అంకితము. of a poem is commonly called or dedicatory stanzas షష్ఠ్యంతములు. because the words "to" the ruler, "*to*" the protector &c. are in (షష్ఠి) the dative case.

Dedicatory, ded'i-ca-tor-y, *adj.* అంకితమైన. * stanzas షాంతిశ్లోకములు. షష్ఠ్యంతములు.

To Deduce, dé-dūce'. *v.a.* వూహించుట, నిదానించుట. అనుమేయించుట. Hence I *d that he was wrong వాడు తప్పినాడని యిందువల్ల వూహిస్తిని.

Deducible, dé-dūc'i-ble, *adj.* ఊహించతగ్గ, అనుమేయించతగ్గ.

To Deduct, dé-duct', *v.a.* లోపివేయుట, తీసివేయుట. భాగారించుట. * 8 from 10 పదింటిలో యెనిమిది పోయ్యె. the balance after deducting payment చెల్లుపోగా నిలువ.

Deducted, *adj.* లోపివేసిన తీసివేసిన, భాగారించిన. these ten rupees being * యీ పదిరూపాయలు పోగా.

Deduction, dé-duc'shon *n.s.* inference ఊహ, తేరుగడ, ఫలితార్థము. or defacation లోపుడు. clear of deductions చెల్లుపోగా నిలిచిన నిలవ. or defect తక్కువ, లోపము.

Deed, dēd, *n.s.* act పని, కార్యము, క్రియ, కృత్యము, కర్మము. In thought, word and * కరణత్రయముగా, త్రికరణముగా, మనసా, వాచా, కర్మణా. in deed వాస్తవ్యముగా, మెట్టుకు. a good * పుణ్యము సుకృతము. an evil * పాపము, దుష్కృతము. you must take the will for the * మనసులో నిశ్చయించినది నెరవేరక పోయినా చేసినట్టుభావించ వలసినది. or instrument సాధకము. పత్రము.

To Deem, dēm, *v.a.* తలచుట, యెంచుట. it is *ed wrong అది న్యాయము కాదని అంటారు.

Deep, dēp, *adj.* లోతైన, అగాధమైన. he plunged * into the water మునిగి నిండా లోతుకు పోయినాడు. he thrust his hand * in the hole ఆ బొక్కలో చేయి నిండా లోనికి దూర్చినాడు. a * road నీళ్ళు బురదగా వుండేదారి, దిగబడేదారి. to drink deep నిండాతాగుట. knee-* మోకాళ్ళమట్టు. the soldiers stood three * ఆ బంట్లు మూడువరుసలుగా నిలిచినారు. the troops were three * ఆదండు వొకటివెనుకవొకటు ముగ్గురేసిగా నిలిచినారు. In chess, at the game, the men are placed two * చదరంగములో మొదట కాయలు వొకటివెనుకటి రెండువరుసలుగా పెట్టుతున్నారు. * sand కాళ్ళుదిగబడేయిసుక. a * rooted tree లోతుగా వేళ్ళు పారినచెట్టు. or sagacious

కుశాగ్రబుద్ధిగల. a * man మర్మి, కపటి. a * woman మర్మస్థురాలు, కపటస్థురాలు. a * wound లోతైనగాయము. a * swoon మహత్తైనమూర్ఛ, గాఢమూర్ఛ. * sleep మంచినిద్ర, గాఢనిద్ర. he was in * thought తదేకధ్యానముగా వుండినాడు. this is a * book యిది నిండా గూఢార్థముగల గ్రంథము. * shame మహత్తైనసిగ్గు. to draw a * sigh పెద్ద వూపిరి విడుచుట. a * silence prevailed లోతుగా నిశ్శబ్దముగా వుండినది, సద్దణగినది. a * tragedy అఘోరమైనకథ, శోకమరణములతో ముగిసేనాటకము. a * laid scheme నిండా ఆలోచనమీద చేసిన కృత్రిమము * counsel దీర్ఘాలోచన. * blackness కారునలుపు, మంచినలుపు. * red మంచియెరుపు. * green కప్పురుపచ్చ. * blue కప్పనీలి, ముదురునీలి. * felt మనసునకాటిన, మనసునఅంటిన. a * conviction పరిష్కారముగా సిద్ధము కావడము. * mourning బంధువులు పడిపోయిన తరువాత తొడుక్కునే నల్ల వుడుపు, ఆరునెలలు అయిన తరువాత నగమునల్ల వుడుపులు వేసుకొంటారు; దీనికి half mourning అనిచెప్పుతున్నారు. he spoke in a * voice గంభీరస్వరముతో మాట్లాడినాడు. he is * in debt వాడు అప్పులలో మునిగివున్నాడు. I was then deep in that book; or, I was then * in that business అప్పుడు నామనసంతా దానిమీద వుండినది. as * as లంటి, మట్టు. as * as the waist నడుములమట్టుకు.

Deep, dēp, *n.s* లోతు, అగాధము. they consigned his body to the * వాడిశవమును సముద్రములో పడవేసినారు.

To Deepen, dēpn. *v.a.* లోతుచేసుట, హెచ్చించుట. this *ed his grief యిందువల్ల వాడికి వ్యసనము అధికమైనది. this *s the red యిందువల్ల యెరుపు ముదురుతున్నది.

To Deepen, dēpn, *v.n.* లోతౌట, హెచ్చుట. at this place the river *s యిక్కడ యేరు లోతుగా వుంటుంది. the darkness now *ed యింతలో చీకటి అధికమైనది.

Deeply, dēp'ly, *adv.* మిక్కిలి, మహా. I am * convinced of this దీన్ని చాలానమ్మినాను. I am * ashamed నాకు మహా సిగ్గైనది. I was * grieved మిక్కిలి వ్యాకులముగా వుంటిని.

Deep mouthed, dēp-mouthd', *adj.* పెద్దగొంతుగల, అరిచే.

Deepness, *n.s.* లోతు, గాంభీర్యము.

Deeptoned, *adj.* గంభీరస్వరముగల.

Deer, dēr, *n.s.* జింక, కురంగము, ఇందుకుబహువచనము Deer. One hundred Deer నూరుజింకలు. a fallow * లేడి. (plural లేండ్లు.) a spotted * దుప్పి. plural దుప్పులు. the goat * ఇఱ్ఱి. plur. ఇఱ్ఱులు. the * called neel gao or Bison మనుబోతు.

To Deface, dē-fāce' *v.a.* చెరుపుట, చెడగొట్టుట, విరూపముచేసుట. he *d the bond పత్రమును తుడిచి చెరిపినాడు. he *d the rupees ఆ రూపాయ మీద ముద్రను చెడగొట్టినాడు. the Musulmans *d all the pagodas గుళ్ళమీది ప్రతిమల యొక్క ముక్కుమూతి పగలకొట్టి అందము చెరిపినారు, విరూపము చేసినారు.

Defaced, *adj.* చెడిపోయిన, చెడిన, పాడైన.

Defacto, (A Latin word) *adv.* i.e. infact క్రియతః. this Prince is king *de jure* and the other is king * న్యాయతః యితను రాజు క్రియతః అతను రాజు.

Defalcation, def-al-cā'shon, *n.s.* cheating తక్కువ. there was a * in the treasury భండారములో కొంచెము రూకలు తక్కువగా వుండినది, కొన్ని రూకలు తినివేసివుండినారు.

Defamation, def-a-mā'shon, *n.s.* అపఖ్యాతి, అపవాదము, అపనింద.

Defamatory, dē-fam'atory, *adj.* అపఖ్యాతియైన, అపదూరైన, అపవాదమైన.

To Defame, dē-fāme', *v.a.* నిందించుట, దూరుట, ఏకుట. they *d him వాడ్ని యేకి కాకులకు పెట్టినారు.

Defamed, *adj.* నిందించబడ్డ, రవ్వలపాలైన.

Default, dē-fâlt', *n.s.* non-payment, failure, defect, fault తప్పడము. in * of payment చెల్లించక తప్పితే. in * of appearance రాకపోయినట్టైతే.

Defaulter, *n.s.* or cheater తిన్నవాడు, యెత్తి వోట్లో వేసుకొన్నవాడు. he was a * to the amount of £ 1000 పదివేల రూపాయలు తినివేసినాడు.

Defeat, dē-fēt', *n.s.* వోటమి, పరాభవము, అపజయము, భంగము. after his * అతను వోడిపోయిన తరువాత.

To Defeat, dé-fēt', *v.a.* వోడకొట్టుట, అపజయము పొందించుట భంగపరచుట. చెరుపుట. your argument *s itself నీవు చెప్పే న్యాయము దానికి అదే విరోధముగా వున్నది. యిది స్వవాక్యవిరోధముగా వున్నది.

Defeated, *adj.* వోడిన, అపజయము పొందిన, భంగపడ్డ. I was * by him వానికివోడిపోయినాను.

To Defecate, def'é-cāte, *v.a.* నిర్మలముచేసుట. శుద్ధిచేసుట, వడియకట్టుట, గడపెట్టుట.

Defect, dé-fect', *n.s.* తక్కువ, కొరత, లోటు, కెలితి, లోపము, న్యూనత, దోషము.

Defection, dé-fec'shon, *n.s.* ద్రోహము, స్వామిద్రోహము. చెయ్యి విడవడము.

Defective, dé-fect'ive, *adj.* తక్కువైన, కొరతైన. లోపమైన, న్యూనమైన. some of his teeth are * వానికి కొన్ని పండ్లు తక్కువ, కొన్ని దంతములు లేవు. one hand of this image is * యీవిగ్రహానకు చెయ్యి పోయినది. his sight is * వానిదృష్టి తక్కువ. his pronunciation is * వాడి వుచ్చారణలో న్యూనత వున్నది. a * noun కొన్ని విభక్తులు లేని శబ్దము. a * verb కొన్నిరూపములు లేనిక్రియ.

Defence, dé-fence', *n.s.* Guard, protection కాపు, సంరక్షణ, దిక్కు, అడ్డము, మరుగు God is a * to the poor దీనులకు దేవుడే దిక్కు. this tree is no * from the wind యీచెట్టు గాలికి అడ్డము కాదు, మరుగుకాదు. what you say is no * of your conduct నీవు చేసిన దానికి నీవు చెప్పేది పరిహారము కాదు, సమాధానము కాదు. without * దిక్కులేని. an umbrella is a * from the sun గొడుగు యెండకు మరుగు. or vindication సమాధానము, పరిహారము. The * of a prisoner or person accused నేరస్థుడు చెప్పే వుత్తరము. he fought in his own * తన్ను తప్పించుకొనేటందుకై పోట్లాడినాడు. he made a good * తనమీద వచ్చిన మాటకు మంచిసమాధానము చెప్పినాడు. తనమీద పడే దెబ్బ బాగా తప్పించుకొన్నాడు. Translate the Prisoner's * ఖయిదీ తాను తప్పించుకొనేటందుకు చెప్పినదాన్ని భాషాంతరము చెయ్యి. what have you to say in your * నీకాపుకు యేమి చెప్పబోతావు. యేమి చెప్పి తప్పించుకోబోతావు. he spoke in * of the prisoner నేరస్థునికై వహించుకొని మాట్లాడినాడు. he did it in self * తనకుహానిరాకుండా యింతపని చేసినాడు. ఆత్మసంరక్షణ కొరకై దీన్ని చేసినాడు. the defences of the fort are all destroyed కోటగోడ బురుజులన్ని పాడైనవి.

Defenceless, dé-fence'less, *adj.* దిక్కులేని, నిరాధరమైన.

To Defend, dé-fend', *v.a.* రక్షించుట, కాచుట, కాపాడుట. the wall *s us from the sun ఆగోడచేత మనకు యెండ తేకుండా వున్నది. the glass *s the watch గడియారమునకు అద్దము సంరక్షకముగా వున్నది. these guns * the fort కోటకు యీఫిరంగులు రక్షకముగా వున్నవి, యీఫిరంగులు కోటను కాపాడుతున్నవి. he *ed himself తనమీద వచ్చిన దెబ్బను తప్పించుకొన్నాడు. he *ed his wife's conduct పెండ్లాముచేసినదాన్ని రక్షించినాడు, అనగా పెండ్లాముచేసినదానికి తాను వహించుకొని వచ్చినాడు. I do not * my conduct in this యిందులో నాయందు తప్పులేదని అనను.

Defendant, dé-fend'ant *n.s.* ప్రతివాది. యెదిరి.

Defender, dé-fend'ĕr, *n.s.* సంరక్షకుడు.

Defensible, dé-fens'i-ble, *adj.* సంరక్షణగల. సమాధానముగల. Do you call this conduct * ? యీనడత యోగ్యమైనదని అంటావా. his conduct is not * వాడినడతకు సమాధానము వుండదు.

Defensive, dé-fens'ive, *adj.* సంరక్షకమైన. a * weapon సంరక్షించే ఆయుధము, అనగా డాలు, కవచము మొదలైనవి. he stood on the * యెదురునిల్చి పోట్లాడినాడు. అడ్డమాడినాడు.

To Defer, dé-fer', *v.a.* నిలిపిపెట్టుట. he *red the business till next day ఆపనిని మరునాడుచేతామని నిలిపి పెట్టినాడు. he *red his dinner అప్పట్లో భోజనము మానుకొన్నాడు. he *red going తక్షణముపోకుండా కొంచెము మానినాడు I *red asking him అప్పుడు అతన్ని అడగక మానినాను, తరువాత అడుగుదామని వూరకవుంటిని. they *red going till next month అవతలమాసము పోదామని ప్రయాణము మానుకొన్నారు. you may * writing to him ప్రస్తుతము అక్కరలేదు అతనిపేరట తరువాత వ్రాయవచ్చును. he *red marrying till he was old వృద్ధాప్యముదాక పెండ్లిచేసుకోకుండా మానినాడు. hope long *red చాలాకాలమునుంచి వుండినఆశ.

To Defer, dé-fer' *v.n.* to show deference వినయముగా నడుచుకొనుట, దాక్షిణ్యము వుంచుట. they *red to him తమరు యట్లాసెలవిస్తే అట్లా చేస్తామని

వినయముగా చెప్పినారు. they did not * to him వాడిమాట వారు లక్ష్యపెట్టలేదు.

Deference, def'er-ence, *n.s.* వినయము, దాక్షిణ్యము, లక్ష్యము. with great * అతివినయముగా. to address with * మనవిచేసుట.

Defiance, de-fi'ance, *n s.* తిరస్కారము, అలక్ష్యము, పంతము, నీచేతకాదనడము, జగడానకు పిల్వడము. shouts of * హుంకారము. he set them at * వార్ని అలక్ష్యపెట్టినాడు. he set opinion at * యెవరేమన్నా అననీ అన్నాడు. the book seems to be written in * of system యీగ్రంథము నిబంధనతప్పి వ్రాసినట్టు తోస్తున్నది, యీగ్రంథము క్రమమును అలక్ష్యముచేసి వ్రాసినట్టు తోస్తున్నది. in * of what the doctor said వైద్యుడు చెప్పినదాన్ని అలక్ష్యపెట్టి, ఉపేక్షచేసి.

Deficiency, de-fish'enc-y, *n.s.* తక్కువ, కొరత లోపము, న్యూనత. from the * of money రూకలు తక్కువైనందున లోపమైనందున, రూకలు లేనందున.

Deficient, de-fish'ent, *adj.* తక్కువగావుండే, కొరతలగావుండే, లోపమైన. * in proof సాక్ష్యములో న్యూనమైన. * in sense తెలివితక్కువైన.

Deficit, *n.s.* తక్కువ, లోపము, కొరత.

To Defile, de-file', *v.a.* చెరుపుట, భ్రష్టుచేసుట, అంటుచేసుట, మైలచేసుట, మాలిన్యముచేసుట, యెంగిలిచేసుట. do avoid defiling your hands చేతులను యెంగిలిచేయడమును బొత్తిగా మానుకో.

To Defile, de-file', *v n.* (marching in file) బారుగా నడచుట, వకడి వెనక వకడు నడుచుట.

Defile, de-file', *n s.* కనుమ.

Defiled, *adj.* చెరిపిన, భ్రష్టుచేయబడ్డ, అంటుచేసిన, మైలచేసిన, అపవిత్రమైన, అశుచైన. * food యెంగిలి, ఉచ్ఛిష్టము.

Defilement, de-file'ment *n.s.* అశుచి, భ్రష్టత, అంటు, మైల.

Definable, defin'a-ble, *adj.* నిర్ణయించతగ్గ, వివరించతగ్గ, తెలియబడే, స్పష్టమైన. this disease is not * యీ రోగము యిట్టిదని తెలియలేదు. this has no * shape దీని ఆకారము యిట్టిదని చెప్పేటందుకు వల్లకాదు.

Definably, *adj.* విశదముగా, స్పష్టముగా.

To Define, de-fine', *v.a.* నిర్ధారణచేసుట, నిర్దేశించుట, వగదెంచుట వివరించుట, విశదపరచుట.

how do you * a jury జూరీ అనగా యేమి, జూరీ అనేమాటకు వివరము చెప్పు. * India యిండియా ఖండమునకు పొలిమేరలు చెప్పు.

Definite, def'i-nite, *adj.* నిర్ధారితమైన, నిర్ణయమైన, నిశ్చితమైన, స్పష్టమైన విశదమైన. there is no * rule for this యిందునుగురించి స్పష్టమైన సూత్రము వొకటిన్ని లేదు. the * article నిర్దిష్టోపపదము అనగా "The."

Definitely, *adv* నిర్దిష్టముగా, నిశ్చయముగా, స్పష్టముగా, విశదముగా.

Definition, def-i-nish'on, *n.s.* నిర్ధారణ, స్వరూపనిరూపణము, వివరణము, వివరము.

Definitive, de-fin'i-tive *adj* నిర్దిష్టమైన. పరిష్కారమైన, స్పష్టమైన.

Definitively, *adv.* తీర్పుగా, నిష్కర్షగా, స్పష్టముగా.

To Deflour, de-flour'. **To Deflower,** *v.a* కన్యావ్రతమును చెరుపుట, కన్యాపరత్వము పోవుట.

Defluxion, de-fluksh'on, *n.s.* (in a cold) పడిశము.

Deforcement, de-forcе'm nt. *n.s.* బలవంతము.

To Deform, de-form', *v a* వికారము చేసుట, అందవికారము చేసుట కురూపముచేసుట.

Deformed, de-formd' *adj* వికారమైన, అందవికారమైన, కురూపియైన.

Deformity, de-form'ity, *n.s.* వికారము, అందవికారము, కురూపము, నానాకారము

To Defraud, de-fraud', *v a.* మోసము చేసుట, మాయచేసుట, వంచించుట.

Defrauded, *adj.* మోసపోయిన మాయలో చిక్కిన.

To Defray, de-fray', *v.a.* శెలవుపెట్టుకొనుట, వ్యయము పెట్టుకొనుట. they *ed his expenses అతని కిపట్టినఖర్చులు వీండ్లు పెట్టుకొన్నారు. this money will * the expenses of the wedding ఆ పెండ్లి వ్రయమునకు యీరూకలు సరిపోను. If you undertake the business I will * the expenses నీవు ఆపనికి పూనుకొంటే రూకలవ్రయము నేను పెట్టుకొంటాను. who will * the expense of the boys' schooling ఆ పిల్లకాయలు చదివేటందుకు సంబళము యెవరు యిత్తురు. this will not be *ed by your wages అఖర్చు నీ సంబళముతో తీరదు.

Deft, deft, *adj.* ముద్దైన, అందమైన, సుందరమైన, సరసమైన.

Defunct, de-fungct', *adj*. చచ్చిన, చనిపోయిన. the * చచ్చినవాడు.

To Defy, de-fy', *v.a.* తిరస్కరించుట, అలక్ష్యముచేసుట, నీచేత కాదనుట, చెయ్యిచూతామనుట, నాకు చెయిచూతాము రమ్మనుట. I * you to do this యిది యెంతమాత్రము నీచేతకాదు. the scene defied all description వర్ణించశక్యము కాని వ్యాపారము. their misery defies description వాండ్ల పడ్డ ప్రయాస చెప్పనలవిగాదు. యింతంతనరాదు. In Numb. XXIII. 8. తిరస్కరించుట H† అభిశాపము. B† while L† uses a word similar to ఈసడించుట. In 1 Sam. XVII. 45సాస్థు H† నిందించుట E† తుచ్ఛకరించుట D†.

Degeneracy, de-gen'er-ac-y, *n.s.* హీనత్వము, నీచత్వము, భ్రష్టత్వము. the * of this people is astonishing యెంతవాండ్ల కడుపులో యింతదిక్కుమాలిన వాండ్లు పుట్టినారు. వీండ్లపెద్దలు వుండిన దానికి వీండ్లునిండా అల్పులై పోయినారు. the * of the Madras Hindustani is great చన్నపట్నములో మాట్లాడే తురక మాటలు మహాబల్పు.

To Degenerate, de-gen'er-ate, *v.n.* హీనమైపోవుట. బలెప్పోవుట. they have *d from their ancestors వాండ్ల పెద్దలు వుండే యోగ్యతకు వీండ్లు మహా అల్పులయి పోయినారు. మహా పిదప వాండ్లయి పోయినారు.

Degenerate, de-gen'er-ate, **Degenerated**, *adj*. నీచమైపోయిన, తుచ్ఛమైపోయిన, అల్పుయిపోయిన, పిదపైన. a * race of horses మంచి గుర్రములకు పుట్టిన తక్కువ గుర్రములు. a * sort of mangoes యీ మామిడి పండ్లు పూర్వము జాతి మంచిదేగాని యిప్పుడు మహా అల్పుయిపోయినవి. మొదట జాతి మంచిదిగాని యిప్పుడు దిగుదై పోయినవి.

Deglutition, deg-lu-tish'on, *n.s.* మింగడము, గళకరణము. in the act of * మింగుతూ వుండగా, మింగడములో. this boil prevented * యీ పుండుచేత మింగడము కష్టమైపోయినది.

Degradation, deg-ra-da'shon, *n.s.* అవమానము, మానహాని, మానభంగము, స్థానభ్రష్టత్వము, పరువు తప్పడము. after his * వాడికి తెట్టుతప్పి పోయిన తరువాత. after this * యీ అవమానము వచ్చిన తరువాత. they were in a state of * వాండ్లు మహా అవమానముకు పొందివుండిరి.

To Degrade, de-grade, *v.a.* పరువుతక్కువ చేసుట, పరువుచెడగొట్టుట, చిన్నపరుచుట, మానహాని చేసుట, అవమానము చేసుట. to * a priest గురుపీఠములోనుంచి తోసివేసుట, భ్రష్టుచేసుట, వెలివేసుట. he *d himself అవమానము పొందినాడు.

Degraded, *adj*. పరువు చెడ్డ, పరువుచెడగొట్టుకొన్న, భ్రష్టుడైన, కులభ్రష్టుడైన, తోసివేయబడ్డ. a * wretch భ్రష్టుడు.

Degree, de-gree', *n.s.* a step మెట్టు. what * of rain was there? యేపాటి వరుషము. what is the * of relationship between these persons వీండ్లు వొకరి కొకరు యేమికావలెను, యేమివరుస, యేమి బంధుత్వము. or rank పరువు, మట్టు, తరగతి. a man of high * గొప్పవాడు, ఘనుడు. a man of low * నీచుడు, అల్పుడు. a * at college is కాలేజిలో యిచ్చే పట్టము. he took his * కాలేజిలో వాడికి వొక పట్టము వచ్చినది. or arrangement, order, series క్రమము. to this * యింత మాత్రము, యింతమట్టుకు. to that * అంత మాత్రము, అంతమట్టుకు. to a *, or, to any * కొంత మట్టుకు. in any * యేమాత్రమైనా. in a great * కానా, మహా. in no * యెంతమాత్రము. in a small * కొంచెము, రవంత. the proper * కావలసిన మట్టుకు. in an improper * అధికముగా, అతిశయముగా. he studied to such a * that he injured his health తనవొళ్ళు చెడిపొయ్యే మట్టుకు చదివినాడు. this is cruel to a * యిది యింతంత క్రౌర్యము కాదు. this is wonderful to a * యిది యింతంత ఆశ్చర్యకరము కాదు. these people are honest to a * వీండ్ల పెద్దమనిషితనము యింతంతకాదు. The positive * సహజ ప్రత్యయము. the comparative * తర ప్రత్యయము. the superlative * తమ ప్రత్యయము. by *s క్రమేణ, క్రమక్రమముగా. he is many *s superior to you నీకంటే అనేక అంశములలో గొప్పవాడు. it was now growing light by *s యింతలో బలబల తెల్లవారినది. By *s he became rich వాడు క్రమేణముగా రాజై పోయినాడు. in measurement కొలతలో ఒక ప్రమాణము. mathematicians say there are 360 *s in a circle ఒకగోళానికుండు మున్నూట అరువై భాగములు వున్నట్టు అంటారు, అనగా సంవత్సరమునకు వుండే దినముల లెక్క.

Deification, dė-i-fi-cā'shon. *n.s.* దేవతలలో చేర్చడము, దేవుణ్నిగా యెంచడము. before the * of Sankarachari శంకరాచార్యులను దేవుణ్నిగా యెంచి పూజించడమునకు మొదలు పెట్టకమునుపు.

To Deify, dē'i-fȳ, *v.a.* దేవుణ్నిగా యెంచుట, దేవుణ్నిగా పూజించుట. he deifies his mother తల్లిని దేవతగా విచారిస్తాడు.

To Deign, dān, *v.n.* దయచేసుట, అనుగ్రహించుట, కృపచేసుట. he deigned to come to my house ఆయన మాయింటికి దయచేసినాడు. he did not deign to go there అక్కడికి పోవడము మహా తక్కువని పోలేదు. * to hear us O Lord ఈశ్వరా అనుగ్రహించి వినుమా.

Deism, dē'ism, *n.s.* ఒక మత నామము, యిది. Christian మతములో పుట్టి. Christian సిద్ధాంతములు త్యజించి. Christ దేవుడు కాడనే మతము. (Droz. says) బ్రహ్మజ్ఞా నధర్మంనామతం. పరమాత్మజ్ఞానము. The Mahomedan religion is *.

Deist, dē'ist, *n.s.* దేవుడు ఒకడు కద్దని ఒప్పుకొని బైబిలులోవుండే సిద్ధాంతము అక్కర లేదనే మనుష్యుడు. అయితే వానికి విగ్రహపూజలేదు. (Droz. says) ఆస్తికః ధర్మశాస్త్ర అస్వీకారంకార్య పర యీశ్వరవాది. The Mahomedans are deists.

Deistical, dė-is'ti-cal, *adj.* See Deism (Droz says) ఆస్తిక సంబంధియైన, ధర్మశాస్త్ర ఖండక. శాస్త్రనిందక, బ్రహ్మజ్ఞాన సంబంధియైన.

Deity, dē'i-ty, *n.s.* దైవము, దేవత్వము, దేవత the * దేవుడు, భగవంతుడు, ఈశ్వరుడు. a * స్థలదేవత (Droz says) పరమేశ్వరః పరమాత్మా.

Dejected, *adj.* చింతపడ్డ, వ్యాకులపడ్డ, కుంగిన. or cast down కిందపడ్డ. why should you be * about this యిందున గురించి యెందుకు వ్యాకుల పడుతావు.

Dejectedly. *adv.* వ్యాకులముగా, వ్యసనముగా. కుంగి.

Dejection, dė-jec'shon. *n.s.* వ్యాకులము. విచారము, వ్యసనము.

To Delay, dė-lā'. *v.n.* ఆలస్యము చేసుట, తాళుట, జాగు చేసుట, కాలము చేసుట, ప్రొద్దుపుచ్చుట

To Delay, dė-lā', *v.a.* అడ్డి చేయుట, అత్యంతరము చేయుట, ఆటంకపరచుట, జాగుచేయించుట.

Delay, dė-lā', *n.s.* ఆలస్యము, కాలయాపనము. జాగు. without * ఆలస్యము చేయకుండా, తక్షణము, వెంటనే.

Delectable, dė-lec'ta-ble, *adj.* దివ్యమైన, సరసమైన. a * affair బంగారువని, అనగా పిచ్చివని.

Delectus, *n.s.* బాలురుపద్యముల పుస్తకము, వాట పద్యముల పుస్తకము. పిల్లకాయలకుగాను యేర్చి వ్రాసిన మంచిశ్లోకముల పుస్తకము.

To Delegate, del'ė-gāte. *v.a.* పంపించుట, రాయబారిగా పంపుట. అధికారమిచ్చుట. అప్పగించుట. In this business he was *d to speak for them యీ పనికి వాణ్ని కార్యస్థుని చేసి పంపినారు.

Delegate, del'ė-gāte, *n.s.* రాయబారి, వకీలు, నాయబు. పేష్కారు.

Deleterious, del-ė-tē'ri-us, *adj* వికారియైన, ఉపద్రవకరమైన. [illegible] * food వొంటికి వుపద్రవము చేసే ఆహారము drinking spirits is * తాగడము దేహమునకు వుపద్రవము. this is a * example దీన్ని చూస్తే [illegible] చెడిపోను

Delf, delf *n.s.* ఒక [illegible] వేసము.

To Deliberate, dė-lib'er-āte *v.n.* [illegible] లోచి చుట, [illegible]

Deliberate, dė-lib'er-āte *adj* [illegible] మైన, [illegible] It is my * opinion that he is wrong వాడు [illegible]

Deliberately, *adv.* [illegible] he did it * [illegible]

Deliberation, dė-lib-er-ā'shon *n.s.* ఆలోచన, యోచన

Deliberative, *adj.* ఆలో[illegible]

Delicacy, del'i-cacy, *n.s.* daintiness, pleasantness to the taste. [illegible] nicety in choice of food [illegible] they shew no * in their eating [illegible] any thing highly pleasing to the senses [illegible] softness మార్దవము కోమలత్వము సౌకుమార్యము. nicety, minute accuracy సూక్ష్మము, సూక్ష్మము. neatness సొంపు. సొగసు, సౌష్టవము, నాజూకితనము. politeness నమ్రత, మర్యాద, సరసత. I shall mention your name with the greatest * మీ పేరును ఆకునపోకన అంటకుండా వుదాహరిస్తాను అనగా వుపాయముగా నీపేరును వుదాహరిస్తున్నా

నని భావము. an infant, like a monkey, has not the slightest * బిడ్డలకు కోతివలె సిగ్గుశరము మానము మర్యాద భయము భక్తి పోకటన్నిలేదు. indulgence, gentle treatment గారాబము, సుఖము, సుకుమారము. tenderness మృదుత్వము. మార్దవము. weakness దుర్బలము, అశక్తి, నిస్త్రాణ. smallness అతిసూక్ష్మము, సలుసు.

Delicate, del'i-câte, *adj.* nice, pleasing to the taste కమ్మని, భోగ్యమైన. pleasing to the senses సరసమైన ముద్దైన, సుఖమైన, యింపైన. not coarse, fine సుకుమారమైన, నాజూకైన. soft, effeminate మార్దవమైన. unable to bear hardships సున్నితమైన కోమలమైన. neat సొంపైన. సొగసైన. సొష్టమైన నాజూకైన. polite, decent మర్యాదగల మానముగల మ్రమతగల. tender మృదువైన. weak దుర్బలమైన, అశక్తిగా వుండే, నిస్త్రాణగా వుండే small అతిసూక్ష్మమైన, సలుసైన. pure, clear శుద్ధమైన. నిర్మలమైన. this is a very * affair యిది మహాసున్నితమైన పని, అనగా కొంచెము తప్పితే చెడిపొయ్యేటిదని భావము.

Delicately, *adv.* భోగ్యముగా, సొంపుగా, సున్నితముగా, సొగసుగా, సుకుమారముగా, మార్దవముగా, యింపుగా. See Delicate.

Delicious, dé-lish'us, *adj.* మంచిరుచిగల, రుచియైన, కమ్మని, స్వాదువైన, యింపైన, హితమైన, సరసమైన.

Deliciously, *adv* మాధుర్యముగా రుచిగా, యింపుగా, సరసముగా.

Delight dé-lite', *n s* ఉత్సాహము, ఉల్లాసము, ఆహ్లాదము, సంతోషము ఆనందము, యిష్టము, చేష్ట.

To Delight, dé-lite', *v.n.* సంతోషించుట, ఆహ్లాదించుట, ఉత్సాహపడుట ఉల్లాసపడుట, ఆనందించుట. I * in her దాన్ని చూస్తే నాకు ముద్దువస్తుంది. he *ed in this వాడు దీన్ని యిచ్ఛయించినాడు.

To Delight, dé-lite', *v.a.* సంతోషపరచుట, సంతోషపెట్టుట, రంజింప జేయుట, ఆనందింప చేయుట.

Delighted, *adj.* సంతోషపడ్డ, ఆహ్లాదపడ్డ, ఆనందించిన. I was * సంతోషించినాను. to be * ఆహ్లాదపడుట. ఆనందపడుట.

Delightful, dé-lite'fûl, *adj.* సంతోషకరమైన, ఆనందకరమైన, మనోజ్ఞమైన, రమ్యమైన.

To Delineate, dé-lin'é-âte. *v.a.* వ్రాయుట, చిత్రము వ్రాయుట. or to describe వర్ణించుట, వివరించుట.

Delineated, *adj.* వ్రాసిన, వర్ణించబడ్డ.

Delineation, dé-lin-é-â'shon, *n.s.* వ్రాత, చిత్రము. or description వర్ణనము. the * of a city పురవర్ణనము.

Delinquency, dé-ling'qûen-cy, *n.s.* తప్పు, నేరము, అపరాధము, దోషము. this proves his * యిందువల్ల వాడి నేరము తెలుస్తున్నది.

Delinquent, dé-ling'qûent, *adj.* తప్పు చేసినవాడు, నేరస్థుడు, అపరాధి.

Delirious, dé-lir'i-us, *adj.* తెలివితప్పిన, భ్రమకమ్మిన, తబ్బిబ్బులుగా వుండే. she was * with joy ఆనందముచేత మెయిమరచినది.

Delirium, dé-lir'i-um, *n.s.* తబ్బిబ్బులు, పిత్తోద్రేకము, భ్రమ.

To Deliver, dé-liv'ĕr, *v.a.* to set free విడుదల చేసుట, విడిపించుట, విడిచిపెట్టుట, విముక్తి చేసుట. or, to save రక్షించుట, కడతేర్చుట. or, to surrender వొప్పగించుట, వొకనిపరము చేసుట, వొకని స్వాధీనము చేసుట, యిచ్చుట. he *ed a sermon వాడు ప్రసంగము చేసినాడు. I have a message to * to you నాతో చెప్పి పంపిన మాట మీతో చెప్పవలసి వున్నది. she *ed this woman (in child-bed) దాని యీమె కానుపు చేసినది, మంత్రసానితనము చేసినది. she was lately *ed అది యిటీవల ప్రసవించినది.

Deliverance, dé-liv'ĕr-ance, *n.s.* విడుదల, విమోచనము, విముక్తి, సంరక్షణ.

Deliverer, *n.s.* రక్షకుడు, విమోచనము చేసేవాడు.

Delivery, dé-liv'ĕr-y, *n s.* Saving, rescue సంరక్షణ. విమోచనము. a surrender అప్పగింత. in child-birth ప్రసూతి, ప్రసవము. She had a safe delivery అది సుఖప్రసూతి యైనది. in speaking ఉచ్చారణ, వాక్పటుత్వము, వాగ్ధాటి, వాగ్ఝరి, వక్తృత్వము. this boy is clever but he has a bad * యీ పిల్లకాయ సమర్థుడే కాని వాడికి వాక్పటుత్వము లేదు. books cannot teach * in elocution పుస్తకములచేత సరసమైన అభినయమును నేర్చుకోకూడదు. an actor's * cannot be judged of in the dark చీకటిలో ఆడేవాని అభినయమును నిదానించకూడదు. without a good * an actress is of no use ఆటలో పాటలో నయములేని భోగ

ముఖ యెందుకు. the dog has an expressive face but being dumb has no * కుక్క యొక్క ముఖములో దాని మనోభావము తెలుస్తున్నదిగాని నోరులేదిని గనుక దానికి వాక్చాతుర్యము లేదు.

Dell, dell, *n.s.* గొంది, లోయ, రెండు కొండల నడుమ వుండే పల్లము.

Delta, *n.s.* (The name of the letter Δ i.e. D, in Greek) or triangle. In a river:—నదియొక్క రెండు పాయలకున్ను సముద్రమునకున్ను మధ్య వుండే భూమి. అనగా ఒకనది రెండుపాయలై సముద్రములో పోయి పడగా వీటిమధ్య మూడుమూలల గూటివలె వుండేభూమి

To Delude, dė-lūde', *v.a.* మోసపుచ్చుట, వంచించుట.

Deluded, *adj.* మోసపోయిన, వంచించబడ్డ.

Deluder, *n.s.* మోసగాడు, వంచకుడు.

Deluge, del'ūše, *n.s.* జలప్రళయము, వెల్లువ, వరద, the universal * మహాప్రళయము.

To Deluge, del'ūše, *v.a.* జలమయము చేసుట, ముంచివేయుట, వెల్లువపారి ముంచుట. the rain *d the garden వానకు తోటంతా వెల్లువైనది. her cheeks were *d with tears అది కన్నీరు మున్నీరుగా యేడ్చినది.

Delusion, dė-lū'zhon, *n.s.* మాయ, మోసము, పితలాటకము, మైదు. a gross * మటుమాయ.

Delusive, dė-lū'sive, *adj.* నమ్మరాని, మాయగా వుండే, పితలాటకముగా వుండే. * language దొంగమాటలు, మాయమాటలు, వంచనమాటలు.

To Delve, delve, *v.a.* తవ్వుట, గుంటచేయుట.

Demagogue, dem'a-gog, *n.s.* a ringleader of the rabble కలహగాండ్ల మొనగాడు, కలహము పెట్టి పదిమందిని యెత్తి విడిచేవాడు.

To Demand, dė-mănd', *v.a.* అడుగుట, వ్యాజ్యము చేసుట, విల్లంగము చేసుట. what do they * for this cloth యీ గుడ్డకు యేమి వెల అడుగుతారు. they *ed admission మమ్ము లోనికి రానియ్యండని అన్నారు, లోనికి విడవండని అన్నారు. I *your proofs of this దీనికి ఉదాహరణ యేమి చెప్పు. he *ed my name నాపేరు అడిగినాడు. he *ed satisfaction of them వాండ్లను దానికి సమాధానము చెప్పుమని అడిగినాడు. this *s attention దీనికి జాగ్రత వుండవలసినది. this *s proof యిందుకు ఉదాహరణ వుండవలసినది this *s all my time నేను యేవేళ ఆపనిలోనే వుండవలసి వున్నది.

Demand, dė-mănd', *n.s.* అడగడము. he paid it on * అడిగినప్పుడు చెల్లించినాడు. debt అప్పు, ఋణము a question ప్రశ్న, మనవి. he gave a receipt in full of all *s గవ్వకు గవ్వ చెల్లించినట్టు చెల్లుచీటి వ్రాసి యిచ్చినాడు. సర్వవిల్లంగ శుద్ధిగా రశీదు (meaning *Receipt*) యిచ్చినాడు. there was no * for these goods యీ సరుకులకు గిరాకి లేదు. these goods were in * యీ సరుకులు మహా గిరాకిగా వున్నవి. there is no * for this article యీ సరుకును కొనేవాండ్లు లేరు. the government *, in revenue matters పన్ను రూకలు శిస్తి. demand, collection and balance జమ, వసూలు, బాకి. These are Hindustani words, *jama, wasool, baki.*

Demarcation, dė-măr-cā'shon, *n.s.* విభాగము, దేశవిభాగము. a line of * పొలిమేర.

To Demean, dė-mēn', *v.a.* to behave నడుచుకొనుట. he *ed himself proudly వాడు గర్విష్ఠుడుగా వుండినాడు. he degraded himself (a wrong use of *) అలక్ష్యము పొందినాడు, అవమానము పొందినాడు.

Demeanour, dė-mēn'or, *n.s.* నడత, నడవడి, ప్రవర్తన, భావము.

Demented, *adj.* వెర్రియైన, పిచ్చిపట్టిన.

Demerit, dė mer'it, *n.s.* అయోగ్యత, దుర్నడత, దుష్కృత్యము, అపరాధము, పాపము.

Demesne, dė-mēne', *n.s.* ఉద్యానవనము, తోట రాజ్యము భూమి.

Demi, dem'i, *adj* అర, సగము, అర్ధము. a * god దేవాంశ పురుషుడు. a *-devil భూతము. (Drozar.) a * wolf తోడేలువంటి ఒక జంతువు.

Demi-god, *n.s.* అంశపురుషుడు, దేవాంశసంభూతుడు, అవతారపురుషుడు, దైవమువంటి వాడు, అనగా బలరాముడు, హనుమంతుడు మొదలైన వాండ్లు.

Demi-john, *n.s.* a large oil bottle సిద్దె.

Demi-rep, *n.s.* తప్పునడతగలదనే అనుమానము తగినది అడది, వ్యక్తిచారో కాదో అని అనుమానాస్పదమైన స్త్రీ.

Demise, dė-miže', *n.s.* గతించడము. after his father's * వాడి తండ్రి గతించినతరువాత.

Democracy, dė-moc'ra-ċy, *n.s.* ప్రజా ప్రభుత్వము. అనగా రాజులేక ఇంపులు దేశమును యేలడము. the American government is a * అమెరికా దేశములో ఇంపులు యేకమై చేరి అయిదుయేండ్లకు ఒకమాటు ఒకన్ని యేర్పరచి వానిగుండా ప్రభుత్వ ముజరుపుతున్నారు, గనక అది Democracy అనబడు తున్నది.

Democrat, dėm'o-crat, *n.s.* రాజు కారాదని తలచే వాడు. రాజు వుండకూడదనే వాడు.

Democratic, Democratical, *adj.* ప్రజాప్రభుత్వ సంబంధమైన. రాజు లేని

To Demolish, dė-mol'ish, *v.a.* పడియగొట్టుట, పడ గొట్టుట, పాడుచేసుట. or devour తినివేయుట.

Demon, dē'mon, *n.s.* దయ్యము, పిశాచము. రాక్ష సుడు. శైతాను. power of demons వశీకరణము. The Greek *Daimon*, and the Sanscrit భూతము are equivalent. See Stephenson, in Journal of the *Roy. As. Soc.* No. X. p. 264. See notes on Devil.

Demoniac, dė-mō'ni-ac, *adj.* భూతగ్రస్తమైన, భూ తావిష్టమైన. దయ్యముపట్టిన.

Demonica, dė-mō'ni-ac, *n.s.* గ్రహస్తుడు, దయ్య ము పట్టినవాడు, పిశాచి పట్టినవాడు.

Demonolatry, dėm-ō-nol'a-try, *n.s.* శక్తిపూజ, భైతాళపూజ.

Demonology, dėm-ō-nol'ō-ġy, *n.s.* భూత పిశా చాదివిషయక గ్రంథము, భౌతికవిద్య.

Demonstrable, dė-mon'stra-ble, *adj.* అనుమేయించ తగ్గ, రూఢిపరచతగ్గ, రూపించతగ్గ, స్థాపించతగ్గ, సిద్ధాంతముచేయ తగిన

Demonstrably, *adv.* స్పష్టముగా, సాక్షాత్తుగా, సిద్ధాం తముగా.

To Demonstrate, dė-mon'strāte, *v.a* దృష్టాంతము గా కనుపరుచుట, నిజపరచుట, నిరూపించుట, ప్రత్య క్షముగా చూపుట.

Demonstrated, *adj.* దృష్టాంతముగా కనపరచిన, నిజ పరచబడ్డ, నిరూపించబడ్డ.

Demonstration, dėm-on-strā'shon, *n.s* సిద్ధాంత ము, ప్రత్యక్షముగా చూపడము, నిశ్చయముగా నిరూపించడము, నిజపరచడము, రూఢిచెయ్యడము, దండులోసన్నాహము. ocular * ప్రత్యక్షప్రమాణ ము, సాక్షాత్కారము, చూపడము.

Demonstrative, dė-mon'stra-tive, *adj.* నిర్దేశించి చూపే. * pronouns నిర్దేశించి చూపే సర్వనామ శబ్దములు అనగా This, That, These, Those అనే శబ్దములు.

Demonstratively, *adv.* సాక్షాత్తుగా, ప్రత్యక్షముగా, రూఢిగా, నిశ్చయముగా, స్పష్టముగా.

Demonstrator, *n.s.* నిరూపించేవాడు, విశదముగా అగుపరచేవాడు, యిది ప్రజావైద్యుణ్ని గురించిన మాట.

Demoralization, *n.s.* నీతినాశనము.

To Demoralize, *v.a.* చెరుపుట, బుద్ధిచెరుపుట, నీతిభంగ ము చేసుట.

Demoralized, *adj.* చెరపబడ్డ, దుర్నీతులైన, భ్రష్టులైన, భ్రష్ట, దుష్ట.

Demoralizing, *adj* దుర్నీతిగా వుండే విషమమైన, బుద్ధిని చెరిపే.

Demulcent, dė-mul'ċent. *adj.* మృదుత్వమును కలగ చేసే.

To Demur, dė-mur', *v.n.* సందేహించుట. సంశయిం చుట, అనుమానించుట.

Demur, dė-mur', *n.s.* సందేహము, సంశయము, అనుమానము. without any * నిస్సంశయముగా.

Demure, dė-mūre', *adj.* నంగనాచివలె వుండే, పిల్లి వలెవుండే, పుట్టముంగియైన, మూతిముడుచుకొని వుండే, శాంతమైన. Spenser, F. Qu. 2.1.6. His countenance * and temperate. శాంతుడై.

Demurely, dė-mūre'ly, *adv.* నంగనాచిగా, పిల్లివలె, పుట్టముంగవలె.

Demureness, *n.s.* నంగనాచితనము, మునిముచ్చుతన ము, పుట్టముంగితనము.

Demurrage, *n.s.* బత్తెపు రూకలు అనగా పాద్యో వాడను నిలుపుకొన్న దినములకు కట్టియిచ్చే వాడ బత్తెపు రూకలు.

Demurrer, dė-mur'rėr, *n.s.* వ్యాజ్యములో ఆటంక పరచవలెనని చేసేమనవి, ఆక్షేపణ.

Demy, dė-mȳ', *n.s.* ఒకతరహా కాకితము.

Den, den, *n.s.* గుహ, బిలము, వాగేస్థలము. a * of thieves దొంగల పునికిపట్టు, దొంగల నివాసము, దస్యుగహ్వరము. A†.

Deniable, dė-nī'a-ble, *adj.* కూడదనతగిన, కాదన తగిన, లేదనతగిన. It is not * that she is his mother ఆమె వాడితల్లి కాదనరాదు, ఆమె వాడి

తల్లి కాకపోదు. is this *? యిది కాదంటూవా? లేదంటూవా? లేదనగలరా?

Denial, dé-nī'al, *n.s.* కాదనడము, లేదనడము, అపలాపము. on his * అతడు కాదన్నందున. self * తనకు కాదనడము, విరక్తి, తపస్సు. this was an act of self * యిష్టము వుండిన్ని మానుకోవడము. he would take no * కాదన్నా వినడు, లేదన్న ప్పటికిన్ని మానడు.

Denier, *n.s.* కాదనేవాడు. లేదనేవాడు, యిది వాడుక లేనిమాట. Or farthing. వరిక.

Denizen, dén'i-zn, *n.s.* కాపరస్థుడు. స్థలజ్ఞుడు. a * of heaven స్వర్గస్థుడు స్వర్గవాసి.

To Denominate, dé-nom'i-nāte, *v.a.* పేరుపెట్టుట

Denominated, *adj.* పేరుపెట్టబడిన, అనబడ్డ. one class of bramins is * Smārtas బ్రాహ్మణులలో వక తెగవారు స్మార్తులు అనబడుతారు. nothing took place that could be * injustice అన్యాయమన్నది లేశమైనా సంభవించలేదు.

Denomination, dé-nom-i-nā'shon, *n.s.* పేరు. or creed మతము.

Denominator, dé-nom'i-nāt-or, *n.s.* of a fraction గణిత శాస్త్రములో హారము. (Warren, page 366)

To Denote, dé-nōte', *v.n.* సూచించుట. సూచన చేసుట, తెలియచేసుట, యెరుకచేసుట. This denotes that he is gone పోయినాడని యిందువల్ల తెలుస్తున్నది.

Denoting, *adj.* సూచకమైన. సూచకముగా వుండే, తెలియచేసే. heat * fever జ్వరసూచకమైన కాక.

Denouement, *n.s.* (a French word) కడకు తేలిన పని, అనగా సురాభాండేశ్వరములో వేషధారిగా వకమనిషి వస్తూవున్నాడు తుదకు అతను శివుడుగా వుండినట్టు తెలుస్తుంది, యిది * అనబడుతున్నది.

To Denounce, dé-nounce', *v.a.* చాటించుట. he *d punishment to them వాండ్లకు శిక్షచేస్తామని చాటించినాడు. he *d the thief to the magistrate పీడుదొంగని అధికారికి తెలియచేసినాడు.

Denouncement, *n.s.* చాటింపు, ప్రకటన. యెరుకచేయడము.

De novo, *adv.* (These are Latin words) పునః, మళ్ళీ.

Dense, dense, *adj.* దట్టమైన. గుబురుగా వుండే, నీరంధ్రమైన, సాంద్రమైన.

Densely, *adv.* దట్టముగా. సాంద్రముగా, నిబిడముగా, నీరంధ్రముగా. a * peopled country జనులు మహా దట్టముగా వుండేదేశము. the arrows flew * బాణములు పుంఖానుపుంఖములుగా యెగిరినవి.

Denseness, Density, dens'i-ty, *n.s.* దట్టము. నిబిడము. సాంద్రము. from the * of the smoke పొగదట్టమైనందున.

Dent, *n.s.* నొక్కు. చొట్ట.

Dental, den'tal, *adj.* దంత్యమైన, యిది వ్యాకరణమందు తథదధనలకు సాంకేతిక నామము. * surgery పంటివైద్యము.

Dentifrice, den'ti-frice, *n.s.* పండ్లుతోముకొనే పొడి, పండ్లపొడి. దాసనపొడి.

Dentist, den'tist, *n.s.* పంటివైద్యుడు

Dentition, den-tish'on, *n.s.* పండ్లుమొలిచే కాలము.

To Denude, dé-nūde', *v.a.* గందిలించుట. నిర్వాణముచేసుట.

Denuded, *adj.* దిగంబరముగా చేయబడ్డ. the trees were entirely * ఆ చెట్లు ఆకులన్నీ రాలిపోయినవి.

Denunciation, dé-nun-shi-ā'shon, *n.s.* ప్రకటన, చాటింపు. * of punishment శిక్ష రాపోతుందని తెలియ చేయడము.

To Deny, dé-nȳ', *v.a.* కాదనుట, లేదనుట, లేదని సాధించుట, అపలాపించుట, వర్జించుట. he denied me the money ఆ రూకలు నాకు యివ్వనన్నాడు. I hope you will not * me this యిది నాకు కావలెదీన్ని యివ్వననకుండా తమరు దయచేయవలెను. he denied me leave నాకు సెలవు యిచ్చేది లేదన్నాడు. he denied me the smallest trifle యెంతకొంచెమైనా యివ్వలేదు, ఏవంతైనా లేదన్నాడు. లేశమైనా లేదన్నాడు. his father denied him nothing తండ్రి కొడుకు మనసు వచ్చినట్లెల్లా పోనిచ్చినాడు. he denied my request నా మనవిని అంగీకరించక పోయినాడు. he denied them his favour అతడు వారిమీద దయచేయలేదు. he denied me entrance. నన్ను లోనికి రానివ్వనన్నాడు. he denied his child తనబిడ్డను త్యజించినాడు. he denied his children nothing and thus spoiled them బిడ్డలు కావలెనన్నదెల్లా వాండ్లకిచ్చి చెరిపినాడు. I * that అదికాదు. అట్లాలేదు. he denied the charge తాను అట్లా చేయలేదని యెగరకొట్టి మాట్లాడినాడు, నేను దాన్ని అచ్చు

కోవలసినది లేదన్నాడు. he denied the statement made in his letter తనజాబులో వ్రాసిన సంగతి నిజముకాదన్నాడు. he says that they are brothers! this I * ! వాండ్లు అన్నదమ్ములని వాడంటాడు నేను కాదంటాను. he says the thieves are there : this she denies ఆ దొంగలు అక్కడ వున్నారని వాడంటాడు అది లేదంటున్నది. they denied the marriage ఆ పెండ్లి జరిగినదే లేదని సాధిస్తారు. he denies all knowledge of them వాండ్లను బొత్తిగా యెరుగనన్నాడు. he would not deny his appetite వాడు కడుపుకట్టడు. he denied his religion స్వమతద్రోహి అయినాడు. he denies having done so తాను అట్లా చేయలేదని అన్నాడు. they * having the money ఆ రూకలు తమవద్ద లేవని సాధిస్తారు. they * that this deed ever existed యీ పత్రము పుట్టనేలేదంటారు. he denied that this was his letter యిది తాను వ్రాసిన జాబు కాదన్నాడు. to * himself; or, to * his lusts విరక్తిగా వుండుట, జితేంద్రియుడుగా వుండుట, తనకు యేదన్ని వద్దనివుండుట, వైరాగ్యముగా వుండుట. a monk denies himself సన్యాసి అన్నిటిని త్యజిస్తాడు. he denied his lusts వాడు కామాన్ని వర్జించినాడు. he denied himself clothes that he might buy books తనకు పైకి బట్టలు లేకపోయినా పోతున్నది పుస్తకములు కొంటేచాలు నన్నాడు. he denied himself nothing తనకు ఒకటిన్ని కాదంలేదు, వాడికి కానిదేలేది వొకటిన్నిలేదు. వాడికి అన్నిన్ని యిష్టమే. అనగా తనకు యిష్టమైనదాన్ని వొకటైనా వొద్దనలేదు అన్ని తిన్నాడు, అనగా తనకిష్టమైనదంతా తిను కొన్నాడు. One who denies his God దేవద్రోహి. One who denies his father పితృద్రోహి. God denied them children దేవుడు వాండ్లకు సంతానమును యివ్వలేదు.

Deodand, dē'ó-dand, *n.s.* అపరాధము, ప్రాయశ్చిత్తము, అనగా బండిపాటిగాని గుర్రము తొక్కిగాని యివిమొదలైన ఆకస్మికమరణముమునుగురించి దైవప్రీతిగా తీసేస్వల్ప అపరాధము.

To Depart, dé-pârt', *v.n.* and *a.* పోవుట, వెళ్లుట, తరలుట. he *ed the town పట్టణము విడిచి తర్లినాడు. from this rule you must never * యీ నిబంధనను నీవు యెన్నటికి తప్పరాదు. he *ed from his agreement వాడుచేసిన వొడంబడిక తప్పినాడు. he will not * from his evil courses వాడు తనదుర్మార్గములను విడవడు. he *ed this life చచ్చినాడు. God *ed from him దేవుడు వాణ్ని చెయ్యి విడిచినాడు.

Departed, *adj.* పోయిన, చచ్చిన, చనిపోయిన.

Department, dé-pârt'ment, *n.s.* Separate allotment, or business assigned to a particular person, పని, నియమించినపని. this is not your * యిది నీ అధికారములో చేరినదికాదు. all the *s are under him అన్ని వ్యవహారములు అతని చేతికింద వున్నవి. Province or division భాగము, తుకుడి, జిల్లా. France is divided into eighty-three *s ఫ్రెంచిదేశము యెనభైమూడు జిల్లాలుగా యేర్పరచబడివున్నది. Astronomy is one * of Mathematicks జ్యోతిషము మహాగణితములో వక భాగము.

Departure, dé-pârt'úre, *n.s.* వెళ్ళిపోవడము, ప్రయాణము. a forsaking విడవడము, త్యాగము, తప్పిపోవడము. a * from virtue పాతివ్రత్యభంగము, నీతిభంగము. * from truth అబద్ధమాడడము, నిజము తప్పడము.

To Depend, dé-pend', *v.n.* వాలుట, వేలాడుట. the branches *ed low ఆ కొమ్మలు కిందికి వేలాడుతూ వుండినవి. the cause is still depending ఆ వ్యాజ్యము యిప్పటికి జరుగుతూవున్నది. the suit now depending యిప్పుడు వాదికిన్ని ప్రతివాదికిన్ని వుండే వ్యాజ్యము.

To Depend upon, *v.a.* అవలంబించుట. they * upon me వాండ్లు నన్ను నమ్ముకొని వున్నారు. the crops * upon the rain పంటకు వర్షమే గతి. success *s upon prudence కార్యము కావడానకు వివేకమే కారణము. I cannot * upon him నేను అతణ్ని నమ్మను. shall I examine the accounts? that depends upon his permission ఆ లెక్కలను నేను విమర్శచేతునా అందుకు అతని వుత్తరవు కావలసి వుంటున్నది. My going depends upon his arrival అతను వస్తేనేకాని నేను పోవల్లలేదు. this depends upon circumstances అప్పుడు పని యెట్లాగో దానికి తగినట్టు. you may *upon it this is false యిది అబద్ధమని నీవు రూఢిగా నమ్మవలసినది. I will come * upon it నేనువత్తును నీవు గట్టిగా నమ్మవలసినది.

Dependance, dė-pend'ańce, *n s.* నమ్మిక, ఆన్వయము, అవలంబనము, పరస్పరసంబంధము. I have no * on him వాడిమీద నాకు నమ్మిక లేదు. there is a mutual * between man and woman స్త్రీపురుషులకు పరస్పర సంబంధము వున్నది. అనగా స్త్రీ లేక పురుషుడికి గడవదు, పురుషుడు లేక స్త్రీకిన్ని గడవదని భావము. he is their sole * వారికి వాడే పట్టుకొమ్మ. అవష్టంభము.

Dependancy, dė-pend'anć-y, *n.s.* దేశము, చేరిన దేశము. the city and its *cies ఆ పట్టణమున్ను దాని యిలాకా గ్రామములున్ను. Hyderabad and its *cies హైద్రాబాదున్ను దానితో చేరిన దేశమున్ను.

Dependant, dė-pend'ant, **Dependent,** *adj.* ఆశ్రయించివుండే, అవలంబించి వుండే. I was * on him నేను అతణ్ని ఆశ్రయించి వుంటిని.

Dependant, dė-pend'ant, *n.s.* ఆశ్రితుడు. చూపెట్టుకొని వుండేవాడు, పోష్యవర్గుడు. *s or members of a family కుటుంబము, పరిజనము, జనము ఆశ్రితులు. his *s ఆయనజనము, ఆయన చేతికింది వాండ్లు. ఆయనవాండ్లు.

To Depict, dė-pict', *v a.* వర్ణించుట, చిత్తరవు వ్రాసుట. this poet *s the gods as fools యీ కవి దేవుండ్లను వెర్రివాండ్లనుగా వర్ణిస్తాడు.

Depicted, *adj.* వర్ణించిన, చిత్తరవు వ్రాసిన. I saw grief * in her face దాని ముఖము చూస్తే వ్యాకులముగా వున్నట్టువున్నది.

Depilatory, *n s.* వెంట్రుకలు రాలిపొయ్యేటట్టు చేసే దొడి.

Depletion, dė-plē'shon, *n.s.* ఖాలీచేయడము. అనగా వమనము, విరోచనము, నెత్తురు తియ్యడము చేత శరీరమును శుద్ధిచేయడము.

Deplorable, dė-plōr'a-ble, *adj.* చెడ్డ. దుఃఖకరమైన, యేడ్వవలసిన. a * state దురవస్థ, దిక్కుమాలిన స్థితి. a * news చెడ్డసమాచారము, అఘోరమైన సమాచారము.

Deplorably, *adv.* అఘోరముగా, పరితాపముగా. those people are * superstitious వాండ్ల పిచ్చి భక్తి యింతంత అఘోరము కాదు.

To Deplore, dė-plōre', *v.a.* దుఃఖపడుట. వ్యసనపడుట. I * your state నీవు వుండేస్థితిని గురించి నాకు వ్యసనముగా వున్నది. we much *d his death వాడిచావునిగురించి నిండా వ్యసనపడితిమి.

Deponent, dė-pōn'ent, *n.s.* he who gives a deposition వాఙ్మూలము యిచ్చేవాడు. all the *s వాఙ్మూలము యిచ్చిన వాండ్లందరున్ను. In grammar, "passive" యొక్క రూపముగల పోకతరహా "active" క్రియ. తెలుగులో వాడు రాబడ్డాడు, వుండబడ్డాడు మొదలైనవి.

To Depopulate, dė-pop'ū-lāte, *v.a.* నిర్మానుష్యము చేసుట. పాడుచేసుట, నాశము చేసుట.

Depopulated, *adj* నిర్మానుష్యము చేయబడ్డ, పాడైన. this place was * by the cholera వాంతిభ్రాంతి యిక్కడ వుండే జనాన్ని అంతా తుడుచుకొనిపోయినది.

Depopulation, dė-pop-ū-lā'shon, *n.s.* ప్రజాక్షయము ప్రజానాశనము, పాడు.

To Deport, one-self, *v.a.* నడుచుకొనుట, ప్రవర్తించుట. he *ed himself like a king వాడు రాజువలె నటించినాడు.

Deportation, *n.s.* పరదేశమునకు తీసుకొనిపోవడము. దేశాంతరమునకు తీసుకొనిపోవడము. before their * వాండ్లను దేశాంతరమునకు తీసుకొనిపోకమునుపే.

Deportment, dė-pōrt'ment, *n.s.* నడత, నడవడి. ప్రవర్తన. from his * I thought him that he was a Musulman వాడినడతను చూచి తురకవాడనుకొంటిని.

To Depose, dė-pōse', *v.a.* తోసివేయుట. they *d the king రాజును తోసివేసినారు. or to state, as a witness వాఙ్మూలమిచ్చుట. four witnesses *d to this యిందును గురించి నలుగురు సాక్షులు పలికినారు.

Deposed, *adj.* (dismissed) తోసివేయబడ్డ. or attested వాఙ్మూలమివ్వబడ్డ. what was * by these witnesses? యీ సాక్షులు యేమిచెప్పినారు.

To Deposit, *v.a.* వుంచుట, పెట్టుట. the river *s much sand in this place ఆ యేరు యిక్కడ నిండా యిసుకను కొంచవచ్చి చేరుస్తున్నది. this water *s lime యీ నీళ్లలో సున్నము దిగుతున్నది. they *ed the corpse here ఆ పీనుగను యిక్కడ భూస్థాపితము చేసినారు. he *ed the money in the bank ఆ రూకలను కొఠీలో వేసిపెట్టినాడు.

Depositary, *n.s.* a place వుంచేస్థలము. or a man వుంచబడ్డవాడు. he was the * of their secret

వాండ్ల యొక్క మర్మజ్ఞుడు, వాండ్ల మర్మమును వాడితో రహస్యముగా చెప్పి పెట్టినారు. they made me their * నా దెగ్గర వుంచినారు.

Deposit, or Deposite, dė-pos'ite, *n.s.* అనామతు గా పెట్టబడ్డది. in water నీళ్లల్లో అడుగున దిగిన మష్టు.

Deposited, *adj.* వుంచిన, పెట్టిన, అడుగున దిగిన, the line that was * at the bottom of the water ఆ నీళ్ళల్లో అడుగున దిగిన మన్ను.

Deposition, dep-ó-zish'on, *n.s.* వాఙ్మూలము, తోసివేయడము. తీసివేయడము, నీళ్ళ అడుగున దిగిన మష్టు. After the * of the king ఆ రాజును తోసివేసిన తరువాత,

Depository, dė-poz'i-tor-y, *n.s.* వుంచేస్థలము, పెట్టేస్థలము.

Depôt, *n.s.* వుంచేస్థలము, ఆయుధశాల, కొట్టు. a * for carts బండ్లు పెట్టివుంచేస్థలము, అనగా నూను యున్నారు బండ్లు పెట్టివుంచే స్థానా.

Depravation, dep-ra-vā'shon, *n.s.* చెరపడము, భ్రష్టుపరచడము. this word is a mere * యిది వట్టి అపశబ్దము. to prevent the * of the school పల్లెకూటము చెడిపోకుండా.

To Deprave, dė-prāve'. *v.a.* చెరుపుట, భ్రష్టుచేసుట. drinking *s a man తాగడముచేత మనుష్యులు చెడిపోతారు.

Depraved, *adj.* చెడ్డ, భ్రష్ట, పాపిష్ఠి, దుష్ట. a * wretch అతిదుష్టుడు, పతితుడు.

Depravity, dė-prav'i-ty, *n.s.* దుర్మార్గము, దుర్నీతి. * of manners భ్రష్టత. by the * of human nature మనుష్యులు దుర్నీతులుగనక, మనుష్యులు పతితులుగనుక.

To Deprecate, dep'rė-cāte, *v.a.* వద్దని బతిమాలుకొనుట, నివారించమని మొరపెట్టుకొనుట. they *d his anger నీకు కోపము కారాదని వాణ్ని బతిమాలుకొన్నారు. I * the idea of my being his enemy అతనికి నేను శత్రువు అనేతలంపే నాకు వొద్దురా అబ్బా.

Deprecated, *adj.* వద్దని బతిమాలుకొన్న, కారాదని వేడుకొన్న, మొరపెట్టుకొన్న. this was a result much to be * by them వాండ్లు యెంతమాత్రము కారాదని కొట్టుకొనేతీర్పు. మొత్తుకొనేతీర్పు.

Deprecation, dep-rė-cā'shon, *n.s.* వద్దని బతిమాలుకోవడము, కారాదని మొరపెట్టుకోవడము.

Deprecatory, dep'rė-ca-tor-y, *adj.* వద్దని బతిమాలుకొనే, యెంతమాత్రము కారాదని మొరపెట్టుకొనే. నివారకమైన. a * assertion సమాధానము.

To Depreciate, de-prē'shi-āte, *v.a.* తక్కువ చేసుట, నికృష్టము చేసుట, చులకనగా యెంచుట, అలక్ష్యముగా యెంచుట. they *d him వాణ్ని తక్కువగా మాట్లాడినారు. he *d their family వాండ్లను నికృష్టులుగా యెంచుతాడు.

Depreciated, *adj* హీనమైన, నికృష్టమైన, చులకనైన. a * currency జబ్బునాణెము, వట్టానికి మారే నాణెము, అనగా సులాకీ రూపాయ, దగడరూక మొదలైనవి.

Depredation, dep-rė-dā'shon, *n.s.* దోపుడు కొల్ల. దొంగతనము. the rats have committed great *s here యిక్కడ యెలుకలు శానా పాడు చేసినవి.

To Depress, dė-press', *v.a.* అణుచుట, అదుముట, మట్టుపరచుట. మట్టగించుట, భంగపరచుట. this news *ed his spirits యిందువల్ల వాడు దుఃఖముమ పొందినాడు. వ్యాకులమును పొందినాడు.

Despressed, *adj.* అణిగిన, మట్టుపడ్డ. a * spot in the plain బయలులో పల్లముగా వుండే స్థలము. they were in * circumstances వాండ్లు మహాదీనదశలో వుండినారు. he was much * at this దీన్ని గురించి మహావ్యాకులపడ్డాడు.

Depressing, *adj.* వ్యాకులకరమైన. * news వ్యాకులమైన సమాచారము.

Depression, dė-presh'on, *n.s.* a low spot కుంగిన స్థలము, పల్లము. I observed a * on the grass అక్కడ కసువు అణిగి వున్నది. I observed the * on his head వాడితలలో చొట్టగా వున్నది. of spirits దుఃఖము, వ్యసనము, వ్యాకులము. they are in * వాండ్లు వ్యాకులముగా వున్నారు. కుంగి వున్నారు.

Deprivation, dep-ri-vā'shon, *n.s.* లేమి, లేకపోవడము, పోగొట్టడము. after his * ఉద్యోగము పోయిన తరువాత. by * of food అన్నము లేకుండా చేసినందున. by * of life ప్రాణమును పోగొట్టినందున. his wife was dead, and after this great deprivation &c. అతని భార్య చచ్చినదనే వియోగము సంభవించిన తరువాత. the * of liberty is terrible స్వతంత్రము లేకపోవడము అఘోరమే. అనగా కయిదిగా వుండడము కష్టము. a * of intellect వెర్రితనము.

To Deprive, dé-prive', *v.a.* లేకుండా చేయుట. పోగొట్టుట. he *d me of my bread నా అన్నము పెరుక్కొన్నాడు. నా కూటిలో రాయి వేసినాడు. I was *d of sight of the book ఆ పుస్తకము నాకండ్ల పడలేదు. he was *d of the opportunity వాడికి సమయము లేకపోయినది. he was *d of intellect వాడికి తెలివితప్పినది. *d of his father తండ్రిలేని. పితృవిహీనుడైన. by his coming I was *d of leisure అతడు వచ్చినందున నాకు సావకాశము లేకపోయినది. after he was *d of his master అతనికి ధణిపోయినందున. he was *d of strength by illness రోగముచేత బలహీనుడైనాడు.

Depth, depth. *n.s* లోతు. in the * of winter మంచి చలికాలములో. from the * of his intellect అతని బుద్ధిగాంభీర్యమువల్ల. this is beyond my * యిది నాకు లోతుగా గ్రాహ్యము కాదు.

Deputation, dep-ū-tā'shon, *n.s.* రాయబారము. they sent him a * of ten persons వాండ్లు అతని వద్దికి రాయబారానికి పదిమందిని పంపినారు.

To Depute, dé-pūte', *v.a.* అధికారము యిచ్చుట. రాయబారిగా పంపుట. వకీలుగా పంపుట. as I could not go I *d my brother నేను పోగూడనందున నాకు బదులుగా మాతమ్ముణ్ని పంపించినాను.

Deputed, *adj.* రాయబారియైన. వకీలైన. he was * by them వాండ్లకు వాడు వకీలుగా వచ్చినాడు.

Deputy, dep'-ū-ty. *n.s.* రెండోవాడు. నాయబు. he did this by * దాన్ని తనమనిషిచేత చేయించినాడు. the * clerk రెండోజవాబు నివీసు. the * collector రెండోకలెక్టరు. చిన్నకలెక్టరు. the sheriff, * or, sheriff *, రెండోనాజరు. చిన్న నాజరు.

To Derange, dé-rānge', *v.a.* కలుపుట, కలవరపరచుట, గందరగోళముచేసుట. the childern have *d all the books పిల్లకాయలు అపుస్తకముల నంతా గందరగోళముచేసినారు. his wife's death *d all his plans పెండ్లాముచచ్చినందున వాడియోచనలన్ని వ్యర్థమైనవి. this *d his schemes యిందువల్ల వాడియోచనలు చెడిపోయినవి. drinking *s the health తాగడముచేత దేహము తారుమారౌతున్నది. వొళ్లు చెడుతున్నది.

Deranged, *adj.* తారుమారైన. గందరగోళమైన. కలవరమైన. the clock is deranged ఆ గడియారము లో విసతప్పినది. he is * చలచిత్తుడైనాడు. his affairs are * వాడివ్యవహారములు కలవరముగా వున్నవి.

Derangement, *n.s.* తారుమారు, కలవరము, తల్లకిందులు. on account of the * of his health వాడి వొళ్లు తారుమారుగా వుండేటందువల్ల. or insanity వెర్రితనము. those who suffer from * వెర్రివాండ్లు.

Dereliction, der-é-lic'shon, *n.s.* తప్పడము, విడవడము, విచ్ఛిత్తు, లోపము, భంగము, పరిత్యాగము. they look upon this as a * of duty దీన్ని ధర్మ విచ్ఛిత్తి అని అంటారు.

To Deride, dé ride', *v.a.* యెగతాళిచేసుట, నవ్వుట, గేలిచేసుట. they *d him వాణ్ని పరిహాసము చేసినారు. వాణ్ని నవ్వినారు.

Derision, dé-rizh'on, *n.s.* హాస్యము, యెగతాళి, పరిహాసము, నగుబాటు, గేలి.

Derisive, dé-ri'sive, *adj.* పరిహాసమైన, యెగతాళియైన, నగుబాటైన.

Derivation, der-i-vā'shon, *n.s.* పుట్టుక, ఉత్పత్తి. what is the * of this word యీశబ్దము యెటువుట్టింది, యీశబ్దముయొక్క వ్యుత్పత్తి యేమి.

Derivative, dé-riv'a-tive, *adj.* పుట్టిన, ఉత్పన్నమైన, వ్యుత్పన్న. a * word నిష్పన్నపదము. a * language ఒక భాషలోనుంచి పుట్టినభాష. అనగా ప్రాకృతము.

To Derive, dé-rive', *v.a.* తెప్పించుట, తెచ్చుకొనుట. to be derived కలుగుట, ఉద్భవించుట. what advantage did you * from this? యిందువల్ల నీకేమిలాభము కలిగింది? I derived my information fromt his book యీపుస్తకమువల్ల నాకీసమాచారము తెలిసినది. they * this word from Sanscrit యిదిసంస్కృతము లోనుంచి పుట్టిన శబ్దమంటారు. సంస్కృతతద్భవమంటారు. they derived their origin from him వీండ్లు అయనయొక్క సంతతి అంటారు. this derives its origin from fever యిది జ్వరమువల్ల కలుగుతుంది. they * their family from Pāndavas తాము పాండవులవారి వంశమందు పుట్టినవారు అంటారు, తమకు మూలపురుషులు పాండవులంటారు.

Derived, *p.* కలిగిన, ఉద్భవించిన, పుట్టిన. a word * from the Sanscrit సంస్కృతతద్భవశబ్దము.

They assert that this is * from Hindustani యిది తురకభాషలోనుంచి పుట్టినట్టు అంటారు.

To Derogate, dér'ó-gāte; *v. n.* లాఘవమౌట. గౌరవహానియౌట, అపవాదమౌట. this derogates from his dignity యిది వాడిగౌరవమునకు హాని. this marriage *d greatly from his dignity యీ పెండ్లివల్ల వాడి గౌరవమునకు హానివచ్చినది.

Derogation, dér-ó-gā'shon, *n. s.* హాని. తక్కువ. అగౌరవము. అవమానము.

Derogatory, dé-rog'a-tor-y, *adj.* హానికరమైన, తక్కువైన. అగౌరవమైన, అవమానమైన. this is * to his rank యిది అతనిపదవుకు మహాతక్కువ. this is * to them యిది వాండ్లకు అగౌరవము. అవమానము.

Dervis, der'vis, *n. s* ఫకీరు, దరువేసి.

Descant, des'cant, *n. s.* పాట. పదము, గరువు. సందర్భము.

To Descant, dé-scant', *v. a.* పాటముపాడుట. to * on వర్ణించుట, విస్తరించిచెప్పుట. he *s upon his own deformity తన అందవికారమును పూర్ణగా వర్ణిస్తాడు.

To Descend, dé-send', *v. n.* దిగుట. దిగివచ్చుట. when the rain * ed వాన వచ్చినప్పుడు. he *ed from his carriage బండి దిగినాడు. when the Pindarries *ed upon this country పెంటారివాండ్లు యీదేశముందు వచ్చిపడ్డప్పుడు. his wrath *ed upon me అయ్యకోపము నామీద వచ్చినది. to *from heaven అవతరించుట. the estate *ed to him ఆయాస్తి వాడికి వచ్చినది. we *ed from Adam మనము ఆదిమపురుషునివల్ల కలిగినాము. they * from the Pandavas వాండ్లు పాండవుల వంశములో పుట్టినవాండ్లు. to * to particulars అందున గురించిన వివరము లేసుంచే. he did not * into particulars వాడు వివరించి చెప్పలేదు.

To Descend, dé-send', *v. a.* దిగుట. he *ed the hill కొండ దిగినాడు.

Descendant, dé-send'ant, *n. s.* సంతతి, వంశస్థుడు. we are his descendants మేముఅతని వంశస్థులము.

Descent, dé-sent'. *n s.* the act of coming down దిగడము. declivity దిగుడు. descent and ascent యెగుడుదిగుడు. the * of a hill కొండయొక్క దిగుడు. offspring సంతతి. వంశము. man of pure * సత్కులప్రసూతుడు. he is one of the priestly * గురువంశములో పుట్టినవాడు. the * or appearance of a god on earth అవతారము. a man of royal * రాజవంశస్థుడు. the estate came to him by * వంశపారంపర్యముగా వచ్చిన స్థితి. or generation తరము. two *s రెండుతరాలు or invasion దవుడు. the Pindarries made a * upon this town పెంటారివాండ్లు యీవూరిమీద వచ్చిపడ్డారు.

To Describe, dé-scribe', *v. a.* వర్ణించుట, వివరించుట. to * a circle వైవారమువేసుట. చక్రము వేసుట వలయాకారముగా గీచుట.

Described, *adj.* చెప్పిన, వర్ణించిన. this is * in the Bharata యిది భారతములో వర్ణించబడ్డది.

Description, dé-scrip'shon; *n. s.* వర్ణన, వివరము. a flowing * (passage) వర్ణనాంశము. or sort తరహా, మాదిరి. cloths of every * నానావిధమైన గుడ్డలు, అన్నివిధములగుడ్డలు. a cloth of this * యీమాదిరిగుడ్డ. it is all of one * అవి అన్ని వొకటేమచ్చు. of that * అటువంటి. of this * యిటువంటి. of what * యెటువంటి. what * of wood యేతరహామాను

Descriptive, dé-scrip'tive, *adj.* వివరముగా వుండే. a * passage in poetry వర్ణనాంశము.

To Descry, dé-scry', *v. a.* దూరమునుంచి కనుక్కొనుట. from the hill they descried the ship కొండమీదనుంచి ఆవాడను కనుక్కొన్నారు, కనిపెట్టినారు.

To Desecrate, des'é-craāte, *v. a.* చెరుపుట, భ్రష్టుపరచుట. he *d the Sabbath ఆదివారమును చెరిచినాడు. అనగా ఆదివారమందు ఆచరించవలసిన నియమములు తప్పినాడు. the Musulmans *d the temple తురకలు ఆగుడిని అశుచిచేసినారు.

Desecrated, *adj.* చెరపబడ్డ, భ్రష్టమైన, అపవిత్రమైన, అశుచియైన.

Desecration, *n s.* భ్రష్టుపరచడము, భ్రష్టత్వము, భంగము.

Desert, des'ert, *n. s.* అడివి, మరుభూమి, నిర్మానుష్య ప్రదేశము, విజనప్రదేశము.

Desert, dé-zert', *n. s.* or deserving తగినది, యోగ్యతకు తగినది, శిక్ష, బహుమానము. a prince capable of distinguishing * యోగ్యత విచారించే రాజు. he met with his *s వాడికి కావలసినది అయినది, అనగా వానికి కావలసిన శిక్ష అయినది వాడికి కావలసిన బహుమానము అయినది. they rewar-

ded him according to his *s వాడి యోగ్యతకు తగిన బహుమానము చేసినారు. or *dessert* of sweetmeats fruit&c ఫలహారము. యిది ముఖ్యముగా భోజనమైన తరువాత తినే కొంచెము మిఠాయి, పండ్లు మొదలైనవి.

Desert, dez'ert, *adj* అడివిగావుండే, పాడుగావుండే. నిర్మానుష్యమైన. a * island నిర్మానుష్యమైనదీవి.

To Desert, dé-zert', *v.a.* and *n.* విడిచిపెట్టుట, చెయ్యివిడిచిపెట్టుట, పరిత్యాగ్యముచేసుట. he *ed his wife భార్యను విడిచిపెట్టినాడు. they *ed the village ఆవూరిని విడిచి పారిపోయినారు. they *ed us మమ్ముల విడిచిరి, త్యజించినారు. they *ed to us తమదండు విడిచి మాదండులో వచ్చిచేరిరి. Ten men *ed from the regiment పటాలమును విడిచి పదిమంది సిఫాయలు పారిపోయినారు.

Deserted, *adj.* పాడుగావుండే. భూపురుమవివుండే. చెయివిడిచిన. the village was * ఆవూరివారంతా పారిపోయినారు. a * temple పాడుబడి బావురుమని వుండేగుడి. * by his friends స్నేహితులచేత చెయ్యివిడువబడ్డ. a * heroine విరహిణి..

Deserter, dé-zert'ĕr, *n.s.* పారిపోయిన సిఫాయి.

Desertion, de-zer'shon. *n s.* చెయ్యివిడువడము తన పటాలాము విడిచి పారిపోవడము.

To Deserve, dé-zerve', *v.a* పాత్రుడౌట. అర్హుడౌట he was rewarded as he *d వాడికి యెట్లా జరగవలసినదో అట్లా జరిగినది. he *s well వాడు యోగ్యుడు, అర్హుడు. he *s praise వాణ్ని స్తోత్రము చేయవలసినదే. he *s more వాడికి యింకా కావలసినదే he *s death వాడు చావవలసినదే. he *s favour వానియందు అనుగ్రహము చేయవలసినదే. వాడు దయకుపాత్రుడే.

Deserved, *adj.* తగిన, అర్హమైన, యోగ్యమైన, పాత్రమైన. punishment తగినశిక్ష.

Deservedly, *adv.* తగినట్టుగా, యోగ్యతానుసారముగా.

Deserving, *n s* యోగ్యత according to his * అతని యోగ్యతకు తగినట్టుగా.

Deserving, *adj* యోగ్యుడైన, పాత్రుడైన. a very * man యోగ్యుడు, సత్పాత్రుడు.

Deshabille, (French langauge) పాదాలట్టలు, In * కట్టుబట్టతో, అధికశృంగారము లేకుండా, అనగా యింట్లో యేప్రకారముగా వుంటారో ఆప్రకారముగా మున్ను, పెద్దల యెదటికి రాకుండావుండేటప్పుడు యెట్లా వుంటారో అట్లాగు. when I saw him he was * నేను వాణ్ని చూచేటప్పుడు మంచిబట్టలు తొడుక్కోలేదు.

Desideratum, *n.s.* ఘటించనిది, బాగా పరిశోధించి నిర్ధారణ చేయబడనిది, అందరున్ను కోరతగ్గది, అందరికిన్ని అపేక్షితమైనది, అరుదైనది, దుర్ఘటముగా వుండేటిది. a sure medicine against cholera is a * వాంతిభ్రాంతికి మందు దుర్ఘటముగా వున్నది, తగినమందు యేర్పాటుకాలేదు.

To Design, dé-sīn', *v.a.* ఉద్దేశించుట, యత్నముచేసుట. ప్రయత్నముచేసుట, నిశ్చయించుట he *ed a picture వొకపఠము వ్రాయవలెనని రేఖలు యేర్పచుకొన్నా. he *ed the house but his son built it వాడు యిల్లు కట్టవలెనని మొదట యత్నముచేసినాడు వాని కొడుకు కట్టినాడు. he designed going పోవలెనని తలచినాడు. Do you * returning మళ్లీ పోతావా. మళ్లీపోవలెనని వున్నావా.

Design, dé-sin', *n.s.* ఉద్దేశము, యత్నము, యోచన, ఆలోచన. he did it by * వాడు దాన్ని బుద్ధిపూర్వకముగా చేసినాడు. వాడు దాన్ని కావలెనని చేసినాడు.he did it without * పూరికె చేసినాడు, they formed a * upon his life వాణ్ని చెరపవలెనని యోచించిరి. evil * దుర్బుద్ధి, దురాలోచన.

To Designate, dé-sig'nāte, *v.a.* పేరుబెట్టుట.

Designated, *adj.* పేరుగల. gifts to a bride are *d Madhuparkamu పెండ్లికుమార్తెకు యిచ్చే చీరెను మధుపర్కమని అంటారు.

Designation, des-ig- nā'shon, *n.s.* పేరు, నామధేయము, సంజ్ఞ.

Designative, *adj.* పేరుగావుండే, గురుతుగావుండే. the marks on the forehead are * of their respective sects నొసట వుండే గురుతులు ఆయామతములకు చిహ్నములుగా వున్నవి.

Designed, *adj.* తలచబడిన, యోచించబడిన, నియమించబడిన. this was a * insult యిది కావలెనని చేసిన అవమానము, పరిభవము.

Designedly, dé-sin'ed-ly, *adv.* బుద్ధిపూర్వకముగా, ఆలోచనపూర్వకముగా కావలెనని. he did it * వాడు దాన్ని కావలెనని చేసినాడు. he did not do it * పూరికెచేసినాడు.

Designer, dé-sin'ĕr, *n s.* యోచించేవాడు, మొదట యేర్పాటుచేసేవాడు. he painted the picture

but his father was the * ఆ వంశానికి వీడు వర్ణము పెట్టినాడు అయితే మొదటి ఆకారము యేర్పరచినవాడు వీడితండ్రి.

Designing, dé-sin'ing, *adj* కపటియైన, కుత్సితము గల.

Desirable, de-sir'a-ble, *adj*. కోరతగ్గ తగిన, మనోహరమైన. a * house మంచియిల్లు. a *horse దివ్యమైనగుఱ్ఱము. It is * that you should do this నీవు యిట్లా చేయవలసినది. it is not * that you should do so చేయరాదు, చేయకూడదు.

Desirableness, *n.s.* కోరతగినది, వాంఛితవస్తుము. this shews the * of a reconciliation యిందువల్ల సమాధానము కోరతగ్గదిగా తోస్తున్నది.

Desire, dèsire', *n.s.* కోరిక, యిచ్ఛ, వాంఛ, ఆశ, ఆజ్ఞ. God granted their * దేవుడు వాండ్ల కోరిక కను తీరచేర్చినాడు. Desires or carnal desires కామము, మోహము.

To Desire, dè-sire', *v.a.* to wish, to long for, to covet కోరుట, యిచ్ఛయించుట, ఆశించుట. I * no more నాకు కావలసినది యింకేమి. what do you * నీ కేమి కావలె, నీవు కోరేది యేమి. to express wishes అభీష్టమును తెలియచేసుట. to ask అడుగుట. he *d me to go there నన్ను అక్కడికి పొమ్మన్నాడు. to entreat or request అడుక్కొనుట. he *d this of God దీన్ని దేవుణ్ని అడుక్కొన్నాడు.

Desired, *adj* కోరిన, ఆశించిన కావలసిన. this is the * effect కోరినది యిదే

Desirous, dè-sir'us, *adj*. కోరికగల, అపేక్షగల. they were * to see him వాణ్ని చూడవలె నని ఆశగా వుండినారు.

To Desist, dè-sist' *or* de-sist', *v.n.* మానుకొనుట, చాలించుట, వదులుట, విడుచుట. If you won't * you will be ruined మానకపోతే చెడిపోతావు. they *ed from speaking వాండ్లు మాట్లాడడము నిలిపినారు. when he *ed from eating they brought water వాడు తినడము నిలిపేటప్పటికి వాండ్లు నీళ్లు తీసుకొని వచ్చినారు.

Desk, desk, *n.s.* మేజువాలుబల్ల, మేజువాలుపెట్టె, అనగా వ్రాయడానకైనా చదవడానకైనా వుండే బల్ల. A writing * వ్రాసేబల్ల, వ్రాసేపెట్టె. he is always at the * వాడు యెప్పుడు వ్రాస్తూ చదువుతూ వుంటాడు.

To Desolate, des'ó-late, *v.a.* పాడుచేసుట, నిర్మానుష్యముచేసుట.

Desolate, des'ó-làte, *adj*. పాడైన, నిర్మానుష్యమైన. a * widow దిక్కులేనివితంతు.

Desolated, *adj*. పాడుచేయబడ్డ, నిర్మానుష్యము చేయబడ్డ. the town was * by famine కరువుచేత ఆ పట్టణము పాడైపోయినది.

Desolation, des-ó-là'shon, *n.s.* పాడు, దిక్కుమాలినస్థితి, సంహారము. a scene of * నిర్మానుష్య ప్రదేశము.

Despair, de-spàr', *n.s.* నిరాశ, దిక్కులేనిది.

To Despair, dè-spàr'. *v.n.* నిరాశచేసుకొనుట, ఆశ విడుచుట. his life is *ed of యితను వాడు బ్రతుకుతాడనే ఆశలేదు.

Despairingly, *adv*. నిరాశగా.

To Despatch, dè-spatch'. *v.a.* కాచేయుట, జాగ్రత చేయుట. or to send పంపుట, రవానాచేయుట, సాగించుట. or to do quickly త్వరగాచేయుట or to eat తినివేయుట. or to drink తాగుట. or to kill చంపుట.

Despatch, dè-spatch' *n.s.* త్వర, జాగ్రత. are the goods ready for * పంపడమునకు సామాన్లు సిద్ధముగా వున్నవా. or letter జాబు, ఉత్తరము, యీశబ్దములు. dispatch అని కొందరు వ్రాస్తారు.

Desperado, des-pe-rà'dò, *n.s.* ధూర్తుడు, ప్రాణానికి తెగించేదొంగ.

Desperate, des'pi-ràte, *adj*. ఆశలేని, అసాధ్యమైన, సాహసముగల. a * man అన్నిటికి తెగించినవాడు, సాహసుడు. his case is * వానికి ఆశలేదు, వాడు చెడిపోతున్నాడు. * debts చచ్చుబాకీలు, రాని అప్పులు. a * rouge పెద్దదొంగ. a * thief ప్రాణానికి తెగించినదొంగ. a * drunkard పెద్దతాగుబోతు. a * illness తీరనివ్యాధి. Vulgarly it means violent. Thus he made a * thrust at me నన్ను పెద్దపోటు పొడిచినాడు. they started in * pursuit of him ప్రాణానికి తెగించి వాని వెంటబడ్డారు

Desperately, des'pè-ràte-ly, *adv*. violently నిరాశగా, పెద్ద, మహా, మిక్కిలి, అతి. In a vulgar use. * hungry పెడుఆకలిగల. it is * hot పెద్ద కాకగా వున్నది.

Desperateness, *n.s.* నిరాశగా వుండేస్థితి. from the * of their circumstances వాండ్లసంగతిని గురించి నిరాశగా వుండేటందువల్ల.

Desperation, des-pe-rā'shon, *n.s.* నిరాశ, నిస్పృహ, సాహసము. he was in a state of * వాడు నిరాశగా వుండినాడు. ప్రాణానికి తెగించి వుండినాడు.

Despicable, des'pi-cable, *adj.* హేయమైన, తుచ్ఛమైన, అయోగ్యమైన. a * fellow పాపిష్ఠివాడు.

Despicable, *adv.* అతినీచముగా.

To Despise, de-spīze', *v.a.* అలక్ష్యముచేసుట, నిర్లక్ష్యముచేసుట, అగుపడ్డ చేసుట. he whom all * వూరురోసినవాడు. he *d the difficulty కష్టాన్ని లక్ష్యపెట్టలేదు.

Despised, *adj.* అలక్ష్యముచేయబడ్డ, రోసుబడినట్టి నీచమైన, తుచ్ఛమైన, హేయమైన. he that is * (Prov. XII. 9.) సామాన్యుడు. D†. ఊరురోశిన వాడు.

Despiser, *n.s.* అలక్ష్యము చేసేవాడు. In Acts XIII. 41 అవజ్ఞాకారి. A†.

Despite, de-spite', *n.s.* అలక్ష్యము, విరుద్ధము. in * of విరుద్ధముగా, వ్యతిరిక్తముగా. he did it in * of orders ఆజ్ఞకు విరోధముగా చేసినాడు. in * of the rain వర్షమైనప్పటికిన్ని. they did it in * of me నేనుయేమిచెప్పినా వినకుండా జరిగించినారు.

Despiteful, de-spiteful, *adj.* క్రూరమైన.

Despitefully, *adv.* క్రూరముగా, అవమానముగా, A†.

To Despoil, de-spoil', *v.a.* కొల్లపెట్టుట, దోచుకొనుట. they *ed him of his goods వాడిసొమ్మును దోచుకొన్నారు.

Despoiled, *adj.* దోచుకోబడ్డ.

Despoliation, కొల్ల, దోపిడి.

To Despond, de-spond', *v.n.* నిరాశగా వుండుట.

Despondency, de-spond'en-cy, *n.s.* నిరాశ.

Desponding, *adj.* నిరాశగా వుండే

Despot, des'pot, *n.s.* ఏకఛత్రాధిపతి. నిరంకుశప్రభు, దౌర్జన్యముచేసేవాడు. In office he is a perfect * వుద్యోగములో పెద్దపులిగా వున్నాడు.

Despotic, de-spot'ic, *adj.* యెదురులేని, నిరంకుశమైన. a * monarch నిరంకుశప్రభువు. * power నిరంకుశప్రభుత్వము, నిరంకుశాధికారము.

Despotism, des'po-tism, *n.s.* నిరంకుశప్రభుత్వము, తన కెదురులేదని దౌర్జన్యముగా చేసే ప్రభుత్వము. a moderate * దౌర్జన్యము లేని దొరతనము.

Dessert, dez-zert', *n.s.* మాంసభోజనానంతరము నందు తినేపండ్లు ఫలహారంమొదలైనవి. a * spoon నడితరముగరిటె, చిన్నగరిటె. a * spoonful గరిటెడు.

Destination, des-ti-nā'shon, *n.s.* ఉద్దేశము, ఉద్దేశించినస్థలము, పోయిచేరవలసినస్థలము. on arrival at his * వాడు వుద్దేశించిన స్థలానికిపోయి చేరగానే. do you know his *? వాడు యెక్కడికి పోతున్నాడో నీకు తెలుసునా.

To Destine, des'tine, *v.a.* ఉద్దేశించుట, విధించుట, నియమించుట, నిర్ణయించుట, యేర్పరచుట. he *d his daughter to me తన కూతురిని నాకు యివ్వవలెనని నిశ్చయించినాడు.

Destined, *adj.* ఉద్దేశించబడ్డ, నిర్ణయించిన, నియమించబడ్డ, యేర్పరచబడ్డ.

Destiny, des'ti-ny, *n.s.* విధి, ప్రాప్తి, భాగ్యము, అదృష్టము. by * విధివశముగా. hard * గ్రహచారము, దౌర్భాగ్యము. future * ముందరిగతి.

Destitute, des'ti-tute, లేని, దిక్కులేని. she was left * అది దిక్కులేనిదైనది. this is * of reason దీనికి న్యాయము లేదు. * of cause నిర్హేతుకమైన. * of food అన్నానికులేని. * of strength బలహీనమైన. the * లేనివాండ్లు, దరిద్రులు, నిరాధరవుగా వుండేవాండ్లు.

Destitution, des-ti-tū'shon, *n.s.* లేమిడి, దిక్కుమాలినస్థితి దరిద్రత.

To Destroy, de-stroy', *v.a.* నాశనము చేసుట, ధ్వంసము చేసుట, హానము చేసుట, పాడు చేసుట, చెరుపుట, చెడగొట్టుట, సంహరించుట, చంపుట. he *ed the child బిడ్డను చంపినాడు. rats * books యెలుకలు పుస్తకములను కొట్టివేస్తవి. పాడుచేస్తవి. he *ed the letter జాబును చించివేసినాడు. he *ed his eyes by reading చదివి కండ్లను పోగొట్టుకొన్నాడు. he *ed my hopes నాయాశలు చెరిపినాడు, నానోట్లో మన్నువేసినాడు. to * a poison విరచుట. a charm used to * the effects of poison విషమును దించే మంత్రము. he *ed himself హత్య చేసుకొని వచ్చినాడు, తనకు తానే చెడ్డాడు.

Destroyed, *adj.* నాశముచేసిన, ధ్వంసముచేసిన, చెడిన, పగలగొట్టిన, చంపిన, పాడైన. his eyes were *by reading చదవడముచేత వాడికండ్లు అవిసిపోయినవి.

Destroyer, *n.s.* నాశనముచేసేవాడు, ధ్వంసముచేసే వాడు, చెరిపేవాడు, సంహారించేవాడు. a self-* ఆత్మఘాతకుడు.

Destroying, *adj.* పాడుచేసే, నాశనముచేసే, ధ్వంసము చేసే.

Destruction, dé-struc'shon, *n.s.* నాశనము, ధ్వంసము, సంహారము. after the * of the town ఆ పట్టణము నాశనమైన తరువాత. are you rushing upon * నీకు పొయ్యేకాలము వచ్చినదా. self-* ఆత్మఘాతకము.

Destructive, dé-struc'tive, *adj.* నాశనముచేసే, ధ్వంసముచేసే, పాడుచేసే, సంహారకమైన. drunkenness is * of the health తాగడము శరీరమునకు చెరుపు, చేటు, తాగడముచేత వొళ్లుచెడిపోతున్నది.

Destructiveness, *n.s* సంహారకత్వము, సంహారకశక్తి.

Desuetude, des'ûe-tûde, *n.s.* వాడుకతప్పిపోవడము. such marriages have fallen into * అటువంటి పెండ్లిండ్లు యిప్పుడు జరగడము లేదు. ఆ వాడుకతప్పినది.

Desultorily, *adv.* నిలకడలేక. అప్పటప్పటికి. he reads * మనసువచ్చినప్పుడు చదువుతాడు, వొకవాటికిచదువుతాడు.

Desultory, des'ul-tor-y, *adj.* నిలకడలేని, నియము ములేని, అనిశ్చితమైన. * study is unprofitable నిలకడలేనిచదువువిఫలము. a * student నిలకడలేక చదివేవాడు, వొకవాటికిచదివి వొకవాటికి చదవని వాడు.

To Detach, dé-tach', *v.a.* to separate ప్రత్యేకపరచుట, విడతీయుట, వేరుచేయుట. to * troops దండులో వొకతుకుడినిపంపుట. he *ed himself from the world లోకమును త్యజించినాడు. సన్యసించినాడు, విరక్తుడైనాడు.

Detached, *adj.* ప్రత్యేకముగావుండే, విడదీసిపంపిన, చెదిరిన. this house had two * rooms యీయింటితో చేరిన రెండుగుమ్మములు ప్రత్యేకముగా వున్నవి. my house is * from the village నా యిల్లువూరికి ప్రత్యేకముగావున్నది. detached stones చెదిరినరాళ్లు.

Detachment, dé-tach'ment. *n.s.* A part of a regiment పటాలములోనుంచి చీలదీసి పంపబడ్డకొందరు, తుకుడి. the * arrived last night నిన్నరాత్రివొక తుకిడిసిఫాయలు వచ్చిచేరినారు.

To Detail, dé-tãl', *v.a.* వివరించుట, వివరముగా చెప్పుట, సవిస్తారముగా చెప్పుట. he *ed some troops కొందరు సిఫాయలను పంపినాడు.

Detail, dé-tãl', *n.s.* వివరము, విశదము, వయనము, of a feast &c. కలాపము. in * or particularly వివరముగా, విశదముగా, సవిస్తారముగా. in * or one after another క్రమమున, క్రమక్రమంబున. The details of a regiment జనులు.

Detailed, *adj.* వివరించిన, వివరమైన. the troops were * పటాలములో పేర్లపట్టి చదివినారు.

To Detain, dé-tãn', *v.a.* నిలుపుకొనుట, పట్టుకొనుట, వుంచుకొనుట, ఆటంకము చేయుట. business *ed me పనివల్ల రాకపోయినాను. I was *ed by the rain నాకువాన అభ్యంతరమైనది.

Detainer, *n.s.* అప్పులవాణ్ని కైదులో నుంచివిడవకుండా నిలపవలెనని వ్రాసుకొనేమనవి. I lodged my * కైదులోనుంచి విడవవద్దని అర్జి యిచ్చినాను.

To Detect, dé-tect', *v.a.* కనుక్కొనుట, కనిపెట్టుట. he *ed the theft ఆ దొంగతనాన్ని కనుక్కొన్నాడు. I *ed him in this యిందులోవాడు చేసిన మోసమును కనుక్కొన్నాడు. it was detected అదిబయటపడ్డది.

Detection, dé-tec'shon, *n.s.* బయలుపడడము, తెలిసిపోవడము. after his * వాడిదొంగతనము బయటపడ్డతరువాత.

Detention, dé-ten'shon, *n.s.* ఆటంకము, అభ్యంతరము. the cause of my * was నేనురాకపోయిన హేతువదేమంటే, నేనునిలిచినందుకు హేతువదేమంటే. he passed ten years in * పదియేండ్లు కైదులో వుండినాడు. on account of the * of the letter జాబు ఆటంకమైనందున.

To Deter, dé-ter', *v.a.* భయపెట్టుట. this *red him యిందుచేతవాడుభయపడ్డాడు. I wished to buy the horse but the price *red me. ఆగుర్రాన్ని కొనుక్కోవలెనని వుంటిని గాని దానివెలచూస్తే భయమైనది.

Detergent, dé-ter'ent, *adj.* శుభ్రముచేసే, శుద్ధిచేసే. soap is * సబ్బుచేత మురికిపోతున్నది, సబ్బుమురికినిపోగొట్టేటిది.

To Deteriorate, *v. a.* చెరుపుట, దిగుదుచేయుట. they *d the language ఆభాషవాండ్లనోట్లోపడి చెడ్డది.

To Deteriorate, *v.n.* చెడుట, దిగజారుట. their customs have *d వారియొక్క మర్యాదలు కొంచెము చెడిపోయినవి.

Deteriorated, *adj.* చెడిన, భ్రష్టమైన, తక్కువైపోయిన, దిగుదైపోయిన, his health is * వాడికి ఆరోగ్యము యిప్పుడు తక్కువైనది.

Deterioration, dé-té-ri-ó-rā'shon, *n.s.* తక్కువకావడము, దిగుడు. on account of the * of the language భాషకొంచెము అభాసమైపోయినదిగనుక.

Determinable, dé-ter'min-able, *adj.* నిశ్చయించకూడిన, నిర్ధారణచేయకూడిన, నిర్ణయించకూడిన. this is * by comparing the dates తేదులను సరిపెట్టిచూడడము చేత దీన్ని నిర్ధారణచేయవచ్చును.

Determinate, dé-ter'min-āte, *adj.* నిశ్చయించబడ్డ, నిర్ధారణచేయబడ్డ, నిర్ణయించబడ్డ, తేరినదైన.

Determinately, dé-ter'min-āte-ly, *adv.* నిశ్చయముగా, నిర్ధారణగా, స్థిరముగా, దృఢముగా.

Determination, dé-termi-nā'shon, *n.s.* or bravery ధైర్యము. a man of * భయములేనివాడు. ధైర్యశాలి. settlement నిశ్చయము, నిర్ణయము, నిష్కర్ష, తీర్పు. యేర్పాటు. having arrived at this * యిట్లా నిశ్చయించినందున. they have acquainted me with their * వారి నిశ్చయమును నాకు తెలియచేసినారు. at last they came to this * తుదకు యిట్లా నిశ్చయించినారు. a * of blood to the head నెత్తురుతలకెక్కడము, వొకతరహా కాకిసోమాల.

To Determine, dé-ter'mine, *v. n.* and *v. a.* నిశ్చయించుట. నిర్ధారణచేసుట నిర్ణయించుట, తీర్చుట, తీర్పుచేసుట. how have you *d నీవు యెట్లా నిశ్చయించినావు. Unable to * how to write the passage I omitted it ఆ వాక్యము యెట్లా వ్రాయవలెనో పాలుపోకవిడిచి పెట్టినాను. this *s nothing యిందువల్ల వొకటీ తీరదు. he *d to go పోవలెనని నిశ్చయించినాడు. this *d him to go దీనివల్ల వాడికి పోవలెననే నిశ్చయము కలిగినది. he *d on going పొయ్యేటందుకు నిశ్చయించినాడు.

Determined, *adj.* నిశ్చయించిన. he is * upon this యిట్లా నిశ్చయించుకొన్నాడు. being * on injustice అన్యాయమునకు ఆలయమై. Resolute or brave ధీరుడైన, వీరుడైన, ఉద్యుక్తుడైన. he has a very * look వాడిముఖము చూస్తే ధైర్యముగా వుండేటట్టువున్నది.

Deterred, *adj.* భయపడ్డ. they were * from coming వాండ్లు రావడానకు భయపడ్డారు. he was * by this from going యిందుచేత పోవడానకు భయపడి మానుకొన్నాడు. I was * ఝుడిస్తిని do not be * భయపడవద్దు.

To Detest, dé-test', *v.a.* అసహించుట, రోసుట I * it అదినాకుగిట్టదు. she *s them దానికి వాండ్లు గిట్టరు. I * this horse నేను యీగుర్రము ముఖము చూడను.

Detestable, dé-test'a-ble, *adj.* అసహ్యమైన, హేయమైన, గిట్టని, సహించకూడని. a * act అతిపాపిష్ఠి పని. a * knife పాడుకత్తి, పనికిమాలినకత్తి, a * smell పాడువాసన, కెట్టవాసన.

Detestably, dé-test'a-bly, *adv.* అసహ్యముగా. it is * hot to-day నేడుయేమి పాడుయెండగావున్నది.

Detestation, det-es-tā'shon, *n.s.* అసహ్యము. గిట్టమి, ప... they hold him in * వాడియందువీరికి చెడు అసహ్యము from their * of wine వాండ్లకు సారాయిగిట్టమిగనుక. he held them in * వాండ్లమీద వాడికిపగ, వాండ్ల మాటంటే వాడికి తల చీదర.

Detested, *adj.* అసహ్యమైన, గిట్టని, అతిపాపిష్ఠి. books of this * kind యీ పాపిష్ఠి తరహాపుస్తకములు.

To Dethrone, dé-thrōne' *v a.* ఛత్రభంగముచేసుట సింహాసన త్యాగము చేయించుట. సింహాసనమునకు అర్హుడు కాడనితోసివేసుట రాజ్యభ్రష్టుణ్ని గా చేసుట. they *d him అతనికి ప్రభుత్వము లేకుండాచేసినారు.

Dethroned, *adj* రాజ్యభ్రష్టుడైన, రాజ్యమును కోలుపుచ్చుకొన్న, ప్రభుత్వము పోగొట్టబడ్డ, సింహాసన భ్రష్టుడైన.

Dethronement, *n.s.* సింహాసనభ్రష్టత, రాజ్యమును కోలుపుచ్చుకోవడము. After his * వాడు రాజ్యమును కోలుపుచ్చుకొన్న తరువాత.

To Detonate, *v.n.* ఉరుమువలెధ్వనించుట, ఢంఢం గుండె మ్రోసుట. పటీలుమనుట, ఢమీలుమనుట. like crackers పటాసులవలె పటీలుమని ధ్వనించుట.

Detonation, dĕt-ó-nā'shon, *n.s.* పటీలుమనడము, ఢమీలుమనడము.

Detonator, *n.s.* a sort of pistol or gun ఒకతరహా తుపాకి, ఒకతరహా పిస్తోలు. చెకిముకిరాయి లేకుండా గంధకము కలిపిచేసిన యిరవమొలతగిలి నిప్పుపడి కాలే తుపాకి.

To Detract, dé-tract', *v n.* హానిచేసుట, తక్కువచేసుట, నిందకట్టుట, దూరుచేసుట, గేలిచేసుట,

చాడిచెప్పుట. this * s from his merit యిది వాడి యోగ్యతకు హానిచేస్తున్నది. why should you * from his merit వాడియోగ్యతను గురించి తక్కువగా యేలమాట్లాడుతావు.

Detraction, dé-trac'shon *n.s.* చాడి. కొండెము, నింద, అపనింద, అపవాదము.

Detractor, *n.s.* తక్కువగా మాట్లాడేవాడు, దూరుచేసేవాడు. చాడిచెప్పేవాడు.

Detractory, dé-trac'tor-y, *adj.* హానిచేసే. తక్కువైన అపనిందగా వుండే. అపదూరైన, అపవాదమైన. * language తక్కువమాటలు. దూషణ.

Detriment, det'ri-ment, *n.s.* హాని, తక్కువ.లోపము, నష్టము. without * నిరాయాసముగా. if you can do it without * to your health నీ దేహారోగ్యమునకు లోపము లేకుండాచేయకలిగితే.

Detrimental, det-ri-ment'al, *adj.* హానియైన. తెరువైన, బాధకమైన.

Deuce, dūce, *n.s.* దుగ. the * రాక్షసుడు. యిది తిట్లలోవచ్చేమాట. what the * is this? యిదియేమి యేమప్పు. యిదితిట్టుమాట. అర్థరానిది.

Deuse, *n.s.* See Deuce.

Deuteronomy, *n.s.* బైబిలులో అయిదో కాండపేరు. అయిదోఆగమము. E†. ద్వితీయ వివాదము. D†.

Devastation, dev-as-tā'shon, *n.s.* పాడు, నాశనము. ధ్వంసము. The cholera has made a terrible * వాంతిభ్రాంతిచేతనిండా ప్రజాక్షయమైనది.

To Devastate, *v.a.* పాడుచేసుట. నాశనముచేసుట.

To develope, dé-vel'ópe, *a v.* తెరచిచూపుట, మర్మము నుబయటపెట్టుట. తెలియచేయుట. education * d his talent అతని శక్తిచదువులో బయటపడ్డది. time * s the truth నిజము నిలకడమీద తెలుస్తుంది. Madness * d itself పిచ్చి బయటపడ్డది.

Developed, *adj.* బయటపడ్డ, తెలిసిన. after the flower was * ఆపుష్పము వికసించిన తరువాత.

Developement, *n s.* బయటపెట్టడము, ప్రసిద్ధము. after the * of the flower పుష్పము వికసించిన తరువాత. after the * of the plot ఆ కుట్రబయటపడ్డతరువాత.

To Deviate, dē'vi-āte, తప్పుట. ఉల్లంఘనముచేసుట. not * from this order యీ ఆజ్ఞను తప్పరాదు. this * s from the rule యిది సూత్రభంగము. he * ed from the truth సత్యముతప్పినాడు, అబద్ధమాడినాడు.

Deviation, de-viā'shon, *n.s* తప్పు. భేదము. వ్యత్యాసము, వ్యతిరేకము, ఉల్లంఘనము. this is a deviation from the rule యిదిసూత్రమునకు భంగము, వ్యతిరేకము. a * from rectitude న్యాయము తప్పడము. అన్యాయము. * from regimen అపథ్యము. without * వ్యత్యాసము లేకుండా.

Device, dé-vīce', *n.s.* యుక్తి, ఉపాయము,తంత్రము. A sign or ensign బిరుదు, చిహ్నము, ధ్వజము. the lion is the * of the English ఇంగ్లీషు వారు సింహధ్వజము కలవారు. or flourish in writing చిత్రముగావ్రాసిన అక్షరములు. వేడుకకుచేసి పెట్టే ఆకారము. the wall has a carved * of an elephant's head fixed in it for the passage of the water నీళ్ళుపడడానకై చిత్రముగా యేనుగ ముఖమును గోడలోపొదిగివున్నది.

Devil, devl, *n.s.* సైతాను A†B†K†. పిశాచము. F†G†P†. he cast out the *from them వాండ్లకు పట్టిన దయ్యమును లోలివిడిపించినాడు. he did this at the instigation of the * సైతాను యొక్క ప్రేరేపణచేత యిట్లాచేసినాడు. the wizard sent * s into him ఆ దయ్యాలలోకు వాడికి భూతము పెట్టినాడు. they possessed him with a * వాండ్లకు పంపుచేసినారు. they say he has a * వాడికి దయ్యము పట్టినదంటారు. * worship భేతాళపూజ. In mythology a genie or giant రాక్షసుడు. thus the * s bridge, the * s wall &c. merely denote Gigantic. Mountaineers or highlanders were styled giants, that is, * s or demons; such were the rāxasas against whom Rama warred. In the Journal of the Roy: As. Socy. No. X. p. 265, Dr. Stephenson shews that "In the proper English sense "of the word, no such being as a * is known "among the Hindus. The idea of an angelick "being, fallen from its pristine holiness and "glory, and now possessed of malicious qualities "is a Jewish and Christian (and "Mahometan) idea, and in this sense no Hindus worship devils." —A sprite or demon దయ్యము, భూతము మొదలైనవి a word of scorn పోరంబోకు, పోకిరి మొదలైనవి. printer's * s అచ్చువేసే పనివాండ్లు. they played the * with these accounts వాండ్లు యీ లెక్కలను తల్లక్రిందులు చేసినారు, గందర

గోళముచేసినారు. *Note*: the name శైతాను used by A†B†K† is the Musulman pronunciation of *Satan*. The word పిశాచము usually means a ghost.

Devilish, devl'ish, *adj*. పాపిష్ఠి, చెడ్డ. "Excessive, in a ludicrous sense" (Johnson) బహు, అతిశయమైన. Devilishly, *adv*. పాడుగా, అతి. * hot పాడుకాక, యిదిపాపిష్ఠిమాట అనరానిది.

Devilled, *adj*. peppered and grilled కాల్చిన, కబాబు చేసిన.

Devilry, *n.s.* కొంటెచేష్టలు.

Devious, dē'vi-us, *adj*. దారితెలియని, దోవదొరికలేని, పెడదారిగావుండే, చిక్కుగావుండే. he pursued a * course వాడి దంతా తప్పునడక.

To Devise, dē-vīze', *v.a.* to contrive యుక్తిచేసుట కల్పించుట, పన్నుట. to bequeath or to bestow by will మరణశాసన పూర్వకముగా యిచ్చుట

Devise, devīze', *n.s.* or bequeath. మరణశాసన పూర్వకముగా యిచ్చినది.

Devised, *adj*. దత్తమైన, యివ్వబడ్డ, అనగా మరణశాసన పూర్వకముగా యివ్వబడ్డ. or contrived పన్నిన, కుదిర్చిన.

Devisee, *n.s.* కర్త, స్వతంత్రుడు. అనగా మరణశాసన పూర్వకముగా యేర్పడ్డకర్త.

Devoid, dē-vôid', *adj*. లేని, విహీనమైన, దూరమైన. * of advantage నిష్ఫలమైన, అప్రయోజకమైన. * of a reason or cause నిరహేతుకమైన, నిర్నిమిత్తమైన. brutes are * of reason మృగములు వివేకశూన్యములైనవి, మృగములు నోరుయెండనవి. * of shame సిగ్గుమాలిన, సిగ్గులేని.

Devoirs, *n.s.* మర్యాద, పెద్దలవద్దనడుచుకోవలసిన మర్యాద. he paid his * to the governor గవనరు దర్శనానకుపోయినాడు.

To Devolve, dē-volve', *v.n.* వచ్చుట, నిర్వహించవలసి వచ్చుట. the estate * d to them ఆయాస్తి వాండ్లకు వచ్చినది. In the absence of king the government * d on the minister రాజులేనప్పుడు ఆ ప్రభుత్వమును మంత్రి నిర్వాయించవలసి వచ్చినది. these duties * d upon me ఆ పనులునేను చేయవలసి వచ్చినది. It * s upon you to explain this యిందుకు సమాధానము చెప్పవలసిన భారము మీది.

To Devote, dē-vōte', *v. a.* సొప్పగించుట, అర్పించుట, సమర్పించుట, వినియోగపరచుట, మీదుకట్టుట, నియమించుట, he * d his son to the army కొడుకును దండువుద్యోగానికని నియమించినాడు. he * d his estate to the poor వాడి ఆస్తిని బీదలపాలు చేసినాడు. he * d his nights to study వాడు రాత్రిళ్లు చదువేగతిగా వుండినాడు. he * d himself to her వాడికి దానిమీదనే ధ్యానము, దాని మీదనే లోకము. they * d their talents to acquiring science తమ యావత్తు శక్తినిన్ని శాస్త్రాభ్యాసములోనే వినియోగపరచినారు.

Devoted, *adj*. అర్పించబడ్డ, సమర్పించబడ్డ, వినియోగపరచబడ్డ, మీదుకట్టిన, నియమించబడ్డ. this money was * to their maintenance యీ ద్రవ్యము వాండ్లకు అన్నానికని నియమించబడ్డది. * to religion మతమందు అభినివేశము అవాడు. a poor * wretch దిక్కుమాలిన పక్షి. a * friend పరమస్నేహితుడు. a * man పరమభక్తుడు, విరక్తుడు.

Devotedly, *adv*. అతిభక్తిగా, శ్రద్ధగా.

Devotedness, *n. s* అభినివేశము భక్తి, శ్రద్ధ.

Devotee, dev-ō-tēe', *n.s.* భక్తుడు, దాసుడు, సన్యాసి, తపసి.

Devotion, dē-vō'shon, *n. s.* భక్తి, శ్రద్ధ. from the * of this money to this purpose ఆ సొకలకు యీపనికని యెత్తిపెట్టబడ్డందున, దీనికని నియమించబడ్డందున. from the * of his talents to this business వాడి ప్రజ్ఞ అంతా యీపనియందే వినియోగపరచినందున. She is entirely at his * ఆమె అతని స్వాధీనములోవున్నది, అతను యెట్లా ఆడిస్తే అట్లాఆడుతుంది. Devotions, *plu*. పూజ, జపము, ప్రార్థన. he was at his * s వాడుపూజలో వుండినాడు.

Devotional. dē-vō'shon-al, *adj*. పూజాసంబంధమైన, భక్తిసంబంధమైన

To Devour, dē-vour', *v. a.* కబళించుట, కబళీకరించుట, నోట్లోవేసుకొనుట, తినివేసుట, పాడుచేసుట, నాశనముచేసుట, ధ్వంసముచేసుట. fire * ed the forest అగ్ని అడివిని పాడుచేసినది.

Devoured, *adj* కబళీకరించబడ్డ, నోట్లోవేసుకోబడ్డ తినివేయబడ్డ, పాడైన, నాశనమైన, ధ్వంసమైన, హతమైన. * with care చింతాక్రాంతుడైన. * with grief దుఃఖాక్రాంతుడైన.

Devourer, *n. s.* భక్షకుడు, నోట్లోవేసుకొనేవాడు.

Devouring, *adj*. పాడుచేసే, హతముచేసే, ధ్వంసము చేసే. a * flame దావాగ్ని, కార్చిచ్చు. the house

To Disfranchise, dis-fran'chize, *v. a.* అధికారము తోసివేసుట, యిది వక గ్రామమును గురించినమాట; అనగా Parliament కు మెంబరును నియమించి పంపే అధికారము లేకుండా తోసివేయుట.

Disfranchised, *adj.* అధికారము తోసివేయబడ్డ. See To Disfranchise.

To Disgorge, dis-gôrge', *v.a.* కక్కుట, వెళ్లకక్కుట. they forced him to * the money వాడిదగ్గిర అరూకలను కక్కించినారు.

Disgorged, *adj.* కక్కించిన.

Disgrace, dis-grāce', *n. s.* అవమానము, అగౌరవము, అపనింద.

To Disgrace, dis-grāce', అవమానము చేసుట. this conduct *s him యిట్లాచేసుటచేత వాడికి అవమానము వస్తుంది.

Disgraced, *adj.* అవమానపడ్డ. this book is * with many errors యీగ్రంధములోవుండే అబద్ధాలచేత దానియొక్క గౌరవము చెడిపోతున్నది.

Disgraceful, dis-grāce'fŭl, *adj.* అవమానమైన, సిగ్గుపొయ్యే, దుష్ట, పోకిరి. * conduct దుర్నడత. * language దుష్టమాటలు, పోకిరిమాటలు.

Disgracefully, dis-grāce'fŭl-ly, *adv.* అవమానముగా, తలవంపుగా. this boy is * ignorant యీ పిల్లకాయ యొక్క మూఢత్వమును చెప్పుకొంటే సిగ్గుపోను.

To disguise, dis-gize', *or* dis-gyize', *v. a.* వేషము వేసుకొనుట, మారువేషము వేసుకొనుట, మరుగు చేసుట. he *d himself వాడుమారువేషము వేసుకొన్నాడు. he *d me as his servant తనవని వాడి వేషము నాకువేసినాడు. she *d him as a woman వాడికి ఆడవేషము వేసినది. he *d his handwriting తన అక్షరాలని తెలియకుండా వ్రాసినాడు. In this letter he *d his hand యీజాబులో తనవ్రాలని తెలియకుండా వుండేటట్టు వ్రాసినాడు. he *d his voice మారుగొంతుగా మాట్లాడినాడు.

Disguise, dis-gize', *n. s.* వేషము, మారువేషము, ప్రచ్ఛన్నవేషము. in the * of friendship స్నేహితుడని వేషము వేసుకొని.

Disguised, *adj.* వేషమువేసుకొన్న, మారువేషము వేసుకొన్న, ప్రచ్ఛన్నమైన. he was * as a woman ఆడదానివేషము వేసుకొన్నాడు the bribe was * as a debt యీలంచమునకు అప్పుఅని పేరు పెట్టినారు. a * handwriting తన వ్రాలని తెలియకుండా వుండేటట్టు వ్రాసినవ్రాలు. She called to him in a * voice వాణ్ని మారుగొంతున పిలిచినది. he was * in liquor వాడుమైకములో వుండెను.

Disguisement, dis-gize'ment, *n. s.* మారువేషము.

Disgust, dis-gust, *n. s.* అరోచకము, అసహ్యము, చీదర, విరక్తి.

To Disgust, dis-gust', *v. a.* అసహ్యము కలగ చేసుట, చీదరపుట్టించుట. this *ed him యిందుచేత వాడికి చీదరపుట్టింది. యిందుచేతవాడికి అసహ్యము వచ్చినది.

Disgusted, *adj.* అసహ్యపడ్డ, చీదరపడ్డ, రోసిన. he was * at this యిందువల్లవాడు అసహ్యపడ్డాడు, యిందువల్లవాడు చీదరపడ్డాడు.

Disgustful, dis-gust'fŭl, *adj.* అసహ్యమైన, చీదరైన.

Disgusting, *adj.* అసహ్యకరమైన, చీదరచేసే రోతైన. a * smell దుర్గంధము, కంపు.

Dish, dish, *n. s.* పాత్ర, పళ్లెము, తట్ట. a great * తాంబాళము. a small * తలుకు. a *, or food, ఆహారము. a * of rice అన్నము. a * of greens or herbs కూర, కీర. a * of fish వండిన చేపలు. a made * షడ్రసాన్నము. a plain * శుష్కాన్నము, పట్టికూడు. foreign *es అన్యదేశస్థుల మర్యాద ప్రకారముచేసిన పాకము. a standing * నిత్యటి భోజనము, రోజువటి ఆహారము. rice is a standing * with the Hindus హిందువులకు వరికూడు ముఖ్యమైన ఆహారము. he is a standing * with them వాడు నిత్యము వాండ్లతో కూడా భోజనము చేస్తాడు. Sanscrit is a standing * with them వాండ్లకు సంస్కృత చదవే ముఖ్యము.

To Dish, dish, *v. a.* పళ్లెములోవుంచుట, వడ్డించుట. she *ed the dinner ఆహారాన్ని తట్టలో వడ్డించినది. he was completely * వాడుతలక్రిందుగా చెడిపోయినాడు, వాడిపుట్టిమునిగినది.

Dishabille, dis-a-bille', *n. s.* పడకవుడుపు, పడకలో నుంచిలేచేటప్పుడు వేసుకొనివుండే వుడుపు. he is in * అతను యింకాబట్టలు తొడుక్కోలేదు. they brought him in * వాణ్ని బట్టలు తొడుక్కోకమునుపే తీసుకొని వచ్చినారు, అనగా పడకలో వుండు క్కొన్న గుడ్డలతోనే తీసుకొనివచ్చినారు. (అసిద్ధ, అనాలంకృత is the literal sense).

Dish-clout, *n.s.* పాత్రలు తుడిచేగుడ్డ.

To Dishearten, dis-hârtn', *v. a.* ధైర్యమును చెడగొట్టుట, అధైర్యపరచుట.

Disheartened, *adj.* ధైర్యముతప్పిన. he was quite * at this యిందువల్ల వాడికి ధైర్యము శుద్ధముగా పోయినది.

Dishevelled, di-shev'elld, *adj.* చింపిరిగావుండే, విరియపోసుకొనివుండే. she came with her hair all * విరితలవిరియపోసుకొనివచ్చినది, చింపిరి తలతో వచ్చినది. the * matted locks of a hermit విరియపోసుకొన్న సన్యాసిజడలు. like a fair flower * in the wind (Cowper's poems) గాలికి కొట్టుబడి విరియబడ్డ పుష్పమువలె.

Dishonest, dis-on'est, *adj.* న్యాయములేని, నమ్మకములేని, యోగ్యతలేని. a * act మోసము, దొంగపని. a * trick మోసము, కృత్రిమము. a * man మోసగాడు, దొంగ. a * woman మోసకత్తె. a * witness తప్పుసాక్షి. she certainly is chaste but she is abominably * అది పతివ్రత సరేగాని అయితే పెద్దమోసకత్తె.

Dishonestly, *adv.* న్యాయము లేకుండా, అయోగ్యముగా, మోసముగా, దొంగతనముగా.

Dishonesty, dis-on'est-y, *n. s.* మోసము. దొంగతనము. an act of * కుట్ర కృత్రిమము.

Dishonor, dis-on'ur, *n. s.* తక్కువ. అవమానము, అగౌరవము, అపకీర్తి.

To Dishonor, dis-on'ur, *v. a.* అవమానపరచుట, అగౌరవముచేసుట. to * the sabbath ఆదివారమును అగౌరవముచేసుట. అనగా లౌకికపనులలో ప్రవర్తించుట. he *ed his profession వాడిచేత వాడికులానికి తక్కువవచ్చినది. he did not * his profession వాడిచేత వాడికులానికి పేరువచ్చినది. to * a woman స్త్రీని చెరుపుట. he *ed the bill ఆ హుండిని వాడు అగౌరవమును చేసినాడు. అనగా దానికి రూకలు చెల్లించలేదు.

Dishonorable, dis-on'ur-able, *adj.* అగౌరవమైన. మానహీనమైన, దుష్ట. * conduct దుర్నడత.

Dishonored, *adj.* అగౌరవమును పొందిన, అవమానపడ్డ. a * bill తిరిగిపోయినహుండి.

Disinclination, dis-in-cli-na'shon, *n. s.* అయిష్టము అసమ్మతి. అంగీకారము. అనిష్టము. he shewed his * to go పోవడానికు వాడికి సమ్మతిలేదు.

To Disincline, dis-in-cline', *v. a.* అనిష్టము పుట్టించుట. మనసు విరుచుట. this *d me to assist him యిందువల్ల వాడికి సహాయము చేయడానకు నా మనసు విరిగిపోయినది. he is *d to come వాడికి రావడానకు సమ్మతిలేదు.

To Disinfect, *v. a.* అంటురోగము పోగొట్టుట. to * the linen they put it on the fire అంటురోగము లేకుండా చేయడమునకై గుడ్డను వెల్లయిలో పెట్టుతారు.

Disingenuous, dis-in-jen'u-us, *adj.* కపటమైన, కుత్సితమైన, కృత్రిమమైన, క్షుద్ర. * conduct కృత్రిమమైన నడత.

Disingenuously, *adv.* కపటముగా. కృత్రిమముగా.

Disingenuousness, *n. s.* కాపట్యము. కృత్రిమము పితలాటకము.

To Disinherit, dis-in-her'it, *v. a.* బాధ్యతలేకుండా చేసుట. he *ed his son తన ఆస్తిని తన కొమారుడికు సంబంధము లేకుండా చేసినాడు.

Disinherited, *adj.* బాధ్యత లేకుండా చేయబడ్డ. a * child తండ్రి ఆస్తికి బాధ్యతలేకుండా చేయబడ్డ చిన్నవాడు.

To Disinter, dis-in-ter', *v. a.* పాతిపెట్టినదాన్ని పెళ్ళగించియెత్తుట, పాతిపెట్టిన శవమును మళ్ళీ పెళ్ళగించి యెత్తుట. they *red a few images భూస్థాపితము చేయబడియుండిన కొన్ని విగ్రహాములను కనిపెట్టి యెత్తినారు. he *red the letter చిక్కకుండా వుండిన జాబును కనిపెట్టినాడు.

Disintered, *adj.* మళ్ళీ పెళ్ళగించి యెత్తబడ్డ.

Disinterested, dis-in'ter-est-ed, *adj.* స్వప్రయోజనాన్ని విచారించని, ఉపకారియైన, పరోపకారియైన this was a * effort on his part వాడైతే దీన్ని వుపకారానికి చేసినాడు. a * act ఉపకారము, పుణ్యము, ధర్మము. a * man ఉపకారి.

Disinterestedly, *adv.* ఉపకారముగా, పుణ్యానికి, ధర్మానికి.

Disinterestedness, *n. s.* పరోపకారశీలత. ధర్మశీలత.

Disinterment, *n. s.* పాతిపెట్టిన శవమును మళ్ళీ పెళ్ళగించి యెత్తడము. I was present at the * of the body ఆ పీనుగను పెళ్ళగించి యెత్తేటప్పుడు నేను వుంటిని.

To Disinthral, *v. a.* నివారణచేసుట, విమోచనము చేసుట.

Disinthralment, *n. s.* నివారణము. విమోచనము.

To Disjoin, dis-join', *v. a.* విడదీయుట, ప్రత్యేకము చేసుట. యెడబాపుట. the sea *s the two countries సముద్రము ఆ రెండు దేశములను ప్రత్యేకపరుస్తుంది. in writing English we always * the words యింగ్లీషు వ్రాయడములో పదటిలో వొకటి కలియకుండా ప్రతిశబ్దమునున్ను ప్రత్యేకముగా వ్రాస్తున్నాము. I *ed their hands వాండ్లు కూర్చుకొన్న చేతులను విడదీసినాను. he *ed the two estates ఆ రెండు స్థితులనున్ను ప్రత్యేకముగాచేసినాడు. in this sentence all the words are *ed యీ వాక్యములో శబ్దములన్ని వ్యస్తపదములుగా వున్నవి. మాటలు విడివిడిగా సంధిలేకుండా వున్నవి.

To Disjoint, dis-joint', *v. a.* బెసికించుట, కీలుతప్పించుట. the fall *ed his arm పడినందున వాడిచెయ్యి తొలిగినది,

Disjointed, *adj.* బెసికిన, కీలుతప్పిన, తొలిగిన. his finger was* వాడివేలికీలు తొలిగినది. *or delirious words అసంబంధమైన. మాటలు, పొందికలేని మాటలు. * texts or fragments of a poem వొక కావ్యములో గద్యత్తుగా యెత్తి వ్రాసిన శ్లోకాలు. * fragments of the vedas ఖిలబుక్కులు.

Disjunction, dis-juncg'shon, *n.s.* విచ్ఛేదము. వియోగము. the * of the words పదచ్ఛేదము. by the * of these two words యీ రెండు మాటలను ప్రత్యేకముగా పెట్టినందున.

Disjunctives or Disjunctive pasticles, *n. s.* వికల్పార్థకావ్యయములు అనగా "*Or, But*" అనే శబ్దములు.

Disk, disk, *n. s.* బింబము. మండలము. the * of the moon చంద్రబింబము. చంద్రమండలము.

Dislike, dis-like', *n. s* అసమ్మతి. అసహ్యము. చీదర.

To Dislike, dis-like', *v. a.* అసహించుట. యీసడించుట. I * this యిది నాకు అసహ్యము. గిట్టదు. they * it యిది వాండ్లకు సమ్మతికాదు. యిది వాండ్లకు అసహ్యము.

To Dislocate, dis'lo-cāte, *v. a.* బెసికించుట. కీలు తప్పించుట. పట్టువదిలించుట. తొలిగించుట. he fell and *d his arm వాడు పడినందున వాడిచెయ్యి బెసికినది.

Dislocated, *adj.* బెసికిన. కీలుతప్పిన. తొలిగిన. his shoulder was * వాటి రెట్ట బెసికినది. his knee was * వాడి మోకాలిచిప్ప తొలిగినది. * words అసంబంధమైన మాటలు. పొందిక తప్పిన మాటలు.

Dislocation, dis-lo-cā'shon, *n. s.* బెసకడము. కీలు తప్పడము. తొలిగిపోవడము.

To Dislodge, dis-lodge', *v. a.* స్థానము తప్పించుట. వెళ్ళగొట్టుట. లేవదీసుట. he *d the snake ఆపాముసు పుట్టలోనుంచి బయటికి వెళ్ళగొట్టినాడు.

Disloyal, dis-lôy'al, *adj* స్వామిద్రోహమైన. రాజభక్తిలేని.

Disloyally, *adv.* స్వామిద్రోహముగా. రాజభక్తిలేక

Disloyalty, dis-lôy'al-ty, *n s.* స్వామిద్రోహము. రాజద్రోహము.

Dismal, dis'mal, *adj.* అఘోరమైన భయంకరమైన పాడైన. a * face యేడ్పుముఖము. a * story అఘోరమైన కథ. * intelligence దుష్టసమాచారము.

Dismally, *adv.* అఘోరముగా. భయంకరముగా. పాడుగా.

To Dismantle, dis-man'tle, *v. a* విప్పుట. పెళ్ళగించుట. ఛిన్నాభిన్నము చేసుట. చెడగొట్టుట. పాడుచేసుట. they *d the fort ఆకోటను పడగొట్టినారు.

Dismantled, *adj.* శిథిలమైన. ఛిన్నాభిన్నమైన. పడగొట్టబడ్డ. పాడైన.

To Dismast, dis-mâst', *v. a.* స్తంభరహితము చేసుట. స్తంభములను కొట్టి పాడుచేసుట. they *ed the vessel వాడ స్తంభములను దించివేసినారు. the storm *ed the vessel గాలివానచేత ఆ వాడ స్తంభములు విరిగి పాడైనవి.

Dismasted, *adj.* స్తంభవిహీనమైన. స్తంభములు విరిగి పాడైన.

To Dismay, dis-mā', *v. a.* భయపెట్టుట. బెదిరించుట. దిగులుపరచుట.

Dismay, dis mā', *n. s.* భయము. దిగులు అఘోరము.

Dismayed, *adj.* భయపడ్డ. దిగులుపడ్డ.

To Dismember, dis-mem'bĕr, *v. a.* ఛిన్నాభిన్నము చేసుట. they have *ed this story యీ కథలో యిక్కడ కొంచెము అక్కడ కొంచెమున్ను చెప్పినారు. the Mahomedan empire is now *ed తురక రాజ్యము ఛిన్నాభిన్నమై పోయినది. his estate wa· *ed వాడిఆస్తి ఛిన్నాభిన్నమైపోయినది.

To Dismiss, dis-miss', *v. a.* పంపుట. శెలవు యిచ్చి పంపుట. తోసివేసుట. * these fears ! యీ భయము విడిచిపెట్టు. they *ed me on my journey వాండ్లు నన్ను సాగనంపినారు he *ed us with his blessing మమ్ములను దీవించినాడు. he *ed the case అవ్యాజ్యమును తోసివేసినాడు.

Dismissal, *n. s.* శెలవు. after his * అతడు శెలవు పుచ్చుకొన్న తరువాత, అతన్ని తోసివేసిన తరువాత

Dismissed, *adj.* పంపిన. విడచబడిన. తోసివేసిన.

Dismission, dis-mish'on, *n. s.* శెలవు. See Dismissal.

To Dismount, dis-moünt', *v. a.* దించుట. the ball *ed this stone ఆగుండు తగిలి యీ రాతిని కింద కి తోసింది the general *ed the cavalry సేనాధిపతి గుర్రపు సవార్లకు గుర్రముమీదనుంచి దిగమని ఉత్తరవు చేసినాడు.

To Dismount, dis-moünt, *v. n.* దిగుట. గుర్రము, సవారి. చెట్టు. గోడ మొదలైన. వాటిమీదనుంచి దిగుట.

Dismounted, *adj.* దిగిన. దించిన. పాడైన. a * gun బండిమీదినుంచి దించిన ఫిరంగి.

Disobedience, dis-o-bēd'yence, *n. s.* తిరగబడడము, ఉల్లంఘనము. in consequence of his * అతడు చెప్పినట్టు విననందున.

Disobedient, dis-o-bēd'yent, *adj.* తిరగబడ్డ. వినని, అవిధేయ.

To Disobey, dis-ó-bā', *v. a.* తిరగబడుట. ఉల్లంఘనము చేసుట. తోసివేసిన. they *ed him అతని మాటను వుల్లంఘనము చేసినారు. he *ed the doctor వాడు వైద్యుడు చెప్పినట్లు వినలేదు.

To Disoblige, dis-ó-blīge' or blēge', *v. a.* అనిష్టము చేసుట, అయాసము చేసుట. చిరచిరచేసుట. he *d then వాండ్లకు అనిష్టము చేసినాడు.

Disobliging, dis-ó-blīg'ing, *adj* అయాసకరమైన విరసమైన. * conduct అయాసమైననడత. విరసమైననడత. a * person అపకారి, నిర్దయాత్ముడు. విరసుడు. a * act కానిపని.

Disobligingly, *adv* విరసముగా, అపకారిముగా.

Disorder, dis-ôr'dėr, *n. s.* కలత, అక్రమము, తారుమారు. తొందర వికారము. వ్యాధి. రోగము, జాడ్యము. it is all in * అది అంతా అల్లరిగా వున్నది. అకటవికటముగా వున్నది. గందరగోళముగా వున్నది.

To Disorder, dis-ôr'dėr, *v. a* అల్లరిచేసుట. అకటవికటముచేసుట. తారుమారుచేసుట. this *ed his stomach యిందుచేత వాడికడుపులో వికారము పుట్టినది.

Disordered, *adj* అక్రమమైన. కలతగా వుండే. అకటవికటముగా వుండే. వికారమైన. *health అస్వస్థము.

Disorderly, dis-ôr'dėr-ly, *adj* అక్రమమైన. తొందరైన. * people పోకిరులు, నడవడిక మార్లు a * family ఎడాపెడాగా వుండే సంసారము. * goings on అక్రమనులు. దుర్నడతలు, పోకిరినడతలు. disorderlies దుర్మార్గులు. a * house అల్లరి వుండే యిల్లు.

Disorganization, *n. s.* ఛిన్నాభిన్నము తారుమారు, అకటవికటము. on account of the * of the army ఆసైన్యమంతా ఛిన్నాభిన్నముగా వుండటంచేత. * of the system సర్వాంగము విషమమున్ను.

Disorganized, *adj.* ఛిన్నాభిన్నమైన అకటవికటమైన. తారుమారుగావుండే, అల్లరిగావుండే.

To Disown, dis-ōn', *v. a.* తనది కాదనుట యెరగననుట, ఒప్పుకోకపోవుట. he *ed the child ఆబిడ్డను తనది కాదన్నాడు. I * the thought ఆతలంపే అక్కరలేదు.

Disowned, *adj.* కాదన్న. యెరగనన్న. ఒప్పుకోని, a * account ఒప్పుకోనిలెక్క.

To Disparage, dis-par'āge, *v. a.* అలక్ష్యముపెట్టుట, తిరస్కరించుట. రవ్వచేసుట, అపదూరు పెట్టుట. దూషించుట. they *d my efforts నేను చేసే యత్నములు పనికిరావన్నారు.

Disparagement, dis-par'āge-ment, *n. s.* దూషణ తిరస్కారము అవమానము, అప్రతిష్ఠ, మానహాని. this is a *to him యిది వానికి గొప్పచెడ్డఅవమానము.

Disparity, dis-par'i-ty, *n. s.* తారతమ్యము. there is a great * between these two boys యీయిద్దరు పిల్లకాయలకు నిండాతారతమ్యమున్నది. వాడెక్కడ వీడెక్కడ. there is a great* between this crime and the punishment ఆతప్పు యెక్కడ యీదండన యెక్కడ.

Dispassionate, dis-pash'on-āte, *adj.* శాంతముగల, ఓర్పుగల, శాంతిగల. on a * consideration of his letter వాడిజాబును ఓర్పుగా చూచినందు వలన.

Dispassionately, *adv.* శాంతముగా, ఓర్పుగా. శాంతిగా.

To Dispatch, *v. a.* See To Despatch.

Dispatch, *n. s.* See Despatch.

To Dispel, dis-pel', *v. a.* చెదరగొట్టుట, పోగొట్టుట, నివారించుట, తొలుట. యెడతొలుట. the sun *s the fogs and darkness సూర్యుడు మంచున్ను చీకటిన్ని పోగొట్టుతున్నాడు. he *led their fears వారి భయమును పోగొట్టినాడు.

Dispelled, *adj* చెదరగొట్టబడ్డ, పోగొట్టిన.

Dispensary, dis-pen'sa-ry, *n. s* ఔషధశాల, మందుల అంగడి.

Dispensation, dis-pen-sā'shon, *n. s.* విధి. the *s of providence ఈశ్వరాజ్ఞ. దైవఘటన. దైవసంకల్పము. the Mosaic మూసాఅనే భవిష్యద్వక్త చెప్పిన స్మృతి. the Christian * క్రిష్టియాన్ శాసనము. క్రిష్టియాన్ మతము. this is a dreadful * ఆహా యిది యేమివిధి. exemption నిషేధమైనపనికి అనుమతి యివ్వడము. the Pope granted him a * to do this యిట్టినిషేధమైన పనిని చేయమని పోపు వాడికి సెలవిచ్చెను.

To Dispense, dis-pense', *v. a.* యిచ్చుట, పంచిపెట్టుట, వినియోగము చేసుట. God *s his favors to men దేవుడు తలా కొంచెము కృపచేస్తాడు. judge *s justice న్యాయాధిపతి న్యాయమును నెరవేరుస్తున్నాడు. I cannot * with his attendance వాడుకూడా లేకుంటే నాకు కూడదు. I cannot * with this యిది లేకుంటే నాకు జరగదు. you must * with

them వాండ్లు లేకుండా నీవే జరుపుకోవలసినది. you may * with going there అక్కడికి నీవుపోవలసిన అక్కరలేదు. Can you * with this యిది ప్రస్తుతము మీకు అక్కరలేదా. I can easily * with this యిది లేకుంటే నాకు లక్ష్యములేదు.

Dispenser, *n. s.* త్యాగి, దాత, యిచ్చేవాడు. a * of food అన్నదాత.

To Dispeople, dis-pēple, *v. a.* నిర్మానుష్యము చేసుట, ప్రజాక్షయముచేసుట, పాడుచేసుట.

Dispeopled, *adj.* నిర్మానుష్యము చేయబడ్డ, నిర్జనముగా వుండే, పాడుగా వుండే.

To Disperse, dis-perse', *v. a.* చెదరగొట్టుట, యిటాయిటలుచేసుట. వెదచల్లుట. he *d the enemy శత్రువులను పటాపంచలై పొయ్యేటట్టు చేసినాడు. the wind *s the clouds గాలి మేఘములను చెదరగొట్టుతున్నది. newspapers * intelligence throughout the country సమాచారపత్రికలు సమాచారమును దేశమంతా ప్రకటనపరుస్తుంది. he *d his goods to the poor తన సొత్తులను పేదలకు వెదచల్లినాడు.

To Disperse, dis-perse', *v. n.* చెదరిపోవుట, యిటాయిటలైపోవుట. the assembly *d అసభ కలిసిపోయినది.

Dispersed, *adj.* చెదిరిపోయిన, యిటాయిటలైన, పటాపంచలైన.

Dispersedly, *adv.* యిటాయిటలుగా, పటాపంచలుగా, మూలకొకటిగా.

Dispersion, dis-per'shon, *n. s.* చెదిరిపోవడము యిటాయిటలై పోవడము, మూలకొకటిగా పోవడము. the * of the Jews యూడియావాండ్లు యిటాయిటలై పోవడము, దేశభ్రష్టులైపోవడము, దేశదేశమునకు చెదిరిపోవడము.

To Dispirit, di-spir'it, *v. a.* అధైర్యపరచుట, కుంగగొట్టుట, భయపెట్టుట, వ్యాకులపెట్టుట.

Dispirited, *adj.* అధైర్యపడ్డ, కుంగిన, భయపడ్డ, దిగులుపడ్డ, వ్యాకులపడ్డ.

To Displace, dis-plāce', *v. a.* స్థలముతప్పించుట తోసివేయుట, తీసివేయుట. he *d the stones ఆరాళ్ళను లేవనెత్తినాడు. the king *d the minister ఆరాజు మంత్రిని తోసివేసినాడు.

Displaced, *adj.* స్థలము తప్పించబడ్డ, తోసివేయబడ్డ వూడిన. the tooth was * by a blow పోటుదెబ్బతో పల్లు వూడినది.

To Display, dis-plā', *v. a.* చూపుట, తెలియచేసుట, అగుపరచుట, ఆంభము అగుపరచుట. God *ed his mercy on this ఈశ్వరుడు తనకృపను యిందులో అగుపరచినాడు. the peacock *s his tail నెమలి తనపించమును ఆంభముగా అగుపరుస్తున్నది. she *ed her jewels తనసొమ్ములను ఆంభముగా చూపినది. the flower *s its bosom to the sun సూర్యోదయమైతే పుష్పము వికసిస్తున్నది.

Display, dis-plā', *n. s.* వేడుక, ఆడంబరము, ఆంభము. at that marriage there was no great * ఆ పెండ్లిలో నిండా వేడుక లేదు.

Displayed, *adj.* చూపిన, అగుపరచిన, ఆంభముగా అగుపరచిన.

To Displease, dis-plēze', *v. a.* అసహ్యపరచుట, అయానము చేసుట.

Displeased, *adj.* అసహ్యపడ్డ, అయానపడ్డ. he was * అసహ్యపడ్డాడు, అలిగినాడు. he was not * to find that they were gone వాండ్లు వెళ్ళినారని సంతోషించినాడు. he looked * ముఖము మాడ్చినట్టు అగుపడ్డాడు, వాణ్ని చూస్తే కోపముగా వున్నట్టు వుండెను.

Displeasing, *adj.* అసహ్యమైన అయానకరమైన.

Displeasure, dis-plezh'ūre, *n. s.* అసహ్యము, అయానము. they incurred his * అతని దయకు అపాత్రులైనారు.

Disport, dis-pōrt', *n. s.* ఆట, క్రీడ, లీల, విలాసము.

To Disport, dis-pōrt', *v. n* ఆడుట, క్రీడించుట.

Disposable, dis-pōz'a-ble, *adj.* అధికముగా వుండే, విశేషముగా వుండే, మిగతగావుండే ప్రయముచేయదగినట్టు అర్హమైన. all the * products మిగతగా వుండే ఫలములన్నిన్ని. I have no * funds నావద్ద రూకలు మిగిలివుండలేదు, నావద్ద అట్లా అధికముగా రూకలు లేవు. all his * time was given to this మిగతగా వుండే కాలములోనంతా యిదే పనిగా వుండినాడు. If you have a room * మీ యింట్లో పొకఅరవిడిగావుంటే, మిగతగావుంటే.

Disposal, dis-pōz'al, *n. s* control అధికారము, ఆధీనము, యేర్పాటు. he made a new * of this money యీరూకలనుగురించి కొత్తయేర్పాటు చేసినాడు. God hath the absolute * of all things దైవాధీనం జగత్సర్వం. they left it at my * దాన్ని నాయిష్టప్రకారము చేయమన్నారు.

To Dispose, dis-pōze', *v. a.* to set in order యేర్ప

రచుట, క్రమపరచుట, క్రమము గావుంచుట. at chess we * the men in two lines చదరంగము లో కాయలను రెండు వరసలుగా పెట్టుతాము. he *d his hands in this manner వాడి చేతులను యిట్లా పెట్టుకొన్నాడు. this *d him to be my friend యిందుచేత వాడికి నాతో స్నేహము చేయ వలెననే బుద్ధిపుట్టినది. this *d him to consent యిందువల్ల వాడికి వొప్పుకోవలెనని తోచినది. God *d him to do this యిట్లా చేసేటట్టు వాడికి దేవుడు ప్రేరేపించినాడు, బుద్ధిపుట్టించినాడు. my submission *d him to pardon me నాన్రమత నన్ను మన్నించేటట్టు వాణ్ని చేసినది. to * of వినియోగపర చుట, అమ్ముట. how did you * of the money ఆరూకలను యేమిచేసినావు? how did you * of this దీన్ని యేమి చస్తావు, దీనికి యేమిగతిచేస్తావు. he *d of his daughter in marriage వాడు కూతురిని పెండ్లి చేసియిచ్చి ఆ బరువు తీర్చుకొన్నాడు. how did he * of his son వాడి కొడుక్కు యేమి దోవచేసి నాడు. he cannot *of his daughter వాడి కూతురికి పెండ్లి అయ్యే గతి కానము. I shall soon * of your queen (at chess) నీ మంత్రిని త్వరగా కాజేస్తాను. as soon as I have *d of this work I will come యీ పని తీర్చి వేసి వస్తున్నాను. how am I to * of myself to-morrow? నేను రేపు యెట్లా నడుచుకోవలసినది నేను రేపు యేమి చేయవలసినది. how did you * of your time నీవు యెట్లా పొద్దుపుచ్చినావు. he did not know how to * of his time యెట్లా పొద్దుపుచ్చేది వాడికి తోచలేదు. he *d of the dog ఆ కుక్కను నివర్తి చేసినాడు. అనగా తరిమివేసినాడు, అమ్మివేసినాడు, చంపివేసినాడు. he *d of his horse వాడు గుర్రమును అమ్మివేసి నాడు. I have not yet *d of the books ఆ పుస్తకములను నేను యింకా అమ్మలేదు. the cat soon *d of the rat పిల్లి యెలుకను కాజేసినది. I did not know how to * of the children బిడ్డలను యేమిచేసేదో నాకు తోచలేదు. I laid down upon one stone and *d of my feet on another వొక రాతిమీద పరుండి మరివొక రాతిమీద కాలుపెట్టు కొంటిని.

Disposed, *adj.* యేర్పరచబడ్డ, క్రమముగా వుంచబడ్డ. the books were * in four rows ఆ పుస్తకములు నాలుగు వరసలుగా యేర్పరచబడ్డవి. how is he * towards you నీయందు వాడికి మనసు యెట్లావున్నది. he is well * towards me నాయందు వాడి మనసు బాగావున్నది. he is ill * towards me నాయందు వాడిమనసు బాగావుండలేదు. well * సద్బుద్ధిగల. ill * దుర్బుద్ధిగల. religiously * సద్భక్తుడైన. are you * to go? పోవలెననివున్నారా, మీకుపో వలెనని తలంపా, అక్కడికి పోయ్యేటందుకు నీకు భావమా. he is not * to do it దాన్ని చేయడము నకు వాడికి బుద్ధిపుట్టలేదు. he was not * to do so అట్లా చేయడానకు అతనికి యిష్టములేదు. * of వినియోగపరచబడ్డ, వ్రయముచేయబడ్డ, అమ్మిన.

Disposer, *n.s.* కర్త, శాసనీకుడు. God is the * of all things ఈశ్వరుడు సర్వకర్త.

Disposition, dis-pō-zish'on, *n.s.* order వరస, క్రమము. he made a new * of the army దండును మరివొక రీతిగా నిలిపినాడు, నవీనవ్యూహము పన్ని నాడు. temper స్వభావము, గుణము. natural * స్వభావము, ప్రకృతి. a man of good * సద్బుద్ధిగల వాడు. a man of evil * దుర్బుద్ధిగలవాడు. inclination ఇచ్ఛ, మనసు. this cloth shews a * to rot యీ గుడ్డ పుండే వైఖరిచూస్తే చివికిపొయ్యేదిగా వున్నది. arrangement యేర్పాటు, విన్యాసము, నియమము, విధి. the *s of providence భగవత్సంకల్పము.

To Dispossess, dis-pos-zess, *v. a.* వెళ్ళగొట్టుట, ఉద్యానము తీసుట, లేవ నెత్తుట, ఆస్వాధీనముచేసుట, అపహరించుట. to * the white-ants he poured in some oil చెదళ్ళను లేకుండా చేయడానకై కొంచెము నూనెపోసినాడు. he *ed them. వాండ్లను వెళ్ళగొట్టినాడు he *ed me of the property నా సొత్తును అపహరించినాడు. After the enemy was *ed శత్రువులు వూరు వెళ్ళగొట్టబడ్డ తరువాత.

Disposure, dis-pō'zhūre, *n.s.* యేర్పాటు, అధికారము, దశ, అవస్థ. he took the * of the money into his own hands ఆ రూకలను వ్రయముచేసే భారము తనమీద పెట్టుకొన్నాడు.

Dispraise, dis-prāze', *n.s.* నింద, అప్రతిష్ఠ.

To Dispraise, dis-prāze', *v.a.* నిందించుట.

Dispraisingly, *adv.* నిందగా, దూషణగా, తక్కువగా.

Disproof, dis-prūf', *n. s.* ఖండన. in * of what he stated వాడు చెప్పినదానికి ఖండనగా.

Disproportion, dis-prō-pōr'shon, *n.s.* వ్యత్యాసము, అసమత, హెచ్చుతగ్గు, వికారము, అందవికారము, అంగుళేమి, వైపరీత్యము, వరాకోడము. Observe

the * of these two pillars or what a vast * యీ రెండు స్తంభములకు వుండే వ్యత్యాసము చూడు యేమి విజ్ఞోడు. how can a horse and a colt draw together the * will run the business గుర్రమున్ను గుర్రపిల్లామున్ను యెట్లా జతగా యీడ్చును విజ్ఞోడుగా వుండడముచేతవ నిచెడును. there is a * between his arms and his legs వాడి చేతులూ కాళ్ళూ అంగుగా వుండలేదు. వాడిచేతులకు తగినకాళ్లు కావు.

Disproportionable, dis-prō-pōr'shon-able, *adj.* See Disproportionate.

Disproportionably, *adv.* వ్యత్యాసముగా, వైపరీత్యముగా, వికారముగా, అంగుగావుండకుండా. how can they marry he is * old వాండ్లకు యెట్లా పెండ్లి అవును దాని వయసువాడి వయస్సు అధికము.

Disproportionate, dis-prō-pōr'shon-āte, **Disproportioned,** *adj.* వ్యత్యాసమైన, వికారమైన, అంగవికారమైన, పొందికగావుండని, తగని, అంగుగా వుండని, విపరీతమైన. great or large గొప్పైన, అతిశయించిన. the cost is * యిది తగని వెల. the punishment was * యిది నేరమునకు తగినదండన కాదు, అనగా నేరమునకు అధికదండనైనా, నేరమునకు తక్కువ దండనైనా అనిభావము. In the works of God there is nothing * ఈశ్వరసృష్టిలో వొకటిన్ని వ్యత్యాసము లేదు అన్నిన్ని పొందికగా వున్నది, చొక్కముగా వున్నది, సరిగావున్నది. In this picture the nose is disproportioned to the face యీ పటములో ముఖానికి తగిన ముక్కు లేదు.

Disproportionately, *adv.* అతివ్యత్యాసముగా, వైపరీత్యముగా, తగక.

To Disprove, dis-proōve', *v. a.* కొట్టివేయుట, ఖండించుట, కాదని సాధించుట, లేదని సాధించుట. this *s what he said before దీనిచేత వాడు ముందు చెప్పినది ఖండించబడ్డది. this *s the marriage యిందువల్ల పెండ్లి జరగలేదనేది రూఢమౌతున్నది. the disproving evidence యీ నేరము కాదు చేయ నట్టు పలికించేసాక్షి.

Disputable, dis'pū-table, *adj.* వివాదాస్పదమైన, సంశయాస్పదమైన. this is not * యిందునగురించి సంశయము లేదు. this is * యిది కారాదు.

Disputant, dis'pū-tant, *n. s.* వాదించేవాడు, తర్కించేవాడు.

Disputation, dis-pū-tā'shon, *n.s.* వాదు, వివాదము. what is the good of all this * యిన్నిమాటలెందుకు.

Disputatious, *adj* వాదాడే, పోరాడే, పికులాడే.

To Dispute, dis-pūte', *v.n.* వాదించుట, పికులాడుట, జగడమాడుట. they *d together వ్యాజ్యపడ్డారు. he *d with me about the ground ఆ నేలను గురించి నాతో వ్యాజ్యమాడినాడు.

To Dispute, dis-pūte', *v. a.* తర్కించుట, వివాదము చేసుట, ఘర్షించుట, పోరాడుట. he *s this యిట్లా కాదని అంటాడు. he *d their authority వాండ్లకు అధికారము లేదంటాడు. I * this అట్లా కాదు. I did not * his orders వాడివుత్తరువుకు నేను అడ్డము చెప్పలేదు. they *d his passage వాణ్ని పోనియ్యకుండా అడ్డగించినారు. they * your right నీకు స్వతంత్రము లేదంటారు.

Dispute, dis-pūte', *n s.* వివాదము కలహము, వ్యాజ్యము, జగడము, ఘర్షణ, పోట్లాట, పోరు, రచ్చ. they got into a * with him వాడితో వ్యాజ్యపడ్డారు. beyond all * నిరాక్షేపముగా, నిర్వివాదముగా, నిస్సందేహముగా.

Disputer, *n.s.* వాదించేవాడు. a * of the fact యిట్లా కాదని వాదించేవాడు.

Disqualification, dis-quăl-i-fi-cā'shon, *n.s.* అశక్తత, అనుపయుక్తత, అయోగ్యత, తక్కువ. his caste is no * వాడి కులమైనా యింతలేదు, కులము చేత వాడికి వని అక్షేపణము లేదు, వక తక్కువలేదు.

Disqualified, *adj* అశక్తుడైన, తగని, అయోగ్యమైన, వుద్యోగముకాని. he is * for this employment by age వయసు చెల్లినందున యీ పనికి వుద్యోగమైనవాడు కాడు.

To Disqualify, dis-quăl'i-fȳ, *v. a.* అశక్తముగా చేసుట, అనుపయుక్తము చేసుట, అయోగ్యపరుచుట. his age disqualifies him for the business వృద్ధాప్యముచేత వాడు యీపనికి తగడు. drunkenness disqualifies him for the business తాగడము చేత వాడు అయోగ్యుడైనాడు.

Disquiet, dis-quī'et, *n. s.* ఆయాసము, చింత, తొందర, కలవరము.

To Disquiet, dis-quī'et, *v. a.* ఆయాసపెట్టుట, వ్యాకులపెట్టుట, కలవరముచేసుట, తొందరచేసుట.

Disquieted, *adj.* ఆయాసముగల, తొందరగల కలవరపడ్డ, చింతపడ్డ, వ్యాకులపడ్డ.

Disquietness, *n. s.* అయాసము, తొందర, చింత, కలవరము.

Disquietude, dis-qui'é-tude, *n. s.* అయాసము, తొందర, చింత, కలవరము.

Disquisition, dis-qui-zish'on, *n. s.* విచారము, ప్రసంగము, ఉపన్యాసము. a * regarding divinity వేదాంతవిచారము, వేదాంతమును గురించిన గ్రంథము. he made a * about marriage వివాహమును గురించి ప్రసంగించి మాట్లాడినాడు.

To Disrate, *v. a.* to dismiss, turn out ఉద్యోగము లోనుంచి తోసివేసుట తీసివేసుట.

Disregard, dis-ré-gård', *n. s.* ఉపేక్ష, అనాదరణ, అలక్ష్యము.

To Disregard, dis-ré-gård', *v. a.* ఉపేక్షచేసుట, అనాదరణచేసుట, అలక్ష్యముచేసుట. he *ed this దీన్ని వాడు విచారించలేదు. he *ed my orders వాడు నా ఉత్తరవును ఉపేక్షచేసినాడు. they * him అతన్ని అలక్ష్యము చేస్తారు.

Disregarded, *adj.* ఉపేక్షచేయబడ్డ, అనాదరణచేయబడ్డ, అలక్ష్యము చేయబడ్డ.

Disregardful, dis-ré-gård'fûl, *adj.* ఉపేక్షించే, అనాదరణచేసే, వినని, విచారించని తిరస్కరించే.

Disregardfully, *adv.* ఉపేక్షగా, అనాదరణగా, అలక్ష్యముచేసి విచారించక, తిరస్కరించి.

Disrelish, dis-rel'ish, *n. s.* అరుచి, అస్వారస్యము, అసహ్యము.

To Disrelish, dis-rel'ish, *v. a.* అరుచి చేసుట, అసహ్యించుట. he *ed my advice నామాటలు వాడికి అపథ్యముగా వుండినవి విషముగా వుండినవి. I * it అది నాకు అరుచి, అది నాకు అయిష్టము. a sick man *es everything రోగికి అన్నిన్ని అరోచకము.

Disrelishing, *adj.* అరుచిగా వుండే రుచిలేని, విరసమైన, అసహ్యమైన.

Disreputable, dis-rep'ú-table, *adj.* అవమానకరమైన, నీచ, తుచ్ఛ పోకిరి. a * book పోకిరి పుస్తకము. a * house లంజలు వుండే ఇల్లు.

Disreputably, *adv.* అవమానముగా, అపఖ్యాతిగా, అప్రతిష్ఠగా, తుచ్ఛముగా.

Disrepute, dis-ré-pûte', *n. s.* అవమానము, అపకీర్తి, అపఖ్యాతి, అప్రతిష్ఠ, నింద.

Disrespect, dis-ré-spect', *n. s.* అగౌరవము, అనాదరణ, అమర్యాద. they treated him with * వాణ్ని అమర్యాద చేసినారు.

To Disrespect, dis-ré-spect', *v. a.* ఉపేక్షించుట, అనాదరణచేసుట, అమర్యాదచేసుట, అలక్ష్యము చేసుట.

Disrespectability, *n. s.* నీచత్వము. from the * of his family వాడికి నీచవంశము గనుక.

Disrespectable, *adj.* నీచమైన, పోకిరైన. * conduct పోకిరినడక, తుచ్ఛనడక.

Disrespectably, *adv.* అతినీచముగా, తుచ్ఛముగా.

Disrespectful, dis-ré-spect'fûl, *adj.* అమర్యాదైన, అవమానమైన, తిరస్కారమైన. this is * language యిది అమర్యాదైన మాటలు.

Disrespectfully, *adv.* అమర్యాదగా.

To Disrobe, dis-rôbe', *v. a.* వస్త్రము తీసివేసుట, వుడుపులు తీసివేసుట, బట్టలను విప్పివేసుట. this wind *d the trees యీగాలికి చెట్లఆకులన్ని దూసుకొనిపోయినవి.

Disrobed, *adj.* వివస్త్రమైన, దిగంబరమైన, దిసమొలైన.

Disruption, dis-rup'shon, *n. s.* or breach విచ్ఛేదము భంగము, గండి a * of continuity తెగడము. * of friendship స్నేహభంగము.

Dissatisfaction, dis-sat-is fac'shon, *n. s.* అతృప్తి, అసమాధానము, అసంతుష్టి, కొదవ. he shewed his * తన అసమాధానమును అగుపరచినాడు, అసహించినాడు. he shewed no * వొప్పుకొన్నాడు, అంగీకరించినాడు.

Dissatisfactory, dis-sat-is-fac'tor-y, *adj.* అసమాధానమైన, అసహ్యకరమైన.

Dissatisfied, *adj.* అసమాధానమైన, అసహ్యకరమైన. he was * వాడు అసమాధానముగా వుండినాడు. they were * వాండ్లు అసంతుష్టులైనారు.

To Dissatisfy, dis-sat'is-fŷ, *v. a.* అసమాధానము కలగచేసుట, అసహ్యమును కలగచేసుట, అయాసపెట్టుట.

To Dissect, dis-sect', *v. a.* ఛేదించి పరిశోధించుట, తునకలు తునకలుగా కోసుట. or to examine శోధించుట, పరిశీలనచేసుట. they *ed the body. ఆ పీనుగను కోసి చూచినారు.

Dissection, dis-sec'shon, *n. s.* ఛేదనము, ఛేదించి పరిశోధించడము, తునకలుగా కోయడము. or examination పరిశీలనము, విమర్శ. after the * of the body ఆపీనుగను కోసిచూచిన తరువాత.

Dissector, *n. s.* శరీరము ఛేదించి పరిశోధించినాడు.

To Disseize, dis-sēze', *v. a.* to dispossess, or deprive అపహరించుట, దోచుకొనుట. they *d him of the estate వాడి ఆస్తిని దోచుకొన్నారు. he was *d of his paternal inheritance వాడి పితురార్జితమును అపహరించినారు.

Disseizee, *n. s.* దోపుడుపడ్డవాడు. కోలుపోయినవాడు, భ్రష్టైనవాడు.

Disseizin, *n. s.* అపహారణము, దోచుకోవడము.

Disseizor, dis-sēz'or, *n. s.* అపహారంచేవాడు, పరుల సొత్తును కొల్లగొట్టేవాడు.

To Dissemble, dis-semble', *v. a.* to conceal his disposition దాచుట. to feign or pretend బేడిజము చేసుట, మాటీచము చేసుట, మాయచేసుట. he *d friendship for me నాయందు స్నేహితుడైనట్టు టక్కుచేసినాడు, బయటికి నటించినాడు, మాయచేసినాడు. he *d his anger కోపమును దాచినాడు కోపము లేనట్టు నటించినాడు. he *d anger కోపము వున్నట్టు నటించినాడు.

To Dissemble, dis-semble', *v. n.* మాటీచము చేసుట, మాయలుచేసుట టక్కులుచేసుట. they *d with God దేవుని యెడల మాయచేయ జూనకు ఆరంభించినారు. why should you * with me నాయెడల యెందుకు మాయలు చేస్తావు. టక్కులుచేస్తావు.

Dissembled, P|| మాయయైన మాటీచమైన, బేడిజమైన, టక్కైన.

Dissembler, dis-sem'blĕr, *n. s.* బేడిజగాడు, మాటీచుడు, మాయలమారి, పైకి టక్కులు చేసేవాడు.

Dissembling, *adj.* మాయలుచేసే మాటీచముచేసే, టక్కులుచేసే.

Dissemblingly, *adv.* బేడిజముగా మాయగా, మాటీచముగా, టక్కులుగా.

To Disseminate, dis-sem'i-nāte, *v. a.* వ్యాపింపచేసుట, ప్రచురణముచేసుట. this stench of the drains *s disease యీజలదారుల కంపుదోషము నుకలగచేస్తుంది, వ్యాపింపచేస్తుంది. this newspaper *d his doctrines thro' the country యీ సమాచార పత్రిక చేత వాడియొక్క మతము దేశమంతా వ్యాపించినది, విస్తరించినది.

Disseminated, *adj.* వ్యాపించిన ప్రసరించిన, ప్రచురమైన.

Dissemination, dis-sem-i-nā'shon, *n. s.* వ్యాపించడము, ప్రసరించడము. ప్రచురము కావడము. by the * of this intelligence యీ సమాచారమును పూరంతా విస్తరమువల్ల.

Dissension, dis-sen'shon, *n. s.* పగ, విరోధము, కలత, జగడము, పోరు. to raise a * కలహము పెట్టుట.

To Dissent, dis-sent', *v. n.* సమ్మతించకపోవుట. భిన్నఅభిప్రాయపడుట. I * with them వారి అభిప్రాయము నాకు సరిపడలేదు. the Jangams * from the Bramins జంగములు బ్రాహ్మణ్యమును ఒప్పక భిన్నమతమును అవలంబించిన వాండ్లు. I entirely * from this యిది నామతమే కాదు. నా అభిప్రాయమే వేరు.

Dissent, dis-sent', *n. s.* విరోధము, భిన్నాభిప్రాయము, భిన్నమతము.

Dissenter, dis-sent'ĕr, *n. s.* one that disagrees from an opinion భిన్నాభిప్రాయము గలవాడు, ఒప్పనివాడు. one who refuses the communion of the English Church ప్రొటెస్టాంటు మతస్థులలో చర్చిఆఫ్ ఇంగ్లండు మతమును ఒప్పనివాడు they are *s from us మామతములోనుంచి తొలిగిన విరుద్ధమతస్థులుగా వున్నారు. the Jangams are *s from the body of the Hindus జంగములు హిందువుల మతములోనుంచి తొలిగిన విరుద్ధమతస్థులు.

Dissentient, dis-sen'shent, *n. s.* ఒప్పనివాడు, భిన్నాభిప్రాయము గలవాడు. this is a phrase peculiar to parliament.

Dissertation, dis-ser-tā'shon, *n. s.* వివరణము, వ్యాఖ్యానము గ్రంథము. a * upon grammar వ్యాకరణమును గురించిన పుపన్యాస గ్రంథము. a * upon Morals నీతివివరణము. a * upon law వ్యవహారకాండ. a * upon fever జ్వరలక్షణ గ్రంథము.

Disservice, dis-serv'ice, *n. s.* అయానము, అపకారము. this did them a * యిది వాండ్లకు హానికరమైనది.

Disserviceable, dis-serv'ice-able, *adj.* హానికరమైన, అయానకరమైన.

To Dissever, dis-sev'ĕr, *v. a.* వియోగముచేసుట, విడగొట్టుట, వేరుపరుట, భిన్నపరచుట, ఖండించుట, కోసివేసుట. they *ed the head తలకోసివేసినారు.

Dissimilar, dis-sim'i-lar, *adj.* సమానముగా వుండని, వ్యత్యాసమైన, భేదమైన, భిన్నమైన. these two flowers are quite * యీపుష్పవిధము వేరు ఆపుష్పవిధము వేరు. these two poems are quite * యీ

గ్రంథరీతి వేరు ఆ గ్రంథరీతి వేరు. are these two men brothers? their face are quite * వీరిద్దరు అన్నదమ్ములా వీడిముఖజాడ వేరు వాడి ముఖజాడ వేరు.

Dissimilarity, dis-sim-i-lar'i-ty. **Dissimilitude,** dis-si-mil'i-tude. *n. s.* అతుల్యత, అసమానత, అసామ్యము. వ్యత్యాసము భేదము. భిన్నము.

Dissimulation, dis-sim-ū-lā'shon, *n. s.* కపటము, మాయ, మోసము, వంచన, కితలాటకము.

To Dissipate, dis'si-pāte, *v. a.* చెదరగొట్టుట, పోగొట్టుట, పాడుచేసుట. this *d his doubts యిది వాడిసందేహమును పోగొట్టినది. he *d his estate ఆస్తిని పోగొట్టుకున్నాడు, పాడుచేసినాడు.

Dissipated, *adj.* చెదరగొట్టబడ్డ, పోగొట్టబడ్డ. the clouds are * మబ్బు విచ్చిపోయినది. my doubts are * నాసందేహము నివారణమైనది. the disease was * by the change of air స్థలము తప్పించడము చేత ఆ రోగము విడచినది. the disease left marks on his face which were not * for a year after ఆ రోగము తగిలినప్పుడు వడ్డ మచ్చలు ఆ రోగము వదలి సంవత్సరమయ్యిన్ని ఆ మచ్చలు మాసిపోలేదు. a man of * character పోకిరి, నిలకడ లేనివాడు. he leads a * life వాడు దుర్వ్యాపారములో వడ్డాడు.

Dissipation, dis-si-pā'shon, *n. s.* the act of dispersion చెదరడము. or doing away పోవడము, నివారణము. or waste దుర్వ్యయము, దూపరితిండి తనము. After the * of his doubts వాడికి సందేహ నివారణమైన తరువాత * of mind మనసు చెదరడము, చలనము. or bad conduct దుర్వ్యాపారము పోకిరితనము తుంటరక. he is given upto * దుర్వ్యాపారములో వడ్డాడు. On this word See Wesley's 79th Sermon.

Dissoluble, dis'sō-lūble, *adj.* కరిగేటట్టి.

Dissolute, dis'sō-lūte, *adj.* భ్రష్టమైన, పోకిరైన, తుంటరైన. * conduct పోకిరినడత.

Dissolution, dis-sō-lū'shon, *n. s.* separation విడిపోవడము, కలిసిపోవడము. after the * of these bands యీ బంధకము విమోచనమైన తరువాత. after the * of the assembly సభ కలిసిపోయిన తరువాత. or death చావు, మరణము, అవసానము, లయము. after the * of the body శరీరమును విడిచిన తరువాత, పంచత్వమును పొందిన తరువాత.

Dissolvable, dis-solv'a-ble, *adj.* See Dissoluble.

To Dissolve, dis-solve', *v. a.* to melt కరిగించుట. he *d the assembly వాడు ఆసభను కలిపివేసినాడు. this *d my doubts యిందువల్ల నా సంశయము తీరినది, యిది నాసంశయ నివారణము చేసినది. this *d the spell యిందువల్ల ఆమంత్రబలము పోయినది.

To Dissolve, dis-solve', *v. n.* కరిగిపోవుట. the sugar *d బెల్లము నీరై పోయినది. she *d in tears అది యేడిచినది. he *d in sweat వాడికి చెమట నీళ్లుగా వడిసినది.

Dissolved, *adj.* కరిగిన, నీరై పోయిన.

Dissonance, dis'sō-nance, *n. s.* వ్యతిరేకము, వైపరీత్యము, సుతికూడమి, స్వరపొందిక లేమి, యెనయమి.

Dissonant, dis'sō-nant, *adj.* వ్యతిరేకమైన, విరోధమైన, సుతి పొందికలేని. * sounds స్వర వెలితిగా వుండే స్వనములు, విస్వరస్వనములు.

To Dissuade, dis-suāde', *v. a.* కూడదనుట, వద్దని బోధించుట. I tried to * him but I could not నేను యెంతవద్దన్నా వాడు వినలేదు. His wife tried to * him but in vain వాడి పెండ్లాము వాడి మనసు తిప్పవలెనని చూచిందిగాని పనికిరాలేదు. they *d me from going నేను పోగూడదన్నారు, నేను పోవడము వద్దని అన్నారు, వాండ్లు వద్దన్నందున నేను పోలేదు. I was *d by them from writing the letter వాండ్లు వద్దన్నందున ఆ జాబు వ్రాయక మానుకొన్నాను. I will not be *d by him వాడు యెంతవద్దన్నా నేను వినను. am I to be *d by them? వాండ్లు వద్దంటే నేను వింటానా.

Dissuasive, dis-suā'sive, *adj.* వద్దనే కూడదనే. he used * language కూడదన్నాడు. కారాదన్నాడు.

To Dissyllable, dis'sil-la-ble *adj.* ద్వ్యక్షరమైన. రెండక్షరములుగల. a * word రెండక్షరములు గల పదము అనగా Bul-lock, Rea son, Moun-tain&c.

Dissyllable, dis'sil-la-ble, *n. s.* ద్వ్యక్షరములు. the word సీతా Sī-tā is a * సీతా అనే శబ్దము ద్వ్యక్షరము.

Distaff, dis'taff, *n. s.* వంకె. అనగా నూలు చుట్టేటది. the crown fell to the * (Johnson) కిరీటము వంకెపాలైనది, అనగా మొగసంతులేక ఆడదాని ప్రభుత్వమైనది. స్త్రీనాయకమైనది.

To Distain, dis-tān', *v. a.* మరకచేసుట, కళంకపర

ముట. tears *ed her cheeks దాని ముఖమంతా కన్నీరుమరకలైనవి.

Distance, dis'tance, *n. s.* దూరము, యెడము, అవకాశము. some * కొంతదూరము. కొంతమేర. or difference వ్యత్యాసము. భేదము. * or reserve బెరకు, సంకోచము. or coldness మట్టు మర్యాద, దావు, అడ్డము. he kept his * or he kept at a * from me వాడు దూరంగానే వుండినాడు. I wish you would keep your * హద్దు మీరకుండుము. he keeps his wife at a * వాడు పెండ్లానికి యెడమిచ్చేది లేదు, చొరవ యిచ్చేది లేదు. * in pictures పరస్థలము. there is a church in the * పరస్థలములో వొకగుడిని వ్రాసి యున్నది, అనగా పటములో వొకదానికి అవతల మరివొకటి అగుపడే భావముగా వ్రాసియున్నదని అర్థము.

To Distance, dis'tance, *v. a.* మించుట. he *d them వాండ్లను కిందికి తొక్కినాడు, వాడిముందర వాండ్లు నిలువలేక పోయినారు. వాడితో వాండ్లు [illegible] లేకపోయినారు అయన యొక్క దరిదాపుకు. this *d all the rest యీచిన్నవాడు అందరినిన్ని మించినాడు, వీడిముందర కడమవాండ్ల పేరే యెత్తవలసినది లేకపోయినది.

Distanced, *adj.* వెనకబడ్డ, వోడిపోయిన.

Distant, dis'tant, *adj.* దూరమైన. there is not the most * hope రవంతైనా ఆశ లేదు. a * heir దూరపుదాయాది. * ancestors మహాపూర్వీకులు. this gives a * idea of their misery దీనివల్ల వాండ్లదౌర్భాగ్యము చూచాయగా తెలుస్తున్నది. * or reserved బెరకైన, సంకోచముగల. [illegible] బంధముగా వుండే.

Distantly, *adv.* దూరముగా. they are * related వాండ్లది దూరబంధుత్వము.

Distaste, dis-taste, *n. s.* అరుచి, అసహ్యము, విరసము. he shewed a great * to my advice నా మాట వాడికి విషముగా వుండినది.

Distasteful, dis-taste'ful, *adj.* అసహ్యమైన, విరసమైన.

Distemper, dis-tem'pěr, *n. s.* జాడ్యము, రోగము తెవులు. a * of the eye కంటి వుపద్రవము. a * of the skin గజ్జి మొదలైనవి. the wall was painted in * గచ్చు గోడమీద చిత్రములు వ్రాసినారు

Distemparature, dis-tem'pěr-a-ture, *n. s.* వికారము, వ్యత్యయము, కలత.

Distempered, *adj.* జాడ్యస్థమైన, రోగిష్టమైన, వికారమైన, పిచ్చి.

To Distend, dis-tend', *v. a.* ఉబ్బించుట. he *ed his cheeks వాడు బుగ్గలను వుబ్బించినాడు.

Distended, *adj.* ఉబ్బిన.

Distention, dis-ten'shon, *n. s.* ఉబ్బు, వాపు.

Distich, dis'tic, *n.s.* రెండు చరణములుగల శ్లోకము, ద్విపదలో వొకభేదము.

To Distil, dis-til', *v. n.* కారుట, స్రవించుట. tears *led from her eyes దాని కండ్లలో నీళ్లు బొట్లు బొట్లుగా కారినవి.

To Distil, dis-til', *v. a* బట్టిలో స్రవింపించుట. to * liquors ధృతిదించుట. the mango tree *s gum మామిడి చెట్లలోనుంచి బంక కారుతుంది.

Distillation, dis-til-ā'shon. *n. s.* కారేటట్టు చేయడము, బట్టిలో దించడము. కారడము, స్రవించడము.

Distilled, *adj.* స్రవించిన దించిన, బట్టిలో దించిన. * liquors ధృతి. సారాయి. Brandy is a * liquid బ్రాంది బట్టిలో దించబడ్డ ధృతి. spirits once * బట్టిలో వకసారి దించిన సారాయి.

Distiller, dis-til'lěr, *n. s.* బట్టి పెట్టి దించేవాడు, సారాయి కాచేవాడు. కలాలి.

Distillery, *n. s* సారాయి కాయిలు

Distinct, dis-tingct', *adj.* స్పష్టమైన, భిన్నమైన, ప్రత్యేకమైన, వేరైన. this one is * యిది వొకటి వేరేగా వున్నది. all their families are * వాండ్ల సంసారము వేరేవేరేగా వున్నది. all their estates are * వాండ్ల వాండ్లకు ఆస్తి ప్రత్యేకముగా వున్నది. that boy has a * articulation ఆపిల్లకాయ స్పష్టముగా మాట్లాడుతాడు, ఆపిల్లకాయ వుచ్చారణ బాగా వున్నది.

Distinction, dis-tingc'shon, *n. s.* భేదము, విశేషము పేరు. గౌరవము. this is a * without difference యిది ఒక వ్యత్యాసము కాదు. a man of * గొప్పవాడు.

Distinctive, dis-tingct'ive, *adj.* భేదమును తెలియచేసే, వ్యత్యాసమును తెలియచేసే. విశేషమైన. a * mark విశేషమైన గురుతు.

Distinctly, dis-tingct'ly, *adv.* స్పష్టముగా, తేటగా, విశదముగా, విభజనగా.

Distinctness, dis-tingct'ness, *n. s.* స్పష్టత

Distinguishable, *adj* స్పష్టమైన, తెలిసే. there is no * difference between these two యీ రెంటికి

స్పష్టమైన భేదములేదు.

To Distinguish, dis-ting'guish, *v. a.* భేదమును అగుపరచుట. భేదమును కనుక్కొనుట. న్యూనాధిక్యము లను కనుక్కొనుట. or to judge వివేచించుట. how do you * between these two fruits యీ రెండు పండ్లకు భేదమేమి. I cannot * his features at this distance యింత దూరములోనుంచి వాణ్ని గురుతుపట్ట లేను. he *ed himself వాడు ప్రసిద్ధుడైనాడు పేరెత్తినాడు. he *ed his servants by a particular garb తన పనివాండ్లని స్పష్టముగా తెలిసేటట్టు వొకవిశేషమైన వుడుపు యిచ్చినాడు. the king *ed him with a sword రాజు అతనికి వొకకత్తి బహుమానమిచ్చి గొప్పచేసినాడు.

Distinguished, *adj* ప్రసిద్ధమైన శ్రేష్ఠమైన, గొప్ప. a * poet ఘనమైనకవి. the * Duke ప్రముఖ జాగీర్దారులుగారు.

Distinguishing, *adj.* విశేషమైన. their * quality వీటి వుండే విశేషగుణము. the * mark విశేషమైన గురుతు. the * mark of the diamond is it's hardness వజ్రమునకు వుండే విశేషమైన గురుతు దాని యొక్క కాఠిన్యము.

To Distort, dis-tôrt, *v. a.* వికారముచేసుట వికారముచేసుట. To * the meaning అపార్థముచేసుట pain *ed his face నొప్పిచేత వాడిముఖము వికారమైపోయినది.

Distorted, *adj* వికారమైన. విరూపమైన, వంకర. a * meaning అపార్థము విపరీతార్థము. వక్రార్థము.

Distortion, dis-tôr'shon, *n. s.* వంకర, వికారము విరూపము. అంగవైకల్యము. or misrepresentation అపార్థము.

To Distract, dis-tract', *v. a.* తెలివి తప్పించుట, తెలివి పోగొట్టేటట్టుచేసుట కలవరపెట్టుట చిక్కుచేసుట. చీకాకుపరచుట. It *ed my attention అందుచేత నాబుద్ధి కలవరపడ్డది.

Distracted, *adj.* కలవరపడ్డ. తబ్బిబ్బైన. his attention was * వాడిబుద్ధి కలవరించిపోయినది. she was like a * woman వెర్రిపట్టినదానివలె వుండినది.

Distractedly, *adv* కలవరముగా, తబ్బిబ్బుగా, వెర్రిగా.

Distracting, *adj* కలవరపరిచే, వెర్రిచేసే. a * task తలచిచెడైనపని. a * headache వెర్రితలనొప్పి.

Distraction, dis-trac'shon, *n. s.* కలత, కలవరము, చీకాకు, చిదర, కలత, వెర్రి. will you drive me to * నన్ను వెర్రిచేస్తావా. నన్ను భ్రమపరుస్తావా. he loved her to * దానిమీద వాడికి వెర్రిమోహము పట్టింది.

To Distrain, dis-trān', *v. a.* జప్తిచేయుట, అప్పును గురించి సొత్తును విక్రయించుట. they *ed for rent బాడిగెకై సామానును అడ్డగించినారు.

Distrainer, *n. s.* జప్తివాడంటు.

Distraint, dis-trānt', *n. s.* జప్తి (H).

Distraught, *adj.* తెలివితప్పిన కలవరపడ్డ, చీకాకుపడ్డ.

Distress, dis-tress', *n. s.* దుఃఖము, వ్యసనము, వ్యాకులము శ్రమ తొందర యిబ్బంది. అగచాట్లు. or distraining జప్తిచేయడము. a warrant of * జప్తివారంటు.

To Distress, dis-tress', *v. a* తొందరపెట్టుట శ్రమపెట్టుట. కష్టపెట్టుట. దుఃఖపెట్టుట.

Distressed, *adj* శ్రమపడ్డ, తొందరపడ్డ, దుఃఖపడ్డ.

Distressful, *adj* దుఃఖకరమైన. సంకటమైన.

Distressing, *adj.* దుఃఖకరమైన. వ్యాకులమైన, సంకటమైన. * intelligence చెడ్డసమాచారము.

To Distribute, dis-trib'ûte, *v. a* పంచిపెట్టుట, భాగించియిచ్చుట వినియోగముచేసుట. I *d it among them దాన్ని వాండ్లకు పంచిపెట్టినాను. he *d his favours among them వారియందు దయచేసినాడు. to * justice న్యాయవిమర్శ చేసుట, న్యాయమును జరుపుట.

Distributer, *n. s.* పంచిపెట్టేవాడు. a * of justice న్యాయాధిపతి

Distribution, dis-tri-bû'shon, *n. s* పంచడము, పంచిపెట్టడము. during the * of the food అన్నమును పంచిపెట్టుతూ వుండగా.

Distributive, dis-trib'û-tive, *adj* వారివారికి. The * pronoun వారివారికి అనే సర్వనామ శబ్దము, అనగా each.

District, dist'trict, *n. s.* దేశము, ప్రదేశము. సీమ. తాలూకా, జిల్లా, పరగణా.

To Distrust, dis-trust', *v. a.* సందేహించుట. అపనమ్మకపడుట. I *ed them నేను వారిని నమ్మలేదు.

Distrust, dis-trust', *n. s.* సందేహము, అపనమ్మిక.

Distrustful, dis-trust'fûl, *adj* సందేహించే, అపనమ్మికపడే, నమ్మని he was * of them వాండ్లయందు వాడికి నమ్మికలేదు. I am * of this medicine యీ మందులో నాకు నమ్మికములేదు.

Distrustfully, *adv.* సందేహముగా. అవనమ్మికగా. నమ్మక. he spoke * నమ్మిక లేకుండా చెప్పినాడు సందేహముగా చెప్పినాడు.

To Disturb, dis-turb', *v. a.* అల్లరిచేసుట, కలచుట, కలతపెట్టుట, తొందరపెట్టుట. his coming *ed the family వాడు రావడముచేత ఆ సంసారములో కలతపుట్టినది. they *ed the water నీళ్లను కలిపినారు. he *ed the beehive తేనెగూటిని రేచినాడు.

Disturbance, dis-turb'ānce, *n. s.* అల్లరి. కలత. తొందర.

Disturbed, *adj.* కలతబడ్డ, తొందరబడ్డ, రేచిన.

Disturber, *n. s.* అల్లరిచేసేవాడు. కలతపెట్టేవాడు. తొందరపెట్టేవాడు.

Disunion, dis-ūn'you, *n. s.* విచ్ఛేదము. వియోగము. వేరుపడడము. or breach of concord కట్టుమి. వరవడమి. they are in a state of * వాండ్లు యెడబాసివున్నారు. వేరుపడ్డారు.

To Disunite, dis-ū-nīte, *v. a.* యెడబాపుట, విడదీయుట, వేరుచేసుట, ప్రత్యేకించుట, ఊడగొట్టుట. I *d their hands వాండ్లు కూర్చుకొన్న చేతులను విడదీసినాను.

Disunited, *adj.* విడదీయబడ్డ. ప్రత్యేకించబడ్డ.

Disuse, dis-ūse', *n. s.* వాడికలేమి, ఉపయోగము లేమి, చెల్లమి. from the * of bathing స్నానము వాడికలేనందున. that medicine is now in * ఆ మందును ఇప్పుడు వాడడము లేదు. fallen into * వాడికతప్పిన. చెల్లని. అప్రసిద్ధమైన. these words are fallen into * యీ మాటలు యిప్పుడు వాడికలేదు.

To Disuse, dis-ūze', *v. a.* మానుకొనుట. he *d writing for one month నెలదినములు వ్రాయడము మానుకొన్నాడు. they *d milk వాండ్లు పాలు తాగడము విడిచిపెట్టినారు.

Disused, *adj.* మానుకొన్న. విడిచిపెట్టిన. వాడికతప్పిన. చెల్లని. that word is now * ఆమాట యిప్పుడు వాడికలేదు. చెల్లదు. this law was not cancelled tho' *d ఆ చట్టము వాడికలేక పేవడక పోయినప్పటికిన్ని కొట్టివేయబడలేదు.

Ditch, ditch, *n. s.* తవ్విన కాలువ, అగడ్త, కందకము. a wet * నీళ్లు వుండే అగడ్త. a dry * నీళ్లులేని అగడ్త. he desired them to dig a * round his garden వాడితోట చుట్టూ కాలువగా పల్లము తవ్వమని వారికి వుత్తరవు చేసినాడు.

To Ditch, ditch, *v. a.* అగడ్త తవ్వుట. కందకము తవ్వుట, పల్లము తవ్వుట.

Ditcher, ditch'ĕr, *n. s.* తవ్వేకూలివాడు, ఉప్పరవాడు.

Dithyrambic, dith-y-ram'bic, *n. s.* దండకము, రగడ.

Dittany, *n. s.* వకతరహా కూరాకు.

Ditto, dit'tō, *adv.* సదరహీ, పైనచెప్పిన, అదే, పైదే.

Ditty, dit'ty, *n. s.* పదము, పాట, కథ.

Diuretick, *n. s.* నీరుకట్టుకు యిచ్చేమందు. alum is a * పటికారము యిస్తే నీరు దిగుతుంది.

Diurnal, dī-ur'nal, *adj.* నిత్యటి, అహ్నికమైన, పగటి. his * employment వాడు ప్రతిదినము చేసే పని.

Divan, di-van, *n. s.* (meaning a minister) మంత్రి. meaning a court కొలువుకూటము. meaning a seat ఆసనము.

To Divaricate, di-var'icāte, *v. n.* ద్విభాగమౌట.

To Divaricate, di-vari-cāte, *v. a.* ద్విభాగముచేసుట.

Divarication, *n. s.* ద్విభాగము. వంచడము.

To Dive, dīve, *v. n.* మునుగుట. మునిగి దేవులాడుట. he *d in search of pearls ముత్యాలకై మునిగినాడు. to * into a secret మర్మమును భేదించుట, లో చొచ్చిచూచుట. I tried to * into the business ఆ మర్మమును తెలిసికొనవలెనని యత్నపడ్డాను.

Diver, dīv'ĕr, *n. s.* మునిగేవాడు. a * for pearls ముత్యాల సలావమునకు మునిగేవాడు.

To Diverge, di-verge', *v. n.* వ్యాపించుట, అనగా సూర్యకిరణములవలె వకచోటనుండి నాలుగుతట్లా వ్యాపించుట, ప్రసరించుట, పాయలుగా పోవుట, చీలుట, వేరుపడుట. the road here *s యీదారి యిక్కడ చీలుతున్నది. the poet here *s into a new subject కవి యిక్కడ కొత్త ప్రస్తావమును అరంభించినాడు. the rays of the sun * సూర్యకిరణములు నల్దిక్కులా వ్యాపిస్తున్నవి.

Divergence, *n. s.* వ్యాపించడము నాలుగుతట్లా ప్రసరించడము. from the * of the spokes చక్రము యొక్క ఆకులు నాలుగుతట్లా వ్యాపించడముచేత. to prevent the * of the branches he tied them up కొమ్మలు నాలుగుతట్లా పాయలుగా పోకుండ వాటికి కాడుచుట్టినాడు.

Divergent, di-verg'ent, *adj.* వ్యాపించే. ప్రసరించే పాయలుగా పోయ్యే. చీలే, వేరుపడే. See To Diverge.

Diverse, dī'vĕrse, *adj.* నానావిధమైన, బహువిధములైన, చిత్రమైన, వేరైన, భేదమైన. these languages are * యివి వేరేవేరే భాషలు. in * countries ఆయా దేశములయందు of * colours నానావర్ణములు గల. at * times ఆయాకాలములయందు.

Diversely, *adv.* నానావిధములుగా, వరివరివిధములుగా, విచిత్రముగా. they were * located వారువారు అక్కడక్కడ వుంచబడ్డారు, వారువారు ప్రత్యేకముగా వుంచబడ్డారు.

Diversification, *n. s.* మార్పడము, నానాత్వము, చిత్రవిచిత్రత. from the * of its colours అది నానావర్ణములుగా వుండడమువల్ల, చిత్రవిచిత్రముగా వుండడమువల్ల.

Diversified, *adj.* చిత్రవిచిత్రమైన, నానావిధమైన.

To Diversify. di-ver'si-fȳ, *v. a* నానావిధము చేసుట. చిత్రవిచిత్రము చేసుట. he *ed the poem with many incidents ఆ కావ్యములో నిండా చిత్రకథలు పెట్టినాడు.

Diversion, di-ver'shon, *n. s.* ఆట, క్రీడ, వేడుక కేళివిలాసము, లీలావినోదము. by way of * ప్రొద్దుపోకకు, ఉబుసుపోకకు, ఆట్లాటకు. to prevent the * of the money ఆరూకలు చెదిరిపోకుండా. to prevent the * of the water of the river ఆయేటి నీళ్లు చెదిరిపోకుండా. he made a * and brought his troops the other way వాడు యేమార్చి సేనను మరివొక దోవను తీసుకవచ్చినాడు. he made a * to draw off the enemy శత్రువులను యేమార్చడానకై వొకయుక్తి చేసినాడు.

Diversity, di-ver'si-ty, *n. s.* చిత్రవిచిత్రత, నానావిధము. there is a great * of opinions about this యిందున గురించి పేరుమంది వరివిధములుగా చెప్పుతారు. from the * of the prospect చిత్రవిచిత్రముగా అగుపడుటచేత, చిత్రవిచిత్ర మనగా వొకతట్టు కొండలు, వొకతట్టు నది, వొకతట్టు పట్టణము యిట్లా అగుపడడము.

To Divert, di-vert', *v. a.* తిప్పుట, మళ్లించుట, విడదీసుట. they *ed my attention నన్ను భ్రమపడేలాగు చేసినారు, నన్ను యేమార్చినారు. this *ed him from his purpose యిందుచేత వాడు చేయవలెనని వుండిన పని చేయక మానినాడు. they *ed the money to another purpose ఆ రూకలను మరివొక పనికి వినియోగపరచినారు, అన్యథా చేసినారు. they *ed the water to another village ఆ నీళ్లను మరివొక వూరికి తిప్పినారు. or to amuse సంతోషపెట్టుట, ఉల్లాసపరచుట, వేడుకచూపుట, ప్రొద్దుబుచ్చుట, నవ్వించుట. or to draw the mind యేమార్చుట, యేమరించుట, మరిపించుట. to * the child she told a long story ఆ బిడ్డను మరిపించడానకై వొక పెద్దకథను చెప్పినది. he *ed himself with a bock వాడు వొక పుస్తకముతో ప్రొద్దుబుచ్చుకొన్నాడు.

Diverting, *adj.* సరసమైన, ఉల్లాసమైన, వేడుకగా వుండే, నవ్వించే a * book వేడుక పుస్తకము.

To Divest, di-vest', *v. a.* లేకుండాచేసుట, దోచుట, అపహరించుట. he *ed the tree of its bark ఆ చెట్టుపట్టను వొలిచివేసినాడు. he *ed himself of his coat వాడు చొక్కాయ తీసివేసినాడు. we should * ourselves of prejudice మనము దురభిమానమును విడిచిపెట్టవలెను. the question is now *ed of difficulties నదే ఆ సంగతిలో వుండే సంకటములు తీరిపోయినవి.

To Divide, di-vīde', *v. a.* భాగించుట, రెండుగా చేసుట ఖండించుట, తుండించుట, తెంచుట, పృథక్కుచేసుట, ప్రత్యేకముచేసుట. he *d the people into two parts వాండ్లను రెండు భాగములుగా చేసినాడు. or to deal out పంచిపెట్టుట. he *d it among the children దాన్ని బిడ్డలకు పంచిపెట్టినాడు, వినియోగముచేసినాడు. they *d themselves into three bodies వాండ్లు మూడుతెగలైనారు. in arithmetic భాగహరించుట. పాలుపెట్టుట. * 100 by 4 నలుగురికి నూరియ్యి. నూటిని నాలుగింట భాగించు.

To Divide, di-vīde', *v. n.* విభాగమౌట, వేరౌట, చీలుట. the river here *s into two branches ఆ నది యిక్కడ రెండు పాయలుగా చీలుతున్నది.

Divided, *adj.* భాగించబడ్డ, వేరైన, భిన్నమైన. ద్వివిధముగా వుండే, చీలిన. they were * in their opinions వాండ్లకు తలా వొకటి తోచినది. a * property or estate భాగించుకొన్న ఆస్తి, పంచుకొన్న సొత్తు. a * family (in the English sense, denoting quarrels,) పరస్పరము గిట్టకుండా వుండే కుటుంబము. (But in the Indian sense, denoting shares,) విభక్తులు, పంచుకొని వేరుపడ్డవాండ్లు పృథగ్భోజనులు.

Dividend, div'i-dend, *n. s.* a share పాలు, భాగము. in arithmetic భాజ్యము, హార్యము.

Divination, div-i-nā'shon, *n. s.* fortune telling భవిష్యత్కథనము, భావి విషయ వ్యక్తీకరణము, యిభను నడువబోయ్యేదాన్ని చెప్పడము, సోది చెప్పడము.

Divine, di-vīne', *adj.* దైవసంబంధమైన. the * will దైవసంకల్పము, ఈశ్వరాజ్ఞ. the * name దేవుడి పేరు, ఈశ్వరాహ్వయము. the * eye ఈశ్వర కటాక్షము. the * illumination జ్ఞానోదయము. * service దేవపూజ. * bliss పరమానందము. the * power ఈశ్వరశక్తి.

Divine, di-vīne', *n. s.* గురువు. Sancarachari is the great * among bramins బ్రాహ్మణులలో నిండా వేదాంతవిషయక గ్రంథములు చెప్పింది శంకరాచార్యులు.

To Divine, di-vīne', *v. a.* తెలుసుకొనుట, గ్రహించుట. I *d the meaning ఆ గూఢాభిప్రాయమును తెలుసుకొన్నాను. I cannot * what he means వాడిభావ మెట్టిదో తెలుసుకోలేను. a divining rod మంత్రగాని చేతిబెత్తము.

To Divine, di-vīne', *v. n.* జోశ్యము చెప్పుట, శకునము చెప్పుట. to * by palmistry సాముద్రికము చెప్పుట. to * by lots చీట్లు వేసి చూచుట.

Divinely, *adv.* దైవసంకల్పము చొప్పున, దైవికముగా. he was * taught వాడికి దేవుడే నేర్పినాడు. a book * inspired దేవుడు వాక్కులో వుండి పలికించిన గ్రంథము. he was * fed వాడికి దేవుడే ఆహారము పెట్టినాడు. he was * supported వాడికి దేవుడే రక్షణము. * fair అతిసుందరమైన.

Diviner, di-vīn'ĕr, *n. s.* రాబోయ్యేదాన్ని చెప్పేవాడు, జోశ్యము చెప్పేవాడు, శకునము చెప్పేవాడు, సోదిచెప్పే మనిషి.

Diving, *n. s.* మునగడము. * for pearls ముత్యాల పలాపములో మునగడము.

Diving-bell, *n. s.* పాతాళభేది గంట, అనగా నీళ్లల్లో పడ్డవస్తువులను తడివి యెత్తడమునకై లోపల యిద్దరు మనుష్యులను కూర్చుండబెట్టి నీళ్లల్లో నిలువుకు దించబడే గంటయొక్క ఆకారముగా వుండేటిది.

Divinity, di-vin'i-ty, *n. s* the divine nature దైవత్వము, ఈశ్వరత్వము. this proves his * యిందువల్ల అతడు దేవుడని తెలుస్తున్నది. they looked upon him as a * వాణ్ని అవతార పురుషుణ్నిగా విచారించినారు. the * దైవము, దేవుడు. a * or petty god దేవత, క్షుద్రదేవత. celestial being అంశభూతుడు. Sancarachari is considered to be a * శంకరాచార్యులు శివాంశభూతుడంటారు. something supernatural దైవికమైనది, మహిమ. they observed a * in his words and actions వాడిమాటలలోనున్ను క్రియలలోనున్ను వొక మహిమను కనుక్కొన్నారు. the science of divine things (*Note*:—there is no faultless word for this, and we must use the English word డివినిటి divinity) దైవవిషయకశాస్త్రము, ఈశ్వరవిషయకశాస్త్రము, అనగా ఈశ్వరుడియొక్క స్వరూపస్వభావ మహిమాదివివరణ శాస్త్రము. he read braminical * for three years వాడు మూడేండ్లు వేదాంతము చదివెను. a book on braminical * వేదాంతగ్రంథము.

Divisibility, di-viś-i-bil'i-ty, *n. s.* భాగించబడే ధర్మము, విభజనియ్యత, విభాగార్హత.

Divisible, di-viś'i-ble, *adj.* భాగించకూడిన, భాగములు కాగల. this is not * యిది భాగించకూడనిది. the number 10 is not * by 8 మూడింటికి పదిపాలుపోదు. any number this is * by 8 యెనిమిదింట పాలు పొయ్యేదైనా వొక సంఖ్య.

Division, di-vizh'on, *n. s.* the act of dividing any thing into parts విభాగములు చెయ్యడము. the state of being divided విభాగింపబడి వుండడము. the * of the hair on the forehead పాపట. a part or share అంశము, భాగము. *s or bits in an orange కిచ్చిలి పండులో వుండే తొనలు. *s or parts in a town పేటలు. *s in a country జిల్లాలు, తాలూకాలు, పరగణాలు. Masulipatam is in the northern * బందరు వుత్తర ఖండములో వున్నది. *s in a box అరలు. *s in a veranda అంకణములు. divisions (quarrels) in a family కలహములు, ఇంటిలోనిపోరు. a partition అడ్డము, మరుగు. he took out the *s out of the box ఆ పెట్టెలో అరలు లేకుండా వుండడమునకై అడ్డముగా వేసివుండిన పలకలను యెత్తివేసినాడు. there is no * wall between these gardens యీ రెండు తోటలకు నడమ అడ్డగోడ లేదు. classes in a caste తెగలు. in arithmetic భాగహారము. they made a * of the estate ఆ యాస్తిని పంచినారు. *s in a book అధ్యాయములు, పర్వములు, పరిచ్ఛేదములు మొదలైనవి. or discord పగ, విరోధము. this caused a * in that family యిందువల్ల ఆ

సంసారములో వొక కలత పుట్టినది. in music సంగీత శాస్త్రములో వొక విశేషము.

Divisor, de-vī'ior, *n. s.* in arithmetic భాగహారి, హారకసంఖ్య.

Divorce, di-vōrce', *n. s.* పరిత్యాగము, విడవడము, భార్యగాని భర్తగాని వొకరికొకరు సంబంధము లేదనిపించి వేరే వివాహము చేసుకొనేటట్టు పుట్టించుకొన్న తీర్పు. అలుమగనికి సంబంధము లేక తీర్చుకోవడము. for this the Hindu ceremony is called ఘటశ్రాద్ధము. they have now made a * between the two offices ఆ రెండు ఉద్యోగములకు వొకటితో వొకటి సంబంధము లేకుండా చేసినారు.

To Divorce, di-vōrce', *v. a.* పరిత్యాగముచేసుట, విసర్జించుట, విడిచిపెట్టుట, తోసివేసి ఘటశ్రాద్ధము చేసుట. he *d his wife వాడు పెండ్లాన్ని తోసివేసి ఘటశ్రాద్ధము చేసినాడు. you have *d yourself from us నీకు నీవే మమ్మున త్యజించినావు.

Divorcement, *n. s.* పరిత్యాగము, త్యజించడము, వెళ్ళగొట్టడము, విసర్జించి ఘటశ్రాద్ధముచేయడము. a bill of * త్యాగపత్రము. A†. పరిత్యాగపత్రము. అలుమగనికి సంబంధము లేకుండా తీర్చుకొని వ్రాసుకొన్న పొడంబడిక.

To Divulge, di-vulge', *v. a.* మర్మమును బయట విడుచుట, రహస్యమును బయటపెట్టుట. he *d the secret ఆ మర్మమును బయట విడిచినాడు.

To Dizen, dīzn, *v. a.* శృంగారించుట, యిది యెగతాళిమాట. *ed out, or bedizened శృంగారించిన.

Dizziness, diz'zi-ness, *n. s.* తలతిప్పడము, కండ్లు తిరగడము. standing on a house top sometimes causes * మిద్దెమీదనుండి చూస్తే కండ్లు తిరుగుతున్నవి.

Dizzy, diz'zy, *adj.* తలతిరిగే, కండ్లుతిరిగే. I was * నాకు కండ్లు తిరిగినది. standing on the * height కండ్లుగిరగిర తిరిగేంత పొడుగున వుండి.

Do, dū, (అనగా Ditto,) *adv.* సదరహి, పైన వ్రాసిన, అదే, పైదే.

To Do, dū, *v. a.* చేసుట, చేయించుట, కలగచేసుట, నడిపించుట, జరిగించుట, సాధించుట, కాచేయుట, తీర్చుట, నెరవేర్చుట. * you think it advisable to * so అట్లా చేయడము వుచితమని నీకు తోస్తున్నదా. Yes I *; you will find * it advantageous in many respects అవును అవశ్యం యిందువల్ల నీకు అన్నివిధాల అనుకూలమే. to obey లోబడినడుచుకొనుట. to * justice న్యాయము జరిగించుట. I do not like him but, to * him justice, he is a good servant వాడు నాకు యిష్టములేదు అయినప్పటికిన్ని అన్యాయము చెప్పరాదు వాడు మంచిపనివాడే. this medicine did good యీ మందు గుణమిచ్చినది. they did his pleasure వాడికి యిష్టమైనట్టు నడుచుకొన్నారు. to * away నిలిపివేయుట, మాన్పుట, లేకుండా చేసుట, పోగొట్టుట, వెళ్ళగొట్టుట, హరించుట, యెడబాపుట. they did away with this regulation యీ చట్టమును తోసివేసినారు. he did it into English వాడు దాన్ని యింగ్లీషు చేసినాడు he did his best to master it దాన్ని సాధించవలెనని తనచేతనైన పాటుపడ్డాడు. to deal with నిమిత్తము కలిగివుండుట, సంబంధము కలిగివుండుట. you have nothing to * with him వాడితో తోలి నీకు నిమిత్తము లేదు. this has to * with the accounts యిది లెక్కల సంబంధమైనది.

To Do, dū, *v. n.* ఉండుట, అవుట. how * you *? నీకు యెట్లా వున్నది, యిది పూరక మర్యాదముగురించి చెప్పేమాట. did you go other? I did అక్కడికి పోయినావా, పోయినాను. I did not నేను పోలేదు. Tell him, *do*, that I will come నేను వస్తున్నానని వాడితో చెప్పవోయి. come here *do!* యిక్కడ రావోయి. I cannot * without this యిది లేకుండా నాకు జరగదు, నాకు గడవదు. you must * without the horse for one day నీవు యీపూటకు గుర్రము లేకుండా జరుపుకోవలెను. he did so with his hand వాడు చేతితో యిట్లా అన్నాడు. this will * or suffice సరి, యిది చాలును, యిది పనికివచ్చును. యిదిసరిపడును. will mere talking *? వట్టిమాట లచేత యేమౌను. either way will * యెట్లా చేసినాసరే. యేవిధమైనా సరే this will never * యిది పనికిరాదు, యిది కారాదు. It will not * to omit this; *or*, it will not * for you to omit this యిది మానుకోకూడదు, యిది విడిచిపెట్టకూడదు. What a to-do! యేమిరచ్చ. What a to-do about this trifle యీ అల్పానికి కేమి యింతరచ్చ. a *do little* or *do nothing* పనికిమాలినవాడు, సోమారివాడు. "Sometimes emphatically; as, I * hate him, but will not wrong him. Perdition catch my soul, but I * love thee! Sometimes by way of opposition; as, I did love

him, but scorn him now." *Johnson.*

To Doat, *v. n.* తెరుపుమరుపుగా వుండుట, తెలివితప్పి వుండుట, పిచ్చిగా వుండుట, భ్రాంతిగా వుండుట. మోహముగా వుండుట **he *s upon her** దానిమీద పడిచస్తాడు, దానిమీద ప్రాణం విడుస్తాడు. **I * upon this book** నా ప్రాణమంతా యీ పుస్తకము మీద వున్నది.

Doating, *adj.* తెరుపుమరుపుగా వుండే, పిచ్చి. **the old man is now quite *** వాడికి యిప్పుడు తెరుపు మరుపుగా వున్నది, వానికి యిప్పుడు తబ్బిబ్బులుగా వున్నది.

Dobbin, *n. s.* గుర్రము, కుక్కను కస్తూరి అన్నట్టు గుర్రమును ముద్దుగా * అంటారు.

Docile, doc'ile, *adj.* విధేయమైన, చెప్పినమాటవినే, నమ్రతగల, వినయముగల.

Docility, dō-cil'i-ty, *n. s.* విధేయత, నమ్రత.

Dock, dock, *n. s.* (a plant) ఉలిరక్కసివంటి ఒక చెట్టు. a short tail, మొండితోక, అనగా కోసివేయగానిలిచిన గుర్రముయొక్క మొండితోక. A Dock, for ships దొరువు అనగా వాడలు నిలిచేటందుకు, లేక, మరమత్తు చేయడానకు వుండే స్థలము for prisoners కోర్టులో నేరస్థులను నిలిపే స్థలము.

To Dock, dock, *v. a.* to cut off a tail గుర్రముయొక్కతోకను నరుకుట. to cut any thing short దేనైన్నతగ్గించుట, మట్టుచేసుట, తగ్గించుట. **he *ed the accounts** ఆ లెక్కలను తగ్గించినాడు. **In this map Madras is *ed of some miles of its territory** యీ పటములో చెన్నపట్నపు దేశములో కొన్ని ఘడియల మేరను తోసివేసి వ్రాసియున్నది. **to lay the ship in a dock** వాడిపెట్టుట. **they docked the ship** వాడను దొరువులో వుంచి మరమత్తు చేసినారు.

Docket, dock'et, *n. s.* (a denunciation of a bankrupt) దివాలెత్తినవాణ్ని గురించిన ప్రకటన కాగితము.

Dock-yard, *n. s.* వాడదొరువుకున్ను ఆవరణమున్ను కున్ను వడమ వాడసామానులు పెట్టుకొనేబయలు.

Doctor, doc'tor, *n. s.* వైద్యుడు, పండితుడు, శాస్త్రి, గురువు. **a * of divinity** యిది కొందరు పండితుల కిచ్చేపట్టము. పట్టపుపేరు, యిందుకు సంకేతాక్షరములు D. D. అని వ్రాస్తారు. **a * of laws** యిదిన్ని కొందరు పండితులకు యిచ్చే పట్టము. పట్టపుపేరు, యిందుకు సంకేతాక్షరములు LL. D. అని వ్రాస్తారు, యీ పట్టపు పేరు నిఘంటుకర్తయైన Dr. Johnson దొరవారికి వద్దు. Samuel Johnson కు. సంకేతాక్షరములు LL. D. అనిన్ని * of Medicine కు, సంకేతాక్షరములు M. D. అనిన్ని వ్రాస్తారు, ముఖ్యముగా యీ సంకేతాక్షరములు పేర్లకు తరవాత వ్రాసివుంటున్నవి చదవడములో పేర్లకు ముందుగా చదువుకోవలసినది. Samuel Johnson LL. D. అని వ్రాసివుంటే Dr. Johnson అని చదవవలసినది, యిదిన్నిగాక DD. or LLD. or M. D. అని వ్రాసినప్పటికిన్ని చదవడములో Doctor అనే పేరుమాత్రమే వస్తుంది, కాలేజిలో చదివి యోగ్యతాపత్రిక తీసుకొన్నతరవాత యీ పేర్లు వస్తున్నవి.

Doctor's shop, *n. s.* మందుల అంగడి.

To Doctor, doc'tor, *v. a.* వైద్యము చేసుట, చికిత్స చేసుట. యిది నీచమాట. యీమాటకు చంపుట అని యెగతాళిగా ప్రయోగిస్తారు

Doctoring, *n. s.* వైద్యము, చికిత్స. యిది నీచమాట.

Doctorship, *n. s.* శాస్త్రి అనే పట్టము.

Doctrinal, doc'trin-al, *adj.* మతమును గురించిన. *** points** మతవిషయములు.

Doctrinally, *adv.* మతమునుబట్టి సిద్ధాంతములో శాస్త్రీయముగా. **these two religions are * one but practically different** యీ రెండు మతములకు సిద్ధాంతము వకటేగాని ఆచారములో భేదము.

Doctrine, doc'trine, *n. s.* మతము, సిద్ధాంతము, సంప్రదాయము, ఉపదేశము.

Document, doc'ū-ment, *n. s.* సాధకము సాధనము, దస్తావేజు.

Documental. Documentary, *adj* సాధకరూపమైన. *** evidence** దస్తావేజు, దస్తావేజు రూపమైన సాక్ష్యము.

Dodder, dod'dĕr, *n. s.* **(a parasitical plant, like ivy)** బదనిక భేదము. **Doddered,** *adj.* బదనిక గల. **a * oak** బదనిక గల వృక్షము.

To Dodge, dodge, *v. n.* **and** *v. a.* తొలగితప్పించుకొనుట, మోసముచేయుట. **he *d to avoid the blow** ఆ దెబ్బను తప్పించుకొన్నాడు. **he *d to elude the question** ప్రశ్నకు వుత్తరము చెప్పకుండా మాయచేసినాడు. **he *d the boy in his lesson** వాడి పాఠములో యిక్కడ వకటి అక్కడ వకటి అడిగినాడు.

Doe, dōe, *n. s.* ఆడది. పెంటిది జింక, కుందేలు, వీటినిగురించినమాట. **bucks and does** లేళ్లున్ను ఆడలేళ్లున్ను. **John Doe and Rich-**

ard Roe, two technical words దేవదత్తుడు, యజ్ఞదత్తుడు అన్నట్టుగా రెండు పేర్లు.

Doer, *n. s.* చేసేవాడు. an evil * దుర్మార్గుడు. well * సన్మార్గుడు.

Does, duz, (third person singular of do) చేస్తున్నాడు, చేస్తున్నది. See To Do.

To Doff, doff, *v. a.* తీసివేసుట. he doffed his hat టోపీని తీసుకొన్నాడు. అనగా దండము పెట్టినాడు he *ed his coat చొక్కాయ తీసివేసినాడు.

Dog, dog, *n. s.* కుక్క. a word of light contempt కుర్రవాడు, చిన్నవాడు. a drunken * తాగుబోతు. a quarrelsome * జగడాలమారి. a worthless *, a handsome * సొగసుకాడు, పనికిమాలిన గొడ్డు. a merry * హాస్యగాడు. a sad * పనికిమాలినవాడు. తకానివాడు, చెడ్డవాడు. a miserable * దిక్కుమాలినపడి. he is a lucky * వాడి అదృష్టము బాగా వున్నది. a * fox మొగనక్క. the dog-wolf మగతోడేలు. the dog-rose అడివి రోజాపుష్పము నాటురోజాపుష్పము. a * brier వక అడవిచెట్టు. dogcheap మహానయమైన. I got the books dogcheap ఆపుస్తకాలు నాకు నిండా నయముగా చిక్కినవి. a dog's trick కొంటెచేష్ట. the dog-days జ్యేష్ఠకార్తె. ఎండకాలము.కత్తిరి. he is gone to the dogs వాడు చెడిపోయినాడు. they threw the regulation to the dogs ఆచట్టమును అలక్ష్యము చేసినారు, తోసిపారవేసినారు. the dog-star జ్యేష్ఠానక్షత్రము. the * teeth కోరలు. do not make *s ears in your book నీ పుస్తకములో కొంకులుగా వంచకు. the *s of a hearth పొయిగద్దలు.

To Dog, dog, *v. a.* కుక్కవలె మనిషిజాడపట్టుట. I saw two men dogging me యిద్దరు నన్ను పొంచువేసుకొని రాగా కనుకొన్నాను. I dogged him to his brother's house నేను పొంచు వేసుకొనిపోయి వాడు తన అన్నయింట్లో చొరబడగా చూస్తిని.

Doge, dōze, *n. s.* రాజులలో వకభేదము.

Dogfish, *n. s.* కూరమీను.

Dogfly, *n. s.* జోరీగ.

Dogged, dog'ged, *adj.* మొండి, మూర్ఖ, పెడసరమైన.

Doggedly, *adv.* మొండిగా, మూర్ఖముగా, పెడసరముగా.

Doggedness, *n. s.* మొండితనము, మూర్ఖతనము, పెడసరము.

Dogger, dog'gĕr, *n. s.* చిన్నవాడ.

Doggerel, dog'grel, *n. s.* ఛందోబద్ధముగా వుండని కావ్యము, లక్షణవిరుద్ధమైన కావ్యము, జబ్బుకావ్యము, పిచ్చికావ్యము.

Doggish, dog'gish, *adj.* మొండియైన, పెడసరమైన, క్రూరమైన.

Dog-hole, *n. s.* దిక్కుమాలినచోటు, పనికిమాలినగుడిశె.

Doghouse, కుక్కలదొడ్డి.

Dogkennel, *n. s.* కుక్కలదొడ్డి.

Dog-latin, *n. s.* అజ్ఞానమైనలాటిన్ భాష.

Dogma, dog'ma, *n. s.* సిద్ధాంతము, నిబంధన. transmigration is a * among the Hindus పునర్జన్మము కద్దని హిందువుల సిద్ధాంతము. some bramins hold the * that learning English will ruin the piety of a Hindu యింగ్లీషు చదివినందున హిందువులయొక్క భక్తి చెడిపోతుందని కొందరు బ్రాహ్మలయొక్క సిద్ధాంతము. some hold the * that a wife ought to die with her husband పెనిమిటితోకూడా పెండ్లాము చావవలసిన దనేది కొందరి మతము. some hold the * that Telugu originates in Sanscrit తెలుగు సంస్కృతములోనుంచి పుట్టినదని కొందరి సిద్ధాంతము.

Dogmatical, dog-mat'ic-al, *adj.* మూర్ఖమైన, పిడివాదమైన. a * temper పెడసరమైన గుణము, పిడివాదగుణము.

Dogmatically, dog-mat'ic-al-ly, *adv* పిడివాదముగా, మొండితనముగా, సిద్ధాంతముగా.

Dogmaticalness, *n. s.* (Sir Is. Newton uses the word) పెడసరము, మూర్ఖత, పిడివాదము.

Dogmatist, dog'ma-tist, *n. s.* పిడివాదముగలవాడు.

To Dogmatize, *v. n.* పిడివాదముగా మాట్లాడుట. చెప్పుట.

Dogmatizer, *n. s.* తనమతమే మత మని పిడివాదముగా చెప్పేవాడు. తానే మహాగురువుగా యిదే విధి యని అహంకరించి చెప్పేవాడు.

Dogsbane, *n. s.* వననాభివంటి వొకమొక్క.

Dog-sleep, *n. s.* కుక్కనిద్ర. అనగా చిటుక్కని చప్పుడైతే మేలుకొనేనిద్ర.

Dogstar, dog'stâr, *n. s.* జ్యేష్ఠానక్షత్రము.

Dog-tooth, Dog-teeth, *n. s* కోరలు.

Dog-trot, *n. s.* జబ్బునడక.

Dog-weary, *adj.* చాలా అలసిన.

Doing, dû'ing, **Doings,** dû'ingz, *n. s.* క్రియ, కర్మ

ము, పని, నడత, చేష్ట. evil doings దుర్మార్గతము. this is all your doings యీకర్మము నీచేత వచ్చినది, యిది నీపుణ్యము. a doing away నివారణము. from the doing away of sin పాపనివారణమువల్ల.

Doing, (Pl' See To Do,) he is * well వాడికి యిప్పుడు హాయిగావున్నది, వానికి యిప్పుడు కుదురుగా వున్నది.

Doit, dôit, *n. s.* గవ్వ, కాసు, పస్కాణి, పైసా.

Dole, dōle, *n. s.* ముష్టి, అదృష్టము. he yesterday distributed the * నిన్న తనయింట్లో సంతర్పణ చేసినాడు, నిన్న భూరి యిచ్చినాడు. happy man be his * ! వాడి అదృష్టము మంచిదిగా వుండవలెను! Or grief శోకము, దుఃఖము. 'a void space left in tillage.' (*Johnson*) పాడువేసినపొలము, బీడుగా వేశిపెట్టిన పొలము, కొంద్ర.

To Dole out, *v. a.* పంచిపెట్టుట, వినియోగముచేసుట, వడ్డించుట. she *d out a mess to each అది తలా కొంచెము వడ్డించినది.

Doleful, dōle'fŭl, *adj.* వ్యాకులమైన, వ్యసనకరమైన, దుఃఖకరమైన, శోకమైన, యేడ్చే, అఘోరమైన. a * cry యేడ్పు, దీనాలాపము. * news కానిసమాచారము. కెడ్డసమాచారము. చావుసమాచారము.

Dolefully, *adj.* వ్యాకులముగా, వ్యసనముగా, దుఃఖముగా, శోకముగా.

Dolefulness, *n. s.* వ్యసనము, దుఃఖము, శోకము. అఘోరము. from the * of his face వాడిముఖము చూస్తే వ్యసనముగా వుండేటట్టు వుండుటవల్ల.

Dolichos lab lab, *n. s.* (a sort of beans) అనుములు.

Doll, doll, *n. s.* బొమ్మ, కీలుబొమ్మ. an Indian word for pease పప్పు.

Dollar, dol'lar, *n. s.* (about five shillings; a little more than two rupees) డాలరురూపాయ, యిది కొన్నిచోట్ల రెండున్నర రూపాయికి మారుతున్నది.

Dolorous, dol'ō-rus, *adj.* అఘోరమైన, దుఃఖమైన. వ్యసనకరమైన.

Dolour, dō'lur, *n. s.* దుఃఖము, వ్యసనము. శోకము.

Dolphin, dol'fin, *n. s.* శఫరము, బేడిసచేప, మకరము, గండుమీను, యిది సముద్రమత్స్యవిశేషము. Sometimes the same as the *Porpoise* నీరుపంది.

Dolt, dōlt, *n. s.* మడ్డి, మోటవాడు, మొద్దు, తెలివిమాలినవాడు.

Doltish, dōlt'ish, *adj.* మందుడైన, జడుడైన, మొద్దైన.

Domain, dō-mān, *n. s.* రాజ్యము, దేశము, సంస్థానము.

Dome, dōme, *n. s.* గుమ్మటము, కలశము, the royal * రాజగృహము.

Domestic, dō-mes'tic, *adj.* యింటిసంబంధమైన. * servants యింటిపనివాండ్లు * economy గృహకృత్యము, మనోవృత్తి. * employments యింటిపనులు. * happiness సంసారసౌఖ్యము. * occurrences యింట్లో జరిగిన పనులు. మనవూళ్లో జరిగిన పనులు. * produce అక్కడిపంట, అనగా ఆ దేశమందే వుత్పత్తి అయ్యేటిదినుసులు. he is a * man or he leads a * life వాడు సాత్వికుడు, వాడు వూరకపోలేకి పొయ్యేవాడు కాడు. her habits are * అది తనసంసారమును విచారించుకొనేదితప్ప వేరే కోలేకి పొయ్యేది కాదు. the * cat యింటిపిల్లి, సాకుడుపిల్లి * superstitions అక్కడి వాండ్లకు వుండేపిచ్చి, అక్కడివాండ్లకు వుండే వెర్రిసిద్ధాంతము.

Domestic, dō-mes'tic, *n. s.* పనివాడు, పనిక త్తె.

Domesticated, *adj.* అలవాటుపడ్డ, యింట్లో మరిగిన, యింట్లో పెంచిన. I was * with him for three months వాడియింట్లో మూడునెలలు భోజనము చేస్తూ వుంటిని. the * squirrel యింట్లో మరిగిన వుడత.

Domicile, *n. s.* నివాసము, గృహము, యిల్లు, ఆలయము.

Domiciled, *adj* నివాసముచేసిన. కాపురమువుండిన. he was * there వాడు అక్కడ కాపురము వుండినాడు.

Domiciliary, *adj.* యింట్లోజరిగిన. a * visit పోలీసువాండ్లు వచ్చి సోదాచూడడము.

Dominant, *adj.* ప్రబల్యమైన. ప్రబలమైన.

To Dominate, dom'i-nāte, *v. n.* అధికారముచేసుట. యేలుట, ప్రభుత్వముచేసుట.

Domination, domi-i-nā'shon, *n. s.* అధికారము. ప్రభుత్వము, దొరతనము. యేలుబడి.

To Domineer, dom-i-nēr', *v. a.* దుర్ప్రభుత్వము చేసుట దౌర్జన్యముగా ప్రభుత్వము చేసుట.

Domineering, *adj.* ధూర్తమైన. క్రూరమైన. a * speech ధూర్తమాట. క్రూరమాట.

Dominical, dō-min'i-cal, *adj.* ఆదివారసంబంధమైన.

Dominie, *n. s.* పల్లెకూటపు అయ్యవారు, ఉపాధ్యాయులు.

Dominion, dō-min'yon, *n. s.* రాజ్యము, రాజ్యభారము. ప్రభుత్వము. or country దేశము. he

had * వాడు రాజ్యభారము చేసినాడు, యేలినాడు. he had * over them వాండ్లను యేలినాడు, గెలిచినాడు.

Domino, dom'i-nò, *n. s.* a cloak ఫలానివాడని గురుతు తెలియకుండా తలనుంచి కాలిదాకా వేసు కొనే నల్లపట్టుతెరవానము. the king appeared in a * రాజు తనగురుతు తెలియకుండా తెరవా నము వేసుకొనివచ్చినాడు. Dominos, *n. s.* చౌక టాలవంటి ఒక ఆట. ఆయాట ఆదేకాయలు.

Don, don, *n. s.* దొర సాహేబు. యిది Spanish శబ్దము.

To Don, don, *v. a.* (i. e. to *do-on*) తొడుక్కొనుట. యిది కావ్యమందు వచ్చేమాట.

Donation, dò-nā'shon, *n. s.* బహుమానము, బహు మతి, ధర్మము, దానము.

Donative, don'a-tive, (a benefice, Johnson) మా న్యము, వృత్తి, స్వాస్థ్యము.

Done, dun, *part. pass.* of the verb to do చేసిన. అయిన. అయిపోయిన. తీరిన, ముగిసిన. It is nearly * కావచ్చినది. It is * అయినది, తీరినది ముగిసి నది. he got it * చేయించినాడు. * away వదిలి పోయిన, విరిగిన, నివృత్తమైన. the house was * up anew అయిల్లు చక్కపెట్టబడ్డది. He is * up చెడిపోయినాడు, అలసినాడు, గాసివడ్డాడు. well * భళా, భలే, సరి, శాబాసు. have * ! చాలు చాలు, వద్దువద్దు. have * with this nonsense యీపిచ్చికూతలుచాలు, యీపిచ్చికూతలుమానుకో. I have * with it యికను అది నాకు అక్కరలేదు, యికను అనిమిత్తము నాకు అక్కరలేదు. If you won't tell me I have * నీవు చెప్పకపోతేమానె.

Donee, dò-nēe, *n. s.* దానము తీసుకొనేవాడు, ప్రతి గ్రహీత.

Doney, *n. s.* a sort of boat దోనె యనే వడవ.

Donjon, *n. s.* a tower in the middle of a castle or fort బురుజు, చెరసాల, యిది కావ్యమందు వచ్చే మాట.

Donkey, *n. s.* గాడిదె, కోతిని తిమ్మడన్నట్టు గాడిదెను దాంకియని అంటారు.

Donor, dō'nor, *n. s.* దాత, త్యాగి, యిచ్చేవాడు.

Don't, dōnt, (contraction of *do not*) వద్దు. * go there అక్కడికి పోవద్దు * say so అట్లా చెప్పక.

Doddle, *n. s.* పిచ్చిగొడ్డు, వెర్రిముఖము.

Dooly, *n. s.* డోలి.

To Doom, dûm, *v. a.* విధించుట, ఆజ్ఞాపించుట. they *ed him to death వాణ్ని చంపవలసినదని విధించి నారు.

Doom, dûm, *n. s.* ఆజ్ఞ, విధి, శాసనము. he met his * with firmness వాడు చావుకు వెనక్కు తియ్య లేదు. the hour of * మరణకాలము, చంపడానకై విధించబడ్డ కాలము. the death that was their * వాండ్లకు విధించిన మరణము.

Doomsday, dûmz'dā, *n. s.* కల్పావసానము, మహా ప్రళయకాలము.

Doomsday-book, dûmz'dā-bŭk, *n. s.* పెద్దకవిలము, పొలిమేరలను గురించిన గ్రంథము, తరబడిలెక్క. యిదిపీమలో నేలలనుగురించి యెనమన్నూరుయేండ్ల కిందట నిర్ణయించబడ్డ లెక్క. a book made by order of William Conqueror, in which the estates of the kingdom were registered.

Door, dōr, *n. s.* ద్వారబంధము, తలుపు. the top of a * ద్వారబంధముయొక్క పైకట్టు. the sill of a * గడప. the house * తలవాకిటిగడప, సింహ ద్వారము. or, an opening సందు, రంధ్రము. a lid or small *, as that of a lantern తలుపు. trap * సొరుగుతలుపు. the cover of a pit యింట్లో సామానులను దాచిపెట్టే కేమముయొక్క తలుపు. * or opportunity మార్గము, అవకాశము, సందు. this was a * for his becoming minister అతను మంత్రి కావడానకు యిది మూలము. the front * వాకిటితలుపు. back * పెరటితలుపు. పెరటిగడప. in *s యింట్లో. the English do not wear their hats in *s యింగ్లీషువాండ్లు యింట్లో వుండే టప్పుడు టోపి వేసుకోరు. out of *s బయట. he was then out of *s వాడు అప్పుడు యింట్లో లేదు. out of *s amusement వనవిహారము మొదలైనవి. the next * యిరుగిల్లు, పొరుగిల్లు, పక్కయిల్లు, అవతలియిల్లు. we are next * neighbours మేము యిరుగుపొరుగు వాండ్లము. two *'s off రెండిండ్ల దూరము రెండిండ్లకు అవతల from * to * యింటింటికి. he is at death's * వాడు చావుబతుకుల మీద వున్నాడు.. కొనప్రాణముతో వున్నాడు. sin lieth at the * పాపముకట్టకపోదు, పాపము చుట్టు కోకపోదు. the sin does not lie at his * యీ పాపము అతనిది కాదు. If you act thus, sin will lie at your * నీవు యీపని చేస్తే యీ పాపము నిన్ను చుట్టుకొనును.

Door-case, Door-frame, *n. s.* ద్వారబంధము.

Doorkeeper, *n. s.* ద్వారపాలకుడు, వాకిట పారా వుండేవాడు.

Doorway, *n. s.* ద్వారము.

Doric, dor'ic, *n. s.* యిది వొక దేశనామము. pillars of the * order వొకతరహా స్తంభములు.

Dormant, dôr'mant, *adj.* sleeping నిద్రపొయ్యే. not in use చెల్లని, అణిగివుండే, అగుపడని. the * privileges of the Rajahs రాజులకు పూర్వము వుండిన స్వతంత్రములు, అనగా ప్రస్తుతములో చెల్లనిది. a * disease లోగా అణిగివుండే [illegible]. the talents of children lie * బాల్యములో ప్రజ్ఞ బయట అగుపడదు. the * flame appeared అణిగి వుండిన జ్వాల బయటికి వచ్చినది.

Dormitory, dôr'mi-tor-y, *n. s.* పడకటిల్లు. యిది స్కూలులో పిల్లకాయలు పండుకొనే యిల్లు. or burying-ground స్మశానము.

Dormouse, dôr'mouse, *n. s.* పందికొక్కువంటి వక జంతువు, యిది యేవేళ నిద్రపోతూ వుంటున్నది.

Dose, dōse, *n. s.* వకపూట ఔషధము. he has got his * వాడికి దెబ్బతగిలింది, అనగా కావలసిన శిక్ష అయినది, వాడికి తలకాకింది. this was a bitter * to him యిందుచేత వాడి ప్రాణము విసికింది.

To Dose, dōse, *v. a.* మందు యిచ్చుట.

Dossil, *n. s.* వ్రణములో యెక్కించేవత్తి.

Dost, dust, (second person singular of Do) చేస్తున్నావు. thou * say నీవు చెప్పుతున్నావు.

Dot, dot, *n. s.* చుక్క, బొట్టు, బిందు. i. j. యీ అక్షరములమీదవుండే బొట్లు. a mark put between numerals వాళ్ళి. Some Hindus were a * in the forehead కొందరు హిందువులు ముఖములో చుక్క పెట్టుకోవడము కద్దు.

To Dot, dot, *v. a.* బొట్టుపెట్టుట, చుక్కపెట్టుట.

Dotage, dōt'āge, *n. s.* తెరుపుమరుపు. this is mere * యిది వట్టి వెర్రిమాటలు. he is in his * వాడికి వృద్ధాప్యముచేత బుద్ధి మునించి వున్నది.

Dotard, dōt'ard, *n. s.* తెరుపుమరుపు గల ముసలివాడు, బుద్ధి మునించిన ముసలివాడు.

Dotation, *n. s.* ఉంకువ.

To Dote, dōte, *v. n.* తెరుపుమరుపుగా వుండుట, తెలివితప్పి వుండుట భ్రాంతిగా వుండుట, మోహగా వుండుట, పిచ్చిగా వుండుట. she *s upon her child అది దానిబిడ్డమీద ప్రాణములు విడుస్తున్నది.

Doth, duth, (the third person singular of Do) చేస్తున్నాడు, చేస్తున్నది.

Double, duble, *adj.* రెట్ట, రెట్టింపు, జంట, జమిలి, జోడు. * trouble రెట్టింపు తొందర, అధిక ఆయాసము. * advantage అధికఫలము. a * letter in spelling ద్విత్వాక్షరము. a * letter of postage రెట్టింపు తపాల్కూలి చెల్లించవలసిన జాబు, పెద్ద జాబు. he wrote it in * lines పెద్దకరాలుగా వ్రాసినాడు. * fanam పెద్దరూక. he was * with age వృద్ధాప్యముచేత వాడికి నడుము వంగిపోయినది. she has a * chin దాని గడ్డము మడతలు పడుతున్నది. * tooth దవడపల్లు. * edged రెండంచులుగల, రెట్టచుగల * tongued రెండు నాలికలుగల, కపటియైన. a * barrelled gun రెట్ట తుపాకి. * threaded cloth జమిళిరేకు. * meaning ద్వ్యర్థము, శ్లేష. * minded కపటి, వంచకుడు.

Double, duble, *adv.* రెట్టింపుగా, రెండింతలుగా, మడుపుగా. he did * the quantity యితను రెండింతలుగా చేసినాడు. he walks * గూని వంచుకొని నడుస్తాడు, నడుము వంచుకొని నడుస్తాడు. the palankeen was so small he was obliged to sit nearly * పల్లకి చిన్నదిగనుక వంగి కూర్చున్నాడు. * as much as it is wanted కావలసినంతకు రెండింతలు. he sees * వాడికి వకటిరెండుగా అగుబడుతున్నది.

To Double, duble, *v. a.* రెట్టించుట, రెట్టింపుగా చేయుట, మడుచుట. he *d the guard అపారాను రెట్టింపుగా పెట్టినాడు. he *d his fist వాడు పిడికటిని బిగపట్టినాడు. the thief *d the wall అదొంగ గోడమూల తిరిగి పరుగెత్తినాడు. the hare *d the hill ఆకుందేలు కొండను తిరిగి పరుగెత్తినది. we *d the cape కేపుఅనే దేశమును చుట్టుకొని పోయినాము. he *d down the leaf అది తెలియడానకు వకకాకితపుకొనను మడిచిపెట్టినాడు. he *d up the handkerchief వాడు రుమాలను మడతపెట్టినాడు.

To Double, duble, *v. n.* ద్విగుణమౌట, రెట్టింపౌట, రెండింతలౌట. the noise *d ధ్వని రెండింతలైనది. the rat *d to elude the cat పిల్లిని తప్పించుకోవడమునకై ఆయెలుక ఇటుక్కున మళ్లుకొని పరుగెత్తినది.

Double, duble, *n. s.* రెట్టింపు, రెండింతలు, యిబ్బడి. (a facsimile) రెండోది, రెండోమారు. he is the

* of his brother వాడిఅన్న యెంతటివాడో వాడున్ను అంతటివాడే or fold మడత. he made a * in the paper ఆ కాకితమును మడిచినాడు. (in hunting) the rat made a * యెలుక పారిపోతూ వుండగా అట్టుమళ్లుకొని పరుగెత్తినది.

Double-dealer, duble-dēl'ĕr, *n. s.* మోసగాడు, మాయలమారి, పిత్తలాటకగాడు.

Double-dealing, duble-dēl'ing, *n. s.* మోసము, మాయ, పిత్తలాటకము.

Double-died, *adj.* రెండుమాట్లు చాయలో అద్దిన. a * rogue పక్కాటోంగ, పాతదొంగ.

Double-edged, *adj.* రెండంచులుగల.

Double,-entendre, *n.s.* (a French word) ద్వ్యర్థము, శ్లేష పొసుపుసుమాటలు.

Double-jasmine, *n. s.* బొండుమల్లెలు, రెట్టమల్లెలు.

To Double-lock, *v. a.* బీగము తిప్పి రెండుమాట్లు తిప్పుట.

Double-meaning, *n. s.* ద్వ్యర్థము, శ్లేష, చాతుర్యము, చతురోక్తి.

Double-minded, duble-mīnd'ed, *adj.* చపలచిత్తమైన, స్థిరబుద్ధిలేని. (ద్విమనస్కుడు A†.)

Doublet, dub'let *n s* (a waistcoat) వకతరహా చొక్కాయ. he went in his * and hose without his coat or cassock (Canons Eccl. LXXIV.) కట్టుకోకతో వచ్చినాడు.

Double-tongued, duble-tungd', *adj.* రెండు నాలుకలుగల, ద్విజిహ్వుడైన, కపటియైన, వంచకుడైన.

Double-tooth, *n. s.* దవడపల్లు.

Doublets, at games, *n s.* పాచికలలో జతగా పడే పందెము. అనగా రెండు పాచికలున్ను సరిగ్గాపడడము. యిట్లా పడడమువల్ల వకటి యిద్దరి అవుతున్నది.

Doubloon, *n. s.* (a gold coin worth 16 Spanish dollars.) వకబంగారునాణ్యము. యిందుకు మార్పు పదిరూపాయలు.

Doubly, dub'ly, *adv.* ద్విగుణముగా, రెట్టిగా, రెట్టింపుగా, రెండింతలుగా.

To Doubt, doŭt *v. n.* సందేహపడుట, సంశయపడుట, అనుమానపడుట. I *ed if he was gone వాడు పోయినాడో లేదో నాకు సంశయముగా వున్నది. why should you * about this యిందుకు నీవేల శంకిస్తావు.

To Doubt, doŭt, *v. a.* సందేహించుట, సంశయించుట, అనుమానించుట. I * him అతనియెడల నాకు నమ్మికలేదు. I * this యిది నిజము కాదని నాకు తోస్తున్నది. I * the rule ఆ సూత్రాన్ని నేను నమ్మలేదు. I * his doing so వాడు అట్లా చేస్తాడని నాకు తోచలేదు. why should you * me నాయందు యెందుకు అనుమానపడుతావు.

Doubt, doŭt, *n. s.* సందేహము, సంశయము, శంక, అనుమానము he entertained *s regarding this యిందున గురించిన అనుమానపడ్డాడు. I am in * about it అది నాకు సంశయముగా వున్నది. no * శంకయేమి. అవశ్యముగా. no * it is wrong అది తప్పనేటందుకు అనుమానము లేదు. they no * have paid the money వాండ్లు ఆ రూకలు చెల్లించి వుందురుగదా there can be no * but he is dead చచ్చివుండవచ్చును చచ్చినాడు కాబోలు you no * have seen him నీవు అతణ్ని చూచివుందువుగదా. you no * have read this దీన్ని నీవు చదివి వుందువుగదా. Next month no * we shall have rain వచ్చేనెలలో వర్షముయును కాబోలు.

Doubter, *n. s.* సందేహించేవాడు, సంశయాళువు.

Doubtful, doŭt'fŭl, *adj* సందేహమైన, సందిగ్ధమైన, అనుమానమైన.

Doubtfully, *adv* సందేహముగా, సందిగ్ధముగా, అనుమానముగా.

Doubtfulness, *n. s.* సందేహము, అనుమానము.

Doubtless, doŭt'less, *adv.* నిస్సందేహముగా, నిస్సంశయముగా. her features, though * altered by time was still handsome వయసు చెల్లినందున మారురూపు అయినది గాని అందముగా వుండినది. these * are his but the rest are mine యివి వాడివి సరేగాని కడమ నావి. these words * are sanscrit but the rest are Telugu యివి సంస్కృతశబ్దములు సరేగాని కడమవి తెలుగు శబ్దములు.

Douceur, dŭ-ŝûr', *n. s.* లంచము, బహుమానము. they offered him this as a * వాడికి దీన్ని కాంబూలానికి యిచ్చినారు.

Dough, dō, *n. s.* పిసికినపిండి. you call this bread, it is mere * దీన్ని రొట్టె అంటావా యిది వట్టిపిండి. the * is in the oven the bread will be ready in two hours పిండి పొయిమీద వేసియున్నది రెండుగడియలలో రొట్టె సిద్ధమౌను.

Doughty, doŭ'ty, *adj.* పరాక్రమముగల, వీరుడైన, శూరుడైన. యిది యెగతాళిమాట.

Doughy, dō'y, *adj.* పిండిగావుండే, కాలీకాలక పిండిగావుండే.

To Douse, doŭse, *v. a.* దించుట, వాడచావ, కొడి మొదలైన వాటిని దించుట. యిది తుచ్ఛశబ్దము.

Douse, doŭse, *n. s.* చెంపపెట్టు.

Dove, duv, *n. s.* పావురాయి, కపోతము, గువ్వ.

Dovecot, duv'cot, *n. s.* పావురాళ్లగూడు, పావురాళ్లు వుండడానకు కట్టినగూడు.

Dove-eyed, *adj.* చకోరాక్షియైన, తరళాక్షియైన.

Dovelike accents, *n. s.* చిలుకపలుకులు.

Dovetail, duv'tāl *n. s.* వడ్లపనిలో పెట్టె మూలలను కూర్చేటందుకు పలకలలో వుండేపట్లు, శేక, పండ్లు, పీటిక, వనల, కుసి, తొలి, మచ్చి, పిసరు, పింజము, అని అంటూరు.

To Dovetail, duv'tāl, *v. a.* పెట్టె మొదలైనవాటి మూలలను కుసులతో సంతన చేసుట.

Dovetailed, *adj.* కూర్చిన, సంధించిన. the stories are all * together ఆకథలన్ని వొకటితో వొకటి అనుక్రమణికగా వున్నవి. పొందికగా వున్నవి, పొసగింపబడి వున్నవి.

Dowager, dow'a-jĕr, *n. s.* (a widow with a jointure) భరణియ్యస్త్రీ. జీవనాంశము తీసుకొని వుండే విధంతురాలైన దొరసాని. మగడు చనిపోయిన తరువాత ఆస్తివంతురాలుగా వుండే ఆబిడ. The Queen * గతించిన రాజుయొక్క భార్య.

Dowdy, dow'dy, *n. s.* నాగరీకములేనిది. మోటది. కామాటిదానివలె వికారముగా బట్టలుకట్టుకొనేటిది.

Dowdy, dow'dy. *adj.* నాగరీకములేని. మోటైన కామాటిదానివలె వికారముగా బట్టలు తొడుక్కొనే.

Dower, dow'ĕr, *n. s.* ఓలి. ఉంకువ, హరణము. యౌతకము, వివాహకాలమందు తండ్రి తన కూతురికి యిచ్చేఆస్తి, స్త్రీధనము. that which the widow possesses విధంతు ధనము.

Dowlas, dow'las, *n. s.* రెట్టుగుడ్డ. ముతకగుడ్డ.

Down, down, *n. s.* Soft feathers పక్షుల యొక్క వొంటిమీది మెత్తటి యీకెలు సన్నబొచ్చు, నూగు వెంట్రుకలు. a * bed పక్షిబొచ్చుతో కుట్టిన మెత్త. on fruits &c. పొన, నూగు.

Down, down, *adj.* కింది. dejected చిన్నబోయిన, వ్యాకులముగా వుండే. * hearted ఖిన్నులైన, దుఃఖితులైన.

Down, down, *prep.* (along a descent; from a higher place to a lower) కిందుగా, దిగువగా, అధోముఖులై. towards the mouth of a river ప్రవాహము వెంబడి. ప్రవాహాన్ని అనుసరించి, ప్రవాహాన్నిపట్టి. * in the mouth మూతి వేలవేసుకొని వుండే.

Down, down, *adv.* కిందికి, కిందుగా. అడుగున, అడుగుకు. See the verbs to bring *, to fall *, to knock *, to take * &c. to bring * గెలుచుట. the rain brought * the price of rice వర్షము చేత బియ్యము నయమైనది. to fall * నేలపడుట. రాలుట. the wall fell * ఆగోడ పడిపోయినది. to knock * పడగొట్టుట, యిడియగొట్టుట. he knocked * a lot at the auction ఆ వేలములో వొకలాటు యెత్తినాడు. I took * what he said వాడు చెప్పినదాన్ని వ్రాసుకొన్నాను. to carry * or to set * కూడా వేసుకొనుట, కూడా చేర్చుకొనుట. యిది లెక్కలో వచ్చేమాట. to get * దిగుట, దించుట. he got * the tree ఆచెట్టుమీదనుంచి దిగినాడు. he got * the books ఆ పుస్తకములను కిందికి దించినాడు. to go * (as a swelling) సగ్గుట. my boat was going * and his was sailing up నేను ప్రవాహము వెంబడించి పోతూవుండినాను వాడు యేటికి యెదురెక్కి వస్తూవుండెను. he ran * the street వీధివెంట పరుగెత్తినాడు. the ship went *, (that is, sunk) ఆ వాడ మునిగిపోయినది the sun is * సూర్యాస్తమానమైనది. they pulled * the house ఆ యింటిని పెరికివేసినారు. to put * or record దాఖలుచేసుకొనుట, వ్రాసుకొనుట. to put * or quell అణుచుట, అణగకొట్టుట, సాధించుట. he struck it * వాడు దాన్ని పడగొట్టినాడు. to tread * అడుగుబెట్టుట. అణగదొక్కుట. he turned * a leaf in the book వాడు పుస్తకములో వొక కాకితపుకొనను గురుతుకు మడిచినాడు. this article is * in the account యీపద్దు ఆలెక్కలో కట్టివున్నది. he was walking up and * వాడు అటూయిటూ పచారిచేస్తూవుండెను. the road is all up and * ఆదోవంతా వొడ్డూమెరకగా వున్నది, మిట్టాపల్లముగా వున్నది. Is your father up? మీ తండ్రి పడకవిడిచి లేచినాడా. Is he *? మిద్దెమునుంచి కిందికి దిగినాడా. I awoke at 4, was up at 5, and * at 6 నాలుగు ఘంటలకు మేలుకొన్నాను, అయిదు ఘంటలకు పడకవిడిచి లేచినాను, ఆరుఘంటలకు మిద్దె దిగినాను.

Down! down! *interj.* మంచా, కాల, (An exhor

tation to destruction or demolition,) a contemptuous threat చీపడిపుండు, అడిగిపడియుండు. * with it దాన్ని కొట్ట పడదోయ్యి. * with the tree! ఆచెట్టును కొట్టపడదోయి ! * derry * డెంగవాలో. తేతేరాం. యిది పదములలో వుండే వొకమాట. those who cry * with the English Government యింగిలీసు దొరతనము నాశనమైపోను.

To Down, down, *v. a.* to overset అణుచుట, అణగ గొట్టుట

Downcast, down'căst, *adj.* కింది, చిన్నబోయి, వ్యాకులముగావుండే. a * look కిందిచూపు. అధో దృష్టి. he looked very * ముఖము మూడిచినాడు.

Downfall, down'făll, *n. s.* నాశనము. చేటు. after the * of the Musulmans తురకల ప్రభుత్వము పోయినతరువాత.

Downfallen, *adj.* పడిపోయిన, నాశనమైపోయిన.

Downhill, down'hill, *adv.* కిందికి. we came * కొండ దిగినాము. he is going * వాడికి క్షయకాలము వచ్చినది. In his * course వాడికి క్షీణగతిలో. In the * of life వృద్ధాప్యములో.

Downiness, *n. s.* నూగు, బొచ్చు, సన్నరోమము.

Downlooking, *adj.* తలవంచుకొనివుండే.

Downlying, down-lȳ'ing, *adj.* పండ బోయే.

Downright, down-rīt', *adj* స్పష్టమైన, పరిష్కారమైన, విశదమైన, వచ్చి, శుద్ధ, పట్టి. a * falsehood పచ్చిఅబద్ధము, శుద్ధఅబద్ధము. * discrepancy ప్రబల విరోధము. a * fright అతివిస్తారమైన భయము. a * villain పట్టిపోకిరి.

Downright, down-rīt. *adv.* స్పష్టముగా, పరిష్కారముగా. he told it me * దాన్ని నాతో పరిష్కారముగా చెప్పినాడు.

Downs, (*plu. n. s.*) a plain or pasture బయలు, పొలము, పోళ్లు. the fleet in the * వాడలు "*the Downs*" అనే సముద్రములో వున్నవి.

Downsitting, *n. s.* కూర్చుండడము, యిది ప్రాచీన శబ్దము.

Downward, down'wărd, **Downwards**, down'-wărds, *adv.* కిందికి, కిందుగా, దిగువకు. he hung with his head * తలకిందుగా వేలాడుతూ వుండి నాడు.

Downy, down'y, *adj.* నూగైన, సన్న. or soft మెత్తని, మృదువైన, కోమలమైన. * hair నూగు వెంట్రుకలు.

Dowry, *n. s.* ఓలి, అరణము, వరదక్షిణ, యౌతకము.

Doxology, dox-ol'ō-ġy, *n. s.* ధ్యానము, స్తవము, మంగళము.

Doxy, dox'y, *n. s.* లంజ, తొత్తు, జారిణి.

To Doze, dōze, *v. n.* కునికిపడుట, తూగిపడుట, నిద్రమబ్బుగా వుండుట.

To Doze, dōze, *v. a.* to stupify మయకమిచ్చుట.

Doze, dōze *n. s.* కునికిపాటు, నిద్రమబ్బు, నిద్రమయకము, తూగు.

Dozen, duzn, *n. s.* పండ్రెండు. I have told you a * times నీతో అనేకమాట్లు చెప్పివున్నాను. a * people పదిమంది, నలుగురు. half a * (సంఖ్యలో) ఆరు, (ప్రయోగములో) నలుగురు, కొందరు. as meaning a flogging దెబ్బలు, శిక్ష.

Doziness, dōz'i ness, *n. s.* నిద్రమబ్బు, నిద్రమయకము.

Dozing, *n. s.* నిద్రమబ్బు. నిద్రమయకము.

Dozy, *adj.* నిద్రమబ్బుగా వుండే, నిద్రమయకముగా వుండే.

Dr. *n. s.* This is a contraction of these words *Doctor*, *Debtor* and *Drachm*.

Drab, drab, *n. s.* లంజ, తొత్తు.

Drab, drab, *adj.* కోతివన్నె, గాడిదవన్నె. some Englishmen wear black hats and others * hats యింగ్లీషువాండ్లు కొందరు నల్లటోపి వేసుకొంటారు, కొందరు తెల్లటోపి వేసుకొంటారు, ఆ తెల్ల టోపి వర్ణము drab అనబడుతుంది.

Drachm, dram, **Drachma**, drac'ma, *n. s.* an old Greek coin వొక నాణెము. a weight వొకపడి కట్టు, యిది ounce అనే తూనికలో యెనిమిదో భాగము, టంకమువంటిది. See Dram.

Dracunculus, *n. s.* యిది వొక మొక్కపేరు, దీన్ని నారుగడ్డి అంటారు.

Draff, drăff, *n. s.* కసుగు, కుడితి, పందిఛాగేకొట్ట నీళ్ళు, కళ్ళము.

Draft, drăft, **Draught**, drăft, *n. s.* the act of drawing or pulling carriages యీడ్చడము, ఆకర్షణము. a * bullock బండియెద్దు. * cattle బండియెద్దులు. the quantity of liquor drank at once గుక్క, గుక్కెడు. he took a * of water వాడు వొకగుక్కనీళ్లు తాగినాడు. the doctor gave him a * వైద్యుడు వాడికి తాగడానకు మందు యిచ్చినాడు. he drank it at three *s దాన్ని

మూడు గుక్కలుగా తాగినాడు. the doctor appointed me a * ఫలాని మందును నీళ్లలో కలిపి తాగమన్నాడు. do not sit in the * గాలి వాటములో కూర్చోక. A cheque for money హుండి. he paid my * వానిపేరట వ్రాసిన హుండికి రూకలు చెల్లించినాడు. there were a thousand fishes caught at a * ఒకమాటు వలవేసి యీడ్చే నందులో వెయ్యిచేపలు పట్టబడ్డవి. or delineation చిత్తు. మసోదా. a picture drawn గీతలుగా వ్రాసిన పటము, చూచాయగా వ్రాసిన పటము. I prepared a * of the letter ఆ జాబుకు చిత్తు కుదిరిచినాను. he made a * of fifty men out of our regiment మాపటాలములో యాభై మందిని తీసుకొన్నాడు. what * has this boat యీ పడవ యెంతమట్టుకు మునుగుతున్నది. the game called drafts పొకటాల వంటి వొక ఆట. In Matt. XV. 17. "is cast out into the *" మరుగుదొడ్డు, బహిర్భూమి, (అవ స్కారాలయె. C† but A† G† omit it.) A * house మరుగుదొడ్డు, బహిర్భూమి.

To Draft, drăft, *v. a* చిత్తు కుదిరించుట, యీడ్చుకొనుట. he *ed the letter ఆ జాబు చిత్తు కుదిరించినాడు. they *ed ten men into this regiment యీపటాలములోకి పదిమందిని యెత్తుకొన్నారు యీడ్చుకొన్నారు.

To Drag, drag, *v. a.* యీడ్చుట, లాగుట. I cannot * my legs along నాకాళ్లు తీవులుగా వున్నది నడవలేను. he is dragging a miserable life వాడు మహాకష్టముగా జరుపుకొంటూ వున్నాడు. వానికి మహాయిబ్బందిగా వున్నది.

Drag, drag, *n. s.* net విసురువల. an instrument with hooks పాతాళభేది, గాలము, దీనితో నీళ్లలో పడివుండే శవాన్ని యెత్తుతున్నారు.

Draggled, *adj.* తడిసిన, మురికైన, కళ్మలముగావుండే.

Draggletail, *n. s.* యేబ్రాసి, మురికిమనిషి.

Drag-net, *n. s.* పెద్దవల.

Dragon, drag'on, *n. s.* నాగము A† C†. ఘట సర్పము. K† మహాసర్పము, యిది మొసలివంటి వొక జంతువు. దీన్ని చిత్రములయందు వ్రాయడమే గాని యీజంతువు లేదు. *'s blood వొకతరహా గుగ్గిలము. of its wood walking sticks are made గుగ్గిలపుమాను, దీనితో వూతకర్రలు చేస్తారు.

Dragonet, drag'on-et, *n. s.* వొకతరహా చేప.

Dragonfly, *n. s.* తూనీగ.

Dragoon, dra-gûn, *n. s.* రౌతు, గుర్రపుసవారు, తురుపుసవారు.

To Dragoon, dra-gûn, *v. a.* దౌర్జన్యము జరిగించుట, పందారి దౌడుచేసుట, అల్లరిచేయుట.

Drain, drān, *n. s.* జలదారి, కాలవ, తూము. there are *s on each side of the street వీధికి రెండు పక్కల జలదారులు వున్నవి. this purging is a * upon his health యీ ప్రవర్తులు బలక్షయకరము. this is a * upon his pay యిదివాని జీతానికి వృథా చేటవు.

To Drain, drān, *v a.* వంయకట్టుట, వంయవేసుట, అలుగుతీసుట, తూముతెరచుట. he *ed the well ఆ బావిలో నీళ్ళంతా వంయ చల్లినాడు. he *ed the treasury ఖజానాలో దుడ్డు లేకుండా చేసినాడు. the war *ed their resources ఆ యుద్ధముచేత వాండ్ల దగ్గర వుండే దుడ్డంతా వడిసిపోయినది.

To Drain, drān, *v. n.* వడిసిపోవుట, యిగిరిపోవుట, వట్టిపోవుట. the water *ed out or *ed away నీళ్ళు తీసిపోయినది. వడిసిపోయినది.

Drainage, *n. s.* నీళ్ళు జారిపోవడము. వడిసిపోవడము.

Drained, *adj.* వడిసిపోయిన యిగిరిపోయిన, వట్టిపోయిన, యెండిపోయిన. Every tank was * by the heat యెండకు గుంటలంతా వట్టిపోయినవి

Drake, drāke, *n. s.* మగబాతు. ducks and *s ఆడ బాతులు మగబాతులు. a game కప్పగంతులవలె పిల్ల కాయల ఆట.

Dram, dram, *n s.* (a drachm) ounce లో యెని మిదో భాగము. or small quantity (as "not a * of sense") కొంచము. రవంత. a * of spirits వొక డ్రాముసారాయి. a * shop సారాయి అంగడి, కల్లుగుడిసె.

Drama, drā'ma, *n. s.* నాటకము.

Dramatic, dra-mat'ic, **Dramatical**, dra-mat'ic al, *adj.* నాటకసంబంధమైన. a * literature, నాటకములు. a * performer నటి. a * account ప్రత్యక్షమైనవర్ణనము, సరసమైన వర్ణనము.

Dramatically, *adv.* నాటకరీతిగా.

Dramatist, dram'a-tist, *n. s* నాటకము చెప్పినకవి.

To Dramatize, *v. a.* నాటకముగా చెప్పుట.

Drank, drangk. (the past tense) Drink అనే క్రియకు భూతకాలము.

Draped, *adj.* బట్టలు తొడుక్కొన్న, గుడ్డ కట్టుకొని వుండే.

Draper, drā'pĕr, **Drapier**, *n. s.* బట్టలవర్తకుడు. బట్టల అంగడివాడు. *'s shop బట్టలంగడి.

Drapery, drā'pĕr-y, *n. s.* బట్టలు. his * shows that he is a bramin వాడి వేషము చూస్తె బ్రాహ్మణుడని అగుపడుతున్నది. the * in this picture is well done యీపటములో వస్త్రములు కట్టుకొన్నతీరు బహుబాగా వ్రాసినాడు. or curtain తెర, పరదా, జాలరు.

Drastic, *adj.* వేగమైన, చురుకైన, యిది భేదిమందును గురించినమాట.

Draught, drăft, *n. s* See Draft.

Draughts, drâfts, *n. s* చౌకట్లాలవంటి ఒకఆట.

Draughtsman, *n. s.* (a painter) చిత్రగాడు.

To Draw, drâ, *v. a.* to pull యీడ్చుట, లాగుట. ఆకర్షించుట. the infant *s the breast బిడ్డచన్ను కుడుస్తున్నది. to * milk పాలుపితుకుట, పాలు పిండుట. to * blood నెత్తురుతీసుట. to * water నీళ్ళుచేదుట, నీళ్ళుచల్లుట. to * water by means of a swape యేతాముచల్లుట. he drew some water into his mouth కొంచెము నీళ్ళు జుర్రినాడు. she drew beer for him అది వానికొరకు ఆవే సారాయి వంచుకొని వచ్చి యిచ్చినది. to * toddy కల్లుదించుట, కల్లుగీచుట. to * a line గీతగీచుట. to * a sword కత్తిని దూసుకొనుట. to * a thread నూలువడుకుట. to * wire కమ్ములు యీడ్చుట. I drew the secret out of him వాడి మర్మాన్ని బయట పెట్టితిని. I cannot * my breath వూపిరి విడవలేను. I drew my first breath there నేను ఆ స్థలములో పుట్టినాను. he drew his last breath here వాడు యిక్కడ చచ్చినాడు. to * a sigh నిట్టూర్పు విడుచుట. to * a tooth వైద్యుడు పంటిని పెరుకుట. to * conclusions in Logic అనుమేయించుట ఊహించుట. to * the curtain తెరవేసుట. he drew a veil over those affairs ఆ సంగతులను మరుగున పెట్టినాడు. to * aside తొలగదీసుట. to * lots చీట్లువేసుట. to * money రూకలు తీసుట It drew my attention యిందుచేత నాకు యెచ్చరిక అయినది, కనుక్కొన్నాను. they draw an essence from chillies మిరపకాయలలో ద్రావకము దించుతారు. this drew tears from him యిందుచేత వాడికంట్లో నీళ్ళు వచ్చినవి. this drew a strange remark from him యిందుచేత అతను వొక వింతమాట చెప్పినాడు. he was hanged, drawn, and quartered వాణ్ని వురిదీసి దించి కడుపు కోసి పేగులుతీసి శవాన్ని నాలుగుతునకలు చేసినారు. the brigs, drawing very little water were able to go close to the shore ఆ వాడలు కొంచెము నీళ్ళలో తేలుతవి గనుక గెట్టుదగ్గిరికి పోగలవు. the ship *s three feet water ఆ వాడ నీళ్ళలో మూడడుగులున్ను కడమ బయటనున్ను వుంటున్నది. the ship drew three feet : but after the guns were put in she drew four ఆ వాడ మూడడుగులు మునిగివుండినది అయితే పిరంగులు యెక్కించిన తరువాత నాలుగు అడుగులు మునిగింది (in painting) వ్రాసుట. to * back వెనక్కుతీసుట. he drew his hand back వాడు చేతిని వెనక్కుతీసుకొన్నాడు. this will * down a calamity యిందుచేత వ్యాకులము వస్తున్నది. this drew forth his applause యిందుచేత శ్లాఘించినాడు. this drew forth his admiration యిందుచేత స్తుతించినాడు. he drew in his horse గుర్రముకు కళ్ళెము యీడ్చి నిలిపినాడు. to * in the breath వూపిరిని లోగా తీసుకొనుట they drew me into the plot నన్ను ఆకట్రలో కలియ వేసుకొన్నారు. he drew the shoe off జోడు తీసివేసినాడు. he drew the water off నీళ్ళు వడిసిపోయ్యేలాగు చేసినాడు. he drew me off నన్ను తొలిగించినాడు. he drew the mob off ఆ గుంపును దూరా తీసుకొని పోయినాడు. he drew the shoe on జోడు వేసుకొన్నాడు. I will * out a letter నేను వొక జాబు వ్రాస్తాను. he drew out an account వాడు వొక లెక్క వ్రాసినాడు. he drew out or * up the troops సేనను వరసగా నిలిపినాడు. to * out a thorn నాటిన ముల్లుతీసుట. she drew her hand over his face అది వాడిముఖమును తుడిచింది. he drew his foot over it దాన్ని తొక్కినాడు. he drew his tongue over it దాన్ని నాకినాడు. he drew himself up or crouched దేహమును ముడుచుకొన్నాడు. or erected his head నిక్కినాడు.

To Draw, drâ, *v. n.* తీసిపోవుట, యింకిపోవుట, యిగిరిపోవుట. the boil *s పుండు చీము కూరుతున్నది. పుండు తీపుతీస్తున్నది. the matter is *ing to a close అదని ముగియవచ్చినది. the marriage is now *ing near పెండ్లి దగ్గిరికొస్తున్నది. he drew aside వొత్తినాడు, తొలగినాడు. to * back వెనక్కు తీసుట. they drew near him వాడిదగ్గిరికి వచ్చి

వారు. the feast *s nigh పండుగ సమీపిస్తున్నది, పండుగ దగ్గిరించినది. the people drew together జనము కూడినది. It is *ing towards evening అస్తమానము కావచ్చినది. he drew up to me నా సమీపమునకు వచ్చినాడు. they drew up in a line వాండ్లు వరుసగా నిలిచినారు. I drew up at his door వాడి యింటిదగ్గిర గుర్రమును నిలిపినాను. he drew upon me కత్తిదూసుకొని నాపైకి వచ్చినాడు. he drew upon me for money నాపేరట హుండీ వ్రాసినాడు.

Drawback, *n. s.* drâ'back, తరుగు వట్టము. (want or disqualification) లోపము, తక్కువ. or objection ఆటంకము, తొందర, ఆయాసము.

Drawbridge, drâ'bridge, *n. s.* అగడ్తకువేసే కీలువారధి, యిదిపలకలతో చేసినది, అక్కరలేనప్పుడు లేవనెత్తివేస్తారు.

Drawee, *n. s.* తనపేరట వచ్చిన హుండికి రూకలు చెల్లించేవాడు.

Drawer, drâ'ĕr, *n. s.* a sliding box in a chest సొరుగు. a man servant పనివాడు, మేటి, నీళ్ళు చేదే పనివాడు. the * of a money bill హుండీ వ్రాసేవాడు, రూకలు తీసుకొని హుండియిచ్చేవాడు.

Drawers, drâ'ĕrz, *n. s.* సొరుగు. a chest of * సొరుగులుగల పెట్టె. or breeches నిజారు. చల్లడము.

Drawing, drâ'ing; *n. s.* చిత్రమువ్రాసేపని, పటము. * master చిత్రపని నేర్పేవాడు. * paper పటములు మొదలైనవి వ్రాసేదళమైన కాగిదము. a * of a lottery లాటరిచీట్లు యెత్తడము. the * of a wound or boil కురుపుచీము కూర్చడము, తీపులు తియ్యడము.

Drawing-room, drâ'ing-room, *n. s.* కచ్చేరియిల్లు, వచ్చేవారికి దర్శనము యిచ్చేయిల్లు, రాజదర్శనము యిచ్చే సభ.

To Drawl, drâl, *v. n.* దీర్ఘాలుగా మాట్లాడుట, దీర్ఘములుగా చదువుట.

Drawn, *pass. past.* of the verb to draw యీడ్చిన, వ్రాసిన. See To Draw. The sword was * ఆ కత్తిదూయబడ్డది, యుద్ధము ఆరంభమైనది. a * sword విచ్చుకత్తి. the bond was * ఆ పత్రము వ్రాయబడ్డది. a long * note in music ఉదాత్తస్వరము, ప్రచయము, మూర్ఛన. a deep * sigh నిట్టూర్పు. a * game ఉభయత్ర గెలుపులేని ఆట, నరికినరి అయిపోయిన ఆట. * up in battle array యుద్ధసన్నద్ధులై వుండే.

Draw-well, drâ'well', *n. s.* చేదుడుబావి.

Dray, drā, *n. s.* సరుకులువేసే పెద్దబండి. * horse బరువుబండిగుర్రము, అనగా మోటగుర్రము అటువంటి గుర్రము యీదేశములో లేదు. * man బరువుబండితోలేవాడు. a bird's nest పక్షిగూడు.

Drazel, *n. s* See Wretch, Drab.

Dread, dred, *n. s.* బెదురు, భయము, భీతి, దిగులు.

Dread, dred, *adj.* భయంకరమైన, అతిఘనమైన. * Sovereign శ్రీమహారాజులుంగారు.

To Dread, dred, *v. a.* భయపడుట, దిగులుపడుట. I * fever నాకు జ్వరము వచ్చునని భయముగా వున్నది. he *s this greatly వాడు యిందుకుమహా దిగులుపడుతాడు.

Dreadful, dred'fŭl, *adj.* భయంకరమైన, అఘోరమైన. పాపిష్టి. a * wound మహాపెద్దగాయము, మహాబలమైనగాయము. * death దుర్మరణము. * news చెడ్డసమాచారము.

Dreadfully, *adv.* అతిభయంకరముగా. he was * angry వాడుమహాకోపముగా వుండినాడు. it is * cold పాడుచలిగావున్నది. this is chiefly a female word యిది ముఖ్యముగా స్త్రీలు ఆడేమాట.

Dreadless, dred'less, *adj.* నిర్భయమైన.

Dream, drēm, *n. s.* కల, స్వప్నము. a mere * వట్టి భ్రమ.

To Dream, drēm, *v. n.* కలగనుట స్వప్నముకనుట. to think యెంచుట, తలచుట. I little dreamt that he would come to-day అతడు నేడు వచ్చునని నేమయెంతమాత్రము తలచలేదు.

To Dream, drēm, *v. a.* కలలో చూచుట. you must have dreamt this నీవుదీన్ని కలలో చూచివుండవలెను, అనగా భ్రమపడివుందువు.

Dreamer, drēm'ĕr, *n. s* కలగన్నవాడు, భ్రాంతుడు, పిచ్చియెన్నికలు గలవాడు, మూఢుడు.

Dreamless, drēm'less, *adj.* కలలులేని. * sleep గాఢనిద్ర, మంచినిద్ర మరణము.

Dreamy, *adj.* అస్పష్టమైన. * elegance in poetry అవ్యక్తమధురము.

Drear, drēr, Dreary, drēr'y, *adj.* పాడుగావుండే భయంకరము గావుండే, కాపురములేనివుండే, అఘోరమైన. a * spot నిర్జన ప్రదేశము, కాపురములేనివుండేప్రదేశము. a * prospect యేమిలేనట్టుండే

ఆసే అఘోరింపు.

Drearily, *adv.* భయంకరముగా. అఘోరముగా. బావురుమని.

Dreariness, *n. s.* బావురుమని వుండడము. భయంకరముగా వుండడము.

Dredge, dredȝe, *n. s.* చేపలుపట్టే నొకరకపు వల.

To Dredge, dredȝe, *v. n.* వలవేసుట. *v. a.* పిండి చల్లుట, ముగ్గుపెట్టుట.

Dredgingbox, *n. s.* పిండి చల్లడానకుండే డబ్బి, ముగ్గుగొట్టము.

Dreggy, dreg'gy, *adj.* మడ్డిగావుండే, మష్టుగావుండే, కశ్మలముగావుండే.

Dregs, dregz, *n. s* మడ్డి, మష్టు, గసి. * of castor oil ఆముదపుపుచ్చు. the * of the people నీచులు, క్షుద్రులు, తుచ్ఛులు, తుక్కుమూక. he drank it to the * దాన్ని అడుగు పిప్పికూడా విడిచిపెట్టకుండా తాగివేసినాడు. Harischandra drained the cup of misery to the * హరిశ్చంద్రుడు పడని పాట్లులేవు. In these * of time (Boston's Fourfold State, chap. I.) యీ కలియుగమునందు.

To Drench, drensh. *v. a.* తడుపుట ముంచుట. a *ing rain జడివాన. he *ed me with water నీళ్లు పోసి నన్ను తడిపినాడు. to * a horse with physic గుర్రానికి భేదికి యిచ్చుట. to * a horse or to make it drink గుర్రానికి నీళ్లు చూపుట.

Drench, drensh, *n. s.* దాహము, యిదిశిష్టుమాటకి physic for a brute గుర్రములు మొదలైన వాటి-యిచ్చే భేదిమందు.

Drenched, *adj.* తడిసిముద్దైన. దొప్పదోగిన. I was * in the rain వానలో దొప్పదోగగా తడిసినాను. the sword that was * in blood నెత్తురు కారులుగావుండే కత్తి.

To Dress, dress, *v. a.* బట్టలు తొడుగుట, దిద్దుట, సవరించుట, బాగుపరచుట, పనుపరచుట, పక్వము చేసుట. వండుట. she *ed her child in red అది బిడ్డకు యెర్రబట్టలు తొడిగినది. to * food వండుట, పాకము చేసుట. he *ed his own dinner తానుగా వండుకొన్నాడు. he *ed himself బట్టలు తొడుక్కొన్నాడు. to * a wound గాయము కట్టుట. to * or curry a horse గుర్రానికి గోరపము పెట్టుట. తోముట, మాలీసుచేసుట. to * cloth or skin పదను చేసుట. to * a garden తోటపదముచేసుట, యెరువు మొదలైనవివేసి పనుపరచుట. to set right or arrange దిద్దుట. he ploughed and *ed the field అపొలమును దున్ని చక్కపెట్టినాడు. he *ed up the history ఆ కథను మహాశృంగారించి చెప్పినాడు. she *ed herself up అది శృంగారించు కొన్నది.

To Dress, dress, *v. n.* బట్టలు తొడుక్కొనుట. they * in white వాండ్లు తెల్లబట్టలు తొడుక్కొంటారు. she *es ill అది వికారముగా బట్టలు తొడుక్కొంటున్నది.

Dress, dress, *n. s.* బట్టలు, వుడుపు, వేషము. give me a clean * నాకు చలువ వుడుపు యియ్యి. head * పాగా, కలికితురాయి, రాకడి, కొప్పు, పువ్వులు మొదలైనవి. అయితే టోపి మాత్రముకాదు. he came in full * శృంగారించుకొని వచ్చినాడు. undress సాధారణమైన వేషము, నిత్యమువేసుకొనే వుడుపు.

Dressed, *adj.* బట్టలు తొడుక్కొన్న, దిద్దిన, సవరించిన, బాగుపరచిన, పనుపరచిన, పక్వమైన, వండిన. * in a tiger's skin పులి తోలును బట్టగాకట్టుకొన్న. * in mortal flesh మనుష్యాకారమెత్తిన. half * or half boiled సగబాయిగావుండే. సడిశి వుడకక వుండే.

Dresser, dress'er, *n. s.* One employed in regulating or adjusting anything తీర్పరి, దిద్దుబాటు చేసేవాడు. the * of a field సావవాడు. the * of a garden తోటమాలి. a servant in hospital డాక్టరు చేతికింద వుండే పనివాడు. a bench in a kitchen వంటయింట్లో సామానులు పెట్టుకొనే పలక, బల్ల.

Dressing, dress'ing, *n. s.* ఉడుపు, శృంగారము, సవరించడము, పక్వము చేయడము, పచనము. *s of a wound గాయముమీదకట్టేకట్టు. a * room బట్టలు తొడుక్కొనేగది. she gave him a good * వాడ్ని బాగా చీవాట్లుపెట్టింది. manual labour upon ground కృషి, వ్యవసాయము.

Dressy, *adj.* అలంకారప్రియమైన. a * woman అలంకారప్రియురాలు.

To Dribble, dribble, *v. n.* బొట్లుబొట్లుగా కారుట. the estate *d away ఆ యాస్తి కొంచెము కొంచెముగా కరిగిపోయినది.

Dribblet, drib'blet, *n. s.* రవంత, చిల్లర. there was a * of money remaining కొంచెము చిల్లర రూకలు నిలిచినది.

Dribbling, *adj.* సోనగాకురిసే, జల్లైన, తేనిపోని. a * rain సన్నచినుకు.

Dried, *adj.* యెండిన, శుష్కించిన, వరుగైన, యింకిన, యిగిరిన, వట్టిపోయిన. * fruit వరుగు.

Drift, drift, *n. s.* వేగము, పురువడి, దెబ్బ. the * of the river carried him away ఆయేటి వేగముచేత వాణ్ని కొట్టుకొని పోయినది. * wood యేట్లో కొట్టుకవచ్చిన మానులు. a * of sand యిసుకదిన్నె, యిసుకకుప్ప, సైకతము. the aim of action ఉద్దేశ్యము. I do not see his * అతని తాత్పర్యము నాకు తెలియలేదు.

To Drift, drift, *v. n.* నీళ్లల్లో కొట్టుకొనివచ్చుట, తేలుతూ వొడ్డుకు వచ్చుట. the ship *ed ashore ఆ వాడ తనంతటనే గట్టుకు కొట్టుకొని వచ్చినది. the sand *ed much యిసుక కుప్పకుప్పలుగా అయినది.

To Drift, drift, *v. a.* గట్టుకు తోసుట. the waves *ed the corpse to the shore ఆ పీనుగ అలల్లో గట్టుకు కొట్టుకొని వచ్చినది.

To Drill, drill, *v. a.* to pierce బెజ్జము వేసుట, రంధ్రముచేసుట, తొలుచుట. (troops) శిక్షించుట కవాయిత్తు చేసుట.

Drill, drill, *n. s* శిక్ష, సాధకము దిద్దుబాటు, వరవడి, మేలుబంతి. they are in good * వాండ్లు చక్కగా శిక్షితులై వున్నారు, వాండ్లుబాగా తీరివున్నారు. a carpenter's tool బరమా, పిడిసాన. a * bow తొరపణము తిప్పేకొయ్య. a * plough వెదగొర్రు, గొర్తి, జడ్డిగెముగలగొర్రు. or ape కోతి.

Drilled, *adj.* కవాయితుచేసితీరివుండే, సాధకపడ్డ, మెదిగిన. he has been well * in grammar వాడు వ్యాకరణమందు సుశిక్షితుడై వున్నాడు.

To Drink, dringk, *v. n.* తాగుట. to *to or * his health దండముబెట్టుట, దీవించుట, వకరిపేరు చెప్పి దీవించి తాగుట.

To Drink, dring, *v. a.* తాగుట. దాహము పుచ్చుకొనుట. they gave him to * వాడికి దాహానికి యిచ్చినారు. fever *s up their strength జ్వరము చేత వాండ్ల బలము అణిగిపోతున్నది. to absorb యీడ్చుకొనుట పీల్చుట. they drank in his histories వాడుచెప్పే కథలనుమహా ఆదరముగావిన్నారు. the ground *s in the rain వాననీళ్ళు భూమిలోయింకిపోతున్నది. *ing horn పానపాత్రము, చషకము.

Drink, dring, *n. s.* తాగే వస్తువ, నీళ్ళు, పానకము, సారాయి మొదలైనవి. he gave them * వాండ్లకు దాహానికి యిచ్చినాడు. meat and * అన్నపానాదులు, అన్నోదకములు. కూడునీళ్లు. this story was meat and * to him యిది వాడికి అవలీలగా వున్నది.

Drinker, dringk'ĕr, *n. s.* తాగేవాడు, పానము చేసేవాడు.

Drinking, *n. s.* తాగడము. a * cup పానపాత్రము, చషకము. * trough కుడుతితొట్టి.

Drink-money, *n. s.* కూలివాండ్లకు తాగడానకు బహుమానముగాయిచ్చే రూకలు.

Drink-offering, *n. s.* అర్ఘ్యము, తర్పణము.

To Drip drip, *v. n.* కారుట, బొట్లుబొట్లుగా పడుట, వడుసుట. his blood * ping sword నెత్తురు వడుస్తూవుండే కత్తి.

To Drip, drip, *v. a.* కారనిచ్చుట.

Dripping, drip'ping, *adj.* తడిసిన, దొప్పదోగిన. * rain సన్నగావడే తుంపర. it is * wet అదిముద్దగా తడిసివున్నది. a * day ముసురువాన పట్టిన దినము.

Dripping-pan, *n. s.* నిప్పునవాల్చే మాంసముమీద పోసేనెయ్యి పడడానకై కింద పెట్టేబోగిణి, చట్టి.

Drippings, *n. s.* నిప్పునవాల్చుతూవుండే మాంసము మీద పోయగా జారిన నెయ్యి.

Dripstone, *n. s.* నీళ్ళువడియు కట్టే వకతరహా రాతి మంగ. యీమకిరిలో నీళ్ళుపోసిపెట్టితే బొట్లుబొట్లుగా కారుతున్నది. స్థు ఆనీళ్ళు అతినిర్మలముగా వుంటున్నది.

To Drive, drīve, *v. a.* తోలుట, నడిపించుట, గద్దించుట. he drove a nail into the wall ఆ గోడలో చీలనుకొట్టినాడు. The explosion of the powder drove the bricks into my house తుపాకిమందు భగ్గున అంటుకొన్నందున ఆ యిటికరాళ్ళు మా యింటిలో చెదిరిపడ్డవి. he drove a bargain with me వాడునాతో బేరమాడినాడు. he *s a good trade మంచి వర్తకము చేస్తాడు. they drove or forced him to dismount వాణ్నిగుర్రము విడిచి దిగమని నిర్బంధించినారు. to*asunder విడకొట్టుట చీలేటట్టుకొట్టుట. he drove them away వాండ్లను అవతలికి తరిమినాడు. the wind drove it away అది గాలికి కొట్టుక పోయినది. he drove them back వాండ్లను వెనక్కు తరిమినాడు. the rain drove me into the house వానకు ఆ యింట్లో చొరబడ్డాను. this drove him into debt యిందుచేత వాడు

అప్పులపాలైనాడు. this drove them mad యిందు చేత వాండ్లు పిచ్చివడ్డారు. యిందుచేత వాండ్లు కలవరపడ్డారు, భ్రమపడ్డారు. he drove the mob off ఆ గుంపును అవతలికి తోలినాడు. they drove him out of the caste వాణ్ని కులములో నెలివేసినారు. he drove the demon out వాడు దయ్యాన్ని తోలినాడు. he drove his wife in a carriage వాడి పెండ్లామును బండిలో పెట్టి తీసుకొనిపోయినాడు. I will * you there నిన్ను అక్కడికి నాబండిలో కూర్చుండపెట్టుకొని పోతాను. the smoke drove the mosketoes out పొగకు దోమలు పోయినవి. this drove the business out my thoughts యిందుచేత నాకు ఆసంగతి మరిచిపోయినది. this drove him out of his senses యిందుచేత వాడికి వళటి తోచకపోయినది. he drove through the town బండిమీదయెక్కి పట్టణము చుట్టినాడు. he drove his spear thro' my arm వాడు బల్లెముతో నాచెయ్యి తూటుపోపొడిచినాడు. this drove me to tell him I could not go యిందుచేత నేను పోలేనని అతనితో చెప్పవలసివచ్చినది. poverty drove him to sell his house వాడిదరిద్రమునేది యిల్లుకూడా అమ్ముకోవలసి వచ్చినది.

To Drive, drīve, *v. n.* కొట్టుకొనిపోవుట, పోవుట. he drove home బండిమీదయెక్కి తానే తోలుకొని యింటికిపోయినాడు. the ship drove ashore ఆ వాడ దరితట్టింది. we let the ship * ఆ వాడను గాలి పోయిన దోవను పోనిచ్చినాము. the wind was driving along గాలి వడిగా కొట్టుతూవుండినది. a driving rain గాలి తెర్చివాన. what are you driving at నీఅభిప్రాయ మేమి. నీభావ మేమి.

Drivel, drivl, *n. s.* చొంగ, జొల్లు, లాలా.

To Drivel, drivl, *v. n.* జొల్లుకారుట he *s or he talks like a fool వెర్రివాడివలె మాట్లాడుతాడు.

Driveller, drivl'ler, *n. s.* యొంబన్న, వెర్రిముఖము.

Drivelling, *adj.* చొంగకార్చుకొనే. a * fool వెర్రిగొడ్డు. * nonsense వెర్రికూతలు, పిచ్చిముద్దులు.

Driven, drivn, *Part.* of Drive తోలిన, తోలబడ్డ, కొట్టుకొనిపోయిన, పోబడ్డ. It was * into his flesh అది వాడికండలోకి దూసుకొనిపోయినది. the ship was * into this part by stress of weather అసాధ్యమైన గాలివానచేత ఆవాడ యీరేవుకు వచ్చి చేరినది, I am * to do this నేను యిది చేయవలసి వచ్చినది. నేను యిది చేయకుంటే విధిలేక వచ్చినది. * snow పోగుగా చేరిన మంచుకుప్పలు. white as * show అతిధావళ్యమైన.

Driver, *n. s.* తోలేవాడు, సర్దారు, నాయకుడు. a slave * బంటుతావాండ్ల మేస్త్రి. a sail in a ship వాడవెనకటి నిడుపువాటుగా వుండే రెక్కచాప.

To Drizzle, driz'zle, *v. n.* చినుకుట. it is drizzling సన్నచినుకులు పడుతూ వున్నవి.

Drizzle, driz'zle, *n. s.* తుంపర, చినుకు, తుంపర.

Drizzly, driz'zly, *adj.* తూరగా వుండే, చినుకులుగా వుండే.

Drogoman, *n. s.* (meant for Tarjumān) మునిషి, తర్జిమా చేసేవాడు. వ్యవహారకుడు. గుమాస్తా.

Droll, drōll, *n. s* హాస్యగాడు.

Droll, drōll, *adj.* విచిత్రమైన. వేడుకైన, హాస్యకరమైన. a * history నవ్వించేకథ. a * dress నవ్వు వచ్చే వేషము.

Drollery, drōl'ler-y, *n. s.* యెగతాళిపని. కుచోద్యము. వేడుక, హాస్యము, వెర్రిచేష్టలు.

Drollness, *n. s.* యెగతాళి హాస్యము, కుచోద్యము, వెర్రిచేష్ట.

Dromedary, drum'ē-dar-y, *n. s.* పెద్దలొట్టిపిట. తేగిరావు.

Drone, drōne, *n s.* సోమారి, బద్ధకముగా వుండేవాడు, పనికిమాలినవాడు. a sort of bee తేనె చేయని ఈగ. in music శ్రుతి. a musical instrument used by snake-catchers పాముసాగసరము.

To Drone, drōne, *v. n.* కాలహరణము చేసుట. జాగు చేసుట.

Dronish, drōn'ish, *adj* బద్ధకముగల. జాగుచేసే. బద్ధైన.

To Droop, drûp, *v. n* and *v.a.* కుప్పించుట, ఓడించుట, దుర్బలమౌట, కుంగుట, కుంచుట. వాడిపోవుట, వాలిపోవుట, వేలబడుట, చెడుట. వేలవేసుట. he *ed from the day he heard this యిది విన్న నాటినుంచి వాడు కుంగిపోయివున్నాడు. he *ed his head తల వేలవేసినాడు. this revived his *ing spirit యిందుచేత వాడికి వుండిన ఆయాసము తీరినది.

Drooping, *adj.* నిస్త్రాణగా వుండే. నిస్సత్తువగా వుండే. కుంగి వుండే.

Drop, drop, *n s.* బిందు, చినుకు, కణము, బొట్టు. the least * of water రవ్వన్నినీళ్ళు. bring me a * of

water రవన్ని నీళ్ళు తీసుకరా. by *s బొట్లుబొట్లుగా. to pour * by * బొట్టుబొట్టుగా విడుచుట. a * or specific మందు. she wears *s in her ears అది జుమికీలు వేసుకొని వున్నది. A Hindu woman wears a * at the nose హిందూస్త్రీలు బులాకు వేసుకొంటున్నారు. a * or shoot of a banyan tree మర్రివూడ. a gallows * పురికిసేవాడ్ని నిలవబెట్టి గొంతుకు వురి తగిలించి తన్నేపలక.

To Drop, drop, *v. n.* పడుట, జారుట, వాలుట రాలుట. to trickle కారుట, స్రవించుట దిగుట. from something that *ped I saw he knew this వాడు హఠాత్తుగా యిది నోకమాట జారవిడిచి నందుచేత వాడికి యిది తెలుసునని తోస్తున్నది. his teeth *ped out వాడిపండ్లు వూడిపోయినవి. It *ped to pieces అది తునకలై పోయినది. he *ped down the wall and ran away గోడమీద నుంచి దుమికి పరుగెత్తి పోయినాడు. he answered this question and the matter *ped యీ ప్రశ్నకు ఉత్తరము చెప్పినంతలో అసంగతి తీరిపోయినది. with these words the matter *ped యీమాట లతో ఆ ప్రస్తావము నిలిచినది. to * asleep నిద్ర బట్టుట. I am *ping asleep నాకు కిూరుకు వస్తున్నది. he *ped in yesterday నిన్న అకస్మాత్తుగా నాయింటికి వచ్చినాడు. he is just *ping off కునుకుపాట్లుగా వున్నాడు. the fruit *ped off the tree ఆ చెట్లో నుంచి పండు రాలినది.

To Drop, drop, *v. a.* పడనిచ్చుట, జారవిడుచుట, విడిచిపెట్టుట, వదులుకొనుట రాల్చుట. they *ped milk on the bread రొట్టెమీద పాలు చిలకరించినారు. she *ped a tear అది యేడిచినది. he *ped the subject ఆ ప్రస్తావము మానుకొన్నాడు. he *ped the pursuit ఆయత్నమును మానుకొన్నాడు. he has now quite *ped me నన్ను యిప్పుడు బొత్తిగా చెయ్యివిడిచిపెట్టినాడు. they *ped the conversation ఆ సంభాషణ మానుకొన్నారు. you must * me a letter నీవు నాపేరట వొక జాబు వ్రాయవలసినది. the cow has *ped a calf ఆ యావు యీనింది. she *ped or drooped her eyes అది తల వంచుకొన్నది. the ship dropped anchor లంగరు వేయబడ్డది.

Dropped, *adj.* పడ్డ, విడిచిపెట్టిన, మానుకొన్న, జార విడిచిన, రాల్చిన, రాలిన. the vowel U is * by elision సంధి వచ్చినప్పుడు ఉకారము లోపిస్తున్నది.

See the verb to drop.

Dropping, *adj.* పడే, కారే, స్రవించే, జారే, రాలే.

Dropping, *n. s.* చినుకులు.

Dropsical, drop'si-cal, *adj.* మహోదర వ్యాధిగల, పాండురోగముగల.

Dropsy, drop'sy, *n. s.* మహోదరము, పాండు.

Dross, dross, *n. s.* చిట్టము, లోహము లోని మష్టు. * of iron యినుప చిట్టము. this is mere * యిది పనికిమాలిన తుక్కు.

Drossiness, *n. s.* కల్మషము. from the * of the silver యిది కందువెండి అయినందున.

Drossy, dross'y *adj.* కల్మషముగల, మష్టుగల కందు. because the silver was * కందు వెండై నందున.

Drought, drout, Drouth, *n. s.* కరువు, క్షామము, అనావృష్టి.

Drove, drōve, *n. s.* మంద, గుంపు, తండ, బిడారము. a * of cattle తోలుకొనిపొయ్యే పశువుల మంద. a * of laden bullocks పెరికె యెద్దుల బిడారు.

Drover, drōv'ĕr, *n. s.* పశువులు, మేకలు మొదలైన వాటిని తోలేవాడు, పశువుల వర్తకుడు.

To Drown, drown, *v. a.* ముంచుట, నీళ్ళలో ముంచి చంపుట. he *ed his grief in study వాడివ్యసనము మరిచి పొయ్యేటట్టుగా గ్రంథశోధనచేస్తూ వుండినాడు.

To Drown, drown, *v. n.* మునుగుట, మునిగిపోవుట, నీళ్ళలో మునిగిపోయి చచ్చుట.

Drowned, *adj.* మునిగిన నీళ్ళలో పడి చచ్చిన. the field is * ఆ పొలము నీళ్ళలో మునిగిపోయినది. her face was * in tears దాని ముఖము కన్నీరు మయముగా వుండినది. * in sorrow వ్యసనాక్రాంతుడై న. his voice was * in the uproar ఆ సందడిలో వాని కంఠము వినబడలేదు.

Drowning, *n. s.* నీళ్ళలో పడి చావడము.

Drowsily, drow'*zi*-ly, *adv.* నిద్రమబ్బుగా, సోమారితనముగా.

Drowsiness, drow'*zi*-ness, *n. s.* నిద్రమబ్బు, కునికిపాటు, సోమారితనము.

Drowsy, drow'*zy*, *adj.* నిద్ర మబ్బుగా వుండే. I was * నాకు నిద్రమబ్బుగా వుండినది.

To Drub, drub, *v. a.* పులుముట, మొత్తుట, బాదుట.

Drubbing, *n. s* పులమడము, మొత్తడము, బాదడము. they gave him a good * వాణ్ని బాగా పులిమి విడిచి పెట్టినారు. he got a sound * వాడికి మంచి

దెబ్బలు తగిలినవి.

To Drudge, drudje, *v. n.* చాకిరిగా పాటు పడుట, వెట్టికి పని చేసుట, గులాము పనిచేసుట. he *s at writting వాడు వెట్టికి వ్రాస్తాడు, అనగా శీఘ్రముగా వ్రాస్తాడు.

Drudge, drudje, *n. s.* చాకిరిగా పనిచేసేవాడు వెట్టికి పాటుపడేవాడు, అమితికి పనిచేసే వాడు a village * or serf వెట్టివాడు.

Drudgery, drudj'ĕr-y, *n. s.* హీనవృత్తి, నీచపని, గులాముపని, వెట్టిపని.

Drudgingbox, drudj'ing-box, *n. s.* See Dredging-box.

Drug, drug, *n. s.* మందు దినుసు, మందు సరుకు. a fatal * చచ్చే టందుకు తాగే విషము. or opium నల్ల మందు. the fragrant * or tobacco పొగాకు. those books are now a mere * యిప్పుడు ఆ పుస్తకముల ముఖము యెవరు చూచేది లేదు.

To Drug, drug, *v. a.* మందు పెట్టుట. they *ged the wine to stupify him వాడికి తెలివి తప్పేటట్టు సారాయిలో మందు కలిపినారు.

Drugget, drug'get, *n. s.* గొంగళి, ముతకగుడ్డ.

Druggist, drug'gist, *n. s.* మందుల అంగడి వాడు. a *'s shop గంధపొడి, మందులు మొదలైనవి అమ్మే అంగడి.

Druid, drû'id, *n. s.* పురోహితుడు, అనగా యింగ్లీషు వాండ్లు క్రైస్తవులు కాక మునుపు, విగ్రహ పూజ చేస్తూ వున్నప్పుడు వాండ్ల పురోహితులకు యీ పేరు వుండేది.

Drum, drum, *n. s.* డోలు తంబురా. a large * పెద్దతంబురా, భేరి a tomtom or Indian * డుడుము. a kettle * దమామము, నగార. a sort of * beaten with the fingers మద్దళము, మృదంగము. "the *s of heaven resounded" i. e. "it thundered" దుందుభులు మ్రోసినవి. the * of the ear చెవితోలు. they held a court martial on the * head తంబురా దగ్గరనే కూర్చుండి తీర్పు చేసినారు. అనగా దండులో నిలిచింది నిలిచినట్టే తక్షణము కోర్టుకూడి తీర్పుచేసినారని అర్థము.

To Drum, drum, *v. n.* తంబురా కొట్టుట. never * with your fingers వేళ్ళతో వాయించక the dog *med on the hare's back ఆకుక్క కుందేటి వీపు మీద వూరికె బాదినది.

To Drum, drum, *v. a.* దండోరా వేసి వెళ్ళ గొట్టుట, చాటింపుట. they *med him out దండోరా వేసి వాణ్ని వెళ్ళగొట్టినారు. he *med the story in my ears నాతో అనంగతిని నమ్మపెట్ట వూరికె చెప్పుతూ వచ్చినాడు.

Drummajor, drum-mā'jor, *n. s.* తంబురా వాండ్లలో పెద్ద.

Drummer, drum'mĕr, *n. s.* తంబురా కొట్టేవాడు, పిడుదండుకు నేరస్థులను కొరడాతో కొట్టువాడు.

Drumstick, *n. s.* తంబురాకొట్టేకొయ్య. of a fowl కోడికాలి జంఘము.

Drumstick vegetable, *n. s.* మునగకాయ.

Drunk, drungk, *adj.* imbibed తాగిన. the medicine that was * తాగినమందు, పుచ్చుకొన్న అవుషధము. intoxicated తాగిన, మయకముగావుండే. మత్తుగా వుండే. he is * తాగిమయకముగా వున్నాడు. he got * తాగిమయకముగా వుండినాడు. after the cow has * ఆవునీళ్లు తాగినతరువాత. * with rage ఆగ్రహముచేత తెలివితప్పిన.

Drunkard, drungk'ard, *n. s.* తాగుబోతు, లొట్టముచ్చు.

Drunken, drungkn, *adj* తాగిన మయకముగా వుండే, మత్తుగా వుండే.

Drunkenness, drungkn'ness, *n. s* మత్తు, మయకము, కయిపు.

Dry, drȳ, *adj* and *adv.* యెండిన కుష్కించిన, ఆరిన, యింకిన, వట్టిపోయిన. a * lime యెండిన నిమ్మకాయ. he wiped it * తడిలేకుండా తుడిచినాడు. * bread వట్టి కూడు, కుషాన్నము అనుపానము లేని కూడు. the * season యెండకాలము, వరువు. a * day యెండాకాలము చినుకులేనిదినము. a * month వర్షము కురియనినెల. a * cough పొడిదగ్గు I am * నాకు దాహముగా వున్నది. why should I drink when I am not * దాహము లేనప్పుడు నేనెందుకు నీళ్ళుతాగేది. they milked the cow * ఆ యావును వట్టిపించినారు the cow is gone * ఆయావు వట్టిపోయినది. a * cow వట్టిపోయిన ఆవు. there was not a * eye present అక్కడ వుండిన వాండ్లలో కండ్లనీళ్లు పెట్టనివాండ్లు లేరు. a * disposition క్రౌర్యము. a * remark విరసమైనమాట, పెడసరమైన మాట. * humour హాస్యగర్భమైన సరసోక్తి, అనగా పైకి న్యాయము అగుపడేది పట్టుగా విచారిస్తే వట్టి యెగతాళిగా వుండే మాట. this book is written in a * style యీ

గ్రంథము నీరసముగా రచించబడివున్నది. or acrid as wine వొగరైన, కటువైన. * cultivation శాడారంభము, మెట్ట సాగుబడి. * land తీరము, రేవు, పాడినేల. Dry land produce (such as wheat, barley, zonna &c.) మెట్టపంట. See Wet land produce a * leaf వరగు, యెండు టాకు. * measure ధాన్యము, వుప్పు మొదలైన వాటిని కొలిచే తూము మొదలైన కొలతలెక్క. a * well నీరువట్టిపోయిన బావి. to squeeze * రసముతే కుంచాపిండుట. high and * మెట్టన వుండే. the boat was left high and * పడవ కట్టమీదను వేసి వుండినది.

To Dry, drȳ, *v. a* యెండగొట్టుట, యెండబెట్టుట, అరబెట్టుట. or wipe away moisture తడి తుడుచుట. this burning wind dries up the strength యీవడగాడ్పు కళలన్ని పీలుస్తున్నది she dried the wet cloth at the fire అది తడిగుడ్డను సెగను కాచినది. she dried her hair తల అర్చుకొన్నది.

To Dry, drȳ, *v. n.* యెండుట, యెండిపోవుట, అరుట, యింకిపోవుట. he put the clothes to * దోవతులు అరవేసినాడు. she spread the corn to * అది వడ్లను యెండబోసినది.

Dryly, drȳ'ly. *adv.* విరసముగా, క్రూరముగా, అనహ్యముగా.

Dryness, *n. s.* యెండడము, యెండిపోవడము. * of taste వొగరు. * of humour భావగర్భితమైన హాస్యము. * of manner పెడసరము, మూర్ఖము.

Drynurse, drȳ'nurse', *n. s.* బిడ్డలను కాపాడేవనికత్తె. or guide యజమానుణ్ని చేతికింద వేసుకొని తిప్పేవాడు. he is * to the secretary పేరుసెక్రెటేరిదవని పినిది.

Drysalter, *n. s.* A dealer in salted or dried meats, sauces, oils, pickles, and various other articles వుప్పువేసిన, తేక, యెండబెట్టిన మాంసము, వూరగాయలు మొదలైన వ్యాపారము చేసేవాడు

Dryshod, *adv.* అరికాలు తడవకుండా. he went over the river * వాడు అరికాలు తడియకుండా యేరు దాటినాడు, అనగా యేటిలో లోతిగా నీళ్ళు లేదనే భావము.

Duad, *n. s.* (a Platonic phrase) ద్వైతము, ద్వంద్వము.

Dual, dū'al, *n. s.* ద్వివచనము. there is no * in Telugu or English తెలుగులోగాని యింగ్లీషులోగాని ద్వివచనము లేదు.

Dub, dub, *n. s.* (Indian word for a penny) డబ్బు.

To Dub, dub, *v. a.* కొట్టుట, తట్టుట, పేరు యిచ్చుట, కితాబు యిచ్చుట. the king *bed him knight రాజు వాడికి knight అనే కితాబును యిచ్చినాడు.

Dub, dub, *n. s.* a blow, a knock దెబ్బ, పేటు, పెట్టు. rub a * * తంబురా ధ్వనిని గురించిన అనుకరణ శబ్దము.

Dubber, *n. s.* (Indian word) సిద్దె. for oil నూనెసిద్దె.

Dubious, dū'bi-us, *adj.* సందేహమైన, అనుమానమైన, సందిగ్ధమైన.

Dubiously, *adv.* సందేహముగా, అనుమానముగా, సందిగ్ధముగా.

Dubiousness, *n. s.* సందేహము. from the * of the business యిది సందేహగ్రస్తమైనదని గనక.

Ducal, dū'cal, *adj.* సేనాధిపతిసంబంధమైన. he is of * rank సేనాధిపతిఅనే పేరు అతనికి కలదు. పుట్టుకచేతనే కాని వుద్యోగముచేత కాదు. all the king's younger sons and their wives are of * rank రాజుయొక్క చిన్నకొడుకులకున్ను వాండ్ల భార్యలకున్ను యీ కితాబు కలదు. See Duke.

Ducat, duc'at, *n. s.* ఒకతరహావరహా. * gold అపరంజి బంగారు.

Duchess, *n. s.* దొరసాని, అనగా Duke యొక్క భార్య.

Duchy, *n. s.* Duke అనే అధికారి యేలిన రాజ్యము. యిప్పుడు యిది వట్టి కితాబు అయిపోయినది. the * of Lancaster లాంకస్టరనే జమీందారి అనగా రాజ్యము.

Duck, duck, *n. s.* బాతుకాకు, దీనిపుంజు Drake అనబడుతున్నది. the wild * చిలువ అడవికాకు. the black tufted * నల్లచిలువ. the comb * జుట్టుచిలువ. the braminy * బావనకోడి. a word of fondness స్త్రీనిగురించిన ముద్దుపేరు. he gave a * with his head లటుక్కున తలవంచుకొన్నాడు. a kind of cloth వొకతరహా ముతకగుడ్డ.

To Duck, duck, *v. a.* లటుక్కున ముంచుట. they *ed him వాణ్నికట్టుబట్టలతో ముంచినారు. the *ing stool నాటుపురాలలో కాపులు పోరుడుడుకుతెయ్యి దుడుకుగా వుండే స్త్రీని నీళ్ళలో ముంచియెత్తడమనేతిత, యిది గాడిదెమీద వూరేగించడమువకు సమానము.

To Duck, duck, *v. n.* తలవంచుట.

Ducked, *adj.* మునిగిన. he was * వాడు నీళ్ళలో మునిగినాడు, యిది యెగతాళిమాట. I was completely * నేను దొప్పదోగ తడిసినాను.

Ducking, *n. s.* మునగడము, దొప్పదోగడము. I got a complete * దొప్పదోగ తడిసినాను.

Ducklegged, duck'leggd, *adj.* పొట్టికాళ్ల.

Duckling, duck'ling, *n. s.* బాతుపిల్ల.

Duckmeat, *n. s* నీళ్లలో పయిరు అయ్యే నాచుతరహా గడ్డి. నాచుతరహాపాచి.

Duct, duct, *n. s.* నరము, కాలువగట్టు.

Ductability, *n. s.* (gentleness, obedience, tractability, goodness) శాంతము, మంచితనము. See Cowper's Letters, 16th June 1789.

Ductile, duc'tile, *adj.* నయమైన, అనగా మంచిలం గారువలెసాగే. వెట్టకాని. infancy is * బాల్య మందు యెట్లా తిప్పితే అట్లా తిరుగుతున్నది

Ductility, duc-til'i-ty, *n. s* నయము. gold shews great * బంగారులో నయ మధికము.

Dudgeon, dud'ǵon, *n. s.* displeasure అసహ్యము. he took it in * యిది విని అసహించినాడు. రేగినాడు.

Due, dūe, *adj.* చెల్లించవలసిన, యివ్వవలసిన, రావలసిన, అచ్చవలసిన, బాకీగా వుండే. proper న్యాయమైన. fit తగిన. * honor తగిన గౌరవము. as far as is * తగినట్టుగా, తగుమాత్రముగా, న్యాయముగా. he came in * season or in * time సమయానికి వచ్చినాడు. it is * to him to say that he never asked it వాడు యెన్నడు అడగలేదని చెప్పవలసినది ధర్మమే. money still * యింకా రావలసినరూకలు, యింకా చెల్లించవలసిన రూకలు. when the bill falls * హుండి గడువుబాటికి. the bill is over * అహుండిగడువు తప్పినది. he is * to me two visits or two visits are * to me by him వాడు నా దర్శనమునకు రెండుమాట్లు రావలసినబాకీ యున్నది. అనగా నేను వాడిదర్శనమునకు రెండుమాట్లు పోయినాను వాడు రెండుమాట్లు రావలసినబాకీ యున్నదని భావము. * west పశ్చిమదిశ.

Due, dūe, *n. s.* బాకీ, అప్పు, ఋణము, రావలసినది he got his * వాడికి న్యాయముగా జరిగినది, అనగా వాడికి తగిన బహుమానముగాని తగిన శిక్షగాని అయిన దని భావము. *s or fees మేర, వర్తన వచ్చుబడి. a list of his debts and his *s తాను వాళ్లకి యివ్వవలసినదిన్ని తనకు వాళ్లవల్ల రావలసినదిన్ని వ్రాసివుంచేపట్టి. the *s of tenderness సాత్వికధర్మము. to give him his * he is honest వాడు పెద్దమనిషి అనడము ధర్మమే.

Duel, dū'el, *n. s.* ద్వంద్వయుద్ధము, అనగా అవమానముపడ్డవాడు, అవమానము చేసినవాడున్ను కత్తితోగాని పిస్తోలుతోగాని చేసే జగడము.

Duelling, *n. s* ద్వంద్వయుద్ధవాదిక, అనగా అవమానపడ్డవాడున్ను అవమానము చేసినవాడున్ను కాల్చుకొనేవాడికగాని నరుక్కొనే వాడికగాని యనిఅర్థము.

Duellist, dū'el-list, *n. s.* ద్వంద్వయుద్ధముచేసేవాడు. See Duel.

Duenna, dû-en'na, *n. s.* పెద్దతలగా వుండేటిది. or housekeeper యింటి యజమానురాలు.

Duet, dû-et', *n. s.* యిద్దరుగా పాడేపదము.

Dug, dug, *n. s.* పొదుగు. చన్ను.

Dug, dug, *n. s.* *Preterit and part pass.* of Dig.

Duke, dūke, *n s.* సేనాధిపతి. he is a * వానికి సేనాధిపతి యనే పేరుగలదు. యిది పుట్టుకచేత వచ్చిన పేరుగాని వుద్యోగము వల్ల వచ్చినదికాదు. the * of York సీమరాజు యొక్క రెండో కొడుక్కు వుండే కితాబు. he dined with * Humphry వాడు ఆకాశరామయ్యతో భోజనము చేసినాడు. అనగా పస్తుగా వున్నాడు

Dukedom, dūke'dom, *n. s* Duke అనే అధికారము.

Dulcet, dul'ćet, *adj.* సరసమైన, మాధుర్యమైన. * notes సుస్వరములు శ్రావ్యమైన స్వరములు.

Dulcimer, dul'ći-mẽr. *n. s* వొకతరహాపిడెలు.సితారా.

Dull, dull, *adj.* మందమైన జడమైన. మొద్దైన, మొండి, కాంతివిహీనమైన, మకమకలాడే. a * fellow జడుడు, మందుడు. the lamp burns * దీపము మకమకలాడుతుంది. the fire is * నిప్పు రాజలేదు. * red మడ్డియెరుపు. he is * of hearing వాడికి చెవులుమందము. the knife is * ఆకత్తి మొద్దుగా వున్నది. a * day మసుపుగా వుండేదినము.

To Dull, dull, *v. a.* మాంద్యము కలగచేసుట. the picture is *ed అపటము మెరుగు మాసిపోయినది, పాతగిలిపోయినది. his taste is *ed by drunkenness తాగుబోతైనందున వాడికి రుచిపచి తెలియలేదు.

Dullness, dul'ness, *n. s.* జబ్బు, జాడ్యము, మాంద్యము, శాంద్యము.

Duly, dū'ly, *adv.* తగినట్టుగా, వొప్పుగా, చక్కగా, సరిగ్గా.

Dumb, dum, *adj*. మూగైన, నోరులేని. a * man మూగవాడు. a * animal నోరులేని జంతువు. struck * మానుపడ్డ. this struck him * యిందు చేత వెరగుపడి మాన్పడ్డాడు. * shew మూగసైగ. * bells లోడీలు. he plays with * bells వాడు లోడీలు తిప్పుతాడు.

Dumbfounded, Dumfounded, Dumbfoundered, *adj*. మానుపడ్డ. ఆశ్చర్యపడ్డ.

Dumbness, dum'ness, *n. s.* మూగతనము నిశ్శబ్దము.

Dumby, *adj*. at cards నలుగురు ఆడవలసిన కాకితాల ఆటను ముగ్గురుగా వుండి ఆడడములో యిద్దరు రెండు చేతులు ఆడగా కడమ రెండు చేతుల ఆటను వొకడుగా ఆడేఆట.

Dumpish, dump'ish, *adj* వ్యాకులముగల. జడమైన. మొద్దైన.

Dumpling, dump'ling, *n. s.* సుకియ, సుగియ, పూర్ణము, కుడుములు సంకటి. apple *s సుకియలు. mutton *s మాంసపు సుగయలు.

Dumps, dumps, *n. s.* వ్యాకులము. వ్యసనము విచారము. he was in the * అసహ్యపడ్డాడు. చిదరపడ్డాడు. నోరెత్తడు యిది నీచమాట.

Dumpy, *adj*. పొట్టియైన. గిడ్డైన. కురచైన. a * woman పొట్టది.

Dun, dun, *adj*. జాదికాయపలక వర్ణముగల. కపిల వర్ణమైన, పింగళవర్ణమైన. ధూసరవర్ణముగల a * cow దోరావు.

Dun, dun, *n. s.* గోజాడేవాడు, తరువుకాడు. తరువు చేసేవాడు. నక్షత్రతరువు చేసేవాడు. (తగాద చేసేవాడు. H.)

To Dun, dun, *v. a.* గోజాడుట. తరువుచేసుట. నక్షత్ర తరువుచేసుట. కక్కసించుట. (తగాదచేసుట. H.)

Dunce, dunce, *n s.* జడుడు. మొద్దు. చదువురాని పిల్లకాయ, మూఢుడు. I am a * at cards యెంత చెప్పిచ్చినా నాకు కాకితాలాట రాలేదు.

Dunderhead, *n s.* పిచ్చిగొడ్డు. యిది యెకసక్కెమాట.

Dunes, or Downs *n. s.* యిసుక దిన్నెలు, పోళ్ళు. See Madras Journal IX 309.

Dung, dung, *n. s.* మలము. పియ్య. of sheep or goats పెంటిక. of cows పేడ. గోమయము. dried cow * for fuel యెరుపిడకలు. * or manure పెంట. యెరువు. of birds or fish రెట్ట. of horses or elephants లద్ది. * of dogs, * of wild animals human * మలము. పియ్య. అమేధ్యము. devil's * or assafoetida యింగువ. * of flies యూపి.

To Dung, dung, *v. n.* యెరుగుట regarding sheep or goats పెంటికలువేసుట. of cows or buffaloes కడిబెట్టుట, పేడవేసుట. to manure a field యెరువు వేసుట. of birds or fishes రెట్టవేసుట. of horses or elephants లద్దివేసుట. to * the field by penning sheep on it మేకలమందకట్టుట.

Dungagree, *n. s.* (a sort of canvas) దంగిడి. This is a Bombay word. See Voyages of Stavorinus 3. 22.

Dungeon, dun'jon, *n. s.* చెరసాల. నేలకింద వుండే చెరసాల, బందేఖానా. In the * of hell నరక కూపము దు. he is a perfect * of learning విద్యా సముద్రుడు.

Dunghill, dung'hill, *n. s.* పేడకుప్ప. పెంట. he died on a * వాడు అనాథప్రేతమై చచ్చి కుక్క నక్క యీడ్చుకొనిపోయినది he is on his own * what can I do వానిచేత అధికారము వున్నది నే నేమిచేతును. every fool is proud on his own * యెంత అల్పుడైనా తనచేతికింద వుండే వాండ్లమీద తనమహిమలను చూపిస్తాడు. గేహేశూరః. the creatures of his own * తనచేతికింద అనాథవతులు. భృత్యులు.

Dunghill, dung'hill, *adj*. (base, cowardly) తుచ్ఛమైన, జడిసిన. పిరికి. నీచమైన. * fowls పెరటికోళ్లు.

Dunnage, Dunning, *n. s.* in ships వాడలలో సరుకులు పాలకకుండా నడిమికి దిగించే తాళ్ళు.

Duo, *n s.* యిద్దరు పాడేపదము.

Duodecimo, dū.ō-deċ'i-mō, *n. s.* వొకతరహాచిన్న బొక్కు. అనగా వొకతావు కాకితము ఆరుమడతలుగా వుంటున్నది.

Dupe, dūpe, *n. s.* యేమరినవాడు, మోసపోయిన వాడు. I was his * నేను వాడిచేత మోసపోయినాను. వాడిచేత గడ్డతిన్నాను.

To Dupe, dūpe, *v. a.* యేమరించుట, మోసపుచ్చుట. he *d them ఆతడిచేత వాండ్లు గడ్డతిన్నారు.

Duped, *adj*. యేమరిన, మోసపోయిన, మాయలో చిక్కిన.

Duping, *n. s.* యేమార్పు, మోసము, వితలాటకము.

Duplex, *adj*. See Double.

Duplicate, dū'pli-cāte, *n. s.* జత. these keys are

duplicates యీాధికము అధికమునది. a pawn-brokers * కుదువపెట్టుకొన్నవాడు యిచ్చేచీటి I sent my bill in * వాడికి నాయొద్దరెండు ప్రతులుగా పంపించినాను. he wrote the letter in * ఆ జాబును రెండు ప్రతులుగా వ్రాసినాడు.

Duplicity, dû-plic'i-ty, *n. s.* మాయ, మోసము, కుట్ర, పితలాటకము.

Durability, dû-ra-bil'i-ty, *n. s.* అక్షయత్వము, శాశ్వతము. స్థిరత, నిలకడ. దార్ఢ్యము. horn has great * కొమ్ముదినాలుపేరట వుంటున్నది.

Durable, dū'ra-ble, *adj.* శాశ్వతమైన. స్థిరమైన, దినాలుపేరటవుండే, బలమైన. గట్టి. silk is more * than cotton గుడ్డకంటే పట్టుకట్టు శాశ్వున్నది. this cloth is not * యీాబట్టకట్టు శాశదు.

Durably, *adv.* స్థిరముగా, దృఢముగా, గట్టిగా బలముగా.

Durance, dū'rance, *n. s.* కావలి కయదు. he was held in * వాడు కావలిలో వుండినాడు.

Duration, dû-rā'shon, *n. s.* కాలము, కాలపరిమాణము. what was the * of his reign? వాడు యెన్నాళ్ళు ప్రభుత్వము చేసినాడు endless * నిత్యత్వము. an illness of long * దీర్ఘరోగము. a life of long * దీర్ఘాయువు a life of short * అల్పాయువు. a war of long * బహుదినాలు జరిగిన యుద్ధము. an illness of a certain * కొన్నాళ్ళు వుండిపొయ్యేరోగము.

Duresse, dū'resse, *n. s.* కావలి. కైదు.

During, dūr'ing, *prep.* లో, అప్పుడు, పర్యంతము, దాక. * youth బాల్యమందు బాల్యములో. * sleep నిద్రలో. * this month యీానెలంతా. * next వచ్చేనెల కడవెళ్లా. * this యింతలో. * the day పాయింకాలముదాక. * my stay నేను వుండేటప్పుడు. * meals తినేటప్పుడు. భోజన కాలములో.

Durst, (the *past* of Dare) తెగించినది. I * not to go there అక్కడికి పోను అడిసినాను. he told me I might go if I * తెగించి పొయ్యేటట్టైతే పొమ్మన్నాడు.

Dusk, dusk, *n. s.* చీకటి, సందెచీకటి. he came at * దీపాలుపెట్టే వేళకు వచ్చినాడు. in the * of the morning తెల్లవారి చీకటి వేళలో. It appeared in the * అది చాయగా అగుపడ్డది

Duskily, *adv.* చీకటిగా, చాయగా, నాదగా, లీలగా.

Duskiness, *n. s.* చీకటి. from the * of her skin దాని శరీరము నల్లపైనందున.

Duskish, dusk'ish, *adj.* రవ్వంతనల్లని. రవ్వంతచీకటి.

Dusky, dusk'y. *adj.* నల్లని, ధూసరమైన, ధూమ్రమైన, చాయగా అగుపడే. లీలగా అగుపడే. or dark complexion నల్లని చాయగల.

Dust, dust, *adj.* దుమ్ము, ధూళి, బుగ్గి, మసి. to beat to * చూర్ణము చేసుట. gold * బంగారుయిసుక. for our body is * మనశరీరము మృత్స్వరూపము గనక this is mere * in the balance యిది తృణప్రాయము.

To Dust, dust *v. a.* తట్టుట, తుడుచుట, దులుపుట, చిలకరించుట he *ed the fruit with sugar ఆ పండ్లలో చక్కెర చల్లినాడు.

Duster, *n. s.* (a towel) దుమ్ము తట్టే గుడ్డ.

Dustman, *n. s.* కుప్పవాడు వీధులు వూడిచేవాడు.

Dusty, dust'y, *adj.* దుమ్ముగా వుండే, మురికైన, ధూళిధూసరితమైన.

Dutch, *adj.* ఒలాందాదేశ సంబంధమైన. a * man ఒలాందావాడు. a * Venus పొట్టిపడుచు.

Dutchess, dutch'ess, *adj.* దొరసాని. See Duchess.

Dutchy, dutch'y, *n. s.* See Duchy.

Duteous, dū'yus, *adj.* సద్భక్తిగల వినయవిధేయముగల. నమ్రతగల.

Dutiful, dū'ti-fŭl, *adj.* సద్భక్తిగల, వినయవిధేయముగల. నమ్రతగల.

Dutifully, *adv.* సద్భక్తిగా, వినయవిధేయముగా, నమ్రతగా.

Dutifulness, *n. s.* సద్భక్తి. వినయవిధేయత. నమ్రత.

Duty, dū'ty, *n. s.* ధర్మము, విధి, పని, భారము. It is your * to obey ఆజ్ఞప్రకారము నడుచుకోవలసినది నీధర్మము this is a disagreeable * విధిలేక చేయవలసివచ్చినపని. * obliged him to go abroad పనివల్ల అతనికి పరదేశమునకు పోవలసివచ్చినది. an unavoidable * తీరనికర్మము చేయక విధిలేక వచ్చిన కర్మము. the * or office of General సర్వసేనాధిపత్యము. the duties of friendship స్నేహధర్మములు. public * సర్కారుయుద్యోగము. filial * పుత్రులు మాతాపితృవిషయమందు వుండవలసిన ధర్మము. paternal * తల్లితండ్రులకు బిడ్డలయందు వుండవలసిన ధర్మము. daily *duties* ప్రతిదినము చేయవలసిన పనులు, నిత్యకృత్యములు. the guard is now upon * సిపాయులు పారామీద

వున్నారు. he is now off * వాడిపారా అయినది. after he paid his * or respects to his parents తల్లిదండ్రులకు చేయవలసిన మర్యాదలు చేసి present my * to him అతనికి నాదండము చెప్పు. నా సలాము చెప్పు. duties at church పూజ. after the duties of the toilet శృంగార విధులు దీర్చుకొని. the * paid on goods శిరువ, సుంకము.

Dwarf, dwârf, *n s.* మరుగుజ్జు, గుజ్జు, వామనుడు, పొట్టివాడు. గిడ్డవాడు. గిటకవాడు.

Dwarf, dwârf, *adj.* నేల. పొట్టి as "* kindney beans" &c. నేలముల్లాకు, నేలవేము, నేలవెలగ మొదలైనవి. a * cow పొట్టి ఆవు. కంచి ఆవు. * cattle గిటకపశువులు. the * banian tree కుబ్జవటము. the * mango tree గుజ్జుమామిడి.

Dwarfed, *adj* మరుగుజ్జుగా వుండే, గిటకగా వుండే. పొట్టిగా వుండే.

Dwarfish, *adj.* మరుగుజ్జుగా వుండే, గిటకగా వుండే, పొట్టిగా వుండే.

To Dwell, dwell, *v. n.* నివాసముచేసుట, కాపురముండుట. he dwelt upon the subject for a long time అందున గురించి బహుదూరము మాట్లాడినాడు, వుపన్యసించినాడు. he dwelt long on the weakness of this evidence యీసాక్షిని నమ్మకూడదని బహుదూరము మాట్లాడినాడు. why should you * upon this subject యిందున గురించి అడుగడుక్కు యెందుకు వూరక మాట్లాడుతావు.

Dweller, *n. s* నివాసముచేసేవాడు. కాపురముండే వాడు.

Dwelling, dwell'ing, *n. s.* నివాసము. వునికిపట్టు, యిల్లు. బస. గృహము. he made his * on the mountain కొండమీద వాసము చేసినాడు.

Dwellinghouse, *n. s.* కాపురము వుండే యిల్లు. కాపురము చేసే యిల్లు.

Dwellingplace, *n. s.* నివాసస్థలము.

To Dwindle, dwindle, *v. n.* కుప్పించిపోవుట, సన్నమూలువడుకుట, వుడుగుట, పూచపోవుట, క్షయించిపోవుట, తక్కువౌట

Dwindled, *adj.* ఉడిగిన, పూచపోయిన. క్షయించిన, the estate has * away ఆయాస్తి యేమి లేక పోయినది.

Dwt, *n. s* అనగా Pennyweight.

Dye, or Die, *n. s.* చాయ, రంగు, వన్నె, అద్దకము. applied to the teeth కప్పు. crimes of the deepest * మహత్తైన పాపములు.

To Dye, or Die, *v. a.* చాయవేసుట, రంగువేసుట, అద్దకము వేసుట.

To Dye, *v. n.* See To Die, *v. n*

Dyed, or Died, *adj.* చాయవేసిన. అద్దిన, తడిపిన తడిసిన.

Dyeing or Dying, dȳ'ing, *adj.* of colour అద్దకము చేసే of death చచ్చే. a * vat అద్దకము చేసేతొట్టి. * accents హీనస్వరము. * words అవసానకాలమందు చెప్పేమాటలు. the * notes of the trumpet, తుతారాస్వరము యొక్క అవరోహణము.

Dyeing, or Dying, dȳ'ing, *n s* (of colour) అద్దకము, చాయవేయడము. (of death) మరణము.

Dying, dȳ'ing, Pll (of death) చస్తూ. * he desired them to do so వాడు చస్తూ అట్లా చేయుమన్నాడు. he is in a * state వాడు చచ్చేగతిగా వున్నాడు. a * sound or fall క్రమేణ అణిగిపొయ్యేధ్వని, క్రమేణ హీనమై పొయ్యేధ్వని, ధ్వని యొక్క అవరోహణము. the * light of day అస్తమానకాలము. to his * day వాడు చచ్చేదాక. వాడిదేహము వుండే పర్యంతము.

Dying, dȳ'ing, Pll (of colouring) అద్దకముమగురించి. a * vat చాయ వేసేతొట్టి.

Dyke, *n. s.* See Dike.

Dynamics, *n. s.* యంత్రశాస్త్రము.

Dynasty, dyn'as-ty, *n. s* దొరతనము, ప్రభుత్వము. అధికారము. రాజవంశము. the *kuru* * కురువంశము.

Dysentery, dys'en-ter-y, *n. s.* అతిసారము, గ్రహణి.

Dyspepsy, dys'pep-sy, *n. s.* అజీర్ణము.

Dyspeptic, *adj.* అజీర్ణ సంబంధమైన. * symptoms అజీర్ణలక్షణములు.

Dysury, dyzh'ú-ry, *n. s.* మూత్రకృచ్ఛ్రము నీరడపు. నీరుచురుకు.

E. అనగా East. మరిన్ని in music సంగీత శాస్త్రములో పకారము. (because P is the fifth consonant. See Sir. W. Jones on Hindu music.)

Each, ēch, *n. s.* ఒకరొకడు, చెరి. * took half చెరిసగము యెత్తుకొన్నారు. * got ten pagodas తలా పదిపదవరహాలు చిక్కినది. you may take which

you please, * is good నీకు యిష్టమైనది యెత్తుకో అన్ని మంచివే దేన్ని పట్టితే అది మంచిదే. * brought a horse * తలా వొకగుఱ్ఱమును తెచ్చినారు. * said what he thought వాండ్లవాండ్లకు తోచినది వాండ్లు వాండ్లు చెప్పినారు Let * esteem other better than themselves (Philipp. 2. 3.) తనకంటె యితరుడు మేలని పరస్పరమున్ను యెంచవలసినది. నాకంటె నీవు మేలు, నాకంటె నీవు మేలని వొకరినొకరు యెంచవలసినది. * thinks himself the best వాడు వాడు తనమట్టుకు తాను గట్టివాడుగా యెంచుతాడు. * of them took ten ఒకటొకడు పదేసి యెత్తుకొన్నాడు. * of them may be worth ten rupees ఒకటొకటి పది రూపాయలు చేసును. he gave a book to * of them వాండ్లకు తలా వొక పుస్తకమును యిచ్చినాడు.

Each, ēch, *adj.* ప్రతి చేరి. on * side of the river యేటికి యీగట్టున అగట్టున. on * side of the road మార్గమునకు వుభయపార్శ్వముల యందున్ను. on * side of the hill పర్వతమునకు వుభయపక్కముల యందున్ను. in * hand ఉభయహస్తముల యందున్ను. * day ప్రతిదినము. * man అయా మనిషి. ప్రతిమనిషి. at * word she shed tears మాటమాటకు అది కన్నీళ్ళు పెట్టుకొన్నది. on * cheek రెండు చెంపలయందు. * foot అకాలు యీకాలు. to * other ఒకరికొకరు, పరస్పరము. they blessed * other ఒకరిని వొకరు దీవించినారు. in a chess-board the lines cross * other చదరంగపు పలకలో గీతలు అడ్డము దిగటముగా పడుతవి.

Each, ēch, *adv.* చేరి, తలా. she gave them a book * వాండ్లకు తలా వొకపుస్తకమును యిచ్చినది. they took one * చేరి వొకటి యెత్తుకొన్నారు.

Eager, ē'gĕr, *adj.* ఆతురమైన, ఆశ్యాశగల, అపేక్షగల. he is * for instruction వాడు విద్యాతురుడై వున్నాడు. See how * the cat is to catch the rat ఆ యెలుకను పట్టవలెనని ఆ పిల్లికి మనసు యెట్లా కొట్టుకొంటున్నదో చూడు.

Eagerly, ē'gĕr-ly, *adv.* ఆతురముగా, ఆశ్యాశగా.

Eagerness, ē'gĕr-ness, *n. s.* ఆతురము, ఆశ్యాశ, ఆశ్యాపేక్ష, ఉత్సాహము.

Eagle, ēgle, *n. s.* వకవిధమైన పెద్దపక్షి. గూళి, పక్షిరాజు, గరుత్మంతుడు యిది చచ్చిన గొడ్లను పెరుక్కొని తినదము లేదు గనక గరుత్మంతుడే యనవచ్చును. In Rev. (V. 7 విహంగం A† which merely is a bird గండభేరుండపక్షి P† గరుడ K†.

Eagle-eyed, ēgl'yd, *adj.* దూరదృష్టిగల, సూక్ష్మదృష్టిగల, దూరాలోచనగల, సూక్ష్మబుద్ధిగల.

Eaglet, ē'glet, *n. s.* గూళిపిల్ల.

Eagle-wood, *n. s.* అగరు. (See article in the Penny Cyclop.)

Ear, ēr, *n. s.* చెవి. కర్ణము. the top of the * తొనచెవి. the tip, lobe, or lower part of the * కిందిచెవి, చెవితమ్మె. the drum of the * గూబ. he has a good * for music వాడికి సంగీతములో గొరవకలదు. have you a good * నీకు సంగీతములో తప్పువొప్పు కనుక్కొనే జ్ఞానకద్దా. I have no * for music నాకు సంగీత శాస్త్రము యొక్క స్వారస్యము తెలియదు. they say she sings very well; I do not think so, but I have no * for music అది బాగా పాడుతుందంటారు నాకు అట్లా తోచలేదు. అయితే నాకు సంగీతములో జ్ఞానము లేదు. the *s of a bowl తోండి యొక్క చెవులు. * of corn కంకి. వెన్ను. * wax గులిమి. an * pick గులిమితీసే పుడక. when it came to his *s అది అతని చెవినిపడ్డప్పుడు. he gave * to these words వాడు యీమాటలను ఆలకించినాడు. చిత్తగించినాడు. Lend me your *s (Shakespeare) అవధారు, ఆలకించండి. as they possessed the king's ear వాండ్లు రాజుచెవిని పట్టి ఆడిస్తూ వుండినారు గనక. they poisoned the king's * against me నామీద రాజు చెప్పినారు. God bowed down the * to our prayer దేవుడు మామొరను ఆలకించినాడు. he turned away the * from me or he turned a deaf * to me నేను చెప్పినమాటను చెవిని పెట్టలేదు, నామాటను పెడచెవిని పెట్టినాడు. he set them by the *s వాండ్లకు కలహము పెట్టినాడు. he fell over head and *s into the water వాడు నీళ్లలో బుడింగుమని మునిగినాడు. he is up to the *s in business పనిలో మునిగివున్నాడు. he is over head and *s in debt వాడు అప్పులో మునిగివున్నాడు. Take care ! he will be about your *s క్షుద్రము నిన్ను చెంపకాయ పుచ్చుకొంటాడు. Take care ! you will bring the magistrate about your *s క్షుద్రము పైన మేజిస్ట్రేటువాండ్లు వున్నారు. By doing so he raised a nest of hornests about his *s యిట్లా చేయడముచేత వూరంతా వాడిమీద లేచినారు. they knocked the house about his *s

అయిల్లు పడకొట్టి వాడితలమీద తోసినారు. Don't make dog's *s in the book పుస్తకములోని కాగితపు కొనలను మడవక.

To Ear, ēr; *v. a.* దున్నుట, కృషిచేసుట, వ్యవసాయము చేసుట.

Earing, *n. s.* దున్నడము, కృషి, వ్యవసాయము. * time దున్నే కాలము.

Earl, erl, *n. s.* వొకవిధమైన ప్రభువు, జమీందారి.

Earldom, erl'dom. *n. s.* వొకవిధమైన జమీందారి యొక్క కితాబు.

Earlier, *adv.* అదిని ముందుగా, మొదట, త్వరగా.

Earlier, *adj* తొలి, తొంట, మొదటి. in the * stages of the disease ఆ రోగమునకు ఆరంభదశలో.

Earliest, *adj* మొదటి. Send it me by the * opportunity దాన్ని నాకు అతిత్వరగా పంపించవలసినది. from the * ages కృతయుగము మొదలుకొని. since the * periods అనాదిగా.

Earl-marshal, *n. s* దండులో మేజిస్ట్రేటు పనిచూసేవాడు.

Early, er'ly, *adj.* and *adv.* ముందర, శీఘ్రము, అకాలపు. * in the morning వేకువజామున. he dined very * to-day వాడు నేడు పెందలకడ భోజనము చేసినాడు. he keeps * hours వాడు లేవడ మున్నుత్వర, భోజనము చేయడమున్ను, పండుకోవడ మున్నుత్వర. * fruits కాలానికి ముందుగా పండిన పండ్లు. * tobacco అకాలపు పొగాకు. at an * age బాల్యమందు.

To Earn, ern, *v. a.* ఆర్జించుట, సంపాదించుట, గడించుట. unable to * his bread there, he went away అక్కడ కూటికి గడవనందున లేచిపోయినాడు.

Earnest, er'nest, *adj* అత్యాదరణమైన, అత్యాదరముగల, మనఃపూర్వకమైన ఉత్సుకముగల, ముఖ్యమైన, వాస్తవమైన. an * prayer అత్యాదరముగా చేసుకొన్న ప్రార్థన. at his * request అతడు మిక్కిలి బతిమాలుకొన్నందున he wrote me an * letter about this యిందునుగురించి నాకు అతిముఖ్యమైనజాబు వ్రాసినాడు ఒతిమాలుకొని వ్రాసుకొన్నాడు. are you in * about this? యిది వట్టి వొట్టిమాట కాదుగదా, అనగా యిది వాస్తవమేనా. I am in * in saying this యిది వాస్తవము. యిది నేను పూరక చెప్పేమాట కాదనుసు. he set about the work in * వాడు అతనికి మహా అక్కరగా పూనుకొన్నాడు. I assure you I am in * నామాట తప్పదని నీవు గట్టిగా నమ్మవలసినది. words that are spoken in * మనఃపూర్వకముగా చెప్పే మాటలు. he is not in * వాడు పైకి చెప్పేమాట. he is only half in * about it వాడు అందుకు అర్ధాంగీకారముగా వున్నాడు. Do you think that I am not in * నేను చెప్పేది వొకటి చేసేది వొకటి అనుకొన్నావా. words that are not in * పైకి చెప్పేమాటలు.

Earnest, er'nest, *n. s.* or earnest money సంచకారము, అచ్చారము. this is an * of what he will hereafter do యిఖమీదట వాడు చెయ్యబొయ్యే పనికి యిది అవకాశిక.

Earnestly, er'nest-ly, *adv.* అత్యాదరముగా, బతిమాలుకొని, ప్రార్థేయపడి ఆశగా, అక్కరగా.

Earnestness, *n. s* ఆదరము, ఆతురము, అక్కర, వాంఛ.

Earnings, *n. s.* సంపాద్యము. this estate was his brother's * యీఆస్తి వాడి అన్న సంపాద్యము.

Earring, ēr'ing', *n. s.* కర్ణభూషణము కుండలము పోగులు కమ్మలు మొదలైనవి.

Earshot, ēr'shot, *n. s.* వినబడేదూరము he was out of * వాడు వినబడే దూరానికి మించి పోయినాడు. he was within * అతడు వినబడే దూరములో వుండినాడు.

Earth, erth, *n. s* భూమి, నేల మన్ను. black * రేగటిమన్ను. white * సుద్ద. * salt మంటివుప్పు, మడ్డివుప్పు. fuller's * చవుడు. the world జగత్తు. let all the * worship him లోకులెల్లా అతడ్ని పూజించవలసినది or the inhabitants of the world లోకులు. a foxes * నక్కబొక్క. here on * యిహము నందు. what on * do you mean అయ్యో నీవు యేమిమాట చెప్పతావు. what on * shall I do అయ్యో నాకు యేమిగతి what on * is that అయ్యో అదియేమి. I do not know what on * this is అది యేమియొకుటో నాకు తెలియదు. how on * should he give this వాడివ్వడము యేమాట యొక్కడిది.

To Earth, erth, *v. a.* మట్టికింద దాచుట, భూమిలో దాచుట. to unearth a fox నక్కను బొక్కలో నుంచి వెళ్లదీసుట.

To Earth, erth, *v n* భూమిలో దాగుట. the fox *ed ఆనక్క బొక్కలో దాగినది.

Earthborn, *adj.* భూమిలో పుట్టిన జంతువైన.

Earthen, erthn, *adj* మంటితో చేసిన, మంటి, మృణ్మయమైన. * pot కుండ. * ware కుమ్మరస్వరూపములు. అనగా కుండ, చట్టి, పింగాండ్లు మొదలైనవి.

Earthiness, *n s.* మంటివాసన. from the * of the taste మంటివాసనగా వున్నందున.

Earthly, erth'ly, *adj.* ఐహికమైన, సాంసారికమైన. * enjoyments ఐహిక సుఖములు * ties సంసారబంధనములు. an * nature ఐహికస్వభావము. the spiritual body is different from the * body సూక్ష్మశరీరము వేరు స్థూలశరీరము వేరు. not one * thing (Johnson calls this *a female hyperbole,* but it is an ancient phrase) ఏకటిన్ని లేదు. ఏమిన్ని లేదు. I did not say one * word నేను వొకటిన్ని చెప్పలేదు. (In James 3. 15 సాంసారికం. A†.)

Earthlyminded, *adj.* పాశబద్ధుడైన. సంసారబంధముగల.

Earthnut, *n. s.* వేరుశనగలు.

Earthquake, erth'qŭake, *n. s.* భూకంపము.

Earthworm, *n s.* యెర్రలు, వానపాములు.

Earthy, erth'y, *adj.* మృణ్మయమైన. భూసంబంధమైన. an * smell మంటివాసన. (In 1 Cor. 15. 47 పార్థివ. A†.)

Ear-wax, ēr wax', *n. s* గుబిమి.

Ear-wig, ēr'wig, చెవిలోదూరే పురుగు. ఆరుద్రపురుగువంటిది.

Ease, ēze, *n. s.* నెమ్మది. నిమ్మళము హాయి. సుఖము. సౌఖ్యము, సులభము. he is now at * వాడు నిమ్మళముగా వున్నాడు. I am ill at * regarding him అతణ్ని గురించి నాకు వ్యాకులముగా వున్నది. he lives at * వాడు సుఖజీవిగా వున్నాడు. నిమ్మళముగా వున్నాడు. he took his * విశ్రమించినాడు. అలుపు దీర్చుకొన్నాడు.

To Ease, ēze, *v. a.* శాంతపరచుట ఉపశమనము చేసుట, సుళువుచేసుట, లఘువుచేసుట. this *d his mind యిందువల్ల వాడికి నెమ్మది అయినది. he *d off the rope ఆతాడును వదిలించినాడు. ఆతాడును వళ్ల విడిచినాడు. this *d the pain యిందుచేత ఆనొప్పి నివారణమైనది. to * nature శంకాని వర్తికి పోవుట. to* himself శంకా నివర్తికి పోవుట లఘుశంకకు పోవుట.

Easil, *n. s.* ఐల్ల, యేటవాలుగా వుండేఐల్ల. the painting * పటమును పెట్టివ్రాసే యేటవాలుఐల్ల. the reading * ఐల్ల. మేజా.

Easily, ēz'ily, *adv.* సులభముగా, సుళువుగా, అనాయాసముగా.

Easiness, ēz'i-ness, *n. s* సులభము, చులకన, అనాయాసము. from the * of the task యిది నిండా సులభమైనది గనక. he has great * of manners వాడు సర్వసులభుడు.

East, ēst, *n. s.* తూర్పు. * wind తూర్పుగాలి

Easter, ē'stĕr, *n. s.* Easterday పాశవండుగ. క్రీస్తు చచ్చి మళ్లీ బతికి లేచిన సంగతియొక్క జ్ఞాపకార్థమై చేసేపండుగ.

Easterly, ēst'ĕr-ly, *adj.* తూర్పు సంబంధమైన. * wind తూర్పుగాలి.

Eastern, ēst'ĕrn, *adj* తూర్పుదేశసంబంధమైన.

East Indian, *n. s.* పరంగివాడు. చటకారివాడు. See Indian.

Eastward, ēst'wârd, *adv.* తూర్పుతట్టుగా. తూర్పుకై. తూర్పుకు.

Easy, ē'y, *adj.* సులభమైన. చులకని నెమ్మదియైన, నిమ్మళమైన. సరసమైన. she had an * delivery ఆమె సుఖప్రసవమైనది. the ascent of the hill was * యీకొండ యేటవాలుగా వున్నది. this coat is not * యీ చొక్కాయి నిండా బిగువుగా వున్నది. * garments బిగువులేక వదులుగా వుండే బట్టలు. make your mind * about this యిందును గురించి వ్యాకులము పడవద్దు an * master చల్లనిప్రభువు. మంచిదొర. సులభుడు. he is now very * వాడు యిప్పుడు హాయిగావున్నాడు, వాడికి యిప్పుడు పువ్వుతోటిగా వున్నది. he is now in * circumstances వాడు యిప్పుడు తగుపాటి స్థితిలో వున్నాడు. a lady of * virtue బోగముది. his free and * (or impudent) manner is very disagreeable వాడి అధిక ప్రసంగితనము మహా అసహ్యముగా వున్నది.

To Eat, ēt, *v. a.* తినుట భోజనముచేసుట. భక్షించుట. మేసుట. to * soup, honey, or milk తాగుట, యీమాటని ఐహుశా గరిటతో పుచ్చుకొనే విషయమందు eat అనిప్రయోగిస్తారు. they * milk గరిటతో పాలు తాగుతారు, తినుకొంటారు he was forced to * his own words తాను చెప్పినది వెర్రికూత అని తానే వొప్పుకోవలసి వచ్చినది.

To Eat, ēt, *v n.* తినివేసుట. భోజనము చేసుట పారించుట. they * together వాండ్లు కూడా భోజనము

చేస్తారు. rust *s into the sword తుప్పు కత్తిని తినివేస్తున్నది. leprosy *s into the flesh పెద్ద రోగము మాంసమును తినివేస్తున్నది. Sorrow *s into the soul వ్యసనముచేత ప్రాణము కుంగిపోతు న్నది, ప్రాణము విసికిపోతున్నది.

Eatable, ēt'a-ble, *adj.* తినదానకు అర్హమైన తిన దగిన. this is not * యిది తినరానిది.

Eatables, *n. s.* భోజనము, అనగా వండి సిద్ధము చేసి అంగడివీధిలో అమ్మే భోజనము, అన్నము కూర మొదలైనవి.

Eaten, *adj.* తిన్న, భక్షించిన, తినివేసిన. he is * up with pride వాడికి గర్వము తలకొట్టుకొని పోతు న్నది. they found some half * viands there తిని మిగిలిన పదార్థములు కొన్ని పిండ్లకు అక్కడ చిక్కినవి. worm * పుప్పి పట్టిన పురుగుకొట్టిన. worm * books చామ బాణము పడ్డ పుస్తకములు పురుగుకొట్టిన పుస్తకములు.

Eater, *n. s.* తినేవాడు, భక్షించేవాడు.

Eating, *n. s.* తినడము, భోజనము చేయడము an * house పూటకూళ్ళ యిల్లు this is nice * యిది మంచిభోజనము, యిది నోటికి రుచియైన పదార్థము.

Eau, *n. s.* (pronounced Owe) నీళ్లు, యిది ఫ్రెంచి భాష. *-de-cologne యిది ఒక ఔషధము *-de-luce యిది అఘ్రాణించే ఔషధము. *-de-vie బ్రాందికి యిది ఒక పేరు.

Eaves, ēvs, *n. s.* flows or gushes ప్రవహించడము. పారడము. చూరు. ముంజూరు. వాచూరు. the board covering the * మూతబల్ల, వాచూరు పలక. An *-dropper పొంచు వుండి వినేవాడు, చాడీకత్తె ద్రోహి.

Ebb, ebb, *n. s.* యేటియొక్క పాటు. సముద్రము యొక్క పాటు, క్షీణగతి. క్షయము. his fortune is now at a low * వాడికి యిప్పుడు మహా దీన దశగా వున్నది.

To Ebb, ebb, *v. n.* తగ్గుట, తగ్గిపోవుట. క్షయించుట. వట్టిపోవుట. the water is *ing యిది పాటు సమయము. his strength *ed away వాడి బలము క్షీణించి పోయినది.

Ebon, eb'on. *adj.* నల్లని. her * locks దాని నల్లని కురులు.

Ebony, eb'on-y, *n. s.* నల్లచేవమాను. కోవిదార వృక్షము.

Ebriety, ē-brī'ē-ty, *n. s.* మత్తు, కైపు. he drunk to * సొళ్లు మరిచేటట్టు తాగినాడు.

Ebullition, eb ul-lish'on, *n. s.* పొంగడము, పుటక డము. the water was in a state of * ఆ నీరు పుటికి వుండినది, ఆనీరు పొంగి వుండినది. an * of rage కోపోద్రేకము.

Eccentric, ec-ċen'tric, *adj* వికారమైన, వింతైన, విపరీతమైన, వెర్రి an * orbit ప్రతిమండలము. Colebr. in As Res. vol. XII. 284 also his Essays, vol. 2. 399

Eccentricity, ec-ċen-tric'i-ty, *n. s.* వికారమైన గుణము, వింతైన గుణము, విపరీతమైన గుణము, వెర్రిచేష్ట.

Ecclesiastic, ec-clē-zhi-as'tic, *n. s.* పాదిరి, అనగా గురువు. యిది ముఖ్యముగా రోమను కాథలిక్కు పాదిర్లకు చెల్లేమాట.

Ecclesiastical, ec-clē-zhi-as'tic-al, *adj* పాదిరిమత సంబంధమైన. letters * శ్రీముఖము, అనగా బిషపు వ్రాసే ఆజ్ఞాపత్రిక. * court or * side అనాచారము గురించి విచారణ * law ఆచారకాండ.

Echo, ec'ō, *n. s.* ప్రతిధ్వని ప్రతిఘోష. this answer is a mere * to what I said యీజవాబులో నేను చెప్పిన మాటలే వున్నవిగాని వేరే అధికము లేదు.

To Echo, ec'ō, *v. n.* ప్రతిధ్వనించుట. they laughed so that the house *ed యిల్లు యెగసిపొయ్యే టట్టు నవ్వినారు.

To Echo, ec'ō, *v a* ప్రతిధ్వనిచేసుట. the rock *ed the sound ఆరాయి ప్రతిధ్వని చేసినది. they merely *ed his sentiments మంచిచెడు విచారించక వాడిమాటే సరి యని అన్నారు.

Echoed, *adj.* ప్రతిధ్వనించిన. See To Echo.

Echoing, *adj.* ప్రతిధ్వనించే. an * rock పలుకురాయి, ప్రతిధ్వనించేరాయి.

Eclaircissement, ē-clār'ċisse-māng, *n. s.* explanation (a French word,) తీర్పు, తుదకు వేషము బయటపడడము, మర్మము బయటపడడము, కథ యొక్క సమాప్తి, యిది కావ్యనాటకములలో వచ్చేమాట.

Eclat, ē-clâ', *n. s.* (French ; pronounced ec-law) splendour, show, lustre శోభ, పేరు, ఖ్యాతి. with great * డంబముగా, పేరు ప్రఖ్యాతిగా.

Eclectic, ec-lec'tic, *adj* పరిశీలనచేసే, విమర్శచేసే. విశేషమైన.

Eclipse, ē-clipse', *n. s.* గ్రహణము, ఉపరాగము.

a total * పూర్ణగ్రహణము, పూర్ణోపరాగము. a quarter * పాదిక గ్రహణము, పాదోపరాగము. the beginning of an * స్పర్శకాలము. the end of an * మోక్షకాలము.

To Eclipse, é-clipse', v. a. మరుగుచేసుట. the moon *d the star ఆ నక్షత్రము చంద్రుడి మరుగున పడ్డది. they *d him వాండ్లు ముందరవాడు దీనిటికింది దీనమైపోయినాడు.

Ecliptic, é-clip'tic, n. s. (Warren p. 861.) క్రాంతిక్షము. క్రాంతిమండలము.

Eclogue, ec'log, n. s. గోపికాగీతలవంటి పొలతర పోకావ్యము. the *s of Virgil రఘువంశముపలె లాటిన చదివే చిన్నవాండ్లు చదివే కావ్యము.

Economic, ec-ó-nom'ic, adj. రాజ్యసంబంధమైన. the * regulations ప్రజాపరిపాలనమును గురించిన చట్టములు.

Economical, ec-ó-nom'ic-al, adj. పొదుపైన. మిత వ్యయముచేసే, దుర్వ్యయము చేయని, జాగ్రతగా వుండే. for * purposes గృహకృత్యములకై.

Economically, adv. పొదుపుగా, దుర్వ్యయము లేకుండా, మితముగా, క్రమముగా, పదిలముగా.

Economicks, n. s. రాజ్యతంత్ర శాస్త్రము మంత్రాంగము.

Economist, é-con'ó-mist, n. s. పొదుపుగా జరుపుకొనేవాడు, మితవ్యయము చేసేవాడు. నిర్వాహి. he is a bad * సంసారమును పొదుపుగా జరుపుకో నేరడు. they are good *s వాండ్లు దుర్వ్యయము చేసేవాండ్లు కారు. a political * రాజ్యతంత్రము యెరిగినవాడు. the Musulmans are bad political *s తురకలు రాజ్యతంత్రము యెరుగరు.

To Economize, v. a. పొదుపుగా జరుపుకొనుట, మితముగా జరుపుకొనుట, పాటిగా జరుపుకొనుట. he *s his time వాడు క్రమముగా కాలక్షేపము చేస్తాడు వాడు ప్రొద్దును వృథా పోగొట్టడము లేదు.

Economy, é-con'ó-my, n. s. ఏర్పాటు, క్రమము పద్ధతి. గృహకృత్యనిర్వాహకము, సంసారనిర్వాహకము. పొదుపు, మితవ్యయము * is a virtue, covetousness is a vice పొదుపు మంచిది, లోభిత్వము పనికిరానిది. to starve his servants is very bad * పనివాండ్లకు కూటికి యివ్వకుండా చంపడము పొదుపు అందామా, పొదుపుపోదమా. I think this is bad * యిది మంచి ఆలోచన కాదని నాకు తోస్తున్నది. the * of creation సృష్టిక్రమము, the animal * శరీర విన్యాసము, శరీరము యొక్క సృష్టిక్రమము. the vegetable * ఓషధులయొక్క సృష్టిక్రమము. the animal * requires food every day ప్రతిదిన మున్ను ఆహారము లేకుంటే శరీరము నిలవదు. the * of nature is wonderful ఈశ్వరతంత్రము అతి విచిత్రమైనది, ఈశ్వరసృష్టి అతి విచిత్రమైనదిగా వున్నది. the * of ants is remarkable చీమల యొక్క చేష్ట ఆశ్చర్యకరమైనది. the internal * of the body శరీరములోని విన్యాసము. political * రాజ్యతంత్రము. ప్రజాపరిపాలనము. the * of agriculture వ్యవసాయక్రమము. the * of the eyes నేత్రపోషణవిధి.

Ecstasied, adj. ఆనందభరితమైన, పరవశమైన, మైమరచిన.

Ecstasy, ec'sta-sy, n. s. పరవశత, ఆనందము. they were inecstasies at seeing him వాణ్ని చూచి వాండ్లు పరవశులైనారు. She was in an * of grief అది వ్యాకులముచేత స్మారకముతప్పి వుండినది.

Ecstatic, ec-stat'ic Ecstatical, ec-stat'ic-al, adj. (Better spelt Extatic) ఆనందభరితమైన, పరవశమైన, మైమరచిన.

Eddy, ed'dy, n. s. సుడి, ఆవర్తము, శీఘ్రసుడి. an * of wind సుడిగాలి.

Eddying, adj. సుడిబడే.

Eden, n. s. (The proper name) యిడెనను తోట పేరు, యిందులో ఆదమనే పురుషుడు భార్యతో కూడ వుండినాడు, దీన్ని యింద్రుడి నందనవనము వలె సమమంగా వర్ణిస్తారు.

Edge, edge, n. s అంచు, వోర, వాయి, ధార. this knife has lost it's * యీకత్తి మొద్దుబారిపోయినది. the * of a rock కొండంచు. he is on the * of the grave వాడికి చావు తటస్థమైవున్నది. this took off the * of his appetite యిందుచేత వాడి ఆకలి కొంచెము అణిగినది. this gave a fresh * to his anger యిందుచేత వాడి కోపము మరికొంచెము అతిశయించినది. the lime juice set his teeth on * నిమ్మపులుసువల్ల వాడిపండ్లు పులిసి పోయినవి, వాడి దవడలు పట్టుకొనిపోయినవి. this creaking sound set his teeth on * యీకిర్రుమనే ధ్వనిచేత వాడిపండ్లు కిట్టుకొనిపోయినవి. he gave them to the * of the sword వాండ్లను ఖడ్గధార పాలు చేసినాడు.

To Edge, edge, v. n. or sidle పక్కవాటుగా జరు

గుట. he *d up to me వాడు పక్కవాటుగా జరిగి నావద్ద చేరినాడు.

To Edge, edge, *v. a.* వారగా పెట్టుట. I *d my chair up to him నాకురిచిని పక్కవాటుగా వాడి వద్దికి జరుపుకొన్నాను.

Edged, *adj.* అంచుగల. a vest * with silver వెండి అంచువేసినగుడ్డ. a two * sword or double * రెండంచులుగల కత్తి. three * మూడంచులుగల. a new * sword క్రొత్తగా పదునుపెట్టిన కత్తి.

Edgeless, edge'less, *adj.* జబ్బైన, మొండి. an * satire పనికిమాలిన దూషణ నిష్ఫలమైన దూషణ.

Edgetool, edge'tûl, *n. s.* అంచుగల ఆయుధము, అనగా బాడిశ, ఉలి, కత్తి మొదలైనవి.

Edgewise, edge'wïse, *adv.* ఓరవాటుగా, పక్కవాటుగా. the bricks were placed * ఇటికెలను పక్కవాటుగా పెట్టినారు. the dishes were placed * తట్టలను నిలవబెట్టినారు.

Edging, edg'ing, *n. s.* అంచు, కమ్మి. the * of the cloth గుడ్డయొక్క కమ్మి.

Edible, ed'i-ble, *adj* తినతగిన, భక్షించదగిన.

Edict, e'dict, *n. s.* ప్రకటన కాగితము, చాటింపు, శాసనము, ఆజ్ఞ.

Edification, ed-i-fi-ca'shon, *n. s.* నిష్ఠ. (A†.) మతములో నిష్ఠకలగచేయడము. these are described for our * మాకు వివేకము రావడమునకై యివి చెప్పబడివున్నవి.

Edifice, ed'i-fice, *n. s.* దివ్యభవనము, దొడ్డయిల్లు, నగరు. a sacred * దేవాలయము.

To Edify, ed'ify, *v a* నిష్ఠకలగచేసుట, బోధించి శ్రద్ధకలగచేసుట. they were much edified at this యిందుచేత వాండ్లకు మంచినిష్ఠ కలిగినది.

Edifying, *adj.* నిష్ఠను కలగచేసే. * language హితోపదేశము, నిష్ఠను కలగచేసేమాటలు. an * tale పుణ్యకథ. they were engaged in * discourse వాండ్లు సత్కాలక్షేపము చేస్తూ వుండినారు.

Edile, e'dïle, *n s.* రోమశాదేశమందు వొక ప్రాచీన విచారణకర్త ఉద్యోగస్థులు.

To Edit, e'dit, *v. a.* గ్రంథమును సవరించి అచ్చువేయించుట. Johnson *ed Shakspear's plays షేకుస్పీరు చెప్పిన నాటకములను జాన్సను సవరించి అచ్చువేయించినాడు.

Edition, e-dish'on, *n. s.* పుస్తకమును అచ్చువేయించడము, వొకసారి అచ్చువేయించిన గ్రంథము. a new * క్రొత్తగా అచ్చువేయించిన గ్రంథము. that book has gone through five *s ఆ పుస్తకము అయిదుమార్లు అచ్చువేయబడ్డది. the fourth * నాలుగోమారు అచ్చువేయడము. this is just another * of his former conduct వాడు మునుపు చేసినది యెంతవనో యిది అంతవనే.

Editor, ed'i-tor, *n. s.* He that revises or prepares any work for publication అచ్చువేయడానకు గ్రంథమును సవరించి యిచ్చేవాడు. Peddibhatlu is the celebrated * of the Magha పెద్దిభొట్లు మాఘమనే కావ్యమును దిద్ది పరిశుద్ధముచేసి టీక వ్రాసినవాడు. Todd is the * of Johnson's Dictionary టాడ్డనేవాడు జాన్సన డిక్షనేరిని సవరించి యింకా కొన్ని శబ్దములను చేర్చి అచ్చువేయించినాడు. the * of the paper quarelled with the owner ప్రసిద్ధపత్రికను అచ్చుకు సవరించి యిచ్చేవాడికిన్ని దూకలుపెట్టి కాగితము వేయించే వాడికిన్ని వివాదము జరిగినది. The phrase కర్త. is used in the Bombay Mahratta newspaper. The * of the Jnānōdayam జ్ఞానోదయమనే సమాచారపత్రికను సవరించి కుదిర్చి అచ్చుకు యిచ్చేవాడు.

Editorial, *adj.* గ్రంథమును సవరించి యిచ్చేవాని సంబంధమైన. * remarks వ్యాఖ్యాత చెప్పిన మాటలు. See Editor.

Editorship, *n. s.* అచ్చుకు గ్రంథమును సవరించియిచ్చే అధికారము. they gave him the * of the newspaper ఆప్రసిద్ధపత్రికను సవరించియిచ్చే అధికారము వాడికి యిచ్చినారు.

To Educate, ed'ū-cāte, *v. a.* to instruct youth విద్యాభ్యాసము చేయించుట, విద్యాబుద్ధి చెప్పుట, చదువుసంధ్య నేర్పుట, శిక్షచెప్పుట, చదువుచెప్పుట. he *d his son shamefully కొడుక్కు దుర్బుద్ధులు నేర్పినాడు

Educated, *adj.* శిక్షితమైన, విద్యాబుద్ధులు నేర్పబడ్డ. she was * by her mother దానికి తల్లి శిక్ష చెప్పినది. these boys are well * యీపిల్లకాయలు బాగా చదివినవాండ్లు, యీపిల్లకాయలు సుశిక్షితులై వున్నారు. an ill * man చదువులో సామాన్యుడు.

Education, ed-ū-cā'shon, *n. s* చదువు, శిక్ష, విద్యాభ్యాసము, విద్యాబుద్ధి. I received my * in the college కాలేజీలో చదువుకొన్నాను. her * was

confined to dancing and singing దానికి ఆట పాటతప్ప యేమిన్ని తెలియదు.

Educational, *adj.* శిక్షాసంబంధమైన, విద్యాసంబంధమైన. the * course శిక్షాక్రమము విద్యాభ్యాసక్రమము. the * committee విద్యాభివృద్ధి చేయుటకై యేర్పడియుండే సభవారు

To Educe, ė-dûce', *v. a.* See Infer, Deduce.

To Eek, *v. a.* See To Eke.

Eel, ēl, *n. s.* మలుగుచేప, పామువలె వుండేచేప. various species are called కుల్లెం, బుక్కరం, గడ్డిపాము, గుండుపాము చెమ్మనిపాము, తవిటికిపాము, కొండెమ్మెరపాము. an * pot (a snare for eels) మలుగుచేప పట్టే కడవ.

Eer, ār, అనగా Ever యిది సంక్షేపము. కవిత్వములో వచ్చేమాట or e'er I saw him he died నేనువాణ్ని చూడకమునుపే చచ్చినాడు.

Effable, ef'fa-ble, *adj.* చెప్పతగిన, వచనీయ్యమైన, వాగ్గోచరమైన. It is not * అది వాచామగోచరమైనది, అది నిర్వచనీయ్యమైనది.

To Efface, ef-fāce', *v. a.* తుడిచివేసుట, చెరిపివేసుట కొట్టివేయుట, మాపుట. he *d these words యీ మాటలను గోకి కొట్టివేసినాడు. the fever *d this from his memory జ్వరముచేత యిది వాడికి జ్ఞాపకము తప్పినది his kindness *d his former severity from my mind అతను చేసే విశ్వాసముచేత మునుపు అతను చేసిన క్రౌర్యము నామనస్సులో లేదు.

Effaced, *adj.* తుడిచివేయబడ్డ, చెరిపివేయబడ్డ, గోకి కొట్టివేయబడ్డ, మాసిన. the inscription on the seal was * ముద్రమీది అక్షరాలు మాసిపోయినవి. the mark of the wound was * గాయపుమచ్చ మాసిపోయినది. his friendship for them was * by this conduct యిట్లా చేసినందున వాండ్లయందు వుండే స్నేహము పోయినది.

Effect, ef-fect', *n. s.* ఫలము, ఫలప్రాప్తిసాధనము క్రియ, గుణము, కార్యము, ప్రయోజనము, సార్థకము. the paleness of his face is the * of hunger ఆకలిచేత వాడి ముఖము తెల్లబారినది. the * of this is that he will not come యిందుకు తేలేఫలము యేమంటే వాడు రాడు. the * of an evil eye దృష్టిదోషము. the rain had great * on the flames ఆ మంటలో వాన కురిసింది నిండా సఫలమైనది, ఆ వానకు మంట ఆణిగినది. Purpose భావము, తాత్పర్యము. he wrote me to that * అదేభావమునుపట్టి నాకు వ్రాసినాడు. he expressed himself to this * అతను చెప్పినదాని ఖరి యేమంటే. the general * of this letter is that... యీ జాబులోని ఫలితార్థము యేమంటే. Cause and * కార్యకారణములు. It has a very pretty * or appearance అది సొగసుగా వున్నది అది సరసముగా వున్నది. It has a very queer * అది వికారముగా వున్నది విరూపముగా వున్నది the ball took * on his hand తుపాకి గుండు వాడిచేతిమీద తాకినది his turban prevented the ball from taking * పాగావల్ల గుండు తాకక తప్పినది. the curse took * ఆ శాపము తగిలినది, ఫలించినది. the medicine produced no * ఆ మందు పట్టలేదు. my words had no * నేను చెప్పిన్ని నిష్ఫలమైనది. the regulation took * ఆ చట్టము చెల్లినది, ఆ చట్టము వాడికి వచ్చినది your appointment will take * from the date of his departure నీకు యిచ్చిన వుద్యోగము అతను ప్రయాణమై పోయ్యేదినము మొదలుకొని చెల్లును. Will the spell take * on us ఆ మంత్రము మాకు సోకునా. the author evidently uses this expression merely for * మనుష్యులు పూరికే ఆశ్చర్యము పడునట్టుకై కవి దీన్ని ప్రయోగించినాడు. In * the two are the same మొట్టుకు రెండు వొకటే. In * you will have to pay the money తుదకు ఆ రూకలు నీవు యివ్వవలసివస్తున్నది. this is in * adoption యిది తత్తదత్తని తెలుస్తున్నది. యేర్పడుతున్నది. the constitutional *s of a disease తీసిన రోగము యొక్క వేగము. Effects, (plural) or property of the deceased చచ్చినవాడిసొత్తులు, సామానులు, ఆస్తి. (Fielding uses this for the goods of the living).

To Effect, ef-fect', *v. a.* సఫలముచేసుట, యీడేర్చుట, కొనసాగుర్చుట, నెరవేర్చుట, నిర్వహించుట, సాధించుట, కొనసాగించుట. I cannot * this నేను దీన్ని నిర్వహించలేను should you fail in * ing దీన్ని నీవు నెరవేర్చనట్టయితే. he wrote so as to *his object వాడు తన కోరిక సఫలము అయ్యేలాగు వ్రాసినాడు. Bathing *ed a cure స్నానము ఆరోగ్యతను కలగచేసినది. he *ed a cure తుదకు స్వస్థము చేసినాడు.

Effected, *adj.* సఫలమైన, సాధించిన, నిర్వహించిన.

నెరవేర్చిన, తీరిన, తీరిన, సిద్ధించిన. this was * by stratagem యిదియుపాయముచేత సాధ్యము అయినది. It was not * అది సాధ్యము కాలేదు. my wishes were not * నాకోరిక కొనసాగలేదు. he got this * వాడు దీన్ని సాధించుకొన్నాడు.

Effective, ef-fect'ive, *adj.* సఫలమైన, సార్థకమైన, ఉపయుక్తమైన ఉపయోగమైన, పనికివచ్చే. *troops పనికి వుపయోగముగా వుండే బంట్లు. non * పనికి వుపయోగము కాని.

Effectively, *adv.* సఫలముగా, ఉపయోగముగా, బలముగా. this is * a marriage యిది వివాహముతో జతే, తుదకు యిదిన్ని వివాహమనే తేలుతున్నది. the disease is now * cured ఆ రోగము యిప్పుడు తీరా కుదిరినది.

Effector, *n s.* సఫలము చేసినవాడు, కొనగూర్చినవాడు, నెరవేర్చినవాడు.

Effectual, ef-fect'ū-al, *adj.* సఫలమైన, సార్థకమైన.

Effectually, *adv.* సఫలముగా, సార్థకముగా, బొత్తిగా. it * cured him of this folly అందుచేత వాడికి యీ వెర్రి బొత్తిగా లేకపోయినది.

Effeminacy, ef-fem'i-nać-y, *n. s.* ఆడంగితనము, పిరికితనము, షండతనము, అప్రయోజకత్వము.

Effeminate, ef-fem'i-nāte, *adj.* ఆడంగితనముగా వుండే, పిరికిగా వుండే, అప్రయోజకుడైన.

Effeminately, *adv.* ఆడంగితనముగా, పిరికితనముగా, అప్రయోజకుడుగా.

Effeminateness, *n s.* See Effeminacy.

To Effervesce, *v. n* పొంగుట, బుస్సుమనిపొంగుట.

Effervescence, ef-fer-ves'ćence, *n s.* పొంగు, ఉద్రేకము. an * of rage కోపోద్రేకము.

Effervescent, *adj.* పొంగే.

Effete, ef-fēte, *adj* నీరసమైన, కారముచచ్చిన, బలహీనమైన బలముడిగిన, జబ్బైన.

Efficacious, ef-fi-cā'shus, *adj.* అప్రయోజకరమైన, ఫలకరమైన, సిద్ధిదమైన. the medicine was not * ఆ మందుపట్టలేదు. the spell was not * upon them ఆ మంత్రము వాండ్లమీద పారలేదు.

Efficaciously, *adv.* ప్రయోజనకరముగా, ఫలకరముగా.

Efficaciousness, Efficacy, ef'fi-cać-y, *n. s* ప్రయోజనము, ఫలము, గుణము.

Efficiency, ef-fish'enć-y, *n. s.* ఫలోత్పాదకశక్తి, ఫలమును కలగచేసేశక్తి, ప్రాబు.

Efficient, ef-fish'ent, *n. s.* (in mathematics) కరణము, సాధనము.

Efficient, ef-fish'ent, adj. ప్రయోజనకరమైన, ఫలకరమైన, సఫలమైన, వుపయోగమైన. * cause (in logic) నిమిత్తకారణము. an * man తగినవాడు. these troops are * the others are inefficient వీండ్లు పనికి ఉపయోగమైన వాండ్లు కడమవాండ్లు ఉపయోగముకాని వాండ్లు.

Effigies, ef-fiǵ'is, **Effigy**, ef'fi-ǵy, *n. s.* ప్రతిమ, పటము. he was hung and burnt in effigy వాని వలె పటము వ్రాసి దాన్ని వురితీసి దహనము చేసినారు.

Efflorescence, ef-flō-res'ćenće, *n. s.* పుష్పించడము, పూయడము. Damp caused * on the wall చెమ్మచేత గోడవుప్పు వురుస్తున్నది. * on the skin దద్దులు, బొబ్బలు.

Efflorescent, ef-flo-res'ćent, *adj.* పూచిన. on the skin పేలిన, దద్దరించిన, పుష్పించిన.

Effluence, ef'flū-enće, *n. s.* that which issues from some other principle నిష్సరణము, నిస్సృతి, ఒకటి మరియొకటినుంచి పుట్టడము, కలగడము, అనగా కళా, తేజస్సు వాసన మొదలైనవి. Light is the * of the sun వెలుగు సూర్యుడివల్ల కలిగినది, తేజస్సు సూర్యోద్భూతమైనది.

Effluent, *adj.* ఉత్పన్నమైన, నిర్గతమైన, నిస్సృతమైన.

Effluvia, ef-flū'vi-a, (*n. s. Plu.*) వాసన. a stink దుర్గంధము, కబ్బు. he preceived the * of a corpse పీనుగకంపు వచ్చినది.

Effluvium, (*n. s. Singular*) వాసన. See **Effluvia**.

Efflux, ef'flux, *n s.* స్రవణము, కారడము. the * of matter from a wound పుండులోనుంచి చీము కారడము. to stop the * of the blood నెత్తురు కారడమును నిలపడానకై.

Effort, ef'fōrt, *n s.* యత్నము, ప్రయత్నము.

Effrontery, ef-frunt'er-y, *n s.* సిగ్గుమాలినతనము, సిగ్గులేమి.

Effulgence, ef-ful'ǵenće, *n.s* తేజస్సు, కాంతి, ప్రకాశము, దీప్తి.

Effulgent, ef-ful'ǵent, *adj.* అతిప్రకాశమైన.

Effused, *adj.* స్రవించిన, కారిన, పడిసిన.

Effusion, ef-fū'zhon, *n. s.* స్రవించడము, కారడము, కుమ్మరించడము. there was a great * of blood పెనునెత్తురు వెల్లువగా వుండినది. a poetical *

కావ్యము. a grateful * స్తవము.

Eft, eft, *n. s.* బల్లి, గౌళి.

E. g. [*exempli gratiâ*] "for instance" అందుకు దృష్టాంతము, యెలాగంటే, అనగా. (Paley's Nat Theol. page 1.)

Egestion, *n. s.* విసర్జనచేయడము, బయటికి వెళ్ళ గొట్టుచేయడము.

Egg, egg, *n. s.* గుడ్డు, అండము.

To Egg, on, *v. a.* (to urge, incite) పుల్లలు పెట్టుట, పురికొలుపుట.

Egg-plant, *n. s* (or brinjal) వంగచెట్టు.

Eglantine, eg'lan-tine, *n. s.* సీమ తరహా రోజా పుష్పము.

Egmore, *n. s.* (name of a suburb of Madras) యెగంబూరు. యెగుంబూరు.

Egoism, *n. s.* See Egotism.

Egotism, ē' *or* eg'gō-tiśm, *n. s.* నేను నేననడము, మాటమాటకున్ను నేను నేని మాట్లాడడము. తన్ను గురించే పదేపదే చెప్పడము, అహంకారము.

Egotist, ē'gō-tist, *n. s.* అహంకారి యెవేళ తన్ను గురించే మాట్లాడేవాడు. this poet is an * యీ కవి వూరికే తనవృత్తాంతమే చెప్పుతున్నాడు.

Egotistic, Egotistical, *adj.* అహంకారియైన.

To Egotize, ē'gō-tīze, *v. n.* to talk much of one's self వూరికె తనవృత్తాంతమే అతిశయముగా చెప్పు కొనుట.

Egregious, ē-grē'ḡus, *adj.* అతిశయించిన, మహత్తైన. పెద్ద. an * blockhead శుద్ధమూఢుడు.

Egregiously, *adv.* అతి మిక్కిలి. నిండా. this is * foolish యిది వట్టి వెర్రి.

Egress, ē'gress, *n. s.* బయలుదేరడము this prevented their * యిందుచేత వాండ్లు బయటికి రావడమునకు శేకపోయినది.

Eh, (*interj.*) హే అని వింతగా అనడము. did he say so, * ? హే అట్లా అన్నాడా. *, what is that? హే అది యేమి.

Eight, āt, *adj.* యెనిమిది. at dice దచ్చి.

Eighteen, āt'ēn, *adj.* పద్దెనిమిది. * pence, means one shilling and a half ముక్కాలు రూపాయి. (being three quarters of a rupee which is thus called.)

Eighteenth, *adj.* పద్దెనిమిదో.

Eighth, āth, *adj.* యెనిమిదో.

Eighthly, *adj.* యెనిమిదోదిగా.

Eighty, āt'y, *adj.* యెనభై.

Either, ē'thĕr, *pron.* and *adj.* యిదైనా అదైనా, రెంటిలో వొకటి. * of these men may go యెవ దైనా పోవచ్చును, వీడైనా పోవచ్చును వాడైనా పోవచ్చును. I do not want * నాకు యిది వద్దు అది వద్దు. they do it with * hand వాండ్లు కుడిచేత నైనా యెడమచేతనైనా చేస్తారు. * way will do యేవిధమైనా సరే. on * side (meaning both sides) ఉభయపార్శ్వములయందు. యిది కావ్య ప్రయోగము.

Either, ē'thĕr, *adv.* అయినా. * here or there యిక్కడనైనా అక్కడనైన. * him or me నన్నైనా వాణ్నైనా. * to-morrow or next day రేపట యెల్లుండి. * two or three రెండు మూడు, రెండైనా మూడైనా. * before or after ముందరైన పిమ్మటైనా. Is this * a fit time or place for it అందుకు తగిన సమయమా తగిన స్థలమా.

To Ejaculate, ē-jac'ū-lāte, *v. a.* and *v. n.* హరి హరి. రామరామా. అయ్యొయ్యో అనుట. he *d a curse గొణుగుతూ శపించినాడు. he *d a prayer వాడు తనలోతాను ప్రార్థన చేసుకొన్నాడు.

Ejaculation, ē-jac-ū-lā'shon, *n. s.* నామస్మరణ, జపము, మెల్లగా అనుకొనేమాటలు, దేవుడా స్వామీ యని అనుకొనే మాటలు.

To Eject, ē-ject', *v. a.* బయిటికితోసుట. వెళ్ళగొట్టు ట. నివర్తిచేసుట. they *ed him from the office వాణ్ని ఉద్యోగములోనుంచి తోసివేసినారు. they *ed him from the house వాణ్ని యింట్లోనుంచి వెళ్ళగొట్టినారు.

Ejected, *adj.* వెళ్లగొట్టబడ్డ, బయటికి తోయబడ్డ. బహిష్కృతమైన. వమనమైన.

Ejection, ē-jec'shon, **Ejectment**, ē-ject'ment, *n. s.* వెళ్ళగొట్టడము, బయటికితోయడము. నివర్తి చేయడము. బహిష్కారము.

Eke, ēke, *adv.* (likewise, besides, moreover) మరిన్ని, యిదిన్నిగాక. పైగా. యిది కావ్యమందు వచ్చే మాట. his father and * his brother వాడి తండ్రిన్ని పైగా వాడి అన్నాదున్ను.

To Eke, ēke, *v. a.* పెంచుట, పెరుగుకొనుట. he *d out the history ఆకథను చాలా పెంచి చెప్పినాడు. she *d out the money ఆ రూకలతో కాలాదిన ములు గడుపుకొన్నది. she *d out the cloth so

that it made two coats గుడ్డ కొంచెముగా వుండిన్ని రెండు చొక్కాయలుగా సరిది కుట్టినది.

To Elaborate, ė-lab'ó-ráte, *v. a.* శృంగారించుట. పరిష్కరించుట తీర్చుట.

Elaborate, ė-lab'ó-ráte, *adj.* శృంగారించిన. దివ్యముగా కుదిరిన. పరిష్కారమైన. తీరిన.

Elaborately, ė-lab'ó-ráte-ly, *adv.* దివ్యముగా, పరిష్కారముగా.

Elaboration, ė-lab-ó-rā'shon, *n. s.* శృంగారము. పరిష్కారము. ఉల్లేఖన.

To Elapse, ė-lapse', *v. n.* గడుచుట గడిచిపోవుట, జరుగుట, అతిక్రమించుట.

Elapsed, *adj.* గడిచిన. గడిచిపోయిన. జరిగిన. అతిక్రమించిన. గతమైన.

Elastic, ė-lăs'tic, *adj.* springy, playing ఆడే నటించే. స్థితస్థాపకమైన. స్థితస్థాపకగుణము గల. తన గుణమువిడవని, పట్టివిడిచినమండ, సాగదీసి విడిచిన తోలు, వాపుమీద చేసిన నొక్కు మొదలైన వాటివలె యథాస్థితిని పొందే. See in proof of this Colebr. in Roy. As. Trans. I. p. 111. Indian rubber is * రబ్బరుము సాగదీసి విడిచిపెట్టితే యెప్పటివలె ముడుచుకొంటున్నది. pillow is * తలగడను అదిమితే వల్లముపడి మళ్ళీ యెప్పటివలె వుంటుంది. a pen is * పేనాను వంచినా యెప్పటివలె అవుతున్నది. She danced with * toe అతిలాఘవముగా ఆడినది. an * atmosphere వాతిశీతోష్ణమైన వాయువు * spirits ఉల్లాసభావము.

Elastcity, ė-las-tic'i-ty, *n. s.* స్థితస్థాపకగుణము. నయగుణము. See Elastic.

To Elate, ė-lāte', *v. a.* ఉల్లాసపరచుట.

Elate, ė,lāte', Elated, *adj.* ఉల్లసించిన. ఉల్లాసభరితమైన, ఆనందించిన. he was much elated with this యిది వాడికి మహోల్లాసమైనది.

Elation, ė-lā'shon, *n. s.* ఉల్లాసము. ఆనందము.

Elbow, el'bó, *n. s.* మోచెయ్యి. or turning మోచేతి వంపు. I was at his * నేను వాడిపక్కను వుంటిని. he always keeps it at his * వాడు యేవేళ దాన్ని దగ్గరపెట్టుకొంటాడు. he is out at *s వాడికి కట్టుకొనేటందుకు కూడా బట్టలులేవు. అనగా చింపి గుడ్డలు కట్టుకొన్నాడు.

To Elbow, el'bó, *v. n.* మోచేతితో పొడుచుట. do not * me నన్ను మోచేతితో పొడవవద్దు. they were *ing with one another తోపోపులుగా వుండి వారు.

Elbow-chair, el'bó-chăr, *n. s.* చెయిపిడికల కుర్చీ.

Elbow-room, *n. s.* మెదలాడనకుచోటు, యిటూ అటూ కదలాడనకుచోటు. I have no * here యిక్కడ నాకు కదల మెదలాడనకు చోటు లేదు.

Eld, eld, *n. s.* వృద్ధాప్యము, యిది కావ్యములందు వచ్చే మాట.

Elder, el'dĕr, *n. s.* (a tree) నీటిలో వుండే నొక తరహాచెట్టు.

Elder, el'dĕr, *n. s.* జ్యేష్ఠుడు, పెద్ద, కులపెద్ద.

Elder, el'dĕr, *adj.* జ్యేష్ఠుడైన, పెద్ద. * brother అన్న. * sister అక్క.

Elderly, el'dĕr-ly, *adv.* వయసుచెల్లిన. వృద్ధాప్యము గల. an * man వయసుచెల్లినవాడు. an * woman వయసుచెల్లినది.

Elders, el'dĕrs, *n.s plu.* జ్యేష్ఠులు, పెద్దలు, వృద్ధులు.

Eldest, el'dest, *adj.* జ్యేష్ఠుడైన. పెద్ద. * chid పెద్దబిడ్డ, జ్యేష్ఠశిశువు. which is * ? he or you ? వాడు పెద్దా నీవు పెద్దా. నీవు జ్యేష్ఠుడా. వాడు జ్యేష్ఠుడా.

Elecampane, el-ė-cam-pāue', *n s.* నొకవిధమైన చెట్టు. Ainslie, 1. 119.

To Elect, ė-lect, *v. a.* యేర్పరచుట, యేర్పరచి యెత్తుట. they *ed him as their representative, పదిమంది కూడి విమర్శించి వాణ్ని యేర్పరచి తమ గుమాస్తాగా పంపించినారు.

Elect, ė-lect', *adj.* పర్వరచబడ్డ, కోరుకోబడ్డ. నియుక్తమైన, స్థాపితమైన, మనోనీతమైన, గ్రాహ్యమైన, మనసువచ్చిన. he and his son-in-law * తానున్ను తన అల్లుడుగా యేర్పరచుకోబడ్డవాడున్ను. the * of God ఈశ్వరుడుచేత యేర్పరచుకోబడ్డవాండ్లు, ఈశ్వరస్య మనోనీతలోకాః, అనగా ఈశ్వరుడి దయకు పాత్రులైనవాండ్లు. the Governor * గవనరు కాబొయ్యేవాడు.

Elected, *adj.* పర్వరచబడ్డ. నియమించబడ్డ. బహుమందిచేత యేర్పరచి నియమించబడ్డ.

Election, ė-lec'shon, *n. s.* పర్వరచడము. పర్పాటు. కోరుకోవడము. I leave it to your * నీకు మనసువచ్చినది యెత్తుకో. there was an * of master for the school ఆ పల్లెకూటానికి ఉపాధ్యాయులను యోగ్యతనుచూచి యేర్పరచుకోవడమైనది. in theology ఈశ్వరేచ్ఛ, ఈశ్వరసంకల్పము.

Electioneer, *n. s.* పర్వరచే అధికారముగలవాడు,

నన్ను యేర్పరచవలెనని కోరుకొనేవాడు.

Electioneering, *n. s.* అనేకులను వువదర్శించి వారి యొక్క అంగీకారమును సంపాదించుకోవడము.

Elective, ė-lect'ive, *adj.* యేర్పరచుకొనే, కోరుకొనే. all moral goodness consists in the * act of the understanding will నమ సద్గుణములున్ను విశ్వసృష్టియందే కలుగును, అనగా జలాకారము మీద జరిగే ధర్మము ధర్మము కాదు.

Elector, ė-lect'or, *n. s.* యేర్పరచి యెత్తుకొనేవాడు, కోరుకొనేవాడు.

Electoral, ė-lect'ō-ral, *adj.* జర్మనిదేశమందు మహా రాజరాజశ్రీయనే మాటకు తుల్యమైనది.

Electorate, ė-lect'ō-rāte, *n. s.* జర్మని దేశములో నొకతరహా జమీందారి.

Electric, ė-lec'tric, **Electrical**, ė-lec'tric-al, *adj.* (astonishing) ఆశ్చర్యకరమైన, అద్భుతమైన, ఆకర్షణాకర్షణ శక్తిగల. or superhuman అతిశయమైన, మహానియ్యమైన, అంతర్గతాగ్ని సంబంధమైన. the * spark మెరుపు, పిడుగులోకూడా పడేఅగ్ని. the fire in a flint is * చకిముకిరాతిలోని నిప్పు లోగా వుండి తట్టితే పడేటిది.

Electrically, *adv.* attractively ఆకర్షించి. ఆశ్చర్యకరముగా.

Electrician, *n. s.* అంతర్గతాగ్ని పరిశోధకశాస్త్రజ్ఞుడు.

Electricity, ė-lec-tric'i-ty, *n. s.* అంతర్గతాగ్ని పరిశోధకశాస్త్రము. శరీరగతాగ్ని, ఇంధనాగ్ని, అనగా రాపిడిచేత పుట్టేఅగ్ని, సంఘర్షణచేత పుట్టే అగ్ని.

Electrified, *adj.* అంతరగ్నిగల, శరీరగతాగ్నిగల, సంఘర్షణాగ్నిగల. the stone was * ఆ రాయి అంతరగ్నితో సంపూర్ణమైనది. bodies are * by friction రాపిడిచేత ద్రవ్యములలోనుంచి అగ్నిపుట్టుతున్నది. or astonished వెరగుపడ్డ, ఆశ్చర్యపడ్డ రోమాంచము కలిగిన.

To Electrify, *v. a.* రాపిడిచేత నిప్పును కలగచేసుట. Rubbing wood electrifies it కాష్ఠమును మథిస్తే అందులో అగ్ని పుట్టుతున్నది, అనగా అదే ఇంధనాగ్ని. the sight electrified him దాన్ని చూచుట చేత వానికి రోమాంచము కలిగినది. By the jolting of the horse I was so thoroughly electrified that the rheumatic pain in my breast was quite cured (Wesley's Works. 4 98.) గుర్రము పూరక యెత్తివేసుటచేత నాహొళ్ళు అగ్నిజ్వాలై పోయినది గనక నారొమ్మునొప్పి తొత్తిగాపోయి విడిచినది. See Wesley's Works. 4. 98.

Electuary, ė-lec'tū-ar-y, *n. s.* లేహ్యము.

Eleemosynary, el-ėe-mos'y-nar-y, *adj.* ధర్మానికి యిచ్చిన, భిక్షముగా యిచ్చిన. an * subsistence శిరోపము, భిక్షము.

Elegance, el'ė-gance, *n. s.* సొంపు, సొగసు, సౌందర్యము, శృంగారము.

Elegant, el'ė-gant. *adj.* సొంపైన, సొగసైన, సౌందర్యమైన, లక్షణమైన, శృంగారమైన. a man of * manners నాగరికుడు, సరసుడు. * learning సాహిత్యము. * arts ఆట, పాట, చిత్రము, సాము మొదలైన విద్యలు.

Elegantly, el'ė-gant-ly, *adv.* సొంపుగా, సొగసుగా, లక్షణముగా, శృంగారముగా.

Elegiac, el-ė-gī'ac, *adj.* శోకమైన. an * poem శోకరసముగల కావ్యము.

Elegy, el'ė-gy, *n. s.* శ్లోకములు, నొకతరహా కావ్యము, యిందులో శోకరసముగాని విరహతాపము గాని విశేషముగా వుంటున్నది.

Element, el'ė-ment, *n. s.* భూతము, మూలము, మూలవస్తువు. A†. మూలసూత్రము, ప్రధాన ద్రవ్యము. Air, Earth, Fire, Water and Ether are by the Hindus considered the "Five Elements" పంచభూతములు. ambition accumulated the *s of rupture ఈర్ష్య ద్రోహానికి కారణమైనది. Blood is an * in mortal bodies జంతువోటి యొక్క శరీరములలో నెత్తురు నొకమూలద్రవ్యము. the man dared to encounter the alligator in his own * స్థానబలము కలిగిన మొసలితో మనిషి పోరాడను తెగించినాడు .. స్థానబలము అనగా నీళ్లు అని భావిస్తున్నది. Put him in that employment then you shall see he will be in his * వాణ్ని ఆ వుద్యోగములో పెట్టితే అప్పుడువాడి ప్రజ్ఞ బయట పడుతుందిచూడు. Colonel Munro was educated as a Military man and yet he was quite in his * as a Collector మండ్రోక్ సాహేబు కత్తి కట్టువాడు అయినప్పటికిన్ని కలక్టరు పనిలో మున్ను వారదగా వుండినాడు. In revenue business he is in his * in Magistrate's business he is quite out of his * శివినియూ పనిలోవాడు ప్రవీణుడుగా వున్నాడుగాని మెజిస్ట్రేటుపనిలో వాడికి యెంతమాత్రమున్ను పరిచయము లేదు. the alphabet అక్షరములు. he is still in the *s of Telugu వాడు

యింకా ఓ గ్రామాలలోనే వున్నాడు. Ingredient, constituent part పదార్థము. ద్రవ్యము, వస్తు. In this medicine there are seven *s యీమందులో యేడు సరుకులు కలిసివున్నవి. యేడు పదార్థములు కలిసి వున్నవి. the sacred *s (i e. Eucharist) Lord's supper అనే దేవభోజనములోని వస్తువులు. the simple * or the pure * జలము, నీళ్లు. the watery * అల్లింగము, అనగా జలము. the ethereal * వాయులింగము, అనగా వాయువు. the raging *s గాలివాన, తుఫాను, అగ్నిభయము, వుప్పెన, వెల్లువ మొదలైనవి. the devouring * అగ్ని. the house fell a prey to the fiery * యిల్లు కాలిపోయినది. * In logic విషయము. To preserve the *s of righteousness I will appear in every age ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే. Gita. 4. 8.

Elemental, el-ė-ment'al, *adj.* ఆదిమ, ప్రథమ, ఆదిభూతమైన, ఆదిమూలమైన. the * body లింగశరీరము. [See Wilson on Sankhya Karika p. 188. the "rudimental body"] at death the body is resolved into its * parts చచ్చిన తరవాత శరీరము పంచభూతములతో కలిసిపోతున్నది.

Elementary, el-ė-ment'a-ry, *adj* ఆదిభూతమైన, ఆదిమూలమైన, ప్రధానవస్తువైన. * works మూలసూత్ర గ్రంథములు, బాలులకొరకు సంగ్రహముగా యేర్పరచబడ్డ పుస్తకములు, బాలశిక్ష మొదలైనవి. Ignorance is * and indefinable అజ్ఞాన మనాద్యం నిర్వచనీయ్యం, ఇతి శంకరాచార్యః.

Elephant, el'ė-fant, *n. s.* యేనుగ, గజము, హస్తి. an * that is in heat (*must*) or infuriated మదముపట్టిన యేనుగ. she * ఆడయేనుగ. the seat or howdah on an * అంబారి, హావుదా, చౌడోలు. an * driver మావటివాడు, మావటీడు. the * hook అంకుశము. an * trap వారి. the * apple వెలగపండు.

Elephantiasis, *n. s.* (or Cochin-leg, a disease) యేనుగకాలు అనే రోగము, తెల్లకుష్టము.

Elephantine, el-ė-fant'ine, *adj.* (huge, vast) బ్రహ్మాండమైన.

To Elevate, el'e-vāte, *v. a.* పైకియెత్తుట, పొడిగించుట, గొప్పపరచుట. he *d his hands చేతులను పైకి పొడుగ్గా యెత్తినాడు. Don't * your voice అరవవద్దు, కుయ్యవద్దు, పెద్దగొంతు యెత్తవద్దు. Poetry *s the mind కావ్యము మనసుకు ఉల్లాసము కలగచేస్తున్నది.

Elevated, *adj.* పైకియెత్తిన, ఉన్నతమైన, ఘనమైన ప్రౌఢ. Being in so * a situation this place is cold కొండమీద అయినందున చల్లగా వున్నది. he was * with wine తాగి మత్తుగా వుండినాడు. * with pride గర్వించిన. * with joy ఆనందభరితుడైన. Being * to the post of minister మంత్రి వుద్యోగమనే ఔన్నత్యదశ వచ్చినందున.

Elevation, el-ė-vā'shon, *n. s.* ఔన్నత్యము, యెత్తు. or a hill కొండ, తిప్ప. the house stood upon an * ఆయిల్లు మిట్టమీద వుండినది. from the * of the guns the balls passed over us పిరంగుల మూతులు పైకి పొడిగి వుండినందున గుండ్లు తలకుమీద పారిపోయినవి. or rank ఘనత. he was raised to great * వాడు మహాఘనతను పొందినాడు. * joy ఆనందము. wine causes an * of the spirits తాగడముచేత మనసుకు వుల్లాసము కలుగుతున్నది. in Astronomy ఉచ్చము. the * of the host యిది రోమను మతములో ఒక ఆచారము.

Eleven, ė-levn', *adj.* పదకొండు, ఏకాదశము.

Eleventh, *adj.* పదకొండో, ఏకాదశమైన. at the * hour మించిపోబొయ్యే తరుణములో, రవంత తప్పితే చెడిపొయ్యే సమయములో. This alludes to Matt. XX. 6- 9.

Elf, elf, *n. s.* కన్నికలు, భూతము, దయ్యము, మోహిని, లోడితెకు మనిషి.

Elfin, *adj.* కన్నికల సంబంధమైన, దయ్యమువంటి.

Elfish, *adj.* పొట్టిగా వికారముగా వుండే, భయంకరమైన.

Elflock, elf'lock, *n. s.* చింపిరితల, జడలుకట్టుకొనిపోయినతల. also see Plica.

To Elicit, ė-lic'it, *v. a.* బయటతీసుట, ఉపాయముగా వెళ్ళతీసుట. I *ed this secret from him యీ మర్మమును వాడికుండా బయటతీస్తిని. I at last *ed the sense తుదకు దాని అర్థము వెళ్లదీసినాను.

To Elide, ė-līde', *v. a.* లోపించుట, లోపమౌట.

Elided, *adj.* లోపించిన, లోపమైపోయిన.

Eligibility, *n. s.* యోగ్యత, అర్హత, ఉపయుక్తత.

Eligible, el'i-gible, *adj.* యోగ్యమైన, అర్హమైన, తగిన, వొప్పిన, ఉపయుక్తమైన.

Eligibly, *adv.* యోగ్యముగా, ఉపయుక్తముగా, యిది సుశబ్దము కాదు.

To Eliminate, *v. a.* బహిష్కరించుట, తోసివేసుట, యిది మహాగణిత సంబంధమైనమాట.

Elimination, *n. s.* (banishment, rejection,) బహిష్కరణము, తొయ్యడము.

Elision, é-lizh'on, *n. s.* లోపము. here the vowel suffers * యిక్కడ అచ్చు లోపిస్తున్నది.

Elixir, é-lix'ěr, *n. s.* కషాయము, ధృతి, ద్రావకము, సిద్ధ క్రియ. యీ మందు పుచ్చుకొంటే మనిషి వెయ్యేండ్లు బ్రతుకుతాడు అనేది మొదలైన ఫల శ్రుతి కలదు.

Elk, elk. *n. s.* కడితి, కణుజు (This is the animal commonly but wrongly called an elk. See Madras Journal XXV. 220. No. 51 in Elliot's Catalogue.)

Ell, ell, *n. s.* వొకటింపాతికగజకోల.

Ellipse, *n. s.* శబ్దలోపము, వాక్యలోపము. here is an * యిక్కడ వొక శబ్దము లోపము, అనగా అధ్యాహారము చేసుకోవలసినది. here we must understand an * ఆ మాటను యిక్కడ అధ్యాహారము చేసుకోవలసినది, ఆ మాటను యిక్కడ తెచ్చుకోవలసినది.

Ellipse, Ellipsis, el-lip'sis, *n. s.* అండాకారము. కోడిగుడ్డు యొక్క ఆకారము, కోడిగుడ్డురూపు.

Elliptic, el-lip'tic, **Elliptical,** el-lip'tic-al, *adj.* కోడిగుడ్డు ఆకారముగావుండే, దోసకాయ ఆకారముగావుండే, సంగ్రహమైన మాత్రమువలె, రెండు ముక్కలుగావుండే, an * expression టూకీగా చెప్పినమాట. పది మాటలకు వొక మాటగా చెప్పిన మాట.

Elm, elm, *n. s.* వొక వృక్ష నామము.

Elocution, el'ó-cū'shon, *n. s.* ఉచ్చారణ, మాట్లాడే శక్తి, వాగ్ధురి, వాగ్ధాటి, వాక్పటుత్వము, వక్తృత్వము, వాచాలకత్వము.

Elogy, el'ó-ǵy, *n. s.* స్తోత్రము, స్తుతి.

Elohim, *n. s.* భగవంతుని నామము. in Ps. lxxxii. 1. ఈశ్వర. A† in verse 6 దేవతా. A†.

To Elongate, é-long'gāte, *v. a.* పొడుగుచేసుట, దీర్ఘముచేసుట, సాగకొట్టుట, సాగదీయుట.

Elongated, *adj.* పొడుగుచేసిన, దీర్ఘమైన, పోగైన. an * sound ప్రచయము, దీర్ఘస్వనము.

Elongation, el-ong-gā'shon, *n. s.* పొడుగు, దీర్ఘత, పోగ.

To Elope, é-lōpe', *v. n.* పారిపోవుట. she *d with him from her father's house వాడ్ని యెత్తుకొని తండ్రియింట్లోనుంచి పారిపోయినది. *Tara* *d with Chandra(Venus and Mars)తార చంద్రుడ్ని అంటుకొని పోయినది.

Elopement, é-lōpe'ment, *n. s.* పారిపోవడము, అనగా తండ్రినిగాని మగడ్నిగాని విడిచిపెట్టి వొకడ్ని అంటుకొని పారిపోవడము.

Eloquence, el'ó-qūence, *n. s.* మాట్లాడే శక్తి, వాగ్ధురి, వాక్పటుత్వము, వక్తృత్వము, వాచాలకత్వము. you will try all your * in vain యెందుకు వృథాగా నీవు నేర్చినదెల్లా మాట్లాడు తావు.

Eloquent, el'ó-qūent, *adj.* వక్తైన, వాచాలకుడైన, బాగామాట్లాడేవాడైన. an * man మాటకారి, వాచాలకుడు. the dog gazed at me with a most * eye ఆ కుక్క నన్ను చూచినచూపు చూస్తే దాని మనోభావమును నోటచెప్పినట్టే వుండెను.

Eloquently, *adv.* వాచాలకత్వముగా.

Else, else, *adv.* లేకుంటే, లేకపోతే, కాకుంటే, వినహా, కడమ, తక్కిన, ఇతరమైన. any one * ఇతరులు, లోకులు. you may give him something * వాడికి వేరేయేదైనా వొకటి యియ్యి. what * ? యింకా యేమి, మరియేమి. I told no one * మరి యెవరితో చెప్పలేదు. he was thinking of something * వేరేధ్యానముమీద వుండినాడు. who * ? యింకా యెవరు, మరియెవరు. anywhere * మరియెక్కడ నున్ను. you may keep it or * leave it with me నీవు వుంచుకొంటే వుంచుకో లేకుంటే నావద్ద పెట్టిపో. you must learn this. or * you will fail నీవు నేర్చుకోవలసినది లేకుంటే పనికి రాదు. you must go there, or * he will be ruined నీవు అక్కడికి పోవలసినది లేకుంటే వాడు చెడిపోతాడు. you may pay him if he comes today; not *, వాడు నేడు వస్తే యియ్యి లేకుంటే వద్దు.

Elsewhere, else'hwāre, *adv.* మరియెక్కడనైనా, వేరేయెక్కడనైనా, అన్యత్ర, రెండోచోట I was then * నేను అప్పట్లో వేరే ఒక చోట వుంటిని. స్థలాంతరమందు వుంటిని.

To Elucidate, é-lū'ći-dāte, *v. a.* వివరించుట, విశదపరచుట, తేటపరచుట.

Elucidation, é-lū-ći-dā'shon, *n. s.* వివరణము, విశదము, వ్యాఖ్యానము.

To Elude, è-lūde', *v. a.* తప్పించుట, తప్పించుకొనుట యేమార్చుట, వంచించుట. he *d the blow దెబ్బ తప్పించుకొన్నాడు. he *d the question ప్రశ్నకు వుత్తరము చెప్పకుండా యేమార్చినాడు. he *d their notice వాడు వాండ్లకు అగుపడకుండా తప్పించుకొన్నాడు.

Eluded, *adj.* తప్పించిన, యేమార్చిన, వంచించిన.

Elusive, è-lū'sive, *adj.* వంచనైన, యెత్తైన, మోసమైన, పితలాటకమైన.

Elusory, è-lū'sor-y, *adj.* వంచనైన మాయయైన, పితలాటకమైన.

Elves, *n. s.* (*plu.* of Elf) కన్నికలు, మోహినులు, దివ్యభామలు, దయ్యములు.

Elysian, è-lyzh'yan, *adj.* ఇంద్రలోకతుల్యమైన. అతి దివ్యమైన, అతిసుఖమైన, అత్యంత సౌఖ్యమైన.

Elysium, è-lyzh'yum, *n. s.* ఇంద్రలోకము. స్వర్గము, నందనవనము.

Em, అనగా Them. He called'em వాండ్లను పిలిచినాడు.

To Emaciate, è-mā'shè-āte, *v. a* యెండగొట్టుట, కృశింపచేసుట, శుష్కింపచేసుట, చిక్కగొట్టుట.

Emaciated, *adj.* బక్క, చిక్కిన, చిక్కిపోయిన, యెండిన, కృశించిన, శుష్కించిన, క్షీణించిన

Emaciation, *n. s* కార్శ్యము, శుష్కించడము, చిక్కిపోవడము. from his * వాడు చిక్కిపోవడమువల్ల.

To Emanate, em'a-nāte, *v. n.* కలుగుట, పుట్టుట, ఉద్భవించుట. light *s from the sun ప్రకాశము సూర్యుడిలోనుంచి పుట్టుతున్నది. this order *s from the Ministers యిది మంత్రులుగా చేసిన వుత్తరవు. అనగా, యీ ఆజ్ఞకు కారకులు మంత్రులు.

Emanation, em-a-nā'shon, *n. s.* కలగడము, ప్రసరణము. light is an * from the sun వెలుతురు సూర్యుడిలోనుంచి ప్రసరించినది వెలుతురు సూర్యుడిలోనుంచి పుట్టినకళ, తేజస్సు.

To Emancipate, è-man'ci-pāte, *v. a.* దాస్య విమోచనము చేసుట, బంధవిముక్తి చేసుట. he *d his slaves తాను రూకలను పెట్టి కొనుక్కొన్న బంట్లను విడిచిపెట్టినాడు. దాసత్వ విముక్తి చేసినాడు.

Emancipated, *adj.* విముక్తుడైన, దాస్యవినిర్ముక్తుడైన.

Emancipation, è-man-ci-pa-shon, *n. s.* దాస్య విమోచనము. * from the chains of superstition అజ్ఞానపాశ విమోచనము.

To Emasculate, è-mas'cū-lāte, *v. a.* విత్తులు తీసుట, వృషణాలుకొట్టుట, కాలుపట్టుట, పుంస్త్వమును పోగొట్టుట, ఖోజ్జాగాచేసుట. By leaving out all the Sanscrit words he *d the Telugu సంస్కృత శబ్దములనంతా విడిచిపెట్టినందున తెలుగును నిస్సారము చేసినాడు. నీరసము చేసినాడు, బుబ్బుచేసినాడు.

Emasculated, *adj.* పుంస్త్వముపోయిన, దేబె.

Emasculation, *n. s.* పుంస్త్వమును పోగొట్టడము, ఖోజ్జాగచేయడము, కాలుపట్టడము.

To Embalm, em-bâm', *v.a.* శవము కుళ్ళిపోకుండా వుండేటట్టు పరిమళద్రవ్యములను నించి కాపాడుట.

To Embank, *v. a.* కట్టవేసుట, మడవవేసుట.

Embankment, *n. s.* కట్ట, మడవ.

Embargo, em-bâr'gō, *n. s.* దురాయి, వొట్టు, ఆన, ఆటంకము, నిరోధము. they laid an * on him వాణ్ని పోకూడదని దురాయి పెట్టినారు.

To Embark, em-bârk' *v. a.* వాడమీద యెక్కించుట, వాడ కెక్కించుట. he *ed his money in this business వాడిరూకలను యీ వ్యాపారములో పెట్టినాడు.

To Embark, em-bârk', *v. n.* యెక్కుట. వాడమీది కెక్కుట. ఒక వ్యాపారములో ప్రవేశించుట. he *ed in that affair వాడు ఆ పనిలో ప్రవేశించినాడు.

Embarkation, *n. s.* వాడమీదికి యెక్కడము, వాడకెక్కించడము, ఒక వ్యాపారములో ప్రవేశించడము.

To Embarrass, em-bar'rass, *v. a.* చిక్కులపెట్టుట, చీకాకుపరచుట, యిబ్బందిపరచుట, కలతపెట్టుట, తొందరపెట్టుట.

Embarrassed, *adj.* తడమాటపడే, తత్తరించే, తొందరపడే, సంకటపడే, యిబ్బందిపడ్డ, కలతపడ్డ, చీకాకుపడ్డ. he felt much * యెటూ తోచక తడమాడినాడు. his estate was * వాడి ఆస్తి అప్పులపాలైనది. an * man అప్పులచేత యిబ్బంది పడుతుండేవాడు.

Embarrassment, em-bar'rass-ment, *n. s.* తడమాటము, తత్తరపాటు, తొందర, సంకటము, చిక్కు, యిబ్బంది. without * తడమాటములేకుండా, ధారాళముగా.

Embassador, *n. s.* మంత్రి, వకీలు. See Ambassador.

Embassy, em'bas-sy, *n. s.* రాయభారము.

Embattled, *adj.* యుద్ధసన్నద్ధమైన.

Embedded, *adj.* పాదుకొన్న, పొదిగిన, చెక్కిన.

To Embellish, em-bel'lish, *v. a.* శృంగారించుట, అలంకరించుట, వర్ణించుట.

Embellished, *adj.* శృంగారమైన, అలంకారమైన, వర్ణించబడ్డ. * with pictures పటములుగల, పటములచేత శృంగారముగా వుండే.

Embellishment, em-bel'lish-ment, *n. s.* అందము, శృంగారము, అలంకారము, చిత్రము, పుస్తకాలలో వుండే బొమ్మ, పటము.

Embers, em'bĕrz, *n. s.* కట్టెనిప్పులు అంగారము. ashes over * నిప్పుమీది నిగురు.

Emberweeks, *n. s.* ఉపవాస దినములు.

To Embezzle, em-bez'zel, *v. a.* అపహరించుట, తిని వేసుట. యజమాన ద్రోహముచేసి రూకలను పొట్లో వేసుకొనుట. స్వామి ద్రోహముచేసుట, సిద్దాయము తేసుట.

Embezzled, *adj.* అపహరించిన, తినివేసిన, యజమాన ద్రోహముచేసి పొట్లో వేసుకొన్న, స్వామిద్రోహము చేసిన

Embezzlement, em-bez'zle-ment, *n. s.* అపహరించడము, సిద్దాయము చేయడము. స్వామిద్రోహము, స్వామిద్రోహము చేసి పొట్లో వేసుకోవడము.

To Embitter, *v. a.* నిరసపరచుట, విషమైపోయ్యేటట్టుచేసుట.

To Emblazon, *v. a.* శృంగారించుట.

Emblazonry, *n. s.* శృంగారము.

Emblem, em'blem, *n. s.* చిహ్నము, గురుతు, ఆనవాలు, గూఢార్థముగల చిహ్నము, సాంకేతిక చిత్రము. the lingam is an * of Siva లింగము శివుని యొక్క స్వరూపము. the bull is an * of Siva వృషభము శివునికి చిహ్నము. the eagle is an * of Vishnu విష్ణువుకు చిహ్నము గరుత్మంతుడు.

Emblematical, em-blĕ-mat'ic-al, *adj.* చిహ్నముగా వుండే, గురుతుగా వుండే, సామ్యముగా వుండే, బోధకగా వుండే. a fable is an * of history పొకకట్టు కథ, జంతువులను గురించిన మాటలై వుండిన్ని తాత్పర్యము మనుష్యులను తెలిపేటిది. అన్యాపదేశముగా వుండే చరిత్ర.

Emblic myrobalan, *n. s.* ఉసిరికము. ఉసిరికచెట్టు.

Embodied, *adj.* మూర్తికరించిన, దేహియైన, చేర్చిన, కుదిరిన, చేర్పడ్డ. they looked upon him as * virtue అతన్ని పుణ్యమూర్తిగా విచారించినారు. * holiness పుణ్యమూర్తి, ధర్మస్వరూపము. the * spirit దేహి. the account is * in the letter అతిక్క ప్రత్యేకముగా వుండకుండా జాబులోనే చేరి వున్నది. a statement wherein these circumstances are * యీ సంగతులుగల పొక మనవి.

Embodiment, *n. s.* personification అవతారము.

To Embody, *v. a.* చేర్చుట. I embodied his vocabulary in my dictionary అతని యొక్క భాషా మంజరిని నానిఘంటులో చేర్చుకొన్నాను.

To Embolden, *v. a.* ధైర్యపరచుట, ధైర్యమును కలగచేసుట. this *ed me to speak to him అతనితో మాట్లాడడానకు యిందుచేత నాకు ధైర్యము వచ్చినది.

Embolism, *n. s.* అధికమాసము.

Embolismic, *adj.* అధికముగా వచ్చిన, యిది మాసములను గురించినది.

Embosomed, *adj.* గర్భితమైన, నడమవుండే, దాగిన. a village * in woods అడవి నడమవుండేపల్లె.

Embossed, *adj.* గుబకలుగల. the door was * with brass ఆ తలుపుకు యిత్తడి గుబకలువేసివుండినవి. a face * with boils కురుపులుగల ముఖము.

To Embowel, em-bow'el, *v. a.* కడుపుచీల్చి పేగులను వెళ్ళదీసుట.

Embowered, *adj* పొదలుగల. the * shades పొదలుగల అడివి.

To Embrace, em-brāce', *v. a.* కౌగిలించుకొనుట, ఆలింగనముచేసుకొనుట, అంగీకరించుట. they *d each other; or they *d కౌగిలించుకొనిరి. he *d their opinion పెద్దన్ని వాండ్ల అభిప్రాయమే కలిగినది. they *d the Christian religion వాండ్లు క్రిస్టియన్ మతమును అవలంబించినారు. he *d their offer వాండ్లు యిస్తామన్న దాన్ని అంగీకరించినాడు. this letter *s all that is known about them వాండ్లనుగురించి తెలిసినది యావత్తు యీ జాబులో వున్నది. this *s three separate heads దీంట్లో ప్రత్యేకముగా మూడువద్దులు వున్నవి. I *d the opportunity to tell him this సమయము చూచి దీన్ని అతనితో చెప్పినాను.

Embrace, em-brāce', *n. s.* కౌగిలి, ఆలింగనము.

To Embrangle, *v. a.* to entangle చిక్కుపెట్టుట, చీకాకుపరచుట.

Embrasure, em-brā'zūre, *n. s.* తేపురుగండి. అనగా బురుజుమీద ఫిరంగులను పెట్టేగండి తుపాకులను దూర్చి కాల్చడమునకై కోటగోడలోని సందు.

To Embrocate, em'brō-cāte, *v. a.* తైలము పట్టించి

తోముట, మర్దించుట.

Embrocation, em-brŏ cā'shon, *n. s.* తైలము, పుండుకు పట్టించే తైలము, కషాయము, పుండు మొదలైనవాటిని కడిగే కషాయము మొదలైనటువంటివి.

To Embroider, em-brôi'dĕr, *v. a.* శృంగారించుట, గుడ్డమీద పూలు వేసుట, బుట్టాలు వేసుట.

Embroidered, *adj.* శృంగారమైన, బుటాలు వేసిన. gold * silk బంగారు సరిగె బుటేదారిపట్టు. the meadows were * with flowers ఆ పొలిలో బయలు నానా పుష్పములచేత శృంగారముగా వుండెను. an English style * with Latin లాటిను శబ్దజటిలమైన యింగ్లీషు భాష.

Embroidery, em-brôi'dĕr-y, *n. s.* గుడ్డమీద పూలు వేసేపని, బుట్టాపని, బుటేదారిపని.

To Embroil, em-brŏil', *v. a.* కలత బెట్టుట, తొందర బెట్టుట, చీకాకుపరచుట.

Embroilment, *n. s.* కలతపెట్టడము, కలహము, చిక్కు.

Embrowned, *adj.* చీకటిగావుండే, నల్లగావుండే, కందిన.

To Embrue, *v. a.* తడుపుట. he *d his hands in blood ఘాతకుడైనాడు. I will not * my hands in their blood ఆ ఘాతకానికి నేను పాలికట్టను.

Embrued, *adj.* తడిసిన. hands * in blood నెత్తురుతో తడిసినచేతులు, అనగా ఘాతకము, కంటకతనము, హత్య.

Embryo, em'bry-ŏ, *n. s.* పిండము, ఆదిమయత్నము. the * flower మొగ్గ. an * general సేనాధిపతి లక్షణములుగల పిల్లకాయ. that work is still in * ఆపనికి యింకా అంగ మేర్పడలేదు, ఆ పని యింకా కుదురుపాటు కాలేదు.

To Emend, *v. a.* దిద్దుట సవరించుట, చక్కచేసుట.

Emendation, em-en-dā'shon, *n. s.* దిద్దుబాటు, సవరింపు. he returned me my letter with many *s వాజాలను చాలా దిద్ది మళ్ళీపంపినాడు.

Emended, *adj.* దిద్దిన, సవరించిన, చక్కచేసిన.

Emerald, em'ĕ-rald, *n. s.* పచ్చ, మరకతము. a base * గరుడపచ్చ. * green మంచిపచ్చవర్ణము. the * Isle అనగా Ireland అనేదేశమునకు వుండే కావ్యనామము.

To Emerge, ĕ-merğe', *v. a.* పైకితేలుట, బయలు దేలుట. when this island *d నీరు వట్టిఅలంకపైకి అగుపడేటప్పటికి. the moon *d from a cloud చంద్రుడు మేఘమునుంచి బయలుదేరినాడు. Dr. Johnson *d from obscurity అజ్ఞాతకుల గోత్రుడై వుండి అతి ప్రసిద్ధి కెక్కినాడు.

Emergency, ĕ-merğ'enċ-y, *n.s.* అక్కర, అవసరము, అగత్యము. on emergencies అవసరము వచ్చినప్పుడు, కావలసినప్పుడు.

Emergent, ĕ-merğ'ent, *adj.* అక్కరైన, అవసరమైన, అగత్యమైన, అత్యావశ్యకమైన.

Emerods, *n. s. plu.* (hoemorrhoids) మూలవ్యాధి.

Emersion, ĕ-mer'shon, *n. s.* ఉదయము యిది నక్షత్రములను గురించిన మాట. after the * of the star ఆ నక్షత్రము ఆ గ్రహామును విడిచి యివతలికి వచ్చిన తరువాత. after the * of Venus శుక్రమూఢము విడిచిన తరువాత.

Emery, em'ĕr-y, *n. s.* కురువిందశిలమొక్క పొడి, కారండము, ముఖ్యముగా యిందుకు corundum అని అంటారు, యిందులో రత్నాలను మెరుగు పెట్టుతారు.

Emetic, ĕ-met'ic, *adj.* వమనకరమైన. the nux vomica or * nut ముష్టికాయ ముష్టికాయ.

Emetic, ĕ-met'ic. *n. s.* వాంతిమందు, వమనానకు యిచ్చేమందు.

Emigrant, em'i-grant *n. s.* వలసపోయినవాడు, వలసవచ్చినవాడు, పరదేశి, స్వదేశత్యాగి.

To Emigrate, em'i-grāte, *v. n.* వలసపోవుట, దేశము విడచిపోవుట.

Emigration, em-i-grā'shon, *n. s.* వలసపోవడము, అచ్చుపువలస.

Eminence, em'i-nenċe, *n. s.* ఔన్నత్యము, పొడుగు, యెత్తు, ఘనత, పర్వతము, తిప్ప. to gain * ఘనతను పొందుట. a man of * ప్రసిద్ధుడు, నిపుణుడు. * in any art నిపుణత, నైపుణ్యము. by way of * రూఢిగా, విశేషించి. the lotus by way of * called clay-born కమలమునకు పంకజమనే నామము రూఢిచేత వచ్చినది. his * (title of a cardinal) మహామ్మేరుసమానధీరులయ్యిన గురువులవారు.

Eminency, em'i-nenċ-y, *n. s.* ఔన్నత్యము, ఉన్నతస్థలము. he was raised to great * వాడు మహాగొప్పవాడైనాడు. His * the Cardinal శ్రీమద్గురువులవారు.

Eminent, em'i-nent, *adj.* ఉన్నతమైన, పొడుగైన, యెత్తైన శ్రేష్ఠమైన, ఘనమైన, గొప్పైన, దొడ్డైన, ప్రబలమైన, ప్రసిద్ధమైన. an * man ఘనుడు, ప్రబలుడు. he is * in logic తర్కమందు

నిపుణుడు.

Eminently, em'i-nent-ly, *adv.* ప్రబలముగా, ప్రసిద్ధముగా, ఘనముగా, ముఖ్యముగా, మహాఅతిశయముగా. he was * pious అత్యంతభక్తుడు.

Emir, or Ameer, *n. s.* అధికారి, యిది తురకమాట.

Emissary, em'is-sar-y, *n. s.* దూత, చారుడు, వేగువాడు, వేగు చూడడానికు పంపబడ్డవాడు.

Emission, e-mish'on, *n. s.* స్ఖలనము, ప్రసరణము.

To Emit, e-mit', *v. a.* బయటికి విడుచుట, బయటవేసుట, బయలుదేర్చుట. the diamond *s light వజ్రము మెరుస్తున్నది. to * sound మ్రోగుట. the cloud *ted lightning మేఘములోనుంచి మెరుపు పుట్టినది. the stone *ted sparks ఆ రాతిలోనుంచి మిణుగురులు బయలుదేరినవి. this wood *s a scent యీకొయ్యలో నొకవాసన వస్తున్నది. the wound *ted matter ఆ పుండులోనుంచి చీము కారినది. he *ted groans వాడు మూలిగినాడు.

Emitted, *adj.* బయటవిడిచిన, బయలుదేర్చిన. the light * by the cloud మేఘములో కలిగిన మెరుపు. See To Emit.

Emmet, em'met, *n. s.* చీమ, పిపీలిక.

Emollient, e-moll'yent, *adj.* మార్దవకరమైన, మెత్తపరచే. యిది వైద్యమును గురించిన మాట.

Emolument, e-mol'u-ment, *n. s.* ఆదాయము, లాభము, కుంపిడల.

Emotion, e-mo'shon, *n. s.* భావము, వ్యసనము, వ్యాకులము, తొందర, ఆశ్చర్యము, మోహము. he felt much * అతనికి కనుపు మండినది. violent or sinful *s అతివృర్గములు. an * of kindness దయారసము.

To Empale, em-pale', *v. a.* or to impale, to put to death కొరతవేసుట. he who is *d on a stake కొరత వేయబడ్డవాడు.

To Empannel, em-pan'nel, *v. a.* యేర్పరచుట, నియమించుట. the jury was *led జూరీవాండ్లు నియమింపబడ్డారు.

Empassioned, *adj.* సరసమైన, ఉద్రేకమైన, దీనమైన. * eloquence దీనాలాపము

Emperor, em'per-or, *n. s.* చక్రవర్తి, సార్వభౌముడు.

Empery, *n. s.* రాజ్యము.

Emphasis, em'fa-sis, *n. s.* అవధారణము. with * అతిముఖ్యముగా, విశేషించి. he talked with more * (i. e. feeling, passion) than philosophy upon his misfortunes అతడు తన ఆపదలను గురించి శాంతముగా వుండక మహావ్యాకులముతో మాట్లాడినాడు.

Emphatic, em-fat'ic, **Emphatical,** *adj.* అవధారణార్థకమైన, నిర్ధారకమైన. the regulation is * on this point యిందును గురించి చట్టము పరిష్కారముగా వున్నది. In grammar the * pronoun, myself himself నేనే, వాడే. The vowel ఏ being thus added this is denominated ఏవార్థకము.

Emphatically, *adv.* అతిముఖ్యముగా, బలముగా, దృఢముగా, నిర్ధారణచేసి. that * excellent man Heber అతిఘనుడైన హీబరనే బిషపు, అతిప్రసిద్ధుడైన హీబరనే బిషపు. This is an * unfortunate case (Ann. Reg. 1794, Appx. 129.) అతి దౌర్భాగ్యము.

Empire, em'pyre, *n. s.* రాజ్యము, చక్రవర్తిత్వము. throughout the * రాజ్యమంతా, దేశమంతా. the attainment of universal * దిగ్విజయము. the * of ignorance అజ్ఞానము యొక్క బలము, అజ్ఞానము యొక్క శక్తి.

Empiric, em'pi-ric *or* em-pir'ic, *n. s.* See Johnson కపటవైద్యుడు, పితలాటకవైద్యుడు, వైద్యుడని వేషము వేసేవాడు.

Empirical, em-pir'ic-al, *adj. Dogmatic* (See Johnson) అశాస్త్రీయమైన, యిది మాయవైద్యమును గురించినమాట. an * theory వట్టికల్పన.

Empirically, *adv.* (See Johnson's second sense, As a Dogma) or falsely అశాస్త్రీయముగా, పితలాటకముగా, యిది మాయవైద్యమును గురించినమాట.

To Employ, em-ploy', *v. a.* పనిలోపెట్టుట, పనిపెట్టుట, ఉద్యోగమును యిచ్చుట. I *ed him in writing this దీన్ని వ్రాసేపనిలోవాన్ని పెట్టినాను. he *ed himself in carrying stories చాడీలు చెప్పేదే పనిగా వుండినాడు. he *ed himself in doing this యీ పనిలో ప్రవర్తించినాడు. he *ed himself in running about వాడు వూరక యిటు అటు తిరిగేదే పనిగా వుండినాడు.

Employ, em-ploy', *n. s.* పని, ఉద్యోగము, కొలువు. he is out of * వాడు విడిగా వున్నాడు, పనిలేక వున్నాడు, వూరక వున్నాడు.

Employed, *adj.* పనిబడ్డ, పనిలోవుండే. his time is fully * వాడు యేవేళ పనిమీదనే వున్నాడు. the money was * in merchandise ఆరూకలు వర్తక

ములో పెట్టబడ్డది, వ్రయమైనది.

Employer, *n. s.* యజమానుడు.

Employment, em-plôy'ment, *n. s.* పని, ఉద్యోగము, కొలువు, వ్యాపారము, కాలక్షేపము.

To Empoison, *v. a.* విషము పెట్టుట, చెరుపుట, యిది కావ్యములో వచ్చేమాట.

Emporium, em-pō'ri-um, *n. s.* వర్తకము బాగా జరిగే స్థలము, వర్తకమునకు యిరవైన పట్టణము, సరుకు వెలబొయ్యే స్థలము. Canton is an * for opium నల్లమందు అమ్మడమునకు ముఖ్యమైనది కాంటననే పట్టణము. Hydrabad is an * for shawls శాలువులు వెలబోవడమునకు హైదరాబాద్ ముఖ్యమైన స్థలము.

To Empower, em-pow'ĕr, *v. a.* అధికారమిచ్చుట. I *ed him to sell the house ఆ యింటిని అమ్మడమునకు వానికి శెలవు యిచ్చినాను.

Empowered, *adj.* అధికారమిచ్చిన, శెలవుయివ్వబడ్డ.

Empress, em'press, *n. s.* చక్రవర్తి యొక్క భార్య, మరిన్ని చక్రవర్తిగా వుండే రాణి.

Emprise, em-prīze', *n. s.* సాహసము, ధైర్యము.

Emptied, *adj.* ఖాళీచేయబడ్డ. the box was * ఆ పెట్టె ఖాళీచేయబడ్డది.

Emptiness, em'ti-ness, *n. s.* శూన్యము, ఖాళీగా వుండడము, యేమిన్ని లేక వుండడము. he feels the * of worldly pleasures ఐహికసుఖములు వట్టిదని తెలుసుకొన్నాడు.

Emption, *n. s.* విక్రయము, యిది ధర్మశాస్త్రమందు వచ్చే పదము.

Empty, em'ty, *adj.* ఉత్త, పూరకవుండే, ఖాళీగా వుండే, తప్పుగావుండే. an * box వట్టిపెట్టె. an * house కాపురములేని యిల్లు. an * well వట్టిబావి, నీళ్లులేనిబావి. * ears of corn తప్పలు, తాలు. he sent them * away వాండ్లకు యేకటి యివ్వకుండా పూరక పంపించినాడు. he gave his bread to the * ఆకలిగావుండే వాండ్లకు అన్నము పెట్టినాడు. he came * handed వుత్తచేతులతో వచ్చినాడు. an * fellow పిచ్చివాడు, నిరర్థకుడు. an * contrivance పిచ్చియుక్తి. an * objection తప్పు ఆక్షేపణ, పనికిమాలిన ఆక్షేపణ. an * compliment శుష్కోపచారము. * declamation పనికిమాలిన మాటలు, వట్టిమాటలు.

To Empty, em'ty, *v. a.* యేమిలేకుండా చేసుట, ఖాళీచేసుట. she emptied the bottle on his head ఆ బుడ్డిలో వాడినెత్తిన పోసినది. he emptied his pockets on the table వాడి జేబులో వుండినదంతా యెత్తి మేజమీద పెట్టినాడు. when the monkey emptied his cheeks బుగ్గలలో వుండినది కాగానే.

To Empurple, em-pur'ple, *v. a.* యెర్రగా చేసుట. యిది కావ్యమందు వచ్చేమాట.

Empurpled, *adj.* కెంపైన, యెర్రబారిన.

Empyreal, em-pyr'ē-al, *adj.* తేజోమయమైన.

Empyrean, em-py-rē'an *or* em-pyr'ē-an. *n. s.* తేజోమండలము, జ్యోతిర్మండలము, అగ్నిలోకము.

Empyreumatic, *adj.* having the taste or smell of burnt substances పొగచూరుకంపుకొట్టే, పొగచూరు కంపుగల, కమురుకంపుగల. an * odour కారువాసన.

To Emulate, em'ū-lāte, *v. a.* పోటిచేసుట, పైబడుట. they *d him వాడిమీద పోటిచేసినారు. Writers of dictionaries * Johnson నిఘంటుకర్తలు జాన్సనుతో సరిగావలెనంటారు.

Emulation, em-ū-lā'shon, *n. s.* పోటి, పైబడడము, అహమహమిక, మించవలెననేయిచ్ఛ. these pupils shew great * యీ విద్యార్థులు వొకరిని వొకరు మించవలెనని పాటుపడుతారు. * promotes trade పోటిచేత వర్తకము అభివృద్ధి అవుతున్నది.

Emulous, em'ū-lous, *adj.* పోటిచేసే, పయిబడే, అహంపూర్వ మహంపూర్వమనేటి. they were * of him వాడితో సరిగావలెనని కోరుతూ వుండిరి.

Emulously, *adv.* పోటిగా, వొకరిని వొకరు మించవలెనని, నీవు ముందంటే నేను ముందని.

Emulsion, ē-mul'shon, *n. s* పాలు, రసము, అనగా శరీరము మృదువు యివ్వడమునకై బాదంపప్పు గసగసాలు మొదలయిన వాటి పాలతో చేసేటటువంటి, పెద్ద జ్వరము మొదలయిన రోగములు తగిలినప్పుడు యిచ్చే లాటిపాలతో చేసే వొక రసాయనము.

To Enable, en-ā'ble, *v. a.* శక్తిగలగచేసుట. this money *d him to build the house యీ రూకల వల్ల ఆ యిల్లుకట్టడమునకు వానికి శక్తి కలిగినది. I will * him to do it వాడు దాన్ని చేయడమునకు కావలసిన సహాయము చేస్తాను. I *d him to get the house వాడికి ఆ యిల్లు వచ్చేటట్టు చేసినాను. By this means I was *d to do it free of cost యిందువల్ల ఖర్చులు లేకుండా దాన్ని చేయించుకో నలవియైనది.

To Enact, en-act', *v. a.* ఆజ్ఞాపించుట, విధించుట.

ఏర్పరచుట. to * a law చట్టము పుట్టించుట, చట్టము కలగ చేసుట.

Enactment, *n. s.* చట్టము, విధి, శాసనము, ఏర్పాటు.

To Enamel, en-am'el, *v. a.* శృంగారించుట, చిత్ర పనిచేసుట.

Enamel, en-am'el, *n. s.* శృంగారము, శ్రేష్ఠమైన తెల్ల పింగాణి, దంతకాంతి, పండ్ల యొక్క మెరుపు.

Enamelled, *adj.* శృంగారమైన, చిత్రమైన.

To Enamour, en-am'ur, *v. a.* మోహింపచేసుట, మరులుకొలుపుట, వలపించుట, సొక్కించుట, సొలపించుట. her beauty *d him దాని అందమును చూచి మోహించినాడు.

Enamoured, *adj.* వలపించిన, మోహించిన.

Enamouring, *adj.* మోహింపచేసే, మనోహరమైన, ముద్దైన.

Enamourment, *n. s.* మోహము, సౌఖ్యం.

To Encage, en-cāge', *v. a.* పంజరములో పెట్టుట.

Encaged, *adj.* పంజరములో పెట్టిన.

To Encamp, en-camp, *v. n.* దండుదిగుట, ముకాము చేసుట, నిలుచుట.

Encamped, *adj.* దిగిన, ముకాముచేసిన, నిలిచిన.

Encampment, en-camp'ment, *n. s.* స్థానము, దండు దిగిన స్థలము, శిబిరము.

To Encase, *v. a.* పొదుగుట, లోగావుంచుట. the pod *s the seeds విత్తులను కాయ కప్పుకొని వుంటున్నది.

Encased, *adj.* పొదిగిన, కప్పిన, మూయబడ్డ. the diamonds were * in silk ఆ వజ్రములు పట్టులో వుంచి కట్టబడ్డవి.

Encaustic, *n. s.* పింగాణ్లు మీద పూలు వేసేది మొదలైన చిత్రపని.

Enceinte, *adj.* గర్భిణిగావుండే, యిది French శబ్దము.

To Enchain, en-chān', *v. a.* సంకెళ్ళువేసుట. *ed by spells మంత్రముచేత కట్టబడ్డ.

To Enchant, en-chănt', *v. a.* మంత్రించుట, అభిమంత్రించుట, మంత్రముచేత కట్టుట, వశ్యము చేసుట, - అత్యుల్లాసపరచుట, ఆశ్చర్యపరచుట వ్యామోహపరచుట.

Enchanted, *adj.* (in magic) అభిమంత్రించబడ్డ. (with wonder) ఆశ్చర్యపడ్డ. (with joy) ఉల్లసించిన సంతోషించిన ఆనందభరితుడైన, ఆహ్లాదభరితుడైన, మోహింపచేసిన. an * spot గంధర్వులు మొదలైన వాండ్లు సంచరించేభూమి.

Enchanter, en-chănt'ĕr, *n. s.* మాంత్రికుడు, మంత్రవాది, వ్యామోహము కలగచేసేవాడు, ఇంద్రజాలము మొదలైన విద్యలు చేసేవాడు, ఘనమైనకవులకు కూడా యీ పేరు చెల్లుతుంది. * of snakes పామును తరకట్టేవాడు, పాము మంత్రగాడు.

Enchanting, *adj.* (delightful) అతిసరసమైన, మనోహరమైన.

Enchantingly, *adv.* అతిదివ్యముగా, మనోహరముగా, యింపుగా.

Enchantment, en-chănt'ment, *n. s.* మంత్రము, మంత్రవిద్య, వశ్యము, మనోహరత్వము, మోహము, మాయ, ఇంద్రజాలము. the * of riches ధనమదాంధము.

Enchantress, en-chănt'ress, *n. s.* మంత్రకత్తె, జగన్మోహిని. she was a perfect * అదిజగదేకమోహినిగా వుండెను.

To Enchase, en-chāse' *v. a.* శృంగారించుట, పొదుగుట, చెక్కుట. rubies *d in gold కుందనములో చెక్కిన కెంపులు.

To Encircle, en-ċer'cle, *v. a.* చుట్టుకొనుట, చుట్టవేసుకొనుట, పరివేష్టించుట. to * in the arms కౌగలించుకొనుట.

Encirled, *adj.* చుట్టుకొన్న, చుట్టవేసుకొన్న, పరివేష్టించిన.

To Enclose, en-clōze', *v. a.* లోగాపెట్టుట, ఆవరణ మేర్పరచుట, చుట్టుకొనుట, బిడాయించుట, మలుపుచేసుట.

Enclosed, *adj.* లోగాపెట్టబడ్డ, ఆవరణ మేర్పరచబడ్డ, చుట్టుకోబడ్డ, బిడాయించిన, an * country బట్టబయలుగా వుండని దేశము, అనగా కొండలు గుహలు అడివి అగాంతరముగా వుండే దేశము. the country is not at all * ఆ దేశము బట్టబయలుగా వున్నది.

Enclosure, en-clō'zhūre, *n. s.* ఆవరణము, లోగా పెట్టిన కాగితము, జాబులో బిడాయించిన కాగితము. he opened the letter and took out the *s జాబును విప్పి అందులో వుండిన కాగితములను తీసుకొన్నాడు.

Encomiast, en-cō'mi-ast, *n. s.* శ్లాఘించేవాడు, కొనియాడేవాడు, భట్రాజు.

Encomiastic, *adj.* శ్లాఘనైన, మెప్పైన. * verses నాందిశ్లోకము.

Encomium, en-cō'mi-um, *n. s.* శ్లాఘన, మెప్పులు. he lavished his *s upon this దీన్ని నిండా మెచ్చు

కొన్నాడు, శ్లాఘించినాడు.

To Encompass, en-cum'pass, *v. a.* చుట్టుకొనుట, ఆవరించుకొనుట, ముట్టడివేసుట.

Encompassed, *adj.* చుట్టుకొన్న, ఆవరించుకొన్న, ముట్టడివేసిన. his friends * him వాణ్ని చుట్టుకొని వుంటే స్నేహితులు

Encore, ăng-core', *interj.* రాజాను. భళర, భళీ.

To Encore, ăng-cōre', *v. a.* మళ్ళీఅడవలెనని అపేక్షించుట, మళ్ళీ పాడవలెనని అపేక్షించుట.

Encounter, en-coŭn'tĕr, *n. s.* యెదిరించడము, అడ్డపడడము, యెదటపడడము, యుద్ధము.

To Encounter, en-coŭn'tĕr, *v. a.* యెదిరించుట, అడ్డపడుట, యెదటపడుట. I *ed him in my way home నేను యింటికి పోతూ వుండగా యెదురుపడ్డాడు. I *ed this difficulty నాకు యీ తొందర వచ్చి తగిలినది. he *ed many difficulties అతనికి అనేక తొందరలు వచ్చినవి. the evils he *ed అతడుపడ్డ కష్టములు.

To Encourage, en cur'āģe, *v. a.* ధైర్యపరచుట, ప్రేరేపించుట, ప్రోత్సాహపరచుట.

Encouraged, *adj.* ధైర్యపరచబడ్డ, ప్రేరేపణచేయబడ్డ, ప్రోత్సాహముచేయబడ్డ.

Encouraging, *adj.* ధైర్యకరమైన.

Encouragement, en-cur'āģe-ment, *n. s.* ధైర్యము, ప్రేరేపణ, ప్రోత్సాహమును (భరోసా H.) ప్రోద్బలము. they held out * to us మాకు ప్రోద్బలము చేసిరి.

Encrease, *n. s.* See Increase.

To Encroach, en-crōch', *v. a.* ఆక్రమించుట, అతిక్రమించుట. they *ed on his field వాడిపొలమును ఆక్రమించుకొన్నారు. this business *ed much upon my time యీ పనికి నా కాలమంత చాలా పోయినది.

Encroachment, en-crōch'ment, *n. s.* ఆక్రమించుకోవడము, అతిక్రమించడము.

To Encumber, en-cum'bĕr, *v. a.* బరువు యెక్కించుట. తొందరపెట్టుట. చిక్కులపెట్టుట. అటంకపరచుట. these boughs * the tree యీ కొమ్మల బరువుచేత చెట్టుకు నిండా తొందరగా వున్నది.

Encumbered, *adj.* బరువుచేత తొందరపడే, సంకటపడే. the table was * with books ఆ మేజామీద పుస్తకాలు నిండివున్నవి. he is * with a large family వాడు వొక పెద్ద సంసారమును మెడకుకట్టుకొన్నాడు. his estate is much * వాడి ఆస్తిమీద అప్పులు రాసా వున్నవి.

Encumbrance, en-cum'brance, *n. s.* బరువు, చిక్కు, తొందర, సంకటము, ఇంద్యూటము.

Encyclopedia, en-cy̆-clo-pēd'ya, *n. s.* సర్వవిద్యాసంగ్రహమనే గ్రంథము, సర్వశాస్త్ర సముచ్చయమనే గ్రంథము, అకరక్రమ నిఘంటు, యిందులో సమస్తశాస్త్రము లున్నవి.

End, end, *n. s.* కొన, తుద, చివర, అంత్యము. the *s of the earth (literally the elephants) దిగంతములు, దిగ్గజములు. from the *s of the earth దేశాంతరములనుంచి. the * of the world యుగప్రళయము. the *s of the world are come upon us ప్రళయకాలము వచ్చినది. he was at his wits * వాడికి వొకటీ తోచక వుండినాడు, వాడికి బుద్ధి యెటుపారలేదు. I have the name at my tongues * ఆ పేరు నా గొంతులో వున్నది, అనగా జ్ఞాపకము రాలేదు. at the * of the month నెలసరికి, మాసాంతమందు. his * is drawing near అతనికి అవసానకాలము వచ్చినది he met his * with firmness వాడు చావుకు వెరవలేదు. or intent తాత్పర్యము, అభిప్రాయము. at the very * కొట్టకొన, చిట్టచివర. the work is now at an * పని సమాప్తమైనది. he made an * of the money ఆ రూకలను రాలేసినాడు. to the * that you may perceive this యిది తమరు కనుక్కొనగలందులకు. to this * యిందు నిమిత్తమై to that * అందునిమిత్తమై. to what * do you deny this or you deny this to no * నీవు కాదనడానకు ఫలమేమి. Write it to the * కడాకు వ్రాసివెయ్యి from * to * కడాకు, సర్వత్ర. hear me to the * నేను చెప్పేదాన్ని తీరా వినుము. his hair stood on * వాడికి పెద్దభయమైనది. he slept twelve hours on * మూడుఝాములదాకా వొకటే నిద్రగా నిద్రపోయినాడు. he set the box on * ఆ పెట్టెను నిలవపెట్టినాడు. he just made both *s meet వాడి ఆదాయమునకు వ్యయములకు సరిపోయినది. odds and *s చిల్లరలు. It seems to be all odds and ends అది కలవర కలవగా వుండేటట్టుగా వున్నది. you must pay the money; there's an * of it వది మాట లెందుకు నీవు ఆ రూకలు యిచ్చి వేయవలసినది. he put an * to it దాన్ని విలిచినాడు, he put an * to their lives వాండ్లను చంపినాడు.

To End, end, *v. a.* ముగించుట, తీర్చుట, కాశేయుట, సమాప్తిచేయుట, సంపూర్ణముచేయుట. he *ed his days there అక్కడ చచ్చినాడు.

To End, end, *v. n.* ముగియుట, తీరుట, సమాప్తియౌట, సంపూర్ణమౌట, అయిపోవుట. It *s here అది యిక్కడితో సరిపోతున్నది, ముగిస్తున్నది. this *ed in a quarrel అది ముదిరి జగడమైనది, జగడముతో పర్యవసించినది.

To Endanger, en-dān'jer, *v. a.* అపాయముతోకి తెచ్చుట, ప్రమాదముతోకి తెచ్చుట.

Endangered, *adj.* అపాయమును పొందిన. his life will be * వాడి ప్రాణమునకు అపాయము వచ్చును, మోసము వచ్చును.

To Endear, en-dēr', *v. a.* దయను కలగచేసుట, ప్రీతిని కలగచేసుట. this book belonged to my brother; this circumstance *s it to me యీ పుస్తకము నా అన్నదిగా వుండిన దన్న సంగతిచేత దానియందు నాకు విశేషా ప్రీతిగా వున్నది.

Endeared, *adj.* సరసమైన, అతిప్రియమైన, ముద్దుగా వుండే.

Endearing, *adj.* సరసమైన ప్రియమైన, మనోహరమైన. an * appellation ముద్దుపేరు.

Endearment, en-dēr'ment, *n. s.* సరసత, ముద్దు, ముదిపెము, ప్రీతి, విశ్వాసకారణము.

Endeavour, en-dev'ur, *n. s.* యత్నము, ప్రయత్నము.

To Endeavour, en-dev'ur, *v. n.* ప్రయత్నము చేసుట, యత్నపడుట, పాటుపడుట, కష్టపడుట.

Ended, *adj.* ముగిసిన, తీరిన, సమాప్తమైన, సంపూర్ణమైన. It was * with gold దానికొనను బంగారు వేసి వుండినది.

Endemial, en-de'mi-al, **Endimic**, en-dem'ic, *adj.* an * disease అక్కడక్కడ ప్రజలకు తగిలే జెవులు.

Ending, *n. s.* ముగింపు, అంతము.

Endive, en'dive, *n. s.* ఒకతరహా కూరాకు.

Endless, end'less, *adj* తుదలేని, అంతములేని, తియ్యని నిరంతరమైన, అపరిమితమైన. the diamond cutter's wheel is turned by an * rope వడిదారము.

Endlessly, *adv.* అంతములేకుండా, విడవక, తియ్యక, పూరక.

Endmost, *adj.* కడాపటి.

To Endorse, en-dōrse', *v. a.* వెనకతట్టు వ్రాసుట, పీఠికవ్రాసుట, పైన వ్రాసుట, he *d my bill నేను పంపించిన హుండికి రూకలు చెల్లించేటట్టు వ్రాలు పెట్టినాడు. Do you imagine that the Government will * (sanction) your statements? అధికారస్థులు ఆమోదింతు రనుకొన్నావా.

Endorsement, en-dōrse'ment, *n. s.* వెనకతట్టు వ్రాసినది, యిది హుండీలు అగ్లలను గురించినమాట.

To Endow, en-dow', *v. a.* యిచ్చుట, దానమిచ్చుట, వరమిచ్చుట, కలగచేయుట. he *ed the temple with lands ఆ గుడికి మాన్యమును విడిచినాడు. God *ed man with wisdom దేవుడు మనుష్యులకు జ్ఞానమును యిచ్చినాడు.

Endowed, *adj.* గల, కలిగిన, యుక్తమైన, శాలియైన, సంపన్నమైన. * with learning విద్యగలవాడైన. * with sense బుద్ధిశాలియైన. richly * సంపన్నుడైన. an * temple యిస్తువుగలగుడి. this pagoda is *; the other is not యీ గుడికి యిస్తువ వున్నది ఆగుడికి లేదు. * with bodily form దేహియైన.

Endowment, en-dow'ment, *n. s.* దానము, వరము, మాన్యము, బుద్ధి యోగ్యత. a deed of * దానపత్రము.

To Endue with, *v. a.* కలగచేయుట, యిచ్చుట, దయచేసుట. God *d man with reason దేవుడు మనుష్యులకు వివేకమును యిచ్చినాడు.

Endued with, *adj.* గల, శాలియైన, సంపన్నమైన. * with learning విద్యావంతుడైన. Man is * with sense మనుష్యులకు వివేకము గలదు.

Endurable, *adj.* సహించకూడిన. తాళకూడిన. this is not * యిది పడగూడనిది.

Endurance, en-dūr'ance, *n. s.* తాళిమి, ఓపిక, ఓర్పు, సమానము, నిలకడ. she teased him beyond all * వాడికి ప్రాణము విసికేటట్టు తొందర పెట్టినది. he shews great * వాడు మహా ఓర్పు గలవాడుగా వున్నాడు, సమానము గల వాడుగా వున్నాడు.

To Endure, en-dūre', *v. a.* or to bear సహించుట, పడుట, తాళుట, ఓర్చుట he could not * the pain వాడు ఆ నొప్పిని పడలేడు. can you * to see this? నీవు దీన్ని చూచి సహించగలవా? they *d hunger for many days వాండ్లు శానా దినములు కడుపును కట్టినారు, వాండ్లు బహు దినములు ఆకలితాళినారు. this house will not *the rains యిది వానకు యిల్లు కాదు, యీయిల్లు వర్షము

నకు తాళదు.

To Endure, en-dūre', *v. n.* నిలిచివుండుట. this cloth will not * యీ గుడ్డ దినాలపేరట నిలవదు. this house will * for a century యీ యిల్లు నూరేండ్లదాక నిలుచును. they went on abusing him till his patience *d no longer వాడి వోర్పు తప్పిపోయ్యేదాక వాణ్ని తిట్టుతూ వచ్చినారు. not enduring to see their cruelty వాండ్ల క్రౌర్యము చూడలేక.

Enduring, *adj.* వోర్చే, నిలిచే, గట్టి, శాశ్వతమైన. much * చాలా సహనము గల, నిండావోర్పుగల, సహిష్ణువైన.

Endwise, end'wise, *adv.* నిలువుగా. the bricks were placed * యిటికలను నిలవపెట్టినారు.

Enema, See Clyster. An enema pipe. నేత్రం. W.

Enemy, en'emy, *n. s.* శత్రువు, వైరి, విరోధి, పగవాడు, కానివాడు. the * or opposed soldiers పరదళము, శత్రుసైన్యము. he attacked the * శత్రుసేనను యెదిర్చినాడు. or the devil సైతాను.

Energetic, en-er-get'ic, **Energetical,** *adj.* పరాక్రమముగల, శక్తిగల, బలముగల. the Hindu dominion was tyrannical without being * హిందువుల ప్రభుత్వము పరాక్రమము లేనిదైనా క్రూరమైనదిగా వుండెను. the Musulman government was * but tyrannical తురకల ప్రభుత్వము పరాక్రమము కలదిగాని క్రూరమైనదిగా వుండెను. the English government though is not tyrannical ఇంగ్లీషు ప్రభుత్వము పరాక్రమము కలదైనా క్రూరమైనది కాదు. an * man శక్తివంతుడు.

Energetically, *adv.* బలముగా, శక్తిగా.

To Energize, *v. a.* శక్తిని అనుభవించుట.

Energy, en'er-gy, *n. s.* పరాక్రమము, శక్తి, బలము, సత్తువ, ప్రాణం. he spoke with great * వాడు నిండా పట్టుగా మాట్లాడినాడు. he has lost all * నిస్త్రాణగా వున్నాడు, నిస్సత్వగా వున్నాడు.

To Enervate, ė-nerv'āte, *v. a.* దుర్బలము చేయుట, బలహీనము చేయుట.

Enervated, Enfeebled, *adj.* దుర్బలమైన, శక్తిలేని, నిస్సత్వగావుండే, బలహీనమైన, నీరసమైన. he is an * wretch వాడు వట్టిబల్హీనమనిషి.

Enervation, *n. s.* బలహీనము, దుర్బలము, బల్హీ. in a state of * దుర్బలముగా వుండడములో.

To Enfeeble, en-fē'ble', *v. a.* దుర్బలముచేసుట, బల్హీచేసుట, నీరసముచేసుట.

To Enfeoff, en-feff', *v. a.* కర్తగా యేర్పరచుట, అధికర్తగా యేర్పరచుట.

Enfeoffment, en-feff'ment, *n. s.* అధీనములో వుంచడము. deed of * ఆస్తిని అధీనము చేసే పత్రము, అధికారపత్రము.

To Enforce, en-fōrce, *v. a.* జరిగించుట, నడిపించుట, చెల్లించుట. they *d the bond వాండ్లు ఆపత్ర ప్రకారము నడిపించినారు. he *d the decree passed against them వాండ్లమీద అయిన తీర్పు ప్రకారము జరిపించినాడు. he *d the law against them వాండ్లను గురించి చట్టప్రకారము జరిపించినాడు, వాండ్లమీద చట్టమును చెల్లించినాడు. he *d payment రూకలను వసూలు చేసినాడు.

Enforcement, en-fōrce'ment, *n. s.* బలాత్కారము, బలవంతము చెల్లించడము, నడిపించడము. * of the law చట్టప్రకారము జరిపించడము.

To Enfranchise, en-fran'chise, *v. a.* విడిపించుట, విమోచనము చేసుట, ఖులాసా చేసుట, అధికారమిచ్చుట. he *d his slaves వాండ్ల దాసత్వము విమోచనము చేసినాడు. the town was *d ఆ వూరికి అధికారము వచ్చినది, అనగా పార్లీమెంటుకు మెంబరును పంపించే అధికారము.

Enfranchisement, en-fran'chise-ment, *n. s.* విమోచనము, విడుదల, విముక్తి, అనగా దాసత్వవిముక్తి. after their * వాండ్ల దాసత్వ విమోచనమైన తరవాత.

To Engage, en-gāge', *v. a.* కొదంబడిక చేసుట, మాట్లాడుకొనుట, కొలువులో పెట్టుకొనుట. I *d him on this work వాణ్ని యీపనిలో పెట్టినాను. he *d the house ఆ యింటిని మాట్లాడుకొన్నాడు. I *d him to dinner వాణ్ని భోజనానికి పిలిచినాను. he *d four servants నలుగురు పనివాండ్లను పెట్టుకొన్నాడు. he *d me to be his friend తనకు సహాయముగా వుండవలెనని మాట్లాడుకొన్నాడు. her beauty *d his attention దాని అందము వాడి మనసు దాని అందము మీదనే వుండినది. his virtue *d many friends వాడి సుగుణానికి అందరు హితులుగా వుండిరి. he *d himself for me నాకై పూటబడ్డాడు. he *d himself to me నా కొలువులో అమిరినాడు, నాకు మాట యిచ్చినాడు. he *d himself with me నాతో కూడా చేసినాడు. this work *d me twelve years యీ పనికి నాకు పన్నెండేండ్లు పట్టినది. or to fight

with యుద్ధము చేసుట. Thus, he *d the enemy శత్రువులతో యుద్ధము చేసినాడు. I am engaed I cannot come to your dinner. నేను వాడి యింట్లో భోజనమునకు వొప్పుకొన్నాను మీయింటికి భోజనానికి రాలేను.

To Engage, en-gāse', *v. n.* పూటబడుట, బాధ్యపడుట, జామీనువుండుట, ప్రవర్తించుట. ప్రవేశించుట. he *d in this business వాడు యీపనిలో పూనుకొన్నాడు. they *d in conversation వాండ్లు మాట్లాడుతూ వుండినారు. they *d in combat వాండ్లు పోరాడినారు. he *d in merchandise వాడు వర్తకములో ప్రవేశించినాడు. I will * for it అందుకు నేను వున్నాను.

Engaged, *adj.* పూటబడ్డ, పూనుకొన్న, పనిబడ్డ, పనిలో వుండే, ప్రవర్తించిన. he was * in the king's service వాడు రాజుకొలువులో వుండినాడు. he is * on that work ఆ పనిలో వుండినాడు. he was * in that plot వాడు ఆ కుట్రలో కలిసి వుండినాడు. while I was busily * నేను నిండాపనిగా వుండినప్పుడు. he is not now * వాడు యిప్పుడు పూరకవున్నాడు. he was deeply * in this work వాడు యిదేపనిగా వుండినాడు. the house is not now * ఆ యిల్లు యిప్పట్లో పూరకవున్నది. the troops were * all day ఆ దండు ఆ దినమంతా పోట్లాడుతూ వుండినది. he cannot come he is * వాడు వాడితో భోజనానికి వొప్పుకొన్నాడు గనక రాలేడు. She is * (to be married) ఆ పిల్లకు నిశ్చితార్థమైనది.

Engagement, en-gāse'ment, *n. s.* నిర్ణయపత్రిక, వొప్పుదల. they entered into an * for the house ఆ యిల్లు మాట్లాడుకొన్నారు. ఆ యింటిని గురించి నిర్ణయపత్రిక చేసుకొన్నారు. he kept his * వాడు మాట్లాడుకొన్న ప్రకారము జరిగించినాడు. he broke his * మాట తప్పినాడు. I have an * and therefore I cannot come వేరే వొప్పుకొన్నాను గనక రాలేను. or battle యుద్ధము. there was a general * సకలముగా యుద్ధము జరిగినది. there was a partial * కొందరు యుద్ధము చేసినారు. అనగా కొందరు పూరక వుండినారని భావము. of marriage నిశ్చితార్థము.

Engaging, *adj.* సరసమైన, మనోహరమైన. he has very * manners వాడు మనోహరుడు. an * history మనోహరమైన కథ.

To Engender, en.jen'dĕr, *v. a.* కలగచేసుట పుట్టించుట. gluttony *s maladies అతిభోజనము రోగములను కలగచేస్తున్నది. this *ed ill-will యిందువల్ల క్రోధము పుట్టినది. mirth *ing హాస్యకరమైన.

To Engender, en-jen'dĕr, *v. n.* సంభోగించుట, రతిచేసుట.

Engendered, *adj.* కలిగిన, పుట్టిన. the fever was * by the rain వానచేత జ్వరము కలిగినది.

Engendering, *adj* కలగచేసే. పుట్టించే.

Engine, en'jine, *n. s.* యంత్రము, సాధనము, వుపాయము. a loom is an * for weaving మగ్గము, బట్టలు నేసే యంత్రము. a fire * నిప్పును చల్లార్పే జలయంత్రము. a printing * అచ్చువేసే యంత్రము. a sort of pump or * for drawing water యేతాము, కపిల. a steam * పొగయంత్రము. అనగా పొగచేత ఆడేటిది. warlike *s యుద్ధసాధనములు, అనగా ఫిరంగి, తుపాకులు మొదలైనవి. they employed every * to destroy me నన్ను చెరపడమునకు యెన్ని యుక్తులో అన్నిన్ని చేసినారు.

Engineer, en-ji-ne̊r', *n. s.* యింజనీరు, వాస్తుశాస్త్రము తెలిసిన సూత్రధారి.

To Engird, en-gerd', *v. a* See To Gird.

England, *n. s.* Ingglund ఇంగిలండు అనే దేశము. Church of * యిది క్రిస్టియను మతములో వొక శాఖ.

English, ėng'glish, *n. s.* Ingglish ఇంగ్లీషు భాష. old * ప్రాచీన యింగ్లీషు లిపి. in plain * he wont come పదిమాట లెందుకు వాడు రాడు.

English, ėng'glish, *adj.* Ingglish ఇంగ్లీషు సంబంధమైన. the * ఇంగ్లీషువాండ్లు. an * man ఇంగ్లీషువాడు.

To English, ėng'lish, *v. a.* Ingglish ఇతర భాషను ఇంగ్లీషు భాషాంతరము చేసుట.

To Engraft, *v. a.* అంటించుట. See To Ingraft.

Engrafted, *adj.* అంటించిన. See Ingrafted.

To Engrave, en-grāve', *v. a.* చెక్కుటలో నాటుపని చేసుట. he *d this picture upon copper అచ్చువేయడానకై యీ రూపమును తామ్రపు రేకులో చెక్కినాడు. he *d my name upon the ring వుంగరముమీద నాపేరు చెక్కినాడు. her face was *d on the ring వుంగరముమీద ఆమె ముఖము చెక్కి వుండినది. these words were *d in

their minds యీమాటలు వాండ్ల మనసులో వాటి వుండినవి. the wood was *d in flowers ఆకొయ్యమీద పూలు చెక్కి వున్నది

Engraver, *n. s.* చెక్కేవాడు, లోనాటుపని చేసేవాడు. a seal * ముద్రలు చెక్కేవాడు.

Engraving, *n. s.* లోనాటు చెక్కడపుపని. a picture అచ్చువేసిన పటము. this book has many coloured *s అచ్చువేసి వర్ణము పెట్టిన బొమ్మలు యీ పుస్తకములో నానా వున్నవి.

To Engross, en-grōss', *v. a.* ఆక్రమించుకొనుట అపహరించుట. his attention is *ed in that business వాడి బుద్ధినంతా ఆపని ఆక్రమించుకొన్నది, అనగా వాడిబుద్ధి అంతా ఆపనిలో లయించివున్నది, లగ్నమైవున్నది అని భావము. his attention is *ed by the illness of his wife వాడి పెండ్లాము యొక్క వ్యాధి బుద్ధినంతా ఆక్రమించుకొన్నది, అనగా వాడి పెండ్లానికి వొళ్లుకుదురు లేనందున వాడికి అచేచింతగా వున్నదని భావము. the winter *es half the year వర్షాకాలము సగం సంవత్సరమును ఆక్రమించుకొంటున్నది. The lawyer *ed the will (or wrote it in law text) ఆ లాయరు ఆ వుయిలాక్కీకతమును సామాన్యమైనలిపితో వ్రాయకుండా పెద్ద అక్షరములతో వ్రాసినాడు. యిది లాయరు యొక్క మర్యాద.

Engrossing, *adj.* ఆక్రమించే, ఆకర్షించే. this is a very * business యిది యావత్తు బుద్ధినిన్ని పెట్ట వలసినపని.

To Enhance, en-hănce', *v. a.* అతిశయింప చేసుట, అభివృద్ధిచేసుట, హెచ్చించుట, పొడిగించుట. the scarcity *d the price of grain కరువుచేత ధాన్యము వెల పొడిగిపోయినది. his poverty *d the difficulty దరిద్రముచేత వాడికి తొందర అతిశయమైనది. this *d his merit యిందుచేత వాడి పుణ్యము అతిశయించినది.

Enhanced, *adj.* అతిశయించిన, అభివృద్ధియైన, హెచ్చిన, పొడిగిన.

Enhancement, *n. s.* అతిశయము, అభివృద్ధి, హెచ్చు.

Enigma, ĕ-nig'ma, *n. s.* పొడికథ. his letter is a perfect in * to me వాడి జాబులోని భావము నాకు పీడలేదు he expressed himself in *s వాడు గూఢముగా మాట్లాడినాడు.

Enigmatical, en-ig-mat'i-cal, *adj.* అర్థము పీడని, చిక్కైన, గూఢభావముగల. * expressions గూఢభావముగల మాటలు, అర్థము పీడని మాటలు.

Enigmatically, *adv.* అర్థము పీడకుండా, గూఢభావముగా, చిక్కుగా.

To Enjoin, en-jŏin', *v. a.* విధించుట, ఆజ్ఞాపించుట, నిరూపించుట

To Enjoy, en-jŏy', *v. a.* or to possess అనుభవించుట, పొందుట. he *s the king's favor వాడియందురాజు దయకలిగి వున్నది. he now *s the estate వాడు యిప్పుడు ఆయాస్తిని అనుభవిస్తున్నాడు he now *s nothing ఇప్పుడు వానికి వకటిన్ని సుఖములేదు, వకటిన్ని యిష్టము కాదు. do you * good health? నీకు వొళ్లు కుదురుగా వున్నదా? we *ed the breeze for two hours రెండు ఘడియలదాక గాలిలో తమాషాగా వుంటిమి. you now * the advantages of study నీవు చదివినందుకు ఫలము నీకు యిప్పుడు తెలుస్తున్నది. this place being on a hill *s a low temperature కొండమీద వున్నందున యీ ప్రదేశము చల్లగా వున్నది. I *ed his society for 10 days పదిదినములు అతనితో కూడా పోయిగా వుంటిని. he *ed himself వాడు సుఖించినాడు. he *ed her వాడు దానితో పోయినాడు. he *ed the wives of his enemies వాడు శత్రువుల యొక్క భార్యలను పొందినాడు. he *s the book very much వానికి ఆ పుస్తకమందు బహు అపేక్షము.

Enjoyed, *adj.* అనుభవించు, పొందిన.

Enjoyment, en-jŏy'ment, *n. s.* అనుభవము, సుఖానుభవము, భోగము, సుఖము. the *s of life ఐహికసుఖములు. during the * of health వొళ్లు కుదురుగా వున్నప్పుడు.

To Enkindle, en-kin'dle, *v. a.* వెలిగించుట, ముట్టించుట, రగిలించుట, రాజబెట్టుట. యిది కావ్యములో వచ్చేమాట.

To Enlarge, en-lârge', *v. a.* గొప్పచేయుట, విస్తరించుట, వృద్ధిచేయుట, పెంచుట. to * a prisoner విడుదలచేయుట.

To Enlarge, en-lârge' *v. n.* విస్తారముగా మాట్లాడుట, పువన్యసించుట he *d upon this subject యిందున గురించి విస్తారముగా మాట్లాడినాడు.

Enlarged, *adj.* అధికమైన, విస్తారమైన, గొప్పైన, పెరిగిన, దొడ్డ. an * mind or intellect విశాలమైన బుద్ధి. or freed విడుదలైన. * testicle వొరిబీజము.

Enlargement, en-lârge'ment, *n. s.* అభివృద్ధి, విస్తా

రము, విమోచనము. or tumour కోసి. కోత. from prison చెరనుండి విడుదలచేయడము.

To Enlighten, en-litn', *v. a.* వెలుగుచేయుట, వెలుగును కలుగజేయుట. ప్రకాశమును చేయుట. వికసింపచేయుట. God *ed their minds దేవుడు వాండ్లకు జ్ఞానమును కలగజేసినాడు.

Enlightened, *adj.* ప్రకాశించిన. వెలిగే. జ్ఞానముగల, వివేకముగల.

To Enlist, *v. a.* పట్టిలో దాఖలుచేసుకొనుట. లావణము చేసుకొనుట. I *ed him on my side వాడు నాకు సహాయుడయ్యేలాగు మాట్లాడుకొన్నాను. I have *ed the poets on my side కావ్యములను ఉదాహరించినాను.

Enlisted, *adj.* కొలువులో పెట్టుకొన్న. లావణముగా దాఖలుచేసుకొన్న.

To Enliven, en-livn', *v. a* వుల్లాసపరచుట. రంజింపించుట. the sun *ed the landscape సూర్యుడు బయలుదేరేటప్పటికి అక్కడివాండ్లకు వుల్లాసమైనది.

Enlivened, *adj.* రమణీయమైన. సరసమైన. రంజకమైన. వుల్లాసకరమైన. a landscape * with many pleasing objects సరసమైన పదార్థములతో రమణీయమైనభూమి.

Enlivening, *adj.* సరసమైన, రంజకమైన, రమణీయమైన వుల్లాసకరమైన.

Enmity, en'mi-ty, *n. s.* పగ, వైరము, విరోధము కక్షము. concealed * లోపగ, అంతర్వైరము. being at * with him they have acted in this manner వానిమీద కక్షకు యిట్లా చేసినారు.

To Ennoble, en-nō'ble', *v. a.* గౌరవపరచుట. గొప్పచేయుట. the king *d the family of Nelson నెల్సన్ అనే అయినకు Lord అనే కితాబును యిచ్చినాడు. he was *d by his actions వాడు చేసిన పనులచేత వాడు గొప్పవాడైనాడు. ప్రసిద్ధిపొందినాడు.

Ennui, ân-wē', *n. s.* (French) పాడుబద్ధకము పిచ్చిపాలుమాలిక. పట్టరానిసోమరితనము. Laziness and gluttony produce * సోమరితనమునేకనున్న తిండిపోతుతనమునేకనున్న పాలుమాలిక కలుగుతున్నది. See on Vapours.

Ennuy, ée-ân-wē-ā. (French) *adj.* బద్ధకముగల. సోమరితనముగా వుండే.

Enodation, en-ō-dā'shon, *n. s.* explanation సందేహ నివారణము.

Enormity, ē-nôr'mi-ty, *n. s.* crime అఘోరమైన పాపము, పాతకము.

Enormous, ē-nôr'mus *adj.* great అపరిమితమైన, అపారమైన. బ్రహ్మాండమైన.

Enormously, *adv.* greatly అపరిమితముగా. అపారముగా. బ్రహ్మాండముగా.

Enough, ē-nuf', *n. s.* తృప్తి. సంపూర్ణము. కావలసినంత.

Enough, ē-nuf', *adj.* చాలిన. కావలసినంత, సంపూర్ణమైన. తృప్తియైన this is * యిది చాలును. this is not * అది చాలదు. this paper is * యీ కాకితము చాలును. it is * చాలును. is there * ? వుందేమి చాలునా ? this is scarcely * యిది చాలీచాలకవున్నది.

Enough, ē-nuf, *adv.* చాలా. కావలసినమట్టుకు. this is more than * కావలసినందుకు అధికముగానే వున్నది. a hole only large * to admit the hand చెయిమాత్రమునట్టగల రంధ్రము. it is long * దాని నిడివి చాలును. it is not thick * at bottom దానికి అడుగున దళము చాలదు. there will only be * corn for you ధాన్యము మీకే సరిపోను. give him * వాడికి కావలసినంత యియ్యి. Don't eat more than * కావలసినంతకంటే అధికముగా తినక.

Enow, ē-now', *plu.* చాలా, కావాలసినంత.

Enpassant, âng-passong, *adv.* (French) (lit : in passing దాటడములో) మధ్యమధ్యను. * I tell you one thing నడుమ వకమాట చెప్పుతున్నాను.

To Enquire, *v. n.* అడుగుట. విచారించుట, విమర్శించుట. పరిశోధించుట. I *d about it of him అతని గురించి అతన్ని అడిగినాను. I *d about the money ఆ రూకలను గురించి అడిగినాను. I *d for it అది నాకు కావలెనని విచారించినాను. I *d it, I *d him అది అతనినడిగాను. he *d into the case ఆ వ్యాజ్యమును విమర్శించినాడు.

Enquirer, *n. s.* అడిగేవాడు. విచారించేవాడు. అపేక్షించేవాడు. కోరేవాడు.

Enquiry, *n. s.* విమర్శ. విచారణ. పరిశీలన, అడగడము.

To Enrage, en-rāġe', *v. a.* కోపమువచ్చేటట్టుచేయుట. ఆగ్రహము వచ్చేటట్టుచేయుట, రేచుట.

Enraged, *adj.* ఆగ్రహపడ్డ. కోపమువచ్చిన, రేగిన. he was * వాడికి ఆగ్రహము వచ్చినది, వాడు రేగినాడు.

Enrapt, Enraptured, *adj.* పరవశుడైన, ఆనందభరితు

డైన.

To Enrapture, en-rap'túre, *v. a.* ఆనందపరచుట.

To Enrich, en-rich', *v. a.* సంపన్నముగా చేయుట, సారవత్తుగా చేయుట, భాగ్యవంతుణ్ని చేయుట, సత్తువను కలగచేయుట. the trade *ed him యీ వర్తకముచేత భాగ్యవంతుడైనాడు. this stream *es the land యీ ప్రవాహముచేత ఆ భూమికి సత్తువ కలుగుతున్నది.

Enriched, *adj.* సంపన్నమైన, భాగ్యముగల, ఐశ్వర్యముగల. సత్తువగల. సారముగల.

Enrobed, *adj.* అంబరముగల, పరివేష్టితమైన, పరివృతమైన. the mountain * in clouds మేఘపరివేష్టితమైన పర్వతము.

To Enroll, *v. a.* లావణములో దాఖలుచేసుకొనుట, పట్టిలో దాఖలుచేయుట.

Enrolled, *adj.* లావణములో దాఖలుచేసుకొన్న, పట్టిలో దాఖలుచేసిన. he was * in the college కాలీజుపట్టిలో అతని పేరు దాఖలు అయినది.

Enrolment, *n. s.* పట్టిలో దాఖలుచేసుకోవడము.

Enrooted, *adj.* వేళ్ళుపారిన, పాదుకొన్న. * prejudices అనాదియైన వైరము.

Ens, ens, *or.* enś, *n. s.* తత్వము. God is described as an * or being దైవము తత్వమనిగాని వస్తువనిగాని అనబడుతాడు.

Ensample, en-sắm'ple, *n. s.* నమూన, మాదిరి, ఉదాహరణము. దృష్టాంతము.

Ensanguined, *adj.* రక్తమయమైన, నెత్తురుతో తడిసిన. రక్తవర్ణమైన, యిది కావ్యమందు వచ్చేమాట.

To Ensconce, en-sconće', *v. a.* దాచుట. he *d himself వాడు దాగినాడు.

Ensconced, *adj.* దాటునదాగిన. * in a palankeen he set out on the Journey పల్లకిలో దాగుకొని ప్రయాణమైపోయినాడు.

To Enshield, en-shēld', *v. a.* See To Shield.

To Enshrine, en-shrīne', *v. a.* See To Shrine ప్రతిష్ఠ చేయుట.

Ensign, en'sin, *n. s.* టెక్కెము, ధ్వజము, ఝండా. కోడి. or officer దండులో Ensign అనేదొర, దండులో దొరలకు యిచ్చే మొదటి ఉద్యోగము.

To Enslave, en-slāve', *v. a.* దాసుణ్నిగా చేయుట, గులాముగా చేయుట.

Enslaved, *adj.* దాసుడైన, బద్ధుడైన. he is * to his lusts వాడు కామాతురుడై వున్నాడు.

To Ensnare, *v. a.* చిక్కించుకొనుట, తగిలించుకొనుట.

Ensnared, *adj.* చిక్కిన, తగిలిన, తగులుకొన్న.

Ensnaring, *adj.* బుద్ధిని చెరిపే. a very * book బుద్ధిని చెరిపే పుస్తకము.

To Ensue, en-sūe', *v. n.* సంభవించుట, ఘటించుట, కలుగుట, అనుసరించుట, వెంబడిగా సంభవించుట. a famine *d after the war ఆ యుద్ధము వెంటనే కరువు వచ్చినది. Silence *d యింతలో నిశ్శబ్దమైనది. the ensuing statement యీ కింద వ్రాసిన సంగతి.

Ensurance, en-shûr'anće, *n. s.* See Insurance.

To Ensure, en-shûre', *v. a.* See To Insure.

To Entail, en-tāl', వంశపరంపరగా అనుభవించేటట్టు యేర్పరచుట, అనుభవయోగ్యముగా దాన విక్రయములకు అర్హముగా యిచ్చుట. పరిణమించుట. కలుట this *ed much embarrassment తురకు యిందుచేత మహాసంకటము సంభవించినది. this *ed much misery యిందుచేత మహత్తైన అపద సంభవించినది this will * his ruin యిందుచేత వాడు పుత్రపౌత్ర చెడిపోతాడు. this law-suit *ed another యీ వ్యాజ్యములోనుంచి మరివక వ్యాజ్యము కలిగినది. this estate is *ed యీ ఆస్తి దాన విక్రయానర్హముగా వంశపరంపరగా అనుభవించేటట్టు సిద్ధపరచబడ్డది.

Entail, en-tāl', *n. s.* A deed settling an estate upon a series of heirs; and generally accompanied with conditions and limitations making a perpetuity వంశాధికారము, క్రమాగతాధికారము, క్రయవిక్రయానర్హభూమ్యాది. ఉత్తరాధికారే కుటుంబతో మాత్రం. (*Dz.*)

To Entangle, en-tang'gle, *v. a.* చిక్కుచేయుట. కలవరపరచుట. you have *d the rope ఆ దారమును చిక్కుపరచినావు.

Entangled, *adj.* చిక్కుపడ్డ. చిక్కుకొన్న. పీడని. his hair was * on the branch వాడి వెంట్రుకలు కొమ్మలో తగులుకొన్నవి

Entanglement, *n. s.* చిక్కు, కలవరము, కలత.

Entelechia, *n s.* సిద్ధి, యిదితత్వమును గురించినమాట.

To Enter, en'tĕr, *v. a.* ప్రవేశపెట్టుట, ప్రవేశింపచేయుట, ప్రవేశించుట. he *ed the house లోనికి వచ్చినాడు. లోనికిపోయినాడు. this spear *ed his side బల్లెము వాడిపక్కను దూసిపోయినది. I *ed his name in the book వాడి పేరును పుస్తక

ములో దాఖలుచేసినాడు. he *ed the service నవుకరిలో ప్రవేశించినాడు.

To Enter, en'tĕr, *v. n.* లోనికి ప్రవేశించుట, ప్రవేశించుట. దూరుట, చొచ్చుట. a thorn *ed his foot (or, *ed into his foot) వాడి కాలిలో ముల్లు కాశినది, యెక్కినది. he *ed into the contract వాడు గుత్త చేసుకొన్నాడు. he *ed into their plot వారి కుట్రలో వీడు కలిసినాడు. when the devil *ed into Judas (తమూగ్రయస్. A†.) సైతాను యూదాను మనసులో ప్రవేశించినాడు. he *ed on the subject ఆ ప్రస్తావము చేసినాడు, అందునగురించి మాట్లాడినాడు. he *ed on an investigation of it దాన్ని విచారించను మొదలుపెట్టినాడు. దానివయనము చెప్పసాగినాడు. to * upon ఆరంభించుట. or take the estate, as an heir అనుభవించుట. చెందుట.

Enterprise, en'tĕr-prīze. *n. s.* సాహసము. సాహసకృత్యము. యత్నము. పూనిక. పూనుకొన్నపని, వుద్యోగించినపని.

To Enterprise, en'tĕr-prīze, *v. a.* తెగించుట, ధైర్యము చేయుట.

Enterprising, *adj.* సాహసులైన, ధీరులైన. an * man సాహసుడు. ధీరుడు.

To Entertain, en-tĕr-tān', *v. a.* పెట్టుకొనుట, వుంచుకొనుట. (as a guest) యింట్లో చోటిచ్చుట. he *ed me for a month నన్ను నెల్లాండ్లు తనయింట్లో పెట్టుకొన్నాడు. he yesterday *ed his friends నిన్న వాడి స్నేహితులకు విందు బెట్టినాడు. (as a servant) కొలువులో బెట్టుట. this history *ed him యీ కథ వాణ్ని వుల్లాసపరచినది. I *ed a doubt నాకు అనుమానముగా వున్నది I *ed no fears of his death వాడు చస్తాడని నాకు తోచనే లేదు. he *ed hatred పగపట్టి వుండినాడు. I *ed no idea that he would do so వాడు అట్లా చేయబోతాడని నాకు యెంతమాత్రము తోచనేలేదు. he *s this opinion వాడు ఆ యభిప్రాయమును పట్టి వున్నాడు. he *ed himself with the book వాడు ఆ పుస్తకముతో కాలక్షేపము చేసినాడు.

Entertainer, *n. s.* వుద్యోగములో పెట్టుకొనేవాడు, విందు పెట్టేవాడు.

Entertaining, *adj.* సరసమైన, హాస్యకరమైన. * poetry శృంగారకావ్యము.

Entertainment, en-tĕr-tān'ment, *n. s.* విందు. వేడుక, వినోదము, తమాషా.

To Enthrall, *v. a.* చిక్కించుకొనుట, దాసుణ్నిగా చేసుకొనుట, బద్ధుణ్నిగా చేసుకొనుట, యిది కావ్యశబ్దము. See Inthrall.

Enthralled, *adj.* చిక్కుకొన్న, తగులుకొన్న, దాసుణ్నిగా చేయబడ్డ, బద్ధుణ్నిగా చేయబడ్డ. * by love కామపాశబద్ధుడైన.

Enthralment, *n. s.* slavery దాస్యము, దాసత్వము.

To Enthrone, en-thrōne', *v. a.* సింహాసనము మీద కూర్చుండబెట్టుట, పట్టముగట్టుట, పట్టాభిషేకము చేయుట.

Enthroned, *adj.* సింహాసనమెక్కిన, పట్టాభిషిక్తుడైన.

Enthusiasm, en-thū'zhi-azm, *n. s.* దురభిమానము, అభినివేశము, వీరావేశము, దుస్సాహసము.

Enthusiast, en-thū'zhi-ast, *n. s.* దురభిమాని, దురభిమానముగలవాడు. వీరావేశము గలవాడు. he is a mere * in this వాడికి యీపిచ్చి పట్టి యున్నది. వాడికి యిందులో వీరావేశము వచ్చి యున్నది.

Enthusiastic, en-thū-zhi-as'tic, *adj.* దురభిమానియైన, దురభినివేశముగల, వీరావేశముగల.

Enthusiastically, *adv.* దురభిమానముగా, వీరావేశముగా. they applauded him * వాణ్ని మహా అభినివేశముగా కొనియాడినారు.

Enthymema, *n. s.* అనుమానము, యిది తర్కశాస్త్ర విషయమైనమాట.

To Entice, en-tīce', *v. a.* to allure, to draw by blandishments or hopes ఆశచూపి యీడ్చుకొనుట, తీపిచూపి వలలో వేసుకొనుట, వుసలాయించి యీడ్చుకొనుట, నయవంచన చేయుట. he *d me into the house నన్ను వుసలాయించి యింట్లోకి తీసుకొని పోయినాడు. to * the rat he put some bread in the trap యెలుక ఆశపడి వచ్చి పడడానకు బోనులో కొంచెము రొట్టె వేసినాడు.

Enticement, en-tīce'ment, *n. s.* the act of alluring to ill తీపి, పెట్టినతీపి, రుచి, చూపినరుచి, పెట్టిన ఆశ, వుసలాయింపు, నయవంచన, దుర్బోధన, సమ్మోహనము, మోసము, భ్రమ, మయకము.

Enticing, *adj.* నయవంచనైన, మనోహరమైన, శృంగారమైన, సరసమైన.

Enticingly, *adv.* నయవంచనగా, మనోహరముగా, సరసముగా.

Entire, en-tīre', *adj.* యావత్తు, అంతా, సమస్తమైన, అఖండమైన, పూర్ణమైన. the hoof of a cow is

divided, but that of a horse is * అవు యొక్క గిట్టలు రెండు బద్దలుగా వున్నవి గుర్రపు గొరిశలు అఖండముగా వున్నవి. the * army was destroyed దండంతా హతము చేయబడ్డది. his * property వాడి యావత్స్వత్తు. the * account was written by him ఆ లెక్కంతా వాడిచేతనే వ్రాయబడ్డది. this horse is a gelding, but the other five are * యీ గుర్రానికి వితులు తీసినారుగాని కడమ అయిదుకు తియ్యలేదు.

Entirely, en-tīre'ly, *adv.* యావత్తు, అంతా, కడ వెల్లా, శుద్ధముగా, బొత్తిగా, తీరా, సమస్తము. I am * ignorant నేను బొత్తిగా యెరగను. he was * silent వాడు బొత్తిగా నోరుతెరవలేదు. it is * finished అది యావత్తు తీరినది.

Entireness, *n. s.* పూర్ణత్వము. from the * of the body పీనుగ చెక్కుచెదరకుండా వుండినందున.

To Entitle, en-tītle', *v. a* to qualify అర్హత కలగ చేయుట, యోగ్యత కలగచేయుట. this *s him to praise యిందుచేత వాడు స్తోత్రమునకు అర్హుడై వాడు. this *s him to advancement యిందుచేత వాడు అభివృద్ధి పొందడానకు అర్హత కలిగి వున్నది. this *d him to a share యిందువల్ల వాడికి వొక భాగానికి బాధ్యత కలిగినది.

Entitled, *adj.* qualified అర్హమైన, పాత్రమైన, యోగ్యమైన. the claim he makes is * to attention అతనుచేసే దావా మంచిదే, అనగా విచారించ వలసినది. the objection he makes is not * to attention అతను చేసే ఆక్షేపణ మంచిదికాదు.

Entity, en'ti-ty, *n. s.* సత్వము, తత్వము, వాస్తవికత, వస్తుత్వము, See Quiddity.

To Entomb, en-tûm', *v. a.* భూస్థాపితము చేయుట, పాతిపెట్టుట, పూడ్చుట.

Entombed, *adj.* భూస్థాపితము చేసిన, పాతిపెట్టిన, పూడ్చిన.

Entomology, *n. s.* క్రిమి వివేచనము. అనగా పురుగులను గురించిన శాస్త్రము.

Entrails, en'trils, *n. s.* పేగులు. Metals are dug from the * of the earth భూగర్భములోనుంచి లోహములు తవ్వబడుతున్నవి.

Entrammelled, *adj.* See Trammelled.

Entrance, en'trance, *n. s.* ద్వారము, ప్రవేశము. the * of the house గుమ్మము, నడవ. I found an * దారిచిక్కినది. I found no * వాకు అవకాశము చిక్కలేదు. on his * వాడు లోగా వచ్చినందు మీదట. who gave him * వాడిని లోగా విడిచినది యెవరు.

Entranced, *adj* పరవశుడైన, నిర్విణ్ణుడైన. she was *with grief ఆది వ్యసనముచేత వొళ్లు తెలియకుండా పడివుండినది. he was * with delight వాడు ఆనందపరవశుడై వుండెను.

Entrancing, *adj* ఆశ్చర్యకరమైన.

To Entrap, en-trap', *v. a.* బోనులో చిక్కించుకొనుట. వలలో వేసుకొనుట మాయలుచేసి చిక్కించుకొనుట, వురిలోయిరికించుకొనుట.

Entrapped, *adj.* చిక్కిన బోనులోపడ్డ మాయలో చిక్కిన.

To Entreat, en-trēt', *v. a* బతిమాలుకొనుట, వేడుకొనుట, ప్రార్థించుట.

Entreatingly, *adv.* వేడుకొని బతిమాలుకొని.

Entreaty, en-trē'ty, *n. s.* వేడుకోవడము, ప్రార్థనము.

Entremets, *n. s.* (a French word) వ్యంజనము, ఆపోశనము.

Entrench, &c. See Intrench &c.

Entrepôt, âng-ter-pō', *n. s.* (a French word) సరకులు వుంచే కొట్టు యితర దేశములనుంచి యావత్తు సరుకులు యిక్కడ దిగుమతి అయి చుట్టు వుండే దేశాలకు పోతున్నది. Bombay is an * for Persia నానాదేశములనుంచి సరుకులు వచ్చి బొంబాయిలో దిగుమతి అయి అక్కడనుంచి పెర్షియా దేశమునకు యెగుమతి అవుతున్నవి.

To Entrust, *v. a.* వొప్పగించుట అధీనము చేయుట. I *ed this to him దీన్ని వాడి వశము చేసినాను.

Entrusted, *adj.* వొప్పగించిన అధీనము చేసిన, వశము చేసిన.

Entry, en'try, *n. s.* ద్వారము, మార్గము ప్రవేశము. after his * అతను ప్రవేశించిన తరువాత. in an account పద్దు. make an * regarding this యీ పద్దును లెక్కలో వ్రాసుకో. he made an * ప్రవేశించినాడు. thieves made an * into my house దొంగలు కన్నము వేసి నా యింట్లో చొరబడ్డారు.

To Entwine, *v. a* చుట్టుకొనుట, మెలివేసుకొనుట. the snake *d the tree with his tail ఆ పాము చెట్టును చుట్టుకొన్నది. the vine *d the tree ఆ ద్రాక్షతీగెలు చెట్టును చుట్టుకొన్నవి.

Entwined, *adj.* చుట్టుకొన్న, మెలివేసుకొన్న. two *

snaker పెనవేసుకొన్న రెండు పాములు.

To **Enucleate**, *v. a.* నందేహనివారణము చేయుట, చిక్కులుతీయుట. విడుపుట.

To **Enumerate**, ē-nū'me-rāte, *v. a.* వివరించుట. యెంచుట. లెక్కపెట్టుట.

Enumeration, ē-nū-me-rā'shon. *n. s.* లెక్క. యెన్నిక. వివరము. వరుస. he made an * of the particulars వరుసగా చెప్పినాడు.

To **Enunciate**, ē-nun'shi-āte, *v. n.* ఉచ్చరించుట. he *s well వాడు బాగా వుచ్చరిస్తాడు

Enunciation, ē-nun-shi-ā'shon, *n. s.* ఉచ్చారణ. by his indistinctness of * వాని వుచ్చారణ బాగా వుండనందున. logical * ఉద్దేశము. expression or wording రచన. See Colebr Roy. As. Soc. I. P. 94.

To **Envelope**, en-vel'ōpe *or* ăn-ve-lōpe', *v. a.* చుట్టుట. కప్పుట. ముసుగువేయుట. దాచుట. కవాయించుట. లెఫాఫా చేయుట. he *d the letter in silk ఆ జాబును పట్టుగుడ్డలో పెట్టినాడు. clouds *d the mountain మేఘములు పర్వతమును కప్పుకొన్నవి. darkness *d the country చీకటి ఆ దేశమును వ్యాపించినది.

Envelope, en-vel'ōpe, *or* ăn-vel-ōpe', *n. s.* పై కాగితము. లెఫాఫా. చక్రిక.

Enveloped. *adj.* కప్పబడ్డ. మూయబడ్డ. ముసుగు వేయబడ్డ. the body was * in a cloth ఆ పీనుగను గుడ్డ చుట్టినారు. that murder is * in mystery ఆ ఖూని యొక్క నిమిత్తము బయలుపడలేదు. the question is * in obscurity యిది సందేహ గ్రస్తముగా వున్నది.

Envelopment, *n. s.* ఆచ్ఛాదనము.

Envenomed, *adj.* విషమిశ్రితమైన. విషదగ్ధమైన. * language అతిక్రూరమైన మాటలు.

Enviable, en'vi-able, *adj.* అపేక్షించదగిన. ఆశించదగిన. కోరదగిన. that is an * office అది మహా ఘనమైన వుద్యోగము. he did not appear in a very * light అవమానము పొందినాడు.

Envious, en'vi-us, *adj.* అసూయపడే. కడుపుమంటపడే. క్రూరమైన. he is * of you నిన్ను గురించి అసూయపడుతాడు.

Enviously, en'vi-us-ly, *adv.* అసూయపడి కడుపుమంటగా.

To **Environ**, en-vī'ron, *v. a.* చుట్టుకొనుట. ముట్టడివేసుకొనుట.

Environs, en-vī'rons *or* ăn-vi-rōn', *n. s.* చుట్టుపక్కలు. పట్టణము చుట్టు వుండే పేటలు. చుట్టుపట్ల వుండే పల్లెలు.

Envoy, en'vōy, *n. s.* రాయభారి. వకీలు. In a poem. See Epilogue.

To **Envy**, en'vy, *v. a.* అసూయపడుట. కడుపుమంటపడుట. they * his situation వాడివుద్యోగమును గురించి అసూయపడుతున్నారు. I * his talents వాడిప్రజ్ఞ నాకు లేకపోయెనే.

Envy, en'vy, *n. s.* అసూయ. కడుపుమంట. ఓర్వలేనితనము. మచ్చరము.

Enwrapt, *adj.* పరవశుడైన. ఆనందభరితుడైన.

Epact, ē'pact, *n. s.* the excess of the solar month above the lunar synodical month కాలము యొక్క వుపరి. అనగా చాంద్రమాన మాసమున కంటే సౌరమాసము వుపరి.

Epaulet, **Epaulette**, ep'ă-let, *n. s.* సోల్జరవాళ్ల భుజకీర్తి. సిపాయిలు తొడుగుకునే అంగీలో భుజముమీద వుండే పసిడి కుచ్చులు. దీన్ని యిపాలెటు అంటారు.

Epha, *n. s.* మరకాలు. అనగా తూము. (F†) యిది యింగ్లీషుశబ్దము కాదు.

Ephemera, ē-fem'i-ra, *n. s.* పొద్దున పుట్టినదిన మందే చచ్చే వొక తరహా పురుగులు. దోమ. this is a mere * యిది క్షణభంగురము.

Ephemeral, ē-fem'e-ral, *adj.* వొకనాటితో తీరేటి. అప్పుడు పుట్టి అప్పుడే పోయ్యే. బుద్బుదమువంటి. అశాశ్వతమైన. నశ్వరమైన. this under taking was quite * యీ యత్నము మిద్దెమీది వరునైనది. యీ పనిము దినం దేగాని అటు సాగలేదు. and * zeal ప్రారంభశూరత్వము. * visitors వొకదినముండి పోయేవాళ్లు.

Ephemeris, ē-fem'e-ris, *n. s.* a journal దినచర్య. దినవహి. దినశుద్ధి.

Ephemeron, *n. s.* అశాశ్వతమైనది. యిది కొన్ని పురుగుల పేరు.

Ephod, ef'od, *n. s.* యూదియా ఆచార్యుడు తొడుక్కునే పొక్కాయ. యిది బైబిలులో వచ్చేమాట. యిది యింగ్లీషుమాట కాదు.

Epic, ep'ic, *n. s.* కావ్యము. ప్రబంధము. an * poem మహాకావ్యము. the Hindu *s భారతభాగవత రామాయణములు. [*D.* says ఉపాఖ్యాన విశిష్టమైనది. మహావీరవిషయకమైన కావ్యము.]

Epicene, ep'i-ćene, *adj.* స్త్రీపుల్లింగమైన, అటుగానిది యిటుగానిది.

Epicure, ep'i-cúre, *n. s.* రుచులువెదికేవాడు, యెంత మంచిది పెట్టినా బాగులేదనేవాడు, నూటికి వొకటిని మెచ్చేవాడు. he is a great * in reading వాడు వెయ్యింటికి వొక శ్లోకమును మెచ్చుకొనేవాడు.

Epicurean, ep-i-cú-rē'an, *n. s.* a sort of Atheist తాంత్రికుడు, నాస్తికుడు.

Epicycle, *n. s* ఉపచక్రము, పరిధి. Colebr. says నీచోచ్చవృత్తము (Essays 2. 899. As. Res. XII. 284.)

Epidemic, ep-i-dem'ic, *n. s.* తెవులు, ఏక కాలమందు చాలా మందికి తగిలేరోగము, పోతేరు, వాంతి భ్రాంతి, చలిజ్వరము మొదలైనవి.

Epidemic, ep-i-dem'ic, **Epidemical,** ep-i-dem'ic-al, *adj.* తెవులుగావుండే, విషగాలి సంబంధమైన, అంటు. an * fever విషగాలిసంబంధమైన జ్వరము. Cholera is * వాంతి భ్రాంతి వొక దెబ్బన బహుమందికి తగులుతున్నది. a * disease అంటురోగము the * ravages of these insects చీడ, తెవులు.

Epidermis, *n. s.* పైతోలు, శరీరముమీదవుండే పైటి చర్మము From the abrasion of the * మీదితోలు పొట్టుపొట్టుగా రాలిపోయినందు చేత.

Epigastric region, *n. s.* వక్షస్థలము, రొమ్ము.

Epigram, ep'i-gram, *n. s.* చాటుపద్యము. a collection of *s చాటు పద్యముల పుస్తకము. the *s of Vemana వేమనపద్యములు. వేమనశతకము.

Epigrammatic, ep-i-gram-mat'ic, *adj.* చాటుశ్లోకరీతిగా వుండే, అనగా చమత్కారమైన.

Epigrammatist, ep-i-gram'ma-tist, *n. s* చాటుపద్యములు చెప్పే కవి. Vemana was an * వేమన చాటుపద్యములు చెప్పేవాడు.

Epilepsy, ep'i-lep-sy, *n. s.* కాకిసోమాల, మూర్ఛరోగము.

Epileptic, ep-i-lep'tic, *adj.* కాకిసోమాలగల, మూర్ఛరోగముగల.

Epilogue, ep'i-log, *n. s.* ఆశ్వాసగర్భములోవుండే శ్లోకములు, ఉత్తరరంగము.

Epiphany, e-pif'a-ny, *n. s.* క్రైస్తుమాస్పండుగకు పన్నెండో దినము జనవరి నెల ౬వ తేది వచ్చే పండుగ. In I Tim. IV. 14 ఆగమ . A† In 2 Thes. II. 8. తేజస్. A†

Episcopacy, é-pis'có-paće-y, *n. s.* బిషపుయొక్క ప్రభుత్వము, బిషపుయొక్క అధికారము.

Episcopal, é-pis'có-pal, *adj.* బిషపుయొక్క ప్రభుత్వ సంబంధమైన. he obtained the * rank అతను బిషపు అయినాడు. an * palace బిషపు యొక్క నగరు.

Episcopalians, *n. s. plu.* బిషపు వుండవలసినదనే వాండ్లు.

Episcopate, *n. s.* బిషప్త్వమనే అధికారము.

Episode, ep'i-sóde, *n. s.* ఉపాఖ్యానము, ఉపకథ, చిత్రకథ. the * of Nala నలోపాఖ్యానము, అవాంతరముగా వచ్చినకథ.

Epistle, é-pisle', *n. s.* జాబు, గురువు వ్రాసినజాబు. an apostolical * పత్రము A†. నిరూపము F†R†. a letter from a గురువు to his people శ్రీముఖము.

Epistolary, é-pis'tó-lar-y, *adj.* జాబు సంబంధమైన, నిరూపసంబంధమైన, శ్రీముఖసంబంధమైన. they have no * communication వాండ్లకు వీండ్లకు వుత్తరప్రత్యుత్తరములు లేవు. an * style జాబులు వ్రాసేధోరణి. జాబులువ్రాసే పాకము.

Epitaph, ep'i-taf, *n. s.* గోరిమీది రాతిలో చెక్కిన శ్లోకము చరమశ్లోకము వంటిది.

Epithalamium, ep-i-tha-lā'mi-um, *n. s.* పెండ్లి పాటలు.

Epithet, ep'i-thet, *n. s.* సార్థకనామము. the word Dasaradhi is an * of Rama దాశరథి అనే పేరు రాముడికి సార్థకనామధేయము. the word Murari is an * of Krishna మురారి అనే పేరు కృష్ణుడికి సార్థకనామము.

Epitome, é-pit'ó-mé, *n. s.* సంక్షేపము, సంగ్రహము.

To Epitomise, é-pit'ó-mīze, *v. a.* సంక్షేపముగా చెప్పుట, సంగ్రహముగా చెప్పుట.

Epoch, ep'oc, **Epocha,** ep'ó-ca, *n. s.* శకము, ముహూర్తము, ఘడియ, సమయము. the birth of Christ is the Christian * క్రీస్తు యొక్క పుట్టుక క్రీస్తువుల శకమున కారంభము. the * of Saleevahana శాలివాహనశకము. the Musulmans count their * from the flight of Mahommed మహమ్మదు పారిపోయిన దినము మొదలుకొని తురకలు హిజిరి అనే శకమును లెక్కబెట్టుకొంటారు. from the * of his arrival వాడు వచ్చిచేరిన ముహూర్తము మొదలుకొని.

Epode, ep'ode, *n. s.* పద్యములలో వొక భేదము.

Epopee, ep-ō-pēe', *n. s.* మహాకావ్యము.

Equability, ē-qŭa-bil'i-ty, *n. s.* సమభావము, సమత్వము. * of temper శాంతము, దమము.

Equable, ē'qŭa-ble, *adj.* సమమైన, సమభావముగల, హెచ్చుతగ్గులేని, నిర్వికారమైన.

Equably, ē'qŭa-bly, *adv.* హెచ్చుతగ్గు లేకుండా, సమానముగా, సరిగ్గా.

Equal, ē'qŭal, *adj.* సమమైన, సమానమైన, సరియైన, తుల్యమైన, అతయైన, యీడైన. he who is * సముడు. the interest is * to the principal మొదలంత వడ్డి. these are * యివి యెంతో అవి అంతే. the water in the two vessels is * యీ పాత్రలో యెంతనీళ్లు వున్నదో ఆ పాత్రలో అంతనీళ్లు వున్నది a teacher * to him అతనియంత వుపాధ్యాయులు. this is * to a confession of the theft యిది దొంగతనమును వొప్పుకొన్నందుతో సమమే. he is not * to the work ఆ పనికి పీడు తగడు. * to a god దేవసముడు.

Equal, ē'qŭal, *n. s.* సముడు, తుల్యుడు, తనసాటివాడు his *s తన తటివాండ్లు, తనసాటివాండ్లు.

To Equal, ē'qŭal, *v. a.* సమమౌట, సమానమౌట, సరియౌట, యీడౌట. they *led him in learning చదువులో వాడితో సమానమైనారు.

To Equalise, ē'qŭal-ise, *v. a.* సమముచేయుట, సరిచేయుట. he *d the expense in different months ఆయా నెలల ఖర్చును సమముగా చేసినాడు.

Equality, ē-qŭăl'i-ty, *n. s.* సమత్వము, సమానత, సామ్యము, తుల్యత యీడు. he aspired to * with the king రాజుతో సమము కావలెనని ఆపేక్షించినాడు

Equalization, *n. s.* సమత, సమత్వము, సమానత, తుల్యత. an account of the * of the weights ఆ రెండు బరువులు సరిగ్గా వుండినందున.

To Equalize, *v. a.* సరిచేయుట, సమపరచుట, సమానముచేయుట. he *d the two battalions but he could not * the expenses ఆ రెండుపటాలములను సరిసమముగా చేసినాడు గాని వ్రయమును సరిచేయలేకపోయినాడు.

Equally, ē'qŭal-ly, *adv.* సమముగా, సమానముగా, తుల్యముగా, యీడుగా. she is * wise and beautiful దాని బుద్ధికి తుల్యమైన అందము కలదిగా వున్నది, అనగా దాని బుద్ధిసరే దాని అందమునరే.

Equanimity, ē-qŭa-nim'i-ty, *n. s.* సమభావము, సహిష్ణుత, శాంతము, నిబ్బరము, నిశ్చింత. he met his misfortunes with * వాడికి వచ్చిన అపదలకు వాడు తొణకలేదు.

Equation, ē-qŭā'shon, *n. s.* ఉపమానము, యిది మహాగణితములో వుండే వొక శబ్దము. Vide Sir Wm. Jones in Transactions of Roy Socy. Vol. 8. p. 8. the anomalistic * of a Planet బలము, మందబలము.

Equator, ē-qŭā'tor, *n. s.* నాడీమండలము. (Kala Sanc. p. 872,) అక్షరేఖ, అనగా భూగోళము మీద చెరిసగములో తూర్పుపడమరగా వుండేరేఖ, దీన్ని సూర్యగమనము అనుసరించి వుంటున్నది. *Dz.* says ఉత్తరదక్షిణ కేంద్రద్వయోర్మధ్యస్థితభూగోళద్వయం కారిణీరేఖా.

Equatorial, ē-qŭa-tō'ri-al, *adj.* నాడీమండల సంబంధమైన. See Equator.

Equerry, ē-qŭer'ry, *n. s.* రాజాశ్వశాలాధ్యక్షుడు. యితడు రాజుసభలో చౌరవగా ప్రవర్తిస్తాడు.

Equestrian, ē-qŭes'tri-an, *adj.* గుర్రముమీదవుండే, గుర్రపు సవారిలో చేర్పరియైన. * exercises or feats అశ్వలాఘవములు అనగా గుర్రముమీద యెక్కడము దిగడము మొదలైన వాటిలో చేసి వుండే సాధకములు. * exercise గుర్రపుసవారిచేయడము. an * party గుర్రములమీద పోయ్యే వాండ్లు. he is a good * గుర్రపుసవారిలో బాగా తేరినవాడు. they are bad *s గుర్రపుసవారి నేరని వాండ్లు. an * statue గుర్రముమీద కూర్చున్నట్టుగా వుండే ప్రతిమ there were many pedestrians and many *s పాదచారులున్ను కానామంది వుండిరి, గుర్రముమీద వచ్చినవారున్ను కానామంది వుండిరి.

Equibalance, *n. s.* సరితూనిక.

Equidistant, ē-qŭi-dis'tant, *adj.* సరిదూరమైన. his house and yours are * from mine నాయింటికి వీడియిల్లు యెంతదూరమో నీ యిల్లు అంతదూరమే.

Equilateral, ē-qŭi-lat'ē-ral, *adj.* సమమైనమూలలు గల, సమమైన కోణములు గల. యిది మహాగణిత శబ్దము.

Equilibrium, ē-qŭi-lib'ri-um, *n. s.* సమత, సమత్వము, సరితూనిక. when the two scales are in * త్రాసు సరిగా తూగేటప్పుడు. he placed them in * వాటిని సరిగా తూగేటట్టుపెట్టినాడు. he lost his *,

and fell నోశ వై పుకు నోరిగిపడిపోయినాడు. the * of properties (in a philosophical sense) ప్రధానము. *q. v.*

Equinoctial, é-qui-noc'shal, *n. s.* నాడీమండలరేఖ, అచ్చురేఖ. భూగోళముమీద చెరిసగముగ తూర్పు పడమరగా వుండే రేఖ, యిదిసూర్య మార్గము. the * points అయనము, విషువత్. * gales విషమ గాలివాన, అనగా అట్టి సంధికాలమందు సంభవించే మహత్తైన గాలివాన.

Equinox, ē'qui-nox, *n. s* విషువత్, సమరాత్రిందివమైనకాలము, రాత్రిపగులు సమముగా వుండే కాలము. the vernal * is on the 21st of March, the autumnal * is on the 23rd of September మార్చి నెల ౨౧ తేదిని మేషసంక్రాంతియందు దక్షిణాయనము వస్తున్నది, సెప్టంబరు నెల ౨౩ తేదిని తులాసంక్రాంతియందు వుత్తరాయణము వస్తున్నది, యివి దక్షిణాయన వుత్తరాయణ సంధి కాలములు.

To Equip, é-quip', *v. a.* సన్నాహంముచేయుట, సిద్ధముచేయుట, కోడించుట. he *ped himself for the journey వాడు ప్రయాణముకు సిద్ధమైనాడు. she *ped herself for the dance అది ఆటకు శృంగారించుకొన్నది.

Equipage, eq'ui-page, *n. s.* (Vehicle) వాహనము, సవారి, అనగా బండి పల్లకీ మొదలైనవి. or attendants, suite పరిజనము, పరివారము. he went in full * వాడు సపరివారముగా పోయినాడు. furniture సామాను సరంజామా. a tea * తేనీళ్ళ సామాను, తేనీళ్ళ వుపకరణములు.

Equipment, é-quip'ment, *n. s.* సన్నాహము, సామాను, ఉపకరణములు.

Equipoise, é'qui-poise, *n. s* సరితూకము. they were held in * అవి సరిగా తూగినవి.

Equiponderant, é-qui-pon'dé-rant, *adj.* సరితూగే, సరిసమానమైన.

Equipped, *adj.* సన్నద్ధుడైన, సన్నాహముగా వుండే, సిద్ధముగా వుండే. she was * for the dance అది ఆటకు శృంగారించుకొన్నది. he was fully * for the journey వాడు ప్రయాణమునకు సిద్ధముగా వుండినాడు.

Equitable, eq'ui-table, *adj.* న్యాయమైన, నిష్పక్షపాతమైన. an * decision నిష్పక్షపాతమైన సిద్ధాంతమైన తీర్పు.

Equitably, eq'ui-tab-ly, *adv.* న్యాయముగా, ధర్మముగా.

Equity, eq'ui-ty, *n. s.* న్యాయము, ధర్మము, నీతి, అనగా మంచో, చెడో వుభయవాదులకున్ను పొత్తున ధర్మముగా తనకు తోచినట్టు చెప్పే న్యాయము. a court of * పంచాయతి సభ.

Equivalence, é-quiv'a-lence, **Equivalency,** *n. s.* సమానత, సామ్యము, దీటు.

Equivalent, é-quiv'a-lent, *adj.* సరియైన, సమానమైన, తుల్యమైన, దీటైన, యీడైన. this is * to a confession యిది వొప్పుకొన్నందుతో సమానమే, యిది వొప్పుకొన్నట్టే. an * word పర్యాయపదము. the Hindu *tali bottu* is * to the English marriage ring హిందుస్త్రీలకు తాళిబొట్టు యెంతో యింగ్లీషువారికి వుంగరము అంతే.

Equivalent, é-quiv'a-lent, *n. s.* సరియైనది, సరిసమానమైనది, యీడైనది. an * appointment సరియైన వుద్యోగము.

Equivocal, é-quiv'o-cal, *adj.* సందిగ్ధమైన, సందేహాస్పదమైన, అనిశ్చయమైన. this is an * expression యీమాట సందిగ్ధముగా వున్నది. his conduct is very * వాడి నడక మంచిది అనరాదు చెడ్డది అనరాదు.

Equivocally, é-quiv'o-cal-ly, *adv.* సందిగ్ధముగా, అనిశ్చయముగా.

To Equivocate, é-quiv'o-cate, *v. n.* సందిగ్ధముగా చెప్పుట. the witness *s అసాక్షి సందిగ్ధముగా చెప్పుతాడు, వాడు చెప్పేది యిటూవస్తుంది అటూ వస్తుంది.

Equivocation, é-quiv-o-ca'shon, *n. s.* సందిగ్ధముగా చెప్పడము. Cannot you answer me without * ? సందిగ్ధము లేకుండా జవాబు యివ్వలేవా, సంశయము లేని వుత్తరము చెప్పలేవా.

Equivocator, é-quiv'o-cat-or *n. s* సందిగ్ధముగా చెప్పేవాడు, యిటూగాక అటూగాక పలికేవాడు.

Equivoke or Equivoque, *n. s* సందిగ్ధముగా చెప్పిన మాట, యిటూగాకుండా అటూగాకుండా సంశయాస్పదముగా చెప్పేమాట.

Era, ēra, *n. s.* శకము, కాలము. Fifty years before our * క్రీస్తు పుట్టేమునుపు యాభై యేండ్లకు. See Epoch. According to their * వారి సంఖ్యప్రకారము.

To Eradicate, é-rad'i-cate, *v. a.* సమూల నాశనము చేయుట, దుంపనాశనము చేయుట, నిర్మూలము

చేయుట.

Eradicated, *adj.* సమూల నాశనము చేసిన, నిర్మూలము చేసిన, దుంపనాశనము చేసిన.

Eradication, é-rad-i-cā'shon, *n. s.* సమూల నాశనము, నిర్మూలము, మూలతోపాని దుంపనాశనము.

To Erase, é-rāse', *v. a.* కొట్టివేయుట. this *d all remembrance of his former errors యిందుచేత వాడు పూర్వము చేసిన తప్పులు మాసిపోయినవి.

Erased, *adj.* కొట్టివేసిన, మాసిపోయిన.

Erasion, Erasure, *n. s.* కాకితము మీద వ్రాసి కొట్టివేసిన స్థలము. this letter is full of erasures యీ జాబంతా కొట్టివున్నది. there were many erasures in the poem కావ్యములో కానా కోట్ల కొట్టివుండినవి.

Erastian, *n. s.* ఒకాన ఒక మతస్థుడు.

Erastianism, *n. s.* ఒక మత నామము.

Ere, āre, *adv.* ముందు, పూర్వము. * he goes అతను వెళ్ళక మునుపు. they will arrive * evening సాయంకాలానికి మునుపే వచ్చి చేరుదురు. * long మరికొంచెము సేపటికి, యింతలో. * now యిందుకు మునుపు. యింతకు ముందు.

Erebus, *n. s.* *erebus* (A proper name) నరకము.

To Erect, é-rect', *v. a.* to raise యెత్తుట, నిక్కబెట్టుట, నిలుపుట. to build కట్టుట, కట్టించుట. to establish ఏర్పరచుట. నియమించుట, స్థాపించుట. to * a house యిల్లు కట్టుట. Government *ed a college సర్కారువారు కాలేజిని పెట్టినారు. they *ed a pole ఒక స్తంభమును నాటినారు. they *ed a tent గుడారము వేసినారు. he *ed his head తలను నిక్కబెట్టినాడు. the cow *ed her tail ఆవు తోకనెత్తుకొన్నది. the snake *ed its crest పాము పడగ యెత్తినది. to * a mathematical figure చక్రము వేసుట.

Erect, é-rect', *adj.* నిలువుగా వుండే, నిక్కిన, నిక్కబెట్టిన. he stood * వాడు నిక్కికొని నిలిచినాడు.

Erected, *adj.* కట్టిన, నిల్పిన, నిర్మించిన.

Erection, é-rec'shon, *n. s.* కట్టడము. యిల్లు, భవనము, నిక్కడము. or establishment యేర్పరచడము, స్థాపించడము. after the * of the temple ఆ గుడి కట్టిన తరువాత. after the * of the college కాలేజి పెట్టిన తరువాత.

Erectly, *adv.* నిక్కికొని.

Erectness, é-rect'ness, *n. s.* నిక్కు.

Ere-long, āre-long', *adv.* కొంచెము సేపటికి. యింతలో.

Eremite, er'é-mīte, *n. s.* ముని, యోగీశ్వరుడు, సన్యాసి.

Eringo, é-ring'gō, *n. s.* ఒకతరహాగడ్డ, కందము.

Ermine, er'mine, *n. s.* తెల్లని అడవిపిల్లి, సన్యాసులకు జింకతోలు యెట్లా ముఖ్యమో అట్లా యీపిల్లి యొక్క తోలు యింగ్లీషు న్యాయాధిపతులు ముఖ్యముగా తొడుక్కుంటారు గనుక. he attained the * అంటే వాడికి న్యాయాధిపతి వుద్యోగము వచ్చినదని అర్థము.

Eroded, *adj.* పోరుసుకొని పోయిన.

Erosion, é-rō'zhon, *n. s.* పోరుసుకొని పోవడము.

Erosive, *adj.* పోరుసుకొనే.

Erotic, *adj* amorous, lustful, శృంగారమైన.

To Err, err, *v. n.* తప్పుట పొరబడుట, తప్పుదారిని బడుట, భ్రమపడుట.

Errand, er'rand *or* ar'rand, *n. s.* పని, వచ్చినపని, పోయిన పని, పంపించిన కార్యము. they sent me here on that * ఆ పనికి గురించి నన్ను యిక్కడికి పంపించినారు. they sent him on a fool's * వాడ్ని పిచ్చివాడ్నిగా చేసి పంపించినారు అనగా వాడికి పొసగని పనికి ఉత్తరికి పంపినారు. when he arrived there he forgot his * అక్కడికి పోయి తాను పోయిన పని మరచినాడు.

Errant, er'rant, *adj.* సంచారమైన దేశము తిరిగే. a knight * దేశము తిరిగే శూరుడు. an * lie &c. (See Arrant) పచ్చి అబద్ధము.

Errantry, er'rant-ry, *n. s.* or knight * శూరత్వము. శూరకృత్యము. శూరుడు దేశసంచారము చేయడము.

Errata, er-rā'ta, *n. s.* *plu* గ్రంథమందు పడిన చెయితప్పుల పట్టి, (The phrase used in Calcutta is) శుద్ధిపత్రము. This is headed తప్పుమాట 'wrong word' and ఒప్పుమాట 'right word' See (the singular) Erratum.

Erratic, er-rat'ic, *adj.* తిరిగే, అల్లాడే in astronomy అతిచారము గల. in logic అప్రామాణిక సిద్ధమైన.

Erratum, er-rā'tum, *n. s.* చెయితప్పు, స్ఖాలిత్యము, హస్తదోషము.

Erring *adj.* తప్పే. * mortals భ్రమాగ్రస్తులు, మాయాబద్ధులు.

Erroneous, er-rō'yus, *adj.* తప్పుగావుండే, పొర

బాటైన, భ్రమప్రమాదమైన. An * word అప శబ్దము.

Erroneously, er-rō'yus-ly, *adv.* తప్పుగా, పొర బాటుగా, భ్రమప్రమాదముచేత.

Error, err'or, *n. s* తప్పు, పొరబాటు, భ్రమ, ప్రమాదము. in astronomy కాలవ్యత్యాసము.

Erst, erst, *adv.* పూర్వము, తొలగర.

Eructation, ē-ruc-tā'shon, *n. s.* తేనుపు, త్రేపు.

Erudite, *adj.* పాండిత్యముగల, శాస్త్రీయమైన. an * commentary శాస్త్రీయమైన వ్యాఖ్యానము.

Erudition, er-ū-dish'on, *n. s.* పాండిత్యము.

Eruption, ē-rup'shon, *n s.* దద్దు, బొబ్బ, పొక్కు, చెమరకాయలు మొదలైనవి. after the fever he had an * on the skin జ్వరము విడిచిన తరువాత వాడికి వొళ్లంతా పేలినది. an * of the small pox అమ్మవారు పోయడము. to break out as an * పేలుట, పొక్కుట పోసుట. an *, as of a volcano భూమి పగిలి నిప్పు బయటికి రావడము.

Eryngo, *n. s.* ధాతుపుష్టికరమైన వొక మూలిక.

Erysipelas, er-y-sip'ē-las, *n. s.* అక్కి, వొకతరహా దద్దురోగము, అమ్మవారివలె లేచినది. * appeared and he died వొళ్ళంతా దద్దరించి చచ్చినాడు.

Escalade, es-ca-lāde', *n. s.* అగడ్తయెక్కడము. the general had resort to * సేనాధిపతి అగడ్తయెక్క వలసివచ్చినది.

Escapade, *n. s.* (a prank, feat, trick) చేష్ట, కొంటెతనము. యీమాట యిప్పుడు లేదు.

To Escape, ē-scāpe', *v. a* తప్పించుట. they *d him వాణ్ని తప్పించినారు. I *d the fever నాకు జ్వరమురాక తప్పినది. how can you *punishment నీకు శిక్షరాక యెట్లాతప్పును.they*d punishment వాండ్లకు శిక్షతప్పినది. It *d me that he was a bramin వాడుబ్రాహ్మణుడైనది మరచినాను. from some words that *d him I perceived this వాడు నోరుజారి చెప్పిన కొన్ని మాటలచేత నేను దీన్ని కనుక్కొన్నాను. not a word *d him వాడు నోరు తెరవలేదు. అనగా అతని నోటివెంట వొక మాట బయిటపడలేదు. It *d his attention వాడు దాన్ని కనుక్కోలేదు.

To Escape, ē-scāpe', *v. n.* తప్పుట, తప్పించుకొని పారిపోవుట. Four were killed and three *d నలుగురు చచ్చి ముగ్గురు తప్పినారు.the ball passed me and I narrowly *d గుండు నాపక్కన పారినది గాని దావతప్పినాను.

Escape, ē-scāpe', *n. s* తప్పడము, తప్పించుకొనిపారి పోవడము, తప్పించడము. he made his * వాడు తప్పించుకొని పారిపోయినాడు.

Eschar, es'car, *n s.* బొబ్బ, పొక్కు. ఇదివైద్యభాష.

Escharotic, es-ca-rot'ic, *n. s.* పొక్కేమందు. ఇది వైద్యభాష.

Escheat, es-chēt', *n. s.* సర్కారుకు చెందే బేవారుసు సొత్తు.

To Eschew, es-chû', *v. a.* మానుకొనుట, విడుచుట, వర్జించుట. you must * bathing నీవు స్నానమును మానుకో. he *ed their company వాండ్లసహవాసమును మానుకొన్నాడు.

Escort, es'cort, *n. s.* దారితోడు, పరివారము, పరివారము. we went as the prince's * రాజుతో కూడా స్తోమముగా పోయినాము.

To Escort, es-côrt', *v. a.* తోడపంపుట. she *ed me upstairs నన్ను మిద్దెమీదికి తీసుకొనిపోయినది he *ed her home ఆమెను యింటికి తీసుకొని పోయి విడిచిపెట్టినాడు. they *ed the prisoners through the town ఆ కైదీలను పట్నములోగుండా తీసుకొనిపోయినారు. we *ed the prisoners to Madras ఆ కైదీలను పట్నానికి తీసుకొనిపోయి నాము.

Escritoir, *n. s.* వ్రాసేబల్ల, వ్రాసేపెట్టె.

Esculent, es'cū-lent, *adj.* తినదగిన, ఆహారయోగ్యమైన. * herbs కూరాకులు. * roots కందమూలములు.

Esculent, es'cū-lent, *n.s.* శాకములు,కందమూలాలు, తినేకూరాకుగడ్డలు మొదలైనవి. the potato is an * పురలగడ్డలు తినేటివి.

Escutcheon, es-cutch'on, *n. s.* డాలు వంశముద్ర. అనగా పూర్వకాలమందు వంశముద్రను డాలుమీద వ్రాసివుండే వాడికచేత వంశముద్రకు డాలు అనే పేరు వచ్చినది. the * of the Vencatagiri family has a boar for the bearing వెంకటగిరి వారి వంశముద్రకు వరాహము చిహ్నము.

Esoteric, *adj.* గోప్యమైన, గుహ్యమైన, రహస్యమైన. విశేషమైన. the * doctrine గురుపుత్రఅంతరంగ శిష్యులకు గోప్యముగా చేసే గుహ్యోపదేశము. యిందుకు వ్యతిరేకమైన శబ్దము. Exoteric *adj.* బాహ్యమైన, బాహాటమైన, సామాన్యమైన. the exoteric doctrine సామాన్యమైన వుపదేశము.

అనగా అందరికి బాహాటముగా తెలియచేసే వుపదేశము. Sir Thomas Browne says in his Religio Medici "I have [the outer] one common and authentic philosophy I learned in the schools whereby I discourse and satisfy the reason of other men: another [the inner] more reserved and drawn from experience whereby I content mine own."

Espalier, es-pal'yĕr, *n.s.* తీగలు పాకడమునకై వాకిట కంప.

Especial, ė-spesh'al, *adj.* విశేషమైన, ముఖ్యమైన, ప్రధానమైన.

Especially, ė-spesh'al-ly, *adv.* విశేషముగా, ముఖ్యముగా, అవశ్యముగా.

Espial, ė-spi'al, *n. s.* వేగుచూచేవాడు, చారుడు.

Espionage, *n. s.* వేగుచూచే వుద్యోగము.

Esplanade, *n. s.* బయిలు, మైదానము, కోటకు లోన గాని వెలపటగాని కవాతుచేసేబయలు.

Espousal, ė-spoŭz'al, *adj.* వివాహసంబంధమైన, వైవాహికమైన.

Espousals, ĕ-spoŭz'als, *n. s.* పెండ్లి, నిశ్చితార్థము.

To Espouse, ė-spoŭze', *v. a.* వరించుట. he *d her దాన్ని వరించినాడు. he *d their cause వాండ్ల పనిని తాను వహించుకొన్నాడు. why did you * his quarrel వాడి జగడము నీ వెందుకు పైన వేసుకొన్నావు.

To Espy, ė-spy', *v. a.* దూరమునుంచి చూచుట, చాటుగా చూచుట, కనుగొనుట, వేగుచూచుట. I espied a snake in the grass కసువులోపల ఒక పాము వుండినది. I espied a fruit among the leaves ఆకులమరుగున నాకు ఒక పండు కనబడ్డది.

Esquire, ė-sqŭire', *n. s.* జవానీదారు అనే దానికి సరియైనవారు. యిది యీ దేశములో, నాయుడు, రావు, పంతులు, మొదలారి, సాహేబు మొదలైన శబ్దములతో సమానముగా వున్నది. మెట్టుకు దొరలు పాదరీలు, కత్తికట్టుదొరలు, షావుకారుల పిండ్ల యొక్క పేరుతోకూడా Esquire అనే పేరును వరాకున వ్రాస్తారుగాని అది మర్యాదకాదు. మరిన్ని F. W. Ellis Esq. అని అనవచ్చును. Mr. F. W. Ellis Esq. అనకూడదు. మరిన్ని యీ Esquire అనేటాలు మేజిస్ట్రేటు వుద్యోగస్థులకు ముఖ్యము.

To Essay, es-sā', *v. a.* యత్నముచేయుట, ప్రయత్నపడుట.

Essay, es'sā, *n. s.* యత్నము, ప్రయత్నము. an * upon morals హితోపదేశము, నీతిశాస్త్రమును గురించిన చిన్న గ్రంథము. Pope's * on man పోపనే ఆయన చెప్పిన మానుష్యవివరణము. a well known * on etymology is named వైకృతిచంద్రిక. an * on the Principia సిద్ధాంత గ్రంథము. an * on divine knowledge జ్ఞానప్రదీపిక. the master ordered the student to write an * upon this యిందును గురించి నీకు తోచిన సాధకబాధకములను వ్రాయుమన్నాడు. an * on female education స్త్రీలకు విద్య చెప్పడములో వుండే సాధకబాధకముల వివరణము.

Essayist, *n. s.* గ్రంథకర్త, ఒకవిషయమును వుపన్యసించి చిన్న గ్రంథము రచించేవాడు.

Essence, es'sence, *n. s.* nature, substance సారము, సత్తు, నిగ్గు, స్వభావము, తత్వము, ధర్మము, భావము. Being of anything సద్భావము, సత్తా, స్థితి, వునికి. the * of the matter ఆ సంగతిలో వుండే సారాంశము. the divine * ఈశ్వరసద్భావము, ఈశ్వరుడు కలది యనము. this is the * of beauty యిది సౌందర్యాలవాలము. these few words give the * of the matter యీ కొన్ని మాటలచేత ఆ సంగతియొక్క సారాంశము తెలుస్తుంది. as volatile essential oil ద్రవము, ద్రావకము, తైలము. * of cloves లవంగద్రావకము. or perfume ద్రవ్యము తీసిన పరిమళద్రవ్యము.

Essenced, *adj.* సుగంధము చమురుకొన్న, పరిమళము పూసుకొన్న.

Essential, es-sen'shal, *adj.* సత్తువైన, సారమైన, ముఖ్యమైన, అగత్యమైన. * quality ప్రధానమైన గుణము. his consent is * అతని అంగీకారము అవశ్యము. అతని సమ్మతిలేక కూడదు. * oil of sandal చందనద్రవము. there is no * difference between these two sects యీ రెండుమతములకు మూలభేదము లేదు.

Essential, es-sen'shal, *n. s.* సత్తు, సారము, ప్రధానాంశము. these are none * యివి ముఖ్యములు కావు.

Essentially, es-sen'shal-ly, *adv.* అతిముఖ్యముగా, అవశ్యముగా, మిక్కిలి. this is * wrong యిది అత్యన్యాయము. this is * necessary యిది అత్యావశ్యకము, యిది లేక గడవదు.

To Establish, ė-stab'lish, *v. a.* నియమించుట, నిర్ణ

యుంచుట, ఏర్పరచుట. స్థాపించుట, కుదురుచుట, నిలుపుట. they *ed a rule వాండ్లు వొక చట్టమును యేర్పరచినారు. they *ed a school పల్లెకూటము పెట్టినారు. they *ed a road వాండ్లు కొత్తదోవ యేర్పరచినారు. they have *ed a custom వాండ్లు వొక వాడిక పెట్టుకొన్నారు.

Established, *adj.* నిలకడగావుండే స్థిరమైన, నియమించిన, నిర్ణయమైన, ఏర్పాటైన, నిర్ణయించిన, స్థాపితమైన, కుదరబడ్డ. an * truth సిద్ధాంతము. an * custom ఆచారము వాడిక. a man of * character ప్రసిద్ధుడు పేరుపడ్డవాడు ఘనుడు. his health is re-* వాడి రోగము మళ్లీ కుదిరినది. they wrongly say that the Canarese is not an * language కన్నడము శాస్త్రీయమైన భాష కాదంటారు. or married పెండ్లియైన. the * faith చాలా వ్యాపించివుండే మతము. the * church సీమరాజు అవలంబించివుండే మతము.

Establishment, é-stab'lish-ment, *n. s.* కుదురుపాటు, స్థాపనము, నిర్ధారణము ఏర్పాటు. దిట్టము. నిర్ణయము. house * యింటి పనివాండ్లు. government * సర్కారు సిబ్బంది. the people of an office కచ్చేరివారు. on my going to England I broke up my * నేను సీమకు పొయ్యేటప్పుడు నా సామానును అమ్మివేసి పనివాండ్లను తీసివేసినాను. his * consists of twenty servants అతనికి పని వాండ్లు యిరువైమంది వున్నారు. or marriage వివాహము. the church * గుడిపరిపాలనము. గుడి పరివారము. the mercantile * వర్తకులు. the military * సేనలు. the home * స్వదేశమందు వుండే రాజు సంబంధ వుద్యోగస్థులు. the foreign * రాజుగారి దేశాంతరమునకు వచ్చిన వుద్యోగస్థులు. he is on the Bengal * వాడు బంగాళా దేశములో వుద్యోగముగా వున్నాడు. the English have four *s (presidencies) in India యిండియా దేశములో యింగ్లీషువారికి నాలుగు సంస్థానములు వున్నవి. the charges incurred for an office * కచ్చేరి సిబ్బంది శెలవు. an educational * బడి. పల్లెకూటము.

Estate, é-state', *n. s.* (Property, Wealth) ఆస్తి స్థితి, యిస్తువ, సొత్తు బంగారము. Condition స్థితి, దశ, అవస్థ. he is now in low * వాడు యిప్పట్లో దీనదశలో వున్నాడు. Considering our low * మేము వుండే దీనదశను విచారించి.

To Esteem, é-stēm', *v. a.* యెంచుట, గొప్పగా యెంచుట, విచారించుట. they did not * him వాణ్ని గొప్పగా యెంచలేదు. they * him much వాణ్ని మహాగొప్పగా విచారిస్తారు. I do not * him వాణ్ని అల్పుడ్నిగా యెంచుతాను. they * him a poet వాణ్ని కవిగా యెంచుతారు.

Esteem, é-stēm', *n. s.* గౌరవము. లక్ష్యము, గణ్యము, గురుత్వము to hold in * గౌరవముగా విచారించుట.

Esteemed, *adj.* యెంచిన, గణ్యమైన, గౌరవమైన, this is * false యిది అబద్ధమంటారు. It was lightly * దాన్ని అలక్ష్యపెట్టినారు.

Estimable, es'ti-mable, *adj.* ఘనమైన, గౌరవమైన, పూజ్యమైన. a very * person అతిపూజ్యుడు.

To Estimate, es'ti-mate, *v. a.* యెంచుట, మతించుట, వెలమతించుట. మతింపు చేయుట, అంచనా వేయుట.

Estimate, es'ti-mate, *n. s.* యెన్నిక, మతింపు, అంచనా, ఉజ్జాయింపు.

Estimation, es-ti-má'shon, *n. s.* యెన్నిక, లక్ష్యము, గౌరవము, గురుత్వము, మతింపు, అంచనా, ఉజ్జాయింపు.

To Estrange, é-stránge', *v. a.* మిత్రభేదము చేయుట, వేరుబంధము చేయుట, వేరుపరచుట, యెడబాపుట, విడదీయుట. his bad conduct *d him from his father వాడి దుర్మార్గము వల్ల వాడికి వాడి తండ్రికి మనస్తాపము కలిగినది. they *d the money ఆ రూకలను పరాధీనము చేసినారు. My brother has *d himself from us మా అన్న మాలోనుంచి వేరై పోయినాడు.

Estranged, *adj.* విరోధమైన మిత్రభేదము చేయబడ్డ. యెడబాపబడ్డ, వేరబడ్డ.

Estrangement, é-stránge'ment, *n. s.* మిత్రభేదము, వేరుబంధము, మనస్తాపము, విరోధము.

Estuary, es'tú-ar-y, సముద్ర ముఖద్వారము.

Etc. Etcetera, et-set'é-ra, *conj.* మొదలైనవి, ఇత్యాది.

To Etch, etch, *v. a.* పటములు అచ్చువేయడమునకై రాగిరేకులమీద అచ్చు చెక్కుట.

Etchings, *n. s.* రాగిరేకు అచ్చుతో వేసిన పటములు. యిది రాగిరేకు మోటుగా వుంటున్నది.

Eternal, é-ter'nal, *adj.* నిత్యమైన, శాశ్వతమైన, అద్యంతరహితమైన. the * happiness నిత్యపదవి. an * lamp అఖండము. (In Hebr. IX. 12. *

redemption అనంతము కై A†.) * without beginning అనాదియైన. * without end అంతములేని. the * or the * being ఈశ్వరుడు, ధర వంతుడు. * life (in John III. 16. అనంతాయుః A†. నిత్యజీవము F†.) చిరాయుః, చిరంజీవిత్వము. * or plaguy, teasing పాపిష్టి, చెడ్డ.

Eternally, *adv.* నిత్యముగా, నిరంతరముగా, అద్యంతముతో. that lamp shall burn * ఆ దీపము సర్వదా మండును. that man is * drunk నిత్యము తాగియుంటాడు.

Eternity, e-ter'ni-ty, *n. s.* నిత్యము, శాశ్వతము. few think of * మోక్షమును యెంచేవారు స్వల్పులు. an * of bliss నిత్యానందము. vulgarly, a long time వెయ్యేండ్లు, యుగాలు. he was launched into * or he was hanged వాడు నిత్యత్వమును పొందించబడ్డాడు. అనగా ఉరితీయబడ్డాడు.

Ether, ē-thĕr, *n. s.* ఆకాశము. or a medicine ఒక తరసె ద్రావకము.

Ethereal, ē-thē'rē-al, *adj.* ఆకాశ సంబంధమైన. అంతరిక్షసంబంధమైన, స్వర్గ సంబంధమైన. అతిసూక్ష్మమైన. * beings దేవతలు గంధర్వులు. the blue * sky నీలాకాశము.

Ethereality, *n. s.* (incorporeality) అశరీరత్వము.

Etherealized, *adj.* అశరీరమైన, అతిసూక్ష్మమైన.

Ethical, eth'i-cal, *adj* నీతిశాస్త్రసంబంధమైన the Panchatantram is an * work పంచతంత్రము నీతి గ్రంథము. an * treatise నీతిశాస్త్రము.

Ethicks, *n. s.* నీతిశాస్త్రము.

Ethnick, *adj.* See Gentile.

Etiquette, et-i-ket', *n. s.* మర్యాద క్రమము, ఆచారము. It is the * among them to present visitors with betel-nut వచ్చిన పెద్ద మనుష్యులకు తాంబూల మివ్వడము వారిలో మర్యాద. It is not the * to visit a great man without a proper dress మంచిబట్టలు తొడుక్కోకుండా పెద్దమనుష్యుల భేటికి పోవడము మర్యాదకాదు.

Etuis, Etwee, *n. s.* (సూదులు, కత్తెర, పేనాకత్తులు మొదలైనవిపెట్టే) చిన్న పెట్టె, డబ్బి, పొర, గూడు.

Etymological, et-y-mo-loğ'i-cal, *adj.* శబ్దోత్పత్తి సంబంధమైన.

Etymologically, *adv.* శబ్దోత్పత్తి ప్రకారము.

Etymologist, et-y-mol'ō-ğist, *n. s.* శబ్దము యొక్క ధాతువ్యుత్పత్తులను విమర్శించే వైయాకరణి.

Etymology, ete-y-mol-ō-ğy. *n. s.* శబ్దోత్పత్తి, అవయవవ్యుత్పత్తి. do you know the * of this word యీశబ్దము యెట్లా పుట్టినదో నీకు తెలుసునా, నీకు యీశబ్దముయొక్క ధాతువు తెలుసునా, వ్యుత్పత్తి తెలుసునా.

Etymon, et'y-mon, *n. s.* ధాతువు, ప్రాతిపదికము.

Eucharist, ū'ca-rist, *n. s.* the act of giving thanks; the sacramental act in which the death of our Redeemer is commemorated with a thankful remembrance the sacrament of the Lord's supper. (Johnson) క్రీస్తు ప్రభు మరణములో మహా ప్రసాద వినియోగము, ఈశ్వరానుగ్రహ కృతజ్ఞత యొక్క A† ఉపకారస్మరణ C†. స్తోత్రము చేసి F† స్తోత్రము చేసి F†. Droz says ధన్య వాదము. క్రీస్తు యొక్క మృత్యువుకు జ్ఞాపకార్థముగా స్థాపించబడ్డ భోజన సంస్కారము.

Eulogist, *n. s.* స్తోత్రము చేసేవాడు, శ్లాఘించేవాడు.

Eulogium, ū lō'ği-um, Eulogy, ū'lō-ğy, *n. s.* స్తవము, స్తుతి, స్తోత్రము.

To **Eulogize**, ū'lō-ğīze, *v. a.* స్తుతించుట స్తోత్రము చేసుట శ్లాఘించుట.

Eunuch, ū'nuc, *n. s.* నపుంసకుడు. in Acts VIII. షండః A† నపుంసకుడు K†. వర్షవరః C†. But F† and R† omit the word and substitute "Minister."

Euphemism, *n. s.* softened expression మెల్లగా చెప్పేమాట, అనగా వాడ్ని చంపినా వాడిని తెచ్చిపారేసినా తలడము వాడిని కూడా వాచ్చి సకిరూపాయలు అంచ మిచ్చినా మడమునకు తిలకాలు తాంబూలానికి పది రూపాయ లిచ్చినా నడము.

Euphonious, *adj* melodious శ్రావ్యమైన, చెవులకింపైన. Sanscrit is an * language సంస్కృతము శ్రావ్యమైన భాష.

Euphony, ū'fō-ny, *n. s.* శ్రావ్యమైన స్వరము, చెవులకింపైన స్వనము.

Euphorbium, *n. s.* (See Spurge) ఆకు జముడు, బొంత జముడు.

Euphrasy, ū'fra-sy, *n. s.* నిద్రగంటకపత్రి, యీమూలికతో అంజనగాండ్లు కాటుక చేస్తారంటారు. he dug for * (or Eye-bright) and in the act he found a treasure నిద్రగం అనే మూలికకోసం త్రవ్వగా

సాధితో నిధి.

Euphuism, *n. s.* పరిభాష, అనగా కూర అనకుండా కరియామధు అన్నట్టు.

Euphuistical, *adj.* పరిభాషగా వుండే. * style పిచ్చి చమత్కారమైన రచన.

Eurasian, *n. s.* పరంగివాడు. See some caustic remarks on this silly word in Asiatic Journal 1823 page 445.

Euroclydon, ū-roc'ly-don, *n. s.* ఈదురుగాలి. (A† uses the Greek word.)

Europe, *n. s.* యూరోపనే ఖండము. vulgarly called సీమ.

European, ū-rō-pē'an, *n. s.* యూరోపుదేశస్థుడు, జాతివాడు. These words are insufficient and objectionable, though in general use. Europeans are sometimes in scorn called పరంగివాండ్లు, or Feringis. Learned Bramins call them హూణు 'Huns' which is the poetical name.

Euthanasia, *n. s.* అనాయాసమరణము, మంచిచావు.

Evacuant, *adj.* భేదికి అయ్యే. భేదికారియైన. Caster-oil is * చిట్టాముదము భేదికి అయ్యేటిది.

To Evacuate, ē-vac'ū-āte, *v. a.* విసర్జించుట. he *d the bullet ఆ గుండు మలముతో కూడా అనను గుండా పడిపోయినది. after the belly is *d భేదియైన తరువాత, కడుపు వూడ్చిపెట్టిన తరువాత. the enemy *d the town శత్రుసేన పట్టణమును విడిచిపెట్టి అవతలికి పోయినది.

Evacuation, ē-vac-ū-ā'shon, *n. s.* of a purge విరోచనము. of an army విడిచిపెట్టి లేచిపోవడము. he had four *s వాడికి నాలుగుమాట్లు ప్రవర్తులు అయినవి. after the * of the town by the enemy శత్రుసేన పట్టణమును విడిచి అవతలికి పోయిన తరువాత.

To Evade, ē-vāde', *v. a.* తప్పించుకొనుట. he *d the blow ఆ దెబ్బను తప్పించుకొన్నాడు. he *d the question అడిగినదానికి వుత్తరము చెప్పకుండా టక్కుచేసినాడు. he *d payment చెల్లించకుండా మోసముచేసినాడు.

Evanescence, *n. s.* శూన్యము, అభావము, తేలిపోవడము. after the * of the disease ఆ రోగము తేలిపోయిన తరువాత.

Evanescent, ev-a-nes'ćent, *adj.* అస్థిరమైన, నిలవని అచిరస్థాయియైన, నేడు వుండి రేపు పొయ్యే. an * disease రెండు దినములు వుండి పొయ్యేరోగము.

Evangelical, ev-an-ǵel'ic-al, *adj.* సువిశేష సంబంధమైన. an * teacher సద్గురువు.

Evangelist, ē-van-ǵē-list, *n. s.* మంచిసమాచారము తెచ్చినవాడు, సువిశేషకర్త. the four *s క్రీస్తుయొక్క చరిత్రను చెప్పిన నలుగురు శిష్యులు In 2 Tim. IV. 5 సువార్తప్రకారకః A† సువిశేషప్రసంగి. K†.

To Evangelize, ē-van'ǵē-lize, *v. a.* క్రీస్తుమతమును ప్రచురముచేసుట. they attempted to * the Hindus హిందువులలో క్రీస్తుమతమును ప్రచురము చేయవలెనని ప్రయత్నముచేసినారు.

Evangelized, *adj.* క్రీస్తుమతమును అవలంబించిన.

To Evanish, *v. n* మాయమైపోవుట, అదృశ్యమౌట. See to vanish.

To Evaporate, ē-vap'ō-rāte, *v. n.* by boiling యింకిపోవుట, యిగిరిపోవుట. as essential oil సారము చచ్చుట. తైలము చచ్చుట. పొగై యెగసి పోవుట, పోవుట. all his zeal *d in talking యీ వత్తు శ్రద్ధాను వట్టిమాటలుగా పరిణమించిపోయినది. అనగా కార్యము యేమిన్ని కాకపోయినది.

To Evaporate, ē-vap'ō-rāte, *v. a.* పొగై యెగసి పొయ్యేటట్టుచేసుట. by boiling యిగరగొట్టుట, యిగిరిపొయ్యేటట్టుచేసుట. యింకిపొయ్యేటట్టుచేసుట. the sun *d the moisture యెండకు తడి ఆరిపోయినది.

Evaporated, *adj.* పొగై యెగసిపోయిన, యింకిపోయిన, యిగిరిపోయిన, యెండిపోయిన. all his money was * in this business యిందులో వానిరూకలన్ని ఖర్చుఅయిపోయినవి.

Evaporation, ē-vap-ō-rā'shon, *n. s* పొగై యెగసి పోవడము, యింకిపోవడము, యిగిరిపోవడము.

Evaporator, *n. s.* (an epithet of the sun) జలతస్కరుడు.

Evasion, ē-va'zhon, *n. s* తప్పించుకోవడము సాకు, మాయ. మోసము. By his * of the question ప్రశ్నకు వుత్తరము చెప్పకుండా తప్పించినందున.

Evasive, ē-vā'sive, *adj* తప్పించుకొనే, సాకైన, పితలాటకమైన, టక్కైన, మాయయైన.

Evasively, *adv.* తప్పించుకొని, మాయగా, మోసముగా. he answered * తప్పించుకొని మాట్లాడినాడు.

Eve, Eve, Even, ēvn, *n. s.* evening సాయంకాల

ము. the vigil or fast to be observed before an holiday విశేష పండుగ దినమునకు తొలినాటి సాయంకాలము. the * of a feast పండుగకు తొలి దినము. a cow on the * of calving యీనబోయ్యే ఆవు. he is on the * of ruin వాడికి చేటు కాలము దగ్గిరించినది. on the * of the departure బయలుదేరే సమయమందు. I was on the * of telling him వాడితో చెప్పి వేయబోతిని. వాడితో చెప్పక తప్పితిని. Events that were then on the * of taking place అప్పట్లో తటస్థించేటట్టు వుండిన పనులు. he is on the * of marriage వాడికి పెండ్లి తటస్థమైనది

Even, ēvn, *adj.* సమమైన. సమముగా వుండే సమాగ్ మైన. మిట్టాపల్లము లేని. హెచ్చుతగ్గు లేకుండా వుండే. as a balance మొగ్గు లేకుండా సరిగ్గావుండే. he chose an * spot for the building యిల్లుకట్ట డానికై మిట్టాపల్లములేని స్థలమును యేర్పరచు కొన్నాడు. an * sum of money పద్దుగా వుండే మొత్తము, చిల్లర లేని మొత్తము, చిదురపలు లేని సంఖ్య. అనగా ౧౦-౧౦౦-౧౦౦౦ మొదలైనవి. the money must be paid in * sums అరూకలను మూడు యిన్నూర్లు మొత్తముగా చెల్లించవలసినది, అనగా పద్దుపద్దుగా చెల్లించవలసినదిగాని చిల్లర కాడదు. to make * సమముగా చేసుట. మిట్టాపల్లము లేకుండా సరుదుట. he is now * with the world అధిక ఆస్తి లేక, అప్పు లేక లోకములోటి పాటిగా వున్నాడు.

To Even, ēvn, *v. a.* సమముగా చేసుట. Can you * man with God? దేవుడితో మనిషిని సరిపోల్చ గలవా?

Even, ēvn, *adv.* also, too, కూడా. సహా, సహితము, న్ను, న్ని, అయినా. * his brother condemns him వాడి అన్న సహితము వాణ్ని దూషిస్తాడు. * in the least యింతమాత్రైనా. they did not * give him water నీళ్ళుఅయినా యివ్వలేదు. he would not * tell me the name పేరునుసహా చెప్పలేదు. * in his life time అతను జీవములో వున్నప్పుడు న్ను. * though they are gone వాండ్లు పోయివుండినా, పోయివుండినప్పటికిన్ని. if you * touch it దాన్ని నీవు అంటినానరి. * now యిప్పుకున్ను. * to you నీకున్ను. * to him అతడికిన్ని. * the great గొప్పవాండ్లున్ను.

Evenhanded, ēvn'hand-ed, *adj.* పక్షపాతము లేని.

Evening, ēvn'ing, *n. s.* సాయంకాలము. in the * మాపటికి. in the * of his days వాడికి వృద్ధాప్యములో. Note రాత్రి నిద్రపోయ్యేవరకు evening అని వ్యవహారము కద్దుగనక. * and morning రేపుమాపు. See notes on Morning, Noon, and Midday.

Evening star, *n. s* పడమట పొడిచే చుక్క, అనగా శుక్రుడు.

Evenly, ēvn'ly, *adv.* సమముగా, వ్యత్యాసము లేకుండా. మిట్టాపల్లము లేకుండా.

Evenness, ēvn'ness, *n. s.* సమత్వము, సమముగా వుండడము, వ్యత్యాసము లేకుండా వుండడము. మిట్టాపల్లము లేకుండా వుండడము.

Evensong, ēvn'song, *n. s.* సంధ్యావందనము.

Event, ē-vent', *n. s.* సంభవించేపని, ఘటించేపని. a sad * ఆపద. a happy * అదృష్టము. we must be guided by *s యేమౌతున్నదో దాన్ని చూచుకొని దానికి తగినట్టు నడుచుకోవలసినది. at all *s అన్నిటికి. ఎట్లుకు, యెట్లాగైనానరి. in this * యీపక్షమందు. in the * of his coming వాడు వచ్చి నట్టైతే, వాడువచ్చేపక్షమందు. in the * of your going నీవు పొయ్యేటట్టైతే.

Eventful, ē-vent'fŭl *adj.* గడియకు వొక వింతవుట్టే. in these * times గడియకు వొకవింతగా వుండే యీ కాలములో.

Eventide, ēvn'tīde, *n. s.* సాయంకాలము. at * సంధ్యవేళ.

Eventual, ē-vent'ū-al, *adj.* సంభవించబొయ్యే, రాబొయ్యే. they give security for the * costs సంభవించబొయ్యే ఖర్చులకు జామీను యిచ్చినారు.

Eventually, ē-vent'ū-al-ly, *adv.* ప్రసక్తి వచ్చినప్పుడు, కావలసినప్పుడు, కడకు, తుదకు. they paid the money * తుదకు వాండ్లు ఆ రూకలు చెల్లించి వేసినారు.

Ever, ev'ĕr, *adv.* యెప్పుడైనా, యెన్నటికైనా, యెప్పటికిన్ని, యెన్నటికిన్ని, నిత్యము. * give us this bread యీ అన్నము నాకు యెప్పటికి యివ్వండి. this is the best horse I * had యింతమంచి గుర్రము నాదెగ్గర యెప్పుడున్ను వుండలేదు. It is now hotter than * యింతకాక యెన్నడూ లేదు. this is worse than * యింతచెడ్డది యెన్నడూ లేదు. If * he comes వాడు యెప్పుడైనా వస్తే. * after

అది మొదలుకొని. he * after refrained అది మొదలుకొని మానుకొన్నాడు. as soon as * he came వాడు రాగానే. as soon as he said this వాడు చెప్పగానే. for * యెన్నటికిన్ని, యెల్లకాలము. for * and * సదానిత్యము, సర్వదా, ఆచంద్రార్కము. * and anon (now and then) నడమ నడమ, అప్పుడప్పటికి * since అప్పటి నుంచి అది మొదలుకొని. * since childhood చిన్నప్పటినుంచి. * so little or, never so little యెంత కొంచమైనా. * so much యెంతఅధికమైనా. had he read * so much or, never so much వాడు యెంతచదివినప్పటికిన్ని. Or * I came నేను వచ్చేటందుకు ముందు. have you * a horse ? or, have you any horse ? నీకు గుర్రము యేదైనా వున్నదా ? In some instances *Ever* and *never* are used at pleasure ;— thus: she spoke with * so much kindness ; or, with *never* so much kindness అది నిండా విశ్వాసముగా మాట్లాడినది. he must pay his debts be he * (or never) so poor యెంతదరిద్రుడైనా అప్పులు చెల్లించక విధిలేదు. Let him be * (or never) so rich వాడు యెంతభాగ్యవంతుడైనా we will tame them be they * (or never) so fierce యెంతక్రూరులైనా మాకు లొంగుతారు. *Ever* is used as an affix ; thus: however right this was యిది యెంతన్యాయమైనప్పటికిన్ని. however wrong this was యిది యెంత అన్యాయమైనా. whoever యెవరైనా. whoever he may be వాడు యెవడైనాసరే. whatever యేదైనా. whatsoever యేదైనా యేదైనప్పటికిన్ని. whenever he comes వాడు వచ్చేటప్పుడెల్లా. whenever you please మీమనసువచ్చినప్పుడంతా. come whenever you please నీకు యిష్టమైనప్పుడంతా రా. wherever he goes వాడు యెక్కడికిపోయినా అక్కడ, వాడు పొయ్యేచోటంతా.

Evergreen, ev'ĕr-grēn, *n s* యెప్పటికిన్ని పచ్చగా వుండేచెట్టు, షడృతువులయందున్ను ఆకులు రాలకుండా పచ్చగానే వుండేచెట్టు.

Everlasting, ev-ĕr-lăst'ing, *adj* నిత్యమైన, శాశ్వతమైన. without a beginning అనాదిగా వుండే. or endless తీరని, మానని, అంతములేని. In Ps. xli. 13 From * to * ఆదిమధ్యావసానేషు. A†.

Everliving, ev-ĕr-liv'ing. *adj.* చిరంజీవియైన, చావని, శాశ్వతమైన.

Evermore, ev-ĕr-mōre', *adv.* నిత్యముగా, సదా, సర్వదా. for * అనంతం. A† in Ps. xvi. 11.

Every, ev'ĕr-y, *adj.* ప్రతి, కొక, సకలమైన. * body అందరు. * body knows అందరు యెరుగుదురు. they went * man his way వారివారి పనికి వారువారు పోయినారు. * one ప్రతిమనిషి * now and then అప్పటప్పటికి, మధ్యమధ్య. * other one వొకటిని విడిచి వొకరు, వొకటి విడిచివొకటి. * other day దినము మార్చి దినము, దినము విడిచి దినము, దినము తప్పి దినము. * other month నెలమార్చి నెల నెల తప్పి నెల. he was * thing to them వాడే వాండ్లకు గతి * time మాటిమాటికి. * day people సామాన్యులు. this is not an * day business యిది సామాన్యమైనది కాదు యిది స్వల్పపని కాదు. this word is expressed by a reiteration ; this * penny కాసు కాసు. * month నెలనెలకు. * day ప్రతి దినము, ప్రతిరోజు at * word మాటమాటకు. * man for himself యెవరిమానము వారిది యెవరి అంతటివారు, వారివారి ముట్టుకు.

Every-where, ev'ĕr-y-hwāre, *adv.* అంతటా, అన్ని చోట్ల. he searched * గ్రామము అంతా వెతికినాడు. * in the town పట్టణమంతా.

Evesdropper, ēvs'drop-pĕr. *n. s.* పొంచుకొని వినేవాడు, చాడీకోరు.

Evidence, ev'i-dence. *n. s.* సాక్ష్యము, సాక్షి, సాక్షి చెప్పేమనిషి. proof ప్రమాణము. నిదర్శనము. he gave his * వాడు సాక్షి ఇచ్చినాడు. he bore * వాడు సాక్షి చెప్పినాడు. he brought four * వాడు నలుగురు సాక్షులను తెచ్చినాడు. king's * ఇతరులను పట్టిచ్చి తాను సాక్షిచెప్పి తనకు శిక్ష లేకుండా తప్పించుకొనే దొంగ. this is an * of disease రోగము వున్నదనే దానికి యిది గురుతు.

To Evidence, ev'i-dence, *v. a.* రూపించుట, సాక్షి చెప్పుట. అగుపడచుట. తెలియచేసుట.

Evidenced, *adj* రూపించిన, అగుపడిన, తెలియచేసిన.

Evident, ev'i-dent, *adj* స్పష్టమైన, స్ఫుటమైన, ప్రత్యక్షమైన, తేటైన, విశదమైన. It is * అది స్పష్టమే. self * స్వతస్సిద్ధముగా తెలిసే.

Evidently, ev'i-dent-ly, *adv.* స్పష్టముగా, తేటగా, విశదముగా. he * knows it వాడికి నిజముగా తెలుసును, వాడికి స్పష్టముగా తెలుసును.

Evil, ēvl. *adj.* చెడ్డ, పాపిష్టి, దుష్ట. * destiny దౌర్భాగ్యము. * speaking or language దుర్భాష. *

conduct దుర్నడత. * treatment దౌర్జన్యము. * courses దుర్మార్గములు. * advice or counse దురాలోచన. he tried to put off the * day రూక లను చెల్లించకుండా కాలహరణచేస్తూ వచ్చినాడు. * eye or blasting look చెడ్డకండ్లు. * omen అవ శకునము, దుశ్శకునము.

Evil, ēvl, *n. s.* కీడు, చెరుపు, కష్టము. దురవస్థ యిబ్బంది. దుఃఖము ఉపద్రవము. or misfortune కీడు, చెరుగు. injury అపాయము, అపద. a contagion అంటురోగము, తెవులు. the *s of this life ఐహికకష్టములు. the king's * : See Scurvy. We must not do * that good may come పుణ్యము రావడమునకై మనము పాపము చేయరాదు. he returned them * for * ప్రత్యుపకారము చేసినాడు. he returned good for * అపకారమునకు ఉపకార ము చేసినాడు. * favoured అవలక్షణమైన, వికార మైన. deliver us from * (Matt. VI. 13) మృత్యువు. C† అశుభ A† కీడు. K†.

Evil-doer, *n.s.* దుష్టుడు, దుర్మార్గుడు, పాపిష్టి పాపాత్ముడు.

Evilly, *adv.* చెరుపుగా, దుర్మార్గముగా.

Evil-minded, ēvl-mīnd'ed, *adj.* దుర్బుద్ధిగల, దుష్టబుద్ధిగల.

Evil-speaking, ēvl'spēk'ing, *n. s.* దూషణ, చాడీ మాటలు.

Evil-worker, *n. s.* దుర్మార్గుడు, దుష్కృత్యము కల వాడు.

To Evince, ē-vince', *v. a.* చూపించుట, అగుపర చుట, బయలుచేయుట. he *d friendship స్నేహ భావమును అగుపరచినాడు. he *d anger వాడికి కోపము వచ్చినట్టుండెను. he *d no surprise వాడు ఆశ్చర్యపడ లేదు.

Evinced, *adj.* బయలుచేసిన, చూపిన, అగుపడిన.

To Eviscerate, ē-vis'cē-rāte, *v. a.* పొట్టను చీల్చి పేగులను బయటతీసుట.

Evitable, ev'i-table, *adj.* నివర్తించకూడిన, తప్పించ గల.

To Evoke, *v. a.* రప్పించుకొనుట.

To Evolve, ē-volve', *v. a.* వికసింపచేసుట, విడదీసుట

To Evolve, ē-volve, *v. n.* వికసించుట, విడుట.

Evolution, ev-ō-lū'shon, *n. s.* కవాయిదు చేయడము, సేనావిన్యాసము. the regiment performed several *s ఆ రిజిమెంటు కవాయిత్తు చేసినది.

[25]

Evulsion, ē-vul'shon, *n. s.* పీకివేయడము, పెరికివే యడము.

Ewe, ū or yō, *n. a.* ఆడగొర్రె.

Ewer, ū'ĕr, *n. s.* చెంబు, కూజా, గిండి.

Ex, ex or egz, *adj.* గతమైన, మునుపటి, పూర్వపు, యింతాకటి. the *-minister మునుపటిమంత్రి the * secretary మునుపటిరాయసగాడు. the *-Raja తోసివేయబడ్డరాజు.

To Exacerbate, *v. a.* రోగమును పొడిగించుట. this *d the pain యిందుచేత ఆ నొప్పి అధికమైనది.

Exacerbation, egz-aċ-er-bā'shon, *n. s.* వ్యాధి యొక్క ముమ్మరము, ప్రకోపము.

Exact, egz-act', *adj.* సరియైన, దిట్టమైన. this is the *sum యిది సరియైన మొత్తము. I do not know the * sum ఆ రూకలు సరిగ్గా యింతని తెలియదు. he is a very * man వాడు క్రమస్థుడు. you should be more * నీవు ఖండితముగా వుండవలసి నది.

To Exact, egz-act', *v. a.* పట్టి అడుగుట, నిర్బంధించి అడుగుట, కక్కసించి అడుగుట, తరుపుచేసుట. he *ed payment నిర్బంధించి రూకలు తీసుకొన్నాడు. he appointed a man to * the money from me ఆ రూకలు పుచ్చుకొమ్మని నా మీద పొకడన్ని తరువు పెట్టినాడు. to * service వెట్టికి పనితీసుట. he *ed the fine ద ండన తీసెను. he *ed their daily attendance ప్రతి దినము కని పెట్టివుండేటట్టు వాండ్ల ను నిర్బంధించినాడు. what is the use of a command if you do not * obedience? నీవు తరవు ప్రకారము నడిచేటట్టు చేయనట్టైతే నీవు వుత్తరవుకు యేమి ఫలము.

Exaction, egz-ac'shon, *v. s.* నిర్బంధించి అడగడము, కక్కసించడము, తరువు.

Exactitude, *n. s.* ఖండితము, ఖండీపు. he has no * వాడితో కరాఖండితము లేదు.

Exactly, egz-act'ly, *adv.* సరిగ్గా, పరిష్కారముగా. an interjection. like *yes !* సరే.

Exactness, egz-act'ness, *n. s.* ఖండితము, ఖండీపు.

To Exaggerate, egz-aġ'ġē-rāte, *v. a.* పెంచిచెప్పుట. విస్తరించుట, వొకటిని పదింతలుగా చెప్పుట. ఉల్లే ఖించి చెప్పుట. they *d his faults యింతతప్పును అంతతప్పుగా చెప్పినారు. గోరంతను కొండంతగా పెంచి చెప్పినారు.

Exaggerated, *adj.* పెంచిచెప్పిన. వొకటిని పదింతలుగా విస్తరించి చెప్పిన. the story was greatly * ఆ కథను మహా పెంచి చెప్పినారు. this is an * description యిది గోరంతను కొండంతగా పెంచి చెప్పి వున్నది.

Exaggeration, egz-aj-jĕ-rā'shon, *n. s.* పెంచి చెప్పడము. కొంచెమును గొప్పగా విస్తరించి చెప్పడము. this is a mere * యిది పూరక గోరంతను కొండంతగా పెంచి చెప్పినదేగాని వేరే లేదు. poetical * ఉత్ప్రేక్ష.

To Exalt, egz-âlt', *v. a.* to raise on high పైకి యెత్తుట, గొప్పచేసుట, పొడిగించుట. this *s his merit యిందుచేత వాని యోగ్యత మరిన్ని అతిశయిస్తున్నది. they *ed him as a God దేవున్నిగా విచారించినారు. they *ed him upon their shoulders వాణ్ని భుజము మీద యెత్తుకొన్నారు. or to praise స్తుతించుట, స్తోత్రము చేసుట.

Exaltation, egz-âl-tā'shon, *n. s.* ఔన్నత్యము, ఘనత, గొప్పతనము. అభివృద్ధి శ్రేయస్సు. on account of their * their enemies were silent వాండ్లు తలయెత్తి వుండినందున వాండ్ల శత్రువులు నోరుమూసుకొని వుండినారు.

Exalted, *adj.* ఘనమైన. అతిఘనమైన. మహత్తైన. an * expression in poetry ఉత్ప్రేక్ష, ఉల్లేఖన.

Examination, egz-am-i-nā'shon, *n. s.* పరీక్ష, పరిశోధన, విచారణ విమర్శ. this book will stand * యీ గ్రంథము పరీక్షకు నిలుచును. his story will not bear * వాని మాట విచారణకు నిలవదు. cross * అడ్డమాటలువేసి అడగడము. * of coin నాణెము చూడడము.

To Examine, egz-am'ine. *v. a.* పరీక్షించుట, పరిశోధించుట, విమర్శించుట, విచారించుట.

Examiner, *n. s.* పరీక్షచేసేవాడు, విచారించేవాడు.

Example, egz-âm'ple, *n. s.* దృష్టాంతము, నిదర్శనము, ఉదాహరణ. Can you give an * of this? దీనికి వొక వుదాహరణ చెప్పగలవా. they follow his * వాణ్ని చూచి వాడివలెనే నడుచుకొంటూవున్నారు. they made him an * అందరికి బుద్ధివచ్చేటట్టు వాణ్ని శిక్షించినారు. she is an * to all around her దానివలె వుండవద్దాయని అందరిచేత అనిపించుకొన్నది. Why do not you set the child a good *? నీవు చక్కగా నడిచి ఆ ప్రకారము ఆ బిడ్డ చక్కగా నడుచుకొనేటట్టు యేల చేయవు. they will behave well if you set them the * నీవు చక్కగా నడుచుకొంటే నిన్ను చూచి వాండ్లున్ను చక్కగా నడుచుకొందురు. If you want them to be industrious set them the * వాండ్లు శ్రద్ధగల వారుగా వుండవలెనంటైతే నీవు శ్రద్ధగలవాడవుగా వుండి నిన్ను చూచి వాండ్లు నేర్చుకోని. he set them a bad * and they became thieves అతని దుర్నడతను చూచి వీండ్లున్ను దొంగలైనారు. he set his son a bad * తాను దుర్మార్గముగా నడిచి తన దుర్గుణములున్ను కొడుక్కున్ను పట్టుపడేటట్టు చేసినాడు. for * దృష్టాంతమేమంటే. ఉదాహరణమేమంటే. In James V. 10 దృష్టాంతం. A†. in Matt. I. 19 కలంకం ప్రకాశయితుం అనిచ్ఛక A†. దాన్ని అవమానపరచేయ మనసులేనివాడై G†.

To Exasperate, egz-as'pe-rāte. *v. a.* ఆగ్రహము పుట్టేటట్టుచేసుట. కోపము వచ్చేటట్టు చేసుట, రేచుట. do not * him వానికి కోపము వచ్చేటట్టు చేయవద్దు. వాణ్ని రేచవద్దు.

Exasperated, *adj.* ఆగ్రహపడ్డ. రేగిన. the fever is * by this medicine యీ మందుచేత ఆ జ్వరము హెచ్చిపోయినది. he was * at this language యీ మాటమీద రేగినాడు.

Exasperation, egz-as-pe-rā'shon. *n. s.* ఉద్రేకము, ఆగ్రహము, కోపము. After much * she struck him దానికి పూర్తిగా కోపము పొడిగేటట్టు వేసి సందున వాణ్ని దెబ్బకొట్టినది. the * of fever జ్వరవేగము, జ్వర ముమ్మరము.

To Excavate, ex-cā'vāte, *or* ex'ca-vāte *v. a.* తొలుచుట, పల్లముగా తొలుచుట, తవ్వుట. he *d the stone and made a cup ఆ రాతిని తొలిచి మరిగ చేసినాడు. they *d the hill కొండలో బిలము చేసినాడు. they *d a path in the rock కొండలో తవ్వి మార్గము చేసినారు. the white ants *d the tree చెదుళ్ళు ఆ చెట్టులోపల తొర్ర చేసినవి.

Excavation, ex-cā-vā'shon, *n. s.* తొర్ర. బొంద. తొక్కు. గుంట. గొయ్యి. బిలము. సొరంగము.

Excavator, *n. s* (this is a bad word) వుప్పరవాడు. కామాటి, కూలివాడు.

To Exceed, ex-sēēd', *v. a.* మించుట, అతిక్రమించుట, అధికరించుట. మీరుట. his army *s ours మన దండుకంటే వాడిది అధికముగా వున్నది.

To Exceed, ex-sēēd', *v. n.* అతిశయమౌట, మీరుట. do not * అతి కారాదు we should never * మన

ము అతిక్రమించరాదు, యిది ముఖ్యముగా వాక్యమును గురించిన మాట.

Exceeding, ex-cēēd'ing, *adj.* అతిశయమైన, మీరిన, మించిన.

Exceedingly, ex-cēēd'ing-ly, *adv.* అతిశయముగా, మహా, మిక్కిలి, శానా.

To Excel, ex-cel', *v. a.* అతిశయించుట, అధికరించుట, మించుట. he *led them in learning చదువులో వాండ్లను మించినాడు. the mango *s other fruits కడమ పండ్లకన్నా మామిడిపండు శ్రేష్ఠము.

Excellence, ex'cel-lence, *n. s.* eminence, dignity శ్రేష్ఠత, ఉత్తమత, ఔత్కృష్ట్యము, శ్లాఘ్యత. from the * of this cloth యీ బట్ట నాణ్యమైనది గనక. from the * of his behaviour వాడివుత్తమమైన నడకచేత, వాడి నడక మంచిది గనక. comparative * తారతమ్యము. by its comparative * కడమ వాటికంటే యిది యోగ్యమైనందున.

Excellency, ex'cel-lenc-y, *n. s.* శ్రేష్ఠత. a title of honour ఘనము పొందిన,యిది ముఖ్యముగా గొప్ప దండు దొరలవట్టము. His * the Commander-in -Chief ఘనము పొందిన సర్వ సేనాధిపతిగారు. St. Luke and St. Paul when addressing people of rank use the word *Gratistos*: which as nearly as possible answers to the title of "Your *" ఘనత q. v. In Luke I 3. మహామహిమ. ఘనము పొందిన G†. and also Acts XXIII. 26. మహామహిమ శ్రీయుక్త A†.

Excellent, ex'cel-lent, *adj.* శ్రేష్ఠమైన, ఉత్తమమైన, దివ్యమైన ఘనమైన, దొడ్డ, మంచి. Most * అతి ఘనమైన.

Excellent, ex'cel-lent, *interj.* భళా, మజ్ఝా, మంచిది.

Excellently, ex'cel-lent-ly, *adv.* ఘనముగా, దివ్యముగా.

Except, ex-cept'. Excepted Excepting, *adv.* వినాగాక, తప్ప. * this యిదివినా. he will not read it * at home యింట్లోగాక చాన్ని చదవడు.

To Except, ex-cept', *v. a.* విడిచిపెట్టుట, వినాయించుట, తప్పనిచ్చుట.

Excepted or Excepting, *adj.* See Except, *adv.*

Exception, ex-cep'shon, *n. s.* అపవాదము, ఆక్షేపము, నిషేధము, బాధకము, వ్యతిరేకము. Is there any * to this rule? యీ సూత్రమునకు యేదైనా అపవాదము కద్దా. they made no *s to his conduct వాడు చేసినపనిని వాండ్లు ఆక్షేపించలేదు. with the * of these books యీ పుస్తకములను వినాయించి. he sold them all without * మినహా లేకుండా అంతా అమ్మివేసినాడు. all of them without * came ఒకరుతప్పక అందరున్ను వచ్చినారు.

Exceptionable, ex-cep'shon-able, *adj.* వర్జనీయమైన, అగ్రాహ్యమైన, దూష్యమైన, కాని, కూడని. his conduct is very * వాడినడత యెంతమాత్రము మంచిది కాదు.

Excess, ex-cess', *n. s.* అతి, అధికము, యెక్కువ, దురాగ్రహము. * of rain అతివృష్టి. * of anger అతికోపము, కోపోద్రేకము. * of lust కామోద్రేకము. they are much given to * వాండ్లు దుర్వృత్తులు, దుష్టులు. these detestable *es యీ దురాగతములు. he avoided all *es వాడు దుర్నీతులన్నిటిని మానుకొన్నాడు. In Matt. XXIII. 25. దౌరాత్మ్యం. A†. In. Ephes. V. 18. దుష్టత. A†.

Excessive, ex-cess'ive, *adj.* అతి, అతిశయమైన, అధికమైన, నిండా, బహు. * thirst అతిదాహము. * anger అతికోపము.

Excessively, ex-cess'ive-ly, *adv.* మిక్కిలి, మహా, బహు, మిగుల.

To Exchange, ex-chānge', *v. a.* మార్చుట పరివర్తన చేసుట, వినిమయము చేసుకొనుట. they *d garlands మాలికా వినిమయము చేసుకొన్నారు. he *d houses with me వాడు నేను యిండ్లను మార్చుకొన్నాము. when they *d looks of anger ఒకరి నొకరు కోపముగా చూచినప్పుడు.

Exchange, ex-chānge', *n. s.* మార్పు, మారకము, పరివర్తనము, వినిమయము. If we take gold we lose in the * మోహరీలు పుచ్చుకొంటిమా వట్టము యివ్వవలసివస్తున్నది. he took a horse in * వాడు బదులుకు గుర్రమును తీసుకొన్నాడు. loss or gain on * వాటిడి, ఈడ. a place where merchants meet వర్తకులు కూడి మాట్లాడుకొనే చావడి. a bill of * హుండీ.

Exchequer, ex-chek'ĕr, *n. s.* బొక్కసము, రాజకోశగృహము. an * bill కుంఫిణీ పత్రమువంటిది ఒక కాగితము.

To Exchequer, ex-chek'ĕr. *v. a.* to seize జప్తిచేసుట.

Exchequered, *adj.* seized జప్తిచేసిన.

Excisable, *adj.* అధికతీర్వ వేయబడేదైన, అనగా అబిని,

సారాయి, భంగి మొదలైన సరుకులమీద అధికశిస్త వేయబడేదైన అని అర్థము. opium is *, but rice is not అఫీని అధికశిస్తవేయబడే సరుకు, బియ్యము శిస్త సరుకు కాదు.

Excise, ex-*cīse'*, *n. s.* అధికశిస్త, బజుపైనశిస్త, సుంకము, శిస్త, పన్ను.

To Excise, ex-*cīse'*, *v. a.* అధిక శిస్తవేసుట, దొంగ సరుకులను యేలమువేసి నగరకలుపుకొనుట, దండన పట్టుట, they *d him వాడి ఆస్తిని నగరకలుపుకొన్నారు.

Excised, *adj.* జప్తిచేయబడ్డ, నగరకలుపుకోబడ్డ. * goods నగర కలుపుకోబడ్డ సరుకులు. the land was * ఆ మాన్యమును నగర కలుపుకొన్నారు.

Exciseman, ex-*cīse'*man, *n. s.* సుంకరి, సుంకము, పైగస్తుబంట్రోతు, దొంగ సరుకులను పట్టి జప్తిచేసుకొనేవాడు.

Excision, ex-*cizh'*on, *n. s.* నిర్మూలముచేయడము, కోసివేయడము, ఛేదనము, నాశనము, ధ్వంసము. After the * of the ball కోసి గుండును యెత్తిన తరువాత.

Excitability, *n. s.* capability of being excited స్పర్శగ్రాహకత్వము, అనగా తాకితే తెలియడము, రేగేగుణము, రవంతలో రేగిరవంతలో అణిగేగుణము. from the * of a child's temper it laughs or weeps at a trifle బిడ్డలది రవంతలో రేగి రవంతలో అణిగే గుణము గనక రవంతలో నవ్వుతారు, రవంతలో యేడుస్తారు. from the * of the eye కంటికి రవంత హెచ్చునున్ను తగ్గునున్నుకూడదు గనక, కన్ను అపాయస్థలము గనక. there is no * in horn or hair కొమ్ములోనే గాని వెంట్రుకలోనే గాని స్పర్శగ్రాహకత్వము లేదు, తాకితే తెలియడము లేదు.

Excitable, *adj.* easy to be excited రవంతలో రేగే. the young are easily * పిల్లకాయలు రవంతలో యేడుస్తారు, రవంతలో నవ్వుతారు. In this fever the skin is very * యీ జ్వరములో వొంటిమీద చెయ్యి తగిలితే వుండుగా వుంటున్నది.

Excitation, ex-ci-*tā'*shon, *n. s.* రేచడము, రేగడము, ప్రేరేపించడము, ప్రేరేపణ. she was in a state of great * about this అది యిందును గురించి నిండా అల్లాడుతూ వుండినది. See Excitement.

To Excite, ex-*cīte'*, *v. a.* ప్రేరేపణచేసుట, రేచుట, పురికొలుపుట, పుల్లలుబెట్టుట. to * desire ఆశ్కర పుట్టించుట. Bathing *s appetite స్నానము ఆకలిని కలగచేస్తున్నది. to * hopes ఆశను కలగచేసుట. these words *d remorse in his mind వాడు యీ మాటలచేత నిండా పశ్చాత్తాపపడ్డాడు. these words *d them to the combat యీ మాటలు వాండ్లను యుద్ధమునకు బయలుదేరేటట్టు చేసినది.

Excited, *adj.* ప్రేరేపించబడ్డ, పురికొలుపబడ్డ, రేచిన. * with rage కోపోద్రేకముగల, విరవిరలాడే. My curiosity was * at this అందుమీదట అది యేమి లేకో విచారించవలెనని నాకు బుద్ధిపుట్టినది.

Excitement, ex-*cīte'*ment, *n. s.* (the motive by which one is stirred up) ప్రేరేపణము, ఉద్రేకము perturbation అతిశయము వికల, తత్తరపాటు. the village was in a state of great * regarding this యిందును గురించి వూరంతా తహతహలాడుతూ వుండినది from the * of the passions we suffer misery కామోద్రేకముచేత అపదను అనుభవిస్తున్నాము. the death of the king caused no * రాజు చచ్చినది నాకు అతిశయముగా వుండలేదు. this was an * to writing the dictionary ఆ నిఘంటువును వ్రాయడమునకు యిది నాకు ప్రేరేపకముగా వుండెను.

Exciting, *adj.* ప్రేరేపక మైన రేచే. Novels are very * శృంగార గ్రంథములు మోహము కలగచేసేవి. an * book మోహమోద్రేకమైన పుస్తకము.

To Exclaim, ex-*clām'*, *v. a.* మొరపెట్టుట, కూసుట, అరచుట గోలగా అనుట 'Now we shall see him' they *ed యిదుగో వాడి సాన్నిధ్యము కాలో తిన్నవని అన్నారు. Alas! she *ed అయ్యో అని అరిచింది, అయ్యో అన్నది.

Exclamation, ex-cla-*mā'*shon, *n. s* మొర, కూత, అరుపు, కేక. he uttered many * నిండా అరిచి నాడు, కేకలు వేసినాడు.

To Exclude, ex-*clūde'*, *v. a.* బహిష్కరించుట, వెలివేసుట, కోసివేసుట చేరకుండాచేసుట. they *d him from the caste వాడ్ని కులములో వెలివేసినారు. they *d me from the house నన్ను ఆ యింట్లోకి రానిచ్చలేదు. her marriage *s her from inheriting her father's estate పెండ్లికావడముతో తండ్రి ఆస్తికి దానికి బాధ్యత లేకపోయినది. he *s me from his confidence వాడు నాకు మర్మమును యివ్వలేదు.

Excluded, *adj.* బహిష్కరించిన, వెలివేసిన. * from

their society వాండ్లతో చేరని.

Exclusion, ex-clū'zhon, *n. s.* బహిష్కారము, వెలి. విశాగా. all Hindus, to the * of parias, are admitted at Tirupatty మాలవాండ్లు తప్ప కడమ అందరు తిరుపతికి పోవచ్చును.

Exclusive, ex-clū'sive, *adj.* కేవల, మిగుల, వ్యతిరిక్త. they have an * right to the property యీ సొత్తుకు కేవలము వాండ్లకే బాధ్యతగాని మరియొకరికి నిమిత్తము లేదు. his conduct shews an * preference to the English వాడు కేవలము యింగ్లీషు వాండ్ల పక్షముగా నడుచుకొంటాడు. the Bramins are very * బ్రాహ్మణులు యితర జాతులతో యెంత మాత్రమున్ను సంబంధపడక తాము ప్రత్యేకముగా వుంటారు. his family is very * వాండ్లు పరులతో కలిసేవాండ్లు కారు. * of rice they eat nothing వాండ్లు బియ్యము కాక మరేమి తినరు. * of the fees the salary is small రుసుములను విడిచి పెట్టే సంబళము స్వల్పమే.

Exclusively, ex-clū'sive-ly, *adv.* కేవలము, మాత్రమే. the money that was * devoted to this one purpose ... I called them * వారిని ... పిలిచినాను. వారిని మాత్రమే పిలిచినాను.

To Excogitate, ex-cŏg'i-tāte, *v. a.* యోచించుట, యోచించి కల్పించుట.

Excogitation, *n. s.* యోచన, యోచించి కల్పించడము.

To Excommunicate, ex-com-mū'ni-cāte, *v. a.* బహిష్కారము చేసుట, వెలివేసుట, మతభ్రష్టునిగా చేసుట, వెళ్లగొట్టుట.

Excommunicated, *adj.* బహిష్కారము చేయబడ్డ, వెలి వేయబడ్డ.

Excommunication, ex-com-mū-ni-cā'shon, *n. s.* బహిష్కారము, వెలి, పరిత్యాగము. letters of * వెలిజాబులు.

To Excoriate, ex-cō'ri-āte, *v. a.* తోలు ఊడగొట్టుట. the boiling water *d his leg వేడినీళ్ళచేత వాడికాలితోలు ఊడిపోయినది. in the fall his arm was *d పడడములో వాడి చెయ్యితోలు ఊడిపోయినది.

Excoriated, *adj.* ఊడిపోయిన, తోలుఊడిన, కొట్టుకొనిపోయిన. an * spot తోలుకొట్టుకొని పోయిన చోటు.

Excoriation, ex-cō-ri-ā'shon, *n. s.* తోలుఊడిపోవడము. the hot water made an * on his arm వేడినీళ్ళచేత వాడి చెయ్యితోలు ఊడిపోయినది. they applied oil to cure the * తోలు ఊడిపోయిన చోట నూనెపట్టించినారు.

Excrement, ex'cré-ment, *n. s.* or **Excrements,** (this is generally used in the plural) మలము, పురీషము. the Musulmans consider silk as the * of a worm పట్టు వక పురుగు మలమని తురకలంటారు.

Excremental, ex-cré-ment'al, *adj.* మల సంబంధమైన.

Excrementitious, *adj* మలమయమైన. * matter మలము.

Excrescence, ex-cres'cence, *n. s.* on the body కణితి, గ్రంథి, బుడిపి. కాయ. * on the trunks of trees చెట్టుమీది ముడి.

Excretion, ex-crē'shon, *n. s.* ఉడిసము. of trees బంక. of the body పుసి, గుబిమి, ఉనిక మొదలైనవి. o insects జూజ, పట్టునూలు మొదలైనవి.

Excretory, *adj.* విసర్జించే. బయిటికి తోసే. బయిటికి వచ్చే. the * ducts in the skin రోమకూపములు.

To Excruciate, ex-crū'shi-āte, *v. a.* వేధించుట, బాధించుట. యాతనపరచుట, ఉపద్రవము చేసుట, హింసించుట.

Excruciating, ex-crū'shi-āt-ing, *adj.* వేధించే. బాధించే. ఉపద్రవముచేసే. యాతనపరచే. * pain తాళకూడనినొప్పి. an * head-ache వెర్రి తల నొప్పి.

To Exculpate, ex-cul'pāte. *v. a.* తప్పులేదని అగుపరచుట. he tried to * himself తనమీద తప్పు లేదని అగుపరచడమునకై యత్నపడ్డాడు. this letter *s you యీ జాబువల్ల నీమీద తప్పులేదని యేర్పడుతున్నది.

Exculpatory, *adj.* తప్పు లేదని అగుపరచే, నిరపరాధిని గా చేసే. this letter is * యీ జాబు తప్పులేదని అగుపరుస్తున్నది.

Excursion, ex-cur'shon, *n. s.* విహారము. we took an * as far as Pulicat ప్రళయకావేరిదాక విహారముగా పోయినాము.

Excursive, ex-cur'sive, *adj.* విహరించే.

Excursively, *adv.* in a wandering unsettled manner ఛిన్నాభిన్నముగా.

Excusable, ex-cūs'a-ble, *adj.* మన్నించవలసిన, క్షమించదగిన.

To Excuse, ex-cūse', *v. a.* మన్నించుట, క్షమించుట. he tried to * himself తనమీద తప్పులేదని తప్పించుకోను ప్రయత్నపడ్డాడు. he *d me from the bargain వొడంబడిక ప్రకారము నేను నడుచుకోవలసినది లేదని విడిచిపెట్టినాడు. I *d him payment వాడిదగ్గెర రూకలు పుచ్చుకోకుండా విడిచిపెట్టినాను. he asked me to dinner but I *d myself అతడు భోజనమునకు రమ్మన్నాడు అయితే నేను రావడము లేదని మనవి చేసుకొన్నాను. Pray * me from coming to day నేను నేడు రాకుండా వుండేటట్టు దయచేయవలసినది. * me you told me yourself నాతో చెప్పినావుసుమీ, యిది గద్దించే మాట. you must * me I will not pay the money నేను ఆ రూకలను లొత్తిగా యిచ్చేదిలేదు సుమీ. * me this is false ఛీ యిది అబద్ధము.

Excuse, ex-cūse', *n. s.* సాకు, నెపము, మిష, అనుపపత్తి, పరిహారము సమాధానము.

Excuseless, ex-cūse'less, *adj.* మన్నించకూడని, క్షమించరాని.

Execrable, ex'ē-crable, *adj.* అతిపాపిష్ఠి, అతిదుష్ట.

Execrably, ex'ē-crab-ly, *adv.* అతిపాపిష్ఠితనముగా.

To Execrate, ex'ē-crāte', *v. a.* శపించుట, తిట్టుట.

Execration, ex-ē-crā'shon, *n. s.* శాపము, తిట్టు.

To Execute, ex'ē-cūte, *v. a.* జరిగించుట, జరుపుట, నెరవేర్చుట, చేసుట. he *d a bond పత్రమును వ్రాసి యిచ్చినాడు. he *d his trust very well తనకు పెట్టినపని బాగా జరిగించినాడు they *d a dance వాండ్లు నటించినారు, తాండవ మాడినారు. he *d a picture పటమును వ్రాసినాడు. they *d the thief ఆ దొంగను వురి దీసినారు.

Executed, *adj.* జరిగిన, నెరవేరిన, చేసిన. a bond * to me నాకు వ్రాసియిచ్చిన పత్రము. the thief who was * వురిదీయబడ్డ దొంగ. a picture * by him వాడు వ్రాసిన పటము.

Execution, ex-ē-cū'shon, *n. s.* జరిగించడము, నెరవేర్చడము, చేయడము, క్రియలోకి తేవడము. after the * of the bond పత్రము పుట్టినతరువాత. he ordered the thief to be flogged and was present at the * ఆదొంగను కొట్టేటట్టు వుత్తరవు యిచ్చి దగ్గెరవుండి కొట్టించినాడు. the * of this picture is good యీ పటముయొక్క తీర్పు బాగా వున్నది. the idea of this picture is good but the * is very poor యీ పటమును వ్రాయడమునకు చేసిన సంకల్పము బాగానే వున్నది గాని వ్రాసి తీరడములో నిండా జబ్బైపోయినది. to carry into * జరిగించడము. he put the law into * చట్టప్రకారము జరిగించినాడు. they put an * into his house అప్పును గురించి వాడి సామానులను అమ్మించినారు, ఫలానితేదీ అని విధించి చెప్పక వూరక Execution అని మాత్రము అంటే ప్రాణము తీసుట అని అర్థమౌతున్నది. అనగా I was present at the * వురిదీసినప్పుడుగాని గుండున కాల్చినప్పుడుగాని దగ్గెర వుంటినని అర్థము.

Excutioner, ex-ē-cū'shon-ĕr, *n. s.* వురిదీసే బంట్రోతు, కొట్టేబంట్రోతు.

Executive, egz-ec'ū-tive, *adj.* జరిగించే అధికారము గల, నెరవేర్చే అధికారముగల. the Judge gives the order and the Sheriff has the * power న్యాయాధిపతి వుత్తరవు చేస్తాడు ఆ వుత్తరవును నెరవేర్చే అధికారము షెరీఫుకు వున్నది.

Executive, egz-ec'ū-tive, *n. s.* తీర్పుప్రకారము జరిగించేవాండ్లు, వుత్తరవును నెరవేర్చేవాండ్లు.

Executor, egz-ec'ū-tor, *n. s.* నెరవేర్చేవాడు జరిగించేవాడు, ఉయిలు ప్రకారము జరిగించే అధికారముగలవాడు. the phrase used by Ram Mohun Rao నియోగ్యుడు. but the ancient phrase is కార్యకర్త.

Executrix, egz-ec'ū-trix, *n. s.* ఉయిలు ప్రకారము జరిగించే అధికారముగల స్త్రీ.

Exegesis, ex-ē-ḡē'sis, *n. s.* the interpretation of the scriptures వివరణము, వ్యాఖ్యానము, వృత్తి, భాష్యము.

Exegetical, ex-ē-ḡet'i-cal, *adj.* or practical (Arnold's Life, I. 188.) వివరమైన, స్పష్టమైన.

Exemplar, egz-em'plar, *n.s.* మాదిరి, దృష్టాంతము, నిదర్శనము, ఉదాహరణము.

Exemplarily, *adv.* ఉత్తమముగా, శ్రేష్ఠముగా.

Exemplary, egz'em-plar-y, *adj.* ఉత్తమమైన, శ్రేష్ఠమైన, మెచ్చతగిన యోగ్యమైన. his conduct is very * వాడి నడకనిండా వుత్తమమైనదిగా వున్నది.

Exemplification, egz'em-pli-fi-cā'shon, *n. s.* దృష్టాంతము, నిదర్శనము, ఉదాహరణము. this is an * of it దానికి యిది వుదాహరణము.

Exemplified, *adj.* దృష్టాంతమైన, నిదర్శనమైన, ఉదా

హారణ అయిన the rule is * in this verse ఆ సూత్రమునకు యీ పద్యము వుదాహారణ అయినది. Paternal affection is * in the behaviour of a bird to its young పుత్రవాత్సల్యానకు పక్షియొక్క నడత నిదర్శనముగా వున్నది.

To Exemplify, egz-em'pli-fy̆, *v.a.* దృష్టాంతమువల్ల అగుపరచుట ఉదాహారణమిచ్చుట. this phrase exemplifies the rule యీవాక్యము ఆ సూత్రమునకు వుదాహారణమౌతున్నది. what you now suffer *ies the truth of what he said నీవు పడేది వాడు చెప్పిన దానికి అనుభవముగా వున్నది.

To Exempt, egz-emt', *v. a.* వినాయించుట. this *ed him from punishment యీ హేతువచేత వానికి శిక్షతప్పినది. they *ed him వాణ్ని వినాయించినారు. as he was the king's son they *ed him from examination అతడు రాజకొమారుడైనందున కడమవాండ్లను పరిక్షించి యితణ్ని పరిక్షించక విడిచిపెట్టినారు.

Exempt, egz-emt', Exempted, *adj.* వినాయించిన, వినాయించబడ్డ, లేని a life * from care చాల్యను లము లేని బ్రతుకు. * from death చావులేని, అమృతమైన. this is an *ed case యిది వినాయించబడ్డ ప్రసంగము. land *ed from tax మాన్యము, యినాము. the Brahmins are *ed from paying this fee బ్రాహ్మణులకు యీపన్ను మన్నించబడ్డది. they were *ed from mortality వాండ్లు మృతులైరి. he is *ed from these inconveniencies వానికి యీ పీకులాటలు లేవు.

Exempt, egz-emt', *n. s.* అధికారి, యిది పోలీసువారి బంట్రోతుకు వుండే పేరు.

Exemption, egz-em'shon, *n. s.* మన్నింపు, పరిహారము. he claimed * on the ground of being a monk సన్యాసి అయినందున మాపు వేయవలెనన్నాడు. he pleaded * from the tax on the ground of his being a priest గురువనే న్యాయమునుపట్టి తాను పన్నుయివ్వవలసినది లేదని వాదించినాడు.

Exequies, ex'é-quĭz, *n. s.* ఉత్తరక్రియలు, అపరక్రియలు, శ్రాద్ధాదిక్రియలు, దినాలు.

Exercise, ex'er-cĭze, *n. s.* (learning) అభ్యాసము, సాధకము. (walking &c.) గాలి సవారి పోవడము. by the * of reason వివేకమును వినియోగపరచుటచేత. bodily * తిరగడము, సంచారము. mental * మననము, చింతన. equestrian * గుర్రపుసవారి పోవడము. religious *s ధ్యానములు, ప్రార్థనలు మొదలైనవి. military *s కవాతు. a school boy's * or essay చిన్నవాండ్లకు రచనాశక్తి కలగడమునకై చేసే యత్నము. manly *s సాము, గరిడి మొదలైనవి. sword * కత్తిసాము, ఖడ్గాభ్యాసము. to take * సాధకము చేసుట. the convalescent took gentle * రోగము విడిచి వొళ్ళు చేరకుండా వుండేవాడు లేచి తిరుగుతాడు. children must take* బిడ్డలు యిట్లా అట్లా తిరగవలసినది. you will be ill if you take no * లేచి తిరగక వడ్డవడగాపుంటే నీ వొళ్లుకుదరదు.

To Exercise, ex'er-cĭze, *v. a.* to employ ఉపయోగపరచుట, వినియోగపరచుట. అభ్యాసముచేయించుట, అభ్యసింపచేసుట, సాధకముచేయించుట, పనుపరచుట, అలవరచుట. the Governor *d his discretion in this యిందున గురించి గవనరు తనకు వుండే స్వతంత్రమును వుపయోగపరచినాడు, అనగా యిందులో గవనరు స్వతంత్రించినాడని యర్థము. he *d the boy in figures పిల్లకాయకు లెక్కలో వాడిక చేసినాడు. he *d the horse ఆ గుర్రమును తిప్పినాడు. this *d his patience greatly యిందుచేత వాడు చాలా ఆయాసపడ్డాడు, విసికినాడు. his wife's misconduct *d (or tried) his patience greatly వాడి పెండ్లాము యొక్క దుర్నడతచేత వాడికి చాలా ఆయాసము వచ్చినది. వాడికి ప్రాణము విసికినది. he *d patience సహానము పెట్టినాడు. he *d himself in walking on the parapet పయిగోడమీదగా నడిచేటట్టుగా సాధకము చేసినాడు. he *d his authority వాడి అధికారమును చెల్లించినాడు. he *d the boys in Sanscrit ఆ పిల్లకాయలకు సంస్కృతము చెప్పినాడు. you should * your reason in this యిందులో నీ వివేకమును వుపయోగపరచవలెను, వినియోగపరచవలెను. he *d the horse in leaping ఆ గుర్రములకు దాటేటట్టు అలవాటుచేసినాడు. the priests do not now * this power గురువులు యిప్పట్లో యీ అధికారమును చెల్లించడము లేదు.

Exercised, *adj.* అభ్యాసమైన, అభ్యసించిన, అలవాటుపడ్డ, వాడికైన, పనుబడ్డ. he is well * in this యిందులో బాగా అలవాటుపడివున్నాడు. she is well * in dancing అది ఆటలో బాగా తిరినది.

To Exert, egz-ert', *v. a.* ఉపయోగపరచుట, వినియోగపరచుట, ప్రయత్నముచేసుట. he *ed his

authority to save me. నన్ను సంరక్షణచేసేటందుకు వాడి అధికారమును వుపయోగపరచినాడు. he *ed all his strength in doing this యిది చేయడములో వాడి యావచ్ఛక్తినిన్ని చూపినాడు. when you are ill you should not * yourself అశక్తుడవై వుండేటప్పుడు నీవు నిండా శ్రమపడవద్దు. he *ed himself to please me నన్ను సంతోషపెట్టడమునకు చాలా ప్రయాసపడినాడు. when *ed himself he could do twice as much నిండు ప్రయాసపడితే రెండింతలుగా చేయగలడు.

Exerted, *adj.* ఉపయోగపరచిన, వినియోగపరచిన, ప్రయత్నపడ్డ. his power was * to save me నన్ను కాపాడడమునకు వాడిశక్తి వుపయోగపరచబడ్డది.

Exertion, egz-er'shon, *n. s.* యత్నము, ప్రయత్నము, పాటు, పరిశ్రమ.

To Exfoliate, exfōl'yāte, *v. n.* యెముకలోనుంచి పెళ్ళుగా వూడివచ్చుట, యెముక చచ్చి పెట్లుట, పేడుగా లేచివచ్చుట.

Exfoliation, *n. s.* యెముక చచ్చి చెక్కగా వూడిరావడము.

Exhalation, ex-ha-lā'shon, *n. s.* ఆవిరి, వాసము.

To Exhale, egz-hāle', *v. a.* బయటవిసురుట, బయటవిడుచుట. the rose *s a sweet scent రోజా పుష్పము మంచి వాసనకొట్టుతున్నది. the tank *s a cloud of mist ఆ గుంటలోనుంచి పొగమంచు లేస్తున్నది.

Exhaled, *adj.* బయట విసరిన, బయట విడిచిన. the scent * by the rose రోజా పుష్పము కొట్టేవాసన.

To Exhaust, egz-hâst', *v. a.* ప్రయాసపెట్టుట, పోగొట్టుట, శోషింపచేసుట. క్షీణింపచేసుట, తరగ్గొట్టుట. he *ed the treasury బొక్కసమును గుల్లచేసినాడు. these troubles *ed his strength యిందుచేత వాడి బలము కుంగిపోయినది. this behaviour at last *ed my patience యీ నడకచేత తుదకు నా సహనము పోయినది, ప్రాణము విసికినది. he *ed the air from the bottle ఆ బుడ్డిలో గాలి లేకుండా చేసినాడు. this *ed his spirits యిందుచేత వాడి ధైర్యము పోయినది. annual cultivation *s the land యేటా సాగుబడికావడముచేత ఆనేల సత్తువపోయినది. this burning wind *s the spirits యీ వడగాడ్పు కళలను పీలుస్తున్నది, శోషింపచేస్తున్నది. the long walk *ed me very much బహుదూరము నడవడముచేత నిండా అలిసినాను. do not * yourself శ్రమపడవద్దు.

Exhausted, *adj.* ప్రయాసమైన, అయిపోయిన, శోషించిన, క్షీణించిన, తరిగిన. his strength was * by the long walk బహుదూరము నడుచుటచేత వాడి బలము వుడిగినది, అలిసినాడు. I am quite * నాకు ప్రాణము విసికినది, మహా అలిసినాను. * by the heat యెండగొట్టుపడ్డ, బడలిన. his patience was quite * వాడి సహనము బొత్తిగాపోయినది. the ammunition is * మందుగుండు అయిపోయినది.

Exhausting, *adj.* పోగొట్టే, శోషింపచేసే, క్షీణింపచేసే, తరగగొట్టే. the * heat పీల్చివేసే యెండ. an * task ప్రాణమును విసికించేపని, అతికష్టమైనపని.

Exhaustion, *n. s.* శోషణము, క్షయము, తరగడము, అలుపు. on account of the * of the treasury ఆ బొక్కసము వ్యత్తదై పోయినందున. * of strength బలక్షయము. through * అలుపుచేత. after the * of the water నీళ్ళు తాపోయిన తరువాత.

Exhaustless, egz-hâst'less, *adj.* అక్షయమైన, క్షయించని, తరగని. * riches తరగని ధనము.

To Exhibit, egz'hib'it, *v. a.* చూపుట, అగుపరచుట, కనుపరచుట.

Exhibition, ex-hi-bish'on, *n. s.* చూపడము, అగుపరచడము, కనుపరచడము. after the * of this paper యీదస్తావేజును చూపిన తరువాత. or public show వేడుక, తమాషా. they made an * of the ape ఆ కోతిని వూళ్ళో అందరికిన్ని చూపించినారు. or money ఉపాదానము, శుల్కము.

To Exhilarate, egz-hil'a-rāte, *v. a.* ఉల్లాసపరచుట.

Exhilarated, *adj.* ఉల్లసించిన, ఆనందభరితుడైన. * with wine తాగిమత్తెక్కిన.

Exhilarating, *adj.* ఉల్లాసకరమైన, సంతోషకరమైన, ఆనందకరమైన. wine is * సారాయి మనసుకు వుల్లాసము చేసేటిది.

To Exhort, egz-hôrt', *v. a.* బుద్ధిచెప్పుట, బోధించుట. I *ed them to be friends మీరు అనుకూలముగా వుండండని బుద్ధి చెప్పినాను. I * you to obey him నా మాటవిని అతనికి అణిగి నడుచుకో.

Exhortation, ex-hor-tā'shon, *n. s.* బుద్ధి, బోధన. in answer to all his *s అతను చెప్పిన మాటలన్ని విని.

Exhortatory, *adj.* బుద్ధిచెప్పే, బోధించే, బోధనచేసే.

Exhumation, *n. s.* పాతిపెట్టినదాన్ని బయటికియెత్తడము. after the * of the body పాతిపెట్టిన శవాన్ని పెళ్ళగించి యెత్తిన తరువాత.

To Exhume, *v. a.* పాతిపెట్టినదాన్ని తొవ్వియెత్తుట.

Exiccated, *adj.* ఆరిపోయిన, యెండిపోయిన.

Exigence, ex'i-ġence, **Exigency,** ex'i-ġenc-y, *n. s.* అక్కర, అగత్యము అవసరము. according to the * of the statute ఆ చట్టములో విధించిన ప్రకారము.

Exile, ex'ïle, *n. s.* దేశములోనుంచి వెళ్ళగొట్టబడ్డవాడు. దేశభ్రష్టుడు. పరదేశి. దేశములోనుంచి వెళ్ళగొట్టబడడము. they were unfortunate *s వాండ్లు దేశములోనుంచి వెళ్ళగొట్టబడ్డ దిక్కుమాలినవాండ్లుగా వుండిరి. he was then living in * వాడు అప్పట్లో దేశభ్రష్టుడై వుండినాడు. here we live in splendid * ప్రస్తుతము యిక్కడ యింత బంధముగా వుండినా విదేశమందు వున్నాము.

To Exile, egz-ile', *v. a.* దేశములోనుంచి వెళ్ళగొట్టుట, వూరువెళ్ళగొట్టుట.

Exiled, *adj.* దేశములోనుంచి వెళ్ళగొట్టబడ్డ. దేశభ్రష్టుడైన, పరదేశియైన.

To Exist, egz-ist', *v. n.* వుండుట. కలిగివుండుట, జీవించుట. బ్రతుకుట. The Hindus say the devil does not * హిందువులు సైతాను నేది లేదంటారు. the book you want is not *ed నీవు కావలెననే పుస్తకము లోకములోనే లేదు.

Existence, egz-ist'ence, *n. s.* ఉనికి. స్థితి. వుండడము, విద్యమానము. in a philosophical sense తత్త్వము. I never saw him in the course of my * నా ఆయుస్సులో వాణ్ని చూడలేదు. The Hindus deny the * of the devil హిందువులు సైతాను అనేదే లేదంటారు. not one of them is now in * వాండ్లలో వొకడున్ను యిప్పుడు లేడు. అందరూ అంతా చచ్చినారు. he forgot that his father was in * యింకా వాడి అబ్బ బ్రతికివున్నాడనేదాన్ని మరిచినాడు. he is the greatest fool in * జగత్తులో వీడికంటే పిచ్చివాడు లేడు. they derive their * from weaving నేసుకొని బ్రతుకుతారు. non * శూన్యము, లేమి, అభావము. on the non * of the bond పత్రము అభావమైనందున, ఆ పత్రము లేకపోయినందున. * and non-* సదసద్భావము. self * సత్త్వము.

Existent, egz-ist'ent. *adj.* వుండే, కలిగివుండే, స్థితమైన, జీవించివుండే. the self * స్వయంభువు, బ్రహ్మము.

Existimation, *n. s.* opinion ఎన్నిక, భావము, అభిప్రాయము. in their * he is a scholar వాండ్ల అభిప్రాయ ప్రకారము వాడు పండితుడు.

Existing, *adj.* వుండే. విద్యమానమైన. that regulation was then still * అప్పట్లో ఆ చట్టము కలిగేవుండినది. the then * arrangements అప్పట్లో వుండిన యేర్పాట్లు. in * circumstances కార్యము వుండేరీతికి. non * లేని. లోకములో లేని. అభూతపూర్వమైన.

Exit, ex'it, *n. s.* లేచిపోవడము, వెళ్ళిపోవడము, బహిర్గమనము, ప్రస్థానము. * from life మరణము, చావు. he made his * లేచిపోయినాడు. on his * from office వుద్యోగము విడిచిపోయిన తరువాత. *Exit* (a phrase used in comedies) పాత్రనిర్గమనము. యిది మూలార్థము.

Exodus, ex'o-dus, *n. s.* (literally) దేశత్యాగము. యిది బైబిలు గ్రంథమందు రెండో కాండయొక్క పేరు.

Ex-officio, *adv.* ఉద్యోగతః. ఉద్యోగము చొప్పున.

To Exonerate, egz-on'er-āte, *v. a.* నివృత్తిచేసుట, నివారణముచేసుట. this *s you from paying the money యిందుచేత నీవు ఆ రూకలు చెల్లించవలసినది లేకపోతున్నది. her consent does not * you అది యొప్పుకొనినప్పటికిన్ని నీ యందు తప్పులేకపోలేదు. he *d himself వాడు నివృత్తిచేసుకొన్నాడు. he did this to * himself తన దోషమును కాపుకోవడమునకై దీన్ని చేసినాడు.

Exonerated, *adj.* నివృత్తిచేయబడ్డ, నివారితమైన. they were * from payment of the money వాండ్లు ఆ రూకలను చెల్లించవలసినది లేకపోయినది. If you compel me to release the prisoner I shall in that case stand * by the public నీవు చేసే నిర్బంధమునకై యీ నేను ఆ ఖైదీని విడుదల చేస్తే లోకములో ఆ యపవాదము నాకు వుండదు.

Exoneration, egz-on-er-ā'shon, *n. s.* నివృత్తి, నివారణము, విమోచనము.

Exonerable, *adj.* శాంతుడైన, దయాళువైన.

Exorbitance, egz-ôr'bi-tançe, **Exorbitancy,** *n. s.* అతిక్రమము, అన్యాయము, అమితము.

Exorbitant, egz-ôr'bi-tant, *adj.* అతిక్రమమైన.

అన్యాయమైన, అధికమైన.

Exorbitantly, *adv.* అమితముగా, అతిశయముగా.

To Exorcise, ex'or-cize, *v. a.* దయ్యములను తోలుట, ఉచ్చాటనచేసుట. to * a demon దయ్యమును తోలుట.

Exorciser, *n. s.* దయ్యమునుతోలే మంత్రగాడు.

Exorcism, *n. s.* దయ్యమునుతోలే మంత్రము, భూతోచ్చాటన మంత్రము.

Exorcist, ex'or-cist, *n. s.* దయ్యమును తోలే మంత్రగాడు.

Exordium, egz-ôr'di-um, *n. s.* గ్రంథారంభము, నాందిశ్లోకము.

Exoteric, *adj.* బాహాటమైన, ప్రసిద్ధమైన, సామాన్యమైన. See Esoteric.

Exotic, egz-ot'ic, *adj.* పరదేశ సంబంధమైన, అన్యదేశ సంబంధమైన, యిది కొన్ని చెట్లను, కొన్ని శబ్దములను గురించిన మాట. this word is an * యిది అన్యదేశ్య శబ్దము.

Exotic, egz-ot'ic, *n. s.* అన్యదేశపు చెట్టు, సీమ చెట్టు. the garden was filled with *s యీ తోటలో వుండేవన్నిన్ని అన్యదేశపు చెట్లు, సీమచెట్లు.

To Expand, ex-pănd', *v. a.* వికసింపచేసుట, విస్తరింపచేసుట, తెరచుట the bird *ed its wings ఆపక్షి రెక్కలను విచ్చినది. the flower *ed its petals పుష్పము వికసించినది. the peacock *ed its tail నెమలి పురి విచ్చినది. terror *ed her eyes భయపడి దాని కండ్లు గంపెడేసిచేసుకొన్నది.

To Expand, ex-pănd', *v. n.* వికసించుట, విస్తరించుట. the flower *ed పుష్పము వికసించినది, మొగ్గ పూచినది.

Expanded, *adj.* వికసించిన, విస్తరించిన.

Expanse, ex-pănse', *n. s.* విశాలత, విస్తారము, విస్తీర్ణము, విరివి, ప్రపంచము. the * of heaven ఆకాశము, అకాశము. there was a vast * of water అక్కడ బహుదూరము నీళ్లు పట్టివుండినది, వ్యాపించి వుండినది.

Expansion, ex-păn'shon, *n. s.* వికసనము, విస్తరింపు, విశాలము, విరివి, వ్యాప్తి. by the * of the bladder వుచ్చుబుడ్డ గాలిక పుబ్బిందున.

Expansive, ex-păns'ive, *adj.* విస్తరింపచేసే వ్యాపించే, పుబ్బేటట్టుచేసే. the * power of steam burst the vessel పొగ యొక్క వ్యాపకశక్తిచేత అకుండ పగిలినది.

Expansiveness, *n. s.* విశాలత, వ్యాప్తి, విరివి.

Exparte, *adj.* ఏకపక్షపు. an * decree ఏక పక్షముగా విచారించి యిచ్చిన తీర్పు, అనగా ప్రతివాది యొక్క వుత్తరమునుగాని సాక్షిదస్తావేజులను గాని విచారణము చేయకుండా చేసినతీర్పు.

To Expatiate upon, *v. a.* ఉపన్యసించుట, విస్తరించి చెప్పుట, వివరించుట, పెంచిచెప్పుట. he *d much upon this యిందున గురించి బహుదూరము మాట్లాడినాడు. or to walk about సంచరించుట.

Expatiation, *n s.* ఉపన్యాసము, విస్తరించిచెప్పడము, వివరించడము.

To Expatriate, *v. a.* to transport పరదేశమునకు పంపుట.

Expatriated, *adj.* పరదేశమునకు పంపబడ్డ, దేశభ్రష్టుడైన. See Exiled.

Expatriation, *n. s* దేశభ్రష్టుణ్నిగా చేయడము, పరదేశమునకు పంపడము.

To Expect, ex-pect', *v. a.* యెదురుచూచుట, నిరీక్షించుట, కనిపెట్టుకొని యుండుట. I * him అతను వస్తాడని యెదురుచూస్తాను. he *ed death చస్తాననుకొన్నాడు. Government *s your obedience నీవు ఆజ్ఞ ప్రకారము నడుచుకొనేవాడ వని గవనరుమెంటువారు నమ్ముతున్నారు. I * a fever నాకు జ్వరమువచ్చేటట్టువున్నది. they * you there to-morrow నీవు రేపు అక్కడికి వస్తావనుకొన్నారు. I * you here to-morrow రేపు నీకై యిక్కడ యెదురుచూస్తూ వుంటాను. If a man marries, he *s children పెండ్లి ఆడితే బిడ్డలు కలుగనే కలుగుతారు అని నమ్ముతాడు. I * I shall find him there బహుశా వాడు అక్కడ వుండును. I * my son to obey me నా కొడుకు నామాట వినకుండే యెట్లా. I * you to do this. యిది నీవు చేయక పోను మూడు. యిది నిర్బంధపుమాట. She *s to be confined next month వచ్చేనెలలో తాను ప్రసవింతు ననుకొంటున్నది. she, as I *ed, told me the truth నేను అనుకొన్నట్టే నాతో కలిగినది చెప్పినది.

Expectancy, ex-pect'an-cy, *n. s.* నమ్మిక, కోరిక, ఆశ.

Expectant, ex-pect'ant, *n. s.* యెదురుచూచేవాడు, నిరీక్షిస్తూవుండేవాడు, ఆశించుకొని వుండేవాడు, ఉమేదువారు.

Expectation, ex-pec-tā'shon, *n. s.* యెదురుచూడడము, ఆశ, అపేక్ష, తలంపు. according to my *

నేను అనుకొన్న ప్రకారము.

Expected, *adj.* యెదురుచూడబడ్డ, నిరీక్షించబడ్డ, అనుకొన్న. he, as might be *, favoured his brother అతడు అన్నయందు పక్షము వుంచడము సహజమే. She is * to lye in next month వచ్చే నెలలో అది ప్రసవించేటట్టు వున్నది.

Expectorant, *adj.* కఫహరమైన. this fruit is an * యీ పండు కఫహరమైనది.

To Expectorate, ex-pec'tō-rāte, *v. a.* కేకరించుట.

Expectoration, ex-pec-tō-rā'shon, *n. s.* కేకరింత. in this cold she suffered much from * యీ జలుబుచేత అది పూరక కేకరిస్తూ వుండినది.

Expedience, Expediency, ex-pē'd'yen-cy, *n.s.* అవశ్యకత, ఉపయుక్తత, యోగ్యత, ప్రయోజనము. I shewed him the * of going there అక్కడికి పోవడము అవశ్యమని అగుపరచినాను

Expedient, ex-pē'd'yent, *adj.* అవశ్యమైన, ఉచితమైన, యుక్తమైన. In 1 Cor X. 23. మంగళజనకం. A†

Expedient, ex-pē'd'yent, *n. s.* ఉపాయము, యుక్తి, సాధనము, పంచకము.

To Expedite, ex'pe-dīte, *v a* త్వరపెట్టుట శీఘ్రించుట, సులభముచేసుట, వదులుచేసుట.

Expedition, ex-pe dish'on, *n. s.* quickness త్వర, శీఘ్రము. journey యాత్ర, ప్రయాణము దండయాత్ర. or adventures చరిత్ర.

Expeditious, ex-pe-dish'us, *adj* త్వరగల, వడిగల.

Expeditiously, *adv* త్వరగా, వడిగా, శీఘ్రముగా.

To Expel, ex-pel', *v a* వెళ్లగొట్టుట, తరుముగొట్టుట, బహిష్కారముచేసుట తరుముట. to * a demon దయ్యమును వదలించుట. they use milk to * poison విషము విరగడమునకు పాలును యిస్తారు. they *led him from the caste వాణ్ని వెలివేసినారు.

To Expend, ex-pend', *v. a* వ్యయముచేసుట ఖర్చుచేసుట. they *ed this money within ten days యీ రూకలను పదిదినములలో ఖర్చుచేసినారు.

Expended, *adj.* వ్యయమైన, ఖర్చైన, అయిపోయిన. it is * అది అయిపోయినది.

Expenditure, ex-pend'i-tūre, *n. s.* వ్యయము, ఖర్చు. petty * చిల్లరఖర్చు.

Expense, ex-pense', *n. s.* వ్యయము, ఖర్చు. fruitless * వట్టిదండగ. he did it at the * of his life వాడు దాన్ని చేస్తేనేమి అందులో వాడి ప్రాణము పోయినది. he effected this although at the * of some discomfort కొంచెము అయాసపడ్డా మెట్టుకు సాధించినాడు. he proved this fact at the * of his character దాన్ని వా స్తవమని రుజువు చేస్తేనేమి అందులో తనమానము పోయినది. I effected it but at the * of my health దాన్ని సాధించినాను గాని అందువల్ల నాకు అశక్తము తగిలినది. he sold this to meet the * of the marriage పెండ్లివ్రయముకై దీన్ని అమ్మినాడు.

Expensive, ex-pens'ive, *adj.* కానారూకలుపట్టే, నిండావ్రయముపట్టే, వెలపొడుగైన. an * man or prodigal ఖర్చుగాడు, దూబరదిండి. an * woman; or a woman of * habits పోకరూపాయను పోకపైసాగా ఖర్చుచేసేటిది. an * shawl వెల పొడుగు శాలువ. you are very * నీవు అధిక ఖర్చుగాడవు.

Expensively, *adv.* చాలావ్రయముచేసి, దూబరదిండితనముగా. he lives * వాడు నిండా ఖర్చుగాడుగా వున్నాడు.

Expensiveness, *n. s* నిండారూకలుపట్టడము, అతివ్రయము, అధికఖర్చు. from the * of these shawls యివి నిండా వెలపొడుగైన శాలువలు గనక.

Experience, ex-pē'ri-ence, *n. s.* or practical knowledge అనుభవము, అభ్యాసము, వాడిక. or trial పరీక్ష శోధన. want of * అనభ్యాసము. a man of * అనుభవశాలి.

To Experience, ex-pē'ri-ence, *v. a.* to try శోధించుట, పరీక్షించుట. to suffer to come in for, to enjoy అనుభవించుట, పడుట పొందుట. the hardships which he *d అతడు పడ్డకష్టములు. to know by practice అనుభవమువల్ల తెలుసుకొనుట. he *d much trouble వాడు వ్యాకులము పొందినాడు. he *d much satisfaction వాడికినిండా సంతోషమైనది. he *d a change of fortune వాడు దుర్దశను పొందినాడు. I often *d their kindness అదు గనుక్కు వాండ్ల విశ్వాసమునకు పాత్రుడైనాను. this I have often *d యిది నాకు పదేపదే సంభవిస్తూ వచ్చినది. we *d a storm గాలివాన కొట్టినది.

Experienced, ex-pē'ri-enst, *adj.* అనుభవశాలియైన, పనుపడ్డ, తెలిసిన, శిక్షిన. an * man అనుభవశాలి

నెరవరి, చెయితిరిగిన వాడు.

Experiment, ex-per'i-ment, *n. s.* పరీక్ష, శోధన.

Exeperimental, ex-per-i-ment'al, *adj.* అనుభవము చేత తెలిసే. he has * knowledge of this యిందు లో వాడికి అనుభవజ్ఞానము కద్దు.

Experimentally, ex-per-i-ment'al-ly, *adv.* అనుభవముచేత, అనుభవము మీద.

Expert, ex-pert', *adj* Skilful, prompt, ready, dexterous చెయితిరిగిన, వాడికపడ్డ, పనుబడ్డ, నిపుణతగల. he is * in this వాడు యిందులో నిపుణుడు. one who is * చెయి తిరిగినవాడు, పనుబడ్డ వాడు.

Expertly, ex-pert'ly, *adv.* నేర్పుగా, నిపుణతగా, చమత్కారముగా.

Expertness, ex-pert'ness, *n. s.* నిపుణత, గట్టితనము, సామర్థ్యము, నేరుపు, చతురత. he has no * in that వాడికి అందులో నిపుణత చాలదు.

Expiable, ex'pi-able, *adj.* ప్రాయశ్చిత్తమునకు అర్హమైన. they say that this sin is * by penance యీ పాపము ప్రాయశ్చిత్తముచేత పరిహారర్హమంటారు. they say that this is easily * యిది లఘుప్రాయశ్చిత్తముచేత పరిహారింపబడు నంటారు.

To Expiate, ex'pi-āte, *v. a.* ప్రాయశ్చిత్తముచేసుట. he offered sacrifice to * the crime ఆపాపమునకు ప్రాయశ్చిత్తహోమము చేసినాడు. he died to * their sins వాండ్ల పాపములు పరిహారము కావడమునకై తాను చచ్చినాడు. he *d his crimes on the scaffold వాడి పాపము వురిదియ్యడముతో పరిహారమైపోయినది.

Expiation, ex-pi-ā'shon, *n. s.* ప్రాయశ్చిత్తము, పరిహారము.

Expiatory, ex'pi-a-tor-y, *adj.* ప్రాయశ్చిత్త సంబంధమైన.

Expiration, ex-pi-rā'shon, *n. s.* or breathing out శ్వాసము విడవడము, వూపిరివిడవడము, termination, end, close ముగింపు, అవసానము, అంతము. on the * of the month ఆ మాసాంతమందు, ఆ నెలసరికి. at the * of the lease ఆగుత్త తీరిన తరువాత

To Expire, ex-pīre', *v. n.* చచ్చుట, తీరిపోవుట, ముగుసుట, అరిపోవుట. when the period *d గడువు తీరినప్పుడు. or to breathe out వూపిరివిడుచుట. యిది యిప్పట్లో వాడిక లేదు. the lamp *d దీపము ఆరిపోయినది.

Expired, *adj.* చచ్చిన, ముగిసిన, తీరిన, అరిపోయిన.

To Expiscate, *v. a.* (not a good word) సాధించుట, యత్నముమీద సాధించుట.

To Explain, ex-plān', *v. a.* అర్థము చెప్పుట, వివరపరచుట, తెలియచేసుట. how can he * this conduct? యీ పనికి యెట్లా సమాధానము చెప్పబోతాడు. *yourself నీవు చెప్పిన మాటలకు భావము నీవే చెప్పు.

Explained, *adj.* అర్థము చెప్పిన, విశదపరచిన, తెలియచేసిన.

Explanation, ex-pla-nā'shon, *n. s.* అర్థము, వివరము, సమాధానము. this is no * of your conduct నీవు చేసినపనికి యిది సమాధానము కాదు.

Explanatory, ex-plan'a-tor-y, *adj.* వివరముగా తెలిపే, విశదపరిచే, అర్థమును తెలియచేసే. an * letter భావమును వివరించేజాబు, న్యాయములను అగుపరచేజాబు.

Expletive, ex'plē-tive, *adj* నిరర్థకమైనపదము, పాదపూరణము. వాకస్యములో గణములు సరిచేటందుకు పెట్టిన అర్థములేని శబ్దము. The syllables ఉ, చ, &c are mere *s ఉ, చ, యిత్యాదులు పట్టి పాదపూరకములే.

Explicable, ex'pli-cable, *adj.* అర్థమయ్యే, సాధ్యమయ్యే. this verse is * if you read the next పై శ్లోకము చదివితే యీ శ్లోకమునకు అర్థమౌతున్నది.

Explication, ex-pli-cā'shon, *n. s.* అర్థము, వివరము, వ్యాఖ్యానము న్యాయము, సమాధానము.

Explicative, ex'pli-cat-ive,*adj.* నిరర్థకమైనశబ్దము, పాదపూరకశబ్దము.

Explicit, ex-plic'it, *adj.* స్పష్టమైన, పరిష్కారమైన, తేట అయిన.

Explicitly, ex-plic'it-ly, *adv.* clearly స్పష్టముగా, పరిష్కారముగా, తేటగా.

Explicitness, *n. s.* స్పష్టత, వివరము, వైశద్యము, తేట.

To Explode, ex-plōde', *v. n.* భగ్గుమనుట, పగిలనుట, ధమ్మనుట, పేట్లుట, చిట్లుట, విరియుట. the powder *d తుపాకిమందు భగ్గుమని అంటుకొన్నది. the gun *d తుపాకిపేలు లేచినది. the pod *d కాయ చిట్లింది. the bladder *d తోలుతిత్తి విరిగిపోయినది.

To Explode, ex-plōde', *v. a.* వెళ్లగొట్టుట, తరము గొట్టుట. Formerly it was supposed that the Cholera was communicated by the touch but that idea is now *d మునుపు వాంతిభ్రాంతి స్పర్శచేత తగులుతుందని అంటూవచ్చినారు గాని యిప్పట్లో ఆ యభిప్రాయము పోయినది.

Exploit, ex-plōit', *n. s.* శూరకృత్యము, పరాక్రమము, సాహసకృత్యము, అద్భుతకృత్యము

To Explore, ex-plōre', *v. a* వెతుకుట, పరిశోధించుట, గాలించుట. he *d the poem for this verse యీ శ్లోకమునకై ఆ గ్రంథమంతా వెతికినాడు.

Explosion, ex-plō'zhon, *n. s.* భగ్గునమండడము. on the * of the powder మందు భగ్గుమని అంటుకొనేటప్పటికి. an * of passion ఆగ్రహము. the * knocked down the wall మందు భగ్గున అంటుకొన్నందున గోడ పడిపోయినది.

Explosive, ex-plō'sive, *adj.* భగ్గని అంటుకొనే, పగిలి మని విచ్చే. the * power of gunpowder తుపాకి మందులో వుండే భగ్గని అంటుకొనే శక్తి.

Exponent, *n. s.* నిశేషము, ఆధారము, చిహ్నము, యిది మహాగణితములో సంఖ్య శబ్దము. or exemplification దృష్టాంతము, లక్షణము.

Exponential, *adj* విశేషమైన లక్ష్యమైన, లక్షణమైన.

To Export, ex-pōrt', *v. a.* యెగుమతిచేసుట, సరుకును పంపుట, సరుకును తీసుకొనిపోవుట.

Exportation, ex-pōrt-ā'shon, *n. s.* యెగుమతి. సరుకును పంపడము, సరుకును తీసుకొనిపోవడము

Exporter, *n. s.* యెగుమతిచేసేవాడు. సరుకును పంపేవాడు సరుకును తీసుకొని పొయ్యేవాడు.

Exports, *n. s* యెగుమతి అయ్యే సరుకులు, పంపేసరుకులు, తీసుకొనిపొయ్యే సరుకులు.

To Expose, ex-pōse', *v. a.* బయలుపరుచుట, బయటపెట్టుట, చూపుట తెరచిచూపుట, తెరచిపెట్టుట. the Hindu women * their faces, but the Musulman women do not హిందుస్త్రీలు ముఖమును బయట అగుపరుస్తారు తురక స్త్రీలు అగుపరచరు he *d his head to the rain వానలో తల తెరచిపెట్టుకొని వుండినాడు she *d the grain to the sun అది ధాన్యమును యెండబోసినది. the Malyala women *their breasts మలయాళ స్త్రీలు రొమ్ముల మీద బట్ట వేయరు In China some people * their childeren చీనా దేశములో కొందరు తమ శిశువులను వీధిలో పారవేస్తారు. they did not bury the body, they *d it పీనుగను పూడ్చకుండా కుక్కలు నక్కలు పాలుచేసినారు. this letter *d him shamefully యీ జాబువల్ల వాడి మానము బయటపడ్డది. you are now going to speak do not * yourself నీవు అతనితో మాట్లాడపోతావు నీ మానము కాపాడుకో. In fever you ought not to * your feet జ్వరములో కాళ్ళను తెరుచుకొని వుండరాదు. If you do this I will * you నీవు దీన్ని చేస్తివా నిన్ను బయటవేస్తాను. he *d himself greatly in this యిందులో వాడి మానము బట్టబయలైనది. while you are taking in this foolish way you are merely exposing your wife నీవు యిట్లా పిచ్చితనముగా మాట్లాడడములో నీ పెండ్లాన్ని యీడ్చి బయట వేయడమే కాని వేరే యేమి లేదు. In this battle he *d himself much యీ యుద్ధములో వాడు బహుగా ముందు నిలుస్తూ వచ్చినాడు. he *d the gold to the fire ఆ బంగారును కాచి చూచినాడు. he *d my work to a severe test నేను చేసిన పనిని వాడు మహా కఠిన పరీక్ష చేసినాడు. he *d himself to much inconvenience వాడు చాలా యిబ్బందిపడ్డాడు. your conduct *d you to blame నీవు చేసినపనివల్ల నీకు మాట వచ్చినది. he *d the goods to sale ఆ సరుకులను అంగట్లో పెట్టినాడు. he *d it to view దాన్ని కనుపరచినాడు.

Expose, *n s.* (French exposé) వివరము, వివరము, వయనము, బట్టబయలు. this paper is a complete * of their conduct వాండ్ల నడక యావత్తు యీ కాగితముచేత బట్టబయలౌతున్నది.

Exposed, *adj.* ఆవరణములేని మరుగులేని, తెరవబడ్డ, అగుపరచబడ్డ, చూపబడ్డ. when the wound was * కట్టువిప్పేటప్పటికి. this was * to redicule యిది పరిహాసాస్పదమైనది. నవ్వులపాలైనది. this house stands much * యీ యింటికి మరుగు యేమిన్ని లేదు. his lies are * వాడి అబద్ధాలు బయటపడ్డవి. goods * in his shop వాడి అంగట్లో పరచిపెట్టిన సరుకులు. this bay is * to the north wind యీ సముద్రములో కొట్టే వుత్తరపు గాలికి మరుగుగా వాడలు నిలిచేటందుకు చోటు లేదు. when the skin was taken off the flesh was * తోలు తీసేటప్పటికి మాంసము బయటపడ్డది.

Exposition, ex-pō-zish'on, *n. s.* వ్యాఖ్యానము, వివరణము. this is a complete * of the affair

యిది ఆ సంగతిని గురించిన యావద్వృత్తాంతముగా వున్నది. an * of the vedas వేదభాష్యము.

Expositor, ex-pos'i-tor, *n. s* వ్యాఖ్యానకర్త, విశదపరచేవాడు, భాష్యకారులు.

Expository, *adj.* వివరించే, విశదపరచే. these words are * of the preceding verse యీ మాటవల్ల ముందు శ్లోకానికి అర్థము తేలుతున్నది.

Ex-post-facto, *adv.* యిటీవలి, యిటుతర్వాతి. an * law కొన్ని ముందు మించి జరిగిపోయిన తరువాత పుట్టినచట్టము, అనగా ముందు జరిగిపోయిన పనికి యీ చట్టము విఘాతము కాదని భావము.

To Expostulate, ex-pos'tu-lāte, *v. n.* బుద్ధిచెప్పుట, బహుదూరము బతిమాలుకొని బుద్ధిచెప్పుట, బహుదూరము కీడు మేలు తెలియచేసి అడుక్కొనుట. I *d with him in vain నేను యెంతదూరము యుక్తాయుక్తములు చెప్పి బతిమాలుకొన్నా వాడు వినలేదు.

Expostulation, ex-pos-tu-lā'shon, *n. s.* బుద్ధిచెప్పడము, బహుదూరము యుక్తాయుక్తము తెలియచేసి బతిమాలుకోవడము, న్యాయములను అగుపరచి అడుక్కోవడము, కీడు మేలు తెలియచేసి బుద్ధిచెప్పడము.

Expostulatory, *adj.* బుద్ధిచెప్పే, న్యాయములను తెలియచేసి బహుదూరము బతిమాలుకొనే. an * letter యిది అవును అది కాదని బుద్ధిచెప్పి బతిమాలుకొని వ్రాసే జాబు.

Exposure, ex-pō'zhūre, *n s.* బయటపెట్టడము, తెరచిపెట్టడము. తెరచిచూపడము. by * to the weather he caught this fever యెండగాలి మొదలైనవాటిలో గొట్టుపడ్డందున వాడికి జ్వరము తగిలినది. after the * of these goods in his shop యీ సరుకులను వాడి అంగట్లో తెరచిపెట్టిన తరువాత.

To Expound, ex-pound', *v. a.* తెలియచేసుట, విశదపరచుట, అర్థము చెప్పుట.

Expounder, *n. s.* అర్థము చెప్పేవాడు. వ్యాఖ్యాత.

Express, ex-press', *v. a* ఉచ్చరించుట. చెప్పుట, తెలియచేసుట. I cannot * her sorrow దాని వ్యసనము యింతంతనలేను. how do you * it in Telugu? దీన్ని తెలుగులో యెటా అంటావు. దీన్ని యెట్లా తెనిగించేది. he *ed his astonishment తనకు ఆశ్చర్యమైనదన్నాడు. he *ed much satisfaction నిండా సంతోషమైనదన్నాడు. her eyes *ed her joy దాని సంతోషము కండ్లలో తెలిసినది. she *ed her terror by signs అది భయమును అభినయముచేత తెలియచేసినది. the word alas *es grief అయ్యో అనే శబ్దము వ్యసనమును తెలియచేస్తున్నది. సంతాపార్థక శబ్దము. he *ed great doubt about this in this letter యిందున గురించి నిండా సందేహముగా వున్నట్టు యీ జాబులో చెప్పినాడు. these words do not * the thoughts యీ మాటలవల్ల ఆ భావము బయిటపడదు. he *ed himself kindly స్నేహముగా మాట్లాడినాడు. he *ed himself with indignation వాడు కోపముగా చెప్పినాడు. the rule is *ed in two lines ఆ సూత్రము రెండు ముక్కలుగా చెప్పబడ్డది. In a sentence there must always be a noun whether *ed or understood ఒక వాక్యములో నామవాచక శబ్దము చెప్పబడి అయినా అధ్యాహార్యము గా నయినా వుండవలెను. to * oil నూనెతీసుట, నూనె ఆడుట, ఆముదము వండుట. or to squeeze out juice పిండుట పిడుచుట, రసముతీసుట. they *ed oil from the kernel of the coconut కొబ్బెర అడి నూనె తీసినారు. His face *es nothing వాని ముఖములో ఒకటిన్ని అగుపడదు.

Express, ex-press', *adj.* సమానమైన, నప్పశమైన, స్పష్టమైన, విశదమైన, విశేషమైన. he is the * image of his father వాడు నఖశిఖపర్యంతము తండ్రివలె వున్నాడు. in * terms స్పష్టమైన మాటలతో. there is an * rule regarding this యిందున గురించి వక విశేష సూత్రము కద్దు.

Express, ex-press', *n. s.* (especial messenger of the post office) నిజకట్టిన టపాలు

Expressed, Exprest, *adj.* ఉచ్చరించబడ్డ, చెప్పిన, తెలియచేసిన. that rule is thus ఆ సూత్రములో చెప్పినదేమంటే. or squeezed పిండిన, పిడిచిన. oil expressed from linseed ముష్ణలు ఆడిన నూనె.

Expressible, *adj* ఉచ్చరించకూడిన, చెప్పకూడిన, వివరించకూడిన, వచనీయమైన. it is easily * in English దీన్ని యింగ్లీషులో సులభముగా చెప్పవచ్చును.

Expression, ex-presh'on, *n. s.* the act of representing తెలియచేయడము, అగుపడే భావము, మాట, ఉక్తి, పరిభాష. the * of his face was remarkable వాడి ముఖమునభావము విచిత్రముగా వుండినది. the * of his face is like that of a

women వాడి మూతితిరుచూస్తే అడదాని ముఖము వలె వున్నది. there is no * in this music యీ రాగములో రసము లేదు. an eye full of * భావ గర్భితమైనచూపు. this is a correct * యిది సుశబ్దము. this is not a correct * యిది అపశబ్దము. *Dina varamu* is an * for a funeral rite: (or) *obsequies* is an * for a funeral కర్మాంతరమనే మాటకు దినవారమనే శబ్దము వరి భాష. Power is an * for a goddess దేవతకు శక్తి అనడము కద్దు. the act of squeeing out పిండడము, పిడవడము. after the * of the juice the limes were put in salt ఆరసము పిండివేసి నిమ్మకాయలను వుప్పులో వేసినారు

Expressive, ex-press'ive, *adj.* తెలియచేసే, భావమును తెలియచేసే, భావ ప్రకాశకమైన. the infant gave me a very * look ఆ బిడ్డ తనభావము నాకు అగుపడేటట్టు నన్ను చూచినది.

Expressively, *adv.* భావము విశదమయ్యేటట్టుగా.

Expressly, ex-press'ly. *adv.* స్పష్టముగా, పరిష్కారముగా, ఖండితముగా.

Expressness, *n. s.* స్పష్టత, వైశద్యము.

To Exprobrate, *v. a.* దూషించుట.

Exprobration, ex-pó-brā'shon *n. s.* దూషణ.

To Expugn, ex-pūn', *v. a.* జయించుట.

Expulsion, ex-pul'shon, *n. s.* వెళ్ళగొట్టడము, బహిష్కారము. after the * of the poison విషము బయిట వచ్చిన తరువాత.

To Expunge, ex-punge', *v. a.* కొట్టివేసుట, పాటూ కొట్టుట. కుంఠితీకరణముచేసుట, తోసివేసుట, పరిహరించుట. after those items were *d ఆ పద్దులను కొట్టివేసిన తరువాత. In that poem he *d ten verses ఆ కావ్యములో పది శ్లోకములను యెత్తివేసినారు.

Exquisite, ex'qui-site, *adj* సరసమైన, శ్రేష్ఠమైన, దివ్యమైన, అద్భుతమైన * pain అత్యంత దుఃఖము. * joy అత్యంత సంతోషము.

Exquisitely, ex'qui-site-ly, *adv.* సరసముగా, దివ్యముగా, శ్రేష్ఠముగా, అద్భుతముగా.

Exquisiteness, ex'-ui-site-ness, *n. s.* అతిశయము. from the * of her beauty దాని సౌందర్యాతిశయమువల్ల.

Exsiccated *adj.* dried యెండిన.

Exsudation, *n. s.* బొట్టుబొట్టుగా కారడము, స్రవించడము, స్రవణము. gum is an * of a tree బంక చెట్టులోనుంచి కారేటిది.

To Exsude, *v. a.* కార్చుట. స్రవింపచేసుట.

Extacy, *n s.* See Extasy.

Extant, ex'tant, *adj.* యిప్పటిలోవుండే. that poem is not now * ఆ కావ్యము యిప్పట్లో లేదు. Part of Appacavi's book is *; the rest is not * అప్పకవియ్యము సగమున్నది సగము లోకములో లేదు.

Extasied, *adj.* పరవశమైన, పరవశము పొందిన, ఆనందభరితమైన.

Extasy, *n s* పరవశత, అత్యానందము. or unnatural swoon from mental excitement యోగనిద్ర. an * of grief దుఃఖపరవశత. an * of joy ఆనందపరవశత. thrilling with * రోమాంచము గల.

Extatic, *adj.* అత్యానందముగల, పరవశమైన, సొక్కు తెలియని.

Extempore, ex-tem'pó-ré, *adj.* and *adv.* without premeditation, suddenly, readily అవలీలగా, ఆశుకవిత్వముగా. he wrote this poem * యీ కావ్యమును ఆశుకవముగా చెప్పినాడు. an * poet నిమిషకవి ఆశుకవి. an * banquet (Prior's Poems) అవలీలగా సంభవించిన విందు.

To Extemporize, ex-tem'pó-rize, *v. n.* ఆశుకవముగా చెప్పుట. he *d ten stanzas పదిపద్యములు ఆశుకవిత్వముగా చెప్పినాడు.

To Extend, ex-tend', *v. a.* చాచుట నిగుడించుట, విస్తరించుట, వ్యాపింపచేసుట. the king *ed his favour to them ఆ రాజు వారియందు తనదయను ప్రసరింపచేసినాడు. she *ed her arms అది చేతులు చాచినది. the bird *ed its wings ఆపక్షి రెక్కలను విచ్చినది. he killed the tiger and *ed its skin ఆ పులిని చంపి దానితోలును వెడల్పుగా సాగదీసినాడు. they *ed themselves through the country వాండ్లు ఆదేశమంతా నిండినారు.

To Extend, ex-tend', *v. n.* వ్యాపించుట, విస్తరించుట, నిగుడుట. the Ramayanam *s to seven books రామాయణము యేడుకాండలుగా పెరిగినది. her age *ed to a hundred years అది నూరేండ్లదాకా బ్రతికినది. his studies *ed to Logic తర్కము మట్టుకు చదివినాడు. the power of the Judge *ed to death వురితీసేదాకా ఆ జడ్జికి అధి

కారము వుండినది. the troops *ed for a mile ఆ సేన గడియదూరముదాకా వ్యాపించి వుండినది. the scent *ed through the house ఆ వాసన యిల్లంతా కమ్ముకొన్నది. his house *s to the end of the street వాడియిల్లు ఆవీధి కొనదాకా పోతున్నది. this trial *ed ten days యీ విచారణ పది దినములదాకా జరిగినది.

Extended, *adj.* వ్యాపించిన, ప్రసరించిన, విస్తరించిన, నిగుడిన. I saw his body * in the street వాడు చచ్చి వీధిలో పడివుండగా చూచినాను. she lay * at the door అది గడపదగ్గెర సాగిలపడి వుండినది. a long * place అత్యంత విశాలమైన ప్రదేశము.

Extension, ex-ten'shon, *n. s.* విస్తరించడము, వ్యాపించడము, విశాలము. by the * of the branches కొమ్మలు పొడుగైనందున. from the * of the English authority యింగ్లీషువారి ప్రభుత్వము యొక్క వ్యాపకముచేతను. from the * of his leave వాడికి మరికొన్నాళ్ళు శలవు చిక్కినందున.

Extensive, ex-ten'sive, *adj.* విపులమైన, విస్తారమైన, విశాలమైన, విరివైన.

Extensively, ex-ten'sive-ly, *adj.* విస్తారముగా, విశాలముగా, సర్వత్ర, అన్నిచోట్ల, అంతటా. the Bhagavatam is read * భాగవతమును సర్వత్ర చదువుతున్నారు. the tobacco is * cultivated here యిక్కడ పొగాకు విస్తారము పయిరుచేస్తారు.

Extensiveness, ex-ten'sive-ness, *n. s.* బాహుళ్యము, విస్తారత, విశాలత.

Extent, ex-tent' *n. s.* విశాలము, విస్తారము, వివిరి, దూరము, పర్యంతము. the house has not sufficient * for this purpose యీపనికి ఆయిల్లు విశాలము చాలదు. what is the * of his land వాడి భూమి యెంతమాత్రము వున్నది. Forests of prodigious * బ్రహ్మాండమైన అడవులు. a village of small * చిన్నగ్రామము. to the * of ten rupees పదిరూపాయలమట్టుకు, పదిరూపాయల పర్యంతము, పదిరూపాయలదాకా. he went to the * of beating her దాన్ని కొట్టేమట్టుకైనాడు. to a great * విస్తారముగా, చాలా. to a small * కొద్దిగా, కొంచెముమట్టుకు. to what * యెందాక, యెంతమట్టుకు యేపాటి. to any * యెంతమట్టుకైనా. to a certain * కొంతమట్టుకు. I will do it to the * of my power యథాశక్తి చేస్తాను. to the * of one half అరవాసి. to the * of ten miles పదిగడియలదూరము.

To Extenuate, ex-ten'u-āte, *v. a.* తగ్గించుట, అనగా వ్యాజ్యములను అగుపరచి నేరమును తగ్గించుట, పరిహారముచేసుట. what can you say to * your fault నీనేరము పరిహారము కావడమునకు యేమి చెప్పగలవు. he said this to * his fault తన తప్పును పరిహరించుకోవడమునకు దీన్ని చెప్పినాడు. this does not * the crime దీనిచేత ఆ పాపము పరిహారముకాదు.

Extenuation, ex-ten-u-ā'shon, *n. s.* తక్కువ కావడము పరిహారము. * of crime నేరము తక్కువ కావడము.

Exterior, ex-tē'ri-or, *adj.* బయిటి, వెలపటి, బాహ్యమైన, పైనుండే.

Exterior ex-tē'ri-or, *n. s* any outward appearance బయిటితట్టు అగుపడేటిది. a man of pleasing * చూపునకు సుందరముగా వుండేవాడు, అందగాడు. the * of the house is pleasing but the interior is miserable ఆ యిల్లు బయిటితట్టు బాగావున్నది గాని లోతట్టు బాగా వుండలేదు.

To Exterminate, ex ter'mi-nāte, *v. a.* దుంపనాశనముచేసుట, నిర్మూలముచేసుట, ధ్వంసముచేసుట. he *d them దేశములో వారి పేరుకూడా లేకుండా చేసినాడు.

Exterminating, *adj.* నాశనముచేసే, నాశముచేసే, నిర్మూలముచేసే, ధ్వంసముచేసే.

Extermination, ex ter-mi-nā'shon, *n. s.* దుంపనాశనము, నిర్మూలనాశనము

Exterminator, *n. s.* దుంపనాశనము చేసేవాడు, ధ్వంసకుడు. * of Mura మురాంతకుడు. * of death మృత్యుంజయుడు.

External, ex-ter'nal, *adj.* బయిటి, వెలపటి, పయి, బాహ్యమైన.

Externally, ex-ter'nal-ly, *adv.* బయిటికి, పయికి, బాహ్యముగా. this fruit is * rough యీ పండు పైన గరుకుగా వున్నది.

Externals, *n. s. plu.* outward appearance బాహ్యాకారములు, బాహ్యకృత్యములు, రూపు.

Extinct, ex-tingct', *adj.* ఆరిన, చల్లారిన, మురిగిన, తీరిపోయిన, నిలిచిపోయిన, నశించిన. the flame is not * ఆ జ్వాల యింకా ఆరలేదు. the family is * ఆ వంశము నశించిపోయినది. his love is now * వాడికి ఆ వ్యామోహము యిప్పుడు పోయినది.

after life is * ప్రాణము పోయిన తరువాత.

Extinction, ex-tingc'shon, *n. s.* నాశనము, నిర్మూలము. after the * of the fire ఆ నిప్పు చల్లారిన తరువాత.

To Extinguish, ex-ting'gŭish, *v. a.* ఆర్పుట, చల్లార్చుట, మలుపుట. to * a lamp దీపమును పెద్ద చేసుట, అనగా ఆర్పుట. this *ed all his hopes యిందుచేత వాడి కోరికలంతా పోయినవి.

Extinguishable, ex-ting'gŭish-able, *adj.* ఆర్ప కూడిన.

Extinguished, *adj.* ఆరిన, ఆరిపోయిన.

Extinguisher, ex-ting'gŭish-ĕr, *n. s.* దీపము ఆరి పోయేటట్లు మూసే పై మూత. ఆర్పేటిది.

Extinguishment, *n. s.* ఆర్పడము.

To Extirpate, ex-ter'pāte, *v. a.* నిర్మూలము చేసుట, దుంపనాశనముచేసుట. this *d the disease దీనిచేత ఆ రోగము లో త్తిగా పోయినది.

Extirpated, *adj.* నిర్మూలమైన, నాశనమైన, ధ్వంసమైన.

Extirpation, ex-ter-pā'shon, *n. s.* దుంపనాశనము, సమూలనాశనము, ధ్వంసనము.

To Extol, ex-tol', *v. a.* స్తుతించుట, పొగుడుట, కొనియాడుట.

Extolled, *adj.* స్తుతించబడ్డ, పొగడబడ్డ.

To Extort, ex-tôrt', *v. a.* బలవంతముగా తీయుట. they *ed the money from him ఆరూకలను వాడి దగ్గెర బలవంతముగా తీసుకొన్నారు. they *ed this answer from him వాణ్ని నిర్బంధించి యీ ప్రత్యుత్తరమును వాడిగుండా చెప్పించినారు.

Extorted, *adj.* బలవంతముగా తీయబడ్డ.

Extortion, ex-tôr'shon, *n. s.* దండన, బలాత్కారముగా తీసుకొన్నరూకలు. this is mere * యిది వట్టి దండన. this account is mere * యిది వట్టి దండగ లెక్క.

Extortioner, ex-tôr'shon-ĕr, *n. s.* అన్యాయగాడు, దండగలు పెట్టేవాడు, రూకలను కొట్టితీసేవాడు.

Extra, *adj.* పై, అధికమైన, విశేషమైన. this is an * charge యిది అధిక శలవు. పై ఖర్చు. an * writer అధికముగా పెట్టుకొన్న రయిటరు. an * account అధిక లెక్క. an * copy అధికముగా వుండే ప్రతి. an * crop యెద పంట, యెదకారు. an * newspaper పైమిత్తిక ప్రసిద్ధపత్రిక, అనగా నిత్యమున్ను వచ్చేది కాకుండా అప్పుడప్పుడు విశేషముగా వచ్చే పత్రిక. an * judicial enquiry తన అధికారమునకు మించి అక్రమముగా చేసే విమర్శ. * fine మిక్కిలి నాజూకైన. యిది వర్తక భాష.

Extra, *adv.* అధికముగా, అదనముగా. the book was bound * or was in * binding (this is book seller's cant) అధిక వన్నెలు చిన్నెలుగా జిల్దుకట్టిన పుస్తకము.

To Extract, ex-tract', *v. a.* తీసుట, పీకుట, పెరుకుట. he *ed the tooth ఆ పంటిని పెరికివేసినాడు. they * oil from this seed యీవిత్తులో నూనె తీస్తారు. they * toddy from the palm తాటిచెట్లో నుంచి కల్లును దించుతారు. he *ed a rule from this book యీ గ్రంథములోనుంచి వొకసూత్రమును యెత్తి వ్రాసినాడు. I *ed this from his letter అతని జాబులోనుంచి యీ అంశమును యెత్తి వ్రాసినాను.

Extract, ex-tract', *n. s.* తీసినది, దించినది, ధృతి, ద్రావకము, కషాయము, సారాంశము. an * of his letter వాడి జాబులోనుంచి యెత్తి వ్రాసుకొన్న వొక భాగము. elegant *s చాటు పద్యముల పుస్తకము. చాటు శ్లోకముల పుస్తకము. * of roses పన్నీరు. * of bark, quinine జ్వరపట్ట యొక్క సత్తు. * of pepper మిర్యాల ద్రావకము. this oil is an * from the seed యిది ఆ విత్తులోనుంచి తీసిన నూనె. of the plant called menispermum తిప్ప సత్తు.

Extraction, ex-trac'shon, *n. s.* పూడదియ్యడము, పెరకడము. family వంశము, పుట్టుక. a man of noble * సత్కులీనుడు. a man of mean * హీనకులస్థుడు, తక్కువ జాతివాడు. do you know the * of this word? యీ శబ్దమునకు వుత్పత్తి నీకు తెలుసునా. after the * of a tooth వొక పల్లుపెరికిన తరువాత.

Extrajudicial, ex-tra-jŭ-dish'al, *adj.* out of the regular course of legal procedure అక్రమమైన, అనగా తన అధికారమునకు మించిన.

Extrajudicially, *adv.* అక్రమముగా, తన అధికారమునకు మించి.

Extramundane, ex-tra-mun'dāne, *adj.* జగత్తులో లేని, జగదతిరిక్తమైన. భూలోకములోలేని. the * regions అవాంతర లోకములు, అనగా స్వర్గము మొదలైనవి.

Extraneous, ex-trā'nĕ-us, *adj.* అస్వాభావిక, అన్య

మైన, భిన్నమైన. there was no * matter in this letter యీ జాబులో నిమిత్తము మాలిన సంగతి యేమి లేదు. some * substances are sometimes found in wood కొయ్యలో అప్పుడప్పుడు రాయి మొదలైన అన్యవస్తువులు వుంటవి.

Extraordinaries, *n. s. plural.* అనిశ్చయమైన, అధిక శెలవులు. అనామతు ఖర్చులు. పై ఖర్చులు.

Extraordinarily, ex-trôr'di-nar-i-ly, *adv.* అపూర్వముగా, విశేషముగా, అతిశయముగా, మహా. This is * large యిది మిక్కిలి పెద్దదిగా వున్నది. It is * small యిది అతిసూక్ష్మమైనదిగా వున్నది. this poem is * difficult యిది బహుక్లిష్టమైనది.

Extraordinary, ex-trôr'di-nar-y *adj.* అతిశయమైన, అసామాన్యమైన, అపూర్వమైన, అద్భుతమైన, విపరీతమైన. విం[illegible]. the regular and * charges నిత్యమైన మిత్తిక [illegible] వ్యయములు, అనగా మామూలు ఖర్చులున్ను విశేషఖర్చులున్ను.

Extravagance, ex-trav'a-gance, **Extravagancy,** *n. s.* విపరీతత, దూబరదిండితనము. outrageous vehemence ఉన్మాదము, వెర్రి. this is a mere poetical * యిది వట్టి వుత్ప్రేక్ష అధిక ప్రసంగము. from the * of his language వాడి అధిక మాటల చేతను, వెర్రిమాటలచేతను. from the * of his applause వాడి వెర్రిశ్లాఘనచేత.

Extravagant, ex-trav'a-gant, *adj.* wandering out of his bounds అతి, అమితమైన, మట్టుమీరిన. prodigal దూబరదిండియైన, అతివ్యయముగల. * expenditure దూబరదిండి తనము, దుర్వ్యయము. * language అధిక మాటలు, పిచ్చి కూతలు. you gave an * price for this నీవు దీనికి అధిక వెల యిచ్చినావు.

Extravagantly, ex-trav'a-gant-ly, *adv.* మట్టుమీరి దూబరదిండితనముగా, అతివ్యయముగా, అపరిమితముగా, పిచ్చిగా. he lives * దూబరదిండి కాపురము చేస్తాడు. they applauded him * వాన్ని అతిస్తోత్రము చేసినారు, వెర్రిస్తోత్రము చేసినారు. they are * fond of pictures వాండ్లకు పటముల మీద మహా భ్రాంతి, మహాపిచ్చి.

Extravasated, ex-trav'a-sat-ed, *adj* తొలిగిన, స్వస్థానములోనుంచి తొలిగిన, స్వధమమును బహిర్గత, స్వస్థానచ్యుత, నెత్తురు తొలగడమును గురించిన మాట.

Extravasation, ex-trav-a-sā'shon, *n. s.* తొలగడము, స్వస్థానములోనుంచి తొలగడము, after the * of the blood నెత్తురు అవతలికి తొలిగిన తరువాత. or wheal కమిలిన చోటు. See Extravasated.

Extreme, ex-trēme', *adj.* అత్యంతమైన, అతిశయమైన, విస్తారమైన, కడపటి, కట్టకడపటి. * unction అవసాన తైలసంస్పర్శనము, అనగా Catholic పాదిరి అవసాన కాలమందు కరపాదాదులయందు తైలము పూయడము. your brother is too kind and you go to the other * నీ అన్న అతి దయాళువు అందుకు ప్రతి నీవు అతి క్రూరుడవు. if thou be * to mark what is amiss తప్పు విమర్శచేసే పక్షమందు, అతిశయించి విమర్శచేసే పక్షమందు. it is wretched in the * అది అంతులేని పిచ్చిదికాదు. it is beautiful in the * దీని అందము యింతంతకాదు Extremes, *n. s plural* అతి. he is always in * వాడెప్పుడూ అతి. * meet అతి సర్వత్ర వర్జయేత్ అనగా యేదిన్ని అతి మంచి కాదు.

Extremely, ex-trēme'ly, *adv* మిక్కిలి, చాలా, మహా.

Extremity, ex-trem'i-ty, *n. s.* utmost point అంత్యము, కొన, చివర. from one * to the other యీ కొన మొదలు ఆ కొనకు. Four hours before he died his extremities were cold వాడు చావడానికి నాలుగుఘడియల ముందే వాడి కాళ్లు చేతులు చల్లబడి పోయినవి. If you push matter to extremities who can stand it కట్టకడపటికి తెస్తే యెవరు నిలువగలరు. violence of passion or the most aggravated state మహాకోపము, ఉద్రేకము. when they came to extremities with him వాండ్లకు వాడికి కలహము ముదిరినప్పుడు. in the * of grief దుఃఖోద్రేకమందు, దుఃఖాతిశయమందు, దుఃఖ ముదిరినప్పుడు. or distress శ్రమ కష్టము, ఆపద. he was reduced to great * వాడికి వచ్చిన సంకటము యింతంత కాదు. he rescued us when we were in * మమ్మల్ని ఆపదలో రక్షించినాడు.

To Extricate, ex'tri-cāte, *v. a* విడిపించుకొనుట తప్పించుకొనుట నివారణ చేసుకొనుట, విడదీసుకొనుట.

Extrication, ex-tri-cā'shon, *n. s.* విడుదల, నివారణము, తప్పించడము. after his * from these difficulties వాడికి యీ తొందరలు తీరిన తరువాత.

Extrinsic, ex-trin'sic, *adj.* బయటి, వెలపటి, బాహ్యమైన.

Extrinsically, *adv.* బాహ్యముగా, వెలుపల. * this

argument is good యిది పైకి న్యాయముగా వున్నది.

To Extrude, ex-trûde', *v. a.* To push out వెళ్ళ బెట్టుట. he *d his tongue నాలికెను వెళ్ళబెట్టి నాడు.

Extrusion, ex-trû'zhon, *n. s.* వెళ్ళబెట్టడము, బాచడము. observing the wound on his belly and the * of the bowels వాడి కడుపుమీది గాయము నున్ను పేగులు బయటికివచ్చి వుండడమునున్ను చూచి

Exuberance, egz-ū'bé-rance, *n. s.* అభివృద్ధి, అతిశయము. విస్తారము. విజృంభణము. బాహుళ్యము. ఆధిక్యము, ప్రాచుర్యము.

Exuberant, egz-ū'bé-rant, *adj.* అతిశయమైన. * joy అత్యుల్లాసము.

Exuberantly, *adv.* అతిశయముగా, విస్తారముగా, అభివృద్ధిగా.

Exudation, ex-ū-dā'shon, *n. s.* స్రవణము. చమర్చడము, చెమ్మ.

To Exude, ex-ūde', *v. n.* స్రవించుట, కారుట.

To Exude, ex-ūde', *v. a.* కార్చుట. చమర్చుట. this house *s nitre యీ యిల్లు వుప్పువుప్పుగావున్నది. this tree *s gum యీ చెట్టులో బంక కారుచున్నది.

Exulcerated, *adj.* పుండైన, వ్రణముగల. పచ్చిపుండుగా వుండే

Exulceration, *n. s.* పుండుపడడము, పచ్చిపుండు. వ్రణము.

To Exult, egz-ult', *v. n.* ఆనందించుట, ఉల్లాసించుట. సంతోషించుట.

Exultation, egz-ul-tā'shon, *n. s.* ఆనందము, ఉల్లాసము, సంతోషము.

Exuviæ, egz-ū'vi-é, *n. s. plural.* విసర్జించబడ్డవి. cast skin విడిచినతోలు, పాముకుబుసము వుండదైనవి. cast shells చిప్పలు గుల్లలనుంచి బయట వచ్చిన తరువాత విసర్జించబడ్డ గుల్లపెంకులు, పురుగులు వదిలిన గుల్లలు మొదలైనవి. the skin of a snake పాము విడిచిన కుబుసము. Siva wears the * of the elephant శివుడు గజచర్మమును ధరిస్తాడు.

Eye, ȳ, *n. s.* కన్ను, లోచనము. sight చూపు, దృష్టి. when our *s met వాడిదృష్టి నాదృష్టి కలిసినప్పుడు. there is more in this than meets the * యిందులో చెప్పివుండేటి వేరు వాక్కులోని అభిప్రాయము వేరు. he cast his *s over the paper ఆ దస్తావేజును పారచూచినాడు. అనగా గచ్చత్తుగా చూచినాడు. the inner corner of the * కంటికొలికి. the outer corner of the * కడకన్ను. pupil of the * కనుపాప, నల్లగుడ్డు. the white of the * తెల్లగుడ్డు. sore *s కండ్లనొప్పి, కండ్లకలక. the *s in a peacock's tail నెమలిపింఛములో వుండే కండ్లు. any small perforation బెజ్జము, కన్ను. the * of a needle సూదిబెజ్జము. an * for a hook గాలము, కొండి మొదలైన వాటిని తగిలించే వుంగరము. you must keep your * upon this నీవు దీనిమీద దృష్టిని వుంచవలసినది. opinion formed by observation తాత్పర్యము. he did it with the * of his own profit స్వలాభమును విచారించి దాన్ని చేసినాడు. he paid the money with an * to getting this appointment యీ వుద్యోగము తనకు కావలెననే తాత్పర్యముపట్టి యీ రూకలను చెల్లించినాడు. with an * to screen himself తాను చేసినది దాచవలెననే యోచనచేతను. he viewed this with a jaundiced * దాన్ని మహా అసహ్యముగా చూచినాడు. he made large *s at it అందున గురించి ఆశ్చర్యపడ్డాడు. he did it with a single * యీ పని పారమార్థికముగా చేసినాడు, లోకోపకారముగా చేసినాడు. setting God before his *s పైన దేవుడున్నాడని యెంచి. not setting God before his *s పైన దేవుడున్నాడని యెంచక. this is of great importance in their *s వారి అభిప్రాయములో యిది మహా ముఖ్యము. he did it with his *s open వాడు బాగా తెలిసే దీన్ని చేసినాడు, వాడు కావలెనని చేసినాడు. his *s were opened వాడికి తెలివివచ్చినది. in doing this he shut his *s to the consequences యిది చేయడములో యేమి వచ్చునో యని యెంతమాత్రము యోచించలేదు. he shut his *s to her conduct అది పడే పాట్లకు కండ్లు మూసుకొని వూరక వుండినాడు. in the twinkling of an * నిమిషములో, రెప్పపాటులో. he kept it under his own * వాడు దాన్ని స్వయముగా విచారించుకొన్నాడు. అనగా తన స్వంతవిచారణలో వుంచుకొన్నాడు. the effects of an evil * దృష్టిదోషము.

To Eye, ȳ, *v. a.* పారకచూచుట, కనిపెట్టుట, దృష్టివుంచుట. సాభిప్రాయముగా చూచుట. he *d them fiercely వాండ్లను మహాక్రూరముగాచూస్తూ వుండినాడు. he *d her affectionately దాన్ని విశ్వాసముగా చూస్తూ వుండినాడు. the dog *d

the bone wishfully అకుక్క యెముకమీద ఆశగా చూస్తూవుండెను.

Eyeball, y̅'bâil, *n. s.* కంటిగుడ్డు.

Eyebrow, y̅'brow, *n. s.* కనుబొమ.

Eyed, *adj.* కన్నులుగల. one * ఏకాక్షియైన. three * త్రినేత్రములుగల. thousand * సహస్రాక్షులుగల. green * పిల్లికండ్లుగల.

Eyefly, *n. s.* or Midge సన్నదోమ, నుసుమ, చీకటీగ.

Eyeglance, *n. s.* కటాక్షవీక్షణము.

Eyeglass, *n. s.* కంటిఅద్దము.

Eyegum, *n. s.* పుసి.

Eyelash, y̅'lash', *n. s.* రెప్పవెండ్రుకలు, పక్ష్మ.

Eyeless, y̅'less, *adj.* గుడ్డి.

Eyelet, y̅'let, **Eyelet-hole,** *n. s.* సన్నరంధ్రము, గవాక్షి.

Eyelid, y̅'lid', *n. s.* కనురెప్ప.

Eyesalve, *n. s.* కలికము.

Eyeservant, *n. s.* భక్తిలేనివాడు, యజమానుడు యెదట లేనప్పుడు పనిని ఉపేక్ష చేసేవాడు.

Eye-service, y̅-ser'viċe, *n. s.* కంటియెదటచేసే పని.

Eyesight, y̅'sīt, *n. s.* చూపు, దృష్టి.

Eyesore, y̅'sōre, *n. s.* అసహ్యము, వికారము. that account is a perfect * to him ఆ లెక్కను చూస్తే వాడికి యెక్కడలేని అసహ్యము వస్తున్నది.

Eyestrings, *n. s.* కనుగుడ్డు నరములు.

Eyetooth, y̅'tûth, *n. s.* పై కోర.

Eyewitness, y̅'wit-ness, *n. s.* కండ్లారచూచినవాడు.

Eyre, āre, *n. s.* నాకతరహా సర్క్యూటు కోర్టు.

Eyry, ā'ry, *n. s.* కొండమీద వుండే గూళివక్షియొక్క గూడు.

F

Fabaceous, fa-bā'shus, *adj.* చిక్కుడుకాయల సంబంధమైన.

Fable, fāble, *n. s.* కథ, కట్టుకథ, కల్పితకథ.

To Fable, fāble, *v. n.* కథ కల్పించుట, అబద్ధాలాడుట.

Fabled, fābld, *adj.* ప్రసిద్ధమైన, కథలలో చెప్పబడిన.

To Fabricate, fab'ri-cāte, *v. a.* కట్టుట, పుట్టించుట, కల్పించుట, సృష్టించుట, నిర్మించుట.

Fabricated, *adj.* కల్పించిన, సృష్టించిన, కల్పితమైన. * of stone శిలామయము.

Fabrication, *n.s.* కల్పన, సృష్టి. this word is a mere * యిది వట్టికల్పన, యిది వట్టి విశ్వామిత్రసృష్టి.

Fabrick, *adj.* సృష్టించబడ్డది. cloth of a fine * నాణ్యమైనగుడ్డ. a * of silk పట్టువస్త్రము. or building యిల్లు, భవంతి.

Fabulist, fab'ū-list, *n. s.* కథకుడు, కవి, పురాణకర్త.

Fabulous, fab'ū-lus, *adj.* కల్పితమైన, కృత్రిమమైన, మిథ్యయైన, లేనిపోని. the * origin of this people వీండ్ల పుట్టుకను గురించిన కల్పనకథ. this is a * account యిది నాకపుక్కిటి పురాణము. in * times కృతయుగమందు.

Fabulously, *adv.* కథగా, కల్పనగా, పుక్కిటిపురాణముగా.

Face, fāċe, *n. s.* ముఖము. he was standing with his * to the east వాడు తూర్పు ముఖముగా నిలుచుండినాడు. the surface పైతట్టు, మీదితట్టు. on the * of the earth భూతలమందు. on the * of the water నీళ్ళమీద. or features ముఖజాడలు, ముఖవైఖరి. the front or forepart of any thing ముందల. has he the * to say this? వాడు యే ముఖము పెట్టుకొని యిట్లా అంటాడు, యిట్లా అనడానికి వాడికి యేమి గుండెలున్నవి. have you the * to do this? నీవు దీన్ని యేముఖము పెట్టుకొని చెయ్యబోతావు. before the * యెదుట, ముఖము ముందర, సమక్షమములో. before his * అతనియెదట, అతని సమక్షములో. the * of the business కార్యవైఖరి, కార్యస్థితి. in the * of విరోధముగా, విరుద్ధముగా. in the * of the world or, in the * of day బాహాటముగా, లోకవిరోధముగా. in his father's * తండ్రికి విరోధముగా, తండ్రికి విరుద్ధముగా. how can you do this in the * of the law? చట్టమునకు విరుద్ధముగా నీవు యెట్లా చేతువు. death stared him in the * వాడికి చావు దగ్గరించినది. * to * యెదురెదురు, ముఖాముఖముగా, యెదురెదురుగా. when they met * వాండ్లు వొకరికొకరు యెదురుపడ్డప్పుడు. the boys made *s at him ఆ పిల్లకాయలు వాణ్ని వెక్కిరించినారు, కోణంగిచేష్టలు చేసినారు. he made *s at the physic ఆ మందునుచూస్తే వాడి ముఖము నానావకారాలుగాఉండెను. why should you make *s at the bargain ఆ బేరమునకు యెందుకు వెకిరిస్తూము దుచూస్తావు. యెందుకు అనుమానిస్తావు. they set their *s against him వాణ్ని నిషేధించినారు. flat on his * బోర్లపడ్డవాడై. he put a good * on the matter అది తనకు సమాధానమైనట్టు నటిం

చినాడు. he put a bold * on the matter అందున గురించి భయములేనట్టు నటించినాడు.

To Face, fāce, *v. a.* యెదిరించుట. యెదురుగా వుండుట. his house *s the sea వాడి యిల్లు సముద్రము చూస్తూ వున్నది. this house *s the east ఆ యిల్లు తూర్పు ముఖముగా వున్నది. the troops stood facing the mountain ఆసేన కొండకు అభిముఖముగా నిలిచినది. the ship could not * the storm ఆ గాలికి వాడ నిగ్గలేకపోయినది. when he *d me నాకు యెదురుగా వచ్చినప్పుడు. he *d me out with this story యీకథ చెప్పి సాధిస్తాడు. or to cover కప్పుట. they *d the bank with stone అకట్ట మొగదలకు రాళ్లుకట్టినారు. he *d the red coat with blue cloth. యెర్రకోటుయొక్క చేతుల అంచుకున్ను మెడకున్ను నూలుగుడ్డను వేసినాడు.

To Face, fāce, *v. n.* to come in front యెదురుగా వచ్చుట. యెదురుగాపోవుట. అభిముఖమౌట. which way does the house * ? ఆయిల్లు యేముఖముగా వున్నది.

Faced, *adj.* ముఖముగల. brazen * సిగ్గుమాలిన. an earthen bank * with stone ముందు కట్టు రాళ్లు కట్టిన మంటికట్టు. Two * or double * మోసగాడైన. మోసముగల. పైకిలాటకమైన. నోట వొకటి మనసున వొకటిగా వుండేవాడు.

Facet, *n. s.* పట్టు. a diamond cut in twelve *s పన్నెండు పట్లుకలిగిన వజ్రములము.

Facetious, fa-cē'shus, *adj.* సరసమైన. రసికతగల. హాస్యగరమైన. a * fellow సరసుడు. రసికుడు. a * poet వికటకవి. a * speech సరసోక్తి. యెకసక్కెపు మాట.

Facetiously, *adv.* సరసముగా. యెకసక్కెముగా.

Facetiousness, fa-cē'shus-ness, *n. s.* సరసము. రసికత. యెకసక్కెము.

Facile, fac'ile, *adj.* సులభమైన.

To Facilitate, fe-cil'i-tāte, *v. a.* సులభముచేసుట. వుసులుచేసుట.

Facility, fa-cil'i-ty, *n. s.* సుళువు. సులభము. వుసులు. చులకన. with * సులభముగా. తేలికగా.

Facing, fāc'ing, *n. s.* పైకట్టు. పిడికట్టు. the coat was red with blue *s చేతికొనలున్ను మెడాను నల్లగుడ్డగల యెర్రకోటు. the stone * of a tank గుంటయొక్క రాతిమెట్టు.

Facing, fāc'ing, *adj.* అభిముఖముగా వుండే. యెదటి. the house * mine నా యింటికి యెదురిల్లు. house * the sea సముద్రముచూస్తూవుండే యిల్లు. the troops stood * the prince ఆ సేన రాజుకు అభిముఖముగా నిలిచెను.

Facsimile, *n. s* (A match) ప్రతిగావుండేటిది. తుల్యముగా వుండేటిది. సరిగ్గావుండేటిది. తద్వత్తుగావుండేటిది. he wrote a * of my hand వాడు తద్వత్తు నా మోడిగా వ్రాసినాడు. his poem is a * of the other ఆ కావ్యమునుచూచి తూచా తప్పక అది యెట్లావున్నదో అట్లాగే తాను వొక కావ్యమును చెప్పినాడు.

Fact, fact, *n. s.* జరిగినపని. జరిగిన సంగతి. నడిచిన పని. కార్యము క్రియ. వాస్తవము. యథావస్థితి. నిజస్థితి. కలస్థితి. నిశ్చయము. the *s of the case ఆ వ్యాజ్యము యొక్క నిజస్థితి It is necessary that the court should know the real *s కోర్టు వారికి నిజస్థితి తెలియవలసినది ఆవశ్యము. such is the * జరిగినది యిదే. facto or in * వస్తుతః. క్రియాతః. కార్యతః. in * they are come మెట్టుకు వచ్చినారు. I caught him in the * చెయిజేతపట్టు కొన్నాను. పనిచేస్తూవుండగానే చిక్కినాడు. Dr. Cullen says There are more false *s than false theories current in the world అసద్ధతువులు లోకములో కొన్ని వుంటవి సరే గాని అపసిద్ధాంతములు మెండు.

Faction, fac'shon, *n. s.* కక్ష. కూటము. రాజద్రోహి సమాజము. కుట్రచేసేవాండ్లు. he was one of their * వీడు వాండ్లలో కలిసినాడు.

Factious, fac'shus, *adj.* కృత్రిమమైన. కుట్రలుచేసే. కలహముచేసే. ద్రోహియైన. he used * language కలహపుమాటలు చెప్పినాడు. * party కుట్రలుచేసే వాండ్లు. కలహగాండ్లు.

Factiously, *adv.* కృత్రిమముగా. కుట్రగా. కలహముగా. ద్రోహముగా.

Factitious, fac-tish'us, *adj.* కృత్రిమమైన. పితలాటకమైన. మాయమైన. * gold కాకిబంగారు. * coral మాయపగడము. * pearl చిప్పముత్యము. మాయముత్యము.

Factor, fac'tor, *n. s.* గుమాస్తా. వర్తకులుకూడి దేశాంతరమందు పెట్టినకోతి.

Factory, fac'tor-y, *n. s.* కార్ఖానా. an indigo * నీలి దొడ్డి. a gunpowder * తుపాకిమందు గిడ్డంగి.

Factotum, *n. s.* a servant employed alike in all

kinds of business పెట్టినపనులన్నిన్ని చేస్తూవుండే వాడు, అన్నిపనులు చేసేవాడు, హస్తకుడు. that man is the Rajah's * వాడు ఆ రాజుకు హస్తకుడుగా వున్నాడు.

Faculty, fac'ul-ty, *n. s.* the power of doing any thing శక్తి. the dog exerted all the faculties to please his master తన యజమానుణ్ని సంతోషపెట్టడానకు ఆ కుక్క తన యావచ్ఛక్తి చూపించినది. powers of the mind మనశ్శక్తి, బుద్ధి. the physical faculties కాయపుష్టి, దేహపటుత్వము. rational faculties జ్ఞానేంద్రియములు. the * of speech మాట్లాడేశక్తి. he lost his faculties వాడికి యింద్రియపటుత్వము తప్పినది. one of the faculties వైద్యుడు, లాయరు. seeing, hearing and the other faculties of the body చక్షురింద్రియము, శ్రోత్రేంద్రియము మొదలైన కర్మేంద్రియములు. caution, thought and the other faculties of the mind జాగ్రత, స్మరణ మొదలైనజ్ఞానేంద్రియములు. the * of goldsmiths i. e. the body or council కంసాలికి తగినవాండ్లు, కంసాలవారితెగ. the masters and professors of the several sciences పండితులు. the * or doctors వైద్యులు. శాస్త్రులు. Gentlemen of the * అంగశాస్త్రజ్ఞులు. యిది ముఖ్యముగా శాస్త్రజ్ఞులకు లాయరులకు చెల్లేమాట.

To Fade, fāde, *v. n.* వర్ణముతప్పుట. వాడిపోవుట. క్షయించుట. the colour of the cloth *d away ఆ గుడ్డచాయ పోయినది. the stars * at the approach of day తెల్లవారేటప్పటికి చుక్కలు మాసిపోతవి. his hopes *d away వాడికి నిరాశ అయినది.

Faded, *adj.* వర్ణముతప్పిన. వాడిపోయిన, మాసిపోయిన, క్షీణించిన. a * leaf పొరగాకు, ఎండాకు.

Fadeless, *adj.* వాడని.

Fading, *adj.* వాడిపోయేట్టి, అమ్లానమైన, క్షీణోన్ముఖమయ్యేట్టి, క్షయించే. her health is * దానికి వొళ్లు నలుకువగా వుంటున్నది.

Fæces, fē'cēz, *n. s.* మలము, పురీషము. the * of the metal చిట్టము, మష్టు.

Fag, fag, *n. s.* శ్రమ, ప్రయాస, అలసట. a hard * పాట్లమారి. a drudge or servant కింకరుడు. దాసుడు, గులాము. a fish- * జాలరిది, చేపలమ్మేటది.

To Fag, fag, *v. n.* శ్రమపడుట, దాసుడుగా ప్రవర్తించుట. he *ged hard to finish this దీన్ని ముగించడానకు నిండా పాటుపడ్డాడు. అనగా వొళ్ళు దాచకుండా కష్టపడి ముగించినాడని అర్థము.

To Fag, fag, *v. a.* to tire అలుపును కలగచేసుట. this *ged the horse very much యిందువల్ల గుర్రము నిండా అలిసినది.

Fagend, fag'end', *n. s.* బద్దె. quite at the * of the book ఆ గ్రంథము యొక్క కొట్టకొనను.

Fagged, *adj.* అలిసిన, ప్రాణము విసికిన.

Faggot, *n. s* కట్టెపుల్లలకట్ట, కట్టెపుల్లలకట్ట. sometimes spelt Fagot. a * of sweet herbs పుదీనా మొదలైన వాసనకూరాకులకట్ట.

To Faggot, *v. a.* కట్టలుకట్టుట, దిండ్లుకట్టుట.

To Fail, fāl, *v. n.* తప్పుట, వోడిపోవుట, భంగపడుట. he *ed to come రాకపోయినాడు, రాకతప్పినాడు. thou didst * to come రావైతివి. it *ed or was fruitless అది తప్పిపోయినది. అది నిష్ఫలమైపోయినది. I *ed to become his wife అతడికి పెండ్లాము కాకపోతిని. his patience *ed వాడి ప్రాణము విసికినది. before he had paid half the account the money *ed ఆ లెక్కసగము ముట్టకముందే ఆ రూకలు అయిపోయినవి. his strength *ed వాడి బలము పోయినది. his sight is *ing వాడికి దృష్టి మట్టుబడుతున్నది. the family *ed in the fourth generation ఆ వంశము నాలుగుతరాలతో నిలిచిపోయినది. the merchant *ed ఆ వర్తకుడు దివాలెత్తినాడు. * not to send him వాణ్ని పంపించకపోయేవు సుమీ, తప్పకుండా వాణ్ని పంపు. they will not * to come రాకుండా మానరు, తప్పకుండా వస్తురు, అవశ్యముగా వస్తురు. he *ed in his law promise ఆడినమాట తప్పినాడు. he *ed in his law suit వాడు వోడినాడు. should you * of effecting this నీవు దీన్ని చేయక తప్పితివేని.

To Fail, fāl, *v. a.* తప్పుట. do not * me నాకు తప్పక. God will not * those who trust in him తన్ను నమ్మినవాండ్లను దేవుడు చెయ్యి విడువడు. he *ed me నన్ను ఉపేక్షించినాడు, నన్ను చెయ్యి విడిచినాడు. my strength *ed me నాకు సామర్థ్యము తప్పినది. on receiving the blow on my head my eyes *ed me తలమీద దెబ్బతగలగానే నా కండ్లు తిరిగినవి. my legs *ed me and I fell నాకు

వాళ్ళునిలవక వచ్చాను. when we had been a month at sea our water *ed us నెల దినములు నీళ్ళమీద వుండేటప్పటికి మాకు మంచినీళ్ళు అయి పోయినది.

Fail, fāl, *n. s.* తప్పిపోవడము నిష్ఫలము కావడము without * తప్పకుండా.

Failing, fāl'ing, *n. s.* మూర్ఖత, కొరత, తప్పు దోషము, నేరము. he shewed her all her *s దానియందు వుండే దోషములన్నిటా అగుపరచి నాడు. vanity is a * of the female sex స్త్రీలకు వుండే దుర్గుణము గర్వము.

Failure, fāl'ūre, *n. s.* విచ్ఛిత్తి, తప్పడము, కొరమ. they met with * భంగపడ్డారు. చెడినారు. after the merchant's * ఆ వర్తకుడు దివాలె తీసిన తరువాత. on account of the * of her health దానికి వొళ్ళు కుదురుతేనందున. this school is a * యీ పల్లెకూటము పెట్టడము వ్యర్థము నిష్ఫలము.

Fain, fāin, *adj* సంతోషముగా. he was * to accept it (or, he was obliged to accept it) వాడు దాన్ని అంగీకరించవలసివచ్చినది, వేరే గతి లేక సమ్మతించినాడు. he was * to eat it వాడు దాన్ని తినవలసివచ్చినది, వాడు దాన్ని తినక వీలులేదు. I was * or glad to give him ten rupees to be silent వాడినోరు మూయడానికి పది రూపాయలు సుఖముగా యిచ్చాను. I would * help him but do not know how to do it వాడికి సహాయము చేయవలెనని వున్నది గాని యెట్లా చేసేది తెలియలేదు. I would * believe him but cannot వాణ్ని నమ్మవలెనని వున్నది అయితే నమ్మకూడదు. I would * go నాకు పోవలెనని వున్నది. I must * tell him వాడితో చెప్పవలసి వచ్చినది. I would * hope so అట్లా అయితే మంచిదే. అట్లా అయితే మేలే * would I have done so అట్లా చేసి వుంటినంటే బాగావుండును.

Faineant, *n. s* (French) చేతగానివాడు. అధీరుడు.

To Faint, fānt, *v. n.* మూర్ఛపోవుట. సొమ్మసిల్లుట. his soul *ed within him వాడికి ప్రాణము విసికినది.

Faint, fānt, *adj* మందమైన. నిస్త్రాణగావుండే. బడల్పుగావుండే, దుర్బలమైన. not bright మసకగావుండే, మసకమసకలాడే, a * light మిణుకుమిణుకు మనే వెలుతురు. a * sound హీనస్వరము, తగ్గుస్వరము, మందస్వరము. * hope రవంత ఆశ. * colour మసకవర్ణము. I have * hopes of his recovering వాడు బ్రతుకుతాడనే ఆశ నాకు నిండాలేదు. I have very * hopes of his paying the money వాడు ఆ రూకలు చెల్లించబోతాడనే ఆశ నాకు లేదు. the paper was ruled with * lines ఆ కాగితపు గీతలు చాయగా వుండినవి, లేలగా వుండినవి. a * heart అధీరుడు, పిరికి. this ink is * యీ యింకి నలుపు చాలదు.

Faint-hearted, fānt-hārt'ed. *adj.* పిరికిఅయిన, కోచ అయిన ధీరుడైన భయశీలుడైన.

Fainting, fānt'ing, *n. s.* మూర్ఛ. సోమ.

Faintish, *adj.* సొమ్మసిల్లిన. కొంచెముమూర్ఛ కలిగిన. the red is * అది మట్టి యెరుపు.

Faintly, fānt'ly, *adv.* హీనముగా, మందముగా, బడల్పుగా. she spoke * హీన స్వరముగా మాట్లాడినది.

Faintness, fānt'ness, *n. s.* మాంద్యము, బడల్పు, సొమ్మ, మూర్ఛ సొలపు. నిస్త్రాణ, నిస్సత్తువ.

Fair, fār, *adj* beautiful, handsome సుందరమైన, అందమైన. సొగసైన. చక్కని. a man of * complexion యెర్రనివాడు. this word applies only to complexions among natives of India the fairest of whom are of a redish colour, not dark నల్లని. Just న్యాయమైన. this is not * యిది అన్యాయము, యిదికూడదు. a * dismissal మర్యాదగా తోసివేయడము. * permission పరిష్కారమైన తరవు. a * half సగము. * price న్యాయమైన వెల. a * wind or favourable breeze అనుకూలమైన గాలి. * hair జనపనారవలె వుండే పసిపిల్ల కాయల వెంట్రుకలు. the day was foul but the night was * మధ్యాహ్నము మబ్బు, మైలగా వుండినది రాత్రి నిర్మలముగా వుండినది. in* weather మబ్బు మందారము లేనప్పుడు. the rain is over it is now * వాన వెలసి మబ్బు తీసిపోయినది. a prayer for * weather అతివృష్టి నివారక ప్రార్థన. * water తేటగా వుండేనీళ్ళు. నిర్మలోదకము. by * means మంచితనముగా. by * means or foul నయానైనా భయానైనా, మంచితనముగానైనా చెడుతనమునైనా. a * dealer న్యాయస్థుడు. నిదానస్థుడు the * sex స్త్రీలు, ఆడువాండ్లు, స్త్రీజాతి. the * one సొగసుకత్తె. among them the * sex are not taught to read వాండ్లలో స్త్రీలకు చదువు చెప్పడములేదు. he is

in a * way to be ruined వాడు సిద్ధముగా చెడి పొయ్యేగతిగా వున్నాడు.

Fair, fār, *adv.* మెల్లిగా, తిన్నగా, అనుకూలముగా, విహితముగా. * and softly తిన్నగా, మెల్లిగా, త్వరపడకుండా. he spoke me very * నాతో సరసముగానే మాట్లాడినాడు. Is this *? యిది న్యాయమా. they kept * with him వాడికి అనుకూలముగా నడుచుకొన్నారు. to copy * శుద్ధ ప్రతిగా వ్రాసుట.

Fair, fār, *n. s.* సంత. or annual festival at a pagoda తిరునాళ, ఉత్సవము. you are a day after the * సమయము తప్పి వచ్చినావు. మించిపోయిన తరువాత వచ్చినావు. the * స్త్రీలు.

Fairings, *n. s.* సంతలో కొనుక్కొన్న వింతైన వస్తువులు. పండుగనాడు తెచ్చే నజరు.

Fairly, fār'ly, *adv.* పరిష్కారముగా. తీరా. బొత్తిగా. తుట్టమర. న్యాయముగా, వొప్పుగా. a house * built సొగసుగా కట్టిన యిల్లు. the wall * fell down ఆ గోడ తీరా పడిపోయినది. they * killed him వాణ్ని తీరా చంపినారు.

Fairness, fār'ness, *n. s.* సౌందర్యము. న్యాయము. in * you must acknowledge this దీన్ని నీవు న్యాయముగా వొప్పుకోవలసినది.

Fair-spoken, *adj.* నాగరికముగా మాట్లాడే. a * man సరసముగా మాట్లాడే వాడు, బయిటికి చల్లగా మాట్లాడేవాడు.

Fairy, fā'ry, *n. s.* మోహిని. మాయ, యక్షిణి, శక్తి. that troubles infants బాలగ్రహము. యక్షుడు. కిన్నరుడు. the fairies కన్నికలు. గ్రహములు. * struck మోహిని పట్టిన. గ్రహము సోకిన.

Fairy, fā'ry, *adj* దివ్యమైన గాంధర్వ. a * weapon గాంధర్వాస్త్రము. * gifts మాయ వరములు. * gold మాయబంగారు. * melody అతి శ్రావ్యమైన పాట.

Faith, fāth, *n. s.* విశ్వాసము, నమ్మిక. శ్రద్ధ. "or belief, నిష్ఠ." W. ప్రత్యయము. A† in Heb. XI. I. (Compare note on Charity:) or Creed మతము. I have no * in this medicine యీ మందుయందు నాకు శ్రద్ధలేదు, పట్టులేదు. the Musulman * తురక మతము. to break * ఆడిన మాటతప్పుట. a breach of * ద్రోహము. he broke his faith ద్రోహియైనాడు. he kept his * విశ్వాసము తప్పకుండా వుండినాడు. conjugal * పాతివ్రత్యము. a divided * వ్యభిచారము. bad * ద్రోహము. she whe has conjugal * పతివ్రత. the national * కులానుసారమైన మతము. In good * I do not know నేను యెరుగను సుమీ. I made this statement upon his faith అతనిమాట నమ్మి చెప్పినాను.

Faithful, fāth'fūl, *adj.* విశ్వాసముగల, నిష్ఠగల. నమ్మికమైన. ప్రామాణికమైన. a * man (విశ్వస్యుడు. A† in Luke XVI. 10. I. Thes. V.24.) నిజస్థుడు. ప్రామాణికుడు. భక్తిపరుడు. a * translation సరియైన భాషాంతరము. యథామాత్రగా చేసిన భాషాంతరము. a * wife పతివ్రతయైన భార్య. a * saying (in 1 Tim. I. 15. విశ్వసనీయం. A†.) వాస్తవ్యము. a * servant నమ్మికమైన పనివాడు.

Faithfully, fāth'fūl-ly. *adv.* విశ్వాసముగా, సద్భక్తిగా, తప్పకుండా. నిర్వంచనగా. తిరుగుబ్బులేక, వున్నదివున్నట్టు. నమ్మికగా, ప్రామాణికముగా, యథార్థముగా, వాస్తవముగా.

Faithfulness, fāth'fūl-ness, *n. s.* విశ్వాస్యత A† in Rom. III. 3. భక్తి. [illegible]. నిజము. ప్రామాణికత్వము. పాతివ్రత్యము.

Faithless, fāth'less, *adj.* విశ్వాసములేని. వంచనైన. ద్రోహమైన. a * ally కపటసహాయి. శత్రు సాంగత్య వంటివాడు.

Faithlessness, *n. s.* కపటము ద్రోహము.

Fakeer, Fakir, *n. s.* ఫకీరు. సన్యాసి. భిక్షగాడు.

Falbala, *n. s.* శృంగారమైన కోక.

Falcated, fal'cāt-ed, *adj.* గాలమువలెవుండే, కొక్కివలె వుండే.

Falchion, fāl'shon, *n. s.* a short crooked sword వంకరదైన ఖడ్గము. యిది కావ్యములో వచ్చేమాట.

Falcon, fācn, *n s.* డేగ. శ్యేనము. లైరవిడేగ.

Falconry, *n s* డేగలను పెంచివేటకు మరిపే శాస్త్రము.

To Fall, fāll, *v. n* పడుట. his countenance fell (In Gen. iv. 6. విమన్నవదనుడాయెను) వాడి ముఖము పెంకువలె అయినది. dew or rain *s కురుస్తున్నది. the price of rice fell బియ్యము వెల తగ్గినది. the wind fell గాలి అణిగినది. the stream, or tide, fell ప్రవాహము తీసిపోయినది, పోటు అణిగినది. పాటుకాలము వచ్చినది. the leaves fell ఆకులు రాలినవి when the shadow fell upon this line ఆ నీడ యీ గీతమీదికి వచ్చినప్పుడు. he

fell in the field యుద్ధరంగములో చచ్చినాడు. he fell a victim to love మరులుకొనబడ్డాడు. It fell to his lot to break his leg వాడి అదృష్టము వాడి కాలు విరిగినది. It fell to my share అది నా పాలిటికి వచ్చినది. the estate fell to him ఆ యాస్తి వాడికి వచ్చినది. he fell asleep నిద్రపోయినాడు they fell down at his feet in homage సాష్టాంగదణ్ణములు పెట్టినారు, వాడి కాళ్ళ మీద పడ్డారు. he has *en a way చిక్కిపోయినాడు. కృశించిపోయినాడు. సన్నమూలు వడికినాడు. his face has *en away వాడి ముఖము పీక్కుకపోయినది. that family has *en away ఆ కుటుంబము నశించిపోయినది. he fell away from God ఆ దూర్త పతితుడైనాడు. they fell away from him అతని యందు భక్తిని విడిచినారు. his friends fell away from him స్నేహితులు అతన్ని చెయి విడిచినారు. the troops fell back ఆ బారు వెనక్కు వెనక్కు అడుగు పెట్టుకొని జరిగినది. ఆ బారు వెనక్కు నడిచినది. the army fell back to the village ఆ వూరిని దాటి మించిపోయిన సేన మళ్ళి తిప్పుకొని ఆ వూరికి వచ్చినది. Our troops fell back upon the wood మా సేన మళ్ళి తిప్పుకొని ఆ యడవికి వచ్చినది, అనగా ముందు మించిదాటిపోయి ఆ యడవికి వచ్చినదన్నట్టు. he fell back from his promise వాడు అడిన మాట తప్పినాడు. the boy fell back in learning ఆ పిల్లవాడు చదువులో జబ్బు అయినాడు. వెనక్కు పడ్డాడు. he walked on and she fell behind వాడు ముందర మించిపోయినాడు, అది వెనక చిక్కినది, వెనకబడ్డది. his boat fell clear of mine వాడి పడవ నా పడవమీద తగలకుండా తొలగిపోయినది. the boat fell down the river పడవ ప్రవాహమును అనుసరించిపోయినది. when the bill *s due హుండి గడువు నాటికి. his boat fell foul of mine వాడి పడవ నా పడవ వొకటితో వొకటి కొట్టుకొన్నది. his carriage fell foul of mine వాడిబండి నా బండి వొకటితో వొకటి కొట్టుకొన్నది. he fell foul of them వాండ్ల మీద తిరిగినాడు అనగా రేగినాడు. he fell in debt వాడు అప్పులపాలైనాడు. the roof has *en in ఆ యింటి పైకప్పు కూలినది. the well has *en in ఆ బావి పడిపోయినది. the horse has *en in flesh ఆగుర్రము చిక్కిపోయినది. బక్కచిక్కినది. he fell in love with her దానియందు వ్యామోహపడ్డాడు. he fell in with them వాండ్లతో అయిక్యమైనాడు. వాండ్లతో కలుసుకొన్నాడు. his opinion *s in with mine వాడి అభిప్రాయమున్ను నాదిన్ని వొకటిగానే వున్నది. he fell in with them on the road దోవలో వాడికివాండ్లు అడ్డపడ్డారు. యెదురుపడ్డారు. where did you * in with the horse ఆ గుర్రము నీకు యెక్కడ చిక్కినది. తగిలినది. they fell into conversation మాటల్లో పడ్డారు మాట్లాడసాగినారు. the river *s into the sea ఆ యేరు సముద్రగామియౌతున్నది. he fell into an error పొరబడ్డాడు, తప్పినాడు. they fell into the procession ఆ వూరేగింపులో కలుసుకొని పోయినారు. he fell into the snare వాడు వలలో చిక్కినాడు, తగులుకొన్నాడు, మోసపోయినాడు. he fell into the hands of the enemy శత్రువులచేత చిక్కినాడు. he fell into sin పాపసక్తుడైనాడు. he fell into apostasy మతభ్రష్టుడైనాడు. he fell into disgrace అవమానపడ్డాడు. the horse fell lame గుర్రము కుంటిది అయినది. the rope fell loose దారము వదిలింది, ఆ కట్టు వదిలింది. when it fell night చీకటి కాగానే, చీకటిపడగానే. In age the hair *s off ముసలితనములో వెంట్రుకలు రాలిపోతవి. వూడిపోతవి. his hat fell off వాడి టోపి పడిపోయినది. his health begins to * off వాడికి ఆరోగ్యము మట్టుపడడము కు ఆరంభించినది. the school is now *ing off ఆ పల్లెకూటము యిప్పట్లో తగ్గినా వున్నది. they fell on their knees వాండ్లు మోకరించినారు. he fell on his back వెల్లవెలకిలపడ్డాడు. he fell on his belly బోర్లపడ్డాడు. the feast *s on the 5th ఆ పండుగ అయిదోతేది వస్తున్నది. when my eye fell upon him వాడి మీద నా దృష్టి పారినప్పుడు. the truth fell out నిజము బయిటపడ్డది. it fell out that the house was vacant ఆ యిల్లు పూరకవుండేటట్టు సంభవించినది. they fell out or wrangled వాండ్లకు కలహము వచ్చినది. matters so fell out that I could not go నేను పోకుండావుండేటట్టు పనులు సంభవించినది. he fell sick రోగముతో పడ్డాడు. to * to మొదలుపెట్టుట, ఆరంభించుట. they fell to మొదలుపెట్టిరి, ఆరంభించిరి. the whole party then fell to అందరు భోజనము చేయసాగినారు. మొదలుపెట్టినారు. this word *s under that rule యీ శబ్దమునకు ఆ సూత్రము ఆధారముగా వున్నది. to

let * జారవిడుచుట. some words that he let * వాడి నోరుజారివచ్చిన మాటలు. we must take care of lambs at their first *ing గొర్రెపిల్లలను వేసేటప్పుడు మనము జాగ్రతగా వుండవలసినది.

Fall, fâll, *n. s.* పడడము. పతనము. he had a * పడ్డాడు. after the * of the empire ఆ ప్రభుత్వము పోయిన తరువాత. a * of rain వర్షము. the * of the year or autumn ఆకులురాలే కాలము. అనగా శరదృతువు. there was a * in the price ధరతగ్గిపోయినది. the * of her neck దాని కంఠము యొక్క ఆరోకపాటు. the * of the loins నడుము యొక్క ఆరోకపాటు. a * or dying sound in music మూర్ఛన. night * చీకటిపడేవేళ. a water * నిర్ఝరము. సెలయేరు. the * of man or the * of Adam పతితుడు కావడము. అనగా ఆదము పాపగ్రస్తుడు కావడము.

Fallacious, fal-lā'shus, *adj.* మోసముగావుండే. మాయగావుండే. నమ్మరాని. తేనిపోని. he made * promises వట్టిఆశలు పెట్టినాడు.

Fallaciously, *adv.* మాయగా. మోసముగా. కృత్రిమముగా. దొంగతనముగా.

Fallaciousness, *n. s.* మోసము. మాయ. కృత్రిమము. వంచన. through the * of these symptoms యివి నమ్మరాని లక్షణములు గనక. దొంగలక్షణములు గనక.

Fallacy, fal'la-çy. *n. s.* మోసము మాయ. భ్రమ. వంచన. కృత్రిమము. పితలాటకము. టక్కు. It is a mere * to say that education in English will not shake the prejudices of the Hindus యింగ్లీషు చదివడము చేత హిందువుల యొక్క మతమునకు భంగము కాదని చెప్పడము వట్టి భ్రమ.

Fallen, *adj.* పడ్డ. పడిపోయిన. the price is * ధర తగ్గినది. * away చిక్కిపోయిన. ఒక్కచిక్కిన. కుష్కించిన. he is much * away వాడు చాలా చిక్కిపోయినాడు. the river is * away ఆ యేరు వట్టిపోయినది. as man is a * creature మనుష్యులు పతితులైనందున. a * countenance చిన్నబోయిన ముఖము. విషణ్ణవదనము.

Fallibility, fal-li-bil'i-ty, *n. s.* పొరబాటు భ్రమ భ్రాంతి. on account of the * of human testimony every judge is liable to pass wrong decisions మనుష్యులు చెప్పే సాక్ష్యములో పొరబాటు సంభవించేది గనుకనక న్యాయాధిపతులుచేసే తీర్పు అప్పుడప్పుడు తప్పు అయిపొయ్యేది కద్దు. I will shew you the * of this rule యీ సూత్రములో వుండే పొరబాటును నీకు అగుపరుస్తాను. యీ సూత్రమునకు అపవాదము కద్దు.

Fallible, fal'li-ble. *adj.* పొరబడే. భ్రమించే. మోసపొయ్యే. the wisest of men is * యెంత బుద్ధిమంతునికైనా పొరబాటు కద్దు. I confess that our judgement is * మనము చేసే తీర్పులో అప్పటప్పటికి పొరబాటు సంభవించకపోదు.

Falling, *adj.* పడే. పడుతూవుండే. a * star రాలే నక్షత్రము. he is * asleep వానికి కూరుకుపట్టింది.

Falling, *n. s.* పడడము. * off తగ్గడము. I perceive a great * off in my health నా శరీరము నానాటికి దుర్బలముగా వున్నది. there is no * off in the revenue దివాణపు రూకలు నష్టములేదు. * out జగడము.

Falling-sickness, fâll-ing-sick'ness, *n. s.* కాకి సోమాల, మూర్ఛ వాయువు.

Fallow, fal'lo, *adj.* బీడుగావుండే. * land or * field బీడు. బీటి పొలము. the land lay * for ten years ఆ నేల పది యేండ్లు బీడుగా వున్నది. to break up * ground బీడుపడిన నేలను దున్నుట. * deer పొడలు గల లేళ్లు. యిరలు.

Fallows, *n. s.* బీళ్లు, పోళ్లు. బీటిపొలము

False, fâlse, *adj.* తప్పైన. అబద్ధమైన. అప్రామాణికమైన. మాయమైన. మోసమైన. కృత్రిమమైన. బూటకమైన వుత్త. వట్టి. a * man, a * woman or a * thief ద్రోహి. పాపి. a * bond తప్పు పత్రము. * weights తప్పుగుండ్లు. తప్పుకట్లు. a * answer తప్పు వుత్తరము. a * oath అసత్యము. * step పిచ్చి పనిచేసి. * or misplaced benevolence పిచ్చిదయ. అవివేకముగా చేసిన దయ. అనుగ్రహము చేయరాని విషయములందు చేసిన అనుగ్రహము. this is a * experiment, for it proves nothing యిది తప్పుపరీక్ష యేలనంటే యిందుచేత ఏమీ తెలియదు. * appetite దొంగ ఆకలి. or groundless నిరాధారమైన. a * criticism or groundless objection దురాక్షేపణ. a * charge తప్పు వ్యాజ్యము. అభాండము. a * charge in an account అన్యాయముగా కట్టినపద్దు. * friendship కపటస్నేహము. * tear నీలికన్నీరు. * imprisonment నిష్కారణముగా కైదులో పెట్ట

దము. he brought an action against them for * imprisonment వాండ్లను నిష్కారణముగా చెరలో పెట్టినందున గురించి వ్యాజ్యము తెచ్చినాడు. * Logic కుతర్కము. a * man అప్రామాణికుడు. a * note in music అపస్వరము. * or delusive pleasures నశ్వరమైన సుఖములు. In fever we feel a * exhilaration జ్వరములో సోకపిచ్చి వుల్లాసము వస్తున్నది. * shame నిష్కారణమైన సిగ్గు, నిరర్థకమైన సిగ్గు. a * conclusion తప్పుగా భావించుకోవడము, తప్పువూహ. * parsimony పిచ్చి లోభిమి. a * pearl కృత్రిమ ముత్యము. చిప్ప ముత్యము, మాయ ముత్యము. * signification or inference అపార్థము. * spelling తప్పుగా వ్రాయడము. a * door మూపుకు తలుపువలె వ్రాసిన. a * diamond తరపు, తోరమల్లి. * coral మాయ పగడము. లక్క పగడము. మట్టి పగడము. * emerald మరకత పచ్చ, గాజుపచ్చ. or additional or not natural as, * hair బొంత వెంట్రుకలు, సవరము. * teeth మారు పండ్లు పెట్టుకొన్న పండ్లు. a * eye మారుకన్ను పెట్టుకొన్న కన్ను. the true ribs పక్క టెముకలు. the * ribs పక్క టెముకలకు అడుగున వాటితో చేరినట్టు వుండే చిన్న టెముకలు. a * key or picklock కన్నం వేసే మిద్దె, మారు తాళము. shifting or temporary అస్థిరమైన, తాత్కాలిక. thus, the * bottom of a ship వాడ అడుగున వేసిన రెండో పొర. the box had a * bottom యీ పెట్టెలో దొంగ అడుగు వుండేది. the * skin పైతోలు. the * cover of a book పుస్తకము పైన వేసిన కాగితము. a * ground or quicksand లోతు తెలియని, అడుగు పెట్టితే లోనికి దించుకొనిపొయ్యే యిసుక. a * moon (or a thing that looked like a moon) కపటేందుడు. * quantity in prosody ఛందోభంగము, అనగా లఘువుకు బదులుగా గురువును పెట్టడము. a * meteor పడిపొయ్యే చుక్క అనగా ఉల్కాఖండముగా మైనది. * grammar వ్యాకరణ విరోధము, లక్షణ విరుద్ధము. In 2 Cor. XI. 26 వేషధారి. A†. కల్పిత. C†. అబద్ధపు P†.

False, fâlse, *adv.* తప్పుగా.

False-hearted, fâlse-hârt'ed, *adj.* ద్రోహియైన, కపటియైన, కృత్రిమియైన.

Falsehood, fâlse'hŭd, *n. s.* అబద్ధము, అనృతము, అప్రామాణికత, అపోహము, కల్ల.

Falsely, fâlse'ly, *adv.* అబద్ధముగా, అనృతముగా, అప్రామాణికముగా, తప్పుగా, ద్రోహముగా.

Falseness, *n. s.* అప్రామాణికత, కాపట్యము, వంచన, ద్రోహము, మాయ. from the * of this story యిది కట్టుకథగనక, యీ మాట అబద్ధము గనక.

Falsification, fâls-i fi-cā'shon, *n s.* కల్పన, అబద్ధము నిరూపించడము. this is a mere * యిది వట్టి మాయ. యిది వట్టి కల్పన.

To Falsify, fâls'i-fy̆, *v. a.* అబద్ధముచేసుట, నిజము కాదని అగుపరచుట. this paper falsifies what he said యీ సాధనముచేత వాడు చెప్పినది అబద్ధమౌతున్నది. he made this prediction but the event falsified it యిట్లా జరగబోతుందన్నాడు గాని అది జరగడములో వాడు చెప్పినది అబద్ధమైపోయినది.

Falsity, fâls'i-ty, *n. s.* అబద్ధము, మాయ.

To Falter, fâl'tĕr, *v. n.* తడబడుట, తొట్రుపడుట. సంకోచించుట, వెనుకదీసుట. she *ed through shame సిగ్గుచేత దానికి నోరు తడబడ్డది. he *ed out a few words తడబడుతూ కొన్ని మాటలు చెప్పినాడు. he *ed out "I killed her" నేను దాన్ని చంపినానని నోరు తడబడుతూ చెప్పినాడు. * ing accents గద్గదస్వరములు.

Fame, fāme, *n. s.* కీర్తి, ఖ్యాతి, యశస్సు, పేరు, ప్రతిష్ఠ. ill * అపఖ్యాతి. a house of ill * అపవాదగృహము అనగా గుడిసె వేటుల యిల్లు.

Familiar, fa-mil'yar, *adj.* వాడుకైన, అలవాటువడ్డ, మరిగిన, చొరవగల, సాధారణమైన, సరసమైన. he used * language చనువుగా మాట్లాడినాడు. చొరవగా మాట్లాడినాడు, సరసముగా మాట్లాడినాడు. this man is * with the house ఆ యింటిలో వీడు తెరుగని చోటు లేదు. are you * with Tamil నీకు అరవము బాగా తెలుసునా. he is not * with English వాడికి యింగ్లీషు బాగా రాదు. you should not be so * with a servant నీవు పనివాడికి యింత చనువు యివ్వరాదు. the work is not * to him వాడు ఆ పనిలో పనుబడ్డ వాడు కాడు. this language is not * to his ears యీ మాటలు వాడి చెవులకు వింతగా వుండినవి. I am * with that road or that road is * to me ఆ దోవ వాకు బాగా తెలుసును, ఆ దోవ నాకు వాడికే. in an official letter you ought not to use * language సర్కారు కాకితాలలో సరసోక్తులు ప్రయోగించరాదు. Familiar Dialogues సాధారణ

మైన సంభాషణ గ్రంథము. వాడికగా మాట్లాడే మాటల పుస్తకము. the child grew * with her ఆ బిడ్డ దాని దగ్గర మరిగిపోయినది.

Familiar, fa-mil'yar. *n. s.* ఆప్తుడు, అంతరంగుడు. or servant కింకరుడు. or devil యక్షిణి. Vetala was the * of Vicramarka భేతాళుడు విక్రమార్కుడికి వశ్యుడుగా వుండినాడు.

Familiarity, fa-mil-yi-ar'i-ty, *n. s.* విహితము, పరిచయము, చనువు, చొరవ, మాలిమి. కలియకలుపు, అలవాటు. * breeds contempt చనువుచేత అలక్ష్యము కలుగుతున్నది.

To Familiarize, fa-mil'yar-ize, *v. a.* అలవరచుట, మరుపుట, వాడుకచేయించుట. a residence at Madras *d him with Tamil చెన్నపట్టణములో వుండడముచేత వాడికి అరవము అలవాటు అయినది. you should * him to danger వాడు పడిచెడి గారేటట్టుచేయవలసినది. you should * yourself to translation నీవు భాషాంతరము చేయడమునకు వాడికచేయవలసినది.

Familiarized, *adj* పనుబడ్డ. అలవాడబడ్డ. మరిగిన.

Familiarly, *adv.* చనువుగా. చొరవగా. సరసముగా.

Family, fam'i-ly, *n. s.* సంసారము. కుటుంబము వంశము. a man with a large * or the father of a large * కుటుంబి. బహుకుటుంబి. the inmates of my * నా యింట్లో వుండేవాండ్లు. they form one * వాండ్లు వొక సంసారముగా వున్నారు, ఏక భాండాశనులుగా వున్నారు. * worship యింట్లో వుండేవాండ్లందరున్ను వొకటిగా కూడి చేసే పూజ. he has separated from his brother's * అన్న సంసారములో నుంచి వేరుపోయినాడు. he received me into the bosom of his * వాడు నన్ను తన బిడ్డగా విచారించినాడు. we have families మేము పిల్లలుగలవారము he is one of the Royal * by blood రాజవంశస్థుడు. or by residence రాజయొక్క సంసారముతో కూడా వుండేవాడు. he lives in the Royal * వాడు రాజు సంసారముతో కూడా వున్నాడు. a man of * కులస్థుడు. a man of great or high * రాజవంశస్థుడు, కులీనుడు. గొప్పవంశస్థుడు. But a * man is a rogue అయితే a * man అంటే దొంగల పెద్ద అనే అర్థము. has she any * దానికి యేమైనా బిడ్డలా. he is a man of great * అతడు గొప్ప వంశస్థుడు. she was in the * way అది గర్భముగా వుండినది. priest పురోహితుడు. a * name యింటి పేరు, వంశనామము. * or popular, excellent లోకహితమైన, సర్వసాధారణమైన, జనసమ్మతమైన, అందరికిన్ని కావలసిన, ఉత్తమమైన శ్రేష్ఠమైన, దివ్యమైన. * medicines అందరికిన్ని కావలసిన మందులు. * edition దివ్యముగా అచ్చువేయించిన పుస్తకము. * geography &c. a * Bible సాధారణమైన టీకగల గ్రంథము. a * history of Europe సాధారణముగా పిల్లకాయలకు వుపయోగముగా వ్రాసిన యూరోపుచరిత్ర the * Shakespear శృంగార శ్లోకములను విడిచిపెట్టి అచ్చువేయించిన నాటకములు.

Famine, fam'ine, *n. s.* కరువు, కాటకము, క్షామము. దుర్భిక్షము.

To Famish, fam'ish, *v. a.* కడుపుకు వేయకుండా చంపుట. పస్తువేసి చంపుట.

To Famish, fam'iish, *v. n.* కడుపుకు లేక చచ్చుట. పస్తుగా చచ్చుట.

Famished, *adj.* ఆకలితో అల్లాడే, కడుపుకు లేక చచ్చిన. I feel quite * నాకు ఆకలి ప్రాణముపోతున్నది.

Famishedly, *adv.* ఆహారముమీద ఆతురముగా, క్షుధాతురముగా అత్యాసక్తిగా.

Famishing, *adj.* ఆహారములేక చచ్చే. కూటికిలేకచచ్చే. పస్తుగాచచ్చే.

Famous, fa'mus, *adj.* పేరుగల. కీర్తిగల. ప్రఖ్యాతిగల. ప్రసిద్ధమైన. in the vulgar sense "admirable" విచిత్రమైన, చోద్యమైన; as, a * bargain దొడ్డబేరము. a * rain దొడ్డవాన. a * or sovereign remedy దివ్యౌషధము, మహౌషధము.

Famously, fa'mus-ly, *adv.* ప్రఖ్యాతిగా. vulgarly దివ్యముగా.

Fan, fan, *n. s.* విసనకర్ర, విసెన, వ్యజనము. or winnowing basket చేట. for sifting జల్లెడ.

To Fan, fan, *v. a.* విసురుట. seeing him angry she *ned the flame వాడు కోపముగా వుండేది కనుక్కొని మరిగేటట్టు చేసినది. he *ned her to sleep దాన్ని విసిరి నిద్రపుచ్చినాడు.

Fanam, *n. s.* a penny రూక. a single * or half penny చిన్నరూక. a half * అడ్డుగ. a double * పెద్దరూక. In some places a double * is called రూక. a single * is called అడ్డుగ.

Fanatic, fa-nat'ic, *adj.* మూఢభక్తిగల, స్వమతమును గురించి సాహసముగల, వీరముష్టివలెవుండే. a *

Vaishnavite వీరవైష్ణవుడు.

Fanatic, fa-nat'ic, *n. s.* మూఢభక్తిగలవాడు, స్వమతమందు అతి మూర్ఖత గలవాడు, మతవిషయమై వెర్రి సాహసము గలవాడు, వీరముష్టి వలె వుండేవాడు.

Fanaticism, fa-nat'i-ćism, *n. s.* మూఢభక్తి, మతవైరాగ్యము, స్వమతమును గురించిన మూర్ఖత, స్వమతమును గురించిన వెర్రిసాహసము, వీరముష్టితనము.

Fanciful, fan'ci-fŭl, *adj.* వట్టియోచనగల, చపలచిత్తమైన, వింతైన, విపరీతమైన, చిత్రవిచిత్రమైన. a * device చమత్కారము. this poem is full of * devices యీ గ్రంథములో చిత్రవిచిత్రమైన చమత్కారములు నిండావున్నవి. she wore a * dress అది వింతబట్టలు కట్టుకొన్నది. you are very * నీవు చపలచిత్తుడవు, నీకు చంచలగుణములు. నీకు నిమిషానికి వొకగుణము. a * reason తెలివిలేని హేతువు.

Fancifully, *adv.* సొగుసుగా, శృంగారముగా.

Fancy, fan'ćy, *n. s* imagination భావన. యోచన. తలంపు. భావము. they have a * that you are gone నీవు పోయినావనుకొన్నారు. I have some * that I have seen this book before యీ పుస్తకమును నేను మునుపుచూచినట్టు తోస్తున్నది. this is a mere or empty * యిది వట్టిభ్రమ. a foolish * వెర్రియోచన. inclination మనసు. యిష్టము యిచ్ఛ. ఆశ. have you any * for that house ఆ యిల్లేమైనా నీకు యిష్టమా. having no * to do so అట్లా చేయడమునకు యిష్టములేదు. I have no * for that అది నాకు యిష్టములేదు. the horse does not strike my * ఆ గుర్రము నాకు యిష్టములేదు. she took a * to him అది వాణ్ని వలచినది. he has no * for food వాడికి అన్నముమీద యిష్టములేదు, బుద్ధిలేదు. she wears a * dress దానికి యిష్టమైన వేషము వేసుకొంటున్నది, అనగా కులాచార మతాచారములకు విరుద్ధముగా దానికి మనసు వచ్చిన వేషము వేసుకొంటున్నది. * work చిత్రపని, చిత్రవిచిత్రమైనపని. a * ball ప్రతిమనిషిన్ని మారువేషములు వేసుకొని వచ్చే విందు. a * man వలపుగాడు, సొగుసుగాడు.

To Fancy, fan'ćy, *v. n.* తోచుట, తలచుట, యెంచుట, భావించుకొనుట. I * so నాకు అట్లా తోస్తున్నది. they fancied that he is gone వాడు పోయినాడనుకొన్నారు.

To Fancy, fan'ćy, *v. a.* యిచ్ఛయించుట, ఆశించుట. I * that horse ఆ గుర్రముమీద నాకు యిచ్ఛగా వున్నది. such food as the appetite fancies మనసుకు యింపైన ఆహారము. a bird-fancier పక్షులమీద పడి చచ్చేవాడు, పక్షులమీద వలపు గలవాడు.

Fandango, *n. s.* నాట్యవిశేషము, యిది కేవల శృంగార రసప్రధానమైన నాట్యము.

Fane, fāne, *n. s.* గుడి, దేవాలయము.

Fang, fang, *n. s.* కోర, దంష్ట్రము.

Fanged, fanged, *adj.* కోరలుగల.

Fangled, fang'gld, *adj.* See New-fangled కొత్తగా కల్పించిన, వింతైన, విపరీతమైన, చోద్యముగావుండే.

Fantastic, fan-tas'tic, *or* **Fantastical,** fan-tas'tic-al, *adj.* వింతైన, విచిత్రమైన, చోద్యమైన, విపరీతమైన, తెలివిలేని. a * religion విపరీతమైన మతము.

Fantastically, *adv.* వింతగా, విచిత్రముగా, విపరీతముగా, చోద్యముగా.

Fantasticalness, *n. s.* వింత, విపరీతము, చోద్యము.

Fantasy, fan'ta-sy, *n. s.* See Fancy యిది కావ్యములో వచ్చే శబ్దము.

Fantom, *n. s.* మాయ, భ్రమ, భూతము. See Phantom.

Faquir, Fakeer, *n s.* పకీరు, సన్యాసి, భిక్షగాడు.

Far, Fâr, *adv.* దూరముగా. this is * worse than the other దానికంటె యిది మరీ అన్యాయము. he had * better die than do this యిట్లా చేయడముకంటె వాడు చావడము మేలు. he is * advanced in age వాడికి చాలాయేండ్లు అయినవి. * removed దూరమందువుండే, దూరస్థమైన. * sighted దూరదృష్టిగల. బహుదూరానకు దృష్టిపారే. దీర్ఘాలోచనగల. Do you say that he is your enemy * otherwise వాడు నీకు శత్రువంటావా యెంత మాత్రము కాదు. his house is as * as yours's నీ యిల్లు యెంతదూరమో వాడిల్లు అంతదూరమే. as * as I know నాకు తెలిసినంతలో, నాకు తెలిసిన మట్టుకు. as * as I can నా వల్లనైనమట్టుకు. he went so * as to beat her వాడు దాన్ని కొట్టేంత మట్టుకు అయినాడు. So * from advising him I have not even seen him నేను వాణ్ని మొదలు చూడనేలేదే నేనువాడికి బుద్ధి చెప్పేదనే దెక్కడ. I am * from home నేను దేశాంతరమందు వున్నాను. it is * from hot to-day యీవేళ యెండ యేమిన్ని లేదు. you are * from right నీవు చెప్పినది యెంత

మాత్రము న్యాయముకాదు. Do you suppose that they will consent, * from it సమ్మతింతురనుకొన్నావా అది యెంతమాత్రము లేదు. this is * from sufficient యిది యెంతమాత్రము చాలదు. I am * from well నాకు సౌఖ్యముగా లేదు. I have not bought the house so * from it that I have taken another నేను ఆ యిల్లు కొనుక్కోవడమా అది యెక్కడిది నేను వేరేవొకటి కొనుక్కొన్నానే * from easy సులభము కాని. from just న్యాయముకాని * from trifling స్వల్పముకాని, విశేషమైన. I am * from saying so అట్లా నేను ఖండితిగా అనను. this goes * to prove that those men are relations యిందువల్ల వాండ్లు బంధువులని బహుశా యేర్పడుతున్నది. how * is it finished అది యెంతమాత్రమైనది. how * is Conjeveram from Madras పట్నానికి కంచి యెంతదూరము. Note in such phrases "*from*" is translated "*to*". * and wide నలుదిక్కుల నాలుగుతట్ల, యేతట్లుచూచినా. the night is * spent తెల్లవారవచ్చినది. the day is * spent అస్తమానము కావచ్చినది. thus * యింతమట్టుకు, అంతమట్టుకు. a * off country అతి దూరదేశము.

Far, fâr, *adj.* దూరమైన దూరములోవుండే. a * country దూరదేశము. his tent is pitched on the * side of that house వాని డేరా ఆ యింటికి అవతలితట్టున వేసివున్నది.

Farce, fârce, *n. s* హాస్యనాటకము. పరిహాసము. it is all a * అది అంతా వట్టి పితలాటకము. అది అంతా వట్టి బూటకము. అది అంతా వట్టి మాయలు. అది అంతావట్టి నటనము. he kept up the * so as to persuade them వాండ్లను నమ్మించడానకు పూరక నటించినాడు. your keeping up the * is of no use యీ వట్టి అభినయమువల్ల యేమి ప్రయోజనము.

Farcical, fârc'i-cal, *adj.* నవ్వించే. నవ్వువచ్చే it is quite * దాన్ని చూస్తే నవ్వు వస్తున్నది.

Farcy, fâr'cy, *n. s.* గుర్రములకు వచ్చే ఒకానొకరోగము, యిది వొకతరహా నవ, దీన్ని అగ్నివాయు వని అంటారు.

To Fare, fâre, *v. n.* సాగుట, జరుగుట, వెళ్లుట. how did you * నీపని యేమైనది. నీకు మంచి భోజనము దొరికినదా. he *d sumptuously every day వాడికి ప్రతిదినమున్ను మంచి భోజనము చిక్కుతూ వచ్చినది. he *d hard నానాకష్టగండ్లున్ను పడుతూ వచ్చినాడు. they *d better than me నాకంటే వాండ్లు మేలే who *s best వీండ్లలో యెవరి అదృష్టము మంచిది.

Fare, fâre, *n. s* price of passage in a vehicle by land or by water, used only of that which is paid for the person, not the goods కూలి. ఒక గామొకడు వాహనము మీదగాని పడవమీద గాని పోయ్యేటందుకిచ్చే యిచ్చేకూలి. food prepared for the table, provisions భోజనము. ఆహారము. hard * మట్టిది. అధ్వాన్నమైన భోజనము. noble * సుభోజనము సదన్నము.

Farewell, fâre-well, *or* fâre'well, *adv. or interj* పోయి రమ్మనడం పోకవలె పోకరు చెప్పుకొనే పుప చారవాక్యము, సుఖముగా పోయిరా, సుఖముగా పోయి వస్తావా అనడము, మంచిది పోయివస్తాను అని చెప్పుట. సుఖముగా వుండుమనుట. he bade them * పోయివస్తానని సెలవు పుచ్చుకొన్నాడు. పోయి వస్తాగా అని సెలవు యిచ్చినాడు. he bade * to his village తన వూరికి వందనముపెట్టినాడు అనగా తన వూరిని వదులుకొన్నాడు. you may bid * to that money ఆ రూకలు ఆశ విడిచిపెట్టు you may bid * to grief యిక నువ్వు దుఃఖమును విడిచిపెట్టు. he bade * to the world దానిని విసర్జించినాడు. a * letter వూరికి పోయివస్తానని వ్రాసినానే జాబు లేక వూరికిపోయివస్తాను దా అని వ్రాసేజాబు. a * visit వూరికి పోయ్యేసమయమందు పోయి భేటిచేసి రావడము వూరికి పోయ్యేసమయమందు పోయి కని పించుకోవడము Before taking * of this subject I will mention one thing more యింకొక సంగతిని చెప్పి దీనిముగిస్తాను. In Act XV. 29. యిందుచేత మీకు క్షేమము. A† శుభము.

Far-famed, *adj* మహాప్రసిద్ధమైన. జగద్విఖ్యాతమైన.

Far-fetched, fâr-fetcht', *adj.* దూరము నుంచి తెచ్చిన. a * simile అసంగతమైన ఉపమానము, క్లిష్టోపమానము. a * allusion అసంగతముగా తెచ్చిన ఉదాహరణము.

Farina, *n s.* నూకలు పొడి. పుప్పొడి పిండి.

Farinaceous, far-i-nâ'shus, *adj.* నూకలుగా వుండే. పిండిగావుండే * food పిండితో చేసిన ఆహారము.

Farm, fârm, *n. s.* గుత్త. గుత్త పొలము. యిజారానేల. an arrack * కల్లుగుత్త.

To Farm, fârm, *v. a.* to let out to tenants at a certain rent or to take at a certain rate గుత్తకుయిచ్చుట, గుత్తచేసుకొనుట. the lands are farmed out to various persons ఆ పొలములు వాండ్లవాండ్లకు గుత్తకు యివ్వబడ్డవి.

Farmer, fârm'ĕr, *n. s.* కాపు. వ్యవసాయము చేసేవాడు, గుత్తచేసుకొన్నవాడు, యిజారాదారుడు. a chief * పెద్దకాపు, రెడ్డి. a gentleman * మిరాశీదారుడు. King George the III. was a great * ఆ రాజు వ్యవసాయము బాగా తెలిసినవాడు, వ్యవసాయము బాగా తెలిసినవాడు. వ్యవసాయమును అభివృద్ధిచేయించే వాడు.

Farmhouse, *n. s.* కాపువాండ్లలో పెద్దవాడు వాడి యిల్లు, ఖండికలో వుండే పెద్ద యిల్లు.

Farmstock, *n. s.* గొడ్లు, పశువులు.

Farmyard, *n. s.* పెరడు, దొడ్డి, యిది ముఖ్యముగా దొడ్డి, పందులు పెట్టే స్థలము. గనుక వాటికి farmyard అనే మాట చెల్లుచున్నది.

Farrago, far-râ'go, *n. s.* కలవరటంపు. a * of languages కలవరటంపు దేశ భాష. this book is a * of nonsense యీ పుస్తకము వెర్రికూతలతో నిండివున్నది.

Farrier, far'ri-ĕr, *n. s.* లాడము కట్టేవాడు గుర్రపు వైద్యుడు, సాలిహోత్రి.

Farriery, *n. s.* గుర్రపు వైద్యము. సాలిహోత్రి పని, లాడము పని.

Farrow, far'ro, *n. s.* పంది యొక్క ఈనిన యీనిన పిల్లలు. a sow with nine * తొమ్మిది పిల్లలుగల పంది.

To Farrow, far'ro, *v. a.* పంది పిల్లలను వేసుట.

Fart, *n. s.* పిత్తు, ప్రిత్తు, అపాన వాయువు.

To Fart, *v. a.* పిత్తుట, ప్రిత్తుట.

To Farther, fâr'thĕr, *v. a.* ఉపబలము చేసుట. his going there *ed their designs వాడు అక్కడికి పోవడము వాండ్ల యెత్తుకు అనుకూలమైనది.

Farther, fâr'thĕr, *adv.* మరిన్ని, అవతల, అవల, యింతే గాకుండా.

Farther, fâr'thĕr, *adj.* అవతల. on the * side of that house ఆ యింటికి అవతలివున్న.

Fartherance, fâr'thĕr-ance, *n. s.* సహాయము, ఉపబలము, అభివృద్ధి.

Farthermore, fâr-thĕr-mōre', *adv.* మరిన్ని, యింతే గాకుండా.

Farthest, fâr'thest, *adj.* అన్నిటికంటె దూరమైన, దూరమైన. we shall know in a week at * తురకు వొక వారములో మనకు తెలిసిపోతున్నది. you ought to give ten rupees at * తురకు పది రూపాయలకు మించి యివ్వవద్దు.

Farthing, fâr'thing, *n. s.* అర్ధగా. Pennyలో నాలుగో భాగము, కాలు పెన్ని, దమ్మిడీ. it is not worth a * అది వొక గవ్వ చేయదు. it is not worth a brass * అది వొక గుల్ల కాసు చేయదు. I will not give him a * వాడికి నేను వొక గవ్వ యివ్వను. to the uttermost * గవ్వకు గవ్వ పైసాకు పైసా.

Farthingale, fâr'thing-gâle, *n. s.* పూర్వకాలమందు స్త్రీలు తొడుక్కొనే వొక తరహా పుట్టము.

Farthingsworth, *n. s.* గవ్వసొమ్ము.

Fasces, fas'cēz, *n. s.* వొక తరహా సొంటా, యిది రోమా దేశపు అధికారస్థుల యొక్క బిరుదులు పట్టుకొని నేడిచి.

Fasciculus, *n. s.* (a small bundle) కాగితాల చిన్న కట్ట, విడి కాగితాల చిన్న పుస్తకము.

To Fascinate, fas'ci-nâte, *v. a.* మంత్రకట్టు కట్టుట. metaphorically మోహింపచేసుట, సొక్కించుట, వ్యామోహపరచుట, మరులు కొలుపుట.

Fascinated, *adj.* మంత్రము చేత కట్టిన, తగకట్టిన, మోహితుడైన, భ్రమపడ్డ.

Fascinating, *adj.* మనోహరమైన, రమ్యమైన.

Fascination, fas-ci-nâ'shon, *n. s.* కట్టు, మంత్రకట్టు తగ వ్యామోహము, విభ్రాంతి, మరులు, పరవశత. * of the eyes (literally) దృష్టిదోషము. (metaphorically) చూపు వల్ల కలిగిన వ్యామోహము, (అతియుగమైన పాపదనము, అన్నట్టు.) he was beguiled by female *s స్త్రీలోలుడైనాడు.

Fascine, fas-cēne', *n. s.* కొమ్మల బిండము.

Fashion, fash'on, *n. s.* manner తీరు, రీతి, పైఖరి. sort విధము. way మార్గము, ప్రకారము. evil * దుర్భ్యాసము, దురాచారము. in the * of that town ఆ వూరివాడిక చొప్పున. Custom, general practice వాడిక, సంప్రదాయము, వాడి, మర్యాద. after this * యీ తీరుగా, యీ మాదిరిగా. according to the * among them వారి కుల వృత్తి ప్రకారము. from ఆకారము, రూపము. they arranged the troops in the * of the crescent అర్ధచంద్రాకారముగా వ్యూహము పన్నినారు. in

the * of a nest గూటి ఆకారముగా. this Telugu is written in the Canarese * యీ తెలుగుకన్నడి మోడిగా వ్రాసివున్నది. this is not the * యిది మర్యాద కాదు. యిది సంప్రదాయము కాదు. a man of * శృంగార పురుషుడు. a woman of * సొగసు కత్తె. she was the pink of * అది శృంగారతిలకముగా వుండెను. she cut or form of clothes వస్త్రములు కట్టే విధము, కట్టేతీరు. it is not now the * to wear swords యిప్పుడు కత్తులు కట్టుకొనే సంప్రదాయములేదు. this dress is out of * యీ వుడుపు యిప్పటి మాదిరిగా వుండలేదు. Persian is now quite out of * పారిసీ భాష యిప్పట్లో మూలపడ్డది. Hindustani is rapidly going out of * హిందుస్తాని చదువు నానాటికి తీసిస్తున్నది. In India (as in Spain) women ride (astride) manfashion యిండియా దేశములో ఆడవాండ్లు మగవాండ్ల రీతిగా గుర్రము మీద కూచుండి సవారిచేస్తారు. he was found in the * of a man మనుష్యాకారముగా అగుబడ్డాడు. the * of this world యీలోకరీతి. In I Cor. vii. 31. "schema" వ్యాపారం. A†.

To Fashion, fash'on, *v. a.* ఆకారమేర్పరచుట, రూపమేర్పరచుట. he *ed it like a horn దాన్ని శృంగాకారముగా చేసినాడు. he *ed his laws according to the customs of the people లోకాచారమునకు అనుగుణముగా చట్టములను యేర్పరచినాడు.

Fashionable, fash'on-able, *adj.* నాగరికమైన, శృంగారమైన, సొగసైన, సరసమైన, వాడికైన. a * man నాగరికుడు, శృంగార పురుషుడు a * girl వగలాడి. * manners నాగరికము. among Hindus. Pandits are not expected to dress in a * manner హిందూలలో పండితులు సొగసుగా బట్టలు తొడుక్కోవడము మర్యాదలేదు. a very * carriage మహా సొగసైన బండి. they adopt any customs that may be * at the place వీండ్లున్న అక్కడి మర్యాదలను పట్టించినారు. the * world నాగరికులు. శృంగారలోకము. అనగా శృంగార ప్రధానులైన జనులు. she is religious but her husband is * అది పారమార్థికురాలు గాని మగడు శృంగారపురుషుడు.

Fashionably, fash'on-ab-ly, *adv.* నాగరికముగా, శృంగారముగా, సొగసుగా.

Fashioned, *adj.* ఆకారముగా యేర్పడ్డ, రూపము యేర్పరచబడ్డ. an old * dress పెద్దలనాటివుడుపు. పూర్వకాలపు వుడుపు. మునుపటి తరహా వుడుపు.

To Fast, fâst, *v. n.* ఉపవాసమువుండుట, వుపోష్యముండుట, పస్తువుండుట, నిరాహారముగా వుండుట. to * by reason of illness లంఘనము వుండుట, లంఘనముచేసుట. to * as a religious act నిర్జలముచేసుట.

Fast, fâst, *n. s.* ఉపవాసము, ఉపోష్యము, పస్తు. among the Hindus there is a great * in December హిందువులకు ముఖ్యమైన వుపవాస దినము [illegible]గు నెలలో వస్తున్నది. a * (by reason of illness) లంఘనము. a * of the slightest kind వొక పొద్దు. he broke his * with regard to religious rule పారణచేసినాడు. he broke his * (with regard to sickness) పథ్యముపుచ్చుకొన్నాడు. a * day ఉపవాసదినము.

Fast, fâst *adj.* firm గట్టిగావుండే, బిగువుగావుండే. strong బలమైన, దృఢమైన. * colours నిండు చాయ. they made the rope * to the tree ఆ తాటిని చెట్టుకుకట్టినారు. they made him * to the pillar వాణ్ని ఆ స్తంభానికి అంటకట్టినారు. a * place or fort గట్టి స్థలము కోట. quick వేగము గల. a very * horse నిండావడిగా పొయ్యే గుర్రము. I cannot believe him he plays * and loose వాడియందు నిలకడ లేదు వాణ్ని నమ్మను.

Fast, fâst, *adv.* quick వడిగా వేగముగా, త్వరగా. firmly గట్టిగా, బిగువుగా, గట్టిగా, స్థిరముగా. do not read so * అంతవడిగా చదవకు. not so * కాదు. కాదు. they bound him * to the pillar వాణ్ని స్తంభమునకు బిగించికట్టినారు. I made the boat * with a rope to a stake ఆ పడవను దారముతో ఆ వాసానికి కట్టిపెట్టినాను. he stood * by his master యజమానుడి పక్కను వుండినాడు, యజమానుడి పక్షమున స్థిరముగా వుండినాడు. the troops did not stand * ఆ సేన నిక్కలేక పారిపోయినది. he stood * for all this యిందుకంతా వాడు చలించలేదు. వెనకతియ్యలేదు. make the door * తలుపుగడియవెయ్యి. he was * asleep వాడు మంచి నిద్రలో వుండినాడు. there is a castle * by the hill ఆ కొండ పక్కను వొకకోట వున్నది. సమీపములో వొకకోట వున్నది. noon was then * approaching యింతలో రెండు ఝాములు కావ

చ్చెను. summer was now * approaching యెండ కాలము సమీపించినది. She is * growing a woman అది పెద్దమనిషి అయ్యేవకాశంగా వున్నది, అది త్వరగా పెద్దమనిషి యౌను the cattle died very * గొడ్లు వొకటే చస్తూవచ్చినవి. these houses are * falling to decay యీ యిండ్లు నానాటికి శిథిలమైపోతూ వున్నవి.

To Fasten, fâs'n, *v. a.* కట్టుట, బంధించుట, బిగించుట, తగిలించుట. he *ed the horse to the tree ఆ గుర్రమును చెట్టుకు కట్టినాడు. he *ed the box with nails ఆ పెట్టెను బండ్లతో బిగించినాడు. she *ed the door with a hook తలుపు చిలుకు వేసినది, తలుపు చిలుకును తగిలించినది. he *ed the nail in the wall ఆ గోడలో మేకును కొట్టినాడు. he *ed the paper with paste ఆ కాకితమును గోడ మీద అంటించినాడు. he *ed the boards together with nails ఆ పలకలను మేకులతో చేర్చినాడు. he *ed his eyes upon her దాన్నే చూస్తూ వుండినాడు. the dog *ed his teeth on her leg ఆ కుక్క పండ్లు దాని కాలిలో నాటినవి. she *ed herself about his neck వాడి మెడను గట్టిగా కట్టుకొన్నది.

To Fasten, fâs'n, *v. n.* కరుచుకొనుట, అంటుకొనుట. the leech *ed upon his hand వాడి చేతిలో జలగ కరుచుకొన్నది. the dog *ed upon the pig's neck కుక్క పందిగొంతును పట్టుకొన్నది. the snake *ed upon his hand పాము వాడి చేతిలో కరుచుకొని వున్నది. the four children *ed upon him ఆ నలుగురుబిడ్డలు వాణ్ని కరుచుకొనివున్నారు, అనగా చుట్టుకొని వున్నారు. on opening the book he *ed upon this verse ఆ పుస్తకమును తెరవగానే యీ శ్లోకము చిక్కినది. In reading the letter he *ed upon this word కాగితమును చదవడములో యీ మాటను పట్టుకొన్నాడు. he *ed upon an expression of mine నేను చెప్పడములో వొక మాటను గట్టిగా పట్టుకొన్నాడు. he *ed upon the ship వాడను పట్టుకొన్నాడు.

Fastening, *n. s.* బందు, మూలతగుడు. he took off the *s of the box ఆ పెట్టె యొక్క బందులను తీసివేసినాడు.

Fastidious, fas-tid'yus, *adj.* nice సున్నితమైన, యెటువంటి దానికిన్ని వొకవంకరచెప్పే దేనికిన్ని వొకపొంటుచెప్పే, వొకటి సరిపడని, అసహ్యపడే. a sick man is * రోగికి అన్ని అసహ్యముగా వుంటున్నవి, అనగా వొకటీ గిట్టదు. they are very * in their diet వాండ్లు భోజనములో అన్నిటికి వొక్కొక పొంటు పెట్టుతారు. will you take that book or this? he replied, I am not *, I will take either నీవు ఆ పుస్తకము పుచ్చుకొంటావా యీ పుస్తకము పుచ్చుకొంటావా అని అన్నందుకు నేను పొంట్లు వెతికేవాణ్ని కాను యేదైనా సరేనన్నాడు. If you are so * you will never get a horse నీవు యెటువంటి గుర్రానికిన్ని వొకపొంటు చెప్పుతావు, నీకు వొకటిన్ని సరిపడబోయ్యేది లేదు. he was very *; nothing pleased him వాడు మహాసున్నితమైన వాడు వాడికి యేదిన్ని యిష్టము లేదు. he is a * man వాడికి యేదీ గిట్టదు. వాడికి అన్ని అసహ్యమే. వాడు దేనికిన్ని వొకపొంటు పెట్టుతాడు.

Fastidiously, *adv.* అసహ్యముగా, యెటువంటిదిన్ని సరిపడక, దేనికిన్ని వొకపొంటు చెప్పి.

Fastidiousness, *n. s.* అసహ్యపడడము, యెటువంటి దానికిన్ని వొకపొంటుచెప్పే గుణము, వట్టిపీదర, వొకటీగిట్టమి. he shewed great * లేనిపోనిపొంట్లు చెప్పినాడు. he shewed no * వాడుపొంట్లు చెప్పలేదు.

Fasting, *n. s* ఉపవాసము, ఉపోష్యము, పస్తు, లంఘనము.

Fasting, *adj.* పస్తుగావుండే, పరగడుపుగావుండే. you must take this medicine * యీ ఔషధమును పరగడుపున తీసుకో.

Fastness, fâst'ness, *n. s.* (a Citadel) కోట, దుర్గము, ఉక్కళము, బురుజు. firmness దార్ఢ్యము, గట్టి. quickness త్వర.

Fat, fat, *adj.* కొవ్విన, బలిసిన. the sheep became * గొర్రెలు కొవ్వినవి a * soil సత్తువగలభూమి. he is a * witted blockhead తలకొవ్వినగొడ్డు.

Fat, fat, *n. s.* కొవ్వు. or vat, tank తొట్టి. they lived on the * of the land సుఖజీవులై వుండినారు, రాజ్యములో స్వారస్యమైన వాటినెల్లా కొట్టి తమ వాతనే వేసుకొని సుఖజీవులై వుండినారు.

To Fat, fat, *v. a.* See To Fatten, *v. a.*

To Fat, fat, *v. n.* See To Fatten, *v. n.*

Fatal, fâ'tal, *adj.* మారకమైన, చంపే, చచ్చే, ప్రాణాంతకమైన, నాశకమైన, హానికరమైన, చెరుపైన, పాపైన. the medicine proved * ఆ మందే వాణ్ని చంపినది, ఆ మందువల్లనే వాడు చచ్చినాడు. Arse-

nick is a * drug పాషాణము మనిషిని చంపేటది. when she heard the * tidings యీ పాడు సమాచారము విన్నతరువాత. this is a * error యిది మళ్లీ కుదిరే తప్పుకాదు. here a false step would be * యిక్కడ వొకఅడుగు తప్పితే చావడమే. యిందులో రవంత తప్పితే చెడిపోను. they brought him to the * spot వాణ్ని చంపవలసిన చోటికి తీసుక వచ్చినారు. this objection is * యీ ఆక్షేపణకు తిరుగులేదు. this regulation is * to your request యీ చట్టము నీమనవికి భంగముగా వున్నది. విరుద్ధముగా వున్నది. the business proved * to him ఆ పని వాడి ప్రాణమునకు వచ్చినది. this error is * to his assertion యీ తప్పుచేత అతనిమాట దుర్బలమై పోయినది.

Fatalism, *n. s.* అన్నిటికి అదృష్టమే ప్రధానమనే మతము.

Fatalist, fā'tal-ist, *n. s.* అదృష్టమే కారణమనే వాడు. all the Hindus are *s హిందువులు అన్నిటికిన్ని అదృష్టమే కారణమని అంటారు. పురాకృతమని అంటారు. గ్రహచారమని అంటారు.

Fatality, fa-tal'i-ty, *n. s.* దౌర్భాగ్యము, దురదృష్టము, దైవఘటన, దుర్మరణము. he aimed at the tree but by a strange * he killed his brother చెట్టుకు గురిపెట్టినాడుగాని వాడి దౌర్భాగ్యమువల్ల వాడి అన్నను చంపినాడు. by a strange * he quarrels with every body వాడి దౌర్భాగ్యమేమో వాడు అందరితో పోట్లాడుతూ వుంటాడు. there were twelve fatalities (i. e. deaths) పన్నెండుమంది చచ్చినారు.

Fatally, fā'tal-ly, *adv.* దౌర్భాగ్యముగా, దురదృష్టముగా, దైవఘటనవల్ల. he was * careless వాడి అజాగ్రతే వాణ్ని చెరిపినది. he was * addicted to drunkenness వాడి తాగుబోతుతనమే వాడికి చేటైనది.

Fate, fāte, *n. s.* విధి, అదృష్టము, దైవఘటన, గతి. If it is your * to have children నీకు బిడ్డలు కలిగే ప్రాతవుంటే. Death మృత్యువు, మరణము, సంహారము, చావు. he met his * with resignation వాడు చావుకు వొప్పుకొన్నాడు. hard * దురదృష్టము, దుర్దశ, దుర్గతి, గ్రహచారము.

Fated, fāt'ed, *adj.* విధినియుక్తమైన, గతిచొప్పున వచ్చిన, అదృష్టము చొప్పున సంభవించిన.

Father, fā'thĕr, *n. s.* తండ్రి. grand * తాత. God who is the * of all goodness సమస్తశుభములకు కారకుడైన దేవుడు. she was at her *'s house అది పుట్టింట వుండినది. he was gathered to his *s పెద్దలతో చేరిపోయినాడు, అనగా చచ్చినాడు. he was a perfect * to me అతడు నాకు కన్నతండ్రితో సమానము. Physicians call Hippocrates the * of their fraternity వైద్యులు హిపాక్రిటీసును తమకులగురువు అంటారు. he is the * of the College వాడు ఆ పాఠశాలను కలిగించినవాడు. Allasani Peddana is the * of Telugu poetry ఆంధ్ర కవితాపితామహుడు అల్లసాని పెద్దన్న. పితామహుడు. (literally) grand *. Our *s or Ancestors మాపెద్దలు మాపూర్వీకులు. interjection నాయనా. the devil is the * of the evil పాపమునకు కారకుడు సైతాను. * in-law మామ. when a pair are wedded, the *s become వియ్యంకులు and the mothers become వియ్యపురాండ్లు. this land was held by them from * to son యీ నేలను వాండ్లు పుత్రపౌత్ర పారంపర్యముగా అనుభవించినారు. the Right Reverend * in God శ్రీమత్ అన్నట్టు బిషప్పుకు వ్రాసేబిరుదు. the *s of the Church (Patres apostolici) ఉపదేశాచార్యులు వ్రాసిన పుస్తకాలు.

To **Father,** fā'thĕr, *v. a.* to ascribe to any one as his offspring or production తన సంతానమని చెప్పుట. తనవల్ల పుట్టినదనుట. he *ed the child ఆ బిడ్డ తనకు పుట్టినదని అంటాడు. ఆ బిడ్డకు తండ్రి తానంటాడు. she has *ed the child upon you ఆబిడ్డను నీకు కన్నానని అంటున్నది. they *ed this letter upon me యీ జాబుకు నేను కారకుణ్ని అంటారు. I would not * such a foolish book as this యింత పిచ్చిపుస్తకము నావల్ల పుట్టినదని వొప్పుకొందునా.

Fatherland, *n s.* స్వదేశము, తనదేశము, జన్మభూమి. though born in India he considers England his * ఇండియా దేశమందు పుట్టినప్పటికిన్ని యింగ్లండే స్వదేశమని భావిస్తాడు.

Fatherless, fā'thĕr-less, *adj.* తండ్రిలేని, దిక్కులేని.

Fatherly, fā'thĕr-ly, *adj.* పితృభావముగల, తండ్రిభావముగల. * love or * feelings తండ్రికి బిడ్డలయందు వుండే విశ్వాసము, పుత్రవాత్సల్యము.

Fathom, fath'om, *n. s.* బార, వ్యామము, వొకమనిషి నిలువు. a * is two yards వొకబార రెండు గజ

ములు the well which is ten * deep or 60 feet deep పదిబారల లోతైన బావి, పదినిలువుల లోతు బావి, అరువై అడుగుల లోతుబావి.

To Fathom, fath'om, *v. a.* లోతుచూచుట, ప్రమాణమును తెలుసుకొనుట. they *ed the water వాళ్లు వేసి ఆ నీళ్ళలోతును చూచినారు. I cannot * his meaning వాడి భావము అగాధముగా వున్నది తెలుసుకోలేను.

Fathomless, fath'om-less, *adj.* అగాధమైన.

Fatigue, fa-tēg', *n. s.* అలుపు, ఆయాసము, గాసి, శ్రమ. a * party అవసరము చొప్పున కామాటి పని పెట్టబడ్డ సిఫాయీలు.

To Fatigue, fa-tēg', *v. a.* ఆయాసపెట్టుట, శ్రమ పెట్టుట. this work *s me యీ పనిచేత నాకుమహా ఆయాసమౌతున్నది.

Fatigued, *adj.* అలిసిన, డస్సిన. I am * నాకుమహా ఆయాసముగా వున్నది. he felt * అలిసినాడు.

Fatiguing, *adj.* ఆయాసకరమైన. a * journey కష్టమైన ప్రయాణము a * history ప్రాణము విసికించే కథ.

Fatling, fat'ling, *n. s.* కొవ్వినపిల్ల, యిది గొర్రెలను గురించినమాట.

Fatness, fat'ness, *n. s.* కొవ్వు, కాయపుష్టి.

To Fatten, fat'tn, *v. a.* కొవ్వచేయుట, కొవ్వేటట్టు చేసుట, పెంచుట. he *ed the sheep with salt వుప్పువేసి గొర్రెను కొవ్వవిడచినాడు.

To Fatten, fat'tn, *v. n.* కొవ్వుట, బలుసుట. sheep *ed upon salt వుప్పు వేస్తే గొర్రెలు కొవ్వుతున్నవి. land *ed by drains జలధార నీళ్ళుపారి సత్తువ కలిగి వుండేభూమి.

Fatty, *adj.* జిడ్డుగా వుండే.

Fatuity, fa-tū'i-ty, *n. s.* వెర్రితనము, పిచ్చితనము, జేలతనము.

Fatuous, fat'ū-us, *adj.* జబ్బుగావుండే, వొకతీరుగా వుండే, యిది రుచిని గురించినమాట. * water చవిటి నీళ్లు.

Faucet, fâ'cet, *n. s.* పీపాయిలోనుంచి నీళ్లు బయిట రావడమునకు వేసివుండే చిన్నగొట్టము.

Faugh, *interj.* అబ్బా, ఛీ, యిది ముఖ్యముగా కంపును గురించినమాట.

Faulchion, *n. s.* ఖడ్గము, కృపాణిక, యిది కావ్యమందే వచ్చేమాట.

Fault, fâlt, *n. s.* తప్పు, అపద్ధము, నేరము, దోషము, కళంకము. It is your own * యిది నీదోషము, నీతప్పు there is a * in this diamond యీ వజ్రములో దోషము వున్నది. there is much Sanscrit in this dictionary: but it is a * on the right side యీ నిఘంటులో సంస్కృతము నిండా వున్నదనే దోషమే వొకగుణముగా వున్నది. he found * with this యిది సరికాదన్నాడు, ఆక్షేపించినాడు. he found no * with the horse ఆ గుర్రానికి వాడు వొకదోషము చెప్పలేదు. shew me the way and if I fail, it shall be my * దారి మాత్రము చూపు, నేను తప్పితే అప్పుడు నన్ను అడుగు. to a * అతిశయించి, మించి, అన్యాయముగా. he is kind to a * అంత విశ్వాసముకారాదు. he is severe to a * వాడికి అంత దారుణము కారాదు, వాడు అంత కఠినముగా వుండడము అన్యాయము. she is tender to a * దానికి అంతశేతమనసు కారాదు. the dogs were at * కుక్కలు జాడతప్పి మిణకరిస్తూ వుండినవి. I am quite at * about that business ఆ పనిని గురించి నాకు వొకటీ తోచలేదు. * finding దూషణ. mere *-finding is of no use వట్టిదూషణ యేమి కాదు. he is a mere * finder వాడు వట్టి దూషకుడు.

To Faulter, *v. n.* మాట్లాడడములో నోరుతడబడుట, తొట్రుబడుట. See To Faulter, *v. n.*

Faultily, fâlt'i-ly, *adv.* తప్పుగా, అక్రమముగా.

Faultless, fâlt'less, *adj.* తప్పులేని, నిర్దోషమైన, నిరపరాధమైన, పరిశుద్ధమైన.

Faultlessness, *n. s.* నిర్దోషత్వము.

Faulty, fâlt'y, *adj.* తప్పైన, తప్పుగావుండే, అక్రమమైన.

Faun, *n. s.* వనదేవత, యీ దేవతకు మేకకాళ్ళు కొమ్ములున్నుకలిగి యుంటవి.

Faux-pas, *n. s.* వ్యభిచారము.

To Favour, fâ'vur, *v. a.* దయచేసుట, ఆదరించుట, అభిమానించుట, అనుగ్రహము చేసుట. the judge never ought to * the prosecutor న్యాయాధిపతి ఫిర్యాదియందు అభిమానించరాదు. I think the witness *ed the prisoner యీ సాక్షికైదిపక్షము వున్నట్టు తోస్తున్నది. * me with this book యీ పుస్తకము నాకుదయచేయండి. * me with your company to-morrow దయచేసి రేపటిదినము యిక్కడికి రావలెను. he *ed their views వాండ్ల కోరికకు సహాయవడ్డాడు. this ground *s cavalry

యీ బయిలు తురుపు నవార్లకు వుపయోగముగా వున్నది. these hills do not * the passage of guns యీ కొండలమీద ఫిరంగులు పోవడానకు అనుకూలము లేదు. when the ships engaged, the wind *ed the enemy వాడలు యుద్ధానికి ఆరంభించగానే గాలి శత్రువువాడలకు అనుకూలముగా కొట్టినది.

Favour, fā'vur, *n. s.* దయ, అనుగ్రహము, కృప పక్షము, అభిమానము, సహాయము, ఉపకారము. will you do me the * to come? దయచేసివస్తారా. they decided in his * వాడి పక్షముగా తీర్పు చేసినారు. he spoke in my * నా పక్షముగా మాట్లాడినాడు. the probabilities are in * of his going వాడు బహుశా పొయ్యేటట్టే వున్నది. those who were in his * అతని పక్షముగా వుండే వాండ్లు. until he was in * ప్రభువు యొక్క దయ వుండే వరకున్ను. those who were not in his * అయనకు ప్రతికూలించినవాండ్లు. when he is out of * ప్రభువు దయతప్పేటప్పటికి. your * of last month reached me to-day మీరు పోయిన నెలలో వ్రాసిన జాబు నేడు నాకువచ్చి చేరినది. wedding *s; or *s worn at elections అభిమాన చిహ్నము, పెండ్లి కూతురి యొక్క అప్పులైనా. Members of Parliament కు అప్పులైనా, పెట్టుకొనే నొక తురాయి.

Favourable, fā'vur-able, *adj.* అనుకూలమైన, ఉపయుక్తమైన, తగిన. this climate is not * to my health యీ భూమి నావొంటికి కాలేదు. యీ నీళ్ళు నాకు సరిపడలేదు. * symptoms in a fever జ్వరములో వుండే సుగుణములు సులక్షణములు. a * wind అనుకూలమైన గాలి. he put a * construction upon their conduct వాండ్లమీ చేసినా వాండ్ల యందలి విశ్వాసమువల్ల మంచిదిగానే భావించినాడు. this is * to his views వాడి యత్నమునకు యిది అనుకూలమే.

Favourableness, *n. s* అనుకూల్యము. from the * of the weather హాయిగా వుండే కాలము గనక, అనగా వాన, అధికగాలి, యెండ లేక మంచి కాలముగా వుండినందున. from the * of the symptoms ఆ రోగమును సుఖముగా వుండినందున.

Favourably, fā'vur-ab-ly, *adv.* అనుకూలముగా, దయగా. the doctors speak very * of his state వైద్యులు వాడి కేమి భయము లేదంటారు.

Favoured, fā'vurd, *adj.* అనుగ్రహమునకు పాత్రమైన, దయను పొందిన, ఆదరించబడ్డ, ఉత్కృష్టమైన, మంచి in that * country cholera has never happened ఆదేశము చేసిన భాగ్యమేమోగాని అక్కడ వాంతి భ్రాంతి యెన్నడున్ను లేదు. I was * with your letter తమజాబు నాకుచేరి, శిరసావహించినాను. the much * spot పుణ్యస్థలము. the merchants and other * classes వర్తకులున్ను యింకా వుండే భాగ్యవంతులున్ను. a hard * man గంటుమూతి గలవాడు, బుంగమూతి గలవాడు. ill *s వికారమైన, కురూపియైన. well * అందమైన.

Favourer, *n. s.* ఉపకారి, అనుకూలి. the *s of his designs వాడి ఆలోచనలకు అనుకూలముగా వుండే వాండ్లు.

Favourite, fā'vur-ite, *n s.* ఇష్టుడు, ఇష్టురాలు, ఇష్టమైనది. Calidasa is the * among the Sanscrit poets సంస్కృత కవులలో కాళిదాసుడు సర్వ సమ్మతమైనవాడు. this doctor is a great * with the king యీ వైద్యుడు అరాజుకు నిండా యిష్టుడు a * of fortune అదృష్టవంతుడు, ఐశ్వర్యవంతుడు. he put his *s in different offices తనకు కావలసినవాండ్లను అయా వుద్యోగములలో పెట్టినాడు. I was a great * with him అయన నామీద నిండా దయగా వుండినాడు.

Favourite, fā'vur-ite, *adj.* ప్రియమైన, ఇష్టమైన, అందరున్ను కోరే, అందరు అపేక్షించే. a * cat నిండాయిష్టమైన పిల్లి. this is his * reading యిది చదవడములో వాడికి నిండా యిష్టము. I was his * child అయనకు నాయందు మహావిశ్వాసము. rice is a * food among them వాండ్లకు అన్నమే నిండాయిష్టమైన ఆహారము. Agatha is a * goddess in Madras చన్నపట్టములో యేగాత్తా అనే దేవతముఖ్యము. Amarasimha's is the * dictionary among the bramins అమరము బ్రాహ్మణులకు నిండా ప్రియమైన నిఘంటువు, బ్రాహ్మణులకు అమరమంటే ప్రాణము. a * treatise ప్రసిద్ధమైన గ్రంథము, అందరికి కావలసిన గ్రంథము.

Favouritism, *n. s.* స్వాభిమానము. being guided solely by *, he put none but his friends in office వాడు స్వాభిమానమునే ముఖ్యముగా విచారించి, తనకు కావలసినవాండ్లను తప్ప మరియెవరిని వుద్యోగములో పెట్టలేదు.

Fawn, fân, *n. s.* జింకపిల్ల. *eyed ఏణాక్షియైన.

To Fawn, fân, *v.n.* నక్క వైచ్యములుచేయుట, నక్క

వినయముచేసుట, యిచ్ఛకమాడుట, ఉపసర్పించుట. the beggar naturally *s upon the rich man మహారాజు దగ్గర బిచ్చగాడు సహజముగా నక్కనైచ్యములు చేస్తాడు. he *ed upon the Governer to get this appointment యీ వుద్యోగము నకై గవర్నరును వుపసర్పించినాడు.

Fawning, *n. s.* నక్కనైచ్యము, నక్కవినయము, యిచ్ఛకము, ఉపసర్పణ.

Fawning, *adj.* నక్కనైచ్యముచేసే, నక్కవినయము చేసే, యిచ్ఛకమైన, ఉపసర్పించే. he used * language నక్కనైచ్యముగా మాట్లాడినాడు, యిచ్ఛకముగా మాట్లాడినాడు. a * fellow నక్కనైచ్యాల మారి, యిచ్ఛకాలమారి. * adulation ఉపసర్పణ.

Fawningly, fâ n'ing-ly, *adv.* నక్కనైచ్యముగా నక్కవినయముగా, యిచ్ఛకముగా.

Fay, fā, *n. s.* See Fairy, *n. s.* యిది కావ్యమందే వచ్చేమాట.

Fealty, fē'al-ty *or* fēl'ty, *n. s.* స్వామిభక్తి, ప్రభుభక్తి, ఆజ్ఞాపరతంత్రత, అనురాగము, యిది కావ్యమందే వచ్చేమాట.

Fear, fēr, *n. s.* భయము, దిగులు, బెదురు, శంక, సందేహము. he put her in * దాన్ని భయపెట్టినాడు. we were in * of their coming in వాండ్లు లోగా వస్తారేమోయని భయపడుతూవుంటిమి. for * I should forget it I wrote it down మరచి పోతానేమో యని వ్రాసిపెట్టినాను. For * they should come he sent them word వాండ్లు రాకుండా ముందుగా చెప్పి పంపించినాడు. వాండ్లు రారని చెప్పి పంపించినాడు. for * he would come I shut the door వాడు రాపోతాడని తలుపు వేసినాను

To Fear, fēr, *v. a.* and *v. n* భయపడుట, శంకించుట. (usually governing a dative) he *s his father తండ్రికి భయపడుతాడు. Do you not * God దేవునికి భయపడవా. I now * fever నాకు యిప్పుడు జ్వరమువచ్చేటట్టు వున్నది. I * నాకు తోస్తున్నది. I * he is dead వాడుచచ్చి వుండును, వాడు చచ్చినాడేమో. I * you are wrong నీవు తప్పినావని తోస్తున్నది, నీవు తప్పివుందువునుమీ. *ing the sin పాపమునకు వెరచి.

Fearful, fēr'fŭl *or* fer'fŭl, *adj.* terrible భయంకరమైన, అఘోరమైన. timid భయపడే, జడిసే, బెదిరే. she cast a * glance around the room దిగులు పడి నాలుగుదిక్కులచూచినది. a * antelope చకితహరిణము, బెదిరేజింక. a * storm అఘోరమైన గాలివాన. a * wound పెద్దగాయము. a * disease అఘోరమైన రోగము.

Fearfully, fēr'fŭl-ly, *adv.* భయంకరముగా, జడిసి, బెదిరి. it blew * అఘోరమైన గాలి కొట్టినది.

Fearfulness, fēr'fŭl-ness, *n. s.* (*dreadfulness*) భయంకరముగా వుండడము. on account of the * of the disease ఆరోగము మహాభయంకరమైనది గనక. (*timidity*) అధైర్యము.

Fearless, fēr'less, *adj.* నిర్భయమైన, ధైర్యమైన.

Fearlessly, *adv.* నిర్భయముగా, భయములేక, ధైర్యముగా.

Fearlessness, *n. s.* నిర్భయము, ధైర్యము. తెగింపు.

Feasibility, fē-zi-bil'i-ty, *n. s.* సాధ్యము, శక్యము. I doubt the * of this యిది సాధ్యమని నాకుతోచలేదు. I will shew you the * of this యిదియెంత సులభసాధ్యమో నీకు చూపిస్తాను.

Feasible, fē'zi-ble, *adj.* సాధ్యమైన, శక్యమైన. I do not think this is * యిది సాధ్యమని నాకు తోచలేదు, యిది అయ్యేదని నాకుతోచలేదు. It is not * అది అసాధ్యము. * looking *i. e.* tolerably handsome (Wa. S.) తగుపాటి అందముగా వుండే

Feasibly, *adv.* తగుమాత్రముగా. the fort was * supplied with ammunition ఆకోటలో మందు గుండు తగుమాత్రముగా వుండినది.

Feast, fēst, *n. s.* dinner విందు, వనభోజనము. holy day పండుగ, ఉత్సవము, తిరునాళ. the Pongāl * పెద్దపండుగ, సంక్రాంతిపండుగ. the eve of the Pongāl is denominated భోగి. the Dasera * విజయదశమి పండుగ. the Hoolee * or * held to Cupid కామునిపండుగ, హోళిపండుగ.

To Feast, fēst, *v. n.* మృష్టాన్న భోజనము చేసుట, సుష్టుగా భోజనము చేసుట. they every day *ed at his house ప్రతిదినము వాడియింట్లో తృప్తిగా భోజనము చేసినారు. he passed his time in *ing విందులతో ప్రొద్దుపుచ్చినాడు.

To Feast, fēst, *v. a.* విందుపెట్టుట. the king *ed them రాజు వాండ్లకు విందుచేసినాడు. at last his native country *s his eyes తుదకు తనదేశమును కండ్ల పండుగగా చూచినాడు. చూచి ఆనందించినాడు. at last his child *ed his eyes తుదకు వాడి బిడ్డను కండ్లచూచి సంతోషించినాడు.

Feat, fēt. *n. s.* చేష్ట, లీల, క్రియ, కర్మము, కృత్యము. *s of horsemanship గుర్రపు సవారు గుర్రమునకు నేర్పే ఆట, నడమొదలైనవి. he taught the dog some odd *s ఆ కుక్కకు కొన్ని వింతైన పనులు నేర్పినాడు. heroic *s శూరకృత్యములు. the *s of tumblers దొమ్మర ఆటలు. *s of wrestlers. ఒట్టిపట్లు. *s of agility దొమ్మరాట, సాము.

Feat, fēt, *adj.* సరసమైన, యిది ప్రాచీనశబ్దము.

Feather, feth'ĕr, *n. s.* ఈక. worn in the cap టోపిలో చెక్కుకొన్న తురాయి. downy *s పక్షి యొక్క బొంటిబొచ్చు. a * bed పక్షియొక్క బొచ్చువేసి కుట్టినమెత్త birds of a * flock together వొకజాతి పక్షులు వొకటిగా కూడుకొంటవి. అనగా జ్ఞానులతో జ్ఞానులు చేరుతారు. దొంగలతో దొంగలు చేరుతారు. తాగుబోతులతో తాగుబోతులు చేరుతారని భావము. this is a * in his cap యిది వాడికి వొక అంశము. * weight తృణప్రాయము.

To Feather, feth'ēr, *v. a.* బొచ్చునువరుచుట. the bird *s her nest ఆ పక్షి గూడుకట్టి లోగాబొచ్చును మెత్తగా పరుచుకొన్నది. he had *ed his nest well వాడు మంచి భాగ్యవంతుడైనాడు. నిండా ఆస్తి చేర్చినాడు.

Feathered, feth'ĕrd, *adj.* రెక్కలుగల. the * tribe పక్షులు.

Feather-edged, *adj.* వాడిగావుండే. తీక్ష్ణముగావుండే.

Feathery, feth'ēr-y, *adj.* అతిసన్నమైన, గాలికి ఎగిరేవని, గాలికి కొట్టుకొనిపోయే.

Featly, fēt'ly, *adv.* సరసముగా, లాఘవముగా.

Feature, fē'tūre, *n. s.* the cast or make of the face ముఖముయొక్క ఆకారము, ముఖవైఖరి. or single part of the face ముఖములో చేరిన వొక అవయవము. It was dark and I could not see his *s చీకటి అయినందున వాడి ముఖము నాకు బాగా గురుతు తెలియలేదు. the *s of this country differ greatly from those of England యీ దేశము యొక్క ఆకారమునకున్ను యింగిలాండు యొక్క ఆకారమునకున్ను నిండా భేదము వున్నది. his nose is like his father's but his other *s are not వీడి ముక్కు వాడితండ్రి ముక్కువలెవున్నది గాని కడమ ముఖములో వుండే అవయవములు అట్లాకాదు.

Featured, *adj.* ఆకారముగల, రూపుగల hard * వికారమైన ముఖముగల.

Febrifuge, feb'ri-fūġe, *n. s.* జ్వరమందు, జ్వరహారమైన ఔషధము.

Febrile, fē'brile, *adj.* జ్వరసంబంధమైన. * symptoms జ్వరలక్షణములు.

February, feb'rŭ-ar-y, *n. s.* ఇంగ్లీషు రెండో నెల పేరు.

Feces, fē'ċēś, *n. s.* (feces) మలము, పురీషము. of indigo, of oil, of wine &c. మష్టు, మడ్డు, గసి.

Feculence, fec'ū-lenċe, **Feculency,** *n. s.* మష్టు, మడ్డు, గసి.

Feculent, fec'ū-lent, *adj.* మడ్డుగావుండే. మష్టుగావుండే.

Fecudation, fec-un-dā'shon, *n. s.* గర్భాధానము, గర్భోత్పాదనము, గర్భముకావడము, వేకటి కావడము. twenty days after * గర్భము ధరించిన యిరువై దినములకు తర్వాత. before * గర్భము ధరించక మునుపు. after sowing, some rain came on, which caused the * of the crop విత్తిన తరువాత వాన కురిసినందున విత్తనములు మొలిచినవి.

Fecundity, fē-cun'di ty, *n. s.* సంతాన బాహుళ్యము, అభివృద్ధి. the * of the pig is greater than that of the goat మేకలకన్న పందులవృద్ధి అధికము. from the * of the white-ants చెదలు వొకటి నూరు అయ్యేటివి గనుక. the * of the Plantain is very great అరటిచెట్టు అనేక పిల్లలను పెట్టుతున్నది పిలకలను పెట్టుతున్నది. manure promotes the * of land యెరువుచేత భూమి బాగా ఫలిస్తున్నది. from the * of his genius వాడిబుద్ధి తీక్ష్ణమువల్ల.

Fed, fed, *pret* and *part pass.* of To Feed మేపినది, మేపిన, మేపిన మేపపెట్టిన, పెంచిన మేసిన.

Federal, fed'er-al, *adj.* సమాఖ్యసంబంధమైన, సంధి సంబంధమైన. the * states సమాఖ్య చేసుకొన్న సంస్థానము.

Federation, *n. s.* సమాఖ్య, సమయము.

Fee, fēe, **Fees,** *n. s.* పీజు, రుసుము, వర్తన. * on the purchase of articles తరుగు. a lawyer's * వకీలుపీజు. a doctor's * వైద్యునకుయిచ్చే రూకలు. * paid in grain మేర perpetual right స్వామిత్వము, స్వత్వము, యాజమాన్యము. land in * మాన్యము. land held in * simple సర్వదుంబాల మాన్యము యినాముసేల. the original sense is *a share* భాగము. he gave the dogs their * in

the game: "Southey." వేటలో చిక్కిన మృగములు మొదలైన వాటిలో పాళభాగము కుక్కలకు యిచ్చినాడు.

To Fee, fēe, *v. a.* పీజు యిచ్చిపెట్టుకొనుట. he *d the lawyer పీజుయిచ్చి లాయరును పెట్టుకొన్నాడు. the lawyer was *d పీజు తీసుకొని లాయరుగా యేర్పడ్డాడు.

Feeble, fēble, *adj.* అశక్తమైన, దుర్బలమైన, బలహీనమైన, జబ్బైన. a * regiment సామానమను తక్కువగా వుండే పటాలము. to grow * దుర్బలమౌట, బలహీనమౌట. to make * దుర్బలపరచుట, బలహీనము చేసుట.

Feebleness, fēble'ness, *n. s.* అశక్తత, దుర్బలము బలహీనము.

Feebly, fē'bly, *adv.* దుర్బలముగా, బలహీనముగా, నిస్త్రాణగా.

To Feed, fēd, *v. a.* ఆహారముబెట్టుట, మేతబెట్టుట, అన్నము పెట్టుట, తినిపించుట, మేపుట, పోషించుట. God *s all living creatures దేవుడు సమస్తమైన జీవరాసులన్ని ఆహారము పెట్టి పోషిస్తాడు. he fed the flame with oil మంటకు నిండకుండా నూనె పోస్తూ వచ్చినాడు. she fed the child with milk ఆ బిడ్డను పాలుపోసి పెంచినది. he fed the cattle in the forest పశువులను అడివిలో మేపినాడు. he was *ing the mill ... యెగదోస్తూ వచ్చినాడు. ... మొదలైన వాటిలో ... మొదలైన వాటిని పోస్తూ వచ్చినాడు. he fed me with vain hopes వట్టి ఆశలు పెట్టుతూ వచ్చినాడు. all the rivers which * the Godavery గోదావరిలో వచ్చి కలిసే నదులన్నిన్ని. she fed the child on bread బిడ్డకు రొట్టెను పెట్టినది. they * horses on corn గుర్రములకు గోధుమములు పెట్టుతారు. he fed his eyes on her beauty దాని అందమును కన్నులు కరువుదీర చూచినాడు.

To Feed, fēd *v. n.* మేసుట, తినుట, భోజనము చేసుట. they fed under the wall గోడపక్కను భోజనము చేసినారు. the Hindu * themselves with the hand హిందువులు చేతితో తింటారు. horses * on corn గుర్రములు గోధుమములు తింటవి. Elephants * on leaves యేనుగలు ఆకులు తింటవి. the child *s only on milk ఆ బిడ్డ పాలతో ప్రాణములు పెట్టుకొనివున్నది. the goats fed on bushes on the mountain మేకలు కొండమీద పొదలను మేస్తూ వుండినవి.

Feeder, fēd'ĕr, *n. s.* *he who eats* తినేవాడు, మేసేటిది. she is but a poor * అదినిండా తినేటిది కాదు, అది సూక్ష్మభోజి. the goat is a nice * మేక నరానరిగా మేసేటిది. the buffalo is a foul * యెనుము కన్న కశ్మలమును తినేటిది. *he who gives food* ఆహారము పెట్టేవాడు, మేతవేసేవాడు, మేపేవాడు. a horse knows his * గుర్రమునకు మేతవేసేవాడ్ని తెలుసును. cattle * పశువులను మేపేవాడు. a small stream that runs into a large one సన్న కాలవ, పరుపుకాలవ, వాగు. the river and its *s were dried up ఆ యేరున్ను ఆ యేట్లోకివచ్చే కాలవలున్ను వట్టిపోయి వుండినవి.

To Feel, fēl, *v. n.* స్పర్శచేత తెలుసుట, యెరుగుట. they felt (grieved) for his misfortune వాడి ఆపదను గురించి వ్యసనపడ్డారు. do not you * (or grieve) for me? నన్నుగురించి నీకు వ్యాకులము లేదా. in the dark I felt (or groped) for the table చీకటిలో మేజకొరకై తడివి చూచినాను. he felt (groped) for it in the water అందున గురించి నీళ్ళలో దేవులాడి చూచినాడు. he felt (or groped) for the body in the water with a pole ఆ పీను గకై నీళ్ళలో కర్రతో తడివి చూచినాడు. I * very heavy to-day నేడు నాకు వొళ్ళుయేమో బరువుగా వున్నది. the dead man's arm felt as if the bone was broken ఆ పీనుగ చెయ్యి పట్టిచూస్తే యెముక విరిగినట్టు వుండినది. it *s like silk అది తాకిచూస్తే పట్టువలె వున్నది. on taking up the bag it felt heavy ఆ సంచిని యెత్తినప్పటికి బరువుగా వుండినది. this *s soft to the hand యిది చేతికి మెత్తగా వున్నది. it *s rough అది కరుకుగా వున్నది. he felt angry ఆయాసపడ్డాడు. She felt ashamed అది సిగ్గుపడినది my arm *s dead it does not ache నాచెయ్యి తిమురుగా వున్నది దాంట్లో నొప్పితెలియ లేదు. his hand *s hot వాడి చెయ్యి నిప్పుగా వున్నది. I * cold నాకుచలిగా వున్నది. she *s strong to-day యీవేళ దానికి కొంచెము సత్తువ వచ్చినట్టు వున్నది. she *s weak to-day దానికి నేడు నిస్సత్తువగా వున్నట్టువున్నది. he *s feverish వాడికి జ్వరము తగిలినట్టు వున్నది. how do you * yourself to-day నేడు నీకు వొళ్లుయెట్లా వున్నది. I * very well నేడు నాకు వొళ్లుబాగా వున్నది. we were in grief and he felt with us మేము

వ్యసన పడడమును చూచి వాడున్ను వ్యసనపడ్డాడు. we were in joy and he felt with us మేము సంతోష పడడమునుచూచి వాడున్ను సంతోషపడ్డాడు. it *s very hot to-day నేడు యెండ బహువడిగా వున్నది. I * very hot నాకు వొళ్లు నిప్పుగా వున్నది. they felt apprehensive of this యిందున గురించి భయపడ్డారు. I felt averse to this యిది నాకు యిష్టములేదు, I * certain or confident of it అది నాకు రూఢిగా తెలుసును. he felt inclined to accept it దాన్ని తీసుకోవలెనని వాడికి మనసు వచ్చినది. I * sleepy నాకు తూగు వస్తున్నది. to * thankful ఉపకారమును గుర్తెరిగి వుండుట. If you bathe during fever you will * for it జ్వరములో స్నానముచేస్తే దాని అనుభవము నీకు తెలుస్తున్నది.

To Feel, fēl, *v. a.* స్పర్శించుట స్పర్శచేత తెలుసుకొనుట, అంటిచూచుట, తాకిచూచుట యెరుగుట, అనుభవించుట, పడుట. If you * (handle) it you will know whether it is hot or cold అది వేడో చల్లనో తాకిచూస్తే తెలుసును. I do not * the breeze here యిక్కడ గాలి కొట్టలేదు. he *s (experiences) the consequences of his conduct వాడు చేసుకొన్నదాన్ని అనుభవిస్తాడు he felt agitation కలవరపడ్డాడు. I did not * the blow ఆ దెబ్బతాకినది నాకు తెలియలేదు. he felt anger వాడికి కోపము వచ్చినది. he felt compassion వాడికి కరుణ వచ్చినది. he does not * the crime he committed తాను చేసినది తప్పుగా అని వాడికి తోచలేదు. he felt fear భయపడ్డాడు. he felt (suffered) grief దుఃఖపడ్డాడు, వ్యసనపడ్డాడు. I felt (suffered) hunger నాకు ఆకలి అయినది. he felt hurt దుఃఖించినాడు. she felt joy సంతోషపడ్డది. he felt joy at this అందున గురించి సంతోషపడ్డాడు. I * pain in my leg నాకాల్లు నొస్తున్నది. the death was sudden and he did not * its pangs అకస్మాత్తుగా చచ్చినందున వాడు మరణవేదనపడలేదు. she felt shame సిగ్గుపడ్డది I felt sorrow వ్యాకులపడ్డాను. he felt these words to be true యీమాటలు వాస్తవ్యమనుకొన్నాడు. he felt these words యీ మాటలు వాడికి తాకినది. he did not * what I said to him నేను చెప్పిన దానికి వాడు వ్యాకులపడలేదు. నేను చెప్పినది వాడికి తాకలేదు. I felt his head and found it swollen వాడి తలనుముట్టి చూస్తే వాచి వుండినది. he felt her pulse దానిచెయ్యి చూచినాడు. దానికి ధాతువు చూచినాడు. he spoke in this manner merely to * their temper పూరక వాండ్ల గుణము కనుక్కొవడమునకై యిట్లా మాట్లాడినాడు.

Feel, fēl, *n. s.* స్పర్శ, తాకిచూడడము. it is soft to the * చేతికి మెత్తగా వున్నది, తాకితే మెత్తగా వున్నది. they judge this leather by the * యీ తోలు మంచిదో కాదో యని చేతితో ముట్టి చూచి తెలుసుకొంటారు.

Feeler, fēl'ĕr, **Feelers**, *n. s.* antennæ పురుగు యొక్క మీసాలు. బొద్దికె మొదలైనవాటి యొక్క మీసాలు. I think this petition is a mere * యీ అర్జీలో వ్రాసిన మాటలువేరు. తాత్పర్యమువేరు.

Feeling, fēl'ing, *adj.* దయారసముగల, కనికరముగల వాత్సల్యముగల. he shews a * heart వాడు మహాదయాళువు. he made a very * speech to them వాండ్లతో విశ్వాసముగా మాట్లాడినాడు.

Feeling, fēl'ing, *n. s.* or touch స్పర్శ, తాకడము, యెరగడము, రసము, భావము, గుణము, కనికరము వెనరు, వాత్సల్యము, చింత, వేదన. they sing with * శోకరసము గానంచుతారు. the sense of * స్పర్శేంద్రియము. the hand was benumbed, and devoid of * చెయ్యి తిమురుపట్టినందున నొప్పి తెలియడము లేదు. In touch * is our guide స్పర్శకు త్వగింద్రియము సాధనము. he is quite devoid of * వాడికి దయలేదు. లజ్జ లేదు. to encourage a good * between them వాండ్ల స్నేహము అతిశయించేటట్టు. gentlemanly * పెద్దమనిషితనము. he betrayed no *s of terror at this యిందున గురించి భయరసమును చూపలేదు, అనగా భయపడలేదు. *s of kindness దయారసము, స్నేహభావము. *s of sorrow శోకరసము. dont hurt his *s వాడిమనసును నొప్పించక. internal *s లోనిభావము. this hurts his *s యిందుచేత వాడి మనసుకు ఆయాసము వచ్చినది. she concealed her *s దానియొక్క మనోభావమును దాచినది, అది బయటికి పోక్కలేదు. she expressed her *s by tears అది కండ్లనీళ్ళు పెట్టుకొన్నందున దానివ్యసనము తెలిసినది. she suppressed her *s దాని దుఃఖమును అణుచుకొన్నది. she did not give vent to her *s దాని మనోభావమును బయట విడవలేదు. he vented his *s in violent langu-

age వాడు బయిటపడి తిట్టినాడు. entering this house brings painful *s to my mind యీ యింట్లోకి పోగానే నామనసుకు వచ్చిన వేదన యింతంతకాదు. good *s కరుణ. bad *s క్రౌర్యము. there exists a bad * between them వాండ్లిద్దరికి పగగా వున్నది. paternal or maternal *s పుత్రవాత్సల్యము. filial *s మాతృ పితృభక్తి. మాతృ పితృ విశ్వాసము. fellow * తనవలెనే యెంచుకోవడము. "To our own faults in others we are blind: A fellow * makes us wondrous kind" మేముచేసే పాపమునే పరులుచేస్తే అదిమాకు విరోధముగా తోచదు, దొంగకు దొంగ తోడు. a man of * రసికుడు, సరసుడు. a man past * దయాదాక్షిణ్యము లేనివాడు, మానహీనము లేని వాడు, రోసుబడి. they being past * వాండ్లు మనసు రాయి అయిపోయి నందున, వాండ్లు దొంగతనానికి కరుణావిహీనులై వుండగా, చైతన్యకున్నారు. A†. యెతిక్రాంత చేతనా. C†. పుణ్యక్రియ తప్పోయి. F†. మెయ్యిజ్ఞానిల్లాడ వద్దిలాయి R†.

Feelingly, fēl'ing-ly, *adv.* దయారసముగా, విశ్వాసముగా, కనికరముగా, కరుణతో, మనసార.

Feet, fēt, *n. s.* పాదములు, కాళ్ళు అడుగులు. six * or a fathom బార.

To Feign, fān, *v. a.* బేడిజము చేసుట మారీచము చేసుట, మారు వేషము వేసుకొనుట, తప్పుకొనుట. she *ed sorrow వ్యసనముగా వున్నట్టు మాయ వేషము వేసుకొన్నది. he *ed head-ache తలనొప్పి యని బేడిజము చేసినాడు. to conceal (Johnson No. 4.) దాచుట అగుపడకుండాచేయుట.

To Feign, fān, *v. n.* బేడిజము చేసుట, మారీచము చేసుట, దొంగ వేషము వేసుకొనుట. he *ed to be a friend స్నేహితుడైనట్టు నటించినాడు.

Feigned, *adj.* తెచ్చుకొన్న, ఆరోపించుకొన్న, దొంగ వేషము వేసుకొన్న, బేడిజమైన, కపటమైన, లేని, * sleep దొంగనిద్ర. * sorrow నీలియేడ్పు. * friendship కపట స్నేహము.

Feignedly, fān'ed-ly, *adv.* బేడిజముగా, మారీచముగా, మాయగా, దొంగవేషము వేసుకొని.

Feigning, *adj.* బేడిజముచేసే, మాయచేసే, దొంగ వేషము వేసుకొన్న. * fear భయపడ్డట్టుమాయచేసే.

Feigning, *n. s.* బేడిజము, దొంగ వేషము, మారీచము.

Feint, fānt, *n. s.* యేమార్చడము, వంచన, కపటము, కుత్సితము, కుయుక్తి, మోసము, మాయ, మిష, వ్యాజము. he made a * to strike my head and struck my leg తలమీద కొట్టబోయేటట్టు జాడ చూపియే మరించి కాళ్ళమీద కొట్టినాడు. I look upon this as a mere * యిది వట్టి కుయుక్తి అని తోస్తున్నది.

To Felicitate, fē-lic'i-tāte, *v. a.* to congratulate శుభమును కొనియాడుట, సంతోషమును కొనియాడుట. she *d me on the birth of my son నాకు బిడ్డపుట్టిన సంతోషమును కొనియాడడమునకు వచ్చినది, నాకు బిడ్డపుట్టినదని చూడవచ్చినది.

Felicitation, *n. s.* శుభమును కొనియాడడము, సంతోషమును కొనియాడడము. we offer him our *s వాడికి శుభమును కొనియాడుతున్నాము.

Felicitous, *adj.* శుభమైన, శోభనమైన, మంగళమైన, దివ్యమైన. * events శుభకార్యములు. this portrait is very * యీ పటము అతిదివ్యముగా వున్నది.

Felicitously, *adv.* శుభముగా, శోభనముగా, మంగళముగా, దివ్యముగా.

Felicity, fē-lic'i-ty, *n. s.* ఆనందము, సుఖము. eternal * నిత్యానందము. * of expression వాక్పటిమ, వాక్చాతుర్యము. Do you observe the * of this poet's style? యీ కవియొక్క వాక్పటిమను చూచినావా.

Feline, fē'line, *adj.* పిల్లిజాతిగావుండే, పిల్లిసంబంధమైన. the * race పులి, చిరుతపులి, బావురుపిల్లి, అడవిపిల్లి మొదలైనవి. this kind of monkey has a * tail యీరకము కోతులయొక్క తోక పిల్లి తోక జాడగా వున్నది.

Fell, fell, *adj.* దారుణమైన, క్రూరమైన, దుష్ట.

Fell, fell, *n. s.* skin తోలు, చర్మము. the * of hair తలవెంట్రుకలు. a hill or mountain కొండ. forest అడవి. యిది వ్యాకరణము. * monger తోలు అమ్మేవాడు.

To Fell, fell, *v. a.* నరుకుట, నరికితోసుట. to * a tree చెట్టును నరికి తోసుట. to * an ox యెద్దును నరుకుట.

Fell, fell, the *pret.* of To Fall, పడినది, పడినాడు, పడ్డారు.

Fellow, fel'lō, *n. s.* తనతోటిపాటివాడు, సంగాతి, సహచరుడు, సహవాసి, సమానుడు, ఉద్ది, యీడు, జోడు, జత. that * Mutyālu ముత్యాలుగాడు. such a * as this యిటువంటిగాడ్డు. a low * క్షుద్రుడు, నీచుడు. a handsome * అందగాడు.

this * వీడు, యితగాడు. that * అతడు, అతగాడు. my good * ఒరే, అబ్బాయి, నాయన a * servant తనతోటిపాటి పుదోగ్యగస్థుడు. a * clerk తనసరికరణము. a * disciple or student సహపాఠి, సహాధ్యాయి. * citizens వొకవూరివాండ్లు, ఏకగ్రామస్థులు. I want the shoe that is the * to this దీనిజత చెప్పు కావలెను. these shoes are not *s యీచెప్పులు విజోడుగా వున్నవి. as you are a good * నీవు మంచివాడవు గనక. I dont know my good * నాకు తెలియదోయి. నాకు తెలియదుఅబ్బా. a young * కుర్రవాడు, చిన్నవాడు, పనివాడు. an old * ముసలివాడు. కొన్ని స్థలములయందు, నాయన, అన్నా, అబ్బాయి. అని అర్థమౌతున్నది. a foolish * పిచ్చివాడు. he is a clever * అతను మహాసమర్థుడు. a school * వొకబడిలో కూడా చదివేవాడు. a fine * ఘట్టివాడు. a troublesome * తొందరగాడు. what sort of * is he వాడు యెటువంటివాడు. one of my *s told him to come మాపని వాండ్లలో వొకడు వాణ్ని రమ్మన్నాడు. a * farmer పాలికాపు. this elephant was an immense * అది బ్రహ్మాండమైన యేనుగు. little *s కుర్రవాండ్లు. look at that child poor little * పాపము ఆ బిడ్డను చూడు. their or your * creatures మనుష్యులు. dont beat him poor * ! పాపము వాణ్ని కొట్టవద్దు. take up that child poor * ! పాపము ఆబిడ్డను యెత్తుకో.

Fellow-commoner, *n. s.* కాలేజిలో భోజనము చేసుకొనివుండే వొకతరహా మనిష్యగాడు.

Fellow-countryman, *n. s.* స్వదేశస్థుడు.

Fellow-creature, *n. s.* తనవంటివాడు. తనతోపాటివాడు. Is she not a * ? అది మనిషికాదా ?

Fellow-feeling, *n. s.* అంతఃకరణ. అనుకంప, కనికరము, దయ, స్నేహము. he shewed no * towards them వాండ్లయందు వాడికి దయలేదు.

Fellow-heir, *n. s.* సమానకర్త. తనతోటిపాటి వారసుదారుడు. తనవంటి భాగస్థుడు. In 1 Pet. iii 7. జీవనదాయకానుగ్రహానికి సహోత్తరాధికారిణి. A†.

Fellow-labourer, *n. s.* తనతోటిపాటి కష్టపడేవాడు.

Fellow-servant, *n. s.* తనతోటిపాటి పనివాడు.

Fellowship, fel'lō-ship, *n. s.* companionship సహవాసము. సాంగత్యము, స్నేహము, పొందు. confederacy కట్టుబాటు, బందుకట్టు. partnership పాలికాపుతనము. I will have no * with him వాడి సహవాసము నాకువద్దు. he had no * with them వాండ్లలో పాలు కలియలేదు.

Fellow-soldier, *n. s.* తనతోటిపాటి సిపాయి.

Fellow-subject, *n. s.* వొకరాజుయొక్క అధికారము క్రింద వుండేవాడు. he persuaded his *s to resist this injustice యీఅన్యాయమును గురించి తిరగబడవలెనని కడమవుండే వాండ్లకున్ను బోధించినాడు.

Fellow-sufferer, *n. s.* తనగతిలో వుండేవాడు.

Fellow-wife, *n. s.* సవతి.

Fellow-workman, *n. s.* తనతోటిపాటి పనివాడు.

Felly, *adv.* దారుణముగా క్రూరముగా.

Felly, *n. s.* of a wheel బండిచక్రము యొక్క యినుపకట్టు.

Felo-de-se, fé-lō-dé-సే', *n. s.* తన్నుతానే చంపుకొన్నవాడు. యిది లాటీను భాషమాట. హత్యచేసుకొన్నవాడు, ప్రాణత్యాగము చేసుకొనేవాడు. a case of * స్వప్రాణహత్య సంగతి. తనకుతానే గొంతు కోసుకొన్నది మొదలైనవి. the jury brought in a verdict of * యిది తనకుతానే హత్యచేసుకొని చచ్చిన సంగతి అని తీర్పు యిచ్చినారు.

Felon, fel'on, *n. s.* one who has been found guilty of a crime by a proper authority న్యాయాధికారిచేత నేరస్థుడని యేర్పరచబడ్డవాడు. రాజదండనవిధించబడ్డవాడు, ఖాయిదు చేసినవాడు. పెద్దనేరస్థుడు. *'s jail నేరస్థులను పెట్టే చెరసాల. Dz. says మహాపాతకి. మహాపరాధి. or whitlow గోరుచుట్టు.

Felonious, fé-lō'nyus, *adj.* రాజదండనకు అర్హమైన. ద్రోహమైన, నేరమైన, తప్పైన, పాపిష్ఠి, చెడ్డ. Dz. says పాపిష్ఠియైన, మహాపరాధియైన, క్రూరమైన. * act పోకిరితనపు పాడ్యోపని. * acts దొంగతనము మొదలైన నేరములు.

Feloniously, fé-lō'nyus-ly, *adv.* దుర్మార్గముగా. he * fabricated a bond దుర్మార్గముగా వొక పత్రము సృష్టించినాడు. Dz. says మహాపరాధపూర్వకముగా, అతిదుష్టముగా.

Felony, fel'on-y, *n. s.* రాజదండనకు అర్హమైన నేరము, ద్రోహము. a petty * స్వల్పద్రోహకతనము. a capital * తలపోయ్యేనేరము. Dz. says మహాపరాధము, మహాపాతకము, అతిదుష్టియ. among them killing your own wife is not a * వాండ్లలో తనపెండ్లాన్ని తాను చంపితే సర్కారుదండన లేదు.

Felt, felt, the *pret.* of Feel స్పర్శచేత తెలుసుకొన్న. స్పర్శించిన, తాకిచూచిన, యెరిగిన. the heat is not * here యిక్కడ యెండ అనిపించదు. darkness that may be * గాఢాంధకారము. deep * మనసులోనాటిన, మహత్తైన. deep * sorrow మనసులో గాఢముగా నాటిన దుఃఖము. heart * joy మనస్సును అంటిన సంతోషము. మహత్తైన సంతోషము. See. To Feel.

Felt, felt, *n. s.* cloth made of wool united without weaving నేయకుండా బొచ్చును గట్టనవేసి చేయబడ్డ వొక విధమైనకంబళి. కోకిరిగుడ్డ. వున్నిబట్ట అంటారు. దీనితో టోపీలు చేస్తారు. or hide తోలు. చర్మము.

Feltred, *adj.* చిక్కుపిరిగా వుండే.

Felucca, fe-luc'ca. *n. s.* a small open boat with six oars వొకతరహా పడవ.

Female, fē'male; *n. s.* ఆడది స్త్రీ. of birds పెట్ట, పెంటి. of certain plants ఆడ, పెంటి. of kine పెయ్య. a young * వయసుకత్తె. చిన్నది. పడుచు. a rustic * కాపది. a bramin * బాపనిది. a pariar * మాలది.

Female, fē'male, *adj.* ఆడ, పెంటి, పెట్ట, పెయ్య. the * sex స్త్రీలు స్త్రీజాతి * dress స్త్రీ వేషము. a * friend చెలికత్తె. * government స్త్రీప్రభుత్వము. she answered with * readiness స్త్రీలకు వుండే చమత్కారము చొప్పున చెప్పినది. the * cobra-snake ఆడనాగము.

Feme-coveret, *n. s.* (French) a married woman భార్య. యిల్లాలు. పెనిమిటి గలది ధర్మశాస్త్రమందు వచ్చే శబ్దము.

Feme-sole, *n. s.* (French) a single woman మగడు లేనిది. కన్యకాయినది కాని విధవకాని యీ మాట చెల్లుతున్నది.

Feminine, fem'i-nine, *adj.* ఆడ. a * voice ఆడగొంతు. he speaks with a * voice వాడు ఆడగొంతుగా మాట్లాడుతాడు. the * gender స్త్రీలింగము.

Femme-de-chambre, *n. s.* (French) దొరసానుల దగ్గెర పనిచేసేపనికత్తె. ఆడపాప. తోడికత్తె.

Femoral, *adj.* తొడలోవుండే. the * artery తొడలో వుండే నరము.

Fen, fen, *n. s.* చిత్తడిభూమి. చితచితమని వుండే భూమి, వర్ర.

Fence, fence, *n. s.* guard కాపు. రక్షణ. భద్రము. enclosure అవరణము. వెలుగు. an iron * యినుప గ్రాది, కటకటాలు. a stone * విడిరాళ్ళతో అవరణముగా పేర్చినగోడ. or sword play సాము.

To Fence, fence, *v. a.* కాచుట, కాపాడుట, రక్షించుట, అవరణము వేసుట, కంచెవేసుట. he *d the garden in ఆ తోటకు కంచెవేసినాడు.

To Fence, fence, *v. n.* గరడిచేసుట, సాముచేసుట.

Fenceless, fence'less, *adj.* అవరణములేని, వెలుగు లేని.

Fencer, fenc'ĕr, *n. s.* సాము. తెలిసినవాడు. that man is a good * వాడికి సాము బాగా తెలుసును.

Fencibles, *n. s.* వొకతరహా సిపాయిలు. రేవుబంట్రోతులవంటి పనిచేసేవాండ్లు.

Fencing, *n. s.* సాము. or hedging వెలుగు.

Fencing-master, *n. s.* సాము నేర్పేవాడు. గరడి నేర్పేవాడు.

Fencing-school, *n. s.* గరడీశాల.

Fender, fend'ĕr, *n. s.* రక్షణము. అవరణము, నిప్పు యివతలికి చెదరకుండా పొయ్యికి ముందుతట్టువుండే సన్నయినుపరేకు. గ్రాది. as at a ship's side పడవ వాడమీద తగలకుండా కట్టేదిండు.

Fennel, fen'nel, *n. s.* పెద్దజీలకర, సోపు.

Fenny, fen'ny, *adj.* చిత్తడి భూమిగావుండే. చితచితమనివుండే, వర్రగావుండే.

Fenugreek, *n. s.* మెంతులు.

Feod, fūd, *n. s.* కట్టుబడితనము. వాలెగాడితనము. See Feud.

Feodal, fū'dal, *adj.* See Feudal

Feoffee, fef'fee, *n. s.* అనుభోగి, అనుభవించేవాడు.

Feringee, *n. s.* ఫరంగివాడు.

To Ferment, fer-ment', *v. n.* పులిసిపొంగుట. his brains *ed with drinking తాగినందున మయకము తలకెక్కినది. his heart was *ing with rage ఆగ్రహము చేత వాడిమనసు పొంగుతూ వుండినది.

Ferment, fer'ment, *n. s.* పొంగు. the town was quite in a * about this పట్నములో యేకగు బాకుగా వుండినది. this wine raised a * in his blood తాగినందున వాడివొళ్లు నిప్పువలె వుండినది.

Fermentation, fer-ment-ā'shon, *n. s.* పొంగు. the liquor was in a state of * సారాయి పొంగుతూ వుండినది. * of leaven పులిసి పొంగడము.

Fern, fern, *n. s.* అడివిలో పశువులు మేసే వొకతరహా

మొక్క.

Ferocious, fe-rō'shus, *adj.* దుష్ట, క్రూరమైన, కంటకమైన, ఉగ్రమైన.

Ferociously, *adv.* అతిక్రూరముగా, ఉగ్రముగా. the dog attacked him * కుక్క వాడిమీద వుగ్రముగా పోయి పడినది.

Ferocity, fe-roċ'i-ty, *n. s.* క్రూరత, క్రౌర్యము.

Ferret, fer'ret, *n. s.* ముంగిసవంటి వొక జంతువు. దీని కండ్లు యెర్రగా వుంటవి. యిది యెలుకలు మొదలైనవాటిని పట్టుతవి. or tape ముతకనాడా.

Ferroniere, *n. s.* (French: an ornament worn by women across the forehead) కొందరు యింగ్లీషు స్త్రీలు నొసటకట్టుకొనే వొక ఆభరణము, తిలకము వంటిది.

Ferruginous, fer-rû'ǵin-us, *adj.* యినుప సంబంధమైన. a * hue తమాలవర్ణము. మైలవర్ణము, మకిలవర్ణము. the water had a * tint ఆ నీళ్లు కాస్త యెర్రగా వుండినది.

Ferrule, fer'ril, *n. s.* పొన్ను, కట్టు.

To Ferry, fer'ry, *v. a* పడవలో దాటించుట, అనగా పడవ, పుట్టి, తెప్ప మొదలైన వాటిమీద యేరు మొదలైన వాటిని దాటించుట. he ferried them across వాండ్లను పడవలో తీసుకపోయి ఆ గట్టున విడిచినాడు.

Ferry, fer'ry, *n. s* యేరును దాటి చడమునకు పడవలు వుండే స్థలము.

Ferry, fer'ry, **Ferry-boat,** *n. s.* యేటిలో మనుష్యులను దాటించే పడవ, దోనె పుట్టి.

Ferryman, fer'ry-man, *n. s.* యేట్లో పడవను విడిచేవాడు.

Fertile, fer'tile, *adj.* సత్తువగల, సారవత్తైన, రసవంతమైన, this land is * యిది సత్తువగల భూమి, యిది కొవ్విన భూమి, సారముగలభూమి. a * wit చమత్కారము. this country is * in poets యీ దేశమందు కవీశ్వరులు విస్తారము. this law is * in abuses యీ చట్టప్రకారము జరిగించడములో నిండా అన్యాయములు సంభవిస్తవి.

Fertility, fer-til'i-ty, *n. s.* సారము, భూసారము, సత్తువ. * of imagination కల్పనాశక్తి.

To Fertilize, fer'til-ïze, *v. a.* భూమికి సత్తువను కలగచేసుట. the rain *d the land ఆ వర్షముచేత భూమికి సత్తువ కలిగినది.

Fertilized, *adj.* సత్తువ కలగచేయబడ్డ. the lands * by the flood యీ వెల్లువపారి సారముగా వుండే భూమి.

Ferula, fer'ú-la, *n s.* బెత్తము, దువ్వ, బొల్లి.

Fervency, fer'ven-ċy, *n. s.* పరితాపము, ఉద్రేకము, ఉగ్రము, వేండ్రము, ఆత్యాదరము, ఉత్సుకము. * of faith భక్త్యుద్రేకము. * of love కామోద్రేకము.

Fervent, fer'vent, *adj.* పరితాపమైన, ఉద్రేకమైన, ఉగ్రమైన, వేండ్రమైన, ఆత్యాదరమైన, ఉత్సుకమైన. * zeal అతిశ్రద్ధ. a * prayer ఆత్యాదరమైనప్రార్థన. * love towards God అతిభక్తి. * hope ఘనమైన కోరిక.

Fervently, fer'vent-ly, *adv.* పరితాపముగా, ఉద్రేకముగా, ఉగ్రముగా, వేండ్రముగా, ఆత్యాదరముగా, ఉత్సుకముగా. he * begged her not to do this దాన్ని చేయవద్దని యింతదూరము బతిమాలుకొన్నాడు.

Fervid, fer'vid, *adj.* పరితాపమైన, ఉద్రేకమైన, వేండ్రమైన, వేడిగావుండే. ఆత్యాదరమైన, ఉత్సుకమైన. * language ఆత్యాదరోక్తి.

Fervidly, *adv.* పరితాపముగా, వేండ్రముగా, ఆత్యాదరముగా.

Fervidness, *n. s.* పరితాపము, ఉద్రేకము, ఉత్సుకము.

Fervour, fer'vur, *n. s* ఔత్సుక్యము, ఆత్యాదరము.

Fescennine songs, *n s.* మోటతాళిపాటలు, బండుబూతులుగావుండే పాటలు.

Fescue, fes'cûr, (French) *n s.* శలాక, పుడక.

Fesses, (French) తొడలు, అనగా దేహ యొక్క తొడలు.

Festal, *adj.* పండుగ సంబంధమైన. a * day పండుగ దినము.

To Fester, fes'tĕr, *v. n.* చీముపోసుట, చీముపట్టుట. the thorn remained *ing in the wound ఆ ముల్లు గాయములో చీముపోసుకొని వుండినది.

Festered, *adj.* చీముపోసుకొన్న. or rotten కుళ్ళిపోయిన, మురిగిపోయిన.

Festival, fes'ti-val, *adj.* ఉత్సవమైన, పండుగైన. a * time ఉత్సవకాలము, పండుగకాలము.

Festival, fes'ti-val, *n. s.* ఉత్సవము, పండుగ, తిరునాళ, శుభప్రయోజనము.

Festive, fes'tive, *adj.* ఉత్సవమైన, సంభ్రమమైన. on * occasions పండుగ దినాలలో.

Festivity, fes-tiv'i-ty, *n. s.* సంబరము, వేడుక,

విందు, ఉల్లాసము, తమాషా.

Festoon, fes-tûn', *n. s.* తోరణము, హారము. మాలిక, జాలరు.

To Festoon, fes-tûn', *v. a.* తోరణములు కట్టుట, హారములతో అలంకరించుట, జాలరుకట్టుట, గోటు వేసుట.

Festooned, *adj.* తోరణముగల హారములతో అలంకరించబడ్డ, జాలరుగల, గోటువేసిన. his tent was * with purple అతని డేరాకు పూరా జాలరు కట్టి వుండినది. her dress was * with crimson దాని పుడుపుకు యెర్రగోటువేసి వుండినది. his gate was * with roses వాడి గడపకు రోజాపుష్పాల హారములుకట్టి వుండినవి.

To Fetch, fetch, *v. a.* పోయితీసుకొని వచ్చుట. * me the horse పోయి గుర్రమును తీసుకరా. he *ed a leap వాడు వొకగంతు వేసినాడు. the stag *ed a bound ఆ జింక దుమికినది, ఆ జింక వొకదుప్పి గంతు వేసినది. he *ed a compass చుట్టూరుగా వచ్చినాడు. he *ed a sigh పెద్దవూపిరి విడిచినాడు. I cannot * my breath నాకు వూపిరి తిరగలేదు. the horse may * a thousand rupees ఆ గుర్రమును అమ్మితే వెయ్యిరూపాయలు వచ్చును. these things * a good price వీటికి మంచి వెల వచ్చును. the ship *ed the post వాడ ఆ రేవుకు వచ్చిచేరినది. he sold them for whatever they might * వాటిని వచ్చిన వెలకు అమ్మినాడు.

Fetch, fetch, *n. s.* ఉపాయము, యుక్తి, తంత్రము. or ghost దయ్యము. యిది యింగ్లీషుభాష కాదు.

Fetched, *adj.* తెచ్చిన. here the poet has made a far * allusion యిక్కడ కవి తెచ్చినది మహాదూర దృష్టాంతము.

Fête, *n. s.* (French, *pron.* fāte,) విందు, ఉత్సవము, పండుగ యిద్దెరచిక్కము. or sight వేడుక, తమాషా. he was *d by the governor ఆయనకు విందుచేసినారు.

Fetid, fet'id, *adj.* కంపుకొట్టే, కముడుకంపుకొట్టే, దుర్గంధమైన.

Fetlock, fet'lock, *n. s.* గుర్రపుకాలి చీలమండకు వెనక తట్టు కుచ్చుగా వుండే వెంట్రుకలు.

Fetter, fet'tĕr, *n. s.* శృంఖలము, సంకెల. metaphorically నిర్బంధము. her presence was a * upon our conversation అది వుండడమువల్ల మాకు మాట్లాడడమునకు నిర్బంధముగా వుండినది. she died leaving six children as a * upon me ఆరుమంది బిడ్డలను నాకాళ్ళకట్టి చచ్చినది. he was then in *s వాడికి అప్పట్లో సంకెళ్లువేసి వుండినవి.

To Fetter, fet'tĕr, *v. a.* సంకెళ్లువేసుట. metaphorically నిర్బంధపరచుట. they *ed him వాడికి సంకెళ్ళు వేసినారు.

Fettered, *adj.* సంకెళ్లు వేయబడ్డ నిర్బంధించబడ్డ. he was * వాడికి సంకెళ్లు వేసినారు. I was * with business నాకు పని నిర్బంధముగా వుండినది.

To Fettle, fet'tle, *v. n.* See To Fidget and to fiddle.

Fetus, fē'tus, *n. s.* పిల్ల, అనగా కడుపులో వుండే పిండము. భ్రూణము.

Feu, fū, *n. s.* a fee or feudal tenure కట్టుబడి. land held in * కట్టుబడిమాన్యము.

Feud, fūd, *n. s.* కలకము. కలత, కలహము. జన్మవైరము.

Feudal, fū'dal, *adj.* కట్టుబడిగా వుండే. land held on * tenure కట్టుబడిమాన్యము. * service కట్టుబడివృత్తి, మిరాసి తీసుకొని చేసే వూడిగము. a * retainer కట్టుబడివాడు, పాలెగాడు.

Fedualism, *n. s.* కట్టుబడితనము.

Feudatory, fū'da-tor-y, *adj.* కట్టుబడిగావుండే, పాలెగాడుగావుండే. they were feudatories వాండ్లు కట్టుబడి వాండ్లుగా వుండినారు.

Feu-de-joie, *n. s.* a bonfire ; a firing of guns on any joyful occasion వొకవిశేషకాలమందు వొకగొప్పవాడికి మర్యాదగా అనేక తుపాకులను వొకపెట్టున కాలుస్తారు.

Fever, fē'vĕr, *n. s.* జ్వరము. పులకరము, రూక. hill * మన్నెజ్వరము, కొండలమీద తగిలేజ్వరము. the milk * ప్రసూతియైన కొందరు స్త్రీలకు తగిలే వొకతరహా జ్వరము. the hot fit of a * జ్వరము యొక్క కాక, నిక్కాక. the cold fit of a * జ్వరమునకు ముందు వచ్చేచలి. I was in a * of eagerness till they arrived వాండ్లు యెప్పుడు వచ్చి చేరుదురాయని వుంటిని. the * of love విరహతాపము.

Fevered, *adj.* జ్వరముగల.

Feverish, fē'vĕr-ish, *adj.* రవంతజ్వరముగల, జ్వర సంబంధమైన. * symptoms జ్వరలక్షణములు. he is * to-day నేడు వాడికి జ్వరము తగిలినట్టువున్నది. he was in * anxiety about his wife వాడు

పెండ్లామును గురించి పరితపిస్తూ వుండినాడు. the public was in a * state about this యిందును గురించి అందరు పరితపిస్తూ వుండినారు, అందరు తహతహలాడుతూ వుండినారు.

Feverishness, *n. s.* జ్వరకళలు, జ్వరము యొక్క లక్షణము.

Few, fū, *n.s.* కొన్ని, కొందరు. in a * days కొన్నాళ్లలో. a * men కొందరు. * men are equal to him వాడికి సమానులు అరుదు. * are able to understand this దీన్ని తెలుసుకోగలవాండ్లు అపురూపము. a very * were there అక్కడ వుండినది కొంచెము. not a * అనేకము, చాలా, గొప్ప, విస్తారము. a man of * words మితభాషి.

Fewel, *n. s.* See Fuel.

Fewness, fū'ness, *n. s.* కొంచెం, అల్పత్వము, అరుదు.

Fey, *adj.* (Scotch, See in 'the Antiquary,') మృత్యువు పట్టిన.

Fiat, *n. s.* ఆజ్ఞ, శాసనము, విధి.

Fib, fib, *n. s.* అబద్ధము, బొంకు, కల్ల.

To Fib, fib, *v. n.* కల్లలాడుట, అబద్ధాలాడుట, బొంకుట.

Fibber, fib'bĕr, *n. s.* అబద్ధాలమారి, అబద్ధీకుడు కల్లరి.

Fibre, fī'bĕr, *n. s.* పీచు, నార, నరము, ఈనె. * of cloth పోగు. the * of the cocoanut టెంకాయ పీచు. the * of this silk is very fine యీ పట్టునూలు మహాసూక్ష్మముగా వున్నది. they soaked the hemp till the *s separated నారపీచే పర్యంతరము జనుమును నానవేసినారు. the *s of the lotus తామరకింజల్కములు. animal * నరము. of a tamarind చింతపండు యొక్క వుట్లు. net work in a palm tree జవట, జీబు. the *s which hang from the banyan tree మర్రివూడలు.

Fibrous, fī'brus, *adj.* పీచుగావుండే, నారగావుండే. * bark నారగా వుండేపట్ట. a * mango నారగా వుండే మామిడిపండు.

Fickle, fic'kle, *adj.* చంచలమైన, చపలమైన, అస్థిరమైన. he is very * చపలుడు, నిమిషానికి వొక గుణము గలవాడు.

Fickleness, fic'kle-ness, *n. s.* చంచలము, చపలచిత్తము.

Fiction, fic'shon, *n. s.* కల్పనాకథ, కట్టుకథ, కట్టివిడిచినమాట. this is a mere * యిది వట్టి మాటలు. యిది పూరకకట్టి విడిచినది. a poetical * కావ్యము కవి కల్పించినకథ. the Ramayanam is considered a history, but the Magha is held to be a mere * or story రామాయణము వొక చరిత్రగానున్ను మాఘము వొకకట్టు కథగానున్ను యెంచబడుతున్నది. by a legal *, the king can do no wrong యెట్టి రాజు అన్యాయము చేసినవాడు కాడు యిదే ధర్మశాస్త్రములో వుండే చమత్కారము.

Fictitious, fic-tish'us, *adj.* కల్పితమైన, కృత్రిమమైన, మిథ్యయైన, కట్టివిడిచిన. a * bond తప్పు పత్రము. * sorrow నీలియేడ్పు.

Fictitiously, fic-tish'us-ly, *adv.* వట్టిమాయగా, కృత్రిమముగా.

Fiddle, fid'dle, *n. s.* ఇంగ్లీషు సారంగి, దిన్నిపిడిలంటారు. a fiddlestick పిడిలు వాయించే కొయ్యవిల్లు. fiddlesticks! nonsense! Fiddle-de-dee! అంటే శుష్కవాదము, వెర్రిమాటలు, ఛీపో వెర్రి.

To Fiddle, fid'dle, *v. n.* పిడిలువాయించుట, సారంగి వాయించుట.

Fiddlefaddle, fid'dle-fad'dle, *n. s.* వెర్రిమాటలు, పిచ్చిమాటలు. * talk తేనిపోనిసుద్దులు. this is a very * business పనిలేనిమాలినపని, కానుచేయని పని.

Fiddler, fid'dlĕr, *n. s.* పిడిలువాయి చేవాడు, ఇంగ్లీషు సారంగివాయించేవాడు.

Fidelity, fi-del'i-ty *n. s.* భక్తి, శ్రద్ధ, విశ్వాసము, ప్రామాణికత్వము, యాథార్థ్యము. conjugal * పాతివ్రత్యము. I am certain of the * of this translation యీ భాషాంతరము సరిగ్గా వున్నట్టు నాకు రూఢిగా వున్నది. I doubt the * of this rendering దానికి యిది అర్థముకాదని నాకుతోస్తున్నది. Dz. says విశ్వస్తత, ప్రభుభక్తి, సారళ్యము, యాథార్థికత.

To Fidget, fidg'et, *v. n.* కదలుట, అనగా చేతులు కాళ్లు కుదురుగా పెట్టుకొని వుండక వెర్రివెర్రిగా కదలుట. you never should * at church గుడిలో చెయ్యికాలుకదలి చక అమరికగా వుండవలసినది. how this horse *s! ఆ గుర్రము నిలిచినచోట నిలువదుమాడు. the dog *s because he smells a rat యెలుకవాసన వచ్చినందున ఆ కుక్క నిలిచినచోట నిలువలేదు.

Fidget, fidg'et, **Fidgets,** *n. s.* కదలడము, కదలించడము, అనగా చేతులుకాళ్ళు కుదురుగా పెట్టుకొని

పుండక వెఱ్రివెఱ్రిగా కదలించడము. this news put him in a perfect * యీ సమాచారమువిని వాడు అల్లాడుతూవుండినాడు. the dog is in a perfect * ఆ కుక్క నిలిచినచోట నిలువలేదు, పండుకొన్న చోట పండుకోలేదు. he gazed at her till he put her in a perfect * వీడు దాన్నిపూరక చూచి నందున దానికి ఆరాటము పుట్టినది.

Fidgetting, *n. s.* కదలడము, కదలించడము, అనగా చేతులుకాళ్లు కుదురుగా పెట్టుకొని వుండక వెఱ్రివెఱ్రిగా కదలించడము. his * shews his fright వాడి అల్లాటముచేత వాడి భయము తెలుస్తున్నది. * at church is improper గుడిలో వెఱ్రివెఱ్రిగా చేతులు కాళ్లు కదలించడము కారాదు.

Fidgetty, *adj* చేతులు కాళ్లు కుదురుగా పెట్టుకొని యుండక వెఱ్రివెఱ్రిగా కదలించే, నిలిచినచోట నిలువని, తడవగాడే. a sparrow is * పిచ్చుకనిలిచిన చోట నిలిచేదికాదు.

Fie! *interj.* ఛీ. ఛీ. ఛీ, థూ. to cry * on చీవాట్లు పెట్టుట.

Fief, fēf, *n. s.* కట్టుబడియినాము, ముఖాసాభూమి. a royal * జమీందారి, ముఠా.

Field, fēld *n s* పొలము, చేను, బయలు. of dry grain మెట్టపొలము, చేను. of wet grain మడి, మళ్లు, మాగాణి. a reaped * చేలి. a * touching the village వరగడ. an open * బయలు మయిదానము. this opens a large * of enquiry యిది బహుదూరము విచారణకు అవకాశమును యిస్తున్నది. they were driven off the * పారిపోయినారు. they kept the * పాటిపోకుండా రొమ్ము యిచ్చి నిలిచినారు. the tree was not within the * of vision ఆ చెట్టు దృష్టిపథములో వుండలేదు. or a battle యుద్ధము. the battle * రణరంగము, యుద్ధభూమి. today is a * day నేడు కవాయితు చేసే దినము. the king took the * or the army took the * యుద్ధమునకు బయలుదేరినారు. * force యుద్ధమునకు బయలుదేరిన సేన. దండు. * guns or * artillery యుద్ధమునకు దండుతో కూడా తీసుకొనిపొయ్యే ఫిరంగులు. * cattle దున్నెద్దులు. he won the * గెల్చినాడు. he lost the * వోడినాడు. they made preparations for taking the * యుద్ధమునకు బయలుదేరడానకు సన్నాహము చేసినారు. he declined examination and quitted the * పరీక్ష యివ్వడమునకు వొప్పుకోక వెనకతీసినాడు. he quitted the * with credit గౌరవముతో చాలించుకొన్నాడు.

Fieldfare, fēld'fâre, *n. s.* పిచ్చుకవంటి వొక పక్షి.

Fieldmarshal, fēld-mâr'shal, *n. s.* సేనాధిపతియనే కితాబు, యీ వుద్యోగమునకు జీతముకద్దుగాని పని లేదు.

Field-officer, *n. s.* దండుదొరలకు వుండే వొక తరహా దర్జా. *s are those who command a whole regiment as the colonel, lieutenant colonel, and major.

Fieldpiece, fēld'pēce, *n. s.* తేళులా, చిన్నఫిరంగి.

Fiend, fēnd, *n. s.* దయ్యము, పిశాచము. the * బేతాళుడు, సైతాను.

Fiendish, *adj.* పాపిష్టి, క్రూర, నిర్దయాత్మకమైన.

Fierce, ferce, *or.* ferce, *adj.* క్రూరమైన, ఉగ్రమైన, రౌద్రమైన. a * battle ఆ ఘోరమైన యుద్ధము. * sunshine చిర్రెండ, మహోగ్రమైన యెండ. * wind ప్రచండమైన వాయువు.

Fiercely, fērce'ly *or* ferce'ly, *adv.* క్రూరముగా. ఉగ్రముగా. the fire burnt * నిప్పుభగ్గున అంటుకొన్నది. he spoke * అత్యాగ్రహముగా మాట్లాడినాడు.

Fierceness, fērce'ness, *n. s.* క్రౌర్యము, ఉగ్రత.

Fiery, fi'er-y, *adj.* అగ్నిమయమైన, నిప్పువంటి, మండే, తీక్ష్ణమైన, చురుకైన, తీవ్రమైన. he went with * speed వాయువేగముగా పోయినాడు. the tiger rose with * eyes ఆ పులి కండ్లు నిప్పులు కక్కుతూ బయలుదేరినది. a *horse మంచి దౌర్గ్యము గల గుర్రము. * red కోడికొండెవంటి యెరుపు. a * bully ముసురుమూతివాడు.

Fife, fife, *n. s.* అడ్డముగా పట్టుకొని వూదేపిల్లంగోవి. వేణువు, మురళి.

Fifteen, fif'tēn, *adj.* పదిహేను.

Fifteenth, fif'tēnth, *adj* పదిహేనో. the * of the lunar month, if dark, is అమావాస్య. if light, it is పౌర్ణిమ.

Fifth, fifth, *adj.* అయిదో. one * అయిదోవంతు. on the * అయిదోనాడు.

Fiftieth, fif'ti-eth, *adj.* యాభైయో.

Fifty, fif'ty, *adj* యాభై. * men యాభైమంది.

Fig, fig, *n. s.* కాయ, పండు. the Europe * అంజీరపండు, సీమ అత్తిపండు. the Indian *-tree or banyan మఱ్ఱిచెట్టు. the 'pippala' or holy Indian

* అశ్వత్థము, రావిచెట్టు. the glomerous *-tree ఉదుంబరము, అత్తి చెట్టు. మేడిచెట్టు. a * leaf or decency cloth గోచి, కౌపీనము. a silver * leaf worn by female infants మొలబిళ్ళ. దీన్ని అత్తె మూడియని ప్రావిళ్ళు అంటారు. this is a mere * leaf or screen అది వుత్తసాకు. అది వట్టి వెపము. a * for him! వాడు యెంతమాత్రపు మనిషి. వీడి వంటి వాండ్లను యెందరినో చూచినాను. వాడి ముఖము మండ.

To Fight, fit, *v. n.* జగడమాడుట. పోట్లాడుట. పోరాడుట, యుద్ధముచేసుట. he fought with them వాండ్లతో పోరాడినాడు. they fought shy of him వాడి తెరువుకు పోవడము మానుకొన్నారు. వాడి ప్రసక్తిని వర్జించినారు.

To Fight, fit, *v. a.* జగడమాడుట, పోరాడుట, యుద్ధముచేసుట. he fought them and conquered వాండ్లతో పోరాడి జయించినాడు. they did not * it out వాండ్లుదాన్ని నిర్ణంచలేదు. తుదముట్ట సాధించలేదు. he fought the cause of the poor వాడు పేదలకై పోరాడినాడు. I fought your cause with him అతనితో నీపక్షముగా మాట్లాడినాను. he fought off this accusation యీ తప్పును నివారణము చేసుకొన్నాడు.

Fight, fit, *n. s.* జగడము. పోట్లాట, యుద్ధము, పోరు. a cock * కోడి పందెము.

Fighting, *n. s.* జగడము, పోట్లాట పోరు. there was some hard * అక్కడ మంచి యుద్ధము జరిగినది. a * cock పందెపు కోడి. a * man శూరుడు, సిపాయి

Figment, fig'ment. *n. s.* కల్పన, కట్టుకథ. కట్టివిడిచిన మాట, నీలివార్త.

Figurative, fig'ū-ra-tive, *adj.* ఉపమానముగల, ఉపమాన విశిష్టమైన. a * expression ఉపమానముగా చెప్పినమాట. they called him a lion, this is a * expression వాడ్ని పురుషసింహమన్నారు. యిది వుపమాలంకారము.

Figuratively, fig'ū-ra-tive-ly, *adv.* ఉపమానముగా.

Figure, fig'ūre, *n. s.* ఆకారము, ఆకృతి, స్వరూపము, బింబము, ప్రతిమ. he is a plump stout * బలిసినవాడు. a slender * సన్నపాటిమనిషి. పలచనివాడు. a woman of good * ఆకారి, రూపవతి. అవయవసౌష్ఠవముగలది. a horse of good * అందమైన గుర్రము. his father was a man of * వాడి తండ్రి ప్రసిద్ధుడు. he is a man of no * వాడు అప్రసిద్ధుడు. what a strange (or droll) * he cuts వాడుయేమి వికారముగావున్నాడు చూడు. they make a great * in that town వాండ్లు అక్కడ మహాఆడంబరముగా వున్నారు he made no * in that business ఆ పనిలో వాడు పేరెత్తలేదు. he cuts a great * in that town వాడు ఆ పట్నములో ప్రసిద్ధుడుగా వున్నాడు. he cut a bad * in that business ఆపనిలో వాడి పేరు పోయినది. అవమానము వచ్చినది. in arithmetic అంకె, లెక్క. that child is not yet in *s వాడు యింకా లెక్కలు చదివే మట్టుకు రాలేదు. he is well versed in *s వాడు లెక్కలో గట్టివాడు. a * (in magic or mathematicks) యంత్రము, చక్రము, మండలము. ప్రస్తారము. an astrological * రాశిచక్రము. or pattern (such is drawn before the house doors of Hindus) ముగ్గు in Rhetoric అలంకారము. చమత్కారము. the * called comparison ఉపమాలంకారము. the * called Hyperbole అత్యుక్తి అనే అలంకారము.

To Figure, fig'ure, *v. a.* సూచించుట. వర్ణించుట. భావించుట భావనచేసుట. no thought can * it అది భావించరానిది. he *d the stag as having four horns ఆ జింకకు నాలుగు కొమ్ములున్నట్టు వర్ణించినాడు. he *s all devotion as folly భక్తి పిచ్చియని ఎన్నుకొంటున్నాడు. * to yourself పుత్రుడుకి తల్లిదండ్రులవద్ద వున్న భక్తి తండ్రియని మన స్సులో తలచుకో. she *d to herself all the difficulties he would undergo వాడు పడబొయ్యే సంకటము లన్నిటిని మనస్సులో తలచుకొన్నది. they * this language as exceedingly difficult యీ భాషను మహాకష్టమని అంటారు.

To Figure, fig'ure. *v. n.* నటించుట. he *d as a learned man వాడువొక పండితుడుగా నటించినాడు, యిదివొకమాట. he would * well at their side వాడికిన్ని వాండ్ల కీసరి. I dont think that book *s well by the side of this. ఆ పుస్తకము యొక్కడ యీ పుస్తకము యొక్కడ. she *d very well at his side అతని గౌరవము యెంతో దాని గౌరవము అంతే. అదివాడికి తగినదిగా వుండెను.

Figured, *adj.* చిత్రవిచిత్రమైన. a * shawl బుట్టాలు వేసినశాలువ. a * cloth or chintz చీటిగుడ్డ. a * statement లెక్క.

Feguredance, *n. s.* చిత్రనాట్యము, ఆటలో వొక భేదము.

Filagree, *n. s.* వొకతరహా కంసలపని, యిది వెండిబంగారముతో వలకితీగా చేసేపని. a * box వెండి లేక, బంగారు రేకుమీద కమ్ములతో చిత్రవిచిత్రమైన పువ్వుల అల్లిక వేసి కండ్లు కండ్లుగా చేసినడబ్బి.

Filament, fil'a-ment, *n. s.* కింజల్కము, కేసరము, పుష్పపరాగము ఏ పొడి, నూలు, పోగు. of leaf ఈనె, నరము, పీచు. or scale దళము, రేకు, పొర. they took the * off his eyes వాడి కండ్ల పొరలు తీసినారు.

Filberd, Filbert. fil'bert, *n. s.* సారెపప్పువంటి వొక విత్తు, పప్పుగల వొక తరహా అడివికాయ.

To Filch, filch, *v. a.* తస్కరించుట, స్వల్పదొంగతనము చేసుట. he *ed part of their property which was in his charge తనవద్ద వుండిన వాండ్ల ఆస్తిలో కొంచెము కొల్లో చేసుకొన్నాడు.

Filching, *n. s.* తస్కరము, స్వల్ప దొంగతనము, కొంచెము సంగ్రహించుకోవడము.

File, file, *n. s.* tool ఆకురాయి. catalogue పట్టి. జాబితా. he put these papers on the * యీ కాగితములను ఆ వరసలో గుర్చినాడు. he placed this account on his brother's * వాడిఅన్న లెక్కలో కట్టినాడు. line వరస, చాలు. the battalion stood in single * ఆ పటాళము వొక వరసగా నిలిచినది. the blattalion stood in double * ఆ పటాళము రెండు వరసలుగా నిలిచినది. to draw up in * వరుసగా నిలుపుట. to march in * వొకడి వెంట వొకడు చీమలబారువలె పోవుట. to march in double * యిద్దరివెంట యిద్దరు చీమలబారువలె పోవుట. in that regiment there were six officers and four hundred rank and * ఆ పటాళములో ఆరుగురు సర్దారులున్ను నన్నూరుమంది సిపాయీలున్ను వుండినారు. he sent ten *s with me నాతోకూడా పదిమంది సిపాయీలను పంపినాడు.

To File, file, *v. a.* to rasp ఆకురాయితో తోమును రాచుట. to string కూర్చుట. as a law suit దాఖలుచేసుట. he *d a petition వాడు వొక అర్జి దాఖలు చేసినాడు.

Filed, *adj.* ఆకురాతితో రాచిన, కూర్చిన, చేర్చిన, దాఖలు చేసిన.

Filemot, fil'émot, or feuille morte (French) *n. s.* యెండిన ఆకువన్నె.

Filial, fil'yal, *adj.* పుత్రుడికి వుండవలసిన. * love తలిదండ్రుల విషయమై వుండేవాంఛ. * duty తలిదండ్రులవిషయమై వుండవలసినధర్మము. * unkindness పుత్రుడికి తలిదండ్రుల విషయమై వుండే అవిశ్వాసము.

Filiation, fil-i-ā'shon, *n. s.* పుత్రత్వము. she proved the * of the child ఆ బిడ్డ ఫలానివానికి పుట్టినదని రుజువుచేసినది. Brahma questioned Tara regarding the * of her son Budha, and she gave the paternity to Chandra నీకొడుకు యెవరికి పుట్టినాడని బ్రహ్మ తారను అడిగినందుకు ఆ బిడ్డకు తండ్రి చంద్రు డన్నది.

Filings, fīl'ings. *n. s.* (dust) రజము. రాపొడి, పిడు.

To Fill, fill, *v. a.* నించుట, నిండించుట. the enemy *ed the fort శత్రుసేన కోట నిండినది. the tears * her eyes అది కండ్లనీళ్ళు పెట్టుకొంటున్నది. fear *ed their hearts వాండ్లమనస్సులో భయము చొచ్చుకొన్నది. he *ed up the box with clothes ఆ పెట్టెనిండా బట్టలు వేసినాడు. they *ed up or closed up the well వాండ్లు ఆ బావిని పూడ్చినారు. this *ed up the measure of his crimes యిదివరకు చేసిన పాపము చాలక యిదిన్ని చేసినాడు. you may * up the place with these words ఆ స్థలములో యీమాటలను పెట్టి నది పుచ్చు. this business *ed up his whole day యీపని వాడికి వొకదినమంతా పట్టినది. he *s the office of minister మంత్రిగా వున్నాడు.

To Fill, fill, *v. n.* నిండుట. the ship *ed and sunk ఆ వాడ నీళ్ళతో నిండి మునిగి పోయినది. the balloon *ed with smoke and rose ఆ గుమ్మటము పొగతో నిండి పైకిలేచినది.

Fill, fill, *n. s.* సంపూర్ణము. కావలసినమట్టుకు. he drank his * కావలసినమట్టుకు తాగినాడు. he slept his * కావలసినంత మట్టుకు నిద్ర పోయినాడు.

Fille-de-joie, *n. s.* తోగముది, వుంపుడు స్త్రీ.

Filled, *adj.* నిండిన, పూర్ణమైన. the well * up with sand యిసుకతో పూడినబావి.

Fillet, fil'let *n. s.* వెంట్రుకలను యెత్తికట్టేనాడా. * worn at a solemn rite కామికాలు, ఐలాటపట్టెక. a * of veal తొడమాంసము. in architecture స్తంభము యొక్క తోరె.

To Fillip, fil'lip, *v. a.* మీటుట, చిటిక వేసి రమ్మని సంజ్ఞచేయుట, వేలితో గీటుట.

Fillip, fil'lip, *n. s.* మీటు, చిటికవేసి రమ్మని సంజ్ఞ చేయడము, వేలితో గీటడము. this news gave a * to his spirits యీ సమాచారము చేత వాడికి వుల్లాసము కలిగినది. they say that a glass of wine gives a * to the spirits గిన్నెడు సారాయిచేత మనస్సుకు వుల్లాసము పుట్టుతుందంటారు.

Filly, fil'ly, *n. s.* a young mare పిల్లగోడిగె, గుర్రపు తేతలడపిల్ల. this mare had one foal and one * యీ గుర్రానికి మొగపిల్ల వొకటి ఆడపిల్ల వొకటి వుండినవి.

Film, film, *n. s.* పొర, పటలము. this removed the * of prejudice from his mind దీనిచేత వాడి మనస్సులో వుండే క్రోధమనే పొర వీడిపోయినది. to take off * from his eyes వాడికండ్లలో పొరలు తీసేటందుకు.

Filmy, film'y, *adj.* పొరవలె వుండే. cream is a * subsistance మీగడపొరవలె వుండేటిది.

To Filter, fil'tĕr, *v. a.* వడియకట్టుట, వస్త్రగాళితము చేసుట.

Filtered, *adj.* వడియకట్టిన, వస్త్రగాళితము చేసిన.

Filth, filth, *n. s.* మురికి, రోత, అశుద్ధము, మలము, అసహ్యము.

Filthily, *adv.* రోతగా, అసహ్యముగా.

Filthiness, filth'i-ness, *n. s.* మురికి, మైల, రోత. అశుద్ధము, మాలిన్యము. (మలము B†.) * of language బండమాటలు.

Filthy, filth'y, *adj.* రోతగావుండే, అశుద్ధముగా వుండే. * language బండమాటలు అసభ్యపు మాటలు. shapeless వికారమైన. This sense "queer, misshapen" Johnson and Todd omit but Robinson Crusoe uses it for mis-shapen pottery. So also in the Taming of the Shrew. Act 4. Scene 3. Also, Swift says There is a * deal of corn in the market, అంగట్లో ధాన్యము కుక్కిల మురికిగా వున్నది. Ainsw. says 'satis superque,' but this interpretation is omitted in modern Latin dictionaries.

To Filtrate, fil'trāte, *v. a.* వడియకట్టుట.

Filtration, *n. s.* వడియకట్టడము.

Fin, fin, *n. s.* చేపయొక్క రెక్క.

Final, fi'nal, *adj.* కడాపటి, తీర్మైన.

Finale, *n. s.* శిఖరము, అంత్యము, అనగా కడాపటి పని. as a * he read the veda అన్నిటికి శిఖరము పెట్టినట్టుగా వేదాధ్యయనము చేసినాడు.

Finally, fi'nal-ly, *adj.* తుదకు, చివరకు. * the woman died also కడాపట అదిన్ని చచ్చినది.

Finance, fi-nanče', *n. s.* రూకల పోడిమిని గురించిన శాస్త్రము. matters of * రూకలతో చేరిన సంగతులు. do you understand * రూకలపోడిమిని గురించిన శాస్త్రము నీకు తెలుసునా.

Finances, *n. s.* వచ్చుబడి, దివానపువచ్చుబడి, అనగా, రాజద్రవ్యము. his * are in confusion వాడి రూకలంతా ఛిన్నాభిన్నముగా వున్నది. his income is enormous but his * are in confusion వాడికి వచ్చుబడి బ్రహ్మాండమేగాని వాడిరూకలు చెదిరిపోయి వున్నవి.

Financial, fi-nan'shi-al, *adj.* రూకలను గురించిన, ధనసంబంధమైన. * details లెక్కలు. * committee ధనపోషకసభ, అనగా దివాణ ద్రవ్యమును చెడకుండా పట్టవలసినక్కై యేర్పాటుచేయబడ్డ సభవారు అధికార్లు.

Financier, fin-an-čēr', *n. s.* దివాణపు వచ్చుబడి వయనము తెలిసినవాడు, కానుగోయి. or collector వసూలుచేసే అముల్దారు. she is an excellent * ఆమె పోడిమిగా కాపురము చేసేటిది. The Hindus are excellent *s హిందువులు డబ్బువిషయములో మంచినేర్పు గలవాళ్లు.

Finch, *n. s.* గోరువంక వంటి వొకపక్షి. there are the goldfinch, the bullfinch, chaffinch, &c.

To Find, find, *v. a.* కనుక్కొనుట, కనిపెట్టుట, పొందుట. I found it అది నాకు దొరికినది. చిక్కినది. I found much assistance from this యిందుచేత నిండా సహాయమును పొందినాను I found two books there నాకు అక్కడ రెండు పుస్తకములు అగుపడ్డవి. I could not * the word ఆ మాట నాకు చిక్కలేదు. I found him at home యింట్లో దొరికినాడు. I found he went there వాడు అక్కడికి వెళ్ళినాడని తెలిసినది. he found no opportunity వాడికి సమయము చిక్కలేదు. how could he * it in his heart to say this? యిట్లా చెప్పేటందుకు వాడికి యెట్లా నోరాడినదో? how could he * it in his heart to beat her? దాన్ని కొట్టేటందుకు వాడికి యెట్లా చేతులాడినవో? as he could not * it in his heart to do so

అట్లా చేసేటందుకు వాడికి మనసు రానందున. I now * that the money is his ఆ రూకలు వాడివని నాకు యిప్పుడు తెలిసినది. how do you * your self to-day నేడు నీకు వొళ్లు యెట్లా వున్నది ? I found it cold to-day యీవేళ నాకు చలిగా వున్నది. he found it difficult వాడికి అది కష్టముగా వుండినది. you will * it easy అది నీకు సులభముగా వుంటుంది. I found it better to pay the money రూకలు చెల్లించడమే మేలని నాకు తోచినది. the jury found him guilty జూరీలు వాడు నేరస్థుడన్నారు. the jury found this a true bill యిది విమర్శకు తేవలసిన ఫిర్యాదని జూరీలు అన్నారు. the water found it's way through the bank ఆ నీళ్లు కట్టగుండా దారి చేసుకొని బయలుదేరినవి. he found fault with me నామీద తప్పు పట్టినాడు, నన్ను దూరకలు పెట్టినాడు. after ten years the letter found it's way into my hands పదియేండ్లకు తరువాత ఆ జాబు తనంతటనే నా చేతికి వచ్చినది. did you * the account ? ఆ లెక్క సరిగా వున్నదా ? No : I found it wrong అది తప్పని తెలిసింది. he gave me a room but I found myself తన యింట్లో చోటు మాత్రమిచ్చినాడు గాని భోజనము నాకు నేనే జాగ్రత చేసుకొన్నాను. they found the ship in provisions ఆ వాడకు కావలసిన భోజనసామగ్రిలను జాగ్రత చేసినారు. you write the book and I will * you in paper and pen నీవు ఆ పుస్తకము వ్రాయి, కాగితాలు పేనాలు నేను జాగ్రత చేస్తాను. the ship was completely found for six months ఆ వాడలో ఆరు నెలలకు భోజన సామగ్రి యథేష్టముగా వుంచినది. I found out the meaning ఆ అర్థమును కనుక్కొన్నాను. I found out the puzzle ఆ విడికథను విచ్చినాను, ఆ మర్మమును భేదించినాను. I found him out వానికుట్రను కనుక్కొన్నాను. వాణ్ని కనిపెట్టినాను. he found out this medicine యీ మందును కల్పించినాడు. యీ మందును కొత్తగా కలగ చేసినాడు.

Finding, *n. s.* (of a Jury) తీర్పు.

Fine, fīne, *adj.* not coarse సన్నమైన, నాజూకైన, మంచి, దివ్యమైన, లక్షణమైన, శ్రేష్ఠమైన. a * diamond జాతివజ్రము. that sand is very * ఆ యిసుక మహాసన్నముగా వున్నది. he ground the razor to a * edge ఆ కత్తిని వాడిగా పదునుపెట్టినాడు. * rice సన్నబియ్యము. * marble శ్రేష్ఠమైన చలవరాయి. * cloth నాజూకైనగుడ్డ. * silver చొక్కపువెండి. * gold అపరంజి. * plaister సన్నగార. * spun thread సన్ననూలు, మాలనూలు. * camphor మంచికర్పూరము, మేలైన కర్పూరము. a * gentleman రసజ్ఞుడు, రసికుడు, సరసుడు. a * lady సొగసుకత్తె. a * girl అందకత్తె. the * arts శిల్పశాస్త్రము, చిత్రశాస్త్రము. * grained wood నాజూకైనకొయ్య. Very * ! భళీ, సరి, దివ్యము, దొడ్డపని. యిది యెగతాళి మాట.

Fine, fīne *n. s.* అపరాధము. they imposed a * upon him వాడికి అపరాధము వేసినారు. they made him pay a * వాణ్ని అపరాధము యిచ్చేటట్టు చేసినారు. a * for a trespass committed by cattle బందె. a * levied from those who steal ears of grain కరాట. the modus and *s పన్నుబందెలు. in *, i. e. finally తుదకు, కడకు, మెట్టుకు.

To Fine, fīne, *v. a.* (to refine) శుద్ధిచేసుట, పుటము వేసుట. అపరాధమువేసుట. they *d him ten rupees వాడికి పదిరూపాయలు అపరాధము వేసినారు.

To Finedraw, *v. a.* పోగులుతీసుట, రఫ్ఫుచేసుట. (H. rafū.)

Finely, fīne'ly, *adv.* దివ్యముగా, సొగసుగా, సరసముగా, సన్నముగా, నాజూకుగా, నున్నగా.

Fineness, fīne'ness, *n. s.* సొగసు, సొంపు, సన్నము, నాజూకు.

Finery, fīn'ĕr-y, *n. s.* వేషము, సొగసు, శృంగారము. యిది అలంకారమునకు తిరస్కారముగా చెప్పేమాట. the musulmans are very fond of * but the bramins are not తురకలు వట్టి అలంకార ప్రియులుగాని బ్రాహ్మణులు అట్లా కారు.

Finesse, fi-nesse', *n. s.* ఉపాయము, తంత్రము, కుయుక్తి, చమత్కారము. యిది ఫ్రెంచి శబ్దము.

Finest, *adj.* ఉత్తమమైన.

Finger, fing'gĕr, *n. s.* వేలు, అంగుళము, యిది చేతి వేళ్ళకు మాత్రమే ప్రయోగించబడుతున్నది. the fore * తర్జని, జుట్టనవేలు. (the thumb is అంగుష్ఠము, బొట్టనవేలు.) the middle * మధ్యమ, నడిమివేలు, పాముువేలు. the ring * అనామిక, పవిత్రపు వేలు. the little * కనిష్ఠిక, చిటికెనవేలు.

Rosy *ed పల్లవపాణి, కమలపాణి. this is the * of God యిది దైవసంకల్పము. ఈశ్వరఘటన, దైవయత్నము. * of God వేలు F†. దైవ కృత్యము H†. ఈశ్వరంన్యవరాక్రమేణ Luke XI. 20 A†. పరాత్పరుడియొక్క శక్తివల్ల. R. †. he has it at his *'s ends అది వాడికి కరతలామల కముగా వున్నది, అది వానికి బాగా తెలుసును. you have let the opportunity slip through your *s నీకు సమయము మించిపోయినది. I defy you to lay a * on this యిందున గురించి నీవు ఆక్షేపించరాదు. the light *ed tribe హస్తలాఘ వము గలవాండ్లు, అనగా దొంగలు.

To Finger, fing'gĕr, *v. a.* to touch lightly స్పృశించుట, ముట్టుట, తాకుట, అంటుట. (the harp or lute &c.) మీటుట, వాయించుట. if you * the food who will eat it? నీవు ఆ యన్నమును తాకితే యెవరు తింటారు? he *ed the book till he spoiled it ఆ పుస్తకమును చేత పట్టి పట్టి చెరిపి నాడు.

Finger glass, *n. s.* భోజనము చేసి వేళ్లు కడుక్కొనే నీలపు గాజుగిన్నె, గ్లాసు.

Fingering, *n. s.* అంటడము, తాకడము, ముట్టడము, మీటడము, చెయిరాపిడి.

Finger-post, *n. s.* దారిచూపే స్తంభము. అనగా సీమలో వొక దారిలోనుంచి రెండు మూడు దార్లు చీలే స్థలమందు వొక స్తంభపు కొనను రెండుమూడు పలకలను ఆయాదారిని చూపేటట్టు తగిలించి వాటి మీద ఆయావూరిపేరు వ్రాసి వుంటున్నది.

Finical, fin'i-cal, **Finikin,** *adj.* లేనిపోని పిచ్చి సొగసుగల. he is very * వాడు మహాపోయలు కాడు. a * fop పిచ్చిసొగసులమారి, పోయలు కాడు.

Finis, fīnis, *n. s.* అంత్యము. ముగింపు. సమాప్తి. ఇతి సమాప్తః. Sanscrit books usualy terminate with the word ఇతి.

To Finish, fin'ish, *v. a.* ముగించుట, సమాప్తిచేసుట, కాజేసుట, తీర్చుట, నెరవేర్చుట. he *ed writing it దాన్ని వ్రాసి ముగించినాడు.

To Finish, fin'ish, *v. n.* ముగియుట, సమాప్తియౌట, తీరుట.

Finish, fin'ish, *n. s.* పూర్తి. a shawl gives a * to the dress శాలువతో అలంకారము పూర్తియౌ చున్నది. this put a * to his cruelty యిదివరకు చేసినవి చాలక యీ క్రౌర్యమున్ను చేసినాడు.

Finished, *adj.* అయిన, అయిపోయిన, తీరిన, ముగిసిన, సమాప్తమైన. how far is it * అది యెంత మట్టుకు అయినది. యెంతమట్టుకు తీరినది. it is * ముగిసినది. తీరినది. half * కొరగా వుండే. almost * తీరితీరక వుండే. Excellent, admirable దివ్యమైన, ఘనమైన. a * rogue తీరిన దొంగ.

Finisher, *n. s.* ముగించేవాడు. సమాప్తిచేసేవాడు, తీర్చేవాడు. the hangman is (ludicrously called) the * of the law వురితీసేవాడు. ధర్మ శాస్త్ర ప్రకారము నెరవేర్చేవాడు. యిది యెగ తాళిమాట.

Finishing, *adj.* కడపటి. this is the * stroke of all his goodness వాడు చేసిన పుణ్యములకు యిది శిఖరము పెట్టినట్టు వున్నది. to put the * strokes to a picture జీవరేఖలు తీర్చుట. నేత్రోన్మీలనము చేసుట.

Finishing, *n. s.* ముగింపు. సమాప్తి. శృంగారము. the * of a door ద్వారబంధముమీద చిత్రవిచిత్ర ముగా చేసి వుండేటిది. the * of the house costs 100 rupees ఆ యింటిని శృంగారించడమునకు నూరు రూపాయలు పట్టినది.

Finite, fi'nite, *adj.* మట్టుగల మితమైన, పరిమిత మైన, మేరగల, పరిమేయమైన, హద్దుగల. the wisdom of man is * మనుష్యులకు జ్ఞానము మట్టు. the power of man is *, but that of God is infinite మానుషశక్తి మితము, ఈశ్వరశక్తి అమితము. the * sense of brutes మృగముల యొక్క అల్పమతి.

Finny, fin'ny, *adj.* రెక్కలుగల. యిది జలజంతువులను గురించినమాట. the * tribe చేపలు. మత్స్యములు.

Fir, fĕr, *n. s.* దేవదారు భేదము, యీమానుయొక్క పలకలను deal wood అని అంటారు. యిదే జాతి కాయ పలక. a bow made o' * తదవిల్లు. దీన్ని కొరివిపాలకర అంటారు. this is used like the *, for torches.

Fire, fīre, *n. s.* అగ్ని. నిప్పు. to make a * నిప్పు రాజపెట్టుట. he set the house on * ఆ యింటిని తగలపెట్టినాడు. a house on * కాలుతూ వుండే యిల్లు. the house took * or caught * ఆ యిల్లు అంటుకొన్నది. he was on * at it యిందుచేత రేగి నాడు. on * with lust కామోద్రేకుడై. they opened their * upon us మా మీద కాల్చడము

నకు ఆరంభించినారు. he took * at it అందు మీద వాడికి కెడుఅగ్రహము వచ్చినది. the troops advanced under a heavy * శత్రువులు కాలుస్తూ వుండగా ఆ సేన యెదురెక్కి వచ్చినది. I rose before gun- * గుండు వేయకమునుపే లేచినాను. he had no * arms వాడిదగ్గర తుపాకిగాని పిస్తోలు గాని వుండలేదు. *- raising (arson) యిల్లు తగల పెట్టిన నేరము. or spirit తేజస్సు. spirit in poetry సరసత. this poem is full of * యిది అతిస రసమైన కావ్యము. or bravery ధైర్యము. wild * or consuming * దావాగ్ని. కార్చిచ్చు. the god of * అగ్నిహోత్రుడు. submarine * బడబానలము. the funeral * or pile సొలికి. చితి. the final * ప్రళయాగ్ని. Saint Anthony's * అక్కియనే రోగము. See Erysipelas. See Fire side &c.

To Fire, fīre, *v. a.* to kindle నిప్పుపెట్టుట. తగల పెట్టుట. తగలబెట్టుట. to * a gun ఫిరంగి కాల్చుట. drinking *s the blood తాగడముచేత కాక పుట్టుతున్నది. he *d the horse గుర్రమునకు వాత వేసినాడు.

To Fire, fīre, *v. n.* to take * అంటుకొనుట. రగులుకొనుట. they *d upon us మామీద కాల్చినారు. the battalion *d twice ఆ పటాలము రెండు మాట్లు కాల్చినది. at these words he *d up యీ మాటలు విని భగ్గున మండిపడ్డాడు.

Fire-arms, fīre'ârms, *n. s.* తుపాకి, పిస్తోలు. యీ శబ్దము ఫిరంగులకు చెల్లదు.

Fire-ball, *n. s.* అగ్నిగోళము. నిప్పుబుడ్డి. యిది వొక విధమైన బాణము.

Firebrand, fīre'brand, *n. s.* కొరివికట్టె. ఉలాకు. or makebate జగడగొండి.

Fired, *adj.* రగలబెట్టిన. తగలబెట్టిన. metaphorically రేగిన. he was * with anger రేగినాడు.

Fire-engine, *n. s.* నిప్పుమ చల్లార్చే జలయంత్రము.

Firefly, *n. s.* మిణుగురుపురుగు. మిణుగురుబూచి.

Firelock, fīre'lock, *n. s.* తుపాకి.

Fireman, fīre'man; *n. s.* ఆర్పేవాడు. అనగా నిప్పు పడి కాలేయిండ్లను చల్లార్చడమునకై జీత మిచ్చి పెట్టివుండే కామనువాడు.

Firenew, *adj.* కొత్త. చేసినదిచేసినట్టేవుండే. a * knife వాడనికొత్తకత్తి.

Fire-office, *n. s.* నిప్పుకచ్చేరి. అనగా యింటికి నిప్పంటిత అని రుసుము తీసుకొని యే యిల్లుకాలితే ఆ యింటినష్టమును కట్టియిచ్చే కచ్చేరి.

Fireplace, *n. s.* పొయ్యి. నిప్పుగూడు. యిది సీమలో దొరలు కూర్చుండే గదిలో చలికాచుకొనే కొరకు వుండేటిది.

Fireplug, *n. s.* నీటిగొట్టపు బిరడా. అనగా భూమిలో గొట్టముగుండా పొయ్యే నీళ్లు అక్కడక్కడ బయిట రావడమునకై పెట్టియుండే గొట్టపు నోటి బిరడా.

Fireproof, *adj.* అగ్నిభయము లేని. నిప్పు అంటని.

Fireship, fīre'ship', *n. s.* నిప్పువాడ. అనగా వొక వాడకు నిప్పు అంటించి శత్రువుల వాడలు అంటుకొనేటట్టు గాలివాటుగా విడిచే నిప్పువాడ.

Fireside, fīre'sīde, *n. s.* పొయిగట్టు. *stories పొయిగట్టుమాటలు. పొయివద్దకూర్చుండి ఆడుకొనే మాటలు. ముచ్చట. he is talked of at every * వాణ్నిగురించి ప్రతి యింట్లో ప్రస్తావముగా వున్నది.

Firestick, fīre'stick', *n. s.* కొరివికట్టె. వెలుతురు కట్టె.

Firestone, *n. s.* చకముకిరాయి.

Firewood, *n. s.* వంటచెరుకు. కట్టెలు.

Firework, fīre'wurk, *n. s.* బాణములు. ఆకాశ బాణము మొదలైనవి. he bought a rupee's worth of *s వొక రూపాయి టపాసులు మొదలైనవి కొన్నాడు.

Fireworshipper, *n. s* అగ్నిపూజచేసేవాడు. వీండ్లు Parsees అనే గుజరాతివాండ్లు.

Firing, fir'ing, *n. s.* వంటచెరుకు. కట్టెలు. వాత. of guns కాల్చడము. I heard a distant * దూరముగా తుపాకులు కాల్చినధ్వని వింటిని. the * continued till evening సాయంకాలము దాకా తుపాకులు కాలుస్తూ వుండెను. he paid four rupees for * the horse ఆ గుర్రమునకు వాతలు వేయడమునకై నాలుగురూపాయలు యిచ్చినాడు.

Firing,-iron, *n. s.* వాతకోల.

Firkin, fer'kin, *n. s.* of nine gallons తొమ్మిది గాలములు పట్టే వొకకొలత. పడి. ముంత.

Firm, ferm, *adj.* గట్టిగావుండే. దృఢమైన. బలమైన. అచలమైన. స్థిరమైన.

Firm, ferm, *n. s.* (mercantile house of agency) కొఠి. పాలివర్తకము. the * of Griffiths గ్రిఫిత్సు కొఠి. he is a member of our * అతడు మాపాలి వర్తకులలో వొకడు.

Firmament, fer'ma-ment, *n. s.* ఖగోళము. ఆకా

శము, శూన్యత్వము. A†. In Psalm 150 ఆకాశము A†. ఆకాశవిశివు E†. In Genesis I. 6. విశాలమండలం. H†. శూన్యము D†.

Firman, *n. s.* Command పర్వానా.

Firmly, ferm'ly, *adv.* గట్టిగా, దృఢముగా, స్థిరముగా, నిలకడగా.

Firmness, ferm'ness, *n. s.* గట్టి, దార్ఢ్యము, నిశ్చయము, నిలకడ, స్థిరత, పట్టు.

First, furst, *adj.* మొదటి, తొలి, ప్రథమ. the * three మొదటిమూడు. he fired at the * man he saw మొదట అగుపడ్డవాణ్ని కాల్చినాడు. the * principle మొదటిసూత్రము. on the * మొదటితేదిని. * or last you will find this to be the case నిజము నిలకడమీద తెలుస్తున్నది. the * born son జ్యేష్ఠపుత్రుడు. a * cousin సన్నిహిత బంధువుడు. the * cause ఆదికారణము. I will tell you the story from * to last ఆకథను మొదటినుంచి కొనదాకా చెప్పతాను, ఆ మూలాగ్రముగా చెప్పతాను. from the * I thought you were wrong నీవు తప్పినావని మొదటినుంచి నాకు తెలుసును. at * తొలుత, మొదట ఆదిని, ప్రథమతః. at * I imagined you were wrong మొదట నీవు తప్పినావని అనుకొంటిని. at the very * ముట్టమొదట, తొలుదొల్త. in the * place మొదట, ముఖ్యముగా. the * person in grammar ఉత్తమపురుష. the * day of the week ఆదివారము. the * floor of a house మొదటిమిద్దె. * rate మొదటితరము, అనగా శ్రేష్ఠమైనది.

First, furst, *adv.* ఆదిని, మొదట.

First-begotten, First-born, *adj.* జ్యేష్ఠులైన, ముట్టమొదట కలిగిన.

First-fruits, furst'frûts, *n. s.* మొదటిఫలము, తొలికాపుపండ్లు, తొలికారుపండ్లు.

Firstling, furst'ling, *n. s.* తొలియీత దూడ, తొలికారుపిల్ల, మొదటపుట్టినది.

Firstly, *adv.* మొదట, ఆదిని, ప్రథమతః.

Fiscal, fis'cal, *n. s.* భండారము, రాజస్వము.

Fiscal, fis'cal, *adj.* రూకలను గురించిన, భండార సంబంధమైన, ఖజానా సంబంధమైన. * burdens పన్ను, వరి. Procurator * పన్ను వసూలుచేసేవాడు.

Fish, fish, *n. s.* చేప, మత్స్యము. (The plural is *fish*: but in poetry or old books *fishes.*) he bought four * నాలుగుచేపలు కొన్నాడు. a man that sells * చేపలు అమ్మేవాడు, పల్లెవాడు. the Papists eat * on fasting days పిండ్లు పువవాసదినములందు చేపలు తింటారు. Salt * ఉప్పుచేప. dry * కరర. ఎండుచేప. Various sorts are thus called (vide Pomfret &c. &c.) a flying * పిచ్చికమీను. Roball * కొర్రె, మేవ చేప, మాగచేప. Perch or Cockup పండుకప్ప. Mango * యెర్రమాగచేప. Seer * (Sprats) వంజరము. Rice * or old wife మాతగోరక, గోరక. Sable * or hilsah పుల్లాకు, పులస. the maid or Scate టేకు. White caboose or river whiting ఇసుకదండి, ఇసుకదొందు. Other kinds are called పావడచేప, వాడచేప, కొయ్యంగ. a delicious but bony * పుల్లంచేప. gold * and silver * బంగారువర్ణమైన చేపలు, వెండివర్ణమైన చేపలు. పెద్దబుడ్డిలో నీళ్ళుపోసి దానిలో వీటని విడిచి వేడుకకు పెంచుతారు. a shell * గుల్లపురుగు. a basket for catching * తిర్రి, దీన్ని ఆంబముతో పూతాలంటారు. the loaves and *es రాజయొక్క అనుగ్రహముచేత వచ్చే ఐశ్వర్యము, ఉద్యోగము మొదలైనవి.

To Fish, fish, *v. n.* చేపలను పట్టుట, చేపల వేటాడుట. you may * for that appointment ఆ ఉద్యోగానికై నీవు ఆలోచనము వ్యర్థము. I saw what he was *ing for వాడు యెందుకు ఆలోచనతో అది కనుక్కొన్నాను. I *ed out the secret ఆ మర్మమును తెలిసికొన్నాను. I *ed up the bag ఆ సంచిని కర్రతో అందుకొన్నాను.

Fisher, fish'ĕr, **Fisherman**, fish'er-man, *n. s.* చేపలు పట్టేవాడు, చేపలు వేటాడేవాడు. various castes are called పల్లెవాడు, బెస్తవాడు.

Fishery, fish'ĕr-y, *n. s.* చేపలు పట్టే స్థలము, చేపలు పట్టేపని, చేపల వర్తకము. the pearl * ముత్యాల సలాపము.

Fishgig, *n. s.* చేపలను పొడిచే పోకతరహా యీటె.

Fish-hook, *n. s.* గాలము, చేపలుపట్టే గాలము.

Fishing, fish'ing, *n. s.* చేపలు పట్టడము, చేపలవేట. a * rod గాలపుచువ్వ, చేపలుపట్టే గాలపుచువ్వ. a * village బెస్తలపల్లె.

Fishmonger, fish'mung-gĕr, *n. s.* చేపలమ్మేవాడు.

Fishpond, *n. s.* చేపలుగలగుంట.

Fishwoman, *n. s.* చేపలమ్మేటిది, జాలరిది.

Fishy, fish'y, *adj.* చేపలుగల. the * deep సము

ద్రము * smell పిముకంపు.

Fissure, fish'ure, *n. s.* బీటిక, పగులు, సందు.

Fist, fist, *n. s.* పిడికిలి, ముష్టి. to close the * పిడికిలించుట. he used his *s గుద్దులాడినాడు. close *ed లోభియైన.

Fisticuffs, fist'i-cuffs, *n. s.* గుద్దులాట.

Fistula, fis'tu-la, *n. s.* అననవవిద్రము, భగందరము. W.

Fit, fit, *n. s.* Paroxysm ముమ్మరము. ఉద్రేకము. వేగము. in a * of goodness బులుపు వచ్చినప్పుడు. he had a dangerous * of illness ఆ రోగముచేత వాడు చచ్చి బ్రతికినాడు. swoon మూర్ఛ. జన్ని. తుఝ్ఞ. in a sober * (lucid interval) తెలివిగా వుండేటప్పుడు, గుణముగా వుండేటప్పుడు, బాగా వుండేటప్పుడు. a dreaming * స్వప్నావస్థ. he had a * or he fell down in a * మూర్ఛపోయి పడ్డాడు. the hot * of a fever జ్వరముమ్మురము. the cold * చలి, శీతలము. a close * పొందిక యిమిడిక. this medicine does not operate during the * of the fever జ్వరము ముమ్మురముగా వుండేటప్పుడు యీ మందు పట్టదు. he was in *s of laughter పకపక నవ్వినాడు. the storm by *s and starts విడిచి విడిచి కొట్టే గాలివాన. to study by *s and starts is of no use విడిచి విడిచి చదవడము పనికిరాదు. it is seen by *s ఒకప్పుడు అగుపడుతుంది ఒకప్పుడు మరిగిపోతున్నది. when his daughter married he gave her a complete * out or, a complete * ting out అతని కూతురి పెండ్లిలో సమస్తసరుకులున్ను దానికి యిచ్చినాడు, అరణ మిచ్చినాడు.

Fit, fit. *adj.* తగిన, అర్హమైన, యుక్తమైన, సరియైన యిమిడిన, it is not * to do so యిట్లా చేయడము తగదు. he is not * for the duty ఆ పనికి తగడు. not * to be seen చూడరాని. this is not * to eat యిది తినకూడనిది. is it * to do so? అట్లా చేయడము తగునా. this is * for nothing యిది యెందుకు పనికిరాదు. If you see * నీకు యుక్తమైతే, as much money as he seems * వాడి మనసుకు వచ్చినన్ని రూకలు. to make * సిద్ధపరచుట.

To Fit, fit, *v. a.* కుదుర్చుట, అమర్చుట, పొసిగించుట, యిమిడించుట. he *ted the two boards together ఆ రెండు పలకలను సంతన చేసినాడు. Does this coat * you? No. ఆ చొక్కాయ నీకు పట్టుతుందా? లేదు. it *ted him to a T అది వాడికి సరిగ్గా వున్నది. to * out a ship వాడను సిద్ధపరచుట. to * up సిద్ధపరచుట, దిట్టపరచుట. he *ted up the room ఆ గదిని శృంగారించినాడు.

To Fit, fit, *v. n.* తగుట, సరిపడుట, యిముడుట, పొసగుట.

Fitches, *n. s.* See Vetches.

Fitchew, fitch'u, *n. s.* See Weasel.

Fitful, fit'ful, *adj.* చంచలమైన, చపలమైన, డోలాయమానమైన, నిలకడలేని.

Fitly, fit'ly *adv.* సరిగ్గా, అనువుగా, ఉపయుక్తముగా, పొందికగా.

Fitness, fit'ness, *n. s.* యుక్తము, యోగ్యము, ఉచితము, న్యాయము, ఒప్పిదము.

Fitter, *n. s.* (Johnson) or furnisher పొసిగించేవాడు. పొందికచేసేవాడు.

Fitting, *adj.* తగిన, ఒప్పిన, యుక్తమైన, అనుకూలమైన.

Fittingly, *adv.* తగి, యుక్తముగా, న్యాయముగా. he was * rewarded వాడికి తగిన బహుమానమైనది. he was * punished వాడికి తగిన దండన జరిగినది.

Fittings, *n. s. plu.* లోనిసామాను. the carriage is old but the * are new బండి పాతదే కాని లోని సామానులు కొత్తవి. he took the * out of the box పెట్టెలోని అరలను బయిటికి యెత్తినాడు.

Fitz, fits, *n. s.* కుమారుడు. Fitzclarence క్లెరెన్సు యొక్క కుమారుడు. Fitzroy రాజపుత్రుడు, యిది ముఖ్యముగా వుంపుడుదానికి పుట్టిన కుమారునికి చెల్లుతున్నది.

Five, five, *adj.* అయిదు. * quarters of a lac సపాదలక్ష. Cinque at dice చౌపంచ.

Fives, fivz, *n. s.* ఒకతరహా పుట్టచెండ్లాట. *court యీ ఆట ఆడేటందుకై కట్టివుండే ఆవరణము.

To Fix, fix, *v. a.* స్థాపించుట, నాటుట, నిలుపుట, నియమించుట, నిశ్చయించుట. he *ed his eye upon her దాన్ని నిదానించి చూచినాడు. he *ed his thoughts upon her వాడి మనముమంతా దాని మీదనే పెట్టినాడు. he *ed the post in the ground ఆ స్తంభమును పాతినాడు. he *ed a nail in the wall గోడలో చిలను కొట్టినాడు. I *ed the hook to the door ఆ తలుపుకు చిలుకును కొట్టి

వాము. they *ed a price upon the rice ఆ బియ్యానికి వొక వెల నిర్ణయించినారు. they *ed upon Monday for the marriage ఆ పెండ్లికి సోమవారమును నిశ్చయించుకొన్నారు.

To Fix, fix, *v. n.* నాటుకొనుట పాదుకొనుట. the hook *ed in his flesh ఆ గాలము వాడి కండలో చిక్కుకొన్నది. his eyes *ed వాడికి నిలువుగుడ్లు పడ్డవి.

Fixed, *adj.* నియమించిన, నిశ్చయమైన, స్థిరమైన, స్థాయియైన, నిత్యమైన. నిలకడైన. చలనములేని. the price is * వెల నియమించబడ్డది. * opinion దృఢభావము, నిశ్చితభావము. * hatred బద్ధవైరము. his heart is * వాడి మనసు నిశ్చయముగా వున్నది. * star చలనములేని నక్షత్రము, ధ్రువనక్షత్రము.

Fixedly, *adv.* స్థిరముగా, దృఢముగా, నిశ్చయముగా.

Fixedness, fix'ed-ness, *n. s.* స్థిరత. స్థిమితము, నిలకడ.

Fixture, fix'ture, *n. s.* యింట్లో పాతివుండే సామాను, అనగా రోలు, సానరాయి, సన్నికల్లు మొదలైనవి. his wife's mother is a * in his family ఆ అత్తగారిని సహితము తన యింట్లోనే పెట్టుకొన్నాడు.

Fizgig, fiz'gig, *n. s* చేపలను పొడిచే వొకతరహా యీటె.

To Fizz, *v. n.* చుంయిమనుట.

Flabbergasted, *adj.* వెరగుబడ్డ, యేటూ తోచని.

Flabby, flab'by, *adj.* వదులైన. his flesh is * వాడికి శరీర కట్టువదిలి పోయినది, సడలినది.

Flaccid, flac'cid, *adj.* శిథిలమైన, బిగితప్పిన, కట్టువదిలిన.

Flaccidity, flac-cid'i-ty, **Flaccidness,** *n. s.* శైథిల్యము, బిగువులేమి.

To Flag, flag, *v. n.* to fail, to tire డస్సుట, అలుసుట. without *ging డస్సిపోకుండా.

Flag, flag, *n. s.* banner ధ్వజము, టెక్కెము, కొడి. bulrush తుంగ, జమ్ము. the sweet * వస. stone చాపరాయి.

Flagelet, *n. s.* a small flute సన్నాయి, నాగసరము.

To Flagellate, *v. a.* చబుకుతో కొట్టుట.

Flagellation, flag-el-lā'shon, *s. s.* బెత్తపు దెబ్బలు. కొరడా దెబ్బలు.

Flageolet, *n. s.* పిల్లంగోవి, మురళి, అల్గోజా.

Flagged, *adj.* తళవరసవేసిన, రాళ్ళుపరచిన. the yard is * with marble ఆ ముంగిటిలో నల్లరాళ్ళు పరచివున్నవి. a * court రాళ్ళు పరచిన ముంగిలి.

Flaggon, Flagon, flag'on, *n. s.* చెంబు, బింది, బుడ్డి, కూజా.

Flaggy, flag'gy, *adj.* weak బలహీనమైన, బత్తైన. rushy తుంగగల, జమ్ముగల.

Flagitious, fla-gish'us, *adj.* అతిదుర్మార్గమైన, అతిపాపిష్ఠియైన, చెడ్డ.

Flag-officer, flag'of-fi-cĕr, *n. s.* యుద్ధవాడల యజమానుడు.

Flagrant, flā'grant, *adj.* అఘోరమైన. చెడ్డ, పాపిష్ఠి.

Flagship, flag'ship, *n. s.* యుద్ధవాడల యొక్క యజమానుడు వుండే వాడ.

Flagstaff, *n. s.* ధ్వజస్తంభము, కొడి స్తంభము.

Flail, flāl, *n. s.* నూర్పుగుదియ, ధాన్యమును నూర్చడానకై వుండే ఆయుధము, బడిత, లావాటిదుడ్డుకర్ర.

Flake, flāke, *n. s.* పెళ్ళ, పేటు. a * of snow మంచుతునక. of an orange కిచ్చిలితొల, బద్ద. the *s of talc అభ్రకము యొక్క పొరలు. there were *s of salt on the walls గోడలమీద వుప్పు పొరలుగా పూచివున్నది. * of fire అగ్నికణము. shivers or fragments of stone కత్తిరాళ్ళ పెచ్చులు. a * of paint వన్నె పెచ్చు. the curd separated into *s ఆ పెరుగు ముద్దలు ముద్దలుగా విరిగిపోయినది.

Flaky, flāk'y, *adj.* పొరలుగా వుండే.

Flam, flam *n. s.* a lie అబద్ధము, సాకు.

Flambeau, flam'bō *n. s.* French దివిటి, కాగడ. *plu* Flambeaux

Flame, flāme, *n. s.* జ్వాల మంట. devouring * in a forest దావాగ్ని, కారిచ్చు. it fell a prey to the *s అగ్నిసాత్మైనది. or lover విటకాడు. విటకాడు, ప్రియుడు, సఖుడు. or love మోహము, విరహతాపము. * coloured కోడిజొంజెవర్ణమైన.

To Flame, flāme, *v. n.* మండుట, రగులుట. to shine ప్రకాశించుట.

Flamen, flā'men, *n. s* పురోహితుడు. పూర్వకాలమందు రోమదా వాండ్ల పురోహితుడు.

Flaming, *adj.* జ్వలించే, మండే, రగిలే. in scarlet and gold ప్రకాశమానమైన. a * description అతివర్ణనము. a * professer of religion విరక్తుడు. * promises పిచ్చివాగ్దత్తములు.

Flamingly, *adv.* అతిశయించి, మిక్కిలి.

Flamingo, *n. s.* రాజహంస. నారకదరపు యెర్రని కొంగ. See Madras Jour, XII. 217.

Flank, flangk, *n. s.* పక్క. పార్శ్వము, డొక్కలు. or edge అంచు, వార. their * is turned మోస పోయినారు, నోడిపోయినారు. he has turned their * వాండ్లను నోడగొట్టినాడు. a horse's *s గుర్రపు పార్శ్వములు.

To Flank, flangk, *v. a.* పక్కను వుండుట. that garden *s my houes ఆ తోట మాయింటికి పక్కగా వున్నది. our army *ed the town మా సేన ఆ వూరి పక్కను వుండినది. our army was *ed with four guns మన సేనకు రెండు పక్కల రెండేసి ఫిరంగులు వుండినవి. the hill is *ed with towers ఆ కొండ పక్కను బురుజులు వున్నవి.

Flannel, flan'nel, *n. s.* ఫ్లానెలనే వన్నెకంబళి. a * shirt ("banian") బనీను.

Flap, flap, *n. s.* రెక్క, రెక్కవలె వేలాడేటిది. Hindu boys wear caps with *s హిందు పిల్లకాయలు వేసుకొనే కుళ్లాయిలకు రెక్కలు వుంటవి. the caps worn by the Musulmans have no *s తురకలు వేసుకొనేకుళ్లాయీలకు రెక్కలు లేవు. the *s of an elephant's ears ఏనుగు చెవుల యొక్క తొర్లు. he raised the *s of the table ఆ మేజయొక్క రెక్కలను యెత్తినాడు. he let down the *s of the table ఆ మేజ రెక్కలను విడిచిపెట్టినాడు. the *s of an English saddle జీనికిపక్కను వేలాడే తోలు రెక్కలు. the *s of a coat చొక్కాయ యొక్క చెవులు. a fly * చామరము.

To Flap, flap, *v. a.* రెక్కలు ఝాడించుట. the bird *ped its wings and flew away ఆ పక్షి రెక్కలను ఝాడించి యెగిరిపోయినది. the elephant *s his ears యేనుగ చెవులను ఝాడిస్తున్నది. to * off flies ఈగలను తోలుట.

To Flap, flap, *v. n.* రెక్కలవలె కొట్టుకొనుట. the handkerchief *ped in the wind రుమాలు గాలిలో పటపటమని కొట్టుకొన్నది. the hat *ped over his eyes వాని టోపి కండ్లకు అడ్డముగా జారినది. the sails were *ping about in the breeze గాలిలో వాడ చాపలు రెక్కవలె యిటు అటు కొట్టుకొని ఆడుతూవుండినవి. the flags make a *ping noise జెండాలు పటపటమని కొట్టుకొంటవి. the cock made a *ping noise with its wings కోడి పుంజు రెక్కలను చటచటమని కొట్టుకొన్నది. some dogs have *ping ears. కొన్ని కుక్కలకు చెవులు వేలాడుతూ వుంటవి.

Flapdragon, flap'drag-on, *n. s.* ఒకవిధమైన ఆట.

Flap-eared, *adj.* వేలుచెవులుగల.

To Flare, flāre, *v. n.* జ్వలించుట. మండుట, ప్రకాశించుట.

Flaring, *adj.* జ్వలించే. మండే. ప్రకాశించే. సిగ్గుమాలిన. a * description అతివర్ణనము. a * dress ఆడంబరమైనవుడుపు.

Flash, flash, *n. s.* మెరుపు. తళుకు, చాకచక్యము. a * of lightning తళుక్కు మని మెరవడము. the sound of the gun reaches us after we see the * ఫిరంగి యొక్క మెరుపు మొదట తెలుస్తుంది. తరువాత శబ్దము వినబడుతున్నది. the * of her eyes దాని కండ్ల తళుకు. a * of merriment వుల్లాసము. * songs [illegible] పదములు, పోకిరి పాటలు. (This expression I find in Horace Walpole.)

To Flash, flash, *v. n.* మెరుసుట తళుక్కుమనుట.

Flashily, *adv* పిచ్చి శృంగారముగా, ఆడంబరముగా.

Flashing, *adj.* మెరిసే. తళతళలాడే, ప్రకాశించే.

Flashy, flash'y, *adj.* [illegible], ఆడంబరమైన. బడాయి గావుండే. పిచ్చి శృంగారముగా వుండే.

Flask, flăsk, *n. s.* నారకదరపుబుడ్డి. a powder * or powder-horn తుపాకిమందుబుడ్డి. a * of wine పెద్దబుడ్డి, పెద్దకుప్పి.

Flat, flat, *adj.* తట్టైన, చప్పటి చదరమైన, సమభూమి గావుండే. a * plate or saucer తబుకు. తట్ట, సింగాణి. a * nose చప్పటిముక్కు. a * face తట్టముఖము. a * roofed-house మిద్దె. that poem is * ఆ కావ్యము చప్పగా వున్నది. the wine is * ఆ సారాయి చప్పగా వున్నది. in music తగ్గు స్వరము. this is a * contradiction యిది పరిష్కారముగా వ్యతిరిక్తమైనమాట.

Flat, flat, *adv.* సాగిల. he fell * on his face సాగిల పడ్డాడు, బోర్లపడ్డాడు. he fell * on his back వెల్లవెలికల పడ్డాడు. he laid the spear * యీటెను పండబెట్టినాడు. lying * సాగిలపడి.

Flat, flat, *n. s.* బయలు. మైదానము, సమభూమి. he struck him with the * of the sword కత్తితో పక్కవాటుగా కొట్టినాడు. he was laid on the * of his back వెల్లవెలికల పండుకొని వుండినాడు. a

shallow place సముద్రములో లోతులేని స్థలము.

Flatly, flat'ly, *adv.* చప్పటగా, చదరముగా. he refused * వాడు పరిష్కారముగా పోపనన్నాడు. he refused it * అది నాకు బొత్తిగా వద్దన్నాడు.

Flatness, flat'ness, *n. s.* సమత్వము, చదరము, జబ్బు. from the * of the ground సమభూమియైనందున. from the * of the style పాకము జబ్బైనందున, నీరసమైనందున. from the * of the wine ఆ సారాయి చప్పనిదైనందున.

To Flatten, flat'tn, *v. a.* చదరపరచుట, సమము చేయుట. the blow *ed the ball ఆ దెబ్బచేత ఆ చెండు తప్పటైపోయినది

To Flatter, flat'tĕr, *v. a.* పొగడుట. బుజ్జగించుట, ముఖస్తుతిచేసుట, పూరక పుబ్బించుట. he *ed me a great deal but it was of no use నన్ను పూరికె యెత్తిపెట్టినాడు గాని అది నిష్ప్రయోజనము. he *ed me to the skies నన్ను పూరికె ఆకాశముమీద యెత్తిపెట్టినాడు, గోపురముమీద యెత్తిపెట్టినాడు. the dog *ed me for the bread ఆ కుక్క రొట్టెకై నన్ను వుపచరించినది. I * myself you will find this correct యిది తమకు సరిగ్గా వుండు నముకొన్నాను. I *ed myself this will do యిది పనికివచ్చు నముకొన్నాను. he *ed himself that he would get the appointment ఆ వుద్యోగము తనకే కాలోతుందని వుండినాడు. he *ed himself that the money would be enough but it was not ఆ రూకలు చాలుననుకొన్నాడు గాని అది యెంత మాత్రము చాలకపోయినది.

Flattered, *adj.* ఉబ్బిన. I was much * at his language వాడి మాటలకు నేను చాలా వుబ్బినాను, సంతోషించినాను.

Flatterer, flat'tĕr-ĕr, *n. s.* పొగడేవాడు, ముఖస్తుతి చేసేవాడు, ఉబ్బించేవాడు. he is a mere * వాడు వట్టియిచ్చకాలమారి.

Flattering, *adj.* పొగిడే, ఉబ్బించే. * language ఉబ్బించే మాటలు. a * prospect అనుకూలమౌతున్నదనే ఆశ. this is * news యిది వుత్సాహ సమాచారము, మంచి సమాచారము. this is a * picture of him యీ పటము వాడి అందానికి మించి వున్నది. this is a * testimony యీ యోగ్యతా పత్రిక వాడి యోగ్యతను మించివున్నది. he received me in a * manner నాకు నిండా సన్మానముచేసినాడు. he speaks of them in very * terms వాండ్లను నిండా స్తోత్రము చేస్తున్నాడు. just before his death there were some * symptoms వాడు జీవము విడిచేటందుకు ముందు కొన్ని నమ్మకూడని సుగుణములు అగుపడ్డవి. చావుతెలివి పుట్టినది.

Flatteringly, *adv.* యిచ్చకముగా, ముఖస్తుతిగా, ఉబ్బించి.

Flattery, flat'tĕr-y, *n. s.* యిచ్చకము, ముఖస్తుతి, వట్టిస్తోత్రము, బుజ్జగింపుమాటలు. he used empty flatteries to me వాడు నన్ను పొడుగుగా యెత్తిపెట్టి మాట్లాడినాడు. self * ఆత్మశ్లాఘన. In Daniel XI. 21. and in Prov. VI. 28. ఇచ్చకము. F† H† స్తవము. D†.

Flattish, flat'tish, *adj.* కొంచెముతట్టగా వుండే. an orange is round but is * at the poles కిచ్చిలి పండు గుండ్రనిదే గాని అడుగున కొనను కొంచెము తట్టగా వుంటున్నది.

Flatulency, flat'ū-len-ċy, *n. s.* వాయువు, కడుపు వుబ్బరము.

Flatulent, flat'ū-lent, *adj.* వాయువుగల, వాతపూరితమైన, వాతకారియైన కడుపు వుబ్బరముగా వుండే.

Flatwise, *adv.* పండుకొన్నట్టుగా.

To Flaunt, flânt, *v. n.* కులుకుట విర్రవీగుట.

Flaunting, *adj.* Gay, fine, proud కులుకైన, డంభమైన.

Flavour, flā'vur, *n. s.* రుచి, చవి, కమ్మదనము, వాసన.

Flaw, flâ, *n. s.* చీర, పటలము, చీలిక, దోషము, లోపము, తప్పు, కారణము.

Flax, flax, *n. s.* గోగునార, జనుము, అవిసె.

Flax-dresser, *n. s.* గోగునారను చక్కబెట్టేవాడు.

Flaxen, flaxn, *adj.* గోగునార సంబంధమైన. * locks జనపనారకట్టవలె వుండే తెల్ల వెంట్రుకలు. కొందరు జాతిబిడ్డల యొక్క వెంట్రుకలు యిట్లా వుంటవి, అయితే యిది నరిసిన వెంట్రుకలను గురించి కాదు. a * rope గోగునార పగ్గము.

To Flay, flā, *v. a.* తోలును దోచుట, చర్మమును వొలుచుట. his back was all *ed వాని వీపు తోలు పోయినది.

Flea, flē, *n. s.* మిణ్ణల్లి, కుక్కపురుగు. she sent him away with a * in his ear చీవాట్లు పెట్టినది.

To Flea, flē, *v. a.* మిణ్ణల్లులను దులుపుట.

Flea-bite, *n. s.* మిణ్ణల్లికాటు. it is a mere * అది వొక అతిశయము కాదు.

Fleabitten, flē'bit'tn, *adj.* మిణ్ణల్లులుకుట్టిన. a * horse నన్నటి యెర్రమచ్చలు గల తెల్లగుర్రము.

Fleak, flēk. *n. s.* See Flake.

Fleam, flēm, *n. s.* పశువులకు నెత్తురుతీసే ఆయుధము.

Fleck, fleck, *n. s.* మాగు, బొచ్చు.

Flecked, Fleckered, *adj.* పొడలుగల, మచ్చలుగల.

Fled, fled, the *preterite* and *past* of Flee.

Fledge, fledge, *n. s.* బొచ్చు, మాగు.

Fledged, *adj.* బొచ్చులుగల, రెక్కలుగల. the birds were now * యింతలో ఆ పక్షులకు రెక్కలు మొలచినవి. a full * bird రెక్కలు వచ్చినపక్షి.

To Flee, flēe, *v. n. a.* పారిపోవుట, వురుకుట. or emigrate వలసపోవుట he fled the town పట్నము విడిచి పారిపోయినాడు. he fled their face వాండ్ల ముఖము ముందర నిలువలేక పారిపోయినాడు. in 1 Cor. VI. 18, తప్పించుకొనుట. P†. దూరే తిష్ఠత A†.

Fleece, flēce, *n. s.* పొరగొర్రెబొచ్చు. it took four *s to make this bed యీ మెత్తకు నాలుగు గొర్రెల బొచ్చు పట్టినది.

To Fleece, flēce, *v.a.* నిలువెల్ల దోచుకొనుట, నిలువు దోపు దోచుట.

Fleecy, flēc'y, *adj.* బొచ్చువలె వుండే. * clouds వలె వుండే మేఘములు. the * young గొర్రె పిల్లలు. his * care అతనివద్ద వుండే గొర్రెలు.

Fleeing, *n. s.* or flight పలను

To Fleer, flēr, *v. n.* యెగతాళిచేసుట, వెక్కిరించుట.

Fleer, flēr, *n. s* హాస్యము, యెగతాళి, వెక్కిరింపు.

Fleet, flēt, *n. s.* వాడలు, వాడలగుంపు.

Fleet, flēt *n. s.* లండనులో వుండే ఒక చెరసాల పేరు.

Fleet, flēt, *adj.* వడిగల, చురుకైన.

To Fleet away, *v. n.* శీఘ్రముగా ముగుసుట. life *s away like a cloud ఆయుస్సు మేఘమువలె నిమిషములో మటుమాయమౌతున్నది.

Fleeting, flēt'ing, *adj.* నశ్వరమైన, అశాశ్వతమైన, నమ్మరాని, నిలకడలేని.

Fleetly, *adv.* అతివేగముగా, శీఘ్రముగా.

Fleetness, flēt'ness, *n. s.* అతివేగము.

Flegm, *n. s.* See Phlegm.

Fleming, *n. s.* A native or inhabitant of the low countries పొరదేశస్థుడు.

Flemish, *adj.* relating to the Flemings.

Flesh, flesh, *n. s.* మాంసము, కండ. the tiger prefers human * to any other పులికి యితర మాంసముకంటె మనిషియొక్క మాంసము ముఖ్యము. or corpulence పుష్టి. fulness of * కాయపుష్టి. he fell away in * or he fell off in * వాడు సన్నమాలు పొడికినాడు, చిక్కిపోయినాడు, కృశించినాడు. he picked up * or he got into * వాడికి ఒళ్లుపట్టినది. * and blood could not bear this దీన్ని యెవరు పడుదురు. "the *" (theologically) Rom. V. 17. సాంసారికము. A†. in Jude 8 శరీరము. A† while they are in the * i. e. while they live వాండ్లు దేహమును యెత్తివుండేటప్పుడు. those that are in the * cannot please God (సాంసారిక A†.) (Rom. 8. 8.) మోహపాశబద్ధులు దేవుడి అనుగ్రహమునకు పాత్రులుకారు. See Wilsons Vish P. page 645. He who is one with Bramha sees not with the eye of the *, here the original runs thus సమాంసచక్షుషా ద్రష్టుం బ్రహ్మభూతస్య శక్యతే బ్రహ్మపాన్నిధ్యము కలవానికి జ్ఞానచక్షుస్సేగాని కర్మచక్షుస్సులు లేవు. he is gone the way of all * చనిపోయినాడు. the ills that * is heir to మనుష్యులకు సహజముగా సంభవించే సంకటములు. * in the Sanscrit theological sense దేహగుణము. the desires of the * విషయేచ్ఛ, అనగా కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములు. the ties of the * ఐహికపాశములు. he is under the bondage of the * పంచేంద్రియబద్ధుడై వున్నాడు. మోహబద్ధుడై వున్నాడు. while he was in * and blood శరీరియై వుండగా. Fish and fowl are by the Hindus considered to be * (as in I Corinth. XV. 39) viz. పక్షిమాంసము, మత్స్యమాంసము. but modern English confines the word * to the * of quadrupeds alone, Flesh అనే శబ్దము చేపలను గురించిన్ని, పక్షులను గురించిన్ని ప్రయోగించకూడదు, నాలుగు కాళ్ళ జంతువులను గురించి మాత్రము కద్దు.

Fleshbrush, *n. s.* పొళ్లతోముకొనే బురుసు.

Flesh-coloured, *adj.* నీరు కావిరంగుగా వుండే, రోజాపువ్వు వన్నెగా వుండే.

Fleshdiet, *n. s.* మాంసభక్షణము.

Flesheater, *n. s.* మాంసము తినేటిది.

Fleshed, *adj.* కండపట్టిన, కొవ్విన. firm * దృఢగా

త్రుడైన, గట్టిశరీరముగల.

Flesh-fly, flesh'flȳ, *n. s.* నల్లనిపెద్దయీగలు.

Fleshiness, *n. s.* మాంసలత్వము.

Fleshings, *n. s.* తన్వంగ్ శరీరవర్ణముగా వుండే వొక విధమైనగుడ్డ. దీన్ని తొడుగుకొంటే గుడ్డకట్టుకొన్నట్టే అగుపడదు.

Fleshless, *adj.* బక్క, పలచని.

Fleshly, flesh'ly, *adv.* మాంససంబంధమైన, శారీరకమైన, ఐహికమైన, * lusts అరిషడ్వర్గములు. the * body కారణశరీరము.

Fleshmeat, flesh'mēt', *n. s.* మాంసము.

Fleshmonger, *n. s.* కటికవాడు.

Fleshy, flesh'y, *adj.* కండగల, మాంసలమైన, పుష్టిగా వుండే. * part of the thigh పిరుదు.

Fleur-de-Lis, *n. s.* See Flower de Luce.

Flew, flū, the *preterite* of Fly యెగిరినది. పారిపోయినది.

Flexibility, flex-i-bil'i-ty, *n. s.* వంగేగుణము, నయము, నమ్రత, వశ్యత. from the * of a child's disposition it is easily led పిల్లకాయలు సులభులు గనుక యెట్లా తిప్పితే అట్లా వంగుతారు. the * of Sanscrit is great గీర్వాణము యెట్లాతిప్పితే అట్లా దివ్యముగా తిరుగుతున్నది.

Flexible, flex'i-ble, *adj.* వంగే, మృదువైన, మెత్తని, నమ్రమైన. silver is more * than iron యినుము కంటే వెండి నయమైనది. a slender rattan is * సన్నపేమును యెట్లా వంచితే అట్లా వంగుతున్నది.

Flexile, flex'ile, *adj.* వంగే. See Flexible.

To Flick, *v. a.* విదిలించుట, చిమ్ముట. he *ed the water from his fingers వేళ్ళనీళ్ళను విదిలించినాడు.

To Flicker, flick'ĕr, *v. n.* to move with uncertain and hasty motion యిప్పుడో యింక నిమిషానికో పొయ్యేటట్టు అల్లాడుట. a *ing flame ఆరగాండ పొయ్యేజ్వాల.

Flight, flit. *n. s.* పలాయనము. పారిపోవడము. or flock పక్షులగుంపు. of arrows బాణచయము, బాణవర్షము. during their * వాండ్లు పారిపోవడములో, అవి యెగిరిపోవడములో. a * of imagination ఉత్ప్రేక్ష. a * of steps మెట్లు, సోపానము. a * of stairs or steps నిచ్చెన. to take * or to take to * పారిపోవుట. వురుకుట, యెగిరిపోవుట. the bird took a long * ఆ పక్షి బహుదూరము యెగిరిపోయినది. he put them to * వాండ్లను పారదోలినాడు, తరిమినాడు. those who we put to * పలాయనమైన వాండ్లు.

Flightiness, *n. s.* unsteadiness, చలచిత్తము.

Flighty, flīt'y, *adj.* చలచిత్తమైన, చిత్తచాంచల్యగల, భ్రమగల.

Flimsiness, *n. s.* పెలిసి. బుఱ్ఱ. మట్టము. from t * of this cloth it will not do యిది పెలిసిగనుక పనికిరాదు. from the * of his excu వాడు చెప్పిన సాకులు పనికిమాలినవి గనుక.

Flimsy, flim'sy, *adj.* పెలిసియైన, బుఱ్ఱైన, మ మైన, తుచ్ఛమైన, హీనమైన, నీచమైన. a * excu బుఱ్ఱైనసాకు, పనికిమాలినసాకు.

To Flinch, flinsh, *v. n.* వెనక్కుదీసుట, సంకోచించు జంకుట. he gave his evidence without *i జంకకుండా సాక్షి చెప్పినాడు.

Flincher, *n. s.* జంకేవాడు. సంకోచించేవాడు.

Flinching, *n. s.* సంకోచము. జంకు.

Flinders, *n. s.* తునకలు.

To Fling, fling, *v. a.* పారవేసుట రువ్వుట, వేసు the flower flung its scent abroad ఆ పూ వాసన కొట్టినది. he flung himself at her fe దాని కాళ్ళమీద పడ్డాడు. he flung them off or flung them away పారవేసినాడు. he flung aw his money వాడు రూకలను వెదచల్లివేసినాడు. flung down the money ఆ రూకలను పారవే శాడు. this flung him into a passion యిం వల్లవాడికి ఆగ్రహము వచ్చినది. he flung hin self into the river యేట్లో పడ్డాడు. we flu ourselves into the wood అడవిలో దూరపడ్డాము he flung himself on the foe శత్రువులమీద పో నడ్డాడు. he flung the door open తలుపు గెంటి తెరిచినాడు. he flung out his hand చెయ విదిలించినాడు. he flung up the business ఆ పని మానుకొన్నాడు.

To Fling, fling, *v n.* దూరుట. she flung into tl room అది రేగి యింట్లోకి చొరబడ్డది. the doc flung open తలుపు తెరుచుకొన్నది. the horse flun out at him ఆ గుర్రము వాణ్ని తన్నపోయినది.

Fling, fling, *n. s.* వేయడము, దూరడము. he di it at a single * వొకదెబ్బను చేసినాడు. he mad a * at them వాండ్లను తిరస్కరించినాడు.

Flint, flint, *n. s.* చకిముకిరాయి. as hard as * ఆ కఠినమైన. a heart of * రాతిమనసు.

Flint, flint, *adj.* చకిముకి రాతితో చేసిన. * glass అతిశ్రేష్ఠమైన అద్దము.

Flinty, flint'y, *adj.* కాఠిన్యమయమైన, కఠినమైన. * hearted రాతిమనసు గల, క్రూరుడైన.

Flip, flip, *n. s.* సారాకలపిన పానకము.

Flippancy, flip'pan-cy, *n. s.* తిరస్కారము, నోటి దురుసు.

Flippant, flip'pant, *adj.* తిరస్కారమైన, అలక్ష్యము చేసే, యెగరవేసే. she gave a * answer అది యెత్తి పారవేసి మాట్లాడినది. he gave a * reply వాడు అలక్ష్యముగా ప్రత్యుత్తరము చెప్పినాడు.

Flippantly, flip'pant-ly *adv.* యెగరవేసి, యెత్తి పారవేసి, అలక్ష్యముగా.

To Flirt, flěrt, *v. n.* పరిహాసము చేసుట, యెకసక్కెము లాడుట, సరసమాడుట. Tara *ed with Chandra తారా చంద్రుడితో యెకసక్కెముగా మాట్లాడినది.

To Flirt, flěrt, *v. a.* విదిలించుట, ఝాడించుట. as water చల్లుట, చిలకరించుట. to * a fan విసనకర్రను విదిలించుట. to * a handkerchief రుమాలను ఝాడించుట.

Flirt, flěrt, *n. s.* కులుకులాడి, తనుకులాడి, వగలాడి, చిన్నెలాడి.

Flirtation, flěr-tā'shon, *n. s.* సరసాలాపములు యెకసక్కెములు, యెత్తిపొడుపు మాటలు, చిన్నెలు, తనుకులు.

To Flit, flit, *v. n.* మిడిసి మిడిసి యెగురుట. యిది గబ్బిలము, పక్షులు, మేఘములను గురించినమాట. or to decamp వలసపోవుట. they *ted from the village ఆ వూరు విడిచి వలసపోయినారు.

Flitch, flitch, *n. s.* పేడ, అనగా యెండబెట్టి కారు చేసిన పందిమాంసపుఖండము.

Flittermouse, *n. s.* గబ్బిలము.

Flittings, *n. s.* పాట్లు, దుఃఖములు.

To Float, flōt, *n. s.* తేలుట. the flag was *ing on the breeze గాలిలో ధ్వజపటము యెగురుతూ వుండినది. her *ing tresses ఆమె యొక్క వీడిన తల. a *ing account for the balance యింకా తీర్పు కాని లెక్క.

To Float, flōt, *v. a.* తేలవిడుచుట. they *ed the trees down the river ఆచెట్లను యేట్లో కొట్టుకొని పొయ్యేటట్టు విడిచినారు. he *ed his field మడికి నీళ్ళు కట్టినాడు.

Float, flōt, *n. s.* తెప్ప, కట్టుమాను. అరిగోలు. a * used in angling గాలమునకు కట్టే బెండు.

Flock, flock, *n. s.* గొర్రెలమంద, గుంపు, సమూహము. a * of children పిల్లకాయలగుంపు. a * of birds పక్షిసమూహము a * of wool కొంచెము బొచ్చు. *s of cotton యేకులు. those who are of the * of Christ క్రీస్తుమతస్థులు.

To Flock, flock, *v. n.* మందగా వచ్చుట, గుంపుగా పోవుట. the children *ed round him ఆపిల్లకాయలు వాణ్ని గుంపుగా చుట్టుకొన్నారు. the people *ed to the fair సంతకు గుంపులు గుంపులుగా వచ్చినారు.

To Flog, flog, *v. a.* కొట్టుట, శిక్షవిధించి కొట్టుట, కొరడాతో కొట్టుట.

Flogged, *adj.* దెబ్బలు తిన్న. the thief was * ఆ దొంగను కట్టికొట్టినారు.

Flogging, *n. s.* కొట్టడము, దెబ్బలు, కొరడా దెబ్బలు. I gave him a good * వాణ్ని బాగా కొట్టినాను.

Flood, flud, *n. s.* వరద, వెల్లువ, ప్రవాహము. a * of tears కన్నీరు ప్రవాహము. a * of light మహత్తైన వెలుగు. or the deluge జలప్రళయము, మహాప్రళయము. the *tide పోటు. it was now high * యింతలో పోటు కాలమైనది. it rained in *s జలప్రవాహముగా కురిసినది.

To Flood, flud, *v. a.* నీళ్ళతో ముంచుట, ప్రవహించుట, వెల్లువ పారుట. the river has *ed the field యేటివెల్లువ ఆచేనుమీద ప్రవహించినది.

Flooded, *adj.* ప్రవహించిన వెల్లువపారిన, ప్రవాహములో మునిగిన.

Floodgate, flud'gāte, *n. s.* తూము, కలుజు.

Flooding, *n. s.* ప్రసవించిన తరువాత విస్తారముగా రక్తము కారడము, ప్రసవించిన తరువాత కల్మషము పడడము.

Flooks, *n. s.* లాడలంగరు యొక్క చేతులు.

Floor, flōr, *n. s.* నేల, తళవరిస. he was lying on the * నేల పండుకొని వుండినాడు. Put that board upon the * ఆ పలకను నేలపెట్టు. or tier in building అంతస్తు. the ground * మొదటి అంతస్తు. the first * మొదటిమిద్దె, అనగా మీది అంతస్తు. a house all on the ground * లోడిమిద్దె. a raised * తిన్నె, అరుగు. the thrashing * కళ్ళము. కళ్ళంమిట్ట.

To Floor, flōr, *v. a.* తళవరస వేసుట, కింద రాళ్ళు

పరచుట. he *ed the house with stones తళవరపకు రాళ్ళు పరచినాడు. the house is not yet *ed ఆ యింటికి యింకా తళవరస వేయలేదు. this *ed him పడగొట్టినది. he was *ed నోడినాడు.

Flooring, *n. s.* తళవరస.

Flora, (the name of a goddess) వసంతకాలాది దేవత. రంభవలె సౌందర్యాది గుణములు గలది.

Floral, flō'ral, *adj.* పుష్పసంబంధమైన. * treasures పుష్పకోటి. పుష్పవర్గము.

Floren, *n. s.* a gold coin of Edward III. యెడ్వర్డు తర్డు దినాల బంగారునాణెము.

Florid, flor'id, *adj.* శృంగారమైన, అలంకారమైన. he enjoys a * old age వయసు చెల్లినప్పటికిన్ని దృఢగాత్రుడుగా వున్నాడు. a * style అలంకారయుక్తమైన శయ్య. in old English a * complexion means శ్లేష్మప్రకృతి. but commonly a man of * complexion యెర్రని ముఖము గలవాడు. * studies శృంగారకావ్యములు. (Milton, Areopag.)

Floridly, *adv.* అలంకారముగా, శృంగారముగా.

Florikin, *n. s.* కామిలేడిపిట్ట. bastard * or stone-plover నేలనెమలిపిట్ట, కన్గిలేడి. The name Florikin Floricain, or Floyerken is of uncertain origin. It is a species of Bustard, having the bustard foot, without such a back toe as the peacock has. The Telugu name is కామిలేడిపిట్ట. kāmilēdi-pitta. But the bastard Florikin is called నేలనెమలిపిట్ట. nēla-nemeli pitta which means, the ground peacock. In Canara it is called *kurmoa* but that perhaps is Hindustani.

Florin, flor'in, *n. s.* సొకతరహా వెండినాణెము. 260 *s are not quite £ 25.

Florist, flō'rist, *n. s.* పుష్పపరీక్షకుడు.

Flotilla, flō-til'la, *n. s.* యుద్ధవాడలు, వాడసైన్యము.

Flotsom, *n. s.* సముద్రములోనుంచి కొట్టుకొనివచ్చే వస్తువు.

To Flounce, floŭnce, *v. n.* నిళ్ళలోనే మిడిసిపడుట. she *d into the room అది బహుఆగ్రహముతో యింట్లోకి చొరబడ్డది. she *d the dress with lace దాని బట్టలకు సరిగెజాలరు వేసినది.

Flounce, floŭnce, *n. s.* జాలరు.

Flounced, *adj.* జాలరుగల.

Flouncing, *adj.* big, monstrous బ్రహ్మాండమైన, లావాటి.

Flounder, floŭn'dĕr, *n. s.* చందువాయిచేపవంటి వొక చేప.

To Flounder, floŭn'dĕr, *v. n.* తన్నుకొనుట, గిజగిజలాడుట.

Floundering, *adj.* తన్నుకొనే, గిజగిజలాడే, తుళ్ళి, మొండి, వికారమైన, తలాతోకా లేని.

Flour, floŭr, *n. s* పిండి. coarse * నూకలు. rice * బియ్యపుపిండి. * boiled by steam పిట్టు.

To Flourish, flur'ish, *v. n.* శృంగారముగా వుండుట, అభివృద్ధియౌట, క్షేమముగా వుండుట, తేజరిల్లుట. the garden *es ఆ తోట నవనవలాడుతూ వున్నది. the work *es well అపని చక్కగా జరుగుతున్నది. he *es in writing అక్షరములు చిన్నెలుగా వ్రాస్తాడు. to * in music ఆలాపనచేసుట. he *ed a thousand years ago అతడు వెయ్యేండ్ల కిందట వుండినాడు.

To Flourish, flur'ish, *v. a.* శృంగారించుట, ఝళిపించుట. he *ed his sword కత్తిని ఝళిపించినాడు. he *ed the letter ఆ జాబును మహా చిన్నెలుగా వ్రాసినాడు.

Flourish, flur'ish, *n. s.* శృంగారము. with the pen చిన్నెలు గల అక్షరములు. this was a mere * or boast వట్టి వాగ్దంభములు. a * with a trumpet తుతారియొక్క వొక తరహా స్వనము.

Flourished, *adj.* అలంకారమైన. శృంగారమైన. this cloth is * with gold యీ గుడ్డకు సరిగె పూలు వేసివున్నది.

Flourishing, *adj.* ఘనముగా వుండే, క్షేమముగా వుండే, శ్రేయస్సుగావుండే. he is now in a * state వాడికి యిప్పుడు బాగా జరుగుతూ వున్నది. this book is written in a * style యీ గ్రంథము అలంకారజటిలముగా రచించబడ్డది.

To Flout, floŭt, *v. a.* తిరస్కరించుట, కసురుకొనుట, యెగతాళిచేసుట.

Flout, floŭt, *n. s.* తిరస్కారపు మాటలు, కసిరిమాటలు, యెగతాళిమాటలు.

To Flow, flō, *v. n.* కారుట, స్రవించుట, పారుట, ప్రవహించుట. rivers that * into the sea సముద్రగామి అయ్యే నదులు. the sea that *s between these countries యీ దేశముల మధ్య వుండే సము

ప్రదము that river *ed over its banks ఆ యేరు కట్టలమీద పొర్లి పారినది. her hair *ed over her shoulders దాని వెండ్రుకలు భుజములమీద జీరాడినవి. this *s from another cause యిది వేరే కారణముచేత కలుగుతున్నది. as life *s on, men became wiser వయసు రాగారాగా మనుష్యులకు బుద్ధి వచ్చుచున్నది. his life *s on smoothly వాడికి సౌనరుగా జరుగుతున్నది హాయిగా జరుగుతున్నది. at these words her tears *ed యీ మాటలు విని కండ్లనీళ్లు పెట్టుకొన్నది.

Flow, flō, *n. s.* కారడము, స్రవించడము, పారడము, ప్రవహించడము. this stopped the stream in its * యిది ప్రవాహమును అడ్డగించినది. the * of the tide పోటుకాలము, or abundance పెక్కు, విస్తారము. the * of his style వాడివాక్కు యొక్క ఝరి. he is in an excellent * of spirits వాడికి మహోల్లాసముగా వున్నది. by the * of time కాలక్రమమున, కాలవశాన్.

Flower, flow'ĕr, *n. s.* పుష్పము the dust or farina of *s పుప్పొడి. the pistil of a * మిద్దె, కిమ్మె, కర్ణిక. corn run to * కాలు, పొల్లు. meaning flower trees పూలచెట్లు అని అర్థము కలదు. these *s are daily watered యీ పూలచెట్లకు ప్రతిదినమున్ను నీళ్ళుకట్టుతారు. this garden is full of *s యీతోట పూలచెట్లతో నిండివున్నది. he was then in the flower of youth అప్పట్లో వాడికి మంచి యౌవనము. she was the * of her sex నారీతిలకము. these people were the * of the village వీండ్లే ఆ వూరిలో ముఖ్యులుగా వుండిరి. he had many daughters but she was * of the the flock వాడికి బహుమంది కూతుండ్లు వుండిరి అయితే వాండ్లలో యిదే రత్నము. or quintessence సారాంశము. *s of rhetoric అలంకారము, శృంగారము, ఉత్ప్రేక్ష. *s of sulphur అమరశిలాగంధకము. *s of zinc తుత్తినాగభస్మము. Flowers అనగా రజస్సు ముట్టు, యిది అనరాని మాట.

To Flower, flow'ĕr, *v. n.* పుష్పించుట పూచుట. this tree *ed yesterday ఆ చెట్టు నిన్నటి దినము పూచినది, పుష్పించినది.

Flower-de-luce, flow'ĕr-dé-lūce' or **Fleur-de-lys**, *n. s.* Lily కమలము, యిది ముఖ్యముగా ముద్రలు మొదలైన వాటిలో వేసే వొక విధమైన త్రిదళకమలాకారమైన పుష్పము.

Flowered, *adj.* పువ్వులుగల. * silk పువ్వులు వేసిన పట్టు, దమాసు.

Floweret, flow'ĕr-et, *n. s.* పుష్పము, యిది కావ్యములో వచ్చేమాట.

Flower-garden, *n. s.* పూలతోట, నందనవనము.

Flowering, *adj.* పుష్పించే, పుష్పములుగల.

Flowery, flow'ĕr-y, *adj.* పువ్వులుగల. a *description శృంగారమైన వర్ణన.

Flowing, *adj.* కారే, స్రవించే, పారే, ప్రవహించే. a * hair విరియబోసుకొని వుండేటల, వీడివుండే తల కట్టని వెండ్రుకలు. a * robe జీరాడే అంగి. a * cup నిండుగిన్నె. a * style in poetry లలితమైన పాకము అలంకారబంధలమైన వాక్కు.

Flown, flōn, *past part* of the verb to Fly యెగిరిన. after the birds had * ఆ పక్షులు యెగిరిపోయిన తరువాత. a high * eulogium అతిశయమైన వర్ణనము, ఉత్ప్రేక్ష.

To Fluctuate, fluc'tù-āte, *v. n.* అల్లాడుట, డోలాయమానముగా వుండుట, చాంచల్యముగా వుండుట. the price of silk *s much పట్టువెలకు వొకస్థిరము లేదు.

Fluctuating, *adj.* స్థిరములేని, నిలకడలేని. my health is in a very * state నా దేహస్థితికి వొక నిలకడ లేదు, నా దేహము వొకవేళ వుండేటట్టు వొక వేళ వుండలేదు.

Fluctuation, fluc-tù-ā'shon, *n. s.* నిలకడలేక వుండడము, స్థిరములేక వుండడము, అస్థిరత, చాంచల్యము, డోలాయమానము. from the * of the price ధర వొక నిలకడగా వుండనందున.

Flue, flūe, *n. s.* వేడిమాత్రకు గాలి రావడమునకై పెట్టివుండే గొట్టము. the * of a chimney పొగపోవడమునకై పొగగూటిలో పెట్టే గొట్టము. or hair తేతబొచ్చు.

Fluency, flū'en-cy, *n. s.* సరళము, ధారాళము, ఝరి, పటిమ. of speech వాక్పటుత్వము, వాచాలకత్వము.

Fluent, flū'ent, *adj.* ధారాళమైన, ఝరిదైన, అనర్గళమైన, సరళమైన. of speech వాచాలకత్వముగల. వాక్పటుత్వముగల.

Fluently, *adv.* ధారాళముగా, ఝరిగా, సరళముగా, వాచాలకత్వముగా, వాక్పటుత్వముగా.

Fluid, flū'id, *adj.* నీరుగా వుండే. heat makes butter * కాకచేత వెన్న నీరైపోతున్నది. * lead కరిగి

నీరుగా వుండే సీసము.

Fluid, flū'id, *n. s.* ద్రవ ద్రవ్యము. రసము. నీళ్ళు. నూనె మొదలైనవి. an unctuous * నూనె, నెయ్యి, మొదలైనవి. the electric * మెఱుపు. మంథవాగ్ని.

Fluidity, flū-id'i-ty, *n. s.* ద్రవత్వము. నీరుగా వుండడము. heat reduces metals to * కాకచేత లోహములు కరిగి నీరౌతవి. from the * of the melted metal కరిగిన లోహము నీరుగా వుంటున్నది గనుక.

Fluke, *n s.* of an anchor వాడలంగరు యొక్క చేతులు.

Flummery, flum'mĕr-y, *n. s.* ఒకతరహా ... or nonsense వట్టి పిచ్చిమాటలు.

Flung, (*past* and *past part* of the verb *to Fling*) వేసినది, వేసిన. See To Fling.

Flunky, *n. s.* బంట్రోతు, పనివాడు, భృత్యుడు వట్టి దాసుడు.

Fluor spar, *n. s.* ఒకవిధమైన చలవరాయి.

Flurried, *adj.* తొట్రుపాటుపడ్డ తడబాటుపడ్డ. I was * జడిస్తిని. తడబడిపోతిని.

Flurry, flur'ry, *n. s.* తొట్రుపాటు. తడబాటు. a * of wind అకస్మాత్తుగా కొట్టిన ఒక గాలి దెబ్బ.

Flush, flush, *adj.* పుష్టిగా వుండే. he is * of cash వాడిదెగ్గర మంచిడబ్బు వున్నది. the first deck of the ship was * ఆ వాడలో మొదటి అంతస్తు సోలుగా వున్నది. అనగా అంచు మొదలైన అడ్డములు లేక సరాళిగా వున్నది.

To Flush, flush. *v. n.* యెర్రబారుట.

To Flush, flush, *v. a.* యెర్రబారేటట్టుచేసుట. fever *ed her face జ్వరముచేత దాని ముఖము యెర్రబారినది.

Flush, flush, *n. s.* యెరుపు. at cards పేకాట ఆటలో ఒక మాట.

Flushed, *adj.* యెర్రబారిన. ఉద్రేకించిన. her face was * with fever జ్వరముచేత దాని ముఖము దుముదుము లాడుతూ వుండినది. గాద్రించుకొని వుండినది. he was *ed with hope వాడు ఆశతో వుప్పొంగుతూ వుండినాడు.

Fluster, flus'tĕr. *n. s.* తాగినవాడిముఖమువలె యెర్రగా వుండడము.

Flustered, *adj.* తాగినందుచేత ముఖము యెర్రగా వుండే.

Flute, flūte, *n. s.* పిల్లంగోవి, వేణువు. మురళి. to play on the * వూదుట.

To Flute, flūte, *v. a.* in carpentry పట్టెలుతీర్చుట, గీతలుకట్టుట. *d work నాముపని. a *d jug పట్టెలు తీర్చిన చెంబు.

Fluting, *n. s.* నాముపని. పట్టెలుతీర్చినపని.

To Flutter, flut'tĕr, *v. n.* కొట్టుకొనుట. రెక్కలు టాటించుకొంటూ యెగురుట. అల్లాడుట. తల్లడబడుట, కలతపడుట, గాబరాపడుట. on receiving the shot, the bird *ed and fell ఆ దెబ్బ తగలగానే ఆ పక్షి రెక్కలను కొట్టుకొంటూ పడినది. the butterfly was *ing over the flowers ఆకు చిలుక ప్రతిపుష్పముమీదను చటచటమని రెక్కలను కొట్టుకొంటూ తారాడుతూ వుండినది. the moth *ed about the candle మిడత దీపముచుట్టూ రెక్కలు టాటించుకుంటూ అల్లాడుతూ వుండినది. the flag *s in the wind ధ్వజము గాలికి కొట్టుకాడుతున్నది. her heart *s దాని మనసు కొట్టుకొంటున్నది. దాని మనసు అల్లాడుతున్నది. his pulse *s వాడి ధాతువు దడదడలాడుతున్నది.

To Flutter, flut'tĕr, *v. a.* రెక్కలను టాటించుట. the bird *ed its wings పక్షి రెక్కలను కొట్టుకొన్నది. she *ed her fan అది విసనకర్రను చటచటమని ఆడించినది.

Flutter, flut'tĕr, *n. s.* కొట్టుకోవడము, అల్లాడడము. తత్తరపాటు. తల్లడము, దడ, కలత. she was all in a * గడగడ వణికినది. the * of joy ఆనందవిహ్వలత.

Fluttered, *adj* (meaning nervous) దడగొన్న, వణకే, అల్లాడే.

Fluttering, *adj.* అల్లాడే. గడగడవణకే. దడగావుండే. the * of the flag ధ్వజము గాలిలో కొట్టుకోవడము.

Flux, flux, *n. s.* flowing పారడము, ప్రవహించడము. the state of passing away జరిగడము. గడవడము. melting కరగడము. diarrhœa or dysentery అతిసారము. the bloody * రక్తప్రవృత్తి. నెత్తురుబంక. he had a * వాడికి నిండా భేదులు అవుతూ వుండినవి.

To Flux, flux. *v. a.* to melt కరగించుట. silver is *ed with lead వెండిని సీసముపెట్టి వూదుతారు.

Fluxion, fluksh'on, *n. s.* కరగడము in mathematicks మహాగణితశాస్త్రమందు ఒకతరహా లెక్క.

To Fly, flȳ, *v. n.* యెగురుట, వురుకుట, పారిపోవుట. time flies fast కాలము క్షణములో పోతున్నది. It is

200 miles as the crow flies తిరుగుళ్లు లేక కాకివలె సూటిగాపోతే ౨౦౦ మైలుల దూరము వుంటున్నది. the flag was *ing in the wind గాలిలో ధ్వజపటము కొట్టుకొంటూ వుండినది, యెగురుతూవుండినది. he let * at me నా మీద కాల్చినాడు, బాణము వేసినాడు. the bottle flew to pieces ఆ బుడ్డి బద్దలై పోయినది. the dog flew at him ఆ కుక్క వాడిమీద పోయిబడ్డది. he flew in the face of his master యజమానుడి మీద తిరగబడ్డాడు. he flew into a passion వాడికి ఆగ్రహము వచ్చినది. his hat flew off వాడిటోపి పడిపోయినది. he let the dog * on him వాడిమీద కుక్కను వుసికొల్పినాడు. he flew out in a passion వాడికి చెడు ఆగ్రహము వచ్చినది. they flew to arms యుద్ధమునకు బయిల్దేరినారు. the liquor flew to his head వాడికి మయక మెక్కినది.

To Fly, flȳ, v. a. to shun మానుకొనుట, విడిచిపెట్టుట. he flew the kite గాలిపటము విడిచినాడు. he fled the enemy శత్రువువద్దనుంచి పారిపోయినాడు. the rat fled me ఆ యెలుక నా వద్దనుంచి పరుగెత్తిపోయినది, నన్ను చూచి పరుగెత్తిపోయినది.

Fly, flȳ, n. s. ఈగ మక్షిక. the * that destroys corn ఎద్దిపురుగు. ఎద్దిపిప్పి. a dragon-* తూనీగ. an eye-* చీకటియీగ, నుసుము. the fire * మిణుగురుపురుగు. మెరుగుడుపురుగు. the flesh-* గల్లనిగోడీగ. the horse- * జోరీగ. the Spanish * వ్రణకారకపురుగు. the * of a tent గోన్ని చెరాలకు కింద వొకటి పైని వొకటిగా వుంటున్నది, అపైదేరాకు Fly అని పేరు.

Fly-blown, adj. ఈపి పెట్టిన, పాసిపోయ్యే. * flesh పాసిపోవడమునకు మొదలుపెట్టిన మాంసము.

Fly-boat, n. s. చిన్నపడవ, వడబోట్.

Flyer, n. s. పారిపొయ్యేవాడు. (of a jack or mill) రెక్క.

Flyfisher, n. s గాలానికి ఈగలను తగిలించి చేపలను పట్టేవాడు.

Flyfishing, n. s. యీగలను తగిలించి చేపలు పట్టడము.

Flyflap, n. s. చామరము, కుంచె.

Flying, adj. యెగురుతూ. * hair విరియబోసుకొన్న తల. a * fish పిచ్చికమీను, యిది సముద్రములో వుండే వొకతరహా చిన్న చేప, యిది అప్పుడప్పుడు యెగరడముకద్దు. a * fox పెద్దగబ్బిలము, ఋషిపిట్ట, చీకురాయి. a * frog పురుకుడుకప్ప. a * serpent మిన్నాగు. * showers రవంతలో కురిసి రవంతలో తేలిపొయ్యేవాన. the Virasaivas are called high * Hindus వీరశైవులు మహావిగ్రహిగిన హిందువులు.

Flyleaves, n. s. పుస్తకముయొక్క రక్షాపత్రములు.

Foal, fōl, n. s. పిల్ల, గుర్రపుపిల్ల. a mare in * చూలిగుర్రము. the * of an ass గాడిదెపిల్ల.

To Foal, fōl, v. n. పిల్లవేసుట, యిది గుర్రము గాడిదె వీటిని గురించినమాట.

Foam, fōm, n. s. నురుగు, ఫేనము.

To Foam, fōm, v. n. నురుగుకట్టుట. the man *ed with rage వాడికి చెడుఆగ్రహము వచ్చినది.

Foaming, Foamy, fōm'y, adj. నురుగుకట్టే, నురుగుపట్టే.

Fob, fob, n. s. ఘడియారము పెట్టుకొనే చిన్న జేబు.

To Fob, off, v. a. మోసపుచ్చుట, వంచించుట.

Focal, fō'cal, adj. మండలమధ్య ప్రదేశ సంబంధమైన, అక్షసంబంధమైన. the * distance మండలముయొక్క నడిమిదూరము. See Focus.

Focus, fō'cus, n. s. సూర్యాది కిరణములు యెక్కడ వొకటిగా చేరివుంటున్నవో అటువంటి అక్షమండలమధ్యస్థలము. అగ్నిపురము. కూటస్థానము. She was the * of attraction అందరి మనసు దానిమీద పారినది. London is the * of trade లండను పట్టణము వర్తకమునకు పుట్టిల్లు.

Fodder, fod'dĕr, n. s. మేత, గోగ్రాసము. dry * పశ్వాదులకు చేర్చి పెట్టిన గ్రాసము.

To Fodder, fod'dĕr, v. a. పశ్వాదులకు మేతవేసుట, మేత చేర్చిపెట్టుట. *ed leaves పంపుటాకులు.

Foe, fōe, n. s. శత్రువు. the * fell upon us శత్రువు మామీద వచ్చిపడ్డది.

Foeman, n. s. పగవాడు.

Fœtor, fētur, n. s. కంపు, గబ్బు, దుర్గంధము, యిది Latin శబ్దము.

Fœtus, fētus, n. s. గర్భము, పిండము. of the mare చొలము.

Fog, fog, n. s. పొగమంచు, కావు. అనగా చలికాలమందు తెల్లవారిపూట అంతా పొగవలె మూసుకొని వుండే మంచు.

Fogginess, n. s. పొగమంచుగా వుండడము, కావుగా వుండడము, మంచారము. from the * of the weather మంచారముగా వుండుటవల్ల.

Foggy, fog'gy, adj. పొగమంచుగల, మంచుచేత పొగ

వలె కమ్ముకొని వుండే.

Foh, foh, *interj.* ఛీ, ఛీ ఛీ.

Foible, fôible, *n s.* బలుపు, భ్రాంతి. knowing her * for dress he gave her a shawl దానికి గుడ్డల మీద బలుపు అని తెలిసి శాలువను యిచ్చినాడు. *Dz.* says లఘుపాపము, దోషము, త్రుటి.

To Foil, fôil, *v. a.* వోడకొట్టుట, విరగ్గొట్టుట, భంగపరచుట, కట్టివేసుట, తప్పించుట. I *ed him అతని యత్నమును భంగపరచినాను. to * a mirror (see below) అద్దమునకు రసము పోసుట.

Foil, fôil, *n. s.* defeat వోడిపోవడము. used in swordplay సాముకత్తి. అనగా సాము నేర్చుకొనే వాండ్లు తిప్పే కత్తివంటి వొక ఆయుధము, యిది యినుముతో గాని, కొయ్యతో గాని చేసివుంటున్నది. or leaf gilding మెలాముపని. for jewels వన్నెపు రేకు. వత్తి of a looking glass అద్దమునకు పోసిన రసము. the other women were as a * to her beauty వాండ్లచేత ఆమె సౌందర్యము మరి ప్రకాశించినది.

To Foin, fôin, *v. n.* సాముచేసుట, యీ మాట యిప్పుడు వాడికలేదు.

To Foist, fôist, *v. a.* దొంగతనముగా దోపుట, దొంగతనముగా చొప్పించుట. he *ed this into the account దీన్ని దొంగతనముగా లెక్కలో యెక్కించినాడు.

Fold, fōld, *n. s.* గొర్రెలదొడ్డి. double మడత, పొర. ten * పదింతలు. you are ten * worse than him వాడికంటే నీవు పదింతలు చేటు.

To Fold, fōld, *v. a* మడుచుట, మడతబెట్టుట. he *ed the paper కాగితమును మడిచినాడు. he *ed his hands అంజలి చేసినాడు. he *ed his arms చేతులుకట్టుకొన్నాడు. * up the cloth ఆ గుడ్డను మడతబెయ్యి. he *ed her in his arms దాన్ని కౌగలించుకొన్నాడు. he *ed the sheep గొర్రెలను దొడ్లోకి తోలినాడు. he *ed the sheep on the field for the purpose of manuring the ground అక్కడ మంద పెట్టినాడు.

To Fold, fōld, *v n.* ముడుచుకొనుట, ముకుళించుట. in the evening the flowers * సాయంకాలమందు పుష్పములు ముకుళించుకొంటవి.

Folded, *adj.* మడతబెట్టిన, ముకుళించిన, ముడుచుకొన్న.

Folder, *n. s.* కాగితములు మడిచే సాధనము.

Folding, *adj.* మడతలుగల. * doors మడుపుతలుపులు, రెక్కతలుపులు.

Folding, *n. s.* మడుపు, మడత.

Foliage, fōl'yāge, *n. s.* ఆకులు, దళము, మండలు, గుబురు. *Dz.* says వృక్షాదిపత్ర సమూహము, సపత్రదళాదులు.

Folio, fōl'yō, *n. s* పెద్దపొస్తకం, అనగా ౧౮ది అంగుళాలు నిడుపు, ౧౦ అంగుళములు వెడల్పుగల పెద్ద కాగిదపుపుస్తకము.

Folk, fōk, **Folks,** *n. s.* జనము, జనములు, ప్రజ, ప్రజలు, లోకులు. towns * గ్రామస్థులు, వూరివాండ్లు, పౌరులు. kins * బంధువులు, స్వజనము. come along good *s! మీరు రాండి అయ్యా. the old *s పెద్దలు, తలిదండ్రి మొదలైనవారు. the young *s చిన్నవాండ్లు, పిల్లవాండ్లు.

Follicle, *n. s.* పుటము, పై పొరలు, పై తోలు, పై చిప్పలు, పై పెంకులు. the *s of the poison nut గచ్చకాయచిప్పలు.

To Follow, fol'lō, *v. a.* వెంబడించుట, అనుసరించుట. వెంటపడుట, తరుముకొనిపోవుట. they *ed the traces of the thieves దొంగలజాడపట్టి పోయినారు. the dog *s the scent of the hare కుక్క కుందేలు వాసనపట్టి పోతున్నది. you go before and I will * you soon నీవు ముందర పో నేనున్ను వెంబడినే వస్తాను. I will * your directions తమ ఆజ్ఞప్రకారము నడుచుకొంటాను. he *ed their advice వాండ్లు చెప్పిన బుద్ధి ప్రకారము నడుచుకొన్నాడు. he *ed the profession of a doctor వాడి వృత్తి వైద్యము. Queen Victoria *ed William the Fourth అతనికి తరువాత యీ మెరాణి ఆయినది. One misfortune *s another ఆపదకు ఆపద వస్తున్నది. Ten verses * in which there is not a word about this పది శ్లోకములలో యిందును గురించి వొక మాట లేదు. he bathed in the evening and a fever *ed సాయంకాలము స్నానము చేసినాడు వెంటనే జ్వరము వచ్చినది. they * the doctrines of Sankara Chari శంకరాచార్యుల మతమును అవలంబించినారు, అనుసరించినారు. he *ed their opinion వారి అభిప్రాయమును అనుసరించినాడు. he *ed another teacher మరి వొక గురువును ఆశ్రయించినాడు. they all * this custom వాండ్లందరు యీ వాడికను పట్టించినారు. he *s their example వాండ్లు చేసే ప్రకా

రము చేస్తాడు. he *s the sea యితను వాడ వ్యాపారములో కలిసినవాడు. వాడసంబంధమైనవాడు. he *s the camp వాడు దండు సంబంధమైన వాడు. all metals * this principle అన్ని లోహములకున్ను యీగుణము కద్దు. it *s that you must pay the money యిందుచేత నీవు ఆ రూకలు చెల్లించవలని వస్తున్నది. he is a rich man but it does not * that he is wise వాడు పదార్థవంతుడై నందువల్ల నే బుద్ధిమంతు డని భావించరాదు. It *s తోస్తున్నది. తెలుస్తున్నది. he sold the house, whence it *s that he was the owner అతడు ఆ యింటిని అమ్మినందున దానికి అతడే సొంతగాడని తోస్తున్నది. భావిస్తున్నది. he spoke as *s or what he said was as *s అతను చెప్పినది యేమంటే. he gave me the account the particulars are as *s వాడు యీ లెక్క ను యిచ్చినాడు. దాని వివర మేమంటే.

Follower, fol'lō-ĕr, *n. s.* వెంబడించేవాడు, అనుసరించేవాడు, వెంటబోయ్యేవాడు, అనుచరుడు, ప వాడు. his *s అతని పరిజనము, అతని ఆశ్రితులు, అతనిచేతికిందివాండ్లు, అతనిశిష్యులు. the bramins are the *s of Sankara Chari బ్రాహ్మలు శంకర మతస్థులు. his *s అతని చెలి కత్తెలు.

Following, *adj.* వెంబడించే. అనుసరించే. the * day ఆ మరునాడు. in the * year మరుసటి సంవత్సరములో he gave the * particulars యీ కింద వ్రాసిన వయనములు చెప్పినాడు, వాడు చెప్పిన వయనములుయేమంటే, the * story అనుగుణ చెప్ప బొయ్యేకథ. he addressed them in words to the * effect యిట్లని యె, వాడు చెప్పిన దేమంటే.

Folly, fol'ly, *n. s.* అవివేకము, మూఢత్వము, పిచ్చితనము వెర్రి. సాహసము. or baffled project విఘ్నమైనపని, ముందికి నిలిచిపోయిన పని. Y† says అజ్ఞానము. Dz. says అజ్ఞానత, అల్పబుద్ధి, దోషము, దుష్కర్మము.

To Foment, fō-ment', *v. a.* కాపడము వేసుట, కావడము వేసుట. they *ed the wound with warm water ఆ పుంటికి వేడినీళ్ళు కావడ మిచ్చినారు. he *ed a quarrel కలహము పెట్టినాడు, పుల్లలు పెట్టినాడు, యెత్తివిడిచినాడు.

Fomentation, fō-men-tā'shon, *n. s.* కాపడము, కావడము, పుల్లలుపెట్టడము, యెత్తివిడవడము.

Fomentor, *n. s.* (of quarrels) కలహగాడు, పుల్లలు పెట్టేవాడు, యెత్తివిడిచేవాడు.

Fond, fond, *adj.* or foolish పిచ్చిగావుండే, వెర్రిగావుండే, భ్రాంతిగావుండే, పామరముగావుండే, మరులుగావుండే, వ్యామోహముగావుండే, బులుపుగావుండే. ఆశగల, ఇష్టముగల, ప్రియముగల. he listened to their * counsel వాండ్ల పిచ్చిఆలోచన విన్నాడు. he is dead and all my * hopes are ruined వాడు చచ్చినందున నాపిచ్చికోరికలన్ని పోయినవి. his * expectations వాడిపిచ్చికోరికలు. a * old woman పిచ్చిముసలమ్మ. are you * of hunting నీకు వేటకు పోవడముమీద యిష్టమా. the English are not * of rice యింగ్లీషువాండ్లకు బియ్యముమీద అంతయిష్టము లేదు. he was beaten out of all love of learning by a * schoolmaster (says Ascham in Johnson) పిచ్చి వుపాధ్యాయులు కొట్టిన దెబ్బలచేత వాడికి చదువుమీద ఆశపోయినది. 'Tis * to wail inevitable strokes (Shakesp. in Johnson) తీరని ఆపదను గురించి యేడ్వడము పిచ్చి. he is * of her దానిమీద వాడికి నిండాఆశ. they are * of gambling వాండ్లకు జూదముమీద బులుపు. he is very * of money వాడికి రూకల పిచ్చి పట్టివున్నది. he is very * of my brother నా తమ్ముడి మీద ఆయనకు మహాయిష్టము. they are very * of one another వాండ్లు వొకరికొకరు నిండా విశ్వాసముగా వున్నారు. * of learning విద్యాసక్తుడైన.

To Fondle, fon'dle, *v. a.* ముద్దులాడుట, బుజ్జగించుట, మరుసుట. లాలించుట. she *d me to pay the money ఆ రూకలు యిచ్చేటట్టు నన్ను బుజ్జగించినది. the child *s it's mother బిడ్డ తల్లితో మరుస్తున్నది, ముద్దులు కురుస్తున్నది.

Fondling, fond'ling, *n. s.* బుజ్జగింపు, లాలనము, ముద్దు. a * ముద్దులబిడ్డ.

Fondly, fond'ly, *adv.* పిచ్చిగా, వెర్రిగా, భ్రాంతిగా, భ్రమపడి ఆశపడి. I * believed him నాకు పిచ్చిపట్టి వాడిన్నమ్మినాను. he looked at her very * బహుకనికరముగా దాన్ని చూచినాడు.

Fondness, fond'ness, *n. s.* పిచ్చితనము, భ్రాంతి, మోహము, కనికరము.

Font, font, *n. s.* జ్ఞానస్నానతొట్టి. Dz. says జల సంస్కారార్థేజ జలాధారము. a * of types, that is a set of pointer's types అచ్చు అక్షరముల వర్గము, వొక జత అచ్చుతరములు.

Fontange, *n. s.* (a French word) పెద్దకొప్పు, కొంకె.

Food, fûd, *n. s.* ఆహారము, అన్నము, భోజనము, తిండి, మేత. animal * మాంసము, కవుసు. vegetable * మానికూరలు, కాయగూరలు. he placed * before them or helped them వడ్డించినాడు. * and raiment అన్నవస్త్రములు, గ్రాసవాసములు. this afforded * for speculation సందేహమునకు యిది ఆస్పదమైనది. this afforded * for hope యిది ఆశకు యెడమైనది. there is * for reflection in this letter యీ జాబులో అనుమానానికి యెడమున్నది.

Fool, fûl, *n. s.* పిచ్చివాడు, వెర్రివాడు, అవివేకి, బుద్ధిహీనుడు, మూఢుడు, అనాధ, పశు. or buffoon హాస్యగాడు. they made a * of him in that business ఆ పనిలో వాణ్ని గడ్డి తినిపించినారు, మోసపుచ్చినారు, వెర్రివాణ్నిగా చేసినారు. he looked like a * వొకటి కోతివలె వుండినాడు. they sent him on a *'s errand వాడికి వొక పిచ్చి పని పెట్టి అవతలికి పంపినారు. he played the * in this business యీ పనిలో వాడు పిచ్చివాడై పోయి నాడు. the * of Solomon మూఖుడు, పామరుడు అజ్ఞాని. A†.

To Fool, fûl, *v. n.* పిచ్చివాడుగా ప్రవర్తించుట.

To Fool, fûl, *v. a.* to cheat మోసముచేసుట. పిచ్చివాణ్నిచేయుట. గడ్డి తినిపించుట. he *ed away his money తన రూకలను పిచ్చితనముగా పోగొట్టుకొన్నాడు. they *ed him out of his money వాణ్ని పిచ్చివాణ్ని చేసి వాని రూకలను కొట్లో వేసుకొన్నారు.

Foolery, fûl'ĕr-y, *n. s.* పిచ్చితనము, వెర్రిచేదక. కోతిచేష్టితనము.

Foolhardiness, *n. s.* పిచ్చిసాహసము, వెర్రిసాహసము.

Foolhardy, fûl-hârd'y, *adj.* పిచ్చిసాహసముగల.

Fooling, *n. s.* వెర్రిచేదక. he passed his time in * పిచ్చిపనులతో కాలము గడిపినాడు.

Foolish, fûl'ish, *adj.* పిచ్చి, వెర్రి, వెర్రిముఖమైన, దేబె, మూఢ. he was so * as to write me that letter బుద్ధితక్కువచేత ఆజాబు వ్రాసినాడు. surely he is turning * అయ్యో వాడికి చలచిత్తము కలిగినది. he looked * or was downcast తల వేల వేసుకొని వుండినాడు. వాని ముఖము వెలవెల పోయినది.

Foolishly, *adv.* తెలివితేక, అజ్ఞానముగా, దుర్బుద్ధిగా.

Foolishness, fûl,ish-ness, *n. s.* పిచ్చితనము, అవివేకము, అజ్ఞత.

Foolscap, *n. s.* చట్టములు చించి తలకు వేసేటట్టు శిమతో పల్లికూటపు పిల్లకాయలకు వేసే పొడుగాటి కూచికుళ్లాయి. వొకతరహా తెల్లకాగిదము.

Foot, fŭt, *n. s.* పాదము, అడుగు. he came on * నడిచివచ్చినాడు. పాదచారిగా వచ్చినాడు. he set an enquiry on * విచారణకు మొదలు పెట్టించినాడు. I set the table on its feet పడివుండిన మేజను నిలువపెట్టినాను. In a yard there are three feet గజానికి మూడడుగులు. of a table కాలు. of a bedstead కోడు. at the * of the bed మంచానికి కాలితట్టు. he sat at the * of the table యెదురుగా కూర్చున్నాడు, అనగా విందులోనైనా, ఆలోచన సభలోనైనా సభానాయకునికి యెదట కూర్చున్నాడని అర్థము, సభానాయకుడు కూర్చుండే స్థలమునకు Head of the table అని పేరు. Vice president అనగా అతనికి రెండోవాడు, యితడు కూర్చుండే స్థలమునకు * of the table అని పేరు; అయితే వీరిద్దరికి గౌరవము సమానము. She was standing at the * of the stairs అది మెట్లమొదట నిలుచుండెను. అడుగుమెట్టుదగ్గిర నిలిచివుండెను. on the * of friendship స్నేహమునుపట్టి, స్నేహభావము చేతను. he has one * in the grave వాడు నిండా దినాలు బ్రతకడు, కాటికి కాళ్ళు జాచుకొని వున్నాడు. at the * of the mountain కొండదగ్గిర, కొండ కింద. a mile from the * of the hill కొండకు గడియదూరము. he wrote this at the * of the account దీన్ని లెక్క అడుగున వ్రాసినాడు. a * in prosody గణము, మాత్రము మొదలైనది. యిది శ్లోకములో వచ్చేపాదము, లేక, చరణమునకు. a line or a verse అని చెప్పవచ్చును గాని Foot అని చెప్పకూడదు (In the army) horse and * గుర్రపు రౌతులున్ను సిఫాయిలున్ను. a regiment of * or infantry సిఫాయీల పటాళము, కాల్బలము. his father served in the * వాడితండ్రి సిఫాయీ పటాళములో కొల్చినాడు. the procession went on at a * space అడుగుమీద అడుగుగా వూరేగింపు వచ్చినాడు.

To Foot, fŭt, *v. a.* నాట్యముతొక్కుట. he *ed it well వాడు బాగా తాండవమాడినాడు, బాగా ఆట ఆడినాడు.

Football, fŭt'bâll, *n s.* కాలిగుండు, అనగా కాలితో

చేసిన కాటికాయంత గుండును పుష్పకందమువంటి వొకటికి లో యిటూఅటూ తన్నుతారు. యీ ఆట యింగ్లిషువారిలో ప్రసిద్ధము.

Footboard, *n. s.* నిలిచేపలక. తొక్కుడుబల్ల.

Footboy, fŭt'bŏy, *n. s.* పనివాడు.

Footbridge, *n. s.* చిన్నవంతెన, సన్నవారధి.

Footcloths, *n. s.* జీనిపోషు. గుర్రముమీద శృంగారముగా వేసే జాలరు.

Footed, *adj.* కాలుగల. two * ద్విపాత్తైన, రెండు పాదములుగల. three * త్రిపాత్తైన. a three * stool ముక్కాలిపీట.

Footing, fŭt'ing, *n. s.* నిలకడ. నిలిచేస్థానము, ఆటలో అడుగులు వేయడము. in climbing the hill he could not keep his * కొండ యెక్కడములో వాడికి అడుగు వూనకపోయినది. he lost his * కాలుజారిపడ్డాడు. on the * of friendship స్నేహభావమువల్ల, స్నేహామునుపట్టి. he is not on a * with them వాండ్లెక్కడ వీ డెక్కడ. వాండ్ల స్థితి యెక్కడ వీడిస్థితి యెక్కడ. he is now on a good * with them వాండ్లకు వీడికి యిప్పుడు విహితముగా వున్నది. these three are on the same * at court రాజుకు వీండ్లు ముగ్గురు సమమే.

Footman, fŭt'man, *n. s.* పనివాడు. a running * హరకారా, దలాయితు. or soldier సిపాయి. యిది ప్రాచీన యింగ్లీషు పదము.

Footpad, fŭt'pad, *n. s.* దారికొట్టి దోచేవాడు.

Footpath, fŭt'păth, *n. s.* కాలిదోవ.

Footsoldiers, *n. s.* సిపాయీలు. కాల్బలము.

Footstep, fŭt'step, *n. s.* అడుగు. they traced his *s to the house అడుగులజాడమీద వాడియింటికి పోయినారు.

Footstool, fŭt'stûl, *n. s.* పాదపీఠము. we fly to thy * మీపాదముల శరణుజొచ్చినాము.

Fop, fop. *n. s.* సొగసుగాడు, పిచ్చివేషములు ధరించినవాడు. (or simply, a fool) పిచ్చివాడు.

Foppery, fop'pĕr-y, *n. s.* పిచ్చిసొగసు, జంభము, పిచ్చివేషభూషణములు. or simply, foolery పిచ్చితనము. See Johnson's 8d sense, and Defoe's Works, XIX. 262.

Foppish, fop'pish, *adj.* పిచ్చిసొగసుగల. పిచ్చివేషభూషణములుగల.

Foppishly, *adv.* సొగసుగా, జంభముగా, వేడుకగా, జబాయిగా, పిచ్చివేషములు వేసుకొని.

Foppishness, *n. s.* సొగసు, జంభము, పిచ్చివేషము.

For, for, *prep.* కై, కొరకు, కోసరము, గురించి, కి, కు, * this reason యీ హేతువుచేత, యీ హేతువును పట్టి. they sent * him వాణ్ని రమ్మని చెప్పి పంపించినారు, వాణ్ని పిలిపించినారు. through his love * me he did this నాయందలి విశ్వాసముచేత దాన్ని చేసినాడు. through affection * her దానియందు వుండే విశ్వాసముచేతను. they appeared * him వాడికిగాను వాండ్లు హాజరైనారు. he appeared * the defendant ప్రతివాదికై హాజరైనాడు. ప్రతివాదిపక్షముగా వచ్చినాడు. give me that * this దీనికి బదులుగా దాన్ని యియ్యి. * all I could say he persisted నేను యెన్నిచెప్పినా వినకపోయినాడు. I came * it అందుకోసరము వచ్చిని, అది కావలసివచ్చిని. I want it * my brother అది నా తమ్ముడికొరకు నాకు కావలెను. it is hard * me to effect this యిది నన్నుంచి కాదు. I took him * his brother వాణ్ని చూచి వాడి అన్న అనుకొన్నాను. we fly * aid to thy footstool మీ పాదముల శరణు జొచ్చినాము. an order was issued * him to file his accounts లెక్కలు దాఖలు చేయమని వాడికి వుత్తరవు అయినది. an order was issued * him to be imprisoned వాణ్ని కావలిలో పెట్టమని వుత్తరవు అయినది. the wind blew so strong that it was not deemed advisable for the boats of the fleet to join in the attack గాలి మహావడిగా కొట్టినందున వడవలలో వుండే సిపాయీలు ఆ యుద్ధములో కలిసేటందుకు యుక్తము కాదని తోచినది. what are you * ? నీకేమి కావలెను. I cannot go * the rain వర్షము వల్ల నేను పోలేను. I cannot see that house * the trees చెట్లవల్ల నాకు ఆ యిల్లు అగుపడలేదు. as *, your brother he will not come నీతమ్ముడైతే రాడు. as * the horse it is dead గుర్రమైతే చచ్చినది. do you know this * certain? యిది నీకు రూఢిగా తెలుసునా. he gives this out * fact యిది రూఢియైనట్టు అంటాడు. he left the forest * the town వూరికి పోవడానకై అడివిని విడిచి బయలుదేరినాడు. where you* ? యెక్కడికి పోతారు. we are * Benares కాశీకి. * learning he is certainly superior to them విద్యావిషయమందు వాండ్లకు వీడు అధికుడే. * some days కొన్ని దినాలకు, కొన్ని దినములవరకు. he cannot come *

three days మూడున్నాళ్ళౌతాది రాదు. * the last two months we had no rain పోయిన రెండు నెలలనుంచి వాన లేదు. I have been in this house * these two years యీ రెండు యేండ్లుగా యీ యింట్లో వున్నాను. he was imprisoned * a week వారం దినములు ఖైదులో వుండినాడు. * ever సదా, విడకుండా. he reads * ever యేవేళా చదువుతున్నాడు. the just live * ever పుణ్యవంతులు చిరంజీవులుగా వుంటారు. * want of money he did not buy it రూకలు లేనందున కొనలేదు. * fear of their detecting him వాండ్లు కనుక్కొంటారని * fear of the dog he would not go into the room కుక్క యొక్క భయముచేత వాడు ఆయింట్లోకి పోలేదు. * fear he cannot speak భయముచేత మాట్లాడలేదు. word * word మాటకుమాట. It is not* you to say so యిట్లా చెప్పడము నీకు ధర్మము కాదు, యిది నీవు అనవలసినది కాదు. he built a boat * himself తనచేతులార తనకు నౌకపడవ చేసుకొన్నాడు, తన సొంతానికి నౌక పడవ చేయించినాడు. he is all * himself తనమట్టుకు సుఖముగా వుంటే వాడికి యెవరు యెట్లాపోయినా అక్కర లేదు, వాడికి స్వసుఖమే ముఖ్యము. they left him * dead వాడు చచ్చినాడనుకొని విడిచిపెట్టిపోయినారు. * shame ! ఛీ, ఛీఛీ, పాపము. * shame you must not say so ఛీ నీవు అట్లా అనరాదు. * shame don't beat the child పాపము ఆ బిడ్డను కొట్టక. * want of a horse he came on foot గుర్రములేనందున నడిచివచ్చినాడు. he beat me * nothing నన్ను నిష్కారణముగా కొట్టినాడు. he sold it * nothing దాన్ని వూరికె యిచ్చివేసినాడు. * my part I shall not go నేనైతే పోను. I * a fool, or as a fool believed him నేను పిచ్చివాడనై వాడు చెప్పినదాన్ని నమ్మినాను. * any thing I know he is dead నేను యెరుగను గాని నాకైతే చచ్చినాడేమో. I cannot tell * my life what you mean నీభావ మేమో నాకు చచ్చినా తెలియదు. * all he was a bramin వాడు బ్రాహ్మణుడుగా వుండిన్ని, వాడు యెంత బ్రాహ్మణుడైనా. she cannot speak * joy సంతోషమువల్ల అది మాట్లాడ లేకపోయినది. the hire * washing the clothes గుడ్డలు వుతకడానికి కూలి. I am sorry * your loosing that money నీకు ఆ రూకలు పోయి దాన్ని గురించి నాకు వ్యసనముగా వున్నది. I did it * the sake of his brother వాడి అన్ననుచూచి దాన్ని చేసినాను. * as much as గనుక. * as much as he was born there అక్కడ పుట్టినాడు గనుక. * as much as it is necessary to do this యిది చేయవలసినది ఆగత్యము గనక.

For, *conj.* యెందుకంటే, యేలనంటె, యేలాగంటే. * I called him వాణ్ని పిలిచినాను గనక. Gesenius in his Hebrew lexicon observes (on the word, —ki,—kĭ, *For*) It is often used at the beginning of a proposition where it may be omitted in translating : like (the German *ja* !) yea ! Zech. III. 8—2 Sam. XIX. 28. So before the direct address, like the Greek ὅτι. Ruth I. 10. Josh. II. 24. 1 Sam. X. 19. and after oaths. 1 Sam. XXVI. 16. XIV. 44; XXV. 24. 2. Chr. XVIII. 18. Also at the beginning of the apodosis or turn of the sentence, "so then." Gen. XXII 17. XXXI. 42. Numb. XXII. 33. Job. VIII. 6. XXXVII. 20. On the γαρ Schleusner in his Greek Lexicon makes a similar remark that "some times, particularly in the beginning of a sentence it is redundant "He instances Matt. I. 18. 2 Tim. II. 7. Galat. I. 10. Jones. (Gr. Eng. Dict. 1825 says on γαρ) For, because, wherefore. *In fact, indeed, truly, then.* John IV. 44." and in fact Jesus himself bore testimony." Luke XII. 58. while you are indeed going with your adversary to the judge. Rom. IX. 15. in fact to Moses he says : to Moses indeed he says.—Rom. VII. 2. the wife is in fact, is indeed or assuredly, bound &c. Rom. IV. 13. In fact the promise was made to Abraham. Matt. XXVII. 23. And what evil in fact hath he done." Jones gives further instances and rules ; but in Telugu this word being an expletive, may in some places be omitted, and elsewhere will be easily rendered by గదా. or else by సుమీ, or (colloquially) లే. or లెండి, from లేచుట.

To Forage, for'âge, v. a. ఆహారానికై తిరుగుట. దండుకురస్సు నిమిత్తమై వూళ్ళమీదికి పోవుట, కొల్లకై తిరుగుట. the people were foraging about in

vain వాండ్లు భోజనసామాగ్రినిమిత్తమై వృథాగా తిరిగినారు. he went out to * but he brought in nothing కొనకు పోయినాడు గాని వొకటిన్ని తేలేదు.

Forage, for'āge. *n. s.* దోచుకొని తెచ్చిన వస్తువులు, దోపిడి, కొల్ల, మేత, ఆహారము.

Forager, *n. s.* కొల్లగాడు, దోపిడిచేసేవాడు, మేత తెచ్చేవాడు, ఆహారమునకై తిరిగేవాడు.

Foraging, *n. s.* కొల్లకై తిరగడము, మేతకై తిరగడము.

Forasmuchas, *conj.* గనుక. * he is gone పోయినాడు గనుక.

Foray, *n. s.* సంచారిదప్పు.

Forbade, for-bad', the *preterite* of Forbid.

To Forbear, for-bâr', *v. n.* మానుకొనుట, నిదానించుట, తాళుట. he forbore to say so చెప్పక మానినాడు. * awhile కాస్త నిదానించు. Forbear! తాళుతాళు, వద్దవద్దు.

To Forbear, for-bâr', *v. a.* మానుకొనుట, విడిచిపెట్టుట. he forbore speaking పలుకలేదు, మాట్లాడడము మానినాడు. మౌనము వహించినాడు. he forbore his dinner పగటి భోజనము చాలించినాడు.

Forbearance, for-bâr'ance. *n. s.* తాళిమి, వోర్పు, శాంతము (A† Rom. II. 2.)

Forbearing, *adj.* తాళిమిగల, వోర్పుగల, శాంతముగల.

To Forbid, for-bid', *v. a.* కూడదనుట, వద్దనుట, నిషేధించుట, కట్టుచేయుట. shame *s him to go there సిగ్గు వాణ్ని అక్కడికి పోనియ్యలేదు. the law *s us to do this యిట్లా చేయకూడదని శాస్త్రము నిషేధిస్తున్నది. the law *s such conduct అట్లా కారాదని శాస్త్రనిషిద్ధము. consanguinity *s their marriage సగోత్రము వివాహమునకు ప్రతిబంధకము. I * you to go నీవు పోకూడదు. the doctor *s me food వైద్యుడు లంఘనము చేసినాడు. the Magistrate forbade him my house వాడు మా యింటికి అడుగుపెట్టకూడదని మేజిస్ట్రేటువారు వుత్తరువు చేసివున్నారు. Labouring men among the Hindus are naked unless where decency *s కూలివాండ్లు మానమును తప్ప కడమ వొళ్ళు తెరుచుకొని వుంటారు. కూలివాండ్లకు గోచి తప్ప వేరే లేదు. I said your brother is dead, he replied God * ! మీ యన్న చచ్చినాడన్నందుకు శివశివా అన్నాడు. In Rom. VII. 7. $\mu\eta\ \gamma\epsilon\nu o\iota\tau o$ ఇత్థంభవతు. A† If my father dies (first which God * !) వొకవేళ మాతండ్రి చనిపోతేమెట్లుకు అట్లా దేవుడు సంకల్పించరాదు. the ordinary phrases are రామరామ! శివశివ! హరిహరి!

Forbidden, for-bid'dn, *adj.* అడ్డగించబడ్డ, కట్టుచేయబడ్డ, నిషేధించబడ్డ, నిషిద్ధమైన, కూడని. they are * wine or wine is * them వాండ్లకు సారాయి నిషిద్ధము. they are * the town or the town is * them వాండ్లు పట్టణమునకు అడుగుపెట్టకూడదని ఆజ్ఞ అయినది, కట్టుచేసి వున్నది. * food నిషిద్ధమైన అన్నము. he was * food for a week by the doctor వైద్యుడు వాడికి యేడు లంఘనములు చేసినాడు. * fruit అంటరాని పదార్థము, నిషేధింపబడ్డ ద్రవ్యము. యిక్కడ పండు అనే అర్థము లేదు. why should you desire * fruit కారాని దాన్ని యెందుకు కోరుతావు.

Forbidder, *n. s.* అడ్డగించేవాడు, నిషేధించేవాడు, నిషేధకుడు.

Forbidding, for-bid'ding. *adj.* అసహ్యకరమైన, చీదరపుట్టించే, జిగుప్సకలుగచేసే, వెగటుచేసే. a * face వికారమైన ముఖము, అఘోరమైన ముఖము. his * appearance వాడి వికారమైనరూపు. a man of * appearance కురూపి, వికారమైనవాడు. the food had a * appearance యీ ఆహారము చూడడమునకు మహాఅసహ్యముగా వున్నది.

Force, fōrce, *n. s.* strength బలము, పరాక్రమము. It requires some * to turn this key యీ తాళపుచెవిని తొంచెమ బలముగా తిప్పవలెను. Efficacy శక్తి, గుణము. that law is not now in * ఆ చట్టము యిప్పుడు చెల్లదు. the rule that was then in * అప్పుడు చెల్లుతూ వుండిన చట్టము. Validity సత్తువ, సార్థక్యము. I dont see the * of his objection వాడు చేసిన ఆక్షేపణలో సత్తు కనపడలేదు. Violence బలవంతము, బలాత్కారము. he used * to get the money ఆ రూకలను గురించి బలాత్కారము చేసినాడు. they brought me by * నన్ను బలాత్కారము చేసి తీసుకవచ్చినారు. the * of the stream ప్రవాహము యొక్క వేగము. moral power సత్తు, వస. compulsion దౌర్జన్యము. ornament యుద్ధసన్నద్ధమైన దండు. military * or *s దండు, సేన. they brought a large * పెద్దదండును తీసుకవచ్చినారు.

To Force, fōrce, *v. a.* to compel బలవంతము చేసుట, బలాత్కారముచేసుట, నిర్బంధించుట. he *d some tears పైకి కండ్లలో నీళ్ళు తెచ్చుకొన్నాడు. he *d a smile పైకి నవ్వినాడు. the police *d the house పోలీసువాండ్లు యింట్లో జొరబడ్డారు. the prisoners *d the guard and escaped ఖైదీలు పారావాండ్లను తోసుకొని పారిపోయినారు. they *d the guard and rushed in పారావాండ్లను తోసుకొని లోగా చొరబడ్డారు. he was charged with having *d a woman వొక ఆడదాన్ని బలాత్కారము చేసినాడన్న ఫిర్యాదు వాడిమీద వచ్చినది. he *d them to do it వాండ్లను నిర్బంధించి చేయించినాడు. his bad behaviour *d me to dismiss him వాడి దుర్నడతవల్ల వాణ్ని తోసివేయవలసివచ్చినది. this *s me to tell you the truth యిందువల్ల నీతో నిజము చెప్పవలసి వచ్చినది. the low roof *d me to stoop ఆ యిల్లు కురచగా వున్నందున వంగవలసివచ్చినది. he *d them apart వాండ్లను తొలగదీసినాడు, విడదీసినాడు. they *d her from him దాన్ని అతడి దగ్గెరనుంచి యీడుచుకొనివచ్చినారు. he *d the purse from her hand దానిచేత సంచిని పెరుక్కొన్నాడు. I could not * a word from him వాడిదగ్గెర వొక మాటనైనా తెప్పించియ లేకపోతిని. he *d the ball into the gun తుపాకిలో గుండువేసి గెట్టించినాడు he *d his hand into the hole ఆ బొందలో చెయ్యిని బలవంతముగా దూర్చినాడు. he *d the clothes into the box ఆ పెట్టెలో గుడ్డలను కూరినాడు. I *d myself into the room ఆ యింట్లో వుండే జనాన్ని తోసుకొని పోయినాను. he *d the door open ఆ తలుపును గెంటి తెరిచినాడు. they *d him out of the house వాణ్ని యింట్లోనుంచి బయిటికి గెంటినారు, తోసినారు. he *d the nail out ఆ చీలను వూడ పెరికినాడు, పెళ్లగించినాడు. he *d up the stone రాతిని పెళ్లగించినాడు. to * a plant దోహదము చేసి అకాలమందు పుష్పఫలములు కలిగేటట్టు చేసుట.

Forced, *adj.* బలాత్కారము చేయబడ్డ, నిర్బంధించబడ్డ. a * task శిరసానిపని, విధిలేనిపని. a * meaning అపార్థము. they made a * march రెండు మజిలీలను వొక మజిలీగా నడిచినారు, హుటాహుటిగా నడిచినారు. a * marriage రాక్షసవివాహము. బలవంతపు పెండ్లి. I was * to go there నేను అక్కడికి పోవలసివచ్చినది. నేను అక్కడికి పోక విధిలేదు. this is a * fruit దోహదముచేత అకాలములో పండినపండు. this is a * construction of his words యిది అపార్థమే. this letter is written in a * and cold manner విరసముగా వ్రాసినజాబు.

Forceless, *adj.* బలహీనమైన, బలహీనమైన, దుర్బలమైన.

Forcemeat, *n. s.* కొట్టిన మాంసము.

Forceps, fôr'ceps, *n. s.* a pair of tongs పటకారు, చిమిటా. the * of an ant చీమయొక్క నోరు.

Forcible, fōrc'i-ble, *adj.* బలమైన, దృఢమైన. this is a * argument యిది ప్రబలమైన హేతువు.

Forcibleness, *n. s.* బలము, దార్ఢ్యము, పటిమ. from the * of his style అతని వాక్పటిమవల్ల.

Forcibly, fōrc'i-bly, *adv.* బలముగా, దృఢముగా. he spoke * about this యిందునుగురించి వాడు నిండా పట్టుగా మాట్లాడినాడు. this was * brought to my mind యిది నాకు రూఢిగా తోచినది.

Ford, fōrd, *n.s.* రేవు. అనగా యేటినీళ్ళలో దిగి నడిచి పొయ్యేటందుకు వల్లగా వుండే స్థలము. as there has been heavy rain the * is no longer possible వాన బలముగా కురిసినందున యికను నీళ్ళలో దిగిపోవడము దుస్తరము. రేవు తప్పినది.

To Ford, fōrd, *v. a.* నీళ్ళలో దిగిపోవుట. he *ed the river but it was up to his middle యేటిలో దిగిపోయినాడు అయితే మొలమట్టు నీళ్లు వుండినవి. water that may be *ed దిగిపో కూడిన నీళ్లు.

Fordable, fōrd'a-ble, *adj.* దిగిపో కూడిన, నిలకడయిచ్చే. the river is now * ఆ యేట్లో యిప్పుడు దిగిపోవచ్చును, ఆ యేరు యిప్పుడు నడయిచ్చినది. the water is * నీళ్లు నిలకడ యిస్తున్నవి.

Fore, fōre, *adj* ముందరి. the * arm ముందరి చెయ్యి. అనగా మోచెయ్యి మొదలు కొన వేళ్లదాకా అని తెలుసుకోవలసినది. the * finger తర్జని. a horse's * quarter గుర్రము యొక్క ముందు జబ్బ, రెట్ట. a * quarter of mutton పక్క యెముకలతో వుండే మేకయొక్క ముందుజబ్బ, రెట్ట. the * legs of a horse గుర్రము యొక్క ముందరి కాళ్ళు. a * tooth ముందరిపల్లు. the ship was painted black * and aft ఆ వాడకు ముందుతట్టున్ను వెనకతట్టున్ను నల్లవర్ణము పూసి వున్నది. ఆ వాడకు కడాకు నల్లవర్ణము పూసి వుండినది.

Fore-armed, *adj.* సన్నద్ధుడై వుండే, జాగ్రతకుడుగా వుండే, నడుము కట్టుకొనివుండే. forewarned is *

కన్నుగల వానికి కత్తికద్దు, ముందెచ్చరిక గలవాడు నాలుగుతట్లూ కండ్లువుంచి వుంటాడు.

To Forebode, fóre-bōde', *v. a.* పురస్సూచన చేసుట. I * evil from this తొందర వచ్చునని యిందుచేత నాకు అగుపడుతున్నది. I *d as much యిట్లా కాబోతున్నదని మునుపే నాకు తెలుసును. this heat *s rain యీ వుక్క చూస్తే వాన వచ్చేటట్టు వున్నది.

Forecast, fóre cåst, *n. s.* దురాలోచన, ముందు జాగ్రత. he shewed much * in this business యీ పనిలో వాడు నిండా ముందు జాగ్రతను చూపినాడు.

Forecastle, fōre'cåsle, *n. s.* వాడ ముందు భాగము యొక్క పైకట్టు, దీన్ని వాడవాండ్లు అల్యాసు అని అంటారు.

Forecited, fōre-ċit'ed, *adj.* పైనచెప్పిన, ముందు వుదాహరించిన.

Foreclosed, *adj.* అవధిక్రమమైపోయిన. the mortgage of that house is * ఆ యిల్లు అవధిక్రయమైపోయినది

To Foredo, fóre-dû', *v. a.* చెరుచుట, చంపుట, యిది ప్రాచీన కావ్యశబ్దము.

To Foredoom, *v. a* విధించుట.

Foredoomed, *adj.* విధివశముచేత కలిగిన. a * thief విధివశముచేత దొంగైనవాడు ప్రారబ్ధముచేత దొంగైనవాడు.

Fore-end, *n. s.* ముందరిభాగము.

Forefathers, *n. s* పూర్వులు, పెద్దలు.

To Forefend, fóre-fend', *v. a.* నివారించుట, నిషేధించుట, ఆటంకముచేసుట. See To Forbid.

Fore-finger, *n. s.* తర్జని, జుట్టనవేలు.

Forefoot, *n s.* the anterior foot of a quadruped ముందరికాలు.

To Forego, fóre-gō', *v. a.* మానుకొనుట, విడిచిపెట్టుట, వదులుట, పరిత్యజించుట.

Foregoing, *n. s.* గతమైన, గడచిపోయిన. the * facts will prove this యింటాక చెప్పిన సంగతులచేత యిది రూఢమౌను. the * words యింటాకటి మాటలు, ముందు చెప్పిన మాటలు.

Foreground, fōre'groŭnd, *n.s.* పటములో పరస్థలము. In this picture there are cattle in the * and hills in the back ground యీ పటములో ముందర పశువులను వ్రాసివున్నది, అవతల కొండలను వ్రాసివున్నది, యిది చూపుకు కొండకు యివతలి స్థలములో పశువులు మేస్తూవున్నట్టు అగుపడును.

Forehand, fōre'hand, *n. s.* గుర్రము యొక్క ముందరి జల్ప, ముందరి భాగము.

Forehead, for'hed, *n. s.* నొసలు, నుదురు, లలాటము, ఫాలము. the Hindu mark in the * బొట్టు. the upright mark నామము, తిరుచూర్ణము. the cross mark అడ్డబొట్టు the ornamental mark తిలకము.

Foreign, for'in, *adj.* పరాయి, అన్య, పరదేశీయమైన, భిన్నమైన, పృథక్కైన, అసంబంధమైన. a * country పరదేశము. a * language అన్యభాష. * lac సీమలత్తుక. * parts అన్యదేశము, విదేశము, సీమగానిసీమ. he went into * parts దేశాంతరమునకు పోయెను. * goods i. e. goods shipped from another part అన్యదేశపు సరుకులు. that is a * subject, wherein we have no concern అది వేరే సంగతి మనలోలి కాదు. that question is * to this affair అది వేరేసంగతి యిది వేరేసంగతి. this is a * quarrel we have nothing to do with it యిది పరుల జగడము దానిలోలి మన కెందుకు. this is quite * to our customs మన మర్యాదలకు యిది నిండా వ్యతిరేకముగా వున్నది. It is quite * to their ideas యిది వాండ్లకు కొత్త, వింత.

Foreigner, for'in-ĕr, *n. s.* పరదేశి, విదేశి, అన్యదేశపువాడు, పరాయివాడు.

To Forejudge, fóre-judġe', *v. a.* ముందాలోచన చేసుట ముందు విమర్శచేసుట

To Foreknow, fóre nō', *v. a.* రాబోయ్యేదాన్ని ముందుగా యెరుగుట, ముందుగా తెలుసుకొనుట. God *s our actions మనము చెయ్యబొయ్యే పనులు యీశ్వరుడికి ముందుగానే తెలుసును.

Foreknowledge, fóre-nol'edġe, *n. s.* భవిష్యద్జ్ఞానము, భావిజ్ఞానము, దివ్యదృష్టి, మున్నెరుక, అగ్రసూచన. (Hanghton) they had no * of this యిది వాండ్లకు ముందుగా తెలియదు.

Foreleg, *n. s.* of a quadruped ముందరికాలు.

Foreland, fōre'land, *n.s.* సముద్రములో నాలుకవలె పారివుండే భూమి.

Forelocks, *n. s.* ముంగురులు. he took time by the * వాడు సమయములో జాగ్రతపడ్డాడు.

Foreman, fōre'man, *n. s.* ప్రధానమైనవాడు, మొద

టివాడు, ముఖ్యుడు, పెద్ద. the * of a Jury జూరీ లలో ముఖ్యుడు. a * or manager in a shop అంగడిలో పెద్ద పనివాడు, పెద్ద పుద్యోగస్థుడు. among carpenters &c. మేస్త్రి.

Foremast, *n. s.* వాడలో ముందరి స్తంభము.

Forementioned, fōre-men'shond, *adj.* పైనచెప్పిన, యిందాక చెప్పిన.

Foremost, fōre'mōst, *adj.* ఆదిమ, మొదటి, మొట్ట మొదటి, ముందరి. Cālidasa is the * poet కాళి దాసు కవిశ్రేష్ఠుడు.

Forenamed, fōre'nāmd, *adj.* పైనచెప్పిన, పైన వుదాహరించిన, యిందాక చెప్పిన.

Forenoon, fōre'nûn, *n. s.* పూర్వాహ్నము, మధ్యాహ్నత్పూర్వము, యిది dinner కుముందటి కాలము. the * and afternoon మధ్యాహ్నత్పూర్వమున్ను మధ్యాహ్నత్పరమున్ను. this * నేడుతెల్లవారి. I waited there all the * till 2 o'clock నేడుతెల్ల వారంతా రెండుగంటలవరకు అక్కడ కాచుకొని వుండినాను.

Forensic, fō-ren'sic, *adj.* న్యాయసభాసంబంధమైన, న్యాయస్థలములో వ్యవహరించబడ్డ. he used * language in this letter యీజాబులో న్యాయసభా సంబంధమైన మాటలను ప్రయోగించినాడు.

To Fore-ordain, fōre-or-dān', *v. a.* సంకల్పించు కొనుట, ముందుగా నియమించుకొనుట. God *ed this యీశ్వరుడు యిట్లా సంకల్పించుకొన్నాడు.

Fore-ordained, *adj.* సంకల్పితమైన, నిర్ణయించుకో బడ్డ, విధివిహితమైన.

Forepart, *n. s.* ముందటిభాగము, పూర్వభాగము, ముందరితట్టు.

Forepast, *adj.* గతించిన, గడచిన.

Forequarter, *n. s.* of a quadruped ముందరిజబ్బ.

Forerank, fōre'rangk', *n. s.* ముందరివరస.

Forecited, *adj.* యిందాకచెప్పిన, పైనచెప్పిన.

To Fore-run, fōre-run', *v. a.* సూచించుట, this wind *s rain యీగాలి వానను సూచిస్తున్నది, యీ గాలిని చూస్తే వానవచ్చేటట్టు వున్నది.

Fore-runner, fōre-run'nĕr, *n. s.* సూచన, పురో సూచన, సూచకము, ఇదుగోవచ్చెనని ముందుగా వచ్చి తెలియచేసేవాడు.

To Foresee, fōre-sē', *v. a.* ముందుగా కనుక్కొనుట, ముందుగా తెలుసుకొనుట. I foresaw this యిట్లా సంభవించబోతుందని మునుపే కనుక్కొన్నాను.

Foreseeing, *adj.* ముందాలోచనగల.

Foreseen, *adj.* ముందుగా కనుక్కొన్న.

To Foreshew, *v. a.* రాబోయ్యేదాన్ని ముందుగా అగుపరచుట, ముందుగా తెలియచేయుట, పురో సూచనచేసుట.

To Foreshorten, *v. a.* to shorten figures in drawing, for the sake of shewing those behind వెనకవుండేటట్టు అగుపడేలాగు పైనకురచగా వ్రాయు ట, యిది చిత్రవనిని గురించిన మాట.

To Foreshow, fōre-shō', *v. a.* రాబోయ్యేదాన్ని ముందుగా అగుపరచుట, ముందుగా తెలియచేసుట.

Foresight, fōre'sīt, *n. s.* మున్నెరుక, ముందుజాగ్రత, భావిజ్ఞానము, రాబోయ్యేదాన్ని ముందుగా యెరగడము. the ant shews great * రేపు సంభ వించబోయ్యేది చీమలకు నేడు తెలుస్తున్నది. *Dz.* says పరిణామ దర్శిత్వము, భావిదర్శనము, భావి జ్ఞానము అనుపస్థితవిషయపూర్వబోధ.

Foreskin, *n. s.* సున్నతిచేసేటప్పుడు కోసివేసేతోలు.

Foreskirt, *n. s.* కుచ్చెళ్ళు.

Forespent, *adj.* ప్రాయముపోయిన, అలిసిన, డస్సిన.

Forest, for'est, *n. s.* అడవి, అరణ్యము, వనము. * scenery or jungly scenery అరణ్యప్రదేశము, జాంగలస్థలము.

To Forestal, fōre-stâl', *v. a.* ముందుమించుకొని మోసపుచ్చుట. I intended to buy the house but he *led me ఆ యింటిని నేను కొనుక్కోవలెనని వుండగా వాడు ముందుమించి కొనుక్కొన్నాడు. he has *led you in that discovery ఆ మర్మము నీవు కనుక్కొన్నావు సరే నీకు ముందే వాడు కను క్కొని నీకు కరక్కాయ పెట్టినాడు. these merchants *led the market ఆ వర్తకులు అంగళ్ళ వాండ్లకు వచ్చే సరుకును ముందుమించి తాము తిప్పు కొన్నారు. he *led the goods ఆ సరుకులు తాము ముందుమించి మళ్ళించుకొన్నాడు, ఆ సరుకులను తాను నడమవచ్చి అంటుకొని పోయినాడు.

Forestalled, *adj.* మోసపోయిన, భంగపడ్డ. I made the attempt but I was completely * by them నేను యత్నపడ్డానుగాని వాండ్లు ముందుమించి నోట్లోవేసుకొని పోయినారు.

Forestay, *n. s.* వాడ మొదటి స్తంభము వెనక్కు పోరగకుండా ముందరికి యీడ్చి కట్టేపగ్గము.

Forester, for'est-ĕr, *n. s.* అడివి మనిషి, తెంచువాడు.

Foretaste, fōre'tāste, *n. s.* ముందురుచి, సూచకము,

సూచన, లక్షణము. such felicity as is a * of heavenly bliss అట్టి ఆనందము స్వర్గానుభవమునకు సూచకముగా వున్నది.

To Foretel, fóre-tel', *v. a.* రాబొయ్యేదాన్ని ముందుగా చెప్పుట, భవిష్యత్తును తెలియచేయుట. I think I may * a storm గాలివాన కొట్టబోతున్నదని నాకు తోస్తున్నది. I always foretold you this యిట్లా కాబోతున్నదని నేను మునుపే చెప్పుతూ వుంటిని.

Forethought, fōre'thôt, *n. s.* ముందు యోచన. he did it on * దాన్ని వాడు యోచనమీద చేసినాడు. యోచించి చేసినాడు.

To Foretoken, fóre-tōkn', *v. a.* రాబొయ్యేదాన్ని తెలియచేసుట ముందుగా తెలియచేసుట, పూర్వ సూచనచేసుట. this heat *s rain యీ యెండ యిదుగో వర్షమువచ్చునని తెలియచేస్తున్నది.

Foretooth, *n. s.* ముందరిపల్లు.

Foretop, fōre'top, *n. s.* వాడ ముందటి స్తంభమునకు పైన వుండే అంతస్తు.

To Forewarn, fóre-wârn, *v. a.* యెచ్చరికచేసుట, ముందుగా యెచ్చరించుట.

Forewarning, *n. s.* యెచ్చరిక, ముందు యెచ్చరిక.

Forewearied, *adj.* విసికిన, అలిసిన, డస్సిన.

Forfeit, fôr'fit, *n. s.* సొమ్ము, పోవుపు, నాస్తి, అపరాధము, దండుగ, ప్రాయశ్చిత్తము. If you do this you know the * యిట్లా చేస్తివాడానికి వచ్చే నాస్తి నీవు యెరుగుదువు గదా. the children were playing at *s ఆ పిల్లకాయలు సొమ్ము యెర్పరచుకొని ఆడుతూవుండినారు.

To Forfeit, fôr'fit, *v. a.* పోగొట్టుకొనుట, అమ్ముట. By drinking he *ed his character తాగడము చేత పేరుపోగొట్టుకొన్నాడు. By so doing he would * his life యిట్లా చేయడముచేత వాడి ప్రాణానికి వచ్చును. he *ed the pledge దాన్ని అవధిక్రమము చేసివేసినాడు. By his not coming in time his appointment was *ed వాడు సమయములో రానందుచేత వాడి వుద్యోగము పోయినది, వుద్యోగమును పోగొట్టుకొన్నాడు. I will * my life if this is not the case యిది నిజము కాకపోతే నా ప్రాణాన్ని యిస్తాను.

Forfeiture, fôr'fit-úre, *n. s.* పోగొట్టుకోవడము, అమ్ముకోవడము, అపరాధము, దండుగ.

Forgave, the *pret.* of Forgive మన్నించినది, క్షమించినది. See To Forgive.

Forge, forge, *n. s.* కొలిమి. a great * ముద్దకొలిమి.

To Forge, fōrge, *v. a.* (smith's work) కమ్మరపని చేసుట. he *d a new key కొత్తబీగము చేసినాడు. he *d the iron well ఆ యినుమును బాగా సాగకొట్టినాడు. (in writing) కల్పించుట, సృష్టించుట. he *d a bond తప్పు పత్రము సృష్టించినాడు. he *d my signature నాచేవ్రాలువలె తప్పుచేవ్రాలు చేసినాడు.

Forged, *adj.* చేసిన, కల్పించిన, సృష్టించిన. See To Forge.

Forger, *n. s.* తప్పుచేవ్రాలు చేసేవాడు, తప్పుదస్తావేజు పుట్టించేవాడు.

Forgery, fōrg'ĕr-y, *n. s.* తప్పుదస్తావేజు సృష్టించిన నేరము, తప్పుచేవ్రాలు.

To Forget, for-get', *v. a.* మరచుట, మరిచిపోవుట, ఉపేక్షచేసుట. I * it దాన్ని మరచిపోతాను, అది నాకు జ్ఞాపకము వుండేదిలేదు. this made him * his misery యిందుచేత వాడికి ఆ దుఃఖము మరిచిపోయినది. he *s his father and his God తండ్రిని దేవుణ్ణిన్ని వుపేక్షచేస్తాడు. he * himself very much in this business యీ పనిలో వాడు దేహమును మరచినాడు, అనగా అవ్యక్తముగా చేసినాడు. you * yourself? నీకు స్మారకములేదా, నీకేమి పొద్దు తెలియలేదా.

Forget-me-not, (a certain flower) యిది వొక పుష్పము.

Forgetful, for-get'fŭl, *adj.* మరుపుగల, జ్ఞాపకశుద్ధిలేని, వుపేక్షగావుండే. you are very * నీకు వొకటి జ్ఞాపకము వుండేది లేదు.

Forgetfully, *adv.* జ్ఞాపకములేక, ఉపేక్షగా.

Forgetfulness, for-get'fŭl-ness, *n. s.* మరుపు, ఉపేక్ష. this shews his * దీనిచేత వాడికి జ్ఞాపకశుద్ధి లేదని తెలుస్తున్నది.

To Forgive, for-give', *v. a.* మన్నించుట, క్షమించుట.

Forgiveness, *n. s.* మన్నింపు, క్షమ.

Forgiving, *adj.* క్షమించే మన్నించే. a * disposition క్షమాగుణము.

Forgot, Forgotten, for-got'tn, *adj.* మరచిన, ఉపేక్షించిన. See To Forget.

Fork, fôrk, *n. s.* ముల్లు. a * with three prongs త్రిశూలముగా వుండేముల్లు. the river here makes

a * ఆ దేరు యొక్క డ రెండు పాయలుగా చీలు తున్నది. the * of a branch పంగ (Used in hay making &c.) పంగలకర్ర.

Forked, fôrk'ed, *adj.* పంగలుగల, పాయలుగా వుండే. a * stick పంగలకర్ర, బాగో. a *branch పంగలకొమ్మ. a * post పంగలగుంజ. * lightning తీగెమెరుపు, మెరుపుతీగె.

Forky, fôrk'y, *adj.* పంగలుగల, పాయలుగావుండే.

Forlorn, for-lôrn', *adj.* దిక్కుమాలిన, నిరాధారమైన, అనాథైన, దీన. my husband died and left me * నా మొగుడు నన్ను అనాథగా విడిచిపెట్టి చచ్చి నాడు. * condition దీనదశ. a * hope ప్రాణానికి తెగించిపోయి పడే కూరులు, అనగా శత్రువులకోట గోడ పడగొట్టిన చోట ముందుమించి పోయిపడే కూరులు.

Form, fôrm, *s. s.* ఆకారము, ఆకృతి, రూపము, స్వరూపము. It was in the * of a mango అది మామిడిపండు ఆకారముగా వుండినది. this is a * among them యిది వాండ్లలో వొక మర్యాద. *s of prayer పూజా క్రమములు, పూజా పద్ధతులు. they have certain *s of prayer వాండ్లకు కొన్ని ప్రార్థనాక్రమములు కలవు, పూజాక్రమములు కలవు. Bench to sit on కూర్చుండే పొడుగాటిబల్ల. A table used by carpenters దాయి. She was kindness in the human * అది దయారసమూర్తి, అని కరుణానిధి. the hare was in her * ఆ కుందేలు దాని వునికిపట్టులో వుండినది.

To Form, fôrm, *v. a.* యేర్పరచుట ఆకారముగా యేర్పరచుట, క్రమపరచుట, చేసుట, కలగచేసుట, కల్పించుట, సృష్టించుట the opinion you *ed నీకు అయిన అభిప్రాయము. they *ed no opinion about this యిందునుగురించి వాండ్లు వొకటీ యోచించలేదు. he *ed them into different bands వాండ్లను వేరేవేరే తెగలుగా యేర్పరచి నాడు. I *ed the idea that he would do so వాడు అట్లా చేసునని అనుకొంటిని. he *ed a plan regarding this యిందునుగురించి వొకయుక్తిని కుదిర్చినాడు. they * one family వాండ్లు వొక సంసారముగా వున్నారు. వాండ్లు యేకకాండాలకము లుగా వున్నారు. this shop *s all their inheritance యీ అంగడే వాండ్లకు పిత్రార్జితమై వున్నది. these four persons *ed the council యీ నలుగురే ఆలోచనసభవారైనారు. these regiments will * a sufficient force యీ దళములు కావలసిన బలముగా అవును. this book *s a good introduction to the language ఆ భాషలో ప్రవేశము కలగడమునకు యీ పుస్తకము మంచి సహాయముగా వున్నది. that house *s a police prison ఆ యిల్లు పోలీసువారి దుఖానాగా అయి వున్నది. this village *s a part of that district యీ వూరు ఆ తాలూకాలో చేరినది. he had *ed many ties in this city యీ వూళ్లో వుండేవాండ్లతో వాడికి నానావిధసంబంధము లున్నవి. they *ed a circle వాండ్లు మండలాకారముగా వుండినారు.

To Form, fôrm, *v. n.* యేర్పడుట, రూపీకరించుట. after the Court *ed సభ కూడిన తరువాత. after the fruit *ed అది కాయగా యేర్పడ్డ తరువాత.

Formal, fôrm'al, *adj.* పరిష్కారమైన విధ్యుక్తమైన, శాసనముగల, పిచ్చిమర్యాదలుగల. you cannot disobey the * orders of government సర్కారు మెంటువారు చేసిన పరిష్కారమైన వుత్తరువుకు నీవు తిరగపడరాదు. there was no * sentence passed పరిష్కారమైన తీర్పు కాలేదు. I waited till they brought me a * message వాండ్లు నన్ను మర్యాదగా వచ్చి పిలిచేవరకు నిదానించినాను. I made him a * offer to buy the horse నేను ఆ గుర్రమును కొనుక్కుంటానని వాడితో పరిష్కారముగా చెప్పి నాను. this bond is not executed in a * manner యీ పత్రము క్రమముగా వ్రాయబడలేదు. the sentence is a * speech pronounced by the judge తీర్పు, అనగా న్యాయాధిపతి చెప్పిన విధ్యుక్తమైన మాట. a * professor కపటసన్యాసి, డాంభికుడైనవాడు. he is very * వాడు సరసి కాడు, అనగా మహారాజసము గలవాడు. * obedience is of no use బయిటి వినయము పనికిరాదు. * expressions వాగుపచారములు. though they were relations they were very * to one another వాండ్లు బంధువులు అయినప్పటికిన్ని వొకరికొకరు నాజూకుగానే పోతారు. they are guilty of the proper and * sin of schism వాండ్లు పాషండులై నారన్న దోషము వారి యందు క్రమముగానున్న పరిష్కారముగానున్న వున్నది.

Formalist, fôrm'al-ist, *s. s.* కపటసన్యాసి, ధర్మధ్వజి, లింగవృత్తి. భక్తుడివలెనే వేషమువేసుకొని వుండేవాడు.

Formality, for-mal'i-ty, *n. s.* చమువుతేమి, రాజసము, పిచ్చిమ ర్యాద. he uses great * వాడు మహా రాజసముగా వుంటాడు.

Formally, fôrm'al-ly, *adv.* పరిష్కారముగా, తీర్పుగా, విధివత్తుగా, రాజసముగా.

Formation, for-mā'shon, *n. s.* యేర్పడడము, ఆకారముగా యేర్పడడము, రూపీకరించడము, నిర్మాణము, రచనము. after the * of the fruit కాయగా యేర్పడ్డ తరువాత. before the * of the fruit కాయగా యేర్పడకముందే. rules regarding the * of verbs క్రియారూప నిష్పత్తిని గురించిన సూత్రములు. after the * of the regiment ఆ పటాలము కట్టిన తరువాత. యేర్పడ్డ తరువాత. after the * of the boil గడ్డ లేచిన తరువాత.

Formed, *adj.* రూపముగా యేర్పడ్డ, రూపీకరించిన, చేయబడ్డ, సృష్టించబడ్డ. the figure was now * యింతలో రూపు యేర్పడ్డది. It is * like a wheel అది చక్రాకృతిగా అయివుంది. Man was * of earth మనిషి మృత్తికతో చేయబడ్డాడు. a box * of gold బంగారుతో చేసిన భరిణె.

Former, fôr'mer, *adj.* మొదటి, తొలి, తొంటి, పూర్వపు, కిందటి, రెంటిలో మొదటిదైన, మొదటచెప్పిన, in the * chapter కిందటి అధ్యాయములో. In my * paper I mentioned this మునుపటిజాబులో యిందును గురించి చెప్పివున్నాను. on a * occasion మునుపు వొకసారి, పోయినసారి, పూర్వమందు. in * times పూర్వము, తొల్లి, మునుపు. the * year మునియేడు. on considering their * conduct వాండ్లమునుపటి నడతను చూడగా. *It must particularly be observed that* * is in many places translated *latter* just as *before* sometimes means *after* విశేషముగా విచారించవలసిన దేమంటే Former అనే శబ్దమునకు కొన్ని స్థలములయందు వెనకటి యనే అర్థమౌతున్నది. in the * case ఆ పక్షమందు. in the latter case యీ పక్షమందు. on the * occasion I had some profit, on the latter I lost మునుపటిసారి లాభము వచ్చినది వెనకటిసారి నష్టము వచ్చినది. ఆ సారి లాభము వచ్చినది యీ సారి నష్టము వచ్చినది. Telugu and Tamil are taught at the college; the * being used in the north, the latter in the south కాలేజిలో తెలుగు అరవము రెండు చదువుతున్నారు, అయితే అది వుత్తరాదిలో వాడుక, యిది దక్షిణాదిలో వాడుక. there were two men named Ramaya and Venkaya; the * lived at Conjeveram; the latter lived at Madras రామయ్య వెంకయ్య అని యిద్దరు కలరు, వాడు కంచికాపురస్థుడు వీడు పట్నపు కాపురస్థుడు. a * birth పూర్వజన్మము.

Formerly, fôr'mĕr-ly, *adv.* పూర్వము, మునుపు, తొలగట, కిందట.

Formidable, fôr'mi-dable, *adj.* భయంకరమైన, అఘోరమైన, దారుణమైన.

Formidableness, *n. s.* భయంకరత్వము.

Formidably, fôr'mi-dab-ly, *adv.* భయంకరముగా, అఘోరముగా, దారుణముగా.

Formless, fôrm'less, *adj.* Shapeless అరూపమైన, ఆకారవిహీనమైన. without regularity of from వికారమైన, విరూపమైన. the melted metal was poured out in a * mass కరిగిన లోహమును వొక ఆకారమని లేక ముద్దుగాపోసినాడు.

Formula, fôr'mū-la, **Formulary,** fôrm'ū-lar-y, *n. s.* నియమము, సూత్రము, వాడిక. a medical * యోగము. a * used in prayer మంత్రము.

To Fornicate, fôr'ni-cāte, *v. n.* రంకాడుట, వ్యభిచరించుట, పెండ్లికాని వాండ్లతో పోవుట.

Fornication, for-ni-cā'shon, *n. s.* రంకు, వ్యభిచారము, జారత్వము. In 1 Thes. IV. 8 వ్యభిచారము. A†. వేశ్యామార్గము. G†.

Fornicator, fôr'ni-cāt-or, *n. s.* వ్యభిచరించేవాడు, జారుడు.

To Forsake, for-sāke', *v. a.* విడిచిపెట్టుట, చెయి విడుచుట, దిగనాడుట, ఉపేక్షించుట.

Forsaken, for-sākn', *adj.* విడిచిపెట్టిన, చెయివిడిచిన, వదులుకొన్న, దిగనాడిన. a poor * wretch దిక్కుమాలిన, అనాథుడు. a * village పాడుగా వుండే వూరు.

Forsook, for-sŭk', the *pret.* of Forsake. విడిచిపెట్టినది, చెయివిడిచినది.

Forsooth, for-sûth, *adv.* indeed నరే, నుమీ, అట. అంట. యిది నిశ్చయము యెకసక్కెముగా వినుకుగా చెప్పేమాట. you are to get every thing and I * am to have nothing నరే, అంతా నీవు లంకించుకొనిపొయ్యేది, నేను పూరకపొయ్యేది. he * is to teach them వీడు వాండ్లకు చదువుచెప్పపోతాడట. that fellow is a scholar for * ! he cannot read this letter! వాడు పండితుడు నరేగాని యీ జాబు

చదువలేదు. the governor is * to obey you గవ నరు నీ ఆజ్ఞకు లోబడ్డవాడుగా.

To Forswear, for-swār', *v.n.* శపథము చేసి తప్పుట, తప్పునత్యము చేసుట, తప్పుపొట్టు పెట్టుకొనుట they forswore wine యికను సారాయి తాగేదిలేదని శప థము చేసుకొన్నారు. I * eating with him యికను వాడితోకూడా భోజనము చేసేదిలేదని శపథము చేసుకొన్నాను. they forswore themselves వాండ్లు ప్రమాణము తప్పినారు.

Forswearing, *n. s.* అప్రమాణము, అసత్యము.

Forsworn, *adj.* శపథముతప్పిన, అప్రమాణికుడైన. a * wretch అప్రమాణికుడు, తప్పు సత్యాలమారి.

Fort, fōrt, *n. s.* కోట, దుర్గము.

Fortalice, *n. s.* (small fort) గడి, చిన్నకోట.

Forte, *n. s.* ప్రవీణత. Tamil is his * అతనికి వుండే ప్రవీణత యేమంటే అరవములో.

Forte, *adv.* in music గట్టిగా, బిగ్గర, గొంతెత్తి, యెలుగెత్తి.

Forth, fōrth, *adv.* బయటికి, అవతలికి, యివతలికి. he came * బయటికి వచ్చినాడు. from this day * I will not do so నేడు మొదలుకొని అట్లా చేయను. the blood came * నెత్తురు బయలువెడలి నది. they put * this story యీ కథను కట్టి విడిచి నారు. the government put * a proclamation గవర్నమెంటువారు ప్రసిద్ధ పత్రికను ప్రకటన చేసి నారు. the vessel put * to sea ఆ వాడ ఓడ సముద్రమునకు పోయినది. * to the battle యుద్ధా నికి బయలుదేరు. to shew * తెలియచేసుట. when he went the town * పట్నము విడిచిపోగానే. the chairs, tables and so * కురిచీలు, బల్లలు మొద లైనవి. leaves and so * ఆకులలము. She brought the child * అది బిడ్డ కన్నది, ఆ బిడ్డను బయ టికి తీసుకొని వచ్చినది. the child was brought * ఆ బిడ్డ పుట్టినది. ఆ బిడ్డ బయటికి తీసుకరాబడ్డది.

Forthcoming, fōrth-cum'ing, *adj.* సిద్ధముగా వుండే. the money was not * at the promised time ఆ రూకలు గడువుప్రకారము చేరలేదు. you must have the prisoner * ఆ ఖైదిని నీవు హాజరుగా వుంచవలసినది. the * book యిప్పుడు పుట్టబోయ్యే పుస్తకము. do not fear, the money will be * ఆ రూకలు వచ్చును భయపడక. these accounts are * యీ లెక్కలు వున్నవి. these accounts are not * యీలెక్కలు లేవు.

Forthwith, fōrth-with', *adv.* తక్షణము, వెంటనే, తోడుతోనే. you must go * నీవు యీ క్షణము పోవలసినది.

Fortieth, fôr'ti-eth, *adj.* నలుభైయో.

Fortifiable, *adj.* బలముచేయతగ్గ, దృఢపరచతగ్గ, కోటకట్టతగ్గ.

Fortification, for-ti-fi-cā'shon, *n.s.* కోట, దుర్గము, గడి, ప్రాకారము, బురుజులు మొదలైనవి. the art of * కోటలు మొదలైనవి కట్టే శాస్త్రము.

To Fortify, fôr'ti-fȳ, *v. a.* బలపరచుట, దృఢపర చుట, కోటకట్టుట, కోటకట్టి బలముచేసుట. he *ied the city ఆ పట్నాన్ని బలము చేసినాడు, అనగా చుట్టూ గోడగాని అగడ్తగాని వేసి, దాన్ని బలము చేసినాడని భావము. he *ied his heart with wine సారాయి తాగి మనసును ధైర్యపరచుకొన్నాడు. he *ied himself with the hope of success అది అనుకూలమౌనని ధైర్యముగా వుండినాడు. Madras is a *ied town చెన్నపట్టణమునకు చుట్టూ ప్రహారి గోడ వున్నది.

Fortilage, *n. s.* గడి, చిన్నకోట.

Fortitude, fôr'ti-tūde, *n. s.* ధైర్యము, సహిష్ణుత.

Fortnight, fôrt'nȳt, *n. s.* పక్షందినములు, పధ్నా లుగు దినములు, రెండు వారము రోజులు. the bright * or crescent moon శుక్లపక్షము. the dark * or wane కృష్ణపక్షము.

Fortress, fôr'tress, *n. s* కోట, దుర్గము, గడి.

Fortuitous, for-tū'i-tus, *adj* అకస్మాత్తైన, అకస్మిక మైన, పాటుగాన. Atheists talk of * occurrences దైవసంకల్పము లేక సమస్తమున్ను తనకుతానే సంభవించినట్టు అనేవాండ్లు నాస్తికులు. by the * concourse of atoms రేణువులు వాటికి అవే వొక టితో వొకటి కలుసుటచేత.

Fortuitously, *adv.* దైవంతటనే, తనకుతానే, అకస్మా త్తుగా, అప్రయత్నముగా, అవశాత్తుగా, ఘుణాక్ష రన్యాయముగా. It is partly evaporated into air, and partly diluted into water and * shared between all the elements (Rogers in Johnson) అదికొంత గాలిలో కలిసిపోయినది. కొంత నీళ్ళలో కలిసిపోయినది, సమస్త భూతములలోనున్ను తనంత టనే విభాగమైపోయినది.

Fortunate, fôr'tū-nāte, *adj.* అదృష్టముగల, శుభ మైన, శోభనమైన. he is in * circumstances అతడు భాగ్యవంతుడుగా వున్నాడు. he is a * man

అతను అదృష్టవంతుడు. it is * that I knew this దైవాధీనము యిది నాకు తెలిసినది. a * hour మంచి వేళ, సుముహూర్తము. a * day శుభదినము. a * sign సుశకునము.

Fortunately, fôr'tù-nàte-ly, *adv.* అదృష్టముగా దైవాధీనముగా. * he had the money ready దైవాధీనముగా వానిదగ్గెర రూకలు సిద్ధముగా వుండినవి. very * his father arrived at the moment దైవాధీనముగా ఆ సమయానికి వాడి తండ్రి వచ్చి చేరినాడు. but here the proper word is "providentially."

Fortune, fôr'tùne, *n s.* అదృష్టము, దశ, భాగ్యము. wealth or property ధనము, ఆస్తి. or inheritance తండ్రి ఆస్తిలో దొరికే భాగము. as a goddess లక్ష్మి, ఐశ్వర్యము, శ్రీయున్ను. by my good * నా అదృష్టమువల్ల. by my ill * నాదురదృష్టమువల్ల. through my bad * నా దౌర్భాగ్యము చేత. to tell *s యెరుకచెప్పుట, సాముద్రికము చెప్పుట.

Fortunehunter, fôr'tùne-hunt-ĕr, *n. s.* తాను భాగ్యవంతుడు కావడమునకై ధనవంతురాలను పెండ్లాడవలెనని పాకులాడేవాడు.

Fortuneteller, fôr'tùne-tel-lĕr, *n s.* సోది చెప్పేటిది, ... చెప్పేటిది, యెరుక చెప్పేటిది అరూఢము చెప్పేవాడు.

Fortune-telling, *n. s* సోది. ... యెరుక, అరూఢము.

Forty, fôr'ty, *adj* నలుభై. * days మండలం దినములు.

Forum, fō'rum, *n. s* అంగడివీధి, బజారు, న్యాయస్థలము, రచ్చపట్టు.

Forward, fôr'wărd, **Forwards,** *adv* ముందుకు, ముందరికి, యెదుటికి. he brought me * అతను నన్ను ముందుకు తెచ్చినాడు. from that day * నాటి మొదలు. to come * ముందుకువచ్చుట, చక్కబడుట బాగుపడుట. he came * యివతలికి వచ్చినాడు. ముందరికి వచ్చినాడు. one man came * to assist me నాకు సహాయము చేయడానకు వొకడు ముందు వచ్చాడు. he at last came * to do this దీన్ని చేయడానకు తుదకు వాడు ముందువచ్చాడు, బయిలుదేరినాడు. (in arithmetic) carry the amount * ఆ మొత్తమును యెత్తి అవతల వేసుకో.

Forward, fôr'wărd, *adj*, or impertinent తలబిరుసైన, పెడసరమైన, గడుసైన. I should not be * to believe this నేను ముందుమించి దీన్ని నమ్మను, నేను దాన్ని కొంచెములో నమ్మను. he is very * వాడు గడుసుమనిషి, పెడసరపుమనిషి. he was * to afford them relief వాండ్లను రక్షించడానకు వాడు అగ్రాయించలేదు.

To Forward, fôr'wărd, *v. a* to send రవానా చేసుట పంపుట. or to promote సహాయముచేసుట, రక్షించుట.

Forwardly, *adv.* గడుసుగా, పెడసరముగా.

Forwardness, fôr'wărd-ness, *n. s.* Eagerness, ardour, readiness ఉత్సాహము, ఆతురము, దురుసు, సాహసము. assurance or impudence గడుసుతనము, మోటుతనము. from the * of the season we cannot see it will be very hot వచ్చే నెలలో పూచేటట్టు యిప్పుడే పూచినది గనక యెండ మహా వడిగా వుండబొయ్యేటట్టు తోస్తున్నది. the work was in a state of * ఆ పని బాగా జరుగుతున్నది. the crops are in a state of * ఆపంట ఫలోన్ముఖమై వున్నది. he showed no * to assist them వాండ్లకు సహాయము చేయడానకు వాడు వుద్యుక్తుడు కాలేదు. from the * of this child వీడు తొందరగల పిల్లకాయ గనక.

Fosse, fosse, *n. s.* అగడ్త, కందకము, పరిఘ.

Fossil, fos'sil, *n. s.* వొకతరహా రాయి గనికాడి ధాతువులు మొదలైనవి. సాలిగ్రామము, బలపము, స్లేటురాయి మొదలైనవి. * salt రాతిఉప్పు. *coal రాతిబొగ్గు, అనగా భూమిలో తవ్వి యెత్తిన బొగ్గు.

To Foster, fos'tĕr, *n. s.* పెంచుట, సాకుట, పోషించుట, కాపాడుట, అదరించుట. he *s ill-will against them వాండ్లమీద చలముపట్టి వున్నాడు. why do you * bad dispositions in the child ఆబిడ్డకు వుండేదుర్గుణాన్ని యెందుకుఅభివృద్ధిచేస్తావు? A * -father దాదిమగుడు, పెంపుడు తండ్రి. *mother దాది, పెంపుడుతల్లి. he is my *-brother వాడు నేను వొకచన్ను తాగి కూడా పెరిగినవాండ్లము. * -child పెంపుడుబిడ్డ. Sita was the *-child of Janaka సీత జనకుడి పెంపుడు కూతురు.

Fosterage, fos'tĕr-àge, *n. s* పెంచడము, పోషణము, రక్షణము.

Fostering, *adj* పెంచే, పోషించే, రక్షించే. in his * care అతని సంరక్షణలో. అతనిపరిపాలనలో.

Fought, fôt, the *pret.* and *part.* of Fight. జగడము

చేసినది, జగడముచేసిన.

Foul, foŭl, *adj.* మయిలైన, మలినమైన, మాసిన, మురికైన, రోతైన. అసహ్యమైన, చెడ్డ, క్రూరమైన. * water బురదనీళ్లు. మురికినీళ్ళు. a * speaker or a * mouthed fellow బండబూతులు మాట్లాడేవాడు. the crow is a * feeder కాకి కన్న కశ్మలమును తినేటిది. they took awav the*plates ఆ యెంగిలి పింగాండ్లను యెత్తివేసినారు. a * thief చెడ్డదొంగ. * play మోసము. తుంటపని. పాపము. * act పాపము. దుష్టపని. a * well కశ్మలముగా వుండేబావి. a * road అడుసుబురదగా వుండేదారి, లత్తాడుగా వుండేబాట. he has a * stomach వాడికి అజీర్ణముగా వున్నది, మందముగా వున్నది. a * wind యెదురుగాలి. a * copy దిద్దుగా వుండే నకలు. * language తిట్లు, బూతులు. * weather మబ్బు, మందారము. గాలివానగా వుండే కాలము. by fair means or * నయానభయాన. he died by * means దుర్మరణముగా చచ్చినాడు. అనగా ఖూని, కూన్యము, విషము మొదలైన క్రౄతిమము వల్ల చచ్చినాడని భావము. If your brother hears of this he will fall * of you దీన్ని మీయన్న వింటే నీ మీద మండిపడును. the boat fell * of the ship ఆ పడవ వాడమీద కొట్టుకొన్నది. My carriage fell or came * of his నా బండి అతనిబండిమీద కొట్టుకొన్నది. the rope is *; or, has got * ఆ దారము తగులుకొన్నది. చిక్కుకొన్నది. the * disease సుఖసంకటము.

To Foul, foŭl, *v. a.* మయిలచేసుట, మాపిచేసుట, మురికిచేసుట. రోతచేసుట.

Foully, foŭl'ly, *adv.* కుత్సితముగా, అన్యాయముగా, దుర్మార్గముగా, క్షుద్రతనముగా

Foulness, foŭl'ness, *n. s.* మురికి. రోత, కశ్మలము.

Foulspoken, *adj.* బూతులమారియైన, బండబూతుగా మాట్లాడే.

Found, foŭnd, the *pret.* and *participle passive* of Find చిక్కినది. దొరికిన.

To Found, foŭnd, *v. a.* కలగచేసుట, నిర్మించుట. యేర్పాటుచేసుట, స్థాపించుట, కట్టుట, అస్తిభారము వేసుట. he *ed his house upon the rock బండమీద యింటిని కట్టినాడు. the governor *ed the college గవనరు కాలీజును యేర్పరచినాడు. he *s his claim upon the regulation వాడి వ్యాజ్యమునకు చట్టమే ఆధారము. he *ed the image in brass ఆ విగ్రహమును పిత్తళితో పోసినాడు.

Foundation, foŭn-dā'shon, *n. s.* అస్తిభారము, ఆధారము, ఆస్పదము. మూలము, ఆకరము. the house was razed from its * ఆ యిల్లు సమూలము నాశనమైనది, ఆ యింటిని అస్తిభారముతో పెళ్ళగించివేసినారు. from the very * కలిగినదిమొదలుకొని. the school is a royal * యిది రాజు యేర్పరచిన పల్లెకూటము. without * నిరాధారముగా.

Founded, *adj.* ఆధారముగల. ఆస్పదముగల. the family was * by him ఆ కుటుంబమునకు అతడు మూలపురుషుడు. this claim is * upon custom యీ వ్యాజ్యమునకు వాడుకే ఆధారము.

Founder, foŭnd'ĕr, *n. s.* కలగచేసినవాడు. యేర్పరచినవాడు. కట్టినవాడు. a metal * పోతపనివాడు. he was the * of the family ఆ కుటుంబమునకు అతను మూలపురుషుడు, అతనివంశము. Sankara Chari is the * of a particular creed శంకరాచార్యులే మతోద్ధారకులు

To Founder, foŭnd'ĕr, *v. n.* మునిగిపోవుట. the ship *ed సముద్రములో వాడ మునిగిపోయినది.

Foundered, *adj.* చెడిపోయిన. పనికిమాలిపోయిన, జబ్బైపోయిన. యిది గుర్రముయొక్క గొరిశను గురించిన మాట.

Foundery, foŭnd'ĕr-y, *n. s.* a casting house పోతపోసేస్థలము. అనగా యినుము. విత్తళి, రాగి పోతపోసేస్థలము

Foundling, foŭnd'ling, *n. s.* వీధిలో చిక్కిన శిశువు, దిక్కుమాలినబిడ్డ.

Foundress, *n. s.* కలగచేసిన ఆమె. నిర్మించినఆమె, కట్టినఆమె, యేర్పరచినఆమె.

Fount, foŭnt, **Fountain,** foŭn'tin, *n. s.* ఊట చెలము. బుగ్గ, దొన, కారాంజి, నదియొక్కపుట్టుస్థానము. artificial * జలయంత్రము. this town is a * of learning యీ వూరువిద్యకు పుట్టిల్లు. సరస్వతీ పీఠము. Origin మూలము. ఆదికారణము. ఆకరము. this was the * of his information అతనికి తెలిసినందుకు యిదే ఆధారము. the * head ఆదిమస్థానము. పుట్టినస్థానము. నదీమూలము. I went to the * head for information పుట్టినచోట పోయి తెలుసుకొన్నాను. I went to the * head for information regarding the marriage ఆ వివాహమును గురించి వాండ్లనే అడిగినాను, అనగా ఆ పెండ్లి చేసుకొన్న వాండ్లనే పోయి అడిగినాను.

Four, fōr, *adj.* నాలుగు, నలుగురు. the child went on all *s ఆ బిడ్డ దోగాడినది. the man went on all *s దోగాడిపోయినాడు. all *s, (a game at cards) వొక తరహా శాట్లాట, వొకతరహా మరి కాకితాల ఆట.

Fourfold, fōr'fōld, *adj.* నాలుగింతలు.

Fourfooted, fōr'fŭt-ed, *adj.* చతుష్పాత్తైన, నాలుగు కాళ్ళుగల.

Fourhundred, *adj.* నన్నూరు.

Fourscore, fōr'scōre, *adj.* ఎనభై.

Foursquare, fōr'squāre, *adj.* చచ్చౌకమైన నల్చదరమైన.

Fourteen, fōr'tēn, *adj.* పధ్నాలుగు, చతుర్దశ.

Fourteenth, fōr'tēnth, *adj.* పధ్నాలుగో, చతుర్దశమైన. the * day of the bright fortnight శుక్ల చతుర్దశి. the * day of the dark fortnight or wane కృష్ణచతుర్దశి. on the పధ్నాలుగో తిథి.

Fourth, fōrth, *adj.* నాలుగో. one * or quarter పాదము, పాతిక, నాలుగులో వొక భాగము. this stick is three * as long as that యీ కర్ర ఆ కర్రకు ముక్కాలువాసి వున్నది. on the * నాలుగో తిథి.

Fourthly, fōrth'ly, *adj.* నాలుగోదిగా, నాలుగోది.

Fourwheeled, *adj.* నాలుగుచక్రములుగల.

Foutra, *n. s.* (Johnson) యిది వొక దోసకపిట్ట.

Fowl, fowl, *n. s.* పక్షి. domestic *s కోడిపక్షులు, పెంపుడుపక్షులు. wild * అడవికోడి. water * నీరు కోడి. Fish, flesh and * చేపమాంసము పశు మాంసము, పక్షిమాంసము.

To Fowl, fowl, *v. n.* పక్షులను చంపుట, పక్షుల వేటాడుట.

Fowler, fowl'ĕr, *n. s.* పక్షులు పట్టేవాడు, తెంచువాడు, వేటాడేవాడు, బోయవాడు. షికారిజాతివాడు. Vulgarly called a Shikaree.

Fowing, *n. s.* పక్షులవేట, పక్షులను పట్టడము.

Fowlingpiece, fowl'ing-pēce, *n. s.* వేటతుపాకి, పక్షులను కాల్చే తుపాకి. సన్నతుపాకి.

Fox, fox, *n. s.* గుంటనక్క, కొంకనక్క. the grey * or vixen పరదు. a rogue నక్కజిత్తులమారి. the flying * or great bat ఋషిపిట్ట యనే పెద్ద గబ్బిలము, చెట్టుగబ్బిలము, చీకురాయి.

Foxchase, fox'chāse, *n. s.* నక్కవేట.

Foxglove, *n. s.* పెద్దవిషము గల వొకపుష్పము. గన్నేరు వేళ్ళవంటి విషము గలది.

Foxhound, *n. s.* పెద్దవేటకుక్క.

Foxhunter, for'hunt-ĕr, *n. s.* వేటే గతిగా వుండేవాడు, యిది బహుశా పాళెగాండ్లకు చెల్లుతున్నది.

Foxtrap, fox'trap', *n. s.* నక్కలను పట్టేబోను.

Fracas, fra-câ', *n. s.* (a french word) uproar, tumult అల్లరి, సందడి, జగడము.

Fraction, frac'shon, *n. s.* భాగము, అంశము, చిల్లర. anams and Cash are *s of a Pagoda వరహాకు చిల్లర. రూకలు, డబ్బు. Annas and Pice are *s of a Rupee రూపాయకు చిల్లర, అణాలు, పైసాలు. the denominator of a * హారము. the numerator of a అంశ. that boy is learning *s వాడు పాతికలు వీసాలు నేర్చుకొంటున్నాడు. he does not owe me a * వాడు నాకు వొకగవ్వైనా బాకీ లేదు. decimal * దశాంశము.

Fractional, frac'shon-al, *adj.* భాగములనుగురించిన, అంశములనుగురించిన, చిల్లరనుగురించిన, సూక్ష్మమైన. a * part పాతిక, వీసము. కాణిమొదలైనవి.

Fractious, *adj.* చిటచిటలాడే, చిరచిరలాడే, మండిపడే.

Fractiously, *adv.* చిటచిటలాడుతూ, చిరచిరలాడుతూ, మండిపడి, కోపముగా.

Fractiousness, *n. s.* కోపిష్ఠతనము, చిటచిట, చిరచిర, మంట, కోపము.

Fracture, frac'túre, *n. s.* పగులు, బీటిక, చీలిక, సందు. there was a * in the wall ఆ గోడలో వొక బీటిక వుండెను. a * of the scull కపాలము పగిలి బద్దగా వుండేస్థలము.

To Fracture, frac'túre, *v. a.* విరగగొట్టుట, పగల గొట్టుట. he *d his scull వాడితల విచ్చినది, పగిలినది.

Fragile, fraġ'ile, *n. s.* Brittle పెళుసైన, పెళుసైన, సున్నితమైన, బలహీనమైన, దుర్బలమైన, బలహీనమైన.

Fragility, fra-ġil'i-ty, *n. s.* Brittleness పెళుసు, పెళుసుతనము, సున్నితము, సూక్ష్మము, బత్తు, దుర్బలము.

Fragment, frag'ment, *n. s.* ఖండము, తునక, బద్ద, వక్కు, ముక్క. It went to *s వక్కుముక్కలైపోయినది. the *s of diamonds రవపొళ్లు, రవతునకలు. poetical *s చాటుపద్యములు, చిల్లరకావ్యములు. a book which is in *s శిథిలముగా వుండే గ్రంథము. the *s of the Rigvēda ఋగ్వేదఖండములు.

Fragrance, frā'grance, **Fragrancy**, frā'granc-y,

n. s. పరిమళము, వాసన.

Fragrant, frā'grant, *adj.* పరిమళమైన, వాసనగల. * powder గంధపొడి. * paste used in bathing నలుగుపిండి, సున్నిపిండి.

Fragrantly, *adv.* వాసనగా, పరిమళముగా. it smells * ఘుమఘుమ అని వాసన కొట్టుతున్నది.

Frail, frāl, *adj.* కంపుపదునుగా వుండే, పెళుసైన, సున్నితమైన, దార్ఢ్యములేని. నశ్వరమైన, త్వరగా నశించే, అస్థిరమైన, చంచలమైన, చపలమైన. Bel-metal is * కంచుపెళుసు. his health is * వాడి వొళ్లు బ్రాసుతూనిగా వున్నది. the * fair జార స్త్రీలు. a * one వ్యభిచారిణి. he thought her virtuous but she proved * దాన్ని పతివ్రత యను కొన్నాడు అయితే అది చపలచిత్తురాలై పోయినది.

Frail, frāl, *n. s.* a basket made of rushes వొక తరహా గంప, బుట్ట.

Frailty, frāl'ty, *n. s.* తప్పు, దోషము, హీనత, దౌర్బల్యము, అకుఠంఉనశీలత, అస్థిరత, చపలత, female * స్త్రీచపలత్వము. Vanity is a female * స్త్రీలకు వుండే దోషము అహంకారము.

To Frame, frāme, *v. a.* to form యేర్పరచుట, కుదుర్చుట, సృష్టించుట కల్పించుట, చేయుట.

Frame, frāme, *n. s.* of a picture &c. చట్టము. the * of a door ద్వారబంధము. a * of vines &c. పందిరి. a weaver's * అచ్చుబల్ల. when he was in this * of mind యీ భావము వాడిమనస్సులో వుండినప్పుడు. the * of government was shaken by this war యీ యుద్ధముచేత ఆ దొరతనము యొక్క కట్టు తప్పినది, క్రమము తప్పినది. రీతి తప్పినది. the mortal * దేహము. the * of the body ఆకారము, రూపము.

Framed, *adj.* యేర్పడ్డ యేర్పరచిన, కుదిరించిన, సృష్టించిన, కల్పించిన, చేసిన.

Framer, *n. s.* యేర్పరచేవాడు, సృష్టించేవాడు, కల్పించేవాడు, చేసేవాడు. the * of this law యీ శాస్త్రమును కలగచేసినవాడు.

Framework, *n. s.* అల్లికపని, తడక.

Franc, *n. s.* యిది ఫ్రెంచిదేశములో చెల్లే వొక నాణ్యము. దీనికి మూర్చు అయిదారు అణాలు. £1000 is 25000 *s.

Franchise, fran'chise, *n. s.* స్వతంత్రము, అనగా పార్లమెంటుకు మెంబరును పంపించే అధికారము, విమోచనము. they have gained the * వాండ్లకు స్వతంత్రము వచ్చినది.

To Franchise, fran'chise, *v. a.* స్వతంత్రమును యిచ్చుట. విమోచనము చేసుట.

Francolin, partridge, *n. s.* or Florikin నేలనెమలి పిట్ట.

Frangible, fran'gi-ble, *adj.* పగిలే, పగలకొట్ట కూడిన.

Frank, frangk, *adj* ఔదార్యముగల ధారాళముగల, సరళమైన, నిష్కపటమైన.

Frank, frangk, *n. s* తపాలుకూలీలుమాఫు అని జాబు మీదచేసే చేవ్రాలు.

To Frank, frangk, *v. a.* తపాలుకూలీలు మాఫు అని జాబుమీద చేవ్రాలుచేసుట.

Frankincense, frangk'in-cense, *n. s.* సాంబ్రాణి, గుగ్గిలము. In Matt. II. 11 కుందురు. A† ధూపద్రవ్యము. G†. ధూపము. K†.

Franklin, *n. s.* a country gentleman మన్నెపుదొర, నాటువాడు.

Frankly, frangk'ly, *adv* ధారాళముగా, స్పష్టముగా, నిష్కపటముగా.

Frankness, frank'ness, *n. s.* ధారాళము, నిష్కపటము సరళత, స్పష్టత, సద్భావత్వము.

Frantic, fran'tic, *adj.* మయిమరచిన, వొళ్లుతెలియని, వెర్రి. he was * with rage వాడికి వొళ్లు యెరగని కోపము వచ్చినది. she was * with grief వ్యసనముచేత దానికి వొకటీ తోచలేదు.

Franticly, *adv* వెర్రిగా వొళ్ళుతెలియక, మయిమరచి.

Fraternal, fra-ter'nal, *adj.* భ్రాతృసంబంధమైన. * love అన్నదమ్ములకు వుండవలసిన విశ్వాసము.

Fraternally, *adv.* అన్నదమ్ములకు వుండవలసిన విశ్వాసముగువట్టి.

Fraternity, fra-ter'ni-ty, *n. s.* or brotherhood సభ, సమయము, సమాజము, కూటము, తెగ. a * of monks సన్యాసుల సమాజము, సన్యాసులసభ. a * of thieves దొంగలతెగ. Physicians consider galen the father of their * కులగురువు.

Fraternization, *n. s.* చేర్చుకోవడము, ఐకమత్యము.

To Fraternize, *v. n.* అన్నదమ్ముల రీతిగా వుండుట, ఐక్యమత్యముగా వుండుట.

Fratricide, frat'ri-cide, *n. s.* సహోదరహత్య. భ్రాతృహత్య. తమ్ముణ్ని చంపినవాడు

Fraud, frâd, *n. s.* కపటము, కృత్రిమము, పితలాటకము, మాయ, మోసము, వంచన.

Fraudful, *adj.* కృత్రిమమైన, మోసమైన, వంచనైన.

Fraudfully, *adv.* కృత్రిమముగా, మోసముగా, వంచనగా.

Fraudulent, frâd'û-lent, *adj.* కృత్రిమమైన, మోసమైన, వంచనైన. a * person మోసగాడు. with * intent దురాలోచనపట్టి.

Fraudulently, frâd'û-lent-ly, *adv.* కపటముగా, కృత్రిమముగా, మోసముగా, వంచనగా.

Fraught, frât, *particip. pass.* of Freight నిండిన, పరిపూర్ణమైన. మయమైన. this is * with evil యిందుచేత అయాసము వచ్చును fear * భయభరితమైన, భయంకరమైన. with tear * eyes అశ్రుభరితనేత్రములు.

Fray, frā, *n. s.* అల్లరి, కలహ, కొట్లాట, జగడము.

To Fray, frā, *v. a.* అదర్గొట్టుట. to * away birds తరమగొట్టుట, వెళ్ళగొట్టుట.

Frayed, *adj.* (worn away) అరిగిపోయిన. (as birds) భయపెట్టిన, భయపడ్డ, వెళ్ళగొట్టిన.

Freak, frēk, *n. s.* చమత్కారము, చేష్ట, పట్టిబులుపు, వికారమైనపని. the * sof fancy మనస్సుకు తోచిన చేష్టలు, వింతలు.

Freakish, frēk'ish, *adj.* కునిష్ఠిఅయిన, చమత్కారమైన, వింతైన

Freckle, freckle, *n. s.* మచ్చ.

Freckled, freck'ld, *adj.* ముఖమందు మచ్చలు గల.

Free, frēe, *adj.* విడిగావుండే, విడుదలైవుండే, ముక్తమైన, విముక్తమైన, స్వేచ్ఛగావుండే, స్వతంత్రముగా వుండే, ధారాళమైన. the bird was * but did not fly away ఆ పక్షి విడిగా వుండినప్పటికిన్ని పరుగెత్తిపోలేదు. he gave it them as * gift ధర్మముగా యిచ్చినాడు. they left him go * వాణ్ని యథేచ్ఛగా విడిచిపెట్టినారు. you are now * you may do as you like యిప్పుడు నీకు నిర్బంధము లేదు నీ మనస్సుకు వచ్చినట్టుచేయ వచ్చును. he gave them a * discharge వాండ్లను యథేచ్ఛగా విడిచిపెట్టినాడు. * trade పన్ను లేని వర్తకము. he got the rope * ఆ తాటిని విడిపించుకొన్నాడు. he is now a * agent వాడు యిప్పుడు స్వతంత్రుడు. some of the grain was spoiled, the rest was * ధాన్యము కొంచెము చెడిపోయినది, తరమ బాగా వుండినది. at * cost పూరికె, తేరకు, పుణ్యానికి, ధర్మానికి. I think his way of talking is very * వాడు నోటికివచ్చినట్టంతా మాట్లాడుతాడు. this is a close translation, the other is a * translation యిది శబ్దశః చేసిన భాషాంతరము, అది భావమును పట్టి చేసిన భాషాంతరము. you should not be so * or you should not take liberties నీకు అంత స్వతంత్రము కారాదు, నీకు అంత అమర్యాద కారాదు. God did it of his * grace దేవుడు నిరుపాధికకృపచేత దాన్ని చేసినాడు. I am not * to go to-day యీ వేళ నేను పొయ్యేటందుకు వల్లకాదు. * from debt ఋణముక్తుడైన. * from suspicion నిందలేని. this room is * from smoke యీ యింట్లో పొగ లేదు. * from fault or crime or blame నిరపరాధియైన, నిర్దోషియైన, దోషరహితమైన. * from stain నిష్కళంకమైన. this is * from objection దీనికి వొక ఆక్షేపము లేదు, యిది నిరాక్షేపమైనది. this account is not * from doubt యీ లెక్క అనుమానాస్పదముగా వున్నది. he is * from fever వాడికి యిప్పుడు జ్వరము లేదు. a soil * from gravel మొరపరాళ్ళు లేని నేల. he made too * with cold water మనసువచ్చినట్టు చల్లనీళ్ళు తాగినాడు. he obtained it * or gratis అది వాడికి పూరకవచ్చినది, పుణ్యానికి వచ్చినది, తేరకు వచ్చినది. he got the house * of rent వాడికి బాడిగె లేకుండా యిల్లు చిక్కినది. land enjoyed * మాన్యము, ముఖాసా. he is a * liver వాడికి వొక నీతినిలకడ లేదు, వాడు కాముకుడు. the streets are as * for me as for you వీధులు అందరికి పొత్తు. the garden is * to you ఆ తోటలోకి పోవడానకు నీకు అభ్యంతరము లేదు. If you make * with the money you will suffer for it ఆ రూకల జోలికి పోతివా నీవుపడే పాటు చూడు. I made * to borrow your horse నేను స్వతంత్రించి తమ గుర్రాన్ని తీసుకొన్నాను. I made * or took liberty to say this నేను స్వతంత్రపడి దీన్ని చెప్పుతాను. Free and bond (In Rev. XIII. 16.) ముక్తోవా బద్ధోవా A†. స్వాధీనర్, అడిమైగళ్. G†. స్వతంత్రులున్ను, దాసులున్ను P†. See the next words.

To Free, frēe, *v. a.* విడుదల చేసుట, విడిపించుట, విమోచనముచేసుట, వదిలించుట, నివర్తిచేసుట, నివారణముచేసుట. he *d them from prison వాండ్లను చెరలోనుంచి విడిపించెను. he *d them from difficulties వాండ్లకొందరకు నివారణము చేసినాడు. he *d the press కావలసినదాన్ని అమ్మ

వేసుకొమ్మని స్వతంత్రము యిచ్చినాడు.

Free-agency, *n. s.* స్వతంత్రము.

Free-agent, *n. s.* స్వతంత్రుడు.

Freebooter, frē'bût-ĕr, *n. s.* కొల్లబెట్టేవాడు, పెండారివాడు, దారికొట్టి దోచేవాడు.

Freebooting, *n. s.* కొల్ల, దోపిడి, పెండారిదోపిడి.

Freeborn, frē'bōrn, *adj.* అదాసజనిత పుట్టుస్వతంత్రముగల. Dz. says జన్మావధి. అనాధీన. స్వతంత్ర. అదాసనంతాన.

Freed, *adj.* విడుదలైన, విముక్తుడైన, విడిచిపెట్టిన.

Freedman, frēd'man, *n. s.* దాసత్వములో నుంచి విడుదలైనవాడు, యిది ప్రాచీనరోమా వాండ్లలో వుండిన వొక వాడిక. రూకలు వేసికొన్న దానుణ్ని దయవచ్చి దాసత్వవిమోచనము చేసి వొక పుదోగ్యమిచ్చి స్వతంత్రుణ్నిగా చేయబడ్డవాడు.

Freedom, frēe'dom, *n. s.* స్వతంత్రము, విముక్తి, విమోచనము, నివారణము, నిరాటంకము. his hand writing has great * వాడు మహా అవలీలగా వ్రాస్తాడు. pardon my * అపరాధము, క్షమించవలెను. he gained his * వాడు స్వతంత్రుడైనాడు. వాడికి విడుదలైనది. he struggled to gain his * తిప్పించుకోవడమునకు పాటుబడ్డాడు. they take *s with him వాడియందు అమర్యాదలను జరిగిస్తారు. * of speech వాగ్ధాటి, నోరుదుడుకు. * of manners అమర్యాద. they granted him the * of the town ఆ గ్రామస్థుల పేర్లపట్టిలో యితని పేరు దాఖలుచేసి గొప్పపరచినారు.

Freehearted, frēe-hârt'ed, *adj.* సరళమైన, ధారాళమైన, ఉదారమైన, నిష్కపటియైన.

Freehold, frēe'hold, *n. s.* స్వతంత్రుడై అనుభవించే భూమి, పన్నులేనిభూమి, మాన్యము.

Freeholder, frēe'hōld-ĕr, *n.s.* స్వతంత్రుడై భూమిని అనుభవించేవాడు, పన్నులేక భూమిని అనుభవించేవాడు.

Free-liver, *n. s.* స్వేచ్ఛగా తిరిగేవాడు. తలకొట్లమారి, తాగుబోతు, తిండిబోతు.

Freely, frēe'ly, *adv.* స్వేచ్ఛగా, స్వతంత్రముగా, నిరాటంకముగా, ధారాళముగా, ఊరకు. * ye have received, * give ఊరకు చిక్కినదాన్ని ఊరకు యివ్వండి. In Matt. X. 9. వినామూల్యం A†.

Freeman, frēe'man, *n. s.* స్వతంత్రుడు, దాసత్వము లేనివాడు, అదాసుడు, వొక పట్టణములో నివాసముగా వుండి వొకవిశేషఅధికారమును అనుభవించేవాడు. వొకతరహా మిరాసిదారుడు.

Freemartin, *n. s.* మొగదికాక ఆడదికాక వుండే వొక తరహా పశువు.

Freemason, *n. s.* వొకమతస్థుడు.

Freemasonary, *n. s.* వొకమతము.

Freeminded, frē-mīnd'ed, *adj.* నిష్కపటమైన, కుత్సితములేని, కృత్రిమము లేని.

Freeness, frēe'ness, *n. s.* స్వతంత్రము, నిర్బంధము లేమి. see Free, and Freely.

Free-quarters, *n.s.* బస విడిదిస్థలము, బాడిగె లేని స్థలము. they lived at * in my house నాయింట్లో బలవంతముగా వచ్చి కూర్చుండి ఊరకు తిని పోయినారు.

Free-school, *n. s.* ధర్మపల్లెకూటము.

Free-spoken, frēe'spōkn, *adj.* కొంకులేని మాట్లాడే, బెంకులేక మాట్లాడే. Vemana is a very * poet వేమన వంటి అడ్డములేదు.

Freestone, frēe'stōne, *n. s.* వొకతరహా నాపరాయి, దీనితో గుళ్ళు, గుడులు కట్టుతారు.

Freethinker, frēe'think-ĕr, *n.s.* నాస్తికుడు, వేదవిరోధి, శాస్త్రవిరుద్ధ మతముల మత మెల్లా మన మనేవాడు. అయితే పాపము అనే అర్థము వనికిరాదు. the *s according to the Hindus are named in the following verse నాస్తిక, మ్లేచ్ఛ, పాషండ, జైన, ప్రాకృత దుర్మతు.

Freethinking, *n. s.* నాస్తికమనము శాస్త్రవిరుద్ధమనము, తనకు తోచిందే న్యాయమనేమనము, దేవుడనే భయము లేమి.

Freewill, frē-will', *n. s.* స్వేచ్ఛ, స్వచ్ఛందవృత్తి. I am obliged to sell it; I have no * in the business నాకు మనసు లేదు అమ్మవలసివచ్చినది. this was an active * యిది కావలెనని చేసినపని. of his own * తనంతటతానే, స్వతః స్వబుద్ధ్యా. he did it of * తనకే తోచి చేసినాడు. స్వేచ్ఛగా చేసినాడు.

Freewoman, *n. s.* దాసత్వ విముక్తురాలైన స్త్రీ. See Freeman

To freeze, frēze, *v. n.* చలిచేత పేరుకొనుట, చలిచేత గడ్డగా కట్టుకొనుట.

To Freeze, frēze, *v. a.* పేరుకొనేటట్టు చేసుట. this dreadful news froze his blood యీఅఘోరమైన సమాచారము విని మూర్ఛపోయినాడు.

To Freight, frāt, *v. a.* నించుట, నిండించుట. I sed

the ship with cotton and rice ఆవాడను దూదిన్ని బియ్యమున్ను యెక్కించి నిండించినాను.

Freight, frāt, *n. s.* వాడమీదిసరుకు, కేవు, వాడమీద సరుకును యెక్కించినందుకు కూలి. the bee deposited her * తేనీగ మోసము చేసుకొని తచ్చిన తేనెను దించి ది. I paid the * కూలి యిచ్చినాను.

Freighted, *adj.* సరుకుతో నిండిన.

Freighter, *n. s.* దవరి, వాడమీద వేసే సరుకుకు కేవు యిచ్చేవాడు.

French, frensh, *n. s.* ఫ్రెంచిభాష.

French, frensh, *adj.* ఫ్రెంచిదేశ సంబంధమైన. the * ఫ్రెంచిదేశస్థులు. he took * leave శలవు పుచ్చుకో కుండా పోయినాడు. చప్పుక పోయినాడు. * bread తాజాకుగా వుండే పకపిపమైన రొట్టె.

Frenchbeans, *n. s.* పొరచిక్కుడు కాయలు.

Frenchified, *adj.* (resembling a Frenchman, a word of contempt) [illegible].

Frenzied, *adj.* [illegible] పిచ్చిఎత్తిన, వెర్రిఎత్తిన.

Frenzy, fren'zy, *n. s.* [illegible] పిచ్చి, వెర్రితనము. వెర్రి ఆవేశము.

Frequency, fre'qüen-cy, *n. s.* తరుచుగా సంభవించడము. [illegible]. by the * of these fevers [illegible].

Frequent, fre'qüent, *adj.* తరుచుగా [illegible] పదే పదే [illegible]. this is not a * occurrence [illegible] యిది [illegible]. such marriages are very * [illegible].

To Frequent, fre-qüent', *v. a.* [illegible], they * his house [illegible]. they * these hills [illegible] సంచరిస్తూ వుంటారు.

Frequented, *adj.* సంచరించే, తిరిగే. a hill * by demons రాక్షసులు సంచరించే పర్వతము. దయ్యములు తిరిగే స్థలము.

Frequently, fre'qüent-ly, *adv.* తరుచుగా, పదేపదే, మాటిమాటికి, అడుగడుక్కు.

Fresco, fres'cō, *n. s.* Mortar సొరకతరపు గచ్చు. a house was painted in * గచ్చుగోడమీద చిత్రములు వ్రాసిన యిల్లు. they took their repast in * బయలులో కూర్చుండి భోజనము చేసినారు.

Fresh, fresh, *adj.* కొత్తైన, నవీనమైన, వాడని, నలగని, చల్లని, శీతలమైన. this is a * lesson యిది కొత్తపాఠము. a * page or * sheet of paper కొత్తకాగిదము. * grass లేతపచ్చిక. the flowers are * పూలు వాడలేదు. this is * injustice యిది మరిపోక అన్యాయము. the injury he did them is still * in their minds వాడు వాండ్లకు చేసిన అపకారము వాండ్ల మనస్సులో అట్టే వున్నది. * water మంచినీళ్లు. శుద్ధోదకము. Part of the meat was salt and part was * ఆ మాంసములో కొంతకు వుప్పు వేసినారు కొంతకు వుప్పు వేయలేదు. some salt butter and some * butter వుప్పు వేసినవెన్న కొంత వేయనిది కొంత. by packing up the oranges in a box they keep * for a year కిచ్చిలి పండ్లను పెట్టెలో వేసి బిగించిపెట్టితే సంవత్సరము దాకా మురిగిపోక అట్టే వుంటవి. * milk (unboiled) పచ్చిపాలు, కాచనిపాలు, అప్పుడు పిండినపాలు. * linen చలువమడుపు. a * breeze మంచిగాలి, చల్లనిగాలి. వేగముగా కొట్టేగాలి. do you feel * now? యిప్పుడు నీకు హాయిగా వున్నదా? the horse is * ఆ గుర్రము తాజాగా వున్నది. ఆ గుర్రము అలియకుండా వున్నది. I have had some sleep, I now feel * కొంతెము నిద్రపట్టినందున యిప్పుడు హాయిగా వున్నది. he looks * వాడి ముఖము తేటగా వున్నది. అలిసినట్టు వుండలేదు.

To Freshen, freshn, *v. a.* కొత్తచేసుట, తాజాచేసుట. the rain has *ed the colours of the trees వాన కురిసినందున చెట్లు పచ్చగా వున్నవి. this *ed the colour యిందుచేత వర్ణము వచ్చినది. this *ed his memory యిందుచేత వాడికి మళ్లీ జ్ఞాపకమువచ్చినది.

To Freshen, freshn, *v. n.* తాజాపడుట, బలమౌట. the wind *ed గాలి బలమైనది.

Freshes, *n. s.* కొత్తనీరు, వుప్పెన, వరద, పోటునీళ్లు.

Freshly, fresh'ly, *adv.* కొత్తగా, హాయిగా, చల్లగా, వేగముగా, పునః, మళ్ళిన్ని. the house was * painted ఆ యింటికి మళ్ళీవర్ణము పూసినారు.

Freshness, *n. s.* నవీనత, నూతనము, కొత్త, హాయి, చల్లదనము, వేగము. from the * of the breeze చల్లగాలి కొట్టినందున, గాలి వడిగా కొట్టినందున. from the * of the water అది మంచినీళ్లు గనక.

Fret, fret, *n. s.* (of a fiddle) వీణెమెట్టు. this put her in a * యిందువల్ల దానికి చిరచిర బుట్టినది.

To Fret, fret, *v. a.* అరగ్గొట్టుట, కరగ్గొట్టుట, కొట్టు

కొనిపోవుట, చివకగొట్టుట, నచ్చుబెట్టుట, తొందర బెట్టుట. the flies* the horse ఈయీగలు గుర్రముకు హింసపెట్టుతున్నవి. వేధిస్తున్నవి. why should you * yourself about it? or, why should you * about it? అందునగురించి నీకు నీవే యేల తన్ను కుంటావు. వేదనపడుతావు? the string *ted the leather ఆ తాడు తోలును కొట్టుకొనిపోయినది. the child *s its mother ఆ బిడ్డతల్లినిచచ్చు పెట్టుతున్నది. the banks were *ted by the stream ప్రవాహముచేత కట్టలు కోసుకొనిపోయినవి. this cloth was *ted with gold ఆ గుడ్డకు జరిగెపూలు వేసి వున్నవి. the shield was *ted with silver ఆ డాలుమీద వెండిపూలు వేసి వుండినవి. See Fretwork.

To Fret, fret, *v. n.* to be sorrowful వ్యసనముతో కుంగుట, వ్యాకులపడుట. to be angry చిరచిరలాడుట, మండిపడుట. to wear away by rubbing అరిగిపోవుట, దోగిపోవుట.

Fretful, fret'fŭl, *adj.* కొంచెములో రేగే, మండిపడే, చిరచిరలాడే, చీదరపడే. fever made him * జ్వరము చేత పూరక మండిపడుతాడు.

Fretfulness, fret'fŭl-ness, **Fretting**, *n. s.* చిరచిరమంట, చీదర.

Fretwork, fret'wurk, *n. s.* చిత్రపని, పూలపని, లోవాటుపని, కండ్లు పెట్టిచేసిన నగానుపని.

Friable, frī'a-ble, *adj.* నలచగూడిన, నలిస్తేచూర్ణము అయ్యే. chalk is * సీమసున్నము నలిస్తే పొడిపొడి అయ్యేటిది.

Friar, frī'ar, *n. s.* సన్యాసి, బైరాగి, పకీరు, ఉదాసి.

Friary, frī'ar-y, *n.s.* సన్యాసులు వుండేమఠము, ఆశ్రమము.

To Fribble, frib'ble, *v.n.* చేతకాక తడమాడుట, చేతకాక మిణకరించుట.

Fribble, frib'ble, **Fribbler**, *n. s.* వొకటిన్ని చేతకాని వాడు, చేతకాక మిణకరించేవాడు.

Fricassee, fric-as-sēe', *n. s.* వొకతరహాకూర, కబాబు.

Friction, fric'shon, *n. s.* రాపిడి, వొరుసుకోవడము, సంఘర్షణము, మంథనము. * produces fire వొరుసుకోవడముచేత నిప్పు పుట్టుతున్నది. he put oil to prevent the * of the wheel వొరుసుకొని అరిగిపోకుండా చక్రానికి మానె వేసినాడు.

Friday, frīdā, *n. s.* శుక్రవారము.

Fried, *adj.* వేల్చిన, వేలిన, వేయించిన, వేగిన.* grain వేపుడుబియ్యము. * flesh కబాబు.

Friend, frend, *n. s.* స్నేహితుడు, స్నేహితురాలు, చెలికాడు, సఖుడు. they are not *s వాండ్లకు సరిపడదు, వాండ్లకు పొసగదు, వాండ్లకు వొకరికొకరికి గిట్టదు. a* of mine నాకు అయినవాడు, నాకు కావలసినవాడు. one who is not a * of their's వాండ్లకు కానివాడు. a mutual * మధ్యవర్తి. *s of education విద్యాభివృద్ధిని కోరినవాండ్లు. *s of humanity దయాపరులు. he made *s with me నన్ను స్నేహముచేసుకొన్నాడు, మంచితనముచేసుకొన్నాడు, విహితము చేసుకొన్నాడు. cannot you be *s? మీరు సరసముగా పోరాదా? the king was his * in this business యీపనిలో వానికి రాజు సహాయుడుగా వుండినాడు. If you will be my * I will do this నీవు నాకు సహాయుడవుగా వుంటే నేను దీన్ని చేస్తున్నాను. God is the * of the friendless సహాయము లేని వానికి దేవుడే సహాయము. his*s or relations బంధువులు. కావలసిన వాండ్లు, తనవాండ్లు. *s or persons, men జనులు. a word of exclamation ఓరే. Pray who are you my * నీవు యెవరురా అప్పా. Take care ! my *, or I will punish you తమ్ముడా కొట్టుతాను సుమీ. * I do thee no wrong అప్పా నేను నీకు యేమిన్ని అన్యాయము చేయలేదే. (In Matt. XX. 13 హితవర్గ.) Friends! అన్నలారా, తమ్ములారా, పెద్దమనుష్యులారా, అయ్యలారా. Between *s I believe *s he has done this యీమాట మనలో వుండని. వాడు దీన్ని చేసి వున్నాడు. *s or quakers మిత్రులు, యిది వొకమతస్థుల పేరు. Scoffingly used for a bitter enemy; thus, here Rama met his * Ravana యిక్కడ రామునికి తనకు విహితుడైన రావణుడు యెదురుపడ్డాడు. అనగా పరమవైరి యని భావము. యిది పరిహాసముగా పరమవైరని గురించి ప్రయోగించబడుతున్నది.

Friendless, frend'less, *adj.* అనాథైన, దిక్కులేని, నిరాధరమైన, సహాయములేని.

Friendliness, frend'li-ness, *n. s.* స్నేహభావము, అనుకూలము, దయారసము.

Friendly, frend'ly, *adj.* అనుకూలమైన, ప్రీతిగల, విశ్వాసమైన, a * act ఉపకారము. * advice హితోపదేశము, సద్బుద్ధి.

Friendship, frend'ship, *n. s.* అనుకూలము, విహి

తము, స్నేహము.

Frieze, frēze, *n. s.* Cloth కంబళి, గొంగళి. in building on a pillar or wall దరువు, అనగా గోడకొనను గాని, స్తంభపుకొనను గాని, చేసినచిత్రపని.

Frigate, frig'āte, *n. s.* నౌకతరహాయుద్ధపువాడ, యిందులో మూడు పై ఫిరంగు లుంటవి.

To Fright, frīt, *v. a.* జడిపించుట, బెదిరించుట, భయపెట్టుట, బెదిపించుట.

Fright, frīt, *n. s.* అదలు, దిగులు, భయము. She is a perfect * దాని ముఖము మహావికారముగా వున్నది.

To Frighten, frītn, *v. a.* జడిపించుట, బెదిరించుట, భయపెట్టుట, బెదిపించుట. he *ed away the birds ఆ పక్షులను అదిలించి వెళ్లకొట్టినాడు.

Frightened, *adj.* దిగులుపడ్డ, భయపడ్డ, బెదరిన.

Frightful, frīt'fŭl, *adj.* భయంకరమైన, అఘోరమైన.

Frightfully, frīt'fŭl-ly, *adv.* భయంకరముగా, అఘోరముగా, వికారముగా.

Frightfulness, *n. s.* భయంకరత, అఘోరత. from the *s of the wound గాయము అఘోరమైనది గనక.

Frigid, frĭg'id, *adj* శీతలమైన, చల్లమైన. the * zone అతిశీతలమైన ప్రదేశము. he used * expressions నిర్జీవాలైన మాటలాడినాడు.

Frigidity, fri-gid'i-ty, *n. s.* జడత, నిర్జీవత, చల్లదనము.

Frigidly, frĭg'id-ly, *adv.* నిర్జీవముగా, చల్లముగా.

Frill, frill, *n. s.* చుంగు, కుచ్చు.

Fringe, fringe, *n. s.* జాలరు. gold or silver * సరిగ. the Island was surrounded by a * of coral ఆ దీవికి పగడపు తీగలు జాలరువలె చుట్టుకొని వున్నవి. the * of the eyelid రెప్ప వెంట్రుకలు.

To Fringe, fringe, *v. a.* జాలరు కట్టుట.

Fringed, *adj.* జాలరుగల.

Fringees, *n. s.* (a low name for *Europeans*) జాతివాండ్లు యిది వెర్రికూత.

Frippery, frip'pĕr-y, *n. s.* పాతగుడ్డలు, పనికిమాలిన గుడ్డలు, పిచ్చిశృంగారము.

Friseur, *n. s.* (French) a barber. మంగలి.

To Frisk, frisk, *v. n.* గంతులువేసుట, కుప్పిగంతులు వేసుట, దుముకులాడుట.

Frisk, frisk, *n. s.* గంతు, కుప్పిగంతు, దుముకు.

Friskiness, frisk'i-ness, *n. s.* కులుకు, ఉల్లాసము.

Frisky, frisk'y, *adj.* కుల్కే, గంతులువేసే, ఉల్లాసముగా వుండే.

Frith, frith, *n. s.* చిన్నసముద్రము, అనగా లంకకున్ను రామేశ్వరమునకున్ను మధ్యవుండే సముద్రమువంటి కొద్ది సముద్రము.

Fritter, frit'tĕr, *n. s.* తునక, ముక్క, బద్ద. a plantain * పేల్చిన అరటిపండు బద్ద.

To Fritter, frit'tĕr, *v. a.* తునకలుచేయుట, బద్దలు చేయుట. he *s away his time వాడు యిట్లా కొంచెము అట్లా కొంచెము వృథాగా ప్రొద్దుపుచ్చుతాడు. he *ed away his money వాడు రూకలను వృథాగా కలుపుచేసినాడు. he has *ed away the text ఆ మూలముయొక్క నిజమైన అర్థమును పాడుచేసినాడు.

Frivolity, fri-vol'i-ty, *n. s.* అల్పత్వము, తుచ్ఛత, పనికిమాలినతనము.

Frivolous, friv'ō-lus. *adj.* అల్పమైన, తుచ్ఛమైన, పనికిమాలిన, నిష్ప్రయోజనమైన.

Frivolously, *adv.* అల్పముగా, తుచ్ఛముగా.

Frivolousness, *n. s.* అల్పత్వము, తుచ్ఛత. from the * of this complaint యిది స్వల్ప ఫిర్యాదు గనక.

To Friz, To Frizzle, friz'zle, *v. a.* వెచ్చని యినప శలాకతో వెంట్రుకలు చుట్టలుచుట్టలుగా వుండేటట్టు చేసుట.

Frizzed, Frizzled, *adj.* చుట్టలుచుట్టలుగా వుండే వెచ్చని శలాకతో వెంట్రుకలను చుట్టలుచుట్టలుగా చేసిన.

Fro, fro, *adv.* వెనక్కు. he was walking to and * వెనక్కు ముందుకు సంచారిచేస్తూ వుండెను.

Frock, frock, *n. s.* కోక, వస్త్రము. a girl's * పిల్లయొక్క పావడ. a man's * చొక్కాయ. a labourer's * కూలివాండ్లు వేసుకొనే పై చొక్కాయ. a priest's * పాదిరి వేసుకొనే అంగి.

Frenum, *n. s.* లగాము, అనగా నాలుకక్రింద వుండే నరము.

Frog, frog, *n. s.* కప్ప, మండూకము. a flying * or chunam * చిరికప్ప, పురుకుడుకప్ప. a bull * గోదురుకప్ప. * of a horse's foot గుర్రపు అరికాలి నడిమిమిట్ట. *s or tassels కుచ్చులు. or straps వారులు.

Frolic, frol'ic, *n. s.* చేష్ట, క్రీడ, లీల, ఆట్లాట, ఉల్లాసము, తమాషా, వేడుక, సరసము. the *s of Krishna కృష్ణలీలలు.

Frolic, frol'ic, *adj.* సరసమైన, వేడుకైన.

To Frolic, frol'ic, *v. n.* కుప్పిగంతులువేసుట. తుళ్లుట.

Frolicsome, frol'ic-sum, *adj.* గంతులువేసే, తుళ్లే. దుమికే.

From, from, *prep.* నుంచి, వద్దనుంచి, నుండి వల్ల, చేత, గనక. this is different * that యిది వేరే, అది వేరే. I received it * him అతనివద్ద పుచ్చుకొన్నాను. * time to time అప్పటప్పటికి. * that time అది మొదలుకొని, అది మొదలు. it appears * the accounts అది లెక్కలవల్ల తెలుస్తున్నది. copied * that book ఆ పుస్తకమును చూచి వ్రాసినది. * head to foot ఆపాదమస్తకము, యెగాదిగా. she went * door to door అది యింటింటికి పోయినది. * day to day he is growing worse వాడికి నానాటికి రోగము బలమౌతున్నది, he appealed * that decision ఆ తీర్పుమీద ఫిర్యాదు చేసుకొన్నాడు. oil drawn * mustard seed ఆవాల్లో తీసిన తైలము. I saw it * the window కిటికి గుండా చూస్తిని. I relieved him * paying this అది వాడు చెల్లించవలసినది లేకుండా చేస్తిని. the poles were * 5 to 12 feet long ఆ వాసాలు అయిదుఅడుగులకు తక్కువ లేదు పన్నెండడుగులకు అధికము లేదు. they separated * him వాణ్ని విడిచిపోయినారు. this phrase is free * error యీ వాక్యములో తప్పులేదు. * an active man he became a cripple చురుకైనవాడు కుంటివాడై పోయినాడు. * ten to twelve miles distant పది పన్నెండు కోసుల దూరము the wall is 7 to 8 feet in height ఆ గోడ యేడెనిమిది అడుగుల పొడుగు వున్నది. he let it slip * his hand దాన్ని చెయిజారవిడిచినాడు. he desisted * doing so అట్లా చేయడమును మానుకొన్నాడు. leaves fallen * the trees చెట్లరాలిన ఆకులు. land inherited * generation to generation వంశ పరంపరగా వచ్చిన భూమి. I was then away * home అప్పుడు నేను యింట్లో లేను. gum exudes * the tree చెట్టులో బంక కారుతున్నది. * the freshness of the water మంచినీళ్లు గనక. take the knife * the child బిడ్డ చేతికత్తిని వూడ పెరుకో. he took the money * me నావద్ద వుండిన రూకలను పెరుకొన్నాడు. bread is made * corn గోధుమ లతో రొట్టెలు చేస్తారు. free * care నిశ్చింతగా, వ్యాకులము లేకుండా. free * fault నిర్దోషమైన. free * disease నిరోగియైన. he concealed it * (literally *to*) them దాన్ని వాండ్లకు మరుగుచేసినాడు, దాచినాడు. it is far * (literally *to*) thence. అది అక్కడికి బహుదూరము వున్నది. Conjeveram is 50 miles * (literally *to*) Madras పట్నానికి కంచి ఆమడ దూరము. In some places this word is not expressed; thus, On rising * sleep నిద్రలేచి, he read the book * end to end ఆ పుస్తకమును కడవెళ్ళ చదివినాడు. she recovered * fainting దానికి మూర్ఛ తెలిసెను. Denoting derivation; as: రాజు * రాజస. యీ శబ్దములో నుంచి ఆ శబ్దము పుట్టినది. Do you know what this word is * యీ శబ్దము యొక్క వుత్పత్తి నీకు తెలుసునా.

Front, frunt *or* front, *n. s.* నొసలు, ముఖము, యెదురు. he wore a mark in his * వాడు నొసట బొట్టుపెట్టుకొని వుండినాడు. the * of the house is painted green ఆ యింటికి ముందరితట్టు పచ్చ వర్ణము పూసివున్నది. the bull had a white spot in his * ఆ యెద్దు ముఖములో తెల్ల చుక్క వుండినది. in * of my house నాయింటి యెదుట. they came in * యెదురుగా వచ్చినారు. with what * could he demand this వాడు యేముఖము పెట్టుకొని దీన్ని అడగపోతాడు. a hardened * సిగ్గుమాలిన ముఖము. a fierce * సాహసముగల ముఖము.

To Front, frunt *or* front, *v. a.* యెదురుగా వుండుట. they *ed me వారు నాకెదురుగా వుండినారు. they *ed the house with black marble ఆ యింటికి ముందరితట్టు నల్లరాతితో కట్టినారు.

Frontier, front'yer, *n. s.* పొలిమేర, సరిహద్దు.

Fronting, *adj.* యెదురుగా వుండే, యెదుటి, ముందరి.

Frontispiece, fron'is-pēce, *n. s.* గ్రంథము యొక్క మొదట వ్రాసివుండే ప్రతిమ.

Frontless, front'less, *adj.* (shameless) సిగ్గుమాలిన, మూర్ఖుడైన Wesley's Journal of 22 April 1779.

Frontlet, front'let, *n. s.* ముఖపట్టి, నొసటకట్టుకొనే నొసటబాసికము.

Frontlocks, *n. s.* ముంగురులు.

Frontroom, *n. s.* ముందరగది.

Front-tooth, *n. s.* ముందరిపల్లు.

Frost, frost, *n. s.* ముద్దగా కట్టుకొనిపోయ్యే చలి, మహాఘనచలి, పొడుచలి. the * killed several cattle చలిచేత నిండాగొడ్లు చచ్చినవి. the tree was

killed by * మహాత్తైన చలిచేత అచెట్టు చెయిండి పోయినది. there was * on the window కిటికీలో మంచు చక్కెరవలె కట్టుకొని వుండినది. In Gen. XXXI. 40. శీతము A†. In Psalm 78. హిమము A†. hoar * తుషారము. Psalm 147. A†.

Frostbitten, frost'bittn, *adj.* చలిచేత ముణిగి ముగ్గిగా పోయిన. his toes were * వాడి కాలివేళ్లు చలిచేత ముణిగి పడిపోయి ముగ్గిగా వుండెను.

Frosted, frost'ed, *adj.* చలిచేత చెమర్చిన. On pouring cold water into the vessel the outside was * చెంబులో చన్నీళ్లు పోసినందున మీదట బయటికి చెమర్చినది. a * glass shade మయినపువర్ణముగా వుండే నొకవిధమైన చిమ్నీ.

Frostily, *adv.* అతిశీతలముగా, మహాచల్లగా, జిలుమని.

Frosty, frost'y, *adj.* మంచుగల, అతిశీతలమైన, పొడుచలిగా వుండే.

Froth, froth, *n. s.* నురుగు, ఫేనము. or nonsense పిచ్చికూతలు.

To Froth, froth, *v. n.* నురుగుకట్టుట. his mouth *ed వాని నోటిలో నురుగుకట్టినది.

Frothily, *adv.* నురుగుగా, బింకముగా.

Frothy, froth'y, *adj.* నురుగుగల, నురుగుకట్టిన. or vain నిరర్థకమైన, వ్యర్థమైన, పిచ్చి. * fool వట్టి బంభాళముగాడు.

Frounced, *adj.* వంకరగావుండే. or dishevelled చిందర వందరలు గల.

Frouzy, frou'zy, *adj.* nasty, foul ముసికిపట్టిన, మగ్గుడు వాసనవచ్చే. a * head చిక్కు పట్టిన తల, మాసినతల.

Frow, *n. s.* a woman; స్త్రీ; generally applied to Dutch or German females.

Froward, frō'wurd, *adj.* మూర్ఖమైన, ముష్కరమైన, పెడసరమైన, మొండి.

Frowardly, frō'wurd-ly, *adv.* మూర్ఖముగా, ముష్కరముగా.

Frowardness, *n. s.* మూర్ఖత్వము, ముష్కరత్వము.

To Frown, frown, *v. n.* ముఖమును చిట్లించుకొనుట. he *ed at me నన్ను ముఖమును చిట్లించుకొని చూచినాడు. fortune *ed upon him లక్ష్మి అతనిని చిన్నచూపు చూచినది. a *ing sky మబ్బుమంటారముగా వుండే ఆకాశము. the *ing forest భయంకరమైన అడివి, కావురుమని వుండే అడివి. the *ing mountain భయంకరమైన పర్వతము. *ing circumstances దీనదశ, తక్కువకాలము.

Frown, frown, *n. s.* ముఖమును చిట్లించుకోవడము. the *s of fortune దురదృష్టము, దౌర్భాగ్యము.

Frowningly, *adv.* ముఖము చిట్లించుకొని, చిటచిటమని, మండిపడి.

Frowzy, *adj.* ముసికిపట్టిన.

Frozen, frōzn, *adj.* చలిచేత పేరుకొన్న, చలిచేత ముద్దగా కట్టుకొన్న. harsh క్రూరమైన.

F. R. S. *n. s.* Fellow of the Royal Society శాస్త్రులు. ఇంగ్లీషు వారి విద్యాంసులలో నొక ఆఖ్య, యిప్పట్లో వుండి వట్టి శాస్త్రులు.

Fructification, *n. s* పిందెలు పట్టడము. ఫలోత్పాదనము. crops that are in a state of * ఫలోన్ముఖమైన పంటలు.

To Fructify, fruc'ti-fȳ, *v. n.* పిందెలుపట్టుట, ఫలించుట.

Frugal, frū'gal, *adj* మితవ్యయముగల, పొదిమిగల, పొదుపైన. a * housewife పొదిమిగా సంసారము చేసే యిల్లాలు. the ant is * చీమ మహాపొదిమైనటువంటిది. they took a * meal రెండు మెతుకులు తిన్నారు.

Frugality, frū-gal'ity. *n. s.* మితవ్యయము, పొదిమి, పొదుపు.

Frugally, *adv* మితవ్యయముగా, పొదిమిగా, పొదుపుగా.

To Fruit, frūt, *v. n.* కాపుయెత్తుట, కాచుట, ఫలించుట.

Fruit, frūt, *n s.* ఫలము, పండు, కాయ, పంట, ప్రయోజనం, సార్థకము, లాభము. *s of harvest పండిన పంట. the * of his body అతని సంతతి. dried * వరుగు. a tree in * పిందెలు విడిచినచెట్టు. a budding * పిందె. you see the * of what you have done నీవు చేసిన దానికి ఫలమిదే. a * garden or orchard ఫలవృక్షములు గల తోట, వనము. Note—a raw * కాయ. a ripe * పండు. మాగిన పండు. But these Telugu words are variously applied as regards various trees, thus, the cocoanut though ripe is called కొబ్బరికాయి. he bought much * పండ్లు నానా కొన్నాడు. birds eat * పక్షులు కాయలను తింటవి, యిలాటి స్థలములలో ఏకవచనమేకాని *s అని చెప్పరాదు. బహువచనముగా చెప్పితే నానావిధమైన పండ్లు అని అర్థమౌతున్నది. the *s of the earth పంట, యిక్కడ

వడ్లు రాగులు మొదలైనవాటి యొక్క పంట. the *s of this country యీదేశమందు ఫలించే నానావిధమైన పండ్లు అని అర్థము, కావ్యమందు వొకజాతి పండ్లకే *s అని చెప్పవచ్చును, అయితే మాట్లాడడములో *s అని వొకజాతి పండ్లకు చెప్పకూడదు, అరిటిపండ్లు, మామిడిపండ్లు, గొయ్యాపండ్లు మొదలైనవాటిని a plantain, two plantains. A mango, ten mangoes. A guava, twelve guavas యిట్లా అనవలసినదేగాని a plantain *, ten plantain *s అని చెప్పకూడదు.

Fruitage, frûťåge, *n. s.* పండ్లు, ఫలములు, ఫలసముదాయము.

Fruitbearer, *n. s.* కాచేచెట్టు.

Fruiterer, frûťěr-ěr, *n. s.* పండ్లంగడివాడు, పండ్లమ్మేవాడు.

Fruitful, frûťfûl, *adj.* ఫలకరమైన, విస్తారముగా ఫలించే, పండే, బిడ్డలుకనే, పిల్లలుపెట్టే. this is * of mischief యిది దుఃఖకరమైనది, యిది అనేకకొందరలకు కారణము. a * imagination వదివదివిధములైన తలంపులు. a * country రసభూమైన దేశము, సారవత్తైన భూమి.

Fruitfulness, *n.s.* fertility భూసారము, సత్తువ, శక్తి fecundity, plentiful production విస్తారముగా ఫలించడము. by the * of the land ఆభూసారముచేత. from the * of her womb దానికి నిండా బిడ్డలు కలిగినందున. observe the * of his invention వాడి కల్పనాశక్తి చూడు.

Fruition, frû-ish'on, *n. s.* అనుభవము, సుఖానుభవము. in lust రతి, సంభోగము. * of the deity సాయుజ్యము.

Fruitless, frûťless, *adj.* నిష్ఫలమైన, నిరర్థకమైన, వ్యర్థమైన, పనికిరాని. It is * to speak to him వాడితో మాట్లాడడములో గుణము లేదు.

Fruitlessly, *adv.* నిష్ఫలముగా, నిరర్థకముగా, వ్యర్థముగా.

Fruitlessness, *n. s.* నిష్ఫలత్వము, వ్యర్థత. I saw the * of speaking మాట్లాడడము నిష్ఫల మని నాకు తెలిసినది.

Fruit-tree, *n. s.* వృక్షము.

Frumentacious, *adj.* గోధుమసంబంధమైన.

Frumenty, frûmen-ty, *n. s.* వొకతరహా పాయసము.

To Frump, *v. a.* కసురుట, చీవాట్లుపెట్టుట.

Frump, *n. s.* కసురుకోతైన ఆడది.

To Frustrate, frus'trāte, *v. a.* అశాభంగము చేసుట, విచ్ఛిత్తుచేసుట, చెరుపుట.

Frustrated, *adj.* ఆశాభంగమైన, విచ్ఛిత్తైన, నిష్ఫలమైన, చెడిన.

Frustum, frus'tum, *n. s.* a fragment or piece ఖండము, తునక.

Fry, frȳ, *n. s.* వేచ్చిన పదార్థము. వేయించిన పదార్థము. or a crowd of small fish చిన్నచేపలగుంపు. 2. W. says క్షుద్రాండమత్స్య సంఘాతము. butter is used in a * వేర్చేదానికి వెన్న కావలెను. all the young * came out of the school కుర్రవాండ్లందరు పల్లెకూటములయిటికి వచ్చినారు.

To Fry, frȳ, *v. a.* వేల్చుట, వేయించుట.

To Fry, frȳ, *v. n.* వేలుట, వేగుట. there was some fish *ing on the fire కొన్ని చేపలు వేగుతూ వుండినవి. వేలుతూ వుండినవి.

Frying, *adj.* వేలే, వేగే.

Frying-pan, *n.s.* వేర్చేచట్టి, బాణలి, బూరెలమూకుడు. he has got out of the * into the fire బాణలిలో నుంచి తప్పించుకోబోయి నిప్పులోనే పడ్డాడు, అది కుమ్ము యిది దుమ్ము.

Fucus, *n. s.* paint for the face ముఖానికి రంగు వచ్చేటట్టు రాసుకొనే తంగేడుపువ్వుపొడివంటి వొకతరహా పొడి.

To Fuddle, fud'dle, *v. a.* మయికము కలిగేటట్టు చేసుట, మత్తుకమ్మేటట్టు చేసుట.

Fuddled, *adj.* తప్పతాగిన, తాగిమైకముగా వుండే.

Fudge, *interj.* ఛీపో, వట్టి అబద్ధము.

Fueillemorte, *n. s.* corruptly pronounced and written philomot. The colour of withered leaves in autumn కాషాయవర్ణము.

Fuel, fū'el, *n. s.* వంటచెరుకు, కట్టె, పిడకలు, బొగ్గులు మొదలైనవి. dry cowdung used as * యెరుపిడక. this added * to the fire యిందుచేత మరి అభివృద్ధి యైనది, యిందుచేత మండేకోపానికి యెగసనదోసినట్టైనది.

Fugacious, *adj.* పారిపొయ్యే, యెగిరిపొయ్యే, నిల్వని, నశ్వరమైన.

Fugaciousness, *n. s.* అస్థిరత, నిలకడలేమి.

Fugh, *interj.* ఛీపో, థూ.

Fugitive, fū'ǵi-tive, *adj.* పారిపొయ్యే, యెగిరిపొయ్యే, పలాయనమైన, అనిశ్చయమైన, అస్థిరమైన, నిల్వని. * verses గ్రాటుపదములు. * expres-

sions నోరు జారి వచ్చినమాటలు. a * monarch దేశభ్రష్టుడైన రాజు.

Fugitive, fū'ǵi-tive, *n. s.* పారిపోయినవాడు, పారిపోయినది. they are now *s పారిపోయినారు, దేశభ్రష్టులు.

Fugue, fūg, *n. s.* షడ్జము, యిది సంగీత శాస్త్రములో అనుసరణము.

Fulcrum, *n.s.* బిందు, అనగా బరువును పైకి లేవడములో పునులుగా వుండడమునకై వానమునకు కింద యిచ్చేదిండు.

To Fulfil, fŭl-fil', *v. a.* నెరవేర్చుట, యీడేర్చుట. he *led his promise చెప్పినమాటను చెల్లించినాడు. he *led their hopes వాండ్లకోరికను కొనసాగించినాడు. he *led the law శాస్త్రప్రకారము జరిగించినాడు.

Fulfilled, *adj.* నెరవేర్చిన, నెరవేరిన, యీడేరిన, సఫలమైన.

Fulfilment, *n. s.* నెరవేరుపు. this proves the * of the prophecy యిట్లా జరగబోతున్నదన్న మాట యిందువల్ల నిజమైనది. in * of the order ఆజ్ఞప్రకారము నడిపించడమందు.

Fulfraught, *add.* See Full-fraught.

Full, fŭll, *adj.* సంపూర్ణమైన, పుష్కలమైన, నిండిన, పరిపూర్ణమైన. * faith దృఢభక్తి. * noon or a vertical sun మిట్టమధ్యాహ్నము. it is now * tide యిప్పుడు పోటు సంపూర్ణముగా వున్నది. it is * time for him to go there వాడు పోవలసిన దానికి యిది మంచిసమయము. it is * time for them to have a family యిది వాండ్లకు సంతానము కలిగి వుండవలసినకాలమే. the cloth was * of water ఆ గుడ్డ నీళ్ళువడుస్తూ వుండినది. the bread is * of ants ఆ రొట్టె చీమలమయముగా వున్నది. this poem is * of Sanscrit యీ కావ్యము సంస్కృతజటిలముగా వున్నది. he was then * of joy సంతోషభరితుడై వుండినాడు. this cloth is * of holes యీ గుడ్డ యేకకంతలుగా వున్నది. he went down to the grave * of days ఆరామరణమికి చచ్చినాడు. తనియామనియా బ్రతికిపోయినాడు. his eyes are * of rheum వాడి కండ్లంతా పుసిగా వున్నది. this business is * of danger యిది మహా అపత్కరమైన పని. * proof పరిష్కారమైన పురావారణ. he gave * credit to this దాన్నినిండా నమ్మినాడు. they are * brothers సయ్యాం తోడబుట్టినవాండ్లు. they are not * brothers సొంత తల్లికడుపున పుట్టినవారు కారు, సహోదరులు కారు. sisters of the * blood సయ్యాం అక్కచెల్లెండ్లు. a * bright colour పండువన్నె, అనగా నిండు వన్నె. a man of * habit స్థూలదేహి. at * length సవిస్తారముగా. he told the story at * length సవిస్తారముగా చెప్పినాడు. laid at * length సాగదీసిన. he was lying at * length కాళ్ళు చాచుకొని పండుకొని వుండినాడు. they are in * march for Hyderabad హైదరాబాదుకు అతి త్వరగా పోతున్నారు. the * orbed moon పూర్ణచంద్రుడు. he had a * view of them వాండ్లు అతనికి బాగా కనబడ్డారు. they rushed along in * swing అతివేగముగా చొరబడ్డారు. I then had my hands quite * అప్పట్లో నిండా పనిగా వుంటిని. my heart was very * at that moment నాకు అప్పుడు దుఃఖము పట్టకూడకపోయినది. The affix * is expressed by అయిన. thus beautiful సుందరమైన, సొగసైన. or వంతుడైన as wrathful కోపవంతుడైన, or శాలి. as skilful బుద్ధిశాలి. or అరిన అరు as beautiful సొంపారిన, సొంపారు. or యెడు. as a handful పిడికెడు. a glassful చెంబెడు. a cupful గిన్నెడు.

Full, fŭll, *n. s.* పూర్తి, సంపూర్తి. they ate their * కడుపునిండా భోజనముచేసినారు. he was instructed to the * వాడికి సంపూర్ణముగా చదువు వచ్చినది. he satisfied them to the * వాండ్లను నిండా తృప్తిచేసినాడు. he paid them to the * or he paid the account in * ఇవ్వవలసినవ్వ చెల్లించినాడు. పరిష్కారముగా చెల్లించినాడు. a receipt in * of all demands సర్వవిల్లంగి శుద్ధిగా వుండే చెల్లుచీటి. she gave him four handfuls వాడికినాలుగు పిడికెళ్లు వేసినది.

Full, fŭll, *adv.* సంపూర్ణముగా. నిండా, సరిగా. She is now * grown దానికి వయస్సు వచ్చినది, పెద్దమనిషియైనది ప్రౌఢయైనది. the snake was * two yards long ఆ పాము బాగా రెండు గజముల నిడివి వుండినది. * and free యథేచ్ఛగా వుండే. * a hundred సరిగ్గా నూరు.

Fullblown, fŭll'blōn, *adj.* బాగా వికసించిన.

Full-bosomed, *adj.* ఘనకుచి. పీనస్తని.

Full-bottomed, fŭll-bot'tomd, *adj.* నితంబిని, పొడవ్రోజి, పెద్ద.

Full-butt, *adv.* దభాలున.

Full-charged, *adj.* నిండా కూరిన.

Full-dressed, *adj.* బాగా శృంగారించుకొన్న.

Full-drive, *adv.* దభాలున.

Fuller, fŭl'lĕr, *n. s.* చాకలవాడు.

Fullers-earth, fŭl'lĕrz-erth', *n. s.* చవుడు, చవిటిమన్ను, చవిటిపఱ.

Full-eyed, fŭll'ȳd, *adj.* పెద్దకండ్లుగల, గొప్పకండ్లుగల.

Full-fed, fŭll'fed', *adj.* కడుపునిండిన, మాంసలమైన, స్థూలమైన.

Fullfraught, fŭll'frât, *adj.* సంపూర్ణమైన, నిండిన.

Fullingmill, *n. s.* బట్టలను చలవచేసే యంత్రము.

Fullmouthed, *adj.* గంభీరస్వరముగల, పెద్దగొంతుగల.

Full-sized, *adj.* పెద్ద, గొప్ప.

Full-speed, *adv.* అతిత్వరగా, మహావేగముగా.

Full-spread, fŭll'spred', *adj.* చక్కగా విచ్చిన, తెరచిన, వికసించిన.

Fully, fŭl'ly, *adv.* సంపూర్ణముగా, పూర్తిగా, నిండా, బాగా. I am * convinced of this దాన్ని గట్టిగా నమ్మినాను. * half నిండుసగము.

To Fulminate, fu'mi-nāte, *v. a.* to utter as a curse or censure గర్జించి చెప్పుట, గద్దించిచెప్పుట పిడుగుపడ్డట్టు చెప్పుట. the Pope *d curses against him గురువు అతనికి శాపము యిచ్చినాడు. he *d threats గద్దించినాడు. fulminating powder నిప్పు తగిలితే తుపాకి వేటుతేచినట్టు ధమీలు మనే మందే పొడి.

Fulmination, ful-mi-nā'shon, *n. s.* గర్జించి చెప్పడము. గద్దించి పిడుగుపడ్డట్టు చెప్పడము. after the * of this curse యీ శాపము యిచ్చిన తరువాత.

Fulminatory, *adj.* గర్జించే, గద్దించే.

Fulness, fŭl'ness, *n. s.* పూర్తి, సంపూర్తి పరిపూర్ణత, తృప్తి, విస్తారము. * of flesh కాయపుష్టి, బలుపు. * of age ప్రౌఢిమ వార్ధక్యము. in the * of time పరిపక్వమైన సమయములో, కాలము పండినప్పుడు. Eph. I 10. కాలసంపూర్ణయుగాంతే A†. In Col I. 19. pleroma సంపూర్ణత్వము A†. సంపూర్ణము B†. G†. పరిపూర్ణము. F†.

Fulsome, ful'sum, *adj.* అసహ్యమైన, రోతైన, వెగటైన, చీదరైన, రసాభాసమైన, పిచ్చియైన.

Fulsomely, *adv.* అసహ్యముగా, రోతగా, చీదరగా.

Fulsomeness, *n. s.* అసహ్యము, రోత, వెగటు, చీదర, రసాభాసము, పిచ్చితనము.

To Fumble, fum'ble, *v. n.* తడమాడుట, తవుళ్లాడుట, పుణకరించుట. he *d in the bag till he found the rupee ఆ సంచిలో తవుడు వాడి ఆ రూపాయ యెత్తినాడు. the sick man was fumbling with his fingers ఆ రోగి పుణకరింతలు పెట్టుతూ వుండినాడు.

Fumbler, fum'blĕr, *n. s.* తడమాడేవాడు, తవుళ్లాడేవాడు, పుణకరింతలు పెట్టేవాడు.

Fumbling, *n.s.* తడమాటము, తణుకులాట, పుణకరింపు.

Fumblingly, *adv.* తడమాటముగా, తవుళ్లాడుతూ, పుణకరిస్తూ.

Fume, fūme, *n. s.* పొగ, ఆవిరి, కంపు, వాసన, ఘాటము, వేండ్రము, ఉద్రేకము. the *s of the drain are intolerable మోరికంపు పట్టకూడలేదు. *s of anger కోపోద్రేకము.

To Fume, fūme, *v. n.* పొగుసుట, కంపుకొట్టుట. fuming with rage ఆగ్రహావేశ, మండిపడి, రేగే.

To Fumigate, fū'mi-gāte, *v.a.* పొగవేసుట, ధూపము వేసుట.

Fumigation, fū-mi-gā'shon, *n. s* పొగవేయడము, ధూపము వేయడము.

Fuming, *adj.* పొగసే, కంపుకొట్టే, మండిపడే, రేగే.

Fumingly, fūm'ing-ly, *adv.* ఆగ్రహావేశ మండిపడి, రేగి.

Fun, fun, *n. s* ఆట్లాట, లీల, వేడుక, పరిహాసము, యెకసక్కెము.

To Fun, fun, *v. a* to deride యెగతాళిచేసుట, యెకసక్కెముచేసుట, పరిహాసముచేసుట.

Funambulist, *n. s.* a rope dancer తాటిమీద నడిచేవాడు, అనగా దొమ్మరివాడు.

Function, fungc'shon, *n. s.* కర్మము, ధర్మము,వృత్తి, వ్యాపారము, వుద్యోగము, వ్యవహారము, అధికారము. sleep, digestion &c. are *s of the body నిద్ర, జీర్ణము కావడము మొదలైనవి దేహధర్మములు.

Functionary, *n. s.* అధికారి, వుద్యోగస్థుడు, వ్యవహారస్థుడు.

Fund, fund, *n. s.* మూలధనము, బండవలము. a * of wit చాతుర్యనిధి, అత్యంతచాతుర్యము. a * of learning విద్యానిధి. *s రూకలు, ధనము, ఆస్తి. the government *s బొక్కసము, కోశము, సర్కారు పైకము.

Fundament, fun'da-ment, *n. s.* ఆసనము, గుదము.

Fundamental, fun-da-men'tal, *adj.* మూలాధారమైన, ఆకరమైన, ప్రధానమైన. a * principle మూలసిద్ధాంతము. ఆదిమసిద్ధాంతము. * rules మూలమాత్రములు.

Fundamentally, fun-da-men'tal-ly, *adv.* సమూలతః, సమూలముగా, మొదటినుంచి, తోతిగా. this is * wrong యిది సమూలము అన్యాయము. these two are * the same మూలతః యివి రెండు ఒకటే.

Fundamentals, *n. s.* మూలసిద్ధాంతములు, ఆదిమసిద్ధాంతములు.

Funeral, fū'ner-al, *n. s.* the procession with which the dead are carried పీనుగను యెత్తుకొని పోవడము. the * was going along పీనుగను యెత్తుకపోతూ వుండినారు. I met a * on my way home నేను యింటికి పొయ్యేటప్పుడు పీనుగను యెదురుగా యెత్తుకవచ్చినారు. or obsequies ఉత్తరక్రియలు. * ceremonies among Hindus కర్మాంతము, దినవారములు. they marched in * order (or juniores priores) పిన్నలుముందు, పెద్దలు వెనకగా నడిచినారు.

Funeral, fū'ner-al, **Funereal**, fū-nē'rē-al, *adj.* ఉత్తరక్రియల సంబంధమైన, అఘోరమైన, భయంకరమైన, చావురుమును వుండే. * rites ప్రేతకర్మములు. * darkness చావుచీకటి, పాడుచీకటి. * elegy చావువర్ణన, చావుచరిత్ర. * pile చితి, కాష్ఠము, సొద.

Fungous, fung'gus, *adj.* కుక్కగొడుగువంటి, ఉబ్బైన, వనికిమాలిన. * flesh that grows out upon the lips of wounds దుర్మాంసము.

Fungus, fungus', *n. s.* కుక్కగొడుగు, బూజు. a mere * of a man చవ్వమనిషి. plu. Fungi.

Funk, *n. s.* or fright బెదురు, భయము. or stink కంపు. it is a low word యిది పోకిరిమాట. అది రానిది.

To Funk, *v. n.* to stink through fear భయపడుట.

Funnel, fun'nel, *n. s.* గరగడము, గొట్టము, అడుగున గొట్టము గల గిన్నె, దీన్ని పొన్నలంటారు. బుడ్లు మొదలైనవాటిలో సారాయి మొదలైనవాటిని పోయడానకు వుపయోగమైన సాధనము. for smoke పొగపొయ్యేటందుకై పొగగూటిలో పెట్టే యినపగొట్టము. * shaped వికసించిన పుష్పాకారమైన.

Funning, *n. s.* ఆట్లాట, యెగతాళి, హాస్యము, వేడుక.

Funny, *adj.* నవ్వించే, చోద్యమైన, కుతూహలమైన, యెగతాళిగా వుండే, సరసమైన, వికారమైన.

Funny, *n. s.* a light boat చిన్నపడవ.

Fur, fur, *n. s.* బొచ్చు, రోమము, బొచ్చుగలచర్మము, యిది పిల్లి, వెలుగ్గొడ్డు, పునుగు, పులి, వీటిబొచ్చును గురించినమాట. the * was rubbed off his hat వాడి టోపిమీది బొచ్చు రాలిపోయినది. there was * upon his tongue వాడి నాలుకమీద తెల్లగా పూచి వుండినది.

Furbelow, fur'bē-lō, *n. s.* పూరేకము స్త్రీలు తొడుక్కునే ఒట్టలయొక్క పొరతరపు పేటంచు, సుందరమడి అంచు.

Furbelowed, *adj.* పేటంచుగల సుందరమడి యంచుగల. See Furbelow.

To Furbish, fur'bish, *v. a.* తోముట, చిలిమి చేయుట, మెరుగు పెట్టుట.

Furbished, *adj.* తోమిన, చిలిమిచేసిన, మెరుగు వేసిన.

Furbisher, *n. s.* తోమేవాడు, చిలిమిచేసేవాడు, మెరుగు వేసేవాడు.

Furcated, fur'cāt-ed, *adj.* Forked పంగలుగల, పంగలైన.

Furious, fū'ri-us, *adj.* ఆగ్రహముగల, రేగిన, ఉగ్రమైన, ప్రచండమైన. at seeing this he was quite * దాన్ని చూచి మహా రేగినాడు. Vulgarly used for Exceeding, great, vast విస్తారమైన. this put him to * expence యిందువల్ల వాడికి నిండా రూకలు పట్టినది.

Furiously, fū'ri-us-ly, *adv.* ఆగ్రహముగా, ఉగ్రముగా ప్రచండముగా. vulgar word for Much, exceedingly, విస్తారముగా, మహా. it is * cold బహుచలిగా వున్నది.

Furiousness, *n. s.* ఆగ్రహము, ఉగ్రము, ప్రచండము.

To Furl, furl, *v. a.* చుట్టుట, యెత్తికట్టుట. they *ed the sails వాడ చాపలను యెత్తికట్టినారు. the bird *ed its wings పక్షి రెక్కలను ముడుచుకొన్నది.

Furled, *adj.* చుట్టిన, యెత్తికట్టిన. when the umbrella was * గొడుగును మూసినతరువాత. * wings ముడుచుకొన్న రెక్కలు. * in darkness అంధకారగ్రస్తమైన, చీకటియైన.

Furlong, fur'long, *n. s.* పరుగ మైలుదూరము.

Furlough, fur'lō, *n. s.* సెలవు, సెలవుమీద దేశమునకు

పోయివుండే కాలము. he is gone on * for a year వొకసంవత్సరమునకు శలవు పుచ్చుకొనిపోయి వున్నాడు. I completed the Telugu dictionary during a * in England శలవు తీసుకొని యింగిలండు కుపోయి వుండినప్పుడు తెలుగు నిఘంటువును సంపూర్తి చేసినాను.

Furmenty, *n. s.* పాయసము.

Furnace, fur'nace, *n. s.* కొలిమి, ఆవము, అగ్నికుండము, హోమము కరిగించేబట్టీ. a portable * కుంపటి, పొయ్యి. smelting * ముద్దకొలిమి. he was tried in the * of affliction కడగండ్లు పడి తేరినవాడు, ముక్కాకలు తీరినవాడు. Harischandra was tried in the * of affliction హరిశ్చంద్రుడు నానా కడగండ్లను పొంది పరీక్షింపబడ్డాడు.

To Furnish, fur'nish, *v. a.* సిద్ధపరచుట, అమర్చుట, జాగ్రతచేసుట, యిచ్చుట. he *ed the house ఆ యింటికి కావలసిన సామానులను జాగ్రతచేసినాడు, ఆ యిల్లు ముస్తీబు చేసినాడు. he *ed the troops with ammunition ఆ దండుకు మందుగుండు జాగ్రతచేసినాడు, సర్బరా చేసినాడంటారు. the bird *es her young with food ఆ పక్షి పిల్లలకు ఆహారమును తెచ్చిపెట్టుతున్నది. this *ed him with an excuse యిందువల్ల వాడికి వొకసాకు చిక్కినది. I *ed him with dress వాడికి బట్టలు నేను యిచ్చినాను.

Furnished, *adj.* సిద్ధముచేయబడ్డ, అమర్చిన, శృంగారించిన. the house was completely * యిల్లో యావత్తు సిద్ధముగా వుండినది. a house * with tables and chairs బల్లలు కుర్చీలు వేసి, సిద్ధముచేసియుండే యిల్లు. when the cow is * with horns ఆవుకు కొమ్ములు రాగానే. when the child's mouth was * with teeth బిడ్డకు పండ్లు వచ్చినప్పుడు. he was * with no excuse for this యిందుకు వాడికి సాకు చిక్కలేదు. when he was * for battle యుద్ధానికి సన్నద్ధుడైనప్పుడు.

Furnisher, *n. s.* అమర్చేవాడు, జాగ్రత చేసేవాడు, సంపాదించిపెట్టేవాడు.

Furniture, fur'ni-ture, *n. s.* సామాను. * of a house గృహోపకరణములు, తట్టుముట్టు, అనగా కురిచీలు, బల్లలు మొదలైనవి. plough * యేరుకలప. kitchen * పాత్రసామగ్రిలు.

Furred, *adj.* బొచ్చుగల.

Furrier, fur'ri-er, *n. s.* బొచ్చుగల నాణ్యమైనతోళ్లు అమ్మేవాడు.

Furrow, fur'ro, *n. s.* చాలు, నాగేటిచాలు. *s in the face ముఖమందు పడే ముడతలు.

To Furrow, fur'ro, *v. a.* చాలుకొట్టుట, దున్నుట.

Furrowed, *adj.* చాళ్లుగల, చాళ్లుకొట్టిన. * land దున్నినపొలము. * cheeks ముడత బడ్డ చెక్కిళ్లు.

Furry, fur'ry, *adj* బొచ్చుగల. the squirrel's tail is * వుడత యొక్క తోక బొచ్చుగలది. in fever the tongue is * జ్వరములో నాలుకగా తెల్లగా పూచి వుంటున్నది.

Fursung, *n. s.* (parasung) about 4 miles సుమారు రెండు కోసులదూరము.

Further, fur'ther, *adj.* అవతలి ఆవలి. the * house అవతలియిల్లు. I have a * request to make నేను యింకా వొకమనవి చేసుకోవలసి వున్నది. a * examination పునర్విమర్శ. * particulars కడమ వైనములు. on the * side అవతలితట్టున. until * orders మళ్ళీ వుత్తరవు అయ్యేపర్యంతము.

Further, fur'ther, *adv.* మరిన్ని, పైగా, యింకా, యికను, యిదిగాక. nothing * మరేమీ లేదు. I have nothing * to say నేను యింక చెప్పుకోవలసిన దేమిన్ని లేదు. I know nothing * than this యింతకు మించి నేనేమిన్ని యెరగను. they were then * on than her వాండ్లప్పట్లో దానికంటే దూరాన వుండినారు. it is * on in the book ఆ గ్రంథములో అది యింకా ముందుగా వున్నది.

To Further, fur'ther, *v. a.* సహాయముచేసుట, అనుకూలము చేసుట, ప్రోత్సాహము చేసుట, ప్రోద్బలము చేసుట, అధికపరచుట.

Furtherance, *n. s.* సహాయము, అనుకూలము, ప్రోత్సాహము, ప్రోద్బలము. for the * of this object యీ కార్యమునకు అనుకూలముగా.

Furtherer, *n. s.* సహాయము చేసేవాడు, అనుకూలము చేసేవాడు.

Furthermore, fur'ther-more, *adv.* యిదిన్నిగాక, యింతేకాకుండా, పైగా, మరిన్ని.

Furthest, *adj.* కడాపటి, అవతలి, బహుదూరమైన.

Furthest, *adv.* బహుదూరముగా.

Furtive, fur'tive, *adj.* దొంగతనమైన. * glances దొంగచూపులు. by * arts దొంగతనముగా.

Fury, fū'ry, *n. s.* అతికోపము, ఆగ్రహము, ఉగ్రము, కోపావేశము. in the * of the chase వేటాడే

వేగముతో, from the * of the fire నిప్పుమందే వేగమువల్ల. from the * of the wind గాలియొక్క వడిచేత. or mad woman మండిపడేస్త్రీ. or a violent goddess కాళివంటి వొక దుష్ట దేవత.

Furze, furze, *n. s.* వొకతరహా ముండ్ల చెట్టు.

Furzy, furz'y, *adj.* ముండ్ల చెట్లుగల.

To Fuse, fūze. *v. a.* కరిగించుట.

To Fuse, fūze, *v. n.* కరుగుట.

Fuse, fūze, *n. s.* See Fuze.

Fusee, fū-zēe, **Fusil**, fū-zē', *n. s.* firelock తుపాకి.

Fusee, fū-zēe', *n. s.* of a bomb బాంబుగుండులో దోపివుండేవత్తి.

Fusibility, *n. s.* కరిగేగుణము. from the * of lead సీసము కరిగేటిది గనక.

Fusible, fū'zi-ble, **Fusil**, fū'zil, *adj.* కరిగే. కరగ గూడిన. lead is easily * సీసము సులభముగా కరిగేటిది.

Fusiform, *adj.* కదురు ఆకారముగా వుండే అది అర్ధిగా వుండే. చిలుకూపముగా వుండే.

Fusileer, *n. s.* తుపాకి గలవాడు, సిపాయి.

Fusing, Fusion, fū'zhon, *n. s.* కరగడము, కరిగి నీళ్ళుగా వుండడము. lead in a state of * కరిగి నీళ్ళుగా వుండే సీసము.

Fuss, fuss, *v. s.* తొందర, రచ్చ, ఆర్భాటము, దడదిడలు, తెలిపోని ఆయాసము, వృథాశ్రమము. to make a * ధూముధాము చేసుట. రచ్చచేసుట.

Fussy, *adj.* busy, plaguy తొందరపడే, తొందరపెట్టే, పీకులాడే.

Fustian, fust'yan, *n. s.* cloth వొకతరహా బట్టగుడ్డ. or empty pretence పిచ్చిఆడంబాలు, వట్టిదడదిడలు, వట్టివాగ్డంభము.

Fustian, fust'yan, *adj.* వొకతరహాగుడ్డతో కుట్టిన. వట్టిదడదిడలైన, పిచ్చిఆడంబాలుగల.

Fustic, *n. s.* వొకతరహా రంగు.

Fustiness, fus'ti-ness, *n. s.* బూజు, బూజుకంపు.

Fusty, fus'ty, *adj.* బూజుపట్టిన, పాతిన, బూజుకంపు కొట్టే, మగ్గువాసనవచ్చే. * stories పనికిమాలిన కథలు.

Futile, fū'tile, *adj.* నిరర్థకమైన, నిష్ఫలమైన, పనికిమాలిన, వ్యర్థమైన.

Futility, fū-til'i-ty, *n. s.* నిరర్థకత్వము, వ్యర్థము. from the * of his argument వాడు చెప్పే న్యాయములు పనికిరానివి గనక.

Future, fū'tūre, *adj.* రాబొయ్యే, ఆగామియైన, భవిష్యత్, భావి. a * payment యికమీద చెల్లించవలసిన రూకలు. the * tense భవిష్యత్కాలము. in * యికను యికమీదట.

Future, fūtūre, *n. s.* భవిష్యత్కాలము, రాబొయ్యే గతి, సంభవించపొయ్యేటిది.

Futurity, fū-tū'ri-ty, *n. s* భవిష్యత్కాలము, యికను రాబొయ్యేకాలము, రాబొయ్యేగతి. events yet in the womb of * యికను సంభవించపొయ్యే పనులు. knowledge of భవిష్యజ్జ్ఞానము.

Fuze, *n. s.* (the match) జానకితాడు, ఫిరంగి కాల్చేవత్తి.

To Fuzz, fuzz, *v. n.* పొగగా లేచిపోవుట. దుమ్ముగా యెగసిపోవుట.

Fuzzball, *n. s.* కుక్కగొడుగువంటి వొకతరహా కాయ.

Fuzzy, *adj.* (soft like blotting paper) మెత్తని. పూరే, పూచిపొయ్యే.

Fy, fȳ, *interj.* ఛీ. థూ.

G. కొన్నిచోట్ల సంకేతాక్షరముగా వున్నది G. R. అనగా George Rex : యిది పూర్వపు రాజుయొక్క వ్రాలు. E. G. అంటే example gratiâ for example దీనికి, అనగా, యేమంటే, కింటా, కింతు యని అర్థము.

Gabardine, gab-ar-dēne', *n. s.* పొకాయ, యిది కావ్యమందే వచ్చేమాట.

Gabber, *n. s.* See Jabber యిది అపరూపపదము.

To Gabble, gabble, *v. n.* వదురుట, పేలుట, కూసుట, లొడలొడమనుట. యిది బాతును గురించినమాట. the duck *s బాతు కూస్తున్నది.

Gabble, gabble, **Gabbling**, *n. s.* పిచ్చికూతలు, వెర్రి మాటలు. లొడలొడ. the * of the geese awoked him బాతులయొక్క కూతలచేత లేచినాడు.

Gabbler, gab'blĕr, *n. s.* వదురుబోతు.

Gabion, gā'bi-on, *n. s.* వొకతరహా బుట్ట, వొకతరహా తడక.

Gable, gāble, *n. s.* Gable end కురుమాడు. a * wall కురుమాడుగోడ.

Gaby, *n. s.* or fool వెర్రిముఖము, యిది పనికిమాలిన మాట.

Gad, gad, *n. s.* a pin ఆణి. చీల, ముల్లు.

To Gad, gad, *v.n.* దిమ్మరిగా తిరుగుట, దేశమ్మరిగా తిరుగుట.

Gad-about, *n. s.* దిమ్మరిగాతిరిగేవాడు, దేశమ్మరాశి.

Gadder, gad'dĕr, *n.s.* దిమ్మరిగా తిరిగేవాడు, దేశమ్మరాశి.

Gadfly, gad'flȳ, *n. s.* జోరీగ.

Gaff, gaff, *n. s.* వాడయొక్క మూడో స్తంభములో చాపకట్టడానికై వుండే పైకర్ర.

Gaffer, gaf'fĕr, *n. s.* ముసలయ్య. తాత.

To Gag, gag, *v. a.* మనిష్యొన్ని గట్టుట అనగా మాట్లాడనియ్యకుండా నోటికి అడ్డముగా కట్టెను బెట్టి కట్టివేసుట. he issued a *ging order మనుష్యులు మాట్లాడకుండా గట్టిగా ఆజ్ఞాపించినాడు.

Gag, gag, *n. s* మనిష్యొన్ని, వాకట్టు, అనగా మాట్లాడనియ్యకుండా నోటికి అడ్డముగా కట్టేకర్రయొక్క.

Gage, gāġe, *n. s.* or pledge కుదువ, యీడు, యీ అర్థము ప్రయోగములో లేదు. or measure కొలతవాకోలత, ప్రమాణము. See Guage.

To Gage, gāġe, *v. a.* కుదువబెట్టుట, యీ అర్థము ప్రయోగమందు లేదు. or to measure కొలుచుట. See to Gauge, and to Engage.

To Gaggle, gag'gle, *v. n.* to cackle బాతులవలె అరుచుట.

Gaiety, *n. s.* ఉల్లాసము.

Gaily, *adv.* ఉల్లాసముగా, వేడుకగా.

Gain, gān, *n. s.* ఆదాయము, లాభము, ఫలము, ప్రయోజనము.

To Gain, gān, *v. a.* పొందుట, సంపాదించుట, గడించుట. he *ed it అది వాడికి దొరికినది, చిక్కినది, లభించినది. he *ed the game or cause or victory గెలిచినాడు, జయించినాడు. the disease was *ing ground అరోగము పొడుగుతూ వుండినది, ప్రబలమౌతూ వుండినది. at this time robbers were *ing ground అప్పుడు దొంగలు విస్తారమైనారు. he *ed them over వాండ్లను తనకు లోపరచుకొన్నాడు, వశ్యము చేసుకొన్నాడు, అనుకూలము చేసుకొన్నాడు. he *ed the shore దరిచేరినాడు. they *ed the top of the hill కొండకొనకు పోయి చేరినారు.

To Gain, gān, *v. n* అభివృద్ధియౌట, పెరుగుట, హెచ్చుట. ప్రబలమౌట. the water was *ing upon us మాకు మరిమరి నీళ్లు వుబుకుతూ వుండినది.

Gained, *adj.* పొందిన, సంపాదించిన, గడించిన, దొరికిన, లభించిన, వచ్చిన, ప్రాప్తమైన, గెల్చిన, జయించిన. It was * అది సామకూలమైనది, చిక్కినది.

Gainer, *n.s.* గెలిచినవాడు, లాభమును పొందినవాడు. they were great *s by this యిందులో వాండ్లకు మంచిలాభము చిక్కినది.

Gainful, gān'fŭl, *adj.* ఆదాయముగల, లాభకరమైన.

To Gainsay, gān-sā', *v. a.* కాదనుట, వద్దనుట, అడ్డముచెప్పుట, ఆక్షేపించుట, దురాక్షేపణచేసుట, విరోధముగా మాట్లాడుట.

Gainsayer, *n. s.* ఆక్షేపించేవాడు, వితండవాది.

Gainsaying, *n. s.* అడ్డముచెప్పడము, కాదనడము, యెదురాడడము, వితండవాదము. without * నిరాక్షేపముగా.

Gainst, *prep.* అనగా, against.

Gairish, gā'rish, *adj.* చిత్రవిచిత్రమైన.

Gait, gāt, *n. s.* గమనము, నడక, నటనము. a mincing * హంసగమనము, హంసగమనము.

Gaiters, *n. s.* చీలమండలు మొదలుకొని మోకాలిదాకా వేసుకొనేగుడ్డ, తోలు, దీన్ని బత్తాసు లనే తరలిస్తారు.

Gala, gā'la, *n. s.* పెద్దవిందు, పండుగ, ఉత్సవము.

Galangal, *n. s.* సన్నదుంపరాష్ట్రము. The Tariff says దుంపరాష్ట్రకము.

Galaxy, gal'ax-y, *n. s.* ఆకాశగంగ. that poem is a * of beauties ఆ కావ్యము సౌందర్యనిధి. a * of beauty and fashion సౌందర్యనిధి. సౌందర్యసమూహము.

Galbanum, gal'ba-num, *n s.* సాంబ్రాణివంటి వొక తరహాబంక, వొకరకమైనగుగ్గిలము.

Gale, gāle, *n. s.* a gentle wind గాలి, మలయమారుతము, పిల్లగాలి. or storm గాలివాన, ప్రచండవాయువు.

Galen, *n. s.* ధన్వంతరివంటి వొక వైద్యుని పేరు. a son of * వైద్యుడు.

Galingal, *n. s.* See Galangal.

Galiot, gal'yot, *n. s.* చిన్నవాడ.

Gall, gâll, *n. s.* పిత్తము, పైత్యము, చేదు, పిచ్చు. bitter as * చేదువిషముగావుండే the * of bitterness చేదువిషము. ox * గోరోచనము. a drug called camels * పావుదారు. * nuts, *s used in ink మాచికాయలు, మాజాఫలములు. * bladder పిత్తకోశము. పిత్తనీరుతిత్తి. I felt as if my * was poured out (Doddridge) నా ప్రాణము విసికినది. in the * of wickedness దుర్మార్గములో

విషమందు. In Acts XIII. 28. ఆ శ్రుతి తెపావన్య A†.

To Gall, gâll, *v. a.* or to rub రాపిడిచేత గాయము చేసుట. the string *ed the paper దారము వొరుసుకొన్నందుచేత ఆ కాగితము దోగిపోయినది. a *ed skin దోగిపోయినతోలు. to tease, to vex ఉపద్రవముచేసుట, యిబ్బందిచేసుట, చిదరపెట్టుట. a *ed sore కొట్టుకొనిపోయినగాయము, వొరుసుకొనిపోయిన గాయము. he was much *ed at these expressions యీమాటలు విని వాడు మహా సంకటపడ్డాడు, యిబ్బందిపడ్డాడు.

Gallant, gal'lant, *adj.* ఘనమైన, శ్రేష్ఠమైన, a * horse దొడ్డగుర్రము. a * deed ఘనమైనపని, శూరకృత్యము. a * house సొగసైనయిల్లు, శృంగారమైనయిల్లు, యీశబ్దము యొక్క సొగ అర్థము నా తెపలికి తె. he was * to her ఆమె యెడల మహాఘనముగా నడుచుకొన్నాడు, అనగా మర్యాదగా నడుచుకొన్నాడు అని భావము.

Gallant, gal-lant', *n. s.* విటకాడు, మిండగాడు, స్త్రీలోలుడు.

Gallantee show, *n. s.* బొమ్మలాట.

Gallantly, gal'lant-ly, *adv.* ఘనముగా, దివ్యముగా, పరాక్రమముగా. he painted the house * ఆ యింటికి సొగసుగా వర్ణము పెట్టినాడు.

Gallantry, gal'lant-ry, *n. s.* bravery ఘనత, ధైర్యము, పరాక్రమము, శౌర్యము. civility అడదనే మర్యాద. Lasciviousness శృంగారచేష్ట, అనగా రంకు, స్త్రీలోలత. the language of * (or courting) సరసాలాపము. a man of * పరాక్రమ వంతుడు, విటకాడు.

Galleon, gal-lûm', *n. s.* వొకతరహావాడ.

Gallery, gal'lĕr-y, *n. s.* కాశ్వారము, వారపాక, వసార. * underground సొరంగము, a statue * or picture * ప్రతిమలనుగాని పటములనుగాని వుంచేశాల. quarter * (the privy on board-ship) వాడలో వుండే మరుగుపెరడు.

sword వాండ్లను కత్తిపాలుచేసినాడు. he gave her an embrace దాన్ని కౌగిలించుకొన్నాడు. he gave them employ వాండ్లను పనిలో పెట్టినాడు. he gave evidence సాక్షి చెప్పినాడు. * an example of this rule యీ సూత్రమునకు వుదాహరణ చెప్పు. he gave me a fall నన్ను పడద్రోసినాడు. they gave him a flogging వాణ్ని కొట్టినారు. this *s ground for suspicion యిది సందేహానికి ఆస్పదమౌతున్నది. he gave them an invitation వాండ్లకు విందుచేసినాడు. he gave her a kiss దాన్ని ముద్దుపెట్టుకొన్నాడు. the horse gave a leap ఆ గుర్రము దుమికినది. గంతువేసినది. to * leave సెలవుయిచ్చుట. they gave him this name వాడికి యీ పేరు పెట్టినారు. he gave a promise for two hundred rupees యిన్నూరురూపాయలు యిస్తానన్నాడు. to * punishment శిక్షించుట. this medicine gave relief యీ మందుచేత గుణము కలిగినది. the judge gave sentence న్యాయాధిపతి తీర్పు చెప్పినాడు. to * a shout బొబ్బలుపెట్టుట. అరుచుట. she gave a sigh అదినిట్టూర్పు విడిచినది. he gave them the silp వాండ్ల వద్దనుంచి తప్పించుకొన్నాడు. this *s no sound యిది మోగదు. వాగదు. he gave his statement in writing చెప్పవలసినదాన్ని వ్రాసియిచ్చినాడు. to * suck చన్నిచ్చుట. to * tongue అరుచుట. కూసుట. do not * him trouble వాణ్ని తొందరపెట్టక. to * vant యెడమిచ్చుట. he gave vent to his feelings మనసులోవుండే దాన్ని వెళ్ళకక్కినాడు. he gave vent to anger ఆగ్రహపడ్డాడు. the bridge gave way ఆ వారధి పగిలిపోయినది. they gave way before him వాడికి తొలిగినారు. the cloth or paper gave way ఆ గుడ్డగాని కాగిదముగాని చినిగినది. the troops did not * way సేనవెనకతీయలేదు. the rope gave way తాడు తెగిపోయినది. వూడినది. his health gave way వాడికి వొళ్లు కుదురులేదు. he leaned upon the table and it gave way మేజమీద ఆనుకొన్నందున అది వొరిగినది. by reason of the rain the floor gave way వాననీళ్లు నిలిచినందున తళవరస అనగా పరిచిన రాళ్లు కుంగినది. దిగబడ్డది. the nail gave way ఆచీల వూడినది. they gave way to ill will కార్పణ్యమును వహించినారు. he gave me his word for it అందుకు నేను వున్నానన్నాడు. Phrases—* me a man who would act thus యిట్లా చేసేవాడెవడో చూపు. * me to know the truth నాకు నిజమును తెలియచెయ్యి. I have given him to know that he must pay నీవు చెల్లించవలసినదని వాడికి తెలియచేసినాను. Four villages at 200 men each, *s 800 గ్రామమువొకటింటికి యిన్నూరుమంది చొప్పున నాలుగువూళ్ళకు యెనమన్నూరుమంది అవుతున్నారు. With prepositions, to * away యిచ్చివేసుట. the flower *s forth it's smell ఆపుష్పము వాసన కొట్టుతున్నది. the diamond *s forth light ఆ వజ్రము మెరుస్తున్నది. he gave out or supplied rice to the army వాడు బియ్యమును దండుకు వేసినాడు. he gave out or circulated that the king was dead రాజు చచ్చినాడని వదంతిని పుట్టించినాడు. he gave over the business ఆ పనిని మానుకొన్నాడు. the doctor gave the patient over వైద్యుడు ఆరోగిని చెయ్యి విడిచిపెట్టినాడు. he gave up the money to the robbers ఆ రూకలను దొంగలకు ధారపోసినాడు. he gave up his life ప్రాణమును విడిచినాడు. at last he gave up the business తుదకు ఆ పనిని మానుకొన్నాడు. he gave up the idea ఆశను వదులుకొన్నాడు. he gave himself up to drinking తాగుబోతైనాడు. he gave himself up for lost వాడు నిరాశచేసుకొన్నాడు. he gave the money up for lost ఆ రూకలు పోయినదానితో జమగా యెంచుకొన్నాడు. she gave herself up to tears అది వూరికె యేడవసాగినది. he gave himself up to study చదువుమీద పడ్డాడు.

To Give, give, *v. n.* to yield or to sink లొంగుట. వంగుట. కుంగుట. * back తొలిగివుండండి. he gave into their plot వాండ్లకుట్రలో వీడున్ను కలిసినాడు. he gave into their doctrines వాండ్లమతములో పడ్డాడు.

Given, *adj.* యిచ్చిన. వుద్దేశించిన. ఉద్దిష్టమైన. they first ascertain the value of the * house యిన్నొకొక యింటి వెలను ముందర నిష్కర్ష చేస్తారు. ఫలానియింటి వెలను ముందర నిష్కర్ష చేస్తారు. take the * number and divide it by fourteen అవుద్దిష్టమైన వొద్దును పధ్నాలుగుతో భాగించు. the * distance యిన్నొకొక దూరము. in any * village ఉద్దేశించుకొన్న వూళ్ళల్లో యెందులోనైనా వొకటిలో. she was piously *

అది భక్తురాలైనది those who are * to holiness జ్ఞానతత్పరులైన వాండ్లు. those who are * up to their lusts మోహపరవశులు, కామబద్ధులు. he is * up to her దానివలలో పడ్డాడు. he is * up to folly పాపరతుడైనాడు. * under my hand ఇటని నా వ్రాలు.

Giver, *n. s.* యిచ్చేవాడు, దాత.

Giving, *n. s.* యివ్వడము. alms *భిక్షపెము యివ్వడము, భిక్షము పెట్టడము, ముష్టి వేయడము. * a women in marriage పెండ్లి చేసి యివ్వడము, కన్యాదానము.

Gizzard, giz'zard, *n. s.* పక్షికడుపులో వుండే వొక అంగము, యిది తినే ఆహారమును అరగ్గొట్టుతున్నది. దీన్ని కన్నపుకాయ, కందనకాయ, పులవకాయ అని అంటారు. he frets his * about it (Johnson) అందుకు సంకటపడుతాడు, వేసటపడుతాడు.

Glaciers, *n. s.* మంచుగడ్డలు కట్టుకొనివుండే పర్వతము.

Glacis, *n. s.* glā'ces *or* gla-cēs', *n. s.* In fortification a sloping bank కోటగోడను ఆనుకొని యేటవాలుగా వుండే బయలు.

Glad, glad, *adj.* సంతోషముగా వుండే, ఆనందముగా వుండే. I am * to see you నిన్ను చూచినది నాకు సంతోషమే. In the following instances pleasure is not meant: At last he was * to sell his children తుదకు వాడికి బిడ్డలు అమ్ముకోవలసివచ్చినది. In this misery the King was * to eat dry bread యీ కొంటెలో రాజు వట్టి ఎండిపోయిన చిక్కిన రొట్టె తినవలసివచ్చినది. I shall be * to see you to-morrow evening రేపు సాయంకాలము రా. I should be * to know what you mean by this యిది యేమిటో. I should be * to know who gave you authority to do this యిట్లా నిన్నెవరు చెయ్యమన్నారో. they fled and were * to hide themselves in a pit వాండ్లు పరుగెత్తిపోయి యిదే చాలునని వొక పల్లములో దాగినారు.

To Glad, glad, **To Gladden,** glad'dn, *v. a.* సంతోషపెట్టుట, ఆనందింపచేసుట. at last the long expected letter *ded his eyes బహుదినములుగా యెదురుచూస్తూ వుండిన జాబు తుదకు వాడికండ్లకు పండుగ చేసినది.

Gladdened, *adj.* సంతోషించిన, ఆనందించిన.

Glade, glāde, *n. s.* తోంక, కొండబసందు, అడవిసందు, అడవిలో వుండే కొంచెపాటిబయలు.

Gladiator, glad-i-ā'tor, *n. s.* జెట్టి, మల్లుడు, కత్తిసాముచేసేవాడు.

Gladly, glad'ly, *adv.* సంతోషముగా, ఆనందముగా.

Gladness, glad'ness, *n. s.* సంతోషము, ఆనందము.

Gladsome, glad'sum, *adj.* సంతోషమైన, ఉల్లాసమైన.

Gladsomeness, *n. s.* సంతోషము, ఉల్లాసము.

Glaire, *n. s.* గుడ్డులోని గిజురు పైది తెల్లనీరు, తెల్లసొన.

Glairy, *adj.* జిగటుగావుండే. బంకలుసాగే.

Glaive, *n. s.* ఖడ్గము, యిది కావ్యములో వచ్చేశబ్దము.

Glamour, *n. s.* ఇంద్రజాలము.

Glance, glănce, *n. s.* చూపు, దృష్టి. a side * కడకంటిచూపు. at a single * I saw it was wrong చూచినమాత్రములో తప్పు అని కనుక్కొన్నాను. he comprehended the whole at a * చూచినమాత్రములో వాడికి యావత్తు గ్రాహ్యమైనది.

To Glance, glănce, *v. n.* చూచుట, దృష్టిపారుట. he *d over a book గ్రంథమును గబ్బుతుగా చూచినాడు. I saw their swords glancing వాండ్ల కత్తులు మెరుపులు చూస్తిని. to fly off in an oblique direction తాకిపక్కవాటుగా జారిపోవుట. the bullet *d off the wall and killed him ఆ గుండు గోడమీద తగిలి యెగిరే పురువడిలో వాణ్ని చంపినది. the arrow *d off బాణము తాకి పక్కవాటుగా తొలిగిపోయినది. in these words I think he *d at you నీమీద వాడు మాచగా చెప్పినట్టు తోస్తున్నది. In this letter he *s at me యీ జాబులో వాడిదృష్టి నామీద వున్నది.

To Glance, glănce, *v. a.* రాల్చుట. the tiger's eyes *d fire పులికండ్లు నిప్పులురాలుస్తవి. with eyes glancing fire నిప్పులురాలుస్తూ వుండేకండ్లుగల.

Gland, gland, *n. s.* గ్రంథి మాంసగ్రంథి కాయ. she got a violent cold and the *s of her neck were swollen దానికి పెంచా జలుబుచేసి గవదలు వుబ్బినవి. a wen is a swelling of the *s in the neck కణితి. అనగా మెడలోని కాయయొక్క వుబ్బు of poison in a snake విషతిత్తి. a * of musk. కస్తూరిపిల్ల. the pineal * కుండలినాడి సుషుమ్నా నాడి.

Glanders, *n. s* గుర్రానికి వచ్చే వొకరోగము, దీనిచేత ముక్కులో చీమిడికారి చస్తున్నది. దీన్ని సెంబా

రోగము అంటారు.

Glandular, glan'dū-lar, *adj.* గ్రంథిసంబంధమైన. See Gland.

To Glare, glāre, *v. n.* కండ్లుచెదిరేటట్టు మెరుసుట, కండ్లుమిరిమిట్లుగొనేటట్టు మెరుసుట, తళతళలాడుట the tiger *d at him ఆ పులి వాణ్ని వురిమి చూచినది.

Glare, glāre, *n. s.* overpowering lustre కండ్లు మిరిమిట్లుగొనేటట్టు చేసేకాంతి కండ్లుచెదిరే జ్యోతి. there is much * to-day నేడు యెండ కండ్లుచూడకూడలేదు. I shut the window to keep out the * అధిక వెలుతురు లేకుండా వుండడమునకై ఆ కిటికిని మూసినాను. the * blinds me యెండకు కండ్లు చెదురుతున్నవి.

Glaring, glār'ing, *adj.* స్పష్టమైన, పట్టి, వుత్త, పచ్చి. * misconduct స్పష్టమైన దుర్మార్గము. * treachery పట్టిద్రోహము. a * mistake శుద్ధతప్పు, పచ్చితప్పు. there is a * difference భేదము బాగా తెలిసేదిగా వున్నది.

Glaringly, *adv.* స్పష్టముగా, ప్రసిద్ధముగా. this was * wrong యిది శుద్ధముగా తప్పు. యిది శుద్ధ అన్యాయము.

Glass, glăss, *n. s.* the substance గాజు, కాచము. a wine * చషకము, చిన్నగిన్నె. a glassful గిన్నెడు, చెంబెడు. a mirror అద్దము. or drinking vessel గిన్నె, చెంబు. or telescope దూర్బీను. నోకు. a burning * నిప్పుపడే అద్దము. *es or spectacles సులోచనము. an hour * యిసుక ఘడియారము.

Glass, glăss, *adj.* గాజుతో చేసిన. * bracelets నల్ల గాజులు. a * window అద్దాలకిటికి.

Glassfurnace, *n. s.* గాజు కాచేకొలిమి.

Glass-grinder, *n. s.* మెరుగుపెట్టేవాడు, పట్టెలుతీర్చేవాడు.

Glass-house, glăss'hoŭse, *n. s.* గాజుకాచేయిల్లు.

Glassiness, *n. s.* తళుకు, మెరుపు, కాంతిభేదము.

Glass-metal, glăss'met-al, *n. s.* (melted glass) కరిగినగాజు.

Glass-ware, *n. s.* గాజుసామాను.

Glass-work, glăss'wurk, *n. s.* గాజుకాచేకొలిమి.

Glassy, glăss'y, *adj.* గాజువంటి, తళతళలాడే, మెరిసే. his eyes were * వాడికి తెల్లగుడ్లు వచ్చినవి.

Glastonbury-thorn, *n. s.* వొకవిధపండ్లచెట్టు. దీనికి ముండ్లు కద్దు.

Glauber's salts, *n. s.* భేదికి యిచ్చే వొక తరహా వుప్పు.

Glave, glāve, *n. s.* a sword కత్తి, యిది కావ్యశబ్దము

To Glaze, glāze, *v. a.* అద్దము వేసుట, అద్దాలువేసుట. he *d the window కిటికికి అద్దాలువేసినాడు. or to varnish మెరుగునూనె వేసుట. he *d the picture పటానికి మెరుగునూనె పూసినాడు.

Glazed, *adj.* అద్దాలువేసిన, మెరుగువేసిన. the leaves of the lime-tree are * or bright నిమ్మాకులు మెరుసేవి. a * window అద్దాలకిటికి. a * jug మెరుగువేసినజాడి * eyes తెల్లపారినకండ్లు, నెత్తురు చచ్చిన కండ్లు.

Glazier, glā'zhĕr, *n. s.* అద్దాలువేసేపనివాడు.

Gleam, glēm, *n. s.* తళుకు, మిణుకు, మెరుపు, హాటాద్దీప్తి తళుకజ్యోతి. there was not a * of daylight రవంతైనా తెల్లవారలేదు. there is a * of hope of his recovery వాడు బ్రతుకుతాడనే ఆశ రవంత వున్నది.

To Gleam, glēm, *v. n.* మిణుక్కుమనుట, తళుక్కుమనుట, మెరుసుట.

Gleaming, *adj.* మిణుక్కుమిణుక్కుమనే, తళుక్కుతళుక్కుమనే. * moonlight గుడ్డివెన్నెల.

Gleamy, glēm'y, *adj.* మిణుకుమిణుక్కుమనే, తళుకుతళుక్కుమనే.

To Glean, glēn, *v. n.* పరిగేరుట, చేలో రాలిపోయిన గింజలను యేరుట. he *ed some information there వాడు అక్కడ సమాచారమును తెలుసుకొన్నాడు.

Gleaner, *n. s.* చేలో రాలిన గింజలను యేరేవాడు, అక్కడక్కడ కొంచెము సంగ్రహించేవాడు, ఉంఛము. a * of intelligence అక్కడక్కడ కొంచెము సమాచారమును తెలుసుకొనేవాడు.

Gleanings, *n. s.* చేలో యేరుకొన్న గింజలు, పరిగలు, శేషము.

Glebe, glēbe, *n. s.* పసరికబయలు. or plough land దున్నేపొలము. or living గుడిమాన్యము, భట్టవృత్తిమాన్యము.

Glede, glēde, *n. s.* చిటిబేగ, చిన్నడేగ.

Glee, glēe, *n. s.* ఆనందము, అహ్లాదము, సంతోషము. or song of three or four voices ముగ్గురునలుగురు చేరి వొక విధముగా పాడే పాట.

Gleesome, *adj.* సంతోషమైన, ఉల్లాసమైన.

Gleet, glēt, *n. s.* రసి, రసిక, మేహరోగము, తెలుపు.

Glen, glen, *n. s* కొండలసందు, డొంక, కోన.

Glib, glib, *adj.* సరాళమైన, పటపటమనిమాట్లాడే. she is very * at a story అది వొక కథను దడదడ మని చెప్పుతున్నది.

Glibly, glib'ly, *adv.* సరాళముగా, దడదడమని. he read it off very * దాన్ని దడదడమని చదివినాడు.

Glibness, glib'ness, *n. s.* ధారాళముగా మాట్లాడడము, చదవడము. from his * of speech వాడు దడదడమని మాట్లాడడమువల్ల.

To Glide, glīde. *v. n.* జారుట, జరుగుట, పారుట. the snake *d gently పాము మెల్లిగా జరిగినది. the river*d silently యేరు నిశ్శబ్దముగా పారుతున్నది. the year *d away rapidly like a day వొక సంవత్సరము వొక దినముగా జరిగిపోయినది.

To Glimmer, glim'mĕr, *v. n.* మినుకు మినుకు మనుట. a *ing notion తెలిసి తెలియని జ్ఞానము.

Glimmering, *n. s.* మినుకు, రవంతతెలివి. a * of hope రవ్వంతఆశ. this idiot shews some * of sense యీ వెర్రివాడికి అప్పటప్పటికి కొంచెము తెలివి వస్తున్నది.

Glimpse, glimpse, *n. s.* తళుకు, మినుకు, ఈషద్దర్శనము. the night was cloudy but we had *s of the moon రాత్రి మబ్బువేసి వుండినది అయినా చంద్రుడు రవంత రవంత అగుపడెను. I had a * of it అది రవంత అగుపడెను.

To Glisten, glisn, *v. n.* మెరుసుట, నిగనిగలాడుట.

Glistening, *adj.* మెరిసే, నిగనిగలాడే.

To Glister, *v. n.* మెరుసుట, ప్రకాశించుట.

Glister, *n. s. See* Clyster.

Glisterning, *adj.* మెరిసే, ప్రకాశించే.

To Glitter, glit'tĕr, *v. n.* మెరుసుట, తళతళలాడుట.

Glitter, glit'tĕr, *n. s* తళుకు, నిగనిగ, మెరుపు.

Glittering, *adj.* తళతళలాడే, మెరిసే, ప్రకాశించే, ప్రకాశమానమైన.

Glitteringly, *adv.* తళతళమని, నిగనిగమని, ప్రకాశముగా.

To Gloat at, *v.n.* ఆశగాచూచుట, భ్రాంతిగాచూచుట, పరాకినట్టుచూచుట, తెరగువడిచూచుట. he is *ing over the prospect of our being defeated మేము వోడిపోవలెనని యెదురుచూస్తున్నాడు.

Globe, glōbe. *n. s.* గోళము, గుండు, ఉండ. the * of the world భూగోళము. a terrestrial * భూమి యొక్క వివరములు తెలిసేటందుకై భూగోళాకారముగా చేసివుంచేగుండు, కృత్రిమభూగోళము. a celestial * కృత్రిమ ఆకాశగోళము అనగా నక్షత్రము మొదలైనవాటి యొక్క వివరములు తెలిసేటందుకై చేసివుంచే ఆకాశగోళము. the * at the top of a lute కిన్నెరకాయ. or lamp (in the Indian dialect) దీపముపెట్టేగ్లోబు.

Globose, glō-bōse', **Globular,** glob'ū-lar, *adj.* గుండ్రనైన, వర్తులమైన.

Globule, glob'ūle, *n.s.* గోళాకారముగా వుండే స్వల్ప వస్తువు, అణువు, పరమాణువు, కణము. * of water జలబిందువు, జలకణము.

Globulous, *adj. adj.* గుండ్రనైన, వర్తులమైన.

Gloom, glûm, *n s.* చీకటి, మబ్బు, మందారము, వ్యాకులము, చింత.

Gloomily, *adv.* చీకటిగా, మబ్బుగా, మందారముగా, వ్యాకులముగా, చింతగా.

Gloominess, glûm'i-ness, *n. s.* చీకటి, మబ్బు, మందారము, వ్యాకులము, చింత.

Gloomy, glûm'y, *adj.* చీకటిగావుండే, మబ్బుగావుండే, మందారముగావుండే, వ్యాకులముగావుండే, చింతగావుండే, మూతిముడుచుకొనివుండే. * prospects దుర్దశ, దుర్గతి. * intelligence దుష్టసమాచారము, చెడ్డసమాచారము. he looked very * ముఖము ను మాడ్చుకొని వుండినాడు, వ్యాకులముగా వుండినాడు.

Glorification, glō-ri-fi-cā'shon, *n. s.* శ్లాఘన, స్తవము. after his * అతను ముక్తిపొందిన తరువాత.

Glorified, *adj* స్తోత్రముచేయబడ్డ, ముక్తుడైన. In John XVII. 10 మహిమాప్రకాశ్యతే. A†.

To Glorify, glō'ri-fy̆, *v. a.* (to praise) స్తుతించుట, స్తోత్రముచేసుట, మహిమను కలగచేసుట God దేవుడు వాండ్లకు మహాభాగ్యమును యిచ్చినాడు. he glorified them glorified himself అహంకరించినాడు. In Gal. I. 24. ధన్యవాదమకుర్వన్. A†.

Gloriosa, Superba, *n. s.* లాంగలి, లాంగలి, తోయ పిప్పళి, అగ్నిశిఖా, తరిగొర్ర పువ్వము.

Glorious, glō'ri-us, *adj.* దివ్యమైన, కీర్తిగల, ఘనమైన, ప్రఖ్యాతిగల, ప్రసిద్ధమైన, మహిమగల. a * victory మహత్తైనజయము, దివ్యమైనజయము. the * Rama శ్రీరాములు.

Gloriously, glō'ri-us-ly, *adv.* దివ్యముగా, ఘనముగా, ప్రఖ్యాతిగా, మహిమగా, ప్రసిద్ధిగా. * drunk (See

in *Cowper's Poems*) నిండాకాగిన.

Glory, glō'ry, *n. s.* కీర్తి. ప్రకాశము. ప్రఖ్యాతి. ప్రతాపము, ప్రతిష్ఠ. ప్రసిద్ధము. మహిమ స్తోత్రము. గర్వము. In John XVII. 5. మహిమ. A† .they gave * to God for this యిందునగురించి దేవుణ్ని స్తోత్రముచేసినారు In Luke. II. 14. మహిమా సంప్రకాశతాం. A†. * be to him తస్మై నమః. నజయతు. is the expression in the భగవద్గీతా. The rays of the sun or moon, కాంతి. the rays round the head of a brazen or marble image ప్రభ.

To Glory, glō'ry, *v. n.* గర్వించుట.

Glorying, *n. s.* గర్వము, అహంకారము.

Gloss, gloss, *n. s.* commentary వ్యాఖ్యానము, టీక, భాష్యము. or glitter తళతళ, తళుకు, నిగని.

To Gloss, gloss, *v.n.* వ్యాఖ్యానముచెప్పుట టీక చెప్పుట. to make sly remarks శ్లేషగాచెప్పుట. he *ed over the transaction ఆ సంగతిని శ్లేషగాతించి మాట్లాడినాడు. ఆ వ్యవహారమును కమ్ముదలగా మాట్లాడినాడు He glossed over the assault తానుచేసిన దౌర్జన్యాన్ని పూసిపెట్టి మాట్లాడినాడు

Glossary, glos'sa-ry, *n. s.* అపూర్వపదముల నిఘంటు.

Glossiness, *n. s.* కాంతి, తళతళ, నిగనిగ మెరుగు.

Glossy, gloss'y, *adj.* నిగనిగలాడే, మెరుగుగల, మన్నని, మసృణమైన.

To Glout, glout, *v. n.* ముఖముమాడ్చుట. a *ing face దుముదుములాడే ముఖము.

Glove, gluv, *n. s.* చెయిజోడు. an iron * యినుప చెయిజోడు, లోహపు హస్తకవచము, చేతికి వేసుకొనే లోహకవచము. they are hand and * with him వాండ్లు నిండా కలయగలుపుగా వున్నారు.

Gloved, *adj.* చెయిజోడుగల.

Glover, gluv'ĕr, *n. s.* చెయిజోళ్లుఅమ్మేవాడు.

To Glow, glō, *v. n.* యెర్రగాకాగుట, మండుట. the iron *s యినుము యెర్రగా కాగుతున్నది. her cheeks *ed with shame సిగ్గుచేత దాని ముఖము యెర్రబడ్డది. he was *ing with fever జ్వరము కాస్తూవుండినది. his heart *ed with hope వాడికి మనసులో ఆశపుట్టుకొంటూ వుండినది. the stars * by night నక్షత్రములు రాత్రిలో ప్రకాశిస్తున్నవి.

Glow, glō, *n. s.* దీప్తి, మంట, మెరుపు. he raised the fire to a * ఆ నిప్పును మంటచేసినాడు. the * of her cheeks దాని చెంపల మెరుపు. she was in a * of passion అది కోపముతో మండిపడుతూ వుండినది.

Glowing, *adj.* ప్రకాశించే, మండే, వెలిగే. a * fire జ్వలించేనిప్పు, మండేనిప్పు. her * cheeks దాని యెర్రని చెక్కులు. a * description దివ్యమైన వర్ణనము. he painted it in * colours దాన్ని దివ్యముగా వర్ణించినాడు. * language స్పష్టమైన వర్ణనము.

Glowingly, *adv.* దివ్యముగా, ప్రకాశముగా.

Glow-worm, glō'wurm, *n. s.* మిణుగురుపురుగు.

To Gloze, glōze, *v. n.* పొగడుట, స్తుతించుట, బుజ్జగించుట.

Glue, glūe, *n. s.* వజ్రము, వ్రజము, సరేసు.

To Glue, glūe, *v. a.* వ్రజముతో అంటించుట. he *d the boards together ఆ పలకను వ్రజముతో సంతన చేసినాడు.

Gluey, *adj.* జిగటగావుండే. బంకలుపాగే.

Glum, glum, *adj.* చిన్నబుచ్చుకొన్న, ముఖమును ముడుచుకొన్న. he looked very * వాడు ముఖమును నిండా చిన్నబుచ్చుకొని వుండెను.

To Glut, glut, *v. a.* నించుట, నిండించుట, వెక్కసమయ్యేటట్టు తినిపించుట. he *ted them with sweetmeats వాండ్లకు ముక్కుముట్టుకు మిఠాయిపేసినాడు. he *ted the troops with plunder ఆ సేనకు కొల్లపిడిని తనివితీర యిచ్చినాడు.

Glut, glut, *n. s.* వెక్కసము, అపరిమితము. he had a * of fruit వాడికి పండ్లుతిని వెక్కసమైనది. there is a * of silk in the market అంగట్లో పట్టు అపరిమితమైపోయినది, కక్కులముతిగా వున్నది.

Gluten, *n. s.* బంక. బందన. నిర్యాసము.

Glutinous, glū'ti-nus, *adj.* బంకగావుండే. జిగటగావుండే నిర్యాసమువంటి.

Glutted, *adj.* ముక్కుమోయతిన్న, నిండిన. వెక్కసమైన. the snake is * ఆ పాము ముక్కుమోయతిని మసులుతున్నది. the troops were * with blood and plunder ఆ సేన తనివితీర నరికికోచుకొన్నది. his eyes were * with slaughter ఆ ప్రజానంహారము ను చూచి విసికి అవతల చూడలేకపోయినాడు.

Glutton, glut'tn, *n. s.* తిండిపోతు, పొట్టబంతు విశేషము.

Gluttonous, *adj.* తిండిపోతైన.

Gluttonously, *adv.* తిండిపోతుతనముగా.

Gluttony, glut'ton-y, *n. s.* తిండిపోతుతనము.

Gluy, glū'y, *adj.* బంకగావుండే, జిగటగావుండే.

Gnarled, nârl'ed, *adj.* గ్రంధులుగల, ముల్లుగల, బుడుపులుగల.

To Gnash, nash, *v. n.* కోపముచేత పండ్లను పటపటమనికొరుకుట, కొరుకరుచుట.

Gnashing, *n. s.* కోపముచేత పండ్లను కొరకడము.

Gnat, nat, *n. s.* దోమ, మశకము. the *s which attack the eyes మునుల్లు.

To Gnaw, nâ, *v. a.* కొరుకుట, కొంచెముకొంచెము గా తినుట. the white ants have *ed this wood యీ కొయ్యను చెదలుకొట్టినది. the rats have *ed this wood యెలుకలు యీ కొయ్యను కొంకినవి. a *ing pain నవిలేనొప్పి, నులి, పీడనము.

Gnawed, *adj.* or gnawn కొరికిన, కొట్టిన, కొంచెము కొంచెముగా తినివేసిన.

Gneiss, *n. s.* వొకవిధమైనరాయి.

Gnome, *n. s.* a sort of fairy ధనపిశాచము. or proverb సామెత, నీతిశ్లోకము.

Gnomic, *adj.* నీతిగ్రంధములుచెప్పే. Bhartrihari is a * poet భర్తృహరి నీతిశ్లోకములు చెప్పే కవి.

Gnomon, nō'mon, *n. s.* నీడఘడియారపుముల్లు. అనగా దీని నీడవల్ల యిన్ని ఘడియలని తెలుస్తున్నది.

Gnosticism, *n. s.* వొక విధమైన యోగశాస్త్రము, దీన్ని అవలంబించినవాండ్లకు Gnosticks అనే పేరు కలదు.

Gnu, or, **Gnoo**, *n. s.* మనుబోతువంటి వొకమృగము, యిది Cape of Good Hope అనేదేశములో వుండేటిది.

To Go, gō, *v. n.* పోవుట, వెళ్లుట, నడుచుట, సాగుట, జరుగుట. will you * with us మాతో కూడా వస్తావా. the child cannot * yet ఆ బిడ్డ యింకా నడవనేరదు. the child *es on all fours ఆ బిడ్డ దోగాడుతున్నది. it is ridiculous to dance when we should * మనము నడవవలసినప్పుడు నాట్యమాడడము పిచ్చి. the report *es that he is dead చచ్చినాడని వదంతిగావున్నది. they * under the name of merchants వర్తకులనబడుతారు. the clock *es well ఆ ఘడియారము బాగా పోతున్నది, తిరుగుతున్నది. the clock is not *ing ఆ ఘడియారము నిలిచిపోయినది. ఆ ఘడియారము పారడములేదు. these rupees do not * now యీ రూపాయలు యిప్పుడు చెల్లవు. as far as my observation *es నాకు తెలిసినమట్టుకు. as far as Tamil *es he is a good scholar అరవములోనంటే వాడు సమర్థుడు. he went so far as to strike them వాండ్లను కొట్టేంతమట్టుకు అయినాడు. as times * he is a learned man యీ కాలానికి వాడు పండితుడు. he *es about the town పట్టణములో సంచరిస్తాడు, పట్టణములో తిరుగుతాడు. the ship went about ఆ వాడ మళ్లుకొన్నది. he went abroad వాడుదేశాంతరమునకు పోయినాడు. they went across the river వాండ్లు యేటిని దాటినారు. a bridge that *es across the river యేటిమీద వుండే వంతెన. that went against his inclination or it *es against his stomach యిది వానికి గిట్టదు, యిది వానికి కాదు. the decree went against him వాడికి విరోధముగా తీర్పు అయినది. In this doctrine I * entirely along with you యీ సిద్ధాంతమందు నిన్ను అనుసరిస్తాను. they went ashore వాండ్లు దిగి కట్టుకుపోయినారు. the ship went ashore ఆ వాడ దరి తట్టినది. they went astray వాండ్లు తప్పుదోవను పోయినారు, మార్గము తప్పినారు. she went astray వ్యభిచరించినది. he went away లేచిపోయినాడు. he went back మళ్లుకొనిపోయినాడు, తిరుగుకొనిపోయినాడు. he went back from his word అడినమాట తప్పినాడు. I went between them in this affair యిందునగురించి వాండ్లకు మధ్యస్థము చేసితిని. they went beyond him అతన్ని మించిపోయినారు. he went beyond me in this business యీ పనిలో నన్ను మోసపుచ్చినాడు. you must * by the doctor's advice వైద్యుడు చెప్పినప్రకారము నీవు నడుచుకోవలెను. the time went by rapidly కాలము త్వరగా నడచిపోయినది. the opportunity is gone by సమయముమించిపోయినది. the clock has gone down ఘడియారము నిలిచిపోయినది. this will not * down with him యిది వాడికి యెంతమాత్రము దిగదు, అనగా గిట్టదు. the sun went down సూర్యుడు అస్తమించెను. the swelling went down ఆ వుబ్బు అణిగినది, ఆ వాపుతీసినది. the ship went down వాడ మునిగినది. things * ill with him వాడికార్యములు ప్రతికూలముగా వున్నవి. he went in unto them వాండ్లవద్దకి పోయిచేరినాడు. he went into the merits of the case ఆ వ్యాజ్యము యొక్క స్వారస్యము విచారించినాడు. he did not * into particulars వాడు వివరముగా చెప్పలేదు. they went

into mourning దుఃఖవస్త్రములను వేసుకొన్నారు. she went into a swoon అది మూర్ఛపోయినది. the cloth went into holes ఆ గుడ్డ బొందలుపడ్డది. the earth went into cracks ఆనేల బీటికలు బాసినది. will all this grain * into this basket? యీ ధాన్యమంతా యీ గంపలో పట్టునా. he went into the well బావిలో దిగినాడు. he went mad వాడికి పిచ్చిపట్టినది. the fever went off జ్వరము విడిచిపోయినది. the rain went off వాన నిలిచిపోయినది. the thieves went off దొంగలు పారిపోయినారు. the gun went off పిరంగి కాలినది. తుపాకి వేటుతేలినది. the work *es on well పని బాగా జరుగుతున్నది. * on! do not stop నిలువక, పైన కానీ. నిలువకపోగనీ. as he went on writing వాడు వ్రాస్తూవ్రాస్తూ వుండగా. he went on his knees. i. e. he knelt మోకాళ్ళమీద నిలిచినాడు. after *ing out of mourning కర్మాంతము అయిన తరువాత, అనగా నల్లవుడుపులను తీసివేసిన తరువాత. the lamp went out దీపము ఆరిపోయినది. mangoes * out in July ఆషాఢమాసముతో మామిడిపండ్లకాలము సరి. the Captain went out with the Major వాండ్లు వొకరినొకరు కాలుచుకో పోయినారు. I will * over the letter again ఆజాబును మళ్ళీ చదువుతాను. they went over to the enemy శత్రువులతో కలుసుకొన్నారు. it *es round అది తిరుగుతున్నది. the ball went through his arm ఆ గుండు వాడి చేతిలో దూసిపోయినది. he went through many troubles వాడు నానాకడగండ్లు పడ్డాడు. he went through a great deal on their account వాండ్లకై కావా ప్రయాసపడ్డాడు. he went to bed or went to sleep శయనించినాడు. నిద్రపోయినాడు he went to bed upon the stone రాతిమీద పండుకొన్నాడు. he went to law with me నా మీద ఫిర్యాదుచేసినాడు. he went to the dogs చెడిపోయినాడు. it went to pieces బద్దలైపోయినది. he went to work and settled the whole at once ఆ పనిలో ప్రవేశించి యావత్తును వొకదెబ్బన తీర్చినాడు. at last his father went to extremities with him తుదకు వాడితండ్రి వాడిమీద క్రౌర్యము చేయవలసివచ్చినది. this *es to prove that he is the owner యిందుచేత ఆతడు సొంతగాడని నిరూపణమయ్యేటట్టు వున్నది. it is *ing to rain వాన వచ్చేటట్టు వున్నది. * to, let us make brick యిటికె రాళ్లు కో తాము లెండి, పదండి. he went to the wall i. e. was ruined వాడు వోడిపోయినాడు. to * up the country or to * into the country దేశముమీదికి పోవుట. he went up into the tree చెట్టెక్కినాడు. he went up stairs మిద్దెమీదికి యెక్కినాడు. she went upon the town or went upon the streets అది వూరిమీద పోయినది. చెడిపోయినది. when it *es well with him వాడికి మంచికాలము వచ్చినప్పుడు. while her mother went with her పానితల్లి దాన్ని గర్భముగా వుండినప్పుడు. the cow *es with young or with calf for ten months ఆవు పదినెలలు చూలుగా వుంటున్నది. he went away with this book యీ పుస్తకమును అంటుకొనిపోయినాడు. he went without his dinner వాడికి భోజనము దొరకకపోయినది. he went without the money వాడికి ఆ రూకలు రాలేదు. Is she to go without being married దానికి పెండ్లి లేకపోయ్యేదా. he ate it all and she was obliged to * without వాడు అంతా తిని పోయినాడు గనక అది పూరక వుండవలసివచ్చినది. he went without drinking the whole day ఆ దినమంతా తాగకవుండినాడు. he went without food ఉపోష్యముగా వుండినాడు. on the new and full moon the Hindus * without breakfast పౌర్ణమి, అమావాస్యలందు హిందువులకు చద్దిభోజనము లేదు. it went wrong తప్పింది. something has gone wrong with him వాడివిషయమందు యేమో వ్యత్యాసము జరిగినది. he gave them the * by వాండ్లను మించినాడు. a * cart పిల్లలకు నడనేర్పే బండి. See Gone.

Goad, gōd, *n. s.* ములుగోల, మునిగోల, శలగోల. a * for elephants అంకుశము.

To Goad, gōd, *v. a.* ములుగోలతో పొడుచుట. యెత్తివిడుచుట, ప్రేరేపించుట. he *ed me on to do this దీన్ని చేయుమని నా ప్రాణాలు తీసినాడు.

Goal, gōl, *n. s.* గురి, ఉద్దేశ్యము, అనగా పందెము వేసుకొని పరుగెత్తువాండ్లు పెట్టుకొనేగురుతు. when we reached the * ఆ వుద్దేశ్య స్థలమునకు చేరగానే.

Goat, gōt, *n. s.* మేక, అజము. a he * పోతుమేకు. మొగమేక. a she * ఆడమేక. a lewd man పోకిరి, ముండలమారి.

Goatherd, gōt'herd, *n. s.* మేకలుమేపేవాడు.

Goatish, gōt'ish, *adj.* మేకకంపుకొట్టే, గొర్లకంపుగల,

or lustful అభిలాషముకలైన.

Goatsucker, *n. s.* (a bird called Caprimulgus, Icebird, or Nightjar) పోకపక్షి, దీన్ని ఆవరచెప్పెర గాడు, గుండుముంటుపుగాడు, అని అంటారు

Gobbet, *n. s.* తునక, కబళము.

To Gobble, gob'ble, *v. a.* బొక్కుట, బొక్కులాడుట. అవురుఅవురుమని తినుకొనుట, ఆతురముగా తినుట.

To Gobble, gob'ble, *v. n.* కూసుట,యిది సీమకోళ్లు, వాతులు వీటికూతను గురించినమాట.

Gobetween, gō'be-twēn, *n. s.* కుంటెనగాడు, కుంటెనకత్తె, బడవా, యిద్దరినడుమ తిరిగేవాడు. he was the * in this bribe యీలంచానికి మధ్యస్థము చేసినవాడు వీడు.

Goblet, gob'let, *n. s.* స్థాలి, గిన్నె.

Goblin, gob'lin, *n. s.* దయ్యము, పిశాచము, ప్రేతము, భూతము, బూచి.

God, god, *n. s.* a deity, such as Rama or Vishnu దేవుడు. The 'Lord God' (*according to the Hindus*) is named నారాయణమూర్తి భగవంతుడు, ఈశ్వరుడు. The various versions *usually* prefer these words ఈశ్వరః. A†. C†. పరమేశ్వరః D†. పరాపరుడు. F† G†. దేవుడు P† H†. No Hindu word is free from objection: and it might be better to use the Arabic (Hebrew) *Allāh* అల్లా or the Persian *Khoda* ఖోదా. Note—If the Supreme Being is intended, the initial G must be a capital; not otherwise. I. the former, the *article* (a, the) is not used: it being a proper name: if the latter, the article is used. Thus—He went to the pagoda but did not see (దేవుణ్ని) the god. Jinudu is a god (దేవుడు) worshipped by the Jainas. A household god కులదేవుడు. the god of love మన్మథుడు. the god of war కార్తికేయుడు. God's truth (is vulgarly expressed) రామబాణము. God forbid! అల్లాకాకపోగాక. Note—In Luke XX. 16. Carey says అట్లుకాకుండా మాత్రవశ్యతి. F† and R† say అప్పుడలాగాదిరుప్పుగాక. But the Hindu exclamation is శివశివ. హరిహరి, రామరామ. God be praised! he is alive దైవాధీనము బ్రతికినాడు. God forgive you! అయ్యోపాపము. the city of *, the trees of *, the people of * &c. are Hebraisms; translated దివ్య. as, దివ్యవృక్షములు &c.

Godchild, *n. s.* జ్ఞానశిశువు. అనగా క్రిస్తియాన్లు బిడ్డకు నామకరణము చేసేటప్పుడు ఆ బిడ్డ యీ మతానుసారముగా చదువుకొని ప్రవర్తించేటట్లు ముగ్గురు పూటబడుతారు, వాండ్లలో మగవాడికి godfather ఆడదానికి godmother మగబిడ్డకు godson ఆడబిడ్డకు goddaughter సముదాయముగా బిడ్డలకు godchild అని పేరువున్నది.

Goddaughter, god'dâ-tĕr, *n. s.* జ్ఞానపుత్రి. See godchild.

Goddess, god'dess, *n. s.* దేవి, A†. దేవపత్ని. or village Saint గ్రామదేవత. the good * అమ్మవారు, శక్తి, దుర్గ.

Godfather, god'fâ-thĕr, *n. s.* జ్ఞానపిత. See Godchild.

Godhead, god'hed, *n. s.* దేవత్వము, దైవము. Prior calls Cupid the mischievous * శక్తి.

Godless, *adj* పాపిష్ఠి, దుష్ట. a * deed అతిపాపిష్ఠి పని.

Godlike, god'lïke, *adj.* అతిఘనమైన, దివ్యమైన, సర్వోత్తమమైన. it is * to forgive మన్నించడము, సర్వోత్తమము.

Godliness, god'li-ness, *n. s.* దైవభక్తి, దేవతావిశ్వాసము.

Godly, god'ly, *adj.* దైవభక్తిగల, భక్తుడైన, దేవతావిశ్వాసముగల.a * legend పుణ్యకథ, మహాపురాణము. * sorrow పశ్చాత్తాపము. In Cor. II. 7. ఈశ్వరం పృద్దిశ్య యత్ ఖేదకరణం. A†. In 2 Pet. II. 9. ధార్మికః A†.

Godmother, god'muth-ĕr, *n. s.* జ్ఞానమాత. See Godchild.

Godown, *n. s.* (a Malay phrase) i. e. barn or storehouse గిడ్డంగి.

Godsend, *n. s.* వరము, దైవకటాక్షముచేత కలిగినది. he thought this a * యిది దైవానుగ్రహముచేత కలిగినదిగా యెంచుకొన్నాడు.

Godson, god'sun, *n. s.* జ్ఞానపుత్రుడు. See Godchild.

Godspeed, *n. s.* ఆశీర్వాదము.

Godward, *adj.* దేవుణ్నిగురించి, దేవుడివిషయమై.

Godwit, god'wit, *n. s.* నేలనెమలి. See Florikin.

Goer, *n. s.* నడిచేటిది, పొయ్యేటిది, వెళ్లేవాడు.

Gog, *n. s.* name of a giant వొకరాక్షసుడి పేరు.

Goggle-eyed, goggle'ȳd, *adj*. మిడిగుడ్లుగల.

Goggles, *n. s.* పచ్చఅద్దాలు వేసిన సులోచనము.

Gogglet, *n. s.* (Indian word for a bottle) కూజా.

Going, gōing, *n. s.* పోవడము, గమనము, పోక. or act నడక, గతి, ఆచారము. *s on పనులు నడకలు, చేష్టలు.

Goitre, *n. s.* a swelling on the neck కణితి, కంఠి.

Gold, gōld, *or* gûld, *n. s.* బంగారు, కనకము, స్వర్ణము. or solid *, fine * అపరంజి, మేలిమి బంగారు. beaten * కుందనము. cloth of * జరిబట్ట. * leaf బంగారురేకు. or money రూకలు, ధనము a piece of * బంగారునాణ్యము. jeweller's * మట్టుబంగారు, యిందులో నగలు చేస్తారు. false * or artificial * పితలాటకపు బంగారు. imitation * leaf గుజ్జాపట్ట. కాకిబంగారు.

Gold, gōld or gûld, *adj.* బంగారుతో చేసిన. బంగారుమయమైన.

Gold-beater, gōld'bēt-ĕr, *n. s.* కుందనపురేకు చేసే వాడు. *s skin మహాసన్నమైన వొకవిధమైనతోలు, దీన్ని గాయములమీదవేసి కట్టుతారు.

Gold-edged, *adj.* సరిగంచుగల.

Golden, gōldn, *adj.* బంగారుతోచేసిన, సువర్ణమయమైన, బంగారువర్ణమైన. the * sun ప్రకాశమానమైనసూర్యుడు. her * voice దానిరమణీయ్యమైన శారీరము, దానిమంచిగొంతు. this was a * opportunity దివ్యమైనసమయము. the * maid స్త్రీరత్నము, లలనామణి. this is the * rule అతిముఖ్యమైనసూత్రము. * age కృతయుగము.

Golden-coloured, *adj.* పసిడివన్నెగల.

Golden number, *n.s.* పతకము, యిది సూర్యసిద్ధాంతమందు వచ్చే వొకమాట.

Goldfinch, gōld'finsh, *n. s.* బంగారుపిచ్చుక. పైడికంటిపిట్ట.

Goldfinder, *n. s.* పాకీవాడు, పాయఖానావాడు.

Goldfish, *n. s.* బంగారుచేప, వొకవిధమైనచిన్నచేప.

Goldlace, *n. s.* బంగారుసరిగ.

Goldleaf, *n. s.* అపరంజిరేకు.

Gold-mohur, *n. s.* మొహారి.

Goldsmith, gōld'smith, *n. s.* కంసలవాడు, అగసాలవాడు. or banker, one who keeps money for others in his hands పొద్దారు. a *s bill హుండి.

Goldthread, *n. s.* బంగారుదారము, జలతారు, జరి.

Golf, gōf, *n. s.* కర్రతో గుండును తట్టే వొక ఆట.

Golgotha, *n.s* కపాలక్షేత్రము అనే వొక స్మశానము పేరు. యిది క్రీస్తును చంపినస్థలము. తదనంతరం గుల గత్ అనాఖ్యాన శిరఃకపాలనామకస్థాన. A†.

Gondola, gon'dō-la, *n. s.* వొకవిధమైనపడవ.

Gondolier, gon-dō-lēr', *n s.* పడవతో సేవాడు.

Gone, gone, *past part* of to Go. పోయిన గతమైన. his strength was all * వానిబలము వుడిగినది. what is * of him వాడేమైపోయినాడు. వాడే మాయెను * by చెల్లిన, తీరిన. the opportunity is * by సమయముమించిపోయినది. the clock has * down ఆ ఘడియారము నిలిచిపోయినది. no evidence was * into సాక్షివిచారణ కాలేదు. he is * to the dogs వాడు చెడిపోయినాడు. the horse is * in the loins ఆ గుర్రమునకు నడుమువడ్డది. a man who is * mad పిచ్చిపట్టినవాడు. he is far * in drinking వాడికి తాగడము బలమైనది. the horse is far * ఆ గుర్రము నిండా వుడిగిపోయినది. she is far * with child దానికి కన్నబొద్దులుగా వున్నది. she is * far with the child అబిడ్డను తీసుకొని బహుదూరము పోయినది. the horse is * far ఆ గుర్రము బహుదూరము మించిపోయినది.

Gong, *n. s.* ఘంట, అనగా జాఘంట, దాసరిఘంట, దోశెవలె బటువుగా వుండేఘంట.

Gonorrhœa, gon-or-rē'a, *n. s.* సుఖసంకటము, శగరోగము, తెలుపు.

Good, gŭd, *adj.* మంచి మంచిది యుక్తమైన, యోగ్యమైన, ఉత్తమమైన, బాగైన it is * to be here యిది యిక్కడ వుంటే మేలు. this is not a * reason యిది హేతువు కాదు. this is not a * objection యీ ఆక్షేపణ పనికిరాదు. this is not * sense యిది బుద్ధికాదు. he was very * to me అతడు నాకు నిండా వుపకారి. this food is * for him యీ అన్నము వాడికి అవును. this fruit is not * for him యీ పండ్లు వాడికి కాదు. a man of * temper శాంతుడు. * deed సత్కార్యము, సుకృతము. a man of * family సత్కులజాతుడు. * health ఆరోగ్యము, కుశలము. * heart ధైర్యము. be of * heart దిగులుపడక. * humour శాంతగుణము. they took an opportunity when he was in * humour అతడు శాంతముగావుండే సమయముచూచుకొన్నారు. a * man మంచివాడు, యోగ్యుడు, సత్పురుషుడు. the * మంచివాండ్లు.

the * man of the house యింటి యజమానుడు. the * woman of the house or * wife యింటి యజమానురాలు, యిల్లాలు. my * woman or * madam వోసీ. a * many కొందరు, కొన్ని. I have a * mind to tell him వాడితో చెప్పవలెనని నాకు మనసు వున్నది. * morning. * evening సలాము, దర్శనానికి పోయినప్పుడున్ను శలవుపుచ్చుకొనేటప్పుడున్ను చెప్పుకొనేమాటలు. * day, * night, * bye సలాము, పోయివస్తాను, శలవుపుచ్చుకొనిపొయ్యేటప్పుడు అనుకొనేమాటలు. తనకు అధికులవద్ద యీ మాటలు అనకుండా వూరక సలాము చేయవలసినది. అట్లా చెప్పడము అమర్యాద. he had the * nature to forgive me అతడు మంచివాడు గనక నన్ను మన్నించినాడు. will you have the * nature to tell me దయచేసి నాతో చెప్పు. * for nothing పనికిమాలిన. thief is too * a name for him వాన్ని దొంగ అంటే చాలదు, హీనము. I am obliged to you for your * offices తమరు నాకు మహోపకారము చేసిరి. కొన్నిచోట్ల మంచియనే అర్థము లేకపోతున్నది. put them in*order వాటిని క్రమముగా పెట్టు. the rice is all in * order బియ్యము చెడిపోలేదు. they are on * terms వాండ్లు హితముగా వున్నారు. they are not on * terms పొసగకొనకరు విరోధపడివున్నారు. * things భోజనపదార్థములు, భక్ష్యములు, సరసాన్నములు. the * things of this life ఐహికసుఖములు. he shewed his * will in this business యిందులో అతను దయను అగుపరచినాడు. he did it with * will వాడు మనఃపూర్వకముగా చేసినాడు. Various phrases: sometimse it merely denotes much —a * two miles నిండుకోసెడు. he came along with me a * way నాతోకూడా కొంచెముదూరము వచ్చెను. a * distance కొంతదూరము. my house is a * way off the town వాయిల్లు పట్నానికి కొంచెము దూరములో వున్నది. he got a * half వాడికి పూరా సగము చిక్కినది. * a deal శానా మట్టుకు. a * while ago కొన్నాళ్లకు మునుపు, వెనకటికి. in * earnest he intends to pay for it నిజముగా దానికి రూకలు యివ్వవలెనని వున్నాడు. you will be so * as to do this తమరు దయచేసి దీన్ని చేయవలెను. you will be so * as to tell me the truth దయచేసి నాతో నిజము చెప్పవోయి. you are very * or thank you నీవు మంచివాడవే, తమదయ, తమచిత్తము. he was as * as his word వాడు యెంత చెప్పినాడో అంతచేసినాడు. he was as * as dead వాడు చచ్చినవాడితో సమముగా వుండెను. వాడు మృతప్రాయుడై వుండెను. they were as*as brothers అన్నదమ్ములవలె వుండిరి. he was as * as a son to her దానికి కొడుకువలె వుండినాడు. the account is as * as settled లెక్క తీరినదనవచ్చును. you had as * die as do this దీన్ని చేయడానికంటే నీవు చావడము మేలు. he is gone there for * వాడదే పోకగా పోయినాడు. you arrived, * ! what did you do next నీవు చేరినావునరే అవతల యేమిచేస్తివి. For * and all (or utterly, completely, finally, irreversibly, for ever) యింతటితో తీరినది. I have done with him for * and all యిందుతో వాడికి నాకు సరి. he has now done with merchandise for * and all వర్తకానికి పోకడండమువెట్టి రాలునని పోయినాడు. * and tell him there's a * soul or * creature or * fellow or * man అబ్బ అబ్బా నీ కాళ్లు పట్టుకొంటాను అతనితో పోయిచెప్పు. my * fellow or * boy అబ్బాయి. I do not know my *fellow నేను యెరగను మూరా అబ్బా. * man వోయి, ఒరే, అప్పా. a * man సజ్జనుడు. the * man యింటిఆయన యింటియజమానుడు. her * man దానిమొగుడు. the * man of the house యింటి ఆయన. my * man or * Sir, or * fellow ఒరే, ఓయి, తమ్ముడా. I tell you what, my * man వింటివటరా. * woman వోసీ a * woman ఉత్తమురాలు. the * woman యింటియిల్లాలు, యజమానురాలు. how dare you call me * woman? నన్ను వోసీ అని యెట్లా పిలుస్తావు. I tell you what, my * woman వింటివటే. * man where are you going? యెక్కడికి పోతావయ్యా. my * girl అమ్మాయి. I know nothing about it * or bad అందునగురించి మంచో చెడో నే నెరగను, పుణ్యమో పాపమో నేను యెరగను. there is a childish use of * as opposed to *naughty*; My little girl has been very * to-day యీ వేళ బిడ్డ దుర్మార్గము చేయలేదు, యేమీపోరుపెట్టలేదు. if I send you there you must be * నిన్ను అక్కడికి పంపుతాను గాని నీవు పోరుపెట్టరాదు. రచ్చచేయరాదు.*Friday (the usual phrase in Madras is) కొత్త శుక్రవారము, యిది క్రీస్తుచంపబడ్డదినము. Good

God ! Good Lord ! Good Heavens ! హరిహర, శివశివ. Compounded with various verbs it is thus translated—this rule holds * regarding all verbs క్రియలన్నిటికిన్ని యీ సూత్రము చెల్లుతున్నది. he made his assertions * వాడు చెప్పినదాన్ని నిజపరచినాడు. he made the loss * ఆ నష్టమును తా నచ్చుకొన్నాడు. as he judges * అతనికి యుక్తమైనట్టు, అతనికి తోచిన ప్రకారము. if it seems * to you నీకు బాగావుంటే, నీకుయుక్తమనితోస్తే as you think * మీకు తోచిన ప్రకారము, మీకు యుక్తమైనట్టు.

Good, gŭd, *n. s.* మంచి, బాగు, ఫలము, మేలు, శుభము, భాగ్యము, లాభము, సార్థకము, క్రియ, (యీ శబ్దమునకు బహువచనములో అర్థము వేరు. See *s) he is bent upon doing them * వారి క్షేమమే విచారిస్తాడు. * and evil శుభాశుభములు. what is the * of going there అక్కడికి పోవడములో యేమిఫలము it did not come to * సార్థకము లేదు. he did * to them వాండ్లకు మేలుచేసినాడు. true *, the Supreme * or holiness is often called పురుషార్థము.

Good, gŭd, *interj.* సరి, మంచిది. very * ! మహబాగు.

Goodbreeding, *n. s.* మర్యాద, సాభ్యము, నాగరికము. he is not a man of * పెద్దమనిషికాడు, యోగ్యుడుకాడు, సరసుడుకాడు.

Goodbye, *adv.* సలాము, పోయివస్తాను.

Goodhumour, *n. s.* ఉల్లాసము, స్వస్థచిత్తము.

Goodhumoured, *adj.* ఉల్లాసముగావుండే, సరసముగావుండే

Goodliness, gŭd'li-ness, *n.s* అందము, సౌందర్యము.

Goodly, gŭd'ly, *adj.* అందమైన, సొగసైన, సౌందర్యమైన. a * estate గొప్పఆస్తి, గొప్పస్థితి. a * house దివ్యమైన యిల్లు.

Goodnature, *n. s.* మంచితనము, మంచిగుణము, సాధుత్వము. by * you can manage any person మంచితనముచేత యెటువంటివాణ్నైన్ని సాధించవచ్చును.

Goodnatured, *adj.* మంచిస్వభావముగల, సత్స్వభావముగల, సాత్వికమైన, సాధువైన. they played tricks with the horse because they knew he was * ఆ గుర్రము సాధువని తెలుసుకొని దాన్ని పురబాడిస్తారు, the elephant is*, the cat is ill-natured యేనుగది సద్గుణము, పిల్లిది దుర్గుణము.

Goodness, gŭd'ess, *n. s.* మంచి, శ్రేష్ఠత్వము, ఉత్తమము. or kindness కృప, దయ, అనుగ్రహము. (A† in Room. II. 4.) have the * to do this ! తమరు అనుగ్రహించి దీన్ని చేయవలెను. I cast myself on your * తమదయనే శరణుజొచ్చినాను. through the * of God దైవానుగ్రహముచేత. he tried the * of the coin by fire ఆ నాణ్యము మంచిదో కాదో అని కాచి చూచినాడు.

Goods, gŭds, *n. s.* movables in a house సామానులు, వస్తువులు. real and personal * స్థావరజంగమసొత్తులు. estate ఆస్తి, స్థితి. furniture *, and chattels సామానులు, తట్టుముట్లు. he gave his * to feed the poor తన ఆస్తిని బిచ్చగాండ్లకు యిచ్చినాడు. mercantile * సరుకులు. silk * పట్టువస్త్రములు. a potter's * కుమ్మరి స్వరూపములు, కుమ్మరసరకులు.

Goodwife, *n. s* యింటి ఆమె, యిల్లాలు.

Goodwill, *n. s* సమ్మతి, మనఃపూర్వకము. with * మనఃపూర్వకముగా, సమ్మతిగా, రాజీగా. as a phrase among tradesmen నిఘారు.

Goody, gŭd'y, *n. s.* యింటిఆమె, వోసె, వోసీ,అమ్మ.

Goose, gûse, *n. s.* పెద్దబాతు. or a simpleton వెర్రి, వెర్రి ముఖము. a tailor's * యిస్త్రీక అనే కొరముట్టు, దీనితో చలవబట్టలకు మెరుగు పెట్టుతారు.

Gooseberry, gûse'ber-ry, *n.s.* a fruit సీమలో వుండే వొక పండుపేరు. * fool యీ పండ్లు వేసి చేసిన పాయసము. * eyes పిల్లికండ్లు. country * బుడ్డబూసరిపండు, See Brazil Cherry.

Goose-quill, *n. s.* (a pen) ఈక.

Goose skin, *n. s.* a ticklish feeling చక్కిలిగింత, గిలిగింత, కిచికిచి.

Gorbellied, gôr'bel-lid, *adj.* పెద్దకడుపుగల, కుండోదరుడైన.

Gordian knot, *n. s.* చెడ్డచిక్కు, విడని సందేహము, వ్యాసఘట్టము, యిది ముఖ్యముగా Alexander the Great యొక్క చరిత్రలో Gordius అనేవాడు విడవకూడదని వొక ముడివేసి దీన్ని విప్పినవాండ్లకు జయమని జోస్యులు చెప్పినారు గనక Alexander అక్కడికి వచ్చి ఆముడిని విప్ప లేక కత్తితో నరికి విప్పినా వనిపించినాడు.

Gore, gōre, *n. s.* కారినచెత్తురు, పేరుకొన్న నెత్తురు. the complainant was in a * of blood వాదివొళ్ళంతా యేక నెత్తురుగా వుండినది. In tailor's

work అతుకు, మూసిక.

To Gore, gōre, *v. a.* కుమ్ముట, కొమ్ములతో పొడుచుట. the bull *d the bank of the river ఆవృష భము యేటిగట్టును కొరాడినది.

Gorge, gôrge, *n. s.* కంఠము, గొంతు. the * of a river ముఖద్వారము. the * of a mountain pass కనమయొక్క మొదలు. or disgust, nausea వెక్కసము, చీదర, అసహ్యము.

To Gorge, gôrge, *v. a.* కబళించుట, మింగుట, ముక్కు మోయతినుట, వెక్కసమయ్యేటట్టుతినుట. the fish *d the hook చేప గాలమును మింగినది.

Gorged, *adj.* మింగిన, కబళించిన, ముక్కుమోయ తిన్న, వెక్కసమయ్యేటట్టుతిన్న. the snake has swallowed a frog and is * ఆ పాము కప్పను మింగి కదల మెదలలేక మునులుతూ వున్నది.

Gorgeous, gôr'gus, *adj.* దివ్యమైన, శోభాయమానమైన.

Gorgeously, gôr'gus-ly, *adv.* దివ్యముగా, శోభాయమానముగా, సంబరముగా.

Gorgeousness, *n. s.* శోభ, డంభము.

Gorget, gôr'get, *n. s.* కంఠకవచము, కంఠాభరణము.

Gorgon, gôr'gon, *n. s.* సర్పకేశియనే రాక్షసి, దీని దృష్టి యెవరిమీద పారితే వాండ్లు రాయి అయి పొయ్యేదట, కొన్నిచోట్ల కురూపియనే అర్థమున్నది.

To Gormandize, gôr'man-dize, *v. a.* అమితముగా తినుట, దయ్యమువలె తినుట.

Gormandizer, *n. s.* అమితముగా తినేవాడు, వెక్కసమయ్యేటట్టు తినేవాడు బకాసురుడివలె తినేవాడు.

Gormandizing, *n. s.* అతిభోజనము, రాక్షసతిండి.

Gorse, gôrse, *n. s.* వొకవిధమైనముండ్లచెట్టు.

Gory, gōr'y, *adj.* నెత్తురు పేరికట్టుకొన్న. * locks నెత్తురుతో జడలుగా కట్టుకొన్న వెంట్రుకలు.

Goshawk, gos'hâk, *n. s.* పాలువదేగ, రాజాళి. the * has been identified with the (Hindustani) Bāz (pronounced Bārs) by Mr. Elliot. See Madras Journal X. p. 84.

Gosling, gos'ling, *n. s.* పెద్దబాతుయొక్కపిల్ల.

Gospel, gos'pel, *n. s.* శుభవార్త, శుభవర్తమానము, సువిశేషము. యేసుక్రీస్తుచరిత్ర. In B† it is rendered సుసమాచారము. but సునంవాదము. A†. మంగళ సమాచారము. G†. సువిశేషము. G†. F†. "the * according to Saint Luke" లూకా వ్రాసినను సమాచారము. Saint Thomas is said to have preached the * first at Madras తెయిూటుమాంను చెన్నపట్టణములో మొట్టమొదట క్రీస్తుమతమును గురించి ప్రసంగించినాడట. he took it for * దాన్ని వేదవాక్యముగా నమ్మినాడు.

Gossamer, gos'sa-mer, *n.s.* గాలిలో కొట్టుకపొయ్యే బూరగదూదిలేశము. of the swallow wort జిల్లేడుకాయ పగిలి గాలికి కొట్టుకొనిపొయ్యే దూదిలేశము. as thin as * ఉల్లిపొరవలె వుండే.

Gossip, gos'sip, *n. s.* సఖ, చెలికత్తె. or tattler వదురుబోతు. or sponsor జ్ఞానపిత. or talk ముచ్చట, సుద్దులు.

To Gossip, gos'sip. *v. n.* వృథా మాటలాడుట, వదరుట, పేలుట.

Gossipping, *n. s.* ముచ్చట, సుద్దులు, వదురు.

Got, *past* and *part.* of To Get సంపాదించినది, సంపాదించిన. See To Get.

Goth, *n. s.* వొకవిధమైనమోటుజాతిమనిషి. the *s మోటజాతి మనుష్యులు. he is a perfect * వాడు వట్టిమోటవాడు.

Gothic, *adj.* మోటైన, చెంచుతీరుగావుండే. a * building వొకవిధమైన కట్టడము. like the Church at Vepery in Madras చెన్నపట్టణములో వేపేరిలో వుండే గుడివలెవుండే. * arches నడమసన్నంగావుండే వంపు కట్టడములు. or as a rude dialect ప్రాకృతమైన.

Gotten, *part. pass.* of Get సంపాదించిన. See To Get. ill-gotten wealth అన్యాయార్జితవిత్తము.

Gouge, gûge, *n. s.* గోరుపులి, గోరువంటిపులి, కంటము.

To Gouge, gûge, *v. a.* (an American art) గోటితో కనుగుడ్డును పెళ్లగించుట.

Goule, *n. s.* వొకవిధమైన దయ్యము.

Gourd, gûrd *or* **gōrd,** *n. s.* గుమ్మడికాయ. or water melon ఖర్బూజకాయ. a snake * పొట్లకాయ. a bottle-shaped * అనపకాయ, సొరకాయ. a bitter * చేదుపుచ్చకాయ. యీలాటితీగెను పుట్టే కాయలకు యీ పేరు చెల్లుతున్నది.

Gourmand, *n. s* (French) or, Glutton. తిండిబోతు.

Gout, goût, *n. s.* వాతరోగము, యిది ముఖ్యముగా కాలిబొటనవేళ్లకు వంశపరంపరగా వస్తున్నది.దీనికి శుద్ధముగా నివర్తి అయ్యేటట్టు మందులేదు. యీ

రోగముచ స్త్రీ వాండ్లకు దీర్ఘాయుస్సు. hip * నడుము నొప్పి. *Note*; The natives often use the English word * by mistake for rheumatism, and for any local affection.

Gout, gû, *n. s.* or flavour రుచి, వాసన.

Gouty, goŭt'y, *adj.* వాతరోగముగల. See Gout.

To Govern, guv'ĕrn, *v. a.* యేలుట, నిర్వహించుట. this noun *s the verb యీ శబ్దము క్రియను ఆకాంక్షిస్తున్నది. the *ing principle ముఖ్యమైన సిద్ధాంతము

Governance, guv'ĕr-nanće, *n. s.* యేలుబడి, దొరతనము.

Governante, gō-ver-nănte', **Governess,** guv'ĕr-ness, *n. s.* బిడ్డలకు చదువుచెప్పే స్త్రీ, ఉపాధ్యాయురాలు. or female superintendent యజమానురాలు.

Government, guv'ĕrn-ment, *n.s.* దొరతనము, యేలుబడి, ప్రభుత్వము, నిర్వాహకము, అధికారము. the sage had the * of the prince రాజు కొడుకుకు ఆ సన్యాసి గురువుగా వుండెను. he had no * over his feelings అతడు చిత్త స్వాధీనములేనివాడుగా వుండినాడు. he had great * over his feelings వాడు దేనికిన్ని చలించేవాడుకాడు, గట్టిగుండెగా వుండినాడు. he is in a state of petticoat * అది ఆడించినట్టు ఆడుతూ వుండినాడు. in grammar ఆకాంక్ష.

Governor, guv'ĕr-nor, *n. s.* యేలేవాడు, అధిపతి, అధికారి, నిర్వాహకుడు. or confessor గురువు or father (in slang) తండ్రి.

Gown, gown, *n. s* అంగి, నిలువుటంగి, ఉడ్డీలు, పాదిర్లు, దొరసాన్లు మొదలైనవాండ్లు తొడుక్కొనే వస్త్రము. he obtained a silk * వాడికి గవనరుమెంటు వకీలుపని అయినది. the gentlemen of the long * లాయర్లు.

Gownman, gown'man, *n. s.* అంగివేసుకొన్నవాడు, అనగా ఉడ్డీలు, లాయర్లు మొదలైనవాండ్లు.

Grab, *n. s.* (a brig) వోడవిధమైనవాడ.

To Grabble, grab'ble, *v. a.* పుణుకుట, తపుడుకాడుట, దేవులాడుట.

Grace, grāće, *n.s.* favor కృప దయ, అనుగ్రహము. (A†). ప్రసాదము, కటాక్షము. or unmerited favor of God ఈశ్వరుడియొక్క నిర్హేతుకకృప. he did it of free * స్వేచ్ఛగా చేసినాడు. or privilege అధికారము. God gave him * to do this దీన్ని చేయడానికి దేవుడి అనుగ్రహము వాడికి కలిగినది. the king granted them a * రాజునిరూప మిచ్చినాడు. they allowed three days * (in money bills) గడువు కాక పైగా మూడుదినములు శలవు యిచ్చినారు. or religious affections భక్తి. or beauty అందము, లావణ్యము, శృంగారము, సొగసు. or Grecian goddess సౌందర్యదేవత. the *s of style వాక్కుయొక్క సరసత. a * or thanks at meals భోజనముచెయ్యబొయ్యేటప్పుడు చెప్పేమంత్రము. the Hindu phrase is అపోశన మంత్రము. the *s that became a king, justice &c. నీతి మొదలైనవి, రాజధర్మములు. Phrases—he paid the money with a good * ఆ రూకలను సరసముగా చెల్లించినాడు. he submitted with a good * మనఃపూర్వకముగా వొప్పుకొన్నాడు. they were in his good *s ఆయన వాండ్లమీద దయగా వుండినాడు. I was not in his good *s అతనికి నామీద దయ లేక వుండినది. these words come from you with a bad * యీ మాటలు నీవు చెప్పడము సరసముకాదు. he did it with a very bad * or with an ill * దాన్ని అసహ్యించుకొని చేసినాడు. In the year of * 1488 Luther was born క్రీస్తు పుట్టిన ౧౪౮౮ సంవ Luther పుట్టినాడు. your * దొరగారు, ఏలినవారు. your * pleased to call me యేలినవారు నన్ను పిలిచినారు, అనగా నన్ను పిలిస్తిరి. The King's రాజుగారు యేలినవారు. The Queen's * రాణిగారు. His * Narrain Row నారాయణరావుగారు. Her * Lady Jaggaya మహాదేవులైన పెద్దజగ్గయ్యగారు.

To Grace, grāće, *v. a.* శృంగారించుట, అలంకరించుట, అనుగ్రహించుట, గౌరవపరచుట. he *d him with a title వాడికి వొకపట్టాభము యిచ్చి గౌరవపరచినాడు. he *d our board మాతోకూడా భోజనముచేసి మమ్ములను గౌరవపరచినాడు.

Gracecup, grāće'cup, *n. s.* ప్రయాణమైపొయ్యేటప్పుడు పుచ్చుకొనే గిన్నెడు సారాయి.

Graced, *adj.* శృంగారించబడ్డ, అలంకరించబడ్డ, అనుగ్రహించబడ్డ, గౌరవపరచబడ్డ. he is * with wealth ఐశ్వర్యవంతుడుగా వున్నాడు.

Graceful, grāće'fŭl, *adj.* సరసమైన శృంగారమైన, సొగసైన.

Gracefully, grāće'fŭl-ly, *adv.* సరసముగా, శృంగా

రముగా, సొగసుగా.

Gracefulness, *n. s.* సరసత. శృంగారము. సొగసు.

Graceless, grāce'less, *adj.* దిక్కుమాలిన, దుష్ట, తుంట, పాపిష్ఠి.

Gracelessly, *adv.* దుష్టతనముగా, పోకిరితనముగా

Gracious, grā'shus, *adj.* కృపగల. దయాళువైన. this was a * deed యిది అనుగ్రహముగా చేసిన పని. a * child సుపుత్రుడు, యిది భాగ్యశబ్దము. God was * to them and they were saved స్వామి అనుగ్రహించినందున కడతేరినారు God being no longer * to them స్వామికటాక్షము తప్పినందున. a * soul మంచితనము, అనగా సత్పురుషుడు, సజ్జనుడు. my * Lord మహాప్రభో. Good * ! అయ్యో అయ్యో!.

Graciously, grā'shus-ly, *adv.* దయగా, అనుగ్రహముగా.

Graciousness, grā'shus-ness, *n. s.* దయ, కనికరం.

Gracle, *n. s.* (or Gracula the bird called Maina or Myna) గోరువంకపక్షి. మైనాపిట్ట.

Gradation, gra-dā'shon, *n. s.* degree మెట్టువరస, వరుస, క్రమము, తారతమ్యము, తరగతి. * list తరగతి, తంతాపట్టి, దండులో వాడివాడి యోగ్యత కున్ను కొలిచిన కాలమునకున్ను అనుగుణముగా యేర్పరచబడ్డ తరగతిపట్టి.

Grade, *n. s.* degree, rank అంతరము. అంతస్తు క్రమము, తారతమ్యము, మెట్టువరస.

Gradual, grad'ū-al, *adj.* క్రమక్రమమైన. క్రమమైన. తారతమ్యమైన. * increase క్రమముగా అయ్యేఅభివృద్ధి.

Gradually, grad'u-al-ly, *adv.* క్రమక్రమముగా, క్రమముగా, క్రమేణ, మెట్టుమెట్టుగా. he * became a learned man వాడు క్రమేణ పండితుడైనాడు.

To Graduate, grad'ū-āte, *v. a.* to divide క్రమవిభాగము చేసుట.

To Graduate, grad'ū-āte, *v. n.* పాఠశాలలో యోగ్యతా పత్రికను పొందుట.

Graduate, grad'ū-āte, *n. s.* శాలలో యోగ్యతా పత్రికను పొందినవాడు.

Graduated, *adj.* divided క్రమముగా విభాగించబడ్డ. a * classification తరగతి.

Graduation, grad-ū-ā'shon, *n. s.* క్రమవిభాగము, క్రమాభివృద్ధి. after his * at college అతడికి యోగ్యతాపత్రిక వచ్చిన తరువాత.

Graff, grăff, **Graft,** grăft *n s.* అంటు. a graft mango అంటుమామిడిచెట్టు, అంటుమామిడిపండు.

To Graff, grăff, **To Graft,** grăft, *v. a.* అంటువేసుట. he grafted some mangoes in his garden వాడి తోటలో కొన్ని మామిడిచెట్లకు అంటువేసినాడు.

Grafted, *adj.* అంటువేసిన. a *mango అంటుమామిడిచెట్టు, అంటుమామిడిపండు. See To Graft.

Grain, grān, *n. s.* a single seed of corn గింజ, a * of boiled rice మెతుకు. after the * was sown వి త్తినతరువాత. or corn ధాన్యము. a field of corn పొలము, మడి. చేను. growing * పంట, పయిరు. సస్యము. or the smallest quantity or any minute particle ఈషత్తు. రవంత. లేశము. a few *s of brimstone రవ్వంతగంధకము. lac in *s లక్కబియ్యము. a * of sand వొకయిసుక. a * of salt వొకవుప్పుకల్లు. he has not a * of sense వాడికి రవంతైనా బుద్ధిలేదు. a * in weight వొకగింజయెత్తు. one pagoda weight is 52 and a half *s యాభైరెండున్నర గింజలయెత్తు వొకవరహాయెత్తు అవుతున్నది. a rupee is 180*s Troy రూపాయికి ౧౮౦ గింజలయెత్తు parched * పేలాలు. blasted or blighted * తాలు. a certain *, a crop of which looks as if blighted అరికెలు. or the direction of the fibres of wood చెక్కనాణ్యము. wood of fine * నాణ్యమైన కొయ్యనాణ్యమైనచెక్క. wood of coarse * ముతకమాను, ముతకచెక్క. against the * or unwillingly అసమ్మతిగా. he paid the money against the * ఆరూకలను అసమ్మతిగా చెల్లించినాడు. he is a rogue in * వాడు నిలువెల్లా విషము, వట్టి దొంగ. this cloth was dyed red in * but the others are not యీ గుడ్డకు వేసివుండే యెర్ర చాయ నిండుచాయేగాని కడమవి కావు. cross *ed క్రూరమైన, మూర్ఖమైన. మొండియైన.

Grains, grāns, *n. s.* (in brewing) గోధుమపొట్టు, దీన్ని పందులకు వేస్తారు.

Grains of Paradise, *n. s.* (Cardamoms) యేలకులు.

Gram, *n. s.* కాయధాన్యము. (Indian word for horse corn) వులవలు. Bengal * సెనగలు. cow * అనుములు. black * మినుములు. green * పెసలు. the same when ground పెసలపిండి. a.

* bag or nose bag బొక్కెన, తోప్రా. * bush charcoal కందిబొగ్గులు, the word * is possibly corrupted or contracted from the Latin word *gramen*, which in botanical lists is written "gram".

Gramercy, gra-mer'cy, *interj.* అయ్యో అయ్యో.

Graminivorous, gram-i-niv'ŏ-rus, *adj.* గడ్డితినే, తృణభుక్కైన.

Grammar, gram'mar, *n. s.* వ్యాకరణము. a * of geography భూగోళశాస్త్రసంగ్రహము. a * of medicine వైద్యశాస్త్రసంగ్రహము. he bought a * వాడు వ్యాకరణ పుస్తకమును కొన్నాడు.

Grammarian, gram-mā'ri-an *n. s.* వ్యాకరణవేత్త. వైయాకరణి.

Grammar-school, *n. s.* వ్యాకరణపల్లెకూటము

Grammatical, gram-mat'i-cal, *adj.* వ్యాకరణరీతిఅైన. a * expression సుశబ్దము. this is not a * expression యిది సుశబ్దము కాదు, యిది అపశబ్దము. the style of this letter is not * యిందులో వ్యాకరణ దోషములు కలవు.

Gramatically, gram-mat'i-cal-ly, *adv.* వ్యాకరణ రీతిగా, వ్యాకరణానుసారముగా.

Grampus, gram'pus, *n. s.* వొక బ్రహ్మాండమైన చేప, యిది పులివంటి క్రూరమైన జంతువు.

Granado, *n s.* See Grenade.

Granary, gran'a-ry, *n.s.* కళంజము, ధాన్యపుకొట్టు.

Granate, gran'āte, *n. s.* See Granite.

Grand, grand, *adj.* ఘనమైన, దివ్యమైన, మహత్తైన, మహా. దొడ్డ. the * total మొత్తవెరసి.

Grandam, *n. s.* ముసిలమ్మ అవ్వ.

Grandchild, grand'chīld, *n. s* మనమడు, మనమరాలు. by the daughter దౌహిత్రుడు దౌహిత్రి.

Granddaughter, grand'dâ-ter, *n. s.* మనమరాలు. great * మునిమనమరాలు.

Grandee, gran-dēe', *n. s.* గొప్పవాడు, నవాబు. ప్రభువు. మహారాజు, సర్దారు. or a proud man గర్వపోతు.

Grandeur, gran'dūr, *n. s* ఆంభము, డంభము, గాంభీర్యము. గొప్పతనము, మహోన్నత్యము, మహత్వము మహిమ. from the * of these mountains యీ పర్వతముల యొక్క ఔన్నత్యమువల్ల.

Grandfather, grand'fâ-ther, *n. s.* తాత. paternal * పితామహుడు. Maternal * మాతామహుడు,

Grandiloquence, Grandiosity, *n. s.* ఆంభపుమాటలు. ఉత్ప్రేక్ష, గోరంతను కొండంతగా పెంచి చెప్పడము.

Grandly, *adv.* గొప్పగా, ఘనముగా, ఆంభముగా.

Grandmother, *n. s.* అవ్వ. a paternal * పితామహి. a Maternal * మాతామహి. a great - * ముత్తవ్వ.

Grandsire, grand'sīre, *n. s.* తాత.

Grandson, grand'sun, *n. s.* మనమడు. great * మునిమనమడు.

Grange, grānge, *n. s.* a farm; generally a farm with a house at a distance from neighbours కాపయిల్లు, అనగా వూరి బయట విసిరివేసినట్టు వొంటిగా వుండే కాపువానితోట, దొడ్డి మొదలైనవి గల యిల్లు.

Granite, gran'ite, *n. s.* నల్లరాయి.

Grannam, gran'nam, *n. s.* ముసిలమ్మ, అవ్వ యిది యెగతాళిమాట.

To **Grant**, grānt, *v. a.* యిచ్చుట దయచేసుట అనుగ్రహించుట, అంగీకరించుట. he *ed her request ఆమె కోరిన ప్రకారము చేసినాడు. he *ed ten days to finish this దీన్ని ముగించడానకు పది దినములు యిచ్చినాడు. I * that the father has the power తండ్రికి అధికారము కద్దని వొప్పినాను. you must * that this was wrong యిది తప్పని నీవు వొప్పుకోవలసినదే. * that he has proved this! what good does it do him? వాడు దాన్ని నిరూపణమే చేసెను అందువల్ల వాడి కేమి ప్రయోజనము. * it be so అట్లావున్నప్పటికిన్ని. to take it for *ed అనుకొనుట, యెంచుకొనుట. I take it for *ed that he consents అయన వొప్పుకొన్నాడనుకొన్నాను. Pray real this letter; I take it for *ed that you know the language నీకు యీభాష వచ్చి వుండునుగదా యీ జాబుచదువు. I take it for *ed you have secured this దీన్ని నీవు భద్రముచేసి వుందువుగదా. *ing that she is an old woman, she certainly is handsome అది ముసిలిది వాస్తవమే అయితే అందగత్తె.

Grant, grānt, *n. s* దానము. ప్రదానము. a written * సన్నదు, దానశాసనము. he made me a * of the land ఆ భూమిని నాకు దానముచేసినాడు.

Grantee, grān-tēe', *n.s.* దానము తీసుకొన్నవాడు, దానముపట్టినవాడు, దానభోగి. ప్రతిగ్రహీత.

Grantor, grānt'or, *n. s* దాత. దానము యిచ్చినవాడు.

Granular, *adj.* కరకట్టినట్టే. అనగా యెండబానకు మొదలుపెట్టే పుంటిమీద కండ నూకలునూకలుగా కట్టుకొనివచ్చే

To Granulate, gran'ú-late, *v. n.* నూకలునూకలుగా యేర్పడుట. పుండుకరకట్టుట. అనగా యెండబానకు మొదలుపెట్టే పుంటిమీద నూకలునూకలుగా కట్టుట. after the sugar was boiled it cooled and *d బెల్లముపాకము చల్లారి నూకలునూకలుగా కట్టుకొన్నది.

Granulated, *adj.* నూకలునూకలుగాయేర్పడ్డ. నూకలునూకలుగా కట్టుకొన్న.

Granulation, *n. s.* నూకలునూకలుగా యేర్పడడము. నూకలునూకలుగా కట్టుకోవడము. after the * of the wound ఆ పుండు అంచుకట్టుకొని నూకలునూకలుగా యేర్పడ్డ తరువాత.

Grape, grāpe, *n. s.* ద్రాక్షపండు. అంగూరు. the purple * గోస్తని. the fox *, a kind of night-shade కామంచిపండు. or * shot (the English word is used in Hindustani garabchaut ka-gōla) తుపాకిగుండ్లను ఫిరంగిలో వేసి కాల్చినవేటు.

Graphical, graf'i-cal, *adj.* తద్రూపమైన. ప్రత్యక్షమైన. పరిష్కారమైన. he gave us a * description of the place వాడు చేసిన ఆ స్థలవర్ణనము వింటే ఆ స్థలము ప్రత్యక్షముగా వున్నది.

Graphically, *adv.* తద్రూపముగా. ప్రత్యక్షముగా. సాక్షాత్. పరిష్కారముగా.

Grapnel, grap'nel, *n. s.* చిన్నలంగరు.

To Grapple, grap'ple, *v. n.* పెకులాడుట. పెనగులాడుట. పోరాడుట. గుంజులాడుట. you ought to * with these difficulties యీ తొందర్లకు నీవు రొమ్ము యివ్వవలసినది. a grappling hook or grappling irons పాతాళభేరి. గాలము.

Grappling, *n. s.* (a small anchor) చిన్నలంగరు. (Kerr's Voyages XII. 278).

Grashopper, *n. s.* మిడత. శలభము. the gigantic * four inches long గొల్లభామ. గొల్లమిడత. there must not be double ss in this word.

Grasier, grăsp, *n. s.* See Grazier.

To Grasp grăsp, *v. a.* పట్టుకొనుట.

To Grasp at, *v. n.* పట్టుకోపోవుట. పట్టేటందుకు యత్నపడుట.

Grasp, grăsp, *n. s.* పట్టు. పట్టుకోవడము. చేతితోపట్టుకోవడము. I got a * of the tail తోకనుపట్టుకొన్నాను. It got out of his * వాడిచేతిలోనుంచి విడిబడ్డది. when he loosed his * వాడుపట్టువదిలినప్పుడు. వాడు పట్టుకొన్నదాన్ని విడిచిపెట్టినప్పుడు. a mind of great * గ్రహణధారణశక్తిగల మనసు.

Graspall, *n. s.* పూరుకొట్టి పోట్లో వేసుకొనే వాడు. సర్వభక్షకుడు.

Grasping, *adj.* (avaricious) పూరుకొట్టి పోట్లో వేసుకొనే.

Grass, grăss, *n. s.* పచ్చిక. గడ్డి. పచ్చికము. ఘాసము. a blade of * గరికపోచ. a * field పసరికబయిలు. they turned the horses out to * ఆ గుర్రములను మేతకు విడిచినారు. one horse was in use and two were at * వొక గుర్రము సవారికి పెట్టుకోబడ్డది. రెండు గుర్రములు మేతకు విడవబడ్డవి. fragrant * called cusscuss వట్టివేళ్లు. bent * నట్టు. గరికనట్టు. కుందురుగట్టు. sacred *used in ceremonies దర్భ. కుశము. spear * చిగిరింతగడ్డి. I fear there is a snake in the * మనలోనే యెవడో ద్రోహి వున్నాడు. * cutter గడ్డితెచ్చేవాడు. a * widow దండుకు పోతూ యింటిపట్టున వుంచిన వాడి పెండ్లాము. ప్రోషితభర్తృక అనవచ్చును. యిది యెగతాళిమాట.

Grasshopper, grăss'hop-pĕr, *n. s.* See Grashopper.

Grassplot, *n. s.* పసరికబయిలు.

Grassy, grăss'y, *adj.* పసరికగల.

Grate, grāte *n. s.* కిటికి. తడిక. కటకటాలు. గ్రాది. of bars యినుపకమ్ములతడిక. or the range of bars within which fires are made నిప్పును రాజబెట్టే యినుపతడిక. a * of wood used as a door గ్రాదితలుపు. దీన్ని అరవములోపల గ్రాదికతవు అంటారు. తెనుగులో కటకటాలు అంటారు.

To Grate, grāte, *v. a.* పొడిపొడిగా రాతేటట్టు రాచుట. అరగరాచుట. తురుముట. he *d the nutmeg జాజికాయను రాచి పొడిపొడిగా చేసినాడు. అనగా తురిమినాడు. to * sandal wood చందనము తీసుట గంధముతీసుట. that sound *s upon the ear ఆ శబ్దము వినడానకు చెవులకు ములుకులుగా వున్నది. this *d upon his feelings or hurt him యిది వాడి మనసును కోస్తూ వుండినది. యిది వాడి మనసుకు బాధగా వుండినది.

Grated, *adj.* as a window తడకగల a * window కిటికి or rubbed as nutmeg పొడిపొడిగా రాతేటట్టు

అకురాయితో రాచిన, పొడిచేసిన, తురిమిన. * sandal wood తీసినచందనము.

Grateful, grāte'fŭl, *adj.* agreeable, good, pleasant సరసమైన. మంచి. a * taste మంచిరుచి. her praise was * to his ears దాని స్తుతి వాడిచెవులకు యింపుగా వుండినది. or thankful (See that word) ఉపకార స్మృతిగల, కృతజ్ఞతగల. చేసిన మేలు యెరిగిన. he was * for their kindness వాండ్లు చేసిన వుప కారమును మరవలేదు.

Gratefully, grāte'fŭl-ly, *adv.* కృతజ్ఞతగా. చేసిన మేలు యెరిగి.

Gratefulness, *n. s.* ఇంపు. ప్రియము. మనోహరత. from the * of the smell అది మంచి వాసనగనక.

Grater, grā'ter, *n. s.* i. e. nutmeg * జాజికాయ తురిమే యంత్రము, తురుముపీట.

Gratification, grat-i-fi-cā'shon, *n. s.* సంతోషము. సంతోషపెట్టడము, సంతోషపడడము, తృప్తిచేయడము.

Gratified, *adj.* సంతోషము పొందిన, తృప్తిపొందిన. తీరిన. his revenge was now fully * వాడిచలము యిప్పుడు పూరా తీరినది.

To Gratify, grat'i-fy̆, *v. a.* సంతోషపెట్టుట, తృప్తి చేసుట, తీర్చుట. he gratified his curiosity by turning over the papers ఆ కాగిదాలను తిప్పితిప్పి చూచి వాడి ముచ్చటను తీర్చుకొన్నాడు. he gratified his desires వాడికోరకలను తీర్చుకొన్నాడు. he gratified them with ten rupees for their trouble వాండ్ల కష్టానికి పదిరూపాయలు యిచ్చి సంతోషపెట్టినాడు.

Gratifying, *adj.* సంతోషకరమైన, మనోహరమైన. * intelligence మంచిసమాచారము, సంతోష సమాచారము. this is a * result యిట్లా కావడము సంతోషమే.

Grating, *adj.* అసహ్యకరమైన చెడరైన, సంకటమైన.

Grating, Gratings, *n s.* (bars) కిటికీకమ్ములు. తడక కమ్ములు, గ్రాది కటకటాల కమ్ములు.

Gratis, grā'tis, *adv.* పూరికె, పుణ్యానికి ధర్మానికి, తేరకు ఉచితముగా. this is a mere * dictum ప్రసంగసంగతిగా చెప్పినమాట, అనగా తరుద్దేశ్యముగా చెప్పినది కాదు, ముఖ్యముగా చెప్పినది కాదని భావము.

Gratitude, grat'i-tūde, *n. s.* కృతజ్ఞత, ఉపకార స్మృతి. చేసిన మేలును తలచడము.

Gratuitous, gra-tū'i-tus, *adj.* నిర్నిమిత్తమైన, నిర్హేతుకమైన, నిష్కారణమైన. this act was quite * on his part వాడు స్వేచ్ఛగా దీన్ని చేసినాడు తనకు తానే దీన్ని చేసినాడు. the doctor gave * attendance వాడు పూరికె వైద్యము చేసినాడు, పుణ్యానికి వైద్యము చేసినాడు. his * assistance gained us the victory ఆయన వుపకారముచేత మాకు జయము కలిగినది. * or unpaid services పుణ్యానికి చేసిన పనులు. this is a * assertion యిది నిరాస్పదమైనమాట. యిది పూరికె చెప్పినమాట. * abuse నిష్కారణముగా తిట్టినతిట్లు. he gave them * abuse వాండ్లను నిర్హేతుకముగా తిట్టినాడు. these observations of yours are quite * నీవు యీ మాట అనరాదు.

Gratuitously, *adv.* ఊరక పుణ్యానికి. తేరకు, ఉచితముగా. నిర్నిమిత్తముగా, నిష్కారణముగా.

Gratuity, gra-tū'i-ty, *n. s* బహుమానము. పారితోషికము.

To Gratulate, grat'ū-lāte, *v.a.* దీవించుట, మంగళాశాసనము చేసుట.

Gratulation, grat-ū lā'shon, *n. s.* దీవెనము, మంగళాశాసనము. self * సంతోషము, ఆహ్లాదము, అహంకారము.

Gratulatory, grat'ū la-tor-y, *adj.* దీవించే. * expressions స్తవనములు. దీవెనలు.

Grave, grāve, *n. s.* సమాధి, శవమును పెట్టేగుంట. గోరి. he found his * in that country ఆదేశములో చచ్చినాడు. Madras was their * వాండ్లు చచ్చినది పట్టణములో. * clothes ప్రేతవస్త్రములు, పీనుగమీద వేసేగుడ్డలు. he descended to the * or went down to his * చచ్చినాడు. he is on the edge of the * వాడు చావుబ్రతుకులమీద వున్నాడు. this brought him to the edge of the * యిందువల్ల వాడికి ప్రాణము వుంటున్నదో పోతున్నదో యని వుండినాడు this laid him in his * యిందువల్ల చచ్చినాడు. the examination room was the * of his hopes పరీక్షాలయములో వాడి ఆశ భంగమైనది. he found a watery * నీళ్లలో మునిగి చచ్చినాడు. he was wounded in the face and he will carry the mark to his * వాడికి ముఖములో గాయము తగిలినది ఆ మచ్చ వాడి శరీరముతోనే పోను. She is dropping into her * అది నానాటికి సమిసిచచ్చేదేను. as his father

was now in his * వాడి తండ్రి యింటలో వచ్చి నందున. I will be silent as the * నేను యెంత మాత్రము బయట విడువను, *నోరెత్తను. on this side of the * ఇహమందు. on the other side of the * or beyond the * పరమందు.

To Grave, grāve, *v. a.* (Engrave) చెక్కుట.

Grave, grāve, *adj.* or solemn గంభీరమైన. at hearing these words she became * యీమాట విని మూతిముడుచుకొని వుండినది. who can be * at such a sight దీన్ని చూస్తే యెవరు నవ్వకుండా వుందురు. these are * imputations యివి చెడుతప్పులు. a matter of * importance అతిముఖ్యమైన విషయము. a * book, or religious treatise ధర్మగ్రంథము. or very bad చెడు, చెడ్డ, మహా. the * accent (in grammar) ఉదాత్తస్వరము.

Gravel, grav'el, *n. s.* గులకరాళ్లు, మొరపరాళ్లు ఇల్లి, గంకర. a soil free from * మెరకనేల. or the disease శిలామేహము, రాతిమేహము, మూత్రకృచ్ఛ్రరోగము, అశ్మరి.

To Gravel, grav'el, *v. a.* ఇల్లిచేసుట. or to embarrass చిక్కులుపెట్టుట. he was completely *led at this objection యీ ఆక్షేపణకు వాడికి యెటూ తోచలేదు.

Gravelly, grav'el-ly, *adj* గులకరాళ్లుగావుండే. మొరపరాళ్లుగావుండే.

Gravely, grāve'ly, *adv.* గంభీరముగా, వ్యగ్రత లేకుండా, సహజముగా. For this miserable horse he * asked 1000 Rs. యీ దిక్కుమాలిన గుర్రమునకు సిగ్గులేకుండా వెయ్యి రూపాయలు అడిగినాడు.

Graveness, *n. s.* గంభీరత. from the * of his language I believed him యెగతాళికి కాకుండా సహజముగా చెప్పినందున నమ్మినాను. from the * of this charge యిది ప్రబలమైన నేరముగనక.

Graver, grāv'ĕr, *n. s.* a tool పోగర. or an engraver పోగరపనిచేసేవాడు.

Gravestone, *n. s.* సమాధిశిల. అనగా పూడ్చినచోట నాటిపెట్టేరాయి.

Graveyard, *n. s.* శ్మశానము.

Graving, *n. s.* పోగరపని, తోదాటుపని.

To Gravitate, grav'i-tāte, *v. n.* మొగ్గుట. బలువుచేత కిందికివంగుట, వంగుట. తోలుడుట. "The people of France are easily electrified; we are too solid for such dreams: Amber may draw straws; we do not * so easily." (Walpole.) తృణగ్రాహిశిలకు తృణములు స్వాధీనమే గాని మేము అంతా కొంచెముతో వంగేవారము కాము, లోబడేవారము కాము.

Gravitation, grav-i-tā'shon, *n. s.* గరిమా, గురుత్వము, అధఃపతన కారణమైన గురుత్వము, అనుసరణము [illegible] ఆకర్షణశక్తి.

Gravity, grav'i-ty, *n. s.* గరిమా, గురుత్వము, అధఃపతనకారణమైన గురుత్వము. or seriousness గాంభీర్యము

Gravy, grā'vy, *adj.* వచనముయొక్క మాంసముయొక్క రసము.

Gray, grā, *n. s.* (as hair) నెరిసిన. (as a coat) బూడిదవన్నెగావుండే. (as evening) ధూసరవన్నెగావుండే. a * horse బూడిదవన్నెగావుండే గుర్రము. * eyes పిల్లికండ్లు. iron * కాకిమెడవన్నెగావుండే, నీలధూసరవర్ణమైన. to turn * నెరుసుట. నెరిసిపోవుట.

Graybeard, grā'bērd, *n. s.* ముసలయ్య.

Grayish, *adj.* కొంచెము నెరిసిన.

Grayling, *n. s.* వొకవిధమైన జేడిచేప.

Grayness, *n. s.* నెరుపు, బూడిదవర్ణముగా వుండడము.

To Graze, grāze, *v. n.* to feed on grass మేసుట. to touch lightly తేలికగా తగిలిపోవుట, అని గాయముగా తగులుట.

To Graze, grāze, *v. a.* మేపుట. or to strike lightly తేలికగా తాకుట, అనిగాయముగా తాకుట. the ball *d his head ఆ గుండు వాడి తలను కొంచెము తేలికగా తాకిపోయినది.

Grazed, *adj.* తేలికగా తగిలిన, అనిగాయమైన. my hand was * by the ball గుండు నాచేతిమీద తేలికగా తగిలిపోయినది.

Grazier, grā'zhĕr, *n. s.* పశువులను పెంచి అమ్మేవాడు.

Grazingland, *n. s.* పశువులుమేసే పొలము, బీడు.

Grease, grēse, *n. s.* చమురు, మాను. మెరుగు, కొడ్డు, పినక, కొవ్వు. a * spot మానెమరక. hog's * పందికొయ్యు * made of peacock's fat నెమలి మాను.

To Grease, grēse, *v. a.* మెరుగు చమురుట, మానె పూసుట.

Greaseness, *n. s.* మెరుగు, చమురు కొడ్డు, పినక.

Greasy, grē'sy, *adj.* కొడ్డైన, మెరుగైన, చమురుగా

వుంచే, పిసకగావుంచే. If you skin a ripe plantain it feels * అరిటిపండును వొలిస్తే చెయ్యి పిసకగా వుంటున్నది

Great, grāt *adj.* గొప్ప, పెద్ద, ఘనమైన. small and * పిన్నా పెద్దలు, చిన్నదిపెద్దది. in * numbers విస్తరించి, అనేకముగా. with * deference అతి వినయముగా. a * man శ్రేష్ఠుడు, ఘనుడు, దొడ్డవాడు. a * many విస్తారము, అనేకము. a * poet మహాకవి. this is a * shame యిది చెడ్డ అన్యాయము. or principal ముఖ్యమైన. what * matter is that అది వొక గొప్ప కార్యమా. a * gun పిరంగి. she was * with child అది కడుపుతో వుండినది. a * deal విస్తారము, నిండా, కానా. a * distance బహుదూరము. how * was the distance యెంతదూరము వుండెను. so * was the difference యింతభేదము వుండెను, అంతభేదము వుండెను it is of no * weight అది యెక్కువ బలువు కాదు. the * ఘనులు, పెద్దలు, రాజులు, దొరలు. he bought it by the * ముత్తముగా కొన్నాడు, జట్టిన కొన్నాడు. they are very * (or intimate *Johnson*) అనుకూలముగా వున్నారు. వొద్దికగా వున్నారు. the * bat చీకురాయి. the * vulture రామబందు. * grand father ప్రపితామహుడు, ముత్తాత. * grand mother ప్రపితామహి, ముత్తవ్వ. a * grandson మునిమనమడు.

Great-coat, *n.s.* శైత్యవాసము, అనగా చలికాలములో తల మొదలుకొని కాళ్ళదాకా వేసుకొనే గొగ్గి.

To Greaten, *v. a.* అధికపరచుట, వృద్ధిచేసుట. this *s his merit యిందుచేత వాడి యోగ్యతమరీ అతిశయిస్తున్నది. this *s the difficulty యిందువల్ల మరీ కష్టమౌతున్నది.

Greatly, grāt'ly, *adv.* అధికముగా, మహా, మిక్కిలి విస్తారముగా.

Greatness, grāt'ness, *n s* గొప్పతనము, అతిశయము, అధికము. the king increased his * రాజు అతని గొప్పతనమును అధికపరచినాడు. from the * of the distance నిండా దూరము గనక.

Great-toe, *n. s.* కాలిపెద్దవేలు బొటనవేలు.

Greaves, grēvz, *n. s.* తొడకవచము.

Grecian, grē'shan, *adj.* గ్రీకుసంబంధమైన. a * గ్రీకుదేశస్థుడు. the *s గ్రీకుదేశస్థులు.

Grecism, grē'cism, *n. s.* గ్రీకుజాతీయము.

Greece, *n. s.* గ్రీకుదేశము.

Greedily, grēd'i-ly, *adv.* ఆశాతురముగా, అత్యాతురముగా, అత్యాశగా.

Greediness, grēd'i-ness, *n. s.* అత్యాతురము, అత్యాశ, కాంక్ష.

Greedy, grēd'y, *adj.* ఆశాతురముగల, తిండిఅల్లాడే, ఆతురముగల, ఆశగల, కాంక్షగల. a * gut తిండిపోతు.

Greek, *n. s.* గ్రీకుభాష. a * గ్రీకుదేశస్థుడు. all this was * and Hebrew to me దీని తాత్పర్యమెట్టిదో నాకు తెలియలేదు.

Green, grēn, *adj.* ఆకుపచ్చైన పచ్చని, హరితవర్ణమైన. or raw, unripe పచ్చి, కాయగావుండే లేత, అపక్వమైన. * fruit కాయలు. a * cocoanut లేత కొబ్బరికాయ, యెళనీరుకాయ. a * wound పచ్చి గాయము. he was then a * boy అప్పుడు వట్టి పసివాడు. a girl of * age పసిపిల్ల, లేత పడుచు. his was a * old age యేండ్లు వెళ్లినప్పటికిన్ని దృఢముగా వుండినాడు. * wood పచ్చికర్ర. a * goose పిల్ల కాతు, వట్టిపిచ్చివాడు. * eyed పిల్లి కండ్లుగల. the * eyed monster (or jealousy) జారత్వశంక, వ్యభిచార అనుమానము. * vitriol అన్నభేది.

Green, grēn, *n. s.* ఆకుపచ్చ, పసరికపొలము, పసరిక బయలు. a washing * చాకిరేవు. *s మానికూరలు, కూరాకు. country *s తోటకూర.

Greencloth, grēn'cloth, *n. s.* A board or court of justice held in the counting house of the king's household, for taking cognizance of all matters of government and justice within the king's court-royal సీమలో వొక న్యాయసభ.

Greenfinch, grēn'finsh, *n. s.* పాలపిట్ట.

Greengage, *n. s* వొకవిధమైన పండు.

Greengrocer, *n. s.* కూరగాయలు అమ్మేవాడు.

Greenhorn, *n. s* బుద్ధిహీనమనిషి. తెలివిమాలినవాడు, మూఢుడు.

Greenhouse, grēn'house, *n. s.* పచ్చయిల్లు, అనగా సీమలో లేతచెట్లకు పైనమంచు వుపద్రవము లేకుండా అద్దాలతో కట్టినయిల్లు.

Greenish, grēn'ish, *adj.* కొంచెము ఆకుపచ్చని.

Greenly, *adv* పచ్చగా, పచ్చిగా, లేతగా, బుద్ధిగా.

Greenness, grēn'ness, *n. s.* ఆకుపచ్చన, పచ్చి, పసితనము, మూఢత్వము. or scum on water పాచి.

Greenroom, *n. s.* నైపథ్యము, అనగా నాటకశాలలో

వేషముకట్టే మరుగు అర. or assembly of actors వేషగాండ్ల సంఘము.

Greens, *n. s.* మానికూరలు, కూరాకు.

Greensick, *adj.* విరహపాండిమగల. యిదివడుచులకు వచ్చే రోగము.

Greensickness, grēn-sick'ness, *n. s.* the disease of maids విరహపాండిమ యిది పడుచులకు వచ్చే రోగము.

Greensward, grēn'swârd, *n. s.* పచ్చికబయిలు, పస రిక పొలము.

To Greet, grēt, *v. a.* నమస్కరించుట, దండముపెట్టుట, సలాముచేసుట, మన్ననచేసుట, రాగానే చూచి ఆనం దించుట, ఆహ్లాదపడుట, కొనియాడుట. at last she *ed my eyes తుదకు నా కండ్లకు పండుగచేసినది. at last my native country *ed my eyes తుదకు నా దేశమువచ్చిచూచి నా కండ్లకు పండుగైనది. yesterday your letter *ed my eyes నిన్న మీ జాబు చేరి సంతోషించినాను.

Greeting, grēt'ing, *n. s.* మన్నన, రాగానే చూచి సంతోషపడడము, కొనియాడడము. నమస్కారము, దండము, సలాము.

Gregarious, gré-gâ'ri-us, *adj.* గుంపుగా పొయ్యే, మందగాపొయ్యే. parrots and cranes are * చిలు కలు కొంగలు గుంపుగుంపుగా పొయ్యేటివి.

Gregariously, *adv.* గుంపుగా, మందగా.

Gregariousness, *n. s.* ఒకటిని పోకటి యెడబాయక యెప్పుడున్ను గుంపుగా వుండే స్వభావము. from the * of monkeys కోతులెప్పుడన్ను మందమంద లుగా వుండేటివిగనక.

Grenade, gré-nāde', *n. s.* or hand grenade చేతితో విసిరివేసే పోక విధమైన చిన్న బొంబుగుండు.

Grenadier, gren-a-dēr', *n. s.* (a tall foot-soldier, of whom there is one company in every regiment) పొడుగాటి సిపాయిలు.

Grenado, gré-nā'dō, *n. s.* See Grenade.

Grew, grû, the *preterite* of Grow, పెరిగినది. ever since I * up నాకు బుద్ధి తెలిసినప్పటినుంచి.

Grey, grā, *adj.* నెరిసిన.

Greybeard, *n. s.* ముసలయ్య, తాత.

Greyhound, grā'hound, *n. s.* కడుపుపెన్నుగ అంటు కొని మహా శీఘ్రముగా వుండే వలాచటికుక్క, దీన్ని కోలంగికుక్క అంటారు.

Greyness, *n. s.* నెరుపు పలితము.

Griddle, *n. s.* మంగలము.

Gridiron, grid'ī-urn, *n. s.* మాంసముకు వచనము చేయడమునకు వుండే యినుపతడక.

Grief, grēf, *n. s.* వ్యసనము, విచారము, వ్యాకులము, శోకము.

Griesly, *adj.* (a common spelling of grisly) భీకరమైన, వికారమైన, అఘోరమైన.

Grievance, grēv'ance, *n. s.* ఆయాసము, ఉపద్రవము, బాధ, సంకటము. why should you rake up grievances? మానిపోయిన పుంటిని మళ్ళీ కలియ బెట్ట నేల.

To Grieve, grēve, *v. a.* ఉపద్రవముచేసుట, బాధ పెట్టుట నొప్పించుట, ఆయాసపెట్టుట, దుఃఖపెట్టుట.

To Grieve, grēve, *v. n.* వ్యసనపడుట, దుఃఖపడుట, శోకించుట, చింతపడుట, జాలిపడుట, విచారపడుట.

Grieved, *adj.* వ్యసనపడ్డ, దుఃఖపడ్డ, విచారపడ్డ, దుస్సహమైన.

Grieving, *n. s.* వ్యసనము, దుఃఖము, రోదన, విచా రము.

Grievous, grēv'us, *adj.* వ్యసనకరమైన, కష్టమైన, తాళకూడని, దుస్సహమైన.

Grievously, grēv'us-ly, *adv.* వ్యసనముగా, దుస్సహ ముగా. she is * ill ఆపెకు నోళ్లు నిండా జబ్బుగా వున్నది.

Griffin, grif'fin, *n. s.* యాళి, అనగా కావ్యములో వచ్చే వొకవిధమైన మృగము, దీనికి సింహపు ముఖ మున్ను రెక్కలున్ను గలవు. he is a mere * or stranger (కొత్తవాడు, వీడి కేమి తెలియదు) పట్టి మృగము. See description in the Asiat. Jour. Sep. 1835. page 120. and the Metropolitan Magazine March 1843. page 79.

Grig, grig, *n. s.* వొకవిధమైనచిన్నచేప.

To Grill, *v. a.* పేల్చుట, వేయించుట.

Grill, grill, *n. s.* పేల్చినమాంసము, or grate, lattice కిటికీ, తడక.

Grilled, *adj* పేల్చిన, వేయించిన.

Grim, grim, *adj.* భయంకరమైన దృష్టిగల, వికార ముఖముగల, అఘోరమైన. he was looking very * వాడి ముఖము దుముదుములాడుతూ వుండినది. he told four * stories (Byron) భయంకరమైన నాలుగు కథలు చెప్పినాడు.

Grimace, gri-māce', *n. s.* కోణంగిమూతిచేష్టలు. to make *s కోణంగివలె ముఖమును వికారముగా

తివ్వుట.

Grimalkin, grim.al'kin, *n. s.* పిల్లి, కోతిని యొగతాళిగా తిమ్మడన్నట్టు ముదిరిన పిల్లికి యీ పేరు చెల్లుతున్నది.

Grime, grīme, *n. s.* మురికి, పాచి.

Grimed, *adj.* Begrimed మురికిగావుండే.

Grimly, grim'ly, *adv.* వికారముగా, భయంకరముగా, క్రూరముగా.

To Grin, grin, *v. n.* పండ్లిగిలించుట to * with rage కోపముచేత పండ్లు గట్టిగా బిగించుట. the *ning jaws of a scull తలపుర్రెయొక్క యిగిలించుకొని వుండే దవడలు. a *ning phiz కరాళవదనము.

Grin, grin, *n. s.* యిగిలింత.

To Grind, grīnd, *v. a.* విసురుట, పిండిచేసుట, పొడి చేసుట, నూరుట, రుబ్బుట. to * sandal wood గంధముతీసుట. to * a knife కత్తిపదనుపెట్టుట. to * the teeth పండ్లుకొరుకుట. he ground the faces of the poor బీదలను పీడించినాడు, తొందర పెట్టినాడు, బాధించినాడు.

Grinders, *n. s.* దవడపండ్లు.

Grinding, *n. s.* విసరడము, పిండిచేయడము, పొడిచేయడము, నూరడము, అరగతీయడము, రుబ్బడము. a stone for * పన్నికల్లు, సాన. * pain శూలనొప్పి.

Grindstone, grīnd'stōne, *n. s* సాన, సన్నికల్లు.

Grip, *n. s.* పట్టు, ముష్టి. See Gripe.

To Grip, *v. a.* పిడికిట బిగపట్టుకొనుట. See To Gripe.

To Gripe, grīpe, *v. a.* to hold with the fingers closed, to hold hard పిడికిట బిగపట్టుకొనుట. to give a pain in the bowels కడుపు నొప్పెత్తుట, కడుపుకుట్టుట. the medicine *d him యీ మందుచేత వాడికి కడుపు నొప్పెత్తినది.

Gripe, grīpe, *n. s.* పట్టు, కుట్టు, నులి, హింస, బాధ. the *s or colick కడుపునులి, కడుపుకుట్టు కడుపు నొప్పి. he had the *s వాడికి కడుపు నొచ్చినది.

Griper, grīp'ĕr, *n. s.* హింసపెట్టేవాడు, ఉపద్రవము చేసేవాడు.

Griphon, *n. s.* See Griffin.

Gripingly, *adv.* కుట్టుగా, నులిగా.

Griskin, gris'kin, *n. s.* పేల్చిన పందిమాంసపుతునక.

Grislea Tomentosa, *n. s.* (a certain tree) అగ్నిజ్వాల, ధాతకి, కుసుమము. SC. అరచెట్టు. (Heyne)

Grisly, gris'ly, *adj.* frightful వికారమైన, భయంకరమైన, అఘోరమైన.

Grist, grist, *n. s.* విసరవలసిన గోధుమలు. a * mill గోధుమలు పిండిచేసే యంత్రము. పెద్దతిరగలి. It brought * to the mill ఫలకరమైనది. the Prince's birth brings * to the merchant's mill రాజకుమారుడు పుట్టినందున వర్తకుల వ్యాపారము బలమైనది. he merely did this to bring * to his mill లాభము రావలెనని దీన్ని చేసినాడు.

Gristle, grisle, *n. s.* మెత్తనియెముక. the upper part of the nose is bone, the lower part like the ears is * ముక్కు పయిభాగము యెముక, కింది భాగము చెవులతోటిపాటి మెత్తని యెముక.

Gristly, gris'ly, *adj.* మెత్తని, మృదువైన.

Grits, *n s.* మెరికలు, యిసుక. there were some * in the food ఆహారములో రాళ్ళు వున్నవి.

Grittiness, grit'ti-ness, *n. s.* మెరికలుగా వుండడము. on account of the * of the meal they ground it again ఆ పిండి మెరికలుగా వుండినందున మళ్ళీ విసిరినారు.

Gritty, grit'ty, *adj.* మెరికలుగావుండే, యిసుకగా వుండే సన్నరాళ్ళుగావుండే. the bread is * ఆ రొట్టెలో సన్నరాళ్ళు వున్నవి.

Grizzle, griz'zle, *n. s.* కొంచెము నెరసినవన్నె, ఈషద్ధూసరవర్ణము.

Grizzled, griz'zld, **Grizzly,** griz'zly, *adj.* కొంచెము నెరసినవన్నెగల, ఈషద్ధూసరవర్ణమైన.

To Groan, grōn, *v. n.* మూలుగుట, his table daily *s under a great variety of viands వాడిఇల్లు ప్రతిదినము నానావిధమైన ఆహారములతో మూలుగుతున్నది, అనగా వాడింట్లో బహుమంది భోజనము చేస్తారు.

Groan, grōn, *n s* మూలుగు.

Groat, grôt, *n. s.* (four pence) పెద్దరూక. I have not a * నావద్ద నాక గవ్వలేదు.

Groats, *n. s.* (oats husked) పప్పు.

Grocer, grō'cĕr, *n. s.* తేయాకు, కాపివిత్తులు, బెల్లము, బియ్యము, మసాల మొదలైన వాటిని అమ్మే అంగటివాడు

Grocery, grō'cĕr-y, *n. s.* తేయాకు, కాపివిత్తులు, బెల్లము, బియ్యము, మసాల మొదలైనవి.

Grog, grog, *n. s.* నీళ్లు కలిపిన బ్రాంది మొదలైనది, యిది యెగతాళిమాట.

Grogram, grog'ram, *n. s.* నొకవిధమైన గుడ్డ.

Groin, grôin, *n. s.* గజ్జ. (ఊరువక్షిసంధా, వంక్షణః. SC.)

Groom, grûm, *n. s.* a boy, a waiter, a servant పనివాడు. or horsekeeper గుఱ్ఱపువాడు. or personal attendant కింకరుడు, హస్తకుడు. the * of the chambers జమాదారు, సర్దారు. the * of the bed chamber శయనశాలాధ్యక్షుడు. * of the stole రాజుయొక్క వస్త్రములకు కాపుదారుడు.

To Groom, grûm, *v. a.* గుఱ్ఱమును కాచుట.

Grove, grûve, *n. s.* గాడుపని, గీతకట్టుపని. the doors of a palankeen run in *s పల్లకీ తలుపులు గాడిలో యిటూఅటూ పారుతవి.

To Groove, grûve, *v. a.* to cut hollow or channel with a tool గీతకట్టుట, కట్టుతీసుట.

Grooved, *adj.* గీతకట్టిన, కట్టుతీసిన.

To Grope, grōpe, *v. n.* to search by feeling in the dark తవుళ్లాడుట, దేవులాడుట.

Grosbeak, *n. s.* or tailorbird పికిలిపిట్ట, గిజిగాడు.

Gross, grōss, *adj.* మోటైన, మొద్దైన, మడ్డి. * language పచ్చిబూతు. a * mistake పెద్దతప్పు, పట్టిఅబద్ధము. a * man మోటువాడు. these people are very * feeders వీండ్లది మహామడ్డి తిండి. the * produce ఉభయతాం. his * income వాడి మొత్తపచ్చుబడి, అనగా ఖర్చులు వినాయించని మొత్తమని భావము. in the * మొత్తముగా. the * substance or remnant after the juice is drawn పిప్పి. The sacrifices are laid before the idol, who needing only their spiritual essence, leaves the * substances for the use of the people దేవుడికి నైవేద్యము చేసిన వాటిలోని రసములను ఆయన గ్రహించుకొని పిప్పిని వదులుతాడు. the * substances స్థూలపదార్థములు

Gross, grōss, *n. s.* (the bulk) మొత్తము. in * మొత్తముగా. by the * మొత్తముగా, లోకువద్దుగా. a * of corks పన్నెండు డజన్ల బిరడలు, అనగా ౧౪౪.

Grossly, grōss'ly, *adv.* మొద్దుగా, మోటుగా, మడ్డితనముగా. See Gross, *adj.*

Grossness, grōss'ness, *n. s.* మోటుతనము, ముదుగు, మొద్దుతనము మడ్డితనము.

Grot, grot, *n. s.* గుహా, శృంగారమైన చలువమంటపము.

Grotesque, grō-tesk', *adj.* వికారమైన వింతదైన.

Grotesqueness, *n. s.* వికారము.

Grotto, grot'tō, *n. s* గుహా, శృంగారమైన చలవ మంటపము.

Ground, groŭnd, *n. s.* నేల, భూమి. a piece of * స్థలము, చేను పొలము. he was sitting on the * నేల కూర్చుండివుండెను. dry * మెట్టపొలము. wet * (See wet land.) high * మిట్ట, మిఱ్ఱు. low * పల్లము. a way or passage under * సొరంగము. the * of this chintz is red and the flowers are yellow ఆచీటి అసలు యెఱ్ఱది, దానిమీద పచ్చని పువ్వులువేసి వున్నవి, యెఱ్ఱగుడ్డమీద పచ్చ పువ్వులు వేసినచీటి, or reason నిమిత్తము, హేతువు కారణము, ఆస్పదము. on the * of friendship స్నేహమునుబట్టి. he disapproves their conduct on every * వాండ్ల నడకను యేవిధానా మెచ్చడు. on this * యీ నిమిత్తముచేత. *s or plain బయలు, పనికిబయలు. or dregs మష్టు గసి he stood his * very well వాడు వెనక తొక్కలేదు. he stands now on very high * వాడు స్థానబలము గలవాడై వున్నాడు. he went over the * again పునర్విమర్శ చేసినాడు. he got over the * well వాడికి అభివృద్ధి అయినది. that business has now fallen to the * ఆ పని యిప్పుడు కిందబడ్డది. he is gaining * every day దినదినానికి రక్కొంటాడు. he is loosing * daily నానాటికి ఓడిస్తాడు. this report gained * యీ సమాచారమే పూర్తితమైనది. See Foreground, they kept this matter in the back * యీ సంగతిని అణిచిపెట్టినారు, యీ సంగతిని బైటపడనియ్యలేదు. * (a certain measure of land used at Madras) నివేశనము. It is called in the Tamil language, Mănai మనై. of $(60 \times 40) = 2400$ square feet: 24 grounds make a cawney = 57600 square feet = 6400 square yards.

To Ground, groŭnd, *v. a.* నేలపెట్టుట, నేలవుంచుట, స్థాపించుట, ఊర్జితపరచుట. they *ed their muskets తుపాకీలను కింద పెట్టినారు. he *s his assertions on the Amara Cosa వాడి మాటలకు అమరకోశమును ఆధారముగా చెప్పుతాడు. he *ed them well in the grammar వాండ్లకు వ్యాకరణము బాగా నేర్పినాడు.

To Ground, groŭnd, *v. n.* గట్టుతట్టుట. దరితట్టుట.

the ship *ed ఆవాడ గట్టుతట్టినది.

Ground, ground, the *pret.* and *part. pass.* పిండి చేసినది, పిండిచేసిన. * corn పిండి. See To Grind.

Groundbait, *n. s.* చేపలు వొకచోట పోగయ్యేటట్టు నీళ్ళలో వేసే ఆహారము.

Grounded, *adj.* ఉద్దిశ్శమైన, స్థాపితమైన, గట్టుతట్టిన. tenets * upon the scripture వేదసమ్మతమైన సిద్ధాంతములు. well * చక్కగా స్థాపించబడ్డ. he is well * in grammar వాడు వ్యాకరణములో పూర్ణుడు.

Ground-ivy, groŭnd-ī'vy, *n. s.* నేల తంగేటివంటి వొక మొక్క.

Groundless, groŭnd'less, *adj.* నిరాధారమైన, నిర్నిమిత్తమైన.

Groundlessly, *adv.* నిరాధారముగా,నిర్నిమిత్తముగా.

Groundlessness, *n. s.* దౌర్బల్యము. from the * of this charge యీ వ్యాజ్యము యొక్క దుర్బలముచేతను.

Groundling, groŭnd'ling, *n. s.* నీచుడు.

Groundnut, *n. s.* వేరుశనగ.

Groundplot, groŭnd'plot, *n. s.* నివేశనము.

Groundrent, groŭnd'rent', *n. s.* నేలపన్ను.

Groundsel, groŭnd'sel, *n. s.* a herb వొకమొక్క పేరు. or grunsel ద్వారబంధముయొక్క అడుగు కొయ్య.

Groundwork, groŭnd'wurk, *n. s.* ఆధారము. ఆస్తిభారము, పునాది.

Group, grûp, *n. s.* గుంపు. a * of trees తోపు.

To Group, grûp, *v. a.* గుంపుగా చేర్చుట.

Grouse, groŭse, *n. s.* వొకవిధమైన అడివికోడి.

Grout, groŭt, *n. s.* groats, coarse meal మెరికలు.

Grove, grōve, *n. s.* తోపు. వనము. a tamarind * చింతతోపు.

To Grovel, grovl, *v. n.* నేలపడిపొర్లాడుట, అల్లాడుట. పాకుట. or to be base నీచముగా ప్రవర్తించుట.

Grovelling, *adj.* నీచమైన. క్షుద్రమైన, తుచ్ఛమైన.

To Grow, grō, *v. n.* పెరుగుట. యెదుగుట. వృద్ధిపొందుట. పయిరౌట. mangoes do not * in England సీమలో మామిడిచెట్లు పయిరుకావు. (with adjectives) he grew angry రేగినాడు. it *s black నల్లబడుతున్నది. it *s cool చల్లబడుతున్నది. it *s hot కాగుతున్నది. it *s fat బలుస్తున్నది. he grew feeble దుర్బలుడైనాడు. he grew thin చిక్కిపోయినాడు. it *s hard గడుసుపారుతున్నది. గట్టిపడుతున్నది. it grew high పెరిగినది, యెదిగినది. she grew pale దాని ముఖము తెల్లపారినది. her cheeks grew red దాని దవడలు యెర్రబారినవి. (with adverbs) it *s late ప్రొద్దుపోతున్నది. he grew up యెదిగినాడు. after his son grew up అతని కొడుకు పెద్దవాడైన తరువాత. the drops of the banian tree * downwards మర్రి వూడలు కిందికి దిగుతవి. he is *ing better వాడికి వొళ్ళు కుదురు ముఖముగా వున్నది. he is *ing worse వాడికి రోగము ప్రబలమౌతున్నది. (with proposition) the ring has *n into the flesh ఆ వుంగరము వేలిలో కరుచుకొని పోయినది. కండలో వూడినది.

To Grow, grō, *v. a.* పయిరుచేసుట. they * chillies here యిక్కడ మిరపకాయలను పయిరుచేస్తారు. they are occupied in *ing rice వరి పయిరుచేస్తారు.

Grower, *n. s.* పయిరుచేసేవాడు, పంటచేసేవాడు.

Growing, *adj.* young లేత. increasing పెరిగే, యెదిగే. * corn పయిరు, పంట.

To Growl, growl, *v. n.* గుర్రుమనుట. గురుకాయించుట, యిదిరేగినపులి కుక్క, భల్లూకము మొదలైనవాటిని గురించినమాట. Johnson *d out his consent గురకాయించి మంచిదన్నాడు.

Grown, grōn, the *part. pass.* of Grow పెరిగిన, యెదిగిన, పయిరైన. he was then full * వాడికి వయసు వచ్చినది. after he was * up వాడికి బుద్ధి తెలిసిన తరువాత.

Growth, grōth, *n. s.* పెరగడము, యెదగడము, వృద్ధి, ఉత్పత్తి. పయిరుకావడము. the * of tobacco near the river is abundant యేటి సమీపమందు పొగాకు విస్తారముగా పయిరౌతున్నది.

To Grub, grub, *v. a.* తవ్వుట. he *bed up the grass కసువును తవ్వి పెళ్ళగించినాడు. earth worms * in the soil యెర్రలు నేలను తొలుస్తున్నవి.

Grub, grub, *n. s.* చిన్నపురుగు, లద్దిపురుగు.

Grubstreet, *n. s.* లండనపట్టణములో వొకవీధి పేరు, యిందులో పూర్వము నానావిధకవులు కాపురము వుండినారు గనక. a * production అంటే బిక్కమాలిన కావ్యమని అర్థమౌతున్నది.

To Grudge, grudge, *v. a.* to envy, to be annoyed at అసూయపడుట, పోతుందనియేడ్చుట, సంకోచించుట,

I do not * the expense ఆ ప్రయాసకి వంకో చించము, ఆ ప్రయాసకి నేను ఏడ్వను. he *s them their very food వాండ్లు అన్నము తినడము సహి తము వాడికి గిట్టలేదు. he *s me my situation నాకు వుద్యోగమైనది వాడికి కడుపు మంట. he would be glad to take the house but he *s the expense ఆ యింటిని తీసుకోవడము వాడికి సమాధానమేకాని దుడ్డుపోతున్నదే అని యేడు స్తున్నాడు. why do you * me my happiness? నా సౌఖ్యమును యెందుకు చూడలేవు.

To Grudge, grudge, v. n. to murmur, to repine నణుగుట, అసహ్యపడుట, గిట్టకవుండుట, మాత్సర్య పడుట, అర్ధాంగీకారముగా వుండుట.

Grudge, grudge, n. s. అసూయ, అసహ్యము, గిట్టమి, పగ, చలము, మాత్సర్యము, అర్ధాంగీకారము. he owed them a * or entertained a * against them వాండ్లమీద పగపట్టి వున్నాడు.

Grudging, n. s. అసూయ, గిట్టమి, పగ, ద్వేషము, మాత్సర్యము, అర్ధాంగీకారము.

Grudging, adj. గిట్టని, మాత్సర్యముగల, అసమ్మత మైన, అర్ధాంగీకారమైన.

Grudgingly, adv. అసమ్మతముగా, అసూయగా, గిట్టక, మాత్సర్యముగా, అర్ధాంగీకారముగా.

Gruel, grû'el, n. s. గంజి, జావ, అంబలి, గుజ్జు.

Gruff, gruff, adj. చెడగరమైన, కఠినమైన, చిరచిర లాడే, ఉగ్రమైన. he gave me a * answer నాకు కఠినముగా వుత్తరవు చెప్పినాడు.

Gruffgoods, n. s. చిల్లరసరుకులు.

Gruffly, gruff'ly, adv. కఠినముగా, చెడగరముగా, ఉగ్రముగా, గురుకాయించి, చిరచిరలాడుతూ. he spoke * గురకాయించి మాట్లాడినాడు.

Gruffness, n. s. కఠినము, ఉగ్రము, చిరచిర, చిట చిట.

To Grumble, grum'ble, v. n. గొణుగుట, నణుగుట, అసహ్యపడుట. he *s very much at this decision యీ తీర్పును గురించి అసహ్యపడుతాడు. his belly *d వాడికడుపు గుర్రుమని కూసినది. grumbling thunder తిన్నని వురుము.

Grumbler, grum'bler, n. s. గొణిగేవాడు, నణిగే వాడు, అసహ్యపడేవాడు.

Grumbling, grum'bling, n. s. అసహ్యము, గిట్టమి, గొణుగు.

Grunsel, grun'sel, n. s. See Groundsel.

Grunt, grunt, n. s. గుర్రుగుర్రుమనడము, యిది పంది, యేనుగ వీటిని గురించినమాట.

To Grunt, grunt, v. n. గుర్రుగుర్రుమనికూయుట, యిది పంది, యేనుగను గురించిన మాట. the hogs * పందులు గుర్రుగుర్రు మని కూస్తవి.

Grunter, grunt'er, n. s. పంది.

Guage, n. s. or pledge కుదువ, తాకట్టు. యీ అర్థము ప్రయోగములో లేదు. or measure కొలకొలత, ప్రమాణము.

Guager, n. s. An officer who gages. See To Gage.

Guaicum, n. s. కొకమందుదినుసు, దీన్ని గోయకమని అంటారు.

Guaiva, n. s. గొయ్యాపండు, జామపండు.

Guana, n. s. (a certain reptile also called Iguana) ఉడుము, గోధా, గోధిక.

Guano, n. s. (dung of seafowl used as manure) సముద్రపక్షుల పురీషము, రెట్ట.

Guarantee, gar-an-tē', n. s. అభయము, ఉత్తర వాదము, పూట. he did this on my * నాభరవసా మీద చేసినాడు. See Warrantee.

To Guarantee, gar-an-tē', v. a. ఉత్తరవాదముగా వుండుట, పూటబడుట. he *d in this business యీ పనిని గురించి నాకు భరవసా యిచ్చినాడు. యీ పనికి నే మధ్యస్తున్నాను. See To Warrant.

To Guard, gârd or gyârd, v. a. కావలికాచుట, కాచుట, కాపాడుట, రక్షించుట. he *ed the gate ద్వారపాలకుడై వుండినాడు they who * the door ద్వారపాలకులు. you must * against fever జ్వరాన్ని గురించి నీవు భద్రముగా వుండవలసినది.

Guard, gârd or gyârd, n. s. కావలి, కాపు, కావలి వాడు, కాపాడేవాడు, రక్షకుడు. a village * or watchman తలారివాడు. or an iron ring on a stick పొన్ను. the * of a sword చేతికి దెబ్బతగుల కుండా కత్తిపిడి మీద వుండే కూనత. be on your * భద్రము, ఎచ్చరిక. he was then upon his * వాడు అప్పట్లో యెచ్చరికగా వుండినాడు. he was then off his * పరాకుగా వుండినాడు, పరాకుగా వుండినాడు. he was thrown off his * పరాకు పడ్డాడు, భ్రమపడ్డాడు. a body * రాజశరీర రక్షక సేన.

Guarded, adj. కాపాడిన, సంరక్షించిన. or discrete మెళుకువగల, జాగ్రతగల.

Guardedly, adv. జాగ్రతగా, భద్రముగా, మెళుకువగా.

he spoke * మెళుకువగా మాట్లాడినాడు.

Guardedness, *n. s.* ఎచ్చరిక, జాగ్రత, మెళుకువ.

Guardhouse, *n. s.* కావలివాడువుండే చావడి, ఠాణా.

Guardian, gârd'yan, *n. s.* పాలకుడు, రక్షకుడు, సంరక్షకుడు. * angel సంరక్షక దేవత.

Guardianship, gârd'yan-ship, *n. s.* పోషణము, రక్షణము, సంరక్షకత్వము, సంరక్షణ కర్తృత్వము.

Guard-room, చావడి, ఠాణా.

Guardship, gârd'ship', *n. s.* కావలిగావుండేవాడ, ఠాణాగాపెట్టివుండేవాడ.

Guardsman, *n. s.* రాజునగరిలోవుండే భాసాతురు వునవారు.

Guava, *n. s.* గొయ్యాపండు, జామపండు. this fruit came from Mexico where it is called Guayaba.

Gudgeon, gudg'on, *n. s.* a small fish found in brooks and rivers, easily caught వొకవిధమైన చిన్నచేప. or a fool అవివేకి, మూఢుడు. or an iron pin on which a wheel turns కీలునడిమి కమ్మి, ముడుపుకీలు నడిమికమ్మి.

Guerdon, ger'don, *n. s.* a prize బహుమానము.

Guerillas, *n. s.* దోపిడిచేసేవాండ్లు, పెండారివాండ్లు, బందిపోటు దొంగలు.

To Guess, gess, *v. a.* ఊహించుట, నిదానించుట. I *ed that he was gone పోయినాడనుకొన్నాను. I cannot * what he means వాడి భావమేమో నేను నిదానించలేను. you would * it to be pearl దాన్ని ముత్యమనుకొందువు. you have *ed the right man నీవు నిదానించినవాడే సరి, these are his relations I * వీండ్లు అతని బంధువులుగా వుందురు.

Guess, gess, *n. s.* ఊహ, నిదానము, ఉజ్జాయింపు. a mere * వట్టిపూహ by * రమారమిగా, సుమారుగా.

Guessed, *adj.* ఊహించిన, నిదానించిన, తోచిన. It may be * they will consent వాండ్లు బహుశః వొప్పుదురు.

Guest, gest, *n. s.* అతిథి, అభ్యాగతుడు, విందుకు వచ్చినవాడు, భోజనానికి వచ్చినవాడు, యింట్లో వచ్చివుండేవాడు. he was my * for two months రెండు నెలలు నాతోకూడా భోజనము చేస్తూవుండినాడు. the soul is the body's * క్షేత్రజ్ఞుడు, దేహవర్తియైన ఆత్మ.

Guest-chamber, *n. s.* అతిథిశాల, విడిది.

To Guggle, *v. n.* See To Gurgle.

Gugglet, *n. s.* కూజా.

Gulacum, *n. s.* గోయకము, వొకమంద పేరు. The Tariff merely says గాయకం.

Guidance, gīd'ance, *n. s.* ఉపదేశము, నడిపించడము. these orders are sent for your information and * నీవు తెలిసి నడుచుకోవడమునకై యీ వుత్తరవులు పంపబడ్డవి.

To Guide, gīde, *or* gyīde, *v. a.* దారిచూపుట, ఉపదేశించుట, నడిపించుట. the master *s his pupils ఉపాధ్యాయులు తన శిష్యులకు వుపదేశిస్తాడు, శిక్ష చెప్పుతాడు. the light *d me to his house as వెలుతురు గురిపెట్టుకొని వాడి యింటికి పోయినాను. smell *s dogs వాసన కుక్కలకు దారి చూపిస్తున్నది, అనగా కుక్కలు వాసన బట్టుకొని పోతవి. these words *d me to his meaning యీ మాటలచేత వాడి అభిప్రాయము నాకు తెలిసినది.

Guide, gīde, *or* gyīde, *n. s.* దారి చూపేవాడు, మార్గదర్శి. a spiritual * గురువు. a * to English grammar లఘువ్యాకరణము.

Guide post, *n. s.* దోవచూపే స్తంభము.

Guild, gild, *n. s.* (village council) గ్రామకార్యము విచారించే సభవారు.

Guild-hall, *n. s.* గ్రామస్థులు కూడే రచ్చకూటము, కచ్చేరిచావడి.

Guilder, *n. s.* వొక నాణ్యము. about $\frac{1}{10}$ sterling £ 0-1-10.

Guile, gīle *or* gyīle, *n. s.* మోసము, వంచన, కృత్రిమము, కపటము.

Guileful, gīle'fūl, *adj.* కపటముగల, కపటమైన, మోసమైన, వంచనగల, కృత్రిమముగల.

Guilefully, gīle'fūl-ly, *adv.* కపటముగా, కృత్రిమముగా, వంచనగా, మోసముగా, తంత్రముగా.

Guileless, gīle'less, *adj.* నిష్కపటమైన, మోసములేని, సాధువైన, సాత్వికుడైన, మేదకుడైన,

Guilelessly, *adv.* నిష్కపటముగా, సాధువుగా.

Guilelessness, *n. s.* నిష్కాపట్యము, సాధుత్వము.

Guilesome, *adj.* కపటమైన, వంచనైన, మోసమైన.

Guillotine, gil-lō-tēne', *n. s.* నందపెట్టబడ్డ శిరస్సుది గొంతు రెండు తునియలయ్యేటట్టు పైనుంచి జారవిడిచే వొకవిధమైన గండ్రగొడ్డలి.

Guilt, gilt, *n. s.* పాపము, నేరము, తప్పు, దోషము, అపరాధము. the * of his death does not lie

with this doctor వాడు వచ్చిన దోషము యీ వైద్యునిమీద లేదు.

Guiltily, gilt'i-ly, *adv.* నేరముగా, నేరస్థుడై.

Guiltiness, gilt'i-ness, *n. s.* పాపము, దోషము, నేరము, తప్పు, అపరాధము.

Guiltless, gilt'less, *adj.* నిరపరాధియైన, నిర్దోషమైన.

Guiltlessness, *n. s.* నిరపరాధిత్వము, నిర్దోషత్వము.

Guilty, gilt'y, *adj.* దోషముగల, నేరముగల, నేరస్థుడైన, అపరాధియైన. a * creature పాపజంతువు. he pleaded * నేరమును వొప్పుకొన్నాడు. he pleaded not * యెరుగనన్నాడు, తనమీద తప్పులేదన్నాడు. he was found * వాడిమీదనే నేరము రుజువైనది. the jury said *, the jury said not * నేరస్థుడు, నేరస్థుడుకాడు, అని జూరీలు చెప్పినారు. he was * of murder వాడు హత్యదోషగ్రస్తుడై వుండెను. he was * of an indiscretion పిచ్చిపని చేసినాడు. here the author is * of an oversight యిక్కడ కవికి పరాకుగావున్న దోషము ప్రాప్తమౌతున్నది

Guinea, gin'é, *n. s.* యిది వొక దేశము.

Guinea, gin'é, *n. s.* సీమలో చెల్లే వొక బంగారు నాణ్యము, దీనికిమారు 21 shillings సుమారు పదకొండు, పన్నెండు రూపాయలకు మారుతున్నది.

Guinea-dropper, gin'é-drop-pĕr, *n. s.* వొకవిధమైన వచ్చెపుదొంగ, కేపుమారి.

Guinea-fowl, *n. s.* సీమకోడి భేదము.

Guinea-gold, *n. s.* మేలిమిబంగారు.

Guinea-pig, *n. s.* ఒక జంతువిశేషము. దీన్ని సీమపంది కొక్కు యనిన్ని బరిచెపంది యనిన్ని అంటారు.

Guinea-worm, *n. s.* నారిపుండు.

Guise, gīse *or* gyīse, *n. s.* వైఖరి. వేషము, రీతి. విధము. తీరు. a tiger in the * of a cow గోముఖవ్యాఘ్రము. satire in the * of praise నిందాస్తుతి.

Guitar, gi-târ', *n. s.* తంబుర, వీణె, శితార.

Gules, gūlz, *n. s.* యెర్రని వర్ణమునకు యిది వొక పేరు.

Gulf, gulf, *n. s.* సాముద్రకశాఖాకారమైన సముద్రము, అగాధము.

To Gull, gull, *v. a.* మోసముచేసుట, వంచించుట, యేమార్చుట.

Gull, gull, *n. s.* వొక సముద్రపు పక్షి విశేషము. or fool మోసపోయినవాడు, యేమారినవాడు.

Gullery, *n. s.* పితలాటకము. మోసము, వంచన.

Gullet, gul'let, *n. s.* కుతిక, గొంతుకోవి, కంఠనాళము.

Gulley-hole, gul'lé-hōle, *n. s.* జలదారి.

Gullibility, *n. s.* అవివేకము, బేలతనము.

Gully, *n. s.* (rivulet) జలదార, వాగు, వాక, కాలువ. or lane సందు. between two hills రెండు కొండల సందున వుండేజరి.

To Gulp, gulp, *v. a.* గుటుక్కునగాగుకాడు, గుటుక్కున మింగుట.

Gulp, gulp, *n. s.* వొకగుక్క, గుక్కెడు.

Gulph, *n. s.* See Gulf.

Gum, gum, *n. s.* of trees బంక. elastic * రబ్బరు. of the teeth యిగురు చిగురు. of the eyes కంటిపుసి.

Gum-arabic, *n. s.* తుమ్మబంక. The baubul tree that produces it is తుమ్మచెట్టు.

Gumboil, *n. s.* యిగురువాపు.

Gummastic, *n. s.* లప్పములో చేర్చే వొక బంక.

Gummed, *adj.* బంకగల, బంకపరిమిన.

Gummy, gum'my, *adj* బంకగావుండే, బంకలుపోసే.

Gumption, *n. s.* understanding, skill, cleverness (Todd in Johnson) ప్రజ్ఞ, తెలివి, శక్తి, యిది అనరాని పిచ్చికూత.

Gun, gun, *n. s* the general name of fire arms తుపాకిమందు గట్టించి కాల్చేసాధనము. fowling piece or musket తుపాకి. great * పిరంగి. An Airgun గాలితుపాకి. a pop * విసిరికొట్టితే పటీలుమని ధ్వనించేటట్టు పిల్లకాయలు ఆట్లాటకు వొకవిధముగా మడిచిన కాగితము. it is only a pop * affair యిది వట్టి బూటకము, యిది వట్టిమాయ. as sure as a * నిస్సందేహముగా, యిది వొక పిచ్చిమాట at * fire గుండు వేసేటప్పటికి. before * fire గుండు వేయక మునుపు.

Gunbarrel, *n. s.* తుపాకిగొట్టము.

Gunboat, *n. s.* యుద్ధములో పిరంగులు యెక్కించి కాల్చే పడవలు.

Gunmetal, *n. s.* తురాయి రాగితగరము కలిసిన లోహము.

Gunnel, gun'nel, *n. s.* See Gunwale.

Gunner, gun'nĕr, *n. s.* పిరంగులు కాల్చేవాడు. or sportsman షికారి, వేటగాడు.

Gunnery, gun'nĕr-y, *n. s.* పిరంగులను కాల్చే

శాస్త్రము.

Gunny, *n. s.* or Indian word for sack cloth గోనె, గోనెపట్ట. Gunnies or sacks గోనెలు, గోనె సంచులు.

Gunpowder, gun'pow-dĕr *n. s.* తుపాకిమందు.

Gunroom, *n. s.* వాడలో వుండే వొకపెద్ద గిడ్డంగి.

Gunshot, gun'shot, *n. s.* తుపాకిదెబ్బ. పిరంగిదెబ్బ. గుండుపారే దూరము. they were out of * గుండు పారే దూరానికంటె అవతల వుండినారు.

Gunsmith, gun'smith, *n. s.* తుపాకులు చేసేవాడు.

Gunstock, gun'stock, *n. s.* తుపాకికట్టె.

Gunwale, *n. s.* వాడ యొక్క పైయంచు. పడవ యొక్క పై యంచు. he was sitting on the * వాడ అంచున కూర్చుండినాడు.

Gurge, gur'ge, *n. s.* అగాధ జలాశయము. శామర కర్ణికాకారమైన సముద్రము. యిది కావ్యశబ్దము.

To Gurgle, gur'gle, *v. n.* పారేనీళ్లు జలజలమని ధ్వనించుట. gurgling stream జలజలమని పారే నీళ్లు.

Gurnet, gur'net, *n. s.* వొకచేప పేరు.

To Gush, gush, *v. n.* జరీలుమని బయలుదేలుట. the blood *ed out ఆ నెత్తురు జరీలుమని బయలుదేరి నది. the milk *ed చంట్లోనుంచి పాలుజరీలు మని బయలుదేరినది.

Gush, gush, *n. s.* జరీలుమని బయలు దేరడము. he stopped the * of blood నెత్తురు బయలుదేరడ మును నిలిపినాడు.

Gusset, gus'set, *n. s.* an angular piece of cloth sewn at the upper end of the sleeve of a shirt or shift అతుకు, ఆస్తిరి, పొమ్నగుడ్డ, నేవ.

Gust, gust, *n. s.* గాలిదెబ్బ. the * of wind knocked him down గాలిదెబ్బచేత పడిపోయినాడు. or taste రుచి. there is a * of garlick in this యిందులో వుల్లిపాయలకంపు కొట్టుతున్నది. there is a * of lewdness in this poem యీ కావ్య ములో యిక్కడ కొంచెము పోకిరిరసము వున్నది. a * of passion కోపోద్రేకము, మోహోద్రేకము.

Gusto, gus'to, *n. s.* రుచి, రసము he read it with great * దాన్ని మహా అభిరుచిగా చదివినాడు. See Gust.

Gusty, gust'y, *adj.* గాలికసరుగావుండే. yesterday was * నిన్న నిలిచినిలిచి పెద్దగాలి కొట్టుతూ వుండె నది.

Gut, gut, *n. s.* పేగు, అంత్రము. catgut or fiddle string పిడిలుయొక్కతంతినరము. for english with గాలపువుచ్చుకు కట్టెజముడు దారమువంటి నరము. greedy * తిండిపోతు. or passage through hills కనమునందు. or narrow sea రెండు దీవులనడిమి సన్న సముద్రము. the guts or paunch పొట్ట. కడుపు.

To Gut, *v. a.* పేగులను వెళ్ళదీసుట. or empty యింట్లో యేమిన్ని లేక తుడిచిపెట్టిపోవుట. or to plunder దోచుట. తుడిచిపెట్టుట. the police *ted the house పోలీసువాండ్లు ఆ యింటిని తుడిచి పెట్టిపోయి నారు.

Gutta serena, *n. s.* నేత్రరోగ విశేషము.

Gutter, gut'tĕr, *n. s.* నీళ్ళకాలువ. అనగా యింటి మీద కురిసే నీళ్ళు జారి కిందపడడమునకై పెంకులు దోనెవలె పెట్టివుండే కాలువ. or dirty water మురికి నీళ్ళు.

Guttertiles, *n. s.* పెంకులు. అనగా దోనె పెంకులు.

To Guttle, gut'tle, *v. n.* మెక్కుట, బొక్కుట, కావు రొనుట, ఆవురుమని తినుట.

Guttler, gut'tlĕr, *n. s.* తిండిపోతు.

Guttural, gut'tu-ral, *adj.* కంఠ్యమైన. a * letter కంఠ్యాక్షరము.

Guy, *n. s.* పొడుగుమంచి దించే మూటను వాటముగా యీడ్చుకోవడానకై కట్టివుండేతాడు. పోకిర్లగాడు. యీ శబ్దమును న్యాయముగా వ్రాయవలసినది. Guide.

To Guzzle, guz'zle, *v. a.* అధికముగా సారాయి తాగుట. ముక్కుమోయతాగుట.

Guzzler, guz'zlĕr, *n. s.* తాగుబోతు.

Gyal, *n. s.* a sort of wild ox గవయము. మనుబోతు.

Gymnasium, *n. s.* గరడీశాల. మల్లకట్టెల రంగ స్థలము. or school పాఠశాల.

Gymnastic, ġym-nas'tic, *adj.* సాముసంబంధమైన, సాముమ గురించిన.

Gymnasticks, *n. s.* సాము, గరడీ.

Gynecocracy, ġy-ne-coc'ra-cy, *n. s.* ఆడపెత్తనము.

Gypsey, *n. s.* యెరుకలవాడు, పోకిరికత్తె. a cunning * జాణ.

Gypsy, Gypsum, *n. s.* సున్నపురాతిభేదము. some gypsum is black. Alabaster is one species వొక మద్ద విశేషము. సున్నపురాళ్ళ విశేషము. తుఖ్ఖ నేల.

Gyration, gy-rā'shon, *n. s.* తిరుగడము, చక్రాకారం ముగా తిరగడము.

Gyves, jīvz, *n. s.* సంకెళ్ళు, కొండకొయ్య.

H. initial సంక్షాక్షరము. సాంకేతికాక్షరము. కొన్ని చోట్ల Honorable అని అర్థము. H. E. I. C. అనగా Honorable East India Company. H. M. అనగా His Majesty or Her Majesty.

Ha, hā, *interj.* హా, ఆహా, అయ్యో.

Habeas-corpus, hā'bē-as-cŏr'pus, *n. s.* అన్యాయముగా కావలిలో వుంచబడ్డవాణ్ని గాని పట్టుకొనబడ్డ వాణ్ని గాని జడ్జీల యెదట హాజరుచేయవలసినదని పుట్టే వారంటు.

Haberdasher, hab'ĕr-dash-ĕr, *n. s.* బోడికున్యాయీలు, ప్టాకింగులు, మొదలైన సామానుని అమ్మే కోమటివాడు.

Haberdashery, *n. s.* బోడికుళ్ళాయీలు ప్టాకింగులు మొదలైన చిల్లర అమ్మకపు సరుకులు. The Tariff says నానా మొదలైన దినుసులు.

Habergeon, *n. s.* కంఠకవచము, గొంతుకున్న రొమ్ము కున్ను వేసుకొనే జీరా.

Habiliment, ha-bil'i-ment, *n. s.* వేషము, ఉడుపు, బట్టలు, కోకలు.

Habit, hab'it, *n. s.* అభ్యాసము, అలవాటు, వాడిక. he is of a hot * of body వాడిది వుష్ణప్రకృతి, వాడిది వాతశరీరము. or dress వేషము, ఉడుపు.

Habitable, hab'it-able, *adj.* వాసయోగ్యమైన, వాసముచేయతగిన. the * globe భూగోళము మీద మనుష్యులు వాసముచేసే స్థలము.

Habitant, hab'it-ant, *n. s* నివాసి. వాసముచేసే వాడు

Habitation, hab'i-tā'shon, *n. s.* వసతి, వాసస్థానము, నివాసము, యిల్లు, వునికిపట్టు.

Habitual, ha-bit'ū-al, *adj.* అలవాటైన, వాడికైన, నిత్యమైన. through * intoxication తాగేవాడిక చేత.

Habitually, ha-bit'ū-al-ly, *adv.* అలవాటుగా, వాడికగా, నిత్యముగా. they * go naked వాండ్లు సహజముగా దిసమొలతో పోతారు.

To Habituate, ha-bit'ū-āte, *v. a.* అభ్యాసపరచుట, అలవాటుపరచుట, వాడికపరచుట, మరుపుట. you must * yourself to writing నిత్యం వ్రాయడానికి వాడిక చేయవలసినది

Habituated, *adj.* అభ్యాసపడ్డ, అలవాటుపడ్డ, వాడిక పడ్డ, మరిగిన.

Habitude, hab'i-tūde, *n. s.* అభ్యాసము, అలవాటు వాడిక.

To Hack, hack, *v. a.* ఛిన్నాభిన్నముగా నరుకుట, తుత్తుమురుగా నరుకుట. చిందరవందరగా కోసుట. how he *s English యింగ్లీషును యెట్లా అధ్వాన్నము చేస్తాడు, అనగా అధ్వాన్నముగా మాట్లాడు తాడు.

Hack, hack, *n. s.* కూలిగుర్రము, వాడిగెబండి. he keeps a pair of *s వాడు రెండు అద్దె గుర్రము లను పెట్టుకొన్నాడు.

Hack, hack, *adj.* కూలికి పెట్టుకొన్న, వాడిగెకు పెట్టు కొన్న. a * palankeen అద్దెపల్లకి. a * writer కూలికి కవిత్వము చెప్పేవాడు. a * translator కూలికి భాషాంతరముచేసేవాడు.

Hackbut, *n. s.* or musket తుపాకి, యిది హాస్య శబ్దము.

Hackbutter, *n s.* or musketteer తుపాకివాడు, సిపాయి, యిది హాస్యశబ్దము.

Hackery, *n. s.* Indian cart (a word of uncertain origin) గాడి.

Hackle, hac'kle, *n. s.* చక్కచేయనిపట్టు, బొచ్చు. a comb for dressing flax జనుము చిక్కు తీసే దువ్వెన, పట్టు చిక్కు తీసే దువ్వెన.

To Hackle, hac'kle, *v. a.* పేకుట, చిక్కుతీసుట, దువ్వుట, చక్కబెట్టుట. యిది పట్టుబొమ్మ పీటని గురించినమాట.

Hackney, hack'nē, *adj.* అద్దెకుపెట్టుకొన్న. వాడిగెకు పెట్టుకొన్న. a * coach వాడిగెబండి. * horses వాడిగె గుర్రములు. a * author కూలికి గ్రంథము చెప్పేవాడు.

Hackneyed, **Hacknied**, *adj.* అలవాటుపడ్డ, వాడిక పడ్డ, మరిగిన, తిరిగిరిగెగావుండే, వదిమందికి తెలిసి పలచనై పోయిన. he was quite * in this business యీ పని వాడికి అవలీల, మంచినీళ్ళ ప్రాయము. a * witness గడితేరిన సాక్షి. a * verse అందరికి తెలిసిన పద్యము, అగ్రప్రసిద్ధమైన పద్యము. a * incident అందరు చెప్పేయుక్తి, సాధారణమైన యుక్తి.

Had, the *preterite* and *part. pass.* of have. you * better go నీవుపోతే మేలు, నీవుపోతే వాసి. you *

better die than do this దీన్ని చేయడమునకంటె నీవు చావడము మేలు.

Haddock, had'dock, *n. s.* మత్స్యవిశేషము.

Hades, hā'dēs, *n. s.* Ha-deez (the unseen world, hell) పితృలోకము. he descended into * యమాధిలోకి దిగినాడు, అనగా చచ్చినాడు.

Hæmorrhage, *n. s.* నెత్తురువెల్లువ, రక్తప్రవాహము. there was a great * నెత్తురు వెల్లువలైనది.

Hæmorrhoids, *n. s.* మూలవ్యాధి.

Haft, hăft, *n. s.* పిడి. an ivory * దంతపుపిడి.

Hag, hag, *n. s.* కూన్కకత్తె, వికారమైన ముసలిముండ, ముప్పనాతి, కూర్పనఖ, శాటకి.

Hagard, Haggard, hag'gard, *adj.* lean, rugged, deformed అంటుకొనిపోయిన, అక్కులు, చెక్కులు యెండుకొనిపోయిన.

Haggis, hag'gis, *n. s.* నొకవిధమైన మాంస వ్యంజనము.

To Haggle, hag'gle, *v. n.* to be tedious in a bargain నచ్చు బేరమాడుట.

Haggling, *n. s.* నచ్చుబేరము.

Hagiographer, *n. s.* పురాణకర్త.

Hagiographic, *adj.* పురాణసంబంధమైన, పౌరాణిక.

Hagiography, *n. s.* పౌరాణికము.

Hagiology, *n. s.* పౌరాణికము.

Hah !, *interj.* హా, అహా, అయ్యో.

Haha, *interj.* హాహా.

Hail, hāl, *n. s.* వడగండ్లు, కరకలు.

To Hail, hāl, *v. n.* వడగండ్లపడుట, వడగండ్లు వాన కురుసుట.

To Hail, hāl, *v. a.* to call to కేకవేసి పిలుచుట, అరిచిపిలుచుట. he *ed the ship ఆవాడను కేకవేసి పిలిచినాడు. they *ed him gladly నీవు వచ్చి చేరినది చాలా సంతోషమైనదన్నారు. they *ed him king నీవు మాకు రాజైనావని కొనియాడినారు.

Hail, hāl, *interj.* సలాము, దండము, నమస్కారము, శుభము. he went there to bid them * పిలుచుక రావడానికి యెదురుకొనిపోయినాడు. Hail Hail ! జయముజయము, మేలు మేలు.

Hailstone, hāl'stōne, *n. s.* వడగల్లు, కరకము.

Hair, hār, *n. s.* వెంట్రుక, రోమము, వెంట్రుకలు. there were two *s in the food అన్నములో రెండు వెంట్రుకలు వుండినవి. her * was grey దాని వెంట్రుకలు నెరిసివుండినవి. a lock or tuft of * (left by the Hindus on the back of the head) జుట్టు. the division of the * on the forehead పాపట. dishevelled * విరియబోసుకొన్నతల, విరిసితల. matted * worn by monks సన్యాసులు పెంచుకొని వుండేజడ. a Hindu woman's * rolled in a tuft కొప్పు. a * lip or hare-lip చీలిన పెదవి. horse * గుర్రపుతోక వెంట్రుక. a * couch or horse * couch గుర్రపుతోక వెంట్రుకలతో చేయబడ్డగుద్దె వేసినకదిచి. a * trunk వెంట్రుకలు గల తోలుపెట్టె a * shirt గొంగళి చొక్కాయి, యిది దేహమునకు బాధగా వుండడమునకు సన్యాసులు తొడుక్కొంటారు. there is not a * of difference రవంతైనా భేదము లేదు the story suits you to a * ఆకథ నీకు సరిగ్గా తగినవున్నది his * stood on end మహాభయపడ్డాడు.

Hairbrain, Hairbrained, hār'brānd, *adj.* అస్థిరమైన చపలమైన, చంచిత్తముగల, పిచ్చి, వెర్రిసాహసముగల.

Hairbreadth, hār'bredth, *n.s.* వెంట్రుక వాసమంత, వెంట్రుక ప్రమాణము, కుసుతు, రవ్వంత. you had a * escape రవంత తప్పినది, వగడ తప్పినది.

Haircloth, hār'cloth, *n. s.* కంబళి, గొంగళి.

Hairdresser, *n. s.* వెంట్రుకలను దువ్విదిద్దె మంగలవాడు.

Hairdressing, *n. s.* వెంట్రుకలను దువ్వి దిద్దడవి.

Hairiness, hār'i-ness, *n. s.* నూగు. I observed a * on the leaf ఆ యాకుమీద నూగు వుండినది.

Hairless, hār'less, *adj.* వెంట్రుకలులేని, రోమవిహీనమైన, బోడి.

Hairpencil, *n. s.* తూలిక.

Hairpin, *n. s.* అధిక విశ్వాసముచేత ఆ ప్తబంధువుల వెంట్రుకలు తెచ్చి వాటిచేత నించబడి అతుకున తోకవలె పొడుగాటి కమ్మిగల గాజుగొట్టము.

Hairpowder, *n. s.* వెంట్రుకలమీద చల్లుకొనే తెల్లపిండి.

Hairy, har'y, *adj.* వెంట్రుకలుగల. the * caterpillar కంబళిపురుగు.

Hake, *n. s.* a kind of fish మత్స్యవిశేషము.

Halberd, hăl'berd, *n. s.* ఈటె, బరిచి.

Halberdier, *n. s.* ఈటె పట్టె బంటు.

Halcyon, hal'shon, *n. s.* పొంవ, యిది శాస్త్రములో వచ్చే పేరు. * days మంచికాలము, క్షేమకాలము, హాయిగా వుండే దినాలు. their own * territories

(Johnson) అతి సౌఖ్యమైన భూమి, హాయిగావుండే దేశము.

Hale, hāle, *adj*. దృఢగాత్రముగల. దృఢశరీరముగల.

To Hale, hāle *or* hâl, *v. a*. ఈడ్చుట. గుంజుట. they *d him to the police పోలీసుకు వాడ్ని యీడ్చుకపోయినారు. See To Haul.

Half, hâf, *n. s.* and *adj*. సగము, అర. both halves are spoiled రెండు సగములు చెడిపోయినవి. four and a * నాలుగున్నర. * fanam అడ్డగ. * pagoda మాడ, అరవరహా. * penny యింగ్లీషు పైసా. plu. * pence యింగ్లీషు పైసాలు. * rupee అర్ధరూపాయి. * a dozen ఆరు. * a dozen people have seen this దీన్ని నలుగురూ చూచి వున్నారు పదిమంది చూచి వున్నారు. * a day's work వొకపూటపని. a * hundred అనగా యాభై. యాభైమంది. * as much again సగానికి సగమధికము. యింకా సగమధికము. * blindness మందదృష్టి చత్వారము. * blood సవతిసంబంధము. she is my sister by the * blood నా సవతితల్లికూతురు. * brother సవతితల్లికొడుకు. this is longer by * యిది వొకటికి వొకటన్నరంత నిడివిగా వున్నది. he told the story by halves కొంత చెప్పి కొంత మానినాడు. * caste పరంగివాడు. Regarding this word See Asiatic Journal 1828 page 445. * faced సందిగ్ధమైన. డోలాయమానమైన, దిక్కుమాలిన. * faced friendship పైస్నేహము. * guinea అరగిన్ని. ముమారు ౫ రూపాయలకుమారే బంగారునాణ్యము. * length (a picture or statue) ప్రతిమ అనగా శిరస్సుమొదలు నడుముదాకా వుండే ప్రతిమ. I have * a mind to go here అక్కడికి నాకు పోదామా వద్దా యని వున్నది, నాకు అక్కడికి పోవడానకు అరమనముగా వున్నది. * moon అర్ధచంద్రుడు. his better * భార్య. her better * భర్త. he and his better * వాడువాడి పెండ్లాము. * pay వొకవిధమైన పింఛను. * pint కాలుబుడ్డి. * span లొడితెడు, జెత్తెడు. * sword చెయికత్తి. * way సగము దూరము.

Half, hâf, *adv*. అరకాసి, సగముమట్టుకు. this is often expressed by uniting an affirmative and negative verb · as stated in the Telugu Grammar. Thus, it is * done తీరితీరక వున్నది. he is * dead చచ్చీచావనివాడై వున్నాడు. * and * ruined సగానికి సగము చెడిపోయినది. it was * and * visible అది చూచాయగా అగుపడ్డది, లీలగా అగుపడ్డది. he * cocked the gun తుపాకి గుర్రమును వొకమెట్టు వెనక్కు యీడ్చినాడు. * boiled వుడికీ వుడకకవుండే, ననకాయిగావుండే. * broken తెగీ తెగని, తునిగీతునగని, పగిలీపగలని, విరిగీ విరగని. * built కట్టీకట్టని. * closed మూసీమూయని. the door was * closed తలుపు వారవాకిలిగా వుండినది. * dead కొనప్రాణముతోవుండే. జీవచ్ఛవమైన. * finished కొరగావుండే, తీరీతీరని. * grown యెదిగీయెదగని, పసి. * ripe దోర. * seas over (Johnson) మయకముగా, లాగిరిగా. he was * seas over వాడు కొంచెము తాగి వుండినాడు, మయకముగా వుండినాడు. * seen లీలగా అగుపడ్డ. he is * starved వాడికి ఆకలి చెవులు మూసుకొనిపోతున్నది. * witted చపలచిత్తుడైన, చలచిత్తుడైన.

Halibut, hăl'i-but, *n. s*. వొక పెద్దచేప.

Hall, hâll, *n. s*. కూటము. చావడి. పడసాల. పెద్ద యిల్లు, భవంతి. a royal * or castle నగరు. * of audience కొలువుకూటము. the town * రచ్చకూటము, రచ్చచావడి. a dining * భోజనశాల. the entrance * నడవ. a * of justice న్యాయస్థలము. ధర్మసభ. or rural mansion పట్నానికి బయిట సౌఖ్యముకొరకు కొరలువుండే పెద్దయిల్లు.

Hallelujah, hal-le-lû'ya, *n s*. భజదేవం, దేవుడ్ని స్తుతించండి. జయంజయం, మంగళంమంగళం. their *s వారు చేసిన స్తోత్రములు.

Halloo, hal-lû', *n. s*. ఒరే యని కేకవేయడము. I heard him give a * and I went there వాడు కేకవేసినది విని అక్కడికి పోయినాను.

Halloo, hal-lû', *interj*. ఓహో, హోహో. * ! * ! it is falling down హోహో అది పడుతున్నది.

To Halloo, hal-lû', *v.n*. కేకవేసి పిలుచుట. కూయుట, బొబ్బలిడుట. he *ed to me ఒరే యని నన్ను కేకవేసి పిలిచినాడు. he *ed to the dogs వుసుకో వుసుకో యని అరిచినాడు.

To Hallow, hal'lò, *v a*. consecrate సమర్పణ చేసుట. to make holy పరిశుద్ధము చేసుట. పవిత్రము చేసుట. పావనముచేసుట, పునీతముచేసుట. he *ed his talents to this task యీ పనికి వాడి శక్తిని అర్పితము చేసినాడు. he *ed the temple ఆ గుడికి పుణ్యాహవాచనము చేసినాడు. the priest *ed the idol ఆ విగ్రహమునకు సంప్రోక్షణ చేసినాడు.

or to reverence as holy ఆచరించుట. he does not * the sabbath వాడు ఆదివారమును ఆచరించడు. he *s no day వాడికి ఆదివారము లేదు అమావాస్య లేదు. Dr. says సంస్కారము చేసుట, ప్రతిష్ఠ చేసుట.

Hallowed, *adj.* పూజనీయ్యమైన, పూజ్యమైన, అతి పవిత్రమైన, పావనమైన, పునీతమైన, * flowers మంత్రపుష్పము. * rice offered to Hindu gods ప్రసాదము, నివేదితాన్నము. men must not eat in a * place మనుష్యులు దేవాశ్రిత స్థలములో భోజనము చేయకూడదు. the Sabbath was * by God ఈశ్వరునివల్ల సబ్బాతు దినమునకు పూజ్యత కలిగినది. a * place ఈశ్వరాశ్రితమైన స్థలము, పుణ్యక్షేత్రము. పూజ్యమైన స్థలము. a * ac. పుణ్యము. సత్కార్యము. ధర్మము. in his *t presence దేవుని సన్నిధిలో. land once * cannot be sold దేవుడికి సమర్పించిన నేలను విక్రయించకూడదు Kasi is to the Hindus a *spot హిందువులకు కాశీ వొక పుణ్యక్షేత్రము. * be thy name తమ పేరు పూజనీయ్యముగా వుండుగాక, మాననియ్యముగా వుండుగాక, (త్వన్నామ పూజ్యంభవతు A†.)

Hallucination, hal-lū-ći-nā'shon, *n. s.* wandering giddiness భ్రమ.

Halo, hā'lō, *n. s.* పరివేషము, పరిధి. సూర్యుడికిగాని చంద్రుడికిగాని చుట్టూరు వేసే మండలము.

Halser, hâ'sĕr, *n. s.* See Hawser.

To Halt, hâlt, *v. n.* to limp కుంటుట. to stop నిలుచుట. in a march దిగుట, మజిలీచేసుట. a *ing place మజిలీ. or to hesitate అనుమానించుట, శంకించుట.

To Halt, hâlt, *v. a.* నిలుపుట, దించుట. మజిలీ చేయించుట. ముకాము చేయించుట. he *ed his troops at the village దండును ఆ వూరిలో మజిలీచేయించినాడు.

Halt, hâlt, **Halting,** *n. s.* walking wirh lameness కుంటడము. or stage దిగే స్థలము మజిలీ.

Halt, hâlt, *adj.* కుంటి యైన ప్రాచీనశబము.

Halter, hâl'tĕr, *n. s.* పురి, తూకు దారము, మెడకు వేసే తాడు, పలుపు, మెడదారము.

To Halter, hâl'tĕr, *v. a.* దారముతో కట్టుట.

Haltingly, *adv.* కుంటుతూ.

To Halve, hâve, *v. a.* సెరిసగము చేయుట.

Ham, ham, *n. s.* తొడ. of a hog పందితొడ. he was sitting on his * కుందుకొని కూర్చుండినాడు, గొంతుకూర్చుండినాడు.

Hamadryad, *n. s.* వనదేవత.

Hamlet, ham'let, *n. s.* పల్లె, పల్లెటూరు.

Hammer, ham'mĕr, *n. s.* సుత్తె. a sledge * సమ్మెట. a stone custer's * గూటము. of a gun తుపాకి కి ముకిరాయికి యెదటతగిలి నిప్పుపడే యినుము. his property was brought to the * వాడిసొత్తు వేలానికి వచ్చినది.

To Hammer, ham'mĕr, *v. a.* సుత్తెతో కొట్టుట, సమ్మెటతో కొట్టుట he * ed out the silver వెండిని సాగ కొట్టినాడు he *ed out the marks ఆ గురుతులు పొయ్యేటట్టు తట్టివేసినాడు. I *ed out the words at last తుదకు ఆ మాటలను భేదించి చదివినాను. he *ed out an answer బహుమిణకరించి ప్రత్యుత్తరవు చెప్పినాడు. I could not * this into his head యెంత చెప్పినా వాడికి తెలియలేదు.

To Hammer, ham'mĕr, *v. n.* to be busy (*Shark.* in *Johnson*) పనిపడుట, ఆయాసపడుట. తొక్కులాడుట. or to hesitate తడమాడుట

Hammercloth, *n. s.* బండిలో తోలేవాడు కూర్చుండే పెట్టిమీదక ప్పే జాలరుగలగుడ్డ.

Hammock, ham'mock, *n. s.* వాడలో పనివాండ్లు పండుకొనే కిత్తానువుయ్యాల మంచము. they carried the sick man in a * ఆ రోగిని వుల్లంకిలో తీసుకొని పోయినారు తో లెకట్టి మోసుకొని పోయినారు, ఆ రోగిని బొంగుకు గుడ్డకట్టి దానిలో మోసుకొని పోయినారు.

Hamper, ham'pĕr, *n. s.* తొల్ల, పెద్దగంప, బుట్ట, ముంకెన.

To Hamper, ham'pĕr, *v. a.* బందాలు వేయుట. చిక్కులపెట్టుట, యిబ్బంది పరచుట, సంకటపెట్టుట, కలవరపెట్టుట. they *ed the horses and turned them out to graze గుర్రాలకు బందాలువేసి మేతకు విడిచిపెట్టినారు. he *ed the gift with many conditions ఆ భూమిని దానమిచ్చడములో దానము పట్టినవాడు దాన్ని అనుభవించడమును గురించి కొన్ని నిబంధనలు యేర్పరచినాడు. or to spoil a lock తాళను చెవిని తిప్పితిప్పి తాళమును చెరుపుట. he *ed the lock తాళముచెవిని తిప్పితిప్పి ఆ తాళమును చెరిపినాడు.

Hampered, *adj.* బందాలువేయబడ్డ, చిక్కులబడ్డ,

యిబ్బందిగావుంతే, కలవరపడే, తొందరపడే, సంకటపడే. he was * with a large family పెద్ద సంసారము వాడికాళ్ళను చుట్టుకొని వున్నది. వాడు సంసారబంధముతో తగులుకొని మిణకరిస్తున్నాడు. he was * with debts వాడు అప్పులతో మునిగి వున్నాడు. he is no longer * with them వాండ్ల తొందర వాడికి తీరిపోయినది.

To Hamstring, ham'string, *v. a.* గుదికాలినరమును తెగగొట్టుట.

Hamstrung, *adj.* గుదికాలినరము తెగగొట్టబడ్డ, గుదికాలినరము తెగిన.

Hanaper, han'a-pĕr, *n. s.* బొక్కసము, ఖజానా.

Hand, hand, *n. s.* చెయ్యి, హస్తము, కరము. I paid him the money with my own * వాడికి ఆ రూకలు నా చేతులార చెల్లిస్తిని. they bound his *s behind his back వాణ్ని పెడరెక్కలు విరిచి కట్టినారు. the letter was in my brother's * i. e. his writing ఆ జాబు మా అన్న అక్షరాలు. he put his * to the bond ఆ పత్రముతో చేవ్రాలు చేసినాడు. witness my * Rangaya రంగయ్య చేవ్రాలు. or palm అరిచెయ్యి, కరతలము. the hollow of the * పుడిసిలి. the hollow of the joined *s దోసిలి. the back of the * మీచెయ్యి. folded *s అంజలి. the * of a clock గడియారపు ముల్లు. plu. ముండ్లు. he clapped his *s చేతులు తట్టినాడు. to cut off the *s మణికట్లను తెగగొట్టుట, చేతులను తీసివేసుట. (*metaphorically*) In this I see the * of God యిందులో యీశ్వర ఘటన తెలుస్తున్నది. by the * of Providence దైవ యత్నముచేత, దైవవశముగా, దైవాధీనముగా. this is the * or finger of God యిది యీశ్వర తంత్రము, ఈశ్వరమాయ. (*Phrases*,) a new * కొత్తమనిషి, చెయితిరగనివాడు. ten *s పదిమంది. ten *s were employed in building it దాన్ని పది మంది కట్టుతూ వుండినారు. all *s were engaged in this business అందరు యీ పనిమీద వుండినారు. this picutre is painted by a celebrated * యీ పటమును వ్రాసినది మంచిగొప్ప చెయ్యి. అనగా ప్రసిద్ధుడు. I have this news from a sure * (*Addison*) నమ్మతగిన వాడిగుండా యీ సమాచారము విన్నాను. will you lend me a * ? సహాయముచేస్తావా. he tried his * at the work తనచేత అవుతున్నదో లేదో అని చేసిచూచినాడు. his * is now in వాడికి యిప్పుడు చెయి తిరిగి వున్నది. when his * was in వాడికి అందులో ప్రవేశము కలిగివుండినప్పుడు. when you have the pen in your * నీవు పేనా పట్టివున్నప్పుడు. the papers that are in my *s నా వద్ద వుండే కాగిదములు. I have the letter in my * ఆ జాబు యిదుగో. I have the money in my *s (plu) ఆ రూకలు నా స్వాధీనములో వున్నవి, నా వశములో వున్నవి. bear a * ! or make haste త్వరగా రానీ, ఆలస్యముచేయవద్దు * over * విరవిర. the estate passed from * to * and at last came to him ఆ యాస్తి వాడివాడిచేతిలోబడి తుదకు అతనికి చేరినది. the property changed *s ఆ సొత్తు వొకని చెయి విడిచి మరివొకనిచేతికి పోయినది. they came * in * చేతులుగూర్చుకొని వచ్చినారు. * in * with Telugu he read Tamil తెలుగు అరవము యేకకాలమందు చదివినాడు. they joined * in * in that business ఆ పనిలో వొకచెయిగా వుండినారు. they are * and glove with him వాండ్లున్ను అతడున్ను ఓకరొదక న్యాయముగా వున్నారు. he sought her * దాన్ని పెండ్లి చేసుకోవలెనని యత్నముచేసినాడు. she bestowed her * on him వాణ్ని పెండ్లాడినది. round * or text * బటువైన అక్షరములు, గుండక్షరములు. running * గొలుసు అక్షరములు. Italian * జిలుగు అక్షరములు. Roman * పెద్దక్షరములు. short * సంకేతలిపి. I had no * in that business నేను ఆ జోలికిపోలేదు. the estate came into his *s ఆ యాస్తి వాడివశమైనది. Hands off! (Johnson) చెయితీ, చెయివిడువు, విడిచిపెట్టు, అంటవద్దు. On the one * on the other * యీ పక్షమందు ఆ పక్షమందు. illness on one * and hard work on the other వొకతట్టు రోగము వొకతట్టు కష్టము. the poems are all nonsense but on the other * they teach us the grammar కావ్యములంతా వట్టిపిచ్చి అయితే అందుచేత మనకు వ్యాకరణము తెలుస్తున్నది. it is allowed on all *s that he is the heir అతడు వారసుదారుడైనట్టు వుభయులు వొప్పినారు. a * at cards కాకితాల ఆటలో వొకడి చేతికి వచ్చిన కాకితాలు. a * of four inches in measuring horses బెత్త. a horse that is sixteen *s high అయిదు అడుగులు బెత్తెడు పొడుగు గల గుర్రము. he did not come into the court with

clean *s తనయందు శుద్ధములేక వుండగా వొకరి మీద కోర్టులో ఫిర్యాదుచేసినాడు. they got the upper * of him వాణ్ని వంచించినారు. I have my*s full at present ప్రస్తుతము నాకు పని చాలా వున్నది, నా కిప్పుడు తీరదు. you must keep a strict * over them నీవు వాండ్లను కొంచెము బెదురులో వుంచవలసినది, to lay * on or seize పట్టుకొనుట, అటకాయించుట the Bishop laid *s on the priest బిషప్ వాడి తలమీద హస్తము ఆను వుంచి మంత్రము చెప్పి పాదిరినిగా చేసినాడు. they laid violent *s upon him వాడిమీద దౌర్జన్యమును జరిగించినారు. If I can lay my * on the book I will send it ఆ పుస్తకము చిక్కితే పంపిస్తాను. he put the last or finishing * to the work ఆ పనిని తీర్పుచేసినాడు. he put the last or finishing * to the statue జీవరేఖలు తీర్చినాడు. at * తటస్థమైన, దగ్గిరించిన, సన్నిహితమైన. winter was now at * యింతలో చలికాలము తటస్థించినది. I received it at his *s వాడిచేతి గుండా పుచ్చుకొన్నాను. I was before* with him నేను వాడికంటేముందు మించుకొన్నాను. he was behind * with the money వాడికి రూకలు జాగ్రత కాలేదు. he was behind * in preparing this దీన్ని సిద్ధపరచడములో తాత్సారముగా వుండినాడు. the minister took him by the * and brought him forward మంత్రి అతణ్ని అభిమానించి ముందుకు తెచ్చినాడు. I sent the money by the *of my brother నా తమ్మునిచేత రూకలు పంపించినాను, she brought the child up by * ఆ బిడ్డను పోతపాలుపోసి పెంచినది. they live from * to mouth నానాటికి తెచ్చుకొని గడుపుకొంటారు, నానాటికి తెచ్చుకొని పొట్టపోసుకొంటారు. with a * high * దంభముగా, జంభముగా, తమాషాగా. the case in * జరిగేవ్యాజ్యము. the work is still in * ఆపని యింకా తీరలేదు. he took the business in * అరంభించినాడు, మొదలు పెట్టినాడు. he left the case in my *s ఆ వ్యాజ్యాన్ని నాకు వొప్పగించినాడు he came sword in * ఖడ్గహస్తుడై వచ్చినాడు. payment in * రొక్కరూకలు. they are in his *s అతని స్వాధీనములో వున్నారు. the house in my *s నావశములో వుండే యిల్లు. I fell into his *s వాడి చేతిలో చిక్కినాను. he played into the enemies * శత్రువులకు అనుకూలముగా నటించినాడు. he took the law into his own *s అధికారి చేయవలసిన శిక్షను తానుగా చేసినాడు. he delivered it into their *s దాన్ని వాండ్లకు వొప్పగించినాడు. he got the house into his own *s ఆ యింటిని తన స్వాధీనముచేసుకొన్నాడు. off * తక్షణము, నిరాయాసముగా, లటుక్కున. he did the business off * ఆపనిని ధారాళముగా చేసినాడు. off *s! చెయితీ, కానీ, I will take the horse off your *s ఆ గుర్రము యొక్క తొందర నీకేల నేను పెట్టుకొంటాను. those goods are still on * ఆ సరుకులు యింకా విక్రయము కాలేదు. the estate is still on his *s ఆ సొత్తులు యింకా విక్రయముకాలేదు. he has two daughters on his *s వాడు యింకా యిద్దరు కూతుండ్లకు పెండ్లి చేయవలసివున్నది. my son died and left a widow and two children on my *s నా కొమారుడు. పెండ్లాన్నిన్ని యిద్దరు బిడ్డలనున్ను నాకాళ్లకట్టి చచ్చినాడు. the time hung heavy on his *s వాడికి ప్రొద్దుపోలేదు. the work I have on * యిప్పుడు నేను చూస్తూవుండేపని. there is much work on * చేయవలసిన పని చాలావున్నది. an underhand business కుట్ర, పితలాటకము. he did this in an underhand manner కృత్రిమముగా చేసినాడు. his letter came to * వాడిజాబు చేరినది. they fought * to * చెయిచెయికలిపి పోట్లాడినారు. he found it was done to his *s వాడుచూచేటప్పటికి సిద్ధము అయి వుండినది. why should you translate it? it is translated to your *s అది భాషాంతరమై సిద్ధముగా వుండగా భాషాంతరము చేయవలసిన శ్రమ నీకెందుకు. why should you fight with him? he is vanquished to your *s వోడిపోయినవాడిమీద యుద్ధ మెందుకు.

To Hand, hand, *n. a.* అందుకొనుట. చేతికెత్తి యిచ్చుట. * me that book ఆ పుస్తకాన్ని యిట్లా అందియియ్యి. he *ed her into the room దానికి చెయ్యి యిచ్చి యింట్లోకి తీసుకొని వచ్చినాడు. they *ed down the estate to him పరంపరగా వాండ్ల ఆస్తి వాడికి వచ్చినది the puranas have *ed down this story యీ కథ పురాణాల క్రమముగా వచ్చినది. he *ed the house over to me ఆ యింటిని నా పరముచేసినాడు. to * up ఫిర్యాదు చేసుట.

Hand-barrow, *n. s.* (a frame on which any thing is carried by the hands of two men, without wheeling on the ground) చెయిపలక, అనగా యీ తట్టు వొకడు ఆ తట్టు వొకడు పట్టుకొని నడమ సామానువేసి యెత్తుకపొయ్యే పలక.

Hand-bell, hand'bell, *n. s.* చేతపట్టుకొని ఆడించే కాడగల చిన్న ఘంట.

Hand-bill, *n. s.* ప్రకటన పత్రిక, చీటి.

Hand-book, *n. s.* కాలికీ. శాస్త్రసంక్షేపము.

Hand-breadth, hand'bredth, *n. s.* బెత్తెడు.

To Handcuff, *v. a.* చెయిసంకెళ్ళువేసుట.

Handcuffs, *n. s.* చేతిసంకెళ్లు, చెయిబొండ.

Handed, hand'ed, *adj.* delivered యిచ్చిన, అందుకొన్న. or having hands చేతులుగల. four * చతుర్బాహువు. a left * man పురచేతివాడు. a two * sword రెండుచేతులతో పట్టవలసిన పెద్దకత్తి. he came empty * వుత్తచేతులతో వచ్చినాడు. open * దాతయైన, ధారాళమైన చెయిగల. right * folks హస్తలాఘవముగలవాండ్లు, అనగా కేవుమారివాండ్లు.

Handful, hand'fŭl, **Handfuls**, **Handsful**, *n. s.* పిడికెడు, చేరెడు, ముష్టి. a * of rice వుడికెడు అన్నము. a * of grass పిడికెడుగడ్డి. a * of men కొంచెము జనము. they gave him money by *s వాడికి పిడికెళ్లాదిగా రూకలు యిచ్చినారు. a double * దోసెడు.

Hand-gallop, hand'gal-lop, *n. s.* తిన్నని నాలుగ్కాళ్ళ సవారి.

Hand-hammer, *n. s.* చెయిసుత్తె.

Handicraft, hand'i-crăft, *n. s.* చేతచేసేపని, శిల్పము. పంచాణముపని, అనగా కంసల, కరమల, కంచర, వడ్ల, కాశ, పనులు.

Handicraftsmen, *n. s.* పంచాణమువాండ్లు, అనగా కంసల, కరమల, కంచర, వడ్ల, కాశ, పనివాండ్లు, శిల్పి.

Handily, hand'i-ly, *adv.* నేర్పుగా, నైపుగా, చమత్కారముగా.

Handiness, *n. s.* నేర్పు నైపు, చమత్కారము.

Handiwork, hand'i-wurk, *n. s.* చేతితోచేసేపని, చేతిపని, కల్పన, సృష్టి.

Handkerchief, hang'ker-chif, *n. s.* రుమాలు, చవుకము.

Handle, han'dle, *n. s.* పిడి, చెయిపిడి, కాడ. this * gave him a * to speak against them వాండ్లను దూషించడమునకు వాడికి యిది వొక పట్టుచిక్కినది. యిది వొక యెడమైనది.

To Handle, han'dle, *v. a.* తాకుట, స్పర్శించుట, వాడుట, చేతపట్టివాడుట, వాడిమాపుట. at first they do not know how to * the pen వాండ్లకు ముందుగా పేనా యెట్లా పట్టేదో తెలియదు. she *s the child roughly ఆ బిడ్డను మోటుతనముగా యెత్తుతున్నది. * your horse gently నీ గుర్రమును వుపాయముగా పట్టుకరా. If you * the paper you will dirty it ఆ కాకితమును చేతపట్టుతూవస్తే మురికి అయిపోను. he *d the text very well ఆ మూలమునకు వ్యాఖ్యానము బాగాచేసినాడు. they *ed him roughly వాణ్ని నానాకడగండ్ల పెట్టినారు. what we have seen with our eyes, what we have heard with our ears and what our hands have *d మనము కండ్లారచూచి, చెవులారవిని, చేతులార తాకినవి.

Handled. *adj.* తాకిన, స్పర్శించిన, వాడసలిపిన, వాడిమాపిన. See To Handle.

Handling, *n. s.* చేతితో తాకి మాపడము, చేతితోవాడిగలపడము. a book injured by * వాడడముచేత మాసిపోయిన పుస్తకము.

Handmaid, hand'mād, *n. s.* పనికత్తె, బోనకత్తె.

Handmill, hand'mill', *n. s.* చిన్న తిరగలి.

Handsaw, *n. s.* చేతిరంపము.

Handsel, han'sel, *n. s.* మొదటి అనుభవము- బోణి. or earnest money సంచకరువు. he brought the horse but it died before he had * it ఆ గుర్రాన్ని కొన్నాడు అయితే వాడు దాని మీద వొకమాటు యెక్కక మునుపే చచ్చినది.

To Handsel, han'sel, *v. a.* మొదటి అనుభవమును చేసుట, బోణిచేసుట. సంచకరువు యిచ్చుట when I *led the cart I found it would not do నేను ఆ బండిని కొని మొదట యెక్కగానే అది పనికిరాదని తెలిసినది.

Handsome, han'sum, *adj.* అందమైన, చక్కని, లక్షణమైన, తగిన, ఘనమైన, దొడ్డ. a * reward మంచి బహుమానము. a * action దొడ్డపని. it was not * to refuse payment చెల్లించను అనడము పెద్దమనిషితనము కాదు. a * excuse తగిన సమాధానము. a * estate మంచి ఆస్తి, గొప్ప ఆస్తి.

Handsomely, han'sum-ly, *adv.* చక్కగా, బాగా.

విలక్షణముగా, తగ్గట్టుగా, గొప్పగా. he is * paid వాడికి మంచి జీతమిస్తారు.

Handsomeness, *n. s.* చక్కదనము, అందము. or propriety of conduct గొప్పనడక, తగినమర్యాద, పెద్దమనిషితనము.

Handspike, *n. s.* సన్న. he raised the stone with a * ఆ బండను సన్నవేసి లేవనెత్తినాడు.

Handwriting, hand-rīt'ing, *n. s.* వ్రాలు, వ్రాత దస్తూరి, అక్షరములు.

Handy, hand'y, *adj.* ఉలకనైన, సులకనైన, వాటముగావుండే. a small book is *, a large book is not చిన్న పుస్తకము యెత్తడానికి సులభముగా వుంటున్నది పెద్దది అట్లాకాదు.

Hand-cuffs, *n. s.* పోట్లాట, గుంజులాట. they came to * పోట్లాడినారు, గుద్దులాడినారు.

Handy-dandy, hand'y-dan'dy, *n. s.* పాలు, మాయ క్కాళీ మంత్రక్కాళీ అని గారడివిద్యగాండ్లు చెప్పే మాట.

Handy-work, *n. s.* చేతిపని. whose * is this? యిది యెవరిచేతిపని, అనగా యిదియెవరు చేతులార చేసిన పని.

To Hang, hang, *v. a.* వేలడీసుట, వేలాడదీసుట, the Jangams * an image about their necks జంగాలు మెడలో లింగాలను వేసుకొంటారు. he hung himself వురిపోసుకొనిచచ్చినాడు. he hung the handkerchief on a hook రుమాలు గుడ్డను చిలుకున వేసినాడు. to * by the neck or put to death వురిదీసుట, తూకువేసుట, to * the head తల వేలవేసుకొనుట. they hung the wall with handsome papers ఆ గోడకు శృంగారమైన కాకితాలను అంటించినారు. the powder was damp and the gun hung fire మందు తడిగా వుండినందున తుపాకి ఆలస్యముమీద వేటు తేచినది. he hung out his colours తనకొళ్లు వేసినాడు.

To Hang, hang, *v n.* వేలాడుట. the beggars * about his house బిచ్చగాండ్లు వాడి యింటిచుట్టూ తారాడుతూ వున్నారు. these bad habits hung about him all his life ఈ దుర్వ్యాదికలను వాడు చచ్చేదాకా విడువలేదు. to * back వెనకచిక్కుట, వెనకబడుట, సంకోచించుట. there was a lantern hung from the ceiling తారుసుకు లాంతరు తగిలించి వుండినది. his life still *s in doubt వాడు బ్రతికేది యింకా అనుమానముగానే వున్నది. the clouds * over the hill మేఘములు ఆ కొండమీద మేస్తవి. వాలినవి. at that time a great misfortune hung over me అప్పట్లో నాకు గొప్ప ఆపద సంభవించేటట్టు వుండినది. the story * together well ఆకథ పొందికగా వున్నది. a story which does not * together well అసంగతముగా వుండే కథ. the witnesses hung together well అసాక్షులు పలికే సందులో గొకటికొకటి అసందర్భము లేదు, అసాక్షు లందరు ఏకవాక్యముగా పలికినారు. the child was *ing upon her అబిడ్డ దాన్ని కరుచుకొని వుండినది. the time hung heavy on his hands పనిలేనందున వాడికి ప్రొద్దుపోలేదు. she hung upon his neck వాడిమెడను కట్టుకొన్నది. there by *s a tale అందున గురించి గొప్పకథ కద్దు.

Hanger, hang'ĕr, *n. s.* a sword ఖడ్గము, కరవాలము. or copse తోపు. a * on ఆశ్రితుడు, పోష్యవర్గుడు. bell * యిండ్లలో ఘంటలు వేలాడకట్టే కంచరవాడు.

Hanging, *n. s.* or execution ఉరితీయ్యడము, తూకుతియ్యడము. a * matter (Johnson) తలపోయ్యే పని.

Hangings, hang'ings, *n. s.* a curtain తెర, పరదా. he stood concealed behind the * తెరచాటున దాగివుండినాడు. or fringe జాలరు.

Hangman, hang'man, *n. s.* ఉరిదీసేవాడు, తూకు ఓసేవాడు.

Hank, hangk, *n. s.* నూలుకండె.

To Hanker, hangk'ĕr, *v. n* ఆకాంక్షపడుట, ఆతురపడుట, కాంక్షపడుట. the pick pockets were *ing about the Pagoda గుడివద్ద కేపుమార్లు తారాడుతూ వుండినారు.

Hankering, *n. s.* ఆకాంక్ష, ఆతురము, కాంక్ష.

Ha'n't, hânt, అనగా Have not.

Hap, hap, *n. s.* అదృష్టము, భాగ్యము, యోగము. it was his * to be the son of a rich man వాడి అదృష్టమువల్ల మహారాజు కడుపులో పుట్టినాడు. hard * దురదృష్టము.

To Hap, hap, *v. n.* సంభవించుట. I *ped upon that book or I lighted upon that book ఆపుస్తకము నాకు తగిలినది, యిది ప్రాచీన ప్రయోగము.

Hap-hazard, hap-haz'ard, *n. s.* accident ఆకస్మికము, అదృష్టవశము, దైవగతి, దైవాధీనము. by * he found out her name ఆకస్మాత్తుగా దాని

పేరు తెలిసినది.

Hapless, hap'less, *adj.* దురదృష్టమైన, దౌర్భాగ్యమైన.

Haply, hap'ly, *adv.* perhaps పొకవేళ. * this is his horse పొకవేళ యిది వాడిగుఱ్ఱమేనేమో.

To Happen, hap'pn, *v. n.* సంభవించుట, ఘటించుట, కలుగుట. I *ed to go to his house అకస్మాత్తుగా వాడి యింటికి పోతిని. what *ed next? ఆ పిమ్మట యేమిజరిగినది, తరువాత యేమైనది. * what may యేమి సంభవించివానరే, యెట్లాగైనానరే. whatever *ed to be wanted యేది కావలసివచ్చినా.

Happiest, *adj.* సుఖమైన, ఘనమైన, భాగ్యవంతుడైన.

Happily, hap'pi-ly, *adv.* సంతోషముగా, ఆనందముగా, సుఖముగా, మంచి అదృష్టముచేత. * for him they came అతని అదృష్టము వాండ్లు వచ్చిచేరినారు, దైవాధీనము వారు వచ్చినారు.

Happiness, hap'pi-ness, *n. s.* సుఖము, సౌఖ్యము, క్షేమము, మంగళము, సంతోషము, ఆనందము. eternal * కైవల్యము, మోక్షము. observe the * of this expression యీ మాటలోవుండే సరసతను చూడు.

Happy, hap'py, *adj.* సుఖముగావుండే, నెమ్మదిగావుండే, ఆనందముగావుండే, కళ్యాణమైన, మంగళమైన. * intelligence శుభసమాచారము, మంచి సమాచారము. a * state మంచిదశ, సుఖస్థితి. you are a * man నీవు అదృష్టవంతుడవు. he was very *at hearing this దీన్నివిని చాలా సంతోషించినాడు a * death అనాయాసమరణము. he has a very * disposition వాడు మంచి గుణవంతుడు. they sat down and were * వాండ్లు వుల్లాసముగా కూర్చుండినారు. I was long * there అక్కడ బహుదినాలు సుఖముగా వుంటిని. this is a very * expression యిది దివ్యమైనమాట, observe the poet's * thought ఆకవియొక్క దివ్యమైన యుక్తిచూడు. the * pair వధూవరులు, పెండ్లికొడుకు పెండ్లికూతురు. the * youth పెండ్లికొడుకు. I am * to add that మరిన్ని ముఖ్యమేమంటే. I am * to inform you that he is arrived అతడు వచ్చిచేరినాడు. it is * for you that they are gone నీమంచి అదృష్టమువల్ల వాండ్లు లేరు.

Haram, *n. s.* అంతఃపురము, రాణివాసస్త్రీలు వుండే యిల్లు.

Harangue, ha-rang', *n. s.* ఉపన్యాసము, ప్రసంగము.

To Harangue, ha-rang', *v. n.* ప్రసంగించుట, ఉపన్యసించి చెప్పుట.

To Harass, har'ass, *v. a.* ఉపద్రవపెట్టుట, కడగండ్లు పెట్టుట, తొందరపెట్టుట, బాధించుట, వేధించుట. the muskitoes * the horse ఆ గుఱ్ఱాన్ని యీ గెలు పీక్కొనితింటవి, వేధిస్తవి.

Harassed, *adj.* ఉపద్రవముచేయబడ్డ, కడగండ్లుపడ్డ, బాధింపబడ్డ, వేధించబడ్డ. * with poverty దరిద్రముచేత నలిగిన, గోట్టుపడ్డ.

Harassing, *adj.* ఆయాసకరమైన, ఉపద్రవకరమైన, బాధించే.

Harassment, *n. s.* ఉపద్రవము, కడగండ్లు, బాధ, యిబ్బంది.

Harbinger, hâr'bin-jěr, *n. s.* forerunner ముందుగాపోయి తెలియచేసేవాడు, దూత, పురోసూచకము. this head-ache is the * of fever యీ తలనొప్పి జ్వరానికి పురోసూచకముగా వున్నది.

Harbour, hâr'bur, *n. s.* a lodging, a place of entertainment ఆశ్రయము, నివాసము, వునికిపట్టు, స్థానము. this bed is * for bugs యీ పడక నల్లులకు పుట్టినిల్లుగా వున్నది. a port or haven for shipping వాడలు భద్రముగా వుండడానకు యుక్తమైన రేవు. Madras has no * for ships చెన్నపట్టణములో వాడలు గాలి వుపద్రవములేక వుండడానికు యుక్తమైన స్థలము లేదు.

To Harbour, hâr'bur, *v. a.* దాచుట, ఎడమిచ్చుట, చేరనిచ్చుట. he *ed them వాండ్లు దాగడానకు తాను చోటిచ్చినాడు. these tables * musquitoes యీ బల్లలు దోమలు చేరడానకు అనువుగా వుంటవి. you should not * these suspicions యీ అనుమానములను మనసులో పెట్టుకొని వుండరాదు. he *s ill will against me మనస్సులో నామీద పగను పెట్టుకొని వున్నాడు.

To Harbour, hâr'bur, *v. n.* దాగుట, చేరివుండుట. they *ed with him అతనివద్ద దాగి వుండినారు.

Harbourage, hâr'bur-àje, *n. s.* దాగేస్థలము, ఉనికిపట్టు.

Harbourer, *n. s.* దాగడానికి యెడమిచ్చేవాడు.

Hard, hârd, *adj.* కఠినమైన, గట్టి, దృఢమైన, అసాధ్యమైన, దుర్ఘటమైన, దుస్తరమైన, కష్టమైన, గడుసైన, ప్రయాసమైన. * breathing నిట్టూర్పు. this is a * case యిది వట్టి అన్యాయము. *

doctrine కష్టమైనసూత్రము * fair కుష్ఠాన్నము, దిక్కుమాలినకూడు, వట్టికూడు. by his * fate వాడి దౌర్భాగ్యముచేతను. this is a * judgement యిది అన్యాయమైనతీర్పు. he leads a * life వాడు తలకొట్టమారిగా తిరుగుతాడు. he is a * master కఠినుడు, క్రూరుడు. * money రొక్కము, నగదు. this horse has a * mouth యీ గుర్రము మోటునోరు గలది, అనగా కళ్లెమునకు అణగనిది. * rain జడివాన. * rock చట్రాయి. * soil చట్టు. a * style కఠినపాకము. * times దుర్భిక్షకాలము. the times were * అప్పుడు కరువుగా వుండినది. * water చవిటినీళ్ళు, సున్నపునీళ్ళు. * wind చెడ్డగాలి. * words i. e. reviling words తిట్లు. నిష్ఠురమైన మాటలు. * words i. e. difficult words కఠినమైన పదములు he is * of hearing వానికి చెవుడు * to kill మొండి ప్రాణముగల.

Hard, hârd, *adv.* మిక్కిలి, నిండా, కఠినముగా, కష్టముగా. he pressed me * for an answer జవాబు చెప్పమని నన్ను నిండా నిర్బంధించినాడు. he was * at work పనిమీద జీమూతముగా వుండినాడు. he breathed * నిట్టూర్పు విడిచినాడు. the child looked very * at me ఆ బిడ్డ నన్ను వూరక చూచినది. I looked * at it but could not see నేను నిదానించి చూచినాను గాని తెలియలేదు. it shall go * but I will provide for him వాణ్ని యెట్లాగైనా కాపాడుతాను. it went * with him వాడికి మహత్తైన ఆపద వచ్చినది. he drinks * మహాతాగుతాడు. you must run * నీవు వడిగా పరుగెత్తవలసినది. he studies * వాడు జీమూతముగా చదువుతాడు. * by the town పట్టణముతో చేరినట్టుగా, దగ్గిర, సమీపమందు. they were * upon him వాణ్ని తొందర చేసినారు. a * bound horse బద్ధిబంధించుకొని వుండే గుర్రము.

To Harden, hârdn. *v. a.* గట్టిపరచుట, దృఢపరచుట, మొండిపారేటట్టు చేసుట.

To Harden, hârdn, *v. n.* గట్టిపడుట, దృఢపడుట, మొండిపారుట.

Hardened, *adj.* గట్టిపడ్డ, రాయిగాకట్టుకొన్న, కొరడుపారిన, మొండియైన, మూర్ఖమైన, క్రూరమైన.

Hardfavoured, hârd-fā'vurd, *adj.* మొద్దుముఖముగల, వికారమైన ముఖముగల.

Hardheaded, *adj.* clever, sagacious కుశాగ్రబుద్ధిగల, సూక్ష్మబుద్ధిగల. a * fellow తీక్ష్ణబుద్ధిగలవాడు, ప్రజ్ఞావంతుడు.

Hardhearted, hârd-hârt'ed, *adj.* క్రూరహృదయముగల, కఠినచిత్తముగల. * woman రాతిమనసుగలది.

Hardheartedness, *n. s.* క్రౌర్యము, నిర్దయ, రాతిమనసు.

Hardihood, *n. s.* కాయపుష్టి, దార్ఢ్యము, ధైర్యము, బలము.

Hardily, *adv.* కష్టనిష్ఠురములకు వోర్చేటట్టుగా. he brought up the child * మొదటినుంచి ఆ బిడ్డను కష్టనిష్ఠురములకు వోర్చేటట్టుగా వాడిని పెంచుకొచ్చినాడు.

Hardiness, *n. s.* కాయపుష్టి, దార్ఢ్యము, బలము. from the * of the child కాయపుష్టిగలబిడ్డ గనక. or daring, boldness, impudence ధైర్యము, తెంపు, సాహసము.

Hardly, hârd'ly. *adv.* కఠినముగా, కష్టముగా. they dealt * with him వాడి యెడల క్రౌర్యమునుచేసినారు. you should not judge so * of him నీవు అంతపట్టి విచారించరాదు. *(or scarcely; as,)* this is * sufficient యిది చాలీచాలక వున్నది. it was then * morning అప్పట్లో తెల్లవారీ తెల్లవారక వుండినది. they will * submit to this యిందుకు వాండ్లు లోబడడము కష్టము. I had * arrived when he died నేను వస్తిని వాడు చచ్చినాడు. this is * just యిది యేమిన్యాయము, యిది న్యాయమనరాదు. he * knows any English వాడికి యింగ్లీషు తెలుసుననరాదు. there is * any water in it అందులో నీళ్లు మట్టుగా వున్నది. I had * got the money when he seized it నాచేతికి వచ్చీ రాకమునుపే ఆ రూకలను పెరుక్కొన్నాడు. I can * see నాకు బాగా అగుపడలేదు. I can * describe it నేను దాన్ని యెట్లా వివరింతును. I can * say నేను చెప్పడము కష్టము. they are * friends గిట్టీగిట్టక వున్నారు. I am * well నాకు వొళ్లు కుదిరీకుదరక వున్నది. there was * a cupful గిన్నెడు నిండీనిండ మాలుగా వుండెను. it is * possible to do this యిది చేయడము బహుదుస్తరము.

Hardness, hârd'ness, *n. s.* కాఠిన్యము, గట్టి, దార్ఢ్యము. from the * of the wood గట్టికొయ్య గనక. * of hearing చెవుడు. * of heart కఠినత్వము. by the * of the times కష్టకాలముగనక. * of the belly కడుపులో వుండే బల్ల.

Hardship, hârd'ship, *n. s.* అనుభవించే సంకటము, కడగండ్లు, కష్టము, తిప్పలు, పడేఅగచాట్లు, పడే శ్రమ, పడేహింసలు. he thought this a * యిది వొక అన్యాయ మనుకొన్నాడు.

Hardware, hârd'wâre, *n. s.* (iron, brass, tin-lead &c. గట్టినరుకు, అనగా లోహపాత్రలు) తపెల చెంబుల సామాను, ఇనుపసామాను. The Tariff says ఇనుపసామాను. a * man తపెల చెంబులు అమ్మేవాడు, ఇనుప సామానుఅమ్మేవాడు.

Hardy, hârd'y, *adj.* గట్టి, దృఢమైన, సాహసము గల. a * disposition ధైర్యము, సాహసము. a * soldier కష్టానికి వోర్చేశక్తియున్న శూరుడు.

Hare, hâre, *n. s.* కుందేలు, చెవులపోతు చెవులపిల్లి.

Harebell, *n. s.* వొకపుష్పము.

Harebrained, hâre'brând, *adj.* See Hairbrained.

Harelipped, *adj.* ముగ్రిపెదవిగల.

Harem, Haram, *n. s.* అంతఃపురము. అంతఃపుర స్త్రీలు.

Haricot, *n. s.* గడ్డలు మాంసము కలిపి వండిన కూర.

To Hark, hârk, *v. a.* వినుట, ఆలకించుట.

Hark, hârk, *interj.* విను.

Harkee, *interj.* విను, వినవోయి, ఒరే, ఒసీ. Smollet 8. 175.

Harlequin, hâr'lé-kin, *n. s.* హాస్యగాడు.

Harlot, hâr'lot, *n. s.* లంజ.

Harlotry, hâr'lot-ry, *n. s.* లంజరికము.

Harm, hârm, *n. s.* హాని, చెరుపు, దోషము, బాధకము, అపాయము, మోసము. what * will it do to try? యత్నముచేసి చూస్తే అందువల్ల యేమి చెరుపు. there is no * in going there అక్కడికి పోతే నేమి, అక్కడికి పోతే యేమితప్పు.

To Harm, hârm, *v. a.* హానిచేయుట, చెరుపుచేయుట, ఉపద్రవముచేయుట, అపాయముచేయుట.

Harmful, hârm'fûl, *adj.* అపాయమైన, చెరుపైన, హానికరమైన.

Harmless, hârm'less, *adj.* అనవద్యమైన, నిరపరాధియైన, నిరుపద్రవమైన, నిరుపాధికమైన, సాధువైన. this renders the poison * యిందుచేత విషము విరుగుతున్నది. I will hold you * నీకు నేను వున్నాను. he bore me * through the business ఆ పనితో నాకు యేమిబ్రయముతేకుండా సార్లా చేసినాడు. if you will bear me * I will do this నీకు చింత లేదు నే మున్నానంటివా యిదిగో చేస్తాను.

Harmlessness, *n. s.* అనవద్యత, నిరపరాధిత్వము, నిరుపద్రవము, నిర్దోషత్వము, సాధుత్వము. this proves * of the food యిందువల్ల ఆ ఆహారము నిరుపద్రవమని తెలుస్తున్నది.

Harmonic, hăr-mon'ic, *adj.* శ్రావ్యమైన, మధురమైన. Harmonicks (the doctrine of sounds) సప్తస్వర విధి.

Harmonious, hăr-mōn'yus, *adj.* శ్రావ్యమైన, మధురమైన, పొందికగావుండే, సమతాళముగల. * speech మధురవచనము. or well ordered క్రమమైన, సరళమైన, సరసమైన, సుసంబద్ధమైన.

Harmoniously, hăr-mōn'yus-ly, *adv.* శ్రావ్యముగా, మధురముగా, సుస్వరముగా, పొందికగా, సరళముగా.

Harmoniousness, *n. s.* శ్రావ్యత, మాధుర్యము, పొందిక, సమతాళము, సరళత, సరసత.

To Harmonize, hâr'mó-nīze; *v. n.* సరిగూడుట, సరిపడుట, పొందికపడుట. this does not * with what he said before వాడు ముందర చెప్పినదానికిన్ని యిప్పుడు చెప్పేదానికిన్ని పొందికపడలేదు.

Harmonize, hâr'mó-nīze, *v. a.* పొందిక చేసుట, యిమిడిక చేసుట, క్రమపరచుట.

Harmony, hâr'mó-ny, *n. s.* (in music) శ్రావ్యత, మాధుర్యత, ఏకతాళము, సమతాళము. or agreement పొందిక, ఐకమత్యము, అన్యోన్యము. they live in great * వాండ్లు నిండా ఐకమత్యముగా వున్నారు. connubial * దాంపత్యమైత్రత. in * with his wishes అతని కోరికెకు అనుగుణముగా.

Harness, hâr'ness, *n. s.* బండిగుర్రము యొక్క ముస్తీపు or armour జీరా, కవచము.

To Harness, hâr'ness, *v. a.* బండికి గుర్రాన్ని వేసుట * the horse గుర్రాన్ని బండికి వెయ్యి. or to arm కవచము వేసుకొనుట, జీరావేసుకొనుట.

Harp, hârp, *n. s.* వొకపెద్దవీణె. a jew's * మోర్సింగు mora chengu.

To Harp, hârp, *v. n.* వీణెవాయించుట. he is always *ing upon this వాడికినిత్యము యిదేపాట.

Harper, hârp'ĕr, *n. s.* వీణెవాయించేవాడు, వైణికుడు.

Harpoon, hăr-pûn', *n. s.* వంట్రకోల, రువ్వుటీటె, అనగా తాడు కట్టి సముద్రములో చేపలమీద విసిరి వేసే యీటెకర్ర, యిది చేపమీద గుచ్చుకొన్న తరువాత ఆ తాడును యీడిస్తే దగ్గిరికి వస్తున్నది.

To Harpoon, hăr-pûn', *v. a.* సముద్రములో చేపను

వంట్రకోలతో వేసుట.

Harpooner, *n. s.* వంట్రకోలతో వేసేవాడు.

Harpsichord, hârp'si-côrd, *n. s.* స్వరమండలము, వొకవిధమైన పొడుగాటి యింగ్లీషు వీణెపెట్టె.

Harpy, hârp'y, *n. s.* కవికల్పితమైన గండభేరుండము వంటి వొకపక్షి, సర్వభక్షకుడు. the harpies of the law తలారి, కింకరుడు, దూత.

Harquebuss, *n. s.* పూర్వకాలపు వొకవిధమైనతుపాకి.

To Harrass, *v. a.* See To Harass.

Harrassed, *adj.* See Harassed

Harrassing, *adj.* See Harassing.

Harridan, har'ri-dan, *n. s.* ముసలిముండ, ముసలి తొత్తు.

Harrow, har'rō, *n. s.* గుంటక, నొల్ల, పాపటము.

To Harrow, har'rō, *v. a.* పాపటముతోలుట, అనగా దున్నిన పొలములో విత్తనాలు వేసిన తరువాత చదరముచేసుట. this horrible story *s the mind యీపాపిష్ఠి కథ మనస్సుకు మహావేదన చేస్తున్నది.

Harrowed, *adj.* పాపటముతోలబడ్డ, వేదనపడే, అఘోరించే, అగచాట్లుపడే.

Harrowing, *adj.* (horrid) అతివ్యాకులకరమైన, అఘోరమైన. a * thought మనోవ్యాధి, మనోవ్యథ.

To Harry, *v. a.* కొల్లబెట్టుట, చిందరవందర చేసుట, చిన్నాభిన్నముచేసుట, అల్లాడబెట్టుట.

Harsh, hârsh, *adj.* క్రూరమైన, నిష్ఠురమైన, మొండి * expressions క్రూరపుమాటలు. * to the ear కర్ణకఠోరమైన. * to the feel గరుకైన, గరుకుగా వుండే. * to the taste వొగరైన.

Harshly, hârsh'ly, *adv.* కఠినముగా, క్రూరముగా.

Harshness, hârsh'ness, *n.s.* వొగరు, కఠినత, క్రూరత, గరుకు.

Hart, hârt. *n. s.* మొగజింక.

Hartshorn, hârts'hôrn, *n. s.* అఘ్రాణించే వొక ద్రావకము.

Harum-scarum, *adv.* కలవరముగా, పిచ్చిగా, వెర్రిగా.

Harvest, hâr'vest, *n. s.* కోత, కోసినపంట, ఫలము, కోతకాలము, సస్యకర్తనకాలము. A†. * home కోతలైన తరువాత చేసేవిందు, కోతకాలము. * time కోతకాలము, ఫలకాలము. Metaphorically, the fields are ripe for the * పొలము కోతకు సిద్ధముగా వున్నది. a plentiful * of remarks బాలాదృష్టాంతములు. the thieves had a plentiful * మహాదోచుకొన్నారు.

Harvest-moon, *n. s.* కోతకాలములోవచ్చే పున్నమ.

Has, the third person singular of Have. ప్రథమ పురుష ఏకవచనము. See To Have.

To Hash, hash, *v. a.* మాంసమును కొందుట, నజ్జు నజ్జుగా నరుకుట.

Hash, hash, *n. s.* కొందినమాంసము, తరిగినకూర. or medley, వికారమైన పని.

Hasp, hâsp, *n. s.* గొళ్లెము, చిలుకు, చెయిపిడి.

To Hasp, hâsp, *v. a.* గొళ్లెమువేసుట, చిలుకును తగిలించుట.

Hassock, has'sock, *n s.* పూజకాలములో మోకాళ్ల కింద వేసుకొనే దిండు.

Hast, the second person singular of Have మధ్యమపురుష ఏకవచనము. thou * written వ్రాసినావు. thou * wealth నీకు భాగ్యము కలిగివున్నది. See To Have.

Haste, hâste, *n. s.* త్వర, శీఘ్రము, ఆత్రము. make * త్వరచెయ్యి. foolish * ruins business వెర్రి ఆతురముచేత పని చెడిపోతున్నది.

To Haste, hâste, **To Hasten,** hâsn, *v. n.* త్వరపడుట, శీఘ్రపడుట, ఆతురపడుట.

To Haste, hâste **To Hasten,** hâsn, *v. a.* త్వరపెట్టుట, శీఘ్రించుట.

Hastily, hâst'i-ly, *adv.* త్వరగా, అవసరముగా, ఆతురముగా, ముంగోపముగా.

Hastiness, hâst'i-ness, *n. s.* త్వర, శీఘ్రము, ఆతురము, ముంగోపము.

Hasty, hâst'y, *adj.* ఆతురమైన, ఆతురముగల. he is a very * man వాడు మహాముంగోపి.

Hasty-pudding, hâst-y-pŭd'ding, *n. s.* వొక విధమైన అంబలి.

Hat, hat, *n. s.* టోపి.

Hatband, hot'band, *n. s.* టోపిమీది నాడ.

To Hatch, hatch, *v. a.* గుడ్లను పొదుగుట, పిల్లలు చేసుట. the bird *ing it's eggs ఆ పక్షి గుడ్లను కాస్తున్నది. the fowl has *ed its eggs ఆకోడి గుడ్లను పిల్లలను చేసినది. or to contrive పన్నుట, కల్పించుట. he *ed a conspiracy బందుకట్టు చేసినాడు, కుట్రచేసినాడు. he *ed up a story వొక కథనుకట్టి విడిచినాడు.

To Hatch, hatch, *v.n.* గుడ్డు చిదిసి పిల్ల బయటపడుట. the eggs *ed and the young were born గుడ్లు చిదిసి పిల్లలు బయటవచ్చినవి, పుట్టినవి.

Hatch, hatch, *n. s.* చిద్దిపాశిబి. or a brood నొక పొదుగు పిల్లలు. a * of chickens నొకతేప చేసిన పిల్లలు.

Hatched, *adj.* పొదిగన, చిపిరి బయిటికి వచ్చిన, పన్నిన, కల్పించిన. when the plot was * ఆకుట్ర కుదిరిన తరువాత.

Hatches, *n. s.* వాడలో నొక అంతస్తులో నుంచి మరి నొక అంతస్తులోకి దిగేదారి మూత. they took off the * తలుపు తెరిచినారు. they put on the * తలుపు మూసినారు.

Hatchet, hatch'et, *n. s.* చిన్నగొడ్డలి. చెయిగొడ్డలి.

Hatchet-face, hatch'et-fāce, *n. s.* వికారమైన కోల ముఖము, కోతిముఖము.

Hatchment, hatch'ment, *n. s.* మృతప్రభు ప్రసిద్ధ పత్రిక, అనగా గొప్పవాడు చచ్చిన తరువాత నొక పటములో నడమ అతని ముద్రను వ్రాసి యింటి వాకిట గోడకు తగిలించే పటము.

Hatchway, *n. s.* వాడలో నొక అంతస్తులో నుంచి మరి నొక అంతస్తులోకి దిగేదోవ యిది గోపురములో ప్రతిఅంతస్తుకు వుండే దోవవంటిది. he went down the * వాడలో దిగిపోయినాడు.

To Hate, hāte, *v. a.* అసహించుకొనుట. ఈసడించు కొనుట, గిట్టకపోవుట. సరిపడకపోవుట. I * it అది నాకు గిట్టదు, అది నాకు సరిపడదు. he *s study వాడికి చదువుఅంటే విషముగా వున్నది. చీదరగా వున్నది. the cat *s the mouse పిల్లికి యెలుకకు గిట్టదు, విరోధము. they * wine వాండ్లకు సారాయిఅంటే విరోధము, కారాదు, కూడదు, సరిపడదు. he *s a quiet life నెమ్మదిగా వుండడము వాడికి గిట్టదు.

Hate, hāte, *n. s.* అసహ్యము చీదర, హేయము, విరోధము, వైరము, యిది కావ్యశబ్దము.

Hated, *adj.* అసహ్యమైన, హేయమైన, విరోధమైన.

Hateful, hāte'fūl, *adj.* అసహ్యకరమైన, హేయమైన, తుచ్ఛమైన, పాపిష్ఠి, దుష్ట.

Hatefully, *adv.* హేయముగా, మిక్కిలి, మహా. he is * proud వాడికి చెడుగర్వము.

Hatefulness, *n. s.* హేయత, చెడుతనము. from the * of their customs వాండ్లనడత యొక్క హేయత వల్ల.

Hater, *n. s.* అసహ్యపడేవాడు, గిట్టనివాడు, విరోధి. a woman * ఆడదంటే గిట్టనివాడు.

Hatred, hā'tred, *n. s.* పగ, ద్వేషము, విరోధము, వైరము, గిట్టమి. * of wordly objects విరక్తి, వైరాగ్యము.

Hatter, hat'tēr, *n. s.* టోపీలు చేసేవాడు.

Haught, *adj.* గర్వముగల, అహంకారముగల.

Haughtily, hâ'ti-ly, *adv.* గర్వముగా, అహంకారముగా.

Haughtiness, hâ'ti-ness, *n. s.* గర్వము, అహంకారము.

Haughty, hâ'ty, *adj.* గర్వముగల,అహంకారముగల.

To Haul, hâl, *v. a.* ఈడ్చుట, గుంజుట, లాగుట. to * over విమర్శించుట, వుండజూచుట. they *ed him over the coals వాడికి చీవాట్లు పెట్టినారు.

Haul, hâl, *n. s.* ఈడ్వడము, గుంజడము, లాగడము. he caught 200 fish at a * నొక యీడ్పులో యిన్నూరు చేపలను పట్టినాడు. fish caught in a * నొక యీడ్పులో పడ్డ చేపలు.

Haulm, Haum, hâm, *n. s.* the stem, or stalk of corn స్తంబము.

Haunch, hânsh, *n. s.* (that part of the body which is between the last ribs and the thigh, the back part) పిరుదులు, కటిప్రదేశము, రొండి. I was on the saddle and she was sitting on the horse's *es నేను జీనిమీద కూర్చుంటిని అది నా వెనక కూర్చుండినది. a * of venison లేడియొక్క మోకాళ్లకున్ను నడుముకున్ను మధ్యభాగము. a * or saddle of mutton మేకయొక్క పీపు. they were sitting on their *es conversing గొంతి కూర్చుండి మాట్లాడుతూ వుండినారు.

To Haunt, hânt, *v. a.* చుట్టుకొనితిరుగుట, సంచరించుట. he *s *s her house దాని యింటిని చుట్టుకొని తిరుగుతాడు. this suspicion *ed his mind for two years, వాడికి ఆ యనుమానము రెండేండ్లదాకా మనస్సులో మెరమెరలాడుతూ వుండినది. they say ghosts * this garden యీ తోటలో దయ్యములు సంచరిస్తవట.

Haunt, hânt, *n. s.* చుట్టుకొని తిరిగేచోటు, సంచరించే స్థలము, యిరువు, విహారస్థానము. this place is a * of thieves యిది దొంగల కాపైన స్థలము. he returned to his old *s మునుపటి యిరువుకు పోయి చేరినాడు. this place is the * of tigers యిది పులులు సంచరించే స్థలము.

Haunted, *adj.* తిరిగే, సంచరించే. a * spot దయ్యములు తిరిగే స్థలము. a * house దయ్యములు

వానముచేసే యిల్లు.

Hautboy, hō'bôy, *n. s.* వొకవిధమైన సన్నాయి, నాగసరము. or strawberry వొక విధమైన యెర్రటి పండు.

Hauteur, *n. s.* గర్వము, అహంకారము.

To Have, have, *v. a.* కలిగివుండుట. this is generally expressed by వుండుట *to be*, governed by a dative: thus, He has two sons వాడికి యిద్దరు కొడుకులున్నారు. one who has two sons యిద్దరు కొడుకులుగలవాడు. I * it అది నాకు వున్నది, నాకు చిక్కినది, నావద్ద వున్నది. I * it not నావద్ద లేదు. I * occasion to go there నాకు అక్కడికి పోవలసి వున్నది. I * some business with you నీతో నాకు కొంచెము పనివున్నది. he has sense వాడికి తెలివి వున్నది. he has no sense వాడికి తెలివి లేదు. I * no servant here యిక్కడ నాకు పనివాడు లేడు. I * no leisure to go పోవడానకు నాకు సావకాశము లేదు. I * it by me అది నావద్ద వున్నది. a man likely to * that book ఆ పుస్తకము వుండ తగినవాడు. ఆ పుస్తకమును కలిగివుండవలసినవాడు. he had tears in his eyes కండ్లనీళ్లు పెట్టుకొన్నాడు. he has a fever వాడికి జ్వరము తగిలినది. she has a child దానికి వొకబిడ్డ వున్నది. she has had a child but it is dead అది బిడ్డను కన్నది అయితే ఆ బిడ్డపోయినది. she had a child four months ago నాలుగు నెలల కిందట అది బిడ్డను కన్నది. In God we live and move and * our being మనము జీవించడము, మెలగడము, వుండడము దేవునియందు. he who has nothing shall receive nothing వకటి లేని వానికి వకటిన్ని దొరకదు. I will not * this యిది నాకు వద్దు. will you * this? యిది నీకు కావలెనా. Brick is to be had here యిటికలు యిక్కడ దొరుకుతవి. they will * his life వాడి ప్రాణమును పుచ్చుకొంటారు. we had a wet night రాత్రి వాన కురిసినది. you may * the house for 100 rupees నీవు ఆ యిల్లు నూరు రూపాయీలకు కొనవచ్చును. I had this money from him అతని వద్దనుంచి యీరూకలను తెచ్చుకొన్నాను. I had a letter from her దాని వద్దనుంచి జాబు వచ్చినది. * you had your dinner? భోజనము చేసినావా. what would you * ? నీవు కోరేదేమి. what would you * from me? నన్నుంచి నీకేమి కావలసివున్నది. they will not let you * it దాన్ని నీకు దొరకనివ్వరు. * is often the sign of the causal voice; thus; I had it brought తెప్పిస్తిని. I had a letter written జాబు వ్రాయించినాను. I had it woven నేయించినాను. I had it weighed తూపించినాను. I would * you go and tell him this నీవు పోయి అతనితో చెప్పవలసినది. I would not * you think so నీవు అట్లా యెంచరాదు. I would * you to know this is wrong యిది కానిదిసుమీ. this has nothing to do with it అందుకు యిందుకు సమ్మంధము లేదు, యిది యెక్కడ అది యెక్కడ. you must * your wits about you జాగ్రతగా వుండు. you must * patience నీకు వోర్పు వుండవలెను. he will * it that you told him నీవు చెప్పినావని సాధిస్తాడు. they had him in honour వాణ్ని గౌరవముగా విచారించినారు. they had him in contempt వాణ్ని అలక్ష్యము చేసినారు. I * now to pay the money ఆ రూకలు నేను యిప్పుడు చెల్లించవలసివచ్చినది. they had him up into the castle అతణ్ని కోటలోకి తీసుకొని పోయినారు. he had his will of her or he had to do with her దానితో పోయినాడు. * done! అంతమట్టుకు చాలించు. * at you! భద్రము, కత్తి దూసుకొని వొకడిమీదికి పొయ్యేటప్పుడు చెప్పేమాట. Have a care! జాగ్రత కలిగి వుండు, భద్రము. had it not been for him I should * died అతడు లేకపోతే నేను చత్తును. had he come I would * paid them అతను వచ్చి వుంటే నేను యిచ్చివుందును. Rumour has it that they are descended from him వాండ్లు అతని సంతతి యని వదంతి కలదు. I * to deal with a great rogue నాకు వక క్షుద్రుడితో వ్యాపారము చేయవలసివచ్చినది. I had rather die than do so అట్లా చేయడముకంటే నేను చావడము మేలు. I had rather pay the money myself ఆ రూకలు నేనే యిస్తాను. he had the worst of it వోడినాడు. he had the best of it జయించినాడు.

Haven, hāvn, *n. s.* a port for shipping రేవు. (H బందరు.) or a shelter ఆశ్రయము, నివాసము.

Haversack, *n. s.* కట్లసంచి, జోల్నా.

Having, *n. s.* estate, fortune ఆస్తి, స్థితి, కలిమి. or possession కలిగివుండడము.

Havock, hav'ock, *n. s.* ధ్వంసము, నాశనము, పాడు. the tiger made great * among the cattle ఆ

పులి పశువులను హాతము చేసినది. the white ants have made great * among the books చెదలు పుస్తకములను పాడుచేసినవి.

Haw, hā, *n. s.* ఒకవిధమైన అడివిపండు.

To Haw, hā, *v. n.* ఆ, ఊ, అని సందేహముగా మాట్లాడుట. what is he humming and *ing about అతడు ఆ, ఊ అని యేల సందేహిస్తాడు.

Hawhaw, *n. s.* a fence or bank that interrupts an alley or walk, sunk between two slopes, and not perceived till approached. దొంగ గ్రాది, వల్లములో వుండే గ్రాది. అనగా బయిలులో అడ్డముగా కాలువవలె తవ్వి దానిలో వయికి అగుపడకుండా గ్రాదివేస్తారు, యిది దూరమునుంచి చూచేవారికి సమముగా వుండే బయిలుగా కండ్లబడుతున్నదేగాని నడమ గ్రాది వున్నట్టు అగుపడదు.

Hawk, hâk, *n. s.* డేగ, శ్యేనము

To Hawk, hâk, *v. n.* డేగను విడిచి వేటాడుట. he *ed all day but caught nothing వొకదినమంతా డేగను విడిచినాడుగాని వొకటిన్ని చిక్కలేదు.

To Hawk, hâk, *v. a.* to sell by proclaiming it in the streets వీధుల వెంట అరుస్తూ అమ్ముట. in spitting కేకరించుట.

Hawker, hâk'ĕr, *n.s.* వీధుల వెంట తిరిగి అమ్మేవాడు.

Hawkeyed, *adj.* తీక్ష్ణదృష్టిగల, దూరదృష్టిగల.

Hawking, *n. s.* డేగను విడిచి వేటాడడము. వీధుల వెంట అరుస్తూ అమ్మడము. in spitting కేకరింత.

Hawknosed, *adj.* గరుడ ముక్కుగల.

To Hawl, *v. a.* ఈడ్చుట, గుంజుట, లాగుట.

Hawser, *n. s.* ఆమూరుతాడు, లంగరుతాడు.

Hawses, Hawse holes, *n. s.* Two round holes under a ship's head or beak, through which the cables pass వాడలోనుంచి కిందికి లంగరు తాటిని విడిచే రంధ్రములు.

Hawthorn, hâ'thorn, *n. s.* సుగంధమైన పుష్పములుగల వొకవిధమైన ముండ్లచెట్టు.

Hay, hā, *n. s.* కోసి యెండవేసినగడ్డి, యెండుకసువు. he made * while the sun shewn సమయము వచ్చినప్పుడు తనపనిని చక్కబెట్టుకొన్నాడు. యిది, దినము వుండేటప్పుడే చక్కబెట్టుకొన్నాడు. గాలి వచ్చినప్పుడు తూరుపార పెట్టుకొన్నాడు. అనే మాటలకు సమానముగా వున్నది. No * is made in India: horses are fed with grass fresh cut, **Annual Register 1772p. 86 note.**

Hayband, *n. s.* కసువు వెంటి, కసువుపురి.

Haycock, *n. s.* యెండుగడ్డికవామి, కోసి యెండవేసిన కసువువామి.

Haymaker, hā'māk-ĕr, *n. s.* కోసిన కసువు యెండవేసేమనిషి.

Haymaking, *n. s.* కసువు కోసి యెండవేయడము, యెండవేసేపని, కసువు కోసి యెండవేసేకాలము.

Haymow, *n. s.* కోసి యెండవేసిన కసువువామి.

Hazard, haz'ard, *n. s.* భయము, అపాయము వచ్చునన్నేభయము, అపాయము, ఆపద, గండము, ప్రమాదము, మోసము, విపత్తు. you are in * of fever if you live in the forest నీవు అడివిలో నివాసము చేస్తే నీకు జ్వరము వచ్చునని భయముగా వున్నది. this will put your life in * యిందుచేత నీ ప్రాణానికి అపాయము వచ్చును. he ran a * of being killed వాడికి చావుగండము తప్పినది. I ran the * of falling నేను పడబోతిని. పడకుండా తప్పితిని. he ran the * of losing his appointment వాడికి వుద్యోగము పొయ్యేటట్టు వుండెను. you may eat this without * నీవు దీన్ని తింటేమి రేమిన్ని భయము లేదు. he did it at the * of his life ప్రాణానికి తెగించి చేసినాడు, ప్రాణానికి వొడ్డి చేసినాడు. I asked him this question at * దీనికి యేమి చెప్పునో చూతామని యీ ప్రశ్న చేసినాను. at all *s you must speak to him యేమి వచ్చినా రాని నీవు అతనితో మాట్లాడవలసినది. a game at * పాచికలలో వొకవిధమైన ఆట.

To Hazard, haz'ard, *v. a.* తెగించిచేయుట. సాహసించి చేయుట. he *ed his life in this undertaking యీ పనిలో తన ప్రాణానికి తెగించినాడు. he *ed this assertion సాహసము చేసి యీ మాటను చెప్పినాడు.

Hazardous, haz'ard-us, *adj.* సాహసమైన, అపాయమైన. * attempt సాహసమైన యత్నము.

Haze, hāze, *n. s.* పొగమంచు.

Hazel, hāzl, *n. s.* వొకవిధమైన అడివిచెట్టు. a * nut దానికాయ.

Hazel, hāzl, *adj.* కపిలమైన. * colour కపిలవర్ణము. * coloured కపిలవర్ణమైన. చింతగింజవర్ణమైన, బ్రౌను వీపువర్ణమైన.

Hazy, hā'zy, *adj* పొగమంచు మూసుకొనివుండే. the weather was so * I could not see the town మంచు మూసుకొన్నందున పట్టణము కండ్లబడలేదు.

a * intellect మందమతి, జడబుద్ధి.

He, hē, *pron.* అతడు, ఆయన, వాడు, ఇతడు, ఈయన, వీడు, తాను. as male మొగ. among birds the he is generally the handsomest పక్షులలో మొగ పక్షి మిక్కిలి అందముగా వుంటున్నది. a * goat మేకపోతు. a * buffalo దున్నపోతు.

Head, hed, *n. s.* తల, శిరస్సు. the crown of the * నడినెత్తి, మాడుపట్టు. the back of the * పెడతల. this coin bears the * of the Queen యీ నాణ్యములో రాణిముఖమును వేసివున్నది. he hid his * తలమరుగైనాడు, ముఖము తప్పించు కొనివుండినాడు, దాగివుండినాడు. how did this come into your *? యిది నీకు యెట్లా తోచినది. he took it into his * that she was gone అది పోయినదనుకొన్నాడు. he did it of his own * తన స్వబుద్ధిగా చేసినాడు, తనకు తానే చేసినాడు. he gave all the abuse that came into his * నోటికి వచ్చినట్లెల్లా తిట్టినాడు. the * of a bed మంచము యొక్క తలతట్టు a * of corn కంకి, యెన్ను. the * of a spear బల్లెపు అలుగు. at the * of a ship వాడ ముందరితట్టు. a woman's * or * dress (Johnson, Sense 21, Rambler No. 191. Idler No. 46) స్త్రీల శిరోభూషణము. these are the *s of the people ప్రజలలో వీండ్లు ముఖ్యులు. these men are the *s of the caste వీరే కుల పెద్దలు. he came at the * of 5000 men అయిదు వేల మందిని తీసుకొనివచ్చినాడు. the * clerk పెద్ద లేఖరి, పెద్దగుమాస్తా. the * man of the village వూరిపెద్ద, గ్రామయజమానుడు. he sat at the * of the table ముఖ్యమైన స్థానమందు కూర్చు న్నాడు. he is now at the * of the office అతను ఆ కచ్చేరికి అధికారిగా వున్నాడు. thousand * of cattle వెయ్యి పశువులు, యిటువంటి స్థలములో Head అని ఏకవచనముగా వ్రాస్తారు. he paid them two rupees a * తలా రెండు రూపాయలు యిచ్చినాడు. upon this * యిందునుగురించి. they made * against the King రాజును యెదిరించి నారు. he brought in that story * and shoulders ఆ కథను అసంగతముగా వుదహరించినాడు. we could not make * against this wind యీ గాలిని పెట్టుకొని పోలేకపోతిమి. he is a rogue from * to foot వాడికి నిలువెల్లా విషము. he divided the sermon into four *s ఆ గ్రంథమును నాలుగు భాగములుగా చేసినాడు. all these articles were put under different *s in the account యీ సరుకులు లెక్కలో వేరేవేరే పద్దులకింద కట్ట బడ్డవి. this is the * of the river యిది నది యొక్క వుత్పత్తిస్థానము, యిది నదీమూలము. the boil came to a * ఆ కురుపు పండబారినది. the small pox came to a * అమ్మవారు నేతులు కూర్చి నది. this brought matters to a * యిందుతో అది ఫలోన్ముఖమైనది, యిందుతో అది పరిపక్వమైనది. the disease got to a * ఆ రోగము ముమ్మరించి నది, ప్రబలమైనది. the liquor flew to his * అతనికి మయకమెక్కినది. he gave his horse the * and it ran away కళ్లెము సళ్లవిడిచినందున గుర్రము పారిపోయినది. two *ed రెండు తలల గల. long *ed దూరాలోచనగల. a hot *ed man ముంగోపి. he plunged in the river over * and ears పట్లో కుద్దముగా మునిగిపోయినాడు. they laid their *s together వాండ్లు ఆలోచించుకొ న్నారు. It went out of his * మరిచిపోయినాడు. his folly be upon his own * వాడితప్పు వాడ్ని కొట్టుకొనిపోనీ. at last the cholera shewed its * తుదకు వాంతిభ్రాంతి కనిపించినది. his ship was two miles a * of mine నా వాడకు అతని వాడ కోశెడు దూరము ముందుపోయి వుండినది.

To Head, hed, *v. a.* అధిపతిగావుండి నడిపించుట. he *ed the troops and took them into the town ఆ సేనకు నాయకుడై పట్టణములోకి తీసు కొనిపోయినాడు. he *ed the spear with brass ఆ యీటెకు యిత్తడి అలుగు వేసినాడు. he *ed the cane with gold ఆ బెత్తానికి బంగారుపొన్ను వేసినాడు. he *ed the column with these words. ఆ కంభముమీద యీ మాటలు వ్రాసినాడు.

Headache, hed'āc, *n. s.* తలనొప్పి.

Headborough, hed'bur-ō, *n. s.* పోలవిధమైన గ్రా మాధికారి.

Headdress, hed'dress', *n. s.* శిరోభూషణము.

Headiness, hed'i-ness, *n. s.* Hurry, rashness, stubbornness ఆతురము, దురుకు, వేగము, మూర్ఖ త, మొండితనము. from the * of the wine మంచి ఘాటైనసారాయి గనక.

Heading, *n. s.* or running title పుస్తకములో ప్రతి కాగితమునకు వేసే పుటాక్షరము.

Headland, hed'land *n. s.* సముద్రములో వాలుక

వశి పారివుండే వున్నతమైన భూమి.

Headless, hed'less, *adj.* తలలేని, మొండెముగా వుండే. a * trunk తలపోయిన మొండెము, కబంధము.

Headlong, hed'long, *adv.* ఆలోచించక, తలకిందులుగా, దుడుకుగా, దుస్సాహసముగా, పదటముగా. in * haste వెనకాముందు యోచించక.

Headman, *n. s.* యజమానుడు, అధిపతి.

Headpiece, hed'pēce, *n. s.* తలకవచము. or understanding బుద్ధి.

Headquarters, *n. s.* (abode, home) బస, నివాసము. శిబిరము, సేనాధిపతి వుండే స్థానము. the * of the army went to Bangalore సేనాధిపతి సపరివారముతో బెంగుళూరికి పోయినాడు. at this time the * of the regiment were at Nagpore అప్పట్లో ఆ రిజిమెంటు కర్నలు నాగపూరిలో వుండినాడు. as nothing remained to be done the regiment returned to * చేయవలసిన పని యేమి లేనందున దండు యథాస్థానానికి పోయి చేరినది. My * are at Madras but I often go to Conjeveram నేను నివాసముగా వుండేది పట్టణము. అయితే అప్పుడప్పుడు కంచికి పోతూవస్తూ వుంటాను.

Headship, *n. s.* నాయకత్వము, ప్రధానత్వము.

Headsman, hedz'man, *n. s.* Executioner తలలు నరికేవాడు.

Headstall, hed'stâll, *n s.* గుర్రముయొక్క ముకవట్టి.

Headstone, hed'stōne, *n. s.* తలరాయి, అనగా పాతిన శవమునకు తలకట్టు నాటివుండే రాయి.

Headstrong, hed'strong, *adj.* అస్వాధీనమైన, తలకొవ్విన, మాటవినని, మూర్ఖమైన, పూరికె తిరగబడే, పెడసరమైన.

Headworkman, *n. s.* మేస్త్రి. H.

Heady, hed'y, *adj.* మూర్ఖమైన, మొండి, సాహసమైన. this wine is * యీ వైనుసారాయి నిండా ఘాటైనది.

To Heal, hēl, *v. a.* మాన్పుట, వాసిచేసుట, స్వస్థపరచుట.

To Heal, hēl, *v. n.* ఆరుట, కుదురుట, మానుట, వాసియౌట.

Healing, hēl'ing, *adj.* మాన్పే, స్వస్థముచేసే. the * art చికిత్స, వైద్యము.

Health, helth, *n. s.* ఆరోగ్యము, స్వస్థము. he is now in * యిప్పుడు వాడివొళ్ళు హాయిగా వున్నది. కుదురుగా వున్నది it injures the * to go without sleep నిద్రలేకపోవడము దేహానికి వుపద్రవము. he is gone there for his * వొళ్లు కుదురులేక అక్కడికి పోయివున్నాడు. he is now in bad * వాడికి వొళ్లుకుదురులేదు. he recovered his * వాడికి వొళ్లు కుదిరినది. they drank to his * or they drank his * అతనికి ఆరోగ్యమస్తు యని తాగినారు, యిది వొక మర్యాద.

Healthful, helth'fŭl, *adj.* ఆరోగ్యకరమైన. abstinence is * మితము ఆరోగ్యకరము.

Healthfully, *adv.* ఆరోగ్యకరముగా.

Healthiness, helth'i-ness, *n. s.* ఆరోగ్యత.

Healthy, helth'y, *adj.* ఆరోగ్యముగా వుండే, సౌఖ్యముగా వుండే.

Heap, hēp, *n. s.* పోగు, కుప్ప, రాశి. a * of grain అంబారము.

To Heap, hēp, *v. a.* పోగుచేసుట, కుప్పచేసుట. he *ed up riches ధనమును కూడబెట్టినాడు.

Heaped, *adj.* పోగుచేసిన, కూడబెట్టిన.

To Hear, hēr, *v. a.* వినుట. I * he is gone వాడు వెళ్ళినాడట, వాడు పోయినాడని విన్నాను. I shall * from him to-morrow వాడివద్దనుంచి రేపు నాకు జాబువచ్చును. I *d of it అందున గురించి విన్నాను. will you * me my lesson? నా పాఠము వొప్పగించుకొంటూవా. the judge *d the case విమర్శ చేసినాడు. * ! * ! * ! వినువిను, చూడుచూడు.

Heard, the *pret* and *p. pass.* of Hear. విన్నది, విన్న.

Hearer, *n.s.* వినేవాడు. in a congregation శిష్యుడు. he is a constant * of Dr. Corrie అతని శిష్యుడు, యెల్లప్పుడు అతని వుపదేశములో వున్నాడు.

Hearing, hēr'ing, *n. s.* వినడము. the sense of * శ్రవణేంద్రియము, శ్రోత్రేంద్రియము. in my * నేను వినడములో. will you give me a *? నా మాటను ఆలకిస్తారా. the cause came to a * ఆ వ్యాజ్యము విచారణకు వచ్చినది. he was then within * వినేటంత దూరములో వుండినాడు. he is hard of * వాడికి చెవుడు, వాడికి వినడము కష్టము. the King granted him a * రాజు అతనికి దర్శనము యిచ్చినాడు.

To Hearken, hârkn, *v. a.* వినుట, ఆలకించుట, యిది ప్రాచీనశబ్దము. God *ed to him వాడి మొరను దేవు డాలకించినాడు.

Hearsay, hēr'sā, *n. s.* వదంతి, వినికిడి, ప్రవాదము.

I know it by * అది వినికిడిగా నాకు తెలుసును.

Hearse, herse, *n. s.* పీనుగబండి, అనగా పాడెకు బదులుగా జాతివాండ్లు పీనుగలను తీసుకపోవడానకై వుండేబండి.

Heart, hârt, *n. s.* గుండె, గుండెకాయ, గుండెలు. the * of a tree చేవ. the * of the plantain tree అరటిబొందె. in the * of the forest నట్టడవిలో, వనమధ్యమందు. this gave him * యిందువల్ల వాడికి ధైర్యము వచ్చినది. he lost all * at seeing this దీన్ని చూడగానే వాడికి ధైర్యము తప్పినది. he plucked up * ధైర్యము తెచ్చుకొన్నాడు. he took * at this యిందుచేత వాడికి ధైర్యము వచ్చినది. he has no * for this work యీ పనియందు వాడికి యిచ్ఛలేదు. I will set your * at rest నీకు నెమ్మది చేస్తాను. you may set your * at rest మనస్సును నెమ్మదిపరుచుకో. at hearing this my * was in my mouth యిది వినగానే నా ప్రాణము తల్లడించినది. I am sick at * of this యిది నాకు తల చీదరగా వున్నది. how could you find it in your * to do this? దీన్ని చేయడానకు నీకు మనసు యెట్లా వచ్చినది. he got his lesson by * అది వాడికి హృద్గతముగా వచ్చును. you should not take it to * నీవు దాన్ని మనస్సులో పెట్టవద్దు, అందుకు చింతపడవద్దు. he kissed her to his *s content దాన్ని తనివిదీర ముద్దు పెట్టుకొన్నాడు. he laid these words to * యీ మాటలను మనస్సుయందు వుంచినాడు. with all my * సంతోషముగా, ఆహా సుఖముగా. will you come? yes with all my * వస్తావా? ఆహా సుఖముగా వస్తాను, సంతోషముగా వస్తాను. he did it with * and soul అత్యానందముతో చేసినాడు. or the seat of intellect హృదయము, మనసు, చిత్తము. the core of the * హృత్కమలము. the horse is quite out of * (Faery Queen 3. 5. 4.) గుర్రమునకు ధైర్యము చెడినది. he shewed a kind * దయారసమును చూపినాడు. King William the fourth had an excellent * అతను మహాదయారసముగలవాడై వుండెను, అతను దయాళువు. a bad * దుర్బుద్ధి. a good * సద్బుద్ధి. one who has a bad * దుర్బుద్ధి గలవాడు. he who has a hard * కఠిన హృదయుడు. he lost his * to her దాన్ని మోహించినాడు. he set his * upon this దీనియందే వాడిమనసు వుండినది. she died of a broken * అది వ్యసనముతో కుంగి చచ్చినది. he is breaking his * about the death of his son కొడుకు చచ్చిపోయిన దానితో కుంగి పోయినాడు. be of good * ధైర్యముగా వుండు, ధైర్యము విడవక. he drew a sigh from the bottom of his * ఉస్సూరుమని పెద్దవూపిరి విడిచినాడు. slowness of * బుద్ధిజాడ్యము, బుద్ధిమాంద్యము, జడత్వము. In Rom. X. 10. అంతఃకరణం A†. C†. హృదయము. H†. P†. the bullock * custard apple రామఫలము.

Heart-ache, *n. s.* వ్యసనము, వ్యాకులము, వేదన.

Heart-breaking, *adj.* గుండెలు పగిలే. I received the * intelligence of his death అతడు చచ్చినాడనే మహావ్యాకులకరమైన సమాచారమును విన్నాను.

Heart-burn, *n. s.* పులితేపు, రొమ్ముమంట.

Heart-burning, hârt'burn-ing, *n. s.* కడుపుమంట, మచ్చరము, పగ, ద్వేషము.

Heart-easing, hârt'ēz-ing, *adj.* నెమ్మది బుట్టించే, వోయికలగచేసే.

Hearted, *adj.* మనసుగల. kind * or good * మంచి మనసుగల. hard * కఠిన హృదయముగల, క్రూర హృదయముగల. evil * దుర్బుద్ధిగల, దుష్టబుద్ధిగల. single * నిష్కపటమైన, సాధువైన. faint * పిరికియైన. hollow * కపటియైన.

To Hearten, hârtn, *n s.* ధైర్యము పుట్టించుట, ధైర్యమును కలగచేసుట.

Heartfelt, hârt'felt, *adj.* మనసుకు తగిలిన, మనస్సులో అంటిన, అతి మహత్తైన. * sorrow అతి వ్యాకులము. * pain మనోవ్యాకులము, మనోవ్యాధి. * joy మహత్తైన వుల్లాసము. * love మహత్తైనమోహము.

Hearth, hârth, *n s.* పొయ్యి. * tax పొయ్యిపన్ను, అనగా యింటిపరి, యిది పూర్వకాలపు మాట.

Heartily, hârt'i-ly, *adv.* మనఃపూర్వకముగా. he agreed * మనఃపూర్వకముగా వొప్పినాడు. he laughed * పకాపక నవ్వినాడు. he did not consent * వాడు మనఃపూర్తిగా వొప్పలేదు.

Heartiness, hârt'iness, *n. s.* మనఃపూర్తి, నిష్కాపట్యము, సరళత. he consented with * మనఃపూర్తిగా వొప్పినాడు.

Heartless, hârt'less, *adj.* or cruel క్రూరమైన, నిర్దయాత్మకుడైన. a * wretch కంటకుడు, నిర్దయా

త్మకుడు. or timid పిరికియైన. or indifferent అలక్ష్యము. ఉపేక్ష.

Heartlessness, *n. s.* నిర్దయాత్మకత.

Heart-rending, *adj.* గుండెలుపగిలే, అఘోరమైన. a *news అఘోరమైన సమాచారము

Heartsease, *n. s.* ఒక పుష్పము.

Heartshaped, *adj.* గంగరావి ఆకుతిరైన, కమలాకారమైన, ముఖ్యముగా అదే కాగితాలలో అడుగునుయనే కాగితము లో వుండే యొత్రము యొక్క ఆకారముగా వుండే.

Heartstrings, *n. s.* మనసు this touched his * యిది వాడి మనసుకు తగిలినది.

Heart-whole, hârt'hōle, *adj.* with the affections yet unfixed మోహము లేని. విరహవేదన లేని.

Hearty, hârt'y, *adj.* or sincere కపటములేని, నిష్కాపట్యమైన. he gave a * consent మనఃపూర్వకముగా చెప్పినాడు. he formerly was ill but he is now quite * లోగడ వొళ్ళు కురుచలేక వుండి యిప్పుడు ఆరోగ్యముగా వున్నాడు. a * dinner సంపూర్ణమయిన భోజనము. * laughter పకపక నవ్వు.

Heat, hēt, *n. s.* కాక, ఉష్ణము, సెగ, వేడి, తాపము, వేండ్రము. the * of the sun యెండ. * of spices కారము, ఘాటు. వేండ్రము. blood * నుడి చెప్పు. prickly * చెమటకాయలు. he heated the iron to a red * ఆ యినుమును పండ గాచినాడు. * of passion కోపోద్రేకము. I saw he was in * నేను చూడగా వాడు కోపోద్రేకముగా వుండినాడు. in the * of the fight or in the * of the dispute ఆ జగడము యొక్క ముమ్మరములో close * of weather ఉక్క, ఉమ్మదము. the horses ran one * పందెపు గుర్రములు ఒక యీప పరుగెత్తినవి. a bitch that is in * మొగ కుక్క తోకలియాడానకు అదనుగా వుండే ఆడకుక్క. this cow is in * యీ ఆవు యెదకావడానకు అదనుగా వున్నది. యిది అద కుక్క. ఆవు. అదగుర్రము వీట్లను గురించిన మాట.

To Heat, hēt, *v. a.* కాచుట, తప్తముచేసుట. he *ed the iron red hot ఆ యినుమును పండ గాచినాడు. he *ed the water నీళ్లు గాచినాడు. he *ed his blood with drinking తాగి వొంటిలో కాకపుట్టేటట్టు చేసినాడు.

Heated, *adj.* కాగిన. కాలిన, తప్తమైన. I saw that he was * at these words యీ మాటలకు వాడికి ఆగ్రహము వచ్చినది.

Heater, hēt'ĕr, *n. s.* ఇస్త్రీకి పెట్టెలో కాచివేసిన యినుము.

Heath, hēth, *n. s.* a plant ఒక అడివిమొక్క. or plain బయలు. బోళ్లు.

Heath-cock, hēth'cock, *n. s.* ఒక అడివికోడి.

Heathen, hēthn, *n. s.* అనభ్యుడు, క్రూరుడు. He is a good man but his brother is a perfect * వాడు యోగ్యుడేగాని వాని తమ్ముడు వట్టి అనభ్యుడు, వట్టిపశువు. The Brahmins look upon the English as heathens బ్రాహ్మణులు ఇంగ్లిషువాండ్లను క్రూరులంటారు. a foreigner అన్యదేశస్థుడు. one of another creed అన్యమతస్థుడు. The word is strictly applied to all who are not Christians nor Jews nor Mahomedans. The words అజ్ఞాని, చండాలుడు. మ్లేచ్ఛుడు పాషండుడు. are used by various translators: these are words of reproach: whereas Heathen is merely a word of distinction. The word అజ్ఞాని "Ignorant" is absurd; many of the Heathen being celebrated for learning. Compare notes on Gentile and Heretic. Dz. says దేవీదేవ పూజకుడు, పుత్తళారాధకుడు, సత్యేశ్వరోక్త ధర్మశాస్త్ర విహీనుడు, యహూది క్రీస్తీయను మతావలంబి కానివాడు. In Matt. XVIII. 17. A "heathen man and a publican," దేవార్చకచండాలయోః A† B† అజ్ఞాని and అయక్కారి F† R† అన్యదేశీయః and కరగ్రాహకః C† అన్యజాతిగమైన వాడు. and సుంకరి. P† అన్యః and సుంకరి. H†. In psalm 2. అన్యదేశీయః D† A† అన్యజనులు H†.

Heathen, hēthn, **Heathenish.** hēthn'ish, *adj.* (Gentile) అన్యమత సంబంధమైన. Savage, rapacious, cruel (Johnson) క్రూరుడైన, నిర్దయాత్మకుడైన. నిష్కంటకుడైన, మూర్ఖమైన, అనభ్యమైన. These are * (that is, *abominable*,) customs ఇవి అనభ్యమైన వాడికలు. ఇవి వట్టి దురాచారములు. Dz. says "దేవీదేవ పూజాకారి. పుత్తళారాధక. అసత్యమతావలంబి; సత్యశాస్త్రాజ్ఞాత. అనభ్యః."

Heathenism, hēth'ism, *n.s.* అనభ్యత, అన్యమతము, క్రౌర్యము. They were at that time in a state of * వాండ్లు అప్పట్లో అనభ్యులుగా వుండిరి, అనగా

వాండ్లు విగ్రహారాధకులుగా వుండిరి. Dz. says దేవీ దేవపూజా, దేవపూజకాదు అధర్మము, మతము, అనర్థత, అజ్ఞానము.

Heather, *n. s.* వొకవిధమైన అడివిపొద.

Heating, *n. s.* కాచడము. during the * of the iron ఇనుమును కాచుతూ వుండగా.

To Heave, hēve, *v. a.* యెత్తుట, పైకియెత్తుట, అనగా బలమంతాచేసి యెత్తుట. he *d a blow తన బలముకొద్ది వొకదెబ్బ వేసినాడు. he *d the box over board ఆ పెట్టెను వాడమీదనుంచి నీళ్ళలోకి నూకినాడు. he *d a sigh పెద్దవూపిరి విడిచినాడు. he *d up the hammer and struck a blow సమ్మెటయెత్తి కొట్టినాడు. the bearers *d up the palankeenలోయీలు పాలకీని యెత్తుకొన్నారు. they *d the lead in sounding నీళ్ళలోతు చూడడానకై సీసపుగుండును యెత్తి యెత్తివేసినారు.

To Heave, hēve, *v. n.* ఉబ్బివుబ్బి అణుగుట. her bosom *d దానిరొమ్ము యెత్తియెత్తి వేసినది. the sea was heaving సముద్రము వుల్లోలకల్లోలముగా వుండినది. the sight made my stomach * దాన్ని చూచేటప్పటికి నాకు వోకరింత పుట్టినది, నాపేగులు పెళ్ళగించుకొని వచ్చినది.

Heave, hēve, *n. s.* lift, exertion or effort upwards పైకి యెత్తడము, లేవనెత్తడము. rising of the breast రొమ్ము కొట్టుకోవడము. effort to vomit పేగులు పెళ్లగించుకొని రావడము.

Heaven, hevn, *n. s.* or sky, ఆకాశము, మిన్ను. In Acts XIV. 15 ఆకాశము A†K†. The bird rose up into * మింటయెగిరె. The abode of God స్వర్గము. A†. but this is usually rendered పరమండలము, which merely means The world or place above. Our Father who art in * స్వర్గస్థపితః A† పరమండలము G† పరలోకము K†. The * of Vishnu is denominated వైకుంఠము. the abode of Siva is called కైలాసము. These are local names, like Olympus. The * of Bramha or of Indra బ్రహ్మలోకము, ఇంద్రలోకము. A phrase for God; as, he prayed the aid of * దేవుని సహాయమును కోరినాడు. He swore by * దేవునిమీద వొట్టుపెట్టినాడు. Heavens! (interjection) అయ్యో దేవుడా. He gained * (that is, bliss) మోక్షమును పొందినాడు. he heard a voice from * (from the sky) ఆకాశవాణి చెప్పినది విన్నాడు.

Heaven-begot, Heaven-born, hevn'bôrn, **Heaven-bred,** *adj.* దివిజమైన, దివ్యమైన. he was a heaven-born minister ఆ మంత్రి అవతారపురుషుడుగా వుండెను.

Heaven-built, *adj.* దేవనిర్మితమైన.

Heaven-directed, *adj.* ఈశ్వర ప్రేరితమైన.

Heaven-fallen, *adj.* స్వర్గభ్రష్టుడైన.

Heaven-gifted, *adj.* భగవత్కటాక్షమువల్ల కలిగిన.

Heaven-inspired, *adj.* దేవాంశ సంభూతమైన.

Heaven-kissing, *adj.* అభ్రంలిహమైన, అనగా అత్యున్నతమైన.

Heavenliness, *n. s.* దివ్యత్వము.

Heavenly, hevn'ly, *adj.* ఆకాశమందు వుండే, స్వర్గసంబంధమైన, దివ్యమైన, అత్యుత్తమమైన, (స్వర్గీయ్యమైన A†.) the * bodies సూర్యచంద్ర నక్షత్రాదులు. she has a * disposition దానిది దివ్యమైనగుణము. this is * weather యిది దివ్యమైన కాలము.

Heave-offering, *n. s* వొకవిధమైన నైవేద్యము, హారతి యెత్తడము

Heaver, *n. s.* మోసేవాడు, యెత్తేవాడు.

Heavily, hev'i-ly, *adv.* బరువుగా, బలముగా, వ్యసనముగా. he spoke * వ్యసనముగా మాట్లాడినాడు. it rained * వాన బలముగా కురిసినది. he was * burdened వాడికి అధికబరువు పెట్టినారు. he was * ironed వాడికి పెద్దసంకెళ్లు వేసినారు.

Heaviness, hev'i-ness, *n. s.* బరువు భారము, గురుత్వము. * of heart వ్యసనము, వ్యాకులము. * of sleep నిద్రమబ్బు, నిద్రమయకము. this fever causes * ఈ జ్వరముచేత మాంద్యము కలుగుతున్నది. from the * of the rain వాన బలముగా కురిసినందున. from the * of the road దారి లొత్తుముగా వున్నందున, దారి నీళ్ళుబురదగా వున్నందున. from the * of my head I apprehend fever నాతల బరువుగా వుండడము చూస్తే నాకు జ్వరము వచ్చేటట్టు వున్నది.

Heavy, hev'y, *adj.* బరువైన. * wood ఉటగలకఱ్ఱ, బరువైనకఱ్ఱ. * bread ఉడికీవుడకనిరొట్టె. cheese is a * food జున్నుగడ్డ మందమైన ఆహారము. * head తలదిమ్ము, తలబరువు. I feel very * to-day ఈ వేళ నాకు వొళ్ళు మహాబద్ధకముగా వున్నది. * rain మంచివాన, బలమైనవాన. a * road లొత్తు

డుగా వుండేదోవ. a * blow బలమైనదెబ్బ. the prisoner was in * irons వాడికి బరువైన సంకెళ్ళు వేసి వుండినవి. he is a * fellow మందుడు, జడుడు. a * suspicion బలమైన సందేహము. this is a * responsibility ఇది అసాధ్యమైనపూట. a * task అసాధ్యమైనపని. he was * with sleep వాడికి నిద్రముబ్బుగా వుండినది. the time hangs * on his hands వాడికి పనిలేనందున ప్రొద్దుపోలేదు. we received * intelligence మాకు వ్యసనకరమైన సమాచారము వచ్చినది. * crop ముంగారు. the * horse ఇది వొకవిధమైన తురువు గుర్రము.

Hebdomadal, heb-dom'a-dal, *adj.* వారవారానికి వచ్చే, ప్రతివారము సంభవించే. the * duties ప్రతి వారమందు చేసేపని.

Hebe, *n. s.* proper name దివ్యాప్సరస. యౌవనాధి దేవత.

To Hebetate, heb'ĕ-tāte, *v. a.* జబ్బుపరచుట, మందముచేసుట. drinking *s mind తాగడముచేత బుద్ధిమాంద్యము కలుగుతున్నది.

Hebetated, *adj.* మందమైన. జబ్బైన.

Hebetude, heb'ĕ-tūde, *n. s.* బుద్ధిమాంద్యము, జడత్వము.

Hebraism, heb'rā-izm, *n. s.* హెబ్రూ భాషీయము.

Hebraist, heb'rā-ist, హెబ్రూ భాషలో ప్రవీణత కలవాడు.

Hebrew, *n. s.* హెబ్రూ భాష. a * యూదియావాడు. the *s యూదియావాండ్లు.

Hecatomb, hec'a-tûm, *n. s.* శతగోమేధము.

Heckle, See Hackle.

Hectic, hec'tic, *adj.* habitual, constitutional నిరంతరమైన, విడవని, క్షయసంబంధమైన, హస్తిగతమైన. a * fever గర్భశోక, హస్తిగతజ్వరము. * cough క్షయదగ్గు. there was a * colour in her cheek దానిదవడలో క్షయరోగ సంబంధమైన యెరుపు వుండినది.

Hector, hec'tor, *n. s.* భీమసేనుడివంటి వొకశూరుడు, రెండో దూర్వాసుడు. or bully బుడ్డబెదిరింపులు బెదిరించేవాడు, బంభాలుకొట్టేవాడు.

To Hector, hec'tor, *v. a.* బుడ్డబెదిరింపులు బెదిరించుట, బంభాలుకొట్టుట.

Hectoring, *n. s.* బుడ్డబెదిరింపులు, వట్టిబంభాలు.

Hedge, hedge, *n. s.* కంచె, బెలుగు. a bound * కంచగోడ, అనగా గోడవలె ఉండేటట్టు పొగనుగా కల్పించినకంచె. the chase was pursued over *s and ditches మిట్టపల్లమని చూడక వేటలో వొక జంతువును తరుముకొని పోయినాడు. or base, vile క్షుద్ర, నీచ, దిక్కుమాలిన. a * sparrow, a * whore, a * priest, * school, * ruffian ఈలాటి స్థలములయందు, దిక్కుమాలిన, యని అర్థము.

To Hedge, hedge, *v. a.* కంచెవేసుట. they *d up the road దోవకు అడ్డముగా కంచెవేసినారు. they *d him in on every side వాడికి యెటూదారి లేక చేసినారు.

Hedge-hog, hedge'hog, *n. s.* ముండ్లపంది, యిది ముంగిసవలె పాములను చంపుతున్నది.

Hedger, hedg'ĕr, *n. s.* కంచెవేసే కూలివాడు.

Hedge-row, *n. s.* కంచె.

Hedge-sparrow, *n. s.* వొకవిధమైన చిన్నపిచ్చిక.

Hedging-bill, hedg'ing-bill, *n. s.* బెలుగునరికే కత్తి. మచ్చుకత్తి.

To Heed, hēd, *v. a.* లక్ష్యములో వుంచుట. లక్ష్యము చేసుట, సడ్డచేసుట. he did not * their order వాండ్ల ఆజ్ఞను లక్ష్యపెట్టలేదు.

Heed, hēd, *n. s.* care, attention, caution ఎచ్చరిక, మెళుకువ, జాగ్రత, లక్ష్యము, చింత. take * of telling him భద్రము వాడితో చెప్పలొయ్యేవు. he took no * of the danger వాడు అపాయమును లక్ష్యపెట్టలేదు. he gave no * to his brother's counsel అన్న చెప్పిన బుద్ధిని అలక్ష్యము చేసినాడు.

Heedful, hēd'fŭl, ఎచ్చరికగల. జాగ్రతగల, లక్ష్యముగల.

Heedfully, *adv.* ఎచ్చరికగా. జాగ్రతగా, లక్ష్యముగా.

Heedless, hēd'less, *adj.* ఎచ్చరికలేని, మెళుకువలేని, జాగ్రతలేని, అజాగరూకుడైన. a * woman జాగ్రతలేనిది.

Heedlessly, *adv.* అజాగ్రతగా, యోచనలేక.

Heedlessness, hēd'less-ness, *n. s.* అజాగ్రత, అశ్రద్ధ, అలక్ష్యము.

Heel, hēl, *n. s.* గుదికాలు, మడమ. he turned on his * వెనక్కుమళ్లినాడు. పెడముఖము చేసినాడు. he took to his *s పారిపోయినాడు. they came at his *s అతని వెంబడి వచ్చినారు, అతని మడమలు తొక్కుకొంటూ వచ్చినారు. he came with a dozen men at his *s పదిమందిని వెంటతీసుకొని వచ్చినాడు. he tumbled head over *s లాగు వేసి

వాడు. the horse threw out his *s గుఱ్ఱము తన్నినది. she is light *ed అది పూనిమీద తిరిగే టది. they laid him by the *s వాడిన్ని చెరలో పెట్టినారు. he is out at *s వాడి చెప్పులు చినిగి పోయినవి. the * of a loaf రోని తినగా మిగిలిన రొట్టెముద్ద.

To Heel, hēl, *v. n.* to lean to one side వొరుగుట. the ship *ed with the wind గాలిచేత ఆ వాడ వొడ్డిగిలినది.

Heel-ball, *n. s.* blacking for shoes జోళ్లకు కప్పు వేసే కాటుకవుండ.

Heel-piece, hēl'pēce, *n. s.* a piece fixed on the hinder part of the shoe జోడుకు గుదికాలి కింద వేసికుట్టే తోలుబిళ్ళ.

Heft, heft, *n. s.* See Haft.

Hegira, hė-ǵī'ra, *n. s.* మహమ్మదుశకము, అనగా మక్కా దేశమును విడిచి మహమ్మదు శైలుదేరిన దినము మొదలుకొని ఆరంభమైన మహమ్మదు శకము. శాలివాహనశకము ౧౫౪౪. హిజరి సం॥ ౧౨౫౫. ఫసలిసం॥ ౧౨౪౯. ఇంగ్లీషు సం॥ ౧౬౨౨.

Heifer, hef'ẽr, *n. s.* తరుపు. a buffalo * పడ్డ.

Heigh-ho, hī'hō, *interj.* అబ్బ, యిది కొంచెము ఆయాసముమీద చెప్పేమాట.

Height, hīt, *n. s.* పొడుగు, యెత్తు, ఔన్నత్యము. a castle on the * పర్వతముమీద వుండే కోట. on the lower *s కింది కొండలలో. in the * of the fever జ్వరము యొక్క ఉమ్మ్రరములో. in the * of the battle యుద్ధముమ్మరములో. this is the * of madness యింతకు మించిన వెర్రితనము లేదు. this is the * of injustice యిది పరమ అన్యాయము. in the * of summer యెండలు ముదిరినప్పుడు. utmost exertion, as, he put the horse to the * of his speed ఆ గుఱ్ఱము యెంత వడిగా పోగలదో అంతవడిగా విడిచినాడు.

To Heighten, hītn, *v. a.* అధికపరచుట, పొడిగించుట, యెక్కువచేసుట, హెచ్చుచేసుట this *s the injustice యిందుచేత ఆ అన్యాయము మరీ అతిశయించినది. varnish *s the colour మెరుగునూనెచేత వన్నె హెచ్చుతున్నది, అధికరిస్తున్నది.

Heightened, *adj.* అధికమైన, యెక్కువైన, హెచ్చిన.

Heinous, hā'nus, *adj.* అతిపాపిష్ఠి, చెడ్డ, ఘోరమైన. a * offence గొప్పనేరము, చెడ్డతప్పు. * sinner అతిపాపి, మహాపరాధి.

Heinousness, hā'nus-ness, *n. s.* పాపిష్ఠితనము, ఘోరత, క్షుద్రత. from the * of this crime యిది మహత్తైన పాపముగనక.

Heir, ār, *n.s.* కర్త, బాధ్యుడు, వారసు, or the elder son of a rich man భాగ్యవంతుని పెద్దకుమారుడు. the * apparent యువరాజు. a fellow * సమానమైన బాధ్యస్థుడు. * at law జ్ఞాతి. the ills that flesh is * to మనుష్యులు పడవలసిన సంకటములు.

Heiress, ār'ess, *n. s.* బాధ్యురాలు, కర్త, వారసు. an * భాగ్యవంతుని కూతురు.

Heirless, ār'less, *adj.* కర్తలేని, బాధ్యులులేని, వారసులేని.

Heirloom, *n. s.* కులధనము, అనగా వొక వంశస్థులే పరంపరగా అనుభవించడానకు మాత్రము బాధ్యత గల వస్తువు. this sword is a * in our family యిది మాకు వంశపరంపరగా వుండే కత్తి.

Heirship, ār'ship, *n. s.* కర్తృత్వము, బాధ్యత.

Held, held, the *pret.* and *part. pass.* of Hold. పట్టెనది, పట్టిన. See To Hold.

Heliacal, hė-lī'-a-cal, *adj.* emerging from the lustre of the sun, or falling into it. సూర్య సంబంధమైన, సౌర. the * rising of a star సూర్య వియోగము, అనగా సూర్యునికి దూరముగా పోవడము. the * setting of a star సూర్యసంయోగము, అనగా సూర్యునికి దగ్గిరగా పోవడము.

Heliacally, *adv* సూర్యసంబంధముగా. when a star rising * నక్షత్రానికి సూర్యవియోగమయ్యేటప్పుడు, అనగా సూర్యుణ్ని విడిచి తొలిగిరాగా అని అర్థము. when a star setting * నక్షత్రానికి సంయోగము కలిగేటప్పుడు, అనగా సూర్యుడి దగ్గిరికి పొయ్యేటప్పుడని అర్థము.

Heliotrope, *n. s.* Sunflower ప్రొద్దుతిరుగుడుపువ్వు, అనగా సూర్యుడు యెట్టు తిరిగితే ఆ తట్టు తిరిగే పుష్పము.

Hell, hell, *n. s.* నరకము. as meaning the grave పీనుగను పెట్టే గొయ్యి. as meaning the devil సైతాను. or gambling house జూదపు చావడి, గ్రామ్యముగా జూదమాడే యిల్లు. a tailor's box (Johnson) కుట్టుపువాడు దొంగతనముగా గుడ్డలను కత్తిరించి దాచుకొనే పెట్టె.

Hell, hell, *adj.* (Johnson) పాపిష్ఠి, పాడు. * broth పాడుకషాయము, అనగా విషము. * doomed పాపిష్ఠి, శాపగ్రస్తమైన. * hound క్రూరుడు.

పాపిష్ఠివాడు. * kite పాడుగద్ద.

Hellebore, hel'lé-bóre, *n. s.* కటురోహిణి, ఔషధానికి వుపయోగమైన వొకపుష్పము, యిది చిత్తచాంచల్యమునకు తగిన ఔషధమని పూర్వము నమ్మినారు.

Hellenes, *n. s.* (the Greeks) గ్రీకుదేశస్థులు.

Hellenic, *adj.* (Grecian) గ్రీకుసంబంధమైన.

Hellenism, *n. s.* గ్రీకుదేశీయత్వము.

Hellenist, *n. s.* గ్రీకు భాషలో వ్యుత్పన్నుడైనవాడు.

Hellish, hell'ish, *adj.* చెడ్డ, నరక సంబంధమైన, పాపిష్ఠి. క్షుద్ర.

Hellishly, *adv.* దుర్మార్గముగా పాపిష్ఠితనముగా.

Helm, helm, *n.s.* of a ship. చుక్కాని. or helmet తలజీరా, ఇనుపకుల్లాయి. he was called to the * or became minister మంత్రి అయినాడు.

Helmed, helm'ed, *adj.* తలజీరా వేసుకొన్న, ఇనుపకుళ్ళాయి వేసుకొన్న.

Helmet, hel'met, *n. s.* ఇనుపకుళ్ళాయి, తలజీరా, బొమిడికము. శిరస్త్రాణము.

Helmsman, *n. s.* చుక్కాని తిప్పేవాడు.

Helot, *n. s.* గులాపువాడు, క్షుద్రుడు.

To Help, help, *v. a.* సహాయముచేసుట, ఉపకారము చేసుట. he *ed me with some money అతడు నాకు కొంచెము రూకలు సహాయము చేసినాడు. he cannot * it, he must go విధిలేదు వాడు పోవలెను, వాడు పోక విధిలేదు, వేరేగతిలేదు వాడు పోవలెను, వాడు పోక తీరదు. I cannot * it నేనేమిచేసేది, నన్నేమి యేమిఅనాదు. If she is ugly she cannot * it అది కురూపి, అయితే అందుకు అది యేమి చేయవచ్చును. how could I * giving it him దాన్ని నేను వాడికి యివ్వకతీరదు. I went to his house: how could I * it విధిలేక అతని ఇంటికి పోతిని, how could I * it నేనేమిచేతును. I could not * seeing it నేను చూడక విధిలేదు. I could not * laughing at the sight దాన్ని చూచి నాకు నవ్వు పట్టకూడక పోయెను. he *ed her down from the horse ఆమెను గుర్రము మీదినుంచి దించినాడు. he *ed me out of this difficulty నాకు యీశ్రమ నివారణము చేసినాడు. he *ed me up the wall నన్ను గోడమీదికి యెక్కించినాడు. will you * me up with this box and put it on my head ఈ పెట్టెను వొకచెయివట్టి నా తలమీదికి యెత్తు. to * at meals వడ్డించుట. will you * me to some rice? కొంచెము అన్నము వడ్డిస్తావా, వకటిని వడ్డించేదన్నప్పుడు * to అని వస్తున్నది. If you don't * me what am I to do నీవు వడ్డించకుంటే నేనేమిచేసేది. she *ed all the children alike బిడ్డలకంతా సరిగ్గా వడ్డించినది. It cannot be *ed యేమిచేసేది, చేయవలసినది యేమిన్ని లేదు. the horse is dead it cannot be *ed గుర్రము చనిపోయినది, మనము చేయవలసినది యేమిన్ని లేదు.

Help, help, *n.s.* సహాయము, గతి, దిక్కు, ఉపకారము, అనుకూలము. God is our * in time of trouble ఆపత్కాలమందు దేవుడే మాకు దిక్కు. there is no * for it, he must sell his house వేరేగతిలేదు వాడు యిల్లు అమ్మవలెను.

Helper, *n. s.* సహాయముచేసేవాడు, ఉపకారి.

Helpful, help'fŭl, *adj* సహాయమైన అనుకూలమైన.

Helpless, help'less, *adj.* గతిలేని, దిక్కులేని, అండలేని. నిరాధరువుగావుండే. a new born child is quite * అప్పుడు పుట్టిన బిడ్డకు స్వశక్తి లేదు. he is now in jail and quite * వాడు చెరలో దిక్కుదశలేక పడివున్నాడు. these * infants ఈ దిక్కుమాలిన బిడ్డలు. he is now old and * as a child వాడు యిప్పుడు ముసలివాడై బిడ్డవలె తినడము, తాగడము, కట్టడము అన్నిన్ని వాడికి పరాధీనముగా వున్నది. he is now sick in bed quite * వాడు యిప్పుడు రోగముతోపడి యెందుకున్ను అశక్తుడై వున్నాడు. a * wretch అనాధ, పతి. I am a * woman నేను స్త్రీబాలను, నేను దిక్కులేనిదాను.

Helplessly, *adv.* దిక్కులేక, నిరాధరువుగా. అండలేక.

Helplessness, *n. s.* దిక్కుమాలినతనము నిరాధరువు.

Helpmate, *n. s.* సహాయి, అనుకూలి. this word means either husband or wife మొగుడు, తోడు, పెండ్లాము. his * అతనిభార్య. her * దాని మొగుడు.

Helter-skelter, hel'tĕr-skel'tĕr, *adv* అడాబడా, దడబిడలుగా. వెనకాముందు విచారించక. the boys ran *పిల్లకాయలు తలా కాలు తెలియక పరుగెత్తినారు. he read through the book * దానిమీద జ్ఞాపకముంచక దడదడ చదివినాడు.

Helve, helve, *n. s.* గొడ్డలికాడ.

Hem, hem, *n. s.* the edge of a garment doubled and sewed to keep the threads from spreading అంచు, మడిచికుట్టినఅంచు. the noise uttered by a sudden and violent expiration of the

breath గొంతు సవరించుకోవడము. I heard him give a * వాడు గొంతుసవరించుకోగా విన్నాను. when he came to these words he cried * గొంతును సవరించుకొని యీ మాట అన్నాడు.

To Hem, hem, *v. a.* to close the edge of cloth by a * or double border sewed together అంచును మడిచి కుట్టుట. to enclose, to environ చుట్టుకొనుట. the dogs *med the stag in కుక్కలు ఆ జింకను నాలుగుతట్ల చుట్టుకొన్నవి.

To Hem, hem, *v. n.* to utter a noise by violent expulsion of the breath గొంతును సవరించుకొనుట.

Hemiplegia, *n. s.* పార్శ్వవాయువు.

Hemisphere, hem'i-sfēre, *n. s.* అర్ధగోళము, గోళార్ధము. the southern * భూగోళము యొక్క దక్షిణ భాగము. the northern * భూగోళము యొక్క ఉత్తరభాగము. in both *s భూగోళము యొక్క ఉభయ భాగములయందు.

Hemispherical, hem-i-sfer'ic-al, *adj.* అర్ధగోళాకారమైన.

Hemistich, hē-mis'tic, *n. s.* అర్ధశ్లోకము, శ్లోకార్ధము.

Hemlock, hem'lock, *n. s.* గన్నేరువేర్ళవంటి వొక విషముగలచెట్టు, వొకవిషౌషధి.

Hemorrhage, hem'or-rāģe, *n. s.* నెత్తురు వెల్లువ, రక్తప్రవాహము. a * took place నెత్తురు వెల్లవలుగా కారినది.

Hemorrhoids, hem'or-rôids, *n. s.* మూలవ్యాధి.

Hemp, hemp, *n. s.* నార, జనపనార. the * plant జనుము. another sort of * గోగునార. * seed జనపవిత్తనాలు. another sort produces an intoxicating drug or bhung గంజాయిచెట్టు బంగిచెట్టు. the * of the palm tree తాటినార.

Hempen, hempn, *adj.* జనపనార సంబంధమైన. * thread జనపపురి. * rope గోగునారపగ్గము.

Hen, hen, *n. s.* పెట్ట, పెంటి. ఆడకోడి. the water * నీరుకోడి. * coop కోళ్ళగూడు.

Henbane, *n. s.* (Hyoscyamum) వొకవిధమైన విష వృక్షము, విషౌషధి. black * కురాసాని వోమము. "This is a valuable article extensively used in the Dispensaries." Ainslie 1. 167.

Hence, hence, *adv.* and *interj.* ఇక్కడనుంచి, ఇది మొదలు, ఇకను, ఇందువల్ల, అవతలికి. he went * ఇక్కడనుంచి పోయినాడు. depart * అవతలికి పొండి. * to the end of the chapter ఇక్కడనుంచి అధ్యాయాంతమువరకు. two months * he will return ఇప్పటికి రెండు నెలలకు వాడు మళ్ళీవచ్చును. * ! or go, depart, begone పో, వెళ్ళు, లేచిపో. * to the king ! లేచి రాజువద్దికి పో. or therefore, hereby గనక, as, * he believed them ఇందువల్ల వాండ్లు చెప్పినదాన్ని నమ్మినాడు.

Henceforth, hence'fôrth, **Henceforward**, hence-fôr'wurd, *adv.* ఇది మొదలుకొని, ఇకమీదట.

Henchman, *n. s.* (Scotch) బంట్రోతు, బంటు, సేవకుడు.

Hen-hearted, hen'hârt-ed, *adj.* పిరికియైన.

Henna, *n. s.* See Hinna గోరంటుచెట్టు.

Hen-pecked, hen'peckt, *adj.* భార్యకుభయపడే, a * husband పెండ్లానికి వణికే మొగుడు.

Hen-roost, hen'rûst, *n. s.* పక్షులు నిద్రపొయ్యే స్థలము.

Hepatic, *adj.* belonging to the liver కాలేయంసంబంధమైన, యకృత్సంబంధమైన.

Hepatitis, *n. s.* పక్కశూల. the liver complaint పక్కశూలవ్యాధి.

Heptarchy, hep'târ-ky, *n. s.* యేడుగురు యేలే రాజ్యము.

Her, hĕr, *pron.* ఆమెయొక్క, దానియొక్క, ఆమెను, దాన్ని *'s ఆమెది, దానిది.

Herald, her'ald, *n. s* దూత, హర్కారా, చాటించేవాడు, భట్టువాడు, కట్టెగాడు, ప్రవరచెప్పేవాడు, అనగా వంశావళిని విచారించేశాస్త్రి. the cuckoo is the * of spring కోకిల వసంతకాలమును తెలియచేస్తున్నది కోకిలవసంతకాలమునకు సూచకముగా వున్నది.

To Herald, her'ald, *v. a.* చాటించుట.

Heraldic, *adj.* వంశావళి సంబంధమైన. * device వంశము యొక్క ముద్ర, వంశచిహ్నము.

Heraldry, her'ald-ry, *n. s.* Registry of genealogies వంశావళిశాస్త్రము.

Herb, erb, *n. s* Herbs are those plants whose stalks are soft, and have nothing woody in them; as grass and hemlock పచ్చి ఆకులు, కసవు, గడ్డి. garden *s or pot *s కూరాకులు. wild *s in general or forest *s కలకూర.

Herbaceous, her-bā'shus, *adj.* పచ్చి ఆకుల సంబంధ

మైన, ఓషధుల సంబంధమైన.

Herbage, herb'âge, *n. s.* ఆకు అలము, పచ్చిక. * and fuel తృణకాష్ఠములు.

Herbal, herb'al, *n. s.* ఓషధులను గురించిన పుస్తకము. or book of dried plants నానావిధమైన యెండిన ఆకులను చూపే పుస్తకము.

Herbalist, herb'al-ist, *n. s.* ఓషధిశాస్త్రవేత్త.

Herculean, her-cū'lé-an, *adj.* or strong అతిబలిష్ఠుడైన. or difficult అతిప్రయాసమైన, అతిదుష్కరమైన. a * task అపారమైన శ్రమ, భగీరథ ప్రయత్నము. or large, massy అతిస్థూలమైన, బ్రహ్మాండమైన.

Hercules, *n. s.* pronounced Her'-cū-leez భీముడి వంటి వొక శూరుడు.

Herd, herd, *n. s.* మంద. a * of cows ఆవులమంద, గోకమందలవులు a * of lions సింహముల గుంపు. the common * believe this nonsense యీ పిచ్చి మాటలను పిచ్చిమూక నమ్ముతారు. the degenerate * పశుప్రాయులు, పామరులు.

To Herd, herd, *v. n.* మందగూడుట, మందచేరుట, గుంపుకూడుట. why do you * with them? అటువంటి పశువులతో నీ వెట్లా తిరుగుతావు.

Herdsman, herds'man, *n. s.* పశువులను కాచేవాడు, మేపేవాడు, గొల్లవాడు.

Here, hēre, *adv.* and *interj.* ఇక్కడ, come * యిక్కడరా. look * యిటుగో Here! యిదిగో. *! take this యిదిగో దీన్ని తీసుకో. * and there అక్కడక్కడ మధ్యమధ్య, నక్కన్. he roams * and there అక్కడక్కడ తిరుగుతాడు.

Hereabout, **Hereabouts**, hēre'a-bouts, *adv.* ఈ ప్రాంతములో.

Hereafter, hēre-âf'tĕr, *adv.* ఇకను, ఇకమీదట, ఇతఃపరము, పరమందు. here and * ఇహమందు పరమందు.

Hereafter, hēre-âf'tĕr, *n. s.* పరము, పరలోకము.

Hereat, *adv.* ఇందువల్ల, ఇందునుగురించి.

Hereby, hēre-bȳ', *adv.* ఇందువల్ల.

Hereditable, he-red'i-table, *adj.* వంశపారంపర్యమైన.

Hereditary, he-red'i-tar-y, *adj.* వంశపారంపర్యమైన. * right వంశపారంపర్యమైన బాధ్యత. * lands పిత్రార్జితభూములు.

Herein, hēre-in', *adv.* ఇందులో.

Hereinto, *adv.* ఇందులోకి.

Hereof, hēre-of', *adv.* దీనియొక్క, యిందువల్ల. * he gave them to eat ఇందులో వాండ్లకు కొంచెము తినడానకు యిచ్చినాడు.

Hereon, hēre on', **Hereupon**, *adv.* ఇందుమీద, ఇందువల్ల.

Heresiarch, he-rē'zhi-ârc, *n. s.* a leader in heresy దుర్మత ప్రవర్తకుడు, దుర్మార్గులకు గురువు.

Heresy, her'é-sy, *n. s.* A false or vain creed తంత్రము, పిచ్చిమతము, అవాంతరమైన మతము, మతభ్రష్టత. the Aradhya creed is considered a * by orthodox Bramins ఆరాధ్యుల మతమును భ్రష్టమతముగా యెంచుతారు. The business of a quack doctor is considered a * by regular physicians కూరగాయ వైద్యము వైద్యశాస్త్రమునకు విరుద్ధముగా వున్నది. The words పాషండ మతము, నాస్తిక మతము are merely heresies from orthodox Hinduism In Acts XXVI. 5. the Greek word *airesis* is in English a *sect.* మతము C† A† సమయము F†.

Heretic, her'é-tic, *n. s.* మతభ్రష్టుడు, కులము చొచ్చినవాడు. A sectarian: one who propagates his private opinions in opposition to the Catholic Church మతాంతరము అవలంబించినవాడు. మతభ్రష్టుడు, కులముచొచ్చినవాడు. Ludicrously, any one whose opinion is erroneous, he is a *in matters of poetical taste వాడు మరాఠీ స్త్రీలవంటివాడు అనేవాడు. యేదారి అంటే కోదారి అంటాడు. This physician is a perfect * in his rules అందరున్ను పాయ్యేదోవ అది నేను పాయ్యేదోవ యిది అనేవాడు. in Titus III. 10. ధర్మభ్రష్టు A†.

Heretical, he-ret'i-cal, *adj.* మతభ్రష్టమైన మతవిరోధమైన. This is a * opinion ఇది విరుద్ధమైన మతము. The Bramins consider the Basava Puran a *book మతవిరోధమైన పుస్తకమంటారు.

Hereto, hēre-tū', *adv.* ఇందుకు.

Heretofore, hēre-tū-fōre', *adv.* ఇదివరకు, కిందట, పూర్వము.

Hereunto, hēre-un-tū', *adv.* ఇందుకు.

Hereupon, *adv.* See Hereon.

Herewith, hēre-with', *adv.* ఇందులో, ఇందుతో కూడా.

Heriot, *n. s.* Scotch కట్టుబడిమాన్యము, కట్టుబడి దారుడు.

Heritage, her'i-tāge, *n.s.* పిత్రార్జితము, దాయము.

Hermaphrodite, her-maf'rō-dīte, *n. s.* or Scrat, an animal uniting two sexes ఆడదిగాను మగవాడుగాను వుండేమనిషి. శిఖండి, ఇబ్బంది. a * brig ఇది వొకవిధమైన వాడ. brig న్ను గాను sloop న్ను గాను యిబ్బందిగా వుండేవాడ, ఉభయభ్రష్టత్వముగా వుండేవాడ.

Hermeneutically, *adv.* గూఢార్థము తెలిసేటట్టుగా. ఫలితార్థప్రకాశముగా. తాత్పర్యము తెలిసేటట్టుగా.

Hermeneuticks, *n. s.* A peculiar method of explaining scripture: the mystic import: గూఢార్థమును తెలియచేసే వ్యాఖ్యానము. ఫలితార్థమును చెప్పే వ్యాఖ్యానము, భావప్రకాశిక.

Hermetic, her-met'ic, **Hermetical,** her-met'ic-al, *adj.* శాస్త్రీయమైన. a * sleep యోగనిద్ర. a * image మూర్తివంతముగల విగ్రహము. chymical; thus, a seal వొక యుక్తినామము.

Hermetically, *adv.* chemically శాస్త్రీయముగా, భద్రముగా. a bottle * sealed మూతిని కరగకాచి వటకారతో మెలివేశి మూయబడ్డబుడ్డి. The house was * sealed against intruders ఆయింట్లోకి పోతుటిగ చొరడానకు యెడమలేదు, అనగా భద్రము చేయబడ్డది.

Hermit, her'mit, *n. s.* ఋషి, ముని, సన్యాసి వైరాగి, పరమేకాంతి. one gifted with supernatural powers సిద్ధుడు. he leads a * life వాడు యేకాంతశీలుడు.

Hermitage, her'mit-āge, *n. s.* ఆశ్రమము, ఋష్యాశ్రమము.

Hern, hern, *n. s.* కొంగ, బకము.

Hernia, *n. s.* బుడ్డ, వరిబీజము. he labours under * వానికి బుడ్డదిగినది.

Hero, hē'rō, *n. s.* వీరుడు, శూరుడు, పరాక్రమవంతుడు. Krishna is the * of the Magham and of the Bhagavatam ఈ రెండు గ్రంథములున్ను కృష్ణుని విషయమైనవి. Karna is one of the *es of the Mahabharat భారత శూరులలో కర్ణుడొకడు. at the end of the story the * and heroine are married కథాంతమందు నాయకి నాయకులకు వివాహమౌతున్నది. he is always the * of his own story వాడు యేవేళా తనమాహాత్మ్యమునే చెప్పుకొంటాడు. my *, our * ఇతడు, ఈయన, వీడు, my * went home ఇతడు యింటికి పోయినాడు. this often means the person regarding whom the story is; the * of the following story ఈ చెప్పబోయ్యే కథానాయకుడు.

Herod, *n. s.* అతిక్రూరుడైన వొకరాజు పేరు. he out heroded * వీడు వాడి తాతైనాడు. వీడు వాణ్ని మించినాడు.

Heroic, hē-rō'ic, **Heroical,** hē-rō'ic-al, *adj.* శౌర్యమైన, పరాక్రమముగల, శ్రేష్ఠమైన, ఘనమైన. * actions శూరకృత్యములు. a * devotion అతిభక్తి, వీరభక్తి. * fortitude అంత్యంత ధైర్యము. in the * ages కృతయుగమునందు.

Heroically, hē-rō'ic-al-ly, *adv.* శౌర్యముగా, పరాక్రమముగా, ధైర్యముగా.

Heroine, her'ō-ine, *n. s.* శూరురాలు, ధీరురాలు, వీరపత్ని, వీరభార్య. she is a perfect * అది మహాధైర్యవంతురాలు. * of a navel or play or * of a poem గ్రంథనాయిక. Sita is the * of the Ramayanam రామాయణమునకు గ్రంథనాయికి సీత. this often means the person regarding whom the story is, My *, Our * ఈమె, ఈపె.

Heroism, her'ō-ism, *n. s.* శూరత్వము, శౌర్యము, వీర్యము, పరాక్రమము, ధైర్యము. he shewed a great * ప్రాణానికి తెగించి తనశౌర్యమును అగుపరచినాడు.

Heron, her'on *n. s.* కొంగ, బకము. the purpled * పాముల నారిగాడు అనే వొక పక్షి.

Herondry, *n. s* కొంగలను పెంచే స్థలము.

Herpes, her'pēs, *n.s.* a kind of itch అక్కి. బొబ్బలు తామర, పురుకాకుట్టు.

Herring, her'ring, *n.s.* వొకవిధమైన చిన్నచేప, యివి గుంపుగుంపుగా వస్తవి. red * ఉప్పువేసిన చేప. * gutted బక్కవాడు, డొంకుమహాఋషి, యిది యెగతాళిమాట.

Herse, *n. s.* See Hearse.

Herself, hĕr-self', *pron.* ఆదే, ఆపే, ఆమె, తానే. See Self.

To Hesiate, hes'i-tāte, *v. a.* అనుమానించుట. శంకించుట, సందేహించుట.

Hesitating, *adj* అనుమానించే, సందేహించే.

Hesitation, hes-i-tā'shon, *n. s.* అనుమానము, సందేహము he did it without * వాడు శంకాటంకము

తేకుండా చేసినాడు.

Hesperian, *adj.* ఇది వొక అంత పేరు. * gardens ఇంద్రోద్యానము, చైత్రరథము.

Heteroclite, het'er-ō-clīte, *n. s.* లింగవిభక్తి వచనములయందు రూపవికల్పముగల శబ్దము.

Heterodox, het'er-ō-dox, *adj.* వికల్పమైన, విపరీతమైన, యిది మతవిషయక శబ్దము. they hold * opinions మతవిషయమై కొత్తకొత్త కల్పనలు చేస్తారు. they hold this * ఇది కొత్తకల్పన అంటారు ఇది వొక మతము కాదంటారు.

Heterodoxy, *n. s.* మతమైపరీత్యము. మతవిరుద్ధత.

Heterogeneous, het-er-ō gēn'yus, *adj.* సంకరమైన, నానావిధముగా వుండే. the Bharata is * collection of stories భారతములో నానావిధమయిన కథలు కలిసి వున్నవి.

To Hew, hū, *v. a.* గొడ్డలితో నరుకుట, కాకపని చేసుట, మలుచుట. he *ed the tree down ఆ చెట్టును కొట్టి పడవేసినాడు. నరికి పడవేసినాడు. he *ed an image of marble రాతి విగ్రహమును చేసినాడు. he *ed the rock to pieces ఆ రాతిని కొట్టి బద్దలు చేసినాడు.

Hewer, *n. s.* నరికేవాడు. మలిచేవాడు.

Hewn, *adj.* నరికిన, కొట్టిన, మలిచిన. he built the temple with * stones ఆ గుడిని మలిచిన రాళ్ళతో కట్టినాడు.

Hexagon, hex'a-gon, *n. s.* షట్కోణములు గలది. the cells of a honey comb are * తేనె తెట్టెలో వుండే రంధ్రములు షట్కోణములు గలవి.

Hexagonal, hegz-ag'ō-nal, *adj.* షట్కోణములుగల, ఆరుమూలలు గల.

Hexameter, hegz-am'ē-tĕr, *n. s.* వొక విధమైన శ్లోకము, యిందుకు గణములు ఆరు.

Hexangular, *adj.* షట్కోణములు గల.

Hey! hā, *interj.* హోహో, హాహా, ఓరే.

Heyday, hā'dā, *interj.* ఓరే, యిది కోపముమీద చెప్పే మాట.

Heyday, hā'dā, *n. s.* ముమ్మరమైనకాలము. in the * of youth వయసుయొక్క ముమ్మరములో. he was in the * of youth వాడికి అప్పుడు మంచి వయసు.

Heypass, *interj.* హూ, మంత్రశక్తి మాయశక్తి అని గారడి విద్యగాండ్లు అనేమాట.

Hiatus, hī-ā'tus, *n.s.* బీటిక, సందు, గ్రంథపాతము, గ్రంథలోపము.

Hiccough, Hiccup, hic'kup, **Hickups,** *n.s.* వెక్కిళ్లు, హిక్కా.

Hid, Hidden, *part. pass.* of Hide దాచిన, దాగిన, మరుగైన. the * import or inner meaning గూఢార్థము.

Hidalgo, *n. s.* (this word is Spanish) కులీనుడు, దొరకొడుకు, యిది Spanish శబ్దము.

To Hide, hīde, *v. a.* దాచుట దాచిపెట్టుట మరుగు చేసుట. clouds hid the hill ఆ పర్వతమును మేఘములు మూసుకొన్నవి. he has no place to * his head in వాడికి యిల్లు లేదు వాకిలి లేదు. or to flog, to thrash పులుముట, బాదుట, కొట్టుట.

To Hide, hīde, *v. n.* దాగుట, మరుగైపోవుట or to play at * and seek దాగిలిమూతలాడుట.

Hide, hīde, *n. s.* చర్మము, తోలు. a * of land గోచర్మమాత్రభూమి, అనగా వొక అనకపట్టునేల. యిది ప్రాచీనవాక్యము, యిప్పట్లో చెల్లదు. the phrase used in M. XIII. 2. 868 is literally గోచర్మ మాత్రభూమి.

Hidebound, *adj.* వొకతెవులుగల, చీడపట్టిన. యిది పశువులకు, చెట్లకు తగిలేటిది.

Hideous, hid'yus, *adj.* అఘోరమైన, భయంకరమైన, వికారమైన.

Hideously, hid'yus-ly, *adv.* అఘోరముగా, భయంకరముగా, వికారముగా.

Hideousness, *n. s.* అఘోరత వికారత, రోత. from the * of his face వాడి ముఖము భయంకరమైనది గనక.

Hiding, *n. s.* concealment దాగడము, మరుగు, అచ్ఛాదనము. or beating దెబ్బలు. they gave him a good * వాడ్ని బాగా పులిమినారు.

Hiding-place, *n. s.* దాగేస్థలము.

To Hie, hīe, *v. n.* త్వరగాపోవుట. they *d them home ఇంటికి త్వరగా వెళ్ళినారు. she *d her flight to the hill కొండకెగిరిపోయినది.

Hierarchy, hī'ē-rārc-y, *n. s.* or priestly order గురుపీఠము. of angels దేవదూతలయొక్క సభ. సింహాసనస్థులు. the celestial * దేవగణము, దేవదూతలయొక్క సైన్యము.

Hieroglyphical, hī-ē-rō-glyf'ic-al, *adj.* గూఢలిపిగావుండే, సాంకేతికలిపిగావుండే. బ్రహ్మలిపిగా వుండే.

Hieroglyphically, *adv.* గూఢభావముగా.

Hieroglyphicks, *n. s.* గూఢలిపి, సాంకేతికలిపి, ఆకృతి లిపి, అనగా యేనుగ అని వ్రాయవలిస్తే యేనుగఆకారము వ్రాస్తారు. his letter was merely * వాని జాబువంటి బ్రహ్మలిపిగా వుండినది.

Hierophant, *n. s.* మతాధిపతి, ముఖ్యమైన గురువు.

To Higgle, hig-gle, *v. n.* నచ్చుబేరమాడుట. పీకులాట బేరమాడుట.

Higgledy-piggledy, higgle'dy-piggle'dy, *adv.* కలగూరగంపగా, తలాతోకాలేక.

Higgler, hig'glėr, *n. s.* కోళ్ళను, కూరలను తీసుకొని వీధులవెంట తిరిగి అమ్మేవాడు.

High, hī, *adj.* పొడుగైన, ఉన్నతమైన. a * tree పొడుగాటిచెట్టు. a * mountain ఉన్నతమైన పర్వతము. * blood సత్కులము. * caste గొప్పజాతి. * church (name of a sect) వొకమతనామము. she has a * colour దానిముఖము యెర్రబడ్డది. * coloured, * red మంచియెరుపుగల. the * constable, the * sheriff ఇవి రెండున్ను సీమలో వుండే వుద్యోగ విశేషములు. * day పండుగ, విశేషదినము. * esteem మహాగౌరవము. a man of * family ఉత్తమకులస్థుడు. he is in a * fever వాడికి జ్వరము ముమ్మరముగా వున్నది. * flier అధిక పరువులు పరుగెత్తేవాడు. * ground మిట్ట. a man of * honor మానస్థుడు. * land కొండల ప్రదేశము. కొండలసీమ, మన్యము. * land chiefs మన్నెదొరలు. * lander కొండసీమవాడు, మన్యపువాడు, చెంచుమనిషి. the * landers or hill-people in the Telugu country are called చెంచువాండ్లు, బోయవాండ్లు, మన్యపువాండ్లు. English is in a * latitude ఇంగిలాండు equator అనగా అచ్చరేకకు దూరముగా వున్నది. * liver భోజనప్రియుడు, తిండిపోతు. * living అధికతిండిపోతుతనము. * living leads to disease అధికతిండిచేత రోగమువస్తున్నది. he is a very * man వాడు మహాగర్వి. * mindedness దొడ్డమనసు, పెద్దమనిషితనము. * noon మిట్టమధ్యాహ్నము. it was now * noon ఇంతలో మిట్ట మధ్యాహ్నమైనది. a * note or loud (in music) ఉదాత్తస్వరము, హెచ్చుస్వరము. * place (a sacred spot) మహాస్థలము, పుణ్యస్థలము. D†. says (ఉచ్చస్థానము. D†. పువ్వరిగెలు. H†. corn sells now at a * price ఇప్పట్లో ధాన్యపు వెల పొడిగి వున్నది. * priest పెద్దఅర్చకుడు. * road or * way ఘంటాపథము, పెద్దబాట, రాజమార్గము. * sea లోని సముద్రము. he was then on the * seas అప్పట్లోలోని సముద్రములో వుండినాడు. he did it in * style మహాఆడంబరముగా చేసినాడు, బాగాచేసినాడు దివ్యముగా చేసినాడు. it is now * time for dinner భోజనకాలము మించిపోతున్నది. it is now * time to wake out of sleep నిద్రలేవవలసిన సమయము మించిపోతున్నది. he spoke to them in a * or solemn tone వాండ్లతో గంభీరముగా మాట్లాడినాడు. he spoke in a * tone పెద్దగొంతు పెట్టుకొని మాట్లాడినాడు. * treason రాజద్రోహము. * water పోటు. it is now * water ఇది పోటు సమయము. to rob on the * way దారికొట్టి దోచుట. *wayman దారికొట్టి దోచేవాడు. * way-robbery దార్లుకొట్టి దోచేదొంగతనము. a * wind పెద్దగాలి. * words పెద్దమాటలు, తిట్లు, బెదిరింపులు. he had * words with them వానికి వారికి పెద్దమాటలు జరిగినవి. they came to * words వాండ్లకు పెద్దమాటలు జరిగినవి. with a * hand (Exod. XIV. 8.) మహాబలేన. A†. he did this with a * hand దీన్ని వాడు పుద్దండుడై చేసినాడు.

High, hī, *adv.* మిక్కిలి, నిండా, విస్తారము. this meat smells * ఈ మాంసము కంపుకొట్టుతున్నది. the dispute ran very * ఆ జగడము మరీమరీ పొడిగినది. the sea ran very * సముద్రము వుల్లోలకల్లోలముగా వుండినది, నిండాపోటుగా వుండినది. I searched * and low for the book ఆ పుస్తకమును నఖముఖాల వెతికినాను, అంతటా వెతికినాను. the water was as * as his waist నీళ్లు వాడికి మొలమట్టుకు వుండినది. * blown ఉబ్బిన, అతిశయించిన. * blown pride అధికగర్వము, మహత్తైనగర్వము. * born కులీనుడైన, మంచికులస్థుడైన. * bred సుశిక్షితుడైన. she is a * bred woman అది ప్రౌఢనాయకి. * fed పుష్టిగావుండే, బాగాపెంచిన. * flown or * flying అతి. * flown pride అతిగర్వము. * flown ambition అత్యాశ. a * description పూరికె పెంచిన వర్ణన. * heeled మిక్కిలైనగుదికాలుగల. the Moosulmauns wear * heeled shoes తురకవాండ్లు గుదికాళ్ళుయెత్తుగా వుండేజోళ్ళను వేసుకొంటారు. * mettled or * spirited సాహసముగల, ఘట్టిగుండెగల, అహంకారియైన. * minded దొడ్డమనసుగల, గర్వించిన.

In Rom. XI. 21. be not * minded (అహంకారంనక్పొత్తా. A†). గర్వపడవద్దు. * priced ప్రియమైన. * principled అభిమానాదియైన, సత్యవంతుడైన. * seasoned నిండా మసాలవేసిన, సంబారమువేసిన, నిండా తిరగబోసిన. * wrought పరిష్కారమైన, శృంగారమైన. a * wrought picture అతిదివ్యముగా వ్రాసినపటము. on * స్వర్గమందు. God who reigns on * స్వర్గాధిపతియైన దేవుడు. he is gone on * స్వర్గస్థుడైనాడు. అనగా చచ్చినాడు.

Higher, *adj.* comparative of High అధికోన్నత.

Highest, *adj.* superlative of High అత్యంతోన్నత, అన్నిట్లోపొడుగైన. he who rules in the * పరమండలమందుండియేలేవాడు.

Highly, hī'ly, *adv.* అతిశయముగా, గొప్పగా, ఘనముగా, చాలా, బహు, మిక్కిలి. it was * approved అతిమిక్కిలి అంగీకరించబడ్డది. * dressed అతిశృంగారమైన. * educated విద్యాపూర్ణుడైన * finished దివ్యముగా తీరిన, పరిపూర్తియైన. he was * pleased అతను మహాసంతోషించినాడు. he thought * of them వాండ్లను గొప్పగా విచారించినాడు.

Highmost, *adj.* అత్యున్నతమైన

Highness, hī'ness, *n.s.* ఔన్నత్యము, పొడుగు. His royal * the prince of Wales మహారాజరాజశ్రీ యువరాజుగారు. His * the Nabob మహారాజరాజశ్రీ నబాబుగారు. His *, her *, their *es అవి రాజవంశస్థులకు వుండే కితాబులు. As a Hindu title; his * Narrain Row నారాయణరావు గారు. her * Pedda Juggia మహాదేవులైన పెద్ద జగ్గయ్య.

Hight, *adj.* అనే. the town * Stratford స్ట్రాటు ఫోర్డు అనే పట్టణము.

Hightytighty, *adj.* వెర్రి, చపలమైన.

Hilarity, hi-lar'i-ty, *n. s.* ఉత్సాహము, ఆనందము, వేడుక.

Hilary, hil'ar-y, *n. s.* జనవరి నెలలో వచ్చే వొక పండుగ, యీ దినమందు సుప్రీంకోర్టులో వ్యాజ్య విచారణ ఆరంభమౌతున్నది.

Hilding, hil'ding, *n. s.* నీచుడు, క్షుద్రుడు.

Hill, hill, *n. s.* కొండ, పర్వతము. a small * దిబ్బ. a sand * ఇసుకదిబ్బ. a white ant * పుట్ట. as old as the *s అనాదియైన గోపురము పుట్టిన నాటినుంచి కలిగిన.

Hill-country, *n. s.* కొండల ప్రదేశము, మన్యభూములు.

Hill-fever, *n. s.* కొండల జ్వరము.

Hill-fort, *n. s.* దుర్గము.

Hillock, hil'lock, *n. s.* దిబ్బ, తిప్ప.

Hilly, hil'ly, *adj.* కొండలమయమైన. a * country కొండల దేశము, మన్యభూమి.

Hilt, hilt, *n. s.* కత్తిపిడి.

Him, him, *pron.* అతన్ని, వాణ్ని.

Himself, him-self', *pron.* తానే, తన్ను. of * తనకు తానే, స్వతః. See Self.

Hin, *n. s.* a measure అయిదుశేర్లు. యిది బైబిలులో వచ్చేమాట. యిది ఇంగ్లీషు శబ్దము కాదు. F† నడి.

Hind, hīnd, *n. s.* or Hindustan; both words are pure Persian, meaning Black హిందూదేశము.

Hind, hīnd, *adj.* (Comparative Hinder, Superlative Hindmost) వెనకటి. the * legs వెనకటి కాళ్లు. the * part వెనకటి భాగము. * quarter తొగ, యిది కటికవాండ్ల మాట.

Hind, hīnd, *n s.* ఆడతిరిక, లేడి. or country boor నాటుపురవువాడు. పల్లెటూరివాడు, కూలివాడు.

To Hinder, hīnd'ĕr, *v.a.* అడ్డగించుట, అభ్యంతరము చేసుట అటకాయించుట, ఆటంకముచేసుట. he *ed me from coming నన్ను రాకుండచేసినాడు. this *ed him from seeing it ఇందువల్ల దాన్ని చూడడానికి అభ్యంతరమైనది.

Hinder, hīnd'ĕr, *adj.* వెనకటి. the hinder part of the head పెడతల.

Hinderance, hin'dĕr-ance, *n. s.* అడ్డము, అభ్యంతరము, ఆటంకము.

Hindered, *adj.* అటకాయించబడ్డ, ఆటంకముచేయబడ్డ.

Hindermost, hīnd'ĕr-mōst, *adj.* వెనకటి.

Hindfoot, *n. s.* వెనకటికాలు.

Hindmost, hīnd'mōst, *adj.* వెనకటి.

Hindoo, Hindu, *n. s.* హిందువు, హిందుదేశస్థుడు. (the word is Persian, in which language *hind* means Black.) a * వొకహిందుదేశస్థుడు. the *s తెలుగు, అరవ, కన్నడి, బంగాళీ మొదలైనవాండ్లు. ముఖ్యముగా విష్ణు, శివ, భక్తులు.

Hindustani, *adj.* తురక. the * language తురక భాష, మ్లేచ్ఛభాష.

Hinge, hinĝe, *n. s.* కీలు, మొల. I heard the door

turned upon its *s ఆ తలుపు దాని బొంగరముమీద తిరగగావుంటిని. he was the great * of the plot ఈ కుట్రకు వాడేకీలు, వాడే మూలము.

To Hinge, hinge, *v. n.* to depend ఆధారముగా వుండుట, మూలముగా వుండుట. the whole business *s upon the minister యావద్వ్యవహారము మున్ను మంత్రిచేతిలో వున్నది. the whole business *s upon the permission of the Government దానికి ముఖ్యము రాజాజ్ఞ.

To Hint, hint, *v. a.* and *v. n.* సన్న చేసుట, సూచించుట, సైగచేసుట, ఎచ్చరించుట, జాడగా తెలియచేసుట. he *ed this to me దీన్ని వాడు నాకు జాడగా తెలియచేసినాడు. he *ed to me to go out of the room నన్ను బయటపొమ్మని జాడగా చెప్పినాడు.

Hint, hint, *n. s.* జాడ, సైగ, సన్న, సూచన, ఉదాహరణ. he gave me a * to come నన్ను రమ్మని జాడగా తెలియచేసినాడు. he took the * I gave నేను చేసిన జాడను కనుక్కొని ఆ ప్రకారము చేసినాడు. this word gives a * or clue to the passage ఆ వాక్యమునకంతా యీశబ్దము కీలుకుగా వున్నది.

Hip, hip, *n. s.* తుంటి. the *s తుంట్లు the haunches జబ్బలు. the * joints నడుగులు. she came with a child on her * బిడ్డను చంకనబెట్టుకొని వచ్చినది. a fair *ped woman నితంబిని. he has them on the * (Johnson) వాండ్లు అతనిచేతిలో తగులుకొన్నారు. a sort of berry వొకవిధమైన యెర్రని అడివిపండ్లు.

Hip, Hip, *interj.* an exclamation or calling to one ఓకి, ఒరే.

Hipped, Hippish, hip'pish, *adj.* (cant phrase for, Hypochondriacal, చీదరగావుండే. I feel quite hippish to-day ఇవేళ నాకేమో వికారముగా వున్నది.

Hippocrates, *n. s.* పూర్వకాలమందుండిన ఘనమైన వైద్యుడు, ధన్వంతరివంటివాడు. a son of * వైద్యుడు.

Hippogriff, hip'pō-griff, *n. s.* రెక్కలగుఱ్ఱము, యిది కవికల్పితశబ్దము.

Hippopotamus, hip-pō-pot'a-mus, *n. s.* నీరుగుఱ్ఱము అనే వొక జంతువు, యిది యేనుగవంటిది.

Hipshot, hip'shot, *adj.* నడుమువిట్టుకొన్న, నడుము తెగిన.

To Hire, hire, *v. a.* అద్దెకుతీసుకొనుట, కూలికిపెట్టుకొనుట. he *ed ten men to build this house ఈ యింటిని కట్టడానకు పదిమందికూలివాండ్లను పెట్టుకొన్నాడు. he *d a house వొక యింటిని బాడిగెకు తీసుకొన్నాడు. he *d a palankeen కూలివల్లకి పెట్టుకొన్నాడు. he *d false witnesses లంచమిచ్చి సాక్షులను కుదుర్చుకొన్నాడు. they *d themselves to me నావద్దకూలికి వుంటామన్నారు. he *d himself out కూలికి అమరినాడు, జీతానికి అమరినాడు. to * out or lend a vessel కేవుకు యిచ్చుట. he *d the palankeen to me ఆ పల్లకిని నాకు బాడిగెకు యిచ్చినాడు. to * or borrow a vessel కేవుకు తీసుకొనుట.

Hire, hire, *n. s.* అద్దె, కూలి, బాడిగె, సంబళము. or bribe లంచము.

Hired, *adj* కూలికిపెట్టుకొన్న, కూలికి అమరిన, బాడిగెకు తీసుకొన్న, బాడిగెకు విడిచిన, సంబళానికి పెట్టుకొన్న, సంబళానికి అమరిన. a * witness లంచానికి వచ్చిన సాక్షి. a * soldier or mercenary అవసరముమీద పెట్టుకొన్న సిపాయి, కూలిసిపాయి తత్కాలానికి పెట్టుకొన్న సిపాయి. a * boat కూలి పడవ.

Hireling, hire'ling, *n. s.* కూలివాడు, కూలిది.

Hirer, *n. s.* కూలికిపెట్టుకొనేవాడు, బాడిగెకు తీసుకొనేవాడు.

Hirsute, *adj.* Hairy, రోమశమైన వెండ్రుకలు పెంచుకొన్న, బొచ్చుగావుండే.

His, hiz, *pron.* ఆయనయొక్క, వాడియొక్క, అతని, వాని, ఇతని, తన. in * house స్వగృహమందు.

To Hiss, hiss, *v. n.* బుసకొట్టుట, బుస్సుమనుట, చుర్రుమనుట. the hot iron *ed when plunged into water కాలిన యినుమును నీళ్లలో ముంచితే చుర్రుమన్నది. the snake *ed పాము బుసకొట్టినది. they *ed his speech వాడు చెప్పిన మాటకు ధూత్కొమ్మనారు, అనగా కసురుకొన్నారు. he *ed to the dog కుక్కను పుసికొలిపినాడు, ఛూ అన్నాడు. ఈల వేసినాడు. he *ed the dog on the boar ఆ పందిమీద కుక్కను పుసికొల్పినాడు.

Hiss, hiss, *n. s.* బుస్సనడము. the snake gave a * పాముబుస్సుమన్నది. he feared their *es వాండ్ల కసిరివాతలకు భయపడ్డాడు.

Hissing, *n. s.* బుస, కసిరిపాట.

Hist, hist, *interj.* or silence సద్దు, మాట్లాడవద్దు.

Historian, his-tō'ri-an, *n. s.* కథికుడు, ప్రబంధకర్త, ఇతిహాసకర్త, చరిత్రముచెప్పేవాడు.

Historic, Historical, his-tor'ic-al, *adj.* కథారూపముగావుండే, కథానరణిగావుండే, చరిత్రసంబంధమైన. a historical style గ్రంథశయ్య.

Historically, his-tor'ic-al-ly, *adv.* కథానరణిగా.

Historiographer, his-tor-i-og'ră-fĕr, *n. s.* చరిత్రవ్రాసేవాడు.

History, his'tor-y, *n. s.* కథ, చరిత్ర, ఇతిహాసము, ఉపాఖ్యానము. a * of animals or natural * జంతువర్ణనము, జీవకోటివివరణము. local * స్థలపురాణము. this is matter of * ఇది ప్రసిద్ధమే, ఇది రూఢే. "the History of Job" జోబు వివరణ పుస్తకము. D†. In the titles of Hindu books various expressions, are used :— thus, the * of vijaya or Arjuna is called *the Vijaya Vilasam* విజయవిలాసము. the * of Aniruddha is called *the Aniruddha Charitra* అనిరుద్ధచరిత్ర. the * of Nala is *the Nalopakhyanam* నలోపాఖ్యానము. the * of Rama is *the Ramayanam* రామాయణము. the * of Bharata is *the Mahabharat* మహాభారతము. The * of Stella and the Genius is called *the Tara sasanka vijayam* తారాశశాంక విజయము. a * piece జరిగినపనిని జరిగినట్టే తిలి సేటట్టుగా వ్రాసివుండే చిత్రపని. on the wall was * piece regarding the death of Tippoo Sultan టీపు సుల్తాన చచ్చినది చచ్చినట్టే వ్రాసివుండిన పటము ఆ గోడమీదవుండెను.

Histrionic, his-tri-on'ic, *adj.* నాటకసంబంధమైన. the * art నాటకశాస్త్రము.

To Hit, hit, *v. a.* కొట్టుట, తగులుట, తాకుట, పొందుట. he * the mark గురినికొట్టినాడు. he did not * the mark గురితప్పినది- he tried to * me with a stone నామీద రాయి రువ్వజూచెను. you have * the sense అర్థమును సాధించినావు I cannot * the meaning నాకు ఆ యర్థము గ్రాహ్యముకాలేదు. he * me a blow నన్ను వోక దెబ్బ కొట్టినాడు. I was * on the head నాతలమీద దెబ్బతగిలినది. you have * the nail on the head నీకు ముఖ్యముగా కావలసినది యేదో అదే లభించినది. whether you * or miss నీవు గురినికొట్టినా కొట్టకపోయినా.

To Hit, hit, *v.n.* తగులుట తాకుట. at last I * upon the thief తుదకు ఆదొంగ నాకు తగిలినాడు. I * upon the word ఆ మాట చిక్కినది.

Hit, hit, *n. s.* దెబ్బ. he made a great * in the silk trade పట్టు వర్తకములో వోక దెబ్బకొట్టినాడు, వోక జవురు జవినాడు. there are 32 *s in fencing సాములో 32 అరవక్కు గలవు.

To Hitch, hitch, *v. n.* తగులుకొనుట, చిక్కుకొనుట. the rope *ed on the pin ఆ తాడు ఆమేకులో తగులుకొన్నది. or to limp in walking కుంటుట.

Hitch, hitch, *n. s.* చిక్కు, తగలాటము. these two pepole cannot be on good terms, there is a * between them వీండ్లిద్దరున్ను విహితముగా వుండనేరరు. వాండ్లకు ఒక పికులాట వున్నది. there is a * in his statement వాడు చెప్పేదాంట్లో కొన్ని పోయినది.

Hithe, hīthe, *n. s.* a small haven to land wares out of vessels or boats రేవు సరుకులు దించే చోటు.

Hither, hith'ĕr, *adv.* ఇక్కడ, ఇచ్చట, ఇచ్చటికి. * and thither ఇక్కడికి అక్కడికి, ఇవతలికి అవతలికి. on the * side ఈ ప్రక్కన.

Hithermost, hith'ĕr-mōst, *adj.* ఇవతలి, సమీపమైన. on the * side ఇవతలితట్టున. in the * country ఇవతలి దేశములో.

Hitherto, hith'ĕr-tû, *adv.* ఇంతాక ఇదివరకు, ఈ మట్టుకు.

Hitherwards, hith'ĕr-wurd, **Hitherwards,** *adv.* ఇటుకు, ఈవైపుకు. the army draws * సేన యిటు వస్తున్నది.

Hive, hīve, *n. s.* తేనెతెట్టె, తేనెగూడు. it was shaped like a bee- * తేనెతెట్టాకారముగా వుండినది, అనగా పొగటాలకాయ రూపముగా వుండినది.

To Hive, hīve, *v. a.* తేనీగలను చేర్చుట, అనగా తేనె తెట్టె కట్టేటట్టు చేసుట. he *d the bees in a hollow tree తొర్రగల చెట్టులో తేనీగలను కూర్చినాడు, అనగా తేనెతెట్టె కట్టేటట్టు చేసినాడు.

To Hive, hīve, *v.n.* తేనీగలుకూడుట,అనగా తేనెతెట్టె కట్టుట. the bees *d in the rock ఆ కొండమీద తేనీగలు గూడుకట్టినది, తేనె తెట్టకట్టినది.

Ho, hō, *interj.* ఓరీ. ఓయి.

Hoar, hōr, *adj*. నెరిసిన. * frost మురుగువంటి మంచు, మూగుమంచు, శోదహిమము.

Hoard, hōrd, *n. s.* సంచితము, నిక్షేపము, దాచిన ధనము. a * of corn ధాన్యపు పాతర.

To Hoard, hōrd, *v. a.* కూర్చిపెట్టుట, చేర్చిపెట్టుట, దాచిపెట్టుట, కూడబెట్టుట.

Hoarded, *adj*. కూర్చిపెట్టిన, చేర్చిపెట్టిన, దాచిపెట్టిన కూడబెట్టిన.

Hoarding, *n. s.* the act of a miser కూడబెట్టడము, దాచిపెట్టడము, ధనము. a screen of boards round a house while building చాటు, తెర, మరుగు.

Hoariness, hōr'i-ness, *n. s.* తెలుపు, నెరుపు. from the * of the mountain ఆ కొండమంచుపడి తెల్లగా వుండినందున.

Hoarse, hōrse, *adj* గొంతుకమ్మిన, గొంతురాసిన. he is * వాడికి గొంతు రాసినది.

Hoarsely, hōrse'ly, *adv*. గొంతుకమ్మికొని, గొంతు రాసి.

Hoarseness, hōrse'ness, *n. s.* గొంతుకమ్మురల.

Hoary, hōr'y, *adj*. తెల్లని, నెరిసిన.

Hoax, *n.s.* ఎగతాళికి చేసిన మోసము, మాయలు, పితలాటకము.

To Hoax, *v a.* ఎగతాళికి మోసపుచ్చుట, మాయచేసుట, పితలాటకము చేసుట.

To Hobble, hob'ble, *v. n.* కుంటినడుచుట.

Hobble, hob'ble, *n. s* కుంటినడక. or scrape పీకులాట, మోసము he got me into this * ఈ పీకులాటలో నన్ను తగిలించినాడు.

Hobble-de-hoy, *n. s.* కుర్రడు.

Hobby, hob'by, *n s.* (poney) ముద్దుగా వుండే చిన్న గుర్రము. or a ninny మూఢుడు, జడుడు. guns are his * వాడికి వుండే బులుపు తుపాకులమీద, వాడికి తుపాకులపిచ్చి పట్టినది.

Hobby-horse, *n.s.* కర్రగుర్రము, అనగా పిల్లకాయలు రెండుకాళ్ళసందున పెట్టుకొని పరుగెత్తే కొయ్య. books are his * పుస్తకాలు అంటే పడిచస్తాడు.

Hobby-horsical, *adj*. పిచ్చిబులుపులుగల.

Hobgoblin, hob-gob'lin, *n. s.* దయ్యము, పిశాచము, భూతము, కాటేరువంటిది.

Hobnail, hob'nāl, *n. s.* వాడయొక్క ఆణి, జోళ్ళకు కొట్టే ముతకఆణి. *ed shoes ముతక ఆండ్లు కొట్టిన జోళ్లు.

Hobnob, *n. s.* చెల్లుకుచెల్లు, యీడుకుయీడు, ప్రతికి ప్రతి.

Hock, hock, *n. s.* గుర్రముయొక్క కాలిచీలమండ. or wine వొకవిధమైన సారాయి.

Hockey, *n. s.* పిల్లకాయలుఆడే వొక ఆట, సొగటాల వంటి వొక ఆట.

Hocus-pocus, hō'cus-pō'cus, *n. s.* హూ మాయ కాళీ మంత్రకాళీ. or fraud మోసము, మాయ, పితలాటకము.

Hod, hod, *n. s.* సున్నము సేకాడగలతొట్టి, కాడకింది కిన్ని వోరుపైకిన్ని తిప్పిన ఘంట ఆకారముగా వుంటున్నది.

Hodge-podge, hodge'podge, *n. s.* కదంబము, కన్నది కలియవేసి వండినది, కలగూరగంప, సంకరము. this book is a * of blunders ఇది తప్పుల తడక.

Hoe, hōe, *n. s.* కొక్కెర, కలుపుతీసేగసిక, పార.

To Hoe, hōe, *v a.* కొక్కెరతోతవ్వుట, గసికతో తవ్వుట, పారతోతవ్వుట.

Hæmorrhage, *n s.* See Hæmorrhage.

Hog, hog, *n. s* పంది, సూకరము. you have brought your *s to a fine market (Johnson gives this proverb) మక్కాకు పోయి కుక్కతప్పాలు తెచ్చినావు.

Hogdeer, *n. s.* వొకవిధమైన చిన్న జింక.

Hoggish, hog'gish, *adj*. అసహ్యముగావుండే, కక్కురముగావుండే, రోతగావుండే, మడ్డిగావుండే.

Hogherd, hog'herd', *n. s.* పందులు మేపేవాడు.

Hogo, *n. s.* వెగటైనవాసన, యిది మరిగినవాడికి వాసన, మరగనివాడికి కంపు.

Hogplum, *n. s.* మారేడుపండు.

Hogshead, hogs'hed, *n. s.* పెద్దపీపాయి అరువై మూడు గాలములు పట్టేటిది.

Hogsty, *n. s.* పందిగుడిసె.

Hogwash, hog'wāsh, *n. s.* పంది తాగే తొట్టినీళ్ళు, కళ్ళము.

Hogweed, *n. s.* పునర్నవా యనే వొకవిధమైన మూలిక, గలిజేరుపల్లిక, తీవలోధపి.

Hoiden, hôiden, *n. s.* an awkward, rude, ill-behaved country girl పల్లెటూరి మోటుపడుచు.

To Hoist, hôist, *v. a* ఎత్తుట, పైకియెత్తుట, కప్పి కాటితో పైకియెక్కించుట, పైకిచేదుట. they *ed up the palankeen పల్లకీని యెత్తుకొన్నారు. the flag was *ed కొడిచేసినారు. they *ed sailచావలు

కట్టినారు, అంగీకరించినారని అంటారు.

Hoity Toity, *interj.* అయ్యో, అబ్బా, ఏమిచెప్ర.

To Hold, hōld, *v. a.* పట్టుట. he *s the sceptre in his hand వాడు రెంగోలును చేతపట్టుకొని వుంటాడు. the child could not * the fruit and let it fall ఆ బిడ్డ పండును చేతపట్టుకోలేక పడవేసినది. he held the goat by the horns ఆ మేక కొమ్ములను పట్టుకొన్నాడు. this box will not * all the books ఆ పుస్తకాలంతా యీ పెట్టెలో పట్టవు. broken cisterns that can * no water పగిలినందువనీళ్ళు నిలవనితొట్లు. the cocoanut *s water టెంకాయలోనీళ్ళువున్నవి. this stone *s gold ఈ రాతిలో నీళ్లువున్నవి this stone *s gold ఈ రాతిలో బంగారువున్నది. they * this right ఇది న్యాయమని అంటారు. they * this wrong ఇది అన్యాయమను కొంటారు. nothing took place that could be held unjust అన్యాయమన్నది జరుగలేదు. or to esteem ఎంచుట. thus: they held him a fool వాణ్ని పిచ్చివాణ్నిగా యెంచినారు. he *s me his enemy నన్ను శత్రువును కొంటాడు. he *s them in esteem వాండ్లను గౌరవము చేస్తాడు. he *s them in scorn వాండ్లను అలక్ష్యము చేస్తాడు. or to restrain అడచుట. he could not * his anger in వాడు కోపమును అణచలేకపోయినాడు. they held the castle కోటను కాపాడుకొన్నారు. the enemy still *s the town శత్రువులు ఇంకా పట్టణమును వదలలేదు. he *s the command of the army వాడు సేనాధిపతిగా వున్నాడు. they held a conversation for two hours రెండుఘడియల దాకా మాట్లాడుతూ వుండినారు. they held a council ఆలోచించినారు. he still held his course (or, way,) నిలువక సాగిపోయినాడు. the king held court to-day నేడు రాజు కొలువుకూటమునకు వచ్చినాడు. he held a fast ఉపవాసము వుండినాడు. he held a feast పండుగచేసినాడు. he was about to fire but on seeing who it was he held his hand కాల్చబోయి ఫలానివారని తెలిసిన మీదట మానుకొన్నాడు. they held a meeting సభకూడినారు. the two Judges held the same opinion ఇద్దరి న్యాయాధిపతులదిన్ని వొకటే అభిప్రాయముగా వుండినది. they asked him but he held his peace వాణ్ని అడిగినారు అయితే వాడు నోరు తెరవలేదు. but still he held his purpose అయినప్పటికిన్ని వాడు తన కార్యాన్ని విడవలేదు. they held service or held prayers in that hall ఆకూటములో పూజను జరిగించినారు. he *s the situation of minister వాడు మంత్రి వుద్యోగముతో వున్నాడు. * your tongue నోరుముయ్యి. he held back the money రూకలను బిగపట్టినాడు. he held down his head తలను వంచేసుకొన్నాడు. he held forth promises వాగ్దత్తములను మహా చేసినాడు. the doctors *s forth hopes of her recovery వైద్యుడు దానికి స్వస్థమౌనంటాడు. he held horse in గుర్రమును యీడ్చిపట్టినాడు. గుర్రమును నిల్పినాడు. he held in his breath ఊపిరిని బిగపట్టినాడు. in the sluice there are stones to * the water in నీళ్ళను నిలుపడానకు అలుగులో రాళ్లు వున్నవి. they * their land of me నా నేలను వాండ్లు గుత్తకు పుచ్చుకొన్నారు. they held me off నన్ను దగ్గర చేరనియ్యలేదు. they held him to his promise చెప్పిన ప్రకారము చేయుమని వాణ్ని నిర్బంధించిరి. the wind held the kite from falling గాలిపటము పడకుండా గాలి నిలిపినది. he began the study and held it on for two years చదవనారంభించి రెండేండ్లదాకా జరిగించినాడు. he held out his tongue నాలుకను చాచినాడు. he held up his head తలను పైకి యెత్తినాడు. this beam *s up the stone ఈ దూలము ఆరాతికి ఆధారముగా వున్నది.

To Hold, hōld, *v. n.* పట్టుట. కాకుట. లగించుట. ఇముడుట. పొసగుట. ఎంచుట. they * that this is false ఇది అబద్ధ మనుకొన్నారు. the wood broke but the leather held కొయ్య విరిగినది అయితే తోలు నిలిచినది. the rule does not * here ఆ మూత్రము ఇక్కడ చెల్లదు. why should you * back? నీవు యెందుకు వెనక తీస్తావు. he held forth all night రాత్రి అంతా మాట్లాడుతూ వుండినాడు. he could not * from weeping ఏడ్పును పట్టలేక పోయినాడు. the principle does not * good in practice ఈ సిద్ధాంతము అనుభవమునకు సరిపడదు. this *s good in all parts of India ఇండియా దేశములో సర్వత్ర యిది సహజమే. she was very angry but held in for a long time దానికి బహు కోపము వుండినది అయినప్పటికిన్ని తాళీపు తాళినది. I desired to * off

వాణిజ్య కరగా వుండుమన్నాను. the trade held on for many years ఆ వర్తకము అనేక సంవత్సరములు జరుగుతూవచ్చినది. he held on his course నిలువక సాగిపోయినాడు. the fort held out for two months against the enemy ఆకోట శత్రువులకు స్వాధీనపడక రెండు నెలల దాకా నిలిచినది. he will certainly die but I think he may * out for two months వాడు సిద్ధముగా చస్తాడు అయితే రెండు నెలలు తాళునేమో. this mortar*s together well, they put hair in it గచ్చు బాగా కరుచుకొంటున్నది, అందులో వెంట్రుకలను కలుపుతారు. this story does not * together well ఈ కథలో వొకటికొకటి అసందర్భముగా వున్నది. Many * to this belief ఈ నమ్మిక గలవారు మందికద్దు. this king had several barons *ing under him ఆరాజుకు తనకు లోబడ్డ జమీందారులు నానామంది వుండినారు. it rained in the morning but held up at noon తెల్లవారి వాన కురిసినది మధ్యాహ్నము తెరిపినది almost all the bramins * with their great divine Shankarachari నానామంది బ్రాహ్మణులు శంకరాచార్యులను అవలంబించి వున్నారు. ** ! తాళుతాళు,

Hold, hōld, *n. s.* పట్టు. we roused the tiger from his * ఆపులిని దాని వునికిపట్టులోనుంచి లేపినాము. he caught * of the rope దారాన్ని పట్టుకొన్నాడు. he got * of the house ఆ యింటిని లంకించుకొన్నాడు. this stone gives no * to the beam ఈ రాయి ఆ దూలమునకు ఆధారముగా వుండలేదు. this handle is not long enough, it does not give a good * ఈపిడి నిడివి చాలనందున పట్టుకోవడమునకు వుసులుగా వుండిలేదు. he kept his * for two hours రెండు ఘడియల దాకా పట్టినపట్టు వదలలేదు. he laid * of my hand నాచేతిని పట్టుకొన్నాడు. he lost his * వాడిపట్టు వదిలిపోయినది. he quitted his * పట్టును విడిచినాడు. he seized * of me నన్ను పట్టుకొన్నాడు. he took * of the stick కర్రను పట్టుకొన్నాడు.

Holder, *n. s.* పట్టుకొని వుండేవాడు, అనుభవించేవాడు. the * of an Izara or farm ఇజారాదారుడు. a * of rent free land మాన్యగాడు. the * of a bond పత్రమును పెట్టుకొని వుండేవాడు. the * of a leese for land పట్టాదారుడు. share * పాలికాపు See bottle-* సహాయి. ఉపజీవముగా ఉండేవాడు. అనగా ముష్టి యుద్ధము చేసేవానికి దప్పికొన్నప్పుడు యివ్వడమునకై చెంబులో నీళ్లుపెట్టుకొని వుండేవాడు.

Holdfast, hold'fast, *n. s.* పట్టు, కొక్కి.

Hole, hōle, *n s.* బొక్క, బొంద, బెజ్జము, రంధ్రము, ద్వారము, చిల్లి. the cloth went into *s ఆ గుడ్డలో కంతలు బడ్డవి. a * or cavern బిలము. గుహ. a * or pond పల్లము, గుంట, పడియ. a snake's * పుట్ట. a rat's * ఎలుక బొక్క, కలుగు a * dug through a wall by thieves కన్నము. a * in a tree తొర్ర. what a miserable * he lives in ఎంత దిక్కుమాలిన గుడిసెలో కాపురమున్నాడు, the arm * చంకచిప్ప, చొక్కాయ యొక్క చంక. the coat was torn in the arm * చొక్కాయ చంకలో చినిగినది. the arm * అనే మాటకు చంకపల్లము అనే అర్థము ప్రాచీనము, అది యిప్పుడు చెల్లదు.

Hole, Hoeli, *n. s.* or Holi feast (a Hindu festival) కాముని పండగ.

Holiday, *n. s.* or leave from work ఆటవిడుపు. * or anniversay యేటా వచ్చే పండగ. New year's day is * in the public offices కచ్చేరీలలో సంవత్సరాదికి శెలవు కద్దు. he gave them a week's *s వాండ్లకు వారము దినాలు శెలవు యిచ్చినాడు. Christmas *s క్రీస్తుమసు పండుగ శెలవు దినాలు. a mere * affection పండుగనాటి దయ, అనగా తత్కాలానికి తెచ్చుకొన్న అస్థిరమైన విశ్వాసము. Holy day ఇట్లా రెండుమాటలు వ్రాస్తే పుణ్య దివసమని భావము. as, the sabbath is a holy day ఆదివారము పుణ్యదివసము. a half * మధ్యాహ్నము మీద ఆటవిడుపు.

Holily, hōli-ly, *adv.* పరిశుద్ధముగా, పావనముగా, పుణ్యముగా, ధర్మముగా.

Holiness, hōli-ness, *n. s.* సుపావనత్వము. మాహాత్మ్యము. in Latin sanctitas సాంక్తిత, పుణ్యము purity, religious goodness సాంక్తిత పావనత, సుపావనత్వము, పరిశుద్ధత, పవిత్రత, పునీతత్వము. or piety భక్తి, సద్భక్తి, or blamelessness సదాచారము, సత్ప్రవర్తన, శుచి. (*Dz.* says పుణ్యము, ధర్మము, శుచిత, పుణ్యాచరణము. the state of being hallowed: dedication to religion మహిమ, మాహాత్మ్యము.) he denies the * of the Sabbath ఆదివారమునకు వొక మాహాత్మ్యము

తేదంటాడు. ఆదిహారమునకు పావనత్వము తేదంటాడు. on account of the * of this temple ఆది పుణ్యస్థలము గనక. they observe great * of life వాండ్లు నిండా పావనమూర్తులై ప్రవర్తిస్తున్నారు. సదాచారవంతులై ప్రవర్తిస్తున్నారు. the title of the Pope, "His Holiness" శ్రీమత్, శ్రీమద్గురువులవారు. In Hebr. XII. 14 పరిశుద్ధత G†. పుణ్యము C† In I Tim. II. 15. పవిత్రత A†. In III. 12. పుణ్యము. A†. భక్తి F† K† P†.

Holla, hol-lō, Holloa, *interj.* ఒరే, ఓ, ఓహో. hoops and holloas కూతలు, కేకలు. బొబ్బలు.

To Holloa, *v.n.* ఒరే యని కేకవేసి పిలుచుట ఓయని కేకవేసి పిలుచుట, కేక వేసుట.

Holland, hol'land, *n. s.* హాలండనే వోలాందావాండ్ల దేశము. యిది ఇంగిలండుకు సమీపము. New * న్యూహాలండనే దీవి యిది ఇంగ్లాండునేదీవికి సమీపము. or linen వొకవిధమైన గుడ్డ. *s or gin వొకవిధమైన సారాయి, కల్లువంటిది.

Hollow, hol'lō, *adj.* బోలుగావుండే. బొంగుగావుండే, బూటకమైన, పితలాటకమైన, మాయమైన. a * bamboo బోలువెదురు, బొంగు. a * tree తొర్ర మాను. a * nut పుచ్చినవిత్తు. a * tooth పుచ్చిన పల్లు. they filled the * stick with lead ఆ బోలుకర్రను సీసముతో నించినారు. a * spot పల్లగావుండే స్థలము. a * valley పల్లముగా వుండే కొండచరి. I saw his * cheeks and * eyes and heard his * voice వాడి అంటుకొని పోయిన చవడలను లోపల్లి గుంటకండ్లనున్ను చూచి వాడి విహీన స్వరమునున్ను విన్నాను. a * way పల్లములో వుండేదారి. * promises వట్టి వాగ్దత్తములు. he looked upon this as a * pretext ఆది వట్టి సాకు అనుకొన్నాడు. * truce మాయసమాధానము.

Hollow, hol'lō, *n.s.* తొర్ర, బోలు, బొక్క, బొంద, పల్లము. there was a * in the hill ఆ కొండలో వొక గుహ వుండినది. there was a * in the wall for the lamp గోడలో దీపము పెట్టడానకు వొకగూడు వుండినది. the house lies in a * ఆ యిల్లు వొక పల్లములో వున్నది. the * of the bamboo was filled with water ఆ వెదురు బొంగులో జలమును పోసి నించినారు. the * of the back నడ్డివల్లము. he brought some water in the * of his hand వాడి పుడిసెటిలో కొంచెము నీళ్ళు తెచ్చినాడు. the * of the joined hands దోసిలి. the * of the thigh జబ్బపల్లము.

To Hollow, hol'lō, *v. a* తొలుచుట, బొక్కచేసుట. పల్లము చేసుట. a ruby *ed so as to be transparent కుచ్చె తీసిన కెంపు.

To Hollow, hol'lō, *v. n.* or to shout అరుచుట, కూసుట, కేకవేసుట, యిది సిద్ధశబ్దము. he *ed to me to come నన్ను రమ్మని కేకవేసినాడు.

Hollowness, hol'lō-ness, *n. s.* బోలుగా వుండడము, మాయ, మోసము.

Holly, hol'ly, *n. s.* మోదుగవంటి వొకచెట్టు.

Hollyhock, hol'ly-hock. *n.s.* వొకవిధమైన పుష్పము.

Holm, hōm, *n. s.* వొక చిన్నదీవి.

Holocaust, hol'ō-cāst, *n. s.* a whole burnt sacrifice సర్వావయవహోమము, అనగా రవంతైనా మిగలకుండా పశ్వవయవములంతా హోమము చేయడము. the house became a * ఆ యిల్లు రవంతైనా మిగలకుండా కాలిపోయినది.

Holp, hōlp, the old *pret.* of help. Did help ఇది ప్రాచీనశబ్దము.

Holpen, hōlpn, the old *pret.* and *pn pass* of help or Helped ఇది ప్రాచీన శబ్దము.

Holster, hōl'stĕr, *n. s.* జీనికిముందు రెండు పక్కల పిస్తోలువుంచే తోలుసంచులు.

Holy, hō'ly, *adj.* good, pious, religious మంచి, సత్, భక్తిగల, మతవిషయమైన పూజనీయ్యమైన, పూజ్యమైన. consecrated to divine use దేవార్పిత మైన, సమర్పితమైన. (the Sabbath was held * సత్పాతువుణ్య దినము.) pure, unstained నిర్మల మైన, పరిశుద్ధమైన పవిత్రమైన, పావనమైన, పునీత మైన. Sacred ధన్యమైన, దైవమైన, దైవసంబంధ మైన, పుణ్యమైన, మహనీయమైన, మిక్కుటమైన, అంటరాని. the * Lord పావనమూర్తి. In Ps. 86. 2. పుణ్యసంయుతం A†. In Zech. VIII. 8. పవిత్ర పర్వతం D†. In Hebr. IX. 12. the * place మహాపవిత్రస్థానం. A†. his * name Ps. 88. 21. ధర్మమయనామం A†D†. పరిశుద్ధనామం F†. a better phrase might be పావననామము. thus, in the Dasarathi Satacam పావననామ హరే యటంచు సుస్థిరమతులై సదాభజనసేయు మహాత్ముల &c. In 1 Cor. VII. 14 శుచి A†. పరిశుద్ధము G†. a * man పావనమూర్తి, సత్పురుషుడు, సత్పు రుషుడు, పుణ్యపురుషుడు, మహనీయుడు, మహాపురు

షుడు. visiting or waiting on * men సత్సేవ. a * book పుణ్యగ్రంథము. the priesthood is a * state ఆచార్యత్వం స్వము పొకసద్వృత్తి. money presented in a temple is considered * గుడిలో వచ్చిన రూక. Marriage is, among Protestants considered a * state గార్హస్థ్యము సత్స్థితి అని అంటారు. the * fire in a temple సంస్కారాగ్ని. a * place పుణ్యక్షేత్రము. మహాస్థలము. తీర్థము. * water తీర్థము. * bread ప్రసాదము. Note. In books written in Tamil or Telugu by Roman catholicks, the words used are (శ్రీ) తిరు. while Holy Spirit is written thus, (in Latin words untranslated) '*Sanctu*' *Spiritu*' సాంక్త స్పిరిత. A holy man are saint, 'Sanctus'సాంతుడు, మహాపురుషుడు. The saints పవిత్రలోకులు. (A† in Hebr. VI. 10.) A * act సత్కర్మము, సత్క్రియ, పుణ్యము, ధర్మము.

Holyday, hol'y-dā, *n. s.* the day of some ecclesiastical festival పుణ్యదివసము. Holy Day ఇట్లా రెండు మాటలుగా వ్రాస్తే పుణ్యదివస మని భావము. the Sabbath is a holy day ఆదివారము పుణ్యదివసము. Anniversary feast సంవత్సరానికొకమారు వచ్చే పండుగ. a day of rest from ordinary occupation ఆటవిడుపు.

Holy Land, *n. s.* యూదియాదేశము. దీన్ని Palestine, Syria అనిన్ని అంటారు.

Holy Office, *n. s* a name given to the Inquisition, a diabolical court మతనియమభంగములను గురించి శాధలిక్కు పాదుర్లు విమర్శచేసే న్యాయసభ.

Holy place, *n s* పుణ్యక్షేత్రము. మహాస్థలము. or shrine గర్భగృహము.

The Holy spirit, *n. s.* సాంక్తస్పిరిత. పరిశుద్ధాత్మ.

Holy water, *n. s.* తీర్థము. పావనోదకము.

Holy week, *n s.* పొకప దుగ. యిది మార్చి నెలలో నైనా ఏప్రిల్ నెలలోనైనా వచ్చే వారం దినాల పండుగ.

Holy-writ, *n s* పరిశుద్ధగ్రంథము. అనగా బైబిలు. he considered it as sacred as * దీన్ని వేదసమముగా యెంచినాడు. the Musulmans consider the Koran as * తురకలు ఖురానును దైవవాక్యముగా యెంచుతారు.

Homage, hom'āge, *n. s.* మర్యాద. సన్మానము దండము. వందనము. పూజ. prostrate * సాష్టాంగదండము.

Home, hōme, *n s.* ఇల్లు. స్వస్థానము స్వగృహము, యథాస్థలము ఎప్పటిచోటు. Dab. 202 line 8. I will give him a * వాడికి దిగడానకు చోటిస్తాను. he found a * under the tree ఆ చెట్టుకింద దిగినాడు. he has neither house nor * వాడికి యిల్లు లేదు వాకిలి లేదు. you may go * నీవు యింటికి పోవచ్చును. he is gone ఇంటికి పోయినాడు ఊరికి పోయినాడు. దేశానికి వెళ్ళినాడు. or country స్వదేశము. we have lately had no news from * ఇటీవల దేశములోనుంచి సమాచారము రాలేదు. he is always at * వాడు యెవేళా ఇంట్లోనే వుంటాడు. he did not feel at * with them వాండ్లకూ వీడికి పొసగలేదు. I felt at * with them వాండ్లకు నాకు చాలా అన్యోన్యముగా వుండినది. he is quite at * in Telugu వాడికి తెలుగు బాగా అభ్యాసమైనది. he is at * in that language వాడికి ఆ భాష కరతలామలకము. the fish is not more at * in water than you are in squabbling చేప లకు నీళ్ళు యెట్లాగో అట్లా నీకు కలహమే కల్యాణము. charity begins at * స్వయంతీర్థపరాకారయతి. తన్ను మాలిన ధర్మము లేదు. this is a * remark ఇది మనస్సుకు తగిలే దృష్టాంతము. why do you blame them? you should look at *! పొరుగని యేల అంటావు నీగతి యెట్టిదో చూడు. he is gone to his long * చచ్చినాడు. * sick స్వదేశభ్రాంతిగల.

Home, hōme, *adv.* కడాకు తీరా. బాగా he drove the nail * ఆ మేకును తీరా కొట్టినాడు. he pushed it * దాన్ని తీరా తోసినాడు. he brought the charges * వాడి వాజ్యములను పూర్తిగా రుజువు చేసినాడు. the offence was brought * to him వాడిమీద నేరము పూర్తిగా రుజువైనది. his letter is very * to this point ఇందున గురించి అతిస్పష్టముగా వ్రాసినాడు. the morals, inculcated in this book come * to every man's bosom ఈ గ్రంథములో వుండే నీతులు అందరి మనస్సుకున్ను బాగా తగులుతున్నవి *- bred ఇంట్లోనే పెరిగిన. పొరుగతెలియని ప్రపంచము యెట్టిదో యెరగని. బేలయైన. * felt మనసుకు తగిలిన. మనసులో నాటిన. * made ఇంట్లో చేసిన.

Home, hōme, *adj.* ఉత్పత్తిస్థానమైన, స్వస్థానసంబంధమైన. * produce ఆదేశములో పుత్పత్తి అయ్యే

నరుకులు. * price మొదటివెల. I should be content if I got the * price నాకు మొదటివెల వస్తే చాలును. * thrust దెబ్బపోటు, మంచిపోటు, మంచి దెబ్బ. * truth మనస్సుకు తగిలేదిది.

Homeless, *adj.* ఇల్లువాకిలి లేని. a * wretch దిక్కుమాలినవాడు.

Homeliness, hōme'li-ness, *n. s.* మోటుతనము, మడ్డితనము, వికారము. from the * of her dress దాని మోటవేషముచేతను.

Homely, hōme'ly, *adj.* మోటైన మడ్డియైన, వికారమైన. * dinner మడ్డికూడు.

Homer, hō'mĕr. *n. s.* హోమిరన్నే మహాకవి. a hebrew measure మూడుశేర్లు గల వొకకొలత, యిది బైబిలులో వచ్చేమాట.

Homespun, hōme'spun, *adj.* మోటైన, ముతకైన, మడ్డియైన.

Homestall, Homestead, *n. s.* ఇంటి ఆయకట్టు అనగా వొకకాపువాని యొక్క యిల్లు వాకిలి తోటదొడ్డి గలది.

Homeward, hōme'wurd, **Homewards,** *adv.* ఇంటికై. ఇంటివైపుగా, దేశానికై.

Homicidal, *adj.* ఖూనియైన హత్యయైన, క్రూరమైన.

Homicide, hom'i-cīde, *n. s.* మనుష్యహత్య, ఖూని. or murderer హత్యచేసేవాడు, ఖూనీకోరు.

Homily, hom'i-ly, *n. s.* ధర్మోపదేశ గ్రంథము.

Hominy, *n. s.* నూకలు, నడినూకలు, యిది American శబ్దము.

Homogeneous, hō-mō-gēn'yus, *adj.* సజాతీయమైన, అచ్చమైన, మిశ్రితముకాని.

Hone, hōne, *n. s.* a sort of pebble వొకవిధమైన సానరాయి, మంగలకత్తినూరేరాయి, పదునుపెట్టేరాయి.

Honest, on'est, *adj* పెద్దమనిషిగావుండే, న్యాయస్థుడైన, గృహస్థైన, న్యాయమైన, యోగ్యమైన, the cat is deceitful, the dog is * పిల్లి కపటి, కుక్క నిష్కపటి. he is an * man అతడు పెద్దమనిషి, అతను గృహస్థు. an * witness ప్రామాణికుడైన సాక్షి. we ought to be * towards our masters మనము కర్తృద్రోహము చేయరాదు. an * confession may do you good నీవు న్యాయముగా వొప్పుకొంటే నీకు మంచిది.it is my * conviction that you are wrong నాకు న్యాయముగా తోచిన దేమంటే నీవు తప్పినావు. is there no difference between an * woman and a whore? సంసారిన్ని గుడిసె వేటుకున్ను భేదములేదా. he made an * woman of her ముందరదాన్ని చెరిపినందున దాన్నే పెండ్లిచేసుకొన్నాడు. he, * man never dreamt of this అతడు పాపము అట్లాతలంచనేలేదు. In Philip. IV. 8 ఆదరణీయం A†.

Honestly, on'est-ly, *adv.* పెద్దమనిషిగా, న్యాయముగా, నిష్కపట్యముగా, యోగ్యముగా.

Honesty, on'est-y, *n. s.* పెద్దమనిషితనము, యోగ్యత, గార్హస్థ్యము, గృహస్థుమార్గము. he shewed his * in this statement ఇట్లా చెప్పడములో వాడి పెద్దమనిషితనాన్ని అగుపరచినాడు, అనగా యేమిన్ని వంచనచేయలేదు. she maintained her * in this critical affair ఈ సున్నితమైన వ్యవహారములో దాని మానమును కాపాడుకొన్నది. the difference between honour and honesty seems to be chiefly in the motive: the honest man does that from duty which the man of honour does for the sake of character. (Cumberland.)

Honey, hun'ē, *n. s.* తేనె, మధువు. virgin * జుంటితేనె.

Honey-bag, hun'ē-bag, *n. s* తేనెతిత్తి, అనగా తేనీగ కడుపులోని వొక అంగము, దీనితో తేనెను తీసుకొనిపోయి తెట్టెలో పెట్టుతున్నది.

Honey-coloured, *adj.* మధువర్ణమైన, పింగళలోహితవర్ణమైన, పింజరవర్ణమైన.

Honey-comb, hun'ē-cōm, *n. s.* తేనెతెట్టె. honey-combed చిన్నచిన్న రంధ్రములుగల, శిథిలమైన.

Honey-moon, hun'ē-mŭn, *n. s.* శోభనమైన మొదటినెల. during the * పెండ్లి అయిన కొత్తరికములో, అనగా శోభనమైన మొదటి నెలలో.

Honey-suckle, hun'ē-suckle, *n. s.* వొకవిధమైన పూలచెట్టు.

Honeyed, Honied, *adj.* మధురమైన మాధుర్యమైన, సరసమైన.

Honorary, on'or-ar-y, *adj.* జీతము లేక పట్టిగౌరవానికి పనిచూచే, పట్టిగౌరవమైన, పట్టినస్థానమైన. he resides in London yet he is an * Member of the Madras Literary Society వాను వుండేది సీమలో, వాడి పేరు మాత్రము యిక్కడ వుంటేకే గౌరవానికి పెట్టివున్నది. యిందువల్ల వాడికి

జమాలేదు ఖర్చూలేదు.

Honour, on'ur, **Honor**, *n. s.* గౌరవము. ప్రతిష్ఠ, మానము, మర్యాద. he treated them with much * వాండ్లకు నిండా మర్యాదచేసినాడు. she lost her * అది చెడిపోయినది. he was an * to his tribe ఆ కులానికి వాడు భూషణముగా వుండినాడు. a man of * మానస్థుడు, ప్రామాణికుడు. he is bound in * to tell the truth నిజముచెప్పకపోతే వాడేమి పెద్దమనిషి. the post of * యుద్ధములో రొమ్ము యిచ్చి నిలువవలసిన స్థలము. the seat of * గౌరవస్థలము, పరిహాసముగా మడ్డి, పిరుదు. do me the * to come to-morrow తమరు దయచేసి రేపటికి రావలెను. they did him * వాడికి సన్మానము చేసినారు. I have the * to acknowledge your letter తమజాబు చేరి శిరసావహించినాను. word of * పెట్టినఆన, సత్యసంధుడై చెప్పినమాట. upon my * I did not believe it నేను దాన్ని నమ్మలేదు సుమీ. he pledged his * that this was true అది నిజము కాకపోతే తన పెద్దమనిషితన మేమన్నాడు. I hope your * will excuse me తమరు నన్ను మన్నించవలెను His * ఆయన, దొరగారు. Their *s వారు దొరలు. ఈ మాటలు ముఖ్యముగా పోలీసు దొరలను గురించి ప్రయోగించబడుతున్నవి. His * ordered they should be released వాండ్లను విడుదలచేయుమని పోలీసు వారి వుత్తరవు అయినది. it is not there your * అక్కడలేదండి. అక్కడలేదయ్యా. Please your * he is gone అయ్యా వాడు పోయినాడు. they paid him the last *s వాడికి కర్మాంతములు చేసినారు. in * of his brother అన్నగారిపేరుపెట్టి. he held a feast in * of his brother's arrival అన్న వచ్చిచేరినాడని విందుచేసినాడు. a festival in * of Rama శ్రీరామోత్సవము.

To Honor, on'ur, **To Honour**, *v. a.* గౌరవము చేసుట, సన్మానముచేసుట, గొప్పచేసుట, మర్యాద చేసుట.

Honorable, on'ur-able, **Honourable**, *adj* ఘనమైన, గొప్పైన, పూజ్యమైన. he is an * man గొప్పవాడు, దొడ్డవాడు, పెద్దమనిషి, యోగ్యుడు. an * wife పతివ్రత, ఇల్లాలు. the * the Court మహారాజరాజశ్రీ కోర్టువారు. the * the Court of Directors or the *Company మహారాజరాజశ్రీ కుంఫినీవారు. the * the Governor మహారాజరాజశ్రీ గవనరు దొరగారు. the Right * the Governor in Council permitted this మహారాజరాజశ్రీ గవనరు దొరవారు ఆలోచన సభలో వుండి దీన్ని ఆమోదించినారు. the * Gentleman దొరవారు.

Honourably, on'ur-ab-ly, **Honorably**, *adv.* ఘనముగా, గొప్పగా, పూజ్యతగా, మర్యాదగా.

Honoured, **Honored**, *adj* గౌరవమైన, పూజ్యమైన. he is much * among them వాండ్లలో వాడు మహాపూజ్యుడుగా వున్నాడు.

Hood, hŭd, (an affix) తనము, త్వము. childhood శిశుత్వము, పైతనము. Boyhood చిన్నతనము, బాల్యము బాల్యావస్థ. manhood యౌవనదశ. when she reached womanhood అది పెద్దమనిషి యైనప్పుడు. neighbourhood ప్రాంతము, సామీప్యము. the priesthood (the office of priests) గురుత్వము. (the priests) గురువులు, పాదుర్లు. he was raised to the priesthood పాదిరి అయినాడు.

Hood, hŭd, *n. s.* పడగె. a kind of cap వొకవిధమైన టోపి. the serpent spread its * పాము పడిగె యెత్తినది. when the rain stopt he put down the * of the gig వాన విడవగానే బండియొక్క పడిగెను మడిచినాడు.

Hooded, *adj.* పడిగెగల. the * snake నాగుపాము.

To Hoodwink, hŭd'wingk, *v. a.* కండ్లకు గంతకట్టుట. మోసముచేసుట, మాయచేసుట.

Hoof, hûf, *n. s.* గొరిజె, ఖురము. a cloven * గిట్టలు. at last Ravana shewed the cloven * తుదకు రావణుడిమాయ బయిటపడినది.

Hook, hŭk, *n. s.* కొక్కి, కొండి వంకి.

Hook, hŭk, *n. s.* కొక్కి, కొండి, వంకి. a fish * గాలము. a pruning * దోటి. an elephant * అంకుశము. the man was swung with *s through his back (a Hindū rite,) వాడు సిడ్లాడినాడు. the cloak was fastened with *s and eyes ఆ యంగిని తగిలించుకోవడానకు వొకతట్టు కొండిన్ని వొకతట్టు వుంగరములున్ను పెట్టి కుట్టి వుండినది. a reaping * or sickle కొడవలి. a weeding * కొర్పె. a grappling * పాతాళ భేరి. a boat * పడవను తోయడానకున్ను యీడ్చుకోవడానకున్ను వుపయోగమైన అంకుశమువంటి దోటికర్ర. the boy was in his pot *s and hangers వాడు సున్నాలు చుట్టుతూ వుండినాడు. by*or by crook

I will pay it ఏలాగైనా యిచ్చివేస్తాను. these words were printed within *s [ ] ఈ మాటలకు కుండలీకరణము చేసి వుండినది.

To Hook, hŭk, *v. a.* తగిలించుట. he *ed a fish వాడి గాలముతో చేపచిక్కిన వట్టది he tried to * the branch కోటని కొమ్మకు తగిలించపోయినాడు he *ed me into that business ఆ పనిలో నన్ను తగిలించినాడు, వాడివల్ల మోసపోయినాను.

Hookah, *n. s* హుక్కా.

Hooked, hŭk'ed, *adj.* తగిలించిన, తగులుకొన్న. గాలములోబడ్డ, వంపుగావుండే. a * nose గరుడముక్కు.

Hoop, hûp, *n. s.* కట్టు. an iron * used for casks పీపాయికట్టు. this cask is bound with wooden *s యీ పీపాయికి కొయ్యకట్టు వేసివున్నది they were driving the cattle along with *s and halloos వాండ్లు కేకలు కూతలుబెట్టి పశువులముందు తోలుకొని పోతూ వుండిరి. a lady's *, or * petticoat వొక ప్రకారమైన పావడ, ఈ రేగింపు తో వచ్చే భూతము యొక్క పావడ వంటిది.

To Hoop, hûp, *v. n* అరుచుట బొబ్బలుపెట్టుట.

To Hoop, hûp, *v. a.* కట్లువేసుట. he *ed the cask ఆ పీపాయికి కట్లు వేసినాడు.

Hooping-cough, hûp'ing-cof, *n s.* కక్కు వాయిదగ్గు, యిందుచేత బిడ్డలు చావడము కద్దు.

Hoopoo, Hoopae, *n. s.* తలమీద కొండెగల వక పక్షి కూకుడుగువ్వ.

To Hoot, hût, *v. n.* గుడ్లగూబ కూసుట, వొకరిన్ని యెగతాళిచేసి కేకలువేసుట. I heard an owl *ing గుడ్లగూబ కూయగా విన్నాను.

Hooting, *n. s.* of an owl కూత. or derision అపహాస్యముగా అరవడము.

To Hop, hop, *v. n.* (as a bird) దుమికి దుమికి నడుచుట, as a boy వొంటికాలు పైకెత్తుకొని వొంటి కాలితో దుమికిదుమికి పోవుట.

Hop, hop, *n. s.* వొంటికాలిదుముకు. there was a * (meaning, a dance) at his house వానియింట్లో చదురుచేసినారు, యిది నీచ ప్రయోగము. Hops for beer చేదుగా వుండే వొక ఓషధి. దీని కషాయము పోసి బీరుసారాయి చేస్తారు. they are as thick as *s విస్తారముగా పడివున్నవి.

Hope, hōpe, *n. s.* ఆశ, కోరిక, నమ్మిక. there are no *s of his living బ్రతుకుతాడని ఆశలేదు, నమ్మకములేదు. I am in *s of success అవునని నాకు ఆశవున్నది, నమ్మకమున్నది. I have no *s of his returning వాడు మళ్లీవస్తాడనే ఆశ నాకు లేదు. I give up all *s of it నేను ఆ యాశను విడిచిపెట్టినాను. In I. Cor. XIII. 13. ప్రత్యాశ AB† ఆశ. C† నమ్మిక. FR† కోరిక. P†.

To Hope, hōpe, *v a.* కోరుట, ఆశించుట, ఇచ్ఛించుట, అపేక్షించుట. I * you will grant me this ఇది తమరు దయచేయవలెను. I * you will attend to my orders నీవు మాయాజ్ఞ వినవలసినది సుమీ. (యిది గద్దింపుమాట.) I * you will be better tomorrow రేపు నీకు బహుశః వొళ్ళు కుదురువవును. In I. Cor. XIII. 7. ప్రత్యాశన్నతే. A† కోరుట. P†.

Hopeful, hōpe'fŭl, *adj.* బాగా, బాగువడే. a * youth బాగల చిన్నవాడు, ముందుకు బాగల చిన్నవాడు. I was * of your aid (Pope in Johnson) తమకు సహాయము చేతురని ఆశగలవాడనై యుంటిని, నమ్మియుంటిని.

Hopefully, *adv.* ఆశగా, నమ్మికగా.

Hopeless, hōpe'less, *adj.* ఆశలేని, నిరాశయైన. I gave up the business as * అది అసాధ్యమని మానుకొన్నాను. a * under taking నిరాశయైన పని.

Hopelessly, *adv.* అతి, శుద్ధ. he is * stupid వాడు అతిమూఢుడు.

Hopelessness, *n. s.* నిరాశ.

Hopper, hop'pĕr, *n. s.* గోధుమపిండి విసిరే పెద్ద యంత్రములో గోధుమలు వేసేపెట్టె, తిరుగటిలో రంధ్రము.

Hopper, hop'pĕr, *n. s.* (Indian word for cake) అప్పము, దోశ.

Horary, hō'ra-ry, *adj* ఘటికా సంబంధమైన, కాలసంబంధమైన.

Horde, hōrde, *n. s.* తండా, అల్లరిమూక. a * of Pindarries పెండారీగుంపు.

Hording, *n. s.* a boarding or screen of boards, placed round houses under repair in London తెర, చాటు, మరుగు.

Horehound, *n. s* (betony, leaved species) అడవిబాకు. Ainslie 2. 477.

Horizon, hō-rī'zon, *n. s.* దిఙ్మండలము, వాలుగు తట్టా దృష్టి పారేంత దూరములో ఆకాశము భూమి

తోగాని సముద్రముతోగాని కలిసినట్టు అగుపడే దూరము. If we stand on a hill, we can see the * on all sides వకకొండమీద నిలిస్తే దిఙ్మండలము తెలుస్తున్నది, అనగా నాలుగుతట్లా కన్నుపారేంత దూరములో ఆకాశమున్ను భూమిన్ని కలిసినట్టువుండే రేఖ అగుపడుతున్నది. If we stand on the sea shore, we can only see the * seawards సముద్రపుగట్టున నిలిస్తే సముద్రముతట్టు కన్నుపారేంతదూరములో ఆకాశము సముద్రము కలిసినట్టువుండే రేఖ మాత్రమే అగుపడుతున్నది. If we stand in a garden or in a street, we cannot see the * మనము వొకతోటలోగాని వీధిలోగాని నిలిస్తే మనకు దిఙ్మండలము అగుపడనేరదు. we could just see the ship in the * ఆవాడ మాకు కన్నుపారేంత దూరములో అగుపడ్డది. a cloud arose in the political * దేశములో వక ధూమము పుట్టినది.

Horizontal, hor-i-zon'tal, *adj.* అడ్డముగా వుండే, వొకతట్టువాలని, చదరమైన. the surface of water is always * నీళ్ళు యెప్పుడున్ను పరచినట్టు వుంటున్నది, చదరముగా వుంటున్నది the beam of the scale was not * the weights being unequal రెండు వైపులా బరువు సమముగా వుండనందున త్రాసుకోల సరిగ్గా వుండలేదు, అనగా వకతట్టు మొగ్గుతున్నది. In this window, there were three perpendicular bars and three that were * ఈ కిటికిలో మూడు నిడివికమ్ములున్ను మూడు అడ్డకమ్ములున్ను వుండినవి. the table is * but the desk slopes బల్ల సమముగా వుంటున్నది, డెస్కు వాలుగా వుంటున్నది. Some Hindūs wear a perpendicular mark in the forehead and others wear a * one హిందువులలో కొందరు నిలువుబొట్టు పెట్టుతారు, కొందరు అడ్డబొట్టు పెట్టుతారు. the floor is *, the wall is perpendicular తళవరస సమముగా వున్నది గోడ నిలువుగా వున్నది.

Horizontally, *adv.* flat చదరముగా. not standing అడ్డముగా, పండుకొన్నట్టుగా. beams placed * పండబెట్టిన దూలములు.

Horn, hôrn, *n. s.* కొమ్ము శృంగము. or bugle వూదేకొమ్ము. French * తుతారి. the *s of a snail నత్తగుల్ల పురుగు యొక్క కొమ్ములు. a cup made of * కొమ్ముగిన్నె. a * of ale చెంబెడు సారాయి. the *s of the moon చంద్రవంకయొక్క మొనలు. to take the bull by the *s వది అసాధ్యమంటారో దాన్ని సాహసము వహించి చేసుట. if you will not take the bull by the *s, you cannot learn the grammar నీవు సాహసము వహించి పూనుకోకుంటే నీకు వ్యాకరణము రాదు. either * of this dilemma is equally painful ఈమిణకరింతలో యేవిధముగా చేసినా సంకటము గానే వున్నది, అటుచేసినా తొందరే, యిటుచేసినా తొందరే, యిందులో యెగదిస్తే బ్రహ్మహత్య దిగదిస్తే స్త్రీ హత్య. the sign of a cuckold. (Johnson) he has *s వశుప్రాయుడైనాడు, అనగా వీడి పెండ్లాము వూరిమీదపోయినది. a powder * తుపాకిమందు గొట్టము.

To Horn, hôrn, *v. a.* కుమ్ముట. కొమ్ములతో పొడుచుట.

Horn-book, hôrn'bŭk, *n. s.* A, B, C, D, పుస్తకము. ఓనమాల పుస్తకము, అనగా మురికి తగలకుండా వుండడానకై అద్దమువంటి కొమ్ముబిళ్ళను పైన వేసిన A, B, C, D, లు వుండే కాగితము.

Horned, hôrn'ed, *adj.* కొమ్ములుగల. * cattle పశువులు, ఆవులు, యెద్దులు, గొడ్లు.

Hornet, hôrn'et, *n. s.* a very large strong stinging fly, which makes its nest in hollow trees. కందిరీగ. by this folly he raised a nest of *s about his ears వాడి అవివేకముచేత అందరు వాడిమీద రేగినారు.

Hornless, *adj* బోడి, కొమ్ములులేని.

Hornmad, *adj* వెర్రివాడైన.

Hornpipe, hôrn'pîpe, *n s.* వొకవిధమైన హాస్యతాండవము. ఆయాటకు అనుగుణ్యమైన వొక రాగము, సారంగరాగమువంటిది.

Horny, hôrn'y, *adj.* కొమ్మువంటి, గడుసుపారిన, కాయగాచిన. the * beak of the crow కాకియొక్క గడుసైన ముక్కు. the nails are * గోళ్లు కొమ్మువంటివి. Tortoise shell is * తాబేలు పెంకు కొమ్మువంటిది. a labourer's hands are * పనిచేసే వాడిచేతులు కాయగాచి వుంటవి. the sole of the heel is * గుదికాలికోలు మహాగట్టిగా వుంటున్నది. the * eyes of age వృద్ధాప్యముచేత కలిగిన మందదృష్టి. a * swelling కంతి, కణితి.

Horologe, hor'ô-lôge, *n s* గడియారము.

Horoscope, hor'ô-scôpe, *n. s.* జాతకము, జాతచక్రము, కోటి.

Horrescent, *adj.* నిక్కపొడుచుకొన్న.

Horrible, hor'ri-ble, *adj.* ఘోరమైన. అఘోరమైన, దారుణమైన, భయంకరమైన.

Horribleness, *n. s.* అఘోరత. రోత, చీదర.

Horribly, hor'ri-bly, *adv.* ఘోరముగా, భయంకరముగా, అసహ్యముగా, రోతగా.

Horrid, hor'rid, *adj.* ఘోరమైన, భయంకరమైన, చీదరైన, రోతైన, పాపిష్ఠి. a * wretch పాడుగొడ్డు. a * whore పాడులంజ.

Horridly, *adv.* అఘోరముగా, అసహ్యముగా, రోతగా.

Horrific, hor-rif'ic, *adj.* అఘోరమైన, భయంకరమైన.

Horrified, *adj.* అఘోరపడ్డ, భయపడ్డ. I was * అఘోరపడ్డాను, భయపడ్డాను.

Horrifying, *adj.* అఘోరమైన, భయంకరమైన.

Horripilation, *n. s.* గగురు, గగుర్పు, రోమాంచము, యిది సంతోషమువల్ల గాకుండా రోగమువల్ల గాని భయమువల్ల గాని కలిగేటిది.

Horror, hor'ror, *n. s.* భయము. భీతి, అఘోరము. they were trembling with * భయముచేత గడగడవణుకుతూ వుండిరి. the *s of war యుద్ధములో నడిచిన అఘోరములు. he related many *s వాడు అనేక అఘోరములు చెప్పినాడు. this news paper is full of *s ఈ కాగితములో వుండే వంతా అఘోరమైన సమాచారములు.

Horror-struck, *adj.* అఘోరపడ్డ, దిగులుపడ్డ.

Horsde combat, *adj.* అనుపయుక్తమైన. శిథిలమై పనికిరాకవుండే. this regiment is now * ఈ దండు యిప్పుడు శిథిలమై యుద్ధానికి పనికిరాకుండా వున్నది.

Horse, hôrse, *n. s.* గుర్రము. a stone * విత్తులు కొట్టని గుర్రము. he worked like a * i. e. diligently శ్రద్ధగా పాటుపడ్డాను, వంచనలేక పాటుపడ్డాడు. or Cavalry తురుపు రౌతు. తురుపు గుర్రములు, తురుపుసవార్లు. the Pindarry * or plunderers పెండారీ గుర్రము, కొల్లగుర్రము. తురుపు గుర్రములలో light *, heavy * అని రెండు విధములు గలవు. వీండ్లకు ఆయుధములలో భేదము కలదు. he rides the high * వాడు మహా అహంకారి. *for linen గుడ్డలు మొదలైనవి వేసే కొయ్యచట్టము. hobby * కర్ర గుర్రము.

To Horse, hôrse, *v. a.* గుర్రముమీదికి యెక్కించుట. he *d the regiment ఆ రెజిమెంటుకు గుర్రములను యిచ్చినాడు.

On Horse-back, hôrse'back, *adv.* గుర్రముమీద. he came * గుర్రము యెక్కి వచ్చినాడు.

Horsebeans, *n. s.* చిక్కుడుగాయలు, వీటివిత్తనాలు గుర్రములకు పెట్టుతారు.

Horseblock, *n. s.* గుర్రము మీదికి యెక్కడానకు యెత్తుగా వేసివుండే కొయ్యమొద్దు.

Horsebreaker, hôrse'brāk-ĕr, *n. s.* గుర్రమును తిప్పేవాడు, చబుకుసవారు.

Horsebreaking, *n. s.* అశ్వశిక్ష, గుర్రాలను తిప్పడము.

Horsechestnut tree, *n. s.* బాదగమానువంటి వొక వృక్షము.

Horsecourser, *n. s.* గుర్రమును తిప్పేవాడు, చబుకుసవారు.

Horsecucumber, *n. s.* పెద్దదోసకాయ.

Horsedealer, *n. s.* గుర్రాలవర్తకుడు.

Horsedoctor, *n. s.* గుర్రపువైద్యుడు.

Horsedung, *n. s* గుర్రపులద్ది.

Horseflesh, *n. s.* గుర్రపుమాంసము. he deals in * అతను గుర్రాలవర్తకము చేస్తాడు. as I knew nothing of * గుర్రాల వాటెము నాకు తెలియదు గనక.

Horsefly, hôrse'flȳ, *n s.* జోరీగ.

Horsegram, *n. s.* ఉలవలు, కనగలు.

Horseguards, *n. s.* Name of a particular regiment వొక రెజిమెంటుపేరు. Name of the Commander-in-Chief's office సీమలో సేనానాయకుని కచ్చేరిపేరు.

Horshair, hôrse'hār, *n. s.* గుర్రపుతోక వెంట్రుకలు, a * couch గుర్రపుతోక వెంట్రుకలతో అల్లిన మంచము, యిది మహాదమ్మముగా వుంటున్నది.

Horsekeeper, *n. s.* (Indian phrase for a groom) గుర్రపువాడు.

Horselaugh, hôrse'läf', *n. s.* మోటునవ్వు, పకాపక నవ్వడము.

Horseleech, hôrse'lēch, *n. s.* ఏనుగజలగ. పెద్దజలగ.

Horseman, hôrse'man, *n. s.* గుర్రముమీద యెక్కివుండే వాడు, రౌతు. he is a good * వాడు గుర్రపు సవారిలో సమర్థుడు.

Horsemanship, hôrse'man-ship, *n. s.* గుర్రపు సవారిలో గట్టితనము.

Horsemeat, hôrse'mēt, *n. s.* గుర్రపుమేత.

Horse-pistol, *n. s.* పెద్దపిస్తోలు.

Horseplay, hôrse'plā, *n. s.* మోటుసరసము.

Horsepond, hôrse'pond', *n. s.* గుఱ్ఱములను కడిగే గుంట, యిది కళ్ళెముగా వుంటున్నది.

Horserace, hôrse'rāce, *n. s.* గుఱ్ఱముల పందెము.

Horseradish, hôrse-rad'ish, *n. s.* the tree called * in India is మునగవేరు.

Horseshoe, hôrse'shû, *n. s.* లాడము.

Horsetail, *n. s.* గుఱ్ఱపుతోక. a crest కొన్ని దేశములలో తురుపుసవార్ల యినుపటోపి యొక్క పింఛము. In Musulman countries, a standard ఝుండా.

Horsewhip, *n. s.* కొరడా, చబుకు.

Horsewoman, *n. s.* గుఱ్ఱముమీద యెక్కివుండే స్త్రీ. she is a good * అది గుఱ్ఱపు సవారిలో గట్టిది.

Hortatory, hôr'ta-tor-y, *adj.* ఉపదేశకరమైన బోధయైన. * language బోధ, బుద్ధి.

Horticultural, *adj.* ఉద్యానవ సంబంధమైన, తోటపని సంబంధమైన.

Horticulture, hôr'ti-cul-tûre, *n. s.* ఉద్యానము, తోటపని.

Horticulturist, *n. s.* ఉద్యానశాస్త్రవేత్త.

Hosanna, hó-zan'na, *n. s.* దేవుణ్ని స్తోత్రముచేసేటప్పుడు చెప్పేమాట, జోహారు, జయజయ, మంగళం మంగళం. In Johnson XII. 18. ధన్యః A† స్తుతి K†.

Hose, hōze, *n. s.* మేజోళ్లు, ఇజారు. the * of a fire engine నిప్పునుచల్లార్చే జలయంత్రము యొక్క తోలుగొట్టము.

Hosier, hō'zhēr, *n. s.* మేజోళ్లు మొదలైనవి, ముళ్లు, అల్లికపని వుడుపులు. వీటిని అమ్మేవాడు.

Hosiery, *n. s.* ముళ్ళు అల్లికపని వుడుపులు.

Hospitable, hos'pi-table, *adj.* వచ్చినవాండ్లను ఆదరించే, అతిథి సత్కారముచేసే, పరామరికచేసే.

Hospitably, *adv.* అతిథి సత్కారముగా, పరామరికగా, వచ్చిన వాండ్లను ఆదరించి. he received them * వచ్చిన వాండ్లను ఆదరించినాడు, పరామరిక చేసినాడు.

Hospital, os'pi-tal, *n. s.* సత్రము, చావడి, వైద్యశాల, ఆతురశాల. English word, wrongly pronounced ఆస్పత్రి is generally used. The-lying in * దిక్కులేని స్త్రీలు ప్రసవించడానకై కట్టివుండే ధర్మసత్రము. the insane * వెర్రివాండ్ల ఆస్పత్రి. the lock * రోగము వేసిన సత్రము అనగా సెగరోగములు గల దిక్కుమాలిన ముండలను వేసిపెట్టే సత్రము. or school (as Christ's *) ధర్మబడి.

Hospitality, hos-pi-tal'i-ty, *n. s.* అతిథి సత్కారము, పరామరిక, వచ్చినవాండ్లను ఆదరించడము. they shewed him much * వచ్చిన వాణ్ని నిండా పరామరిక చేసినారు.

Host, hōst, one who gives entertainment to another విందుపెట్టేవాడు, ఇంటి ఆయన. including our *s there were ten people at table ఇంటి ఆయన యింటి ఆమెతోకూడా పదిమంది భోజనముచేసిరి. the land lord of an inn, or, paid * సత్రపువాడు. పూటకూళ్ళుపెట్టేవాడు. he reckoned without his * వచ్చే ఆక్షేపణము యెరగకుండా తానుగా వొక నిష్కర్ష చేసుకొన్నాడు. an army, numbers assembled for war దండు, సేన. any great number గుంపు, సమూహము. a * of masquetoes లక్షదోమలు. a * of objections వెయ్యి ఆక్షేపణలు. a * of children నూరుమంది పిల్లకాయలు. the * of heaven దేవదూతల సమూహము, నక్షత్ర సమూహము. the Lord of *s సేనాధిపతియైన దేవుడు. In Isa. XXVIII. 22. సేనానాయకుడు F† సైన్యాధ్యక్ష పరమేశ్వరః D†. సైన్యగణేశ్వర H†. Or sacrifice, according to the Romish rite, the consecrated wafer బలి, దేవుడికి నైవేద్యము చేసిన రొట్టె, బలిసాదము, మహాప్రసాదము, యిది రోమనుమతాచారము.

Hostage, hos'tāge, *n. s* One given in pledge for security of performance of conditions పూటగా పెట్టబడ్డవాడు, అనగా యుద్ధములో ఒప్పువడ్డవాడు చేసుకొన్న వొడంబడిక చొప్పున నెరవేరేదాకా కుదువగా పెట్టబడ్డవాడు. Tippo gave his sons as *s to the English until the matter should be settled ఆ వ్యవహారము తీరేవరకు టీపు తన కొడుకులను ఇంగ్లీషు వారివద్ద తాకట్టుగా వుంచినాడు.

Hostelry, *n. s* సత్రము, యిది ప్రాచీన శబ్దము

Hostess, hōst'ess, *n. s.* ఇంటి ఆమె, యజమానురాలు, సత్రపుది. See Host.

Hostile, hos'tile, *adj.* ప్రతికూలమైన, విరుద్ధమైన. the * army శత్రుసేన. they stood in * array ఎదురొడ్డి నిలిచినారు. the doctor was * to this వైద్యుడు యిది కూడదన్నాడు.

Hostility, hos-til'i-ty, *n. s.* పగ, వైరము, విరోధము, శత్రుత్వము, విరుద్ధము. they shewed much * to this plan ఈ యుక్తి కూడ దన్నారు. they were in a state of * వాండ్లు విరోధులుగా వుండినారు. hostilities have commenced యుద్ధసన్నద్ధులైనారు.

Hostler, os'lĕr, *n. s.* one who has the care of horses at an inn గుర్రపువాడు.

Hot, hot, *adj.* ఉష్ణమైన, కాక, వేడి. the iron is * ఇనుము కాగి వున్నది. కాలివున్నది. * close day ఉక్కగావుండే దినము. a * climate ఉష్ణదేశము. ఎండ హెచ్చుగా వుండేదేశము. it is very * or sultry ఉక్కగావున్నది. ఉమ్మదముగావున్నది. ఉడకపోస్తున్నది. a room that is * and close ఉమ్మదముగా వుండేయిల్లు. * weather or season ఎండకాలము, గ్రీష్మకాలము. * sunshine తీక్ష్ణమైన యెండ, చిర్రెండ. * wind నిప్పుగాలి. వడగాడ్పు. * water వేణ్నీళ్ళు. the water boils or is * నీళ్లు కాగుతున్నది. the water was boiling * నీళ్ళు మసులుతూ వుండినది. the water was some what * వెచ్చగా వుండినది. he made a * fire నిప్పును కాగా మంట చేసినాడు. this fire is not * enough ఈ నిప్పు రగలడము చాలదు. the troops kept up a * fire upon the town సిపాయీలు ఆ వూరిమీద చిటచిట కాల్చినారు. there was a * discussion మహాఘర్షణ జరిగినది. he was in * blood వాడు ఆగ్రహముగా వుండెను. a * engagement అఘోరమైన యుద్ధము, ప్రబలమైన యుద్ధము. they were in * pursuit of the thieves దొంగలను మహావడిగా వెంబడించిరి. a man of * temper ఉగ్రుడు. తుర్యుడు. I saw that he was very * after the money ఆ రూకలకు వాడు మహా ఆతురముగా వుండేటట్టు నాకు తెలిసినది. you will get into * water with them నీకూ వాండ్లకూ విరోధము వస్తున్నది. * in lust విరహతాపముగల. the * fit of a fever జ్వరకాక, జ్వరము యొక్క తీవ్రము. pepper is * మిరియాలు కారముగా వుంటవి.

Hotbed, hot'bed, *n. s.* a bed of earth made hot by the fermentation of dung వెచ్చునిపాది, అనగా పైన అర్ధాంగళప్పు చేసి అడుగున పేడయెరువు వేసిన వెచ్చునిపాది. this place is a * of vice ఈ స్థలము దుర్మార్గములకు ఆలవాలము, ఆలయము, పుట్టిల్లు.

Hotbrained, Hotheaded, hot-hed'ed, *adj.* సివంగియైన, మండిపడే, ముసురుమూతియైన.

Hotch-potch, *n.s.* కదంబము, కన్నది కలియవేసి వండినది. కలగూరగంప, సంకరము.

Hotcockles, hot-coc'kls, *n. s.* a play in which one covers his eyes, and guesses who strike him పిల్లకాయలు ఆడే వొకవిధమైన ఆట.

Hotel, hó-tel', *n. s.* పూటకూళ్లయిల్లు.

Hothouse, hot'hoŭse, *n. s.* ఉష్ణగృహము, అనగా సీమలో వుష్ణదేశపు చెట్లు పయిరు కావడానకై అద్దాలతో కట్టి అడుగున నిప్పులువేసి వుంచేయిల్లు.

Hotly, *adv.* వేడిగా, ఉగ్రముగా. he was * bent upon this దీనిమీద వాడికి నిండా ఆతురము వుండినది. they pursued him * అతణ్ని మహావడిగా తరుముకొని పోయినారు.

Hotness, *n. s.* కాక, వేడి, తీవ్రము, ఉగ్రము.

Hotspur, hot'spur, *n. s.* సివంగి, మండిపడేవాడు, ముసురుమూతి.

Hottentots, *n. s.* Cape of Good Hope అనే దేశము యొక్క అనాదికాపులు, వీండ్లు మహారోత కసుమల పువాండ్లని ప్రసిద్ధి. the hottentot venus పెద్ద పిరుదులుగల స్త్రీ.

Hough, hok *or* hoff, *n. s.* లోకాలు, మడమ, పశువు యొక్క గుదికాలు.

To Hough, hok *or* hoff, *v. a.* మడమలు, తెగగొట్టుట గుదికాలు నరము తెగకొట్టుట.

Houlet, *n. s.* గుడ్లగూబ.

Hound, hoŭnd, *n. s.* వేటకుక్క, రేచుకుక్క. a lag * సోమారి, అలసుడు.

To Hound, hoŭnd, *v.a.* కుక్కలను పైకి వుసుకొలుపుట.

Hour, oŭr, *n.s.* ఘంట, గడియ, కాలము, సమయము. the English reckon 24 *s in the day; but the Hindus divide it into sixty వొక దినానికి ఇంగ్లీషువారికి ౨౪ గడియలు, హిందువులకు ౬౦ గడియలు. three English *s are one watch మూడు ఘంటలు వొకఝాము. the twenty four *s రాత్రింబగలు అహోరాత్రి. eight and forty *s రెండుపగళ్లు రెండురాత్రిళ్లు. at that * ఆకాలమందు, ఆ ముహూర్తమందు, ఆ లగ్నమందు, ఆ సమయమందు, అట్టియెడ. at his last * వాడి అవసానకాలమందు. an evil * చెడ్డవేళ, వర్జము, రాహుకాలము. he came here in an evil * for them వాండ్ల దుష్కాలము వాడు యిక్కడికి వచ్చి

నాడు. his * was now approaching ఇంతలో వాడికి కాలము సన్నిహితమైనది. she passed her *s in weeping దానికి యేవేళా యేడుపే. at all *s కాలత్రయ మందున్ను, ఎప్పుడున్ను. he keeps early *s వాడు యేపనిన్ని పెందలకడ చేసుకొంటాడు. he keeps late *s వాడు యేపనిన్ని కాలములో జరుపుకోవడములేదు. the word * is often omitted: thus, it is now eleven ఇప్పుడు పదకొండు ఘంటలు. at a quarter to eight ఏడుమ్ముక్కాలు ఘంటకు. at half past four నాలుగున్నర ఘంటకు.

Hourglass, oŭr'glăss, *n. s.* ఇసుక గడియారము. a small drum shaped like an * డమరకము, ఢక్క, ఇసుక గడియారపు ఆకారముగా వుండే బుడుబుడుక.

Houri, *n. s.* వనదేవత, అప్సరస్త్రీ.

Hourly, oŭr'ly, *adj.* గడియగడియకు సంభవించే, ప్రతి గడియకు సంభవించే. there are * changes గడియకు వొకవిధముగా వున్నది, నిమిషానికి వొక విధముగా వున్నది. this is his * talk ఇది వాడి యెప్పటిమాటే.

Hourly, oŭr'ly, *adv.* గడియగడియకు. this medicine is to be taken * ఈ మందును గడియగడియకు తీసుకోవలసినది. the ship is * expected ఆవాడ రావడము గడియలమీద వున్నది. he is in * danger వాడికి గడియారము మీద వున్నది.

House, hoŭse, *n. s.* ఇల్లు, గృహము, లోగిలి. an upstair * మిద్దెయిల్లు. the Royal * రాజవంశము. they are of the same * వాండ్లు వొక యింటి వాండ్లు, వొకవంశస్థులు. the * of Parliament పార్లమెంటు సభవారు, యిందులో * of Lords అనిన్ని * of Commons అనిన్ని రెండుసభలు. he laid the matter before the * పార్లమెంటులో ఫిర్యాదు చేసుకొన్నాడు. the * consented to this దీన్ని పార్లమెంటువారు వొప్పుకొన్నారు. the India * కుంపినీవారు. or a company of merchants పాలివర్తకము. he established a * at Madras పట్టణములో వొకకోఠి పెట్టినాడు, వొక హావుసును పెట్టినాడు. the * of correction చెరసాల, బందేఖానా. to keep * తనచేతి దుడ్డుపెట్టి భోజనము చేయుట. he was my guest for 8 months and then kept * with me for 6 months మూడు నెలలు వూరికే మాయింట్లో భోజనము చేస్తూ వుండినాడు, తరువాత ఆరునెలలు తనచేతిదుడ్డు పెట్టి నాతో కూడా భోజనముచేస్తూవుండినాడు. an astrological * రాశి. * of office మరుగు పెరడు.

To House, hoŭse, *v. a.* ఇంట్లో చోటిచ్చుట, ఇంట్లో దాగ నిచ్చుట.

To House, hoŭse, *v. n.* వొకని యింట్లో దిగుట, వొకని యింట్లో దాగుట.

Housebreaker, hoŭse'brāk-ĕr, *n. s.* కన్నపుదొంగ. his jemmy or tool కన్నకోల.

Housebreaking, hoŭse'brāk-ing, *n. s.* కన్నపు దొంగతనము.

Housedog, *n. s.* పెంపుడు కుక్క.

Housedoor, *n. s.* తలవాకిలి, సింహద్వారము.

Household, hoŭse'hōld, *n. s.* కుటుంబము, సంసారము, ఇంటిజనము. he leaves all * affairs to his sister ఇంటి వ్యాపార మంతా వాడి అప్ప తల మీద వేసినాడు. * expenses మనోవృత్తి ఖర్చులు. a * god కులదేవత.

Householder, *n. s.* ఇంటియజమానుడు, స్వంతయింటి వాడు, గృహమేధి.

Householdstuff, hoŭse'hōld-stuff, *n. s.* తట్టుముట్లు గృహోపకరణములు.

Housekeeper, hoŭse'kēp-ĕr, *n. s.* head of a family ఇంటియజమానుడు, ఇంటిపెద్ద. a female superintendent ఇంటివ్యవహారము విచారించే పనికత్తె, బొట్లరు వుద్యోగములో వుండే ఆడది.

Housekeeping, hoŭse'kēp-ing, *n. s.* ఇంటివ్యవహారము, కాపురము చేయడము, సంసారము చేయడము. his wife knows nothing about * వాడి పెండ్లాము యింటికోతే యెరగదు.

Houseleek, *n. s.* వొకవిధమైన పుల్లి.

Houseless, hoŭse'less, *adj.* ఇల్లువాకిలిలేని, దిక్కుమాలిన.

Housemaid, hoŭse'mād, *n. s.* దాసిపె, కోసకత్తె.

Houseroom, hoŭse'rûm, *n. s.* ఇంట్లో కాపురము వుండడానికి యిచ్చేచోటు. they gave me * నాకు కాపురము వుండడానకు చోటు యిచ్చినారు.

Housewarming, hoŭse'wârm-ing, *n. s.* గృహప్రవేశము, గృహప్రవేశోత్సవము.

Housewife, hus'wif, *n. s.* ఇల్లాలు, సంసారపోడిమి తెలిసిన పెండ్లాము. she is a good * ఆపె సంసార పోడిమి బాగా తెలిసినది. she is a bad * అది దూబరదిండి. or bag సూదులు మొదలైనవి పెట్టు

కొని మదుపునంచి, కుట్టుపుకాని నంతెక.

Housewifery, huz'wif-ry, *n. s.* ఇల్లాలుతనము, సంసారపోషణ, గృహకృత్యము.

Housings, *n. s.* జీనిపోను, ఝూలు. గుర్రముమీద శృంగారముగా వేసే వలవంటి గుడ్డ

Hove, hōve, the *preterite* of Heave, at last the vessel * in sight తుదకు ఆ వాడ కనబడ్డది. See To Heave.

Hovel, hov'el, *n. s.* గుడిసె, కుటీరము.

Hoven, hōvn, *pa pass.* of Heave. See To Heave.

To Hover, huv'ĕr, *v. a.* కొద్దువేసుకొని చుట్టూతూ వుండుట. there were some kites *ing over the corpse ఆ పీనుగ వుండే స్థలానికి పైగా కొన్ని గద్దలు ఆడుతూ వుండినవి. the army was *ing on the borders of the country ఆ దండు ఆ దేశమూ చాయల తారాడుతూ వుండినది. while his soul was *ing on his lips నోట ప్రాణము పోతూ వుండగా.

How, how, *adv.* ఎట్లా, ఏలాగు, ఏవిధముగా. * should he pay the money? వాడు ఆ రూకలను యెట్లా చెల్లించును. * broad? ఎంత వెడల్పు. * long? ఎంతపొడుగు, ఎంతకాలము, ఎన్నాళ్లు. * many? ఎన్ని, ఎంతమంది, ఎందరు. * much ఎంత, ఏపాటి, ఏమాత్రము. * hot ఏమికాక. See * he beat me న న్నెట్లా కొట్టినాడో చూడు. often ఎన్నిమాట్లు.

Howbeit, how-bē'it, *adv.* అయినప్పటికిన్ని.

Howdah, *n. s.* (seat upon an elephant.) అంబారి, హావుదా.

However, how-ev'ĕr, *adv.* అయినప్పటికిన్ని.

Howitzer, how-it'zĕr, *n. s.* పొట్టిఫిరంగి.

To Howl, howl, *v. n.* కూసుట, యిదినక్క, కుక్క. కోతులు. వీటికూతను గురించినమాట. to utter cries in distress ప్రలాపించుట. the jackal *s నక్క కూస్తున్నది. the wolf *s తోడేలు కూస్తున్నది. the dogs * at the moon కుక్కలు చంద్రుణ్ని చూచి యేడుస్తవి. the child *s ఆబిడ్డ కుయ్యో మొర్రో అని యేడుస్తున్నది. the thief *ed when flogged కొట్టుతూ వుండగా ఆ దొంగ మొర్రో మొర్రో అని మొత్తుకొన్నాడు. the wind *s గాలి బుస్సు బుస్సుమని ప్రచండముగా కొట్టుతున్నది.

Howl, howl, **Howling,** *n. s.* కూత, మొత్తుకోళ్లు, ప్రలాపము, ప్రచండమైన స్వనము. See To Howl.

Howling, *adj.* గింయుమనే. in the * wilderness గింయుమనివుండే ఘోరారణ్యమైన అడవిలో In Deut. XXXII. 10. అరణ్యభూమిలో మృగధ్వనిగల భూన్యమైన అధ్వాన్నములో H†.

Howsoever, how-sō-ev'ĕr, *adv.* however అయినప్పటికిన్ని.

Hoy, hōy, *n. s.* పెద్ద పడవ.

Hoyden, *n. s.* an awkward, rude, ill-behaved country girl పల్లెటూరి మోటువదుము, తుంట మోటువాపుచిన్నది.

Hubble-bubble, *n. s.* (Indian word for a sort of smoking pipe) చిన్నహుక్కా.

Hubbub, huh'bub, *n. s.* సందడి, గత్తర, గలిబిలి, గొల్లు, దెబుబలు, కోలాహలము. they made a great * వాండ్లు మహా గొలగొల లాడుతూ వుండిరి.

Huckaback, huck'a-back, *n. s.* నొకవిధమైన ముతక గుడ్డ.

Hucklebone, huckle'bōne, *n. s.* జబ్బ యెముక.

Huckster, huck'stĕr, **Hucksterer,** *n. s.* చిల్లర అంగడివాడు, పసారిదుకానపువాడు.

Huckstering, *n. s.* చిల్లర అంగడి బేరము.

To Huddle, hud'dle, *v. a.* అబంధరగా వొకటిమీద వొకటి వేసుట, గందరగోళముచేయుట, దడబడగా చేయుట, తారుమారుగా వేసుట. she *d on some clothes and ran out of the house కొన్ని పుడుపులను అయినట్టు పోయినట్టు వేసుకొని పారిపోయినది. he *d over his dinner and ran away అదా బాదా నోట్లో వేసుకొని పరుగెత్తి పోయినాడు. the marriage was *d over పెండ్లి దడబడగా చేసి అయిందనిపించినారు. all the furniture was *d up in one room ఆ సామాను అంతా వొక కొట్టులో అబంధరగా వేసి వుండినది. he and his children were all *d up in one little carriage వాడు వాడి బిడ్డలు అందరు చవంతబండిలో వొకరిమీద వొకరు తారుమారుగా కూర్చున్నారు. he *d all the papers up in one bundle ఆ కాగిదములంతా కలాకోకా తీసి వొకకట్టుగా కట్టినాడు.

Hue, hūe, *n. s.* వర్ణము, వన్నె, రంగు, ఛాయ.

Hue and cry, *n. s.* దొంగను పట్టడానకై పోలీసువారు చేసే ప్రకటన, చాటింపు, దండోరా, అదుగో దొంగా దొంగా అనేకూత.

Huff, huff, *n. s.* అలక, కసరు, కోపము, చిరచిరమంట. he was in a * వాడు అలకగా వుండినాడు, చిర

చిరలాడుతూవుండినాడు. she took * అలిగినది.

To Huff, huff, *v. a.* కోపించుట, కసరుట, గద్దించుట, తిరస్కరించుట, ధిక్కరించుట, ఎత్తిపొడచేసుట.

To Huff, huff, *v. n.* అలుగుట, కోపముగా వుండుట.

Huffish, huff'ish. *adj.* అలిగే, కోపగించుకొనే, మండిపడే, ముంగోపియైన.

To Hug, hug, *v. a.* గట్టిగా కౌగిలించుకొనుట, గాఢాలింగనము చేసుకొనుట. the mother *ged her child తల్లి బిడ్డను కౌగిలించుకొన్నది. he *s the money దుడ్డు వదలడు. he *s himself upon his garden ఆహా నాకు యెంత తోట చిక్కిన దనుకొంటాడు, దీనికి మించిన తోట లేదంటాడు. the ship *ged the shore ఆ వాడ, గట్టును అనుకొని పోయినది.

Hug, hug, *n. s.* గట్టిగా కౌగిలించుకోవడము, గాఢాలింగనము.

Huge, hūge, *adj.* బ్రహ్మాండమైన, అతిస్థూలమైన, a * woman ఘోరభూతమువంటి ఆడది, దయ్యము వంటి ఆడది. a * tiger బ్రహ్మాండమైన పులి. a * ant బ్రహ్మాండమైనచీమ, మొద్దుగావుండే చీమ. a* tree బ్రహ్మాండమైన వృక్షము.

Hugely, hūge'ly, *adv.* బ్రహ్మాండముగా, విస్తారముగా, చాలా, మిక్కిలి, శానా.

Hugeness, *n. s.* స్థూలత, మిక్కిలిలావు. from the * of the fruit ఆ పండు బ్రహ్మాండమైనది గనుక.

Hugger-mugger, hug'gĕr-mug-gĕr, *n. s.* మరుగు, రహస్యము, మరుగ్గా వుండేచోటు, యిది నీచమాట.

Huguenot, *n. s.* ఫ్రెంచి దేశస్థుడైన ప్రొటెస్టంటు మతస్థుడు, ప్రొటెస్టంటు ఫ్రెంచివాడు.

Hulk, hulk, *n. s.* బోడివాడ. the ship was reduced to a mere * స్తంభాలు దారాలు పోయి ఆవాడ బోడిగా నిలిచినది.

Hulking, *adj.* మొద్దు, లావాటి. a great * boy మొద్దడు, లంటడు, గండడు.

Hull, hull, *n. s.* of a pea or bean పైపొట్టు,పైపెంకు. of a ship వాడయొక్క శరీరము. the ship was dismasted but the * was still floating వాడ స్తంభాలు పోయినవి, అయినప్పటికిన్ని వాడయొక్క శరీరము మాత్రము తేలుతూ వుండినది.

To Hum, hum, *v. n.* ఝుంకారముచేసుట, ఝుంమనుట. a low confused noise కలకలధ్వని. what *ming noise is that అదియేమి గొలగొల ధ్వని. he paid it without *ming or hawing చిటుకు పొటుకు మనకుండా చెల్లించినాడు, కిక్కురుమిక్కురు మనకుండా చెల్లించినాడు.

Hum, hum' *n. s.* ఝుంకారము, ఝుంమనే ధ్వని, అబద్ధము.

Human, hū'man, *adj.* మనుష్యసంబంధమైన, మానవ, మానుష. * bones మనిషియెముకలు. * flesh నరమాంసము. * milk చనుబాలు. * beings or * race మనుష్యులు, మానవులు, నరులు. the milk of * kindness దయారసము.

Humane, hū-māne', *adj.* అంతఃకరణగల, దయారసముగల, నెనరుగల.

Humanely, hū-māne'ly, *adv.* కనికరముగా, దయారసముగా, నెనరుగా, విశ్వాసముగా. he treated them * విశ్వాసముగా విచారించినాడు.

Humanist, *n. s.* శాస్త్రజ్ఞుడు, వయ్యాకరణి.

Humanity, hū-man'i-ty; *n. s.* the nature of man మనుష్యప్రకృతి, మనుష్యస్వభావము, మానుషధర్మము. benevolence, tenderness కనికరము, దయారసము, భూతదయ. philology, grammatical studies శాస్త్రజ్ఞానము, వ్యాకరణ పాండిత్యము.

To Humanize, *v. a.* మనుష్యులలో మరుపుట, నాగరికము కలగచేసుట. education *s man విద్యచేత మనుష్యులకు వివేకము కలుగుతున్నది, నాగరికము కలుగుతున్నది. విద్యా దదాతి వినయం.

Humanized, *adj.* మనుష్యులలో మరిగిన, నాగరికులైన.

Humankind, hū-man-kīnd', *n. s.* మనుష్యులు, నరులు.

Humanly, *adv.* మనుష్యయత్నానికి, మనుష్యయత్నములో, మానుష ధర్మముగా. * speaking he cannot live two days మనుష్య యత్నానికి రెండు దినములు బ్రతకడు.

Humble, umble, *adj.* అణుకువగల, దీనన్రములైన, విధేయులైన, వినయముగల. those who are * దీనులు, నమ్రులు. your * servant తమ సేవకుడైన, నిజపోష్యవర్గుడైన. as a word of scorn అయ్యో నీబుద్ధి బంగారుగాను.

To Humble, umble, *v. a.* అణగదొక్కుట, అణుచుట. he *d their pride వాండ్ల గర్వమును అణిచినాడు. he *d himself to them వాండ్లకు లొంగినాడు.

Humble-bees, *n. s.* తుమ్మెదలు, గండుతుమ్మెదలు.

Humbled, *adj.* అణిగిన, లొంగిన, నోడిపోయిన.

Humbleness, *n. s.* అణుకువ, దీనత, నమ్రత, విధేయత.

Humbly, um'bly, *adv.* వినయముగా, నమ్రతగా.

Humbug, *n. s.* పితలాటకము, వట్టిమాయలు, పితలాటకగాడు, మాయలమారి, యిది అనరాని తుంట మాట.

To Humbug, *v. a.* పితలాటకము చేసుట, మాయ చేసుట, మోసపుచ్చుట.

Humbugged, *adj.* గడ్డతిన్న, మోసపోయిన.

Humdrum, hum'drum, *adj.* జడమైన, మందమైన, జడైన్యాని, వింతా వేడుకలు లేక చేసినదే చేసుకొంటూ వుండే. he leads a * life వాడికి వింతా వేడుక, కొత్తా పాతలు లేక ఒక్కే రీతిగా వున్నాడు.

Humectation, hû-mec-tā'shon, *n. s.* or wetting తమ చేయడము, తడపడము.

Humeral, hū'me-ral, *adj.* భుజ సంబంధమైన. the * artery భుజము యొక్క పెద్దనరము.

Humerus, *n. s.* భుజము, రెట్ట.

Humid, hū'mid, *adj.* ఆర్ద్రమైన, చెమ్మగావుండే, తడియైన, తమగావుండే.

Humidity, hû-mid'i-ty, *n. s.* ఆర్ద్రత, తడి, తేమ.

To Humiliate, *v. a.* అణుచుట, గర్వభంగము చేసుట.

Humiliation, hû-mil-i-ā'shon, *n. s.* అవమానము, గర్వభంగము, తలవంపు. he is now in a state of great * వాడు యిప్పట్లో మహత్తైన అవమానమును పొందివున్నాడు. this completed their * ఇంతటితో వాండ్ల గర్వము అణిగిపోయినది.

Humility, hû mil'i-ty, *n. s.* అణుకువ, నమ్రత, నిగర్వము, వినయము.

Humming, *n. s.* ఝుంమనే ధ్వని.

Humming, *adj.* ఝుంకారముచేసే, ఘింయుమనే. * top ఘింయుమని ధ్వనించే బంగరము.

Humming bird, *n. s.* ముచ్చటగావుండే పోకంత చిన్న పిట్ట.

Hummock, *n. s.* గడ్డ, దిబ్బ, దిబ్బ. a * of sand ఇసుకదిబ్బ, సైకతము.

Humor, *n. s.* See Humour.

To Humor, *v. a.* See To Humour.

Humorist, ū'mor-ist, *n. s.* కుచోద్యుడు, కుత్సితుడు, చపలుడు, ముష్కరుడు మూర్ఖుడు, విపరీతుడు, హాస్యగాడు. Vemana was a * వేమన విపరీతుడు, అనగా పదిమంది పోయ్యేదోవను పోనివాడు. Tennela Ramalinga was a * తెన్నాల రామలింగడు హాస్యగాడు.

Humorous, ū'mor-us, *adj.* కుచోద్యమైన, కుత్సితమైన, చపలమైన, వింతైన, విపరీతమైన, సరసమైన, హాస్యమైన. Tennela Ramalinga was a * poet తెన్నాల రామలింగడు కుచోద్యమైనకవి. many verses in Vemana are * వేమనలో కొన్ని యెగతాళి పద్యములు వున్నవి, అనగా లోక విరుద్ధములు.

Humorously, ū'mor-us-ly, కుచోద్యముగా, కుత్సితముగా, చపలముగా, వింతగా, విపరీతముగా, సరసముగా, హాస్యముగా.

Humorsome, *adj.* కుచోద్యమైన, చంచలమైన, చపలమైన.

Humour, ū'mur, *n. s.* moisture తడి, తేమ, ద్రవము. the sun draws up the *s of the earth సూర్యుడు భూమియొక్క ద్రవమును పీల్చివేస్తాడు. bad *s in the body కసురు, కసురునీళ్లు విషనీరు. ill *s in the body engender disease దేహములోవుండే విషనీరు చేత రోగము పుట్టుతున్నది. the phlegmatic * శ్లేష్మము. choleric * పిత్తనీరు, పిత్తము. general turn or temper of mind గుణము, ప్రకృతి. I don't know his * వాడి ప్రకృతి యెటువంటిదో నాకు తెలియదు. he was then in good * వాడు అప్పుడు వుల్లాసముగా వుండినాడు. I saw that he was in an ill *, or, he was out of * వాడు చిరచిరలాడుతూ వుండినట్టు నాకు తెలిసినది. Calidasa was a man of elegant * సరసుడు. Narada was an ill natured man though very good humoured నారదుడు సరసుడైనప్పటికిన్ని దుష్ప్రభావము గలవాడు. Bhōja rāja was good humoured and good natured భోజరాజు శాంతుడున్ను వుపకారియున్ను. Viswāmitra and Dūrvāsa were very ill humoured or of a peevish * విశ్వామిత్రుడున్ను దూర్వాసుడున్ను మహాకోపిష్ఠులు. Odd queer language &c. కుత్సితము, వింత, విపరీతము, హాస్యము. dryness of * కుచోద్యము. a man of * హాస్యగాడు. Tennēla Rāmalinga was a man of low * కుచోద్యగాడు. Vemana was a man of rustic * విపరీతుడు, వింతైనవాడు.

To Humour, ū'mur, *v. a.* to indulge మనస్సు ప్రకారము పోనిచ్చుట, ముఖప్రీతి చేసుట. he

knows this is foolish but he does it to * his wife ఇది పిచ్చిపని అని వాడికి తెలుసును అయితే పెండ్లానికి ముఖప్రీతిగా చేసినాడు. he bought this kite to * his child బిడ్డకు బులుపుగా యీ గాలిపటమును కొన్నాడు. if you * the child too much you will ruin it బిడ్డను నిండా పోయిన పోకెల్లా పోనిస్తె చెడిపోను. he *s his servants in every thing ఏపనిలోనున్ను పనివాండ్ల మనసు యెట్లాపోతే అట్లా విడిచి పెట్టుతాడు.

Humoured, *adj.* మనసు ప్రకారము పోనిచ్చిన, ముఖప్రీతియైన. See To Humour.

Humouring, *n. s.* ముఖప్రీతి.

Humoursome, *adj.* See Humorsome.

Hump, *n. s.* (on a bullock shoulders) గోపురము. మూపురము. * of a Camel ఒంటెవీపుమీద వుండే మిట్ట. a * backed man గూనివాడు

To Humph, *v. n.* to say * గుర్రుగుర్రుమనుట, గుర్రుబుర్రుమనుట.

Hun, *n. s.* (a name of a native of Hungary) హంగరిదేశస్థుడు.

Hunch, hunsh, *n. s.* a thick piece పెద్దముక్క, లావాటితునుక. a hump గూను.

Hunchbacked, *adj.* గూనియైన.

Hundred, hun'dred, *n. s.* నూరు. వంద. శతము, నూరుమంది. I have told you *s of times నీతో లక్ష మాట్లు చెప్పివున్నాను 200 ఇన్నూరు. 300 మున్నూరు. 400 నన్నూరు. 500 ఏన్నూరు. 600 ఆర్నూరు. 700 ఏడ్నూరు. 800 ఎనమన్నూరు. 900 తొమ్మన్నూరు. 100,000 లక్ష. 25 (as being a quarter of one *) పాతిక. one * and twenty-five (125) సపాదశతము. అనగా నూటఇరువై అయిదు. one * and twenty-five thousands (125,000) సపాదలక్ష. a * weight (Cwt.) నాలుగు మణుగులు. or sub-division తాలూకా, తుకుడి.

Hundredth, *adj.* నూరో. * part నూరోది, నూరో భాగము. శతాంశము.

Hung, hung, the *pret.* and *part. pass.* of Hang. See To Hang.

Hunger, hung'gĕr, *n. s.* ఆకలి, క్షుత్తు.

To Hunger, hung'gĕr, *v. n.* ఆకలిగొనుట, ఆకలి యెత్తుట. he *ed వాడు ఆకలిగొనివున్నాడు. he *ed after learning వాడు చదువుమీద నిండా ఆశగా వున్నాడు, విద్యాతురము గలవాడై వున్నాడు.

Hungerbitten, *adj.* ఆకలితోచచ్చే, ఆకలిగొట్టువడ్డ. యిది ప్రాచీన శబ్దము.

Hungered, *adj.* ఆకలిగొన్న.

Hungering, *n. s.* ఆకలి.

Hungering, *adj.* ఆకలిగావుండే, ఆకలిగొన్న.

Hungried *adj.* ఆకలిగొన్న.

Hungrily, *adv.* ఆకలిగా. క్షుత్తుగా.

Hungry, hung'gry, *adj.* ఆకలిగొన్న, ఆకలిగావుండే.

Hunks, hungks, *n. s.* a covetous sordid wretch, miser గొడ్డు, యిది యెగతాళిమాట. a close * పిసినారిగొడ్డు.

To Hunt, hunt, *v. a.* వేటాడుట, వెతుకుట. he *ed the tiger పులివేటాడినాడు. they *ed him out of the town వాణ్ని వూరి బయటికి తరుముకొని పోయినారు. I *ed the house for him వాడికై ఆ యిల్లంతా వెతికినాను. I *ed the poem for this verse ఈ శ్లోకానికై ఆ కావ్యమంతా వెతికితిని.

To Hunt, hunt, *v. n.* వెతుకుట. he *ed for an excuse ఏమి సాకు చిక్కునా అని చూచినాడు. they *ed for the child through the town ఆ బిడ్డను వూరంతా వెతికినారు.

Hunt, hunt, *n. s.* a chase వేట. a pack of hounds వేటకుక్కలు. the * consisted of twenty gentlemen ఆ వేటకు పోయినవాండ్లు యిరువైమంది. the whole * entered the forest వేటకు పోయిన వాండ్లందరు అడివిలో చొరబడిరి. all the * have come వేటాడే వాండ్లందరు వచ్చి వున్నారు.

Hunter, hunt'ĕr, *n. s.* వేటగాడు. a hog * పంది వేటాడేవాడు. or horse వేటగుర్రము, ఘనమైన గుర్రము. or hunting watch పోకచెక్కమైన గడియారము, అనగా గాజుమూత పగిలి పోకుండా దానిపైన వేరే వొక లోహపు మూతగలది. మున్నపు కాయవంటిది. or hunting whip వేట చబుకు.

Hunting, *n. s* the diversion of the chase వేట, వెతకడము.

Huntinghorn, *n. s.* వేటలో వూదేకొమ్ము.

Huntingseat, *n.s.* వేటకు పొయ్యేవాండ్లు దిగే యిల్లు.

Huntress, *n. s.* వేటాడే ఆడది. Diana అనే వేటకు అధిష్ఠానదేవత.

Huntsman, hunts'man, *n. s.* the servant whose office it is to manage the chase వేటమనిషి గాడు, వేటపెద్ద.

Hurdle, hurdle, *n. s.* తడక, చరుగుడు, కంచెకొడుగు. he was dragged to the place of execution on a * వాణ్ని తడకమీద పెట్టి తూకుమాను దగ్గిరికి యీడ్చుకొని పోయినారు.

Hurds, hurds, *n. s.* the refuse of hemp or flax గోగునారపీచు.

Hurdy-gurdy, *n. s.* నొకవిధమైన సితారు.

To Hurl, hurl, *v. a.* విసిరివేసుట. రువ్వుట.

Hurlbat, *n. s.* or whirlbat రువ్వేరాయి. విసిరివేసే రాయి.

Hurly-burly, hur'ly-bur'ly, *n. s.* అల్లరి. కలత, కత్తర, గలిబిలి. it is in a * అది యింకా తికిమకగ వున్నది.

Hurrah, hŭr-rā', *interj.* శాబాసు భళిర, మఝ్ఝూ, ధీధీ. జయంజయం.

Hurricane, hur'ri-cāne, *n. s.* గాలివాన.

Hurried, *adj.* ఆతురముగా చేసిన, దడబడలుగావుండే. అవశ్యమైన. a * letter ఆతురముగా వ్రాసినజాబు. I was so much * I could not read it through నేను నిండా ఆతురముగా వుండినందున కడవెళ్ళా చదవలేదు. he was * away by the officers బంట్రోతులు వాణ్ని పట్టినపట్టున తీసుకొని పోయినారు. he was * away by rage వాడికి వొళ్ళు తెలియని ఆగ్రహము వచ్చినది.

Hurriedly, *adj.* అవసరముగా. ఆతురముగా. దడబడలుగా

To Hurry, hur'ry, *v. a.* అవసరపెట్టుట త్వరపెట్టుట తీవరించుట.

To Hurry, hur'ry, *v. n.* అవసరముగా పోవుట. అవసరపడుట. ఆతురపడుట. త్వరపడుట. తీవరపడుట.

Hurry, hur'ry, *n. s.* అవసరము, ఆతురము. తీవరము, దడబడలు. uproar, tumult అల్లరి. కత్తర, గలిబిలి. confusion of ideas భ్రమ, బుద్ధికైకల్యము, తబ్బిబ్బు.

Hurry-scurry, *adv.* ఆతురముగా, తలా కాళ్లు తెలియక, దడబడలుగా.

To Hurt, hurt, *v. a.* ఉపద్రవపెట్టుట, బాధించుట. he says cold bathing will * you చన్నీళ్ళతో స్నానముచేస్తే నీకు ఉపద్రవ మౌనంటాడు.this blow *s him very much ఆ దెబ్బచేత వాడికి నిండా ఉపద్రవమైనది.

Hurt, hurt, the *pret.* and *part. pass.* of Hurt. ఉపద్రవపడే. బాధపడే. నొచ్చిన. he fell down and was * వాడు పడి గాయము తగిలినది. he felt much * at this ఇందున గురించి నిండా ఆగ్రహపడ్డాడు.

Hurt, hurt, *n. s.* ఉపద్రవము. బాధ. or wound గాయము, దెబ్బ.

Hurtful, hurt'fŭl, *adj.* అయోగ్యకరమైన, ఉపద్రవకరమైన. బాధైన.

Hurtfully, *adv.* ఉపద్రవముగా.

Hurtfulness, *n. s.* ఉపద్రవము. బాధ.

To Hurtle, hur'tle, *v. n.* గుంపుగావచ్చుట. పుంఖాను పుంఖముగా పోవుట. యిది ప్రాచీన శబ్దము, యిప్పుడు చెల్లదు.

Hurtless, hurt'less, *adj.* నిరుపద్రవమైన. the poison was * ఆ విషము యెక్కలేదు. I will bear you * through the business ఆ పనిలో నీకు తొందర లేకుండా నేను తీసుకపోతాను.

Hurtlessly, *adv.* నిరుపద్రవముగా.

Hurtlessness, *n. s.* నిరుపద్రవము, సాధుత్వము.

Husband, hus'band, *n. s.* పెనిమిటి, మగడు. పురుషుడు. భర్త, యజమానుడు. * and wife దంపతులు, భార్యాభర్తలు. స్త్రీపురుషులు. you are a * and a father నీవు పెండ్లాము బిడ్డలుగలవాడవు. *'s sister ఆడబిడ్డ. *'s elder brother బావగారు. *'s younger brother మరిది. a good manager or an economist నిర్వాహకుడు, పొదుపుగా కాపురముచేసేవాడు. you must be a good * నీవు పొదుపుగా సంసారముచేయవలసినది. a ship's * వోడ వాడ యొక్క నయ నష్టములు మొదలైన యావత్తు వ్యవహారమును విచారించుకొనే మునీము. the Company's * కుంపినీ వారి యావత్తువాడల వ్యవహారమును విచారించుకొనే వుద్యోగస్థుడు.

To Husband, hus'band, *v. a.* కాపాడుట, పోషించుట, నిర్వహించుట. he *s his property దుడ్డును కాపాడుతాడు.

Husbanded, *adj.* కాపాడిన, పోషించిన, నిర్వహించిన.

Husbandman, hus'band-man, *n. s.* కాపు, సేద్యగాడు.

Husbandry, hus'band-ry, *n.s.* కృషి వ్యవసాయము, సేద్యము.

Hush, hush, *interj.* చిచ్చీ, కోకో, సద్దు, అరవకు.

Hush, hush, *adj.* silent, still, quiet నిశ్శబ్దమైన, సద్దణగివుండే.

To Hush, hush, *v. a.* జోకొట్టుట, సద్దణచుట, శాంతపరచుట.

To Hush up, *v. a.* అణిచివేసుట, మూసిపెట్టుట. they have *ed up the matter ఆ సంగతిని బయట రాకుండా అణిచివేసినారు, మూసిపెట్టినారు.

Hushaby, *interj.* జోజో, లాలి.

Hushed, *adj.* అణిగిన, సద్దణిగిన, నిశ్శబ్దమైన. the storm is * గాలి అణిగినది. the town was * in sleep పట్టణమంతా మాటు మణిగినది.

Hushmoney *n. s.* లంచము, వాతికాను.

Husk, husk, *n. s.* ఉమక, పొట్టు. the * of a cocoanut కొబ్బరికాయపైమట్ట the * of the tamarind చింతగుల్ల. the * upon which swine feed తవుడు.

To Husk, husk, *v. a.* పొట్టుతీసుట, దంచుట.

Husked, *adj.* పొట్టుగల. or stripped పొట్టుదీసిన, దంచిన, కప్పుతీసిన.

Huskiness, *n. s.* Hoarsiness గొంతుకమ్మి వుండడము, గొంతురాని వుండడము. he has * వాడికి గొంతు రాని వున్నది.

Husky, husk'y, *adj.* Hoarse గొంతుకమ్మిన, గొంతు రాసిన.

Hussars, hŭz-zârz', *n. s.* వొకవిధమైన గుర్రపు రౌతులు.

Hussy, huz'zy, *n. s.* or wretch గయ్యాళి, గాంధారి, తాటకి, మండ. * ! * ! వొసివొసీ.

Hustings, hus'tingz, *n. s.* A council, a court held. The place of meeting to choose a member of parliament పార్లిమెంటుకు వొక మెంబరును యేర్పరచి పంపించడమునకై గ్రామస్థులు కూడేసభ, గ్రామస్థులు కూడే స్థలము.

To Hustle, husle, *v. a.* to shake together in confusion కులికించుట, ముక్కలు త్రిప్పడమునకై దొంగలు గుంపులో తోదోపుళ్లు కలగచేసుట. he *d the tickets in his hat తనటోపిలో చీట్లను వేసి కుదిలించినాడు. they *d him in the crowd ఆ గుంపులో వాణ్ని నజుగుజులు చేసినారు.

Hustler, *n. s.* కత్తెరదొంగ, ముడివిప్పేదొంగ. See Pickpocket.

Huswife, huz'if, *n. s.* ఇల్లాలు, పొదిమిగా కాపురము చేసేటిది, మరిన్ని దూబరదిండి, వైరికళ్లాలు. or bag for needles సూదులు మొదలైనవి గుచ్చిపెట్టే మదుపు వస్త్రము.

Huswifery, *n. s.* ఇల్లాలితనము, నేర్పుగా చేసే కాపురము. good * పొదిమి. bad * దూబరదిండి తనము.

Hut, hut, *n. s.* గుడిసె, కుటీరము.

To Hut, hut, *v. a.* దండును గుడిసెలలో దించుట. *ting money గుడిసెలు వేసుకోవడమునకై యిచ్చే రూకలు.

Hutch, hutch, *n. s.* a chest of any kind వొక విధమైన పెట్టె, బోను, గాదె. he returned to his old * స్వస్థానమునకు పోయి చేరినాడు, యిది ముఖ్యముగా దొంగను గురించినమాట

Huzza, hŭz-zā', *interj.* భళీ, భళిర, మర్ఘూ. జయ జయ. *s పేలు.

To Huzza, hŭz-zā', *v. n.* శాబాసు, భళీ, భళిర, మర్ఘూ, అని కేకలు వేసుట.

Hyacinth, hȳ'a-ċinth, వొకవిధమైన పుష్పము, the gem వొకవిధమైన రత్నము. See Iacinth.

Hyacinthine, hȳ-a-ċin'thine, *adj.* నల్లనాలుగల. * locks నీలాలకములు.

Hyades, hȳ'a-dêz, *n. s.* సప్తఋషి నక్షత్రములు.

Hyæna, *n. s.* గొరకోతు. దుమ్ములగొండి. పిడంగి, తరకులు.

Hyaline, hȳ'a-line, *adj.* స్ఫటికమువలె తేటగావుండే.

To Hybernate, *v. a.* చలికాలముగడుపుట. these birds * beyond the sea ఈ పక్షులు సముద్రమునకు అవతలికిపోయివుండి చలికాలమును గడుపుతవి. See To Winter.

Hybrid, *adj.* సంకరమైన, మిశ్రిత. the book is of a * character అటూ కాని యిటూ కాని యిబ్బంది పుస్తకము.

Hydra, hȳ'dra, *n. s.* వెయితలలు గల కాలసర్పము, వొకతట్టు అడిస్తే వొకతట్టు లేచే సంకటము. it was difficult to crush the * of Rebellion రాజద్రోహమనే రావణ శిరస్సును అణచడము దుస్తరము, రావణశిరస్సు అనగా వొకటిని కోస్తే వొకటి మొలుస్తుందనే భావము. the cholera is a perfect * వొక తట్టు అణిగితే వొకతట్టు లేస్తున్నది.

Hydralicks, *n. s.* జలయంత్రశాస్త్రము, జలసూత్ర విద్య.

Hydrocele, hȳ'dró-ċéle, *n. s.* వరిబీజము. బుడ్డ.

Hydrocephalus, hȳ-dró-ċef'a-lus, *n. s.* తలవాచి చచ్చే వొకవిధమైన రోగము.

Hydrogen, *n. s.* అల్లింగము, జలధాతు.

Hydrographer, hȳ-drog'ra-fĕr, *n. s.* సముద్రములు దీవులు వుండే వైఖరిని యెరిగి పటములు వ్రాసేవాడు.

Hydrography, hȳ-drog'ra-fy, *n. s.* సముద్రములు

యొక్క అందులోవుండే దీపుల యొక్క వర్ణనము.

Hydromel, hȳ'drò-mel, *n. s.* తేనె నీళ్లుకలిపి చేసిన పానకము.

Hydrophobia, hȳ-drò-fō'bi-a, *s. n.* జలభయ రోగము. అనగా వెర్రికుక్క కరిచినందున వచ్చిన వెర్రి, కుక్కకాటువెర్రి.

Hydropical, hȳ-drop'ic-al, *adj.* పాండు సంబంధమైన. * disease పాండురోగము.

Hydrostatical, hȳ-drò-stat'ic-al, *adj.* జలవిద్యా సంబంధమైన.

Hydrostatics, hȳ-drò-stat'ics, *n. s.* జలమును గురించిన శాస్త్రము.

Hyena, hȳ-ē'na, *n. s.* గొంటె తోకు దుమ్ములగొండి, సివంగి, గాడిదెపులి తరఖు 2 W

Hygeia, *n. s.* ఆరోగ్యాధిదేవత.

Hymen, *n. s.* వివాహాధిదేవత, కన్నెరికము.

Hymeneal, hȳ-me-nē'al, *adj.* వివాహసంబంధమైన. he led her * alter దాన్ని అగ్నిసాక్షిగా పెండ్లి ఆడినాడు.

Hymeneal, hȳ-me-nē'al, *n. s.* వివాహము, వివాహకాలమందు పాడేపాటలు. యిది పూర్వకాలపు మర్యాద.

Hymettus, *n. s.* వొక పర్వతము, మలయపర్వతము వంటిది. the breezes of * మలయమారుతము.

Hymn, hym, *n. s.* కీర్తన, ధ్యానశ్లోకము, పదము, తిరుపామాలు, గీతము A†.

To Hymn, hym, *v. n.* ధ్యానముచేసుట, నామసంకీర్తనము చేసుట, తిరుపామాలు పాడుట.

Hyperbola, hȳ-per'bò-la, *n. s.* వింటిబద్దవంపు.

Hyperbole, hȳ-per'bò-lè, *n. s.* a figure in rhetorick by which any thing is increased or diminished beyond the exact truth. గోరంతను కొండంతగా పెంచిచెప్పడము. Sir you are my father and mother, is a monstrous * అయ్యా మీరే తల్లిదండ్రి అనడము ఆకాశముతో యెత్తిపెట్టడము. See I Cor. XIII last verse. Also Gospel of St. John, final verse.

Hyperbolical, hȳ-per-bol'ic-al, *adj.* అతిశయించిన, గోరంతను కొండంతగా పెంచి చెప్పే. * praise అతిశయించిన స్తవము, అతిశ్లాఘన.

Hyperbolically, *adv.* అతిగా.

Hyperborean, hȳ-per-bō'rè-an, *adj.* ఉత్తరదేశపు, బొత్తరమైన.

Hypercritical, hȳ-per-crit'ic-al, *adj.* అతిసూక్ష్మమైన విమర్శచేసే అతిపరీక్షచేసే, దురాక్షేపణలు చేసే. లేనిపోని ఆక్షేపణలుచేసే. వితండవాదము చేసే. you are * నీవు యింత గట్టివిమర్శ చేయరాదు. he was very * వాడు మహాదురాక్షేపణలు చేసేవాడు, అతిశయించి తర్కించేవాడు.

Hypercriticism, *n. s.* అతిసూక్ష్మమైన విమర్శ, అతిపరీక్ష, దురాక్షేపణ, లేనిపోని ఆక్షేపణ.

Hyphen, hȳ'fen, *n. s.* అక్షరములకుగాని శబ్దములకుగాని మధ్యవేసే అడ్డగీటు. (-) as north-east, south-west.

Hypochondria, *n. s.* అజీర్ణము, అగ్నిమాంద్యము.

Hypochondriacal, hyp-ò-con-drī'a-cal, *adj.* నిర్నిమిత్తముగా వ్యాకులపడే వృథాయాసపడే, ఏవేళా రోగము రోగ మని వృథాయాసపడే.

Hypochondriack, *n. s.* నిర్నిమిత్తముగా వ్యాకులపడేవాడు. ఏవేళా రోగము రోగమని వృథాయాసపడేవాడు.

Hypocrisy, hy-poc'ri-sy, *n. s.* కపటము, మాయ, వంచన. * in friendship కపట స్నేహము, దొంగ స్నేహము. * in religion దొంగభక్తి. In I. Peter II. 1. కాపట్యము A†. మాయలు F†. వంచన G†.

Hypocrite, hyp'ò-crite, *n. s.* దొంగభక్తి గలవాడు, మోసగాడు, వంచకుడు. he played the * మాయవేషములు వేసినాడు. In Luke XIII. 15. కపటి. A†.B†.K†. కాల్పనికుడు C†. మాయకాడు P†.

Hypocritical, hyp-ò-crit'ic-al, *adj.* కపటమైన, మాయయైన, వంచనైన. a * grief దొంగయేడ్పు. నీలియేడ్పు. a * affection దొంగదయ.

Hypocritically, hyp-ò-crit'ic-al-ly, *adv.* కపటముగా, మాయగా, మోసముగా, వంచనగా.

Hypostasis, hȳ-pos'ta-sis, *n. s.* తత్వము, మూర్తి, పురుషు. there are three * (or persons) in the divinity దైవమందు మూడు తత్వము లున్నవి. మూర్తిత్రయమున్నది. పురుషత్రయమున్నది. అస్థానం, అవస్థ. See Watson's Theolg. Institutes, chap. VIII. note. "It is used in the sense of *person* by many Christian writers: and in ancient Greek lexicons it is explained *prosopon* and rendered by the Latins *persona*."

Hypostatical, hȳ-pò-stat'ic-al, *adj.* పృథక్తైన, భిన్నమైన, అధిష్టానమైన.

Hypotenuse, hy̆-pot'ē-nūse, *n.s.* జ్యా. అల్లి. కర్ణము. యిది మహాగణితములో వొక విశేషమైన గీత.

Hypothesis, hy̆-poth'ē-sis, *n. s.* supposal పక్షము. ఊహ. అనుమానము. సందేహము. ఎన్నిక. I disapprove of the * that Telugu originates in Sanscrit తెలుగు సంస్కృతము లో నుంచి పుట్టినదనే పక్షమును నేను వొప్పలేదు. తెలుగు సంస్కృతములోనుంచి పుట్టినదని వూహించడమును నేను వొప్పలేదు. [1] on the * that the rain in this year should be heavy ఈ సంవత్సరము బలముగా వర్షముకురుసుననే పక్షమందు. వూహచేత,ఎన్నికచేత.

Hypothetical, hy̆-pō-thet'ic-al, *adj.* ఊహాయైన. అనుమానమైన. సందేహమైన. mere * objections are of no weight వట్టి అనుమానముమీద చేసే ఆక్షేపణ గొప్పకాదు.

Hypothetically, hy̆-po-thet'ic-al-ly, *adv.* ఊహగా. అనుమానముగా. సందేహముగా.

Hyson, *n.s.* తేయాకులో శ్రేష్ఠమైన వొక తేయాకుపేరు.

Hyssop, hys'sup *or* hȳs'sup, *n. s.* వొకచెట్టు. యిది యూదియావాండ్ల సోమలత. A† uses this word వసోబు.

Hysterical, hys-ter'ic-al, Hysterick, *adj.* స్త్రీలకు తగిలే వొకవిధమైన వాకిసోమాల సంబంధమైన కీగడుపునొప్పి సంబంధమైన. వొకవిధమైన మూర్ఛ సంబంధమైన. వొళ్ళుతెలియని. అపస్మారకపు. * indignation వెర్రికోపము. తెచ్చుకొన్న కోపము. * laughing వొళ్ళుతెలియని నవ్వు. వెర్రినవ్వు. * weeping వెర్రియేడ్పు.

Hystericks, *n. s.* స్త్రీలకు తగిలే వొకవిధమైన వాకిసోమాల. వొకవిధమైన మూర్ఛ.

I. కొన్నిచోట్ల India అనేమాటకు సంకేతము. as E. I. C. అనగా East India Company ఈ స్థితియుండియూ కంపిని. i. e. అని వ్రాస్తే (id est) అనగా, ఏమంటే అని అర్థము.

I, Ī, *pron.* నేను. * myself నేనే.

Iambic, ī-am'bic, *n. s.* ఛందములో, లగం, అనగా వొకలఘువు, వొకగురువు గల గణము. మరిన్ని యీ గణముతో చెప్పిన పదము.

Ib, అనగా ibidem అక్కడనే. ఆ స్థలమందే.

Ibex, *n. s.* మృగవిశేషము. కొండగొర్రె.

Ibis, *n. s.* ఎర్రకాళ్లకొంగ. నల్లకంకణము.

Ice, Īce, *n. s.* (In Madras the English word, spelt అయిసు is now in general use) మంచుగడ్డ. చలిచేత రాయిగా పేరుకొన్న నీళ్ళు. it is as cold as * అది వడగండ్లుగా వున్నది. he broke the * and told me this వాడు నాతో దాన్ని యెత్తి ప్రస్తావము చేసినాడు. or sugar మిఠాయిమీద చల్లిన తెల్లచక్కెర. the * bird or goat sucker అనేక పిచ్చిగాడు అనేపిట్ట. గుండమూలవుగాడు అనేపక్షి. the 'Coppersmith' is the Bombay name

Iced, p॥ జిల్లు మని వుండేటట్టు చేసిన. * water చల్లగా వుండేటట్టు చేసిన నీళ్ళు.

Iceberg, *n. s.* మంచుకొండ. మంచుదిబ్బ. అనగా కొండల సందున దిగువగా పడి రాయివలె కట్టుకొని వుండే మంచుదిబ్బ.

Icehouse, *n. s.* ఎండకాలములో కరిగిపోకుండా మంచుగడ్డలను కాపాడే నేలమాళిగ.

Ichneumon, ic-nū'mon, ముంగీసు. నకులము వెంట్రుక.

Ichor, Ī'cor, *n. s.* రసిక.

Ichorous, ī'cor-us, *adj.* రసికవలె వుండే.

Ichthyology, ic-thy-ol'ō-ġy, *n. s.* జలజంతు శాస్త్రము. మత్స్యశాస్త్రము.

Icicle, Īc'i-cle, *n. s.* మంచుకడ్డి. మంచుకమ్మి. అనగా మంచు ధారగా పడి అట్టే పేరి వుండేటిది.

[1] 'The way of theory and hypothesis is much the cheapest and most expeditious method of making a Physician—A heated imagination will always supply us with knowledge, such as it is, much faster than the ordinary course of nature. The road of experience is tedious, and requires great judgement, as well as patience" HEBERDEN. 'It is remarked of Sydenham, by the late Dr. John Gregory." 'That though he was full of hypothetical reasoning, it had not the usual effect of making him less attentive to observation; and that his hypotheses seem to have sat so loosely about him, that either they did not influence his practice at all, or he could easily abandon them, whenever they would not bend to his experience." This is precisely the idea of Locke concerning the true use of hypotheses. 'Hypotheses if they are well made are at least great helps to the memory, and often direct us to, new discoveries." Locke's Works, Vol. III. p. 81. See also some remarks on the same subject in one of his letters to Mr. Molyneux" (Dugald Stewart's Prelim: Dissert, in Encycl. Brit. seventh Edition page 101.)

Iciness, *n. s.* అతిశీతలము, చలి. from the * of his manner వాడి క్రూరభావముచేత.

Icon, Ī'con, *n. s.* విగ్రహము. లింగము, ప్రతిమ, పటము.

Iconoclast, *n. s.* విగ్రహములను హతముచేసేవాడు.

Icy, Ī'cy, *adj.* మంచుగల, అతిశీతలమైన, చల్లని.

I'd, అనగా I would.

Idea, Ī-dē'a, *n. s.* భావము, అభిప్రాయము, తాత్పర్యము. బోధ. ఎన్నిక. తలంపు, మనసు, భ్రాంతి. to teach is to communicate *s నేర్పడము, అనగా బోధచేయడము. I cannot give you any * of his misery వాడు పడే సంకటముయొక్క భావమును చెప్పడానకు అలవిగాదు. this was a dreadful or terrible * to them ఇది వాండ్లకు సింహస్వప్నముగా వుండినది. an * occurred to him వానికి వొక తలంపు పుట్టినది. this rope gave us the * of a serpent lying there ఈ దారము అక్కడ పాము పండుకొన్నట్టు భ్రమను మనకు కలగచేసినది. this gives us an * of her face దీనివల్ల దాని ముఖభావము మాకు తెలుస్తున్నది. this gives us the * of an elephant ఇందుచేత మనకు యేనుగయొక్క ఆకారము స్ఫురిస్తున్నది, ఆకారమును బోధింపచేస్తున్నది. I had not an * that it was his, or I never entertained the * that it was his అది అతడిదనే భావమే నాకు లేదు. I formed the * that these were brothers అన్నదమ్ములని భావిస్తిని. అనుకొంటిని. the mere * that he was gone was enough to kill her దాన్ని చంపడానకు వాడుపోయినాడన్న భావనే చాలును. the general * was that he was dead వాడు చచ్చినాడని అందరికి తోచినది, వాడు చచ్చినాడని అందరికి భావము. I have no * where he is gone ఎక్కడికిపోయినాడో నాకు తోచలేదు. seeing his horse gave me the * that he was there వాని గుర్రమును చూచినందున వాడు వున్నట్టు నాకు తోచినది. this story gives one a good * of him ఈ సంగతి విన్నవాడికి వాడి భావము బాగా తెలుస్తున్నది. this translation gives us no * of the original ఈ భాషాంతరముచేత మూలముయొక్క పొంపు మాకు తగలలేదు. he gave up the * of going there అక్కడికి పోవలెననే తాత్పర్యమును మానుకొన్నాడు. he scouted the * ఆ తలంపే తాల అని అన్నాడు. it is quite foreign to their * ఇది వాండ్ల మనసుకు వింతగా వున్నది. I came in the * that they were here వాండ్లు యిక్కడ వున్నారనే తలంపుతో వస్తిని. వాండ్లు యిక్కడ వున్నారనుకొని వస్తిని. or form ఆకారము, రూపు.

Ideal, Ī-dē'al, *adj.* formed by idea, not real, fancied మానసికమైన, చిత్తోద్భూతమైన, తోచిన, ఉరికే తోచిన, కల్పితమైన, అభూతకల్పనమైన, ఉరికే అనుకొన్న, ఊహించుకొన్న, అనుమానమైన, అసత్యమైన, లేనిపోని. * difficulties ఉరికే అనుకొన్న తొందరలు. * beauty అభూతకల్పనమైన సౌందర్యము అనగా జగత్తులో లేనిది. * defilement అనుకొన్న అంటు, తెచ్చుకొన్న అంటు. * worship మానసికపూజ. the distinction of real and * సదసద్వివేచనము. this is an * distinction ఇది వూరికే అనుకొన్న భేదము. (in vulgar phrase) this house is the very * of his వాడింటిని చూస్తే యీ యింటిని చూచినట్టే వున్నది.

Idealist, *n. s.* మాయావాది, శూన్యవాది, నాస్తికుడు.

To Idealize, *v. a.* to form ideas, to fancy ఉరికే అనుకొనుట, ఉరికే యెంచుకొనుట.

Ideally, Ī-dē'al-ly, *adv.* మానసికముగా, ఊహగా. they * beheld him ఆయనను వాండ్లు మనసా చూచిరి.

Identical, Ī-den'tic-al, *adj.* అదే. this is the * book ఆ పుస్తకము యిదే, ఈ పుస్తకము అదే, ఇది అదే పుస్తకము. these two are * ఇవి రెండు ఒకటే. the * man అతడే, వాడే, ఆ మనిషే.

Identically, *adj.* సాక్షాత్తు. these two are * the same ఇవి సాక్షాత్తు అవే.

Identification, *n. s.* ఇది అదే నడదము those witnesses are necessary for the * of the horse ఈ గుర్రము అదే ననడానకు ఆ సాక్ష్యములు కావలసి వున్నవి. * with the deity సాయుజ్యము.

Identified, *pret.* and *part.* of Identify ఇది అదేనని నిరూపించబడ్డ. the ring that was * అదే నని నిరూపించబడ్డ వుంగరము. the property was * as being his ఆ సొత్తు తనదే నని నిరూపించబడ్డది. the property not being * as belonging to any one was sold ఆ సొత్తు తనదేనని యెవరున్ను రానందున అమ్మబడ్డది. Vishnu is * with Krishna (Colebr. in Amiara, p. 8 foot) విష్ణువే కృష్ణుడని నిరూపించబడ్డది. Alexander the Great has been * with 'Sandracottus' or 'Chandra Gupta'

వాడే వీడని రూఢమైనది. his cause * with mine వాడిది వాది వొకటే వ్యాజ్యము.

To Identify, ï-den'ti-fy, *v. a.* అది అదే నని నిరూపించుట. the witness identified the horse as belonging to the merchant ఆ వర్తకుని గుర్రము యిదేనని ఆ సాక్షి పలికినాడు.

Identity, ï-den'ti-ty, *n. s.* అనన్యత, అభేదత, తాదాత్మ్యము. they proved the * of the horse ఈ గుర్రము అదేనని నిరూపించినారు. they proved his * వీడు అతడే నన్నారు. ప ప్రమ. this proves the * of the two families ఇందువల్ల ఆవంశము యీ వంశము వొకటేనని నిరూపించబడుతున్నది.

Ideology, *n. s.* తత్వము (a phrase formed by Napoleon for mysticism. See Fraser's Magazine Feb. 1844. p. 128.)

Ideot, *n. s.* or Idiot పుట్టువెర్రి. ఉన్మత్తుడు.

Ideotic, *adj.* పిచ్చియైన, వెర్రియైన.

Ides, Idz, *n.s.* పూర్వకాలములో Roman వాండ్లలో ప్రతిమాసములో వచ్చే ౧౩వ తేది, గాని, ౧౫వ తేది, గాని.

Idiocy, id'yo-cy, *n. s.* పిచ్చి, పైత్యము, వెర్రి.

Idiom, id'yom, *n. s.* భాషీయము, జాతీయము, రీతి, ధోరణి, పద్ధతి. the English language abounds with *s ఇంగ్లీషు భాష జాతీయ వాక్యములపుట్ట. the *s of English and Telugu differ widely ఇంగ్లీషు భాషీయమునకున్ను తెలుగు భాషీయమునకున్ను చాలాభేదము, అనగా యీ భాషరీతి వేరు ఆ భాషరీతి వేరు. few women understand grammar, but all women understand * ఆడవాండ్లలో కొందరికి వ్యాకరణము తెలుసును అయితే జాతీయము, ఆడవాండ్ల కందరికిన్ని తెలుసును. *s are perfectly easy to the natives, but exceedingly difficult to all foreigners ఆయా దేశస్థులకు ఆయా భాషలో జాతీయమైన ప్రయోగములు అవలీలగా వుంటవి అయితే పరులకు బహుకష్టము.

Idiomatic, id-yo-mat'ic, **Idiomatical,** id-yo-mat'ical, *adj.* ఆయాభాషకు సహజమైన, భాషావైశేషికమైన, భాషీయమైన, జాతీయమైన. these are * English phrases ఇవి యింగ్లీషు జాతీయమైన వాక్యములు. the style of this book is * ఈ గ్రంథము యొక్క శయ్య జాతీయముగా వున్నది. * phrases are easy to natives, but exceedingly difficult to foreigners ఆయా దేశస్థులకు ఆయా భాషలో జాతీయమైన వాక్యములు అవలీలగా వుంటవి అయితే పరులకు బహుకష్టము. this translation is not * దీన్ని జాతీయముగా భాషాంతరము చేయలేదు ఈ భాషాంతరము విజాతీయముగా వున్నది.

Idiomatically, *adv.* భాషీయముగా, జాతీయముగా. this book is not * translated ఈ గ్రంథము జాతీయ ప్రకారముగా భాషాంతరము చేయబడలేదు, ఇది వికారముగా వున్నది. విజాతీయముగా వున్నది.

Idiosyncrasis, *n. s.* (peculiarity) ప్రకృతి, స్వభావము, విశేషభావము, ఇంగితము. a Sanskrit verse says ఆకారై రేవ చతురా స్తర్కయంతి పరేంగితం, గర్భస్థం కేతకీపుష్ప మామోదేనేవ షట్పదాః from the countenance will the wise discover the * (or disposition;) as the lily growing unseen is betrayed by its scent to the bee.

Idiot, id'yot, *n. s.* See Ideot.

Idiotic, *adj.* See Ideotic.

Idle, idle, *adj.* సోమారియైన, వొళ్ళువంగని, వూరక వుండే, నిర్వ్యాపారముగావుండే. నిరుద్యోగముగా వుండే. he is an * fellow వాడు వొక సోమారి. he left his servants * పనివాండ్లకు వొకపని పెట్టక వూరక కూర్చుండ బెట్టినాడు. we sat * for want of tools ఆయుధాలు లేనందున వూరక కూర్చుంటిమి. the money is lying * ఆ రూకలు యిప్పుడు వూరకే వున్నవి. I let the land lie * for one year ఆ నేలను వొక సంవత్సరము వూరికే వేసిపెట్టితిని. these are * objections ఇవి పనికిమాలిన ఆక్షేపణలు. *talking పనికిమాలిన మాటలు. an * story పిచ్చి కథ.

To Idle, idle, *v. n.* ఊరక ప్రొద్దుపుచ్చుట. వృథా కాలక్షేపము చేసుట. he *d away two years there అక్కడ రెండేండ్లు వృథాగా ప్రొద్దుపోగొట్టినాడు.

Idleness, idle'ness, *n. s.* సోమారితనము, వొళ్ళు వంగనితనము, వూరికె ప్రొద్దుపుచ్చడము, వృథా కాలక్షేపము. he did it through mere * ప్రొద్దుపోక దీన్ని చేసినాడు.

Idler, i'dler, *n. s.* వంద, సోమారి, వొళ్ళు వంగని వాడు. or unemployed workman పని లేక వూరికె కూర్చుండే పనివాడు.

Idling, *n. s.* సోమారితనము, వొళ్ళువంగనితనము.

Idly, ī'dly, *adv.* సోమరితనముగా, పనిలేకుండా వూరికె. he was * looking at the sea వాడు వూరికె అట్లా సముద్రాన్ని చూస్తూ వుండినాడు.

Idol, ī'dol, *n. s.* విగ్రహము, ప్రతిమ. she makes an * of her child దానికిబిడ్డే దేవుడు. he makes an * of money or money is his * వాడికి రూకలే దేవుడు. they make an * of him వాండ్లకు వీడే దేవుడు. In I. Cor. VIII. 4. దేవతా A†. విగ్రహము G†. K†. ప్రతిమ C†. Idols, as the word is used by Lord Bacon మాయ; images or fallacious appearances of things as opposed to realities. Hallam. Lit. of Eur. Vol. 8. p. 184.

Idolater, ī-dol'a-tĕr, *n. s.* విగ్రహపూజ చేసేవాడు, విగ్రహారాధకుడు. he is an * of poetry వాడికి కావ్యము మీదనే ప్రాణము.

Idolatrous, ī-dol'a-trus, *adj.* విగ్రహపూజచేసే, విగ్రహారాధకులైన.

Idolatrously, *adv.* విగ్రహపూజగా, విగ్రహారాధనగా.

Idolatry, ī-dol'a-try, *n. s.* విగ్రహపూజ, విగ్రహారాధన. he is the god of their * వాండ్లకు వీడు పూజ్యుడు.

To Idolize, ī'dol-īze, *v. a.* to love or to reverence foolishly అదేపిచ్చిగా వుండుట, కాంక్షగావుండుట, ప్రాణముగావుండుట. the English * Shakespear ఇంగ్లీషువాండ్లు షేకుస్పీరనే కావ్యముమీద ప్రాణములు విడుస్తారు. he *s his wife వాడికి పెండ్లాము పిచ్చే పిచ్చి.

Idyl, ī'dyl, *n. s.* శృంగార కావ్యభేదము. the *s regarding Krishna are called అష్టపదులు, కర్ణామృతాలు, గోపికాగీతాలు.

I. E, (*'id est'* or, that is) అనగా. the Mollah i. e. priest ముల్లా అనగా, గురువు.

If, if. *conj.* అయితే, అయినట్టాయెనా, అయినట్టైతే (See Telugu Grammar, rules for conditional, participle చేస్తే, పోతే, &c.) is expressed thus, * he comes tell me అతను వస్తే నాతో చెప్పు. అతను వచ్చే పక్షమందు నాతో చెప్పు. * he does not come వాడు రానట్టాయెనా, వాడురానట్టైతే. * he pays the money tell me, if not, I will come వాడు రూకలు యిస్తే నాతో చెప్పు, లేకుంటే, నేను వస్తాను. * he is your brother why do you beat him వాడు నీ తమ్ముడైతే కొట్టుతావు.

I asked him * his father was at home మీ తండ్రి యింట్లో వున్నాడా అని వాణ్ని అడిగితిని.

Igneous, ig'nē-us, *adj.* అగ్నిమయమైన.

Ignis-fatuus, ig-nis-fat'ū-us, *n. s.* Jack-with-the lanthorn: being vapours arising from putrified waters. కొరివిదయ్యము, అడివిలో నిలిచి నిలిచి అగుపడే వెలుతురు.

To Ignite, ig-nīte', *v. n.* to catch fire అంటుకొనుట, తగులుకొనుట, రగులుకొనుట.

Ignited, *adj.* అంటుకొన్న, రగులుకొన్న.

Ignition, ig-nish'on, *n. s.* అంటుకోవడము, రగులుకోవడము.

Ignoble, ig-nō'ble, *adj.* అల్పమైన, తుచ్ఛమైన, నీచమైన, క్షుద్రమైన. a man of * birth నీచుడు. an * act తుచ్ఛపని, క్షుద్రపని.

Ignobly, *adv.* నీచముగా, తుచ్ఛముగా.

Ignominious, ig-nō-min'yus, *adj.* అల్పమైన, నీచమైన, అవమానమైన, మానభంగమైన, సిగ్గుపొయ్యే. he was put to an * death అవమానముగా చంపబడ్డాడు, అనగా వురితీయబడ్డాడు.

Ignominiously, ig-nō-min'yus-ly, *adv.* నీచముగా, అపకీర్తిగా, అవమానముగా, మానభంగముగా.

Ignominy, ig'nō-min-y, *n. s.* అవమానముగా, అప్రతిష్ఠ, చిన్నతనము.

Ignoramus, ig-nō-rā'mus, *n. s.* అజ్ఞుడు, అవివేకి, మూఢుడు.

Ignorance, ig'nō-rance, *n. s.* అజ్ఞానము, అవివేకము. I did it through * or I did it in * తెలియక చేస్తిని, యెరగక చేస్తిని.

Ignorant, ig'nō-rant, *adj.* అవివేకియైన, తెలియని, మూఢ, యెరగని. * of the law he did this చట్టము యెరగక యిట్లా చేసినాడు.

Ignorantly, *adv.* అజ్ఞానముగా, అవివేకముగా, తెలియక, యెరగక. he did it * తెలియక చేసినాడు.

To Ignore, *v. a.* తెలియదనుట, యెరుగననుట, అనగా అంగీకరించకపోవుట. the court *d the magistrate's decision పోలీసు వారి తీర్పును కోర్టువారు యెరగమన్నారు, అనగా అంగీకరించలేదు. to * a bill in the grand jury is to throw it out వ్యాజ్యమును కొట్టివేసుట.

Iguana, *n. s.* ఉడుము. గోధి.

Ilex, *n. s.* a kind of oak వొకవృక్షనామము.

Iliac, il'yac, *adj.* పేగులకు సంబంధమైన. * passion

కీగడువుపొప్పి, కీగడువుకూళ.

Iliad, *n. s.* మహాభారతమువంటి వొక గ్రీకు కావ్యము. an * of woes దుఃఖపరంపర, దుఃఖాలజాలము.

Ilk, *n. s* దేశము, సంబంధము. వంశము. of that * తత్సంబంధమైన, తద్దేశ్యమైన.

Ill, ill, *adj.* కాని, కీడైన, చెడ్డ, చెరుపైన, దుష్ట. * manners అమర్యాద * news చెడ్డసమాచారము. this was an * planet ఇది చెడ్డనక్షత్రము.

Ill, ill, *n s.* చెరుపు, చేటు, కీడు, హాని, దౌర్భాగ్యము, కష్టము, సంకటము. the numerous *s they suffered వాండ్లు పడినపాట్లు, కడగండ్లు, సంకటములు. the * boding voice of the shrike కీడును తెలియచేసే పయిడికంటి యొక్క కూత.

Ill, ill, *adv.* చెరుపుగా, కీడుగా, తప్పుగా. he took these words very * ఈ మాటలను తప్పుగా గ్రహించినాడు, అనగా యీ మాటలకు మహా అన హించినాడు. he has written it very * వాడు దాన్ని బాగా వ్రాయలేదు. he pronounces * వాడి వుచ్చారణ వికారముగా వున్నది. at last it turned out * తుదకు అది చెడిపోయినది. he is * అతనికి వొళ్ళుకుదురులేదు. he is now very * off వాడు నిండా బీదగా వున్నాడు. they are very * off for food వాండ్లకు అన్నానికి లేక సంకటపడుతున్నారు. they are * to govern వాండ్లు అడిగేవాండ్లు కారు. వినేవాండ్లు కారు. it is * thwarting a hungry man ఆకలిగొన్నవాణ్ని అడ్డగించడము చెరుపు, మంచిదికాదు. they consider him an * used man అతడు అన్యాయము పొందినాడంటారు. he is * at talking Tamil వాడు అరవము బాగా మాట్లాడలేడు. I am but * at describing their trade వారివృత్తిని వర్ణించడానకు శక్యుణ్ని కాను. In some places * is a negative; thus, I am * able to afford the expense నేను ఆ వ్యయమును పడలేను. he is * able to bear it వాడు దాన్ని భరించలేడు, వాడు దాన్ని పడలేడు. he is * at ease regarding this ఇందున గురించి వ్యాకులముగా వున్నాడు.

Ill-advice, *n. s.* దురాలోచన. దుర్బుద్ధి.

Ill-advised, *adj.* అవివేకమైన.

Ill-affected, *adj.* అంతర్యమైన విరోధముగల, అంతర్యమైన వైరముగల.

Illapse, il-lapse', *n. s.* ఆవాహనము, ప్రవేశము.

Ill-behaviour, *n. s.* దుర్నడత.

Ill-bred, *adj* మడ్డియైన, మోటైన, నరసుడుకాని.

Ill-breeding, *n. s.* మడ్డితనము, మోటుతనము.

Ill-conditioned, *adj.* ఏదోవకురాని, మూర్ఖమైన, మొండియైన. quarrelsome జగడగంటియైన.

Ill-contrived, *adj.* మోటైన, వికారమైన.

Ill-disposed, *adj.* treacherous దుర్బుద్ధిగల, దుష్టమైన, ద్రోహియైన.

Illegal, il-lē'gal, *adj.* శాస్త్రవిరుద్ధమైన, అన్యాయమైన, అక్రమమైన, న్యాయవిరోధమైన.

Illegality, il-lē-gal'i-ty, *n.s.* శాస్త్రవిరుద్ధము, అన్యాయము, అక్రమము.

Illegally, il-lē'gal-ly, *adv.* శాస్త్రవిరోధముగా, అన్యాయముగా, అక్రమముగా.

Illegible, il-leģ'i-ble, *adj.* చదువకూడని, చదువరాని. his writing is * వాడి అక్షరములు చదువరానివి, బ్రహ్మలిపి

Illegibly, *adv.* చదువకూడక.

Illegitimacy, il-lē-git'i-maĉ-y, *n s.* జారజత్వము, అశాస్త్రీయము, అక్రమము. they proved the * of his birth వాడు జారజుడని నిరూపించినారు.

Illegitimate, il-lē-ģit'i-māte, *adj.* జారజ. అశాస్త్రీయ్యమైన, అక్రమమైన. an * son జారజపుత్రుడు, పెట్టుకొన్న దాని కొడుకు. వుంపుడుకొడుకు. what you state is an * conclusion నీవు చేసిన సిద్ధాంతము అసంగతమైనది.

Ill-fame, *n s.* అపకీర్తి. అపవాదము. నింద a house of * లంజలు వుండే యిల్లు.

Ill-fated, *adj.* దురదృష్టముగల, దౌర్భాగ్యమైన.

Ill-favoured, ill-fā'vurd, Ill-favored, *adj.* అవలక్షణమైన. కురూపియైన. వికారమైన.

Ill-favouredness, *n. s.* అవలక్షణము, కురూపము, వికారము.

Ill-feeling, *n. s.* ద్వేషము. పగ, విరోధము, అసహ్యము.

Ill-fortune, *n. s.* దురదృష్టము, దౌర్భాగ్యము. through my * or ill-luck నా దురదృష్టమువల్ల నా గ్రహచారము చాలక.

Ill-founded, *adj.* నిరాధారమైన, నిష్కారణమైన.

Ill-gotten, *adj.* అన్యాయార్జితమైన.

Ill-grounded, *adj.* నిరాధారమైన, నిష్కారణమైన.

Ill-grown, *adj.* కురూపియైన, పొట్టి, ఆక్కచిక్కిన.

Ill-humour, *n. s.* ఆగ్రహము, కోపము. *s in the body విషనీరు. *s in the body cause disease

దేహముతోవుండే వివనిరుచేత రోగముపుట్టుతున్నది.

Ill-humoured, *adj.* కోపిష్ఠియైన.

Illiberal, il-lib'er-al, *adj.* malicious కుత్సితమైన. అల్పమైన, తుచ్ఛమైన, నీచమైన.

Illiberality, *n.s.* కుత్సితము, అల్పత్వము, తుచ్ఛత్వము, నీచత్వము.

Illiberally, il-lib'er-al-ly, *adv.* కుత్సితముగా, అల్పముగా, నీచముగా.

Illicit, il-lis'it, *adj.* శాస్త్రవిరుద్ధమైన, న్యాయవిరుద్ధమైన, అక్రమమైన, వ్యభిచారసంబంధమైన. an * marriage అక్రమమైనపెండ్లి, దొంగపెండ్లి. an * connection వ్యభిచారము, రంకు. * trade దొంగ వర్తకము. the * trade in arrack దొంగసారాయి అమ్మకము. * glances లంజతనపుచూపులు, యిది వ్యభిచారిని గురించినమాట.

Illimitable, il-lim'it-able, *adj.* అపరిమితమైన, అపారమైన, మేరలేని, మితిలేని, హద్దులేని.

Illiterate, il-lit'er-ate, *adj.* చదువులేని. విద్యలేని, నిరక్షరకుక్షియైన. * persons అజ్ఞానులు, పశుప్రాయులు, మూఢులు.

Ill-judged, *adj.* అవివేకమైన, మూఢ, మౌఢ్యమైన.

Ill-judging, *adj.* అవివేకమైన, వివేకములేని, మూఢ.

Ill-looking, *adj.* అవలక్షణమైన ముఖముగల, వికారమైన ముఖముగల.

Ill-luck, *n. s.* దుర్దృష్టము, దౌర్భాగ్యము.

Ill-made, *adj.* అవయవ సౌష్టవములేని, వికారమైన.

Illnature, ill-nā'ture, *n. s.* క్రౌర్యము, దుర్గుణము, విరసము.

Illnatured, ill-nā'turd, *adj.* క్రూరమైన, దుర్గుణముగల, విరసమైన.

Illness, ill'ness, *n. s.* జాడ్యము, వ్యాధి.

Illogical, il-loj'i-cal, *adj* అన్యాయమైన, యుక్తివిరుద్ధమైన. that is an * argument వాడుచెప్పే అన్యాయము సయుక్తికమైనదికాదు, న్యాయమైనది కాదు.

Illogically, *adv.* అన్యాయముగా, యుక్తివిరుద్ధముగా.

Ill-omen, *n. s.* అపశకునము, దుశ్శకునము

Ill-omened, *adj.* అపశకునముగల, దుశ్శకునమైన, దౌర్భాగ్యమైన, అయిరాని.

Ill-paid, *adj.* స్వల్పజీతముగల, కొద్దిజీతముగల, స్వల్పకూలిగల, వెట్టిచేసిన. his * services వాడు వెట్టిచేసిన పని.

Ill-placed, *adj.* తప్పుస్థానమందువుండే. the house is * ఆ యిల్లు వుండే స్థానము మంచిది కాదు. * affections అపాత్రమందు వుంచిన దయ.

Ill-rewarded, *adj* నిష్ప్రయోజకమైన, నిష్ఫలమైన.

Ill-spent, *adj.* దుర్వ్యయమైన. his time was * వాడి కాలము వృథాగా పోయినది.

Ill-timed, *adj.* అసమయమైన. this was an * objection ఇది అసమయమునులోచేసిన ఆక్షేపణ.

Ill-treated, *adj.* అన్యాయమును పొందిన, దౌర్జన్యమును పొందిన.

Ill-treatment, *n. s.* అన్యాయము, దౌర్జన్యము.

To Illude, il-lūde', *v. a.* మాయచేసుట, వంచించుట.

To Illume, il-lūme', *v. a.* ప్రకాశింపచేయుట, జ్ఞానము కలగచేయుట.

Illumed, *adj.* ప్రకాశమైన, జ్ఞానముగల

To Illuminate, il-lū'mi-nāte, *v. a.* విస్తారముగా దీపాలు పెట్టుట, వెలిగించుట, ప్రకాశింప చేయుట. they *d the town వీధివీధికి దీపాలు పెట్టినారు. the Musulmans * the Koran తురకలు ఖురాను యొక్క మొదటి పత్రములో వన్నెలు చిన్నెలు పెట్టుతారు.

Illuminated, *adj.* విస్తారముగా దీపాలుపెట్టిన, వెలిగించబడ్డ, జ్యోతియైన, ప్రకాశించే, జ్ఞానముగల. the town was * ఊరంతా యేకదీపాలు పెట్టి వుండినది. the forest was * with fire-flies మిణుగురు పురుగులచేతను అడివిఅంతా యేకజ్యోతిగా వుండినది. an * book చిన్నెలు గల పుస్తకము.

Illumination, il-lū-mi-nā'shon, *n. s.* జ్యోతి, ప్రకాశము, వెలుగు. there was an * in the town last night రాత్రి పట్టణములో వీధివీధికి దీపాలుపెట్టినారు.

To Illumine, il-lū'mine, *v. a.* ప్రకాశింపచేయుట, జ్ఞానము కలగచేయుట.

Illusion, il-lū'zhon, *n. s.* పితలాటకము, మాయ, మోసము, వంచన.

Illusive, il-lū'sive, Illusory, il-lū'sor-y, *adj.* నమ్మరాని, బూటకమైన, మాయగావుండే, మోసమైన, వంచనైన.

To Illustrate, il-lus'trāte, *v. a.* తేటపరచుట, వివరించుట, విశదపరచుట స్పష్టముచేసుట. he *d the meaning with four instances నాలుగు దృష్టాంతములచేత దాని అర్థమును విశదపరచినాడు.

Illustrated, *adj.* తేటపరచిన, వివరించిన, విశదపరచిన, స్పష్టమైన. an * book పటములు గల గ్రంథము.

Illustration, il-lus-trā'shon, *n. s.* వివరణము, వివేచనము, టీక, వ్యాఖ్య. ఉదాహరణము, దృష్టాంతము. *s of Grammar వ్యాకరణకౌముది, దీపిక, ప్రకాశిక. *s of the Principia సిద్ధాంతకౌముది. a practical * ఉదాహరణ, దృష్టాంతము, ప్రత్యక్షము. this is a practical * of what I said నేను చెప్పినందుకు యిది దృష్టాంతము, అనుభవము. or a picture విశదముగా తెలియడమునకై పుస్తకములలో వుండే పటము.

Illustrative, il-lus'tra-tive, *adj.* ఉదాహరణముగా వుండే, దృష్టాంతముగా వుండే, బోధచేసే, వివరించే, విశదపరచే.

Illustrious, il-lus'tri-us, *adj.* ఘనమైన, ప్రసిద్ధులైన, కీర్తివంతులైన, శ్రీమత్. a man of * birth మంచి వంశములో పుట్టిన. * persons ఘనులు.

Illustriously, il-lus'tri-us-ly, *adv.* ఘనముగా, ప్రసిద్ధముగా, కీర్తిగా. he was * born మంచి వంశములో పుట్టినాడు.

Illustriousness, *n. s.* ఘనత, ప్రసిద్ధి, కీర్తి.

Ill-will, *n. s.* పగ, ద్వేషము.

I'm, అనగా I am.

Image, im'āğe, *n. s.* ప్రతిమ, విగ్రహము, బొమ్మ, ఆకారము, రూపు, బింబము, ప్రతిబింబము. he saw his * in the water నీళ్ళలో తన నీడను చూచినాడు. this raises disagreeable *s in the mind ఇందుచేత మనసులో నానావికారములు పుట్టుతవి. he is the * of his father వాడు తండ్రిని పోలుచుకొని పుట్టినాడు. here the poet uses an * కవి యిక్కడ పోక యుక్తిచేసినాడు. he was an * of horror వాడు భీకరమూర్తి.

To Image, im'āğe, *v.a.* ఎంచుట, ఎంచుకొనుట, భావించుట.

Imagery, im'āğ-ĕr-y, *n.s.* ప్రతిమలు, విగ్రహములు, బొమ్మలు, చిత్రము. in poetry శృంగారము, యుక్తి, కల్పన.

Imaginable, im-ağ'in-able, *adj.* ఎంచకూడిన, తలచకూడిన, భావించకూడిన. he did it with all * ease అతిసులభముగా చేసినాడు. అవలీలగా చేసినాడు. a bird with the most splendid plumage * అతి దివ్యమైన రెక్కలు గలపక్షి.

Imaginary, im-ağ'in-ar-y, *n. s. adj.* మానసిక, కల్పితమైన, పూరికె అనుకొన్న వట్టి. these difficulties are * ఇవి పూరికె అనుకొన్న కష్టములు.

Imagination, im-ağ-in-ā'shon, *n.s.* ఎన్నిక, తలంపు, భావము, భ్రమ, భ్రాంతి. Love springs from the * మన్మథుడు, భావజుడు. a dream is mere * స్వప్నము వట్టి భ్రమ. this is a mere * ఇది వట్టి యెన్నిక, ఇది వట్టి తలంపు. Calidasa has a wonderful * కాళిదాసుయొక్క కల్పనాశక్తి అద్భుతము. to my * there was no difficulty నా మనసుకు కష్టమని తోచలేదు. these difficulties are beyond * ఆ తొందరలు యింతంతనరాదు. I came in the * that they were here వాండ్లు యిక్కడ వున్నారని వస్తిని. he is a slave to * వాడు వట్టి భ్రామికుడు.

Imaginative, im-ağ'in-a-tive, *adj.* భ్రమగావుండే, భ్రామికమైన.

To Imagine, im-ağ'ine, *v. a.* అనుకొనుట, ఎంచుట, తలచుట, భావించుట. I * he is there బహుశః వాడు అక్కడ వుండును, అక్కడ వుండునేమో, వుండును కాబోలు. I * he is gone వాడు పోయి వుండవచ్చును. I came because I *d they were here వాండ్లు యిక్కడ వున్నారని వస్తిని. I *d it was wood అది కొయ్య అనుకొంటిని. I don't * so నాకట్లా తోచలేదు. I could not have *d this ఇది నాకు యెంత మాత్రము తోచలేదు.

Imagined, *adj.* ఎంచిన, తలచిన, అనుకొన్న, భావించిన.

Imbecile, im-beć'ile, *or* im-bē-ćēle', *adj.* జడమైన, దుర్బలమైన, పనికిమాలిన, పిచ్చి, మందమైన.

Imbecile, im-beć'ile, *or* im-bē-ćēle', *n. s.* చాదస్తుడు, పిచ్చివాడు.

Imbecility, im-bē-ćil'i-ty, *n. s.* జడ్యు, మాంద్యము, దుర్బలము. he has fallen into a state of * వాడికి బుద్ధిజాడ్యము కలిగినది. he lived in a state of * for ten years పదియేండ్లు అస్తావేస్తముగా వుండినాడు.

Imbedded, *adj.* పాదుకొన్న, పూదుకొన్న, పొదిగిన, చెక్కిన. a ruby * in gold బంగారుతో కట్టినకెంపు. gold * in stone సాలగ్రామములో వుండే బంగారు.

To Imbibe, im-bībe', *v. a.* ఈడ్చుకొనుట, గ్రహించుకొనుట, పీల్చుట. the earth *s the rain భూమిలో వాననీళ్లు యినికిపోతున్నది. this paper *s the ink ఈ కాగిదము పూరుతున్నది. the skin *s oil తోలు నూనెను యీడ్చుకొంటున్నది.

Imbibed, *adj.* ఈడ్చుకొన్న, గ్రహించిన, పీల్చుకొన్న.

the water * by the ground నేలలో యింకిన నీళ్లు. the doctrine * from this book ఈ గ్రంథమువల్ల వట్టుబడిన మతము.

Imbitter, im-bit'tĕr, *v. a* See Embitter.

Imbody, im-bod'y, *v. a.* See Embody.

Imbolden, im-bōldn', *v. a.* See Embolden.

Imbosom, im-bû'zom, *v. a.* See Embosom.

Imbowed, *adj.* See Arched.

Imbower, im-bow'ĕr, *v. a.* See Embower.

Imbrangle, *v. a.* See Embrangle.

Imbricated, *adj.* పెంకులవలె వొకటిమీద వొకటి కప్పుకొనివుండే. యిది చేపమీది పొలుసులను గురించిన మాట.

Imbrications, *n. s.* పెంకులవలె వొకటిమీద వొకటి కప్పుకొని వుండడము.

Imbrowned, *adj.* See Embrowned.

Imbrue, im-brûe', *v. a.* See Embrue.

Imbrued, *adj.* See Embrued.

Imbruted, *adj.* పశుప్రాయుడైన.

To Imbue, im-bûe', *v. a.* అర్థకముచేసుట, నానబెట్టుట, మనస్సులో పట్టేటట్టుచేసుట, మనస్సులో లగించేటట్టుచేసుట. he *d his scholars with these principles ఈ సిద్ధాంతములు తనపిల్లకాయల మనస్సునబట్టేటట్టు చేసినాడు, మనస్సులో లగించేటట్టు చేసినాడు.

Imbued, *adj.* అర్థకముచేసిన, నానబెట్టిన, మనస్సులో పట్టిన, మనస్సులో లగించిన, లగ్నమైన. men * with Christian doctrines క్రీస్తుమతము మనస్సులో లగ్నమై వుండేవాండ్లు.

Imitable, im'i-table, *adj.* అనుకరించకూడిన, అనుకరించశక్యమైన, ప్రతిచేయకూడిన. the diamond is *, the ruby is not * వజ్రానికి ప్రతికల్పించడము కద్దుగాని కెంపుకులేదు.

To Imitate, im'i-tāte, *v. a.* అనుకరించుట, వొకని చూచి ఆప్రకారము నడుచుట, ప్రతికల్పనచేయుట. the child *s him వాడు యెట్లా చేస్తే అబిడ్డ అట్లా చేస్తున్నది. he *s his father in every thing వాడంతా వాడితండ్రివలె చేస్తాడు. he *d my signature నాచేవ్రాలవలె చేవ్రాలు చేసినాడు. he *d the coin తప్పునాణ్యము చేసినాడు.

Imitated, *adj.* అనుకరించిన, వొకని చూచి ఆ ప్రకారము నడిచిన, వొకటిని చూచి ఆ ప్రకారముగా చేసిన, ప్రతికల్పన చేసిన. customs * from those of the English ఇంగ్లీషువారి నడకలను చూచి నేర్చుకొన్న నడకలు. a signature * from mine నాచేవ్రాలను చూచి దానివలె చేసిన చేవ్రాలు.

Imitation, im-i-tā'shon, *n. s.* అనుకరణము, వొకటిని చూచి దానివలె చేయడము. this poem is an * of the Ramayanam రామాయణమును చూచి ఆ ప్రకారము చేసిన కావ్యము. an * pearl మాయ ముత్యము. * gold నాకిలంగారు. * silver మాయ వెండి. this is made of wood in * of stone రాయితో చేసినదానివలె అగుపడేటట్టుగా మానితో చేసినది.

Imitative, im'i-tāt-ive, *adj.* అనుకరించే, అనుసరించే, అనురూపముగా వుండే. Painting is an * art చిత్రము వొకటిని చూచి దానివలె వ్రాసేటిది. * sound అనుకరణ శబ్దము.

Imitator, im'i-tāt-or, *n. s.* అనుకరించేవాడు, వొకని చూచి వానివలె నడిచేవాడు. *s sometimes go beyond their pattern వొకటిని చూచి చేసేవాండ్లు వాండ్లమాదిరిని మించుతారు, శిష్యులు గురువును మించడముకద్దు. miserable poetasters are *s కుకవులు పూర్వకవనములను అనుకరించి కవిత్వము చెప్పుతారు.

Immaculate, im-mac'ū-lāte, *adj.* నిష్కల్మషమైన, నిర్దోషమైన, పాపరహితమైన. "The defenders of the Immaculate Conception maintained, that the Virgin Mary was conceived in the womb of her mother with the same purity that is attributed to Christ's conception in her womb." *Mosheim.* కన్యక ఆమెనుగురించి * conception అనడము కలదు.

Immanuel, *n. s.* దేవునిపేరు. శబ్దార్థము దేవుడుంటే. మాపాలిటి దైవము. A†. writes it untranslated యిమ్మానూయేల్.

Immaterial, im-ma-tē'ri-al, *adj.* అప్రయోజకమైన, పనికిరాని, ముఖ్యముకాని. the difference is * ఈ వ్యత్యాసము ముఖ్యము కాదు. or bodiless అశరీరి, విదేహి, నిరాకారి. the spirit is * ఆత్మ విదేహి, నిరాకారి. the body is material, the spirit is * శరీరము రూపీకరించినది, ఆత్మ నిరాకారమైనది.

Immateriality, *n. s.* నిరాకారత్వము, శూన్యత్వము. from the * of the difference భేదశూన్యతవల్ల, భేదము లేదు గనక.

Immature, im-ma-tūre', *adj.* అపక్వమైన, లేతైన. she was married at an * age దానికి పసితనములో పెండ్లి అయినది. a very * judgement అపక్వమైన తీర్పు.

Immaturely, im-ma-tūre'ly, *adv.* అపక్వముగా, జబ్బుగా, బాల్యమందు.

Immatureness, Immaturity, im-ma-tūr'i-ty, *n. s.* అపక్వము, కొరత, పసితనము, బాల్యము.

Immeasurable, im-mezh'ūr-able, *adj.* అపరిమితమైన, కొలవ శక్యముకాని. the discrepancy is * వ్యత్యాసము యింతంత కాదు.

Immeasurably, *adv.* అపరిమితముగా, మహా. he is * superior to them వాండ్లకంటే అతను మహా అతిశయుడు, అనగా అతి నెక్కుడ వాండ్లెక్కుడ.

Immediate, im-mēd'yāte, *adj.* అవ్యవధానమైన, అవ్యవహితమైన, సన్నిహితమైన, చేరికయైన. under his * protection అతని స్వంత సంరక్షణలో. the two boats were in * contact ఆ రెండు పడవలున్ను వొకటితో వొకటి బాగా సంధించి వుండినవి. in the king's * presence రాజసముఖమందు. the * delivery of the letter is requisite జాబు తక్షణము వొప్పగించవలసినది. he gave an * answer తక్షణము వుత్తరము యిచ్చినాడు. an * relation of mine నాసమీపబంధువు.

Immediately, im-mēd'yāte-ly, *adv.* తక్షణము, తోడుతోనే, వెంటనే. * upon my sending this దీన్ని పంపించిన తోడుతోనే. I will give it * యిదిగో యిస్తాను.

Immemorial, im-me-mō'ri-al, *adj.* అనాదియైన, * waste అనాదిబీడు, పొండవబీడు.

Immense, im-mense', *adj.* అపరిమితమైన, అపారమైన, అమితమైన, బ్రహ్మాండమైన. Vulgarly, large: thus, an * hat పెద్దటోపి. an * ant బ్రహ్మాండమైన చీమ. an * dog పెద్దకుక్క. an * pond పెద్దచెరువు. an * mouthful పెద్దకబళము.

Immensely, im-mense'ly, *adv.* అపరిమితముగా, అపారముగా, బ్రహ్మాండముగా, మిక్కిలి. విస్తారము. an * large snake బ్రహ్మాండమైనపాము.

Immensity, im-mens'i-ty, *n. s.* అపరిమితత్వము, అపారత, బ్రహ్మాండము.

To Immerse, im-merse', *v. a.* ముంచుట.

Immersed, *adj.* ముంచిన, ముణిగిన, మగ్నమైన. * in poverty దరిద్రమందు ముణిగిన. being * in thought he did not hear them వాడు ఆలోచనలో మగ్నుడై వుండినందున వాండ్లు చెప్పినది వాడు వినలేదు. * in business పనిలో ముణిగిన.

Immersion, im-mer'shon, *n. s.* ముంచడము, ముణగడము. after the * of the star ఆ నక్షత్రమునకు సూర్యగ్రహముతో సంయోగము కలిగిన తరువాత.

Immethodical, im-me thod'ic-al, *adj.* అక్రమమైన, క్రమములేని, అకటవికటమైన.

Immethodically, im-me-thod'ic-al-ly, *adv.* అక్రమముగా, అకటవికటముగా.

Immigrant, *n. s.* పరదేశి, పరదేశమునుంచి వచ్చి వుండేవాడు.

To Immigrate, *v. n.* పరదేశములో పోయి వుండుట దేశాంతరమునుంచి వచ్చి వుండుట.

Immigration, *n. s.* దేశాంతరమునకు పోయి వుండడము, దేశాంతరమునుంచి వచ్చి వుండడము.

Imminent, im'mi-nent, *adj.* ఆసన్నమైన, తటస్థమైన. he is in * danger of death వాడి ప్రాణానికి వచ్చివున్నది. they are in * risque of losing their estate వాండ్ల ఆస్తి పొయ్యేకాలము దగ్గరించినది.

Immoderate, im-mod'er-āte, *adj.* అపరిమితమైన, అమితమైన.

Immoderately, im-mod'er-āte-ly, *adv.* అపరిమితముగా, అమితముగా.

Immoderation, *n. s.* అపరిమితము, అమితము.

Immodest, im-mod'est, *adj.* కొంటెయైన, తుంటైన, సిగ్గుమాలిన. * word బూతులు.

Immodestly, *adv.* కొంటెతనముగా, తుంటతనముగా, సిగ్గుమాలి.

Immodesty, im-mod'est-y, *n. s.* కొంటెతనము, తుంటతనము, సిగ్గుమాలినతనము.

To Immolate, im'mo-lāte, *v. a.* బలియిచ్చుట, గావు యిచ్చుట, హతముచేసుట.

Immolation, im-mo-lā'shon, *n. s.* బలియివ్వడము, గావుయివ్వడము, హతముచేయడము after the * of the goat మేకను బలియిచ్చిన తరువాత.

Immoral, im-mor'al, *adj.* దుర్నీతియైన, అధర్మమైన, అయోగ్యమైన, కొంటెయైన, పోకిరైన. * conduct పోకిరినడత.

Immorality, im-mo-ral'i-ty, *n. s.* దుర్నీతి, అధర్మము అయోగ్యత, కొంటెతనము, పోకిరితనము.

Immortal, im-mor'tal, *adj.* చావులేని, మరణము

లేని, మృతిలేని, లయములేని. the body is mortal, the spirit is * శరీరము నశ్వరము ప్రాణము అశ్వరము, దేహానికి నాశముకద్దు ఆత్మకు నాశములేదు. * fame శాశ్వతకీర్తి. an * poet ప్రసిద్ధుడైనకవి. the * Wesley దివ్యపురుషుడైన గురుడు, శ్రీమద్గురువు. an * నిత్యుడు, అమరుడు, అనగా దేవామర గంధర్వాదులు.

Immortality, im-mor-tal'i-ty, *n. s.* అమరత్వము, చావులేనితనము, నిత్యత్వము. the poet attained * ఆ కవి నిత్యత్వమును పొందినాడు, యశశ్శరీరమెత్తినాడు, అనగా అతని గ్రంథము శాశ్వతముగా నిలిచినది.

To Immortalize, im-môr'tal-ȋze, *v. a.* శాశ్వతముగావుండేటట్టుచేసుట. శ్లాఘించుట.

Immortalized, *adj.* శాశ్వతముచేయబడ్డ, శ్లాఘించబడ్డ. he was * by Calidasa కాళిదాసుచేత వాడిపేరు శాశ్వతమైనది.

Immortally, *adv.* శాశ్వతముగా, చిరంజీవిగా.

Immoveability, *n. s.* స్థిరత. అచాంచల్యము, శాశ్వతము. from the * of his disposition వాడు స్థిరబుద్ధిగలవాడు గనుక. from the * of the hills పర్వతములు స్థావరములు గనుక.

Immoveable, im-mûv'a-ble, *adj.* అచలమైన, కదలని, స్థావరమైన, స్థిరమైన.

Immoveably, im-mûv'a-bly, *adv.* అచలముగా, కదలక, ఘట్టిగా, స్థిరముగా. it is * fixed అది కదలదు.

Immunity, im-mū'ni-ty, *n. s.* స్వతంత్రము, మన్నాయింపు, మాపు. విశేషమైన అధికారము. those who are in government have an * regarding postage గవనరుమెంటులోవుండేవార్లకు తపాలుకూలివిగురించి ఆధిక్యము కద్దు, అనగా తపాలుకూలిమాపు.

To Immure, im-mūre', *v. a* మరుగులో వుంచుట, దాచుట, చెరసాలలో వుంచుట. he *s himself ప్రచ్ఛన్నుడై వున్నాడు, అనగా బయటరాడు. the Musulmans * their wives తురకలు తమ భార్యలను ఘోషాలో వుంచుతారు.

Immured, *adj.* మరుగులో వుంచబడ్డ. దాచబడ్డ. చెరసాలలో వుంచబడ్డ. women who are * రాణివాసపు స్త్రీలు.

Immutability, im-mū-ta-bil'i-ty, *n. s.* నిర్వికారత, భేదించక వుండడము, మారకవుండడము, స్థిరత. on account of the * of the custom ఈ ఆచారము తిరగనిదిగనక, మారనిదిగనక.

Immutable, im-mū'ta-ble, *adj.* తిరగని. నిర్వికారమైన, భేదించని, మారని. వ్యత్యాసపడని, స్థిరమైన. they say this practice is * ఈ వాడుక భేదించనిదంటారు, తిరగనిదంటారు.

Immutably, im-mū'ta-bly, *adv.* తిరగక, నిర్వికారముగా, భేదించక, వ్యత్యాసపడక, స్థిరముగా.

Imp, imp, *n. s.* పిశాచము, భూతము. or deformed child కురూపియైనబిడ్డ, దయ్యపుపిల్ల. the devil and his *s దయ్యమున్ను దయ్యపుపిల్లలున్ను.

To Imp, imp, *v. a.* అధికపరచుట, పెంచుట, పొడుగుచేసుట, హెచ్చించుట. See To Eke.

Impact, im-pact', *n. s.* సంధి. సంయోగము.

To Impair, im-pār', *v a.* క్షీణింపచేసుట, హానిచేసుట, చెరుపుట. his health was *ed వాడివొళ్ళు చెడిపోయినది. his fortune was *ed వాడి ఐశ్వర్యానికి హాని వచ్చినది. his sight was *ed వాడికి దృష్టిపాటవము తప్పినది. *ed vision or sight మందదృష్టి.

To Impale, *v. a.* కొర్తవేసుట. one *d on a stake కొరతవేయబడ్డవాడు. an impaling post or stake కొఱ్ఱు.

Impalement, *n. s.* కొరతవేయడము.

Impalpable, im-pal'pa-ble, *adj.* నున్ననైన, ముట్టితే తెలియని, స్పర్శచేత తెలియని. an * powder నున్నని పొడి.

Impannel, See Empannel.

Imparadised, *adj.* దివ్యానందభరితులైన, సుఖప్రాణులైన.

Imparlance, *n. s.* కోర్టులో గెడువు కావలెనని యిచ్చుకొనే మనవి.

To Impart, im-pârt', *v. a.* ఇచ్చుట, దయచేయుట, కలగచేయుట, తెలియచేయుట. God *ed his grace to them ఈశ్వరుడు తన అనుగ్రహమును వాండ్లమీద ప్రసరింపచేసినాడు. the flower *ed its scent to her dress ఆ పువ్వుల వాసనంతా దాని బట్టకు అంటినది.

Impartial, im-pâr'shal, న్యాయమైన, నిష్పక్షపాతమైన, వంచనలేని.

Impartiality, im-păr-shi-al'i-ty, *n. s.* న్యాయము, నిష్పక్షపాతము, నిర్వంచన.

Impartially, im-pâr'shal-ly, *adv.* ధర్మముగా, న్యాయముగా, నిష్పక్షపాతముగా, వంచనలేక.

Impassable, im-păs'sa-ble, *adj.* అలంఘ్యమైన, దాట కూడని, దుర్గమమైన, అసాధ్యమైన, దుర్ఘటమైన. the rains made the river * వానవల్ల యేరు దాట కూడనిదైనది.

Impassibility, *n. s.* అభేద్యత. the object of the Yoga sastram is, to obtain * యోగశాస్త్రమునకు విషయము కాయసిద్ధి, అనగా దేహానికి వొక బాధ లేకుండా పోవడము.

Impassible, *adj.* Incapable of suffering; exempt from pain, who feels nothing అభేద్యమైన. for all they could say he remained * వాండ్లు యెంత చెప్పినా వాడు కదలలేదు. Prahlada was * when he was tormented ఎన్ని పాట్లు పెట్టినా ప్రహ్లాదుడు హింసలేనివాడై యుండెను. the air was * to the sword గాలి కత్తికి తెగదు. a corpse is * శవము అవధ్యము, పీనుగను యెంతహింసచేసినా దానికి వొక వుపద్రవమున్న లేదు.

Impassioned, im-pash'ond, *adj.* earnest, eager, vehement అత్యాదరమైన, అతివ్యామోహమైన, రాగాన్వితమైన, దైన్యమైన, ఉద్రేకముగల, ముమ్మరమైన. she used very * language మనస్సుకరిగేటట్టు మాట్లాడినది.

Impassive, *adj.* See Impassible.

Impassiveness, *n. s.* దేనికి కదలక రాయివలె వుండడము, దేనికి వెరవక వుండడము, నిబ్బరముగా వుండడము.

Impatience, im-pā'shence, *n. s.* ఆతురము, తాళలేమి, తాళిమిలేమి, వోర్పులేమి, సహనములేమి. in his * in getting into the house he ran over the child ఇంట్లో చొరబడే ఆతురములో ఆ బిడ్డను దాటివాడు. he shewed * రేగినాడు. in his fever he shewed great * జ్వరములో వాడు యెంత మాత్రము తాళిమిలేక వుండినాడు. he shewed no * at his son's bad conduct వాడి కొడుకు దుర్మార్గమునకు వాడు వోర్చివుండినాడు, తాళుకొని వుండినాడు. the * of love విరహతాపము, విరహవేదన.

Impatient, im-pā'shent, *adj.* ఆతురపడే, తాళలేని, తాళిమిలేని, వోర్పులేని, సహనములేని, దుర్భరమైన, ప్రచండుడైన. after some time they became * and went away అసహ్యమువచ్చి లేచిపోయినారు, తాళలేక లేచిపోయినారు. he is * to go పోవలెనని త్వరపడుతాడు, ఆతురపడుతాడు. he is * of reproof వాడు చీవాట్లకు వోర్వలేడు.

Impatiently, im-pā'shent-ly, *adv.* ఆతురముగా, తాళలేక, తాళిమిలేక, రేగి, వోర్వలేక, సహనములేక.

To Impawn, im-pân', *v. a.* కుదువబెట్టుట, తాకట్టుబెట్టుట.

To Impeach, im-pēch', *v. a.* to accuse by public authority దోషారోపణముచేయుట. నేరము మోపుట, నేరముచేసినాడని వొకనిమీద ఫిర్యాదు తెచ్చుట, ఆక్షేపించుట, కాదనుట. I do not * your judgement మీ తీర్పును నేను ఆక్షేపించను, కాదనను. they *ed him వానిమీద దోషమున్నదన్నారు.

Impeachable, *adj.* ద్రోహమైన, ద్రోహియైన, దోషగ్రస్తమైన, ఆక్షేపమైన, కాని. his conduct is * వాడుచేసినది దివాణముదాకా పోవలసినపని, దివాణానికి యెక్కవలసిన పని.

Impeached, *adj.* దోషారోపణమైన, నేరము మోపబడ్డ, దోషగ్రస్తమైన, ఆక్షేపించబడ్డ, దివాణములో మాటవచ్చే, దివాణానికియెక్కవలసిన.

Impeachment, im-pēch'ment, *n. s.* public accusation ఆక్షేపణ, దోషము, నెపము, దోషారోపణము చేయడము, నేరముమోపడము. he merits * for this conduct పరమద్రోహిఅయినాడు. this is an * regarding his skill వాని సామర్థ్యమునకు యిది వొక దోషము.

To Impearl, im-perl', *v. a.* ముత్యాలుకట్టుట. the dews of the morning * every thorn ప్రాతఃకాలమందలి మంచు ప్రతిముల్లుకున్ను ముత్యమును కట్టుతున్నది, అనగా మంచు ప్రతిముల్లుకొనను ముత్యమువలె వుంటున్నది.

Impeccable, im-pec'ca-ble, *adj.* పాపదూరుడైన, నిష్కళంకమైన, శుద్ధతత్వమైన.

To Impede, im-pēde', *v. a.* అడ్డానబెట్టుట, ఇబ్బంది పరచుట, చిక్కుబెట్టుట, సంకటముచేయుట. the weight of the box *d his flight పెట్టె యొక్క బరువుచేత వాడికి పరుగెత్తకూడక పోయినది.

Impediment, im-ped'i-ment, *n. s.* ఇబ్బంది, చిక్కు, తొందర, ప్రతిబంధకము, సంకటము. her long dress was an * in her flight దాని పొడుగాటి వస్త్రములచేత పరుగెత్తడానికి ప్రతిబంధకమైనది. he has an * in his speech వాడికి నత్తి.

To Impel, im-pel', *v. a.* ముందరికి తోసుట, నిర్బంధముచేసుట, ప్రేరేపించుట. the tide *led the log towards me అలలు ఆ మొద్దును నావైపు తోసుక

వచ్చినది. this *led him to go there యిదివాణ్ని అక్కడికి పొయ్యేటట్టు ప్రేరేపించినది. this *led me to learn the language అందుచేత నాకు చదువవలెనని బుద్ధిపుట్టినది. necessity *led him to sell the house వాడికి వుండే అగత్యముచేత యిల్లు అమ్ముకోవలసి వచ్చినది.

Impelled, *adj* ముందరికి తోయబడ్డ, నిర్బంధించబడ్డ, ప్రేరేపింపబడ్డ. the wood which was * on shore by the surge అలలో గట్టుకు కొట్టుక వచ్చినమాను. * by affection మోహావేశముచేత. * by curiosity he opened the letter ఏమి వున్నదో చూడవలెనని ఆ జాబును విచ్చినాడు. * by evil desire దుర్బుద్ధిచేత ప్రేరేపింపబడ్డవాడై. * by hunger he committed robbery ఆకలికి లేక దొంగిలించినాడు. * by poverty he sold his house దరిద్రము యొక్క దెబ్బ యింటిని అమ్మినాడు. దరిద్రముచేత యింటిని అమ్ముకోవలసి వచ్చినది. * by terror భయము యొక్క దెబ్బచేతను.

To Impend, im-pend', *v. n.* తటస్థించుట. సంభవించుట, సన్నిహితమౌట.

Impending, *adj.* తటస్థించే, దగ్గరించే, సంభవించే, సన్నిహితమైన. * danger వచ్చేఅపాయము. a storm was * గాలివాన వచ్చేటట్టు వుండినది.

Impenetrability, *n. s.* అభేద్యత, అసాధ్యత, దురవగాహత. from the * of the stone ఆ రాయి అభేద్యమైనది గనక, ఎంత కొట్టినా పగలనిది గనక. from the * of the elephant's hide ఏనుగ తోలులో యేదిన్ని దూరదు గనక, ఎక్కదు గనక. of reserve బయిట విడువక వుండడము, మర్మము. from his * I could not get a word out of him వీడు మహామర్మి గనుక వాడివద్ద నోటమాట వెళ్ళదీయలేక పోతిని.

Impenetrable, im-pen'ĕ-trable, *adj* అభేద్యమైన, అసాధ్యమైన, చొరరాని, దురవగాహమైన, దూరరాని. the skin of the elephant is * to a musket ball తుపాకిగుండు యేనుగతోలులో దూసిపోలేదు. * darkness గాఢాంధకారము. or reserved బయిటికి విడవని, భేదించకూడని, మర్మమైన. I found him * ఎంత చెప్పినా వినేవాడుకాడు.

Impenetrably, *adv.* అభేద్యముగా, అసాధ్యముగా, చొరరాక, దురవగాహముగా. this is * hidden ఇది యెంతమాత్రము బయిటపడేది కాదు.

Impenitence, im-pen'i-tence, *n. s.* అనుతాపము లేమి, కఠినహృదయము, పశ్చాత్తాపములేమి. those who are in a state of * క్రూరహృదయముగల వాండ్లు, పశ్చాత్తాపము లేనివాండ్లు, పాపము చేస్తిమి అనే చింతలేక వుండే వాండ్లు.

Impenitent, im-pen'i-tent, *adj.* అనుతాపములేని, పశ్చాత్తాపములేని, పాపము చేసినా మనస్సు కలంపు లేని.

Imperative, im-per'a-tive, *adj.* విధాయకమైన, విధిగావుండే, ఆజ్ఞార్థకమైన, అవశ్యకమైన. this order is * ఇది తిరుగని శాసనము. this regulation is * ఇది విధాయకమైన చట్టము. the * mood ఆజ్ఞార్థక ప్రయోగము. or indispensable అత్యావశ్యకమైన. a case of * necessity అత్యావశ్యకమైన విషయము. driven by * necessity, he sold his house అత్యావశ్యకమైన అగత్యము వచ్చి యింటిని అమ్ముకొన్నాడు.

Imperatively, *adv.* అత్యావశ్యకముగా, ముఖ్యముగా.

Imperceptibility, Imperceptibleness, *n. s.* అగోచరత్వము, తెలియబడరామి. from the * of the difference అది అగుపడే భేదముకాదు గనక.

Imperceptible, im-per-cep'ti-ble, *adj.* అగుపడని, అగోచరమైన, కనిపెట్టకూడని, తోచని. the hands of a watch have an * movement గడియారము యొక్క ముండ్లగమనము అగుపడదు. the growth of a plant is * చెట్టు పెరగడము తెలియదు.

Imperceptibly, im-per-cep'ti-bly, *adv.* అగుపడక, అగోచరముగా, కనిపెట్టకూడక, తోచక. the year passed away * సంవత్సరము అగుపడకుండా గడిచిపోయినది, సంవత్సరము అయిపోయినది తెలియలేదు.

Imperfect, im-per'fect, *adj.* అపూర్ణమైన, అరకొరగావుండే, కొదవగావుండే, కొరగావుండే, తక్కువగావుండే, లోపముగావుండే. దోషముగల. his teeth are * వాడిపండ్లు కొన్ని పోయినవి. the child's teeth are * ఆ బిడ్డకు పండ్లు మొలిచీ మొలవక వున్నవి. Man is an * creature మనుష్యులు దోషయుక్తులు. his knowledge is very * వాడికి జ్ఞానము నిండా తక్కువ. the * tense అసమాపక భూతకాలము. I was going పోతూవుంటిని. he was reading చదువుతూ వుండినాడు. we were coming వస్తూవుంటిమి.

Imperfection, im-per-fec'shon, *n. s.* అపూర్ణము, కొదవ, కొరత, తక్కువ, దోషము, న్యూనత,

లోపము. this is one of the *s of women స్త్రీలకు వుండే దోషములలో యిది వొకటి.

Imperfectly, im-per'fect-ly, *adv.* అపూర్ణముగా, కొదవగా, కొరగా, తక్కువగా, లోపముగా. I am * acquainted with the circumstances ఆ సంగతులు నాకు బాగా తెలియవు కొంతమట్టుకు తెలుసును.

Imperfectness, *n. s.* అపూర్ణత, కొరత, తక్కువ, దోషము, న్యూనత, లోపము.

Imperial, im-pē'ri-al, *adj.* చక్రవర్తి సంబంధమైన, సార్వభౌమ సంబంధమైన. the * parliament సార్వభౌమ్యసభ, యిది House of Lords, House of Commons ఈ రెంటికిన్ని సముదాయముగా వుండే పేరు. the * armies, Emperor యొక్క సైన్యము. అనగా చక్రవర్తి యొక్క సైన్యము.

Imperial, im-pē'ri-al, *n. s.* పల్లకి యొక్కగాని, బండి యొక్కగాని పైతట్టున పెట్టే కట్టే బట్టలపెట్టె. or sherbet వొక విధమైన పానకము.

Imperialist, im-pē'ri-al-ist, *n. s.* Emperor పక్షకించి వుండేవాండ్లు, అనగా చక్రవర్తి పక్షముగా వుండేవాండ్లు, యిది వొకకక్ష.

Imperially, *adv.* అతిఘనముగా, అతిజంభముగా.

Imperious, im-pē'ri-us, *adj.* దాష్టికమైన, దురహంకారమైన, కర్రుబుర్రుమనే. some husbands are * కొందరు మొగుండ్లు వేయించుకొని తొక్కలాడే వాండ్లు. an * man దాష్టికుడు. * language గద్దింపుమాటలు. * necessity అత్యావశ్యకము.

Imperiously, im-pē'ri-us-ly, *adv.* దాష్టికముగా. దురహంకారముగా. this is * necessary యిది అత్యావశ్యకము. he spoke * దాష్టికముగా మాట్లాడినాడు.

Imperiousness, *n. s.* గద్దింపు, దాష్టికము, బెదిరింపు. he speaks with great * మహాదాష్టికముగా మాట్లాడుతాడు.

Imperishable, im-per'ish-able, *adj.* అనశ్వరమైన, చెడని, నశించని, నిత్యమైన, నిరపాయమైన, శాశ్వతమైన.

Impersonal, im-per'son-al, *adj.* పురుషవిహీనమైన, యిది క్రియను గురించిన మాట. * verb పురుషవిహీనక్రియ. it rains కురుస్తున్నది. it is hot కాకగా వున్నది.

Impersonally, *adv.* పురుషవిహీనముగా. that verb is here used * ఆ క్రియ యిక్కడ పురుషవిహీనముగా ప్రయోగించబడినది.

Impersonation, *n. s.* అవతారము.

Impertinence, im-per'ti-nence, *n. s.* అధిక ప్రసంగము, అమర్యాద, కొంటెతనము, తుంటతనము, పొగరుబోతుతనము.

Impertinent, im-per'ti-nent, *adj.* అధిక ప్రసంగమైన, అమర్యాదైన, కొంటెయైన, తుంటైన. an * fellow అధిక ప్రసంగి. the objection that the lawyer made was * (i. e. not applicable) ఆ లాయరు చేసిన ఆక్షేపణ అసంగతముగా వుండినది, అసంబంధముగా వుండినది, చెల్లనిదిగా వుండినది.

Impertinently, im-per'ti-nent-ly, *adv.* అధిక ప్రసంగముగా, అమర్యాదగా, కొంటెతనముగా, తుంటతనముగా.

Impertubability, *n. s.* దమము, శాంతము, స్తబ్ధత. he shewed great * స్తబ్ధుడై వుండెను, చలించక వుండినాడు.

Imperturbable, *adj.* చలించని, తొణకని, నెమ్మదిగా వుండే స్తబ్ధమైన. he preserved an * silence వాడు చిటుకుపొటుకు మనలేదు. వాడు నోరు తెరవలేదు a man of * temper దేనికి తొణకనివాడు, స్తబ్ధుడు.

Impervious, im-per'vi-us, *adj* అభేద్యమైన, చొరరాని, దురవగాహమైన, ప్రవేశించకూడని. a thicket * even to an ant చీమకూడా దూరని అడివి.

Impetigines, *n. s.* గజ్జి మొదలైనవి, పొక్కులు.

Impetuosity, im-pet-ū-os'i-ty, *n. s.* ఉగ్రము, ఉద్రేకము, ఉరువడి, ముమ్మరము, వేగము, సాహసము.

Impetuous, im-pet'ū-us, *adj.* ఉగ్రమైన, ఉద్రేకమైన, ఉరువడియైన, వేగమైన, సాహసమైన. he is very * వాడు మహోగ్రుడు. do not be so * అంత వుగ్రమెందుకు. రేగవద్దు.

Impetuously, im-pet'ū-us-ly, *adv.* ఉగ్రముగా, ఉద్రేకముగా, ఉరువడిగా, వేగముగా, సాహసముగా.

Impetuousness, *n. s.* ఉగ్రము, ఉద్రేకము, ఉరువడి, వేగము.

Impetus, im'pe-tus, *n. s.* ఉగ్రము, ఉద్రేకము, ఉరువడి, దెబ్బ, వేగము. the goat drew back to gain * in butting తాకొట్టడములో వురువడి పొందుటకై సింహము వెనకకు వచ్చినది. this trial has given a great * to public feeling regarding these crimes ఈ విమర్శవల్ల యీ నేరముల క్రూర

త్వము అనుల మనమున నాటినది.

Impiety, im-pī'ė-ty, *n. s.* ద్రోహము, దౌష్ట్యము, పాపిష్ఠితనము, అపచారము, యిది పూజ్యవిషయమును గురించినమాట. * towards God దైవద్రోహము, భగవదపచారము. * towards a father పితృద్రోహము. * towards a teacher గురుద్రోహము.

To **Impinge**, im-pinge', *v.n.* కొట్టుకొనుట, తాకుట సంఘట్టనమౌట.

Impious, im'pi-us, *adj.* అతిపాపిష్ఠియైన, అపచారమైన, దుష్ట, ద్రోహమైన.

Impiously, im'pi-us-ly, *adv.* అతిపాపిష్ఠితనముగా, అపచారముగా, దుర్మార్గముగా, దుష్టతనముగా, ద్రోహముగా.

Impiousness, *n. s.* దుష్టతనము, ద్రోహము, పాపిష్ఠితనము.

Implacability, *n. s.* అనివార్యమైన ద్వేషము, తీరని పగ, పాయనివైరము, అత్యుగ్రత.

Implacable, im-plā'ca-ble, *adj.* అనివార్యమైన, తీరని, పాయని. * hatred తీరనివైరము.

Implacably, im-plā'ca-bly, *adv.* తీరనిపగతో, పాయని వైరముతో.

To **Implant**, im-plant', *v. a.* తగిలేటట్టుచేసుట, నాటేటట్టుచేసుట. he *ed these notions in the minds of his scholars పిల్లకాయల మనసులో యీ భావము నాటేటట్టు చేసినాడు.

Implanted, *adj.* అంటించిన, తగిలిన, నాటిన, పాదుకొన్న.

To **Implead**, *v. a.* నాకరుమీద వ్యాజ్యెమును తీసుక వచ్చుట, ఫిర్యాదుచేసుట.

Implement, im'plė-ment, *n. s.* కొరముట్టు, పనిముట్టు, ఆయుధము. the *s of husbandry ఏరు కలప మొదలైనవి.

Impletion, im-plē'shon, *n. s.* పూరణము, పూర్ణమై వుండడము.

To **Implicate**, im'pli-cāte, *v. a.* చిక్కించుట, తగిలించుట. they *d him in this business వాణ్ని యీ పనిలో తగిలించినారు. in their confession they *d him తాము నేరమును వొప్పుకోవడములో వాణ్నిన్ని తగిలించినారు.

Implicated, *adj* చిక్కుకొన్న, తగులుకొన్న. they are * in this robbery ఈ దొంగతనములో వాండ్లున్ను తగులుకొని వున్నారు.

Implication, im-pli-cā'shon, *n. s.* ఊహ, భావము. అనుమానము. he listened in silence and by * he agreed to it వాడు విని వూరికె వుండినందున అంగీకరించినట్టు భావమౌతున్నది. mere * is not proof వట్టి వూహ దృష్టాంతము కాదు.

Implicit, im-plĭc'it, *adj.* పరిపూర్ణమైన, తిరుగులేని, దృఢమైన. he paid * obedience to my commands నాయాజ్ఞ ప్రకారము, వుం, అనకుండా జరిగించినాడు. I paid * belief to what he said వాడిమాటకు యెంతమాత్రము అనుమానించక నమ్మినాను.

Implicitly, im-plĭc'it-ly, *adv.* పరిపూర్ణముగా, తిరుగులేక, దృఢముగా. I * believed what he said వాడు చెప్పినదాన్ని పూర్తిగా నమ్మినాను.

Implied, *adj* ఊహించిన, భావించిన. the * meaning గూఢార్థము, భావార్థము. the king's consent is * రాజు అంగీకరించినా డని భావిస్తున్నది.

To **Implore**, im-plōre', *v. a* ప్రార్థించుట, బతిమాలుకొనుట, వేడుకొనుట.

To **Imply**, im-plȳ', *v n.* అర్థమౌట, భావమును యిచ్చుట, భావించుట. this implies that he is dead ఇందుచేత అతను చచ్చినాడనే భావము తేలుతున్నది. what does this * ? దీని తాత్పర్య మేమి, దీని భావ మేమి.

Impolicy, *n. s.* అనాలోచన, అవివేకము, తెలివితేమి, బుద్ధిజాడ్యము, పిచ్చితనము.

Impolite, *adj.* అమర్యాదైన, మడ్డియైన, మోటైన.

Impolitely, *adv.* అమర్యాదగా, మడ్డితనముగా, మోటతనముగా.

Impoliteness, *n. s.* అమర్యాద, మడ్డితనము, మోటతనము.

Impolitic, im-pol'i-tic, *adj.* అవివేకమైన, ఆలోచనలేని బుద్ధిహీనమైన, అప్రయోజకమైన.

To **Import**, im-pōrt', *v. a.* దిగుమతిచేసుట, దేశాంతరమునుంచి తెప్పించుట. they * these articles from Hyderabad హైదరాబాదునుంచి యీ సరుకులను తెప్పించినారు. he *ed cloth and exported rice దేశాంతరములోనుంచి బట్టలను తెప్పించి బియ్యమును పంపించినాడు. or to mean అర్థమిచ్చుట, అర్థమౌట. this *s that he is gone ఇందువల్ల వాడు పోయినాడని అర్థమౌతున్నది. what *s it that they were his sons వాండ్లు వాడి కొడుకులైనందున యేమి విశేషము. this *s not ఇది వొక అతిశయము కాదు.

Import, im'pórt, *n. s.* or meaning అర్థము, తాత్పర్యము, భావము. *s దిగుమతియైన సరుకులు, వచ్చిన సరుకులు. *s and exports దిగుమతియైన సరుకులున్ను యెగుమతియైనసరుకులున్ను.

Importance, im-pôr'tance, *n. s.* అవశ్యకము, ముఖ్యము, గౌరవము, ఘనత. a man of * గొప్పవాడు. ఘనుడు. this is of no * ఇది ముఖ్యము కాదు, ఇది లక్ష్యము కాదు. is that or this of most * ? అది గొప్పా ఇది గొప్పా, అది ముఖ్యమా యిది ముఖ్యమా. self * అహంకారము.

Important, im-pôr'tant, *adj.* అగత్యమైన, అవశ్యకమైన, ముఖ్యమైన, ఘనమైన. an * business గొప్పపని, ముఖ్యమైనపని. an * difference నిండా భేదము.

Importation, im-pór-tā'shon *n. s.* దిగుమతి, మెట్టమీదగాని, నీళ్ళమీదగాని సరుకురావడము.

Imported, *adj.* దిగుమతియైన, దేశాంతరమునుంచి వచ్చిన. goods * at Madras పట్నానికి వచ్చిన సరుకులు. * cocoanuts వాడ కొబ్బరికాయలు. * lac సీమలక్క. అనగా దేశాంతరములోనుంచి వచ్చిన లక్క. some country rice and some * rice నాటు బియ్యము కొంత వాడ బియ్యము కొంత.

Importer, im-pōrt'ĕr, *n. s.* దేశాంతరములోనుంచి సరుకు తెప్పించేవాడు, సరుకు తెప్పించే వర్తకుడు.

Importunate, im-pôr'tū-nāte, *adj.* తొందరపెట్టే, నచ్చుపెట్టే, ప్రాణములుతీసే, పీడించే. an * beggar నచ్చునచ్చుమని గోజాడే బిచ్చగాడు.

Importunately, *adv.* తొందరగా, నచ్చుగా, రచ్చగా, హింసగా.

Importunateness, *n. s.* తొందర, నచ్చు, రచ్చ.

To Importune, im-por-tūne', *v. a.* గోజాడుట, తొందరపెట్టుట, నచ్చుపెట్టుట, పీక్కొనితినుట, పీడించుట.

Importunity, im-por-tū'ni-ty, *n. s.* ఇబ్బంది, తొందర, నచ్చు, పీకులాట.

To Impose, im-pōze', *v. a.* to lay on as a burthen or penalty వేసుట, కట్టుట. he *d a tax on these lands ఈ నేలలకు పన్ను వేసినాడు, పన్ను కట్టినాడు. he *d hard conditions upon them వాండ్లకు మహా నిర్బంధములను నిర్ణయించినాడు, విధించినాడు.

To Impose, im-pōze', *v. n.* మోసముచేసుట, వంచించుట. he *d upon me నన్ను మోసముచేసినాడు, వంచించినాడు. I was *d upon మోసపోతిని, గడ్డితింటిని.

Imposing, *adj.* or grand గంభీరమైన, ఆశ్చర్యకరమైన, ఆనందకరమైన. * ceremony వేడుక. the Queen on her throne had a very * appearance రాణి సింహాసనముమీద మహాగంభీరముగా వుండెను, చూచేవారికి కండ్లపండుగగా వుండినది. the great gate of the Temple has a very * appearance ఆ గుడి గోపురము మహాగంభీరముగా వున్నది.

Imposition, im-pó-zish'on, *n. s.* fraud మోసము, వంచన. or injunction విధించడము. after the * of the tax పన్ను వేసిన తరువాత. or punishment at College అపరాధము, శిక్ష. * of hands కరన్యాసము, అనగా గురువు తన హస్తములను శిష్యుడి తలమీద వుంచి దీవించడము.

Impossibility, im-pos-si-bil'i-ty, *n. s.* అసాధ్యత, అశక్యత, అసంభావితత్వము. we should not attempt impossibilities అసాధ్యమైన పనికి మనము యత్నము చేయరాదు.

Impossible, im-pos'si-ble, *adj.* అసాధ్యమైన, అశక్యమైన, దుర్ఘటమైన, వల్లకాని. it is * ఇది అసాధ్యము, కూడదు, వల్లకాదు. it is not * that he consented వాడు బహుశః అంగీకరించి వుండును, అంగీకరించినాడేమో.

Impost, im'pōst, *n. s.* or tax పన్ను, వరి. or duty తీర్వ, సుంకము.

Imposthume, im-pos'tūme, *n. s.* కురుపు, గెడ్డ.

Impostor, im-pos'tor, *n. s.* మోసగాడు, వంచకుడు.

Imposture, im-pos'ture, *n. s.* మోసము, వంచన.

Impotence, im'pó-tence; **Impotency**, im'pó-tenc-y, *n. s.* అశక్తత, దౌర్బల్యము, పుంస్త్వములేమి, మొగతనములేని. or headstrong fury (Johnson's 2d sense) ప్రచండమైన కోపము. this is the mere * of fury ఇది వట్టి వెర్రికోపము, అసాధ్యమైన కోపము, నోళ్లు తెలియని కోపము.

Impotent, im'pó-tent, *adj.* అశక్తమైన, దుర్బలమైన, పుంస్త్వము లేని, మొగతనము లేని. an * man పుంస్త్వము లేనివాడు, బలహీనుడు. * persons అశక్తులు, దుర్బలులు. the white ant is a most * looking creature చెదలు చూపుకు పనికిమాలిన వాటివలె వుండేటివి.

Impotently, im'pó-tent-ly, *adv.* దుర్బలముగా, బల

హీనముగా.

To Impound, im-pound', *v. a.* దొడ్డిలో వేసి మూసుట. the documents are *ed in Court ఆసాధకములు కోర్టువారివల్ల నిలుపుకోబడ్డవి.

To Impoverish, *v. a.* దరిద్రుడిన్నిగా చేసుట, క్షీణింపచేసుట. sickness *es the blood రోగముచేత నెత్తురు చెడిపోతున్నది.

Impoverished, *adj* దరిద్రుడైన, చిదగిల్లిన, క్షీణించిన.

To Impower, *v. a.* అధికారమిచ్చుట.

Impracticability, *n. s.* అశక్యత, అసాధ్యత, మొండితనము. from his * I can do nothing with him వాడి మొండితనమువల్ల వాడిన్ని నేనేమి చేయ వానికి లేదు.

Impracticable, im-prac'ti-cable, *adj.* అశక్యమైన, అసాధ్యమైన, దుర్ఘటమైన, మొండియైన. an * fellow ముష్కరుడు, మూర్ఖుడు.

To Imprecate, im'pré-câte, *v. a* to call for evil upon himself or others తగులుగాక అని కోరుట, శాపమిచ్చుట, శపించుట, తిట్టుట. they * the curse of God against him వాడికి దేవుడి శాపము తగులుగాక అని అన్నారు. they *d every evil on his head వాడికి నానాకడగండ్లు వచ్చుగాక అని శపించినారు.

Imprecation, im-pré-câ'shon; *n. s.* శాపము. they used *s తిట్టుకొన్నారు. they uttered *s upon themselves if they failed in this తప్పితే మాయెనా తమ తల్లిదండ్రాదులను వారణాసిలో వధించిన పాపాన బోవు వారము, ఇందుకు యెవరు తప్పినా కునకమాంసానకు ఆశించినవారు, సుర సేవించిన వారున్నారు.

Impregnability, *n.s.* అసాధ్యత, దుర్ఘటత్వము బలము, దార్ఢ్యము.

Impregnable, im-preg'na-ble, *adj.* అసాధ్యమైన, దుర్ఘటమైన, జయించకూడని.

Impregnably, *adv.* అసాధ్యముగా, దుర్ఘటముగా, జయించకూడక.

To Impregnate, im-preg'nâte, *v. a.* గర్భము యిచ్చుట, గర్భాధానము చేయుట. the rains * the earth వానవిన్ని భూమిని ఫలింపచేస్తున్నది.

Impregnated, *adj.* గర్భముగావుండే, పరిపూర్ణమైన. the soil is * with salt వుప్పుమయముగా వుండే భూమి. this poet's style is * with Sanscrit వీడి కవిత్వము సంస్కృత జటిలముగా వున్నది. he was * with their opinions వాండ్ల యొక్క అభిప్రాయము వీడికి పూర్ణముగా కలిగివుండినది.

Impregnation, *n.s.* కడుపుయివ్వడము, గర్భము చేయడము, వేకటి చేయడము. after the * of the earth with salt ఆనేల వుప్పుమయమైన తరువాత.

Imprescriptible, *adj.* అవశ్యకమైన, విధియైన, సహజమయిన. the * rights of a father తండ్రికి సహజముగా వుండే స్వతంత్రము.

Imprescriptibly, *adv.* అవశ్యకముగా, విధిగా, సహజముగా.

To Impress, im-press', *v. a.* గురుతు యేర్పడేటట్టు వొత్తుట, గురుతువేసుట, ముద్రవేసుట, అచ్చువేసుట. he *ed the seal upon the wax లక్కమీద ముద్ర వేసినాడు. he *ed the flowers in gold upon the leather తోలుమీద యీ బంగారుపూలు వేసినాడు. he *ed these ideas on their minds ఈ అభిప్రాయములను వాండ్ల మనసులో అగింప చేసినాడు, నాటేటట్టు చేసినాడు. they * soldiers, sailors or labourers దండుకుగాని వాడకుగాని మూటలు మోసేటందుకుగాని మనుష్యులను బలవంతముగా పెట్టి పట్టుకొని పోతారు.

Impress, im'press, *n. s.* ముద్ర, గురుతు, అచ్చు. or seizure పెట్టి పట్టడము.

Impressed, *adj.* అచ్చువేసిన, గురుతువేసిన, ముద్రవేసిన. on the mind మనసులో తగిలిన, నాటిన. * with gratitude for his favours అతను చేసిన వుపకారము మనసులో నాటి కృతజ్ఞత గలవాడై. * with astonishment ఆశ్చర్యపడ్డవాడై. * with fear భయపడ్డవాడై. the footsteps of the tiger which were * on the sand ఇసుకమీద యేర్పడి వుండిన పులి అడుగులు. the coin was * with his name ఆ రూకమీద అయనపేరు వేసి వున్నది. these soldiers were not hired but * ఈ శిపాయీలు కూలికి వుండేవాండ్లు కారు పెట్టికి కొలిచేవాండ్లు.

Impression, im-presh'on, *n. s.* of types &c. అచ్చు, ముద్ర, చిహ్నము, గురుతు, అదిమినందున పడ్డ గురుతు, అచ్చువేసినది, వొకసారి అచ్చువేయడము. they sold 200 *s of this book or picture ఇన్నూరు ప్రతులనుగాని పటములనుగాని అమ్మినారు. he took off 50 *s of this యాభై మాట్లు అచ్చుకొట్టినాడు, అనగా యాభై ప్రతులు అచ్చువేసినాడు. this * is not a good one ఈ అచ్చు బాగా తగలలేదు. I observed the *s of their feet

వాండ్లు కాళ్ళజాడలను కనుక్కొన్నాను, అనగా అడుగులను కనుక్కొన్నాను. this colour resists the * of the air ఈ వర్ణము గాలికి యెడమివ్వదు, అనగా గాలికి మాసిపోదు. or thought ఎన్నిక, తలంపు, భావము. serious *s భక్తి.

Impressive, *adj.* మనసుకుతగిలే, మనసుననాటే మనోజ్ఞమైన, మనోహరమైన.

Impressively, *adv.* మనసునతగిలేటట్టు, మనసున నాటేటట్టు, మనోజ్ఞముగా, మనోహరముగా.

Impressment, *n. s.* వెట్టికిపట్టడము, యిది దండుకు వాడకు వెట్టికి పట్టడమును గురించిన మాట.

Imprimis, im-prī'mis, *adv.* ఆదిని, ప్రథమతః, మొట్టమొదట.

To Imprint, im-print', *v. a.* అచ్చుగా యేర్పడేటట్టు చేసుట, అచ్చువేసుట, గురుతువేసుట. See To Impress.

Imprinted, *adj.* అచ్చువేసిన, గురుతువేసిన, ముద్రవేసిన. See Impressed.

To Imprison, im-priz'n', *v. a* కావలిలో పెట్టుట చెరసాలలో పెట్టుట.

Imprisoned, *adj* కావలిలో వుంచబడ్డ, చెరసాలలో వేయబడ్డ. * in the flesh ప్రకృతిబద్ధమైన.

Imprisonment, im-priz'n'ment, *n. s.* కావలి, కావలిలో వుండడము, చెర.

Improbability, im-prob-a-bil'i-ty, *n. s.* అసంభావితము, నమ్మరామి, అసంబంధము. there is some * in this story ఈ కథలో కొన్ని విపరీతము లున్నవి. from the * of this story ఈ కథ నమ్మరానిది గనుక.

Improbable, im-prob'a-ble, *adj.* అసంభావితమైన, నమ్మగూడని, విపరీతమైన. it is * అది అసంభావితము, నమ్మరానిది. it is not * that they were brothers వాండ్లు వొకవేళ అన్నదమ్ములుగా వుండవచ్చును.

Improbably, *adv.* అసంభావితముగా, నమ్మకూడక. this is very * described దీనివర్ణనము నమ్మతగినదికాదు.

Impromptu, *n. s.* ఆశుకవనము, ఆశువాక్యము, అటుక్కున చెప్పేమాట, హఠాత్తుగా చెప్పేకవనము.

Improper, im-prop'ĕr, *adj.* అనుచితమైన, అయుక్తమైన, అయోగ్యమైన, కారాని, తగని. * conduct తప్పువని, దుర్నడత. * language దుర్భాష. an * word అపశబ్దము. this is very * అది యెంత మాత్రము కారానిది. * to be mentioned అనరాని. * to be done చేయరాని. it is * to do so అట్లా చేయడముతగదు, అట్లా చేయరాదు.

Improperly, im-prop'ĕr-ly, *adv.* అనుచితముగా, అయుక్తముగా, అయోగ్యముగా, తప్పుగా.

To Impropriate, im-prō'pri-āte, *v. a.* మాన్యములను అక్రమించుకొనుట, మాన్యములనువడగొట్టుట. మాన్యములను అమానిని దాఖలు చేసుకొనుట, మాన్యములను జప్తిచేసుకొనుట.

Impropriation, im-prō-pri-ā'shon, *n. s.* అక్రమణము, అక్రమించుకోవడము, జప్తి, యిది గుడిమాన్యమును గురించినమాట.

Impropriator, im-prō-pri-ā'tor, *n.s.* గుడిమాన్యములను అపహరించేవాడు, గుడిమాన్యమును జప్తి చేసుకొనేవాడు.

Impropriety, im-prō-prī'e-ty, *n. s.* అపచారము, అమర్యాద, అయుక్తత, అయోగ్యత, అసంగతవ్యాపారము.

Improvable, im-prûv'a-ble *adj.* అభివృద్ధికాగల, బాగుపడే, ముందుకువచ్చే.

To Improve, im-prûve', *v. a.* అభివృద్ధిచేసుట, వృద్ధిపొందించుట. to * land నేలను బలముచేసుట. he *d the dictionary ఆనిఘంటువును దిద్దిచక్కపెట్టినాడు. he *d the house ఆయింటిని పెంచికట్టినాడు. he *s his time ఏవేళా పనితో వుంటాడు, వృథాగా ప్రొద్దుపుచ్చడు. Trade *d his circumstances వర్తకమువల్ల బాగుపడ్డాడు.

To Improve, im-prûve', *v. n.* అభివృద్ధియౌట, వృద్ధిపొందుట. his health is improving వాడికి వొళ్లు కుదురు ముఖముగా వున్నది.

Improved, *adj.* వృద్ధిపొందిన, బాగుపడ్డ, కుదురుగా వుండే. గుణముగావుండే, వాసిగావుండే.

Improvement, im-prûve'ment, *n.s.* అభివృద్ధి, వృద్ధి. I observe no * in this field ఈ నేల యథాస్థితిగా వున్నది, ఏమి గుణములేదు. reading novels is no * of time శృంగార కావ్యములు చదువడము వృథాకాలక్షేపము. * in health వాసికావడము, స్వస్థము కావడము. there is some * in his health to-day వాడికి నేడు వొళ్ళు కాస్త గుణముగా వున్నది. వాసిగావున్నది. your story is a mere * upon his వాడు చెప్పినదాన్ని నీవు పూరికి పెంచి చెప్పుతావు.

Improvidence, im-prov'i-dence, *n. s.* అజాగ్రత,

ఎచ్చరికలేమి, ముందుయోచనలేమి, దుగారుబగారు, దూబరదిండితనము.

Improvident, im-prov'i-dent, *adj.* అజాగ్రత్తైన, ఎచ్చరికలేని, ముందుయోచనలేని, దుగారుబగారు చేసే, దూబరదిండియైన.

Improvidently, im-prov'i-dent-ly, *adv.* అజాగ్రతగా, ఎచ్చరికలేక, ముందుయోచనలేక, దుగారుబగారుగా, దూబరదిండితనముగా.

Improving, *adj.* beneficial ఫలకరమైన, ఫలదమైన.

To Improvise, *v. n.* ఆశుకవనముచెప్పుట, కవనధోరణిగా చెప్పుట. Ex-improviso ఎకాయెకిగా, హఠాత్తుగా.

Imprudence, im-prû'dence, *n. s.* అజాగ్రత, అవివేకము, తెలివిలేమి.

Imprudent, im-prû'dent, *adj.* అజాగ్రత్తైన, అవివేకమైన, తెలివిలేని.

Imprudently, *adv.* అజాగ్రతగా, అవివేకముగా, తెలివిలేక.

Impudence, im'pù-dence, *n. s.* కొంటెతనము, తులవతనము, మొండితనము, రోసుబడితనము, సిగ్గుమాలినతనము. have you the * to say so? ఇట్లా చెప్పడము యేమి మొండితనము.

Impudent, im'pù-dent, *adj.* కొంటెయైన, తులవైన, మొండియైన, రోసుబడియైన, సిగ్గుమాలిన.

Impudently, im'pù-dent-ly, *adv.* కొంటెతనముగా, మొండితనముగా, రోసుబడితనముగా, సిగ్గుమాలి.

To Impugn, im-pūn', *v. a.* ఆక్షేపించుట, దోషము చెప్పుట, తిరస్కరించుట. he *ed the decision of the Government గవనరుమెంటువారి తీర్పును తిరస్కరించినాడు.

Impuissance, im-pū'is-sance, *n. s.* అశక్తి, నిస్సత్తువ, బలహీనత, పుంస్త్వములేమి.

Impulse, im'pulse, *n. s.* ఉద్ధతి, ఉరువడి, తాకు, దెబ్బ వేగము, మరివొకటిచేత పుట్టే వేగము, ఉత్సాహము, ప్రేరేపణ. by the * of the tide the log came towards me అలయొక్క దెబ్బచేతను ఆ మొద్దు నావైపు కొట్టుకొని వచ్చినది. Bathing gives an * to the appetite స్నానము ఆకలికి చురచుర పుట్టించినది, స్నానము ఆకలిని తేపినది. the establishment of the College gave an * to learning పాఠశాల పెట్టడముచేత చదువుకు అభివృద్ధి కలిగినది. rain gives an * to vegetation వానచేత చెట్లకు తేటపుట్టుచున్నది. the * of affection led him to pay our debts వాడి విశ్వాసముయొక్క దెబ్బ మా అప్పులను చెల్లించినాడు. this dreadful news gave an * to her fever ఈ అఘోరమైన సమాచారము యొక్క దెబ్బ దానికి జ్వరమువచ్చినది.

Impulsive, im-puls'ive, *adj.* కారకమైన, చార్ద్యము చేసే, ప్రయోజకమైన.

Impunity, im-pū'ni-ty, *n. s.* నిరుపద్రవము, ప్రాయశ్చిత్తములేమి, బాధకములేమి, శిక్షలేమి. his carelessness secured their * వాడి అజాగ్రతవల్ల వాండ్లకు శిక్షలేకపోయినది. he granted them perfect * వాండ్లను మీ మనసువచ్చినట్టు చేయండి. మీకు శిక్ష లేదన్నాడు. with * నిరుపద్రవముగా, పూటికె, శిక్షలేక. they rob me with * వాండ్లు నన్ను దోచుకొని పుణ్యపుత్రులుగా వుంటారు అనగా దోచుకొన్నవాండ్లకు శిక్షలేదని భావము. they handle snakes with * వాండ్లు పాములను చేతపట్టుకొని ఆడిస్తారు వాండ్లకు వొక తొందరలేదు. can you drink poison with *? విషము తాగితే నీకేమిన్ని చేయదా. you cannot do it with * నీవు దాన్ని చేస్తే నీకు శిక్ష లేకపోదు. you may bathe with * నీవు స్నానముచేస్తే బాధకములేదు. you may do it with * నీవు చేస్తే బాధకము లేదు.

Impure, im-pūre, *adj.* అపరిశుద్ధమైన, అపవిత్రమైన, అశుచియైన, అశుద్ధమైన, భ్రష్టైన, మురికైన, మైలైన. * silver కందుబెండి. * gold మట్టబంగారు. * language బూతులు. an * story బండుకథ. the Telugu which is spoken at Madras is * పట్టణములో మాట్లాడేది అచ్చతెనుగు కాదు.

Impurity, im-pūr'i-ty, *n. s.* అశుచి, కల్మషము, మురికి, మైల. * of language దుర్భాష, సంకర భాష. the ceremonial * అంటు, పురుడు, మూతకము.

Impurpled, *adj.* ఎర్రబారిన, కందిన.

Imputable, im-pūt'a-ble, *adj.* ఆరోపించతగ్గ, మోపతగ్గ. this is * to you ఇది నీవల్ల వచ్చినదే. this is * to your own folly ఇది నీ వెర్రితనమువల్ల వచ్చినదే. this fever is * to your bathing నీవు స్నానముచేసినందున యీ జ్వరము వచ్చినది. this damp is * to the dew ఈ చెమ్మ మంచువల్ల కలిగినది.

Imputation, im-pù-tā'shon, *n. s* ఆరోపణ, అపవాదము, నింద, నెపము, దూషణ. from the * of his merit to us we become holy ఆయన చేసిన

పుణ్యము మాదని యెంచబడ్డందున మేము పునీతుల మైనాము.

Imputative, im-pūt'a-tive, *adj.* ఆరోపితమైన, ప్రసంచే. See Imputed.

To Impute, im-pūte', *v. a.* ఆరోపించుట, మోపుట. they * this to me ఇది నావల్ల సంభవించినదని అంటారు. they *d adultery to him వాడికి రంకు కట్టినారు. they *d the theft to him ఆ దొంగతనము వాడిమీద పెట్టినారు. I * my cure to this medicine ఈ మందువల్ల నా నొప్పి కుదిరిందని యెంచుతున్నాను. In Rom. IV. 6. పాపంయస్య నగణ్యతే A†.

Imputed, *adj.* ఆరోపించిన, కట్టిన, పెట్టిన, మోపిన. the error is * to you ఆ తప్పును నీ మీద పెట్టినారు. adultery is * to them వారికి రంకుకట్టినారు. Our sins are * to him and his righteousness is * to men మన పాపములు అతన్ని చెందుతవి అతని పుణ్యములు మనమును చెందుతవి.

In, in, *prep.* లో, లోన, లోపల, అందు, ఇందు. a child * arms చంటిపిల్ల. a warrior * arms ఆయుధస్థుడైనబంటు. * your behalf నీ పక్షముగా, నీకై. * case it rains వర్షము వచ్చే పక్షమందు. * that case you need not go అట్లాగైతే నీవు పోవలసినదిలేదు. he is * good circumstances వాడు భాగ్యవంతుడుగా వున్నాడు. * conformity to your orders తమ వుత్తరవు ప్రకారము have you any thing to say * your defence నీవు తప్పించుకోవడానకు యేదైనా చెప్పవలసివున్నదా, నీ ఆక్షేపమేమైనా వున్నదా. we were * expectation of their arrival వాండ్లు వచ్చి చేరడానకై యెదురు చూస్తూ వుంటిమి. * fear of his falling down పడతాడని. he is * a fever వాడికి జ్వరముగా వున్నది. a tree * fruit కాచివుండేచెట్టు. he has the money * hand వాడికి రూకలు సిద్ధముగా వున్నవి. he came sword * hand కత్తి చెయ్యిగా వచ్చినాడు, చేత కత్తిపట్టుకొని వచ్చినాడు. they are * good health వాండ్లు ఆరోగ్యముగా వున్నారు. * her lap దానిఒళ్ళో. when a man is * love కామోద్రేకము కలవాడై వుండేటప్పుడు. * the morning తెల్లవారి. * the evening సాయంకాలము. * the day time పగట్లో. * the night మాపటివేళ, రాత్రి. * the mean time ఇంతలో. * course of time కొంతకాలమునకు, కొన్నాళ్ళలో. he came * time వేళకు వచ్చినాడు, సమయానికి వచ్చినాడు. * time he became a learned man ఉత్తరోత్తర పండితుడైనాడు. put the books * order ఆ పుస్తకములను క్రమముగా పెట్టు. * order to do this దీన్ని చేయడానకై. he was then * the saddle గుర్రము మీద వుండినాడు. * support of your assertion నీవు చెప్పినదానికి పుష్టముగా. it is not * him to act so ఇంతపని చేయలేడు. one * a hundred నూటికొకడు. he was * the secret వాడున్న లోచెయ్యిగా వుండినాడు, ఆ మర్మము వాడికిన్ని తెలుసును. I am not * the secret ఆ మర్మము నాకు తెలియదు. * that they are his servants or because they are his servants వాండ్లు అతని సేవకులైనందున. they must be supported * *as much as* they are his sons అతని కొడుకులు గనక వాండ్లను సంరక్షించవలసినది.

In, in, *adv.* లోకి, లోగా, లోపల. * mere justice or justly న్యాయముగా. * vain or vainly వ్యర్థముగా. * the end or ultimately కడకు. he went * my place నాకు బదులుగా పోయినాడు. he went * my name నా మనిషిగా పోయినాడు. we came * haste అవసరముగా వచ్చినాము. she was then * tears అది అప్పుడు కండ్లనీళ్ళు పెట్టుకొన్నది. * obedience to the command ఆజ్ఞ ప్రకారము. * the lump మొత్తముగా. they came * a mob గుంపుగా వచ్చిరి. they came * thousands వేలకొలదిగావచ్చిరి mangoes are not * at present ఇంకా మామిడికాయల కాలము రాలేదు. ఇది మామిడి కాయలకాలము కాదు. * the act of going పోతూవుండగా. the line is all * and out అవసరముందు వెనకగావున్నది, వంకరటొంకరగావున్నది. he is * for it అది వాడికి తప్పదు. * fact మెట్టుకు. * future ఇక మీదటికి. he paid it partly * money and partly * kind రొక్కముగా కొంత, సరుకుగా కొంత చెల్లించినాడు. walk * Sir! లోపలికి రండయ్యా. he came * లోగా వచ్చినాడు. they did not let me * నన్ను ప్రవేశించనియ్యలేదు. the post is *, but there are no letters for you తపాలు వచ్చినదిగాని నీ పేరట వుత్తరములు లేవు. a father-*-law మామగారు. a mother-*-law అత్తగారు. joint sisters-*-law వారాండ్లు, తోడికోడండ్లు. *In*, followed by

ing, is expressed chiefly by గా. thus he gave the deposition * writing వ్రాతమూలకముగా వాఙ్మూలమిచ్చినాడు.

Inability, in-a-bil'i-ty, *n. s.* అశక్తి. అసామర్థ్యము. దౌర్బల్యము. through his * to pay it దాన్ని చెల్లించడానకు శక్తిలేనందున.

Inaccessibility, *n. s.* అసాధ్యత, దగ్గిరచేరకూడమి, దుర్గమత్వము, దుర్ఘటత్వము. on account of the * of this cliff ఈ కొండయొక్క కూడనిది గనుక. from the king's * రాజదర్శనము దొరకనిది గనుక, రాజదర్శనము దుర్ఘటము గనుక. from the * of the fort on the hill కొండమీదికోటకు యెక్క కూడక పోయినందున.

Inaccessible, in-ac-ces'si-ble, *adj.* అసాధ్యమైన, దగ్గరచేరకూడని, దుర్గమమైన, చొరకూడని, ఎక్క కూడని. he is entirely * వాడు యెవరినిన్ని దగ్గరచేరనిచ్చే వాడు కాడు. he is in * to temptation వాడికి యేఆశ చూపినా లోబడే వాడు కాడు. he is * to advise చెప్పిన వినేవాడు కాడు.

Inaccuracy, in-ac'cu-rac-y, *n. s* అబద్ధము తప్పు. from the * of this letter ఈ జాబులో తప్పులున్నవి గనుక.

Inaccurate, in-ac'cu-rate, *adj.* అబద్ధమైన. తప్పైన.

Inaccurately, *adv* అబద్ధముగా. తప్పుగా.

Inaction, in-ac'shon, *n. s.* ఊరకె వుండడము. నిర్వ్యాపారము. నిశ్చేష్ట. he remained in a state of * ఊరికె వుండినాడు. వాడు యోకటిన్ని చేయలేదు. the poison remained in a state of * for six weeks ఆ విషము ఆరువారములదాకా యెక్కలేదు, ఏమిన్ని చేయలేదు.

Inactive, in-ac'tive, *adj.* ఊరికెవుండే. నిర్వ్యాపారముగావుండే. నిశ్చేష్టగావుండే. he remained * ఏమిన్ని చేయక వుండినాడు. నిశ్చేష్టితుడుగా వుండినాడు.

Inactivity, in-ac-tiv'i-ty, *n. s.* ఊరికె వుండడము, నిర్వ్యాపారము, నిశ్చేష్టగా వుండడము.

Inadequacy, *n s.* చాలకపోవడము. తగవుండమి. from the * of the supply వచ్చిన పదార్థములు చాలవు గనుక.

Inadequate, in-ad'e-quate, *adj.* చాలని. తక్కువైన. తగని. అల్పమైన. this is * to the purpose ఆ పనికి యిది చాలదు.

Inadequately, in-ad'e-quate-ly, *adv.* చాలకుండా. తక్కువగా. తగక.

Inadequateness, *n. s.* See Inadequacy.

Inadmissibility, *n. s.* అంగీకార అనర్హత. ఒప్పుకో కూడమి. from the * of this excuse ఈ సాకు ఒప్పుకోకూడనిది గనుక.

Inadmissible, in-ad-mis'si-ble, *adj.* అనర్హమైన. తగని. పనికిరాని. this is * ఇది కూడనిది. పనికి రానిది.

Inadvertence, in-ad-ver'tence, **Inadvertency**, *n. s.* అజాగరూకత. ఏమరిపాటు. పరాకు. through * పరాకున.

Inadvertent, in-ad-ver'tent, *adj.* అజాగరూకమైన, ఏమరిపాటైన. పరాకైన.

Inadvertently, in-ad-ver'tent-ly, *adv.* ఏమరిపాటున, పరాకున.

Inalienable, in-al'yen-able, *adj.* దానాది విని మయములకు అర్హముకాని. పరాధీనము కాగూడని. పరానుభోగమునకు అర్హముకాని, శాశ్వతమైన. this is the * privilege of a father తండ్రికి అపహార్యమైన బాధ్యత. these lands are * ఈ భూములు అమ్మరానివి. దానమివ్వరానివి క్రయాది వినిమయములకు అర్హములు కానివి. a pension is * పింఛను పరులకు దాన విక్రయాదులు చేయగూడనిది.

Inamorato, in-am-o-râ'to, *n. s.* (an Italian word) కాముకుడు. యిరి సిచ కబ్బము.

Inane, in-âne', *adj.* వట్టి. రిక్తమైన. శూన్యమైన, పాడైన.

Inanimate, in-an'i-mate, *adj* అచేతనమైన. జడమైన. మొద్దైన. she is * అది వట్టి జడురాలు. అది వట్టి మొద్దు. animate and * nature చేతనాచేతనములు

Inanition, in-a-nish'on, *n. s.* నిరాహారము. పస్తు. they were wasted with * వాండ్లు కడుపుకు లేక కృశించినారు.

Inanity, in-an'i-ty, *n. s.* అభావము, శూన్యత, మూఢత్వము. from the * of this argument ఈ హేతువులు వట్టివి గనుక.

Inappetency, in-ap'pe-ten-cy, *n. s.* ఆకలిలేమి. దీపనములేమి.

Inapplicability, *n. s.* అనుపయుక్తత. అయోగ్యత, అసాంగత్యము, తగమి. పనికిరామి, పొసగమి.

Inapplicable, in-ap'pli-cable, *adj.* ఉపయోగించని తగని, పనికిరాని, పొందని, సరిపడని.

Inapposite, *adj.* అసంగతమైన, అసంబంధమైన, విరుద్ధమైన.

Inappositeness, *n. s.* అసంబంధత, విరుద్ధత.

Inappreciable, *adj.* (minute, small, petty) అగోచరమైన, అతిసూక్ష్మమైన, అతీంద్రియమైన, దురవగాహమైన.

Inappropriate, *adj.* తగని, విరుద్ధమైన.

Inapt, *adj.* తగని, సరిపడని, బుద్ధితీక్ష్ణములేని. not * తగిన, సరిపడ్డ.

Inaptitude, *n. s.* తగమి, పొప్పమి, జడత, జాడ్యము, బుద్ధిసూక్ష్మము లేమి. from the * of this rule ఈ సూత్రము సరిపడనందున.

Inaptly, *adv.* తగక, సరిపడక. this is very * called a grammar ఇది వ్యాకరణము అనదగదు. the two points of the moon are not * called horns చంద్రకళయొక్క రెండు కొనలను కొమ్ములు అనడము తగివున్నది, సహజముగావున్నది.

Inarticulate, in-ăr-tic'ū-lāte, *adv.* అవ్యక్తమైన, అస్పష్టమైన. * words నోరు తిరిగీ తిరగక చెప్పే మాటలు.

Inarticulately, in-ăr-tic'ū-lāte-ly, *adv.* అవ్యక్తముగా, అస్పష్టముగా, నోరు తిరిగీ తిరగక.

Inartificial, in-ăr-ti-fish'al, *adj.* అకృత్రిమమైన, నిష్కపటమైన, చమత్కారములేని, చాతుర్యములేని, మడ్డియైన, మోటైన, అబంధరైన. the loom these people use is very * పీండ్లు పెట్టుకొని వుండే మగ్గము మోటది.

Inartificially, in-ăr-ti-fish'al-ly, *adv.* అకృత్రిమముగా, నిష్కపటముగా, చమత్కారములేక, చాతుర్యములేక, మడ్డితనముగా, అబంధరగా.

Inasmuchas, *prep.* ఎందుకంటే, వలనంటే. * he agreed పొప్పుకొన్నాడు గనుక.

Inattainable, *adj.* అసాధ్యమైన, చక్కని, దుర్లభమైన, పొందగూడని.

Inattention, in-at-ten'shon, *n.s.* అజాగ్రత, అశ్రద్ధ, పరాకు. he shewed great * to what I said నా మాటను లక్ష్యపెట్టలేదు. he treated his guests with * వచ్చినవాండ్లను అనాదరణచేసినాడు, వచ్చినవాండ్లను పరామర్శించలేదు.

Inattentive, in-at-ten'tive, *adj.* అజాగ్రతైన, అలక్ష్యమైన, అశ్రద్ధయైన, పరాకైన.

Inattentively, *adv.* అజాగ్రతగా, అశ్రద్ధగా.

Inaudible, in-â'di-ble, *adj.* వినికివినని, వినబడని. * language or words బాగా విననిమాటలు, వినీవినని మాటలు.

Inaudibly, *adv.* గుసగుసలుగా, వినీవినక.

Inaugural, *adj.* పట్టాభిషేక కాలసంబంధమైన. an * discourse పట్టాభిషేక కాల సంభాషణ.

To Inaugurate, in-â'gū-rāte, *v. a.* పట్టాభిషేకము చేసుట, పట్టముగట్టుట, ప్రవేశపెట్టుట.

Inaugurated, *adj.* పట్టముకట్టబడ్డ, పట్టాభిషిక్తుడైన, ప్రవేశపెట్టబడ్డ.

Inauguration, in-ă-gū-rā'shon, *n.s.* పట్టము, పట్టాభిషేకము, ప్రతిష్ఠ. of a building గృహప్రవేశము. of a statue or idol ప్రాణప్రతిష్ఠ, సంప్రోక్షణ.

Inauguratory, *adj.* పట్టాభిషేక సంబంధమైన. an * speech పట్టముయ్యే సమయములో చేసే ప్రసంగము.

Inauspicious, in-ă-spish'us, *adj.* అమంగళమైన, అశుభమైన, దుశ్శకునమైన.

Inauspiciously, *adv.* అమంగళముగా, అశుభముగా, దుశ్శకునముగా.

Inauspiciousness, *n. s.* అమంగళము, అశుభము, దుశ్శకునము.

Inbeing, in'bē-ing, *n.s.* అంతర్భూతము, సమవాయి సంబంధము.

Inborn, in'bôrn, **Inbred,** in'bred, *adj.* అంతర్గర్భితమైన, అంతర్వర్తియైన, తనకు తానే కలిగిన, సహజమైన.

Inca, ing'ca, *n. s.* పెరూ దేశభాషలో రాజుయొక్క పట్టపు పేరు.

To Incage, *v. a.* పంజరములో పెట్టుట.

Incalculable, *adj.* అపారమైన, అమితమైన, అసంఖ్యేయమైన, విశేషమైన.

Incalculably, *adj.* అపారముగా, అమితముగా అసంఖ్యముగా.

Incandescence, *n s.* జ్వలించడము, మండడము.

Incandescent, *adj.* జ్వలించే, మండే.

Incantation, in-can-tā'shon, *n s.* మంత్రము, మంత్రోచ్చారణము, మంత్రముచేత స్వాధీనము చేసుకోవడము.

Incantatory, in-can'ta-tor-y, *adj.* మంత్ర సంబంధమైన, మాంత్రిక.

Incapability, *n. s.* అసమర్థత, అశక్తి, చేతగాని తనము.

Incapable, in-cā'pa-ble, *adj.* అసమర్థమైన. అశక్తమైన, చేతకాని. this boy is quite * ఈ పిల్ల కాయ పట్టజాలడు. he is * of doing so వాడట్లా యెంతమాత్రమున్ను చేయడు. this disease is * of cure ఈ రోగము యెంత మాత్రము కుదిరేది కాదు, ఇది వాసియయ్యే రోగముకాదు. this statement is * of proof ఈ మాట యెంతమాత్రము రుజువయ్యేదికాదు.

To Incapacitate, in-ca-paċ'i-tāte, *v. a.* దుర్బలపరచుట.

Incapacitated, *adj.* అసమర్థుడైన, అశక్తుడైన, అసక్తుడైన. I wished to go but was * by illness పోవలెనని ఆశ వుండినది అయితే రోగముచేత అసమర్థుడనై వుంటిని.

Incapacity, in-ca-paċ'i-ty, *n.s.* అశక్తత, అసమర్థత.

To Incarcerate, in-cār'ċe-rāte, *v. a.* కావలిలో పెట్టుట, చెరసాలలో వేసుట.

Incarnate, in-cār'nāte, *adj.* అవతరించిన, మానవశరీరమెత్తిన. he was * అవతరించినాడు, మనుష్యశరీరమెత్తినాడు. he was pride * వాడు పట్టగర్వావతారము. she was a demon * అది రెండోదయ్యము.

Incarnation, in-cār-nā'shon, *n. s.* అవతారము. printing was invented in the year 1440 after the * క్రీస్తు అవతరించిన తరువాత ౧౪౪౦ యో సంవత్సరమందు అచ్చు వేయడము కలిగినది.

To Incase, in-cāse', *v. a.* ఆచ్ఛాదించుట. they *d the box with leather వాండ్లు ఆ పెట్టెకు పైన తోలు వేసినారు. the silk-worm *s itself in silk పట్టుపూలు పురుగు పట్టులో పొదుగుకొని వుంటున్నది. Bees * honey in wax తేనీగలు తేనెను తెట్టలో పొదుగుతున్నది. the husk that *s the cocoanut కొబ్బరికాయను మూసుకొనివుండే మట్ట.

Incased, *adj.* ఆచ్ఛాదించబడ్డ. a box * in tin పైన చీనాతగుడు వేసినపెట్టె.

Incautious, in-cā'shus, *adj.* అజాగ్రతయైన, ఎచ్చరికలేని, మెళుకువలేని.

Incautiously, in-cā'shus-ly, *adv.* అజాగ్రతగా, ఎచ్చరికలేక, పరాకుగా, మెళుకువలేక.

Incautiousness, *n. s.* అజాగ్రత, ఎచ్చరికలేమి, మెళుకువలేమి.

Incendiarism, *n. s.* ఇల్లాముల్లితనము, కలహాలమారితనము, కొండెము. (literally the setting a house on fire) ఇల్లు తగలపెట్టడము.

Incendiary, in-ċend'ya-ry, *n. s.* అంగుడుడుడుకు, ఇల్లాముల్లి, కలహాలమారి, కొండాలమారి, ద్వేషము కలగచేసేవాడు. (literally one who sets houses on fire) కొంపలను తగలపెట్టేవాడు.

Incendiary, in-ċend'ya-ry, *adj.* inflaming faction, promoting quarrel కలహముపెట్టే, నారదుడైన, setting a house on fire ఇల్లు తగలపెట్టే.

Incense, in-ċense, *n. s.* ధూపము. he was intoxicated with the * of applause స్తోత్రముసే ధూపముచేత వొళ్లు తెలియనివాడుగా వుండెను.

To Incense, in-ċense', *v. a.* with smoke ధూపము వేసుట. with anger ఉసికొలుపుట, కోపము వచ్చేటట్టు చేసుట. రేచుట.

Incensed, *adj.* ఆగ్రహపడ్డ, రేగిన. he was * రేగినాడు, వాడికి కోపము వచ్చినది.

Incensory, in'ċens-or-y, *n. s.* ధూపకలశము.

Incentive, in-ċen'tive, *n. s.* ఉసికొలిపేటిది, ప్రేరేపకము, ప్రవర్తకము. this reward was given as an * to study చదువులో చొరవపుట్టడమునకై యీ బహుమానము యివ్వబడ్డది.

Incertitude, in-ċer'ti-tūde, *n. s.* అనుమానము, సందేహము, సంశయము.

Incessant, in-ċes'sant, *adj.* ఎడతెగని, నిరంతరమైన.

Incessantly, in-ċes'sant-ly, *adv.* ఎడతెగక, నిరంతరముగా. విడువకుండా. he reads * వాడు విడువక చదువుతూ వుంటాడు, పూరికె చదువుతూ వుంటాడు.

Incest, in'ċest, *n. s.* అగమ్యాగమనము. వావివరస తప్పడము. they consider this is * ఇది వావి కాదంటారు. to commit * వావి తప్పుట.

Incestuous, in-ċes'tū-us, *adj.* అగమ్యాగమనము చేసిన, వావితప్పిన. an * marriage వావితప్పిచేసిన పెండ్లి

Incestuously, *adv.* అగమ్యాగమనముగా, తప్పువావిగా, వావివరస తప్పి.

Inch, inch, *n. s.* అంగుళము. one foot contains twelve *es అడుగుకు పన్నెండు అంగుళములు. every * of the ground అంగుళానికి అంగుళము. అడుగుకు అడుగు.

Incidence, *n. s.* సంభవము, సంభవించడము.

Incident, in'ċi-dent, *n. s.* జరిగినపని. సంగతి. కథ. some *s in that story are curious ఆ కథలో

కొన్ని సంగతులు చోద్యముగా వున్నవి,

Incident, in'ci-dent, **Incidental,** in-ci-den'tal, *adj.* అవశ్యకమైన, కలిగే, తటస్థించే, సంభవించే, (వైకృత. Sankhya Karik. p. 141.) the expenses * to the marriage ఆ పెండ్లికిగాను అయిన వ్రయములు.

Incidentally, *adv.* అప్పుడప్పుడు, నడమనడమ, మధ్య మధ్య. or casually అసంగతముగా, హఠాత్తుగా.

To Incinerate, in-cin'er-āte, *v. a.* to burn to ashes బూడిదచేసుట, భస్మముచేసుట.

Incineration, *n. s.* భస్మము కావడము.

Incipient, in-cip'i-ent, *adj.* ఆరంభమయ్యే, మొదలు పెట్టే. * fever ఆరంభించే జ్వరము, జ్వరలక్షణము.

Incircumspect, *adj.* అజాగ్రతగావుండే, ఎచ్చరిక లేని.

Incircumspection, in-cer-cum-spec'shon, *n.s.* అజాగ్రత, ఎచ్చరికలేమి, పరాకు.

Incised, in-cīsd', *adj.* కోసిన, ఛేదితమైన, నరికిన.

Incision, in-cizh'on, *n. s.* కత్తిగాటు, కోత, నరుకు. he made an * కోసినాడు.

Incisors, *n. s.* ముందరిపండ్లు.

To Incite, in-cīte', *v. a.* ఉసికొలుపుట, ఎత్తివిడుచుట, పురికొలుపుట, ప్రేరేపించుట, రేచుట. this *d me to write to him ఇందువల్ల అతనికి వ్రాయవలెనని నాకు తోచినది.

Incited, *adj.* ఉసికొలుపబడ్డ, ఎత్తివిడువబడ్డ, పుల్లలుపెట్టబడ్డ, ప్రేరేపించబడ్డ. he was * by them to quarrel with me నాతో జగడమాడడమునకై వారిచేత పురికొలుపబడ్డాడు.

Incitement, in-cīte'ment, *n. s.* ప్రేరేపణ, హేతువు.

Incivility, in-ci-vil'i-ty, *n. s.* అమర్యాద, అనాదరణ, మోటతనము.

Inclemency, in-clem'en-cy, *n s.* చెడ్డతనము, చెరుపు. * of weather అతివృష్టి, చెడుగాలి, చెడుమంచు, యిది గాలి, చలి, మంచు, వాన వీటియొక్క అధికము గురించినమాట.

Inclement, in-clem'ent, *adj.* చెడ్డ, పాడైన an * season చెడ్డకాలము, అనగా చెడ్డచలి, చెడ్డమంచుగా వుండే కాలము మొదలైనవి.

Inclinable, in-clīn'a-ble, *adj.* ఇచ్ఛగల, మనసుగల.

Inclination, in-cli-nā'shon, *n. s.* మొగ్గు. here the road has an * towards the west యిక్కడ దారి పడమటికై కొంచెము వంగివున్నది. or affection అపేక్ష, అభిలాష, ఇచ్ఛ, ఇష్టము. evil * దురాశ.

To Incline, in-clīne', *v. n.* to tend towards any part మొగ్గుట, వొరుగుట. this red *s to black ఈ యెరుపు నల్లదాళువుగా వున్నది. or to desire ఆశపడుట.

To Incline, in-clīne', *v. a.* వంచుట. he *d his head తనతలను వంచినాడు. * thine ear ఆలకించుమూ, చెవియిచ్చి వినుమూ. as desirous ఇచ్ఛపుట్టించుట, బుద్ధిపుట్టించుట. this *d me to consent ఇందుచేత సమ్మతించేటందుకు నాకు బుద్ధిపుట్టినది.

Inclined, *adj.* మొగ్గిన, వంగిన. The side of a hill is an * plane కొండయొక్కపక్క వాలుదుగా వున్నది. or affected అపేక్షించిన, ఆశపడ్డ, ఆసక్తిగల. he is not * to buy the house ఆ యింటిని కొనడానికి వాడికి యిష్టము లేదు. are you * for dinner? భోజనము చేస్తారా. he is * to corpulency వాడు కొంచెము పుష్టిగా వుండేవాడు, పూనినట్టుగా వుండేవాడు.

To Inclose, *v. a.* See To Enclose

Inclosed, *adj.* See Enclosed.

Inclosure, *n. s.* See Enclosure.

To Include, in-clūde', *v. a.* కలుపుట, చేర్చుట. this account *s the expense of the dinner ఈ లెక్కలో భోజనఖర్చు కలిసివున్నది. his family was forty people but this *s gardeners వాడి సంసారము నలభైమంది, అయితే తోటవాండ్లు సమేతముగా.

Included, *adj.* కలిసిన, చేరిన, సమేతమయిన, సహా, సహితము. the space * within the wall ఆవరణములోని స్థలము. this spot is * that village ఈ స్థలము ఆ వూరిలో చేరినది. the estate (the cattle *) is worth a thousand rupees పశువులతో కూడా ఆయాస్తి వెయ్యిరూపాయీల మదింపు గలది.

Inclusive, in-clū'sive, **Inclusively,** *adv.* కూడా, సమేతముగా, సహితము. from January to July both * there are seven months జనవరి నెల మొదలు జూలై నెలవరకు ఆ రెండు నెలలతో కూడా యేడు నెలలు.

Incog, in-cog', **Incognito,** in-cog'ni-tō, *adv.* తెలియబడకుండా, మరుగ్గా, the prince came there * రాజు అక్కడికి తాను ఫలానివాడని పరులకు తెలియకుండా వచ్చినాడు. the Hindu kings used to go through the town * to detect crime

రాజులు రెండో మనిషికి తెలియకుండా నగరశోధ నకు పోతారు. the Pandavas lived there * for a year పాండవులు వొక సంవత్సరము అజ్ఞాత వాసముగా వుండినారు.

Incognita, *n. s.* అజ్ఞాతవాసముగా వుండేస్త్రీ. తాను ఫలానిదని వరులకు తెలియకుండా వుండే స్త్రీ. Draupadi lived * ద్రౌపది అజ్ఞాతవాసముగా వుండినది.

Incoherence, in-cō-hē'rence, **Incoherency,** in-cō-hē'renc-y, *n. s.* అసందర్భము, అసంబంధము, విరుద్ధము.

Incoherent, in-co hē'rent, *adj.* అసంగతమైన, అసందర్భమైన, అసంబంధమైన, విరుద్ధమైన.

Incoherently, in-cō hē'rent-ly, *adv.* అసంగతముగా, అసందర్భముగా, విరుద్ధముగా.

Incombustibility, *n. s.* అదగ్ధత, నిప్పుఅంటమి. from the * of redwood చేవమానుకు నిప్పు అంటదు గనుక.

Incombustible, in-com-bus'ti-ble, *adj.* నిప్పుఅంటని, మండని. redwood is * చేవమానుకు నిప్పు అంటదు.

Income, in'cum, *n.s.* వచ్చుబడి, వరవు, వరుమానము. what is the * of this Pagoda? ఈ గుడి కేమి వచ్చుబడి? His gross * is a thousand rupees, the clear * is about three hundred మొత్తవచ్చుబడి వెయ్యి రూపాయీలు నికరము వచ్చుబడి మున్నూరు రూపాయీలు.

Incommensurable, in-com-men'shŭ-rable, **Incommensurate,** *adj.* అసమపరిమేయమైన, తారతమ్యము తెలియబడని. a square and a circle appear * although they may contain the same quantity వొకచవుకము, వొకచక్రము యివి సరిగ్గా వట్టినప్పటికిన్ని వాటి ప్రమాణ తారతమ్యము తెలుసుకో కూడనిదిగా వున్నది.

To Incommode, in-com-mōde', *v. a.* ఇబ్బంది చేయుట, చిక్కులబెట్టుట, తొందర బెట్టుట. the flies * the horse ఈగలు గుర్రాన్ని హింసపెట్టుతున్నవి, ఉపద్రవ పెట్టుతున్నవి.

Incommended, *adj.* ఇబ్బందిపడ్డ, చిక్కులుపడ్డ, బాధపడే, హింసపడే.

Incommodious, in-com-mōd'yus, *adj.* ఇబ్బందిగా వుండే, కుసంధిగావుండే, ఇరకటముగావుండే, వసతిలేని, సంకటముగావుండే.

Incommodiously, in-com-mōd'yus-ly, *adv.* ఇబ్బందిగా, ఇరకటముగా, వసతిలేక, సంకటముగా.

Incommodiousness, *n. s.* ఇబ్బంది, కుసంధి, ఇరకటము, వసతిలేమి, సంకటము. from the * of the house ఆ యిల్లు వసతి లేనందున.

Incommunicable, in-com-mū'ni-cable, *adj.* what cannot be given ప్రసరించని, వ్యాపించని. disease is catching, but health is * వొకడిరోగము వొకడికి అంటుతున్నదిగాని వొకడి ఆరోగ్యము వొకడికి రాదు. or unspeakable అవక్తవ్యమైన, చెప్పగూడని. an * secret చెప్పరాని మర్మము, బయిట విడువ కూడని మర్మము.

Incommunicative, *adj.* silent బయిటవిడువని, మర్మముగావుండే. he is very * వాడు దేన్నిన్ని బయిట విడువనివాడు వాడు మనసు యిచ్చేవాడు కాడు.

Incommutable, *adj.* పరివర్తన చేయగూడని, మార్చకూడని, వినిమయము చేయగూడని.

Incompact, in-com-pact, *adj.* ఇమిడికగా వుండని, పొందికగా వుండని, నిస్సాంద్రమైన.

Incomparable, in-com'pa-rable, *adj.* అసమానమైన, ఉపమానరహితమైన, ఉత్తమమైన.

Incomparably, in-com'pa-rab-ly, *adv.* అసమానముగా, ఉపమానరహితముగా, ఉత్తమముగా. this is * beautiful దీని అందము యింతంత కాదు.

Incompatibility, *n. s.* అసంగతము, అసంబంధము, ఇమడమి, పొసగమి, పొందికలేమి.

Incompatible, in-com-pat'i-ble, *adj.* అసంగతమైన, అసంబంధమైన, ఇమడని, తగని, పొందని, పొసగని. the Catholicks look upon marriage as * with any priestly office కాథలిక్కు వాండ్లు, పాదిరి వృత్తిలో వుండేవాడికి వివాహము పొసగదంటారు. the Puranas constantly teach * doctrines (W. Vish. p. 127.) పురాణములలో వొకచోట వుండే విధికి మరివొకచోట వుండే విధి విరుద్ధముగా వుంటున్నది.

Incompetency, in-com'pe-ten-cy, *n. s.* అనర్హత, అయోగ్యత, అశక్తత, చేతకానితనము, నిర్వాహకము చాలమి. his * for this business was proved వాడు యిందుకు తగనివా డని తెలిసినది.

Incompetent, in-com'pe-tent, *adj.* అనర్హమైన, అయోగ్యమైన, తగని, నిర్వాహకము చాలని. he is * to this business వాడు యీపనికి తగడు. I am * to decide this దీన్ని తీర్చడానకు నేను అర్హుణ్ని కాను.

Incomplete, in-com-plēte', *adj.* అపూర్ణమైన, అసమగ్రమైన, కొరతగావుండే, తక్కువగావుండే. this set of books is * ఈ పుస్తకాలలో కొన్ని వున్నవి కొన్ని లేవు. the child's teeth are * ఆ బిడ్డకు పండ్లు వచ్చీరాక వున్నవి. this proof is * ఈ నిరూపణము చాలదు.

Incompleteness, *n. s.* అపూర్ణత, అసమగ్రత, కొరత, తక్కువ.

Incompliant, *adj.* ఆమోదించని, ఎడమివ్వని, వినని, సమ్మతించని.

Incomprehensibility, *n. s.* అగోచరత, దురవగాహత, గ్రహించకూడమి, తెలియబడరామి. from the * of his language అతని మాటలు తెలుసుకోకూడనివి గనుక.

Incomprehensible, in-com-pré-hen'si-ble, *adj.* అగోచరమైన, అవగాహము కాని, గ్రహించకూడని, తెలియబడరాని. the cholera is certainly an * disease వాంతిభ్రాంతి యిట్టిదని తెలుసుకోకూడని రోగముగా వున్నది.

Incomprehensibleness, in-com-pré-hen'si-bleness, *n. s.* అతీంద్రియత్వము, అప్రమేయత్వము, దురవగాహత్వము.

Incomprehensibly, in-com-pré-hen'si-bly, *adv.* అగ్రాహ్యముగా, అగోచరముగా, అనవగాహముగా, తెలియబడక.

Incompressibility, *n. s.* అణచగూడమి, అసంక్షేపనీయత, కుంచించగూడమి, కాఠిన్యము, దార్ఢ్యము.

Incompressible, in-com-pres'si-ble, *adj.* అణచగూడని, అసంక్షేపనీయమైన, కుంచించగూడని, కఠినమైన, దృఢమైన.

Inconceivable, in-con-cēēv'a-ble, *adj.* ఊహించగూడని, గ్రహించగూడని, తెలుసుకోకూడని, భావించగూడని. his motives are * వాడి ఆలోచన యిట్టిదని తెలుసుకో కూడనిది. an * story నమ్మరానికథ, లేనిపోని కథ.

Inconceivably, *adv.* అగోచరముగా, ఊహించశక్యముకాక, గ్రహించగూడక.

Inconclusive, in-con-clū'sive, *adj.* అనిశ్చయమైన, చాలని, జత్రైపస, పరిష్కారముకాని, బల్బజమైన, సందిగ్ధమైన. this decision is * ఈ తీర్పు వొక తీర్పు కాదు. this evidence is * ఈ సాక్షి చాలదు, ఈ సాక్షితో తీరేది కాదు.

Inconclusively, *adv.* అనిశ్చయముగా, పరిష్కారముకాని, తీరితీరక, తేరుగడలేక, వొకటి తేలక, సందిగ్ధముగా. this letter is very * worded ఈ జాబులో సందిగ్ధముగా వ్రాసి వున్నది, అనగా యీ జాబువల్ల వొకటి తేలలేదు.

Inconclusiveness, in-con-clū'sive-ness, *n. s.* అనిశ్చయత, అపరిష్కారత. from the * of this rule ఈ సూత్రము సందిగ్ధముగా వుండుటవల్ల, ఈ సూత్రమువల్ల వొకటిన్ని నిశ్చయపడనందున.

Inconcocted, *adj.* అపక్వమైన, జీర్ణముకాని, పచనముకాని. these are mere * thoughts ఇవి అపక్వమైన యోచనలు, అనగా జబ్బుయోచనలు.

Inconcoction, in-con-coc'shon, *n. s.* అపక్వము, పచనముకామి, జీర్ణముకామి. in a state of * అజీర్ణముగా వుండగా.

Incongeniality, *n. s.* ఇమడమి, గిట్టమి, పొందమి, పగ, విరుద్ధత, విరోధము. from the * of their dispositions వొకరి గుణములు వొకరికి సరిపడనందున.

Incongruent, *adj.* అసంగతమైన, అసందర్భమైన, విరుద్ధమైన.

Incongruity, in-con-grû'i-ty, *n. s.* అసంగతము, అసందర్భము, ఇమడమి, గిట్టమి, పొందమి, విరుద్ధము.

Incongruous, in-cong'grū-us, *adj.* అసంగతమైన, అసందర్భమైన, ఇమడని, గిట్టని, పొందని, పొసగని, విరుద్ధమైన.

Incongruously, *adv.* అకటవికటముగా, ఇమిడికలేకుండా, పొందికలేకుండా, హెచ్చుతగ్గులుగా.

Inconsequence, in-con'sé-qūence, *n. s.* అసంగతము, అసందర్భము, అసమంజసము.

Inconsequent, in-con'sé-qūent, *adj.* అసంగతమైన, అసందర్భమైన, అసమంజసమైన. an * argument అసంగతమైన యుక్తి, తలాతోక లేని యుక్తి.

Inconsequential, *adj.* అసంగతమైన, అసందర్భమైన, అసమంజసమైన, విరుద్ధమైన.

Inconsiderable, in-consid'ĕr-able, *adj.* అల్పమైన, స్వల్పమైన, సామాన్యమైన.

Inconsiderate, in-con-sid'ĕr-āte, *adj.* ఆలోచనలేని, బుద్ధిలేని, వివేకములేని. * language యోచన లేక చెప్పేమాటలు.

Inconsiderately, in-con-sid'ĕr-āte-ly, *adv.* ఆలోచనలేక, తోచినట్టు, యోచనలేక.

Inconsiderateness, in-con-sid'ĕr-āte-ness, Incon-

sideration, in-con-sid-ĕr-ā'shon, *n. s.* ఆలోచనలేమి, ముందూ వెనకా యోచనలేమి, యోచన లేమి, వివేకములేమి.

Inconsistence, Inconsistency, in-con-sis'ten-ċy, *n. s.* అసందర్భము, అసాంగత్యము, ఇమడమి, గిట్టమి, పొందమి, పొసగమి, విరుద్ధము.

Inconsistent, in-con-sis'tent, *adj.* అసంగతమైన, అసందర్భమైన, ఇమడని, తగని, విరుద్ధమైన, సరిపడని.

Inconsistently, in-con-sis'tent-ly, *adv.* అసంగతముగా, అసందర్భముగా, ఇమడక, పొందక, విరుద్ధముగా.

Inconsolable, in-con-sō'a-ble, *adj.* ఊరడించగూడని, ఓదార్చగూడని, ఆరని, తీరని. * grief ఆరని దుఃఖము. she was * దాన్ని యెంతవోదార్చినా అది వినలేదు.

Inconstancy, in-con'stan-ċy, *n. s.* అస్థిరత, చాంచల్యము, చాపల్యము. from the * of the heart మనసు చపలముగనుక.

Inconstant, in-con'stant, *adj.* అస్థిరమైన, చపలమైన.

Inconsumable, in-con-sūm'a-ble, *adj.* అనశ్వరమైన, అక్షయమైన, తరగని, కాలిపోని, దగ్గముకాని. redwood is * by fire చేవమాను అగ్నిదగ్ధము కాదు.

Incontestable, in-con-tes'ta-ble, *adj.* నిరాక్షేపమైన, నిర్వివాదమైన, నిస్సందేహమైన, రూఢియైన.

Incontestably, in-con-tes'ta-bly, *adv.* నిరాక్షేపముగా, నిర్వివాదముగా, దిట్టముగా, రూఢిగా.

Incontinence, Incontinency, in-con'ti-nenċe, *n. s.* అజితేంద్రియత్వము, కచ్చుకుద్దిలేమి, కామాతురము, జారత్వము, రంకు, లంజరికము, వ్యభిచారము. of urine బొట్టుబొట్టుగా తనకు కానే వుచ్చకారే రోగము.

Incontinent, in-con'ti-nent, *adj.* అజితేంద్రియము గల, కచ్చుకుద్దిలేని, కామాతురముగల, వ్యభిచరించే, వ్యభిచారముగల. In 2 Tim. III. 8. అజితేంద్రియులు A†.

Incontinently, in-con'ti-nent-ly, *adv.* immediately తక్షణము, వెంటనే. lewdly కచ్చుకుద్దిలేక, కామాతురముగా, జారత్వముగా.

Incontrovertible, in-con-trō-vert'i-ble, *adj.* నిరాక్షేపమైన, నిర్వివాదమైన, రూఢియైన, సిద్ధాంతమైన.

Incontrovertibly, in-con-trō-vert'i-bly, *adv.* నిరాక్షేపముగా, నిర్వివాదముగా, నిశ్చయముగా, పరిష్కారముగా, రూఢిగా.

Inconvenience, in-con-vēn'yenċe, **Inconveniency,** *n.s.* అసందర్భము, ఇబ్బంది, సరిపడమి, ఉపద్రవము, తొందర, సంకటము.

Inconvenient, in-con-vēn'yent. *adj.* అసందర్భమైన, ఇబ్బందిగావుండే, వైపులేని, సరిపడని, తొందరైన, సంకటమైన. this house is * ఈయిల్లు వసతిగా వుండలేదు.

Inconveniently, in-con-vēn'yent-ly, *adv.* అసందర్భముగా, ఇబ్బందిగా, తొందరగా, వసతిలేక, సంకటముగా. this is * large ఇది యింత పెద్దదిగా వుండడము తొందర.

Inconversable, in-con-vers'a-ble, *adj.* not friendly మూర్ఖమైన, విరసమైన, విరోధమైన.

Inconvertible, in-con-vert'i-ble, *adj.* అపరివర్తనీయమైన, తిప్పగూడని, మార్చగూడని. the words Church and Pagoda are * ఈ పేర్లలో వొకదాని పేరు వొకదానికి చెల్లదు.

Incorporal, in-cŏr'pō-ral, *adj.* అశరీరియైన, విదేహయైన, నిరాకారమైన.

To Incorporate, in-cŏr'pō-rāte, *v. a.* కలుపుట, కూర్చుట, చేర్చుట, మిశ్రమముచేసుట.

Incorporated, *adj.* కలిసిన, కూడిన, చేరిన, చేర్చిన, మిశ్రమమైన. they were * as a council వాండ్లు సభగా యేర్పరచబడ్డారు. See Corporation.

Incorporation, *n. s.* establishment ఏర్పాటు, నిర్మాణము, సంస్థాపన.

Incorporeal, in-cor-pō'real, *adj.* అశరీరియైన, నిరాకారమైన, విదేహియైన.

Incorporeally, *adv.* అశరీరియై, నిరాకారముగా, విదేహియై.

Incorrect, in-cor-rect', *adj.* అక్రమమైన, అబద్ధమైన, తప్పైన, దిద్దని, సరికాని. * behaviour అమర్యాద, దుర్నడత.

Incorrectly, in-cor-rect'ly, *adv.* అక్రమముగా, అబద్ధముగా, తప్పుగా, దిద్దక.

Incorrectness, in-cor-rect'ness, *n. s.* అక్రమముగా వుండడము, తప్పుగా వుండడము, సరిగ్గావుండక పోవడము. on account of the * of this copy ఈ ప్రతి అబద్ధాలుగా వుండడమువల్ల, ఈ ప్రతి దిద్దనిది

గనుక.

Incorrigible, in-cor'ri-gible, *adj.* ఎటూ సాధ్యము కాని, ఏదోవకు రాని, ముష్కరమైన, మూర్ఖమైన, మొండియైన, వశపడని. he is an * drunkard వాడిది విడిచే తాగుబోతుతనము కాదు.

Incorrigibly, in-cor'ri-gib-ly, *adv.* ఎటూ సాధ్యము కాక, ఏదోవకు రాక, మిక్కిలి ముష్కరముగా, మూర్ఖముగా, మొండితనముగా. he is * proud వాడిది యెంత చెప్పినా పొయ్యే గర్వము కాదు.

Incorrupt, in-cor-rupt, *adj.* పరిశుద్ధమైన, ప్రామాణికుడైన, పెద్దమనిషియైన, లంచముతియ్యని.

Incorruptibility, *n. s* అనశ్వరత్వము, చెడమి, చెడిపోక వుండడము, నిలకడ, పారిశుద్ధ్యము. this proves the * of the witness ఇందువల్ల ఆసాక్షి లంచానికి లోబడినవాడని తెలుస్తున్నది.

Incorruptible, in-cor-rupt'i-ble, *adj.* అనశ్వరమైన, చెడని, నిలకడైన, పరిశుద్ధమైన, ప్రామాణికుడైన, పెద్దమనిషియైన, లంచముతియ్యని.

Incorruption, in-cor-rup'shon, *n. s.* అనశ్వరత్వము, నశించమి. In 1 Cor. XV. 50 అనశ్వరత A†.

Incorruptness, in-cor-rupt'ness, *n. s.* గాంభీర్యము, ప్రామాణికత్వము.

To Increase, in-crēse', *v. n.* అతిశయించుట, అధికమౌట, అభివృద్ధియౌట, ప్రబలమౌట, పెరుగుట, పొడుగుట, హెచ్చుట.

To Increase, in-crēse', *v. a.* వృద్ధిచేసుట, అధికపరచుట, ప్రబలముచేసుట, పెంచుట, పొడిగించుట, హెచ్చించుట.

Increase, in-crēse', *n. s.* వృద్ధి, అభివృద్ధి, పెంపు, హెచ్చు. * and decrease హానివృద్ధులు.

Increased, *adj.* అభివృద్ధియైన, పెద్దదైన, పెరిగిన, పొడిగిన, హెచ్చిన.

Increasing, *adj.* అభివృద్ధియయ్యే, పెరిగే, పొడిగే, హెచ్చే. on the 4th day of the * moon శుక్ల చతుర్థి.

Increasingly, *adv.* అతిశయించి, అభివృద్ధిగా, మరిమరి.

Incredibility, in-cred-i-bil'i-ty, *n. s.* అసంభావితత్వము, నమ్మగూడమి, నమ్మరామి. on account of the * of the story ఆ కథ నమ్మగూడనిదిగనుక.

Incredible, in-cred'i-ble, *adj.* నమ్మగూడని, నమ్మరాని. Excessive, great, vast అతిశయమైన, అధికమైన, అతివిస్తారమైన. an * price బ్రహ్మాండమైన వెల.

Incredibly, *adv.* నమ్మగూడకుండా, నమ్మరాకుండా. Excessively, greatly అతిశయముగా, నిండా, మరీ, మహా, మిక్కిలి. they say the work was completed in an * short period of time ఆ పని బహు కొంచెము దినాలలోనే తీరినదంటారు.

Incredulity, in-crē-dū'li-ty, *n. s.* unbelief అపనమ్మిక, అవిశ్వసనీయత. In Matt. XIII. 58. అవిశ్వాసము. A†. G†.

Incredulous, in-cred'ū-lus, *adj.* నమ్మికలేని, విశ్వాసములేని. they told me but I was * వాండ్లు చెప్పినారుగాని నాకు నమ్మకము లేదు.

Incredulousness, *n. s.* అపనమ్మిక. on account of his * వాడు నమ్మలేదు గనుక.

Increment, ing'crē-ment, *n. s* అభివృద్ధి, పెంపు, హెచ్చు.

To Incrust, in-crust', *v. a.* పైన చెక్క కట్టుట, పై పూతపూయుట, కవచమిచ్చుట. they * crucibles with cowdung మూసలను పేడతో పూస్తారు. the white ants have completely *ed this log with earth చెదలు యీ మొద్దును మట్టితో కప్పివేసినది. the fumes of the quicksilver *ed the copper పాదరసము ఆరాగి లోగూడిలో పతంగించినది.

Incrustation, in-crus-tā'shon, *n. s.* పైన కట్టిన చెక్క, కట్టినపక్కు, పూసినపూత, పూచినపూత, ఇచ్చిన కవచము. there was an * of blood over the wound ఆ పుంటిమీద నెత్తురు పక్కు కట్టుకొని వుండినది. there was an * of salt on the wall గోడమీద వుప్పు పూచి వుండినది.

Incrusted, *adj.* చెక్కకట్టిన, పక్కుకట్టిన, పూసిన, పూచిన, కవచమిచ్చిన. a wound * with blood నెత్తురు పక్కుకట్టిన పుండు. a wall * with salt ఉప్పురిసిన గోడ. a crown * with diamonds వజ్రమయమైన కిరీటము. a jacket * with pearls ముత్యాల మయముగా వుండే రవిక. his face was * with dirt వాడి ముఖములో మురికికప్పుకొని వుండినది. the sword was * with rust ఆ కత్తికి తుప్పుపట్టి వుండినది.

Incubation, ing-cū-bā'shon, *n. s.* పక్షి గుడ్లు పొదగడము. during the time of * గుడ్లను పొదిగే కాలములో.

Incubus, ing'cū-bus, *n. s.* స్వప్నములో గొంతును పట్టి అదిచే దయ్యము, కాళ్ళుచేతులు కదలించడానకు వల్లకాకుండా అతిప్రాణసంకటముగా వుండే

భయంకరమైన స్వప్నము, దీన్ని అరవములో అముక్కుడా నంటారు, భారము, శెగడు. the influence of this vile woman was a perfect * upon him ఆ పెనురాకసి మాయలో తగులుకొని మిణకరిస్తాడు. the dissatisfaction of the British Government acts as a perfect * upon the Durbar బ్రిటిషు గౌనరుమెంటు వారికి వచ్చిన అయాసము వల్ల దర్బారు వారికి యెటూ తోచక మిణకరింపుగా వున్నది.

To Inculcate, in-cul'cāte, *v. a.* ఉపదేశించుట, నేర్పుట, బోధించుట. they * obedience వినయమును వుపదేశిస్తారు, చెప్పినట్టు వినవలసినదని బోధిస్తారు. they * the transmigration of souls ఆత్మకు జన్మపరంపర కద్దని అంటారు.

Inculcated, *adj.* ఉపదేశించిన, నేర్పిన, బోధించిన.

Inculcation, in-cul-kā'shon, *n. s.* ఉపదేశము, నేర్పడము, బోధన.

To Inculpate, *v. a.* కలియవేసుకొనుట, కలుపుకొనుట. అనగా తమతప్పులో యితరులనుకూడా కలియవేసుకొనుట. they tried to * me తమ తప్పులో నన్ను కలుపుకోను చూచినారు, తమతప్పును నాతల మీద కూడా పెట్ట చూచినారు.

Incumbency, in-cum'ben-cy, *n. s.* the act or state of lying upon another అనుభవము. యిది పాదుర్ల యొక్క వృత్తిస్వాస్థ్యములను గురించిన మాట. during his * the land was well cultivated అతని అనుభవములో వుండేటప్పుడు ఆ భూమి బాగా పాగుబడియైనది. అతని కాలములో ఆ భూమి బాగా పండినది.

Incumbent, in-cum'bent, *adj.* భారముగా వుండే. it is * on you to support them వాండ్లను సంరక్షించవలసినది తమభారముగా వున్నది. it is * on you to effect this దీన్ని సాధించవలసిన భారము తమది.

Incumbent, in-cum'bent, *n. s.* అనుభవించేవాడు, అనగా గుడివృత్తి స్వాస్థ్యము లనుభవించే పాదిరి. or pensioner పించను అనుభవించేవాడు.

To Incumber, *v. a.* బరువు యెక్కించుట See To Encumber.

Incumbered, *adj.* See Encumbered.

Incumbrance, *n. s.* Encumbrance.

To Incur, in-cur', *v. a.* పడుట, పాత్రుడౌట, పొందుట. he *red the king's displeasure రాజు యొక్క కోపమునకు పాత్రుడైనాడు. he *red blame by this ఇందుచేత నిందను పొందినాడు. he *red suspicion వాడిమీద అనుమానము తట్టినది. he *red many debts చాలా అప్పులు పడ్డాడు. the trouble he *red వాడుపడ్డప్రయాస. the penalty he *red వాడు పొందిన శిక్ష. to * responsibility పూటబడుట.

Incurability, *n. s.* కుదరమి. he pleaded the * of the disease ఆ రోగము కుదరదన్నాడు.

Incurable, in-cūr'a-ble, *adj.* కుదరని, మానని, వాసికాని, స్వస్థముకాని. his folly is * వాడిపిచ్చి తిరగదు.

Incurableness, *n. s.* కుదరమి, వాసికామి. from the * of the disease అది తిరగని రోగము గనుక.

Incurably, in-cūr'a-bly, *adv.* అసాధ్యముగా, కుదరక, మానక. he is * lazy వాడి సోమారితనము మానదు.

Incurious, in-cū'ri-us, *adj.* negligent, inattentive అలక్ష్యమైన, అసడ్డగావుండే, పరాముకలేక వుండే.

Incurred, *adj.* తగిలిన, పడ్డ, ప్రాప్తమైన, పొందిన, అనుభవించిన.

Incursion, in-cur'shon, *n. s.* Inroad తర్పు. దవుడు, అవాంతరము.

Incurvate, in-cur'vāte, *adj.* bent వంగిన.

Incurvated, *adj.* bent వంగిన.

Incurvation, in-cur-vā'shon, *n. s.* bending వంపు.

Ind, *n. s.* ఇండియా దేశమునకు కావ్యనామము.

Indebted, in-det'ed, *adj.* ఋణపడ్డ, బద్ధుడైన, యీ శబ్దమునకు రూకలు ఋణపడ్డ అన్న అర్థము యెంత మాత్రమున్ను లేదు. I am * to him for my education నాకు చదువు వచ్చినది అతని పుణ్యము. I am * to him for my recovery నాకు వొళ్ళు కుదిరినది అతని ధర్మము. if you will do me this favor I shall be * to you all my life నాకు తమరు యీ వుపకారమును చేస్తే నాయావజ్జీవము న్నున్ను తమకు బద్ధుడనై వుందును I am deeply * to him నేను అతనికి మహాఋణపడి వున్నాను. అనగా నాకు అతను చేసిన వుపకారము యింతంత కాదని భావము. I am * to you for my ruin నేను చెడిపోయినది నీపుణ్యమే, నేను చెడిపోయి నందుకు నీవే కారణము, నీవల్లనే చెడ్డాను.

Indecency, in-dē'cen-cy, *n. s.* సిగ్గుమాలినతనము, అమర్యాద, పోకిరితనము, బండతనము, మాన

హీనము.

Indecent, in-dē'cent, *adj.* సిగ్గుమాలిన, అనుచితమైన, అమర్యాదైన, పోకిరైన, బండయైన, మానములేని. * act సిగ్గుమాలిన పని. * exposure సిగ్గులేక దిగంబరముగా తిరగడము. * language అమర్యాదకరమైనమాట. he shewed a very * haste to get hold of the estate ఆ యాస్తిని సొట్లో వేసుకోవడానకు సిగ్గులేక వాడుపడ్డ ఆతురము యింతంత కాదు.

Indecently, in-dē'cent-ly, *adv.* అమర్యాదగా, పోకిరితనముగా, లజ్జలేక, సిగ్గులేక.

Indecision, *n. s.* అస్థిరత, చాంచల్యము, డోలాయమానముగా వుండేస్థితి. he shewed great * వాడు మహాచపలుడుగా వుండినాడు.

Indecisive, *adj.* సందిగ్ధమైన, సందేహాస్పదమైన. his language is * వాడిమాట సందిగ్ధముగా వున్నది, అనుమానాస్పదముగా వున్నది.

Indecisively, *adv.* అనుమానముగా, సందిగ్ధముగా, సందేహాస్పదముగా.

Indeclinable, in-dé-clīn'a-ble, *adj.* రూపభేదము చెప్పగూడని, విభక్తులులేని. an * particle అవ్యయము.

Indecorous, in-dec'ó-rus, *or* in-dé-có'rus, *adj.* అమర్యాదైన, సిగ్గుమాలిన.

Indecorously, *adv.* అమర్యాదగా, సిగ్గుమాలి.

Indecorum, in-dé-cō'rum, *n. s.* అమర్యాద.

Indeed, in-dēd', *adv.* రూఢిగా, వాస్తవ్యముగా. * he came వాడు వచ్చినదిరూఢి, వాస్తవ్యము. * I paid it నేను చెల్లించినానుసుమీ. I know the house well, * I have lived in it నేను ఆయింటిని బాగా యెరుగుదును యింతయెందుకు నేను ఆయింటిలోనే కాపురము వుంటిని. he * has consented but I will not అతడైతే వొప్పినాడు గాని నేను వొప్పలేదు. he went there but I did not అతడు పోయినాడు నరేగాని నేను పోలేదు.

Indefatigability, Indefatigableness, *n. s.* అలుపులేమి, విసుకులేమి, జీమూతత్వము, నిస్తంద్రత. from the * of ants చీమలకు విసుగులేదు గనుక.

Indefatigable, in-dé-fat'i-gable, *adj.* అలసటలేని, అలుపులేని, జీమూతమైన, విసుకులేని. these ants are * ఈ చీమలకు విసుకులేదు, అనగా జీమూతముగా వుంటవి. * perseverance గట్టిపట్టు, కోతిపట్టు, విడువనిపట్టు.

Indefactigably, in-dé-fat'i-gab-ly, *adv.* అలసటలేక అలుపులేక, జీమూతముగా, విసుకులేక.

Indefeasible, in-dé-fē'zi-ble, *adj.* అనివార్యమైన, నిరంకుశమైన, సర్వసమ్మతమైన, స్వతంత్రమైన. he has * authority over his wife వాడి పెండ్లాముమీద వాడికి నిరంకుశమైన అధికారమున్నది.

Indefeasibly, *adv.* అనివార్యముగా, నిరంకుశముగా, సర్వసమ్మతముగా, స్వతంత్రముగా.

Indefensible, in-dé-fens'i-ble, *adj.* పరిహారముచెప్పగూడని, సమాధానములేని.

Indefinable, *adj.* అస్పష్టమైన, ఇట్టిదని చెప్పవల్లగాని, సందిగ్ధమైన.

Indefinably, *adv.* అస్పష్టముగా, ఇట్టిదనిచెప్పగూడక, సందిగ్ధముగా.

Indefinite, in-def'i-nite, *adj.* అనిర్దిష్టమైన, అనిశ్చితమైన, మేరలేని. the garden-beds are about two yards in width and of an * length ఆ పాదులు రెండు గజాలు వెడల్పు నిడివికి వొక మితములేక వుండినది. the * article అనిర్దిష్టోపపదము. a or an ఈ రెండు శబ్దములకు యీ పేరు కలదు.

Indefinitely, in-def'i-nite-ly, *adv.* అనిర్దిష్టముగా, అనిశ్చితముగా.

Indefiniteness, *n.s.* అనిర్ణయత్వము, సందిగ్ధత. from the * of this account ఈ వృత్తాంతము అనుమానముగా వుండేటందువల్ల.

Indelible, in-del'i-ble, *adj.* అనివార్యమైన, చెరపగూడని, మాయని, మాసిపోని, పోని. they make * marks upon the skin by tattowing పచ్చపొడిచి పోగొట్టగూడని గురుతులనుచేస్తారు. the small pox leaves an * marks అమ్మవారుపోసిన మచ్చలు యెన్నటికి పొయ్యేటివి కావు. an * disgrace తీరని అవమానము (2 W.) అపకలంకము.

Indelibly, *adv.* చెరపగూడక, పోగొట్టగూడక, మాసిపోకుండా, శాశ్వతముగా.

Indelicacy, in-del'i-cac-y, *n. s.* అమర్యాద, రసాభాసము, పశుమర్యాద, సిగ్గులేమి.

Indelicate, in-del'i-cate, *adj.* అమర్యాదైన, రసాభాసమైన, పోకిరైన, బండైన.

Indelicately, *adv.* అమర్యాదగా, సిగ్గులేక.

Indelicateness, *n.s.* అమర్యాద, రసాభాసము, మోటుతనము.

Indemnification, *n.s.* ఈడు, చెల్లు, ప్రతి, నష్టానికి కట్టియిచ్చే ద్రవ్యము. his horse died in my service

and I paid him a hundred rupees as an * అతని గుర్రము వావనిలో వుండి చచ్చినందున దానికి చెల్లుగా నూరు రూపాయిలు యిచ్చినాను.

To Indemnify, in-dem'ni-fy. *v. a.* ఈడుచేసుట, ఉత్తరవాదముచేసుట, చెల్లుబెట్టుట, నష్టముకట్టిచ్చుట, ప్రతిచేసుట. if you undertake the work I will * you ఆ పనికి నీవు పూనుకొంటే దాంట్లో నష్టమువస్తే నేను కట్టియిస్తాను.

Indemnity, in-dem'ni-ty, *n.s.* ఈడు, ఉత్తరవాదము, చెల్లు, ప్రతి. if you will do it I will secure your * నీవు చెయ్యి దానికి నేను వున్నాను. or excuse నివృత్తి విమోచనము. Being a priest he pleaded his * from taxes తాను గురువైనందున తనకు పన్ను మాఫు అన్నాడు.

To Indent, in-dent' *v. a.* నొక్కునొక్కులుగాచేసుట, పండ్లపండ్లగాచేసుట, మొర్రిచేసుట, సొట్టచేసుట. this blow *ed the sword ఈ దెబ్బచేత కత్తిమొర్రిపోయినది.

To Indent, in-dent', *v. n.* ఒడంబడికచేసుట, ఒప్పందము చేసుట, కావలసిన వాటికై చీటి వ్రాసుకొనుట, దర్ఖాస్తుచేసుట. he *ed upon us for some troops కొంచెముదండు కావలెనని మాకు చీటి వ్రాసుకొన్నాడు.

Indent, in-dent', *n. s.* నొక్కు, మొర్రి, సొట్ట. or bill కావలసినవాటికై వ్రాసుకొన్న చీటి, దర్ఖాస్తు.

Indentation, in-den-tā'shon, *n. s.* నొక్కు, నొక్కునొక్కులుగా వుండడము, పండ్లుపండ్లుగా వుండడము, పల్లము, మొర్రి, సొట్ట, హెచ్చుతగ్గులుగా వుండడము. there are *s on the edges of the mogili leaf మొగలి ఆకు అంచులు పండ్లుపండ్లుగా వుంటున్నవి. the cowry shell has *s గవ్వయొక్క పెదవిగీతలు గీతలుగా వుంటున్నది.

Indented, *adj.* నొక్కుపోయిన, మొర్రిపోయిన, సొట్టపోయిన. the brass cup was * by the blow పడడముచేత యిత్తిడిగిన్నె నొక్కుపోయినది. the edge of the knife was * ఆ కత్తి అంచు మొర్రిపోయి వుండినది. the shore was * with small creeks ఆ కట్టలో సన్న సన్న కాలవలచేత గండిగండిగా వుండినది. the wall was elegantly * ఆ గోడపైన సొగసుగా గండ్లు యేర్పరచబడివుండినవి, అనగా పండ్లుపండ్లుగా యేర్పరచి వుండినవి. the mogili leaf has *edges మొగిలాకు అంచులు పండ్లుపండ్లుగా వుంటవి. the edges of the Rose leaf are * రోజా ఆకుల అంచులు నొక్కులు నొక్కులుగా వుంటవి, కొడవలి అంచువలె వుంటవి. the road was * with ridges రోడ నిమ్నోన్నతముగా వున్నది, మిట్టా పల్లములుగా వున్నది, దంతురముగా వున్నది these horses were * for ఈ గుర్రాలు కావలెనని వ్రాసుకోబడ్డవి.

Identures, *n. s.* ఒడంబడిక, జామీనుకత్తు, ముచ్చిలికా.

Independence, in-dē-pen'dence, *n. s.* స్వతంత్రము, స్వాతంత్ర్యము. he shewed no * పరతంత్రుడుగా వుండినాడు, పరాధీనుడుగా వుండినాడు. or boldness, manliness ధైర్యము.

Independent, in-dē-pen'dent, *adj.* పరతంత్రము కాని, స్వతంత్రమైన, స్వేచ్ఛగావుండే. he is * వాడు స్వతంత్రుడు, అనగా పరాధీనుడు కాడు. * of this house he has several fields ఈ యిల్లు గాకుండా వాడికి కొన్ని పొలాలు కూడా వున్నవి. these accounts are wholly * of those ఈ లెక్కలువేరే ఆ లెక్కలువేరే, ఈ లెక్కలకు ఆ లెక్కలకు సంబంధములేదు. he is wholly * of his brothers వాడి తమ్ములకు వాడికి సంబంధములేదు, వాడు వేరు వాడి తమ్ములు వేరు. he is * of any one వాడు యెవరికిన్ని భవ్యుడు కాడు, లోకువైన వాడు కాడు.

Independent, in-dē-pen'dent, *n.s.* (a certain sect) స్వతంత్ర మతసుడు, యిది క్రైస్తియుల మతములో నొక భేదము.

Independently, in-dē-pen'dent-ly, *adv.* స్వతంత్రముగా, స్వశక్తిచేత, స్వేచ్ఛగా, పరాధీనములేక, ప్రసక్తకముగా, ఒకరితో చేరకుండా. * of the grammar he wrote a dictionary వ్యాకరణము గాక నిఘంటుకూడా వ్రాసినాడు. the loss of money * of the delay was very great కాలహరణమైనది గాకుండా రూకలనష్టమున్ను విస్తారమయినది.

Indescribable, *adj.* చెప్పనలవిగాని, వర్ణించగూడని. the agony he suffered is * వాడు పడ్డ అవస్థ చెప్పనలవికానిది, ఇంతంతకాదు, అనిర్వచనీయము.

Indestructibility, *n. s.* అనశ్వరత్వము, అక్షయత్వము, నిత్యత్వము.

Indestructible, in-dē-struct'i-ble, *adj.* అనశ్వరమైన, అక్షయమైన, నాశరహితమైన, నిత్యమైన.

Indeterminable, in-dē-ter'min-able, *adj.* అనిశ్చితమైన, నిర్ణయించగూడని, నిర్ధారణచేయగూడని.

నిశ్చయించగూడని.

Indeterminate, in-dē-ter'min-āte, *adj.* అనిశ్చయమైన, నిర్ణయించగూడని.

Indeterminately, *adv.* అనిశ్చయముగా, నిర్ణయములేక.

Indeterminateness, *n. s.* అనిశ్చయము, సందిగ్ధత.

Index, in'dex, *n.s.* సూచి, సూచిక. or finger తర్జని. or sign గురుతు, చిహ్నము, లక్షణము.

India, *n. s.* ఇండ్య. Northern * గౌడదేశము. Southern * ద్రవిడదేశము, ఇదిగాక India అనే శబ్దమునకు అన్యదేశమని Tatler No. 171 మొదలైన గ్రంథములలో ప్రయోగముకద్దు. East Indies హిందూదేశము, ఆర్యావర్తము, అనగా కాశికిన్ని రామేశ్వరమునకున్ను మధ్య వుండేభూమి. West Indies అనగా America అనే దేశసమీపమందు వుండే దీవులు. India అనే మాటకు కావ్యములో Ind అని సంకుచితముగా వ్రాస్తారు.

India, *adj.* ఇండ్య సంబంధమైన. * paper వొకవిధమైన సన్న కాగిదము. * rubber రబ్బరు, యిది వొక విధమైన బంక, తోలు కాదు, పెన్సలుతో వ్రాసినదాన్ని దీనితో తుడిచివేస్తారు. దీనికి న్యాయమైన పేరు Caoutchouc.

Indiaman, *n. s.* వర్తకుల సంబంధమైన పెద్దవాడ.

Indian, *n. s.* ఇండ్యదేశస్థుడు. an old * చాలాకాలము హిందూదేశములో వుండిన ఇంగ్లిషువాడు. Anglo * (English, but born in India) ఇండ్యలో పుట్టిన ఇంగ్లీషు మనిషి. మరిన్ని Half caste సంకరజాతిమనిషి. Indians అమెరికా దేశపు చెంచు వాండ్లు అని అర్థమే కాని హిందువులని యెంత మాత్రము కాదు. this is corrupted from Indigenes, * kings (Spectator) చెంచురాజులు. East *s or half caste పరంగివాండ్లు. West *s అమెరికా దేశ సమీపమందువుండే దీవులయందు వాసముచేసే ఇంగ్లిషువారు.

Indian, *adj.* ఇండ్య సంబంధమైన. *-arrow-root See Arrow-root, *-corn మొక్కజొన్న. *-ink కాయి, శిరా. *-reed కొండపసుపు. See picture of the plant in Penny Cyclop XIV. 407. *-rubber రబ్బరు.

To Indicate, in'di-cāte, *v.a.* చూపుట, అగుపరచుట, తెలియచేసుట, సూచించుట. this *s fever ఇది జ్వరమును తెలియచేస్తున్నది.

Indicated, *adj.* చూపిన, అగుపరచిన, తెలియచేసిన, సూచనచేసిన.

Indication, in-di-cā'shon, *n. s.* ఆనవాలు, గురుతు, చిహ్నం, లక్షణము, సూచన, సంజ్ఞ.

Indicative, in-dic'a-tive, *adj.* అగుపరచే, చూపే, తెలియచేసే, సూచనచేసే. the * mood నిశ్చయార్థ ప్రయోగము.

Indicatory, *adj.* చూపే, తెలియచేసే సూచించచేసే.

To Indict, in-dīt', *v. a.* to charge any person by a written accusation before a court of justice న్యాయస్థలములలో వ్రాతమూలకముగా వొకని మీద నేరమును గురించి వ్యాజ్యము తెచ్చుట, నేరము మోపుట.

Indictable, *adj.* వొకడుచేసిన నేరమును గురించి వ్యాజ్యముచేసుకోతగ్గ. forgery is an * offence తప్పుచేవ్రాలు దివాణమెక్కవలసిన నేరము, పోలీసుకు పోవలసినతప్పు.

Indicted, *adj.* ఒకడుచేసిన నేరమును గురించి వ్యాజ్యము తేబడ్డ, దివాణమెక్కిన నేరముమోపబడ్డ. he was * for murder మనిషిని చంపినందుకు గురించి వాడి మీద వ్యాజ్యము తేబడ్డది.

Indiction, in-dic'shon, *n s.* ప్రకటన, ప్రసిద్ధిచేయడము, పంచాదశ వత్సరము, పదిహేను యేండ్ల పంతు.

Indictment, *n s.* an accusation for some offence ఒకడు చేసిన నేరమునుగురించి తెచ్చే వ్యాజ్యము. they brought an * against him for robbery దొంగతనమును గురించి వాడిమీద వ్యాజ్యము తెచ్చినారు.

Indifference, in-dif'fĕr-ence, *n.s.* Neutrality నిష్పక్షపాతము, సమభావము. or negligence అలక్ష్యము, ఉపేక్ష, ఉదాసీనత, తాత్సారము, వైరాగ్యము.

Indifferent, in-dif'fĕrent, *adj.* neutral నిష్పక్షపాతమైన, మధ్యస్థమైన, సమభావముగా వుండే. * persons సామాన్యులు. it is * to me whether you go or stay నీవు వున్నా పోయినా రెండూ నాకు వొకటే. he met with * success వాడికి నిండా కూడి రాలేదు. my health is * నాకు వొళ్ళు మధ్యస్థముగా వున్నది or unconcerned వైరాగ్యమైన. they wept but he was * వాండ్లు యేడ్చినారుగాని వీడు కండ్లనీళ్లు పెట్టక రాయివలె వుండినాడు. or negligent అలక్ష్యముచేసే, ఉపేక్షచేసే, ఉదాసీనముగావుండే. or unimportant ముఖ్యముకాని, సామాన్యమైన. good, bad, and * మంచి, చెడు,

సామాన్యం. (used adverbially) the water is * good ఆ నీళ్ళుఅంతమంచిదికాదు, అనగా సామాన్య మైనది.

Indifferently, in-dif'fĕr-ent-ly *adv.* నిష్పక్షపాత ముగా, మధ్యస్థముగా, సమభావముగా, వైరాగ్యముగా, అలక్ష్యముగా, ఉపేక్షగా, సామాన్యముగా. he is * skilled in grammar వ్యాకరణములో వాడికి వుండే శక్తి సామాన్యము. the army was * supplied with provisions ఆ దండుకు ఓ మోస్తరుగా వుండినది. చాలీచాలక వుండినది.

Indigence, in'di-gĕnce, **Indigency**, *n. s.* కూటికి లేమి, నిరుపేదరికము. they are in poverty but not in * వాండ్లు పేదలు అయితే కూటికి కద్దు.

Indigenous, in-dig'ĕ-nus, *adj.* అక్కడి దేశ్యమైన, దేశీయమైన. the rose tree is not * in India రోజాచెట్టు అనాదిగా యీ దేశములో వుండినది కాదు. the * customs అక్కడి మర్యాదలు, వాడుకలు.

Indigent, in'di-gĕnt, *adj.* కూటికిలేని, నిరుపేదయైన. they are poor but not * వాండ్లు పేదవాండ్లు అయితే కూటికి కద్దు.

Indigested, in-di-gĕst'ed, *adj.* అరగని, జీర్ణము కాని, పక్వము కాని, అరగకుండా వుండే, క్రమముగా యేర్పడని. very * remarks తలాతోకా లేని ఆపేక్షణలు. a very * decision పిచ్చితీర్పు. these are more * rules ఇవి తలాతోకా లేని సూత్రములు.

Indigestible, in-di-gĕst'i-ble, *adj.* అరిగేటిది కాని, జీర్ణానికిరాని.

Indigestion, in-di-gĕst'yon, *n. s.* అజీర్ణము, అగ్నిమాంద్యము.

Indignant, in-dig'nant, *adj* ఆగ్రహముగల, కోపముగల, చిరచిరలాడే, మండిపడే. he was * at this treatment ఇట్లా చేసినందుకు మండిపడ్డాడు.

Indignantly, *adv.* ఆగ్రహముగా, కోపముగా, మండిపడి, రేగి.

Indignation, in-dig-nā'shon, *n. s.* ఆగ్రహము, కోపము, చిరచిర, మంట.

Indignity, in-dig'ni-ty, *n. s.* insult, అగౌరవము, అనాదరము, అవమానము, తిరస్కారము, మానభంగము.

Indigo, in'di-gō, *n. s.* నీలిమందు. the * plant నీలిచెట్టు * blue కప్పునీలివర్ణము.

Indirect, in-di-rect', *adj.* అస్పష్టమైన, తిరుగుడుగా వుండే, పరభారియైన, పరస్పరమైన. he made * mention of you నిన్నుగురించి పరస్పరముగా వుదాహరించినాడు. * dealing (Johnson) కాపట్యము, కుత్సితము, కౌటిల్యము. this is an * allusion to you ఇది నిన్ను సూచనగా అనడము, ఇది నిన్ను జాడగా అనడము. he gave an * answer సరిగ్గా వుత్తరము యివ్వలేదు, ప్రకారాంతరముగా వుత్తరము యిచ్చినాడు. * proceeding కుత్సితమైన పని.

Indirectly, in-di-rect'ly, *adv.* అస్పష్టముగా, జాడగా, పరభారిగా, పరస్పరముగా, ప్రకారాంతరముగా. he was * accused of this ఈ తప్పును వాడిమీద జాడగా పెట్టినారు, ఈ తప్పు వాడిమీద సూచనగా మోపబడ్డది. he * told me that he would give me the horse ఆ గుర్రాన్ని నాకు యిచ్చేటట్టు జాడగా చెప్పినాడు.

Indirectness, *n. s.* అస్పష్టత, తిరుగుళ్ళు, ప్రకారాంతరము, పితలాటకము, మోసము. from the * of his expressions it is hard to say what he means వాడు మాట్లాడడము నిండా తిరుగుళ్ళుగా వున్నందున వాడిభావ మెట్టిదో చెప్పడము కష్టము.

Indiscernible, in-dis-zern'i-ble, *adj.* అగుపడని, అగోచరమైన, కనుక్కోకూడని, కానరాని, తెలియబడని.

Indiscernibly, *adv.* కనుక్కోకూడక, గూఢముగా.

Indiscreet, in-dis-crēt', *adj.* అవివేకియైన, ఆలోచనలేని, జాగ్రతలేని, మూఢుడైన.

Indiscreetly, in-dis-crēt'ly, *adv.* అవివేకముగా, ఆలోచనలేక, పిచ్చితనముగా మూఢత్వముగా.

Indiscretion, in-dis-cresh'on, *n s.* అజాగ్రత, అవివేకము, పిచ్చితనము, బుద్ధిహీనత, మూఢత్వము.

Indiscriminate, in-dis-crim'i-nāte, *adj.* మొత్తమైన, సగటైన, సామాన్యమైన. * abuse మొత్తముగా తిట్టినతిట్టు, సగటునతిట్టినతిట్టు.

Indiscriminately, in-dis-crim'i-nāte-ly, *adv.* మొత్తముగా, సగటున సామాన్యముగా.

Indiscriminativeness, *n s.* అవివేకము. Colebr. in Sankhya p. 56.

Indispensability, *n. s.* అక్కర, అగత్యము, అవశ్యకత.

Indispensable, in-dis-pens'a-ble, *adj.* అక్కరైన, అగత్యమైన, అవశ్యకమైన. this is * ఇదిలేక వల్లకాదు. this payment was * ఈ రూకలు చెల్లించక

విధిలేదు. that dictionary is * to a student విద్యార్థికి ఆ నిఘంటు అవశ్యకము, అనగా అది లేక గడవదు.

Indispensably, in-dis-pens'a-bly, *adv.* అక్కరగా. అగత్యముగా. అత్యావశ్యకముగా. this is * requisite ఇదిలేక వల్లగాదు.

To Indispose, in-dis-pōse', *v.a.* అసహ్యము బుట్టించుట, ప్రతికూలముచేసుట. this *d him to assist us మాకు సహాయము చేయడానకు యిందు వల్ల అతనికి అసహ్యము బుట్టినది.

Indisposed, *adj.* unwilling అసమ్మతియైన. he was * to go వాడికి పొయ్యేటందుకు సమ్మతి లేదు he is * to read to-day నేడు వాడికి చదువను మనసు లేదు. or unwell నలుకువగా వుండే. I am * to-day ఈ వేళ నాకు వొళ్లు కుదురులేదు. నలుకువగా వున్నది.

Indisposedness, *n. s.* unwillingness అయిష్టము. అసమ్మతము.

Indisposition, in-dis-pō-zish'on, *n. s.* illness వికారము, నలుకువ. he labours under * వాడు అస్వస్థముగా వున్నాడు, వాడు నలుకువగా వున్నాడు. * prevented her from attending దానికి వొళ్లు కుదురులేనందున రాలేదు. * unwillingness అయిష్టము, అసమ్మతి.

Indisputable, in-dis'pū-table, *adj.* నిరాక్షేపమైన, నిర్వివాదమైన, నిస్సందేహమైన, సిద్ధాంతమైన. it is * that the thief was found in your house ఆ దొంగ నీ యింట్లో చిక్కినాడన్నది రూఢి.

Indisputably, in-dis'pū-tab-ly, *adv.* నిరాక్షేపముగా. నిర్వివాదముగా. రూఢిగా.

Indissolubility, in-dis-sō-lū-bil'i-ty, *n. s.* అభేద్యత్వము, గట్టి, దార్ఢ్యము. అద్రవనియత్వము, కరిగి పోమి, వీడమి. from the * of marriage వివాహమువల్ల కలిగే సంబంధము వీడిపొయ్యేది కాదు గనుక. from its * in water అది నీళ్ళకు కరిగేటది కాదు గనుక.

Indissoluble, in-dis'sō-lūble, *adj.* అభేద్యమైన, గట్టియైన, దృఢమైన. వీడని. స్థిరమైన. marriage is an * tie వివాహముచేత కలిగే సంబంధము వీడేటది కాదు.

Indissolubleness, *n. s.* అభేద్యత. దార్ఢ్యము.

Indissolubly, *adv.* అభేద్యముగా, దృఢముగా. శాశ్వతముగా, స్థిరముగా.

Indistinct, in-dis-tingct', *adj.* అస్పష్టమైన, గంభీరమైన, గూఢమైన, విశదముకాని.

Indistinctly, in-dis-tingct'ly, *adv.* అస్పష్టముగా, గూఢముగా, it appeared * చూచాయగా అగుపడ్డది. he speaks * అస్ఫుటముగా మాట్లాడుతాడు, నోట పట్టీపట్టక మాట్లాడుతాడు.

Indistinctness, *n s.* అస్పష్టత. అస్ఫుటత. * of speech నోట పట్టీపట్టక మాట్లాడడము. * of sight మంద దృష్టి. మబ్బు.

To Indite, in-dīte, *v. a.* అల్లుట, రచించుట, ఇది ప్రాసిన శబ్దము.

Inditement, *n. s.* అల్లడము, చెప్పడము, రచన.

Individual, in-di-vid'u-al, *adj.* ఏకమైన, ఒక, స్వకీయమైన, అఖండమైన, ఉద్దేశ్యమైన ఉద్దేశించబడ్డ, నిర్దిష్టమైన. * experience స్వానుభవము. he effected this by his * exertions and at his * expense తానే పాటుబడి తన రూకలనే పెట్టి దిన్ని నెరవేర్చినాడు. they failed entirely though their * exertions were great వాండ్లు యెంత పాట్లు బడ్డా వ్యర్థమైపోయినది. the * diseases are properly described in this book ఆయా రోగములు యీ గ్రంథములో బాగా వివరించబడ్డవి. when spices are mixed together they loose their * tastes సంభారములను వొకటిగా కలిపి దానిదానికి వుండే సొంతరుచి పోతున్నది. this is the * book I sent నేను పంపించిన పుస్తకము యిదే. నేను పంపించినది సాక్షాత్ యీ పుస్తకమే. my * self నోహం q. v. this is the * house ఆ యిల్లు యిదే. ఆ చెప్పిన యిల్లు యిదే. ఇదే ఆ యిల్లు. this is the * man వాడు వీడే (Watts says) the object of any particular idea is called an * ; so Johnson is an * man, London is an * city జాన్సన్ అనే వాడు వ్యక్తియైన వొక పురుషుడు, లండన్ అనేది నిర్దిష్టమైన వొక పట్టణము.

Individual, in-di-vid'ū-al, *n. s.* మనిషి, వ్యక్తి. a private * ఒక సంసారి. కాపు రయితు. private *s లోకులు. కాపులు, సంసార్లు. the money received from *s లోకులు చెల్లించిన రూకలు. here and there one * is rich but the greater part of them are poor వాండ్లలో వొక వొకడు భాగ్యవంతుడుగాని శానామంది దరిద్రులు. not an * of our family went there మాలో వొకడున్ను పోలేదు, మాలో వొక ప్రాణిన్ని పోలేదు. Some *s do so కొందరు అట్లా చేస్తారు. many *s శానామంది.

ten *s పదిమంది. few *s కొందరు. the various *s వాండ్లువాండ్లు, వారువారు. the magistrate is under the law just as all other *s are కావు లకు యేచట్టమో మేజిస్ట్రేటువారికిన్ని అదే చట్టము. the deity is sometimes spoken of as three *s (Tillotson) దేవుడు త్రిమూర్తియని చెప్పడము కద్దు.

Individuality, in-di-vid-ū-al'i-ty, *n. s.* ఏకత్వము, స్వత్వము, వ్యక్తిత్వము, మూర్తిమత్వము, పార్థక్యము, అనగా పృథగ్భూతత్వము, వ్యక్తిభేదత్వము. when a cup of water is thrown into the sea it loses its * గిన్నెడు నీళ్ళను సముద్రములో పోస్తే నీళ్ళునీళ్ళలో కలిసి దాని పృథగ్భావము పోతున్నది.

To Individualize, *v. a.* ఉద్దేశించుట, ప్రత్యేకించి చెప్పుట.

Individually, in-di-vid'ū al-ly, *adv.* అదిఅది, పృథక్కుగా, భిన్నముగా, వేరేవేరే. what they * earned was put into one treasury వాడువాడు సంపాదించినదాన్ని వొకటిగావేసి పెట్టినారు. Regarding the tenets which they had * embraced వాడువాడు అవలంబించిన మతములను గురించి. To me he gave nothing but he left the state to my family నన్ను ఉద్దేశించి యేమి యివ్వలేదు గాని ఆ యాస్తిని నా వాండ్లకు పెట్టినాడు.

Indivisibility, *n. s.* అభేద్యత అవిభజ్యత, దార్ఢ్యము, భాగించ గూడమి, విభజించ గూడమి, వీడదీయ గూడమి.

Indivisible, in-di-vis'i-ble, *adj.* అభేద్యమైన, దృఢమైన, భాగించగూడని, విభజించగూడని, వీడదీయ గూడని.

Indivisibly, *adv.* అభేద్యముగా, అవిభజనీయముగా, దృఢముగా, భాగించగూడక.

Indo-briton, [1] *n. s.* (a half-caste) పరంగివాడు, చట్టకారివాడు, యిది సుశబ్దము కాదు.

Indocile, in-doċ'ile, *adj.* అణగని, అవిధేయమైన, అస్వాధీనమైన, చెప్పినమాటవినని, శిక్షకు లోబడని.

1 Butler's Hudibras Part 1. Canto 2, line 55 says.

For, as whipp'd tops and bandy'd balls
The learned hold are animals,
So horses they affirm to be
Mere engines made by geometry :
And were invented first from engines
As Indo Britons are from penguins.

In the commentary on this passage see Mrs. Carter's note.

Indocility, in-dō-ċil'i-ty, *n. s.* అణగమి, అవిధేయత, అస్వాధీనత శిక్షకు లోబడమి.

To Indoctrinate, in-doc'tri-nāte, *v. a.* ఉపదేశించుట.

Indoctrinated, *adj.* ఉపదేశించపడ్డ, శిక్షితుడైన. they are * with this heresy వాండ్లకు యీదుర్మతము పట్టుబడ్డది.

Indolence, in'dō-lenċe, *n. s.* ఒళ్లువంగనితనము, సోమారితనము.

Indolent, in'dō-lent, *adj.* ఒళ్లువంగని, సోమారియైన. an * tumour నొప్పిలేనిగడ్డ, నొవ్వనిగడ్డ.

Indolently, in'dō-lent-ly, *adv.* ఒళ్ళువంగక, సోమారితనముగా.

Indomitable, *adj.* untamable అణగని, అసాధ్యమైన, గడుసైన, దోవకురాని, ముష్కరమైన, మొండియైన, అతివీరుడైన, జీమూతమైన, దార్ఢ్యమైన.

To Indorse, *v. a.* పైనవ్రాసుట. Se To Endorse.

Indorsee, *n. s.* సంతకము చేయబడ్డ హుండిపెట్టుకొని వుండేవాడు.

Indorsement, *n. s.* పైనవ్రాసినది, సంతకము, సహి. See Endorsement.

Indorser, *n. s.* ఒప్పుకొని పైన చేవ్రాలు చేసినవాడు. సంతకము చేసినవాడు. the drawer and * పత్రము వ్రాసి యిచ్చినవాడున్ను దాన్ని తనపేరట వ్రాసి తీసుకొని దానిమీదనే తన చేవ్రాలుచేసి యిచ్చే వాడున్ను.

Indubitable, in-dū'bi-table, *adj.* నిస్సందేహమైన, నిస్సంశయమైన, నిశ్చయమైన, రూఢియైన.

Indubitably, in-dū'bi-tab-ly, *adv.* నిస్సందేహముగా, నిస్సంశయముగా, నిశ్చయముగా, రూఢిగా.

To Induce, in-dūċe', *v. a.* to lead ప్రవర్తింపచేయుట. ప్రేరేపించుట. బోధించుట. this *d me to ask his permission ఇందువల్ల అతణ్ని సెలవు అడగవలసి వచ్చినది. he *d me to pay the money నన్ను ఆ రూకలను చెల్లించేటట్టు చేసినాడు. his example *d me to submit అతడు లోబడినందున నేను లోబడవలసి వచ్చినది. what *d you to write this letter? ఈ జాబును మీరు యెందుమీద వ్రాసినారు, ఈ జాబు వ్రాసినందుకు యేమి కారణము. I could not * him to go వాణ్ని పొయ్యేటట్టు చెయ్యలేను. what could * you to commit this folly? ఇంత పిచ్చిపని చేయడానకు నీ కేమి పట్టినది, నీ కేమి వచ్చినది.

Induced, *adj.* ప్రవర్తింపబడ్డ, ప్రేరేపింపబడ్డ, బోధించ

బద్ధ. I was * to do this దీన్ని చేయడానకు నాకు బుద్ధిపుట్టినది. * by his love to me he did this నాయందలి వాడికి వుండే వాంఛ దీన్ని చేయమన్నది.

Inducement, in-dūce'ment, *n. s.* ప్రేరేపణము, ఔత్సుక్యహేతువు, కారణము, నిమిత్తం, తీపి.

To Induct, in-duct'; *v. a.* ప్రవేశపెట్టుట, ఏర్పరచుట. they *ed the priest పట్టముకట్టినారు.

Induction, in-duc'shon, *n.s.* (in logic) అనుమానము, యిది తర్కమందు వచ్చేమాట.

Inductive, in-duc'tive, *adj.* (logical phrase) అనుమేయమైన.

Inductively, *adv* అనుమేయన్యాయేన.

To Indue, in-dūe', *v. a.* See To Endue.

To Indulge, in-dulge', *v. a.* ఎడమిచ్చుట, చనువుయిచ్చుట, పోయిన దే పోకుగా విడిచిపెట్టుట, మనసు వచ్చినట్టు పోనిచ్చుట, దయచేసుట. he *s his wife in every thing దేనికిన్ని పెండ్లాము పోయినదే పోకుగా విడిచిపెట్టుతాడు. he *d his children బిడ్డలకు అధిక చనువిచ్చినాడు, అనగా వాండ్లు పోయినదే పోకుగా విడిచిపెట్టినాడు. will you * me with an audience? నాకు దర్శనము యిస్తారా. she *d him with a sight of the letter ఆజాబును వాడ్ని చూడనిచ్చినది. I * hopes of his recovery నాకు వాడు బ్రతుకునని ఆశవున్నది. we may now * hopes of success ఇప్పట్లో అనుకూలపడునని మనము అనుకోవచ్చును. he *s himself much వాడు పోయినదే పోకుగా వున్నాడు, వాడు మనసు వచ్చినట్టు నడుస్తాడు. he *s himself with foolish purchases every month నెలనెలకు తనకు తోచినట్టంతా పనికిమాలిన వస్తువులను కొంటాడు. he *s her daughter with two dolls కూతురికి రెండు బొమ్మలను దయచేసినది the sick man ought not to * his appetite రోగి కన్నదీ తిన్నాడు, అనగా నోరు కట్టవలసినది.

To Indulge, in-dulge', *v. n.* ఎడమిచ్చుట, పోయినదే పోకుగా వుండుట యథేచ్ఛగా వుండుట. although he was ill he *d in mangoes ఒక్కు దురుదేప్పటికిన్ని నోరుకట్టక మామిడిపండ్లను పోయి తిన్నాడు. the doctor says to a patient you must not * నీవు యేమిన్ని అమితముగా చేయరాదని వైద్యుడు రోగికి చెప్పుతూ వుంటాడు. he *d in abuse మట్టూమితి లేక పూరికే నోటికివచ్చినట్టు తిట్టినాడు. he *d in drinking మట్టూమితమూలేక పూరికె తాగినాడు. he *d in women ఇది అది అనిలేక ముండలతో పోసాగినాడు. he *s in foolish reading కన్నదీ చదువుతాడు. he *s in idleness శుద్ధ సోమారి అయిపోయినాడు. he *d in malice కార్పణ్యము వహించినాడు. he *s in sleep వేళాపాళాలేక పూరికె నిద్రపోతాడు, నిద్రే గతిగా పడి వున్నాడు.

Indulgence, in-dulg'ence, *n. s.* చనువు, గౌరవ, దయ, పోయినదేపోకు. I will do so but you must consider this as a mere * అట్లా చేస్తాను అయితే యిది పట్టిదయ అనుకోవలసినది. the government extended their * to these failures ఈ కార్యభంగములను గురించి గవర్నమెంటు వారు మన్నించినారు. self * యథేచ్ఛావిహారము, మనసుపోయినదెల్లా పోకుగా వుండడము. a Popish * ఆచార్యులు చేసే క్షమ, గురువుచేసే శాపణ. to sell *s ఆచార్యశాపణలను అమ్ముట, అనగా Catholic పాదుర్లు అమ్మే శ్రీముఖాలు, వాటిలో దీన్ని కొనుక్కొన్న వాండ్లు వుపవాసాలు మొదలైనవి వుండకుండా మాంసాదులను యెప్పటివలె తిన్నప్పటికిన్ని పాపము లేదని వ్రాసివుంటున్నది.

Indulgent, in-dulg'ent, *adj.* అనుగ్రహముగల, దయాళువైన, శాంతముగల, సాహసముగల, ఎడమిచ్చే, పోయినదేపోకుగా విడిచిపెట్టే.

Indulgently, *adj.* అనుగ్రహముగా, దయగా శాంతముగా

To Indurate, in'dū-rāte, *v. n.* ఘనీభవించుట, రాయి అయిపోవుట, కరడుకట్టుకొనుట.

To Indurate, in'dū-rāte, *v a.* ఘనీభవింపచేసుట గట్టిపరచుట రాయిగాచేసుట.

Indurated, *adj.* ఘనీభవించిన, రాయిగా కట్టుకొన్న. * soil రాయివలె వుండే భూమి.

Induration, in-dū-rā'shon, *n s.* ఘనీభవించడము, రాయిగా వుండడము, కాఠిన్యము. * of the belly కడుపులో కట్టుకొన్న బల్ల.

Industrious, in-dus'tri-us, *adj.* అక్కరగా పాటుపడే, పాటుపడే, శ్రద్ధగల, జాగ్రతగల ants are very * చీమలు శ్రద్ధగా పాటుపడేటివి. he is * in writing వ్రాతలో పాటుపడుతాడు నిండా శ్రమపడి వ్రాస్తాడు. the * classes దేహకష్టపడి జీవించే వాండ్లు, పనిపాట్లుచేసి బ్రతికేవాండ్లు.

Industriously, in-dus'tri-us-ly, *adv.* కష్టపడి, పాటుపడి, శ్రద్ధగా. they * circulated this scandal

ఈ దూషణను అదేపనిగా ప్రచురణము చేస్తారు. he * concealed the truth from me వాడు కావలెనని నాకు నిజమును దాచినాడు.

Industry, in'dus-try, *n. s.* ప్రయాస, పాటు, వ్యవసాయము, శ్రద్ధ.

Indweller, *n. s.* అంతర్యామి, అంతర్వాసి, లోగావుండేవాడు, క్షేత్రజ్ఞుడు.

Indwelling, *adj.* అంతర్వర్తియైన, అంతర్యామియైన, లోగావుండే. an * witness అంతర్యామిగావుండే సాక్షి. * sin దేహముతోకూడా పుట్టిన పాపము.

To Inebriate, in-ē'bri-āte, *v. a.* మత్తును కలగ చేసుట, మదమును కలగచేసుట, మయకమును కలగచేసుట.

Inebriated, *adj.* మత్తుగావుండే, మదించిన, మయకముగా వుండే.

Inebriation, in-ē-bri-ā'shon, *n. s.* మత్తు, మదము, మయకము.

Inebriety, *n. s.* మత్తు, మదము, మయకము. he was in a state of * మత్తుగా వుండినాడు, మయకముగా వుండినాడు, బోధగా వుండినాడు.

Ineffable, in-ef'fa-ble, *adj.* నిర్వచనీయమైన, వాచామగోచరమైన. the power of God is * దేవుని యొక్క శక్తి నిర్వచనీయము. దేవుని యొక్క శక్తి యింతంత కాదు.

Ineffably, in-ef'fa-bly, *adv.* నిర్వచనీయముగా వాచామగోచరముగా.

Ineffective, in-ef-fec'tive, *adj.* ఉత్త, జబ్బైన, నిష్ప్రయోజకమైన, నిష్ఫలమైన, వ్యర్థమైన. the medicine was * ఆ మందు పట్టలేదు.

Ineffective, *n. s.* Invalids (in the army) పనికి వుపయోగించనివాండ్లు, యుద్ధానికి వుపయోగము కాని వాండ్లు.

Ineffectual, in-ef-fec'tú-al, *adj.* దుర్బలమైన, నిష్ప్రయోజకమైన, నిష్ఫలమైన, పనికిరాని, వ్యర్థమైన.

Ineffectually, in-ef-fec'tú-al-ly, *adv.* నిష్ప్రయోజకముగా, నిష్ఫలముగా, పనికిరాకుండా, వ్యర్థముగా.

Inefficacious, *adj.* దుర్బలమైన, నిస్సత్తువైన, నిస్సారమైన, నిష్ప్రయోజకమైన, నిష్ఫలమైన, వట్టి, వ్యర్థమైన.

Inefficaciousness, *n. s.* దౌర్బల్యము, నిస్సత్తువ, నిష్ప్రయోజకత్వము. from the * of the medicine ఆ మందుపట్టనందున.

Inefficacy, in-ef'fi-cac-y, *n. s.* నిష్ప్రయోజకత్వము, నిష్ఫలము, వ్యర్థము, సత్తలేమి.

Inefficiency, *n. s.* నిష్ప్రయోజకత్వము, నిష్ఫలత్వము, పనికిరానితనము, వ్యర్థత. this shews the * of the doctor ఇందువల్ల ఆ వైద్యుని పనికిరానితనము తెలుస్తున్నది.

Inefficient, *adj.* సత్తలేని, జబ్బైన, పనికిరాని, నిష్ప్రయోజకమైన, నిష్ఫలమైన, వ్యర్థమైన.

Inefficiently, *adv.* జబ్బుగా, కీడుగా. this was * done అది బాగాకాలేదు.

Inelegance, in-el'é-ganće, **Inelegancy**, *n. s.* అవలక్షణము, వికారము, విరసము, మడ్డితనము; మోటతనము.

Inelegant, in-el'é-gant, *adj.* అవలక్షణమైన, వికారమైన, విరసమైన, మడ్డి, మోటు.

Inelegantly, *adv.* అవలక్షణముగా, వికారముగా, విరసముగా.

Ineligibility, *n. s.* అనర్హత, అయోగ్యత, తగమి. from the * of the situation అదివుపయుక్తమైన స్థలము కాదు గనుక.

Ineligible, *adj.* అనర్హమైన, అయోగ్యమైన, తగని పనికిరాని.

Inept, in-ept', *adj.* అయుక్తమైన, తగని, అప్రయోజకమైన, పనికిమాలిన, పిచ్చి.

Ineptitude, in-ept'i-túde, *adj.* అప్రయోజకత్వము, తగని తనము.

Inequality, in-é-quăl'i-ty, *n. s.* అసమత్వము, నిమ్నోన్నతత్వము, భేదము, హెచ్చుతగ్గు. they levelled the inequalities of the ground మెరకా పల్లము సమము చేసినారు.

Inert, in-ert', *adj.* ఊరికెవుండే, జడమైన, నిశ్చేష్టగా వుండే, మందమైన, స్తబ్ధమైన. the medicine remained * ఆ యౌషధము వ్యాపించలేదు. పెట్టినది పెట్టినట్టే వుండినది. he remained * మొద్దువలె వూరికె వుండినాడు.

Inertia, *n. s.* నిశ్చేష్టత, జడత్వము, మాంద్యము. vis * స్తబ్ధత.

Inertion, in-er'shon, *n. s.* ఊరికె వుండడము, జడత్వము, నిశ్చేష్ట, మాంద్యము. he remained in a state of * ఊరికె వుండినాడు, నిర్వ్యాపారముగా వుండినాడు, నిశ్చేష్టితుడుగా వుండినాడు.

Inertly, in-ert'ly, *adv.* ఊరికె, నిశ్చేష్టగా, జడముగా, మందముగా, స్తబ్ధముగా.

Inertness, *n. s.* నిశ్చేష్టత, స్తబ్ధత, జడము, మాంద్యము.

Inestimable, in-es'ti-mable. *adj.* అత్యుత్కృష్టమైన, అమూల్యమైన, ఘనమైన, దివ్యమైన, మంచి, వెల లేని, శ్రేష్ఠమైన.

Inestimably, *adv.* అమూల్యముగా, వెలలేక. this is * precious దీని ఘనతకు వెలలేదు.

Inevitable, in-ev'i-table, *adj.* అనివార్యమైన, తప్పని, తప్పించగూడని, దుర్వారమైన. death is * చావు తప్పేదికాదు, చావుసిద్ధము. the * conclusion is that he is the thief వాడే ఆ దొంగ అనేది సిద్ధము, రూఢి, సిద్ధాంతము. we now saw that a battle was * ఇంతలో యుద్ధము సిద్ధముగా అవునని మాకు తెలిసినది.

Inevitably, *adv.* అనివార్యముగా, తప్పక, రూఢిగా, సిద్ధముగా.

Inexact, *adj.* అపరిష్కారమైన, సరిలేని.

Inexactness, *n. s.* carelessness అజాగ్రత, from your * నీ అజాగ్రతవల్ల.

Inexcusable, in-ex-cūs'a-ble, *adj.* మన్నించ గూడని, క్షమించగూడని. his taking that money was quite * వాడు ఆ రూకలు యెత్తుకొన్నందుకు యెన్ని సాకులు చెప్పినా పనికిరాదు.

Inexcusably, in-ex-cūs'a-bly, *adv.* మన్నించ గూడక, క్షమించగూడక, సాకు చెప్పి తప్పించుకో కూడక.

Inexhausted, *adj.* అక్షయమైన, ఉడగని, తరగని, అపరిమితమైన, his strength is yet * వాడిబలము యింకా వుడగలేదు.

Inexhaustible, in-ex-hâst'-ible, *adj.* అక్షయమైన, ఉడగని, తరగని, అపరిమితమైన. your patience is * మీరు క్షమానిధి.

Inexistence, *n. s.* అభావము, లేమి, శూన్యము. the garden was then in a state of * అప్పుడు ఆ తోట కలిగి వుండలేదు.

Inexistent, in-egz-ist'ent, *adj.* అభావమైన, లేని, శూన్యమైన.

Inexorable, in-ex'ō-rable, *adj.* కఠినమైన, క్రూర మైన, దయాదాక్షిణ్యములేని, నిర్దయాత్మకమైన, మనవి ఆలకించని. he is * ఎంత చెప్పినా వాడి మనసు కరగదు, వాడికి కనికరము పుట్టదు.

Inexorably, *adv.* కఠినముగా, కనికరములేక, క్రూర ముగా, దయాదాక్షిణ్యములేక.

Inexpedience, in-ex-pē'dyence, **Inexpediency,** *n.s.* అయుక్తత, తగమి, ఇమడమి, పొసగమి.

Inexpedient, in-ex-pēd'yent, *adj.* అయుక్తమైన, ఇమడని, కూడని, తగని. I thought this * ఇది యుక్తముకాదని నాకు తోచినది.

Inexperience, in-ex-pē'ri-ence, *n. s.* అనభ్యాసము, అనుభవములేమి. through * అనుభవము లేనందున.

Inexperienced, *adj.* అనభ్యాసమైన, అనుభవములేని. he is * in business వాడు పనిలో అనుభవశాలి కాడు, వాడిక లేనివాడు, వాడు కొత్తచెయ్యి.

Inexpert, in-ex-pert', *adj.* తెలియతరగని, చేతకాని. కొత్తచెయ్యైన.

Inexpertness, *n. s.* అలవాటులేమి, చేతకానితనము. through * చేతకానందున. from his * in English వాడికి యింగ్లీషు బాగా రానందున.

Inexpiable, in-ex'pi-able, *adj.* అపరిహార్యమైన, తీరని, నివర్తికాని. ప్రాయశ్చిత్తములేని, పోని.

Inexplicability, *n. s.* క్లిష్టము, చిక్కు. on account of the * of this law ఈ సూత్రము దురవగాహము గనుక.

Inexplicable, in-ex'pli-cable, *adj.* ఊహించగూడని, క్లిష్టమైన, చిక్కైన, దురవగాహమైన, విడ్వగూడని. the cause of the cholera is * వాంతి భ్రాంతి కారణము యెట్టిదో తెలుసుకో గూడనిదిగా వున్నది.

Inexpressible, in-ex-press'i-ble, *adj.* చెప్పనలవి గాని, నిర్వచనీయమై..., వాచామగోచరమైన. a pair of *s [అనగా breeches] చల్లడము. this word is in Gibbon's Miscellaneous Works; Letter of 11th November 1793.

Inexpressibly, *adv.* చెప్పనలవిగాక, వాచామగోచ రముగా.

Inextinguishable, in-ex-ting'güish-able, *adj.* అణచ గూడని, ఆర్పగూడని, అనివార్యమైన. * desire ఆశాగ్ని. * fury అత్యాగ్రహము.

Inextricable, in-ex'tri-cable, *adj.* అనివార్యమైన, అభేద్యమైన, అసాధ్యమైన, తీరని, నిండాచిక్కైన, విడ్వగూడని. he plunged into * difficulties తీరని సంకటములలో తగులుకొని వున్నాడు, మునిగి వున్నాడు.

Inextricably, *adv.* చిక్కుగా, వీడక, విడ్వగూడక. this is * difficult ఇది వీడే సంకటముకాదు. these accounts are * confused ఆ లెక్కలు మహాచిక్కుగా కలిసిపోయి వున్నవి. his leg was * entangled in the rope వాడికాలు ఆ తాటిలో వదిలించుకోకూడ కుండా తగులుకొన్నది. he is * involved in debt

తీరని అప్పులో ముణిగి వున్నాడు.

Infallibility, in-fal-li-bil'i-ty, *n. s.* Inerrability పొరపాటులేమి, బుద్ధిప్రమాదరాహిత్యము, భ్రమప్రమాదరాహిత్యము. the papists attribute * to the Pope గురువుకు భ్రమప్రమాదములు లేకుండా వుండేటట్టు వరము కద్దని అంటారు. they talk of his * in Sanscrit వాడికి సంస్కృతమందు పూర్ణపాండిత్యము కద్దంటారు.

Infallible, in-fal'li-ble, *adj.* తప్పని, బుద్ధిప్రమాదము లేని, భ్రమలేని, మోసపోని, అమోఘమైన, సర్వజ్ఞుడైన. this is an * proof ఇది శంకాటంకములేని వుదాహరణ.

Infallibly, in-fal'li-bly, *adv.* తప్పక, నిశ్చయముగా, భ్రమలేక, సిద్ధముగా. you will * ruin yourself if you do this ఈ పని నీవు చేస్తే నీవు తప్పక చెడిపోతావు.

Infamous, in'fa-mus, *adj.* అతిదుష్టమైన, అతిహేయమైన, అపకీర్తియైన, అపఖ్యాతియైన, అపవాదమైన, దూష్యమైన. they look upon this sort of marriage as * ఈ విధమైన పెండ్లివాండ్లకు మహానింద్యము, సిగ్గుచేటు. an * act అతిహేయమైన పని. he came to an *end ఉరి దీయబడ్డాడు.

Infamously, in'fa-mus-ly, *adv.* అపకీర్తిగా, అపఖ్యాతిగా, అపవాదముగా, నిందగా, సిగ్గుచేటుగా, హేయముగా.

Infamy, in'fa-my, *n. s.* అపకీర్తి, అపఖ్యాతి, అపదూరు, అపవాదము.

Infancy, in'fan-cy, *n. s.* పసితనము, బాల్యము, శిశుత్వము, శైశవము. in his * చిన్నప్పుడు, పసితనములో, బాల్యమందు. ever since my * చిన్నప్పటినుంచి, బాల్యప్రారంభ్య. * in law వ్యవహారయోగ్యతలేని దశ.

Infant, in'fant, *n. s.* శిశువు, బిడ్డ. An * (in law) వయసురానివాడు, యిరువైయేండ్ల వయసు లేనివాడు, వ్యవహారయోగ్యత లేనివాడు. or Prince of Spain స్పేను దేశపు యువరాజు.

Infant, in'fant, *adj.* శిశువైన, బాల్యమైన, బాలికమైన. * expressions బిడ్డ మాటలు

Infanta, in-fan'ta, *n. s.* (a Princess, in Spain) స్పేను దేశపు రాజు కూతురు.

Infanticide, in-fan'ti-cide, *n. s.* శిశుహత్య.

Infantile, in'fan-tile, **Infantine**, *adj.* పసి, బాల్యమైన. * conduct పసినడక, పిచ్చితనము, బాల్యచేష్ట.

Infantry, in'fan-try, *n. s.* కాలుబలము, పదాతులు.

To Infatuate, in-fat'ū-āte, *v. a.* పిచ్చిపట్టేటట్టు చేసుట, మెయిమరచేటట్టు చేసుట, స్మారకముతప్పేటట్టుచేసుట. pride *d him వాడికి గర్వము వొళ్లు తెలియలేదు.

Infatuated, *adj.* పిచ్చిబట్టిన, మెయిమరచిన, వొళ్లు తెలియని, స్మారకము తప్పిన. he was * by fury కోపముచేత వాడికి వొళ్లు తెలియలేదు.

Infatuation, in-fat-ū-ā'shon, *n. s.* పిచ్చితనము, మెయిమరపు, స్మారకము తప్పడము. * of love కామాంధకారము, మోహము. he had the * to do this పిచ్చిపట్టి యీపని చేసినాడు.

To Infect, in-fect', *v. a.* (this governs an accusative in English but a dative in Telugu) అంటించుట, తగిలించుట, సోకించుట. he *ed them with the disease వాడువాండ్లకు తనరోగమును తగిలించినాడు. this book has *ed him with strange opinions ఈ గ్రంథముచేత వాడికి కొన్ని వింత గుణాలు పుట్టినవి. they *ed his mind with their follies వాండ్ల వెర్రితనము వాడికి పట్టుబడ్డది. he *ed her with his malice వాడి క్రౌర్యము దానికిన్ని పట్టుబడ్డది, వాడిక్రౌర్యము దానికిన్ని వచ్చినది. his laughing *ed us all వాడు నవ్వగానే మా కంతా నవ్వువచ్చినది.

Infected, *adj.* అంటిన, తగిలిన, ప్రసరించిన, వ్యాపించిన. these clothes are * with the plague ఆ గుడ్డెకు అంటురోగము తగిలివున్నది, అనగా ఆగుడ్డలను కట్టుకొన్నవాండ్లకు ఆ రోగము తగులుతున్నదని భావము. they were * with his folly వాడి పిచ్చితనము వాండ్లకున్ను ప్రసరించినది. the sheep were * with the rot ఆ గొర్రెలకు తెవులు తగిలినది. an * house రోగము అంటుకొనేయిల్లు, అనగా అంటురోగము గలవాండ్లు వుండిన యిల్లుగనుక ఆ యింటికి యెవరుపోతే ఆ రోగము వారికి తగులుతున్నది.

Infection, in-fec'shon, *n. s.* అంటురోగము, తెవులు, మశూచకము మొదలైనవి. to stop the * they built a wall అంటురోగము యీతట్టు రాకుండా అడ్డముగా గోడపెట్టినారు.

Infectious, in-fec'shus, *adj.* అంటే, తగిలే, సోకే. small pox is * మశూచకము తాకడముచేత వచ్చేటిది. this disease is not * ఈ రోగము స్పర్శచేత

వచ్చేదికాదు.

Infectiously, *adv.* అంటురోగము రీతిగా.

Infectiousness, *n. s.* అంటు, అంటితే రావడము, యిది రోగమును గురించినమాట.

Infelicity, in-fė-lić'i-ty, *n. s.* దురదృష్టము, దౌర్భాగ్యము.

Infeoffment, *n. s.* అధీనములో వుంచడము. Deed of * జారీసన్నదు.

To Infer, in-fer', *v. a.* ఊహించుట, భావించుట. we must * his approval అతని అంగీకారమును మనము వూహించుకోవలసినది. from this heat we may * that it will rain ఈ యెండచేత మనము వానవచ్చునని వూహించవలసి వున్నది, what do you * from this? దీనిమీద నీవు వూహించినది యేమి.

Inference, in'fer-enće, *n. s.* అనుమానము, ఊహ. we know that he has taken poison, and the * is that he will die వాడు విషము తీసుకొన్నది మాకుతెలుసును. వాడు చస్తాడనిన్ని వూహించుకొని వున్నాము. that is not a correct * అట్లా అనుమేయించరాదు, అట్లా భావించరాదు. this is a necessary * from what you said నీవు చెప్పిన మాటవల్ల యిది సిద్ధము. the * which we drew proved false మనము వూహించినది తప్పిపోయినది. we may believe this as an * ఇది అనుమేయముగా వుండును, ఇదివూహాగా వుండును. this is no * or that is a foolish * అదిసిద్ధము కాదు. they reviled him by * or by indirect phrases వాణ్ని అన్యాపదేశముగా తిట్టినారు.

Inferential, *adj.* అనుమేయమైన, ఊహించతగిన, భావించతగిన, తదనుగుణ్యమైన.

Inferentially, *adv.* అనుమేయించి, ఊహించి, భావించి, తదనుగుణ్యముగా, తద్వృత్తుగా, తద్భావముగా.

Inferior, in-fē'ri-or. *adj.* తక్కువైన, నీచమైన, సామాన్యమైన, క్షుద్రమైన. this cloth is very * ఈ సగలాతు మహాజబ్బైనది. he looked upon them as his *s వాండ్లను తనకంటే తక్కువైన వాండ్లనుగా యెంచుకొన్నాడు. all the power was in the hands of *s అధికారమంతా నీచుల వరమై పోయినది.

Inferiority, in-fė-ri-or'i-ty, *n. s.* తక్కువ, నీచత, సామాన్యత, హీనత. this proves their * to him ఇందుచేత వీడికి, వాండ్లు తక్కువైనట్టు తోస్తున్నది.

Infernal, in-fer'nal, *adj.* నరక సంబంధమైన. the * regions నరకము. an * act పాపిష్ఠిపని. an * machine (See Ann. Reg. 1880. Chron p. 88) నమ్మించి గొంతుకోసేయుక్తి. నట్టేటిలో వుట్టి ముంచే యుక్తి, లటక్కున ముంచేయుక్తి.

Inferrible, in-fer'ri-ble, *adj.* అనుమేయించదగిన, ఊహించదగిన, తోచగల.

Infertile, in-fer'tile, *adj.* unfruitful నిస్సత్తువైన, నిస్సారమైన, పండని.

Infertility, *n. s.* నిస్సత్తువ, నిస్సారత, పండమి. on account of the * of the soil ఈ భూమి నిస్సారమైనది గనుక, ఈ భూమి పండనిది గనుక.

To Infest, in-fest, *v. a.* ఉపద్రవపెట్టుట, పీడించుట, వేదించుట. thieves * the road ఆ దోవలో దొంగల వుపద్రవముగా వున్నది. snakes * these gardens ఈ తోటలలో పాముల వుపద్రవమునిండా. flies * the market అంగడిలో యీగల వుపద్రవము. fevers * these villages ఈ వూళ్ళలో జ్వరోపద్రవముగా వున్నది. this road is *ed with beggars ఆ దోవలో బిచ్చగాండ్లు ముసురుకొని వున్నారు.

Infidel, in'fi-del, *n. s.* ద్రోహి. మతద్రోహి. వేదబాహ్యుడు, స్వమతదూషకుడు. he was an * స్వమతదూషకుడు. Bramins consider Baudhas as *s బ్రాహ్మణులు బౌద్ధులను పాషండులంటారు, అనగా వేదబాహ్యులని యంటారు. Christians look upon Unitarians as *s క్రైస్తువులు క్రీస్తు, దేవుడు కాడనే యూనిటేరియను వాండ్లను వేదబాహ్యులని యంటారు. the Hindus call native Christians *s హిందువులు క్రీస్తువశైపోయిన యీ దేశస్థులను మతభ్రష్టులని యంటారు. Christians and *s మతస్థులున్ను విమతస్థులున్ను.

Infidelity, in-fi-del'i-ty, *n. s.* అవిశ్వాసము, ద్రోహము. on account of the * of the translation, it was of no use ఆ భాషాంతరము సరియైనది కానందున అది పనికిరాదు. conjugal * వ్యభిచారము.

Infinite, in'fi-nite, *adj.* అనంతమైన, అపరిమితమైన, అపారమైన.

Infinitely, in'fin-ite-ly, *adv.* అనంతముగా, అపరిమితముగా, అపారముగా.

Infiniteness, in'fin-ite-ness, *n. s.* అపరిమితత్వము, అపారత.

Infinitesimal, *adj.* అతిసూక్ష్మమైన, యిదిగణితశాస్త్రు

వదము. * by small అణుప్రాయమైన, అతిసూక్ష్మమైన, తృణప్రాయమైన, స్వల్పమైన.

Infinitive, in-fin'i-tive, *n. s.* వ్యాకరణశాస్త్రమందు ధాత్వర్థపదము. అనగా to do, to see, to go, to make, ఇత్యాదులు. The * mood యిందుకు ఉదాహరణ, "*To err* is human, *to forgive* divine" తప్పడము మానుషకృత్యము, క్షమించడము అమానుషకృత్యము.

Infinitude, in-fin'i-túde, *n. s.* అపరిమితత్వము, అపారత, బాహుళ్యము.

Infinity, in-fin'i-ty, *n. s.* అపరిమితత్వము, అపారత. in an * of places అనేకచోట్ల.

Infirm, in-ferm', *adj.* అశక్తమైన, దుర్బలమైన. నిస్త్రాణగావుండే, బలహీనమైన. his father has been * these ten years పదేండ్లుగా వాడి తండ్రికి వొళ్లు నలుకువగా వున్నది. the * రోగులు, అస్వస్థముగా వుండే వాండ్లు.

Infirmary, in-ferm'a-ry, *n. s.* ఆసుపత్రి, రోగులు వుండే యిల్లు.

Infirmity, in-ferm'i-ty, *n. s.* అశక్తి, దౌర్బల్యము, నిస్త్రాణ, రోగము. చెడు or bad habit దుర్గుణము. his passionate temper is a great * వాడియందు ముంగోపితనము వొక చెడ్డ దుర్గుణము, వాడికి ముంగోపితనము వొక అవలక్షణము.

To Infix, in-fix', *v. a.* నాటుట, నిలుపుట, పొదుట.

To Inflame, in-fläme', *v. a.* మంటచేసుట. Love *d his heart వాడికి మన్మథోద్రేకము కలిగినది. These words inflamed his rage యీ మాటలకు రేగినాడు. this *d me with eagerness ఇందుచేత నాకు ఆశ పుట్టినది. drinking *s the blood తాగడము చేత వొళ్లు నిప్పుగా వుంటున్నది.

Inflamed, *adj.* ఎర్రబారిన, కందిన. his skin was * వాడి వొళ్లు కందినది. the eyes are * కండ్లు పొంగినవి. this was a very * statement ఇది చాలా పెంచి వ్రాయబడ్డది. గోరంతను కొండంతగా చెప్పి వున్నది.

Inflammability, *n. s.* కాలేస్వభావము, రగిలేగుణము. from the * of cotton దూది మండగలదు గనుక, నిమిషములో అంటుకొనేటిది గనుక.

Inflammable, in-flam'ma-ble, *adj.* కాలే స్వభావముగల, మండే, రగిలే. Paper is easily * నిప్పుతో కాకితము నిమిషములో అంటుకొనేటిది.

Inflammation, in-flam-mä'tion, *n. s.* మంట, వాపము. the * caused by the blow దెబ్బచేత కలిగిన కందు, యెరుపు. the * of the eyes called country sore eyes కంటికలక, కంటినొప్పి. the purging terminated in * of the bowels భేదుల చేత పేగులు అవిసిపోయినవి. the * of the glands of the neck కంఠమాల, గండమాల.

Inflammatory, in-flam'ma-tor-y, *adj.* తాపజనకమైన. * symptoms జ్వరచిహ్నాలు. an * attack విషమజ్వరము. * language ఆగ్రహమును కలగచేసే మాటలు.

To Inflate, in-fläte', *v. a.* గాలితో నించుట, ఉబ్బించుట. he inflated the balloon గుమ్మటమును గాలితో నించినాడు. these words *d him with pride ఈ మాటలచేత గర్వించినాడు.

Inflated, *adj.* ఉబ్బిన, గాలితో నిండిన. * with pride గర్వించిన. an * poet తల కొవ్విన కవి.

Inflation, in-flä'tion, *n. s.* గాలితో నించడము, ఉబ్బడము. after the * of the balloon గుమ్మటము గాలితో నిండిన తరువాత.

To Inflect, in-flect, *v. a.* శబ్దమునకు గాని క్రియకు గాని రూపభేదములను యేర్పరచుట.

Inflection, in-flec'tion, *n. s.* రూపభేదము, అనగా He అతడు, His అతని, thou నీవు, thine నీ, యివి మొదలైనవి యింటి is the * of యిల్లు.

Inflexibility, in-flex-i-bil'itty, **Inflexibleness,** *n. s.* కాఠిన్యము, గడుసుతనము. on account of the * of his temper అతడు కఠినుడు గనుక.

Inflexible, in-flex'i-ble, *adj.* కఠినమైన, గడుసైన, పిడివాదమైన.

Inflexibly, in-flex'i-bly, *adv.* కఠినముగా, మూర్ఖముగా, పిడివాదముగా.

Inflexion, *n. s.* See Inflection.

To Inflict, in-flict', *v. a.* చేసుట తగిలించుట. they *ed upon him this punishment వాడికి యీ శిక్ష చేసినారు. the stone as it fell *ed a wound on his head ఆ రాయిపడడములో వాడితలమీద గాయము తగిలినది. this *ed a wound on her heart ఇందుచేత దాని మనసుకు మహావ్యాకులము వచ్చినది.

Inflicted, *adj.* తగిలిన, చేసిన. the punishment * చేసినశిక్ష.

Infliction, in-flic'tion, *n. s.* చేయడము, తగిలించడము. Before the * of the punishment ఆ శిక్ష

చేయడానకు మునుపు.

Influence, in'flû-ence, (power of stars) దశ. this was the * of his evil stars యిది వాడియొక్క గ్రహచారఫలము, బలము. all this I could say had no * with him వాడితో నేను చెప్పినదంతా నిష్ఫలమైపోయినది, వాడికి నేనెంతచెప్పినా గుణము లేదు. Reading this book produced a beneficial * upon him ఈపుస్తకము చదివినందున వాడికి గుణము వచ్చినది, యీపుస్తకము చదవడము వాడికి నిండా ఫలకరమైనది. the * of wine is to intoxicate మయకమును కలగచేయడము సారాయి యొక్క శక్తి. I saw that he was under the * of wine వాడు సారాయి బలముమీద వుండినాడు, తాగి వొళ్లు తెలియక వుండినాడు. the * of this was very hurtful దీనికి ఫలము చాలా హింసకరమైనది. all this is the * of education ఇదంతా శిక్షయొక్క బలము. ascendant power; ఔన్నత్యదశ. power of directing or modifying శక్తి, బలము, ప్రభావము, ప్రవేశము, చొరవ, ప్రాజాపత్యము, ప్రేరేపకత్వము, ప్రోద్బలము, వ్యాపకత్వము, ప్రసరణము, వశ్యత, స్వాధీనము. the Queen's * gained the cause for them రాణియొక్క బలముచేత వాండ్ల పక్షము తీర్పుఅయినది. the medicine had no * on the disease ఈ మందు ఆ రోగముమీద పారలేదు. అనగా ఆ రోగము పట్టలేదు. Religion has a great * on the felicity of men మనుష్యుల యొక్క సుఖదుఃఖములకు భక్తి ముఖ్యమైన కారణము. this grief had a great * on her health ఈ దుఃఖము దానిశరీర సుఖము మీద అధిక వ్యాపకత్వమును కలిగి వుండెను. అనగా ఈ దుఃఖముచేత దాని వొంటికి వచ్చినది. But the good news she now heard had also its * on her health అయితే అది యిప్పుడు విన్న మంచిసమాచారమున్ను దాని శరీర సుఖముమీద వ్యాపకత్వమును కలిగి వుండినది. అనగా అది విన్న మంచి సమాచారముచేత దాని వొళ్ళు కుదిరినది. I have no * with him వాడు నాకు వశ్యుడుకాడు, వాడిదగ్గిర నామాటయెక్కదు, వాడిదగ్గిర నాకు ప్రవేశములేదు, చొరవలేదు. at present he has much * in the Court ఇప్పట్లో ఆ సంస్థానములో వాడి ఘనము జాగాజరుగుతున్నది.

To Influence, in'flû-ence, *v. a.* పేలుట, ప్రేరేపించుట. this *d me to consent యిది నన్ను సమ్మతించేటట్టు చేసినది. the changes of the moon * the season చంద్రవృద్ధిక్షయములు కాలవృద్ధిక్షయములను చేస్తున్నవి. his will *s them in all things అన్నిట్లోనున్ను వాండ్లను ఆయన మనసు యేలుతున్నది, అనగా అన్నిటికిన్ని వాండ్లు వాడిమనసు ప్రకారము నడుచుకొంటారు. the spur and bridle * the horse ముల్లును కళ్లెమున్ను గుర్రమును యేలుతవి, అనగా స్వాధీనపరుస్తున్నవి.

Influenced, *adj.* పేలబడ్డ, ప్రేరేపించబడ్డ. లోబడ్డ, లోకువైన. he was not * by all they could say వాండ్లెంత చెప్పినా వీడు లోబడలేదు. I perceived that he was * by my enemies వాడు నా పగవాండ్లకు లోబడి వుండినట్టు కనుక్కున్నాను. he was * by the bribe they gave him వాండ్లిచ్చిన లంచానికి లోబడ్డాడు.

Influent, in'flû-ent, *adj.* flowing in ప్రవేశించే.

Influential, in-flû-en'shal, *adj.* శక్తిగల, చొరవగల. ప్రాజాపత్యముగల, వ్యాపకత్వముగల, ప్రబలమైన. * people ఘనులు, మాటసాగేవాండ్లు. * persons వ్యాపకులుగా వుండేవాండ్లు. he was an * person in the Court వాడికి ఆ సభలో బలము వుండినది, ఆయన అతిప్రసిద్ధుడుగా వుండెను, అతిముఖ్యుడుగా వుండెను.

Influentially, *adv.* చొరవగా, వ్యాపకత్వముగా, ప్రబలముగా.

Influenza, in-flû-en'za, *n. s.* విషపడిశము, యీరోగము అప్పుడప్పుడు ప్రజలకు తగిలి ప్రజాక్షయమౌతున్నది, యిది అంటురోగము.

Influx, in'flux, *n. s.* ప్రవేశము, అధిగమనము, సమాగమము, ప్రసరణము. there was a great * of people కానామంది కూడినారు, బహుప్రజవచ్చినది. there was a great * of Cotton into the town పట్నానికి దూది విస్తారము వచ్చినది.

To Infold, in-fōld, *v. a.* చుట్టుట. they *ed his legs in bands వాడికాళ్ళకు గుడ్డపేలికలు చుట్టినారు. he *ed her in his arms దాన్ని కౌగలించుకొన్నాడు.

To Inform, in-fôrm', *v. a.* ఎరుకచేసుట, తెలియచేసుట. they *ed me that he was come వచ్చినాడని తెలియచేసినారు. he *ed me of it దాన్ని నాకు తెలియచేసినాడు. he *ed himself of the law regarding this ఇందున గురించి చట్టమును తెలుసుకొన్నాడు. you must go and * yourself of the price పోయి వెల తెలుసుకో.

To Inform, in-fôrm', *v. n.* ఒకరిమీద చెప్పుట, చాడి చెప్పుట. he *ed against them వాండ్లమీద పోయి చెప్పినాడు. they went to * about him వాడిమీద చెప్పడానికి పోయినారు.

Informal, *adj.* అక్రమమైన, అమర్యాదైన.

Informality, *n. s.* అక్రమము, అమర్యాద.

Informally, *adv.* అక్రమముగా.

Informant, in-fôrm'ant, *n. s.* ఎరుకచేసేవాడు, తెలియచేసేవాడు. my * నాతో చెప్పినవాడు.

Information, in-for-mā'shon, *n. s.* ఎరుక, తెలివి, వర్తమానము, సమాచారము, ఫిర్యాదు. he sent them * about this ఇందును గురించి వాడికి సమాచారము పంపినాడు. this is written for your * and guidance నీవు తెలిసినడుచుకో గలందులకు యిది వ్రాయడమైనది. I received * నాకువర్తమానము వచ్చినది. he is a man of great * వాడు మహాతెలిసినవాడు, వాడు జ్ఞాని, విద్వాంసుడు. he is a man of no * మూఢుడు. I received an * against him నావద్ద వాడిమీద ఫిర్యాదు వచ్చివున్నది. they lodged an * or *s before the Police (in this one sense alone the plural is used) పోలీసు వారికి తెలియ చేసినారు.

Informed, *adj.* ఎరుకచేయబడ్డ, తెలియ చేయబడ్డ. I am * that they went పోయినారని విన్నాను, were you * of this? ఇది నీవు విన్నావా. you are hereby * that ఇందువల్ల నీకు తెలియచేసేదేమంటే. a well * man తెలిసినవాడు, వ్యక్తుడు, వేత్త.

Informer, in-fôrm'ĕr, *n. s.* చెప్పేవాడు, తెలియచేసేవాడు, కొండెములు చెప్పేవాడు. who was you *? నీతో చెప్పినవాడెవడు, నీకు తెలియచేసినవాడెవడు. one who betrays a secret మర్మమును బయటవేసే ద్రోహి, వేగుచూచి జాడ చెప్పేవాడు.

Infraction, in-frac'shon, *n. s.* తప్పడము, భంగము. this was an * of the agreement ఇది ఒడంబడిక తప్పడము.

Infrangible, in-fran'ǵi-ble, *adj.* తప్పగూడని, భంగము చేయగూడని.

Infrequency, in-frē'quĕn-ćy, *n. s.* అపరూపము, అరుదు. from the * of such transactions ఇటువంటి పనులు అరుదు గనుక.

Infrequent, in-frē'quĕnt, *adj.* అపరూపమైన, అరుదైన, కాదాచిత్కమైన.

To Infringe, in-frinǵe', *v. a.* అతిక్రమించుట, ఉల్లంఘనము చేసుట, తప్పుట, మీరుట.

Infringed, *adj.* అతిక్రమించిన, తప్పిన, మీరిన.

Infringement, in-frinǵe'ment, *n. s.* అతిక్రమణము, ఉల్లంఘనము, తప్పడము, మీరడము. this was an * of the law ఇది శాస్త్ర భంగము.

Infuriate, in-fū'ri-āte, **Infuriated,** *adj.* మహత్తైన కోపముగల, చిరచిరలాడే, మండిపడే.

To Infuse, in-fūśe', *v. a.* పోయుట, నానవేయుట. to * poison విషము పెట్టుట. they *d suspicion into his mind అతనికి సందేహము కలగ చేసినారు, this *d new life into him వాడికి మహాసంతోషమైనది.

Infused, *adj.* పోసిన, నానవేసిన. this was * in milk ఇది పాలలో నానవేసినారు, నానవేయబడ్డది.

Infusion, in-fū'zhon, *n. s.* కషాయము, కలుపుకోవడము, కలగచేయడము, నానవేయడము, పోయడము, వేయడము.

Ingathering, *n. s.* సస్యసంగ్రహము, ఫలసంగ్రహము.

Ingendered, *adj.* See Engendered.

Ingenerated, in-ǵen'ĕr-āt-ed, *adj.* సహజమైన, స్వాభావికమైన.

Ingenious, in-ǵēn'yus, *adj.* తీక్ష్ణబుద్ధిగల, నేర్పుకలిగిన, చమత్కారమైన. an * contrivance చాతుర్యమైన వుపాయము. an * man చమత్కారి, సూక్ష్మబుద్ధిగలవాడు, యుక్తిమంతుడు.

Ingeniously, in-ǵēn'yus-ly, *adv.* చతురతగా, నేర్పుగా.

Ingenuity, in-ǵe-nū'i-ty, *n. s.* చతురత, చమత్కారము, బుద్ధికుశలత.

Ingenuous, in-ǵen'ū-us, *adj.* నిష్కపటమైన, సాధువైన, సరళమైన.

Ingenuously, in-ǵen'ū-us-ly, *adv.* నిష్కపటముగా, సరళముగా.

Ingenuousness, *n. s.* నిష్కాపట్యము, సాత్వికభావము, సరళత.

Ingesta, *n. s.* (Latin plural) కడుపులోవుండే ఆహారము.

Ingestion, *n. s.* ఆహారము మొదలైనవి కడుపులో పడడము.

Inglorious, in-glō'ri-us, *adj.* అప్రతిష్ఠయైన, అప్రసిద్ధమైన, దిక్కుమాలిన, పేరు ప్రతిష్ఠలేని.

Ingloriously, in-glō'ri-us-ly, *adv.* అప్రతిష్ఠగా, అప్ర

సిద్ధముగా, దిక్కుమాలినరీతిగా, వేరు ప్రతిష్ఠలేక.

Ingot, in'got, *n. s.* బంగారుకడ్డి, వెండికడ్డి.

To Ingraft, in-grăft', *v. a.* అంటించుట, అంటువేసుట. he *ed this tree upon another ఈచెట్టును మరివొక చెట్టుతో అంటువేసినాడు. he *ed his prejudices upon them తనదుర్బుద్ధిని వాండ్లకు ప్రసరించేటట్టు చేసినాడు.

Ingrafted, *adj.* అంటించిన, అంటువేసిన. See To Ingraft.

Ingrained, *adj.* చాయపోని, గట్టిగాపట్టిన, శాశ్వతమైన. * colour పోనిచాయ. * prejudice అస్థిగతమైన అజ్ఞానము. * bad habits బాగాపట్టుబడ్డ దుర్వ్యాదికలు.

To Ingratiate himself, in-grā'shāte, *v. a.* తనమీద దయకలిగేలాగు చేసుటకొనుట. he did this to * with the king రాజుకు తనమీద దయవచ్చేలాగు దీన్ని చేసినాడు.

Ingratitude, in-grat'i-tūde, *n.s.* కృతఘ్నత, పరులు చేసిన మేలును మరవడము. he shewed * ప్రత్యుపకారహీనుడై వుండినాడు.

Ingredient, in-grē'dyent, *n. s.* కలిసిన వొకవస్తువు. కలిపేదినుసు, సంభారము. dry ginger is an * in this medicine శొంఠి యీ మందులో కలిసిన వొక దినుసు. what are the *s in this medicine? ఈ మందులో కలిసివుండే దినుసులేమి the intent is a necessary * in guilt పాపానికి బుద్ధి పూర్వకముగా చేయడమే ముఖ్యమైన సాధనము. Logic is an * in braminical education బ్రాహ్మణ చదువులో తర్కము వొక విషయము.

Ingress, in'gress, *n. s.* ప్రవేశము. * and egress రావడము పోవడము.

Ingression, in-gresh'on, *n. s.* ప్రవేశము.

Inguinal, ing'gŭi-nal, *adj.* గజ్జసంబంధమైన, వంక్షణసంబంధమైన. * hernia వెరి.

To Ingulf, in-gulf', **To Ingulph,** *v. a.* మింగుట, ముంచుట, లోనికియీడ్చుకొనుట. the sea *ed the ship సముద్రము ఆ వాడను మింగినది, అనగా సముద్రములో ఆ వాడ మునిగిపోయినది. the earth *ed Sita భూమి సీతను లోనికి దించుకొన్నది.

Ingulfed, Ingulphed, *adj.* దిగబడ్డ, మింగబడ్డ, ముంచబడ్డ, మునిగిన, లోనికి యీడ్చుకోబడ్డ.

To Inhabit, in-hab'it, *v. a.* కాపురమువుండుట. వాసముచేయుట. he *s that house ఆ యింట్లో కాపురము వున్నాడు. these trees * mountains కొండలమీదవుండే చెట్లు. he who *s the forest వనవాసి.

Inhabitable, in-hab'it-able, *adj.* కాపురము వుండతగిన, వాసయోగ్యమైన. this house is not * ఈ యిల్లువాసయోగ్యమైనదికాదు, ఈ యింట్లో వుండకూడదు.

Inhabitant, in-hab'it-ant, *n.s.* కాపురస్థుడు, వాసముచేసేవాడు. the *s of both sexes అక్కడి కాపురస్థులైన స్త్రీలు పురుషులు.

To Inhale, in-hāle', *v. a.* ఆకర్షించుకొనుట, ఊపిరిని లోనికి యీడ్చుకొనుట, పీల్చుట. to * smoke పొగదాగుట. to * a perfume ఆఘ్రాణించుట.

Inharmonious, in-hăr-mō'nyus, *adj.* కర్ణకఠోరమైన, చెవులకు యింపుకాని.

Inharmoniously, *adv.* కర్ణకఠోరముగా, చెవులకు యింపులేక.

Inherency, *n. s.* (existence in something else, so as to be inseparable from it) సమవాయి సంబంధము, సంశ్లేషము, వీడని సంబంధము.

Inherent, in-hē'rent, *adj.* సమవాయి సంబంధమైన. సమవేతమైన, సంయుక్తమైన, అనివార్యమైన, సహజమైన, స్వాభావికమైన. an *property సహజగుణము. * and attributive properties సహజగుణములు ఆరోపిత గుణములు.

Inherently, *adv.* సమవాయి సంబంధముగా, సహజముగా, స్వభావముగా, స్వతస్సిద్ధముగా.

To Inherit, in-her'it, *v.a.* కర్తృత్వమువల్ల పొందుట, బాధ్యతవల్లపొందుట, స్వతంత్రముచేత పొందుట. I * his property బాధ్యతవల్ల అతని సొత్తు నాకు వచ్చినది. he *ed his father's estate కొడుకనే బాధ్యత చేత వాడి తండ్రిసొత్తు వాడికి వచ్చినది. She *s her mother's beauty తల్లి అందము దానికి వచ్చినది. he *s his father's vices తండ్రియొక్క దుర్గుణాలు వీడికి వచ్చినవి.

Inheritable, in-her'it-able, *adj.* కర్తృత్వమువల్ల, పొందతగిన. a church living is not * గుడిమాన్యము బాధ్యతను పట్టి వచ్చేటదికాదు.

Inheritance, in-her'it-ance, *n. s.* దాయము. కర్తృత్వమూలకముగావచ్చేసొత్తు, బాధ్యతచేతవచ్చే సొత్తు. In Col. 1, 12. అధికారం A†.

Inherited, *adj.* కర్తృత్వమువల్లవచ్చిన, బాధ్యతవల్ల కలిగిన. the * property బాధ్యతచేతవచ్చినసొత్తు.

* misery పరంపరగావచ్చిన దౌర్భాగ్యము. * misfortunes పరంపరగావచ్చే ఆపదలు. opinions * from his schoolmaster ఉపాధ్యాయుడి వల్ల పట్టుబడ్డ గుణములు.

Inheritor, in-her'it-or, *n. s.* కర్త, బాధ్యస్థుడు, వారసుదారుడు.

Inheritrix, in-her'it-rix, *n. s.* కర్త, బాధ్యస్థురాలు, వారసురాలు.

Inhibition, in-hi-bish'on, *n. s.* అభ్యంతరము, అటంకము, ఆక్షేపణ, నిషేధము.

Inhospitability, *n. s.* అతిథి సత్కారములేమి, అనాదరణ, నిర్దాక్షిణ్యము, విచారణలేమి.

Inhospitable, in-hos'pi-table, *adj.* అతిథిసత్కారములేని, ఆదరించని, ఉపచరించని, నిర్దాక్షిణ్యమైన, విచారణలేని. an * man అతిథి సత్కారములేనివాడు, దయాదాక్షిణ్యములేనివాడు, క్రూరుడు. an * country కాపురముచేయడానికి యోగ్యముకాని దేశము, వాసయోగ్యముకాని దేశము.

Inhospitableness, *n. s.* అతిథిసత్కారములేమి, నిర్దాక్షిణ్యము.

Inhospitably, in-hos'pi-tab-ly, *adv.* అతిథిసత్కారములేక, అనాదరణగా, ఉపచరించక, నిర్దాక్షిణ్యముగా, విచారణలేక. they acted * towards him వాడి విషయమై నిర్దాక్షిణ్యముచేసినారు, దయాదాక్షిణ్యములేక జరిగించినారు.

Inhuman, in-hū'man, *adj.* క్రూరమైన, నిర్దయాత్మకమైన. * conduct కిరాతకతనము.

Inhumanity, in-hū-man'i-ty, *n. s.* కిరాతకతనము, క్రూరత్వము.

Inhumanly, *adv.* కిరాతకతనముగా, క్రూరత్వముగా.

Inhumation, *n. s.* పాతడము, పూడ్చడము, భూస్థాపనము.

To Inhume, in-hūme, *v. a.* పాతుట, పూడ్చుట, భూస్థాపనముచేసుట.

Inimical, in-im'ic-al *or* in-i-mī'cal, *adj.* కాని, ప్రతికూలమైన, విరోధమైన, శత్రుత్వమైన.

Inimitability, *n. s.* అసమానత.

Inimitable, in-im'i-table, *adj.* అసమానమైన.

Inimitably, in-im'i-tab-ly, *adv.* అసమానముగా.

Iniquitous, in-iq'ui-tus, *adj.* అన్యాయమైన, అక్రమమైన, దుష్ట, పాపిష్ఠి.

Iniquitously, *adv.* అక్రమముగా, అన్యాయముగా, దుర్మార్గముగా.

Iniquity, in-iq'ui-ty, *n. s.* అక్రమము, అన్యాయము, దుర్మార్గము, దోషము, పాపము.

Initial, in-ish'al, *adj.* మొదటి, ఆదిమ, ప్రాథమిక. an * letter ఆద్యాక్షరము. his *s వాడి పేరుయొక్క మొదటిఅక్షరములు, ఎలాగంటే "T. M." అనగా "Thomas Munro." మా|| వె|| అనగా మామిడి వెంకయ్య. he marked the paper with his *s తనపేరు యొక్క మొదటి అక్షరములను వ్రాసినాడు.

To Initiate, in-ish'yate. *v. a.* అభ్యసింపచేసుట, ప్రవేశపెట్టుట, పనుపరుచుట, అక్షరాభ్యాసముచేయించుట. he *d me in business అతడు నన్ను మొదట పనిలో ప్రవేశపెట్టినాడు. he *d me in logic అతడు నాకు తర్కమును నేర్పినాడు. he *d me in this spell ఈ మంత్రమును నాకు వుపదేశించినాడు. he *d me in Sanscrit వాడు సంస్కృతములో నాకు అక్షరాభ్యాసము చేయించినాడు.

Initiated, *adj.* ప్రవేశపెట్టిన, అభ్యసింపబడ్డ, ఉపదేశింపబడ్డ, నేర్పిన, అక్షరాభ్యాసముచేయబడ్డ. those who are * in logic తర్కమందు శిక్షితులైన వాండ్లు. he was * in this science ఈ శాస్త్రమందు ప్రవేశముగలవాడు, ఈ శాస్త్రమును అభ్యసించినాడు. he was not * in Tamil అరవములో అతనికి ప్రవేశములేదు. he was one of the * ఆయన మర్మజ్ఞుడు.

Initiation, *n. s.* అభ్యాసము, ఉపదేశము, ప్రవేశము, ప్రథమశిక్ష, నేర్పడము. after his * in grammar వాడికి వ్యాకరణములో ప్రవేశము కలిగిన తరువాత.

Initiative, *n. s.* (a bad French phrase) ఆరంభము, మొదటి యత్నము. the governor assumed the * in this business ఈ పనిలో యావన్నివ్యవహారములున్ను గౌనరు వహించినారు. to broach the subject ప్రస్తావనముచేయుట. he has the * ఆయనే స్వతంత్రుడు. the * proceedings మొదటి నిబంధన. let us therefore take the * and state that nothing whatever has been done అయితే మేమే ఆరంభించి యేమిన్ని జరగలేదంటున్నాము.

Initiatory, *adj.* బాలబోధకమైన. an * book బాలబోధ.

To Inject, in-ject', *v. a.* లోపలవేసుట, లోపలికి యెక్కించుట, అనగా చిమ్మగొట్టముతో లోపలికి చిమ్ముట. he *ed water into my ear నా చెవిలో

చిమ్మన గొట్టముతో నీళ్ళను చిమ్మినాడు. he *ed the foot that was cut off కోసిన కాలి మొండెము నకు మైనమును కొట్టినాడు, అనగా ఆ మొండెము కుళ్ళిపోకుండా బహుదినాలువుండేటట్టు దానిలోని రక్తమును తీసివేసి దానికిబదులుగా కాగినమైనమును చిమ్మనగొట్టముతో చిమ్మి యెక్కించినాడు.

Injection, in-jec'shon, *n. s.* చిమ్మనగొట్టముతో లోనికి చిమ్మడము, చిమ్మనగొట్టముతో లోనికి చిమ్మబడే ద్రవ్యము.

Injudicious, in-jū-dish'us, *adj.* అవివేకమైన, బుద్ధిలేని, మూఢ.

Injudiciously, *adv.* అవివేకముగా, మూఢత్వముగా.

Injunction in-junge'shon, *n. s.* ఆజ్ఞ, ఫుత్తరవు. he laid his *s on me నాకు ఆజ్ఞాపించినాడు.

To Injure, in'jūre, *v. a.* చెరుపుట, అన్యాయము చేసుట, హానిచేసుట, హింసించుట, ఉపద్రవముచేసుట, విరోధముచేసుట.

Injured, *adj* చెడిపోయిన, అన్యాయమైపోయిన, హానియైన, ఉపద్రవింపబడ్డ.

Injurious, in-jū'ri-us, *adj.* చెరిపే, హానికరమైన, ఉపద్రవకరమైన, అన్యాయమైన. this is * to the health ఇది వొంటికి విరోధము.

Injuriously, *adv.* చెరుపుగా, హానిగా, ఉపద్రవముగా, విరోధముగా, అన్యాయముగా.

Injury, in'jū-ry, *n. s.* అన్యాయము, ఉపద్రవము చెరుపు, విరోధము, హింస. or wound గాయము

Injustice, in-jus'tice, *n. s.* అధర్మము, అన్యాయము

Ink, ingk, *n. s.* (English) శిరా, ఇంకి. This (being made with galls) loses its blackness in a few years; but native * (కాయి, మషి) which never fades (being made of lampblack) is called సాయ్యి. Indian * చిత్రపని వ్రాసేనల్లకడ్డి. red * యెర్రశిరా.

To Ink, ingk, *v. a.* శిరాచేసుట. I have *ed my hands నా చేతులు శిరా చేసుకొన్నాను.

Inkhorn, ingk'hōrn, *n. s.* ఇంకిబుడ్డి, శిరాబుడ్డి.

Inkle, ing'kle, *n. s.* నాడా, నవారు. * fish నత్తలు (Russell).

Inkling, ingk'ling, *n. s.* జాడ, సూచన. or a very little, a trifle రవంత. I have got an * of his meaning వాడి భావము నాకుసూచనగా తెలుసును. or desire కొంచెమభిలాష. an * for adventure రవంత సాహసక్రియ.

Inkstand, *n. s.* ఇంకిబుడ్డి, శిరాబుడ్డి.

Inky, ingk'y, *adj.* ఇంకితగిలిన, నల్లని.

Inlaid, *adj.* ఖచితమైన, చెక్కిన, పొదిగిన, జవకట్టిన. a box * with ivory దంతము వేసినపెట్టె.

Inland, in'land, *adj.* and *adv.* సముద్రానికి దూరములోవుండే. this town is ten miles * ఈ వూరు సముద్రానికి పదిమైలుల దూరములో వున్నది. an * Sea దేశమధ్యములోవుండే సముద్రము.

To Inlay, in-lā', *v. a.* చెక్కుట, జవకట్టుట, పొదుగుట.

Inlaying, *n. s.* చెక్కడపుపని, కట్టడపుపని, పూలపని.

Inlet, in'let, *n. s.* ద్వారము, దారి, తోవ.

Inly, in'ly, *adv.* లోపల, అంతర్యములో.

Inmate, in'māte, *n. s.* ఇంట్లోకూడా వుండేవాడు, సహవాసి. the *s of his family అతని యింటి జనము, అతని సంసారము. the *s of the nest పక్షులు. the *s of the forest మృగములు. the *s of the hospital ఆసుపత్రిలో వుండేవాండ్లు.

Inmost, in'mōst, *adj.* లోని, అంతర్యమైన, అంతర్యములో వుండే.

Inn, inn, *n. s.* సత్రము, దిగేయిల్లు, విశ్రాంతము. or tavern పూటకూళ్ళయిల్లు. the King's head రాజశిరస్సు. the White Horse శ్వేతాశ్వము. the Queen రాణి. the Black Bull నీలవృషభము, అనగా ఈ రూపములుగల ధ్వజమందు కలిగిన ఆయా సత్రములు. I live at the Black Bull నీలవృషభధ్వజముగల సత్రములో వున్నాను. the man who keeps the Golden Lion స్వర్ణసింహధ్వజ సత్రపువాడు. The *s of Court ధర్మశాస్త్ర పాఠశాల.

Innate, in'nāte, *adj.* సహజమైన, స్వభావమైన, నైసర్గికమైన. an * principle స్వభావము the mungoos (ichneumon) has an * aversion to a snake ముంగిసకు పాముకు జన్మవైరము.

Innavigable, in-nav'i-gable, *adj.* వాడలు పోగూడని. an * river వాడలు పోగూడని నది.

Inner, in'nēr, *adj.* లోని లోపలి, అంతర్యమైన. the * man and the outer man ఆత్మయున్ను శరీరమున్ను. * chamber అంతర్గృహము, మూలయిల్లు.

Innermost, in'nēr-mōst, *adj.* లోపలి, లోని.

Innings, inn'ings, *n. s.* తేప, సారి. at the second * రెండోసారి, యిది కొన్ని ఆటలలో వచ్చేమాట.

Innkeeper, inn'kēp-ēr, *n. s.* సత్రగాడు, పూటకూళ్ళు వేసేవాడు.

Innocence, in'nō-ĉence, **Innocency**, *n.s.* తప్పులేమి, నిర్దోషత్వము, నిరపరాధిత్వము, నిష్కళంకత్వము, నేరములేమి. అనవద్యత. he proved his * తాను యేమియెరగనని నిరూపించినాడు. From the * of their lives వాండ్లు సాధువులై నందున, వాండ్లు నిరపరాధులై నందున. this shews the * of the fruit ఇందుచేత ఆ పండు నిరుపద్రవమైనది తెలుస్తున్నది.

Innocent, in'nō-ĉent, *adj.* తప్పులేని, నిర్దోషియైన, నిరపరాధియైన, నిరుపద్రవకరమైన, నేరములేని, సాధువైన. he is * of this యీ తప్పు వాడిది కాదు. they accuse him, but he is * వాణ్ని అంటారుగాని వాడిమీద నేరము లేదు.

Innocent, in'nō-ĉent, *n.s.* శిశువు, బిడ్డ. the slaughter of the *s శిశుహత్య.

Innocently, in'nō-ĉent-ly, నిర్దోషముగా, నిరపరాధముగా, నిరుపద్రవముగా, ఊరికె, ఎరుగక, తెలియక, సహజముగా.

Innocuous, in-noc'ū-us, *adj.* నిరుపద్రవమైన. milk renders the poison * పాలచేత ఆవిషము విరుగుతున్నది.

To Innovate, in'nō-vāte, *v.n.* కొత్తకల్పనలు చేసుట

Innovation, in-nōvā'shon, *n. s.* కొత్తకల్పన, కొత్తమర్యాద. విపరీతము.

Innovator, in'nō-vāt-or, *n. s.* కొత్తకల్పనలు చేసేవాడు. కొత్తమర్యాదలు చేసేవాడు.

Innoxious, in-noksh'us, *adj.* నిరుపద్రవమైన.

Innoxiously, *adv.* నిరుపద్రవముగా.

Innoxiousness, *n. s.* నిరుపద్రవత్వము.

Innuendo, in-nū-en'dō, *n.s.* సూచన, జాడ, అన్యాపదేశము. There must be a double N in this word: which is sometimes wrongly written with a single N.

Innumerable, in-nū'mer-able, *adj.* అనేకమైన, అపరిమితమైన, అసంఖ్యేయమైన, విస్తారమైన, నానా. on * occasions లక్షమాట్లు.

Innumerably, *adv.* అనేకముగా, అపరిమితముగా.

Innutritious, *adj.* దేహపోషకము కాని, దేహావర్ధకము కాని. నిస్సారమైన. నీరసమైన.

To Inoculate, in-oc'ū-lāte, *v. a.* (with the small pox) అమ్మవారు పొడిపించుట, అమ్మవారు పోయించుట. he has *d them with his opinions తన అభిప్రాయములు వాండ్లకున్ను ప్రవరించేటట్టు చేసినాడు. to * trees. See To Graft.

Inoculation, in-oc-ū-lā'shon, *n. s.* అమ్మవారు పొడిపించడము, అమ్మవారు పోయించడము.

Inodorous, in-ō'dor-us, *adj.* నిర్గంధమైన, పరిమళము లేని, వాసనలేని.

Inoffensive, in-of-fens'ive, *adj.* నిరపరాధియైన, నిరుపద్రవకరమైన, మెదకుడైన, సాధువైన. without bad smell దుర్గంధములేని.

Inoffensively, in-of-fens'ive-ly, *adv.* నిరపరాధముగా, నిరుపద్రవముగా, సాధువుగా.

Inoffensiveness, *n. s.* నిరపరాధిత్వము, నిరుపద్రవత్వము, సాధుత్వము.

Inoperative, *adj.* నిష్ఫలమైన, వ్యర్థమైన.

Inopportune, *adj.* అసమయమైన. కాలముకాని.

Inordinate, in-ōr'di-nāte, *adj* అపరిమితమైన, అపారమైన.

Inordinately, *adv.* అపరిమితముగా. అపారముగా.

Inorganical, in-or-gan'i-cal, *adj.* అంగము తేర్పడని. అవయవము తేర్పడని. the * portions ఉపభాగములు, ఉపాంగములు. * changes స్వల్పవిరోధములు.

Inquest, in'quest, *n. s.* విచారణ, విమర్శ, అనగా దుర్మరణ కారణముయొక్క విమర్శ. Coroner's * దుర్మరణ విచారణకర్తయొక్క విమర్శ. or report written by by-standers మహజరునామా. muhazzir nama.

Inquietude, in-quī'e-tūde, *n. s.* అయాసము, చింత, వ్యాకులము.

To Inquire, in-quīre', *v. n.* విచారించుట, అడుగుట. See To Enquire.

Inquirer, *n. s.* విచారించేవాడు, అడిగేవాడు. See Enquirer.

Inquiry, in-quīr'y, *n. s.* విచారణ, విమర్శ. See Enquiry.

Inquisition, in-quī-sish'on, *n. s.* విచారణ, అనగా గురువులుచేసే విమర్శ. the Romish * మతనియమభంగములను గురించి కాథలిక్కు పాదుర్లుచేసే విమర్శ.

Inquisitive, in-quis'i-tive, *adj.* ఊరికెఅడిగే, ఊరికె విచారించే, అదియేమి యిదియేమి అని పూరికె అడిగే. do not be so * నీ కెందుకు యీ అధిక ప్రసంగము. he was very * about this ఇందున గురించి నిమిత్తము మాలిన ప్రశ్నలు పూరికె అడిగి

నాడు.

Inquisitiveness, *n. s.* నిమిత్తము మాలిన ప్రశ్నలు అడగడము, పనికిమాలిన విచారణ, అధిక ప్రసంగము. he shewed great * about this ఇందును గురించి పూరిగె నిమిత్తముమాలిన ప్రశ్నలు అడిగినాడు.

Inquisitor, in-qŭis'i-tor, *n. s.* విచారణకర్త, మత నియమ భంగములను విచారించే నిరంకుశ క్రూర శాసనికుడైన గురువు (గణాచారి, See Mixed Glossary.)

Inquisitorial, in-quis-i-tō'ri-al, *adj.* క్రూరశాసనిక గురువు సంబంధమైన. * power నిరంకుశ క్రూర శాసనిక గురువధికారము.

Inroad, in'rōd, *n. s.* ఆక్రాంతరము, దవుడు, శత్రువులు హఠాత్తుగా వచ్చి పడడము. the Pindarries made *s on our country పెండారీవాండ్లు మాదేశములో హఠాత్తుగావచ్చి పడ్డారు. or detriment చెరుపు, భంగము, నాశనము. grief made great *s upon his health దుఃఖముచేత వాడి వొళ్లు చెడిపోయినది.

To Inrol, *v. a.* ఉద్యోగములో పెట్టుకొనుట, పట్టిలో పేరు వ్రాసుకొనుట. I *led my name with them వాండ్ల దగ్గెర కొలువుకు కుదిరినాను.

Inrolled, *adj.* కొలువులో అమరిన.

Insalubrious, *adj* రోగకారియైన వ్యాధిజనకమైన.

Insane, in-sāne', *adj.* పిచ్చి, వెఱ్ఱి. the * root వెఱ్ఱి ఇట్టేటట్టుచేసే వేరు.

Insanely, *adv.* పిచ్చిగా, వెఱ్ఱిగా.

Insanity, in-san'i-ty, *n. s.* పైత్యము, వెఱ్ఱితనము.

Insatiable, in-sā'shi-able, *adj.* అసంతుష్టమైన, తృప్తి పొందని, అతి. * avarice అత్యాశ. * fury అత్యాగ్రహము. * lust అతివ్యామోహము.

Insatiableness, *n. s.* అతృప్తి, అసంతుష్టి, అత్యాశ.

Insatiably, *adv.* అసంతుష్టిగా, మిక్కిలి. he is * avaricious వాడు అత్యాశగలవాడుగా వున్నాడు.

Insatiate, in-sā'shāte, *adj.* See Insatiable.

To Inscribe, in-scrībe', *v. a.* అంకితముపెట్టుట he *d the book to the king ఆ పుస్తకానికి రాజుమీద అంకితము పెట్టినాడు, కృతియిచ్చినాడు. he *d the stone with this name ఆ రాతిమీద యీ పేరును చెక్కినాడు.

Inscription, in-scrip'shon, *n. s.* శాసనము, చెక్కిన అక్షరములు, అంకితము, కృతి. an * on a tomb గోరిమీదవుండే శాసనము. the * was removed అందుమీద వ్రాయించిన మాటలు తీసివేయబడ్డవి.

Inscrutable, in-scrû'ta-ble, *adj.* అతిగూఢమైన, తెలుసుకోగూడని. the decrees of providence are * ఈశ్వరసంకల్పము తెలుసుకోగూడనిది.

Inscrutably, *adv.* అతిగూఢముగా, తెలుసుకోగూడక.

Insect, in'sect, *n. s.* కీటము, పురుగు.

Insecure, in-sė-cūre', *adj.* అపాయమైన, భద్రము లేని. I think this house is * ఈ యిల్లు భద్రము లేదని తోస్తున్నది.

Insecurity, in-sė-cūr'i-ty, *n. s.* అబందర, భద్రము లేమి. he left the house in a state of * ఆ యింటిని అబందరగా విడిచిపెట్టిపోయినాడు. from the * of the bridge ఆవంతెన అబందరగా వున్నందున.

Insensate, in-sen'sāte, *adj.* జడమైన, మందమైన, మూర్ఖమైన, యిది కావ్యశబ్దము.

Insensibility, in-sen-si-bil'i-ty, *n. s.* inability to perceive అగోచరత్వము, అతీంద్రియత్వము, తన జడమి, తెలియమి. he remained in a state of * until evening సాయంకాలముదాకా స్మృతిలేక వుండినాడు, స్మారకముతప్పి వుండినాడు. stupidity జడత్వము, మూఢత్వము. or dullness of corporal sense అచేతనత్వము, కొరడు, తిమురు.

Insensible, in-sen'si-ble, imperceptible అగుపడని, అగోచరమైన, అతీంద్రియమైన, అవిదితమైన, తెలియని. slowly, gradual తెలియబడకుండా జరిగే. the hands of the clock make an * progress గడియారపుముండ్లయొక్క గమనము తెలిసేదికాదు. the * growth of a plant చెట్టు తెలియబడకుండా క్రమేణ పెరగడము. void of feeling స్మృతిలేని, స్మారకములేని, కొరడుపారిన, తిమురుగావుండే. void of emotion or affection కఠినమైన, క్రూరమైన, నిర్దయాత్మకమైన. he was * to love మోహమెట్టిదో యెరగడు.

Insensibleness, *n. s.* తెలియమి, తిమురు, కొరడు. from his * to the pain వాడికి ఆ నొప్పి తెలియనందున.

Insensibly, *adv.* అగుపడకుండా, అవిదితముగా, తెలియకుండా. they * became friends వాండ్లు యెట్లాగో స్నేహితులైనారు. the hands of the clock move * to the eye గడియారముయొక్క ముండ్లు కంటికి తెలియకుండా తిరుగుతవి. I was yesterday walking in the fields till the night fell * upon

me నిన్న నేను కొలములో తిరుగుతూ వుండగా నాకు అవిదితముగా అస్తమానమైనది, అస్తమానమైనది నాకు తెలియకపోయినది.

Inseparability, Inseparableness, *n. s.* ఎడబాయమి, విడమి. from the * of their union వాండ్లు విడని స్నేహముగనుక.

Inseparable, in-sep'ar-able, *adj.* ఎడబాయని, విడని.

Inseparably, in-sep'ar-ab-ly, *adv.* ఎడబాయక, విడక.

To Insert, in-sert', *v.a.* నడమపెట్టుట, ప్రవేశపెట్టుట, ఎక్కించుట, చేర్చుట. he *ed the string దారమును గూర్చినాడు. he *ed his hand చెయిదూర్చినాడు. he *ed a word ఒక మాటను నడమ వ్రాసినాడు, నడమపెట్టినాడు.

Inserted, *adj.* నడమపెట్టిన, ప్రవేశపెట్టిన, ఉదోగ్యముతో పెట్టిన, ఎక్కించిన, గుచ్చిన, దూర్చిన.

Insertion, in-ser'shon, *n. s.* నడమపెట్టినది, నడమపెట్టడము, ప్రవేశపెట్టినది, ప్రవేశపెట్టడము, దూర్చినది, దూర్చడము. in grammar ఆగమము.

To Inshrine, in-shrine', *v. a.* ప్రతిష్ఠచేసుట, నిలువుట.

Inshrined, *adj.* ప్రతిష్ఠచేసిన, నిలిపిన. her image is * in my heart దానిరూపు నా మనస్సులో నిలచి ఉడివున్నది.

Inside, in'side, *adj.* లోని, లోపలి. * measurement లోకొలత.

Inside, in'side, *n. s.* లోతట్టు, లోపక్క, లోవైపు, లోపలిది, అంతరము, కడుపు, గర్భము. he has got something the matter with his * వాడిపొట్టలో యేమోవున్నది. the *s of the boxes were painted red ఆ పెట్టెలలో తట్లకు యెరుపు పూసివుండినది. the * of the cheek పుక్కిలి.

Inside, in'side, *adv.* లోగా, లోతట్టుగా. he turned the bag *-out ఆ సంచిలోతట్టును బయిటికి తిరగతిప్పినాడు.

Insidious, in-sid'yus, *adj.* కపటమైన, కృత్రిమమైన, నమ్మరాని, మోసమైన, వంచనైన.

Insidiously, in-sid'yus-ly, *adv.* కపటముగా, కృత్రిమముగా, మోసముగా, వంచనగా.

Insidiousness, *n. s.* కపటము, కృత్రిమము, మోసము, వంచన.

Insight, in'sit, *n. s.* తెలివి, ప్రవీణత, ప్రవేశము. this letter affords an * into his character ఈ జాబుచేత వాడి యోగ్యత విశదమౌతున్నది.

Insignia, *n. s.* plu. చిహ్నము, బిరుదు. the trident and the drum are the * of Siva శూలమున్ను డమరకమున్ను శివుని యొక్క చిహ్నములు.

Insignificance, in-sig-nif'i-cance, **Insignificancy,** *n. s.* అప్రయోజకత్వము, నిరర్థకత్వము, స్వల్పత. through the * of these objections ఈ ఆక్షేపణలు పనికిమాలినవి గనుక, స్వల్పమైనవి గనుక.

Insignificant, in-sig-nif'i-cant, *adj.* అప్రయోజక మైన, నిరర్థకమైన, వ్యర్థమైన, అల్పమైన, స్వల్పమైన.

Insignificantly, *adv.* అల్పముగా, స్వల్పముగా.

Insincere, in-sin-cere', *adj.* కపటమైన, కృత్రిమమైన, వంచనైన, మోసమైన.

Insincerity, in-sin-cer'i-ty, *n. s.* కపటము, కృత్రిమము, మోసము, వంచన.

To Insinuate, in-sin'u-ate, *v. a.* ఉపాయముగా ప్రవేశపెట్టుట, ఎక్కించుట, దూర్చుట. he *d his hand into the hole తనచేతిని ఆ బొందలో దూర్చినాడు. he *d many things against us మా మీద మెల్లిగా నానాపుల్లలు పెట్టినాడు. he *s that I am your enemy నేను మీకు శత్రువైనట్టు బోధిస్తాడు. he *d some doubts about this ఇందున గురించి కొన్ని సందేహములు పుట్టేటట్టు తంత్రము చేసినాడు. he *d some doubts into the king's mind రాజుమనసుకు అనుమానముపుట్టేటట్టుచేసినాడు. the water *d itself into the box ఆ పెట్టెలోకి నీళ్ళు యెక్కినది. he *d himself into the prince's favor రాజదయను వుపాయముగా సంపాదించుకొన్నాడు.

Insinuated, *adj.* ఉపాయముగా ప్రవేశపెట్టబడ్డ, ఎక్కిన, దూరిన.

Insinuating, *adj.* ఉపసర్పించే, బుజ్జగించే, లాలించే, రంజకమైన, సరసమైన. * words ఉపసర్పణము, లాలనగావుండే మాటలు.

Insinuatingly, *adv.* ఉపసర్పించి, లాలించి, బుజ్జగించి, లాలించి.

Insinuation, in-sin-u-a'shon, *n. s.* జాడ, సూచన, బుజ్జగింపు, లాలన. this is a mere * యిది పూరికె జాడగా చెప్పేనింద.

Insipid, in-sip'id, *adj.* చప్పగావుండే, చప్పని, నిస్సారమైన, రుచిలేని.

Insipidity, in-si-pid'i-ty, **Insipidness,** *n. s.* చప్పన, నిస్సారత.

Insipidly, *adv.* చప్పగా, నిస్సారముగా.

To Insist, in-sist', *v. n.* పిడివాదముచేసుట, హటము చేసుట. he *s upon your paying it నీవు దాన్ని చెల్లించవలెనని పిడివాదముచేస్తాడు, హటము చేస్తాడు. I * upon your telling me నీవు నాతో చెప్పితేగాని కూడదు. he *s upon it that you told him నీవు తనతో చెప్పినట్టు సాధిస్తాడు.

To Insnare, in-snāre', *v. a.* చిక్కించుకొనుట, తగిలించుకొనుట.

Insobriety, in-sō-brī'ē-ty, *n. s.* తాగుబోతుతనము. from his habits of * వాడి తాగుబోతుతనముచేత.

Insociability, Insociableness, *n. s.* ఒకరితోనున్ను చేరకవుండడము, కలియకలుపుగావుండమి, మౌనము, విరసభావము.

Insociable, in-sō'shi-able, *adj.* అన్యోన్యతలేని, ఒకరితోచేరని, కలియగలుపుగా వుండని, మౌనమైన, నరసుడుకాని. he is very * వాడు వొకరితో చేరే వాడుకాడు, అతిమూర్ఖుడు.

Insolence, in'sō-lence, *n s.* అహంకారము, గర్వము, తలకొవ్వు, తుంటతనము, దుడుకు, పొరుకొవ్వు.

Insolent, in'sō-lent, *adj.* అహంకారియైన, గర్విష్ఠమైన, తలకొవ్విన, తుంటైన, దుడుకైన, పొరుకొవ్విన.

Insolently, in'sō-lent-ly, *adv.* అహంకారముగా, గర్వముగా, తలకొవ్వి, తుంటతనముగా, దుడుకుగా.

Insoluble, in-sol'ū-ble, *adj.* కరగని, దృఢమైన.

Insolvable, in-solv'a-ble, *adj.* తీరని, తీర్చగూడని, విడ్వగూడని.

Insolvency, in-sol'ven-cy, *n. s.* అప్పులు చెల్లించే శక్తిలేమి.

Insolvent, in-sol'vent, *adj.* అప్పులు చెల్లించే శక్తిలేని, ఇవ్వలేని.

Insolvent, in-sol'vent, *n. s.* అప్పులు తీర్చలేనివాడు, ఋణగ్రస్తుడు.

Insomuchas, *conj.* ఎందుకంటె, ఏలనంటె ఏలాగంటె.

To Inspect, in-spect', *v. a.* చూచుట, పరిశీలనము చేసుట, విచారించుట, విమర్శించుట, శోధించుట.

Inspection, in-spec'shon, *n. s.* విచారణ, విమర్శ, పరిశోధన, పరీక్ష.

Inspector, in-spect'or, *n. s* విచారించేవాడు, పరిశోధన చేసేవాడు.

Inspersion, in-sper'shon, *n. s.* చల్లడము, ప్రోక్షణము.

To Insphere, in-sfēre', *v. a.* కవచమిచ్చుట, గుప్తము చేసుట, సంరక్షించుట, యిది కావ్యమందు వచ్చే మాట.

Inspiration, in-spi-rā'shon, *n. s.* (the act of drawing in breath) ఊపిరిలోనికి తీసుకోవడము, శ్వాసము యీడ్వడము. at a single * వొక గుక్కలో. mental * ఆవేశము. the word of * ఆవేశములో చెప్పినమాట. In 2 Tim III. 16. ఈశ్వరుని శ్వాసవిశ్వాసం. A†. ఈశ్వరావేశము. C†. but P†. substitutes దైవాత్మ పుట్టించినదై.

To Inspire, in-spīre', *v. a.* కలగచేసుట, పుట్టించుట, ప్రేరేపించుట, ఇచ్చుట. his words *d me with hope : or, his words *d hope into my mind వాడి మాటలు నాకు ఆశను కలగచేసినవి, పుట్టించినవి. God *d them to do this దీన్ని చేయడానకు వాండ్లకు దేవుడు ప్రేరేపణ చేసినాడు. she *d him with love అది వాడికి మోహమును కలగచేసినది.

Inspired, *adj.* ప్రేరేపించబడ్డ, ఆవేశముగల. * with love మోహావేశము గలవాడై. * with pity కృపావిష్టుడై. an * poem దైవావేశముచేత చెప్పిన కావ్యము, అనగా అతిసరసమైన కావ్యము. an * person అంశపురుషుడు. the * volume దైవావేశముచేత చెప్పిన గ్రంథము, అనగా బైబిలు.

Inspiring, *adj.* కలగచేసే, ప్రేరేపించే. an * thought ధైర్యకరమైన తలంపు. love * మనోహరమైన. fear * భయంకరమైన. hope * ఆశపుట్టించే.

To Inspirit, in-spir'it, *v.a.* ధైర్యమును కలగచేసుట.

Inspissated, *adj.* ఘనీభవించిన, పిష్టమైన. they boiled the sugar-cane juice till it was * చెరుకు పాలనుపాకయ్యేదాకా కాచినారు. Catechu or cutch is the * juice of Chandra wood కాచు కాగిపిష్టమైన చంద్రచెక్క యొక్క రసము.

Inspissation, in-spis-sā'shon, *n. s.* ఘనీభవించడము.

Instability, in-sta-bil'i-ty, *n. s.* అస్థిరత, చాంచల్యము. on account of the * of Fortune ఐశ్వర్యము అస్థిరమైనందున.

Instable, in-stāble', *adj.* అస్థిరమైన, చంచలమైన, నిలకడలేని.

To Install, in-stâll', *v. a.* పట్టముగట్టుట, ప్రవేశపెట్టుట. they *ed him as judge అతణ్ని న్యాయాధిపతిగా యేర్పరచినారు.

Installation, in-stăl-lā'shon, *n. s.* పట్టాభిషేకము చేయడము.

Instalment, in-stâl'ment, *n. s.* part payment of a debt ఒకతేప చెల్లించినది. he paid the money in three *s ఆ రూకలను మూడు తేపలుగా చెల్లించినాడు. the debt was paid at once, without any *s తేపతేపలుగా కాకుండా వొకసారిగా చెల్లించినాడు.

Instance, in'stance, *n. s.* asking అడుక్కోవడము. I did this at his * అతను అడుక్కొన్నందున చేసినాను. or time తేప, సారి. in the first * మొదటి సారి. in the present * ఇప్పటి విద్యమానములో. some boys read Sanscrit and others English. *in the first* * they read the Panchatantram ; *in the second* * they read the history of England కొందరు పిల్లకాయలు సంస్కృతమున్ను కొందరు యింగ్లీషున్ను చదువుతారు, మొదటిదాంట్లో పంచతంత్రము చదువుతారు రెండోదాంట్లో యింగిలాండు చరిత్రను చదువుతారు. in most *s బహుశః. many *s of this have occurred ఇది అనేకమాట్లు సంభవించినది. for * ఎటాగంటే, దానికి దృష్టాంతమేమంటే.

To Instance, in'stance, *v. a.* ఉదాహరణ అగుపరచుట, దృష్టాంతము చూపుట.

Instant, in'stant, *adj.* అక్కరగల, అతిముఖ్యమైన. at his * request అతను అక్కరగా అడుక్కొన్నందుమీదట. he was * in prayer వాడు తీయక ప్రార్థిస్తూవుండెను. he must make * payment వాడు తక్షణం చెల్లించవలెను.

Instant, in'stant, *n. s.* క్షణము, నిమిషము, కాలము. at every * క్షణేక్షణే, నిమిషనిమిషానికి, ప్రతిక్షణము. at the * of death మరణకాలములో. for an * ఎంత మాత్రము.

Instant, in'stant, *adv.* (in the current month) ఇప్పటి నెలలో. on the 20th* ఈ నెలయిరువైయో తేదిని.

Instantaneous, in-stan-tān'yus, *adj.* తక్షణము చేసిన. this medicine gave him * relief ఈ మందుచేత తక్షణము కుదిరినది. this caused * death ఇది తక్షణము చంపినది.

Instantaneously, *adv.* తక్షణము, వెంటనే.

Instantly, *adv.* తక్షణము, వెంటనే. * upon his arrival వాడు చేరిన తోడుతోనే.

Instead, in-sted', *prep.* ప్రత్యామ్నాయముగా, ప్రతిగా, మారుగా. he abstained from wine, and drank milk * సారాయి విడిచిపెట్టి దానికి ప్రతిగా పాలు తాగినాడు. He took the cow * of the buffalo ఎనుమును బట్టక అవును పట్టుకొన్నాడు. enjoyment of land (usufruct) * of interest భోగ్యము, అనగా వడ్డికి ప్రతిగా నేలను అనుభవించడము. you must go * of me నా మారు నీవు పో. give me this * of that అదివద్దు ఇదియియ్యి. * of paying the money, he ran away రూకలు చెల్లించకుండా పరుగెత్తిపోయినాడు. * of being angry, he was pleased కోపించుకోకుండా సంతోషముగా వుండినాడు.

Instep, in'step, *n. s.* మీగాలు. they compare the * to the back of the tortoise మీగాలును కూర్మపృష్ఠముతో సరిపోలుస్తారు.

To Instigate, in'sti-gāte, *v. a.* దుర్బోధనచేసుట, పురికొలుపుట, పుల్లలుబెట్టుట, ప్రేరేపణచేసుట. anger *d him to do this కోపోద్రేకముచేత దీన్ని చేసినాడు.

Instigated, *adj.* బోధించబడ్డ, ప్రేరేపించబడ్డ. * by avarice దురాశపట్టి. he was * by them to do this వాండ్ల దుర్బోధనకులోనై దీన్ని చేసినాడు.

Instigation, in-sti-gā'shon, *n. s.* దుర్బోధన, ప్రేరేపణ. he did this at the * of the devil (the Hindu expression is) వాడి కర్మము వాణ్ని చేయుమన్నది, అన్యాయమునకు లోబడి యిట్లా చేసినాడు.

Instigator, in'sti-gāt-or, *n. s.* ఎక్కులు పెట్టేవాడు, దుర్బోధన చేసేవాడు, పుల్లలు పెట్టేవాడు, ప్రేరేపకుడు.

To Instil, in-stil', *v. a.* మనసున పట్టేటట్టు చేసుట, ఇగించేటట్టు చేసుట. he *led some doubts into their minds వాండ్ల మనసులో కొన్ని సందేహములు పుట్టేటట్టు చేసినాడు.

Instilled, *adj.* మనసున తగిలిన, మనసుపట్టిన, ఇగించిన.

Instinct, in'stingct, *n. s.* సహజగుణము, స్వభావగుణము, జంతుప్రజ్ఞ, పశుబుద్ధి, ప్రకృతి. the * of self-preservation సహజముగా తన్ను తాను కాపాడుకోవడము. a natural * drew the child towards its mother ఆ బిడ్డ దాని తల్లిదగ్గిరికి సహజముగా పోయినది. cats and dogs fight by * కుక్కకు పిల్లికి జన్మవైరము.

Instinctive, in-stingct'ive, *adj.* సహజమైన, స్వభావమైన, జన్మముతోపుట్టిన, ప్రకృతిసంబంధమైన.

Instinctively, *adv.* సహజముగా, స్వభావముగా, అన్యతః, ప్రకృత్యా. * known ఒకడు తెలియచేయకుండా తనంతట తెలిసిన. the calf * butts the udder దూడ కుడిచేటప్పుడు పొదుగును ప్రకృత్యా పొడుస్తున్నది. అనగా వొకరు నేర్పినిదై సహజముగా పొడుస్తున్నదని భావము.

To Institute, in'sti-tùte, *v. a.* ఏర్పరచుట, నియమించుట, నిర్ణయించుట. to * a law suit వ్యాజ్యము వేయుట. to * an enquiry విచారణకు ఆరంభించుట.

Institute, in'sti-tùte, *n. s.* శాస్త్రము, ధర్మశాస్త్రము, సిద్ధాంతము.

Institution, in-sti-tū'shon, *n.s.* స్థాపనము, ఏర్పాటు, నిబంధన, నియమము. a charitable * అన్నసత్రము, ధర్మసత్రము. the different educational *s at Madras పట్టణములోవుండే ఆయాబళ్ళు. after the * of the suit ఆ వ్యాజ్యము వేసిన తరువాత. after the * of this law ఈ చట్టము యేర్పడ్డ తరువాత. the * of marriage is known in all nations వివాహమనే నిబంధన అన్ని జాతులలో నున్ను కద్దు.

To Instruct, in-struct', *v. a.* నేర్పుట, శిక్షచెప్పుట, ఆజ్ఞాపించుట. he *ed them well వాండ్లకు బాగా నేర్పినాడు. he *ed them well in geography వాండ్లకు భూగోళ శాస్త్రమును బాగా శిక్ష చెప్పినాడు. he *ed me to sell his house తనయింటిని అమ్మమని నాకు వుత్తరవు యిచ్చినాడు.

Instructed, *adj.* నేర్పబడ్డ, శిక్ష చెప్పబడ్డ, ఆజ్ఞాపించబడ్డ. a well * man సుశిక్షితుడు.

Instruction, in-struc'shon, *n. s.* ఉపదేశము, నేర్పడము, శిక్ష, ఆజ్ఞ. or command ఉత్తరవు. in the plural this word is only used as, meaning commands.

Instructive, in struct'ive, *adj.* జ్ఞానబోధకమైన, జ్ఞానము కలగచేసే, జ్ఞానవర్ధకమైన. this is an * book జ్ఞానవర్ధకమైన గ్రంథము.

Instructor, in-struct'or, *n. s.* చెప్పిచ్చేవాడు, నేర్పేవాడు, ఉపాధ్యాయుడు, గురువు.

Instrument, in'strū-ment, *n. s.* ఆయుధము, సాధనము, కొరముట్టు. a musical * వాద్యము వీణె మొదలైనవి. he is an * or tool in their hands వాండ్లు యెట్లాతిప్పితే అట్లాతిరిగేవాడు. an * in law or document సాధకము, సాధనము అధికారపత్రము, దస్తావేజు. he executed an * by which he mortgaged his house to them తన యింటిని వాండ్లవద్ద కుదువపెట్టి చీటి వ్రాసి యిచ్చినాడు.

Instrumental, in-strū-ment'al, *adj.* కారణముగా వుండే, సాధకముగా వుండే, సహకారిగా వుండే. (not vocal) * music వాద్యము.

Instrumentality, in-strū-men-tal'i-ty, *n. s.* సాధకముగా వుండడము, సహకారముగా వుండడము. through their * వారి పరిముఖముగా, వారిసహకారముచేత.

Instrumentally, *adv.* సాధకముగా, సహకారముగా.

Insubordinate, *adj.* అణగని, అవిధేయమైన, అస్వాధీనమైన, మాటవినని, వశపడని.

Insubordination, *n. s.* అణగమి, అవిధేయత, అస్వాధీనత, తిరగబడడము.

Insubstantial, *adj.* అశరీరియైన.

Insufferable, in-suf'fĕr-able, *adj.* తాళగూడని, పడగూడని, సహించగూడని. such behaviour is * అటువంటి నడత అసహ్యమైనదిగా వున్నది, తాళగూడనిదిగా వున్నది.

Insufferably, *adv.* తాళగూడక, పడగూడక, సహించగూడక. he is * proud వాడిగర్వము యింతంత కాదు.

Insufficiency, in-suf-fish'en-ċy, *n. s.* చాలక వుండడము, చాలమి. from the * of the money రూకలు చాలనందున.

Insufficient, in-suf-fish'ent, *adj.* చాలని. because the light was వెలుతురు చాలనందున. this reason is wholly * ఈ హేతువు యెంతమాత్రము చాలదు.

Insufficiently, in-suf-fish'ent-ly, *adv.* చాలక, తక్కువగా. this house is * furnished ఈ యింట్లో సామాను తక్కువగా వున్నది.

Insular, in-shū-lar, *adj.* దీవిసంబంధమైన, ద్వీపసంబంధమైన, లంకసంబంధమైన. the * chiefs ఆ లంక సంబంధమైన ప్రభువులు.

Insulated, in'shū-lāt-ed, ఏకాంతిగా వుండే, ఒంటరిగా వుండే. an * care proves nothing ఒంటిదృష్టాంతముచేత వొకటిన్ని నిశ్చయపడదు.

Insulation, *n. s.* ఏకాంతత్వము, దిక్కుదెనలేక వుండడము. from his * వాడు దిక్కుదెనలేక వుండినందున.

Insult, in'sult, *n.s.* తిరస్కారము, ధిక్కారము, పరాభవము, అవమానము, దూషణ.

To Insult, in-sult', *v. a.* తిరస్కరించుట, ధిక్కరించుట, పరిభవము చేసుట, అవమానము చేసుట, దూషించుట.

Insultingly, *adv.* తిరస్కారముగా, ధిక్కారముగా అవమానముగా, దూషణగా.

Insuperable, in-sū'per-able, *adj* అసాధ్యమైన దుర్ఘటమైన.

Insuperably, *adv.* అసాధ్యముగా, దుర్ఘటముగా.

Insupportably, in-sup-pōrt'a-ble, *adj.* ఓర్వగూడని తాళగూడని, దుస్సహమైన, పడగూడని, అతిశయమైన, మహత్తైన, దిక్కులేని.

Insupportable, in-sup-pōrt'a-bly, *adv.* తాళగూడక, దుస్సహముగా, అతిశయముగా, మహత్తుగా. he is * proud అతిగర్విష్ఠుడుగా వున్నాడు.

Insurance, *n. s.* exemption from hazard, obtained by the payment of a certain sum: the sum paid for security. అభయము అభయచీటి భీమా అనగా వాకవాడ మొదలైన వాటికి అపాయము వచ్చునేమోయని వాకడు మరి వాక వర్తకుని దగ్గిరికిపోయి తనవాడ మొదలైనవాటికి వాక మొత్తమును నిర్ణయించుకొని ఆ మొత్తానికి నూటికి యింత మాత్రము ఆ వర్తకునికి యిస్తానని నిష్కర్ష చేసుకొంటారు, ఆ వాడ మొదలైనవాటికి అపాయము వస్తే ఆ మొత్తమును ఆ వర్తకుడు అచ్చుకొంటాడు. * company ఈ రీతిగా నూటికి యింతమాత్రమని తీసుకొని అపాయమువస్తే రూకలు అచ్చుకొనే సభవారు.

To Insure, *v. a.* భీమాచేసుట, నూటికింత అని తీసుకొని అపాయమువస్తే అచ్చుకొంటానని పూటబడుట. I will * your success నీకు అనుకూలమౌతున్నది, దానికి నేనువున్నాను. he *d my ship నా వాడకు అపాయమువస్తే దాని నష్టమును తాను అచ్చుకొనేటట్టు పూటబడ్డాడు.

Insurer, *n. s.* he who takes or gives security భీమాచేసి యిచ్చేవాడు నూటికింతని తీసుకొని అపాయము వస్తే దాని నష్టమును అచ్చుకొనేవాడు, దానికి నేనువున్నానవేవాడు. See Insurance.

Insurgent, *n. s.* a Rebel తిరగబడేవాడు, సర్కారు మీద తిరగబడే వాడు.

Insurgent, *adj.* rebelling తిరగబడే, దివానముమీద తిరగబడే.

Insurmountable, in-sur-moūnt'a-ble, *adj.* అసాధ్యమైన, దుర్ఘటమైన.

Insurmountably, *adv.* అసాధ్యముగా, దుర్ఘటముగా.

Insurrection, in-sur-rec'shon, *n s* కాపులు దివానము మీద తిరగబడడము, రాజు పెదిరించడము.

Insusceptibility, *n. s.* Hardness కాఠిన్యము క్రూరభావము.

Insusceptible, *adj.* Hard, impassive, impassible కఠినమైన క్రూరమైన.

Intact, *adj.* (untouched) అంటని, తాకని. he preserved the estate * ఆ రూకలను అంటకుండా అట్టె పెట్టినాడు.

Intaglio, in-tal'yō, *n. s.* చెక్కినరూపుగల రాయి.

Intangible, *adj.* not to be touched అంటరాని, తాకితే తెలియని, స్పర్శించగూడని, స్పర్శేంద్రియమునకు గ్రాహ్యముకాని. an * shape చేతికి తెలియని రూపు.

Interger, in'tė-ǵĕr, *n s.* చిల్లరలేని మొత్తము. అనగా పాతికలు, వీసాలు మొదలైనవి లేని మొత్తము

Integral, in'tė-gral, *adj* ముఖ్యమైన. the hand is an * part of the body, the hair is not శరీరానికి ముఖ్యమైనభాగము చెయి వెంట్రుకలు కావు. శరీరానికి చెయి లేకపోతే మొండిగా వుంటున్నది, వెంట్రుకలు లేకపోతే అట్లా కాదు. a secretary is an * part of every Society ప్రతి సభకున్ను సెక్రేటరి ముఖ్యమైన అంగముగా వుంటాడు. సెక్రేటరి లేకపోతే తక్కువ.

Integrity, in-teg'ri-ty, *n. s.* గాఢత్వము, నిష్కాపట్యము, పెద్దమనిషితనము, సజ్జనత, సరళత. a man of * పెద్దమనిషి, సజ్జనుడు.

Integument, in-teg'ū-ment, *n. s.* పొర. తోలు.

Intellect, in'tel lect, *n.s.* తెలివి, బుద్ధి, మతి, వివేకము. a man of * తెలిసినవాడు, వివేకి. a man of weak * జడుడు మందబుద్ధిగలవాడు, మందమతి.

Intellectual, in-tel-lec'tū-al, *adj.* బుద్ధిసంబంధమైన, మనస్సంబంధమైన, వివేకశాలియైన, తెలివిగల బుద్ధికుశలతగల. man is an * creature మనుష్యులు వివేకులు. * and corporeal powers మానసశక్తి, దేహశక్తి. the *system of the universe (Johnson) వివేక సిద్ధాంతము.

Intelligence, in-tel'li-ǵence, *n. s.* understanding బుద్ధి, జ్ఞానము. there was a good * between them వాండ్లువిండా అనుకూలముగా వుండినారు, వారికినిండా సౌహార్దిక వుండినది. tidings సమా

చారము. the celestial *s దేవతలు గంధర్వులు మొదలైనవాండ్లు.

Intelligencer, *n. s.* సమాచారము చెప్పేవాడు, యిది సుళభముగాదు.

Intelligent, in-tel'li-gent, *adj.* తెలివిగల, బుద్ధిశాలియైన. వివేకియైన.

Intelligibility, *n. s.* అర్థముకావడము, యిది సుళభము కాదు.

Intelligible, in-tel'li-gible, *adj.* అర్థమయ్యే. స్పష్టమైన, విశదమైన this is not * ఇది అర్థముకాలేదు.

Intelligibly, in-tel'li-gib-ly, *adv.* అర్థమయ్యేటట్టుగా, విశదముగా, స్పష్టముగా.

Intemperance, in-tem'per-ance, *n. s.* అపరిమితత్వము, అమితత్వము. * in drinking అతిపానము. * in love అతివ్యామోహము. * in speech ప్రౌఢత్వము.

Intemperate, in-tem'per-ate, *adj* అతియైన, అపరిమితమైన, అమితమైన. * in drinking తాగుబోతైన. * in language నోరు దుడుకైన, నోరుమించిన. an * man తాగుబోతు. మించినవాడు. * language తిట్లు. * or bad weather అకాల వర్షము, గాలి వాన మొదలైనవి.

Intemperately, *adv.* అతిగా. అమితముగా.

Intenable, *adj.* బలహీనమైన, దుర్బలమైన. పనికిమాలిన. this is an * assertion ఇది వట్టిమాట, నిజమయ్యే మాటకాదు.

To Intend, in-tend', *v. a.* and *v. n.* అనుకొనుట. ఉద్దేశించుట, ఉద్యుక్తముగావుండుట. ఎంచుట. తలచుట, భావించుకొనుట. యత్నముగా వుండుట. he *s to do so అట్లాచేయవలెనని వున్నాడు. do you * to go back? మళ్ళీపోవలెనని వున్నావా. I went there *ing to call him వాణ్ని పిలవవలెనని అక్కడికిపోతిని. what do these words * ? ఈ మాటలకు అభిప్రాయమేమి. he *ed this book for you ఈ పుస్తకము నీ కోసరమని అనుకొన్నాడు.

Intendant, in-tend'ant, *n. s.* supervisor అధికారి, పైవిచారణకర్త. of revenue శిరస్తేదారు, తహశీల్దారు. of a temple మఠయగాడు. of police దారోగా.

Intended, *adj.* అనుకొనివుండే, ఎంచుకొనివుండే తలచుకొనివుండే, ఉద్యుక్తముగావుండే, యత్నముగావుండే. a book * for children పిల్లకాయల కోసరముగావుండే పుస్తకము. his *, or his * wife వాడు పెండ్లాడ వలెననివుండే స్త్రీ.

Intense, in-tense', *adj.* అతి. మహా, మిక్కుటమైన, అఘోరమైన. * cold చెడుచలి, పాడుచలి, మహాచలి * eagerness ఆశాస్త్రత.

Intensely, in-tense'ly, *adv.* అతిశయముగా, చాలా, మిక్కిలి.

Intenseness, in-tense'ness, **Intensity,** *n. s.* అతిశయము. from the * of the cold చలి యొక్క అతిశయముచేత. by * of application he discovered this శ్రద్ధాధిక్యమువల్ల దీన్ని కనుక్కొన్నాడు.

Intensive, in-tens'ive, *adj.* అవధారణార్థకమైన.

Intensively, *adv.* అవధారణార్థకముగా.

Intent, in-tent', *adj.* ఏకదృష్టిగావుండే, ఏకాగ్రచిత్తమైన. he is * upon doing this దీన్ని చెయ్యవలెనని వుద్యుక్తుడై వున్నాడు. he is * upon this దీనిమీద వొకటే పట్టుగా వున్నాడు.

Intent, in-tent', *n. s.* అభిప్రాయము, తాత్పర్యము, భావము. to all *s and purposes అన్నివిధాల. ఏవిధానకైనా, యావత్తు, సర్వప్రకారేణ.

Intention, in-ten'shon, *n. s.* ఉద్దేశము, యత్నము, అభిప్రాయము, తాత్పర్యము, భావము. the wound healed by first * (Ainslie I. 6.) తనకుతానే, స్వతః, స్వబుద్ధిగా.

Intentional, in-ten'shon-al, *adj.* ఆలోచనపూర్వకమైన, కావలెననిచేసిన. మనఃపూర్వకమైన.

Intentionally, *adv.* ఆలోచనపూర్వకముగా. కావలెనని, బుద్ధిపూర్వకముగా. మనఃపూర్వకముగా. he did it * వాడు దాన్ని కావలెననిచేసినాడు.

Intently, in-tent'ly, *adv* ఏకదృష్టిగా. ఏకాగ్రచిత్తముగా. ఒకటేపట్టుగా.

Intentness, *n. s.* ఏకాగ్రచిత్తత, తదేకనిష్ఠత, ఒకటేపట్టు

To Inter, in-ter', *v. a.* to bury పాతిపెట్టుట, పూడ్చుట, యిది శవమును గురించినమాట.

Intercalary, in-ter-cal'a-ry, *adj.* అధికమైన. an * year or leap year అధిక దినమును కలిగిన సంవత్సరము. అనగా యిరువైతొమ్మిది తేదుల ఫిబ్రవరి నెల గల సంవత్సరము.

Intercalation, in-ter-ca-la'shon, *n. s.* సంవత్సరములో అధికముగా వొక దినమును చేర్చుకోవడము.

To Intercede, in-ter-cede', *v. n.* అడుక్కొనుట. ఒకరికై బతిమాలుకొనుట. he *d with her for me నా కోసరము దాన్ని బతిమాలుకొన్నాడు.

To Intercept, in-ter-sept', *v. a.* అడ్డగించుట, అడ్డపడి కొంచపోవుట. the cloud *ed the rays of the sun మేఘము సూర్యకిరణములకు అడ్డమైనది. the robbers *ed the money on its way here ఆ రూకలు యిక్కడికి వస్తూ వుండగా నడిదోవలో దొంగలు అడ్డపడి దోచుకొన్నారు. they *ed our letters మాకు వచ్చిన జాబులను అడ్డపడి పెరుక్కొన్నారు.

Intercession, in-ter-sesh'on, *n. s.* ఒకరికై బతిమాలు కోవడము, మధ్యవర్తిత్వము, మధ్యస్థము, అడ్డపడడము. D. says పరార్థప్రార్థన, విరోధము తీర్చడానకై పాటుపడడము. through his * అతని మధ్యస్థమువల్ల, అతని రాయభారముగుండా, అతడు మనవిచేసినందున. they were pardoned at his * ఆయన నడమవచ్చి బతిమాలుకొన్నందున వాండ్లను మన్నించినారు. usually it means simply an earnest request మనవి, వేడికోళ్లు. In Rom. XI. 2. and Heb. VII. 25. నివేదనం A†.

Intercessor, in-ter-ses'sor, *n. s* ఒకరికై అడ్డపడి బతిమాలుకొనేవాడు, మధ్యవర్తి.

Interchained, *adj.* కూర్చబడ్డ, తగులుకొనివుండే. with * hands చేతులుగూర్చుకొని.

To Interchange, in-ter-chānge', *v. a.* పరివర్తన చేసుకొనుట, మార్చుకొనుట, వినిమయముచేసుకొనుట. they *d compliments ఒకరికొకరు దండము పెట్టుకొన్నారు. they *d blows ఒకరిని వొకరు గుద్దుకొన్నారు.

Interchange, in'ter-chānge, *n. s.* పరివర్తన, మార్చుకోవడము, వినిమయము ప్రతిప్రతి. during the * of compliments ఒకరికొకరు దండము పెట్టుకోగా.

Interchangeably, *adv.* ఉడుకుఉడు, పరస్పరం, పరివర్తనగా, వినిమయముగా, ప్రతిప్రతి.

Interchanged, *adj.* పరివర్తనచేసుకొన్న, మార్చుకోబడ్డ, వినిమయముచేసుకోబడ్డ.

Intercolumniation, in-ter-co-lum-ni-ā'shon, *n. s.* అంతరము.

Intercostal, in-ter-cos'tal, *adj.* పక్కయెముకల నడమ వుండే.

Intercourse, in'ter-corse, *n. s.* సహవాసము, సాంగత్యము, సంబర్కము, సంసర్గము. they held no * with him వాండ్లు వాడితో సహవాసముచేయలేదు. illicit * వ్యభిచారము, రంకు.

To Interdict, in-ter-dict', *v. a.* నిషేధించుట, కూడదనుట. అడ్డగించుట. they *ed his return వాణ్ని మళ్లీ రాకూడదని నిషేధించినారు. the doctor *ed me water నేను నీళ్లు తాగకూడదని వైద్యుడు చెప్పినాడు.

Interdict, in'ter-dict, *n. s.* నిషేధింపు, వెలి. అడ్డగింపు.

Interdicted, *adj.* నిషేధించబడ్డ, వెలిదోయబడ్డ, అడ్డగించబడ్డ.

Interdiction, in-ter-dic'shon, *n. s.* నిషేధము, తోపుడు, అడ్డగింపు.

Interdictory, in-ter-dic'tor-y, *adj.* నిషేధకమైన.

To Interest, in'ter-est, *v. a.* అక్కరపట్టేటట్టుచేసుట, ఆశపుట్టించుట, శ్రద్ధకలగచేసుట. to * him in this I offered him a reward అందులో వాడికి అక్కరపట్టేటట్టు చేయడానకు బహుమానము యిస్తానన్నాను. they tried to * me in his favor వాడి పని నాకు అక్కరపట్టేటట్టు చేయడానకు నానా పాటుపడ్డారు. the story of Harischandra *s the reader very much హరిశ్చంద్రకథను చదివే వాడికి మరిమరి ఆశను కలగచేస్తున్నది. the marriage *s the whole town ఈ పెండ్లి వూరికి అందరికి సంతోషమే. the misfortunes he suffered *ed the whole town వాడికివచ్చిన తొందర్లు వూరికంతా వ్యాకులమైనది. the story *ed them much ఈ కథ వాండ్లకు మహా వ్యాకులమును చేసినది అహ్లాదమును చేసినది. it will * you to know that they now have a son వాండ్లకు యిప్పుడు సంతానము కలిగినది. యిది నీకు తెలిసి సంతోషింతువు గదా. I do not * myself in that affair ఆ పని నాకు అక్కరలేదు. he *ed himself very much in the affair ఆ పనిలో నిండా అక్కరగా వున్నాడు. what was it made you at first * yourself in this business మొదట దీంట్లో నీ కెట్లా మనసు ప్రవర్తించినది, నీ కెట్లా ఆశపుట్టినది. he *s himself very much about the natives ఈ దేశస్థులకై నిండా పాటుపడుతాడు. they *ed themselves much about him వాడి కోసరము నిండా పాటుపడ్డారు.

Interest, in'ter-est, *n. s.* profit on money వడ్డి he put the money out to * ఆ రూకలను వడ్డికిచేసినాడు. he returned them their kindness with * వాండ్లుచేసిన వుపకారానికి ప్రతి తాను విశేషముగా చేసినాడు. compound * వడ్డికివడ్డి. or

advantage ఉపాయము, ఫలము, లాభము. self * స్వలాభము, స్వసుఖము. the mercantile *s వర్తకులక్షేమము, వర్తకులలాభము. he merely looks to his own *s (plural) స్వలాభమునే విచారిస్తాడు. it is your * to be friends with him వాడితో స్నేహముగా వుండడము నీకు మేలే. this is a matter in which we have great * ఇది మనకు నిండా కావలసినదని. he will take care of your *s నీకేడు మేలును అతడు విచారించు కొనును or concern అక్కర, ఆశ, చింత, జోలి, సంబంధము, పట్టు. I have no * in this affair ఇది యెట్లాపోయినా నాకు అక్కరలేదు, ఆ జోలి నాకు అక్కరలేదు. he used his * to benefit me నాకు వుపకారముగా పాటుపడ్డాడు. all the town have an * in the prosperity of a good man యోగ్యుడు క్షేమపడడము అందరికి కావలసినది. he is in the prisoner's * కయిది పక్షముగా వున్నాడు. the common * లోకసుఖము. it is the common * that thieves should be punished ఆ దొంగలను శిక్షించడము అందరికి కావలసినదే. or influence over others ప్రాబాల్యము. his * died with the governor ఆ గౌనరుతో అతని ప్రాబాల్యము పోయినది. he has great * with the governor వాడికి గౌనరు దగ్గిర నిండాచొరవ. I have no * at court సంస్థానములో నాకు ప్రావకములేదు. he exerted his * in their favor వాండ్లకై పాటుపడ్డాడు. he entered into their *s వాండ్ల పక్షమైపోయినాడు. a story of deep * అతిసరసమైన కథ. they made great * to get him appointed secretary అతనికి సెక్రిటేరి పని కావడానకై యావత్ప్రయత్నము చేసిరి.

Interested, *adj.* అక్కరపట్టిన, శ్రద్ధకలిగిన. he is much * with the book ఆ పుస్తకముమీద వాడికి నిండా ఆశ. he is deeply * in their prosperity వాండ్లు బాగుపడవలెనని వాడికినిండా అక్కర వున్నది. a gentleman * in this school ఈపల్లికూటముమీద నిండా అక్కరగా వుండే దొర. both parties are equally * in his being present వాడు వుండడము వుభయులకు కావలసినదే, మంచిదే. he is not at all * in our affair మాజోలి వాడి కేమి. I suspect that he is an * witness ఈ సాక్షి పక్షపాతి అని నాకు తోస్తున్నది. all his friendship is * వాడి స్నేహమంతా కపటము, వాడి స్నేహమంతా స్వసుఖముకొరకై వున్నది. he did it with * motives స్వలాభమునే విచారించి దీన్ని చేసినాడు.

Interesting, *adj.* సరసమైన, స్వారస్యమైన, మనోహరమైన, ముద్దైన, దివ్యమైన, చోద్యమైన. this is an * book ఇది దివ్యమైనకథ. an * book సరసమైన గ్రంథము. this is not an * book ఇది విరసముగావుండే గ్రంథము. an * little girl ముద్దుగా వుండే పిల్ల.

To Interfere, in-ter-fēre', *v. n.* జోలికి పోవుట, నడమదూరుట, మధ్యప్రవేశించుట, అడ్డిచేసుట, కుందకము చేసుట. they were fighting when he *d and separated them వాండ్లు పోట్లాడుతూ వుండగా వీడు నడమపడి వాండ్లను తొలగదీసినాడు. why do you * with him? వాడి జోలికి యెందుకు పోతావు, వాడి తెరువుకు యేలపోతావు. this business *d with my going out ఇందుచేత నేను బయటపోవడానకు కుందకమైనది. his wife *s with him in every thing ఏ పనికిన్ని వాడి పెండ్లాము కూడాకూడా వస్తున్నది. his chains *d with his walking వాడు నడవడానికి సంకెళ్లు యిబ్బంది చేస్తున్నవి.

Interference, in-ter-fé'ence, *n.s.* జోలికి పోవడము, నడమపడడము, అడ్డపడడము. the * of the police saved his life పోలీసువాండ్లు నడమ పడ్డందున వాడి ప్రాణము తప్పినది. your * has ruined the business నీవు ఆ జోలికి వచ్చినందున ఆ పని చెడిపోయినది. without any * on my part నేనైతే ఆ జోలికి యెంతమాత్రము పోకుండా. the * of a rope stopped the wheel తాడు అడ్డపడ్డందున చక్రము నిలిచిపోయినది.

Interim, in'ter-im, *n. s.* మధ్యకాలము. in the * or in the mean time ఈనడమ, ఇంతలో. Ad interim ఈ నడమ, ఈ మధ్యకాలములో.

Interior, in-tē'ri-or, *adj.* లోని, లోపలి.

Interior, in-tē'ri-or, *n. s.* లోతట్టు, లోభాగము, మధ్యభాగము, గర్భము. in the * (i. e. far away from the capital) నాటుపురమందు. goods brought from the * నాటుపురమునుంచి వచ్చే సరుకు.

Interjacent, in-ter-jā'cent, *adj.* నడమనడమ వుండే, మధ్యమధ్య వుండే.

Interjection, in-ter-jec'shon, *n. s.* సంబోధనార్థకశబ్దము. Oh! ah! అయ్యో. అకటా. హాహా మొదలైన శబ్దములకు వుండే పేరు.

To Interlace, in-ter-lāce', *v. a.* కలుపుట, మిశ్రముచేసుట, కూర్చుకొనుట. he *d his fingers with her's వాడు ఆది చేతులు కూర్చుకొన్నారు. this Telugu is *d with Sanscrit ఈ తెలుగు సంస్కృత జటిలముగా వున్నది. మణిప్రవాళముగా వున్నది.

Interlard, in-ter-lārd', *v. a.* కలుపుట. మిశ్రముచేసుట. he *s his language with vulgarisms వాడి మాటలలో నడమనడమ నీచకూతలువస్తున్నవి.

Interlarded, *adj.* మిశ్రమమైన. మణిప్రవాళముగా వుండే. Tamil * with Sanscrit మణిప్రవాళముగా వుండే. అరవము అనగా అరవమున్ను సంస్కృతమున్ను కలిసివుండేటది. he speaks Telugu * with Hindustani వాడు తెలుగు సగము తురకసగముగా మాట్లాడుతాడు. his speech was * with curses వాడు చెప్పడములో నడమనడమ తిట్లుతూ వచ్చినాడు.

To Interleave, in-ter-lēve', *v. a.* కాగిద పుస్తకములో నడమనడమ వట్టికాగిదములను తగిలించుట.

Interleaved, *adj.* నడమనడమ వట్టికాగిదాలు తగిలించబడ్డ.

To Interline, in-ter-līne', *v. a.* హంస పాదిపెట్టి నడమ వ్రాయుట.

Interlineation, in-ter-lin-ē-ā'shon, *n.s.* హంసపాదిపెట్టి నడమ వ్రాయడము. పంక్తినడుమ వ్రాయడము there were several *s in the letter ఆ జాబులో పఙ్క్తుల నడుమ కొన్నివక్తులు వ్రాసి వుండినవి.

Interlocution, in-ter-lō-cū'shon, *n. s.* సంభాషణ. సంవాదము. ప్రసంగము.

Interlocutor, in-ter-loc'ū-tor, *n. s.* ప్రసంగము చేసేవాడు, వాదించేవాడు. సంభాషణ చేసేవాడు.

Interloper, in-ter-lōp'ĕr, *n. s.* నిర్నిమిత్తముగా నడమవచ్చి పడేవాడు. he is a mere * పిడువట్టి నడికొల్లగాడు. they look upon him as an * ఈ కోలికి రావడమునకు వాడికి అధికారము లేదంటారు.

Interlude, in'ter-lūde, *n. s.* ఉపనాట్యము. అనగా నాటకములో పాత్రకు ఆ నీరా విమిత్తమై నడమనడమ ఆడే వుపనాట్యము.

Interlunar, in-ter-lū'nar, *n. s.* కృష్ణపక్షము, యిది చాంద్రశబ్దము.

Intermarriage, in-ter-mar'rāge, *n. s.* ఇచ్చి పుచ్చుకోళ్లు. వియ్యము.

To Intermarry, *v. n.* ఇచ్చి పుచ్చుకోళ్లు చేసుట, వియ్యమందుట.

To Intermeddle, in-ter-med'dle, *v. n.* కోలికి పోవుట, తెరువుకు పోవుట.

Intermediate, in-ter-mēd'yāte, *adj.* నడమ వుండే, నడిమి.

Intermediately, *adv.* నడమనడమ, మధ్యమధ్య.

Interment, in-ter'ment, *n. s.* పాతిపెట్టడము, భూస్థాపనము, యిది శవమును గురించినమాట. I was present at the * శవమును పూడ్చేటప్పుడు నేను వుండినాను.

Interminable, in-ter'min-able, *adj.* అంత్యములేని, తీరని, తుదముట్టని. an * task తీరనిపని, దిక్కుమాలిన పని.

Interminably, *adv.* అంత్యములేక. తీరక. తుదముట్టక.

To Intermingle, in-ter-ming'gle, *v. a.* కలుపుట, మిశ్రమము చేసుట.

Intermingled, *adj.* కలిపిన, మిశ్రమమైన.

Intermission, in-ter-mish'on, *n. s.* ఎడ. విడుపు, విరామము, విశ్రాంతి. without * ఎడలేక, తియ్యకుండా. విరామము లేకుండా.

To Intermit, in-ter-mit' *v. n.* నిలుచుట. విడుచుట. the fever did not * జ్వరము నడమ విడువలేదు. జ్వరము తియ్యకుండా కాచినది. when the rain *ted వాన తెరపి యిచ్చినప్పుడు.

Intermittent, in-ter-mit'tent, *adj.* నడమ నడమ విడిచే. విడిచి విడిచివచ్చే. an * fever విడిచి విడిచివచ్చే జ్వరము. ఆహిక జ్వరము. చలిజ్వరము.

To Intermix, in-ter-mix', *v. a.* కలుపుట. మిశ్రమము చేసుట.

Intermixture, in-ter-mix'tūre, *n. s.* మిశ్రమము.

Internal, in-ter'nal, *adj.* లోని. లోపలి.

Internally, in-ter'nal-ly, *adv.* లోగా, లోపల. I am * convinced of this ఇది అంతర్యములో నాకు తెలుసును.

International, *adj.* పరస్పరమైన. రెండు రాజాంగము లను గురించిన. * law రెండు రాజాంగములకు మధ్యవుండే నిబంధన. this word is not in any dictionary that I have seen.

Internuncio, in-ter-nun'shi-ō, *n. s.* మధ్యవర్తి.

రాయభారి.

To Interpolate, in-ter'pō-lāte, *v. a.* స్వకల్పనను నడమచేర్చుట. he *d this verse in the Amera Cosa వాడు యీ శ్లోకమునుచేసి అమర కోశము లోనడమ చేర్చినాడు. that poem is *d ఆ కావ్యములో కొన్ని కొత్త శ్లోకాలు కలిసివున్నవి.

Interpolation, in-ter-pō-lā'shon, *n. s.* కొత్తగా కల్పించి చేర్చినది. this verse is an * in the poem ఈ శ్లోకము ఆ కవివాక్కుకాదు.

To Interpose, in-ter-pōze', *v. a.* నడమపెట్టుట. అడ్డముపెట్టుట. he *d his shield డాలును అడ్డము పట్టినాడు. the king *d his authority to prevent the fight ఆ జగడమును నిలపడానకి రాజు తన అధికారమును అడ్డముపెట్టినాడు. at this place he has *d some remarks ఈ స్థలములో తాను నడమ కొన్ని విశేషములను చెప్పినాడు. God has *d a sea between these countries దేవుడు యీ రెండు దేశములకు నడమ వొక సముద్రమును పెట్టినాడు.

To Interpose, in-ter-pōze', *v. n.* అడ్డపడుట, నడమపడుట, మధ్యస్థముచేసుట. I *d to stop the dispute ఆ జగడాన్ని నిలపడానకు అడ్డపడ్డాను. Unless you * they will die నీవు నడమపోకుంటే వాండ్లుచత్తురు. he was going on to use more violent language when I *d to stop him వాడు యింకా నిందాతిట్టపోగా, నేనడ్డపడి నిలిపినాను. he *d between my brother and me మా అన్నకు నాకు మధ్యస్థముచేసినాడు. a sea *s between these two countries ఈ రెండు దేశాలకు నడమ వొక సముద్రము వున్నది.

Interposition, in-ter-pō-zish'on, *n. s.* అడ్డపడడము, నడమవుండడము, మధ్యపడడము. by your * I got the money నీవు నడమ వుండడముచేత ఆ రూకలు నాకు వచ్చినవి. నీ మధ్యస్థముచేత ఆ రూకలు నాకు వచ్చినవి. his * saved me వాడు అడ్డపడ్డందున నేను తప్పినాను. this was an * of providence ఇది ఈశ్వరాజ్ఞ. the * of the wall saved him గోడ నడమవుండడమువల్ల తప్పినాడు.

To Interpret, in-ter'pret, *v. a.* తెలియచేసుట, వివరించుట, అర్థముచెప్పుట, బోధపరచుట. or to translate భాషాంతరముచేసుట. to * a dream కలకు ఫలము చెప్పుట కలవిచ్చుట, కల విడిచి చెప్పుట. he *ed these words wrongly ఈ మాటలకు అపార్థముచేసినాడు. will you * for me? నాకు దుబాసితనము చేస్తావా.

Interpretation, in-ter-prē-tā'shon, *n. s.* వివరణము, అర్థము, తాత్పర్యము. or translation భాషాంతరము. wrong * అపార్థము. you put a wrong * upon his conduct వాడుచేసిన దాన్ని నీవు తప్పుగా భావించుకొన్నావు. the * clause in an act of parliament వ్యాఖ్యానము, సాంకేతిక శబ్దసూచిక.

Interpreter, in-ter'prē-tĕr, *n. s.* అర్థము చెప్పేవాడు, వ్యాఖ్యానముచేసేవాడు. దుబాసితనముచేసేవాడు. * of dreams కలకు ఫలముచెప్పేవాడు. కలలు విచ్చి చెప్పేవాడు.

Interpunction, in-ter-pungc'shon, *n. s.* (pointing between words or sentences) comma, full stop లు పెట్టడమును గురించిన శాస్త్రము.

Interregnum, in-ter-reg'num, *n. s.* (vacancy of the throne) మునుపటిరాజుపోయి యింకా రాజు యేర్పడకుండా వుండే సమయము. there was an * of ten months ఆ రాజుపోయి మళ్లీ రాజు యేర్పడకుండా నడమ గడిచిన పది నెలలు.

To Interrogate, in-ter'rō-gāte, *v. a.* అడుగుట, ప్రశ్నచేసుట.

Interrogation, in-ter-rō-gā'shon, *n. s.* ప్రశ్న. అడగడము. a note of * ప్రశ్న గురుతు (?)

Interrogative, in-ter-rog'a-tive, *adj.* ప్రశ్నార్థకమైన. an * pronoun ప్రశ్నార్థక సర్వనామము. who ఎవడు, where ఎక్కడ మొదలైనవి.

Interrogatively, *adv.* ప్రశ్నరీతిగా.

Interrogator, in-ter'rō-gāt-or, *n. s.* అడిగేవాడు, ప్రశ్నచేసేవాడు.

Interrogatory, in-ter-rog'a-tor-y, *adj.* ప్రశ్నార్థకమైన.

To Interrupt, in-ter-rupt', *v. a.* అడ్డగించుట. అభ్యంతరముచేసుట, ఆటంకముచేసుట, విఘాతముచేసుట. do not * him while he is talking వాడు మాట్లాడేటప్పుడు అడ్డము పోకు. that tree *s the view ఆ చెట్టు దృష్టికి అడ్డముగా వున్నది.

Interrupted, *adj.* అడ్డగించబడ్డ, ఆటంకముచేయబడ్డ, విఘాతముచేయబడ్డ.

Interruptedly, in-ter-rupt'ed-ly, *adv.* విడిచి విడిచి.

Interruption, in-ter-rup'shon, *n. s.* అభ్యంతరము, ఆటంకము, విఘ్నము, విఘాతము.

To Intersect, in-ter-sect', *v. a.* విభజించుట. the

road *s the forest ఆ యడివి నడమ త్రోవ పోతున్నది. there is a hedge that *s the field ఆ పొలానికి నడమ వొక కెలుగుపోతున్నది.

To Intersect, in-ter-sect', *v. n.* కలుసుట, సంధించుట. where these lines * ఈ గీతలు కలిసేస్థలమందు.

Intersected, *adj.* విభజించబడ్డ. a field * with small parts గనిమలు వేయబడ్డపొలము, పాదులుగల నేల, మడిచేను.

Intersection, in-ter-sec'shon, *n. s.* రెండుగీతలు కలిసే స్థలము.

To Intersperse, in-ter-sperse', *v. a.* అక్కడక్కడ వేసిపెట్టుట.

Interspersed, *adj.* అక్కడక్కడవుండే, చెదిరినట్టువుండే విరళముగావుండే. there are houses * among the hills ఆ కొండలలో చెదిరినట్టు అక్కడక్కడ వొకొక యిల్లు వున్నది.

Interspersedly, *adv.* అక్కడక్కడ, చెదిరినట్టుగా, విరళముగా.

Interstice, in'ter-stice, *n. s.* సందు, రంధ్రము, కంత. he packed the glasses in a box filling the *s with straw నడమనడమ కసువువేసి ఆ గ్లాసులను పెట్టెలో పెట్టినారు.

To Interwine, in-ter-wīne', **To Intertwist**, in-ter-twist', *v. a.* నడమపెట్టి పేనుట, నడమపెట్టి జడవేసుట. she *d her hair with flowers పువ్వులు పెట్టి జడ వేసినది.

Intertwined, *adj.* పేనిన అల్లిన, పెనిగిన, అనగివెనగిన. a silken cord * with gold సరిగవేసి పేనిన పట్టుతాడు.

Intertwining, *n. s* పెనిగినది. పెంటి.

Interval, in'ter-val, *n. s.* అంతరము, అవకాశము, ఎడము, మధ్యకాలము, రెంటికి నడమవుండే స్థలము, సందు. during that * ఆ మధ్యకాలములో. at *s we studied Sanscrit నడమనడమ సంస్కృతము చదివినాము. there was now an * of silence ఇంతలో నడమ సద్దణిగి వుండినది. in building the wall he left an * ఆ గోడ పెట్టడములో నడమ నడమ సందు విడిచినాడు. there are houses along the road and the *s are filled with gardens దారి పొడుగున యిండ్లున్ను నడమనడమ తోటలున్ను వున్నవి. it rained without * విడవకుండా కురిసినది.

To Intervene, in-ter-vēne', *v. n.* నడమవచ్చుట. he intended to marry but death *d పెండ్లి చేసుకో వలెనని వుండినాడు నడమ చావు వచ్చినది. a week *s between Christmas-day and New year's day క్రైస్తుమసుకున్ను సంవత్సరాదికిన్ని నడమ వారం దినములు వస్తవి.

Intervening, *adj.* నడమవచ్చే, నడమవుండే. the * feast నడమ వచ్చే పండుగ. the * house నడమ వుండే యిల్లు. at some * places నడమ నడమ.

Intervention, in-ter-ven'shon, *n. s.* మధ్యరావడము, మధ్యవర్తిత్వము. his * saved them అతడు మధ్య రావడముచేత వాండ్లు తప్పినారు. the * of the wall keeps off the wind ఆ గోడ నడమ వుండడముచేత గాలి లేక వున్నది. by the * of Providence దేవుడు అడ్డపడడముచేత.

Interview, in'ter-vû, *n. s.* దర్శనము.

To Interweave, in-ter-wēve', *v. a.* కలిపివేసుట, కలుపుట, కూర్చుట. he interwove the cotton with silk నూలు, పట్టుతో కలిపి నేశినాడు. he interwove his fingers with her's దాన్ని చెయ్యి గూర్చుకొన్నాడు.

Interwoven, *adj.* కలిపివేసిన, కలిసిన, కూర్చుకొన్న. Telugu * with Sanscrit సంస్కృత జటిలమైన ఆంధ్రము.

Intestate, in-tes'tâte, *adj.* మరణశాసనము వ్రాయని, మరణ సాధనము వ్రాయని. he died * ఉయిలు వ్రాయక చచ్చినాడు.

Intestinal, in-tes'ti-nal, **Intestine**, in-tes'tine, *adj.* లోని, పేగులలోని. * disease పేగులలోని రోగము. * commotion అంతఃకలహము, అంతశ్ఛిద్రము.

Intestines, in-tes'tins, *n. s. plu.* పేగులు.

To Inthral, in-thrâl', *v. a.* చిక్కించుకొనుట, దాసుడ్నిగా చేసుకొనుట, స్వాధీనము చేసుకొనుట, బంధించుట, యిది కావ్యశబ్దము. her beauty *led him దాని అందానికి లోబడ్డాడు.

Inthralled, *adj.* చిక్కుకొన్న, దాసుడ్నిగా చేసుకో బడ్డ, బంధీకృతుడైన, బద్ధుడైన, స్వాధీనము చేసుకో బడ్డ.

Inthralment, in-thrâl'ment, *n. s.* or slavery దాసత్వము, దాస్యము.

To Inthrone, *v. a.* సింహాసనము మీద కూర్చుండ బెట్టుట, పట్టాభిషేకముచేసుట, పట్టము గట్టుట.

Intimacy, in'ti-mac-y, *n. s.* అన్యోన్యత, ఐకమ

తర్గము. ఒద్దిక. విహితము.

Intimate, in'timáte, *adj.* అంతరంగమైన. అన్యోన్యమైన. an * friend అంతరంగ స్నేహితుడు. he has an * knowledge of Sanscrit సంస్కృతమందు నిశితమైన జ్ఞానము గలవాడు. they are * with him వాడికి వాండ్లు విహితులు. ఆప్తులు.

Intimate, in'ti-máte, *n. s.* అంతరంగుడు. ఆప్తుడు.

To Intimate, in'ti-māte, *v.a.* ఎరుకచేసుట, జాడగా యెరుకచేసుట. తెలియచేసుట.

Intimately, in'ti-máte-ly, *adv.* అన్యోన్యముగా. మిక్కిలి. he is * acquainted with Sanscrit వాడికి సంస్కృతము బాగా వచ్చును. the body and soul are * connected శరీరాత్మలు అన్యోన్యముగా చేరివున్నవి.

Intimation, in-ti-mā'shon, *n. s.* Apprisal, notice ఎరుకచేయడము. తెలియచేయడము. జాడ. సూచన. I sent him an * to this effect ఇందును గురించి వాడికి సమాచారము పంపించినాను. I had no * of this ఈ సమాచారము నాకు తెలియలేదు. దీన్ని నాకు తెలియ చేయలేదు.

To Intimidate, in-tim'i-dāte, *v. a.* జడిపించుట, దిగులుపడేటట్టు చేసుట.

Intimidated, *adj.* దిగులుపడ్డ. జడిసిన.

Intimidation, *n. s.* దిగులు. భయము. జడుపు.

Intire, *adj* యావత్తు. సమస్తమైన. See Entire.

Into, in'tŭ, *prep.* లోకి. లోపలికి. లోన. he entered * the house ఇంట్లోకి జొరబడ్డాడు. దూరినాడు. the tears came * her eyes కండ్లనీళ్ళు పెట్టుకొన్నది. mangoes came * season last week పోయిన వారములో మామిడిపండ్లు ఆరంభమైనది. because he came * their designs వాండ్ల ఆలోచనకు లోబడ్డాడు గనుక. he entered * their interests వాండ్ల పక్షమై పోయినాడు. he divided it * four parts నాలుగు భాగములుగా చేసినాడు. that field fell * the river ఆ పొలము యేటి కలిసి పోయినది. liquor that gets * the head తలకెక్కే సారాయి. he got the land * his power ఆ నేలను తనస్వాధీనము చేసుకొన్నాడు he made the cloth * a coat ఆ గుడ్డను వొక చొక్కాయగా కుట్టినాడు. he reduced it * powder పొడిగా చేసినాడు. he took it * his head to go there వాడికి అక్కడికి పోవలెనని పిచ్చిబుద్ధి పుట్టినది. you must take this * consideration దీన్ని నీవు ఆలోచించవలసినది.

Intolerable, in-tol'er-able, *adj.* తాళగూడని, సహించగూడని. పడరాని.

Intolerably, in-tol'er-ab-ly, *adv.* తాళగూడక. దుస్సహముగా. పడగూడక.

Intolerance, *n.s.* అన్యమత ద్వేషము, పరమత ద్వేషము. అసహిష్ణుత. ఓర్వలేనితనము. క్రౌర్యము. చూడలేనితనము. he shewed great * వాడు నిండా మతద్వేషిగా వుండినాడు.

Intolerant, in-tol'er-ant, *adj.* అన్యమతద్వేషియైన. పరమతద్వేషియైన. అసహిష్ణువైన. ఓర్వలేని. క్రూరమైన, చూడలేని. the Musulmans were very * తురకలు నిండా పరమతద్వేషులు.

To Intomb, *v. a.* పూడ్చుట, సమాధిలో పెట్టుట, యిది శవమును గురించినమాట.

Intonation, in-tó-nā'shon, *n. s.* పెద్దగొంతు. in reading ఉదాత్తస్వరము. they read with an unpleasant * పెద్ద గొంతుపెట్టి వికారముగాచదువుతారు.

To Intone, *v. a.* ఉదాత్తస్వరముతో చదువుట.

To Intoxicate, in-tox'i-cāte, *v. a.* మయకమును కలగచేసుట. మత్తు కలగచేసుట. సొక్కించుట. this wine *d him ఈ సారాయిచేత వాడికి మయకము వచ్చినది. pride *d him గర్వముచేత వాడికి వొళ్లు తెలియ లేదు.

Intoxicated, *adj.* మయకమెక్కిన. మత్తెక్కిన. సొక్కిన. he is * with pride వాడికి గర్వముచేత వొళ్ళు తెలియలేదు, స్మారకము తప్పినది.

Intoxicating, *adj.* మయకమును కలగచేసే. Opium is an * drug నల్లమందు మయకమును యిచ్చేటిది. * liquor సారాయి. మధు.

Intoxication, in-tox-i-cā'shon, *n. s* మయకము. మత్తు.

Intractable, in-trac'ta-ble, *adj.* దోవకురాని. స్వాధీనానికిరాని. మూర్ఖమైన. an * horse మొండి గుర్రము. they are * వాండ్లు యేదోవకున్ను వచ్చేవాండ్లు కారు.

Intractableness, *n. s.* అస్వాధీనత, మూర్ఖత, మొండితనము.

Intractably, *adv.* అస్వాధీనముగా, పదోవకురాక, మూర్ఖముగా, మొండితనముగా.

Intransitive, *adj.* అకర్మకమైన. an * verb అకర్మకక్రియ.

Intransitively, *adv.* అకర్మకముగా. this verb is

sometimes used * ఈ క్రియ కొన్నిచోట్ల అకర్మక ముగా ప్రయోగించబడుతున్నది.

To Intreat, *v. a.* బతిమాలుకొనుట. వేడుకొనుట.

To Intrench, in-trensh', *v. a.* కందకము తవ్వుట చుట్టూరు వల్లముగా తవ్వుట. he *ed the camp ఆ శిబిరము చుట్టూ కందకము తవ్వించినాడు. to invade అతిక్రమించుట. this *ed upon my time ఇందు చేత నాకు వృథాకాలహరణ మౌతున్నది. he *ed upon our rights మాస్వతంత్రములను అతిక్రమించు కొన్నాడు.

Intrenched, *adj.* కందకముగల. this fort is * ఈ కోటకు అగడ్త వున్నది. the army laid there * for ten days ఆ దండు చుట్టూ కందకము తవ్వుకొని అక్కడ పదిదినములు వుండెను.

Intrenchment, in-trensh'ment, *n. s.* అగడ్త. కందకము. వల్లము.

Intrepid, in-trep'id, *adj.* అతిధైర్యముగల. అతి వీరుడైన. నిర్భయుమైన. భయములేని.

Intrepidity, in-tre-pid'i-ty, *n. s.* ధైర్యము. నిర్భయత్వము. వీరత్వము.

Intrepidly, in-trep'id-ly, *adv.* తెంపుగా. ధైర్యముగా. నిర్భయముగా. శౌర్యముగా.

Intricacy, in'tri-cac-y, *n. s.* చిక్కు. సంకటము.

Intricate, in'tri-cate, *adj.* చిక్కైన. సంకటమైన.

Intricately, *adv.* చిక్కుగా. కలవరముగా.

Intricateness, *n. s.* చిక్కు. కలవరము.

Intrigue, in-treg', *n s.* కుట్ర. కృత్రిమము, తంత్రము. of a story or play కథా చమత్కారము. కథా సరణి.

To Intrigue, in-treg', *v. a.* కుట్రచేసుట. కృత్రిమము చేసుట.

Intriguer, *n. s.* కృత్రిముడు తంత్రవాది.

Intrinsic, in-trin'sic, *adj.* అంతర్గతమైన. or real నిజమైన. నిజమైన, వాస్తవ్యమైన. *force స్వశక్తి. See Calc: Review, No. IV. 569. స్వతస్సిద్ధమైన శక్తి. this jewel is handsome but its * value is trifling ఈ నగ సొగసుగా వున్నది అయితే దానియొక్క నిజమైన వెల స్వల్పము.

Intrinsically, *adv.* అంతర్యముగా. నిజముగా నిజముగా. వాస్తవ్యముగా. it is * worthless వాస్తవ్యముగా అది దుడ్డు చేయదు.

To Introduce, in-tru-duce'. *v. a.* ప్రవేశ పెట్టుట, దర్శనము చేయించుట, పరిచయము చేయించుట, he *d this man into the office వాణ్ని ఆఫీసులో ప్రవేశ పెట్టినాడు. he *d his hand into the hole ఆ బొందలో చెయ్యిదూర్చినాడు. he *d a string into the beed ఆ పూసలో దారమును గుచ్చినాడు. he *d me to them నాకు వారి దర్శనము చేయించినాడు. నన్ను వారికి పరిచయము చేయించినాడు. my father *d me into this school మా తండ్రి యీ పల్లెకూటములో నన్ను విడిచినాడు. this passage *s us into a garden ఈ దోవ వొక తోటలోకి కొంచబోయి విడుస్తున్నది. he *s this story in the 5th chapter ఈ కథను అయిదో అధ్యాయములో పెట్టినాడు, ప్రయోగించినాడు he *d many Hindustani words in this letter ఈ జాబులో నిండా తురక మాటలను పెట్టినాడు, ప్రయోగించినాడు. he *d these ideas into their minds ఈ అభిప్రాయములను వాండ్ల మనసులో పట్టేటట్టు చేసినాడు. he *d this custom among the bramins బ్రాహ్మణులలో యీ వాడికెను కలగ చేసినాడు he *d another subject మరి వొక ప్రస్తావము చేసినాడు మరివొక ప్రస్తావము యెత్తినాడు. he *d his reprimands by some friendly remarks చీవాట్లు పెట్టడానకు కొన్ని మంచిమాటలను పీఠికగా వేసుకొన్నాడు.

Introduction, in-tro-duc'shon, *n s.* ప్రవేశము, దర్శనము. పరిచయము. after the * of the thread ఆ దారము దూర్చిన తరువాత. or preface to a book అవతారిక. పీఠిక. after his * into the service వాడు ఆ పనిలో ప్రవేశించిన తరువాత.

Introductory, in-tro-duc'tor-y, *adj.* అవతారికగా వుండే పీఠికగా వుండే.

To Intrude. in-trude', *v. n.* అమర్యాదగా కోర బడుట. పిలువక వచ్చుట, పిలువక పోవుట. ప్రవేశించుట. this business *s on my time ఇది నాకాలా నికి వట్టికంటకము, కుందకము. she *d upon him while he was talking with his wife వాడు పెండ్లాముతో మాట్లాడుతూ వుండగా అది అమర్యాదగా కోరబడ్డది. అనగా వాండ్లకు యిబ్బంది చేసినది. thoughts of death will * in the middle of happiness సంతోషముగా వుండేటప్పుడు నడమ నడమ చావును గురించిన జ్ఞాపకము వస్తూవుంటున్నది. why should you * into their affairs? వాండ్ల సంగతికి నీవెందుకు పోతావు ప్రవేశిస్తావు. why should you * upon him? నీవెందుకు వీటు

వనికై వాడివద్దికి పోయినావు. But I * I అపరాధ క్షమము

To Intrude, in-trûde', *v. a.* చొరబెట్టుట, ప్రవేశ పెట్టుట. he *d several remarks వాడు కొన్ని మాటలను అధిక ప్రసంగముగా చెప్పినాడు. he *d himself into the business ఆ పనికి తాను అధిక ప్రసంగముగా పోయినాడు. I did not wish to * my brother upon you మా అన్నను కూడా పిలువకవచ్చి మిమ్ముల తొందర పెట్టడానకు నాకు యిష్టము లేదు. I did not wish to * my children upon him నా పిల్లకాయలను వాడి యింట్లో విడిచి వాణ్ని శ్రమపెట్టడమునకు నాకు యిష్టము లేదు. I did not wish to * myself upon him నేను వృథాగాపోయి అతణ్ని తొందరపెట్టడమునకు నాకు యిష్టములేదు.

Intruder, in-trûd'ĕr, *n. s.* చొరబడేవాడు, పిలువక వచ్చేవాడు, పిలువక పొయ్యేవాడు. they shut the door to keep off *s పరాయీలను లోనికి రాని వ్వకుండా తలుపు మూసిపెట్టినారు.

Intruding, *adj.* అన్యాయముగా ప్రవేశించే, చొరబడి తొందరపెట్టే. that dog is constantly * ఆ కుక్క అడుగడుక్కు వచ్చి చొరబడుతున్నది.

Intrusion, in-trû'zhon, *n. s.* అమర్యాదగా చొరబడ డము, చెప్పని విందు, పిలువక రావడము, పిలువని పేరంటము.

Intrusive, *adj.* అమర్యాదగా చొరబడే, నడమవచ్చి తొందరపెట్టే, పిలువకవచ్చే.

To Intrust, in-trust', *v. a.* ఒప్పగించుట, పరము చేసుట, వశము చేసుట.

Intuition, in-tû-ish'on, *n. s.* చూడగానే తెలుసుకోవ డము, అవలీలగా తెలుసుకొనే జ్ఞానము, రంజక మైన బుద్ధి. he understood it by an * దాన్ని అవ లీలగా తెలుసుకొన్నాడు సులభముగా తెలుసు కొన్నాడు.

Intuitive, in-tū'i-tive, *adj.* చూడగానే తెలుసుకొనే, అవలీలగా తెలుసుకొనే, రంజకమువలె, అంటుకొనే.

Intuitively, *adv.* అవలీలగా రంజకమువలె. he understood it * అవలీలగా గ్రహించినాడు, చూడ గానే తెలుసుకొన్నాడు, రంజకమువలె అంటుకొ న్నాడు.

Intumescence, in-tû-mes'ĕnce, *n. s.* ఉబ్బు, వాపు.

To Intwine, in-twīne', *v. a.* పేనుట, మెలిబెట్టుట.

Intwined, *adj.* పేనిన, మెలిబెట్టిన, మెలిపెట్టబడ్డ.

Inuendo, *n. s.* See Innuendo; which, spelt with double N, is right.

To Inundate, in-un'dāte, *v. a.* వెల్లువవచ్చి ముంచు కొని పోవుట. the river *d the field ఏరుపొర్లి ఆ పొలము మునిగిపోయినది.

Inundated, *adj.* వెల్లువలో మునిగిన. the country was * ఆ దేశము మునిగినది. the garden was * with rain ఆ తోటంతా జలప్రళయముగా వుండి నది. the room was * with blood ఆ యిల్లు నెత్తురు వెల్లువగా వుండినది. a country * with robbers దొంగల మయముగా వుండే దేశము. this town is * with cattle గొడ్లకు యిక్కడ వెల దొరకదు, ఈ వూళ్లో ఆవులు విస్తారము. the Telugu of Madras is * with foreign words చెన్నపట్టణపు తెలుగు నానాభాషలతో నిండివున్నది.

Inundation, in-un-dā'shon, *n. s.* జలప్రవాహము, వరద వెల్లువ ఉప్పెన. an * of visitors చూడ వచ్చేవాండ్ల గుంపు.

Inurbanity, *n. s.* అమర్యాద, నాగరికము లేమి, మడ్డి తనము, మోటతనము.

To Inure, in-ūre', *v. a.* అభ్యాసపరచుట, అలవాటు పరచుట పనుపరచుట, వాడిక పరచుట.

Inured, *adj.* అభ్యాసపడ్డ, అలవాటుపడ్డ, పనుబడ్డ, మరిగిన, వాడుకపడ్డ. he is * to that work ఆ పనికి బాగా జీరపడ్డాడు. he is * to the climate ఆ దేశపు నీళ్లు వాడికి వొంటిపోయినవి. he is * to the shame వాడు మొండికెత్తె వాడు సిగ్గుమాలిన గొడ్డు.

To Inurn, in-urn', *v. n.* పూడ్చుట, యిది శవమును గురించిన మాట.

Inutility, in-û-til'i-ty, *n. s.* అనుపయోగత్వము, అప్రయోజకత్వము, నిష్ఫలత్వము. this shews the * of the medicine ఇందుచేత ఆ మందు పనికిరాదని తెలుస్తున్నది.

To Invade, in-vāde', *v. a.* దండుయెత్తుకొని పోయి పడుట. they *d this country వాండ్లు దండు యెత్తి యీ దేశముమీద వచ్చి పడ్డారు. he covetously *d estate వాడు దురాశపడి ఆ యాస్తిని ఆక్రమించుకొన్నాడు, నోట్లో వేసుకొన్నాడు.

Invader, in-vād'ĕr, *n. s.* దండెత్తిపోయి పడేవాడు. an * of their rights వారి స్వతంత్రములను ఆక్ర మించుకొన్నవాడు.

Invading, *adj.* దండెత్తుకొని పోయిపడే. The * army

వచ్చే సేన.

Invalid, in-val'id, *adj* దుర్బలమైన, బలహీనమైన, నిస్సారమైన. చెల్లని. an * objection దుర్బలమైన ఆక్షేపణ. an * sepoy జగ్గ చానికి వుపయోగము కాని సిపాయి. vulgarly pronounced ఇనిమిటు సిపాయి.

Invalid, in-va-lēd', *n. s.* అశక్తుడు, బలహీనుడు, రోగి. I was an * yesterday నిన్న నాకు వొళ్ళు కుదురులేక వుండినది.

To Invalidate, in-val'i-dāte, *v. a.* దుర్బలము చేసుట, బలహీనము చేసుట. these words *d the agreement ఈ మాటలచేత ఆ వొడంబడిక దుర్బలమై పోయినది. చెల్లకపోయినది.

Invalidated, *adj.* దుర్బలమైపోయిన, బలహీనమైన. that law is * by this custom ఈ వాడికచేత ఆ చట్టము దుర్బలమై పోయినది చెల్లలేదు.

Invalide, *n. s.* రోగి, అశక్తుడు.

Invaluabe, in-val'ū-able, *adj* ఘనమైన. దివ్యమైన. మహా. శ్రేష్ఠమైన.

Invariable, in-vā'ri-able, *adj.* తిరగని. నిత్యమైన, నియతమైన. మారని. స్థిరమైన. this is an * custom ఇది యెన్నటికిన్ని పోని వాడుక. ఇది పొయ్యే వాడిక కాదు.

Invariably, in-vā'ri-ab-ly, *adv.* స్థిరముగా, నిత్యముగా, నియతముగా, తిరుగు లేక. almost * ఇంచు కెక్కు, ముఖ్యముగా.

Invasion, in vā'zhon, *n. s.* దండు యెత్తిపోయి పడడము. దివుడు. దాడి, అవాంతరము.

Invective, in-vec'tive, *adj.* దూషణ. నింద. he broke out into * దుర్భాషలుగా తిట్టినాడు.

To Inveigh, in-vā', *v. a.* దూషించుట, నిష్ఠూరము లాడుట.

To Inveigle, in-vē'gle, *v. a.* రుచిచూపి వంచించుట, మోసపుచ్చుట. they *d him into the wood అడివిలోకి వాణ్ని బులుపులు పెట్టి యీడ్చుకొని పోయినారు. Maricha *d Rama away మారీచుడు రాముణ్ని బులుపులుపెట్టి వంచించి దూరముగా తీసుకొని పోయినాడు.

Inveigler, in-vē'glėr, *n. s.* బులుపులు పెట్టి మోసపుచ్చేవాడు. వంచకుడు.

To Invent, in-vent', *v. a.* నవీనముగా కల్పించుట. they say that mercury *ed the lute నారదుడు మొదట వీణెను కల్పించినాడంటారు.

Invented, *adj.* కొత్తగా కల్పించిన.

Invention, in-ven'shon, *n. s.* కొత్తకల్పన. this is an * of his ఇది వాడు కొత్తగా కల్పించినది. Caulidasa shews wonderful powers of * కాళిదాసు యొక్క కల్పనా శక్తి అత్యద్భుతము.

Inventive, in-vent'ive, *adj.* కల్పనా శక్తిగల. the * faculty కల్పనా శక్తి.

Inventor, in-vent'or, *n. s.* కల్పించిన వాడు.

Inventory, in'ven-tor-y, *n. s.* జాబితా, పట్టీ.

To Inventory, in'ven-tor-y, *v. a.* జాబితా వ్రాసుట.

Inventress, *n. s.* కల్పించే స్త్రీ.

Inverse, in-verse', *adj.* తలకిందులైన. విపరీతమైన, విలోమమైన. he read the words in * order ఆ మాటలను తలకిందులుగా చదివినాడు. విలోమముగా చదివినాడు. the rule of three * విషమ త్రైరాశికము. their morals are in the * proportion of their civilization వాండ్ల నాగరికము యెంత యెక్కువో వాండ్ల నీతి అంత తక్కువగా వున్నది. the enmity between two sects is in the * proportion of their difference ఏ రెండు మతములకు భేదము యెంతస్వల్పముగా వున్నదో ఆ రెండు మతములకు వైరము అంత అధికముగా వున్నది.

Inversely, *adv.* తలకిందులుగా విపరీతముగా, విలోమముగా.

Inversion, in-ver'shon, *n. s.* తలకిందులుగా వుండడము వైపరీత్యము. After the * of the vessel ఆ పాత్రను బోర్లించిన తరువాత.

To Invert, in-vert', *v. a.* తలకిందులు చేసుట బోర్లించుట, వెనకముందు చేసుట.

Inverted, *adj.* తలకిందులైన, బోర్లించిన, వెనకముందైన.

Invertedly, *adv* తలకిందులుగా, బోర్లగా, వెనకముందుగా.

To Invest, in-vest', *v. a.* to enclose ముట్టుకొనుట. or to place వేసుట. or to confer ఇచ్చుట. the troops *ed the town దండు ఆ పట్టణమును ముట్టడి వేసుకొన్నది. clouds *ed the mountain మేఘములు పర్వతమును ఆవరించుకొన్నవి. he *ed his money in the funds వాడి రూకలను కుంఫిణిలో వేసినాడు. he *ed his money in land వాడి రూకలను భూమిమీద వేసినాడు. they *ed him with authority వానికి అధికార మిచ్చినారు. they *ed him with royal authority వాడికి పట్టము

కట్టినారు. they *ed him with the braminical thread వాడికి వుపనయనము చేసినారు.

To Investigate, in-ves'ti-gāte, *v. a.* విచారించుట, విమర్శించుట, పరిశీలన చేసుట.

Investigated, *adj.* విచారించబడ్డ, విమర్శించబడ్డ, పరిశోధించబడ్డ.

Investigation, in-ves-ti-gā'shon, *n. s.* పరిశోధన, విచారణ, విమర్శ (పరిశీ Colebr.)

Investiture, in-ves'ti-tūre, *n. s.* ప్రవేశించడము. he was appointed to this duty but died before his * ఈ వుద్యోగము వాడికి అయినది అయితే అందులో ప్రవేశించక మునుపే చచ్చినాడు. * with the braminical thread ఉపనయనము. * with the lingam. లింగోద్ధారణము.

Investment, in-vest'ment, *n. s.* ఒకటిమీద రూకలు వేయడము, ఒకదానిమీద వేసిన రూకలు, పెట్టుబడి, రూకలుపెట్టి కొన్న సరుకు. or siege ముట్టడి. after the * of his money in land వాడి రూకలను భూమిమీద వేసిన తరువాత. before the * of his money in merchandise వాడి రూకలను వర్తకములో పెట్టక మునుపు. he sold his * profitably వాడు తెచ్చిన సరుకును లాభముగా అమ్ముకొన్నాడు. he lost his * వాడి పెట్టుబడి రూకలు నష్టమై పోయినవి. after the * of his money in government securities వాడి రూకలను కుంపినీ పత్రములలో వేసిన తరువాత. after the * of the town ఆ పట్టణమును ముట్టడి వేసుకొన్న తరువాత.

Inveteracy, in-vet'er-ac-y, *n. s.* దీర్ఘత్వము, పురాతనము, ముదిరి వుండడము, మొండితనము. యిది రోగమును, చలమును గురించినమాట.

Inveterate, in-vet'er-āte, *adj.* దీర్ఘమైన, పురాతనమైన, ముదిరిన, మొండి. * hatred దీర్ఘద్వేషము, బద్ధవైరము. an * disease దీర్ఘరోగము, ముదిరిన రోగము. మొండిరోగము. an * error అనాదిగా వుండే భ్రమ, ఎంత చెప్పినా తీరని భ్రమ. an * custom అనాదిగా పూర్జితమై పట్టుబడి వుండే దుర్వాడిక. an * drunkard చెడ్డతాగుబోతు.

Inveterateness, in-vet'er-āte-ness, *n. s* దీర్ఘత్వము, పురాతనత్వము, ముదిరి వుండడము, మొండితనము. from the * of the disease it was hard to cure రోగము ముదిరి వుండడమువల్ల కుదరడముకష్టము.

Invidious, in-vid'yus, *adj.* అసూయాజనకమైన, ద్వేషము పుట్టించే, విరోధము పుట్టించే.

Invidiously, in-vid'yus-ly, *adv.* అసూయ పుట్టేటట్టుగా. ద్వేషము పుట్టేటట్టుగా.

Invidiousness, *n. s.* అసూయాజనకత్వము. on account of the * of this appointment ఈ వుద్యోగము అసూయను కలగజేసేటిది గనుక.

To Invigorate, in-vig'ō-rāte, *v. a.* బలమును కలగజేసుట. bathing *s us స్నానము ప్రాణము కలగజేస్తున్నది. an invigorating medicine సత్తువను కలగజేసే మందు.

Invigorated, *adj.* ప్రాణముకలిగిన. బలముకలిగిన, సత్తువవచ్చిన. being now * by bathing స్నానము చేయడమువల్ల వచ్చిన సత్తువ గలవాడై.

Invincibility, *n. s.* అజేయమైనశక్తి, అసాధ్యమైనశక్తి.

Invincible, in-vin'ci-ble, *adj.* అజేయమైన, అసాధ్యమైన, జయించకూడని, దుర్ఘటమైన, ప్రబలమైన. * ignorance (Dryden, Relig. Laici, line 200.) అసాధ్యమైన అజ్ఞానము. పవిధానా పోగొట్టకూడని అజ్ఞానము.

Invincibly, in-vin'ci-bly, *adv.* అసాధ్యముగా. జయించగూడక, దుర్ఘటముగా, ప్రబలముగా.

Inviolable, in-vī'ō-lable, *adj.* అంటరాని, చెరపరాని, అతిక్రమించగూడని, మించగూడని, మీరరాని, తప్పని. this money is * ఈ రూకలను అంటరాదు. he preserved an * silence regarding this ఎంత చేసినా యిందున గురించి వాడు నోరు తెరవలేదు. an * secret ఎంత మాత్రము బయట విడవరాని రహస్యము. a vow is * వ్రతము తప్పగూడనిది. an * promise తప్పగూడని వాగ్దత్తము, తిరగని మాట.

Inviolably, *adv.* అంటక, అతిక్రమించక, చెరపక, తప్పక. this was*concealed అది బయట రాకుండా దాచబడ్డది. he * promised to do it దాన్ని తప్పకుండా చేస్తానన్నాడు. I am * yours నేను ఖచ్చితగా నీవాణ్ని. the secret was * concealed ఆ పొక్కు బయటరాక అతిరహస్యములో వుండినది.

Inviolate, in-vī'ō-lāte, *adj.* చెరచగూడని, బయట విడవగూడని. * secret బయట విడవకుండా వుండిన అతిరహస్యము. the money was kept * యెవరూ అంటకుండా ఆ రూకలు దాచబడ్డవి.

Invisibility, in-viz-i-bil'i-ty, *n. s.* అదృశ్యత, కంటికి అగుపడమి. by reason of the * of the air ఆకాశము కంటికి అగుపడనిది గనుక.

Invisible, in-vis'i-ble, *adj.* అగోచరమైన, అదృశ్యమైన, కంటికి తెలియని. it became * అదృశ్యమైనది, మాయమైపోయినది. an * eclipse పాతాళగ్రహణము. her * (or slender) ancles దాని గూఢ గుల్ఫములు.

Invisibly, in-vis'i-bly, *adv.* అగోచరముగా, అదృశ్యముగా, కంటికి తెలియక. he came * అదృశ్యుడై వచ్చినాడు.

Invitation, in-vi-tā'shon, *n. s.* పిలువడము, రమ్మనడము, ఆమంత్రణము. at his * I went to Masulipatam అతడు రమ్మన్నందున బందరుకు పోయినాను. * to a feast విందుకు పిలువడము.

To Invite, in-vīte', *v. a.* పిలుచుట, రమ్మనుట, విందుకు పిలుచుట. they *d me నన్ను పిలిచినారు. they *d me to take a share in the business ఆ పనిలో నీవున్ను కలుస్తావా అని అడిగినారు. or to allure ఆశ కొలుపుట, ఆశపెట్టి ప్రేరేపించుట. she *d him to sit down by her తనదగ్గర వచ్చి కూర్చుంటావా అని అడిగినది. the pleasantness of this story *s us to read further on ఈ కథయొక్క మాధుర్యము యింకా పైనపైన చదివేటట్టు మాకు ఆశను పుట్టిస్తున్నది.

Inviting, *adj.* (alluring) మనోహరమైన, ముద్దైన, సరసమైన.

Invitingly, in-vit'ing-ly, *adv.* సరసముగా, మనోహరముగా.

Invocation, in-vo-cā'shon, *n. s.* ప్రార్థన, వేడుకోవడము, ధ్యానశ్లోకము, మంగళశ్లోకము, నాందిశ్లోకము.

Invoice, in'vōice, *n. s.* సరుకుల జాబితా, పట్టీ, చీటి, బీజకు.

To Invoke, in-vōke', *v. a.* ప్రార్థించుట, ప్రార్థించి పిలుచుట, మొరపెట్టుకొనుట, వేడుకొనుట యిది దేవుణ్ని గురించినమాట.

Involuntarily, in-vol'un-tar-i-ly, *adv.* అప్రయత్నపూర్వకముగా, అబుద్ధిపూర్వకముగా, తోచక, అనమ్మతముగా, అనమాధానముగా. he did it * అనమాధానముగా చేసినాడు. she yawned * దానికి తెలియక ఆవలింత వచ్చినది. on seeing him I * smiled వాణ్ని చూడగానే నాకు నవ్వు వచ్చినది. an offence committed * అబుద్ధిపూర్వకముగా చేసిన తప్పు. I paid the money * ఆ రూకలను అనమ్మతముగా చెల్లించినాను.

Involuntary, in-vol'un-tar-y, *adj* అప్రయత్నపూర్వకమైన, అబుద్ధి పూర్వకమైన, తోచకుండా వచ్చే, అనమ్మతమైన, అనమాధానమైన, మనసులేని. yawning is * తన్ను యెరుగకనే ఆవలింత వస్తున్నది. an * offence అబుద్ధిపూర్వకముగా చేసిన తప్పు. an * witness అనమ్మతిగా విధిలేక పలికిన సాక్షి.

Involution, in-vo-lū'shon, *n. s.* మెలి, తిరుగుడు. there are many *s in this story ఈ కథలో నానా తిరుగుళ్లు వున్నవి. * in arithmetic సమీంధానము.

To Involve, in-volve', *v. a.* కలుపుట, చిక్కించుకొనుట, చిక్కులపెట్టుట, తోబరచుట. why do you * yourself with such people? అటువంటివాండ్లతో యెందుకు కలుస్తావు. this *d me in difficulties అందుచేత సంకటములలో చిక్కుకొన్నాను. they *d it in obscurity దాన్ని మరుగుపరచినారు. this *d an expense of ten rupees అందుకు పదిరూపాయీలు కలవు పట్టినది. this *d me much expense దీనివల్ల నాకు నిండా రూకలు కలపైనది. his argument *s a contradiction వాడు చెప్పే న్యాయము విరుద్ధముగా అగుపడుతున్నది, అనగా వాడు చెప్పే న్యాయమే విరుద్ధముగా వున్నది. this *d me in a quarrel అందువల్ల నేను జగడమూడవలసి వచ్చినది. his ruin *d that of many అతని చెరుపు పరుల చెరుపుకున్ను కారణమైనది.

Involved, *adj.* కలిసిన, చిక్కుబడ్డ, తగులుకొన్న. this affair is * in obscurity ఆ వ్యవహారము అనుమానము లో తగులుకొని పడివున్నది. he was * in debt అప్పులో తగులుకొని వుండినాడు. he was * in the business ఆ పనిలో తగులుకొని వుండినాడు. an * sentence చిక్కుగా వుండే వాక్యము. an * style చిక్కుగా వుండే పాకము.

Invulnerability, *n. s.* అస్త్రాదిద్వారా అభేద్యత్వము, వజ్రశరీరత్వము. from his * అతనిది వజ్రశరీరము గనుక.

Invulnerable, in-vul'ner-able, *adj.* అవధ్యమైన, అభేద్యమైన, అక్షతమైన, గాయము చేయగూడని. prahlada was * ప్రహ్లాదుడు వజ్రశరీరిగా వుండినాడు, ప్రహ్లాదుడు అవధ్యుడై వుండెను. he was * to all their abuse వాండ్ల తిట్లు వాడికి తాకలేదు.

Invulnerably, *adv.* గాయముపడక, అక్షతముగా, అభేద్యముగా, అవధ్యముగా. he is * secure

వాడు అతిభద్రముగా వున్నాడు. they say that this medicine renders them * secure against snake-bites ఈ మందువల్ల తమ్ముఁన పాము యెంత మాత్రము కరవదంటారు.

Inward, in'wărd, *adj.* లోని, లోపలి. to offer an * prayer జపముచేసుట, ధ్యానముచేసుట, మానస పూజచేసుట.

Inward, in-wărd, *adv.* లోనికి. one door opens outward, but the other opens * ఒక తలుపు బయటికై తెరవబడు తున్నది మరియొకటి లోనికై తెరవబడు తున్నది.

Inwardly, in'wărd-ly, *adv.* లోన, లోపల. he is * convinced of this ఇది వాడికి లోపల తెలుసును.

Inwards, in'wărds, *adv.* లోనికి లోపలికి. they drew it * లోనికి యీడ్చినారు. a door that opens * లోనికై తెరిచే తలుపు. The Inwards, in'wărds, *n. s.* కడుపులోనివి, అనగా పేగులు.

To Inweave, in-wēve', *v. a.* కలిపి నేసుట.

Inwoven, *adj.* కలిపి నేసిన.

To Inwrap, in-rap', *v. a.* చుట్టుట.

Inwrapped, *adj.* See Wrapped.

Inwreathed, *adj.* See Wreathed

Inwrought, in-rôt', *adj.* See Wrought.

Ionick, *adj.* అయోనికు దేశసంబంధమైన. a pillar of the order అయోనికు దేశరీతైన లోదెగల స్తంభము.

Iota, yō'ta, *n. s.* లేశము. there is not an * of difference లేశమైనా భేదములేదు.

Ipecacuanha, ip-ē-cac-ū-an'a, *n. s.* వాంతి కావ డానకై యిచ్చే చూర్ణము. the కాకపాల is used as a substitute.

Irascibility, ī-ras-ĉi-bil'i-ty, *n. s.* ముంగోపి తనము.

Irascible, ī-ras'ĉi-ble, *adj.* ముంగోపి యైన.

Irascibleness, *n. s.* ముంగోపితనము.

Irate, *adj.* కోపము గల, ప్రచండమైన. యిది కావ్య సంబంధమైన. కావ్యశబ్దము.

Ire, īre, *n.s.* ఉగ్రము కోపము, యిది కావ్యశబ్దము.

Ireful, īre'fŭl, *adj* కోపముగల. ఉగ్రమైన. యిది కావ్యశబ్దము.

Ireland, *n. s.* ఐర్లండనే దేశము.

Iris, ī'ris, *n. s.* ఇంద్రధనుస్సు. of the eye కాలా మండలము. అనగా కనుపాపచుట్టూ వుండే మండలము a sort of flower ఒకవిధమైన పుష్పము.

Irish, *adj.* ఐర్లండనే దేశసంబంధమైన. an * man ఐరిషువాడు. the * ఐరిషు దేశస్థులు. he spoke in * ఐరిషు భాషను మాట్లాడినాడు.

To Irk, *v. a.* చీదర చేసుట. it *s his heart to see this దీన్ని చూడడము వాడికి అసహ్యముగా వున్నది.

Irksome, erk'sum, *adj.* అసహ్యమైన, చీదరైన, విసుకు బుట్టించే, పీకులాటైన, సంకటమైన. when we are ill every thing is * ఒళ్లు కుదురులేనప్పుడు యేదిన్ని చీదరగా వుంటున్నది. he considers this an * task ఇది విసుకు బుట్టించే పని అని అంటాడు. ఇది పీకులాట అంటాడు.

Irksomely, *adv.* అసహ్యముగా. చీదరగా. పీకులాటగా. విసుకుగా.

Irksomeness, *n. s.* అసహ్యము. చీదర. పీకులాట, విసుకు.

Iron, i'urn, *n. s.* ఇనుము. an * or goose ఇస్త్రీ పెట్టె. a firing * వాతకోల. *s plu. సంకెళ్లు. they put him in *s వాడికి సంకెళ్లు వేసినారు. fire *s అనగా poker, tongs and shovel అనే కొరముట్లు. sulphate of * అన్నభేది.

Iron, i'urn, *adj.* ఇనుప. an * box ఇనపపెట్టె. under his * sway అతని క్రూర ప్రభుత్వములో. he has an * hand వాడు తిగ్గరుడు. he has an * constitution దృఢ గాత్రుడు. * grey కాకి మెడ వన్నె నీలధూసర వర్ణము. an * bound coast కొండలమయముగా వుండే సాగరం. * mould తెల్ల బట్టను ఇస్త్రీ చేయడములోపడే యెర్రమచ్చ.

To Iron, i'urn, *v. a* to shackle with irons సంకెళ్లు వేసుట. he was *ed వాడికి సంకెళ్లు వేసినారు. or to smooth linen with an iron ఇస్త్రీ చేసుట.

Iron-bound, *adj.* కొండలమయమైన, అతి దుర్గటమైన. this is an * coast ఇది కొండలమయముగా వుండే సముద్రతీరము, అనగా శత్రువులకు అసాధ్యమైనది.

Iron-grey, *adj.* ధూమ్రవర్ణమైన, యిది గుర్రపు వర్ణమును గురించిన మాట. an *horse ధూమ్రవర్ణమైన గుర్రము, తెల్లని నలుపు కలిసిన వన్నెగల గుర్రము.

Ironical, ī-ron'i-cal, *adj.* నిందాస్తుతియైన. వక్రోక్తియైన. an * expression కుత్సితమైనమాట ఏలాగంటే you are indeed a very clever fellow ఆహా నీవు మంచిఘట్టివాడవు అనగా పనికిమాలిన వాడవు. if you leave your master, of course

he will be ruined నీవు యిటువంటిపని విడిచిపోతే వాడు చెడిపోతాడుగదా అనగా అతనికి నాశ తప్పదనిడని భావము.

Ironically, ī-ron'i-cal-ly, *adv.* నిందాస్తుతిగా, వక్రోక్తిగా.

Ironmonger, Ī'urn-mung-gĕr, *n.s* ఇనుప సరకుడు.

Ironmongery, *n. s.* ఇనుప సరుకులు.

Ironsmith, *n. s.* లోహకారుడు, కమ్మరవాడు, కర ములవాడు.

Ironstone, *n. s.* (a very strong sort of china-ware) నిండా ఘట్టిగావుండే నాశవిధమైన పింగాణి.

Ironwood, *n. s.* ఇనుమువంటి నాశవిధమైన మాను. పాలెమరం ?

Irony, Ī'run-y, *n. s.* వక్రోక్తి, నిందాస్తుతి. See Ironical.

Irradiancy, ir-rā̆d'yan-çy, *n. s.* ప్రకాశము.

To Irradiate, ir-rā̆d'yāte, *v. a.* ప్రకాశించుట.

Irradiated, *adj.* ప్రకాశించే

Irradiation, ir-rā-di-ā'shon, *n.s.* ప్రకాశము, ప్రభ.

Irrational, ir-rash'on-al, *adj.* తెలివిలేని, పశుప్రాయమైన, మూఢుడైన అచేతనమైన.

Irrationality, *n. s* అవివేకము, పశుప్రాయత్వము. మూఢత్వము.

Irrationally, ir-rash'on-al-ly, *adv.* అవివేకముగా, పశుప్రాయముగా, మూఢత్వముగా.

Irreclaimable, ir-rė-clā̆m'a-ble, *adj.* తిరిగి చక్కబడని, బొత్తిగా చెడిపోయిన, మళ్లీ బాగుగూడని. an * drunkard అసాధ్యమైన తాగుబోతు. being ruined by the sea this land is * సముద్రము చేత పాడైనందున యీ నేల తిరిగి చక్కబడదు.

Irreconcilable, ir-rec-on-çīl'a-ble, *adj.* దోవకు తేగూడని, పొందిక చేయగూడని, పొసగించగూడని, సమాధానపరచ గూడని. an *difference పొసగని వ్యత్యాసము.

Irreconcilably, *adv* దోవకుతేగూడక, ఇముడక, పొసగించగూడక, సమాధానము చేయగూడక. these two accounts are * opposed ఈ రెండు సంగతులు పొరటకొరట పరిపడక విరుద్ధముగా వున్నవి.

Irrecoverable, ir-rė-cuv'ĕr-able, *adj.* మళ్ళీఅతకలేని మళ్ళీకుదరని, మళ్ళీచక్కబడని, మళ్ళీదొరకని.

Irrecoverably, ir-rė-cuv'ĕr-ab-ly, *adv* మళ్ళీఅతకలేకుండా, మళ్ళీచక్కబడటానకు యెడము లేకుండా. he is * vicious వాడు అసాధ్యమైన దుర్మార్గుడు.

Irredeemable, *adj.* తిరిగి చేతికిరాని, మళ్ళీఅతకలేని. the money is now * ఆ రూకలు మళ్ళీవచ్చేవి కావు.

Irredeemably, *adv.* తిరిగి చేతికిరాక, మళ్ళీఅతకలేక. he is * ruined వాడు బొత్తిగా చెడిపోయినాడు.

Irreducible, ir-rė-dūçe'i-ble, *adj* తిరిగి సందర్భించని, మళ్ళీకూడని, మళ్ళీపొసగని.

Irrefragable, ir-ref'ra-gable, *adj.* అఖండనీయమైన, అనివార్యమైన, అపరిహార్యమైన, నిరాక్షేపమైన. this is an * proof ఇది నిరాక్షేపమైన నిరూపణము.

Irrefragably, ir-ref'ra-gab-ly, *adv.* అనివార్యముగా, ఖండించగూడక, నిరాక్షేపముగా, పరిహారములు చెప్పగూడక, రూఢిగా.

Irrefutable, ir-ref'ū-table, *adj* అనివార్యమైన, ఖండించగూడక, నిరాక్షేపమైన స్థిరమైన.

Irrefutably, *adv.* అనివార్యముగా, ఖండించగూడక, దృఢముగా.

Irregular, ir-reg'u-lar, *adj* అక్రమమైన. * charges నడమనడమ వచ్చే అధిక సెలవులు. * teeth వంకర టొంకరగా వుండే పండ్లు. * troops తక్కాలానికి పెట్టుకొన్న సిపాయీలు. he keeps * hours వాడికి కాలనియమము లేదు, అనగా వాడికి తిండి వేళకు తిండి, నిద్రవేళకు నిద్రలేదు.

Irregularity, *n. s* అక్రమము. irregularities in the surface మిట్టపల్లములు. an * in diet అపథ్యము.

Irregularly, ir-reg'ū-lar-ly, *adv.* అక్రమముగా.

Irrelevancy, *n. s.* అసంగతము, అసంబంధము.

Irrelevant, ir-rel'ė-vant, *adj.* అసంగతమైన, అసంబంధమైన.

Irreligion, ir-rė-lĭj'on, *n. s.* అనాచారము, నియమనిష్ఠలులేమి, భక్తిలేమి.

Irreligious, ir-rė-lĭj'us, *adj.* అనాచారమైన, నియమనిష్ఠలులేని, భక్తిలేని. an * book దుర్నీతిగా వుండే పుస్తకము. an * man నియమనిష్ఠలు లేని వాడు.

Irreligiously, ir-rė-lĭj'us-ly, *adv.* అనాచారముగా, నియమనిష్ఠలులేక, భక్తిలేక. he lived * నియమనిష్ఠలులేక వుండినాడు.

Irremediable, ir-rė-mēd'yable, *adj.* అనివార్యమైన, అపరిహార్యమైన, కుదరని, చక్కబెట్టగూడని, తీరని.

Irremidiably, *adv.* అనివార్యముగా, కుదరక, తీరక.

Irreparable, ir-rep'a-rable, *adj.* కుదరని, చక్కబెట్టగూడని, దిద్దగూడని.

Irreparably, ir-rep'a-rab-ly, చక్కబెట్టగూడక. దిద్ద గూడక. they are * ruined వాండ్ల సంసారము మళ్లీ కుదరదు.

Irrepressible, *adj.* అణగని. అణచగూడని నిలప గూడని. * drowsiness పోగొట్టగూడని తూగు.

Irreproachable, ir-rė-prōch'a-ble, *adj* అదూష్య మైన, అనింద్యమైన. దూషణలేని. నిష్కళంకమైన

Irreproachably, *adv.* దూషణలేక. నిందలేక. నిష్కళంకముగా. they lived * వాండ్లు లోకనింద లేకుండా బ్రతికినారు.

Irreprovable, ir-rė-prûv'a-ble, *adj.* అదూష్యమైన. అనింద్యమైన. నిష్కళంకమైన.

Irreprovably, *adv.* అనింద్యముగా. నిర్దోషముగా, నిష్కళంకముగా.

Irresistible, ir-rė-ẓist'i-ble, *adj.* అడ్డమాడగూడని అనివార్యమైన. ఎదిరించగూడని. ప్రబలమైన. ఎదురు లేని. (B. VII. III.) * laughter అణచగూడని నవ్వు. పట్టగూడని నవ్వు. humorous or witty సరసమైన. హాస్యకరమైన. her beauty was * దాని అందానికి ఆశ్చర్యపడని వాడులేడు.

Irresistibly, ir-rė-ẓist'i-bly, *adv.* అడ్డమాడగూడక. అణచగూడక, అనివార్యముగా. ఎదిరించగూడక. పట్టగూడక. this story is * ludicrous ఈ కథ వింటే నవ్వురాకపోదు. this story is * affecting ఈకథమువింటే మనసు కరగక వుండనేరదు.

Irresolute, ir-reẓ'ō-lūte, *adj.* డోలాయమానముగా వుండే. సందేహముగల. he was * అనుమానిస్తూ వుండినాడు. an * man ధైర్యము లేనివాడు.

Irresolutely, ir-reẓ'ō-lūte-ly, *adv.* అనుమానముగా. ఎటూతోచక. డోలాయమానముగా. సందేహముగా.

Irrsoluteness, Irresolution, ir-reẓ-ō-lū'shon, *n. s.* అనుమానము, డోలాయమానము, సందేహము.

Irrespective, Irrespectively, *adv.* మాత్రమే కా కుండా. the house * of its high price is a bad one ఆ యిల్లు అదనపు వెలగా వుండడమే కాకుండా పనికిరానిదికూడా. she * of her beauty is wise అది అందకత్తె మాత్రమే కాకుండా బుద్ధిమంతురా లున్ను.

Irresponsible, *adj.* ఒకరికి వుత్తరవు చెప్పవలసినది లేని. నిరంకుశమైన స్వతంత్రమైన.

Irretrievable, ir-rė-trēv'a-ble, *adj.* కుదరని చక్క బెట్టగూడని. దిద్దగూడని. దోవకు తేగూడని. మళ్ళీ ఆశలేని.

Irretrievably, *adv.* కుదరక చక్కబెట్టగూడక. దోవకు తేగూడక. నిరాశగా. మళ్ళీ ఆశలేక

Irreverence, ir-rev'er-ence, *n. s.* అగౌరవము. అమర్యాద.

Irreverent, ir-rev'er-ent, *adj.* అగౌరవమైన అమ ర్యాదైన.

Irreverently, ir-rev'er-ent-ly, *adv* అగౌరవముగా, అమర్యాదగా.

Irreversible, ir-rė-vers'i-ble, *adj* తిప్పగూడని. తిర గని. స్థిరమైన. an * decree తిరగనితీర్పు this is * ఇది సిద్ధము.

Irreversibly, *adv.* తిరుగులేక. సిద్ధముగా.

Irrevocable, ir-rev'ō-cable, *adj.* ఖండితమైన. తిప్ప గూడని. తిరగని.

Irrevocably, ir-rev'ō-cab-ly, *adv.* ఖండితముగా. తిరుగులేక. సిద్ధముగా. this is * decreed ఇది తిరుగులేని తీర్పు.

To Irrigate, ir'ri-gāte, *v. a.* నీళ్లు కట్టుట. నీళ్లు పారుట.

Irrigated, *adj.* నీళ్లుకట్టబడ్డ నీళ్లుపారిన. the fields that are * from this tank ఈ చెరువు నీళ్లు పారే భూమి. ఈ చెరువుకింది పొలము.

Irrigation, *n. s.* నీళ్లుకట్టడము. నీళ్లుపార్చడము.

Irritability, *n. s.* చిటచిట. చిరచిర. మంట. తాపము, తాపజ్వరము. Denman (Midwifery, I. 250) says "Glisson, who was physician to Queen Elizabeth has a right to be esteemed the father of the doctrine of irritability. He often seems to use the word perception for *; and * for sympathy, or disposition to consent.

Irritable, ir'ri-table, *adj.* చిటచిటలాడే. చిరచిర లాడే. మండిపడే. రేగే. this sore is very * ఈ పుండు తాకితే మహానొప్పుంది.

Irritated, *adj.* ఆగ్రహపడ్డ. రేగిన. మండిపడే. he was * వాడికి ఆగ్రహము వచ్చినది. రేగినాడు. the skin was * చర్మము కమిలిపోయినది.

Irritation, ir-ri-tā'shon, *n s.* ఆగ్రహము, రోషము, ఉపద్రవము. * of the skin కందడము. కమలడము. * in the throat నస. * of the system తాపే.

Irruption, ir-rup'shon, *n. s.* దండెత్తి పోయి పడ డము. దవుడు.

Is, iẓ, *the third person singular of* to Be యొక్క క్రియకు ప్రథమపురుష ఏకవచనము. he is వున్నాడు. the

king, that is, the late king ఆ రాజు అనగా ముసుపటిరాజు. See in the Grammar. It is often omitted, as అతడు నీతమ్ముడా is he your brother?

Ischury, is'cū-ry, *n. s.* మూత్రకృచ్ఛ్ర రోగము, నీరు కట్టురోగము.

Ish, (a termination added to an adjective to express diminution ; as) blackish ఈ షన్నీలమైన, కొంచెము నలుపుగా వుండే. saltish కొంచెము వుప్పుగా వుండే.

Isinglass, I'zing-glăss, *n. s.* ఒకవిధమైన చేప కడుపులో వుండే వొకవస్తువు, యిది కాయ్యలకు వేసే వజ్రము వంటిది.

Islam, *n. s.* తురక మతము.

Island, il'and, *n. s.* ద్వీపము, దీవి, లంక.

Islander, il'and-ĕr, *n. s.* ద్వీపవాసి, ద్వీపాంతరస్థుడు, దీవిమనిషి, లంకలో పుట్టినవాడు.

Isle, Ile, *n. s.* ద్వీపము, దీవి, లంక.

Islet, *n. s.* చిన్నదీవి, నీళ్లు నడమ వుండే తిప్ప.

To Isolate, *v. a.* (a foolish French word) ప్రత్యేకముచేసుట. ప్రత్యేకముగా వుంచుట. he ●d himself ఏకాకిగా వుండినాడు.

Isolated, is'ō-lāt-ed, *adj.* ఏకాంతమైన, ఏకాకి అయిన. a few ● facts భిన్నవాక్యములు. an ● instance is of no use ఒంటి సాక్ష్యము పనికిరాదు. by this quarrel France is ● from Russia ఈ జగడముచేత వారికి వీరికి వియోగము సంభవించినది, ఎడబాటైనది, వేరుబంధము కలిగినది.

Isolation, *n. s.* ఏకాంతవాసము, ఎవరినివాండ్లు లేక వొంటరిపాటుగా వుండడము.

Isosceles, ȳ-sos'ĕe-lēs, *adj.* సమానమైన రెండు రేఖలు గల త్రికోణముగల. an ● triangle డెల్టా అనే △ యీ అక్షరమువలె వుండే త్రికోణము.

Issue, ish'ūe, *n. s.* egress బయిటికి రావడము, పుట్టడము. before the ● of the troops from the Fort కోటలోనుంచి దండు బయిటికి రాకమునుపు. they made their ● by this door ఈ దారిగుండా బయిలుదేరినారు. the ● of new rupees commenced yesterday నిన్న కొత్తరూపాయీలు బయిలుదేరినవి. he prevented the ● of this order ఈ వుత్తరవును పుట్టకుండా నిలిపినాడు. the ● of this business is not yet known ఇది చివరకు యెట్లా తేలునో యింకా తెలియలేదు. point in law పొరాంశము. you say he wrote a will I say he did not, here we join ● వాడు వీలునామా వ్రాసినాడని నీవు అంటావు. నేను లేదంటాను యిదే మనకు ముఖ్యముగా వుండే విషయము. or conclusion ఫలము, ఫలితార్థము, తీర్పు, తేరుగడ, ముగింపు, అంతము, అవసానము తుద. the ● is with God దేవుడు యెట్లా చేస్తాడో అట్లా అవుతున్నది. in the ● his words proved true తుదకు వాడి మాటలు నిజమాయెను. this brought matters to an ● ఇందుతో అది తీరినది. they are at ● regarding this ఇందును గురించి జగడమాడుతున్నారు. or progeny సంతతి, సంతానము, వంశము. there are forty of his ● now living ఇప్పుడు అతని వంశస్థులు నలుబై మంది వున్నారు. he has no ● అతనికి బిడ్డలు లేరు. in a former ● మునుపు అచ్చుకొట్టిన కాగిదములో. an ● for humours రసిక కారడానికై కారపువత్తి పెట్టి చేసే వుండు. the doctor used the ●s in curing the disease కారపువత్తి వేసి వుండు చేసినాడు. the ● of blood (Luke VIII. 48 ప్రదరరోగము A†). కుసుమరోగము.

To Issue, ish'ūe, *v. n.* బయిలుదేరుట, బయటికి వచ్చుట, పుట్టుట. the water ●d from the hill కొండలోనుంచినీళ్ళు బయిలుదేలినది. they ●d forth by this door ఈ దోవగుండా బయిలుదేలినారు. this order ●d from the Court కోర్టులో యీ వుత్తరవు పుట్టినది. this summons ●d from the Magistrate ఈ సమ్మను పోలీసులో పుట్టినది. these four families ●d from one stock ఈ నాలుగు కుటుంబములున్ను వొక మూలపురుషునివల్ల కలిగినవి the smell that ●d from the flower ఆ పువ్వుముకొట్టేవాసన. rays that ●d from the sun సూర్యునిలోనుంచి ప్రసరించిన కిరణములు.

To Issue, ish'ūe, *v. a.* ఇచ్చుట. the magistrate ●d a summons పోలీసువాండ్లు సమ్మనుచేసినారు. the court ●d an order కోర్టులో వుత్తరవు పుట్టినది. he ●d payment జీతము యిచ్చినాడు.

Isthmus, ist'mus, *n. s.* కంఠభూమి, అనగా దేశానకు శిరస్సుకు నడమ కంఠమువుండేటట్టు రెండు దీవులకు నడమవుండేభూమి.

It, it, *pron.* అది, ఇది, దాన్ని, దీన్ని.

Italian, *n. s.* ఇటాలియన్ భాష. an ● ఇటలీదేశస్థుడు. the ●s ఇటాలియన్ వాండ్లు.

Italic, *adj.* ఒకవిధమైన ఒరొకపాటుగావుండే అక్షర

ముఖ్య. in the Bible at the head of every chapter the contents are printed in * టైపులో ప్రతి అధ్యాయముయొక్క సంక్షేపము ఆయా అధ్యాయముయొక్క మొదట ఆడోకపాటుగావుండే సన్న అక్షరములతో అచ్చువేయబడి వున్నది.

To Italicize, *v. a. to print a work in Italics* ఆడోకపాటుగావుండే సన్న అక్షరములతో అచ్చువేసుట. *the present sentence is *d* ఈ వాక్యము ఆడోకపాటుగావుండే సన్న అక్షరములతో అచ్చువేయబడియున్నది. *the *d words in the Bible are interpolations* హీబ్రూటైపులో లేని శబ్దములు ఇంగ్లీషు టైపులో ఆడోకపాటుగా వుండే సన్న అక్షరములతో అచ్చువేయబడియున్నవి.

Itch, itch, *n. s.* గజ్జి, తీట, దురద, నవ. or longing ఆతురము, ఆశ, గాదు, కొంతేగి తిరగడము, దూల. She has an * for abusing people అది నోరు కొవ్వి తిరుగుతున్నది.

To Itch, itch, *v.n.* దురదగావుండుట, దురదయెత్తుట, నవగావుండుట, నవయెత్తుట. my eye *es నా కన్ను నవగావున్నది. to * in the throat గొంతులో నవగావుండుట. having *ing ears (2 Tim. IV. 3. కర్ణకండూయనవిశిష్టాస్సంతః) చెవులు దురద పెట్టుకొని తిరిగే, యెవరు యేమి చెప్పుదురా అని తిరిగే.

Itching, *n. s.* దురద, నవ. in the throat నవ. desire ఆతురము ఆశ.

Itchy, *adj.* గజ్జిపట్టిన.

Item, Ī'tem, *n. s.* వస్తు. or notion, intelligence (a vulgar phrase) ఎరుక, సమాచారము.

To Iterate, it'er-āte, *v. a.* పునఃపునఃచేసుట, మళ్ళీ మళ్ళీచెప్పుట.

Iteration, it-er-ā'shon, *n. s.* పునఃపునఃచేయడము, మళ్ళీమళ్ళీచెప్పడము, పునరుక్తి, చర్వితచర్వణము. the * of a prayer మంత్రమును ఆవృత్తిచేయడము.

Itinerancy, *n. s.* ఊరూరుతిరగడము, దేశసంచారము.

Itinerant, ĭ-tin'er-ant, *adj.* ఊరూరుతిరిగే, దేశముమీద తిరిగే, దేశదిమ్మరియైన. an * preacher ఊరూరుతిరిగే బోధకుడు. * actors దేశముమీద తిరిగే భాగవత వేషగాండ్లు.

Itinerant, ĭ-tin'er-ant, *n. s.* ఊరూరుతిరిగేవాడు, దేశముమీదతిరిగేవాడు. *s చెంచు, పవాడి, లంబాడి మొదలైనవాండ్లు, దేశమ్మరాకులు.

Itinerary, ĭ-tin'er-ar-y, *n. s.* దేశసంచారచరిత్ర.

Itself, it-self', *pron.* అదే, యిదే, దాన్నే, దీన్నే. the question answers * ఆ ప్రశ్నలోనే దానికి వుత్తరమున్నది. అనగా ఆ ప్రశ్న తనకు తానే వుత్తరము చెప్పుతున్నది. the child saw * in the glass ఆ బిడ్డ తన్ను అద్దములో చూచుకొన్నది. of * దానికి అదే.

Ivenay, *n. s.* గోరంటచెట్టు.

Ivied, *adj.* See Ivy.

Ivory, Ī'vor-y, *n. s.* and *adj.* దంతము, దంతముతో చేసిన. * teeth ధావళ్యముగావుండేపండ్లు. * black ఒకవిధమైన నిగనిగలాడే నల్లవర్ణము.

Ivy, ī'vy, *n. s.* లతావిశేషము. యిది పాడుగుళ్ళు, యిండ్లు మొదలైనవాటి మీద అల్లి వుంటున్నది. an ivied tower తీగెల్లు మొలిచి పాడుబడివుండే బురుజు.

J జెయ్యి అనే అక్షరము. J. C. the abbreviation * for Jesus Christ. before J. C. క్రీస్తు పుట్టకమునుపు. after J. C. క్రీస్తు పుట్టిన తరువాత.

To Jabber, jab'bĕr, *v. n.* గందరగోళముగా మాట్లాడుట, తలాతోకలేక వదరుట, లొడలొడమనివాగుట. a *ing fool తలాతోకలేక మాట్లాడేవాడు.

Jabber, jab'bĕr, *n. s.* పనికిమాలినమాటలు, పిచ్చికూతలు.

Jabberer, *n. s.* one who talks inarticulately or unintelligibly గందరగోళముగా మాట్లాడేవాడు, లొడలొడమని వాగేవాడు.

Jacinth, jā'cinth, *n. s.* మణివిశేషము, సూర్యకాంతభేదము, పేరోజ. ఫిరోజా. A†. C†. పద్మరాగము. F†.

Jack, jack, *n. s.* a man's name ఇది కృష్ణయ్య అనడానకు అలక్ష్యముగా కిట్టయ్య అన్నట్టు John అనడానకు Jack అని ఆభాసనామము, యీ పేరు కొన్ని ఆయుధములకు కొన్ని యంత్రములకు వస్తున్నది. పలాగంచె. 2. a boot * బూట్సులు తీసేపంగల పలక. 3. a roasting * మాంసమును నిప్పుమీదను వాడ్చడానకు గుచ్చివుండే యినుపకడ్డిని తిప్పే పౌళయంత్రము. 4. a fish ఒక విధమైనచేప. 5. armour జీరా, కవచము. 6. a cup ఒక విధమైనగిన్నె. 7. a part of the musical instrument పిడిలో కెట్టెలో తంతులను మీటేపుల్ల. 8. a jackass మొగగాడిదె. a jacksparrow మొగపిచ్చుక. 9. flag or ensign

జెండా, also called Union * ఇంగ్లీషువారి పెద్ద ధ్వజము. 10. a * of all trades నాకు తెలియని పని లేదనేవాడు. *-a-lantern or * o'lantern కొరివి దయ్యము, అడివిలో వుండివుండి అగుపడే వెలుతురు. *-boots తొడలదాకావచ్చే పెద్ద బూట్సులు.

Jack, jack, *adj.* used as a word of scorn దిక్కుమాలిన. a * whore ఊరలంజ.

Jack, jack, *n. s.* a certain fruit పనసపండు. the English name jackfruit, is supposed to originate in the Malayalim name *chucka or chacca* : it is 'called *kathal* కథల్ in Hindustani.

Jackal, jack'âl, *n. s.* (spelt shakal by Colebrooke) నక్క. an old * వరుడు. సింహమునకు నక్క పరిచారకుడుగా వుండినదన్న కథనుపట్టి the lion's provider సింహదూత అని పేరువచ్చినది, దానిపట్టి they employed him as a * సమాచారములు తెలుసుకోవడానకు వాణ్ని పెట్టుకొన్నారు.

Jackanapes, jack'an-āps, *n. s.* కుంటకుర్రడు, కోతి.

Jackass, *n. s.* మొగగాడిదె.

Jackdaw, jack'dâ, *n. s.* ఒకవిధమైనకాకి. దీనికి మాటలు నేర్పుతారు.

Jacket, jack'et, *n. s.* చొక్కాయి, కుడుతా. a woman's * రవిక. I will dust your * నిన్ను కొట్టబోనుచూడు.

Jackfruit, *n. s.* పనసపండు.

Jacko, *n. s.* కిమ్ముడు.

Jack-spratt, *n. s.* or Coral Tree నేపారము.

Jack-tree, *n. s.* పనసచెట్టు.

Jacobin, *n. s.* (one who declares that kings have no right to power) రాజు అని వొక అధికారము లేదనేవాడు.

Jacobinism, *n. s.* రాజు అని వొక అధికారములేదనే మతము.

Jacobite, jac'ō-bīte; *n. s.* ఇంగ్లీషువాండ్లలోవుండే వొకకక్షి. అనగా రాజ్యభ్రష్టులైన జేంసుయొక్క వంశస్థులకు రాజ్యము కావలెననే వాండ్లు.

Jaconet, *n. s.* ఒకవిధమైన తెల్లాగుడ్డ.

Jade, jāde, *n.s.* పనికిమాలిన గుర్రపుతట్టు, పనికిమాలిన తొత్తు, పాపి. చండాలి. మొండికట్టె. a cunning * దొంగముండ.

Jaded, *adj.* అలసిపోయిన, ప్రాణమువిసికిన.

Jade-stone, *n. s.* a species of stone ఒకవిధమైన రాయి. See Agate.

Jadish, jād'ish, *adj.* చలగరమైన. చెడ్డ, దుష్ట, మొండి.

Jagannath, *n. s.* జగన్నాథము.

Jagg, jagg, *n. s.* పల్లు, కక్కు, మొర్రి. there are *s in the razor ఆ కత్తిలో మొర్రులున్నవి.

To Jagg, jagg, *v. a.* to cut into indentures, to cut into teeth like those of a saw పండ్లుగా చేసుట, కక్కుపెట్టుట, మొర్రిచేసుట.

Jagged, **Jaggy**, jag'gy, *adj.* పండ్లుగల, కక్కులుగల. మొర్రిగావుండే. the leaves of the Vepa-tree are * వేపాకు అంచులు పండ్లుపండ్లుగా వుంటవి.

Jaggory, **Jaggary**, *n. s.* గచ్చుబెల్లము, గారబెల్లము. Query is this word * a corruption of the Tamil Sakkurai?

Jaguar, *n. s.* ఒకవిధమైన చిరుతపులి.

Jail, jāl, *n. s.* చెరశాల, బందేఖానా.

Jail-bird, *n. s.* చెరశాలలోపడివుండేవాడు.

Jailer, **Jailor**, *n. s.* కారాగారాధ్యక్షుడు, చెరశాలాధిపతి, బందేఖానా విచారణకర్త. what, am I their *? నేనేమి వాండ్లను పట్టుకొని వున్నానా.

Jakes, *n s.* మురుగు పెరడు.

Jalap, jal'ap, *n. s.* తెగడవేరు. * powder తెగడచూర్ణము.

Jam, jam, *n. s.* made from fruit జాంబ్రద. అనగా చక్కెరతో పాకముపట్టిన పండ్ల గిజురు.

To Jam, jam, *v. a.* అణుచుట, ఇరికించుట, ఒత్తుట, నలుచుట. he *med the books into the box ఆ పుస్తకములను పెట్టెలో యిరికించినాడు.

Jammed, *adj.* ఇరుక్కొన్న, నలిగిపోయిన. I was * between the carriage and the wall బండికి గోడకు నడమ యిరుక్కొన్నాను. my hand was * and I could not pull it out నాచెయ్యి యిరుక్కొని తీయకూడక పోయినది there were fifty people * in the gateway ఆ గోపుర ద్వారములో యాభై మంది నలిగి పోయినారు.

To Jangle, jang'gle, *v. n.* గలగలలాడుట, వాగ్వాదము చేసుట.

To Jangle, jang'gle, *v. a.* గలగల లాడించుట, గంటను లొడలొడమని వాయించుట.

Janissary, **Janizary**, jan'i-zar-y, *n. s.* టర్కీ దేశపు సిపాయి.

Janitor, *n. s.* a porter కింకరుడు, కాపుడు.

Janty, jān'ty, *adj.* సొగసైన, కులుకైన.

January, jan'ū-ar-y, *n. s.* the 1st month in the

year మొదటి నెల.

Japan, ja-pan', *n. s.* ఒకవిధమైన మెరుగునూనె. దీన్ని వార్నిసు అంటారు.

To Japan, ja-pan', *v. a.* మెరుగునూనె పూసుట, వార్నిసు వేసుట.

Japaned, *adj.* మెరుగునూనె పూసిన, వార్నిసు వేసిన.

To Jar, jâr, *v. n.* పరస్పరము విరోధించుట, విరుద్ధముగా వుండుట, సరి కలియకపోవుట. this arrangement *red with interests of his family ఈఏర్పాటు వాడి వాండ్లకు సరిపడి వుండలేదు. this *s with his former statement వాడు మునుపు చెప్పిన దానికి యిది విరోధిస్తున్నది. these two fiddles * ఈ రెండు పిడీళ్లున్ను సరికూడి వుండలేదు. they are always jarring వాండ్లు యేవేళా వాగ్వాదమాడుతూవుంటారు. *ring పరస్పర విరోధమైన, అసంబంధమైన. అసందర్భముగా వుండే. a *ring sound అపస్వరము, విరుద్ధమైన స్వరము.

Jar, jâr, *n. s.* జాడి. or quarrel వాగ్వాదము, విరోధము, ఘర్షణ. or harsh sound అపస్వరము. a-jar ఓరవాకిలిగావుండే. the door was a-jar తలుపు వోరవాకిలిగా వుండినది.

Jargon, jâr'gon, *n. s.* అధ్వాన్నమైనభాష. పిచ్చిభాష.

Jasmine, *n. s.* మల్లెపుష్పము. బొండుమల్లె.

Jasper, jas'pěr, *n. s.* ఒకవిధమైన పచ్చరాయి, సూర్యకాంతి A†. దీన్ని కొందరు సూర్యకాంతమనిన్ని చంద్రకాంతమనిన్ని అంటారు.

Jaundice, jân'dice, *n. s.* కామాలరోగము, కామర్లరోగము. metaphorically అసహ్యము. గిట్టమి. వికారము, విరసము.

Jaundiced, jân'dist, *adj.* కామర్ల రోగముగల. అసూయగల, గిట్టని, విరసమైన.

To Jaunt, jânt, *v. n.* విహరించుట, సంచరించుట.

Jaunt, jânt, *n. s.* విహారము, సంచారము. he took a * to Pondicherry for ten days పుదుచ్చేరికి పది దినములు వేడుకగా పోయి వచ్చినాడు.

Jauntily, *adv.* సొగాయలుగా, నీటుగా, కులుకుగా.

Jauntiness, jân'ti-ness, *n. s.* సొగాయలు, నీటు, కులుకు.

Jaunty, *adj.* సొగాయలుగల, నీటైన.

Javelin, jav'lin, *n. s.* చిన్నయీటె, చెయ్యీటె.

Jaw, jâ, *n. s.* దవడ he died of locked * or of the lock * వాడు నక్కిళ్లుబడి చచ్చినాడు. పండ్లు కిట్టుకొని చచ్చినాడు. or tattle పిచ్చిమాటలు, పిచ్చి కూతలు.

Jawbones, *n. s.* దవడ యెముకలు.

Jawbreaker, *n. s.* అరవరానిదడి, ఇనుప శనగలు. this word is a * ఈ మాట అరవరానిదడిగా వున్నది.

Jawtooth, *n. s.* దవడ పల్లు.

Jay, jā, *n. s.* పాలపిట్ట, చాషము, కికిదివి.

Jealous, jel'us, *adj.* జారశంకగల, అనుమానపడే, సంశయపడే, అసూయపడే, జాగ్రతగల. a * huband పెండ్లాముమీద అనుమానపడే మొగుడు. a * wife మొగుడియందు అనుమానపడే పెండ్లాము. he is * of my getting that appointment ఆ వుద్యోగానికి నై బసుకుతాడు. he is * of my having influence with the governor గౌనరువద్ద నేను చాలి వున్నానని అసూయ పడుతాడు. he took * care of his scholars పిల్లకాయలమీద జాగ్రతగా వున్నాడు. you must keep a * eye over him నీవు వాణ్ని వోరకంట కనిపెట్టి వుండవలెను. a * God చలపాదియైన దేవుడు. Exod. XX. 5. పరమేశ్వరః పాపాగ్రోధీ. A†. ఎరిచ్చులుళ్ళ శేవరా F†. రోషముగల దేవుడు H†.

Jealously, *adv.* జారశంకగా, అనుమానముగా, అపనమ్మికగా, సంశయముగా, అసూయగా, చలపాదితనముగా, జాగ్రతగా.

Jealousy, jel'us-y, *n. s.* జారశంక, అనుమానము, అపనమ్మిక, సంశయము. అసూయ, ఓర్వలేనితనము, కడుపుమంట, చలపాదితనము, జాగ్రత. he shewed his * of my interference నేను ఆ జోలికి పోతానని దానిమీదనే కన్నుగా వుండినాడు.

Jeel, *n. s* or Jheel, (Indian word for marsh or lake) చెరువు.

To Jeer at, jēr, *v. a.* అపహాస్యము చేసుట, ఎగతాళి చేసుట.

Jeer, jēr, *n. s* ఎగతాళి, అపహాస్యము.

Jeerer, *n. s.* ఎగతాళి చేసేవాడు, అపహాస్యముచేసేవాడు.

Jeering, *n. s.* ఎగతాళి, అపహాస్యము.

Jehovah, je-hō'va, *n. s.* హెబ్రూభాషలో పరమేశ్వరుని పేరు

Jehu, *n. s.* వేగమందు ప్రసిద్ధుడైన వొకరథ సారథి. యిది సాధారణముగా బండివానికి పేరైనది.

Jejune, je-jūne', *adj.* నిస్సారమైన, నీరసమైన. this

book is written in a * style ఈ గ్రంథము వట్టి నీరసముగా వున్నది.

Jellied, *adj.* అముకు అముకుగావుండే, ముంజెవలెవుండే.

Jelly, jel'ly, *n. s.* అముకు అముకుగా వుండేటిది చక్కెరతో పాకముపట్టిన పండ్ల రసము. the unripe palm fruit is full of * తాటికాయలలో ముంజె వుంటున్నది. * (meaning pebbles; an Indian word corrupted from Telugu) జల్లిరాళ్లు. he was beaten to a * వాణ్ని పిండిమర్దనము చేసినారు, వాణ్ని నజ్జుగుజ్జులు చేసినారు.

Jemmy, *n. s.* a housebreaker's tool కన్నపు కోల. See Annual Regr. 1624. p. 44.

Jennet, jen'net, *n. s* చిన్న గుర్రము.

Jenny, *n. s.* పెద్ద రాట్నము.

To Jeopard, jep'ard, *v. a.* to put in danger to hazard ఒడ్డుట. తెగించుట. he *ed his life in this undertaking ఈ పనిలో తన ప్రాణాన్ని వొడ్డినాడు. why do you * your life? విపరీతముకు యెందుకు చేస్తావు. See To Jeopardy.

Jeoparded, *adj.* ఒడ్డిన, తెగించిన. the money is * ఆ రూకలు వచ్చేది నిజములేదు.

To Jeoperdy, jep'ard-y. *v. a.* ఒడ్డుట. తెగించుట, సాహసము చేసుట. the thieves jeopardied their lives and broke into the house ఆ దొంగలు ప్రాణానికి తెగించి ఆ యింట్లో దొరబడ్డారు.

Jeopardy, jep'ard-y, *n. s.* అపాయము, మోసము. in doing this he put his life in * ఇది చేయడము వాడి ప్రాణానికి అపాయము, మోసము.

To Jerk, jerk, *v. a.* చివుక్కున లాగుకొనుట. లటుక్కున గుంజుకొనుట. the fish took the hook and I *ed it upon the bank ఆ చేప గాలములో పడ్డందున దాన్ని చివుక్కున కట్టమీదికి లాగుకొన్నాను. or to lash చురుక్కున దెబ్బవేయుట.

Jerk, jerk, *n. s.* a smart quick lash చురుకు ముట్టే వేసే దెబ్బ. a sudden spring చివుక్కున లాగుకోవడము, లటుక్కున గుంజుకోవడము, he gave a * to the string ఆ దారిని చివుక్కున లాగుకొన్నాడు. one * dislodged the nail ఒక యీడ్పుతో ఆ ఆణి పెల్లగిలినది.

Jerkin, *n. s.* a jacket రవిక, అరచొక్కాయి. or pickle ఊరవేసిన నక్కదోసకాయ.

Jerusalem, *n. s.* జెరూశలేమనే పట్టణము.

Jessamine, jes'sa-mine, *n. s.* మల్లెపువ్వు. double * రెట్టమల్లె.

Jesses, *n. s.* ఆత్తెములు, అనగా డేగను చేతిమీద కెక్కించుకొనేటప్పుడు గోళ్లు గుచ్చుకోకుండా చేతిమీద కట్టుకొనేతోలు. యిందుకు వుదాహరణ. మను చరిత్ర. అ. v. వ ౨౩.

To Jest, jest, *v. a.* ఎకసెక్కమాడుట, పరిహాసము చేసుట.

Jest, jest, *n. s.* ఎకసెక్కము, ఎగతాళి, పరిహాసము. he became a * ఎగతాళికి యెడమైనాడు, పరిహాసానికి ఆస్పదమైనాడు. they make a * of his commands అతని వుత్తరవులు పిండ్లకు ఆట్లాటగా వున్నది. a book of *s ఎగతాళి కథల పుస్తకము. he did it in * ఎగతాళికి చేసినాడు, ఆట్లాటకు చేసినాడు. surely you are in * నీవు యెగతాళికి అంటావు, నీవు ఆట్లాటకంటావు. I was in * నేను ఆట్లాటకంటిని.

Jester, *n. s.* హాస్యగాడు, కోణంగి.

Jesting, *n. s.* ఎగతాళి, హాస్యము, కోణంగితనము.

Jesuit, *n. s.* సన్యాసివేషము, అనగా రోమన్ కాథలిక్కు మతస్థుడైన వొకవిధమైనసాధివి. కుత్సితుడు, తంత్రవాది.

Jesuitical, *adj.* జెస్యూయిటు మతసంబంధమైన, కపటమైన, కృత్రిమమైన, తంత్రవాదియైన, వంచనైన this is a * trick ఇది తెడుమోసము, ఇదిపాపిష్ఠి కుయుక్తి.

Jesuitically, *adv.* కృత్రిమముగా, కపటముగా, కుత్సితముగా, వంచనగా.

Jesuitry, *n. s.* కృత్రిమము, కుత్సితము, కాపట్యము, చమత్కారము, దురాలోచన.

Jesus Christ, *n. s.* యేసుక్రీస్తు. the sacred name is thus written in the various versions (Acts XVI. 31). "The Lord Jesus Christ" ప్రభో యేసుక్రీస్తే A†. ప్రభూయేసుక్రీస్తు B†.

Jet, jet, *n. s.* a certain stone usually black ఒకవిధమైనదల్ల రాయి. a *of water పైకి యెగిసిననీళ్ళు. *-black కారునలుపు. కాటుకనలుపు.

To Jet, jet, *v. n.* See To Jut.

Jetsam, *n. s.* సముద్రములోనుంచి గట్టుకుకొట్టుక వచ్చినకర్ర.

Jetty, jet'ty, *n. s.* for shipping రాళ్ళుకట్టినరేవు. వాడ సరుకుదిగే రేవు.

Jetty, jet'ty, *adj.* కాటుకనలుపైన.

Jeu d' esprit, *n. s.* ఎగతాళి, హాస్యము, నగుబాటు.

సరసము.

Jew, *n. s.* యూదియాదేశస్థుడు, యహూదియ్యుడు. or covetous man పిశినారిబంట.

Jewel, jû'el, *n. s.* రత్నము, మణి. or ornament ఆభరణము, సొమ్ము, నగ. a nose * బులాకి నత్తు, ముక్కర. she is a * of a wife అధికారాన్ని రత్నము. come along my * కూడా రా నాయన.

Jewelled, *adj.* రత్నఖచితమైన, రాళ్ళుచెక్కిన.

Jeweller, jû'el-lĕr, *n. s.* రత్నాలవర్తకుడు, నగల వర్తకుడు, నగలుచేసేవాడు. *'s gold సొగసు బంగారు, యిది తంజాకులో భేదము.

Jewellery, *n. s.* రత్నములు, రాళ్ళనగలు, నగలు.

Jewelry, *n. s.* ఆభరణపుకొట్టు. నగలువుంచేగది.

Jewess, *n. s.* యూదియాదేశపు స్త్రీ. యహూదియ్య నారి.

Jewish, *adj.* యూదియాదేశ సంబంధమైన. or covetous పిశినారి బంటయైన.

Jewry, *n. s.* యూదియాదేశము, యూదియావాండ్ల పేట.

Jews-harp, jûz'hârp, *n. s.* మోర్సింగు.

Jezebel, *n. s.* బైబిలులో వచ్చేవొక దుర్మార్గురాలి పేరు, అతిదుష్టురాలు, క్రూరురాలు చుప్పనాతి, కూర్ప నఖ.

Jib, *n. s* త్రికోణముగా వుండేవాడయొక్క ముక్కు చాప.

To Jib, *v. n.* తలవంచుట.

Jib-boom, *n. s.* వాడయొక్క ముక్కుకర్ర.

Jiffy, *n. s.* క్షణము, యిది నీచపదము.

Jig, jig, *n. s.* చిందులుదొక్కడము, దృతముమీద ఆడే ఆట, దృతముమీద పాడేపాట, సారంగ రాగము. to dance a * చిందులు దొక్కుతూ ఆడుట.

Jilt, jilt, *n. s.* మోసకత్తె, మాయలాడి.

To Jilt, jilt, *v. a.* ఆడితప్పుట, మోసముచేసుట. she *ed him పెండ్లి ఆడుతానని వాణ్ని మోసము చేసి నది.

To Jingle, jing'gle, *v. n.* గలగలలాడుట, ఘల్లుఘల్లు మనుట. I heard the money * in his pocket వాని జేబులో రూకలు గలగల మనగా విన్నాను. jingling bracelets కంకణములు. * anclets గజ్జె గొలుసు.

Jingle, jing'gle, *n. s.* గణగణమనేధ్వని, గలగలమనే ధ్వని, ఘల్లుఘల్లుమనేధ్వని.

Jingall, *n. s.* Indian word ఒకవిధమైన పెద్దతుపాకి.

Jirk, *n. s.* See Jerk.

Job, job, *n. s.* పని, కూలిపని, కొద్దిపని, చిల్లరపని, యిది నీచమాట. the bearers got two *s yesterday నిన్న బోయీలకు రెండు తేపలు కూలిచిక్కినది. a * horse బాడిగె గుర్రము, కూలిగుర్రము.

To Job, *v. n.* కూలినాలిచేసుకొని పొట్టబోసుకొని బ్రతుకుట. a *bing carpenter చిల్లరపనిచేసి పొట్ట బోసుకొనేవడ్లవాడు.

Jobation, *n. s.* చీవాటు. యిది నీచమాట.

Jobber, job'bĕr, *n.s.* కూలినాలి చేసుకొని పొట్టబోసు కొనేవాడు.

Jobbernawl, *n.s.* తలపుర్రె, పిచ్చివాడు, యిది యెగ తాళిమాట.

Jockey, jock'é, *n. s.* పందెపు గుర్రము యెక్కేవాడు. or dealer దలాలి, మోసగాడు.

To Jockey, jock'é, *v. a.* వంచించుట, మోసము చేసుట. he *ed me in this business పితలాటక ముగా నన్ను తొలంగదోసి ముందు మించుకొన్నాడు.

Jocose, jö-cōse', *adj.* ఎగతాళియైన, పరిహాసమైన, సరసమైన. a * man రసికుడు, సరసుడు, హాస్య గాడు. a * letter ఎగతాళిజాబు. * songs ఎగతాళి పాటలు.

Jocosely, jö-cōse'ly, *adv.* పరిహాసముగా, సరస ముగా.

Jocoseness, *n. s.* పరిహాసము, రసికత, సరసత.

Jocular, joc'ú-lar, *adj.* పరిహాసమైన, రసికుడైన, సరసమైన.

Jocularity, *n. s.* పరిహాసము, ఎగతాళి, రసికత, సర సత.

Jocularly, *adv.* ఎగతాళిగా, పరిహాసముగా, రసికత్వ ముగా, సరసముగా.

Jocund, joc'und, *adj.* ఉల్లాసముగల, వేడుకగావుండే.

To Jog, jog, *v. a.* కదిలించుట, కుదిలించుట, తోసుట. how can I write if you * the table నీవు మేజను కదిలిస్తే నేనెట్లా వ్రాతును. he *ged me with his elbow as a hint మోచేతితో పొడిచి సైగచేసి నాడు. I did this to * his memory వాడికి జ్ఞాపకమువచ్చేటందుకు యిట్లా చేస్తిని.

To Jog, jog, *v. n.* ఊగులాడుతూపోవుట. he was *ging along the road వాడు వూగులాడుతూ వస్తూ వుండినాడు. the work now *s on very well పని యిప్పుడు బాగా జరుగుతున్నది, సాగు

తున్నది. this table *s ఈ మేజ ఆడుతున్నది. కదులు తున్నది. they *ged on after him వాని వెంట పోయినారు.

Jogging, *n. s.* కదలడము.

To Join, jôin, *v. a.* చేర్చుట, కూర్చుట, జతచేసుట. జోడించుట, కలుపుట. he *ed the planks ఆ పలకలను చేర్చినాడు. he *ed his hands చేతులు జోడించుకొన్నాడు, అంజలిచేసినాడు. he *ed these two regiments together ఈ రెండు పటాళములను ఒకటిగా కలిపినాడు. I *ed the company గుంపులో చేరినాను. many *ed them వాండ్లతో నానామంది కలిసినారు. the priest *ed them in marriage పాదిరివాండ్లకు పెండ్లి చేసినాడు. he *ed the horses to the carriage బండికి గుర్రాలను వేసినాడు. they *ed battle యుద్ధానకు రెయిరెయి కలిసినారు. I *ed my advice to his వానితోటి పాటు నేనున్ను బుద్ధి చెప్పినాను.

To Join, jôin, *v. n.* చేరుట, కలుసుట, కూడుట. the two roads * here ఇక్కడ రెండుదారులు కలుస్తవి. they *ed hand in hand వాండ్లు ఒకచెయ్యిగా వుండినారు. these two houses *ed ఈ రెండు యిండ్లు కలిసివున్నవి, చేరివున్నవి. they all *ed in abusing him వాన్నితిట్టడానకు అందరు ఒకటిగా కలిసినారు, చేరినారు. *-hand గొలుసు అక్షరము.

Joined, *adj.* చేరుకొన్న, చేరిన, కలిసిన.

Joiner, jôin'ĕr, *n. s* వడ్లవాడు.

Joinery, *n. s.* వడ్లపని.

Joining, *n. s.* కూర్పు, సంతన, అతుకు.

Joint, jôint, *n. s.* కీలు, గణుపు. the *s of the back bone వెన్నుపూసలు. the * of the hip తొంటి నడుగులు. a * of meat or mutton ఒక అవయవము, అనగా ఒక భుజము, ఒక తొడ మొదలైనవి. he bought the sheep for a rupee and by selling the *s separately he gained two rupees ఒకరూపాయకు వేటనుకొని తుండించి అమ్మినందున రెండురూపాయీలు వచ్చినవి. his wrist was out of * వాడిమణికట్టు తొలిగినది. this business is all out of * ఈ పని తారుమారు అయిపోయినది. గందరగోళముగా వున్నది. the times are out of * ఇది విపరీతకాలముగా వున్నది. or knot in wood ముడి, బుడిపి.

Joint, jôint, *adj.* సముదాయమైన, సమష్టియైన, ఉమ్మడిగావుండే. a * concern పొత్తుగావుండే వ్యాపారము. * stock పొత్తుగావుండే రూకలు. * consent ఏకసమ్మతి. they made a * attack upon me అందరు ఒకటిగా నామీద పడ్డారు. * heirs తనతోటిపాటిపాలివారులు, సరిపాలివాండ్లు, భాగినః A†. (See fellow heirs) In Rom. VIII. 17. క్రీస్తునసహాధికారిణః A†.

To Joint, jôint, *v. a.* గెణుపు గెణుపులుగా తెగనరుకుట.

Jointed, jôint'ed, *adj.* కీళ్ళుగల, గెణుపులుగల. a * baby కీలుబొమ్మ.

Jointly, jôint'ly, *adv.* సముదాయముగా, సమష్టిగా, పొత్తుగా; ఉమ్మడిని, చేరికగా, జతగా.

Jointstool, *n. s.* నాలుకాళ్ళ పీట.

Jointure, jôint'úre, *n. s.* స్త్రీధనము. అనగా వివాహకాలములో కూతురి స్వంత అనుభవానికై తండ్రి యిచ్చిన ధనము.

Joist, jôist, *n. s.* the secondary beam of a floor వాసము. plu. వాసాలు.

Joke, jōke, *n. s.* పరిహాసము, ఎకసెక్కము, ఎగతాళి. that difficulty is a * to this one ఆ కష్టము ఎక్కడ యీ కష్టమెక్కడ. practical *s ఎగతాళిగా మొక్కవరచడము, గద్దిలివించడము. they cut *s at me నన్ను యెగతాళి చేస్తారు. (Welln. Despatches.)

To Joke, jōke, *v. n.* ఎగతాళిచేసుట, పరిహాసము చేయుట. I thought he was joking వాడు యెగతాళి చేస్తాడనుకొంటిని.

Joker, *n. s.* ఎగతాళి చేసేవాడు, పరిహాసము చేసేవాడు.

Joking, *n. s.* ఎగతాళి, పరిహాసము. See Raillery.

Jokingly, *adv.* ఊరికె, ఎగతాళికి. పరిహాసముగా.

Jole, jōle, *n. s.* చంప, మూతి, చేపయొక్క తలకాయ. they were sitting cheek by * with him వాండ్లు ఒకరి పక్కను ఒకరు కూర్చుండినారు.

Jollily, *adv.* ఉల్లాసముగా, ఉత్సాహముగా.

Jollity, jol'li-ty, *n. s.* ఉల్లాసము, ఉత్సాహము.

Jolly, jol'ly, *adj.* ఉల్లాసముగా వుండే, ఉత్సాహముగా వుండే. దేహపుష్టిగా వుండే. or proper తగిన. దివ్యమైన, మంచి.

Jolly-boat, *n. s.* వాడతోకూడా వుండే ఒకవిధమైన చిన్న పడవ.

To Jolt, jōlt, *v. n.* కదలుట, కుదులుట. this rough road makes the carriage * ఈ దారి మిట్టా పల్ల

. ముగా వుంచేటందువల్ల బండి కుదులుతున్నది.

To Jolt, jōlt, *v. a.* కుదిలించుట, ఎత్తివేసుట.

Jolt, jōlt, *n. s.* కదలడము, కుదలడము.

Jolthead, jōlt'hed *n. s.* మందమతి, మూఢుడు, జడుడు.

Jolting, *n. s.* కదలడము, కుదలడము.

Jonquil, *n. s.* జాతిపుష్పవంటి వొక పుష్పము.

Jordan, norden, jôrdn, *n. s.* ఉచ్చపటికము, ఉచ్చ కుండ. యిది యిప్పుడు చెప్పేమాట కాదు.

Jorum, *n. s.* చెంబు, అనగా చషకము.

Joseph, *n. s.* a proper name ఒక మహాపురుషుడు, పరస్త్రీ వర్జితుడు, సారంగధరునివంటివాడు. యితని చరిత్రము బైబిలు మొదటి కాండలో వున్నది.

To Jostle, josle, *v. n.* తోసుకొనిపోవుట, పైనబడుట, he *d me and the box on my head fell down వాడు నన్ను తోసుకొనిపోయి నందున నాతలమీది పెట్టె దిగువబడ్డది. they *d me and robbed me నన్ను అటూఇటూ తోసి దోచుకొన్నారు.

Jot, jot, *n. s.* రవంత, లవలేశము. there is not a * of difference between the two ఈ రెంటికి రవంతైనా భేదములేదు. he repeated what he said before without abating a * or tittle లవలేశమైనా తక్కువలేక ముందర చెప్పినదాన్నే చెప్పినాడు.

To Jot, jot, *v. a.* టూకిగా వ్రాసుకొనుట. he *ted down a memorandum టూకిగా యాదాస్తు వ్రాసుకొన్నాడు.

Journal, jur'nal, *n. s.* దినచర్య. or public * ప్రతిదినము వేసే సమాచార పత్రిక. అనగా News-paper. a merchant's * నానాటి కిర్దులెక్క.

Journalist, jur'nal-ist, *n. s.* దినచర్య వ్రాసేవాడు.

To Journalize, *v. a.* దినచర్య వ్రాయుట, యిది సుశబ్దము కాదు.

Journey, jur'nē, *n. s.* ప్రయాణము.

To Journey, jur'nē, *v. n.* ప్రయాణము పోవుట.

Journeyman, jur'nē-man, *n. s.* పనివాడు, కూలివాడు, ఒకడి చేతికింద కూలికి పనిచేసేవాడు.

Journeywork, *n. s.* ఒకడి చేతికింద కూలికి చేసేపని, కూలిపని.

Joust, just, *n. s.* బల్లెములతో వేడుకగా చేసే యుద్ధము. మృషామృధము.

To Joust, just, *v. n.* బల్లెములతో వేడుకకు పోట్లాడుట, మృషామృధము చేసుట.

Jove, *n. s.* ఇంద్రుడికి యిది వొక పేరు.

Jovial, jō'vi-al, *adj.* ఉల్లాసమైన, ఉత్సాహముగల, సరసమైన. రసికులైన. a * fellow రసికుడు సరసుడు. a * companion చెలికాడు, సరివుద్దిగా వుండే వాడు.

Joviality, *n. s.* ఉల్లాసము, సరసత, రసికత.

Jovially, jō'vi-al-ly, *adv.* ఉల్లాసముగా, ఉత్సాహముగా, సరసముగా.

Jowl, *n. s.* See Jole.

Jowler, *n. s.* ఇది కుక్కకు వొక పెట్టుపేరు.

Joy, jôy, *n. s* సంతోషము, సుఖము, ఆనందము, ఉత్సాహము, ఉల్లాసము. I wish you * నీకు క్షేమము కలుగుగాక, నీకు మంగళమౌగాక. or Jewels నగలు. (Note : in this sense it is a corruption of the French word *joyaux,* or of the Spanish Joya, a jewel. Thus Cuba is called Joya mas preciosa a most precious jewel.)

To Joy, jôy, *v. n.* సంతోషించుట, సుఖించుట.

To Joy, jôy, *v. a.* సంతోషపెట్టుట, సుఖపెట్టుట.

Joyance, *n. s.* ఆనందము. యిది కావ్యశబ్దము.

Joyful, jôy'fŭl, *adj* ఆనందభరితమైన, సంతోషభరితమైన. * tidings సుఖసమాచారము, క్షేమసమాచారము.

Joyfully, jôy'fŭl-ly, *adv.* ఆనందముగా, సంతోషముగా.

Joyfulness, jôy'fŭl-ness, *n. s.* ఆనందము, సంతోషము, ఉల్లాసము.

Joyless, jôy'less, *adj.* సంతోషములేని. సుఖములేని.

Joyous, jôy'us, *adj.* సంతోషకరమైన, ఆనందకరమైన.

Jubilant, jû'bi-lant, *adj.* ఉల్లాసమైన, ఉత్సాహమైన, యిది కావ్యశబ్దము.

Jubilee, jû'bi-lēe, *n. s.* ఉత్సవము, యిది షష్టిపూర్తివంటిది. a festival held after fifty years షష్టిపూర్తి యాభయ్యేండ్లయేట జరిగించే ఉత్సవము.

Jucundity, jŭ-cun'di-ty, *n. s.* సరసత. ఆహ్లాదము.

Judaism, *n. s.* యూదియా మతము.

To Judaize, jû'dā-ïze, *v. n.* యూదియా మతమును అనుసరించి ప్రవర్తించుట.

Judge, judge, *n. s.* తగవరి, న్యాయాధిపతి, నాణ్యము తెలిసినవాడు, పరీక్ష తెలిసినవాడు. will you be a * between us? మాకు మధ్యస్థముగా వుంటావా. a * of cloth గుడ్డలు మదింపు వేసేవాడు. are you a * of silk నీకు పట్టునాణ్యము తెలుసునా. I am no

* of horses నాకు అశ్వపరీక్ష తెలియదు. I am no * about such things అట్టి విషయములు నాకు తెలియవు. In 2 Tim. IV. 8. యథార్థవిచారయుతా. C†. ధార్మికో విచారయితా A†. * made law స్వకపోలకల్పనము.

To Judge, judǵe, *v. a.* and *v. n.* తీర్పుచేసుట, విమర్శించుట, విచారించుట, ఆలోచించుట. he *d between them and me వాండ్లకు నాకు వుండిన వ్యాజ్యాన్ని తీర్చినాడు. do as you * best నీకు యెట్లా యుక్తమని తోస్తే అట్లా చేయుము. this is best if I * right నా బుద్ధికి యిది మేలనితోస్తున్నది. whether this or that is the wisest you must * ఇది మంచిదో అది మంచిదో నీవే ఆలోచించవలసినది. God will * the wicked దుర్మార్గుడ్ని దేవుడు విచారించును. In Matt. VII. I. "* not" అన్యం దోషిణం మాకృథాః A†.

Judgment, *n. s.* తెలివి, వివేకము, వివేచన, విధి. or decision తీర్పు. such is my * ఇది నేను చెప్పేవిధి. they gave * upon him వాడ్ని గురించి తీర్పు చెప్పినారు. the * which the court gave కోర్టువారు చేసిన తీర్పు. or opinion అభిప్రాయము. in my * నా అభిప్రాయములో, నాకు తోచినంతలో. or law చట్టము, శాసనము. a man of * వివేకి, తెలిసినవాడు. this is a upon him * ఇది వాడికి దేవుడు చేసిన శిక్ష. they sat in * upon him అతని మీద విచారణకు యేర్పడ్డారు. the * seat న్యాయస్థానము, ధర్మాసనము. the * day న్యాయ విచారణ దినము, పాపపుణ్య విచారణదినము, ప్రళయకాలము.

Judicatory, jû'di-ca-tor-y, *n. s.* న్యాయస్థలము, ధర్మసభ.

Judicature, jû'di-ca-tû-re, *n. s.* అధికారము న్యాయవిచారణ. within the * of the supreme court సూప్రీం కోర్టు అధికారమునకు లోపల.

Judicial, jŭ-dish'al, *adj.* న్యాయవిచారణ సంబంధమైన. * enquiry న్యాయవిచారణ. this was a * act of providence ఇది దేవుడు చేసిన శిక్ష. this seems to be an act of * infatuation దైవానుగ్రహము తప్పి యింత దుష్కర్మము చేసినారని తోస్తున్నది. * blindness దైవానుగ్రహము తప్పి బుద్ధి మసించడము. * astrology జ్యోతిషము.

Judicially, jŭ-dish'al-ly, *adv.* దైవానుగ్రహము తప్పి. he was * blind దైవానుగ్రహము తప్పి వాడికి బుద్ధి మసించినది.

Judiciary, jŭ-dish'a-ry, *n. s.* న్యాయసభ, ధర్మాసనము.

Judicious, jŭ-dish'us, *adj.* తెలివిగల, వివేకముగల.

Judiciously, jŭ-dish'us-ly, *adv.* తెలివిగా, వివేకముగా.

Judiciousness, *n. s.* నేర్పు, యుక్తి, ఉపాయము.

Jug, jug, *n. s.* కూజా, చెయిపిడి, ముక్కున్నుగల వోక పాత్ర.

Juggernaut, *n. s.* See Jagannath.

To Juggle, jug'gle, *v. n.* గారడివిద్యలాడుట, కనుకట్టువిద్య చేసుట, చమత్కారము చేసుట, మాయలు చేసుట.

Juggle, jug'gle, *n. s.* గారడివిద్య, కనుకట్టువిద్య, టక్కు, మాయ.

Juggler, *n. s.* గారడివిద్యగాడు, చమత్కారుడు, టక్కులమారి.

Jugglery, *n. s.* గారడివిద్య, కనుకట్టువిద్య.

Juggling, *n. s.* గారడివిద్య, చమత్కారము, టక్కు, మాయ.

Jugular vein, *n. s.* మెడలోవుండే పెద్ద నెత్తురునరము, యిది తెగితే మనిషిచస్తాడు.

Juice, jûće, *n. s.* రసము, పసురు, సారము, ద్రవము, పాలు, గుజ్జు. * of sugar cane చెరుకుపాలు. * of the palm tree కల్లు.

Juiceless, jûće'less, *adj.* నీరసమైన, నిస్సారమైన, ద్రవములేని.

Juiciness, jûć'i-ness, *n. s.* ద్రవత్వము. from the * of the lime నిమ్మపండ్లురసముగలవి గనుక.

Juicy, jûć'y *adj.* రసముగల, పసురుగల, సారముగల, ద్రవముగల.

Jujube, *n.s.* రేగు. a * tree రేగుచెట్టు, బదరీవృక్షము. a kind of sweetmeat ఒకవిధమైన మిఠాయి.

Julap, jû'lap, *n. s.* పానకము, కషాయము.

July, jŭ-ly', *n.s.* ఏడోనెల, ఆషాఢమాస మనవచ్చును.

To Jumble, jum'ble, *v. a.* కలగూరగంపగాచేసుట, గందరగోళముచేసుట, గలిబిలిచేసుట, రసాభాసము చేసుట, సంకరముచేసుట.

Jumble, jum'ble, *n s.* కలగూరగంప, గందరగోళము, గలిబిలి.

Jumbled, *adj.* కలగూరగంపగావుండే, గందరగోళముగావుండే, రసాభాసమైన, సంకరమైన.

To Jump, jump, *v. n.* దుముకుట, దాటుట. he *ed

up దిగ్గునళేచినాడు. he *ed out of the carriage బండిలోనుంచి దుమికినాడు. he *ed over the wall గోడను దాటినాడు. he *ed into the estate ఆ యాస్తి వాడికి అకస్మాత్తుగ వచ్చినది. to agree totally, to join, (Jonhson) సందర్భించుట. his judgement *s with your's నీకు తోచినట్టే వాడికి తోస్తున్నది.

Jump, jump, *n. s.* గంతు, దాటు, దుముకు. with a * ఒక గంతులో లటక్కున.

Jumps, *n. s.* (i. e. stays, waistcoat) రవిక.

Jun or Junr, *n. s.* అనగా Junior చిన్న.

Juncate, jung'cate, *n. s.* cheesecake, a kind of sweetmeat of curds and sugar ఫలహారము, మిఠాయి. or feast విందు. విహారము.

Junction, jungc'shon, *n. s.* సంధి, సంయోగము, సంగమము, సంతన. * of the shoulders &c. కీలు. * of two rivers నదీ సంగమము.

Juncture, jungc'ture, *n. s.* సమయము, తరుణము. at this * ఇంకలో, ఈతరుణములో.

June, jûne, *n. s.* ఆరోనెల. జ్యేష్ఠమాసమనవచ్చును.

Jungle, *n. s.* (Indian word: forest with underwood) అడవి. the English word is Scrub or the Bush అరణ్యము.

Junglefowl, *n. s.* అడవికోడి.

Jungly, *adj.* అడవిగా వుండే.

Junior, jû'ni-or, *adj.* చిన్న. he was the * member in the board ఆ బోర్డు మెంబర్లలో యితను చిన్నవాడు. his *s వాడికి చిన్నవాండ్లు. among his *s తనకంటె చిన్నవాండ్లలో. Mr. Ellis * చిన్న యెల్లిసుదొరగారు.

Juniority, *n. s.* కనిష్ఠత్వము, బాల్యము.

Juniper, jû'ni-pĕr, *n. s.* ఒకవిధమైనచెట్టు. In Psalm 120. కోలి అనగా బదరీవృక్షము, కు రైచ్చెడి. E†.

Junk, jungk, *n. s.* Ship చీనావాడ. or hemp పాత లంతరు దాటి యొక్క పీచు. or salted meat ఉప్పు వేసిన మాంసము.

Junket, jungk'et, *n. s.* a sweetmeat ఫలహారము, మిఠాయి, పెరుగు. or a stolen entertainment విందు, విహారము.

Junketting, *n. s.* వనవిహారము, విందు.

Juno, *n. s.* పార్వతివంటి వొక దేవత.

Junta, Junto, jun'tō, *n. s.* కూటమి, కుట్ర, బందుకట్టు. or government సంస్థానము.

Jupiter, *n. s.* గ్రీక్కుదేవుడు, శివునివంటి వొక దేవుడు. the planet బృహస్పతి.

Juridical, jŭ-rid'i-cal, *adj* ధర్మశాస్త్ర సంబంధమైన.

Juridically, *adv.* ధర్మశాస్త్ర ప్రకారముగా.

Jurisconsult, *n. s.* ధర్మశాస్త్రవేత్త.

Jurisdiction, jŭ-ris-dic'shon, *n. s.* అధికారము, అధికారమునకులోగా వుండే దేశము. beyond the * of this Court ఈ కోర్టుఅధికారమునకు బైట.

Jurisprudence, jŭ-ris-prû'dence, *n. s.* ధర్మశాస్త్రము.

Jurist, jû'rist, *n. s.* ధర్మశాస్త్ర పండితుడు.

Juror, jû'ror, *n. s.* ధర్మకర్త. జూరిలలో వొకడు.

Jury, jû'ry, *n. s.* ధర్మకర్తలు (is the phrase at Madras) జూరీవాండ్లు, న్యాయసభలో యేర్పరచబడే పంచాయతి వాండ్లు. వీండ్లు ముఖ్యముగా పన్నెండు మంది వుంటారు.

Juryman, *n.s.* ధర్మకర్త. న్యాయసభలో వుండే పంచాయతివాడు.

Jurymast, jû'ry-măst, *n. s.* అవసరాలకు సద్యోవేసుకొన్న వాడ స్తంభము.

Just, just, *adj.* సరియైన, తగిన, న్యాయమైన. a * man న్యాయస్థుడు, సత్యసంధుడు. the * న్యాయస్థులు, నీతిమంతుడు. this is not * ఇది న్యాయము కాదు, ధర్మముకాదు. as far as is * తగు మాత్రముగా. he was as * height వాడు తగుపాటి పొడుగ్గా వుండినాడు.

Just, just, *adv.* సరిగ్గా, పరిష్కారముగా, శుద్ధముగా. this is generally expressed by the emphatic E. * a little రవంతే. there are * ten rupees. పదిరూపాయీలే, సరిగ్గాపదిరూపాయీలు వున్నవి. * now ఇప్పుడే. he went * now ఇప్పుడే పోయినాడు. * at dawn ఉదయము కాగానే. it has * struck eight ఇప్పుడే యెనిమిది కొట్టినది. when I had * got up నేను లేచీలేవకమునుపే, లేవగానే. * after he came అతడురాగానే. I am * going నేను యిప్పుడే పోతాను, ఇదో పోతాను. I had * arrived when he died నేను వచ్చిచేరగానే వాడు చచ్చినాడు. it is * ready ఇదో సిద్ధమైనది. * tell him I have done it నేను చేసినానని అంతే చెప్పు, చేసినానని మాత్రముచెప్పు. * here ఇక్కడనే. * at the turning of the street ఆ వీధి మళ్ళగానే. I am * well నాకు వొళ్ళు కుదుర. ముఖముగా వున్నది. you have * ruined it నీవు దాన్ని కొత్తిగా చెరిపినావు.

* read on ఉరికె చదువుతూపో. * put it down ఉరికెపెట్టివెయ్యి.

Just, just, *n. s.* or Joust ద్వంద్వయుద్ధము.

Justice, just'ice, *n. s.* న్యాయము, ధర్మము, నీతి. this is not * ఇది అన్యాయము. ఇది అధర్మము. * demands his death వాడు చావడము న్యాయమే. this proved the * of his claim ఇందువల్ల అతడి వ్యాజ్యము న్యాయమని రుజువైనది. they did ample * to the dinner he provided ఆయన పెట్టిన అన్నమును బాగా భోజనము చేసినారు. after they had done * to the dinner వాండ్లు భోజనమును చేసిన తరువాత. To do him * I knew he paid the money పాపం వాడు ఆ రూకలను చెల్లించి వాడు నేను యెరుగుదును. To do him * he is fit for the employ పాపం వాడు ఆ పనికి తగనివాడన రాదు. the king held a bed of * రాజు కొలువు కూటమునకు వచ్చి న్యాయవిచారణ చేసినాడు. the * న్యాయాధిపతి. a * of the peace పోలీసు అధికారి. the chief * పెద్దకోర్టు పెద్దజడ్జి.

Justicia Ganderussa, *n. s.* (name of a tree) నల్లవావిలి. గంధరూష.

Justifiable, just'i-fī-a-ble, *adj.* సమాధానముగల. న్యాయమైన. న్యాయమని మెప్పించతగిన. your conduct is not * నీవుచేసినపనికి సమాధానములేదు.

Justifiably, just'i-fī-ab-ly, *adv.* న్యాయముగా.

Justification, just-i-fi-cā'shon, *n. s.* సమాధానము, దోషనివారణము, విముక్తి, విమోచనము. self* తన యందు దోషములేదని చూపడము. this is no * of your conduct నీవుచేసినదానికి యిది సమాధానము కాదు. what * have you for doing this? I did it through ignorance నీవు యిట్లా చేసిన దానికి సమాధాన మేమి, నేను తెలియకచేసినాననేదే పరిహారము. as a * of his conduct he pleaded his poverty తాను చేసిన దానికి సమాధానము తన పేదతనమన్నాడు. (Wilson)అపరాధక్షమం, విమోచనం. In Rom. V 16. పుణ్యప్రాప్తి A†. యాథార్థ్యము C†. దోషఖండనము, నిర్దోషి, కరణము, ప్రతివాదము, ఉత్తర హేతువాదము. *Dz.*

Justified, *adj.* పునీతమైన, నిర్దుష్టమైన, నిజమైన, విముక్తమైన. she was * by having her husband's orders మొగుడి వుత్తరవు దానికి వుండుటవల్ల అదివు నీతురాలైనది, అనగా దానియందు తప్పులేదు. my prediction was * by the event ఇట్లా సంభవించుటచేత నేను చెప్పినమాట నిజమైనది.

Justifier, just'i-fī-ĕr, *n. s.* సమాధానము చెప్పేవాడు, పరిహారముచెప్పేవాడు, పునీతుడన్నిగా చేసేవాడు. God is the * పునీతుడన్నిగా చేసేవాడు దేవుడు.

To Justify, just'i-fy̆, *v. a.* పునీతుడన్నిగా చేసుట, నిర్దుష్టుడన్నిగాచేసుట, దోషవిమోచనము చేసుట, దోషములేదని తీర్చుచ్చుట. he justified his conduct by shewing your orders మీ ఆజ్ఞను అగుపరచి తాను తన తప్పును కాపుకొన్నాడు. the event justified my prediction ఇట్లా సంభవించడముచేత నేను చెప్పినది నిజమైనది.

To Justle, justle, *v. a.* తోసుట, గుంపులో పై నబడుట. why do you * me? నన్నెందుకు తోస్తావు, నామీద యేల పడుతావు. he *d them out of the estate ఆ ఆస్తును వాండ్లకు అబ్బకుండా చేసినాడు.

Justling, *n. s.* తోదోపులు.

Justly, just'ly, *adv.* న్యాయముగా, ధర్మముగా.

Justness, just'ness, *n. s.* న్యాయము. this proves the * of what he said ఇందుచేత వాడు చెప్పినది న్యాయమౌతున్నది.

To Jut, jut, *v. n.* ముందరికి వచ్చివుండుట. there was a stone *ting a foot out of the wall ఆ గోడలో నుంచి వొక రాయి వొక అడుగు ముందరికి వచ్చి వున్నది.

Juvenile, jû've-nile, *adj.* బాల్యమైన.

Juvenility, jŭ-ve-nil'i-ty, *n. s.* బాల్యము.

Juxtaposition, jux-ta-pō-ṡish'on, *n. s.* సామీప్యము, సమీపవర్తిత్వము.

K కకారము. K. the abbreviation for *King*. K. G. అనగా Knight of the Garter. K. C. B. అనగా Knight Companion of the Bath. K. T. అనగా Knight of the Thistle.

Kaleidoscope, *n. s.* చిత్రవిచిత్రములుగా అగుపడే వొక విధమైన గొట్టము.

Kalender, kal'en-der, *n. s.* పంచాంగము. or list కైఫీయతు.

Kali, kā'li, *n. s.* సముద్రపు పాచి యొక్క భస్మము.

Kangaroo, *n. s.* ఒక జంతువు.

Kedge, *n. s.* ఒక విధమైన లంగరు.

Kedgeree, *n. s.* or Kichery (a mess of rice) పులగము, కిచిడి.

Keel, kēl, *n. s.* పెన్నుపలక, అనగా వాడ పొర్లకుండా

అడుగున వెన్నుకు వేసివుండే పలక.

To Keelhale, kēl'hāle *or* kēl'hāl, *v. a.* వాడకింద వేసియీడ్చుట అనగా తప్పుచేసిన వాణ్ని తాడుతో కట్టి సముద్రములోవేసి ఆ తట్టునుంచి యీ తట్టుకు వాడ కిందుగా యీడ్చుట.

Keen, kēn, *adj.* తీక్ష్ణమైన, వాడియైన, చురుకైన.

Keenly, kēn'ly, *adv.* తీక్ష్ణముగా, వాడిగా, చురుకుగా.

Keenness, kēn'ness, *n. s.* తీక్ష్ణత, వాడి, ఉగ్రత.

To Keep, kēp, *v. a.* ఉంచుకొనుట, పెట్టుకొనుట, కాపాడుట, పోషించుట, సంరక్షించుట, కావలివుండుట. he *s his money in the treasury వాడి రూకలను రాజ భండారములో పెట్టివున్నాడు, భద్రము చేసినాడు. he kept ten servants పదిమంది పనివాండ్లను పెట్టుకొని వుండినాడు. she *s her parents అది తలిదండ్రులను పోషిస్తున్నది, కాపాడుతున్నది, రక్షిస్తున్నది. he *s this garden ఈ తోటకు కావలి వున్నాడు, తోటమాలివాడుగా వున్నాడు. I have taken this house but I do not * the garden ఇంటిని తీసుకొన్నాను గాని ఆ తోట నేను పెట్టుకోలేదు. illness *s me here రోగముచేత యిక్కడ వున్నాను. he kept the anniversary of his father's death వాడు అబ్బకు తద్దినము పెట్టుతూవచ్చినాడు. he kept them at arms length వాడు వాండ్లను దగ్గరచేరనియ్యలేదు. I kept my bed yesterday నిన్నంతా పండుకొని వుంటిని. * your chair కురిచి విడిచి లేవవద్దు. they kept God's commandments దేవుని ఆజ్ఞ ప్రకారము నడుచుకొన్నారు. they kept him company వాణ్ని వెంబడించిరి, వాణ్ని అనుసరించి పోయినారు. they remained there to * him in countenance వాడు దిగులుపడకుండా వుండడానకై తాము అక్కడ వుండినారు. the ship kept her course without alteration ఏమి వ్యత్యాసము లేకుండా ఆ వాడ పూరికె పోయినది. * your distance దూరముగావుండు, తొలిగివుండు, అధిక ప్రసంగానికిపోక. you must * your eye upon this దీని మీద దృష్టివుంచు. they kept the fasts ఉపవాస వ్రతములను ఆచరించినారు. they * feasts పండుగలు చేస్తారు. they had arrived but were unable to * the field వాండ్లు చేరినారు గాని నిలిచివుండడానకు శక్తిలేకపోయినది. they kept their hands clean వాండ్లు చేతులకు మురికితగలకుండా పెట్టుకొని వుండినారు. he *s his health well ఆరోగ్యముగా వున్నాడు. he *s early hours వాడు యేవనిన్ని పెందలకడ చేసుకొంటాడు. he *s late hours వాడు యేపనిన్ని కాలముతో చేసుకోడు. he kept house with his brother అన్నతాను యేక సంసారముగా వుండినారు. they kept me in ignorance of it దాన్ని నాకు తెలియకుండా పెట్టుకొని వుండిరి. he kept the law శాస్త్ర ప్రకారము ఆచరించినాడు. I shall * in mind నేను దాన్ని జ్ఞాపకము పెట్టుకొంటాను. she *s her children in order అది బిడ్డలను క్రమముగా పెట్టుకొంటున్నది. this regiment kept the town in order ఈ దండు వుండడమువల్ల పట్టణములో అల్లరిలేక వున్నది. * them in order వాటిని క్రమముగా పెట్టు. he was bound over to * the peace towards me నా జోలికి వాడు రాకుండా వుండేటట్టు జామీను యిచ్చి వున్నాడు. he kept his promise or his word వాడు అడిన మాట తప్పలేదు. you must * the road నీవు దారి తప్పరాదు, దారిని విడువరాదు. she kept a room for two days అది రెండు దినములు ఆ యింట్లో నుంచి కదలలేదు. he kept his seat లేవనేలేదు. he kept it secret దాన్ని రహస్యముగా పెట్టినాడు. he kept a shop అంగడి పెట్టుకొని వుండినాడు. * silence సద్దు. he kept silence వాడు నోరు తెరవలేదు. he kept his temper ఆగ్రహమును అణిచినాడు. you must * this in view దీనిమీద దృష్టి వుంచు. he kept watch over them వాండ్లమీద కావలి వుండినాడు. he *s a woman ఒక తెమ పెట్టుకొనివున్నాడు. he kept himself quiet; or he kept himself to himself వాడు పూరికె వుండినాడు, ఒకజోలికిన్ని పోలేదు. he kept me waiting నన్ను కాచుకో పెట్టినాడు. they kept me from coming నన్ను రానియ్యక నిలిపినారు. Phrases with adverbs—I kept back నేను వెనక్కు వొత్తి వుంటిని. they kept this in the back ground దాన్ని అణిచి పెట్టినారు, దాచిపెట్టినారు. he kept his anger down కోపమును అణిచి పెట్టినాడు. his enemies kept him in on every side శత్రువులు వాణ్ని నాలుగుతట్లా చుట్టుకొన్నారు, ముట్టడివేసుకొన్నారు. he kept his horse in గుర్రాన్ని యీడ్చిపట్టినాడు. the dogs kept the sheep in ఆ కుక్కలు గొర్రెలను మళ్ళవేసుకొని వుండినవి. the dogs kept the tiger off ఆ కుక్కలు పులిని దగ్గర చేరనియ్యలేదు. he could not * the medicine on his stomach వాడికి మందు యిుండదు. curtain

kept the muskitoes out తెరవల్ల దోమలు లోగా రాలేదు. * this out of the wind దీన్ని గాలితగలకుండా పెట్టు. he kept this out of sight దాన్ని దాచి పెట్టినాడు, దాన్ని వొకరి కండ్లాపెట్టలేదు. as he had no means to * body and soul together వాడికి కూటికిలేనందున. he kept his wife under పెండ్లాన్ని తన స్వాధీనములో పెట్టుకొని వుండినాడు. this medicine *s the disease under ఈ మందు ఆ రోగమును అణుస్తున్నది. they drain the land to * the water under నీళ్ళను మట్టుచేయడానికు కింది కాలవలను యెత్తుతారు. * up your spirits ధైర్యమును విడవక. they * up a large army కానాదండును పెట్టుకొనివున్నారు. they still * up the hospital వాండ్లు యింకా ఆ సత్రమును నడిపిస్తున్నారు. he did it to * up appearances పైకి దాన్ని చేసినాడు. they kept up the price of corn వాండ్లు ధాన్యము వెలను తరగనియ్యలేదు. he kept within bounds అణిగి వుండినాడు.

To Keep, kēp, *v. n.* ఉండుట. this fruit will not * till to-morrow ఈ పండ్లు రేపటిదాకా వుండవు. అనగా మురిగిపోను. the weather still *s very hot ఇంకా వూరికె యెండలు కాస్తున్నవి. will this water * hot all day? దినమంతా ఆ నీళ్ళు వేడిగానే వుండునా. the door will not * shut unless you bolt it అతలువు గడియవేస్తేనేగాని తెరుచుకోకుండా నిలువదు. * still ఊరికెవుండు. (with *ing*) he kept kissing her cheeks దాన్ని వూరికె ముద్దుపెట్టుకొంటూ వుండినాడు. (with prepositions) he kept from doing so అట్లా చేయక మానినాడు. they kept away from him వాండ్లు వాడి జోలికి పోలేదు. this peg will not * in ఆ మేకు నిలువదు. they kept in favour with him వాండ్ల దయ అతని యందు తప్పలేదు. I kept in bed పడ్డపడకగా వుంటిని. they kept off వాండ్లు కడగా వుండిరి. he kept on his course unaltered ఏమి అభ్యంతరము లేకుండా వూరికె పోయినాడు. he kept on talking ఊరికె మాట్లాడుతూ వుండినాడు. she kept on abusing them వాండ్లను వూరికె తిట్టుతూ వుండినది. he kept up the whole night or he kept awake all night రాత్రి అంతా మేలుకొని వుండినాడు. you must * up వెనకపడక. he kept within due bounds వాడు మితముగా వుండినాడు he must * within doors వాడు బయటపోరాదు.

Keep, kēp, *n. s.* guard కావలి, పారా. or daily supplies బత్తెము, మేత. they paid for his వాడికి బత్తెము యిచ్చినారు. the * or prison on a hill దుర్గము, పర్వతముమీద వుండే చెరసాల.

Keeper, kēp'ĕr, *n. s.* కాపాడేవాడు, పోషకుడు, రక్షకుడు, కావలివాడు, ఉంచుకొని వుండేవాడు, పెట్టుకొని వుండేవాడు. See Doorkeeper, Shop-keeper &c.

Keeping, *n. s.* సంరక్షణ. కావలి, స్వాధీనము. that house was in my * ఆ యిల్లు నా స్వాధీనములో వుండెను. or consistency అనుగుణ్యత, సరసము. this is not in * with it ఇది దానికి అనుగుణ్యముగా వుండలేదు. this is quite out of * నిండా రసాభాసముగా వున్నది. this is quite in * with the rest of his conduct వాడి నడత పనులు యెంతో యిది అంతే.

Keepsake, *n. s.* జ్ఞాపకార్థము యిచ్చిన వస్తువు.

Keg, keg. *n. s.* చిన్న పీపాయి.

Kelp, kelp, *n. s* సముద్రపుపాచి, సముద్రపుపాచి యొక్క భస్మము.

Kelson, kel'son, *n. s.* the piece of wood lying over the keel వాడ వెన్నుపలక పైచెక్క.

To Ken, ken, *v. a.* దూరాన వుండేదాన్ని కనుక్కొనుట, తెలుసుకొనుట. you * what అల్లది ఫలానిది, అనగా పేరు గుర్తించరానిది.

Ken, ken, *n. s.* దృష్టిపారే దూరము. it is beyond my * అది నా కనుపారే దూరానకు అవల వున్నది.

Kennel, ken'nel, *n. s.* జలధార. కాలవ, తూము. a house for dogs కుక్కలదొడ్డి. a pack of dogs కుక్కల మంద.

To Kennel, ken'nel, *v. n.* దాగుట. యిది కావ్యశబ్దము.

Kept, the *past* and *part.* of Keep. ఉంచినది, ఉంచిన, పెట్టిన. a * mistress ఉంచుకొన్న స్త్రీ. See To Keep.

Kerchief, ker'chif, *n.s.* ముసుకు వేసుకొనే రుమాలు.

Kernel, ker'nel, *n. s.* లోనిది, గర్భము పప్పు. the * of a cocoanut కొబ్బెర. the * of the almond బాదాంపప్పు. the * of a boil గెడ్డలోని మొలక. the * of the affair ఆ వ్యవహారములోని జీవాతు. the *s of the throat are swollen వాడికి గవదలు వాచినవి.

Kersey, ker'sē, *n. s.* ముతకగుడ్డ, ముతకకోక.

Kerseymere, *n. s.* నాణ్యపు సెకలాతు.

Kestrel, kes'trel, *n. s.* a small hawk చిటిదేగ.

Ketch, ketch, *n. s.* ఒకవిధమైన వాడ. Jack * ఉరి తీసేవాడు, యిది యొగతాళి పేరు.

Ketchup, *n. s.* వ్యంజనము.

Kettle, ket'tle, *n. s.* నీళ్లుకాచే చెరవము, గూన. కొప్పెర. Tea * చెయిపిడిగల వేణ్నీళ్లు కాచేగండి చెరవము. what a * of fish or * of hot water ఏమి కుంపటి తెచ్చిపెట్టినావు, ఏమితంపి తెచ్చిపెట్టినావు.

Kettledrum, ket'tle-drum, *n.s.* నగారా, దమారము, ఢంకా.

Key, kē, *n. s.* తాళంచెవి, బీగంచెవి. (meant for చావి, Bengali, from Portugueze *chave.*) a false * మారుతాళము. or peg of a violin &c. బిరడ, అనగా వీణెయొక్క బిరడ. She spoke in a loud * (or tone) అది బిగ్గర మాట్లాడినది. She spoke in a low * హీనస్వరముగా మాట్లాడినది. in music స్వరము. false * అపస్వరము. a * to a puzzle కట్టుకథను విచ్చడానకై వుండే సాధనము, కీలకము బిస, వివరణము. a wharf for goods వాడమీది సామానులు దించడానకై కట్టివుండే రేవు. we took this village which was the * of their position వారి దేశమునకు ఆయపట్టుగా వుండే వూరిని పట్టుకొన్నాము. this village is the * of the river ఈ వూరు స్వాధీనమైతే ఆ యేరు స్వాధీనమైనట్టే.

Keyhole, kē'hōle, *n. s.* బీగంచెవివేసే రంధ్రము.

Keystone, kē'stōne, *n. s.* వంపుకట్టడములో నడమ నిడివిగావేసే నల్లరాయి. this is the * of the whole plot ఆ కుట్రకు యిదే జీవాతువు.

Khond, *n. s.* కోండువాడు. the *s కోండులు, కోండువాండ్లు, వీండ్లు విశాఖపట్టణము, గంజాము ఆ ప్రాంతములలో వుండే వొక తెగవాండ్లు.

Kibe, kībe, *or* kyībe, *n. s.* కాలియొక్క పగుళ్లు. యిది పురాతన శబ్దము.

Kichery, *n. s.* See Kedgeree.

To Kick, kick, *v. a.* తన్నుట. to * up a riot అల్లరి చేసుట, దొమ్మిచేసుట. to * the beam అలక్ష్యమై పోవుట. చులకనై పోవుట. when tried against the king's authority they * the beam రాజుయొక్క అధికారము ముందర వాండ్లధికారము తూలాయమాన మౌతున్నది. when weighted against the law of God, human objections * the beam ఈశ్వర సంకల్పమునకు ముందర మనుష్యుల ఆటంకములు నిలవనేరవు.

To Kick, kick, *v. n.* తన్నుకొనుట, నిచ్చాపలో కీకులాడుట. అడ్డములాడుట, చప్పుట. to resist or object ఆక్షేపించుట.

Kick, kick, *n. s.* తన్ను. he did this at his last * పొయ్యేపోకులో దీన్ని చేసిపోయినాడు.

Kickshaw, kick'shă, *n. s.* చిరుతిండి. a *medley* or mess, a jumble.

Kid, kid, *n. s.* మేకపిల్ల. * shoes మేకపిల్ల తోలుతో కుట్టిన జోడు. a * glove ఆ తోలుతో చేసిన నున్నని సన్నమైన చేతిజోడు.

To Kid, kid, *v. n.* ఈనుట, పిల్లవేసుట, యిది మేకను గురించినమాట. the goat has *ded ఆ మేక యీనింది.

To Kidnap, kid'nap, *v. a.* బిడ్డలను దొంగిలించుట, మనుష్యులను దొంగిలించుట.

Kidnapper, kid'nap-pĕr, *n. s.* బిడ్డలను దొంగిలించే వాడు, మనుష్యులను దొంగిలించేవాడు.

Kidnapping, *n.s.* బిడ్డలను దొంగిలించడము, మనుష్యులను దొంగిలించడము.

Kidney, kid'nē, *n. s.* వక్కెర గుండెకాయ, లంఖం, lankham అనగా మూత్రమును కలగచేసే కడుపులో వుండే మాంసగ్రంథి విశేషము. this medicine acts upon the *s ఈ మందు గుణము మూత్రములో తెలుస్తున్నది. * shaped ముంతమామిడిపండు ఆకారముగలది. they are all of the same * అందరు వొకటేమచ్చు. the *s of wheat నూకలు, మెరికెలు.

Kidneybeans, *n. s.* శీమచిక్కుడు విత్తులు.

Kilderkin, kil'dĕr-kin, *n. s.* చిన్నపీపాయి.

To Kill, kill, *v. a.* చంపుట, వధించుట, సంహరించుట. he *ed himself హత్యచేసుకొన్నాడు. the tortoise is hard to * తాబేలుది మొండి ప్రాణము. to * quicksilver రసమును విరుచుట. he did this merely to * time ప్రొద్దుపోక యింతపనిచేసినాడు, ఊరికె కాలహరణానికై దీన్ని చేసినాడు, the horses came along at a *ing pace ఆ గుర్రాలు పేగులు తెగేటట్టు పరుగెత్తి వచ్చినవి.

Killer, *n. s.* చంపేవాడు, హత్యచేసేవాడు. a child * శిశుఘాతకుడు. శిశుహత్య చేసేవాడు.

Killing, *n. s.* చంపడము, వధ, హత్య.

Killing, *adj.* చంపే, సంహరించే.

Kiln, kil, *n. s.* ఆవము. a brick * ఇటిక రాళ్ల

సూళె. * of lime stone సున్నపు ఆవము, సున్నపు కాళవాయి.

Kilndried, *adj.* ఉప్పిన, ఉడకబేసిన. * rice ఉప్పుడు బియ్యము.

Kilt, *n. s.* రంగుగల ధోవతి. దీన్ని Scotch దేశపు కొండవాండ్లు మొలకు నగము కట్టుకొని పయికి నగము వేసుకొంటారు. It is like the dress of Sataunis or Labbis.

Kilt, Killed, *past pa* (Johnson) చంపిన.

A Kimbo, kim'bō, *adv.* నడుమున చేతులు పెట్టుకొని she stood with her arms * నడుమున చేతులు పెట్టుకొని నిలిచినది. యిది తిట్టేటప్పుడు వుండే వైఖరి.

Kin, kin, *n. s.* బంధుత్వము, చుట్టరికము, బంధువులు, చుట్టాలు. they are of * వాండ్లు జ్ఞాతులు. this is * to theft యిది దొంగతనముతో చేరినదే.

Kincob, *n. s.* కింకాబనే పట్టుగుడ్డ.

Kind, kīnd *or* kyīnd, *adj.* అంతఃకరణగల, దయగల, మెనరుగల. he was very * to me నాయందు నిండా విశ్వాసముగా వుండినాడు. a * friend విశ్వాసముగల స్నేహితుడు. you are a * soul నీవు దయాళువు. you are very * తమ అనుగ్రహము. I hope you will be so * as to do this నాయందు దయవుంచి ఆ పని చేయవలసినది. Be so * as to hold your tongue దయచేసి నోరు ముయ్యి.

Kind, kīnd, *or* kyīnd, *n. s.* జాతి. విధము, రీతి. ప్రకారము. the same * అదేవిధము. అదేతీరు. of this * ఈ విధమైన. ఇటువంటి. all *s of articles నానానరుకులు. human * మనుష్యులు. woman * స్త్రీలు. they paid it partly in money and partly in * దాన్ని రూకలుగా కొంత నరుకులుగా కొంత చెల్లించినారు. they wear a * of Turband వాండ్లు వొక విధమైన పాగా వేసుకొంటారు. the cloth is good of its * ఈ మాదిరిలో యిది మంచి గుడ్డ. I will do nothing of the * అటువంటి పని నేను చేయను a Lover of his * అందరున్ను మన వంటి వాండ్లేకదా అనేవాడు. భూతదయ వశ్యాత్మవము గలవాడు. every lover of his * will rejoice to see the tyrants' fall భూతదయ వశ్యాత్మవము గల వాండ్లందరున్ను ఆ క్రూరునిచేటుకు సంతోషింతురు. they are haters of their * వాండ్లు స్వజాతి వైరులు.

To Kindle, kin'dle, *v. a.* రగులబెట్టుట, రాజబెట్టుట, మంటబెట్టుట, ముట్టించుట, వెలిగించుట. this * d his anger ఇందువల్ల వాడికి కోపము వచ్చినది.

To Kindle, kin'dle, *v. n.* అంటుకొనుట, రగులుకొనుట.

Kindly, kīnd'ly, *adv.* విశ్వాసముగా, దయగా, ప్రీతిగా.

Kindness, kīnd'ness, *n. s.* విశ్వాసము, దయ, ప్రీతి. వాత్సల్యము, ఉపకారము. the milk of human * దయారసము. have the * to send them దయచేసి వాటిని పంపవలెను.

Kindred, kin'dred, *adj.* సంబంధముగల, సాజాత్యము గల. they are * minds వాండ్లు వొకటే మనసుగా వున్నారు.

Kine, kīne, *n. s.* ఆవులు, పశువులు. milch * పాడి ఆవులు.

King, king, *n. s.* రాజు. *'s evidence కడమవాండ్ల మీద సాక్షిచెప్పి తప్పించుకొన్న తోడుదొంగ. * of *s దేవుడు. * at arms వంశావళిని విచారించేశాస్త్రి· loss incurred by the act of God or the * దైవికరాజికములు.

King-crow, *n. s.* (the bird called shrike) ఏమురుకాకి. See Madras Journal X. 288 where is the Hind : name Kotual Kolsah, or Bojunga.

King-cup, *n. s.* (a flower) ఒక పుష్పము.

Kingdom, king'dom, *n. s.* రాజ్యము. the animal * జీవకోటి, జీవరాశి. the vegetable * వృక్షకోటి. the mineral * లోహవర్గము. the various *s of Nature ఈశ్వర సృష్టివర్గములు. the * of God ఈశ్వరరాజ్యం A† Rom. XIV.

Kingfisher, king'fish-ĕr, *n. s.* చల్లముద్దపక్షి, చల్లకవ్వపుపిట్ట. పచ్చరేకపిట్ట. మీలపల్లెంక పులుగు, లకుముకిపక్షి. the true name is నీళ్ళుబుచ్చిగాడు.

Kinglike, Kingly, king'ly, *adj.* అతిఘనమైన, దివ్యమైన, రాజకివియైన.

Kingsevil, kings'ēvl, *n. s.* గండమాల.

Kingship, king'ship, *n. s.* రాజత్వము, దొరతనము.

Kino, *n. s.* or Dragon's blood ఖడ్గమృగ రక్తము, యిది వొక మందుదినుసు.

Kinsfolk, kins'fōk, *n. s.* బంధువులు, చుట్టాలు, స్వజనము.

Kinsman, kins'man, *n. s.* జ్ఞాతి, బంధువుడు. చుట్టపువాడు.

Kinswoman, kins'wŏm-an, *n. s.* చుట్టపుది.

Kiosk, *n. s.* a pleasure house శృంగార మంటపము.

Kirk, kerk, *n. s.* గుడి. యిది Scotch శబ్దము. the *

కెర్చు మతస్థులు.

Kirtle, fier'tle, *n. s.* కోక, యిది ప్రాచీనశబ్దము.

To Kiss, kiss, *v. a.* ముద్దుపెట్టుకొనుట. he *ed the earth నేలకు దండము పెట్టినాడు, అనగా వచ్చాడు. to * the rod బతిమాలుకొనుట.

Kiss, kiss, *n. s.* ముద్దు.

Kissing, *n. s.* ముద్దు, దయ.

Kissingcrust, kiss'ing-crust, *n. s.* కాల్చేటప్పుడు కొకటితో కొకటి అంటుకొనివుండే రొట్టె.

Kit, kit, *n.s.* fiddle చిన్నఫిడేలు. or baggage మూటా ముల్లె. సామాను, సర్వస్వము.

Kitchen, kitch'en, *n. s.* వంటయిల్లు. * furniture వంటకు కావలసిన పాత్రసామగ్రి.

Kitchengarden, kitch'en-gârdn, *n. s.* కూరగాయల తోట.

Kitchenstuff, *n. s.* కూరగాయలు.

Kitchenwench, *n. s.* వంటలక్క, వంటచేసే స్త్రీ.

Kitchery, *n. s.* a dish so called కిచ్చిడి, పులగము.

Kite, kīte, *n.s.* a bird గద్ద. a braminy * గరుత్మంతుడు, గరుడపక్షి. a paper * గాలిపటము.

Kith and Kin, *n. s.* చుట్టాలుపక్కాలు.

Kitten, kit'tn, *n. s.* పిల్లికూన.

To Kitten, kit'tn, *v. a.* పిల్లలనువేసుట, యిది పిల్లిని గురించినమాట.

Knack, nack, *n. s* or dexterity చమత్కారము, నేర్పు. ఉపాయము. or curious thing, rarity స్వల్పమైన వస్తువు. Pinkerton XIII. 285.

Knacker, *n. s.* చచ్చినగొడ్డును తీసుకొనిపోయి అమ్ముకొనేవాడు.

Knag, *n. s.* బుడిపి, మానిమీదిముడి, కొయ్యమొద్దు.

Knap, nap, *n. s.* Nap (upon cloth) గుడ్డమీదిబొచ్చు.

Knapsack, nap'sack, *n. s.* సిపాయీల వీపుమూట, దీన్ని తెలుగులోకూడా నాప్సాక్ అనిన్ని నాపసా అనిన్ని అంటారు.

Knave, nāve, *n.s.* దొంగ, మోసగాడు టక్కులమారి. to play the * మోసముచేసుట, టక్కుచేసుట. వంచించుట.

Knavery, nāv'ĕr-y, *n. s* దొంగతనము, టక్కు, పితలాటకము, మోసము, వంచన.

Knavish, nāv'ish, *adj.* మోసమైన, పితలాటకమైన.

Knavishly, nāv'ish-ly, *adv.* మోసముగా, పితలాటకముగా, వంచనగా.

Knavishness, *n. s.* మోసము, పితలాటకము, వంచన.

To Knead, nēd, *v. a.* పిసుకుట, పిండిపిసుకుట.

Kneading-trough, nēd'ing-trof, *n. s.* పిండికలిపే తొట్టి.

Knee, nēe *n. s.* మోకాలు. he wrote this paper resting it on his * ఆ కాగితాన్ని తొడమీద పెట్టుకొని వ్రాసినాడు. he had the child on his * బిడ్డను తొడమీద పెట్టుకొనివుండినాడు, ఒడిలో పెట్టుకొని వుండినాడు. Sit on my * నాతొడమీద కూర్చో. he had her sitting on his * దాన్ని తొడమీద కూర్చుండ పెట్టుకొని వుండినాడు. on my bended *s I implore you మోకాలించి వేడుకొంటున్నాను, అనగా సాష్టాంగ దండము పెట్టి వేడుకొంటున్నానని భావము. a * of timber మూలకట్టువలె వంకరగా వుండేమాను knock-kneed ముట్టికాళ్ళుగల, వంకరకాళ్ళుగల.

Knee-deep, nēe'dēp, *adj* మోకాటిలోతైన, జానుద్వయ సమమైన.

To Kneel, nēl, *v. n.* మోకరించుట, మోకాలించుట.

Knee-pan, *n. s.* మోకాటిచిప్ప.

Kneetribute, *n s.* మోకారించిపెట్టే దండము, సాష్టాంగదండము.

Knell, nell, *n. s.* చావుగంటశబ్దము, అనగా పీనుగను తీసుకొనిపొయ్యేటప్పుడు కొట్టే ఘంటశబ్దము. 'The curfew tolls the * of parting day' సాయంకాలపు ఘంటారవము దినావసానమును తెలియచేస్తున్నది this speech was the * to their hopes ఆ మాటతో వాండ్లకు నిరాశ అయిపోయినది. the * of those laws is tolled ఈ చట్టమునకు అయకాలము వచ్చినది.

Knew, nū, the *past* of Know తెలిసినది.

Knick-nacks, *n. s.* స్వల్పద్రవ్యములు, అల్పద్రవ్యములు, గుల్లాగుట్ట.

Knife, nīfe, *n s.* కత్తి. a small * మూరుకత్తి. a pan * చాకు. a folding * or clasp * మడుపు కత్తి. a wood * మచ్చుకత్తి. a shoemaker's * ఆరె. a large kitchen * stuck upright in a block of wood కత్తిపీట. a * grinder కత్తులు సానపెట్టేవాడు.

Knight, nīt, *n. s.* వీరుడు, శూరుడు, బంటు, రావు. a * chess చతురంగపు కాయలలో గుర్రము. Originally *Knight* meant *servant, attendant* and is ludicrously used thus: a * of the post (Johnson) దోవకట్టి దోచే దొంగ, బాదరి. a * of

the thimble i. e. a tailor కుట్టుపువాడు. a * of the quill, that is, a clerk or writer లేఖరి.

To Knight, nīt, *v. a.* నైట్ అనే పట్టము యిచ్చుట.

Knight-errant, nīt-er'rant, *n. s.* అత్యంత సాహస కృత్యము యెక్కడ చిక్కునోయని దేశదేశము తిరిగే రాజు.

Knight-errantry, nīt-er'rant-ry, *n.s.* రాజుయొక్క నానాదేశ సంచారము, సాహసకృత్యములకై దేశ దేశము తిరగడము, నిష్ప్రయోజనముగా అత్యద్భుతసాహసములను చేయడానకై వుండే వుద్యుక్తత.

Knighthood, nīt'hŭd, *n. s.* శూరకులీనత్వము, బంటుతనము, నైట్ అనే పట్టమును కలిగి వుండడము.

Knightly, nīt'ly, *adj.* శూరకులీనత్వ సంబంధమైన. the * rank నైట్ అనే పట్టము.

To Knit, nit, *v. a.* అల్లుట, ముడివేసుట. to * a stocking మేజోడను అల్లుట. to * the brows బొమలు ముడిపెట్టుట.

Knit, nit, *adj.* అల్లిన, కలిసిన, stockings * of silk పట్టులో అల్లిన మేజోళ్లు. his heart is * to the child వాడి మనసు ఆ బిడ్డయందు లగించి వున్నది. their counsel is well * వాండ్ల ఆలోచన బాగా కుదిరినది. as soon as the fruit is * the calyx falls off పిందె విడవగానే పైకప్పు రాలిపోతున్నది.

Knit, nit, *n. s.* అల్లిక.

Knitting-needle, nit'ting-nēdle, *n.s.* అల్లికశలాకు.

Knob, nob, *n. s.* గుబ్బ, గుబక. in carpentry ఒక్క కమ్మి.

Knobbed, nobbd, *adj.* గుబ్బలుగల, గుబకలుగల.

To Knock, nock, *v. a.* కొట్టుట, తట్టుట. he *ed the wall down ఆ గోడను పడగొట్టినాడు. they *ed down this lot to me ఈ పద్దును యేలములో నాపేరట యెత్తినారు. he *ed off my turban నాపాగాను తట్టివేసినాడు. he *ed off the point of the spear ఆయీటె మొనను విరగకొట్టినాడు. he threw some stones and *ed the fruit off రాళ్లను రువ్వి పండ్లను రాలకొట్టినాడు. they *ed him on the head వాడి తలమీద అడిచినారు. అనగా, చంపినారు. they *ed his teeth out వాడి పండ్లను రాలగొట్టినారు. I am quite *ed up with walking నడిచి నిండా అలసినాను.

To Knock, nock, *v. n.* కొట్టుకొనుట. my head *ed against the wall నాతల గోడను కొట్టుకొన్నది. he *ed at the door తలుపు తట్టినాడు. death was now * ing at the door ఇంతలో చావు కటకప్రాప్తమైనది. he walked ten miles but at last he *ed under పదిగడియల దూరము నడిచి తుదకు వెనక్కి తిరిగిపోయినాడు. on shewing him these documents he *ed under ఈ దస్తావేజులను చూపించేటప్పటికి వాడి నడుములు పడ్డవి.

Knock, nock, *n. s.* దెబ్బ, తలుపుతట్టడము. I heard a * at the door తలుపుతట్టగా విన్నాను. * kneed ముట్టికాళ్ళుగల.

Knocker, nock'ĕr, *n. s.* తలవాకిటి తలుపుకు వేసి వుండే చెయిపిడి దీనితో తలుపును తట్టుతారు.

Knole-cole, *n. s.* ఒకవిధమైన కోసుకూర.

To Knoll, nōll, *v. a.* ఘంటవాయించుట.

Knoll, nōll, *n. s.* తిప్ప, మెరక, మిట్ట.

Knop, *n. s.* గుబ్బ, గుబక.

Knot, not, *n. s.* ముడి, గ్రంథి. she tied her hair in a * కొప్పుపెట్టుకొన్నది. a petticoat * నీవి. పోకముడి. the people was standing in *s గుంపు గుంపులుగా నిలుచుండి వుండినారు. a * in wood మానిలో వుండే ముడి. or bud మొగ్గ. slip or bow * దూముడి. a standing * ఉచ్చురుకు. the ship went six *s an hour ఆ వాడ ఘంటకు ఆరు మైలులు పోయినది. he cut the Gordian * తీరని చిక్కును నొక సాహసముచేసి తీర్చినాడు.

To Knot, not, *v. a.* ముడివేసుట.

Knot-grass, *n. s.* దుబ్బులు, నచ్చుగడ్డి, చిగిరింతగడ్డి.

Knotted, *adj.* ముడివేసిన, ముడిబడ్డ, ముళ్లుగల, బుడుపులుగల.

Knottiness, *n. s.* బుడిపిగా వుండడము, ముడిగా వుండడము, చిక్కు, క్లిష్టము. from the * of this wood it is of no use ఈమాను బుడుపులుగా వుండడము వల్ల పనికిరాదు. from the * of this question ఈ ప్రమేయము మహాక్లిష్టమైనది గనుక.

Knotty, not'ty, *adj.* బుడుపులుగల, ముళ్లుగల, చిక్కైన.

Knout, nŭt, *n. s.* పెద్దకొరడా, తేరుబందు, ఇది Russian భాష.

To know, nō, *v. a.* ఎరుగుట, తెలుసుకొనుట. do you * him? వాణ్ని యెరుగుదువా. he does not * his own mind వాడు చపలచిత్తుడు, వాడికి బుద్ధి నిలకడలేదు. the skilful, those who * వ్యక్తులు. men who * trade వ్యవహారవ్యక్తులు. we ought to * ourselves ఆత్మజ్ఞానము కలగవలెనది. జ్ఞాన

మార్గము అవలంబించ వలెనది. do you * Tamil? నీకు అరవము తెలుసునా. I do నాకు తెలుసును. I knew it was him by the voice వాడి కంఠధ్వని చేత వాడని తెలుసుకొంటిని. it is here you *; or, don't you *? అది యిక్కడ వున్నదిగదా. this is the knife I bought you * ఇది నేను కొన్న కత్తి గదా. do you * he talks Tamil very well వాడు అరవము బాగా మాట్లాడుతాడు గదా. he perceived you * what వాడు ఆసంగతిని కనుక్కొన్నాడు గదా. ఆ సంగతి, అనగా పేరెత్తి చెప్పరానిది. he said something, I * not what వాడేమో చెప్పినాడు నాకు తెలియలేదు. somebody came there. I * not who ఎవరో వచ్చినారు, ఎవరో వచ్చినారు యిట్టివారని నాకు తెలియలేదు. as I knew not what to do నాకు యేమీ చేయడానకు తోచలేదు గనుక, తెలియలేదు గనుక. he is gone I * not where ఎక్కడికి పోయినాడో తెలియదు ఎక్కడికో పోయినాడు. he stayed I * not how long ఎన్నాళ్ళు వుండినాడో. I do not * who he is వాడెవడో. a boy who *s not a woman స్త్రీ ముఖము యెరగని పిల్లకాయ. men who do not * business అవ్యక్తులు. he knew her (carnally) దానితో పోయినాడు. Him who knew no sin (2 Cor. V. 21. కలుషస్పర్శోపి సంపర్కోనాసీత్ A†.) నిష్కల్మషమైనవాణ్ని, పాపరహితుణ్ని. See Known.

Knowing, nō'ing, *adj.* తెలివిగల, జ్ఞాతమైన, ప్రవీణతగల, ఇంగిత మెరిగిన, భావజ్ఞులైన, కార్యజ్ఞులైన.

Knowingly, nō'ing-ly, *adv.* బుద్ధిపూర్వకముగా, ఎరిగి, కావలెనని. I did not hurt you * నేను నిన్ను కావలెనని వుపద్రవము చేయలేదు. he did this very * వాడు నిండా నేర్పుగా చేసినాడు. the dog looked at me very * ఆకుక్క నన్ను భావగర్భముగా చూచినది.

Knowledge, nol'edge, *or* nō'ledge, *n. s.* జ్ఞానము, ప్రజ్ఞ, తెలివి, ఎరుక, విద్య. I have no * of him నేను వాణ్ని యెరగను, వాడికి నాకు పరిచయము లేదు. he has a very good * of sanscrit వాడికి సంస్కృతములో మంచి ప్రవీణత కలదు, పాండిత్యము గలదు. I have no * of medicine నాకు వైద్యములో ప్రవీణత లేదు. he did this without my * నాయెరుకలేక దీన్ని చేసినాడు. I came there without his * వాడికి తెలియకుండా వచ్చినాను. after it came to my * అది నాకు తెలిసిన తరువాత when it was brought to my * నాకు తెలియగానే. to the best of my * or as far as my * goes నాకు తెలిసినమట్టుకు. they took * of him అతణ్ని గురించి విచారించినారు. he had carnal * of her దానితో పోయినాడు, దానితో సంసర్గము చేసినాడు.

Known, *adj.* ఎరిగిన, తెలిసిన, ప్రసిద్ధమైన. it became * అది బయిటపడ్డది. he soon began to be * as a scholar కొన్నాళ్ళకు విద్వాంసుడనే ప్రసిద్ధిని పొందినాడు. be it * unto you ఇది నీకు తెలిసి వుండవలసినది. a well*thief పేరు పోయిన దొంగ. for some reason best * to himself he went and told them వాడి కేమి పట్టిందో వాండ్లతో పోయి చెప్పినాడు.

Knt. abbreviation of 'Knight,' *n. s.* See Knight.

Knuckle, nuc'kle, *n. s.* గెణుపు, వేలిగెణుపు. a rap on the *s మొట్టికాయ, చీవాటు. he gave me a * on the head with his *s నాతలమీద మొట్టినాడు.

To Knuckle down, *v. n.* ఓడిపోవుట, లొంగుట, లోబడుట.

Koran, kō'ran, *n. s* ఖురాను, తురకవేదము.

Kraal, *n. s.* (a pen for cattle : Dutch) దొడ్డి, పల్లె.

Kraken, *n. s.* See Craken.

Kriss, *n. s* a dagger బాకు, కటారి.

To Kriss, *v. a.* to stab కటారితో పొడుచుట.

L లకారము. L. అనగా Pound L. S. D. అనగా Pounds, shillings and pence. 2*l.* i. e. Two pounds. 200*l* or £200 i. e. Two hundred pounds అనగా ౨౦౦౦ రూపాయీలు. LL. D. abbreviation for Doctor of Laws ధర్మశాస్త్రపండితుడు. L. S. abbreviation for Loco Sigilli నకళ్ళలో ముద్రవుండవలసిన స్థానమందు వేసే గురుతు రోమను లెక్కలలో L. అనగా (౫౦) యాభై.

La, lâ, *interj.* (Johnson) అదుగో, ఇదుగో, ఓయమ్మ చెల్ల.

La, lâ, *n. s.* in music సప్తస్వరములలో నొకటి.

Label, lā'bel, *n. s.* ఉల్లాకు, చీటి, విలాసము, అనగా ఫలానిదని తెలియడానకై సంగ్రహముగా వ్రాసి

పైన అంటించిన కాగిదపుతునక. the name of the book is printed in gold on a red * ఎర్రటిత్తులు తునకమీద బంగారురేకుతో ఆపుస్తకము పేరు వేసి వున్నది.

To Label, lā'bel, *v. a.* విలాసము తగిలించుట.

Labelled, *adj.* విలాసమువేసిన. the bottle was * to be drunk in the morning తెల్లవారిపూట కాగవలసినదని ఆబుడ్డిమీద కాగిదపు తునకలో వ్రాసి అంటించి వుండినది.

Labial, lā'bi-al, *adj.* ఓష్ఠ్యము. a * letter ఓష్ఠ్యాక్షరము.

Laboratory, lab'ŏ-ra-tor-y, *n. s.* ఔషధములు చేసే యిల్లు, ఔషధములు చేసేశాల. (*H.* కార్ఖానా).

Laborious, la-bō'ri-us, *adj.* or industrious కష్టపడే, పాటుపడే, ఓపికగల. a * man ఓపికగలవాడు, ప్రయాసపడేవాడు. or difficult కష్టమైన, గడుసైన. a * task కష్టమైనపని, గడుసైనపని.

Laboriously, la-bō'ri-us-ly, *adv.* కష్టముగా, ప్రయాసగా.

Laboriousness, *n. s.* కష్టము, ప్రయాస, ఓపిక. from the * of the task అది నిండా కష్టమైన పని గనుక.

Labour, lā'bur, *n. s.* శ్రమ, ప్రయాస, కష్టము, పాటు. the * we suffered in this task ఈపనిలో మేము పడ్డప్రయాస కష్టము, కడగండ్లు, పాట్లు. daily * కూలి. unpaid or compelled * వెట్టి అమిణీ, అమంజీ. his learned *s అతను చెప్పిన గ్రంథము. a woman in * నొప్పులు పడుతూ వుండేటిది. In Revel. II. 2. పరిశ్రమము A†.

To Labour, lā'bur, *v. a.* and *v. n.* శ్రమపడుట, కష్టపడుట, ప్రయాసపడుట, పాటుపడుట. he *s for hire వాడు కూలి చేసుకొంటాడు. he was then *ing under fever వాడు అప్పట్లో జ్వరముచేత సంకటపడుతూ వుండెను. he was *ing under great excitement వాడు నిండా కోపావేశము గలవాడై వుండినాడు. they * under a delusion regarding this ఇందున గురించి వాండ్లు భ్రమపడి వున్నారు. he was then *ing under the king's displeasure వాడు అప్పట్లో రాజు యొక్క కోపమునకు పాత్రుడై వుండినాడు. an asthmatic man *s much in speaking ఉబ్బసరోగి మాట్లాడడానికి మహాసంకటపడుతాడు. he has *ed this poem very much ఈ కావ్యమును మహాకష్టపడి రచించినాడు. a *ing man కూలివాడు.

Laboured, *adj.* కష్టపడి చేసిన, కష్టపడి సాధించిన. a much * letter తేర్చితేర్చి వ్రాసినజాబు. a * description అధికవర్ణనము, అనగా పనికిమాలిన వర్ణనము.

Labourer, *n. s.* కూలివాడు, పాటుపడేవాడు, కమతగాడు.

Laburnum, la-bur'num, *n. s.* రేలచెట్టువంటి వొక చెట్టు.

Labyrinth, lab'y-rinth *n. s.* చెడ్డచిక్కు, చిట్టడివి. చాలా తిరుగుళ్ళుగల ప్రదేశము, అనగా లోగా ప్రవేశిస్తే బయిటికి రావడానికి మహాచిక్కైన దారిగల ప్రదేశము, దీన్ని రావణుడికోట అని అంటారు. this story is quite a * ఈ కథ పోనుపోను మరి చిట్టడివిగా వున్నది. these accounts are a complete * ఈ లెక్కలు వట్టి చిక్కుగా వున్నవి.

Labyrinthine, *adj.* చాలా తిరుగుళ్ళుగల, చిట్టడివిగా వుండే, చెడ్డచిక్కైన, తంటకరజాయగా వుండే.

Lac, lac, *n. s.* (in arithmetic 100,000) లక్ష. used in sealing లక్క.

Lace, lāce, *n. s.* gold or silver సరిగ. a woven string అల్లికదారము. bed * నవారు, మలక. a delicate fabric of linen వలవలెవుండే వొకవిధమైన అల్లిగుడ్డ, దీన్ని చూస్తే పాముకుసుమువలె వుంటుంన్నది, మనిన్ని విడిపోయి, యీనెలు మాత్రము మిగిలివుండే రావి ఆకువలె వుంటున్నది. a * man జరి, జలిగుడ్డలు, అల్లికదారాళ్ళు యిటువంటివి అమ్మేవాడు.

To Lace, lāce, *v. a* అల్లుట. he *d his fingers in her's దాని చెయితో చెయిగూర్చుకొన్నాడు. to * a bed మంచమల్లుట. he *d the jacket with gold ఆ చొక్కాకు సరిగగోటు వేసినాడు.

Laced, *adj.* అల్లిన, కూర్చుకొన్న, సరిగ వేసిన. a gold * జరి వేసిన, గోటు వేసిన. strait * or austere దృఢ వీర. he is strait * Vaishnava వాడు వీరవైష్ణవుడు.

To Lacerate, lac'er-āte, *v. a.* చీల్చుట, బరుకుట.

Lacerated, *adj.* చీల్చిన బరికిన, గాయమైన. the skin was * ఆ తోలంతా యేక బరుకులుగా వుండినది.

Laceration, lac-er-ā'shon, *n. s* బరుకు క్షతము, గాయము.

Lace-work, *n. s.* అల్లిక, అల్లికపని.

Lachrymatory, lac'ry-ma-tor-y *n. s* కన్నీళ్ళుపట్టే పెట్టే బుడ్డి.

Lacing, *n. s.* అల్లిక. she suffered from tight *

నరుము బిగించి కట్టడమువల్ల వానికి రోగము వచ్చినది.

To Lack, lack, *v. a.* or to want కావలెనని వుండుట, తక్కువపడుట. what does he *? వాడికి కావలసినది యేమి, వాడికి తక్కువగా వుండేది యేమి. he *s sense వాడికి తెలివి తక్కువగా వున్నది. he *s money వాడికి రూకలు కావలసివున్నవి, వాడికి రూకలు లేవు. he *s knowledge వాడు విద్యావిహీనుడు. he *eth one thing వానికి వొకటి తక్కువగా వున్నది. they * house and home వాండ్లకు యిల్లూ లేదు వాకిలీ లేదు. *ing sense బుద్ధిలేని. జ్ఞానవిహీనమైన.

Lack, lack, *n. s.* కొరత, తక్కువ. * of sense తెలివి లేమి. for * of food అన్నానికి లేనందున. or 100,000 లక్ష.

Lackadaisical, *adj.* బ్రాంత అయిన, దేబెగా వుండే. యిది పోసక్కరమైనమాట.

Lackaday, *interj.* అమ్మకచెల్ల, యిది పోసక్కరమైన మాట.

Lackbrain, lack'brān, *n. s.* బడుదు, మందుడు.

Lacker, lack'ĕr, *n. s.* ఒకవిధమైన మెరుగునూనె, దీన్ని వార్నిసు అంటారు.

Lackered, *adj.* మెరుగునూనె పూసిన, వార్నిసు పూసిన. * box లక్కపెట్టె. * dolls లక్కబొమ్మలు.

Lackey, lack'ē, *n. s.* చిటిగాడు, పనివాడు.

Lacklustre, lack'lus-tĕr, *adj.* మందమైన, మకమకలాడే, నిస్తేజస్కమైన.

Laconic, la-con'ic, *adj.* సంగ్రహముగా వుండే, సంక్షేపమైన. a * letter ఒక ముక్కగా వ్రాసినజాబు. a * remark టూకీగా చెప్పినమాట.

Laconically, la-con'ic-al-ly, *adv.* సంగ్రహముగా, సంక్షేపముగా, టూకీగా.

Lacquer, *n. s.* See Lacker.

Lacquey, *n. s.* See Lackey.

Lactation, *n. s.* చన్నిచ్చేకాలము. చన్నుతాగే కాలము.

Lad, lad, *n. s.* కుర్రవాడు, పిల్లకాయ. my * అబ్బాయి, నాయన, ఒరే.

Ladder, lad'dĕr, *n. s.* నిచ్చెన.

To Lade, lāde, *v. a.* or to load బరువు యెక్కించుట. or to throw out చల్లుట. they *d the vessel with rice ఆ వాడ మీద బియ్యమెక్కించినారు.

Laden, *adj.* బరువు యెక్కించిన.

Lading, lād'ing, *n. s.* ఎక్కించిన బరువు, సరుకు. a bill of * ఎగుమతియైన సరుకులపట్టీ.

Ladle, lādle, *n. s.* పెద్దగరిటె. made of a cocoanut shell అబక

Lady, lā'dy, *n. s.* దొరసాని, నాయకి, యజమానురాలు. sit like a *! పెద్దమనిషిగా కూర్చో. the gentleman and the lady were talking అయన ఆమె మాట్లాడుతూ వుండిరి. the gentlemen and ladies దొరలు దొరసానులు. the old * ముసలిది. a young * చిన్నది. he and his * arrived అతడు అతడి పెండ్లామున్ను వచ్చిచేరినారు. the servants went and told their * పనివాండ్లు పోయి దొరసానితో చెప్పుకొన్నారు. my *! (or, madam!) will you please to give me leave for today? అమ్మా నేటి దినానికి శలవు యిస్తారా. Our Lady అనగా the Virgin Mary Some Hindu saints are called by this name thus: Our * of the small pox పోలేరమ్మ. the * saint of Madras called Yagatta (i. e. St. Agatha) చెన్నపట్టణపు గ్రామదేవతయైన యేగాత. a * in waiting పరువుగల పరిచారకురాలు, ఆడపాప. a * of easy virtue బోగముది. the * in the straw (Todd in Johnson) బాలింతరాలు. a *'s man బోగముగాడు.

Lady-bird, lā'dy-burd, *n. s.* ఆరుద్రపురుగు, ఇంద్రగోప పురుగు.

Lady-day, lā'dy-dā, *n. s.* మార్చినెల 25వ తేది వచ్చే పండుగ, అనగా గుజరాతి వాండ్లకు దీపావళి సంవత్సరాదివలె యీ దినము మొదలు వర్తకపు లెక్కలు మొదలు పెట్టుతారు.

Lady-like, lā'dy-līke, *adj.* దొరసానికి తగిన, నాగరికమైన, నాజూకైన, సొంపైన. is this *conduct? ఇది దొరసానికి తగిన నడతా.

Ladyship, lā'dy-ship, *n. s.* ఆమెగారు. Her * దొరసానిగారు, ఆమె. Her * Pedda Jaggaya [this is the title of a baroness near Rajahmundry] మహాదేవులైన పెద్దజగ్గయ్య. N. B. these Telugu names adopt the *Masculine* termination like Francis or Charles, instead of Frances or Charlotte.

Ladysmock, *n. s.* ఒకవిధమైన పుష్పము

Lag, lag, *adj.* వెనకపడ్డ, ఆలస్యాగానడిచే. this is a very * ship ఇది మహాఆలస్యాగా పొయ్యేవాడ.

To Lag, lag, *v. n.* వెనకపడుట, ఆలస్యాగా నడుచుట.

the work * is very much ఆ పని మహాజబ్బుగా నడుస్తున్నది. my horse *ged నా గుర్రము వెనక పడ్డది.

Lagoon, *n. s.* మడుగు.

Laic, Laical, lā'ic-al, *adj.* లౌకిక. a * bramin లౌకికుడుగా వుండే బ్రాహ్మణుడు. నియోగి.

Laid, lād, *adj.* ఉంచిన, పెట్టిన a new * egg అప్పుడే పెట్టినగుడ్డు. that plan was * aside or * on the shelf ఆ యోచన మూలకు బడ్డది. the money * up for this business అందుకై యెత్తిపెట్టిన రూకలు. he was * on his back వెల్లకిలపడి వుండినాడు. he was * upon his face బోర్లపడి వుండినాడు. the wound was * open ఆ పుంటిని శస్త్రముచేసి నారు. the money * out in this business అందుకై వ్రయము చేసిన రూకలు. the corpse was * out శవము అలంకరించి పెట్టబడ్డది. he was * up for ten days పది దినములు మంచములో పడి వుండినాడు. See To Lay.

Lain, lān, *adj.* ఉంచిన, పెట్టిన. a woman who has * in ప్రసవించివుండే స్త్రీ. See To Lie.

Lair, lār, *n. s.* మృగముల వుండేపట్టు, మృగనివాస స్థానము. Also See Layer, which is sometimes misspelt Lair.

Laird, lārd, *n.s.* జమీందారుడు, యిది Scotch శబ్దము. a petty * పల్లెటూరిదొర.

Laity, lā'i-ty, *n. s.* లౌకికులు. లౌక్యులు. the * and clergy లౌకికులున్ను వైదికులున్ను.

Lake, lāke, *n. s.* మడుగు, హ్రదము. an artificial * చెరువు. a sort of red colour తెంగావి.

Lamb, lam, *n. s.* గొర్రెపిల్ల. a sheep in * చూలి గొర్రె. a poor * or helpless object దిక్కుమాలినవాడు. in John XXI. 15. మేషశాబకము A† ఆట్టుక్కుట్టి G†. కురిమరిగళన్ను K†.

Lambent, lam'bent, *adj.* gliding over without harm కదిలే, చలించే. * flames చల్లనిమంట, నిరుపద్రవమైనమంట, యిది కావ్యములో వచ్చే మాట.

Lambkin, lam'kin, *n. s.* గొర్రెపిల్ల, యిది గొర్రె పిల్లకు ముద్దుపేరు.

Lambs-wool, lamź'wŭl, *n. s.* (a certain beverage) ఆప్పిల్పండ్లతో చేసిన వొక విధమైన పానకము.

Lame, lāme, *adj.* కుంటి, మొండి. this is a * excuse అది మొండి సమాధానము, జబ్బు సమాధానము.

To Lame, lāme, *v. a.* కుంటిగాచేసుట. the fall *ed me పడడముచేత కుంటివాడ్నై అయినాను.

Lamed, *adj.* కుంటిగావుండే. a * leg కుంటికాలు.

Lamellated, lam'el-lāt-ed, *adj.* పెంకులవలె వొకటి మీద వొకటి కప్పుకొని వుండే.

Lamely, lāme'ly, *adv.* కుంటిగా, మొండిగా. he reads * వాడికి చదవడములో నట్టుపడుతున్నది. వాడు జబ్బుగా చదువుతాడు.

Lameness, lāme'ness, *n. s.* కుంటితనము, మొండితనము.

To Lament, la-ment', *v. a.* and *v. n.* to be sorry for ఏడ్చుట, శోకించుట. to express sorrow for పలవరించుట. ప్రలాపించుట. his *ed father అతని చనిపోయిన తండ్రి. it is much to be *ed that you quarrelled with him అయ్యో అతనితో యెందుకు జగడమాడినావు.

Lament, la-ment', *n. s.* ఏడ్పు, ప్రలాపము.

Lamentable, lam'en-table, *adj.* వ్యసనకరమైన, దుఃఖకరమైన, దౌర్భాగ్యమైన, పాపిష్ఠి. a * occurrence దౌర్భాగ్యము, ఆపద. a * mistake పాపిష్ఠి భ్రమ.

Lamentably, lam'en-tab-ly, *adv.* వ్యసనకరముగా, దుఃఖకరముగా, దౌర్భాగ్యముగా. he is * foolish అయ్యో వాడికి యేమి పిచ్చిపట్టినది. he is * ill పాపము వాడికి యేమి రోగము వచ్చినది. he is * proud వాడికి వెడుగర్వము. corn is now * dear అయ్యో యిప్పుడు ధాన్యము యేమికరముగావున్నది.

Lamentation, lam-en-tā'shon, *n.s.* ఏడ్పు, శోకము, ప్రలాపము.

Lamia, *n s.* బిడ్డలను మింగే స్త్రీ, ముఖవ్యాఘ్రరాక్షసి.

Lamina, lam'i-na, *n. s.* రేకు, పొర.

Laminated, lam'i-nāt-ed *adj.* పొరలుగల.

Lammas, lam'mas, *n. s.* ఆగష్టు నెల మొదటి తేదిని వచ్చే వొక పండుగ.

Lamp, lamp, *n. s.* దీపము, ప్రమిదె. a * stand దీపస్తంభము. the perpetual * in a temple అఖండము. a * lighter కాటలో వారధుల మీదవుండే దీపాలను పరుగెత్తి పరుగెత్తి ముట్టించేవాడు.

Lampblack, lamp'black, *n. s.* కాటుక, కజ్జలము.

Lampoon, lam-pūn', *n. s.* ఎగతాళి పద్యము.

To Lampoon, lam-pūn', *v. a.* ఒకరి మీద యెగతాళి పద్యము చెప్పుట.

Lamprey, lam'prē, *n. s.* పెద్దమలుగుచేప.

Lance, lănce, *n. s.* ఈటె, బల్లెము, నేజా. he broke a * with them regarding this ఇందుకై వాండ్లతో పోరినాడు.

To Lance, lănce, *v. a.* కత్తివాటువేసుట, కోసుట. the doctor *d the wound వైద్యుడు ఆ పుంటిని శస్త్రము చేసినాడు.

Lanceolate, *adj.* ఈటె అలుగు ఆకారముగా వుండే మొగిలిరేకు ఆకారముగా వుండే.

Lancer, *n. s.* నేజాలుగల గుర్రపు సవారు.

Lancet, lănc'et, *n. s.* శస్త్రము, నెత్తురు తియ్యడానకు గాని పుంటిని శస్త్రము చేయడానకుగాని వుండే ఆయుధము.

To Lanch, lănsh *v. a.* వేయుట. See To Launch.

Lancinating pains, *n. s.* శూలనొప్పి, పోట్లు.

Land, land, *n.s.* దేశము, ప్రదేశము, రాజ్యము, నేల, భూమి. he travelled by * not by water వాడ మీదపోలేదు గాని మెట్టమార్గముగా పోయినాడు.

To Land, land, *v. a.* దించుట, దిగుమతిచేసుట. they will * the goods to-morrow రేపు సరుకును దించుదురు.

To Land, land, *v. n.* గట్టున దిగుట రేవున దిగుట. ten soldiers *ed yesterday నిన్న వాడమీదినుంచి పది మంది శిపాయీలు దిగినారు.

Landau, *n. s.* a coach, of which the top may be occasionally opened ఎదురెదురుగా రెండు వడిగలు గల నాలుగు చక్రాల బండి.

Landboard, *n. s.* See Coast.

Landed, land'ed, *adj.* దించిన, దిగిన, దిగుమతియైన. a * estate భూస్థితి. a * proprietor భూస్వతంత్ర్యముగలవాడు, జమీందారుడు.

Landflood, *n. s.* వెల్లువ, ప్రవాహము. Walter Scott, Letter of 26th September, 1809.

Landforces, *n. s.* సైన్యము.

Landgrave, land'grâve, *n. s.* ఒకవిధమైన రాజు. Landgravine అతని రాణి.

Landholder, land'hōld-ĕr, *n. s.* నేలసొంతగాడు, భూస్వామి, భూస్థితిగలవాడు.

Landing, land'ing, *n. s.* దిగడము, దిగుమతి.

Landing, land'ing, Landing-place, *n. s.* దిగేస్థలము, రేవు. in a stair case మిద్దెమెట్లలో మూలలు తిరిగేచోట్ల వుండే విశాలమైన మెట్లు, తేడా, చదరముగా వుండే స్థలము, కొండమెట్లనడమ అక్కడక్కడ వుండే విశాలమైనమెట్లు, తేడా, చదరముగా వుండే ప్రదేశము.

Landlady, lan'lā-dy, *n. s.* ఇంటి యజమానురాలు, ఇంటిసొంతకత్తె, ఇంటినిగాని నేలనుగాని బాడిగెకు యిచ్చిన ఆమె. or hostess పూటకూళ్ళువేసే స్త్రీ.

Landlocked, land'lockt, *adj.* గాలికి మరుగ్గావుండే, యిది వాడరేవును గురించినమాట.

Landlord, land'lōrd, *n. s.* ఇంటి యజమానుడు, ఇంటిసొంతగాడు, ఇంటినిగాని నేలనుగాని బాడిగెకు యిచ్చినవాడు. or host పూటకూళ్ళు పెట్టేవాడు.

Landmark, land'mărk, *n. s.* ఎల్లరాయి పొలిమేర రాయి. or signal post వాడవాండ్లు చూచుకొనే కొండ గురుతు. or remarkable record శాసనము.

Landscape, land'scâpe, *n. s.* a region; the prospect of a country ఒకకొండ, గోపురము మొదలైన వున్నత ప్రదేశమునుంచి చూస్తే కనుపారేటంత దూరము వేడుకగా అగుపడేభూమి. or a picture representing an extent of land, with the various objects in it విశేషమైన వొక ప్రదేశము యొక్క పటము. there is a fine * from the top of the hill ఈకొండమీదినుంచి చూస్తే బహుదూరము వేడుకగా తెలుస్తున్నది.

Landship, *n s.* భూమి పైలి జారడము. a * took place at that hill ఆ కొండ బద్దలై పోయినది.

Land-tax, land'tax, *n s.* నేలపన్ను, నేలవరి.

Land-waiter, land'wāt-ĕr *n. s.* రేవుటంట్రోతు.

Landward, land'wurd, *adv.* భూమితట్టుకై, భూమి వైపుగా.

Landwind, *n. s.* (Madras phrase for the westwind) పడమటిగాలి, వడగాడ్పు.

Lane, lāne, *n. s.* సందు, సందువీధి.

Langoti, *n. s.* or codpiece (an Indian word) కౌపీనము, గోచి.

Language, lang'gŭâġe, *n. s.* భాష, మాట. the * of this poem is elevated ఈ గ్రంథముయొక్క శయ్య బహుఘనముగా వున్నది. book * గ్రాంథిక భాష. bad * దుర్భాష, తిట్లు. coarse * మోటు కూతలు. or style రసము, శయ్య. this is childish * ఇవి పిల్లమాటలు. he held different * to me వాడు నాతో మాట్లాడిన విధము వేరు. he speaks the * of a friend స్నేహితునివలెగా మాట్లాడుతాడు. in common * సాధారణముగా. a Hero, or in common * a great man పరాక్రమ పురుషుడు, అనగా దొడ్డవాడు. low * గ్రామ్యపు

దూషలు. dirty * బూతు, బండుదూషలు. virulent * దూషణ. the * of the eye నయనభాష, కను సంజ్ఞతో మాట్లాడే మాటలు.

Languaged, *adj.* భాషగల.

Languid, lang'güid, *adj.* అలసిన, ఆయాసముగల, నిస్త్రాణగల, బడలికగల. he used * accents వాడు నిండా బడలికగా మాట్లాడినాడు. the * light of the moon గుడ్డివెన్నెల.

Languidly, *adv.* అలసి, ఆయాసముగా, బడలికగా, నిస్త్రాణగా.

Languidness, *n. s.* అలుపు, ఆయాసము, బడలిక, నిస్త్రాణ.

To Languish, lang'güish, *v. a.* కమిలించుట, కృశించుట, కృశించుట, ఉడుగుట. he *ed for ten months and then died పది నెలలు కృశిస్తూ వుండి చచ్చినాడు. he is *ing for her దాని మీదనే మోహముగా వున్నాడు.

Languishing, *adj.* కయించే, కృశించే, కృశించే, దైన్యమైన. a * glance దీనదృష్టి, దైన్యముగా చూడడము, అతివ్యామోహముగా చూడడము. he is in a * state వాడు కయిస్తూ వున్నాడు.

Languishingly, lang'güish-ing-ly, *adv.* అతివ్యామోహముగా, దైన్యముగా, సోలి.

Languishment, lang'güish-ment, *n. s.* అలుపు, బడలిక, ఆయాసము, నిస్త్రాణ.

Languor, lang'güor, *n. s.* బడలిక. ఆయాసము, నిస్త్రాణ.

Lank, langk, *adj.* బక్క, బక్కచిక్కిన, సన్నటి, సన్న మూలువడిన. * locks (the contrary of curling) వికారముగా వుండే పొడుగు వెంట్రుకలు.

Lansquenet, lan'sken-et, *n. s.* ఒకవిధమైన కాగితాల ఆట.

Lantern, lan'tern, *n. s.* లాందరు. (the English word) a dark * కుండలో పెట్టిన దీపము.

Lantern-jaws, lan'tern-jâs, *n. s.* అంటుకొనిపోయిన చెక్కిళ్లు, అంటుకొనిపోయిన దవడలు.

Lap, lap, *n. s.* ఒడి. She came with her * full of corn ఒడినిండా వడ్లుకట్టుకొని వచ్చినది. he seated the child in his * ఆ బిడ్డను వొళ్ళో కూర్చుండపెట్టుకొన్నాడు. Metaphorically—he was in the very * of luxury అతడు అత్యైశ్వర్యయుక్తుడై వుండినాడు. or bath wrapper గోచి, కాసె.

To Lap, lap, *v. a.* as a dog నాలికతో నాకుట, గతుకుట. to wrap చుట్టుట. he *ped the diamond in a piece of paper ఆ రవను కాగితములో పెట్టి మడిచినాడు. the cover of the cartouche box *s over తోటాపెట్టెయొక్క పయిమూత ఆపెట్టెను మూసుకొని కొంచెము మించజారి వుంటున్నది.

Lapdog, lap'dog, *n. s.* కుచ్చుకుక్క, ముద్దుకుక్క.

Lapful, lap'fůl, *n. s.* ఒండుసోడి.

Lapidary, lap'i-dar-y, *n. s.* రాళ్ళ వర్తకుడు, రత్నాల వర్తకుడు.

Lapidation, *n. s.* రాళ్ళతో రువ్వి చంపడము.

Lapis-lazuli, *n. s.* (commonly called fire-marble) వైడూర్యము, రాజావర్తము అనే నీలరాయి.

Lappet, lap'pet, *n. s.* స్త్రీల టోపీలపైన కట్టే వొకవిధమైన సన్న నాడా.

Lapse, lapse, *n. s.* గడవడము, జరగడము. after the * of a month నెల గడిచిన తరువాత. the * of time కాలక్షేపము, దినాలు పేరట. a * of memory మతితప్పడము. or error తప్పు. lapsus linguæ or slip of the tongue నోరు జారి వచ్చిన మాట.

To Lapse, lapse, *v. n.* గడుచుట, జరుగుట. after two lives *d ఇద్దరు గడిచిన తరువాత, అనగా యిద్దరు చనిపోయిన తరువాత.

Lapsed, *adj.* గడిచిన, గతించిన, జరిగిన.

Lapwing, lap'wing, *n. s.* తెల్లగిలిపిట్ట, గుడ్డికొక్కరాయి, పసిడికంటిపిట్ట, బంగరుకంటిపిట్ట.

Larboard, lâr'bōrd, *n. s.* ఎడమతట్టు, ఎడమవక్క. యిది వాడవాండ్ల భాష.

Larceny, lâr'cé-ny, *n. s.* స్వల్పదొంగతనము, యిది ధర్మశాస్త్ర శబ్దము.

Larch, *n. s* ఒకవిధమైన వృక్షము, దీన్ని తొబ్బిలిచెట్టు అనవచ్చును.

Lard, lârd, *n. s.* పందికొవ్వు. In Madras business it is called పందిమానె, పందినెయ్యి.

To Lard, lârd, *v. a.* పందికొవ్వు వేసుట, పందినెయ్యి చమురుట.

Larder, lârd'ěr, *n. s.* ఆహారములు పెట్టే కొట్టు. he keeps a good * మంచి విందులు చేస్తాడు.

Large, lârge, *adj.* పెద్ద, గొప్ప, విశాలమైన. a * man లావాటివాడు. the tree grew * ఆచెట్టు పెరిగినది. * a promises అధికవాగ్దత్తములు, నానావాగ్దత్తములు. he made * eyes at this అందుకు ఆశ్చర్యపడ్డాడు. he stated this at * వాడు దీన్ని సవిస్తారముగా చెప్పినాడు. the people at * use

this language మనుష్యులు బహుళః యిట్లా అంటారు. he is now at * ఇప్పుడు విడదలై వున్నాడు. two thieves are cought and three are yet at * ఇద్దరు దొంగలు చిక్కినారు ముగ్గురు యింకా చిక్కలేదు he was suffered to go at * విడిచిపెట్టినారు, చెరసాలలో నుంచి విడిచిపెట్టినారు.

Largely, lârge'ly, *adv.* విశాలముగా, విస్తారముగా.

Largeness, lârge'ness. *n. s.* విశాలత, విస్తారత, స్థూల్యము, లావు. from the * of these cattle ఈ పశువులు నిండా పెద్దవి గనుక.

Largess, lâr'gess, *n. s.* బహుమానము, పారితోషికము.

Lark, lârk, *n. s.* భారద్వాజము, వ్రేటంత, చందోలి పిట్ట, భరతపిట్ట. or sport వేడుక.

Larkspur, lârk'spur, *n. s.* ఒకవిధమైన పుష్పము.

Larum, lar'um; *n. s.* ఎచ్చరిక, నిద్రలేపే నానావిధమైన ఘంటానాదము.

Larva, *n. s.* the young of an insect, ఈపి, అప్పుడు పుట్టిన పురుగులు.

Larynx, lâ'ryngx, *n. s.* కంఠనాళము, గొంతుకోవి యిది గొంతులో శ్వాసమువచ్చే నాళము, దీంట్లో నుంచి శబ్దము పుట్టుతున్నది.

Lascar, *n. s.* కలాసువాడు.

Lascivious, las-ċiv'i-us, *adv.* కామాతురముగల, కామవికారముగల, కొంటె, పోకిరి.

Lasciviously, las-ċiv'i-us-ly, *adv.* కామాతురముగా, కామవికారముగా, పోకిరితనముగా.

Lasciviousness, las-ċiv'i-us-ness, *n. s.* కామాతురము, కామవికారము, పోకిరితనము. In Ephes. IV. 19. కామస్వాభిమతము. A†.

Lash, lash, *n. s* a stroke with any pliant and tough thing దెబ్బ. the thong or point of the whip జాటికొనను కట్టినవారు, చిర్రు. or a sarcasm పొడుపుమాట.

To Lash, lash, *v. a.* కొట్టుట, జాటితో కొట్టుట. the waves that * the shore కట్టమీదకొట్టే అలలు. this affair was *ed in the newspapers ఈ సంగతిని ప్రసిద్ధ పత్రికలలో యెగతాళిగా వ్రాసినారు. he *ed the box to the mast ఆ పెట్టెను స్తంభముతో అంటకట్టినాడు, యిది సముద్రభాష.

To Lash, lash, *v. n.* చలుకును ఝాడించుట. the cow *es with her tail to keep off flies ఈగలను చేరనివ్వకుండా ఆ యావు తోకను విసురుతూ వుంటున్నది. the horse *ed out at me ఆ గుర్రము కాలును నా మీదికి విసిరినది. he *d at them తిరస్కరించినాడు.

Lashing, Lashings, *n. s.* కట్లు, కట్టినతాళ్ళు.

Lass, lăss, *n s.* పడుచు చిన్నది, కుర్రది.

Lassitude, las'si-tûde, *n. s.* ఆయాసము, అలసట, బడలిక.

Last, lăst, *adj.* కడాపటి, చివర, తుద, పోయిన. from first to * మొదటినుంచి కొనదాకా, తుదదాకా. bring me the * three కడాపటి ఆ మూడు తీసుకొనిరా. the * but one కడాపటి దానికి యివతలిది. November is the * month but one కడాపటి నెలకు యివతలి నెల నవంబరు. bring me the * book but one కడాపటి దానికి యివతలి పుస్తకాన్ని తీసుకొనిరా. in his * moments వాడికి అవసానకాలమందు. they paid him the * duties అతనికి పుత్రక్రియలు చేసినారు; కర్మాంతము చేసినారు. it is of the * consequence that he should know this ఇది అతనికి తెలియవలసినది అతి ముఖ్యము. * year పోయిన సంవత్సరము. * month పోయిన నెల. the year before * పోయిన సంవత్సరానికి ముందు సంవత్సరము. * time పోయినసారి, పోయినతేప. * night నిన్న రాత్రి. * Thursday or on Thursday * పోయిన గురువారము. the * day or day of judgement ప్రళయ కాలము. the * born కనిష్ఠుడు. this is my * hope ఇదే నా కోరిక, నాకు వుండే ఆశ అంతా యిదే. this is the * thing I should have done నేను చచ్చినా దీన్ని చేయను. this is the * thing I should have expected ఇట్లా జరగబోతున్నదని నాకు యెంతమాత్రము తోచలేదు. in your * you said you would come ఇంతాకటి జాబులో నీవు వస్తానని వ్రాసినావు this is a question of the importance ఇది పరమ ముఖ్యము, అతి ముఖ్యము. Quarrelling with him is the * thing I should have thought of అతనితో కలహమనేది స్వప్నములోనైనా తలచవలసినది కాదు. at * తుదకు, కడకు. he breathed his * చచ్చినాడు.

Last, lăst, *adv.* కడాపట, కిందట, పూర్వము. I * wrote to you on Saturday కడాపట శనివారము నాడు నీకు వ్రాసియుంటిని. who came *? కడాపట వచ్చినది యెవరు.

To Last, *v. n.* జరుగుట, వుండుట. the trial *ed ten

days ఆ విచారణ పది దినములదాకా జరిగినది. his patience *ed very long వాడు బహుదూరము ఓర్చినాడు. his patience *ed no longer వాడికి విసుకు వచ్చినది. this grain *ed them for a year ఆ ధాన్యము వాండ్లకు వొక సంవత్సరానికి ఆటి వచ్చినది. as long as life *ed ప్రాణమువుండే వరకు. this cloth will not * long ఈ గుడ్డ దినాల పేరట వుండదు, కట్టు కాళదు.

Last, läst, *n. s.* కోటిఅచ్చు, మాదిగదిమ్మె. అనగా జోళ్ళుకుట్టడానకు మాదిగ వాండ్లు మనిషి పాదము వలె చేసి పెట్టుకొనివుండే కొయ్య. a * of grain ఒక బండిపడ్లు.

Lasting, läst'ing, *adj.* నిలిచే. నిత్యమైన. స్థిరమైన. నిరంతరమైన. శాశ్వతమైన this effected a * cure ఇందుతో కుదిరి అదే స్థిరముగా వుండినది.

Lastly, läst'ly, *adv.* తుదకు. మెట్టుకు.

Lat, (abbreviation for Latitude.) See Latitude.

Latch, latch, *n. s.* గడియ.

To Latch, latch, *v. a.* గడియవేసుట.

Latchet latch et, *n. s.* కాలిజోడు జారకుండా కట్టడానకై వుండేవారు.

Late, läte, *adj.* ఆలస్యమైన. తామసమైన. గతించిన, ఇటీవలి. this is a * crop వెనకచిక్కు పండినపంట. a * dinner వేళతప్పిన భోజనము. he keeps * hours వాడు యేపనిన్ని పెందలకడ చేసుకోడు, అనగా తెల్లవారి చేయవలసినది మధ్యాహ్నము, మధ్యాహ్నము చేయవలసినది సాయంకాలము, సాయంకాలము చేయవలసినది రాత్రి చేస్తాడని అర్థము. a * riser ప్రొద్దెక్కి లేచేవాడు. his * father అతని చనిపోయిన తండ్రి. the * magistrate పోయిన మేజస్త్రేటు. his * abode వాడు మునుపు వుండిన యిల్లు. the * governor పోయిన గౌనరు.

Late, läte, *adv.* ప్రొద్దెక్కి. you are very * to-day నేడు నిండా ప్రొద్దుపోయి వచ్చినావు. he came * in the day చాలా ప్రొద్దెక్కి వచ్చినాడు. he went to bed very * నిండా ప్రొద్దుపోయి పండుకొన్నాడు. * in life అవసానవయస్సులో. he married * in life నిండా యేండ్లుపోయి పెండ్లాడినాడు. it is now too * ఇప్పుడు మించిపోయినది, సమయము తప్పినది. Beware of a repentance వెనక చింతించుట వెర్రితనము. Of * he behaves very well ఇటీవల బాగా నడుచుకొంటాడు.

Lateen, sails, *n. s.* ఒకవిధమైన ఓడచాపలు.

Lately, läte'ly, *adv.* ఇటీవల, కొన్నిదినముల కిందట. the letter * received ఇటీవల వచ్చినజాబు.

Lateness, läte'ness, *n. s.* ఆలస్యము, తామసము. on account of the * of the hour చాలా ప్రొద్దు పోయినది గనక. on account of the * of the season తరుణము తప్పినందున.

Latent, lā'tent, *adj.* గుప్తమైన, గూఢమైన, అంతర్గర్భితమైన, అంతర్గతమైన. the * meaning of this verse ఈ శ్లోకముయొక్క గూఢార్థము. * heat in wood కాష్ఠగతాగ్ని. ఇంధనాగ్ని. as fire lies * in wood కొయ్యలో నిప్పు కనుపడకుండా వుండేరీతిగా.

Later, *adj.* and *adv.* ఇటీవలి, కొన్నాళ్ళకిందట జరిగిన, ఆలస్యముగా. his * acts ఇటీవల వాడు చేసిన పనులు. he came * than me నాకంటె ఆలస్యముగా వచ్చినాడు. no * than yesterday I heard of this దీన్ని నిన్ననే విన్నాను. sooner or * he will die of this నాలుగు నాళ్ళు ముందో వెనకో యిందుచేత వాడు చస్తాడు.

Lateral, lat'er-al, *adj.* పక్కనువుండే. పార్శ్వమందు వుండే. the gills of a fish are two * openings చేపయొక్క పువ్వారలు చేపకు రెండు పక్కలందులుగా వున్నవి. the * branches of this tree ఈ చెట్టుయొక్క పక్కకొమ్మలు.

Laterally, *adv.* పక్కగా, పార్శ్వముగా.

Laterite-stone, *n. s.* తురకరాళ్ళు.

Latest, *adj.* కడాపటి. the * intelligence కడాపటి సమాచారము. See Last.

Lath, läth, *n. s.* పెంటె, బద్ద. a dagger of * కొయ్యబాకు.

Lathe, läthe, *n. s.* తరిమిడిదొడ్డి. తరిమెనదొడ్డి. to turn in a * తరిమెనబట్టుట.

Lather, lath'ĕr, *n. s.* నురుగు, సబ్బుకుంకుడు కాయలు, వీటియొక్క నురుగు.

To Lather, lath'ĕr, *v. a.* నురుగును చమురుట. the barber *ed his chin మంగలవాడు వాడిగడ్డానికి నురుగు పట్టించినాడు.

Latin, lat'in, *n. s.* లాటీనభాష.

Latinism, lat'in-ism, *n. s.* లాటీనభాషీయము.

Latinist, lat'in-ist, *n. s.* లాటీనభాషాపండితుడు.

Latinity, *n. s* లాటీనభాషాపటిమ.

Latinized, *adj.* లాటీనభాషాఘటితమైన.

Latish, lat'ish, *adj.* కొంచెము ప్రొద్దెక్కిన, కొంచె మాలస్యమైన.

Latitude, lat'i-tûde, *n. s.* వెడల్పు, విశాలత. in geography ఉత్తరదక్షిణరేఖ, దక్షిణోత్తరధ్రువ మధ్య ప్రదేశము, పూర్వపశ్చిమ చ్ఛరేఖకు ఉత్తర దక్షిణదేశము. in these *s ఈ ప్రాంతములయందు. Hong-Kong, Madras and Bangalore are nearly in the same * ఈ మూడు వూళ్ళున్ను వొకటే వర సగా వున్నవి, అనగా దక్షిణముగాగాని వుత్తర ముగాగాని వొత్తి వుండలేదని భావము. this rule allows of great * ఆ సూత్రము బహుదూరానికి యెడమిస్తున్నది. అనగా పరిష్కారముగా విధించి వుండలేదు. he allows his tongue great * వాడికి నోటికి యెట్లావస్తే అట్లా చెప్పుతున్నాడు. they interpret this rule with great * ఆ సూత్రమును తమకు మనసువచ్చినట్టు తిప్పుతారు. Generals in the field are allowed great * in inflicting punishment రణరంగములో వుండేటప్పుడు సేనాధి పతులు తమ మనసుకువచ్చినట్టు శిక్ష విధించవచ్చును. the word evening is used with some * among them వాండ్లు సాయంకాలము అనేదములో కొంచెము కాలవ్యత్యయము వున్నది. Valpy and Benson on MK. XV. 42.

Latitudinarian, lat-i-tû-di-nā'ri-an, *n. s.* స్వేచ్ఛాచారి, మనసువచ్చినట్టు నడిచేవాడు.

Latitudinarianism, *n. s.* స్వేచ్ఛాచారిత్వము.

Latten, lat'ten, *n. s.* (a sort of brass) ఒకవిధమైన యిత్తడి.

Latter, lat'tër, *adj.* వెనకటి. the Bharata and the Ramayanam are much read, the former is written by Vyasa, the * by Valmiki భారత రామాయణాలు నిండా చదువబడుతవి ముందటిది వ్యాసులున్ను వెనకటిది వాల్మీకులున్ను చెప్పినారు. * part ఉత్తరభాగము. * rain మునబివాన.

Latterly, *adv.* ఇటీవల, ఈవెనక, కడావిట.

Lattice, lat'tice, *n.s.* కటాంజనము, అల్లికకిటికి, దీన్ని అరవములో పలగణి తలుపు అంటారు.

Latticed, *adj.* కటాంజనములుగల.

Laud, lâd, *n. s.* స్తుతి, స్తోత్రము.

To Laud, lâd, *v. a.* స్తుతించుట, స్తోత్రముచేసుట.

Laudable, lâd'a-ble, *adj.* మెచ్చుకోతగ్గ, మంచి. a * act సుకృతము. a * design మంచితలంపు. a * pursuit సత్కార్యము, సుకర్మము. a * society సత్కార్యమునకై కూడేసభ.

Laudably, *adv.* మెచ్చుకొనేటట్టుగా, బాగా. he was * diligent వాడు మంచి జాగ్రతగలవాడు.

Laudanum, lăd'a-num, *n. s.* అభినిద్రావశము.

Lauded, *adj.* స్తుతించబడ్డ, స్తోత్రముచేయబడ్డ.

To Laugh, lăf, *v. n.* నవ్వుట. he *s at you నిన్ను యెగతాళిచేస్తాడు, పరిహాసము చేస్తాడు.

Laugh, lăf, *n. s.* నవ్వు, హాస్యము, ఎగతాళి, పరి హాసము. horse * పకపకనవ్వు.

Laughable, lăf'a-ble, *adj.* నవ్వించే. a * story నవ్వించేకథ.

Laugher, lăf'ër, *n. s.* నవ్వేవాడు, యెగతాళిచేసే వాడు.

Laughingstock, lăf'ing-stock, *n. s.* నవ్వులకు ఆస్పద ముగా వుండేటిది he became a * నవ్వులపాలయి నాడు, నవ్వుల కాలయమైనాడు.

Laughter, lăf'tër, *n. s.* నవ్వు, హాస్యము. he burst into * పకపక నవ్వినాడు. he was their * వాండ్ల నవ్వులకు పాత్రుడయినాడు.

To Launch, lânsh, *v. n.* నీళ్ళలోకి దిగుట, సాగుట. they *ed into the deep తమ పడవను సముద్రము లోకి తీసుకొని పోయినారు. the alligator *ed into the deep ఆ మొసలి నీళ్ళలోకి దిగినది. he *ed forth against them వాండ్లను తిట్టసాగినాడు. he *ed forth into praise of them వాండ్లను స్తుతించ సాగి నాడు. he *ed forth into abuse of them వాండ్లను తిట్టసాగినాడు.

To Launch, lânsh, *v a.* to push to sea సముద్రము లోకి తోసుట. the boat was on the shore and he *ed it పడవ కట్టుమీద వుండినది దాన్ని నీళ్ళలోకి తోసినాడు he *ed his spear at them ఈటెను వాండ్లమీద విసిరివేసినాడు. he *ed curses at them వాండ్లను తిట్టినాడు, శపించినాడు. he *ed himself into the water నీళ్ళల్లో దుమికినాడు. he *ed the bamboos into the Ganges గంగలో వెదుళ్ళను విడిచినాడు. the ship was *ed ఆ వాడను సము ద్రములోకి తోసినారు. he was *ed into eternity పరి తీయబడ్డాడు.

Launch, lânsh, *n. s.* (the act of putting a ship out of the dock, and launching her into the water) వాడను నీళ్ళల్లోకి తొయ్యడము. I was present at the * వాడను నీళ్ళలో విడిచేటప్పుడు నేను వుంటిని. a particular kind of long boat ఒకవిధ మైన పెద్దపడవ.

Laundress, lâu'dress, *n. s.* చాకలది.

Laundry, lân'dry, *n. s.* చాకలపనిచేసేగది, యిది గొప్ప యిండ్లల్లో నొక తట్టు వుంటున్నది.

Laureate, lăr'é-âte, *n. s.* or poet * ఆస్థానకవి.

Laurel, lăr'el, *n. s.* ఒకవృక్షవిశేషము, పొన్నచెట్టు వంటిది, దీన్ని తమాలవృక్షమనవచ్చును. పూర్వకాలమందు జయించిన వాడు యీ చెట్టుయొక్క ఆకులతో కట్టిన మాలికను శిరస్సున ధరించేది. he gained the *s వాడికి శ్లాఘన కలిగినది, జయము కలిగినది. this added fresh *s to his victory ఇందుచేత వాడి జయమునకు మరి శ్లాఘన కలిగినది. వాడికి మరి జయమైనది. See Bay-tree.

Laureled, lăr'eld, *adj.* శ్లాఘన పొందిన, పేరు కొందిన.

Lava, lâva, *n. s.* కొండరాళ్ళచిట్టము, అనగా కొన్ని కొండలలో అగ్నిపుట్టేటందువల్ల అందుచేత కరిగి పారేచిట్టము, యిది చల్లారిన తరువాత గాజురాయి వలె వుంటున్నది. a torrent of * came down from the hill కొండలోనుంచి నిప్పు బయలుదేరి రాళ్ళు కరిగి నీరుగా పారినది.

To Lava, lâ'va, *v. a.* కడుగుట, స్నానముచేయించుట.

Lavement, *n. s.* ఔషధభేదము, అనగా ముసంరదు చిమ్మనగొట్టముతో కొట్టేమందు.

Lavender, lav'en-dĕr, *n. s.* మరువమువంటి వొక మొక్క. * water దీనితో చేసిన పన్నీరు.

Laver, lâv'ĕr, *n. s.* a vessel పెద్దతొట్టి. a certain plant ఒక చెట్టు.

Lavish, lav'ish, *adj.* దూబరదిండియైన, దుగారు బగారు చేసే. he was * of his money వాడి రూకలను దుగారుబగారు చేసినాడు. he was * of applause వాడు అపారముగా స్తోత్రము చేసినాడు.

To Lavish, lav'ish, *v. a.* అతివ్రయము చేసుట, దుర్వ్యయముచేసుట, దూబరదిండిగా వ్రయము చేసుట. he *ed his money వాడు తన రూకలను దుగారు బగారు చేసినాడు, వెచ్చల్లి వాడు.

Lavishly, lav'ish-ly, *adv* దుగారుబగారుగా, దూబరదిండితనముగా.

Lavolta, la-vol'ta, *n. s.* ఒకవిధమైన నటనము.

Law, lâ, *n. s.* నియమము, విధి, విధానము, శాసనము, ధర్మము, ధర్మశాస్త్రము, చట్టము. he studies the * ధర్మశాస్త్రము చదువుతాడు. Counsel learned in the * ధర్మశాస్త్రవేత్తలైనవారు. he went to * వ్యాజ్యానికి పోయినాడు. a bye * ఐందుకట్టు, సాంకేతికము, సమాఖ్య. it is a * of nature that fire goes upwards అగ్నికి వూర్ధ్వజ్వలనము స్వధర్మము. the *s of society లోకాచారము, లోకనడవడిక. this is a * of the caste ఇది ఆ కులములో వుండే ధర్మము. ఇది ఆ కులము యొక్క మర్యాద. in * language కోర్టుభాషలో. a * Lord న్యాయాధిపతి, అనగా సూప్రీంకోర్టుజడ్జి. this is the * given by Moses ఇది మూసా చెప్పినవిధి, సూత్రము. in Rom. VII. 7. వ్యవస్థ A†. Both the * and the Gospel కర్మకాండ, జ్ఞానకాండ యీ రెండున్ను. he took the * of me నా మీద వ్యాజ్యము వేసినాడు. he took the * into his own hands దివానములో చెప్పక తానే స్వతంత్రించి దండన చేసినాడు. a * officer ధర్మశాస్త్రపండితుడు. the * lords and the lay lords జడ్జీలున్ను కడమ వాండ్లున్ను. Father-in-* మామగారు. Mother-in-* అత్తగారు. Brother-in-* బావమరది. Sister-in-* వదినె, మరదలు. Son-in-* అల్లుడు. Daughter-in-* కోడలు joint sisters-in * వదరాండ్లు, తోడికోడండ్లు an heir at * దూరపుదాయాది. O *! O *s! అయ్యో, అకటా, యిది స్త్రీలు చెప్పే ప్రాచీ వాక్యము.

Lawful, lâ'fŭl, *adj.* న్యాయమైన, శాస్త్రీయమైన. it is not * for him to marry her దాన్ని పెండ్లి చేసుకోవడము వాడికి న్యాయము కాదు. a * wife ధర్మపత్ని. a * son ఔరసపుత్రుడు. in 1 Cor. X. 23. అప్రతిషిద్ధము A† అనిషిద్ధము B†. న్యాయము K†.

Lawfully, lâ'fŭl-ly, *adv* న్యాయముగా, శాస్త్రీయముగా, యథావిధి, యథాశాస్త్రం.

Lawfulness, lâ'fŭl-ness, *n. s.* న్యాయము, శాస్త్రీయత. this proves the * of his decision ఇందుచేత అతని తీర్పు న్యాయముగా వుండేటట్టు తెలుస్తున్నది.

Lawgiver, lâ'giv-ĕr, *n. s.* ధర్మశాస్త్ర విధాయకుడు, చట్టములు కలగచేసేవాడు.

Lawless, lâ'less, *adj.* విధివిరుద్ధమైన. * conduct దుర్మార్గము. they lead a * life వాండ్లు నీతి నిలకడలేనివాండ్లు దుర్మార్గులు.

Lawlessly, *adv.* విధివిరుద్ధముగా, నీతినిలకడలేక, దుర్మార్గముగా.

Lawlessness, *n. s.* అన్యాయము, దుర్మార్గము.

Lawn, lân, *n. s.* or plain పసరికబయలు. or fine cloth దవళ్లా. he wore * sleeves బిషపు (bishop)

యొక్క పుదుపు వేసుకొన్నాడు.

Lawsuit, lâsût, *n. s.* వ్యాజ్యము.

Lawyer, lâ'yĕr, *n. s.* ధర్మశాస్త్ర పండితుడు, వకీలు.

Lax, lax, *adj.* వదులైన, జబ్బైన, పేలవమైన. he is very * in business వాడు పనిలో మహాజబ్బుగా వున్నాడు. this is * interpretation ఇది జబ్బు భాషాంతరము. his bowels are * వాడికి కడుపు వెళ్ళుతున్నది.

Laxative, lax'a-tive, *adj.* విరేచనకరమైన, భేది అయ్యే. a * drug భేది అయ్యే మందుదినుసు.

Laxative, lax'a-tive, *n. s.* భేదిమందు.

Laxity, lax'i-ty, **Laxness,** lax'ness, *n.s.* not compression వదులు, పలచన, పేలవము. జబ్బు. * of morals దుర్నీతి. * of bowels భేది, ప్రవర్తులు.

Laxly, *adv.* వదులుగా, పలచనగా, జబ్బుగా.

Lay, lā, *past.* of Lie ఉండినది, పండుకొన్నది. he * on his face బోర్లపడి వుండినాడు. See To Lie.

To Lay, lā, *v. a.* ఉంచుట, పెట్టుట, వేసుట. he laid the mats చాపలు పరచినాడు వేసినాడు. she laid yellow paint on her cheeks ముఖానికి అరిదళము పూసుకొన్నది. he was *ing the floor తలవరస వేస్తూ వుండినాడు. he laid the floor of the room with planks ఆ యింటికి తళవరస పలకలతో కూర్చినాడు. they have laid a road between these villages ఈ వూళ్ళ నడమ ఘాట వేసినారు. the rain has laid the wind వర్షముచేత గాలి అణిగినది. the rain laid the dust వర్షము దుమ్మును అణచినది. he laid the spear against the wall ఆ యీటెను గోడకు ఆనించినాడు. I laid an ambush of ten men near the town ఆ వూరి దగ్గిర పదిమందిని పొంచుపెట్టినాను. he laid aside this intention ఈ ఆలోచనను మానుకొన్నాడు. విడిచిపెట్టినాడు. the storm laid the field bare, or waste, గాలి వానచేత ఆ పొలము పాడై పోయినది. he laid this petition before the king ఈ అర్జీని రాజు కిచ్చినాడు. he laid a bet పందెము వేశినాడు. he laid the blame upon me ఆ తప్పును నా మీద పెట్టినాడు. he laid by the money ఆ రూకలను భద్రము చేసినాడు. he laid a claim to this estate ఈ ఆస్తి తన్ను చెందవలసినదన్నాడు, ఈ ఆస్తికి వ్యాజ్యము చేసినాడు. he laid his commands upon me to go there నన్ను అక్కడికి పొమ్మని ఆజ్ఞాపించినాడు. he laid down four branches from the vine ఆ ద్రాక్షతీగెలలో నుంచి నాలుగుకొమ్మలను పాదువేసినాడు. he laid down the law వాడు విధించినాడు, విధించి చెప్పినాడు. he laid him down and slept పండుకొని నిద్రపోయినాడు. I am not going to * down the law నేను వొకటిన్ని విధించి చెప్పబోయ్యేదిలేదు. he laid down his life for them వాండ్లకై తన ప్రాణమును విడిచినాడు. the insurgents laid down their arms దివాణాన్ని యెదిరించిన వాండ్లు అస్త్రసన్యాసము చేసుకొన్నారు. the fowl *s eggs కోడి గుడ్లు పెట్టుతున్నది. by spells he laid the ghost మంత్రముచేత ఆ దయ్యమును కట్టుకట్టినాడు. if you can * your hand on the book ఆ పుస్తకము నీకు చిక్కితే, ఆ పుస్తకము నీకు తగిలితే. he laid violent hands upon the money ఆ రూకలను అపహరించినాడు. he laid hands on himself హత్యచేసుకొన్నాడు. the bishop laid hands on them గురువు వాండ్లను చేత ముట్టి దీవించినాడు. he laid hold of my hand నా చెయ్యి పట్టుకొన్నాడు. they laid him in his father's grave తండ్రిని పెట్టినచోటనే వీణ్నిన్ని పెట్టినారు. he laid in a stock of corn వాడు నిండా ధాన్యమును కట్టిపెట్టినాడు. he desired them to * on కొట్టుకొట్టు అన్నాడు. he laid the wound open ఆ పుంటికి శస్త్రముచేసినాడు. he laid himself open to remark వాడే ఆక్షేపణకు యెడమిచ్చినాడు. అవకాశమిచ్చినాడు. he laid out the articles for inspection ఆ సామానులను అంగట్లో పెట్టినాడు. he laid out the ground as a garden ఆ నేలను తోటగా యేర్పరచినాడు. he laid himself out for sin పాపానికి వొడికట్టినాడు. he laid a plan to catch them వాటిని పట్టడానికి వొక తంత్రమును పన్నినాడు. he laid siege to the town ఆ పట్నానికి ముట్టడివేసినాడు. he *s great stress upon this ఇది మహా ముఖ్య మంటాడు. she laid a table for twelve పండ్రెండు మందికి వంటకాలు సిద్ధము చేసినది. he laid a tax upon them వాటికిపన్ను వేసినాడు. he laid these words to heart ఈ మాటలను మనస్సులో పెట్టుకొన్నాడు. you should not * these words to heart ఈ మాటలను నీవు మనస్సులో పెట్టవద్దు. they laid their heads together వాండ్లంతా కూడి ఆలోచించినారు. he laid us under contribution మాకు చందావేసినాడు, అనగా చందావేసి మమ్ములను దోచుకొన్నా

ఐని అర్థము. this wound laid him up for a fortnight ఈ పుంటిచేత పదిహేను దినములు పడ్డపడ కగా వుండినాడు. See Laid.

To Lay, lā, v. n. పండుకొని వుండుట, ఉంచుట. he *s about him with a whip చబుకుతో తన చుట్టూ విసురుతాడు. the ships * to for one day వాడలు వొక దినమంతా పోకుండా నిలిచి వుండినవి. See To Lie.

Lay, lā, n. s. a song కావ్యము. పాట.

Lay, lā, adj లౌకిక్యు. in this society there are four clerical members and five * members ఈ సభలో నలుగురు వైదికులున్ను అయిదుగురు లౌకికులున్ను వున్నారు. a * man లౌకికుడు, వైదికుడు కానివాడు. *-brother సన్యాసిచేతికింద వుండే మొకాంగి. the law-lords and the *-lords జడ్జీలున్ను కడమ వాండ్లున్ను.

Layer, lā'ĕr, n. s. పొర, వరస, అడుకు. in digging the well they met with *s of earth sand and clay ఆ బావి తొవ్వడములో మొందర మన్ను అవతల యిసుక దానికవతల బంకమట్టిన్ని యిట్లా మూడు పొరలు వుండినవి. he put *s of straw between the bottles ఆ బుడ్లు నడమనడమ వరిగడ్డి పెట్టినాడు.

Layman, lā'man, n. s. one who does not belong to the three learned professions (Law, Physic, Divinity) లౌకికుడు. he is a priest but his father is a * వీడు పాదిరి వీడి తండ్రి పాదిరికాడు. వీడు వైదికుడు వీడి తండ్రి లౌకికుడు.

Laystall, n. s. పెంటకుప్ప. బహిర్దేశము, బహిర్భూమి. the Hindus use the outskirts of villages as *s హిందువులు వూరికి పరగడగా వుండే భూమిలో శంకానివర్తులు చేస్తారు.

Lazar, lā'zar, n.s కుష్ఠరోగి, పెద్దరోగముగలవాడు

Lazaretto, n. s. వైద్యశాల. రోగులు వుండేయిల్లు.

Lazar-house, lā'zar-house, n. s. or hospital వైద్యశాల. రోగులు వుండేయిల్లు.

Lazaroni, n. s. plu. భిక్షగాండ్లు.

Lazily, lā'zi-ly, adv సోమారితనముగా, జడ్డకముగా. పాలుమాలికగా.

Laziness, lā'zi-ness, n. s. సోమారితనము. జడ్డకము. పాలుమాలిక.

Lazy, lā'zy, adj సోమారియైన, జడ్డైన, మందమైన.

Lazzaretto, n. s. వైద్యశాల.

Lazzaroni, n. s. plu. భిక్షగాండ్లు.

Lb. or Pound, n s. వవును. అర్ధసేరుకు సరియైనతూనిక విశేషము. 20 lbs. అనగా పదిసేరులు.

Ld, is a contraction of Lord (Johnson inserts this.)

Ldp, abbreviation for Lordship.

Lea, lē, n. s. (or Ley, a pasture) పసరికబయలు, పశువులు మేసే పొలము.

Lead, led, n. s. (pronounced Led) సీసము. a * or plummet for ruling రూలువేసే సీసపుకడ్డీ. for measuring the depth of the sea నీళ్ళలో విడిచి లోతుచూచే సీసపుమొద్దు. the *s of the house ఇంటికప్పుమీద వేసే సీసపురేకులు. he mounted on the*s of the house ఇంటి మీది కెక్కినాడు. సీమలో కొన్నియిండ్లకు పైన సీసపురేకులు వేసి వుంటున్నవి గనుక యిట్లా అనదము కద్దు. black * నల్లసీసము. a black * pencil పెన్సలు. a red * pencil ఎర్ర పెన్సలు. red * సింధూరము. white * ఒకవిధమైన తెల్లవర్ణము. (usually the English word is used for 'white *') దీన్ని వొయిట్లెంట్ అంటారు.

To Lead, led, v. a. తీసుకవచ్చుట, తీసుకపోవుట. he led the infant ఆ బిడ్డను చెయిపట్టి నడిపించినాడు, నడిపించుకొని పోయినాడు. he led the water of the river into the village ఆ యేటినీళ్లు వూరికిపారేటట్టు చేసినాడు. he led the road through the jungle ఆ అడివి నడమ బాట వేసినాడు. he led me into the house నన్ను యింట్లోకి తీసుకపోయినాడు. this led me to consent ఇందువల్ల సమ్మతించినాను. this *s me to think that he is dead వాడు చచ్చినాడని యిందువల్ల నాకు తోస్తున్నది. this road *s to the town ఈ దారి పట్నానికి పోతున్నది, ఈ దారి పట్టణములోకి తీసుకపోయి విడుస్తున్నది. he *s a laborious life వాడు మహాకష్టపడుతున్నాడు. he *s an easy life సుఖజీవనము చేస్తున్నాడు. the life he is *ing will end in ruin వాడు నడిచే నడత వాడి నాశనములో పరిణమించును. he led the creepers over the house ఆ తీగెలను యింటిమీదికి యెక్కించినాడు. he led me through the grammar వ్యాకరణము కడవెళ్లా నాకు చెప్పినాడు. he led the army వాడు సేనాధిపతిగా వుండినాడు. he led his army into the country తన దండును ఆ దేశములోకి తీసుకవచ్చినాడు.

Lead, lēd, n. s. (pronounced Leed) or guidance

పెత్తనము. ప్రజాపత్యము. he took the * in this business ఈ పనిలో వాడు పెద్దతలగా వుండినాడు. our ship took the * కదమవాడలకు మా వాడ ముందు పోయినది. in their poetry the Ramayan takes the * వారి కావ్యములలో రామాయణము శ్రేష్ఠము.

Leaden, ledn, *adj.* సీసపు. a * ball సీసపుగుండు. * sleep మంచినిద్ర.

Leader, lēd'ĕr, *n. s.* తీసుకొని పొయ్యేవాడు, దారి చూపేవాడు. the * of an army సేనానాయకుడు or front horses in a carriage బండికి కట్టిన ముందు గుర్రములు. or chief teacher గురువు. అగ్రగామి, నాయకుడు.

Leading, lēd'ing, *adj.* ముఖ్యమైన, ముందుగా పొయ్యే. he is a * merchant వీడు ముఖ్యమైన వర్తకుడు. a road * to the town పట్నానికి పొయ్యే దోవ. a * question భావమును అందిచ్చే ప్రశ్న. మర్మము బైటపడేటట్టు వుపాయముగా అడిగే ప్రశ్న. words * to a quarrel కలహము పుట్టించే మాటలు.

Leading-strings, *n.s.* బిడ్డలు నడవడమునకు నేర్చుకొనేటందుకై వుండే తాళ్లు. when you are out of * you may do as you like ఆ మార్గము నీకు కొంచెము తెలిస్తే అవతల నీకు యిష్టమువచ్చినట్టు చేయవచ్చును. in Sanscrit he is scarcely out of * వాడికి సంస్కృతములో ప్రథమారంభమే బాగా కాలేదు. సంస్కృతమందు ప్రవీణుడు కాలేదు. the headman in the office keeps his master in * ఆ దొరను కిరస్తేదారుడు బొమ్మ నాడించినట్టు ఆడిస్తాడు.

Leaf, lēf, *n.s.* ఆకు, పత్రము, పర్ణము, దళము. young or tender * చిగురు, మోసు. of a flower రేకు. betel * తమలపాకు. * of the aloe కలబందమట్ట the * of a door రెక్కతలుపు. a platter formed of * విస్తరాకు. a cup formed * దొన్నె. * of talk అభ్రకపురేకు. gold * బంగారు రేకు. false gold * కాకిబంగారు. a fig * worn by infants అరమొడి, మొలబిళ్ళ. ten leaves are lost in this book ఈ పుస్తకములో పది పత్రములు పోయినవి. you have taken a * out of his book or you have followed his example వాడి గుణము నీకు పట్టుబడ్డది.

Leafed, *adj.* ఆకులుగల. new * చిగిర్చిన. broad * పెద్దాకులుగల.

Leafiness, *n. s.* గుబురు.

Leafless, lēf'less, *adj.* ఆకులులేని.

Leaflet, *n. s.* చిగురు, పల్లవము.

Leafy, *adj.* గుబురుగావుండే.

League, lēg, *n. s.* confederacy కట్టు, బందుకట్టు. కట్టుబాటు. సమయము. సమాఖ్య. they are all in one * వాండ్లంతా వొక కట్టుగా వున్నారు a * fellow కుట్రలో కలిసినవాడు. or three miles కోసెడు, కోసెన్నర. seven-*-boots యోగ పాగాలు. అనగా దీన్ని తొడుక్కున్న వాడు క్షణములో యెంతదూరమైనా ఆకాశ మార్గముగా పోతాడు.

To League, lēg, *v. n.* కట్టుగావుండుట. బందుకట్టు చేసుకొనుట, సంకేతముచేసుకొనుట. సమాఖ్యచేసుకొనుట. they *d together to destroy him వాడిన్ని చెరపవలెనని సంకేతము చేసుకొన్నారు.

Leagued, *adj.* బందుకట్టుచేసుకొన్న. సంకేతముచేసుకొన్న, సమయముచేసుకొన్న. సమాఖ్యచేసుకొన్న.

Leaguer, *n. s* or bottle of oil సిద్దె.

Leak, lēk, *n. s.* ఓడు. ఉరుపు.

To Leak, lēk, *v. n.* ఉరియుట. కారుట. this house *s much; or, the water *s through the roof ఈ యిల్లు నిండా వురుస్తున్నది. the ship *ed ఓడు అయినందున ఆ వాడలోకి నీళ్లు వచ్చినది. the cask *s ఆ పీపాయి కారుతున్నది.

Leakage, lēk'āge, *n. s.* allowance made for accidental loss in liquid measures తరుగువాసి.

Leaky, lēk'y, *adj.* ఓటైన. ఉరిసే. కారే a * boat ఓడుగా వుండే పడవ. he is a * vessel నోటి మాట నిలవనివాడు.

To Lean, lēn, *v.n.* ఆనుకొనుట, ఒరగుట. he *t upon the table మేజ మీద ఆనుకొన్నాడు. the table *s on this side మేజ యీ తట్టుకు వొరుగుతున్నది. that tree *s over the tank ఆ చెట్టు గుంటలోకి వాలివున్నది. he *t on a stick కర్రపూతకొన్నాడు. the balance *s on this side త్రాసు దండె యీ తట్టు మొగ్గుతున్నది. the fort wall *s a little కోటగోడ కొంచెము యేటవాలుగా వున్నది. she *t her cheek upon her hand అది చెక్కిట చెయిపెట్టుకొని వుండినది. చేతిని చెక్కిట మోటించుకొని వుండినది. in this decision the Judge ought not to * towards either party న్యాయాధిపతి యే పక్షమున్ను వొరగరాదు. she *s entirely on her son

వాని కొడుకే వానికి దిక్కు.

To Lean, lēn, *v. a.* ఆనించుట. they * the spears against the wall ఈటెలను గోడకు ఆనించినారు.

Lean, lēn, *adj.* చిక్కిన, బక్కచిక్కిన. * arms ఈ చచేతులు, ఉచచేతులు. he became * సన్ననూలు పడినాడు, బక్కచిక్కినాడు, కృశించినాడు. a * cow బక్కఆవు. both the fat and the * క్రొవ్వున్ను మాంసమున్ను.

Leaning, *n. s.* వంపు వాలు. మొగ్గు. or inclination ఇచ్ఛ. they have a strong * towards gambling వాండ్లకు జూదముమీద నిండా బులుపు.

Leaning, *adj.* వంగిన, వాలిన, మొగ్గిన.

Leanness, lēn'ness, *n. s.* బక్కతనము. from the * of the horse ఆ గుర్రము చిక్కిపోవడము వల్ల.

To Leap, lēp, *v. n.* దుముకుట. the stag *ed over the wall ఆజింక గోడను దాటినది. the fish *t into the boat చేపలు పడవలోకి మిడిసిపడినవి, తుళ్ళిపడినవి. they *ed out on the enemy ఒకటుక్కున శత్రువుల మీద పోయి పడ్డారు. on seeng him her heart *ed with joy వాణ్ని చూచి దాని మనసు సంతోషముచేత పుప్పొంగినది. the dog *ed at the tree ఆ కుక్క చెట్టుమీదికి పాకినది.

To Leap, lēp, *v. a.* దాటుట. he *ed the wal గోడను దాటినాడు. he *ed four yards నాలుగు గజాల దూరము దాటినాడు. the bull *ed the cow ఆ యెద్దు ఆవుమీద యెక్కినది, ఆ యెద్దు ఆవును దాటినది.

Leap, lēp, *n. s.* గంతు దుముకు, దాటు లంఘనము

Leap-frog, lēp'frog, *n. s.* పిల్లకాయలు ఆడే ఆట అనగా యిదిమిది పిల్లకాయలు వొకడివెనక వొకడు వరుసగా వంగుకొని వుండేటప్పుడు వొకపిల్లకాయ వెనకటి తట్టునుంచి వరుసగా వొకరొకడి భుజముల మీదుగా దాటిపొయ్యే ఆట.

Leap-year, lēp'yēr, *n. s* అధిక దినముగల సంవత్సరము యేమంటే 1816, 1820, 1824, 1828, 1832, 1836, 1840, &c ఈలాటి ప్రతినాలుగో సంవత్సరములో ఫిబ్రవరి నెలకు యిరువై తొమ్మిది తేదులు వస్తున్నది.

To Learn, lern, *v. a.* and *v. n.* తెలుసుకొనుట, నేర్చుకొనుట, అభ్యసించుట. I *t this from him అది వాడివల్ల నాకు తెలిసినది. you should * of him నీవున్ను వాడివలె నడుచుకోవలసినది. I * that they are coming వాండ్లు వస్తారని నాకు తెలిసినది. he *s Telugu తెలుగు చదువుతున్నాడు. I *ed it దాన్ని అభ్యసిస్తిని. he *t it by heart వాడికి అది ముఖస్థమైనది. he *t me Telugu (this is bad English) వాడు నాకు తెలుగు నేర్పినాడు.

Learned, lern'ed, *adj.* (pronounced as two syllables) చదువుకొన్న, పండితుడైన. a * man పండితుడు. the * professions పండిత వృత్తులు, అనగా వేదాంత, ధర్మశాస్త్ర, వైద్యశాస్త్ర వృత్తులు. the * gentleman శాస్త్రులు శాస్త్రులవారు. the * and the unlearned పండితపామరులు. (as one syllable) they forget what they have * వాండ్లు చదివినది మరిచిపోతారు.

Learnedly, *adv.* పాండిత్యముగా, ప్రవీణతగా. he explained this * దీన్ని శాస్త్రీయముగా వివరించి చెప్పినాడు.

Learner, lern'ĕr, *n. s.* చదువుకొనేవాడు నేర్చుకొనేవాడు. విద్యార్థి.

Learning, lern'ing, *n. s.* విద్య. శాస్త్రము, పాండిత్యము. * a science శాస్త్రాభ్యాసము. a man of * విద్వాంసుడు, పండితుడు.

Learnt, *adj.* See Learned.

Lease, lēse, *n. s.* ఒడంబడికె, గుత్త. he holds the land on a * ఆ నేలను పట్టా చేసుకొన్నాడు, గుత్త చేసుకొన్నాడు. my * is terminated నాగడువు తీరినది. we thought that he had a long * of life before him వాడు దీర్ఘాయుస్సుగా వుండునని యెంచి వుంటిమి. the child had but a short * of life ఆ బిడ్డకు ఆయుఃప్రమాణము కొంచెముగా వుండినది. a * holder పట్టాదారుడు, కవుల్దారుడు. * roll కవులు. పట్టా.

To Lease, lēse, *v. a.* ఒడంబడికెమీద విడుచుట, గుత్త కిచ్చుట. ఇజారా యిచ్చుట. I *d the house of him వాడింటిని వాడిగెకు తీసుకొన్నాము.

To Lease, lēse, *v. n.* to glean, to gather what the harvest men leave మడిలో రాలిపోయిన గింజలను యేరుట. or to tell lies అబద్ధాలాడుట. బొంకుట.

Leash, lēsh, *n. s.* వారు, వేటకుక్కలనుగాని, డేగను గాని కట్టేవారు. or three వేటాడేవాండ్ల భాషలో మూడు అనేసంఖ్య. a * of birds మూడు పక్షులు.

Leasing, lēs'ing, *n. s.* అబద్ధాలాడడము బొంకడము.

Least, lēst, *adj.* and *adv.* అన్నిటికిచిన్న. అందరికి

చిన్న, రవంత, అధమము, కురకు, మెట్టుకు. this is the * of birds అన్ని పిట్టలకు చిన్నది. I have not the * wish to go పోవడానికి నాకు రవంతైనా మనసులేదు. you must put the * bit of salt రవంతవుప్పు వెయ్యి. he is the * of them వాండ్లందరికి వీడు చిన్నవాడు. not in the * ఎంత మాత్రము. at * అధమము, అయినా. he at * must know English వాడికి అధమము ఇంగ్లీషైనా వచ్చి వుండవలెను. he gave at * ten rupees వాడు అధమము పది రూపాయీలు యిచ్చినాడు. you must read at * two hours a day నీవు దినానికి రెండు గడియలైనా చదువవలెను. the child is there at * మెట్టుకు ఆబిడ్డ అక్కడ వున్నది. you must go there at * twice a month నీవు అధమము అక్కడికి నెలకు రెండు మార్లైనా పోవలసినది.

Leather, leth'ĕr, *n. s.* తోలు, చర్మము, అనగా పదును చేసిన తోలు. a book bound in * తోలుతో కట్టిన పుస్తకము.

To Leather, leth'ĕr, *v. a.* to thrash పులుముట, బాదుట, యిది నీచశబ్దము.

Leather-dresser, *n. s.* మాదిగవాడు.

Leathern, *adj.* తోలుతో చేసిన.

Leave, lēve, *n. s.* శెలవు, అనుజ్ఞ. he took * of them వారివద్ద అనుజ్ఞ పుచ్చుకొన్నాడు. he gave me * నాకు సెలవు యిచ్చినాడు. I shall take * to object శెలవు యిస్తే ఆక్షేపణ చేస్తాను. by your * I shall take this అనుజ్ఞ అయితే దీన్ని పుచ్చుకొంటాను. he is absent on * శెలవు తీసుకొనిరాక నిలిచినాడు. he is absent without * శెలవులేక రాక నిలిచినాడు.

To Leave, lēve, *v. a.* విడుచుట, విడిచిపెట్టుట, వదులుట, మానుకొనుట. I have left the book at home నేను పుస్తకమును యింట్లో పెట్టి వచ్చినాను. * that there అది అక్కడ వుండనీ. you must not * it here దాన్ని యిక్కడపెట్టక. I wish you would * me alone నాజోలికి రావద్దు నాతెరువుకు రావద్దు. when he left the house వాడు యింట్లోనుంచి బయలుదేలినప్పుడు. he will * no stone unturned to effect this దీన్ని సాధించడానికి వాడు చేయని ప్రయత్నము లేదు సకల ప్రయత్నములు చేస్తాడు. he left the school పల్లెకూటాన్ని విడిచిపెట్టినాడు. I * it to your consideration దాన్ని తమరే ఆలోచించవలెను. God will never * them that trust in him తన్ను నమ్మినవాండ్లను దేవుడు చెయ్యి విడవడు. his father left him some property వాని తండ్రి వాడికి కొంచెము ఆస్తి పెట్టి చచ్చినాడు. he left him his property by will తన ఆస్తిని వాడికి వ్రాసి చచ్చినాడు. why did you * the child alone? ఆబిడ్డను యెందుకు వొంటిగా విడిచిపెట్టినావు. he left off eating fruit పండ్లు తినడము మానుకొన్నాడు. here you have left out a word నీవు యిక్కడ వొకమాటను విడిచిపెట్టినావు. we will * this out of the question ఆ ప్రమేయమును మానుకొందాము. he left it undone (Luke XI. 42.) చేయక మానినాడు. See Left.

To Leave, lēve, *v. n.* బయలుదేలుట వెళ్లుట. I arrived after he left వాడు బయలుదేరిన తరువాత నేను వచ్చి చేరినాను.

Leaved, *adj.* ఆకులుగల. a two * door రెక్కల తలుపు.

Leaven, lev'en, *v. s.* పులిసిన పిండి, దీన్ని రొట్టె పుట్టడానికై పిండితో కలుపుతారు. ఈదేశములో దీనికి బదులు పులిసిన కల్లును పోసి కలుపుతారు. the * of wickedness పాపమనే విషము.

To Leaven, lev'en, *n s.* పులుసుపెట్టుట, రొట్టె పుట్టడానకై పులిసిన పిండినివేసి కలుపుట. history *ed with falsehood ఈషదన్నృత మిశ్రిత చరిత్రము, కొంచెము అబద్ధము కలిసిన కథ.

Leaves, lēvż, *n. s.* ఆకులు.

Leavings, lēv'ingż, *n s* ఉచ్ఛిష్టము, ఎంగిలి, శేషము.

Lecher, lech'ĕr, *n. s* ముండలమారి, కాముకుడు, పోకిరి.

Lecherous, lech'ĕr-us, *adj.* కాముకుడైన, కామియైన, పోకిరియైన.

Lecherously, lech'ĕr-us-ly, *adv.* కాముకముగా, పోకిరితనముగా.

Lecherousness, *n. s.* కాముకము, పోకిరితనము.

Lection, lec'shon, *n. s.* a reading ప్రతిభేదము, పాఠభేదము, పాఠాంతరము.

Lecture, lec'ture, *n s.* ప్రసంగము. or lesson పాఠము. at that * he explained it thorughly ఆ ప్రసంగములో దాన్ని బాగా వివరించినాడు. a chapter in the Bible అధ్యాయము. or reprimand చీవాట్లు, బుద్ధి చెప్పడము.

To Lecture, lec'ture, *v.a.* ఉపదేశించుట, బుద్ధిచెప్పుట,

చీవాట్లుపెట్టుట, గద్దించుట.

To Lecture, lec'ture, *v. a.* ప్రసంగించుట.

Lecturer, lec'tur-er, *n. s.* ప్రసంగించేవాడు, ప్రాసంగికుడు.

Led, led, the *past* and *part.* of Lead తీసుకొనిపోయినది, తీసుకొనిపోయిన. See To Lead

Ledge, ledje, *n. s.* a row, layer, stratum పొర, వరస. a ridge rising above the rest కట్ట, గనిమ. or projecting above the rest అంచు. ముందు మించివుండే అంచు. ఓర, అవ. any prominence or rising part తిప్ప. a * of rocks రాళ్ళతిప్ప. a shelf పలకగా టుగా వుండేటిది. he placed the watch on the * of the pillar ఆ గడియారమును ఆ స్తంభముయొక్క తోరె అంచుమీద పెట్టినాడు.

Ledger, led'er, *n. s.* (Johnson) an account-book లెక్క పుస్తకము. లెక్కవహి.

Led-horse, *n. s.* కంట్లపుగుర్రము.

Lee, Lees, lee, *n. s.* పిష్టము. మష్టు.

Lee, *n. s.* గాలిఎదురుకట్టు. గాలికిమరుగుకట్టు. అనగా తూర్పుగాలికొట్టేటప్పుడు పడమటికట్టు Lee అనబడుతున్నది.

Leech, leech, *n. s.* (a kind of small water serpent which fastens on animals and sucks the blood) జలగ. the horse * పనుగజలగ. he who preys upon another, by drawing away his property indirectly ఒకరిసొమ్మును కొంచెముకొంచెముగా అరగదీసి తినేవాడు. పరద్రవ్యాపహారి. they stuck to him like *es వాణ్ని జలగలవలె పట్టుకొన్నారు. a physician కావ్యమందు వైద్యుడు అనే అర్థమున్ను కద్దు. a cow * పశువుల వైద్యుడు.

Leechcraft, *n. s.* వైద్యము. యిది కావ్యశబ్దము.

Leek, leek, *n. s.* ఒకవిధమైనవుల్లి.

Leer, leer, *n. s.* ఓరచూపు, కడగంటిచూపు. కీగంటిచూపు.

To Leer, leer, *v.n.* ఓరచూపుచూచుట, కడగంటిచూపుచూచుట. కీగంట చూచుట. కన్నుసైగ చేసుట.

Lees, lees, *n. s* పిష్టము, మడ్డు, మష్టు కల్మషము.

Lee-shore, lee'shore, *n. s.* గాలికి యెదురుగా వుండే రేవు, గాలికి మరుగ్గావుండే రేవు, అనగా వాడమీద గాలికొట్టుతూ వుండగా ఆ వాడకు వెనకకట్టు గాలివాటములో వుండే రేవు. as the storm blew from the east, Madras was our * తూర్పుకట్టు గాలి. పడమటికట్టు చెన్నపట్టణపు రేవు. మేము పడమ వుంటిమి.

Leet, leet, *n. s.* పెన్నికాదినాలు, సర్కారు విచారణకాలము.

Leeward, lee'wurd, *adj.* and *adv* under the wind; on the side opposite to that from which the wind blows. Towards the Lee. గాలికి యెదురుగా వుండే. గాలికొట్టనికట్టున, గాలి దేనిమీద కొట్టుతున్నదో దానికి మరుగుకట్టున. గాలికొట్టేకట్టుకు యెదరుకట్టున. the garden was under the * of the house తోట యింటిమరుగున వుండినందున గాలి అంతా యింటికి తగిలి తోటకు గాలి దెబ్బ తప్పినది. his house caught fire, now as my house was to the * I was in danger, as your house was to the windward you were not in danger వాడింటికి నిప్పు అంటుకొన్నది. అప్పట్లో నా యిల్లు గాలివాటున వుండినందున నాకు అపాయమువచ్చేటట్టు వుండినది, మీయిల్లు గాలివచ్చేకట్టున వుండినందున మీకు భయములేక పోయినది. my house being to the * of the garden was filled with the scent of the flowers ఆ తోటమీది గాలి వస్తూ వుండినందున నా యిల్లంతా యేకవాసనగా వుండినది. as my house was to the * of the hill we did not feel the storm నా యిల్లు కొండ మరుగ్గా వుండినందున మాకు గాలివాన దెబ్బతప్పినది. the wind was from the north and that ship was one mile to the * of our ship ఉత్తరపుగాలి కొట్టుతూ వుండగా ఆ వాడ మావాడకు దక్షిణము గడియ దూరములో వుండినది.

Leeway, *n.s.* గాలివాటముగా పోవడము. వాడ సరిగ్గా పోవలసిన దారి తొలగి గాలివాటముగా పోవడము. you must work to make up your * నీకు వచ్చిన నష్టమును సరిపుచ్చుకోవడమునకై నీవు పాటుపడవలసినది.

Left, left, the *past* and *part.* of Leave విడిచినది, విడిచిపెట్టిన, విడిచిపెట్టబడ్డ, విడువబడ్డ, పెట్టిన. or remaining మిగత.నిలువ. my brother was taken, I was * నన్ను వుండనిచ్చి అతణ్ని పట్టుకపోయినారు. one horse was taken and two were * ఒక గుర్రమును తీసుకొని పోయినారు రెండు అట్టే వుండినవి. after paying ten rupees I had only three rupees * పది రూపాయీలు చెల్లించినాను మూడు రూపాయీలు అట్టే వుండినవి. he has now nothing * మిగత యేమిన్ని లేకుండా వాడి దంతా

పోయినది. See To Leave.

Left, left, *adj.* ఎడమ, దాపలి. a * handed man ఎడమచెయ్యి వాటముగలవాడు, పురచెయ్యివాటముగలవాడు. a * handed marriage కంతిబొట్టు చేసిన పెండ్లి.

Leg, leg, *n. s.* కాలు. the *s of a bed మంచపుకోళ్లు. a * of mutton తొడమాంసము, మేకతొడ. a three *ged stool ముక్కాలిపీట. the disease elephantiasis or cochin * ఏనుగకాలు, పుట్టకాలు. he made his * దండము పెట్టినాడు. మోకాళించి దండము పెట్టినాడు.

Legacy, leg'a-cy, *n. s.* చచ్చేటప్పుడు యిచ్చినసొత్తు. మరణశాసన పూర్వకముగా యిచ్చిన సొత్తు.

Legal, lē'gal, *adj.* శాస్త్రీయమైన, శాస్త్రోక్తమైన. యథావిధియైన. a * opinion పండితాభిప్రాయము. a * document చట్టప్రకారముగా వ్రాసిన సాధనము. * measure న్యాయమైన కొలత. the * profession లాయరు వుద్యోగము. a * adviser లాయరు.

Legality, lē-gal'i-ty, *n. s.* శాస్త్రీయము. this proves the * of the marriage ఇందువల్ల ఆపెండ్లి న్యాయమైనదని రూఢ మౌతున్నది.

To Legalize, *v. a.* శాస్త్రసమ్మతపరచుట శాస్త్రసిద్ధముచేయుట. to * a bond, witnesses are necessary ఒక పత్రము యథావిధిగా వున్నదనడమునకు సాక్షులు ఆవశ్యము. these witnesses *d the marriage ఈ సాక్షులవల్ల అది న్యాయమైన పెండ్లి అనబడ్డది.

Legalized, *adj.* శాస్త్రసమ్మతమైన, శాస్త్రానుగుణ్యమైన, యథావిధియైన. this was * by his presence అతడు సమక్షమందు వుండుటచేత యిది శాస్త్రసమ్మతము కాదనకూడదు

Legally, lē'gal-ly, *adv.* శాస్త్రసమ్మతముగా, యథావిధిగా.

Legate, leg'āte, *n. s.* Pope గారిచేత పంపబడ్డ రాజగురువు.

Legatee, leg-a-tēe' *n. s.* ఉయిలు ప్రకారము ఆస్తిని పొందేవాడు.

Legation, lē-gā'shon, *n. s.* Pope గారిచేత పంపబడ్డ రాయబారము.

Legend, lē'gend, *n. s.* చరిత్రము, పురాణము, ఇతిహాసము, కథ. this is a mere * ఇది వట్టి పుక్కిటిపురాణము. nursery *s పిల్లముద్దులు. the * of Sri Saila శ్రీశైలమాహాత్మ్యము. the * of Arjuna విజయవిలాసము. the * of Stella and the Genius తారాశశాంక విజయము. on a coin నాణ్యముమీది అక్షరాలు.

Legendary, *adj.* పురాణసంబంధమైన, పౌరాణికమైన.

Leger, leg'er, *n. s.* an account-book లెక్కపుస్తకము, లెక్కవహి.

Legerdemain, leg'-er-dē-māin', *n.s.* కరలాఘవము, హస్తలాఘవము, కనుకట్టువిద్య, గారడివిద్య.

Legged, *adj* కాలుగల. a three * stool ముక్కాలిపీట. four * చతుష్పాదియైన. bandy * దొడ్డికాళ్ళుగల. he sat cross *, like a tailor పద్మాసనము వేసుకొని కూర్చుండినాడు. కాళ్ళు అడ్డముదిగటముగా వేలవేసుకొని కూర్చుండినాడు.

Leggings, *n. s.* Gaiters. చీలమండలు మొదలుకొని మోగాలిదాకా వేసుకొనే తోలు, లేక, గుడ్డ. దీన్ని గుండీలతో తగిలిస్తారు.

Legibility, *n. s.* చదువగూడి వుండడము. from the * of his hand వాడి వ్రాలు చదువడానికి సులభమైనది గనక.

Legible, leg'i-ble, *adj.* చదువ శక్యమైన, స్పష్టమైన, విశదమైన. it is not * ఇది చదువ శక్యముగా వుండలేదు.

Legibly, leg'i-bly, *adv.* చదువడానకు సులభముగా, స్పష్టముగా, తేటగా, విశదముగా.

Legion, lē'gun, *n. s* గణము, దండు, దళము, పెల్లువ of devils రక్షస్సులు. W. 093 In Luke VIII. 30. వాహిని A†. యతో హితో బహవో భూతాస్సమాశ్రియుః A†.

To Legislate, *v. n.* ధర్మశాస్త్రమును యేర్పరచుట. చట్టములు యేర్పరచుట. Manu *d for the bramins మనువు బ్రాహ్మలకు ధర్మశాస్త్రమును విధించినాడు.

Legislation, leg-is-lā'shon, *n. s.* ధర్మశాస్త్రమును యేర్పరచడము. చట్టము యేర్పరచడము.

Legislative, leg'is-lā-tive, *adj.* ధర్మశాస్త్ర విధాయకమైన, ధర్మశాస్త్ర సంబంధమైన. చట్టములను యేర్పరచే. a * enactment చట్టము. the * council చట్టములను యేర్పరచే అధికారులు.

Legislator, leg'is-lā-tor, *n. s.* ధర్మశాస్త్రకర్త. చట్టములు యేర్పరచేవాడు.

Legislature, leg'is-lā-tūre, *n. s.* చట్టములను యేర్పరచే అధికార్లు.

Legitimacy, lė-ǵit'i-mas-y, *n. s.* ఔరసత్వము, క్రమము, ధర్మము, న్యాయము, శాస్త్రసమ్మతము, సంప్రదాయము. this proved his * ఇందుచేత వాడి ఔరసత్వము రూఢమైనది. this proves the * of his conclusion ఇందువల్ల వాడు చేసుకొన్న భావము న్యాయ మౌతున్నది.

Legitimate, lė-ǵit'i-mate, *adj.* ఔరస, క్రమమైన, ధర్మమైన, న్యాయమైన, శాస్త్రసమ్మతమైన, సంప్రదాయమైన. a * son ఔరసపుత్రుడు, అనగా స్వభార్యకు పుట్టిన కొడుకు. the money was put to it's * purpose ఆ రూకలు యెందుకని పెట్టబడ్డవో ఆ పనికే వినియోగమైనవి. the * meaning of a word ఒక శబ్దమునకు సహజమైన అర్థము, వాస్తవ్యమైన అర్థము.

Legitimately, lė-ǵit'i-mate-ly, *adv.* క్రమముగా, ధర్మముగా, న్యాయముగా, శాస్త్రసమ్మతముగా, సాంప్రదాయికముగా.

Legumes, *n. s.* కాయధాన్యములు.

Leguminous, lė-gū'mi-nus, *adj.* కాయధాన్య సంబంధమైన.

Leisure, lē'zhūre, *n. s.* సావకాశము, తీరిక. are you at * now? ఇప్పుడు మీకు తీరికా, yes నాకు తీరికే you may do this at your * ఊరికె వుండేటప్పుడు యీపని చెయ్యి, నీకు తీరికగా వుండేటప్పుడు దీన్ని చెయ్యి. he ravaged the country at his * ఆ దేశమును యథాసావకాశముగా కొల్లబెట్టినాడు.

Leisurely, *adv.* తీరికగా, సావకాశముగా. on a * review of the subject ఆ సంగతి నిమ్మళముగా విచారిస్తే. యథాసావకాశముగా విచారిస్తే.

Leman, *n. s.* విటకాడు, విటకత్తె, మిండగాడు, ఉంపుడుస్త్రీ, లంజ.

Lemma, lem'ma, *n. s.* రూఢమైన విషయము.

Lemon, lem'on, *n. s.* నిమ్మపండు. a * tree నిమ్మచెట్టు. * coloured నిమ్మపండు వర్ణమైన. * grass or * thyme కామంచి కసువు.

Lemonade, lem-on-āde', *n. s.* పానకము, పాంచి.

To Lend, lend, *v. a.* ఇచ్చుట, ఎరువు యిచ్చుట, అప్పు యిచ్చుట. he lent me his book for a week వాడి పుస్తకాన్ని వారము దినములు నాకు యిచ్చిపెట్టినాడు. they lent him money వాడికి అప్పు యిచ్చినారు. he lent himself to their views వాండ్లకు అన్నివిధాల సహాయపడ్డాడు. * me your attention or * me an ear ఆలకించండి. * me your hand నాకు చెయ్యి యియ్యి. సహాయము చెయ్యి.

Lender, *n. s.* ఎరువు యిచ్చేవాడు, అప్పు యిచ్చేవాడు,

Length, length, *n. s.* నిడివి, నిడుపు, పొడుగు. he walked a street's * with me నాతో కూడా వొక వీధిదాకా వచ్చినాడు. the * and breadth నిడివి వెడల్పు. for a great * of time బహుకాలము వరకు. this went to a great * ఇది బహుదూరము పెరిగినది, అతిశయించినది. matters went to such a * that at last they separated ఆసంగతి అంత దూరము పెరిగినందున వేరుపడ్డారు. she kept him at arms' * అది వాణ్ని దగ్గర చేరనియ్యలేదు, అది వాడికి చొరవ యివ్వలేదు. he explained it at full * దాన్ని విస్తారముగా చెప్పినాడు. he went the * of saying, that he would kill her వాడికి దాన్ని చంపుతానని చెప్పేటంతమట్టుకు వచ్చినది. he launched out at great * against this ఇందున గురించి బహుదూరము వ్యాక్షేపము చేసినాడు. at * తుదకు. they divided the field into three *s ఆ నేలను నిడివికి మూడు తునకలుగా చేసినారు. he was blessed with * of days వాడు దీర్ఘాయుష్మంతుడై వుండెను.

To Lengthen, lengthn, *v. a.* నిడివిగా చేసుట, పొడుగ్గా చేసుట అతివిస్తారము చేసుట. he *ed the story ఆ కథను పెంచినాడు.

To Lengthen, lengthn, *v. n.* నిడివియౌట, పొడుగౌట, పెరుగుట.

Lengthened, *adj.* నిడివి అయిన, పెరిగిన. a * enquiry అతిదీర్ఘ విమర్శ.

Lengthwise, *adv.* నిడివికి. he tore the cloth into three pieces * ఆ గుడ్డను నిడివికి మూడు తునకలుగా చించినాడు.

Lengthy, *adj.* నిడివైన, అతిదీర్ఘమైన, అతివిస్తారమైన. a * description మహా పెంపుగా వుండే వర్ణనము.

Leniency, *n. s.* శాంతి, సౌమ్యము.

Lenient, lēn'yent, *adj.* శాంతమైన, సౌమ్యమైన. a * sentence సౌమ్యమైన శిక్ష. a * master చల్లని ప్రభువు.

Lenitive, len'i-tive, *adj.* ఉపశాంతికరమైన, నొప్పిని పోగొట్టే, మార్దవకరమైన.

Lenity, len'i-ty, *n. s.* కరుణ, దయ.

Lens, lens *or* lenś, *n. s.* (a glass) *plu.* Lenses అద్దపుబిళ్ల, కొద్ది వస్తువు గొప్పగా గాని గొప్ప

వస్తువు కొద్దిగా గాని అగుపడే అద్దపుబిళ్ల, భూతాద్దము, సులోచనము, దుర్బిను మొదలైన వాటికి వేసే అద్దపు బిళ్లలకు యీమాట చెల్లుతున్నది.

Lent, lent, *adj.* ఎరువుగా యిచ్చిన, అప్పుగాయిచ్చిన. God * us wisdom దేవుడు మనకు తెలివిని యిచ్చివున్నాడు. the strength * us by food ఆహారము వల్ల కలిగిన బలము.

Lent, lent, *n. s.* (a fasting period of forty days) క్రిష్టియన్ మతస్థులు ప్రతి సంవత్సరములోనున్ను వుపవాసముగావుండే నలుబై దినాల వ్రతము, యిది ముఖ్యముగా మార్చి యేప్రెలులలో వస్తున్నది.

Lenten, lentn, *adj.* అల్పమైన. * diet ఫలాహారము. అల్పాహారము.

Lentil, len'til, *n. s.* వొకవిధమైన కాయధాన్యము, పెసలు అలచందలు వులవలు మొదలైనవి.

Lentisc, *n. s.* వొకవిధమైన తుమ్మచెట్టు.

Leo, *n. s.* సింహరాశి.

Leonine, lē'ō-nīne, *n. s.* వొకవిధమైన ఛేకముగల పద్యము, సింహావలోకనపద్య మనవచ్చును.

Leopard, lep'ard, *n. s.* చిరతపులి. certain kinds are called పొన్నాడ and కరింగోల.

Leper, lep'ĕr, *n. s.* కుష్ఠురోగి. a white * తెల్ల కుష్ఠురోగి.

Leprosy, lep'rō-sy, *n. s* కుష్ఠురోగము. the white * తెల్లకుష్ఠు.

Leprous, *adj.* కుష్ఠుగల, పెద్దరోగముగల, తెవులుగల.

Less, less, *adj.* తక్కువైన, లేని, విహీనమైన. this is * than that దానికంటే యిదితక్కువ. * than a mile వొక మైలుకు తక్కువ. childless బిడ్డలులేని. faultless నిర్దోషమైన. senseless బుద్ధివిహీనమైన. useless పనికిమాలిన. causeless నిర్హేతుకమైన.

Less, less, *adv.* తక్కువగా. It became * తగ్గినది, తక్కువైనది. more or less కొంచెము హెచ్చు తక్కువ.

Lessee, les-sēe', *n.s.* ఇజారాదారుడు, పట్టాదారుడు, వొడంబడికయిచ్చి వాడిగెకు వుండేవాడు.

To Lessen, lessn, *v. a.* తగ్గించుట, మట్టుపరచుట, అణచుట. this *ed the heat ఇందువల్ల కాక మట్టుపడ్డది.

To Lessen, lessn, *v. n.* తగ్గుట, తరిగిపోవుట, మట్టుపడుట.

Lessened, *adj.* తగ్గిన, తరిగిపోయిన, మట్టుపడ్డ.

Lesser, *adj.* కొద్దిదైన. he eats in the larger room and sleeps in the * పెద్దయింట్లో భోజనము చేస్తాడు చిన్నయింట్లో పడుకొంటాడు.

Lesson, lessn, *n. s.* పాఠము. he gave me a * నాకు పాఠము చెప్పినాడు. Public punishment of criminals is a * to all నేరము చేసిన వాండ్లకు పదిమందిలో శిక్ష జరిగించడమువల్ల అందరికిన్ని బుద్ధి వస్తున్నది. or chapter in the Bible అధ్యాయము. I hope this will be a * to you ఇందుచేత నీకు బుద్ధివచ్చునుగదా. I have been taught a * by this ఇందువల్ల నాకు బుద్ధివచ్చినది.

Lessor, les'sor, *n. s.* అద్దెకు విడిచేవాడు, ఇజారాకు యిచ్చేవాడు, పట్టాకు యిచ్చేవాడు.

Lest, lest, *conj.* కాకుండా, ఏమో అని. * he should say so వాడు అట్లా అనకుండా, వాడు అట్లా అనకోడాడని. * he should fall వాడు పడపోతాడని. * any delay should occur ఆలస్య పడపోతుందని, ఆలస్య పడకుండా. * it might be seen అది అగుపడకుండా.

To Let, let, *v. a* ఇచ్చుట. * him come వాణ్ని రానియ్యి. * him go వాణ్ని పోనియ్యి, వాణ్ని విడిచిపెట్టు. * it be అది వుండనియ్యి. * me see it చూడనియ్యి, చూపు. * us see or let's see చూతాము, విచారింతాము. let's go పోదాము. * it be what it may ఏది వుండినా వుండనీ, ఏది వుండినా సరే. * him be punished వాడికి శిక్ష కావలసినదే. * the money be paid ఆ రూకలు చెల్లచవలసినదే. don't * him wait వాణ్ని కని పెట్టుకొని వుండేటట్టు చేయవద్దు. he * the box fall ఆ పెట్టెను పడవేసినాడు. by some words which he * fall వాడి నోరు జారివచ్చిన కొన్ని మాటలవల్ల. will you * me see the letter? ఆ జాబును చూడనిస్తావా. I * him see it దాన్ని వాణ్ని చూడనిచ్చినాను. వాడికి చూపించినాను. you should * him alone వాడి జోలికి పోవద్దు. * me alone నా జోలికి రాక. he * me into the house నన్ను యింట్లోకి పోనిచ్చినాడు. he * me into the secret ఆ మర్మమును నాకు తెలియనిచ్చినాడు. he * the bucket down into the well ఆ తొట్టిని బావిలోకి విడిచినాడు. he * the tiger loose ఆ పులిని విడిచిపెట్టినాడు. he * off the gun తుపాకిని కాల్చినాడు. he * me out of the house నన్ను బయట పోనిచ్చినాడు. you must not * this opportunity slip ఈ సమయము తప్పిపోనివ్వ

కాడ్యమని. * this box be the fort and this stone be the regiment ఈ పెట్టెనే కోటగా పెట్టుకో, ఈ రాతినే దండుగా పెట్టుకో. the doctor * him blood వాడికి నెత్తురు తీసినాడు. he * me the house ఆ యింటిని నాకు అద్దెకు విడిచినాడు. he * me the field ఆ నేలను నాకు గుత్తకు విడిచినాడు. he * fly at them వాండ్లమీద బాణము విడిచినాడు. తుపాకిని కాల్చినాడు. తిట్టినాడు.

Let, let, *n. s.* (a hinderance) ఆటంకము, అభ్యంతరము, ఇది ప్రాచీన శబ్దము. without * or hinderance నిరాటంకముగా.

To Let, let, *v. a.* or hinder ఆటంకము చేసుట. అడ్డి చేసుట.

Letcher, *n. s.* విటకాడు.

Lethal, *adj.* మారకమైన.

Lethargic, lė-thâr'ḱic, **Lethargical,** *adj.* మందముగా వుండే. మబ్బుగా వుండే. దిమ్ముగా వుండే. సోమారితనముగా వుండే. ఇది సన్నిపాతములో వుండే మైకమును గురించినమాట. he was * the whole of yesterday నిన్నంతా సొళ్లుతెలియక పడి వుండినాడు.

Lethargy, leth'ăr-ǵy, *n. s.* మబ్బు, మైకము, దిమ్ము, సోమారితనము, ఇది సన్నిపాతమువల్ల కలిగిన మయకమును గురించినమాట.

Lethe, lēthė, *n. s.* విస్మృతి, విరజానది. Let these matters be dipped in * ఈ మాట యింతటితో మరిచిపోని.

Lethean, *adj.* విరజా నదీ సంబంధమైన. the * wave విరజానదీ, అనగా విస్మృతి.

Letter, let'tĕr, *n. s.* of the alphabet అక్షరము, వర్ణము. * of correspondence జాబు, పత్రిక. he does not know his *s వాడికి ఓనమాలు రావు. the * K కకారము. the * E ఇత్వము. or leaden types అచ్చుక్షరములు. according to the * of the law he ought to be hanged ఆ చట్టములో వుండే శబ్దార్థప్రకారము వాణ్ని వురిదీయవలసినది. they attended to the * more than to the spirit of the law ఆ చట్టముయొక్క భావమును విచారించకుండా శబ్దార్థమును విచారించినారు. that law is now a dead * ఆ చట్టము యిప్పుడు అప్రసిద్ధమై పోయినది. చెల్లదు. a man of *s విద్వాంసుడు, పండితుడు. belles lettres సాహిత్యవిద్య, కావ్యాదులు. *s ecclesiastical శ్రీముఖము. *s of administration అధికారపత్రిక.

To Letter, let'tĕr, *v. a.* కాగితపుస్తకము వీపున పేరు వేసుట. these books are *ed with his name ఈ పుస్తకము వీపున అతని పేరు వేసి వున్నది.

Lettered, let'tĕrd, *adj.* పేరువేసిన, అనగా కాగితపుస్తకము వీపున పేరువేసిన, విద్వాంసుడైన. a * book వీపున పేరువేసి వుండే కాగితపుస్తకము. the * sage విద్వాంసుడు, పండితుడు. * ease గ్రంథకాలక్షేపము. the * stone శిలాశాసనము.

Lettering, (the name on the back of a book) బుక్కుమీద వుండే బంగారు అక్షరములు.

Letter-press, *n. s.* గ్రంథము. In this book there are ten prints and one hundred pages of * ఈ పుస్తకములో పదిపటములున్ను నూరు పత్రముల గ్రంథమున్ను వున్నవి. the * is excellent but the prints are worthless ఈ పుస్తకములో అక్షరాలు బాగా వున్నవి గాని పటములు పనికిమాలినవి.

Lettuce, let'tiće, *n. s.* వొకవిధమైన తోటకూర.

Levant, lė-vant' *n. s.* (a French word) తూర్పు దేశము, అనగా Turkey, Syria, Palestine &c. మొదలైన దేశములకు సముదాయనామము. ఇది Mediterranean అనే సముద్రమునకు తూర్పున వుంటున్నది.

Levee, lev'ée *n. s.* ప్రభుదర్శనము. రాజదర్శనము. there was a great * yesterday నిన్నటిదినము కానామంది ప్రభుదర్శనానికి వచ్చినారు. I am going to the * నేను ప్రభుదర్శనమునకు పోతున్నాను.

Level, lev'el, *adj.* సమముగావుండే. this table is not * ఈ బల్ల సమముగా వుండలేదు, మిట్టాపల్లముగా వున్నది. the floor is not * ఈ నేల మిట్టాపల్లముగా వున్నది. The language is taught in a method which is * to the capacities of children బాలుల శక్తికి సమముగా వుండే పద్ధతిగా ఆ భాషను నేర్పుతారు. these poems do not rise to the * of the Ramayanam ఈ కావ్యములు రామాయణమునకు సరితూగలేవు.

To Level, lev'el *v. a.* సమముచేసుట, మిట్టాపల్లము లేక సరుదుట. he levelled the ground ఆ నేలను సమము చేసినాడు. he levelled his gun at them తుపాకిని వాండ్లమీదికి గురిపట్టినాడు. he levelled this remark at us ఈ మాటను మనకు తాకనాడినాడు.

Level, lev'el, *n. s.* సమమైనభూమి. the water

found its own * ఆ నీళ్లు దానిమట్టానికి వచ్చినది. his talents are above the common * వాడిప్రజ్ఞ మట్టుమీరి వున్నది. this is above the * of his intellect అది వాడి బుద్ధికి మించి వున్నది. these people are all on a * వారందరు సములే. an instrument నీరు మట్టపలక.

Leveller, lev'el-lěr, *n. s.* సమముచేసేవాడు. అనగా వాకు వొకడు హెచ్చు లేదనేవాడు. a drunken man is a * తాగుబోతుకు యెవడున్ను హెచ్చు లేదు. అందరున్ను సమమే.

Levelling, *n. s.* సమముచేయడము, మెరకావల్లము లేక నరకడము, నీరుమట్టము కట్టడము.

Lever, lē'vĕr, *n. s.* మీట, నన్న. water is raised from a well with a * ఏతాముతో నీళ్లు చల్లుతారు. *s which are used to turn the wheels of a car తేరు చక్రాలు తిరగడానకు వేసే నన్నలు. or means for effecting a purpose సాధనము. I will use this letter as a * to effect the purpose ఆ పనిని నెరవేర్చడానకు యీ జాబును సాధనముగా పెట్టుకొంటాను.

Leveret, lev'er-et, *n. s.* కుందేటిపిల్ల.

Leviable, lev'i-able, *adj.* వసూలు చేయతగిన, రాబట్టతగిన, తీయతగిన. No tax is * upon rice బియ్యానికి సుంకము తియ్యవలసినదికాదు.

Leviathan, lē-vī'a-than, *n. s.* బ్రహ్మాండమైన వొక జలజంతువు, మొసలి యనవచ్చును. In Job. XLI. లివియాతాన (being the Hebrew word) D†. మొసలి E†. తిమింగిలము H†. what a * book యెంత బ్రహ్మాండమైన పుస్తకము.

To Levigate, *v. a.* పొడిచేసుట, చూర్ణముచేసుట.

Levite, lē'vīte, *n. s.* యూదియావాండ్లలో లేవి కులస్థుడు. In Luke X. 32. యాజకః A†. ఇలేవియుఁడు R†. లేవీయుడు K†.

Levitical, lē-vit'i-cal, *adj.* యూదియా వాండ్లల్లో లేవి కులస్థుల సంబంధమైన. the * law ఆచారకాండ.

Leviticus, *n. s.* See under Bible.

Levity, lev'i-ty, *n. s.* లాఘవము, లఘుత్వము, తేలిక, చులకన. Inconsistency చాంచల్యము, చపలత్వము, దుర్మార్గము. * of conduct దుర్మార్గము.

To Levy, lev'y, *v. a.* కూర్చుట, చేర్చుట, వసూలు చేసుట, గడించుట. he levied a fine from them వాండ్లవద్ద అపరాధము తీసినాడు. he levied five rupees from every shop అంగడికి ఐయిదు రూపాయలు దండుగ తీసినాడు. he levied a great army పెద్దదండును కూర్చినాడు. he levied a great deal of money నానా రూకలు కూడబెట్టినాడు, పోగు చేసినాడు. they levied a large tax from our village మావూళ్లో నానా రూకలు వసూలు చేసినారు.

Levy, lev'y, *n. s.* పట్టడము, బెట్టికి పట్టడము, వసూలు చేయడము the levies they raised, took twenty men from our village వాండ్లు మనుష్యులను పట్టడములో మావూళ్లో యిరువైమందిని పట్టుకొని పోయినారు. the levies they raised ruined them ఆ రూకలను వసూలు చేయడముచేత వాండ్లు చెడిపోయినారు.

Lewd, lūd, *adj.* పోకిరి, బండ, దుష్ట, కొంటె, కామాతురమగల. a * minx పోకిరితొత్తు. * anciently meant Ignorant, unlearned. మొద్దు, మూఢుడు, ఐదుడు. In Acts XVII. బంటు. A†.

Lewdly, lūd'ly, *adv.* పోకిరితనముగా, బండతనముగా, దుష్టతనముగా, కొంటెతనముగా, కామాతురముగా.

Lewdness, lūd'ness, *n. s.* పోకిరితనము, బండతనము, కొంటెతనము, కామాతురము. In Acts XVIII. దుష్టాచరణ A†. or ignorance మూఢత్వము.

Lexicographer, lex-i-cog'ra-fěr, *n. s.* నైఘంటికుడు, నిఘంటుకర్త, డిక్షనేరి చేసేవాడు.

Lexicography, *n. s.* నిఘంటు చేయడము.

Lexicon, lex'i-con, *n. s.* a dictionary నిఘంటు.

Ley, lē or lie, *n. s.* urine అనగా మూత్రము.

Liability, lī-a-bil'i-ty, *n. s.* అర్హత, or responsibility అచ్చురల, జవాబుదారి. from its * to break, glass is less valued గాజు పగిలేటది గనుక వెల తక్కువగా వున్నది. a merchant's liabilities వొకవర్తకుడు అచ్చుకోవలసినవి, అనగా ఋణములు. I relieved him from that * వాడు దాన్ని అచ్చవలసినది లేకుండా చేసినాను.

Liable, lī'a-ble, *adj.* అర్హమైన, అస్పదమైన, ఎడమైన. this sentence is * to misconstruction ఈ వాక్యము అపార్థము కావడానకు యోగ్యముగా వున్నది. a doctor is * to be called on at all hours ఎప్పుడు తలిస్తే అప్పుడు పిలుపించడానకు వైద్యుడు అర్హుడు. books lying on the ground are * to be destroyed by white ants నేలపడి

వుండే పుస్తకాలు చెదలుకొట్టి వేయడానకు అర్హముతో. If you inherit his estate you are * for his debts నీవు వాడి ఆస్తికి బాధ్యుడవైతే వాడి అప్పులకున్ను నీవు లోబడవలెను. a situation * to suspicion అనుమానాస్పదమైన స్థితి

Liaison, (French for criminal connection) వ్యభిచారము. సంబంధము. రంకు.

Liar, lī'ar, n. s. అబద్ధికుడు, అనృతము చెప్పేవాడు.

Libation, lī-bā'shon, n. s. దేవుణ్ని వుద్దేశించి పోసే జలాదిద్రవద్రవ్యము, తర్పణము, జలాంజలి అర్ఘ్యము. his health was drunk in copious *s అతని పేరుపెట్టి మహా తాగినారు.

Libel, lī'bel, n. s. దూషణపత్రిక, దూషణ that degree of slander which the Law will punish మానసష్టవ్యాజ్యము తేగూడిన దూషణ.

To Libel, lī'bel, v. a. దూషించుట.

Libeller, lī'bel-lĕr, n. s. దూషణపత్రిక వ్రాసేవాడు, దూషించేవాడు, దూషకుడు.

Libellous, lī'bel-lus, adj. దూషణైన. Abusive to such a degree as calls for legal punishment మానసష్టము వేయకూడిన.

Liberal, lib'er-al, adj. (munificent) ఔదార్యముగల, ధారాళముగల, దాతృత్వముగల. he is a * man వాడు దాత. or respectable, as those of * birth కులీనులు, మంచివంశములో పుట్టినవాండ్లు. * studies సాహిత్యవిద్య. the * professions పూజ్యమైనవృత్తులు, అనగా పాదిరితనము, డాక్టరుతనము, లాయరుతనము. he took a * view of the question ఆ సంగతిని పక్షపాతము లేక విచారించినాడు. a man of * mind దొడ్డబుద్ధిగలవాడు, నిష్పక్షపాతి, మంచివాడు. a *, or Republican మనకు రాజు అక్కరలేదనేవాడు, ప్రజాప్రభుత్వమే సరియనేవాడు. he who is * of praise పూరిగా పొగడేవాడు.

Liberality, lib-er-al'i-ty, n. s. దాతృత్వము, ధారాళము.

Liberally, adv. ఔదార్యముగా, దాతృత్వముగా, ధారాళముగా.

To Liberate, v. a. విడుదలచేసుట, విడిచిపెట్టుట, వదులుట.

Liberated, adj. విడుదలైన, విడువబడ్డ. * from obligations. ఋణవిముక్తుడైన.

Liberation, n. s. విడుదల, విమోచనము.

Liberator, n. s. విడుదల చేసేవాడు, విమోచనము చేసేవాడు.

Libertine, lib'er-tine, n. s. అనాచారవంతుడు, దుర్నీతుడు, పోకిరి, కొంటె. లుచ్ఛా, ముండలమారి.

Libertine, lib'er-tine, adj. అనాచారవంతుడైన, దుర్నీతుడైన, పోకిరియైన, లుచ్ఛాయైన, ముండలమారియైన.

Liberty, lib'er-ty, n.s స్వతంత్రము. విడుదల, విమోచనము, విముక్తి, నివారణము, అనుమతి. అజ్ఞ. exemption from tyranny or inordinate government క్రూరప్రభుత్వము లేక వుండడము. when he gained his * వాడికి విడుదలైనప్పుడు. In some places it means the general good ప్రజాసుఖము. thus, the king has a design against their * రాజుకు వారి క్షేమమును చెరపవలెనని వున్నది. if the criminal was debarred a proper trial, it would give the people occasion to think that the king had a design against their * నేరస్థులను క్రమముగా విచారణ చేయకపోవడమువల్ల రాజు ప్రజలకు క్షేమము లేకుండా పోవలెనని తలచియున్నాడని లోకులు అనుకోవలసి వచ్చును. In Rom. VIII. 21 the glorious * అపరంచ ప్రాణిగణః స్వైరం అధికారా యావత్‌భూతో వా భవత్ A†. James. I. 25. The law of * ముక్తిజనక వ్యవస్థాయాం A†. Peter. II. 16. Not using * స్వేచ్ఛాంముక్తిం A†. Isa. LXI. I. ముక్తి D†. I take the * to mention బుద్ధి. నాకమనివి. he took liberties with her దాని దగ్గెర అమర్యాదలను జరిగించినాడు. he has taken some liberties with the text వాడు మూలముమీద కొంచెము అధిక ప్రసంగము చేసినాడు. he is at *, he may do what he likes వాడు స్వతంత్రుడు వాడికి యిష్టమైనట్టు చేయవచ్చును. when he set the tiger at * పులిని విడిచిపెట్టినప్పుడు. I am not at * to tell you మీతో చెప్పడానికి నాకు స్వతంత్రములేదు, వల్లకాదు. you are at * to return if you like నీకు యిష్టమైతే నీవు సుఖముగా మళ్ళిపోవచ్చును. I am always at * in the evening నాకు యెప్పుడున్ను సాయంకాలము సావకాశము, తీరిక. To-morrow I shall not be at * రేపు నాకు తీరిక వుండదు. he gave me * to go there అక్కడికి పోవడానికి అతను నాకు శెలవు యిచ్చినాడు. In Ps. CXIX. 45. విస్తారితపథే 'in a broad path' D†. విస్తా

వితేష్టత A‡. * of the press ఏ సంగతిని కావలెనన్నా దాన్ని అచ్చు వేయించే స్వతంత్రము. the liberties or boundaries of a town గ్రామసముదాయపు నేల, పొలిమేరతో చేరిననేల.

Libidinous, li-bid'i-nus, *adj.* lustful కామాతురము గల, కామాంధకారముగల. a * language పోకిరి మాటలు, తుంట మాటలు.

Libidinously, *adv.* కామాతురముగా, పోకిరితనముగా, కొంటెతనముగా.

ad Libitum, *adv.* కావలసినమట్టుకు, యథేచ్ఛగా.

Libra, *n. s.* తులారాశి.

Librarian, lī-brā'ri-an, *n. s.* పుస్తకాల కొట్టుమీద వుండేవాడు.

Library, lī'bra-ry, *n. s.* పుస్తకములు, పుస్తకములు పెట్టే అల్మారా, పుస్తకములు వుండే యిల్లు, పుస్తకశాల.

Libration, lī-brā'shon, *n. s.* నటనము చలనము, తూగడము, డోలాయమానముగా వుండడము.

Lice, līce, *n. s. plu.* పేలు, పురుగులు.

License, lī'cense, సెలవు, ఉత్తరవు, ఆజ్ఞ, యథేచ్ఛా విహారము. he gives his tongue strange * వాడి నోటికి యెట్లావస్తే అట్లా మాట్లాడుతాడు. poetical * అత్యుత్ప్రేక్ష, అత్యుల్లేఖ. a liquor * సారాయి అమ్మడానకై యిచ్చే చీటి, దీన్ని లేసన్ అంటారు.

To License, lī'cense, *v. a.* చీటియిచ్చుట. he *d the liquor shops ఆ సారాయి అంగళ్లు అమ్మడానకు చీట్లు యిచ్చినాడు, లేసన్ యిచ్చినాడు.

Licenser, *n. s.* చీట్లిచ్చేవాడు, ఉత్తరవు యిచ్చేవాడు.

Licentiate, lī-cen'shi-āte, *n. s.* (a lawyer or doctor who has obtained a certificate) శాస్త్రి, యోగ్యతాపత్రికను పొందిన పండితుడు.

Licentious, lī-cen'shus, *adj.* పోకిరి, దుష్ట, కొంటె, తుంట. a * book పోకిరి పుస్తకము. a * man కాముకుడు, కామాతురముగలవాడు. * reading పోకిరిచదువు. a * or ungrammatical interpretation అపార్థము. this is a * interpretation ఇది అబద్ధమైన భాషాంతరము, అక్రమమైన భాషాంతరము.

Licentiously, *adv.* పోకిరిగా, దుర్మార్గముగా, భ్రష్టత్వముగా.

Licentiousness, lī-cen'shus-ness, *n. s.* పోకిరితనము, కొంటెతనము.

To Lick, lick, *v. a.* నాకుట. his foes shall * the dust వాడి శత్రువులు గడ్డితిందురు, ఓడిపోదురు. pride that *s the dust కుంగిన గర్వము, he *ed his chaps at this దాన్ని చూచి గుటకలు మింగినాడు. or to cudgel కొట్టుట, పులుముట.

Lick, lick, *n. s.* a blow దెబ్బ, ఇది నీచపుమాట.

Lickerish, lick'er-ish, or **Liquorish**, *adj.* nice in eating పురపురలాడే. a * woman దూలపట్టినదిగేటది.

Licking, *n. s.* (flogging) పూజలు, దెబ్బలు, శిక్ష.

Licorice, lic'or-ice, or **Liquorice**, *n. s.* అతిమధురమనే మందు దినుసు.

Lictor, lic'tor, *n. s.* బంట్రోతు, కింకరుడు.

Lid, lid, *n. s.* మూత, దిబ్బడము. the eye * రెప్ప, కనురెప్ప.

Lie, lie, *n. s.* or Lye water కారపునీళ్ళు అనగా గుడ్డను చాయవేయడానకు ముందుగా అద్దేకారపు నీళ్ళు. or chamber * మూత్రము.

Lie, lie, *n.s.* (falsehood) అబద్ధము, అనృతము, కల్ల. See Lying and Liar. she gave him the * నీవు చెప్పినది అబద్ధమన్నది. his whole conduct gives the * to this story వాడియొక్క నడతను చూస్తే యీమాట అబద్ధమని తోస్తున్నది.

To Lie, lie, *v. n.* (or tell falsehood) అబద్ధము చెప్పుట, కల్లలాడుట. See Lying.

To Lie, lie, *v. n.* to rest పండుకొనుట, వుండుట, పడివుండుట. the dog was lying on the ground ఆ కుక్క నేల పండుకొనివుండినది. the corpses lay unburied పీనుగలు పూడ్చకుండా పడివుండినవి. my watch was lying on the table నా గడియారము మేజమీద వుండినది. he lay sick for a month నెల దినాలు రోగముతో పడివుండినాడు. his house *s west of mine వాడియిల్లు నా యింటికి పడమట వున్నది. this grief *s at his heart ఈ వ్యసనము వాడి మనసున అంటివున్నది. In this there *s some mistake ఇందులో కొంచెము అబద్ధము వున్నది. It *s concealed అది దాగివున్నది. his spear lay against the wall వాడి యీటె గోడకు ఆనించి వుండినది. the sin *s at his door ఆ పాపము అతన్ని చెందును. he lay down పండుకొన్నాడు. these goods may * by for the present ప్రస్తుతము యీ సరుకులు పూరికె పడివుండని. the water was lying in pools నీళ్లు మడుగులు కట్టి

వుండినది. his father ＊s in his grave అతనితండ్రి సమాధిలో వున్నాడు. much grain was lying in store శానా ధాన్యము కట్టుకడగా వుండినది. they lay in ambush వాండ్లు పొంచుకొని వుండిరి. as far as in me ＊s నా శక్తిసమట్టుకు. the king's body lay in state for three days రాజుయొక్క శవమును అలంకరించి మూడుదినాలు పెట్టివుండినది. to ＊ in ప్రసవించుట. she lay in of a son మొగబిడ్డను కన్నది. a sheet to ＊ on పక్కదుప్పటి. he lay on his back వెల్లకిల పండుకొని వుండినాడు. he lay on his face బోర్లపండుకొని వుండినాడు. he lay on his side ఒత్తిగిల పండుకొని వుండినాడు. the door ＊s open ఆ తలుపు తెరిచివున్నది. It ＊s out of my power అది నాచేతకాదు. let it ＊ over till to-morrow అది రేపటిదాకా వుండని. this business must ＊ over ఇది నిదానముమీద కావలసినది. the ship lay to for an hour ఆ వాడ యొటూపోక గడియసేపు నిలిచిపోయినది. they ＊ under obligations to him వాండ్లు అతనికి బద్ధులై వున్నారు. he lay wait for me నాకోసరము కనిపెట్టుకొని వుండినాడు. this ground lay waste for ten years ఈ నేల పది యేండ్లుగా పాడుపడి వుండినది. It ＊s with you to relieve him వాణ్ని విడిపించవలసినది నీ భారము. he lay with her దానితో పోయినాడు.

Lief, *adv.* సుఖముగా, సమ్మతిగా. I had as ＊ die as live here ఇక్కడ వుండడానికన్న సుఖముగా చావ వచ్చును. I would as ＊ go myself as send him వాణ్ని పంపించడానికన్న నేనే పోవడము మేలు. I had as ＊ die as do it దాన్ని చేయడాని కంటె సుఖముగా చావవచ్చును.

Liege, lēēe, *n. s.* and *adj.* మహా, మహాప్రభువు. the ＊s or ＊ men కాపులు, ప్రజలు. my ＊ or my ＊ or my ＊ lord ప్రభో, రాజా, స్వామీ. His Majesty's ＊s దాసులు. Her ＊ lord దాని నిజనాథుడు.

Lien, *past p||.* of Lie, పడివున్న. though ye have ＊ among the pots మీరు కుండల నడుమ పడి వుండినప్పటికిన్ని.

Lien, *n. s.* బాధ్యత, దావా. he has a ＊ upon the estate ఆ యాస్తికి అతనికి బాధ్యత కద్దు.

Lier, *n. s.* పండుకొనేవాడు. a ＊ in wait పొంచు వుండేవాడు.

Lieu, lū, *n. s.* ప్రత్యామ్నాయము, ఇడు, మారు. In ＊ of this ఇందుకు ప్రత్యామ్నాయముగా. In ＊ of me నామారు.

Lieut, an abbreviation of Lieutenant లెఫ్టనెన్ట్ శబ్దమునకు పుటాక్షరములు.

Lieutenancy, lū- *or* liv-ten'an-ćy, *n. s.* లెఫ్టనాంటు వుద్యోగము.

Lieutenant, lū- *or* liv-ten'ant, *n. s.* లెఫ్టనాంటు అనే దండు వుద్యోగస్థుడు. ＊ Governor గవనరు వుద్యోగము చూచేవాడు. Lord ＊ రాజవని చూచే గవనరు. Ireland యొక్క అధిపతి.

Life, life, *n. s.* జీవము. ప్రాణము, ఆత్మ, ఆయువు, వయస్సు, ఉసురు, బ్రతుకు. they saved my ＊ నన్ను బ్రతికించినారు, నా ప్రాణమును కాపాడినారు. many lives were lost శానామంది నష్టమైనారు. he lost his ＊ వాడి ప్రాణమును పోగొట్టుకొన్నాడు. the conqueror gave them their lives జయించినవాడు వాండ్లను ప్రాణముతో విడిచిపెట్టినాడు. after he was restored to ＊ వాడికి మళ్ళీ ప్రాణము వచ్చిన తరువాత. he is ready to lay down his ＊ for them వాండ్లకై తన ప్రాణమునైనా యిచ్చేవాడుగా వున్నాడు. before he came to ＊ వాడు పుట్టకమునుపు. this will touch his ＊ or this will cost him his ＊ ఇందువల్ల వాడి ప్రాణానికి వచ్చును. I never in my ＊ saw him నా జన్మములో వాణ్ని చూడలేదు, నా ఆయుస్సులో చూడలేదు. during his natural ＊ వాడి శరీరము వుండే వరకు you have a long ＊ before you నీకు యింకా నిండా ఆయుస్సు వున్నది, నీవు యింకా నిండా దినాలు బ్రతుకుదువు. he leads a laborious ＊ వాడు యేవేళా పాటు పడేవాడు. they lead an easy ＊ వాండ్లు సుఖప్రాణులు. he entered a new state of ＊ వాడికి వొక నవీనమైన దశ వచ్చినది. అనగా వివాహము చేసుకొన్నాడు, వర్తకము, వుద్యోగము మొదలైన వాటిలో ప్రవేశించినాడు. the acts of every day ＊ నిత్యకర్మము, నిత్యవిధి. he began ＊ with ten rupees ఆ వ్యాపారములో ప్రవేశించినప్పుడు వానికి పది రూపాయలు వుండినవి. a village granted for three lives మూడుతరాలకు యిచ్చిన గ్రామము. or trade వృత్తి. a farmer's ＊ కాపువృత్తి. he was transported for ＊ వాడు చచ్చే వరకని ద్వీపాంతరమునకు పంపబడ్డాడు. this injured him

for * ఇది వాడి ప్రాణముపుండేదాకా వేధించినది. he painted them to the * వాండ్లను తత్స్వరూప ముగా వ్రాసినాడు, తద్రూపముగా వ్రాసినాడు. he painted her as large as * దాని ఆకారము యెంతో అంత పెద్దదిగా వ్రాసినాడు. Long * to your Majesty తమరు దీర్ఘాయుష్యుగా వుండురుగాక. they danced with great * బహుళాఘువముగా ఆడినారు. he has no * (or vivacity) in his speaking వాడు మాట్లాడడములో నరసతలేదు. he was the * of the company వాడు వాండ్లకు జీవాతువుగా వుండినాడు. this gave new * to his undertaking ఇది వా డారంభించిన పనికి పుష్టబలమైనది. the present * ఇహము. (as opposed to the next * or world which is future) పరము. I cannot tell for the * of me what he meant వాడి అభిప్రాయము యెట్టిదో నాకు చచ్చినా తెలియదు. he cannot be honest for the * of him (Hannah More) చచ్చినా వాడికి పెద్దమనిషితనము రాదు. a * or memoir చరిత్ర. విజయము. the * of Robinson Crusoe రాబిన్‌సన్ క్రూసో చరిత్ర. the * of Sankara Chāri శంకర విజయము. the * of Nala నలోపాఖ్యానము. the Lives of the Poets కవులచరిత్రలు.

Lifeblood, life'blud, *n. s.* ప్రాణాధారమైనరక్తము. ఇది కావ్యకళము.

Lifegiving, *adj.* బ్రతికించే.

Lifeguard, life'gärd, *n. s.* అంగరక్షక సేన, రాజు వెంటవుండే తురుపు సవార్లు.

Lifeless, life'less, *adj.* చచ్చిన, ప్రాణములేని. నిర్జీవమైన. నీరసమైన. జడమైన. she lay as * for an hour అది గడియసేపు పీనుగవలె వుండినది. his style is * వాడి వాక్కు జబ్బుగా వున్నది. నీరసముగా వున్నది. If you are so * what avails advice ఇంతమూఢుడికి బుద్ధిచెప్పడము యేమి ప్రయోజనము.

Lifelessly, *adv.* జబ్బుగా. దుర్బలముగా. నీరసముగా.

Lifelessness, *n. s.* జబ్బు. దుర్బలము, నీరసము, బలహీనము.

Life-preserver, *n. s.* (a certain weapon) ప్రాణరక్షణముచేసే ఆయుధము, కొనలో సీసముపోసిన దుడ్డుకర్ర.

Life-time, life'time, *n. s.* ఆయుష్షు, జీవితకాలము. in his * వాడు బ్రతికి వుండినప్పుడు.

To Lift, lift, *v. a.* ఎత్తుట, లేవనెత్తుట, పొడుగ్గా యెత్తుట. he *ed up the box పెట్టెను పైకి యెత్తినాడు. she *ed up her voice and wept ఎలుగెత్తి యేడ్చినది, పెద్దగొంతు పెట్టి యేడ్చినది. now thou art *ed up ఇప్పుడు నీకు నిండా పొడిగిపోయినది.

Lift, lift, *n. s.* ఎత్తడము. లేవనెత్తడము. assistance సహాయము, చెయ్యి యివ్వడము. at a dead * he helped them out ఆపత్ ఆపదలో వాండ్లకు చెయ్యిచ్చినాడు. will you give me a *? నాకు సహాయము చేస్తావా, నన్ను కూడా కూర్చుండ పెట్టుకొని పోతావా. this money was a good * to him in his trouble వాడి అవస్థాకాలములో యీరూకలు వాడికి నిండాసహాయముగా వుండినవి.

Ligament, lig'a-ment, **Ligature**, lig'a-tūre, *n. s.* నరము, కట్టు. గాయకట్టు, బంధము. freed from the *s of the body శరీర బంధము వదలినవాడై, అనగా చచ్చినవాడై.

Light, līt, *n. s.* వెలుతురు. ప్రకాశము. కాంతి. bring me a * దీపము తీసుకరా. దివిటి తీసుకరా. నిప్పు తీసుకరా he put out the * దీపము ఆర్పినాడు. * of the sun or sun-* ఎండ. he arose with the * తెల్లవారి లేచినాడు. * of the moon or moon-light వెన్నెల. day-* పగలు. blue-* మతాపు. నగలువత్తి. his teaching conveyed * to their minds వాడి బోధనలవల్ల వాండ్లమనస్సుకు తెలివి పుట్టినది. this threw * upon the matter అందువల్ల అది విశదమైనది. he first saw the * here, or, he sprung to * here వాడు పుట్టినది యిక్కడ. his book never saw the * వాడి గ్రంథము నెరవేర లేదు. Johnson was a * of his age ఆయన ఆ కాలములో ప్రసిద్ధుడు. through the * of his countenance ఆయన మూర్తివంతంవల్ల. the * of his eyes is gone from him వాడికి దృష్టితప్పినది. If you view the temple in this * it is handsome ఆ గుడిని యీపక్కనుంచి చూస్తే అందముగా వున్నది. I took the matter in another * దాన్ని నేను వేరేగా భావిస్తిని. they look upon him in light of a father వాణ్ని తండ్రిగా భావిస్తారు. In this * ఈ భావమందు. he has put the question in a wrong * దానికి అపార్థము చేసినాడు. In every * it is wrong ఇది అన్నివిధాల తప్పు. he brought the matter to * వాడు ఆ సంగతిని బయటు పెట్టి

వాడు. ఆ గుట్టు బయిటపడ్డినది. at last the truth came to * తుదకు నిజము బయిటపడ్డది.

Light, lit, *adj.* తేలికైన, మెలకైన, లాఘవమైన, సులభమైన, వెలుతురుగల. the antelope is * of foot జింకకు నడచురుకు. *-coloured తేటాయగల నీరుబాయగల. *-green నీరుపచ్చ, లేతపచ్చ. *-blue విడినీలి. *-red నీరుకావియైన. a native of *-complexion చామనిచాయగా వుండేవాడు. a *-hearted man ఉల్లాసముగా వుండేవాడు. Is this a * matter? ఇది స్వల్పమా. a * task సులభమైన పని. this is but a * objection ఇది స్వల్పమైన ఆక్షేపణ. a * box తేలికైన పెట్టె. a * coin తూనిక తక్కువగా వుండే నాణ్యము. a * room వెలుతురుగా వుండే యిల్లు. a * man అల్పుడు, చపలుడు. a *-minded man చపలచిత్తుడు. a * woman చపలురాలు, రంకులాడి, విటకత్తె. a *-heeled woman రంకులాడి. * dragoons తేలికైన గుఱ్ఱపు రౌతులు they hold his commands * అతని ఆజ్ఞను అలక్ష్య పెట్టినారు. he made * of his oath ప్రమాణమును అలక్ష్యము చేసినాడు. they set * by this దీన్ని అలక్ష్యము చేస్తారు.

To Light, lit, *v. a.* ముట్టించుట, వెలిగించుట, రాజబెట్టుట, మంటవేసుట. he *ed a lamp దీపము ముట్టించినాడు. he *ed the fire నిప్పును రాజబెట్టినాడు. he *ed me into the room ఇంట్లోకి పోవడానికి నాకు వెలుతురు చూపినాడు. he *ed up his house వాడి యింట్లో చాలా దీపాలు వెలిగించినాడు. her face was *ed up with smiles దాని ముఖము చిరునవ్వుతో ప్రకాశించినది. a face *ed up with cheerfulness సంతోషముతో ప్రకాశించే ముఖము.

To Light, lit, *v. n.* to alight, descend దిగుట, వాలుట. he *ed from the horse గుఱ్ఱముమీదనుంచి దిగినాడు. a bird *ed on the cow ఒకపక్షి ఆవుమీద వాలినది. when we fell I *ed on my feet, but he *ed on his head మేము పడడములో నేను నిలిచినట్టుపడ్డాను, వాడు తలకిందుగా పడ్డాడు. at last I *ed on the word తుదకు ఆ మాట చిక్కినది. తగిలినది. the curse *ed upon him ఆ శాపము వాడికి తగిలినది, అతనికి మా వుసురు తగిలినది.

To Lighten, litn, *v. n.* of the sky మెరుముట. It *s మెరుస్తున్నది. It *ed all last night నిన్నరాత్రి అంతా మెరిసినది.

To Lighten, litn, *v. a.* సుళువుచేసుట, తేలికచేసుట, ఓసులుచేసుట, బరువుతక్కువచేసుట. Aid *s toil సహాయముచేత శ్రమతక్కువ అవుతున్నది.

Lightening, *n. s.* సుళువు, లఘువు, తేలిక. there was a * before death చచ్చేటందుకు ముందుగా వానికి రోగము లఘువుగా వుండినది, వాడికి చావుతెలివి వచ్చినది.

Lighter, lit'ĕr, *n. s.* a boat పెద్దపడవ, పెద్దదోనె. a lamp* ఘాటులో వారధులమీద దీపాలను ముట్టించేవాడు. వీడు మహాపరుగెత్తేవాడని ప్రసిద్ధము.

Lighterman, lit'ĕr-man, *n. s.* పెద్దపడవవాడు, పెద్దపడవతోనేవాడు.

Light-fingered, lĭt-fing'gĕrd, *adj.* or **Light-handed**, చెయిచురుకుగల, చెయిదుడుకుగల. the * tribe పచ్చెపు దొంగలు, కేపుమారివాండ్లు.

Light-footed, lĭt-fŭt'ĕd, *adj.* కాలిచురుకుగల, వడిగల, వేగముగల.

Lightheaded, lĭt-hed'ed, *adj.* చపలచిత్తముగల, ఇది రోగముచేత వచ్చేటిది. he was * before death చచ్చేటందుకు మునుపు చపలచిత్తుడుగా వుండెను.

Light-hearted, lĭt-hârt'ed, *adj.* ఉల్లాసముగావుండే.

Lighthouse, *n. s.* రేవుదీపము, ఓడగాండ్లకు దిక్కు తెలియడానకై దీపముపెట్టే వున్నతస్థానము.

Lightly, lĭt'ly, *adv.* మెలకగా, లాఘవముగా అల్పముగా. carelessly, heedlessly ఉపేక్షగా, తేలికగా, చురుకుగా, వేగముగా. they talk very * regarding the law ధర్మశాస్త్రమును మహా ఉపేక్షగా మాట్లాడుతారు.

Light-minded, *adj.* చపలమైన, చపలచిత్తమైన, నిలకడలేని, పట్టులేని.

Lightness, lĭt'ness, *n. s.* లాఘవము, మెలకవ, తేలిక, వెలుతురు. from the * of this wood ఈ కొయ్య తేలిక గనుక. from the * of the room ఆ యిల్లు వెలుతురుగా వున్నందున. whimsicalness చపలత, చాంచల్యము. from the * of his mind వాడికి బుద్ధి స్థిరము లేదు గనక.

Lightning, lĭt'ning, *n. s.* మెరుపు. or mitigation, abatement ఉపశాంతి, శాంతి.

Lights, lĭts, *n. s. plu.* the lungs పశువుయొక్క శ్వాసకోశము.

Lightsome, *adj.* ఉల్లాసమైన, సంభ్రమమైన.

Lign-aloes, *n. s.* ధూపయోగ్యముగా వుండే వొక విధమైన గంధపుచెక్క, అగరు D†. నాటుచందనము F†.

Ligneous, lig'nė-us, *adj.* దారుభూతమైన.

Lignum-vitæ, lig-num-vī'tė. *n. s.* ఇనుమువంటి వొకవిధమైనమాను.

Ligure, lī'gûre, *n. s.* (a certain precious stone) పద్మరాగము F†. H†. లశుని D†.

Like, līke, *adj.* and *adv* వంటి, వలె, తుల్యమైన, సమమైన, సమముగా, రీతిగా. he is * his father తండ్రి పోలికగా వున్నాడు. the picture is not * him ఈ పటము అతనివలె వుండలేదు. a man * you నీ వంటివాడు. he thinks there is no one * him తనవంటివాడు లేడంటాడు, తనకు సరియెవరున్ను లేరంటాడు. In * manner ఆ ప్రకారమే. they were killed * him వాడివలెనే వాండ్లున్ను చంపబడ్డారు. he * you is a servant వాడు నీ వంటి వొకపనివాడు. get me a board * this దీనివంటి పలక వొకటి సంపాదించు. He, * a wise man, consented to this వాడు బుద్ధిమంతుడై దీనికి వొప్పెను. I, * a woman consented to this imposition నేను ఆడుదానిని గనుక యీ మోసానికి లోబడితిని. * a brute పశుప్రాయుడై. he looks * a woman వాణ్ని చూస్తే ఆడుదానివలె వున్నాడు. a man * you ought not to say so నీ లోటివాడు యిట్లా అనరాదు. the palm, the date, and the * తాటిచెట్టు యీతచెట్టు మొదలైనవి, ఇంకా అలా గంటివి. Rice and the * బియ్యము గియ్యము. Leaves and the * ఆకు అలము. I never saw the * ఇటువంటిది నే నెన్నడు చూడలేదు. * master * man గురువుకు తగిన శిష్యుడు. we are * or likely to have rain వాన వచ్చేటట్టు వున్నది.

To Like, līke, *v.n.* ఇష్టముగా వుండుట. this dog *s to be here ఈ కుక్కకు యిక్కడ వుండవలెనని మనసుగా వున్నది. I do not * to go there అక్కడికి పోవడమునకు యిష్టములేదు. I should * to go నాకు పోవలెనని వున్నది. take as much as you * నీకు కావలసినంత యెత్తుకో. I should * to know who she was అది యెవతె. అదిది యెవరు.

To Like, līke, *v. a.* ఇష్టపడుట, కోరుట, అపేక్షించుట. Do you * this? ఇది నీకు యిష్టమా సమ్మతా. I do not * this నాకు యిది బాగా వుండలేదు. I do not * it అది నాకు వద్దు. అది నాకు బాగా వుండలేదు. I do not * the jack fruit నాకు పనసపండు యిష్టములేదు. Bramins do not * dogs బ్రాహ్మణులకు కుక్కలు సరిపడవు. any one who * may go there యిష్టమైనవాడు అక్కడికి పోవచ్చును. just as you * నీ మనసు ప్రకారము. నీకు యిష్టమైనట్టు. I do not * their conduct వాండ్ల నడత నాకు బాగా వుండలేదు. I * mangoes but they do not * me నాకు మామిడిపండ్లు యిష్టమేగాని, అయితే అవి నాకు గిట్టవు. నా వొంటికి రావు. Do you * this (dish)? నీకు యిది యిష్టమా.

Likelihood, līke'li-hŭd, **Likeliness,** *n. s.* probability సమ్భవము, జాడ. there is no * of his paying the money వాడు ఆ రూకలు యిచ్చేజాడగా వుండలేదు.

Likely, līke'ly, *adj.* and *adv.* probable or probably వలె, బహుశః, కాబోలు, ఏమో. such as may be liked proper (a vulgar sense) తగిన, వొప్పిదమైన. he is * to die of this ఇందుచేత వాడు చచ్చేలాగున వున్నది. as it is * to fall పడడానకు సిద్ధమై వున్నది గనక. he very * will come వాడు బహుశః వచ్చును. a * house సొగసైనయిల్లు. a * man తగువాటివాడు. very * he is gone వాడు వొకవేళ పోయినాడేమో. Is this *? ఇట్లా వుండునా. we are * to have rain వాన వచ్చేటట్టు వున్నది. he is not * to have the horse ఆ గుర్రము వాడివద్ద వుండదు. It is * to happen అది బహుశః సంభవించును. The money is not * to be in this ఈ రూకలు అందులో వుండవు. he is a man * to have that book ఆ పుస్తకము వాడి దగ్గెర వుండవచ్చును.

Likeminded, *adj* ఏకమనస్కులైన, ఒకటే మనస్సుగా వుండే.

Likemindedness, *n. s.* ఏకమనస్కత్వము, ఒకటే మనస్సుగా వుండడము.

To Liken, līkn, *v. a.* పోల్చుట. he *ed the elephant to a mountain ఆ యేనుగను కొండతో పోల్చినాడు.

Likeness, līke'ness, *n. s.* పోలిక, సామ్యము. I observed the * between the brothers వాండ్ల అన్నదమ్ములు వొకటే పోలికగా వున్నట్టు తెలిసినది. or form ఆకారము, రూపము, or picture పటము. The painter took her * దానిరూపును వ్రాసినాడు. he came in the * of a friend స్నేహితవేషమును వేసుకొని వచ్చినాడు.

Likewise, līke'wīse, *adv.* మరిన్ని, సహితము, కూడా,

ఆ ప్రకారము. he * went there అతడున్ను పోయి చాడు. Go thou and do * నీవు పోయి ఆ ప్రకారము చెయ్యి.

Liking, lī'k'ing, *n. s.* ఇష్టము, ఇచ్ఛ. Good state of body ఆరోగ్యత. or plumpness పుష్టి. Inclination or desire ఇష్టము, ఇచ్ఛ, ఆశ, కోరిక. he has no * for books వాడికి పుస్తకాలమీద యిచ్ఛలేదు. the horses are in good * గుర్రములు పుష్టిగా వున్నవి, బలిష్ఠములుగా వున్నవి. he took the horse on * ఆ గుర్రము నరిపడితే కొనుక్కొంటానని తెచ్చుకొన్నాడు.

Lilac, *n. s.* వొకవిధమైనపూలచెట్టు, వాసానిపువ్వువంటిది.

Lilied, lil'ĕd, *adj.* పద్మములచేత అలంకరింపబడ్డ.

Lilliput, *n. s.* లొడితెడు మనుష్యులువుండే దేశము.

Lilliputian, *n. s.* లొడితెడు మనిషి. his wife is a perfect * వాడి పెండ్లాము లొడితెడు మనిషి.

Lily, lil'y, *n. s.* వొకవిధమైనమల్లెపువ్వుల వాసనగల తెల్లపుష్పము. (కస్తూరిపుష్పము C†. కాంపిల పుష్పము A†.) the water * కలువ. the blue water * నల్లకలువ. the red water * యెర్ర కలువ. the white water * తెల్లకలువ.

Lilylivered, lil'y-liv-ĕrd, *adj.* పిరికిగా వుండే.

Limb, lim, *n. s.* అంగము, అవయవము. in astronomy the upper * of the sun &c. పై యంచు. the dark * of the moon కృష్ణపక్షమందు నిస్తేజస్కముగా వుండే భాగము. a * of the law అనగా లాయరు, అట్టర్ని.

Limbeck, lim'beck, *n. s.* సారాయి కాచే బట్టి.

Limber, lim'bĕr, *adj.* వంగే. this is as * as a cane అది బెత్తమువలె వంగేటిది.

Limber, lim'bĕr, *n. s.* ఫిరంగి మోకు.

Limberness, *n. s.* వంగేగుణము.

Limbo, lim'bō, *n. s.* చెరసాల, పితృలోకమువంటి స్థలము, పాతాళము, యిది కావ్యశబ్దము.

Lime, lī'me, *n. s.* (of which mortar is made) సున్నము. quick * వేడిసున్నము. slack * చాల్చిన సున్నము, నీరుగు. or bird * బంక, జిగురు, జిగట. or Lemon నిమ్మపండు, నిమ్మకాయ. a * tree నిమ్మచెట్టు. or Linden దేవదారువంటి వొకవృక్షము.

To Lime, lī'me, *v. a.* జిగురు తగిలించుట, జిగురుగర్రతో పట్టుట.

Limed-twigs, *n. s.* (used in catching birds) జిగురుపుల్లలు.

Limekiln, lī'me'kil', *n. s.* సున్నపు ఆవము, సున్నపు కాలువ.

Limestone, *n. s.* సున్నపురాయి.

Limewater, *n. s.* సున్నపునీళ్లు.

Limit, lim'it, *n. s.* పొలిమేర, పరిహద్దు, మట్టు, మితము. Beyond all *s అమితముగా. the usual * of life సామాన్యమైన ఆయుఃప్రమాణము.

To Limit, lim'it, *v. a.* హద్దుయేర్పరచుట, పొలిమేర యేర్పరచుట. he *ed his expenses వాడి ఖర్చులను మట్టు చేసినాడు. he *ed his studies to English యింగ్లీషు మట్టుకే చదువుతాడు. I * my request to this నేను అడిగేటిది యింతే.

Limitation, lim-it-ā'shon, *n. s.* హద్దు యేర్పరచడము.

Limited, *adj.* హద్దుగల, మితమైన, మట్టైన. a man of * learning అల్పవిద్యావంతుడు. our leisure being * సావకాశము లేనందువల్ల. a very * punishment స్వల్పమైన శిక్ష.

To Limn, lim, *v. a.* చిత్రము వ్రాయుట.

Limner, lim'nĕr, *n. s.* చిత్రము వ్రాసేవాడు.

To Limp, limp, *v. n.* కుంటుట.

Limpet, *n. s.* వొకవిధమైన నత్తగుల్ల.

Limpid, lim'pid, *adj.* తేటగావుండే, నిర్మలమైన.

Limpidness, *n. s.* తేట, నైర్మల్యము.

Limy, lī'm'y, *adj.* జిగటగావుండే, సున్నముగావుండే.

Lin, *n. s.* See Flax.

Linchpin, linsh'pin', *n. s.* యిరుసాణి, యిరుసు యొక్క చీల.

Linctus, lingc'tus, *n. s.* లేహ్యము.

Linden, lin'den, *n. s.* దేవదారువంటి వొకవృక్షము.

Line, lī'ne, *n. s.* పంక్తి, వరస, చాలు, శ్రేణి, గీత, రేఖ, క్రమము, సరణి. he drew a * on the wall గోడమీద గీత గీచినాడు. or string దారము. or plumbline సీసపుగుండు కట్టినదారము, ఇందుతో లోతును కొలుస్తారు. she hung up the clothes upon *s అది గుడ్డలు దండెములమీద వేసినది. a fishing * గాలపుదారము. సముద్రము మొదలైన వాటిలో వేసే బ్రహ్మాండమైన వల. the * in which the soldiers live సిపాయీలు వుండే పంచపాళి. he attacked the enemy's *s శత్రువుల కందకములను దాటినాడు. he is in the medical * అతను వైద్యవరణిలో వున్నాడు, అనగా వైద్యవృత్తిలో వున్నాడు. an upright * worn by some Hindus on the

forehead పాపటము. a * worn across the forehead అడ్డబొట్టు. you should write him a * వానికి వొక చీటి వ్రాయి. give me a line when you arrive చేరేటప్పుడు మా పేర వ్రాయవలసినది. *s composed on that occasion అందున గురించి చెప్పిన పద్యము, శేర, కొద్ది వాక్యము. this stanza contains six *s యీ పద్యమునకు ఆరు చరణాలు. this * of conduct యీ తరహా నడత. The * or equator అచ్చరేఖ See Equinoctial. or progeny వంశము. he had a son to continue his * వాడి వంశానికి వొక కొడుకు వుండెను. or tenth of an inch అంగుళములో పదో భాగము. marriage *s or certificate పెండ్లి జరిగించినానని పాదిరియిచ్చే పత్రిక. a ship of the * పెద్దయుద్ధవాడ.

To Line, line, *v. a.* అస్త్రివేసుట. he *d the coat with silk ఆ చొక్కాయకు పట్టు అస్త్రి వేసినాడు. he *d the box with tin పెట్టెకు లోగా సీసపురేకు వేసినాడు. a *d coat జమిలిచొక్కాయి, రెట్టచొక్కాయి. the troops *d the walls కోటకు లోకట్టు చుట్టూ దండు వరసగా నిలిచినది. the troops *d the streets ఆ వీధికి రెండు ప్రక్కల దండు వరసగా నిలిచినది. his purse is well *d (Johnson) వాడి తిత్తి నిండినది. అనగా మహారాజు అయినాడు. a tank *d with stone రాళ్ళుకట్టిన గుంట. the dog *d the bitch ఆ కుక్క ఆడుకుక్కను చూలుచేసినది.

Lineage, lin'yāje, *n. s.* వంశము. వంశపరంపర.

Lineal, lin'yal, *adj.* వంశస్థుడైన. a * descendant వంశస్థుడు.

Lineally, lin'yal-ly, *adv.* వంశపారంపర్యముగా.

Lineaments, *n. s.* రూపురేఖ. ఆకారము, ఆకృతి, అవయవము. the larger * are closely similar ముఖ్యమైన అవయవములు సమానముగా వున్నవి.

Linear, lin'yar, *adj.* గీతలుగా వుండే, రేఖలుగా వుండే.

Linen, lin'en, *n. s.* బట్ట, వస్త్రము. a * cloth నార బట్ట. fine * రవశల్లా. coarse * ముతకగుడ్డ. clean * చలవబట్టలు. foul * కట్టిమాసినబట్టలు

Linendraper, lin'en-drā-pěr, *n. s.* బట్టలవర్తకుడు.

Ling, ling, *n. s.* వొకతరహా చేప, ఉప్పుచేప.

To Linger, ling'gěr, *v. n.* నలియుట జాగుచేయుట, జాముననుచేయుట. he *ed ten months పది నెలలు నలిసినాడు. why do you * without going? పోకుండా యెందుకు జాగుచేస్తావు. he *ed two hours at her door దాని యింటి వాకిట రెండు గడియలు తారాడుతూ వుండినాడు.

Lingering, *adj.* నలిసే, జాగుచేసే, తారాడే. a * disease దీర్ఘరోగము. *hours నిమిషము గడియగా వుండే కాలము.

Lingeringly, *adv.* unwillingly అనిష్టముగా, జాగుగా, బద్ధకముగా.

Lingo, ling'gō, *n. s.* (Johnson) భాష, యిది నీచమైన యెగతాళిమాట. (Smollett).

Lingua franca, *n. s.* సంకరభాష. Hindustani is the great * of India హిందుస్తాని అనేక దేశముల యందు వాడికగా వుండే సంకరభాష.

Linguist, ling'gŭist, *n. s.* నానాభాషలు తెలిసిన వాడు.

Liniment, lin'i-ment, *n. s.* గాయమునకు పూసే తైలము.

Lining, lin'ing, *n. s.* అస్త్రి, లో అస్త్రి.

Link, lingk, *n. s.* గొలుసు, వుంగరము, వలయము, కొంకి. a chain of 20 *s యిరువై వుంగరములుగల గొలుసు. In this chain one * is broken యీ గొలుసులో వొకవుంగరము విరిగిపోయినది. there is a * wanting in this argument యీ సమాధానములో వొకకొంకి తక్కువ, అనగా వొక సంవత్సరము తక్కువ. or torch దివిటీ, మషాలు.

To Link, lingk, *v. a.* జోడించుట. తగిలించుట. (Milton's L' Allegro line 140).

Linkboy, *n. s.* దివిటీపట్టేవాడు, మషాల్జి.

Linked, *adj.* జోడించిన, తగిలించిన, సంబంధించిన. connected, continuous ఏకసరదిగా వుండే. the two lakes are * together యీ రెండు చెరువులు లంకెలుగా వున్నవి. this argument is * with what he said before యీ న్యాయము వాడు మునుపు చెప్పినదానితో సంబంధించివున్నది. లగించి వున్నది.

Links, *n. s.* (a piece of waste land) గ్రామసమీప మందువుండే బయలు, మైదానము.

Linnet, lin'net, *n. s.* కోకిలవంటి వొకపక్షి. వొకవిధమైన వంజులపక్షి.

Linseed, lin'sēd, *n. s.* అవిశవిత్తు. * oil అవిశనూనె. The Madras Tariff says అల్లివిత్తుల నూనె.

Linsey-woolsey, lin'sē-wŭl'sē, *n. s.* వొకవిధమైన సెకలాతు. * stuff పిచ్చికూతలు.

Linstock, lin'stock, *n. s.* పిరంగులు కాల్చేవత్తి, యిది

ప్రాచీనశబ్దము.

Lint, lint, *n. s.* సీమదూది, గాయమునకు వేసేదూది.

Lintel, lin'tel, *n. s* ద్వారబంధముపైకర్ర.

Lion, li'on, *n. s.* సింహము. the ant * చీమపులి యనే పురుగు. wonderful thing, rarity, sight అతిశయము, చోద్యము, వింత. this Pagoda is quite a * in our town మా వూరిలో వుండే యీ గుడి మహా వింత అయినది. the *'s share నోరు గొట్టి పాళ వేసుకొన్నది. he took the *'s share మంచిది తాను పాళవేసుకొన్నాడు, మంచిది తాను అపహరించుకొన్నాడు|| పంచతంత్రకథలో సింహమున్ను యింకా కొన్ని మృగములున్ను వేటకు పోయినంతట ఆ వేటలో చిక్కిన తేదిని ముప్పాతిక పాలు తానె తెత్తుకొని పాతికపాలు కడమ మృగములకు యిచ్చినందున దీన్ని lion's share అంటారు. అనగా యజమానాంశము. The Governor General has been our * for the last week గవనరు జనులు వారు వచ్చి ప్రవేశించిన వారం దినములుగా ఆయనను అందరున్ను చోద్యముగా చూస్తున్నారు. దొరకనిది దొరికినట్టు చూస్తున్నారు.

Lioness, li'on-ess, *n. s.* ఆడు సింహము.

Lip, lip, *n s.* పెదవి, మోవి. the under * అధరము, కిందిపెదవి. he did not open the *s upon the subject వాడు అందున గురించి నోరు తెరవలేదు I learnt it from his own *s ఆయన వాచా విన్నాను. he licked his *s at this వాడు దీనిమీద ఆశ పడ్డాడు. he is steeped to the very *s in poverty దారిద్ర్యమనే సముద్రములో మునిగినాడు. the cup was filled to the * ఆ గిన్నె అంచుదాకా నిండివుండినది. * worship భక్తిలేనిపూజ. * devotion నోటిభక్తి, పైభక్తి.

Lipped, *adj.* పెదవిగల, అంచుగల.

Liquefaction, liq-ŭĕ-fac'shon, *n. s.* కరగడము, కరిగించడము.

Liquefiable, *adj.* కరిగే.

To Liquefy, liq'ŭĕ-fy, *v. n.* కరుగుట.

Liquid, liq'ŭid, *adj.* ద్రవీభూతమైన, నీరుగా వుండే. * wax కరిగి నీరుగా వుండే మయనము. * sweets తేనె. * fire, or a flood of flame కరిగి ధగధగమని మండుతూ పారే నిప్పు.

Liquid, liq'ŭid, *n. s* ద్రవద్రవ్యము. honey is a thick * తేనె చిక్కనగా వుండేటిది.

To Liquidate, liq'ŭi-dāte, *v. a.* తీర్చుట, చెల్లించుట. he *d the whole debts అప్పంతా తీర్చినాడు.

Liquidated, *adj.* తీరిన, చెల్లిన the debt * by him వాడు చెల్లించిన అప్పు.

Liquidation, *n. s.* తీర్చడము, చెల్లించడము.

Liquor, lik'or, *n. s.* రసము. నీళ్ళు. strong * సారాయి. కల్లు. he was in * సారాయి తాగివుండినాడు.

Liquorice, *n. s.* అతిమధురము అనే మందుదినుసు.

Liquorish, *adj.* రుచిమరిగిన, కాంక్షగల. వలవతనముగల. a * affection for gold (*Swift*) కాంక్ష.

Liquorishly, *adv.* రుచిమరిగి, కాంక్షగా, వలవతనముగా.

Liquorishness, *n. s.* కాంక్ష, ఆశ.

To Lisp, lisp, *v. a.* బిడ్డవలె నోట పట్టిపట్టి మాట్లాడుట, నోరుతిరగక దడ్డా బిడ్డా అని మాట్లాడుట.

Lisping, *adj.* నోట పట్టిపట్టి మాట్లాడే, దడ్డాబిడ్డా అని మాట్లాడే.

Lispingly, *adv.* దడ్డాబిడ్డా అని మాట్లాడుతూ.

Lissome, *adj.* (lithesome) వంగే. the cane is * బెత్తము వంగేటిది.

List, list, *n. s.* జాబితా, పట్టి. or border అంచు. a cloth with a red * యెర్రంచు గల గుడ్డ. the tiger has a black * running along it's back పులి వీపులో నల్లటిదార వున్నది. a strip of cloth గుడ్డపేలిక. the *s యుద్ధరంగము. he entered the *s with me నాతో జగడము చేసినాడు.

To List, list, *v. n.* ఆశించుట, యిచ్ఛయించుట. or Listen ఆలకించుట. whatever you * నీవు యేమి కోరినా.

To Listen, lisn, *v. n.* ఆలకించుట, ఆలకించి వినుట. he *ed to my persuasion నా మాట విన్నాడు.

Listener, *n. s.* ఆలకించేవాడు, వినేవాడు. his *s ఆయనతోడ వినేవాండ్లు, ఆయన శిష్యులు.

Listening, *n. s.* ఆలకించడము, వినడము.

Listless, list'less, *adj.* అశ్రద్ధుడైన, నిస్పృహుడైన. యేమీ అక్కర పట్టని.

Listlessly, *adv.* అశ్రద్ధగా, నిస్పృహగా, యేమీ అక్కరపట్టక.

Listlessness, *n. s.* అశ్రద్ధ, నిస్పృహ, అక్కరపట్టనితనము.

Lists, *n. s.* యుద్ధరంగము, యుద్ధభూమి.

Lit, lit, the *past* of Light. ముట్టించినది.

Lit, lit, *adv.* i. e. Literally శబ్దశః, మాటకుమాట

సరిగ్గా.

Litany, lit'a.ny, *n. s.* ప్రార్థనా ప్రకరణము.

Literal, lit'er-al, *adj.* మాటకుమాటగా వుండే. this is a * translation మాటకు మాట సరిగ్గా వుండేటట్టు చేసిన భాషాంతరము, శబ్దశః చేసిన భాషాంతరము. the * sense ముఖ్యార్థము as opposed to గౌణార్థము.

Literality, Literalness, *n. s.* యాథార్థ్యము.

Literally, lit'er-al-ly, *adv.* మాటకుమాట సరిగ్గా, శబ్దశః. he translated it * వాడు దాన్ని మాటకు మాట సరిగ్గా భాషాంతరము చేసినాడు. he is * starving వాడు సిద్ధముగా వస్తువున్నాడు. they are * naked వాండ్లు సిద్ధముగా దిసుమొలతో వున్నారు.

Literary, lit'er-ar-y, *adj.* విద్యాసంబంధమైన. a * character విద్యాంసుడు. a * circle విద్వత్సమూహము. a * production గ్రంథము. * pursuits గ్రంథ విచారము. a * Society చదువుకున్న వారి సభ.

Literati, lit-er-ā'tī, *n. s.* విద్వాంసులు, పండితులు.

Literature, lit'er-a-tūre, *n. s.* విద్య, పాండిత్యము.

Litharge, lith'ărje, *n. s.* మురుదారుసింగు అనే మందు దినుసు.

Lithe, līthe, *adj.* or lither (Shak. in Johnson) i. e. flexible, yielding ఎటువంచితే అటువంగే. pliant వాహ్యమైన, మోసుకొని పోగూడిన. the bird winged through the lither sky ఎటుబడితే అటు నిరాటంకముగా పోగూడిన ఆకాశములో యెగిరిపోయెను.

Lithographic, *adj.* రాతి అచ్చు సంబంధమైన.

Lithography, lī-thog'ra-fy, *n. s.* రాతిఅచ్చు, అనగా రాతిలో అక్షరాలు తగిలించి రాయి పట్టించి వేసే అచ్చు. the stone used for * is called నాప రాయి.

Lithotomist, lī-thot'ō-mist, *n. s.* మూత్రద్వారములో అడుచుకొనే రాయిని కోసితీసే వైద్యుడు.

Lithotomy, lī-thot'ō-my, *n. s.* మూత్రద్వారములో అడుచుకొనే రాయిని కోసితీసే శాస్త్రము.

Litigant, lit'i-gant, *n. s.* వ్యాజ్యగాడు.

To Litigate, lit'i-gāte, *v. a.* వ్యాజ్యమాడుట. the litigating parties వ్యాజ్యగాండ్లు.

Litigated, *adj.* వ్యాజ్యగ్రస్తమైన, వివాదగ్రస్తమైన. the property which is * వివాదగ్రస్తమైనసొత్తు. this question is much * among them యీ విషయమును గురించి వారిలో వివాదముగా వున్నది.

Litigation, lit-i-gā'shon, *n. s.* వ్యాజ్యము, వివాదము.

Litigious, li-tĭj'us, *adj.* వ్యాజ్యాల, తంటాల. a * fellow వ్యాజ్యాలమారి, తంటాలమారి.

Litigiousness, li-tĭj'us-ness, *n. s.* తంటాలమారితనము, తగువులమారితనము.

Litter, lit'tĕr, *n. s.* or vehicle వాహనము. marriage * కర్నాటకపల్లకి. or dooly డోలి. or sadan నాల్కి, టాంజన్. * of straw గుర్రము మొదలైన వాటికి పక్కకింద వేసే పరకగడ్డి. the room is all in a * or disorder ఆ యింట్లో సామానులు గందరగోళముగా పడివున్నవి, గలిబిలిగా వున్నవి. a * of pigs or pups or kittens పొకవాన్ని పిల్లలు, కూనలు.

To Litter, lit'tĕr, *v. a.* కుక్కలు మొదలైనవి పిల్లలు వేసుట, గందరగోళముగా వేసిపెట్టుట, గుర్రము మొదలైన వాటికి పక్క కింద గడ్డి పరచుట. the stable was *ed with straw ఆ గుర్రపుశాలలో గడ్డి పరువుగా వేసి వుండినది. the room was *ed with books ఆ గది నిండా పుస్తకములు గందరగోళముగా వేసి వుండినవి.

Little, little, *adj.* కొంచెమైన, స్వల్పమైన, పొట్టి, కొద్దిపాటి. a * man or woman పొట్టిమనిషి, కురచమనిషి. his * ones చిన్నవాండ్లు, పిల్లలు. a * boy పిల్లకాయ. a * girl చిన్నది, పిల్ల, పడుచు, యీ మాటకుముందు. a అనే ఉపపదము వుంటే కద్దనిన్ని అది లేనప్పుడు లేదన్నిని అర్థము. This will do him a * good యిందువల్ల వానికి కొంచెము ఫలము కద్దు. This will do him * good యిందువల్ల వానికి ఫలములేదు. A * ease రవంత సుఖము. Little ease అయాసము, దుఃఖము. There is a * danger of falling పడుతావునే భయము కొంచెము కద్దు. There is * danger of falling పడుతావునే భయము లేదు. This is of a * use యిందువల్ల కొంచెము ఫలముకద్దు. This is of * use యిది పనికి రాదు. There is a * difference కొంచెము భేదము కద్దు. There is * difference భేదము లేదు. I fear * for him అతడికి నేనెంత మాత్రము భయపడను. this is too * యిది చాలదు. There is no * difference భేద మింతంత కాదు. the * finger or toe చిటికినవేలు. he is a * minded wretch

లున్నా. within one * year దాని తీసాతు వొక సంవత్సరమన్నా కాకమునుపే. he brought his * wife with him అతని చిన్నారి పెండ్లాన్ని కూడా తీసుకొని వచ్చినాడు. you * fool వెర్రివిధవా. he ate ever so * fruit and still he got fever మహా కొంచెము తిని వుండిన్ని జ్వరము వచ్చినది. the * house పాయిఖానా, మరుగు పెరడు. (See Southey's Wesley, end of chap. 28.) It was a * hell అది రెండో నరకము. It was a * heaven అది రెండో స్వర్గము, అది స్వర్గమునకు ప్రత్యామ్నాయము.

Little, little, *n. s.* కొంచెము, రవంత. give me a * నాకు రవంత యియ్యి. It is a * colder to-day నేడు కొంచెము చలి అధికముగా వున్నది. only a * water రవంతనీళ్ళు. she ate it by * and * కొంచెము కొంచెముగా తిన్నది.

Little, little, *adv.* కొంచెముగా, కొద్దిగా. a * after యింకా రవంత సేపటికి, రవంతతాళి. a * before కొంచెము ముందర, రవంతమునుపు. They said * to me నాతో నిండా చెప్పలేదు.

Littleness, *n. s.* అల్పత్వము, తుచ్ఛత్వము.

Liturgy, lit'ur-ġy, *n. s.* ప్రార్థనా పద్ధతి, ప్రార్థనా ప్రకరణము, జపగ్రంథము, ఆరాధనా క్రమము, అర్చనాక్రమము. 'Every country has it's own liturgies which are the rules of proceeding in every thing that relates to external worship and the public exercise of religion, (Mosheim's Eccl. Hist. 16th Cent. § 3. 2. 5.) ఆచారకాండ, Beschi uses the word మంత్రమార్గం. a liturgical work పూజాపద్ధతి.

To Live, live, *v. n.* and *v. a.* జీవించుట, బ్రతుకుట, ప్రాణముతో వుండుట. or dwell కాపురము వుండుట, నివసించుట, వుండుట. he *s by trade వర్తకము చేసి జీవిస్తాడు. short *d అల్పాయువుగా చచ్చిన. long *d దీర్ఘాయుష్మంగా వుండిన. No boat can * in such a raging sea యింత అఘోరమైన అలలలో పడవ నిల్వనేరదు. he now *s low పథ్యముగా వున్నాడు, మితాహారము చేస్తాడు. he *s from hand to mouth నానాటికి తెచ్చుకొని పొట్టపోసుకొంటాడు. O king * for ever! చిరంజీవిగా వుండవలెను They * upon rice వాండ్లకు ఆహారము బియ్యము.

Live, līve, *adj.* ప్రాణములతో వుండే. he had a * snake in a box జీవముగల పామును వొక పెట్టెలో పెట్టుకొని వుండినాడు. * coals కట్టెనిప్పు. * stock గొడ్లు, పశువులు, జీవాలు.

Livelihood, līve'li-hŭd, *n. s.* జీవనము, జీవనోపాయము. how do you get your *? నీవుకూటికి యెట్లా సంపాదించుకొంటున్నావు. what is your *, I am a shoe-maker నీ వృత్తియేమి, నేను మాదిగె వాణ్ని.

Liveliness, līve'li-ness, *n. s.* చురుకు, లాఘవము, ఉల్లాసము.

Livelong, live'long, *adj.* యావత్తు. the * day యావత్తుదినము, పగలంతా. the * night రాత్రి అంతా.

Lively, līve'ly, *adj.* చురుకైన, ఉల్లాసమైన. a * horse వడిగల గుర్రము. a * song ద్రుతగతిగా పాడేపాట. this is a * resemblance of him యిది సరిగ్గా అతనిపోలికగా వున్నది. with * satisfaction అతివుల్లాసముతో. the * oracles (Acts VII. 38.) జీవనదాయకం వాక్యము A† జీవవాక్యములు. a * persuasion దృఢమైన నమ్మిక. in modern days * generally means Lewd శృంగారమైన.

Liver, liv'ĕr, *n. s.* జీవముతో వుండేవాడు, బ్రతికి వుండేవాడు. the *s in towns వూళ్ళలో వాసము చేసే వాండ్లు. a good * or moral man నీతిపరుడు. an ill * దుర్వృత్తుడు. or jecur in the body కార్జెము, కలేజా, (వెంబె M.) నురుగుదబ్బ, కాలకండము. a * complaint పక్కశూల. * coloured కందువర్ణమైన. * grown కడుపులో బల్లకట్టిన, సంజ పెరిగిన తెవులుగల.

Liverwort, *n. s.* వొక మొక్క పేరు.

Livery, liv'ĕr-y, *n. s.* యజమానుడు పనివాండ్లకు యిచ్చిన వుడుపు By liveries I knew it to be his conveyance పనివాండ్ల వుడుపుచేత అది అతని బండి యని కనుక్కొన్నాను. * stables బాడిగె గుర్రాలు వుండే లాయము. Those horses now stand at * ఆ గుర్రాలు అద్దెకు విడువబడి వున్నవి.

Liveryman, liv'ĕr-y-man, *n. s.* వొకవిధమైన గ్రామ మిరాసిదారుడు.

Lives, līvs, the *plu.* o Life. ప్రాణములు. See Life,

Livid, liv'id, *adj.* కమిలినవర్ణముగల, కందువర్ణమైన. his face is * వాడి ముఖములో నెత్తురు చచ్చినది. పీనుగముఖము పడ్డది.

Lividness, *n. s.* కమిలినవర్ణము.

Living, liv'ing, *adj.* జీవముతోవుండే, ప్రాణముతో

వుండే, నివాసముచేసే. they are still * యింకా బ్రతికివున్నారు. * creature ప్రాణి, జంతువు. he is the * image of his father వాడు సాక్షాత్తుగా తండ్రివలె వున్నాడు. the * rock జీవశిల, రాతిబండ. a house carved out in the * rock బండలో తొలిచిన యిల్లు. Telugu is a * language, Sanscrit is a dead language తెలుగు జనులు సర్వసాధారణముగా మాట్లాడేభాష. సంస్కృతము జనులు సాధారణముగా మాట్లాడనిభాష. the people now * in the house ఆ యింట్లో యిప్పుడు కాపురము వుండేవాండ్లు.

Living, liv'ing, *n. s.* జీవనము, వృత్తి, మాన్యము. భటవృత్తిమాన్యము. how does he get his *? వాడికి జీవనము యెట్లా. the priest has a * ఆ గురువుకు మాన్యమున్నది.

Livre, lī'vĕr, *n. s.* సుమారు యేడుఅణాలకు మారే ఫ్రెంచిరూక.

Lixivium, lix-iv'i-um, *n. s.* క్షారోదకము.

Lizard, liz'ard, *n. s.* the small house * బల్లి. the house * with red tail సరస్వతి పురుగు. the guana వుడుము. the cameleon or came'ion or *Chameleon* ఊసరవల్లి. the blood-sucker తొండ. the crocodile మొసలి. &c. ఇవి మొదలైన వాటికి Lizard అని సముదాయ నామము. The Lizard ఇంగిలాండు రేవులోవుండే వొక పర్వతము.

L. L. D. *n. s.* శాస్త్రి, పండితుడు. an abbreviation of Doctor of Laws శాస్త్రిఅనే మాటకు పుటాక్షరములు.

Lo, lō, *interj.* అదో, అదుగో, అదుగోచూడు. ఇది ప్రాచీన శబ్దము. Lo and behold ఇది ఆశ్చర్యవాచకము.

Loach, lōch, *n. s.* బొమ్మిడాయి చేపవంటిచేప.

Load, lōd, *n. s.* బరువు, భారము, మోత, మోపు. a bullock * of salt వొక పెరికెవుప్పు. a bullock * of firewood వొక కావడముకట్టెలు. half a bullock * అంకెము, అరకావడము. a * of firewood కట్టెలమోపు.

To Load, lōd, *v. a.* బరువువేసుట, బరువు యెక్కించుట. to * a gun కూరుచేసుట, గెట్టించుట. they *ed the cart with bricks ఆ బండికి యిటికిరాళ్లు వేసినారు. they *ed the oxen ఎద్దులమీద పెరికెలను వేసినారు they *ed him with abuse వాణ్ని మహా తిట్టినారు. they *ed him with blows వాణ్ని నిండా కొట్టినారు. they *ed me with kindness నాయందు నిండా విశ్వాసము చేసినారు. the ship was *ed with cotton వాడమీద దూదిని యెక్కించినారు. *ed dice మాయపాచికలు, అనగా తనకు కావలసిన పందెము పడేటట్లులోగా సీసము పోసిన మాయపాచికలు.

Loadstar, or Lodestar, *n. s.* ధ్రువనక్షత్రము.

Loadstone, lōd'stone, *n. s.* సూదంటురాయి. కాంతరాయి.

Loaf, lōf, *n. s.* a * of bread రొట్టె. two loaves రెండు రొట్టెలు

Loaf-sugar, *n. s.* తెల్లఖండ శర్కర.

Loam, lōm, *n. s.* బంకమన్ను.

Loamy, lōm'y, *adj.* బంకమన్నుగా వుండే.

Loan, lōn, *n. s.* అప్పు. of Jewels &c. ఎరువు.

Loath, lōth, *adj.* అసహ్యపడే. I was * to go there అక్కడికి పోవడానికి నాకు మనసులేదు.

To Loath, lōth, *v. a.* అసహించుకొనుట.

Loathed, *adj.* అసహ్యమైన a * task అసహ్యమైన పని. చీదరైన పని.

Loathing, *n. s.* అసహ్యము, చీదర.

Loathsome, lōth'sum, *adj.* అసహ్యమైన, చీదరైన.

Loathsomeness, lōth'sum-ness, *n. s.* అసహ్యము, చీదర.

Loaves, lōvz, *s. n. plu* రొట్టెలు.

Lob, lob, *n. s.* or a Lobcock మొద్దు, లంతడు.

Lobby, lob'by, *n. s.* పడసాల, ముఖమంటపము.

Lobe, lōbe, *n. s.* భాగము. the * of the ear చెవితమ్మె. the * of the lungs శ్వాసకోశము. three *d kidney-bean (Ainslie 2. 484.) మూడు గెణుపులుగల చిక్కుడుకాయ.

Lobster, lob'stĕr, *n. s.* పీతవంటి వొకవిధమైన పెద్ద యేండ్రకాయ.

Local, lō'cal, *adj.* స్థలసంబంధమైన, స్థానికమైన. this is a * custom ఇది ఆ దేశాచారము. a * language దేశభాష. *news అక్కడి సమాచారము, అక్కడి సమాచారము. the * authorities అక్కడి అధికారులు. the * sense of a word విశేషార్థము, లౌకికార్థము. a boil is a * disease పుండు యెక్కడలేస్తే అక్కడనే వుపద్రవము చేసేటిది.

Locality, lō-cal'i-ty, *n. s.* స్థలము, స్థానము, ప్రదేశము. a sandy * ఇసుకభూమి.

To Locate, *v. a.* పెట్టుట, ఉంచుట, ఏర్పరచుట. he

*d a shop in this street ఈ వీధిలో వొక అంగడి పెట్టినాడు. the troops were *d there ఆ పటాళ ములు అక్కడ పెట్టినారు.

Location, lō-cā'shon, *n. s.* స్థానము, ప్రదేశము.

Locative case in grammar, *n. s.* సప్తమివిభక్తి. గ్రామమందు. వూరిలో. ఇత్యాది.

Loch, *n. s.* See Lake.

Lock, lock, *n. s.* తాళము, బీగము. a * of hair వెండ్రుకలగుత్తి, జుట్టు. he cut off her *s దాని వెండ్రుకలను కత్తిరించినాడు. flowing *s జీరాడే వెండ్రుకలు. shaggy *s చింపిరి వెండ్రుకలు. a * of a gun తుపాకి చెవిపెట్టె అనగా cock గుర్రము, hammer చకిముకిరాయి తగిలి విప్పవడే యినుము. trigger గుర్రము పడడానకై యీడ్చే కిందిబిస. యివిగలది, firelock తుపాకి. a box with a * బీగముగల పెట్టె. on a channel కాలవలో నీళ్లు పారకుండా నిలుపడానకై వేసే ద్వార యంత్రము. a * hospital సెగరోగములు గలవాండ్లు బయిటికి రాకుండా బీగము వేసిపెట్టే చావిడి. * jaw నక్కిళ్లు పట్టుకొనిపొయ్యే రోగము. he died of * jaw నక్కిళ్ళుపడి చచ్చినాడు. a * up or ward house చావిడి, బందేఖానా.

To Lock, lock, *v. a.* బీగము వేసుట, తాళము వేసుట. to * a chain or staple గొళ్లెము వేసుట. he *ed his arm in mine నారెట్టను వానిరెట్టను గూర్చుకొన్నాడు. he *ed his fingers in mine నాచెయి గూర్చుకొన్నాడు. he *ed her in his embrace దాన్ని కౌగలించుకొన్నాడు.

Locker, lock'ĕr, *n. s.* సామానులపెట్టె. సొరుగు, ఇవి కూర్చుండడానకు వుపయోగముగా వుండేవి, ఇది వాడ భాష.

Locket, lock'et, *n. s.* తాయెత్తు. పతకము.

Locomotion, lō-cō-mō'shon, *n.s.* గమనశక్తి. without the power of * సంచరించే శక్తిలేక.

Locomotive, *adj.* గమనశక్తిగల. సంచరించే.

Locum-tenens, *n.s.* బదులుగా పనిచూచేవాడు. ఆక్టింగుగా వుండేవాడు.

Locust, lō'cust, *n. s.* జట్టిమిడత, శలభము. అరిటి పండు పురుగు. కందిమిడత.

Lodestar, *n. s.* ధ్రువనక్షత్రము.

Lodestone, *n. s.* సూదంటురాయి, కాంతరాయి.

To Lodge, lodge, *v. a.* వుంచుట, పెట్టుట, దించుట. I *d the money with him ఆ రూకలను వాడి దగ్గెర పెట్టినాను. I *d them in my house వాండ్లను నాయింట్లో దించుకొన్నాను, వాండ్లకు నాయింట్లో చోటుయిచ్చినాను. he *d a complaint against me నామీద ఫిర్యాదు చేసినాడు. he *d the box on the wall ఆ పెట్టెను గోడమీదికి యెక్కించినాడు, గోడమీద పెట్టినాడు he *d his spear in the hog's neck బల్లెమును పంది మెడ మీద వేసినాడు.

To Lodge, lodge, *v. n.* దిగుట, బసచేసుట. he *d in my house నాయింట్లో దిగినాడు. much dirt *d on the shelf అల్మారా పలకలో వానా మురికి చేరినది.

Lodge, lodge, *n. s.* చావిడి, సత్రము. a * or society of freemasons ఫ్రీమేసన్ మతస్థుల సభ. a * for watchers placed in a garden మంచె.

Lodged, *adj.* వుంచిన. వేసిన. దించబడ్డ. the books * on the table మేజమీద పెట్టిన పుస్తకాలు. the prisoners * in the jail చెరలో పెట్టబడ్డ ఖైదీలు. he is * in my house నాయింట్లో దించబడ్డాడు. the ball * in his leg అతని కాలిలో తగిలిన గుండు.

Lodgement, lodge'ment, *n.s.* స్థానము. the soldiers soon gained a * on the wall సోజర్లు గోడమీదికి శీఘ్రముగా చేరినారు.

Lodger, lodg'ĕr, *n. s.* కాపురము వుండేవాడు, అద్దెకు కాపురము వుండేవాడు.

Lodging, lodg'ing, *n. s.* స్థానము. Lodgings బస, విడిది. I took *s with him వాడింట్లో కొంచెము చోటు తీసుకొని వున్నాను. a * house బాడిగె వాండ్లు వుండే యిల్లు.

Loft, loft, *n. s.* మిద్దెమీద వుండే చిన్న కొట్టిడి. the upstairs seats in a church. The organ * గుడిలో వుండే పైవరస.

Loftily, lof'ti-ly, *adv.* ఉన్నతముగా, యెత్తుగా, గర్వముగా.

Loftiness, lof'ti-ness, *n. s.* ఔన్నత్యము, పొడుగు, గర్వము.

Lofty, lof'ty, *adj* ఉన్నతమైన, అహంకరించిన.

Log, log, *n. s.* మొద్దు, దుంగ. (In the Bible a measure) వొక సేరు. (In measuring at sea) సముద్ర భాషలో కొనులుకొలిచే దారము. Log book దినచర్య గ్రంథము.

Logarithm, *n. s.* సంక్షేప గణితశాస్త్ర విశేషము, మహాగణితమందు వచ్చే వొక సాంకేతిక లెక్క.

Loggats, log'gats, *n. s.* పిల్ల కాయలు ఆట్లాడే వొక ఆట.

Loggerhead, log'gĕr-hed, *n. s.* మొద్దు, మందుడు, జడుడు. they went to *s పోట్లాడ సాగినారు. this author is at *s with physicians యితనికి వైద్యులకు సరిపడదు, ఘనతర కలహ. all the quacks are at *s జబ్బువైద్యులు పూరికె పోరాడు తారు.

Logic, loġ'ic, *n. s.* తర్కము, తర్కశాస్త్రము, న్యాయశాస్త్రము.

Logical, loġ'ic-al, *adj.* తర్కశాస్త్ర సంబంధమైన, న్యాయమైన.

Logically, loġ'ic-al-ly, *adv.* న్యాయముగా, సతర్కముగా.

Logician, lò-ġish'an, *n. s.* తర్కశాస్త్రి, తార్కికుడు.

Log line, వాడ సాగిపోయిన దూరము కొలిచే తాడు.

Logomachy, lò-gom'a-ky, *n. s.* వాగ్వాదము.

Logwood, log'wŭd, *n. s.* చాయచెక్క, సొగురుచెక్క.

Loin, lŏin, *n. s.* నడుము, రొండి. a * of mutton మేకయొక్క వీపు. he was girt about the *s with a linen girdle నడుమున దట్టికట్టుకొన్నాడు. the fall of the *s కటిప్రదేశము. the horse's *s are broken or the horse is gone in the *s ఆ గుర్రానికి నడుము విరిగినది.

To Loiter, lŏi'tĕr, *v. n.* ఆలస్యము చేసుట, జాగు చేసుట కాలయాపనము చేసుట.

Loiterer, *n. s.* జాగుచేసేవాడు, కాలయాపనము చేసేవాడు.

Loitering, *n. s.* కాలయాపనము, జాగు, జాష్యము.

To Loll, loll, *v. n.* సోమారితనముగా వొరుగుకొని వుండుట. do not *, sit up సోమారితనముగా వొరుక్కొని వుండక బాగా కూర్చుండు.

To Loll (the tongue, *v. a.* నాలికెను) వేలాడ వేసుకొనివుండుట, నాలికె వెళ్లబెట్టుట. the dog *s it's tongue దడచేత కుక్క నాలికెను వెళ్ళబెట్టుకొని వున్నది.

Lollipop, *n. s.* వొకవిధమైన మిఠాయి, పుక్కెర.

Lone, lōne, *adj.* ఏకాంతమైన, వొంటియైన. I am a * woman నేను దిక్కుమాలినదానను.

Loneliness, lōne'li-ness, *n. s.* ఏకాంతము, వొంటరి పాటు.

Lonely, lōne'ly, *adj.* ఏకాంతమైన, వొంటి. a * road యేకాకి మార్గము.

Long, lŏng, *adj* నిడివైన, పొడుగాటి, దీర్ఘమైన, అనాదిగావుండే. a * story పెద్దకథ. a span * జానెడు. a stick two feet * రెండడుగుల నిడివి గలకర్ర. for a * time బహుకాలము వరకు, బహు దినములవరకు. eternally, for a * time past అనాదిగా. you have a * life before you నీవు యింకా కానా దినాలు బ్రతికి వుండవలసినవాడవు. ten * years నిండుగా పదియేండ్లు. a disease of * standing బహుదినాలుగా వుండే రోగము. In how * a time? యెంత సేపటికి, యెన్నాళ్ళలో. * life to your Majesty తమరు దీర్ఘాయుష్మగా వుండవలెను. he returned with a * face ముఖము చిన్నబుచ్చుకొని వచ్చినాడు. he was a * way from me నాకు కానాదూరములో వుండినాడు. he was * in doing it దాన్ని జాప్యముగా చేసినాడు. a * vowel దీర్ఘాచ్చు. In prosody గురువక్షరము. the * and the short of it is, that he never came here వెయ్యిమాటలేల వాడు యిక్కడ రానేలేదు. In the * run he became rich తుదకు వాడు మహారాజైనాడు.

Long, long *adv.* కానా సేపు, బహుకాలము, బహు దూరము. all day * పగలంతా. ever so * కానా సేపు. how *? ఎన్నాళ్ళకు, యెంత సేపు. how * were you there? అక్కడ యెన్నాళ్ళు వుంటివి. యెంత సేపు వుంటివి. he is not * for this world ఇకను వాడి ప్రాణము నిలువదు. It will be * before we again see such a man as him అంతటివాణ్ని మళ్ళీ కానము. a * forgotten story బహుదినాలుగా మరచిపోయిన సంగతి. a * expected occurrence బహుదినాలుగా యెదురుచూస్తూ వుండిన పని.

To Long, long, *v. n.* ఆశపడుట అపేక్షించుట. he *ed to see you నిన్ను చూడవలెనని బహు ఆశగా వుండినాడు. he *s for it దానిమీద మహా వాంఛగా వున్నాడు.

Long, long, an abbreviation of Longitude లాంజిటూడ్ అనే మాటకు పుటాక్షరములు.

Longboat, long'bōt, *n. s.* వాడలో వుండే వాటిలో పెద్ద పడవ.

Longcloth, *n. s.* మూరకోక, తారదాపు.

Longe, *n s.* See Lunge.

To Longe, *v. a.* See To Lunge.

Longer, *adj.* దీర్ఘతరమైన. this is * than that దాని

కంటె యిదిపోదుగు. do not hide it any * దాన్ని యికను దాచవద్దు. his patience endured no * వాడికి తాళకూడక పోయినది. వాడికి ప్రాణము విసికినది.

Longevity, lon-ğev'i-ty, *n. s.* దీర్ఘాయువు.

Longheaded, *adj.* దూరాలోచనగల, దీర్ఘదర్శియైన.

Longing, long'ing, *n. s.* ఆశ, వాంఛ, భ్రాంతి. a * woman వేవిళ్ళుగల స్త్రీ.

Longingly, *adv.* ఆశగా, వాంఛగా, భ్రాంతిగా.

Longish, *adj.* కొంచెము పొడుగైన.

Longitude, lon'ği-túde, *n. s.* నిడుపు, దైర్ఘ్యము, అనగా భూగోళశాస్త్రమందు తూర్పుపడమటి నిడివి సంఖ్య.

Longitudinal, lon-ği-tū'di-nal, *adj.* నిడివైన. the field is divided into * sections ఆ పొలము నిడివి తుండ్లుగా చేయబడ్డది. the stone was broken into * portions ఆ రాయి నిడివి తుండ్లుగా పగలకొట్టబడ్డది.

Longitudinally, *adv.* నిడివిని, నిడివిగా See Longwise.

Longlife, *n. s.* దీర్ఘాయువు. * to your majesty తమరు దీర్ఘాయువుగా వుండవలెను.

Long-lived, long-lĭvd', *adj.* దీర్ఘాయువున్నగల, దీర్ఘాయుస్సుగా వుండే.

Longshore wind, *n. s.* (a Madras phrase for that strong south wind which blows *along* the *shore*) దక్షిణగాలి, అనగా మాఘమాసములో గాలి. పయిరగాలి.

Long-suffering, long-suf'fĕr-ing, *n. s.* శాంతి, ఓర్పు. చిరసహిష్ణుత్వము. A†. in Rom. 22.

Long-suffering, long-suf'fĕr-ing, *adj.* సహనముగల, శాంతిగల.

Longways, long'wāś, *adv.* నిడివిని, నిడివిగా నిడుపు వాటుగా.

Longwinded, long-wind'ed, *adj.* ఊపిరివిడువని, అతి దీర్ఘమైన, తూలైన, మిక్కిలి పెంచి చెప్పిన. a * speech గుక్కవిడువక చెప్పేమాటలు, ప్రసంగము, తలచీదరగా వుండేమాటలు. a * story ఊపిరి విడువక చెప్పే తల చీదరగావుండేకథ, అనగా గ్రహాస్కందమైన కథ.

Longwindedness, *n. s.* తూలు, పెంపు. from the * of his description అతని వర్ణన మహా తూలుగా వుండేటందువల్ల.

Longwise, *adv.* నిడివిని, నిడుపుగా. the beams were placed across the room and rafters * దూలాలను అడ్డముగావేసి వాసాలను నిడివిగా వేసినారు.

Loo, lû, *n. s.* ఒకవిధమైన కాకితాల ఆట.

Looby, lû'by, *n. s.* మోటువాడు.

To Look, lŭk, *v. n.* చూచుట. how can you see if you won't * చూడకుంటే నీకెట్లా తెలుసును. when I *ed I saw him do this నేను చూచేటప్పటికి వాడు దాన్ని చేసేది తెలిసినది. I *ed again but I did not see him నేనుమళ్లీ చూచేటప్పటికి వాడు కానము. * at it దాన్ని చూడు. I *ed at the letter but I did not see the meaning ఆ జాబు చూచినానుగాని అర్థముకాలేదు. I *ed but it was too dark to see any thing నేనుచూచినాను అయితేనిండా చీకటి అయివుండడంవల్ల వొకటీ అగుపడలేదు. I *ed for the word in the dictionary ఆ మాటను నిఘంటులో వెతికినాను. I *ed out a horse for him అతనికై వొకగుర్రమును విచారించినాను. he *s up to you as a master నిన్ను యజమానుడన్నగా విచారిస్తాడు. they * down upon him వాణ్ని వుపేక్ష చేస్తారు. he *s after my horses నా గుర్రాలను అతడు విచారించుకొంటాడు, పరామర్శించుకొంటాడు, అతని కాపుదారితో వున్నవి. I * upon this as the truth ఇది నిజమని తోస్తున్నది. they * upon him as a thief వాణ్ని దొంగ అని అంటారు. I *ed over this letter ఆ జాబును పారచూచినాను. you must * to this నీవు దీన్ని చూచుకోవలసినది. విచారించుకోవలసినది. they *ed to God for aid దేవుడే దిక్కు అనుకొన్నారు. If your son takes this I shall * to you for payment దీన్ని నీకొడుకు తీసుకపోతే రూకలు చెల్లించేటందుకు నీవు వున్నావనుకొన్నాను. do not * to me for money రూకలతోటి మాట నాది కాదు. this is the point to * to ముఖ్యముగా విచారించవలసిన విషయము యిదే. They may * forward to having a family వాండ్లకు బిడ్డలు కలగవచ్చును. you must * about you నీవు పదిలముగా వుండవలసినది, అజాగ్రతగా వుండరాదు. To * after విచారించుట. I *ed hard at him వాణ్ని నిదానించి చూస్తిని. when we * back to childhood బాల్యదశను తలచుకొంటే. why don't you * before you ముందు రాబొయ్యేదాన్ని యోచించి విచారించవు. he *s very big వాడుమహా గర్విష్ఠి

దుగా అగుపడుతాడు. we long *ed for his arrival అతని రాకకు బహుదినాలు యెదురు చూస్తిమి. he *ed into the well బావిలో తొంగిచూచినాడు. I *ed into the accounts ఆ లెక్కలను పరిశోధించినాను. will you * in tomorrow? రేపు మాయింటికి వస్తావా. he is much *ed up to in this town ఈవూరిలో వాడు నిండా గౌరవమును పొందివున్నాడు. To * or seem తోచుట, అగుపడుట. It *ed like a snake అది పామువలె వుండినది. he *s well to-day నేడు వాడి యొక్క ముఖము తేటగా వున్నది. his doing this *s well వాడు దీన్ని చేయడము మంచిదని తోస్తున్నది, అగుపడుతున్నది. he *s like a fool పిచ్చివాడివలె వున్నాడు. she *s ill దానికి వొళ్లు కుదురులేనట్టు తోస్తున్నది.

Look, lŭk, *interj.* అదుగో, ఇదుగో. Look'ee I shall never consent to this దీనికి వొప్పను సుమీ. Look'ee you'ill tumble పడుతావు సుమీ.

Look, lŭk, *n. s.* దృష్టి, చూపు. he gave me a * వానికన్ను, లేక, దృష్టి నామీద పారినది. or appearance ముఖవిలాసము, ముఖము. at the first * I thought so మొదట చూడగా అట్లా తోచినది. his *s shewed that he was offended వాడి ముఖము చూస్తే కోపముగా వున్నట్టువున్నది. she has a cheerful or pleasant * అది వుల్లాసముగా వున్నది. good *s సౌందర్యము, ఇది నీచమాట. this Hindu has the * of a Musulman వీడి ముఖము చూస్తే తురకవాడివలె వున్నది. we are on the * out for him అతనికి యెదురు చూస్తున్నాము. I am on the * out for a house ఒక యిల్లు కావలెనని విచారిస్తాను. a * out house కాచా, చౌకి. *ing after (care, supervision) విచారణ. the best of servants want *ing after సేవకులు యెంత మంచివాండ్లయినా వాండ్లమున్ను వొకకంట కనిపెట్టవలసినది.

Looker-on, lŭk-ĕr-on', *n. s.* చూచేవాడు.

Looking, *adj.* అగుపడే. good * అందమైన. ill * కురూపియైన. వికారమైన. nice *, respectable * చూపుకు బాగా వుండే.

Lookinig-glass, lŭk'ing-glăss, *n. s.* అద్దము, దర్పణము.

Loom, lûm, *n. s.* మగ్గము.

To Loom, lûm, *v. n.* or appear అగుపడుట.

Looming, (the same as *mirage*) See Mirage.

Loon, lûn; *n. s.* జడుడు, వెర్రిముఖము, పోకిరి.

Loop, lûp, *n. s.* ఉచ్చు, ఉచ్చుదారము. the tent walls are fastened with *s కనాతులు వుచ్చుదారముతో కట్టబడుతున్నవి. some *s dropped in this net ఈ వలలో కొన్ని వుచ్చులు, లేక, కండ్లు తెగిపోయినవి. the curtain was *ed up ఆ తెర చుట్టి వుచ్చులో తగిలించబడ్డది.

Loophole, lûp'hōle, *n.s.* కన్ను, రంధ్రము, గవాక్షము, దాగేస్థలము. or pretext సాకు, ఉపాయము.

Loory, *n. s.* (a red bird like a large parrot) ఒక విధమైన పెద్ద యెర్ర చిలుక.

To Loose, lûse, *v. a.* విప్పుట, వదిలించుట, వదులుట.

Loose, lûse, *adj.* విడువబడ్డ, వదులుగా వుండే, విడిగా వుండే, విముక్తుడై వుండే. a * coat వదులుగా వుండే చొక్కాయి. * language కొంటెమాటలు. a * woman వ్యభిచారి. a * fellow పోకిరి. a * book రంకు పురాణము. * earth పొడిమన్ను. * cash చిల్లరరూకలు. * locks విరియబోసుకొని వుండే వెంట్రుకలు, చింపిరి వెంట్రుకలు. * principles దుర్నీతి. he used * (uncertain) expressions సందిగ్ధముగా మాట్లాడినాడు. he is * (of the bowels) వాడికి బేదులు అవుతున్నవి. he sat * from the world ఐహికమందు విరుఫ్సగా వుండినాడు. the buffalo broke * and ran away ఎనుము తెంచుకొని పారిపోయినది. the horse got * గుర్రము విడిబడ్డది. the rope got * దారము వూడిపోయినది. he let the birds * ఆ పక్షులను విడిచిపెట్టినాడు.

Loose, lûse, *n. s.* letting go, యథేచ్ఛగా పోనివ్వడము. he gave * to his fury వాడికి మట్టు మేర లేని ఆగ్రహము వచ్చినది. she gave * to her tongue దానినోటికి వచ్చినట్టు తిట్టినది.

Loosed, *adj.* వదిలిన, సళ్ళిన, విడిచిపెట్టిన.

Loosely, lûse'ly, *adv.* వదులుగా, సళ్లుగా. the letter is * expressed ఆ జాబులో సందిగ్ధముగా వ్రాసి వున్నది. she lives * అది వ్యభిచారిగా వున్నది. he put in the earth * ఆ మంటిని సళ్ళుగా పోసినాడు.

To Loosen, lûsn, *v. a.* and *v. n.* వదిలించుట, వదులుట సళ్లించుట, విడుచుట, విప్పుట.

Loosened, *adj.* వదిలిన, విడిన, సళ్ళిన.

Looseness, lûse'ness, *n.s.* వదులు, సళ్ళు. or Lewdness రంకుతనము. or purging బేది, ప్రవృత్తి. or Latitude సందిగ్ధము. From the * of their

conduct వాండ్ల రంకుతనమువల్ల. this fever brought on a * ఈ జ్వరముచేత ప్రవృత్తులు కని పించినవి.

To Loot, (Indian word) See To Plunder. Loot, *n. s.* See Plunder.

To Lop, lop, *v. a.* కొమ్మలను నరుకుట, తెగకొట్టుట. they lopped off his hands వాడిచేతులను నరికి నారు.

Lopped, *adj.* నరికిన, తెగకొట్టిన. a tree with the branches * off మోటుచెట్టు.

Loppings, *n. s.* తునకలు, తుండ్లు.

Lopsided, *adj.* ఒంటిగావుండే. వికారమైన.

Loquacious, lo-quā'shus, *adj.* వాగే వదురుబోతైన.

Loquacity, lo-quas'i-ty, *n. s.* వదురుబోతుతనము.

Lord, lôrd, *n. s.* స్వామి, ఈశ్వరుడు, కర్త, ప్రభువు, యజమానుడు, పతి, నాథుడు. the * of the land ఓడితేశ్వరుడు, రాజు. he is a * by birth వాడికి జన్మతః లార్డు అనే పట్టము కద్దు. he went to meet his * అతడు యజమానుడి వద్దకి పోయినాడు. * of the manor జమీందారుడు. the * privy seal అంతరంగ మంత్రి. she waited for her * పెనిమిటి కొరకు కాచివుండినది, యజమానుడి కొరకు కాచి వుండినది. my * అయ్యా, మహాప్రభో, దేవరా. our * or the * అనగా Jesus Christ ప్రభువు A†. పరమేశ్వరుడు A†. పరేశ A†. In John VIII. 11. మహాశయ B†. in I Pet. I. 25 పరేశః A†. In the Persian Bible the word used is Khodawand and happily this word ఖొదావందు has long since been familiarly used. In Exod. XV. 8. Maityn's Persian says Khodavand sahib-i-jan-gast : nam-i-we, Yehovah. [N.B.—Karta is the best :] [A sect of Christians in Bengal call themselves Karta bhaj, or worshippers of the Lord] The Lord's Day ఆది వారము. The Lord's Prayer కర్త వుపదేశించిన జపము. In the year of our * 1842 క్రీస్తుపుట్టిన ౧౮౪౨ సంవత్సరం అన ౧౮౪౨ సంవత్సరమని వ్రాస్తారు. spiritual *s విద్యులు. The Lord, or God, is in Braminical Hindu books జగద్గురుః. a law-lord న్యాయాధిపతి, అనగా సుప్రీంకోర్టు జడ్జి.

To Lord, lôrd, *v. n.* పెత్తనము చేసుట, విజృంభించి తిరుగుట.

Lordliness, *n. s.* గంభీరము, డంభము, బడాయి, అహంకారము.

Lordling, lôrd'ling, *n. s.* దొరకొడుకు, అదియొక కాకిమాట.

Lordly, lôrd'ly, *adj.* (grand, fine) దివ్యమైన, ఘనమైన, లక్ష్యమైన, డంభమైన.

Lord Mayor, *n. s.* లండన్ పట్టణపు పెద్ద పోలీసు అధికారి, ఈ అధికారము ప్రతిసంవత్సరమున్ను వొక పెద్ద వర్తకుడికి యివ్వబడుతున్నది.

Lordship, lôrd'ship, *n. s.* ప్రభుత్వము His * ఆయన. Your * తమరు, ఏలినవారు. Their Lordships వారు. after his death the * went to his brother అతను చచ్చిన తర్వాత అతని ప్రభుత్వము తమ్ముడికి అయినది.

Lore, lōre, *n. s.* విద్య చదువు, శాస్త్రము.

Lorn, lôrn, *adj.* దిక్కుమాలిన. See Forlorn.

Lory, *n. s.* ఒకవిధమైన చిలుక.

To Lose, lūze, *v. a.* and *n.* పడుట, ఓడిపోవుట, పోగొట్టుకొనుట, కోలుపోవుట. I have lost my knife కత్తి కానక పోయినది. I have lost the place అది తప్పినది. he lost the game ఆటలో వోడినాడు. he lost his bet పందెమును వోడినాడు. he has lost caste కులభ్రష్టుడైనాడు. he lost the day or battle అపజయమును పొందినాడు. he lost his eyes వాడికి కండ్లుపోయినవి. he lost his balance, and fell వొరిగి నిలువలేక పడ్డాడు. సమాళించుకోలేక పడ్డాడు. he lost his money రూకలను పోగొట్టుకొన్నాడు. he lost his appetite వాడికి ఆకలి అణగిపోయినది he lost all presence of mind గాబరా పడ్డాడు, భ్రమపడ్డాడు. In this business he lost himself very much ఈ పనిలో వాడి గౌరవము పోయినది. he lost his patience రేగినాడు. he lost himself in the wood అడవిలో తప్పిపోయినాడు. he lost heart వాడికి ధైర్యము తప్పినది he lost his time వాడి కాలము వృథాగా పోయినది. you have no time to * కాలహరణము చేయవద్దు. ఆలస్యముచేయక. you must * no time in going there తక్షణము పోవలసినది. he has lost his senses వాడికి స్మారకము తప్పి వున్నది. she lost colour దాని వర్చస్సు పోయినది. he has lost his health వాడికి వొళ్ళు కుదురులేదు. It has lost it's scent దాని వాసన పోయినది. I lost sight of it అది నాకు అగుపడలేదు. you must not * sight

of this నీవు దానిమీద దృష్టి వుంచవలసినది. you must not * sight of him నీవు వాణ్ని వుపేక్ష చేయవద్దు. this knife has lost it's edge ఈ కత్తి పదును పోయినది. It lost it's colour దాని రంగు మారినది. the river here *s itself in the sand ఆ యేరు యీ యిసుకలో అంతర్వాహినియై పోయినది. the hill *s itself in the clouds ఆ పర్వతము మేఘములో మరిగిపోయినది. all traces of it are lost దాని పోలుకువ లేకపోయినది. the opportunity was lost సమయము తప్పినది. a passage lost in a poem గ్రంథపాతము. I was lost in astonishment నాకు ఆశ్చర్యము అయినది. he is lost to all shame వాడికి లజ్జలేదు. he was lost in thought తదేక ధ్యానముగా వుండినాడు.

Loser, lûz'ěr, *n.s.* ఓడినవాడు. పోగొట్టుకొన్నవాడు. కోలుపడ్డవాడు. they came off *s ఓడినారు.

Loss, loss, *n. s.* నష్టము, ఛేదము, నాశము. ఓటమి. after the * of his father వాడితండ్రి చనిపోయిన తరువాత. after the * of his situation వాడి వుద్యోగము పోయిన తరువాత. after the * of this law suit ఈ వ్యాజ్యము వోడిన తరువాత. * of sight is a great evil గుడ్డితనము మహాచెరుపు. * of time కాలహరణము. * of victory అపజయము. * of character అవమానము. * of recollection విస్మృతి. * of health రోగము. * of money in exchange వట్టము. he sustained a great * కానా నష్టమును పొందినాడు. at a *, (A phrase denoting ignorance) he was at a * ఎటూ తోచక వుండినాడు. they were at a * about his name ఆయన పేరు వాండ్లకు తెలియక తొందర పడిరి. I was at a * for a house ఇల్లు చిక్కక తడమాడితిని. I am at a * for his reason యేల చేసినాడో నాకు తోచలేదు.

Lost, lost, *adj.* పోయిన. పోగొట్టుకొన్న, నష్టమైన, క్షయమైన. he gave himself up for * అయ్యో చచ్చినన్నాడు. * to all wisdom జ్ఞానవిహీనుడైన. తెలివిమాలిన. * to shame సిగ్గుమాలిన. గతలజ్జ. he is now quite a * man వాడిప్పుడు అన్నం కాలా పని చెడివున్నాడు.

Lot, lot, *n. s.* (fortune) అదృష్టము. యోగము. భాగ్యము. they cast *s for this and the * fell to him ఇందును గురించి వాండ్లు చీట్లు వేసినారు వైఖరి వాడికి వచ్చినది. It fell to my * నాకు వచ్చినది, నాకు లభించినది. a jail was his * వాడికి చెరసాల ప్రాప్తి అయినది. his * is hard వాడిది దుర్గతిగా వున్నది. వాడికి దుష్కాలము. or Parcel of things మూట. a * of books కొన్ని పుస్తకాలు. a * of people కానామంది. a * of times అనేక మాట్లు, కానాఅనే అర్థమందు నీచప్రయోగము. a * at an auction పేలములో వొక పద్దు. the English word lot (లాటు) is used.

Lota, (Indian word for a brass pot) చెంబు.

Lote, lōte, *n. s.* or Lotos or Lotus పద్మము, కమలము తామరపువ్వు.

Loth, *n. s.* See Loath.

Lothario, *n. s.* విటుడు. శృంగారపురుషుడు.

Lorhe, *n. s.* See Loathe.

Lothed, *adj.* See Loathed.

Lothing, *n s.* See Loathing.

Lotion, lō'shon, *n. s.* మందునీళ్లు, వ్రణము మొదలైన వాటిని కడగడానికు మందుకలిపిగాని మందాకులు వేసిగాని కాచిన నీళ్లు.

Lottery, lot'těr-y, *n. s.* చీట్లువేసే ఆట, లాటరిఆట. The Indigo business is a mere * నీలిమందు వర్తకము వట్టి దసవాదము. They talk of life as a * ఇహ మనశ్ర్యమని అంటారు. in the * of life ఈ కురుక్షేత్రంగుది మైన ఆయుస్సుయందు.

Loud, loŭd, *adj.* గట్టి. బిగ్గరైన. he spoke with * voice బిగ్గర మాట్లాడినాడు.

To Louden, *v. n.* అధికముగా మోగుట, అధికముగా ధ్వనించుట. the sound *ed ఆ ధ్వని మరీ హెచ్చినది.

Loudly, loŭd'ly, *n. s.* గట్టిగా. బిగ్గర.

Loudness, loŭd'ness, *n. s.* పెద్దగొంతు. ఉచ్చస్వనము. From the * of his voice వాడి గొంతు పెద్దదిగనుక.

Lough, lok, *n s.* చెరువు. మడుగు. ఇది అపూర్వశబ్దము.

Louis, or Louis d' or, lŭ-i-dor', *n. s.* ఒకవిధమైన ఫ్రెంచి మోహరి.

To Lounge, loŭnge, *v. n.* సోమారిగా తిరుగుట, బద్ధకముగా పడియుండుట. I saw him lounging about వాడు సోమారిగా తిరుగుతాడు. he was going along at lounging pace సోమారితనముగా అసియాడుతూ పోతూ వుండినాడు.

Lounge, loŭnge, *n s.* సోమారిగా తిరగడము బద్ధకముగా పడియుండడము. In one of his *s he

met me వాడు సోమారిగా తిరగడములో నాకు అగుపడ్డాడు.

Lounger, loûnj'ĕr, *n. s.* సోమారిగా తిరిగేవాడు, పాలుమాలికగా పడియుండేవాడు.

Lour, *n.s.* See Lower.

Louse, loûse, *n. s.* పేను. Lice, *plu.* పేలు. various kinds are called ఈరు, పిడుజు. wood lice మాని పురుగు. వృక్షములలో వుండే పురుగులు.

To Louse, loûse, *v.a.* పేలు కుక్కుట పేలుచూచుట, ఈర్చుట. the beggar was lousing himself ఆ బిచ్చగాడు పేలు కుక్కుకొంటూ వుండినాడు. she ✱d the dog ఆ కుక్కకు పిడుజులు తీసినది

Lousiness, loû'zi-ness, *n. s.* పేలుపట్టి వుండడము.

Lousy, loû'zy, *adj.* పేలుపట్టిన. or mean క్షుద్ర. నీచ. a ✱ beggar ఈరు పేలు పట్టిన బిచ్చగాడు a ✱ scoundrel క్షుద్ర విధవ.

Lout, loût *n. s.* మొద్దు. జడుడు. బ్రాఠ.

Loutish, loût'ish, *adj.* మడ్డి. మొద్దు, మోటు, ఎడ్డె.

Loutishness, *n. s.* మడ్డితనము. మొద్దుతనము, మోటుతనము ఎడ్డెతనము.

Lovable, *adj.* మనోహరమైన. మనోజ్ఞమైన.

Love, luv, *n. s.* మోహము, వలపు. ఆశ. ఇచ్ఛ స్నేహము. towards God and man భక్తి. or favour విశ్వాసము. ప్రేమ. దయ. or cupid మన్మథుడు children shew great ✱ of sweetmeats బిడ్డలకు మిఠాయిమీద నిండా ఆశ. he has no ✱ of learning వాడికి చదువుమీద ఇచ్ఛలేదు. ✱ towards God దైవభక్తి. It is a labour of ✱ ఆశానే కోరిన శ్రమ. Those who are ensnared in the ✱ of this world ఐహిక పాశబద్ధులయినవాండ్లు. his ✱ or mistress నాయకి, ప్రియురాలు. her ✱ or gallant నాయకుడు. ప్రియుడు. a sweet little ✱ or child బిడ్డ. my little ✱ అమ్మాయి, అబ్బాయి. paternal ✱ (meaning ✱ towards a son) పుత్రవాత్సల్యము. filial ✱ (meaning ✱ towards father) పితృభక్తి. the ✱ of one's country స్వదేశాభిమానము. he fell in ✱ with her దాన్ని మోహించినాడు he made ✱ to her దాన్ని వుపచరించినాడు. the art of ✱ కామశాస్త్రము. ✱ epistles నాయకీ నాయకులు వలపు వల్ల వ్రాసుకొనే జాబులు. a book of ✱ verses శృంగార కావ్యము. self ✱ స్వలాభేచ్ఛ, తన మేలును గురించిన వాంఛ. ✱ powder మరులుమందు. sick of ✱ విరహతాపము. the ✱ sick nightingale విరహతాపముగల చకోరము ✱ locks కాకపక్షము, అనగా ఆలుఫా. In the Christian sense ἀγάπη In 1 Cor. XIII. 13. 1 Pet. IV. 8. ప్రేమ ABC†. స్నేహము. P. anbu FR†. φιλανθρωπία Titus III. 4. పుణ్యవత్వము. A†. ప్రేమ. C†. Wesley's Letter 488 says An ounce of love is worth a pound of knowledge: here it clearly means రవంత యిష్టము చాలు గంపెడు జ్ఞానము నిష్ఫలమే.

To Love, luv, *v.a.* వలచుట, మోహించుట, ఆశించుట, విశ్వసించుట. he ✱s me much అతనికి నాయందు నిండా అంతఃకరణ. bees ✱ flowers తేనీగలు పుష్పాలను ఆశిస్తవి. miser ✱s money లోభి రూకలను యిచ్ఛ యిస్తున్నాడు. she ✱s her husband దానికి మగుడిమీద ప్రేమ. he who ✱s sin పాపరతుడు. do it if you ✱ me నామీద దయవుంటే దీన్ని చెయ్యి. tell me therefore which of them will ✱ him most (Luke VII. 42) ఆ యిద్దరిలో యెవనికి అయనయందు నిండా విశ్వాసమో చెప్పు. he does not ✱ plantains వాడికి అరిటిపండ్లు యిష్టములేదు a laughter loving dame ఉల్లాసరసముగల స్త్రీ. In John XIV. 21. యోజనో మమాజ్ఞా గృహీత్వా తా ఆచరతి స ఏవ మయి ప్రీయతే యోజనశ్చ మయి ప్రీయతే స ఏవ మమ పితుః ప్రియ పాత్రం భవిష్యతి A†. In 1 John IV. 21. ప్రేమ కరోతి A† In matt. V. 43. రిపుం ఋతీయమ్వ A†.

To Love, luv, *v. n.* (or be in love) మోహముగా వుండుట.

Loveable, *adj* మనోహరమైన. మనోజ్ఞమైన.

Loveapple, *n. s.* (tomata fruit) సీమబుడ్డ బూసరకాయ మొలకాయ. దీన్ని కర్పూరపు వంకాయ అనిన్ని సీమతక్కాళి యనిన్ని అంటారు. Solanum Lycopersicum; కన్నడములో కడగోలువండు, తక్కాళి. ఓగూదే కాయ.

Loveletter, luv'let-tĕr, *n. s.* నాయకీ నాయకులు వ్రాసుకొనే జాబు.

Loveliness, luv'li-ness, *n. s.* సౌందర్యము. లావణ్యము. మనోహరత్వము.

Lovelorn, luv'lôrn, *adj.* విరహతాపముగల. the ✱ nightingale చక్రవాకము.

Lovely, luv'ly, *adj.* సరసమైన. సుందరమైన, మనో

హారమైన. whatsoever things are * స్నేహము నకు హేతువైనవేవో. (Phil. IV. 8.) యద్యద్ది తహాయుక్తం. A†.

Lover, luv'ĕr, *n. s.* కాముకుడు, ప్రియుడు, ఆశగల వాడు. or friend స్నేహితుడు, ఇది ప్రాచీన అర్థము. a * of books పుస్తకాల మీద ఆశగలవాడు. a * of wine సారాయి మీద యిష్టము గలవాడు. a * of sin పాపరతుడు. her * తన్ను పెండ్లి చేసు కొమ్మని పుపసర్పించేవాడు. a * of novelty నూతన ప్రియుడు. a * of God భక్తుడు. In 2 Tim. III. 4. lovers of pleasure more than lovers of God ఈశ్వరాదపి సుఖం అభిలాషంతో A†. In 2 Tim. III. 2. lovers of their own selves ఆత్మ శ్లాఘినో A†. In Ps. LXXXVIII.18. సుహృదః A†.

Lovesick, luv'sick, *adj.* విరహతాపముగల.

Lovetale, luv'tāle, *n. s.* శృంగారకథ.

Loving, luv'ing, *adj.* ప్రేమగల, ప్రీతిగల, దయగల, See Affectionate.

Loving kindness, *n. s.* అనుగ్రహము, కటాక్షము.

Lovingly, luv'ing-ly, *adv.* ప్రేమగా, విశ్వాసముగా.

Low, lō, *adj.* తగ్గిన, క్రింది, నీచమైన. a * table తగ్గుగా వుండే మేజ. a man of * stature పొట్టివాడు. * ground and high ground పల్లా మెరక, నిమ్నో న్నతము. * price తగ్గువెల. హీనక్రయము. * spirits అధైర్యము. a * note తగ్గుస్వరము, హీనస్వరము. * caste హీనకులము. * language నీచభాష. * life క్షుద్రత. * livedness పోకిరి తనము.

Low, lō, *adv.* తగ్గుగా, హీనముగా. he was brought * వాడికి తగ్గుదశ వచ్చినది, వాడికి దీనదశ వచ్చినది. when his money run * వాడికి దుడ్డు మట్టుపడ్డ ప్పుడు. fasting keeps the desires * అన్న ముడిగితే ఆశ లుడుగుతున్నవి. he speaks * వాడు హీన స్వరముగా మాట్లాడుతాడు.

To Low, low *or* lō, *v. n.* కూసుట, అరుచుట, యిది ఆవును గురించినమాట. the cow *s ఆవు అరుస్తు న్నది.

Low-countries, అనగా the countries called Bavaria and the lower Rhine.

To Lower, lō'ĕr, *v. a.* తగ్గించుట, కాడుకట్టి క్రింధికి దించుట. he *ed the bucket into the well తొట్టిని భావిలోకి విడిచినాడు. the ship *ed her sails కాడ చాపలను క్రిందికి దించినారు. he lowered his voice స్వరమును తగ్గించినాడు. they *ed the price వెలను తగ్గించినారు.

To Lower, low'ĕr, *v. n.* or Lour చిటచిటలాడుట, ముఖమును చిట్లించుకొనుట. a lowering face దుముదుములాడే ముఖము. a lowering sky మందారముగా వుండే ఆకాశము.

Lower, lō'ĕr, *adj.* క్రింది, పల్లముగా వుండే. the * room క్రింది అర. the * garden తోటలో పల్లముగా వుండే భాగము. the * field పల్లపుచేను a * roomed house పైమిద్దెలేని యిల్లు. the * garment మొలగుడ్డ.

Lowered, *adj.* తగ్గిన, దించిన. See To Lower.

Loweringly, low'ĕr-ing-ly, *adv.* or Louringly మందారముగా, చిటచిటలాడుతూ, దుముదుమ లాడుతూ. See To Lower *v. n.*

Lowermost, lō'ĕr-mōst, *adj.* అన్నిటికి క్రింది.

Lowest, *adj.* అన్నిటికి క్రింది. అతినీచమైన.

Lowing, *n.s.* of cows కూత, అరుపు, అంభారావము. యిది ఆవును గురించినమాట.

Lowlands, *n. s.* పల్లపుభూమి కొండక్రిందిదేశము. or southern part of Scotland.

Lowliness, lō'li-ness, *n. s.* దీనత, దైన్యము, వినయము, అణకువ, నమ్రబుద్ధి.

Lowlived, *adj.* క్షుద్రమైన, నీచమైన, పోకిరి.

Lowly, lō'ly, *adj.* వినయవిధేయముగల, అణకువ గల, నీచమైన, తక్కువైన.

Lowly, lō'ly, *adv.* వినయవిధేయముగా, అణకువగా, నీచముగా.

Lown, lûn, *n. s.* See Loon.

Lowness, lō'ness, *n. s.* తగ్గు, పల్లు, నీచత్వము, హీన త్వము. from the * of the door గెడప కురచబడి నందుక. from the * of his spirits వాడికి ధైర్యము తప్పినది గనుక, వాడు వ్యాకులముగా వుండుటవల్ల.

Lowspirited, lō-spir'it-ed, *adj.* ధైర్యములేని, వ్యాకులముగల.

Low-water, *n. s.* పాటుకాలము. it was * at noon మధ్యాహ్నముపాటు సమయముగా వుండెను.

Loxia, *n. s.* (the Toddy bird) గిజిగాడు అనే పక్షి.

Loyal, lôy'al, *adj.* సద్భక్తిగల, రాజభక్తిగల. a * subject రాజభక్తిగల కాపు. a * wife పతివ్రత.

Loyalist, lôy'al-ist, *n. s.* సద్భక్తి గలవాడు.

Loyally, lôy'al-ly, *adv.* సద్భక్తిగా, రాజభక్తిగా, పతిభక్తిగా.

Loyalty, lŏy'al-ty, *n. s.* సద్భక్తి, రాజభక్తి, పాతివ్రత్యము, భక్తి.

Lozenge, loz'enǧe, *n. s.* A rhomb. మాణిక్యపట్టెయొక్కగాని డైమను చుక్కయొక్కగాని ఆకారము. a medicine తెల్లమువేళ చేసి పుక్కిట పెట్టుకొనే వొక దగ్గుమందు. a cake వొక మిఠాయి.

Lp. an abbreviation of Lordship లార్డుషిప్ అనే మాటకు పుటాక్షరము.

Lubber, lub'bĕr, *n. s.* మోటువాడు. మడ్డివాడు.

Lubberly, lub'bĕr-ly, *adv.* మోటుతనముగా, మడ్డితనముగా.

To Lubricate, lū'bri-cāte, *v. a.* నునుపు చేసుట, మెరుగు వేసుట, మెరుగు పుట్టించుట.

Lubricity, lu-briċ'i-ty, *n. s.* నునుపు, చపలత్వము, వ్యభిచారము.

Lucerne, lū'ċerne, *n. s.* వొకవిధమైన గడ్డి.

Lucid, lū'ċid, *adj.* ప్రకాశమైన, నిర్మలమైన. or sober తెలివిగా వుండే. during * intervals వెర్రిపోయి తెలివివచ్చిన వేళలో.

Lucifer, *n. s.* వేగుచుక్క. or Devil సైతాను. or a brimstone match which is also called a silent match రాచుటచేత రాజే గంధకపుపుల్ల.

Lucina, *n. s.* పురుటింటి దేవత.

Luck, luck, *n. s.* అదృష్టము, యోగము, ప్రాప్తి, దశ. good * మంచిదశ. bad * గ్రహచారము, దుర్దశ. I wish you * నీకు భాగ్యము రావలెను.

Luckily, luck'i-ly, *adv.* అదృష్టవశముగా, దైవాధీనముగా. * for him వాడి మంచి అదృష్టమువల్ల.

Luckiness, *n. s.* అదృష్టము, భాగ్యము.

Luckless, luck'less, *adj.* దౌర్భాగ్యముగల, దురదృష్టమైన.

Luckpenny, *n. s.* బోణి.

Lucky, luck'y, *adj.* అదృష్టముగల, భాగ్యముగల, శుభమైన. a * man అదృష్టవంతుడు. in a * hour శుభముహూర్తములో. a * surgeon చెయివాసిగల వైద్యుడు.

Lucrative, lū'cra-tive, *adj.* ఆదాయముగల, లాభప్రదమైన. a * appointment నిండా దుడ్డువచ్చేపని.

Lucre, lū'kĕr, *n. s.* దుడ్డు, రూక, యిది ధనమును గురించిన నిందమాట. filthy * పాపిష్ఠిరూక, పాపిష్ఠిదుడ్డు

Lucubration, lŭ-cu-brā'shon, *n. s.* essay or book of remarks విమర్శ, గ్రంథము.

Luculent, lû'cu-lent, *adj.* విశదమైన, స్పష్టమైన.

Ludicrous, lū'di-crus, *adj.* పరిహాసాస్పదమైన, హాస్యకరమైన.

Ludicrously, *adv.* పరిహాసాస్పదముగా, నవ్వులకెడముగా.

Ludicrousness, *n. s.* పరిహాసాస్పదము, నవ్వులకెడము.

To luff, luff, *v. a.* వాడ భాషలో వాడ మొనను గాలికి కొంచెము అభిముఖముగా తిప్పుట.

To Lug, lug, *v. a.* గుంజుట, లాగుట. he *ged the man out వాణ్ని బయిటికి యీడ్చినాడు. he *ged the nail out ఆ చీలను వూడపెరికినాడు.

Lug, lug, *n. s.* (an ear) చెవి, యిది Scotch శబ్దము.

Luggage, lug'gāǧe, *n. s* సామాను, మూటాముల్లె.

Lugubrious, lŭ-gū'bri-us *adj* sorrowful ఏడ్చే, వలవరించే, దుఃఖపడే. a * face యేడ్పుమూతి.

Lugubriously, *adv.* sorrowfully లబలబ, భోరుమని.

Lukewarm, lūke'wârm, *adj.* గోరువెచ్చగా వుండే, నులివెచ్చగా వుండే, యిబ్బందియైన, అటుకాని యిటుకాని, అశ్రద్ధగల. he is a * friend నమ్మరాని స్నేహితుడు.

Lukewarmly, *adv* నులివెచ్చగా, అశ్రద్ధగా.

Lukewarmness, lūke'wârm-ness, *n. s* నులివెచ్చన, అశ్రద్ధ.

To Lull, lull, *v. a.* ఉపశాంతిచేసుట, అణచుట the rain has *ed the wind వానవల్ల గాలి అణిగినది. this medicine has *ed the pain యీ ఔషధము ఆ నొప్పిని శాంతిచేసినది. this *ed his fears యిందుచేత వాడి భయము తీరినది. the song *ed them asleep ఆ పాటవల్ల వాండ్లకు నిద్రపట్టినది.

To Lull, lull, *v. n.* ఉపశాంతియౌట, అణుగుట. the storm *ed for an hour గాలి గడియసేపు అణిగివుండినది.

Lull, lull, *n. s* ఉపశమనము, శాంతి. there was a short * towards morning తెల్లవారి కొంచెము సేపు గాలి అణిగి వుండినది.

Lullaby, lul'la-bȳ, *n. s.* జోలలు, జోలపాటలు.

Lumbago, lum-bā'gō, *n. s.* నడుమునొప్పి, చెడ్డవాయువు.

Lumber, lum'bĕr, *n. s.* పనికిమాలిన సామాను. live * పనికిమాలినగొడ్లు. learned * పిచ్చిగ్రంథము, వెర్రిపాండిత్యము, పొట్టివాగ్జాలము.

Lumbered, *adj.* పనికిమాలిన సామానులుగల.

Lumbering, *adj.* cumbersome ఇబ్బంటముగా వుండే.

అసాధ్యమైన బరువుగా వుండే. a * noise as that of knocking violently at a door తలుపును దబదబతట్టే తల చీదరైన ధ్వని.

Lumbering, *part.* వికారముగా నడిచే.

Lumbering, *n. s.* (cowper's Gilpin.) జంజాటము, పీకులాట, ఇబ్బంది.

Luminary, lū'mi-nar-y, *n. s.* జ్యోతి, తేజస్సు. the luminaries of heaven సూర్యచంద్రనక్షత్రాదులు. Johnson was a great * జాంసను జ్ఞానదీపముగా వుండెను.

Luminous, lū'mi-nus, *adj.* ప్రకాశించే, దేదీప్యమాన మైన. a * description అతిస్పష్టమైన వర్ణనము.

Luminously, *adv* ప్రకాశముగా, విశదముగా.

Lump, lump, *n. s.* ముద్ద, ముద్ద. గడ్డ. or piece తునక, పెళ్ళ. he brought the property in the * దాన్ని మొత్తముగా కొనుక్కొన్నాడు. a * of tamarinds చింతపండుపుంట, చింతపండు అడ.

To Lump, lump, *v. a.* ఏకముగా చేసుట, కలుపుట. he *ed these three accounts together ఆ మూడు పద్దులను వొకటిగా కలిపినాడు.

Lumping, lump'ing, **Lumpish,** lump'ish, *adj.* ముద్దగా వుండే, మూర్ఖమైన, పెడసరమైన.

Lum-sugar, *n. s.* ఖండశర్కర.

Lumpy, lump'y, *adj.* గడ్డలు గడ్డలుగా వుండే, ముద్దలు ముద్దలుగా వుండే.

Lunacy, lū'na-çy, *n. s.* పిచ్చి వెర్రి, చలచిత్తము.

Lunar, lū'nar, **Lunary,** lū'nar-y, *adj.* చంద్రసంబంధమైన, చాంద్రమాన. a lunar month చాంద్రమాన ప్రకారముగా వుండే నెల. * rainbow చంద్ర పరివేషము.

Lunated, lū'nāt-ted, *adj.* అర్ధచంద్రాకారముగా వుండే.

Lunatic, lū'na-tic, *n. s.* వెర్రివాడు, చలచిత్తము గలవాడు.

Lunatic, lū'na-tic, *adj.* వెర్రి, పిచ్చి, చలచిత్తముగల.

Lunation, lū-nā'shon, *n. s.* తిథుల ప్రకారము వచ్చే మాసము, అనగా శుక్లఅష్టమికి శుక్లఅష్టమికి వొక మాసము.

Lunch, lunsh, *n. s.* తునక. a * of bread రొట్టె ముక్క.

Luncheon, lunsh'on, *n. s.* ఫలాహారము, నాస్తా.

Lunes, *n. s* (vagaries) పిచ్చికతలు, వెర్రికతలు.

Lunette, lū'-nette', *n. s.* కోటతో చేరిన చంద్రాకారముగా వుండే వొక విధమైన కట్టడము.

Lung, *n. s.* See Lungs.

To Lunge, *v. a.* గుర్రమును గుడితిప్పుట, నాగా తిప్పుట, రవుండుకొట్టుట.

Lunge, *n. s.* కత్తిపోటు. he made a * at me నన్ను కత్తితో పొడిచినాడు.

Lungoiee, *n s.* (A Canarese word) గోచి, కౌపీనము.

Mash, mash, *n. s.* గుజ్జు, కలపు. అంబలి. a * or syllabub of plantains, milk &c. పంచామృతము.

To Mash, mash, *v. a.* కలుపుట, మిశ్రముచేసుట, పిదుపుట, రుద్దుట, తొక్కుట, నలగకొట్టుట. she *ed mangoes in milk మామిడిపండ్లను పాలలో కలిపెను. he *ed the bran in water నీళ్లలో తవుడు కలిపినాడు. he *ed the plaster సున్నము కలిపినాడు. his bones were *ed వాడి యెముకలు పొడి అయినవి, పిండి అయినవి.

Mask, măsk, *n. s.* or Masque మారుముఖము, కృత్రిమముఖము, వేషము. he made a * of paper కాకితముతో మారుముఖమును చేసినాడు. they wear *s at this feast యీ పండుగలో మారుముఖాలు కట్టుకొంటారు. he threw off the * మాయలు కడగా పెట్టినాడు. there was a * at the Palace నగరిలో వేషాల విందు జరిగినది. or pretext నెపము. సాకు, వ్యాజము. under the * of friendship స్నేహమనే సాకు పెట్టి.

To Mask, măsk, *v. a.* కృత్రిమ ముఖమును కట్టుకొనుట, వేషము వేసుకొనుట. or to hide దాచుట, మరుగు చేసుట. he *ed his design వాడి అభిప్రాయమును దాచినాడు. the infantry *ed the cannon సిపాయీలు ఫిరంగులకు మరుగ్గా వుండిరి. he *ed the wall with plaster గోడకు సున్నము పూసినాడు. *ing or acting with *s మారుముఖాలు కట్టుకొని ఆడే ఆట.

Masker, măsk'ĕr, *n. s.* మారు ముఖమును కట్టుకొన్నవాడు, వేషధారి.

Mason, mā̂sn, *n. s.* కాసెవాడు, కొల్లత్తువాడు. (name of a sect) See Freemason.

Masonry, mā̂sn'ry, *n. s.* కాసెపని, కొల్లత్తుపని, కాపిపని. (which like Freemasonry means a craft, secret trade, or mystery.)

Masoolah boat, *n. s.* నాటుపడవ.

Masquerade, măs-kĕr-āde', *or* **Masquerading**, *n.s.* మారు ముఖాలు కట్టుకొని ఆడే ఆట, వేషము వేసుకొని ఆడే ఆట.

Masquerader, măs-kĕr-ād'ĕr, *n. s.* మారు ముఖమును కట్టుకొన్నవాడు, మారువేషము వేసుకొన్నవాడు. వేషధారి.

Mass, măss, *n. s.* ముద్దు, ముద్ద, గడ్డ. a * of wood కొయ్యముద్దు. or of metal పాళము, కడ్డి. or a large quantity తడక, విస్తారము, సమూహము. a * of people గుంపు, జనసమూహము. a * of houses యిండ్ల సమూహము. a * of clouds మేఘ చయము. a * of blunders అబద్ధాలపుట్ట. a * of ruins పెనపాడు. his body is a * of corrupt

humours వాడి శరీరము రోగముల పుట్ట. this island is a * of cannon యీ దీవి అంతా ఫిరంగుల మయముగా వున్నది. or Catholic worship పూజ. or music for a * పూజలో పాడే వొక విధమైన రాగము.

Massacre, mas'sa-kĕr, *n. s.* జనసంహారము, వధ.

To Massacre, mas'sa-kĕr, *v. a.* ప్రజలను సంహారించుట, వధించుట, వకప్రాయముగా చంపుట, గొడ్లను నరికినట్టు దూరి నరుకుట.

Massiness, mas'si-ness, **Massiveness**, mas'sive-ness, *n. s.* స్థౌల్యము, స్థూలత్వము, బరువు.

Massive, mas'sive, **Massy**, mas'sy, *adj.* స్థూలమైన, లావాటి, బరువైన. massy gold కుందనము.

Mast, măst, *n. s.* స్తంభము, వాడ స్తంభము. the middle or main * వాడ నడిమి స్తంభము. the fore * ముందరి స్తంభము. the mizen * వెనకటి స్తంభము. the top * పై స్తంభము, రెండో స్తంభము. the top gallant * మూడో స్తంభము, కొన స్తంభము. a jury * విరిగిపోయినదానికి బదులుగా వేసుకొన్న స్తంభము. Mast or acorus &c. కాయలు.

Masted, *adj.* స్తంభములుగల. or three * vessel మూడు స్తంభములవాడ.

Master, măs'tĕr, *n s.* యజమానుడు, దొర, ప్రభువు, నాయకుడు, యేలేవాడు. the * of the land ఆ నేలకు సొంతగాడు. an appellation of respect గారు అన్నట్టు పేరుకు ముందరవచ్చే మర్యాద శబ్దము. or teacher ఉపాధ్యాయులు, గురువు. a dancing * నట్టువుడు. a fencing * సాము నేర్పేవాడు. (or sound scholar) a * of English యింగ్లీషులో పూర్ణుడు, యింగ్లీషులో పండితుడు. an English * యింగ్లీషుభాష నేర్పేవాడు, పండితుడు, పూర్ణుడు. Is your * at home? No మీ దొర యింట్లో వున్నాడా, లేదు. you will soon be * of this language యిందులో శీఘ్రముగా పండితుడవు అవుతావు. Musulmans were that time *s అప్పుడు తురకలు దొరలుగా వుండినారు. he is now a * of Tamil వాడు యిప్పుడు అరవములో పూర్ణుడై వున్నాడు. they struggled for some time and at last he was * వాండ్లు కొంత సేపు పోరాడినారు తుదకు వీడు గెలిచినాడు. a * carpenter వడ్లమేస్త్రి. when he became * of the property ఆయాస్తి అతనికి స్వాధీనమైన తరువాత. that horse is * of my weight ఆ గుర్రము నన్ను మోయగలదు. he made himself * of the language ఆ భాషను సాధించినాడు. he is his own * వాడు స్వతంత్రుడు. works of the ancient *s or painters పూర్వీకుల శాస్త్రజ్ఞుల పని, అనగా దివ్యమైనపనులు. * of arts శాస్త్రి, అన్నట్టు యిది వొక పట్టము. అనగా విద్యానిర్వాహకుడు, పండితుడు. * of the ceremonies పెత్తనగాడు. the * key అన్ని బీగాలకున్ను నరిపడే తాళముచెవి. this grammar is a * key to the language ఆ భాషకు యీ వ్యాకరణ గ్రంథము సర్వోపయోగకరముగా వున్నది. అనగా అన్ని విధాల వుపయోగిస్తున్నది. this was his * devise to ruin them వాండ్లను చెరపడానకై చేసిన ముఖ్యమైనయుక్తి. Master అనే శబ్దము నీచులవిషయమందున్ను ప్రయోగించడము కద్దు. యేలాగంటే, I say * can you make a chair for me? ఓరీ అన్నా నాకు వొకకురిచి చేసియిస్తావా. In John. III. 10. $\Delta_{\iota}\delta\alpha\sigma\kappa\alpha\lambda o\varsigma$ In Matt. XXII. 16. గురు A†. ఉపదేశకుడు. P†. బోధకుడు. K† XXIII. 8. 10. $\kappa\alpha\theta\eta\gamma\eta\tau\eta\varsigma$ గురు A†. Note. Master Ellis (మాస్తరెల్లిస్) అంటే యెల్లిస్ అనే చిన్నవాడు. Mr. (Mister) Ellis (మిస్తరెల్లిస్) అంటే యెల్లిస్ దొరగారు. ఉచ్చారణలో యింత అర్థభేదమున్నది గనుక యెల్లిస్ దొరగారు అనవలసినప్పుడు Master Ellis మాస్తరెల్లిస్ అంటే యెగతాళిగా వుంటున్నది.

To Master, măs'tĕr, *v. a.* సాధించుట, జయించుట. he *ed English యింగ్లీషు విద్యను సాధించినాడు. they *ed the town ఆ పట్టణమును జయించినారు. he *ed his passions కామక్రోధాదులను అణచినాడు. the sword was so long that I could not * it కత్తి పొడుగాటిది గనుక తిప్పలేకపోతిని.

Master, măs'tĕr, *adj.* principal ముఖ్యమైన. this is a * grievance (Wellington) అతివ్యాకులము.

Master-hand, *n. s.* తీరినచెయ్యి. పూర్ణశక్తి. this poem shews a * యీ కావ్యము కవియొక్క దివ్యశక్తిని అగుపరుస్తున్నది

Masterly, măs'tĕr-ly, *adj.* దివ్యమైన, ఘనమైన, శ్రేష్ఠమైనదొడ్డ. Johnson's dictionary is a * work అది దివ్యమైన నిఘంటు.

Masterpiece, măs'tĕr-pēce, *n. s.* ఘనమైనపని,

దివ్యమైనవని. these pictures are *s యివి అతి దివ్యమైన పటములు. his work is a * అతనిది అతిదివ్యమైన గ్రంథము.

Mastership, mās'tĕr-ship, *n. s.* కర్తృత్వము, అధికర్తృము. అధికారము, శ్రేష్ఠత్వము, ఉపాధ్యాయత్వము, ప్రవీణత.

Master-stroke, mās'tĕr-strōke, *n. s.* నదుపాయము, మంచియుక్తి.

Mastery, mās'tĕr-y, *n. s.* జయము, ప్రవీణత.

To Masticate, *v. a.* నమలుట.

Mastication, mas-ti-cā'shon, *n. s.* నమలడము, చర్వణము.

Mastich, mas'tic, *n. s.* a gum రూంమస్తకి, దీనితో లప్పము చేస్తారు.

Mastiff, mās'tiff, *n. s.* యింటికి కావలిగా పెంచే వొక విధమైన పెద్దకుక్క. bramins are the *s of mankind (*says* Johnson in Boswell) బ్రాహ్మణులు బెబ్బులులు.

Mastless, māst'less, *adj* స్తంభములు లేని.

Masulipatam, *n. s.* name of a town usually known as బందరు.

Mat, mat, *n. s.* చాప, చాపగా అల్లుకొన్నది.

To Mat, mat, *v. a.* చాపవేసుట. he *ted the house ఆ యింటికి చాపలువేసినాడు. See Matted.

Matadore, mat-a-dōre', *n. s.* పేకాటలో ఆటలో చెప్పేమాట.

Match, match, *n. s.* for fire వత్తి అనగా జాగ్రత్తకాడు, గంధకపుపుల్ల. or equal యీడు, జోడు, జత. or contest యెదురు పోటి. a wrestling * మల్లయుద్ధము. or marriage పెండ్లి.

To Match, match, *v. a.* సరియవుట, జత అవుట. no pleasure can * this యీ సంతోషానికి యీడు లేదు. he *ed this diamond యీ వజ్రానికి జత సంపాదించినాడు. I cannot * this horse యీ గుర్రానికి జతదొరకలేదు. this horse will * your horse యిది నీ గుర్రానికి జతగా వుండును. I will *you for this నీవు చేసిన దానికి ప్రతిచేసి కసి దీర్చుకొంటాను. or to oppose as equal పోటిచేసుట, యెదిరించుట. I *ed my horse against his వాడి గుర్రానికి నా గుర్రమును పోటిగా పెట్టినాను or to give in marriage పెండ్లిచేసియిచ్చుట. he *ed his daughter very well తన కొమార్తెను మంచివానికి పెండ్లిచేసియిచ్చినాడు.

To Match, match, *v. n.* యీడుపడుట, సరిపడుట, తగివుండుట. these tables * very well యీ బల్లలు జతగా వున్నవి. or to be married పెండ్లియాడుట. birds * in spring వసంతకాలములో పోతూ పెంటీ కలుస్తవి.

Matchless, match'less, *adj.* యీడులేని, జతలేని, అసమానమైన.

Matchlessly, *adv* అసమానముగా.

Matchlock, *n. s.* కర్ణాటక తుపాకి.

Match-maker, *n. s.* వివాహఘటన చేసేవాడు.

Mate, māte, *n. s.* సంగాతి, సంగడి, జతగాడు, చెలికాడు, చెలికత్తె. he and his * అతను అతని భార్య. she and her * ఆమె, ఆమె పెనిమిటి. *s స్నేహితులు, సఖులు. he was my ship * నాతో కూడా వాడలో వచ్చినవాడు. they and we were mess-*s వాండ్లు మేమున్ను వొకటిగా భోజనము చేసేవారము. the commander and his *s (In merchant ships) వాడ దొరామున్ను ఆతనికింది వుద్యోగస్థులున్ను. the Surgeon's * వైద్యుని సహాయకుడు.

To Mate, māte, *v. n.* జత పడి మొగపడి కలియుట.

Material, ma-tē'ri-al, *adj.* or important ముఖ్యమైన. this is a * point యిది ముఖ్యమైన విషయము. or bodily మూర్తిమత్వమైన, స్థూలమైన. the body is * the soul is immaterial శరీరము స్థూలరూపమైనది ఆత్మ రూపములేనిది. * connection సమవాయి సంబంధము.

Material, ma-tē'ri-al, *n. s.* మూలవస్తువు, ప్రధానద్రవ్యము, సంభారము. cloth is the * of which paper is made కాకితానికి మూలద్రవ్యము గుడ్డ. *s సామాను సామగ్రి. he collected some *s for building యిల్లు కట్టడానకై కలపచేర్చినాడు. writing *s (a misapplication of the word) వ్రాయడానికి కావలసిన సాధనములు, అనగా కాకితము, యింకి పేనామొదలైనవి. I have ample * for composing that history ఆ చరిత్ర వ్రాయడానకు అన్ని అంగములు కుదిరి వున్నవి. his death furnished the *s for this poem యీ కావ్యానకు వాడి చావు మూలముగా వున్నది or cloth (this is an improper sense) గుడ్డ.

Materialism, *n. s.* నాస్తికమతము, సాంఖ్యమతము, శాంక్తికమతము, దేహాత్మవాదము. the * of the Hindus is in two systems of which the సాంఖ్య

is obsolete and the యోగశాస్త్రము is in vogue.

Materialist, ma-tē'ri-al-ist, *n. s.* నాస్తికుడు. సాంఖ్యమతస్థుడు.

Materiality, ma-tē-ri-al'i-ty, *n. s.* సాకారవస్తుత్వము, మూర్తిమత్వము.

Materially, ma-tē'ri-al-ly, *adv.* ముఖ్యముగా.

Materia-medica, *n. s.* మందుదినుసు. ఔషధానికి కావలసిన దినుసు.

Maternal, ma-ter'nal, *adj* మాతృ సంబంధమైన. * love పుత్రవాత్సల్యము, అనగా తల్లికి బిడ్డలయందు వుండే విశ్వాసము.

Maternity, *n. s.* మాతృత్వము. she gained the honors of * తల్లియనే గౌరవము దానికి వచ్చినది అనగా పుత్రవతి అయినది. See Paternity.

Mathematical, math-ē-mat'ic-al, *adj.* మహాగణిత సంబంధమైన. with * accuracy అతిపరిష్కారముగా. యించుకైనా భేదము లేకుండా.

Mathematically, math-ē-mat'ic-al-ly, *adv.* మహాగణితశాస్త్ర ప్రకారముగా. this is * correct యిందులో రవంతైనా తప్పులేదు.

Mathematician, math-ē-ma-tish'an, *n. s.* మహాగణితశాస్త్రజ్ఞుడు.

Mathematics, math-ē-mat'ics, *n. s.* మహాగణితశాస్త్రము, అనగా మూర్యసిద్ధాంతము మొదలైనవి.

Matin, mat'in, *adj.* తెల్లవారి, ప్రాతఃకాలపు. the * hour తెల్లవారివేళ.

Matins, mat'ins, *n. s.* తెల్లవారిపూజ, తెల్లవారి జపము.

Matrice, mā'triće, *n. s.* for casting types అచ్చు అక్షరములను పోసే అచ్చు దీన్ని మాత్రిస్ అంటారు.

Matricide, mat'ri-ćīde, *n. s.* మాతృహత్య, మాతృహత్య చేసేవాడు.

To Matriculate, ma-tric'ū-lāte, *v. n.* పాఠశాలలో ప్రవేశించుట, అనగా యింగ్లండులో వుండే పాఠశాలలో మాన్య మనుభవించగలందులకై విద్యార్థిగా ప్రవేశించుట.

Matriculated, *adj.* enlisted as a member of the universities of England యింగిలండులో మాన్యముగల పాఠశాలలో ప్రవేశించిన. a * scholar పాఠశాలలో ప్రవేశించిన విద్యార్థి. See Penny Cyc. in Linnæ: p 28, line 12.

Matriculation, ma-tric-ū-lā'shon, *n. s.* పాఠశాలలో ప్రవేశించడము. See Matriculate.

Matrimonial, mat-ri-mō'ni-al, *adj.* వివాహసంబంధమైన.

Matrimony, mat'ri-mon-y, *n.s.* పెండ్లి, వివాహము.

Matrix, mā'trix, *n. s.* యోని, గర్భము, ఉత్పత్తిస్థానము. of words ధాతువు. of types [the English word మాత్రిసు.] అచ్చుకరములను పోశే అచ్చు.

Matron, mā'tron, *n.s.* సవతిపుత్రికా స్త్రీ, యిల్లాలు, పూజ్యురాలు, బిడ్డలతల్లి, కుటుంబిని, పెద్ద ముత్తైదు. a chaste * పతివ్రత. an illustrious * అతి ఘనురాలు.

Matronly, *adj.* పూజ్యురాలైన, దొడ్డ యిల్లాలైన. from her * appearance ఆమె దొడ్డ యిల్లాలుగా వుండి నందువల్ల.

Matross, ma-tross', *n. s.* ఫిరంగి సోలజరు, టిల్లరి సిపాయి.

Matted, *adj.* జడలుకట్టిన, పెనుముకొన్న, జటిలమైన. * grass దర్భసిగడ్డి.

Matter, mat'tẽr, *n. s.* body, substance extended, దేహము. శరీరము. he made up *s with me నాతో రాజీచేసుకొన్నాడు. while *s stood thus అట్లావుండగా. he pushed *s very far ఆ సంగతిని బహుదూరము పెంచినాడు. In the * of that house ఆ యింటిని గురించి, ఆ యింటి విషయమందు. I know nothing of the * నాకు అందులో యేమిన్ని తెలియదు. materials, that of which any thing is composed వస్తువు. ద్రవ్యము. పదార్థము. మూలద్రవ్యము, సామగ్రి, ఉపకరణము. subject, thing treated విషయము సంగతి. ప్రమేయము. కార్యము, వ్యాపారము, పని. news, వర్తమానము. It was a * of ten rupees పదిపన్నెండు రూపాయలు. a * of six miles అయిదు ఆరు గడియల దూరము. the water was contaminated by vegetable * గొయ్యాకొలత, ఆకు అలము పడి ఆ నీళ్లు చెడిపోయినవి. animal * శరీర సంబంధమైనవి, అనగా మాంసము, యెముక, చర్మము, వెంట్రుకలు మొదలైనవి. corrupt * పాచి. what is the *? యేమి అవిధి, యేమికలత యేమిపని. what is the * with you? నీకేమి వచ్చినది, నీకేమిపట్టినది. nothing is the * with him వాడికి మరేమిలేదు. something is the * there అక్కడ యేమో విశేషము జరిగినది. there is something the * with his eyes వాడి కండ్లకు యేమో అవిధి వచ్చినది.

a * of fact జరిగినపని, నిజమైన సంగతి. he is very * of fact సాధువునిష్ఠ. మేదకుడు. See Penny Cycl. in Guicciar. p. 474. line 68. Is this any great * ? యిది గొప్పగొప్పా. no * which you take నీవు యేది యెత్తుకొన్నా సరే, నీవు యేది యెత్తుకొన్నా చింతలేదు. no * who it was యెవరైనా సరే. pus in a wound చీము, రసిక. in the eyes గంటిపుసి. vaccine * అమ్మవారు పొడిచేపాలు. Matter, —This word probably is derived from the Sanscrit మాత్రా mátrá See Haughton in Vol. 8, p. 14 of Trans. of Roy. As. Socy. In p. 421 Vans Kennedy affirms that Sanscrit has no word for *matter*, and Haughton refutes this in As. Jour. Sept. 1835. page 212. In page 97 is Kennedy's denial that *matra* means *matter*. Yet Lucretius evidently uses *Mater* in this sense (Rerum Natura I. 169) *Quiposset mater rebus consistere certa.*

To Matter, mat'tĕr, *v. n.* లక్ష్యముగా వుండుట, ముఖ్యముగా వుండుట. It *s not whether you go or stay నీవు పోయినా వుండినా చింతలేదు. that *s not to me అది నాకు లక్ష్యము కాదు.

Mattins, (thus spelt in the prayer-book) తెల్లవారి పూజ.

Mattock, mat'tock, *n. s.* గుద్దలి. తొల్లిక.

Mattress, mat'tress, *n. s.* మెత్త.

Mature, ma-tūre', *adj.* పండిన, పక్వమైన. when she came to * age దానికి యీడువచ్చినప్పుడు. hen the fruit was * కాయపండినప్పుడు. when the plan was * ఆయుక్తి కుదిరినప్పుడు. on * deliberation పూర్ణాలోచనమీద.

To Mature, ma-tūre', *v. a.* పండేటట్టుచేసుట, పక్వము చేసుట.

Maturely, ma-tūre'ly, *adv.* పూర్ణాలోచనచేసి. పూర్ణముగా.

Maturity, ma-tūr'i-ty, *n. s.* పక్వము. పరిపాకము, పరువము, యీడు. the plan attained * ఆయుక్తి కుదిరినది. after he arrived at * యెదిగిన తర్వాత. before arriving at * యెదగక మునుపే.

Maty, *n. s.* (an Indian word for a scrub servant) మేటి అనే పనివాడు.

Maudlin, mâd'lin, *adj.* తాగినమత్తుగా వుండే. మత్తెక్కినట్టుండు.

Maugre, mâ'gĕr, *adv.* ఆయినప్పటికిన్ని. * their resistance వాండ్లు అటంకము చేసినప్పటికిన్ని.

Maukish, *adj.* See Mawkish.

To Maul, mâl, *v. a.* బాదుట మర్దించుట, నలగ్గొట్టుట.

Maul, mâl, *n. s.* hammer సమ్మెట.

Mauled, *adj.* బాగా దెబ్బలుతిన్న, నలియగొట్టిన. వికారమైన, ఛిన్నాభిన్నమైన.

Maund, mând, *n s.* (an Indian word : a measure of eight viss : that is about 25 lbs) మణుగు.

To Maunder, mân'dĕr, *v. n.* గొణుగుట. సణుగుట.

Maundy-Thursday, mân'dy-thurs'dā, *n. s.* యిది గొప్పపండుగ.

Mausoleum, mă-sō-lē'um, *n. s.* పట్టగోరి, అనగా శవమును పాతిపెట్టకుండా మర్యాద నిమిత్తము అంతముగా కట్టిన గోరి.

Mauvaise honte, *n. s.* బిడియము. పట్టసిగ్గు, వృథాసిగ్గు.

Mavis, *n s.* వొకవిధమైన కోకిల.

Maw, mâ, *n. s.* పొట్ట, కడుపు, పశువుకమ్మగాడుల కుడి.

Mawkish, mâ'kish, *adj.* అరుచియైన, నీరసమైన.

Mawkishness, *n. s.* అరుచి, వెగటు.

Maw-worm, mâ'wurm, *n. s.* నులిపురుగు. or hypocrite ద్రోహి. వంచకుడు.

Maxillary, max'il-lar-y, *adj.* దవడ సంబంధమైన.

Maxim, max'im, *n. s.* మూలసూత్రము. నీతివాక్యము, ధర్మము. నిబంధన, సిద్ధాంతము.

Maximum, *n. s.* అత్యుత్కృష్టదశ, అత్యున్నతదశ. ముమ్మరము. the cholera reached it's * in the year 1826 కాంతిలేది అప్పట్లో ముమ్మరముగా వుండినది. the * and the minimum ఉన్నతదశ నీచదశ. అధికసంఖ్య తక్కువసంఖ్య. the number of people who annually attend this feast varies greatly; the * is one lack, the minimum is 88.000 లతకు అధికములేదు, ముప్పైయెనిమిది వేలకు తక్కువలేదు. అధికసంఖ్యలక్ష, కనిష్ఠసంఖ్య ముప్పైయెనిమిదివేలు. he tried to combine the minimum of expense with the * of profit తనచేతనైనమట్టుకు వ్యయమును తగ్గించి లాభమును అధికముచేయవలెనని చూచినాడు. a * price పొడుగువెల.

May, mā, *auxiliary verb* వచ్చును. * not I take this? నేను పుచ్చుకోరాదా. It * be so అట్లావుండ

వచ్చును. It * not be so అట్లా కాదుకాబోలు. * I die if I ever said so అట్లాచెప్పివుంటే నేను చత్తునుగాక. * you be blest! సుఖముగా వుందువుగాక.

May, mā, *n. s.* అయిదోనెల. the * moon వసంతకాలచంద్రుడు.

To May, mā, *v. n.* వసవిహారముచేసుట.

May-be, mā'bē, or **Mayhap**, *adv.* వొకవేళ. * he is dead చచ్చినాడేమో.

May-bug, *n. s.* వొకవిధమైనపురుగు.

May-day, *n. s.* మే నెల మొదటి తేదివచ్చేపండుగ.

May-dew, *n. s.* వొకవిధమైన ద్రావకము.

May-game, mā'game, *n. s.* వసంతోత్సవ కేళి. చెల్లాటములు, విహారము.

Mayhap, *adv.* వొకవుళ, కాబోలు.

Mayor, mā'or; *n. s.* పెద్దపోలీసుఅధికారి. అనగా లండన్ పట్టణములో వుండే వేరేవేరే వొకగొప్ప వర్తకునికి యీ అధికారము ను ప్రతిసంవత్సరమున్ను యిస్తారు. * of the place (French phrase) exactly the same as the Peshwa of the Mahrattas.

Mayoralty, mā'ō-ral-ty, *n. s.* పెద్దపోలీసు అధికారము. యీ అధికారము వొక సంవత్సరమే వుంటున్నది. See Mayor.

Mayoress, mā'ō-ress, *n. s.* or Lady Mayoress పెద్దపోలీసు అధికారి యొక్క భార్య. See Mayor

May-pole, mā'pōle, *n. s.* గడ స్తంభము, దీన్ని బయలులో నాటి చుట్టూఆడుతారు. she is a perfect * అది గడవలె వున్నది.

Maze, māze, *n. s.* చెడ్డచిక్కు, చిట్టడవి, చాలా తిరుగుళ్లుగల ప్రదేశము. లోగాప్రవేశిస్తే బయిటికి రావడానికి మహాచిక్కైన దారిగల ప్రదేశము, దీన్ని రావణుడి కోట అని యంటారు.

Mazed, *adj.* బెదరుపడ్డ, దిగ్భ్రమపడ్డ, చీకాకుపడ్డ.

Mazy, māz'y, *adj.* చిక్కుగా వుండే, కలవరముగా వుండే, తిరుగుళ్లుగా వుండే.

M. D, (Initials of 'Medicine Doctor,') వైద్యుడు

Me, mē, *pron.* నన్ను, నాకు. he looked at * నన్ను చూచినాడు. give * a pen నాకు వొక కలము యియ్యి.

Mead, mēd, *n. s.* తేనె సారాయి.

Mead, mēd, **Meadow**, med'ō, *n. s.* పసరికబాలము. పసరికబయలు.

Meager, Meagre, mē'gĕr, *adj.* బక్క, బక్కచిక్కిన. బక్కపలచని. he became * చిక్కిపోయినాడు. * day or partial fast వొక్కపొద్దుదినము. soup maigre అంబలి, గంజి. * fare దిక్కుమాలిన ఆహారము, అర్ధగ్రాసము.

Megreness, *n. s.* చిక్కివుండడము, కార్శ్యము.

Meal, mēl, *n. s.* or flour పిండి. or time of eating వొకపూట భోజనము. they take three *s a day దినానికి మూడుపూటలు భోజనము చేస్తారు. * time భోజనమువేళ.

Mealman, mēl'man, *n. s.* పిండి అమ్మేవాడు.

Mealy, mēl'y, *adj.* పిండివలె వుండే. * mouthed తెప్పని చెప్పక పూరికె సంకోచించే. he is very * mouthed about this పరిష్కారముగా చెప్పక సంకోచిస్తాడు. * white (that is, pallid) తెల్లపారిన, నెత్తురు చచ్చిన.

Mean, mēn *adj.* నీచమైన, తుచ్ఛమైన, అల్పమైన, హీనమైన, సామాన్యమైన. In the * time or * time or in the * while or * while యింతలో, అంతట, యీనడమ. In the * time I am much obliged to you మెట్టుకు తమ వుపకారము. or, midmost నడిమి, మధ్యవుండే. a * quantity in mathematicks అంతరము.

Mean, mēn, *n. s.* or average సరాసరి,

Mean, mēn, *n. s.* always plu. Means మధ్యమస్థితి, మధ్యమావస్థ, మితము, సాధనము, ఉపాయము, కారణము, బందోబస్తు. by *s of his brother తమ్మునిద్వారా తమ్ముని మూలకముగా. by *s of other persons అన్యద్వారా. by this *s యిందువల్ల. by any *s యెట్లాగైనా. he slew them by *s of poison విషప్రయోగముచేత చంపినాడు. what *s have you of going? I have a horse నీకు పొయ్యేటందుకు యేమి సాధనము వున్నది. గుర్రము వున్నది. by fair *s or foul he got the money from them న్యాయముగానో, లేక, అన్యాయముగానో ఆ రూకలను రాబట్టుకొన్నాడు. he got up by *s of a rope తాడు పట్టుకొని పైకియెక్కినాడు. he used this letter as a *s of getting the money ఆ రూకలను తీసుకోవడానకు యీ జాబును సాధనముగా చేసినాడు. go there by all *s అక్కడికి అగత్యముపో. I could by no *s find out what he meant వాడి అభిప్రాయము యెట్టిదో నాకు యెంతమాత్రము తెలియలేదు. he can by no *s come now వాడు యిప్పుడు యెంత

మాత్రము లేదు. be liberal when you have the *s పొగినప్పుడు ధర్మము చేయుము. he is a man of small *s వాడికి దుడ్డు లేదు. he who has no *s of subsistence కూటికి లేనివాడు. he is a man of ample *s నిండా భాగ్యవంతుడు. he was living on his own *s తన చేతిదుడ్డు ఖర్చు చేసు కొని భోజనము చేస్తూ వుండినాడు.

To Mean, mēn, *v. a.* and *v. n.* తలచుట. యెంచుట, భావించుకొనుట, అర్థమౌట. he knows perfectly well what I * నా తాత్పర్యమేమిటదో వాడికి బాగా తెలుసును. "*Sila*" *s stone శిల అనగా రాయి. by these words he *s that they are gone యీ మాటలచేత వారు పోయినారని భావిస్తాడు. do they * me? నన్ను గురించి అన్నారా. where is he, (I * the writer?) వాడెక్కడ, అనగా రైటరు. he (meaning my brother) అతడు అనగా మా యన్న. do you * to go there? అక్కడికి పోవలెనని వున్నావా. I * to go there అక్కడికి పోవలెనని వున్నాను. do you * to kill me? నీకు నన్ను చంపవలెనని భావమా. what can he * by doing so? అట్లా చేయడములో వాడి భావమేమిటదో. a well * man సద్భావము గలవాడు.

Meander, mé-an'dĕr, *n. s.* తిరుగుడు. సంచరించడము. సంచారము. here the river makes several *s యిక్కడ యీ నది వంకరవంకరగా పారుతున్నది.

To Meander, mé-an'dĕr, *v. n.* తిరుగుట, సంచరించుట, వంకరటొంకరగా పారుట. there were many pilgrims *ing among the rocks ఆ కొండలలో అనేకమంది యాత్ర పొయ్యేవాండ్లు తిరుగాడుతూ వుండిరి. the gnats were *ing about in the breeze ఆ గాలిలో దోమలు యిటుఅటు పారాడుతూ వుండినవి.

Meaning, mēn'ing, *n. s.* అర్థము. తాత్పర్యము, భావము. what could be his * in doing so? అట్లా చేయడానికి వాడి భావమేమిటది. double * ద్వ్యర్థి. శ్లేష. వ్యంగ్యము. he (*ing your brother) వాడు, అనగా నీ తమ్ముడు.

Meanly, mēn'ly, *adv.* నీచముగా, తుచ్ఛముగా, హీనముగా.

Meanness, mēn'ness, *n. s.* నీచత, తుచ్ఛత, హీనత.

Means, *n. s. pl.* See Mean.

Meant, ment, *adj.* భావించిన, అనుకొన్న.

Meantime, Meanwhile, *adv.* యింతలో. యిట్లా వుండగా.

Measles, mē'zlz, *n. s.* తట్టమ్మవారు. చిన్నమ్మవారు.

Measure, mezh'ûre, *n. s.* కొల, కొలత. ప్రమాణము, కొలిచేసాధనము, కొలిచేకూను, పడి మొదలైనవి, కొలిచేకోల, కొలిచేదారము. a * of milk కొన పడి పాలు, being something more than three pints English measure or two pounds eight ounces. In some * కొంతమట్టుకు. in great * చానామట్టుకు. without * మట్టులేకుండా, అపారిగా. but this was not the * of their grief వాండ్లు వ్యాకుల పడవలసినది యింతేకాదు. or course, practice క్రమము, బందోబస్తు. knowing that the enemy was coming he took his *s accordingly శత్రువు సేన వస్తున్నదని తెలిసి దానికి తగిన బందోబస్తు చేసినాడు. this is no time for taking half *s యిది వుపేక్షచేసే సమయము కాదు. musical * గణము, తాళము లయ. they danced a * వొక ఆట ఆడినారు.

To Measure, mezh'ûre, *v. a.* కొలుచుట.

To Measure, mezh'ûre, *v. n.* కొలగా వుండుట. this cloth *s ten yards ఆ గుడ్డ పది గజాలు వున్నది. this room *s 30 feet యీ యిల్లు ముప్పైయడుగులు వున్నది.

Measured, *adj.* కొలిచిన, కొలపడ్డ. by * efforts మితమైన ప్రయత్నములచేత. he used * language నిండా నుర్నితముగా మాట్లాడినాడు. he did not use * language నోటికి వచ్చినట్టంతా మాట్లాడినాడు.

Measureless, *adj.* అపరిమితమైన, అమితమైన.

Measurement, mezh'ûre-ment, *n. s.* కొలత. ప్రమాణము, లెక్క.

Measuring, *adj.*, కొలగావుండే. a room * 30 feet ముప్పైయడుగులయిల్లు. a * reed కొలిచేకర్ర.

Meat, mēt, *n. s.* flesh మాంసము. or food ఆహారము, గ్రాసము. * and drink అన్నోదకాలు. sweet * మిఠాయి. ఫలాహారము. horse * ఉలవలు మొదలైనవి. green * గడ్డి. chillies are parrot's * చిలకలకు మిరపకాయలు ఆహారము. chicken's * కోడిపిల్లలకువేసే గింజలు. white *s (i. e. any thing made of milk, as cheese &c.) జున్ను గడ్డ మొదలైనవి.

Meathe, mēthe, *n. s.* ఒకవిధమైన పానకము.

Mechanic, mé-can'ic, or **Mechanical**, mé-can'ic-

al, *adj*. చేతి, చేతితోచేసే. the mechanical arts శిల్పము, అనగా వడ్ల, కరమల, కంసల, కంచర, కుమ్మర మొదలైనపనులు. a mechanical contrivance యంత్రము. a pump is a mechanical contrivance for raising water యేతాము, నీళ్లుచల్లే యంత్రము. this is a mere mechanic device యిది వట్టి నీచయుక్తి. to invent a picture is an intellectual art, to copy it is mechanical వొక పటమును మొదట యేర్పరచడము బుద్ధియొక్క పని, దాన్ని చూచి మరివొకటి వ్రాయడము చేతిపని. to invent a machine is an intellectual art, but to use it is mechanical వొక యంత్రమును కల్పించడము బుద్ధి యొక్క పని అయితే దాన్ని వాడడము చేతిపని. settling down into a mere mechanical existence అతిని నిశ్చేష్టితుడై.

Mechanic, mé-can'ic, *n. s.* పనివాడు. చేతిపనివాడు. శిల్పి, అనగా వడ్ల, కరమల, కంసల, కుమ్మర, కొల్లెతువాడు మొదలైనపనివాండ్లు.

Mechanical, mé-can'ic-al, *adj*. unconscious అనాలోచితమైన.

Mechanically, *adv*. (unconsciously, unthinkingly) వశప్రాయముగా అనాలోచితముగా, తోచక తనకుతానే. he * raised his hand అప్రయత్నముగా చెయ్యి పొడుగ్గా యెత్తినాడు, ఒటక్కన చెయ్యిపొడుగ్గా యెత్తినాడు. at the touch of his finger my eye closed * వాడివేలు తగిలేటప్పటికి నా కన్ను తనకుతానే మూసుకొన్నది.

Mechanics, mé-can'ics, *n. s* యంత్రశాస్త్రము. యిది మహాగణితములో వొక భాగము.

Mechanism, mec'a-nism, *n. s.* యంత్రము, బిగ.

Medal, med'al, *n s.* బిరుదుబిళ్ల.

Medallic, *adj* బిరుదుబిళ్ల సంబంధమైన.

Medallion, mé-dall'you, *n. s.* బిరుదుబిళ్ళముద్రగల వస్తువు.

Medalist, med'al-ist, *n. s.* ప్రాచీన ముద్రలయొక్క మూలమును విచారించేవాడు.

To Meddle, med'dle, *v. n.* అంటుట, చెయిపెట్టుకొనుట. do not * with this దీన్ని అంటక. I did not * with him వాడి తెరువుకు నేను పోలేదు, వాడి జోలికి నేను పోలేదు. a meddling fool అధిక ప్రసంగి.

Meddler, med'dlér, *n. s.* తొందరగాడు, అధికప్రసంగి.

Meddlesome, *adj*. తొందరపెట్టే, అధికప్రసంగముచేసే.

Meddling, *n. s.* తొందర. See Interference ఇబ్బంది, అధిక ప్రసంగము

To Mediate, mēd'yāte, *v. n.* మధ్యస్థముచేసుట, సంధిచేసుట.

Mediation, mé-di-ā'shon, *n. s.* మధ్యస్థము. సంధి.

Mediator, mé-di-ā'tor, *n. s.* మధ్యవర్తి, సంధిచేసేవాడు. A† says మధ్యస్థు.

Mediatorial, méd-ya-tō'ri-al, *adj*. మధ్యస్థసంబంధమైన. * functions మధ్యస్థము మధ్యస్థత.

Medical, med'i-cal, *adj*. వైద్యసంబంధమైన. * treatment వైద్యము. చికిత్స. a * man వైద్యుడు. the * profession వైద్యవృత్తి. a * work వైద్య గ్రంథము.

Medically, med'i-cal-ly, *adv*. వైద్యశాస్త్ర ప్రకారము.

Medicated, *adj*. వైద్యశాస్త్ర ప్రకారముచేసిన, మిశ్రమమైన. * cake ఔషధముకలిపిచేసిన వడలు.

Medicinal, mé-dic'i-nal, *adj*. వైద్యసంబంధమైన. * treatment వైద్యము. చికిత్స. * application మందు. * brimstone నెల్లికాయగంధకము. thus phrased in the printed Tariff.

Medicinally, mé-dic'i-nal-ly, *adv*. వైద్యముగా.

Medicine, med'i-cine, *n s.* ఔషధము. మందు. or the art of * వైద్యము. he studies * వైద్యము నేర్చుకొంటాడు.

Medico, *n s.* అనగా, A doctor.

Mediocre, *adj* సామాన్యమైన, మధ్యమమైన, మట్టైన.

Mediocrity, mé di-oc'ri-ty, *n. s.* సామాన్యత. మధ్యమత. మట్టు. his poetry did not raise above * వాడి కావ్యము సామాన్యముగా వున్నది.

To Meditate, med'i-tāte, *v. a.* ఆలోచించుట. తలచుట, యోచించుట, ధ్యానించుట.

Meditated, *adj*. యోచించిన, ధ్యానించిన, తలచిన.

Meditation, med-i-tā'shon, *n s.* ఆలోచన. ధ్యానము. they left him to his *s వాణ్ని వొంటిగా విడిచిపెట్టినారు. In Ps XIX. 14. మనోభిప్రాయము. A†.

Meditative, med-i-tāt-ive, *adj*. ఆలోచించే ధ్యానించే. the * faculty ధ్యానశక్తి. అనగా మనసు.

Mediterranean, med-i-ter-rān'yan, *adj* మధ్యస్థమైన, యిది వొక సముద్రనామము.

Medium, mēd'yum, *n. s.* మధ్యస్థత. or the * paper వొకవిధమైన కాకితము. he did this through the * of his brother దీన్ని వాడి అన్నద్వారా చేసినాడు, ముఖాంతరముగా చేసినాడు. In this I was the * యిందుకు నేను మధ్యవర్తిగా వుంటిని. the circulatng * చెల్లేసాధనము, అనగా రూకలు. the air is an unresisting * గగనము శూన్యము.

Medler, med'lar, *n. s.* వొక విధమైనపండు. యిది కుళ్లితే రుచిగా వుంటుందంటారు. మాగిన అరిటిపండు రీతిగా వుంటున్నది.

Medley, med'lē, *n. s.* సంకరము, కలగూరగంప. this language is a great * యీ భాష మహాసంకరముగా వున్నది, మిశ్రమముగా వున్నది. this poem is a * of sense and nonsense యీ కావ్యములో కొంత మంచి కొంత చెడు, కలగూరగంపగా వున్నది. chance * (in law) అనాలోచితముగా గాయము చేయడము.

Medullary, mē dul'ıar-y, *adj.* మూలగసంబంధమైన, మజ్జాసంబంధమైన.

Meed, mēd, *n. s.* బహుమానము.

Meek, mēk, *adj.* సాత్వికమైన, సాధువైన, నమ్రతగల, దీన, తిన్నని.

Meekly, mēk'ly, *adv.* నమ్రతగా, దైన్యముగా, సాత్వికముగా.

Meekness, mēk'ness, *n. s* సాత్వికము, నమ్రత, దీనత.

Meer, mēr, *adj.* వట్టి. ఉత్త. a * pretence వట్టి సాకు. he had a * cloth over his head వాడితల మీద వట్టిగుడ్డ వుండినది. See Meer.

Meer, mēr, *n. s* చేరువు. See Mere.

Meet, mēt, *adj.* తగిన, తగ్గ. యుక్తమైన. this was * punishment యిది తగినశిక్ష. Is it * for you to say so? యిట్లా చెప్పటము మీకు తగునా, యుక్తమా. it is not *for you యిది మీకు తగదు, యుక్తము కాదు.

To Meet, mēt, *v. a.* and *v. n.* సంధించుట సందర్శించుట, సంఘటించుట. యెదురుపడుట. I met him on the road వాడు దోవలో యెదురుపడ్డాడు. సందర్శించినాడు. my letter met him on the road నా జాబు దోవలో వాడికి అందినది, ముట్టినది. he appointed to *me to-day యీ వేళ నాతో కలిసి మాట్లాడుతా నన్నాడు. the people went to * the king రాజును యెదురుకొనేకానకు పోయినారు. after his *ing me అయనూ నేను కలిసి మాట్లాడిన మీదట. he met his death there వాడికి చావు అక్కడ వుండినది. this rule does not * the case యీ సూత్రము ఆ సంగతికి వుపయోగించదు. as I fell down my head met the stone పడడములో నా తల రాయికి తగిలినది. I will * that objection అందుకు నేను సమాధానము చెప్పుతాను. the prisoner did not * the charge ఖైది తనమీదవచ్చిన ఫిర్యాదుకు సమాధానము చెప్పలేదు. at night the two armies met రాత్రి రెండుసేనలు ఢీ కొన్నవి, కలియబడ్డవి. the council met in the evening సాయంకాలము సభ కూడినది. I put a rope of a fathom long round the tree, but the ends would not * ఆ చెట్టుకుచుట్టూ బారెడుతాడు వేస్తే రెండు కొనలు అందలేదు. with this money I could not make both ends * యీ రూకలతో దాన్ని గడపలేను. as the boards did not *, the water came through పలకలు సంతనగా వుండనందున దానిగుండా నీళ్లు కారినవి. when their eyes met వొకరిని వొకరు చూచినప్పుడు. have you met with that book? ఆ పుస్తకము నీకు చిక్కినదా. he met with an accident వాడికి వొక అపాయము సంభవించినది. he met with a rebuff భంగమును పొందినాడు. he met with his deserts ఆ శిక్ష వాడికి కావలసినదే.

Meeting, mēt'ing, *n. s.* కూటము, సభ. or interview దర్శనము, సంఘటనము. కలియడము. there is a * to-morrow at the College రేపు కాలేజిలో కూటము, సభ కూడబోతారు. to call a * సభకూర్చుట. a festive * విందు, ఉత్సవము. or place of worship పూజకు కూడే స్థలము.

Meetinghouse, *n. s.* పూజకు జనులు కూడేయిల్లు యిది నీచమాట.

Meetly, mēt'ly, *adv.* తగినట్టుగా ఒప్పుగా.

Meetness, mēt'ness, *n. s.* ఒప్పు, యోగ్యత.

Megrim, mē'grim, *n.s.* తలతిప్పడము, తలతిరగడము.

Melancholy, mel'an-col-y, *n. s.* విచారము, వ్యాకులము. or madness జ్ఞానవైకల్యము.

Melancholy, mel'an-col-y, *adj.* వ్యసనకరమైన, దుఃఖకరమైన, విచారగ్రస్తమైన, వ్యాకులమైన. a * condition దురవస్థ. *madness జ్ఞానవైకల్యము.

Melange, *n. s.* కలగూరగంప, సంకరము, మిశ్రము. * of languages సంకరభాష.

Melée, *n. s.* యుద్ధము, జగడము, పోరు, యిది ఫ్రెంచిశబ్దము.

Melioration, mė́l-yȯ-rā'shon, *n. s.* గుణము. లఘువు, ఉపశమనము,

To Mell, mell, *v. v.* కలియుట, పోరాడుట.

Mellifluence, *n. s.* మాధుర్యము.

Mellifluent, mel-lifl'ū-ent, **Mellifluous,** mel-lif'lū-us, *adj.* మాధుర్యమైన.

Mellow, mel'lō, *adj.* పరిపక్వమైన, మాగిన. or beautiful లావణ్యముగల. or tipsy మధుమత్త. a * sound మధురస్వనము.

To Mellow, mel'lō, *v. a.* పరిపక్వముచేసుట.

To Mellow, mel'lō, *v. n.* పరిపక్వమౌట. her voice is *ing దానిగొంతు తెగుతున్నది. అనగా వశ్యానకు వస్తున్నది.

Mellowness, *n. s.* పరిపక్వము, పరువము.

Melodious, mė-lō̄d'yus, *adj.* శ్రావ్యమైన శ్రవణానందమైన, మాధుర్యమైన.

Melodiously, mė-lō̄d'yus-ly, *adv.* శ్రావ్యముగా, శ్రవణానందముగా, మధురముగా.

Melodiousness, *n. s.* శ్రావ్యత, శ్రవణానందము, మాధుర్యము.

Melody, mel'ō-dy, *n. s.* శ్రావ్యత, రక్తి, మాధుర్యము. a sort of song వొకవిధమైన పదము పాట.

Melon, mel'on, *n. s* ఖర్బూజాపండు. or pumpkin &c. గుమ్మడికాయ మొదలైనవి; వెర్రిపుచ్చకాయ. water * మొలాంపండు, ఖర్బూజాపదు. or the * vine ఖర్బూజా మొదలైన తీగెలు.

To Melt, melt, *v. a.* కరిగించుట. these words *ed his heart యీమాటలు వాడి మనస్సును కరగచేసినవి.

To Melt, melt, *v n* కరుగుట, కరిగిపోవుట. she *ed into tears అది కండ్ల నీళ్ళు పెట్టుకొన్నది.

Melted, *adj.* కరిగిన, కరిగిపోయిన. * butter నెయ్యి.

Melting, *adj.* కరిగే. * tones మధురస్వనము, దీనస్వనము.

Mem, *n. s.* (an initial to the word memorandum) యాదాస్తు, జ్ఞాపకార్థము వ్రాసుకొన్నది.

Member, mem'bĕr, *n. s.* అవయవము, అంగము, భాగము. a vital * ఆయపట్టు. the last * of this sentence యీ వాక్యముయొక్క కడపటి భాగము. a * of parliament హస్తకుడు, పార్లెమెంటుసభ వారిలో వొకడు. one of the *s of the board సభికులలో వొకడు. *s of a society సభవారు. *s of the family ఆ కుటుంబస్థులు, ఆ యింటివాండ్లు, ఆ యింటిజనము.

Membranaceous, mem-bra-nā'shus, *adj.* పొరగా వుండే.

Membrane, mem'brāne, *n. s.* పొర, సన్నతోలు.

Membraneous, mem-brā̄n'yus, **Membranous,** mem'bra-nus, *adj.* పొరలుగా వుండే.

Memento, mė-men'tō, *n. s.* జ్ఞాపకార్థమైనవాక్యము. a * mori మరణంస్మర, చావుసిద్ధమని యెంచుమో.

Memoir, mė-mô̂ir' *or* mem'wăr, *n. s.* చరిత్ర, విన్నపము, మనివి.

Memorable, mem'or-able, *adj.* అతిప్రసిద్ధమైన, అతిఘనమైన. a * victory అతి ప్రసిద్ధమైనజయము. a * decision అతిఘనమైనతీర్పు.

Memorandum, mem-ō-ran'dum, *n. s.* యాదాస్తు, జ్ఞాపకార్థము వ్రాసుకొన్నది. a * book యాదాస్తు పుస్తకము, విజ్ఞాపనపత్రిక.

Memorial, mė-mō̄'ri-al, *n. s.* జ్ఞాపకార్థముగా వుండేటిది, జ్ఞాపకార్థముగా వ్రాసిపెట్టేటిది. or petition మనివి, అర్జి. this pillar is a * of the victory యీ స్తంభము ఆ జయముయొక్క జ్ఞాపకార్థముగా వున్నది.

Memorialist, mė-mō̄'ri-al-ist, *n. s.* అర్జీదారుడు.

To Memorialize, *v. a.* మనివిచేసుకొనుట. he *ed the government సర్కారులో మనివిచేసుకొన్నాడు, అర్జీయిచ్చుకొన్నాడు.

Memory, mem'ō-ry, *n. s.* జ్ఞాపకము. It occurred to his * that they were gone వాండ్లు పోయినారని వాడికి జ్ఞాపకము వచ్చినది. he committed it to * వల్లించినాడు, పాఠముచేసినాడు. he preserved this in * దీన్ని జ్ఞాపకము పెట్టుకొన్నాడు. he did this to refresh their * వాండ్లకు జ్ఞాపకము రావడానకై దీన్ని చేసినాడు. he called this to * దీన్ని జ్ఞాపకముచేసుకొన్నాడు, జ్ఞాపకానికి తెచ్చుకొన్నాడు. my * fails me నాకు జ్ఞాపకము తప్పినది. this act blotted his former conduct from my * యీ పనివాడు మునుపుచేసిన దాన్ని నేను మరిచేటట్టు చేసినది. this slipped out of his * దాన్ని మరిచినాడు. loss of * మరుపు. meaning fame ఖ్యాతి. the * of the wicked shall rot దుష్టుల కీర్తి నశించును. his father of pious *

శ్రీమకు అతని తండ్రిగారు. the hero of glorious * అతి ప్రసిద్ధుడైనశూరుడు. beyond the * of man అసాధిగా.

Men, men, *n. s.* మనుష్యులు, మానవులు. జనులు. మగవాండ్లు, పనివాండ్లు, సౌకర్లు, సిపాయీలు.

To Menace, men'áce, *v. a.* బెదిరించుట, భయపెట్టుట. the country was *d with famine ఆ దేశానికి కరువువచ్చేటట్టు వుండినది.

Menace, men'áce, *n. s.* బెదిరింపు, అదురు.

Menacing, (p.) fierce క్రూరమైన, దాష్టీకమైన, గద్దించే.

Menage, mé-nâzh', *n. s.* గుర్రపు సవారి నేర్చుకొనే శాస్త్రము, గుర్రపు సవారి నేర్చుకొనే స్థలము.

To Mend, mend, *v. a.* చక్కబెట్టుట, బాగుచేయుట. or to correct దిద్దుట. he *ed the road దోవను చక్కబెట్టినాడు. he *ed my clothes నా వుడుపులను బాగుచేసినాడు, అనగా చింపులను కుట్టినాడు. I have *ed the style of this letter యీ జాబును దిద్ది చక్కబెట్టినాడు. to * a pen or pencil కలముమగాని, పేన్సలుమగాని చివ్వుట. this does not * matters యిందువల్ల వొక అనుకూలము లేదు, యిందువల్ల వొక ఫలములేదు. instead of *ing matters this only made them worse యిందువల్ల గుణము కాకుండ మరిఅవగుణమే అయినది. he *ed his pace మరి వడిగా నడిచినాడు. he *ed the fire అగ్గి రగిలేటట్టు చేసినాడు, బాగా మండేలాగు చేసినాడు.

To Mend, mend, *v. n.* గుణపడుట, స్వస్థమౌట. his health is *ing వాడికి వొళ్లు కుదురుగా వున్నది. matters are *ing యిప్పుడు వాసిగా వున్నది.

Mendacious, *adj.* అబద్ధమైన, అసత్యమైన, అబద్ధికు అయిన.

Mendacity, men-dac'i-ty, *n.s.* అబద్ధాలాడే గుణము. Johnson says Falsehood.

Mender, mend'ĕr, *n. s.* చక్కబెట్టేవాడు, బాగుచేసేవాడు.

Mendicant, men'di-cant, *adj.* బిచ్చగాడైన, యాచకుడైన.

Mendicant, men'di-cant, *n. s.* బిచ్చగాడు, యాచకుడు. a religious * సన్యాసి, బైరాగి, పకీరు. a naked religious * అవధూత. to become a * సన్యసించుట, బైరాగియౌట.

Mendicity, *n. s.* the life of a beggar యాచకము, భిక్షము, తిరిపెము.

Mends, *n. s.* See Amends.

Menial, mēn'yal, *adj.* నీచమైన, దాస్యమైన. * employment నీచవృత్తి, దాస్యవృత్తి.

Menial, mēn'yal, *n. s.* పనివాడు, దాసుడు, పరిచారకుడు చాకిరీవాడు.

Menses, *n. s.* ముట్టు, అంటు, ఋతుకాలము.

Menstrual, mens'trŭ-al, *adj.* ఋతు సంబంధమైన, ముట్టు సంబంధమైన.

Menstruation, *n. s.* ఋతువు. during * ఋతుకాలమునందు.

Menstruous, mens'trŭ-us, *adj.* అంటుగా వుండే, ముట్టుగా వుండే, ఖాండవ దూరముగా వుండే. a * woman రజస్వల.

Menstruum, mens'trŭ-um, *n. s.* Any liquor used as a dissolvent, or to extract the virtues of ingredients by infusion, or decoction, లోహము కరగడమునకు మాటుగా వుండే ద్రావకము, అయా వస్తువులలోని సత్తను గుంజుకొనే ద్రవద్రవ్యము. water is universal * నీరు అన్నిటిని భేదిస్తున్నది, కరగదీస్తున్నది. an oily * వస్తువులను కరగదీసే తైలరూపమైన మాటు.

Mensuration, men-shŭ-rā'shon, *n. s.* భూమిని కొలిచే శాస్త్రము, క్షేత్రగణితము.

Ment, (the affix ప్రత్యయము) తనము. Thus; government దొరతనము.

Mental, men'tal, *adj.* మానసికమైన. * anguish మనోవ్యాధి. * powers మనోశక్తి.

Mentally, *adv.* మనసా, మానసికముగా, మనసులో. silently తూష్ణీం.

Mention, men'shon, *n. s.* ఉదాహరించడము, చెప్పడము, అనడము, వ్రాయడము. he made * of you నిన్ను గురించి మాట్లాడినాడు. he made * of this in his letter అతని జాబులో దీన్ని వ్రాసినాడు.

To Mention, mon'shon, *v. a.* ఉదాహరించుట, చెప్పుట, వ్రాసుట. he *ed you నిన్ను గురించి మాట్లాడినాడు, నీ ప్రస్తావము చేసినాడు. do not * my name నా పేరు యెత్తవద్దు. he did not * this in his letter దీన్ని అతని జాబులో వ్రాయలేదు.

Mentioned, *adj.* ఉదాహరించిన, చెప్పిన, వ్రాసిన.

Mercall, *n. s.* (Madras measure) తూము.

Mercantile, mer'can-tile, *adj.* వర్తక సంబంధమైన.

వర్తకమును గురించిన. * arrangements వర్తక బందోబస్తు. * pursuits వర్తకవృత్తి. * affairs వర్తక వ్యాపారము.

Mercenary, mer'ĉė-nar-y, *adj.* ద్రవ్యాశగల, దుడ్డు కుపాటువడే దుడ్డే ప్రధానముగాయెంచే. * troops పరదేశస్థులైన కూలి సిపాయీలు. a * Judge లంచగొట్టైన న్యాయాధిపతి. he is very * దుడ్డుకై నీచవృత్తిలో ప్రవేశించేవాడు.

Mercenary, mer'ĉė-nar-y, *n. s.* పరదేశస్థుడైన కూలి సిపాయి.

Mercer, mer'ĉér, *n. s.* పట్టుబట్టలు అమ్మేవాడు.

Mercery, mer'ĉěr-y, *n. s.* పట్టుబట్టలు అమ్మే వర్తకము.

Merchandise, mer'chan-dïse, *n. s.* వర్తకము, వ్యాపారము. వాణిజ్యము, సరుకు.

Merchant, mer'chant, *n. s.* వర్తకుడు.

Merchantman, mer'chant-man, *n.s.* వర్తకపు వాడ.

Merciful, mer'ĉi-fŭl, *adj.* దయాళువైన, దయగల.

Mercifully, mer'ĉi-fŭl-ly, *adv.* దయగా, కరుణతో.

Mercifulness, *n. s.* కరుణ, దయ.

Merciless, mer'ĉi-less, *adj.* నిర్దయాత్మకమైన, క్రూరమైన.

Mercilessly, *adv.* నిర్దయాత్మకుడై, క్రూరుడై.

Mercurial, mer-cū'ri-al, *adj.* పాదరససంబంధమైన. * pills రసగుళికలు. or volatile చపలమైన, చంచలమైన, అస్థిరమైన. a man of * temperament చలచిత్తుడు, పాదరసము వంటివాడు అనగా బుద్ధికుశలత గలవాడు.

Mercury, mer'cū-ry, *n. s.* or quicksilver పాదరసము. the planet బుధుడు. the demi-god నారదుడు.

Mercy, mer'ĉy, *n.s.* కనికరము, మంచితనము, కరుణ, కృప, దయ. he shewed them no * వాండ్ల యందు క్రౌర్యము చేసినాడు. have * upon me కరుణించు, కృపచెయ్యి. the village now lies at their * ఆ వూరు వాండ్ల చేతిలో బడ్డది, అనగా ఆ వూరిని ముంచినా వాండ్లే, తేల్చినా వాండ్లే. he was now at the * of the tiger యింతలో వాడు పులి చేత చిక్కినాడు. he left the books outside at the * of the wind and weather గాలి వచ్చునో వాన వచ్చునో యని విచారించక ఆ పుస్తకములను బయిట బడవేసినాడు. he left the door open at the * of every thief యెవడైనా ఒక దొంగ దూరబోతా డని తెలిసి తలుపు తెరిచిపెట్టినాడు. they are now at his * వాండ్లను ముంచినా అతనే తేల్చినా అతనే. they were left to the * of the waves అలల్లో తగులుకొన్నారు. O mercy mercy! అయ్యో యెయ్యో.

Mercy-seat, *n. s* కృపాసనము, F†. H†. అవరణము D†. కరుణాసనం A†. శాంతికము. W. But ἱλαστήριον (like the Hebrew *Kafōreth*) does not mention a *seat* and might more truly be rendered దయామూచకము. even Martyn in his Persion version says (Hebr. IX. 5.) *takht-i-marhamat.*

Mere, mēre *adj.* వట్టి, ఉత్త, శుద్ధ. this is * nonsense యిది వట్టి పిచ్చితనము. * spite వట్టి వైరము. these are * lies యివి శుద్ధ అబద్ధాలు.

Mere, mēre, *n s.* (a lake) చెరువు.

Merely, mēre'ly, *adv.* పూరికె. మాత్రము. I was * looking at it పూరికె దాన్ని చూస్తూ వుంటిని, దాన్ని చూస్తూ వుండినది మాత్రమే. I * went there నేను అక్కడికి పోయినది మాత్రమే. నేను అక్కడికి పోయినది వూరికె. though you * touch it నీవు పూరికె దాన్ని అంటినప్పటికిన్ని. I was at that time * a boy నేను అప్పట్లో వట్టి పిల్లకాయగా వుంటిని. he told * this వాడు యింతే చెప్పినాడు. వాడు చెప్పినది యింతే. * for her ఆమె కోసరమే.

Meretricious, mer-ė-trish'us, *adj.* లంజరీతిగా వుండే, వట్టిమినుకైన, నిరర్థకమైన. * tricks వట్టి పితలాటకములు. * ornament వట్టి పై మినుకుగా వుండే సొమ్ము. this poem is full of * ornament యిది పిచ్చి శృంగారముల పుట్ట.

Meretriciously, *adv.* లంజరీతిగా, నిరర్థకముగా.

To Merge, *v. a.* ముంచుట. the question where in all others *d is this: were they the sons or not వాండ్లు ఆయన కొడుకులా కారా అనే ప్రశ్నలో అన్ని అడిగిపోయినది.

Meridian, mė-rid'yan, *n. s.* మధ్యాహ్నము, ఉచ్చము. Anti * మధ్యాహ్న పూర్వము. Post * మధ్యాహ్నోత్తరము. at this time his glory reached it's * యిది అతని కీర్తి పూర్ణాయదశగా వుండెను. or the line on the globe భూగోళము నడమ వుత్తర దక్షిణముగా వుండే రేఖ. Hydrabad is nearly in the * of Trichinopoly హైద్రాబాదున్ను తిరుచినాపల్లిన్ని సుమారు వుత్తర దక్షి

చాలుగా వుంటవి. the remark that he made was calculated for their * వాడు చెప్పినమాట వాండ్ల యోగ్యతకు అనుకూలముగా వున్నది.

Meridian, mé-rid'yan, *adj.* మధ్యాహ్నపు. the * sun మధ్యాహ్నసూర్యుడు. a * line భూగోళము మీద వుత్తర దక్షిణముగా వుండే రేఖ. in her * beauty దాని సౌందర్యోత్కర్షదశలో.

Merit, mer'it, *n. s.* గుణము, యోగ్యత, అతిశయము. he had the * of supporting them వాండ్లను సంరక్షించిన పుణ్యము వాడికి కలిగినది. he had the * of confessing his crime తప్పును వొప్పుకొన్నాడనే ఘనత వాడికి కలిగినది. he had no great * in knowing French, for his mother was a French woman వాడితల్లి ఫ్రెంచిది గనుక వాడికి ఫ్రెంచి తెలియడము అతిశయముకాదు. he is a man of * గుణవంతుడు, యోగ్యత గలవాడు. a man of no * అయోగ్యుడు. he made a * of paying his debts తన అప్పులను చెల్లించడమే వొక ధర్మమన్నాడు. he makes a * of supporting his mother తన తల్లిని కాపాడడమే వొకపుణ్యమంటాడు. the * fostering minute శిష్టపరిపాలన నిర్ణయ పత్రిక, అనగా ఆయా వుద్యోగస్థుల యోగ్యతలను యేర్పరచి వ్రాసిన పత్రిక. he has the * of having discovered that art యీ శాస్త్రమును చేసిన పుణ్యము వాడిది. he got his *s వాడికి తగినట్టు జరిగినది. we tried the case on it's *s ఆ వ్యాజ్యము యొక్క మూలమును పట్టి విచారిస్తిమి. the Judge went into the *s of the case ఆ వ్యాజ్యము యొక్క సారాంశమును విచారించినాడు. do you know the relative *s of these two grammars? యీ రెండు వ్యాకరణములకు వుండే తారతమ్యము నీకు తెలుసునా.

To Merit, mer'it, *v. a.* పాత్రుడౌట, అర్హుడౌట, యోగ్యుడౌట. he *s punishment వాడికి శిక్ష కావలసినదే. he *s reward వాడికి బహుమానము కావలసినదే. one who *s favor అనుగ్రహానికి అర్హుడైనవాడు. one who *s punishment శిక్షకు అర్హుడైనవాడు. this *s enquiry యిది విచారించ దగ్గదైనది. this *s attention యిది విమర్శించ వలసినదే. they were punished as their crimes *ed వాండ్ల తప్పుకు తగినట్టు శిక్షించబడ్డారు. he *s well వాడు యోగ్యుడే, గుణవంతుడే.

Meritorious, mer-i-tō'ri-us, *adj.* యోగ్యమైన. a * act పుణ్యము, సత్కర్మము, సుకృతము. a * woman యోగ్యురాలు.

Meritoriously, *adv.* యోగ్యముగా. he exerted himself very * బహుయోగ్యముగా పాటుబడ్డాడు.

Meritoriousness, *n. s.* యోగ్యత.

Merlin, mer'lin, *n. s.* వొక విధమైన డేగ.

Mermaid, mer'mād, *n. s.* నాగకన్యక, ఊర్ధ్వభాగము స్త్రీ రూపుగానున్ను అధోభాగము చేప రూపుగానున్ను వున్నట్టు కవులు వర్ణించే సముద్ర కన్యక.

Merrily, mer'ri-ly, *adv.* ఉల్లాసముగా, వేడుకగా, సంబరముగా.

Merrimaking, *n. s.* పండుగ, విందు, వేడుక, సంబరము.

Merriment, mer'ri-ment, *n. s.* వేడుక, సంబరము, తమాషా, ఉల్లాసము.

Merry, mer'ry, *adj.* నవ్వే, నవ్వించే, హాస్యకరమైన, ఉల్లాసముగా వుండే. comfortable, agreeable (this is the ancient sense) సుఖమయిన ఇష్టమైన. this story made them very * యీ కథకు పూరిగా నవ్వినారు. he is a * fellow ఉల్లాస పురుషుడు. a * story నవ్వించేకథ. they made * all night రాత్రియంతా వేడుకగా వుండినారు. he made * with the news ఆ సమాచారమును యెగతాళి కింద పెట్టినాడు. he made * with the letter ఆ జాబును యెగతాళి పట్టించినాడు.

Merryandrew, mer-ry-an'drū, *n. s.* హాస్యగాడు.

Merry-go-round, *n. s.* రంగులరాట్నము.

Merry-making, *n. s.* పండుగ, విందు, సంబరము, వేడుక.

Merry-man, *n. s.* బంటు, చెలికాడు.

Merry-thought, mer'ry-thôt, *n. s.* వేడుకమాట. a bone కోడి రొమ్మున వంకలుగా వుండే యెముక.

Meseems, mé-sēms', *impersonal verb.* It seems to me నాకు తోలు నాకు తోస్తున్నది.

Mesentery, mes'en-ter-y, *n. s.* కడుపులోని వొక భాగము, పేగులనడిమిభాగము.

Mesh, mesh, *n. s.* కన్ను, వలకన్ను.

Mesmer, *n. s.* యోగనిద్ర ఉపాయము కనిపెట్టినవాని పేరు. Mesmerism కావలసినప్పుడు యోగనిద్ర వచ్చేటట్టు చేసే శాస్త్రము. See the London Athenæum 28th December, 1844, page 1198, and No. 555 and 556. To Mesmerise, See Fascinate. In Mesmerism you can put your neigh-

bour to sleep; in Yoga you act solely on yourself.

Mess, mess, *n. s.* భోజనము, ఆహారము, పొత్తు భోజనము, వడ్డించిన భోజనము. she brought him a * of food వాడికి భోజనము తీసుకవచ్చినది. he and I were in the same * వాడు నేను పొత్తుగా భోజనముచేస్తూ వుంటిమి. she gave me a * of milk త్రాగడానికి నాకు కొంచెము పాలు యిచ్చినది. they sent him a * of greens వాడికి కూరలు పంపినారు. you have got into a fine * నీవుగా తెచ్చి పెట్టుకొన్నదంధే. స్వయంకృతానర్థమే. you have got me into a fine * నాకు యెక్కడి దంధి తెచ్చి పెట్టినావోయి. these papers are in a * of confusion ఆ కాకితాలు గందరగోళముగా వున్నవి. కలగూరగంపగా వున్నవి.

To Mess, mess, *v. n.* భోజనముచేసుట, పొత్తుగా భోజనముచేసుట. we *ed together for ten days పది దినాలు పొత్తుగా భోజనముచేస్తూ వుంటిమి.

Message, mes'sāge, *n. s.* చెప్పిపంపిన సమాచారము. వర్తమానము. సందేశము.

Messenger, mes'sen-jĕr, *n. s.* దూత, సమాచారము తీసుకొనిపొయ్యే మనిషి, హర్కారా. my wife was the * నా పెండ్లాముతో చెప్పి పంపిస్తిని.

Messiah, mes-sī'a, *n. s.* మస్సీహ, అనగా అభిషిక్తుడు క్రీస్తు.

Messieurs, mesh'ūrz, *n. s. plu.* దొరలు. యీశబ్దమును Messrs. అని పుటాక్షరములుగా వ్రాస్తారు.

Messing, *n. s.* పొత్తుభోజనము.

Messmate, mess'māte, *n. s* పొత్తుగా భోజనముచేసే వాడు. *s పొత్తుగా తినేవాండ్లు.

Messuage, mes'suāge, *n. s.* కాపురమువుండే యిల్లు, నివాసస్థానము.

Met, met, the *past* and *part.* of Meet. సంబంధించినది, సంధించిన. See To Meet.

Metacarpus, *n. s.* మణికట్టు.

Metal, met'al. *n. s.* లోహము. the precious *s వెండి, బంగారు. mixed * పంచలోహము. bell * కంచు. jeweller's gold మట్టబంగారు. this tries his * (See Mettle) యిందువల్ల వాడికి ధైర్యము వుండేది లేనిది తెలుస్తున్నది. regarding a road * means brick or stone. See Unmetalled.

Metallic, mē-tal'lic, *adj.* లోహసంబంధమైన, లోహమయమైన. this water has a * taste యీ నీళ్ళు చిలుముగా వున్నది.

Metallurgist, *n. s.* లోహశాస్త్రజ్ఞుడు.

Metallurgy, met'al-lur-ğy, *n. s.* లోహశాస్త్రము.

Metamorphose, met-a-mŏr'fōse, *n. s.* దేహాంతరము, రూపాంతరము, మారురూపు.

To Metamorphose, met-a-mŏr'fōse, *v. a.* రూపాంతరముచేసుట. మారురూపుచేసుట. the curse *d her into a rock శాపముచేత అది రాయి అయినది.

Metamorphosed, *adj.* రూపాంతరముచేయబడ్డ, మారురూపుచేయబడ్డ. the woman was * into a crocodile అది మొసలి యైపోయినది. Ahalya was *into a stone అహల్య శిలారూపమైనది.

Metamorphosis, met-a-mŏr'fō-sis, *n. s* See Metamorphose

Metaphor, met'a-for, *n. s.* ఉపమ, ఉత్ప్రేక్ష, ఉపమాలంకారము, శ్లేష. the following are instances: "that commentary is a perfect gem" ఆ వ్యాఖ్యానము రత్నము. money has wings రూకలకు రెక్కలు వస్తవి, అనగా ఐశ్వర్య మస్థిరము. In a verse నరినరి మంచిమాటలు, ప్రబంధమునా జలరాని దానిలోపల నెరుసుల్ గణింతురె యపారము తా మణులెల్ల మందగన్. Also గీర్వాణాదన్య సంచారవిద్వన్ మత్తేభ శృంఖలం.

Metaphorical, met-a-for'ic-al, *adj.* భావగర్భితముగావుండే, ఉపమానముగావుండే, శ్లేషగావుండే. a * expression ఉపమ, సామ్యము, భావగర్భితమైనమాట. See instances at the words.

Metaphorically, *adv.* భావగర్భితముగా, ఉపమానముగా, శ్లేషగా. See instances of this word at the word Lap, fascination, facinate.

Metaphrase, met'a-frāse, *n. s.* ప్రతిపదము.

Metaphysical, met-a-fiz'ic-al, *adj.* విశేషమైన, ఆస్తికతకి సంబంధమైన, తర్క సంబంధమైన, తత్వవిచార సంబంధమైన, అప్రత్యక్షమైన. Supernatural or preternatural అతిశయమైన.

Metaphysicks, *n. s.* "The science of the general affections of things subsisting" (Watts)తత్వము. some say అనుభవవిద్య. See Coleridge's Biogr. Lit. 2. 300.

Metastasis, mē-tas'ta-sis, 'Translation or removal' (Harvey) వైకల్యము, విపరీతభావము. See Coleridge's note on Southey's Wesley, 1. 258.

Metayar, *n.s.* పాయకారి. *paya-kari* "The Metayer

is a peasant tenant extracting his own wages and subsistence from the soil. He pays a *produce* rent to the owner of the land from which he obtains his food. The landlord, besides supplying him with the land on which he lives, supplies him also with the *stack* by which his labour is assisted." Jones on Wealth, 1831. Chap. III. Sect. 1.

To Mete, mēte, *v. a.* కొలుచుట, కొలతవేసుట. he *ed out equal justice to them యిద్దరికిన్ని సరిగ్గా విధించినాడు. * yard కొలగోల, గజకోల. he *d out the corn ఆ ధాన్యమును కొలిచి యిచ్చినాడు.

Metempsychosis, mė-temp-sy-cō'sis, *n. s.* పునర్జననము. దేహాంతరమును యెత్తడము. Christians do not believe in the * క్రీస్తుమతస్థులు పునర్జన్మము కద్దని నమ్మరు.

Meteor, mēt'yor, *n. s.* ఆకాశమందు కణమగుపడి మరుగైపొయ్యే జ్యోతి మొదలైనవి. prosperity is a mere * ఐశ్వర్యము క్షణభంగురము. this * led him astray యీమాయచేత పొరబాటుపడ్డాడు.

Meteorological, mėt-yō-rō-loĝ'i-cal, *adj.* ఆకాశమందు కణ మగుపడి మరుగై పొయ్యే జ్యోతి మొదలైనవాటి సంబంధమైన. a * register ఆకాశమందు వింతగా అగుపడే జ్యోతి గాలివాన మొదలైనవాటి యాదస్తు.

Meteorologist, *n. s.* ఆకాశమందు కణ మగుపడి మరుగై పొయ్యే జ్యోతి గాలివాన మొదలైనవాటిని విచారించే శాస్త్రి.

Meteorology, mėt-yō-rol'ō-ĝy, *n. s.* ఆకాశమందు కణ మగుపడి మరుగై పొయ్యే జ్యోతి గాలివాన మొదలైనవాటిని విచారించేశాస్త్రము.

Meter, mē'tĕr, *n. s.* కొలిచేవాడు. See To Mete.

Metheglin, mė-theg'lin, *n. s.* తేనెతోచేసిన పానకము.

Methinks, mė-thingks', *v. impersonal* తోస్తున్నది, కాబోలు. సుమీ, గదా. * this is wrong యిది అన్యాయము సుమీ. Methought తోచినది.

Method, meth'od, *n. s.* క్రమము, విధము, రీతి, యుక్తి, ఉపాయము. he therefore adopted another * గనుక వేరే యుక్తి చేసినాడు. by gentle *s నయాన, మంచితనముగా.

Methodical, mė-thod'ic-al, *adj.* క్రమమైన, అనుపూర్వకమైన.

Methodically, mė-thod'ic-al-ly, *adv.* క్రమముగా, అనుపూర్వకముగా.

To Methodise, meth'ō-dīze, *v. a.* క్రమపరచుట, యేర్పాటుచేసుట.

Methodism, *n. s.* క్రీస్తుమతములో నొకశాఖ.

Methodist, meth'ō-dist, *n. s.* ("one who lives according to the method laid down in the Bible." Wesley Works XIV. 359) క్రీస్తుమతములో నొకశాఖవాడు.

Methodistical, *adj.* వీరమతస్థుడైన, అనగా వీర, క్రూర, దుష్ట మాయదైన కపటదైన, యిది దూషణ శబ్దము.

Methodistically, *adv.* వీరమతస్థుడై, అనగా వీరుడై, క్రూరుడై, దుష్టుడై.

Methought, mėthôt', (the *past tense* of 'Methinks.') నాకు తోచినది.

Metonymy, mė-ton'y-my, *n. s.* ఉత్ప్రేక్ష, అన్యాపదేశము.

Metre, mē'tĕr, *n. s.* ఛందము, గణము, వృత్తము. long * పదము. short * దరువు. common * ద్విపద.

Metrical, met'ric-al, *adj.* ఛందోబద్ధమైన. a * arrangement శ్లోకముగా యేర్పరచడము.

Metropolis, mė-trop'ō-lis, *n. s.* రాజధాని, ప్రధాన నగరము. the * usually means London. The * of India అనగా కల్కత్తా.

Metropolitan, met-rō-pol'i-tan, *n. s.* ఆర్చిబిషపు, ప్రధానబిషపు, అస్థాన బిషపు, రాజగురువు.

The Metropolitan, met-rō-pol'i-tan, *adj.* రాజధాని సంబంధమైన. the * newspapers పట్నములో పుట్టే ప్రసిద్ధ పత్రికలు.

Mettle, met'tle, *n. s.* తేజస్సు, తెంపు, ధైర్యము, చురుకు, ఉత్సాహము, ఉద్రేకము. a man of * తేజస్వి, తేజోవంతుడు. this put him on his * యిందువల్ల విజృంభించినాడు, రేగినాడు. this put him quite off his * యిందువల్ల వాడి చురుకు అణిగినది. they are now upon their * about this దీన్ని గురించి అందరు యిప్పుడు గుజగుజ లాడుతారు.

Mettled, met'tld, *adj.* తేజస్సుగల, చురుకుగల, తెంపుగల, ధైర్యముగల, ఉత్సాహముగల, ఉద్రేకముగల.

Mettlesome, met'tle-sum, *adj.* తేజస్సుగల, చురుకు

గల, తెంపుగల. ధైర్యముగల. ఉత్సాహముగల, ఉద్రేకముగల.

Mew, mū, or **Mews,** *n. s.* a cage గూడు. an enclosure దొడ్డి, పెరడు. for horses తబేలా, లాయము. or sea-fowl వొకవిధమైన సముద్రపు పక్షి.

To Mew, mū, *v. a.* గూట్లో వేసుట, దొడ్డిలో తోలుట, లాయములో కట్టుట.

To Mew, mū, *v.n.* కూసుట, మూలుగుతూ యేడ్చుట, యిది పిల్లి, బిడ్డ, వీటిని గురించిన మాట. the cat was *ing పిల్లి కూస్తూ వుండెను. the child *s బిడ్డ మూలుగుతూ యేడుస్తున్నది.

Mewling, *n. s.* పిల్లి కూత.

Mezereon, *n. s.* వొక విధమైన ఆకుతెముడు చెట్టు.

Mezzotinto, met-sō-tin'tō, *n. s.* "or, the black method of engraving" మధ్యవర్ణము, అనగా వొకవిధమైన రాగి అచ్చుతో వేసిన చిత్రము.

Miasmata, *n s.* or fumes విషము, వాస్పము, అనగా పాసిన, లేక మురిగిన వస్తువుల యొక్క రోగకారియైన ఆవిరి.

Mica, *n. s.* అభ్రకమువంటి వొకవిధమైన రాయి.

Micaccous, *adj.* అభ్రకరాతి సంబంధమైన.

Mice, mīce, *n. s.* the *plu* of Mouse చుండెలుకలు, చిట్టెలుకలు.

Michaelmas, mik'el-mas, *n. s.* సెప్టెంబరు నెల ౨౯దో తేది వచ్చే వొక పండుగ.

To Miche, *v n.* దాగుట (a provincial word still in use; See Christian Observer, 1884. p. 116.)

Micher, mī'chĕr, *n. s.* దొంగ.

Mickle, *adj.* వానా, నిండా, యిది ప్రాచీన శబ్దము.

Microcosm, mī'crō-coṡm, *n. s.* సూక్ష్మప్రపంచము. యీ శబ్దమువల్ల మనిషి యని అర్థమౌతున్నది.

Micrometer, mī-crom'ē-tĕr, *n. s.* అతిసూక్ష్మమైన దాన్ని కొలిచే వొకవిధమైన ఆయుధము.

Microscope, mī'crō-scōpe, *n. s.* అతిసూక్ష్మమైన వస్తువులను చూచే భూత అద్దము.

Microscopic, mī-crō-scop'ic or,-ical, *adj.* అతి సూక్ష్మమైన వస్తువులను చూచే భూతఅద్ద సంబంధమైన. or diminutive అతిసూక్ష్మమైన, అతిస్వల్పమైన.

Mid, mid, *adj.* నడిమి. మధ్యమ. * space మధ్యమ ప్రదేశము.

Midcourse, *n. s.* సగం దూరము.

Mid-day, mid'dā, *n, s.* మధ్యాహ్నము.

Middle, mid'dle, *adj.* నడిమి నడి. the * finger నడిమివేలు. పామువేలు. a * man మధ్యస్థుడు. the * classes సామాన్యులు. it was a * sized horse ఆ గుర్రము నడితరముగా వుండినది. a * aged man నడివయస్సుగా వుండేవాడు. the * verb స్వార్థక్రియ. అనగా తెచ్చుకొను, కట్టించుకొను, వ్రాయించుకొను. యిట్లా కొను అనే ఆదేశముగల క్రియలు.

Middle, mid'dle, *n. s.* మధ్యము, ముధ్యభాగము, నడుము. in the * of their quarrel వారి జగడము నడమ. the very * నట్టనడమ. he cut the * out నడిమి భాగమును కోసి యెత్తినాడు. In the * of the court నడిముంగిట. "*about the * of the day* usually means, in English, between two and four o'clock" so specified in a letter from William Pitt to Wellesley. Blackw. Apr. 1846, p. 401.

Middle-aged, mid'dle-āġd, *adj.* నడివయస్సుగల, నడివయస్సుగా వుండే.

Middlemost, mid'dle-mōst, *adj.* నడమ వుండే, నడిమి.

Middling, mid'dling, *adj.* నడితరమైన, సామాన్యమైన. the water is in * abundance నీళ్లు కొద్దిపాటిగా వున్నవి, చాలీ చాలములుగా వున్నవి. wood of a * description మధ్యుకర్ర says the Tariff.

Midge, midġe, *n. s.* చీకటీగ, ముసుము నన్నదోమ, కొతిమెర పురుగు.

Mid-heaven, mid'hevn, *n. s.* అంతరిక్షము.

Midland, mid'land, *adj.* నడిభూమిలో వుండే.

Midleg, mid'leg', *n. s* చిరితొడ.

Midmost, mid'mōst, *adj.* నడిమి, నడమ వుండే.

Midnight, mid'nīt, *n. s.* అర్ధరాత్రి. నిశీథము. * employment నిశిరాత్రి పని.

Midriff, mid'riff, *n s.* పొట్ట. రొమ్ముకు కడుపుకు మధ్య వుండే చర్మము.

Midshipman, mid'ship-man, *n. s* వాడ పని నేర్చుకొనేటందుకు శిష్యుడుగా వుండే దొరకొడుకు, వాడలో పని నేర్చుకొనే దొరబిడ్డ.

Midst, midst, *n. s.* నడమ. he stood in the * of them వాండ్ల నడమ నిలిచినాడు. in the * of the house నట్టింట్లో. the * of the river నట్టేరు. in the * of the storm గాలివానలో. in the *

of all this distress యింత కొందరకో.

Midstream, mid'strēm, *n. s.* నది ప్రవాహము.

Midsummer, mid'sum-mėr, *n. s.* మంచి యెండా కాలము, దీన్ని క తైరదినా అంటారు. * holidays వేసంగి శలవు.

Midway, mid'wā, *adv.* నడిదోవ, సగం దూరము.

Midwife, mid'wīfe, *n. s.* మంత్రసాని. a man * మంత్రసానితనము చేసే డాక్టరు.

Midwifery, mid'wif-ry, *n. s* మంత్రసానితనము.

Midwinter, mid'win-tėr, *n. s.* నిండా చలికాలము.

Mien, mēn, *n. s.* ఆకారము, రూపు, ఠీవి, వైఖరి. she was not a pretty woman but she had a noble * అది అంత అందకత్తె కాకపోయినా దాని యొక్క ఠీవి ఘనము.

Miff, *n. s.* Displeasure. (See Huff) he took * అసహించుకొన్నాడు, అలిగినాడు.

Might, mīt, (*past* of May,) May అనే సహాయ క్రియకు భూతకాలము. you * go there నీవు అక్కడికి పోవచ్చును, పోతే దేమి. he * stay వాడు వుండగలడు, వుండవచ్చును. they * die వాండ్లు వొక వేళ చత్తురు. he * have said so వాడు అట్లా చెప్పి వుండవచ్చును. he * go if he choose వాడికి పోవలెనని వుంటే పోవచ్చును.

Might, mīt, *n. s.* శక్తి, ప్రాణ బలము. a man of * పరాక్రమవంతుడు. with * and main యావచ్ఛక్తితో, యావద్బలముతో.

Mightily, mīt'i-ly, *adv.* మహా, మిక్కిలి, అత్యంతము.

Mightiness, *n. s.* మహారాజరాజశ్రీ సమానమైన పట్టము. their high *es the states of Holland మహారాజరాజశ్రీ వొలందు ప్రభువులు.

Mighty, mīt'y, *adj.* శక్తిగల, బలముగల. a * army మహత్తైన సేన. is that any * matter? అది వొక ప్రహ్మాండమా. a * fine business బంగారు పని * easy దొడ్డసులభము, యీ రెండున్ను నీచ తిరస్కారపు మాటలు.

Mignonette, min-yō-nette', *n. s.* వొక విధమైన పుష్పము.

To Migrate, mī'grāte, *v. a.* వలసపోవుట, దేశము విడిచి మరి వొక దేశానికి పోవుట, యిది ముఖ్యముగా పక్షులను గురించినమాట.

Migration, mī-grā'shon, *n. s.* వలస, దేశము విడిచి మరియొక దేశానికి పోవడము.

Migratory, mī'gra-tor-y, *adj.* వలసపోయ్యే. gypsies have * habits యెరుకలవాండ్లు దేశ దిమ్మరులు.

Milch, milsh, *adj.* పాడి, పాలిచ్చే. a * cow పాడి ఆవు, పిండే ఆవు. * kine పాడి ఆవులు, పిండే ఆవులు.

Mild, mīld, *adj.* సాధువైన, శాంతమైన, సౌమ్యమైన, మంచి. a man of * temper సాత్వికుడు, శాంతుడు. * sunshine నీరెండ. as cheese or beer తీపైన కారములేని. even taken in it's *est sense this was unjust దీన్ని యెంత సాత్వికముగా విచారించినా యిది అన్యాయము.

Mildew, mil'dū, *n. s.* బూజు, పాచి, కాటుక.

Mildewed, *adj.* బూజుపట్టిన, పాచిపట్టిన, కాటుక పట్టిన. a * field కాటుక పట్టిన పయిరు.

Mildly, mīld'ly, *adv.* శాంతముగా, సాత్వికముగా.

Mildness, mīld'ness, *n. s.* శాంతము, సౌమ్యము, సాధుత్వము.

Mile, mīle, *n. s.* అరకోసు, ౧౭౬౦ గజాలదూరము. one cose is about two miles and one amada is about ten miles వొకకోసు సుమారు రెండు మైళ్ళున్ను వొక ఆమడ సుమారుపది మైళ్ళున్ను వుంటవి.

Milestone, mīle'stōne, *n. s.* అరకోసెడు దూరమని తెలియడానకై పాతివుంచేరాయి.

Miliary, mil'ya-ry, *n. s.* eruption కుక్కముండ్లు called in Tamil வேர்க்குரு

Militant, mil'i-tant, *adj.* యుద్ధసన్నద్ధులైన. the church * పోరాడే భక్తులు, అనగా ఇహమందు వుండే భక్తులు.

Military, mil'i-tar-y, *adj* ఆయుధజీవియైన, కత్తి కట్టియైన, దండునంబంధమైన. he leads a * life ఖడ్గజీవిగా వున్నాడు. a * man దండువాడు. a * dress దండుపుడుపు. the * దండువాండ్లు, కత్తి కట్టివాండ్లు.

To Militate, mil'i-tāte, *v. n.* విరోధించుట, ప్రతికూలమౌట, అడ్డమౌట. this *s against the rule యిది సూత్రానికి విరోధిస్తున్నది, విరుద్ధముగా వున్నది. this *s in their favour యిది వారికి సానుకూలముగా వున్నది.

Militia, mi-lish'ya, *n. s.* రాణువ సిబ్బంది, కట్టుబడి వాండ్లు. a * man కట్టుబడిబంటు.

Milk, milk, *n. s.* పాలు, క్షీరము. a curdled

పెరుగు, దధి. sour * మజ్జిగ. of plants చెట్టు యొక్క పాలు. cocoanut * టెంకాయనీళ్ళు. * and dairy produce in general పాడి. a cow in * పాడిఆవు. milk-warm వెచ్చని. a * and water poem జబ్బు కావ్యము, పనికిమాలిన కావ్యము. the * of human kindness దయారసము. a * fever బాలింతజ్వరము.

To Milk, milk, *v. a.* పిండుట, పితుకుట.

Milkhedge, *n. s.* (The plant called Euphorbia) జెముడు. in Tamil called తిరుకళ్ళి. In Sanc. సింహుండము.

Milkiness, milk'i-ness, *n. s.* శాంతము, సాత్వికము.

Milking, *n. s.* పాలుపితకడము, పిండడము.

Milkmaid, *n. s.* పాలది, పాలపనిమీద వుండేటది.

Milkman, *n. s* పాలవాడు, పాలపనిమీద వుండేవాడు.

Milkpail, *n. s.* పాలతొట్టి, పాలముంత.

Milkpan, *n. s.* పాలచట్టి.

Milkpottage, *n. s.* క్షీరాన్నము.

Milksop, milk'sop, *n. s.* వెర్రిముఖము.

Milkteeth, *n. s.* పాలపండ్లు.

Milkwarm, *adj.* గోరువెచ్చని.

Milkwhite, milk'hwīte, *adj.* పాలవన్నెగల, క్షీర వర్ణమైన.

Milkwoman, *n. s.* పాలది, మజ్జిగది.

Milky, *adj.* తెల్లని, పాలవంటి.

Milky-way, milk'y-wā, *n. s.* నక్షత్రవీధి.

Mill, mill, *n. s.* యంత్రము, తిరగలి. corn * గోధుములను పిండిచేసే యంత్రము. hand * చెయితిరగలి. oil * గానుగ. sugar * చెరుకుగానుగ. water * నీళ్ళవేగముచేత తిరిగే యంత్రము. wind * గాలిచేత తిరిగే యంత్రము. powder * తుపాకిమందుచేసే యంత్రము. a cloth * గుడ్డలుగట్టనచేసే యంత్రము.

To Mill, mill, *v. a.* విసురుట, పిండిచేయుట, నలగ్గొట్టుట. to * cloth ఉగ్గించుట.

Milldam, mill'dam', *n. s.* యంత్రానికి నీళ్లుపారడానకై అడ్డకట్టినకట్ట.

Milled, *adj.* విసిరిన, పిండిచేసిన, నలగ్గొట్టిన. a * cloth గట్టనచేసినగుడ్డ, ఉగ్గించినగుడ్డ. a * rupee అంచుకు గీతలుకట్టిన రూపాయి, బండికల్లు రూపాయి, బండి రూపాయి, కంగోరరూపాయి, కల్దారురూపాయి.

Millenium, mil-len'i-um, *n. s.* సహస్రసంవత్సర కాలము, అనగా కొందరిమతము చొప్పున యేసుక్రీస్తు భూలోకమందు వెయ్యేండ్లు రాజ్యము చేయు లోకాంతర కాలము. simply 1000 years సహస్రాబ్దములు. వెయ్యేండ్లు.

Millepedes, mil'lė-pėdz, *or* mil-lep'ė-dėz, *n. s.* రోకటిబండ. See Woodlouse.

Miller, mill'ŭr, *n. s.* పిండివిసిరేవాడు.

Millet, mil'let, *n. s.* నానావిధమైన చిన్న జొన్నలు, చిటిజొన్నలు.

Mill-horse, mill'hŏrse, *n. s.* యంత్రమును యీడ్చే గుర్రము.

Milliner, mil'li-nŭr, *n. s.* దొరసానుల వుడుపులు కుట్టిఅమ్మే స్త్రీ. man * దొరసానుల వుడుపులు కుట్టి అమ్మేవాడు.

Millinery, mil'li-nŭr-y, *n. s* అమ్మడానకై సిద్ధము చేసిన దొరసానుల వుడుపులు.

Million, mill'yon, *n. s.* పదిలక్షలు. the * i. e. the people లోకులు, ప్రజలు. the * believe so అట్లా బహుమంది నమ్ముతారు. she hears the * hum (Cowper,) ప్రజలు అరవడమును విన్నది. one * pounds sterling అనగా కోటిరూపాయలు. they came in *s లక్షల తరబడిగా వచ్చినారు. music for the * లోకరంజక సంగీతము.

Millionnaire, *n. s.* కోటికిపడగ కట్టినవాడు, అతి ధనవంతుడు.

Millpond, *n. s.* యంత్రానికి పారడానకై నీళ్ళు తటాకముగా నిలిచివుండే గుంట.

Millstone, mill'stone, *n. s.* తిరగలి.

Milt, milt, *n. s.* జెన.

Mimetick, *adj.* నాటక సంబంధమైన.

Mimick, *n. s.* వెక్కిరించేవాడు, పరిహాసముచేసేవాడు.

To Mimick, *v. a.* అనుకరించుట, వెక్కిరించుట.

Mimickry, *n. s.* వెక్కిరింపు. వెక్కిరింత.

Mimini, Piminy, *adj.* రవంత, యిది నిండా నీచమాట.

Mimosa, *n. s.* (fetid) అత్తపత్తచెట్టు, అరిమేదము.

Mina, *n. s.* a bird గోరువంకపక్షి, మైనాపిట్ట.

Minaret, *n. s.* మినారు, అనగా మసీదుయొక్క పై స్తంభము.

Minatory, min'a-tor-y, *adj.* బెదిరించే, గద్దించే. * clauses పాపవిధాయక సూత్రములు.

To Mince, minċe, *v. a.* కొందుట, పొడిగా తరుగుట. why should you * the matter? will you give it or not? యేల నీళ్ళు నములుతావు యిస్తావా యివ్వవా. I did not * matters తేటపాక్కారముగా చెప్పినాను.

To Mince, minĉe, *v. a.* కులుకుట. a *ing gait కులుకునడ. *ing language కొంకుమాటలు. a *ing smile ముసిముసినవ్వు. a *ing voice సన్నగొంతు, కీచుగొంతు.

Mince-meat, Minced-meat, *n.s.* కొందిన మాంసము, తునకలుతునకలుగా తరిగిన మాంసము.

Mincingly, minĉ'ing-ly, *adv.* కులుకుగా, కొంకుగా, సంకోచించి. unmincingly సంకోచించక.

Mind, mīnd, *n. s.* మనస్సు. అభిప్రాయము. యిచ్ఛ. బుద్ధి. హృదయము. or recollection జ్ఞాపకము. స్మరణ, తలంపు. have you a * to go? నీకు పోవలెనని మనస్సు వున్నదా. he does not know his own * వాడు చపలుడు, చలచిత్తుడు. I have half a * to go there అక్కడికి పోవలెనని కొంచెము మనస్సు వున్నది. I have a great * to do it దాన్ని చేయవలెనని నాకు నిండా మనస్సు వున్నది. have you a * to this? యిది నీకు యిష్టమా. I let him know my * అతనికి నా అంతర్గతమును తెలియచేసినాను. I am of the same * still నా కిప్పటికి అదే భావము. you must keep this in * నీవు దీన్ని జ్ఞాపకము పెట్టుకోవలసినది. put me in * to go there అక్కడికి పోవడానికి నాకు జ్ఞాపకము చెయ్యి. their grief is never out of my * వాండ్ల వ్యాకులమును గురించి నాకు సదా విచారముగా వున్నది. వాండ్లు పడే వ్యాకులమును నిత్యము తలుస్తున్నాను. you must bear this in * దీన్ని నీవు మరవకోకు. this put your business out of my * యిందువల్ల నీ పనిని మరిచినాను. time out of * అనాదిగా. when this comes to * యిది జ్ఞాపకము వచ్చినప్పుడు. he called to * the advice I had given him నేను చెప్పిన బుద్ధిని జ్ఞాపకము చేసుకొన్నాడు. a man who is out of his * చలచిత్తుడు. a man of sound * స్థిరబుద్ధిగలవాడు. be is of a serious turn of * గంభీర పురుషుడు.

To Mind, mīnd, *v. a.* వినుట, లక్ష్యపెట్టుట. you must * what he tells you వాడు చెప్పేదాన్ని నీవు వినవలసినది he does not * వినడు, లక్ష్యపెట్టడు. I wish you would * what I say నేను చెప్పేమాట యెందుకు వినవోయి. you must not * what he tells you వాడు చెప్పేదాన్ని నీవు వినకోకు. he did not * the punishment అతను వాడు లక్ష్యపెట్టలేదు. * or you will spill the ink భద్రము, నీవు సిరాను వొలకపోస్తావు. what is the good of telling you if you do not * it వినకపోతే నీతో యెందుకు చెప్పేది. * to tell him వాడితో చెప్పను మరిచేవు సుమీ. never * చింతలేదు, పరవాలేదు. never * where యెక్కడనైతేనేమి. never * the names ఆ పేర్లెందుకు, ఆ పేర్లు అక్కరలేదు. If you won't tell me, never * నీవు చెప్పకుంటే మానె. I do not * his going there వాడు అక్కడికిపోతే నాకు చింతలేదు. do not play when you should * your book నీవు పుస్తకము మీద ధ్యానము వుంచవలసి నప్పుడు ఆడ్లాడక.

Minded, mīnd'ed, *adj.* మనసుగల, మనస్కుడైన. right * సన్మనస్కుడైన. evil * పాపాత్ముడైన. high * పెద్దమనిషియైన.

Mindful, mīnd'fŭl, *adj.* జాగరూకుడైన, విధేయుడైన. you must be * of this దీన్ని మరిచేవు సుమీ.

Mindfully, *adv.* జాగ్రతగా, భద్రముగా.

Mine, mīne, *pron.* (the *genitive* of I.) నాది, నా. this book is * యీ పుస్తకము నాది.

Mine, mīne, *n. s.* గని, ఖని. a * dug under a wall సురంగము. he laid a * సురంగము తవ్వినాడు, గోడకింద పల్లము తవ్వి తుపాకిమందు పోసినాడు. he laid a * to ruin them వాండ్లను చెరపడానికి తంత్రము పన్నినాడు. he sprung a * ప్రాకారము కింద పూడ్చిపెట్టిన మందును కాల్చినాడు.

To Mine, mīne, *v. n.* గని తవ్వుట, సురంగము తవ్వుట. while we were *ing there అక్కడ మేము గనులు తవ్వుతూ వుండగా. he *d all round the hill కొండచుట్టూ గనులు తవ్వినాడు.

Miner, mīn'ĕr, *n. s.* గని తవ్వేవాడు.

Mineral, min'ĕr-al, *n. s.* గనిలో చిక్కే వస్తువు. అనగా లోహములు రాళ్ళు రత్నాలు మొదలైనవి. the precious *s వెండి బంగారు.

Mineral, min'ĕr-al, *adj.* గని సంబంధమైన, గనిలో చిక్కే. * productions గనిలో చిక్కే వస్తువులు. * waters గనిలో పుట్టే నీళ్ళు. యిది మందుకు పనికి వస్తున్నది.

Mineralogist, *n. s.* గనుల పరీక్షగలవాడు, గనులలో చిక్కే లోహశిలాది శాస్త్రప్రవీణుడు.

Mineralogy, min-er-al'o-ġy, *n. s.* ఖనిసంబంధమైన లోహశిలాదిశాస్త్రము.

Minerva, *n. s.* సరస్వతి, శారదా.

To Mingle, ming'gle, *v. a.* కలుపుట, మిశ్రము

చేయుట, చేర్చుట. he *d his tears with their's వాండ్లతోకూడా తానున్ను యేడ్చినాడు.

To Mingle, ming'gle, *v. n.* కలిసిపోవుట, మిశ్రమ మౌట, చేరుట. he *d with them వాండ్లతో చేరు కొన్నాడు.

Mingled, *adj.* కలిసిన, చేరిన, మిళితమైన, మిశ్రితమైన.

Miniature, min'i-ture, *n. s.* సూక్ష్మాకారము, కొద్ది రూపు. మనిషిని చూచి భావముగా వ్రాసిన చిన్న అర్ధరూపుపటము. he is just his father in * కొంచెములో అంతా తండ్రివలె నటిస్తాడు this boy is a schoolmaster in * వాడు రవంతపిల్లగాడై నప్పటికిన్ని వాడినడకంతా పెద్ద ఉపాధ్యాయు లదిగా వున్నది. that little girl is her mother in * ఆ పిల్ల అంతా దానితల్లివలె నటిస్తున్నది. the ants were crowding in thousands like a * market అనేకముగా చుట్టుకొన్న చీమలు చిన్న వొక బాజారువలె వుండెను

Minikin, min'i-kin, *adj.* మహాచిన్నదైన, అతి స్వల్ప మైన. ఇది నవ్వేమాట. a * pin అతి స్వల్పమైన సూది.

Minim, min'im, *n.s.* సంగీతశాస్త్ర పుస్తకములో వేసే వొక గురుతు.

Minimum, *n. s.* కనిష్ఠము, అధమపక్షము. See Maximum.

Minion, min'yon, *n s.* ముద్దులకుర్ర. ప్రభువుయొక్క దయకు పాత్రుడుగా వుండేవాడు.

To Minish, min'ish, *v. a.* తగ్గించుట, సంకోచింప చేయుట.

Minished, *adj.* తగ్గిపోయిన, చెడిపోయిన, సంక్షేపము చేయబడ్డ.

Minister, min'is-tĕr, *n. s.* of a king మంత్రి, ప్రధాని. of a church బోధకుడు, పాదిరి, గురువు. or Angel సన్నిధసమ్మకుడు. or messenger దూత, పరిచారకుడు. In Luke I. 2. *s of the word వాక్యప్రచారకులు A† వచనబోధకులు K† G†. In 1 Tim IV. 6. సేవకుడు A† వాక్యసేవక. C† వచనానికి సేవకులైన, P† In Isa. LXI. 6. ఉపది గవు F† సేవక D† H†.

To Minister, min'is-tĕr, *v. a.* ఉపచరించుట, పరి చర్యచేయుట. he *ed consolation to them వాండ్లను వోదార్చినాడు. he *ed to the poor బీదలకు ఉపచారము చేసినాడు. *ing spirits సేవ కూతలు.

Ministerial, min-is-tē'ri-al, *adj.* మంత్రి సంబంధ మైన. పాదిరి సంబంధమైన. * office మంత్రిత్వము, పాదిరితనము. a * officer మంత్రి.

Ministrant, *adj.* పరిచారకులైన.

Ministration, *n. s.* పరిచారకము, ఉపచారము.

Ministry, min'is-try, *n. s.* Service పరిచారకము, ఉపచారము, పరిచర్య. the office of minister మంత్రిత్వము, పాదిరితనము. the * మంత్రులు, పాదిర్లు.

Minium, min'yum, *n. s.* (vermilion) సింధూరము.

Minnow, min'nō, *n. s.* వొకవిధమైన చిన్నచేప, చెత్తాకు.

Minor, mī'nor, *adj.* కొద్ది, స్వల్పమైన, కొంచెపు. this is a * consideration అదిఅముఖ్యము. a * legend or petty chronicle ఉపపురాణము.

Minor, mī'nor, *n.s.* వ్యవహారదశరానివాడు, యీడు చాలనివాడు వ్యవహారయోగ్యత లేనివాడు.

Minority, mi-nor'i-ty, *n s.* వ్యవహారయోగ్యమైన దశలేమి, వ్యవహారయోగ్యతలేమి. during his * అతడికి వ్యవహారయోగ్యత లేనప్పుడు. or smaller number తక్కువ సంఖ్య. they were in the majority. we were in the * వాండ్లు బహుమంది మేము కొంచెము మంది.

Minotaur, min'ō-târ, *n. s.* పురుషామృగము, అనగా ఊర్ధ్వభాగముమనిషి, అధో భాగము వృషభము, వీడు శిశుఘాతకు డని ప్రసిద్ధి.

Minster, min'stĕr, *n. s.* వొకవిధమైన పెద్దగుడి.

Minstrel, min'strel, *n. s.* సంగీతగాడు, వీణపాఠకుడు, భట్రాజు.

Minstrelsy, min'strel-sy, *n. s.* సంగీతము, గానము, కింకిం స్వరము.

Mint, mint, *n. s.* a plant పుదీనా. for coining టంకసాల. words of a new * కొత్తగా కల్పించిన శబ్దములు. he has a * of money వాడి దగ్గిర బహుద్రవ్య మున్నది. a * of mischief దుర్మా ర్గమునకు ఆలయము, దుర్మార్గానికి పుట్టిల్లు.

Mintage, mint'âge, *n. s.* ముద్ర, ముద్ర. Rupees of Hyderabad * హైద్రాబాదు ముద్రవేసిన రూపా యలు.

Mintmaster, *n. s.* టంకసాల అధికారి.

Minuendo, *n. s.* సంగీతములో మూర్ఛన.

Minuet, min'ū-et, *n. s.* వొకవిధమైన నాట్యము, మందముగా ఆడే ఆట, విలంబిత నృత్తము.

Minute, mi-nūte', *adj.* అతిసూక్ష్మమైన. a * examination అతిసూక్ష్మమైన విమర్శ. he cut it into * portions దాన్ని సన్నగా తరిగినాడు. you may leave out the * particulars అతిసూక్ష్మములైన విషయములను నీవు మానుకోవచ్చును he made * enquiries కూలంకషముగా విచారించినాడు. a * description పరిష్కారమైన వర్ణనము.

Minute, min'ute, *n. s.* నిమిషము. ముహూర్తముగా. the * hand వొకఘంటలో అరువైయో నిమిషములను తెలియచేసే గడియారపు సన్నముల్లు. I will come in a * క్షణములో వస్తిని. or memorandum యాదాస్తు టిప్పణి. * guns వ్యసన సూచకముగా నిమిషానికి వొకమాటు కాల్చే ఫిరంగులు. * glass వొక నిమిషమును తెలియచేసే యిసుక గడియారము.

To Minute, min'ute, *v. a.* యాదాస్తు వ్రాసుకొనుట జ్ఞాపకానికి వ్రాసుకొనుట.

Minutely, mi-nūte'ly, *adv.* సరిగ్గా. పరిష్కారముగా. కూలంకషముగా. it was * finished పరిష్కారముగా నెరవేరినది.

Minuteness, *n. s* అతిసూక్ష్మత్వము. from the * of it's finish, this seems natural, not artificial అదివుండే పరిష్కారతను చూస్తే అది దైవకల్పితమే గాని మనుష్యకృతముకాదని తోస్తున్నది.

Minutiæ, mĭ-nū'shi-ē, *n. s. plu.* వైనములు. వివరములు.

Minx, mingx, *n. s.* సయ్యాళి. తెంగణముగా వుండే పడుచు. నంగనాచి.

Miracle, mir'a-cle, *n. s.* ఆశ్చర్యము. A† అద్భుతము K† R† దైవయత్నము. వింతపని.

Miraculous, mi-rac'ū-lus, *adj.* ఆశ్చర్యమైన. అద్భుతమైన. వింతైన. దైవకృతమైన.

Miraculously, mi-rac'ū-lus-ly, *adv.* ఆశ్చర్యముగా. వింతగా. అమానుషకృత్యముగా. he was * restored to life వాడు మళ్ళీ బ్రతికినది అద్భుతము.

Mirage, *n. s.* (an appearance like water in the desert) యెండమావులు. మృగతృష్ణ. మరీచికా.

Mire, mīre, *n. s.* అడుసు. బురద.

Mirror, mir'ror, *n. s.* అద్దము, దర్పణము.

Mirth, merth, *n. s.* ఉల్లాసము. ఆనందము. సంతోషము. this excited their * యిందుకు నవ్వినారు. this repressed their * యిందుల్ల వాండ్లు నవ్వును అణుచుకొన్నారు.

Mirthful, merth'fŭl, *adj* ఉల్లాసముగల, ఆనందముగల. నవ్వే.

Miry, mīr'y, *adj.* బురదగావుండే. అడుసుగావుండే.

Mis, అనగా. తప్పు యీలాగంటే Misbehaviour తప్పు నడత.

Misacceptation, *n. s.* అపార్థము. తప్పుగా గ్రహించడము.

Misadventure, mis-ad-ven'ture, *n. s.* కీడు తొందర.

Misanthrope, mis'an-thrōpe, *n. s.* మనుష్యద్వేషి, లోకవైరి. విశ్వనిందకుడు, సర్వదూషకుడు ప్రజలను నిందించేవాడు, లోకము గిట్టనివాడు.

Misanthropic, *adj.* మనుష్యద్వేషియైన, లోకవైరియైన సర్వదూషకుడైన.

Misanthropy, mis-an'thrō-py, *n. s.* మనుష్యద్వేషము, లోకవైరము.

Misapplication, *n. s.* అప్రయోగము, దుర్వినియోగము. this is a * of the word యిది తప్పు ప్రయోగము. this was a * of the money యిది దుర్వ్యయము, దుర్వినియోగము.

Misapplied, *adj.* అప్రయుక్తమైన, దుష్ప్రయోగమైన, దుర్వినియోగమైన. దుర్వ్యయమైన.

To Misapply, mis-ap-plȳ', *v. a.* తప్పుగా ప్రయోగించుట, దుర్వినియోగముచేసుట, దుర్వ్యయము చేసుట.

To Misapprehend, mis-ap-prē-hend', *v. a.* అపార్థముచేసుట. తప్పుగా గ్రహించుట.

Misapprehension, *n.s.* అపార్థము, పొరబాటు. భ్రమ.

To Misappropriate, *v.a.* దుర్వ్యయముచేసుట, దుర్వినియోగముచేసుట.

Misappropriation, *n. s.* దుర్వ్యయము, దుర్వినియోగము.

To Misbecome, mis-bē-cum', *v. a.* అనుచితముగా వుండుట. కూడకుండుట, కారాకవుండుట. this * s you యిది నీకు అనుచితము, కూడదు, కారాదు.

Misbegotten, mis-bē-got'tn, *adj.* వ్యభిచారమైన, సంకరజాతియైన. nonsensical వెర్రి. వట్టి కుంట.

To Misbehave, mis-bē-hāve', *v. n.* దుర్మార్గము చేసుట.

Misbehaved, *adj.* దుర్మార్గమైన, దుర్నడతయైన.

Misbehaviour, mis-bē-hāv'yur, *n. s.* దుర్మార్గము, దుర్నడత.

Misbelief, mis-bē-lēf', *n. s.* అపనమ్మిక.

To Miscalculate, mis-cal'cū lāte, *v. a.* తప్పుగా యెంచుట.

To Miscall, mis-căll', *v. a.* తప్పు పేరు పెట్టుట.

Miscalled, *adj.* తప్పుపేరుగల.

Miscarriage, mis-car'rāǵe, *n. s.* భగ్నము, భంగము. విచ్ఛిత్తి, విఘాతము. or abortion గర్భస్రావము, కడుపు దిగబడడము.

To Miscarry, mis-car'ry, *v. n.* తప్పుట. the plan miscarried ఆ యుక్తి తప్పినది. విఫలమైనది. she miscarried దానికి కడుపు దిగబడ్డది. the undertaking miscarried ఆ కార్యము వ్యర్థమైపోయినది.

Miscellaneous, mis-ćel-lān'yus, *adj.* చిల్లర, నానా విధమైన, సంకరమైన. * verses చాటుపద్యములు.

Miscellany, mis'ćel-lan-y, *n. s.* నానా విషయ సముచ్చయము. వివిధ విషయమంజరి. a poetical * చాటు శ్లోకముల గ్రంథము. a newspaper is a * సమాచార పత్రిక నానా విషయ సముచ్చయము.

Mischance, mis-chănće', *n.s.* దురదృష్టము, దుర్దశ, దౌర్భాగ్యము.

Mischief, mis'chif, *n. s.* చెరుపు, చేటు, హాని, కీడు, దుర్మార్గము. దౌష్ట్యము, దుడుకు, కొంటెతనము. a monkey is always in * కోతి యెప్పటికిన్ని దుష్టు. the white ants have done * to these books చెదలు యీ పుస్తకములను కొట్టివేసినవి. the rain has done great * to the crop యీ వానచేత పయిరుకు నిండా చెరుపైనది. bathing in fever did him a great * జ్వరములో స్నానము చేయడము వాడికి నిండా వుపద్రవమైనది. reading that book did him a great * ఆ పుస్తకము చదవడము వాడికి నిండా చెరుపైనది.

To Mischief, mis'chif, *v. a.* హానిచేసుట.

Mischiefmaker, mis'chif-māk'ĕr, *n. s.* కొంటాలమారి, కలహగాడు, ఇల్లామల్లి, చాడికోరు.

Mischiefmaking, *n. s.* ఇల్లామల్లితనము, కలహము పెట్టడము.

Mischiefmaking, *adj.* కలహము పుట్టించే. a * letter కలహజాబు.

Mischievous, mis'chē-vus, *adj.* దుష్ట, దుర్మార్గమైన, దుడుకైన, చెడ్డ, తుంటైన, కలహముపుట్టించే. a * person దుష్టుడు. a * bull చెడ్డయెద్దు, * advice దుర్బోధన, దురాలోచన.

Mischievously, *adv.* దుష్టతనముగా, దుర్మార్గముగా, దుడుకుగా.

Mischievousness, *n. s.* దుష్టతనము, తుంటతనము.

To Misconceive, *v. a.* తప్పుగా గ్రహించుట, భ్రమించుట.

Misconception, mis-con-ćep'shon, *n. s.* భ్రమ, తప్పుభావము, అపార్థము.

Misconduct, mis-con'duct, *n. s.* దుర్మార్గము, దుర్నడత.

To Misconduct, mis-con'duct, *v. a.* తప్పుగా నడిపించుట, అవివేకముగా జరిపించుట. the lawyer *ed my cause ఆలాయరు నా వ్యాజ్యమును క్రమముగా జరిపించినాడు కాడు.

Misconducted, *adj.* దుర్మార్గుడైన, దుష్టుడైన.

Misconjecture, *n. s.* తప్పుఊహ, తప్పుభావము.

Misconstruction, mis-con-struc'shon, *n. s.* అపార్థము. he laid himself open to * దూషణ తెచ్చుకొన్నాడు. or displeasure అసహ్యము.

To Misconstrue, mis-con'strūe, *v. a.* అపార్థము చేసుట. do not * me నేను చెప్పిన దానికి అపార్థము చేయవద్దు.

Miscreant, mis'crē-ant, *n. s.* దుష్టుడు, దురాత్ముడు, హరాంజాదా, బ్రహ్మఘాతకుడు, పాషండుడు.

Miscreated, *adj.* వికారమైన, కురూపియైన.

Misdeed, mis-dēd', *n. s.* దుష్కృత్యము, దురాగము. అపరాధము, తప్పు, పాపము.

Misdemeanor, mis-dē-mēn'or, *n. s.* దుర్నడత, దుర్మార్గము, దురాకృతము.

Misdoer, *n. s.* అపరాధి, తప్పుచేసినవాడు.

To Misdoubt, mis-doŭt', *v. a.* సందేహించుట.

To Misemploy, mis-em-plŏy', *v. a.* దుర్వ్యయము చేసుట, దుర్వినియోగము చేసుట.

Miser, mī'źĕr, *n. s.* లోభి, లుబ్ధుడు, పిసినారిజంట.

Miserable, miź'ĕr-able, *adj.* దిక్కుమాలిన, అనాథమైన, దౌర్భాగ్యమైన, పాపైన. a * horse యెత్తుబడ్డ గుర్రము. or grieved దుఃఖితుడైన. I am * at the thoughts of your going away నీవు పోతావని తలుచుకొంటే నాకు వ్యాకులముగా వున్నది. why should you make yourself * about this? ఇందున గురించి యెందుకు దుఃఖపడుతావు.

Miserably, *adv.* దిక్కుమాలినరీతిగా, మహా, నిండా, she is * ill అది నిండా పడివున్నది.

Miserly, *adj.* లోభియైన.

Misery, miź'ĕr-y, *n. s.* దౌర్భాగ్యము, దురవస్థ, or grief దుఃఖము, వ్యసనము, he described the

miseries he had suffered వాడుపడ్డ కడగండ్లను చెప్పినాడు.

Misfangled, *adj.* అతివిశారమైన, కొంది. (This occurs, as rustic English, in a modern novel.) "Mount Sorel" Chap. X. page 2.

Misfashioned, *adj.* వికారమైన, కురూపమైన.

Misfortune, mis-fôr'túne, *n. s.* దౌర్భాగ్యము, దురదృష్టము.

To Misgive, mis-give', *v. a.* సందేహము కలుగుట, అనుమానము తట్టుట. my mind misgave me నాకు అనుమానము తట్టినది, సందేహిస్తిని.

Misgiving, *n. s.* సందేహము, అనుమానము, సంకోచము, భయము.

To Misgovern, *v. a.* పిచ్చిగా యేలుట. he *ed his family వాడు తన సంసారాన్ని పిచ్చిగా పట్టుకవచ్చినాడు. a *ed family నాథుడు లేని యిల్లు. దిక్కు లేని యిల్లు.

Misgovernment, *n. s.* అనిర్వాహకము, అసామర్థ్యము, అజాగ్రత, జేలంకోలము.

Misguidance, *n. s.* అజాగ్రత, అనిర్వాహకము.

To Misguide, mis-gīde', *v a.* తప్పు దారికి యీడ్చుట, భ్రమపరచుట.

Misguided, *adj.* తప్పుదారినిపడ్డ, పెడదారినిపడ్డ, అవివేకమైన. a * youth తలకొట్లమారి. a * wretch మూఢుడు.

Mishap, mis-hap', *n. s.* దురదృష్టము, దౌర్భాగ్యము.

To Misinform, mis-in-fôrm', *v. a.* తప్పు సమాచారము చెప్పుట. I was *ed నేను విన్నది తప్పు.

Misinformation, *n. s.* తప్పుసమాచారము.

To Misinterpret, mis-in-ter'pret, *v. a.* అపార్థము చేసుట.

Misinterpretation, *n. s.* అపార్థము.

Misjoined, *adj.* తప్పుగా కలిసిన.

Misjudged, *adj.* ఆలోచనలేని, పిచ్చి.

Misjudging, *adj.* భ్రమపడే, మూఢుడైన.

Mislaid, *adj* ఎక్కడనో పెట్టి మరిచిన, కానకపోయిన.

To Mislay, mis-lā', *v.a.* ఎక్కడనో పెట్టి మరచుట. he mislaid the paper ఆ కాకితమును యెక్కడనో పెట్టి మరచినాడు.

To Mislead, mis-lēd', *v. a.* తప్పుదారిని తీసుట, భ్రమింపచేసుట. this circumstance misled me యిందువల్ల భ్రమసినాను. you should not * them వాండ్లకు దురో్ధనచేయక.

Misled, *adj.* భ్రమిసిన, తప్పుదారిని బడ్డ.

Misletoe, *n. s.* బదనికవంటి వొకచెట్టు.

To Mislike, mis-līke', *v. a.* ఒప్పకపోవుట, యిష్టపడకపోవుట, he *ed the food వాడికి అన్నము గిట్టలేదు, సహించలేదు.

To Mismanage, mis-man'āge, *v. a.* తప్పుగా యేలుట, తప్పుగా నిర్వహించుట. you *d the busines పనిని చెరిపినావు.

Mismanaged, *adj.* తప్పుగా నిర్వహించిన, చెరిపిన.

Mismanagement, mis-man'āge-ment, *n. s.* అనిర్వాహకము.

Mismatched, *adj* ఈడుగా వుండని, జతగా వుండని. a * marriage ఈడు గాని పెండ్లి.

To Misname, mis-nāme', *v. a.* తప్పుపేరు పెట్టుట.

Misnamed, *adj.* తప్పుపేరు గల. Extravagance which is * charity ధర్మమనే తప్పు పేరుగల దుబారదిండితనము.

Misnomer, mis-nō'mĕr, *n. s.* ఉదాహరించిన తప్పు పేరు, ఇది దొంగల విచారణలో వచ్చేమాట. he pleaded a * ఇది తన పేరు కాదని మనివి చేసినాడు.

Misogamist, mis-og'a-mist, *n. s.* పెండ్లి వద్దనే వాడు.

Misogynist, *n. s.* స్త్రీవైరి, స్త్రీలు గిట్టనివాడు, వైరాగి.

Misogyny, mis-oǵ'y-ny, *n. s.* వివాహము వద్దనే వైరాగ్యము, స్త్రీలయెడల అసూయ.

To Mispel, *v. a.* గుణితము తప్పుగా చెప్పుట, గుణితమును తప్పుగా వ్రాసుట.

To Mispend, *v. a.* దుర్వ్యయము చేసుట, వృథాగా పోగొట్టుట.

To Misplace, mis-plāce', *v. a.* చోటు మారాటముగా పెట్టుట, తప్పుస్థలములో పెట్టుట. he *d the words ఆమాటలను ముందు వెనకగా పెట్టినాడు.

Misplaced, *adj.* చోటు మారాటముగా పెట్టిన, తప్పుస్థలములో పెట్టిన. this is a * remark ఈ మాట వుదాహరించవలసిన స్థల మిది కాదు.

To Misprise, mis-prīze', *v. a.* అలక్ష్యము చేసుట.

Misprision, mis-prizh'on, *n. s.* రాజద్రోహమును యెరిగి దాచడము. he was guilty of * of treason రాజద్రోహమును యెరిగి దాచిన తప్పు వాడికి వచ్చినది.

To Mispronounce, *v. a.* తప్పుగా వుచ్చరించుట, అప

స్వరముగా చెప్పుట.

Mispronunciation, *n. s.* తప్పు వుచ్చారణ, అపస్వరము.

Misproportioned, *adj.* అంగుగా వుండని, వికారమైన, మించిన, అతిశయించిన. his head is * వాడి తల అంగుగా వుండలేదు, మహాపెద్దది.

Misquotation, *n. s.* తప్పు వుదాహరణ

To Misquote, mis-quōte', *v. a.* తప్పుగా వుదాహరించుట. he *d the verse ఆ శ్లోకము వుండేది వొకవిధము యితడు వుదాహరించినది వొక విధము.

To Misreckon, mis-reckn', *v. a.* తప్పుగా యెంచుట, తప్పుగా లెక్కపెట్టుట.

To Misrepresent, mis-rep-re-zent', *v. a.* తప్పుగా తెలియ చేసుట. they * him as a tyrant క్రూరుడు కాని వాణ్ని క్రూరు డంటారు.

Misrepresentation, *n. s.* తప్పుగా తెలియచేయడము, మాయ.

Misrepresented, *adj.* తప్పుగా తెలియచేయబడ్డ, మాయరూపు దాల్చిన.

Misrule, mis-rûle', *n. s.* అల్లరి, దొమ్మి, తారుమారు, పిల్లపెత్తనము.

Miss, miss, *n. s.* అమ్మి, అమ్మాకు. అమ్మాయి, దొరసానులలో బాల్యము నుంచి పెండ్లాడేవరకు యిరి నర్వత్ర వుండే పేరు. Miss More అంటే మోరు దొరవారి కూతురని అవుతున్నది. Miss! (*interj.* to an inferior, or an younger) ఓసి. In some phrases it formerly signified a whore or mistress లంజ, వుంపుడుస్త్రీ.

To Miss, miss, *v. a.* తప్పుట, పోయినదని కనుక్కొనుట, లేదని చింతపడుట. the letter *ed me ఆ జాబు నాకు చేరలేదు. In writing it he *ed one line దాన్ని వ్రాయడములో వొక పంక్తిని విడిచి పెట్టినాడు. his arrow *ed the mark వాడి బాణము గురి తప్పినది. I *ed the meaning ఆ యర్థము నాకు తగలలేదు. In coming down stairs, he *ed one step and fell పడిగట్లు దిగడములో వొక మెట్టు తప్పి పడ్డాడు. I *ed one of my books నా పుస్తకాలలో వొకటి కానము. I *ed the letter that was at first on the table బల్ల మీద వున్న ఆ జాబు కానము. I * my brother very much. అయ్యో మా అన్న లేకపోయెనే. I lost my horse but I did not * it as I had another నా గుర్రము పోయినది అయితే వేరేవొకటి వున్నందున అది పోయినందుకు నాకు చింతలేదు. I lost my book and I * it every moment నా పుస్తకము పోయినది చేతులు విరిగినట్టు వున్నది. He stole the book and the owner did not * it for ten days వాడా పుస్తకమును దొంగిలించుకొన్నాడు ఆ పుస్తకము యెవడిదో వాడు పది దినాలదనక అది పోయినట్టు కనుక్కోలేదు. They knew that they might be *ed but could not be pursued (Rasselas.) తాము లేనిది కనుక్కోగలరు గాని తమ్ముని వెంబడించలేరని వాండ్లకు తెలుసును.

To Miss, miss, *v. n.* తప్పుట. my arrow *ed నా బాణము తప్పినది. the letter *ed ఆ జాబు చేరలేదు. I wonder how you *ed seeing him వాడు నీకండ్ల బడకపోవడము నాకు ఆశ్చర్యముగా వున్నది. whether you succeed or whether you * నీవు జయించినా సరి వోడినా సరి. the book is *ing ఆ పుస్తకము కానము, లేదు.

Miss, miss, *n. s.* తప్పు, భంగము.

Missal, mis'sal, *n. s.* జపగ్రంథము.

Misshapen, *adj.* వికారమైన, చొట్ట, యాచ.

Missile, mis'sile, *n. s.* విసిరి వేసేటిది, రువ్వేటిది, అనగా బాణము, బల్లెము, వడిశలతో విసిరి వేసిన రాయి మొదలైనవి. they pelted him with bottles, plates, and other *s బుడ్లు చిప్పలు రాళ్లు మొదలైన వాటిని వాడిమీద రువ్వినారు.

Missing. *adj.* తప్పిపోయిన, కానకపోయిన, అగుపడని. he is still * వాడు యింకా చిక్కలేదు. దొరకలేదు. we had three killed, six wounded and two * మాలో చంపబడ్డవాండ్లు ముగ్గురు, గాయములు తగిలినవారు ఆరుగురు. కానకపోయి వుండేవాండ్లు యిద్దరు.

Mission, mish'on, *n. s.* పని, ధర్మము, పంపినపని. ☞ దౌత్యము, రాయబారము, మతమును బోధించడానకై పాద్రీల వ్యాపారము. he went upon this * ప్రజలకు బోధచేయడమునకై పంపబడ్డ యీ పనిమీద పోయినాడు. all the * were killed ఆ పనిమీద వచ్చిన వాండ్లందరు చంపబడ్డారు. woman's * స్త్రీధర్మము.

Missionary, mish'on-ar-y, *n. s.* or (Apostle) పంపబడ్డవాడు, క్రీస్తు మతమును బోధించడానకై పంపబడ్డవాడు, దేశాంతరమునకు పంపబడ్డ పాదిరి.

Missionaryism, *n. s.* గురుధర్మము.

Missioner See **Missionary,** Locke X. 514.

Missive, mis'sive, *n. s.* జాబు, యిది కావ్యశబ్దము.

To Misstate, mis-stāte', *v. a.* తప్పుగా చెప్పుట, భ్రమపడి వ్రాసుట.

Mist, mist, *n. s.* పొగమంచు, a Scotch * (Byron) పొడితూర, పొనవాన, యిది పరదేశ్యులకు మంచి వర్షమేను.

Mistaen, అనగా Mistaken (Johnson.)

To Mistake, mis-tāke', *v. a.* తప్పుట, తప్పుగా గ్రహించుట. భ్రమసుట, పొరాకుపడుట. I mistook him for you అతన్ని చూచి నీ వనుకొన్నాను. he mistook what I said నేను చెప్పినది వొకటి వాడు గ్రహించినది వొకటి. I mistook the house ఆ యిల్లని వస్తిని. if I *not, he is dead చచ్చి వుండవచ్చును. చచ్చినాడేమో. If I * not, this is his house యిది వాడిల్లే కదా. I was mistaken తప్పితిని. భ్రమిస్తిని. పరాకుపడితిని.

Mistake, mis-tāke', *n. s.* తప్పు. భ్రమ, పొరపాటు. If you persist you will find your * నీవు కోపిపట్టుపట్టితే దానితప్పు నీకే అనుభవమునకు రాబోతున్నది.

Mistakenly, *adv.* తప్పుగా. భ్రమగా, పొరపాటుగా.

Mister, *v. s.* అయ్యా, దొర. See Master మాష్టరనే మాట దగ్గర విపరముగా వ్రాసి వున్నది

Mistimed, *adj* అసమయమైన. సమయోచితముకాని.

Mistiness, *v. s.* పొగమంచుగా వుండడము, మబ్బు. చీకటి. అంధకారము. from the * of the morning తెల్లవారి మంచు మూసుకొని వుండినందున. from the * of his vision వాడికి చూపు మందమైనందువల్ల.

Mistletoe, mis'l'tōe, *n. s.* See Misletoe.

Mistook, mis-tŏŏk', the *past* of Mistake తప్పినది. పొరబడినది. See To Mistake.

Mistress, mis'tress, *n. s.* దొరసాని. యజమానురాలు, ప్రవీణురాలు. చదువుచెప్పేస్త్రీ. చదువుకొన్నస్త్రీ. or a concubine పెట్టుకొన్నస్త్రీ. వుంపుడుస్త్రీ. she is her own * ఆమె స్వతంత్రురాలుగా వున్నది. a term of contemptuous address (Johnson) ఓసీ.

Mistrust, mis-trust', *n. s.* అపనమ్మిక, సంశయము, సందేహము, అనుమానము.

To Mistrust, mis-trust', *v. a.* అపనమ్మిక పడుట, అనుమానించుట, సంశయించుట, సందేహించుట, I did not * him వాన్ని నమ్మినాను.

Mistrustful, mis-trust'fŭl, *adj.* అపనమ్మికపడే. అనుమానించే, సంశయించే, సందేహించే.

Mistry, or **Maistre**, *n. s.* a head workman మేస్త్రి.

Misty, mist'y, *adj.* మంచు మూసుకొని వుండే, మంచు మూసుకొన్న.

To Misunderstand, mis-un-dĕr-stand', *v. a.* పొరబాటుగా గ్రహించుట, తప్పుగా గ్రహించుట. they * me నన్ను గురించి తప్పినారు. భ్రమిసినారు.

Misunderstanding, mis-un-dĕr-stand'ing, *n. s.* or quarrel జగడము, అసహ్యము.

Misusage, mis-ūs'ēse, *n. s.* అన్యాయము, దౌర్జన్యము.

Misuse, mis-ūse', *n. s.* అన్యాయముగా వాడడము, దుర్వినియోగము. this is a * of the word యిది దుష్ప్రయోగము.

To Misuse, mis-ūse', *v. a.* అన్యాయము చేసుట, దౌర్జన్యముచేసుట.

To Misuse, mis-ūse', *v.a.* దుర్వినియోగము చేసుట, అన్యాయముగా వాడుట.

Mite, mīte, *n. s.* an insect లక్క తెవులు పురుగు, తవిటిపురుగు, దియ్యమందు పుట్టె సంగమాచి పురుగు, యిది ముఖ్యముగా జున్నుగడ్డలో పుట్టేటిది. a small particle రవంత, లేశము. I paid my * నేను కించిత్కారము యిచ్చినాను. or coin దుడ్డు.

Mithridate, mith'ri-dāte, *n. s.* తిర్యాక్ అనేమందు దినుసు.

To Mitigate, mit'i-gāte, *v. a.* తక్కువచేసుట, శాంతిచేసుట, ఉపశాంతిచేసుట. this *d the pain యిందువల్ల ఆ నొప్పి శాంతియైనది. in this murder there are no *ing circumstances యీ హానిలో మన్నించతగ్గ పనులు కానము.

Mitigated, *adj.* తక్కువచేయబడ్డ, శాంతియైన. * punishment మట్టుపరచినశిక్ష. మితముగాచేసిన శిక్ష.

Mitigation, mit-i-gā'shon, *n. s.* శాంతి, ఉపశమనము మట్టుపరచడము, మితము చేయడము.

Mitigatory, *adj.* ఉపశమనముచేయించే. in his case there were some * circumstances వాడి కార్యములో మన్నించవలసిన సంగతులు కొన్ని వుండినవి.

Mitre, mī'tĕr, *n. s.* బిషపు వేసుకొనే కిరీటము.

Mitred, mī'tĕrd, *adj.* బిషపుకిరీటమును ధరించిన, ఆచార్యపురుషుడైన.

Mittens, mit'tens, *n. s. plu.* స్త్రీలు చలికి ముంజేతిమీద తొడుక్కొనే కంబళిపుడుపు.

Mittimus, mit'ti-mus, *n.s.* ఖైదిని చెరసాలలో వేయ మనికై పుట్టిన వారంటు.

To Mix, mix, *v. a.* కలుపుట, మిశ్రమముచేసుట.

To Mix, mix, *v. n.* కలుసుట, మిశ్రమ మౌట.

Mixed, *adj.* కలిపిన, కలిసిన, మిశ్రమము చేసిన, మిశ్రమమైన. a * dialect సంకరభాష. In * society చిల్లరవాండ్లలో, సామాన్యులలో. a * multitude చిల్లరప్రజ. the * blood సంకరజాతి. * feelings వొకతట్టు సంతోషము, వొకతట్టు వ్యసనము, వొకతట్టు ఆశ్చర్యముగా వుండే రసము. * metal కలపడమైన లోహము. they got * up in the quarrel వాండ్లున్ను ఆ జగడములో కలిసినారు, పడ్డారు. In Hebr. IV. 2. συγκεκραμένος సంకీర్ణమైన. but A† says అవిశ్వాసాత్ ప్రవాతితం.

Mixen, *n. s.* కుప్ప, పెంట.

Mixing, *n. s.* కలపడము, మిశ్రమముచేయడము.

Mixture, mix'ture, *n. s.* కలపడము, కలిసినవస్తువు. or medicine ఔషధము, కషాయము.

Mizen, *n. s.* or * mast వాడ వెనకటి స్తంభము.

To Mizzle, miz'zle, *v.n.* సన్నగా కూరుట because it was *ing సన్నకూరగా వుండినందున.

To Moan, mōn, *v. a. n.* మూలుగుట, గోలపెట్టుట.

Moan, mōn, *n. s.* మూలుగు, గోల.

Moat, mōt, *n. s.* అగడిత, కందకము, పరిఖ.

Mob, mob, *n. s.* గుంపు, అల్లరిమూక, విశారిగుంపు, క్షుద్రజనము. they come in a * గుంపుకూడి వచ్చినారు. this book is written to please the * యీ గ్రంథము సామాన్యులకొరకు వ్రాసినది. he raised a * పోకిరిగుంపును చేర్చినాడు. they rose in a * గుంపుకూడి వచ్చినారు.

To Mob, mob, *v.a.* బొమ్మిగాపై బడుట. the crows *ed the owl గుడ్లగూబమీద కాకులు గుంపుగా పోయి పడ్డవి.

Mobbish, (a word used by Sir John Malcolm) See Tumultuous, Disorderly.

Mobcap, *n. s.* స్త్రీలువేసుకొనే సామాన్యమైన టోపి.

Mobility, mō-bil'i-ty, *n. s.* power of moving చలనశక్తి. or people సామాన్యులు, అల్లరిమూక. this is a mere comic echo opposed to *Nobility*.

Mocho-stone, mō'cō-stōne, *n. s.* వొకవిధమైన రాయి, యమునారాయివంటిది.

To Mock, mock, *v. a.* హాస్యముచేసుట, యెగతాళిచేసుట, వెక్కిరించుట. or cheat, delude వంచించుట, యేమార్చుట. an agony that *s description చెప్పనలవిగాని దుఃఖము. the door *ed all his efforts వీడు యెంత పాటుబడ్డా తలుపు తియ్య కూడలేదు. be not deceived God is not *ed మోసపోకండి దేవుణ్ని వంచించ వల్లకాదు.

Mock, mock, *n. s.* యెగతాళి, హాస్యము, యెగసక్కెము, వెక్కిరింపు. or cheating వంచన, మోసము. * pearls చిప్ప ముత్యాలు. * coral మాయపగడము. * jewellery బూటకపుసొమ్ములు. * turtle అనగా turtle అనే చేపకు బదులుగా చేసే కూర.

Mocker, *n. s.* హాస్యగాడు.

Mockery, mock'ĕr-y, *n. s.* యెగతాళి, హాస్యము, వెక్కిరింపు, వంచన, మోసము.

Mockingbird, *n. s.* వెక్కిరించేపక్షి, అనగా యితర మైన పక్షులవలె కూసే వొక విధమైనపక్షి. the true name is వనభూషణము.

Mode, mōde, *n. s.* విధము, క్రమము, రీతి. తీరు, వైఖరి, మర్యాద. a musical * లయ్య. this is a * of speech యిది మాట్లాడేవిధము, యిది వూరికె అనే మాట.

Model, mod'el, *n. s.* మాదిరి, సచ్చు, తరహా. he made a * of the carriage in a small size ఆరథము మాదిరి చిన్నదిగా వొకటిచేసినాడు. this house is on the * of mine యీ యిల్లు నా యింటి మాదిరిగా వున్నది. she is a * of a woman అది స్త్రీలలో మహా అందకత్తె See Walton's Life of Donne wherein both the text and the notes, describing a *medal* style it a *model*. Walpole says Her face is pretty and her person is a perfect *model* అది అందమైన ముఖముగలది, అవయవ సౌష్టవము గలదిన్ని.

To Model, mod'el, *v a.* ఆకారముగా యేర్పరచుట, సృష్టించుట, కల్పించుట. he *led the figure in wax ఆ ప్రతిమను మయనముతో చేసినాడు.

Moderate, mod'er-ăte, *adj.* మితమైన, మట్టైన, కొంచెము, కొద్దిపాటి, తగుమాత్రమైన. a * man శాంతుడు. he had * success వాడికి కొంచెము అనుకూలమైనది. they are * tradesmen సామాన్యులైన వర్తకులు. he took a * dinner మట్టుగా భోజనము చేసినాడు. a * quantity of water

కొంచెము నీళ్లు be * in your food మట్టుగా భోజనముచెయ్యి.

To Moderate, mod'er-āte, *v. a.* మట్టుపరచుట, తగ్గించుట, మితముచేసుట. * your anger కోపము అణుచుకో.

To Moderate, mod'er-āte, *v. n.* మట్టుపడుట, తగ్గుట. the wind *d గాలిమట్టుపడ్డది. I was present at this debate and *d between them యీ ధర్మ[?] జరిగేటప్పుడు నేను వాండ్లకు మధ్యస్థుడ్నిగా వుండినాను

Moderated, *adj.* మట్టుపడ్డ, తగ్గిన, శాంతిపడ్డ.

Moderately, mod'er-āte-ly, *adv.* మితముగా, మట్టుగా. he is * clever వాడు కొంచెము సమర్థుడు.

Moderation, mod-er-ā'shon, *n. s.* మట్టు, మితము, శాంతి. he shewed * in speech వాడు శాంతముగా మాట్లాడినాడు.

Moderator, mod-er-ā'tor, *n. s.* మధ్యవర్తి, మధ్యస్థుడు.

Modern, mod'ērn. *adj.* కొత్త, యిప్పటి, యీకాలపు, ఆధునిక. he is a * Milton రెండో కాళిదాసు. she is a * Jezebel రెండోపూతన. * literature కొత్తకావ్యము, ఆధునిక కవనము. In * times యీ కాలమందు. * history అనగా యిప్పటికథ, యిటీవలి వృత్తాంతము. "Ancient History is that of the nations who flourished from the time of the creation to the fifth century; while the history of the middle ages has for it's object the revolutions that took place from the fifth to the end of the fifteenth century. What is now termed modern history is that which retraces the events of the last three centuries." (Koch. Revolutions, Introduction.)

To Modernize, mod'ērn-īze, *v. a.* ముఖపటికాన్ని యిప్పటి మాదిరిగా చేసుట. he *d the house పూర్వకాలపు యింటిని యిప్పటి తరహాగా కట్టినాడు.

Modernized, *adj.* యిప్పటి మాదిరిగా చేసిన.

Moderns, mod'ērns, *n. s.* యిప్పటివాండ్లు, యీకాలపువాండ్లు, ఆధునికులు.

Modest, mod'est, *adj.* అణుకువగల, అమరికగల, సాధువైన, సిగ్గుగల, పతివ్రతయైన. a * man నిగర్వి, సాత్వికుడు, సాధువు. he wrote a * letter on this subject యిందున గురించి వినయముగా వ్రాసుకొన్నాడు. In towns the actresses live separate from the * women పట్నాల్లో సంసార్లు వేరే భోగమువాండ్లు వేరే వుంటారు. they live in a very *style వాండ్లు మట్టుగా గడుపుకొంటారు. the Hindu women are perfectly * హిందూస్త్రీలు నిండా అణుకువగల వాండ్లు.

Modestly, mod'est-ly, *adv.* అణుకువగా, అమరికగా, నిగర్వముగా, వినయముగా.

Modesty, mod'est-y, *n. s.* అణుకువ, అమరిక, నమ్రత, నిగర్వము, లజ్జ, సిగ్గు, పాతివ్రత్యము. had you no * to ask 100 rupees for this? యిందుకు నూరురూపాయలు అడిగేటందుకు నీకు సిగ్గులేదా. the Hindu women are conspicuous for * అణుకువగలవారనే ప్రసిద్ధి హిందూస్త్రీలకే వున్నది.

Modesty piece, *n. s.* మొలతిక్క, రావిరేకు, గోచి.

Modicum, mod'i-cum, *n. s.* కొంచెము, రవంత. every one who has a * of sense రవంత వివేకముగలవాండ్లు.

Modification, mod-i-fi-cā'shon, *n. s.* దిద్దుబాటు, సవరింపు. ప్రకారాంతరము "పరిణామము". W. విశేషము, భేదము. it's various *s and their derivations దానియొక్క భిన్నరూపములున్ను వుత్పత్తులున్ను. this is a * of the old law యిది పాతచట్టమును సవరించి యేర్పరచినది.

Modified, *adj.* దిద్దిన, దిద్దియేర్పరచిన సవరించిన, ప్రకారాంతరమైన. a * regulation దిద్దియేర్పరచిన చట్టము, విశేషనిబంధన. In Sankhya p. 93. W. says వైకృతమయిన.

To Modify, mod'i-fy, *v. a.* దిద్దుట, సవరించుట, ప్రకారాంతరముగా యేర్పరచుట, మితపరచుట, మట్టుపరచుట.

Modish, mōd'ish, *adj.* పసందైన, సొగసైన, శృంగారమైన.

Modishly, *adv.* పసందుగా, సొగసుగా, శృంగారముగా.

To Modulate, mod'ū-lāte, *v. a.* సుతికూర్చుట.

Modulation, mod-ū-lā'shon, *n. s.* సుతికూర్పడము.

Modus, mō'dus, *n. s.* నియమము, నిర్ణయము, యిజారా. a rule చట్టము, నిబంధన.

Mofussil, *n. s.* (Indian cant phrase for rural district నాటుపురము. the Mofussilites పల్లెటూరివాండ్లు. a * station పల్లెటూరు. Equivalent to

"the country" as opposed to "town" or the capital. Thus, He lives in the Mofussil: i. e he lives far from the capital: he resides in a country place. The Mofussil newspapers—i. e. the country newspapers, or local press.

Mogul, mō-gul', *n. s.* మొగల్ అనే జాతిలో చేరిన తురకవాడు.

Mohair, mō'hār, *n. s.* వొకవిధమైన శాలువ.

Mohammedan, *adj.* తురుక.

Mohock, mō'hock, *n. s.* వొకవిధమైన కెంపువాడు.

Moidore, môi-dōre', *n.s.* పదమూడు రూపాయలకు మారేపోర్చిగీసు మొహరి.

Moiety, môi'ĕ-ty, *n. s.* సగము, అరవాసి.

To Moil, môil, *v. n.* పాటుపడుట. See To Labour.

Moist, môist, *adj.* తేమగావుండే, తడిగావుండే, చెమ్మగావుండే, ఆర్ద్రమైన.

To Moisten, môisn, *v. a.* తడపుట, తడిచేసుట.

Moistness, môist'ness, *n. s.* తడి, చెమ్మ.

Moisture, môist'ūre, *n. s* తడి, చెమ్మ.

Molasses, *n. s.* బెల్లపుపాగు, బెల్లము.

Mole, mōle, *n. s.* on the skin మచ్చ, పుట్టుమచ్చ. the animal అడివి యెలుక, యిది చుంచువంటిది, యీ దేశములో లేదు. or embankment కట్ట, అడ్డకట్ట.

Molecricket, *n. s.* నేలలో తొర్రచేసుకొనివుండే పురుగు, కుమ్మరపురుగు.

Molehill, mōle'hill', *n. s.* అడివియెలుకలు పోగుచేసిన మంటిదిబ్బ. to make mountains of *s కొద్ది కొద్ది కష్టములను గురించి భయపడుట.

Moleskin, *n. s* యెలుకతోలు అనగా వొకవిధమైన ముతకగుడ్డ.

To Molest, mō-lest', *v. a.* తొందరబెట్టుట, వేధించుట, బాధించుట, హింసబెట్టుట.

Molestation, mol-es-tā'shon, *n. s.* తొందర, బాధ, ఉపద్రవము.

Mollification, *n. s.* శాంతిపరచడము, ఉపశమనము.

Mollified, *adj.* శాంతిపొందిన, కరుణవచ్చిన. at these words he was * యీ మాటలు విని వానికి కరుణ వచ్చినది.

To Mollify, mol'li-fy̆, *v. a.* శాంతిపరచుట, ఉపశమనముచేసుట.

Molosses, mō-los'sĕs, *n. s.* బెల్లము, బెల్లపుపాగు.

Molten, mōlten, the *part* of Melt. పోత, పోతపోసిన. a * image పోత విగ్రహము. * grease అతి పారము, యిది గుర్రములను గురించినమాట.

Moly, mō'ly, *n. s* మూలిక, అడివితెల్లగడ్డ.

Moment, mō'ment, *n. s* క్షణము, నిమిషము. he will not listen to me for a * నా మాట యెంత మాత్రము వినడు. a *'s consideration will shew this రవ్వంత విమర్శచేస్తిరా తెలుస్తున్నది. for the * అప్పటికి, ఆ వేళకు. at every * మాటిమాటికి. at that * అప్పుడే, తత్క్షణము. at this * యిప్పుడు, ప్రస్తుతము. he came but this * యిప్పుడే వచ్చినాడు. from this * యిది మొదలుకొని, యికమీద. up to this * యిదివరకు. at his last *s అవసానకాలమందు. or importance అతి ముఖ్యము. it is a matter of great * యిది అతి ముఖ్యమైనపని. it is of no * అది ముఖ్యము కాదు, లక్ష్యము కాదు, గొప్పకాదు. it this or that of most * ? యిది ముఖ్యమా అది ముఖ్యమా, యిది గొప్పా అది గొప్పా. there is nothing of any * to add యింకా చెప్పవలసిన విశేషము లేదు.

Momentarily, *adv.* నిమిషనిమిషానికి, మాటిమాటికి, అడుగడుక్కు.

Momentary, mō'ment-ar-y, *adj.* క్షణముసేపువుండే. this medicine gave me * ease యీ మందుచేత నాకు క్షణముసేపు హాయిగా వుండినది.

Momentous, mō-men'tus, *adj.* అతిముఖ్యమైన, అత్యావశ్యకమైన, ప్రబలమైన.

Momentum, *n. s.* జీవాధారము, పురువడి, ఉద్వేగము. the bullet flies by the * of gunpowder తుపాకి మందుయొక్క పురువడిచేత గుండు పోతున్నది, వేగముచేత పోతున్నది. trade creeps: we lose that * which is necessary to the regular and efficient operation of the commercial machine వర్తకము జబ్బుగా వున్నది, మనకు వర్తకమనే యంత్రము క్రమముగానున్ను సఫలముగానున్ను తిరగడమునకు అవశ్యకమైన ప్రోత్సాహకము లేక పోయినది.

Momus, *n. s.* నారదనామము. [Narada is the Momus of the gods; See Dr. Stevenson, Journal of Roy. Asiat. Socy. No. XIII. of May 1842, page 2.]

Monachism, mon'a-kism, *n. s.* సన్యాసము, మునివృత్తి.

Monad, mon'ad, *n. s.* అవిభజనీయమైన వస్తువు.

అఖండబీయ ద్రవ్యము, లింగము. In it's mystic import the lingam answers to the * or [illegible] of Pythagoras.

Monarch, mon'ărc, *n. s.* రాజు, చక్రవర్తి, శ్రేష్ఠుడు. the * of hills కులాచలము. the * of birds పక్షిరాజు.

Monarchical, mō-när'ki-cal, *adj.* రాజసంబంధమైన. the * power రాజాధికారము.

Monarchy, mon'ărk-ў, *n. s.* ప్రభుత్వము, దొరతనము.

Monastery, mon'as-ter-y *or* mon'as-try, *n. s.* మఠము, ఆశ్రమము.

Monastic, mō-nas'tic, *adj.* సన్యాసి సంబంధమైన. a * life సన్యాసవృత్తి.

Monday, mun'da, *n. s.* సోమవారము, ఇందువాసరము.

Money, mun'é, *n. s.* రూకలు, డబ్బు, పైకము. the purchase * క్రయము. I paid ready * for this యిందుకుచేత రూకలిచ్చి కొనుక్కొన్నాను, యిందుకు రొక్కరూకలిచ్చినాను. that man sells for ready * only వాడు రొక్కరూకలకే అమ్ముతాడు.

Money-changer, *n. s.* సరాఫు.

Moneyed, mun'éd, *adj.* రూకలుగల. a * man ధనవంతుడు.

Moneyless, mun'é-less, *adj.* రూకలులేని, డబ్బులేని.

Moneymatter, *n. s.* రూకలసంగతి, రూకల విషయము.

Monger, mung'gĕr, *n. s.* అమ్మేవాడు, వర్తకుడు. a fish * చేపలమ్మేవాడు. a horse * గుర్రాలమ్మేవాడు. an oil * గాండ్లవాడు. a whore * ముండలముఠాకోరు, ముండలమారి. a marvel * లేనిపోని ఆశ్చర్యములు చెప్పేవాడు, మహిమలు చెప్పేవాడు. a scandal * చాడీకోరు.

Mongoose, *n. s.* (the Ichneumon) ముంగిస, నకులము.

Mongrel, mung'grel, *adj.* సంకరమైన. a * dialect సంకరభాష. a * మాలకుక్క. పనికిమాలినకుక్క, యిరుజాతికుక్క.

To Monish, mon'ish, *v. a.* See To Admonish.

Monitor, mon'i-tor, *n. s.* బుద్ధిచెప్పేవాడు, బడిలో వుపాధ్యాయుల చేతికిందవుండే పెద్దపిల్లకాయ, వీణ్ని చట్టాంబిళ్ళ అంటారు.

Monitory, mon'i-tor-y, *adj.* బోధచేసే, బుద్ధిచెప్పే.

Monk, mungk, *n. s.* సన్యాసి.

Monkery, *n. s.* సన్యాసము, మునివృత్తి.

Monkey, mung'kė, *n. s.* కోతి, కిమ్ముడు.

Monkish, mungk'ish, *adj.* సన్యాసి సంబంధమైన.

Monody, mon'ō-dy, *n. s.* శోకకావ్యము, చచ్చినవాణ్ని గురించి చెప్పిన కావ్యము.

Monogamist, *n. s.* రెండో వివాహము కారాదనేవాడు, అనగా వొక మనిషికి వొకటే వివాహము కావలసినదనేవాడు. the Hindus are *s as regards women హిందువులు స్త్రీలకు రెండో వివాహము కారాదనేవాండ్లు.

Monogamy, mō-nog'a-my, *n. s.* రెండో వివాహము కూడదనే మతము.

Monogram, mon'ō-gram, *n. s.* ఏకాక్షరము. సాంకేతికమైన అక్షరము, ముద్రలో రెండు మూడు అక్షరములు కలిపి సంకేతముగా వేసే అక్షరము. The letter (శ్రీ) is a * (శ్రీ)కారము ఏకాక్షరము.

Monologue, mon'ō.log, దండకమువంటి కావ్యము.

Monomania, *n. s.* పిచ్చితనము, చిత్తచాంచల్యము.

Monopolist, mō-nop'ō-list, *n. s.* ఒట్టివర్తకుడు, అనగా వచ్చే సరుకును మొత్తముగా కొనే ఆక్రమించుకొనేవాడు.

To Monopolize, mō-nop'ō-līze, *v. a.* ఒట్టిబేరము చేసుట, వచ్చిన సరుకును మొత్తముగాకొనే ఆక్రమించుకొనుట.

Monopoly, mō-nop'ō-ly, *n. s.* ఒట్టిబేరము, వచ్చిన సరుకును మొత్తముగా కొనివేసుకోవడము.

Monosyllabic, *adj.* ఏకాక్షరముగా వుండే. he merely made * answers వూరికె yes, no, Sir. &c. అని వొకొకమాటగా వుత్తరము చెప్పినాడు.

Monosyllable, mon-ō-syl'la-ble, *n. s.* ఏకాక్షరముగల శబ్దము. go, come, kill, send యివి మానస్లేబిలనబడును. he merely answered in *s అనగా yes, no, Sir. &c. అని వొకొకమాటగా వుత్తరము చెప్పినాడు.

Monotonous, mō-not'ō-nus, *adj.* ఏకరీతిగా వుండే, వొక అతిశయమున్ను లేని, వింతా వేడుకలేని, విరసమైన. he leads a * life చేసినదే చేస్తూ చూచినదే చూస్తూ పడివున్నాడు. we made a * journey for 50 miles అయిదారు ఆమడ దూరము పోయినాము అదివరకు వొక అతిశయము లేదు.

Monotonously, *adv.* ఏకరీతిగా, వొక అతిశయమున్ను లేక, విరసముగా.

Monotony, mō-not'ō-ny, *n. s.* ఏకరీతి, వొక అతిశ

యముమ్ను లేమి, విరసము, చేసినదేదేస్తూ చూచినదే చూస్తూ వుండడముచేత పుట్టే విసుకు.

Monsieur, *n. s.* (a French word) దొరగారు, సాహెబు.

Monsoon, mon-sûn', *n. s.* వర్షాకాలము. the * has now set in యిప్పుడు వర్షాకాలము ఆరంభించినది.

Monster, mon'stĕr, *n. s.* బ్రహ్మాండమైనది. విపరీతమైనది, వికృతాకారమైనది, క్రూరజంతువు. villain, wretch దుర్మార్గుడు. that elephant is a * అది బ్రహ్మాండమైన యేనుగ. what a * of a goat! యెంత బ్రహ్మాండమైన మేకపోతు! the *s of the deep సముద్రములో వుండే క్రూర జంతువులు. the * howitzer బ్రహ్మాండమైన ఫిరంగి, అఘోరమైన ఫిరంగి. the child is a * ఆ బిడ్డ బ్రహ్మాండమైనది, వికృతాకారము గలది, వికారమైనది, అనగా రెండు తలలు కోరలు మొదలైన అవయవములు గలది. a * balloon బ్రహ్మాండమైన గుమ్మటము. one who ill-treats a woman ఘాతకుడు, దానవుడు. or stabber of a woman పాతాత్ముడ స్త్రీలను పొడిచేవాడు. that * killed her child ఆ ఘాతకి తన బిడ్డను చంపినది. a * meeting బ్రహ్మాండమైన సభ, నిండా గొప్పగుంపు, పెద్దకూటము.

Monstrous, mon'strus, *adj.* విపరీతమైన, వికృతాకారముగల, బ్రహ్మాండమైన, క్రూరమైన, పాపిష్టి. such * acts యింత విపరీతమైన పనులు, యింత పాపిష్టిపనులు, యింత క్రూర కర్మములు. * cold విపరీతమైన చలి, పాడుచలి. a big box మహా గొప్పపెట్టె.

Monstrously, *adv.* విపరీతముగా, వికృతాకారముగా, బ్రహ్మాండముగా, క్రూరముగా.

Monteith, *n. s.* a glass used at meals రెండుతట్లా రెండు ముక్కులుగల కోడుతపేలావలె వుండే గ్లాసు.

Month, munth, *n. s.* నెల, మాసము. what is the day of the *? నే డేమి తేది.

The Telugu months stand as follows.

చైత్రం *Aries*; March—April.
వైశాఖం *Taurus*, April—May.
జ్యేష్ఠం *Gemini*, May—June.
ఆషాఢం *Cancer*, June—July.
శ్రావణం *Leo*, July—August.
భాద్రపదం *Virgo*, August—September.
ఆశ్వయుజం *Libra*, September—October.
కార్తికం *Scorpio*, October—November.
మార్గశిరం *Sagittarius*, November—December.
పుష్యం *Capricornus*, December—January.
మాఘం *Aqarius*, January—February.
ఫాల్గునం *Pisces*, February—March.

Monthly, munth'ly, *adv.* నెలనెలకు వచ్చే. * accounts మాసాంతర లెక్కలు.

Monument, mon'ū-ment, *n. s.* జ్ఞాపకార్థమైన గురుతు, జరిగిన విశేషకార్యము జ్ఞాపకము వుండడానకై నిలిపిన స్తంభము మొదలైన గురుతు. or tomb గోరి.

Monumental, mon-ū-men'tal, *adj.* గోరిసంబంధమైన. * stone గోరి. a * inscription గోరిమీద వ్రాసిన శాసనము.

Moochy wood, (Erythrina Indica. Rox. 3. 249.) బాడిదెకర్ర. బాడిదెచెట్టు. బలవర్ధిక. (SC.) D.

Mood, mûd *n.s.* రసము, భావము. he was in angry * కోపరసము కలవాడుగా వుండినాడు. she was in a melting * అది శోకరసము కలదిగా వుండినది. a * in grammar అకారము. the indicative * నిశ్చయార్థ ప్రయోగము. the imperative * ఆజ్ఞార్థక ప్రయోగము. the subjunctive * సంశయార్థక ప్రయోగము. the potential * శక్త్యర్థక ప్రయోగము. the infinitive * తుమునర్థక ప్రయోగము.

Moody, mûd'y, *adj.* ముసురు మూతిగా వుండే, మూతి ముడుచుకొని వుండే.

Moon, mûn, *n. s.* చంద్రుడు. half * అర్ధచంద్రుడు, నెలవంక. new * అమావాస్య. full * పున్నమ. the light fortnight of the * శుక్లపక్షము, వెన్నెలకాలము. the dark fortnight of the * కృష్ణపక్షము. nothing on this side of the * can injure him వాడికి ఐహిక దుఃఖము లేదనది, అనగా చచ్చేను. the man in the * ఆకాశరామయ్య, గగన కుసుమము, శశశృంగము. or a kind of lantern వొక విధమైన గుండ్రముగా వుండే లాంతరు.

Moon-beam, mûn'bēm, *n. s.* చంద్రకిరణము. in the *s వెన్నెలలో.

Moon-calf, mûn'câf, *n. s.* or dolt వెర్రిముఖము. యెంబన్న.

Mooneyed, mûn'ȳd, *adj.* రేకటిగల.

Moonlight, mûn'lȳt, *n. s.* వెన్నెల.

Moonshine, mûn'shȳne, *n. s.* వెన్నెల. fraud, వట్టి

మాయ, పితలాటకము. this proof is mere * యీ నిరూపణము వట్టిమాయ.

Moonstone, *n. s.* చంద్రకాంతము.

Moonstruck, *adj.* వెర్రిపట్టిన, పిచ్చిపట్టిన, చలచిత్తుడైన.

Moor, mûr, *n. s.* or fen చిత్తడినేల, చితచితలాడే భూమి. or African సిద్దీవాడు. అబ్సీమనిషి, వీండ్లు నానావిధమైన తురకలు.

To Moor, mûr, *v. a.* లంగరువేసి నిలుపుట, లంగరు వేసుట.

Moorcock, mûr'cock, **Moorfowl,** *n. s.* నానావిధమైన అడవికోడి.

Moorings, *n. s.* లంగరుతాళ్లు, లంగరువేసే స్థలము.

Moorish, mûr'ish, *adj.* సిద్దీ సంబంధమైన, అబ్సీసంబంధమైన, తురక సంబంధమైన.

Moorland, mûr'land, *n. s.* చిత్తడినేల, చితచితలాడే భూమి, బాడవనేల.

Moorman, *n. s.* (a base word for Musulman) తురకవాడు.

To Moot, mût, *v. a.* ప్రసంగము చేసుట, వాదాడుట.

Mootcase, mût'căse, **Mootpoint,** *n. s.* విద్యార్థులకు వేసే మొండిప్రశ్న, విద్యార్థులు పట్టుకొని పోరాడే నాక అసమంజస ప్రసంగము

Mop, mop, *n. s.* pieces of cloth, or locks of wool, fixed to a long handle: women dip this in water and wash the floor with it, అలుకుచుట్ట, అనగా పేలికలుగాని గొర్రెబొచ్చుగాని కొసకుచుట్టి ఆడవాండ్లు నీళ్ళలో ముంచి ముంచి నేలను కడిగే తుడుకర్ర.

To Mop, mop, *v. a.* బూజుకొట్టుట, పూయ్చుట.

To Mope, mōpe, *v. n.* ఏకాంతముగా వుండుట, అఘోరిస్తూ వుండుట, వ్యాకులముగా వుండుట.

Mope, mōpe, *n. s.* (a dull sluggard) మందుడు, సోమారి, మేదకురాలు, తెలివిమాలినది.

Moping, *n. s.* ఏకాంతముగా వుండడము, వొంటిగా కూచుకొండి అఘోరిస్తూ వుండడము, నమోనమో అని కూచుకొండి వుండడము, వ్యాకులముగా వుండడము. pl|| వొంటిగా కూచుకొండి అఘోరిస్తూ వుండే, నమోనమో అని వొంటిగా కూచుకొండి వుండే.

Moppet, mop'pet, *n. s.* బొమ్మ, పాలభంటీ.

Moral, mor'al, *adj.* నీతియైన, మంచి. a * action సత్కార్యము, మంచిపని. * conduct మంచినడత, సన్మార్గము. a * book నీతిగ్రంథము. * tales నీతికథలు. a very * man నీతిపరుడు. * retribution కర్మఫలము, కర్మానుభవము. there was also a * obstacle యిందుకు రూఢమైన అత్యంతరము వుండినది. the * effect ఫలితము. the * force ఘనత, ప్రౌఢిమ, గౌరవము. you are under a * obligation to support your sister నీవు నీతోడ పుట్టినదాన్ని సంరక్షించవలసినది ధర్మము. * philosophy నీతిశాస్త్రము. * and physical power బుద్ధిబలము దేహబలము. this is a * certainty యిది సత్యముగా నిజము, యిది మిక్కిలి నిశ్చయము. this is a * impossibility యిది యెంత మాత్రము జరిగేది కాదు. the * and physical effects మానసిక శారీరక, అస్థూల, స్థూల, మనసుదేహము వీటిని గురించిన ఫలములు.

Moral, mor'al, *n. s* నీతి, ఫలితార్థము, సారాంశము, అనగా నీతివాక్యము, నీతిగ్రంథము, నీతికథ, వీట్ల యొక్క పలితార్థము.

Morale, *n. s.* (French) ధైర్యము, దార్ఢ్యము. ప్రాణ. good behaviour, order క్రమము, నీతి.

Moralist, mor'al-ist, *n. s.* నీతులు చెప్పేవాడు, Bhascara and Sumati are *s, and such Addison and Doctor Johnson వీండ్లు నీతులు చెప్పే వాండ్లు.

Morality, mō-ral'i-ty, *n. s.* నీతి, న్యాయము, ధర్మము.

To Moralize, mor'al-īze, *v. n.* నీతులు మాట్లాడుట, నీతులుచెప్పుట. to make long reflections ఉపన్యసించుట, ప్రసంగించుట. or ponder తలపోసుట.

Morally, mor'al-ly, *adv.* నీతిగా, ధర్మముగా, న్యాయముగా. or entirely మిక్కిలి. or inferentially ఫలితార్థముగా, వూహగా. it is * impossible that he learned the language within ten days వాడు పదిదినములలో ఆ భాషను నేర్చు కొన్నాడన్నది మిక్కిలి అసాధ్యము. that bramin is * a Musulman వాడు మనసా తురకవాడు, అనగా బయిటికి బ్రాహ్మణుడు అంతః తురకవాడు. these two men are * brothers వాండ్లిద్దరు మనసా అన్నదమ్ములు. he has * deserted her దాన్ని మనసా త్యాగముచేసినాడు.

Morals, mor'als, *n. s. plu.* నీతి. a book on * నీతిశాస్త్రము, హితోపదేశము.

Morass, mō-rass', *n. s.* చిత్తడినేల, చితచితలాడే భూమి, బాడవనేల.

Morbid, môr'bid, *adj.* రోగసంబంధమైన, విషమమైన. a * swelling రోగపువాపు. a * effection రోగగుణము. or foolish వెర్రి he has a * pride వాడికి వెర్రి అహంకారమున్నది, దురహంకారమున్నది. he had a * disposition to suspect people వాడికి అందరిమీద అనుమానపడే దుర్గుణముండినది. a * inclination దురాశ, దురపేక్ష.

More, mōre, *adj.* యింకా అధికమైన, మరి అధికమైన. * than six pence రెండు రూకలకంటే అధికము. * than this యింతకంటే యెక్కువ. * than one కొన్ని, కొందరు. give me one * sheet of paper యింకా వొక కాకితము యియ్యి. he lived there six months * or less వాడక్కడ సుమారు ఆరు నెలలు వుండెను that is * than I knew అది రూఢి కాదు. It is * than probable that he will come వాడు వచ్చేది రూఢి. * than a hundred నూటికి అధికము. you must be * attentive నీవు నిండా జాగ్రతగా వుండవలసినది. he is no * చచ్చినాడు, గతించినాడు. that house is no * mine ఆ యిల్లు యిప్పుడు నాది కాదు. he did no * వాడు చేసినది యింతే. I desire no * నేను కోరినది యింతే. not * than a month వొకనెలకే. there is nothing * than usual అక్కడ యేమిన్ని అతిశయము లేదు, వింతలేదు. he became * and * angry వాడికి మరీ మరీ కోపము వచ్చినది. there was a still *astonishing story మరీ ఆశ్చర్యమైన వొక కథ కద్దు.

More, mōre, *adv.* మరిన్ని, మిక్కిలి, నిండా. and * than that అంతేగాక, యింతేకాకుండా, మరిన్ని. if you do this once * you shall succeed యింకొకమాటు చేస్తివంటే అనుకూలమౌను. if you do this any * I shall flog you యిక నిట్లా చేస్తే కొట్టుతాను. the * you ride the better నీవు యెంత సవారిచేస్తే అంత మంచిది. the *beautiful they are the *vicious they are వాండ్లెంత అందగాండ్లో అంత దుష్టులు. * fool you ఆయ్యో వెర్రి. as * and * our understanding clears, So * and * our ignorance appears తెలివి పుట్టగా పుట్టగా మన అవివేకము బయటపడుతున్నది. Bp. Hall says I have learnt * of God and of myself in one week's affliction than in all my whole life's prosperity. (Here the word *more* is omitted) నాయావజ్జీవముల్లున్ను అనుభవించిన శ్రేయస్సుకంటె వారం దినములుపడ్డ వ్యాకులము వల్ల జీవాత్మ పరమాత్మ జ్ఞానము విశేషముగా కలిగినది.

Moreover, môre-ō'vēr, *adv.* యింతేకాకుండా, యింకా, యిదిగాక, అదిగాక, మరిన్ని.

Morgue, *n. s.* (French) వూరు, పేరు, తెలియని పీనుగను దాని వాలూకు వాండ్లు వచ్చేదాకా, వేసిపెట్టే చావడి.

Morn, môrn, *n. s.* ప్రాతఃకాలము.

Morning, môrn'ing, *n. s.* ప్రాతఃకాలము, తెల్లవారి. in the * ఉదయాన, ప్రొద్దున this * నేటితెల్లవారి. in the * of life బాల్యమందు. this * generally means in the forenoon or the time before dinner ముఖ్యముగా dinner అనే భోజనము మూడుజాములకు చేసినప్పటికిన్ని అంతకు ముందు కాలము morning or forenoon అనబడుతున్నది. I was engaged all the * డిన్నరు పర్యంతరము పనిమీదవుండినాము. dinner కు తరువాత అస్తమాన పర్యంతరము. afternoon అనబడుతున్నది, పరిష్కారముగా ఉదయ కాలమనే అర్థమందు this * before breakfast or early in the * ఉదయాన. * hymns మేలుకొలుపులు. the * cometh తెల్లవారుతున్నది, ఉదయమవుతున్నది. the * star తెల్లవారిజామున తూర్పునపొడిచే చుక్క అనగా శుక్రుడు, వేగుచుక్క.

Morocco, *n. s.* వొకవిధమైన సన్నతోలు.

Morose, mó-rōse', *adj.* ముసురుమూతిగావుండే, చిరచిరలాడే, మండిపడే. a * fool కసురుబోతు, దుర్వాసుడు.

Morosely, *adv.* ముసురుమూతితనముగా, చిరచిరలాడుతూ, మండిపడుతూ.

Moroseness, mó-rōse'ness, **Morosity**, mó-ros'ity, *n. s.* ముసురుమూతితనము, చిరచిరలాడే స్వభావము, మండిపడే గుణము.

Morpheus, *n. s.* (the god of sleep according to poets) నిద్రాధిదేవత. they were then in the arms of * నిద్రించి వుండినారు.

Morphine, *n. s.* వొకవిధమైన అఫీని ద్రావకము

Morris or **Morris-dance**, mor'ris-dănce, *n.s.* వొక విధమైన నృత్యము.

Morrow, mor'rō, *n. s.* తెల్లవారి. on the * మరునాడు, యిది ప్రాచీన శబ్దము. to-morrow రేపు.

Morsel, môr'sel, *n.s.* కబళము, కడి, ముక్క, తునక, రవంత. a * of bread రవంతరొట్టె. there is not

a * of reason for this యిందుకు రవంతైనా హేతువులేదు. it was broken into *s అది తునకలైనది, వక్కా ముక్కలైనది.

Mortal, môr'tal, *adj*. చచ్చే, చావగల. నశ్వరమైన. మర్త్యులైన. the body is * the soul is not శరీరము నశ్వరము ఆత్మ నశ్వరముకాదు. as all of us are * మనమంతా చచ్చేవారము గనుక. * power దేహశక్తి. the * frame కాయము. దేహము. they were no heroes of * race వాండ్లు మర్త్యులు కారు, అనగా అమర్త్యులైన దేవతలు. a * wound చావు గాయము. * disease చచ్చేరోగము. * poison చంపేవిషము. a * sin కొంచపోయ్యే పాపము. * peril ప్రాణసంకటము. a * foe బద్ధవైరి. అన్యవైరి. or extreme, violent, (a low word, Johnson) he took * offence at this (a vulgar phrase) యిందుకు వాడికి చెడ్డ అసహ్యము వచ్చినది. I remained there for two * hours అక్కడ రెండు పాడు గడియలు నిలిస్తిని. what a * fool! యేమి పాడు వెర్రివాడు. a * fright పాడుభయము. not a * creature was there అక్కడ వొకమనిషి పురుగు వుండలేదు.

Mortal, môr'tal, *n. s.* మనుష్యుడు. మానవుడు. what a happy * ! యేమి అదృష్టవంతుడు. wretched *s దౌర్భాగ్యులు among *s మనుష్యులలో.

Mortality, mor-tal'i-ty, *n. s.* చావు. మరణము. or human nature మర్త్యత్వము. this produced a great * యిందుచేత ప్రజాక్షయమైనది. కావా మంది చచ్చినారు. the bills of * యీ వూరిలో యిందరు చచ్చినారనే లెక్క. within the bills of * వూరి పొలిమేరకు లోగా.

Mortally, môr'tal-ly, *adv*. చచ్చేటట్టు. చచ్చేలాగు. he wounded her * దాన్ని చచ్చేటట్టు పొడిచినాడు. or extremely, a low ludicrous word (Johnson) మిక్కిలి. చాలా. I was * afraid మహాభయపడితిని. he was * wounded and died next day పెద్దగాయము తగిలి మరునాడు చచ్చినాడు.

Mortar, môr'tar, *n. s.* రోలు. కల్వము. or cannon బాంబుఫిరంగి. or cement for building గచ్చు. a * full of grain వొకరాయి వడ్లు. to beat in a * దంచుట. rice beaten in a * దంచినబియ్యము. దంగుడుబియ్యము.

Mortgage, môr'gage, *n. s.* కుదవ. తాకట్టు. యిది స్థావరమైన సొత్తులను గురించినమాట. the * is forfeited తాకట్టు తాకట్టు అయిపోయినది. కుదవ సొత్తు మునిగిపోయినది.

To Mortgage, môr'gage, *v. a.* కుదువబెట్టుట, తాకట్టుబెట్టుట.

Mortgagee, mor-ga-gee', *n. s.* కుదువబెట్టుకొన్న వాడు.

Mortgager, *n. s.* కుదవబెట్టినవాడు.

Mortice, *n. s* See Mortise.

Mortification, mor-ti-fi-cā'shon, *n. s.* gangrene శరీరములోని మాంసము కుళ్ళడము. మాంసము చావడము. he died by * of the wound ఆ వుండు కుళ్లి చచ్చినాడు. austerities or penance శరీరశోషణము. తపస్సు. subjection of the passions అణచడము. నిగ్రహించడము. they teach the * of the passions ఇంద్రియ నిగ్రహమును వుపదేశిస్తారు. vexation విచారము చింత. మనస్తాపము. ఆయాసము. లోలోగా కుళ్లుకోవడము. fasting is the * of the flesh ఉపోష్యము శరీరశోషణము. this business gave him great * యిందుచేత వాడి మనసుకు నిండా ఆయాసము వచ్చినది.

Mortified, *adj*. కుళ్ళిపోయిన. శోషింపచేసిన. అణచబడ్డ. మనస్తాపము పొందిన. ఆయాసము పొందిన. his pride was * వాడి గర్వభంగమైనది. See Mortification.

To Mortify, môr'ti-fy, *v. a.* అణుచుట, శోషింపచేసుట. ఆయాసపెట్టుట. he mortified his passions కామక్రోధాదులను అణిచినాడు. ఇంద్రియ నిగ్రహము చేసినాడు. this mortified me very much యిందుచేత నాకు నిండా ఆయాసమైనది.

To Mortify, môr'ti-fy, *v.n.* కుళ్లుట, యిది గాయము వుండును గురించినమాట. the wound mortified and he died ఆ వుండు కుళ్లి చచ్చినాడు.

Mortifying, *adj*. కుళ్లే. మనస్తాపకరమైన. లోలోగా కుళ్లే. లోగాలోనే.

Mortise, môr'tise, *n. s.* బెజ్జము, అనగా రెండు పలకలను సంతన చేయడానకై పెమ్ముకుకొట్టే బెజ్జము. lying hidden in a * hole (Selden) సందుగొందులలో దాగి.

Mortmain, môrt'mān, *n. s.* అనుభవించదగ్గ ఆస్తి. అనగా దానవిక్రయములకు అయోగ్యమైనది.

Mosaic, mo-zā'ic, *adj*. and *n. s.* (written by Moses) మోశెను వ్రాసిన. the * books మోశెను చెప్పిన గ్రంథములు. a sort of stucco నానావర్ణ

ములుగల గాజురాళ్లు పొదిగి విచిత్రముగా చేసిన గచ్చువని.

Moschetto *or* **Musketoe,** mus-kē'tōe, *n. s.* దోమ.

Moses, *n. s.* యిది వొక పురుషుని నామము.

Moslemin, *n. s.* తురకలు.

Mosque, mosk, *n. s.* మసీదు, తురకవాండ్ల గుడి.

Mosquito, *n. s.* దోమ.

Moss, moss, *n. s.* వొక విధమైనపాచి. దీన్ని పాకుడు అంటారు. రావిచెట్టు మొదలైన వాటిమీద వచ్చు ముఖమల్ వలె పెరిగిన పాచి. a morass or boggy place బురదగా వుండే రేగడినేల. * grown పాచి పెరిగిన.

Moss-trooper, *n. s.* a robber బందిపోటు దొంగ, పెండారి.

Mossy, moss'y, *adj.* పాచి పెరిగిన. See Moss.

Most, mōst, *adj.* the *superlative* of Much అధికమైన, అనేక, బహు, నానా. a * excellent man అతిఘనుడు. a * virtuous woman పరమపతివ్రత. the * part escaped అనేకులు తప్పినారు. for the * part బహుశా, నానామట్టుకు. in * places అనేకచోట్ల.

Most, mōst, *adv.* and *n. s.* బహుశః, మెట్టుకు, అధమం, నిండా, అధికము, అనేకము. the * he could do was to write me a letter వాడి చేతనైనది నాకు వొక జాబు వ్రాసినాడు. he will come in two hours at * వాడు అధమం రెండు గడియలలో వచ్చును. he goes to church at * once a week వాడు గుడికి నిండా పోతే వారానికి వొకసారి పోతాడు. these boys learn at * three lessons a week యీ పిల్లకాయలు నిండా చదివితే వారానికి మూడు పాఠాలు చదువుతారు. the * it will cost is 5 Rupees దీనికి నిండా పట్టితే అయిదు రూపాయలు పట్టును. they make the * of a single instance అన్నిటికి పిండ్లకు యిది వొకటి చిక్కినది అనగా వొకమాటు జరిగినదాన్ని పట్టుకొని చేవ తేపకు వుదాహరిస్తారని భావము. you must make the * of your time నీవు క్షణమైనా వృథాగా పోనియ్యరాదు.

Mostly, mōst'ly, *adv.* నానామట్టుకు, బహుశః, ప్రాయశః.

Mote, mōte, *n. s.* రేణువు, అణువు, నలుసు, నెరసు. a * in the eye కంటిలోని నెరసు.

Moth, moth, *n. s.* చిమట.

Mother, muth'ĕr, *n. s.* తల్లి, అమ్మ. idleness is the * of all sins పాపముల కన్నిటికి సోమారితనమే కారణము. the * crow తల్లి అవు. a step * మారుతల్లి, చవితితల్లి, అనగా తనతల్లి చనిపోయిన తరువాత తండ్రి మళ్లీ పెండ్లి చేసుకొన్న ఆమె. the * by blood or own * కన్నతల్లి. * in-law అత్తగారు. a foster * పెంపుడుతల్లి, సాకినతల్లి. a grand * అవ్వ. a great grand * ముత్తవ్వ. * country స్వదేశము. Tamil is his * language వాడికి స్వభాష అరవము. fits of the * స్త్రీలకు వచ్చే వొకవిధమైన శూలనొప్పి. or dregs in oil &c. గసి, మష్టు.

Motherless, muth'ĕr-less, *adj.* తల్లిలేని, మాతృవిహీనమైన.

Motherly, muth'ĕr-ly, *adj.* తల్లి సంబంధమైన. * love తల్లికి బిడ్డలయందు వుండే వ్యామోహము, పుత్రవాత్సల్యత.

Mother o'pearl, Mother of pearl, *n. s.* ముత్యపు చిప్ప వన్నెగల వొకవిధమైనగాజు, దీనితో యింగ్లీషువారు బత్తా అనే బిళ్ళలు చేస్తున్నారు.

Mother-wit, *n. s.* సమయోచితముగా స్ఫురించిన యుక్తి. అనగా అకస్మాత్తుగా వొక మూఢుడికి తోచిన మంచి యుక్తి.

Mothery, muth'ĕr-y, *adj.* మష్టుగా వుండే. * oil మష్టుగా వుండే నూనె.

Mothy, moth'y, *adj.* చిమటలు పట్టిన.

Motion, mō'shon, *n. s.* చలనము, కదలడము, గతి, గమనము. the * of a star నక్షత్రము యొక్క గతి. * of planets గ్రహచారము, గ్రహగతి. the * of the pulse ధాతువు ఆడడము. the * of a fan విసనకర్ర యొక్క చలనము. from the * of his lips I thought he was speaking వాడి పెదవులు కదలడమువల్ల మాట్లాడుతూ వుండెవాడను కొంటిని. while the wheel was in * చక్రము తిరుగుతూ వుండగా. the wind puts the leaves in * గాలిచేత ఆకులు కదులుతవి. he lay devoid of sense and * స్మారకముతప్పి నిశ్చేష్టితుడుగా వుండెను. they watched all his *s వాడి చేష్టలన్ని బాగా కనిపెట్టినారు. every good * of the mind comes from God మనస్సులో పుట్టే మంచితలంపులన్ని దేవుడివల్ల కలుగుతవి. or a request in a Court మనివి, మనివిఅర్జి. he did it of his own * ప్రయత్నపూర్వకముగా చేసినాడు. or stool పురి

షము, మలము. the patient had four *s ఆ రోగికి నాలుగుమార్లు భేదులు అయినవి.

To Motion, mō'shon, *v. a.* చేతితో సంజ్ఞ చేసుట. he *ed me to go away నన్ను అవతలికి పొమ్మని చేతితో సంజ్ఞ చేసినాడు.

Motionless, mō'shon-less, *adj.* కదలని నిశ్చేష్టితముగా వుండే. it remained * కదలక వుండెను.

Motive, mō'tive, *n. s.* కారణము, హేతువు, నిమిత్తము, అభిప్రాయము, భావము. through evil *s దురాలోచనవల్ల. what was your * in doing this? దీన్ని చేయడములో నీ యభిప్రాయమేమి.

Motley, mot'lé, *adj.* చిత్రవర్ణముగల, నానావర్ణములుగల. a * dress నానావర్ణములుగల వుడుపు. a * dialect సంకరభాష. a * group నానా జాతులు కూడినగుంపు, సంకరము. their's is a * life వాండ్లకు వొకనాడు సుఖము వొకనాడు దుఃఖము.

Mottled, *adj.* చిత్రవిచిత్రమైన· (as a large cowry shell పెద్దగవ్వవలె) నానావర్ణములుగల. బొల్లి. బట్టు. a * cow బొల్లిఆవు. బట్టావు. a * dove పొడలగువ్వ.

Motto, mot'tó, *n. s.* మంగళ శ్లోకము. మంగళ వాక్యము, అనగా చెప్పిన గ్రంథము యొక్క సారాంశమును శ్లేషగా వుదాహరించిన గ్రంథాంతర వాక్యము. దీన్ని గ్రంథము యొక్క మొదటి పత్రములో గాని ప్రతి అధ్యాయారంభములో గాని వ్రాస్తారు. on a seal or ring ముద్ర. శిఖాపుంగరము, వీటి మీద వుండే బిరుదులకింద వ్రాసిన వాక్యము.

Mould, mōld, *n. s.* (mildew) బూజు. or earth మన్ను. or wherein a thing is cast పోతఅచ్చు. a * for bricks ఇటికెఅచ్చు. to cast in a * పోత పోయుట. an image cast in a * పోతవిగ్రహము. all these stories are cast in the same * యీ కథలంతా వొకరీతి.

To Mould, mōld, *v. a.* to shape రూపముగా యేర్పరచుట, ఆకారముగా యేర్పరచుట. he *ed the wax like her face మయనమును దాని ముఖము వలె చేసినాడు.

To Moulder, mōld'ĕr, *v. n.* మట్టైపోవుట, మగ్గిపోవుట, చివికిపోవుట. their bodies * in the ground వాండ్ల శరీరములు మన్నులోమట్టైపోతవి.

Mouldering, *adj.* మట్టైపొయ్యే, మగ్గిపొయ్యే, చివికిపొయ్యే. the * walls వుప్పరికిపొయ్యే గోడలు.

Mouldiness, mōld'i-ness, *n. s.* బూజు.

Moulding, mōld'ing, *n. s.* కొయ్య. గచ్చు, రాయి, వీటిమీద విచిత్రముగా చేసే పుటుకువాటు పని.

Mouldy, mōld'y, *adj.* బూజు పట్టిన. it grew * దానికి బూజు పట్టినది.

To Moult, mōlt, *v. n.* రెక్కలురాలి మొలుచుట. this bird *ed last month యీపక్షి రెక్కలు రాలి మళ్ళీ మొలిచినది. after *ing కొత్త రెక్కలు మొలిచిన తరువాత.

Mound, moŭnd, *n. s.* దిబ్బ, మంటదిబ్బ, కట్ట.

Mount, moŭnt, *n. s.* కొండ, పర్వతము, తిప్ప, దిబ్బ. the * or 'St. Thomas' *' (a place near Madras) పరంగికొండ. the * road పరంగికొండకు పొయ్యే బాట.

To Mount, moŭnt, *v. n.* యెగురుట, యెక్కుట. the kite *ed into the air గాలి పటము ఆకాశానికి యెగిరినది. he *ed and rode away గుర్రముమీద యెక్కిపోయినాడు.

To Mount, moŭnt, *v. a.* యెక్కుట, యెక్కించుట. he *ed the horse గుర్రముమీద యెక్కినాడు. he *ed his wife on the horse పెండ్లాన్ని గుర్రము మీద యెక్కించినాడు. when he *ed the ladder వాడు నిచ్చెనమీద యెక్కినప్పుడు. he *ed the hill కొండమీది కెక్కినాడు. he *ed the tree చెట్టెక్కినాడు. he *ed the table: or he *ed on the table బల్లమీది కెక్కి నిలిచినాడు. ofter he *ed the throne సింహాసన మెక్కిన తరువాత. he *ed the maps or pictures ఆ పటాలకు చట్టములువేసినాడు. while he *ed guard వాడు పారామీద వుండగా, పారాయిస్తూవుండగా. to * a cannon ఫిరంగిని దాని చట్టముమీది కెక్కించుట, వరముమీది కెక్కించుట.

Mountain, moŭnt'in, *n. s.* కొండ, పర్వతము. the wind raised the sea *s high గాలివల్ల అలలు కొండలవలె వచ్చినవి. he makes *s of molehills కొద్ది కష్టమును మహా బ్రహ్మాండముగా చెప్పుతాడు.

Mountain, moŭnt'in, *adj.* పర్వత సంబంధమైన, పర్వతముమీద పుట్టిన. a * chief మన్నెపుదొర.

Mountaineer, moŭnt-in-ēr', *n. s.* పర్వతవాసియైన మెంచువాడు.

Mountainous, moŭnt'in-us, *adj.* కొండలమయమైన, కొండల, పర్వతపు a * country కొండలరాజ్యము.

వర్వతదేశము.

Mountebank, moŭnt'ē-bangk, *n. s.* పిశలాటకవు వైద్యుడు, కనుకట్టు విద్యలుచేసేవాడు. * feats గారడివిద్యలు.

Mountebankism, *n. s.* (Croly's Geo. IV. 218.) పిశలాటకము, మటుమాయలు.

Mounted, *adj.* యెక్కిన. a stick * with silver వెండ్లువేసినకర్ర. an ivory box * with silver వెండిపువ్వులువేసిన దంతపుభరిణె. a cannon * చట్టముమీది కెక్కించిన ఫిరంగి.

Mounting, *n. s.* బంగారుపూలు, వెండిపూలు. gold * upon an ivory box దంతపుపెట్టెమీద వేసి బంగారుపూలు.

To Mourn, mōrn, *v. a.* and *n.* విచారపడుట, దుఃఖపడుట. you will * this యిందును గురించి వ్యాకులపడబోవావు.

Mourner, *n. s.* దుఃఖపడేవాడు, విచారపడేవాడు, దుఃఖపుదుస్తు వేసుకొనేవాడు.

Mournful, mōrn'fŭll, *adj.* వ్యసనముగావుండే, వ్యసనకరమైన, దుఃఖకరమైన. she had a * face యేడ్పు ముఖముగా వుండినది. a * occurrence దుఃఖకరమైనపని. a intelligence దుఃఖసమాచారము.

Mournfully, *adv.* వ్యసనముగా, దుఃఖముగా. his family is * reduced అయ్యో వాడింట్లో వానా మంది చచ్చినారు.

Mournfulness, *n. s.* దుఃఖము, శోకము, వ్యసనము. from the * of these tidings యివి దుఃఖకరమైన సమాచారములు గనుక.

Mourning, mōrn'ing, *n. s.* దుఃఖము, వ్యసనము. or dress of sorrow దుఃఖపుదుస్తు, నల్లపుదుస్తు. the time of * (the Hindu phrase is) సూతకము. he went into * దుఃఖపుదుస్తు తొడుక్కొన్నాడు, సూతకము ఆచరిస్తాడు, ఆశౌచము పట్టినాడు. deep * పూర్ణదుఃఖపుదుస్తు. half * అర్ధ దుఃఖపుదుస్తు.

Mouse, moŭse, *n. s.* చిట్టెలుక, చుంచెలుక. * hole కలుగు, యెలుకబొక్క.

To Mouse, mouze, *v. n.* యెలుకనుపట్టుట, యిది పిల్లిని గురించినమాట. she *ed in vain ఆ పిల్లి యెలుకను పట్టపోయినది చిక్కలేదు.

Mouse-deer, *n. s.* జరిణిపంది. Zarini-pandi.

Mouser, moŭz'ĕr, *n. s.* యెలుకనుపట్టేటిది. this cat is a good * యీ పిల్లి యెలుకను బాగా పట్టేటిది.

Mouth, moŭth, *n. s.* నోరు. word of * మాట, ముఖవచనము. the * of a river యేటి ముఖద్వారము. corners of the * సెలవులు. a big * బాకినోరు. this horse has a good * యీ గుర్రము కళ్ళెమునకు స్వాధీనమైనది. he is down in the * about this (Johnson) యెటూ తోచక మిణుకిరుస్తున్నాడు, ఖిన్నుడై వున్నాడు. she made *s at them వాండ్లను వెక్కిరించినది. you need not make * at this నీవు దీనికి అసహ్యపడవద్దు.

To Mouth, moŭth, *v. a.* and *n.* విశారముగా అరిచి చదువుట, పెద్దగొంతుపెట్టుకొని మాట్లాడుట. or to chew నములుట, తినుట, చప్పరించుట.

Mouthed, *adj.* నోరుగల. a hard * horse కళ్ళెమునకు అణగని గుర్రము. a tender * horse కళ్ళెమునకు అణిగే గుర్రము. a foul * woman తిట్టుబోతు, వదురుబోతు. he was very mealy * about this యిందును గురించి విశదముగా చెప్పక గుటకలు మింగినాడు.

Mouthful, moŭth'fŭl, *n. s.* కడి, కబళము, గుక్కెడు. I have not had a * to-day నేడు నేను వొకకడి అయినా తినలేదు. a * of water గుక్కెడునీళ్ళు. he took a * of areca or betel వొక తాంబూలము వేసుకొన్నాడు. the child has a * of teeth ఆ బిడ్డకు అన్నిపండ్లు మొలిచినవి.

Mouth-piece, *n. s.* సన్నాయి మొదలైనవాటికివేసే ఆకు. వాద్యకాడకు నోట్లో పెట్టుకొనే చోట తగిలించే గొట్టము. that man is the * of the village ఆ వూరివాండ్లందరు అతని ద్వారా మాట్లాడుతారు.

To Move, mŭve, *v. a.* కదిలించుట, జరుపుట, స్థలాంతరమునకు పంపుట, ప్రేరేపించుట. do not * the table మేజను కదిలించకు. * the table a little ఆ బల్లను కొంచెము జరుపు. * these boxes into that room ఈ పెట్టెలను ఆ యింట్లోకి తీసుకొనిపోయి పెట్టు. without *ing the eyelids రెప్పలార్పక. he *d a piece (at chess) ఆ కాయను ఆడినాడు, నడిపించినాడు. this story *ed him to tears కథను విని కండ్లనీళ్ళు పెట్టుకొన్నాడు. they tried to * him with a bribe లంచముచేత వాడి మనస్సు కరిగేటట్టు చేయవలెనని పాటుపడ్డారు. he *ed his family to another village తన సంసారాన్ని మరి వొక వూరికి పంపినాడు. he *d the king to dismiss the minister మంత్రిని తోసివేసేటట్టు రాజుకు బోధించినాడు. this *d me to grant his request.

వాడి మనవిని చేయడానకు యిందువల్ల వాకు బుద్ధి పుట్టినది. this *d him very much యిందువల్ల వాడికి నిండా కోపమువచ్చినది. వ్యసనము వచ్చినది. this *d their laughter యిది వాండ్లకు నవ్వును కలగచేసినది. యిందువల్ల వాండ్లకు నవ్వువచ్చినది. or to propose మనవిచేసుకోవుట. he *d his suit తన వ్యాజ్యాన్ని మనవిచేసినాడు, చెప్పుకొన్నాడు. he *d the government to sanction this గవనరు మెంటువారు యిందుకు వుత్తరువు యిచ్చేటట్టు మనవి చేసినాడు.

To Move, mûve, *v. n.* కదలుట, ఆడుట, జరుగుట, స్థలాంతరమునకుపోవుట. she *s elegantly అది సొగసుగా నడుస్తున్నది. the army *d into the plain ఆ దండు మైదానానికి పోయినది. the hands of the clock * గడియారపు ముండ్లు తిరుగుతవి. he *d on సాగినాడు. he *d off అవతలికి జరిగినాడు లేచిపోయినాడు, అనగా పారిపోయినాడు. he *d up to me నా వద్దికి వచ్చినాడు. * out of the way తొలుగు, సొత్తు, దోవ తియ్యి. he *d in the royal circle రాజసభలో సొగసుగా వుండెను. in him they live and * and have their being ఆయనయందు బ్రతుకుతున్నారు మెలగుతున్నారు వుంటున్నారు.

Move, mûve, *n. s.* at chess యెత్తు. the lawyer here made false * లాయరు యిక్కడ పిచ్చియుక్తి చేసినాడు. gypsies are always on the * యెరుకల వాండ్లు యే వేళ ప్రయాణమే. I shall be upon the * to-morrow రేపు నేను ప్రయాణము.

Moveability, *n. s.* కదిలేశక్తి, చరభావము, సంచరించే శక్తి.

Moveable, mûve'a-ble, *adj.* కదిలించకూడిన.

Moveables, mûve'a-bls, *n. s. plu.* జంగమసొత్తులు, యింటి సామానులు. he gave me his * అతని జంగమసొత్తులను నాకిచ్చినాడు.

Moved, *adj.* కదిలిన, జరిగిన. she was much * at hearing this దీన్ని విని మహా వ్యాకులపడ్డది. he was not * at all I said నేను చెప్పినదంతా వాడికి లక్ష్యములేదు. he was much * at seeing this దీన్ని చూచి వాడికి మహా ఆగ్రహము వచ్చినది, నిండా ఆయాసమైనది.

Moveless, mûve'less, *adj.* కదలని, చలించని.

Movement, mûve'ment, *n. s.* గమనము, నడక, చలనము, చేష్ట, వ్యాపారము. they observed all his *s వాడు చేసే పనులనంతా కనుక్కొన్నారు, యెక్కడెక్కడికి పోతున్నాడో కనిపెట్టారు. the the *s of a clock గడియారపు బిసలు.

Move, *n. s.* కదిలించేవాడు. who was the first * of this business? దీన్ని మొదట ప్రస్తావము చేసినది యెవరు.

Moving, mûv'ing, *adj.* మనస్సును కరిగించే, జాలి పుట్టించే. a * story యేడ్పేటట్టుచేసే కథ.

Movingly, *adv.* మనస్సు కరిగేటట్టు, జాలిపుట్టేటట్టు. he looked at me very * జాలిపుట్టేనన్ను చూచినాడు.

Mow, mow, *n. s.* వామి, కట్టవామి.

To Mow, mō, *v. a.* కోసుట, కోతకోసుట, కొడవలితో కోసుట. the cannon *ed down *ed down the multitude ఫిరంగి దెబ్బకు జనులు దావమట్టగా పడ్డారు.

M. P. *n. s.* (contraction of a Member of Parliament) పార్లిమెంటు పభకారిలో వొకడు.

Mr. mis'tĕr, (Contraction of Master) pronounced mis-ter, See Master.

Mrs. miss'is, *n. s.* (Contraction of Mistress) pronounced miss-izదొరసానుల పేరుకు ముందుగా పెట్టే గౌరవ వాచక శబ్దము.

MS. *n. s.* (Contraction of 'Manuscript') వ్రాసిన గ్రంథము. MSS. *plu.* 'Manuscripts' వ్రాసిన గ్రంథములు, లిఖిత గ్రంథములు.

Much, much, *adj.* విస్తారము, నిండా, బాగా, బహు, మహా. how *? యెంతమాత్రము. so * అంత మాత్రము, అంత how * water? యేపాటినీళ్ళు, యెంతనీళ్ళు. as * as you want నీకు కావలసినంతమట్టుకు. as * as possible కూడినమట్టుకు. as * as is proper తగినమట్టుకు. as * as I know నాకు తెలిసినంత. I know thus * నాకు తెలిసినదింతే. two or three times as * రెండు మూడింతలు. not even so * as a servant వొక నవుకరు వసహితముతేదు. you have put too * water నిండా నీళ్ళు పోసినావు. (a vulgar error regarding too * or too) యిది మంచివనిని గురించి ప్రయోగించవచ్చునుగాని చెడుపనిని గురించి కూడదు, యెలాగంటే to eat, to drink, to sleep, to talk అనే మాటలు మంచిని గురించినవి గనుక he ate too *, he drunk too *, he slept too *, he talked too *, నిండా తిన్నాడు, అధికముగా తాగినాడు,

నిండా నిద్రపోయినాడు. అధికముగా మాట్లాడినాడు, యిట్లాచెప్పడము న్యాయమే. అయితే he was angry, he was sick, it was difficult, they were poor, this is unjust యిటువంటి మాటలు దుఃఖకరములుగనుక he was too * or too angry, he was too * sick, it was too * difficult, they were too * poor, this is too * unjust అని తొత్తిగా అనరాదు. See Note on Too.

Much, much, *adv.* నిండా, చాలా, విస్తారము, బహు, మహా. how * smaller is it? అది యెంత మాత్రము చిన్నది. if he favours you ought to be so * the more humble ఆయన యెంత దయగా వుంటే నీవు అంత అణిగిమణుగుకొనవలెను. so * the better అదే మంచిది. so * the worse అదే చెడ్డది, అదే కారాదు. he is * the same as yesterday నిన్నటికంటే వానికి యెక్కువ గుణము లేదు. he begged them ever so * for this యిందున గురించి వాండ్లను బహుదూరము వేడుకొన్నాడు. I wanted it very * అది నాకు అగత్యము కావలెను. so for his evidence వాడి సాక్షి అంతే, అనగా నిష్ప్రయోజనము. so * for your good sense నీ తెలివి అంతమాత్రము. a * esteemed doctor అతి ప్రసిద్ధుడైన వైద్యుడు. a teacher is * wanted అగత్యము వొక వుపాధ్యాయుడు కావలసి వున్నది.

Much, much, *n. s.* నిండా, చాలా, విస్తారము. he is not * of a painter వాడంత చిత్రపు పనివాడు కాడు. how * is there of this grain? యీ ధాన్యము యెంత మాత్రము అక్కడవున్నది. he takes too * upon himself నిండా అహంకరిస్తాడు, నిండా స్వతంత్రపడుతాడు. he made * of them వాండ్లను నిండా ఆదరించినాడు. I am too * tired to go నిండా అలిసినాను పోలేను.

Mucilage, mū'ći-lāğe, *n. s.* బంక, బంకగావుండేటిది. జిగటగా వుండేటిది.

Musilaginous, mū-ći-laġ'i-nus, *adj.* బంకగా వుండే, జిగటగావుండే.

Muck, muck, *n. s.* యెరువు, పెంట, కళ్లెము. his hands are covered with * వానిచేతులు కళ్లెముగా వున్నవి. to run a * వెర్రెత్తి తిరుగుట, సాహసము చేసి ప్రాణమునకు తెగించి చెలరేగుట.

Muckworm, muck'wurm, *n. s.* పేడపురుగు. a miser పిసినారిబంట.

Mucky, muck'y, *adj.* కల్మషముగావుండే.

Mucous, mū'cus, *adj.* బంక సంబంధమైన, బంకగా వుండే.

Mucus, mū'cus, *n. s.* చీమిడి, గోళ, గళ్ళ. of the bowels when disordered బంక, ఆమము, ఆమ కట్టు.

Mud, mud, *n. s* అడుసు, బురద, రొంపి, మన్ను. * fort మంటికోట.

Muddily, mud'di-ly, *adv.* అస్పష్టముగా.

Muddiness, *n s.* మురికి.

To Muddle, mud'dle, *v a.* మయకముచేసుట, కైపు చేసుట,

Muddled, *adj.* మయకమెక్కిన, తాగిన. he is completely * with reading వాడికి చదువుపిచ్చిపట్టినది.

Muddy, mud'dy, *adj.* మురికిగావుండే, బురదగావుండే, కలకపారిన. * water బురదనీళ్లు. * clothes బురద మరకలుగావుండే గుడ్డలు. he told this story in a * manner ఆ కథను అస్పష్టముగా చెప్పినాడు.

Muff, muff, *n. s.* చలికాలమందు రెండు తట్లా చేతులు దూర్చ కడుపున అనించుకొనేటిది. దీన్ని ముఖ్యముగా యెలుగుగొడ్డుతోలుతోటి తంగడ ఆకారముగా తోలుగా చేస్తారు.

Muffin, muf'fin, *n. s.* వొకవిధమైనరొట్టె, మెత్తని అప్పము.

To Muffle, *v. a* కప్పుట, మూసుట. ముసుకువేసుట. to * a drum తంబుర బాగా మోగకుండా తోలు మీద అడ్డముగా దారమును కట్టుట.

Muffled, *adj.* కప్పిన, మూసిన, ముసుకువేసిన. the Musulman women are * up తురకస్త్రీలు ఘోషా వేసుకొని వుంటారు. a * bell బాగా వాగకుండా చాడు కట్టినగంట. they rowed with * oars తోటసెప్పుడు చప్పుడు కాకుండా వుండడమునకై తెడకలు చుట్టిన అల్లిన కర్రలతో పడవలను తోసినారు.

Muffler, muf'fler, *n.s.* ముఖానికి వేసుకొనే ముసుకు.

Mufti, muf'ti, *n. s.* తురకధర్మశాస్త్రజ్ఞుడు.

Mug, mug, *n. s.* పానపాత్రము, చెయిపిడికలతోడు తపేలా, ముంత. an ugly * ముంతమూతి. a tin * చెయిపిడికల తగరపు తోడుతపేలా, సీసాతోడు తపేలా.

Muggy, mug'gy, *adj.* మందారముగా వుండే, వుక్కిరేత పుడికే, వుమ్మదముగా వుండే. a * day మందా

రము వేసుకొని పుర్కచేత పురకపోసే దినము.

Mulatto, mú-lat'tó, *n. s.* చట్టకారివాడు, పరంగి వాడు.

Mulberry, mul'ber-ry, *n. s.* కంబళిచెట్టు, కంబళి పండు, పట్టుపురుగు భక్షించే వృక్షముయొక్క పండు.

Mulct, mulct, *n s.* అపరాధము, జుల్మానా.

To Mulct, *v. a.* అపరాధము వేసుట, అపరాధము తీసుట.

Mule, mūle, *n. s.* కంకరగాడిదె, సంకరజాతిగావుండే పక్షి మృగాదులు. a * canary bird సంకర జాతిగా వుండే వొక విధమైనపక్షి.

Muleteer, mú-le-tēr', *n. s.* కంకరగాడిదెవాడు, యిది గుర్రపువాడు అనే మాటవంటిది.

Mulish, *adj.* పకుర్ర యుద్దైన, చణగరమైన, మూర్ఖమైన * obstinacy మడ్డిగాడిదె మూర్ఖత్వము.

To Mull, mull, *v. a.* పైనుసారాయిని వెచ్చబెట్టి బెల్లము వేసి పక్వము చేసుట. *ed wine వెచ్చబెట్టి కొంచెము బెల్లము వేసిన సారాయి.

Muller, *n. s.* పొత్తరము.

Mullet, mul'let, *n. s.* మేవచేప. some sorts are called అకు బల్లచేప, బాళి. బొంతచేప. మడవచేప.

Mulligrubs, mul'li-grubs, *n. s.* కడుపునవి, కడుపు కుట్టు, కడుపుమంట. యిది నీచమాట.

Multifarious, mul-ti-fā'ri-us, *adj* నానా, చిత్రవిచిత్రమైన.

Multiple, mul'ti-ple, *n. s.* గణితశాస్త్రమందు నవచ్చే వొకలబ్ధము, సరిపాలుపొయ్యే సంఖ్య, అనగా ౯, ౧౮, ౨౭, ౩౬ యిలాంటి సంఖ్యలు.

Multiplicand, mul-ti-pli-cand', *n. s.* ఉద్దు.

Multiplication, mul-ti-pli-cā'shon, *n s.* గుణకారము. * table యొక్కాలు.

Multiplicator, mul-ti-pli-cā'tor, *n. s.* గుణకము.

Multiplicity, mul-ti-plis'i-ty, *n. s.* బహుత్వము, అనేకత్వము. from the * of proofs దృష్టాంత బాహుళ్యమువల్ల. from the * of such books యీలాటి పుస్తకాలు నానా వున్నవి గనుక.

Multiplied, *adj.* గుణించిన, పెంచిన, అనేకమైన. ten * by three is thirty మూడు పదులు ముప్పై. there are *proofs అనేక దృష్టాంతములు వున్నవి.

Multiplier, mul'ti-plī-ĕr, *n. s.* గుణకము. 8 times 6 is 18 యిందులో మూడు గుణకము.

To Multiply, mul'ti-ply, *v.a.* గుణించుట, పెంచుట, విస్తరించుట printing multiplies books అచ్చు వేయడముచేత గ్రంథములు విస్తారమౌతవి.

To Multiply, mul'ti-ply, *v. n.* విస్తారమౌట. the rats multiplied much యెలుకలు విస్తారమైనవి.

Multitude, mul'ti-túde, *n. s.* బాహుళ్యము, అనేకత్వము, సమూహము, ప్రజ, గుంపు. there is a * of proofs regarding this యిందుకు అనేక దృష్టాంతము లున్నవి. great * బహుజనము. he did it to please the * లోకులను సంతోషపెట్టడానకై చేసినాడు.

Multitudinous, mul-ti-tū'di-nus, *adj.* పరిపరి విధమైన, నానా, విస్తారమైన, బహు, నానా.

Mum, mum, *interj.* వూరుకో. ఆ మాటయెత్తక.

To Mumble, mum'ble, *v. a* గొణుగుట, నములుట. or chew బొక్కి నోటితో నములుట.

Mummer, mum'mĕr, *n. s.* వేషము వేసుకొన్నవాడు, ముసుగములో జలారి మొదలైన వేషగాడు, భాగవతుడు.

Mummery, mum'mĕr-y, *n. s.* వేషము, మాయ వేషము, కపటవేషము, భాగవతము.

Mummy, mum'my, *n. s.* యెండిపోయిన పీనుగ, వాసనకట్టి వుంచిన పీనుగ. to beat to * చావగొట్టుట. a medicine, యిటువంటి శవముయొక్క మాంసముతో చేసిన మందు.

Mumper, mump'ĕr, *n. s.* మాయబిచ్చగాడు. A beggar of a superior class బైరాగి, సన్యాసి.

Mumping, *adj.* వేషధారియైన, మాయగావుండే. a * beggar మాయబిచ్చగాడు. I saw him sit * in his house under ground వాడింటిలో వొక గొందిలో నమోనమో అని కూచుండగా వాణ్ని చూచినాను.

Mumps, mumps, *n. s.* నవరబిళ్లలు, గాలిబిళ్లలు, బలుపుగడ్డలు.

To Munch, munsh, *v. a.* బొక్కుట.

Mundane, mun'dāne, *adj* ఐహిక సంబంధమైన, లౌకిక, ప్రపంచపు. the * sphere ప్రపంచము, లోకము.

Mundungus, mun-dung'gus, *n. s.* దుర్గంధమైన పొగాకు.

Mungoose, *n. s.* ముంగిస.

Mungrel, mung'grel, *adj.* See Mongrel.

Municipal, mú-nis'i-pal, *adj.* వూరి సంబంధమైన. the * authorities గ్రామాధికారులు. * law వూరి

చట్టము, గ్రామచట్టము.

Municipality, *n. s.* గ్రామము, దేశము, జనము.

Munificence, mú-nif'i-cence, *n. s.* దాతృత్వము, ఔదార్యము.

Munificent, mú-nif'i-cent, *adj.* దాతయైన ఉదారి యైన.

Munificently, *adv.* దాతృత్వముగా, ఔదార్యముగా.

Muniment, *n. s.* దస్తావేజు. dastāvez.

Munjaul, *n. s.* (a Tamil word for turmeric) పసుపు.

Munjeet, *n. s.* మంజిష్ఠ.

Mural, mū'ral, *adj.* గోడ సంబంధమైన. a * crown వొకవిధమైన కిరీటము, అనగా కోటబట్టిన వారికి బురుజు ఆకారముగా చేసి బహుమాన మిచ్చిన కిరీటము. a * tablet గోడలో చెక్కిన రాతిపలక, యిందులో చచ్చినవారి చరిత్ర వ్రాసి వుంటున్నది.

Murder, mur'dĕr, *n. s.* ఖూని, హత్య. self * ఆత్మహత్య, స్వహత్య. the * came out or the secret is known ఆ మర్మము బయటపడ్డది. the vulgar word is బ్రహ్మత్య meant for బ్రహ్మహత్య thus. కుక్క బ్రహ్మత్య dog-killing.

To Murder, mur'dĕr, *v. a.* చంపుట, హత్యచేసుట, ఖూనిచేసుట. or to destroy చెరుపుట. he has *ed the business ఆ పనిని చెరిపినాడు (అధ్వాన్నము చేసినాడు.) you have *ed this story completely యీ కథను శుద్ధముగా పాడుచేసినావు, అధ్వాన్నము చేసినావు.

Murderer, mur'dĕr-ĕr, *n. s.* చంపినవాడు, హత్య చేసినవాడు, ఖూనిచేసినవాడు, (నరఘాతి. A†.)

Murderess, *n. s.* ఖూనిచేసిన స్త్రీ.

Murderous, mur'dĕr-us, *adj.* అతిక్రూరమైన, ఘాతకమైన, పాపిష్ఠి.

Muriatic acid, *n. s.* ఉప్పు ద్రావకము, లవణ ద్రావకము.

Murk, murk, *n. s.* పిప్పి. See Johnson in Ciderkin.

Murky, murk'y, *adj.* చీకటిగావుండే, గాఢాంధకారముగావుండే.

Murmur, mur'mur, *n. s.* గొణుగు, సణుగు. the * of the breeze గాలియొక్క ఝుర్రుమనేధ్వని. the * of the sea shore సముద్రఘోషము. the *s of the crowd గొలగొలధ్వని. the * of the water జలజలమనే ధ్వని.

To Murmur, mur'mur, *v. n.* గొణుగుట, సణుగుట. they *ed against him అతనిమీద సణిగినారు. they * at this యిందున గురించి గొణుగుతారు. the river *s ఆ యేరు జలజలమని పారుతున్నది. the wind *s గాలి ఝుమ్ముఝుమ్మని కొట్టుతున్నది.

Murrain, mur'rin, *n. s.* తెవులు, గోమారి. a * take such trumpery ! (Vicar of Wakefield Chap. XII. యిది యెందుకు కుప్పలో తీసుకొనిపోయి వెయ్య

Muscadel, *n. s.* వొకవిధమైన ద్రాక్షపండు.

Muscadine, mus'ca-dīne, *n. s.* వొకవిధమైన ద్రాక్షపండు.

Muscle, musle, *n. s.* మాంసము, నరము. మాంసలమైన అవయవము. or shell-fish నత్త.

Muscovado sugar, *n. s.* వొకవిధమైన పంచదార, చక్కెర.

Muscovy, *n. s.* Russia దేశము.

Muscular, mus'cū-lar, *adj.* మాంసలమైన, కండగల. a * man బొండు శరీరముగలవాడు, లావాటివాడు, పుష్టిగలవాడు.

Muse, mūse, *n. s.* (a sort of goddess) అధిదేవత. అధిష్టాన దేవత, సరస్వతి. he invoked the * సరస్వతిప్రార్థన చేసినాడు, అనగా కావ్యమును చెప్పడానకు ఆరంభించినాడు. the tragic * శోకరసాధిదేవత. the comic హాస్యరసాధి దేవత.

Muse, mūse, *n. s.* or Musing ఆశ్చర్యము. పరధ్యానము, పరాకు.

To Muse, mūse, *v. n.* పెనగుపడుట, విచారపడుట, పరాకుగావుండుట పరధ్యానముగా వుండుట. he *ed on these words యీ మాటలను తలపోసుకొంటూ వుండెను.

Museum, mū-zē'um, *n. s.* చోద్యమైన వస్తువులను సంగ్రహించిపెట్టివుండే యిల్లు. a botanical * నానావిధ అపరూపమైన చెట్లను సంగ్రహించిపెట్టి వుండేయిల్లు. a * of natural curiosities అపరూపమైనచెట్లు మృగాలు మొదలైన వాటిని సంగ్రహించి పెట్టివుండే యిల్లు. the poetical * కావ్యనిధి. కావ్యసముచ్చయము, యిది వొక గ్రంథనామము.

Mushroom, mush'rūm, *n. s.* కుక్కగొడుగు, పుట్టకుక్క. a wretch క్షుద్రుడు, అల్పుడు. used as an adjective, స్వల్పమైన, వట్టి, పనికిమాలిన, జీల, a mere * attempt బుద్బుద ప్రయత్నము. a * government పంబరొరతనము. a * project కొనకు ఖుస్సని పొయ్యే మహాప్రయత్నము.

Music, mū'sic, *n. s.* సంగీతశాస్త్రము, సంగీతము,

పాట, వాద్యము, మేళము, శ్రావ్యమైనధ్వని. this was * to his ears యిది వాడికి శ్రవణానందముగా వుండెను. * master పాఠకుడు, వాద్యము నేర్పేవాడు.

Musical, mū'sic-al, *adj.* సంగీత సంబంధమైన, చెవులకింపైన, శ్రావ్యమైన. a * instrument వాద్యము. a * box సంగీతపెట్టె, అనగా దీనిని తిప్పితే కొంతసేపు తనకు తానే సంగీతము పాడేపెట్టె.

Musically, *adv.* శ్రావ్యముగా, చెవులకింపుగా.

Musician, mū sish'an, *n. s.* పాఠకుడు. Musicians వాద్యగాండ్లు, మేళగాండ్లు.

Musk, musk, *n. s.* కస్తూరి.

Muskdeer, *n. s* వొక విధమైన మృగము.

Musket, mus'ket, *n. s.* తుపాకి. * ball తుపాకి గుండు. within a * shot of them వాండ్లకు తుపాకిగుండు పారేంతదూరములో.

Musketeer, *n. s.* తుపాకివాడు, సిపాయి.

Musketo. *n. s.* or Muskito దోమ.

Musketry, *n. s.* తుపాకివేట్లు. they were killed with * తుపాకివేట్లచేత చచ్చినారు.

Muskito, *n. s.* దోమ.

Muskmelon, musk'mel-on, *n. s.* కస్తూరికర్బూజా పండు.

Muskrat, *n. s.* చుంచు.

Muskrose, musk'rōse, *n. s.* వొకవిధమైన రోజా పుష్పము.

Musky, musk'y, *adj.* కస్తూరివాసనగల.

Muslin, mus'lin, *n. s.* రవశల్లా. book * వొకవిధమైన రవశల్లా.

Musquet, *n. s* తుపాకి. See Musket.

Musquito, *n. s.* a gnat దోమ.

Mussulman, mus'sul-man, *n. s.* తురకవాడు

Mussulmans, mus'sul-mans, తురకలు.

Must, must, *aux. verb.* వలెను, వలసినది. you * go there నీవు అక్కడికి పోవలసినది. you * not go there అక్కడికి నీవు పోకూడదు. it *be here అది యిక్కడ వుండవలసినది. * not I read this? నేను యిది చదవవద్దా. must అనేమాట ఆజ్ఞారూపకముగానున్ను విధిరూపముగానున్ను వుంటున్నది గనుక తనకు తక్కువ వాండ్లతో చెప్పవచ్చునేగాని అధికులతో చెప్పరాదు, యేలాగంటే you * do this నీవు దీన్ని అగత్యము చేయవలసినది, యిది నీవు చేయకపోతే చూడు అని ఆజ్ఞారూపకముగా వుంటున్నది గనుక your honour * do me this favour అని అంటే మీరు యీ సహాయము చేయకపోతిరా చూడండి. అని పిచ్చి కూతగా వుంటున్నది.

Must, must, *n. s.* ఫలరసము, యిది ముఖ్యముగా ద్రాక్షఫలరసము. అప్పుడే దించిన కల్లున్ను. యిందులో కైపు లేదు.

Mustaches, mus-tā'shēs, *n. s. plu.* or Mustachios మీసాలు.

Mustard, mus'tard, *n. s.* ఆవాలు. the * tree ఆవ చెట్టు. as small as * seed ఆవగింజంత. In Matt. సషపబీజము A†. which is ఆవాలు S.

To Muster, mus'tĕr, *v. n.* కూడుట. the people *ed very strong జనము బహుబలముగా కూడినది.

To Muster, mus'tĕr, *v. a.* హాజరు చూచుట, వుండ చూచుట, గణతిపట్టుట. he *ed up his spirits ధైర్యము తెచ్చుకొన్నాడు. I cannot * the money ఆ రూకలను జాగ్రత చేయలేను.

Muster, mus'tĕr, *n. s.* హాజరు చూడడము, వుండ చూడడము, గణతి. or collection సమూహము, గుంపు. or sample (Indian English) మాదిరి. this will not pass * యిది అంగీకారము కానేరదు, సరిపడదు.

Mustermaster, mus'tĕr-mäs-tĕr, *n. s.* హాజరు చూసేవాడు, గణతి చూచేవాడు.

Muster-roll, mus'tĕr-rōll, *n. s.* పేర్లపట్టీ, గణతి జాబితా.

Mustiness, mus'ti-ness, *n. s.* బూజు, మగ్గు.

Musty, mus'ty, *adj.* బూజుపట్టిన, మగ్గిపోయిన. * straw మగ్గిన కసువు. a * story ముసలమ్మముద్దులు.

Musulman, *n. s.* తురకవాడు,

Mutability, *n. s* అస్థిరత, అనిత్యత్వము, చాంచల్యత, మారడము.

Mutable, mū'ta-ble. *adj.* అస్థిరమైన, అనిత్యమైన, చంచలమైన, మారే.

Mutableness, *n. s.* అస్థిరత్వము, అనిత్యత్వము, మారడము.

Mutation, mū-tā'shon, *n. s.* మారడము, పరివర్తనము.

Mutatis Mutandis, *adv.* మార్చవలసినదాన్ని మార్చి. this letter may be addressed to each of them *mutatis mutandis* కొన్ని మాటలు మాత్రం వేరే పెట్టుకుంటే యీ జాబునే ప్రతిమనిషికి వ్రాయ

వచ్చును.

Mute, mūte, *adj*. మౌనముగావుండే, పలకని. he stood * వాడు నోరెత్తలేదు. in the alphabet పలకని, శబ్దించని. a * letter పలకని అక్షరము.

Mute, mūte, *n. s.* నోరు మూసుకొని వుండేవాడు. a sort of officer బంట్రోతు. or attendant at a funeral నల్లవుడుపు వేసుకొని శవమును మోసుకొని పోయి వూరేగ్రే పనివాడు. or a silent consonant అవస్వరాంగమైన హల్లు, అర్ధాక్షరము.

To Mute, mūte, *v. a.* విష్టించుట, రెట్టవేసుట.

Mutely, mūte'ly, *adv*. మౌనముగా, నోరెత్తకుండా.

To Mutilate, mū'ti-lāte, *v. a.* అంగమును ఛేదించుట, భిన్నము చేసుట, వూనము చేసుట. he *ed the account ఆ లెక్కలో కొంత కోసి కొంత విడిచి పెట్టినాడు.

Mutilated, *adj*. ఛేదించబడ్డ, భిన్నమైన, వూనమైన.

Mutilation, mū-ti-lā'shon *n. s* అంగచ్ఛేదము, భిన్నము, వూనము.

Mutineer, mū-tin-ēr', *n. s.* తిరగబడ్డబంటు, యజమానుని యెదిరించిన వాడవాడు. the usual word is యెడాగోడము చేసేవాడు.

Mutinous, mū'tin-us, *adj* తిరగబడే, యెదిరించే.

Mutinously, *adv*. తిరగబడి, యెదిరించి.

To Mutiny, mū'tin-y, *v. n.* తిరగబడుట. the people mutinied కాపులు తిరగబడ్డారు.

Mutiny, mū'tin-y, *n. s.* తిరగబడడము, యెదిరించడము.

To Mutter, mut'tĕr, *v. n.* గొణుక్కొనుట, సణుక్కొనుట. *ing thunder విని వినని తిన్నని వురుము.

To Mutter, mut'tĕr, *v. a.* గొణుగుట, సణుగుట.

Muttering, *n. s.* గొణుగు, సణుగు.

Mutteringly, *adv*. గొణుగుతూ, సణుగుతూ, గొణగొణగా.

Mutton, mut'tn, *n. s.* గొర్రెమాంసము, వేటమాంసము, యీమాట మేకమాంసమునకు చెల్లదు. goat's flesh మేకమాంసము. a leg of * వేటతొడ. a breast of * వానుబోర.

Mutton-fist, mut'tn-fist, *n.s.* మొద్దుచెయ్యి, మోటు చెయ్యి.

Mutual, mū'tū-al, *adj*. అన్యోన్యమైన, పరస్పరమైన.

Mutually, mū'tū-al-ly, *adv*. అన్యోన్యముగా, పరస్పరము, వొకరికొకరు. they were * displeased వారి కొకరికొకరికి ద్వేషమైనది.

Muzzle, muz'zle, *n. s.* మూతి, నోరు. the * of a gun తుపాకినోరు, ఫిరంగినోరు. they charged (or loaded) the gun to the * ఆ ఫిరంగి మూతి దాకా మందువేసి గట్టించినారు. a sort of bag మూతికి వేసే చిక్కము, బుట్టి.

To Muzzle, muz'zle, *v. a.* మూతికి చిక్కమువేసుట, మూతిని కట్టుట

My, my, *pron*. నా నాది, నాయొక్క.

Myna, *n. s.* (an Indian bird) మైనాపిట్ట, గోరువంక.

Myriad, myr'i-ad, *n. s.* పదివేలు. the birds came in *s ఆ పక్షులు అనేకముగా వచ్చినవి, వేలతరబడిగా వచ్చినవి.

Myrmidon, mer'mi-don, *n. s.* కింకరుడు, అనుచరుడు, చేతికిందివాడు.

Myrobalan, *n. s.* ఉసిరికాయ.

Myrrh, mer, *n. s.* బోళము, గోపరసము, యిది పరిమళముగల వొకబంక. the Tamil Bible says బోళము. Carey uses the Greek word. కాలింత బోళము. Tariff.

Myrtle, mer'tle, *n. s.* పరిమళముగల వొక చెట్టు. the Indian * గోంజి. in poetry it answers to కదంబ వృక్షము, పొన్నచెట్టు.

Myself, my-self', *pron*. నేనే. I * went there నేనే పోయినాను. I saw * in the glass అద్దములో నేనే చూచుకొంటిని. I defended * నామట్టుకు నేను కాపాడుకొంటిని. I wrote it for * నా సొంతానికి వ్రాసుకొంటిని.

Mysore, *n. s.* మైసూరనే పట్టణము.

Mysterious, mys-tē'ri-us, *adj*. గూఢమైన, అగోచరమైన, దురవగాహమైన, భావగర్భితమైన, మర్మమైన. his conduct is very * వాడు చేసేది బహు మర్మముగా వున్నది.

Mysteriously, *adv*. గూఢముగా, భావగర్భితముగా, దురవగాహముగా, మర్మముగా.

Mysteriousness, *n. s.* గూఢత్వము, దురవగాహత్వము, మర్మము. from the * of this business యీ కార్యము అతిగూఢముగా వుండుటవల్ల.

Mystery, mys'ter-y, *n. s.* రహస్యము, మర్మము or trade కులకాయకము. a secret in trade కెల్పులు మొదలైన వారిలో వుండే వొక మర్మము [నిగూఢకా. A†.]

Mystical, mys'tic-al, *adj*. గూఢమైన, మర్మమైన, దురవగాహమైన, భావగర్భితమైన.

Mystically, *adv.* గూఢముగా, మర్మముగా, దురవగాహముగా, భావగర్భితముగా.

Mystification, *n. s.* పితలాటకము, కృత్రిమము, టక్కు, వట్టిమాయ, యిది నీవశబ్దము.

Mystified, *adj.* పితలాటకములోబడ్డ, భ్రమలో చిక్కిన, మాయలో తగిలిన.

To Mystify, *v. a.* మాయచేసుట, పితలాటకముచేసుట, కృత్రిమము చేసుట.

Mythological, myth-ŏ-lŏg'i-cal, *adj.* కవి కల్పితమైన, పౌరాణిక, పురాణ సంబంధమైన.

Mythologically, *adv.* పౌరాణికముగా, పురాణరీతిగా.

Mythologist, my-thol'ŏ-gist, *n. s.* పౌరాణికుడు, పురాణవక్త.

Mythology, my-thol'ŏ-gy, *n. s.* పురాణము, పౌరాణికవిద్య. he detailed the * of his hamlet తన పల్లెయొక్క పురాణమును వివరించి చెప్పినాడు.

N denotes North, Noun, Note. యీమూడు శబ్దములకు N అనే అక్షరము పుటాక్షరము.

NB. Nota Bene. N. S. New Style వీటికి అర్థము ఆయామాటలవద్ద చూచుకొనేది. N. T. The New Testament.

To Nab, nab, *v. a.* దొంగిలించుట, మనిషిని పట్టుకొనుట.

Nabob, nā'bob, *n. s.* నవాబు. or rich man అతి భాగ్యవంతుడు.

Nadir, nā'dĕr, *n. s.* భూగోళమునకు అధోభాగము.

Nag, nag, *n. s.* గుర్రపుతట్టు.

Nail, nāl, *n. s.* of finger గోరు. of iron ఆణి, చీల, మేకు. or measure బెత్తెడు. he paid the money on the * తక్షణము రూకలు చెల్లించినాడు. tooth and * సర్వప్రయత్నేన. you have hit the * on the head నీవు కనుక్కొన్నదే సరి.

To Nail, nāl, *v. a.* చీలకొట్టి బిగించుట, ఆణికొట్టి బిగించుట. he *ed the paper on the wall గోడమీద ఆ కాకితాన్ని పెట్టి చీలలతో బిగించినాడు. I *ed his hand to the table with the dagger వాడి చెయ్యి మేజతో కర్చుకొని పొయ్యేటట్టు బాకుతో పొడిచినాను. I *ed him with this question యీ మాట అడగడముతో వాడి ఆట అణిగినది.

Nailer, *n. s.* మేకులు చేసేవాడు, మేకులు బిగించేవాడు.

Naively, *adv.* or with simplicity సాధుగా.

Naivete, *n. s.* or simplicity సాధుత్వము.

Naked, nā'ked, *adj.* దిసుమొలైన, దిగంబరమైన, నిర్వాణమైన. mere, simple. plain శుద్ధమైన, వట్టి, ఉత్త. this is the * truth యిది శుద్ధ నిజము, యిది కేవలం నిజము. that house looks very * ఆ యిల్లు బావురుమని వున్నది. she clothed the * బట్టలులేనివారికి బట్టలు యిచ్చినది. the * eye అద్దము వేయనికన్ను, వుత్తకన్ను. this is to small to appear to the * eye యిది వింతా సన్నమైనది గనుక వట్టి కండ్లకు అగుపడదు, సులోచనము లేక కనబడదు. a * sword విచ్చుకత్తి. he lay on the * rock వట్టి రాతిమీద పండుకొన్నాడు. the * roots బయిట కండ్లబడుతూవుండే వేళ్ళు. stark * వట్టిదిగంబరమైన. "unarmed, defenceless, unprovided" కవచములేని, కవచాదిహీనమైన.

Nakedly, *adv.* స్పష్టముగా, తేటగా.

Nakedness, nā'ked-ness, *n. s.* దిగంబరత్వము. or body వొళ్ళు, శరీరము, మానము. from the * of this house యీ యిల్లు బావురుమనివున్నది గనుక.

Namby pamby, *adj.* జబ్బు, పిచ్చి, పనికిమాలిన, యిది కావ్యమును గురించిన మాట.

Name, nāme, *n. s.* పేరు, నామము. he (by * Tippoo) అతని పేరు టీపు. nothing worthy the * of injustice was done అన్యాయమనే పేరు జరగలేదు, అన్యాయము లేశమైనా జరగలేదు. proper * పెట్టుపేరు, సంజ్ఞానామము. common * సముదాయ నామము, సామాన్యనామము. Christian * or personal * సొంతపేరు అనగా బాప్తిస్మముచేసేటప్పుడు పెట్టేపేరు. when a woman is married her family * changes, but not her Christian * ఒకతెకు పెండ్లి అయ్యేటప్పుడు యింటిపేరు మారుతున్నది గాని సొంత పేరు తిరగదు. what is your family *? and what is your *? మీ యింటి పేరేమి నీ పేరేమి. my * is Samuel, and my family * is Johnson నా పేరు Samuel నా యింటి పేరు Johnson. I know his *, I do not know his Christian * వానియింటిపేరు తెలుసును, వాని పేరు తెలియదు. or fame ఖ్యాతి. in the * of God దేవునితోడు, దేవునిమీదవొట్టు. receive him in my * నన్ను చూచి అతనికి సన్మానముచేయండి. I sent him in my * నాకు బదులుగా వాణ్ని పంపినాను. they called him *s వాణ్ని తిట్టినారు.

To Name, nāme, *v. a.* పేరుపెట్టుట. చెప్పుట, అనుట, ఉదాహరించుట. he *ed the child Thomas ఆ బిడ్డకు తామసు అనే పేరుపెట్టెను. do not * me to him అతనివద్ద నా పేరు యెత్తవద్దు. he *ed the sum he wanted వాడికి కావలసిన మొత్తమును చెప్పినాడు. what do they * this? దీన్ని యేమంటారు. can you * the street where you met him? వాడు నీకు కనుపడ్డ వీధి పేరును చెప్పగలవా.

Named, *adj.* అనే పేరుగల, ఉదాహరించిన, అనే. a poet * Milton మిల్టననే పేరుగల కవి. మిల్టననేకవి. at the time * చెప్పినవేళకు. నియమించినవేళకు. the sum * by him అతడు చెప్పినలెక్క.

Nameless, *adj.* పేరులేని, అనరాని, చెప్పరాని.

Namely, nāme'ly, *adv.* అనగా. he * Johnson అతను అనగా జాన్సను.

Namesake, nāme'sāke, *n. s.* పేరిటివాడు. your * నీ పేరిటివాడు, నీ పేరుగలవాడు. he and I were * వాడిపేరు నా పేరు వొకటే.

Nankeen, *n. s.* (the Tariff says లంకిణ) వొకవిధమైన ముతకగుడ్డ. దీన్ని లంకిణి గుడ్డంటారు.

Nap, nap, *n. s.* అల్పనిద్ర, స్వల్పనిద్ర, కొంచేపునిద్ర. I will take a * నేను రవంత నిద్రపోతాను. or knap on cloth &c. గుడ్డమీదిబొచ్చునూగు.

To Nap, nap, *v. n.* రవంత నిద్రపోవుట.

Nape, nāpe, *n. s.* (of the neck) మెడపొంపు మూపు.

Naphtha, nap'tha, *n. s.* మట్టితైలము.

Napkin, nap'kin, *n. s.* రుమాలు, తువాల, తకువము.

Napoleon, *n.s.* అతిఘనుడైన వొక చక్రవర్తినామము. or coin బంగారురూక.

Nappy, nap'py, *adj* నురుగుకట్టిన.

Narcissus, nār-cis'sus, *n.s.* వొకవిధమైన పుష్పము.

Narcotic, nār-cot'ic, *adj.* నిద్రనుకలగచేసే. opium is a * నల్లమందు నిద్రను కలగచేస్తున్నది.

Nard, nârd, *n. s.* జటామాంసి.

To Narrate, nar-rāte', *v. a.* చెప్పుట, విన్నవించుట.

Narration, nar-rā'shon, *n. s.* కథ, చరిత్ర, వృత్తాంతము.

Narrative, nar'ra-tive, *n. s.* కథ, వృత్తాంతము, చరిత్ర.

Narrator, nar-rā'tor, *n. s.* కథికుడు.

Narrow, nar'rō, *adj.* యిరుకైన, యిరకటమైన, వెడల్పులేని, మట్టమైన, చిన్న, సన్నమైన. a * pass యిరుకుగా వుండే కనమ. his * chest or breast యిరకటమైన రొమ్ము. she had a * forehead దాని నొసలు చిన్నది, యిరకటము. he is in * circumstances కష్టదశలో వున్నాడు, దరిద్రుడుగా వున్నాడు. or covetous లుబ్ధుడైన, లోభియైన. on a * inspection గట్టిగా విచారిస్తే. పట్టివిచారిస్తే. he gave a * attention to this దీన్ని బహుజాగ్రతగా విచారించినాడు a * minded man సమత్వబుద్ధి లేనివాడు. he is a man of * understanding వాడు జడుడు, మూఢుడు. the ball passed by him, he had a * escape గుండు వొక్కనుపోయినది. కొంచెములో తప్పినాడు. he brought the story into a * compass ఆ కథను సంక్షేపముగా చెప్పినాడు, క్రోడీకరించి చెప్పినాడు. they laid him in the * bed వాణ్ని భూస్థాపితము చేసినారు.

To Narrow, nar'rō, *v.a.* యిరుకుగా చేసుట, వెడల్పు తక్కువ చేసుట. here he *ed the road యీ స్థలములో బాటను యిరకటముగా చేసినాడు.

To Narrow, nar'rō, *v.n.* వెడల్పు తక్కువౌట, యిరకటమౌట.

Narrowly, nar'rō-ly, *adv.* జాగ్రతగా, గురుతుగా. రవంతలో. he * missed killing the child వాడు ఆ బిడ్డను చంపడానికి కొంచెము తప్పినాడు, కాస్తలో తప్పినాడు. he * escaped punishment వాడికి శిక్ష కావడానికి రవంతలో తప్పినది.

Narrowness, *n. s.* యిరకటము, వెడల్పులేమి. from the * of his circumstances వాడి కష్టదశవల్ల. లేమిడివల్ల. * of understanding జడత్వము, మూఢత్వము.

Nasal, nā'zal, *adj.* అనునాసికమైన. * letters అనునాసికాక్షరములు. his pronunciation is * ముక్కుతో మాట్లాడుతాడు.

Nascent, nas'cent, *adj.* అప్పుడేకలిగే, ప్రారంభమయ్యే.

Nastily, nās'ti-ly, *adv.* రోతగా, అసహ్యముగా, కశ్మలముగా, కసుమాలముగా.

Nastiness, nās'ti-ness, *n. s.* రోత, అసహ్యము, కశ్మలము, కసుమాలము, పియ్యి.

Nasturtium, *n.s.* వొకవిధమైన కూరాకు, See Cresses.

Nasty, nās'ty, *adj.* రోతయైన, మురికి, అసహ్యమైన, కశ్మలమైన, కసుమాలమైన. a nice man is a man of * ideas (Swift.) సొంట్లువెతికే వాడిమనస్సు సొంట్లకు ఆలయముగా వుంటున్నది, కుచికుచి అని

పీకులాడే వాడి మనస్సు అకుచికి అలయముగా వుంటున్నది.

Natal, nā'tal, *adj.* జన్మసంబంధమైన. his * day వాడు పుట్టినదినము, వాడి జన్మదినము. * soil జన్మభూమి.

Natcheny, *n. s.* a sort of grain రాగులు, తమిదెలు.

Nation, nā'shon, *n. s.* జాతి, ఏకదేశస్థులు, వొకసీమ వాండ్లు. the Telugu * తెలుగువాండ్లు. the Tamil * అరవవాండ్లు. the English * is spread throughout all lands యింగ్లీషువాండ్లు దేశదేశానికి వ్యాపించి వున్నారు. her death was much regretted by the * అది చచ్చినదానికి అందరు యేడ్చినారు. those of our * మనవాండ్లు, మనజాతివాండ్లు. there are more than ten *s in Europe యూరోపు ఖండములో జాతులు పదింటికిపైగా వున్నవి. these are the English, the French, the American, the Russian &c. The feathered *s పక్షిజాతులు.

National, nash'on-al, *adj.* సాధారణముగావుండే. * peculiarities ఆయాజాతిలో వుండే విశేషములు. the * creed ఆజాతికి సాధారణమైన మతము. * good ప్రజాసుఖము, లోకసుఖము. * prejudices జాత్యభిమానము. * dress స్వజాతిపుడుపు. the * school or public school సర్కారుబడి. * education సర్కారు పల్లెకూటపుచదువు.

Nationality, *n. s.* national character, కులధర్మము, కులాభిమానము. జాత్యభిమానము. the Portugueze in India have lost all * ఇండ్యదేశములోవుండే ప్రతికీసు వాండ్లలో కులకట్టు చెడిపోయినది.

Nationally, *adv.* జాతికంతా, కులము యావత్తుకున్ను. they were * punished ఆ కులము వొట్టుకు శిక్ష తగిలినది.

Native, nā'tive, *adj.* పుట్టిన, సహజమైన, స్వాభావికమైన, అకృత్రిమమైన, స్వయంగా పుట్టిన, స్వకీయమైన. * language స్వభాష. * country స్వదేశము. * soil జన్మభూమి. * produce ఆదేశమందు పయిరైన సరుకు, ఆదేశమందు పుట్టిన సరుకు. he wore a * dress యీదేశపు వుడుపు వేసుకొన్నాడు. this is a * dish యిది యీ దేశపు ఆహారము. she wore * ornaments యీ దేశపు సొమ్ములు పెట్టుకొన్నది. his mother was a * woman వాడి తల్లి నల్లది. the * population was much alarmed at this యిందుకు నల్లవాండ్లు నిండా భయపడ్డారు. the tail is the * ornament of the peacock నెమలికి తోక సహజమైన భూషణము. this is * coral, not artificial యిది మంచి పగడము మాయపగడము కాదు. * functionaries అధికారస్థులుగా వుండే యీ దేశపువాండ్లు. a * house నల్లవాండ్ల తరహాగా వుండే యిల్లు. a * gentleman యీ దేశస్థుడైన పెద్దమనిషి. a * doctor నల్లవైద్యుడు, యీ దేశస్థుడైన వైద్యుడు. * infantry నల్లవాండ్ల పటాళము, సిఫాయీలు. the memoirs are now printed in their * simplicity ఆ చరిత్రలు పుట్టినవి పుట్టినట్టే అచ్చువేయబడ్డవి. this is * cinnabar, not artificial యిది స్వయం సింధూరము కల్పించినదికాదు. the milk is sold in it's * purity పిండిన పాలు పిండినట్టే అమ్ముతారు.

Native, nā'tive, *n.s.* స్థలజ్ఞుడు, ఆ దేశస్థుడు, యిక్కడివాడు, నల్లవాడు. he is a * of Bangalore బెంగుళూరిలో పుట్టినవాడు. the *s నల్లవాండ్లు, యీ దేశస్థులు, ఆ దేశస్థులు. many of the *s read English కానామంది నల్లవాండ్లు యింగ్లీషు చదువుతారు. he and I were *s of London మేమిద్దరము లండనులో పుట్టినవాండ్లము. his mother was a * of France వాడితల్లి ప్రెంచిది. a * of Bengal బంగాళాలో పుట్టినవాడు. the *s of Madras చెన్నపట్నపువాండ్లు. this fish is a * of the China sea యిది చీనాదేశ సముద్రపుచేప, ఆ సముద్రములో పుట్టిన చేప. this tree is a * of England యిది సీమచెట్టు.

Nativity, na-tiv'i-ty, *n. s.* జననము, జన్మము. the feast of the holy * క్రిష్టుమాసు పండుగ. the astrologer calculated his * ఆ జ్యోతిష్కుడు వాడి జాతకము గుణించినాడు. the individual regarding whom a * is cast జాతకుడు.

Natural, nat'ū-ral, *adj.* I. Produced or effected by nature, not artificial సహజమైన, స్వాభావికమైన. తనకుతానే కలిగిన. a river is a * stream but a canal is artificial ఏరు దేవనిర్మితమైనది కాలవ మనుష్యకృతమైనది. in this place is a * garden ఇక్కడ స్వయంగా, వుద్భవమైన వొకతోట వున్నది. a * mark on the skin పుట్టుమచ్చ. wine has a * tendency to produce intoxication మైకము చేసేది సారాయికి సహజగుణము. a * image, not carved by human hands స్వయంభు

ైన విగ్రహము, స్వయంవ్యక్తమైన విగ్రహము. the fort has good * defences ఆ కోటకు దేవ నిర్మితమైన రక్షణ వున్నది, అనగా కొండ, నది, అడివి మొదలైనవి. a head three times the * size సహజమైన తలకంటే మూడింతలుగా వుండేతల. a diamond in it's * form దళముగా వుండే వజ్రము, పనిచేయని వజ్రము. when he lost his * father కన్నతండ్రి చచ్చినప్పుడు. the hair of his head was like a * firework, erect and bristling వాని తలవెంట్రుకలు దేవనిర్మితమైన, బురుసు వలె నిక్కబొడుచుకొని పెరుచుగా వుండెను. II. illegitimate not legal పరస్త్రీకి పుట్టిన. a * son పరస్త్రీకి పుట్టినకొడుకు, ఉంచుకొన్నదాని కొడుకు. III. bestowed by nature, not acquired జన్మతః కల్గిన, సైజమైన. there is a * enmity between the cat and the rat పిల్లికి యెలుకకు జన్మవైరము. he has a * turn for music వానికి సంగీతము తనకుతానే వస్తున్నది. a * disposition స్వభావ గుణము, సైజగుణము. the * frame ప్రాకృత శరీరము, స్థూలశరీరము. IV. not forced, not far-fetched: dictated by nature సరళమైన. this book is written in a good * style ఈ గ్రంథము మంచి సరళమైన పాకముగా వ్రాసి వున్నది. V. following the stated course of things క్రమమైన. these are the * consequences of your folly నీ పిచ్చితనమునకు యిది రావలసినది సిద్ధమే. youth is a sort of * intoxication యౌవనము తనంతటనే పుట్టే వొకమదము. the * period of life సహజమైన అయుస్సు. during his * life ప్రాణము వుండేదాకా. VI. consonant to * notions ప్రకృతి సిద్ధమైన. through a * blindness to the faults of his son కొడుకు తప్పులు తండ్రికి తెలియకపోవడము ప్రకృతిసిద్ధము గనుక. VII. discoverable by reason; not revealed స్వతస్సిద్ధమైన, స్పష్టమైన. history జీవకోటి వర్ణనము. the * history of this country ఈ దేశములో వుండే జీవాలను గురించిన గ్రంథము. * theology సృష్టిగుండా సృష్టికర్తను వూహించే శాస్త్రము. * religion సృష్టిద్వారా సృష్టికర్తను వూహించే మతము, సమస్తమున్ను ప్రకృతి సిద్ధమనే మతము, ప్రకృత్యా కలుగుతున్నదనే మతము. elements of * philosophy (Yates says) పదార్థ విద్యాసారము. VIII. tender: affectionate by nature కరుణగల, కనికరముగల. devoid of * affection (in Rom. I. 81.) A† స్నేహరహితమైన, కనికరములేని. * feelings prompted her to save her child కన్న కడుపు గనక తా నడ్డపడి బిడ్డను తప్పించినది. IX. unaffected, according to truth or reality తద్వత్తైన. వున్నది వున్నట్టుగా వుండే. అకృత్రిమమైన. they used very * language తద్వత్తుగా మాట్లాడినారు. this is a very * description of the marriage ఇది ఆ వివాహము యొక్క తద్వత్తైన వర్ణనము. X. opposed to violent as a * death న్యాయమైన. a * death న్యాయమైన చావు, కాలమరణము. one was murdered, the other died a * death ఒకడికి దుర్మరణము సంభవించినది ఒకడు కాలమువచ్చి చచ్చినాడు. in puris naturalibus దిగంబరముగా. the * day ఉదయాస్తమానముల ప్రకాశముగా వుండే దినము అనగా ఘంటల ప్రకారము కల్పితమైన దినము కాదు. the true name is సావనదినము See Warren page 882 and 101. the * man ప్రాకృతుడు. not spiritual (Yates in Dictionary says) అధిభౌతికమైన. the * man is opposed to the spiritual man విషయాసక్తికిన్ని విరక్తికిన్ని విరుద్ధము.

Natural, nat'ū-ral, *n. s.* (an idiot) పుట్టువెర్రివాడు, వట్టిపశువు.

Naturalist, nat'ū-ra-list, *n. s.* ఈశ్వర సృష్టితములైన పశుపక్షి మృగాలు పురుగులు వృక్షములు మొదలైనవాటి స్వరూప స్వభావములను విచారించేవాడు.

Naturalization, nat-ū-ral-i-zā'shon, *n. s.* స్వదేశస్థుణ్నిగా చేసుకోవడము, పరదేశస్థుడికి స్వదేశస్థుల తోటిపాటు అధికారము నివ్వడము. after his * in that country ఆ దేశస్థుల తోటిపాటుగా వాడికిన్ని స్వతంత్ర స్వామ్యములు కలిగిన తరువాత.

Naturalized, *adj.* స్వదేశస్థుడుగా చేయబడ్డ, స్వదేశస్థులలో కలుపుకోబడ్డ, సహజమైపోయిన, వాడుకపడిపోయిన. he is completely * here అతడు శుద్ధముగా యీ దేశస్థుడైపోయినాడు. అనగా అన్యదేశస్థుడు యీ దేశములో చాలా దినములు వుండినందువల్ల యిక్కడ పుట్టిన వాడివలె అయిపోయినాడు. several English words have become * in this country నానా యింగ్లీషు శబ్దములు యీ దేశపు మాటలలో కలిసిపోయినవి. he became * among them వాండ్లలో ఒకడై పోయినాడు.

Naturally, nat'ú-ral-ly, *adv.* According to the power or impulses of unassisted nature సహజముగా, స్వభావముగా. the poet has described this * ఆ కవి దీన్ని తద్వత్తుగా వర్ణించినాడు. spontaneously: without art; without cultivation తనకు తానే, తనంతటనే, కృషిలేనిదై. there is no place where wheat * grows గోధుమలు తనకు తానే పయిరయ్యే భూమి లేదు I *expected this అట్లా వుండునని సహజముగా నమ్మినాను. The poet next describes the goddess, his description * commences with her face ఆ కవి తరువాత ఆ దేవతను వర్ణిస్తున్నాడు. అతడు సహజముగా ముఖము మొదలుకొని వర్ణించ నారంభించెను.

Naturalness, *n. s.* స్వాభావికత, స్వభావానుజాయిత్వము.

Nature, nā'túre *n. s.* [Johnson's definitions are these] I. An imaginary being, supposed to preside over the material and animal world మాయ, మహాశక్తి. Materialists assert that they worship * తాంత్రికులు శక్తిపూజ చేస్తామంటారు. the wonders of art and * మనుష్యకృతమైన వింతలు దేవనిర్మితమైన వింతలు. he received from * a strong constitution ప్రకృత్యా వాడి శరీరము ఘట్టిది. II. The native state or properties of any thing by which it is discriminated from others ప్రకృతి, స్వభావము, గుణము. it is the * of fire to rise అగ్నికి వూర్ధ్వజ్వలనము స్వభావము. it is the * of opium to cause sleep నిద్రకలగచేయడము నల్లమందు గుణము, నల్లమందుశక్తి. it is wrong in it's own * అది మొదలే తప్పు. the tiger is of the * of a cat పులి పిల్లి యొక్క జాతిగావున్నది. by * he is Sudra వాడు జన్మతః శూద్రుడు. according to *: without affectation: with just representation తద్వత్తుగా, వున్నది వున్నట్టు, కలస్థితిగా. III. The constitution of an animated body దేహప్రకృతి, దేహగుణము. he was a painter by * వాడికి చిత్రపువని స్వయంగా వచ్చినది, పుట్టుకతో వచ్చినది. human * మానుష్యము, మనుష్యత్వము. the divine * differs from the human * దేవత్వము వేరు, మనుష్యత్వము వేరు. this is a mere weakness of human * ఎటువంటి వారికిన్ని తెరువుమరుపుకద్దు. celestial *s దేవతలు. the divine * దైవము. bad custom becomes a second * దురభ్యాసము వల్ల దుర్బుద్ధి కలుగుతున్నది. IV. Disposition of mind: temper గుణము, భావము. a gentle * సాధుభావము, సాత్వికత. he is of a noble * అతను మహాత్ముడు. he is of a mean * అల్పుడు, తుచ్ఛుడు, అనగా నీచ స్వభావము కలవాడు. good * సద్గుణము, సత్స్వభావము. good *d or kind మంచి, దయాళువైన. ill * దుర్గుణము, దుస్స్వభావము. ill *d చెడ్డ, క్రూరమైన. the real * of the language ఆ భాష యొక్క రీతి, రసము. * made him shed a few tears వాడికి సహజముగా కండ్ల నీళ్లు వచ్చినవి. V. The regular course of things రీతి, క్రమము, వైఖరి. the law of * ప్రకృతి ధర్మము. it is the law of * that the mother should take care of the child బిడ్డను కాపాడడము తల్లికి ప్రకృతి ధర్మము. he paid the debt of * వాడికి ప్రపంచము యొక్క ఋణము తీరినది, అనగా చచ్చినాడు. it is out of * that he should consent వాడు వొప్పుకోవడమనే ప్రసక్తి యెక్కడిది. in the * of things this is impossible ఇది ప్రపంచములో వుండడము అసాధ్యము. in the course of * సహజముగా. having had many children, she, in the course of *, became an old woman కానాబిడ్డలు కన్నది గనక అది సహజముగా ముసలిది అయినది. he got whatever he could to satisfy the cravings of * ఆకలిని అణచడానకు తనచేతనైనంత మట్టుకు సంపాదించుకొన్నాడు. food requisite for the support of * దేహధారణకు కావలసిన అన్నము. he supported * on this miserable food for four days ఈ దిక్కుమాలిన ఆహారముతో నాలుగు దినాలు ప్రాణము పెట్టుకొని వుండినాడు. * must be supported, not overloaded ప్రకృతిని పోషించవలసినదిగాని బరువు యెక్కించరాదు, అనగా మితముగా తినరాదు. easing * శంకా నివృత్తి చేయడము. And while you followed the voice of * you said it was the voice of God (Wesley. 2 77.) నీ మనసువచ్చినట్టు జరిగించి యీశ్వరాజ్ఞయని అన్నావు. "Nature is but a name for an effect, whose cause is God" ప్రకృతి యనగా కార్యము దానికి కారకుడు దేవుడు. VI. The compass of natural existence జగత్తు, ప్రపంచము, విశ్వము. animated * జీవరాశి, ప్రాణికోటి. all * is in the hand of God

సర్వ ప్రపంచమున్ను యీశ్వరాధీనములో వున్నది. the productions of * ప్రపంచములో వుత్పత్తి అయ్యే వస్తువులు. at night all * seems at rest రాత్రిళ్లు ప్రపంచము నిద్రపొయ్యేటట్టు వుంటున్నది. he whom all * obeys లోకేశ్వరుడు. and look through * up to nature's God (Pope) ప్రపంచమువల్ల ప్రపంచ సృష్టికర్తను వూహించుకో. clouds of sand obscured the face of * ఇసుక కమ్ముకొని ప్రపంచము అస్తమించినట్టు వుండినది. VII. The constitution or appearances of things ఆకారము, స్వరూపము. this painting is very true to * ఈ పటము తద్రూపముగా వున్నది. the picture was painted after * నిజరూపుగా వ్రాసినపటము. the marvels of * ఈశ్వరుడి యొక్క విచిత్రసృష్టి. VIII. Natural affection or reverence, native sensations మోహము. the ties of * ప్రకృతి బంధకములు, అనగా ఆశా పాశములు. IX. the state or operation of the material world ప్రపంచస్థితి, లోకవ్యాపారము. through the blindness of human * మనుష్యులకు వుండే అజ్ఞానమువల్ల. This poet is a complete child of * ఈకవి ఆ యారసమును తద్వత్తుగా వర్ణించేవాడు. savages are mere children of * చెంచువాండ్లు వట్టి శేలలు. they left her in a state of * దాన్ని దిసమొలగా విడిచినారు. X. Sort, species జాతి. birds and beasts are of different *s పక్షిజాతి వేరు మృగజాతి వేరు. of this * ఇటువంటి. of that * అటువంటి. of what *? ఎటువంటి. what is the * of the suit? ఆ వ్యాజ్యము యొక్క రీతి యెటువంటిది. a peace is of the * of a conquest (Shakespear) సమాధానము వొక విధమైన జయముగా వుంటున్నది. these two are of the same * ఈ రెండు వొకటే జాతిగా వున్నవి. a bird's claws are of the * of hands మనకు హస్తము లెట్లాగో పక్షులకు పాదము లట్లాగు. XI. Sentiments or image adapted to *; or, conformable to truth and reality రసము. XII. Physicks; the science which teaches the qualities of things. తత్వము. ప్రకృతి. XIII. Johnson says, 'Of this word which 'occurs so frequently, with significations so 'various, and so difficultly defined, Boyle 'has given an explication, which deser'ves to be epitomised.—*Nature* sometimes 'means the Author of Nature, or *natura naturans*; as, *Nature* hath made man partly cor'poreal and partly immaterial. For *nature* in 'this sense may be used the word *creator*.— '*Nature* sometimes means that on whose account 'a thing is what it is, and is called; as when 'we define the nature of an angle. For *nature* 'in this sense may be used *essence* or *quality*.— '*Nature* sometimes means what belongs to a 'living creature at it's nativity, or accrues to 'it by it's birth, as when we say, a man is 'noble by *nature*, or a child is *naturally* for'ward. This may be expressed by saying, *the man was born so*; or, *the thing* was *generated such*.—*Nature* sometimes means an internal 'principle of local motion, as we say, the 'stone falls, or the flame rises by *nature*: for 'this we may say, that *the motion up or down* is '*spontaneous*, or produced by it's proper cause. '—*Nature* sometimes means the established 'course of things corporeal; as, *nature* makes 'the night succeed the day. This may be 'termed *established order*, or *settled course*.— '*Nature* means sometimes the aggregate of the 'powers belonging to a body, especially a 'living one; as when physicians say, that '*nature* is strong, or *nature* left to hereself will 'do the cure. For this may be used, *constitution*, '*temperament*, ot *structure of the body*.—*Nature* 'is put likewise for the system of the corporeal 'works of God; as, there is no phœnix or chi'mera in *nature*. For *nature* thus applied, we 'may use *the world*, or *the universe*. *Nature* is 'sometimes indeed commonly taken for a kind 'of semi-deity. In this sense it is best not to 'use it at all.'

Natured, *adj.* గుణముగల. స్వభావముగల. good * మంచిస్వభావముగల. ill * చెడ్డస్వభావముగల, దుర్గుణముగల. the elephant is good *, the cat is ill * యేనుగది మంచిస్వభావము పిల్లిది చెడ్డస్వభావము.

Naught, nât, *adj.* చెడిపోయిన, పనికిరాని, కాని.

Naught, nât, *n. s.* అభావము, శూన్యము. to set at * అలక్ష్యముచేయుట.

Naughtily, nât'i-ly, *adv.* కొంటెతనముగా, దుష్టతనముగా, దుర్మార్గముగా.

Naughtiness, nât'i-ness, *n. s.* కొంటెతనము, దుష్టతనము, దుర్మార్గము.

Naughty, nât'y, *adj.* కొంటె, దుష్ట, తులవ. a * girl తుంటపిల్ల, తులవపిల్ల. * tricks కొంటె చేష్టలు.

Nausea, nâ'shé-a, *n. s.* వాంతివచ్చేటట్టు వుండడము, గొంౘ్రింత, డోకు, అరోచికము.

To Nauseate, nâ'shé-âte, *v. a.* గొంౘ్రించుకొని వచ్చుట, వాకరవచ్చుట, చీదరపడుట, అసహ్యపడుట. he *s flattery అతనికి స్తుతియంటే చీదర.

Nauseating, *adj.* గొంౘ్రింతగావుండే, చీదరగావుండే, అసహ్యమువచ్చే.

Nauseous, nâ'shus, *adj.* వాకరవచ్చే, చీదరైన, అసహ్యమైన. to render the dose less * they put some salt in it అంతవెగటు లేకుండా వుండడానకు ఆ మందులో కొంచెము వుప్పు వేస్తారు. * flattery అసహ్యకరమైన స్తోత్రము. చీదరగా వుండే స్తోత్రము.

Nauseously, nâ'shus-ly, *adv.* వాకరవచ్చేటట్టు, చీదరగా, అసహ్యముగా.

Nauseousness, *n. s.* వాకరవచ్చేటట్టు వుండడము, చీదర, అసహ్యము.

Nautch, *n. s.* Indian word for a dance ఆట, భోగమాట. a * girl భోగముది.

Nautilus, nâ'ti-lus, *n.s.* (Latin) నౌకవిధమైనగుల్ల, శంఖుక భేదము.

Navacharam, *n. s.* (Sal ammoniac) నవాచారము.

Naval, nâ'val, *adj.* యుద్ధవాడల సంబంధమైన. * action వాడ యుద్ధము.

Nave, nâve, *n. s.* of a wheel బండిచక్రపు నడిమిదిమ్మ, బండికల్లు నడిమిదిండు, క్రిష్టియను గుడియొక్క నడిమిశాల.

Navel, nâvl, *n. s.* బొడ్డు, నాభి. * string బొడ్డు, అనగా బొడ్డుపేగు. within the * of this hideous wood ఈ అఘోరమైన వనమధ్యమందు.

Navigable, nav'i-gable, *adj.* వాడలు పోవడానికి అనుకూలమైన. a * river వాడలు పోగలిగిన నది.

To Navigate, nav'i-gâte, *v. n.* పోవుట, ఇది వాడలను గురించినమాట. a sea *d by all nations సమస్త దేశస్థుల వాడలున్ను సంచరించే సముద్రము.

Navigation, nav-i-gâ'shon, *n.s.* నావికాశాస్త్రము, వాడల యొక్క గమనాగమనము. this river is difficult of * ఈ యేట్లో వాడలు పోవడము రావడము కష్టము.

Navigator, nav'i-gât-or, *n. s* వాడవాడు, వాడను నడిపేవాడు, వాడమీద పొయ్యేవాడు. modern cant for a pitman, labourer, or excavator ఉప్పరవాడు, వడ్డెవాడు.

Navy, nâ'vy, *n. s.* యుద్ధవాడల సమూహము, యుద్ధవాడల బలము

Nay, nâ, *adv.* లేదు, కాదు, అంతేకాకుండా, సహితము. he said * కాదన్నాడు, లేదన్నాడు. * do not say so వద్దు అట్లా అనక. * I can't tell సరే నే నెరగను. * in his life time వాడు ప్రాణముతో వుండగా సహితము. he and his father, * his grand father, live there still వాడు వాడి తండ్రి యిది గాకుండా వాడితాత సహితము యింకా అక్కడ వున్నారు. the rains hindering me many days (* sometimes weeks together) వానా దినములు మాత్రమే కాదు వారాలు తరబడి వానచేత నాకు అభ్యంతరమైనందున.

N. B. (an abbreviation of Nota Bene) ముఖ్యముగా తెలుసుకోవలసిన దేమంటే,

Neap, nēd, *adj.* తక్కువగా వుండే. అనగా కొన్ని దినములు సముద్రపు పోటున్ను పాటున్ను మహా తక్కువగా వుండే. * tides పోటున్ను పాటున్ను తక్కువగా వుండే కాలము.

Near, nēr, *perp.* దగ్గర, వద్ద, సమీపమందు. do not go * him వాడి దగ్గరపోక. the feast was now * at hand ఇంతలో వుత్సవము దగ్గిరించినది.

Near, nēr, *adv.* కొంచెము తక్కువగా. he is * dead చచ్చేటట్టు వున్నాడు కొనప్రాణముతో వున్నాడు. It is * noon మధ్యాహ్నమునకు సమీపముగా వున్నది. that price is very * a hundred rupees దాని వెల నూరు రూపాయలదాకా అయ్యాని. he was * being robbed వాడు కొంచెములో దోపుడు పోకపోయెను.

Near, nēr, *adj.* సమీపమైన, దగ్గరగా వుండే, సన్నిహితమైన. * relationship దగ్గిరి బంధుత్వము. on the * side దగ్గిరితట్టు, దగ్గిరిపక్క, అనగా ఈతట్టు, ఈవలితట్టు, ఇవతలితట్టు. the * side of a horse గుర్రానికి దగ్గిరితట్టు, అనగా యెక్కేవాడికి వాట

ముగా వుండే గుఱ్ఱముయొక్క యెదమతట్టు. or miserly లోభియైన, లుబ్ధత్వముగల. a * man లోభి, లుబ్ధుడు.

To Near, nēr, *v. a.* దగ్గిరించుట, సమీపించుట. దగ్గిరికి పోవుట ఇది సముద్రభాష. when we *ed the town మాకు పట్టణము దగ్గిరించి నప్పుడు.

Nearly, nēr'ly, *adv.* కొంచెము తక్కువగా. he is * dead చచ్చేగతిగా వున్నాడు. కొనప్రాణముతో వున్నాడు. this string is * long enough ఈ తాడు నిడివి చాలీచాలక వున్నది. it is * a year ago సంవత్సరము కావచ్చినది. *half అరవాసి. the work is * done అవని కావచ్చినది. it was * falling పడిపొయ్యేటట్టు వుండినది. he is * related to them వాండ్లకు నిండా సమీప బంధువుడు. you are very * concerned in this ఇది నీకు నిండా అక్కరైన పని, అగత్యమైన పని.

Nearness, nēr'ness, *n. s.* సామీప్యము, సమీపముగా వుండడము. from the * of their connection వారి బంధుత్వము నిండా సామీప్యమైనందున. or avarice లోభిత్వము.

Nearsighted, *adj.* దూరపు పార్వలేని.

Neat, nēt, *n. s.* i. e. cattle గొడ్లు, పశువులు.

Neat, nēt, *adj.* అంగుగా వుండే, గరాగరికగా వుండే, నాణ్యమైన, విలక్షణమైన. * handed తీర్పరియైన, తీరిన. or grand దివ్యమైన. sometimes this is used in scorn దీన్ని తిరస్కారముగామున్ను ప్రయోగిస్తారు. this a * commentary ఇది దివ్యమైన వ్యాఖ్యానము. అనగా దిక్కుమాలిన వ్యాఖ్యానము.

Neatherd, nēt'herd, *n. s.* పశువులవాడు.

Neatly, nēt'ly, *adv.* అంగుగా, నాణ్యముగా, విలక్షణముగా.

Neatness, nēt'ness, *n.s.* అంగు, బాజూకు, నాణ్యము, విలక్షణము, గరాగరిక.

Nebula, *n. s.* సన్నమబ్బు.

Nebulosity, *n. s.* మబ్బు, మందారము.

Nebulous, neb'ū-lus, *adj.* మబ్బువలె వుండే, మేఘమువలె అగుపడే.

Necessarily, nec'es-sar-i-ly, *adv.* అవశ్యముగా, అగత్యముగా, విధిలేక. I * omitted it నేను దాన్ని మానుకోవలసివచ్చినది. I * supposed so నేనట్లా అనుకోవలసివచ్చినది. a father and a son are not * alike తండ్రివలెనే కొడుకు వుండవలెననే విధిలేదు.

Necessary, nec'es-sar-y, *adj.* అగత్యమైన, అవశ్యకమైన, నిండా అక్కరైన. Is it * to go now? ఇప్పుడు పోవలసినది అగత్యమా.

Necessary, nec'es-sar-y, *n.s* అగత్యమైనది. Bread is a * of life ప్రాణానికి అన్నము అగత్యమైనది. Necessaries or articles wanted అగత్యమైన సామానులు he denied his daughter the common necessaries of life కూతురికి కూడుగుడ్డ పెట్టకన్నాడు. he went to the * దొడ్డికి పోయినాడు, బహిర్దేశమునకు పోయినాడు.

To Necessitate, ne-ces'si-tāte, *v. a.* నిర్బంధించుట. this *d his dismissal ఇందువల్ల వాణ్ని తోసివేయవలసి వచ్చినది.

Necessitous, ne-ces'si-tus, *adj.* i. e. poor లేదైన, పేదైన, దరిద్రముగల.

Necessity, ne-ces'si-ty, *n. s.* అగత్యము, అవశ్యకము, అక్కర. or want దారిద్ర్యము, పేదరికము. what * had you to go there? నీకు అక్కడికి పోవలసిన అగత్యము యేమి వచ్చినది. I relieved him from the * of paying it వాడు దాన్ని చెల్లించవలసిన అక్కర లేకుండా చేసినది. he made a virtue of * ఈ పుణ్యమును విధిలేక చేసినాడు. the philosophical doctrine of * కర్మఫలము, బ్రహ్మలిపి. the Hindus believe that every thing is governed by * హిందువులు సమస్తమున్ను పూర్వకర్మఫలమని నమ్ముతున్నారు.

Neck, neck, *n. s.* మెడ, అఱు. or bosom రొమ్ములు. she has a handsome * దాని చండ్లు అందముగా వున్నవి. she covered her * with a handkerchief రొమ్ములను బట్టతో కప్పుకొన్నది. a * of land కంఠభూమి, అనగా రెండు భూఖండములకు నడమ సంధిగా వుండే సన్నపాటి భూమి. you have now broken the * of the business ఈ పనిలో వుండే ముఖ్యమైన కష్టములను గడిచినావు. ఈ భాష యికను నీకు సులభమే. I have broken the * of the affair (Johnson) ఆ పనిలో వుండే సంకటమును సాధించినాను. యికను సులభమే. stiff *ed మూర్ఖమైన, పెడసరమైన, మొండి.

Neckcloth, neck'cloth. *n. s.* మెడగుడ్డ.

Neckerchief, *n. s.* పయిట, మెడకొంగు.

Necklace, neck'lāce, *n.s.* కంఠభూషణము, హారము. pearl * ముత్యాలహారము.

Necromancer, nec'rō-man-cēr, *n. s.* శూన్యగాడు, దయ్యాలపోతు, మంత్రగాడు.

Necromancy, nec'rō-man-cy, *n. s.* శూన్యము. కోడుబోతు. మంత్రము.

Nectar, nec'tar. *n. s.* అమృతము. the * of flowers పూదేనె.

Nectared *or* **Nectarious**, nec-tā'ri-us, *adj.* అతి మాధుర్యమైన.

Nectarine, nec'tar-ine, *n. s.* వొక విధమైన పండు.

Need, nēd, *n. s.* అక్కర. అగత్యము, అవసరము. or poverty దారిద్ర్యము, లేమిడి, పేదరికము. having * for it అది కావలసి వున్నందున. what * had you to go there? నీవు అక్కడికి పోవలసిన అగత్యము యేమి వుండెను. the books I stand in * of నాకు కావలసిన గ్రంథములు. this stands in * of correction యిది దిద్దవలసి వున్నది. See Needs.

To Need, nēd, *v. a.* కావలసి వుండుట అక్కర వుండుట. this *s time యిందుకు కాలము కావలసి వున్నది. as the houses *ed repairs ఆ యిండ్లకి మరమ్మతు కావలసి వుండినందున. you * not doubt it అందుకు నీవు సందేహించవలసిన అక్కరలేదు. you * not come to-morrow నీవు రేపు రావలసినది లేదు.

Needful, nēd'fŭl, *adj.* అగత్యమైన. అవశ్యకమైన. కావలసిన. take as much as * కావలసినంత తీసుకో.

Needfulness, *n. s.* అవశ్యము. అక్కర.

Needily, *adv.* దరిద్రము గా. లేమిడిగా.

Neediness, nēd'i-ness. *n. s.* దారిద్ర్యము, పేదరికము, లేమిడి.

Needle, nēdle, *n. s.* సూది. a large * దబ్బనము. the mariner's * or compass కుంపాసు, దిక్కులను చూపే యంత్రములో వుండే ముల్లు.

Needleful, *adj.* వొకమాటు సూదిలో గూర్చుకోతగిన. a *of thread వొకమాటు సూదిలో గూర్చుకో తగినంత దారము.

Needless, nēd'less, *adj.* అగత్యములేని, అక్కరలేని. this renders my going * యిందువల్ల నేను పోవలసిన అగత్యము వుండదు.

Needlessly, *adv.* అగత్యములేక, అక్కరలేక.

Needlework, *n. s.* కుట్టుపని. కుట్టుపని.

Needs, nēds, *adv.* (must *) అవశ్యముగా, అగత్యముగా. I must * go నేను పోవలసినది, నేను వెళ్ళకతీరదు. he must * go and sell my horse without leave శలవులేకనే నా గుర్రము అమ్మనకు వీరికి యేమివచ్చినది. these men must * be brothers వీండ్లు సిద్ధముగా అన్నదమ్ములుగా వుండవలసినది.

Needy, nēd'y, *adj.* నిరుపేదైన.

Neel gao, *n. s.* (an animal so called) వొకవిధమైన మనుబోతు.

Neem tree, *n. s.* నింబవృక్షము, వేపచెట్టు.

Ne'er, or **Never**, nev'ĕr, *adv.* యెన్నడూలేదు, యెక్కడాలేదు.

To Nees, *v. n.* తుమ్ముట.

Nefarious, nē-fā'ri-us, *adj.* పాపిష్ఠి.

Negation, nē-gā'shon, *n. s.* లేదనడము, కాదనడము. the article of * అనగా No.

Negative, neg'a-tive, *adj.* అభావార్థకమైన, నఞర్థకమైన. the * verb వ్యతిరేకక్రియ. the * conjunction అనగా nor he answered in the * లేదన్నాడు, కాదన్నాడు temperance is a * virtue తాగకుండా వుండడము అకరణరూపమైన వొక సద్గుణము, అనగా చేయక మానుకోవడమే వొక సద్గుణము. he has many * virtues వాడుయే దుర్మార్గమునున్ను చేయక పూరికె వుండడమనే సద్గుణములు వాడివద్ద వున్నవి. a child has many * virtues దుర్మార్గమును చేయకుండా వుండడమనే సద్గుణములు బిడ్డలకు కలవు.

Negatively, *adv.* అభావముగా, వ్యతిరేకముగా. this is * proved by his silence అతను యేమిన్ని అనక పోవడమువల్లనే అది నిజమవుతున్నది.

To Neglect, nē-glect, *v. a.* అశ్రద్ధచేసుట, ఉపేక్ష చేసుట, అలక్ష్యముచేసుట, అనద్దచేసుట.

Neglect, nē-glect', *n. s.* అశ్రద్ధ, ఉపేక్ష, అలక్ష్యము, అనద్ద.

Neglected, *adj.* అశ్రద్ధచేయబడ్డ, ఉపేక్షచేయబడ్డ, అలక్ష్యముచేయబడ్డ, అనద్దచేయబడ్డ. verses cited from a * poet అప్రసిద్ధమైన కావ్యములోనుంచి వుదాహరించిన శ్లోకములు. a * garden పాడుతోట. a * child దిక్కుమాలినపిల్ల.

Neglectful, nē-glect'fŭll, *adj.* ఉపేక్షించే, అశ్రద్ధ చేసే, జాగ్రతలేని.

Negligence, neg'li-gence, *n. s.* అశ్రద్ధ, అజాగ్రత.

Negligent, neg'li-gent, *adj.* అశ్రద్ధయైన, అజాగ్రతయైన.

Negligently, *adv.* అశ్రద్ధగా, అజాగ్రతగా, ఉపేక్షగా.

Negotiable, nē-gō'shi-able, *adj.* చెల్లే, మారే, యిది

హుండీని గురించినమాట. this draft is not * at Madras యీ హుండి పట్నములో మారదు.

To Negotiate, né-gō'shi-āte, *v. a.* సంధిచేసుట, రాయభారముచేసుట, మాట్లాడుట. or to exchange హుండీనిమార్చుట. he *d the marriage ఆ పెండ్లిని మాట్లాడి కుదిర్చినాడు. he *ed a peace రాజీచేసినాడు. I *d the money bill ఆ హుండీని మార్చినాను.

Negotiation, né-gō-shi-ā'shon, *n. s.* రాజీ, రాయభారము, సంధి, మధ్యస్థము, మాట్లాడడము. his * about the house was successful వాడు ఆ యింటిని గురించి మాట్లాడినది అనుకూలమైనది.

Negotiator, *n. s.* సంధిచేసేవాడు, రాజీచేసేవాడు, రాయభారి, మాట్లాడేవాడు.

Negro, nē'grō, *n. s.* సిద్దివాడు, కాపిరివాడు, హబ్షీవాడు, కారునలుపు ముంతమూతిచుట్ట వెంట్రుకలున్న గల ఆఫ్రికాదేశస్థుడు.

Negus, nē'gus, *n. s.* వొకవిధమైన పానకము.

To Neigh, nā, *v. n.* సకిలించుట, యిగిలించుట.

Neigh, nā, *n. s.* ఇగిలింపు, సకిలింత. I heard the * of a horse గుర్రము సకిలించగా వింటిని.

Neighbour, nā'bur, *n. s.* (one who lives near to another) యిరుగింటివాడు, పొరుగింటివాడు, సమీపస్థుడు. without letting his *s know పరులకు, లోకులకు, అక్కడి వాండ్లకు తెలియకుండా, యిరుగు పొరుగు యెరగకుండా. he lives close to me but I do not consider him my * మా పొరుగున వున్నాడు గాని నాకు అయినవాడుగా నేను యెంచలేదు. he was beloved by his subjects and was dreaded by the kings who were his *s అతని కింది కాపులు అతనిమీద విశ్వాసముగా వుండిరి యితరరాజులు అనగా చుట్టుపట్లవుండే రాజులు అతనికి భయపడుతూ వుండిరి. he is a * of mine మా పొరుగింటివాడు. he and I were next door *s వాడు నేను యిరుగుపొరుగునవుండే వాండ్లము. one who lives in familiarity with another వొకరు (a word of civility) neighbour! అయ్యా, నాయనా, అన్నా. * do you approve this? యిది మీకు సరేనా అయ్యా. you must help me in this my good *s అయ్యా మీరందరు యిందుకు సహాయము చేయవలెను. he is a good * పరోపకారి, యిరుగుపొరుగుకు సహాయపడేవాడు. he is a bad * పరోపకారహీనుడు, ఇరుగుపొరుగుకు పొరగనివాడు. thy *'s house వొకరియిల్లు, పరగృహము, అన్యగృహము, రెండో వాడి యిల్లు. thy *'s wife వొకరిభార్య, పరస్త్రీ, వొకని పెండ్లాము. your *'s wealth వొకరిధనము, పరధనము, ఎదటివాని సొమ్ము. thou shalt love thy * as thyself నీ యందు నీకెంతాక వుండునో పరుల యందు అంతాక వుండనీ, నీవలెనే పరులను అనుకో. patience benefits you and your * ఓరిమి తన్నూ గాచును యెదిరినీ గాచును. In Ezek. XXII. 11. *'s wife ప్రతివానిభార్య. D† సమీపవానినో జాయా. A†. here F† says "the wife of him who lives in the house close to thee!" In Matt. V. 43. thy * (*Dōst*' Martyn's Persian) స్వసమీపవాసి A† పరుడు G† మిత్ర K†.

Neighbourhood, nā'bur-hŭd, *n. s.* సమీపము యిరుగు, పొరుగు, యిరుగువాండ్లు, పొరుగువాండ్లు. in this * యీ సమీపమందు, యీ ప్రాంతమందు. in the * of the town ఆ పట్టణ సమీపమందు. that is a good * అది మంచి ప్రాంతము.

Neighbouring, nā'bur-ing, *adj.* సమీపమైన. he went to a *village ఆ ప్రాంతములో వుండే వూరికి పోయినాడు. one of the * carriages మనతో కూడా వచ్చే బండ్లలో వొకటి.

Neighbourly, nā'bur-ly, *adj* దయగల, విశ్వాసముగల, సరసుడైన, ప్రీతిగల.

Neighing, *n. s* సకిలింపు, గుర్రపుకూత.

Neither, nē'thěr, *conj.* అదికాదు యిదికాదు, రెండున్ను కాదు. I know * good nor bad about it అందునగురించి మంచి తెలియదు చెడు తెలియదు. which did you send? * నీవు పంపించినది యిదా అదా. యిదీ కాదు అదీ కాదు. * of them is mine అదీ నాదికాదు యిదీ నాదికాదు. *he nor I went there అక్కడికి వాడున్ను పోలేదు నేనున్ను పోలేదు.

Nellore, *n. s.* (name of a town) సింహపురము, నెల్లూరు.

Nem. Con *adv.* (that is, Nemine Contradicente) (By the consent of all persons) సర్వసమ్మతిగా, ఏకవాక్యతగా. we agreed nem. con. to admit him అతన్ని చేర్చుకోవడానికి మేము ఏక వాక్యతగా వొప్పినాము.

Neophyte, *n. s.* శిష్యుడు.

Nephew, nev'ū, *n. s.* తోడబుట్టినవాడి కొడుకు, తోడబుట్టినదాని కొడుకు, మేనల్లుడు.

Nepotism, nep'ō-tism, *n. s.* తనవాండ్లనే దాక్షిణ్యము, స్వాభిమానము. See Favouritism.

Neptune, *n. s.* సముద్రరాజు.

Nerbudda, *n. s.* (name of a river) నర్మద. "Narmada."

Nereid, *n. s.* కవికల్పిత సముద్రియ దేవతా విశేషము.

Nerve, *n. s.* నరము, సిరా, ధమని, నాడి. or strength బలము. a man of strong *s బలిష్ఠుడు, ధైర్యస్థుడు. a woman of weak *s బలహీనురాలు. (Johnson calls this *medical cant)* a disordered state of the *s బలహీనము.

Nerveless, nerve'less, *adj.* నిస్సారమైన, బలహీనమైన.

Nervous, nerv'us, *adj.* నరముల మయముగావుండే, బలముగల, బలిష్ఠమైన, దార్ఢ్యమైన. this book is writen in a * style బహుధాటిగా వ్రాసిన గ్రంథము. or timid, weak పిరికి, బలహీనమైన. it makes me quite * నా వొళ్లు ఝల్లు మంటున్నది, నా వొళ్ళు గడగడమని వణుకుతున్నది.

Nervously, *adv.* (strongly) బలముగా, దార్ఢ్యముగా. as meaning weakly అధైర్యముగా, తత్తరపాటుగా.

Nervousness, *n. s.* బలము, దార్ఢ్యము.

Ness, త్వము, తనము. poisonousness విషత్వము. turbidness మలినత్వము, మాలిన్యము. childishness పసితనము, తెలివిమాలినతనము.

Nest, nest, *n. s.* పక్షిగూడు, కులాయము. an ant's * చీమలపుట్ట. white ant's *చెదుళ్లపుట్ట. this street is a * of thieves యీ వీధి దొంగలకు ఆలయము. he raised a * of hornets (కందిరీగలు) about his ears అందరు తనమీద రెచ్చేగేటట్టు చేసుకొన్నాడు. a * or set of dishes వొకజత పింగాండ్లు. * egg వృద్ధికావడానకు ఆకరముగా వుండే ధనము. this money is a very good * egg to him వాడికి యీ రూకలు ఆకరము వున్నది, బంగారుమున్నది, అనగా దీన్ని వృద్ధిచేసుకోవచ్చునని భావము. the bird that builds a pendulous * గిజిగాడు.

To Nestle, nesle, *v. n.* దాగి వుండుట, వొదుగుకొని వుండుట, చేరుకొని వుండుట.

Nestling, nes'ling, *n. s.* పక్షియొక్క పిల్ల.

Net, net, *n. s.* వల, a large bag made of * చిక్కము.

Net, net, *adj.* or clean తేలిన, నికరమైన. the * balance నికరముగా యేర్పడ్డ నిలువ.

To Net, net, *v. a.* వలను అల్లుట, వలవేసినట్టుట. what did you * in this bargain? యీ బేరములో నీకేమి నికరము తేలినది.

Nether, neth'ĕr, *adj.* కింది, అడుగు. the * millstone అడుగు తిరగలి. తిరగలియొక్క అడుగురాయి. his heart is like the * millstone వాడి మనసు రాయిగా వున్నది, చట్రాయిగా వున్నది.

Nethermost, neth'ĕr-mōst, *adj.* అన్నిటికి కింది.

Nettle, net'tle, *n. s.* దురదగొండి, దూలగొండి.

To Nettle, net'tle, *v. a.* రేచుట, రేగేటట్టు చేసుట.

Nettled, *adj.* రేగిన, రేగేటట్టుచేయబడ్డ, ఆగ్రహము గల.

Nettle rash, *n. s.* కుక్కముండ్లు called in Tamil சாகிசிணப்பு.

Network, net'wurk, *n. s.* వలరీతిగా చేసినపని. the * at the top of a plam tree తాటిజీబు, జవటు. జవర.

Neuter, nū'tĕr, *adj.* నపుంసకమైన మధ్యస్థమైన, తటస్థమైన. the * gender నపుంసక లింగము. he stood * యిటూ చేరక అటూ చేరక వుండినాడు.

Neutral, nū'tral, *adj.* వొక పక్షమున్ను కాకుండా వుండే. అటూకాని యిటూకాని, మధ్యస్థముగా వుండే తటస్థముగా వుండే. * ground మధ్యస్థముగా వుండే భూమి. మధ్యస్థముగా వుండే విషయము. he remained * వీరితోనున్ను కలియక వారితోనున్ను కలియక వుండినాడు. two brothers contended but the father stood * అన్నదమ్ములు పోరాడినారు గాని తండ్రి వొకరిపక్షముగాక వుండినాడు. a * territory పొత్తుగా వుండే రాజ్యము.

Neutrality, nū-tral'i-ty, *n. s.* వొకపక్షముగాక వుండడము, మధ్యస్థత, తటస్థత. he is in a state of a * యేపక్షముతోనున్ను కలియక వున్నాడు, యే జోలికిపోక వున్నాడు.

Neutralization, *n. s.* నిరసత, దౌర్బల్యము.

To Neutralize, *v. a.* నిరసము చేసుట, దుర్బలము చేసుట, నిరర్థకము చేసుట. this order *s that regulation యీ ఆజ్ఞవల్ల ఆ చట్టముయొక్క బలము పోతున్నది.

Neutralized, *adj.* నిరసమైపోయిన, దుర్బలముగా పోయిన. devotion * by hypocrisy కపటముచేత చెడిపోయిన భక్తి. the poison was * by milk విషము పాలచేత విరిగిపోయినది.

Never, nev'ĕr, *adj*. యెప్పుడున్ను లేదు, యెన్నడున్ను లేదు. I * saw him before ముమపు నేను వాణ్ని యెన్నడు చూడలేదు. he will * return వాడు యికను మళ్లీరాబోయ్యేది లేదు. he * came వాడు రానేలేదు, యెంతమాత్రము రాలేదు. * mind చింతలేదు. కానీ, పోనీ. వుండనీ. * mind the carriage, bring the horse బండి అక్కరలేదు, గుర్రమును తీసుకరా. If you won't tell me * mind నీవు చెప్పకుంటే మానె. * fear భయపడవద్దు. this will * do యిది యెంతమాత్రము పనికిరాదు. were it * so new అది యెంత కొత్తదైనప్పటికిన్ని.

Nevertheless, nev-ĕr-thĕ-less', *adv*. అయినప్పటికిన్ని. In Eph. 5. 33. πλην అతఏవ A† but తథాపి B† కాబట్టి P†.

New, nū, *adj*. కొత్త, నూతనమైన, అపూర్వమైన. a * trial పునర్విమర్శ. this was quite * to me యిది నాకు ఆశ్చర్యముగా వుండినది. every * hill presented * difficulties కొండకొండకు వొక సంకటము వుండినది. the army took up a * position ఆ దండు స్థలాంతరమునకు పోయినది. this is a * proof యిది వేరే వుదాహరణము. the house is * to the carriage యీ గుర్రము బండికి యింకా వమవడలేదు, మరగలేదు. he is * to the business వాడికి యింకా ఆ పని అభ్యాసము కాలేదు. the * birth పునర్జన్మము. * year's day సంవత్సరాది. New-year's gift పండుగ బహుమానము. a * world పరలోకము. as denoting excellence (See Benson and Doddridge on John XII. 34) అతి నవమైన. the New Testament ధర్మపుస్తకస్య శేషాంశః A†.

New, nū, *adv*. కొత్తగా. * born కొత్తగా పుట్టిన.

Newfangled, nū-fang'gld, *adj*. కొత్తగా కల్పించిన, నూతన సృష్టియైన, లోకములోలేని, విపరీతమైన, వింతైన, చోద్యముగా వుండే. యిది తిరస్కారద్యోతకమైన శబ్దము. * expressions యెన్నడు వినని కనని మాటలు. he has built his house in a * style లోకములోలేని తరహాగా యిల్లు కట్టించినాడు.

Newfangleness, *n. s.* విపరీతము, లోకములో లేని వింత, చోద్యము.

New-gate, *n. s.* లండను పట్నములోవుండే వొక పేట, ఆ పేటలో వుండే పెద్ద చెరసాలయున్ను, దీని దగ్గర కూడువేస్తారు. a * attorney దొంగల గురువు.

Newly, nū'ly, *adv* కొత్తగా, నవీనముగా, అపూర్వముగా.

Newness, nū'ness, *n. s.* కొత్తదిగము, నవీనత, అపూర్వము. from the * of the house ఆ యిల్లు కొత్తది గనుక.

News, nūs, *n. s.* సమాచారము, వర్తమానము.

Newsmonger, *n. s* పనికిమాలిన సమాచారములు చెప్పుతూ తిరిగేవాడు, విచారించేవాడున్ను.

Newspaper, *n. s.* సమాచార పత్రిక, ప్రసిద్ధ పత్రిక. the usual word is పత్రిక.

Newt, nūt, *n. s.* బలగోధిక, నీరుడుము.

Next, next, *adj*. అవతలి. తర్వాతి. రెండో, పై, వచ్చే, పొరుగు. read the * word అవతలిమాటను చదువు. * day మరునాడు, రెండోనాడు. the * day but one మూడోనాడు. * door పొరుగిల్లు, పక్క యిల్లు. they and I are * door neighbours వాండ్లు నేను యిరుగింటి పొరుగింటి వారము. I live * door to the church గుడికి పక్కయింట్లో వున్నాను. * time వచ్చేసారి. రెండోసారి. * morning మరునాటి తెల్లవారి. * Monday అవతలి సోమవారము, వచ్చే సోమవారము. the * year మరునటి సంవత్సరము. in the * place పరంతు. అనంతరం, యిదిగాక. * of kin ముఖ్య వారసులు లేని పక్షమందు వారసుగాగలవాడు. here in this world and in the * ఇహమందు పరమందు. the * world పరలోకము.

Next, next, *adv*. తర్వాత, అవతల. what happened * ? తర్వాత యేమి సంభవించినది. you see he has beaten his wife and his child; we shall next hear of his murdering them చూడు వాడు పెండ్లాన్ని కొట్టినాడు, బిడ్డను కొట్టినాడు రెండోది వాండ్లను చంపినాడని విందుమేమో. cleanliness is * to godliness (Wesley.) దైవభక్తికి రెండోది పారిశుద్ధ్యము.

Nib, nib, *n. s.* పేనా మొన, పక్షి ముక్కు మొన.

To Nib, nib, *v. a.* పేనాటూకొత్తుట. a broad *bed pen మొద్దు పేనా.

To Nibble, nib'ble, *v. a.* కొంచెము కొంచెముగా తినుట. the fish *d the bait and left it ఆ చేప గాలముమీది యెరను కొంచెము కొంచెముగా తిని పోయెను.

Nice, nīce, *adj*. మంచి, లక్షణమైన, సొగసైన, చక్కని, నాజూకైన, సూక్ష్మమైన, మెళుకువైన,

మన్నికమైన, నాజూకైన. this is a * bread యిది శోగ్యమైన రొట్టె. a * turband నాజూకైన పాగ. a very * enquiry అతి సూక్ష్మమైన విమర్శ. if you are so * you will never get a horse నీవు యిట్లా వంకరలు చెప్పితే నీ కెన్నటికి గుర్రము చిక్కదు.

Nicely, nīce'ly, *adv.* మెరుకువగా, సూక్ష్మముగా, నాజూకుగా, శోగ్యముగా.

Niceness, *n. s.* మన్నికము, నాజూకు, శోగ్యత. she shewed great * in her choice దేనైనా యెత్తుకోకుండా పూరికె నాణ్యాలు విచారించినది.

Nicety, nīc'ē-ty, *n.s.* మన్నికము, నాజూకు, శోగ్యత. this suits his case to a * యిది వాడి సంగతికి దిట్టముగా వున్నది, కొట్టుపెట్టినట్టు వున్నది. Niceties శోగ్యమైన పదార్థములు, కమ్మని పదార్థములు.

Niche, niche, *n. s.* గూడు. there was a * in the wall in which a clock was placed గోడలో వొక గూడు వుండినది అందులో వొక ఘడియారము పెట్టి వుండినది.

Nick, nick, *n. s.* నరుకు, గాటు. or exact point of time ఆ నిమిషములో, ఆ సమయములో. he came just at the * of time అకస్మికముగా ఆ సమయానికి వచ్చి దుమికినాడు.

To Nick, nick, *v. a.* గాటుపెట్టుట. he *ed the time exactly వేళకు వచ్చి దుమికినాడు.

Nickname, nick'nāme, *n. s.* యెగతాళిపేరు. A nickname is a name which the person himself does not approve. Thus the English are called Feringy, the Musulmans are called Turaca, the Jangams are called Pasanda, the French are called Crapaud.

To Nickname, nick'nāme, *v. a.* యెగతాళిపేరు పెట్టుట.

Nicobars, *n. s.* నాగువారి దేశము.

Nidification, *n. s.* గూడుకట్టడము, యిదిపక్షిని గురించినమాట. during the time of * గూడుకట్టే సమయములో.

Niece, nēce, *n. s.* తోడబుట్టినవానికూతురు, తోడబుట్టిన దాని కూతురు, మేనకోడలు.

Nigella Indica, (Fennel flower seed) నల్లజీలకర్ర.

Niggard, nig'gard, *n. s.* లోభి, పిసినారి.

Niggard, nig'gard, *adj.* లోభియైన, పిసినారియైన.

Niggardliness, *n. s.* లోభితనము, పిసినారితనము.

Niggardly, nig'gard-ly, *adj.* లోభిగావుండే, పిసినారియైన.

Niggardly, nig'gard-ly, *adv.* లోభితనముగా, పిసినారి తనముగా.

Nigger, *n. s.* See Negro.

Nigh, nī, *prep.* దగ్గర, చాపు, సమీపము.

Nigh, nī, *adv.* దగ్గరగా, చాపుగా. the feast drew * ఆ వుత్సవము సమీపించినది. I well * fell పడకుండా తప్పినాను.

Nigh, nī, *adj.* దగ్గరైన, సమీపమైన.

Night, nīt, *n. s.* రాత్రి, మాపు at * రాత్రివేళ. a dark * వెన్నెలలేనిరాత్రి. to * నేడురాత్రి. last * నిన్నరాత్రి. over * తొలినాటిరాత్రి, ముందు దినమురాత్రి day and * రాత్రిపగలు. all * long రాత్రిఅంతా. they sunk in * చచ్చిరి. everlasting * నరకము. the * of ignorance అజ్ఞానాంధకారము.

Nightcap, *n. s.* పండుకొనేటందుకు పెట్టుకొనేటప్పుడు వేసుకొనే కుళ్ళాయి.

Nightfall, *n. s.* అస్తమానవేళ, సంధ్యవేళ.

Nighthag, *n. s.* కూన్యకత్తె.

Nightingale, nīt'in-gāle, *n. s.* మధురస్వరముగా రాత్రి పాడేపక్షి, చకోరమువంటిపక్షి.

Nightjar, *n. s.* a sort of bird గుండుములువుగాడు అనేపిట్ట, అనకప్పిరగా దనేపిట్ట. See Goatsucker.

Nightly, nīt'ly. *adv.* ప్రతిరాత్రి.

Nightman, nīt'man, *n. s.* కుప్పలెత్తేవాడు.

Nightmare, nīt'māre, *n. s.* గాలితొక్కడము. he had the * భయంకరమైన స్వప్నము కని చేతులు కాళ్లాడక లేవలేక సంకటపడ్డాడు.

Nightpiece, nīt'pēce, *n. s.* రాత్రివర్ణనము, రాత్రిని గురించిన పటము.

Nightrail, nīt'rāl, *n.s.* రాత్రిళ్లు తొడుక్కొనే నిలువు చొక్కా.

Nightshade, *n. s.* ఉమ్మెత్తవంటి వొక చెట్టు.

Nightsoil, *n. s.* కుప్ప, అమేధ్యము, మలము.

Nightwalker, *n. s.* రాత్రిళ్లు తిరిగేమనిషి, అనగా దొంగ, వ్యభిచారి.

Nil, *n. s.* నకించిత్, యేమిన్నిలేదు, సున్న, పూజ్యము.

Nilgao, *n. s.* మనుబోతు.

Nimble, nim'ble, *adj.* లాఘవమైన, చులకనైన, చురుకుగల. See Agile.

Nimbleness, *n. s.* లాఘవము, చురుకు.

Nimbly, nim'bly, *adv.* లాఘవముగా, చురుకుగా.

Nincompoop, *n. s.* బాదస్తుడు, అవివేకి, వెంబన్న.

Nine, nīne, *adj.* తొమ్మిది. he arrived at * in the morning తెల్లవారి తొమ్మిది ఘంటలకు వచ్చి చేరినాడు. the * అనగా the * muses See Muse *n. s.*

Ninefold, nīne'fōld, *n. s* తొమ్మిదింతలు.

Ninepence, *n. s.* వొకవిధమైన నాణ్యము, యిది ముక్కాలు షిల్లింగ్.

Ninepince, *n. s.* పిల్లకాయలు ఆడే విధమైన ఆట, అనగా తొమ్మిది పలకలు వరసగా పెట్టి చెండుతో కొట్టే ఆట.

Ninescore, *adj.* తొమ్మిదియిరువైలు, అనగా నూటయెనభై.

Nineteen, nīne'tēn, *adj.* పందొమ్మిది.

Nineteenth, *adj.* పందొమ్మిదో. on the * పందొమ్మిదో తేదిని.

Ninetieth, *adj.* తొంభైయో.

Ninety, nīne'ty, *adj.* తొంభై.

Ninny, nin'ny, **Ninnyhammer,** nin'ny-ham-mĕr, *n. s.* పిచ్చివాడు, బాదస్తుడు.

Ninth, ninth, *adj.* తొమ్మిదో. on the * తొమ్మిదో తేదిని.

To Nip, nip, *v. a.* గిల్లుట, కొరుకుట, కరుచుట, తుంచుట. the cold nipped the fruit in the bud చలిచేత ఆ కాయ పిందెలోనే చచ్చిపోయినది. nipping cold కఠినచలి.

Nip, nip, *n. s.* కాటు, గిల్లు, కొరుకు.

Nipped, *or* **Nipt,** *adj.* తెగిన, తుంచిన. his hopes were * in the bud వాడి యత్నము ఆరంభములోనే భంగమైపోయినది.

Nippers, nip'pĕrs, *n. s.* చిన్నపటకారు. for cutting nuts అడకొత్తు, పోకొత్తు. used by barbers చిమటా, తండసము. used by goldsmiths త్రావణము.

Nipple, nip'ple, *n. s.* చన్నుమొన, చన్నుముక్కు.

Nisi-prius, nī'si-prī'us, *n. s.* వొకవిధమైన న్యాయసభ.

Nit, nit, *n. s* ఈరు, ఈపి. a comb to clean out *s ఈర్పెన. to comb the *s out ఈర్చుట.

Nitre, nī'tĕr, *n. s.* పెట్లుప్పు. సురాకారము.

Nitrous, nī'trus, *adj.* పెట్లుప్పు సంబంధమైన, పెట్లుప్పు కలిసిన. * acid పెట్లుప్పు ద్రావకము.

Nitty, nit'ty, *adj.* ఈర్లుపట్టిన, ఈపిపట్టిన.

No, nō, *adv.* లేదు, కాదు, లేరు, కారు, లేను, కాను. &c. he neither answered yes nor * కద్దనడు, లేదనడు. there was * reason to pay the money ఆ రూకలు చెల్లించవలసినది లేదు. he felt * pity for them వాడు వాండ్లకు అయ్యో అనలేదు. he has * sense వాడికి బుద్ధి మట్టు. I desire * more నే నడిగేది యింతే. నేను అధికము కోరలేదు. *one యెవరున్ను లేదు. * man can say so యెవడున్ను అట్లా అనలేడు. do they sell cloth? * బట్టలు అమ్మరా. లేదు. there was * teaching him this యిది వాడికి నేర్పేటందుకువల్ల కాకపోయినది, యిది వాడికి నేర్పడము అసాధ్యము. * such thing యెంత మాత్రము లేదు, యెంత మాత్రము కాదు. he is * more వాడు యికను లేడు, అనగా చచ్చినాడు. * more! యింక అక్కరలేదు. * thank you నాకువద్దు. * where యెక్కడా లేదు. Gods that are * gods లేనిపోని దేవతలు.

Nobility, nō-bil'i-ty, *n. s.* 1 Antiquity of family joined with splendour అనాది ప్రసిద్ధవంశజత్వము. 2. Rank or dignity of several degrees conferred by sovereigns సార్వభౌమునిచేత మండలాధిపతులకు యివ్వబడినదర్జా, కితాబు. the * in England, Duke, Marquis, Earl, Viscount, Baron యివి యింగులాండులో వుండే మండలాధిపతులకు యివ్వబడ్డ కితాబు. the native * under the Madras government, as the chiefs of Mysore, Tanjore Rajah &c. రాజులు. నవాబు. 3. The persons of high rank; the persons who are exalted above the commons ఘనులు, గొప్పవాండ్లు, పెద్దమనుష్యులు. 4. Dignity, grandeur, greatness ఘనత మహిమ, గొప్పతనము.

Noble, nōble, *adj.* 1. Of an ancient and splendid family అనాది ప్రసిద్ధ వంశస్థుడైన. he is of * blood అతను గొప్ప వంశస్థుడు. 2. Exalted to a rank above commonality. గొప్ప దర్జా గల, ఘనుడైన. 3. Great, worthy, illustrious: both men and things గొప్ప, ఘనమైన, ప్రసిద్ధమైన. a * poet ప్రసిద్ధుడైనకవి. a * steed దొడ్డగుర్రము. 4. Magnificent, stately గంభీరమైన, దివ్యమైన. a * parade కవాయితు చేసే దివ్యమైన మైదానము. 5. Free, generous, liberal ధారాళము గల, ఉదారియైన. his is a * spirit అతను ఘనా

చాత. 6. Principal ముఖ్యమైన. the heart is one of the * parts of the body హృదయము శరీరము యొక్క అయవట్లలో వొకటి. "The Most Noble" (a title) బహాదరు. (H).

Noble, nōble, *n. s.* a coin పూర్వకాలపు వొక విధమైన బంగారు నాణ్యము.

Noble, nōble, **Nobleman**, nōble'man, *n. s.* one who is ennobled రాజువల్ల యివ్వబడ్డ గొప్ప పట్టము గలవాడు, సంస్థానాధిపతి. the native *s as the rulers of Coorg &c. are called Rajahs రాజులు, నవాబులు.

Nobleness, nōble'ness, *n. s.* 1. Greatness, worth, dignity, magnanimity గొప్పతనము, యోగ్యత, ఘనత. గంభీరత, ప్రౌఢిమ. 2. Splendour of descent కులీనత్వము.

Nobless, nò-bless', *n. s* ఘనులు, రాజులు, నవాబులు.

Nobly, nō'bly, *adv.* ఘనముగా, గొప్పగా, ప్రౌఢిముగా.

Nobody, nō'bod-y, *n. s.* యెవరు లేరు. * says so అట్లా యెవరు అనరు. the church is *'s property గుడి వొకరిసొత్తు కాదు. I told * నేను యెవరితోను చెప్పలేదు. * will be the wiser మనకుతప్ప యెవరికి తెలియదు. * wanted it అది యెవరికి అక్కర లేదు. the painter who pleased everybody and * అందరి దూషణకున్ను భూషణకున్ను పాత్రుడుగా వుండే చిత్రగాడు.

Nock, *n s.* పిరుదులు.

Nocturnal, noc-tur'nal, *adj.* రాత్రిటి, రాత్రిసంబంధమైన.

To Nod, nod, *v. a.* and *n.* తలవూచుట, శిరఃకంపము చేసుట. he *ed assent మంచిదని తలవూచినాడు. to be drowsy తూగివడుట.

Nod, nod, *n. s.* తలవూచడము, శిరఃకంపము. కునికిపాటు, తూగివడడము.

Nodding, *n. s.* శిరఃకంపము, తూగివడడము. p|| the * groves గాలికి కదులుతూ వుండే తోపులు. * plumes కదులుతూ వుండే తురాయీలు.

Noddle, nod'dle, *n. s.* తలకాయ, యిది తిరస్కారమైన మాట.

Noddy, nod'dy, *n. s.* వెర్రిముఖము

Node, nōde, *n. s.* గ్రంథి, ముడి. the ascending * రాహు. the descending * కేతు.

Nodule, *n. s.* a lump వజ్రదళము.

Noggin, nog'gin, *n. s.* a small mug చిన్న జోడు తపేలా.

Noise, nôiśe, *n. s.* చప్పుడు, ధ్వని, శబ్దము, సందడి. to make a * చప్పుడుచేసుట, సందడిచేసుట. అరుచుట. this murder made a great * in the country యీ ఖూని దేశమంతా వదంతిగా వుండినది. the * of the sea సముద్రఘోష. the * made by crows కాకుల అరుపు.

To Noise, nôiśe, *v. n.* అరుచుట చప్పుడౌట.

To Noise, nôiśe, *v. a.* బయిటపెట్టుట, రట్టుచేసుట. this was *d abroad యిది బయిట యేకవదంతి అయినది.

Noiseless, nôiśe'less, *adj.* నిశ్శబ్దముగా వుండే.

Noisily, *adv.* ఏకచప్పుడుగా, ఏకకూతలుగా, ఏకధ్వనిగా. ఏకఘోషగా.

Noisome, nôi'soum, *adj.* అసహ్యమైన, చీదరైన, ఉపద్రవకరమైన, దుర్గంధమైన.

Noisomeness, *n. s.* అసహ్యము, చీదర, ఉపద్రవము, దుర్గంధము.

Noisy, nôiś'y, *adj.* ధ్వనించే, ఘోషగా వుండే, అరిచే, సందడిగా వుండే. a brasier's work is very * కంచరిపని బహుసందడిగా వుంటున్నది. the children are very * పిల్లలు వూరికె అరుస్తూ వుంటారు.

Noli me tangere, (an ulcer) రాచపుండు.

Nomadic, *adj.* దేశముమీద తిరిగే, వూరూరు తిరిగే. the Lambadies or Brinjarries are * లంబాడివాండ్లకు వొకచోటు నిలకడ లేదు.

Nomenclature, nom-en-clā'tūre, *n. s.* పరిభాషాప్రకరణము. physicians have now adopted a new * for medicines వైద్యులు యిప్పుడు మందులకు కొత్త పరిభాషను కల్పించుకొన్నారు.

Nominal, nom'i-nal, *adj.* పేరుకువుండే. పేరుమాత్రానికి వుండే. he is a * Christian వాడు పేరుకు కిరస్తానివాడు. a * punishment; or, merely * punishment పేరుకుశిక్ష, అనగా అతిస్వల్పమైన శిక్ష. the difference is merely * నిజమైన వ్యత్యాసము లేదు, పేరుకే భేదము కలదు.

Nominally, nom'i-nal-ly, *adv.* పేరుకు. పేరుమాత్రానికి. he is * minister అతను పేరుకు మంత్రి.

To Nominate, nom'i-nāte, *v. a.* నియమించుట, నిర్ణయించుట, యేర్పరచుట. పేరు పెట్టుట.

Nomination, nom-i-nā'shon, *n. s.* నియమించడము.

నేమకము చేయడము, యేర్పరచడము

Nominative, nom'na-tive, *n.s.* ప్రథమావిభక్తి. కర్త.

Nominee, nom-i-nēe', *n. s.* ఉద్దేశించబడ్డవాడు, నియమించబడ్డవాడు.

Non, *adv.* లేక, అ. this word is used in phrases thus :— payment చెల్లించడము. non-payment చెల్లించకపోవడము. arrival చేరడము. from the non-arrival of the letter ఆ జాబు చేరనందున. existent విద్యమానమైన. non-existent అవిద్యమానమైన a citizen కాపురస్తుడు, స్థలజ్ఞుడు. a non citizen పరస్థలజ్ఞుడు.

Nonage, non'āge, *n. s.* బాల్యదశ. అవ్యవహారదశ

Nonappearance, non-ap-pēr'ance, *n. s.* హాజరుకాక పోవడము.

Nonce, *n. s.* అవసరము, సమయము. he took it for the * ఆ యవసరానికై దీన్ని యెత్తుకొన్నాడు.

Nonchalence, *n. s.* నిశ్చింతభావము. ధైర్యము. he did it with perfect * నిశ్చింతగా చేసినాడు.

Noncompos, *adj.* చలచిత్తుడైన. చపలుడైన.

Nonconformist, non-con-fôrm'ist, *n. s.* స్వమతాచారహీనుడు, స్వమతానుష్ఠానము లేనివాడు.

Nonconformity. *n. s.* స్వమతాచారవిహీనత. స్వమతానుష్ఠానము లేమి.

None, nun, *n. s.* వొకటిలేదు. యెవరున్ను లేదు. I gave him * వొకటిన్ని యివ్వలేదు, యేమిన్ని యివ్వలేదు. I found * there అక్కడ వొకటి కానము. యెవరున్ను కానము. I want * but this యిదితప్ప నాకు వొకటి వద్దు. * of them went వాండ్లలో వొకరున్ను పోలేదు. the house was * of the best ఆ యిల్లు అంత మంచిది కాదు. they would * of him (Johnson No. 4) అతణ్ని అందరు అక్కరలే దన్నారు.

Nonentity, non-en'ti-ty, *n.s.* అభావము, శూన్యము, పూజ్యము, సున్న.

Nonexistence, non-egz-ist'ence, *n. s.* అవిద్యమానత్వము, లేకవుండడము.

Nonexistent, *adj.* లేని, లేకవుండే, శూన్యమైన.

Noninterference, *n. s.* జోలికి రాకుండా వుండడము. జోలికి పోకుండా వుండడము. from this perfect system of * జోలికి పోకుండా వుండడమనే రూఢమైన సంకల్పమువల్ల.

Nonjuring, non-jûr'ing, *adj* వొకమత సంబంధమైన.

Nonjuror, non'jū-or *n. s.* వొకమతస్థుడు.

Non-natural, *adj.* (i. e peculiar) విశేషమైన, విపరీతమైన.

Non Nobis, *n. s.* (nobis) కీర్తన నామము.

Nonpareil, non-pa-rel', *n. s* వొకవిధమైన పండు.

Nonplus, non'plus, *n. s.* మిణకరింపు. భ్రమ. వెనకా ముందు తోచకపోవడము. he was at a * యెటూ తోచక మిణకరిస్తూ వుండినాడు. this question put him to a * or, I brought him to a * అడిగిన మాటకు యెటూ తోచక మిణకరించినాడు.

To Nonplus, non'plus, *v. a.* చీకాకుపరచుట, కలవరపెట్టుట. వెనకా ముందు తోచనియ్యకుండా చేసుట.

Nonplussed, *adj.* కలవరపడ్డ, మిణకరించే, భ్రమపడ్డ, చీకాకుపడ్డ. the court were fairly * with this objection యీ ఆక్షేపణకు కోరటు వారు యెటూ చెప్పలేక మిణకరించినారు.

Nonresidence, non-rez'i-dence, *n. s.* గైరుహాజరు, వుద్యోగములో హాజరులేకుండా దేశాంతరమందు వుండడము.

Nonresident, non-rez'i-dent, *adj.* వుద్యోగములో హాజరు లేక దేశాంతరములో వుండే.

Nonresistance, non-rē-zist'ance, *n. s.* యెదిరించక వుండడము.

Nonsense, non'sense. *n. s.* నిరర్థకవాక్యము, అసంగతమైనమాట, పిచ్చికూత, పిచ్చితనము. +

Nonsensical, non-sen'si-cal, *adj.* పిచ్చి. పనికిమాలిన.

+ "Hudibras (says Addison, in No. 4 of the Whig Examiner) has defined *Nonsense*, (as Cowley does wit) by negatives. *Nonsense*, says he, is that which is neither true nor false These two great properties of nonsense : which are always essential to it, give it such a peculiar advantage over all other writings that it is incapable of being either answered or contradicted. It stands upon it's own basis like a rock of adamant, secured by its natural situation against all conquests or attacks. There is no one place about it weaker than another, to favour an enemy in his approaches The major and the minor are of equal strength. It's questions admit of no reply, and it's assertions are not to be invalidated. A man may as well hope to distinguish colours in the midst of darkness, as to find out what to approve or disapprove in nonsense You may as well assault an enemy that is buried in intrenchments. If it affirms anything you cannot lay hold of it; or if it denies you cannot confute it. In a word there are greater depths and obscurities, greater intricacies and perplexities, in an elaborate and well written piece of nonsense, than in the most abstruse and profound tract of school divinity." *Addison.*

To Nonsuit, non'sût, *v. a.* వ్యాజ్యమును కొట్టివేయుట, వ్యాజ్యమును తోసివేయుట. he *ed me నా వ్యాజ్యమును తోసివేసినాడు.

Nonsuited, *adj.* తోసివేయబడ్డ, కొట్టివేయబడ్డ, వోడిన.

Noodle, nûdle, *n. s.* వెర్రిముఖము, యెంబన్న, తెలివి మాలినవాడు.

Nook, nûk, *n. s.* మూల. సందు. గొందు.

Noon, nûn, *n. s.* మధ్యాహ్నము.

Noonday, nûn'dā, *n. s.* పట్టపగలు.

Noontide, nûn'tīd, *n. s.* మిట్టమధ్యాహ్నము.

Noose, nûse, *n. s.* ఉచ్చు, ఉచ్చురుకు, ఉరి.

To Noose, nûse, *v. a.* ఉచ్చురుకు వేసిపట్టుట, ఉరివేసిపట్టుట.

Nor, nor, *conj.* neither he nor I went there వాడున్ను పోలేదు, నేనున్ను పోలేదు. this is neither him * mine ఇది వాడిదిన్ని కాదు, నాదిన్ని కాదు.

Normal, *adj.* teaching rudiments ప్రథమ శిక్షా సంబంధమైన a * school బాల్యశిక్ష చెప్పే పాఠశాల.

North, nôrth, *n. s.* ఉత్తరము the Northern districts (as the English call them) of the Indian Peninsula are by the Telugus called Eastern; the Telugu country lying chiefly along the coast which has a north east direction. Thus what we call the Northern Dialect of Telugu, they themselves call the తూర్పునాటిభాష.

North east, *n. s.* ఈశాన్యమూల.

Northerly, nôr'thĕr-ly, *adj.* ఉత్తరపు.

Northern, nôr'thĕrn, *adj.* ఉత్తరపు. Northern Circars అనగా తెలుగు దేశము.

Northstar, *n. s.* ధృవనక్షత్రము.

Northward, nôrth'wărd, *adv.* ఉత్తరముగా.

North west, *n. s.* వాయవ్యమూల.

Northwester, *n. s.* (a storm) తుఫాను, గాలివాన.

Nose, nōse, *n. s.* ముక్కు, నాసికము. the drink got into his * వాడికి తాగడములో పొరయెక్కినది. the dog has a good * యెంత దూరాన వుండేదైనా యీ కుక్క వాసనచేత కనిపెట్టుతున్నది. he did it under my * దీన్ని నేను యెదట వుండిన్ని చేసినాడు. అనగా నన్ను లక్ష్యపెట్టక చేసినాడు. she turned up her * at this దానిమీద అసహ్యపడ్డది. దాన్ని తిరస్కరించినది. he leads his master by the * వాడు తన దొరను తన మనసు వచ్చినట్టు ఆడిస్తాడు. to speak through the * ముక్కుతో మాట్లాడుట. follow your * ముక్కు కు సరిగా పో. a * jewel or *ring ముక్కెర, నత్తు, బులాకి.

To Nose, nōse, *v. a.* వాసనచేత కనిపెట్టుట. he *d the mangoes in the other room మరిఒక గదిలో మామిడిపండ్లు వున్నట్టు వాసనచేత కనిపెట్టినాడు.

Nosegay, nōse'gā, *n. s.* పూగుత్తి, పూలచెండు, తురాయి.

Noseless, *adj.* ముక్కులేని, ముక్కిడి.

Nosle, *n. s.* See Nozzle.

Nosology, nó-sol'ó-gy, *n. s.* వ్యాధినిరూపణ విద్య, నిదానశాస్త్రము.

Nostalgia, *n. s.* longing to return home స్వదేశభ్రాంతి.

Nostril, nos'tril, *n. s.* ముక్కు రంధ్రము. the *s ముక్కు.

Nostrum, nos'trum, *n. s.* గుప్తౌషధము, మర్మమైనదివ్యౌషధము. this is his * మహాదివ్యౌషధమని వాడు అన్ని రోగాలకు పెట్టే వొకపిచ్చి మందు.

Not, not, *adj.* కాదు, లేదు. they are * here వాండ్లు యిక్కడ లేరు. this is * mine ఇది నాది కాదు. * forgetting this దీన్ని మరువక. do * go పోవద్దు. I do * want this ఇది నాకు వద్దు, యిది నాకు అక్కరలేదు.

Nota Bene, *interj.* ముఖ్యమేమంటే. విశేషమేమంటే. అవశ్యమేమంటే.

Notable, nōt'a-ble, *adj.* (remarkable) ప్రసిద్ధమైన. ప్రముఖమైన. దొడ్డ, తగిన. a * event అతిప్రసిద్ధమైన కార్యము. or careful జాగ్రతగల. a * woman ప్రౌఢురాలు. she is very * యిది మంచి పనిమంతురాలు. he gives a * reason for what he did తాను చేసిన దానికి దొడ్డసమాధానము చెప్పినాడు. the *s (a French phrase) ఊరి పెద్దలు. ముఖ్యులు. కర్తలు.

Notably, not'a-bly, *adv.* ఘనముగా, దివ్యముగా. ప్రసిద్ధముగా.

Notarial, *adj.* వకీలు సంబంధమైన.

Notary, nōt'a-ry, *n. s.* అదాలత్తు కోర్టులో వుండే వొకవిధమైన వకీలు, రాయసగాడు.

Notation, nō-tā'shon, *n. s.* సంకేతముగా గుర్తులు వేసుకోవడము, సంకేతముగా వుండే గుర్తు. in accounts the Telugu * differs from that of English లెక్కలో తెనుగు గుర్తులు వేరు యింగిలీషు గుర్తులు వేరు.

Notch, notch, *n. s.* కాటు, నరుకు, గీత, నక్కు.

To Notch, notch, *v. a.* కాటుబెట్టుట, గీతవేసుట, నక్కుబెట్టుట.

Note, nōte, *n. s.* mark, token, గుర్తు, అనవాలు, సంజ్ఞ. or reputation కీర్తి, ప్రసిద్ధి. voice, tune కంఠస్వరము, స్వరము. a false * అపస్వరము. or letter చీటి, పురోణి. or bank * నోటు. a * of hand పురోణి. సాక్షులు లేని పత్రము. or commentary టీక. వ్యాఖ్యానము. భాష్యము. వివరణము. a * of interrogation ప్రశ్నద్యోతకమైన గుర్తు. a * of admiration ఆశ్చర్యాదిద్యోతకమైనగుర్తు. a man of * ప్రసిద్ధుడు. a man of no * అప్రసిద్ధుడు, అనామధేయుడు. I have taken * where that book is ఆ పుస్తకము వుండే దిక్కు తెలుసుకొన్నాను. this is worthy of * యిది ముఖ్యముగా విచారించవలసిన వద్దు. he took no * of this వాడు దీన్ని లక్ష్యము చేయలేదు. or short hint షరా, వివరము. or memorial, register, యాదాస్తు పుస్తకము. while they were comparing *s వారువారు చూచినదాన్ని దాఖలా చూచుకొంటూ వుండగా.

To Note, nōte, *v. a.* చూచుట, తెలుసుకొనుట, విచారించుట, లక్ష్యములో పెట్టుట, జ్ఞాపకార్థము సంగ్రహముగా వ్రాసుకొనుట.

Notebook, *n. s.* యాదస్తు పుస్తకము.

Noted, nōt'ed. *adj.* ప్రసిద్ధమైన.

Nothing, nuth'ing, *n. s.* ఏమిలేదు. I have * నావద్ద యేమిలేదు. there is * in the dish ఆ తట్టలో యేమి లేదు. I know * about it అందున గురించి నాకేమి తెలియదు. you have * to do with this యిది నీజోలి కాదు, దీనితో నీకు నిమిత్తము లేదు. his property is now reduced to * వాడి ఆస్తి యిప్పట్లో తయిందినది. these difficulties will be reduced to * యీ తొందరలు అంతా మాయమై పోను, యేమి లేకపోను. do you call this *? యిది వొకటి కాదా, యిది విశేషము కాదా. I know * but this నాకు యిదే తెలుసును, యింతకు మించి వది నేను యేమిన్ని యెరగను. they have * వాండ్లకు యేమిన్ని లేదు. he reads * but English యింగిలీషే చదువుతాడు. there is * the matter with him అతనికి వొళ్లు యేమి లేదు, హాయిగా వున్నాడు. this signifies * యిది వొకవిశేషము కాదు యిది వొక ముఖ్యము కాదు. that's * to us అది మాకు చింతలేదు, అది మాకు లక్ష్యములేదు. they who have * shall receive * వొకటి లేని వాడికి వొకటీ దొరకదు. I will have * to do with you నీకు నాకు సరి. నీకు నాకు తీరినది. * can be more foolish యింతకంటే పిచ్చి వేరేలేదు. * could be worse for the patient than to bathe ఆ రోగికి స్నానము చేయడానకన్న వేరే చెరుపు లేదు. they think * of telling lies అబద్ధాలు ఆడడము వాండ్లకు వొక యిదికాదు, అనగా సాధారణము. అవలీలగా అబద్ధాలాడుతారు. * but water వట్టినీళ్లు. he thought * of beating his wife భార్యను కొట్టడము వాడికి అతి సులభము. I have got * for the last ten days పది దినములుగా నాకేమి చిక్కలేదు. he ate a mere * యేమిలేదు. రవంత తిన్నాడు. this came to * అది నిష్ఫలమైనది. they have sold the goods for * ఆ సరుకును అమ్మడములో వాండ్లకు వట్టి దండగ వచ్చినది. I will do * of the kind ఆ లాటిపని యెంత మాత్రమున్ను చేయను. I should like * better నాకు యింతకంటే మంచిది వద్దు నాకు యిదే కావలెను. but now he is * వాడు యిప్పుడు యేమి లేదు, అనగా అప్రయోజకుడై పోయినాడు. I am * before him వాడి ముందర నేను యెంత మాత్రము. for * (causelessly, without equivalent) వూరికె, నిర్నిమిత్తముగా, వ్యర్థముగా. he is angry about * వాడు వూరికె కోపము చేస్తాడు. good for * కొరగాని, పనికిమాలిన. they think * of him అతణ్ని ఉపేక్ష చేస్తున్నారు, లక్ష్యపెట్టరు.

Nothingarian, *n. s.* ఒక మతమున్ను లేనివాడు. (Christian Observer, April 1846. p. 224).

Nothingness, *n. s.* శూన్యము, అభావము, లేమి. (Byron's Giaour) or delusion వట్టిమాయ.

Notice, nōt'ice, *n. s.* విచారణ, పరామరిక, సమాచారము, ప్రకటన. or advertisement ప్రకటనపత్రికము, చాటింపు. he sent me * నాకు వర్తమానము పంపించినాడు. I received * of his arrival వాడు చేరిన సమాచారము నాకు తెలిసినది.

It escaped my * అది నాకు తగలలేదు. this will not escape his * యిది వాడికి దాగదు. తెలియక పోదు. they gave * of the sale అమ్మకమును గురించి ప్రకటన చేసినారు. I brought this to his * దీన్ని ఆయనకు తెలియ చేసినాను. the sheriff sold the house at a short * నాజరు ఆ యింటిని నిండా వ్యవధానము లేకుండా అమ్మినాడు. a book deserving * ముఖ్యమైన గ్రంథము. this is an objection worthy of * యిది ముఖ్యమైన ఆక్షేపణ, ఘనమైన ఆక్షేపణ. these do not deserve * యివి స్వల్పములు. విముఖ్యములు. he thrust himself into * ఊరికే పోయి యెదట వచ్చాడు. he took no * of me నన్ను వుపేక్ష చేసినాడు, నన్ను అలక్ష్యము చేసినాడు. నన్ను విచారించలేదు. I saw I had been robbed but took no * of it నా సొమ్ము కొళ్ళపోయినది తెలిసిన్ని తెలియనట్టు వుంటిని.

Noticed, *adj.* విచారించబడ్డ. పరామర్శించిన. లక్ష్య పెట్టిన. ప్రకటన చేసిన. తెలియచేసిన.

Notification, nō-ti-fi-cā'shon, *n. s.* తెలియచేయడము. ప్రకటన.

To Notify, nōt'i-fȳ, *v. a.* ప్రకటన చేసుట, ప్రసిద్ధి చేసుట.

Notion, nō'shon, *n. s.* తలంపు. భావము, అభిప్రాయము. I had no * of this నాకు ఆతలంపే లేదు they had no * of paying the money వాండ్లు ఆ రూకలు యిచ్చేమాటే లేదు. I have no * of letting my servants rule me నా నవుకరులు నన్ను ఆడించేదా. I have some * that he is gone వాడు పోయినాడని నాకు అనుమానముగా వున్నది.

Notional, nō'shon-al, *adj.* అవాస్తవ్యమైన. అప్రమాణమైన. తేనిపోని. అనిశ్చయమైన.

Notoriety, nō-tō-rī'ē-ty, *n.s.* ప్రసిద్ధి, ఖ్యాతి, పేరు. a man of * ప్రసిద్ధుడు.

Notorious, nō-tō'ri-us, *adj.* ప్రసిద్ధమైన. ప్రఖ్యాతియైన, పేరుబడ్డ.

Notoriously, nō-tō'ri-us-ly, *adj.* ప్రసిద్ధముగా, ప్రఖ్యాతిగా.

Notoriousness, *n. s.* ప్రసిద్ధత. from the * of these frauds యీ మోసములు మహా ప్రసిద్ధములైనవి గనుక.

Notwithstanding, not-with-stand'ing, *conj.* అయినప్పటికిన్ని. * the heat యెండ అయినప్పటికిన్ని.

Nought, nôt, *n. s.* సున్న, శూన్యము, యేమిన్నిలేమి. the business went to * ఆ పని యేమి లేకపోయినది. అనగా చెడిపోయినది. they set him at * అతణ్ని అలక్ష్యము చేశినారు.

Noun, noŭn, *n. s.* నామవాచక శబ్దము.

To Nourish, nur'ish, *v. a.* పెంచుట, పోషించుట, సాకుట. కాపాడుట. the water *es the tree నీళ్లు చెట్టును సాకుతున్నది. they *ed hopes of his return వాడు మళ్ళీ రాబోతాడనే ఆశను పెట్టుకొని వుండిరి. he *ed hatred against them వాండ్లమీద ద్వేషము పెట్టుకొని వుండినాడు.

Nourished, *adj.* పెరిగిన, సాకబడ్డ, పోషించబడ్డ.

Nourishing, *adj.* పెంచే, సాకే, పోషించే సారవత్తైన.

Nourishment, nur'ish-ment, *n. s.* ఆహారము.

Nous, ν ὀυς i. e. Sense.

Novel, nov'el, *adj.* నూతనమైన, అద్భుతమైన, అపూర్వమైన, వింతైన.

Novel, nov'el, *n. s.* శృంగారకావ్యము. కథ, వేడుక పుస్తకము.

Novelist, nov'el-ist, *n. s.* శృంగారకావ్యము చెప్పేవాడు.

Novelty, nov'el-ty. *n. s.* నవీనత, నూతనత్వము, కొత్తరికము, అపూర్వము, వింత. a lover of * నూతనప్రియుడు.

November, nō-vem'bĕr, *n. s.* పదకొండో నెల.

Novice, nov'ice, *n. s.* కొత్తచెయ్యి. చక్కగా పను పడనివాడు.

Noviciate, *n. s.* కొత్తరికము.

Now, now, *adv.* యిప్పుడు, యిప్పట్లో. until * he was a merchant వాడు యిదివరకు వర్తకుడుగా వుండెను. before * పూర్వము. యింతకుముందు. * and then అప్పటప్పటికి. he * fell sick యింతలో రోగముతో వచ్చాడు. * faith is the evidence of things not seen చూడనిదానికి నమ్మికమే సాక్షిగదా. he arrived just * యిప్పుడే వచ్చిచేరినాడు. * for it! ఇదిగో! రా! * 30 and 60 are 90 30న్ని 60న్ని తొంభైగదా * they were brothers సరే వాండ్లన్నదమ్ములు.

Nowadays, now'a-dās, *adv.* యిప్పట్లో, యీ కాలములో, యీ దినాలలో.

Nowhere, nō'hwāre. *adv.* యెక్కడాలేదు. a finer garden is * to be seen యింత మంచి తోట

యొక్క హానము.

Nowise, nō'wīse, *adv.* యెంత మాత్రమున్ను కూడదు, యెంత మాత్రమున్ను లేదు.

Nowt, *n. s.* గొడ్డు, పసరము.

Noxious, noksh'us, *adj.* హాని, వుపద్రవకరమైన, చెడ్డ, దుష్ట.

Noxiously, *adv.* వుపద్రవకరముగా, బాధకరముగా.

Noxiousness, *n. s.* వుపద్రవకరత్వము, బాధకరత్వము.

Nozle, nozle, *n. s.* ముక్కు, అనగా కొలిమితిత్తి ముక్కు.

Nubile, nū'bile, *adj.* పెండ్లికి యెదిగివుండే, పెండ్లికి యీడుగా వుండే.

Nucleus, nū'clē-us, *n. s.* అంకురము, ఆలయము, నాభి స్థానము, పుట్టిల్లు. this small sum was the * of a large fortune ఆమహాభాగ్యమునకు యీ స్వల్ప ధనము మూలముగా వుండినది. in the * of the stone ఆ రాతినట్టనడుమ. his house is a * of gamblers వాడి యిల్లు జూదరుల కూడేస్థలము

Nude, *n. s.* (a naked figure) దిగంబర స్త్రీ.

Nudge, *n. s.* (slight push) తిన్నగా తట్టడము, జాడగా పొడవడము.

To Nudge, *v. a.* to push slightly తిన్నగా తట్టుట జాడగా పొడుచుట.

Nudity, nū'di-ty, *n.s.* దిగంబరత్వము, దిగంబరముగా వుండే ప్రతిమ. he left them in a state of * వాండ్లను దిసమొలగా విడిచినాడు.

Nugatory, nū'ga-tor-y, *adj.* లేనిపోని, పనికిమాలిన, నిష్ఫలమైన, వ్యర్థమైన.

Nuisance, nū'sance, *n. s.* ఈతిబాధ, వుపద్రవము, పీకులాట, రచ్చ, పీడనము. the bodies lying there were a great * ఆ పీనుగలు అక్కడ వుండడముచేత జనులకు నిండా వుపద్రవముగా వుండినది. they were committing a * ప్రజలకు వుపద్రవకరమైన వొక పనిని చేస్తూ వుండినారు అనగా ముఖ్యముగా, శంకానివృత్తి చేస్తూ వుండినారు. commit no * ఇక్కడ శంకానివృత్తి చేయక.

Null, null, *adj.* చెల్లని, నిరర్థకమైన. that statute is now * and void ఆ చట్టము యిప్పుడు చెల్లక రద్దై పోయినది, శుద్ధముగా తోసివేయబడ్డది.

Nullah, *n. s.* (Indian word for a small stream) కాలువ.

Nullified, *adj.* చెల్లని, రద్దయిపోయిన.

To Nullify, *v. a.* రద్దుచేసుట, కొట్టివేసుట.

Nullity, nul'li-ty, *n. s.* చెల్లని, బలహీనత, వ్యర్థత. this shews the * of the order ఆ హుకుము యొక్క దుర్బలమును యిది అగుపరుస్తున్నది.

Numb, num, *adj.* తిమురుగావుండే, తిమురుపట్టిన.

To Numb, num, *v. a.* తిమురుపట్టేటట్టుచేసుట. the blow *ed his arm ఆ దెబ్బచేత వాడి చేతికి తిమురు పట్టినది.

Numbedness, *n. s.* తిమురు.

To Number, num'bĕr, *v. a.* యెంచుట, లెక్కపెట్టుట. he *ed the houses ఆ యిండ్లను యెంచినాడు, ఆ యిండ్లకు నెంబరు వేసినాడు. we * him among our friends వాణ్ని మాలో వొకడిన్నిగా యెంచుతాము. his days are *ed వాడికి నేడో రేపో అని వున్నది.

Number, num'bĕr, *n. s.* అంకె, సంఖ్య, లెక్క. he bought a * of houses నానా యిండ్లను కొన్నాడు. they came in great *s విస్తారముగా వచ్చిరి, బహుమంది వచ్చిరి. they were ten in * వాండ్లు పదిమంది వుండిరి. I have a small * of books నా వద్ద కొంచెము పుస్తకాలు వున్నవి. *s saw him do this వాడు దీన్ని చేయగా నానామంది చూచిరి. I have seen him *s of times వాణ్ని అనేకమాట్లు చూచివున్నాను. poetical *s కావ్యము, గణములు. musical *s సంగీతము. the singular * ఏక వచనము. the plural * బహువచనము. or portion of a periodical book సంచిక, అనగా newspaper యొక్కగాని ఒక బుక్కుయొక్కగాని ప్రత్యేకముగా అప్పుడప్పుడు అచ్చువేసే ఒక భాగము. golden * పతకము.

Numberless, num'bĕr-less, *adj.* లెక్కలేని, అపరిమితమైన. they did so in * instances వాండ్లు అట్లా అనేకమాట్లు చేసినారు.

Numbness, num'ness, *n. s.* తిమురు.

Numeral, nū'mer-al, *adj.* సంఖ్యా సంబంధమైన.

Numeral, nū'mer-al, *n. s.* అంకె. eight is a * యెనిమిది వొక అంకె. Arabic *s అనగా 1-2-3. 10-100-1000, &c. Roman *s అనగా I. II. III. X. C. M. &c.

Numerally, *adv.* సంఖ్యాక్రమముగా, సంఖ్య చొప్పున. they are * stronger than us సంఖ్యలో మనకంటే వారు బలము.

Numeration, nū-mer-ā'shon, *n. s.* లెక్క, గణితము.

he is learning * నేర్చుకొనుచున్నాడు.

Numerator, nū'mer-ā-tor, *n. s.* గుణకము.

Numerical, nū-mer'i-cal, *adj.* సంఖ్యాసంబంధమైన. their * strength was greater than ours సంఖ్యలో మాకంటె వాండ్లు బలముగా వుండిరి.

Numerically, nū-mer'i-cal-ly, *adv.* సంఖ్యాప్రకారముగా. సంఖ్యచొప్పున. సంఖ్యవారిగా.

Numerous, nū'mer-us, *adj.* విస్తారమైన అనేకమైన, బహు. * verse సరళమైన కవనము.

Numskull, num'skull, *n. s.* మూఢుడు, జడుడు, మందుడు.

Nun, nun, *n. s.* సన్యాసిని, తపస్విని, సన్యాసస్త్రీ, బ్రహ్మచారిణి. అవధూతిని. this last phrase is used in Behar. See Buchanan's Eastern India vol. 1. p. 201. 2.

Nuncio, nun'shi-ō, *n. s.* (the pope's messenger) పోపు అనే గురువుచేత దేశాంతరమునకు గుమాస్తాగా పంపబడ్డ గురువు.

Nuncupatory, *adj.* నోటిమాటగా వుండే. a * will వ్రాత మూలకము గాకుండా నోటిమాటలుగా చెప్పిన మరణశాసనము.

Nunnery, nun'ner-y, *n. s.* సన్యాస స్త్రీల మఠము.

Nuptial, nup'shal, *adj.* వివాహ సంబంధమైన. a * feast పెండ్లి విందు.

Nuptials, nup'shals, *n. s.* పెండ్లి, వివాహము.

Nurse, nurse, *n. s.* దాది. a man or woman who attends a patient రోగికి పరిచర్య చేసేవాడు. she is a good * అది తన బిడ్డను బాగా పోషించేటిది. wet * పాలు యిచ్చేదాది. dry * పూరికె బిడ్డను యెత్తిపెట్టుకొనే ఆయా.

To Nurse, nurse, *v. a.* పెంచుట, సాకుట పోషించుట, చనుబాలిచ్చుట. a nursing father సాకిన తండ్రి. he put his estate in the bank to * for ten years వృద్ధిచేయడానకై తన రూకలను పది యేండ్లు బాంకిలో వేసిపెట్టినాడు. he *ed hopes of success అనుకూలమవునని ఆశపడి వుండినాడు.

Nursery, nurs'ĕr-y, *n. s.* చిన్నబిడ్డలు వుండేగది, నారువిడిచేస్థలము. * garden నారువిడిచి అమ్మేతోట. * maid బిడ్డలను వుంచే ఆయా. * man నారువిడిచి అమ్మేవాడు. * tales పిట్టకథలు.

Nursing, *n. s.* పోషణ. రక్షణ. స్తన్యపానము.

Nursling, nurs'ling, *n. s.* చంటిబిడ్డ. శిశువు, గూట్లోని పిల్ల, కూన.

Nurture, nur'tūre, *n. s.* food ఆహారము, పోషణ. education శాల్యశిక్ష.

To Nurture, nur'tūre, *v. a.* పెంచుట, పోషించుట.

Nut, nut, *n. s.* కాయ, గచ్చకాయ, టెంకాయ, బిల్వకాయ, వెలక్కాయ, బాదంకాయ మొదలైన గట్టి పైపెంకులు గల కాయలు. betel * పోక, వక్క. the clearing * చిల్లగింజ. the marking * జీడిగింజ. the emetic * or nux vomica ముష్టికాయ. pig *s వేరుశనగలు. the * of a screw యిరుసు అనే యొక్క తలకాయ. the cap or * under a screw యిరుసు అనేది అడుగున తగిలించే బిళ్ళ. See Nutshell.

Nutation, *n. s.* Nodding భూప్రకంపవిశేషము.

Nut-brown, *adj.* టెంకాయ పీచువన్నెగల.

Nut-crackers, *n. s.* పోకత్తు. అడకత్తు.

Nutgall, nut'gâll, *n. s.* మాచికాయ.

Nutmeg, nut'meg; *n. s.* జాజికాయ.

Nutriment, nū'tri-ment, *n. s.* ఆహారము, భోజనము. తిండి.

Nutrimental, nū-tri-men'tal, *adj.* పుష్టికరమైన, పోషకమైన.

Nutrition, nū-trish'on, *n. s.* ఆహారము.

Nutritious, nū-trish'us, **Nutritive**, nū'tri-tive, *adj.* పుష్టికరమైన, పోషకమైన.

Nutshell, *n. s.* (if unbroken) టెంక. (if broken) పెంకు, చిప్ప. this house is a mere * యిది రవ్వంతయిల్లు. this boat is a mere * యిది లోడితెడుపడవ. this case lies in a * యీ వ్యాజ్యము నాలుగు మాటలలో వున్నది.

Nux Vomica ముష్టికాయ, మునిదికాయ, ముశిండి. (strychnos).

Nuzzer, *n. s.* నజరు, కానుక.

To Nuzzle, nuz'zle, *v. n.* నొదుగుకొనుట, దూరుకొనుట, చేరుకొనుట.

Nyctanthea, *n. s.* పగడపువ్వు. పారిజాతపువ్వు.

Nylghau or Nilgao, *n. s.* మనుబోతు.

Nymph, nymf, *n. s.* అప్సరస్త్రీ. వనదేవత, జలదేవత, యువతి. a * of the pave లంజ.

Nympholepsy, *n. s.* ఆవేశము, మరులు.

Nympholept, *n. s.* ఆవేశము పట్టినవాడు, మరులు పట్టినవాడు.

O. ō. This letter in its short sound is not easily pronounced by the Telugus, who say hārt, shārt, dārg, parnd, or haut, shaut, daug, paund, for hot, short, dog, pond, సంబో ధన. ఓ, ఒరే, ఓసీ, ఓయి. O, *interj.* ఓహో. O ! I did not know that ఓహో అది నాకు తెలియదు. what o'clock is it now? యిప్పుడు యెన్ని ఘంటలు. O. T, The Old Testament.

Oaf, ōf, *n. s.* జడుడు, మందమతి.

Oafish, ōf'sh, *adj* జడుడైన, మందమతియైన.

Oak, ōk, *n. s.* టేకువంటి వొకచెట్టు, దీన్ని వృక్షరాజ మంటారు. Fabricius says కర్పూరియుమరం. Reeve says మదిఙగిడ.

Oaken, ōkn, *adj.* Oak అనే కొయ్యతో చేసిన.

Oakum, ōk'um, *n. s.* పీచు, అనగా పాతదారము మొదలైనవాటిని కొట్టిచేసిన పీచు.

Oar, ōr, *n. s.* అల్లిసక్ర, తండుకోల, అడక, తెడ్డు, నౌకాదండము. he was then resting upon his *s పడవను తొయ్యక వుండినాడు, అనగా పని చాలించి వూరికె వుండినాడని తాత్పర్యము.

Oasis, *n. s.* అఘోరమైన అడివిలో చిక్కిన రమ్యమైన ప్రదేశము. this village is a perfect * amid the wild కుంపటిలో తామర మొలిచినట్టు వున్నది. అనగా యీ మోటరాజ్యములో యీ వొక వూరు అతి రమణీయముగా వున్నది.

Oat, *n. s* See Oats.

Oaten, ōtn, *adj.* Oat అనే ధాన్యముతో చేసిన.

Oath, ōth, *n. s.* ప్రమాణము, సత్యము, ఆన, ఒట్టు. to take an * సత్యముచేసుట he has taken the * as Governor గవనరు వుద్యోగానికి సత్యము చేసినాడు.

Oatmeal, *n. s.* Oats అనే ధాన్యపు పిండి.

Oats, ōts, *n. s.* వోటు బియ్యము, అనగా వులవల వంటి వొకవిధమైన ధాన్యము. దీన్ని ముఖ్యముగా గుర్రాలకు పెట్టుతారు. he has sown his wild * వాడి పోకిరితనము అణిగి యిప్పుడు కొంచెము గుణ ముగా వున్నాడు.

Obduracy, ob'dû-racy, *or* **ob-dū'ra-cy,** *n. s.* కఠి నత్వము, కఠోరత్వము, మూర్ఖత్వము, ముష్క రత్వము.

Obdurate, ob'dû-rate, *or* **ob-dū'rate,** *adj.* కఠిన మైన, కఠోరమైన, కర్కశమైన, మూర్ఖమైన, ముష్కరమైన.

Obedience, ō-bēd'yence, *n. s.* విధేయత, భయ్యత. in * to your order తమ ఆజ్ఞ ప్రకారము. they were in * to him అతనికి భయ్యులై వుండిరి. what is the use of a command if you do not exact *? నీవు వుత్తరువు ప్రకారము నడిచేటట్టు చేయనట్టైతే వుత్తరువుకు యేమి ఫలము.

Obedient, ō-bēd'yent, *adj.* విధేయుడైన, చెప్పినట్టు చేసే. your most * servant తమకు మిక్కిలి విధేయుడైన దాసుడు

Obediently, *adv.* వినయ విధేయముగా.

Obeisance, ō-bā'sance, *n. s.* దండము, వందనము.

Obelisk, ob'ē-lisk, *n. s.* శాసనము వ్రాసి నిలవబెట్టిన రాతి స్తంభము. అచ్చుపుస్తకములో వేసే వొక గురుతు (†.)

Oberon, *n. s.* king of fairies కుబేరుడు.

Obesity, ō-bes'ı-ty, *n. s.* fatness కొవ్వు, కాయ పుష్టి.

To Obey, ō-bā', *v. a.* అడిగినడుచుకొనుట, లోబడి నడుచుకొనుట. I *ed with alacrity పరమసంతోష మని అలాగే చేసినాను. they did not * him ఆయన మాట వారు వినలేదు.

Obit, ob'it, *n. s.* మరణము.

Obituary, ō-bit'û-ar-y, *n s.* చచ్చిన మనిషిని గురించిన చరిత్ర.

Object, ob'ject, *n s.* that which is seen, (in low English, a sight) వస్తువు. కండ్లకు అగుపడే వస్తువు, విషయము, తాత్పర్యము, ఉద్దేశము. the mango tree in flower is an * of great beauty పూచిన మామిడిచెట్టు నిండా అందమునకు ఆస్పద ముగా వున్నది. he is a fit * for favour వాడు అనుగ్రహమునకు తగిన పాత్రుడు. this is a most important * యిది ముఖ్యమైన విషయము. is it your * to enrage him? అతణ్ని రేచవలెనని నీకు అభిప్రాయమా. he wrote so as to conceal his * తన అభిప్రాయము బయటపడకుండా వుండే టట్టుగా వ్రాసినాడు. he has carried his * తన వుద్దేశమును నెరవేర్చినాడు. వాడి పట్టును సాధించి నాడు. that is no * అది ఒక విషయము. the distance is no * దూరము వొక విషయము కాదు. an * of sense ఇంద్రియగోచరమైన వస్తువు. the soul is not an * of sense ఆత్మ యింద్రియములకు అగోచరము. he is a wretched

* వాడొక దిక్కుమాలిన వస్తు. in grammar కర్మ.

To Object, ob-ject', *v. n.* ఆక్షేపించుట. he *ed to this యిందుకు ఆక్షేపించినాడు, యిది కూడ దన్నాడు. when I * to his going there నేను అతణ్ని అక్కడికి పోకూడ దన్నప్పుడు.

Objection, ob-jec'shon, *n. s.* ఆక్షేపణ, ఆక్షేపము. to make an * ఆక్షేపించుట. I have no * to it అట్లాగేకాని. he raised this * వాడు యీ ఆక్షేపణ చేసినాడు.

Objectionable, *adj.* ఆక్షేపగ్రస్తమైన, కాని, తప్పయిన.

Objective, ob-jec'tive, *adj.* విశేష్యమైన. * case ద్వితీయావిభక్తి.

Objector, ob-ject'or, *n. s.* ఆక్షేపించేవాడు.

To Objurgate, ob-jur'gate, *v. a.* కూకలుబెట్టుట.

Objurgation, ob-jur-gā'shon, *n. s.* దూషణ.

Objurgatory, *adj.* దూషణమైన.

Oblation, ob-lā'shon, *n. s.* బలి, నైవేద్యము.

Obligation, ob-li-gā'shon, *n. s.* బద్ధుడై వుండడము, నిర్బంధము, నియమము, బాధ్యత. a written * పత్రము, కరారునామా, ఒడంబడిక. he was under the * of an oath వాడు ప్రమాణముచేత బద్ధుడై వుండెను. she was under the * of a vow అది నోముయొక్క నియమమునకు లోబడి వుండెను. I was under great *s to him ఆయనచేసిన వుపకారములకు బద్ధుడై వుంటిని. I shall never forget my *s to you తమరు నాకుచేసిన వుపకారాన్ని యెన్నటికి మరవను. In ethicks, a perfect * కర్తవ్యము an imperfect * పుణ్యము. a voluntary * వ్రతము, నోము. filial * కుమారుడు తీర్చుకోవలసిన పితృఋణము.

Obligatory, ob'li-ga-tor-y, *adj.* కర్తవ్యమైన, విధిగా వుండే, ఋణముగా వుండే, విహితమైన.

To Oblige, ó-blīge' *or* ó-blēge', *v. a.* to force నిర్బంధించుట, బలాత్కారము చేసుట. or to favour దయచేసుట. he *d me to go నను పొమ్మని నిర్బంధించినాడు. his poverty *d him to sell his house వాడి దరిద్రముచేత యిల్లు అమ్ముకోవలసి వచ్చినది. will you * me by going there to-morrow? నా యందు దయవుంచి రేపు అక్కడికి పోతావా.

Obliged, *adj.* నిర్బంధించబడ్డ, బద్ధుడైన. he was * to sell his house వాడు యింటిని అమ్ముకోవలసి వచ్చినది. I shall be much * if you will do this తమరు దీన్ని చేస్తే తమ వుపకారమునకు బద్ధుడై వుందును. I am your * humble servant తమ వుపకారబద్ధుడైన దాసుడను.

Obliging, ó-blīg'ing, *adj.* ఉపకారియైన, సజ్జనుడైన. an * person ఉపకారి. * conduct ఉపకారము. be so * as to go there దయచేసి అక్కడికి పొండి. you are very * తమ దయ. they accepted his * offer వాడు చేస్తానన్న వుపకారము గైకొన్నారు.

Obligingly, *adv* ఉపకారముగా, ఆదరణ పూర్వకముగా.

Oblique, ob-like', *adj.* అయిమూలగా వుండే, వంకరైన, వక్రమైన, విపరీతమైన. he dropped an * hint జాడగా సూచన చేసినాడు. in grammar, the * case షష్ఠీవిభక్తి. an * look వారచూపు. in astrology, the * influence of a star వాము పార్శ్వవేధ.

Obliquely, *adv.* అయిమూలగా, ఏటవాలుగా, వంకరగా.

Obliqueness, ob-līke'ness, *n. s.* వంపు, వంకర, వక్రత్వము. * of vision వారచూపు.

Obliquity, ob-lik'üi-ty, *n. s.* వంపు, వంకరతనము, వక్రత్వము.

To Obliterate, ob-lit'er-āte, *v. a.* తుడుచుట, మాపుట, చెరుపుట. this *d his former offences from my mind యిది వాడు ముందుచేసిన దుర్మార్గములను నా మనసులోనుంచి పోగొట్టినది, యిందువల్ల వాడు మునుపు చేసిన దుర్మార్గములను మరిచిపొయ్యేటట్టు అయినది.

Obliterated, *adj.* మాసిపోయిన, చెడిపోయిన, నశించిపోయిన. writing * by rain వానచేత చెడిపోయిన వ్రాత. a path * by sand యిసుక మూసుకొనిపోయిన దారి.

Obliteration, *n. s.* మాసిపోవడము, చెడిపోవడము, మరుగైపోవడము.

Oblivion, ó-bliv'i-on, *n. s.* మరుపు, విస్మృతి. the affair was consigned to * అసంగతి మూలపడ్డది, అడుగున పడిపోయినది. that affair is buried in * అస్మరణే తీరపోయినది.

Oblivious, *adj.* మరిచిన.

Oblong, ob'long, *adj.* నిడుపు పాటుగా వుండే, వెడల్పుకంటే నిండా నిడివిగా వుండే. a plantain

is of an * shape అరటిపండ్లు నిడివిగా వుంటవి. an * quadrangle (the shape of this volume) యీ పుస్తకము నాలుగు మూలలు గలిగి నిడివి వాటు ఆకారము గలదిగా వున్నది.

Obloquy, ob'lo-quy, *n. s.* అపనింద, అపవాదము అపఖ్యాతి.

Obnoxious, ob-noksh'us, *adj.* liable, అర్హమైన, యోగ్యమైన, యెడమైన, దండ్యమైన. exposed, లోబడ్డ. offensive, తప్పైన. చెడ్డ. కాని. this is an * remark యిది కానిమాట. he made himself very * to them వాండ్లకు కానివాడైనాడు. he used some * language వాడు కొన్ని దుష్ట మాటలు చెప్పినాడు. his conduct is * to the laws వాడి నడక చట్టానికి విరుద్ధము. his conduct is * to censure వాడి నడక చీవాట్లకు యెడముగా వున్నది.

Obnoxiously, *adv.* తప్పుగా, దుర్మార్గముగా, యెడముగా.

Obscene, ob-sēne', *adj.* బండైన, బూతైన.

Obscenely, ob-sēne'ly, *adv.* బండుగా, బూతుగా.

Obsceneness, ob-sēne'ness, **Obscenity**, ob-sen'i-ty, *n. s.* బండతనము, పోకిరితనము, పలవతనము.

Obscure, ob-scūre', *adj.* చీకటిగా వుండే. or, not easily apparent తెలియబడని, మరుగైన. an * day మందాకారముగా వుండే దినము. an * room చీకటిగా వుండే యిల్లు. this is an * verse యిది గూఢమైన శ్లోకము. this poet was born in an * village యీ కవి అప్రసిద్ధమైన వూర్లో పుట్టెను. the difference between these two is very * యీ రెంటికి వుండే భేదము అస్పష్టము.

To Obscure, ob-scūre', *v. a.* చీకటికమ్ముట. this error *d the sense యీ తప్పుచేత అర్థము కలవరించినది.

Obscurely, ob-scūre'ly, *adv.* చీకటిగా, అస్పష్టముగా; the moon was seen * చంద్రుడు మూచనగా అగుపడెను, లీలగా అగుపడెను. he stated it * స్పష్టముగా తెలియచేసినాడుకాడు. one who is * born అజ్ఞాతకులగోత్రుడు.

Obscurity, ob-scūr'i-ty, *n. s.* చీకటి, అంధకారము, అస్పష్టత. he lived in * అప్రసిద్ధుడై వుండెను, అజ్ఞాతవాసియై వుండెను. from the * of the meaning అర్థము గూఢమైనందున. from the * of the room ఆ యిల్లు చీకటిగా వుండినందువల్ల.

Obsequies, ob'se-quies, *n. s plu.* ఉత్తరక్రియలు, కర్మాంతము.

Obsequious, ob-sē'qui-us, *adj.* దైన్యముగల, విధేయుడైన, వినీతుడైన, వినయవిధేయముగల.

Obsequiously, *adv.* వినయవిధేయముగా, దైన్యముగా.

Obsequiousness, *n. s.* వినయము, దైన్యము.

Observable, ob-serv'a-ble, *adj.* అగుపడే, కండ్లబడే. there is an * difference between these two యీ రెంటికి స్పష్టమైన భేదమున్నది. that star is not now * ఆ నక్షత్రము యిప్పుడు అగుపడదు.

Observance, ob-serv'ance, *n. s.* ఆచారము, అనుష్ఠానము, అనుసరించి నడుచుకోవడము. he taught the * of this law యీ శాస్త్రమును అనుసరించి నడుచుకొనేటట్టు నేర్పినాడు. this is an * among us యిది మాలో నడిచే వొక ఆచారము.

Observant, ob-serv'ant, *adj.* శ్రద్ధగలిగిన, సదనుష్ఠానముగల.

Observation, ob-ser-vā'shon, *n. s.* చూడడము, కనుక్కోవడము, తోచిన అభిప్రాయము. or comment టీక. he made another * in his letter అతని జాబులో యింకొకమాట వ్రాసినాడు. the *s of the government on this statement యిందుమీద గవర్నమెంటు వారికి తోచిన అభిప్రాయము. he made no *s upon it వాడు అందున గురించి యేమిన్ని అనలేదు. this often fell under my * యిది వదేపదే నాకు కండ్లబడుతూ వచ్చినది. he is a man of * అతడు వివేచన గలవాడు. practical *s వొకవిధమైన వ్యాఖ్యానము. to take an * అశ్విన్యాది నక్షత్రములు వుండే చోటును కనిపెట్టుట. In Luke XVII. 20. ఐశ్వర్యదర్శనం A†.

Observatory, ob-serv'a-tor-y, *n. s.* నక్షత్రాదులను చూడడానకై కట్టివుండే యిల్లు. నక్షత్రములను చూచేమిద్దె.

To Observe, ob-serve', *v. a* కనుక్కొనుట, కనిపెట్టుట, చూచుట, వూనిచూచుట, తెలుసుకొనుట, పాటించుట, ఆచరించుట, అనుష్ఠించుట, చెప్పుట, అనుట. he *d the law శాస్త్రప్రకారము అనుష్ఠించినాడు. they do not * this feast వాండ్లు యీ పండుగను ఆచరించరు. the conduct they *d towards him అతని విషయములో వాండ్లు చేసినది. they * great decency వాండ్లు నిండా మర్యాదముగా నడుచుకొంటారు. what is the go food

your reading if you do not * ? లక్ష్యము వుంచకుండా చదవడము యేమి ప్రయోజనము. I *d a new star last night రాత్రి వొక కొత్త నక్షత్రమును కనిపెట్టితిని. he *d silence మౌనమును వహించినాడు.

To Observe, ob-serve', *v.n.* తెలుసుకొనుట, చెప్పుట. he *d that this belonged to his father యిది తన తండ్రి దన్నాడు.

Observer, *n. s.* చూచేవాడు, కనుక్కొనేవాడు, విచారించేవాడు.

Obsolete, ob'sō-lēte, *adj.* వాడికలేని, యిప్పట్లో వాడికలేని, చెల్లని. an * custom యిప్పట్లో లేని వాడిక. that practice is now * ఆ మర్యాద యిప్పుడు లేదు. an * word యిప్పుడు చెల్లనిమాట, యిప్పట్లో ప్రయోగము లేనిమాట. this is an * phrase యీ ప్రయోగము యిప్పుడు వాడికలేదు.

Obsoleteness, *n. s.* యిప్పట్లో వాడికలేక వుండడము.

Obstacle, ob'sta-cle, *n. s.* అభ్యంతరము, విఘ్నము, విఘాతము, అడ్డి. this is no * యిది వొక అభ్యంతరముకాదు.

Obsteric, ob-stet'ric, *adj.* మంత్రసానితనమును గురించిన. the * art మంత్రసానితనము.

Obstinacy, ob'sti-nać-y, *n. s.* మూర్ఖత్వము, ముష్కరత్వము.

Obstinate, ob'sti-nāte, *adj.* మూర్ఖమైన, ముష్కరమైన. an * disease మొండిరోగము, కుదరని రోగము, అసాధ్యరోగము.

Obstinately, ob'sti-nāte-ly, *adv.* మూర్ఖముగా, ముష్కరముగా

Obstinateness, *n. s.* మూర్ఖత్వము, ముష్కరత్వము.

Obstreperous, ob-strep'er-us, *adj.* అరిచే, కూసే, బొబ్బలుపెట్టే.

Obstreperously, *adv.* అరుస్తూ, కూస్తూ, బొబ్బలు పెట్టుతూ

To Obstruct, ob-struct', *v. a.* అడ్డగట్టుట, అడుచుట, ఆటంకముచేసుట, విఘాతముచేసుట. these bushes *ed the road ఆ దోవను యీ పొదలు అడుచుకొన్నవి. the water *ed the passage ఆదారికి నీళ్ళు అడ్డమైనది, పోవడానికి నీళ్లు ఆటంకముచేసినవి. the mud *ed the passage of the water through the drain ఆ తూములో నీళ్ళు పోకుండా మన్ను అడుచుకొన్నది. the tree *ed my sight ఆ చెట్టు నా దృష్టికి అడ్డమైనది. the troops *ed the passage పోవడానికి దండు అడ్డమైనది.

Obstructed, *adj.* అడ్డపడ్డ, ఆటంకమైన, విఘాతమైన.

Obstruction, ob-struc'shon, *n. s.* విఘ్నము, విఘాతము, ఆటంకము, ప్రతిబంధకము. he laboured under *s of the bowels కడుపువెళ్ళక సంకటపడుతూ వుండినాడు.

Obstructive, ob-struct'ive, *adj.* అడ్డములాడే, భంగపరిచే, విఘ్నకారకమైన.

Obstructiveness, *n. s.* విఘ్నజనకత్వము.

To Obtain, ob-tān', *v. a.* పొందుట, సంపాదించుట. he *ed much credit నిండా ప్రసిద్ధిని పొందినాడు. he *ed that employment ఆ వుద్యోగము వాడికి లభించినది. I *ed this book from him అతనివద్ద యీ పుస్తకము నాకు దొరికినది. how did you * this? యిది నీకెట్లా దొరికినది, చిక్కినది, సంపాదించినావు. I could not * leave నాకు శలవు చిక్కదు. I *ed a cart from his house వాడింట్లోనుంచి వొక బండిని తెప్పించినాను.

To Obtain, ob-tān', *v. n.* జరుగుట, నడుచుట. this custom still *s among them యీ వాడిక యింకా వాండ్లలో జరుగుతున్నది, నడుస్తున్నది.

Obtainable, ob-tān'a-ble, *adj.* పొందతగ్గ, దొరకగల, సంపాదించకూడిన. that book is not * here ఆ పుస్తకము యిక్కడ చిక్కేదికాదు.

Obtained, *adj.* పొందిన, ప్రాప్తమైన, చిక్కిన, సంపాదించిన.

To Obtrude, ob-trûde', *v. a.* చొరబెట్టుట, అధిక ప్రసంగముగా చెప్పుట. they *d their advice upon him వాడికి అధికప్రసంగముగా బుద్ధిచెప్పపోయినారు. I did not wish to * myself upon them నేను వాండ్లవద్దికి అధికప్రసంగముగా పోరాదు. I did not wish to * my children upon him నా బిడ్డలను వాడింట్లో కొంచపోయి తోయ్యడము మర్యాదకాదు. he *d several remarks వాడు అధికప్రసంగముగా కొన్ని మాటలు చెప్పినాడు.

Obtruncated, *adj.* మొండెముగా కోసివేసిన, బోడి.

Obtrusion, ob-trû'zhon, *n. s.* అమర్యాదగా చొరబడడము, పిలవక చొరబడడము.

Obtrusive, ob-trû'sive, *adj* అమర్యాదగా చొరబడే, పిలవక చొచ్చే, మొండియైన, మూర్ఖమైన.

Obtuse, ob-tûse' *adj.* పదునులేని, మొక్కగావుండే.

మొద్దైన, మూఢుడైన. an * angle బహిరంశాంబ
కాస్త్రము. a man of * intellect వట్టి జడుడు.

Obtuseness, ob-tūse'ness, పదునులేమి, మొక్క, మొండి, కౌంఠ్యము, జడత్వము.

Obviate, ob'vi-āte, *v.a.* నివారించుట, నివృత్తిచేసుట, పరిహరించుట. this rule does not * the difficulty ఈ సూత్రముచేత ఆ తొందర నివారణము కాలేదు. this *d the objection ఇందువల్ల ఆ ఆక్షేపణ పరిహారమైనది.

Obvious, ob'vi-us, *adj.* స్పష్టమైన, విశదమైన, ప్రత్యక్షమైన, సహజమైన. the reason is * దీని హేతువు స్పష్టముగా వున్నది.

Obviously, od'vi-us-ly, *adv.* స్పష్టముగా, విశదముగా, ప్రత్యక్షముగా, సహజముగా.

Obviousness, *n. s.* స్పష్టత, వైశద్యము.

Occasion, oc-cā'zhon, *n. s.* కారణము, నిమిత్తము, ప్రయోజనము, సమయము, తరుణము, అక్కర. on festive *s ఉత్సవ కాలములలో. on this * ఈ సారి, ఈ తేప. on the former * పోయినసారి, పోయినతేప. on one * వొకసారి. on four *s నాలుగు తరుణములలో. have you * for this book? ఈ పుస్తకము నీకు అక్కర వున్నదా. as I had * for a horse నాకొక గుర్రము కావలసి వుండినందున. I have no * for it అది నాకు అక్కరలేదు. what * had you to go to him? నీవు వాడి వద్దికి యెందుకోసరము పోవలసి వచ్చినది. I will advance money as there is * నీకు రూకలు కావలసినప్పుడు యిస్తూ వస్తాను. without any * నిష్కారణముగా, వూరికె. there is no * for water నీళ్ళు నిమిత్తము లేదు. or religious celebration ప్రయోజనము.

To Occasion, oc-cā'zhon, *v. a.* కలగచేయుట, పుట్టించుట. this *ed a quarrel ఇందువల్ల వొక జగడము కలిగినది. this *ed me to tell him ఇందువల్ల అతనితో చెప్పవలసి వచ్చినది.

Occasional, oc-cā'zhon-al, *adj* అప్పుడప్పుడు సంభవించే, మధ్యేమధ్యే తటస్థమయ్యే. there are * difficulties మధ్యమధ్య కొన్ని సంకటములు సంభవిస్తవి.

Occasionally, *adv.* అప్పుడప్పుడు, అక్కడక్కడ.

Occidental, oc-ći-den'tal, *adj.* పడమటి, పశ్చిమ. * learning అనగా Europe దేశపు విద్య.

Occiput, oc'ći-put, *n. s.* పెడతల, తలయొక్క వెనకటి భాగము.

Occult, oc-cult', *adj.* గుప్తమైన, గూఢమైన, గంభీరమైన, రహస్యమైన, అగుపడని.

Occultation, oc-cul-tā'shon, *n. s.* జ్యోతిష శాస్త్రమందు నక్షత్రాది అదర్శనకాలము, గ్రహణకాలము, మూఢము, సూర్య సంయోగము.

Occupancy, oc'cū-pan-ćy, *n s.* అనుభవము, కాపురము ఉండడము.

Occupant, oc'cū-pant, *n. s.* అనుభవించేవాడు, కాపురము వుండేవాడు.

Occupation, oc-cū-pā'shon, *n. s.* పని, వృత్తి, ఉద్యోగము. during the enemy's * of our town శత్రువులు మా వూరిని ఆక్రమించుకొని వుండినప్పుడు.

Occupied, *adj.* కాపురము వుండే. a house * by him అతడు కాపురము వుండే యిల్లు. I was * all yesterday నిన్నంతా పనిగా వుంటిని.

Occupier, *n. s.* కాపురము వుండేవాడు, అనుభవించేవాడు.

To Occupy, oc'cū-pȳ, *v. a* ఉండుట, కాపురము వుండుట, పట్టుట, ఆక్రమించుట, అనుభవించుట. he occupies the house ఆ యింట్లో వాడు కాపురము వున్నాడు. these books will * two rooms ఈ పుస్తకాలకు రెండు గదులు పట్టును. the enemy occupied the town శత్రువులు వూరిని ఆక్రమించుకొన్నారు. a tenant now occupies my field నా చేనుపాయకారి అనుభవములో వున్నది. పాయకారికి విడిచి వున్నది. the brains * the head తలలో మెదడు వున్నది. the marriage occupies the last chapter కడాపటి అధ్యాయమంతా పెండ్లి. writing this book occupied him for one year వాడు యీ పుస్తకము వ్రాయడానకు వొక సంవత్సరము పట్టినది. he occupied himself in reading చదువుతూ వుండినాడు.

To Occupy, oc'cū-pȳ, *v. n.* అనుభవించుట. * until I come నేను వచ్చేదాకా వ్యాపారము చేసుకోండి. Luke 19. 13. (వాణిజ్యం కురుత A†.)

To Occur, oc-cur', *v. n.* సంభవించుట కలుగుట, తోచుట స్ఫురించుట. a death occurred there to-day అక్కడనే వొక చావు సంభవించినది. this occurred to his thoughts ఇది వాడికి తోచినది. when it occurred to me అది నాకు స్ఫురించినప్పుడు. the name does not * to me just now

ఆ పేరు నాకు యిప్పుడు జ్ఞాపకము రాలేదు. this tree rarely *s ఈ చెట్టు దొరకడము అపరూపము, this word *s in that verse ఆ శ్లోకములో యీ శబ్దము వస్తున్నది. if elision *s లోపము వస్తే.

Occurrence, oc-cur'rence, *n. s.* సంభవించినపని. this is a strange * ఇది వొక తమాషాపని. the *s of each day నానాడు సంభవించిన పనులు.

Ocean, ō'shan, *n. s.* సముద్రము, సాగరము.

Ochre, ō'ker, *n. s.* కావిరాయి. red * ఎర్రమన్ను; ఎర్ర కావిరాయి. a cloth dyed with red * కావి గుడ్డ, కాషాయము. yellow * గోపి. white * సుద్ద తిరుమణి.

O'clock, *adv.* ఘడియారమును గురించి. ten * పది ఘంటలవేళ.

Octagon, oc'ta-gon, *n. s.* అష్టకోణాకృతి అష్ట కోణములు గలది.

Octave, oc'tāve, *n. s.* అష్టమస్వరము. or eighth day కొన్ని పండుగలకు తరువాత వచ్చే యెనిమిదో దినము.

Octavo, oc-tā'vō, *n. s.* వొకవిధమైన పొత్తము, అనగా వొక కాకితాన్ని యెనిమిది పత్రములు అయ్యేటట్టుగా మడిచి అచ్చువేశిన పుస్తకము.

October, oc-tō'ber. *n. s.* ఇంగ్లీషువారి పదో నెల.

Octogenarian, *n. s.* ఎనభై యేండ్ల మనిషి. అతి వయస్కుడు.

Octupled, *adv.* (eight times as much) యెనిమి దింతలు.

Ocular, oc'ū-lar, *adj.* కండ్లార చూచిన, ప్రత్యక్షమైన. * proof ప్రత్యక్షమైన రుజువు.

Oculist, oc'ū-list, *n. s.* నేత్రవైద్యుడు.

Odd, odd, *adj.* as numbers in arithmetic బేసియైన, విషమమైన. even and * సరిబేసి. nine and eleven are * numbers తొమ్మిది పదకొండు బేసిగా వుండే సంఖ్యలు. విషమసంఖ్యలు. a hundred and * నూటచిల్లర, నూరున్ను పైచిలుకున్ను. an * volume విడిపుస్తకము, అనగా వొక కాలము నకు అధికముగా బైండుచేశిన పొత్తములలో వొంటి పుస్తకము. these shoes are * ఈ జోళ్లు విజోళ్లుగా వున్నవి. uncouth, strange, విపరీతమైన, వికారమైన, వింతైన. an * dress వింతైన వుడుపు.

Oddity, od'di-ty, *n. s.* వింత, చోద్యము, విచిత్రము.

Oddly, odd'ly, *adv.* strangely వింతగా, విచిత్రముగా.

Oddness, odd'ness, *n. s.* వింత, విచిత్రము.

Odds, odds, *n. s.* వ్యత్యాసము. it makes no * whether you go or stay నీవు పోయినా వొకటే, వున్నా వొకటే. we fought against great * మేము కొంచెముమంది జనము అధికముగా వుండే వాండ్లతో పోట్లాడినాము. * and ends తుక్కుముక్కు.

Ode, ōde, *n. s.* వొకవిధమైన కావ్యము.

Odious, ō'd'yus, *adj.* అసహ్యమైన, రోతైన, పాపిష్ఠి. an * book పాపిష్ఠి పుస్తకము.

Odiously, *adv.* అసహ్యముగా, రోతగా, చీదరగా.

Odiousness, *n. s.* అసహ్యము, రోత.

Odium, ōd'yum, *n. s.* ద్వేషము. he incurred * by this ఇందుచేత వాడు అందరికీ పగవాడు అయినాడు. wishing to avoid the * of this ఈ అపవాదము మనకు యెందుకు అని.

Odium Theologicum, *n. s.* (hatred caused by sectarian feelings) మతవైరము.

Odoriferous, ō-dor-if'er-us, *adj* పరిమళించే, వాసన కొట్టే.

Odoriferousness, *n. s.* వాసన, పరిమళము.

Odorous, ō'dor-us, *adj.* పరిమళించే, వాసనకొట్టే.

Odour, ō'dur, *n. s.* వాసన, పరిమళము. good * సువాసన, మంచివేరు. bad * కంపు, దుర్వాసన, అపఖ్యాతి.

Œconomy, *n. s.* See Economy.

Œcumenical, ec-ū-men'i-cal, *adj.* General, universal, సర్వసాధారణమైన, సమస్తవృత్తిపి సంబంధమైన. an * council సార్వభౌమకాలోచన.

Œsophagus, ē-sof'a-gus, *n. s.* కంఠనాళము.

Of, ov, *prep.* యొక్క. the name * the man ఆమనిషి యొక్క పేరు. the scent * a flower పుష్పము యొక్క వాసన. 2. లో. which * them is oldest? వాండ్లలో యెవడు పెద్దవాడు. one * the books ఆ పుస్తకములలో వొకటి. six * these వీటిలో ఆరు. 3. మీద. the love * money రూకలమీది ఆశ. 4. చేత, వల్ల, చొప్పున, గుండా. I learned it * him వాడిగుండా విన్నాను. he did this * his mercy విశ్వాసముచేత చేసినాడు, విశ్వాసమువల్ల చేసినాడు. 5. అనే. he gained the name * a poet కవి యనే పేరును పొందినాడు. a jewel * a book గ్రంథరత్నము. the flames * sorrow శోకమనేవహ్ని. the village * Vinuconda వినుకొండ అనే వూరు. the kingdom * Persia పెర్షియా అనే దేశము. the fool * a doctor తెలివిమాలిన వైద్యుడు, వెర్రి

నై దుష్టుడు. the rogue * a goldsmith ఆ కంసాల వారంబాపడ, ఆ వంచకు డయిన కంసాలవాడు. without fear * falling పడుతామనే భయము లేకుండా. 6. కు. within a mile * their houses వాండ్లిండ్లకు గడియ దూరములో. he made a copy * that paper ఆ దస్తావేజుకు వొక నకలు వ్రాసుకొన్నాడు. 7. వద్ద దగ్గర. he took leave * his master ఉపాధ్యాయుల వద్ద సెలవు పుచ్చుకొన్నాడు. he bought it * me నా దగ్గర కొన్నాడు. * whom did you buy it? దాన్ని యెవడి దగ్గర కొంటివి. 8. తో. a box made * gold బంగారుతో చేసినడబ్బి. బంగారుడబ్బి. a box made * horn కొమ్ముతో చేసిన బరిణె. కొమ్ము బరిణె. made * leather తోలుతో కుట్టిన 9.గురించి. I heard * him వాడ్ని గురించి విన్నాను. articles * war దండును గురించి చట్టములు. the life * Rama రామకథ, రామచరిత్ర. 10. గల. a man * fifty యాభై యేండ్లు గలవాడు. యాభై యేండ్లవాడు. PHRASES, a bag * gold మొహరీల సంచి. a man * sense బుద్ధిమంతుడు. a man * learning విద్వాంసుడు. a woman * beauty అందకత్తె, రూపవతి. all * us మేమందరము. they robbed me * all I had నావద్ద వుండినదంతా దోచుకొన్నారు. being * wicked heart దుర్మార్గమునకు లోనై. Acts V. 88. he did it *himself తనకు తానే చేసినాడు. స్వయముగా చేసినాడు. it fell down * itself తనంతట పడ్డది. తనకుతానే పడ్డది. he settled the business out * hand ఆ పనిని తక్షణమే పరిష్కారము చేసినాడు. he sleeps * an afternoon మూడుజాములకు నిద్రపోతాడు. * late they often go there ఇటీవల వాండ్లక్కడికి పదేపదే పోతారు. * old they wore another dress పూర్వకాలమందు వాండ్లు వేరే వుడుపు వేసుకొన్నారు. * a poor man he became rich పేదవాడుగా వుండి భాగ్యవంతుడైనాడు. a house * his వాడిది వొకయిల్లు he has two horses * his own వాడికి స్వంతముగా రెండు గుర్రాలు వున్నవి. a cup * water గిన్నెడునీళ్ళు. * course కాకయేమి. first * all తొలుదొలుత. మొట్టమొదట. ten rupees worth * rice పది రూపాయీల బియ్యము. I am in possession * that book ఆ గ్రంథము నావద్ద వున్నది. I know nothing * it అందున గురించి నాకేమి తెలియదు. I know * no other carpenter there అక్కడ వేరే వడ్లవాడు వున్నట్టు నాకు తెలియదు. what has become * him? వాడేమాయెను. * a morning he rides out తెల్లవారి పూట సవారిపోతాడు. that paper is not * my composing ఆ దస్తావేజు నేను వ్రాసినదికాదు. instead * doing so అట్లా చేయకుండా. what is the use * keeping it? దాన్ని పెట్టుకోవడమువల్ల యేమి ఫలము. * a truth, they knew he was gone వాడు పోయినాడని వాండ్లకు నిజముగా తెలిసి వుండెను. he knew that* necessity I must come నేను అవశ్యముగా రావలసినదని వాడికి తెలుసును.

Off, off, *adv.* మీదనుంచి. (is the original sense, thus,) he took his hand * the table బల్లమీదనుంచి చెయ్యి అవతలికి తీసుకొన్నాడు. they took their hats * తలమీదనుంచి టోపీలు తీసివేసినారు. they pulled him * his bed వాడ్ని మంచము మీదనుంచి కిందికి యీడ్చినారు. it is often expressed by వేయు, పెట్టు, పోవు. to cut కోసుట. to cut * కోసివేసుట. they pushed him * వాడ్ని అవతలికి తోసివేసినారు. he left * reading Tamil అరవము చదువడము విడిచిపెట్టినాడు. he poured the water * నీళ్ళను వంచి వేసినాడు. he took * the skin తోలును తీసివేసినాడు. వొలిచివేసినాడు. the horse fell * in flesh ఆ గుర్రము చిక్కిపోయినది. PHRASES, he is * బైలుదేరినాడు. పారిపోయినాడు. పడ్డాడు. పరుగెత్తుతూవున్నాడు. the stream carried me * my legs ఆ ప్రవాహము నా కాళ్ళను భూమిమీద ఆననియ్యలేదు. he waited on the * side of the house ఇంటికి అవతలితట్టున కనిపెట్టుకొని వుండినాడు. the horse is * his feed ఆ గుర్రము మేత యెత్తదు. the * side of a horse గుర్రానికి అవతలితట్టు. అనగా గుర్రానికి కుడితట్టు * and on he was employed in that work ten years వాడప్పుడప్పుడు ఆ పనిలో వుండినదంతా చేరిస్తే పది యేండ్లు అవుతున్నది. he read it * hand దాన్ని నిరాటంకముగా చదివినాడు, గడగడ చదివినాడు he is * the bargain ఆ బేరము తనకు వద్దన్నాడు. a fever carried him * వాడ్ని వొక జ్వరము కొంచపోయినది. అనగా జ్వరమువల్ల చచ్చినాడు. he cried * వద్దని కొట్టుకొన్నాడు. her hair comes * దాని వెంట్రుకలు రాలిపోతవి. the skin came * తోలు వూడిపోయినది. she desired

* గొడ్లను వేస్తూ పోయినది. he drove the cattel * గొడ్లను అవతలికి వెళ్ళగొట్టినాడు. he drove the muskitoes * దోమలను తోలివేసినాడు. white ants ate * the end of the pole ఆ స్తంభము యొక్క కొనను చెదలు తెగ తిని వేసినవి. the leaves fell * ఆకులు రాలి పోయినవి. he fought * the blows తన మీదికి వచ్చే దెబ్బలను తట్టివేసినాడు. he warded * the blow with his sword వచ్చిన దెబ్బకు కత్తిని అడ్డము పట్టినాడు. the gun went * ఆ ఫిరంగి కాలినది, వేటువేసినది. he went * పోయినాడు, వెళ్ళినాడు. the fever went * జ్వరము విడిచిపోయినది. the pain went * నొప్పి తీసిపోయినది. he got * the horse గుర్రముమీద నుంచి దిగినాడు. he tried to get * తప్పించుకొని పారిపో జూచినాడు. in this examination he got * very well ఈ పరీక్షలో బాగా నిభాయించినాడు. push them * వాండ్లను అవతలికి తొయ్యి. he put * payment ఇవ్వడమును నిలిపినాడు. he put * his clothes వుడుపును తీసివేసినాడు. he is ill * దీనదశలో వున్నాడు. he is well * వాడి పని పోయిగా వున్నది. he threw the medicine * his stomach మందును వాంతి యెత్తినాడు. they threw him *.the top of the house ఇంటి మీద నుంచి వాడ్ని కిందికి తోసినారు. he rode * అక్కడ నుంచి లేచిపోయినాడు. he sold the books * పుస్తకాలను తెగనమ్మినాడు, అమ్మివేసినాడు. he ran * పారిపోయినాడు. he took the house * my hands వాడు ఆ యింటిని కొనుక్కొన్నాడు, నా తొందర తీరినది. I took the burden * his head వాడి బరువును దించినాను this child takes his father * ఆ బిడ్డ తండ్రిని యెక్కిరిస్తున్నది. a little way * కొంచెము దూరాన. a great way * బహు దూరాన.

Off! off, *interj.* వెళ్ళు. పో. పోపో. be * ! పో, వెళ్ళు.

Off, off, *prep.* లేకుండా. he was * his guard వాడు జాగ్రత లేకుండా వుండినాడు, ఎచ్చరిక లేకుండా వుండినాడు a village five miles * ఐదు ఘడియల దూరములో వుండే వూరు.

Offal, of'fal, *n. s.* కసురు, కశ్మలము, అనగా పొట్ట జీవమును కోసి తినగూడిన మాంసమును యెత్తుకొని పారవెయ్యవలసిన పేగులు మొదలైనవి. the sheep weighed fifty pounds, of which ten pounds were * ఆ మేక యాభై రతుల యెత్తు వుండినది, అందులో తోలుతో పొట్ట పది రతులు పోయినవి. leavings of food (Addison's Tatler No. 24) ఉచ్ఛిష్టము, యెంగిలి.

Offence, of-fence', *n s.* తప్పు. నేరము, అపరాధము, ఉపద్రవము, అయాసము. he pardoned their *s వాండ్ల తప్పులను క్షమించినాడు. he gave them no * వాండ్లకు నా దేమి అయాసము చేయలేదు. a capital * తలపొయ్యే నేరము. a moral * దునీతి. a criminal * దొంగతనము మొదలైన రాజదండనకు అర్హమైన తప్పు. a civil * శివిల్ కోర్టువారు శిక్షించవలసిన తప్పు. a state * రాజద్రోహము. an * against propriety అమర్యాద he took * at what I said నేను చెప్పినది అతనికి అయాసమైనది. he lived without * పొరికిని వుపద్రవము చేయకుండా వుండినాడు.

Offenceless, of-fence'less, *adj.* నిరపరాధియైన. నేరములేని.

To Offend, of-fend', *v. a.* ఆగ్రహము పుట్టించుట, అయాసము చేసుట, ఉపద్రవము చేసుట. this *ed them ఇందువల్ల వాండ్లకు ఆగ్రహము పుట్టినది.

To Offend, of-fend', *v. n.* నేరము చేసుట. those who * are punished తప్పుచేసిన వాండ్లకు శిక్ష అవుతున్నది.

Offender, of-fend'ĕr, *n. s.* నేరస్థుడు, అపరాధి, తప్పు చేశినవాడు.

Offensive, of-fen'sive, *adj.* అసహ్యకరమైన, అయాసకరమైన, ఉపద్రవకరమైన. an * smell దుర్వాసన. * behaviour అయాసకరమైన నడత. * weapons కత్తి, తుపాకి, మొదలయిన వధించడానకు యోగ్యమైన ఆయుధములు. defensive weapons అనగా shield డాలు మొదలైన సంరక్షక ఆయుధములు. an * and defensive alliance నీ శత్రువులే నా శత్రువులు. నీమిత్రులే నా మిత్రులు అన్నట్టు. the enemy made no * movement శత్రువులు మాకేమిన్ని బాధగా వుండిన పని చేయలేదు.

Offensively, of-fen'sive-ly, *adv.* అయాసకరముగా, ఉపద్రవకరముగా, అసహ్యముగా.

To Offer, of'fĕr, *v. a.* ఇస్తాననుట, ఇవ్వవచ్చుట, కావలెనా అనుట, యత్నపడుట. he *ed ten rupees for this book but I declined it ఈ పుస్తకానికి పది రూపాయలు యిస్తానన్నాడు గాని నాకు వద్దన్నాను. he *ed himself వుద్యుక్తుడాయెను.

he *ed me employment నాకు వుద్యోగము కావలిస్తే యిస్తానన్నాడు. he *ed this excuse ఈ సాకు చెప్పినాడు. he *ed worship పూజ చేసినాడు. he *ed civility సన్మానము చేసినాడు. he *ed the shawl for sale ఆ శాలువను అమ్మ జూపినాడు. he *ed it for my acceptance ఇంధా దీన్ని తీసుకొంటావా అని అన్నాడు. he *ed violence దౌర్జన్యము చేశినాడు. he *ed me his hand నాకు చెయ్యి యిచ్చినాడు. he *ed his respects మర్యాద చేశినాడు. he *ed his opinion తన అభిప్రాయము చెప్పినాడు. he *s a reason for this ఇందుకు వొక న్యాయము చెప్పుతాడు. he *ed his advice తనకు తోచిన ఆలోచనను చెప్పినాడు. to * as sacrifice నైవేద్యము చేసుట బలియిచ్చుట. they *ed a sheep to the goddess అమ్మవారికి వొక మేకను బలి యిచ్చినారు. when the idea of returning *ed itself to his thoughts వాడికి మళ్ళీ పోవలెనని తోచినప్పుడు. when an opportunity occurs or *s itself సమయము వచ్చినప్పుడు. he *ed to rise but fell down లేవబోయి పడ్డాడు he *ed to strike me నన్ను కొట్టవచ్చినాడు. he *ed to buy the house యిల్లు కొనేటందుకు యత్న పడ్డాడు. they *ed to break into the house తలుపులు పగలకొట్ట పోయినారు. I did not * to go away లేచిపోవలెననే యత్నమే నేను చేయలేదు. the dog *ed to bite me కుక్క నన్ను కరవవచ్చినది.

Offer, of'fĕr, *n. s.* యత్నము. I rejected his * వాడు యిస్తానంటే అక్కరలేదన్నాను he made an * of peace సంధిమాట్లాడినాడు. he accepted the * మాటను అంగీకరించినాడు. he rejected the * నేను అడిగిన మాటను తోశివేశినాడు. she accepted his * వాడు అడిగిన దానికి పెండ్లి చేసుకొంటానని వొప్పినది.

Offered, *adj.* ఇయ్యవచ్చిన. యత్నపడ్డ. నైవేద్యము చేసిన, బలిపెట్టిన.

Offering, of'fĕr-ing, *n. s.* సమర్పణ, నజరు, కానుక, నైవేద్యము. బలి. a burnt * ఆహుతి. a meat * వపాహోమము. a drink * అర్ఘ్యణము. a wave * మంగళ ఆరతి

Offhand, *adv.* ధారాళముగా, అవలీలగా. he composed this poem * ఈ కావ్యమును అవలీలగా రచించినాడు.

Office, of'fice, *n. s.* పని, వ్యాపారము, ఉద్యోగము. he exercised the * of priest గురువుగా వుండినాడు. he passed through the highest *s అతడు గొప్పగొప్ప వుద్యోగములు చేశినాడు. whilst he was in * అతడు వుద్యోగములో వుండగా. a man in * అధికారి, ఉద్యోగస్థుడు. while he was in the * అతను కచ్చేరిలో వుండగా. a printing * అచ్చుకూటము, ముద్రాక్షరశాల. a fire * నిప్పు కార్ఖానా, అనగా ఈ కార్ఖానాను పెట్టుకొన్న వాండ్లకు సంవత్సరానికి యిల్లు వొకటింటికి పన్ను యింత అని యేర్పర్చకొని యిస్తూ వస్తారు. ఈ పన్ను యిచ్చే యిండ్లలో యేదైనా వొకటి కాలిపోయినట్టైతే అందువల్ల వచ్చిన నష్టమును ఆ కార్ఖానా వాండ్లు అచ్చుకొంటారు. the marriage * వివాహప్రయోగ గ్రంథము. the * for the burial of the dead అపర ప్రయోగ గ్రంథము. the house is old but the *s are new ఇల్లు పాతదిగాని అందులో చేరిన వంటయిల్లు, గుర్రపు లాయము మొదలైనవి కొత్తవి. a house of * పాయిఖానా, మరుగుపెరడు. good *s ఉపకారములు, సత్కార్యములు. a return of good *s ప్రత్యుపకారములు. ill *s అపకారములు

Officer, of'fi-cĕr, *n. s.* అధికారి. a military * దండదొర. a medical * డాక్టరు. a revenue * ములికి వుద్యోగస్థుడు. in the army సేనానాయకుడు. a police * or peace * బంట్రోతు.

Officered, of'fi-cĕrd, *adj.* సరదార్లుగల.

Official, of-fish'al, *adj.* ఉద్యోగమునుపట్టిన, వ్యవహారసంబంధమైన, దివానపు, సర్కారు. he gave me a private answer but he would not give me an * one తాను స్వంతముగా జవాబు వ్రాశినాడుగాని వుద్యోగమునుబట్టి వ్రాయలేదు. * duty సర్కారు పని, దివానపు పని. an * year దివానపు లెక్క సంవత్సరము.

Official, of-fish'al, *n. s.* అధికారి. ఈ శబ్దము ముఖ్యముగా మంత్రికిగాని జవాబు నివీసుకుగాని శెల్లుతున్నది.

Officially, *adj.* ఉద్యోగరీత్యా, ఉద్యోగమునుపట్టి, అధికారము నుపట్టి.

To Officiate, of-fish'yate, *v. n.* అన్యుడి పనిని చూచుట. while he was officiating as priest వాడు పౌరోహిత్యము చేయుచూ వుండగా. in his absence I *d for him అతడు లేనప్పుడు అతడి పనిని నేను చూస్తూ వుంటిని.

Officious, of-fish'us, *adj.* అధిక ప్రసంగియైన. do not be * నీకు ఆ జోలి యెందుకు, అది నీపని కాదు.

Officiously, of-fish'us-ly, *adv.* అధిక ప్రసంగముగా. he acted very * in this business తనకు నిమిత్తము లేని పనికి పోయినాడు.

Officiousness, *n. s.* అధిక ప్రసంగము.

Offing, off'ing, *n. s* తీరము నుంచి కొంత లెక్క సముద్రము. three ships appeared in the * సముద్రతీరమునుంచి కొంత లెక్క సముద్రములో మూడు వాడలు అగుపడ్డవి.

Offscourings, *n. s.* మురికి, మలము. అనగా కడిగి పారపోసే మురికి. these were the * of the people జనములలో పిండ్లు తుమ్ములు, భ్రష్టులు, వూరు రోసిన వాండ్లు.

Offset, off'set, *n. s.* అంకురము, మొలక.

Offspring, off'spring, *n. s.* సంతానము, సంతతి. they are his * వీండ్లు అతని బిడ్డలు.

Oft, oft, *adv.* పదేపదే.

Often, ofn, *adv.* పదేపదే, మాటిమాటికి. how * am I to tell you? నీతో యెన్నిమాట్లు చెప్పేది. they attacked us four times and were as * repelled మామీదికి నాలుగుమాట్లు వచ్చినది అన్ని మాట్లున్ను వోడిపోయినారు.

Oftentimes, ofn'tīmz. *adv.* పదేపదే, మాటిమాటికి, పలుమారు.

Oftimes, *adv.* పదేపదే, మాటిమాటికి, పలుమారు.

To Ogle, ōgle, *v. a.* కీకంటచూచుట, కీకంటితో సైగచేసుట.

Ogle, ōgle, *n. s.* కీకంటిచూపు, వారచూపు, కీకంటి సైగ.

Ogling, *n. s.* కటాక్షము, అపాంగదృష్టి.

Oglio, ōl'yō, *n. s.* (a dish) నానావిధమైనకూర, కలవంటకము, కదంబము, కలగూరగంప.

Ogre, *n. s.* బాలఘాతకుడు, రాక్షసుడు, పెద్దలావాటి ముసలమ్మ.

Ogress, *n. s.* బాలఘాతకి, రాక్షసి, పూతన.

Oh! ō, *interj.* అక్కా, అయ్యో.

Oho! *interj.* ఓహో, అహ, అహహా.

Oil, ôil, *n. s.* నూనె, చమురు, తైలము, మెరుగు. linseed * (often called gingily *)[1] మంచినూనె. sweet * or olive * నానావిధమైన సీమ నూనె. castor * ఆముదము. earth * మట్టితైలము. essential * of sandal చందనధృతి. *ed butter (called ghee) నెయ్యి. a leathern * bottle తిత్తి. a picture painted in * నూనెవర్ణముతో వ్రాసిన ప్రతిమ.

1 Gingili is corrupted from Chenchili the word used in upper Bengal.

To Oil, ôil, *v. a.* నూనె పూసుట, నూనె చమరుట, పట్టించుట. they *ed his palm వాడికి లంచము యిచ్చినారు.

Oil cake, *n. s.* గానుగపిండి.

Oil colours, *n. s.* నూనెవర్ణములు, అనగా నూనెపోసి కలిపిన వర్ణములు.

Oiled-butter, *n. s.* నెయ్యి.

Oiliness, *n. s.* జిడ్డు, మెరుగు. from the * of these seeds ఈ విత్తులలో నూనె కద్దు గనక.

Oiling, *n. s.* నూనె పట్టించడము.

Oilman, ôil'man, *n. s.* గాండ్లవాడు, నూనెవాడు.

Oilman's stores, *n. s.* అనగా వుప్పుతో బాగాచేసిన మాంసము వగైరా ఆహారములు.

Oilmill, *n. s.* గానుగ.

Oily, ôil'y, *adj.* జిడ్డుగల, నూనెగల. * language పట్టుబజ్జగింపులు.

Ointment, ôint'ment, *n. s.* తైలము.

Old, ōld, *adj.* ముసలి, ప్రాచీనమైన, పాత. an * friend బహుదినాల స్నేహితుడు. when his coat grew * వాడి చొక్కాయ పాతగిలినప్పుడు. an * saying సామెత. an * promise పూర్వము యిచ్చిన మాట. an * man ముసలివాడు. an * woman ముసలిది. an * poem ప్రాచీన కావ్యము. an * book పాత పుస్తకము. * age వృద్ధాప్యము, ముసలితనము. when he grew * వాడికి వృద్ధాప్యము వచ్చినప్పుడు. how * are you? నీ వయసెంత. my child is not so *as your's నా బిడ్డ చిన్నది, నీ బిడ్డ పెద్దది. fifty years * యాభై యేండ్లుగల. he is *er than me నా కంటె పెద్దవాడు. of * or in * time, they did not do so పూర్వకాలమందు వాండ్లు అట్లా చేయలేదు. in the days of * పూర్వకాలమందు. young and * బాలులువృద్ధులు, పిన్న పెద్దలు. she is of an * family ఆమె అనాది వంశస్థురాలు. * fellow! అన్నా, అబ్బి. this is the * story అది యెల్లప్పటి కూతే. * testament బైబిల్ యొక్క మొదటిభాగము, పూర్వభాగము. he is an * acquaintance of her's దానికి నిండా దినములుగా గుఱుతైనవాడు.

Oldfashioned, ōld-fash'ond, *adj.* మునుపటికరహాగా వుండే. పూర్వకాలపు మాదిరిగా వుండే.

Oldness, *n. s.* ముసలితనము, ముదిమి. from the * of the house ఇల్లు పాతది గనుక.

Oleaginous, ō-lē-aǵ'i-nus, *n. s.* నూనెగల.

Oleander, *n. s.* గన్నేరు.

Olfactory, ol-fac'tor-y, *n. s.* ఘ్రాణేంద్రియ సంబంధమైన. his olfactories ముక్కు. this offended his olfactories ఈ కంపు వాడికి కాక కూడ లేదు.

Olibanum, *n. s.* సీమ సాంబ్రాణి, అందుగుచెట్టు బంక. కుందురికి. See Ainslie 1. 186. 264.

Oligarchical, ol-i-gâr'ki-cal, *adj.* కొందరు పెద్ద మనుష్యులు కూడుకొని చేసే రాజ్యాధిపత్య సంబంధమైన.

Oligarchy, ol'i-gǎr-ky, *n. s.* 'A form of government which places the supreme power in a small number: aristocracy.' (Johnson) కులీనులైన కొందరు పెద్ద మనుష్యులు కూడుకొని చేసే రాజ్యాధిపత్యము.

Olio, *n. s.* కలవంటకము, కలగూర, కదంబము. this book is a mere * ఈ పుస్తకము వట్టి కలగూర గంపగా వున్నది.

Olive, ol'ive, *n. s.* వొకవిధమైన సీమచెట్టు. దాని యొక్క పండున్ను, దాని విత్తులలోనుంచి నూనె తీస్తారు. అది నేతికి సమానమైనది. * complexion చామనిఛాయ, తమాలవర్ణము, చామగాకు వర్ణము. (as an emblem of peace) an * branch యుద్ధములో సమాధానమనేటందుకు గురుతుగావచ్చే యీ చెట్టుయొక్క కొమ్మ.

Olla Podrida, *n. s.* కలవంటకము.

Olympiod, *n. s.* గ్రీకు దేశపు కథలలో వచ్చే నాల్గు యేండ్లకు వొక పేరు.

Olympus, *n. s.* కైలాసమువంటి వొక దేవావాసమైన పర్వతము. the Greeks gave this name to various hills.

Ombre, om'bĕr, *n. s.* వొకవిధమైన కాకితాల ఆట.

Omega, ō-mē'ga, *n. s.* గ్రీకుభాషయొక్క అక్షరములలో కడాపటి అక్షరము, మొదటివర్ణమునకున్ను యీ అంత్యవర్ణమునకున్ను ప్రత్యాహారము చేస్తే మధ్యలోవుండే అక్షరములకు కూడా గ్రహణము.

Omelet, om'let, *n. s.* గుడ్లతో చేసే వొకవిధమైన ఆహారము.

Omen, ō'men, *n. s.* శకునము. a good * మంచి శకునము. an evil * దుశ్శకునము, ఉత్పాతము.

Omentum, *n. s.* పేగులువుండే వొకవిధమైన తిత్తి.

Ominous, om'i-nus, *adj.* భావిసూచకమైన, అరిష్టసూచకమైన, రాబొయ్యే శుభాశుభ సూచకమైన. I thought this * ఇందువల్ల చెరుపు రాబోతున్నదనుకొంటిని. such compliments are * ఇటువంటి దీవెనలు అవలక్షణముతో, యిది విషమ స్తవము.

Ominously, *adv.* భావిసూచకముగా, అరిష్టసూచకముగా, రాబొయ్యే శుభాశుభ సూచకముగా.

Omission, ō-mish'on, *n. s.* వదులుబాటు, లోపము, స్ఖలితత్వము, విడిచిపెట్టడము. sins of commission చేసినందువల్ల వచ్చిన పాపములు. sins of * మానుకొన్నందువల్ల వచ్చిన పాపములు.

To Omit, ō-mit', *v. a.* తప్పుట, విడిచిపెట్టుట. you must not * to do this ఇది చేయక తప్పవు సుమీ. you *ted to come నీవు రావడానకు తప్పిపోతివి. he *ted it intentionally దాన్ని కావలెనని మానుకొన్నాడు.

Omitted, *adj.* విడిచిపెట్టిన, తప్పిన.

Omlet, *n. s.* గుడ్లతోచేసిన వొకవిధమైన ఆహారము.

Omnibus, *n. s.* ఇరువైమంది కూర్చుండ తగిన వొకవిధమైన పెద్దబండి.

Omnifarious, om-ni-fǎ'ri-us, *n. s.* నానావిధముగా వుండే.

Omnipotence, om-nip'ō-tenće, *n.s.* సర్వశక్తత్వము.

Omnipotent, om-nip'ō-tent, *adj.* సర్వశక్తిగల. God alone is * దేవుడే సర్వశక్తి గలవాడు.

Omnipresence, om-ni-preź'enće, *n. s.* సర్వవ్యాపకత్వము, అంతటా వ్యాపరించి వుండడము.

Omnipresent, om-ni-preź'ent, *adj.* సర్వవ్యాపకమైన, అంతటా వ్యాపరించివుండే.

Omniscience, om-nish'yenće, *n. s.* సర్వజ్ఞత్వము, సర్వసాక్షిత్వము, అన్నిటిని యెరిగి వుండడము.

Omniscient, om-nish'yent, *adj.* సర్వజ్ఞుడైన, సర్వసాక్షియైన, అన్ని తెలిసిన.

Omnium, *adj.* చిల్లర, వివిధమైన, నానావిధమైన. See Miscellaneous.

Omnium-gatherum, *n. s* చిల్లరతదక, చిల్లరమూక చిల్లర వాండ్లు.

On, on, (or,) Upon,up-on', *prep.* మీద, పైన. * the top of the house ఇంటిమీద. the paint * the wall came off గోడమీది వర్ణము తేచిపోయినది. he was sworn * a book పుస్తకము మీద ప్రమా

ణము చేసినాడు. he drew his sword * me నామీదికి కత్తి దూసుకొన్నాడు. * one side వొక పక్కన. * this side ఈ తట్టున. * the tenth day of the month పదో తేదిని. * the fourth day నాలుగోనాడు. concerning గురించి. * this ఇందున గురించి. * account of this ఇందువల్ల. a comment * the Bharat భారత వ్యాఖ్యానము. the ring *his finger వానివేలిని వున్న వుంగరము. he will come * Wednesday వాడు బుధవారము నాటికి వచ్చును. the property found * him వాడివద్ద చిక్కినసొత్తు. I depend * you తమ్మున నమ్మి వున్నాను. he came * foot, not * horseback నడిచివచ్చినాడు గుర్రముమీద రాలేదు. millions upon millions కోటానకోట్లు, ఉతలతరబడి. he read book upon book వొక్కొక్క పుస్తకముగా చదివినాడు. Time upon time he rode the same horse తేపతేపకు అదే గుర్రాన్ని యెక్కినాడు. * his account తన స్వంతానికి. * his brother's account తన అన్న లెక్కలో. * his coming here వాడు యిక్కడికి వచ్చిన మీదట, వచ్చేటప్పటికి. he set the house * fire ఆ యింటిని తగలపెట్టినాడు. a house * fire కాలేయిల్లు, మండేయిల్లు. while he was * his journey to Canjeveram వాడు కంచికి పోతూవుండగా. he stated this * oath దీన్ని ప్రమాణ పూర్వకముగా చెప్పినాడు. * many occasions అనేకమాట్లు. (లో) * one occasion వొకతరుణములో, వొకప్పుడు. * purpose కావలెనని, ప్రయత్న పూర్వకముగా. he struck me * purpose నన్ను కావలెనని కొట్టినాడు. he played * the Guitar వీణ వాయించినాడు. a witness * his side వాడి పక్షంగా పలికిన సాక్షి. * a sudden అకస్మికముగా, లటక్కున. the horse has nothing to feed * గుర్రానికి మేసేటందుకు యేమి లేదు. Elephants graze * bulrushes యేనుగలు తుంగ మేస్తవి. he had nothing * వాడు పైన బట్ట లేకుండా వుండినాడు.

On, on, **Upon**, up-on, *adv.* పూరికె. he slept * పూరికె నిద్రపోయినాడు. ఉట్టె నిద్రపోయినాడు. go * in reading పైన చదువుకొనిపో. in writing అవతల వ్రాసుకొనిపో. he went * అవతలికి సాగినాడు. send the baggage * ఆ మూటలను సాగనంపు. and so * ఇవి మొదలైనవి, ఇత్యాదులు. * and off అప్పటప్పటికి. a pain came * వొక నొప్పి కనిపించినది. they passed * అవతలికి సాగినారు. see to get on, put *, mount *, &c. what had he * ? యేమి తొడుక్కొని వుండినాడు.

Once, wunce, *adv.* వొకసారి, వొకమాటు. he came * వొకమాటు వచ్చినాడు. tell him this * or tell him * more వాడికి యింకొకమాటు చెప్పు. he * was a rich man వీడు మునుపు భాగ్యవంతుడుగా వుండెను. when you have * bought the house, you can arrange about the mode of payment నీవు ముందర యింటిని కొనుక్కొంటె రూకలను చెల్లించడమును గురించి బందోబస్తు చేసుకోవచ్చును. * more తిరిగీ, మళ్లీ. all of them came at * అందరు వొకేదెబ్బగా వచ్చినారు. all at * అకస్మాత్తుగా. all at * the rope broke ఆ పగ్గము పటుక్కున తెగినది. tell me at * పరిష్కారముగా చెప్పు. Four at * నాలుగేసి. he lost his two children at * వాడి యిద్దరు బిడ్డలు వొకేసారిగా చచ్చిరి. * for all వెయ్యిమాట లేల. Never but * వొకేవొకమాటు.

Ondit, *n. s.* వదంతి, అంటారు, అట.

One, wun, *adj.* వొక, వొంటి, ఏకమైన. It was all * sheet of water అంతా యేకజలమయముగా వుండెను. * Ramaswamy bought it రామస్వామి యనే వొకడు దాన్ని కొన్నాడు. It was * thing for you to buy a book and another for you to understand it నీవు వొక పుస్తకమును కొనుక్కోవడము సరేగాని నీవు దాన్ని తెలుసుకొనేది యెక్కడ. they call * another names వొకరిని వొకరు తిట్టుకొంటారు. * with another, the horses are worth 50 rupees each ఆ గుర్రాలు సరాసరి యాభై రూపాయలు వెల అవుతున్నది. It is all * to me నాకంతా వొకటే.

One, wun, *n. s.* వొకడు, వొకతె, వొకటి. mighty *s మహాపురుషులు. * by * వొకరొకరుగా, వొకటొకటిగా. * and all యావత్తు, పిన్నాపెద్దా, అంతా. they became * with him అతనితో వొకటైపోయిరి. little *s బిడ్డలు, పిల్లలు. the other *s కడమవాండ్లు, కడమవి. the old *s ముసలివాండ్లు, పాతవి. * would have imagined so అట్లా తోచడము సహజమే. I for * shall go నేనైతే పోతాను. * after another వొకరొకరుగా, వొకటొకటిగా. they looked * at another వొకరి నొకరు చూచుకొన్నారు, పరస్పరము చూచుకొనిరి.

every * అందరు. * who goes there అక్కడికి పొయ్యేవాడు. some * యెవడో. any * యెవడైనా. at * we arrived వొంటిఘంటకు చేరినాము. when he says such * told him తనతో ఫలాని వాడు చెప్పినాడన్నప్పుడు.

Oneness, *n. s.* ఏకత్వము, ఐక్యము, ఐకమత్యము.

Onerous, on'er-us, *adj.* దుస్సహమైన, బరువైన.

Onion, un'yon, *n. s.* వుల్లిగడ్డ, నీరుల్లి, యెఱ్ఱ వుల్లిగడ్డ.

Only, ōn'ly, *adj.* ఏకమైన, వొకటే. a * daughter వొకతే కూతురు. This is generally expressed by the intensive affix E', as, he is the * bramin here ఇక్కడ వీడు వొక్కడే బ్రాహ్మణుడు. * he, వాడే. this is his * support వానికి యిదే జీవనము. a hole * large enough to admit the hand చెయిమాత్రమే పట్టగల సందు.

Only, ōn'ly, *adv.* మాత్రము, పూరికే. he * slept there వాడు అక్కడ పండుకొన్నది మాత్రమే. I * meant to frighten them వాండ్లను పూరికె బెదిరించవలెనని నమకొంటిని. he reads * Telugu వాడు తెలుగే చదువుతాడు. as you are * a servant నీవు వట్టి పనివాడవు గనుక. in the sense of *but* అయితే, మెట్టుకు. he is like you, * much older నీవలెనే వున్నాడు అయితే నీకంటే పెద్దవాడు.

Onomatopœia, *n. s.* or, Onomatopy, కవి కల్పిత శబ్దము, వ్యంగార్థక శబ్దము, శ్లేషార్థక శబ్దము.

Onset, on'set, *n. s.* యుద్ధారంభము. they made the * వాండ్లు మొదట మా మీదికి వచ్చినారు.

Onslaught, *n. s.* See Onset.

Ontology, on-tol'ō-ġy, *n. s.* i. e. Metayphsicks తర్కభేదము.

Onus, *n. s.* భారము, పూచి, జవాబుదారి.

Onward, on'wărd, *adv.* ముందరికి, అవతలికి.

Onyx, ō'nyx, *n. s.* వొకవిధమైన మణి, నులిమానిరాయి. Fabr. says గోమేధికము.

Ooze, ûze, *n.s.* ఒంరుబురద, ఒండు, వండలి, వురుపు.

To Ooze, ûze, *v. n.* కారుట, స్రవించుట, వురుసుట. the water *s from the ceiling పైనుంచి నీళ్లు వురుస్తున్నది.

Oozings, *n. s.* వురుపునీళ్లు, చెమర్చిననీళ్లు.

Oozy, ûz'y, *adj.* చెమర్చే, తేమగా వుండే

Opacity, ō-paś'i-ty, *n. s.* చీకటి, మబ్బు అస్వచ్ఛత, మందము. by the reason of the * of atmosphere మంచు మూసుకొని వుండినందున.

Opake, *adj.* చీకటైన, మందమైన, అస్వచ్ఛమైన. glass is transparent, silver is * గాజుతో చూస్తే అవతలి వస్తువు తెలుస్తున్నది వెండితో చూస్తే కండ్లబడదు, గాజు తేట వెండి మందము.

Opal, ō'pal, *n. s.* వొక విధమైనరాయి, దీన్ని గోపాలరాయి అంటారు.

Opaque, ō-pāke', *adj.* See Opake.

To Open, ōpn, *v. a.* తెరచుట, విప్పుట, ఆరంభించుట. he *ed the door తలుపు తీసినాడు. In this garden he *ed a well యీ తోటలో బావి తవ్వినాడు. he *ed the letter జాబును విప్పినాడు. to * a mine గని తవ్వడానికి మొదలు పెట్టుట. he *ed the cocoanut టెంకాయను పగలకొట్టినాడు. he *ed the soil తవ్వినాడు, దున్నినాడు. this medicine *ed the bowels యీ మందు రేచ కేదియయినది. the sun *s the flower సూర్యుడు పుష్పములను వికసింపచేస్తాడు. I did not * my lips నేను నోరు తెరవలేదు. he *ed a shop అంగడి పెట్టినాడు. he *ed a church కొత్తగా గుడికట్టి ప్రతిష్ఠచేసినాడు. he *ed his heart to me వాడి అంతర్గమును నాతో చెప్పినాడు he *ed the discussion ఆ వ్యాజ్యానికి మొదలుపెట్టినాడు. he *ed the matter to me ఆ సంగతిని నాకు సమర్థకముగా చెప్పినాడు. he *ed a head in the account for this ఆ లెక్కలో యీ పద్దు కట్టడానకు ఆరంభము వ్రాసినాడు. he *ed a path through this forest యీ అడవిలో వొకదారి చేసినాడు. the surgeon *ed the head and then the body వైద్యుడు తలకోసి చూచి తర్వాత కడుపును కోసి చూచినాడు. my eyes are *ed కృత్రిమము తెలుసుకొన్నాను, నాకు బుద్ధి వచ్చినది, నాకు వివేకము వచ్చినది.

To Open, ōpn, *v. n.* తెరుచుకొనుట, వికసించుట, విచ్చుట. the flowers *ed పుష్పములు వికసించినవి. the box will not * ఆ పెట్టె తెరవకూడదేదు. the ground *ed in chinks ఆ నేల బీటికలు బారినది. The school *ed last year ఆ పల్లె కూటము పోయినసంవత్సరము పెట్టబడ్డది. as we mounted the hill the prospect *ed కొండమీది కెక్కేటప్పటికి నాలుగుతట్లూ కండ్ల బడ్డవి. when the guns *ed upon us మామీద గుండ్లు వేయడమునకు ఆరంభమైనప్పుడు.

Open, ōpn, *adj.* తెరచి వుండే, తెరచిన, విచ్చిన, వికసించిన. an * confession బాహాటముగా వొప్పుకోవడము. they broke * the door తలుపును పగలకొట్టి తెరచినారు. an * jar మూయ్యనిజాడి an * letter అంటించని జాబు. an * place బట్టబయలు. an * boat పైకప్పులేని పడవ the law is * to all చోయి సుఖముగా ఫిర్యాదు చేసుకోవచ్చును. విచారించేటందుకు దివాణంవారు సిద్ధముగా వున్నారు. he slept in the * air బయలులో పండుకొన్నాడు. an * garden వెలుగులేని తోట. he left it * దాన్ని మూయలేదు. there was no * war బాహాటమైన జగడము లేదు. they came to an * rupture బయటపడి జగడము చేయసాగిరి. the question is * to reconsideration ఆ సంగతిని మళ్ళీ ఆలోచించడానకు వొక ఆటంకమున్ను లేదు. the decree is * to appeal ఆ తీర్పుమీద అప్పీలు చేసుకోవడానకు అడ్డిలేదు. the jury returned an * verdict "Found dead" చచ్చిపడివుండి చిక్కినాడని జూరీలు మొత్తముగా చెప్పినారు. an * hearted man నిష్కపటి. an * handed man ఉదారి. he received them with an * countenance వచ్చినవాండ్లను ప్రసన్నముగా సన్మానించినాడు. he received them with * arms వాండ్లను అత్యుల్లాసముగా సన్మానించినాడు, బహుప్రీతి చేసినాడు. he did it with his eyes * రాబోయ్యేగతి తెలిసివుండే చేసినాడు. he kept the door * వాకిలి మూయక వుండినాడు, తలుపు తెరచిపెట్టినాడు. In this * weather యిట్లా తెరవగా వుండే కాలమందు. to lay * తెరచిపెట్టుట. he laid the matter * to me ఆ సంగతిని నాకు తెలియక చేసినాడు. the surgeon laid the wound * ఆ పుంటిని నష్టము చేసినాడు. * texture of cloth పలిచగా వుండే నేత. * with interstices like a net జల్లెడ కంతలుగా వుండే. the account is still * ఆ లెక్క యింకా తీరలేదు.

Opened, *adj.* తెరచిన, విచ్చిన, వికసించిన. See To Open.

Openhanded, *adj.* దాతయైన. he is very * వాడి చేతికి నరాలులేవు.

Openhearted, ōpn-hârt'ed, *adj.* నిష్కపటియైన.

Opening, ōpn'ing, *n. s.* అవకాశము, గండి, సందు, రంధ్రము, చీటిక. or beginning ఆరంభము. or opportunity సమయము.

Openly, ōpn'ly, *adv.* బాహాటముగా, నిష్కపటముగా.

Openmouthed, *adj.* అరిచే. they came to me * about this అందున గురించి బొబ్బలు పెట్టుతూ నా వద్దికి వచ్చిరి. the dog came * upon me ఆ కుక్క నోళ్ళుని కరవ వచ్చినది.

Openness, *n. s.* నిష్కాపట్యత.

Opera, op'er-a, *n. s.* సంగీతశాల, నాటకశాల. * girl భోగముది, వేశ్య.

To Operate, op'er-āte, *v. n.* వ్యాపించుట. the medicine did not * ఆ మందు వ్యాపించలేదు, పేరి కాలేదు. this letter *d to his disadvantage యీ జాబు వాడికి కుంఠనము చేసినది.

Operation, op-er-ā'shon, *n. s.* క్రియ, వ్యాపారము, కార్యము. during this * యీ పనిచేస్తూ వుండగా. a surgical * అంగచ్ఛేదాది చికిత్సా వ్యాపారము. military *s దండు వ్యాపారములు. by the * of the spirit ఈశ్వర వ్యాపారమువల్ల in I Cor. XII. 6. కార్యం. A†.

Operative, *adj.* వ్యాపించే. the medicine is not * ఆ మందు వ్యాపించలేదు. an * chemist మందును కూర్చేపనివాడు. the * classes పనిపాటలు చేసే వాండ్లు. an * అనగా a labourer కూలివాడు, పనివాడు, కామాటి.

Operator, op'er-āt-or, *n. s.* కార్యకర్త, చేసేవాడు. four doctors were assembled and the youngest was the * నలుగురు వైద్యులు కూడినారు కార్యము చేసినవాడు వాండ్లలో చిన్నవాడు. కార్యము అనగా అంగచ్ఛేదాది కార్యము. యిది వైద్యమును గురించిన మాట.

Operose, op-er-ōse', *adj.* కష్టమైన.

Ophir, *n. s.* వొక దేశము యొక్క పేరు. gold of * అతి శ్రేష్ఠమైన బంగారు.

Ophites, ō-fī'tēs, *n. s.* సాలగ్రామశిల.

Ophthalmia, *n.s.* నేత్రరోగము, కండ్లకలక.

Opiate, ō'pi-āte, *n. s.* నల్లమందుతో చేసిన ద్రావకము, నిద్రపుచ్చేమందు. this acted as an * to his grief యిది వాడి దుఃఖానికి వుపశమనమైనది.

Opinated, Opinative, *adj.* ముష్కరమైన, మూర్ఖమైన.

To Opine, ō-pīne', *v. n.* See To Think, To Judge or To Suppose.

Opinion, o-pin'yon, *n. s.* తలంపు, ఆలోచన, అభిప్రాయము, మతము, పక్షము. is this your * ?

మీకు అట్లా తోచింటా. అది మీతలంపా, అది మీ పక్షమా. it is my * that he is wrong వాడు తప్పివాడని నాకు తోస్తున్నది. their * differs from ours వాండ్లకు తోచినది వేరు మాకు తోచినది వేరు. to play at cards is wrong in the * of many కాకితాలు ఆడరాదనేది బహుమంది యొక్క మతము. I have no * of him or I have a bad * of him వాని మాట నాతో చెప్పవద్దు, వాడు మంచివాడు కాదనేది నా తాత్పర్యము. he has a good * of them వాండ్లు యోగ్యులని అతనికి తాత్పర్యము. what right have you to give your *? అభిప్రాయము చెప్పడమునకు నీకేమి పట్టినది? those who were of the same * సాభిప్రాయము గలవాండ్లు, అంగీకరించిన వాండ్లు, ఒప్పినవాండ్లు. those who were of a contrary విరుద్ధాభిప్రాయము గలవాండ్లు, అంగీకరించని వాండ్లు, ఒప్పనివాండ్లు. he expressed no * about this యిందున గురించి వాడి అభిప్రాయమును చెప్పలేదు. I have my own * regarding his behaviour వాడి నడత నాకు తెలుసును అనగా చెడ్డనడత అని భావము.

Opinionative, ō-pin'yon-a-tive, *adj.* మూర్ఖుడైన, ముష్కరుడైన, మొండియైన.

Opium, ō'pi-um, *n. s.* నల్లమందు, అఫిని.

Opodeldoc, *n.s.* కర్పూర తైలముతో చేసిన లేపనము.

Opossum, *n. s.* అడివిపిల్లి వంటి వొక జంతువు.

Opponent, op-pō'nent, *n. s.* యెదిరి, ప్రతివాది, శత్రువు, విరోధి, ప్రతిపక్షి.

Opportune, op-por-tūne', *adj.* సమయోచితమైన.

Opportunely, op-por-tūne'ly, *adv.* సమయోచితముగా.

Opportunity, op-por-tū'ni-ty, *n. s.* సమయము, తరుణము. I will take another * of doing this దీన్ని మరి వొక సమయములో చేస్తాను.

To Oppose, op-pōze', *v. a.* యెదిరించుట, విరోధించుట, అడ్డముతగులుట. why should you * your father? తండ్రితో యెందుకు యెదురాడుతావు. he *d his umbrella to the wind గాలికి గొడుగును అడ్డముపట్టినాడు. I *d my sword to his వాని కత్తికి నా కత్తిని అడ్డముపట్టినాను. that rule *s this one ఆ సూత్రము యీ సూత్రమునకు విరోధిస్తున్నది.

Opposed, *adj.* యెదిరించిన, ప్రతిఘటించిన, విరుద్ధమైన, అడ్డమైన.

Opposer,' *n. s.* యెదిరించేవాడు, అడ్డమాడేవాడు.

Opposing, *adj.* యెదిరించే, ప్రతిఘటించే, విరుద్ధమైన, అడ్డగించే. the * army శత్రుసేన.

Opposite, op'pō-zite, *adj.* యెదటి, విరుద్ధమైన. the * house యెదటియిల్లు. his opinion is quite * to mine వాడి అభిప్రాయము నా యభిప్రాయానికి అత్యంత విరుద్ధము. the enemy is on the * bank శత్రుసేన యెదటి కట్టమీద వున్నది.

Opposition, op-pō-zish', *n. s.* విరుద్ధము, విరోధము, ప్రాతికూల్యము, శత్రుత్వము. these two were placed in * యీ రెండు వొకటి కొకటి విరుద్ధముగా వుండినవి. in * to what he said వాడు చెప్పినదానికి విరుద్ధముగా. or, in parliament, the members who oppose government మంత్రులతో అడ్డమాడే వాండ్లు.

To Oppress, op-press', *v. a.* అన్యాయముచేసుట, దౌర్జన్యముచేసుట, హింసచేసుట, వేధించుట, బాధపెట్టుట, కడగండ్లపెట్టుట.

Oppressed, *adj.* అన్యాయమును పొందిన, హింసింపబడ్డ, వేధింపబడ్డ.

Oppression, op-presh'on, *n. s.* అన్యాయము, బాధ, హింస, యిడుములు. * of spirits ఆయాసము, వ్యాకులము. he suffered from an * of the chest ఉబ్బసముచేత సంకటపడ్డాడు.

Oppressive, op-pres'ive, *adj.* దౌర్జన్యమైన క్రూరమైన, ఉపద్రవకరమైన, అన్యాయమైన. this heat is * యీ యెండచేత మహా ఆయాసముగా వున్నది.

Oppressor, op-press'or, *n. s.* దౌర్జన్యముచేసేవాడు, క్రూరుడు, హింసకుడు.

Opprobrious, op-prō'bri-us, *adj.* దూషణమైన, అవమానమైన, మానభంగమైన. an * name తిట్టు.

Opprobrium, *n. s.* దూషణ, దుర్భాష, అవమానము, మానభంగము.

To Oppugn, op-pūn', *v. a.* యెదిరించుట, అడ్డమాడుట, అడ్డగించుట.

Optative, op'ta-tive, *adj.* ఇచ్ఛాసూచకమైన, విధ్యర్థకమైన, ఆశీరర్థకమైన.

Optic, op'tic, *adj.* దృష్టి సంబంధమైన. the * nerve కంటినరము.

Optic, op'tic, *n. s.* కన్ను.

Optical, op'tic-al, *adj.* దృష్టివిద్యా సంబంధమైన, దృష్టి విషయమైన. * delusion దృష్టి భ్రమ.

Optician, op-tish'an, *n. s.* దృష్టివిద్య తెలిసినవాడు, దృష్టికి అనుకూలమైన యంత్రములు చేసేవాడు, దృష్టివిద్యలో పరిశ్రమ పడేవాడు.

Opticks, *n. s.* దృష్టి విద్య.

Option, op'shon, *n. s.* ఇచ్ఛ, యిష్టము మనస్సు. వికల్పము. at * మనస్సువచ్చినట్టు, యెట్లా యిష్టమో అట్లా. you must pay the money, there is no * యిష్టే యిచ్చినాను లేకుంటే లేదనేది లేదు, నీవు చెల్లించి తీరవలెను. I leave it to your * నీకు యెట్లా యిష్టమో అట్లా చెయ్యి. you have the * of taking either of these houses యీ యిండ్లలో నీకు యిష్టమైన దాన్ని యెత్తుకోవచ్చును.

Optional, op'shon-al, *adj.* యిష్టప్రకారమైన, వికల్పమైన. in taking the house, whether you keep the garden or not is * ఆ యింటిని తీసుకోవడములో తోటను నీవు పెట్టుకొన్నా సరే పెట్టుకోక పోయినా సరే. governour, warriour, honour, in these words the letter U is * యీ శబ్దములలో U అనే అక్షరము వికల్పముగా వస్తున్నది.

Opulence, op'ū-lence, *n. s.* భాగ్యము, ఐశ్వర్యము, సంపద.

Opulent, op'ū-lent, *adj.* భాగ్యవంతుడైన, ఐశ్వర్యవంతుడైన.

Opuntia, *n. s.* or Prickly-pear నాగజాళి, నాగజెముడు. See on Ainslie. 2. 217.

Or, or, *conj.* గాని, అయినా, లేక, లేదా. he * you వాడు గాని నీవు గాని, వాడైనా నీవైనా. you must take this medicine * you will be ill యీ మందు నీవు తీసుకోవలసినది లేకుంటే నీ వొంటికి వచ్చును. they provide either bullocks * horses వాండ్లు యెద్దులను గాని గుర్రాలను గాని జాగ్రత చేస్తారు. you may either stay * go నీవు వుండు పోతేపో. is he * you tallest? వాడు పొడుగా లేక నీవు పొడుగా. silver * gold వెండో బంగారో. the Amaracosa * Dictionary అమరకోశము అనగా నిఘంటువు. five * six అయిదారు. more * less సరాసరి, యించుమించు. whether he gives it * not వాడు దాన్ని యిచ్చినా యివ్వకున్నా. go there * else he will be angry నీవు అక్కడికి పోలేకుంటే అతనికి కోపము వచ్చును. * ever I was aware నాకు తెలిసేటందుకు ముందే.

Oracle, or'a-cle, *n. s.* వాక్కు, వాక్యము, దేవవాక్యము. (The Arabic phrase is Hukm [illegible]) or place దేవస్థానము, గురిచెప్పే స్థలము. or the person గురిచెప్పేవాడు. the Amaracosa is an * in Sanscrit సంస్కృతమందు అమరమే ప్రమాణము. Shakespear is an * in English యింగ్లీషుకు షేకుస్పీరే ప్రమాణము. she looks upon her son as an * దానికి కొడుకు మాట దేవవాక్యము.

Oracular, ō-rac'ū-lar, *adj.* దేవవాక్కుగావుండే, ప్రమాణముగావుండే, అతిగంభీరమైన. he spoke in a very * manner అతిగంభీరముగా మాట్లాడినాడు. they consider his words as * అయన వాక్యము దైవవాక్యముగా యెంచుతారు.

Oral, ō'ral, *adj* నోటి, నోటచెప్పిన. unwritten వ్రాయనిది. an * agreement నోటి వొడంబడిక. * evidence నోటి మాటగా చెప్పిన సాక్షి.

Orally, *adv.* నోటిమాటగా, వాచా. without writing అలిఖిత పూర్వకముగా.

Orange, or'ānge, *n. s.* కిచ్చిలిపండు. or hill * కమలాపండు. * colour యెర్రని చోటా కిచ్చిలి పండు వర్ణము.

Orangery, ō-rān'zhĕr-y, *n. s.* కిచ్చిలితోట.

Orang-outang, *n. s.* (a word of Malay origin) or great Monkey వానరము, కొండేనిలోటి.

Oration, ō-rā'shon, *n. s.* ప్రసంగము, ఉపన్యాసము.

Orator, or a-tor, *n. s.* ప్రసంగముచేసేవాడు, ప్రాసంగికుడు.

Oratorical, or-a-tor'i-cal, *adj.* ప్రసంగరీతిగా వుండే, ప్రాసంగికమైన.

Oratory, or'a-tor-y, *n. s.* చాతుర్యముగా ప్రసంగించేశక్తి, దివ్యముగా మాట్లాడేశక్తి. or place of prayer జప మంటపము. he displayed great powers of * వాడి వాక్శక్తిని చూపినాడు, అనగా బహు బాగా మాట్లాడినాడు.

Orb, ôrb, *n. s.* మండలము, బింబము. the * of day or sun సూర్యబింబము. the * of the universe బ్రహ్మాండము.

Orbed, ôrb'ed *or* ôrbd, **Orbicular**, or-bic'ū-lar, *adj.* గుండ్రమైన, బటువైన, వర్తులమైన. full * పూర్ణకామైన, చక్రవాళమైన.

Orbit, ôr'bit, *n. s.* నక్షత్రపథము, గ్రహపథము, కక్ష, చక్రము, మండలము. the * of the eye కను గుడ్డు వుండే వల్లము.

Orchard, ôr'chard, *n. s.* ఫల వృక్షముల తోట.

Orchestra, or-kes'tra, *n. s.* సంగీతగాండ్లు వుండే టందుకు కట్టిన స్థలము.

To Ordain, or-dān', *v. a.* నియమించుట, నిర్ణయించుట, స్థాపించుట. they *ed him a priest అతణ్ని గురువుగా నియమించినారు. the death *ed them వాండ్లకు విధించబడ్డ చావు. (a)

Ordained, p‖ నియుక్తమైన, నిరూపితమైన. A†.

Ordeal, ôr'dē-al, *n. s.* అఘోరమైన ప్రమాణము, దారుణమైన ప్రమాణము, అనగా నిప్పు నెయ్యి మొదలైన వాటితో చేసే ప్రమాణము.

Order, ôr'dĕr, *n. s.* command ఆజ్ఞ, సెలవు. an * for money హుండి. talents of the highest * అతి ఘనమైన ప్రజ్ఞ. this is a gem of the first * అతిశ్రేష్ఠమైన రత్నము. method క్రమము, పద్ధతి, వరస. the business is now in * ఆ పని యిప్పుడు క్రమముగా వున్నది. Rank, Class అంతస్తు, అంతరము. he is a priest of another * యితడు వేరే వొక గురుపీఠములో చేరినవాడు. he is in *s పాదిరిగా వున్నాడు. the higher *s ఘనులు, గొప్పవాండ్లు. the lower *s నీచులు, సామాన్యులు. the orange and the mango are of different *s కిచ్చిలి వొక జాతి మామిడి వొక జాతి. he is out of * అక్రమముగా వున్నాడు. వానికి వొళ్లు కుదురులేదు. you are out of * నీవు చెప్పేది క్రమము కాదు. the watch got out of * ఆ ఘడియారము పనికి రాకపోయినది. his bowels are out of * వాడికి ప్రవర్తు లవుతున్నవి. the books are out of * ఆ పుస్తకాలు అబందరగా వున్నవి. in * to do this దీన్ని చేయడానకై దీన్ని చేసే కొరకై. put the books in * ఆ పుస్తకములను వరసగా పెట్టు. you do not keep the boys in * నీవు ఆ పిల్లకాయలను అదపులో పెట్టడములేదు, కట్టులో వుంచడములేదు. the fruit arrived in good * ఆ పండ్లు చెడిపోకుండా వచ్చిచేరినవి. to set in * చక్కబెట్టుట, దిద్దుట, సవరించుట. in reversed * అవిలోమముగా. in * that you may remember this తనకు యిది జ్ఞాపకము రావడానకై. in the * of time she grew old నానాటికి ముసలిదై పోయెను. Order! order! నద్దు నద్దు. * of the day దినచర్య, ఆచారము.

To Order, ôr'dĕr, *v. a.* ఆజ్ఞాపించుట, క్రమపరచుట, దిట్టపరచుట. he *ed these troops differently ఆ పటాలానకు వేరే వొకబందోబస్తు చేసినాడు. * my footsteps by thy word నీమ చిత్త ప్రకారము నన్ను నడిపించండి. he *ed them out of the town వాండ్లను వూరువిడిచి పొమ్మన్నాడు. the business was *ed very well ఆ పని దిట్టముగా వుండినది. well *ed దిట్టముగా వుండే, బందోబస్తుగా వుండే. ill *ed అబందరగా వుండే.

Orderliness, *n s.* మంచి నడక.

Orderly, ôr'dĕr-ly, *adj.* క్రమమైన, తిన్నని. the people were very * ప్రజలు అల్లరిచేయలేదు, నిండా క్రమముగా వుండిరి. or an * soldier commonly called an * (plural Orderlies Mill IV. 392 n) తైనాతుగా వుండే శిపాయి.

Ordinal, ôr'di-nal, *adj.* ఇది గణితములో వచ్చే శబ్దము. 1st, 2rd, 3d, 4th, &c. ప్రథమ ద్వితీయ, తృతీయ, చతుర్థ, మొదటి, రెండో, మూడో, నాలుగో, మొదలైన అంకెలు * numbers అనబడును.

Ordinance, ôr'di-nance, *n. s.* నియమము, నిర్ణయము, విధి. or religious ceremony ప్రయోజనము.

Ordinarily, *adv.* సామాన్యముగా.

Ordinary, ôr'di-nar-y, *adj.* సామాన్యమైన, సాధారణమైన, విముఖ్యమైన. she is an very * woman అది అనాకారి, కురూపి.

Ordinary, ôrd'na-ry, *n. s.* or priest వొకవిధమైన ధర్మకర్త, పాదిరి. or place of eating పూటకూటియిల్లు. the ship was laid up in * ఆ వాడ మరమ్మతులో వుండినది.

Ordination, or-di-nā'shon, *n. s.* పాదిరిగా నిర్ణయించడము. after his * అతణ్ని పాదిరిగా నియమించిన తరువాత.

Ordnance, ôrd'nance, *n s.* పిరంగులుపెట్టి వుండే స్థానము. a piece of * పిరంగి.

(a) To Ordain, is used in the English Bible to represent fourteen different Greek words, as will be seen on comparing these texts. Acts I. 22.—1. Cor. VII. 17. John XV. 16. Hebr. IX. 6. Acts XVI. 4. Hebr. V. 1. Acts X. 42. Mark III. 14—1. Cor. II. 7. Jude IV. Ephes. II. 10. Acts XIII. 48—1 Tim. II. 7. Acts XIV. 23. These texts are here arranged alphabetically according to the Greek alphabet

Ords, *n. s.* అన్వయము.

Ordure, ôr'dûre, *n. s.* పురీషము, మలము.

Ore, ōre, *n. s.* కరిగితే లోహముయ్యేమన్ను. ముడిక లోహము, అపరిష్కృత లోహము. on melting the *, it produced copper ఆ ముడికను కరిగిస్తే రాగి అయినది.

Organ, ôr'gan, *n. s.* ఇంద్రియము, అంగము అవయవము. the *s of taste రసనేంద్రియము, నాలుక. the *s of smell, "olfactory *s" ముక్కు, ఘ్రాణేంద్రియము. the *s of hearing శ్రోత్రేంద్రియము, చెవులు. the *s of touch త్వగింద్రియము, తోలు. the *s of sight or visual *s నేత్రేంద్రియము, కన్ను. the mental *s జ్ఞానేంద్రియము, మనస్సు. the bodily *s కర్మేంద్రియములు, దేహము. the *s of speech (or, the vocal *s) దంతతాల్వోష్ఠ్యవయవములు, నోరు. నాలిక, పల్లు, పెదవి. or tone of voice గొంతు, కంఠము. the *s of generation లింగము, ఉపస్థ, యోని. they chose him as their * of communication with the enemy శత్రువులతో మాట్లాడడానకు యితణ్ని సాధనముగా పెట్టుకొన్నారు. అడ్డముగా పెట్టుకొన్నారు. a musical instrument గాలివల్ల వాగే వొకవిధమైన వాద్యము. a hand * చేత్తో వాయించే వీణెవంటి సంగీతపెట్టె a barrel * బిరడ తిప్పుతూ వుంటే వాగుతూ వుండే సంగీతపెట్టె. a church * గుడిలో వుండే పెద్ద సంగీత పెట్టె.

Organic, or-gan'ic, **Organical**, or gan'ic-al, *adj* ఇంద్రియకమైన, అంగసంబంధమైన, ఇంద్రియ సంబంధమైన, సహజమైన. * creation ఆదిమ ఉత్పత్తి. when pearls are burnt there is an * change ముత్యాలను కాలిస్తే వస్తుభేదము కలుగుతున్నది. * life జీవకోటి. an * being ప్రాణి. As soon as the basis of a language is laid down is grows like an * being ఒక భాషకు ఆస్తిభారము కుదిరినందు మీదట అది వొక ప్రాణివలెనే అభివృద్ధి అవుతున్నది.

Organically, *adv.* సహజముగా, వస్తుత్వేన.

Organist, ôr'gan-ist, *n. s.* organ అనే వాయిద్యమును వాయించేవాడు.

Organization, or-gan-i-zā'shon, *n. s.* అంగవిన్యాసము. యేర్పాటు, అవయవ సన్నివేశము. the * of birds is different from that of fishes పక్షుల అవయవస్థితి వేరు చేపల అవయవస్థితి వేరు. do you understand the * of a regiment? వొక పటాళము యొక్క యేర్పాటు నీకు తెలుసునా.

To Organize, ôr'gan-īze, *v. a.* నిర్మించుట, కుదుర్చుట, పర్చరచుట, పొందికచేసుట. he *d the rebellion వాడు యీ కలహమును కలగచేసినాడు.

Organized, *adj.* క్రమమైన, విర్పరచిన, దిట్టముగా వుండే, శిక్షితమైన. the robbers made an * attack upon the town దొంగలు బహుదిట్టముగా వచ్చి ఆవూరిమీద పడ్డారు. well * (that is having handsome limbs, or proportions) అందమైన, చక్కని.

Orgasm, ôr'gasm, *n. s.* కామాతురము అపరిమితమైన యింద్రియ దోషము.

Orgies, ôr'gēes, *n. s.* ఉన్మత్తతాండవము, వెర్రిఆట.

Orient, ō'ri-ent, *adj.* తూర్పుసంబంధమైన. * pearl తూర్పునాటి ముత్యము.

Oriental, ó-ri-en'tal, *adj.* తూర్పుదేశపు సంబంధమైన, అనగా Europe దేశమునకు తూర్పున వుండే దేశమని యర్థము. గనక * languages అనగా సంస్కృతము, తెలుగు, పార్సీ మొదలైన భాషలు. orientals హిందువులు తురకలు మొదలైనవాండ్లు.

Orientalism, *n s.* తూర్పుదేశీయత్వము, పాదపద్మము, కరకిసలయము, యీలాటి అలంకార శబ్దములున్ను తమరు నా తల్లి తండ్రి యీలాటి మాటలున్ను యింగిలీషు వారిలో లేవు గనక వాండ్లకు విశారముగా వుంటున్నవి, వీటిని * అంటారు.

Orientalist, *n. s.* తూర్పుదేశపు భాషలు తెలిసినవాడు, అనగా పార్సీ, సంస్కృతము మొదలైన భాషలు తెలిసిన Europe దేశస్థుడు.

Orifice, or'i-fice, *n. s.* ద్వారము, రంధ్రము. the * of the ear కర్ణరంధ్రము. he stopt the *s of the flute with his fingers పిల్లంగోవి యొక్క రంధ్రములను వేళ్లతో మూసినాడు.

Origin, or'i-gin, *n.s.* మొదలు, ఆరంభము, మూలము. do you know the * of this quarrel? ఈ జగడానికి మూలము నీకు తెలుసునా. he is of low * వాడి పుట్టుక నీచము. he is of royal * వాడి పెద్దలు రాజులు. the * of this fever is not known ఈ జ్వరానికి కారణము తెలియలేదు. from the * మొదటి నుంచి.

Original, ó-rig'i-nal, *n s.* మాతృక, అసలు. yet he who was an * in all things (Burnet's Times p. 408) వాడి నడకంతా వొకవిధము, వాడి నడక

వేశేమాడిరి.

Original, ó-rig'i-nal, *adj.* మొదటి, ప్రథమ, ఆదిమ. the Sanscrit is an * language సంస్కృతము ఆదిమ భాష. this is an * story యిది యొక్కడ వినని కనని కథ. the * letter is written in Tamil అసలుజాబు అరవములో వ్రాసి వున్నది. an * suit అసలు వ్యాజ్యము. this translation appears like an * poem భాషాంతరము చేసిన యీ కావ్యము స్వతః పుట్టిన దానివలెనే వున్నది. the * sense of a word మూలార్థము. the * substance of a shawl is wool శాలువకు మొదటి ద్రవ్యము గొర్రె బొచ్చు. the house was restored to the * possessor ఆ యిల్లు మొదట యెవడి వశములో వుండినదో వాడికి యివ్వబడినది. she resumed her * shape నిజరూపమును ధరించినది. దాని యెప్పటి స్వరూపమును దాల్చినది. after her illness she recovered her * beauty దానికి వొళ్ళు కుదిరిన తరువాత దాని మునుపటి అందము వచ్చినది. * sin ఆదిమ పాపము. the * book మూలాధారమైన గ్రంథము. this town is called Madras but its * name was Chennapatnam యీ పట్టణమునకు అనాదిగా వుండే పేరు చెన్నపట్టణము అయితే దీన్ని మదరాస్ అని అంటారు.

Originality, *n. s.* నవీనకల్పన కొత్తకల్పన. do you observe the * of this verse? యీ శ్లోకములో నవీన కల్పనను చూచినావా. this proves the * of the discovery యిందువల్ల యిది కొత్తగా కని పెట్టినట్టు తెలుస్తున్నది.

Originally, ó-rig'i-nal-ly, *adv.* ఆదిని, ప్రథమతః. మొదట, మొట్టమొదట. this paper was * cotton యీ కాకితము ఆదిని దూది.

To Originate, ó-rig'i-nāte, *v. a.* పుట్టించుట, ఉత్పత్తిచేసుట, కల్పించుట, కలగజేసుట.

To Originate, ó-rig'i-nāte, *v. n.* పుట్టుట, ఉత్పత్తియౌట, ఆరంభమౌట. this fever *d in bathing యీ జ్వరము స్నానము చేయడమువల్ల కలిగినది. originating in fever జ్వరమువల్ల పుట్టే. advice originating in malice ద్వేషజనితబోధ.

Oriole, *n. s.* గిజిగాడు అనే పక్షి.

Orison, or'i-zon, *n. s.* ప్రార్థన, భజన.

Orissa, *n. s.* "The O'dhra or Utkala country" ఓఢ్రదేశము. ఉత్కలదేశము.

Ormus, *n. s.* హారుమంజియనే దేశము.

Ornament, ôr'na-ment, *n. s.* భూషణము, అలంకారము, శృంగారము. అందము. the eye brows are an * to the face కనుబొమలు ముఖానికి అలంకారము. or jewels సొమ్ములు. నగలు. she was an * to her sex అది స్త్రీరత్నము, నారీతిలకము.

To Ornament, ôr'na-ment, *v. a.* శృంగారించుట, అలంకరించుట.

Ornamental, or-na-ment'al, *adj.* అలంకారముగా వుండే. శృంగారముగా వుండే. * work శృంగారము. * writing చిన్నెలు వన్నెలుగా వ్రాసిన వ్రాత. * furniture అలంకారానికి వుండే సామానులు.

Ornamentally, *adv.* అలంకారముగా, శృంగారముగా.

Ornamented, ôr'na-ment-ed, *adj.* శృంగారించబడ్డ అలంకరించబడ్డ.

Ornate, ôr'nāte, *adj.* శృంగారమైన, అలంకరించబడ్డ.

Ornithology, or-ni-thol'ó-gy, *n. s.* పక్షి విషయక శాస్త్రము.

Orphan, ôr'fan, *n. s.* తల్లితండ్రి లేనిబిడ్డ. అనాథ, దిక్కుమాలిన పక్షి.

Orphaned, *adj.* అనాథగా వుండే, దిక్కుమాలిన, తలిదండ్రిలేని ఆధీనము తప్పిన. they were left in an * state వాండ్లు నిరాదరువుగా వుండిరి.

Orpiment, ôr'-pi-ment, *n. s.* హరిదళము, గౌరికము. Realgar or red * సింధూరము.

Orrery, or'rer-y, *n. s.* సూర్యచంద్రాది గ్రహగతిని తెలియచేసే వొక యంత్రము.

Orris, or'ris, *n. s.* వస.

Ort, *n. s.* See Orts.

Orthodox, ôr'thó-dox, *adj.* ప్రామాణికమైన, శాస్త్రీయమైన. an * doctrine ప్రామాణికమైనమతము. an * observance శిష్టాచారము. all * bramins do so సదాచారులైన శాస్త్రమును అనుసరించి నడిచే బ్రాహ్మణు లందరు అట్లా చేస్తారు. in an * manner యథాశాస్త్రము.

Orthodoxy, *n. s.* ప్రామాణికమైన మతము, శాస్త్రసిద్ధమైన మతము. సదాచారము.

Orthoepist, or-thō'é-pist, *or* ôr'thó-é-pist, *n. s.* మంచి వుచ్చారణ గలవాడు.

Orthoepy, or-thō'é-py *or* ôr'thó-é-py, *n. s.* మంచి వుచ్చారణ, సుష్టుగా వుండే వుచ్చారణ.

Orthographical, or-thó-graf'ic-al, *adj.* అక్షర సంబంధమైన, గుణిత సంబంధమైన. * errors అక్షర

తప్పులు.

Orthographically, *adv.* అక్షర ప్రకారముగా. the letter was * correct ఆ జాబు అక్షరాలలో తప్పు లేదు.

Orthography, or-thog'ra-fé, *n. s.* అక్షర లక్షణము, అనగా spelling.

Ortolan, ôr'tó-lan, *n. s.* వొకవిధమైన పరిగెపిట్ట, లావుక వంటిది.

Orts, ôrts, *n. s.* ఉచ్ఛిష్టము, యెంగిలి, తిని తోసివేసినది.

O. S. *n. s.* Contraction of Old Style పాతలెక్క. N. S. or New Style కొత్తలెక్క, అనగా ౧౭౫౦ యో సంవత్సరములో ౧౧ దేదులువృద్ధిగా వచ్చినందున అప్పుడు ౧౧ దేదులు క్షయించేటట్టు. వొక నియమము చేసుకొన్నారు గనక ఆ పూర్వపు మర్యాదను O. S. అనిన్ని - కొత్తగాచేసుకొన్న నియమమును N. S. అనిన్ని వ్యవహరిస్తారు. దాని కిన్ని ౧౧ దేదులు ముందు వెనకగా వుంటున్నది.

To Oscillate, os'ċil-lāte, *v. n.* వూగుట, యిటూ అటూ వూగాడుట.

Oscillation, os-ċil-lā'shon, *n. s.* వూగడము, ఆందోళనము, యిటూ అటూ వూగులాడడము. his mind was in a state of * వాడి మనసు డోలాయమానముగా వుండినది. the earth was in a state of * భూమి ముందుకు వెనక్కు వూగుతూ వుండినది. the swing made ten *s ఆ వుయ్యాల పది వూగులు వూగినది.

Oscitancy, os'ċi-tan-ċy, *n. s.* (yawning, negligence) ఆలస్యము, సోమారితనము, అజాగ్రత.

Osier, ō'zhēr, *n. s.* నీళ్ళవట్టులో పెరిగే వొక విధమైన చెట్టు, దీని మల్లెలతో గంపలున్ను పెట్టెలున్ను అల్లుతారు. యిది చూపుకు సన్నజాజు చేమువలె వుంటున్నది.

Osprey, os'prā, *n. s.* సముద్రముమీద తిరిగే వొక విధమైన డేగ.

Osseous, *adj.* యెముకవలె ఘట్టిగా వుండే. an * concretion యెముకవలె ఘట్టిగా పెరిగినది, కాలిలో పెరిగే ఆణివంటిది.

Ossification, os-si-fi-cā'shon, *n. s.* యెముకవలె గడుసు పారిపోవడము. యిది మాంసమును గురించిన మాట.

Ossified, *adj.* యెముకవలె గడుసుపారిన, యిది మాంసమును గురించినమాట. his heart is * అతడు అతి క్రూరుడుగా వున్నాడు.

Ossifrage, os'si-frāġe, *n. s.* వొకవిధమైన పెద్దగూబ పక్షి, దీన్ని రాంబందు అంటారు.

To Ossify, os'si-fy̆, *v. n.* మాంసము యెముకవలె ఘట్టిగా కట్టుకొనుట. ఘనీభవించుట.

Ostensible, os-ten'si-ble, *adj.* పైకి అగుపడే, బయిటి. there is no * reason for dismissing him వాణ్ని తోసివేయడానికి బయిట చెప్పతగ్గ హేతువు లేదు. బాహాటమైన హేతువు లేదు. this was only the * reason వాండ్లు బయిటికి అగుపరచే హేతువు యిదే. he is the * owner of the house పేరుకు యితడే యింటి యజమానుడు.

Ostensibly, *adv.* పైకి, బయిటికి. he was * the purchaser బయిటికి కొనుక్కొన్నవాడు వీడు. అనగా నిజముగా కొనుక్కొన్నవాడు వేరే వున్నాడని భావము. he was * their friend వాడు వాండ్లకు పైకి స్నేహితుడు.* they are relations వాండ్లు పైకి బంధువులు.

Ostent, *n. s.* or appearance బయిటిరూపు, బయిటి ఆకారము.

Ostentation, os-ten-tā'shon, *n.s.* జంభము, డంభము, బడాయి.

Ostentatious, os-ten-tā'shus, *adj.* జంభమైన, డంభమైన.

Ostentatiously, os-ten-tā'shus-ly, *adv.* జంభముగా, డంభముగా.

Osteology, os-té-ol'ó-ġy, *n. s.* అస్థివర్ణనము, యెముకను గురించిన శాస్త్రము.

Ostler, os'lēr, *n. s.* గుర్రపువాడు.

Ostracism, os'tra-ċiśm, *n. s.* దేశత్యాగము చేయించడము, వూరువెళ్ళగొట్టడము. i. e. suspension from the service. See Scott's Nap. 261.

Ostrich, os'trich, *n. s.* మనిషికంటే యెత్తుగావుండే వొకవిధమైన పెద్దపక్షి. యీ పక్షికి రెక్కలు కురచగా వుంటవి గనుక గుర్రమునకంటే వడిగా పరుగెత్తుతున్నది. నిండా వెలపొడుగైన దీని రెక్కలను అలంకారముగా కట్టుకొంటారు.

Other, uth'ēr, *pron.* వేరే, మరివొక, యితరమైన. you take this one I will take the * నీవు దీన్ని పుచ్చుకో నేను దాన్ని పుచ్చుకొంటాను. one or the * must go every day వీడైనా వాడైనా ప్రతి దినము పోవలెను. in the * world పరలోకము నందు the * three children came తక్కమ

ముగ్గురు బిడ్డలు వచ్చిరి. I went every * day దినము మార్చి దినము పోయినాను. they abused each * ఒకరిని ఒకరు తిట్టుకొన్నారు. the * half కడమ సగము. what * book did he give you? వాడు నీకు యింకా యేమి పుస్తకము యిచ్చినాడు. is there any * reason? వేరే యేదైనా న్యాయముకద్దా. in * words అనగా. in * words I do not believe him అనగా వాణ్ని నేను నమ్మను. call the * man రెండో వాణ్ని పిలువు. I want the * one నాకు రెండోది కావలెను. the Bharata and * poems భారతము మొదలైన గ్రంథములు. the * day మొన్న. కొన్నాళ్ళ కిందట. the * night మొన్న రాత్రి. the * way వేరే విధముగా. the house is very old, on the * hand, it is comfortable ఆ యిల్లు నిండా పాతది అయితే సౌఖ్యముగా వున్నది. he gave me something or * నాకు యేదో ఒకటి యిచ్చినాడు. one is a Sudra, the *s are bramins ఒకడు శూద్రుడు కడమవాండ్లు బ్రాహ్మణులు. do as *s do కడమవాండ్లు యెట్లా చేస్తారో అట్లా చెయ్యి. some praised him and *s blamed him వాణ్ని కొందరు భూషించినారు కొందరు దూషించినారు. *s will say so యితరులు అట్లా అందురు, పరులు అట్లా అందురు. these and *s యివి మొదలైనవి. is there an * boat? వేరే పడవ వున్నదా. an *'s wife పరస్త్రీ. * than కాని. those who are * than bramins బ్రాహ్మణులు కాని వాండ్లు.

Otherwise, uth'ĕr-wīse, *adv* కాకపోతే, లేకుంటే, అథవా. assist me, * I cannot do it నాకు సహాయము చేయవలసినది. లేకుంటే నేను దాన్ని చేయలేను.

Otter, ot'tĕr, *n. s.* మెట్టనున్ను నీళ్ళలోనున్ను సంచరించే వొక విధమైన జంతువు, యిది చేపలను తింటున్నది.

Otto, *n. s.* of roses అత్తరు.

Ottoman, ot'tō-man, *adj.* తురక. the * empire తురక ప్రభుత్వము. the *s తురకలు.

Ottoman, ot'tō-man, *n. s.* (couch) వొక విధమైన కప్పుడి మంచము.

Ouch, *n. s.* an ornament of gold or jewels, నగ, సొమ్ము.

Ought, ôt, *n. s.* anything యేదైనా, యేమైనా. do you * know of this? యిందులో యేదైనా వొకటి నీకు తెలుసునా. if they give you * నీకు యేదైనా వాండ్లు యిస్తే. it will never be good for * యిది వొకటికిన్ని పనికిరాదు. for * that I can see he is right నాకు తోచినంతలో వాడు చెప్పినది న్యాయము.

Ought, ôt, (verb imperfect) వలసినది. you * to do so నీవు అట్లా చేయవలసినది. you * not to do so నీవు అట్లా చేయరాదు.

Ounce, ouñce, *n. s.* (It is written contractedly Oz.) a weight equal to two Company's rupees and two copper pice సుమారు రెండు తులాలున్ను రెండు పైసాలున్ను. తూనికలో పవునులో పన్నెండో భాగము. a few *s of plate కొంత వెండి పాత్ర సామానులు. or a certain wild animal చిరతపులి, శివంగి. in South America it denotes 15 Rupees worth of gold

Our, oŭr, *pron.* మా, మన, మా యొక్క, మన యొక్క. * country మా దేశము, మన దేశము.

Ours, *pron.* మాది, మనది.

Ourselves, oŭr-selvs', *pron.* మేమే, మనమే, మమ్మునే. we went * మేమే పోయినాము. we hid * దాగినాము. we saw * in the glass అద్దములో మమ్మును మేము చూచుకొంటిమి. we blamed * regarding this యిందును గురించి మమ్మును మేము నొచ్చుకొన్నాము. we considered them the same as * వారే మేమను కొంటిమి వాండ్లకు మాకు భేదము లేదనుకొంటిమి. ourself మేము. యిది రాజు అడే మాట. ourself will do this దీన్ని మేము చేస్తాము.

Ousel, ûzl, *n. s.* a certain bird, వొకవిధమైన నల్లపక్షి.

To Oust, oŭst, *v. a.* వెళ్ళగొట్టుట, తోసివేయుట. they *ed him from the appointment ఆ వుద్యోగములోనుంచి వాణ్ని తీసివేసినారు.

Out, oŭt, *adv.* బయిట, బయిటికి, వెలపటికి. he is * (not at home) యింట్లో లేడు, బయిటపోయినాడు. I was * last night నిన్న రాత్రి నేను యింట్లో లేను. he is quite * or mistaken బొత్తిగా తప్పినాడు. the sword was * కత్తి బయిట వుండినది, అనగా వొరలోనుంచి తీసి వుండినదని అర్థము. all the rice is * or expended బియ్యమంతా అయిపోయినది. inside * తిప్పి. he turned the coat inside * ఆ వొళ్ళాయను తిప్పినాడు. the

regulation is not * yet ఆ చట్టము యింకా బయటరాలేదు. you are * in your reckoning నీవు యెంచడములో తప్పినావు. * upon you నీ ముఖము మండ. bring the books *into this room ఆ పుస్తకములను బయట యీ యింట్లోకి తే. the flames burst * జ్వలించినది, మంట యెత్తినది. he burst * a laughing పకపక నవ్వినాడు. he called * కేకవేసినాడు, బొబ్బలు పెట్టినాడు. he called * to them saying that he would come నేను వస్తానని అరిచినాడు. he called them * వాండ్లను బయటికి రమ్మని పిలిచినాడు. he called * upon them regarding this యిందున గురించి వాండ్లను దూషించినాడు, కూకలుపెట్టినాడు. they cried * upon him for this యిందున గురించి వాణ్ని ఛీయన్నారు. to draw * బయటికి యీడ్చుట. he drew the wire * కమ్మి సాగదీసినాడు. he drew the secret * ఆ రహస్యమును వెళ్ళదీసినాడు. to drive * వెళ్ళగొట్టుట. he drove the dog * కుక్కను వెళ్ళగొట్టినాడు. he drove me * in his carriage నన్ను తన బండిలో యెక్కించుకొని పోయినాడు. when he found this * వాడు దీన్ని కనుక్కొన్నప్పుడు. to go * or be extinguished ఆరిపోవుట, మలిగిపోవుట. the light went * దీపము ఆరిపోయినది. mangoes go * in July ఆషాఢ నెలలో మామిడిపండ్ల కాలము అయిపోతున్నది. to kick * or sprawl తన్నుకొనుట. to knock * రాలగొట్టుట. they knocked his teeth * వాడి పండ్లను రాలగొట్టినారు. to look * for or search వెతుకుట or expect యెదురు చూచుట. he made * the account or statement ఆ లెక్కను తయారు చేసినాడు. I could not make * his hand writing వాడి అక్షరములను చదవలేకపోయినాను. I made * the meaning at last తుదను ఆ అర్థాన్ని కనుక్కొంటిని. to pluck * పీకుట. he pulled his sword * కత్తిని దూసుకొన్నాడు. he pushed * into the deep పడవను నీళ్లలోకి తీసుకొని పోయినాడు. to put * or extend చాచుట. he put * his hand చెయి చాచినాడు వాడి చెయ్యి తెరిచినది. the ship put * to sea వాడ సముద్రమునకు పోయినది. he rooted * the plant చెట్టును పెరికినాడు. he sat * the trial ఆ విచారణ ఆఖరు ఆయ్యేదాకా వుండినాడు. he sent them * వాండ్లను పొగనంపినాడు. he set * the table మేజను తయారు చేసినాడు. they shared the field * నేలను పంచినారు. you should speak * స్పుటముగా మాట్లాడు. he took * a rupee వొక రూపాయను బయట యెత్తినాడు. he wrote * the letter ఆ జాబును యెత్తి వ్రాసినాడు, ఆ జాబుకు నకలు వ్రాసినాడు. * and * పరిపూర్ణముగా. this is * and * the best యిది సర్వోత్తమము. this is * and * wrong యిది బొత్తిగా తప్పు. murder will * ఖూని దాగదు. * upon such a decision ఆ తీర్పు మండ. he * argued them వీడు చెప్పే న్యాయములో వాండ్లరిది అడిగిపోయినది. he * ran me పరుగెత్తడములో నన్ను మించినాడు. he * talked me నన్ను నోరెత్తనియ్యకుండా మాట్లాడినాడు.

Out of, *prep.* లోనుంచి. he went of the house యింట్లోనుంచి పోయినాడు, యింటి బయటికి పోయినాడు. he drank out of the bottle బుడ్డితో తాగినాడు. he did it when I was out of the way నేను లేనిసమయములో చేసినాడు. out of all bounds అపరిమితముగా. out of these things which are yours? వీటిలో నీవి యేవి. he drew the nail out of the wall ఆ యీదిని పెరికినాడు. juice ran out of the fruit ఆ పండు యొక్క రసము కారిపోయినది. fish out of water నీళ్లలో నుంచి బయట యెత్తివేసిన చేప. get out of the way తొలుగు, దోవవియ్యి. I got out of his way వాడికి తొలిగినాను. తప్పించుకొన్నాను. he went out of his way to abuse them వాండ్లను తిట్టడానకు వొక అవకాశము చేసుకొన్నాడు. a very out of the way place వొకమూల, వొక కొనలో. he lives in an out of the way place వాడు వొక మూలలో కాపురము వున్నాడు. nine out of ten are bad పది యింటిలో తొమ్మిది చెడ్డవి. out of charity ధర్మముగా, పుణ్యానికి. he did this out of love for you నీమీద దయవల్ల దాన్ని చేసినాడు. out of shame సిగ్గువల్ల he did it out of wantonness పనికిమాలి దీన్ని చేసినాడు. that is out of the question అది వల్ల కాదు. this is quite out of reason యిది యెంతమాత్రము న్యాయము కాదు. the lute is out of tune ఆ వీణె అపస్వరముగా వున్నది. a love story in a book of divinity is out of taste వేదాంతగ్రంథములో శృంగారకథ వుండడము విరసము. it is out of

my reach అది నాకు అందదు. he put out of the way కరగా పెట్టినాడు, దాచినాడు. that word is now out of use ఆ మాట యిప్పుడు వాడికలేదు. he was out of favour వాడు దయకు దూరుడై వుంచెను. this man's head is out of proportion వాడి తల శరీరమునకు తగినదికాదు, అనగా ప్రమాణదమైనది. he is out of employment కొలువు లేక వున్నాడు. a man who is out of money రూకలు లేనివాడు. are you out of your senses? నీకు తెలివితప్పినదా. he was out of patience at hearing this యిది విని రేగినాడు. he was out of breath వాడికి వూపిరి తిరగలేదు, గుక్కతిరగలేదు. he was quite out of countenance వాడికి ముఖము చెల్లలేదు. the books are out of order ఆ పుస్తకాలు అబందరగా వున్నవి. I was out of order yesterday or out of sorts yesterday నిన్న నాకు వొళ్ళు వొకతీరుగా వుండినది, అనగా నలుకువగా వుండినది. his bowels are out of order వాడికి కడుపు వెళ్ళుతున్నది. it is out of my power అది నా వల్లకాదు. an out of the way *book* అపరూప గ్రంథము. the dead who are out of mind యెన్నడో చచ్చి యిప్పుడు జ్ఞాపకమునకు సహా రాని వాండ్లు. he is now out of his mind వాడికి చిత్తభ్రమ వచ్చినది. in times out of mind మరిచి పోయిన కాలమందు, అనగా బహుదినముల కిందట. he sat out of hearing వినరాని దూరములో వుండినాడు. he did it out of hand దాన్ని తక్షణము చేసినాడు. when they were out of sight వాండ్లు కనపడకపోగా. his head is now out of sight వాని తల యిప్పుడు అగుపడలేదు.

To Outact, oŭt-act', *v. a.* అతిగా చేసుట.

To outargue, *v. a.* నోరెత్తకుండాచేసుట. he *d them తాను చెప్పే న్యాయములవల్ల వాండ్లు చెప్పేదాన్ని అణిచి వేసినాడు.

To Outbalance, oŭt-bal'ance, *v. a.* అధికరించుట, మించుట. I *d him వాని కంటే నేను బరువుగా వుంటిని. this one reason *s all that you can say నీవు యెన్ని చెప్పినా యీ వొక మాటలో కొట్టుబడిపోతున్నవి.

To Outbid, oŭt-bid', *v.a.* పైగా అడుగుట, హెచ్చుగా అడుగుట. he outbade me వేలములో నేను అడిగిన దాని మీద హెచ్చుగా అడిగినాడు. they * each other అహమహమికగా వున్నారు.

Outbidding, *n. s.* అహమహమిక, పోటి.

To Outbrave, oŭt-brāve', *v. a.* మించుట. beauty that *d the moon చంద్రుణ్ని తిరస్కరించే సౌందర్యము.

To Outbrazen, *v. a.* యెదిరించి తిరస్కరించుట. she *ed him వాణ్ని యెదిరించి తిరస్కరించినది.

Outbreak, oŭt'brāk, *n. s.* or eruption కలహము, దడబడలు. you must be prepared against an * కలహము రాబోతున్నది నీవు హెచ్చరికగా వుండవలసినది, దడబడలు రాబోయ్యేటట్టు వున్నది భద్రము.

Outcast, oŭt'căst, *n s* భ్రష్టుడు. or pariar మాలవాడు, చండాలుడు. he is an * from his people వాడు కులభ్రష్టుడు.

Outcast, oŭt'căst, *adj.* వెళ్ళగొట్టబడ్డ, వెలివేయబడ్డ. the * tribes నీచ కులస్థులు, అనగా మాలవాండ్లు, మాదిగవాండ్లు, చెంచువాండ్లు, బోయవాండ్లు, యానాదివాండ్లు.

Outcry, oŭt'crȳ, *n.s.* అరుపు, కూత, మొర, బొబ్బలు. or auction వేలము. he held an * వేలము వేసినాడు.

To Outdo, oŭt-dû', *v. a.* మించుట. he has outdone his brother అన్నను మించినాడు.

Outer, oŭt'ĕr, *adj.* బయిటి,

Outermost, *adj.* బయిటి.

To Outface, oŭt-fāce', *v. a.* యెదిరించుట.

To Outgaze, *v. a.* చూడడములో మించుట. she *d him చూడడములో వాణ్ని గెలిచినది.

To Outgo, oŭt-gō', *v. a.* మించిపోవుట. he outwent me నన్ను మించి పోయినాడు. he outwent them in wickedness దుర్మార్గములో వాండ్లను మించినాడు

To Outgrow, oŭt-grō', *v. a.* యెదగడములో మించుట. he outgrew his strength తన బలానికి మించి పెరిగినాడు, అనగా అధికముగా పెరిగి సందున చిక్కినాడు. the child outgrew its clothes ఆ బిడ్డ పెరిగినది ఆ వుడుపు పట్టదు,

Out-house, *n. s.* విడిగావుండేయిల్లు. the house is old but the *s are new ఆ యిల్లు పాతదేగాని విడిగావుండే యిండ్లు, అనగా కొట్టి గుర్రపులాయము మొదలైనవి, కొత్తగా వున్నవి.

Outlandish, oŭt-land'ish, *adj.* పరదేశపు, వికారమైన, వింతైన, he wore an * dress వికారమైన

వ్వకుపు వేసుక న్నాడు. an * dialect వొక విశార మైన భాష.

To Outlast, *v. a.* ఆటివచ్చుట. a silk-dress will * a cotton dress గుడ్డకన్న పట్టుకట్టు తాళుకున్నది. my patience *ed his వాడికి విసికినది నాకు విసక లేదు, నేను తాళినాను వాడు తాళ లేక పోయినాడు.

Outlaw, out'law, *n. s.* బందిపోటు దొంగ, బందిపోటు దొంగ. ... మహాపాతకి. అడవి దొంగ. ధర్మ ... భ్రష్టప్రవర్తి ఫలానివాణ్ని పట్టు కొన్నవాడికి బహుమానము చేస్తామని ప్రకటన చేయ బడ్డ ఖూనివాడు. gypsies are *s యెరుకలవాండ్లు ... లోకబాహ్యులైన వాండ్లు కారు. The fox and the wolf are *s నక్క తోడేలు దుష్టజంతువులు.

To Outlaw, out'law, *v. a.* పట్టుకొన్నవాడికి బహుమానము ఇస్తామని చాటించుట. the magistrate *ed him మేజస్ట్రేటువారు వాణ్ని పట్టినవాడికి బహుమానము ఇస్తామని ప్రకటన చేసినారు.

Outlawry, out'law-ry, *n. s.* బహిష్కారము చేసినామని ... ఫలాని కొని పట్టుకొన్నవాడికి బహుమానము ఇస్తామనిగాను చేసిన ప్రకటన.

Outlay, *n. s.* ఖర్చు. వ్యయము.

Outlaying, *adj.* ... బయిటి. బయిటవుండే. an * village పట్నానికి బయిటవుండే గ్రామము.

To Outleap, out-leap', *v. a.* దుముకడములో మించుట. దాటి పోవుట దుముకుట.

Outlet, out'let, *n. s.* పొయ్యే దారి. వెలపలికి పొయ్యే దారి. ద్వారము. మార్గము. the window is an * for smoke పొగ బయిట పోవడానికి దారి.

Outline, out'line, *n. s.* ఆకారము, రూపు. he prepared an * of the picture ఆ పటము వ్రాయడానికై తైటిగీతలు వ్రాసినాడు. I will give you an * of the business ఆ సంగతిని మీకు సంక్షేపముగా చెప్పుతాను. the *s of these two hills are similar ఈ రెండు పర్వతముల యొక్క ఆకారములు ఒకటిగానే వున్నవి. the * of that hill is like a man's features ఆ కొండ యొక్క ఆకారము చూస్తే మనిషి మొకం వలెనే వున్నది.

To Outlive, out-live'. *v. a.* or survive వొకడు చచ్చిన తరువాత బ్రతికియుండుట. he *d his brother only two months వాడు అన్న చనిపోయిన వెనుక రెండు నెలలే బ్రతికివుండినాడు. he *d his son కొడుకు చచ్చిన తరువాత బ్రతికివుండినాడు.

Outliver, *n. s.* ... మిగిలినవాడు.

Outlying, out'ly-ing, *adj.* తైటవుండే అనగా the * villages తైటవుండే పల్లెలు.

To Outmarch, out-march', *v. s.* ముందుమించి పోవుట. we *ed them మేము వారికిముందు మించి పోయినాము.

To Outmeasure, out-mezh'ure. *v. a.* కొలతలో మించుట. this tent *s the old one పాత డేరా కన్న యిది పెద్దది.

Outmost, out'most, *adj.* తైటి.

To Outnumber, out-num'ber, *v. a.* సంఖ్యలో మించుట they * us మాకంటె వాండ్లు శానా మంది.

To Outpour, *v. a* పోసుట. an outpouring *n. s.* ప్రవాహము, ఉద్రేకము.

To Outrage, out'rage, *v. a.* దౌర్జన్యము చేసుట. these stories * decency ఈ కథలచేత మానము పోతున్నది.

Outrage, out'rage, *n. s.* దౌర్జన్యము, చలము. హఠము.

Outraged, *adj.* దౌర్జన్యము పొందిన, his feelings were *at seeing this దీన్ని చూచేటప్పటికి వాడికి నిండా అసహ్యము వచ్చినది.

Outrageous, out-ra'geus, *adj.* దౌర్జన్యమైన. పెద్ద. * behaviour దౌర్జన్యము, అగౌత్యము. * language నిష్ఠురములు, తిట్లు. an * price పెద్ద వెల. an * wind ప్రచండవాయువు.

Outrageously, *adv.* దౌర్జన్యముగా దుమారగల ముగా, ప్రచండముగా. this story was * long ఈ కథ యింతపొడవుగా వుండడము నిండా అఘో రము. it is * cold పాడుచలిగా వున్నది.

Outrageousness, *n. s.* దౌర్జన్యము, అగౌత్యము from the * of his language అతను చెప్పినమాటలు పెద్దవి గనుక.

Outre, *adj.* pronounced ootray విశారమైన, విపరీత మైన, వింతైన.

Outrider, *n. s.* వెంట వచ్చే తురుపు సవారు. there was a carriage with four *s వొకబండిన్ని అందు తోకూడా నలుగురు తురుపు సవారులున్ను వుండిరి.

Outrigger, *n. s.* పనసమాను, అనగా పడవపొలగ కుండా పక్కను కట్టేమాను.

Outright, out-rit', *adv.* at once, పరిష్కారముగా తొత్తిగా. this is * false ఇది పట్టి అబద్ధము. he was * dead వాడు తొత్తిగా చచ్చెను.

To Outrival, *v. a.* మించుట. a face that *s the moon చంద్రుడిన్ని మించిన ముఖము.

Outrivalling, *adj.* (or excelling) మించిన, అతిశయించే.

To Outroar, oŭt-rór', *v. a.* అరవడములో మించుట. the guns *ed the thunder ఆ ఫిరంగులు వురుములను మించినవి.

To Outroot, oŭt-rût', *v. a.* పెల్లగించుట. నిమూలము చేసుట.

To Outrun, oŭt run', *v. a.* పరుగెత్తడములో మించుట. he outran his funds ఆస్తికిమించిన వ్యయము చేసినాడు.

To Outsail, oŭt-sāl'. *v a* ముందుమించుట. that ship *ed us ఆ వాడ మమ్మున మించి పోయినది.

Outset, *n. s.* ప్రారంభము. in the * మొదట, ఆరంభములో, ఆదిని.

To Outshine, oŭt-shīne', *v. a.* ప్రకాశములో మించుట, అధికముగా ప్రకాశించుట. he *s all the other poets కవుల సందరిని మించినాడు.

Outside, oŭt'sīde, *n. s.* వెలుపల, బైట, బైట పక్క. on the * of house ఇంటిబైట. ten rupees at the * పది రూపాయలకు మించక. the * of the house is new ఆ యింటికి బైటతట్టు కొత్తగా వున్నది.

Outside, oŭt'sīde, *adj.* బైటి, వెలపటి, పై. * friendship పై స్నేహము.

Outside, oŭt'sīde, *adv.* బైటికి, వెలుపలికి, పైకి the house was painted white * ఆ యింటికి బైట తెలుపు పూసి వుండినది.

To Outsit, oŭt-sit', *v. a.* కూచుండడములో మించుట. I outsat him వాడు లేచేమట్టుకు నేను లేవలేదు వాడు లేచిన తరువాత నేను లేచినాను

Outskirts, *n. s.* of a town పూరిబైట ప్రదేశము.

To Outsleep, oŭt-slēp', *v. a.* నిద్రలో మించుట the child outslept me బిడ్డ నా కంటె అధికముగా నిద్రపోయినది.

Outspeaking, *n. s.* (honesty, bluntness) నిష్కపట్యము.

Outspoken, *adj.* (blunt, plain, honest) సాదా.

Outspread, oŭt-spred', *n s.* విస్తారత, ప్రాచుర్యము. this tended to the * of the religion ఇందువల్ల ఆ మతము ప్రచురమైనది.

Outspread, oŭt-spred', *adj.* చాపిన విప్పుకొన్న. with * arms చేతులు బారచాపుకొని. with * wings రెక్కలు విప్పుకొని.

Outstand, *v s.* ప్రతిఘటించుట, ఎదిరించుట she outstood all he could say వాడు యెంత చెప్పినా తిరస్కరించినది.

Outstanding, *adj.* చేతికి కుదరని, చెల్లకవుండే, వసూలు కాని. money still * ఇంకా వసూలుకాని రూకలు. an * balance పాతబాకీ

To Outstare, *v. a.* రెప్పవేయక పూరితె చూడడములో మించుట. she *d him వాడ్ని పూరితెచూచి తల వంచుకొనేటట్టు చేసినది.

Outstation, *n. s.* బైటిపారా, పల్లెటూరు.

Outstretch oŭt-stretch', *n s.* చాపడము. this was an * of authority ఇది తన అధికారమునకు అధికముగా చేసినపని.

Outstretched, *adj.* చాచిన. with an * arm చెయి చాచుకొని.

To Outstrip, oŭt-strip', *v. a.* మించుట, పరుగెత్తడములో మించుట. he has * ped them in wickedness దుర్మార్గతములో వాండ్లను మించినాడు.

To Outswear, oŭt-swâr', *v. a.* ప్రమాణము చేయడములో మించుట. his witness outswore mine ప్రమాణము చేయడములో వాడి సాక్షులు నాసాక్షులను మించినారు.

To Out-talk, oŭt-tâlk', *v. a.* నోరెత్తనియ్యకుండా మాట్లాడుట.

Outturn, *n s.* కనుబడి.

To Outvie, oŭt-vie', *v a.* ప్రకాశించడములో మించుట, తిరస్కరించుట, గెలుచుట.

To Outvote, oŭt-vote' *v. a.* బహుమంది వోట పక్షముగా పలికి వోడగొట్టుట. they*d us బహుమందిలో వోటిగా పలికిన మా మాటను పడగొట్టినారు.

To Outwalk, oŭt-wâk', *v. a.* నడవడములో మించుట.

Outward, oŭt'wărd, *adj.* పై, బైటి, బాహ్యమైన, splendour పై ఐంభము, the * man కాయము శరీరము.

Outwardly, *adv.* పైకి, బైటికి, బాహ్యముగా.

Outwards, oŭt' wărds, *adv.* బైటికై. a door that opens * బైటికి తెరిచే తలుపు.

To Outwear, oŭt-wâr', *v. a.* అధికముగా కట్టుకాకుట, silk *s cotton నూలు కన్న పట్టుకట్టు కాకు

ఱున్నది.

To Outweigh, out-wā', *v. a.* అధికముగా తూగుట భారములో అతిశయించుట. iron *s wood కొయ్యకన్న యినుము బరువుగా వుంటున్నది. this argument *s all he could say వాడు చెప్పేదానికంతా యీ వొక న్యాయమే చాలును. this *s all objections ఆ యాక్షేపణలకంతా యిది చాలును.

To Outwit, out wit', *v. a.* మోసపుచ్చుట. దగా చేసుట. they *ted me in this ఇందులో నన్ను గడ్డి తినిపించినారు.

Outwitted, *adj.* మోసపోయిన. వోడిపోయిన.

Outwork, out' wurk, *n. s.* కోట వెలుపటి బురుజులు అగడ్త మొదలైనవి.

Oval, ō'val, *adj.* అండాకారమైన. గుడ్డుయొక్క ఆకారముగా వుండే. బాదంకాయ రూపుగావుండే. she had an * face దాని ముఖము మర్రి ఆకు ఆకారముగా వుండెను.

Ovary ō'va-ry, *n. s.* కడుపులో గర్భము నిలిచే స్థలము.

Ovation, ō-va'shon, *n. s.* ఉత్సవము. అనగా కొద్ది జయమును గురించిన ఉత్సవము.

Oven, uvn, *n. s.* రొట్టెలుకాల్చే పొయ్యి. an * for pottery ఆవము.

Parsing, *n. s.* శబ్దలక్షణమును వివరించి చెప్పడము, కర్తృ కర్మ క్రియ అన్వయాకాంక్షలు చెప్పడము.

Parsley, pârs'lé, *n.s.* కొత్తిమిరివంటి వొక కూరాకు, అజామోద.

Parsnip, pârs'nip, *n s.* తినడానకు అర్హమైన వొక విధమైన గడ్డ.

Parson, pârsn, *n. s.* పాదరి, పురోహితుడు.

Parsonage, pârsn'âge, *n. s.* పాదిరివుండేయిల్లు, పాదిరి యొక్క మాన్యము.

Part, pârt, *n. s.* భాగము, అంశము, పాలు. this is in * decided యిది కొంచెము మట్టుకు తీరినది. he paid it * in money and * in jewels దాన్ని కొంత రొక్కముగా కొంత నగలుగా యిచ్చినాడు. he wrote * of this and his brother wrote the rest అందులో వాడు కొంచెము వ్రాసినాడు కడమ వాడి తమ్ముడు వ్రాసినాడు. money given in * payment కొంతమట్టుకు చెల్లించిన రూకలు. I took his * నేను అతనిపక్షమైనాను. this house forms a * of his estate యీ యిల్లు అతనిఆస్తిలో చేరినది. God being on our మనకు దైవ సహాయము వున్నది గనుక. This lawyer spoke on my * నా తరపున ఆ లాయరు మాట్లాడివున్నాడు. In this * of the country. యీ ప్రాంత్యములో. It is not my * to teach him. వాడికి చదువుచెప్పడము నా పనికాదు. a man of parts ప్రజ్ఞావంతుడు, in this business he shewed his excellent parts యీ పనిలో వాడిప్రజ్ఞను చూపినాడు. Natural parts or genital parts. లింగము, ఉపస్థ. he travelled through foreign parts. పరదేశ సంచారము చేసినాడు. In the lower parts of the earth భూమిలో నిండా అడుగున. the vital * ఆయువుపట్టు. Parts of speech భాషాభాగములు. అనగా నామవాచక క్రియావ్యయాది భేదములు. God fashioned them in all their parts దేవుడు వాండ్ల సమస్త అవయవములను సృజించెను. Perfect in all its parts సర్వాంగ సంపన్నమైన in all parts అంతటా. the book was sold in parts ఆ గ్రంథమును పంచికలుగా అమ్మినారు. a tenth * పదో భాగము. or the tenth * canto of the Bhagavatam దశమ స్కంధము. the sixteenth * of unity వీసము. she played the * of Sakuntala అది శకుంతల వేషము కట్టినది. he played the * of Minister వాడు మంత్రిగా ప్రవర్తించినాడు. he played the * of a father to them వాండ్లకు తండ్రివలె వుండినాడు. it is your part to protect me నన్ను రక్షించేభారము తమది. I for my * consented నేనైతే వొప్పినాను నామట్టుకు వొప్పినాను. I for my * do not know నేనైతే యెరగను. It is not your * to blame them వాండ్లను అనడము నీకు ధర్మముకాదు. without any suspicion on their * వాండ్లకు అనుమానము లేక. this will stand you in good * యిది నీకు సఫలమౌను. this was my advice and he took it in good * నేను చెప్పినందుకు వాడు కోపగించుకోలేదు. most * of them వాటిలో కాజామట్టుకు.

To Part, pârt. *v. a.* పంచుట, విభజించుట, భాగించుట, ఎడబాపుట. when death *ed them చావు వాండ్లను యెడబాపినప్పుడు the ocean *s us from him వాడికీ మాకు సముద్రము అడ్డముగా వున్నది. he * ed the dogs కుక్కలను తొలగ తీసినాడు. she *ed her hair పాపట తీసినది. a ditch *s our gardens ఒక కాలవ మాతోటలను విభాగిస్తున్నది, అనగా వారి తోటకున్ను మాతోటకున్ను నడమ వొక కాలవ వున్నది.

To part, pârt, *v. n* వీడుట వూడుట, ఎడబాయుట. when we * ed he gave me this మేము యెడబాసేటప్పుడు దీన్ని నాకు యిచ్చినాడు. at ten feet from the ground the tree *ed into three

branches భూమినుంచి పది అడుగులకు పైన ఆ చెట్టు మూడుపంగలుగా పోయి వున్నది. here the road *s ఇక్కడ దోవచీలుతున్నది. in the earthquake the wall * ed భూకంపములో గోడ విచ్చినది, బీటక బారినది. when the rope * ed దారము తెగినప్పుడు. to prevent the paper from * ing he used gum ఆ కాకితము పూడి రాకుండా గోందువేసినాడు. he * ed with the house ఆ యింటిని విడిచిపెట్టినాడు, అమ్మివేసినాడు. యిచ్చివేసినాడు. she was unwilling to * with her child బిడ్డను యెడబాయడానికి దానికి మనసులేదు. he will not * with the horse వాడు ఆ గుర్రాన్ని యివ్వడు. విడవడు.

To Partake, pär-täke', *v. n.* భాగి అవుట. they partook of my joy నాతోటిపాటు సంతోషించిరి. they partook of my sorrow నాతో కూడా వ్యసన పడిరి. they partook of my food నాతో కూడా భోజనము చేసినారు. he partook of the food ఆరగించినాడు, తిన్నాడు. this * s of the nature of oil ఇది కొంతమట్టుకు నూనెవలె వున్నది. they who love God * of his nature దేవుణ్ని విశ్వసించే వారికి దైవాంశము వస్తున్నది. they who * of labour share the prize కష్టానికి యెవరు పాలుపడుతారో వాండ్లు కీర్తికిన్ని పాలు పడుదురు. I do not * of your sentiments regarding this ఇందున గురించి నీకు అట్లా తోచినదిగాని నాకు అట్లా తోచలేదు. the cat *s of the nature of the tiger పిల్లి పులివాడగా వున్నది. they partook with him వాడితోటిపాటు అనుభవించినారు.

Partaker, pär'täkĕ'r, *n. s.* భాగి, సహభోగి.

Parted, *adj.* ఎడబాసిన, విభక్తమైన, వేరుపడ్డ, విరిగి తెగిన.

Pater Noster, *n. s.* The Lord's prayer, ఈశ్వర ప్రార్థన. ఇది క్రీస్తు వారి మంత్రముపేరు.

Parterre, pär-tärre', *n. s.* తోటలో పూలచెట్లువేసే ప్రదేశము.

Partial, pâr'shal, *adj.* incomplete పక్షపాతమైన, అసంపూర్ణమైన. this medicine gave * relief ఈమందుచేత కొంత వాసి అయినది. there was a * engagement but not a general battle కొందరు జగడముచేసినారు గాని అందరున్ను యేకీభవించి యుద్ధము చేయలేదు. I made a * examination of this దీన్ని కొంతమట్టుకు విమర్శించినాను. * rains ఖండవర్షములు. * headache ఒంటి తలనొప్పి. parrots are * to chillies చిలకలకు మిరపకాయలు యిష్టము. they look upon him with a * eye వాడి మీద నిండా పక్షముగా చూచినారు. the witness was * ఆ సాక్షి పక్షపాతిగా వుండినాడు. he is not * to ridding * వాడికి సవారి యిష్టములేదు. he knew how * I was to you నాకు నీ యందు యెంత విశ్వాసము వుండెనో అది వాడికి తెలుసును.

Partiality, pär-shi-al'i-ty, *n. s.* పక్షపాతము. or favour దయ, కటాక్షము.

Partially, *adv.* పక్షపాతముగా, అసమగ్రముగా. he decided * పక్షపాతముగా తీర్పు యిచ్చినాడు. the work is * finished ఆ పని కొంత మట్టుకు అయినది. hills * covered with snow కొంత మట్టుకు మంచు మూసుకొన్న కొండలు.

To Participate, pär-tic'i-pāte, *v. n.* అనుభవించుట, భాగిఅవుట. they *d in his kindness వీరియందున్న వాడి అనుగ్రహము వచ్చినది. he *d in the profits of this దీని యొక్క లాభము అతనికిన్ని చెందినది. he *d in my joy నాతోటి పాటు సంతోషించెను.

Participation, pär-tic-i-pā'shon, *n. s.* అనుభవము. this prevented my * in the estate ఇందువల్ల ఆ యాస్తిలో నాకు భాగము లేక పోయినది.

Participator, *n. s.* అనుభోగి, సహానుభోగి.

Participial, *adj.* అసమాపక క్రియా సంబంధమైన.

Participle, pâr'ti-ciple, *n. s.* అసమాపక క్రియ. present * వర్తమాన అసమాపక క్రియ. going పోతూ, writing వ్రాస్తూ. passive * కర్మణ్యర్థక అసమాపక క్రియ. beaten కొట్టబడ్డ. eaten తినబడ్డ, seen చూడబడ్డ.

Particle, pâr'ti-cle, *n. s.* అణువు. కణము, లేశము. నలుసు. not a * of reason రవంతైనా న్యాయము లేదు. *s of glass గాజుపొడి. *s of sweat చెమట బిందువులు. he has not eaten a * of food వాడు రవంతైనా తినలేదు. the food contained *s of dirt ఆ యన్నములో నలుసులు వున్నవి. in grammar "while, just" &c. అట, అంట, గదా, ఇత్యాద్యవ్యయములు.

Particoloured, *adj.* చిత్రవర్ణములుగల, నానా వర్ణములు గల.

Particular, păr-tic'ŭ-lar, *adj.* విశేషమైన, ముఖ్యమైన. if he mentions a * house వాడు ఫలాని యిల్లని చెప్పే పక్షమందు he appeared in a very * dress వాడు వొక వింత వుడుపును వేసుకొని వచ్చెను. there is no * news మరి యేమి విశేష సమాచారములేదు. I want a * account of that అందున గురించి నాకు తఫసీలు వారి లెక్క కావలసి వున్నది. he was very * in his instructions వాడు ఆయా ఆజ్ఞలను నిండా వివరముగా చేసినాడు. you must be more * in writing to him వాడికి నీవు వ్రాయడములో నిండా శ్రద్ధముగా వుండవలసినది. he is excessively * వాడిది మహా సున్నితము. in * ముఖ్యముగా. for * reasons కొన్ని హేతువుల వల్ల.

Particular, păr-tic'ŭ-lar, *n. s.* విశేషము. విషయము. the *s వివరములు. the two houses are alike in all *s ఆ రెండిండ్లు అన్ని విషయములలో నున్ను వొకటే మచ్చుగా వున్నవి.

Particularity, păr-tic-ŭ-lar'i-ty, *n. s.* వివరము. వైషమ్యము. something peculiar వింత.

To Particularize, păr-tic'ŭ-lar-ĭze, *v. a.* వివరించుట, విశదపరచుట. he did not * any one street ఫలాని వీధియని వుద్దేశించలేదు.

Particularly, păr-tic'ŭ-lar-ly, *adv.* విశేషముగా ముఖ్యముగా. he is not * clever వాడు అంత ఘట్టివాడు కాడు. or minutely పరిష్కారముగా.

Partisan, pâr'ti-ṡan, *n. s.* పక్షస్థుడు, పక్షముగా వుండేవాడు. the Queen's *s రాణి పక్షముగా వుండేవాండ్లు. a sort of weapon పెద్దబల్లెము. నేజా.

Partition, păr-tish'on, *n s.* or dividing of an estate &c. విభజనము, విభాగము. a deed of * పాలీఖత్తు. there was a * across the room ఆ యింటికి అడ్డముగా ఆవరణము వుండినది, మరుగు వుండినది. a * in a box అర. one box has *s, the other has none వొక పెట్టెలో అరలు వున్నవి, మరి వొక పెట్టెలో లేవు. the panes of glass are fixed in the *s of the window ఆ కిటికీ తలుపు నడిమి అంతస్థులలో అద్దపుబిళ్ళలు బిగించబడి యున్నవి.

To Partition, păr-tish'on, *v. a* విభజించుట, భాగించుట.

Partizan, *n s.* see Partisan.

Partlet, pâr't'let, *n. s.* కోడికి తిమ్మ్మ దన్నట్టు పెట్టకోడికి పెట్టిన పేరు.

Partly, pâr't'ly, *adv.* కొంత, కొంతమట్టుకు. he paid it * in gold and * in grain వాన్ని కొంత రొక్కముగా కొంత ధాన్యముగా యిచ్చినాడు. he was * persuaded కొంతమట్టుకు దోవకు వచ్చినాడు.

Partner, pâr't'nĕr, *n. s.* పాలికాపు, పాలివాడు. his * in life అతనిభార్య. her * ఆమె మొగుడు. *s at cards కాకితాలాటలో వొక పుద్దిగా వుండే వాండ్లు. in dancing జతగా ఆడే మనిషి.

Partnership, pâr't'nĕr-ship, *n s.* పాలికాపుతనము జతగా వుండడము. a shop help in * పాలుగా పెట్టుకొన్న అంగడి.

Partook, păr-tŭk', the *past* of Partake. See To Partake.

Partridge, pâr'tridġe, *n. s.* కౌజు అనే పక్షి, తిత్తిరి. the francoline * చాతకపక్షి, నేల నెమలి.

Parturient, păr-tū'ri-ent, *adj.* ప్రసవించే.

Parturition, *n. s.* ప్రసవము, కాన్పు. a woman in * ప్రసూత స్త్రీ.

Party, pâr't'y, *n. s.* కక్ష. తెగ. a * of people కొందరు, పదిమంది. a * of police men పదిమంది పోలీసు బంట్రోతులు. or entertainment విందు, విందుకువచ్చినవాండ్లు. we went on a pleasure * వనవిహారమునకు పోతిమి. we went on a water * పడవలమీద విహారముగా పోతిమి. we went on a bathing * స్నానము చేయడానికి పోతిమి. he gave them a * వాండ్లకు విందుచేసినాడు. he too was of the * వాండ్లతోకూడా అతడున్ను వుండెను. were you of the *? వాండ్లతో నీవున్ను వుంటివా. he was a * in the theft వీడును ఆ దొంగతనములో కలిసినాడు. one of our * మాలో వొకడు. one of two litigants వ్యాజ్యగాడు. both parties ఉభయ్రతులు, ఉభయవాదులు. the opposite * యెదిరి, ప్రతివాది. * feeling స్వపక్షస్థాభిమానము. he spoke to the * or person ఆ మనిషితో మాట్లాడినాడు. I thought myself the offended * అన్యాయమును పొందినది నేనేనని అనుకొన్నాను.

Party-coloured, pâr't'y-cul-urd, *adj.* నానా వర్ణములుగల, చిత్రవర్ణమైన.

Party-man, *n. s.* తనపక్షమే పక్షమని సాధించేవాడు.

Party-wall, *n. s.* రెండిండ్లకు నడిమిగోడ.

Pas, *n. s.* (French word for dignity) గౌరవము, గురుత్వము.

Paschal, pas'cal, *adj.* Easter అనే పండుగ సంబంధమైన.

Pasquin, pas'quin, *n. s.* (a proper name) పాస్క్విన్ గాడు. యిది తెనాలి రామలింగడివంటి ఒకమనిషి పేరు.

Pasquinade, pass-quin-ade', *n. s.* దూషణపద్యము, దూషణపత్రిక.

To Pass, păss, *v. n.* పోవుట, వెళ్లుట, గడుచుట, జరుగుట, దాటుట, చెల్లుట. as I was * ing by this road నేను యీ దోవను పోతూవుండగా. before one week *ed వొకవారము కాకమునుపే, much money * es through his hands వాడి చేతిగుండా బహురూకలు వ్రయమౌతున్నవి. this money *es there యీ రూకలు అక్కడ చెల్లుతున్నవి. this story will not * యీకథకు పనిరాదు. he * ed for her son దానికొడుకు అనిపించుకున్నాడు. he *es for a learned man పండితుడనిపించుకొంటాడు. do you know what *ed between the parties? వారికి వీరికి యేమి జరిగినదో నీకు తెలుసునా. he let the opportunity * సమయాన్ని విడిచిపెట్టినాడు. let it * కాని, చింతలేదు. the fever * ed away జ్వరము విడిచిపోయినది. when youth *ed away యౌవనము తీరేటప్పటికి. గడిచేటప్పటికి. after the law *ed చట్టముపుట్టిన తరువాత. God brought this to * దేవుడు దీన్ని జరిపించినాడు. it came to * that he broke his arm వాడిచెయ్యి విరిగేటట్టు సంభవించినది, ఘటించినది. his words came to * వాడు చెప్పినట్టే ఆయెను. he * ed over the field ఆ పొలము దాటినాడు the army *ed over the river ఆ దండు యేరు దాటినది. the water * es through the cloth గుడ్డలో నీళ్ళు దిగుతున్నవి. they *es close under wall ఆ గోడ వోరగా పోయినారు. hey * ? హూ మంత్రకాళీ మాయకాళీ.

To Pass, păss, *v. a.* దాటుట, సంభవించుట. I *ed ten days there అక్కడ పదిదినాలు గడిపితిని. he *ed three nights without sleep నిద్రలేక మూడు రాత్రిళ్ళు గడిపినాడు. the army *ed the river ఆ దండు యేరుదాటినది. he *ed the cord round the tree ఆ చెట్టుని చుట్టుముట్టు పోనిచ్చినాడు. they *ed the ball down the field ఆ గుండును అంచున మీద పొలమును దాటించిరి. * me that book ఆ పుస్తకాన్ని వొకరిచేత వొకరు అందుకొని నాకు యియ్యండి. he *ed blood వాడికి నెత్తురు ప్రవర్తులు అయినవి. he *ed blood in urine వానికి మూత్రద్వారములో నెత్తురుపడ్డది. this *ed all bounds యిది మట్టు మీరినది. they *ed a law వొకచట్టము పుట్టించినారు, చట్టము చేసినారు. he *ed my accounts నా లెక్కలను వొప్పుకొన్నాడు, మంజూరు చేసినాడు. the bridge *es the river ఆ యేటికి వారిధి వున్నది. that road *es my garden ఆబాట మాయింటి వెంబడిగా పోతున్నది. this story *es all belief యీమాట నమ్మికను అతిక్రమిస్తున్నది అనగా నమ్మకూడనిదిగా వున్నది. the river *es this hill ఆ యేరు యీకొండప్రక్కన పారుతున్నది. after the sun *ed the meridian మధ్యాహ్నమైన తరువాత. he *ed the river యేరుదాటినాడు. when the cart *ed his house రథము వాడింటిని దాటినప్పుడు. he *ed four hours in reading this దీన్ని చదువుతూ నాలుగు గడియలు కాలక్షేపము చేసినాడు. he *ed his examination పరీక్ష యిచ్చినాడు. he *ed by this story ఆకథను విడిచిపెట్టినాడు. he *ed by the fault తప్పును మన్నించినాడు. he *ed the poem off as being his యీ కావ్యము తాను చెప్పినదనిపించినాడు. he *ed over this fact దీన్ని వుపేక్షగా విడిచిపెట్టినాడు, దాటవేసినాడు. they *ed a hot iron over his leg వాడికి కాలిమీద వాతవేసినారు. he *ed over this slightly దీన్ని తేలికగా విడిచిపెట్టినాడు. he *ed the rupee upon me as silver యిది వెండిరూపాయి అని నాకు తగలకట్టినాడు. he *ed the cord through the hole ఆ బొందలో దారమును దూర్చినాడు. he *ed the thread through the eye of the needle సూదిలో దారమును గుచ్చినాడు. I *ed my word for him అతనికి పూట బడ్డాను, జామీను పడ్డాను.

Pass, păss, *n. s.* a narrow entrance సందు. between hills కనము. a permission or *port రహదారి. a * for goods రహానా, రహదారి. he made a * at me with his sword కత్తితో పొడవవచ్చినాడు. things came to this * that he and his wife separated వాడు వాడి పెండ్లాము యెడబాసే గతివచ్చినది. matters have reached a fine

* విస్తైనగతి వచ్చినది.

Passable, păss'a-ble, *adj.* or ordinary సామాన్యమైన, సాధారణమైన. (that can be passee, as) the ford is * now యిప్పుడు యేటిరేవున దిగిపోవచ్చును. the ford is not now * యిప్పుడు యేటిలో దిగి పోకూడదు.

Passage, păss'āge, *n. s.* or journey ప్రయాణము. during my * to England నేను యింగిలండుకు పోతూవుండగా. they had a good * వాండ్లు సుఖముగా పోయిచేరిరి. he made a * through the rock కొండలో దోవచేసినాడు. they opposed his * వాణ్ని పోనియ్యక అడ్డగించిరి. a bird of * శీతకాలము వొకదేశములో యెండకాలము వొకదేశములో వుండేపక్షి. a * in a house నడవ. the plum stuck in the * of his throat and killed him ఆ పండు గొంతులో అడ్డుకొని చచ్చినాడు. they refused me * నన్ను పోనియ్యక అడ్డగించినారు. the enemy cut off our * శత్రువులు మమ్మును పోనియ్యక అడ్డగించిరి. subterraneous * భూమిలోని సురంగము. road, way బాట, దోవ, దారి. they dug the earth to cleara * for the water నీళ్ళు పోవడానకు కాలవలో పూడిక యెత్తినారు. a * in poetry స్థలము, ప్రకరణము. ప్రమేయము. there were some curious *s in his life వాని ఆయుస్సులో కొన్ని అతిశయములు సంభవించినవి. a * boat నడదోన. * money వాడకేవు, నడవకూలి. he took his * in that vessel ప్రయాణానికి ఆవాడను మాట్లాడుకొన్నాడు.

Passenger, păss'en-jer, *n. s.* బాటసారి. పాంథుడు. పథికుడు, ముసాఫిరి. the ship had thirty *s ఆవాడలో ముప్పైమంది ప్రయాణము పొయ్యేవాండ్లుండిరి.

Passer-by, *n. s.* దోవ బట్టుకొని పొయ్యేవాడు, దోవను పొయ్యేవాడు.

Passibility, pas-si-bil'i-ty, *n. s.* (the power of suffering.) సహనము, ఓరిమి, ఓపిక, సహిష్ణుత.

Passible, pas'si-ble, *adj.* (that can suffer) ఓరిమిగల, ఓపికగల, సహిష్ణువైన.

Passim, *adv.* అడుగడుగుకు, అన్నిచోట్ల.

Passing, *adj.* దాటే, * occurrences సంభవించేపనులు she was * beautiful అతి సుందరవతి. * well మిక్కిలిచక్కగా.

Passing-bell, păss'ing-bell', *n. s.* or knell చావు ఘంట.

Passion, pash'on, *n. s.* రసము, గుణము. we ought not to give way to our *s మనము కామక్రోధాదులకు యెడము యివ్వరాదు. God is devoid of *s దేవుడు కామక్రోధాది రహితుడు. you ought to put a check on your *s నీవు కామక్రోధాదులను అణచవలెను. a description of the passions నవరస వర్ణనము. anger, fury, rage. ఆగ్రహము. he was in a * రేగినాడు. ఆగ్రహముగా వుండినాడు. he put her in a * దాన్ని రేచినాడు. దానికి ఆగ్రహము వచ్చేటట్టు చేసినాడు. he put himself in a * ఆగ్రహము తెచ్చుకొన్నాడు. evil *s అరిషడ్వర్గములు. borne away or hurried along by his *s కోపపరవశుడై, కామపరవశుడై. a story that moves the *s మనసు కరిగించే కథ. the * of love or the gentle * or the tender * శృంగార రసము, మోహము. the * of lust మోహావేశము. eagerness ఆతురము. he has a * for reading వాడికి చదువుమీద ఆశగా వున్నది. వానికి చదువుమీద వొక ఆవేశము పుట్టినది. the * of envy అసూయ గుణము. a * of weeping వెర్రి యేడుపు. zeal, ardour ఆశ, పాశము. Dryden says "To an exact perfection they have brought The *action* love, the * is forgot" మోహము యొక్క చేష్టలను సరిగ్గా వర్ణించినారుగాని మోహరసమును విడిచిపెట్టినారు. In Acts XIV. 15. We also are men of like *s with yourselves మీవలెనే మేమున్ను పంచేంద్రియబద్ధులై వున్నాము.(అహా మపియుష్మాద్యశో సుఖదుఃఖభోగినో మనుష్యా. A†) This word also is used to signify the last suffering of the Redeemer of the world ప్రపంచోద్ధారకుడైన క్రీస్తుయొక్క మరణవేదన. after his * (Acts. I. 3.) దుఃఖభోగాత్పరం. A†.

Passionate, pash'on-āte, *adj.* తీవ్రమైన, ఉద్రేకముగల, రేగే, ఆగ్రహముగల. ardent in affection, సాహసమైన. See Juan IV. 27. a * person కోపిష్ఠి, పూరికె మండిపడేవాడు. * expressions దీనాలాపములు.

Passionately, pash'on-āte-ly, *adv.* ఉద్రేకముగా, ఆగ్రహముగా, దైన్యముగా.

Passionateness, *n. s.* ఉద్రేకము, ఆగ్రహము, దైన్యము. from the * of his language వాడి మాటల

శైవ్యతవల్ల.

Passion-flower. n. s. జుమికి పువ్వు.

Passionless, adj విరాగియైన, విరక్తిగల.

Passion-week, pash'on-wēk, n. s. Easter అనే పండుగకు తొలివారము.

Passive, pas'sive, adj. పూరకె వుండే. నిశ్చేష్టితుడైన, శాంతిమిగల. they did as they pleased and I remained * వారి యిష్టము వచ్చినట్టు చేశారు, నేను పూరకె వుంటిని. in grammar కర్మణి. the * voice కర్మణిప్రయోగము. a state of * obedience శాంతి. charity is an active virtue: endurance and temperance are * virtues ధర్మము ఆచరణరూపమైన గుణము. సహనమున్ను మితమున్ను అనుభవరూపమైన గుణములు.

Passively, pas'sive-ly, adv. పూరకె, విధేయుడై.

Passiveness, pas'sive-ness, n. s. నిశ్చేష్టత, విధేయత, శమనము.

Passover, pȧss'ō-vĕr, n.s. వొక పండుగ పేరు. (The Sanscrit Telugu and Greek versions retain the Hebrew word pascha).

Passport, pȧss'pōrt, n. s. రహదారి, రవానా. the ambassador demanded his *s రాయభారి పోవడానికి శలవు యిమ్మన్నాడు.

Past, pȧst, (participial adj.) పోయిన, గడిచిన, గతమైన. for a long time * బహుకాలమునుంచి. in the year * నిరుడు. the * tense of a verb భూతకాలము. when he was * the church గుడిని దాటినప్పుడు. this is * all hope యిందున గురించి యికను ఆశలేదు, యిది నిరాశచేనుకో తలసినది. he is * teaching వాడికి నేర్పడము వ్యర్థము. it is * noon మధ్యాహ్నోత్తరము it is * the proper time సమయము తప్పినది. * finding out బోధగమ్యం A† Rom. XI. 33.

Past, pȧst, n. s. గతించిన కాలము.

Past, pȧst, pref. పైనకు. she bore a child when she was * age వయసు చెల్లిన పైనకు బిడ్డను కన్నది. a woman * bearing కాన్పు వుడిగిన స్త్రీ. at half * ten పదిన్నర ఘంటకు.

Paste, pāste, n. s. నీళ్ళుపోసి కలిపిన పిండి. * made of clay and water పిసికినమన్ను. * made of tamarind seeds చింత అంబలి, బందన. a * diamond మాయవజ్రము. * shoe-buckles తరుపులు చెక్కిన చెప్పులు బొక్కులు. * used as soap నున్నిపిండి, నలుగుపిండి.

To Paste, pāste, v. a. అంబలితో అంటించుట, బందనతో అంటించుట.

Pasteboard, pāste'bōrd, n.s. కాకితముతో చేసిన అట్ట.

Pastern, pȧs'tern, n.s. గుర్రపుకాలిలో వొక భాగము, అనగా గుర్రపు గొరిశకున్ను పైకీలుకున్ను నడమ పల్లగా వుండే భాగము. దీనికి బందాలు వేస్తారు. పిఛాడి కట్టుతారు.

Pastile, n. s సాంబ్రాణివత్తి.

Pastime, pȧs'tīme, n. s. ఆట, వేడుక, వినోదము. పరియాచకము. to take * ఆట్లాడుట he did it for * పూరకె చేసినాడు, వేడుకకు చేసినాడు.

Pastor, pȧs'tor, n. s. ఉపదేశకుడు, గురువు.

Pastoral, pȧs'tor-al, adj. వన సంబంధమైన, గురువు సంబంధమైన. a * country గొర్రెలు పశువులు మేసే అడవి దేశము. * poetry గోపికాగీతల వంటి పదములు. he leads a * life వాడు వన సంచారము చేసేవాడు. a * scene అడివిపట్టు. the * care is entrusted to him వాడికి గురుపుస్త్వము వచ్చివున్నది. a * letter శ్రీముఖము. a * visit in a diocese శిష్య సంచారము.

Pastoral, pȧs'tor-al, n. s. వొకవిధమైన శృంగార కావ్యము, వనవిహార విషయమైన కావ్యము.

Pastry, pāst'ry, n. s పిండివంట, ఫలహారము, మిఠాయి.

Pastry-cook, pāst'ry-cŭk, n. s. పిండివంటలుచేసేవాడు.

Pasturage, pȧs'tūr-āje, n.s. పశువులుమేసే పొలము.

Pasture, pȧs'tūre, n. s. మేత ఆహారము, పశువులు మేసే పొలము.

To Pasture, pȧs'tūre, v. a. మేపుట.

To Pasture, pȧs'tūre, v. n. మేసుట.

Pasty, pas'ty, n. s. పిండివంట. a venison * పిండిలో పొదిగి పక్వము చేసిన లేడి మాంసము.

Pat, pat, adj. తగిన, పొందికైన, అనువైన. a * remark తగిన వుదాహారణ.

Pat, pat. n. s. తట్టు. the tiger killed him at a single * ఆ పులి వాణ్ని వొకతట్టు తట్టి చంపినది. a * of butter వెన్న ముద్ద.

To Pat, pat, v. a. తట్టుట. she was patting the child బిడ్డను తట్టుతూ వుండినది.

Patarero, n. s. చిన్న పిరంగి.

Patch, patch, n. s. అతుకు, మాసిక. a * as an or-

nament on the face తిలకము, బొట్టు.

To Patch, patch, *v. a.* అతుకువేయుట, మాసిక వేయుట. he *ed the old cloth with new పాతగుడ్డకు క్రొత్తగుడ్డను అతుకు వేసినాడు. he *ed up this business యీ పనిని పిచ్చిగా బనాయించినాడు. he *ed up the business wretchedly ఆ పనిని దిక్కుమాలిన రీతిగా కుదిర్చినాడు.

To Patch, patch, *v. n.* బొట్టుపెట్టుకొనుట. she *es అది బొట్టు పెట్టుకొంటున్నది.

Patched, *adj.* అతుకువేసిన, మాసికవేసిన. a * cloth అతుకువేసినగుడ్డ. a * up story పిచ్చిగా బనాయించిన కథ. a * up business ఐబ్బుగా తీరిన పని.

Patcherry, *n. s.* (Indian word for suburbs) పేట.

Patch-work, *n. s.* మాసికలతో కుట్టినపని. a * pillow నానా వర్ణములుగల గుడ్డలను అతుకులువేసి కుట్టిన తలగడ.

Pate, pāte, *n. s.* తల, నెత్తి. shallow *d తెలివి మాలిన, బదుద్దైన, మొద్దైన. bald *d బట్టతలగా వుండే.

Patent, pat'ent, *n. s.* the letters or deed granting a privilege నూతన కల్పనాధికార పత్రిక, అనగా వింతగా వొకడు వొక వస్తువును చేసిచూపి ఆ మాదిరి వస్తువును వాడే చేసి అమ్మవలసినదే గాని మరెవ్వరున్ను కూడదని పోలీసువారివద్ద తీసుకొనే కౌలు. letters * అధికార పత్రిక, ప్రసిద్ధ పత్రిక. a * of nobility సన్నదు, పర్వానా.

Patent, pat'ent, *adj.* స్వతంత్రముగల. * locks స్వతంత్ర బీగములు. * knives స్వతంత్రకత్తులు. evident, clear, public, open ప్రసిద్ధమైన, స్పష్టమైన. fine, superior in workmanship శ్రేష్ఠమైన, లోకోత్తరమైన. the proofs of this assertion are * యీ మాటకు దృష్టాంతములు స్పష్టముగా వున్నవి. See the preceding word.

Patented, *adj.* స్వతంత్ర పత్రికగల వాడివల్ల చేయబడ్డ. యిది నిండామశబ్దము కాదు. See *n. s.* patent.

Patentee, pat-en-tēe', *n. s.* స్వతంత్ర పత్రిక గలవాడు. See Patent, *n. s.*

Paternal, pa-ter'nal, *adj.* పితృసంబంధమైన. the * estate పితురార్జితము. * affection పితృవాత్సల్యము, అనగా తండ్రికి బిడ్డలయందు వుండే విశ్వాసము.

Paternity, *n. s.* పితృత్వము. this disproved his * యిందువల్ల అతని పితృత్వము రుజువుకాలేదు, యిందువల్ల అతడు తండ్రి కాడని రుజువైనది. they gave the * to him అతని యందు పితృత్వమును స్థాపించిరి.

Paternoster, *n. s.* హేస్వర్గస్థ పితః ఇత్యాది ప్రార్థనా వాక్యము.

Path, păth, *n. s.* దారి, త్రోవ. he bent his * towards the hill ఆ కొండవైపుగా పోయినాడు. the starry * వియత్పథము. a foot * కాలిత్రోవ.

Pathetic, pa-thet'ic, **Pathetical**, *adj.* మనస్సును కరిగించే, శోకముపుట్టించే. యేడ్పువచ్చే. a very * story యేడ్పువచ్చే కథ.

Pathetically, pa-thet'ic-al-ly, *adv.* శోకజనకముగా. he described this very * దీన్ని శోకరసముగా వర్ణించినాడు.

Pathless, păth'less *adj.* త్రోవలేని. * wilderness దారిలేని అడవి.

Pathology, pa-thol'ō-ġy, *n. s.* రోగలక్షణ శాస్త్రము.

Pathos, pā'thos, *n. s.* రసము. శోకరసము. the * of this story is very great యిందులో శోకరసము బహునిండావున్నది.

Pathway, păth'wā, *n. s.* కాలిత్రోవ.

Patience, pā'shence, *n. s.* సహనము, శాంతము. వోర్పు, వోపిక, క్షాంతి. (in Rom. v. 4.) ధైర్యము. A†. you must exercise * నీవు తాళుకోవలెను, ఆతురపడరాదు. have * తాళు, ఆతురపడక, త్వరపడక. I have no * with him నేను వాడితో పడలేను. he lost his * రేగినాడు, కోపము వచ్చినది. to take * వోర్చుట. this tires my * యిందుచేత నాప్రాణము విసికినది. he tired their * వాండ్లకు చిదరపుట్టేటట్టు చేసినాడు.

Patient, pā'shent, *adj.* ఓర్పుగల, సహనముగల, శాంత. సహించే.

Patient, pā'-shent, *n. s.* రోగి, the doctor visited his *s వైద్యుడు తాను వైద్యముచేసే రోగుల వద్దకి పోయినాడు. I was a * yesterday నిన్న నాకు వొళ్ళు బాగావుండలేదు.

Patiently, pā'shent-ly *adv.* ఓర్పుగా. సహనముగా శాంతిగా.

Patly, pat'ly, *adv.* ఒప్పు, తగి, పొందికగా.

Patness, *n. s.* ఒప్పిదము, పొందిక.

Patois, *n. s.* యాసమాటలు.

Patriarch, pā'tri'-ărc, *n. s.* మూల పురుషుడు, కూటస్థుడు, గోత్రకునకుడు. or priest ప్రధాన గురువు.

Patriarchal, pā-tri-ârc'al, *adj.* కృతయుగ సంబంధ మైన, పూర్వకాలపు. in * times కృతయుగమందు his appearance is * వాడిన్ని చూస్తే కృతయుగపు మనిషివలె వున్నాడు.

Patriarchate, pā-tri-ârc'āte, *n. s.* గురుపీఠము, గురుపీఠముతో చేరినదేశము.

patrician, pa-trish'an, *n. s.* శ్రేష్ఠ కులస్థుడు, కులీనుడు.

Patrimonial, pat-ri-mōn'yal, *adj.* పితృసంబంధ మైన. estate పితురార్జితము.

Patrimony, pat'ri-mon-y, *n. s.* పితురార్జితము

Patriot, pā'tri-ot, *n. s.* స్వదేశాభిమాని, స్వదేశక్షేమమును కోరేవాడు. he is a fellow * of mine అతడు నా స్వదేశస్థుడు. Wesley (Works IV. 57.) uses Red hot patriots for Political Disturbers: and in page 58 he uses "True Patriot" for "An honest man."

Patriotic, pat-ri-ot'ic, *adj.* స్వదేశక్షేమమునుకోరే. his * endeavours వాడు స్వదేశమునకై పడే పాట్లు. the Greeks తమదేశముకొరకు పోరాడే వాండ్లు.

Patriotically, *adv.* స్వదేశాభిమానముగలవాడై, స్వాభిమానముగా.

Patriotism, pā'tri-ot-işm, *n. s.* స్వదేశాభిమానము.

Patritistic, *adj.* (imitated from the Fathers) పౌరాణిక మైన, అర్షమైన, నడమంత్రపు.

Patristicalism, *n. s.* పురాణములే ముఖ్యమనేమతము అనగా అనాదిమతమునకు విరుద్ధమైనది.

Patrol, pa-trōl', *n. s.* గస్తు, రోంద, ప్రహరి తిరగడము, నగరశోధన, గ్రామాదులలో రాత్రిపూట తిరిగే పోలీసువాండ్లు.

To Patrol, pa-trōl', *v. n.* పారా తిరుగుట, గస్తు వచ్చుట,

Patron, pā'tron, *n. s.* రక్షకుడు, పరిపాలకుడు, ప్రాపకుడు, ఉపకారి. the *s of this hospital యీ ఆస్పత్రిని పరిపాలించేవాండ్లు. all the *s of learning విద్యాభివృద్ధికొరకు పాటుపడేవాండ్లు. a * saint కులదేవత, ఇలవేల్పు.

Patronage, pat'ron-āje, *n. s.* పాలన సంరక్షకత్వము ప్రాపకము, ఆదరువు, సీమతో వారగుడికి పాదిరిని యేర్పరచే స్వాతంత్ర్యము.

Patroness, pā'tron-ess, *n. s.* సంరక్షకురాలు, యిష్టదేవత, యిలువేల్పు. the usual praise is తల్లి.

To Patronise, pat'rō-nīze, *v. a.* సంరక్షించుట, కాపాడుట.

Patronymic, pat-rō-nym'ic, *n. s.* యింటిపేరు.

Pattens, *n. s.* అడుగున యినపవుంగరము వేసిన వొక విధమైన రప్పాకుకట్టె. యిది ఆడవాండ్లు తొడుక్కునేటిది.

To Patter, pat'tĕr, *v. n.* చినుకులు పటపటమని పడుట.

To Patter, pat'tĕr, *v. a.* or repeat rapidly దడదడమని చదువుట.

Pattern, pat'tĕrn, *n. s.* మాదిరి, నమూనా. rose * కమల దళాకారముగా వుండే. make it according to this * దాన్ని యీమాదిరి ప్రకారము చెయ్యి. they took * by him వాడిమాదిరిగా నడచుకొన్నారు. she is a * of all virtues సర్వగుణ సంపన్నురాలు.

Paucity, pâ'ci-ty, *n. s.* అల్పత్వము, కొద్ది. from the * of books పుస్తకములు కొంచెముగా వుండేటందువల్ల. there was a * of urine మూత్రము మట్టుపడ్డది తగ్గినది.

Paun, *n. s.* (an Indian word) తమలపాకు.

Paunch, pânsh, *n. s.* బొజ్జ, పొట్ట.

Pauper, pâ'pĕr, *n. s.* దరిద్రుడు, తిరిపుడు. he laid a suit in forma pauperis వాడు పావరులో వ్యాజ్యము తెచ్చినాడు.

Pauperism, *n. s.* తిరిపత్వము, బీదరికము.

Pause, pâze, *n. s.* నిలుపు, విరామము. in reading he made a * చదువుతూవుండి కొంచెము నిలిపినాడు. there was a * in the storm గాలివాన కొంచెము నిలిచినది. without * నడమనిలుపక, అవిరామముగా.

To Pause, pâze, *v. n.* రవంత నిలుచుట, కొంచెము తాకుట, నిదానించుట. the ant *s in going along చీమ నిలిచి నిలిచి పోతున్నది.

To Pave, pāve, *v. a.* రాళ్ళుపరుచుట, తలవరుసవేయుట. he *d the room ఆయింటికి రాళ్ళుపరిచినాడు. this letter *d the way to a reconciliation యీజాబువల్ల సమాధానమునకు వొకదోవ యేర్పడ్డది. this *d the way to victory జయించడానకు యిది సాధనము అయినది.

Pavé, *n. s.* (that is, the pavement, French) రాళ్లు పరిచినఘాట. A nymph of the * పూరలంజ.

Pavement, pāve'ment. *n. s.* తళవరస. రాళ్ళు పరవడము.

Pavilion, pa-vil'yon, *n. s.* మంటపము, కేళిగృహము, చవికె, గుడారము.

Paving, *n. s.* రాళ్ళు పరవడము, తలవరస. a * stone బండరాయి, పెద్దచాపరాయి.

Paw, pâ. *n. s.* పాదము. (properly a foot without a hoof) అనగా పులి,పిల్లి, కుక్క, ఎలుక, కోతి, యీలాంటి జంతువులయొక్క పాదము. he washed his *s వాడి పాదుచేతులను కడుక్కొన్నాడు.

Paw, pâ, *adj.* (nasty) అసహ్యమైన * words పాడుకూతలు.

To Paw, pâ: *v. a.* కాళ్లతో కొట్టుట. the cat *ed and killed the snake ఆ పిల్లి పామును కాలితో కొట్టిచంపినది. the horse *ed the ground ఆ గుర్రము నేలను కాలితో గీచినది. do not * this book యీపుస్తకాన్ని నలిపి పాడుచెయ్యక.

Pawn, pân. *n. s.* చదరంగములో బంటు. or pledge కుదువ. he put the jewels in * నగలను కుదువ పెట్టినాడు. he took the jewels out of * ఆ నగలను కుదువ విడిపించుకొన్నాడు. he lends on * వాడు కుదువపెట్టుకొని రూకలుయిస్తాడు.

To Pawn, pân, *v. a.* కుదువపెట్టుట, తాకట్టుపెట్టుట. I will * my reputation upon it అట్లా కాకుంటే నన్ను ఛీయను. I will * my life this is the case యిది అబద్ధమైతే నా తల యిస్తాను.

Pawnbroker, pân'brō-kēr, *n. s.* కుదువ పెట్టుకొని అప్పుయిచ్చేవాడు.

Pawpaw, *n. s.* బొప్పాయిపండు.

To pay, pā, *v. a.* చెల్లించుట, యిచ్చుట. he paid the debt అప్పుతీర్చినాడు. he did not * the revenue వాడు ఆ పన్ను కట్టలేదు. did he * the fine? వాడు అపరాధమును యిచ్చినాడా. he paid his servants నౌకరులకు జీతా లిచ్చినాడు. did he * you? నీకు యివ్వవలసినది యిచ్చినాడా. I will *him for this trick వాడు చేసిన మోసానికి తగిన శిక్ష చేస్తాను. he paid attention to this దీన్ని బాగా విచారించినాడు. I will * implicit obedience to your orders తమ ఆజ్ఞను శిరసావహింతును. if you do not do this you will * the penalty నీవు దీన్ని యిట్లాచేయకుంటే వచ్చినదాన్ని అనుభవింతువు. you will * the penalty of your life నీప్రాణానికి వచ్చును. he paid for his folly వాడి అవివేకానికి తగిన ప్రాయశ్చిత్తము కలిగినది. I went to * him my respects ఆయన దర్శనానికి వెళ్ళినాను. they paid this tribute to his virtues ఆయన యోగ్యతను యెరిగి దీన్ని చేసినారు. he paid the debt of nature చచ్చినాడు. they paid him in his own coin బదులుకు బదులు చేసినారు. to * or daub with pitch కీలు పూసుట. this business will not * యీపని నిష్ఫలము.

Pay, pā, *n. s.* కూలి, జీతము, సంబళము.

Payable, pā'a-ble, *adj.* యివ్వవలసిన, చెల్లించవలసిన.

Payday. *n. s.* జీతముయిచ్చే దినము.

Paymaster, *n. s* జీతముయిచ్చే అధికారము.

Payment, pā'ment, *n. s.* చెల్లించడము. చెల్లు. he obtained * వాడికి రూకలు చెల్లినవి. he paid it at four *s దాన్ని నాలుగు తడవలుగా యిచ్చినారు.

Pea, pē, *n. s.* బటాని. it was the size of a * బటానిగింజంత వుండినది. the heart * బుడ్డకాకరచెట్టుకాయ. See Pease. the chick * శనగలు.

Peace, pēce, *n. s.* సమాధానము, శాంతము, నెమ్మది. we live in * here యిక్కడ క్షేమముగా వున్నాము, సౌఖ్యముగా వున్నాము. at that time they were at * with us అప్పట్లో వాండ్లకు మాకు కలహము లేక వుండినది. he made * with us మాతో రాజీపడ్డాడు. he made a ruinous * with them రాజీనామావల్ల చెడిపోయినాడు. a breach of the * కలహము, పోరు, కొట్లాట. he committed a breach of the * కలహము చేసినాడు, దుర్మార్గము చేసినాడు. they were friends with us both in * and in war యుద్ధమునున్ను యుద్ధము లేనప్పుడున్ను మాకు విహితులుగా వుండిరి. at present we are at * with them యిప్పట్లో మాకు వాండ్లకు కలహములేదు. times of * యుద్ధము లేక సమాధానముగా వుండే కాలము. they sued for * శరణు కొచ్చినారు. a treaty of * శపథం రాజీనామా. a disturber of the * కలహగాడు. తంటాకోరు. at last they made * తుదకు సంధిపడ్డారు, సమాధానపడ్డారు, రాజీఅయినారు. the * lasted ten years పదియేండ్లు కలహము లేకుండా వుండెను. go in * భయములేదు, క్షేమమువెళ్లు, నెమ్మదిగాపో. a man of * శాంతుడు. he held his * పూరక

పుంచెను, నోరె త్తక పుంచెను. a justice of the * పోలీసు బంట్రోతు. they bound him over to keep the * కలహము చేయకుండా వుండేటట్టు వాడివద్ద జామీను పుచ్చుకొన్నారు. they swore the * against him వీణ్ని భద్రము చేయకుంటే మా ప్రాణానికి వచ్చునని సత్యము చేసిరి. a * officer పోలీసు బంట్రోతు. Peace! Be still సద్దు. * be with you మీకు క్షేమము కలుగుగాక. కుశలము కలుగుగాక.

Peaceable, pēće'a-ble, *adj.* శాంతమైన, నిమ్మళమైన, తిన్నని. a * man సాత్వికుడు. he took * possession of the house ఆ యింటిని నిరాటంకముగా స్వాధీనము చేసుకొన్నాడు. * times జగడము లేనికాలము. a * dwelling తొందరలేని యిల్లు రచ్చలేని యిల్లు.

Peaceableness, pēće'a-ble-ness, *n. s.* శాంతము, నెమ్మది. from the * of his life అతడు సాత్వికుడు గనుక. from the * of their disposition వాండ్లు శాంతులు గనుక.

Peaceably, pēće'a-bly, *adv.* సమాధానముగా, శాంతముగా, నెమ్మదిగా, రచ్చలేకుండా.

Peaceful, pēće'fŭl, *adj.* శాంతమైన నెమ్మదిగా వుండే.

Peacefully, *adv.* శాంతముగా, నెమ్మదిగా, నిమ్మళముగా.

Peacefulness, *n.s.* శాంతము, నెమ్మది, నిమ్మళము.

Peacemarker, *n. s.* సంధిచేసేవాడు, రాజీచేసేవాడు.

Peacemaking, *n. s.* సంధి, రాజీ, సమాధానము.

Peach, pēch, *n. s.* దొండపండువలె యెర్రగా వుండే వొక దివ్యమైనపండు. దీన్ని శప్తాలుపండు అంటారు.

To Peach, pēch, *v. n.* బయిటవేసుట, అనగా తనకు తెలిసిన మర్మమును ద్రోహముగా బయిటపెట్టుట. Carlyle uses this word in Cromwell. Vol. 2, p. 477.

Peach-coloured, pēch'cul-urd, *adj.* or Pink యెర్రని.

Peachick, pē'chick', *n. s.* నెమలిపిల్ల.

Peacock, pē'cock, *n. s.* నెమలి. the eyes in the *'s tail నెమలిరెక్క కండ్లు. the flower called *'s pride సీమతంగేడు పువ్వు.

Pea-green, *n. s.* (the colour of duck weed) నీళ్ళ మీద్ది పాచివన్నె.

Peahen, pē'hen', *n. s.* ఆడనెమలి.

Peak, pēk, *n. s.* పర్వతశిఖరము. కొన.

Peaked, *adj.* కూచిగా వుండే. a * face or picked face అక్కులు చెక్కులు అంటుకొని పోయిన ముఖము.

Peal, pēl, *n. s.* మహాధ్వని, మోత. a * of thunder ఉరుము. a * of bells సప్తస్వరక్రమముగా వాగే ఘంటలనాదము. a * of abuse వొక ఫెళఫెళాతిట్లు. there was a * of guns ఫిరంగులు వొకదఫెగా వాగినవి. a * of laughter పకపకమని నవ్వేనవ్వు.

To Peal, pēl, *v. n.* మోగుట, వాగుట. the *ing echoes మహత్తైన ప్రతిధ్వని.

Pear, pār, *n. s.* వొకవిధమైనపండు. యిది ముంత మామిడిపండు ఆకారముగా వుంటున్నది. a *shaped pearl కోసముత్యము గొగ్గిముత్యము. the prickly * or Cactus used in hedges నాగజెముడు. See Perch.

Pearl, perl, *n. s.* ముత్యము. an artificial * చిప్ప ముత్యము. mother of * ముత్యపుచిప్ప. a round * ఆణిముత్యము. * fishery ముత్యాలసలాపము. the weight by which *s are estimated చవ్వ. * ash రోతిబూడిదె, అనగా వొకవిధమైన సముద్రపు నామకస్సము. her eyes dropping liquid * జలమయమైన ముత్యములను కార్చుతూ వుండే దాని కండ్లు. * barley శ్రేష్ఠమైన కాశీబియ్యము.

Pearled, *adj.* ముత్యములతో అలంకరించబడ్డ. * ear-rings ముత్యాలు కట్టిన తొగడలు.

Pearly, perl'y, *adj.* ముత్యాలవంటి ధావళ్యమైన. * teeth ముత్యాలవంటి పండ్లు.

Peas, *n. s. plu.* బటాణీలు.

Peasant, peś'ant, *n. s.* కాపు, కాపువాడు.

Peasantry, peś'ant-ry, *n. s.* కాపువాండ్లు.

Pease, pēśe, *n. s.* గింజలు, పప్పు. * pudding వండిన పప్పు.

Peashell, pē'shell', *n. s.* బటాణిపొట్టు.

Peat, pēt, *n. s.* (Pet or favourite) See Pet.

Pebble, peb'ble, *n. s.* సన్నరాయి, మొరపరాయి, మున్నటి గుండురాయి.

Pebbled, *adj.* సన్నరాళ్లుగల, మొరపరాళ్లుగల.

Pebbly, peb'bly, *adj.* సన్నరాళ్ళమయమైన, మొరపరాళ్ళ మయమైన.

Peccability, pec-ca-bil'i-ty, *n. s.* అపరాధిత్వము.

Peccable, pec'ca-ble, *adj.* అపరాధియైన.

Peccadillo, pec-ca-dil'lō, *n. s.* అల్పదోషము, కొద్ది

తప్పు.

Peccant, pec'cant, *adj.* అపరాధి, దోషి, పాపి, చెడ్డదైన. * humours విషనీరు * part దుర్బలముగా వుండే భాగము.

Peccavi, *interj.* అపరాధిని అపరాధిని. he cried * అపరాధిని అపరాధిని యన్నాడు.

Peck, peck, *n. s.* తూములో నాలుగో భాగము. a * troubles దుఃఖసాగరము.

To Peck, peck, *v. n.* పక్షి ముక్కుతో పొడుచుట, పక్షి ముక్కుతో యేరుకొని తినుట. the bird *ed at my hand ఆ పక్షి ముక్కుతో నాచేతిమీద పొడిచినది. the bird was *ing up the grain ఆ పక్షి గింజలను యేరుకొని తింటూ వుండినది.

Peckish, *adj.* hungry (a vulgar word.) ఆకలిగల.

Pectoral, pec'tor-al, *adj.* రొమ్మునంబంధమైన.

To Peculate, *n. a.* అపహరించుట.

Peculation, pec-ū-lā'shon, *n. s.* అపహరించడము.

Peculator, *n. s.* అపహరించేవాడు.

Peculiar, pė-cūl'yar, *adj.* విశేషమైన, ముఖ్యమైన, విశారమైన. this name is * to this caste యీ పేరు యీ జాతికి మాత్రమే కలదు. these birds are * to this country యీ దేశానికి యీ పక్షులు విశేషము. యీ పక్షులు యీ దేశములోనే కలవు. the జందెము is far from * to bramins జంధ్యము బ్రాహ్మణులకే విశేషమనేదిలేదు, అనగా యితరులకు కూడా కద్దని భావము. making silk is * to one insect యీ పురుగు వొకటే పట్టును కలగచేస్తున్నది. a gentle phrase for vile, bad; thus, a man of * temper వీడు విజాతియ్యమైన గుణము కలవాడు. వొకతీరుమనిషి. విశారమైన మనిషి.

Peculiarity, pė-cū-li-ar'i-ty, *n. s.* విశేషము. this trade has some peculiarities యీ వర్తకములో కొన్ని విశేషములు వున్నవి.

Peculiarly, pė-cūl'yar-ly, *adv.* విశేషముగా, కేవలము. he is * situated వాడు వొకవిచిత్రమైన స్థితిలో వున్నాడు. * difficult అతికష్టమైన.

Pecuniary, pė-cūn'yar-y, *adj.* ద్రవ్యసంబంధమైన, ధనసంబంధమైన. * arrangement రూకల బందోబస్తు. * affairs రూకలతో చేరిన వ్యాపారము.

Pedagogue, ped'a-gog, *n. s.* చదువుల అయ్యవారు, ఉపాధ్యాయులు, యిది యిప్పట్లో తిరస్కార శబ్దమై పోయినది.

A Pedal, (in a piano) *n. s.* Piano అనే యింగ్లీషు పిటారియొక్క కాలు, దీన్ని తొక్కితే తంబురయొక్క తిరగాను తిగించినట్టు స్వరభేదము కలుగుతున్నది.

Pedant, ped'ant, *n. s.* తానే పండితుడని గర్వపడే వాడు, పిచ్చిపాండిత్యము గలవాడు.

Pedantic, pė-dan'tic, *adj.* పిచ్చి పాండిత్యపు. * expressions పిచ్చి పాండిత్యపు మాటలు.

Pedantry, ped'ant-ry, *n. s.* పిచ్చి పాండిత్యము.

Pedling, *adj.* నీచమైన, తుచ్ఛమైన, చిల్లర. a * trade అల్పవర్తకము See Pedlar.

Pedestal, ped'es-tal, *n. s.* పీఠము, విగ్రహాము యొక్క గాని, స్తంభముయొక్క గాని పీఠము.

Pedestrian, *n. s.* పాదచారి. a good * బాగా నడిచేవాడు.

Pedestrianism, *n. s.* బాగానడిచేశక్తి. he was celabrated in * వాడు బాగా నడిచే వాడని ప్రసిద్ధి.

Pedicle, ped'i-cle, *n. s.* తొడిమె, వృంతము.

Pedigree, ped'i-grėe, *n. s.* వంశము, వంశావళి, వంశ పారంపర్యము. he was of high * వాడు గొప్ప వంశస్థుడు.

Pediment, ped'i-ment, *n. s.* గృహాముంటి పాదులకు పైని ముఖ భాగమందు అందముగా కట్టినుండేటిది.

Pedlar, Pedler, ped'lėr, *n. s.* అల్పవర్తకుడు, ఆకోరు మొదలైన పూసలు తిరిగి అమ్మే వర్తకుడు.

Pedlery, ped'lėr-y, *n. s.* అల్పవర్తకము, వీపుమీద మోసుకొని వూరూరు తిరిగి అమ్మే వర్తకము. అట్లా అమ్మే సరుకులు.

Pedo-baptism, *n s.* శిశువుకు జ్ఞానస్నానముచేసే మతము.

Peek, See Peak, **Peeked,** See Peaked.

To Peel, pēl, *v. a.* తోలువొలుచుట, తోలుతీసుట.

To Peel off, *v n.* తోలువూడుట. the mortar *ed off the wall గార లేచి పోయినది.

Peel, pēl, *n. s.* తోలు, పట్ట. the * of an orange కిచ్చిలితోలు. the * of an onion నీరుల్లి పొట్టు. the * of a green mango మామిడికాయమీది చెక్కు. a baker's * రొట్టెలను పొయిలోవేసి యెత్తడానకై వుండే పెద్ద అతిగసపు వలకవంటి వొక వనిముట్టు.

Peelings, *n. s.* తోలు, పట్ట. of a cocoanut మట్ట.

To Peep, pēp, *v. n.* తొంగిచూచుట. he *ed into the well బావిలో తొంగిచూచినాడు. he *ed out of the well బావిలోనుంచి పైకి తొంగి చూచినాడు. a corner of the handkerchief *ed out ఆ మూలకొన బయిటికి వచ్చినది. బయిటికనుపడ్డది.

when the corn *s out of the ground మొలక యెత్తేటప్పుడు, మోసుయెత్తేటప్పుడు. the child's teeth are just *ing బిడ్డకు యిప్పుడే పండ్లు మొలుస్తవి. the tree *ed out of the well ఆ చెట్టు బావిలోనుంచి పైకి కండ్లు బడుతున్నది. he did not * abroad again for a week వారం దినాలుగా వాడు మళ్ళీ తలబయిట చూపలేదు.

Peep, pēp, *n. s.* మొదట కనుబడడము. at the * of day తెల్లవారకట్ల, ఉదయాన. I have had a * at the letter నేను ఆ జాబును చూచివున్నాను. give me a * నేను రవంత చూడని. I could not get a * at it దాన్ని నేను చూడడానికి వల్లకాలేదు.

Peephole, Peepinghole, *n. s.* తొంగిచూడడమునకై పెట్టి వుండే రంధ్రము.

Peepul, *n s.* (a tree in India) రావిచెట్టు, పిప్పలము.

Peer, pēr, *n. s* సముడు, తుల్యుడు. he has no * in learning విద్యలో ఆయన అసమానుడు. among his *s or equals తనతోటి పాటి వాండ్లలో, సరిసమానులలో. or Nobleman or * of the realm సంస్థానాధిపతి, కులీనుడు.

To Peer, pēr, *v. n* అగుపడుట, కనుబడుట, తొంగి చూచుట. that tree *s above the wall ఆ చెట్టు గోడకు పైగా కండ్లు బడుతున్నది. the mountains *ed above the clouds ఆ కొండలు మేఘాలకు పైగా కండ్లు బడ్డవి. he *ed into the well బావిలో తొంగి చూచినాడు.

Peerage, pēr'āje, *n. s.* Peer అనే పట్టము.

Peeress, pēr'ess, *n. s.* Peer అనే పట్టము గలవాని భార్య.

Peerless, pēr'less, *adj.* అసమానమైన.

Peerlessness, *n. s.* అసమానత.

Peevish, pē'vish, *adj.* చిటచిటలాడే, చిరచిరలాడే, ముండిపడే అసహ్యపడే, ముసురుమూతియైన. a man of * temper ముండిపడేవాడు. he was * ముండిపడ్డాడు.

Peevishly, *adv.* ముండిపడి.

Peevishness, pē'vish-ness, *n. s.* ముసురుమూతితనము, ముండిపడే గుణము.

Peewit, *n. s.* (a bird) గుడ్డికొక్కురాయి అనే పక్షి. See Plover.

Peg, peg, *n. s.* కొయ్యచీల, కూచము, గూటము, గసిక. of a lute వీణెయొక్క బిరడా. the * of a top బొంగరపుఆణి. a * in verse పాదపూర్ణకము. this is a mere * to hang a doubt on యిదివట్టిసాకు. he took them a * lower (Johnson) వాండ్ల గర్వము అణిగేటట్టు చేసినాడు. the nick-name of Margaret (Johnson) లక్ష్మి అనడానకు లచ్చి అన్నట్టు Margaret అనడానకు Peg అని అనడము కద్దు.

To Peg, peg, *v. a.* గూటము కొట్టుట, కొయ్యచీలతో బిగించుట. or cast a top బొంగరము వేసుట. or work పూనుకొని చేసుట.

Peg-top, *n. s.* బొంగరము, జాడుమట్టి వేసేటిది.

Pelf, pelf, *n. s.* ధనము, సంపత్తు, యిది నిందమాట.

Pelican, pel'i-can, *n. s.* (the smaller) గూడకొంగ, గూడబాతు. the larger చింకబాతు (Jerdon) దీకు బాతు? the one without a crest మొండిగోరపక్షి. the long legged * దేవరాయి కొంగ, కొల్లేటి కొంగ.

Pelisse, *n. s.* శైత్యవాసము.

Pellet, pel'let, *n. s.* ఉండ, వుండ. a * bow వుండవిల్లు.

Pellicle, pel'li-cle, *n. s.* పొర, పితోలు.

Pellitory, pel-li-tor-y, *n. s.* అక్కలకర్ర అనే మందు దినుసు. See proof in the Tariff.

Pellmell, pell'mell', *adv.* అల్లరిగా, దొమ్మిగా, గందరగోళముగా.

Pellucid, pel-lū'cid, *adj.* నిర్మలమైన, తేటైన, ప్రకాశమైన.

Pellucidity, *n. s.* నైర్మల్యము, నిర్మలత్వము, ప్రకాశము.

Pelt, pelt, *n. s.* తోలు, చర్మము.

To Pelt, pelt, *v. a.* రాళ్ళతో కొట్టుట. they *ed him with stones వాడిమీద రాళ్లు రువ్వినారు. he was *ing along the street వీధివెంట దబదబ పరుగెత్తుతూ వుండినాడు. a *ing shower జడివాన. *ing or trifling, petty స్వల్పమైన, అల్పమైన.

Peltmonger, pelt'mung-gěr, *n. s.* మృగచర్మములను అమ్మేవాడు.

Peltry, *n. s.* మృగచర్మములు, మృగచర్మముల వర్తకము.

Pelvis, pel'vis, *n. s.* కిగడుపు, పొత్తికడుపు.

Pembroke, *n. s.* ఒక వూరి పేరు. a * table మడుపు మేజాబల్ల.

Pen, pen, *n. s.* పేనా. a reed * కలము, లేఖిని. the

iron * with which they write on palm-leaves గంటము. for cattle దొడ్డి, పశువుల పెంటెము. to make a * పేనా చెక్కుట, కలము చెక్కుట. this was a mere slip of the * యిది వట్టి హస్తదోషము, చెయితప్పు. this is a work of a very able * యిది మహా ఘటికుడు వ్రాసినది. he is a very good penman ఆయన మంచి లేఖరి, మంచి కవి.

To Pen, pen, *v. a.* or to confine దొడ్డిలోకి తోలి మూసుట. or to write వ్రాసుట. have they any part in *ning those laws? యీ చట్టములు వ్రాయడములో వీండ్లెమైనా కలిసినారా.

Penal, pē'nal, *adj.* శిక్షావిషయమైన, దండనవిషయమైన. * laws దండనీతి. a * bond ముచ్చిలికా.

Penalty, pen'al-ty, *n.s.* శిక్ష, దండన, శాస్తి, ప్రాయశ్చిత్తము. to inflict a * శిక్షచేసుట. he suffered the extreme * of the law అంత్య శిక్షను పొంది నాడు, అనగా వురిదీయబడ్డాడు.

Penance, pen'ance, *n. s.* ప్రాయశ్చిత్తము, తపస్సు. చేసిన పాపమునకు పరిహారముగా విధించబడ్డ కాయ క్లేశాదికర్మము. annoyance, trouble, ఆయాసము, సంకటము. it is a perfect * to dine in his house వాడింట్లో కూడు తినడము పాకపీకులాట.

Pence, pence, *n. s.* the *plu.* of Penny పైసాలు, రేవులు, డబ్బులు. See Penny. Loss of * troubled him దుడ్డు పోగొట్టుకొని మొత్తుకొన్నాడు.

Penchant, *n. s.* ఆశ, భ్రాంతి.

Pencil, pen'cil, *n. s.* or wand శలాక, పుల్ల. to write with వ్రాసే పెన్సలు. a black lead * నల్లసీసపు పెన్సలు. a red lead * యెర్రసీసపు పెన్సలు. a slate * బలపము. a hair * or painter's brush తూలిక. a diamond * వజ్రశలాక. a * of rays చూరు కంతగుండా వచ్చే సూర్యుని వెలుగు. దీన్ని పొగకర్ర అంటారు.

To Pencil, pen'cil, *v. a.* వ్రాసుట, చిత్రము, వ్రాసుట.

Pencilled, *adj.* చిత్రముగా వ్రాసిన. this flower is finely * యీ పుష్పమును దివ్యముగా వ్రాసివున్నది.

Pencilling, *n. s.* చిత్రపని.

Pendant, pen'dant, *n. s.* earring చెవిని వేలాడే సొమ్ము. or flag ఆడోకవాటుగా వుండే చిన్నధ్వజపటము. this is merely a * to the former book యిది దానికి వట్టి వుపగ్రంథము, ఉపభాగము. or counterpart ప్రతి, యీడు, జత. this is a * to his former conduct యిది వాడు మునుపు చేసిన పనికి తోడుగా వున్నది.

Pendent, pen'dent, *adj.* వేలాడే.

Pending, pend'ing, *adj.* జరిగే while the suit was * ఆ వ్యాజ్యము జరుగుతూవుండగా. * the decision you may keep this money వ్యాజ్యము తీరే దాకా యీ రూకలు నీవద్ద వుంచవచ్చును.

Pendulous, pen'dū-lus, *adj.* వేలాడే.

Pendulum, pen'dū-lum, *n. s.* పెద్ద ఘడియారము యొక్క వెనకతట్టున వూగుతూ వుండే బిళ్ల.

Penetrable, pen'ĕ-trable, *adj.* భేద్యమైన, ప్రవేశనీయమైన, చొరనిచ్చే. this cloth is not * to the sun's rays యీ గుడ్డ సూర్యకిరణాలను చొరనియ్యదు. or potent ఆవేశ శక్తిగల, అవహించే వ్యాపించే, వ్యాపనాశక్తిగల.

Penetralia, *n. s.* (the inner chambers of a temple) గర్భగృహము.

To Penetrate, pene'-trāte, *v. a.* ప్రవేశించుట, చొచ్చుట, దూరుట. the axe *d the wood గొడ్డలి కొయ్యలో దిగినది. rust *s into iron తుప్పు యినుముకు పట్టుతున్నది, యినుమును తింటున్నది. the water *d the wood ఆ కొయ్యలో నీళ్లు వూరుతున్నది we could not * the forest మేము అడవిలో చొరలేకపోతిమి. I cannot * into the meaning ఆ యర్థము నాకు అవగాహన కాలేదు. I could not * his meaning వాడి భావము నాకు తెలియలేదు. his words *d their hearts వాడి మాటలకు వాండ్లమనస్సు కరిగినది.

Penetrating, *adj.* తీక్ష్ణమైన, చురుకైన. a * mind తీక్ష్ణబుద్ధి. * cold చెడ్డచలి.

Penetration, pen-ĕ-trā'shon, *n. s.* ప్రవేశించడము, చొరడము, దూరడము. or skill బుద్ధితీక్ష్ణము, చొరవ. as of holiness వ్యాపకము, వ్యాపకశక్తి.

Penetrative, pen'ĕ-trāt-ive, *adj.* ప్రవేశించే, చొచ్చే, దూరే. the air in this place was * (or piercing) యీగాలి జిల్లుమని సూదులవలె పొడుస్తున్నది.

Penguin, pen'gūin, *n. s.* సముద్రపు కాకి.

Peninsula, pen-in'shū-la, *n. s.* నాలిక ఆకారముగా వుండేభూమి, అనగా మూడుతట్లు సముద్రముగల జిహ్వాకారమైన భూమి.

Penis, *n. s.* మేఢ్రము, లింగము, శిశ్నము, అంగము

Penitence, pen'i-tence, *n.s.* ప్రాయశ్చిత్తము, అనుతా

పము, పశ్చాత్తాపము, అనగా తాను చేసిన పాపముమును గురించిపడే చింత. See Repentance.

Penitent, pen'i-tent, *adj.* పశ్చాత్తాపపడే. అనుతాపపడే. See Repentant.

Penitent, pen'i-tent, *n. s.* పశ్చాత్తాప పడేవాడు, అనుతాప పడేవాడు. a religious * తపసి, బైరాగి.

Penitential, pen-i-ten'shal, *adj.* పశ్చాత్తాపముగల, అనుతాపముగల.

Penitentiary, pen-i- ten'sha-ry, *n. s.* or Confessor ప్రాయశ్చిత్త విధాయకుడు. or prison చెరసాల.

Penitently, *adv.* పశ్చాత్తాపముగా.

Penknife, pen'nife, *n. s.* పేనాకత్తి, కలంచెక్కే చాకు.

Penman, pen'man, *n. s.* లేఖరి. he is a good * మంచిలేఖరి. మంచికవి, బాగా వ్రాసేవాడు. The inspired * శ్రీమత్కవీశ్వరుడు.

Penmanship, pen'man-ship, *n. s.* వ్రాసేశక్తి.

Pennant, pen'nant, Pennon, pen'non, *n. s.* ధ్వజము టెక్కెము.

Pennated, pen'nāt-ed; *adj.* రెక్కలుగల.

Penniless, *adj.* దుడ్డులేని, లేమైన, నిరుపేద అయిన.

Penny, pen'ny, *n. s.* దుడ్డు, డబ్బు, కాసు. షెల్లింగులో పన్నెండో భాగమైన నాణ్యము. one * is about eight pāī. A silver * రూక. when the silver coin is meant, the plural is *pennies*: when the copper coin is meant, the plural is *pence*. In Matt. XX. A† says ముద్రాపాద and ముద్రా చతుర్భాగం.

Penny-royal, *n. s.* ఒకమూలిక, ఒకవిధమైన తులసి యనవచ్చును.

Penny-weight, pen'ny wāt, *n. s.* యిరువైనాలుగు రతులయెత్తు, దీనికి పొట్టికరములు dwt. అని వ్రాస్తారు.

Penny-wise, *n. s.* గుమ్మడికాయల పొయ్యేది తెలియక ఆవగింజ పోయ్యేదానికి పీకులాడేవాడు.

Pennyworth, pen'ny-wurth, *n. s.* నయము. he had that horse at * ఆ గుర్రము వాడికి నయముగా చిక్కినది. a small quantity దబ్బంత.

Pensile, pen'sile, *adj.* వేలాడే. వూగులాడే.

Pension, pen'shon, *n. s.* an allowance made to any one without an equivalent; the allowance made as an acknowledgement for any eminent and distinguished services, పని పుచ్చుకోక యిచ్చేజీతము. జీవనోపాధి, కొలువుకొలిచి తోయ్యనివాడుగా వుండేవాడికి యిచ్చేజీతము. భరణము.

To Pension, pen'shon, *v. a.* to support by an arbitrary allowance. జీవనోపాధి యేర్పరచుట, పని పుచ్చుకోక జీతమిచ్చేటట్టు నిర్ణయించుట, కొలువు కొలిచి తోయ్యనివాడుగా వుండేవాడికిగాని దివాణమునకునిండా మేలుచేసిన వాడికిగాని భరణమేర్పరచుట.

Pensionary, pen'shon-ar-y, *n. s.* ఒకవిధమైన మేజస్ట్రేటు అధికారి.

Pensioner, pen'shon-ĕr, *n. s.* కొలువుచూడక జీతము తినేవాడు, పూరికే జీతముతిని తినేవాడు, కొలువు కొలిచి తోయ్యనివాడుగావుండిగాని దివాణమునకు నిండా మేలుచేసినవాడుగాని పూరికే జీతము తింటూ వుండేవాడు. మనోవృత్తి తీసుకొనేవాడు వర్షాశనము పుచ్చుకొనేవాడు.

Pensive, pen'sive, *adj.* విచారగ్రస్తమైన, చింతగా వుండే, వ్యాకులముగావుండే, యేమో ఆలోచనగా వుండే.

Pensively, pen'sive-ly, *adj.* విచారముగా, చింతగా, వ్యాకులముగా,

Pensiveness, *n. s.* విచారము, చింత, వ్యాకులము.

Pent, pent, *adj.* shut up, confined మూయబడ్డ, కప్పబడ్డ, యిరుక్కొన్న, అణుచుకొన్న. all the family was * up in one small room ఆ సంసారమంతా వొకచిన్న గదిలో యిముడుకొని వుండినది, మహాయిరకటముగా వుండినది, యిబ్బందిగా వుండినది. I have been * up in this room for a month యీనెల్లాం వ్లనుంచి యెక్కడికి పోకుండా యీగదిలో కూలబడి వున్నాను. how can a flower grow if it is * up? వొక పుష్పమును యిరకటముగా కట్టి పెట్టితే అది యెట్లా పెరుగును. a * roof యేటవాలుగా వుండేచూరు. a * roof house కైలయిల్లు దూలకట్టు యిల్లుమొదలైన యేటవాలు చూరులుగల యిల్లు.

Pentagon, pen'ta-gon, *n. s.* పంచకోణాకారము.

Pentameter, pen-tam'e.tĕr.*n. s.* వొక విధమైన శ్లోకము.

Pentateuch, pen'ta-tūc, *n. s.* ఆదిపంచకము, అనగా బైబిలు మొదటి అయిదు కాండలు. the phrase in B† is వ్యవస్థాపంచకం, ఆగమ పంచకం. Mill says పంచశాస్త్రములు, The strict meaning is పంచకం q. v. in Watson's Dict.

Pentecost, pen'tē-cost, *n. s.* యొకపండుగ పేరు, దీన్ని Whitsuntide అని అంటారు.

Penthouse, pent'house, *n. s.* చాప్పరము, యేటవా లుగావుండే వసారా, పంచపాళి.

Penultimate, *n. s.* కడాపటి అక్షరమునకు యివతలి అక్షరము, అనగా ప్రైదరాబాదు అనేశబ్దములో, బా, అనే అక్షరమున్ను వెనకటి అనే శబ్దములో క అనే అక్షరమున్ను Penultimate అనబడుతవి.

Penumbra, pē-num'bra, *n. s.* సూర్య చంద్రాది గ్ర హణకాలీన అపూర్ణవా అప్రకృతఛాయ సూర్యచం ద్రాదుల గ్రహణసంబంధమైన తేనీడ.

Penurious, pē-nū'ri-us, *adj.* పిశినారిగావుండే, పిశిని తనముగల, లోభియైన. a * dinner దరిద్రపుకూడు అయినట్టు పొయినట్టుచేసి పెట్టినభోజనము. a man దుడ్డంటె చచ్చేవాడు.

Penuriously, *adv.* పిశినారితనముగా. పిశినారిగా.

Penuriousness, pē-nū'ri-us-ness, *n. s.* పిశినారి తనము.

Penury, pen'ū-ry, *n. s.* లేమిడి. బీదరికము, దారి ద్ర్యము.

Peon, *n.s.* (Portugueze for a *foot* soldier) బంట్రోతు ప్యాదా, జవాను, తలాయతు.

Peony, pē'ō-ny, *n. s.* వొకవిధమైన యెర్రపుష్పము.

People, pēple. *n. s.* జనము, జనులు, ప్రజ, ప్రజలు' లోకులు, మనుష్యులు. rich * ధనవంతులు. poor * బీదలు. all * అందరు. a few * కొందరు. these * వీండ్లు. those * వాండ్లు. my * నావాండ్లు her * దాని జనము, దానివాండ్లు. ten * పదిమంది None. "The People, λαος as an influential and important body is రాజ్. See Asiatic Res. XVII. 400-901, where it is stated the Membu people (in Aasm N. E. of Calcutta) acknowledge no other authority but that of the Rāj or people generally. Thus like the Americans they are republicans. "peoples" (plural) అనగా Nations.

To People, pēple, *v. a.* ప్రజలతో నిండించుట. the nations that * the earth భూమిలోవుండేజాతులు.

Peopled, *adj.* జనముగల. this country is thickly * యీ దేశము ప్రజలతో నిండివున్నది. this country is thinly * యీ దేశములో జనము తక్కువ. that island was * from England ఆ లంకవాండ్లు సీమ లోనుంచి వచ్చినవాండ్లు.

Pepper, pep'pĕr, *n. s.* మిరియము, మిరియాలు. red * మిరపకాయలు. long * పిప్పళ్ళు,లోకమిరియాలు చలవమిరియాలు. the dried long * vine పిప్పలి కట్టె. the root of the long * పిప్పలిదుంప. * water (a kind of soup) చారు. a * corn మిరప గింజ. the colour called * and salt నెరిసిన తల వలె నలుపు తెలుపుగావుండే వొకవన్నె a * corn rent నగరికట్టుబడి, అనగా శ్రోత్రియ మనుభవించే వారు. దివాణమునకు యేటా స్వల్పముగా చెల్లించే కట్టుబడి.

To Pepper, pep'pĕr, *v. a.* మిరపపొడిచల్లుట, మిరి యాలుపెట్టుట. he *ed them soundly వాండ్లను బాగా కొట్టినాడు. బాగా తిట్టినాడు.

Peppermint, pep'pĕr-mint, *n. s.* మిరియాల ద్రావ కము.

Peppery, *adj.* or Peevish చిరచిరలాడే. మండిపడే.

Peptic, pep'tic, *adj.* జీర్ణకారియైన.

Pepul, *n. s.* or Peepul tree రావిచెట్టు.

Per, *prep.* వొకటింటికి. * diem దినము వొకటింటికి, యిది ఒక తెమునుగురించిన మాట. * month నెల వొకటింటికి. * annum సంవత్సరము వొకటింటికి. * volume పుస్తకము వొకటింటికి. ten * cent నూటి కి పది. one rupee * ten carts పదిబండ్లకు వొక రూపాయివంతున. Per-se సహజముగా, స్వతః, తనకుతానే.

Peradventure, per-ad- ven'tūre, *adv.* or Perhaps వొకవేళ.

To Perambulate, per-am'bū-lāte, *v. a* చుట్టూరు. తిరుగుట, సంచరించుట. to * or beat the bounds పొలిమేరతొక్కుట. he *d the town పురంచూ తిరిగినాడు.

Perambulation, per-am-bū-lā'shon, *n. s* తిరగడ ము, సంచరించడము.

Perambulator, *n. s.* కొలబండి, దోవలుమొదలైనవా టిని కొలిచే చక్రము.

Percievable, per-cēv'a-ble, *adj.* కనుక్కోతగిన.

To Perceive, per-cēve', *v. a.* కనుక్కొనుట, తెలు సుకొనుట, గ్రహించుట. I did not * him నేను వాణ్ని కనుక్కోలేదు. when they *d me వాండ్లు నన్ను కనుక్కొన్నప్పుడు.

Perceived, *adj.* కనుక్కొన్న, తెలుసుకొన్న.

Percentage, *n. s.* నూటికియింత అనేసంఖ్య. he levied a * upon these goods యీ సరుకులకు నూటికి

యుంత అని పుచ్ఛుకున్నాడు.

Perceptibility, per-ċep-ti-bil'i-ty, *n. s.* గోచరత్వము, గ్రాహ్యత. this proves the * of the difference ఆ భేదము తెలిసేటిదని యిందువల్ల తెలుస్తున్నది.

Perceptible, per-ċep'ti-ble, *adj.* తెలిసే, అగుపడే, గోచరమయ్యే, గ్రాహ్యమయ్యే. the difference is just * ఆ భేదము తెలిసి తెలియకవున్నది.

Perception, per-ċep'shon, *n. s.* దృష్టి. గోచరత్వము గ్రాహ్యత, జ్ఞానము. I have no * of his meaning వాడి భావ మెట్టిదో నాకు తెలియలేదు. this cleared their *s యిందువల్ల వాండ్లకు తేటఅయినది.

Perceptive, per-ċep'tive, *adj.* గ్రాహకమైన, తెలుసుకొనే. the * power గ్రాహకశక్తి.

Perch, perch, *n. s.* పక్షికూర్చుండేకొయ్య. there is a * across the cage ఆ పంజరములో పక్షి కూర్చుండడానకు అడ్డముగా వొకకొయ్య వున్నది. a measure of five yards and a half అయిదున్నర గజ ప్రమాణము, అయిదున్నర గజకోల. a fish వొక విధమైనచేప.

To Perch, perch, *v. n.* పక్షికూర్చుండుట. the people were * ing on the top of the house వాండ్లు కొంగలవలె ఆ యింటిమీద వుండిరి. there was a sentinel *ed on the rock ఆ కొండమీద వొంటిగా వొకడు పారావుండెను. he *ed his troops on the wall వాడిదండును గోడమీద కెక్కించినాడు.

Perchance, per-chănċe', *adv.* వొకవేళ.

To Percolate, per'cō-lāte, *v. a.* and *v. n.* వడికట్టుట, వస్త్రకాళితముచేసుట.

Percolated, *adj.* వడికట్టిన, వస్త్రకాళితము చేయబడ్డ.

Percolation, per-cō-lā'shon, *n. s.* వడికట్టడము, చెమర్చడము.

Percussion, per-cush'on, *n. s.* దెబ్బ, అఘాతము. See Blow, Stroke.

Percussion caps, *n. s.* రాగిగొట్టాలు. is the phrase in the Tariff.

Perdition, per-dish'on, *n. s.* నాశనము, వినాశము, చేటు.

Perdue, per-dūe', *adv.* దాగి, దాగినవాడై. he lay * దాగివుండినాడు మరుగైవుండినాడు.

Perdurable, per'du-rable, *adj.* permanent lasting, శాశ్వతమైన, నిరంతరమైన. See Scott's Napoleon p. 804.

Peregrination, per-ĕ-gri-nā'shon, *n. s.* దేశాటనము, దేశముతిరగడము. during his * వాడు దేశము తిరిగేటప్పుడు.

Peremptorily, per'em-tor-i-ly, *adv.* ఖండితముగా, ఖండింపుగా, ఘట్టిగా. these horses are to be sold * యీ గుర్రములను వచ్చినవెలకు అమ్మివేస్తారు.

Peremptory, per'em-tor-y, *adj.* sweeping, ఖండితమైన. a * order ఖండితమైన వుత్తరువు. the goods were put up for * sale ఆ సరుకు యెంతకుపోతే అంతకువిక్రయించి వేసేటట్టు పెట్టబడ్డది.

Perennial, per-enn'yal, *adj.* నిత్యమైన, అన్ని ఋతువులలో వుండే, సంవత్సరము పొడుగునా వుండే. grass is * కసువు యెప్పుడున్ను వుంటున్నది, this stream is * యిది సదావాహిని, యెప్పుడున్ను ప్రవహిస్తున్నది.

Perfect, per'fect, *adj.* సంపూర్ణమైన, సాంగమైన, కొంతలేని, నిర్దోషమైన. this is not a * circle యిది సంపూర్ణమైన చక్రముకాదు. a * stranger బొత్తిగా గుర్తెరగనివాడు. this is * injustice యిది పట్టి అన్యాయము. she is a * beauty దాని అందానికి వొకతక్కువలేదు, వొకఅరుకు లేదు. this book is not * యీ గ్రంథము సాంగముగా వుండలేదు, తక్కువగా వున్నది. a * scarlet మంచియెరుపు, శుద్ధయెరుపు. the * tense సంపూర్ణ భూతకాలము. the * or saints సిద్ధులు. he who is * పూర్ణుడు. In Col. IV. 12. సిద్ధః A†.

To Perfect, per'fect, *v. a.* సంపూర్తిచేసుట.

Perfected, *adj.* సంపూర్ణమైన. he was * సిద్ధుడైనాడు.

Perfectibility, *n. s.* సిద్ధి. the believers in human * యోగీశ్వరులు కలరని నమ్మేవాండ్లు. సిద్ధులుకలరని నమ్మేవాండ్లు.

Perfection, per-fec'shon, *n s.* సంపూర్ణత, సంపూర్తి, పరిపక్వము. the * of the dance consisted in turning round rapidly గిరుక్కున తిరగడము ఆ యాటకు ముఖ్యము. as government advances towards * we see more reward and less punishment ప్రభుత్వము యెంతచక్కబడితే అంత శిష్ట పరిపాలనమున్ను దుష్టనిగ్రహమున్ను కలుగుతున్నది. he brought the business to * ఆ పనిని పరిపూర్తిచేసినాడు. that fruit grows in * in

this country ఆ పండ్లు యీదేశములో బాగాపండు తవి. intellectual * జ్ఞానపరిపూర్తి. the divine *s or attributes అష్టైశ్వర్యములు.

Perfectly, per'fect-ly, *adv*. సంపూర్ణముగా, మిక్కిలి, నిండా, తీరిగా.

Perfidious, per-fid'yus, *adj*. ద్రోహియైన, వంచకు డైన, విశ్వాసఘాతకుడైన.

Perfidiously, per-fid'yus-ly, *adv*. ద్రోహముగా, వంచనగా, విశ్వాసఘాతకముగా.

Perfidiousness, per-fid'yes-ness, **Perfidy**, Per'fidy, *n. s.* ద్రోహము, వంచన, విశ్వాసఘాతకము.

To Perforate, per'fō-rāte, *v. a.* బెజ్జముచేసుట, తొలుచుట. to * the ear or nose కుట్టుట, పొడు చుట.

Perforated, *adj*. బెజ్జముచేయబడ్డ, కుట్టిన, పొడిచిన.

Perforation, per-fō-rā'shon. *n. s.* బెజ్జము, రంధ్రము.

Perforce, per-fōrċe'; *adv*. విధిలేక, I * supposed him to be a relation of yours వాణ్ని నీ చుట్ట మని నమ్మవలసి వచ్చినది, నమ్మక విధిలేదు. you must * come నీవు రాక విధిలేదు.

To Perform, per-fôrm', *v. a.* చేసుట, నెరవేర్చుట. he *ed the part of the king and I the part of the minister వాడు రాజుగా వుండినాడు నేను మంత్రిగా వుంటిని. she *ed the part of a mother to them అది వాండ్లకు తల్లివలె వుండినది.

To Perform, per-fôrm', *v. n.* ఆడుట. he *ed very well as king వాడు రాజువేషముకట్టి బాగా ఆడినాడు. the dances * this evening సాయంకా లము భోగమువాండ్లు ఆడబోతారు.

Performance, per-fôrm'anċe, *n. s.* చేయడము, నెర వేర్చడము. in the * of the duty ఆ పనిచేయడ ములో, నెరవేర్చడములో. Johnson's Dictionary is a wonderful * యిది దివ్యమైన గ్రంథము. I urged the * of his promise వాడు చెప్పినట్టు చేయుమని చెప్పుతూవచ్చినాను. he failed in the * of his vow ప్రార్థన చెల్లించక తప్పినాడు. a literary * గ్రంథము, కవిత్వము. 'were you present at the *? ఆయాటకుగాని పాటకుగాని నీవు వుంటివా. during the * ఆడగా, తేక పాడగా. a musical * మేళము.

Performer, per-fôrm'ĕr, *n. s.* చేసేవాడు, నెర వేర్చేవాడు నటి, పాత్ర, పాటకుడు. a * of his duty స్వధర్మమును ఆచరించేవాడు.

Perfume, per'fūme, *n. s.* పరిమళము, పరిమళ ద్రవ్యము. after the flower lost its * పుష్పము యొక్క వాసన పోయిన తరువాత. they burn *s in the temples గుళ్ళలో ధూపము వేస్తారు.

To Perfume, per-fūme', *v. a.* పరిమళింపచేసుట. this flower *s the whole house యీ పుష్పము యిల్లంతా వాసన కొట్టుతున్నది.she *d her clothes అది బట్టలకు వాసన వేసినది.

perfumer, per-fūm'ĕr, *n. s.* పరిమళ ద్రవ్యములను అమ్మేవాడు.

Perfumery, *n. s.* పరిమళ ద్రవ్యములు.

Perfunctory, per-fungc'tor-y, *adj*. slight, careless, అశ్రద్ధైన, ఉపేక్షైన, పట్టులేని.

Perhaps, per-haps', *adv*. పొకవేళ, యేమో, కాబోలు. * he said so అన్నాడేమో, అన్నాడు కాబోలు. * not కాదేమో.

Pericardium, per-i-cārd'yum, *n. s.* హృత్కోశము, గుండెమీది పొర.

Pericarp, *n. s.* కర్ణిక, తామరపువ్వు నడిమి దిమ్మె.

Pericranium, *n. s.* కపాలము, పుర్రె, కపాలముమీది పొర.

Perigee, per'i-ġēe, *n. s.* ఆకాశమందు గ్రహపథ ములో యితర గ్రహములకన్న భూమికి సమీప ముగా వుండే ప్రదేశము.

Peril, per'il, *n. s.* అపాయము, అపద. this will put his head in * యిందుచేత వాడి తలకు అపా యము వచ్చును ప్రాణానికి మోసము వచ్చును. God preserved him in all the *s of the sea వాడికి సముద్రములో వచ్చిన గండములంతా దేవుడు కాపాడినాడు. he will answer it at his own * అది మంచో చెడో వాడి తలపాడు. I will answer it at my own * దానికి యేమి వచ్చినా నా తలపాడు. I did this at my own * యేమి వచ్చినా రానీ యని చేసినాను. he jumped over the wall at the * of his life ప్రాణానికి తెగించి గోడమీదనుంచి దుమికినాడు. he did it at the * of his appointment ఉద్యోగము పోతే పోతుందని దాన్ని చేసినాడు. touch me at your * నన్ను అంటితివా చూడు. you must attend here at your *; or, you will fail to attend at your * యిక్కడికి రాక పోతివా చూడు, అనగా

తొందరవచ్చును. you will attend there to-morrow at your * నీవు రేపు రాకపోతే నీకు తొందరవచ్చును.

Perilous, per'il-us, *adj.* అపాయమైన, అవత్కూర మైన, సంకటమైన. In several vulgar senses చెడ్డ. as see Johnson's 2nd and 3rd sense.

Period, pē'ri-od, *n. s.* కాలము, నియమితకాలము, కార్యముయొక్క ముగింపు, గీటు. at that * the king died ఆ కాలములో రాజు చచ్చినాడు. the * of an hour వొక ఘంట సేపు. the * of life is uncertain జీవములోవుండే కాలము అనిశ్చయము. during the * of childhood బాల్యదశలో. the * of a week వారం దినాలు. this disease put a * to his life యీ రోగములో వాడి ఆయుస్సు ముగిసినది. the praises of the king filled the first * మొదటి గీటు రాజస్తుతి. at a former * పూర్వము, పూర్వకాలమందు. at a later * అటు పిమ్మట, తర్వాత.

Periodical, pé-ri-od'i-cal, *adj.* నియమితకాలములో వచ్చే, కాలక్రమము చొప్పున సంభవించే. * rains కాలవర్షములు, ఆయా కాలములో కురిసేవర్షములు. a * fever ఆహిక జ్వరము. * feasts ఆయా కాలములోవచ్చే పండుగలు. * attacks of gout నియమిత కాలములో తగులుతూవచ్చే వాయువు నొప్పి.

Periodical, pé-ri-od'i-cal, *n. s.* నియమితకాలములో పుట్టే సమాచార పత్రిక, లేక గ్రంథము. Newspapers and magazines and reviews are *s సమాచార పత్రికలు ఆయా నియమిత కాలములో పుట్టేటివి.

Periodically, pé-ri-od'i-cal-ly, *adv.* ఆయా నియమిత కాలములో.

Peripatetic, per-i-pa-tet'ic, *n. s.* సంచారమతము, అనగా రెండు వేల యేండ్ల కిందట గ్రీకుదేశమందు వుండిన వొక మతము.

Periphery, pé-rif'é-ry, *n. s.* వైశాలము, మండలము.

Periphrasis, pé-rif'ra-sis, *n. s.* బాహుళ్యముగా చెప్పడము, దీర్ఘముగా చెప్పడము. Periphrasis-instead of "death," we may say The loss of life: instead of "you did this"—we may say "a certain person did this." His partner, i. e. his wife. An illustrious personage; (that is, the King or the Queen.) Thus fire is called The destructive element. He was drowned, becomes He found a watery grave; a doctor is called A son of Esculapius: and every sailor A son of Neptune. See Chambers's Edinb. Journal for Jan. 1845. Thus, He departed చనిపోయెను, పడిపోయెను. instead of he died చచ్చెను. See Trollope on Iliad 10 verse 8 here it clearly is ఉత్ప్రేక్ష.

To Perish, per'ish, *v. n.* చెడుట, చెడిపోవుట, చచ్చుట, నశించుట, క్షయించుట. he *ed with hunger ఆకలితో చచ్చినాడు. that poem has *ed ఆ కావ్యము యిప్పుడు లేదు.

Perishable, per'ish-able, *adj.* చెడే, చెడిపొయ్యే, నశించే, లయించే.

Perishableness, *n. s.* నశించే గుణము. from the * of these commodities యీ సరుకులు నిలిచేటివి కావు గనుక.

Perished, *adj.* చెడిన, చెడిపోయిన, నశించిన, లయించిన. I was * with cold చలిచేత చస్తిని.

Perishing, *adj.* చెడిపొయ్యే, నశించే.

Periwig, per'i-wig, *n. s.* మాయ వెంట్రుకలు, మారు వెంట్రుకలు.

Periwinkle, per'i-wing-kle, *n. s.* sea snail వొక విధమైన నత్తగుల్ల. or flower వొకవిధమైన పుష్పము.

To Perjure himself, *v. a.* తప్పుసత్యముచేసుట, అసత్యముచేసుట. he *d himself తప్పు సత్యము చేసినాడు.

Perjured, *adj.* తప్పుసత్యముచేసిన.

Perjurer, *n. s.* తప్పుసత్యముచేసేవాడు.

Perjury, per'jūr-y, *n. s.* అసత్యము, అప్రమాణము, తప్పుసత్యము.

To Perk, perk, *v. a.* కులుకుట.

Permanence, per'ma-nence, *n. s.* నిలకడ, స్థిరత.

Permanent, per'ma-nent, *adj.* స్థిరమైన, శాశ్వతమైన. a * appointment నిలకడైన వుద్యోగము.

Permanently, per'ma-nent-ly, *adj.* స్థిరముగా, శాశ్వతముగా. this is * settled దీనికి తిరుగులేదు.

Permission, per-mish'on, *n. s.* సెలవు, అనుజ్ఞ, అనుమతి, ఉత్తరువు. they went without my * నా అనుమతి లేక పోయినారు.

To Permit, per-mit', *v. a.* సెలవుయిచ్చుట, ఉత్తరువు

యిచ్చుట, అమజ్ఞ యిచ్చుట. they dug down the bank and *ted the water to flow కట్టను తవ్వి నీళ్ళను పోనిచ్చినారు. he *ted me to go నన్ను పోనిచ్చినాడు. I will never * this దీనికి నేను యెంత మాత్రము ఆమోదించను. God *ted him to kill them వాండ్లను చంపితే చంపనీయని వుండినాడు. why did you * them to do so? వాండ్లను అట్లా యేల చేయనిస్తివి. * me to say one thing నేను వొకటి చెప్పనియ్యండి. the Hindu law *s of polygamy హిందుధర్మశాస్త్ర ప్రకారము పెండ్లి మీద పెండ్లి చేసుకోవచ్చును. time does not * me to write any more యింకా వ్రాయడానికి సావకాశములేదు. if time *s సావకాశము వుంటే.

Permit, per'mit, *n. s.* రవానా, రహదారీ.

Permitted, *adj.* ఆమోదించిన.

Permutation, per-mû-tā'shon, *n. s.* In grammar ఆదేశము. or complete change మారడము.

Pernicious, per-nish'us, *adj.* చెడ్డ, దుష్ట, ఉపద్రవకరమైన, హానికరమైన.

Perniciously, per-nish'us-ly, *adv.* ఉపద్రవముగా, హానిగా.

Peroration, per-ó-rā'shon, *n. s.* ఆశ్వాసగద్యము, ప్రసంగముయొక్క ముగింపుమాటలు, మంగళము పాడి ముగించడము. [సమాపక వాక్యము Droz.]

Perpendicular, per-pen-dic'û-lar, *adj,* నిలువైన. a * line నిలువుగీటు. a * mark on the forehead నిలువుబొట్టు. a horizontal mark on the forehead అడ్డబొట్టు.

To Perpetrate, per'pé-trāte, *v. a.* చేసుట, యిది దుష్కృత్యమును గురించిన మాట. he *d this murder యీ ఖూనిని చేసినాడు, హత్యచేసినాడు. he *d a rape చెరబట్టినాడు.

Perpetration, per-pé-trā'shon, *n. s.* చేయడము, నేరము చేయడము.

Perpetrator, *n. s.* చేసేవాడు, నేరము చేసేవాడు.

Perpetual, per-pet'û-al, *adj.* నిరంతరమైన, యెడతెగని.

Perpetually, per-pet'û-al-ly, *adv.* సర్వదా నిరంతరము, యెడతెగక, యెల్లప్పుడున్ను, అనవరతమున్ను.

To Perpetuate, per-pet'û-āte, *v. a.* శాశ్వతముగా వుండేటట్టుచేసుట. this poem *s his fame యీ కావ్యము అతని కీర్తిని శాశ్వత పరచినది.

Perpetuity, per-pé-tū'i-ty, *n. s.* స్థిరత నిత్యత్వము. నిరంతరత్వము. he gave it them in * దాన్ని వాండ్లకు శాశ్వతముగా యిచ్చినాడు.

To Perplex, per-plex', *v. s.* చిక్కులబెట్టుట, కలవరపరచుట, గాబరాచేసుట, చీదరబెట్టుట.

Perplexed, *adj.* చిక్కులబడ్డ, కలవరబడ్డ, గాబరాపడ్డ. చీదరపడ్డ. a * account చిక్కుగా వుండే లెక్క. చిక్కు గావుండే వృత్తాంతము. I was much * at this యిందుకు నిండా కలవరపడితిని.

Perplexing, *adj.* చిక్కైన, చీదరైన, కలవరమైన.

Perplexity, per-plex'i-ty, *n. s.* చిక్కు, కలవరము. చీదర.

Perquisite, per'qŭi-ṡite, *n. s.* పైవరతు. పై ఆదాయము. "*Stealings*" is the Yankee phrase.

Perry, per'ry, *n. s.* పీరు అనేపండ్లతో చేసినసారాయి

To Persecute, per'sé-cûte, *v. a.* or tease మతద్వేషమునుపట్టి హింసించుట, పీడించుట, బాధించుట. the musquitoes * the infant ఆ బిడ్డను దోమలు హింసపెట్టుతవి

Persecution, per-sé-cū'shon, *n. s.* మతద్వేషమును పట్టి హింసించడము, పీడించడము, బాధించడము. In 2 Tim III 11. Διωγμοῖς తాడనం A+. In 2 Tim. 3. 12. shall suffer *s διωχθήσονται తాడనా ఘటిష్య... A†.

Persecutor, *n. s.* మతద్వేషమునుపట్టి హింసించేవాడు, పీడించేవాడు, బాధించేవాడు.

Perseverance, per-sé-vēr'ance, *n. s.* దృఢాధ్యవసాయము. పట్టు, నిలకడ, స్థిరము. he has no * in sutdy వాడికి చదువులో పట్టులేదు.

To Persevere, per-sé-vēe', *v. n.* వొకటే పట్టుగా వుండుట. he *s in study వొకటేపట్టుగా చదువుతాడు.

Persevering, *adj.* పట్టినపట్టు వదలని.

Perseveringly, *adv.* వొకటేపట్టుగా, జీమూతముగా.

Persia, *n. s.* ఫారిసీ దేశము.

Persian, *n. s.* (language) పారసీభాష. (man) తురకమనిషి. (silk) వొకవిధమైన పట్టువస్త్రము.

Persiflage, *n. s.* యెగతాళిమాటలు, వేడుకమాటలు.

To Persist, per-sist', *v. n.* పట్టినపట్టు వదలకుండా వుండుట, మూర్ఖముచేసుట, వొకటేపట్టుగావుండుట, పట్టుదలగావుండుట, హఠముచేసుట. he *s in drinking యెంతచెప్పినా వినక పూరికె తాగుతాడు.

Person, persn, *n. s,* మనిషి, there were ten *s పదిమందివుండిరి. respectable *s పెద్దమనుష్యులు. old *s వృద్ధులు several *s male and female కొన్నిమంది మొగవాండ్లున్ను, ఆడవాండ్లున్ను. attendants upon the king's * రాజపరిచారకులు. they secured his * వాణ్ని పట్టుకొన్నారు. a * in a comedy వేషము. a rich * ఆస్తివంతుడు. a * holding a situation ఉద్యోగస్థుడు. a clever * ఘట్టివాడు. young *s పిల్లకాయలు. a great number of *s బహుమంది. no * was there అక్కడ యెవరూలేరు. a few *s do so కొందరు అట్లాచేస్తారు. any * యెవరైనా. some * or other యెవరో. a certain * వొకడు, వొకతె. God is no respector of *s (Acts X. 34.) దేవునికి జనులయందు పక్షపాతములేదు. or body దేహము, ఆకారము, స్వరూపము. he did this to disguise his * తన స్వరూపము కనపడకుండా వుండ డమునకై యిట్లా చేసినాడు. her * was exposed దాని వొళ్లు తెలిసినది అనగా మానము తెలిసినది. her entire * was covered with a shawl దాని వొళ్ళంతా శాలువతో కప్పివుండినది. he violated her *s దాన్ని చెరిచినాడు. he went in * తానే పోయినాడు, స్వయంగా పోయినాడు. in grammar the 1st person ఉత్తమ పురుష. the 2nd * మధ్యమ పురుష. the 3rd * ప్రథమ పురుష. a * in the trinity త్రిమూర్తులలో వొకడు. a divine * (hypostasis) in the same మూర్తి. a 3rd * or Bystander పరుడు, అన్యుడు. God accepteth no man's * Job XXXIV. 19. (literally, פנים face,) ముఖము and Matt. XXII. 16.

Personable, per'son-able, *adj.* అందమైన, సుందరమైన.

Personage, per'son-áge, *n. s.* పెద్దమనిషి, గొప్ప మనిషి.

Personal, per'son-al, *adj.* స్వకీయమైన. * labour స్వకాయకష్టము. * experience స్వానుభవము. he made a * request స్వయంగా మనవి చేసుకొన్నాడు, తానే మనవి చేసుకొన్నాడు. his * appearance was required వాడే హాజరు కావలసి వచ్చినది. * attractions శరీర సౌందర్యము. I shall consider this a * favour నాకే చేసిన వుపకారముగా యెంచుకొంటాము. * invective కేవలము తిట్టు చేసిన దూషణ, యిట్టివాణ్ని అనిగురించి చేసిన దూషణ. my * enemy నా తల కారాదనేవాడు, నా పేరంటే కారాదనేవాడు, శత్రువు. he made a * remark against me నామీద ఆక్షేపణలు చేసినాడు, నిష్ఠూరముగా మాట్లాడినాడు. * pronouns పురుషత్రయ సర్వనామములు. in law * property జంగమరూపమైన ఆస్తి. * violence చెయ్యిమించడము. they committed no * violence వాండ్లు చెయ్యిమించలేదు. charges of * violence బలాత్కారముగా చెయి అంటడము, చెయిమించడము మొదలైనవి. The dispute has become * కలహము ముదిరినది.

Personality, per-son-al'i-ty, *n. s.* or individuality. పృథగ్భూతత్వము, మూర్తిమత్వము. or reviling దూషణ. he indulged in personalities నోరు మించినాడు, అధికమాటలాడినాడు.

Personally, per'son-al-ly, *adv.* స్వతః, స్వయముగా, తానే.

To Personate, per'son-āte, *v. a.* వొకడికి బదులుగా ప్రవర్తించుట. he *d the king వాడు రాజుగా నటించినాడు. a lawyer *s his client వాజ్యకారుడికి బదులు లాయరు వ్యవహరిస్తాడు.

Personification, per-son-i-fi-cā'shon, *n. s.* అచేతనముందు చేతనత్వారోపణము, అనగా పర్వతవృక్షమే ఘాదులయందు మనుష్యత్వారోపణము. the grove smiles ఆ చెట్లు నవ్వుతవి. the mountain frowns ఆ కొండ ముఖము చిట్లిస్తున్నది. England sent her sons to rule India యింగ్లండు దేశము తన బిడ్డలను యేలడానకు యింగ్లండు దేశము ఆపెకొడుకులను పంపెను. she was a * of fury ఆపె కోపావతారముగా వుండెను. he is a * of horror వాడు భీకరమూర్తి.

To Personify, per-son'i-fȳ, *v. a.* or represent నటించుట బదులుగా వుండుట. he personified the king, I personified the minister వాడు రాజుగా నటించెను నేను మంత్రిగా నటిస్తిని. the poet has personified the earth as a woman కవి భూమిని వొక స్త్రీగా వర్ణించినాడు. he danced like a personified Bolero (Don Juan XIV. 39.) శాంతవమే వచ్చి అవతరించినట్టు ఆడినాడు. Death is personified as Yama చావు యముడియొక్క అవతారము.

Perspective, per-spec'tive, *n. s.* (a glass through which things are viewed) దుర్భిణి. or science

దూరములో అగుపడేవస్తువులను తద్వత్తుగా వ్రాసే చిత్రశాస్త్రము. or view దృష్టి, దర్శనము.

Perspective, per-spec'tive, *adj.* దృష్టి సంబంధమైన.

Perspicacity, per-spi-caĉ'i-ty, *n. s.* సూక్ష్మదృష్టి, తీక్ష్ణదృష్టి.

Perspicuity, per-spi-cū'i-ty, *n. s.* స్పష్టత, వైశద్యము, తేట.

Perspicuous, per-spic'ū-us, *adj.* స్పష్టమైన, స్ఫుటమైన, తేటైన, విశదమైన.

Perspicuously, *adv.* స్పష్టముగా, తేటగా.

Perspicuousness, *n. s.* స్పష్టత, వైశద్యము, తేట.

Perspiration, per-spi-rā'shon, *n. s.* చెమట, స్వేదము.

To Perspire, per-spīre'. *v. n.* చెమట పోసుట, చెమర్చుట.

To Persuade, per-swāde'. *v. a.* బోధించుట, బోధించి లోపరచుకొనుట. I spoke a long time but could not * him నేను యెంతచెప్పినా వాడు నాకు వంగలేదు. I wish I could * you to do this అయ్యో నేను యెంత చెప్పినా వినవు. he *d me to do this వాడి బోధనకు లోబడి దీన్ని చేసిని. he could not * himself to drink the medicine ఆ మందు తాగేటందుకు వాడికి మనసు రాలేదు. I am *d that these men are brothers వీండ్లు అన్నదమ్ములని నాకు రూఢిగా వున్నది. I am *d that this is wrong యిది తప్పని నాకు రూఢి. he was at last *d తుదకు వొప్పినాడు.

Persuasion, per-swā'zhon, *n. s.* బోధన. బోధించడము or creed, faith, మతము. he listened to her *s దాని బోధనకు లోబడ్డాడు. a man of the Musulman * తురకమతస్థుడు.

Persuasive, per-swā'sive, *adj.* మనస్సును కరిగించే. * language మనసు కరిగించే మాటలు.

Persuasively, *adv.* మనస్సు కరిగేటట్టుగా.

Pert, pert, *adj.* దుంటైన, పొరుగుబోతైన, తలబిరుసైన, అమర్యాదైన, మూర్ఖమైన.

To Pertain, per-tān', *v. n.* సంబంధించుట. this handle *s to that hammer యీ పిడి ఆ సుత్తె సంబంధమైనది, ఆ సుత్తెది. these men * to that regiment యీ సిఫాయిలు ఆ పటాలముతో చేరిన వాండ్లు. the finger *s to the hand ఆ వేలు చేతితో చేరినది. it *s to a master to protect his servants యజమానుడు సేవకులను రక్షించడము ధర్మము.

Pertinacious, per-ti-nā'shus, *adj.* పిడివాదముగల, మొండి, మూర్ఖమైన.

Pertinaciously, per-ti-nā'shus-ly, *adv.* పిడివాదముగా, మూర్ఖముగా.

Pertinaciousness, Pertinacity, per-ti-naĉ'i-ty, *n. s.* పట్టు, మూర్ఖము, మొండితనము.

Pertinence, per'ti-nence, **Pertinency,** *n. s.* ఉపయుక్తత, పొందిక. I do not see the pertinency of your objection నీవు చేసిన ఆక్షేపణ పొందికగా వుండేటట్టు నాకు తోచలేదు.

Pertinent, per'ti-nent, *adj.* పొందికగావుండే, తగిన, యుక్తమైన, సంగతమైన.

Pertinently, *adv.* సంగతముగా, యుక్తముగా.

Pertly, pert'ly, *adv.* తుంటతనముగా, పొగురుబోతుతనముగా, అమర్యాదగా, మూఢముగా.

Pertness, *n. s.* తుంటతనము, పొగురుబోతుతనము, అమర్యాద, మూఢత.

Perturbation, per-tur-bā'shon, *n. s.* కలవరము, తత్తరపాటు, కొందలము, వైకల్యము.

Peruke, per'ūke, *n. s.* మారు వెంట్రుకలు, మాయ వెంట్రుకలు, యిది పూర్వము మొగవాండ్లు కట్టుకొనేటిది.

Perusal, pe-rūs'al, *n. s.* చదవడము, పారాయణము. during the * of the letter ఆ జాబును చూస్తూ వుండగా.

To Peruse, pe-rūse', *v. a.* చదువుట, పారాయణము చేసుట.

To Pervade, per-vāde', *v. a.* వ్యాపించుట, నెరయుట. the scent *d the grove ఆ వాసన తోపంతా నిండినది, వ్యాపించినది.

Pervaded, *adj.* వ్యాపించిన, నెరసిన, నిండిన.

Pervading, *adj.* వ్యాపించే, అన్నిచోట్లనుండే.

Perverse, per-verse', *adj.* మూర్ఖమైన, ముష్కరమైన. * circumstances అసాధ్యమైనపని, వల్లకాని పని. a * disease మొండిరోగము.

Perversely, per-verse'ly, *adv.* ముష్కరముగా, మూర్ఖముగా.

Perverseness, per-verse'ness, *n. s.* మూర్ఖత్వము, ముష్కరత్వము, మొండితనము.

Perversion, per-ver'shon, *n. s.* చెరుపు, వంకర, మారుపాటు, వ్యత్యాసము. this is a * of the

truth యిది మారు బాటు.

To Pervert, per-vert', *v. a.* చెరుపుట, మారుబాటు చేసుట, వ్యాఖ్యానముచేసుట. he *ed their minds వాండ్ల మనస్సును చెరిపినాడు.

Perverted, *adj.* చెడ్డ, మారుబాటైన, వ్యత్యస్తమైన. a man of * mind వ్యత్యస్తమైన మనసు గలవాడు.

Perverter, *n. s.* చెరిపేవాడు.

Pervious, per'vi-us, *adj.* చొరదగిన, దూరతగిన. this wood is not * యిది దూరరాని అడివి. Gauze is * to the air గాజుగుడ్డలో గాలి చొరబడుతున్నది. a wretched shed, * to wind and weather గాలికిన్ని వానకున్ను అడ్డము కానటువంటి దిక్కుమాలిన పాక పందిలి.

Pest, pest, *n. s.* or disease మారి, తెవులు, పీడ. or annoyance పీడ, బాధ, ఉపద్రవము, తొందర. these musquitoes are a great * యీ దోమలవల్ల మహా ఉపద్రవముగా వున్నది.

To Pester, pest'ĕr, *v. a.* తొందరపెట్టుట, పీడించుట, హింసించుట.

Pestering, *adj.* తొందరపెట్టే, పీడించే, హింసించే.

Pesthouse, pest'houſe, *n. s.* వైద్యశాల. రోగులశాల.

Pestiferous, pes-tif'er-us, *adj.* అంటితే అంటుకొనే, దోశీ, ఉపద్రవకరమైన, రోగజనకమైన. a * smell పాపిష్టి కంపు.

Pestilence, pes'ti-lence, *n. s.* అంటితే అంటుకొనే రోగము, మారి, తెవులు, ధూము, చీడ, పీడ.

Pestilent, *adj.* అంటితే అంటుకొనే, ఉపద్రవకరమైన, రోగజనకమైన, చెడ్డ, దుష్ట. a * fellow దుష్టుడు.

Pestilential, pes-ti-len'shal, *adj.* అంటితే అంటుకొనే, ఉపద్రవకరమైన, రోగజనకమైన, చెడ్డ, దుష్ట.

Pestle, pes'tle, *n. s.* రోకలి, మునలము. a large * without any iron tip రోకటిబండ. the stone * used to grind any thing moistened రుబ్బుగుండు.

Pet, pet, *n. s.* of anger అలుక. or a favourite ముద్దులపట్టి. a * parrot పెంపుడు చిలుక. a woman's * or favourite man వలపు కాగనుగాడు. a * name ముద్దుపేరు. I saw she was in a * అది అలిగి వున్నట్టు వుండెను.

To Pet, pet, *v. a.* ముద్దుగా పెంచుట, గారాబముగా పెంచుట. *ted గారాబముగా పెంచిన.

Petal, pet'al *or* pē'tal, *n. s.* దళము, రేకు, ఆకు.

Petard, pe-tārd', *n. s.* వొకవిధమైన ఫిరంగి.

Petit, *n. s.* pronounced Petty, See Petty.

Petition, pe-tish'on, *n. s.* మనివి, విజ్ఞాపనము, విన్నపము, అర్జి. or Presentation మహజరునామా.

To Petition, pe-tish'on, *v. a.* మనివిచేసుకొనుట, విజ్ఞాపనముచేసుకొనుట, విన్నపముచేసుకొనుట, అర్జి యిచ్చుకొనుట. he *ed me to do this దీన్ని చేయవలెనని నన్ను అడుక్కొన్నాడు. he *ed them for his life తన్ను చంపవద్దని వేడుకొన్నాడు. he *ed them in vain యితని మనివిని వాండ్లు వినలేదు.

Petitioner, pe-tish'on-ĕr, *n. s.* మనివిచేసుకొనేవాడు. అర్జీదారుడు.

Petitio principii, or begging the question in logic అసద్ధేతువు, అది యెట్లాగంటే, దైవాధీనం జగత్సర్వం మంత్రాధీనం తు దైవతం, తన్మంత్రం బ్రాహ్మణాధీనం బ్రాహ్మణో మమదేవతా, The universe is subject to the gods: the gods obey the spells: those spells are in the hands of the Bramins; ergo the bramins are our gods. In this popular verse, if the first axiom be granted, the second is begging the question: for we deny that the gods are subject to spells మొదటి కారణము వుండనీ, దేవత మంత్రాధీనము అనే రెండోది యెట్లా నిజము దాన్ని నిరూపించు, యేలనంటే దేవత మంత్రాధీనము కాదని మేము అంటాము. అయితే అది నీవు చెప్పే హేతువు. You must not beg the question. Another instance. "As this pagoda was built a thousand years ago." Here you beg the question: first prove that this pagoda, was built a thousand years ago, యీ గుడి వెయ్యేండ్లకు మునుపు కట్టబడ్డది గనుక నీవు చెప్పేది అసద్ధేతువు. యీ మాట మొదలు నిజము కాదు. యీ గుడి వెయ్యేండ్లకు మునుపు కట్టబడ్డదనే మాటను నిరూపించు, నిజపరుచు.

Petrifaction, pet-ri-fac'shon, *n. s.* రాయి అయిపోవడము, కొయ్య రాయి అయిపోవడము. this is a * యిది రాయి అయిపోయిన కొయ్య, యిది మునుపు కొయ్యగా వుండి యిప్పుడు రాయిగా వుండేటిది.

Petrified, *adj.* రాయి అయిపోయిన, శిలగా అయిపోయిన. I was * with horror భయముచేత మానువడ్డాను.

To Petrify, pet'ri-fy, *v. a.* రాయిగాచేసుట, శిలగా చేసుట. this water petrifies wood యీ నీళ్ళలో

వేసినకొయ్యవ రాయి అయిపోతున్నది.

Petroleum, *n. s.* భూమిలోపుట్టే వొకవిధమైన తైలము.

Petticoat, pet'ti-cōt, *n. s.* పావడ, కోక. he is under * government అది యెట్లా ఆడిస్తే అట్లా ఆడువాడు.

Pettifogger, pet'ti-fog-gĕr, *n. s.* బండవ్యాజ్యములను పట్టేలాయరు, బండవ్యాజ్యములను పైనవేసుకొని తిరిగేవాడు. he lives by pettifogging బండవ్యాజ్యములను పైనవేసుకొని పొట్టపోసుకొంటాడు.

Pettiness, *n. s.* అల్పత్వము, నీచత్వము.

Petting, *n. s.* అలుక.

Pettish, pet'tish, *adj.* చిరచిరలాడే, మండిపడే.

Pettishness, *n. s.* చిరచిర, మంట.

Pettitoes, pet'ti-tōs, *n. s.* పందిపాదము, పందికాలివేళ్ళు. యిది పాదములకు యెగతాళీ మాట.

In Petto, pet'tō, *adv.* రహస్యముగా, గుప్తముగా, గూఢముగా.

Petty, pet'ty, *adj.* చిన్న, కొద్ది, స్వల్పమైన, క్షుద్రమైన. a * Court చిన్నకోర్టు. a * Prince స్వల్పరాజు, కొద్ది సంస్థానాధిపతి. a * theft or * larceny స్వల్ప దొంగతనము.

Petulance, pet'ū-lance, *n. s.* ముంగోపము, దురహంకారము.

Petulant, pet'ū-lant, *adj.* ముంగోపియైన, తేగే, దురహంకారముగల. the tongue of man is * and his thoughts are variable మనిషికి నాలికె నిడుపు అనగా దుడుకు. మనసు చంచలము.

Petulantly, *adv.* ముంగోపముగా, తేగి, దురహంకారముగా.

Pew, pū, *n. s.* గుడికివచ్చినవాండ్లు కూర్చుండడానకై వేసి వుండే ఆసనము. Pewopener గుడిలో వొక పనివాడు.

Pewit, *n. s.* వుల్లంకిపిట్ట, గుడ్డికొక్కురాయిపక్షి. See Lapwing.

Pewter, pū'tĕr, *n. s.* సత్తు.

Phaeton, fā'ē-ton, *n. s.* వొకవిధమైన నాలుగుచక్రాల పెద్దబండి.

Phalanx, fā'langx, *n. s.* వొకవిధమైన పటాళము, వొకవిధమైన సేనా విన్యాసము.

Phallus, *n. s.* లింగము. the plant called * impudicus మగలింగమనే వొకచెట్టు.

Phantasm, fan'tasm, *n. s.* మాయరూపు, భూతము, పిశాచము. Phantasy, See Fancy. Smollett's Fathom, p. 1.

Phantasmagoria, *n. s.* ఇంద్రజాలము, గారడవిద్య, భూతప్రేత పిశాచములు నటించేటట్టు చేసే వొకఆట.

Phantom, fan'tom, *n. s.* భూతము, దయ్యము, పిశాచము. or mere fancy వట్టిమాయ, వట్టిభ్రమ వట్టితలంపు.

Pharisaical, far-i-sā'i-cal, *adj.* Pharisee అనే మతసంబంధమైన. యీ మతములో దొంగ ఆచారములు మెండు గనుక pharisaical అంటే దొంగ ఆచారములుగల, దొంగభక్తిగల. * holiness is of no use దొంగ ఆచారము పనికిరాదు. ఆత్మశుద్ధిలేని ఆచారం మదియేల. the * doctrine was that there is no resurrection nor angel nor spirit.

Pharisee, *n. s.* Pharisee అనే మతస్థుడు. దొంగ ఆచారములు గలవాడు. మాయభక్తి గలవాడు.

Pharmacopœia, făr-ma-cō-pē'ya, *n. s.* మందుల అంగడి, ఔషధయోగ పుస్తకము.

Pharmacopolist, făr-ma-cop'ō-list, *n. s.* ఔషధములు అమ్మేవాడు.

Pharmacy, făr'ma-cy, *n. s.* ఔషధములు చేసే శాస్త్రము, ఔషధములు చేసే వ్యాపారము.

Pharos, fā'ros, *n. s.* a light-house రేవుదీపము, అనగా వాడవాండ్లకు దిక్కు తెలియడానకై దీపము పెట్టే వున్నత స్థానము.

Phasis, fā'sis, *n. s.* చంద్రునికళ. *plu* Phases.

Pheasant, fez'ant, *n. s.* నేల నెమలివంటి వొకపక్షి, అడివికోడివంటి వొకపక్షి. the crow * జముడుకాకి.

Phenicopterus, *n. s.* వొకవిధమైన కొంగ. See Flamingo.

Phenix, fē'nix, Phœnix, *n. s.* కవి కల్పితమైన హంసవంటి వొకపక్షి, యిది వొంటిగా వుండేటిది. దీనికి నూరేండ్లు ఆయుస్సు. యిది అవసానకాలములో తానే చితిపేర్చుకొని దానిమీద పండుకొని వుండగా సూర్య కిరణములచేత దహనమై పోతున్నదనిన్ని మరిన్ని కొన్నాళ్ళకు తర్వాత ఆ భస్మమువల్ల మళ్ళీ ఆ పక్షి పుట్టుకున్నదనిన్ని ప్రతీతి. he was a perfect అతడు పురుషరత్నము.

Phenomenon, fē-nom'ē-non, *n. s.* అద్భుతము, విపరీతము, ఉత్పాతము. *plu.* Phenomena.

Phial, fī'al, *n. s.* సీసా.

To Philander, *v. n.* వొకతెను వ్యభిచారముగా చుట్టుకొని

తిరుగుట. he *ed there along time బహుదినాలు దాన్ని వృథాగా చుట్టుకొని తిరిగినాడు.

Philanthropic, *adj.* లోకోపకారియైన, దయాళువైన.

Philanthropist, fi-lan'thrö-pist, *n. s.* సర్వోపకారి, లోకోపకారి, దయాళువు పరోపకారి.

Philanthropy, fi-lan'thrö-py, *n. s.* సర్వోపకారము, లోకోపకారము, భూతదయ, దయాళుత్వము. See on "Love" In Titus. III. 4. ప్రేమ. C†. పుణ్యవత్వం. A†.

Philippic, fi-lip'pic, *n. s.* దూషణవాక్యము, దూషణ గ్రంథము. he wrote a long * against them వాండ్ల మీద నిండా దూషణ వ్రాసినాడు.

Philistines, *n. s.* Philistine దేశస్థులు. or foes పగవాండ్లు.

Philo, a lover of అనుకుడు. This word is only used in compounds, thus, Philomathes, a lover of learning విద్యాసక్తుడు. Philopatria, love of a father పితృవాంఛ. Philophilus, he who loves his friends మిత్రానుకుడు. Philotechnos, loving art i. e. skilful విద్యాసక్తుడు.

Philologer, fi-lol'ö-ġĕr, **Philologist,** fi-lol'ö-ġist, *n. s.* వ్యాకరణవేత్త. లాక్షణికుడు.

Philological, fil-ö-loġ'i-cal, *adj* వ్యాకరణ సంబంధమైన, లాక్షణికమైన.

Philology, fi-lol'ö-ġy, *n. s.* శబ్దశాస్త్రము, వ్యాకరణము, లక్షణశాస్త్రము.

Philomel, fil'ö-mel, *n. s.* మధురముగా రాత్రిపాడే పక్షి, చకోరము, కోకిలము వంటివంటి వొకపక్షి.

Philomot, fil'ö-mot, (Feuille-mort) *n. s.* పండాకు వర్ణము.

Philoprogenitiveness, *n. s.* కామాతురత, రత్యుత్సుకత.

Philosopher, fi-los'ö-fĕr, *n. s.* శాస్త్రి, జ్ఞాని, పండితుడు, తార్కికుడు. or Patient నిశ్చింత భావము గలవాడు, సర్వసంగ పరిత్యాగి, కీడుమేలు సమముగా విచారించేవాడు. or an atheist నాస్తికుడు. he is quite a * and does not care what people say వాడు నిశ్చింత భావముగలవాడై లోకులు చెప్పే మాటలను లక్ష్యపెట్టడు.

Philosopher's-stone, fi-los'ö-fĕrs-stōne, *n. s.* స్పర్శవేదిమణి, ఇనుము మొదలైన వాటిని బంగారుచేసే గుళిక.

Philosophical, fil-ö-sof'i-cal, *adj.* శాస్త్రీయమైన, జ్ఞానసంబంధమైన, నిశ్చింతభావముగల. this is a * explanation యిది శాస్త్రసమ్మతమైన వివరణము. he shewed a very * indifference to money వాడు రూకలను గురించి నిశ్చింత భావముగా అలక్ష్యముగా వుండినాడు. in a * manner యథాశాస్త్రము.

Philosophically, *adv.* జ్ఞానముగా, నిశ్చింతభావముగా, శాస్త్రీయముగా, యథాశాస్త్రము.

To Philosophize, *v. n.* వితర్కించుట, కారణమును విచారించుట. he *d much regarding this యిందును గురించి బహుదూరము తర్కించినాడు.

Philosophy, fi-los'ö-fy, *n. s.* 1. Knowledge natural or moral జ్ఞానము, స్థూలసూక్ష్మజ్ఞానము. 2. Hypothesis or system upon which natural effects are explained సిద్ధాంతము, మతము. 3. Reasoning; argumentation తర్కము, హేతువాదము. 4. The course of sciences read in the schools శాస్త్రాభ్యాసక్రమము, శాస్త్రము, విద్య, పాండిత్యము, నిశ్చింతభావము, సమభావము, నిబ్బరము. investigation of cause and effect కార్యకారణభావ వివేచనము. natural * ప్రకృతివిషయక జ్ఞానము, ప్రపంచ విషయక జ్ఞానము. in mathematics గణిత శాస్త్రములో అత్యుత్తమమైన శాస్త్రము. moral * నీతివిద్య. divine * వేదాంతము. the * of dreams స్వప్నశాస్త్రము. the * of drunkenness మత్తతావిషయక శాస్త్రము. this is all vain reasoning and false * యిది అంతా వట్టి కుతర్కము, పిచ్చిమతము. the Hindu * says that eclipses are caused by Rahu and Ketu రాహు కేతువులచేత గ్రహణము సంభవిస్తున్నదని హిందువుల సిద్ధాంతము. when he lost his estate he shewed great * వాడిసొత్తు యావత్తు పోయి నప్పటికిన్ని నిశ్చింతగా వుండినాడు. తొణకకుండా వుండినాడు. you make no use of your * నీజ్ఞానమెక్కడికి పోయినది. he shewed no * మనసుపట్టలేక పోయినాడు, నిబ్బరముగా వుండలేక పోయినాడు. In Coloss. II. 8. విప్రలంభ. C†. గురువాక్యం, విద్య A†. జ్ఞానము. P. Bates's Rural * వనవాసి చెప్పిన జ్ఞానమార్గము. Brougham's Political * మాంత్రిక శాస్త్రము. As meaning Atheism or freethinking నాస్తిక మతము.

Philtre, *n. s.* వలపుమందు.

Phiz, fis, *n. s.* మూతి, మోర, యిది ముఖానికి యెగ

ఆశిమాట.

Phlebotomize, flé-bot'ó-mīze, *n. s.* నెత్తురు తియ్యడము. the disease was cured by * నెత్తురు తీసినందువల్ల ఆ రోగము కుదిరినది.

Phlegm, flem, *n. s.* in the throat కఫము, శ్లేష్మము, గళ్ళ, తెమడ. or indifference జడత్వము, నిశ్చింత, ఉదాసీనత, స్తబ్ధత.

Phlegmatic, fleg-mat'ic, *adj.* జడుడైన, నిశ్చింతభావముగల, ఉదాసీనతగల, స్తబ్ధుడైన, మందుడైన.

Phlogistic, *adj.* జ్వలించే, తపించే, దహించే.

Phlogiston, flō-ğis'ton *or* flō-gis'ton, *n. s.* దాహకత్వము.

Phœnix, *n. s* See Phenix.

Phosphorescent, *adj.* చేడిచేక రాత్రిళ్లు వెలిగే. the glow-worm has a * light మిణుగురు పురుగుకు చేడిచేక రాత్రిళ్లు వెలిగే వొక వెలుతురు కద్దు.

Phosphoric, *adj.* చేడిచేక చీకట్లో వెలిగే వొకవస్తుసంబంధమైన. * light is mentioned in the Raghuvamsam IX. 70. వలిత కుసుమ ప్రవాళ శయ్యాం, జ్వలిత మహౌషధి దీపికాసనాథాం.

Phosphorus, fos'fō-rus, *n. s.* చేడిచేక చీకట్లో వెలిగే వొకవస్తువు.

Phrase, frāze, *n. s.* మాట, పదము, వాక్యము, వచనము. this book has many ancient *s యీ గ్రంథములో కొన్ని ప్రాచీన పదములు వున్నవి. this is a common * యిది సామాన్యమైన మాట. this is a remarkable * యిది విచిత్రమైన ప్రయోగము. this is a vulgar * యిది నీచమాట.

Phraseology, frā-zé-ol'ō-ğy, *n. s.* పాకము, శయ్య. the * is easy యిది సులభమైన పాకము.

Phrenology, *n. s.* కపాలపరిక్ష, అనగా కపాలము యొక్క ఆకారమునుపట్టి మనిషియొక్క గుణము లను నిశ్చయించే శాస్త్రము.

Phrensy, fren-'zy, *n. s.* పిచ్చి, వెర్రి, పైత్యము, చలచిత్తత.

Phthisic, tiz'ic, *n. s.* క్షయరోగము.

Phthisical, *adj.* క్షయరోగముగల క్షయించిన.

Phylactery, fy-lac'ter-y, *n. s.* యహూదిదేశస్థులు కట్టే వొకవిధమైన రక్ష.

Phymosis, *n. s.* పెరిగినతోలు.

Physical, fyz'i-cal, *adj.* (natural) సహజమైన, స్వాభావికమైన, ప్రకృతి సిద్ధమైన. in * strength he is my superior కాయపుష్టిలో వాడు నాకు అధికుడు. * exertion కాయకష్టము. his * system is deranged వాడి దేహస్థితి తప్పినది. * force దేహదార్ఢ్యము. he kept her quite by * force ఆమె లేవకుండా తన బలమంతావేసి అణచినాడు. it is a mere question of * force బలోదాత్మ వృత్తి. the * difficulties are very great ప్రకృతిసిద్ధమైన సంకటములు ప్రబలము. I do see the * possibility of this యిది సహజముగా అయ్యేటిది కాదు, యిది కొంచెములో అయ్యేదికాదని నాకు తోస్తున్నది.

Physically, *adv.* ప్రకృత్యా, స్వభావముగా, సహజముగా. though * alive he is politically dead జీవచ్ఛవముగా వున్నాడు, అధికారతః చచ్చినాడు. శరీరతఃవున్నాడు, శరీరమువున్నదిగాని అధికారము పోయినది. it is * impossible బొత్తిగావల్లకాదు.

Physician, fy'zish'an, *n. s.* వైద్యుడు, చికిత్సకుడు.

Physick, *n. s.* మందు, ఔషధము. he took * yesterday నిన్న బేదికి పుచ్చుకొన్నాడు. the science of healing వైద్యము, చికిత్స. he studied * for four years నాలుగేండ్లు వైద్యశాస్త్రము చదివినాడు. he practised * there అక్కడ వైద్యము చేస్తూవుండినాడు. Physicks సర్వపదార్థ వివేచక శాస్త్రము. the physick nut (Iatropha Carcas, Ainslie 2. 45.) నేపాళము.

To Physick, *v. a.* to give medicine బేదికి యిచ్చుట మందు యిచ్చుట. she *ed her children బిడ్డలకు బేదికిపోసినది. he *ed himself మందు పుచ్చుకొన్నాడు.

Physiognomist, fyz-i-og'nō-mist, *n. s.* ముఖభావమువల్ల మనోభావమును తెలుసుకొనే శాస్త్రవేత్త.

Physiogonomy, fyz-i-og'nō-my, *n. s.* ముఖభావమువల్ల మనోభావమును తెలుసుకొనేశాస్త్రము, ముఖభావము. ముఖము. his * is that of a Musulman వాడి ముఖము తురకముఖమువలె వున్నది.

Physiological, fyz-i-ō-loğ'i-cal, *adj.* ప్రకృతివిషయమైన, పదార్థతత్వ వివేచక శాస్త్రసంబంధమైన.

Physiology, fyz-i-ol'ō-ğy, *n. s.* పదార్థతత్వ వివేచక శాస్త్రము.

To Piaffer, *v. n.* to brag. తన సామర్థ్యము చూపించుట, తన జంభమును అగుపరచుట.

Pial, Pyal, *n. s.* or Bulk తిన్నె.

Pia-mater, pȳ-a-mā'tĕr, *n. s.* మెంచితల్లి, అనగా మెదడుమీది సన్నతోలు. he is diseased in the *

వాని మెదడుకు రోగము తగిలినది.

Piano *or* **Piano-fort,** *n. s.* అనేక తంతులుగల వొక విధమైన సంగీత వాద్యము.

Piastre, *n. s.* వొకవిధమైన బంగారు నాణెము, సుమారు రెండున్నర రూపాయిలకు మారే వొకవిధమైన నాణెము. ten piastres (in Egypt) are less than two shillings.

Piazza, pi-az'za, *n. s.* నడమంటపము, అనగా వారపాకవలె వుండే మంటపము, వసారా.

Pic-nic, See Pick-nick.

Picā, pī'ca, *n. s.* వొకవిధమైన అచ్చు అక్షరము.

Picaroon, pic-a-rûn', *n. s.* వొకవిధమైన దొంగ.

Pice, *n. s.* (Indian word for a half penny) పైసా. ten * పది పైసలు.

To Pick, pick, *v. a.* to choose or select యేర్పరచి యెత్తుకొనుట, యేరుట. he *ed a way through the jungle ఆ యడవిలో తడమాడుతూ పోయినాడు the thief *ed my pocket ఆ దొంగ నా తిత్తిలో వుండినదాన్ని దొంగిలించినాడు. he was *ing his teeth with a straw గడ్డిపోచతో పండ్లుకుట్టుకొంటూ వుండినాడు. to clean చక్కబెట్టుట, వొలిచివేసుట, గీచివేసుట, గీచి యెత్తివేసుట. she *ed the cotton clean దూదిని పింజతీసినది the barber *ed their ears మంగలవాడు వాండ్లకు గుబిలి తీసినాడు. she *ed her child's head clean తలచూచినది, పేలు చూచినది she *ed the rice quite clean ఆ బియ్యాన్ని రాళ్ళు రప్పలు లేకుండా బాగా యేరినది. he *ed the fowl కోడి కొమ్మను పీకినాడు. to peck ముక్కుతో పొడుచుట. the crow *ed the flesh out of the wound ఆ కాకి పుంటిలోని మాంసమును పీకినది, పెరికినది. they *ed a quarrel with him వాడితో వొక జగడము పెట్టుకొన్నారు. to rob దొంగిలించుట. he kept his hands from *ing and stealing తెయుదుడుకు లేకుండా వుండినాడు. to open a lock అయుధముతో తెరుచుట. he *ed the lock ఆ బీగమును అయుధముతో తెరిచినాడు, మారుతాళమువేసి తెరిచినాడు. to eat slowly పుడికి పుడికి తినుట. he had no appetite but *ed a little ఆకలి లేనందున రెండు మెతుకులు కొరికినాడు. the crow *ed the fruit to pieces ఆ కాకి పండును ముక్కుతో తునకలు తునకలుగా పొడిచివేసినది. he *ed a hole in the wood ఆ కొయ్యలో బొక్క తొలిచినాడు. they tried to * a hole in my coat నామీద తప్పుమోప చూచినారు. he tried to * a hole in the evidence ఆ సాక్షికి వొకపొంటు తెతకడమునకు చూచినాడు. he *ed the mud off his feet కాలిలో అంటుకొన్న బురదను తీసివేసినాడు. he *ed the paint off the wall వర్ణమును గీచివేసినాడు. he *ed out one fruit ఆ పండ్లలో వొకటియేర్పరచి యెత్తుకొన్నాడు. he *ed out the kernel with his knife కత్తితో పప్పును తీసివేసినాడు. he tried to * out the secret ఆ రహస్యమును తెలియవలెనని చూచినాడు. to take up యెత్తుకొనుట. he *ed up the stick ఆ కట్టెను యెత్తుకొన్నాడు. where did you * him up? వీడు నీకెక్కడ చిక్కినాడు. the bird *ed up the corn ఆ పక్షి గింజలను యేరుకొని తిన్నది. after the fever, he soon *ed up flesh జ్వరము విడవగానే వాడికి వొళ్ళు పెట్టినది. they *ed up intelligence వాండ్లకు సమాచారము చిక్కినది. he *ed up a little of the language వాడు ఆ భాషను కొంచెముతెలుసుకొన్నాడు.

A Pick, pick, *n. s.* or best of all ఉత్తమమైనది, శ్రేష్ఠమైనది. these men where the * of the regiment యీ సిపాయీలు ఆ పటాళమునకు కండ్లుగా వుండిరి. take your * నీవు కోరినది యెత్తుకో. he carried me *a-*-a-pack* over the water ఆ నీళ్ళలో నన్ను వీపుమీదయెత్తుకొని పోయినాడు.

Pickaxe, pick'axe, *n. s.* గుద్దలి, పిక్కాసు, గడ్డపలుగు.

Picked, pick'ed. *adj.* యేర్పరచి యెత్తబడ్డ, యేరబడ్డ, ఉత్తమమైన.

Picket, *n. s.* See Picquet.

Picket-gate, *n. s.* See Wicket also See Picquet.

Pickings, *n. s.* (plunder, stealthy gains) కొల్లపై ఆదాయము. there were great * in the customs సుంకములో మంచికొల్లపై ఆదాయము వుండా.

Pickle, pickle, *n. s.* వూరుగాయ, or water వూరుగాయవూట. or rogue పోకిరి. scrape or trouble తొందర, సంకటము, రోత. he is in a miserable * వాడు సంకటములో తగులుకొన్నాడు, రోతగా వున్నాడు, దిక్కుమాలిన స్థితిలో వున్నాడు.

To Pickle, pickle, *v. a.* వూరుగాయవేసుట, వుప్పులోవేసుట.

Pickle-herring, pickle'her-ring. *n. s.* పాసర్గగాడు.

Picklock, pick'lock, *n. s.* బీగము ను తెరిచే ఆయుధము, అనగా మారుతాళము. or thief మారుతాళము వేసి తెరిచేదొంగ.

Pick-nick, *n. s.* వనభోజనము.

Pickpocket, pick'pock-et, *n. s.* ముడివిప్పే దొంగ, కత్తెరదొంగ.

Pickthank, pick'thangk, *n. s* అధిక ప్రసంగి, చాడీఖోరు.

Pic-nic, *n. s.* వనభోజనము.

Picota, *n. s.* Indian name for a Pump ఏతము.

Pictorial, pic-tō'ri-al, *adj.* చిత్రసంబంధమైన. a * illustration పటము.

Picture, pic'tûre, *n. s.* పటము, చిత్రము. to draw a * పటము వ్రాసుట. చిత్రము వేసుట. the child is the very * of its father యీ బిడ్డ అంతా తండ్రిపోలికగా వున్నది. he was the very * of misery వాడు దౌర్భాగ్య స్వరూపుడై వుండినాడు. the * (or tale) is greatly over-charged కొంచెమును గొప్పగా వర్ణించి వ్రాసినాడు. here the poet turns the * కవి యిక్కడ వేరేదశను చెప్పబోతాడు. his house was a * of happiness వాడియిల్లు ఆనంద నిలయముగా వుండినది.

To Picture, pic'tûre, *v. a.* వర్ణించుట.

Picturesque, pic-tûr-esk'. *adj.* శృంగారమైన అలంకారమైన. these Italian girls looked dirty and saucy but were quite * (Mrs. Butler's year of Consol. 2. 86.) వీండ్లు చూపుకు కసుమాలపు తుంట పడుచులుగా వున్నప్పటికిన్ని చిత్తరువులో వ్రాశినట్టు వున్నారు.

To Piddle, pid'dle, *v. s.* or to trifle వ్యర్థముగా చేసుట. he *d a little in trade but he did not do much వాడికి వర్తకము వ్యర్థముగా జరిగినదిగాని బాగా జరగలేదు. or to feed squeamishly and without appetite పుడికి పుడికి తినుట.

Piddle, pid'dle, *n. s* See Puddle.

Piddling, *adj.* అల్పమైన, నీచమైన, తుచ్ఛమైన. a * trade అల్ప వర్తకము.

Pidgeon, *n. s.* See Pigeon.

Pie, pīe, *or* **Pye,** *n. s.* ఒకవిధమైన అప్పము. అనగా పండ్లను గాని మాంసమునుగాని నడమపెట్టి చేసిన ఒకవిధమైన అప్పము. or magpie పూరిటె పదిరే పక్షి, వదురుబోతు. a dirt-pie పిల్లకాయలు బోగుచేసే యిసకకుప్ప.

Piebald, pīe'bâld, *adj.* చిత్రవర్ణములుగల, నానా వర్ణములుగల. a * horse పంచకళ్యాణి.

Piece, pēce, *n. s.* of fragment తునక, తుండు, చెక్క, బద్ద, పేడు, ముక్క. a * torn off చీలిక, పేలిక. a * of sugar బెల్లపుపెళ్ళ. a core of an orange or jack fruit &c. తొల. తొన. he moved a * at chess or at drafts ఒక కాయను అడినాడు. a * of wood మాను, తుండు. a * of cloth తాను, తుండు గుడ్డ. the custom levied on * goods గుడ్డలకు ఓసిన సుంకము. the * of cloth came off అతుకు పిడిపోయినది. a * of ground కొంత నేల. a * of sugar cane చెరుకు తుంట. a * of flesh మాంస ఖండము. a * of silver వెండి కడ్డి. వెండి నాణెము, రూపాయ మొదలైనది. a * of pure silver పూదు వెండి బిళ్ళ. a * of gold బంగారుకడ్డి, బంగారు నాణెము, మొహరీ మొదలైనది. he cut it in *s తునకలు తునకలుగా కోసినాడు. he put them in * by * ఒకొక తునకగా తోగా వేసినాడు. it went to *s తునకలు తునకలైనది. this is just of a * with their conduct వాండ్ల కడమ పనులతోటి పాటు యిదిన్ని వేరిగా వున్నది. it is all of a * అది అంతా ఒకటే మచ్చుగా వున్నది. In some phrases the word * is left untranslated; a * of water కొలను, చెరువు, మడుగు. a * of injustice అన్యాయము. a * of money or coin రూకలు. a * of paper కాకితము, కొంచెము కాకితము. a * of furniture మేజా, బల్ల, కురిచి, మంచము, పెట్టె మొదలైనవి. a * of plate వెండి పాత్ర, బంగారుపాత్ర. this is a * of wit యిది ఒక చమత్కారము. this is a * of folly యిది ఒక వెర్రిపని. he made a great * of work about this యిందును గురించి నిండా దడదడలు చేసినాడు. a fowling * వేట తుపాకి. a * of artillery ఫిరంగి. they fired the *s ఫిరంగులు కాల్చిరి, తుపాకులుకాల్చిరి. a field * చిన్నఫిరంగి. a wall * పెద్దఫిరంగి. a fine * or a fine * of painting దివ్యమైన చిత్రము, పటము. a sea * సముద్రమును వ్రాసివుండే పటము. a battle * యుద్ధపటము. a * of poetry కవిత్వము, కావ్యము. they played five *s of music అయిదు రాగాలు పాడినారు. a * of eight

గరుకు వరపి. she is a foolish * (a word of slight for a woman) అది వొక వెర్రి ముఖము. he spent much money on *s వాడు ముండల ప్రయము నిండా చేసినాడు. head * బొమిడికము, యినుప కుళ్లాయి. tail * చిన్నపరము, అనగా బొమ్మ.

Piecemeal, pēce'mēl. *adv.* తునకలు తునకలుగా బద్దలుబద్దలుగా.

Pied, pīd, *adj.* నానావర్ణమైన, చిత్రవిచిత్రమైన. a * horse బట్టగుఱ్ఱము. a * cow బట్టావు.

Pier, pēr, *n. s.* వంపుయొక్క గాని, వారధికంటి యొక్క గాని నడిమికట్టు, రేవు, స్తంభము. or quay సముద్రమునకుగాని నదికిగాని రాళ్ళుకట్టిన రేవు.

To Pierce, pērce *or* perce, *v. a.* పొడుచుట, గుచ్చుట. a thorn *d my foot నా కాలిలో ముల్లు గుచ్చుకొన్నది, ముల్లుయెక్కినది. he *d the hogshead (or cask) and found the liquor was bad ఆ పీపాయిని పొడిచిచూస్తే సారాయి చెడిపోయి వుండినది. these words *d his heart యీ మాటలు వాడి మనసున గాలముగా నాటినది.

To Pierce, pērce *or* perce, *v.n.* దూరుట, యెక్కుట. the arrow *d into his heart అబాణము వాని రొమ్ము దూసుకొని పోయినది. the thorn *d into his foot వాడి కాలిలో ముల్లు యెక్కినది, నాటినది. I could not * into his meaning వాడి భావము భేదించ లేకపోతిని. he *d into their secret వాండ్ల మర్మమును భేదించినాడు.

Piercer, pērc'ĕr *or* perc'ĕr, *n. s.* బరమా.

Piercing, *adj.* తీక్ష్ణమైన, చురుకైన. a * sound కర్ణకఠోరమైనధ్వని. a * wind యీదరగాలి, చెడ్డచలిగాలి. * words క్రూరమైన మాటలు. a * genius కుశాగ్రబుద్ధి. heart * intelligence గుండెలు పగిలే సమాచారము.

Piercingly, *adv.* తీక్ష్ణముగా. he looked at me * నన్ను తీక్ష్ణముగా చూచినాడు.

Pietism, *n. s.* (Schlegel) పిచ్చివైరాగ్యము.

Piety, pī'ē-ty *n. s.* భక్తి, విశ్వాసము.

Pig, pig, *n s.* పందిపిల్ల. a mass of lead సీసపుముద్ద or iron యినపముద్ద. * headed అతిమూర్ఖమైన. guinea * పిల్లివంటి వొక జంతువు.

To Pig, pig, *v. n.* or produce *s పిల్లలు వేసుట. or to lie పండుకొనుట. యిది తుచ్ఛమాట.

Pigeon, pig'on, *n. s.* పావురాయి. the brown * పిడిసిటపిట్ట. the fan tailed * వొకవిధమైన పావురాయి. the rock * పోలంక, పోలక, పోలికపిట్ట, పోలుగు, లావుక. The rock * might be better called Grouse: it is the Tetrao Paradoxus or rather the black bellied Pterocles. See Wilkinson's Thebes, 1835 page 245. a * house పావురాళ్ళగూడు.

Pig-headed, *adj.* (obstinate) మూఢమైన, మొండి.

Pigment, pig'ment, *n. s* వర్ణము, రంగు.

Pigmy, pig'my, *n. s.* మూడుజానల పొడుగు మనిషి, యిది కావ్యమందు వచ్చే శబ్దము.

Pignuts, *n. s.* వేరుశనగలు. = Earthnut, Arachis hypogœa—Madras Journal. IX. 440. Rox. 3. 280.

Pigsty, *n. s.* పందిగుడిశ, పందులదొడ్డి.

Pike, pīke, *n. s.* గండుమీను. or spear ఈటె, బల్లెము. it is as plain as a * staff యిది అతిస్పష్టముగా వున్నది, యిది నిస్సందేహముగా వున్నది.

Pilaster, pi-las'tĕr, *n. s.* అంటానికి గోడతో చేరినట్టుగా చేసిన స్తంభము. See Ann R. 1820 p. 1095.

Pilchard, *n. s.* వొకవిధమైన చేప.

Pile, pīle, *n. s.* a heap కుప్ప, తిప్ప, రాశి. a magnificent * అతి ఘనమైన యిల్లు, రేవు, గుడి. the funeral * కాష్టము, చితి his religion brought him to the * మతద్వేషముచేత వాడ్ని తగలబెట్టినారు. a stick వాసము. a hair వెంట్రుక. the piles (a disease) మూలవ్యాధి.

To Pile, pīle, *v. a.* కుప్పవేయుట, పోగుచేసుట.

Piled, *adj.* కుప్పవేసిన, పోగుచేసిన.

Pilentum, *n. s.* (an easy car) అతి సుఖకరమైన వొక బండి.

To Pilfer, pil'fĕr, *v. a.* and *v. n* స్వల్ప దొంగతనము చేసుట, ముచ్చిలించుట.

Pilferer, pil'fĕr-ĕr, *n. s.* స్వల్ప దొంగతనము చేసేవాడు, ముచ్చిలించేవాడు.

Pilgarlick, *n. s.* కన్నవారిచేత చీవాట్లు పడేవాడు, దిక్కుమాలినపక్షి. they did not come back and * must pay the money వాండ్లు తిరుగా రానందున ఆ రూకలు దిక్కుమాలినపక్షి చెల్లించవలసి వచ్చినది. దిక్కుమాలిన పక్షి అనగా నేను అని తాత్పర్యము.

Pilgrim, pil'grim, *n. s.* యాత్రచేసేవాడు, పరదేశి,

తీర్థయాత్రాపరుడు. in a metaphorical sense తపసి.

Pilgrimage, pil'grim-āje, *n. s.* యాత్ర, తీర్థయాత్ర. a place of * దివ్యదేశము, పుణ్యక్షేత్రము. he went on * యాత్రపోయినాడు. in a metaphorical sense తపస్సు.

Pill, pill, *n. s.* మాత్ర, గుళిక, వుండ. this was a bitter * to him వాడికి యిది వొక ప్రాణసంకటముగా వుండినది. poverty is a bitter * దరిద్రము పడరానిది.

Pillage, pil'lāje, *n. s.* కొల్ల, దోపుడు.

To Pillage, pil'lāje, *v. a.* కొల్లబెట్టుట, దోచుట.

Pillar, pil'lar, *n. s.* స్తంభము, కంభము, గుంజ he is a * of the state ఆ సంస్థానానికి అతడు వొక నిర్వాహకుడు.

Pillared, pil'lard, *adj.* స్తంభములు గల.

Pillaw, *or* **Polao,** *n. s.* (an Indian dish of rice) పులావు

Pillion, pill'yon, *n. s.* ఆడదానిజీని, గుర్రముమీద ముందర మొగవాడున్ను వెనక ఆడదిన్ని కూర్చుండేటట్టు వొకజీనికద్దు అందులో యిది వెనకటి జీనికి పేరు.

Pillory, pil'lor-y, *n. s.* అరతూకు, అనగా కొన్ని పెద్దతప్పులు చేసినవాండ్లను అవమాన పరచడానకై మంచెవలె కట్టి అందులో వొక పలకను పెట్టి దాంట్లో వుండే రంధ్రములలో మెడమున్ను చేతులమున్ను తగిలించి కొంతసేపుదాకా నిలువపెట్టుతారు దాన్ని అరతూకు అంటారు.

To Pillory, pil'lor-y, *v. a.* అరతూకు వేసుట, అవమానము చేసుట.

Pillow, pil'lō, *n. s.* తలగడ, దిండు.

Pillowcase, pil'lō-cāse, *n. s.* తలగడవొర, తలగడగవిసెన.

Pilot, pī'lot, *n. s.* వాడలకు దారి చూపేవాడు, మాలిమి, (అరకాటి is the Tamil word.)

To Pilot, pī'lot, *v. a.* వాడకు దారి చూపుట. he *ed me through the grammar వాడు నాకు వ్యాకరణము చెప్పినాడు.

Pilotage, pī'lot-āje, *n. s.* వాడకు దారిచూపే శక్తి, వాడకు దారిచూపేవాని కూలి.

Pimenta, pi-men'ta, *n. s.* వొకవిధమైన మిరియాలు.

Pimp, pimp, *n. s.* కుంటెనగాడు, బడవా. Fielding uses this instead of bawd.

To Pimp, pimp, *v. n.* బడవాతనము చేసుట.

Pimping, pimp'ing, *adj.* vile, base, wretched స్వల్పమైన, నీచమైన, తుచ్ఛమైన, క్షుద్రమైన, పనికిమాలిన.

Pimple, pim'ple, *n. s.* మొటిమ, చెమరకాయ.

Pin, pin, *n. s.* గుండుసూది, అవసూది, ఆలపినాకి. he did not give even the value of a *'s point for it వాడు దానికి వొక గుల్లకానైనా యివ్వలేదు., he does not care a * for me నన్ను అలక్ష్యము చేస్తాడు. you might have heard a * drop చీమ చిటుక్కు మంటే వినబడును, అనగా అంత నిశ్శబ్దముగా వుండిన దని యర్థము. or peg వసి, గూటము. tent *s గుడారపు మేకులు. a rolling * అప్పడాలకఱ్ఱ. * hole నన్న బెజ్జము.

To Pin, pin, *v. a.* గుండుసూదితో తగిలించుట. he *ned the paper to the wall గుండుసూదులతో ఆ కాకితమును గోడకు తగిలించినాడు. she *ned his hand to the wall with a dagger బాకుతో వాడి చేతిని గోడకు అంటపొడిచినది.

Pin-afore, *n. s.* రొమ్ముగుడ్డ, అనగా భోజనకాల మందు బిడ్డల బట్టలకు మురికి తగలకుండా వాండ్ల రొమ్ముమీద కట్టేగుడ్డ.

Pincers, pin'sērs, *n s.* కారు, పటకారు, ద్రావణము.

To Pinch, pinsh, *v. a.* గిల్లుట, నులుముట. he *ed himself to support his children బిడ్డలను పోషించడానకై తనకడుపు కట్టినాడు. his hand was *ed between the table and the wall గోడకు బల్లకు నడుమ వాడి చెయ్యి నలిగినది. they were *ed with poverty దరిద్రముచేత పీడితులైనారు. వేధించబడ్డారు. they were *ed with hunger ఆకలిచేత పీడితులైరి. I was *ed for time నాకు సావకాశము లేకపోయినది he was in *ing circumstances దరిద్రుడుగా వుండెను.

Pinch, pinsh, *n. s.* గిల్లు, నులి. he gave her a * on the cheek దాని బుగ్గను నులిమినాడు. on feeling the * గిల్లగానే. a small quantity, as of snuff, రెండు వేళ్లుపట్టే మాత్రము, కొంచెము. రవంత. a * of snuff చిటికెపొడి. or time of distress తొందరవేళ. at a * అవసరము వచ్చినప్పుడు, కావలసినప్పుడు.

Pinchbeck, pinsh'beck, *n. s.* వొకవిధమైన పంచలోహము, తంబాకు. (* was the name of a buckle maker to George II.)

Pinched, *adj.* యిరుక్కొన్న, నంకటపడే, యిఱ్ఱుందిపడే. See To Pinch.

Pincushion, pin'cŭsh-on, *n. s.* గాది, అనగా అలపనా తులు గుచ్చి పెట్టే చిన్న దిండు.

Pindaree, *n. s.* (freebooter) పెండారివాడు. * horse పెండారి గుఱ్ఱము.

Pine, pīne, *n. s.* a tree దేవదారు వృక్షము.

To Pine, pīne, *v. n.* కృశించుట, కుమ్మిలుచుట, కుయుంచుట. she *d with sorrow దుఃఖముచేత కృశించినది.

Pinealgland, *n. s.* సుషుమ్నా నాడి, కుండలి, బ్రహ్మనాడి.

Pineapple, pīne'apple, *n. s.* అనాసపండు.

Pined, *adj.* or shrewelled కృశించిన, కుమ్మిలించిన, యీచపోయిన.

Pinfold, yin-fōld, *n. s.* దొడ్డి, కొట్టము.

Pining, *n. s.* కార్శ్యము, చిక్కి వుండడము.

Pining, *adj.* కృంశించే, కుమ్మిలించే. * sickness వొళ్లు యెండిపొయ్యే రోగము.

Pinion, pin'yon, *n. s.* రెక్క, రెట్ట.

To Pinion, pin'yon, *v. a.* విరిచికట్టుట, పెడరెక్కలు విరిచికట్టుట. they *ed him వాణ్ని విరిచికట్టినారు

Pink, pingk, *n. s.* పన్నీరు పువ్వువర్ణము, పాటలవర్ణము, వొకపుష్పము. she was the * of the family ఆ కుటుంబానికి అది తిలకముగా వుండినది. he was the * of fashion అతి శృంగార పురుషుడుగా వుండెను.

To Pink, pingk, *v. s.* బెజ్జాలు పొడుచుట.

Pinkish, *adj.* నీరుకావిగా వుండే.

Pinmoney, pin'mun-y, *n. s.* ఉంకువ, స్త్రీధనము.

Pinnace, pin'nāce, *n. s* వొకవిధమైన చిన్నపడవ.

Pinnacle, pin'na-cle, *n. s.* గోపుర శిఖరము, శిఖరము. he reached the * of glory అతి యశస్సును పొందినాడు.

Pinner, pin'nĕr, *n. s.* శిరోభూషణము, యిది పూర్వకాలపు సొమ్ము.

Pint, pīnt, *n. s.* అర్ధశేరు, యిది నీళ్ళు, సారాయి, పాలు మొదలైనవాటిని గురించినమాట. a * bottle అరబుడ్డి.

Pioneer, pī-o-nēr'. *n. s.* కామాటి, దండులో కామాటి పనులు చేయడమునకై జీతముతీసుకొనివుండే కామాటివాడు, పైనీరువాడు, బేల్దారు.

Pious, pī'us, *adj.* భక్తిగల, విశ్వాసముగల a * act సుకర్మము, ధర్మము.

Piously, pī'us-ly, *adv.* సద్భక్తిగా, విశ్వాసముగా.

Pip, pip, *n. s.* a spot on cards అనగా కాకితాలమీది చుక్క. or berry కాయ. seed in an orange కిచ్చిలి పండులో వుండేవిత్తు. there was not a * of spice in it దాంట్లో మసాలా రవంతైనా లేదు. a disease in fowls కోళ్ళకు వచ్చే వొకవిధమైన తెవులు. a melancholy cut throat place where I think we shall all die of the * యిది వొక దిక్కుమాలిన పనికిరాని స్థలము యిక్కడ మేమందరము ప్రాణము విసికి చచ్చేటట్టు వుంటిమి. Prior, Tale I. line 870 uses it for సన్నిపాతము.

Pipe, pīpe, *n. s.* గొట్టము, కోవి. or flute పిల్లంగోవి. used for charming snakes పాము నాగసరము. that bird's * is very sweet ఆ పక్షి యొక్క కంఠధ్వని బహుమధురముగా వున్నది. he smoked a * of tobacco నుంగాణి కాగినాడు. a * of wine నూట యిరువైయారు గాలములుపట్టే వైను పీపాయి. the wind * కంఠనాళము, గొంతు పీకె. blow * కనలవాడు వూదే గొట్టము.

To Pipe, pīpe. *v. n.* పిల్లంగోవి వూదుట.

Piper, pīp'ĕr, *n. s.* పిల్లంగోవి వూదేవాడు. you will have to pay the * దీనికి అనుభవము నీకు అవతల తెలియబోతున్నది.

Piping, pīp'ing, *adj.* weak బలహీనమైన. * hot నిండా వేడిగా వుండే.

Pipkin, pip'kin, *n. s.* చట్టి.

Pippin, pip'pin, *n. s.* వొకవిధమైన చిన్న apple అనేపండు.

Piquancy, *n. s.* సరసము, తీక్ష్ణము.

Piquant, pik'ant, *adj.* సరసమైన, తీక్ష్ణమైన.

Piquantly, *adv.* సరసముగా, తీక్ష్ణముగా.

Pique, pēke, *n. s.* (spite) కాపట్యము, చలము, అసహ్యము, చీదర. he indulged in * కార్పణ్యము వహించినాడు.

To Pique, pēke, *v. a.* గర్వించుట. he *s himself upon his skill in music తనకే సంగీతములో సామర్థ్యము కద్దని గర్విస్తాడు. they *themselves upon spelling Telugu in a particular way వాండ్లు గర్వించి తెలుగును వొకవిజాతీయముగా వ్రాస్తారు.

Piqued, *adj.* అసహించిన, ఆయాసపడ్డ. See spiteful.

Piquet, pĕ-ket', *n. s.* at cards మరియొక నపేకాకి

శాల అట. a kind of guard వొకవిధమైన పారా వాడు.

Piracy, pī'ra-ċy, *n. s.* సముద్రములోనిదొంగతనము

Pirate, pī'rāte, *n. s.* సముద్రములో తిరిగేదొంగ, దొంగవాడ.

To Pirate, pī'rāte, *v. n.* వాడలను దొంగలించడాన కై సముద్రముమీద తిరుగుట.

Piratical, pÿ-rat'ic-al, *adj.* దొంగలించే.

Pis aller, *adv.* (French) The last reasource: the last shift: the worst that can befall him) విధి లేక, వేరే గతిలేక. when every thing else fails as a * I shall apply to him నాకు వొకటిన్ని కూడిరాక వేరేగతిలేకపోతే ఆయనతో వచ్చి చెప్పు కొంటాను. he could not get a horse, and as a * he took a bullock వాడికి గుర్రము దొరకనం దున విధిలేక యెద్దును తీసుకున్నాడు.

Pisces, *n. s.* మీనరాశి.

Piscivorous, *adj.* చేపలను తినే. the crane is * కొంగ చేపలను తినేటిది.

Pish, pish, *interj.* ఛీ, ఛీపో.

To Pish, pish, *v. n.* ఛీయనుట. ఛీపొమ్మనుట.

Pish, pash, *n. s.* జావ.

Pismire, piś'mÿre, *n. s* చీమ.

Piss, *n. s.* మూత్రము. * burnt కంపుకొట్టే. వుచ్చ మరకలుకట్టిన.

To Piss, *v. n.* వుచ్చపోసుట.

Pissing, *n. s.* అల్పాచమానము, జలబాధ.

Pistachio, pis-tā'chō *or* pis-tā'shō, *n. s.* పిస్తాచ పండు. అనగా వొకవిధమైన బాదంకాయ.

Pistil, *n. s.* మిద్దె. దిమ్మె, అనగా పువ్వు నడిమిదిమ్మె.

Pistol, pis'tol, *n. s.* పిస్తోలు, వొకవిధమైన చిన్న తుపాకి.

Pistole, pis-tōle', *n. s.* అయిదు రూపాయలకు మారే వొకవిధమైన బంగారు నాణెము.

Piston, pis'ton, *n.s.* నీళ్ళు చిమ్మడానకై వుండే చిమ్మన గొట్టములోని శలాకు.

Pit, pit, *n. s.* గొయ్యి, పల్లము, గుంట, గుంత. a grain * పాతర. the cock * కోళ్ళను పందెము నకు విడిచే స్థలము. the * in a theatre నాటక శాలలో ప్రజలు కూర్చుండే మధ్య రంగము. the * of the stomach రొమ్ము పల్లము. the arm * చంక. * saw పెద్ద రంపము.

To Pit, pit, *v. a.* (cocks) కోళ్ళను జగడమునకు విడుచుట. we *ted those two doctors ఆ యిద్దరు వైద్యులను ప్రసంగానికి విడిచితిమి. his face is *ted with the small pox వాడి ముఖము అమ్మవారు మచ్చలుగా వున్నది.

Pitapat, pit'a-pat, *adv.* దడదడలుగా. his heart went * వాడి రొమ్ము కొట్టుకొన్నది.

Pitch, pitch, *n. s.* resin of the pine కీలు. as black as * or as dark as * కారునలుపైన, గాఢాంధ కారమైన. in * darkness మహత్తైన చీకటిలో. or elevation ఔన్నత్యము, వున్నతి. which of these hawks flies the highest *? యే డేగ పిటలో నిండా వున్నతముగా యెగురుతున్నది. the pipes sounded a high * ఆ పిల్లంగోవులు వుచ్చ స్వరము గలవై మ్రోసినవి. he was sitting on the * of the roof వాడు యింటి మొగటిమీద కూర్చుండి వుండెను. to a certain * కొంతమట్టుకు. to a great * మహా. in his time learning was at the highest * వాడి కాలములో విద్య మహోన్నత దశను పొంది వుండెను. he has fallen to the lowest * of misfortune వాడు అతి దరిద్ర దశను పొందినాడు.

To Pitch, pitch, *v. a.* వేసుట, కొట్టుట. he *ed the spear at me ఆ బల్లెమును నా మీదికి రువ్వినాడు. they *ed him from the wall వాణ్ని గోడమీద నుంచి తల్లకిందులుగా తోసినారు. * me that ball ఆ చెండును యిట్లా యెగరవెయ్యి. he *ed his dog against mine వాడి కుక్కను నా కుక్కమీద విడిచి నాడు. to * a musical note సుతి కూర్చుట. he *ed the tent గుడారము వేసినాడు, డేరాకొట్టినాడు. or to smear with * కీలుపూసుట. he *ed the ceiling అరుసుకు కీలుపూసినాడు. there was a *ed battle మహత్తైన యుద్ధము జరిగినది.

To Pitch, pitch, *v. n.* వాలుట, తలకిందుగాపడుట, యేర్పరచుకొనుట. he fell and *ed upon his head తల్లకిందులుగా పడ్డాడు. the bird *ed upon my head ఆ పక్షి నా తలమీద వాలినది. at last I *ed upon the book తుదకు ఆ పుస్తకము చిక్కినది. I examined the houses and *ed upon this one ఆ యిండ్లనంతా చూచి దీన్ని యేర్పరచు కొన్నాను. the boat *ed much ఆ పడవ ముందు తట్టు ఎగిసి ఎగిసి నీళ్ళలో పొడుచుకొన్నది.

Pitcher, pitch'ẽr, *n. s.* కుండ. చెంబు

Pitchfork, pitch'fôrk, *n.s.* పంగలకర్ర, త్రిశూలము.

Pitchy, pitch'y, *adj.* కీలుపూసిన, కారునలుపైన.

Piteous, pit'yus, *adj.* వ్యసనకరమైన. a * tone దీన స్వరము. or exciting pity జాలిపుట్టించే, కరుణ పుట్టించే.

Piteously, pit'yus-ly, *adv.* దైన్యముగా, కరుణపుట్టేటట్టుగా.

Pitfall, pit'fâll, *n. s.* పడుగోయ్య.

Pith, pith, *n. s.* తెండు, నిస్సారము. కూడు, దవ్వ. the * of the palm-tree తాటిచెట్టు నడిమికూడు. the * of the plantain అరటిబొంద. or strength చేవ, త్రాణ. దార్ఢ్యము. సారము. a man of * బలాఢ్యుడు. there is no * in his style వాడి వాక్కు నిస్సారముగా వున్నది.

Pithily, *adv.* స్వారస్యముగా. he answered very * స్వారస్యముగా వుత్తరము చెప్పినాడు.

Pithiness, *n. s.* స్వారస్యము.

Pithless, pith'less. *adj.* నిస్సారమైన, నీరసమైన. తుచ్ఛమైన.

Pithy, pith'y, *adj.* సారవత్తైన, రసవత్తైన, దృఢమైన. the * citron దూది నిమ్మకాయ. a * expression స్వారస్యమైనమాట, గిట్టమైనమాట. a * question స్వారస్యమైన ప్రశ్న. Proverbs are * expressions సామెతలు స్వారస్యమైన వచనములు.

Pitiable, pit'i-able. *adj.* కరుణించతగిన, దీనమైన. he is in * circumstances వాడు దిక్కుమాలిన స్థితిలో వున్నాడు.

Pitied, *adj.* కరుణించతగిన, దీనమైన.

Pitiful, pit'i-fŭl. *adj.* కరుణపుట్టించే, దీనమైన. a * story దుఃఖకరమైనకథ. this is a * pretext యిది పనికిమాలిన సాకు. this is a * grammar యిది వొక దిక్కుమాలిన వ్యాకరణము.

Pitifully, pit'i-fŭl-ly, *adv.* or wretchedly దిక్కుమాలిన రీతిగా, or kindly కనికరముగా.

Pitifulness, *n. s.* కరుణ, కనికరము, జాలి.

Pitiless, pit'i-less, *adj.* నిర్దయాత్ముడైన, క్రూరమైన.

Pitilessly, *adv.* నిర్దయగా, క్రూరముగా.

Pittance, pit'tance, *n. s.* భిచ్చము, బత్తెము; మాధోకరము. he left a small * to his children వాడు తన బిడ్డలకు స్వల్ప జీవనానికి పెట్టిపోయినాడు.

Pity, pit'y, *n. s.* దయ, కరుణ, కనికరము. అనుకంపము. జాలి. he took * upon them వాడికి వాండ్ల మీద దయవచ్చినది. what a * ! అయ్యో పాపము. it is a * he is gone అయ్యో పోయినాడే.

To Pity, pit'y, *v. a.* జాలిపడుట. I * you అయ్యో నీకేమివచ్చినది. why do you * her ignorance? దాని అజ్ఞానానికి యేల యేడుస్తావు.

Pivot, piv'ot, *n. s.* కీలుతిరిగేమొల, చీల, కీలకము. of a door కుసుమము, పుతక, కూసము. of scissors కత్తెరచీల. he was the * upon which the whole business turns అన్నిటికి వీడే మూలము.

Pix, pix. *n. s.* or circible మూస. or sacred box ప్రసాదముపెట్టే సంపుటము.

Pizzle, *n. s.* చేరు. bull's * కోలుకొరడా Addison's Tatler, No. 216.

Placability, plā-ca-bil'i-ty, *n. s.* శాంతము, దయాళుత్వము.

Placable, plā'ca-ble, *adj.* శాంతమైన, దయాళువైన.

Placard, pla-cârd', *n. s.* ప్రకటన కాకితము, యిస్తియార్నామా.

To Placard, pla-cârd'. *v. a.* యిస్తియారునామా మూలముగా ప్రకటనచేసుట. they *ed the town with his name వాడిమీద కాకితాలు వ్రాసి ఆ వూరిలో అంటించినారు.

Place, plāce, *n. s.* స్థలము, స్థానము, తావు, చోటు, దేశము. I have lost the * in the book నాకు అది తప్పినది. I took a * in the ship or in the coach వాడలో, లేక బండిలో స్థలము మాట్లాడుకొన్నాను. they have no * in his favour వాండ్ల మీద వాడికి దయలేదు. in this * యిక్కడ. in that * అక్కడ. in any * యెక్కడనైనా. in both *s ఉభయత్ర. or office ఉద్యోగము. in * of going there అక్కడికి పోకుండా. I went in his * అతనికి బదులుగా పోతిని. he was to them in the * of a father వాండ్లకు అతను తండ్రిమారు తండ్రిగా వుండెను. market * బాజారు, అంగడి వీధి. birth * పుట్టినచోటు, జన్మస్థానము. a halting * మజిలీ. a * of worship గుడి, దేవస్థానము. you must not give * to scandal దూషణకు యెడమివ్వవద్దు. a marriage took * yesterday నిన్న వొక పెండ్లి జరిగినది. a hurricane took * గాలి వాన సంభవించినది. what more took * ? యింకా యేమి జరిగెను. if elision took * లోపము వస్తే. in the first * మొదట, in the last *

కడాపట. in the next * తదనంతరము, అటు తరువాత. he knows his own * వాడి పరువు వాడికి తెలుసును.

To Place, plāce, *v. a.* వుంచుట, పెట్టుట. he *d the guard పారావుంచినాడు. they *d the spears against the wall ఈ ఈటెలను గోడకు ఆనించినారు. they *d the pikes upright వానములను నిలువ బెట్టినారు. he *d the arrow on the bow బాణమును తొడిగినాడు. we *d ourselves in ambush మేము పొంచివుంటిమి. you are to * yourself under his orders నీవు అతనికి అడిగి నడుచుకోవలసినది. if you * yourself in my situation you will see the difficulty నాగతి నీకు వస్తే అప్పుడు తెలుసును.

Placebo, *n. s.* or quack medicine సర్వరోగగజకేసరి, సమస్త రోగములను వస్తే ఔషధము.

Placed, *adj.* వుంచిన, పెట్టిన, వున్న.

Placehunter, *n. s.* వుమేదువారు.

Placeman, *n. s.* ఉద్యోగస్థుడు, అనగా సర్కారు వుద్యోగస్థుడు.

Placid, plac'id, *adj.* శాంతమైన, సౌమ్యమైన.

Placidity, *n. s.* శాంతము, సౌమ్యము.

Placket, plack'et, *n. s.* పావడ, కోక.

Plagiarism, plā'gi-a-rism, *n. s.* కావ్యచోరత్వము, పరచోరత్వము.

Plagiarist, Plagiary, plā'gi-ar-y, *n. s.* కావ్య చోరుడు. పరచోరుడు. originally this meant a manstealer.

Plague, plāg, *n. s.* మారి, తెవులు. పీడ, పీడ, బాధ, హింస, సంకటము, ఈతి.what a *these mosquitoes are! అబ్బా యీదోమలది యేమి వుపద్రవము. the *s of Egypt బాములు, కడగండ్లు, ఈతిబాధలు. In Rev. XVI. 21 ఉత్పాతం. A†.

To Plague, plāg, *v. a.* తొందర పెట్టుట, ఆయాసపెట్టుట.

Plaguily, plāg'i-ly, *adv.* తొందరగా, యిది నీచ మాట.

Plaguy, plāg'y, *adj.* తొందరచేసే, పీడించే, యిది నీచ మాట

Plaice, plāce, *n. s.* నానావిధమైన చేప.

Plaid, plad, *n. s.* పచ్చీసుగుడ్డ, పూర్వకాలపు Scotch దేశస్థుల వుడుపు.

Plain, plān, *adj.* smooth నునుపైన, సాపైన. or clear స్పష్టమైన. I told him in * English వాడితో పరిష్కారముగా చెప్పితిని. this book is written in a * style యీ గ్రంథము సరళముగా వున్నది. or homely వికారమైన. he came in * clothes వాడు సాధారణమైన వేషముతో వచ్చినాడు. * diet సాధారణమైన భోజనము. she is a very * woman అది కురూపి. his taking this is in * English theft తిరుగుల్ల లేక చెప్పితే దీన్ని వాడు తీసుకోవడము దొంగతనమే. in * English he was drunk యిన్ని మాటలు యెందుకు, వాడు తాగి వుండెను.

Plain, plān, *adv.* స్పష్టముగా, విరళముగా. the child does not speak * ఆ బిడ్డ స్పష్టముగా మాట్లాడలేదు

Plain, plān, *n. s.* బయలు, మైదానము. the battle * యుద్ధరంగము.

To Plain, plān, *v. n.* మొర బెట్టుట. See To Complain.

Plain-dealer, *n. s.* నిష్కపటి, సీదామనిషి.

Plaindealing, plān-dēl'ing, *n. s.* నిష్కాపట్యము, అకృత్రిమము.

Plainly, plān'ly. *adv.* స్పష్టముగా, విశదముగా, తేటగా. he * saw that this was wrong యిది తప్పని బాగా కనుక్కొన్నాడు. he * said స్పష్టముగా చెప్పినాడు.

Plainness, plān'ness, *n. s.* నిష్కాపట్యము, స్పష్టత. he used great * of speech స్పష్టముగా మాట్లాడినాడు, నిష్కాపట్యముగా మాట్లాడినాడు. he observed the * of the children ఆ పిల్లల విరాళము చూచినాడు.

Plainspoken, *adj* నిష్కాపట్యమైన.

Plaint, plānt, *n. s.* మొర, ఫిర్యాదు. he listened to the * of the bird పక్షుల యేడ్పును విన్నాడు.

Plaintiff, plān'tiff, *n. s.* వాది, ఫిర్యాది.

Plaintive, plān'tive, *adj.* వ్యసనసూచకమైన, దుఃఖసూచకమైన. her * notes దాని శోక స్వనము.

Plainwork, plān'wurk, *n.s.* సాదాపని, సాదాకుట్టుపని, దర్జీపని.

Plaister, *n. s.* గచ్చు, గార. సున్నము. See Plaster.

Plait, plāt, *n. s.* మడత, జడ.

To Plait, plāt, *v. a.* ముడుచుట, పింజపెట్టుట, అల్లుట, జడవేసుట. to * and sew మడిచికుట్టుట. to * rattan పేము అల్లుట.

Plaited, *adj.* మడిచిన, అల్లిన, జడవేసిన. * work in sewing మడతలు మడతలుగా పెట్టికుట్టేపని. her * hair దాని జడ. a chair bottom * with rattan పేములల్లిన కుర్చి.

Plan, plan, *n. s.* (the English word * is commonly used) ప్లాను, యోచన, యుక్తి, ఏర్పాటు, నమూనా, పద్ధతి, చట్టము. of a house or town వొకయిల్లుగాని వూరుగాని వ్రాసివుండే వైఖరి. they came into his * వాడి యుక్తిని వొప్పినారు.

To Plan, plan, *v. a.* ఆలోచించుట, యోచించుట, యుక్తిచేసుట, యత్నముచేసుట. he planned the house ఆ యింటికి ప్లాను వ్రాసినాడు.

Plane, plāne, *n. s.* సమత, చదరము. an inclined * or slope ఏటవాలు. a carpenter's tool చిత్రిక, తోపుడు. or tree వొకవిధమైన అడివి వృక్షము. smooth this board with a * యీ పలకను చిత్రికతో నున్నగా చెయ్యి.

To Plane, plāne, *v. a.* చిత్రికపట్టుట, తోపుడు పట్టుట.

Planet, plan'et, *n. s.* గ్రహము. the Hindu *s are named సూర్యుడు, చంద్రుడు, అంగారకుడు, బుధుడు, బృహస్పతి, శుక్రుడు, శని, రాహు, కేతు, but the European mode of reckoning the Planets is this; Mercury, Venus, the Earth, Mars, Jupiter, Saturn, Georgium-Sidus. The * on which we dwell భూమి. he went to another * ఇతర లోకమునకు పోయినాడు. he was born under a fortunate * మంచిలగ్నములో పుట్టినాడు. he said that his evil * drove him to do this తన గ్రహచారమువల్ల యిట్లా చేసినానన్నాడు.

Planetary, plan'ē-tar-y, *adj.* గ్రహసంబంధమైన. * motion గ్రహచారము, గ్రహగతి. * hour లగ్నము.

Planetstruck, plan'et-struck, *adj.* గ్రహచార గ్రస్తుడైన, గ్రహచారముపట్టిన.

Plank, plangk, *n. s.* పలక, బల్ల.

To Plank, plangk, *v. a.* పలకవేసుట, బల్లలుకూర్చుట, he *ed the floor with teak తకపడక టేకు పలకలు వేసినాడు.

Planked, *adj.* పలకలు వేసిన, బల్లలుకూర్చిన.

Planking, *n. s.* బల్లకూర్చుపని.

Planned, *adj.* యోచించిన యుక్తిచేసిన. this house is * by him యిది అతను ప్లాను వేసినయిల్లు.

Plant, plant, *n. s.* చెట్టు. a young * నారు. a creeping or climbing * తీగె. a spreading * అల్లె చెట్టు. an annual * ఓషధి. ఒక కాపుతో యెండి పొయ్యేచెట్టు. an oak * or cudgel దుడ్డుకర్ర, బడిత.

To Plant, plant, *v. a.* నాటుట, వేయుట, పెట్టుట. he *ed a tree చెట్టుపెట్టినాడు. he *ed a grove తోపువేసినాడు. he *ed corn విత్తనము చల్లినాడు. God *ed love in the heart of a mother దేవుడు తల్లికి బిడ్డలయందు వ్యామోహమును కలగచేసినాడు. he *ed a blow దెబ్బకొట్టినాడు. he *ed the cannon at them ఆ ఫిరంగులను వాండ్లమీద సూటిగా పెట్టినాడు. he *ed four cannons on the wall ప్రాకారముమీద నాలుగు ఫిరంగులను పెట్టినాడు. he *ed himself in a corner వొక మూల వుండినాడు. the English *ed a colony in Bencoolen యింగ్లీషువాండ్లు కొందరు బంకోలులో పోయి వొక ఖండ్రికకట్టుకొని వున్నారు.

Plantain, plan'tin, *n. s.* అరటిపండు, అరటికాయ. a * tree అరటిచెట్టు. the cow * కొంత అరటి పండు, కొంత అరటికాయ.

Plantation, plan-tā'shon, *n. s* తోట, వనము. or colony కొత్తగా పోయి చేరికట్టుకొన్న ఖండ్రిక.

Planted, plant'ed, *adj.* నాటిన, పెట్టిన, వుంచిన. she was * at his side అతని పక్కను నిలుచుండి వుండినది.

Planter, *n. s.* అన్యదేశములో పోయి చేరినవాడు. the * of this garden యీ తోట వేసినవాడు. as a sugar * &c. పల్లెటూరిలో చెరుకు గాని పత్తిగాని నీలి గాని పండించి వర్తకపుపని చేసే వ్యవహారి.

Plash, plash, *n. s.* మడుగు, నీళ్ళమడుగు.

To Plash, plash, *v. n.* నీళ్ళను కదిలించి చప్పుడుచేసుట.

Plashy, plash'y, *adj.* తడిగావుండే, చెమ్మగావుండే, మడుగుగావుండే.

Plaster, plas'tĕr, *n. s.* గచ్చు, గార, సున్నము. for a sore మలాము, ప్లాస్త్రి. an image made of * గచ్చుబొమ్మ, సుధావిగ్రహము.

To Plaster, plas'tĕr, *v. a.* గచ్చుపూసుట. they *ed their foreheads with ashes విభూతి పూసుకొన్నారు. they *ed the floor with cow-dung అలికినారు.

Plastered, *adj.* గచ్చుపూసిన, అలికిన. a dress * over

with gold lace విశారదముగా సరిగ వేసిన వుడుపు.

Plasterer, plas'tĕr-ĕr, *n. s.* గచ్చుపూసేవాడు.

Plastic, plas'tic, *adj.* సృష్టించే, సృజించే, నానా రూపములను కలగచేసే. the * hand of God formed these creatures ఈశ్వరుడి యొక్క సృష్టించేశక్తివల్ల యీ జంతువులు కలిగినవి. the * centre or incipient idea (coleber.) సంస్థానము See note on that word.

To Plat, plat, *v. a.* అల్లుట, జడవేసుట. she *ted her hair దానికి జడవేసినది. he *ted a mat of bulrush తుంగచాప అల్లినాడు.

Plat, plat, *n. s.* అల్లిక, జడ. * or plot of ground వొకతుండునేల. చదరముగావుండే నేల. a grass * పచ్చికపట్టు.

Plate, plāte, *n. s.* రేకు, తగుడు, చిప్ప, తట్ట, తబుకు, కంచము. a china * పింగాణితట్ట, పింగాణిచిప్ప. a * of fresh leaves stitched together విస్తరాకు. or picture పుస్తకములో అచ్చువేసివుండే పఠము. he bought much * వెండి బంగారు మొదలైన పాత్రసామానులు నిండా కొన్నాడు. he produced the forged notes and the *s తప్పునోట్లమున్ను వాటినివేసిన పడి అచ్చులమున్ను హాజరు చేసినాడు.

To Plate, plāte, *v. a.* వెండి మొలాముచేసుట.

Plated, *adj.* వెండి మొలాముచేసిన.

Platform, plat'fôrm, *n. s.* of earth మిట్ట, దిబ్బ. తిన్నె. a * raised upon posts మంచె. or scaffold సారము. a * erected on the floor తిన్నెవలె యెత్తుగా పలకలతో కట్టినది.

Platina, *n. s.* వెండివంటి వొకవిధమైన లోహము.

Platonic, *adj.* Plato అనే పండితుని మతానుసారమైన, అనగా యింద్రియ నిగ్రహముగల, అతవున్నప్పటి కిన్ని అనుభవేచ్ఛలేని. * love అనుభవేచ్ఛలేని ఆశ. he has a * affection for her వాడికి దానిమీద అతి వ్యామోహము వున్నదిగాని దాన్ని అనుభవించవలెననే బుద్ధి యెంతమాత్రము లేదు.

Platoon, pla-tûn', *n.s.* చవుకముగా నిలిచే సిఫాయీల చిన్నతుకిడి.

Platter, pla'tĕr, *n. s.* తాంబాళము, పళ్లెము. of earth సానికె. made of leaves విస్తరి, విస్తరాకు.

Plaudit, plâ'dit, *n. s.* స్తోత్రము, స్తవము.

Plausibility, plâ-zi-bil'i-ty, *n. s.* బయటికిన్యాయముగా వుండడము. చూపుకు బాగుగా వుండడము. the * of his story made me believe him వాడి మాటలసొంపు నన్ను నమ్మేటట్టు చేసినది.

Plausible, plâ'zi-ble, *adj.* పైకి న్యాయముగావుండే. చూపుకు బాగావుండే. సుముఖమైన. this is a * reason యిది చూపుకు న్యాయముగానేవున్నది. he is a very * man వాడు చూపుకు నిండా పెద్దమనిషిగా వున్నాడు.

Plausibly, *adv.* పైకి న్యాయముగా, చూపుకుబాగా. he spoke very * వాడు మాట్లాడినది చూపుకు న్యాయముగానే వుండినది.

To Play, plā, *v. n.* ఆట్లాడుట, ఆడుట. he *ed at marbles గోలిగుండ్లాడినాడు. he *ed at cards కాకితాలాడినాడు. they *ed the whole night రాత్రియంతా ఆడిరి. the fire engines *ed for a long time against the house which was on fire కాలుతూవుండే యింటిమీద జలయంత్రములు నానా సేపుదాకా నీళ్ళు చల్లినవి. the guns *ed ఫిరంగులు కాలినవి. they *ed at soldiers సోజరుల ఆట ఆడినారు.

To Play, plā, *v. a.* ఆడుట, ఆడించుట, నటించుట, వేషముకట్టిఆడుట. she *ed the lute వీణె వాయించినది. he *ed the flute పిల్లంగోవి వూదినాడు. he *ed the guns at the fort కోటమీద ఫిరంగులు కాల్చినాడు. he *ed the character of Krishna కృష్ణవేషము కట్టి ఆడినాడు. he *ed the king రాజువేషము కట్టినాడు, రాజుగా నటించినాడు. he *ed the fool and sold the horse for ten rupees పిచ్చివాడై అంత గుర్రమును పదిరూపాయలకు అమ్మివేసినాడు. I think he is *ing the fool with you వాడు నిన్ను దగాచేసేటట్టు తోస్తున్నది. I saw that he was *ing the fool with me వాడు నావద్ద మాయలు చేసినాడని కనుక్కొన్నాను. he *ed the father towards them వాండ్లకు తండ్రి మారుతండ్రిగా వుండెను. he *ed the puppet ఆ బొమ్మను ఆడించినాడు. he *ed me false నన్ను మోసము చేసినాడు, దగాచేసినాడు. he *ed the rogue దొంగ అయినాడు. she *ed the whore లంజ అయినది. he *ed the hero శూరుడుగా ప్రవర్తించెను. he *ed his part well తాను చేయవలసినది యెంతో అంతా చేసినాడు, బాగా జరిపించినాడు. he has *ed his cards well బహు చమత్కారముగా ప్రవర్తించినాడు. do not * any tricks with me నావద్ద యేమి పికలాటకములు చేయక.

Play, plā, *n. s.* ఆట, క్రీడ, కేళి, లీల. the children

were then at * అప్పట్లో బిడ్డలు ఆడుకొంటూ వుండిరి. or comedy నాటకము, కేళిక. dice * జూదము. this is foul * యిది అన్యాయము. he met with foul * వాడికి మోసమువచ్చినది, అనగా చంపబడ్డాడు. give him fair * వాడిన్ని కొందర పెట్టక, రచ్చపెట్టక. a * upon words శ్లేష ద్వ్యర్థి శబ్ద చమత్కారము. she scolded him in * వాడిన్ని ఆట్లాటకు తిట్టినది, పూరికె తిట్టినది. the school is now in full * అపర్లెకూటము యిప్పుడు ప్రబ్బా యముగా వున్నది. in this letter he used some bye * యీజాబులో వాడు కొంత అన్యాపదేశ ముగా వ్రాసినాడు. Bear's * మోటుసరసము. his knowledge of the language came into * on this journey వాడికి ఆభాష తెలిసివుండడము యీ ప్రయాణములో పనికివచ్చినది.

Playbook, *n. s.* నాటక గ్రంథము.

Play-day, *n. s.* ఆటవిడుపు దినము.

Player, plā'ĕr, *n. s.* ఆడేవాడు, నటుడు. the *s on flutes పిల్లంగోవులు వూదేవాండ్లు. or gamester జూదరి, జూదగాడు.

Playfellow, plā'fel-lō, *n. s.* సంగడిగాడు, సంగాతి. this child and the dog are great *s యీబిడ్డ ఆకుక్కతో యేవేళ ఆడుకొంటూవుంటున్నది.

Playful, plā'fŭl, *adj.* ఆట్లాడే, ఉల్లాసముగల. this child is very * యీ బిడ్డ పూరికెఆట్లాడుతూ వుంటున్నది. a kitten is * పిల్లికూన పూరికె ఆట్లాడేటిది.

Playfully, *adj.* సరసముగా.

Playfulness, *n. s.* సరసము, ఉల్లాసము, వినోదము.

Playhouse, plā'hoŭse, *n. s.* నాటకశాల.

Playing, *n. s.* ఆట.

Playmate, *n. s.* చెలికాడు, నేస్తగాడు, చెలికత్తె.

Plaything, plā'thing, *n. s.* or toy ఆట్లాట సామాను. this boat is of no use, it is a mere * యీ పడవ పూరికె ఆట్లాడుకొనేటిదే గాని పనికివచ్చేటిది కాదు.

Playwright, plā'rīt, *n. s.* నాటకము చెప్పిన కవికి పెట్టే హాస్యనామము, యెగతాళిపేరు.

Plea, plē, *n. s.* సాకు, హేతువు, ఫిర్యాదు. he excused himself for this theft on the * of poverty తాను పేదవాడనే సాకుచెప్పి మన్నించవలెనన్నాడు on the * of being his relation I asked him to assist me నాకు బంధువైన హేతువువట్టి నాకు సహాయము చేయమన్నాను.

To Plead, plēd, *v. a.* మనవి చేసుట, వాదించుట. he *ed payment చెల్లించినానని మనవి చేసినాడు. he *ed guilty తప్పు వొప్పుకొన్నాడు. he *ed not guilty తనయందు తప్పులేదని మనవిచేసినాడు. they *ed for him వాడికై మనవిచేసుకొనిరి. he *ed ignorance యెరగనన్నాడు. the prisoner *ed a former acquittal ఖైదీ తనమీద విచారణ అయి మునుపే విడుదలై వున్నదని మనవిచేసినాడు.

Pleader, *n. s.* వకీలు.

Pleading, *n. s.* మనవి, అర్జీ. special * తర్కము, ఉపన్యాసము, వాదము.

Pleasant, plĕs'ant, *adj.* మంచి, యింపైన, రమ్యమైన మనోహరమైన, సరసమైన, ఉల్లాసమైన. * weather మంచికాలము. a * smell మంచివాసన, దివ్యమైనవాసన. a * taste మంచిరుచి. a * place మంచిస్థలము, రమ్యమైన ప్రదేశము. a * man ఉల్లాసపురుషుడు. he made a * remark సరస ముగా వొకమాటచెప్పినాడు.

Pleasantly, plĕs'ant-ly, *adv.* వేడుకగా, వినోదముగా సరసముగా, ఉల్లాసముగా.

Pleasantry, plĕs'ant-ry, *n. s.* హాస్యము, యెగతాళి సరసత.

To Please, plēze, *v. a.* సంతోషపెట్టుట, సంతుష్టి చేసుట, ఆనందింప చేసుట. he *ed me with the news he brought యీ సమాచారము తెచ్చి నన్ను సంతోషపెట్టినాడు. he *d them with promises నోటిమాటలచేత వాండ్లను సంతోషపెట్టినాడు. this does not * him యిది వాడికి సమ్మతము కాదు. no food can * him long వాడికి యే ఆహారమున్ను నిండా దినాలు నయించదు. no one can * him long వాడికి యెవడిమీదనున్ను నిండాదినాలు విశ్వాసము వుండడములేదు. flowers * the sight and smell పువ్వులు కంటికిన్ని ముక్కుకున్ను యింపుగా వుంటవి. he *d himself with thinking that he had now succeeded తుదకు జయిస్తినిగదా అని సంతోషపడుతూ వుండెను. if it * God that I live ten years longer దేవుడిదయవల్ల నేను యింకా పది యేండ్లు బ్రతికివుంటే. will you * to come here? యిక్కడికి దయచేస్తారా. if you * you may go there తమకు యిష్టమైతే అక్కడికి పోవచ్చును. I will do as you * మీయిష్ట ప్రకారము చేస్తాను. give it me if you * దాన్ని నాకు దయచేయండి. call

her what name you * she certainly lives with him దాన్ని నీవు యేమన్నానరే మెట్టుకు అది వాడియింట్లో కాపురమున్నది, అనగా అది వాడికి ఉంజ అన్నానరే, పెండ్లాముఅన్నా నరే, దానినె అన్నానరే మెట్టుకు వాడింట్లో కాపురమున్నదని అర్థము. say what you * you must pay the money నీవుయేమిచెప్పినా నరే ఆ రూకలు చెల్లించక విధిలేదు. the prince was *d to go there రాజుగారు అక్కడికి విజయముచేసిరి. he was *d at this యిందుకు సంతోషించినాడు. she told whomsoever she *d కన్నవాండ్లతో చెప్పినది. he is *d with their conduct వాండ్లు చేసేది వాడికి యిష్టమే. * your honor, I went there నేను అక్కడికి పోయినాను స్వామీ, నేను అక్కడికిపోయినాను అయ్యా. * to excuse me క్షమించండి తమరు క్షమించవలెను.

To Please, plēse, *v.n.* ఆమోదించుట, మెచ్చుట. the king *d to grant me this or the king was *d to grant me this రాజుగారు దీన్ని నాకు దయచేసి యిచ్చినారు. he did as he *d వాడికి యిష్టమైనట్టు చేసినాడు. whichever you * యేదయినా నరే. take which you * నీకు సమ్మతి అయినది యెత్తుకో. just as you * నీమనసు, నీచిత్తము. I was *d to see this దీన్ని చూచి సంతోషిస్తిని. can he be *d at this? దీనికి అతడు మెచ్చునా. as much land as he *d వాడికి కావలసినంత నేల. you may eat whatever you * నీకు కావలసినది తిను. he *d to say so అట్లా దయచేసినాడు.

Pleasing, *adj.* సంతోషకరమైన, సరసమైన, రమ్యమైన, మనోహరమైన.

Pleasingly, *adv.* సరసముగా, వేడుకగా, వినోదముగా.

Pleasurable, plezh'ûr-able, *adj.* సరసమైన, మనోహరమైన.

Pleasure, plezh'ûre, *n. s.* సంతోషము, సుఖము, యిష్టము. he takes * in riding వాడికి గుర్రపు సవారిమీద యిష్టము. the divine * ఈశ్వరేచ్ఛ. you may do your * నీకు యెట్లా సమ్మతో అట్లా చెయ్యి. Sir your * అయ్యా తమ చిత్తము. he may stay or go at * వాడిష్టము వాడు వుంటే వుండనీ పోతేపోనీ. do you think God will take * in this act? యిందుకు దేవుడు వొప్పుననుకొంటివా. a woman of * భోగముది. a man of * విటగాడు.

Pleasure-ground, *n. s.* శృంగారవనము, విహారస్థానము.

Pleasure-house, *n. s.* విలాసగృహము.

Pleasure-party, *n.s.* విహారము, విహారముగా పోయినవాండ్లు. they went on a * విహారమునకు పోయిరి. his time was all spent in pleasure-parties వాడి కాలమంతా విహారములతోనే నరిపోయినది.

Pleat, *n. s.* See Plait.

Plebeian, plė-bē'yan, *n. s.* నీచుడు, సామాన్యుడు.

Plebeian, plė-bē'yan, *adj.* నీచమైన, సామాన్యమైన.

Pledge, pledĝe, *n. s.* కుదువ, తాకట్టు, పూట, జామీను. the * became forfeit or he forfeited his * కుదువ ముణిగిపోయినది, ఆడినమాట తప్పినాడు. a man's wife and children are *s for his behaving properly వాడి మంచి నడకకు వాడి పెండ్లాము బిడ్డలే పూటగా వున్నారు. అనగా పెండ్లాము బిడ్డలు గలవాడు యోగ్యముగా నడుచుకోక విధిలేదని అర్థము.

To Pledge, pledĝe, *v. a.* కుదువపెట్టుట, తాకట్టుపెట్టుట. he *d his word to do this దీన్ని చేస్తానని మాట యిచ్చి వున్నాడు. I * my honour to do this దీన్ని చేయకుంటే యేమోయి పెద్దమనిషి అను.

Pledget, pledĝ'et, *n. s.* పుంటిలో యెక్కించే వత్తి.

Pleiades, plē'ya-dēz, *n. s.* సప్తఋషి నక్షత్రములు.

Plenarily, plen'a-ril-y, *adv.* పూర్ణముగా, సంపూర్ణముగా.

Plenary, plen'a-ry, *adj.* పూర్ణమైన, సంపూర్ణమైన.

Plenipotentiary, plen-i-pō-ten'sha-ry, *n.s.* సర్వాధికారము తెలిసిన రాయబారి.

Plenished, *adj.* నించిన, సంపూర్ణమైన.

Plenishing, *n. s.* or furniture సామాను, గృహోపకరణములు.

Plenitude, plen'i-tûde, *n. s.* సంపూర్ణత్వము.

Plenteous, plent'yus, *adj.* విస్తారమైన, అమితమైన.

Plenteously, plent'yus-ly, *adv.* విస్తారముగా, అపారిగా.

Plenteousness, *n. s.* విస్తారత, అపారి.

Plentiful, plen'ti-fŭl, *adj.* విస్తారమైన, అమితమైన.

Plentifully, *adv.* విస్తారముగా, అపారిగా.

Plenty, plen'ty, *n. s.* విస్తారము, సమృద్ధి, యథేష్టము. this water is * యీనీళ్లు చాలును, యీ

నీళ్లు యథేష్టము, there is * చాలును, యథేష్టము. a year of * సుభిక్షముగా వుండే సంవత్సరము. he lives in * ఐశ్వర్యవంతుడై వున్నాడు. there are wells in * బావులు చాలా వున్నవి. the horn of * అక్షయపాత్ర.

Pleonasm, plē'ŏ-năsm, *n s.* అధికముగా చెప్పడము, వొకటిని పూర్తిచేయడానకై పరిపరి విధములుగా చెప్పడము.

Plethora, pleth'ŏ-ra, **Plethory**, pleth'ŏ-ry, *n. s.* రక్తపిత్తము. (Wilson.) అధిక బలుపుచేత అవస్థాపాలుపడే రోగము. that country is suffering under a * of riches ఆ దేశము అధిక ఐశ్వర్యముచేత సంకట పడుతున్నది, అనగా ఐశ్వర్యము అధికమైనందువల్ల ప్రజలకు సంకటముగా వున్నది.

Plethoric, plē-thor'ic, *adj.* అధిక బలుపుచేత అవస్థాపాలు పడే.

Pleurisy, plū'ri-sy, *n.s.* రొమ్మునొప్పి, పార్శ్వశూల.

Pleuritic, plū-rit'ic, *adj.* పక్కశూల సంబంధమైన. a * disease పక్కశూలనొప్పి.

Pliability, *n. s.* నమ్రత్వము. from the * of lead సీసము వంగేటిది గనుక. from the * of a child's temper బిడ్డల గుణము యెట్లా అంటే అట్లా తిరిగేటిది గనుక.

Pliable, plī'a-ble, *adj.* వంగే, వంచతగిన. lead is * సీసము వంగుతున్నది. rattan is * బెత్తము వంగేటిది. the minds of children are * బిడ్డల మనసు సులభముగా తిరుగుతున్నది.

Pliableness, plī'a-ble-ness, *n. s.* నమ్రత, వంగే గుణము.

Pliant, plī'ant, *adj.* ఎట్లా వంచితే అట్లావంగే. నయమైన.

Plica-Polonica, *n. s.* తల పుండ్లుగా పుచ్చి చచ్చే వొక రోగము. See **Elflock.**

Pliers, plī'ĕrz, *n. s. plu.* శ్రావణము.

To Plight, plīt, *v. a.* or to pledge యిచ్చుట. I * thee my troth నీకు నా వాక్కిచ్చినాను, యిది వివాహ మాత్రములో వొక వాక్యము.

Plight, plīt, *n. s.* దశ, గతి. స్థితి. he is in good * మంచి స్థితిలో వున్నాడు. he is in bad * దుర్దశలో వున్నాడు.

Plinth, plinth, *n. s.* స్తంభము యొక్క అడుగు భాగము.

To Plod, plod, *v. n.* పూగుతూ నడచుట, కాళ్లీడుచుకొంటూ నడుచుట, పరిశ్రమపడుట, పాటుపడుట. he plodded at this dictionary for twenty years యీ నిఘంటువుకై యిరువై యేండ్లు పాటుబడ్డాడు. I saw him plodding along వాడు పూగుతూ నడుస్తూ వుండెను.

Plodder, plod'dĕr, *n. s.* నిండా పాటుపడేవాడు. పరిశ్రమపడేవాడు.

Plodding, *adj.* పాటుపడే, పరిశ్రమపడే, పూగుతూ నడిచే, కాళ్ళీడుచుకొంటూ నడిచే, మొండి అయిన, ఉల్లాసము లేని.

Plodding, *n. s.* పాటు, పరిశ్రమ.

Plot, plot, *n. s.* of ground నేల, వొకతుండు నేల. a garden * చెట్లువేసి వుండే తుండు. scheme దురాలోచన, కుయుక్తి, వుపాయము. బందుకట్టు, కుట్ర. of a play నాటకము యొక్క యెత్తుగడ. a grass * పసరికపట్టు. the * is thickening కలహము ముదురుతున్నది. he came into the * వీడున్ను ఆ కుట్రలో చేరినాడు.

To Plot, plot, *v. n.* కుట్రలు పన్నుట, కుయుక్తులు చేసుట.

To Plot, plot, *v. a.* పన్నుట, కల్పించుట. they *ted his ruin అతణ్ని చెరపడానకు యోచించినారు.

Plotter, *n. s.* కుట్రలు పన్నేవాడు.

Plough, plou, *n. s.* నాగలి, అరక. a drill * గొర్తి, జడ్డిగంగలగొర్తి, వెదగొర్రు. the shaft or beam వేడికోల, యేడికోల. * tail మేడి. * share కర్రు, నాగేటికర్రు.

To Plough, plou, *v. a.* దున్నుట. a *ed field దుక్కిపొలము.

Ploughing, *n. s.* దుక్కి. * oxen దుక్కియెద్దులు. a fall of rain sufficient for * దుక్కివర్షము.

Plough-land, *n. s.* సాగుబడి అయ్యే నేల.

Ploughman, plou'man, *n. s.* దున్నేవాడు.

Ploughshare, plou'share, *n. s.* కర్రు.

To Pluck, pluck, *v. a.* పెరుకుట. పీకుట. వూడదీయుట. కోసుట. to * a flower పూలుకోసుట. he *ed some ears of corn వడ్లు దూసినాడు. he *ed up heart ధైర్యము తెచ్చుకొన్నాడు. to * a fowl పుంజును కాల్చడమునకు ముందుగా దాని బొచ్చును పెరికివేయుట.

Pluck, pluck, *n. s.* a pull పీకు, పీకినది. at a single * వొక పీకులో. heart, liver, &c. పేగులు గుండెలు మొదలైనవి. or bravery ధైర్యము.

యిది నీచమాట.

Plucked up, *adj.* పెళ్ళగించిన, పీకిన.

Pluckless, *adj.* ధైర్యములేని, పిరికియైన.

Plucky, *adj.* brave గడుసయిన.

Plug, plug, *n. s.* బిరడా.

To Plug, plug, *v. n.* బిరడావేసుట.

Plum, plum, *n. s.* పండు, రేగుపండు, యీ పేరు కొన్ని పండ్లకు చెల్లుతున్నది. a * pudding ద్రాక్ష పండ్లువేసి పాకముపట్టిన వొకవిధమైన ఫలాహారము. * cake ద్రాక్షపండ్లు వేసి చేసిన ఫలాహారము. or dried grape కిస్మిసిపండు, అనగా యెండపెట్టి పక్వము చేసిన ద్రాక్షపండు. a greengage *, An Orleans * యివి రెండు తరహాల శ్రేష్ఠమైనపండ్లు, £ 100,000 లక్షవరహాలు. his father died worth a * (Johnson) వాడి అబ్బ లక్షాంతరాలు పెట్టి చచ్చినాడు.

Plumage, plūm'ādje, *n. s.* ఈకెలు, రెక్కలు. peacock has beautiful * నెమలికి ఈకెలు అందము.

Plumb, plum, *n. s.* సీసపుగుండు. a * line నీళ్ళ లోతు చూడడానకున్ను నిరుమట్టము కట్టడానకున్ను తాడుకట్టివుండే సీసపుగుండు.

To Plumb, plum, *v. a.* or to sound సీసపుగుండు విడిచి లోతుచూచుట.

Plumb, plum, *adv.* See Plump.

Plumber, plum'ĕr, *n. s.* సీసపు పనిచేసేవాడు.

Plume, plūme, *n. s.* (a feather of birds) ఈకె, తురాయి.

To Plume himself, *v. n.* గర్వించుట, తనకుమించిన వాడులేడని వెర్రి గర్వపడుట.

Plumed, *adj.* తురాయిగల, his * head తురాయి గల శిరస్సు.

Plummet, plum'met, *n. s.* సీసపుకడ్డి, నీళ్ళలోతు చూడడానికిగాని, నిరుమట్టము కట్టడానికిగాని వుపయోగించే సీసపుగుండు.

Plump, plump, *adj.* పుష్టిగావుండే, లావుగావుండే, బలసిన, స్థూలమైన, కొవ్విన.

Plump, plump, *n. s.* గుంపు, గమి, యిది ప్రాచీన శబ్దము.

To Plump, plump, *v. a.* పుష్టిచేసుట, బలిసేటట్టు చేసుట.

Plump, plump, *adv.* దబాలని, దఢాలని. it fell * దబాలనిపడ్డది.

Plumply, *adv.* (downright) స్పష్టముగా.

Plumpness, plump'ness, *n. s.* పుష్టి, బలుపు.

Plumy, plūm'y, *adj.* ఈకెలుగల, రెక్కలుగల.

To Plunder, plun'dĕr, *v. a.* కొల్లపెట్టుట, దోచుకొనుట, చూరగొనుట.

Plunder, plun'dĕr, *n. s.* కొల్ల, దోపుడు, చూర, దోచుకున్న వస్తువు. he considered these horses fair * యీ గుర్రములను దోచుకొన్నది సహజమే నన్నాడు. they divided the * దోచుకొన్నదాన్ని పంచుకున్నారు.

Plundered, *adj.* దోచుకొన్న, దోచుకోబడ్డ.

Plunderer, plun'dĕr-ĕr, *n. s.* దోచుకొన్నవాడు. కొల్లబెట్టినవాడు.

To Plunge, plunđe, *v. a.* ముంచుట. he *d his hand into the water చెయ్యి నీళ్ళలో ముంచినాడు. this *d me in difficulties యిందువల్ల నేను సంకటములలో తగులుకొంటిని. he *d the dagger into his heart బాకుతో రొమ్మున పొడిచినాడు.

To Plunge, plunđe, *v. n.* మునుగుట. he *d into the water నీళ్ళలో మునిగినాడు. he *d into the subject ఆ సంగతిలో ప్రవేశించినాడు. తలబెట్టుకొన్నాడు, చదవనారంభించినాడు. he *d into vice దుర్మార్గములో పడ్డాడు.

Plunge, plunđe, *n. s.* మునక. or difficulty యిబ్బంది సంకటము, యిడుము.

Plunged, *adj.* ముంచిన, మునిగిన, మగ్నమైన.

Plural, plū'ral, *n. s.* బహువచనము. men is a * noun.

Pluralist, plū'ral-ist, *n. s.* రెండుమూడు మాన్యములు అనుభవించే పాదిరి. Paley says Though I am a great * in preferment I am a greater * in children నాకు మాన్యాలు నిండావుంటేనేమి తినేటందుకు కానామంది వున్నారు.

Plurality, plū-ral'i-ty, *n. s.* అనేకత్వము, బహుత్వము, ద్వైతము. Calc, Quly. Rev. No. VIII. p. 870.

Plush, plush, *n. s.* వొకవిధమైనబొచ్చుగల ముఖమల్.

Pluto, *n. s.* యముడు, కాలుడు.

Plutus, *n. s.* కుబేరుడు.

To Ply, plȳ, *v. a.* ఆడించుట. he plied the whip కంచీతో పూరికె కొట్టినాడు. he plied the pen till evening సాయంకాలముదాకా వ్రాసినాడు. he plied them with flattery వాండ్లను పూరికె స్తోత్రము చేసినాడు. he plied the spade పారతో

త్రవ్వినాడు. he plied them with wine వాండ్లకు పూరికె సారాయి పోసినాడు. I plied the fire all night long రాత్రి అంతా నిప్పును మంటచేస్తూ వుంటిని.

To Ply, plȳ, *v. s.* ఆడుట. the boats * here for employment బాడిగె చిక్కునా యని పడవలు యిక్కడ అల్లాడుతున్నవి. he plied his legs పరిగెత్తినాడు.

Ply, plȳ, *n. s.* a bend వంపు. మడత. there were several plies in the cloth ఆ గుడ్డలో కానా మడత లుండినవి.

Plyers, *n. s.* అనగా స్రావణము.

Pneumatic, nū-mat'ic. *adj.* వాయు మయమైన, వాయువుచేత చలించే, వాయువిషయమైన. or spiritual సూక్ష్మమైన.

Pneumatics, nū-mat'ics, *n. s.* వాయువిద్య. వాయు శాస్త్రము.

To Poach, pōch, *v. a* గుడ్డను ఆరవాసి పుడక బెట్టుట.

To Poach, pōch, *v. n.* or to prowl ఒడ్డువేసుకొని తిరుగుట, పొంచువేసుకొని తిరుగుట, కట్టుచేసివుండే పశువులు, మృగాలు, చేపలు మొదలైనవాటిని దొంగిలించడానకై పొడ్డువేసుకొని తిరుగుట.

Poacher, pōch'er, *n. s.* ఒడ్డువేసుకొని తిరిగే దొంగ. అనగా కట్టుచేసివుండే పశువులు, మృగాలు, చేపలు మొదలైనవాటిని దొంగలించడానకై పొడ్డువేసుకొని తిరిగేవాడు.

Pock, pock, *n. s.* ముత్తెము. * marked అమ్మవారు మచ్చలుగల.

Pocket, pock'et, *n. s.* జేబు, కీసా. * money చేతి రూకలు. a * dictionary చిన్న డిక్షనరి. నిఘంటువు. a * knife జేబులోపెట్టుకొనే కత్తి. money out of my * వాచెయి విడిచి యిచ్చిన రూకలు. he was ten pounds (£ 10) out of * by this వాడికి యిందువల్ల నూరు రూపాయలు నష్టము వచ్చినది. you must put your pride in your * నీ గర్వాన్ని కట్టిపెట్టు. * money బిడ్డలకు తలిదండ్రులుగాని ఆప్తులుగాని లెక్కలోకి లేకుండా ప్రీతిచేతయిచ్చే రూకలు.

To Pocket, pock'et, *v. a.* జేబులోవేసుట. అపహరించుట. he *ed the money ఆ రూకలను అపహరించినాడు, ఆ రూకలను నోట్లోవేసుకొన్నాడు. he *ed the insult ఆ దూషణము యెరిగిన్ని యెరగ నట్టు వుండినాడు.

Pocket-book, *n s.* యాదాస్తు పుస్తకము. యిందులో వాడికగా బాంకినోట్లు వుంచుతారు.

Pocket-glass, pock'et-glăss, *n. s.* చేతి అద్దము, చిన్న దుర్భిను, యేదైన వొకవస్తువును చూడడానకై జేబులోవుంచుకొనే చిన్నఅద్దము.

Pocky, pock'y, *adj.* పుండ్లుపట్టిన.

Pococurante, *n. s.* నిశ్చింతగావుండేవాడు.

Pod, pod, *n. s.* పొట్టు. తోలు. కాయ, బొంతెము. the * of French beans చిక్కుడిబొంతెము. a * of cotton దూదికాయ. pease in the * పొట్టు తీయని బటానీలు. tamarinds in the * వొలవని చింతపండు.

Poem, pō'em, *n. s.* కవిత్వము, కావ్యము.

Poesy, pō'ē-sy, *n. s.* కవిత్వము.

Poet, pō'et, *n. s.* కవి. కవీశ్వరుడు.

Poetaster, pō-ē-tas'tĕr, *n. s.* కుకవి. నీచకవి.

Poetess, pō'et-ess. *n. s.* కవిత్వము చెప్పే స్త్రీ.

Poetical, pō-et'ic-al, *adj.* కావ్య సంబంధమైన. a * expression కావ్యశబ్దము. * authority కావ్యపుదాహరణము.

Poetically, pō-et'ic-al-ly, *adv.* కావ్య సరణిగా.

Poetry, pō'ē-try, *n. s.* కవిత్వము, కావ్యము.

Poh, *interj.* ఛీపో.

Poignancy, pwôi'nanĉ-y, *n. s.* తీక్ష్ణత, చురుకు, from the * of this reflection యీ తలంపు యొక్క వేదనవల్ల. the * of pepper మిరాల కారము.

Poignant, pwôi'nant. *adj.* తీక్ష్ణమైన. చురుకైన. he used *language బహుతీక్ష్ణమైన మాటలు మాట్లాడినాడు. * distress మహత్తైన సంకటము.

Poignard, *n. s.* బాకు.

Point, pôint, *n. s.* మొన. కొన, అగ్రము. బిందువు. a steel * for engraving. పోగర. the very * కొట్టకొన. but now to the * మెట్టకు ముఖ్యమేమంటే. the troops landed at the * దండు కొనభూమిలో దిగినది, కొనభూమి యనగా సముద్రములో వాలికవలె పోయివుండే భూమి, కావిలకు కొనవలె వుండేభూమి. matter విషయము, ప్రమేయము, సంగతి. regarding this * యీ విషయమునుగురించి. this is a very important * యిది అతిముఖ్యమైన విషయము. this is the great * యిది ముఖ్యము. this is no great * యిదివొక అతిశయము కాదు. he saw the matter in another

* of view అతనికి వేరేవిధముగా తోచినది. in a legal * of view ధర్మశాస్త్రప్రకారముగా. I do not see the * of this verse యీపద్యము యొక్క కిటుకు నాకు తెలియదు. I will make a * of doing this నేను దీన్ని అవశ్యము చేస్తున్నాను. I wish you will come to the * పరిష్కారముగా చెప్పు. a * of time నిమిషము. just at that * I arrived ఆసమయానికి వస్తిని. in * of fact మెట్టుకు. this is a case in * యిది సరియైన వుదాహరణము. this is a quotation in * యిదితగిన వుదాహరణము the * of honour మానము. they consider it a * of honour never to surrender their arms ఖడ్గనష్టము మాననష్టమని అనుకొంటారు none. equal him in * of learning విద్యావిషయములో వాడికి యెవరు యీడు లేదు. he was at the * of death వాడు చచ్చేగతిగా వుండినాడు, వానికి కాలము ముగిసినది. I was on the * of telling him వాడితో చెప్పక తప్పినాను. a cow on the * of calving యీనబోవుదలగా వుండే ఆవు. he was armed at all *s వాడు ఆయుధసన్నద్ధుడై వుండెను. he carried his * జయించినాడు, గెలిచినాడు. a mathematical * బిందు. diacritical *s used in Persian పార్సీభాషలో అక్షరమునకు కిందుమీదువేసే అకార ఉకారాది సంజ్ఞలుగా వుండే చుక్కలు. every * was properly guarded ఆయా స్థలములో బందోబస్తుగా పారాపెట్టి వుండెను. the eight *s of the compass అష్టదిక్కులు the intermediate eight *s E. N. E. &c. విదిక్కులు. a string with a tag దూర్చడానికి సులభముగా మొనకు సీసపు కూచి గొట్టము వేసినతాడు. Point-blank స్పష్టముగా, సరిగ్గా.

To Point, pȏint, *v. a.* చూపుట. he *ed his finger at them వాండ్లను వేలితో చూపినాడు. he *ed the gun at the fort ఆ ఫిరంగిని కోటకు సూటిగా పెట్టినాడు. or sharpen వాడిచేసుట, పదును పెట్టుట, కూచిగా చెక్కుట. he *ed the stake ఆ వాసమును కూచిగా చెక్కినాడు. he *ed the pencil పెన్సిలును కూచిగా చివ్వినాడు. he *ed out the difference భేదమును చూపినాడు. I will * out another way వేరే వుపాయము చెప్పుతాను.

To Point, pȏint, *v. n.* చూపుట. this *s northwards యిది వుత్తరాభిముఖముగా వున్నది. the leaves * upwards ఆ యాకులుపై మొనలుగా వున్నవి. as a dog does వేటలో కుక్క కొన్ని పక్షులను చూపుట. they *ed at him వాడిన్ని వేలితో చూపినారు. this expression *s at you యిది నిన్ను వుద్దేశించి చెప్పిన మాట

Pointed, pȏint'ed, *adj.* మొనగల, తీక్ష్ణమైన. the spear was * brass ఆ బల్లెపుకొనకు ఇత్తడివేసి వుండినది. a * remark యుక్తిగా చెప్పిన మాట.

Pointedly, *adv.* యుక్తిగా, పొడుపుగా.

Pointer, pȏint'ĕr, *n. s.* వొకవిధమైనకుక్క, అనగా వేటలో తిరుగుపక్షిని వేటగాడికి పండుకొని గురి చూపే కుక్క.

Pointless, pȏint'less, *adj.* మొనలేని, నీరసమైన, జబ్బైన.

Poise, pȏise, *n. s.* బరువు, భారము, సరిబరువు. సరి తూనిక.

To Poise, pȏise, *v. a.* సరిగ్గాతూచుట, సరిబరువు వేసుట, సరిగ్గా నిలుపుట. he seated his wife on one side of the bullock and *d her with a bag of grain ఆ యెద్దుమీద వొకతట్టు పెండ్లాన్ని కూర్చుండబెట్టి మరి వొక తట్టు వడ్లమూటను వేసి సరితూగేటట్టు చేసినాడు. he *d a pole on his nose ముక్కుమీద స్తంభాన్ని వొరగకుండా నిలిపినాడు. he *d these arguments యీ న్యాయములకు తారతమ్యమును విచారించినాడు.

Poison, pȏisn, *n. s.* విషము.

To Poison, pȏisn, *v. a.* విషము పెట్టుట. he *ed himself విషము తాగినాడు. he *ed the arrow ఆ బాణానికి విషము పట్టించినాడు. this poem *ed his mind యీ గ్రంథము వాడి మనస్సును చెరిపినది. she *ed his mind against me వాడికి నామీద కారము పుట్టించినది, వాడికి నన్నంటే విషముగా వుండేటట్టు చేసినది.

Poisoner, *n. s.* విషము పెట్టేవాడు, చెరిపేవాడు.

Poison-nut, *n. s.* (ratsbane, nux vomica) ముష్టిగింజ.

Poisonous, pȏisn'us, *adj.* విషసంబంధమైన, విషమైన. a * snake మంచిపాము.

Poisonously, *adv.* విషముగా.

Poize, *n. s.* See Poise.

To Poize, *v. a.* See To Poise.

Poke, pōke, *n. s.* or pocket సంచి, తిత్తి. he bought a pig in a * (Johnson) తొమ్ముమ్ము చూడక

కొనుక్కొన్నాడు, అనగా గుద్దితనముగా వొప్పు కొన్నాడు. విచారించితే వొప్పుకొన్నాడు.

To Poke, pōke, *v. a.* తడువులాడుట. పొడుచుట. he *d me with his elbow నన్ను మోచేతితో పొడిచినాడు. do not * the sore ఆ పుంటిని పొడవక. he *d us all into one room మమ్ముసంతా వొకయింట్లో అడిచినాడు. he *d the fire నిప్పును కుళ్ళగించినాడు. he *d out his way తడువులాడుతూ బయిటికిపోయినాడు. I *d out the sense తడమాడి తడమాడి దాని భావము తెళ్ళదీసినిని. all the clothes were *d into one box బట్టలనంతా వొకపెట్టెలో వేసి కూరినాడు.

To Poke, pōke, *v. n.* పొడుచుట. he *s in mean houses నీచపు కొంపలవద్ద నక్కుతూ తిరుగుతాడు. do not * with your head తాతువలె మెడను వికారముగా పెట్టుకోక. he *d about her house దాని యింటి దగ్గిర తడమాడుతూ వుండినాడు. he put his band into the bag and *d for the knife సంచిలో చెయివేసి కత్తికై తడువులాడినాడు. See how his ears * out వాడి చెవులు యెట్లా నిక్కుకొని వున్నవో చూడు.

Poker, pōk'ĕr, *n. s.* నిప్పును కుళ్ళగించే యినపకోల.

Polar, pōl'ar, *adj.* ఉత్తరదక్షిణకేంద్ర సమీపమైన, ఉత్తరదక్షిణ కేంద్ర సమీపమందువుండే, ధ్రువసంబంధమైన. the * star ధ్రువ నక్షత్రము.

Polarity, pó-lar'i-ty, *n. s.* కేంద్రాభిముఖ్యత, ధ్రువాభిముఖ్యత.

Polarization, *n. s.* కేంద్రాభి ముఖ్యతను కలగచేయడము, ధ్రువాభిముఖ్యతను కలగచేయడము. the iron was rubbed with a magnet to produce * యినుముకు వుత్తరాభిముఖత్వము రావడానకై కాంతరాయితో రాచబడుతున్నది.

Pole, pōle, *n. s.* కంభము. కొంగు. he pushed the boat along with a pole ఆ పడవను గడవేసి తోసినాడు. the bag was borne by two men on a pole ఆ మూటను యిద్దరు దండెకర్రన మోసుకొనిపోయిరి. these two things are not alike they are far as the *s asunder ఆ రెండు సమానములు కావు కాశీరామేశ్వరమువలె వున్నవి. the * of a carriage నొగ. the * of a palankeen పల్లకిదండి. tent *s గుడారపు కొంగులు. in measuring అయిదున్నర గజముకోల. a square * of land వొకగుంటభూమి. the north * ఉత్తరధ్రువము. from * to * సర్వత్ర, నాలుగుతట్లా, లోకమంతా, యావద్భూమండలమందు. the south * దక్షిణ ధ్రువము. a * with a hook to pull down branches దోటి.

Poleaxe, pōle'axe, *n. s.* గండ్రగొడ్డలి, కుఠారము.

Polecat, pōle'cat', *n. s.* పెద్దకంపుకొట్టే వొక జంతువు.

Polemic, pó-lem'ic, *n. s.* వేదాంతవాదము చేసేవాడు.

Polemic, pó-lem'ic. **Polemical,** pó-lem'ic-al, *adj.* ఘర్షించే, తర్కించే, వాదించే.

Polemicks, *n. s.* వేదాంత విషయమైన తర్కశాస్త్రము, యిది వేదాంతములో వొక భాగము.

Polestar, pōle'stâr, *n. s.* ధ్రువనక్షత్రము. she was the * of his hopes వాడి ప్రాణమంతా దానిమీద వుండెను.

Police, pó-leèe', *n. s.* (the English word పోలీసు alone is used) పోలీసు. * office పోలీసుకచ్చేరి. * officers or men బంట్రోతులు.

Policy, pol'i-ćy, *n. s.* తంత్రము, యుక్తి, యోచన, ఉపాయము, నీతి. this is excellent * యిది దివ్యమైన యుక్తి. this is bad * యిది నీతి కాదు. crooked * కుయుక్తి. short sighted * అవివేకము. a warrant for money అపాయార్థయపత్ర నిర్ణయము. దీన్ని బీమా అని అంటారు. in Scotch, an enclosure పెరడు.

To Polish, pol'ish, *v. a.* మెరుగుబెట్టుట, మెరుగుయెత్తుట, నాగరీక పరచుట. he *ed the language ఆ భాషను దిద్ది చక్కబెట్టినాడు. a polishing stone మెరుగురాయి.

Polish, pol'ish, *n. s.* మెరుగు. I remarked the * of their manners వాండ్ల నడతి నాణ్యముకు. లేక నాగరీకమును కనుక్కొంటిని.

Polished, *adj.* మెరుగుబెట్టిన, మెరుగుయెత్తబడిన, ప్రకాశించే. a * language దిద్దిచక్కబెట్టబడ్డ భాష. * manners నాగరీకమైన నడకలు.

Polite, pó-lite', *adj.* సన్మర్యాదగల, శిష్ట, సభ్య, నాగరీకముగావుండే. a * man మర్యాదస్థుడు. they are not * వాండ్లు మోటు మనుష్యులు. he was very * to us మాకు నిండా మర్యాద చేసినాడు. * learning సాహిత్యవిద్య. Addison was a * scholar (this sense is old fashioned) అతడు సాహిత్యజ్ఞాని.

Politely, pó-lite'ly, *adv.* మర్యాదగా, సన్మానముగా.

Politeness, pó-līte'ness, *n.s.* మర్యాద. సన్మానము.

Politic, pol'i-tic, *adj* prudent, artful, cunning. వివేకముగల. తెలివిగల. చమత్కారమైన. జాగరూకతగల, ఉపాయముగల, యుక్తిగల, తంత్రముగల. this is not * యిది యుక్తికాదు, ఆలోచనకాదు. the art * రాజ్య తంత్రము, దొరతనము యొక్క సంచు. he is a * man వాడు తంత్రవాది. See Politicks.

Political, pó-lit'ic-al, *adj.* వ్యవహార సంబంధమైన, రాజ్యాంగ సంబంధమైన, దొరతనముతో చేరిన. * affairs రాచకార్యము. a * adviser మంత్రి. a * scheme యుక్తిగాచేసిన తంత్రము. or cunning నేర్పుగల. చమత్కారముగల. * economy రాజ్య పరిపాలనాతంత్రము, రాజ్య పరిపాలనను గురించిన శాస్త్రము. A * resident స్థానాపతి, అన్యసమస్థానములో నుంచి వచ్చి యుండే స్థానాపతి.

Politically, pó-lit'ic-al-ly, *adv.* వ్యవహారరీత్యా. * a man's wife is nobody వ్యవహారరీత్యా వొకని భార్య వొక లెక్క కాదు, దాన్ని వొక విషయముగా పెట్టుకోకూడదు.

Politician, pol-i-tish'an, *n. s.* వ్యవహారవేత్త, తంత్రజ్ఞుడు. యుక్తిశాలి, రాచకార్యము తెలిసినవాడు.

Politicks, *n. s.* the science and art of government రాచకార్యము. unauthorized talk about government, రాజ్యాంగమును గురించిన ముచ్చట. the history of the moment ప్రస్తుతములో రాజ్యభారము జరిగే వైఖరి, ప్రస్తుతము రాజ్యాంగము వడే పాట్లు.

Polity, pol'i-ty, *n.s.* రాజ్యాంగము, రాజ్యతంత్రము. రాజ్యపరిపాలన. when a war happens, it interferes with the * of the country యుద్ధము సంభవించేటప్పటికి రాజ్యపరిపాలనకు వ్యత్యయము వస్తున్నది.

Polka, n. *s.* a wild sort of dance తాండవభేదము, గంతులు.

Poll, pōll, *n. s.* the head తలకాయ. register, పేర్ల పట్టీ. అనగా యింగిలండులో పార్లెమెంటుకు మెంబరులను యేర్పరచడమునకై ఆయా యిలాఖాలో వుండే దొరలు వొక స్థలానికివచ్చి ఫలాని వాడు తనకు సమ్మతియని చెప్పి తమ పేర్లను వ్రాయించి పొయ్యేపట్టీ. or parrot చిలుకకు ముద్దు పేరు.

To Poll, pōll, *v. a.* the head వెంట్రుకలను కత్తిరించుట. or trees కొమ్మలను నరుకుట. or electors పేర్లు వ్రాయించుట. one whose head is not *ed తల పెంచుకొన్నవాడు.

Pollard, pol'lard, *n. s.* tree కొమ్మలు నరికినచెట్టు, బోడిచెట్టు, స్థాణువు. or fine flour నూకలు.

Pollard, pol'lard, *adj.* కొమ్మలు నరికిన, మొండి, బోడి. a * tree బోడిచెట్టు, కొమ్మలుతేక నరికే అడుగు మొద్దు, స్థాణువు.

Pollaxe, *n. s.* గండ్రగొడ్డలి.

Pollen, pol'len, *n. s.* పుప్పొడి.

Polltax, *n. s.* తలకట్టువరి, తలపన్ను.

To Pollute, pol-lūte', *v. a.* చెరుపుట, భ్రష్టుచేసుట. అపవిత్రము చేసుట, అంటుచేసుట.

Polluted, *adj.* చెరపబడ్డ, భ్రష్టమైన, అపవిత్రమైన.

Pollution, pol-lū'shon, *n. s.* అపవిత్రత, అశుచి, అంటు, భ్రష్టత్వము.

Polt, *n. s* of a Turkey సీమకోడి. or slight blow చిటపోటు. a * with the elbow మోచేతిపోటు. to give a * పెట్టుట.

Poltroon, pol-trōōn', *n. s.* పిరికిబంటు. కోచ.

Poltroonery, *n. s.* పిరికితనము.

Polyanthus, *n. s.* వొకవిధమైన పుష్పము.

Polygamy, pó-lyg'a-my, *n.s.* బహుభార్యావత్వము, పెండ్లిమీద పెండ్లి చేసుకోవడము. he lives in * వాడు అనేక భార్యలు కలవాడై వున్నాడు. * is legal in this country యీ దేశములో న్యాయముగా పెండ్లిమీద పెండ్లి చేసుకోవచ్చును.

Polyglot, pol'y-glot, *n. s.* బహుభాషా గ్రంథము. అనగా అనేక భాషలలో భాషాంతరముగల Bible గ్రంథము.

Polygon, pol'y-gon, *n.s.* అనేక కోణములుగల వస్తువు.

Polygonal, pó-lyg'ó-nal, *adj.* అనేక కోణములుగల.

Polypheme, *n. s* నడినెత్తిని కన్నుగల వొక రాక్షసుని పేరు.

Polypus, pol'y-pus, *n. s.* a disease నానా రోగము, ముక్కుకు తగిలే వొక రోగము. an animal, అనేక కాళ్ళుగల వొక జల జంతువు. దీన్ని నెగడు, తంతు నాగమని అంటారు.

Polysyllabic, *adj.* అనేక అక్షరములుగల.

Polysyllable, pol'y-syl-la-ble, *n. s.* అనేక వర్ణములుగల పదము, అనేక అక్షరములుగల శబ్దము.

Polytechnick, *adj.* నానా యుక్తులుగల.

Polytheism, pol'y-thė-ism, *n. s.* బహు దేవతో పాసకత్వము, అనేక దేవుండ్లను కొలిచే మతము

Polytheist *n. s.* అనేక దేవుండ్లను కొలిచేవాడు. he is a * వాడికి అనేక దేవుండ్లు. Christians are not *s ఒకే దైవమును పూజిస్తారు.

Pomade, pó-māde', *n. s.* జవ్వాదివంటి పరిమళ ద్రవ్యము, సుగంధవస్తువు.

Pomander, pom'an-dĕr, *n. s.* అత్తరుబిళ్ళ, నానావిధమైన కదంబపొడి.

Pomatum, pó-mā'tum, *n. s.* జవ్వాదివంటి పరిమళ ద్రవ్యము.

Pomegranate, pom-gran'āte, *n. s.* దాడిమ పండు.

Pomelnos, *n. s.* పంపరమాసు పండు. Citrus Decumana. Rox. 3. 393.

Pomfret, *n. s.* (or pamflet, a sort of turbot) the black sort చందువాయి చేప. the white * మేవ చేప, తెల్లచేప.

Pommel, pum'mel, *n. s.* of a sword పిడి. of a saddle జీని యొక్క ముందరిగుబ్బ.

To Pommel, pum'mel, *v. a.* కొట్టుట, గుముకుట వులుముట.

Pomp, pomp, *n. s.* జంభము. డంభము, ఆడంబరము. with vast * ఒడ్డోలకముగా.

Pompion, pum'pi-on, *n. s.* or Pumpkin గుమ్మడికాయ.

Pomposity, pom-pos'i ty, *n. s.* జంభము. డంభము, ఆడంబరము.

Pompous, pomp'us, *adj.* జంభమైన, డంభమైన, ఆడంబరమైన.

Pompously, pomp'us-ly, *adv.* జంభముగా, డంభముగా, పటాటోపముగా.

Pompousness, *n.s.* జంభము, డంభము, పటాటోపము.

Pond, pond, *n. s.* గుంట, కొలను, కోనేరు, పడియ, పల్లము.

To Ponder, pon'dĕr, *v.n.* తలపోసుకొనుట, యోచించుట, పర్యాలోచనచేసుట.

Ponderosity, *n. s.* గురుత్వము, గరిమ భారము.

Ponderous, pon'dĕr-us, *adj.* బరువైన, భారముగల.

Ponderously, *adv.* బరువుగా, భారముగా.

Ponderousness, *n. s.* గురుత్వము, గరిమ, భారము.

Poney, *n. s.* టాకూ, పైగోమట్టము. an Acheen * అచ్చుమట్టము.

Pongal, *n. s.* (Name of a Tamil feast in December—January) పొంగలి పండుగ, సంక్రాంతి పండుగ.

Poniard, pon'yard, *n. s.* బాకు, కటారి.

To Poniard, pon'yard, *v. a.* కటారితో పొడిచి చంపుట.

Pons Asinorum, *n. s.* a difficult question or riddle వ్యాసఘట్టము.

Pontiff, pon'tiff, *n. s* ప్రధాన గురువు, రోమను కేతోలిక్కు మతమందు సర్వాధికుడైన Pope అనే గురువు.

Pontifical, pon-tif'ic-al, *adj.* ప్రధానగురు సంబంధమైన. the * palace పోపుగారి నగరు. he was dressed in *s ప్రధాన గురు పీఠ సంబంధమైన వుడుపును వేసుకొని వుండెను.

Pontificate, pon-tif'i-cāte, *n. s.* పోపుత్వము. after he came to the * అతనికి పోపుత్వము వచ్చిన తరువాత. during his * అతను పోపుగా వున్నప్పుడు.

Ponton, pon-tûn', **Pontoon,** *n. s.* పడవవంతెన, పడవసేతువ, అనగా అవసరముగా యేరు మొదలయిన వాటిని దాటడానకై వంతెనవలె దాలుగా నిలిపిన పడవలు.

Pony, pō'ny, *n. s.* పైగోమట్టము, టాకూ. an Acheen * అచ్చుమట్టము.

Pooh, *interj.* పో, ఛీపో.

Pool, pûl *n. s.* మడుగు, పడియ. there was a * of blood on the floor నేల నెత్తురు మడుగు కట్టినది.

Poop, pûp, *n. s.* వాడయొక్క వెనకటి భాగములో యెత్తుగా వుండే యిల్లు.

Poor, pûr, *adj.* బీదయైన, పేదయైన, దరిద్రుడైన. a * man దరిద్రుడు. the * దరిద్రులు బీదలు, భిక్షగాండ్లు. this is a * reason యిది వొక పిచ్చి సమాధానము. this is * food చవిసారములేని కూడు. * land నిస్సారమైన భూమి. I have a * opinion of him వాడు అప్రయోజకుడని నాకు తోస్తున్నది. the poor's box హుండి, అక్షయ పాత్ర. the poor's house ధర్మసత్రము. poor's rates ధర్మానికి గ్రామ సముదాయములో వసూలు చేసే రూకలు. the horse is very * గుర్రము బక్క పలచనగా వున్నది. she fell down * creature పాపము అది పడ్డది. he submitted * fellow పాపము వొప్పుకొన్నాడు. the * king is now quite forgotten పాపము ఆ రాజును యిప్పుడు మరిచినారు. he took her for richer or *er

యెంత భాగ్యమువచ్చినా యెంత బీదరికమువచ్చినా దాన్ని చెయ్యి విడవనన్నాడు, యిది వొక వివాహ సూత్రము. Poor's house (Infirmary) ధర్మ సత్రము, బీదలను ఆదరించే సత్రము. And * I was left there (Addison's Spect. No. 190. ఆయొయ్యో నేను అక్కడ వొంటిగా నిలిచిపోతిని.

Poorly, pûr'ly, *adv.* జబ్బుగా. the house is * built ఆ యిల్లు దిక్కుమాలిన రీతిగా కట్టివున్నది. he is * clothed వనికిమాలిన గుడ్డలను కట్టుకొన్నాడు. the fort was * defended ఆ కోటలో వుండినవాండ్లు బాగా నిభాయించలేకపోయిరి. he provided them * for the journey వాండ్ల ప్రయాణానికి చక్కగా సరఫరాచేయలేదు. I was * all yesterday నిన్నంతా నాకు వొళ్ళు కుదురులేదు. he looks * వాడికి వొళ్ళు కుదురులేనట్టు వున్నది.

Poorness, *n. s.* బీదరికము, పేదతనము, దరిద్రత, నీరసము, నిస్సారము. జబ్బు.

Poorspirited, *adj.* పిరికి, ధైర్యములేని.

Poorspiritedness, పిరికితనము, అధైర్యము.

Pop, pop, *n. s.* టప్ అనేధ్వని.

To Pop, pop, *n. s.* to move suddenly లటుక్కున దూరుట, లేక బయిలువెళ్ళుట. the bird popped into its nest ఆ పక్షి లటుక్కున దూరినది. he popped out లటుక్కున లేచిపోయినాడు, దిగ్గున లేచి పోయినాడు, లటుక్కున బైటికి పోయినాడు. the thought popt into his head లటుక్కున వొకటి తోచినది. he popt into a chair లటుక్కున కూర్చున్నాడు. they were popping at him with their guns వాండ్లు అదాటున వాడిమీద వొకొకటేటు వేస్తూవుండినారు.

To Pop, pop, *v. a.* లటుక్కున దూర్చుట, లటుక్కున బయిటతీసుట. he popped the handkerchief into the box ఆ రుమాలను లటుక్కున పెట్టెలో వేసినాడు. he popped his finger on the very word ఆ శబ్దముమీదనే వేలు టక్కునపెట్టినాడు. he popped out the secret ఆ మర్మమును పరాకున బయిట విడిచినాడు. he popped the question లటుక్కున వొకమాట అడిగినాడు.

Pope, pōpe, *n. s.* (the Bishop of Rome) గురువు. ప్రధాన గురువు. రోమను కేతోలిక్కు మతమునకు పోప్ అనే ప్రధానగురువు, బ్రాహ్మణులకు శంకరాచారి స్వాములవలె రోమను కేతోలిక్కు మతస్థులకు Pope ప్రధానగురువు. *Guru* evidently is the true word: "Lady S—who hated the Bishop of London said regarding him to Sir Robert Walpole, Well, how does your pope do? Madam, he replied "He is my pope and shall be my pope: every body has some pope or other." *Walpole*.

Popedom, pōpe'dom, *n.s.* పోప్ అనే ప్రధానగురువు యొక్క అధిపత్యము.

Popery, pōp'ĕr-y, *n.s.* రోమను కేతోలిక్కు మతము, యిది తిరస్కార శబ్దము.

Popeseye, pōps'ȳ, *n. s.* (Johnson) తొడమాంసము నడమవుండే కొవ్వు.

Popgun, pop'gun', *n. s.* పిల్లకాయ తప్పని ధ్వనించేటట్టు విసిరే కాకితపు మడుపు. a word of scorn for a musquet వనికిమాలిన చిన్నతుపాకి. this is a mere * affair యిది వట్టిబూటకము.

Popinjay, pop'in-jā, *n. s.* చిలక, తలలొట్టమారి.

Popish, pōp'ish, *adj.* రోమను కేతోలిక్కు మతసంబంధమైన యిది తిరస్కార శబ్దము.

Popishly, *adv.* రోమను కేతోలిక్కు మతానుసారముగా.

Poplar, pop'lar. *n. s.* బూరగవంటి వొకవిధమైన అడవిచెట్టు.

Poppy, pop'py. *n. s.* పోస్తుకాయ. * tree గసగసాల చెట్టు. * seeds గసగసాలు.

Populace, pop'u-lāce, *n s.* ప్రజలు, జనులు. లోకులు.

Popular, pop'u-lar, *adj.* సాధారణమైన, సామాన్యమైన, జన సమ్మతమైన, జనరంజకమైన, జనస్తూయమానమై. a *book అందరికి కావలసిన పుస్తకము. a * poet సర్వసమ్మతమైన కవి. a * magistrate అందరికి హితుడైన పోలీసు అధికారి. a * man అందరికి మంచివాడు. the * sense of this word యీ మాటకు సాధారణమైన అర్థము. * instruction సామాన్యమైన చదువు. [A *popular* king రాజా because రంజయతీతి రాజా. according to the epigram యథా ప్రహ్లాదనా చ్చంద్రః ప్రతాపాత్ తపనోయథా, తథైవ సోభూ దన్వర్థో రాజా ప్రకృతి రంజనాత్.]

Popularity, pop-u-lar'i-ty, *n. s.* జనరంజకత్వము, లోకహితత్వము, హితవు.

Popularly, *adv.* సాధారణముగా, సామాన్యముగా. వాడికగా. this man is * called a Nabob వీణ్ని అందరు నవాబు అంటారు. It is * said that he died

of poision వాడు విషము తిని చచ్చినాడని సాధారణముగా అంటారు.

Populated, *adj.* జనులుగల. a thickly * country ప్రజాసమృద్ధిగల దేశము. కాపు పుష్టిగల దేశము. a thinly * country జనసమృద్ధిలేని దేశము.

Population, pop-û-lā'shon, *n. s.* జనులు, ప్రజలు, జనము.

Populous, pop'û-lus, *adj.* ప్రజా సమృద్ధిగల, జన సమృద్ధిగల.

Populousness, *n. s.* ప్రజాసమృద్ధి, జనసమృద్ధి.

Porcelain, pōr'cē-lān, *n.s.* నిండా పొడుగైన చీనా దేశపు పింగాణి.

Porch, pōrch, *n. s,* తలవాకిటి వసార, గడపముందరి వసార, ముగసాల. the * of a palace ముఖ మంటపము.

Porcupine, pôr'cû-pīne, *n. s.* ముండ్లపంది, యేదు, యేదుపంది. శలలము,

Pore, pōre, *n. s.* వెంట్రుక సందు, రోమకూపము.

To Pore, pōre, *v. n.* రెప్పవేయకుండా చూచుట, వూరికె నిదానించి చూచుట. he was always poring upon books వాడు యేవేళా తలవంచుకొని పుస్తకాలుచూస్తూ వుండినాడు.

Pork, pōrk, *n. s.* పంది మాంసము.

Porker, pōrk'ĕr, *n. s.* పంది.

Porosity, *n. s.* రోమ కూపవత్వము. అతిసూక్ష్మమైన రంధ్రములు కలిగివుండడము. on account of the * of this earthen ware the water oozes out యీ కుండలో అతి సూక్ష్మమైన రంధ్రములు కలవు. గనుక నీళ్లు బయిటికి కొమర్చుతున్నది.

Porous, pōr'us, *adj.* వెంట్రుక సందువలె రంధ్రములు గల. అతి సూక్ష్మమైన రంధ్రములుగల. చెమర్చే.

Porphyry, pôr'fĕr-y, *n. s.* వొకవిధమైన చలవ రాయి.

Porpoise, Porpus, pôr'pus, *n s.* సముద్రమందు వుండే వొకవిధమైన పెద్దచేప, దీన్ని తూరమీను అని అంటారు. called the water hog viz. నీరుపంది, పిడక మొసలి.

Porridge, por'ridge, *n. s.* గంజి, అంబలి.

Porringer, por'rin-gĕr, *n. s.* పళ్లెము, గిన్నె.

Port, pōrt, *n. s* a harbour వాడరేవు. he reached his * వాడు చేరవలసినరేవుకు పోయిచేరినాడు. a gate ద్వారము. in a ship వాడలో ఫిరంగిమూతిని పెట్టేటొంట. sally * దిడ్డివాకిలి. mien, behaviour వాలకము, తీరు, నైఖరి, నడత. a kind of wine వొకవిధమైన నల్లనిసారాయి. in steering ships, the left hand యెడమ చేతివైపు.

Portable, pōrt'a-ble, *adj.* తేలికైన, చులకనైన, చిన్న. a * writing desk చేతిదుసుకు. a * medicine chest చేతిపెట్టె. a * key చిన్న తాళము. *soup వొకవిధమైన ఆహారము. అనగా దోవ ప్రయాణమునకై మాంసము, మానికూరలు మొదలైన వాటిని ద్రవములేకుండా గడ్డగా వండి తీసుకొని పొయ్యే ఆహారము.

Portage, pōrt'āge, *n. s.* ద్వారము, సింహద్వారము, గవిని.

Portcullis, pórt-cul'lis. *n. s.* గవినిమూత, అనగా కోట, చిలకగూడు, పీటమూతవలె పైనమంచి కిందికి జారవిడిచే తలుపు.

To Porte, pōrte, *or* The Sublime Porte, *n. s.* Constantinople అనే సంస్థానము. Constantinople లో వుండే పాదుషాగారు. the Sublime Porte has permitted its ministers to do this పాదుషాగారు యిట్లా చేయుమని తమ మంత్రులకు ఆజ్ఞాపించినారు.

Ported, pōrt'ed, *adj.* ధరించిన.

To Portend, por-tend', *v. a.* రాబొయ్యేదాన్ని తెలియచేసుట, సూచించుట. this *s fever యిది జ్వరము రాబోతున్నదని తెలియచేస్తున్నది

Portending, *adj.* రాబొయ్యేదాన్ని తెలియ చేసే, సూచించే.

Portent, por-tent', *n.s.* ఉత్పాతము, దుశ్శకునము.

Portentous, por-tent'us, *adj.* ఉత్పాతమైన, దుశ్శకునమైన, అఘోరమైన, విపరీతమైన

Porter, pōrtĕr. *n.s.* a door keeper ద్వారపాలకుడు, వాకిటి కావలివాడు. a bearer కూలివాడు, కూలికి మోసుకొని బ్రతికేవాడు. a kind of drink వొక విధమైన తీరుసారాయి.

Porterage, pōrt'ĕr-āge, *n. s.* కూలి, మోతకూలి.

Portfolio, *n. s.* బొక్కు ఆకారముగా వుండే తోలు దస్త్రము. or miscellany చిత్రగ్రంథము. నానా గ్రంథోద్ధృత సంగ్రహము. the king gave him the * of war రాజు యుద్ధముయొక్క కారుబారును అతని పరము చేసినాడు. he took charge of the * of foreign affairs యీ సంస్థానానికి యితర సంస్థానానికి వుండే వ్యవహారములు చూచేపని యితని పరమైనది.

Porthole, pōrt'hōle, *n. s.* వాడయొక్క గవాక్షి.

వాడయొక్క కీటికి.

Portico, pôr'ti-cō, *n. s.* ముఖమంటపము, నడమంటపము.

Portion, pōr'shon, *n. s.* భాగము, పాలు, అంశము a marriage * ఉంకువ. a very small * of the wood was burnt అకొయ్యలో కొంతకొక్క కాలినది. In Telugu literature a small * is modern తెలుగువిద్యలో కొంతభాగము నవీనము.

To Portion, pōr'shon, *v. a.* భాగించుట, పంచుట. he *ed his daughter richly కూతురికి నిండా రూకలు పెట్టినాడు.

Portliness, pōrt li-ness, *n. s.* భారీ గంభీరత. on account of the * of his appearance వాణ్ని చూస్తే మహాభారీగా వుండడమువల్ల.

Portly, pōrt'ly, *adj.* భారీ, గంభీరమైన. a * man పొడుపొడుగుమనిషి, భారీమనిషి. a large bull has a * appearance పెద్ద వృషభము మహాభారీగా వున్నది, గంభీరముగా వున్నది.

Portmanteau, pórt-man'tó, *n. s.* తోలుతో చేసిన బట్టలపెట్టె.

Portrait, pōr'trát, *n. s.* భావము, మనిషిని చూచి తద్వత్తుగా వ్రాసిన పటము. this boy is the * of his father యీ పిల్లకాయ తద్వత్తు తండ్రివలె వున్నాడు. this book is a * of the bramins యీ పుస్తకములో బ్రాహ్మణుల వర్ణన తద్వత్తుగా చేసి వున్నది.

Portraiture, pōr'trā-túre, *n s.* వర్ణనము. See Portrait.

To Portray, pór-trā', *v a.* వర్ణించుట, చిత్తరువు వ్రాయుట. he *ed their conduct వాండ్ల నడకను తద్వత్తుగా వర్ణించినాడు. he *ed her on horseback అది గుర్రముమీద కూర్చున్నట్టు వ్రాసినాడు. he is *ed as a saint అతడు మహామునియైనట్టు వర్ణింపబడ్డాడు.

Portress, pōrt'ress, *n. s.* ద్వారపాలకస్త్రీ, వాకిలి కాచే స్త్రీ.

To Pose, pōse, *v. a* కలతపెట్టుట, భ్రమపెట్టుట. this *s me యిందువల్ల నాకు వొకటీ తోచలేదు.

Posed, *adj.* కలతబడ్డ, భ్రమపడ్డ.

Poser, *n. s.* అసాధ్యమైన ప్రశ్న, సమాధానము చెప్ప కూడని ప్రశ్న.

Position, pó-*z*ish'on, *n. s.* Situation స్థితి, స్థానము. Soldiers and dancers use many *s సిఫాయీలున్ను ఆటవాండ్లున్ను శరీరమును నానావిధములుగా తిప్పుతారు. a sandy * యిసుకనేల. he painted her in a sitting * దాన్ని కూర్చున్నట్టు వ్రాసినాడు. state అవస్థ, దశ. he is in a difficult * వాడు పెద్ద స్థితిలో వున్నాడు. the fort is in a strong * అకోట మంచి స్థానములో వున్నది. while matters were in this * ఆ వ్యవహారము యీ స్థితిలో వుండగా. in logic పక్షము, సిద్ధాంతము. his * is that these two men are brothers but I deny it వాండ్లిద్దరు అన్నదమ్ములనేది వాడి పక్షము దాన్ని పూర్వపక్షము చేస్తాను, వాండ్లిద్దరు అన్నదమ్ములనేది వాడనేమాట నేను దాన్ని కాదంటాను.

Positive, pos'i-tive, *adj.* నిశ్చయమైన, ఘట్టియైన, రూఢియైన, వాస్తవ్యమైన. this is * injustice యిది నిశ్చయమైన అన్యాయము. his wife is a * fool వాడి పెండ్లాము పట్టి పిచ్చిది. these children are * plagues యీ పిల్లకాయాలు హింసే హింస. I am * he went వాడు పోయినాడని నాకు రూఢి, నాకు సిద్ధము. Don't be so * నీకు యింత మూర్ఖము కారాదు, పట్టుకారాదు, పిడివాదము కారాదు. I am not * as to that అది నాకు రూఢిలేదు. the * sign in mathematics ధనము. * and negative (in mathematics Colebrook says) భావ and అభావ.

Positively, pos'i-tive-ly, *adv.* నిశ్చయముగా, ఘట్టిగా, రూఢిగా, ఖండితముగా.

Positiveness, *n. s.* నిశ్చయము, రూఢి, ఖండితము.

Posse, pos'sé, *n. s* Posse comitatus గుంపు. of police పోలీసువాండ్లకు సహాయముగా వచ్చిన గుంపు.

To Possess, pos-*s*ess', *v. a.* కలిగివుండుట, స్వాధీనము చేసుకొనుట, పొందుట అనుభవించుట. he *ed the land వాడికి నేల వుండినది. man *es reason మనుష్యులకు వివేకము కద్దు. the enemy *ed the land ఆ నేల శత్రువుల స్వాధీనములో వుండినది he *ed me of the particulars ఆ వివరములు నాకు తెలియచేసినాడు. the devil *ed him వాడికి దయ్యము పట్టినది. what *ed you to do this? దీన్ని చేయడానికి నీకు యేమి పట్టినది. he *ed himself of the land ఆ నేలను ఆక్రమించుకొన్నాడు, స్వాధీనము చేసుకొన్నాడు.

Possessed, *adj.* కలిగివుండే స్వాధీనముగా వుండే.

అనుభవములో వుండే. the town * by the enemy శత్రువులు పట్టుకొన్న వూరు. when he was * of this secret యీ మర్మము తెలిసినవాడై నప్పుడు. he was * of the particulars ఆ వివరములు వాడికి తెలియవచ్చినవి. * by a spirit ఆవేశముగల he looked like one * దయ్యము పట్టిన వాడివలె వుండినాడు.

Possessing, *adj.* గల. * sense బుద్ధిగల. a * woman మనోహరమైన స్త్రీ.

Possession, pos-*sesh'on,* *n. s.* అనుభవము స్వాధీనము. he lost * of it అది వాడి స్వాధీనము తప్పినది, అనుభవము తప్పినది. I have the letter in my * ఆ జాబు నావద్ద వున్నది. he got * of the house ఆ యిల్లు వాడి స్వాధీనమైనది. after the house came into his * ఆ యిల్లు వాడి స్వాధీనమైన తరువాత. he sold his *s వాడి ఆస్తిని అమ్మినాడు. demonical * దయ్యము పట్టడము, ఆవేశము. self * ధైర్యము, నిబ్బరము.

Possessive, pos-*sess'ive,* *adj.* సంబంధార్థకమైన. the * case షష్ఠీవిభక్తి. the * pronouns షష్ఠ్యర్థక సర్వనామములు, my, thy, his, her, our, your, their యిత్యాదులు.

Possessor, pos-*sess'or,* *n. s.* కర్త, అనుభవించేవాడు, భోక్త.

Posset, pos'set, *n. s.* మసాలా వేసి వైనుతో పేరబెట్టినపాలు. దీన్ని జాలింతరాలికిన్ని దాన్ని చూడవచ్చిన వాండ్లకున్ను యిస్తారు.

Possibility, pos-si-bil'i-ty, *n. s.* సాధ్యత, శక్యత, సంభావనీయత. I see no * of that marriage ఆ పెండ్లి అయ్యేగతి కనిపించలేదు. I will shew you the * of it అది అయ్యేగతిని అగుపరుస్తున్నాను. there is a * that my brother has paid the money ఆ రూకలను మా అన్న చెల్లించి వుండవచ్చును. there is no * of my going there to-morrow నేను రేపు అక్కడికి పోవడమువల్లకాదు, పోవడము దుస్తరము. there is no * of my recovering the money from him వాడు యివ్వవలసిన రూకలు నాకు వచ్చేది అసాధ్యముగా వున్నది.

Possible, pos'si-ble, *adj.* సాధ్యమైన, శక్యమైన, అయ్యే, కాగల. Is it *? అది అవునా. Is it * you do not know him? నీవు అతణ్ని యెరగవు అనేదికద్దా. నీవు అతణ్ని యెరగననేది యెక్కడి మాట. Is it * for him to do this? యిది వాడికి సాధ్యమా. as much as * యథాశక్తి, శక్యమైనమట్టుకు, సాధ్యమైనమట్టుకు. as much as was * అయినమట్టుకు.

Possibly, pos'si-bly, *adv.* యేమో. కాలోలు, వొకవేళ. very * he wrote it వ్రాసినాడేమో, అవుతేవ్రాసి వుండును.

Post, pōst, *n. s.* (for letters) తపాలు. send this letter to the * యీ జాబును తపాలుకు పంపు. send it by * దాన్ని తపాలు మార్గముగా పంపు. he travelled by * తపాలు పెట్టుకొని పోయినాడు. * paid తపాలు రూకలు చెల్లినది. the * is closed తపాలుకట్టి అయిపోయినది. a letter carrier తపాలువాడు. the * has not yet arrived తపాలు యింకా వచ్చి చేరలేదు. or office ఉద్యోగము. he held the * of minister. మంత్రి వుద్యోగములో వుండినాడు. place స్థానము, స్థలము. the enemy kept their * శత్రువులు వెనక తియ్యక ఆ స్థలములోనే నిలిచినారు. they stood at their *s వారు వారివారి జాగాలలో వుండిరి, పారాలలో వుండిరి. he took his * at the tree ఆ చెట్టుదగ్గర నిలిచినాడు. of timber స్తంభము, గుంజ, కూచము. he set a line of *s in the ground స్తంభాలను వరసగా నాటినాడు. the *s of a bed మంచపుకోళ్లు. a centre * or pole నిట్రాయి. a side * ద్వారబంధము యొక్క నిలువువాసము. a whipping * కైదీని కట్టి కొట్టడానకై పాతివుండే స్తంభము. he was driven from * to pillar నిలవ నీడలేక పట్టుకొమ్మ లేక వుండినాడు.

To Post, pōst, *v. n.* తపాలు పెట్టుకొని పొలుటాపలుటిగా ప్రయాణము పోవుట. or run వడిగా పరుగెత్తిపోవుట. do you go slowly or do you *? మెల్లిగా పోతావా తపాలు పెట్టుకొని పోతావా.

To Post, pōst, *v. a.* పెట్టుట. he *ed himself under a tree చెట్టుకింద వుండినాడు. he *ed me at the tree నన్ను ఆ చెట్టువద్ద పెట్టినాడు. he *ed bearers for me నా నిమిత్తమై బోయీలను తపాలు పెట్టినాడు. or to register దాఖలు చేసుకొనుట. they *ed him as a thief వాడు దొంగ అని చాటించిరి.

Postage, pōst'āge, *n. s.* తపాలుకూలి.

Postboy, pōst'boy, *n. s.* గుర్రముమీద కూర్చుండి బండి తోలేవాడు, తపాలువాడు.

Postchaise, pōst'shāse, *n. s.* తపాలుబండి.

To Postdate, pōst'dāte, *v. a.* వెనక తేది వేసుట. he *d the letter అయిదో తేదికి పదో తేది వేసినాడు.

Postdiluvian, post-di-lū'vi-an, *adj.* జల ప్రళయ మునకు తర్వాతగలిగిన. the postdiluvians జల ప్రళయమునకు తర్వాత పుట్టినవాండ్లు. కలియుగ ప్రజలు. See in proof Wilson Vish. Pur. Pref. P. 65, note.

Poster, pōst'ĕr, *n. s.* తపాలుబండిగుఱ్రము.

Posterior, pos-tē'ri-or, *adj.* తర్వాతి, వెనకటి. * occurrences తర్వాత జరిగిన పనులు, పిమ్మట సంభవించినవి. the *s పిరుదులు. an argument a posteriori కార్యముచేత కారణమును వూహించడము

Posterity, pos-ter'i-ty, *n. s.* సంతతి, సంతు. all his * were destroyed వాడి సంతు నిస్సంతు అయినది.

Postern, pōst'ern *or* Pos'tern, *n. s.* దిడ్డి వాకిలి, పెరటివాకిలి.

Posthaste, pōst'hāste, *adv.* అతిత్వరగా, హుటాహుటిగా.

Posthorse, pōst'hôrse, *n s.* తపాలు గుఱ్రము.

Posthouse, pōst'house, *n. s.* తపాలుచావిడి, తపాలు కచ్చేరి.

Posthumous, post'hu-mus, *adj.* చచ్చిన తర్వాత బయిటపడ్డ. a * child తండ్రి చచ్చిన తర్వాత పుట్టినబిడ్డ. a * poem చెప్పినకవి చచ్చినతర్వాత ప్రచురణమైన కావ్యము

Postilion, pos-til'yon, *n. s.* గుఱ్రముమీద కూర్చుండి తోలే గుఱ్రపు బండివాడు.

Postmaster, *n. s.* తపాలు అధికారి.

Postmeridian, post-mē-rid'yan. *adj.* మధ్యాహ్నోత్తరము.

Post-office, pōst'of-fice, *n. s.* తపాలు కచ్చేరి.

To Postpone, post-pōne', *v. a.* నిలుపుట, నిలిపివేసుట.

Postponed, *adj.* నిలుపబడ్డ.

Postponement, *n. s.* నిలిపివేయడము. on account of the * of the trial విచారణ నిలిపివేసినందున.

Postscript, pōst'script, *n. s.* కాజాకలము, జాబు ముగించి చేవ్రాలు చేసినతర్వాత మళ్ళీ తలచుకొని వ్రాసినది.

Postulate, pos'tū-lāte, *n. s.* మూలసూత్రము, సర్వ సమ్మతమైన విషయము, వాది ప్రతివాదులు వొప్పుకోతగిన విషయము, సిద్ధాంతము. Will you admit that a father has authority over his son? if you deny this * I can say nothing more తండ్రికి కొడుకుమీద అధికారముకద్దని నీవు వొప్పుకో వలసినదేగదా, నీవు యీ నిర్ణయమే అక్కరలేదంటే అవతల నేను చెప్పవలసినది యేమివున్నది. Postulatio principii సిద్ధాంత నిర్ధారణము.

Posture, pos'tūre, *n. s.* అంగవిన్యాసము, స్థితి, రీతి, దశ. he painted her in a sitting * దాన్ని కూర్చున్నట్టుగా వ్రాసినాడు. in dancing or sword play సాము. a * master సాము నేర్పేవాడు. while affairs were in this * వ్యవహారము యీ దశలో వుండగా, యీ స్థితిని వుండగా, యీ రీతిని వుండగా.

Posy, pō'sy, *n. s.* శిఖా వుంగరముమీద వ్రాసిన వాక్యము. of flowers పూగుత్తి, పుష్పమంజరి.

Pot, pot, *n. s.* కుండ, ఘటము, కడవ, కాగు. a small earthen * పిడత. a flower * పూలచెట్లు పెట్టే తొట్టి. a brass * యిత్తడిపాత్ర, తపేలా. a large brass water * బిందె. a washerman's * చాకి బాన. a spitting * తమ్మపడిగె. a * for drinking చెయిపిడిగల కోడుతపేలా, ముంత, చెంబు. A * of roses i. e. flowerpot రోజాపూలచెట్టు నాటిన తొట్టి, a bathing * నీళ్లకడవ. a chamber * మూత్రపడిగె. a broken piece of * పెంకు. do not speak to him when he is in his *s తాగివుండేటప్పుడు వాడితో మాట్లాడక. Potvaliant (drunk) తాగినవాడై. he is gone to * (Johnson) చెడిపోయినాడు. pots and pans కుండచట్లు.

To Pot, pot, *v. a.* కుండలోవేసి పక్వముచేసుట. potted fish మసాలావేసి కుండలో పక్వముచేసిపెట్టిన చేపలు.

Potable, pō'ta-ble, *adj.* తాగకూడిన, పానయోగ్యమైన. * gold బంగారు నీరు, నీరుగావుండే బంగారు.

Potash, pot'ash, *n. s.* క్షారము, మూలికలు భస్మము చేసినక్షారము.

Potation, po-tā'shon, *n. s.* పానము, పానము చేయడము, సారాయి తాగడము.

Potato, po-tā'to. *n. s.* వురలగడ్డ, బంగాళా దుంప. the red or white sweet * గెనుసుగడ్డ, చిలగడ దుంపలు. Tamil name வள்ளிக்கிழங்கு.

Potbellied, pot'bel-lēd, *adj.* పెద్దకడుపుగల, కుండోదరుడైన. a * man కుండోదరుడు, పెద్దపొట్టగలవాడు.

Potbelly, *n. s.* పెద్దకడుపు, కుండోదరము.

Potcompanion, *n. s.* తాగుబోతు, కూడాతాగేవాడు.

Potency, pō'ten-cy, *n. s.* శక్తి, బలము. the * of this medicine యీ మందుయొక్క వేగము.

Potent, pō'tent, *adj.* శక్తిగల, ప్రబలమైన. a * monarch బలవంతుడైన రాజు. a * reason బలమైన కారణము. a * medicine వేగమైన మందు.

Potentate, pō'ten-tāte, *n. s.* అధికారి, ప్రభువు.

Potential, po-ten'shal, *adj.* existing in possibility సంభవించేటట్టువుండే. in grammar శక్యర్థక మైన. * mood శక్యర్థక ప్రయోగము. I can, I could యిత్యాదులు.

Potentiality, *n. s.* సాధ్యత, శక్యత, సంభావనీయత.

Potentially, *adv.* సాధ్యముయ్యేటట్టు, ఘటించేటట్టు, సంభావనీయముగా. he is * rich వాడు భాగ్యవంతుడు కావడానకు యోగ్యత వున్నది.

Potently, pō'tent-ly, *adv.* బలముగా దార్ఢ్యముగా. he * believes దీన్ని దృఢిగా నమ్ముతాడు. See Wesley X. 882.

Pothanger, *n. s.* See pothook.

Pother, puth'ĕr, *n. s.* తొందర, కలత, గలిబిలి.

Potherb, *n. s.* తోటకూర, కూరాకు.

Pothook, pot'hŭk. *n. s.* కొక్కి, వంకీలుగల కమ్మి.

Pothouse, *n. s.* సారాయి అంగడి.

Potion, pō'shun, *n. s.* తాగేమందు కషాయము, ద్రావకము.

Potlid, *n. s.* కుండమూకుడు.

Potmaker, *n. s.* (a caste) కుమ్మరవాడు

Potsherd, pot'sherd, *n. s.* కుండపెంకు.

Potstone, *n. s.* మరిగెరాయి, బలపరాయి. It is grey chlorite state, called బావరాయి.

Pottage, pot'tāǰe, *n. s.* అంబలి, గంజి.

Potter, pot'tĕr, *n. s.* కుమ్మరవాడు. potter's wheel కుమ్మరసాన, చక్రము. potter's earth పాలమన్ను.

To Potter, pot'tĕr, or piddle or trifle పర్యాయముగా చేసుట. he *ed a little in trade but he did not do much వాడికి వర్తకము పర్యాయముగా జరిగినదిగాని బాగా జరగలేదు.

Pottery, pot'tĕr-y, *n. s.* కుమ్మర స్వరూపాలు, కుండచట్లు మొదలైనవి. or place of making pots కుండచట్లు చేసేస్థలము.

Pottle, pot'tle, *n. s.* కొలికిబుట్ట. a * of fruit బుట్టెడుపండ్లు.

Potvaliant, pot-val'yant, *adj.* తాగిన పిరుడైన.

Pouch, pouch, *n. s.* సంచి, పొడి, తోలె, అడపము. the monkey filled his *es with grain ఆ కోతి బుగ్గలనిండా బియ్యము పెట్టుకొన్నది.

To Pouch, pouch, *v. a.* సంచిలో పోసుకొనుట.

Poult, pōlt, or Pout, pout, *n. s.* పిల్ల. యిది పీమకోడి, నెమలి, వీటియొక్క పిల్లలను గురించినమాట.

Poulterer, pōl'tĕr-ĕr, *n. s.* కోళ్లు అమ్మేవాడు.

Poultice, pōl'tiće, *n. s.* పుండు పగలడానకై పుదక పెట్టె కట్టే పిండి. you should put a * over the swelling ఆ వాపుకు గోధుమపిండి పుదకపెట్టికట్టు.

To Poultice, pōl'tiće, *v. a.* పుండు పగలడానకై పిండిని పుదకబెట్టి కట్టుట.

Poultry, pōl'try. *n. s.* కోళ్లు అనగా సాకుడు కోళ్లు, పెంపుడు కోళ్లు.

Pounce, pounće, *n. s.* for paper పిండి అనగా కాకితము పూరకుండా చల్లే నానావిధమైన బంకయొక్క పిండి. a bird's *s పక్షిగోళ్లు. the * fish or cuttle కందుబయిచేప.

To Pounce, pounće, *v. n.* తన్నుకొనిపోవుట. the hawk *d on the sparrow ఆ డేగ పిచ్చికను తన్నుకొనిపోయినది. the cat *d on the rat పిల్లి యెలుకమీద దూకినది. to * paper కాకితముమీద పిండి చల్లుట.

Pouncetbox, *n. s.* వాసనపొడి బరిణె.

Pound, pound. *n. s.* (16 or 12 ounces) సుమారు అరసేరు. or 20 shillings సుమారు పదిరూపాయలు. or enclosure బందెగొడ్లను మూసేదొడ్డి.

To Pound, pound, *v. a.* or beat దంచుట, కొట్టుట. తొక్కుట, పొడిచేసుట. or confine బందెగొడ్లను దొడ్డిలోకి తోలి మూసుట.

Poundage, pound'āǰe, *n. s.* of cattle బందె. or custom (see Johnson) in shopping రవీసు, తరుగు.

Pounded, *adj.* as grain దంచిన. as flour కొట్టిన, పొడిచేసిన. with a little water తొక్కిన. * sugar candy కలకండపొడి. or confined దొడ్డిలోకి తోలి మూసిన.

Pounder, pound'ĕr, *n. s.* ఫిరంగి. a twelve * పన్నెండు పవున్లుగల గుండువేసే ఫిరంగి.

To Pour, pŭr or pōr or pour, *v. n* పోసుట. వంచుట, కుమ్మరించుట. to * drop by drop బొట్టు బొట్టుగా విడుచుట. he *ed forth his so-

rrows తన దుఃఖమును వెళ్ళబోసుకొన్నాడు.

To Pour, pûr *or* pōr *or* poǔr, *v. n.* ప్రవహించుట, పారుట, కారుట. to rush tumultuously చొరబడుట. Letters *ed in from all parts of the country నలుముఖాలనుంచి జాబులు వచ్చినవి. people were pouring in నాలుగుతట్లనుంచి మనుష్యులు వచ్చిరి.

To Pourtray, *v. a.* భావమును వ్రాసుట, వర్ణించుట. he *ed me నా భావమును వ్రాసినాడు, నా వలెనే వ్రాసినాడు. he *ed the king as a tyrant రాజును క్రూరుడన్నిగా వర్ణించినాడు. his countenance *ed his feelings వాడి ముఖము చూస్తే వాడి వ్యాకులము తెలిసినది.

Pourtrayed, *adj.* భావము వ్రాసిన, వర్ణించిన.

To Pout, poǔt, *v.n.* మూతిముడుచుకొనుట, ముఖము చిన్న బుచ్చుకొనుట. her pouting lip పుబ్బుగా వుండే దాని పెదివి, ముద్దుపెదివి.

Pout, poǔt, *n. s.* a poult or young bird పక్షి పిల్ల.

Poverty, pov'er-ty, *n s.* దరిద్రము, పేదరికము, లేమిడి.

Powder, pow'dĕr, *n. s.* పొడి, చూర్ణము, పిండి. gunpowder తుపాకిమందు. sweet dust for the hair వాసనపొడి. a love * మైదు, వలపుమందు. * used for soap సున్నిపిండి. black * మసి. this was reduced to * యిది పొడిచేయబడ్డది, పిండిచేయబడ్డది, చూర్ణముచేయబడ్డది. they beat it into * దీన్ని పొడిచేస్తారు, చూర్ణముచేస్తారు. beaten to * పొడియైన, చూర్ణమైన.

To Powder, pow'dĕr, *v.a.* or to pound పొడిచేసుట, చూర్ణముచేసుట. or sprinkle పొడిచల్లుట. she *ed his head వాడి తలకు వాసన పొడి చల్లినది.

Powdered, *adj.* చూర్ణమైన, పొడియైన, పొడిచల్లిన. paper * with gold బంగారు రజముచేత తళతళ మెరిసే కాకితము. her * hair వాసనపొడిచల్లిన వెంట్రుకలు.

Powderhorn, pow'dĕr-hôrn, *n. s.* తుపాకి మందు పోసి పెట్టే కొమ్ము.

Powdermill, pow'dĕr-mill, *n. s.* మందుగిడ్డంగి, తుపాకిమందుచేసే కార్ఖానా.

Powdermonkey, *n. s.* వాడలో ఫిరంగులు కాల్చేటప్పుడు మందుగుండ్లు అందియిచ్చే పిల్లకాయ.

Power, pow'ĕr, *n. s.* శక్తి, బలము, ప్రాణ, అధికారము, ప్రభుత్వము, రాజువ. he has no * over his limbs వాడి చేతులు కాళ్ళు వాడికి స్వాధీనము లేదు. do it while you have the * నీకు శాగి వున్నప్పుడు చెయ్యి. a man of his *s of mind అతి మేధావి. he has no * over himself వాడి వొళ్ళు వాడికి తెలియలేదు. he lost the * of doing it దాన్ని చేయడానికి వాడికి శక్తి లేకపోయినది. the rival *s శత్రురాజులు. the Musulman * lasted three hundred years మున్నూరుయేండ్లు తురకప్రభుత్వముగా వుండెను many *s opposed him అనేక రాజులు వాన్ని యెదిరించిరి. his * of army is greater than ours మా దండుకంటే అతని దండు విస్తారము. the * whom they worshipped వాండ్లు కొలిచిన దేవత. I did it to the best of my * నా చేతనైనమట్టుకు చేసినాను. they are now in his * యిప్పుడు అతనికి స్వాధీనపడ్డారు. he came into * వాడికి ప్రభుత్వము వచ్చినది. I fell into his * వాడి చేతిలో చిక్కినాను. do not put yourself into his * వాడికి స్వాధీనపడవద్దు. he got the house into his own * ఆ యింటిని స్వాధీనము చేసుకొన్నాడు. It is out of my * అది నా వల్ల కాదు. is it out of your * to tell the truth? నిజము చెప్పేటందుకు నీ వల్ల కాదా. there was a * of eatables (Johnson) నానా విధమైన ఆహారములు వుండినవి.

Powerful, pow'ĕr-fǔl, *adj.* శక్తిగల, బలమైన, వేగమైన. a * man బలవంతుడు, కాయపుష్టిగలవాడు. a * medicine వేగమైన మందు.

Powerfully, pow'ĕr-fǔl-ly, *adv.* బలముగా, వేగముగా.

Powerfulness, *n. s* శక్తి, బలము, వేగము.

Powerless, pow'ĕr-less, *adj.* దుర్బలమైన, శక్తిలేని, నిస్సత్తువైన, నిస్త్రాణైన. he remained * అసమర్థుడుగా వుండినాడు.

Powerlessness, *n. s.* దుర్బలము, నిస్సత్తువ, నిస్త్రాణ.

Pox, pox, *n. s.* తెవులు. the cow * పోయించే అమ్మవారు. the chicken * చిన్న అమ్మవారు. small * మశూచకము, అమ్మవారు, పెద్దమ్మవారు. confluent small * తట్టమ్మవారు. the venereal * పుండ్లరోగము.

Poxed, Poxy, *adj.* పుండ్లరోగముగల.

Practicability, *n. s.* సాధ్యత, శక్యత. this proves the * of the enterprise యిందుచేత అదికా తగ్గదని తెలుస్తున్నది.

Practicable, prac'ti-cable, *adj*. సాధ్యమైన, శక్యమైన.

Practical, prac'ti-cal, *adj*. అనుభవముగల, వాడికగల. * knowledge అనుభవ జన్య జ్ఞానము, వాడిక వల్ల కలిగిన పరిచయము. * religion అనుష్ఠానతః వుండే భక్తి, నడతలో వుండే భక్తి. a * exposition of a text or a * illustration of a rule మూల వాక్య సారాంశ వివరణము. * observations on a text ఫలితార్థము. a * treatise on medicine ప్రయోగము, ప్రయోగ గ్రంథము. the * result of this regulation has been very bad యీ చట్టమునకు ఫలపర్యవసానము నిండా చెరుపు అయినది. యీ చట్ట ప్రకారము జరిగించడములో నిండా చెరుపు ఐయినది. there is no * difference between these two యీ రెంటికిన్ని క్రియలో భేదము లేదు. a * proof అనుభవ సిద్ధమైన దృష్టాంతము. a * man వాడిక పడ్డవాడు, అనుభవశాలి. he is a * atheist క్రియాతః వాడు నాస్తికుడు. * jokes మోటు సరసములు. He is a very * man స్థిర బుద్ధిగలవాడు.

Practically, prac'ti-cal-ly, *adv*. ఆచరణలో, క్రియలో, నడతలో, అనుభవములో. he is * an atheist వాడు నడతలో నాస్తికుడు.

Practice, prac'tice, *n. s*. వాడిక, అభ్యాసము, ఆచారము, అనుభవము. a bad * దురభ్యాసము. the * of a caste or nation కులాచారము. In * this is of no use యిది అనుభవములో పనికిరాదు. he put the law in * చట్ట ప్రకారము జరిగించినాడు. he is out of * in riding వాడికి గుర్రము యెక్కే అలవాటు తప్పినది. a lawyer in full * నిండా వ్యాజ్యములు గల లాయరు. medical * వైద్యము, చికిత్స. as distinguished from law వాడిక, మామూలు. in arithmetic మోడి లెక్క అనగా సులభముగా లెక్కచూచే అడ్డ మార్గము.

To Practise, prac'tise, *v. a*. వాడుకగాచేయుట, వాడుకచేసుట, అభ్యాసముచేసుట. he *d deception మోసముచేసినాడు. you must * patience నీవు సహనము వహించవలెను. he *s medicine వైద్యముచేస్తాడు. he *d himself in sword play సాము నభ్యసించినాడు. you must * yourself in talking నీవు మాట్లాడడానికి అభ్యాసము చేయవలెను.

Practised, *adj*. వాడికపడ్డ, అలవాటుపడ్డ, ఆతపడ్డ. * in deceit మోసములో ఆతపడ్డ.

Practitioner, prac-tish'on-ĕr, *n. s*. శాస్త్రి. యిది డాక్టరుకు లాయరుకు చెల్లేమాట.

Præcognita, prē-cog'ni-ta, *n. s. plu*. ముందుగా తెలియ వలసిన విషయములు.

Pragmatic, prag-mat'ic, **Pragmatical**, prag-mat'ic-al, *adj*. అధిక ప్రసంగియైన. అధికజోలికిపొయ్యే. a * fellow అధిక ప్రసంగి. pragmatic sanction జర్మని దేశపు వొక చట్టము.

Pragmatically, prag-mat'ic-al-ly, *adv*. అధిక ప్రసంగముగా.

Prairie, *n. s*. అడివిపోళ్ళు. అడివి పొలము.

Praise, prāise, *n. s*. స్తుతి. స్తోత్రము. స్తవము, శ్లాఘన. * be to God they were not killed దైవాధీనము వాండ్లు చంపబడలేదు. In Isa. 60. 18. Ps. 100. 4. ప్రశంస. D† A†.

To Praise, prāise, *v. a*. స్తుతించుట, స్తోత్రముచేసుట, శ్లాఘించుట.

Praised, *adj*. స్తుతించిన, స్తోత్రముచేయబడ్డ, శ్లాఘించబడ్డ * be God they were not killed దైవాధీనము వాండ్లు చంపబడలేదు.

Praiseworthy, prāise'wur-thy, *adj*. మంచి. యోగ్యమైన. the care he takes of his mother is very * వాడు తల్లిని పరామర్శించడము నిండా మంచిదే.

To Prance, prănce, *v. n*. యెగిరియెగిరి దుముకుట, కుప్పిగంతులు వేసుట.

Prancing, *n. s*. యెగిరియెగిరి దుముకడము. కుప్పిగంతులు.

To Prank, prangk, *v. a*. శృంగారించుట, అలంకరించుట.

Prank, prangk, *n. s*. చేష్ట.

To Prate, prāte, *v. n*. వదురుట, వాగుట, పేలుట. a parrot *s చిలక మాట్లాడుతున్నది. a prating fool వదురుబోతు.

Prate, prāte, *n. s*. పిచ్చికూతలు.

To Prattle, prat'tle, *v. n*. ముచ్చట్లాడుట.

Prattle, prat'tle, *n. s*. ముచ్చట.

Prattler, prat'tlĕr, *n. s*. వదరేమనిషి, వాగేమనిషి.

Prattling, *adj*. వదరే, వాగే.

Pravity, prav'i-ty, *n. s*. దుష్టతనము, చెడ్డతనము, దౌష్ట్యము.

Prawn, prān, *n. s*. పెద్దరొయ్య.

To Pray, prā, *v. n*. ప్రార్థించుట, వేడుకొనుట. they

* every morning ప్రతి దినము తెల్లవారి జపము చేస్తారు. what did you * for? నీవు యెందుకు ప్రార్థనచేస్తివి. I * for your safe arrival నీవు క్షేమముగా వచ్చిచేరవలెనని దేవుణ్ని ప్రార్థిస్తున్నాను. he *ed over the book పారాయణము చేసినాడు. It is often a mere expression of civility; as (Wesley 1. 890.) * can you tell me where he is gone? వాడు యెక్కడికి పోయినాడో‌యి. * give it me దయ చెయ్యి. * who is that man? అతను యెవడోయి. * why did you do this without my orders? నా వుత్తరవు లేక దీన్ని యెందుకు చేస్తివోయి. * look sir చూడండి అయ్యా. * come here and help me అయ్యో నాకు వచ్చి సహాయము చేయండి.

To Pray, prā, *v. a.* వేడుట, ప్రార్థించుట, బతిమాలుకొనుట. Grant me this I * thee దీన్ని నాకు యిప్పించవలెనని ప్రార్థిస్తున్నాను. I * you mercy! I thought he was dead అయ్యో వాడు చచ్చినాడనుకొంటిని. I * your aid నాకు తమరు సహాయము చేయవలెను.

Prayer, prā'ĕr, *n. s.* ప్రార్థన, స్తుతి. or entreaty మనవి, విన్నపము. he was in * జపములో వుండినాడు, పూజలో వుండినాడు.

Prayerbook, prā'ĕr-bŭk, *n. s.* జపగ్రంథము.

Praxis, *n. s.* or exercise పాఠము.

To Preach, prēch, *v. n.* ప్రసంగించుట, మతవిషయమును గురించి ప్రసంగించుట. he *es there అక్కడ మతవిషయమును గురించి వుపన్యసిస్తాడు.

To Preach, prēch, *v. a.* ప్రకటనచేసుట, బోధించుట, వుపదేశించుట. See Predict. he *es Christianity క్రీస్తుమతమును ప్రచారము చేస్తాడు, వుపదేశిస్తాడు. he *ed down the Jainas జైనులతో వాదించి సాధించినాడు.

Preacher, prēch'ĕr, *n. s.* బోధకుడు, ప్రచురము చేసేవాడు.

Preaching, *n. s.* ప్రసంగము, బోధ, ఉపదేశము. See Prediction, from which this is derived.

Preachment, prēch'ment, *n. s.* ప్రసంగము, యిది తిరస్కార శబ్దము.

Preadamite, *n. s.* ఆదము కాలమునకు ముందు వుండిన రాక్షసులు.

Preamble, prē'amble, *or* pré-am'ble, *n. s.* అవతారిక, పీఠిక.

Prebend, preb'end, *n. s.* land గుడిమాన్యము. a priest గుడిమాన్యమును అనుభవించే పాదిరి.

Prebendary, preb'end-ar-y, *n. s.* గుడిమాన్యము అనుభవించే పాదిరి.

Precarious, pré-cā'ri-us, *adj.* అస్థిరమైన, అనిశ్చయమైన, చపలమైన. his health is * వాడి దేహస్థితిని నమ్మరాదు. a * crop గాలివంట. wealth is * ఐశ్వర్యము క్షణభంగురము.

Precariously, pré-cā'ri-us-ly, *adv.* అస్థిరముగా, అనిశ్చయముగా.

Precariousness, *n. s.* అస్థిరత్వము, అనిశ్చయత్వము.

Precaution, pré-câ'shon, *n. s.* ఎచ్చరిక, ముందు యెచ్చరిక, ముందుజాగ్రత. he took *s ముందు జాగ్రత పడ్డాడు.

To Precede, pré-cēde', *v. a.* ముందుగా పోవుట, మించుట. the fever was *d by ague జ్వరానికి ముందు చలి వచ్చినది. he was *d by a guard సిపాయీలు ముందు తాను వెనకపోయినాడు.

Precedence, pré-cēd'ence, *n. s.* అగ్రగామిత్వము, అగ్రవర్తిత్వము, అగ్రేసరత్వము, ప్రాధాన్యము. he took * of us మాకంటే ముఖ్యుడుగా వుండినాడు. he took * of me నాకంటే అతడు ముఖ్యుడుగా వుండెను. this takes * of all other business అన్నిటికి యిది ముఖ్యము. In the procession he took the * వూరేగింపులో అతడు ముందర పోయినాడు. they gave me * నన్ను పూజితగా ముందర పెట్టుకొన్నారు.

Precedent, pré-cēd'ent, *adj.* ముందు జరిగిన.

Precedent, prec'é-dent, *n. s.* ఉదాహరణ. this is an established * యిది ప్రసిద్ధమైన వుదాహరణ.

Preceding, *adj* ముందరి, ముందుజరిగిన, పూర్వపు. In the * month, that is, in last month పోయిన నెలలో, ముందు నెలలో. in the * chapter ముందరి కాండలో పూర్వకాండలో.

Precentor, pré-cen'tor, *n. s.* ముందర పాడేవాడు.

Precept, prē'cept, *n. s.* ఆజ్ఞ, వుత్తరవు, విధి, సూత్రము.

Preceptor, pré-cep'tor, *n. s.* గురువు, శిక్షచెప్పేవాడు.

Precession, pré-cesh'on, *n.s.* అగ్రేసరత్వము, మించడము. * of the equinoxes కాలవ్యత్యయము.

Precinct, prē'cingct *or* pré-cingct', *n. s.* ఆవరణము.

Precious, presh'us, *adj.* ప్రియమైన, వెలపొడుగైన,

అమూల్యమైన. the * metals ప్రియమైన లోహములు, అనగా వెండి, బంగారు, కలధౌతము. * stones రత్నములు. a * jewel నిండా వెల పొడుగైన సొమ్ము. I lost my * child నా రత్నమువంటి బిడ్డను పోగొట్టుకొంటిని. I lost my * limbs in the war యుద్ధములో నాకు ప్రధానమైన అవయవములు పోయినవి, సాధారణముగా కాళ్లని భావము. this is a * book యిది దివ్యమైన గ్రంథము.

Preciously, *adv.* అమూల్యముగా, దివ్యముగా.

Preciousness, *n. s.* అమూల్యత.

Precipice, preć'i-piće, *n. s.* చరి, భృగువు. he fell from the * and was killed కొండచరిలో పడి చచ్చినాడు. you are standing on a * నీవు మహా సంకటమైన స్థితిలో వున్నావు.

Precipitance, pré-ćip'i-tanće, **Precipitancy,** *n. s.* ఆతురము, అతిత్వర. If you do this with * you will be ruined నీవు ఆతురపడి చేస్తే చెడిపోతావు.

Precipitantly, *adv.* ఆతురముగా, ఆతురపడి.

To Precipitate, pré-ćip'i-tāte, *v.a.* తల్లకిందులుగా తోసుట, ఆతురముగా చేసుట. అవసరము చేసుట. they *d him from the top of the house వాణ్ని యింటిమీదనుంచి తల్లకిందులుగా తోసినారు. the clearing nut *s the impurities of water చిల్లగింజచేత నీళ్లలో వుండే మురికి అడుగుకు దిగుతున్నది. he *d his daughter's marriage ఆతురపడి కూతురికి పెండ్లి చేసినాడు. they *d themselves upon him ఆతురముగా వాడిమీద పోయి పడ్డారు. he *d himself into the street గబగబ వీధిలోకి పరుగెత్తి పోయినాడు.

Precipitate, pré-ćip'i-tāte, *adj.* ఆతురపడే, పదిరే. ఆలోచన లేక ఆతురపడే. you are too * నీవు నిండా ఆతురపడుతావు. he gave a * answer ఆతురపడి వుత్తరము చెప్పినాడు. a * decision ఆతురముగా చేసిన తీర్పు.

Precipitate, pré-ćip'i-tāte, *n. s.* (a drug) ఉల్లిపాషాణము.

Precipitated, *adj.* తల్లకిందులుగా తోయబడ్డ, ఆతురముగా చేసిన, అడుగుకు దిగిన.

Precipitately, pré-ćip'i-tāte-ly, *adv.* ఆతురముగా, వెనకా ముందు చూడకుండా, దడబడలుగా. he ran * తలాకాళ్లు తెలియకుండా పరుగెత్తినాడు.

Precipitation, pré-ćip-i-tā'shon, *n. s.* తల్లకిందులుగా తోయడము, ఆతురము, వదటము. with * ఆతురముగా, దడబడలుగా.

Precipitous, *adj.* ఒడ్డోరకముగా వుండే, కాలునిల్వని. the bank has a * rise యెక్కడకట్ట నిట్రముగా వున్నది, కాలు నిలువదు.

Précis, *n. s.* సంక్షేపము, టూకీ.

Precise, pré-ćise', *adj.* సరియైన, సరిగ్గావుండే. he came at the * time సరిగ్గా ఆవేళకు వచ్చినాడు. he is a very * man క్రూరుడు.

Precisely, pré-ćise'ly, *adv.* సరిగ్గా, హెచ్చుతగ్గు లేకుండా.

Preciseness, *n. s.* సరిగ్గా వుండడము, యెక్కువ తక్కువ లేకుండా వుండడము. or severity క్రూరభావము.

Precisian, pré-ćizh'an, *n. s.* One who is superstitiously rigorous, పిచ్చితనముగా యిది కాదు అది కూడదనేవాడు.

Precision, pré-ćizh'on, *n. s.* సరిగ్గా వుండడము, యెక్కువ తక్కువ లేకుండా వుండడము, కరాఖండితముగా వుండడము.

To Preclude, pré-clūde', *v. a.* అడ్డగించుట, నివారించుట, నిషేధించుట. this *d my coming యిందువల్ల నేను రావడమునకు అభ్యంతరమైనది. to * suspicion he paid the money సందేహ నివారణమునకై రూకలను చెల్లించినాడు.

Precluded, *adj.* నివారించబడ్డ, నిషేధించబడ్డ. I was * from going there అక్కడికి పోవడానికి అభ్యంతరమైనది.

Precocious, pré-cō'shus, *adj.* పిందెలో పండిన, అకాలపక్వమైన.

Precocity, pré-coć'i-ty, *n. s.* పిందెలో పండడము.

Precognition, pré-cog-nish'on, *n.s.* ముందువిమర్శ, మొదటివిమర్శ.

Preconceived, *adj.* ముందుగా తోచిన.

Preconception, pré-con-ćep'shon, *n. s.* ముందుగా తోచినది.

Preconcerted, *adj.* ముందుగా ఆలోచించబడ్డ.

Precursor, pré-curs'or, *n. s.* ముందుగా పొయ్యే * వాడు, అగ్రగామి, పురోభావి సూచకము. this headache is the * of fever యీ తలనొప్పి జ్వరానికి ముందు సూచన.

Predatory, pred'a-tor-y, *adj.* దోచుకొనే, కొల్లబెట్టే. * horse కొల్లగుర్రము. a * incursion పెంఢారీ దవుడు.

Predecessor, pred-é-ċes'sor, *n. s.* ముందుండిన వాడు. he was my * in this house అతడు నాకు ముందు యీ యింట్లో వుండినవాడు.

Predestinarian, pré-des·ti-nā'ri-an, *n. s.* విధి యనేవాడు, దైవ సంకల్పమనేవాడు. the Hindus are *s హిందువులు అన్ని దైవ సంకల్పమనేవాండ్లు.

To Predestinate, pré-des'ti-nāte, *v. a* సంకల్పించుట. God *d him to be a king వాడు రాజుగా వుండేటట్టు దేవుడు సంకల్పించినాడు.

Predestinated, *adj.* ఈశ్వర సంకల్పమైన. a * rouge పుట్టుదొంగ.

Predestination, pré-des-ti-nā'shon, *n. s.* విధి దైవ సంకల్పము, పూర్వనిర్ధారణ.

Predetermination, pré-dé-ter-mi-nā'shon, *n. s* పూర్వ సంకల్పము. ముందు నిర్ణయము.

To Predetermine, *v. a.* ముందుగా సంకల్పము చేసుకొనుట. ముందుగా నిర్ణయించుట.

Predicable, pred'i-cable, *adj.* అనుమేయించతగ్గ, నిరూపించతగ్గ.

Predicable, pred'i-cable, *n. s.* సాధారణ ధర్మము. అనుమితము. వూహితము.

Predicament, pré-dic'a-ment, *n s.* అవస్థ, దురవస్థ, దుర్దశ, దుర్గతి, యిబ్బంది, యిక్కట్టు. in logic పదార్థము.

To Predicate, pred'i-cāte, *v. a.* స్థిరముగా చెప్పుట. సిద్ధముగా చెప్పుట, నిశ్చయముగా చెప్పుట. nothing can be *d regarding this యిందున్ గురించి వొకటిన్ని నిశ్చయించరాదు.

To Predict, pré-dict', *v. a.* రాబొయ్యేదాన్ని ముందుగాచెప్పుట, సూచించుట. they *ed his ruin వాడు చెడిపోతాడని ముందుగానే చెప్పిరి.

Predicted, *adj.* ముందుగా చెప్పబడ్డ. సూచింపబడ్డ.

Prediction, pré-dic'shon, *n, s.* రాబొయ్యేదాన్ని చెప్పడము. his * proved false వాడు జరగబోతున్నదన్నది అబద్ధమైపోయినది. all their *s were verified వాండ్లు యేదేది యెట్లా జరగబోతున్నదన్నారో అది అట్లాగే జరిగినది.

Predilection, pré-di-lec'shon, *n. s.* పక్షపాతము, అభిమానము.

To Predispose, pré-dis-pōże', *v. a.* సిద్ధపరచుట. ఆయత్తపరచుట, ఉద్యుక్తపరచుట. this food *s them to fever యీ ఆహారము వాండ్లకు జ్వరము రావడానకు ఆయత్తపరుస్తున్నది. this was a predisposing circumstance to make them friends వాండ్లు స్నేహితులు కావడానకు యిది ప్రేరేపకముగా వుండెను.

Predisposed, *adj.* ఆయత్తపరచబడ్డ, ఉద్యుక్తపరచిన by relationship he was * to be my friend బంధుత్వముచేత నాతో హితముగా వుండడానకు సిద్ధముగా వుండినాడు.

Predisposition, prē-dis-pō-żish'on, *n. s.* సిద్ధము, ఆయత్తము, ఉద్యుక్తము.

Predominance, pré-dom'i-nanċe, *n. s.* ప్రాబల్యము ప్రాధాన్యము, వ్యాపకత్వము.

Predominant, pré-dom'i-nant, *adj.* ప్రబలమైన, ప్రధానమైన.

To Predominate, pré-dom'i-nāte, *v. n.* ప్రబలమౌట Sanscrit words * in Telugu తెలుగులో సంస్కృత శబ్దములు విస్తారము.

Predominating, *adj.* ప్రబలమైన, ప్రధానమైన.

Pre-eminence, pré-em'i-nenċe, *n. s.* శ్రేష్ఠత్వము, ప్రాధాన్యము, ఆధిక్యము. from the * of his learning వాడి విద్యామహిమచేత.

Pre-eminent, pré-em'i-nent, *adj.* సర్వశ్రేష్ఠమైన, సర్వోత్తమమైన.

Pre-eminently, *adv.* సర్వోత్కృష్టముగా, అతి ఘనముగా.

To Pre-engage, pré-en·gāġe', *v. a.* ముందుగా మాట్లాడుకొనుట. my thoughts were *d and I did not hear him నా బుద్ధి వేరే ప్రవర్తించి వుండినది వాడు చెప్పినదాన్ని వినలేదు.

Pre-engagement, pre-en·gāġe'ment, *n. s.* ముందుగామాట్లాడుకోవడము. వేరేప్రవర్తించివుండడము.

To Pre-exist, pré-egz-ist', *v. n.* ముందుగా కలిగివుండుట.

Pre-existence, pré-egz-ist'enċe, *n. s.* ముందుగా కలిగి వుండడము, పూర్వజన్మము, పూర్వస్థితి. In a state of * పూర్వజన్మములో.

Pre-existent, pré-egz-ist'ent, *adj.* ముందుగానే వుండిన, పూర్వమువుండిన.

Preface, pref'āċe, *n. s.* అవతారిక, పీఠిక. without further * అవతారిక లేకుండా, అనగా తిరుగుళ్ళు లేకుండా, ముఖ్యముగా.

To Preface, pref'āċe, *v. n.* అవతారికగా పెట్టుట. he *d the book with praises of the king రాజస్తుతిని ఆ గ్రంథమునకు అవతారికగా పెట్టినాడు.

Prefaced, *adj.* అవతారికగల. the book was * with abuse of other poets యితర కవుల దూషణ ఆ గ్రంథమునకు అవతారికగా పెట్టబడ్డది.

Prefatory, pref'a-tor-y. *adj.* అవతారికగా వుండే * remarks అవతారిక.

Prefect, prē'fect, *n. s.* అధ్యక్షుడు, సేనాధిపతి.

To Prefer, pré-fer', *v. a.* ముఖ్యముగా యెంచుట, పసందుచేసుట, మెచ్చుట. they * cotton to silk పట్టుకన్న బట్టను ముఖ్యముగా యెంచుతారు. of the two brothers I * the eldest వాండ్లన్నదమ్ము లిద్దరిలో పెద్దవాడే వాసి అని నాకు తోస్తున్నది. the king *red him over his servants రాజు అందరికి వీణ్నేయజమానునిగా చేశినాడు. they * salt to sugar చక్కెరకన్న వుప్పు ముఖ్యమంటారు. I * this నాకు యిదే వాసి. I * Sanscrit above Telugu ; or, before (or to) Telugu తెలుగుకన్న నాకు సంస్కృతమే ముఖ్యము. they * death to dishonor అవమానానికంటే చావు మేలంటారు. he may go if he likes I * staying here వాడికి యిష్టమైతే పోనీ నాకు యిక్కడ వుండడమే వాసి. to * a request or petition మనవిచేసుకొనుట. they *red a charge against him వాడిమీద ఫిర్యాదు చేసినారు. the king *red him to the post of Minister రాజు వాడికి మంత్రిపుద్యోగము యిచ్చినాడు. had I been *red to a higher office నాకు వుద్యోగము పొడిగితే.

Preferable, pref'er-able, *adj.* ఉత్తమమైన, శ్రేష్ఠమైన. this is * to the rest కడమ వాడికంటే యిదివాసి. మేలు, నయము.

Preferably, *adv.* ముఖ్యముగా, శ్రేష్ఠముగా.

Preference, pref'er-ence, *n.s.* ఉత్తమము, ముఖ్యము, శ్లాఘ్యము. మేలు. వాసి. they shewed their * of water over wine సారాయికంటే నీళ్ళేతమకు విశేషమనేదిగా అగుపరిచినారు. he shewed no * of his relations over others యితరులకంటే తన బంధువులను అధికముగా చూడలేదు. Damayanti gave the * to Nala దమయంతి నలుణ్ని వరించినది.

Preferment, pré-fer'ment *n. s.* (Advancement to a higher station) ఉద్యోగములో అభివృద్ధి చేయడము. This is a word used regardign clergymen.

To Prefigure, pré-fig'úre, *v. a.* రాబోయ్యేవనిని దృష్టాంతపూర్వకముగా అగుపరచుట. sleep *s death చావు యిట్లాగే వుండునని నిద్ర అగుపరుస్తున్నది.

To Prefix. pré-fix', *v. a.* ముందుగా వుంచుట. the article a is *ed to substantives ఏ, అనే ఉపపదము నామవాచకములకు ముందుగా వుంచబడుతున్నది. By prefixing అ Sanscrit words become negative : thus న్యాయము. justice, అన్యాయము injustice.

Prefix, prē'fix, *n. s* ఉపసర్గ. In the word ప్రమాదము. the syllable ప్ర is a *.

Pregnancy, preg'nan-cy, *n. s.* గర్భముగా వుండడము, కడుపుతో ఉండడము, చూలుగా వుండడము during her * అది కడుపుతో వుండేటప్పుడు, వేకటిగా వుండేటప్పుడు. * of wit చమత్కారము.

Pregnant, preg'nant, *adj.* గర్భిణిగావుండే, కడుపుతో వుండే, చూలుగావుండే. a * wit అతి మేధావి. a * remark అతి ముఖ్యమైనమాట, బహు దూరానికి పొయ్యేమాట. this is a * fact యిది అతిముఖ్యము. this is * of evil యిది కష్టజనకము, యిది కష్టమునకు కారణము. to become * గర్భిణియౌట.

To Prejudge, pré-judge', To Prejudicate, pré-jû'di-cate, *v. a.* విచారించకమునుపే తీర్పుచెప్పుట.

Prejudice, prej'ú-dice, *n. s.* Prepossession, judgment formed beforehand without examination విచారణలేని నిర్ణయము. అనగా దురభిమానము, దుర్భ్రమ. పిచ్చితలంపు. పిచ్చి. * against విరోధము, విరుద్ధము, అనగా నిర్హేతుకమైన అసహ్యము. * in favour of పక్షము. అభిమానము. అనగా నిర్హేతుకమైన విశ్వాసము. Bias పక్షపాతము. some of the English have a * against riceయింగ్లీషు వారిలో కొందరికి బియ్యముకూడాదని వొకపిచ్చి నిష్టుర కలదు. *s are removed by education చదువువల్ల దురభిమానములు పోతవి. a Philosopher is a man without *s తత్వజ్ఞాని దురభిమానము లేనివాడు. పిచ్చిభ్రమలు లేనివాడు. a judge should be free from *s న్యాయాధిపతి దయాదాక్షిణ్య విహీనుడుగా వుండవలసినది. the English had a * that the Highlanders ate children (See in proof the Chevalier Johnstone. page 101. 102.) కొండవాండ్లు బిడ్డలను తిన్నారని ఇంగ్లీషువాండ్లకు వొక పిచ్చితలంపు వుండినది. The Hindus prefer eating with the hand : the English will never eat with the hand ; in this both the

Hindu and the Englihman are guided by * హిందువులు చేతితో తినడము మేలు అంటారు, యింగ్లీషువారు చేతితో యెంతమాత్రమున్ను తినరు, యీ విషయములో హిందువులకున్ను యింగ్లీషువారికిన్ని పుథయులకున్ను వుండేది వట్టి దురభిమానమేను. The Musulmans have a * against the (తొండ) camelion which they kill wherever they find it తురకలు తొండను చూచినచోట చంపుతారు దానిమీద వాండ్లకేమో వొక పిచ్చి వైరము. he has a * in my favour I being his relation బంధువుణ్ని గనక అతనికి నా యందు అభిమానము. he had a * against me because he hated my father నా తండ్రియందు వాడికి విరోధము గనక నా యందున్ను విరోధముగా వుండెను. through a * which he had in their favour వాండ్ల యెడల వుండే అభిమానమువల్ల. through a * which he entertained against them వారి యెడల వుండే విరోధమువల్ల. every parent has a * in favour of his child కాకికి తన పిల్ల బంగారుపిల్ల. Prejudice, (as meaning, mischief, detriment, hurt, harm) హాని, నష్టము, చెరుపు. వుపద్రవము. this rain did a * to the crop ఈ వర్షము పంటకు చెరుపు. drinking does a * to the health తాగడము వొంటికి చెరుపు. Prejudice is wilful blindness; and thus is in these texts rendered *blindness*; Mark III. 5. Rom. XI. 25. *pōrōsis* Eph. IV. 18. అంధకారము. A† అంధతా A† the veil is over their hearts 2. Cor. III. 15. ప్రచ్ఛాదనం. A†.

To Prejudice, prej'ū-diče, *v. a.* విరోధమును కలగచేసుట. he *d the king against me రాజుకు నా మీద విరోధము పుట్టేటట్టు చేసినాడు.

Prejudiced, *adj.* అభిమానముగల, దురభిమానముగల, విరోధముగల. a * man దురభిమాని. క్రూరుడు, చలముపట్టినవాడు. they are * against him వాడిమీద వాండ్లకు విరోధము. all of us are * in favour of our own country మా కందరికి స్వదేశాభిమానము కద్దు.

Prejudicial, prej-ū-dish'al, *adj.* విరోధమైన, విరుద్ధమైన, హానికరమైన. fruit is * in fever జ్వరములో పండ్లు విరోధము. sleeping outside is * to health బయిట పండుకోవడము వొంటికి కారాదు.

Prelacy, prel'a.čy, *n. s.* బిషపుపట్టము. the * బిషపులు. he was raised to the * బిషపు అయినాడు.

Prelate, prel'āte, *n. s.* ప్రధానగురువు, బిషపు.

Preliminary, prē-lim'i-nar-y, *adj.* మొదటి, ముందరి. a * step ఆదిమ ప్రయత్నము. * remarks అవతారిక, పీఠిక.

Preliminary, prē-lim'i-nar-y, *n.s.* ఆదిమ యత్నము, మొదటిపని.

Prelude, prel'ūde, *n. s.* ప్రారంభము, మొదటి యత్నము. * in music ఆలాపన.

To Prelude, prē-lūde', *v. n.* ఆరంభించుట, మొదలు పెట్టుట.

Premature, prē-ma-tūre', *adj.* అకాలపు, అకాల పక్వమైన. * death అకాల మరణము. a * confinement కడుపు దిగబడడము.

Prematurely, *adv.* అకాల పక్వముగా, అకాలములో.

Prematureness, *n. s.* అపరిపక్వము. from the * of this fruit యిది పిందెలో పండినది గనుక.

To Premeditate, prē-med'i-tāte, *v. a.* యోచించుట, ఆలోచించుట.

Premeditated, *adj.* ఆలోచించిన.

Premeditatedly, *adv.* ఆలోచించి, తలచి, యోచించి, కావలెనని.

Premeditation, prē-med-i-tā'shon, *n. s.* ఆలోచన, యోచన.

Premier, prēm'yĕr, *n. s.* మంత్రి, ప్రధాని.

To Premise, prē-mise', *v. a.* ముందుగా చెప్పుట, ముందుగా తెలియచేసుట.

Premised, *adj.* ముందుగాచెప్పుట, ముందుగా తెలియచేసిన.

Premises, prem'is-ěś, *n. s.* propositions ప్రమేయము, ముందుగా చెప్పబడ్డవి. సిద్ధాంతము. houses or lands భూమి, స్థలము, యిల్లు మొదలైనవి.

Premiss, (*n. s.*) పూర్వ సిద్ధాంతము (Whately's Logic.)

Premium, prē'mi-um, *n.s.* or reward బహుమానము. in a bond తోపుడు, అదతి.

Premunire, prem'ū-nī-rē, *n. s.* మహాత్తైన అపరాధము, యిది సీమలో చట్టమునకు విరుద్ధముగా చేసిన అపరాధము. he incurred the penalties of a * రాజద్రోహియైనాడు, మహాపరాధియైనాడు.

Prentice, pren'tiče, *n. s.* See Apprentice.

Preoccupied, *adj.* ముందుగా స్వాధీనపరుచుకోబడ్డ. the house was * ఆ యింటికి ముందుగానే కాపు

రము వచ్చినారు. I saw that he was * వేరే ఆలోచన మీద వుండినాడు, పరధ్యానముగా వుండినాడు, వాడి బుద్ధి వేరే ప్రవర్తించి వుండినది.

To Preordain, pré-or-dān', *v. a.* ముందుగా నియమించుట.

Preparation, prép-a-rā'shon, *n. s.* యత్నము, ప్రయత్నము, సన్నాహము. they were in a state of * సన్నద్ధులై వుండిరి. or medicine కషాయము మొదలైనవి. * of food వంట, పాకము.

Preparative, pré-par'a-tive, **Preparatory**, pré-par'a-tor-y, *adj.* సిద్ధపరచే, తయారుచేసే. a * school ప్రథమశిక్ష పళ్లెకూటము. preparatory settitong out బయలుదేరడానికి ముందుగా.

To Prepare, pré-pāre', *v. a.* సిద్ధపరచుట, తయారు చేసుట. to * food వండుట.

To Prepare, pré-pāre', *v. n.* సిద్ధమౌట, ఆయత్తమౌట, ఉద్యుక్తమౌట while he was preparing to go పోవడానకు వుద్యుక్తుడై వుండగా.

Prepared, *adj.* సిద్ధమైన, ఆయత్తమైన, తయారైన, ఉద్యుక్తమైన. I am * to prove this దీన్ని రుజువు చేయడానికి సిద్ధముగా వున్నాను. I am not * to consent to this దీనికి నేను వొప్పను.

Prepense, pré-pense', *adj.* ఆలోచించిన, తలచిన, యోచించిన. through malice * ప్రయత్నపూర్వకమైన చలమువల్ల.

To Preponderate, pré-pon'dĕr-āte, *v n.* అధిక బలువుగా వుండుట, అధికముగా తూగుట. he was weighed against me and I *d వాడ్ని నన్ను తూచడములో నేను అధికబలువుగా వుంటిని. the reason that he mentioned *d అతడు చెప్పిన హేతువు బలముగా వుండినది.

Preposition, prep-ō-sish'on, *n. s.* విభక్త్యర్థకమైన అవ్యయము. To, Of, By, For మొదలైనవి.

To Prepossess, pré-pos-sess', *v. a.* వశముకలగ చేసుట, అభిమానముకలగచేసుట. he *ed the king against me రాజుకు నా మీద విరోధము పుట్టేటట్టు చేసినాడు.

Prepossessed, *adj.* అభిమానముగల, విరోధముగల. I was * in his favour నాకు వాడి మీద అభిమానము కలిగినది. he was * against me వాడికి నా మీద మునుపే ద్వేషము వుండినది.

Prepossessing, *adj.* సరసమైన, మనోహరమైన.

Prepossession, pré-pos-sesh'on, *n. s.* వశము, అభిమానము.

Preposterous, pré-pos'ter-us, *adj.* విపరీతమైన, అసంగతమైన, అకటవికటమైన, పిచ్చి.

Preposterously, *adv.* విపరీతముగా, అసంగతముగా, అకటవికటముగా.

Prepuce, *n. s.* మున్నకులోకొనివేసే తోలు, ముందోలు.

Prerogative, pré rog'a-tive, *n. s.* విశేషాధికారము, స్వతంత్రము, అధికర్యము.

Presage, pres'āge *or* pré-sāge', *n. s.* ముందు సూచన, శకునము.

To Presage, pré-sāge', *v. a.* ముందుగా సూచించుట. I *d ill of this యిందుచేత చెరుపురాబోతున్నదని వూహిస్తిని.

Presbyter, pres'by-tĕr, *n. s.* వొకవిధమైన పాదిరి.

Presbyterian, pres-by-tē'ri-an, *n. s.* వొకవిధమైన మతస్థుడు.

Presbyterianism, *n. s.* వొక మత నామము.

Presbytery, pres'by-tĕr-y, *n. s.* వొకమతస్థుల సభ.

Prescience, prē'shençe, *n. s.* భవిష్యద్జ్ఞానము.

Prescient, prē'shent, *adj.* భవిష్యద్జ్ఞానముగల.

To Prescribe, pré-scrībe', *v. a.* ఆజ్ఞాపించుట, విధించుట. the doctor *d this medicine వైద్యుడు యీ మందుకు చీటి వ్రాసి యిచ్చినాడు, యీ మందును పుచ్చుకోమన్నాడు.

Prescribed, *adj.* ఆజ్ఞాపించిన, విధించిన, చీటి వ్రాసి యిచ్చిన.

Prescription, pré-scrip'shon, *n. s.* ఆజ్ఞ, విధి. or custom బహు దినాల వాడిక, మర్యాద, స్వతంత్రము. a doctor's * వైద్యుడు వ్రాసి యిచ్చిన చీటి.

Prescriptive, *adj.* consisting in long usage చిరకాలిక, వాడుకగా నడుస్తూ వుండే, అనాదియైన, స్వతస్సిద్ధమైన, రూఢమైన.

Prescriptively, *adv.* అనాదిగా, స్వతస్సిద్ధముగా, రూఢముగా.

Presence, pres'ençe, *n. s.* సముఖము, సమక్షము. In his * అతని యెదట. In the * of witnesses సాక్షుల ముందర. * of mind ధైర్యము, నిబ్బరము, సమయస్ఫూర్తి. loss of * of mind కలవరము. she lost her * of mind కలవరపడ్డది. * in heaven సాలోక్యము.

Presence chamber, *n. s.* కొలువుకూటము.

Present, preś'ent, *adj.* యిప్పుడు వుండే, యెదట వుండే, సమక్షమములో వుండే, యిప్పటి. at * ప్రస్తుతము, యిప్పుడు. the * time యిప్పుడు. the * Governor యిప్పటి గవనరు. his * master అతనికి యిప్పుడు వుండేదొర. at the * day యిప్పటి కాలమందు. Up to the * time యిదివరకు. Were you then *? నీవు అప్పుడు వుంటివా. I was * వుంటిని. the matter was then * to my mind అప్పుడు ఆ సంగతి నాకు జ్ఞాపకము వుండినది. in the * life ఇహమందు. the * letter యీ జాబు. for the * ప్రస్తుతమునకు, యిప్పటికి. the * tense వర్తమానకాలము. these *s or this letter పరవానా, యినాయితునామా. The constant * tense, as Men die, children cry నిత్య వర్తమానము. The occasional * tense, as the men are dying, the children are crying అనిత్య వర్తమానము. a very * help in time of trouble Ps. XLVI. I. నికటశ్రోపకారకః A‡.

Present, preś'ent, *n. s.* (a gift) దానము, బహుమానము, బహుమతి, యినాము, కానుక, సలరు.

To Present, pre-śent', *v. a.* or to give యిచ్చుట, సమర్పించుట, దానముగా యిచ్చుట, బహుమానము చేసుట. he *ed his hand to me నాకు చెయ్యి యిచ్చినాడు. he *ed me this book ఆ పుస్తకమును నాకు బహుమానముగా యిచ్చినాడు. he *ed me his master's compliments తన దొరయొక్క సలాములు చెప్పినాడు. he *ed a petition అర్జీ యిచ్చినాడు. his wife *ed him with a child వాడికి వొక బిడ్డను కన్నది. or shew చూపుట, అగుపరచుట. When she *ed herself to his eyes అది వాడికి అగుపడ్డప్పుడు. he *ed me his son తన కొడుకును తెచ్చి చూపినాడు. they *ed themselves at the temple గుడికి వచ్చి వుండిరి. When this hope *ed itself to my mind నామనస్సునయీ కోరిక కలిగినప్పుడు. this house *s a curious appearance యీ యిల్లు వింతగా అగుపడుతున్నది. this book *s many subjects for our consideration యీ గ్రంథములో మనము ఆలోచించవలసిన విషయములు నానా వున్నవి. On every occasion that *s సమయము వచ్చినప్పుడంతా the guard *ed arms to the General పారావాండ్లు సేనాధిపతి రాగానే తుపాకీలను ముందుకు నిలవబట్టుకొని మర్యాద చేసిరి. he *ed his gun at me తుపాకిని నా మీదికి పట్టినాడు. he *ed the needle to the magnet కాంత రాయికి సూదిని చూపినాడు. the king *ed me to this living రాజు నాకు యీ మాన్యమును దయచేసెను. the grand jury *ed this nuisance గ్రాండ్జూరీలు యీ లోకోపద్రవమును గురించి మనవి చేసుకొనిరి.

Presentable, pre-śent'a-ble, *adj.* అగుపరచదగిన, చూపదగిన. the letter he wrote me is not * అతని జాబు అగుపరచ గూడనిది.

Presentation, preś-en-tā'shon, *n. s.* యివ్వడము, శ్రేష్ఠుగుడికి పాదిరిగా నియమించడము. a * copy of a book బహుమాన మివ్వడమునకై సిద్ధపరచిన ప్రతి.

Presentiment, pre-sen'ti-ment, *n. s.* అనుమానము, సందేహము. అనగా రాబొయ్యే శుభాశుభములను గురించి అకస్మికముగా మనస్సుకు తట్టే అనుమానము. he had no * of his death వాడు తాను చస్తానని తలచనేలేదు. See verse written under ప్రవృత్తి.

Presently, preś'ent-ly, *adv.* వెంటనే, వెంబడిగా, తోడుతోనే. I cannot come now I will come * యిప్పుడే రాలేను యింక కొంచెము సేపటికి వస్తాను, రవంతలో వస్తాను. he * arrived తోడుతోనే వచ్చి చేరినాడు. he * became rich తోడుతోనే మహారాజై నాడు.

Presentment, pre-śent'ment, *n. s.* గ్రాండు జూరీలు వ్రాసుకొనే మనవి అర్జీ.

Preservation, preś-er-vā'shon, *n. s.* కాపాడడము, రక్షించడము. we thank God for our * దేవుని దయవల్ల తప్పినాము. motives of self * made him do this తన ప్రాణాన్ని కాపాడుకోవడమునకై దీన్ని చేసినాడు.

Preservative, pre-śerv'a-tive, *n. s.* రక్షించేటిది, రక్ష, కాపు. as a * against fever జ్వరము రాకుండా వుండేటట్టు.

To Preserve, pre-śerve', *v. a.* కాపాడుట, రక్షించుట, పోషించుట, భద్రముచేసుట. God * your majesty దేవుడు తమ్ముని రక్షించుగాక. he *d silence మౌనముగా వుండెను. they * this in memory దాన్ని జ్ఞాపకము పెట్టుకొన్నారు. she *d the fruit in honey ఆ పండ్లను మురిగి పోకుండా తేనెలో వేసి పెట్టినది.

Preserve, pre-śerve'; *n. s.* preserves or fruits preserved కుళ్ళిపోకుండా చక్కెరలోగాని తేనెలో

గాని పక్వముచేసి పెట్టిన పండ్లు. మిఠాయి. * in pickle ఊరుగాయ. or park for wild animals (See on Park.) ఉద్యానవనము వేడుకకు మృగములను పెంచే తోట.

Preserver, *n. s.* రక్షకుడు, పోషకుడు.

To Preside, pré-síde', *v. n.* అధ్యక్షుడుగా వుండుట, ముఖ్యుడుగా వుండుట. he *d in the school ఆ పల్లికూటములో అధ్యక్షుడుగా వుండినాడు. the goddess who *s over learning విద్యాధిష్ఠాన దేవత, సరస్వతి.

Presidency, pres'i-den-cy, *n. s.* superintendency ప్రభుత్వము, అధికారము, సంస్థానము. or town రాజధాని, పట్నము, రాజ్యము. in the four Presidencies i. e. in Madras, Calcutta, Bombay and Agra నాలుగు రాజ్యములలో అనగా ఇంద్లీ దేశమంతటానున్న. Suttee is now abolished in the four Presidencies భరతఖండములో సహగమనము నిలిపివేయబడ్డది.

President, pres'i-dent, *n.s.* అధ్యక్షుడు, ముఖ్యుడు. he was the * at the meeting అతడు ఆ సభానాయకుడుగా వుండెను.

Presidentship, *n. s.* అధ్యక్షత, అధిపత్యము.

To Press, press, *v. a.* అణచుట, అదుముట. or to squeeze పిండుట, పిడుచుట, నొక్కుట. * the clothes down ఆ బట్టలను కిందికి అణచు అదుము. he *ed the point of his sword against my breast కత్తి మొనను నా రొమ్ముమీద పెట్టి అణచినాడు. to * seed for oil గానుగ ఆడుట. or to distress బాధించుట, వేధించుట, పీడించుట, తొందర పెట్టుట. he *ed his house upon me or he *ed me to take his house వాడి యింటిని నాకు బలవంతముగా తగల గట్టినాడు. being *ed by poverty he sold the house దరిద్రము యొక్క తొందరచేత ఆ యింటిని అమ్మినాడు. when they are much *ed వాండ్లకు సంకటము వచ్చినప్పుడు. to * for payment తరువుచేసుట. to * soldiers or sailors బలాత్కారముగా కొలువులో పెట్టుకొనుట. he *ed them as workmen into the business యీ పనికి వాండ్లను పెట్టి పట్టినాడు. I *ed this point very much యిందున గురించి నేను నిండా బలవంతము చేస్తిని.

To Press, press, *v. n.* ఆతురపడుట, తొందరపడుట. the time *es పొద్దుకాలములేదు. In battle they *ed upon us యుద్ధములో వాండ్లు మూపైన వచ్చి పడిరి. the stone *ed on his breast ఆ రాయి వాడి రొమ్మును అణచివేసినది. they *ed into the room ఆ యింట్లోకి దొరబడ్డారు. బలవంతముగా తోసుకొని ఆ యింట్లోకి దొరబడ్డారు. the students * forward for distinction విద్యార్థులు నేను ముందు నేను ముందు అని పైబడుతారు.

Press, press, *n. s.* Multitude గుంపు, సందడి, సమ్మర్దము. from the * of business బహుపనివల్ల. printing * అచ్చు, అచ్చుయంత్రము. errors of the * అచ్చు కూర్పడములో వచ్చే తప్పులు. the work was put to * ఆ గ్రంథము అచ్చువేయడానకు ఆరంభమైనది. they stopped the * అచ్చు వేయడమును చాలించినారు. the daily * i. e. newspapers సమాచార పత్రికలు the daily * confirms this సమాచార పత్రికలవల్ల యిది రూఢమైనది. or cabinet అల్మారా. a * bed అల్మారా వలె వుండే వొక విధమైన మంచము.

Pressed, *adj.* అణచబడ్డ, అణగిన, పిండబడ్డ, తొందర చేయబడ్డ. I was * for time నాకు సావకాశము లేక వుండెను. if * for time సావకాశము లేక పోతే.

Pressgang, press'gang', *n. s.* వాడకు మనుష్యులను పట్టేవాండ్లు. అనగా యుద్ధవాడలో నౌకరికి పెట్టుకోవడానకు మనుష్యులను పట్టుకొనివచ్చే వుద్యోగములో వుండేవాండ్లు.

Pressing, *n. s.* సిపాయీ కొలువులోగాని, పైలరు కొలువులోగాని పెట్టుకోవడానకు మనుష్యులను పట్టుకొని వచ్చే బంట్రోతు, బలవంతము, కక్కసము. In consequence of his * I did this వాడి బలవంతమువల్ల దీన్ని చేస్తిని.

Pressing, *adj.* సంకటమైన, తొందరైన. on account of a * necessity నిండా అవసరమువల్ల.

Pressingly, *adv.* బలవంతముగా, నిండా అగత్యముగా.

Pressman, press'man, *n. s.* అచ్చు వేసే వాడు.

Pressure, presh'ure, *n. s.* అణచడము, నొక్కడము, పైపడడము, తోదోపుళ్లు, తొందర. by the * of the crowd గుంపు పైబడడమువల్ల, తోదోపుళ్ళవల్ల. by the * of want లేమిడియొక్క తొందరచేత.

Prest, *adj* అదమబడ్డ. అణచబడ్డ. See To Press..

Prestige, *n. s.* (illusion) విద్యలు, మాయ. O'Connell had that vigour of intellect which, cou-

pled with a reckless determination to succeed forms the true * of legal success (Times, newspaper వాడు జయిస్తాడనే మాయ అందరికిన్ని కమ్మి నది.

Presto, pres'tō, *adv.* ఒటక్కున, తక్షణము. in Music ద్రుతము, త్వర.

To Presume, prē-zūme', *v. n.* అనుకొనుట, యెంచుకొనుట, తెగించుట, తెంపుచేసుట, అహంకరించుట, గర్వపడుట. I * your father gave you leave to sell the horse ఆ గుర్రాన్ని అమ్మడానకు మీ తండ్రి సెలవు యిచ్చి వుందురుగదా. May I * to point out a fault in this అపరాధము క్షమించవలెను యిందులో వొక తప్పు చూపిస్తాను. Never * అహంకరించక, గర్వపడక. how did you * to sell my horse without my orders? నా వుత్తరవు లేకుండా నా గుర్రాన్ని యెట్లా తెగించి అమ్మినావు. he *s upon your kindness తమ దయ వుందని అహంకార పడుతాడు. గర్వపడుతాడు.

Presuming, *adj.* అహంకరించే.

Presumption, prē-zum'shon, *n. s.* pride అహంకారము, గర్వము. supposition అనుకోవడము, యెంచుకోవడము, ఊహ.

Presumptive, prē-zum'tive, *adj.* అనుమేయించిన, వూహించిన. * evidence or proof వూహించిన రుజావు.

Presumptuous, prē-zum'tū-us, *adj.* గర్వించిన, అహంకరించిన.

Presumptuously, *adv.* అహంకరించి, గర్వముగా.

Presumptuousness, *n. s.* గర్వము, అహంకారము.

Presupposal, prē-sup-pōz'al, *n. s.* ముందుగా అనుకోవడము, ముందుగా యెంచుకోవడము. on the * that he would consent అతడు వొప్పునని యెంచుకొని.

To Presuppose, prē-sup-pōze', *v. a.* to suppose beforehand పూర్వపక్షావిగా వుండుట, ముందుగా యెంచుట. I recommend you to sell your father's horse immediately; this *s his permission మీ తండ్రియొక్క గుర్రాన్ని యిప్పుడే అమ్మివేయవలసినది, యిందుకు మీ తండ్రియొక్క వుత్తరవు పూర్వపక్షావిగా వున్నది. the boys learn Sanscrit in four years but this *s talent and application ఆ పిల్లకాయలు నాలుగు యేండ్లలో సంస్కృతము నేర్చుకొంటారు అయితే యిందుకు ప్రజ్ఞానున్ను ఆసక్తిన్ని పూర్వపక్షావిగా వుండవలెను. the witnesses are sworn upon the Koran; this *s that they are Musulmans ఆ సాక్షులు ఖురాను మీద ప్రమాణముచేస్తారు యిందువల్ల వాండ్లు తురకలనే వూహించుకోతగ్గదిగా వున్నది. this rain will make the corn grow; this *s that the field is sown యీ వానవల్ల పయిరు బాగా పెరుగును యిందువల్ల ఆ పొలము విత్తి వుండవలెననేది పూర్వపక్షావిగా వున్నది

Presupposed, *adj.* పూర్వపక్షావిగావుండే, ముందుగా యెంచిన, తలచిన.

Presupposition, *n. s.* పూర్వపక్షావిత్వము, ముందుగా యెంచడము, తలచడము.

Pretence, prē-tence', *n. s.* సాకు, నెపము, వ్యాజము, బంభము, డంభము.

To Pretend, prē-tend', *v. a.* పైనవేసుకొనుట, వేషము వేసుకొనుట. he *s madness వెర్రితనము పైనవేసుకొన్నాడు he *ed anger కోపము వచ్చినట్టు నటించినాడు. she *ed sorrow నిలిదుఃఖము యేడిచినది. he *s that he cannot see తనకు కండ్లు తెలియలేదని మాయచేస్తాడు.

To Pretend, prē-tend', *v. n.* పైకినటించుట, మాయచేసుట. he *s to be my friend నాకు స్నేహితుడైనట్టు నటిస్తాడు. he *ed to strike her దాన్ని కొట్టబోయినాడు. I do not * I understand English నాకు యింగ్లీషు తెలుసునన్నను. I do not * to correct your words తమమాటలను దిద్దేటందుకు నేనెంతవాడను. she cannot * to beauty అది అంత అందకత్తె కాదు. he *s to the throne సింహాసన మెక్కవలసిన బాధ్యత తనకు కద్దంటాడు. one who *s to the throne సింహాసన మెక్కడమునకు బాధ్యత కలదనేవాడు.

Pretended, *adj.* మాయయైన, కపటమైన. * sleep దొంగనిద్ర. * grief నిలిదుఃఖము. a * saint కపట సన్యాసి. a * warrant పితలాటకపు వారంటు.

Pretender, prē-tend'ĕr, *n. s.* or claimant తనకు బాధ్యత కలదనేవాడు. a * to religion మాయ భక్తిగలవాడు. the * to a throne ఒక సింహాసనము యొక్క బాధ్యత తనకు కలదనేవాడు.

Pretension, prē-ten'shon, *n. s.* బాధ్యత groundless *s దుర్బలమైన బాధ్యత.

Preterimperfect, prē-ter-im-per'fect, *adj.* in grammar వ్యాకరణములో భూతమైన. I was going, he

was doing పోతూవుంటిని, చేస్తూ వుండినాడు.

Preterit, pret'er-it, *adj.* in grammar భూత, గత గడచిన. * tense భూతకాలము. *Went* is the * of To Go and Came is the * of To come.

Preternatural, pré-ter-nat'ū-ral, *adj.* అద్భుతమైన, ఆశ్చర్యమైన, విపరీతమైన, విశేషమైన. See Gibbon chap. 50, note 162.

Preterperfect, pré-ter-per'fect, **Preterpluperfect**, pré-ter-plū'per-fect, *adj.* అనద్యతన భూతమైన.

Pretext, pré-text', *n. s.* సాకు, నెపము, వ్యాజము.

Prettily, pret'ti-ly, *adv.* సొగసుగా, శృంగారముగా, మనోహరముగా, ముద్దుగా.

Prettiness, pret'ti-ness, *n. s.* సొగసు, శృంగారము, సొంపు. ముద్దు.

Pretty, pret'ty, *adj.* and *adv.* సొంపైన, సొగసైన, ముద్దైన, చక్కని, నాణ్యమైన, విలక్షణమైన, తగిన, కొంచెము, కాస్త. a * girl సొగసైన పడుచు. It is * nearly finished అది కావచ్చినది. * good కొంచెము మంచిది, వాసి. * easy కొంచెము సులభము. * large కొంచెము గొప్ప. * soon కొంచెము త్వరగా. I am * well నాకు వొళ్లు మరేమిలేదు. In reproach దొడ్డ. a * excuse దొడ్డసాకు, దివ్యమైనసాకు, అనగా పనికిమాలినసాకు. you are a * fellow నీవు మంచివాడవే. దొడ్డవాడవే. Very * ! దొడ్డవని మమీ, బంగారువని. a * fellow or beau విటగాడు.

To Prevail, pré-vāl, *v. n.* ప్రబలముగా వుండుట, విస్తారముగా వుండుట, చెల్లుట, నడుచుట. to overcome జయించుట. they and we contended for four years, at last we *ed వాండ్లు మేము నాలుగేండ్లు పోరాడినాము తుదకు మేము గెలిస్తిమి. an opinion *s that he is dead వాడు చచ్చినాడని నిండా వదంతిగా వున్నది. the Musulmans * in that town ఆ పట్టణములో తురకలు మెండు. they *ed against him అతనితోటి వీండ్లు బలవంతులైనారు. Fever *s there అక్కడ జ్వరము ప్రబలముగా వున్నది. this custom *s in that country ఆ దేశములో యీ వాడిక పూర్తిగా వున్నది. to * upon వొప్పించుట. I *ed on him to go వాణ్ని పొయ్యేటట్టుచేస్తిని. Bribes never *ed upon him to do wrong లంచానికి లోబడి అతను దుర్మార్గము చేయలేదు. I wish I could * upon you to do this అయ్యో నా మాట విని దీన్ని చేయవా.

Prevailing, pré-vāl'ing, *adj.* ప్రబలమైన, వ్యాపకమైన, చెల్లే, నడిచే.

Prevalence, prev'a-lence, *n. s.* ప్రాబల్యము, వ్యాపకత్వము, విస్తారము.

Prevalent, prev'a-lent, *adj.* ప్రబలమైన, విస్తారమైన.

To Prevaricate, pré-var'i-cāte, *v. n.* సందిగ్ధముగా చెప్పుట, గడియకు వొక మాట చెప్పుట, తారుమారుగా చెప్పుట, తప్పు మాటలాడుట. the witness *s ఆ సాక్షి అటూగాక యిటూగాక చెప్పుతాడు.

Prevarication, pré-var-i-cā'shon, *n. s.* సందిగ్ధముగా చెప్పడము, తారుమారుగా చెప్పడము.

To Prevent, pré-vent', *v. a.* అటంకముచేసుట, అభ్యంతరముచేసుట. I *ed his coming వాణ్ని రాకుండాచేస్తిని. this *ed the marriage యిందుచేత ఆ పెండ్లి అటంకమైనది. there is nothing to *you నీకేమిన్ని అభ్యంతరములేదు. అటంకములేదు, అడ్డిలేదు. to * his return I shut the door వాడు తిరిగి రాకుండా తలుపు మూస్తిని. to * him from falling I caught his hand వాడు పడకుండా చెయి పట్టుకొంటిని. he did this to * their saying so వాండ్లు అట్లా అనకుండా దీన్ని చేసినాడు. or to guide రక్షించుట. * us O Lord in all our undertakings ఓ దేవుడా సమస్త కార్యములకున్ను మాకు సహాయము చెయ్యి.

Preventative, *n. s.* కట్టుమందు, ప్రతిక్రియ.

Prevented, *adj* అటంకపరచబడ్డ, అభ్యంతరమైన. I was * coming నేను రావడానకు అభ్యంతరమైనది.

Prevention, Pré-ven'shon, *n. s.* అటంకము, అభ్యంతరము.

Preventive, pré-vent'ive, *adj.* అటంకముచేసే, అభ్యంతరమైన. the * service మెట్టుబంట్రోతులు, మంకపు బంట్రోతులు.

Previous, prē'vi-us, *adj.* ముందరి, పూర్వపు, లోగడ. * to my arrival నేను చేరడానకు మునుపే, * to this యింతకుముందరనే, యింతకుమునుపే.

Previously, prē'vi-us-ly, *adv.* ముందుగా, ముందర, లోగా, లోగడ, అంతకులోగా.

Prey, prā, *n. s.* ఎర, ఆహారము, కొల్ల, దోపుడు. he became their * వాండ్లచేత చిక్కినాడు. a beast of * దుష్టమృగము. క్రూరమృగము, అనగా పులి మొదలైనది. the alligator and lizard are beas-

ts of * మొసలి, బల్లి, యివి జంతువులను కొట్టుకొని తినేటివి. she is a * to grief వ్యసనము పాలైనది. the house fell a * to the flames ఆ యిల్లు అగ్నిహోత్రముపాలైనది, అనగా కాలిపోయినది. he was a * to thought విచారగ్రస్తుడై వుండెను.

To Prey on, *v. a.* కొట్టుకొనితినుట. or to plunder కొల్లగొట్టుట. దోచుట. the tiger *ed on him వాణ్ని పులి భక్షించినది. Fever *s upon him వాణ్ని జ్వరము పీక్కుని తింటున్నది. Robbers *ed upon the village దొంగలు ఆవూరిని కొల్లగొట్టిరి. the disease *ed on his vitals ఆ రోగము వాడికి ఆయువట్టున తగిలినది. the wolves have *ed (Shak.) తోడేళ్ళపొట్టలు నిండినవి.

Priapism, prī'a-pism, *n. s.* an erection of the penis without any concomitant pain, రాత్రి పూట రోగముచేత శిశ్నము వుద్థాపన కావడము.

Priapus, *n. s.* ప్రజాపతి, లింగము, సంగమేశ్వరుడు. or scarecrow వెరబొమ్మ.

Price, prīce, *n. s.* వెల, క్రయము, ధర. the market * అంగడివెల. the current * కాలక్రయము. a *current నిరఖునామా. he paid a heavy * for it తలతో చెల్లించినాడు. +

To Price, prīce, *v. a.* ధరకట్టుట, వెలకట్టుట.

To Prick, prick, *v. a.* పొడచుట, గుచ్చుట, గుచ్చుకొనుట. this business *s his conscience తాను చేసినది తనకే పొడుస్తున్నది. shame *ed him on వాడికి సిగ్గుతోచినది. they *ed him on to quarrel జగడము ఆడడానకు వాణ్ని పురికొల్పినారు, యెత్తివిడిచినారు. he *ed his horse on తన గుర్రాన్ని కాలికోడుముల్లుతో పొడిచినాడు. the horse *ed up his ears ఆ గుర్రము చెవులను పైకి యెత్తుకొన్నది. this wine is *ed యీ సారాయి చెడిపోయినది. the pin *s సూదిగుచ్చుకొంటున్నది.

Prick, prick, *n. s.* or point మొన, or hole పొడిచిన రంధ్రము. at the * of the spur కాలికోడు ముల్లుతో పొడిచేటప్పటికి. the *s of conscience వేదన, పరితాపము. or penis లింగము, యిది పోకిరి మాట.

Pricker, *n. s.* పొడిచే సాధనము.

Pricking, *adj.* పొడిచే.

Prickle, prickle, *n. s.* ముల్లు, సన్నముల్లు.

Prickliness, *n. s.* ముండ్లుగా వుండడము.

Pricklouse, *n. s.* (Johnson) దర్జీ, కుట్టువాడు, యిది యెగతాళిమాట.

Prickly, prick'ly, *adj.* ముండ్లుగావుండే. a * ముండ్ల చెట్టు.

Prickly-heat, *n. s.* చెమటకాయలు, చెమరకాయలు.

Prickly-pear, *n. s.* (Cactus Indicus, straight thorned opuntia Wilks. 8. 87. నాగజాలి, నాగజాలి ముల్లు. Ainslie 2. 217. Rox. 2. 475.

Pride, prīde, *n. s.* గర్వము, అహంకారము, మదము. పొగరు. the * of beauty అందముయొక్క వుద్ధాయదశ. she was the * of her sex ఆది స్త్రీతిలకము, స్త్రీరత్నము. the horses are full of * ఆ గుర్రములు మదించి వున్నవి. the elephant is in * or lust ఆ యేనుగకు మదము పట్టివున్నది.

To Pride, prīde, one's-self, *n. a.* గర్వపడుట, అహంకరించుట. she *d herself on her beauty తన అందమును గురించి గర్వపడ్డది. తానే అందకత్తెయని విఱగబడ్డది. I * myself on being your servant తమపనిలో వుండడమే నాకు గొప్ప.

Priest, prēst, *n. s.* గురువు, ఆచారి. a Christian * పాదిరి. a Musulman * ముల్లా. a sacrificing * యాజకుడు. an officiating * in a Vishnu pagoda అర్చకుడు, నంబివాడు. In a Siva pagoda తంబళవాడు. In the pagoda of a village goddess పూజారి. a family * or chaplain పురోహితుడు. a parish * గ్రామ పురోహితుడు. In Acts XIV. 18. ఆచారి. G†. పూజారి. F. యాజకు A† In Heb. VII. 21. ఆచారి. FG. యాజక A†.

Priestcraft, prēst'crăft, *n. s.* గురుకృత ప్రతారణము, గురువుచేసే పితలాటకము.

Priestess, prēst'ess, *n. s* అర్చకురాలు.

Priesthood, prēst'hŏŏd, *n. s.* ఆచార్య వుంస్త్వము, పౌరోహిత్యము, అర్చకత్వము. the * గురువులు

+ The *Price* in England when varying is thus stated. Corn has risen from 50 to 60 *shillings*: [*Per Quarter*, being understood] rice has fallen from thirty to 25 shillings. But the Indian expression assumes the rupee as the criterion: thus, Corn has risen from 20 to fifteen *seers*: rice has risen from 16 to 12 seers: ("PER RUPEE," being understood.) A newspaper says, "As the merchants refused selling grain at a reasonable price, and rice at present is 14 or 13 seers the raja directed that the duty on grain should be remitted on condition that they would agree to sell at 16 seers." In these phrases 14 or 13 seers "per rupee" must be understood.—Again the price of wheat has risen to 14 seers"—meaning, *per rupee*.

పాదుర్లు. he was raised to the * పాదిరి అయినాడు.

Priestly, prēst'ly, *adj*. గురు సంబంధమైన. * office గురు ధర్మము. the * dress గురువేషము, పాదిరి వేషము.

Priestridden, *adj*. గురువుచేతికింద పశుప్రాయులై యుండే. these people are * వీండ్లు పశుప్రాయులై గురువు యెట్లా ఆడిస్తే అట్లా ఆడుతారు.

Prig, prig, *n. s.* అహంకారి, తలకొవ్వినవాడు. పొగరుబోతు.

Prim, prim, *adj*. ముద్దుగావుండే, సొగసైన, సొంపైన, చక్కని, గంభీరమైన, అమరికగా వుండే. She blushed and looked * ముఖము మూడిచినది.

Primacy, prī'ma-ċy, *n. s.* Archbishop అనే గురు పట్టము, రాజగురుత్వము, he was raised to the * అతడు Archbishop అయినాడు, రాజగురువైనాడు.

Primâ facie, *adv*. స్వతస్సిద్ధముగా, సహజముగా.

Primarily, *adv*. మొదట, ఆదిని, ప్రథమతః, ముఖ్యముగా.

Primary, prī'ma-ry, *adj* మొదటి, ఆది, ముఖ్యమైన.

Primate, prī'māte, *n. s.* రాజగురువు, ప్రధానగురువు

Prime, prīme, *n. s.* ఆరంభము, or best part ఉత్తమాంశము, In the * of youth యౌవనకాలమందు. her beauty is now in its * దాని అందానికి యిప్పుడు పూర్ణాయదశ. or dawn ప్రాతఃకాలము.

Prime, prīme, *adj*. ఘనమైన, శ్రేష్ఠమైన, ముఖ్యమైన. or first మొదటి, ఆదిమ. * cost కొనుగోలు, పెట్టుబడి. * minister ప్రధాని.

To Prime, prīme, *v. a.* తుపాకిచెవికి మందుపెట్టుట, రంజకము పెట్టుట. or to smear మొదటివర్ణము పూసుట. the witnesses were ready *d ఆ సాక్షులు నేర్పి తయారుచేయబడ్డారు.

Primer, prim'ĕr, *n. s.* పిల్లకాయలు అక్షరములు నేర్చుకొనే చిన్నపుస్తకము.

Primero, prī-mē'rō, *n.s.* వొకవిధమైన కాకితాలాట.

Primeval, prī-mē'val, *adj*. మొదటి, ఆదిమ, ప్రాచీనమైన. [పురోత్పన్న W. in Sankh. § 40.]

Priming, *n. s.* రంజకము, తుపాకిచెవికి పెట్టేమందు. in painting మొదటిపూత.

Primitive, prim'i-tive, *adj*. మొదటి, ఆదిమ, ప్రాచీనమైన, అనాదిగావుండే. a man of * virtue కృతయుగ ధర్మముగలవాడు. in grammar ప్రాతిపదికము. the * meaning ధాత్వర్థము, మూలార్థము

Primitives, *n. s.* ధాతువులు, ప్రాతిపదికశబ్దములు.

Primness, prim'ness, *n. s.* ముద్దు, సొగసు, గంభీరము, అమరిక.

Primogeniture, prī-mō-ǰen'i-tūre, *n. s.* జ్యేష్ఠత్వము, by the right of * జ్యేష్ఠుడైనందున.

Primordial, prī-mōrd'yal, *adj*. ప్రథమ, ఆదిమ.

Primrose, prim'rōſe, *n. s.* వొకవిధమైన పుష్పము

Primum mobile, *n. s.* ఆదిమకారణము, జీవాతువు, ప్రాణము.

Prince, prinċe, *n. s.* రాజు, యువరాజు, రాజకుమారుడు. Shakespeare is held to be the * of poets అతడు కవి శ్రేష్ఠుడు.

Princedom, prinċe'dom, *n. s.* అధిపత్యము, ప్రభుత్వము.

Princelike, prinċe'like, *adj*. రాజయోగ్యమైన.

Princeliness, *n. s.* ఘనత్వము, అధిపత్యము.

Princely, prinċe'ly, *adj*. అతిఘనమైన. One of * birth రాజవంశములో పుట్టినవాడు.

Princess, prinċ'ess, *n. s.* రాణి, రాజభార్య, దొరసాని, రాజకుమార్తె.

Principal, prin'ċi-pal, *adj*. ప్రధానమైన, ముఖ్యమైన. the * objection ముఖ్యమైన ఆక్షేపణ.

Principal, prin'ċi-pal, *n. s.* or chief of a college ముఖ్యుడు, ప్రముఖుడు. of money మొదలు అసలు, మూలధనము.

Principality, prin-ċi-pal'i-ty, *n. s.* అధిపత్యము, ప్రభుత్వము, అధికారము, రాజ్యము.

Principally, prin'ċi-pal-ly, *adv*. ముఖ్యముగా.

Principia, *n. s. plu.* మూలమాత్రములు, సిద్ధాంతము.

Principle, prin'ċi-ple, *n. s.* Fundamental truth మూలమాత్రము. this machine is made on the * of the spinning wheel యీ యంత్రము రాట్నము రీతిగా చేసివున్నది. It is the * of fire to burn నిప్పుకు కాలడము సహజగుణము. motive, opinion, tenet, rule, హేతువు, అభిప్రాయము, ప్రయోజనము, మతము, సిద్ధాంతము, నీతము, సూత్రము. a man of good * నీతిపరుడు. a man of no * నీతిదూరుడు. he attends to his duties on * వాడు తన పనిని ధర్మముగా జరిపిస్తాడు. the *s he professes వాడు అవలంబించి యున్నావనే సిద్ధాంతములు. the soul of man is an active *

ప్రాణము చలనశక్తిగా వున్నది. If you profess these *s you ought not to do this నీవు యీ సిద్ధాంతమును అవలంబించినా నంటివా దీన్ని చేయ రాదు.

Principled, *adj.* నీతిగల, ధర్మముగల. ill * దుష్ట. well * సునీతుడైన.

To Prink, *v. a.* శృంగారించుట, అలంకరించుట.

To Print, print, *v. a.* అచ్చువేసుట. ముద్రవేసుట, గురుతువేసుట. he *ed a flower on the skin of her arm దానిచేతిమీద వొక పుష్పమువలె పచ్చ పొడిచినాడు. to * cloth చీటి అద్దుట. he *ed the mark of his foot on the sand యిసుక మీద వాడి కాలి అడుగు గురుతును పెట్టినాడు. he *ed a kiss on her cheek దాని చెక్కిలి ముద్దు పెట్టు కొన్నాడు.

Print, print, *n. s.* అచ్చు. ముద్ర. or picture అచ్చు వేసిన పటము that book is now in * ఆ పుస్తకము యిప్పుడు అచ్చువేసి వున్నది. that book is now out of * ఆ పుస్తకము యిప్పుడు చిక్కదు, అనగా అచ్చువేసిన ప్రతులన్ని అమ్మకమైపోయినవి. a book in large * పెద్ద అక్షరములతో అచ్చువేసిన పుస్తకము. a book in small * సన్న అక్షరములతో అచ్చువేసిన పుస్తకము. the public *s అనగా newspapers సమాచార పత్రికలు. there were the *s of a dog's feet here యిక్కడ కుక్క యొక్క అడుగుల జాడలు వుండినవి. a wooden butter * వెన్నమీద ముద్రవేసే ముద్రపలక. a * of butter వెన్నబిళ్ళ. a chintz చీటిగుడ్డ. in * or formal method (a low word Johnson) పరిష్కారముగా.

Printed, *adj.* అచ్చువేసిన. * cloth చీటిగుడ్డ.

Printer, print'ĕr, *n. s.* అచ్చువేసేవాడు.

Printless, print'less, *adj.* గురుతులేర్పడని.

Prior, prī'or, *adj.* మొదటి, ముందరి. on a * occasion ముందర వొక తరణములో. he has a * claim to the money ఆ రూకలకు మొదటి బాధ్యత వానిది. ముఖ్య బాధ్యత వానిది. he refused my invitation saying he had a * engagement పరులకు మాట యిచ్చి వున్నాను నీ విందుకు రానన్నాడు. * to his arrival వాడు రాక మునుపే.

Prior, pri'or, *n. s.* సన్యాసులు వుండే మఠాధిపతి.

Prioress, pri'or-ess, *n. s.* సన్యసించిన స్త్రీలు వుండే మఠాధికారిణియైన స్త్రీ.

[illegible]

దము. యిది తర్క శబ్దము.

Priority, prī-or'i-ty, *n. s.* ముందుగా వుండడము. this proves the * of his appointment యిందు వల్ల అతని వుద్యోగము ముందు అని తెలుస్తున్నది. from the * of the sale అమ్మకము ముందు గనుక.

Priory, prī'or-y, *n. s.* సన్యాసులు వుండే మఠము.

Prism, prism, *n. s.* మూడుపక్కలుగా కోసిన గాజు కడ్డి. దీన్ని చూస్తే యింద్ర ధనుస్సువలె violet, indigo, blue, green, yellow, orange, red యీ యేడు వర్ణములుగా అగుపడుతున్నది.

Prismatic, pris-mat'ic, **Prismatical,** *adj.* పైన చెప్పిన యేడువర్ణములలో వొకవర్ణముగల. red is one of the *colours యెరుపు పైన చెప్పిన వర్ణము లలో వొకటి.

Prismatically, pris-mat'ic-al-ly, *adv.* పైన చెప్పిన యేడు వర్ణములుగా.

Prison, prisn, *n. s.* చెరసాల. బందీఖానా.

Prisonbars, Prisonbase, prisn'bāse, *n. s.* (Johnson) పిల్లకాయలు ఆడే వొక ఆట.

Prisoned, *adj.* చెరసాలలోపడ్డ. ఖైదులోవుండే.

Prisoner, pris'n'ĕr, *n. s.* చెరసాలలోపడివుండే వాడు, బందీఖానాలో వుండేవాడు, ఖైదీ. this rain keeps us *s యీ వాన మమ్మును బయటపోనియ్యలేదు. the monkey was then my * అప్పట్లో ఆ కోతి నాకు చిక్కి వుండినది.

Pristine, pris'tine, *adj.* ఆదిమమైన, మొదటి, ముందరి.

Prithee, prith'ēe, Abbreviation for I pray thee బతిమాలుకొంటాను. Tell me * అడుక్కొంటాను నాతో చెప్పు.

Privacy, prī'va-cy *or* priv'a-cy, *n. s.* రహస్యము, ఏకాంతము. he did this without my * దీన్ని నా యెరుక లేక చేసినాడు.

Private, prī'vāte, *adj.* రహస్యమైన, ఏకాంతమైన, సొంతమైన. *individuals సర్కారు యిలాకా లేని వాండ్లు. * servants సొంత నౌకరులు. * mark సంకేతమైన గురుతు. he was in * clothes సొంత వుడుపును వేసుకొని వుండినాడు. అనగా సర్కారు వుద్యోగమునకు లాయకైన వుడుపును వేసుకోలేదని భావము. a * gentleman స్వతంత్రుడు, సేవకా వృత్తిలేని దొర. one officer and ten *s వొక దొర, పదిమంది బంట్లు, పదిమంది [illegible] [illegible]. they did this in * దీన్ని రహస్యముగా

చేసినారు. he lives in * ఏకాంతముగా వున్నాడు. the * parts of the corpse were covered with a cloth ఆ పీనుగయొక్క మానము వొక గుడ్డతో కప్పి వుండినది. the Governor made a * visit to the fort గవనరు కోటకు ఏకాంతిగా పోయినాడు.

Privateer, prï-va-tēr', *n s.* కొల్లవాడ, దొంగవాడ.

Privately, prï'vate-ly, *adv.* రహస్యముగా, ఏకాంతముగా.

Privation, prï-vā'shon, *n.s.* హీనత, లేమి, కు నష్టత. the * of sight దృష్టి తప్పడము, గుడ్డితనము. the * of reason తెలివితేమి. they suffered great *s లేమిడిచేత నానాకడగండ్లు బడ్డారు.

Privative, priv'a-tive, *adj.* అభావార్థకమైన. నిషేధార్థకమైన. (the prefix in నఞ్ is * as,) *justice*, *injustice* "In" అనే ఉపసర్గ అభావార్థకము, యేలాగంటే న్యాయము, అన్యాయము.

Privet, *n. s.* వావిలిచెట్టువంటి చెట్టు (Ainslie.)

Privilege, priv'i-lēge, *n. s.* స్వతంత్రము, ధర్మము, ఆధిక్యము, అధికారము, ఫలము, లాభము. the secretary has the * of the post క్రికేటరికి తపాలా కూలి యివ్వవలసినది లేదనే ఆధిక్యముకద్దు. power is a * of the rich ఐశ్వర్యమునకు అధికారము వొక ఫలము. she was allowed the * of a seat దానికి కురిచి యిచ్చేదనే స్వతంత్రము కద్దు, ఆధిక్యము కద్దు. I had the * of studying with his father అతని తండ్రివద్ద చదువుకొన్నానన్న ఆధిక్యము నాకు కద్దు. In the Malayalam country men who are married enjoy none of the *s of a husband మలయాళదేశములో మొగుడికి భర్తృత్వధర్మము లేదు, పురుషుడికి స్వతంత్రము లేదు.

Privileged, *adj.* స్వతంత్రముగల, ఆధిక్యముగల. the * classes స్వతంత్రము గల వాండ్లు, అనగా మేజస్త్రీటు వారి యొక్కగాని, కోర్టువారి యొక్కగాని అధికారమునకు లోబడనివాండ్లు. In that country the priests are * ఆ దేశములో పాదుర్లను మేజస్త్రీటువారుగాని కోర్టువారుగాని యేమిన్ని చేయకూడదు. you are * నీవు యేమి చేసినా తప్పపట్టేవారు లేరుగదా.

Privily, priv'i-ly, *adv.* రహస్యముగా, ఏకాంతముగా.

Privity, priv'i-ty, *n. s.* యెరుక. this was done with his * యిది వానియెరుకమీద నడిచినది. without his * వాని యెరుక లేకుండా. the privities

గుహ్యము, మానము, అంగము.

Privy, priv'y, *adj.* రహస్యమైన, గుప్తమైన, తెలిసిన, యెరిగిన. he was not * to this design యీ ఆలోచననే యెరిగినవాడు కాడు. I was not * to their designs వాండ్ల ఆలోచన నేను యెరిగినది కాదు. were you * to this theft? యిది నీవు యెరిగి నడిచిన దొంగతనమా. they made him * to this business తాము చేయవలెనొయ్యే పనిని వాడికి యెరుకచేసినారు. the king held a * council రాజు తన అంతరంగులతో ఆలోచించినాడు. a * counsellor అంతరంగాలోచనకర్త, యిది సీమలో వొకదర్జా. the lord * seal సీమ రాజసభలో వొక వుద్యోగస్థుడు.

Privy, priv'y, *n. s.* మరుగు పెరడు, పాయఖానా. he is gone to the * బహిర్భూమికి పోయివున్నాడు.

Prize, prīze, *n.s.* బహుమానము, లాభము, దోపుడు, కొల్ల, చూర. they thought this lawful * యిది తమకు దొరకడము న్యాయమే నుకొన్నారు. In this lottery there are ten *s and one hundred blanks యీ లాటరిలో పది గెలుపు చీట్లున్ను నూరు వుత్తచీట్లున్ను వున్నవి. the ship brought her *s into port ఆ వాడ తాను జయించిన వాడలను యీ రేవుకు తీసుకొని వచ్చినది. she is a * to him అది వాడికి దొరకడము వొక లాభమే. the tiger made the bull his * పులి ఆ యెద్దును లంకించుకొని పోయినది. he made the apple his * ఆ పండును లంకించుకొన్నాడు. a * ram ఉత్తమమైన పొట్టేలు, అనగా పొట్టేలు, కోళ్ళు, యెద్దులు మొదలైన వాటిని అభివృద్ధి చేయడానకై ఫలాని వొకనంతలో తెచ్చే ఉత్తమమైన దానికి యింత బహుమానమని యిస్తారు అందుకై తెచ్చే వుత్తమమైన వాటికి యీ పేరు చెల్లుతున్నది. the *-ring జెట్టివాండ్లు సాముచేసే స్థలము. they took a * (that is, captured a ship) శత్రువుల వాడను చిక్కించుకొని దోచుకొన్నారు.

To Prize, prīze, *v. a.* గొప్పగా యెంచుట.

To Prize up, *v. n.* సన్నవేసి లేవనెత్తుట.

Prizefighter, prīze'fīt-ĕr, *n. s.* బహుమానమునకై పోట్లాడే జెట్టి.

Prizeman, *n. s.* బహుమానమును పొందినవాడు.

Pro. See Pro tempore, pro bone, &c., Pros and cons వాగ్వాదము.

Pro, *adj.* a bow స్థూలవిధమైన, ధడవ, correctly

Prahu a Malay word.

Probability, prob-a-bil'i-ty, *n.s.* సమ్భవము, జాడ. there is a *of rain వర్షము వచ్చే జాడగా వున్నది. there is no * of that అందుకు సమ్భవము లేదు. there is small * of his recovering వాడు బ్రతికే జాడ కానము. there is no * of the money being paid ఆ రూకలు చెల్లే యోగము కనబడలేదు. the probabilities are in favour of his living there బహుశః వాడు అక్కడవుండేటట్టు వున్నది. in that * అట్లా అయ్యేపక్షమందు. there is no * of its being useful అది అక్కరకువచ్చేదారి కనపడలేదు. in all * he is gone బహుశా వాడు పోయి వుండును.

Probable, prob'a-ble, *adj.* తోచే, కనుపడే. It is * that he will come వాడు వచ్చునని తోస్తున్నది. Is that *? అట్లా అవునా, అట్లా అవునని తోస్తున్నదా. It is very * he gave it but వాడు యిచ్చినాడో యేమోగాని.

Probably, prob'a-bly, *adv.* బహుశా, కాబోలు, యేమో, వొకవేళ.

Probang, *n. s.* పెద్దశలాకు.

Probate, *n. s.* Proof. The proof of a will; the official copy of a will with the certificate of its having been proved నిరూపణము, మరణశాసన నిరూపణము, యీ మరణ శాసనము నిరూపించబడ్డదని రూఢిచేయబడ్డ వొకమరణ శాసనమునకు న్యాయసభలో వ్రాసిపెట్టుకొన్న ప్రతినకలు. to take * మరణ శాసనమును న్యాయసభలో నిరూపణచేసి అధికారమును తీసుకొనుట.

Probation, pró-bā'shon, *n. s.* విమర్శ, పరీక్ష, పరిశీలన, పరిశోధన.

Probationary, pró-bā'shon-ar-y, *adj.* పరీక్షా సంబంధమైన. during the * period పరీక్షాకాలములో.

Probationer, pró-bā'shon-ĕr, *n. s.* one who is upon trial, a novice, పరీక్షలో వుండేవాడు, అంతేవాసి. a candidate కొత్తగా పని నేర్చుకొనేవాడు.

Probatum, *est* అనుభవ సిద్ధము, యిది పరీక్షకు నిలిచినది.

Probe, prōbe, *n. s.* పుంటిలో వేసే శలాకు.

To Probe, prōbe, *v. a.* పుంటిలో శలాకు వేసి చూచుట, శలాకుపరీక్ష చేసుట, సమగ్రముగా విచారించుట, తెలుసుకొనుట.

Probity, prob'i-ty, *n. s.* గాంభీర్యము, పెద్దమనిషితనము. a man of * పెద్దమనిషి, ప్రామాణికుడు.

problem, prob'lem, *n. s.* ప్రశ్న. whether he will return is a * వాడు మళ్ళీ వచ్చేది సందిగ్ధము. this is a * which I cannot solve యిది నాచేత తీరే సందేహము కాదు, యిది నావల్ల తీరదు. to cure them without pain is the * వారికి బాధలేకుండా స్వస్థము చేయడ మెటువంటిదో విచారించ వలసినది. how to live without food was the * అన్నము లేకుండా యెట్లా బ్రతికేదో దాన్ని విమర్శించవలసినది. how to get a dinner was the * every day తెల్లవారి లేస్తే కూటికి యెట్లా అనేదే వాడికి ప్రశ్నగా వుండెను.

problematical, prob-lé-mat'i-cal, *adj.* సందిగ్ధమైన, సందేహమైన, అనిశ్చయమైన, నిరాధారమైన. It is more than * అది వొకనాటికి సంభవించేటిది కాదు. the advantages of this are very * యిది సఫలమా అనేది వింకా సందిగ్ధముగా వున్నది.

Proboscis, pró-bos'cis, *n. s.* తొండము. of a muskito దోమయొక్క ముక్కు.

Procedure, pró-cē'dúre, *n. s.* కార్యము, పని, ప్రవర్తన.

To Proceed, pró-cēd', *v. n.* సాగుట, జరుగుట, నడుచుట, కలుగుట. he *ed to the court సభకు పోయినాడు. this *s from heat యిది కాకవల్ల పుట్టినది, కలిగినది. he *ed to ask a question వొకప్రశ్నను అడగసాగినాడు, అనగా అడిగినాడు. he *ed as follows తరువాత వాడు చెప్పినది యేమంటే, చేసినది యేమంటే. the story *s as follows అవతల ఆ కథ యేమంటే. "To proceed" (a phrase used in sermons, &c.) యింతే కాకుండా, యిదిగాక, మరిన్ని.

Proceeding, pró-cēd'ing. *adj.* కలిగే, సంభవించే. neither made, nor created nor begotten but * నకృతం, నసృష్టితం, నప్రసూతం. కర్తృ సంజాతం, అనగా చేయబడ్డదిన్ని కాదు, సృజించబడ్డదిన్ని కాదు, కన్నదిన్ని కాదు, అయితే కలిగినది.

Proceeding, pró-cēd'ing, *n. s.* నడత, నడవడి, ప్రవర్తన, కార్యము, పని, వ్యవహారము, *s of a court, &c. చరిత్ర, గ్రంథము.

Proceeds, *n. s.* అయిన అయివజు, వచ్చిన రూకలు. I have sold the goods and sent the * herewith ఆసామాను అమ్మి అందులో వచ్చిన రూకలను యిందుతోకూడా పంపినాను.

Process, prŏć'ess, *n. s.* క్రమము, పద్ధతి. the * in which pearls are formed is curious ముత్యాలు పుట్టేక్రమము చోద్యముగా వున్నది. what is the * of making indigo? నీలిమందు చేసే క్రమమేమి. in * of time కాలక్రమేణ. in law వ్యవహార క్రమము. or warrant ఆజ్ఞాపత్రిక. A proces verbal (French) వాఙ్మూలము.

Procession, prŏ-ćesh'on, *n. s.* వూరేగింపు, సవారి, ఉత్సవము. funeral * పీనుగను యెత్తుకొని పోవడము.

To Proclaim, prŏ-clām', *v. a.* చాటించుట, ప్రకటన చేసుట.

Proclaimed, *adj.* చాటించిన, ప్రకటనచేయబడ్డ.

Proclamation, proc-la-mā'shon, *n. s.* చాటింపు, ప్రకటన కాకితము.

Proconsul, prŏ-con'sul. *n. s.* రోమా దేశములో వొకవిధమైన దేశాధిపతి.

To Procrastinate, prŏ-crash'ti-nāte, *v. a.* అలస్యముచేసుట, జరుపుట. నేడు రేపని జరుపుట.

Procrastination, prŏ-cras-ti-nā'shon, జరపడము, అలస్యము చేయడము.

Procreant, prō'cré-ant, *adj.* ఉత్పాదకమైన, జనకమైన.

To Procreate, prō'cré-āte, *v. a.* కలగచేసుట, ఉత్పత్తిచేసుట.

Procreation, prŏ-cré-ā'shon, *n. s.* generation; production ఉత్పత్తి, సంతానము. the work of * రతి, సంభోగము. the * of birds is chiefly in the spring పక్షులు ముఖ్యముగా వసంతకాలములో గుడ్లను పెట్టుతవి.

Procreative, prō'cré-a- tive, *adj.* ఉత్పాదకమైన. జనకమైన.

Proctor, proc'tor, *n. s.* నిర్వాహకుడు, గుమస్తా, వకీలు. the magistrate of an university అధికారి.

Procurable, prŏ-cum'bent, *adj.* బోర్లగా వుండే.

Procurable, prŏ-cūr'a-ble, *adj.* దొరికే, చిక్కే. that book is not now * ఆ పుస్తకము యిప్పుడు చిక్కదికాదు.

Procuration, *n. s.* యేర్పాటు, బందోబస్తు.

Procurator, proc-ū-rā'tor, *n. s.* కార్యనిర్వాహకుడు. గుమస్తా, వకీలు

To Procure, prŏ-cūre', *v. a.* సంపాదించుట, జాగ్రత చేసుట.

To Procure, prŏ-cūre', *v. n.* బడవాతనముచేసుట.

Procured, *adj.* సంపాదించిన, ఆర్జించిన.

Procurer, prŏ-cūr'ĕr, *n. s.* సంపాదించేవాడు, ఆర్జించేవాడు or pimp బడవా.

Procuress, prŏ-cūr'ess, *n. s.* కుంటెనకత్తె, దూతిక.

Procuring, *n. s.* సంపాదన, ఆర్జన.

Prod, *n. s.* a small pin straw or peg పుల్ల, పుడక.

Prodigal, prod'i-gal, *adj.* అతివ్యయముచేసే. దుర్వ్యయముచేసే, దూబరదిండియైన.

Prodigal, prod'i-gal, *n. s.* అతి వ్యయముచేసేవాడు, దుర్వ్యయముచేసేవాడు, దూబరదిండి.

Prodigality, pro-i-gal'i-ty, *n. s.* అతివ్యయము, దుర్వ్యయము, దూబరదిండి తనము.

Prodigally, *adv.* అతివ్యయముగా. దుర్వ్యయముగా, దూబరదిండితనముగా.

Prodigious, prŏ-dig'us, *adj.* అద్భుతమైన, బ్రహ్మాండమైన.

Prodigious, prŏ-dig'us, *interject.* ఓయబ్బా.

Prodigiously, prŏ-dig'us-ly, *adv.* అద్భుతముగా, బ్రహ్మాండముగా.

Prodigy, prod'i-gy, *n. s.* ఉత్పాతము. he is * of learning వాడు చదువులో వుత్పాతపిండము.

To Produce, prŏ-dūće', *v. a.* to offer to the view చూపుట, అగుపరచుట. It *s a very curious appearance అది వొకవింతగా అగుపడుతున్నది. she *d her child to me బిడ్డను తెచ్చి నాకు చూపినది. the marriage *d a quarrel ఆ పెండ్లివల్ల వొక కలహము పుట్టినది. he *d his witnesses తన సాక్షులను తెచ్చి హాజరు చేసినాడు. this field *d nothing last year పో[illegible] సంవత్సరము యీ చేను పండలేదు. It is calculated to * a bad effect యిది చెరుపును తెచ్చేటట్టుగా వున్నది. or to bear కనుట, కలగచేసుట. the cow *d a calf ఆ యావు వొక దూడను వేసినది. land that *s salt వుప్పు పండే భూమి. he *d a poem అతడు వొక కావ్యమును చెప్పినాడు, రచించినాడు. In Mathematics నిడుపు చేసుట. he *d the line ఆ గీతను యింకా నిడుపు చేసినాడు.

Produce, prod'ūće, *n. s.* ఫలము. the * of the land ఉత్పత్తి, పంట. of a tree కాపు. he kept fowls and sold the * కోళ్లను పెట్టుకొని పిల్లలను అమ్మినాడు.

Produced, *adj.* సంభవించిన, కలిగిన. fruit * on

that tree ఆ చెట్టున కాచినకాయ. the money * by this sale యీ అమ్మకములో వచ్చిన రూకలు.

Producible, *adj.* అగుపరచతగిన.

Product, prod'uct, *n. s.* In Arithmetic లబ్ధము, రాశి. of a field పంట, ఫలము. gross * యిరువారము, ఉభయరాశి.

Production, pro-duc'shon, *n. s.* ఫలము. ఉత్పత్తి. this is a curious * యిది వింతైనది. after the * of the money రూకలు తెచ్చి చూపిన తరువాత. the *s of the earth భూమిలో అయ్యేవి. the *s of nature ప్రపంచములో పుట్టే వస్తువులు. ఈశ్వర సృష్టి. vegetable *s చెట్లు, చేమలు. silk is an animal * పట్టు, పురుగులో పుట్టేటిది. that book is a remarkable * అది వింతైన గ్రంథము. a literary * గ్రంథము, ప్రబంధము. the *s of art మనుష్య నిర్మితమైన వస్తువులు.

Productive, pro-duc'tive, *adj.* కలగచేసే, ఉత్పాదకమైన, ఫలకరమైన. this land is very * యీ భూమి బాగా పండేటిది, ఫలించేటిది. gambling is * of disputes జూదము కలహామును కలగచేసేటిది, జూదముచేత కలహాలు పుట్టుతవి.

Productiveness, *n. s.* ఫలకరత్వము. from the * of this land యిది బాగా ఫలించే భూమి గనుక.

Proem, prō'em, *n. s.* అవతారిక, పీఠిక.

Profanation, prof-a-nā'shon, *n. s.* అపవిత్రము చేయడము, అశుచిచేయడము. irreverence to holy things or persons అపచారము, అపరాధము.

Profane, pro-fāne', *adj.* impious అపచారమైన. a * man మత దూషకుడు, అపచారపడ్డవాడు. he made * remarks దూషణగా కొన్ని మాటలు చెప్పినాడు. he is a * fellow వాడు దుష్టుడు. దూషకుడు. the letter was carefully concealed from * eyes ఆ జాబును పామరులకు చూపకుండా బహుపదిలముగా దాచినాను. or secular లౌకిక. they abstain from * reading on Sundays ఆదివారమందు లౌకిక గ్రంథములను చదవకమానుతారు. Bramins consider Hindustani and English to be * languages బ్రాహ్మణులు హిందూస్తానీ యింగ్లీషు భాషలను అపరిశుద్ధముగా యెంచుతారు. In 2. Tim. 2, 16. అశుచి † A †.

To Profane, pro-fāne', *v. a.* చెరుపుట, అపవిత్రము చేసుట, అశుచిచేసుట. he *d the temple గుడిలో అపచారము చేసినాడు.

Profaned, *adj.* అపవిత్రమైన, అశుచియైన. భ్రష్టచేయబడ్డ.

Profanely, pro-fāne'ly, *adv.* అపవిత్రముగా, అశుచిగా, అపచారముగా.

Profaneness, pro-fāne'ness, **Profanity,** *n. s.* అపచారము, అపవిత్రము.

To Profess, pro-fess', *v. a.* చెప్పుట, అనుట, బాహాటముగా చెప్పుట. those who * themselves house keepers గృహస్థుల మని పేరు పెట్టుకొన్నవాండ్లు. a monk *es poverty సన్యాసి దరిద్రుడని పేరు పెట్టుకొని తిరుగుతాడు. they * Christianity తాము క్రీస్తీయులవాం డ్లంటారు. I do not * Sanscrit నాకు సంస్కృతము వచ్చునని చెప్పను. these people * the Musulman faith తాము తురకమతస్థులని చెప్పుతారు. he *es medicine వైద్యవృత్తిలో వున్నాడు. he *es the law లాయరు వుద్యోగములో వున్నాడు. he *es to be my friend నా స్నేహితు డంటాడు. I do not * to know నేను యెరుగుదు ననను.

To Profess, pro-fess', *v. n.* (take the vows) సన్యసించుట.

Professed, *adj.* బాహాటమైన, ప్రసిద్ధమైన. a * monk సన్యాసి. he is a * scholar అతడు ప్రసిద్ధమైన పండితుడు. they are * merchants వాండ్లు ప్రసిద్ధమైన వర్తకులు. a * painter చిత్రము వ్రాసే వృత్తిలో వుండేవాడు. a * thief బాహాటమైన దొంగ. పచ్చిదొంగ. a * Christian క్రీస్తియుడ మతస్థుడని పేరు పెట్టుకొని తిరిగేవాడు.

Professedly, pro-fess'ed-ly, *adv.* బాహాటముగా, ప్రసిద్ధముగా. he * has travelled to Benares కాశీకి పోయినా నంటాడు. he * believes this నమ్మినా నంటాడు.

Profession, pro-fesh'on, *n. s.* వృత్తి, ఉద్యోగము, మతము. I believed his *s of friendship స్నేహితుడని అన్నమాటలను నమ్మినాను. mere *s are of no good వట్టి వాగ్దత్తములు పనికిరావు. the Christian * క్రీస్తీయుల మతము. Physic and law వైద్యము, ధర్మశాస్త్రము. the learned *s, that is Divinity వేదాంతము. the sacred * గురువృత్తి, పాదిరివృత్తి. dancing girls are prostitutes by * భోగమువాండ్లు వదుచుకొని బ్రతకడము ప్రసిద్ధమే.

Professional, pro-fesh'on-al, *adj.* వృత్తి సంబంధ

మైన, వ్యవహార సంబంధమైన. a * man శాస్త్రజ్ఞుడు, యిది ముఖ్యముగా డాక్టరు, లాయరు. యింజినీరు, వీండ్లకు చెల్లుతున్నది.

Professionally, *adv* ఉద్యోగముమట్టి, వృత్తినిబట్టి, వ్యవహారమునుబట్టి.

Professor, pró-fes'or, *n. s.* a learned teacher పండితుడు. a * of Christianity క్రీస్తియమత స్థుడు.

Professorship, *n. s.* పండితత్వము, గురుధర్మము. He obtained a * వుపాధ్యాయత్వము పొందినాడు.

To Proffer, prof'fĕr, *v. a.* యివ్వవచ్చుట, ఉద్యుక్తమౌట, యత్నపడుట. he *ed me his horse తన గుర్రాన్ని నాకు యివ్వవచ్చినాడు.

Proffer, prof'fĕr, *n. s.* యివ్వరావడము, యత్నము. See Offer.

Proficiency, pró-fish'en-ćy, *n. s.* ప్రవీణత, నిపుణత, యోగ్యత.

Proficient, pró-fish'ent, *n. s.* ప్రవీణుడు, వ్యుత్పన్నుడు, నిపుణుడు. he is a poor * in English యింగ్లీషులో నిండా తెలిసినవాడు కాడు.

Profile, pró-fīle', *n. s.* అర్ధముఖము. the queen's face upon a rupee is a * రూపాయిమీద వుండే రాణియొక్క ముఖము అర్ధ ముఖము.

Profit, prof'it, *n. s.* ఫలము, లాభము, ఆదాయము, ప్రయోజనము, ఉపయోగము. I had the * of his advice అతను బుద్ధిచెప్పడమనే లాభము నాకు కలిగినది. he derived no * from this medicine యీ మందువల్ల వాడికి గుణము లేదు.

To Profit, prof'it, *v. a.* ఫలముచేసుట. లాభము చేసుట, ఉపయోగించుట. this medicine *ed him nothing యీ మందువల్ల వాడికి యేమిఫలములేదు, గుణములేదు.

To Profit, prof'it, *v. n.* ఫలకరమౌట, లాభమౌట. ఉపయోగమౌట. I *ed by his advice వాడు చెప్పిన బుద్ధి నాకు లాభమైనది.

Profitable, prof'it-able, *adj.* సఫలమైన, లాభమైన. ఉపయోగమైన, ప్రయోజకమైన.

Profitably, prof'it-ab-ly, *adv.* సఫలముగా, సార్థకముగా.

Profitless, prof'it-less, *adj.* నిష్ఫలమైన, నిరర్థకమైన.

Profligacy, *n. s.* పోకిరితనము, దుర్మార్గము, భ్రష్టత్వము.

Profligate, prof'li-gāte, *adj.* పోకిరియైన, దుర్మార్గుడైన, భ్రష్టుడైన.

Profligate, prof'li-gāte, *n. s.* పోకిరి, దుష్టుడు, దుర్మార్గుడు.

Profound, pró-foŭnd', *adj.* గంభీరమైన, అగాధమైన * grief అతివ్యాకులము. with * silence మిక్కిలి నిశ్శబ్దముగా. a * treatise అతిగూఢార్థముగల గ్రంథము. a * scholar అతిపండితుడు. * darkness గాఢాంధకారము. or humble అతిదీనమైన, వినయమైన. he stated this with * submission అతి వినయ విధేయముగా మనవి చేసుకొన్నాడు. * hypocrisy అతికపటము.

Profound, pró-foŭnd', *n. s.* లోతు, అగాధము.

Profoundly, *adv.* అత్యంతముగా, మిక్కిలి, మహా. he was * afflicted వాడికి అతివ్యసనము కలిగినది.

Profundity, pró-fun'di-ty, *n. s.* గాంభీర్యము, అగాధత్వము.

Profuse. pró-fūse', *adj.* అమితమైన, అపరిమితమైన, విస్తారమైన. * sweat అతిచెమట విస్తారమైనచెమట.

Profusely, *adv.* అమితముగా, అపరిమితముగా, విస్తారముగా.

Profuseness, pró-fūse'ness, *n. s* అమితము, అపరిమితము. from the * of the sweat చెమట అధికముగా వుండుటవల్ల.

Profusion, pró-fū'zhon, *n. s.* దూబరదిండితనము, దుర్వ్యయము, అపరిమితము.

To Prog, prog, *v. a.* కొల్లబెట్టుట, అపహరించుట.

Prog, prog, *n. s.* దోపుడు, తిండి, యిది నీచమాట.

Progenitors, *n s.* కూటస్థులు, పెద్దలు, పూర్వీకులు.

Progeny, proğ'é-ny, *n. s.* సంతతి, సంతానము.

Prognosis, *n. s.* పరిభాష. W. p. 510. లక్షణము.

Prognostic, prog-nos'tic, *n. s.* భవిష్యత్సూచన. ముందరి యేమ్యము.

To Prognosticate, prog-nos'ti-cāte, *v a.* ముందరి యేమ్యమును చెప్పుట. రాబొయ్యే దాన్ని సూచించుట. from this heat we may * rain యీ యెండచేత వర్షము వచ్చునని వూహించవచ్చును.

Prognostication, prog-nos-ti-cā'shon, *n. s.* పూర్వ సూచన, ఏమ్యము. the *s of astrologers జోస్యము.

Prognosticator, prog-nos'ti-cāt-or, *n.s.* దైవజ్ఞుడు, భావిదర్శకుడు. D'R. In Isa. 47. 13.

Programme, *n. s.* ప్రకటన.

Progress, prog'ress, *n.s.* గతి, గమనము, పోవడము. ముందు నడవడము, అభివృద్ధి. the work made great * వని బాగా సాగినది, జరిగినది. the rise and * పుట్టుపూర్వోత్తరము. The Pilgrim's * యాత్రా పరుడి సంచారము. a royal * సపరివార ముగా రాజు చేసే దేశ యాత్ర.

Progression, prō-gresh'on, *n. s.* గతి, గమనము.

Progressive, prō-gres'sive, *adj.* క్రమమైన. the * improvement of the estate ఆ యాస్తియొక్క క్రమమైన అభివృద్ధి. ఆ యాస్తి నానాటికి పెరగ డము.

Progressively, prō-gres'sive-ly, *adv.* క్రమముగా, నానాటికి.

To Prohibit, prō-hib'it, *v. a.* నిషేధించుట, కూడ దనుట, వద్దనుట.

Prohibited, *adj.* నిషేధించబడ్డ. Polygamy is a malum in se, not every where a malum prohibitum: coining is a malum prohibitum, not a malum in se: murder is a malum in se as well as a malum prohibitum.

Prohibition, prō-hi-bish'on, *n. s.* నిషేధము, కూడ దనడము, కారాదనడము.

Prohibitive, Prohibitory, prō-hib'i-tor-y, *adj.* నిషేధించే. a * clause నిషేధించే సూత్రము.

To Project, prō-ject', *v. a.* యుక్తి చేసుట, యోచించుట, చాచుట. the elephant *ed its trunk ఏనుగ తొండమును చాచినది. the tree *s its branches over the wall ఆ చెట్టుయొక్క కొమ్మలు గోడమీదికి పారివున్నవి. he *ed a school వొక పల్లె కూటము పెట్టవలెనని యోచించినాడు.

To Project, prō-ject', *v. n.* ముందుకు పొడుచుకొని వచ్చుట, ముందరికివచ్చి వుండుట, పైకి బయలుదేరి వుండుట, ఉబుకుగా వుండుట. the nose *s from the face ముఖములో ముక్కు యెత్తుగా వున్నది. the pole *s from the palankeen పాలకిలోనుంచి దండె ముందరికి వచ్చి యున్నది. this land *s into the sea ఆ భూమి సముద్రములోకి పొడుచుకొని పోయివున్నది. the teeth of an elephant * ఏనుగ దంతములు ముందరికి పొడుచుకొనివస్తవి. the bastion *s into the ditch ఆ బురుజు అగడ్తలో ముందుకు వచ్చివున్నది.

Project, proj'ect, *n. s.* యుక్తి, యోచన, ఉపాయము, యత్నము.

Projected, *adj.* యుక్తి చేసిన, యోచించిన.

Projectile, prō-ject'ile, *n. s.* విసిరివేయడానకు అర్హమైన వస్తువు, అనగా రాళ్ళు బాణములు గుండ్లు మొదలైనవి. the science of *s ప్రక్షేపశాస్త్రము, అనగా గుండ్లు మొదలైన వాటిని గురి పెట్టివేసే శాస్త్రము. stones and other *s రాళ్ళున్ను యింకా విసిరివేయడానకు యోగ్యమైనవిన్ని.

Projecting, *adj.* ముందరికి పొడుచుకొనివచ్చే a palankeen has a * pole పల్లకికి దండె ముందరికి పొడుచుకొని వుంటున్నది. an elephant has * tusks ఏనుగలకు దంతములు ముందరికి పొడుచు కొని వున్నవి.

Projection, prō-jec'shon, *n. s.* ముందరికి పొడుచు కొని రావడము.

Projector, prō-ject'or, *n. s.* యుక్తులువన్నేవాడు, అభూతకల్పనలు చేసేవాడు. in trade, See adventurer.

Prolegomena, *n. s.* కావ్యమును గురించి వ్యాఖ్యాత చెప్పిన అవతారిక.

Prolific, prō-lif'ic, *adj.* ఫలోత్పాదకమైన, విస్తార ముగా ఫలించే, బిడ్డలుకనే, పిల్లలు పెట్టే. a pig is very * పంది విస్తారము పిల్లలు వేసేటిది. * land బాగా ఫలించే భూమి. a * author పుంఖాను పుంఖ ముగా చెప్పే కవి.

Prolificacy, *n. s.* అభివృద్ధి. the * of the potato is astonishing పురలగడ్డల అభివృద్ధి యింతంతకాదు, ఒకటి నూరౌతున్నది.

Prolix, prōlix', *adj.* అతిదీర్ఘమైన, జాలుగావుండే. for fear of being * I will omit the details గ్రంథ బాహుళ్యము కాకుండా సంక్షేపముగా చెప్పు తాను.

Prolixity, prō-lix'i-ty, *n. s.* అతిదీర్ఘత. from the * of this story యీ కథ మహా పొడుగైనది గనుక. on account of the * of the book గ్రంథ బాహు ళ్యమువేత, గ్రంథవిస్తర భయాత్.

Prologue, prol'og, *n. s.* పూర్వరంగము, నాంది, ప్రస్తావన.

To Prolong, prō-long', *v. a.* వృద్ధిచేసుట, నిడివి చేసుట, పెంచుట. medicines are given to * life ఆయుర్వృద్ధికి ఔషధములు యివ్వబడుతవి. he *ed his studies చదువును వృద్ధిచేసినాడు. he *ed his journey మరి దూరము పోయినాడు.

Prolongation, prol-ong-gā'shon, *n. s.* వృద్ధి, నిడం

ఖము, పొడుగుచేయడము. on account of the * of the period కాలము విడంబము అయినందున.

Prolusion, prō-lū'zhon, *n. s.* అవతారిక.

Promenade, *n. s.* వచారిచేయడము. వచారిచేసే బయలు. మైదానము.

To Promenade, *v. n.* వచారిచేసుట.

Prominence, prom'i-nence, **Prominency**, *n. s.* ఉబ్బు. యెత్తు. ఔన్నత్యము. on account of the * of this bill యీ కొండయొక్క ఔన్నత్యము వల్ల, యీ కొండ పొడుగైనందువల్ల. in his poem he gave * to this marriage వాడి కావ్యములో యీ పెండ్లిని విశేషముగా చెప్పినాడు.

Prominent, prom'i-nent, *adj.* ఉబ్బైన, యెత్తైన, ఉన్నతమైన, ముఖ్యమైన. a man of * features గరుడ ముక్కు గలవాడు. he occupied a * place at the feast ఆ విందులో వాడు ముఖ్యుడై వుండినాడు.

Prominently, *adv.* ముఖ్యముగా, ఔన్నత్యముగా.

Promiscuous, prō-mis'cū-us, *adj.* సంకరమైన. మిశ్రమమైన. a * or common fellow సామాన్యుడు.

Promiscuously, *adv.* సంకరముగా, మిశ్రమముగా.

Promise, prom'ise. *n. s.* మాట. వాగ్దత్తము. he kept his * ఆడినమాటను ప్రకారముచేసినాడు. he broke his * ఆడినమాట తప్పినాడు. a boy of great * ముందుకు వచ్చే పిల్లకాయ.

To Promise, prom'ise, *v. a.* మాటయిచ్చుట, వాగ్దత్తముచేసుట. he *d himself success జయింతునను కొన్నాడు.

Promised, *adj.* మాటయిచ్చిన, వాగ్దత్తముచేసిన.

Promising, *adj.* ముందుకువచ్చే, కాగల. it was a * morning but the day turned foul తెల్లవారి పోయిగా వుండినది గాని మధ్యాహ్నము మీద చినుకు చిత్తడిగా వుండెను. it is a * season యీ సంవత్సరము సురక్షితముగా వుండును.

Promissory, prom'is-or-y, note పత్రము.

Promontory, prom'on-tor-y, *n. s.* నాలికె ఆకారముగా సముద్రములోకి పోయి వుండే భూమి.

To Promote, prō-mōte', *v. a.* వృద్ధిచేసుట, పొడిగించుట, హెచ్చించుట. the king *d him రాజు అతణ్ని ముందుకు తెచ్చినాడు.

Promoted, *adj.* అభివృద్ధికైన.

Promoter, *n. s.* అభివృద్ధిచేసేవాడు, వృద్ధిపొందించేవాడు.

Promotion, prō-mō'shon, *n. s.* అభివృద్ధి, పొడిగించడము, పొడగడము. after his * అతనికి వుద్యోగము పొడిగిన తరువాత.

Prompt, promt, *adj.* ఉద్యుక్తమైన, సిద్ధమైన, జాగ్రతగల, చురుకుగల, రంజకమైన. * payment తక్షణము చెల్లించడము. a * wit రంజకమైన బుద్ధి. I paid * obedience to your orders తమ ఆజ్ఞ ప్రకారము తక్షణము జరిగించినాను.

To Prompt, promt, *v. a.* అందిచ్చుట, యెత్తిచ్చుట, ప్రేరేపించుట, బోధించుట. Love *ed him to do this ఆశచేత ప్రేరితుడై దీన్ని చేసినాడు. I will * your memory నీకు జ్ఞాపకము చేస్తాను. Do not * him in repeating the lesson పాఠము అప్పగించడములో వానికి యెత్తి యివ్వవద్దు.

Prompter, promt'ěr, *n. s.* యెత్తిచ్చేవాడు, జ్ఞాపకము చేసేవాడు, బోధించేవాడు.

Promptitude, promt'i-tūde, *n. s.* త్వర. శీఘ్రము, జాగ్రత.

Promptly, *adv.* శీఘ్రముగా తక్షణము, తెవ్వున.

Promptness, *n. s.* త్వర, శీఘ్రము, జాగ్రత. with * అతిజాగ్రతగా.

To Promulgate, prō-mul'gāte, **To Promulge**, prō-mulge', *v. a.* చాటించుట, ప్రకటన చేసుట, ప్రచురము చేసుట, ప్రసిద్ధము చేసుట.

Promulgation, prom-ul-gā'shon, *n. s.* ప్రకటన. చాటింపు.

Prone, prōne. *adj.* eager ఇచ్ఛగల, వాంఛగల. these children are * to fight ఆ పిల్లకాయలు జగడమాడడానకు వుద్యుక్తులై వున్నారు. one who is * to sin పాపరతుడు. lying on the face బోర్లపడివుండే.

Proneness, prōne'ness, *n. s.* ఇచ్ఛ, వాంఛ.

Prong, prong, *n. s.* ముల్లు, శూలము. a fork with three *s త్రిశూలము, మూడు మొనలుగల ముల్లు a stick with two *s వంగలకర్ర.

Pronominal, pro-nom'i-nal, *adj.* సర్వనామ సంబంధమైన.

Pronoun, prō'noun, *n. s.* సర్వనామము. I, thou, he, she, it నేను, నీవు, వాడు, ఆమె, అది మొదలైనవి.

To Pronounce, prō-nounce', *v. a.* ఉచ్చరించుట, పలుకుట, చెప్పుట, విధించుట, నిర్ణయించుట. he

*d sentence తీర్పు చెప్పినాడు, తీర్పు విధించినాడు. he *d this word wrong యీ మాటను తప్పుగా వుచ్చరించినాడు. he *d this to be wrong యిది తప్పని విధించినాడు.

Pronunciation, prō-nun-shi-ā'shon, *n. s.* ఉచ్చారణ పలుకుబడి.

Proof, prûf, *n. s* Trial, Essay. శోధన, పరీక్ష. full evidence. ప్రమాణము, సాక్షి, దృష్టాంతము, రుజువు. firmness దార్ఢ్యము, అభేద్యత్వము. this is a * of fever యిది జ్వరలక్షణము. this is a * of your folly నీ లక్షణము యిదే. I met with many *s his kindness ఆయన నాకు నిండా వుపకారములు చేసివున్నారు. a sword of * పరీక్షకు నిలిచినకత్తి, అతిశ్రేష్ఠమైన కత్తి. in printing a sheet for correction అచ్చు వేయడములో తప్పు వొప్పులు చూడడానకై వొకతేప అచ్చువేసినది.

Proof, prûf, *adj.* అభేద్యమైన, దార్ఢ్యమైన. this is * against balls: or bullet * యిది గుండ్లకు కదిలేదికాదు, యిది గుండ్లకు అభేద్యము. he was * to bribes and flattery లంచానికి స్తోత్రానికి లొంగేవాడుకాడు. Leather is water * తోలులో నీళ్లు కారదు, తోలుకు నీళ్లు లక్ష్యములేదు. some assert that red-wood is fire * చేవమానికి నిప్పుభయము లేదని కొందరు అంటారు. * spirit పరీక్షకు నిలిచిన సారాయి. a fire * chamber అగ్నిభయము లేని యిల్లు.

To Prop, prop, *v. a.* పోటుయిచ్చుట, ముట్టుయిచ్చుట, ఆనిక పెట్టుట. he *ed his mother as she was falling తల్లి పడకుండా ఆనుకొన్నాడు. he *ed up the table with stones ఆ మేజకు రాళ్లను యెత్తడము పెట్టినాడు. they *ed up the walls with bamboos గోడకు వెదురుబొంగులను పోటు పెట్టినారు. he called four witnesses to * up his cause తనవ్యాజ్యమును నిగ్గించడానకు నలుగురు సాక్షులను తెచ్చినాడు.

Prop, prop, *n. s.* పోటు, ఆనిక, ఆధారము, ఆసాము, he was the *s of his family అతని కుటుంబమునకు అతనే ఆధారముగా వుండెను. or peg in versification పాదపూరణము.

To Propagate, prop'a-gāte, *v. a.* ఉత్పత్తిచేసుట, వృద్ధిచేసుట, వ్యాపింపచేసుట. they * the sugar cane by slips చెరుకుతుంటలను నాటి వృద్ధిచేస్తారు. they *d thier religion in that country ఆ దేశములో తమమతమును అభివృద్ధి చేసినారు. Thus error is *d యిట్లా తప్పుమాట అంతటా వ్యాపించినది. This disease is *d by dirtiness కశ్మలము చేత యీ రోగము ప్రబలమైనది.

To Propagate, prop'a-gāte, *v. n.* ఉత్పత్తియౌట, వృద్ధియౌట, వ్యాపించుట, విస్తరించుట. they *d in this country వాండ్లు యీ దేశములో ప్రబలమైనారు, విస్తరించినారు. errors * by time కొంతకాలానికి అబద్ధములు వొకటికి నాలు గవుతవి.

Propagation, prop-a-gā'shon, *n. s.* ఉత్పత్తి కావడము, వృద్ధికావడము, వ్యాపించడము. the Society for the * of Christian Knowledge క్రీస్తుమతాభివృద్ధికొరకై నియమించబడ్డసభ.

Propagator, *n. s.* వృద్ధిచేసేవాడు, వ్యాపింప చేసేవాడు.

To Propel, prō-pel', *v. a.* ముందరికి తోసుట, ముందరికి నెట్టుట. this vessel is propelled by steam యీ వాడను పొగ తోసుకొని పోతున్నది, యీ వాడ పొగచేత పోతున్నది.

Propensity, prō-pens'i-ty, *n. s.* ఇచ్ఛ, అభిలాష, వాంఛ, స్వభావము. dogs have a * to howl when the moon shines చంద్రుణ్ని చూచి మొరగడము కుక్కలకు స్వభావమును. people who indulge in drinking have a * to quarrel తాగుబోతులకు జగడమాడేది స్వభావము.

Proper, prop'ĕr, *adj.* తగిన, యుక్తమైన, యోగ్యమైన, స్వకీయమైన, సొంత. this is very * యిది యుక్తమే. this is not * యిది తగదు. this is not a * word యిది మంచిమాట కాదు. this is not a * Telugu word యిది అచ్చ తెలుగుమాట కాదు. In its * place స్వస్థానమునందు. the carriage was kept not in the * place but in the garden బండి వుండవలసినచోట కాకుండా తోటలో పెట్టివుండినది. this is not your * business యిది నీ సొంతపని కాదు. the * meaning of the word ఆ మాటయొక్క నిజమైన అర్థము. a * name పెట్టుపేరు. to think proper ఆలోచించుట. Do as you think * నీకు యెట్లా యుక్తమో అట్లా చెయ్యి. he thought * to get drunk and beat his wife తాగి పెండ్లాన్ని కొట్టడము మంచి దనుకొన్నాడు. యోగ్యమనుకొన్నాడు. In Hindustan * అచ్చ హిందుస్తాని దేశములో, In the Western or * Roman Empire (here it means original) అచ్చ

రోమను దేశములో, అనాది రోమనుదేశములో, మొదటి రోమనుదేశములో.

Properly, prop'ĕr-ly, *adv.* యుక్తముగా, న్యాయముగా, సరిగ్గా, బాగా. this bird is not * a hawk యీ పక్షి సరిగా డేగకాదు, డేగవంటిది.

Property, prop'ĕr-ty, *n. s.* quality స్వధర్మము, స్వభావము, గుణము, ప్రభావము. estate, సొత్తు. ఆస్తి, యిస్తున. a * tax కలిమిదండుగ. 4 v. ownership స్వామ్యము. భార్యత. a theatrical term నాటకశాలలో వుండే బల్లలు, కవిచీలు, కుర్చీలు, వుడుపులు, తొడుపులు మొదలైన సామానులు. the blighting * of the moon కీడింపచేసే గుణము. what are the properties of castor-oil? ఆముదము యొక్క ప్రభావమేమి.

Prophecy, profĕ'-ĉy, *n. s.* కాలజ్ఞానము, నడవబోతున్నదన్నమాట సంభవించబోతున్నదన్నమాట his * proved false వాడు నడవబోతున్నదన్నది అబద్ధమాయెను.

To Prophesy, prof'ĕ-sy, *v. a.* రాబోయ్యేదాన్ని ముందుగా చెప్పుట, భవిష్యత్తును తెలియచేసుట, from this heat we may * rain యీ యెండను చూస్తే వర్షమువచ్చేటట్టు వున్నది. I prophesied that this would happen యిట్లా కాబోతున్నదని మును పే అంటిని, But in 1 Cor. XIII. 9. and in 1. Sam. X. 6. it means as in Matt. 26, 68. ప్రకటనచేసుట, చాటించుట, యెరుకచేసుట. to make known A † says in Matt. 26. 68. గణయత్వం అన్యభర్తంకథయ.

Prophet, prof'et, *n. s.* భవిష్యత్తును చెప్పేవాడు, విష్యమును చెప్పేవాడు, నడవబోయ్యేదాన్ని చెప్పే గురువు, మహాత్ముడు, ముందుగా చెప్పేవాడు, భవిష్యద్వాచకుడు. Sanscrit Psalms 105. verse 15. భవిష్యద్వాదిః. A † మహాత్ముడు (H † in running title.) See Kittos Cyclop. vol. 2. p. 564, top. he cites Exod. As this word has no unexceptionable rendering, adopt the Hebrew *Nabi*.

Prophetess, prof'et-ess, *n. s.* భవిష్యత్తును చెప్పే స్త్రీ విష్యమును చెప్పేటిది, నడవబోయ్యేదాన్ని చెప్పే మహాత్మురాలు.

Prophetic, pro-fet'ic, **Prophetical**, pro-fet'ic-al, *adj.* భవిష్యత్తును చెప్పే విష్యమును తెలియచేసే, నడవబోయ్యేదాన్ని చెప్పే. his words were prophetical అతను చెప్పిన ప్రకారము సంభవించినది, అతడు అన్నట్టే నడిచినది. a * book భవిష్యత్తును చెప్పే గ్రంథము. the prophetic sense of a verse గూఢార్థము, ఉత్తరార్థము.

Prophetically, *adv.* విష్యముగా, నడవబోతున్నదని.

Prophylactic, prof-y-lac'tic, *adj.* రోగము రాని య్యకచేసే, కాపైన, రక్షైన.

Propinquity, prŏ-ping'qŭi-ty, *n. s.* nearness సామీప్యత.

To Propitiate, prŏ-pish'yāte, *v. a.* శాంతిచేసుట, అనుగ్రహము పుట్టేటట్టు చేసుట, అనుకూలపరచుకొనుట, వశ్యము చేసుకొనుట. he *d the god with praise స్తోత్రముచేత దేవుడు ప్రసన్నమయ్యేటట్టు చేసినాడు. he *d the judge with bribes and flattery లంచముచేతనున్ను ప్రియవచనములచేతనున్ను తగవరిని అనుకూల పరచుకొన్నాడు, లోపరచుకొన్నాడు. he gave his wealth to * the king రాజుకు అనుగ్రహము వచ్చేటందుకై తన ద్రవ్యమును యిచ్చినాడు. I did this to * him దీన్ని ఆయనకు ముఖోల్లాసముగా చేస్తిని.

Propitiated, *adj.* శాంతబడ్డ, అనుగ్రహము పుట్టేటట్టు చేయబడ్డ, అనుకూలబడ్డ, ప్రసన్నమైన. he was * with a bribe లంచానికి లోబడ్డాడు.

Propitiation, prŏ-pish-i-ā'shon, *n.s.* అనుగ్రహము, ప్రసన్నత, శాంతి, ప్రాయశ్చిత్తము. In Rom. 3. 25. ἱλαστήριον సహిష్ణుత్వము A†.

Propitiator, *n. s.* అనుగ్రహము పుట్టేటట్టు చేసేవాడు, శాంతి చేసేవాడు, పరిహారము చేసేవాడు.

Propitiatory, prŏ-pish'ya-tor-y, *adj.* అనుగ్రహము పుట్టించే, శాంతికరమైన, పరిహారమైన; ప్రాయశ్చిత్తమైన.

Propitious, prŏ-pish'us, *adj.* ప్రసన్నమైన, అనుకూలమైన, కృపగల, దయాళువైన. the weather was * for the journey ఆ కాలము ప్రయాణానికి అనుకూలమైనదిగా వుండెను.

Propitiously, prŏ-pish'us-ly, *adv.* ప్రసన్నముగా, అనుకూలముగా, కృపగా.

Proportion, prŏ-pōr'shon, *n. s.* ప్రమాణము, పొంకము, అంగు, పొంకాయింపు, దిట్టము. there is no * between the work done and the money charged ఆయన పని యెక్కడ పట్టినరూక లెక్కడ. what is the * of the girls to the boys in your school నీ పళ్లికూటములో పిల్లకాయలు యెంత మాత్రానికి పడుచులు యెంతమాత్రము వుందురు.

in * to తగినట్టుగా. his learning is in * to his age వాడి చదువు వాడి యీడుకు తగినట్టుగా వున్నది. at this marriage there was expended 1000 lb. of rice, 50 lb. of salt and every thing else in * యీ పెండ్లికి వెయ్యి వవున్ల బియ్యమున్ను యాభై వవున్ల వుప్పున్ను దానికి తగు కాటి సామానున్ను పట్టినది. he is liberal in * to his means కలిమికి తగిన కలవు చేస్తాడు. they were rewarded in * to their exertions వాండ్ల వాండ్ల కష్టమునకు తగుకాటి చిక్కినది. out of * to తగక. his head is out of * to his limbs వాడి వొళ్లు వుండే ప్రమాణమునకు తలనిండా పెద్దది. a woman of beautiful *s పొంకమైన అవయవములు గలది, అవయవ సౌష్టవము గలది. in arithmetic సమ రాశికము.

To Proportion, prò-pōr'shon, *v. a.* సరుదుట, సరి పరచుట, పొందికపరచుట, పొంకాయింపు చేసుట.

Proportionable, prò-pōr'shon-able, *adj.* తగిన, తగ్గ, సరియైన.

Proportionably, *adv.* తగినట్టుగా, తగ్గట్టుగా, సరిగ్గా. they are older than him and * more difficult to teach వాండ్ల వయస్సు యెంత అధికమో వాండ్లకు నేర్పడములో కష్ట మంత అధికముగా వున్నది.

Proportional, prò-pōr'shon-al, *adj.* తగిన, తగ్గ, సరియైన.

Proportionate, prò-pōr'shon-àte, *adj.* తగిన, తగ్గ, సరియైన.

Proportioned, *adj.* తగిన, తగ్గ, సరియైన, పొంకమైన. well * అందాయత్తైన, పొంకమైన. ill * వికార మైన.

A Propos, *adv.* సమయానికి, అదునుకు. he came very a propos సమయానికి వచ్చినాడు, అదునుకు వచ్చినాడు.

Proposal. prò-pōs'al, *n.s.* మాట, మనివి, యత్నము, యోచన. he made a * to buy the house ఆ యింటిని కొంటానని యత్నము చేసినాడు, ఆ యింటిని అడిగినాడు. I accepted his * వాడి మాటకు మెచ్చినాను, మాటను అంగీకరించినాను. he made a * for my daughter నా కూతురిని అడిగినాడు.

To Propose, prò-pōse', *v. a.* చెప్పుట, అనుకొనుట. they *d peace సమాధానము చేస్తామని మాట్లాడినారు. he *d an entertainment విందు చేస్తానన్నాడు, తలచినాడు. he *d marriage to her నన్ను పెండ్లి చేసుకొంటావా అని దాన్ని అడిగినాడు, he *d a doubt యీ సందేహానికి యేమి చెప్పుతావని అడిగినాడు. I will *you a question నిన్ను వొక మాట అడుగుతాను. in afflicting men God *s their good క్షేమమును చేయగోరి దేవుడు మనుష్యులను సంకట వరుస్తాడు.

To Propose, prò-pōse', *v. n.* యత్నపడుట, తలచుట, అనుకొనుట. I * to sleep there to-night యీ వేళ రాత్రి అక్కడ పండుకోవలెననుకొన్నాను.

Proposed, *adj.* యోచించిన, తలచిన, అనుకొన్న.

Proposition, prop-ò-sish'on, *n. s.* ప్రశ్న, ప్రసంగము, మహాగణిత మందు వొక పద్దు.

To Propound, prò-pound', *v. a.* అడుగుట, చెప్పుట, దీనికేమి గతి యని అడుగుట. to exhibit విశదపరచుట, తెలియచేసుట. It is easy to * a question but it is not as easy to solve it యీ సందేహము యెట్లా అని అడగడము సులభమేగాని దాన్ని నివారణ చేయడము సులభముకాదు.

Proprietary, *n. s.* అధికారి, స్వామి.

Proprietor, prò-prī'è-tor, *n.s.* యజమానుడు, కర్త.

Proprietress, *n. s.* యజమానురాలు.

Propriety, prò-prī'è-ty, *n. s.* మర్యాద, యోగ్యత, యుక్తము. a breach of * అమర్యాద, మోటసరసము.

To Propugn, prò-pūn', *v.a.* రక్షించుట, కాపాడుట.

Propugner, *n. s* a defender, రక్షించేవాడు, కాపాడేవాడు.

Prorogation, pror-ò-gā'shon, *n. s.* కొన్నాళ్లకు వెనక కానియ్యమని నిలిపి పెట్టడము.

To Prorogue, prò-rōg', *v. a.* నిలిపిపెట్టుట.

Prosaic, prò-sā'ic. *adj.* విరసమైన, జడ్డైన.

To Proscribe, prò-scrībe', *v. a.* నిషేధించుట, కూడదని విధించుట.

Proscribed, *adj.* భ్రష్టైన, నిషేధించబడ్డ, వెలివేయబడ్డ. a * criminal కన్నవాండ్లు కన్నచోట చంపవలసినదని ప్రచురము చేయబడ్డ నేరస్థుడు. house breakers are * పగలగొట్టి యింట్లో కొరబడే దొంగలను యేమి చేసినా నేరము లేదని ప్రసిద్ధము. onions are * to bramins వుల్లిగడ్డలు బ్రాహ్మణులకు నిషేధము. these customs are * among us మాలో యీ వాడుకలు కారాదు. novels are * to girls ఆడపిడుచులు శృంగార కావ్యములు చదవ

కాదు. education is * to Hindu women హిందూ స్త్రీలకు చదవడము వల్లకాదు.

Proscription, prō-scrip'shon, *n. s.* బహిష్కారము. చంపవలసినదనిగాని ఆ స్తిని కోసుకోవలసినదనిగాని చేసిన ప్రకటన.

Prose, prōze', *n. s.* వచనము, మాటలు గద్య. in plain * she won't marry him తెయ్యి మాట లెందుకు అది వాణ్ని పెండ్లి యాడదు.

To Prosecute, pros'é-cūte, *v. a.* పట్టుకొని పోరాడుట, జరిగించుట, నడిపించుట. he *d his studies for three years మూడు సంవత్సరములదాకా చదువును సాగించినాడు. to pursue by law వ్యాజ్యము చేసుట. he *d me నామీద ఫిర్యాదు చేసినాడు.

Prosecution, pros-é-cū'shon, *n. s.* జరిగించడము, నడిపించడము. or suit ఫిర్యాదు, వ్యాజ్యము. in the * of this affair యీ వ్యవహారమును జరిగించడములో.

Prosecutor, pros'é-cūt-or, *n. s.* ఫిర్యాది, ఫిర్యాదు చేసినవాడు, వాది.

Prosecutrix, *n. s.* ఫిర్యాదుచేసినస్త్రీ, ఫిర్యాదియైన స్త్రీ.

Proselyte, pros'é-lȳte, *n. s.* అన్యమతము చొచ్చినవాడు, అన్యమతములో ప్రవేశించినవాడు. I am now a * to your opinion తుదకు తమ అభిప్రాయమునకు లోబడ్డాను.

Proselytism, *n. s.* అన్యమతములో పడడము.

Prosodian, prō-sō'dyan, *n. s.* ఛందము తెలిసినవాడు.

Prosody, pros'ō-dy, *n. s.* ఛందస్సు.

Prospect, pros'pect, *n. s.* కనుపారేంతదూరము ఆశ, నమ్మిక, సూచన. there is a fine * from the top of this hill యీ కొండమీదనుంచి చూస్తే బహుదూరము కండ్లబడుతున్నది. he has another business in * వాడికి యింకొక ఆశవున్నది. he has no * of having children వాడికి బిడ్డలు కలగబోతారనే ఆశలేదు, నమ్మికలేదు. there is no * of his recovery వాడు బ్రతికేటాడ కానము. he has a dreadful * వాడికి యేమో బందవదబో తున్నది. there is every * of his coming వాడు అన్ని విధాలా వచ్చేగతిగా వున్నది. this will interfere with his *s యిది వాని మేలుకు చెరుపుగా వుండును.

Prospective, prō-spec'tive, *adj.* భావిమూచకమైన· కొంతదింత పొత్యాన్ని గురించిన. a * calculation ఉజ్జాయింపు. * arrangements ముందు జాగ్రతలు.

Prospectus, prō-spec'tus, *n. s.* చేయబోయ్యేదాన్ని గురించిన ప్రకటన.

To Prosper, pros'pĕr, *v. a.* వర్ధిల్లచేసుట, వృద్ధిపొందించుట, కృతార్థుణ్నిగా చేసుట. God *ed him దేవుడు అతణ్ని కృతార్థుణ్ని చేసినాడు.

To Prosper, pros'pĕr *v. n.* వర్ధిల్లుట, వృద్ధిపొందుట, బాగుపడుట, ముందుకువచ్చుట.

Prosperity, prosper'i-ty, *n. s.* శ్రేయస్సు, భాగ్యము కలిమి, సంపద, ఉచ్ఛ్రాయము.

Prosperous, pros'pĕro-us, *adj.* శ్రేయస్కరమైన, శుభకరమైన.

Prosperously, *adv.* చక్కగా, బాగా.

Porsperousness, *n. s.* శ్రేయస్సు, భాగ్యము, కలిమి, సంపద, ఉచ్ఛ్రాయము.

To Prostitute, pros'ti-tūte, *v. a.* చెరుపుట, భ్రష్టు చేసుట. she *s herself పడుచుకొంటున్నది, వ్యభిచరిస్తున్నది. she *s her daughter కూతురిని కూర్చియిస్తున్నది. he *s his talents in writing foolish verses పిచ్చి పద్యములనువ్రాసి తనయోగ్యతను దుర్వినియోగ పరుస్తాడు. they * law and government to private and selfish ends నీతియని చూడక దొరతనమని చూడక స్వకార్యమునే ముఖ్యముగా చూచుకొంటారు.

Prostitute, pros'ti-tūte, *adj.* వ్యభిచారియైన, దుడ్డే ప్రధానముగావుండే. a * flatterer డబ్బుకు పొగడే వాడు. a * lawyer దుడ్డునే ముఖ్యముగా చూచే లాయరు.

Prostitute, pros'ti-tūte, *n. s.* వెలయాలు, లంజ, వ్యభిచారి.

Prostitution, pros-ti-tū'shon, *n. s.* లంజరికము, వ్యభిచారము. To call this charity is a mere * of language యీ పనికి ధర్మమనే శబ్దము, ప్రయోగించడము వట్టి దుష్ప్రయోగమే, అనగా యీపనిని ధర్మ మనరాదు.

Prostrate, pros'trāte, *adj.* సాగిలపడ్డ, సాష్టాంగముగా పడివుండే.

To Prostrate, pros'trāte, *v. a.* పడదోయుట, సాగిలపడుట, సాష్టాంగముగా పడుట. the blow *d me ఆ దెబ్బకు కూలబడ్డాను. they *d themselves before him అతని యెదుట సాగిలపడ్డారు. the storm *d the trees ఆ గాలివాన చెట్లను పడగొట్ట

వరి, పడదోసినది. this fever *d his strength యీ జ్వరము వాడి బలమును పండబెట్టినది, కుంగగొట్టినది. a prostrating fever పండబెట్టేజ్వరము.

Prostration, pros-trā'shon, *n. s.* సాష్టాంగదండము సాగిల పడడము. on account of the * of his strength వాడికి నిండా బలహీనతవల్ల.

Prosy, *adj.* నీరసమైన, జబ్బుగావుండే. he is very * అనా గొనా లేక వూరికె పెంచి చెప్పుతాడు.

Protean, *adj.* కామరూపియైన, అనిశ్చయమైన, చపలమైన. this disease is quite * యీ రోగము గడియకు వొకవిధముగా వుంటున్నది. See Proteus.

To Protect, prō-tect', *v. a.* రక్షించుట, కాపాడుట, ఆదరించుట.

Protected, *adj.* రక్షించబడ్డ, కాపాడబడ్డ, ఆదరించబడ్డ.

Protection, prō-tec'shon, *n. s.* రక్షణ, ప్రాపకము, ఆదరవు. they are under his * అతని పోష్యములో వున్నారు. to seek * ఆశ్రయించుట, శరణుజొచ్చుట. I throw mysely on your * తమ్మున శరణు జొచ్చినాను. they put themselves under his * అతన్ని శరణుజొచ్చిరి.

Protective, prō-tect've, *adj.* రక్షించే.

Protector, prō-tect'or, *n. s.* రక్షకుడు పాలకుడు.

Protectress, *n. s.* రక్షకురాలు.

Protegee, *n. s.* సంరక్షణలో వుండేవాడు శిష్యవర్గుడు, ఆశ్రితుడు.

Pro-tempore, *adv.* తత్కాలమునకు, ప్రకృతమునకు యీసారికి.

To Protest, prō-test' *v. a.* రూఢముగా చెప్పుట, ఘట్టిగాచెప్పుట, సిద్ధముగా చెప్పుట. to * against కూడదనుట, కారాదనుట. I * against this యిది యెంతమాత్రము కూడదు. to * a mercantile bill హుండిమీదగాని పత్రముమీద గాని రూకలు చెల్లలేదని పెద్దకోర్టు లాయరు వ్రాసుట.

Protest, prō-test', *n. s.* దృఢముగా చెప్పడము, రూఢిగా చెప్పడము. he made a * against this దీన్ని కారాదన్నాడు, కూడదన్నాడు. he entered a * regarding the bill హుండిరూకలు, లేక, పత్రార్థము చెల్లలేదని దానిమీద వ్రాసినాడు.

Protestant, prot'es-tant, *n. s.* రోమన్ కేతోలిక్కు మతమునకు ప్రతిగా యేర్పడివుండే క్రిష్టియన్ మతస్థుడు. The Bible is the religion of Protestants. (Chillingworth ; In Christian Observer May 1844, p. 295.)

Protestantism, *n. s.* రోమన్ కేతోలిక్ మతమునకు ప్రతిగా యేర్పడివుండే క్రిష్టియన్ మతము.

Protestation, prot-es-tā'shon, *n.s.* వద్దని బతిమాలుకోవడము, కారాదని వేడుకోవడము.

Proteus, *n. s.* గడియకు వొకరూపు వహించే రాక్షసుడు, కామరూపి. నిలకడలేనివాడు.

Prothonotary, prō-thon'ō-tar-y, *n. s.* పెద్దకోర్టులో వుండే పెద్దరిజిస్టరు.

Protocol, prō'tō-col, *n. s.* గ్రంథము, నలుగురు మంత్రులున్ను కూడి యేర్పాటు చేసుకొని వ్రాసుకొన్న మూల నిర్ణయపత్రిక.

Prototype, prō'tō-type, *n. s.* is the original or model after which a thing was formed ; but chiefly used for the patterns of things to be engraved, cast, &c. మాతృక, మాదిరి, మేలుబంతి, దృష్టాంతము.

To Protract, prō-tract', *v. a.* ఆలస్యచేసుట, కాలవిడంబము చేసుట.

Protracted, *adj.* ఒహుదినాలుగా జరిగిన. a * disease దీర్ఘరోగము.

Protraction, prō-trac'shon, *n. s.* ఆలస్యము, కాలవిడంబము.

To Protrude, prō-trûde', *v. a.* బయిటికి తోసుట. he *d his tongue నాలికె వెళ్లబెట్టినాడు.

To Protrude, prō-trûde', *v. n.* బయిటికి తోసుకొనివచ్చుట, ముందరికి వెళ్ళుకొనివచ్చుట. Flesh *d from the wound పుంటిలోనుంచి బయిటికి తోసుకుని వచ్చినమాంసము.

Protruded, *adj.* బయిటికి తోసుకొనివచ్చిన, ముందరికి వెళ్లుకొనివచ్చిన.

Protrusion, prō-trû'zhon, *n. s.* బయిటికి తోసుకొని రావడము, ముందరికి వెళ్లుకొని రావడము. an account of the * of flesh fresh the wound పుంటిలోనుంచి మాంసము బయిటికి పెరగడమువల్ల.

Protuberance, prō-tū'ber-ance, *n. s.* ఉబ్బు, ఉబుకు

Protuberant, prō-tū'ber-ant, *adj.* ఉబ్బుగావుండే. ఉబుకుగావుండే.

Proud, proud, *adj.* గర్వముగల, అహంకారముగల, బడాయిగల. when a cow is * ఆవు యెదగా వుండేటప్పుడు. * flesh in a wound (which the vulgar think bad) దుర్మాంసము. there appeared * flesh in the wound ఆ కురుపులో దుర్మాంసము

పెరిగినది. a * mountain మహాపర్వతము.

Proudly, proud'ly, *adv.* గర్వముగా, బడాయిగా, ఘనముగా.

To Prove, prûve, *v. a.* నిరూపించుట, నిజపరుచుట, పరిశోధించుట. he *d the case ఆ వ్యాజ్యమును నిరూపించినాడు. (the word రుజువు చేసుట is wretched cant: it is no language.) I have *d the goodness of this medicine యీమందు మంచిదని నాకు అనుభవము. he *d himself a man మగవాడుగా బయలుదేరినాడు. he *d the gunpowder తుపాకిమందును పరిశోధించినాడు.

To Prove, prûve, *v. n.* అవుట, తేర్పడుట. It *d true అది నిజమైనది. It *d to be written by him వాడు వ్రాసినట్టు బయిటపడ్డది. should it not * to be gold అది బంగారు కాకపోతే. when they *d to be thieves వాండ్లు దొంగలైనట్టు బయిటపడ్డప్పుడు. It *d of no use అది నిష్ఫలమైనది. this *d fatal to him యిది వాడికి ప్రాణానికి హేతువైనది. she *d with child అది గర్భముగా వుండేటట్టు తెలిసినది. the evening *d wet సాయంకాలము వర్షము కురిసినది. at last he *d victor తుదకు జయించినాడు.

Proved, *adj.* నిరూపించబడ్డ, నిజపరచబడ్డ, అయిన.

Provender, prov'en-dĕr, *n. s.* ఆహారము, మేత.

Proverb, Prov'erb, *n. s.* సామెత. this is a common * యిది లోకసామెత. The Proverbs of Solomon హితోపదేశ గ్రంథము. (Yates.)

Proverbial, prō-ver'bi-al, *adj.* సామెతగావుండే. the obstinacy of these people is * వాండ్లకు యీ మూర్ఖత ప్రసిద్ధమే.

Proverbially, *adv.* సామెతగా, ప్రసిద్ధముగా. this is * difficult యిది కష్టమైనట్టు ప్రసిద్ధమే. a place * dangerous to the health రోగభూమి అనిపేరు బడి వుండే స్థలము. the lion's waist is * slender సింహము యొక్క నడుము సన్నమైనదని రూఢి.

To Provide, prō-vīde', *v. a.* జాగ్రతచేసుట, సిద్ధముచేసుట, అమర్చుట, సంపాదించుట. God *s for us దేవుడు మనకన్నిటికి సిద్ధము చేస్తాడు. ants * food against winter చీమలు వానకాలము వస్తున్నదని ఆహారమును జాగ్రతచేసుకొని పెట్టుకొంటవి. you must * a horse for yourself నీవు వొకగుర్రమును సంపాదించుకోవలసినది. he *d against this misfortune యీ అపాయము రాకుండా జాగ్రతగా వుండినాడు. the bird *s its young with food or the bird *s for its young పక్షి పిల్లలకు మేత తెచ్చి పెట్టుతున్నది. or to stipulate ఒడంబరచుట. the law *s that the son shall take care of his mother తల్లిని కొడుకు పోషించవలెనని ధర్మశాస్త్రము విధిస్తున్నది.

Provided, *adj.* జాగ్రతచేయబడ్డ, సిద్ధముచేయబడ్డ, అమర్చిన. his children are well * for అతని బిడ్డలకు వొకందునా కొరతలేదు. * he is there అతడు అక్కడ వుండే పక్షమందు * that he arrives in proper time అతడు సమయానికి వచ్చినట్లైతే. * * always that he consents అయితే వాడు సమ్మతించవలసినదిగదా. you can dispose of the money in this manner * always that your father consents నీ వా రూకలను యీప్రకారముగా వ్రయము చేయవచ్చును, అయితే మీ తండ్రిగారి అనుమతి వుండవలెను. * always that అనగా If.

Providence, prov'i-dence, *n. s* or foresight ముందు జాగ్రత, ముందాలోచన. they shew no * in their families వాండ్ల కాపురములో పొదుపులేదు, యిది ప్రాచీన ప్రయోగము. a word for God దైవము. the care of God దేవ సంరక్షణ, దైవకటాక్షము. the decrees of * దైవయత్నము, దైవసంకల్పము, ఈశ్వరాజ్ఞ, దైవగతి. by the hand of * దైవవశముగా. * ordered that he met them దైవాధీనముగా వాండ్లకు యెదురుపడ్డాడు.

Provident, prov'i-dent, *adj.* ముందు జాగ్రతగల, ముందాలోచనగల.

Providential, prov-i-den'shal, *adj.* దైవకృతమైన, దైవాధీనమైన.

Providentially, prov-i-den'shal-ly, *adv.* దైవాధీనముగా.

Providently, *adv.* ముందు జాగ్రతగా.

Provider, *n. s.* జాగ్రతచేసేవాడు, సిద్ధముచేసేవాడు. the jackal is called the lion's * నక్క సింహమునకు ఆహారమును జాగ్రత చేసేటిది.

Province, prov'ince, *n. s.* a country దేశము, రాజ్యము. or district జిల్లా, తాలూకా. duty ధర్మము, పని, కార్యము. It is the magistrate's * to try thieves దొంగలను విచారించడము మేజిస్ట్రేటు వారి పని. the army returned into the * దండు దేశములోకి తిరిగి వచ్చినది.

Provincial, pró-vin'shal, *adj.* దేశ సంబంధమైన. a * dialect దేశ్యము, దేశీయము, గ్రామ్యము. * customs దేశాచారములు.

Provincial, pró-vin'shal, *n. s.* ఒక విధమైన గురువు.

Provincialism, *n. s.* దేశ్యము, దేశ్యమైనమాట. గ్రామ్యము.

Provision, pró-vizh'on, *n. s.* జాగ్రతచేయడము, సిద్ధముచేయడము. stock collected సామాను, సామాగ్రి, వస్తు. or food ఆహారము. the army is in distress for want of *s దండుకు రసదులేక సంకట ముగా వున్నది. salt *s వుప్పు వేసిన మాంసము. fresh *s వుప్పు వేయని మాంసము. terms settled నిబంధన, నిర్ణయము. he makes no * for his children వాడు బిడ్డలకని వొకటీ కూడబెట్టడము లేదు. In the law there is a * regarding this ధర్మశాస్త్రములో యిందున గురించిన వొక నిబంధ వున్నది.

Provisional, pró-vizh'on-al, *adj.* అట్లా ప్రసక్తించే పక్షమందు యిట్లాచేసేదనే, తాత్కాలికమైన, నద్యా. this is a * arrangement అట్లా ప్రసక్తించే పక్ష మందు యిట్లా చేసేదనే యేర్పాటు. a * member of Council రేపు మంత్రి కాబొయ్యేవాడు.

Provisionally, *adv.* ఫలాని నిబంధనమీద, యిన్నో వొక నియమముమీద, అట్లా ప్రసక్తమయ్యే పక్ష మందు. he agreed to sell me the house * యిన్నో వొకవని ప్రసక్తమయ్యే పక్షమందు ఆ యింటిని నాకు అమ్మేతా నని వొప్పుకొని యున్నాడు.

Proviso, pró-vī'zō, *n. s.* నిబంధన, వొడంబడిక.

Provocation, prov-ó-cā'shon, *n. s.* కోపకారణము, కోపమువచ్చేపని. he patiently bore this * యింత ఆగ్రహ జనకమైనపనికి తాళిమిగా వోర్చుకొన్నాడు. this was a great * యిది నిండా కోపము వచ్చే పని. he beat me without any * నన్ను నిర్హే తుకముగా కొట్టినాడు, వూరికె కొట్టినాడు.

Provocative, pró-vō'ca-tive, *adj.* దీపనకారియైన, ఆకలిపుట్టించే. మోహకరమైన, మోహమును పుట్టించే. * medicine దీపనకారియైన ఔషధము.

To Provoke, pró-vōke', *v. a.* రేచుట, కోపము పుట్టించుట. or to cause పుట్టించుట. this *d him or *d his anger వాడికి యిందుకు కోపము వచ్చినది. he did this to * me నాకు కోపము రావలెనని దీన్ని చేసినాడు. do what you will, you will not * me నీవు యేమి చేసినా నాకు కోపము రాదు. this *d me to laugh or this *d my laughter or this *d a smile యిందుకు నాకు నవ్వు వచ్చినది. this *s enquiry యిది విచారించవలసి వచ్చినది. he gave me this medicine to * perspiration నాకు చెమటపట్టడానకై యీ మందు యిచ్చినాడు.

Provoked, *adj.* రేగిన, ఆగ్రహమువచ్చిన. he was much * at this వాడికి యిందుకు మహా ఆగ్రహము వచ్చినది.

Provoking, *adj.* ఆగ్రహజనకమైన, మోహకరమైన, అసహ్యమైన.

Provokingly, pró-vōk'ing-ly, *adv.* రేగేలాగు, ఆగ్ర హమువచ్చేటట్టు, మోహముపుట్టేటట్టు, అసహ్యము వచ్చేటట్టు.

Provost, prov'ost, *n. s.* అధికారి, అధికారి, కొన్ని చోట్ల పోలీసు అధికారి. a * marshal దండు ప్రయాణములో దౌర్జన్యముచేసే వానికి శిక్ష విధించే అధికారి.

Prow, prow, *n. s.* వాడ యొక్క ముఖము, వాడ యొక్క ముందరితట్టు.

Prowess, prow'ess, *n. s.* శౌర్యము, పరాక్రమము.

To Prowl, prowl, *v. n.* పొంచువేసుకొని తిరుగుట. ఒడ్డువేసుకొని తిరుగుట, యిది దొంగలను నక్కలను గురించినమాట.

Proximate, prox'i-māte, *adj.* సమీపమైన, సన్నిహిత మైన, దగ్గిర. a * relation సమీప బంధువు, దగ్గిర బంధువు. the * cause of fever జ్వరానికి సన్నిహిత మైన కారణము. the * premier వొకడికి వెనక మంత్రి కావడానకు సిద్ధముగా వుండేవాడు.

Proximity, prox-im'i-ty, *n. s.* సామీప్యము, సన్ని హితము. on account of the * of the feast పండుగ సమీపించినందున.

Proximo, *adv.* in next month వచ్చే నెలలో. This word should never be used. Proximo, Instant, and Ultimo are bad mercantile phrases and ought to be discontinued.

Proxy, prox'y, *n. s.* బదులుమనిషి, వకీలు, గుమాస్తా. to do by * మనుష్య ముఖాంతరముగా చేసుట. Literally (proximus) సంహితుడు.

Prude, prûde, *n. s.* నిర్హేతుకముగా సిగ్గుపడేటిది. బహుసిగ్గుపడే దానివలె బయిటికి తనికేటిది, నంగ నాచి, రుద్రాక్ష పిల్లవంటిది.

Prudence, prû'dense, *n.s.* తెలివి, వివేకము, యోచిమి,

తెరకువ, జాగ్రత, ఎచ్చరిక. a rat has great cunning but no * యెలుకకు కాపట్యము వున్నది గాని పోటిమిలేదు. a sparrow and an ant have great * but no cunning పూరపిచ్చికకున్ను చీమకున్ను వివేకము కద్దుగాని కాపట్యములేదు In Prov. VIII. 21. వివేచన A† D† బుద్ధి. H† జ్ఞానము. E†.

Prudent, prû'dent, *adj.* తెలివిగల, వివేకముగల, తెరకువైన, జాగ్రతగల, ఎచ్చరికగల. it is not * to do so యిట్లా చేయడము బుద్ధికాదు. Prov. XII. 16. విజ్ఞుడు A.

Prudential, prŭ-den'shal, *adj.* వివేకముమవట్టి చేసిన, జాగరూకతమవట్టి చేసిన.

Prudently, prû'dent-ly, *adv.* తెలివిగా, వివేకముగా, తెరకువగా, జాగ్రతగలిగి, ఎచ్చరికగా.

Prudery, prûd'ĕr-y, *n. s.* రుద్రాక్ష పిల్లితనము, సంగసాచితనము, బహుసిగ్గుగల దానివలె బయిటికి తనకడము.

Prudish, prûd'ish, *adj.* రుద్రాక్షపిల్లివంటి, బహుసిగ్గువడే దాని వలె బయిటికి తనికే.

Prudishly, *adv.* బహుసిగ్గుగల దానివలె బయిటికి తనుకుగా, రుద్రాక్ష పిల్లికిరిగా.

Prudishness, *n. s.* బహుసిగ్గుగల దానివలె బయిటికి తనకడము.

To Prune, prûne, *v. a.* దిద్దుట, చక్కబెట్టుట, అనగా అధికముగా పెరిగిన కొమ్మలను నరికి చక్కబెట్టుట. he *d the tree చెట్టులో అధికముగా వుండే కొమ్మలను నరికివేసినాడు. he *d the book from many mistakes ఆ పుస్తకములో తప్పులను దిద్ది సవరించినాడు. he *d the style of its luxuriance పిచ్చి ఉత్ప్రేక్షలు లేకుండా చేసినాడు.

Prune, prûne, *n. s.* నెల్లికాయవంటి వొకవండు.

Prunello, prŭ-nel'lo, *n. s.* వొకవిధమైనగుడ్డ. యిందులో పూర్వము చెప్పులు కట్టబడవి గనుక. mere leather and * అనగా trash, rubbish తుచ్ఛముక్కా, పనికిరానిది.

Pruning hook, Pruning knife, *n.s.* కొమ్మలను నరికే కత్తి, మచ్చుకత్తి, పాళికత్తి, డోటి. In publishing this tale he used the pruning knife కొంచెము చెప్పినాడు, కొంచెము మానినాడు.

Prurience, prû'ri-ence, **Pruriency**, *n. s.* దూల, దురద, గాడు.

Prurient, prŭ'ri-ent, *adj.* దూలపట్టిన దురదపట్టిన, గాడుపట్టిన.

Prussic acid, *n. s.* వొక విధమైన పెద్ద విషము.

To Pry, prȳ, *v. a.* తొంగిచూచుట, జాడగాచూచుట. It is base to * into secrets మర్మములను దొంగతనముగా కనిపెట్టడము కాదు.

P. S. *n. s.* Contraction of Postscript బాజాకలము. a Hindustani phrase.

Psalm, sâm, *n. s.* కీర్తన, భజన, గీతము.

Psalmist, sâl'mist, *n. s.* కీర్తనలుచెప్పేకవి.

Psalmody, sâl'mo-dy, *n. s.* సంగీతము, అనగా భక్తిపరమైన సంగీతము.

Psalter, sâl'tĕr, *n. s.* కీర్తనల పుస్తకము. these boys are well educated in the * యీ పిల్లకాయలు కీర్తనలు బాగా పాడడానకు నేర్చుకొన్నారు.

Psaltery, sâl'tĕr-y, *n. s.* వొకవిధమైన వీణె, మృదంగము. A† D† స్వరమండలము. H† E.

Pseudo, sŭ'do, *adj.* మాయగావుండే. a * saint కపటసన్యాసి.

Pseudonym, *n. s.* or false name తప్పుపేరు, మారుపేరు.

Pshaw, shâ, *interj.* ఛీ. ఛీఛీ.

Psychology, *n. s.* ఆత్మవిచారము.

Ptarmigan, *n. s.* వొకవిధమైన పావురాయి. In Barrow's Newfoundland he says it is merely a name of Partridge.

Ptisan, tiz-an', *n. s.* వొకవిధమైన గంజి.

Puberty, pŭ'ber-ty, *n.s.* వయసు, యౌవనము. after they reached * వారికి వయసు వచ్చిన తరువాత.

Pubes, *n. s.* కప్పాలు, నూగు

Pubescence, pu-bes'cence, *n.s.* నూగు, యౌవనము.

Pubescent, *adj.* యౌవనమువచ్చిన, వయసువచ్చిన.

Pubic regions, *n. s.* కిగడుపు, మానము

Publican, pub'li-can, *n. s.* or Inn-keeper సత్రగాడు. or tax gatherer సుంకరి.

Publication, pub-li-cā'shon, *n.s* ప్రకటన, చాటింపు. or book పుస్తకము.

Publicity, pub-lis'i-ty, *n. s.* బహిరంగము, బాహాటము. they did this to prevent * బహిరంగము కాకుండా యిట్లా చేసినారు.

Publick, Public, pub'lic, *adj.* Belonging to a state సర్కారు, దివాణపు. a * office కచ్చేరి. * service సర్కారు వుద్యోగము. a * letter సర్కారు వుద్యో

గమునుపట్టి వ్రాసినజాబు. belonging to all పొత్తుగా వుండే, అందరికిన్ని సాధ్యకగల. the common stock, or * property అందరికిన్ని పొత్తుగా వుండే సొత్తు, లోకులకంతా పొత్తుగా వుండే సొత్తు. the * good లోకహితము. the * enemy లోకశత్రువు. a * spirit లోకోపకారము చేసే గుణము. a * spirited man or a * benefactor లోకోపకారి. He did this for the * good లోకోపకారముగా దీన్ని చేసినాడు. a * road రాజమార్గము, నలుగురు నడిచే దోవ. a * place అందరికిన్ని పొత్తుగా వుండే స్థలము. To-morrow is a * day with the governor రేపు అందరికి గౌనరు దర్శనమిచ్చేదినము. a * school సర్కారు పళ్లెకూటము, ధర్మపళ్లె కూటము or open బహిరంగమైన, బాహాటమైన. when it became * అది ప్రచురమైనప్పుడు, అది బయిటపడ్డప్పుడు. a * house సారాయి అంగడి, కల్లంగడి. a * whore పూరలంజ. a * hospital ధర్మ ఆసుపత్రి. he made it * దాన్ని ప్రచురము చేసినాడు. * execution బహిరంగముగా వురి దీయడము. * rooms పదిమందికి పొత్తుగా వుండే యిండ్లు. * scorn లోకనింద, పదిమంది ఛీ యనడము. he became a * laughing stock పదిమంది నవ్వడానికి ఆస్పదమైనాడు. * measures ప్రజాసుఖమునకై చేయబడ్డ యేర్పాట్లు. The governor made a * visit to the fort గవనరు సపరివారముగా కోటకు పోయినాడు.

Publick, Public, pub'lic, *n. s.* లోకులు, జనులు, ప్రజలు, పరులు. the charitable * ధర్మాత్ములైన వాండ్లు. the reading * చదివేవాండ్లు. he spoke in * బహిరంగముగా మాట్లాడినాడు.

Publickly, Publicly, pub'lic-ly. *adv.* బాహాటముగా, బహిరంగముగా.

To Publish, pub'lish, *v. a.* ప్రచురముచేసుట, ప్రకటనచేసుట, చాటించుట. he *ed the book ఆ గ్రంథమును ప్రచురము చేసినాడు.

Published, *adj.* ప్రచురమైన, బహిరంగము చేయబడ్డ, చాటించిన.

Publisher, *n. s.* ప్రచురము చేసేవాడు, చాటించేవాడు. అచ్చువేసి ప్రసిద్ధము చేసేవాడు.

Pucelage, pū'cel-āge, *n. s.* కన్నెరికము.

Puck, puck, *n. s.* వొకవిధమైన దయ్యము.

Puckah, *adj.* (Indian word for a house built with lime) సున్నపుకట్టడము this is a * house, the other is a cutcha house యిది సున్నముతో కట్టిన యిల్లు అది బురదతో కట్టిన యిల్లు.

Pucker, puck'ĕr, *n. s.* passion ఆసహ్యము, కోపము, చిదర. of cloth ముడత, కుచ్చె.

To Pucker, puck'ĕr, *v. a.* కుచ్చెపెట్టుట, పింజె పెట్టుట, ముడతలు పెట్టుట. his face was *ed up with cold చలిచేత వాడి ముఖము ముడతలు పడ్డది.

Pudder, pud'dĕr, *n. s.* (Locke and Johnson) తొందర, అల్లరి.

Pudding, pŭd'ding, *n. s.* పిండివంట, యిది ముఖ్యముగా పాలు, పిండి, గుడ్లు వీటితో నానావిధములుగా చేసే వొకవిధమైన ఆహారము. plain salt * సంకటి. solid * is better than empty praise వట్టి బుజ్జగింపుకన్న మంచితిండి మేలు. a jack * హాస్యగాడు. he came in * time తాను రాగూడవలసిన సమయానికి వచ్చినాడు.

Puddle, pud'dle, *n s.* చిన్నవలు చిన్నలుగా నీళ్లు నిలిచే పల్లము.

Pudency, pŭd'den-ċy, **Pudicity,** pū-diċ'i-ty, *n. s.* సిగ్గు.

The Pudenda, *n. s.* (*plural*) మానము, పొత్తు.

Pudendum, *n. s.* virile శిశ్నము, లింగము. * muliebre యోని, భగము.

Pudgy, *adj.* short and fat పొట్టిగా వుండే, గిటకైన.

Puerile, pū'ē-rile, *adj.* పసి, బాల్యమైన, పడుచుతనమైన, అవివేకమైన. * freak బాల్యచేష్ట.

Puerility, pū-ē-ril'i-ty, *n s.* పసితనము, పిల్లతనము, అవివేకము.

Puff, puff, *n. s.* a quick blast with the mouth వొకవూదు. a blast of wind గాలిదెబ్బ. the wind came in *s గాలి భుస్సుభుస్సుమని కొట్టినది. a kind of food వొకవిధమైన పిండివంట. a fungous ball filled with dust కుక్కగొడుగు. a powder * వాసనపొడి చల్లుకొనే బొచ్చుతో చేసిన తెండు. an advertisement or notice మనుష్యులకు ఆశ పుట్టేలాగున కొట్టే జల్లిమాటలు.

To Puff, puff, *v. n.* ఉబ్బుట. he *ed with fatigue అలసి యెగరోశినాడు. he came *ing up the hill యెగరోజుతూ కొండమీదికి వచ్చినాడు. he was *ing with rage భుస్సుభుస్సుమని మండిపడుతూ వుండినాడు.

To Puff, puff, *v. a.* వూదుట, వుబ్బించుట. he *ed

out his cheeks బుగ్గలను వుబ్బించినాడు. to blow with quick blast ఛుస్సుమని గాలి కొట్టుట. the wind *ed out the light గాలి ఛుస్సుమని కొట్టి దీప మారిపోయినది. he *ed them up with praise వాండ్లను పొగిడి వుబ్బించినాడు. he *ed up the bladder మూత్ర సంచిని వూది వుబ్బేటట్టు చేసినాడు.

Puffed, *adj.* ఉబ్బిన, వూదబడ్డ. he was * with pride వాడికి గర్వము మించినది.

Puffin, puf'fin, *n. s.* వొకవిధమైన జలపక్షి.

Puffy, puff'y, *adj.* ఉబ్బిన, వుబ్బుగా వుండే.

Pug, pug, *n. s.* a monkey or a little dog తిమ్మడు, కమ్మూరి. a * nose చప్పిడి ముక్కు.

Pugh, pûh, *interj.* ఛీ, ఛీఛీ.

Pugilism, *n. s.* మల్లయుద్ధము, ముష్టియుద్ధము.

Pugilist, *n. s.* జెట్టివాడు.

Pugilistic, *adj.* జెట్టి సంబంధమైన. a * combatant జెట్టివాడు. a * art జెట్టివిద్య, సాము.

Pugnacious, pug-nā'shus, *adj* పోరాడే, జగడమాడే, జగడగంటియైన.

Pugnaciously, *adv.* జగడానికి పొయ్యేటట్టు. he was * inclined జగడమాడబొయ్యేటట్టు వుండినాడు.

Pugnaciousness, *n. s.* జగడగంటితనము.

Pugnacity, *n. s.* జగడగంటితనము.

Puisne, pū'nė, *adj.* కనిష్ఠమైన, చిన్న. the * judge రెండో జడ్జి.

Puissance, pū'is-sanċe *or* pù-is'sance, *n. s.* పరాక్రమము, శౌర్యము.

Puissant, pū'is-sant, *adj.* పరాక్రమముగల, శౌర్యముగల.

Puke, pūke, *n. s.* వాంతి, వాంతిమందు.

To Puke, pūke, *v. n.* వాంతిచేసుట.

To Pule, pūle, *v. n.* గోలపెట్టుట, మూలుగుట.

Puling, *adj.* గోలపెట్టే, మూలిగే, దీన, హీన.

To Pull, pŭll, *v. a.* యీడ్చుట, లాగుట, గుంజుట, తీసుట, పెరుకుట, కోసుట. he *ed the bell వాడు యీడ్చి గంటను వాయించినాడు. he *ed the branch on one side that he might peep తాను తొంగిచూచేటట్టు ఆ కొమ్మను పక్కకు యీడ్చి వంచినాడు. they *ed the flowers ఆ పుష్పములను కోసినారు. they *ed the oars వాండ్లు తెడ్లతో పడవను తోసినారు. they *ed the house down ఆ యింటిని పెరికివేసినారు, పాడుచేసినారు, యిడియగొట్టినారు. this illness *ed him down much యీ రోగము చేత నిండా చిక్కిపోయినాడు. he *ed in his hand చేతిని యివతలికి తీసుకొన్నాడు. he *ed in his horns అణిగినాడు, వెనక్కు తీసినాడు. he *ed off his hat తలమీది టోపిని చేత తీసుకొన్నాడు. he *ed the hair off వెంట్రుకను పెరికినాడు, చిమటా తీసినాడు. they *ed his teeth out వాడి పండ్లను పెరికివేసినారు. he *ed the wire out కమ్మినికమ్మి అచ్చులో వేసి సాగదీసినాడు. they * together or agree వాండ్లు అన్యోన్యముగా వున్నారు, అనుకూలముగా వున్నారు. thy do not * together వాండ్ల కొకరికొకరికి పొసగదు. he *ed the tree up by the roots ఆ చెట్టును వేళ్లతో పెరికినాడు, పెళ్లగించినాడు. he *ed up or *ed his horse up కళ్లెమును యీడ్చిపట్టి గుర్రమును నిలిపినాడు. he *ed up the bucket తొట్టిని పైకి చేదినాడు. after he *ed up the weeds కలుపు తీసిన తరువాత.

Pull, pŭll, *n. s.* యీడ్పు, లాగు. at a single * వొక యీడ్పులో, వొకలాగులో.

Pulled, *adj.* యీడువబడ్డ, లాగిన, తీసిన, పెరికిన, కోసిన. * mangoes కోసిన మామిడిపండ్లు. * down or demolished యిడియగొట్టిన, పాడుచేసిన.

Pullet, pŭl'let, *n. s* కోడిపిల్ల, పెట్టపిల్ల.

Pulley, pŭl'lė, *n. s.* కప్పి.

Pulmonary, pul'mō-nar-y, *adj.* శ్వాసకోశమును బట్టిన. he suffered from a * complaint వాడు శ్వాసకోశ సంబంధమైన రోగముతో నిండా శ్రమపడ్డాడు.

Pulp, pulp, *n. s.* కండ, గిజురు, గుజ్జు. the * of the mangoe మామిడిపండు యొక్క కండ. the * of an orange కిచ్చిలి పండులో వుండే గిజురు. they pounded the almonds into a * with milk బాదాము విత్తులను పొడిచేసి పాలతో వేసి గుజ్జుగా కలిపినారు.

Pulpit, pŭl'pit, *n. s.* గురువుయొక్క పీఠము, అనగా గుడిలో పాదిరి నిలుచుండి ప్రసంగించడానకై వున్నతముగా అతనికి మొలబాదుగు తొట్టివలె కట్టివుండే స్థానము.

Pulpy, pulp'y, *adj.* మెత్తని, మృదువైన.

Pulsation, pul-sā'shon, *n. s.* నాడియొక్క గతి, ధాతువు కొట్టుకోవడము. during thirty *s ధాతువు ముప్పైమార్లు కొట్టుకోవడములో.

Pulse, pulse, *n. s.* నాడి, ధాతువు. the * beats

ధాతువు ఆడుతున్నది. he felt my * నాకు ధాతువు చూచినాడు, నా చెయ్యి చూచినాడు. he did this to feel the * of the public జనుల యొక్క భావము కనుక్కొవడమునకై దీన్ని చేసినాడు. peas, beans &c. కాయధాన్యములు. split * పప్పు. black * మినుములు. green * పెసలు. కాయధాన్యవిషయమందు యీ శబ్దమునకు బహువచనము లేదు గనుక ఆయా పప్పులు different kinds of * అని ఏకవచనముగా చెప్పవలెను. Pulses అని బహువచనముగా చెప్పితే ధాతువులని అర్థమౌను.

Pulverization, *n. s.* చూర్ణము చేయడము, పొడిచేయడము.

To Pulverize, *v. a.* చూర్ణము చేసుట, పొడి చేసుట.

Pulverized, *adj.* చూర్ణము చేయబడ్డ, పొడి చేయబడ్డ.

Pulvil, pul'vil, *n. s.* గంధపొడి, కదంబపొడి.

Pumelo, *n. s.* పంపరమాసపండు.

Pumice, pū'miće, **Pumicestone,** *n. s.* సన్న బెజ్జములు గల వొకవిధమైన రాయి.

Pummel, *n. s.* See Pommel.

To Pummel, *v. a.* See To Pommel.

Pummelnose, Pomelmoose, *n. s.* పంపరమాసపండు.

Pump, pump, *n. s.* జలయంత్రము, నీళ్ళు తోడే యంత్రము, నీళ్ళుచల్లే యంత్రము. or shoe సన్నతోడు, తేలికగా వుండే ముచ్చె, పాదరక్ష.

To Pump, pump, *v. n.* జలయంత్రమును ఆడించుట. he *ed along time but got no water వాడాసేపు జలయంత్రమును ఆడించినాడు గాని నీళ్ళు రాలేదు.

To pump, pump, *v.a.* జలయంత్రముతో నీళ్ళు చల్లుట. to draw out a secret మర్మమును వెళ్ళదీసుట, మాటలు పీకుట. he *ed me in hopes of finding out the secret మర్మమును బైట తియ్యవలెనని నా నోట మాటలు పీకినాడు.

Pumpion, Pumpkin, *n. s.* గుమ్మడికాయ.

Pumplemousse, *n. s.* (fruit) పంపరమాసపండు.

Pun, pun, *n. s.* శ్లేష, ద్వ్యర్థిగా చెప్పేమాట.

To Pun, pun, *v. n.* శ్లేషగా చెప్పుట, ద్వ్యర్థిగా చెప్పుట.

To Punch, punsh, *v. a.* బెజ్జము వేసుట. he *ed ten holes in an iron plate వొక యినుప రేకులో అడి పెట్టికొట్టి పదిబెజ్జములు వేసినాడు.

Punch, punsh, *n. s* for making holes యినుము, రాగి మొదలైనవాటిలో బెజ్జము వేసే పుక్కుమొల, కదురు. used by shoe-maker ఆరె. or slight blow తేలికైన పోటు. used in making types పడిఅచ్చు. As a proper name for a Buffoon హాస్యగాడు. or drink వొకవిధమైన పానకము, అనగా నీళ్లు, సారాయి, చక్కెర, నిమ్మపండు రసము కలిపి చేసిన పొంచి. a thick stout horse మట్టము, టాకరా.

Puncheon, punsh'on, *n. s.* for making holes యినుము, రాగి మొదలైన వాటిలో బెజ్జము వేసే పుక్కుమొల. or cask చిన్నపీపాయి.

Punctilio, pungc-til'yō, *n. s.* మర్యాద, మర్యాదల మెళుకువ, అతిమర్యాద, పిచ్చిమర్యాద. why do you stand upon * యీ మర్యాద లనే పీకులాట నీ కెందుకు.

Punctilious, pungc-til'yus, *adj.* మర్యాదలకు పీకులాడే, మర్యాదలకు పోరాడే.

Punctiliously, *adv.* పరిష్కారముగా. he was * correct in his narration తూ. చా. తప్పక చెప్పినాడు, బహుపరిష్కారముగా చెప్పినాడు.

Punctiliousness, *n. s.* మర్యాదల యొక్క మెళుకువ, మర్యాదల యొక్క నాజూకు.

Punctual, pungc'tū-al, *adj.* తప్పని, ఖండితమైన, కరారైన.

Punctuality, pungc-tū-al'i-ty, *n. s.* క్రమము, ఖండితము, కరారు.

Punctually, pungc'tū-al-ly, *adv.* తప్పక, క్రమముగా, కరారుగా. they obeyed * క్రమముగా నడుచుకొన్నారు.

Punctuation, pungc'tū ā'shon, *n. s.* ఇంగ్లీషు చదవడములో అక్కడక్కడ నిలవడానకై గురుతులు వేసే క్రమము.

Puncture, pungc'tūre, *n. s.* బెజ్జము, రంధ్రము. as made on the skin for tattowing పచ్చ పొడవడానకై చర్మముమీద సూదితో పొడిచిన రంధ్రములు.

To Puncture, pungc'tūre, *v. a.* బెజ్జము పొడుచుట. figures *d with a needle on leaves ఆకులమీద సూదితో పొడిచిన చిత్రము.

Pundle, *n. s.* పొట్టది గిటకగా వుండే స్త్రీ.

Pungency, pun'ǵen-ćy, *n. s.* కారము, తీక్ష్ణము. from the * of his language అతని మాటల కరుకువల్ల.

Pungent, pun'ǵent, *adj.* కారమైన, తీక్ష్ణమైన.

Punic, *adj.* కార్తేజు అనే పురాతన పట్టణ సంబంధ

మైన, అబద్ధమైన. విశ్వాసఘాతకమైన. * faith ద్రోహము, విశ్వాసఘాతకము.

To Punish, pun'ish, *v. a.* శిక్షించుట, శాస్తి చేసుట, దండించుట. they *ed him with death వాణ్ని చంపవలసినదని శిక్ష విధించినారు.

Punishable, pun'ish-able, *adj.* శిక్షించవలసిన, శిక్షకు అర్హమైన.

Punishment, pun'ish-ment, *n. s.* శిక్ష. శాస్తి, దండన. they inflicted corporal * upon him వాణ్ని కొట్టవలసినదని విధించినారు.

Punk, pungk, *n. s.* లంజ, గుడిసేటుది.

Punkah, *n. s.* (Indian word for a large fan) పెద్ద విసనకర్ర. he was then pulling the * వాడు అప్పుడు పంకా యీడుస్తూ వుండినాడు.

Punster, pun'stěr, *n. s.* శ్లేషగా చెప్పేవాడు, ద్వ్యర్థిగా చెప్పేవాడు.

Punt, punt, *n. s.* a small boat చిన్న పడవ.

To Punt, punt, *v. n.* to go in a small boat చిన్న పడవ వేసుకొని పోవుట.

Puny, pū'ny, *adj.* దుర్బలమైన, నిస్త్రాణగా వుండే, అల్పమైన.

To Pup, pup, *v. n* పిల్లలు వేసుట. యిది కుక్కను గురించినమాట.

Pup, pup, *n. s.* కుక్కపిల్ల.

Pupil, pū'pil, *n. s* of the eye కనుపాప. or scholar శిష్యుడు, విద్యార్థి.

Pupilage, pū'pil-áge, *n. s.* శిష్యావస్థ. గురుకులవాసము, శిష్యత్వము, బాల్యదశ, అప్రాప్తవ్యవహారదశ.

Pupilary, pū'pil-ar-y, *adj.* బాల్యమైన. * state బాల్యదశ.

Puppet, pup'pet, *n. s.* కీలుబొమ్మ. జంత్రపుబొమ్మ. he is a mere * యెట్లా ఆడిస్తే అట్లా ఆడేవాడు.

Puppetshow, pup'pet-shō, *n. s.* బొమ్మలాట.

Puppy, pup'py, *n. s.* కుక్కపిల్ల. or saucy fellow పోగరుబోతు.

Purblind, pur blīnd, *n. s.* దృష్టిమాంద్యము, దూరదృష్టిలేమి.

Purblindness, *n. s.* దృష్టిమాంద్యము.

Purchasable, *adj.* కొనదగిన, కొనడానకు అర్హమైన.

To Purchase, pur'chāse, *v. a.* కొనుట, కొనుట. he *ed his life by committing treachery ద్రోహము చేసి ప్రాణము దక్కించుకొన్నాడు.

Purchase, pur'chāse, *n. s.* the thing bought కొనుక్కొన్న వస్తువు. a boon, a gain, లాభము. he clambered over the rocks to the bird's nests where he made a considerable * of eggs and fowls (Defoe IX. 9.) కొండమీద పక్షిగూళ్ళ వద్దికి యెక్కి. అక్కడ విస్తారము గుడ్లమున్ను పక్షులమున్ను లంకించుకొన్నాడు. the money paid యిచ్చినవెల. of a lever పట్టు. If you seize the sword by the handle, you have a *, you can raise it; but if you seize it by the point, you have no *, you cannot raise it కత్తిపిడిని పట్టుకుంటే నీకు పట్టుచిక్కును, నీవు దాన్ని యెత్తగలవు. నీవు దాని కొనను పట్టుకుంటే నీకు పట్టుచిక్కదు నీవు దాన్ని యెత్తలేవు.

Purchased, *adj.* దొరికిన, లభించిన. పొందిన. ప్రాప్తమైన, కొన్న. కొనుక్కొన్న.

Purchaser, *n. s.* కొన్నవాడు, పుచ్చుకొన్నవాడు.

Purdah, *n. s.* (Indian word for a Curtain) తెర.

Pure, pūre, *adj.* శుద్ధమైన, పరిశుద్ధమైన, నిర్మలమైన, స్వచ్ఛమైన, మంచి. * water మంచినీళ్లు. * gold అపరంజి. * silver చొక్కపువెండి. To the * all things are * మంచివాండ్లకు అన్నీ మంచివే. * caste మంచిజాతి. * Telugu అచ్చతెలుగు. he did this out of * friendship వట్టి స్నేహమును పట్టే దీన్ని చేసినాడు. he did this out of * malice వట్టి చలముపట్టే దీన్ని చేసినాడు. this is a * fiction యిది వట్టి పితలాటకము. by * accident తనకుతానే.

Purely, pūre'ly, *adv.* పరిశుద్ధముగా, నిర్మలముగా, స్వచ్ఛముగా.

Pureness, *n.s.* పరిశుద్ధత, నైర్మల్యము, నిష్కళంకము.

Purgation, pur'gā'shon, *n.s.* పరిశుద్ధము చేయడము. * by oath ప్రమాణముచేత పరిశుద్ధము చేయడము.

Purgative, pur'ga-tive, *adj.* భేదికరమైన. a * or a * medicine భేదిమందు.

Purgatory, pur'ga-tor-y, *n. s.* పితృలోకమువంటి పాపస్థలము. అనగా రోమకాథోలిక్కు వారి మతము చొప్పున మోక్షమును పొందడానకు మునుపు దేహసంబంధమైన పాపములు అగ్నిచేత పరిశుద్ధము కావడానకై జీవాత్మలు వుండే స్థలము. when at school, he is in * వాడు బడిలో వుండడము యమలోకములో వుండేటట్టుగా వున్నది.

To Purge, purge, *v. a.* పరిశుద్ధము చేసుట, నిర్మ

లము చేసుట, శుద్ధిచేసుట. he *d himself by oath ప్రమాణము చేసినందున నిర్దోషియైనాడు. this medicine *s యీ మందు భేది అవుతున్నది., యీ మందు విరోచనకారి. they use this ceremony to * the house from uncleanness యింటికి శుద్ధి పుణ్యాహవాచనము చేస్తారు.

Purge, purġe, *n. s.* భేదిమందు. they gave him a * వాడికి భేదికి యిచ్చినారు. he took a * భేదికి తీసుకొన్నాడు.

Purged, *adj.* (purified, freed from sin or uncleanness) పరిశుద్ధము చేయబడ్డ, నిర్మలము చేయబడ్డ. ప్రాయశ్చిత్తము చేయబడ్డ.

Purging, *adj.* విరోచనకారియైన, భేదిఅయ్యే.

Purging, *n. s.* ప్రవృత్తి. విరోచనము.

Purification, pù-ri-fi-cā'shon, *n. s.* శుద్ధి, పరిశుద్ధి, పవిత్రత, పావనము. the rite of * శుద్ధిపుణ్యాహవాచనము. when the days of * were over పురుడు తీరిన తరువాత.

Purified, *adj.* శుద్ధిచేయబడ్డ, నిర్మలము చేయబడ్డ. పవిత్రమైన. పావనమైన.

To Purify, pū'ri-fŷ, *v. a.* పరిశుద్ధము చేసుట, నిర్మలము చేసుట, పవిత్రము చేసుట, శుద్ధిచేసుట.

Puriste, *n. s.* (a French word) మరివొక భాష కలియకుండా అచ్చముగా అ భాషలోనే వికారముగా మాట్లాడేవాడు.

Puritan, pū'ri-tan, *n. s.* తనదే అతిశుద్ధమైన మతమనే వొకమతస్థుడు. యిది Protestant మతములో వొకభేదము.

Puritanical, pù-ri-tan'ic-al. *adj.* Puritan మత సంబంధమైన. he is * in his conduct వాడు పరమ యోగివలె ప్రవర్తిస్తాడు, యిది దూషణమాట.

Puritanism, pū'ri-tan-ism, *n. s.* Puritan మతము.

Purity, pū'ri-ty, *n.s.* పరిశుద్ధత, పవిత్రత, శుచి, శుద్ధి, పావనత్వము.

Purl, purl, *n. s.* వొకవిధమైన బీరు సారాయి.

To Purl, purl, *v. n.* జలజలమని పారుట.

Purlieus, *n. s.* ప్రాంతము, పొలిమేర, సరిహద్దు.

To Purloin, pur-lôin', *v. a.* దొంగిలించుట, ముచ్చిలించుట. అపహరించుట.

Purple, pur'ple, *adj.* ధూమ్రవర్ణమైన, ధూమలవర్ణమైన. In poetry it means red రక్తవర్ణమైన, యెర్రనైన. the eyes of the peacock's plumage are * నెమలి పింఛము యొక్క కండ్లు నీలవర్ణముగా వుంటవి. when this priest attained to the * యితనికి రాజగురుత్వము వచ్చినప్పుడు.

Purple, pur'ple, *n. s.* ధూమ్రవర్ణము, ధూమలవర్ణము. In poetry రక్తవర్ణము, యెరుపు.

Purpled, *adj.* ధూమ్రవర్ణమైన, ధూమలవర్ణమైన.

Purples, *n. s.* spots of a livid red in a fever జ్వరములో కనిపించే వొకవిధమైన యెర్రమచ్చలు, చవచవమని వుండే మచ్చలు.

Purport, pur'pórt, *n. s.* అభిప్రాయము, తాత్పర్యము, ఫలితార్థము.

To Purport, pur'pórt, *v. a.* భావమును తెలియచేసుట *ing భావమును తెలియచేసే.

Purpose, pur'pòse, *n. s.* యత్నము. ఉద్దేశ్యము, యోచన. అభిప్రాయము, పని. he went there for the * of bathing స్నానము చేయడానకై అక్కడికి పోయినాడు. he diverted the money from its right * ఆ రూకలను దుర్వినియోగపరచినాడు. he altered his * వాడికి వేరే ఆలోచన పుట్టినది. to buy the house is not my * ఆ యింటిని కొనవలెననే అభిప్రాయము నాకు లేదు. the letter was to this * that many people were already dead and that the war was going on &c. ఆ జాబు యొక్క ముఖ్యమైన తాత్పర్యమేమంటే యిదివరకే చాలామంది చచ్చినారనిన్ని యింకా యుద్ధము జరుగుతూ వున్నదనిన్ని మొదలైన. he went there with the * of buying a horse వొక గుర్రము కొనే నిమిత్తము అక్కడికి పోయినాడు. for that * అందుకు, అందు నిమిత్తము. he turned it to some * దాన్ని సఫలము చేసినాడు, వుపయోగపరచినాడు. he wrote so as to suit his own * తనపనికి అనుగుణ్యముగా వ్రాసినాడు to what * యెందుకు, యెందు నిమిత్తము. he learned the language to good * వాడు ఆ భాషను నేర్చుకొన్నది సఫలమైనది, మంచిదైనది. he then spoke to the following * తర్వాత వాడు చెప్పినదేమంటే. It is to no * that I weep నేను యేడవడము వ్యర్థము. నిష్ఫలము. he did it on * దాన్ని కావలెనని చేసినాడు, ప్రయత్నపూర్వకముగా చేసినాడు, బుద్ధిపూర్వకముగా చేసినాడు. to all intents and *s అన్ని విధాల.

To Purpose, pur'pòse, *v. a.* యత్నము చేసుట, యోచించుట, ఉద్దేశించుట. do you * going there? అక్కడికి పోవలెనని యత్నముగా వున్నావా.

Purposely, pur'pose-ly, *adv.* కావలెనని, ప్రయత్న పూర్వకముగా, బుద్ధిపూర్వకముగా.

To Purr, purr, *v. n.* పిల్లి సంతోషముచేత మూలుగుట.

Purring, *n. s.* పిల్లి వుల్లాసముగా వుండుకొని మూలిగే మూలుగు.

Purse, purse, *n. s.* సంచి, తిత్తి. in Turkey a sum of money, about £ 80 ముప్పయి రూపాయలు. 25 purses = Rs. 750. a * cutter కత్తెర దొంగ.

To Purse, purse, *v. a.* ముడుచుకొనుట. she *d up her mouth మూతిని ముడుచుకొన్నది, బుంగ వలె పెట్టుకొన్నది.

Purseproud, purse'proud, *adj.* ధనమదముగల.

Purser, purs'ẽr, *n. s.* వాడలో సమస్త లెక్కలుపెట్టే వాడు, వాడముజుముదారుడు.

Pursiness, *n. s.* అధికబలుపు. on account of his * he could not run అధిక బలుపువల్ల పరుగెత్త లేకపోయినాడు.

Purslain, *n. s* ఐచ్చలికూర.

Pursuance, pur-sū'ance, *n s.* ప్రకారము, అనుసారము. in * of your orders మీయాజ్ఞ ప్రకారముగా.

Pursuant, pur-sū'ant, *adj.* అనుసారమైన. * to your orders మీయాజ్ఞ చొప్పున, మీయాజ్ఞ ప్రకారము.

To Pursue, pur-sūe', *v. a.* వెంబడించుట, వెంట తగులుట, అనుసరించుట. they *d the thief దొంగను వెంబడించి పోయిరి. they * this trade యీ వ్యాపారము జరిగిస్తారు. he *d the subject very far అందున గురించి బహుదూరము ప్రసంగించినాడు. they *d their studies with him ఆయన వద్ద చదువుతూ వుండిరి.

Pursuer, *n. s.* తరిమేవాడు, వెంట తగిలినవాడు.

Pursuit, pur-sūt', *n.s.* వెంబడించడము, తరుముకొని పోవడము, or endeavour యత్నము. they continued their * very far బహుదూరము తరుముకొనిపోయిరి, బహుదూరము వెంబడించిరి. Literary *s గ్రంథ కాలక్షేపము. vicious *s దుష్ప్రవర్తన, దుర్నడత, దురాచారము. after a long * he attained it బహు దినాలు ప్రయత్నముచేసి వెనుకమీదట అది వానికి లభించినది. they went in * of him వాణ్ని తరుముకొని పోయిరి.

Pursuivant, pur'swi-vant, *n. s.* దూత, హర్కారా.

Pursy, pur'sy, *adj.* మహాబలుపుగావుండే, లావైన.

Purtenance, pur'te-nance, *n. s.* that which belongs to it దానితోచేరినది, అందులో వుండేటిది.

Purulence, pū'rū-lence, *n. s.* చీముపట్టడము.

Purulent, pū'rū-lent, *adj.* చీముపట్టిన.

To Purvey, pur-vā', *v. a.* సంపాదించుట, జాగ్రత చేసుట, సరఫరాచేసుట.

Purveyance, pur-vā'ance, *n. s.* సంపాదించడము, జాగ్రతచేయడము, సరఫరాచేయడము.

Purveyor, pur-vā'or, *n. s.* సరఫరాచేసేవాడు, జాగ్రతచేసేవాడు.

Pus, pus, *n. s.* చీము, రసిక, పులినీళ్ళు.

To Push, push, *v. a.* తోసుట, నూకుట, నెట్టుట. he *ed me very hard for an answer నన్ను వుత్తరము చెప్పుమని నిండా నిర్బంధించినాడు. this ox *es wickedly యీ యెద్దు మహా పొడిచేటిది he *ed the curtain aside తెరను పక్కగా తోసినాడు, తీసినాడు. he *ed my hand away నా చేతిని అవతలికి తోసినాడు. he *ed the work very far ఆ పనిని బహుదూరము నిర్వహించినాడు. he *ed his scholars forward very fast తన విద్యార్థులను బహుదూరము ముందరికి తెచ్చినాడు. he *ed his hand in చేతిని లోపలికి దూర్చినాడు. they *ed him into the room by the neck వాణ్ని లోపలికి మెడబట్టి గెంటినారు. he *ed his horse on గుర్రాన్ని బహు త్వరగా తరిమినాడు. this rain will * on the crops యీ వాన పయిరును బాగా పెంచును. they *ed on the conversation till morning తెల్లవార్లు మాట్లాడిరి. he *ed his tongue out నాలికెను చాచినాడు. the child's teeth are now *ing through the gum ఆ బిడ్డకు యిప్పుడే పండ్లు యిగురులోనుంచి బయిలుదేరుతున్నవి. I was *ed for time నాకు యెంత మాత్రము పావకాశము లేక సంకటపడితిని. being *ed to extremities he sold his house అవసరమువచ్చి యిల్లు అమ్ముకొన్నాడు.

To Push, push, *v. n.* పొడుచుట, బయిలుదేరుట, యత్నముచేసుట. he *ed into the room యింట్లోకి దూరినాడు, చొరబడ్డాడు. the branch *ed into the room ఆ కొమ్మ పెరిగి యింట్లోకి వచ్చినది. we *ed on towards the town ఆ పట్నానికై అవసరముగా పోతూవుంటిమి. they *ed up the hill అతి ప్రయాసపడి కొండమీదికి పోయిరి, కొండ

మీదికి వురికెరి.

Push, push, *n. s.* పోటు, తోపు, తోపుడు. he gave me a * with his elbow మోచేతితో పొడిచినాడు. many attacked him but he stood the * very well బహుమంది వాడి మీదికి దూకినారు అయితే వాడు ఆ దెబ్బకు నిలిచినిభాయించినాడు. I made a * to do this యిందుకు వొక ప్రయత్నము చేస్తిని. If they want money at a * they pawn their jewels రూకలకు అవసరమువస్తే నగలు కుదువ పెట్టుతారు.

Pushing, push'ing, *adj.* యత్నముచేసే. సాహసమైన.

Pushpin, *n. s.* వొకవిధమైన పిల్లకాయల ఆట.

Pusillanimity, pú-sil-la-nim'i-ty, *n.s.* పిరికితనము, పందతనము.

Pusillanimous, pú-sil-lan'i-mus, *adj.* పిరికియైన, పందయైన, భయపడే.

Puss, pûss, **Pussy**, *n. s.* చిలి, అనగా పిల్లికి ముద్దు పేరు. "the sportsman's term for a hare" Johnson కుందేలు. Puss in the corner కాలాగజ్జలు అనే వొక ఆట.

Pustule, pus'tùle, *n. s.* బొబ్బ, పొక్కు, గుల్ల.

To Put, put, *v. a.* వేసుట, వుంచుట, పెట్టుట. he * me four questions నాకు నాలుగు ప్రశ్నలు వేసినాడు. he * this story about యీ మాట పుట్టించినాడు. he * the books away ఆ పుస్తకములను భద్రముచేసినాడు, దాచిపెట్టినాడు. he * his wife away పెండ్లాన్ని తోసివేసినాడు. his death * back our business వాడి చావు మా పనికి అటంకమైనది, అభ్యంతరమైనది. he * by the money ఆ రూకలను భద్రముచేసినాడు. she * by the curtain and looked out తెరను తొలగదోసి చూచినది. to * down కిందపెట్టుట, దించుట. they * the palankeen down పల్లకిని దించిరి. the soldiers * their arms down సిఫాయీలు తుపాకులను నేల పెట్టివేసిరి. * this down in your account దీన్ని నీ లెక్కలో వ్రాసుకో. the soldiers * down the mob or * down the tumult సోజర్లు ఆ గుంపును చెదరగొట్టిరి, ఆ గల్లతును అణచిరి. he * these arguments down వాడు యీ న్యాయములను ఖండించినాడు. the judge * the witnesses down న్యాయాధిపతి సాక్షులను చివాట్లు పెట్టినాడు, అవమానము చేసినాడు. he * an end to it దాన్ని నిలిపినాడు, మాన్పినాడు. he * an end to their lives వాండ్లను చంపినాడు the tree * forth leaves ఆ చెట్టు చిగిరించినది. the statement which he * forth or forward వాడు ప్రచురము చేసిన సంగతి. he * forth his hand చెయి చాచినాడు. he * his hand in his pocket తన జేబిలో చెయి వేసినాడు. they * the law in force ఆ చట్టమును చెల్లించినారు, జరిగించినారు. he * the stones in contact ఆ రాళ్ళను చేరపెట్టినాడు, కదియపెట్టినాడు. he * the plough in use ఆ నాగేటితో దున్నినాడు. he has * the business in train ఆ పని నడిచేటట్టు వొకక్రమము చేసినాడు. he * the books in order ఆ పుస్తకములను క్రమముగా పెట్టినాడు, సవరించినాడు. I * him in mind to do this దీన్ని చేసేటట్టు వాడికి జ్ఞాపకము చేస్తిని. these words * him in a passion యీ మాటలకు వాడికి కోపము వచ్చినది. he * the business in hand ఆ పనిని ఆరంభము చేయించినాడు. she * the ear-rings in her ears చెవుల కమ్మలు పెట్టుకొన్నది. the wind * the boughs in motion గాలికి కొమ్మలు కదిలినవి who * you in jail? నిన్ను చెరసాలలో పెట్టినది యెవరు. he * the jewels in pawn వాడు ఆ సొమ్ములను కుదువపెట్టినాడు, తాకట్టు పెట్టినాడు. he * the army in array దండును మోహరముగా యేర్పరచినాడు. I will * you in the way to do it దాన్ని చేయడానికి నీకు దోవ చూపుతాను, క్రమము చెప్పుతాను. he * the statement in writing దాన్ని వ్రాసినాడు. this * her in a fright దానికి యిందుకు భయమైనది. he * in a remark వొకమాట అడ్డమువేసినాడు. he * in his claim తన దావా చేసినాడు. he * the letter into Telugu ఆ జాబును తెనిగించినాడు. I * the business into his hand ఆ వ్యవహారము అతని పరము చేస్తిని, అతనికి అప్పగిస్తిని. he * himself into the hands of the enemy వాడు శత్రువులకు చిక్కుపడ్డాడు. he * the business off for a month ఆ పనిని నెల్లాండ్ల దాకా చేయక జరిపినాడు. he tried to * the goods off ఆ సరుకులను విక్రయము చేసివేయవలెనని చూచినాడు. this is a mere * off or pretext అది వట్టిసాకు. he * off his clothes బట్టలు తీసివేసినాడు. the snake * off its skin ఆ పాము కుసుము విడిచినది. to * on వహించుట. what did he * on? యేమి వేసుకు

కొన్నాడు. he * his clothes on బట్టలు తొడుక్కొన్నాడు. he * irons on the prisoners వాండ్లకు సంకెళ్లు కొట్టినాడు. he * a cover on the letter జాబుకు పైన లిఫాఫా వేసినాడు. he * the picture on the nail ఆ పటాన్ని చిలుక్కు తగిలించినాడు. he * on the character of a saint ఋషివలె నటించినాడు, అభినయించినాడు. she * on paint ముఖానికి వర్ణము పూసుకొన్నది. he * varnish on the palankeen ఆ పల్లకీకి వార్నీసు వేసినాడు, మెరుగుమూసె పూసినాడు. he was pleased but * on anger లోపల సంతోషమేగాని బయటికి కోపము వచ్చినట్టు నటించినాడు. he * the baggage on a cart సామానులు బండిమీద ఎక్కించినాడు. he * a bold face on it పయికి బహుధైర్యముగా వున్నట్టు నటించినాడు. he * a good face on the matter ఆ సంగతిని గురించి బయటికి సహజముగానే వున్నట్టు అగుపరచినాడు. this piety is merely * on యిది పట్టి దొంగభక్తి. they * a slight upon him వాణ్ని అలక్ష్యము చేసినారు. he * out the fire ఆ నిప్పును చల్లార్చినాడు. they * his eyes out వాడి కండ్లను పొడిచివేసిరి. * out the light ఆ దీపాన్ని ఆర్పివేయుము. మలిపివేయుము, నిలిపివేయుము. he * this matter out of view ఆ సంగతిని దాచినాడు, మరుగు చేసినాడు. If you talk to me while I am writing you will * me out నేను వ్రాసేటప్పుడు మాట్లాడితివంటే నాకు తప్పిపోను. your coming at that moment * the matter out of my head ఆ సమయములో నీవు వచ్చినందున ఆ సంగతి నాకు మరిచిపోయినది. he fell and * out his shoulder వాడు పడి భుజము తొలిగినది, కీలు వూడినది. Putting that out of the question దాన్ని విడిచిపెట్టి, దాన్ని విచారించక. he was * out of countenance at this అది వాడికి తలవంపైనది. why do you * yourself out of your way to abuse them? వాండ్లను తిట్టడానికి నీ వెందుకు పైనవేసుకొని పోతావు, వాండ్లను తిట్టడానికి నీకేమి పట్టినది. he * himself out of his way to abuse them తాను పైనవేసుకొని పోయి వాండ్లను తిట్టినాడు. he * himself out of his way to serve me నాకు సహాయము చేయడానికి తాను పైనవేసుకొని వచ్చినాడు. he * out his hand చెయి చాచినాడు. he * the money out at interest ఆ రూకలను వడ్డీకి వేసినాడు. I * him out in his story వాడు చెప్పే కథను కలవర పెట్టినాను. he * the cord through the ring ఆ వలయములో తాటిని దూర్చినాడు. he * the horses to గుర్రాలను బండికివేసినాడు, కట్టినాడు. she * her hand to her cheek చెక్కిటచెయి పెట్టుకొన్నది. she * the child to bed but could not * it to sleep ఆ బిడ్డను పండబెట్టినది గాని నిద్రబుచ్చలేదు. he * the enemy to flight శత్రువులను తరమగొట్టినాడు. పలాయనమయ్యేటట్టు చేసినాడు. he * them to death వాండ్లను చంపినాడు. I * it to you whether this is right యిది న్యాయమో అన్యాయమో నీవే చెప్పు. he * them to the sword వాండ్లను నరికినాడు. he * them to silence వాండ్లను నోరెత్తకుండా చేసినాడు, నోరు మూసుకొనేటట్టు చేసినాడు. these words * me to a stand యీ మాటలకు నాకు పోకటి తోచక మూసైపోతిని. when I * all these acts together వీటినంతా కూడా ఆలోచించేటప్పటికి. he * up his sword కత్తిని వరలో వేసినాడు. I could not * up with his conduct వాడి నడక నాకు సరిపడదు. they * him up to do this దీన్ని చేసేటట్టు వాడికి పుల్లలు పెట్టినారు, పురికొలిపినారు. he * the silk up in paper ఆ పట్టుకు పైన కాకితమువేసి కట్టినాడు. he * up daily prayers for their good వాండ్ల క్షేమమును గురించి నిత్యమున్ను ప్రార్థిస్తూ వచ్చినాడు. they * this up to auction దీన్ని వేలానికి పెట్టినారు. they * up a fox నక్కను లేపినారు. they * him upon his trial వాణ్ని విచారణకు తెచ్చిరి. he was much * to it for food అన్నానికి లేక మహా కష్టపడ్డాడు.

To Put, pŭt, *v. n.* నడుచుట, కదలుట. they * forward బయలుదేరిరి. the ship * forth or * out to sea ఆ వాడ, సముద్రములోకి పోయినది. the ship * back పోయినవాడ మళ్లీ తిరుక్కొని వచ్చినది. where did you * up? యెక్కడ దిగినావు. I * up with your brother's మీ అన్న యింట్లో దిగితిని. the ship * into this port ఆ వాడ యీ రేవుకు వచ్చినది, యీ రేవును పట్టినది.

Put, put, *n. s.* a word of scorn, like fellow, or rascal, bumpkin.

Putative, *adj.* సంభావనీయమైన. the * father అనుకొన్న తండ్రి, యెంచుకొన్న తండ్రి. సహజముగా

తంత్రియసవలసినవాడు.

Putchock, *n. s.* పచ్చాకు. See description in Glossary.

Putrefaction, pù-tré-fac'shon, *n. s.* కుళ్ళిపోవడము, మురగడము.

To Putrefy, pū'tré-fy̆, *v. a.* కుళ్ళబెట్టుట, మురగ గొట్టుట.

To Putrefy, pū'tré-fy̆, *v. n.* మురుగుట. కుళ్ళుట.

Putrescence, *n. s.* కుళ్ళిపోవడము, మురిగిపోవడము.

Putrescent, pù-tres'cent, *adj.* కుళ్ళి, మురిగే.

Putrid, pū'trid, *adj.* కుళ్ళిన, మురిగిన.

Putty, put'ty, *n.s.* లప్పము, అద్దాలు బిగించే లప్పము.

To Puzzle, puz'zle, *v. a.* చీకాకు పరచుట, చిక్కులబెట్టుట, కలవరబెట్టుట, భ్రమపరచుట, యెటూ తోచనియ్యకుండాచేసుట. why do you * yourself about it? అందున గురించి యేల కలవరబడు తావు.

To Puzzle, puz'zle, *v. n.* చీకాకుపడుట, కలవరపడుట, భ్రమపడుట, వొకటీ తోచక యిటు అటు తిరుగుట.

Puzzle, puz'zle, *n. s.* చీకాకు, చిక్కు, కలవరము, దిగ్భ్రమము. or riddle, విడికథ. to find out a * కథ విచ్చుట. that poem is a perfect * to the learned ఆకావ్యము విద్వాంసుల కెల్ల ముగ్గాయ్య. what * is this? యిది యేమి చిక్కు. for an ox గిడి గుడిగోల. a * headed fellow కలవరపు మనిషి. * headedness కలవరము.

Puzzled, *adj.* చీకాకుపడ్డ, కలవరపడ్డ, దిగ్భ్రమపడ్డ. I was quite * at his letter వాడి జాబును చూచిన మీదట నాకు యెటూ తోచక వుండినది.

Puzzling, *adj.* చీకాకైన, కలవరమైన, దిగ్భ్రమమైన.

Pyal, *n. s.* (Indian word for a bulk) తిన్నె.

Pygmy, pyg'my, *n. s* మూడుజానలమనిషి, యిది కావ్యమందు వచ్చే శబ్దము.

Pylorus, py-lō'rus, *n. s.* రొమ్ములోని ంచి కడుపు లోకి దిగడానకై వుండే ద్వారము.

Pyramid, pyr'a-mid, *n. s.* పిరేమిడ్డు, అనగా తిప్ప. చౌకకీటాకృతిగా వుండేటిది, నాలుగుతట్లు చౌకముగా వుండే కూచి తిప్ప. a round * సొగటా కాయ ఆకారముగా వుండే తిప్ప. the four sticks at each end of a కాకిబావిడి are arranged as a pyramid.—Mount Meru is described as an inverted pyramid.

Pyramidal, py-ram'i-dal, **Pyramidical,** pyr-a-mid'i-cal, *adj.* పిరేమిడ్డు ఆకారముగా వుండే. అనగా చౌకకీటా కారముగా వుండే. a round * hill సొగటా కాయ ఆకారముగావుండే కొండ.

Pyre, pȳre, *n. s.* funeral pile ఒలికి, చితి.

Pyrites, py-rī'tēs, *n. s.* అగ్నిశిల, స్వర్ణమాక్షిక. This is the word in Dz.

Pyrotechnicks, *n. s.* బాణవిద్య.

Pyrrhic dance, *n. s.* తాండవము, గంతులు.

Pyrrhonism, pyr'rò nism, *n. s.* Pyrrho అనే వాడి చేత కల్పించబడ్డ నాస్తిక మతము.

Pythagoras, *n. s.* బ్రాహ్మణ మతానుసారియైన వొక ఋషి.

Pythagorean, *n. s.* పైతేగోరసు మతస్థుడు.

Pyx, pyx, *n. s.* వొకవిధమైన పాత్ర. See Pix. In a mint for money మారిరి నాణ్యమును వుంచే డబ్బి. In a Romish Church ప్రసాదము వుంచే సంపుటము.

Q Contraction of Queen, Question and Query రాణి. ప్రశ్న యీ మూడుశబ్దము లకు సంగ్రహముగా వ్రాసే సాంకేతాక్షరము. q d. (or Quod denotat) "which means" అందుకు అర్థమేమంటే, అనగా. q e. d. or Quod erat demonstrandum "which remains to be proved" this was the thing asked ఇత్యుత్తరం దత్తం, ఏవం సముత్థితం. q.s. or Quantum sufficit కావలసినంత. q. v. or Quod vide దాన్ని చూడు. అనగా ఉదాహరించిన శబ్దమును చూడు అనేది. Sed qu or Sed quære యిది విచారించతగ్గది, యిది అనుమానము.

To Quack, qŭack, *v. n.* కూసుట, యిది పొట్టిబాతులను గురించినమాట. the ducks * పొట్టిబాతులు అరుస్తవి. to * as a doctor కూరగాయ వైద్యము చేసుట, బూటకపు వైద్యముచేసుట

Quack, qŭack, *n. s.* in medicine కూరగాయ వైద్యుడు, బూటకపు వైద్యుడు.

Quackery, qŭack'ĕr-y, *n.s.* కూరగాయ వైద్యము, బూటకపు వైద్యము, పితలాటకపు వైద్యము.

Quadragesimal, quăd-ra-ĝes'ĕ-mal, *adj.* Lent అనే వుపవాసకాల సంబంధమైన.

Quadrangle, qŭăd'rang-gle, *n. s.* చౌకము. In a town or fort నడమ చచ్చౌకముగా వుండే బయలు. a * in a Hindu house ముంగిలి.

Quadrangular, quăd-rang'gū-lar, *adj.* చతురస్రమైన, చతుర్భుజమైన, చతుష్కోణములుగల.

Quadrant, quă'drant, *n. s.* నక్షత్రాలుచూచే వొక యంత్రము. part of a circle వర్తులములో నాలుగో భాగము.

To Quadrate, quă'drāte, *v. n.* సరిపడుట, తగి వుండుట. his conduct does not * with the law వాడి నడక చట్టానికి తగివుండలేదు, విరుద్ధముగా వున్నది.

Quadratic, quă-drat'ic, *adj.* చతురస్ర సంబంధమైన, యిది మహాగణితములో వచ్చే శబ్దము.

Quadrature, *n. s.* వర్తులముగా వుండేదాన్ని చౌకముగా చేయడము, యిది మహా గణిత శబ్దము.

Quadrennial, quă-dren'ni-al, *adj.* నాలుగేండ్లకు వొకసారి వచ్చే.

Quadrilateral, *adj.* నాలుగుపక్కలుగల.

Quadriliteral, *adj.* having four syllables చాతుర్వర్ణ్యకమైన, నాలుగు అక్షరములుగల.

Quadrille, kă-drille', *n. s.* a dance వొకవిధమైన నాట్యము. at cards వొకవిధమైన కాకితాలాట.

Quadrisyllable, *adj.* నాలుగు అక్షరములుగల. the word దశరథ is * దశరథ అనే శబ్దము నాలుగు అక్షరములు గలది.

Quadruped, quăd'rū-ped, *n. s.* చతుష్పాజ్జంతువు. "The history of *s is called సింహాది వర్గము.

Quadruple, quăd'rū-ple, *adj.* నాలుగింతలు.

Quaere, quē're, *n. s.* ప్రశ్న.

To Quaff, quăff, *v. a.* తాగుట, యిది కావ్యశబ్దము.

Quag, *n. s.* See Quagmire.

Quaggy, *adj.* చిత్తడిగావుండే, చితచితలాడే.

Quagmire, quag'mīre, *n. s.* చిత్తడిగా వుండే భూమి, చితచితలాడే భూమి.

Quail, quāl, *n. s.* పూరేడుపిట్ట, లావుకపిట్ట, పరిఘపిట్ట, కోలంకిపిట్ట, గగ్గెర, వక్కి, మీనవుల్లంకి, దాబపిట్ట. But పురిడిపిట్ట is the true word. See Snipe. the four clawed * గోమిడిపిట్ట. A * pipe యీ పక్షివచ్చేటట్టుగా వూదే వొకగొట్టము.

Quaint, quānt, *adj.* ముద్దైన, తమాషాగా వుండే, వింతైన, చమత్కారమైన.

Quaintly, quānt'ly, *adv.* వింతగా, చమత్కారముగా. 'The New Testament is the best book, as Burkitt * remarks, that ever was written against Popery.'

Quaintness, *n. s.* ముద్దు, తమాషా, వింత, చోద్యము, చమత్కారము.

To Quake, quāke, *v. n.* వణుకుట, కంపించుట.

Quakers, *n. s.* క్వేకర్ వాండ్లు, అనగా సాధువులు, పరమేశాంతులు, వేదాంతులు, యిది క్రిష్టియన మతములో వొకశాఖ.

Qualification, quăl-i-fi-cā'shon, *n. s.* or accomplishment యోగ్యత, సామర్థ్యము. he has every * for being a schoolmaster వాడు వుపాధ్యాయుడుగా వుండడానికి వానికి అన్ని యోగ్యతలు వున్నవి. or abatement తక్కువ, కొరత, న్యూనత. he consented without any * అమరతో వొప్పినాడు. he consented but with one * వొప్పుకొన్నాడుగాని వాడికి యింకా వొక కొరత వున్నది.

Qualified, *adj.* యోగ్యమైన, అర్హమైన, తగిన. he is * for this business యీ పనికి వాడు తగిన వాడుగా వున్నాడు. or abated తక్కువైన, న్యూనమైన. he gave a * approbation అంగీకరించినాడుగాని అతివచన చేసినాడు.

To Qualify, quăl'i-fy, *v. a.* యోగ్యతకలగ చేసుట, అర్హత కలగచేసుట. his learning qualified him to be a teacher వాడివిద్యచేత వాడు వుపాధ్యాయుడు కావడానికు యోగ్యత కలిగినది. or to abate తక్కువచేసుట, న్యూనముచేసుట. he qualified his confession by saying that he had been beaten till he confessed వొప్పుకొనేవరకు కొట్టబడ్డానని వాడు అనడమువల్ల వాడు వొప్పుకొన్న దాన్ని దుర్బలపరచినాడు. he is very learned, but he is very proud; this is a qualifying circumstance వాడు నిండా పండితుడే అయితే బహుగర్వి, యిదే వొక తక్కువ. he has committed the fault, but he did it through necessity; this is a qualifying circumstance వాడు ఆ తప్పు చేసినాడు అయితే దాన్ని చేయవలసిన అగత్యము వచ్చి చేసినాడు, యిందులో యిది వొక గుణము వున్నది.

Qualitative, *adv.* peculiar, విశేషమయిన.

Quality, quăl'i-ty, *n. s.* గుణము, వాసెము, స్వభావము, యోగ్యత, ధర్మము. this fruit has a pernicious * యీ పండులో వొక దుర్గుణము వున్నది. rice of a superior * శ్రేష్ఠమైనబియ్యము. of what * is the gold? ఆ బంగారు యేవాసెము

గలది. paper of an inferior * మట్టు కాకితము ఖబ్బుకాగితము. the * of fire is to burn నిప్పుకు కాలడము స్వభావము. he attended the king in the * of doctor వైద్యధర్మమునుబట్టి అతడు రాజువద్ద వుండినాడు. a man of * గొప్పవాడు, జమీందారుడు, రాజు, నవాబు మొదలైన వాండ్లు. they asked his name and * వాడి పేరున్ను పదవున్ను అడిగిరి.

Qualm, qŭâm, *n. s.* of sickishness వికారము వమన మయ్యేటట్టు వికారముగా వుండడము. of pregnancy వేవిళ్ళు. of conscience పశ్చాత్తాపము, అనుతాపము.

Qualmish, qŭâm'ish, *adj.* వమనము వచ్చేటట్టు వికారముగా వుండే, వేవిళ్లుగా వుండే. I feel quite * to-day యీ వేళ నాకు వాంతి వచ్చేటట్టు వికారముగా వున్నది.

Qualmishness, *n. s.* వికారము. వమనము వచ్చేటట్టు వికారముగా వుండడము, వేవిళ్లు.

Quantity, qŭăn'ti-ty, *n.s.* పరిమాణము, మొత్తము, మాత్రము. twice the * రెండింతలు, ద్విగుణము. a * of blood కావానెత్తురు. what * of cotton? యెంత మాత్రము దూది, యేపాటి దూది. the metals were in different quantities ఆ లోహముల యొక్క మొత్తము హెచ్చు తక్కువగా వున్నది. a great * విస్తారము. a large * of salt విస్తారము వుప్పు. In this book there is a great * of Sanscrit యీ గ్రంథములో సంస్కృతము మెండుగా వున్నది. a certain * of water కొంచెము నీళ్లు. a small * కొంచెము. In poetry మాత్ర, అనగా ఛందస్సులో లఘువు, గురువు వీటిలో వచ్చే మాత్ర. these two vowels are of different quantities యీ రెండు అచ్చులకున్ను మాత్రలు భేదముగా వున్నవి. these two vowels are of the same * యీ రెండు అచ్చులు సమమాత్రలుగా వున్నవి. false quantities గణభంగము, మాత్రాభంగము.

Quantum, qŭăn'tum, *n.s.* ప్రమాణము,పరిమాణము. * sufficit కావలసినంత, తగుపాటి, తగుమాత్రము.

Quarantine, qŭăr-an-tēne', *n. s.* వాడిగి వుండవలసిన దినాలు, అనగా అంటురోగము కలదో యేమో అనే అనుమానముచేత కొత్తగా వచ్చిన వాండ్లను కడగా వుంచబడ్డ దినాలు. we remained here ten days in * అంటురోగము మాకు వుండునని కంట చేత పది దినములు యిక్కడ కడగా వుంచబడ్డాము.

Quarrel, qŭăr'rel, *n. s.* జగడము, పోట్లాట, ఘర్షణ, కలహము, వ్యాజ్యము, వివాదము. whispering breeds *s గుసగుసలచేత జగడాలు పెరుగుతవి.

To Quarrel, qŭăr'rel, *v. n.* జగడమాడుట, పోట్లాడుట, వివాదపడుట, కలహపడుట. or to find fault తప్పులు పట్టుట, ఆక్షేపించుట. or to disagree గిట్టక వుండుట, విరోధించుట.

Quarrelsome, qŭăr'rel-sum, *adj.* జగడగంటియైన, కలహగంటియైన, పోట్లాడే. a * fellow జగడాలమారి.

Quarry, qŭăr'ry, *n. s.* కత్తెరరాళ్ళు తవ్వి యెత్తే గని, నల్లరాళ్ళ గని. game attacked by a hawk డేగ పారేవేట, అనగా డేగకు లోకువైన జంతువు.

To Quarry, qŭăr'ry, *v. a.* గనిలో కత్తెర రాళ్ళు తవ్వి యెత్తుట. quarried stone కత్తెర రాయి, నల్లరాయి.

Quart, qŭârt, *n. s.* కాలుగాలము. a * bottle నిండు బుడ్డి. a pint bottle అరబుడ్డి.

Quartan, quâr'tan, *n. s.* ague చాతుర్థిక జ్వరము.

Quarter, qŭâr'tĕr, *n. s.* a fourth part నాలుగో భాగము, కాలు, పాతిక, పాదము. a * of a rupee కాలురూపాయి. పావులా. * of a year మూడు నెలలు. three *s ముక్కాలు, ముప్పాతిక. half a * రెండణాలు. a fore * of mutton ముందరిజబ్బ. a hind * of mutton తొడ. a * of a year ఋతువు, మూడు నెలలు. once a * మూడేసి నెలలకు వొక పర్యాయము. In the summer * గ్రీష్మఋతువులో. a Lac and a * (125000) సపాదలక్ష. or region దిక్కు. In the southern * దక్షిణదిక్కున. In these *s యిక్కడ, యీ ప్రాంతములో. In all *s సర్వత్ర. the * of a ship వాడ యొక్క వెనకటి మూలలు, పిరుదులు. the four *s of the earth నాలుగు ఖండములు, అనగా Europe, Asia, Africa and America. A station for soldiers స్థలము, బస, విడిది. he appointed this soldier *s in my house యీ సిఫాయికి నా యింట్లో స్థలము నియమించినాడు. he came to my *s నా బసకు వచ్చినాడు, యిది దండుభాష. head *s సేనాధిపతి యొక్క ముకాము. the head *s returned to Madras సేనాధిపతి మళ్లీ పట్నానికి వచ్చి చేరినారు. a division of a town పేట, ప్రదేశము. the army went into winter *s ఆ దండు చలికాలానికి వొక

చోటు చోయి దిగినది. he took up his *s in my house మా యింట్లో దిగినాడు. they lived at free *s in my house మా యింట్లో తేరావరిగా వచ్చి కూర్చున్నారు. he gave them * వాండ్లకు స్థలము యిచ్చినాడు. In this battle they gave no * యీ యుద్ధములో చిక్కినవాండ్ని చంపినారు గాని ప్రాణముతో పట్టుకోలేదు. to give * మన్నించుట. to cry for * చంపవద్దని మొరపెట్టుట. Quarter quarter ! ! మన్నించు, మన్నించు. to offer * మన్నిస్తాననుట. they were at close *s with the enemy శత్రు సేనకున్ను వాండ్లకున్ను చెయిచెయి కలిసినది. a measure of eight bushels యెనిమిది తూములు. at dice quatre చౌ. quatre-ace చౌపంచ. in heraldry చిహ్నము. * deck వాడ వెనకటితట్టు యొక్క పై దళము. * gallery వాడ యొక్క పిరుదులు.

To Quarter, qŭâr'tĕr, *v. a.* నాలుగు భాగములుగా చేసుట, నాలుగు పాళ్ళుగా చేసుట, చోటిచ్చుట, వుంచుట. he *ed his troops here తన దండును యిక్కడ పెట్టినాడు. in heraldry ధరించుట. he *ed a lion in his coat of arms అతనిది సింహముద్ర. the chief of Vencataghery *s a dagger in his coat of arms వెంకటగిరి వారిది కటారిముద్ర.

Quarter-Day, *n. s.* మాసత్రయాంత్యదివసము, పన్ను వాండ్లు వచ్చేదినము, మూడు నెలలకు వొకమాటు పన్ను వాండ్లు వస్తారని సంసారులు తకతకలాడే దినము.

Quarterly, qŭâr'tĕr-ly, *adj.* సంవత్సరానికి నాలుగుమాట్లు సంభవించే, మూడు నెలలకు వొకసారి వచ్చే. * payments సంవత్సరానికి నాలుగు వాయిదాలుగా యిచ్చే చెల్లు.

Quartermaster, qŭâr'tĕr-măs-tĕr; *n. s.* దండులో వొక అధికారి, వాడలో వొక పనివాడు.

Quartern, qŭâr'tern; *n. s.* పరకబుడ్డి, అనగా Pint లో నాలుగో భాగము.

Quarterstaff, qŭâr'tĕr-stăff, *n. s.* బాణా, దుడ్డుకర్ర.

Quartile, qŭâr'tile, *n. s.* (in astronomy) చతుర్థ్యామాలికా యోగము, అనగా మూడు గ్రహములు మూడు దిక్కులలో వుండగా నాలుగోదిక్కున నాలుగో గ్రహము వుదయించడము.

Quarto, qŭâr'tō, *n. s.* వొక విధమైన పెద్దపుస్తకము, వొక కాకితమును నాలుగుగా మడిచి చేసిన పుస్తకము.

Quartz, *n. s.* వొకవిధమైన రాయి.

To Quash, qŭăsh, *v. a.* కొట్టివేసుట, కొట్టివేసుట. the judge *ed the suit న్యాయాధిపతి ఆ వ్యాజ్యము కొట్టివేసినాడు. he *ed the objection ఆ యాక్షేపణను కొట్టివేసినాడు.

Quash, qŭăsh, *n. s.* కరుబూజా పండు.

Quassia, *n. s.* తెగడవంటి వొకవిధమైన చేదిమూలిక.

Quatrain, qŭâ'trin, *n. s.* నాలుగు పాదములుగల పద్యము, శ్లోకము.

Quatre-feville, *n. s.* ◇ స్వస్తికాకారము, చతుర్దళపుష్పాకారము.

Quaver, qŭā'vĕr, *n. s.* in music కంపితస్వనము, స్వరకంపనము, వణుకుపలుకు.

To Quaver, qŭā'vĕr, *v. n.* కంపితస్వనముచేసుట, వణుకుగా పలుకుట.

Quay, kē; *n. s* ఘట్టము, రేవు, సరుకుదించడానకై రాళ్ళతో కట్టిన రేవు

Quean, qŭēn, *n. s.* చెడ్డముండ, లంజముండ.

Queasiness, *n. s.* గుంగ్రడింపు, వోకర.

Queasy, qŭē'zy, *adj.* గుంగ్రడించే, వాంతివచ్చేటట్టు వికారముగావుండే.

Queen, qŭēn, *n. s.* రాణి, పట్టపుదేవి, దొరసాని. I saw the king but not the * రాజును చూస్తిని గాని రాణిగారిని చూడలేదు. at chess మంత్రి. the * white ant తల్లిచెద she is the * of her sex అది స్త్రీతిలకము.

Queenly, *adj.* అతిఘనమైన, శ్రేష్ఠమైన.

Queen's metal, *n. s.* వొకవిధమైన లోహము, వెండివలె వుండేటట్టు బనాయించిన స్వల్ప వెలగల వొక లోహము.

Queer, qŭēr, *adj.* వింతైన, విపరీతమైన, వికారమైన, అద్భుతమైన.

Queerly, qŭēr'ly, *adv.* వింతగా, విపరీతముగా, వికారముగా, అద్భుతముగా.

Queerness, *n. s.* వింత, విపరీతము, వికారము, అద్భుతము.

To Quell, qŭell, *v. a.* అణచుట, పాతమణచుట.

Quelled, *adj.* అణచబడ్డ, పాతమణచబడ్డ.

Queller, *n. s.* అణచేవాడు, పాతమణచేవాడు. * of death మృత్యుంజయుడు.

To Quench, qŭensh, *v. a.* ఆర్పుట, చల్లార్చుట, అణ

చుట, శాంతిచేసుట. to * the thirst దాహమును అణచుట.

Quenchable, *adj.* ఆర్పతగ్గ అణచతగ్గ.

Quenchless, qŭenshless, *adj.* ఆరని, తీరని. అణగని.

Querimonious, *adj.* యేడ్పే.

Querist, qŭē'rist, *n. s.* ప్రశ్నచేసేవాడు, అడిగేవాడు.

In Querpo, qŭer'pò, *adv.* పై బట్టలేక.

Querulous, qŭer'ù-lus, *adj.* పూరికె యేడ్పే, యేడుపే గతిగా వుండే.

Querulousness, *n. s.* యేవేళా యేడ్పే స్వభావము.

Query, qŭē'ry, *n. s.* ప్రశ్న. * is this true యిది నిజమోకాదో అనుమానముగా వున్నది.

To Query, qŭē'ry, *v. n.* సందేహించుట, అనుమానించుట.

Quest, qŭest, *n. s.* వెతకడము in * of food ఆహారము కావలెనని. I was then in * of him అప్పట్లో వాణ్ని వెతుకుతూ వుంటిని.

Question, qŭest'yon, *n. s.* ప్రశ్న. on this * యిందున గురించి. or doubt సందేహము, అనుమానము. It is a * whether this is right యిది న్యాయమో కాదో అనుమానముగా వున్నది. I make no * of that అందున గురించి నాకు సందేహము లేదు, అనుమానము లేదు. Theme, topic, ప్రస్తాపించబడ్డ విషయము వొకడు యెత్తి మాట్లాడే లేక వ్రాసే విషయము. సంగతి. the great * is, did you pay the money? ముఖ్యముగా నే నడిగేది యేమంటే నీవు ఆ రూకలు చెల్లిస్తావా that is not the * అది ముఖ్యము కాదు. I leave this out of the * ఆ ప్రశంస నాకు అక్కరలేదు. religion is out of the * (Wesley) యిది మతమును గురించి నది కాదు. putting this out of the * దాన్ని విడిచిపెట్టి, దాన్ని మానుకొని. this is out of the * యిది అసంభావితము, వట్టిది. their returning is out of the * వాండ్లు తిరిగి రావడము యెక్కడిది, యెక్కడిమాట. or dispute వివాదము. they raised a * about it అందున గురించి వొక ఆక్షేపణ చేసినారు. the matter in * ఆ సంగతి, ఆ ప్రమేయము, ప్రస్తుత విషయము. the house in * ఆ యిల్లు. at the time in * అప్పట్లో, తత్కాలమునందు. the man in * ఆ మనిషి. beyond all * నిస్సందేహముగా. to beg the * సందేహాస్పదమైన దాన్ని నిశ్చయముగా పెట్టుకొని అన్యాయముగా మాట్లాడుట. he has examined this * అతను యీ ప్రమేయమును విచారించినాడు. యీ సంగతిని విచారించినాడు. examination by torture చిత్రహింస చేసి విచారించడము. they put him to the * to make him confess this దీన్ని వొప్పుకొమ్మని వాణ్ని చిత్రహింస చేసినారు.

To Question, qŭest'yon, *v. n.* విచారించుట, ప్రశ్నచేసుట, పృచ్ఛచేసుట. he who *s much will learn much యెవడు నిండా విచారిస్తాడో వాడు అంత నిండా నేర్చుకొంటాడు.

To Question, qŭest'yon, *v. a.* అడుగుట, ప్రశ్నచేసుట. to doubt అనుమానించుట, సందేహించుట. I * the truth of this యిది నిజమని నాకు తోచలేదు. I * his honesty వాడి పెద్దమనిషితనమును గురించి నాకు అనుమానముగా వున్నది. I * this యిది నాకు అనుమానము.

Questionable, qŭest'yon-able, *adj.* సందేహాస్పదమైన, సందిగ్ధమైన. this is a very * step యిది చెడ్డ యత్నము, యిటో అటో అని నిండా అనుమానాస్పదమైన ప్రయత్నము.

Questionless, qŭest'yon-less, *adv.* నిస్సందేహముగా, నిస్సంశయముగా.

Queue, *n. s.* or Cue, or Pig-tail జుట్టు.

Qui vive, (in French) యెవరువస్తారు. the town is on the * for the governor ఆ వూరిలో గవనరు వస్తాడు వస్తాడని యేక దడదడలుగా వున్నది.

To Quibble, qŭib'ble, *v. n.* ద్వ్యర్థిగాచెప్పుట, శ్లేషగా చెప్పుట, సందిగ్ధముగాచెప్పుట, ఆకునపోకన అంటకుండా చెప్పుట

Quibble, qŭib'ble, *n. s.* ద్వ్యర్థి, శ్లేష, సందిగ్ధముగా చెప్పినమాట. or mean trick కుయుక్తి, వట్టి చమత్కారము.

Quick, qŭick *adj.* living జీవవత్తైన. he is very * వాడు మంచి చురుకుమనిషి. as * as thought తెప్పున, దబ్బున. a * writer వడిగా వ్రాసేవాడు. he made a * return మళ్ళీ చురుకుగా వచ్చినాడు. or swift శీఘ్రమైన, త్వరితమైన, చురుకుగల. the * and the dead జీవించివుండే వాండ్లున్ను చచ్చిన వాండ్లున్ను. she was * with child దానికి గర్భము నిజమైనది. * time in music ద్రుతము.

Quick, qŭick, *adv.* చురుకుగా, వేగముగా, వడిగా, తెప్పున.

Quick, qŭick, *n. s.* of the nail చిగురు. this touch-

ed him to the * యిది వాడి మనసుకు తగిలినది, నాటినది.

To Quicken, qŭickn, *v. a.* త్వరచేసుట, త్వరించుట.

To Quicken, qŭickn, *v. n.* గర్భములో పిండమునకు ప్రాణమువచ్చుట.

Quicklime, qŭick'līme, *n. s.* కాలి అరని సున్నము, కాల్చిన సున్నము, విరియబోయని సున్నము.

Quickly, qŭick'ly, *adv.* త్వరగా, వడిగా, చురుకుగా, తెప్పున, దబ్బున.

Quickness, qŭick'ness, *n. s.* త్వర, వడి, వేగము, చురుకు, తీక్షత.

Quicksand, qŭick'sand, *n. s.* దొంగ యిసుక.

A Quickset hedge, *n. s.* వెలుగుగా పెరిగేచెట్లు, పచ్చ వెలుగు.

Quicksighted, qŭick-sīt'ed, *adj.* తీక్ష్ణదృష్టిగల.

Quicksightedness, *n. s.* తీక్ష్ణదృష్టి, వివేకము.

Quicksilver, qŭick'sil-vĕr, *n. s.* పాదరసము.

Quicksilvered, *adj.* రసముచేసిన. a looking glass is * చూచుకొనే అద్దము రసము వేయబడి వుంటున్నది.

Quickwitted, *adj.* కుశాగ్రబుద్ధియైన, తీక్ష్ణబుద్ధిగల.

A Quid of tobacco, *n. s.* పుక్కిట పెట్టుకొన్న పొగాకు. a quid of betel-nut తమ్మ, వక్కాకు తమ్మ. Quid pro quo ప్రతి, చెల్లు, ఫలము.

Quiddity, qŭid'di-ty, *n.s.* తత్వము, వట్టిపీకులాటగా వుండే సూక్ష్మము. a trifling nicety అనర్థక వివేచన. See Entity.

Quidnunc, *n. s.* వూరికె విశేషములు అడిగే వెర్రివాడు, వూరికె సమాచారములు అడిగే పనిలేనివాడు.

Quiescence, qŭī-es'cence, *n. s.* శాంతము, నివృత్తి, వూరికె వుండడము. he remained in a state of * వూరికె వుండినాడు.

Quiescent, qŭī-es'cent, *adj.* వూరికెవుండే, శాంతమైన, నిశ్చేష్టితముగావుండే, అణిగివుండే.

Quiet, qūī'et, *adj.* వూరికెవుండే, నిశ్చేష్టితముగావుండే, అణిగివుండే, సాధువైన. she is a * woman but very idle అది దుష్టురాలు గాని బహు సోమారి. a * cow సాధువైన ఆవు. I kept * till he came close to me వాడు నా దగ్గరికి వచ్చేదాకా వూరికె వుంటిని. cannot you keep * ? వూరికె వుండలేవా. not savage or mischievous శాంతమైన. a * horse or dog సాధువైన గుర్రము, తేక, కుక్క. be * వూరికెవుండు. a * house సందడిలేని యిల్లు, నిశ్శబ్దముగా వుండే యిల్లు. when the wind blows the water will not stay * గాలికొట్టేటప్పుడు నీళ్లు కదలక వుండదు, చలించక వుండదు. If you strike the horse he will not stay * గుర్రాన్ని కొట్టితే వూరికె వుండదు.

Quiet, qūī'et, *n. s.* నెమ్మది, నిమ్మళము, అమరిక, సుఖము. they enjoy now great * వాండ్లు యిప్పుడు క్షేమముగా వున్నారు.

To Quiet, qūī'et, *v. a.* శాంతపరచుట, సముదాయించుట. I *ed his apprehensions వాడి భయాన్ని శాంతపరచినాను.

Quietism, *n. s.* మౌనవృత్తి, శాంతవృత్తి, యిది ముఖ్యముగా వొక మత నామము.

Quietist, *n. s.* మౌనవ్రతస్థుడు, శాంతిపరుడు, Quietism అనే మతమును అవలంబించినవాడు.

Quietly, qūī'et-ly, *adv.* వూరికె, నిమ్మళముగా, అమరికగా, స్థిమితముగా.

Quietness, *n. s.* నెమ్మది, నిమ్మళము, అమరిక, నిశ్శబ్ద సుఖము.

Quietude, qūī'e-tūde, *n. s.* విశ్రమము, శాంతి.

Quietus, qŭī-ē'tus, *n. s.* an answer that silences నోరెత్తనియ్యకుండా చెప్పే సమాధానము. I gave him his * వాడు మళ్లీ నోరెత్తనియ్యకుండా సమాధానము చెప్పినాను.

Quill, qŭill, *n. s.* పెద్దయీక. he took the * and made a pen ఈకెను చెక్కి పేనా చేసుకొన్నాడు. he drove the * all day దినమంతా వ్రాసినాడు. a * driver వ్రాసేవాడు. of a porcupine యేదుముల్లు, అనగా ముండ్లపందియొక్క ముల్లు. used by a weaver కండెపుల్ల.

Quilt, qŭilt, *n. s.* బుమిలిదుప్పటి, నడమ పత్తిపెట్టి కుట్టినగుడ్డ. a patchwork * బొంత.

Quince, qŭince, *n. s.* వొకవృక్ష విశేషము, దాని పండున్ను. Quince seed (a drug) బేదానా. corrupted from Bihi-dānā.

Quinine, *n. s.* శారక్కువట్టయొక్క సత్తు, అనగా వేప చెట్టువంటి వొకచెట్టు పట్టయొక్క సత్తు, యిది జ్వరానికి యిచ్చే యింగ్లీషుమందు.

Quinquagesima, *n. s.* వొక పండుగ విశేషము.

Quinquennial, qŭin-qŭenn'yal, *adj* అయిదేండ్లకు వొకసారివచ్చే.

Quinsy, qŭin'zy, *n. s.* శాకరోగ విశేషము, గొంతు

కోపల పుండుగా పూపిరి విడవనియ్యకుండా సంకట పెట్టే రోగము.

Quintal, qŭin-tal, *n. s.* నూరువవున్ల యెత్తు. యిది యింగ్లీషు శబ్దముకాదు.

Quintessence, qŭin'tes-senċe, *n. s.* సారాంశము, సత్త, సర్వోత్కృష్టమైనది. she is the * of beauty అది సౌందర్య తిలకము. this book is the * of many volumes యిది నానా గ్రంథ సారాంశము.

Quintuple, qŭin'tŭ-ple, *adj.* అయిదింతలైన.

Quip, qŭip, *n. s.* సరసము. యెగతాళి.

Quire, qŭīre. *n. s.* కాకితముల ఒక దస్తా కాకితములు, యిరువై నాలుగు కాకితములు. of music మేళము, సంగీతము.

Quirister, qŭir'is-tĕr, *n. s.* మేళగాడు. గాయకుడు.

Quirk, qŭerk, *n. s.* ద్వ్యర్థియైన వాక్యము.

To Quit, qŭit, *v. a.* విడుచుట, విడిచిపెట్టుట, నివృత్తి చేసుట. before he quitted the place వాడు ఆ స్థలమును విడిచిపోక మునుపు. I could not get * of him నేను వాడిన్ని నివారణము చేసుకోలేను he got * of those debts ఆ ఋణములు విముక్తి చేసుకొన్నాడు.

Quite, qŭīte, *adv.* కొత్తిగా, శుద్ధముగా, పరిష్కారముగా, తీరా. this is not * correct అది అంత సరి కాదు. he is * a boy వాడు కేవలము పిల్లకాయ. this is * black యిది వట్టి నలుపు. this snake is not * dead యీ పాము పరిష్కారముగా చావలేదు. this book is * new యీ పుస్తకము కేవలము కొత్తది. I am * tired నేను నిండా అలిసినాను. I did not * like it అది నాకు అంతగా నమ్మతి లేదు.

Quitrent, qŭit'rent, *n. s.* స్వామిభోగము, నేలవరి.

Quits, qŭits, *interj.* సరి, తంటాతీరినది. you pay me ten rupees and then we will cry * నీవు నాకు పది రూపాయలు యిస్తివంటే యిక నీకు నాకు యే యొక్కతగాగా లేదను కొందాము.

Quittance, qŭit'tanċe, *n. s.* చెల్లు చీటి.

Quitted, *adj.* విడిచిన, విడవబడ్డ, త్యజించిన.

Quitterbone, *n. s.* గుర్రముయొక్క అరికాలిలో లేచే వొకవిధమైన పుండు.

Quiver, qŭiv'ĕr, *n. s.* అంబులపొద, తూణీరము.

To Quiver, qŭiv'ĕr, *v. n.* వణుకుట, కంపించుట.

Quivering, *adj.* వణికే, కంపించే.

Quixote, *n. s.* ఒక శూరుని పేరు. పుణ్యానికి పాటు బడుతానని తెలివిలేని పనులను తలమీద వేసుకొని అల్లాడేవాడు.

Quixotic, *adj.* పైనచెప్పిన తీరుగా పాటుపడే. See the preceding word.

Quiz, *n. s.* an oddity వికారమైన మనిషి. వింత మనిషి, చోద్యమైన మనిషి. a wit చోద్యగాడు, ఎగసక్కెములమారి.

To Quiz, *v. a.* కుచోద్యములుచేసుట, యెగసక్కెము చేసుట యెగతాళి పట్టించుట. I do not believe him, he is quizzing us అతడు మమ్మున యెగతాళి పట్టిస్తాడు అతడిన్ని నమ్మను. a quizzing glass వొంటి కంటితో చూచే అద్దపుబిళ్ళ.

Quizzical, *adj.* వికారమైన. వింతైన, కుచోద్యమైన. See Quiz.

Quizzing, *n. s.* వికారము. వింత. కుచోద్యము. ఎగసక్కెము.

Quodlibet, qŭod'li-het, *n. s.* చమత్కారము.

Quoif, qŭôif, *n. s.* See Coif.

Quoiffure, qŭôif'fūre, *n. s.* See Coiffure.

Quoit, qŭôit, *n. s.* చక్రము, వలయము. అనగా జాతి వాండ్లు ఆట్లాటలో దూరముగా వొక మేకు కొట్టి దాంట్లో పడేటట్టు విసిరివేసే యినుప వలయము.

Quondam, qŭon'dam, *adj.* యిదివరకు వుండిన, యిప్పుడులేని.

Quorum, qŭō'rum, *n.s.* వ్యవహారమును గడవడానకు చాలునన్ని న్యాయాధిపతుల సంఖ్య. In this council two members form a * యీ ఆలోచన సభలో యిద్దరు న్యాయాధిపతులు వుంటే వ్యవహారము గడవ వచ్చును, అనగా యీ సభలో చేరినవాండ్లు అయిదారు మంది వున్నప్పటికిన్ని యిద్దరుగా వుండి తీర్చినా ఆ వ్యవహారము న్యాయమని భావము. In a jury less than twelve would not form a * జూరి అనే సభలో పన్నెండుమందికి తక్కువవడితే వ్యవహారమును తీర్పడానకు చాలిన న్యాయాధిపతుల సంఖ్య కానేరదు, అనగా పన్నెండుమందికి తక్కువగా వుండి తీరిస్తే ఆ తీర్పు న్యాయము కాదని భావము.

Quota, qŭō'ta, *n. s.* భాగము. అంశము. పాలు. he contributed his * towards the sum wanted కావలసివచ్చి యుండే మొత్తములో తాను యివ్వవలసిన భాగమును యిచ్చినాడు.

Quotation, quō-tā'shon, *n. s.* ఉదాహరణ, పురావహించిన వాక్యము. In mercantile phrase ధర. వెల. literally ప్రస్తుతపు వెల.

To Quote, quōte, *v. a.* ఉదాహరించుట. In mercantile phrase ధర చెప్పుట, వెల చెప్పుట.

Quoth, quōth, *v. imperfect* అబ్రవీత్, అన్నాడు. * Menu ఇతిమనుః.

Quotha, అట, అంట, యిది ప్రాచీన శబ్దము, యిప్పట్లో వాడుకలేదు.

Quotidian, quō–tid'yan, *adj.* ప్రతిదినము సంభవించే.

Quotidian, quō-tid'yan, *n. s.* ప్రతిదినము తగిలే జ్వరము.

Quotient, quō'shent, *n. s.* లబ్ధము.

R.

R. రేఫ, రకారము.

Rabbet, rab'bet, *n. s.* నడమ కుసులు తగిలించి పలకతో పలకను కోడించడము.

To Rabbet, rab'bet, *v. a.* కోడించుట, చేర్చుట, కూర్చుట, అనగా నడమ కుసులు తగిలించి పలకతో పలకను కోడించుట.

Rabbi, rab'bī or rab'bi, or **Rabbin**, rab'bin, *n.s.* యూదియావాండ్ల గురువు.

Rabbinical, rab-bin'i-cal, *adj.* యూదియాగురు సంబంధమైన

Rabbit, rab'bit, *n. s.* సీమకుందేలు. a welsh * వుప్పు, మిరియము, వేసికాల్చిన జున్నుగడ్డ తునక. properly spelt 'Rare bit.'

Rabbit weed, *n. s.* కాలబంద.

Rabble, rab'ble, *n. s.* అల్లరిమూక, నీచజనము.

Rabid, rab'id, *adj.* వెర్రి, పిచ్చిపట్టిన, చిరచిరలాడే.

Rabidness, *n. s.* వెర్రి, చిరచిరలాడడము. I was the * of his temper వాడు మండిపడడమును కనుక్కొన్నాను.

Race, rāce, *n. s.* (Lineage or family) వంశము, సంతతి, or sons సంతానము. to him and all his race వాడికిన్ని వాడి బిడ్డలకున్ను. the human * or people మనుష్యులు. the kings of the solar * సూర్యవంశపు రాజులు. those of the royal * రాజవంశస్థులు, రాజకులస్థులు. A man of illustrious * కులీనుడు, సత్కుల ప్రసూతుడు. a * of beggars బిచ్చగాండ్లగుంపు. బికారిగుంపు. or running match పందెము. a horse * గుర్రపు పందెము. boat * పడవల పందెము. foot * పందెము వేసుకొని పరుగెత్తడము. they ran a * పందెము వేసికొని పరుగెత్తినారు. a * horse పందెపు గుర్రము. progress or course గతి. the * of life ఆయుఃప్రమాణము. he finished his * వాని ఆయుస్సు తీరినది. the sea was running at a great * సముద్రము మహావడిగా పారుతూ వుండెను. (See Johnson No. 8, 9.) A * of ginger అల్లపుకొమ్ము, సొంటికొమ్ము.

To Race, rāce, *v. n.* పందెము వేసుకొని పరుగెత్తుట.

To Race, rāce, *v. a.* పందెములో పరుగెత్తించుట. they *d their horses పందెము వేసుకొని గుర్రములను పరుగెత్తించినారు. he *d his boat against mine వాడి పడవను నా పడవతో పందెమునకు విడిచినాడు.

Racer, *n. s.* పందెపు గుర్రము. horse * గుర్రములను పందెమునకు విడిచేవాడు.

Raciness, rā'ci-ness, *n. s.* మంచిరుచి, మాధుర్యము.

Rack, rack, *n. s.* an engine of torture చేతులు కాళ్లు కొరడలు నలిపి చిత్రహింస చేయడమునకై వుండే ఆయుధము. while he was on the * of doubt ఒకటీ కోచక తల్లడిస్తూ వుండగా. her thoughts were on the * about this అందున గురించి ఆమె తల్లడిస్తూ వుండెను. Rack, meaning clouds driven by the wind గాలికి కొట్టుకొని పొయ్యే మేఘము. A * for hay or straw గాది, తొట్టె. a bottle * పట్టిబుడ్లు కోర్చించే చట్టము. a (or arrack) a spirit కల్లు, సారాయి.

To Rack, rack, *v. a.* వేదనపెట్టుట, వేధించుట, చిత్రహింసచేసుట. they *ed him till he confessed వొప్పుకొనేదాకా వాణ్ని చిత్రహింసచేసినారు. to strain off వడియకట్టుట. they *ed the wine సారాయిని తేరనిచ్చి వంచుకొన్నారు. he *ed his invention for an excuse ఏ సాకు చెప్పుదామని సంకటపడ్డాడు. they *ed his estate వాడి ఆస్తిగా వుండే భూమిమీద దండగలు పెట్టి ఆ యాస్తిని పాడు చేసినారు. to * rent అధికముగా పన్ను కట్టుట.

Racket, reck'et, *n. s.* a noise చప్పుడు, రంతు, గల్లంతు, కూతలు, రచ్చ. what a * the carpenters make! అబ్బా యీ వడ్లవాండ్లు చేసే చప్పుడు తల వేదనగా వున్నది! do not make such a terrible * దడదడలుచేయక, రచ్చచేయక. what a * the

children are making! అబ్బా ఆ పిల్లకాయలు యేమి రచ్చచేస్తారు. Instrument for playing at ball చెండుకట్టెకఱ్ఱ. యీ ఆటను fives అని అంటారు.

To Racket, rack'et, *v. a.* గల్లంతుచేసుట, రచ్చ చేసుట. అరుచుట. సందడిచేసుట.

Racking, *adj.* వేదనపెట్టే. a * pain శూలనొప్పి. గిజగిజలాడించే నొప్పి. a * head-ache వెర్రితల నొప్పి.

Rack-rent, rack'rent, *n. s.* దండుగ, అధికముగా కొట్టితీసే పన్ను.

Racoon, *n. s.* నక్కవంటియొక జంతువు, వొకవిధమైన అడివి జంతువు.

Racy, rā'cy, *adj.* నిండా రుచిగావుండే, మాధుర్య మైన, కొంచెము పులుసు కొంచెము వొగరుగావుండే.

Raddle, *n. s.* a fascine కట్టెలమోపు.

Radiance, rād'yance, **Radiancy,** *n. s.* ప్రకాశము, జ్యోతి, కాంతి, ప్రభ.

Radiant, rād'yant, *adj.* ప్రకాశమైన. a face * with smiles నవ్వుతో వెలిగెడి మోము. a face * with delight ఆనందోద్భాసిత ముఖము.

To Radiate, rād'yāte, *v. n.* సూర్యకిరణములవలె నల్దిక్కుల వ్యాపించుట, వెలుగుట, ప్రకాశించుట. radiating heat నల్దిక్కుల వ్యాపించేకాక. radiated నక్షత్రాకారముగల.

Radiation, *n. s.* వ్యాపించడము, ప్రసరించడము, సూర్యకిరణములవలె నల్దిక్కుల వ్యాపించడము.

Radical, rad'i-cal, *adj.* ఆదిమ, మూల. this effected a * cure తుట్టతుదరస్వస్థమైనది. this is a * evil యిది జన్మసిద్ధమైన దుర్గుణము. * reform నూతన సృష్టి, ముసుపటిదంతా కొట్టివేసి నూతనముగా చేసిన యేర్పాటు. they made a * reform in the regiment ఆ దండులో ముసువు వుండినదంతా శుద్ధముగా తోసివేసి కొత్త యేర్పాటు చేసినారు. * change పునఃసృష్టి. A *, that is, "a visionary defendant of thorough equality" (Sir W. Scott,) ఒక హెచ్చువ మరి వొకడు తక్కువ అనేదేమి సర్వత్ర సమమే ననేవాడు, దొరతనములో వుండిన మర్యాద లను తోసివేసి కొత్త క్రమమును పెట్టేవాడు. Sanscrit *s సంస్కృత ధాతుమూల. Hebrew or Arabic *s ఆ భాషలలో కొన్ని అక్షరములకు యీ పేరు కలదు.

Radically, rad'i-cal-ly, *adv.* సమూలముగా, నిర్మూలముగా, తుట్టతుదర. * bad సర్వథా పనికిరాని.

Radish, rad'ish, *n. s.* ముల్లంగిగడ్డ, మూలకము. the horse * tree మునగచెట్టు, కత్తితో చివ్విన దీని పచ్చి వేరుపొడి యింగిలీషువారు వొక వ్యంజనముగా తింటారు.

Radius, rād'yus, *n. s.* (plural radii) a ray సూర్య కిరణము చంద్రకిరణము మొదలయినవి, కిరణము అనగా కైవారము యొక్క నాభినుంచి బండి ఆకుల వలె నల్దిక్కులకై వారము యొక్క అంచుకు పారే టది. the radii of a wheel బండి చక్రము యొక్క ఆకులు. the radii of a circle కైవారములో ఆకులరీతిగా నడమనుంచి అంచుకు పారేగీతలు.

Radix, *n. s.* ధాతువు. what is the * of this word? యీ శబ్దానికి ధాతువు యేమి.

Raff, *n. s.* (Rascal) పోకిరి, లుచ్చా.

Raffle, raf'fle, *n. s.* వొకవిధమైన లాటరి ఆట. చీట్లు గాని పాచికలుగాని వేసి ఆడుతారు. A sad *d letter: i. e. a confused or scribbled letter చెడ్డ చిత్తుగా వుండే జాబు.

Raft, rāft, *n. s.* కట్టుమాను, తెప్ప.

Rafter, rāf'tĕr, *n. s.* యింటికప్పుకు వేసే వాసము, ద్రావి, సరంబి.

Rag, rag, *n. s.* పేలిక, చింపిగుడ్డ. *s చీరికలు, చింపి గుడ్డలు. *s and tatters చీరికలు, పేలికలు. he tore it to *s చిందరవందర చేసినాడు, చిన్నా భిన్నము చేసినాడు, తుత్తుమురు చేసినాడు. you have boiled this meat to *s నీవు దీన్ని చిముడ గొట్టినావు. the board is all in *s ఆ పలక అంతా తుత్తుమురై పోయినది.

Ragamuffin, rag-a-muf'fin, *n. s.* అల్పుడు, నీచుడు, దిక్కుమాలినవాడు, పూరుపోసినవాడు.

Rage, rāge, *n. s.* ఆగ్రహము, కోపము, చిరచిర, చిరాకు she was in a great * అది మండిపడుతూ వుండినది. that book is quite the * ఆ పుస్తకము మీద అందరున్ను పడిచస్తారు. the * of the wind గాలియొక్క ముమ్మరము. the * of fever జ్వర వేగము.

To Rage, rāge, *v. n.* ఆగ్రహపడుట, మండిపడుట, భగ్గున రేగుట. the battle *d all night రాత్రి అంతా యుద్ధము నిండా ముమ్మరముగా వుండెను.

Ragee, *n. s* (Indian word, a sort of grain) రాగులు.

Ragged, rag'ged, *adj.* చింకిరి, చింపి, చినిగిన, శిథిల

మైన. a * colt గొరవ మెరగని గుఱ్ఱపుకట్టు. * rascals పిశాచివాండ్లు. *' school దరిద్రుల పల్లె కూటము. * walls మొండి గోడలు. a * head చింపిరితల.

Raggedness, *n. s.* చింపి. చీరికలై యుండడము.

Raggy, *n. s.* (a sort of grain) రాగులు.

Raging, *p||* ఉగ్రముగావుండే. ఆక్రోశముగావుండే, మండిపడే, ప్రబలమైన, ప్రబలించిన. a * fever మహత్తైన జ్వరము. a * storm ప్రబలమైన గాలి వాన.

Raging, *n. s.* ఆక్రోశము. ఆగ్రహము.

Ragingly, rāj'ing-ly, *adv.* వుగ్రముగా, ఆగ్రహముగా. It is * hot యెండ నిప్పులు కురుస్తున్నది.

Ragman, *n. s.* పాతగుడ్డలు కొని అమ్మేవాడు.

Ragout, ra-gû', *n. s.* కూర, వ్యంజనము.

Ragstone, *n. s.* వొకవిధమైన సానరాయి.

Raid, *n. s.* (inroad of plunderers) దవుడు. అవాంతరము.

Rail, rāl, *n. s.* గ్రాది, కటకటాలు, అలవ. name of a bird, the blue throated * వెన్నముద్ద కోడి. a *- road పొగబండ్లబాట. (See Railway.)

To Rail, rāl, *v. a.* గ్రాదివేసుట, కటకటాలుకట్టుట. or use harsh language దూషించుట, తిట్టుట, నిందించుట. she *ed at him వాణ్ని దూషించినది. railing acquisition దూషణ.

Railer, *n. s.* తిట్టేవాడు, వుదాసీన మాడేవాడు.

Railing, *n. s.* తిట్టు, దూషణ.

Railing, *or* **Railings**, *n. s.* గ్రాది, కటకటాలు.

Raillery, ral'ler-y, *n. s.* పరిహాసము, యెగతాళి, యెత్తిపొడుపు.

Railway, *n. s.* పొగబండ్లపొయ్యేబాట. యీ బాట మీద పొయ్యే బండ్లకు గుఱ్ఱములనుగాని యెద్దులను గాని కట్టడము లేదు, అయితే వేడినీళ్ళపొగవల్ల పోతవి. యీ బండ్లపేరు Steam coach or carriage అని అంటారు.

Raiment, rā'ment, *n. s.* వస్త్రము, బట్ట, వుడుపు. food and * అన్నవస్త్రములు.

To Rain, rān, *v. n.* వానకురియుట. It *s వాన కురుస్తున్నది.

To Rain, rān, *v. a.* కురిపించుట. It *s flames నిప్పులు చెరుగుతున్నది, నిప్పులు కురుస్తున్నది they say it *ed dust మంటి వాన కురిసిన దంటారు.

Rain, rān, *n. s.* వాన, వరుషము, constant or continual * ముసురు. a heavy * జడివాన. thin or drizzling * or sleet తూర, తుంపరలు, పొన. excess of * అతివృష్టి. failure of * అనావృష్టి. వరవు. meaning a shower చినుకులు. the * come in చినుకులు లోనికి వస్తవి. the Rains వాన కాలము.

Rainbow, rān'bō, *n. s.* యింద్రధనుస్సు. she was dressed in all the colours of the * నానా వర్ణముల బట్టకట్టుకొని వుండినది. పలువన్నెల చీరకట్టుకొని వుండినది.

Rainy, rān'y, *adj.* వాన, చిత్తడి. * season వాన కాలము, వరుషాకాలము.

To Raise, rāze, *v. a.* యెత్తుట, లేవనెత్తుట. excite or stir పుట్టించుట, కలగచేసుట. this *d his anger యిందువల్ల వాడికి కోపము వచ్చెను. this *d his hopes యిందువల్ల వాడికి ఆశ పుట్టినది. when he *d his voice పెద్ద గొంతు పెట్టినప్పుడు. he *d a difficulty ఆక్షేపించినాడు, ఆక్షేపణ కద్దన్నాడు, సందేహించినాడు. they *d cries బొబ్బలుపెట్టినారు. he *d a crop పయిరు చేసినాడు. he *d a tower గోపురము కట్టినాడు. he *d a bank కట్టవేసినాడు. the wind *d the dust గాలికి దుమ్ము లేచినది. the king *d him to be a minister రాజు అతణ్ని గొప్పచేసి మంత్రిపదోద్యోగ మిచ్చినాడు. he *d the dead body to life పీనుగకు ప్రాణము వచ్చేటట్టు చేసినాడు. he *s vegetables కూరగాయల చెట్లు వేస్తాడు. he *d a battalion కొత్తగా వొక పటాళమును యేర్పరచినాడు. he *d a fire there అక్కడ నిప్పుమంట చేసినాడు. he *d the siege ముట్టడిని చాలించినాడు. తీసివేసినాడు. he *d a blister on my arm నా చేతిమీద పొక్కు మందువేసి పుండు చేసినాడు. he *d or disturbed the bees తేనె యీగలను లేపినాడు. he *d all the house with his cries కూకలువేసి నిద్రలొయ్యేవారి నందరిని లేచేటట్టు చేసినాడు. he *d all the neighbourhood అక్కడి వాండ్ల నందరిని పిలిచినాడు. he *d a wall వొక గోడ వేశినాడు, పెట్టినాడు. they *d a hymn పాడినారు. they *d supplies in the villages గ్రామాలమీద సరంజామాను తెప్పించినారు. they *d a contribution among them చందా వేసుకొన్నారు. they *d a thousand rupees in one hour వొకగడియలో వెయ్యిరూపాయాలు పోగు

చేసినారు. he tried to * the wind by selling his clothes పైబట్ట లమ్మి రూకలు చేర్చవలెనని యత్న పడ్డాడు. he tried to * the wind అప్పునప్పు తియ్యవలెనని పాకులాడినాడు. he *d the price of grain ధాన్యపువెల పొడిగించినాడు. he *d a doubt సందేహము కద్దని చెప్పినాడు. they *d him from sleep వాణ్ని నిద్రలేపినారు.

Raised, *adj.* యెత్తిన, లేవనెత్తిన, పుట్టించిన, కలగ చేయబడ్డ, కట్టబడ్డ. (See to Raise).

Raisin, rāisn *or* rēin, *n. s.* యెండిన ద్రాక్షపండు.

Raising, *n. s.* తెంపు, వుద్ధారణము. (fire * arson) యిల్లు తగలబెట్టిన నేరము.

Rajah, *n. s.* రాజు.

Rajah-boil, *n. s.* (carbuncle) రాచపుండు.

Rake, rāke, *n. s.* (in gardening) ఆటగొర్రు, పండ్ల మాను, మలారము. a debauchee పోకిరి, మిండ గీడు. a female rake మిండకత్తె.

To Rake, rāke, *v. a* దంతెతో పోగుచేసుట, మలార ముతో పోగుచేసుట. he *d the corn together కోసిన పయిరును దంతెతో పోగుచేసినాడు. to * up a forgotten affair మానిపోయిన పుండును మళ్ళీ కెలకుట, మరిచిపోయిన సంగతిని మళ్ళీ ప్రస్తావము చేసి కలహము పెట్టుట.

To Rake, rāke, *v. n.* to live profligately పోకిరిగా తిరుగుట. తాగుబోతై ముండలమారిగా తిరుగుట.

Rakehell, *n. s.* దూబరదిండి, పోకిరి.

Rakish, rāk'ish, *adj.* కొంటెఅయిన, పోకిరిఅయిన.

Rakishness, *n. s.* కొంటెతనము, పోకిరితనము, ధూర్తత.

To Rally, ral'ly, *v. a.* or joke యెగతాళి చేసుట. or encourage ప్రోత్సాహము చేసుట. he rallied his troops విరిగిపొయ్యే దండును మంచితనము చేసి పిలుపించినాడు. when he rallied his strength మళ్ళీ ప్రాణము కుదటపడేటప్పటికి

To Rally, ral'ly, *v. n.* కూడుట, మళ్ళీ కుదటపడుట, నూలుకొనుట, నిమ్మళించుట. when the patient rallied వానికి రోగము కొంచెము నిమ్మళించి నప్పుడు.

Ralph, *n. s.* మాలకాకి, కోకిల తిమ్మన్న అన్నట్టు యిది మాలకాకికి ముద్దు పేరు.

Ram, ram, *n. s.* పొట్టేలు. తగరు. Aries మేషము. a battering * కోటగోడలు యిడియకొట్టడము నకై వేలాడవేసిన మాను.

To Ram, ram, *v. a.* యిడియగొట్టుట, పడగొట్టుట, గట్టనవేయుట. to * down a cartridge తుపాకి లోని తోటాను కలాకతో గట్టించుట. they rammed the road బాటను గట్టన చేసినారు.

To Ramble, ram'ble, *v. n.* తిరుగుట, అల్లాడుట. they *d through the town పట్టణములో సంచ రించిరి, ఇటుఅటు తిరిగిరి. In dreams the mind *s స్వప్నములో మనస్సు పరిపరి విధముల పారు తున్నది. we went a-rambling (Tatler, No. 80) విహరించపోయినాము.

Ramble, ram'ble, *n.s.* తిరగడము, కొంచెము దూరము పోవడము. I took a * through the town పట్ట ణములో కొంచెము దూరము తిరిగినాడు.

Rambler, ram'blĕr, *n. s.* ఇటుఅటు తిరిగేవాడు. వనవిహారి, లోకసంచారి.

Rambling, *n. s.* తిరగడము, అల్లాడడము, వన విహారము.

Rambling, *adj.* విహరించే, ఇటుఅటు తిరిగే, అని శ్చయమైన. * thoughts నానావిధమైన తలంపులు.

Ramekin, *n. s.* (Johnson) నెయ్యి చెరిమికాల్చిన జున్నుగడ్డ తునక.

Ramification, ram-i-fi-cā'shon, *n. s.* శాఖోప శాఖలు. this plot had many *s యీ కుట్ర శాఖోపశాఖలుగా పెరిగినది. యీ కుట్రలోనుంచి అనేక కుట్రలు బైలుదేరినవి. The *s of a dis-course పరిపరి విధములైన ప్రసంగము.

Ramified, *adj.* శాఖోపశాఖలైన. a * story చిత్ర విచిత్రమైన కథ. a greatly * family తామర తంపముగా వుండే సంసారము

Rammer, ram'mĕr, *n. s.* దిమ్మిసా, గట్టనపలక.

Rammish, *adj.* గొర్రెకంపుకొట్టే, గబ్బుకొట్టే, చంక కంపుకొట్టే.

To Ramp, ramp, *v. n.* తాండవమాడుట, తుళ్లుట. యెగసిపడుట దుముకుట

Rampant, ramp'ant, *adj.* తాండవమాడే, తుళ్ళే, మూర్ఖమైన. * lust కామాతురము, అధిక వ్యామోహము.

Rampart, ram'pärt, *n. s.* కొత్తళము, అలంగము, ప్రాకారము, ప్రహరి.

Ramping, *adj.* తాండవమాడే, తుళ్ళే, మొండి.

Rampingly, *adj.* తుళ్ళుతూ, తాండవమాడుతూ.

Ramrod, *n. s.* తుపాకి గట్టించే కలాక.

Ran, ran, *past tense* of Run (See to Run.)

Rancid, ran'ćid, *adj.* కుళ్ళుకంపుకొట్టే. పాశినకంపు కొట్టే. బూజుకంపుకొట్టే. (as oil) చిక్కుకంపుకొట్టే. to grow * పాశిపోవుట. కంపెక్కుట.

Rancidity, ran-ćid'i-ty, **Rancidness,** *n. s.* ముదురు వాసన. పాశినకంపు. బూజుకంపు.

Rancor, *n. s* అతిక్రోధము. పగ. చలము. వైరము.

Rancorous, rang'cor-us, *adj.* చలముపట్టిన. పగ బట్టిన. అతిక్రూరమైన. మహాత్తైన ద్వేషముగల.

Rancorously, *adv.* అతిక్రోధముగా.

Rancour, rang'cur, *n. s.* చలము. వైరము.

Random, ran'dom. *adj.* యథేచ్ఛగా. గురిలేక. గుడ్డి వేటుగా. a few * blows కొన్ని గుడ్డివేటు దెబ్బలు. * expressions నోటికి వచ్చినట్టు చెప్పినమాటలు. a * guess పూరిగ గుడ్డివేటుగా పూహించడము. he spoke at * పోలుపొందులేక మాట్లాడినాడు. they shot at * గురిలేక కాల్చినారు. మనసు వచ్చినట్టు కాల్చినారు. It floated at * తనంతట తేలుకాడుతూ వుండినది.

Rang, rang, *past tense* of Ring (See to Ring.)

To Range, rānǵe, *v. a.* or arrange యేర్పరచుట. సవరించుట. దిద్దుట. he *d his army in two lines తన దండును రెండు వరసలుగా యేర్పరచినాడు.

To Range, rānǵe, *v. s.* తిరుగుట. అల్లాడుట. they *d the town పట్టణములో విహరించినారు. he *d the forest అడివిలో చుట్టినాడు. అల్లాడినాడు.

Range, rānǵe, *n. s.* chain, or series వరస. పఙ్క్తి. శ్రేణి. a * of trees చెట్లవరుస. a * of shops అంగళ్ల వరస. * over * వొకటిమీద వొకటి వర సగా. one * of a ladder నిచ్చెనమెట్టు. a kitchen * కుళినిలో వరసగా కట్టినపొయి మొదలైనది. compass or extent మేర. దూరము. through a great * of country సర్వత్ర. దేశమంతా. within a short * కొంచెము దూరములో. in gunnery గుండు పారే దూరము. the tree was within the * of the gun ఆ చెట్టు గుండు పారే దూరమునకు లోగా వుండినది. within the * of the eye కన్ను పారే దూరములో. the eagle's eye has a great * గూళి యొక్క దృష్టి బహు దూరము పారు తున్నది. every thing that is within the * of the child's mind బిడ్డ యొక్క మనసుకు గోచర మయ్యేటివెల్లా. that village is not in this magistrate's * ఆ వూరు యీ పోలీసు అధికార ములో లేదు.

Ranger, rānǵ'ěr, *n. s.* తిరిగేవాడు. సంచరించేవాడు. the tiger is a * of the forest పులి అడవిలో సంచ రించేటిది. or watchman కావలివాడు.

Rank, rangk, *adj.* high growing (as weeds) మదా రించిన. * vegetation మదారించిన చెట్లు. a * poison చెడు విషము. (Rancid) కుళ్లు. ముదురుడు. a * small బూజుకంపు. gross ముదురు. మోటు. a * or gross falsehood పచ్చి అబద్ధము. * obscenity బండబూతు. a * whore పూరలంజ.

Rank, rangk, *n. s.* line వరస. దాలు. బారు. or class తరము. తరగతి. జాతి. కులము. he knows his proper * వాడి పరువు వాడికి తెలుసును. అనగా అహంకారికాడు. a * of soldiers వొకడి పక్కన వొకడుగా నిలిచిన సిపాయీల వరస. a * of subordination తారతమ్యము. అంతరము. a man of * గొప్పవాడు. కులీనుడు. a woman of * కులీనురాలు. గొప్పదొరసాని. the middle *s సామాన్యులు. నడితరమువాండ్లు. the higher *s వుత్తమ కులస్థులు. the lower *s నీచులు. men of all *s అన్ని కులాలవారున్ను. he was reduced to the *s వాడు గొప్ప ఉద్యోగములో నుంచి సిపాయి కొలువులో వేయబడ్డాడు.

To Rank, rangk, *v. n.* తరగతిగావుండుట. అనిపించు కొనుట. he *s as a gentleman పెద్దమనిషి అని పించుకొని వున్నాడు. he *s as a noble poet గొప్ప కవి అనిపించుకొని వున్నాడు. this *s among the noblest poems యిది మహాకావ్యములలో వొకటి అని అనిపించుకొని వున్నది this *s above the rest కడమ వాటి కన్న యిది వుత్తమముగా వున్నది.

To Rankle, rang'kle, *v. n.* మెరమెరలాడుట. hatred *s in his breast వాడి మనస్సులో చలము పూరిగ మెర మెరలాడు తున్నది.

Rankling, *adj.* మెరమెరలాడే. a * pain పీకునట్టిన పోటు. a * suspicion మెరమెరలాడే సందేహము. మానని సందేహము. * spleen or ill will బద్ధ వైరము.

Rankly, *adv.* మదారించి. (See Rank *adj.*)

Rankness, *n. s.* (richness) మదారింపు. (rancidness) కుళ్లు. బూజుకంపు. చంకకంపు. నీచుకంపు. గౌలు.

Ransack, ran'sack, *v. a.* (to plunder) కొల్లబెట్టుట. (to search narrowly) గందరగోళముచేసి వెతు కుట. లోతకెట్టివెతుకుట. సందు గొందు గాలించి

చేసుకుట.

Ransom, ran'som, *n. s.* చెర విడదలచేసే నిమిత్తమై యిచ్చే వయికము, శిక్ష లేకుండా చేయడమునకై యిచ్చే వయికము.

To Ransom, ran'som, *v. a.* వయిక మిచ్చి చెర విడిపించుట, అపరాధ మిచ్చి శిక్ష లేకుండాచేసుట.

Ransomed, *adj.* విడదలచేయబడ్డ, అనగా వయిక మిచ్చి చెరవిడిపించబడ్డ.

Ransomer, *n. s.* (one that redeems) తారకుడు, రక్షకుడు. రూక లిచ్చి చెరవిడిపించినవాడు.

Ransomless, *adj.* రూకలు పుచ్చుకోక విడవబడ్డ, పుణ్యానికి చెరలోనుంచి విడవబడ్డ. he let the prisoners go * ఆ ఖైదీలను పుణ్యానికి విడిచి పెట్టినాడు.

To Rant, rant, *v. n.* కూయుట, పెద్దగొంతు పెట్టుకొని భ్రష్టాబాషలై పద్యములు చదువుట. a ranting poet బంధముగా పెద్ద గొంతు పెట్టుకొని పద్యములు చదివే కవి.

Rant, rant, *n. s.* పెద్దగొంతు పెట్టుకొని భ్రష్టాబాషలై పద్యాలు చదవడము. "He began with a * and a roar" (Swift.) బొబ్బలుపెట్టి మాట్లాడ సాగినాడు. "He said in a * that he would go" (Duchess of Marlb. 1. 814) పోతానని భోరున అరిచినాడు.

Ranter, *n. s.* యిది వొక మతము పేరు.

Rantipole, ran'ti-pōle, *n. s.* పోకిరుకోతు.

Ranunculus, ra-nug'cū-lus, *n. s.* వొక పుష్ప పేరు.

To Rap, rap, *v. a.* and *v. n.* మొట్టుట. he rapped at the door తలుపు తట్టినాడు. he rapped out an oath నోరుజారి వొక తిట్టు వచ్చినది.

Rap, rap, *n. s.* (a knock) మొట్టికాయ. a penny పైసా, యిది యింగ్లీషు మాట కాదు. he received a * on the knuckles about this యిందున గురించి వాడికి చీవాట్లు వచ్చినవి, వారు దూరలు బెట్టినారు. I gave him a * on the head వాడి తల మీద వొక మొట్టికాయ యిచ్చినాను.

Rapacious, ra-pā'shus, *adj.* దుష్ట, క్రూరమైన, సర్వభక్షకమైన, తినివేసే. the hawk, the tiger, the wolf are * animals డేగ, పులి, తోడేలు, యివి క్రూరజంతువులు. a * lawyer సర్వభక్షకుడైన లాయరు.

Rapaciously, *adv.* ఆతురముగా, బలాత్కారముగా, సర్వభక్షకత్వముగా.

Rapaciousness, *n. s.* ఆతురము, సర్వభక్షకత్వము.

Rapacity, *n. s.* ఆతురము, క్రూరత్వము, దుష్టమృగభావము.

Rape, rāpe, *n. s.* చెర, స్త్రీని బలాత్కారముగా చెయిపట్టడము. he committed a * on her దాన్ని చెరిపినాడు, దాన్ని బలాత్కారముగా చెయిపట్టినాడు. the * of the Lock కుంతలాపహారణమనే వొక కావ్యము. * of the Jessamine (title of a Telugu poem) పారిజాతాపహరణము. the name of a plant or its seed నువ్వుచెట్టు, నువ్వుగింజ.

Rapid, rap'id, *adj.* శీఘ్రమైన, త్వరయైన, వడిగల, వేగమైన. or steep as a descent నిట్రముగావుండే. he gave me a * sketch of the business ఆ సంగతిని సంక్షేపముగా చెప్పినాడు, రెండు ముక్కలుగా చెప్పినాడు. the house is going to * decay ఆ యిల్లు శిథిలమైపోతున్నది.

Rapid, rap'id, *n. s.* or cataract అకాశగంగ, కొండ కాలవ, వడిగా పారే యేరు, పల్లవాటున పురువడిగా పారేటిది.

Rapidity, ra-pid'i-ty, *n. s.* వేగము, వడి, త్వర.

Rapidly, rap'id-ly, *adv.* త్వరగా, వడిగా, వేగముగా, దబ్బున. he is * growing rich వాడికి నానాటికి ఐశ్వర్యము పొడుగుతున్నది. the sun was * setting బిరబిర ప్రొద్దుగూకెను. as night was * coming on మరిమరి చీకటి పడుతూ వచ్చి నందున. as the summer was * approaching యెండ కాలము ఆరంభమైనందున.

Rapidness, *n. s.* త్వర, వేగము. from the * of its growth అధికవేగకనే అభివృద్ధి కావడమువల్ల.

Rapids, *n. s.* ఏట్లో నీళ్లు వడిగా పారే స్థలము.

Rapier, rā'pi-ĕr *n. s.* సన్నపాటికత్తి, ఖడ్గము.

Rapine, rap'ine, *n. s.* కొల్ల, దోపుడు.

Rapt, *adj.* ఆవేశముగల, పరవశుడైన, విస్మయము పొందిన, ఆనందభరితుడైన.

Rapture, rap'tūre, *n. s.* ఆవేశము, పారవశ్యము, ఆనందము, ఉల్లాసము. they spoke in *s of him వాడిని మహాశ్లాఘించినారు.

Raptured, *adj.* ఆనందభరితుడైన.

Rapturous, rap'tūr-us, *adj.* ఆనందకరమైన, సంభ్రమమైన. he spoke in a * manner అహ్లాదభరితుడై మాట్లాడినాడు.

Rare, rāre, *adj.* అపరూపమైన, అరుదైన, వింతైన, విశేషమైన. or thin సూక్ష్మమైన. a * opportunity దివ్యమైన సమయము. it is not * యిది

అరుదు కాదు, అతిశయము కాదు.

Rareeshow, rā'rēe-shō, *n. s.* బొమ్మలాట.

Rarefaction, rar-ē-fac'shon, *n s.* పలచన కావడము. "కావడ్వారా విస్తరిత భావము. స్ఫీతి. వర్ధనం, సూక్ష్మభావము." (Dz.) from the * of the air he could not breathe ఉక్కవల్ల వూపిరి తిరగక పోయినది.

To Rarefy, rar'ē-fȳ, *v. a.* పలచనచేయుట "సూక్ష్మముచేయుట. కావడ్వారా విస్తరింప చేయుట" Dz.

Rarely, rāre'ly, *adv.* అపరూపముగా, అరుదుగా, సకృత్తుగా. I * go there నేను అక్కడికి పోవడము అరుదు.

Rareness, rāre'ness, *n. s.* అపరూపము, అరుదు, దుర్లభత్వము. from the * of this stone ఈ రాయి అపరూపము గనుక.

Rarity, rār'i-ty, *n. s.* అపరూపము. అరుదు, దుర్లభత.

Rascal, ras'cal, *n. s.* a mean fellow తుంట, తుచ్ఛుడు, పోకిరి, లుచ్ఛా. or rogue దొంగ. or lean deer బక్కచిక్కినలేడి. కుక్కవాలిజము.

Rascal, ras'cal, **Rascally**, ras'cal-ly, *adj.* mean తుంట తుచ్ఛమైన, నీచమైన, పోకిరైన.

Rascality, ras-cal'i-ty, *n. s.* తుంటతనము, తుచ్ఛత, దొంగతనము, పోకిరితనము, ద్రోహము.

To Rase, rāse *or* rāse, *v. a.* గీచివేయుట, గోకివేయుట, దుంపనాశనముచేయుట, మూల ధ్వంసనముచేయుట.

Rash, rash, *adj.* hasty ఆతురముగల, దుడుకైన, దురుసైన, మొండియైన, వెనకాముందు చూడని. వెర్రియైన.

Rash, rash, *n. s.* బిడ్డలకువచ్చే వొకవిధమయిన పుండ్లు, దీన్ని అరవములో కరపాటి అంటారు.

Rasher, rash'ẽr, *n.s.* a bit, a slice తునక, కరకుట్లు, వల్లూరము, కాలిన పంది మాంసపు తునక.

Rashly, rash'ly, *adv.* ఆతురముగా, ముందు వెనక చూడక.

Rashness, rash'ness, *n. s.* ఆతురము, ఓర్పులేమి, అవివేకము, దుస్సాహసము.

To Rasp, răsp, *v. a.* బలుపాకు రాయితో కొయ్యను రాచుట, జాజికాయను పొడి అయ్యేటట్టు రాచుట.

Rasp, răsp, *n. s.* a large rough file బలుపాకు రాయి, ముల్లాకురాయి, దీనితో కొయ్యను రాచు కాదు.

Raspberry, răs'ber-ry, *n. s.* కోరింద, ఉంగ్రవిటి కాయలవంటి వొక కాయ.

Raspings, *n. s.* రాపొడి, చూర్ణము.

Rat, rat, *n. s.* ఎలుక. a bandicoot * పందికొక్కు. musk * చుంచు. to smell a * సందేహించుట.

To Rat, rat, *v. a.* to act treacherously స్వామి ద్రోహముచేసుట, అవకాశమందు చెయి విడిచి శత్రువుతో కలుసుకొనుట.

Ratable, rāt'a-ble, *adj.* proportionate తగిన, న్యాయమైన. set at a certain value నిర్ణీతవ్యమైన, వన్నెచ్చుకొతగిన, కప్పము కట్టడమునకు అర్హమైన.

Ratably, *adv.* proportionably తగినట్టుగా, తగు బాటిగా.

Ratafia, rat-a-fē'a, *n. s.* వొకవిధమైన బ్రాంది సారాయి.

Ratan, ra-tan', *n. s.* బెత్తము, వేత్రము.

To Ratan, ra-tan', *v. a.* పేముతో కొట్టుట, పేములతో అల్లుట.

Ratcatcher, *n. s.* ఎలుకలుపట్టేవాడు, ఎరుకల వాండ్లలో భేదము, చెంచువాడు.

Rate, rāte, *n. s.* manner, proportion క్రమము, పద్ధతి, రీతి. price ధర, వెల. allowance settled నిరఖు, నిష్కర్ష, నిర్ణయము. the *s of duty to be charged on goods ఆయా సరుకుల మీద తియ్య వలసిన సుంక రూకల యొక్క నిర్ణయములు. grain is now at a high * ధాన్యము యిప్పుడు నిండా ప్రియముగా వున్నది, కరముగా వున్నది. he sold the grain at a high * ఆ ధాన్యమును నిండా ప్రియముగా అమ్మినాడు. he sold it at a low * చవుకగా అమ్మినాడు. నయముగా అమ్మినాడు. at the * of చొప్పున, వంతున, లెక్కను. this clock gains at the * of 5 minutes a day ఈ గడియారము దినానికి అయిదు నిమిషముల లెక్కను పొడుగుతున్నది. at the * of ten పది వంతున, పదేసిగా. at the * of 6 for a rupee రూపాయకు ఆరు లెక్కను. at that * ఆ పక్షములో, ఆ ప్రకారముగా, ఆ రీతిగా, అట్లా వుండగా. at a great * నిండా, విస్తారముగా, అతి త్వరగా. he went at a great * అతి త్వరగా పోయినాడు. at a slow * తిన్నగా. మెల్లిగా. he went at a slow * తిన్నగా పోయినాడు. the clock goes at a good * ఆ గడి

యారము క్రమముగా పోతున్నది. he talks at a great * వాడు జంభాలు నరుకుతాడు, జల్లి కొట్టుతాడు. first * ఉత్తమమైన, మొదటి తరమైన, శ్రేష్ఠమైన. second * అధమమైన, నికృష్టమైన, విముఖ్యమైన. common * సామాన్యమైన. at any * ఎట్లాగైన, ఏ విధానమైనా. I will come at any * నేను యెట్లాగైనా వస్తాను. a share in taxes చందా. a church * గుడి నిమిత్తము వేసుకొన్న చందా the poor's * బిచ్చగాండ్ల కొరకై వేసుకొన్న చందా.

To Rate, râte, *v. a.* to value at a certain price క్రయముకట్టుట, వెలకట్టుట. he *d this ruby at 10 rupees ఈ కెంపును పది రూపాయలకు మతించినాడు. they *d the village at a thousand rupees ఆ వూరికి వెయ్యి రూపాయలు మతింపువేసినారు. or to esteem ఎంచుట, తలచుట. they * this very high దీన్ని నిండా ఘనముగా యెంచుతారు. they * Sanscrit above Telugu తెలుగుకంటె సంస్కృతమును ఘనముగా యెంచుతారు. they * the Parias as the lowest caste మాలవాండ్లను నిండా తక్కువ కులస్థులముగా యెంచుతారు. or to chide కూకలుపెట్టుట, గద్దించుట, దండించుట. she *d him for this ఇందున గురించి వాడి మీద నిండా కోపము చేసినది, వాణ్ని కూకలు పెట్టినది.

Rather, rath'ĕr, *adv.* more willingly; with better liking మనఃపూర్వకముగా, మనసార, ఇష్టముగా. somewhat కాస్త, కొంచెము, రవంత. preferably to the other; with better reason ఉత్తమము, మేలు, వాసి. in a greater degree than otherwise బహుశా, సుఖముగా, హాయిగా. especially ముఖ్యముగా, విశేషముగా. more properly యుక్తముగా, సరిగ్గా. this is the picture of a a cow or * of a buffalo ఇది ఆవుపటమనేటందుకంటె బహుశః యెనుముపట మన వచ్చును. he wore a cap or * a turband on his head వాడు వేసుకొన్నది కుళ్ళాయివలె వున్నదనడమున కంటె బహుశా పాగవలె వున్నదన వచ్చును. he lived in a house or * a hovel on the hill కొండ మీద కొంప యింట్లో వుండినాడు అది యిల్లనరాదు అయితె కొంప గుడిసెలో వుండినాడు. the fruit is like a lime or * an orange అది నిమ్మపండు వంటిది అయితే సరిగ్గా కిచ్చిలి పండువంటిది. this feels like silk or * like shawl దీన్ని తాకితే పట్టువలె వున్నది అయితే సరిగ్గా శాలువవలె వున్నది. this tastes of salt or * of saltpetre దీన్ని నోట్లో వేసుకొంటె వుప్పువలె వున్నది అయితే సరిగ్గా పెట్లుప్పువలె వున్నది. * a slender sword కొంచెము సన్నపాటి కత్తి. the stick was * big ఆ కర్ర రవంత లావుగా వుండినది. this is * large ఇది కొంచెము పెద్దది. this is * black ఇది రవంత నల్లగా వున్నది. I think the price is * high ఇప్పుడు కొంచెము వెల హెచ్చిగి వున్నదేమో. * than see it he ran away దాన్ని చూడలేక పారిపోయినాడు. I had * read Telugu than Tamil అరవానికంటె తెలుగు చదవడము నాకు యిష్టముగా వున్నది. why should I go? I had * stay at home to-day బయిట యెండకు పొయ్యేది నేను హాయిగా యింట్లో కూర్చుంటాను. బయిట యెండుకు పొయ్యేది యీ వేళ యింట్లో వుండడము నాకు సంతోషము. he had * die than submit ఒకనికి లొంగడము కంటె వాడికి చావడము యిష్టము. లోబడేటందుకంటె సుఖముగా ప్రాణము విడుచును. you may go on horse back, I had * go on foot నీవు కావలిస్తే గుర్రము మీదపో నేను హాయిగా నడిచివస్తాను. I will not give 10 rupees, I would * go without అది లేకపోయినా పోతున్నది గాని నేను పదిరూపాయలు ఇవ్వను. they had * eat rice than bread; but they would * die than eat flesh రొట్టెను తినడముకంటె వాండ్లకు అన్నము తినడము యిష్టము, వాండ్లు మాంసమును తినడమున కంటె సుఖముగా ప్రాణమును విడుతురు. he would * drink wine than water నీళ్ళకంటె వాడికి సారాయి తాగడము యిష్టము. I will read this but I would * read Sanscrit దీన్ని చదువుతాను గాని అయితే నామనసంతా సంస్కృతము మీద వున్నది. I would * go to-morrow రేపు పోతే మంచిది, రేపు పోతే వాసి. I was not distressed for food but * had plenty నాకు కూటికి కష్టమనేది లేదు నా వద్ద విస్తారము వుండెను. he is not ignorant, he is * a good scholar వాడు శుద్ధతెలియని వాడనేది యెక్కడ వాడు కొంచెము చదువుకొన్న వాడాయెనే. do you call her a girl? she is * a woman దాన్ని పడుచు అంటావా అది యెక్కడ పడుచు అది నిండు ఆడదాయెనే. it is * too much to hear such a

man abused అట్లాటి వాణ్ని దూషించగా వినడ మనేటిది యెంతమాట.

Ratification, rat-i-fi-cā'shon, *n. s.* అంగీకారము చేయడము. నిర్ధారణముచేయడము. స్థాపనము, సిద్ధాంతము, రూఢిచేయడము.

To Ratify, rat'i-fy̆, *v. a.* అంగీకరించుట, ఆమోదించుట, ఒప్పుకొనుట, సమ్మతించుట, ఊర్జితము చేసుట, రూఢిచేసుట, స్థిరపరచుట.

Ratio, rā'shi-ō, *n. s.* ప్రమాణము, దిట్టము. (Dz. says పాలము, భాగము, సంఖ్య) during the famine the prisoners increased very fast but they died in the same * కరువులో కయిదీలు యెంత త్వరగా అధికమవుతూ వచ్చినారో అంత త్వరగా చస్తూవచ్చినారు

Ratiocination, rash-i-os-i-nā'shon, *n.s.* తర్కము, పరామర్శ. Dz. సాంఖ్య శాస్త్రము. is the word used by Schlegel. వివేచన, వితర్కము, విచారకరణము, హేత్వాది దర్శనము, వితండా. Ratiocinatio in low Latin is reckoning, keeping accounts ఎన్నిక, సంఖ్య, లెక్క.

Ration, *n.s.* నానాటికి బత్తెము, ఒక పురుష ఆహారము. he cut three *s of bread and sent them to us వొక రొట్టెకు ముగ్గురికయ్యే రొట్టెకోసి మా వద్దికి పంపినాడు. they were reduced to half *s వాండ్లకు అర్ధగ్రాసము చేసినారు, వాండ్లకు సగము బత్తెము చేసినారు.

Rational, rash'on-al, *adj.* endowed with reason జ్ఞానముగల, వివేకముగల, వివేకవిశిష్టమైన పశుప్రాయముకాని. * beings మనుష్యులు. a horse is not a * being గుర్రము నోరుగల జంతువు కాదు. cannot you behave like a * being? నీకేమి తెలివిలేదా, వివేకము లేదా. agreeable to reason తగిన, న్యాయమైన, యదార్థమైన, యుక్తిసిద్ధమైన. a * doubt సయుక్తికమైన సందేహము, ప్రబల సందేహము.

Rationale, *n. s.* a detail with reasons అన్వయము, అనుక్రమణిక. శబ్దక్రమము. See Wilberforce 2. 204. Burnet Ref. 1. 215.

Rationalist, *n. s.* a sort of philosophers ఆక్షేపించే వాడు. తార్కికుడు. both the believers and the *s నమ్మిన వాండ్లున్ను నమ్మని వాండ్లున్ను.

Rationality, rash-yo-nal'i-ty, *n.s.* జ్ఞానము, తెలివి, వివేకము.

Rationally, rash'on-al-ly, *adv.* న్యాయముగా, తెలివిగా, వివేకముగా. it may * be expected that he will come అతడు బహుశా వచ్చును.

Ratsbane, rats'bāne, *n. s.* ఎలుక పాషాణము.

Rattan, *n. s.* బెత్తము. the * vine ప్రబ్బచెట్టు. a * mat బెత్తాల చాప.

To Rattan, *v. a.* బెత్తముతో కొట్టుట, బెత్తాలల్లుట, he *ed the chair ఆ కురిచీకి బెత్తా లల్లినాడు.

To Rattle, rat'tle, *v. n* గడగడ అనుట, గలగల అనుట, దడదడ మనుట, పటపట అనుట, బడబడ అనుట the windows *ed in the wind కిటికీలు గాలికి పటపట అని కొట్టుకొన్నవి.

To Rattle, rat'tle, *v. a.* గడగడ అనేటట్టు చేసుట, గలగలమని ఆడించుట.

Rattle, rat'tle, *n. s.* గడగడ, గలగల, దడదడ, పటపట, బడబడ. I am weary of the * of these women ఈ ఆడవాండ్ల గొలగొల నా ప్రాణానికి వస్తున్నది. the * of drums తప్పెటల యొక్క దడదడధ్వని, లొడలొడధ్వని.

Rattlesnake, rat'tle-snāke, *n. s.* తాచుపామువంటి సర్పము, దీని తోక నాడిస్తే గలగలమని చప్పుడౌతున్నది.

Rattletrap, *n. s.* పనికిమాలినది, వట్టిబూటకమైనది. a * of a bandy పనికి మాలినబండి. do you call this a gun? it is a mere * దీన్ని తుపాకి అంటావా యిది వట్టి పిల్లలాటకము.

Rattling, *adj.* గలగలఅనే, గడగడఅనే, దడదడమనే, పటపటఅనే, బడబడఅనే. a * carriage గడగడ అనివచ్చే బండి. a * chain గలగల అనే గొలుసు. a * shower చిటచిట అని కురిసే వర్షము. a * storm దడబడలుగా వచ్చే వాన. a * war అఘోరమైన యుద్ధము.

Rattling, *n. s.* గడగడఅనే ధ్వని, గలగల అనే ధ్వని. (Heber's Journal) దబదబ.

Rat-trap, *n. s.* ఎలుకబోను.

To Ravage, rav'āge, *v. a.* చెరుపుట, ధ్వంసము చేయుట, పాడుచేయుట, హతముచేయుట, కొల్లబెట్టుట.

Ravage, rav'āge, **Ravages**, *n. s.* ధ్వంసము, నాశనము, పాడు, హతము, కొల్ల.

Ravaged, *adj.* ధ్వంసమైన, పాడైన, హతము చేయబడ్డ, కొల్లపెట్టబడ్డ.

To Rave, rāve, *v. n.* తబ్బిబ్బులాడుట, భ్రమమాట

లాడుట, వెఱ్ఱికూతలుబెట్టుట, వలవరించుట, ప్రేలా పించుట.

Ravelled, *adj.* అంచులు చినగ మొదలుబెట్టిన.

Raven, rāvn, *n. s.* బొంతకాకి, మాలకాకి, కాకోలము.

Raven, rāvn, *adj.* నల్లని, నీలమైన. her * tresses (like black bees) దాని నల్లని కురులు.

To Raven, ravn, *v. n.* ఆకలిగొని యేది చిక్కునా అని తిరుగుట. a ravening wolf దేన్ని పట్టి మేము కొందామా అని తిరిగే తోడేలు.

Ravenous, ravn'us, *adj.* ఆశనాతురముగల. పెద్ద ఆకలిగల. * appetite పెద్దఆకలి, అతిక్షుత్తు. * animals క్రూరజంతువులు.

Ravenously, *adv.* ఆశనాతురముగా, పెద్దఆకలిగా.

Ravenousness, *n. s.* అతిక్షుత్తు, పెడు ఆకలి.

Ravine, rav'ine *or* ra-vene', *n. s.* కనమ, కొండ చరి, డొంక, లోయ.

Raving, *n. s* తబ్బిబ్బుమాటలు, భ్రమమాటలు, వెఱ్ఱి కూతలు.

Raving, *p.* వెఱ్ఱి. వెఱ్ఱికూతలుకూసే. a * storm ప్రచండవాయువు, వెఱ్ఱిగాలి.

Ravingly, *adv.* వెఱ్ఱిగా, పిచ్చిగా.

To Ravish, rav'ish, *v. a.* బలాత్కారము చేసుట, వొకతెను చెయిపట్టుట, చెరుచుట. he *ed a kiss from her దాన్ని బలాత్కారముగా ముద్దు పెట్టుకొన్నాడు. to seize, to catch అపహరించుట. ravishing the hearts of the beholders చూచే వాండ్లకు మనోహరమైన.

Ravished, *adj.* చెరపబడ్డ, బలాత్కారము చేయబడ్డ. he was * with delight ఆనందపరవశుడుగా వుండెను.

Ravisher, *n. s.* ఒకతెను బలాత్కారముగా చెయిపట్టే వాడు, వొకతెను బలాత్కారముగా తీసుకొని పొయ్యేవాడు.

Ravishing, *p.* delightful అతిమనోహరమైన, వేడుకగా వుండే.

Ravishingly, *adv.* delightfully మనోహరముగా, ఉల్లాసముగా.

Ravishment, rav'ish-ment, *n. s.* delight ఉల్లాసము, మోహము.

Raw, rā, *adj.* not cooked పచ్చి, వండని, అపక్వమైన. * rice బియ్యము. not spun or twisted వడకని, నేసని. * silk పదుము చేయని పట్టుమాలు. chilly చలిగా వుండే, జిల్లుమని వుండే, అతిశీతలమైన. bare of skin తోలుదోగిన. my hand is * నా చెయ్యి తోలు దోగిపోయినది. Ignorant మూఢుడైన, తెలియని. a * commander అనుభవము లేని సేనాధిపతి. not ripe కాయగా వుండే, పండని. a * hide పదునుచేయని తోలు. * brick పచ్చి యిటికె రాయి. * brandy నీళ్లు కలపని బ్రాంది సారాయి. a * stomach అజీర్ణము, అగ్నిమాంద్యము. * bones (that is) a mere skeleton ఎముకల గూడుగా వుండేవాడు, బక్కచిక్కినవాడు. a * head తోలు కొట్టుకొని పోయినతల. a * wound పచ్చి పుండు, పచ్చి గాయము.

Ray, rā, *n. s.* of light కిరణము, అంశువు. a * of light in a room పొగకర్ర. the *s of the sun సూర్యకిరణములు. a * of intellect విద్యాప్రకాశత. he has not a * of sense వాడికి రవంతైనా తెలివి లేదు. there is not a * of hope of her recovery అది బ్రతుకుతుందనే ఆశ రవంతైనా లేదు. a * fish టేకిచేప.

Rayah *n. s.* (tenant, subject ; an Arabic word.) కాపు, రయితు. vulgarly written Ryot or riot : correctly rayyat.

To Raze, rāze, *v. a.* చెరుపుట. నాశనము చేసుట, ధ్వంసము చేసుట.

Razed, *adj.* సమూలనాశనము చేయబడ్డ.

Razor, rā'zor, *n. s.* మంగలకత్తి, క్షురి.

Re, (the particle denoting doing again) is expressed తిరిగీ, మళ్లీ, పునః. Thus to view చూచుట. to * view పునర్విమర్శచేసుట. to light వెలిగించుట. to * light మళ్లీ వెలిగించుట. to divide భాగించుట. to * divide మళ్ళీ భాగించుట.

To Reach, rēch, *v. a.* అందుకొనుట, అందించుట. when we *ed the end of the work ఆ పని కడ వెళ్లా సాగవేసినప్పుడు. the arrow *ed the mark బాణము గురిమీద తగిలినది. he *ed the town by noon మధ్యాహ్నానికంతా పట్టణము పోయి చేరినాడు. the child could not * the fruit ఆ బిడ్డకు ఆ పండు అందదు. my letter did not * him నా జాబు వాడికి చేరలేదు. when this *ed his ears ఇది వాడి చెవులో పడ్డప్పుడు. when he *ed the proper age తగిన వయసు వచ్చినప్పుడు. here the breeze does not * మనకు యిక్కడ గాలి రాదు. when the shadow *ed the stone నీడ ఆ రాతి మీదికి వచ్చినప్పుడు. the sword *ed the bone

కత్తి యెముకదాకా దూసి పోయినది. I could not * his meaning వాడి భావమెట్టిదో నాకు తగల లేదు. thought cannot * it అది దురవగాహమైనది. the branches * across the road కొమ్మలు దోవకు అడ్డముగా పెరిగి వున్నవి. he *ed forth his hand చెయి చాచినాడు.

To Reach, rēch. *v. n.* వ్యాపించుట వచ్చుట, పోవుట. this road *es to Arcot ఈ దారి ఆర్కాడు పర్యంతము పోతున్నది. In vomiting he *ed much వమనము కావడములో వానికి నిండా వోకరింతలు వచ్చినవి.

Reach, rēch, *n. s.* అందుకోవడము. power శక్తి సామర్థ్యము. logic requires a great * of thought తర్కమునకు నిండా ఆలోచనశక్తి కావలెను. one fruit was within his *, the other was not వొకపండు అందేంత దూరములో వుండినది. వొకపండు అందని దూరములో వుండినది. if I ever get him within my * వాడు నాకు చిక్కితే, వాడి మీద నా బాణము సాగితే. logic is beyond the * of women తర్కము స్త్రీలకు అసాధ్యము. the distance that a river goes without turning వొక నది కొంతదూరము తూర్పుగా పోయి అవతల వుత్తరము తిరిగి కొంతదూరము పోయి మళ్ళీ తూర్పు తిరిగిపోతే వొకవొక మూలవరకు వొక్కొక reach అనబడుతున్నది.

Reaching, *n. s.* in vomiting వోకరింత, డోకు.

To React, *v. n.* to act again ప్రతీకారము చేసుట, ప్రతిఘాతము చేసుట, ప్రతిక్రియ చేసుట. వైపరీత్యము చేసుట.

Reaction, rē-ac'shon, *n. s.* ప్రతీకారము, ప్రతిక్రియ, ప్రతిఘాతము, వైపరీత్యదర్శనము, విసిరివేసిన చెండు భూమిమీద తాకి పైకి యెగరడము. the * of fever produces ague జ్వరము విడిచిన వెన్క చలి వస్తున్నది.

To Read, rēd, *v. a.* చదువుట, పారాయణము చేసుట, పఠించుట. he * the letter to me ఆ జాబును నాకు చదివి వినిపించినాడు. he * the letter to himself ఆ జాబును చూచుకొన్నాడు. to * him a lesson, a severe lesson, or a good lesson శిక్షించుట, దండన చేసుట, చీవాట్లు పెట్టుట.

Read, red, *participle* చదివిన, చదవబడ్డ, వినిపించిన. a well * man బాగా చదివినవాడు, చదవరి. he is well * in logic వాడికి తర్కము బాగా వచ్చును. Ill * అనగా అజ్ఞానియైన, విద్యావిహీనుడైన.

Reader, *n. s.* చదివేవాడు, చదివి వినిపించేవాడు. or tutor ఉపాధ్యాయులు. the * should observe that these two statements are contradictory ఈ రెండు మాటలున్ను వొకటికొకటి విరుద్ధముగా వున్నదని దీన్ని చదివేవాడు కనుక్కోవలసినది. or tutor, See proof in Blackstone Vol. 8, p. [820]. He learned it without a * గురువులేకనే నేర్చుకొన్నాడు.

Readily, red'i-ly, *n. s.* అనాయాసముగా, సులువుగా.

Readiness, red'i-ness, *n. s.* సిద్ధముగా వుండడము, ఆయత్తముగా వుండడము, ఉద్యుక్తత. from his * in arithmetic వాడు లెక్కలలో అతి ప్రవీణుడు గనుక, గట్టివాడుగనక. from her * to quarrel అది కయ్యానికి కాలుదువ్వుతూ వున్నదిగనక. I saw its *to bite అది కరవ నుద్యుక్తముగా వుండే దాన్ని చూచినాను. you must keep it in * దాన్ని నీవు సిద్ధముగా వుంచు. * of wit చమత్కారము, బుద్ధికుశలత.

Reading, rēd'ing, *n.s.* చదవడము, పఠనము, పఠించడము, పారాయణము. various *s or deviations in a verse పాఠభేదములు, ప్రతిభేదములు. a cross * వంకభేదముగా చదవడము. a * desk పుస్తకమును పెట్టి చదివే యేటవాలుబల్ల.

Readjust, *v. a.* దిద్దుట, సవరించుట.

Readjusted, *adj.* మళ్ళీకుదిరిన, మళ్లీచక్కబడ్డ.

Readjustment, *n. s.* కుదురుబాటు, సవరింపు, మళ్ళీ చక్కబెట్టడము.

Readmission, rē-ad-mish'on, *n. s.* మళ్ళీకలుపుకోవడము, మళ్ళీచేర్చుకోవడము, పునఃప్రవేశము. on our * మేము మళ్ళీ లోపలికి వచ్చేటప్పటికి.

Readmitted, *adj.* మళ్ళీచేర్చుకోబడ్డ.

Ready, red'y, *adj.* సిద్ధముగావుండే, జాగ్రతగావుండే, ఆయత్తముగావుండే. the money is not yet * ఆ రూకలు యింకా సిద్ధము కాలేదు. he who is * of speech వాక్పటుత్వము గలవాడు, వాచాలుడు. as I was * to return నేను తిరిగి రావలెనని వుండగా. as he was * to eat వాడు తినబొయ్యేటప్పటికి. I was * to tell him when I saw you అతనితో నేను చెప్పడానికి వోరెత్తబొయ్యేటప్పటికి నీవు అగుపడ్డావు. they who were * to perish చావు తటస్థమైన వాండ్లు. I saw that she was * to weep దానికి యేడ్పువచ్చేటట్టు వుండిన దాన్ని

కనుక్కొన్నాను. * made boxes అమ్మకానికై చేసి పెట్టిన పెట్టెలు. ready money రొక్కరూకలు. a man of * wit కుశాగ్రబుద్ధిగలవాడు, తీక్ష్ణబుద్ధి గలవాడు, రంజకము వంటివాడు. a poet of * wit ఆశుకవిత్వము చెప్పేవాడు. to make * సిద్ధము చేసుట.

Real, rē'al, *adj.* నిజమైన, నిశ్చయమైన, వాస్తవ్యమైన, అకల్పితమైన, అకృత్రిమమైన. the * truth ఉన్నవాస్తవ్యము, కలస్థితి. this is a * ruby ఇది అచ్చమైన కెంపు. this is * silk ఇది అచ్చపట్టు. * and spiritual శరీరియైన, అశరీరియైన. * security నగలు మొదలైన తాకట్టు. a * occurrence నిజముగా జరిగిన పని. In law, * property consisting of things immoveable, as land స్థావరమైన భూమి, ఇల్లు మొదలైనవి.

Realgar, *n. s.* (red arsenic) సిందూరము.

Reality, ré-al'i-ty, *n. s.* వాస్తవికత, యాథార్థ్యము, వాస్తవ్యము. this proves the * of the disease నిజముగా యీరోగము కద్దని యిందువల్ల తెలిసినది. I doubt the * of the cure ఆ రోగము నిజముగా కుదిరినట్టు నాకు తోచలేదు. In dreams there is no * స్వప్నములు వట్టిమాయ. this proves the * of the diamond ఇందువల్ల యిది మాయ వజ్రము కాదని తెలుస్తున్నది. I doubt the * of his friendship వాడి స్నేహము నిజమైనదని నేను నమ్మలేదు. In * వాస్తవ్యముగా, యథార్థముగా. the horse is called his but in * it is mine ఆ గుర్రము పేరుకు అతనిది, నిజముగా నాది.

Realization, *n. s.* అనుభవానికి రావడము, నిజము కావడము, నెరవేరడము. this marriage is the * of his wishes వాడు కోరినట్టే యీపెండ్లి వసగూడినది. this is the * of your plans నీ కోరికెకు యిదే ఫలము. on this * of his fears వాడు యెట్లా భయపడ్డాడో అట్లాగే సంభవించినందున, వాడు భయపడ్డదే నిజమైనందున. before the * of the money రూకలు చేతికి రాకముమునుపే, తఃదకముమునుపే.

To Realize, rē'al-īze, *v. a.* సఫలపరచుట, చెల్లుపుచ్చుకొనుట, తందుట, నిజపరచుట, నిశ్చయపరచుట. this *d all my hopes ఇందువల్ల నా కోరికే సఫలమైనది. do you think he will * any thing by this trade? ఈ వర్తకములో వాడికేమైనా ఫలము కలుగునని నమకొన్నావా. the house was sold for whatever it might * ఆ యింటిని వచ్చిన కాడికి అమ్మివేశినాడు. they are too idle to * the wealth that is bountifully thrown at their feet దేవుడు యిచ్చునేగాని వంది పెట్టునా. he sold the house for two thousand rupees, but he *d only one thousand ఆ యింటిని రెండు వేల రూపాయలకు అమ్మినాడు గాని వెయ్యి రూపాయలే చేతికి వచ్చినవి. The unconverted heart cannot * the glories of heaven అజ్ఞానులకు వైకుంఠము యొక్క మహిమ గ్రాహ్యము కానేరదు.

Realized, *adj* సఫలమైన, చెల్లుపుచ్చుకొన్న, తందబడ్డ, నిజపడ్డ, నిశ్చయపడ్డ. the price * by selling the house ఇల్లమ్మి వచ్చిన రూకలు. his hopes were * వాడు కోరినట్టే అయినది. వాడి కోరికె కొనసాగినది.

Really, rē'al-ly, *adv.* యథార్థముగా, నిశ్చయముగా, నిజముగా. * I do not know నే నెరగను సుమీ. the money is * paid రూకలు చెల్లించినది నిజమే. * it is of no use to say so అయ్యో అట్లా అనరాదు. It is * astonishing ఆహా యేమి ఆశ్చర్యము. I have * no leisure నాకు సావకాశము లేదు గదా.

Realm, relm, *n. s.* రాజ్యము భూమండలము, దేశము.

Ream, rēm, *n. s* ఉత్తరాకాగితాలకట్ట. అనగా ఇరువై దస్తాలుగల కాకితాలకట్ట.

To Reap, rēp, *v. a.* కోతకోసుట. or to obtain పొందుట, అనుభవించుట. If you will study six months you will * the effects ఆరు నెలలు చదివితే దాని ఫలము నీకు కలుగును. the benefit he *ed from this ఇందువల్ల వానికి కలిగిన ఫలము. a *ed field కోతకోసిన పొలము.

Reaper, rep'ĕr, *n. s.* కోతకోసేవాడు. a phrase at Madras for a rafter దబ్బ, పెంటె.

Reap-hook, or Reaping-hook, *n. s.* కొడవలి.

To Re-appear, *v. n.* మళ్లీ అగుపడుట, తిరిగి సంభవించుట. the fever *ed after ten days పది దినాలకు జ్వరము మళ్లీ వచ్చినది. he disappeared at Madras and *ed at Arcot చెన్నపట్టణములో కానకపోయి మళ్లీ ఆర్కాడులో అగుపడ్డాడు.

Re-appearance, *n s.* మళ్లీ అగుపడడము, తిరిగి సంభవించడము.

Rear, rēr, *n. s.* వెనకటితట్టు. the * of the army

దండు యొక్క వెనకటి భాగము. he brought up the * వెంట వచ్చినాడు, వెనకవచ్చినాడు. he sent his wife and children on, and he himself brought up the * పెండ్లాన్ని బిడ్డలను ముందు పంపి తానున్ను వాండ్ల వెంటనే వస్తూ వుండినాడు. they stood in the * వెనక తట్టున వుండిరి.

To Rear, rēr, *v. a.* or nourish పెంచుట, పోషించుట. సాకుట. or raise పైకెత్తుట. he *ed his head తలను పొడుగ్గా యెత్తినాడు.

To Rear, rēr, *v. n.* as a horse ముందరికాళ్ళను పైకెత్తుకొని వెనకటి కాళ్ళ మీద నిలుచుట.

Rearmouse, rēr'mouse, *n. s.* a bat గబ్బిలము.

Reason, rēzn, *n. s.* the faculty of judging వివేకము, జ్ఞానము, బుద్ధి. cause హేతువు, కారణము. for this * గనక, కాబట్టి, ఇందు నిమిత్తము, ఇందువల్ల. by * of my being his relation నేను అతనికి బంధువైనందున. I have good * to know that some of them are excellent doctors వాండ్లల్లో కొందరు ఘనమైన వైద్యులు వున్నట్టు నాకు అనుభవము మీద తెలిసియున్నది. a motive నిమిత్తము. justice, right న్యాయము. without any * ఊరికె, నిర్నిమిత్తముగా. It stands to * that he must pay the money వాడు సిద్ధముగా ఆ రూకలను చెల్లించవలసినదే. this does not stand to * ఇది హేతువు కానేరదు. he beat his wife and children and it stands to * that they hate him పెండ్లాన్ని బిడ్డలను కొట్టినాడు గనక వాండ్లు వాడిమీద అసహ్యపడడానకు హేతువు అయినది. devoid of *, as a brute అజ్ఞానియైన, అవివేకియైన, పశుప్రాయుడైన. or moderation మితము. this price is out of all * ఇది అపరిమితమైన వెల. In Acts VI. 2 ఉచితము. A† తగును, తగినపని. P†. The goddess of * (nature or Venus) లలితా, శ్యామలా, శక్తి. +

+ The following words are given as the observation of a correspondent, but printed (and thus sanctioned) by Wesley.

"Perhaps what the best heathens called *Reason*, and "Solomon called *Wisdom*, St. Paul called *Grace* in "general: and St. John calls *Righteousness*, or love: "what Luther denominates *Faith*, and Fenelon *Virtue*; "may be only different expressions for one and the "selfsame blessing, the light of Christ shining in "different degrees under different dispensations" 'Southey's Life of Wesley, Chapter IV. Compare the various interpretations, by different translators, of all these words in the present Dictionary.

To Reason, rēzn, *v n.* తర్కించుట, ఊహించుట, న్యాయముచెప్పుట. I *ed with them about this ఇందున గురించి వారితో తర్కిస్తిని వాదిస్తిని. how can you * with a drunken man? తాగిన వాడితో న్యాయములు మాట్లాడేది యెట్లా.

Reasonable, rēzn'able, *adj.* జ్ఞానముగల, తెలివిగల, న్యాయమైన తగిన, యుక్తమైన, యోగ్యమైన. A†. a * man న్యాయస్థుడు. man is a * creature మనుష్యులు తెలివిగలవాండ్లు, వివేకముగలవాండ్లు. * beings మనుష్యులు. he paid a * sum for it దానికి తగు కాటి వెల యిచ్చినాడు. (In Rom. XI. 1. అనుభావిష్యతే. A† బుద్ధిగల. R†.)

Reasonableness, *n. s.* న్యాయము, ఔచిత్యము. I will shew you the * of his demand వా డడిగినది విహితమేనని అగుపరుస్తాను.

Reasonably, *adv.* న్యాయముగా. I * expected you to come నీవు వత్తువని నేను సహజముగా యెదురు చూస్తూ వుంటిని.

Reasoner, *n. s.* తర్కించేవాడు, తార్కికుడు. few women are *s స్త్రీలలో వివేకు లరుదు.

Reasoning, rēzn'ing, *n. s.* ఊహ, తర్కము, యుక్తి. by force of * he discovered this దీన్ని వూహమీద తెలుసుకొన్నాడు, దీన్ని వితర్కించి తెలుసుకొన్నాడు. logic is the art of * తర్కము అనగా హేతువాద శాస్త్రము.

Reasoning, rēzn'ing, *participle.* ఊహగల, వివేకముకల, యుక్తిగల.

Reasonless, *adj.* నిర్నిమిత్తమైన.

To Reassemble, rē-as-sem'ble, *v.a.* మళ్ళీకూర్చుట, తిరిగీ పోగుచేసుట.

To Reassemble, rē-as-sem'ble, *v. n.* మళ్ళీకూడుట, తిరిగీ పోగౌట.

To Reassert, *v.a.* మళ్లీ చెప్పుట, తిరిగీ వుదాహరించుట.

To Reassume, rē-as-sūme', *v. a.* మళ్ళీగ్రహించుట, మళ్ళీ ధరించుట.

Reassumption, *n. s.* పునః గ్రహించతము, తిరిగీ తీసుకోవడము.

To Reassure, rē-as-shûre', *v. a.* ఓదార్చుట, ధైర్యము చెప్పుట.

To Reave, rēve, *v. a.* అపహరించుట.

Rebeck, rē'beck, *n. s.* మూడు తంతులు గల వీణె.

Rebel, reb'el, *n. s.* తిరగబడేవాడు, ఎదిరించేవాడు,

రాజు మీద తిరగబడేవాడు, అధికారిమీద తిరగబడే వాడు.

To Rebel, re-bel', *v. n.* తిరగబడుట, ఎదిరించుట, రాజుకు విరుద్ధముగా నడుచుట.

Rebellion, ré-bell'yon, *n. s.* రాజద్రోహము, తన యజమానుడి మీద తిరగబడడము, ఎదిరించడము.

Rebellious, ré-bell'yus, *adj.* తిరగబడే, ఎదిరించే, అణగని, రాజద్రోహియైన, స్వామిద్రోహియైన, రాజుకు విరుద్ధముగా నడిచే. a * wife మాటవినని ఆలు. hot and * liquors నిండా వుగ్రముగా దేహమును తారుమారుచేసే సారాయీలు.

Rebelliously, *adv.* తిరగబడి, ఎదిరించి, స్వామి ద్రోహముగా.

Rebelliousness, *n. s.* దుర్మార్గము.

To Rebellow, *v. n.* తిరిగీ మోగుట.

To Rebound, ré-bound', *v. n.* ఎగియుట, నొకదాని మీద తగిలిన వురువడిని మళ్ళీ యెగుసుట. the ball *ed from the rock ఆ చెండు రాతిమీద తగిలి వెనకకు యెగిసినది.

Rebound, ré-bound', *n. s.* ఎగరడము, అనగా నొకదానిమీద తగిలిన వురువడిని మళ్ళీ యెగరడము. In the * the ball hit his face తగిలి యెగిసే వురువడిలో ఆ చెండు వాడి ముఖముమీద తాకినది. he caught the ball in the * తగిలి యెగిసిన చెండును పట్టుకొన్నాడు.

Rebuff, ré-buff, *n s.* తిరస్కారము, అపజయము, చీవాట్లు, ఎగరగొట్టడము, కసురుకోవడము. he attacked them but he met with a * వాండ్లమీదికి దూకినాడు గాని అపజయమును పొందినాడు.

To Rebuff, ré-buff', *v a.* తిరస్కారముచేసుట ఎగరగొట్టుట.

Rebuffed, *adj.* నోడిన, ఎగరగొట్టబడ్డ, తిరస్కరించబడ్డ.

Rebuild, ré-bild', *v. a.* తిరిగీ కట్టుట.

To Rebuke, ré-būke', *v. a.* తిరస్కరించుట, గద్దించుట కూకలుపెట్టుట, కసురుకొనుట.

Rebuke, ré-būke', *n. s.* తిరస్కారము చీవాట్లు, కసురుకోవడము.

Rebuked, *adj.* కూకలుపెట్టబడ్డ, చీవాట్లుపెట్టబడ్డ, కసురుకోబడ్డ. he felt much * at the child's behaviour ఆ పిల్ల యొక్క నడతను చూచి వాడు బుద్ధి తెచ్చుకొన్నాడు.

Rebus, rē'bus, *n. s.* ఆకారము వ్రాయడముచేత తెలియచేయబడే శబ్దము. I, Eye, ఈ రెండు శబ్దములకున్ను అర్థము వేరైనా ఉచ్చారణ వొకటిగా వుండడమువల్ల, కన్నుయొక్క eye ఆకారము వ్రాస్తే దానికి నేను అని అర్థమౌతున్నది.

To Rebut, *v. a.* ఎగరగొట్టుట. he tried to * my arguments but could not నేను చెప్పిన న్యాయములను యెగరగొట్టవలెనని చూచినాడు గాని వాడిచేత కాలేదు.

Rebutter, *n. s* or Rejoinder ఆక్షేపణ, ప్రత్యుత్తరము

To Recall, ré-câll', *v. a.* మళ్ళించుట, తిప్పుట. he wished he could * his words ఆడిన మాటలను తిప్పించేటందుకు లేకపోయినదే అని యేడ్చినాడు. the government *ed the order అధికారులు ఆ వుత్తరవును కొట్టివేసినారు. I cannot * his name వాడి పేరు నాకు జ్ఞాపకము రాలేదు. to * to memory జ్ఞాపకము చేసుకొనుట when I *ed this to their memory వాండ్లకు దీన్ని జ్ఞాపకముచేసినప్పుడు. he *ed them to life చచ్చిన వాండ్లను బ్రతికించినాడు. when they *ed him from office వాణ్ని వుద్యోగములోనుంచి తీసివేసినప్పుడు.

Recall, ré-câll', *n.s.* తిరిగీ పిలవడము, తీసివేయడము, నివారణము

To Recant, ré-cant', *v.a.* తిప్పుకొనుట, తిరగబడుట. we made the witness * his statements ఆ సాక్షి చెప్పినది సరికాదని వాడి నోటిగుండానే మళ్ళీ పలికించినాము. I will not * what I said నేను చెప్పిన మాటను మళ్ళీ తిప్పను he *ed the faith he had embraced వాడు కొత్తగా ప్రవేశించిన మతమును మళ్ళీ విడిచిపెట్టినాడు.

To Recant, ré-cant', *v a.* తిప్పుకొనుట, తిరగబడుట. this bramin became a Christian and afterwards *ed ఈ బ్రాహ్మణుడు క్రీస్తువాడైపోయి మళ్ళీ తిరగబడ్డాడు. you say that you now approve his conduct pray do not * వాడు చేసినది న్యాయమేనని యిప్పుడంటావు గదా సరే దానికి మళ్ళీ తిప్పుకోవద్దు.

Recantation, rec-an-tā'shon, *n. s.* తిప్పుకోవడము, తిరగబడడము. he made a public * వాడు బాహాటముగా తిప్పుకొన్నాడు, అనగా తాను చెప్పినది తప్పని బాహాటముగా చెప్పినాడు.

To Recapitulate, ré-ca-pit'ū-lāte, *v. a.* చెప్పిన దాన్ని మళ్ళీ సంగ్రహముగా చెప్పుట, క్రోడీకరించి

చెప్పుట.

Recapitulation, rē-ca-pit-ū-lā'shon, *n. s.* సంగ్రహించి, చెప్పినది, క్రోడీకరించి చెప్పినది. అర్థ్యానగర్భము.

Recapture, *n. s.* మళ్ళీ చిక్కించుకోవడము, పట్టుకోవడము. after the * of the gun వరులు అంటుకొని పోయిన పిరంగిని మళ్ళీ చిక్కించుకొన్న తరువాత.

To Recast, *v. a.* మళ్ళీకరిగిపోసుట, పునర్విమర్శచేసుట

To Recede, rē-cēde', *v. n.* తొలగుట, వెనకతీసుట. he *d from the bargain చెప్పినమాట తప్పినాడు.

Receipt, rẹ-cēt', *n. s.* పుచ్చుకోవడము, వరవు, వచ్చుబడి. arrival ప్రవేశము, చేరడము. on the * of the letter ఆ జాబు చేరినందు మీదట. please to acknowledge the * ప్రవేశం చిత్తగించవలెను. he gave a * నాకు చెల్లు చీటి యిచ్చినాడు. a * in full పరిపూర్తి ర పత్రిక. * or credit side in an account లెక్కలో జమకట్టే పక్క. the first *s of the day బోణి. the place of receiving మంగము పుచ్చుకొనే స్థలము. his expenses exceeded his *s వాడి కలవులు వచ్చుబడికి మించినవి. Medical * or recipe ఈ మందులను తీసుకోవలసినదని వైద్యుడు వ్రాసి యిచ్చే చీటి.

To Receive, rē-cēve', *v. a.* తీసుకొనుట. పుచ్చుకొనుట, అంగీకరించుట, గ్రహించుట, తైకొనుట. I *d it అది నాకు చేరినది, ముట్టినది. I *d a wound నాకు వొక గాయము తగిలినది. he *d his pay జీతము పుచ్చుకొన్నాడు. వాడి జీతము వాడికి ముట్టినది. he *d this punishment వాడికి యీ శిక్ష అయినది. he *d hundred stripes నూరు దెబ్బలు తిన్నాడు. I *d the money ఆ రూకలు నాకు ముట్టినవి, చేరినవి. I *d assistance from him ఆయన సహాయము నాకు దొరికినది he *d a bribe లంచము పట్టినాడు, లంచము తిన్నాడు. I *d no benefit from this ఇందువల్ల నాకేమి లాభము లేదు. I failed to * any advantage from it అందువల్ల నాకేమిన్ని ఫలములేదు. after the sheath *d the sword వొరలో కత్తి చొరబడ్డ తరువాత. they *d the king in silence రాజు వాండ్ల వద్దికి వచ్చేటప్పటికి నిశ్శబ్దముగా వుండినారు. they refused to * his testimony అతని సాక్షి అక్కర లేదన్నారు. he *d applause for it అందువల్ల వాడికి కీర్తి వచ్చినది, కీర్తిని పొందినాడు. you shall * no denial నీకు లేదనడము లేదు. I *d no favours from him ఆయన వుపకారము నాకేమిన్ని లేదు. he *d me into his house నన్ను తనయింట్లో దించుకొన్నాడు. he *d me in his study అతని చదువుకూటములో నాకు దర్శనమిచ్చినాడు. he *d me into favour నాయందు అనుగ్రహము చేసినాడు, దయచేసినాడు. when I called upon him he *d me kindly అతని వద్దికి పోయినప్పుడు నన్ను విశ్వాసముగా సన్మానించినాడు. the jailor refused to * the prisoner చెరశాలాధ్యక్షుడు ఆ ఖైదీని అంగీకరించుకోలేదు. those who have nothing shall * nothing ఏమిలేని వారికి యేమిన్ని దొరకదు. a receiving house తెచ్చేజాబులను తీసుకొనే నిమిత్తమై ఆయా పేటలలో వుండే తపాలు చావడి.

Received, *adj.* తీసుకొన్న, పుచ్చుకొన్న, చేరిన, ముట్టిన, పరిగ్రహించిన, పొందిన. the grain * వచ్చిన ధాన్యము. the hurt I * నాకు తగిలిన గాయము. he was * up into heaven స్వర్గమెక్కినాడు. the * opinion అందరు నమ్మిన సంగతి, అందరు అనుకొన్నది. a * word or proper expression లోక రూఢిగా వుండేమాట.

Receiver, rē-cēv'ĕr, *n. s.* పుచ్చుకొనేవాడు. or Collector రూకలు తండేవాడు. a * to the estate ధర్మకర్త. a * of stolen goods దొంగసొమ్ములు తీసేవాడు. or vessel కుండ, భాండము, తొట్టి.

Recency, *n. s.* కొత్తరికము, నవీనత. from the * of the marriage కొత్తపెండ్లి గనక, ఇటీవలజరిగిన పెండ్లి గనక.

Recent, rē'cent, *adj.* కొత్తదైన, నూతనమైన, నవీనమైన. In a * marriage ఇటీవల జరిగిన పెండ్లిలో.

Recently, rē'cent-ly, *adv.* కొత్తగా. ఇటీవల.

Recentness, *n. s.* కొత్తరికము, నవీనత.

Receptacle, recĕ'ep-tacle, *n. s.* ఆధారము, కోశము, స్థానము. the stomach is a * for food కడుపు ఆహారము వుండే స్థానము. the shawl is a * for fleas శాలువ పురుగులకు పుట్టిల్లు. that hut is a * for beggars అది బిచ్చగాండ్లు కూడే చోటు.

Reception, rē-cep'shon, *n.s.* ఆదానము, గ్రహణము, స్వీకారము, సమ్మతి. the house was prepared for his * ఆయన దిగడానకు ఆ యిల్లు సిద్ధపరచి వుండినది. after the * of these people into hospital వీండ్లను ఆస్పత్రిలో పెట్టుకొన్న తరువాత. he gave me a good * నేను పోయినందుకు నిండా సన్మానించినాడు. after this unkind * I was

afraid to speak about the business నేను పోయి నందుకు అనాదరణ చేసినాడు గనక ఆ సంగతిని యెత్తడానకు సంకోచించినాను.

Recess, ré-cess', *n. s.* గూడు. In the * or *es of the conscience అంతర్మార్గాననమునందు, అంతరాత్మయందు. In the rural * అడవిలో దాగే పట్టున, స్థానమునందు. as of a court or parliament సాకసంవత్సరములో విచారణలేనిదినములు. after the * విచారణలేని దినాలు అయినతరువాత.

Recipe, reć'i-pé, *n. s* a medical prescription యోగము, రోగి పుచ్చుకోవడమునకై వైద్యుడు వ్రాశియిచ్చే మందుల చీటి.

Recipient, ré-ćip'i-ent, *n. s.* he who receives పుచ్చుకొనేవాడు, గ్రహించేవాడు.

Reciprocal, ré-ćip'ró-cal, *adj.* అన్యోన్యమైన. పరస్పరమైన. * kindness వొకరికొకరు చేసిన వుపకారము.

Reciprocality, *n. s.* ఈడుకుయీడు, ప్రతిక్రియ.

Reciprocally, *adv.* అన్యోన్యము, పరస్పరము, వొకరికొకరు.

To Reciprocate, ré ćip'ró-cāte, *v. a.* పరస్పరము చేసుట, వొకరి కొకరు జరిగించుట. they *d good offices పరస్పరము వుపకారములు చేసుకొన్నారు, వొకరికొకరు వుపకారములు చేసుకొన్నారు.

Reciprocation, ré-ćip-ró-cā'shon, *n. s.* వొకరి కొకరు చేయడము, * of injuries వొకరికొకరు చేసిన వుపద్రవములు. * of kindness పరస్పరము చేసిన వుపకారము.

Reciprocity, *n. s.* పరస్పరం జరిగించడము, సరికి సరిగా నడిపించడము.

Recital, ré-ćīt'al, *n s.* చదవడము, చెప్పడము. at the * of his story వాడి కథ చెప్పినప్పుడు.

Recitation, reć-i-tā'shon, *n. s.* చదవడము, చెప్పడము, ముఖపాఠముగా చెప్పడము.

Recitative, reć-i-ta-tēve', *n. s.* a kind of tuneful pronunciation, more musical than common speech వచనము రాగయుక్తముగా చదవడము.

To Recite, ré-ćīte', *v. a.* చెప్పుట, చదువుట, వివరించుట, వర్ణించుట. he *d the lesson పాఠమును అప్పగించినాడు.

Reciter, *n. s.* చదివేవాడు.

To Reck, reck, *v. a.* తలచుట, చింతించుట he *s not the shame వానికి సిగ్గనే చింతలేదు. you will * this ఇందున గురించి చింతపడబోవు.

Reckless, reck'less, *adj.* చింతలేని, వ్యాకులములేని.

Recklessly, *adv.* నిశ్చింతగా, అలక్ష్యముగా.

Recklessness, *n. s.* పిచ్చిసాహసము, వెర్రి ధైర్యము, అలక్ష్యము.

To Reckon, reckn, *v. a.* ఎంచుట, లెక్కపెట్టుట. he *ed up the sums పద్దులు కూర్చినాడు. to think తలచుట, భావించుట. they * him an honest man వాణ్ని పెద్ద మనిషిగా యెంచుతారు. I *ed upon him as a friend వాడు స్నేహితుడని యెంచినాను. I *ed upon him as my enemy వాడు నాకు శత్రువని యెంచినాను. this is *ed the best ఇది మంచిదంటారు. they are *ed among his proreges వాండ్లు తని పోష్యవర్గమున బడుతారు. his family, (reckoning gardeners and grooms) was forty souls తోటవాండ్లు గుర్రపు వాండ్లతో కూడా వాడి సంసారము నలభై మంది. not reckoning the gardeners తోటవాండ్లుగాక, తోట వాండ్లు వినాగా. he *ed without his host తన ముక్కుకు సరిగ్గా యోచన చేసుకొన్నాడు.

To Reckon, reckn, *v. n.* ఎంచుట. she *ed upon her fingers and said it was twelve వేళ్ళెంచుకొని పండ్రెండు అన్నది.

Reckoner, *n. s.* ఎంచేవాడు, లెక్కపెట్టేవాడు.

Reckoning, reckn'ing, *n. s.* ఎన్నిక, లెక్క. he is gone to his * చచ్చినాడు. off *s తేలిన నికరము, ఇది దండు భాష.

To Reclaim, ré-clām', *v. a.* to reform; to correct దిద్దుట, పనుపరచుట, ఓద్ది దోవకు తెచ్చుట, సన్మార్గమునకు తెచ్చుట. at last he *ed the boy తుద కాపిల్లకాయను దోవకు తెచ్చినాడు he *ed the land or brought it under the plough అడివి కొట్టి పొలముచేసినాడు.

Reclaimed, *adj* reformed పనుబడ్డ, దోవకుతేబడ్డ, దిద్దబడ్డ. land * from forest అడివి కొట్టి చేసిన పొలము.

To Recline, ré.clīn', *v. a.* ఆనిపించుట they *d their spears against the wall ఈటెలను గోడకు ఆనించిరి.

To Recline, ré-clīn', *v n.* అనుకొనుట, ఒరుగుకొనుట. he *d on the bank కట్టమీద అనుకొన్నాడు, వొరుక్కొన్నాడు.

Recluse, ré-clūse', *adj.* retired ఏకాంతమైన. he

leads a * life ఏకాంతవాసిగా వుంటాడు.

Recluse, rĕ-clūse', *n. s.* ముని, సన్యాసి. he turned a * సన్యసించినాడు, ఏకాంతవాసి యైనాడు.

Reclusely, *adv.* ఏకాంతవాసముగా. ఏకాంతముగా, సన్యాసిగా.

Recluseness, *n. s.* మునివృత్తి సన్యాసివృత్తి.

Recognisable, *adj.* that may be known or acknowledged గురుతుపట్టతగ్గ, వొప్పుకోతగ్గ. there is no * signature ఇక్కడ గురుతుపట్టగలచే వ్రాలు లేదు. this is not a * authority ఇది ప్రసిద్ధమైన సాధకము కాదు.

Recognition, rec-og-nish'on, *n. s.* విచారణ, పరిశోధన. he made a * of the prisoner వాడి అట్టుపుట్టు ఆనవాలు చూచుకొన్నాడు.

Recognizance, *n. s.* సఫరుజామీనుచీటి. he forfeited his *s వాడు యిచ్చిన జామీను తప్పినాడు.

To Recognize, *v. a.* గురుతుపట్టుట, ఆనవాలుపట్టుట. I *d him by his voice వాడి గొంతు విని వాణ్ని గురుతుపట్టినాను. to acknowledge వొప్పుకొనుట. If you do this the Government will not * your acts నీవు దీన్ని చేస్తే గౌనరుమెంటు వారు ఆమోదించరు. they * him as their teacher అతని తమ గురువని వొప్పుకొంటారు.

Recognized, *adj.* అంగీకరించిన, ఒప్పుకొన్న.

To Recoil, rē-cōil', *v.n.* వెనక్కు యెగసుట. వెనక్కు చెదరుట. the ball struck the wall and *ed ఆ చెండు గోడమీద తగిలిన వురువడిని వెనక్కు యెగిసినది. to shrink జంకుట, వెనక్కుతీసుట they *ed from such a marriage అటువంటి పెండ్లి మాకు అక్కరలేదని వెనక్కు తీసినారు. his scheme will * on his own head వాడు చేసిన తంత్రము వాడి తల మీదికే వచ్చును.

Recoil, rē-cōil', *n. s.* తగిలిన వురువడిచేత వెనక్కు యెగరడము. In the * the ball struck me ఆ గుండు వెనక్కు యెగిసే వురువడిలో నా మీద తగిలినది. In the * of passion కోప మడిగి శాంతము వచ్చే టప్పటికి.

To Recoin, *v. a.* పాతనాణ్యమును కరిపి కొత్త నాణ్యమును చేయుట.

To Recollect, rec-ol-lect', *v. a.* జ్ఞాపకముచేసుకొనుట, స్మరించుట. do you * this? ఇది నీకు జ్ఞాపకమా. I don't * it అది నాకు జ్ఞాపకములేదు. eversince I can * నాకు బుద్ధి తెలిసిన నాటుమంచి. when he *ed himself వాడికి స్మారకమువచ్చేటప్పటికి, తెలివి వచ్చేటప్పటికి. (Swift says, of Stella's jests) I will * as many as I remember నాకు యేవేవి జ్ఞాపకము వున్నవో వాటిని వ్రాస్తాను.

Recollection, rec-ol-lec'shon, *n. s.* జ్ఞాపకము. స్మరణము. loss of * విస్మృతి. beyond all * అనాదిగా.

To Recommence, rē-com-mençe', *v. a.* మళ్ళీ ఆరంభించుట.

Recommencement, *n. s.* పునరారంభము, మళ్ళీ మొదలు పెట్టడము.

To Recommend, rec-om-mend', *v. a.* to advance by praise to the kindness of another శ్లాఘించుట, శ్లాఘించిపుచ్చుకొమ్మనుట, మంచిదనుట, శిఫారసుచేసుట. you may read this book if you like but I do not * it నీ కిష్టమైతే యీ పుస్తకమును చదువు నేను మంచిదనను. he *s bathing స్నానము చేస్తే మంచిదంటాడు. her beauty *ed her to him as a wife దాని అందమే వాణ్ని దాన్ని పెండ్లి చేసుకొమ్మన్నది. I followed the course which you *ed మీరు యేపని మంచిదన్నారో నేను దాన్నే చేసినాను. the garden in front *s the house; it has no other recommendation ఆ యింటికి యెదటతోట వుండడము ఆ యింటికి వొక గుణమే తప్ప వేరే వొక గుణమున్ను లేదు. do you think that I would * you a thief? వొక దొంగను మంచివాడని మీ వద్ద తీసుకొని వచ్చి విడుతునా. can you * me a house and two servants and a horse? వొక యిల్లు యిద్దరు పనివాండ్లు వొక గుర్రము వీటిని శిఫారసు చేయగలవా. you *ed them and I bought them అవి మంచివే కొనుక్కోవచ్చునని నీ వన్నందున నేను కొనుక్కొన్నాను. you may buy this but I do not * it నీవు కొనుక్కొంటే కొనుక్కో నేను మంచిదనను. he *ed himself to his master by diligence and honesty వాడి జాగరూకతవల్లనున్ను పెద్ద మనిషి తనమువల్లనున్ను తన యజమానుడి దయ సంపాదించుకొన్నాడు. I shall * my son to your care నా కొడుకును తమ వశము చేస్తున్నాను. I * my soul to God and my honour to the king ప్రాణమును దేవుడికిన్ని మానమును రాజుకున్ను అర్పించినాను. will you * me to that gentleman for employment? వుద్యోగము నాకు యిచ్చేటట్టు ఆ దొరగారికి నా యోగ్య

తను తెలియచేసి వొప్పగింత పెట్టుతారా. I * you not to do this again దీన్ని నీవు మళ్ళీ యిట్లా చేయడము మంచిదికాదు.

Recommendation, rec-om-men-dā'shon, *n. s.* That which secures a kind reception స్తుతి. శ్లాఘన, శిఫారసు. at your * I bought the horse తమరు ఆ గుర్రము మంచిదనడమువల్ల నేను కొను క్కొన్నాను. her beauty is one *, her high birth is another దానికి వుండే అందము వొక విశే షము, అది మంచి కులములో పుట్టినదన్నది మరి వొక విశేషము. the situation of the house is its principal * ఆ యింటికి వుండే విశేషము అది మంచి స్థలములో వుండడము వొకటే. at your * I employed him వాడు మంచివాడని నీవు తెచ్చి విడిచినందున వాడికి నేను పని యిచ్చినాను. at your * I gave this medicine to the horse తమరు మంచిదన్నందున ఆ గుర్రాని కీమందు యిచ్చినాను.

Recommendatory, rec-om-men'da-tor-y, *adj.* శ్లాఘ నగావుండే. a * letter శిఫారసుజాబు.

Recommended, *adj.* శ్లాఘించబడ్డ, శిఫారసుచేయబడ్డ. he was * by my brother వాణ్ని మా తమ్ముడు శిఫారసు చేసినాడు. this poem is * by its harmony ఈ కావ్యమునకువుండే విశేషము శ్రావ్యత. he is much * by his humility వాడి యందు ముఖ్యముగావుండే సద్గుణమేమంటే నమ్రత.

To Recompense, rec'om-pense, *v. a.* To repay బహుమానముచేసుట, చెల్లుకుచెల్లుచేసుట ప్రతిప్రతి చేసుట. If you do this God will * you దీనికి ప్రతి నీకు దేవుడు చేసును, (ఇది మంచిని గురించిన్ని చెడును గురించిన్ని ప్రయోగించబడును.)

Recompense, rec'om-pense, *n. s.* బహుమానము, ప్రతిప్రతి చెల్లుకుచెల్లు.

To Recompose, rē-com-pōse', *v. a.* to settle or quiet anew మళ్ళీ కుదిరించుట మళ్ళీ సవరించుట. when she *d herself దాని మనసు మళ్ళీ కుదటపడ గానే.

To Reconcile, rec'on-cīle, *v. a.* సమాధానము చేసుట, శాంతపరచుట, ఇమిడికచేసుట, పొద్దికచేసుట. they quarrelled, but I *d them వాండ్లు జగడ మాడినారు, అయితే నేను సమాధాన పరచినాను, పదొయ్యొద్దచేసినాను. to * the medicine to the child's stomach she added some sugar బిడ్డ కడుపులో ఆ మందు యిందదానకు కొంచెము శర్కర కలిపినది. a few days residence will * him to the coldness of the place అక్కడ కొన్నాళ్ళు వుంటే ఆ దేశపు చలి వాడికి వొప్పిపోను, యిమిడి పోను. the encouragement of his ministers *d him to this treacherous act మంత్రులు పురికొలిపి నందున యింత పాపిష్ఠి పనికి వొప్పినాడు. this benefit *d me to the difficulties of the task ఆ పనిలో వుండే లాభమువల్ల దాని కష్టము నాకు వొప్పిపోయినది. he at last *d himself to the business తుద కాపనికి వొప్పుకొన్నాడు. I must * myself to my lot ఇది నా విధియని అనుభవిస్తూ వుండవలసినది. మేళనము చేయించుట. A†.

Reconcileable, *adj* సమాధానము చేయకూడిన.

Reconciled, *adj.* శాంతపడ్డ, సఖ్యపడ్డ, అనుకూలపడ్డ, పొద్దికచేయబడ్డ, ఇగిడిన. how can these two statements be *? ఈ రెండు సంగతులకు యెట్లా పొందిక అవును, సరిపడును.

Reconcilement, rec-on-cīle'ment, *n. s.* సమా ధానము, పొద్దిక, పొందిక, ఉపశమనము, శాంతి. after their * వాండ్లిద్దరు సఖ్యపడ్డ తరువాత.

Reconciler, *n s.* సమాధానపెట్టేవాడు, పొద్దికచేసే వాడు.

Reconciliation, rec-on-cil-i-ā'shon, *n s.* సమా ధానము, ఐకమత్యము, పొద్దిక after his * with his father తండ్రికిన్ని ఆతనికిన్ని పొద్దిక అయిన తరువాత. In Rom. V. 10. and Col. I. 20. మేళనము A†.

To Recondense, *v. n.* మళ్ళీఘనీభవించుట, తిరిగీ పేరు కొనుట. See To Condense.

Recondensed, *adj.* పునఃఘనీభవించిన, మళ్ళీపేరు కొన్న.

Recondite, rec'on-dīte *or* rē-con'dite, *adj.* గోప్య మైన, గుప్తమైన, మర్మముగావుండే. a * sense గూఢార్థము. a * book రహస్యమైన గ్రంథము.

Reconnoissance, *n. s.* enquiry విచారణ, విమర్శ, అనగా పోయి, వుండే వైఖరిని చూచుకొని రావ డము. he made a * of the place అక్కడికిపోయి వుండే వైఖరిని చూచుకొని వచ్చినాడు.

To Reconnoitre, rec-on-nōi'tēr *or* rec-on-nātr, *v. a.* పరిశోధించుట, వేగుచూచుట, వైపుచూచుట, ఉండే వైఖరిని పరిశోధించుట.

To Reconquer, *v. a.* మళ్ళీ జయించుట.

To Reconsider, *v. a.* పునర్విమర్శచేసుట, మళ్ళీవిచా

రించుట.

Reconsideration, *n. s.* పునర్విమర్శ.

To Record, rē-cōrd′, *v. a.* వ్రాసిపెట్టుట, గ్రంథములో వ్రాసుట. the judge awarded this punishment, and the clerk *ed it న్యాయాధిపతి యీ శిక్షను విధించినాడు మునిషీ దాన్ని గ్రంథములో వ్రాసుకొన్నాడు.

Record, rec′ord, *or* rē-cōrd′, *n. s.* గ్రంథము, చరిత్ర, జ్ఞాపకార్థము వ్రాసి పెట్టినది. he placed it on * దాన్ని గ్రంథములో వ్రాసివుంచినాడు. the greatest battle on * అన్నిటికంటె మహత్తయిన యుద్ధము.

Recorder, rē-cōrd′ĕr, *n. s.* he who writes గ్రంథములో వ్రాసుకొనేవాడు, మునిషి. he who judges న్యాయాధిపతి. a lute వీణ.

To Recount, rē-count′, *v. a.* చెప్పుట, వర్ణించుట, వివరించుట.

Recourse, rē-cōrse′, *n. s.* ఉపాయము, ఆశ్రయము, అవలంబనము. he had * to me నన్నాశ్రయించినాడు. he had * to the bottle తాగినాడు. he had * to his purse సంచిలోనుంచి రూకలు యెత్తినాడు. they had * to this method ఈమార్గము పట్టినారు, అవలంబించినారు. they had * to stratagem తంత్రము చేయడానికి మొదలుపెట్టినారు. he had * to entreaties బతిమాలుకో మొదలుపెట్టినాడు.

To Recover, rē-cuv′ĕr, *v. a.* or get back తిరిగీ పొందుట, మళ్ళీచిక్కుట. he *ed the king's favour రాజానుగ్రహమును మళ్ళీ సంపాదించుకొన్నాడు. the tree has now *ed it's beauty ఆ చెట్టుకు పోయిన అందము మళ్ళీవచ్చినది. to regain రాబట్టుకొనుట. he *ed the money ఆ రూకలు వాడికి మళ్ళీవచ్చినవి. when she *ed the child దానికి మళ్ళీ బిడ్డ చిక్కినప్పుడు. he fell from his horse but *ed his seat గుర్రముమీదనుంచి పడి సమాళించుకొన్నాడు. he *ed his health వాడి వొళ్ళు కుదిరినది. he *ed his appetite వాడికి మళ్ళీ ఆకలి పుట్టినది. he could not * his breath ఊపిరి తిప్పుకోలేక పోయినాడు. she was shocked but she soon *ed herself భయపడ్డది అయితే యింతలో తెలివి వచ్చినది. he *ed his spirits ధైర్యము తెచ్చుకొన్నాడు. he did not * his spirits for a week ఎనిమిది దినాలవరకు వాడు ధైర్యము తెచ్చుకోలేదు.

he *ed his strength వాడికి మళ్ళీ సత్తువ వచ్చినది.

To Recover, rē-cuv′ĕr, *v. n.* to become better స్వస్థమౌట, కుదురుట, తెప్పరిల్లుట. he *ed వాడికి వొళ్ళు కుదిరినది. he will never * వాడి వొళ్ళు యెన్నటికీ కుదరదు. she *ed from the swoon దానికి మూర్ఛ తెలిసినది. one *ed, the other died వొకడికి కుదిరినది, మరివొకడు చచ్చినాడు.

Recoverable, rē-cuv′ĕr-able, *adj.* సాధ్యమైన.

Recovered, *adj.* కుదిరిన. the money was * పోయిన రూకలు వచ్చినవి.

Recovery, rē-cuv′ĕr-y, *n. s.* కుదరడము, అనుకూలము కావడము, స్వస్థము కావడము. this prevented his * ఇది వాడి వొంటిని కుదరనియలేదు. after the * of the money ఆ రూకలు మళ్ళీ వాడి చేతికి వచ్చిన తరువాత.

Recreant, rec′rē-ant, *adj.* cowardly, meanspirited పిరికైన, పందైన.

To Recreate, rec′rē-āte, *v. a.* ఉల్లాసపరచుట.

Recreation, rec-rē-ā′shon, *n. s.* ఆట్లాట, ఉల్లాసము, క్రీడ, కేళి, వినోదము.

To Recriminate, rē-crim′i-nāte, *v. n.* నీవంటే నీవనుట, రంకుకు ప్రతిరంకు కట్టుట, పరస్పరం దోషారోపణము చేసుకొనుట, వొకరినివొకరు దూషించుకొనుట, నేరము మోపిన వానిమీద ప్రతి వొకనేరము మోపుట. they *d తప్పు నీవల్ల వచ్చినదని చెప్పినందుకు కాదు నీవల్లనే వచ్చినదని వాడు అన్నాడు.

Recrimination, re-crim-i-nā′shon, *n. s.* నీవంటే నీవనడము, రంకుకు ప్రతిరంకు కట్టడము, వొకరిని వొకరు నిందించుకోవడము, నేరము మోపిన వానిమీద బదులుకు వొకనేరమును మోపడము. mutual *s took place నీవంటే నీవని పరస్పరం దూషించుకొన్నారు, తప్పుమోపినారు.

Recriminatory, *adj.* నీవంటే నీవనే, వొకరిని వొకరు తప్పులుపట్టే. several * letters passed నీవల్ల వచ్చినదంటే నీవల్ల వచ్చిదని కొన్ని జాబులు జరిగినవి.

To Recruit, rē-crūt, *v. a.* and *v. n.* కుదురుబాటు చేసుట, కొత్తగా శిపాయీలను చేర్చుకొనుట, కోలుకొనుట, తేరుకొనుట, కొత్తగా సిపాయీలుచేరుట. the regiment stayed there six months to * కొత్తగా సిపాయీలను చేర్చుకోవడానకు ఆ పటాలము అక్కడ ఆరు నెలలు వుండినది. he sold his land to * his pocket రూకలు చేర్చడానకై నేలను

అమ్మకొన్నాడు. bathing *s the spirits స్నానము చేయడముచేత వొళ్ళు కుదురుతున్నది. after his health was *ed వాడి వొళ్ళు కుదిరిన తరువాత, వాడు కోలుకొన్న తరువాత.

Recruit, ré-crût', *n. s.* కొత్తగా చేరిన సిపాయి. కొత్తగా కొలువులో పెట్టుకోబడ్డవాడు.

Rectangle, rec'tang-gle, *n. s.* ఇటికెరాయివలె నిడువువాటుగా వుండే చౌకము.

Rectangular, rec-tang'gular, *adj* ఇటికెరాయివలె నిడువువాటి చౌకముగా వుండే.

Rectification, *n. s.* దిద్దుబాటు, సవరించడము, చక్కబెట్టడము. after the * of these accounts ఈ లెక్కలను దిద్దిన తరువాత. the * of spirits మళ్ళీ మళ్ళీ దించి ధృతులను శుద్ధిచేయడము.

Rectified, *adj.* దిద్దుబాటు చేయబడ్డ. చక్కబెట్టబడ్డ. after the account was * ఆ లెక్క దిద్దుబాటు అయిన తరువాత. * spirits మళ్ళీమళ్ళీ దించి శుద్ధి చేయబడ్డ ధృతులు.

To Rectify, rec'ti-fy̆, *v.a.* దిద్దుట, సవరించుట, చక్కబెట్టుట. he rectified the account ఆ లెక్కను చక్కపెట్టినాడు, సవరించినాడు. he rectified the rum రం అనే సారాయిని తిరిగి దించి పరిశుద్ధము చేసినాడు.

Rectilinear, rec-ti-lin'yar, *adj.* consisting of right lines ఋజువైన, వంకరలేని. a square is a * figure చదరము ఋజువైన గీతలుగల ఆకారము.

Rectitude, rec'ti-túde, *n. s* uprightness ఆర్జవము, యథార్థత, సరళత. this proves the * of his conduct అతను చేసినది సరియని యిందువల్ల తెలుస్తున్నది. a man of * ఖండావాది, నిజస్థుడు, పెద్ద మనిషి.

Rector, rec'tor, *n. s.* గ్రామపాదిరి.

Rectory, rec'tor-y, *n.s.* గ్రామపాదిరి వుండే మఠము.

Rectum, *n. s* the great gut కడుపులో పురీషము వుండే స్థానము.

Recumbent, ré-cum'bent, *adj.* lying down పండుకొన్న శయనించిన.

To Recur to, *v. a.* to come back to the thought మళ్ళీతోచుట, మళ్ళీజ్ఞాపకానకు వచ్చుట. when any word has been used to signify an idea, that old idea will * in the mind when the word is heard సంస్కారోద్బోధకమైన శబ్దమును ప్రయోగించినట్టయితే ఆశబ్దమును వినగానే ఆ సంస్కారజన్యమైన స్మృతి కలుగుతున్నది. he recurred to this subject దాన్ని మళ్ళీ తలచుకొన్నాడు. at that moment I did not * to his being your relation అతడు మీ బంధువుడైనట్టు అప్పట్లో నాకు జ్ఞాపకము రాకపోయినది

Recurrence, *n. s.* పునఃసంభవించడము, మళ్ళీ తటస్థించడము. from the frequent * of this word ఈ మాట తేపతేపకు రావడమువల్ల. to prevent the * of such errors ఈలాగంటి తప్పులు మళ్ళీ సంభవించకుండా.

Recusant, ré-cūs'ant, *or* rec'ú-sant, *adj.* refusing కాదనే, అక్కరలేదనే. the Jangams are *s or dissenters జంగములు తిరగబడ్డవాండ్లు, అనగా బ్రాహ్మణ్య మత విరోధులు.

Red, red, *adj.* ఎర్రని, కావి, కెంపు. the ruby is * కెంపు యెర్రనిది, she wears a * mark on her forehead అది నొసట కుంకుమ పెట్టుకొంటున్నది. the pomegranate flower is * and the seeds in the fruit are also * దాడిమ పువ్వు యెర్రనిది, దాని పండులో వుండే విత్తులున్ను యెర్రనివి. bright * జపాపుష్పవు యెరుపైన, దాసానిపువ్వు యెరుపైన. light * నీరుకావిదైన. pale * పాటలమైన. *, sandy soil గరపనేల. * pepper మిరపకాయలపొడి. * lead సిందూరము. a * cow లక్కవన్నె ఆవు. * hair లోహిత కేశము, పల్ల వెంట్రుకలు. a * heat కాపు. అనగా యినుము వండకాగినకాపు, మడ్డు. a * hot iron పండ కాగిన యినుము, యెర్రగా కాగిన యినుము. * thread తొగరు. * wine యెర్రనిదైన సారాయి. the * lotus కెందామర. చెంగల్వ. a * eyed giant తామ్రాక్షుడు * wood చేవమాను. * wood used in dying మద్దిచెక్క. to turn * ఎర్రబడుట. * letter days పంచాంగములో యెర్రగురుతుపెట్టిన దినములు, అనగా పండుగలు. * sea ఇది వొక సముద్రముయొక్క పేరు. Yates in Psalm CVI. 8. uses the Hebrew word సూఫ్ సాగరము. Red hills (a village near Madras) is called Pozhil near Mādhavaram.

Red, red, *n. s* ఎరుపు, కావి, కుసుంబా. Vermilion సిందూరము. the bright * made from safflower కుసుంబావర్ణము.

Redbreast, red'brest, *n. s.* గోరింకవంటి వొక పిట్ట.

Redcoat, *n. s* (a cant word for a soldier) సిపాయి.

To Redden, red'dn, *v. a.* ఎర్రబడేటట్టుచేసుట. ఎరుపు చరుముట. when the rise of the sun *ed the hills కొండమీద నీరెండలు కాయగా.

To Redden, red'dn, *v. n.* ఎర్రబడుట. her cheeks *ed with shame సిగ్గువల్ల దాని ముఖము యెర్రగా పోయినది.

Reddish, *adj.* కొంచె మెర్రగావుండే. * hair పల్లెంట్రుకలు. * brown పింగళవర్ణము. పింజర వర్ణము.

Reddishness, red'dish-ness, *n.s.* కొంచము యెరుపు, ఎర్రదాళు. నీరుకావి.

To Redeem, rė-dēm', *v. a.* విడిపించుట, విడుదల చేసుట. విమోచనముచేసుట. కడతేర్చుట, రూకలిచ్చి శత్రువుల వద్దనుంచి విడిపించుట he *ed them from their sins వాండ్ల పాప విమోచనము చేసినాడు. he who died to * us మనల కడతేర్చడము నకై చచ్చినవాడు. "redeeming the time because the days are evil" Ephes. V. 16. కాలా అకు శాస్తస్మాద్దినం సఫలంకురుత A†. he *ed the jewels from pawn ఆ నగలను విడిపించినాడు. he has *ed his promise వాడు చెప్పిన మాటను నెరవేర్చినాడు. he *ed his reputation పేరు దక్కించుకొన్నాడు. to * land from forest అడవిని కొట్టి పొలముచేసుట. this is one redeeming point అన్నిటికి వుండే గుణము యిది వొకటే.

Redeemed, *adj.* విడిపించబడ్డ. విడుదలచేయబడ్డ, విమోచనముచేయబడ్డ. కడతేర్చబడ్డ. the * ముక్తులు, విముక్తుల, విమోచనముచేయబడ్డవాండ్లు. In Ps. CVII. 2. పరదేశ మోచితా లోకాః A†.

Redeemer, rė-dēm'ėr, *n. s.* రక్షకుడు, మోచకుడు, తారకుడు. మోక్షప్రదుడు. A† says త్రాణకర్త. ముక్తిదాత. A†. In Jer. 50. 34. ముక్తిదాత. D†.

Redemption, rė-dem'shon, *n. s.* ముక్తి. A† విముక్తి, విమోచనము, మోక్షము. In Hebr. IX. 12. ముక్తి A†. the * of a promise చెప్పినట్టు జరిగించడము. చెప్పినమాటను నెరవేర్చడము. In * of my promise I now write to say that చెప్పిన మాటను కాపాడుకోవడమునకై నేను యిప్పుడు వ్రాసేది యేమంటే. * of jewels from pawn కుదవ విడిపించడము. their credit is sunk beyond * వాండ్ల యెడల నమ్మకము. యికను యెన్నటికిన్ని లేకుండా పోయినది.

Redlead, red'led', *n. s.* సిందూరము.

Redness, *n. s.* రక్తిము.

Redolent, red'o-lent, *adj.* fragrant సుగంధముగల, సువాసనగల. * of joy and youth ఆనంద యౌవనభరితమైన.

To Redouble, rė-duble', *v. a.* రెట్టింపుచేసుట, రెండింతలుచేసుట. she *ed her cries అది మరిమరి అరిచినది. మరింత అరిచినది.

To Redouble, rė-duble', *v. n.* ఇనుమడి అవుట, రెట్టింపవుట. the storm *d గాలివాన రెట్టింపైనది.

Redoubled, *adj.* మిక్కిలి అధికమైన. * kindness హెచ్చైనప్రేమ, మరిమరి అభివృద్ధి అయిన దయ. * efforts పదేపదే చేసిన ప్రయత్నములు. they killed him with * blows దెబ్బమీద దెబ్బకొట్టి చంపినారు. పూరికె కొట్టి చంపినారు. * echoes పదేపదే కలిగిన ప్రతిధ్వనులు.

Redoubt, rė-doŭt', *n.s.* కోటగోడమీద వుండే బురుజు.

Redoubtable, rė-doŭt'a-ble, *adj.* అఘోరమైన, భయంకరమైన.

To Redound, rė-doŭnd', *v. n.* ఫలించుట. ఉపయోగించుట, అతిశయించుట. కలుగుట. the evil *ed on those from whom it sprung వారి పాపమే వాండ్లను కొట్టినది. this *s to his credit ఇందువల్ల వాడికి గౌరవము కలుగుతున్నది. this *s to his shame ఇది వాడికి అవమానములో పర్యవసానమౌతున్నది. ఇందువల్ల వానికి అవమానము వస్తున్నది. this *s to the glory of God ఇందువల్ల దేవుని మహిమ అతిశయిస్తున్నది.

Redounding, *adj.* అతిశయించిన.

To Redress, rė-dress', *v. a.* to set right, to amend పరిహారముచేసుట, నివారణముచేసుట, గతికలగచేసుట, దిద్దుబాటుచేసుట, కుదురుబాటుచేసుట, పరిపుచ్చుట. the magistrate *es their grievances వాండ్లకు వుండే బాధలను పోలీసువారు నివారణము చేస్తున్నారు.

Redress, rė-dress', *n. s.* పరిహారము, గతి. he was ruined without * వాడు వొకగతి లేక చెడ్డాడు. he is quite without * వాడు గతి మోక్షములు లేకుండా పడి వున్నాడు.

Redstart, *n. s.* మూనెబుడ్డిగాడు అనే పిట్ట.

Redstreak, red'strēk, *n. s* a kind of apple వొక పండు.

To Reduce, rė-dūce', *v. a.* తగ్గించుట, తక్కువ

చేసుట, మట్టుపరచుట, అణచుట, స్వాధీనము చేసుకొనుట. he *d the strength of the spirit with water సారాయిలో నీళ్ళను కలిపి దాని కారమును మట్టుచేసినాడు. he *d the size of the bag అసంచిని కురచచేసినాడు. he *d their pay వాండ్ల జీతమును తక్కువ చేసినాడు. to * a fort కోటను పట్టుట. he *d the tree to a log, by cutting off the branches ఆ చెట్టుకొమ్మలను నరికి వొక మొద్దుగా చేసినాడు. he *d the sugar to a liquid ఆ బెల్లమును నీళ్ళు చేసినాడు. he *d the pearls to powder ముత్యాలను చూర్ణము చేసినాడు. they *d the house to ruins ఆ యింటిని పాడుచేసినారు. they *d it to nothing దాన్ని సున్న చేసినారు, నూత కలిపినారు. he *d them to obedience వాండ్లను అణచినాడు, సాధించినాడు, లోపరచుకొన్నాడు. he *d them to poverty వాండ్లను దరిద్రులుగా చేసినాడు. he *d me to a servant నన్ను వొక బంటుగా చేసినాడు. they *d it to method దాన్ని దారికి తెచ్చినారు, క్రమపరచినారు. he *d these words to rule ఈ శబ్దములకు సూత్రమేర్పరచినాడు. he *d these trees into classes ఈ చెట్లను జాతివారిగా యేర్పరచినాడు. he *d the pagodas to rupees వరహాలను రూపాయలు చేసినాడు.

Reduced, *adj.* తగ్గిన, తగ్గించిన, మట్టుపడ్డ, అణగిన, లోబడ్డ. the * stream of a river మట్టుబడ్డ ప్రవాహము. a family in * circumstances ఎత్తుబడ్డ సంసారము. a * fort పట్టుకోబడ్డ కోట. he is in circumstances దీనదశలో వున్నాడు. he was * to great misery దీనావస్థను పొందినాడు, దీనవాడయిపోయినాడు. the house was * to ashes ఆ యిల్లు మండి కుప్పబడ్డది. our fifty horses were * to thirty మనకు వుండిన యాభై గుర్రాలు ముప్పైకాడికి వచ్చినవి. they were * to two వరకు యిద్దరు నిలిచినారు. It was * to nothing అది యేమి లేకపోయినది, క్షీణించినది. he was * to sell his house వాడికి యిల్లు అమ్ముకోవలసినగతి వచ్చినది.

Reduction, ré-duc'shon, *n. s.* the act of reducing తగ్గడము, తగ్గించడము మట్టుపడడము, మట్టుపరచడము, స్వాధీనపరచుకోవడము. after the * of the fort ఆ కోట పట్టుబడ్డ తరువాత. the fever caused great * of strength ఆ జ్వరము చేత బలము కుంగిపోయినది. every thing tended to the * of his majesty ఆయనకు అన్ని విధాల క్షీణగతి వచ్చినది. these different sums by * equal one hundred rupees ఆయా నాణ్యముల మొత్తములను మార్పుప్రకారము వేసుకొంటే నూరు రూపాయలు అవుతవి.

Redundance, ré-dun'dance, **Redundancy,** ré-dun'dancy, *n. s.* విస్తీర్ణత, విస్తారత, పెంపు, అభివృద్ధి, ఆధిక్యము, అతిశయము.

Redundant, ré-dun'dant, *adj.* విస్తరించిన, విస్తారమైన, అధికమైన.

Redundantly, *adv.* విస్తారముగా, విస్తరించిన.

To Reduplicate, ré-dū'pli-cāte, *v. a.* రెండింతలు చేసుట, రెట్టించుట.

Reduplication, ré-dū-pli-cā'shon, *n. s.* ఇబ్బడిగా చేయడము.

Redwing, *n. s.* వొకవిధమైన పక్షి.

Redwood, *n. s.* చేవమాను.

To Re-echo, rē-ec'ō, *v. n.* ప్రతిధ్వనిచేసుట. they *ed his sentiments వాడేమి చెప్పినాడో దాన్నే వీండ్లున్ను చెప్పిరి.

Reechy, *adj.* smoky పొగచూరిన.

Reed, rēd, *n. s.* రెల్లు, కుందురెల్లు, కాకివెదురు, జమ్ము, బెత్తము. a * pen కలము. the plant called Indian * మెట్టతామర. unstable as a * నిలకడలేని, నమ్మరాని. he is a mere broken * వాణ్ని నమ్మడము బుడ్డను నమ్మి యేట్లో దిగినట్టే. he does not lean on a mere broken * అతడు పట్టినది చింతకొమ్మేగాని మునగకొమ్మ కాదు. * of a clarionet సన్నాయి యొక్క పీకె. a weaver's * పన్నె.

To Reed, rēd, *v. a.* (in carpentry) జవకట్టుట. *ed work జామపని.

Reedy, rēd'y, *adj.* జమ్ముగల. a * brook జమ్ము మూసుకొని వుండే కాలవ.

Reef, rēf, *n. s.* a fold in a sail వాడచాపలో మడిచే వొక మడత. a chain of rocks lying near the surface of the water చట్టు.

To Reef, rēf, *v. a.* to make a fold in a sail వాడచాపలో వొకమడత మడుచుట.

To Reek, rēk, *v. n.* అధికమౌట. See Reeking.

Reek, rēk, *n. s.* పొగ, ఆవిరి.

Reeking, *adj.* నిండారిన. he came * with blood

నెత్తురుతో దొప్పదోగుతూ వచ్చినాడు. * with sweat చెమట వడుస్తూ వుండే. when a man was * with fever వొకడికి జ్వరము పెట్టుతూ వుండే టప్పుడు. he came * from the brothel ముండ యింట్లోనుంచి రోతగా బయలుదేరి వచ్చినాడు. * with sin పాపముగ్నుడైన. * hot అంటుకొనేవేడి, నిండా వేడి.

Reeky, *adj.* పొగ మూసిన.

Reel, rēl, *n. s.* a frame to wind yarn on పరికె. a kind of dance వొకవిధమైన నాట్యము.

To Reel, rēl, *v. a.* in spinning or weaving నూలును పరికెన చుట్టుట.

To Reel, rēl, *v. n.* or stagger తూలుట, తూలి పడుట. సోలుట సోలిపడుట. the ship was reeling in the storm గాలికి వాడ యిటు అటు వూగులాడుతూ వుండెను. he came reeling down the street వీధిలో పొర్లి సోలిపడుతూ వచ్చినాడు. the earth *ed భూకంపము కలిగినది.

Re-election, rē-ē-lec'shon, *n. s.* మళ్ళీ యేర్పరచడము, మళ్ళీ కోరుకోవడము. after his * అతడు మళ్ళీ యేర్పరచబడ్డ తరువాత.

To Re-embark, rē-em-bârk', *v. a.* and *v. n.* మళ్ళీ వాడ యెక్కుట, మళ్ళీ వాడ యెక్కించుట.

Re-embarkation, *n. s.* మళ్ళీ వాడ యెక్కడము.

To Re-enact, *v. a.* మళ్ళీ ఆజ్ఞాపించుట, మళ్ళీ విధించుట, మళ్ళీ యేర్పరచుట.

To Re-enforce, rē-en-fōrce', *v. a.* ఉపబలముచేసుట బలకట్టుట.

Re-enforced, *adj.* ఉపబలము కలిగిన. after the Regiment was * ఆ పటాలానికి వుపబలముగా కొందరు వచ్చి చేరిన తరువాత.

Re-enforcement, rē-en-fōrce'ment, *n. s.* ఉపబలము, పై బలము, పైగా వచ్చి చేరిన దళము. this * was of no use ఉపబలముగా వచ్చినవాండ్లవల్ల వుపయోగము లేదు, పైగా వచ్చిన జనమువల్ల ప్రయోజనములేదు.

To Re-enter, rē-en'tĕr, *v. a.* మళ్ళీ ప్రవేశించుట, తిరిగీ లోనికి వచ్చుట.

To Re-enthrone, *v. a.* మళ్ళీ పట్టాభిషేకము చేసుట.

Re-entrance, *n. s.* మళ్ళీ ప్రవేశించడము. after his * అతడు తిరిగీ వచ్చి చేరిన తరువాత.

Reer-mouse, *n. s.* or bat గబ్బిలము.

To Re-establish, rē-ē-stab'lish, *v. a.* మళ్ళీ స్థాపించుట, మళ్ళీ యేర్పరచుట. మళ్ళీకుదురుబాటుచేసుట, మళ్ళీ నిర్ణయించుట.

Re-established, *adj.* మళ్ళీస్థాపించబడ్డ, మళ్ళీయేర్పరచబడ్డ, మళ్ళీకుదురుబాటుచేయబడ్డ. his health was * or he was cured వాడి వొళ్ళు కుదిరినది.

Re-establishment, *n. s.* పునరుద్ధారణము, మళ్ళీకుదురుబాటు చేయడము.

To Reeve, rēve, *v. a.* వొందలో పగ్గమును దూర్చుట, ఇది సముద్ర భాష.

To Re-examine, rē'egz-am'ine, *v. a.* పునర్విమర్శ చేసుట, మళ్ళీ విచారించుట.

Refection, ré-fec'shon, *n. s.* ఫలాహారము, ప్రాశనము.

Refectory, ref'ec-tor-y, *n. s.* the place where they take their meals in a convent భోజనశాల, భోజనము చేసే యిల్లు.

To Refer, ré-fer', *v. a.* and *v. n.* to direct to another person వొకనివద్దికి పంపుట. he referred me to his brother for information తన తమ్ముడిని పోయి అడుగుమన్నాడు. I referred the case to him for trial ఆ వ్యాజ్యమును విచారించుమని వాడి వద్దికి పంపించినాను. to have connection or bear relation సంబంధించుట. these words * to the same affair ఈ మాటలున్ను ఆ ప్రమేయమును గురించినవే. I do not know what this *s to ఇది యెందున గురించినదో నాకు తెలియదు. I referred to his father for the money అతని తండ్రినిపోయి రూకలు అడిగినాను. he referred me to his father for the money రూకలను గురించి తన తండ్రిని అడుగుమన్నాడు. I referred again to that account ఆ లెక్కను మళ్ళీ చూచుకొన్నాను. when I referred to the Dictionary for this word I could not find it నేను యీ మాటను నిఘంటువులో చూస్తే చిక్కలేదు. I referred him to the Dictionary for this word యీ మాటను నిఘంటువులో పోయి చూచుకొమ్మని వాడితో చెప్పినాను.

Referee, ref-er-ēe', *n. s.* మధ్యవర్తి, మధ్యస్థి, తటస్థుడు.

Reference, ref'er-ence, *n. s.* relation సంబంధము. what he said has * to this వాడు చెప్పినది దీనికి సంబంధిస్తున్నది, వాడు చెప్పిన మాట యిందున గురించినదే. he gave me no * for payment ఆ

రూకలు యిట్టివారు యివ్వవలసినదని అతను నాకు చెప్పలేదు. before * to the higher authorities పై అధికారులవద్దికి పంపకమునుపు. with * to your letter నీవు నా పేరట జాబు వ్రాసి వుంటివి గదా. with * to what you formerly mentioned మునుపు మీరు చెప్పి యుండిన సంగతిని గురించి.

Referendary, *n. s.* మధ్యవర్తి. అధికారి.

Referrible, *adj.* సంబంధించే. this fever is * to his bathing యీ జ్వరము తలంటు సంబంధమైనది, అనగా వాడు తలంటుకొన్నదే యీ జ్వరమునకు కారణముగా వున్నది. to what is this *? ఇది యెందువల్ల కలిగినది. యిది కలిగినందుకు కారణమేమి.

To Refine, rė-fīne', *v.a.* శుద్ధిచేసుట, సుష్ఠుపరచుట, పరిష్కారముచేసుట, నిర్మలముచేసుట, నాగరికము చేసుట. to * gold బంగారుము చొక్కముచేసుట. he *d the language ఆ భాషను పరిష్కరించినాడు. he *d his style అలంకారముగా చెప్పినాడు. he *d upon the verse until he ruined the meaning ఆ శ్లోకముమీద పూరికె వుపన్యసించి చెప్పి దాని అర్థమును చెడగొట్టినాడు.

Refined, *adj.* శుద్ధిచేసిన, శుద్ధిచేయబడ్డ, నిర్మలముచేయబడ్డ, పుటము వేయబడ్డ, పరిష్కృతమైన, నాగరికమైన. * sugar తెల్ల చక్కెర. * gold అపరంజి. * silver చొక్కపు వెండి. this is a * stroke of malice యిది చలము యొక్క చమత్కారము. this is a * meaning of the word ఆ మాటకు యిది వొక చమత్కారమైన అర్థము. * language నాగరికమైన మాట. a * stroke of wit బుద్ధి చమత్కారము. this is a * sense of the word యిది ఆ శబ్దమునకు వుండే సూక్ష్మమైన అర్థము, ఇది సాధారణమైన అర్థము కాదు. a man of * parts కుశాగ్ర బుద్ధి గలవాడు.

Refinedly, *adv.* నాగరికముగా, ఉపన్యసించి.

Refinement, rė-fīne'ment, *n. s.* పరిశుద్ధముచేయడము. పరిష్కారముచేయడము. from the * of his style వాడిది అందమయిన పాకముగనక. this is a mere useless * ఇది వట్టి పనికిమాలిన చమత్కారము.

Refiner, *n. s.* బంగారును చొక్కముచేసేవాడు. శుద్ధి చేసేవాడు.

Refining, *n. s.* శుద్ధిచేయడము, బంగారును చొక్కము చేయడము, పరిష్కరించడము. In rhetorick అలంకారము, దీర్ఘోపన్యాసము.

To Refit, rė-fit', *v. a.* మళ్ళీచక్కబెట్టుట. after refitting the ship ఆ వాడను మళ్ళీ చక్కబెట్టిన తర్వాత.

To Reflect, rė-flect', *v. a.* ప్రతిఫలింపచేసుట. the glass *s your face అద్దములో నీ ముఖము తెలుస్తున్నది. this *s much credit on them ఇందువల్ల వాడికి మంచి పేరు వస్తున్నది.

To Reflect, rė-flect', *v. n.* to think తలచుట, తలపోసుకొనుట. when he *ed upon this వాడు దీన్ని తలపోసుకొంటూ వుండగా, దీన్ని యెంచుకొంటూ వుండగా. why do you * upon him i. e. why do you reproach him? వాణ్ని యెందుకు దూషిస్తున్నావు. this letter *s severely upon him యీ జాబు వాడి మీద నిందా దూషణగా వుంటున్నది. when I *ed upon my conduct నేను చేసినదాన్ని నేనే యోచించుకొన్నప్పుడు. he is not a reflecting man వాడు దూరపాలోచనలేనివాడు.

Reflected, *adj.* ప్రతిఫలించిన. like a purse * in a mirror అద్దములో అగుపడే రూకలసంచివలె.

Reflection, rė-flec'shon, *n. s.* In a glass ప్రతిఫలనము, ప్రతిబింబము. In the mind తలంపు, యెన్నిక, ఆలోచన, ధ్యానము. on * I see that I was wrong నేను యోచనచేసేటప్పటికి నేను తప్పినట్టు కనుక్కొన్నాను. he is a man of no * వాడు ఆలోచన వరుడుకాడు. remark or reviling ఆక్షేపణ, తిరస్కారము, నింద. Ward on Hindus 2. 328. says, "Indeed in those departments of learning which require the deepest * and the closest application, the Hindu literati have been exceeded by none of the ancients." The deepest * దూరపాలోచన, దీర్ఘాలోచన.

Reflective, rė-flect'ive, *adj.* the reflective verb ఆత్మనేపదక్రియ, తెలుగులో చెప్పుకొనుట, చెప్పుకొనుట, తీసుకొనుట, వ్రాసుకొనుట మొదలయినవి.

Reflector, rė-flect'or, *n. s.* అద్దము.

Reflex, rē'flex, *adj.* ప్రతిఫలించే, ప్రతిబింబించే.

Reflexion, *n. s.* See Reflection.

Refluent, ref'lū-ent, *adj.* వెనక్కు మళ్ళీపారే.

Reflux, rē'flux, *n. s.* నీళ్లు వెనక్కు మళ్ళుకోవడము, ప్రవాహము వెనక్కు మళ్ళి పారడము.

To **Reform,** ré-fôrm', *v. a.* (to change from worse) దిద్దుబాటుచేసుట, పరిష్కరించుట, చక్కబెట్టుట.

To **Reform,** ré-fôrm', *v. n.* to pass by change from worse to better గుణపడుట, దోవకువచ్చుట, చక్కపడుట. the regiment *ed కలికలోయిన పటాళము క్రమముగా నిలిచినది. before he was a great fool but now he is *ed వాడు మునుపు పిచ్చివాడుగా వుండి యిప్పుడు దోవకు వచ్చినాడు.

Reformation, ref-or-mā'shon, *n. s.* మళ్ళీచక్కబడడము, పునరుద్ధారణము కావడము, కుదురుబాటు కావడము, బాగుపడడము, దోవకు రావడము. the Protestant * ప్రొటస్టాంటుమతోద్ధారణము, అనగా Roman Catholic మతమును చాలించి Pope అనే గురువుయొక్క అధికారమును తిరస్కరించడము. Sankara Chari made a * among the bramins శంకరాచార్యులు బ్రాహ్మణమతోద్ధారణ చేసినాడు. Hebr. IX. 10. సిద్ధికరణం. A†.

Reformed, *adj* చక్కబడ్డ, దిద్దుబాటైన, దోవకు వచ్చిన.

Reformer, *n. s.* దిద్దుబాటు చేసేవాడు, పరిష్కరించేవాడు, ఉద్ధారకుడు. the *s కాతోలిక్కు మతమును పోగొట్టి ప్రొటస్టాంటు మతమును స్థాపించిన గురువులు. Sankara Chari is considered a * among the bramins బ్రాహ్మణులు శంకరాచార్యులను మతోద్ధారకు డంటారు.

To **Refract,** ré-fract', *v.a.* తిప్పుట, వంచుట, వక్రము చేసుట.

Refraction, ré-frac'shon, *n. s.* వక్రీకరణము, వక్రగతి, ఋజురేఖాభంగము. అనగా కిరణముల మొన వోక దానిమీద ప్రసరించడములో కొంచెము వంగడము.

Refractoriness, *n. s.* మూర్ఖత, మొండితనము, ముష్కరము, హటము.

Refractory, ré-fract'or-y, *adj.* పెడసరమైన, మొండియైన, మూర్ఖమైన, ముష్కరమైన. he was * తిరగబడ్డాడు. the horse was * ఆ గుర్రము మొండి చేస్తూ వుండినది.

To **Refrain,** ré-frān, *v.n.* మానుట, ఆగుట, కాచుట. she could not * any longer, she burst into tears కాళ్ళాలక ఏడ్చినది, దుఃఖమును అణుచుకోలేక యేడ్చినది. he *ed from food తినక మానుకొన్నాడు. he *ed from speaking మాట్లాడడము మానుకొన్నాడు. being unable to * from sleep నిద్రను పట్టలేక.

To **Refresh,** ré-fresh', *v. a.* సేదదేర్చుట, ఆప్యాయము పొందించుట, ఊరటచేసుట, ఉపశాంతిచేసుట. he bathed to * himself ఆప్యాయమానముగా వుండడమునకై స్నానము చేసినాడు. he did this to * his memory మళ్ళీజ్ఞాపకము రావడమునకై దీన్ని చేసినాడు. I will * your memory తమకు జ్ఞాపకము చేస్తాను.

Refreshed, *adj.* విశ్రాంతిపొందిన, ఆయాసము తీరిన, అలసటతీరిన, ఉపశమించిన. flowers * by rain వానచేత బాగా వుండే పుష్పములు. the colours that are * by applying oil నూనెచరిమినందున బాగా వుండే వర్ణములు.

Refreshing, *adj.* ఆప్యాయమానమును చేసే, సేదదేర్చే, ఉపశమింపచేసే. a * sleep ఆరోగ్యకరమైన నిద్ర, హాయిని కలగచేసే నిద్ర.

Refreshing, *n. s.* ఉపశాంతి.

Refreshment, ré-fresh'ment, *n. s.* ఫలాహారము, ప్రాశనము, అల్పభోజనము. *s అన్నపానాదులు.

To **Refrigerate,** ré-frig'er-āte, *v. a.* చల్లబడేటట్టు చేసుట, శీతలము చేసుట.

Refrigeration, *n. s.* చల్లబడడము, చల్లబడేటట్టు చేయడము, శీతలము చేయడము.

Refrigerative, ré-frig-er-āt-ive, *adj.* సుశీతలకారియైన.

Reft, reft, *adj.* (that is, bereft) reft of sense తెలివి తప్పిన. * of his children బిడ్డలనుపోగొట్టుకొన్న, బిడ్డలను కోలుపుచ్చుకొన్న.

Refuge, ref'ūge, *n. s.* దిక్కు, శరణము, రక్షకము, ఆశ్రయము, అవలంబనము. to seek * ఆశ్రయించుట, మరుగుజొచ్చుట. a place of * దాగేస్థలము.

To **Refuge,** ref'ūge, *v. a.* రక్షించుట, కాచుట. Swift uses this word. Works. VI. 86.

Refugee, ref-ū-gee', *n. s.* శరణాగతుడు, వలసలేచి వచ్చి చేరినవాడు. a Persian * prince accompanied our troops తన దేశములో నుంచి తప్పించుకొని మన దండుతోకూడా వచ్చే పెర్షియా దేశపు యువరాజు.

Refulgence, ré-ful'gence, *n. s.* ప్రకాశము, కాంతి, వెల్గురు.

Refulgent, ré-ful'gent, *adj.* ప్రకాశించే, తళతళమనే.

To Refund, ré-fund', *v. a.* మళ్ళీచెల్లించుట, తిరిగి యిచ్చుట.

Refusal, ré-fūz'al, *n. s.* వద్దనడము, కోపననడము, లేదనడము. on his * వాడు అంగీకరించనందున, కొప్పుకోనందున. on his * of the money రూకలు పుచ్చుకోనన్నందుమీదట, రూకలు యివ్వనన్నందు మీదట. I called him but on his * I went by myself వాణ్ని రమ్మంటే రానందున నేను మాత్రము పోయినాను. when I asked him for the money I did not expect a * రూకలు అడిగితే వాడు లేదంటాడని నేను అనుకోలేదు. he couched the * in gentle language తియ్యని మాటలతో వంచిపెట్టి పంపినాడు. I have the * of that house నేను వద్దంటేనేగాని ఆ యింటిని వాడు పరులకు యివ్వకూడదు. he gave me the * of that horse నీకు అక్కరలేదనేదాకా ఆ గుర్రమును నేను మరివొకరికి యిచ్చేది లేదని నిష్కర్ష చేసి వున్నాడు.

To Refuse, ré-fūze', *v. a.* తిరస్కరించుట, వద్దనుట, కాదనుట, కూడదనుట. his stomach *d nourishment వాడికి వొకటీ యిందలేదు. you cannot * punishment నీవు శిక్షను పడి తీరవలెను. he *d advice యెంతచెప్పినా వినడు. God *d his prayer వాడి మనవిని దేవుడు గ్రహించలేదు. he *d the money, (meaning *he did not give it*) వాడు రూకలు యివ్వనన్నాడు. (but meaning *he did not take it*) వాడు రూకలు పుచ్చుకోనన్నాడు. he *d to come రానన్నాడు. he *d to accept it దాన్ని తీసుకోనన్నాడు.

Refuse, ref'ūse, *n. s.* తోసివేసినది పనికిమాలినదని పరిహరించబడ్డది. * of the victuals ఎంగిలి. the * of the rice పనికిమాలిన బియ్యము. these wretches are the * of the people వీరు వూరు రోసినవాండ్లు.

Refutation, ref-ū-tā'shon, *n. s.* ఖండనము. what he said is a * of their account వాడు చెప్పినది వాండ్లు చెప్పినదానికి ఖండనము, వాండ్లు చెప్పినది వాడు చెప్పినదానివల్ల కొట్టబడిపోయినది.

To Refute, ré-fūte', *v.a.* ఖండించుట, కొట్టివేయుట. can you * what I say? నేను చెప్పేదాన్ని కాదనగలవా, ఖండించగలవా.

Refuted, *adj.* ఖండించబడ్డ, వోడిన, అపజయమును పొందిన.

To Regain, ré-gān', *v. a.* మళ్ళీపొందుట. when he *ed the shore వాడు మళ్ళీ గట్టుకువచ్చి చేరినప్పుడు. he *ed his health వాడికి వొళ్లు కుదిరినది. he *ed his spirits వాడికి ధైర్యము వచ్చినది, ధైర్యమును తెచ్చుకొన్నాడు.

Regal, rē'gal, *adj.* రాజసంబంధమైన. * power రాజాధికారము. * race రాజవంశము. he marched with * state వాడు రాజాంగముతో బయలుదేరినాడు.

To Regale, ré-gāle', *v.a.* తృప్తిపొందించుట, ఉల్లాసపరచుట, ఆప్యాయమానము చేసుట.

Regale, ré-gāle', *n. s.* విందు, పరమాన్నము, సుభోజనము.

Regalia, ré-gāl'ya, *n. s. plu.* The crown royal &c. కిరీటాదిరాజచిహ్నములు.

To Regard, ré-gārd', *v. a* చూచుట, విచారించుట, లక్ష్యపెట్టుట, కటాక్షించుట, దయచేసుట, పాటించుట. he *ed the children with astonishment ఆ బిడ్డలను ఆశ్చర్యముగా చూచినాడు. they do not * him వాణ్ని లక్ష్యపెట్టరు. I *ed him as a friend వాణ్ని నా స్నేహితుడని యెంచినాను. we must * decency మానము విచారించవద్దా. he does not * punishment వాడికి శిక్ష లక్ష్యము లేదు. they do not * omens వాండ్లు శకునము చూడడములేదు. this law *s that custom యీ సూత్రము ఆ ఆచారమును గురించినది.

Regard, ré-gārd,', *n. s.* లక్ష్యము, గురుత్వము, గణ్యము, గౌరవము, దయ, అంతఃకరణ, అభిమానము. tender * కటాక్షము. in this * యీ విషయమందు. In some *s he is a good man కొన్ని విషయములలో వాడు మంచివాడు. in that * ఆ విషయమునందు. with * to this ఇందున గురించి, యీ విషయమందు. with * to him వాణ్ని గురించి. give him my *s ఆయనకు నా దణ్నములు చెప్పు.

Regarding, *propo.* గురించి. a book * grammar వ్యాకరణ విషయమైన గ్రంథము, వ్యాకరణ సంబంధమైన గ్రంథము. without * my objections నా యాక్షేపణలను లక్ష్యపెట్టక.

Regardless, ré-gārd'less, *adj.* లక్ష్యములేని, లక్ష్యపెట్టని, పరాకుగా వుండే.

Regardlessly, *adv.* అలక్ష్యముగా, పరాకుగా ఉపేక్షగా.

Regardlessness, *n. s.* అలక్ష్యము, పరాకు, అశ్రద్ధ.

Regatta, *n.s.* a kind of boat-race పడవల పందెము, అనగా పదిమంది చేరి వారివారి పడవలను విడవడ ములో యెవడి పడవ ముందరపోయి చేరుతున్నదో వాడిది గెలుపు అనే ఆట్లాట.

Regency, rē'ḗen-ċy, *n. s.* ఏలుబడి, రాజ్యభారము, అనగా రాజుకుగాని యువరాజుకుగాని బదులుగా చేసేరాజ్యభారము. during the * రాజుకు బదులుగా వొకడు వుండి రాజ్యభారము జరిగించే సమయములో. the * gave this law రాజు లేక ఆయన పని చూస్తూ వుండిన వారు యీ శాసనమును చేసినారు.

Regenerate, rė-ḗen'er-āte, *v. a* మళ్ళీపుట్టించుట, పునర్జన్మమును కలగచేసుట. God *d him దేవుడు వానికి రెండోజన్మమును కలగచేసినాడు, అనగా వాణ్ని జ్ఞానవంతుడ్నిగా చేసినాడు.

Regenerate, rė-ḗen'er-āte, *adj.* పునర్జన్మముగల, రెండోజన్మముగల, అనగా జ్ఞానమార్గమును అవలంబించిన. * reason జ్ఞానమార్గమును అవలంబించిన ఆత్మ (Milton.)

Regeneration, rė-ḗen-er-ā'shon, *n.s.* పునర్జన్మము, జ్ఞానోత్పత్తి, అనగా దుర్మార్గత్యాగము, సన్మార్గావలంబనము. This word is sometimes used for Reformation or Restoration.

Regent, rē'ḗent, *n. s.* అధిపతి, రాజుకు బదులుగా రాజ్యభారముచేశేవాడు. the eagle as the * of birds గరుడుడు పక్షిరాజు. the eight *s of the quarters of the sky అష్టదిక్పాలకులు. a prince * రాజ్యభారముచేసే యువరాజు.

Regicide, reḗ'i-ċȳde, *n. s.* Murder of a king రాజహత్య. he who kills a king రాజహత్యచేసేవాడు.

Regime, *n. s.* (French word for Government) దొరతనము. under the ancient * పూర్వపు రాజ్యభారములో.

Regimen, reḗ'i-men, *n. s.* rules regarding food పథ్యము. a breach of * అపథ్యము. (in grammar) arrangement of words శబ్దప్రయోగక్రమము. in Regimine అన్వయక్రమముగా.

Regiment, reḗ'i-ment *or* reḗ'ment, *n. s.* దళము, బారు, ముఖ్యముగా వెయ్యిమంది సిపాయీలుగల దళము. a * of beggars బిచ్చగాండ్ల గుంపు. a * of white ants చెదళ్ళబారు. this word is often omitted; thus, he belongs to the third వాడు మూడో రిజమెంటువాడు. he commands the second of the fifteenth, i. e. he commands the second battalion of the fifteenth * పదిహేనో రిజమెంటు రెండో పటాలము సుబేదారుడుగా వున్నాడు.

Regimental, reḗ-i-ment'al, *adj.* belonging to a regiment పటాలపు సంబంధమైన.

Regimentals, *n. s. plu.* దండువుడుపు. I saw by his * that he belonged to the cavalry వాడి వుడుపు చూచి వాడు గుర్రపు రౌతని తెలుసుకొన్నాను, తురుపు సవారని తెలుసుకొన్నాను.

Region, rē'ḗun, *n s.* రాజ్యము, దేశము, ప్రదేశము. the skyey * ఆకాశము in the * of the belly గర్భప్రదేశమందు. the polar *s ధృవసమీప ప్రదేశము. the infernal *s నరకము.

Register, reḗ'is-tĕr, *n. s.* a book, లెక్క, పట్టి. or person లెక్కవ్రాశేవాడు, లెక్కపెట్టేవాడు.

Regist rar, *n. s.* (officer who keeps a register) లెక్కపెట్టేవాడు.

Registration, *n s.* లెక్కలో వ్రాసుకోవడము. after the * of the will ఆ మరణ శాసనమును పుస్తకములో వ్రాసుకొన్న తర్వాత.

Registry, *n. s.* an office where names are written పేళ్ళు వ్రాయించేకచ్చేరి.

Regnant, reg'nant, *adj.* (i. e. reigning) the Queen * ప్రస్తుతము ప్రభుత్వము చేస్తూవుండే రాణిగారు.

Regress, rē'gress, *n. s* going back again తిరిగిపోవడము, మళ్ళీపోవడము.

Regret, rė-gret', *n. s.* పశ్చాత్తాపము, చింత, వ్యాకులము.

To Regret, rė-gret', *v. a.* to be sorrow for చింతించుట. I * his departure ఆయన పోయినది నాకు వ్యాకులముగా వున్నది. we * to mention the death of &c. పాపం వాడు చనిపోయినాడు.

Regular, reg'ū-lar, *adj.* క్రమమైన, వరుసగావుండే, నియమముగావుండే. downright, actual పెద్ద, అచ్చమైన. he is a * thief వాడు పచ్చి దొంగ. this is a * lie యిది పట్టి అబద్ధము. he is a * fool వాడు పట్టి వెర్రివాడు. a * verb భిన్నరూపములు లేని క్రియ. to marry is a * verb, to see is an irregular verb.

A Regular, reg'ū-lar, *n. s.* a kind of priest వొక విధమైన పాదిరి.

Regularity, reg-ū-lar'i-ty *n. s.* క్రమము, నియమము, నిర్ణయము.

Regularly, reg'ū-lar-ly, *adv.* క్రమముగా, నియమముగా, బాగా.

To Regulate, reg'ū-lāte, *v. a.* క్రమపరచుట, దిట్టపరచుట. he *s his conduct by their pleasure వారి యిష్ట మెట్లాగో అట్లా నడుచుకొంటాడు. he *d his watch by the sun సూర్యగతినిబట్టి తన గడియారమును సరిగ్గా తిప్పుకొన్నాడు.

Regulated, *adj.* క్రమపరచబడ్డ, నియమమైన. a man of well * passions జితేంద్రియుడు, ఇంద్రియములు తన స్వాధీనములో పెట్టుకొనివుండేవాడు.

Regulation, reg-ū-lā'shon, *n. s.* or arrangement క్రమము. without * of expense no money is sufficient వ్యయమునకు క్రమము లేకపోతే యెన్ని రూకలయిన చాలవు. he made a new * వాడు కొత్తగా వొక క్రమము యేర్పరచినాడు. or Law చట్టము, విధి.

Regulator, *n.s.* వ్యవస్థాపకుడు, నిరూపకుడు, నియమకర్త, విధాయకుడు.

Regulus, reg'ū-lus, *n. s.* the finest part of metals ధాతు సారాంశము, లోహము యొక్క సారాంశము.

To Rehear, rē-hēr', *v. a.* పునర్విమర్శచేసుట, మళ్ళీ విచారణచేసుట.

Rehearsel, rē-hers'al, *n. s.* preparation for a public play అరలో ఆడడము. after the * of this Law ఈ చట్టమును చదివి వినిపించిన తర్వాత.

To Rehearse, rē-herse', *v. a.* పునఃపునచ్చరించుట, తిరిగీ చదువుట. a comedy అరలో ఆడడము. అనగా వొక నాటకమును సభలో చదవకముమునుపు తమలో తామే చదివిచూచుకొనుట.

Rehearsed, *adj.* చదివి వినిపించబడ్డ.

Rei, *plu.* **Reis**, *n. s.* (Spanish) a penny వొకరూక.

To Reign, rān, *v. n.* ఏలుట, ప్రభుత్వముచేసుట. to prevail ప్రబలమౌట. the reigning prince ప్రభుత్వము చేస్తూవుండే రాజు, అప్పట్లో యేలుతూ వుండే రాజు. at midnight when darkness *s అర్ధ రాత్రిలో చీకటి బలముగా వుండేటప్పుడు. now silence *s ఇప్పుడు అంతటా నిశ్శబ్దముగా వున్నది. discontent *s among them వాండ్లకు నిండా అసమాధానముగా వున్నది. plenty *s around అంతటా నిండా సుభిక్షముగా వున్నది. where famine *s కరువు ముమ్మరముగా వుండే చోట pride is the reigning passion among them వాండ్లలో గర్వము అధికము.

Reign, rān, *n. s.* ఏలుబడి, దొరతనము. during his * అతని యేలుబడిలో, అతను రాజ్యభారము చేసేటప్పుడు. they rejected his * అతనికి ప్రభుత్వము కూడదన్నారు.

To Re-imbody, rē-im-bod'y, *v. a.* తిరిగీ దోవకు తెచ్చుట, పర్చరచుట. he re-imbodied the troops చెదిరిపోయిన దండును మళ్ళీకూర్చినాడు.

To Reimburse, rē-im-burse', *v. a.* నష్టముకట్టి యిచ్చుట, చెల్లుగా యిచ్చుట. that business did not * me ఆ పనిలో నా పెట్టుబడి నాకు రాలేదు. in the war his loss was *d him యుద్ధములో వాడి యిల్లు తగలబడిపోయినది, అయితే ఆ నష్టమును రాజు వాడికి కట్టియిచ్చినాడు.

Rein, rān, *n. s. plu.* Reins, rāns. కళ్లెపుపగ్గము, కళ్లెపువారు. the *s of her horse were made of silk దాని గుర్రముయొక్క కళ్ళెమునకు పట్టుదారము వేసివుండినది. he gave the * to his horse గుర్రాన్ని దాని మనసువచ్చినట్టు పోనిచ్చినాడు. he gave the * to his passions కామక్రోధాది పాశబద్ధుడయి వుండినాడు. authority ప్రభుత్వము, అధికారము. he held the *s for ten years పది యేండ్లు ప్రభుత్వము చేసినాడు. The *s (kidneys) పక్కెరగుండె కాయ, లంభము, అనగా మూత్రమును కలగచేసే కడుపులో వుండే మాంసగ్రంధివిశేషము. in Jerem. XII. 2. అంతరింద్రియము F†. అంతఃకరణము. D†. హృదయము H†. in Job. XVI. 18. యక్రృత్ D†. in Rev. II. 28. అంతరింద్రియము. G†.

To Rein, rān, *v. a.* or curb అణుచుట. he did not * his passions వాడు మనసుపట్టలేదు, కామక్రోధాదులను అణచలేదు. he *ed up his horse కళ్ళెమును బిగించి గుర్రాన్ని నిలిపినాడు. she was laughing but when I came in she *ed up అది నవ్వుతూ వుండినది, అయితే నేను లోగా పోగానే నవ్వును నిలిపి గంభీరముగా వుండినది.

To Reinforce, *v. a.* బలపరచుట, బలకట్టుట. he *d us మాతో జనం తక్కువ అయ్యేటప్పటికి వాండ్లు వచ్చి చేరి ముక్కు నిలిపినారు. this letter *d the former order ఈ జాబు మునుపటి వుత్తరువుకు వుపబలమైనది.

Reinforcement, *n. s.* ఉపబలము, సహాయముగావచ్చి చేరిన బలము. after the * పైగా కొంచెము దండువచ్చి చేరిన తర్వాత.

To Reinsort, *v. a.* మళ్ళీపెట్టుట, తిరిగిచేర్చుట. he *ed the thread ఆదారమును మళ్ళీ గుచ్చినాడు.

To Reinstal, ré-in-stâl', *or* **Reinstate,** ré-in-stāte', *v. a.* తిరిగి ప్రవేశపెట్టుట.

To Reiterate, ré-it'er-āte, *v. a.* మళ్ళీమళ్ళీచెప్పుట, తిరిగితిరిగిచేసుట. he *d his orders ముమునుచేసిన వుత్తరువునే మళ్ళీ చేసినాడు. he *d the crime ఆ తప్పునే మళ్ళీ చేసినాడు.

Reiteratedly, *adv.* పదేపదే, మళ్ళీమళ్ళీ, తిరిగితిరిగి.

Reiteration, ré-it-er-ā'shon, *n. s.* మళ్ళీమళ్ళీ చెప్పడము, తిరిగితిరిగి చేయడము.

To Reject, ré-ject', *v. a.* తోసివేసుట, నిరాకరించుట. he *ed my advice నా మాట వినలేదు, the stomach *ed the food ఆహారము కడుపులో యిమడలేదు.

Rejected, *adj.* తోసివేయబడ్డ, నిరాకరించబడ్డ. * paper తోసివేసిన కాకితాలు.

Rejection, ré-jec'shon, *n. s.* నిరాకరణము, విసర్జనము, తోసివేయడము.

To Rejoice, ré-jôice', *v. n.* సంతోషించుట, ఉల్లసించుట, ఆనందించుట, ఉప్పొంగుట.

To Rejoice, ré-jôice', *v. a.* సంతోషపెట్టుట. this news *d him ఈ మాట విని సంతోషించినాడు. the sight *d me చూచి సంతోషించినాను. next day she *d his eyes ఆ మరునాడే ఆమె వచ్చి చేరినందున అతని కండ్లకు పండుగ అయినది.

Rejoicing, *n. s.* వేడుక, సంబరము. there were great *s in consequence of this దీన్ని గురించి అందరున్ను సంబరములు చేసుకొన్నారు.

To Rejoin, ré-jôin', *v. a.* తిరిగిచేర్చుట. మళ్ళీపొందించుట. he *ed the broken bone విరిగిన యెముకను మళ్ళీచేర్చినాడు. he *ed the army మళ్ళీ దండులోవచ్చి కలిసినాడు. when he *ed us మాతో మళ్ళీవచ్చి చేరేటప్పటికి.

To Rejoin, ré-jôin', *v. n.* చెప్పుట that is, to answer or say in continuation ప్రత్యుత్తరము తిరిగి చెప్పుట, అనుట, చెప్పసాగుట.

Rejoinder, ré-jôin'dĕr, *n. s.* or answer ప్రత్యుత్తరము. but in law it means ప్రత్యుత్తరమునకు ప్రత్యుత్తరము, ప్రతివాది రెండోమాటు యిచ్చే వుత్తరువు కడపటి వుత్తరువు.

To Relapse, ré-lapse', *v. n.* మరకపాటుబడుట, మళ్ళుకొనుట. the sick man again *d వానికి రోగము మళ్ళుకొన్నది. he *d into carelessness కాస్త దోవకు వచ్చేటట్టు వుండి మళ్ళీ మడ్డితనములో పడ్డాడు.

Relapse, ré-lapse', *n. s.* of disease మరకపాటు, మళ్ళీతిప్పుకోవడము. he had a * of fever వానికి పోయిన జ్వరము మళ్ళీవచ్చినది. of vice or sin మళ్ళీ తప్పుదోవనుపడడము, ఆరూఢపతితత్వము.

To Relate, ré-lāte', *v. a.* చెప్పుట, వివరించుట, ఎరుకచేసుట. he *d the story to me ఆ కథ యావత్తు నాతో చెప్పినాడు.

To Relate, ré-lāte', *v. n.* సంబంధించుట. these accounts * to the same business ఈ లెక్కలు ఆ పనిని గురించినవే.

Related, *adj.* that is connected సంబంధించిన. all those * to him అతని సంబంధు లందరున్ను. or told చెప్పిన. the story * by him అతడు చెప్పిన కథ.

Relating, *adj.* regarding సంబంధించిన, చేరిన. the letter * this దీన్ని గురించినజాబు. * to this ఇందున గురించి.

Relation, ré-lā'shon, *n. s.* connection సంబంధము, బాంధవ్యము. what * is he of your's? వాడు నీకేమి కావలెను. he stood to them in the * of a teacher వాండ్లకు వాడు వుపాధ్యాయుడుగా వుండినాడు. a kinsman బంధువు. she is a * of mine అది మా చుట్టపుది. or story చెప్పడము, వివరించడము. during the * of this story ఈ కథను చెప్పుతూ వుండగా.

Relationship, *n. s.* చుట్టరికము, బాంధవ్యము, బంధుత్వము. he proved his * తనకు బంధుత్వము కద్దని నిరూపించినాడు.

Relative, rel'a-tive, *adj.* సంబంధించిన, సంబంధము గల. * position ఉభయులకు వుండే అంతరాంతరము, తారతమ్యము. * merit దానిదానికి వుండే గుణము. * to this ఇందున గురించి. letters * to this ఇందున గురించిన జాబులు. In grammar the words *who, where, what, when,* are called *s, or * pronouns. The * pronoun, *who, which, what* యెవడు, యేది, యేమి మొదలయినవి. the * participles వుండిన, వుండే, పోయిన, పొయ్యే.

వచ్చిన, వచ్చే మొదలయినవి.

Relative, rel'a-tive, *n.s.* Kinsman బంధువు చుట్టపు వాడు. they are my *s వాండ్లు మా బంధువులు, చుట్టాలు.

Relatively, *adv.* with regard something else తార తమ్యము చొప్పున. this is * good కడమవాటి కంటె యిది మంచిది. a tree seven feet high is * very short; but a man seven feet high is * very tall కడమ చెట్ల పొడుగునుపట్టి చెట్లలో యేడడుగుల పొడుగుపొట్టి యనబడుతున్నది, అయితే కడమ మనుష్యుల యెత్తునుపట్టి మనుష్యులలో యేడడుగుల పొడుగు మహోన్నత మనబడుతున్నది.

To Relax, ré-lax', *v. a.* to loosen సళ్లించుట. వదిలించుట, సుళువుచేసుట. to remit మట్టుపరచుట he *ed his endeavours తన ప్రయత్నమును బబ్బు చేశినాడు. If you * your care, the business will be ruined జాగ్రతలో మాంద్యము చేస్తే పని చెడిపోను. he *ed his studies వాడు చదవడము మట్టుపడ్డది. he did not * his severities వాడి క్రౌర్యము తగ్గలేదు, మట్టుపడలేదు. conversation *es the mind మాటలవల్ల వ్యాకులము మట్టుపడుతున్నది. castor oil *es the bowels ఆముదము తాగితే ప్రవర్తులు అవుతున్నవి.

To Relax, ré-lax', *v. n.* సళ్ళుట, మట్టుపడుట when the fever *ed జ్వరము మట్టుపడ్డప్పుడు. at these words his countenance *ed ఈ మాటలు వినే టప్పటికి వాడి ముఖముయొక్క బిగువుకాస్త సళ్ళినది, అనగా సౌమ్యము వచ్చినది, నవ్వుముఖముగా వుండినాడు.

Relaxation rel-ax-ā'shon, *n. s.* సళ్ళడము, వదలడము. play is a *, but to play all night is mere labour ఆట వొక వేడుకేగాని రాత్రి అంతా ఆడడము వట్టి శ్రమమవుతున్నది. * from labour ఆటవిడుపు, విశ్రాంతి after the * of this law ఈ చట్టమును కొంచెము సులభముచేసిన తర్వాత. he did this as a mere * దీన్ని పూరికె వేడుకగా చేసినాడు.

Relaxed, *adj.* సళ్ళిన, సళ్ళించబడ్డ, వదిలించబడ్డ. In old age the nerves are * వృద్ధాప్యములో దేహము సళ్ళుతున్నది. when the bowels are * ప్రవర్తు లయ్యేటప్పటికి.

Relay, ré-lā', *n. s* తపాలు. there were three *s of bearers and four *s of horses మూడు చోట్ల బోయీలు నాలుగుచోట్ల గుర్రాలు తపాలు వుంచి నారు.

To Release ré-lēse', *v. a.* విడుదలచేసుట, విడిచి పెట్టుట. విముక్తిచేసుట, విమోచనముచేసుట. he *d the prisoners కయిదీలను విడిచిపెట్టినాడు he *d me from the obligation నాకు ఆ ఋణ విముక్తి చేసినాడు. when she *d my hand అది నా చెయ్యిని వదిలినప్పుడు.

Release, ré-lēse', *n.s.* విడుదల, నివృత్తి. her death was a happy * అంతమట్టుకు చచ్చి సుఖపడ్డది.

Released, *adj* విడిచిపెట్టబడ్డ, విడుదలచేయబడ్డ. he who is * from all ties బంధవిమోచనము గల వాడు, సర్వసంగపరిత్యాగి. those who are * from sin పాపవిముక్తులు.

To Relent, ré-lent', *v. n.* మనసుకరుగుట, దయ వచ్చుట. at last his enemy *ed తుదకు వాడి శత్రువు మనస్సు కరిగినది. he slew them without relenting నిర్దయాత్ముడై వారిని చంపినాడు.

Relentless, ré-lent'less, *adj* అతిక్రూరుడైన, నిర్దయాత్ముడైన.

Relevance, Relevancy, *n. s.* సంబంధము, సాంగత్యము, పొందిక, సహాయము. show me the relevancy of this letter to your statement నీవు చెప్పేదానికిన్ని ఈ జాబుకున్ను యేమి సంబంధము వున్నదో దాన్ని అగుపరచు. I do not see the relevancy of this దీనికి దానికి యేమి సంబంధమో నాకు తెలియలేదు.

Relevant, rel'é-vant, *adj.* సంబంధించిన, సాంగత్యముగల. the proof you have produced is not * to the case ఆ వ్యాజ్యమునకున్ను నీవు తెచ్చిన సాక్షికిన్ని సంబంధములేదు.

Reliance, ré-lī'ance, *n s.* నమ్మిక, పట్టు, విశ్వాసము. I place no * on his word వాడి మాటలో నేను నమ్మకము వుంచలేదు. I have little * on this medicine ఈ మందులో నాకు అంత నమ్మకములేదు.

Relick, Relicks, *n s.* that which is left after the loss or decay of the rest అవశిష్టము. that which is kept in memory of another, with a kind of religious veneration చనిపోయిన గురువు మొదలయిన పెద్దల ప్రసాదముగా పెట్టుకొని పూజచేసే పాదుకలు మొదలయినవి. his *s (that is his remains) are still exhibited at Rome లో దేవ

ములో యిప్పటికిన్ని ఆయన శవమును పెట్టుకొని పూజిస్తూ అక్కడికిపొయ్యే వాండ్లకు చూపిస్తారు. In Ceylon the tooth * of Gautama is called దంతధాతువు.

Relict, rel'ict, *n. s.* a widow చనిపోయినవాని భార్య, విధవ.

Relief, rē-lēf', *n. s.* సహాయము, ఉపశమనము, ఉపశాంతి, ఊరట. he was in pain all night but obtained some * in the morning రాత్రియంతా అవస్థపడ్డాడు తెల్లవారి కొంచెము వాసిగా వుండినది. my obtaining ten rupees at that moment was some * ఆ వేళకు పది రూపాయలు చిక్కడమువాకు నిండా సహాయమైనది. this shade is a * to the eyes యీ నీడ కండ్లకు కొంచెము హాయిగా వున్నది. you cannot travel post without *s అక్కడక్కడ మార్చుకొనే వాండ్లు లేకుండా తపాలులో పోకూడదు. ten soldiers were sent as a * మార్చుకోవడమునకై పదిమంది సిపాయీలు పంపించబడ్డారు. * in painting or sculpture ఉబ్బెత్తుపని, అనగా చిత్రములో ప్రతిమలు మొదలైనవి పైకి వుబికినట్టుగా వ్రాసిన లేక మలిచినపని. this throws his character into * అందువల్ల వాడి యోగ్యత బయిటపడుతున్నది.

To Relieve, rē-lēve', *v. a.* ఉపశమనముచేయుట, ఉపశాంతిచేయుట, నివారణముచేయుట, మార్చుకొనుట, కావలి మార్చుకొనుట. the medicine failed to * me ఆ మందువల్ల నాకు గుణములేదు. I will * you from paying the money ఆ రూకలు నీవు చెల్లించవలసినది లేకుండా చేస్తాను. he *d the poor పేదలకు సహాయము చేసినాడు. he *d my distress నాశ్రమ నివారణముచేసినాడు. to * thirst he washed his mouth దాహనివారణార్థమై పుక్కిలించి వుమ్మి వేసినాడు. he *d the guard పారా మార్చుకొన్నాడు. he remained on guard until I *d him నేను పోయి మార్చుకొనేదాకా వాడు పారామీద వుండినాడు. he *d me at noon మధ్యాహ్నవేళకు వచ్చి మార్చుకొన్నాడు.

Relieved, *adj* ఉపశమించిన, ఉపశమనముచేయబడ్డ, నివారణముచేయబడ్డ, కావలిమార్చుకోబడ్డ. the pain is not yet * ఆ నొప్పి యింకాతీరలేదు. స్వస్థముకాలేదు. no beggars are * by him వాడివల్ల పేదలకు వుపకారములేదు. I cannot go till I am * నా స్థానానికి వేరే మనిషి వచ్చే దాకా నేను పోకూడదు.

In **Relievo,** rē-lēv'ō. *adv.* ఉబుకుగా, అనగా చిత్తరువు వ్రాయడములోగాని చెక్కడములోగాని వుబుకుగా పైకి తెలిచేటట్టు వ్రాసివుండే లేక మలిచివుండే. alto * నిజస్వరూపమునకు ముప్పాతికవాసి పైకి వుబుకుగా అగుపడేటట్టుచేసిన. basso * కొంచెము వుబుకుగావుండే చిత్తరువుపని, లేక మలిచినపని.

Religion, rē-lij'on, *n.s.* మతము. Dz. says ధర్మము, మతము, పరమార్థసాధనము, ఉపాసనకాండ, ఈశ్వరారాధనాది సేవ. Knight says సమయము, మతము, మార్గము, వైదికము. charity, fasting and prayer are three parts of * ధర్మోపవాసప్రార్థనలు మతమునకు మూడు అంశములుగా వున్నవి this is the true * ఇది సన్మతము. there are many false *s in the world ప్రపంచములో అనేక దుర్మతములు కలవు. their * is a very foolish one వాండ్లది పిచ్చి మతము. the Musulman * తురక మతము. a man of no *. or, an irreligious man భక్తిహీనుడు In James I. 26. ధర్మము A† C†. భక్తి F† G† K† P†. In. Acts XXVI. 7. A† omits the word. In James I. 26. Martyn's Persian version says, Dīn; while his Hindustani version says, Ibādat. but Khodā parastī, and dīndārī are the words in two other Hindustani versions.

Religionist, rē-lij'on-ist, *n. s.* మతస్థుడు, వైదికుడు. (ఇది కొంచెము యెగతాళిమాట.)

Religious, rē-lij'us, *adj.* భక్తుడైన, భక్తిగల, మతసంబంధమైన. a * man భక్తుడు. a * woman భక్తురాలు. a * book మత విషయక గ్రంథము. * conversation మత విషయమైన ప్రసంగము. he leads a * life వాడు నిండా పరమేశాంతిగా వున్నాడు, వాడు నిండా నిష్ఠగా వున్నాడు. a * act ధర్మము, పుణ్యము. he considers it a * act to feed the poor పేదలకు అన్నము పెట్టడము పుణ్యమంటాడు. the Hindoos consider it a * act to feed hawks హిందువులు గరుత్మంతులకు మేత వేయడము పుణ్యమంటారు. the * as meaning the faithful భక్తులు. the * as meaning monks or nuns సన్యాసులు. In James. I. 26. ధార్మికుడు A† C† దేవభక్తుడు F† K† G†. Dz. says ధర్మ సంబంధియ పారమార్థిక, ధర్మనిష్ఠ, ఈశ్వర పరాయణ.

Religiously, *adv* భక్తిగా.

To Relinquish, ré-ling'qŭish, *v. a.* మానుకొనుట, చాలించుకొనుట, వదులుట, విడిచిపెట్టుట, విసర్జించుట. he *ed all hopes of it ఆయాశను విడిచిపెట్టినాడు.

Relinquished, *adj.* విడిచిపెట్టిన, మానుకొన్న, విసర్జింపబడ్డ.

Relish, rel'ish, *n. s.* రుచి, సారము, రసము, అభిరుచి, యిష్టము. salt and pepper give a * to food వుప్పుకారము కలిపితే కూటికి వొక రుచి కలుగుతున్నది. a * eaten with food వ్యంజనము, సాధకము to eat without * is miserable ఆశలేని తిండి యేమి తిండి. to study without * is of no use ఆశలేని చదువు పనికిరాదు. a want of * for food అన్న ద్వేషము.

To Relish, rel'ish, *v. a.* రుచికలగచేసుట, యిష్టపడుట, ఆశపడుట. sauce *es food వ్యంజనము అన్నానికి రుచిని కలగచేస్తున్నది. he did not * this news యీ మాట విని వాడికి అసహ్యము వచ్చినది. he did not * the food ఆ యాహారము వాడికి యిష్టము లేదు. no man *es physic మందంటే యెవరికిన్ని అసహ్యమే. he *es nothing but poems వాడికి కావ్యములే యిష్టము.

To Relish, rel'ish, *v. n.* రుచిగావుండుట. this *es well యిది నిండా రుచిగా వున్నది

Relishing, *adj.* agreeable రుచిగావుండే. భోగ్యముగా వుండే.

Reluctance, ré-luc'tance, *n. s.* అసమ్మతి అయిష్టము.

Reluctant, ré-luc'tant, *adj.* అయిష్టమైన, అసమ్మతమైన.

Reluctantly, *adv.* అయిష్టముగా, అసమ్మతముగా.

To Rely, ré-lȳ', *v. n.* నమ్ముట. they * upon you తమ్మునే నమ్ముకొని వున్నారు.

To Remain, ré-mān', *v. n.* వుండుట, నిలుచుట. you must * here till to-morrow రేపటిదాకా నీవు యిక్కడ వుండవలసినది. if I pay this how much will *? ఇది చెల్లిస్తే అవతల మిగిలేది యెంత. నిలవ యెంత. none of that family now * యిప్పట్లో వాండ్లలో యెవరున్ను లేరు. they *ed behind వాండ్లు వెనక దిగబడ్డారు, వెనకచిక్కినారు. nothing *s but for you to do this దీన్ని నీవు చేయక విధిలేదు. the food did not * in the stomach ఆహారము దక్కలేదు. the medicine did not * on the stomach మందు కడుపులో యుండలేదు.

Remainder, ré-mān'dĕr, *n. s.* మిగత, మిగిలినది, పోగా నిలిచినది. the * of the book కడమ గ్రంథము. some were killed the * fled కొందరు చచ్చిరి శేషులు పారిపోయినారు.

Remaining, *adj.* కడమ, కొదవ, శేషమున్న, మిగిలిన, అవశిష్టమైన.

Remains, *n. s. plu.* that which is left శేషము, నిలిచినది. the * of food ఉచ్ఛిష్టము, యెంగిలి, meaning a corpse శవము.

To Remake, *v. a.* మళ్ళీచేసుట, పునస్సృష్టిచేసుట. he remade the box ఆ పెట్టెను మళ్ళీ సంతనచేసినాడు.

To Remand, ré-mănd', *v. a.* కడమ విచారణచెయ్యుట చేస్తామని నిలిపిపెట్టుట. the magistrate *ed the prisoner ఆకయిదీని మళ్ళీ విచారిస్తామని నిలిపిపెట్టినాడు.

Remark, ré-mârk', *n. s. a* thing said మాట, విశేషము. he made no *s వాడు వొకమాటూ అనలేదు. he made some *s about this యిందును గురించి అయన కొన్ని విశేషములు చెప్పినాడు. there were some *s written upon the bond ఆ పత్రముమీద కొన్ని మాటలు వ్రాసి యుండినవి. the commentator makes no * on this word ఆ వ్యాఖ్యాత యీ శబ్దమునకు టీక చెప్పలేదు. this is deserving of * యిది ముఖ్యము, యిది చోద్యము.

To Remark, ré-mârk', *v. a.* to note or observe కనుక్కొనుట, కనిపెట్టుట, జ్ఞాపకముగా వినుట, గురుతుగా చూచుట. to distinguish తెలుసుకొనుట. or point out అగుపరుచుట, చూపుట. I did not * any difference between the two ఆ రెంటికి వాకు భేదము అగుపడలేదు. did you * what he said? వాడు చెప్పినది కనుక్కొన్నావా, వాడు చెప్పినది చూస్తివా. I *ed two people with him అతనితో కూడా యిద్దరు వున్నట్టు కనుక్కొన్నాను. I saw two men but I did not * who they were యిద్దరిని చూచినాను గాని వాండ్లెవరో నేను గురుతుగా చూడలేదు. I did not * what he said వాడు చెప్పిన దాన్ని నేను జ్ఞాపకముగా వినలేదు. he *ed that they had come there వాండ్లు వచ్చినారని అన్నాడు, వాండ్లు వచ్చినట్టు కనుక్కొన్నాడు. he *ed that I might go if I liked నీ కిష్టమైతే

పోవలెనని దన్నాడు.

Remarkable, ré-mârk'a-ble, *adj.* ఆశ్చర్యమైన, అతిశయమైన, వింతైన. It is * that they say he is still alive అతడు యింకా బ్రతికివున్నాడంటారు, ఇదేమి వింత.

Remarkably, ré-mârk'a-bly, *adv.* ఆశ్చర్యముగా, అతిశయముగా, వింతగా. It is * hot to-day నేడు యెండ విశేషముగా వున్నది.

Remediless, rem'é-di-less, *adj.* అసాధ్యమైన, తీరని, దిక్కుమాలిన.

Remedy, rem'é-dy, *n. s.* a medicine ఔషధము, మందు. they say this juice is a * for poison యిది విషానికి విరుగుడు అంటారు. this is no * for it దానికి యిది పరిహారము కాదు. there is no * for this యిందుకు యే వుపాయమున్ను లేదు. That which removes an evil నివృత్తి, పరిహారము, ప్రతిక్రియ. this disease is without * యిది తీరని రోగము. If he wrongs you, you have your * at law వాడివల్ల నీవు అన్యాయమును పొందితే అది కోర్టువారివల్ల నీకు పరిహారమవును. this disease is beyond * యిది అసాధ్యమైన రోగము. a * for lust మోహోపశాంతి, మోహోపశమనము. a * for madness ఉన్మాదశమనము.

To Remedy, rem'é-dy, *v. a.* నివారణముచేసుట, స్వస్థముచేసుట, పరిహరించుట, ఉపశమనముచేసుట. he tried to * the mischief he had done తాను చేసిన అపకారమును దిద్దుకో చూచినాడు.

To Remember, ré-mem'bĕr, *v. a.* జ్ఞాపకముచేసుకొనుట, జ్ఞాపకములోవుంచుట, మనసులో వుంచుట. do you * ? నీకు జ్ఞాపకము వున్నదా. yes నాకు జ్ఞాపకము వున్నది. no జ్ఞాపకములేదు. as long as I can * నాకు బుద్ధి తెలిసినదాటమొదలు. * what you said just now నీవు అన్నమాటను మరిచేవు సుమీ ? * thy Creator in the days of thy youth. Eccles. XII. 1. స్మరణచేసుట. D†.

Remembered, *adj.* జ్ఞాపకముచేసుకోబడ్డ, మనసులో వుంచిన.

Remembrance, ré-mem'brançe, *n. s.* జ్ఞాపకము, జ్ఞాపకానికి తెచ్చుకోవడము. a token by which any one is kept in the memory జ్ఞాపకమువుండే నిమిత్తమైన కార్యము, శేష వస్తువు. he did this in * of his father తండ్రియొక్క జ్ఞాపకమువుండే టట్టుగా దీన్ని చేసినాడు. they celebrate this feast in * of that battle ఆ యుద్ధము యొక్క జ్ఞాపకమువుండే నిమిత్తమై యీ పండుగను ఆచరిస్తారు.

Remembrancer, ré-mem'brançĕr, *n. s.* an officer of the exchequer రాజభండారములో వుండే వొక వుద్యోగస్థుడు.

To Remind, ré-mīnd', *v. a.* జ్ఞాపకముచేసుట, తోచేటట్టుచేసుట. I *ed him about this యిందును గురించి అతనితో యెచ్చరించినాను. let me * you that you have a mother తల్లి వొకతె వున్నదనే జ్ఞాపకము వుండనీ. this *s me of him దీన్ని చూస్తే నాకు వాడి జ్ఞాపకము వస్తున్నది. this *s one of a monkey యిది కోతివలె వున్నది.

Reminiscence, rem-i-nis'ençe, *n. s.* జ్ఞాపకము.

Remiss, ré-miss', *adj.* బద్ధకమువుండే, అశ్రద్ధగా వుండే, అజాగ్రతగావుండే. he became * in his accounts లెక్కలు వ్రాయడములో జబ్బైనాడు.

Remission, ré-mish'on, *n. s.* abatement తగ్గించడము, తగ్గడము, ఉపశమనము, ఉపశాంతి. relaxation ఎడ, విరామము. there was a * of the pain at night రాత్రి నొప్పి కొంచెము వాసిగా వుండినది. pardon క్షమించడము. pardon implies a * of punishment క్షమించడమనగా శిక్షను మన్నించడము.

Remissly, *adv.* అజాగ్రతగా, అశ్రద్ధగా, ఉపేక్షగా, జబ్బుగా.

Remissness, ré-miss'ness, *n. s.* అజాగ్రత, అశ్రద్ధ.

To Remit, ré-mit', *v. a.* to forgive or excuse punishment క్షమించుట, మన్నించుట. to send money to a distant place రూకలను పంపడము, ముఖ్యముగా హుండీచేసి పంపడము. he remitted the revenues to Madras పన్ను రూకలను చెన్నపట్నానికి పంపినాడు.

To Remit, ré-mit', *v. n.* తగ్గుట, మట్టుపడుట, అణగుట. when the fever remitted జ్వరము మట్టుపడేటప్పటికి.

Remittance, ré-mit'tançe, *n.s.* money that is sent పంపిన రూకలు, పరదేశమునకు పంపిన పైకము.

Remnant, rem'nant, *n. s.* శేషము, మిగత, మిలవ, కొతక్కువ. the * of the people (the survivors) తక్కినవాండ్లు, అనగా హతశేషులు, చావగా మిగిలినవాండ్లు. *s of cloth చింపుకొన్నది పోగా మిగిలినగుడ్డ. a quilt made of *s కత్తిరించగా మిగిలిన నానా వర్ణములుగల గుడ్డముక్కలతో కుట్టినబొంత.

Remonstrance, re-mon'strance, *n. s.* ఆక్షేపము, ఖండన, న్యాయము, న్యాయనిరూపణము. he made *s against this claim యీ వ్యాజ్యమునకు ఖండన చెప్పినాడు. our *s were in vain మా ఖండనలు వ్యర్థమైపోయినవి.

To Remonstrate, re-mon'strate, *v. n.* న్యాయము చెప్పుట, ఆక్షేపించుట ఖండించుట.

Remora, rem'o-ra, *n. s.* a let or obstacle విఘ్నము, అడ్డము, ఆటంకము, యిబ్బంది.

Remorse, re-môrse', *n. s.* పశ్చాత్తాపము, అనుతాపము, తాను చేసిన పాపమును గురించి మనసులో మెరమెరలాడే ఖేదము. he felt * at having committed the murder తాను హత్యచేసినందున గురించి మనసులో కుళ్లుకొంటూ వుండినాడు. he felt *at this అయ్యో యేలచేసితినని దుఃఖపడ్డాడు. he felt no * at this యేల చేసితినే వ్యాకులమే వాడికి లేకపోయినది.

Remorseless, re-môrse'less, *adj.* నిర్దయాత్ముకుడైన. క్రూరుడైన.

Remorselessly, *adv.* క్రూరముగా, నిర్దయాత్ముకుడై.

Remote, re-mōte', *adj.* దూరమైన. in * countries దూరదేశములలో. a secluded *spot యేకాంతిగా వుండే స్థలము. without the remotest chance of success కూడివస్తున్నదనే ఆశ యెంతమాత్రము లేకుండా. I had not the remotest hope of seeing you here నిమ్ము యిక్కడ చూస్తాననే తలంపే నాకు లేదు. there is not the remotest likelihood of his consenting వాడు యెంతమాత్రము ముప్పు వొప్పడు.

Remount, re-mount, *v. a.* to mount again తిరిగీ యెక్కుట. in the cavalry, a remount horse తాజాగుర్రము, విడిగోలుగుర్రము.

Removal, re-mûv'al, *n. s.* నివృత్తి, విమోచనము, విడిచిపోవడము, తీసివేయడము, యెత్తివేయడము, లేకుండాచేయడము after his * I went into the house వాడు ఆ యింటిలో నుంచి లేచిపోయిన తర్వాత నేను ఆ యింట్లోకి పోయినాను. after the * of the corpse ఆ పీనుగను యెత్తుకొని పోయిన తర్వాత. after the * of the disease ఆ రోగము నివృత్తి అయిన తర్వాత. after his * from the magistracy వాడికి పోలీసు వుద్యోగము పోయిన తర్వాత. after the * of the leg i. e after the leg was cut off కాలును తీసివేసిన తర్వాత, అనగా, కాలు కోసివేసిన తర్వాత. before the * of the tree ఆ చెట్టును యెత్తివేయకమునుపు. before my * from my village నేను మా వూరు విడిచేటందుకు మునుపు.

To Remove, re-mûve', *v. a.* తీసివేసుట, కోసివేసుట, నివృత్తి చేసుట, నివారణ చేసుట, యెత్తివేసుట, పోగొట్టుట, తీసుకొనిపోవుట. he *d the horses ఆ గుర్రాలను వున్న చోటమంచి మరివొక చోటికి తీసుకొని పోయినాడు. when he *d his hand వాడు చెయ్యియెత్తేటప్పటికి. they *d the boxes to another room ఆ పెట్టెలను అక్కడమంచి తీసి మరివొక గదిలో వుంచినారు. he *d the skin of the orange కిత్తిలిపండు తోలు వొలిచినాడు. when death *d them వాండ్లు చచ్చిన తరువాత. when he *d the third bandage మూడోకట్టు విచ్చేటప్పటికి. soap *s dirt సబ్బు మురికిని పోగొట్టుతున్నది. he *d her fears దాని భయమును పోగొట్టినాడు. buttermilk *s the ill effects of eating mangoes మామిడిపండ్లకు మజ్జిగ విరుగుడు. this *s the pain యిందువల్ల ఆ నొప్పి లేకుండా పోతున్నది. he did this to * the effects of the spell దీన్ని చేసి ఆ మంత్రమును పారకుండా చేసినాడు. do you think this will * the sin? దీనివల్ల ఆ పాపము పోనముకొన్నావా. this *d my doubts దీనివల్ల నా సందేహము తీరినది. నివారణమైనది.

To Remove, re-mûve', *v. n.* to go from one place to another కాపురముపోవుట. after the family *d వాండ్లు కాపురము లేచిపోయిన తరువాత.

Remove, re-mûve', *n. s.* the act of changing place మరివొక యింటికి పోవడము, మరివొక యింటికి కాపురము లేచిపోవడము. at each * అడుగడుగుకు. in genealogy పురుషాంతరము. a change of dishes at dinners మారువడ్డన.

Removeability, *n. s.* పరిహార్యత. from the * of these constables యీ బంట్రోతులను కావలె నంటే తోసివేయవచ్చును గనక. the * of magistrates is a security to the public పోలీసు అధికారులను కావలెనంటే తోసివేయవచ్చు ననేది లోకులకు వొక క్షేమము.

Removeable, *adj.* తోసివేయగూడిన, తీసివేయగూడిన. పరిహార్యమైన. they say sin is * by penance ప్రాయశ్చిత్తముచేత పాపము పరిహారము కాతగ్గదంటారు.

Removed, ré-mûvd', *adj.* తీసివేయబడ్డ. తోసివేయబడ్డ. he is far * from blame ఆ నేరమును వాడి మీద చెప్పరాదు. he is my cousin twice * రెండు తరాలు విడిచిన దాయాది వాడు.

To Remunerate, ré-mū'ner-āte, *v. a.* to reward; to repay; to recompense బహుమానము చేసుట. చెల్లుకు చెల్లు చేసుట. ఈడుకు యీడు చేసుట, ప్రతిప్రతిచేసుట. he *d them with ten rupees వాండ్లకు పదిరూపాయలు బహుమాన మిచ్చినాడు. If you sell the cloth at five rupees per piece will this * you? ఈ గుడ్డను అయిదు రూపాయలకు అమ్మితే నీకు కట్టివచ్చునా. he built the house and sold it, but the price did not * him ఆ యింటిని కట్టి అమ్మినాడు గాని వాడికి పట్టిన కలవుకు ఆ వెల కట్టిరాలేదు.

Remuneration, ré-mū-ner-ā'shon, *n. s.* బహుమానము. ప్రత్యుపకారము. ఈడుకుయీడు, ప్రతిప్రతి. I gave him ten rupees as a * for his trouble వాడు పడ్డ ప్రయాసకు చెల్లుగా పదిరూపాయలు యిచ్చినాను.

Remunerative, ré-mū'ner-a-tive, *adj.* చెల్లుఅయ్యే, కట్టివచ్చే. ఈడుచాగల. the * price కట్టివచ్చే వెల.

Renard, *n. s.* (or Reynard,) Name for a fox.

Rencontre, *n. s.* meeting, seeing suddenly; a sudden fight సందర్భము, సంధి, యుద్ధము.

To Rend, rend, *v. a.* చించుట, చింపుట, గీరుట, గీచుట. she rent the air with her cries ఆకాశము తూటుపొయ్యేటట్టు అరిచినది. the people rent the air with their acclamations వాండ్ల జయజయ ధ్వనులవల్ల దిక్కులు పిక్కటిల్లినవి. this news rent his heart దీన్ని విని వాడి గుండెలు పగిలినవి. heart rending news గుండెలు పగిలే సమాచారము.

To Rend, rend, *v. n.* చినుగుట, బద్దలౌట. the rocks rent కొండలు బద్దలైనవి.

To Render, ren'dĕr, *v. a.* ఇచ్చుట, చేసుట. this *ed him very angry యిందువల్ల అయనకు నిండా కోపమువచ్చెను. to * accounts లెక్కలు యిచ్చుట. he *ed them their due వాండ్లకు తగినట్టు జరిగించినాడు. this *ed it necessary for me to go there యిందువల్ల నేను అక్కడికి పోవలసి వచ్చినది. this *s it useless to write to him యిందువల్ల వాడికి వ్రాయడము వ్యర్థమైనది. to * a reason హేతువు చెప్పుట, సమాధానము చెప్పుట. to * like for like సరికిసరిచేసుట, యీడుకుయీడు చేసుట. to * good for evil అపకారమునకు ఉపకారముచేసుట. to * kindness for kindness ప్రత్యుపకారముచేసుట. Oh * thanks to God above దేవుణ్ని మ్రొక్కండి. to * into another language భాషాంతరముచేసుట. he *ed it into Telugu దాన్ని తెనిగించినాడు. he *ed it into English దాన్ని యింగ్లీషు చేసినాడు. this *ed the medicine ineffectual అది ఆ మందును నిష్ఫలము చేసినది. this *ed the poison harmless యిందువల్ల విషము విరిగినది. this *s his story false యిందువల్ల వాడు చెప్పినది అబద్ధమవుతున్నది. to * glorious ప్రసిద్ధపరచుట, ప్రకాశముచేసుట. this act *ed him glorious ఈ పనివల్ల వాడు ప్రసిద్ధుడైనాడు. salt *s food wholesome ఉప్పు ఆహారమును ఆరోగ్యకరముగా చేస్తున్నది.

Rendezvous, ran'de-vū *or* ren-dé-vûz', *n. s.* సాంకేతిక స్థలము. a meeting by appointment సంకేతము చేసుకొని కూడడము. I went to the * but she did not come సంకేత స్థలానికి నేను పోయినాను గాని అది రాలేదు. she gave him a * వాడు రావడమునకు వొక సంకేత స్థలమును చెప్పినది. they had a * last night నిన్న వాండ్లు సంకేతముగా కూడి మాట్లాడుకొన్నారు.

Renegade, ren'e-gāde, **Renegado,** ren-é-gā'dō, *n. s.* మతభ్రష్టుడు, పతితుడు. Originally it meant a Christian who has become a Mahomedan తురకమతములో బడ్డ క్రీస్తువాడు.

To Renew, ré-nū', *v. a.* పునఃచేసుట, మళ్లీచేసుట. she *ed her cries మరిమరి అరిచినది. spring *s vegetation వసంతకాలములో చెట్లు మళ్లీ చిగిరిస్తవి. they *ed the dispute వాండ్లు మళ్లీ జగడానికి ఆరంభించినారు.

Renewable, ré-nū'a-ble, *adj* మళ్లీచేయతగ్గ, మళ్లీ పుట్టతగ్గ.

Renewal, ré-nū'al, *n. s.* పునఃసృష్టి. నూతనసృష్టి.

Renewed, *adj.* కొత్తగాపుట్టిన, నూతనసృష్టి, అయిన. after the skin was * కొత్తతోలు పెరిగిన తరువాత.

Renitency, ré-nī'ten-sy, *n. s.* (resistance) అడ్డము, ప్రతి.

Rennet, ren'net, *n. s.* A liquor made by steeping

the stomach of a calf in hot water, and used to coagulate milk for curds and cheese : sometimes written *runnet* తోడు, చేమిరి.

To Renounce, rē-noŭnće′, *v. a.* మానుకొనుట, వదులుకొనుట, పరిత్యజించుట, వర్జించుట. I * him వాడికి నాకూ తీరినది. he *d the world సన్యసించినాడు, ప్రపంచమును పరిత్యాగముచేసినాడు. having *d his country స్వదేశత్యాగియై. do this, or I shall * you యిట్లా చేస్తే సరి, లేకుంటే యిందుకో నీకు నాకు సరి.

Renounced, *adj.* త్యజించబడ్డ, వర్జించబడ్డ, విడిచిపెట్టబడ్డ, వదులుకోబడ్డ. the customs * by them వాండ్లు మానుకొన్న మర్యాదలు.

To Renovate, ren′ō-vāte, *v. a.* కొత్తగాచేసుట పునర్నిర్మాణముచేసుట, దిద్దుబాటుచేసుట. this *d his health యిందువల్ల వాడి వొళ్లు కుదిరినది.

Renovation, ren-ō-vā′shon, *n. s.* నూతనసృష్టి, పునఃసృష్టి. after the * of his health వాడి వొళ్లు కుదిరిన తరువాత.

Renown, rē-nown′, *n. s.* ఖ్యాతి, కీర్తి, పేరు, ప్రసిద్ధి

Renowned, rē-nownd′, *adj.* ప్రసిద్ధుడైన, పేరువడ్డ.

Rent, rent, *n. s.* (a wound or tearing) చింపి, చినుగు, గాయము. money paid for lodging అద్దె, బాడిగె. or for land పన్ను. land granted rent-free మాన్యము.

Rent, rent, *past. adj.* చినిగిన.

To Rent, rent, *v. a.* to lease or hire బాడిగెకు విడుచుట, బాడిగెకు తీసుకొనుట.

Rentcharge, rent′chârğe, *n. s.* అద్దెకోటిపాటుగా కొంత ధర్మానికి చెల్లించవలసిన రూకలు.

Rental, rent′al, *n. s.* the sum paid as rent బాడిగె, అద్దె, పన్ను.

Renter, *n. s.* he who pays money upon a lease బాడిగె యిచ్చేవాడు. an arrack * సారాయిగుత్తదారుడు.

Renunciation, rē-nun-shi-ā′shon, *n. s.* పరిత్యాగము, విసర్జనము. after his * of the business వాడు పని విడిచిపెట్టిన తరువాత.

To Reordain, rē-or-dān′, *v. a.* that is, to appoint a priest a second time పునఃనియమించుట, మళ్లీ పెట్టుట.

To Reorganize, *v. a.* పునర్నిర్మాణముచేసుట, తిరిగీ చక్కబెట్టుట.

Repaid, rē-pād′, *adj.* తిరిగీ చెల్లించిన.

To Repair, rē-pār′, *v. a.* చక్కబెట్టుట, బాగుచేసుట. this *ed his health యిందువల్ల వాడి వొళ్ళు కుదిరినది.

To Repair, rē-pār′, *v. n.* meaning to go వెళ్ళుట, పోవుట. they *ed to his house అతని యింటికి పోయినారు. after they *ed to the garden తోటకు వచ్చిన తర్వాత.

Repair, rē-pār′, *n. s.* mending బాగుచేయడము, చక్కబెట్టడము. he paid for the *s of the house ఆ యింటిని చక్కబెట్టడమునకు పట్టిన రూకలు యిచ్చినాడు. this house is in good * యీ యిల్లు చెక్కుచెదరకుండా వున్నది. this road is out of * యీ బాట ఖిలముగా వున్నది, పాడుగా వున్నది. his clothes are out of * వాడి బట్టలు శిథిలమై వున్నవి. this house is under * ఆ యింటిని బాగు చేస్తున్నారు, చక్కబెడుతున్నారు.

Repaired, *adj.* చక్కబెట్టిన, బాగుచేసిన.

Reparation, rep-ar-ā′shon, *n. s.* restitution, amends పరిహారము, చెల్లు, ఈడు, తాను చేసిన అపకారమును పోగొట్టుకోవడమునకై చేసే పరిహారము. will this money make * for the injustice done? చేసిన అన్యాయమునకు యీ రూకలు చెల్లవునా? If you have done him a mischief you must make him * వాడికి నీవు అపకారము చేస్తే దాన్ని నీవు పరిహరించుకో వలసినది.

Repartee, rep-ar-tēe′, *n. s.* a clever witty reply చతురోక్తి, చాతుర్యోక్తి, సరసముగా చెప్పిన వుత్తరము, హాటూత్తుగా చెప్పిన యెగతాళి మాట.

To Repass, rē-păss′, *v. a.* తిరిగీపోవుట, మళ్ళీ దాటుట. to pass and * పోతూవస్తూవుండుట. passing and repassing పోతూవస్తూ వుండడము.

Repast, rē-păst′, *n. s.* ఫలాహారము, భోజనము.

To Repay, rē-pā′, *v. a.* మళ్ళీచెల్లించుట, మళ్ళీ యిచ్చుట, తిరిగీ యిచ్చుట. he repaid the money తీసుకొన్న రూకలు చెల్లించినాడు.

Repayment, *n. s.* మళ్ళీయిచ్చివేయడము, మళ్ళీ చెల్లించడము.

To Repeal, rē-pēl′, *v. a.* కొట్టివేసుట, తోసివేసుట. they *ed the law ఆ చట్టమును కొట్టివేసినారు.

Repeal, rē-pēl′, *n. s.* కొట్టివేయడము, నిషేధించడము. after the * of the law ఆ చట్టమును కొట్టివేసిన తరువాత.

To Repeat, rè-pēt′, *v. a.* మళ్ళీచేసుట, మళ్ళీచెప్పుట. he *ed the attempt మళ్ళీ ప్రయత్నముచేసినాడు. he *ed the crime ఆ నేరమును మళ్ళీ చేసినాడు. he *ed his visit మళ్ళీదర్శనమునకు పోయినాడు. to * a lesson by rote పాఠమును వొప్పగించుట. * the words after me నేను చెప్పే మాటలను మీరు చెప్పుతూ రండి. he *ed a prayer ప్రార్థనా శ్లోకములను చెప్పినాడు. he *ed the story ఆ కథను మళ్ళీ చెప్పినాడు. can you *that poem? ఆ కావ్యము నీకు ముఖస్థమా? I can * some verses of it అందులో కొన్ని శ్లోకాలు నాకు ముఖస్థముగా వున్నవి.

Repeated, *adj.* మళ్ళీచేసిన, మళ్ళీచెప్పిన. he made * inquiries పునఃవిమర్శచేసినాడు, మళ్ళీవిచారించినాడు.

Repeatedly, rè-pēt′ed-ly, *adv.* పదేపదే, మాటిమాటికి, మళ్ళీమళ్ళీ, పలుమారు.

Repeater, rè-pēt′ĕr, *n. s.* one who repeats మళ్ళీ మళ్ళీ చెప్పేవాడు. a sort of watch గంటలు వాగే చిన్న గడియారము.

To Repel, rè-pel′, *v. a.* వెనకకుతోసుట, వెళ్ళగొట్టుట, తరుముట, నివారణముచేసుట. she repelled these temptations ఆ దురాశలను నిరాకరించినది. they repelled the enemy శత్రువులను వెళ్ళగొట్టినారు.

Repelling, *adj.* (unpleasant, harsh, vile) అసహ్యమైన, అసభ్యమైన.

To Repent, rè-pent′, *v. a.* and *v. n.* పశ్చాత్తాపపడుట, అనుతాపపడుట, నొచ్చుకొనుట, యేలచేస్తినని దుఃఖపడుట. you will * this దీన్ని యేల చేస్తినని రేపు యేడవబోతావు. if you do so you will never * it but once! (that is, you will lament all your life) నీవు అట్లా చేస్తే యిట్లా యేల చేస్తినని నీయావజ్జీవమున్ను యేడవబోతావు. I * having told him అయ్యో వాడితో యేల చెప్పితిని. In Matt. III. 2. పరావర్తయత A† పశ్చాత్తాపపడుట P† మనను తిప్పుట R†.

Repentance, rè-pent′ance, *n. s.* పశ్చాత్తాపము, అనుతాపము, నొచ్చుకోవడము, వెనక చింతించడము, ముందరచేసి వెనక యేడవడము. పరావర్తనం A†. Milton on Christian Doctrine, Chapter XIX. says * or rather that higher branch of it, called by the Greeks *metanoia*.

Repentant, rè-pent′ant, *adj.* పశ్చాత్తాపపడే, అనుతాపపడే, చింతించే యేల చేస్తినని యేడ్చే.

Repercussion, rè-per-cush′on, *n. s.* ఉత్ప్రతనము, చెండు మొదలైనవి తగిలిన వురువడిచేత మళ్ళీ యెగియడము. * of sound ప్రతిధ్వని.

Repercussive, rè-per-cuss′ive, *adj.* తగిలిన వురువడిచేత మళ్ళీయెగిసే.

Repertory, rep′er-tor-y, *n. s.* కోశగృహము. the * of wit శృంగారాలవాలము. the * of arts శిల్ప శాస్త్రగ్రంథము.

Reperusal, *n. s.* మళ్ళీచదవడము, పునర్విమర్శ.

Repetition, rep-ė-tish′on, *n. s.* మళ్ళీచేయడము, మళ్ళీచెప్పడము, పునరుక్తి. on account of this * యిట్లా తిరిగీ చేసినందున. * of words or prayers పునశ్చరణ. silent * of prayers జపము.

To Repine, rè-pīne′, *v. n.* విచారపడుట, దుఃఖపడుట, చింతించుట, అసూయపడుట. he *d at his loss నష్టము వచ్చినందున గురించి వాడు వ్యాకులపడ్డాడు. he did not * at the death of his child because &c. బిడ్డ చచ్చినందుకు వాడు యేడవలేదు, యెందుకంటే. he *s at their prosperity వాండ్ల శ్రేయస్సుకు యేడుస్తాడు.

To Replace, rè-plāce′, *v. a.* మళ్ళీపెట్టుట, యథాస్థితిగా వుంచుట.

To Replenish, rè-plen′ish, *v. a.* నించుట, నింపుట, సంపూర్ణముచేసుట.

Replenished, *adj.* నిండిన, సంపూరితమైన.

Replete, rè-plēte′, *adj.* సంపూర్ణమైన, భరితమైన, నిండిన. this book is * with beauties యీ పుస్తకము అందమైన శ్లోకములతో భరితమై వున్నది. this is * with errors యిది తప్పులతో నిండి వున్నది.

Repleteness, *n. s.* సంపూర్ణత.

Repletion, rè-plē′shon, *n. s.* తృప్తి, సంపూర్తి. you should not eat to * నీవు వెక్కసముయ్యేటట్టుగా తినరాదు.

To Reply, rè-plȳ′, *v. n.* ప్రత్యుత్తరము చెప్పుట. when I said this, she replied saying it was impossible నేను యిట్లా అనేటప్పటికి అది వల్లకాదని వుత్తరము చెప్పినది. to these words he merely replied with a smile యీ మాటకు నవ్వి వూరికె వుండినాడు. he did not * to my letter నా జాబుకు ప్రత్యుత్తరము వ్రాయలేదు.

Reply, rè-plȳ′, *n. s.* ఉత్తరము, ప్రత్యుత్తరము,

మారుమాట. he wrote a * and sent it to me ప్రత్యుత్తరము వ్రాసి నాకు పంపినాడు. in * to his letter అతను వ్రాసిన జాబుకు ప్రత్యుత్తరముగా.

To Report, rē-pōrt, *v. a.* చాటించుట, తెలియచేసుట, యెరుకచేసుట.

Report, rē-pōrt', *n. s.* meaning account వృత్తాంతము, సమాచారము, వదంతి evil * and good * దూషణ భూషణలు. he wrote a * regarding the examination విమర్శచేసి దాన్ని గురించిన సమాచారమును వ్రాసినాడు. by * he is a thief వాడు దొంగఅని వినికిడి, వాడు దొంగఅట. a man of good * మంచిపేరెత్తినవాడు. or noise ధ్వని. the * of a gun పిరంగిశబ్దము.

Reporter, *n. s.* సమాచారము చెప్పేవాడు, యెరుకచేసేవాడు.

To Repose, rē-pōze', *v. a.* to place ఉంచుట. he *d faith upon them వాండ్లయందు భక్తిని వుంచినాడు. I *d confidence in him వానియందు నమ్మిక వుంచినాను. they *d their spears against the wall ఈటెలను గోడకు ఆనించిరి.

To Repose, rē-pōze', *v. n.* శయనించుట, పండుకొనుట.

Repose, rē-pōze', *n. s.* శయనము, నిద్ర. quiet నెమ్మది, విశ్రాంతి.

Reposed, *adj.* విశ్రమించిన. the authority which is * in his hands వాని కిచ్చిన అధికారము.

Repository, rē-poz'i-tor-y, *n. s.* a place for storing things ఉంచేస్థలము, ఆధారము. a hive is a * for honey తేనెకు తుట్టె ఆధారము, వుండే స్థలము.

To Repossess, rē-poz-zess', *v. a.* మళ్ళీ పొందుట, మళ్ళీస్వాధీనము చేసుకొనుట.

To Reprehend, rep-rē-hend', *v. a.* to chide చీవాట్లుపెట్టుట, గద్దించుట, బుద్ధిచెప్పుట, దూషించుట.

Reprehensible, rep-rē-hen'si-ble, *adj.* నింద్యమైన, దూష్యమైన. * conduct దురాచారము, కానిపని.

Reprehensibly, *adv.* అతినింద్యముగా. he was * indulgent వాడు అధిక చనువు చేసినాడు. he was * severe అతిక్రౌర్యము చేసినాడు.

Reprehension, rep-rē-hen'shon, *n. s.* చీవాట్లు, గద్దింపులు, దూషణ.

To Represent, rep-rē-zent', *v. a.* చూపుట, అగుపరచుట, తెలియచేసుట, చెప్పుట. the pleader *s the party వకీలు కక్షివాడికి ప్రత్యమ్నాయముగా వుంటాడు. what does this picture *? a battle ఈ పటములో వ్రాసివుండేది యేమి, పోరయుద్ధము. whom does this actor *? యిది యెవరివేషము. he *s Krishna వాడు కృష్ణవేషము కట్టినాడు. he *ed the king sitting on a chariot రాజును రథములో కూర్చున్నట్టుగా చిత్రములో వ్రాసినాడు, వర్ణించినాడు. the poet *s the king as a lion కవి ఆ రాజును సింహముగా వర్ణించినాడు. they *ed their case wrongly వాండ్లు తమ సంగతిని పొరబాటుగా తెలియచేసినారు. In parliament her father *ed York యార్కుదేశస్థులకు ప్రతినిధిగా దాని తండ్రి పార్లమెంటుకు పోయినాడు.

To Represent, rep-rē-zent', *v. n.* మనవిచేసుట, విజ్ఞాపన చేసుట, చెప్పుట. he *ed that the money was already paid అరూకలు మునుపే చెల్లించబడ్డవని చెప్పినాడు. his father *ed to him that this was wrong యిది కారానిదని తండ్రి వాడికి చెప్పినాడు.

Representation, rep-rē-zen-tā'shon, *n. s.* likeness ఆకారము. account given మనవి, విజ్ఞాపన, వృత్తాంతము. appearance on behalf of another person ప్రత్యామ్నాయముగా పోవడము. a * of a woman స్త్రీప్రతిమ. theatrical * పోరనివలె వేషముకట్టి ఆడడము, అనగా నాటకము.

Representative, rep-rē-zent'a-tive, *n. s.* ప్రత్యామ్నాయముగా వచ్చిన మనిషి, వకీలు. the heirs are the *s of the deceased చనిపోయినవాడి వార్సుదార్లు వాడికి ప్రతిగా వున్నారు, వాడి స్థానానికి వాడి వార్సుదార్లుగా వున్నారు. the baron is an infant and his uncle is his * వాడు పసిబిడ్డగా వున్నందున వాడి పినతండ్రి అతని పని చూస్తున్నాడు. they constituted him their * తమకు ప్రత్యామ్నాయముగా అతన్ని పంపినారు.

To Repress, rē-press', *v. a.* అణచుట, అణగ్గొట్టుట.

Repressed, *adj.* అణిగిన, తగ్గిన, మట్టుపడ్డ. she * her tears యేడ్పును అణుచుకొన్నది. they were * అణిగినారు.

To Reprieve, rē-prēve', *v. a.* to delay or remit capital punishment ఇప్పుడు పట్ట్యా వురి తీయకుండా నిలిపి పెట్టవలసినదని ఆజ్ఞాపించుట.

Reprieve, rē-prēve', *n. s.* a delay or remisson of

capital punishment తల తీయవద్దు ఖాశవలసినదని వచ్చినఆజ్ఞ. he gained a * వాణ్ని అప్పుడు ఉరి తియ్యకుండా నిలిపినారు, వాడికి శిక్షచెయ్యకుండా నిలిపిపెట్టినారు. the morning he was to be hanged a * arrived వాణ్ని ఉరితీయవలసిన దిన మందే నధ్యా వాణ్ని ఉరి తీయవద్దని ఆజ్ఞ వచ్చినది. he is a little better to-day; it is a short * వాడికి నేడు కొంచెము వాసిగా వున్నది, యీవేళకు ప్రాణము నిలిచినది. they said they would come and take the money next morning; but they did not come; this he looked upon as a * రేపు వచ్చి రూకలు తీసుకొంటా మని వాండ్లు రాక పోయిరి అందువల్ల వాకు ఆ గండము తప్పిన దన్నాడు, యీ వేళకు బతికి నన్నాడు.

To Reprimand, rep-ri-mănd' *or* rep'ri-mănd, *v. a.* చీవాట్లుపెట్టుట, కూకలుపెట్టుట.

Reprimand, rep-ri-mănd' *or* rep'ri-mănd, *n. s.* చీవాట్లు, గద్దింపులు.

To Reprint, rē-print', *v. a.* మళ్ళీ అచ్చువేసుట.

Reprisal, ré-prī'zal, *n.s.* seizure by way of retaliation ప్రతిఅపకారము. the French ships destroyed one of our towns; we therefore sent our ships and made *s వాండ్లు మాది వొక వూరును పాడుచేసినందుకు ప్రతిగా వాండ్లది వొక వూరును మేము పాడుచేసినాము. at different *s (more correctly Reprises, French) that is, time after time పదేపదే, మాటిమాటికి.

To Reproach, ré-prōch', *v. a.* నిందించుట, దూషించుట, తిరస్కరించుట, ఎత్తిపొడుచుట. he *ed them with their cruelty వాండ్ల క్రౌర్యమును యెత్తి దూషించినాడు.

Reproach, ré-prōch', *n. s.* దూషణ, నింద, అపవాదము.

Reproachable, ré-prōch'a-ble, *adj.* నింద్యమైన, దూష్యమైన, దూషించతగ్గ.

Reproachful, ré-prōch'fŭl, *adj.* దూష్యమైన, నింద్యమైన. he used * language దూషించినాడు, తిట్టినాడు.

Reproachfully, *adv.* నిందగా, అవమానముగా. he spoke * చీవాట్లుపెట్టినాడు.

Reprobate, rep'ró-bāte, *n. s.* నీచుడు, క్షుద్రుడు, పతితుడు, పనికిరాని దుష్టుడు, దుర్మార్గుడు, భ్రష్టుడు, పాపాత్ముడు.

Reprobate, rep'ró-bāte, *adj.* పనికిరాని, దుష్టుడైన, దుర్మార్గుడైన, పతితుడైన. * silver కండువెండి, పనికిరానివెండి. In Tit. I. 16. అగ్రాహ్యః A†.

Reprobation, *n. s.* భ్రష్టత, నీచత్వము.

To Reproduce, rē-pró-dūce', *v. a.* మళ్ళీకలగ చేసుట, మళ్ళీపుట్టించుట, పునరుత్పాదనము చేసుట.

Reproduction, rē-pró-duc'shon, *n. s.* తిరిగిపుట్టడము, మళ్ళీపుత్పత్తికావడము, పునరుత్పత్తి. See Colebr. I. 290.

Reproof, ré-prûf', *n. s.* చీవాట్లు గద్దింపులు.

Reprovable, ré-prûv'a-ble, *adj.* నింద్యమైన, దూష్యమైన, తప్పైన.

To Reprove, ré-prûve', *v. a.* కూకలుపెట్టుట, గద్దించుట, బుద్ధిచెప్పుట.

Reprover, *v. a.* కూకలుపెట్టేవాడు, చీవాట్లుపెట్టేవాడు, నిందించేవాడు.

Reptile, rep'tile, *n. s.* ప్రాకేటిది. serpents, lizards, and other *s పాములు బల్లులు మొదలైన పాకే జంతువులు. he is a vile * వాడు వొక దుష్ట జంతువు.

Republican, ré-pub'li-can, *adj.* అరాజకమైన, ప్రజాప్రభుత్వముగల, ప్రజలచేత నియమించబడ్డ అధికారిచేత యేలబడే.

Republican, ré-pub'li-can, *n. s.* he who prefers a Republic ప్రజా ప్రభుత్వమే కావలెననేవాడు. the French are (at present 1848) *s వాండ్లకు యిప్పుడు రాజు లేడు, తమకుతామే రాజులై వున్నారు.

Republick, *n. s.* Originally meant a city, a town పురము, ప్రజలదొరతనము, రాజు లేకుండా ప్రజలు తామే చేసుకొనే దొరతనము, ప్రజా ప్రభుత్వము, సర్వసాధారణమైన దొరతనము, ప్రజలందరున్ను కూడి నియమించబడ్డ వాడివల్ల జరిగించబడే ప్రభుత్వము. the * of crows కాకా కాకులు గుంపుగా కూడి గూళ్ళు కట్టుకొని వుండడము. In Aristoph Eccles. 858 *polis* is rendered Respublica. 'The People (Laos is the Greek word) as an influential and important body, is Rāj రాజ్యము See Asiat. Res. XVII. 400 'The Membu people in Assam acknowledge no authority but that of the Rāj or people generally.' Thus, as in America, the sheep take the place of the shepherd.

To Repudiate, rē-pū'di-āte, *v. a.* పరిత్యాగము చేసుట, పెండ్లాన్ని తోసివేసుట. he *d the debt ఆ అప్పు నాకు అక్కరలేదన్నాడు. to * a debt (in Pennsylvania) denotes that the debt is due but that it is inconvenient to pay it (London Examiner newspaper)† అప్పులవాడికి నామము వేసుట. he who *s principle నీతిని విడిచినవాడు, నీతి నిలకడలేనివాడు.

Repudiation, rē-pū-di-ā'shon, *n. s.* పరిత్యాగము, భార్యాపరిత్యాగము, పెండ్లాన్ని తోసివేయడము.†

Repugnance, Repugnancy, *n. s.* అసమ్మతి, అనిచ్ఛ, అసహ్యము, విరోధము. the child shewed great repugnancy to him ఆ బిడ్డ వాడి దగ్గిర చేరేదిలేదు, ఆ బిడ్డకు వాడంటే గిట్టదు. he felt much repugnancy to do so అట్లా చేయడమునకు వాడికి తల చీదరగా వుండెను.

Repugnant, rē-pug'nant, *adj.* అసహ్యమైన, చీదరైన, విరోధమైన. this remedy is very * to him యీ చికిత్స వాడికి యిష్టములేదు.

Repulse, rē-pulse'. *n.s.* వోడిపోవడము, అపజయము, తరమగొట్టడము. he attacked our troops but he met with a * మా మీదికి దూకి అపజయమును పొందినాడు, వోడగొట్టబడ్డాడు.

To Repulse, rē-pulse', *v. a.* వోడగొట్టుట, వెళ్ళ గొట్టుట. she *d his endeavours వాడి ప్రయత్నములకు అడ్డము బాధినది. she *d his endeavours effectually వాడి ప్రయత్నము కాకుండా చేసినది.

Repulsion, rē-pul'shon, *n. s.* striking back again తగిలిన వురువడిచేత మళ్ళీ యెగియడము.

Repulsive, rē-puls'ive, *adj.* అసహ్యమైన, చీదరైన. the food looks * ఆ అన్నము కండ్లకు యింపుగా వుండలేదు. his manners are * వాడి నడకలు అసహ్యకరములుగా వున్నవి. he is a * looking creature వాడు వొక వికార జంతువు, వాణ్ని చూస్తే అసహ్యము వస్తున్నది.

Repulsiveness, *n. s.* అసహ్యము. from the * of the food ఆ ఆహారము అసహ్యమైనదిగా వున్నది గనక.

Reputable, rep'ū-table, *adj.* ప్రసిద్ధుడైన, పేరుబడ్డ, నమ్మతగిన. his father was a * merchant వాడి తండ్రి ప్రసిద్ధుడైన వర్తకుడుగా వుండెను.

Reputation, rep-ū-tā'shon, *n. s.* పేరు, కీర్తి, యశస్సు. these people are by * thieves వాండ్లు దొంగలట.

To Repute, rē-pūte', *v. a.* ఎంచుట, ఎంచుకొనుట, తలచుట. he *d this to be wrong అది తప్పని అనుకొన్నాడు.

Repute, rē-pūte', *n. s.* ఎన్నిక, తలంపు, కీర్తి. a man of good * మంచిపేరుగలవాడు. a medicine of doubtful * అప్రసిద్ధమైన మందు.

Reputed, *adj.* ప్రసిద్ధమైన, పేరుబడ్డ, యోగ్యమైన. the * father of the child ఆ బిడ్డకు తండ్రియని పేరుబడ్డవాడు, ఆ బిడ్డకు తండ్రియని పదిమందివల్ల అనబడేవాడు.

Reputedly, *adv.* కీర్తిగా, ప్రసిద్ధిగా, వాడుకగా.

Request, rē-qūest', *n.s.* మనవి, ప్రార్థన, విన్నపము. a book much in * అందరున్నూ కోరే పుస్తకము. that cloth is not now in * ఆ గుడ్డను యిప్పుడు అడిగేవాండ్లు లేరు, దానికి గిరాకిలేదు.

To Request, rē-qūest', *v. a.* అడుగుట, వేడుకొనుట, ప్రార్థించుట, మనవిచేసుకొనుట. in conveying a command "I * you to go" &c. నీవు పోవలసినది. you are *ed to do so నీవు అట్లా చేయవలసినది.

Requiem, rē'qūi-em, *n. s.* A hymn for the bead పీనుగ దగ్గిరపాడే మంగళము.

To Require, rē-qūīre', *v. a.* అడుగుట, కోరుట, కావలసివుండుట, ఆజ్ఞాపించుట. I * this అది నాకు కావలెను. I do not * it అది నాకు వద్దు, అది నాకు అక్కరలేదు. what do you * ? నీ కేమి కావలెను, నీవు కోరేది యేమి. he *s payment రూకలు చెల్లించుమంటాడు. he *s your presence మీరు వచ్చి వుండవలసినదంటాడు. this business *s your presence యిందుకు మీరు వచ్చి వుండవలసి వున్నది. these accounts *comparison యీ లెక్కలను సంప్రతించవలసివున్నది. this *s much time యిందుకు నిండా సావకాశము వుండవలెను. this work will * ten days యీ పనికి పది దినములు పట్టును. they *d the money of me నన్ను ఆ

† An American printer having demanded the Repudation of a paragraph, the Editor of the Literary Gazette of May, 1846, page 473, replies thus :—'Now Repudiation is with us a degrading and hateful term : implying, to a certain degree the *selling* of your friends : and though it might tend to our ease, comfort and profit in the present instance, we are sorry that we cannot adopt the suggestion.' Regarding the Pennsylvanian affair see details in Ann. Reg. 1842. p. [313, 314.]

దూరంలను యున్నానని అడిగినారు. you say you have been there; who *d this of you? నీవు అక్కడికి పోయినానంటావు, నిన్ను పొమ్మని కోరినది యెవరు.

Required, *adj.* కావలసిన, అగత్యమైన. It is not * అది అగత్యము లేదు. you are * to come to-morrow రేపు నీవు రావలసినది. your services are no longer * ఇకమీదట నీవని అక్కరలేదు, అనగా నిన్ను కొలువులోనుంచి తీసివేసినాము.

Requisite, req'ŭi-śite, *adj.* అవశ్యకమైన, అగత్యమైన. ten days will be * పదిదినములు పట్టును. should it be * అగత్యమైతే, అవశ్యకముగా వుంటే. silence is * for this ఇందుకు నిశ్శబ్దముగా వుండవలెను. how much will be *? ఎంత పట్టును. things * to write వ్రాయవలసిన ప్రయోజనములు. rules * to learn నేర్చుకోవలసిన సూత్రములు. as much as is * కావలసినమట్టుకు.

Requisite, req'ŭi-śite, *n. s.* కావలశిన వస్తువు, అగత్యముగా వుండేటిది. give me the *s and I will do it దానికి కావలశిన సామగ్రిలను యిస్తే నేను చేస్తాను.

Requisition, req-ŭi-śish'on, *n. s.* ఆజ్ఞ, కోరడము, అడుక్కోవడము, బలాత్కారముగా యొాడ్చి పనిలో వేసుకోవడము. they put his cart in * వాడి బండిని వెట్టికి పట్టినారు. they put his services in * వాడ్ని వెట్టికి పట్టినారు. every ship was put in * వొక వాడ అయినా పూరికే వుండలేదు. all his ingenuity was put in * to discover this దీన్ని కనుక్కోవడానకు వాడి అంతఃకరణ శక్తి చూపినాడు. a * was made for ten bullocks పదియెడ్లను వెట్టికి పట్టుకొని రమ్మని ఆజ్ఞ అయినది. at his * ఆయన కోరినందు మీదట, అతని ఆజ్ఞ చొప్పున. they put in * the whole of the jewels ఆ నగల నంతా యీడ్చివేసుకొన్నారు.

Requital, rĕ-qŭit'al, *n. s.* return, for any good or bad office ప్రతికారము, ప్రతిక్రియ, చెల్లు. I did this as a * for his kindness ఆయన చేశిన వుపకారమునకు నేను ప్రతిచేశినాను. a just * తగిన బహుమానము. తగినశిక్ష. he did not look upon that money as any * for his trouble తన ప్రయాసకు ఆ రూకలను వొక బహుమానముగా యెంచలేదు.

To Requite, rĕ-qŭite', *v. a.* to retaliate good or ill ప్రతికి ప్రతిచేసుట, యీడుకు యీడు చేసుట.

To Rescind, rĕ-sind', *v. a.* కొట్టివేసుట, కోశివేసుట. they *ed the rule ఆ చట్టమును కొట్టివేశినారు.

Rescinded, *adj.* కొట్టివేయబడ్డ, కోశివేయబడ్డ.

Rescission, rĕ-sizh'on, *n. s.* కొట్టివేయడము, కోశివేయడము. after the * of this law ఈ చట్టమును కొట్టివేశిన తర్వాత.

Rescissory, *adj.* abrogatory నిషేధకమైన.

Rescript, rē'script, *n. s.* ఆజ్ఞ, గురుశాసనము, రాజశాసనము.

To Rescue, res'cūe, *v. a.* కాపాడుట, తప్పించుట, రక్షించుట.

Rescue, re'cūe, *n. s.* కాపాడడము, తప్పించడము. రక్షణ. he called me to the * నన్ను వచ్చి తప్పించుమని కూకలు పెట్టినాడు. they came to the * వాడి ఆపద నివారణము చేయడమునకై వచ్చినారు.

Rescued, *adj.* నివారణము చేయబడ్డ, తప్పించబడ్డ, విడుదలచేయబడ్డ.

Research, rĕ serch', *n. s.* పరిశోధన, విచారణ, విమర్శ, వెతకడము. in his *es he found this వాడు వెతకడములో యిది దొరికినది. Asiatic *es భారతవర్ష చర్య, ఆషియా దేశములలో నానావిద్యలను గురించి చేశిన విమర్శ. a man of great * or curiosity నిండా పరిశోధకుడు.

To Reseat, *v. a.* and *v. n.* తిరిగీ కూర్చుండుట, మళ్లీ కూర్చుండబెట్టుట.

Resemblance, rĕ-śem'blanće, *n. s.* likeness పోలిక, సాదృశ్యము. do you see the * between him and his brother? వాడు, వాడితమ్ముడు వొకటే పోలికగా వున్నారు చూస్తివా. or picture పటము.

To Resemble, rĕ-śem'ble, *v. a.* పోలుట. a man who *s you నీవంటివాడొకడు, నీపోలికగా వుండే వాడొకడు. he *s your father నీతండ్రి పోలికగా వున్నాడు. this * a sword యిది కత్తివలె వున్నది. It *s leather యిది తోలువలె వున్నది, తోలు లాగున వున్నది. It *s nothing I ever saw యిటువంటిదాన్ని నే నెన్నడు చూడలేదు.

Resembling, *adj.* తుల్యమైన, సమానమైన, సాదృశ్యమైన, పోలికగావుండే. a flower * the lily తామరవంటి వొక పువ్వు. * this యిటువంటి. * that అటువంటి. * a tree చెట్టువలెవుండే.

To Resent, rĕ-śent', *v. a.* to take ill తప్పుగా యెంచుట, నేరముగా యెంచుకొనుట, తన యెడల చేసిన దౌర్జన్యమును గురించి కోపపడుట, ఆగ్రహపడుట.

If you cheat him will he not * it? వాణ్ని మోసముచేస్తే వాడికి కోపము రాదా. he did not * their insults వాండ్లు చేసిన అవమానానికి వాడు ఆగ్రహపడలేదు. as this was not a time to * those acts అందుకు యిప్పుడు మేము యేమీ అన వలసిన కాలము కాదుగనక, ఆ పనులను గురించి ఆగ్రహపడడమునకు యిది సమయము కాదుగనక.

Resentful, rė-*s*ent'fŭl, *adj.* కోపిష్ఠియైన, మండిపడే, చిరచిరలాడే.

Resentment, rė-*s*ent'ment, *n. s.* కోపము, ఆగ్రహము. క్రోధము, క్రౌర్యము.

Reservation, re*s*-er-vā'shon, *n. s.* reserve పెట్టుకోవడము, నిలుపుకోవడము. concealment of something in the mind మర్మము, కాపట్యము. he paid all the debts without * వొకటిన్ని నిలపకుండా ఋణమునంతా తీర్చివేశినాడు. mental * కాపట్యము, మనసులోని మర్మము. he produced all the accounts without * వొకటిన్ని దాచకుండా యావత్తు లెక్కలున్ను తెచ్చి యెదట పెట్టినాడు. they sold the goods without * ఆ సరుకులను వచ్చినకాడికి అమ్మివేశినారు. నిలువ లేకుండా ఆ సరుకులనంతా అమ్మివేసినారు.

To Reserve, rė-*s*erve', *v. a.* to keep in store నిలిపి పెట్టుట, సంచితముగా వుంచుట, నిలువుచేసి పెట్టుట, ఎత్తిపెట్టుట. he sold one horse and *d one వొక గుర్రాన్ని అమ్మి వొకటిని నిలుపుకొన్నాడు. he *d the grain until my return నేను వచ్చేదాకా ఆ ధాన్యమును కట్టిపెట్టినాడు. I will * the rest of the story till to-morrow కడమ కథను రేపటికి పెట్టిపెడుతాను, అనగా కడమ కథను రేపు చెప్పుతాను.

Reserve, rė-*s*erve', *n. s.* సంచితము, దాచిపెట్టినది, ఎత్తిపెట్టినది, నిలిపిపెట్టినది, కట్టిపెట్టినది. a man speaks to his enemy with * విరోధితో మర్మముగా మాట్లాడుతాడు. he spoke without * దాచకుండా చెప్పినాడు. కపటములేకుండా చెప్పినాడు. he speaks to his friend without * విహితుడితో నిష్కపటముగా మాట్లాడుతాడు. * of mind కాపట్యము. a man of * కపటి, మర్మి, పరులకు మనసు యివ్వనివాడు. the * of an army యుద్ధములో కలియక కడగా నిలిపిపెట్టిన జనము, దళము.

Reserved, rė-*s*ervd', *adj.* remaining నిలిచిన, ఎత్తిపెట్టిన, పెట్టిపెట్టిన, నిలిపిపెట్టిన. this must be * till to-morrow దాన్ని రేపటిదాకా పెట్టిపెట్ట వలసినది. he was * for another fate వాడికి వేరే చావు వున్నది గనక యీ చావు తప్పినది. modest, sullen, not frank మూతి ముడుచుకొని వుండే, పుట్టముంగివలె వుండే. she is very * అది వొకరికిన్ని మనసు యిచ్చేదికాదు, అది అంతా లోగా వున్నది.

Reservedness, *n. s.* కాపట్యము, మర్మము, పరులకు మనసు యివ్వక వుండడము.

Reservoir, re*s*-erv-wār', *n. s.* తొట్టి, తటాకము, గుంట, a * on a hill మెట్టమడుగు, దొన.

To Re-ship, *v. a.* దిగుమతి చేసిన సరుకును మళ్లీ యెగుమతి చేసుట.

Re-shipment, *n. s.* దిగుమతి చేసినదాన్నే మళ్లీయెగుమతి చేయడము,

To Reside, rė-*s*īde', *v. n.* కాపురము చేసుట, నివాసముచేసుట, వుండుట.

Residence, re*s*'i-dence, *n. s.* వాసము, నివాసము, mansion ఇల్లు, గృహము. He has his * there అక్కడ వుంటాడు. temporary * or lodging విడిది, బస. during my * there నేను అక్కడ వుండేటప్పుడు.

Residency, *n. s.* the house or duty of a foreign minister స్థానాపతి వుండే యిల్లు, ఆయన యొక్క వుద్యోగము.

Resident, re*s*'i-dent, *n. s.* నివాసి, పరదేశవాసి, కాపు, వుండేవాడు. phrase for a minister at a foreign court స్థానాపతి, వకీలు.

Residuary, rė-*s*id'ū-ar-y, *adj.* మిగిలిన, నిలవగా వుండే, అవశిష్టమైన. a * legatee కడావటికర్త, అనగా మరణ శాసనములో ఆయాసొత్తులు వారి వారికని యేర్పరచి ప్రాశీ కడమయావత్తు సొత్తు కున్ను బాధ్యుడుగా యేర్పరచబడ్డవాడు.

Residue, re*s*'i-dūe, *n. s.* అవశిష్టము, నిలువ, మిగత, శేషము. many were slain and the * fled కొన్నామంది చంపబడ్డారు, కడమవాండ్లు పారిపోయినారు, హతశేషులు పారిపోయినారు.

Residuum, *n. s.* శేషము, మిగత, నిలిచినది, పిప్పి, మష్టు, పిష్టము, గసి.

To Resign, rė-*s*īn', *v. a.* వదులుకొనుట, మానుకొనుట, విడిచిపెట్టుట, త్యజించుట, అప్పగించుట. he *ed the service ఉద్యోగమును మానుకొన్నాడు, చాలించుకొన్నాడు. I *ed the money to him

ఈ రూకలు యికను నాకు వుపయోగము లేదని వాడికి అప్పగించినాను. he *ed his breath or life చచ్చినాడు. I * myself to the will of God దేవుడిమీద భారమువేసి అన్నీ మానుకొని వున్నాను. he is quite *ed అన్నిటికి లోబడివున్నాడు, యెది వచ్చినా రానిమ్మని వున్నాడు. she *ed herself to him ఎటుచేసినా నీ భారమని వాడికి లోబడ్డది.

Resignation, reś-ig-nā'shon, *n. s.* giving up, relinquishment పరిత్యాగము, మానుకోవడము, వొప్పగింత పెట్టడము. after his * of his duty ఆ వుద్యోగమును మానుకొన్న తర్వాత, చాలించిన తర్వాత. patience సహనము. quite submission లోబడడము, లొంగడము.

Resiliency, *n. s.* elasticity లఘిమ, లాఘవము.

Resin, reś'in, *n. s.* గుగ్గిలము, సజ్జ కారము, సజ్జరసము. the * of a mango మామిడిపండుమీద చేరి గడ్డగా కట్టుకొన్న జిడి.

Resinous, reś'in-us, *adj.* గుగ్గిలసంబంధమైన.

Resipiscence, *n. s.* మళ్ళీ తెలివి తెచ్చుకోవడము. after his * వాడికి మళ్ళీ తెలివివచ్చిన తర్వాత.

To Resist, rē-śist', *v. a.* అడ్డిచేసుట, అడ్డమాడుట. ఎదురాడుట, విరోధించుట, ఆటంకముచేసుట, ప్రతిరోధముచేసుట I opposed him but I could not * him వాడితో తిరగబడి యెదిరించలేకపోతిని. I wanted to go into the house but they *ed met నేనుయింట్లోకిపోతే పోనిచ్చినారుకారు. If you * the Government you will meet with punishment అధికార్లను యెదిరిస్తే నీకు శిక్ష వచ్చును. can a child * a man? వొక మొగవాణ్ని బిడ్డ యెదిరించగలదా. this wood *s the axe ఈ కొయ్య గొడ్డలికి తెగదు, యిది గొడ్డలికి అభేద్యము. this wood *s fire ఈ కొయ్యకు నిప్పు భయము లేదు, ఈ కొయ్యను నిప్పుకూడా అంటదు. a resisting medium అడ్డముగా వుండేటిది.

Resistance, rē-śist'ance, **Resistence**, *n. s.* ఆటంకము, ఎదురు, అడ్డము, విరోధము.

Resistless, rē-śist'less. *adj.* నిరాటంకమైన, ఎదురులేని.

Resolute, reś'ō-lūte, *adj.* నిశ్చలమైన, దృఢమైన, స్థిరమైన. a * man నిబ్బరమైన వాడు.

Resolution, reś-ō-lū'shon, *n. s.* స్థైర్యము, స్థిరబుద్ధి, ధైర్యము, సాహసము. a man of * సాహసుడు, వీరుడు. an intent or plan ప్రతిజ్ఞ, నిశ్చితార్థి ప్రాయము. * of doubts సందేహ నివారణము. after the * of sugar in water బెల్లము నీళ్ళలో కరిగిపోయిన తర్వాత. after the * of bodies into smoke అవి పొగగా యెగిసిపోయిన తర్వాత.

Resolvable, rē-śolv'a-ble, **Resoluble**, reś'ō-lūble, *adj.* కరగతగిన, సాధ్యమైన, తీర్చగూడిన, విడ్చగూడిన. this question is * by this rule ఈ సూత్రముచేత యీ సందేహము తీరతగ్గది, నివారణము కాతగ్గది, విడతగ్గది.

To Resolve, rē-śolve', *v. a.* to settle a question పరిష్కరించుట, తీర్చుట, తేటపరచుట. he *d the riddle ఆ విడి కథను విడ్చినాడు. this *s nothing ఇందువల్ల వొకటీ తీరదు. this *s the question ఇందువల్ల ఆ సందేహనివారణ మవుతున్నది. to melt కరిగించుట. this *s itself into two questions ఇది రెండు విధములు అయినవి. a quarrel between two kings *s itself into a question of strength బలో రాజా వృద్ధిః. యెవడికి బలముధికమో వాడివశ మవుతున్నది. he *d on going there అక్కడికి పొయ్యేటట్టు నిశ్చయించినాడు. he *d it to powder చూర్ణముచేశినాడు, పొడిచేసినాడు. It was *d into smoke అది పొగ అయిపోయినది. are you *d? నీవు నిశ్చయించుకొన్నావా.

Resolve, rē-śolve', *n.s.* నిశ్చయము, రూఢి, నిష్కర్ష, సంకల్పము.

Resolved, *adj.* నిశ్చయించబడ్డ, తీరిన. It was * to send him వాణ్ని పంపించేదని నిశ్చయమైనది.

Resonant, reś'ō-nant, *adj.* ప్రతిధ్వనికారియైన.

To Resort, rē-śōrt', *v. n.* పోవుట, సంచరించుట, పట్టుట, అనుసరించుట, అవలంబించుట, శరణు జొచ్చుట. many * to this pagoda ఈ గుడికి బహుమంది వస్తూపోతూ వుంటారు. they *ed to another plan వేరే వొక యుక్తిని పట్టినారు. in their distress they *ed to him వారికి ఆపద వచ్చినప్పుడు వాణ్ని ఆశ్రయించినారు. many * to brandy as a medicine బహుమంది బ్రాందిని మందుగా యెత్తుకొంటారు. they *ed to violence దౌర్జన్యమునకు మొదలుపెట్టినారు.

Resort, rē-śōrt', *n. s.* గమనాగమనము. a place of great * బహుమంది వస్తూపోతూ వుండేచోటు. a place of * పదిమంది కూడేచోటు.

To Resound, re-sound', *v. a.* to echo మోగుట, వాగుట. they * his praise వాణ్ని స్తుతిచేస్తారు.

To Resound, re-sound', *v. n.* ధ్వనించుట. the sea *s సముద్రము ఘూస్తున్నది.

Resounding, *adj.* మోగే, వాగే, ధ్వనించే, దివ్యమైన ధ్వనిగల.

Resource, re-sórce', *n. s.* ఉపాయము, గతి, ఆశ్రయము, మార్గము, సాధనము, సాధకము. I am without * వాకేమిన్ని గతిలేకుండా వున్నాను. a man of no * కల్పనాశక్తి లేనివాడు.

Resourceless, *adj.* దిక్కుమాలిన, గతిమాలిన.

To Respect, re-spect', *v.a.* గౌరవము చేసుట, లక్ష్యపెట్టుట, గురించుట. this *s the army ఇది దండును గురించినది. this letter *s you ఇది నిన్ను గురించిన జాబు. this does not * you ఇది నిన్ను గురించినదికాదు. he does not * their authority వాండ్ల అధికారమును లక్ష్యపెట్టడు. not respecting his oath వాడి ప్రమాణముమీద గౌరవము వుంచక.

Respect, re-spect', *n. s.* గౌరవము, మర్యాద, ఆదరణ, లక్ష్యము. in this * ఈ విషయమునందు. in all *s అన్నివిధాల. in some *s కొన్ని విషయములలో. they did this as a mark of * గౌరవము కొరకై దీన్ని చేసినారు. they shewed him * వాణ్ని నిండా ఆదరించినారు. he never was wanting in * to them వాండ్లకు వాడు యెప్పుడున్ను అగౌరవము చేయలేదు. out of * to his father అతని తండ్రియందుండే గౌరవమునుపట్టి. *s (compliments) దండములు దీవెనలు. give my *s to your brother మీ అన్నగారికి నా దండములు చెప్పు. with * to your brother I know nothing at present నీ అన్నను గురించి యిప్పట్లో నాకు వొకటిన్ని తెలియదు. I paid him my *s ఆయన దర్శనానికి పోయినాను. that man shews no self * వాడు యోగ్యుడు కాడు, పెద్దమనిషి కాడు. * of persons Rome 2. 11. పక్షపాతము. A†. P†. పక్షపరపక్షము. H†. thou shalt not have * of persons in judgment తీర్పు చెప్పడములో నీకు పక్షపాతము కారాదు.

Respectability, *n. s.* గౌరవము, గణ్యము. a man of * పెద్దమనిషి.

Respectable, re-spect'a-ble, *adj.* గౌరవమైన, గణ్యమైన, పూజ్యమైన. a * man మర్యాదస్థుడు, పెద్దమనిషి. he obtained it by * means అది వాడికి గౌరవముగా చిక్కినది.

Respected, *adj.* పూజ్యమైన, గణ్యమైన, ఘనమైన. your * father శ్రీమాన్ మీ తండ్రిగారు. my * mother మాతృశ్రీ, తల్లిగారు. our * Governor మహారాజశ్రీ గౌనరుగారు.

Respecter, *n. s.* విచారించేవాడు. (God is no * of persons) Acts X. 35. ఈశ్వరో మనుష్యాణాం అపక్షపాతీ. దేవుడు జనులయందు పక్షపాతము కలవాడు కాడు, దేవుడికి వొకడు హెచ్చు వొకడు తక్కువ లేదు.

Respectful, re-spect'ful, *adj.* వినయముగల, వినయవిధేయముగల.

Respectfully, *adv.* వినయముగా, భయభక్తితో. I am most * your's తమ సేవకుడైన.

Respecting, *prep.* గురించి, విషయమై. * this యిందును గురించి.

Respective, re-spect'ive, *adj.* వారివారి, తమతమ, ఆయా. I went to their * houses వారివారి యిండ్లకు పోయినాను. they went to their * lodgings తమతమ బసలకు వెళ్ళిరి. their * children వారివారి బిడ్డలు. In the * villages ఆయా గ్రామములలో.

Respectively, re-spect'ive-ly, *adv.* ప్రత్యేకముగా, వేరేవేరే. they received four rupees * తలా నాలుగు రూపాయీలు ముట్టినవి. the five fingers are * known by these names as the first is the thumb &c. అయిదు వేళ్లున్ను యీ పేర్లచేత ప్రత్యేకముగా తెలుసుకోబడుతవి, యేలాగంటే మొదటిది బొట్టనవ్రేలు. he delivered their letters to them * వారివారి జాబులను వాండ్లవాండ్లకు చేర్చినాడు. the three children were * 8, 7, and 6 years old ఆ ముగ్గురు బిడ్డలు వొకడు ౮ వొకడు ౭ వొకడు ౬ యేండ్లవాండ్లుగా వుండిరి.

Respiration, res-pi-rā'shon, *n. s.* ఊపిరి, శ్వాసము.

Respiratory, *adj.* ఊపిరిని గురించిన, శ్వాస సంబంధమైన.

To Respire, re-spīre', *v.n.* ఊపిరివిడుచుట, శ్వాసము విడుచుట. we * once more ఆయొక్క బ్రతికినాము, అంతమట్టుకు యీ గండము తప్పినది.

To Respite, res'pite, *v. a.* to delay పావకాశము చేసుట, నిలిపిపెట్టుట. to delay or remit punishment యిప్పుడు శిక్ష జరిగించకుండా నిలిపిపెట్టవలసినదని ఆజ్ఞాపించుట.

Respite, res'pite, *n. s.* Pause; interval వ్యవధానము, సావకాశము. a delay or remission of punishment నర్భాగ్లీక జరిగించకుండా నిలిపిపెట్ట వలెనినదన్న ఆజ్ఞ.

Resplendence, ré-splen'dence, *n. s.* ప్రకాశము. కాంతి.

Resplendent, ré-splen'dent, *adj.* ప్రకాశమైన. కాంతిగల.

Resplendently, *adv.* ప్రకాశమానముగా, అతిశోభాయమానముగా.

To Respond, ré-spond', *v. n.* ప్రత్యుత్తరముచెప్పుట.

Respondent, ré-spon'dent, *n. s.* ప్రతివాది.

Response, ré-sponse', *n.s.* ఉత్తరము, ప్రత్యుత్తరము.

Responsibility, ré-spons-i-bil'i-ty, *n. s.* ఉత్తరవాదము, భారము. the * rests upon the security పూటబడ్డవాడు వుత్తరవాదము చేయవలెనినది, జామీనుదారుడిమీద జవాబుదారి వున్నది. I did it on his * వాని వుత్తరవాదముమీద దీన్ని నేను చేస్తిని. నేను చేసిన పనికి వుత్తరవాది వాడు. he acted on his own * మంచోచెడో తానే తల మీద వేసుకొని చేసినాడు.

Responsible, ré-spons'i-ble, *adj.* ఉత్తరవాదియైన. a security is the man who makes himself * పూటబడ్డవాడు వుత్తరవాది అవుతున్నాడు. he that is * ఉత్తరవాదిగా వుండేవాడు. I will be * for it అందుకు నేను వుత్తరవాదిని, అందుకు నేను జవాబుదారుణ్ని.

Responsive, ré-spons'ive, *adj.* ప్రత్యుత్తరమైన. they sung * వాండ్లు యెదురు పాడినారు.

Rest, rest, *n. s.* sleep నిద్ర. repose శమనము. విశ్రమము, విశ్రాంతి, విరామము, ఎడ. he was at * వాడు నిద్రపోతూ వుండినాడు. చచ్చినాడు. he took his * నిద్రపోయినాడు. at night every thing is at * రాత్రివూట అన్నీ నిశ్చలముగా వుంటవి. * house (a lodge) సత్రము. చావిడి. he is now at * వాడు యిప్పుడు నిద్రపోయినాడు, అనగా చచ్చినాడు. this sets the question at * ఇందువల్ల ఆ సందేహము నివారణమవుతున్నది. this will not set the question at * యిందువల్ల ఆ సంశయము తీరదు. he set the question at * ఆ సందేహమును తీర్చినాడు. absence of motion నిశ్చలముగా వుండడము, చలించకుండా వుండడము. quiet, peace నెమ్మది, హాయి. what we * upon (as a cushion, &c) ఆనుకొనేది మొదలైనవి. the remainder శరము, కొదవ, నిలవ, శక్కినవి, శేషము. the Bharata and the * of the Puranas భారతము మొదలైన పురాణములు. the dictionary and the * of the books నిఘంటు మొదలైన గ్రంథములు. three were drowned and the * came to shore ముగ్గురు మునిగిపోయినారు. శరమువాండ్లు గట్టుకు వచ్చి చేరినారు. the same with all the * of the country దేశముతోటి పాటుగా, లోకముతోటిపాటుగా. for the *, what he said was true మిట్టుకువాడు చెప్పినది నిజము. In Hebr. IV. 9. విశ్రామము. A†.

To Rest, rest, *v. n.* నిద్రపోవుట, విశ్రమించుట, శయనించుట, పండుకొనుట. the bees *ed upon him తేనెయీగెలు వాడిమీద వాలినవి. I *ed there ten days అక్కడ పదిదినములు నిలిచినిని. to lie dead చచ్చి పడివుండుట. It *s with you to do this దీన్ని చేయవలసిన భారము మీదే. I * your humble servant Sītārāmaya తమ సేవకుడైన సీతారామయ్య, ఇదిజాబు కడాపట వ్రాసేమాట. I * assured that he will come వాడు వస్తాడని గట్టిగా నమ్మి వుంటిని. you may * assured he will do this ఆయన దీన్ని చేసునని గట్టిగానమ్ము.

To Rest, rest, *v. a.* to place ఉంచుట, పెట్టుట, ఆనించుట. he *ed the the gun upon the branch తుపాకిని కొమ్మమీద పెట్టినాడు, ఆనించినాడు. when he *ed his eyes upon her వాడు దాని మీద కండ్లు వేసినప్పుడు. he *ed himself అడలిక తీర్చుకొన్నాడు. he let his favour * upon them వాండ్లమీద అనుగ్రహము వుంచినాడు. I lay down but I am not half *ed పండుకొన్నానుగాని సగము బడలికైనా తీరలేదు.

Restiff, res'tiff, *adj.* or restive, obstinate; stubborn మూర్ఖమైన, మొండి. this horse is * యీ గుర్రము తొందరచేస్తున్నది, మొండిచేస్తున్నది

Restituted, *adj.* కుదిరిన. after his health was * వాడికి వొళ్ళు కుదిరిన తర్వాత.

Restitution, res-ti-tū'shon, *n. s.* restoring or making good ఉత్తరవాదము చేయడము, ఈడు చేయడము. I killed that man's horse and to make * I gave him two others వాడి గుర్రాన్ని చంపినాను గనక దానికి చెల్లుగా రెండు గుర్రాలను యిచ్చినాను. If the thief is caught will he make

* ? ఆ దొంగచిక్కితేనేమి ఆ రూకలను మళ్ళీ చెల్లించ లేదా. he made * ఉత్తరవాదము చేసినాడు.

Restless, rest'less, *adj* నిద్రలేని, నిమ్మళములేని being in a fever, he was * జ్వరముగావుండి నందున వాడు నిలిచినచోట నిలవలేదు, వాడికి వడక పొందలేదు. the * flies tormented the horse నిలిచినచోట నిలవని ఈగలు గుర్రాన్ని తొందరపెట్టినవి. he passed a * night రాత్రి అంతా వాడికి నిద్రలేదు, వడక పొందలేదు.

Restlessly, *adv.* తొందరగా, నిమ్మళములేక.

Restlessness, *n. s.* తొందర, ఆయాసము, నిలిచిన చోట నిలవక వుండడము. the * caused by fever జ్వరమువల్ల వడక పొందక వుండడము. the * of a lover కామియొక్క అల్లాటము. from the * of these dogs యీ కుక్కలు నిలిచినచోట నిలవవు గనక. from the * of these leaves ఈ ఆకులు యెప్పుడూ చలిస్తూ వుంటవి గనక.

Restoration, res-tō-rā'shon, *n. s.* మళ్ళీస్థాపించడము, మళ్ళీకుదరడము. after the * of his health వాడికి వొళ్ళు కుదిరిన తర్వాత. after the king's * రాజుకు మళ్ళీ రాజ్యము వచ్చిన తర్వాత. after the * of the money ఆ రూకలు మళ్ళీ తనచేతికి వచ్చిన తర్వాత, వాడు ఆ రూకలను మళ్ళీ చెల్లించిన తర్వాత.

Restorative, rē-stōr'a-tive, *adj.* మళ్ళీ బ్రతికించే, ఆప్యాయమానమును చేసే. నేదతీర్చే. a *medicine మళ్ళీ బ్రతికించే మందు, సంజీవి.

Restorative, rē-stōr'a-tive, *n. s.* మళ్ళీ బ్రతికించే మందు. this is a * ఇది ఆప్యాయమానమునుచేసే మందు.

To Restore, rē-stōre', *v. a.* మళ్ళీయిచ్చుట, స్వస్థము చేసుట, కుదిరించుట. they *d him to power వాడికి మళ్ళీ అధికారము యిచ్చిరి. he *d the money ఆ రూకలను తిరిగీ యిచ్చినాడు. bathing *d his health స్నానముచేత వాడికి వొళ్లు కుదిరినది. this medicine *d him యీ మందు వాణ్ని బ్రతికించినది. he *d and beautified the house ఆ యింటిని చక్కచేసి శృంగారించినాడు.

Restorer, *n. s.* బాగుచేసేవాడు, కుదిరించేవాడు.

To Restrain, rē-strān', *v. a.* కట్టులోవుంచుట, కట్టులోపెట్టుట, బిగబట్టుట, అడ్డగించుట, అణచుట. he *ed his horse గుర్రాన్ని యీడ్చి పట్టినిల్పినాడు. he *ed his son కొడుకును కట్టులో వుంచినాడు. he would have gone but fear *ed him వాడు పోనుగాని భయము వాణ్ని నిలిపినది. he *ed his passions కామక్రోధాదులను అణచినాడు. he *ed his tongue మాట్లాడక నోరుమూసుకొన్నాడు. she *ed her tears యేడ్పును అణుచుకొన్నది. you must * your appetite నీవు నోరు కట్టవలసినది. he could not * his indignation వాడికి కోపము పట్టకూడక పోయినది. * yourself సహించుకో, తాళుకో, రేగవద్దు. rain *ed me from coming వాన నన్ను రానియ్యకుండా నిలిపినది.

Restrained, *adj.* అణిగిన, అణచిపట్టిన, బిగబట్టిన, కట్టులోపెట్టిన.

Restraint, rē-strānt', *n. s.* check నిర్బంధము, విరోధము, ఆటంకము, కైదు. his father's presence was a * on him తండ్రి యెదట వుండడము వాడికి వొక నిర్బంధముగా వుండినది. their presence was no * to him వాండ్లు వున్నారని వాడికి సంకోచము లేదు. they kept the prisoner under * ఆ కైదీని కయిదులో వుంచినారు, నిర్బంధములో పెట్టినారు. self * దమము, దాంతి. I saw he was under some * about this యిందున గురించి వాడు కొంచెము అజ్ఞాయించినట్టు కనుక్కొన్నాను. he spoke without * జంకు లేకుండా మాట్లాడినాడు.

To Restrict, rē-strict', *v. a.* To limit; to confine నియమముచేసుట, నిబంధనచేసుట, కట్టుచేసుట. the doctor *ed me in my diet వైద్యుడు నాకు పథ్యము పెట్టినాడు, ఆహార నియమము చేసినాడు. Johnson *s this word to one sense జాన్సన్ యీ శబ్దమునకు వొకటే అర్థము పెట్టినాడు.

Restriction, rē-stric'shon, *n. s.* కట్టు, నియమము, నిర్బంధము. this rule is to be understood with some *s యీ సూత్రమును తెలుసుకోవడములో కొన్ని నిబంధనలు కూడా వున్నవి అనగా యీ సూత్రము కొన్నిచోట్ల చెల్లదు.

Restrictive, rē-strict'ive, *adj.* that which restricts, నిర్బంధముగల, నియమముగల.

To Result, rē-ẓult', *v. n.* తీరుట, ఫలించుట, సంభవించుట. a quarrel *ed from this యిందువల్ల వొక కలహము పుట్టినది.

Result, rē-ẓult', *n. s.* ఫలము, ఫలితార్థము, తీర్పు what was the * ? యేమిగా తీరినది. this marriage had very unhappy *s యీ పెండ్లికి ఫలము

మహాత్మ్యైన సౌభాగ్యముగా పరిణమించినది. the * of this was very happy యిందువల్ల సుఖము సంభవించినది. this is the * of telling lies అబద్ధాలు ఆడడమునకు యిదే ఫలము.

To Resume, re-sūme', *v. a.* To take back మళ్లీ పుచ్చుకొనుట. he *d the land ఆ నేలను కట్టుకొన్నాడు జప్తి చేసుకొన్నాడు. he *d his seat మళ్లీ కూర్చున్నాడు. he *d the bond when it was paid రూకలు చెల్లించి ఆ పత్రాన్ని మళ్లీ తీసుకొన్నాడు. to begin again మళ్లీ ఆరంభించుట. he *d his discourse or he *d the subject తిరిగీ అందును గురించి మాట్లాడ సాగినాడు. they *d the trade మళ్లీ ఆవర్తకానికి మొదలు పెట్టిరి.

Resumé, *n. s.* (or Summary : French) సంక్షేపము.

Resumed, *adj.* మళ్లీపుచ్చుకొన్న. మళ్లీఆరంభించిన. జప్తిచేయబడ్డ. a * estate జప్తిలో వుండే సంస్థానము.

Resumption, re-sum'shon, *n. s.* the act of taking back మళ్లీ పుచ్చుకోవడము. పునర్గ్రహణము. the act of beginning again మళ్లీ మొదలు పెట్టడము. ఆరంభించడము. sequestration జప్తి.

Resurrection, rez-ur-rec'shon, *n.s.* తిరిగీ లేవడము. C. P. G. పునరుత్థానము H. శ్మశానోత్థానం A† మృతకోత్థానం (Roman Catholic version) The day of * ఉత్థానదివసం.

A Resurrectionist or Resurrection man, *n. s* పాతి పెట్టిన పీనుగలను తవ్వి అమ్మేవాడు. See Ann. Reg. 1776. p. [129.]

To Resuscitate, re-sus'ci-tāte, *v. a.* మళ్లీ బ్రతికించుట.

Resuscitation, re-sus-ci-tā'shon, *n. s.* the bringing back to life, మళ్లీ ప్రాణము వచ్చేటట్టు చేయడము.

Resuscitative, *adj.* మళ్లీ బ్రతికించే. during the * process మళ్లీ బ్రతికించేపని జరుగుతూ వుండగా. Ann. Reg. 1805. Chr. 860.

To Retail, re-tāl', *v. a.* to sell in small quantities చిల్లరగా మారుబేరము చేసుట. చిల్లరగా అమ్ముట. he *ed the story తాను విన్న కథను చెప్పినాడు.

Retail, re-tāl', *n. s.* చిల్లరబేరము. చిల్లరగాచేసే మారుబేరము. a * shop చిల్లర అంగడి. a * shopkeeper చిల్లర అంగడివాడు, మారుబేరానికి కాని అమ్మే చిల్లర అంగడివాడు.

Retailer, *n. s.* he who sells in small quantities చిల్లరబేరగాడు. చిల్లరగా అమ్మేవాడు. the * of this story యీ కథ విని తిరిగీ చెప్పినవాడు.

To Retain, re-tān', *v. a.* to keep పెట్టుకొనుట. ఉంచుకొనుట ఉంచుట. నిలుపుకొనుట. you must * your hold నీవు పట్టినపట్టు విడవరాదు. this cloth *s the colour well యీగుడ్డ చాయపోదు. he did not * possession of the country పట్టిన వూరును తన స్వాధీనములో పెట్టుకోలేదు. a child's memory will not * such a long word అంత నిడుపుమాట ఆ బిడ్డ యొక్క జ్ఞాపకములో నిలవదు. he did not * the medicine on his stomach తిన్నమందు వాడి కడుపులో యిందలేదు, నిలవలేదు. he *ed ten new servants కొత్తగా పదిమంది పని వాండ్లను పెట్టుకొన్నాడు.

Retainer, re-tān'er, *n. s.* An adherent; a dependant ఆశ్రితుడు. పోష్యవర్గుడు. a * of justicel i. e. a bailiff కోర్టుసంబంధమైనవాడు. ముఖ్యముగా కోర్టు బంట్రోతు. a fee to engage counse. లాయరుకు మొదట యిచ్చే వర్తన రూకలు.

To Retake, rē-tāke', *v. a.* to take again మళ్లీ పుచ్చుకొనుట. they took the village but we retook it వాండ్లు ఆ వూరిని పట్టినారు గాని మేము మళ్లీ తీసుకొన్నాము.

To Retaliate, re-tal'yāte, *v. a.* పరికి పరిచేసుట. ప్రతికి ప్రతిచేసుట. పగదీర్చుకొనుట. కొదవతీర్చుకొనుట. he *d on them వాండ్లు చెప్పినదానికి ప్రతిచెప్పి తీర్చినాడు. why should you * ? వాడు చేసిన దుర్మార్గమునకు ప్రతిగా నీవెట్లా చేస్తివి.

Retaliation, re-tal-i-ā'shon, *n. s.* ప్రతికారము. ప్రతికిప్రతి. ఈడుకుయీడు.

Retaliatory, *adj.* ప్రతికిప్రతి. పరికిపరియైన. a * invasion వాండ్లు మాదేశము దోచుకొన్నారు గనక దానికిప్రతి మేము వాండ్ల దేశమును దోచుకొన్నాము. a * lawsuit ప్రతివ్యాజ్యము. యెదురు వ్యాజ్యము.

To Retard, re-tard', *v. a.* to hinder; to delay అటంకపరచుట, ఆలస్యంతరపరచుట. all this examination *s the work యింత విమర్శనము పనికి ఆలస్యంతరమైనది.

To Retch, rētch, *v. n.* ఓకరించుట. he *ed a great deal but he threw up little నిండా ఓకరించి

నాడు గాని వమనమైనది కొంచెమే.

Retching, *n. s.* వోకర.

Retention, rē-ten'shon, *n. s.* the act of retaining, hold పట్టు, నిలవడము. the * of these rules in the mind is not sufficient యీ సూత్రములను మనసులో నిలవడము చాలదు * of urine నీరు కట్టు. an infant has no * of urine బిడ్డ వుచ్చను నిలవ నేరదు.

Retentive, rē-ten'tive, *adj.* నిలుపుకొనే శక్తిగల. a * memory మంచిజ్ఞాపకము. ధారణశక్తి.

Retentiveness, *n. s.* పట్టు, జ్ఞాపకశక్తి.

Reticence, *n. s.* Concealment by silence మనసులో పెట్టుకొని బయిట విడవకుండా వుండడము.

Reticular, rē-tic'ū-lar, **Reticulated,** *adj.* like a net వలవలె వుండే, అల్లికవనిగా వుండే.

Reticulation, *n. s.* making like a net వలవలె చేయడము, అల్లికపని.

Reticule, or **Ridicule,** rid'i-cūle, *n. s.* దొరసానులు చేతికి తగిలించుకొనే కోలసంచి.

Retina, ret'i-na, *n. s.* కంటిగుడ్డు వడమ అద్దమువలె వుండేపొర. objects painted on the * కంటికి అగుపడే వస్తువులు.

Retinue, ret'i-nūe, *or* rē-tin'ūe, *n. s.* a suit or train పరిజనము, పరివారము.

To Retire, rētīre', *v. n.* తిప్పుకొనిపోవుట, మళ్లుకొని పోవుట, వెనుకకుపోవుట. you may * లేచిపో. the army *d దండు మళ్లుకొన్నది, తిరుక్కొన్నది. they *d into the house యింట్లోకి పోయినారు. he *d into his bed room పడకటింటికి పోయినాడు. he *d into his heart తదేకధ్యానముగా వుండినాడు. he *d from business వుద్యోగము చాలించుకొన్నాడు.

Retired, rē-tīrd', *adj.* ఏకాంతమైన, వొంటిగావుండే. a * house వొంటికొంప. a * village వొంటిగా వుండేవూరు. he lives very * వాడు నిండా యేకాంతముగా వుంటాడు.

Retiredly, *adv.* ఏకాంతముగా, వొంటిగా.

Retiredness, *n. s.* ఏకాంతము.

Retirement, rē-tīre'ment, *n. s.* living in seclusion ఏకాంతవాసము, చాలించుకోవడము. they live in * అజ్ఞాత వాసముగా వున్నారు. * from business పని చాలించుకోవడము.

Retiring, *adj.* humble, meek దీనమైన, సాత్వికమైన, సాధువైన.

Retort, rē-tŏrt', *n. s.* a censure or incivility returned ప్రతినింద, ప్రతికి ప్రతిగా చేరిన నింద, ప్రతి అమర్యాద. a glass vessel కొంగ మెడవంటి మూతిగల మందులుచేసే కుప్పె.

To Retort, rē-tŏrt', *v. n.* ప్రతికిప్రతి అనుట, తిప్పి కొట్టుట. he *ed saying you are a worse thief than me అతను నీవు దొంగ అంటే నీవు నాకంటే మరి దొంగ అని ప్రతిగా చెప్పినాడు. she *ed upon him వాడు చెప్పిన మాటనే అది తిప్పికొట్టినది.

To Retouch, rē-tuch', *v. a.* చక్కపెట్టుట, దిద్దుట. after he *ed the picture it appeared new పటము వాడు చక్కపెట్టిన తర్వాత కొత్తదిగా వుండినది.

Retouching, *n. s.* దిద్దుబాటు, సవరింపు.

To Retrace, rē-trāce', *v. a.* వచ్చిన దోవనే మళ్ళుకొనుట. he *d his foot steps వచ్చిన దోవనే మళ్లుకొన్నాడు. they *d his genealogy for a thousand years గతం వెయ్యేండ్ల పర్యంతము వాని వంశావళిని విచారించినారు. I gradually *d his father's features in his face వాని ముఖములో వాని తండ్రి పోలికను క్రమేణ కనిపెట్టినాను.

To Retract, rē-tract', *v. a.* తిప్పుకొనుట. he *ed what he first said వాడు మొదట చెప్పినదాన్ని మళ్లీ తిప్పుకొన్నాడు. I will not * what I said నేను చెప్పిన మాటను తిప్పను.

Retraction, rē-trac'shon, *n. s.* తిప్పుకోవడము. after his * of his former story ముందర చెప్పి అట్లా కాదని మళ్లీ తిప్పుకొన్న తర్వాత.

Retreat, rē-trēt', *n.s.* act of retiring పలాయనము, వెనక్కు మళ్లుకోవడము, తిప్పుకోవడము. during the * of the army ఆ దండు వెనక్కు మళ్లుకోవడములో a private place ఏకాంతస్థలము, నిర్జన ప్రదేశము. he had now no * వాడికి దాగడానకు చోటులేక పోయినది. the * of a monk ఆశ్రమము, మఠము. place of security భద్రమైన స్థలము. this hill is a * for bears యీ కొండ యెలుగ్గొడ్లకు యిరవు.

To Retreat, rē-trēt', *v. n.* to fly or retire పలాయనమవుట, తిప్పుకొని పారిపోవుట, వెనక్కు మళ్ళుకొనుట. the army *ed from Canjeveram to Madras దండు కంచిలోనుంచి చెన్నపట్నానికి మళ్ళుకొని వచ్చినది.

To Retrench, rē-trensh', *v. a.* తగ్గించుట, మట్టు

చేసుట. after he became poor he *ed his expences దరిద్రము వచ్చిన తర్వాత వ్రయమును మట్టు చేసినాడు. the judge *ed their accounts న్యాయాధిపతి వాండ్ల లెక్కలో నిండా కోసివేసినాడు. my leisure is much *ed నాకు సావకాశము నిండా తక్కువైనది.

Retrenchment, re-trensh'ment, *n. s.* తగ్గించడము, మట్టుచేయడము. even after these *s the money was not enough తలవులను మట్టుచేసినప్పటికిన్ని ఆ రూకలు చాలక పోయినవి.

Retribution, ret-ri-bū'shon, *n. s.* ప్రాయశ్చిత్తము, శిక్ష, దండన. this is a just * to you యిది నీకు కావలసినదే. యీ ప్రాయశ్చిత్తము నీకు కావలసినదే, యిది నీకు శిక్ష. a place of * చెరసాల, నరకము. this was a * to him వాండ్ల వుసురు వాడికి తాకినది. to make * ప్రాయశ్చిత్తము చేసుట.

Retributive, *adj.* శిక్షగావుండే.

To Retrieve, re-trēve', *v. a.* మళ్లీ తెచ్చుకొనుట. మళ్లీ సంపాదించుకొనుట. he *d the money ఆ రూకలను మళ్లీ రాబట్టుకొన్నాడు. he *d his time వాడు కాలమును వృధాగా పోనివ్వలేదు. he *d his character పోయిన మానమును మళ్లీ వచ్చేటట్టు చేసుకొన్నాడు, తిరిగీ పెద్దమనిషి అనే పేరును సంపాదించుకొన్నాడు.

Retrocession, ret-ro-sesh'on, *n. s.* అపసరణము, వెనకకు నడవడము.

Retrograde, ret'ro-grade, *adj.* విపరీతమైన, విరుద్ధమైన, వక్రించిన, ప్రతిగామియైన.

Retrogression, ret-ro-gresh'on, *n. s.* ప్రతిగమనము, వెనకకు నడవడము.

Retrospect, ret'ro-spect. **Retrospection**, ret-ro-spec'shon, *n. s.* పునర్విమర్శ, గతంజరిగినదాన్ని గురించిన విమర్శ.

Retrospective, ret-ro-spec'tive, *adj.* పునర్విమర్శచేసే, గతంజరిగినదాన్ని విచారించే.

Retroversed, *adj.* కోనిది క్రింటికి తిప్పబడ్డ.

To Return, re-turn', *v. a.* To give back తిరిగీ యిచ్చుట. he *ed an answer ప్రత్యుత్తరము చెప్పినాడు. he struck it but it *ed no sound దాన్ని తట్టినాడు గాని అది శబ్దించలేదు. they *ed railing for railing తిట్టినందుకు ప్రతితిట్టినారు. the rock *ed his cries వాడు అరిచిన దానికి కొండ ప్రతిధ్వని చేసినది. he *ed their salutation ప్రతి వందనముచేసినాడు. he *ed my thrust నేను పొడిచిన దానికి యెదురుగా పొడిచినాడు. he *ed my visit నేను వాడి దర్శనానికి పోయినందుకు ప్రతి వాడు నా దర్శనానికి వచ్చినాడు. he *ed evil for good వుపకారమునకు ప్రతిగా అపకారమును చేసినాడు. he *ed evil for evil అపకారమునకు ప్రతి అపకారమును చేసినాడు. * this to them దీన్ని వాండ్లకు మళ్లీ యిచ్చివెయ్యి. he *ed (I will not come) నేను రానని ప్రత్యుత్తరము చెప్పినాడు. I praised her child's beauty and she *ed the compliment నేను దాని బిడ్డను పొగిడితే అది నా బిడ్డను పొగిడినది. he set our ship on fire but we *ed the compliment వాడు మా వాడను తగలబెట్టితే మేము వాడి వాడను తగలబెట్టినాము, మేమున్ను ప్రతికి ప్రతి చేసినాము.

To Return, re-turn', *v. n.* to come or go back తిరిగివచ్చుట, మళ్లీపోవుట. he *ed home యింటికి పోయినాడు, దేశమునకు పోయినాడు. he *ed to the business మళ్లీ ఆ పనికి పూనుకొన్నాడు. he *ed to the subject తిరిగీ ప్రస్తావము చేసినాడు. when I *ed to them నేను మళ్లీ వాండ్లవద్దికి వచ్చినప్పుడు, పోయినప్పుడు. when he *ed to his senses వాడికి స్మారకము వచ్చేటప్పటికి.

Return, re-turn', *n. s.* తిరిగీ రావడము, తిరిగీ పోవడము. after his * మళ్లీవచ్చిన తర్వాత. తిరిగీ పోయిన తర్వాత. before his * వాడు మళ్లీ రాకమునుపే. I heard of his * వాడు మళ్లీ వచ్చినాడని విన్నాను. this was the * they made for his kindness వాడు చేసిన వుపకారానికి వాండ్లు ప్రతిచేసినది యిది. on their * home వాండ్లు దేశానికి వచ్చిచేరి నందుమీదట, యింటికివచ్చి చేరినందుమీదట. on his *from his journey వాడు పోయిన ప్రయాణము వచ్చిచేరిన తర్వాత. they exported silks and the *s were cottons పట్టుబట్టలు పంపించి దానికి ప్రతి నూలుబట్టలు తెప్పించుకొన్నారు. the * of the fever మరలపాటు. in * for his kindness వాడు చేసిన వుపకారమునకు ప్రతిగా. a kind of account వొకవిధమైన లెక్క.

Reunion, re-ūn'yon, *n.s.* (cant for a party) విందు. cohesion or concord సంధి, సమాధానము. after their * వాండ్లు మళ్లీ సమాధానపడ్డ తర్వాత.

To Reunite, re-ū-nīte', *v. a.* సంధిచేసుట, తిరిగీ కూర్చుట. after the bones were *d ఆ యెముక

కలు మళ్లీ కూడిన తర్వాత.

To Reunite, rē-ū-nīte′, *v. n.* మళ్లీ చేరుట, మళ్లీ సంధించుట, కూడుట.

To Reveal, rē-vēl′, *v. a.* మర్మమును బైటచెప్పుట. బైటపెట్టుట, తెలియచేసుట. he *ed the meaning of the riddle ఆ విడికథను విప్పినాడు. time *s all things దినాల పేరట అన్ని బయిటపడుతవి. If you tell me I will never * it నాతో చెప్పితే నే నెంతమాత్రము బైటవేయను.

Revealed, *adj.* బైటపెట్టిన, బాహిరంగముచేయబడ్డ. a certain thing was * to him బైవాధీనము వాడికి నొకటి తెలిసినది. the * word i. e. the Bible బైబిలు గ్రంథము.

To Revel, rev′el, *v. n.* to feast with loose and clamorous merriment యథేష్టముగా తిని తాగి తుళ్ళుట, విందులో తిని వుల్లసించుట.

Revel, rē-vel′, *n. s.* a feast with loose and noisy jollity తిని తాగి అరుస్తూ తుళ్ళడము, విందులో తిని వుల్లాసముగా వుండడము. Krishna's *s కృష్ణ లీలలు. * rout (Johnson) అల్లరిమూక.

Revelation, rev-ēlā′shon, *n. s.* బైటపెట్టడము. తెలియచేయడము, ప్రకటనచేయడము. the book of *s ప్రకాశిత భవిష్యద్వాక్యము, ప్రకటనము, ప్రత్యక్షపుస్తకములు A† &c.

Reveller, rev′el-lĕr, *n. s.* తిని తాగి తుళ్ళేవాడు.

Revelling, *n. s.* loose jollity తిని తాగి తుళ్ళడము.

Revelry, rev′el-ry, *n. s.* loose jollity తిని తాగి తుళ్ళడము.

To Revenge, rē-venğe′, *v. a.* పగతీర్చుకొనుట, చలము సాధించుట, కసితీర్చుకొనుట. God *d me నన్ను వరచిన పాట్లకు దేవుడు వానికి శాస్తి చేసినాడు. I will * you నీవు పూరికే వుండు, నిన్ను చేసిన దానికి నేను శిక్షిస్తాను. he *d himself upon me నామీది పగ తీర్చుకొన్నాడు. they could not catch him, so they *d themselves upon his house వాణ్ని పట్టలేకపోయినారు గనక ఆ చలముకు వాని యింటిమీద చూపినారు. he did this to * himself దీన్ని చలమువల్ల చేసినాడు. he was angry with his wife and he *d himself on the child పెండ్లాము మీది కసిని బిడ్డమీద తీర్చుకొన్నాడు.

Revenge, rē-venğe′, *n. s.* చలము తీర్చుకోవడము, కసితీర్చుకోవడము, కడుపుమంట తీర్చుకోవడము, వైరశుద్ధి. he did this out of * చలముచేత దీన్ని చేసినాడు. he did good to his enemy ; this was a glorious * శత్రువుకు వుపకారము చేసినాడు, దీనికంటే వేరేచలము తీర్చుకోవలసినది లేదు. * is sweet చలము తీర్చుకోవడమే బ్రహ్మానందము. he took a cruel * కొంచెపు పనికి కొండంత చలము సాధించినాడు.

Revengeful, rē-venğe′fŭl, *adj.* క్రూరమైన, చలము పట్టిన, పగబట్టిన, కసితీర్చుకోవలెనని వుండే. the wise pardon but every fool is * తెలిసినవాండ్లు క్షమిస్తారుగాని అవివేకులు చలముపట్టుతారు. In A 2 Cor. VII. II. దండకరణేచ్ఛా A†. దండన G†.

Revengefully, *adv.* క్రూరముగా. he did this * చలముచేత దీన్ని చేసినాడు.

Revenger, *n. s.* శాస్తిచేసేవాడు. God is the * of the poor దీనులను నొప్పిస్తే దేవుడు శాస్తిచేసును.

Revenue, rev′ē-nūe, *or* rē-ven′ūe, *n. s.* income వచ్చుబడి, వరవు, వరుమానము. what is the * of this pagoda ? యీ గుడికి యేమి వచ్చుబడి. his gross * is a thousand rupees ; the clear income is about three hundred వాడి మొత్తం వచ్చుబడి వెయ్యిరూపాయలు నికరం వచ్చుబడి మున్నూరు రూపాయలు. his * is insufficient for food and clothing వాడికి వచ్చేది కూటికి గుడ్డకే చాలదు. to pay * పన్ను చెల్లించుట. a * officer i. e. a bailiff &c. సుంకపు బంట్రౌతు. the * office రాజ్యము యొక్క వచ్చుబడిని విచారించే కచ్చేరి. the * branch of the service ములికిపని, దివాణపు వచ్చుబడిని విచారించేపని.

To Reverberate, *v. a.* ప్రతిధ్వని చేసుట. the wall *d his words వాడు చెప్పిన మాటలను ఆ గోడ ప్రతిధ్వని చేసినది. the wall *d heat ఆ గోడమీది కాక విసిరినది.

Reverberating, *adj.* వెనకకు తిప్పికొట్టే. a * furnace నొకవిధమైన కొలిమి.

Reverberation, rē-ver-ber-ā′shon, *n. s.* వెనకకు తిప్పికొట్టడము. the * of sound ప్రతిధ్వని. the * of heat కాకవిసరడము.

Reverberatory, rē-ver′ber-a-tor-y, or a reverberating furnace, ఒకవిధమైన కొలిమి.

To Revere, rē-vēre′, *v. a.* ఆదరణచేసుట, సన్మానించుట, గౌరవముచేసుట, గురుత్వముచేసుట. they

* the sabbath ఆదివారమునందు వాండ్లకు గురుత్వము. he did not * his parents తల్లిదండ్రులయందు వాడికి గురుత్వము లేదు. they * this book very much యీ పుస్తకమందు వాండ్లకు నిండా గురుత్వము. a *d place మహాస్థలము, పూజ్యమైన స్థలము. he *s them వాడికి వాండ్లు పూజ్యులు. they * the Ramayanam వాండ్లకు రామాయణమందు గురుత్వము. In Mark XII. 6.

Revered, *adj.* పూజ్యమైన, గురుత్వమైన. my * mother మాతుశ్రీ, తల్లిగారు.

Reverence, rev'er-ence, *n. s.* a salutation, bow దండము. నమస్కారము. awful regard, respect, courtesy భయము, గౌరవము, గురుత్వము. his * గురువులవారు, పాదిరివారు, అయ్యవారు, ఉపాధ్యాయులు.

To Reverence, rev'er-ence, *v. a.* పూజ్యతచేసుట, గౌరవము చేసుట, గురుత్వముచేసుట. they *d him వానియందు గురుత్వము చేసినారు. he did not * the law వాడు చట్టమును లక్ష్యము చేయలేదు. in Mark XII. 6. They will * my son నాకొడుకుయందు గురుత్వము చేతురు, గౌరవముచేతురు.

Reverend, rev'er-end, *adj.* పూజ్యమైన, ఘనమైన, మహత్తైన. his * father శ్రీమాన్‌తండ్రిగారు. a * temple నిండా పూజ్యమైనగుడి, దొడ్డగుడి, మహత్తైనగుడి. a * tree మాహాత్మ్యము గల వృక్షము, దొడ్డచెట్టు. a title of the clergy as, the * Mr. Thompson పాదిరి తామసన్ దొరగారు

Reverent, rev'er-ent, **Reverential,** rev-er-en'shal. *adj.* very humble వినయముగల.

Reverently, rev'er-ent-ly, **Reverentially,** *adv.* వినయముగా.

Reverie, *n. s.* loose musing; irregular thought పరధ్యానము, దీర్ఘ చింత. I spoke to him but he was in a * and did not hear me నేను వాడితో చెప్పినాను గాని వాడు పరధ్యానముగా వుండినందున నేను చెప్పినది వాడు వినలేదు.

Reversal, rè-vers'al, *n. s.* తిప్పడము, అన్యథాచేయడము. విపరీతము, విపర్యయము. after the * of this decree యీ తీర్పును మార్చివేసిన తర్వాత.

To Reverse, rè-verse', *v. a.* తిప్పుట, మార్చుట. he *d the picture ఆ పటమును ముందు వెనకగా తిప్పినాడు, తల్లక్రిందులు చేసినాడు. he *d the decree ఆ తీర్పును మార్చినాడు. he *d the rule; instead of his being my servant he made me his servant నిబంధనను తల్లకిందులుచేసి నాకు సేవకుడుగా వుండవలసినది పోగొట్టి నన్ను తన సేవకుణ్నిగా చేసినాడు.

Reverse, rè-verse', *n. s.* the opposite side వెనకటి వక్క. on the coin there was the queen's face, and on the * there was the date ఆ నాణెముకు పైతట్టు రాణి ముఖము వుండినది, వెనకటితట్టు సంవత్సరము వుండినది. vicissitude విపరీతము, విపర్యయము, వ్యత్యయము. this is the * of what he said వాడు చెప్పినదానికి యిది విరుద్ధము, వ్యత్యయము. he met with many *s వాడికి అనేక దౌర్భాగ్యములు సంభవించినవి. the contrary విరుద్ధము. విరోధము.

Reversed, *adj.* వెనకముందైన, తల్లకిందులుచేయబడ్డ, విపరీతమైన. he read the alphabet in * order ఆ అక్షరములను కొన మొదలుపెట్టి చదివినాడు, తల్లకిందులుగా చదివినాడు.

Reversion, rè-ver'shon, *n. s.* బాధ్యత అనగా వుండేవాడు పోయినతర్వాత రావలసిన బాధ్యత, సొత్తులు మొదలైన వాటికి యిప్పట్లో కర్తగా వుండేవాడు పోయినందుమీదట వచ్చే బాధ్యత పరావృత్తి. I have the * of that post ఆ వుద్యోగములో వుండేవాడు పోగానే ఆ పని నాకు రావలసిన బాధ్యత వున్నది.

Reversionary, rè-ver'shon-ar-y, *adj.* to be enjoyed in succession ఉత్తరోత్తరమైన, అవతలి. he has a * right to the land వేరేకర్తలు లేనిపక్షమందు వానికి ఆ నేలకు బాధ్యత కలిగి వున్నది.

To Revert, rè-vert', *v. n.* to return మళ్ళుట. when he *ed to the subject వాడు మళ్లీ ఆ ప్రస్తావము చేసినప్పుడు. the estate *ed to him వేరేకర్తలు లేక ఆ సొత్తు వాడికిపోయి చేరినది. If the son dies without heirs his wealth *s to the father సంతులేక చచ్చిన కొడుకు యొక్క సొత్తు తండ్రిని చెందుతున్నది. the land *ed to the Government ఆ నేల సర్కారు కలిసిపోయినది.

Reverted, *adj.* turned తిప్పబడ్డ, మళ్ళించబడ్డ.

Revery, rev'er-y, See Reverie.

To Review, rè-vū', *v. a.* to examine again విచారించుట, పునర్విమర్శచేసుట, వుండచూచుకొనుట, పరిచూచుట. when he *ed his conduct తాను చేసిన పనిని తానే యోచించుకొన్నప్పుడు. the general

*ed the troops సేనాపతి ఆ దండును యథాక్రీతిగా వుండ చూచుకొన్నాడు.

Review, ré-vū', *n. s.* పునర్విమర్శ, పునర్విచారణ. a * of an army దండును యథాక్రీతిగా వుండ చూచుకోవడము. * of a book వొక గ్రంథములో వుండే దోషాదోషములను విమర్శించి వ్రాసిన గ్రంథము.

Reviewer, *n. s.* విచారించేవాడు. విమర్శచేసేవాడు. the * of a book వొక గ్రంథములో వుండే సారాసార వివేచనచేసి ఆ సంగతిని వ్రాసేవాడు.

To Revile, ré-vīle', *v. a.* తిట్టుట, తిరస్కారము చేసుట, దూషించుట.

Reviling, *n. s.* తిట్లు, దూషణ, తిరస్కారము.

Revisal, ré-vīs'al, *n.s.* పునర్విమర్శ. తిరిగీ విచారించినది.

To Revise, ré-vīse', *v. a.* పునర్విమర్శచేసుట, సరిచూచుట.

Revise, ré-vīse', *n. s.* a second proof of a printed sheet వొకసారి దిద్దిమళ్లీ అచ్చువేసిన కాకితము.

Revision, ré-vizh'on, *n. s.* పునర్విమర్శ. సరిచూడడము.

To Revisit, ré-vis'it *v. a* మళ్లీ దర్శనము చేసుట.

Revival, ré-vīv'al, *n. s.* return to life మళ్లీ ప్రాణము రావడము. after the * of trade వర్తకము మళ్లీ బాగుపడ్డ తర్వాత.

To Revive, ré-vīve', *v. n.* మళ్ళీ ప్రాణమువచ్చుట. she *d దానికి మళ్లీ ప్రాణము వచ్చినది, స్మారకము వచ్చినది.

To Revive, ré-vīve', *v. a.* ప్రతిశించుట. తిరిగీ వూపిరి వచ్చేటట్టు చేసుట. this *d their spirits యిందువల్ల వాండ్లకు మళ్లీ ధైర్యము వచ్చినది. ప్రాణము వచ్చినది. he *d the discussion ఆ వ్యాజ్యాన్ని మళ్లీ కలగచేసినాడు.

Revivification, *n. s.* మళ్లీ ప్రాణము వచ్చేటట్టు చేయడము, మళ్లీ ధైర్యము వచ్చేటట్టు చేయడము.

Revocable, rev'ó-cable, *adj.* that which can be recalled. కొట్టివేయతగ్గ.

Revocation, rev-ó-cā'shon, *n. s.* కొట్టివేయడము after the * of this order ఆ వుత్తరువును కొట్టివేసిన తర్వాత.

To Revoke, ré-vōke', *v. a.* కొట్టుట, కోసివేసుట he *ed his order చేసిన వుత్తరువును కొట్టివేసినాడు.

Revoked, *adj.* కొట్టివేయబడ్డ.

To Revolt, ré-vōlt', *v. n.* తిరస్కరించుట, తిరగబడుట. the troops *ed ఆ దండు తిరగబడ్డది.

Revolt, ré-vōlt', *n.s.* తిరగబడడము, యెదిరించడము.

Revolted, *adj.* that is disobedient తిరగబడ్డ, యెదిరించిన.

Revolting, *adj.* that is shocking, disgusting అసహ్యమైన, చీదరైన, అఘోరమైన. * conduct అసహ్యమైనపని, నలుగురు ఛీ అనేపని.

Revolution, rev-ó-lū'shon, *n.s.* turning తిరగడము, చుట్టడము, భ్రమణము. the wheel made three hundred *s ఆ చక్రము మున్నూరుమాట్లు తిరిగినది. the * of a planet గ్రహగతి. change మారడము. a change in the goverament ప్రభుత్వము మారడము. this made a complete * in his mind యిందువల్ల వాడి మనసు శుద్ధముగా తిరిగినది. the fall of Seringapatam made a * in the Mysore country శ్రీరంగపట్టణము పోవడముతో మైసూరు దేశపు ప్రభుత్వము తల్లక్రిందులైనది.

Revolutionary, *adj.* originating in a revolution; a word which the French democrats formed, and usually coupled with the most execrable actions. (Todd) రాజ్యములో కలహాముచేసే. రాజ్యమును తల్లక్రిందులు చేయవలెననే.

Revolutionist, *n.s.* a rebel రాజుమీద తిరగబడ్డవాడు, రాజనేమాట కూడదనేవాడు.

To Revolutionize, *v. a.* to change entirely తల్లక్రిందులుచేసుట. they *d the country ఆదేశమును తల్లక్రిందులు చేసినారు. this completely *d the art of shipping ఆ గ్రంథము పుట్టినందున వాడ వ్యవహారము యావత్తు చెడి వేరే వొకతీరు అయినది.

To Revolve, ré-volve', *v. n.* to turn round తిరుగుట, చుట్టుట. when the wheel *s చక్రము తిరుగుతూ వుండేటప్పుడు. at every revolving hour గడియగడియకు. In each revolving year ప్రతి సంవత్సరము.

To Revolve, ré-volve', *v. a.* to consider; to meditate on చింతించుట తలపోసుట.

Revulsion, ré-vul'shon, *n. s.* turning or diverting వైపరీత్యము. this made a complete * in his mind యిందువల్ల వాడిబుద్ధి వేరే అయిపోయినది.

To Reward, ré-wārd', *v. a.* బహుమానము చేసుట, బహుమాన మిచ్చుట. they *ed him with a book

వాడికి వొకవు ప్రకము బహుమానము మిచ్చినారు. he *ed my kindness with treachery నేను చేసిన వుపకారమునకు అపకారము చేసినాడు.

Reward, rē-wârd', *n.s.* బహుమానము, ప్రతిఫలము. he received his * వాడికి బహుమానము అయినది. అనగా వాడు చేసిన మంచిపనికి మంచి, చెడుపనికి చెడు వాడికి ప్రాప్తమైనది.

Rewarded, *adj.* బహుమానము చేయబడ్డ. బహుమానము పొందిన

Reynard, *n. s.* the proper name for a fox కోతికి తిమ్మడు అన్నట్టు నీతికథలలో నక్కకు పెట్టబడ్డ పేరు.

Rhadamanthus, *n. s.* ఇది యముడికి వొక పేరు, యముడు, యమధర్మరాజు.

Rhapsodical, *adj.* విపరీతమైన, తలాతోకాలేని. a * poem తలాతోకాలేని కావ్యము.

Rhapsodist, rap'sō-dist, *n. s.* One who recites or sings rhapsodies, or compositions, for a livelihood; one who makes and repeats extempore verses. One who writes without regular dependence of one part upon another (Todd) పాడేవాడు, చదివేవాడు, వొకటితో వొకటి సంబంధము లేకుండా వుండే శ్లోకములు చెప్పేవాడు, తలాతోకా లేకుండా వ్రాసేవాడు.

To Rhapsodize, *v. n.* or *v. a.* తలాతోకా లేక వొక కావ్యమును చెప్పుట.

Rhapsody, rap'sō-dy, *n. s.* తలాతోకా లేకుండా వుండే ప్రబంధము.

Rhatany, *n. s.* ఒక మూలికె.

Rhetorical, rē-tor'ic-al, *adj.* అలంకార శాస్త్ర సంబంధమైన, అలంకార సంబంధమైన. * language ఉత్ప్రేక్షవుపమ మొదలైనవి.

Rhetorically, rē-tor'ic-al-ly, *adv.* అలంకారముగా, చాతుర్యముగా, బంధముగా. he * compares the king to a mountain వాడు అలంకారముగా రాజును పర్వతముతో పోల్చినాడు.

Rhetorician, ret-ō-rish'an, *n. s.* అలంకారికుడు, అలంకార శాస్త్రము తెలిసినవాడు.

Rhetorick, *n. s.* అలంకారము, అలంకార శాస్త్రము, వాక్చాతుర్యము. she tried the various kinds of female * ఆడవాండ్లకు వుండే చాతుర్యముల నంతాచేసి చూచినది. ఆడువాండ్లకు వున్ని వగలు కద్దో వాటినంతా చేసినది.

Rheum, rūm, *n. s.* of the eye పుసి. of the nose చీమిడి.

Rheumatic, rū-mat'ic, *adj.* వాయువు సంబంధమైన. * pains వాతనొప్పులు, వాతశూల

Rheumatism, rūm'a-tiśm, *n. s.* వాయువు * in the joints కీళ్లవాయువు.

Rheumy, rūm'y, *adj.* వాత సంబంధమైన.

Rhinoceros, rȳ-nos'ē-ros, *n. s.* ఖడ్గమృగము. ఇది అడవిలో వుండే చిన్న యేనుగవంటిది, దీనికి ముక్కుమీద వొకకొమ్ము వుంటున్నది, అడివి దున్నపోతు కన్న పెద్దది. "It is a solitary animal; nor at any time does the male live in the society of the female" (Francis Bu. Hamilt. E. Ind. 3. 574.) Hence the Telugu name is వొంటికి గాడు.

Rhododendron, *n. s.* వొకవిధమైన పుష్పవృక్షము. the oleander or rose-bay గన్నేరుచెట్టు.

Rhodomontade, *n. s.* అనర్థకమైన ఆత్మశ్లాఘనము, పిచ్చిగర్వము, బంభాలు నరకడము.

Rhomb, rumb, *n.s.* a lozenge మాదీఫలపుపట్టెయొక్క గాని డైమను యొక్కగాని ఆకారము.

Rhomboid, rum'bôid, **Rhomboidical,** *adj.* మాదీఫల పట్టె ఆకారముగా వుండే. "The island of Ireland is of a rhomboidical shape" (Encyclopedia.) అయిరులాండనే దీవి మాదీఫలపట్టె ఆకారముగా వున్నది.

Rhubarb, rû'barb, *n. s.* వొకవిధమైనచెట్టు. దీని చెక్కతో చేసిన భేదిఅయ్యే మందును రేవల్ చిన్ని అంటారు. See Madras Journal, Oct. 1836. p. 422.

Rhyme, rȳme, *n.s.* ఇంగ్లీషు పద్యముల ప్రతివాక్యము యొక్క కొనలోనున్న వొకపాదములో వచ్చిన అక్షరమే మళ్లీమళ్లీ రావడము, అనగా "With grateful hearts the past we own, The future, all to us unknown, We to thy guardian care commit, And peaceful leave before thy feet." యిందులో వుండే rhymes, own, known, commit, feet అనే మాటలే. * in Sanscrit verse అంత్య నియమము. పరిపతతి పయోనిధౌ పతంగః, సరసిరు హాముదరేషు మత్తభృంగః. ఉపవనతరు కోటరే విహంగః, యువతిజనేషు శనైశ్శనైరనంగః. In Telugu Poetry there are two kinds of *, one is called యతి and the other is called ప్రాస.

he spoke without * or reason తలాతోక లేక మాట్లాడినాడు. ఆలోచన లేకుండా మాట్లాడినాడు.

To Rhyme, rÿme, *v. n.* ప్రాసచెల్లుట, ప్రాసకలిగి వుండుట. the word night *s to the word light లై టులనే శబ్దమునకున్ను నై టులనే శబ్దమునకున్ను ప్రాసచెల్లుతున్నది. to write poetry కావ్యము చెప్పుట.

Rhymer, Rhymester, *n. s.* a word of contempt for a poet కుకవి.

Rhythm, rythm, *n. s.* Metre ; verse : numbers. ఛందము.

Rhythmical, ryth'mi-cal, *adj.* harmonical ; having one sound proportioned to another ఛందోవిశిష్టమైన, ఛందోబద్ధమైన.

Rial, Ryal, Real, *n. s.* (a coin) వొక నాణెము.

Rib, rib, *n. s.* పక్కయెముక. the horse kicked him and broke his *s గుర్రము తన్ని వాని పక్క యెముకలు విరిగినవి. the *s in a leaf ఆకులో వుండే నరాలు. a low word for a wife భార్య, యిది నీచమాట. he smote him under the fifth * వాణ్ని డొక్కలో పొడిచినాడు. See Adam Clarke on 2 Sam. XX. 10.

Ribald, rib'ald, *n. s.* పోకిరి, తుంటవాడు.

Ribald, rib'ald, *adj.* base ; mean పోకిరి, తుంట.

Ribaldry, rib'ald-ry, *n. s.* పోకిరితనము, తుంట మాటలు.

Riband, rib'an, *n. s.* or ribbon నాడా. shoe * జోళ్ళకు కట్టే నల్లనాడా. the sail was torn to ribbons వాడ వాడ పేలికలు అయిపోయినది. he gained the * రాజసన్మానము పొందినాడు.

Ribbed, ribbd, *adj.* గుమ్మడికాయవలె బద్దలు బద్దలుగా యేర్పడి వుండే. the pumpkin is * గుమ్మడి కాయమీద పక్కయెముకలవలె బద్దలు బద్దలుగా యేర్పడి వుంటున్నది.

Ribbon, rib'bon, *n. s.* See Riband నాడా.

To Ribroast, *v. n.* (Johnson) వులుముట, బాదుట, పూజలిచ్చుట.

Rice, rïce, *n. s.* clear from the husk బియ్యము. * in the husk ధాన్యము. raw * పచ్చిబియ్యము. raw * coloured with saffron అక్షతలు, అక్షంతలు. boiled * అన్నము. burnt * మాడు. malted * వుప్పుడుబియ్యము. washings of * కడుగు. various fine kinds of * are called మురారిజల్లి రాజనాలు, శ్రీరామభోగాలు. &c.

Rice-field, *n. s.* మడి, వరిపొలము.

Rice-milk, *n. s.* పాయసము, పరమాన్నము.

Rich, rich, *adj.* wealthy ఐశ్వర్యముగల. a * man భాగ్యవంతుడు, కలిగినవాడు, ఐశ్వర్యవంతుడు. * people కలిగినవాండ్లు. in * abundance విస్తారముగా, యథేష్టముగా. as a Dives, or wicked man సుఖవాసియైన, సుఖప్రాణియైన. * food సుభోజనము. * milk వెన్న అయ్యేపాలు. a *shawl నిండాబుట్టాలుగల శాలువ. a * dress జరిభైన వుడుపు. a * soil సత్తువగలభూమి. a * blue మంచినీలవర్ణము. a * description దివ్యమైన వర్ణన. a * story సరసమైన కథ. * in herds పశువులుగల. he is * in good works వాడు తపోధనుడు, పుణ్యవంతుడు. this isle is * in antiquities యీ దీవిలో పూర్వకాలపు గుడిగోపురాలు మొదలైన గురుతులు కావా వున్నవి. he took her for richer or poorer దాన్ని నయనష్టాలకు బాధ్యురాలుగా పెండ్లాడినాడు.

Riches, rich'ěs, *n. s.* కలిమి, భాగ్యము, ధనము. what is the good of * after death చచ్చిన తర్వాత భాగ్య మెందుకు. through the * of his mercy ఆయనయొక్క విశేష కటాక్షమువల్ల.

Richly, rich'ly, *adv.* దివ్యముగా. this bird, this insect, or this snake is * coloured దీని వన్నె దివ్యముగా ఉన్నది. he * deserves this దీనికి వాడు నిండా అర్హుడుగా ఉన్నాడు, పాత్రుడుగా వున్నాడు.

Richness, rich'ness, *n. s* అతిశయము, ఆధిక్యము. from the * of the colour వన్నె దివ్యమైనది గనక. from the * of the taste మాధుర్యాతిశయమువల్ల. from the * of the soil భూసారమువల్ల.

Rick, rick, *n. s.* a pile of corn or hay టివె, చిన్న వామి.

Rickets, rick'ets, *n. s.* a distemper in children మూతి కడుపు వూడుకొని కాళ్లుచేతులు యీచుకొని కీళ్లు కదుములు కట్టుకొనే రోగము, యీ రోగము తొమ్మిది నెలలకుపైన రెండేండ్లకులోగా తగిలి అవతల కుదిరినా దానివల్లవుట్టే నిస్సత్తువ చచ్చేదాకా తీరదు.

Rickety, rick'et-y, *adj.* దుర్బలమైన, నిస్సారమైన. a * bed మంచపుకుక్కి.

Rid, rid, *past tense* of Ride సవారి వెళ్ళిన. he * there గుర్రమెక్కి అక్కడికిపోయినాడు.

To Rid, rid, *v. a.* నివృత్తిచేసుట, విడిపించుట, విడదల చేసుట. I will *you of this debt నీ ఈ ఋణ విమోచనము చేస్తాను. he beat the bed to * it of bugs నల్లులు పోవడమునకై మంచాన్ని కొట్టినాడు. I wish I could * you of telling lies నిన్ను అబద్ధాలాడకుండా యెట్లా చేయగలనో కానో. he *ded them of their sins వాండ్ల పాపములను నివృత్తిచేసినాడు, పోగొట్టినాడు. this will * you of going there యిందువల్ల నీవు అక్కడికి పోవడము మాన్పును. I am not quite * of the fever ఆ జ్వరము యింకా శుద్ధముగా తీయలేదు. to * the book of worms he put it in the sun పురుగులు పోవడానకై ఆ పుస్తకాన్ని యెండలో పెట్టినాడు. I cannot get * of musquitoes యీ దోమల వుపద్రవము మాన్పుకోలేను. I did this to get * of him వాడిన్ని నివృత్తి చేసుకోవడానకై యీ పనిని చేసినాను.

Riddance, rid'dance, *n. s.* నివృత్తి, నివారణము, విమోచనము, విడుదల. he made a clear * of the book ఆ పుస్తకాలు తుట్రమరలేకుండా చేసినాడు.

Ridden, ridden, *past participle* of Ride సవారెక్కిపోయిన. after he had * a mile గుర్రమెక్కి గడియదూరము పోయినతర్వాత.

Riddle, rid'dle, *n. s.* a puzzle విడికథ. i. e. మిద్దెమీద మిరపచెట్టు నీళ్లులేక యెండిపోయెను, అనగా దీపము. his letter is a complete * వాడి జాబు యొక్క భావము యెంతమాత్రము తెలియదు. a sieve జల్లెడ.

To Riddle, rid'dle, *v. a.* విప్పుట, విడికథను విప్పుట. can you * me this? దీని భావము నాకు చెప్పగలవా. this corn is not properly *d దీన్ని బాగా జల్లించి చక్కపెట్టలేదు. the board was *d full of holes ఆ పలక లో జల్లెడ కంతలుబడ్డవి.

To Ride, ride, *v. n.* to travel on horseback, to travel in a vehicle; to be borne గుర్రము మొదలైన వాహన మెక్కి వెళ్ళుట. the boy rode upon a stick ఆ పిల్లకాయ కర్రగుర్రముమీద సవారిచేసినాడు. he rode to town సవారెక్కి పట్నానికి వెళ్ళినాడు. he let the child ride upon his shoulder ఆ బిడ్డను భుజముమీద కూర్చుండబెట్టుకొన్నాడు. to * on horseback గుర్రమెక్కిపోవుట. he rode at me గుర్రాన్ని నా మీద విడిచినాడు. to * in a palankeen పల్లకెక్కిపోవుట, పల్లకిలోపోవుట. he rode in a carriage బండెక్కిపోయినాడు. he rode away వాడు సవారెక్కిపోయెను. he rode round the hill గుర్రమెక్కి ఆ కొండను చుట్టుకొని వచ్చినాడు. (regarding vessels it means standing still) the ship rode out the storm ఆ గాలికి వాడలంగరు వేసినది వేసినట్టే వుండినది, కదలకుండా వుండినది. the ships * at anchor ఆ వాడలు లంగరువేసి వున్నవి.

To Ride, ride, *v. a.* సవారిచేసుట, యెక్కిపోవుట. he *s an elephant యేనుగసవారి చేస్తాడు. he rode my horse నాగుర్రాన్ని సవారిచేసినాడు, నా గుర్రమెక్కి పోయినాడు. he rode ten miles గుర్రమెక్కి ఆమడ దూరము పోయినాడు. he taught the boy to * the high horse ఆ పిల్లకాయకు గుర్రపుసవారి నేర్పినాడు. he rode the high horse వాడు నిండా గర్వించి వున్నాడు. they are priest-ridden వీండ్లు గురు చెట్లా ఆడిస్తే అట్లా ఆడేవాండ్లు. వీండ్లను గురువు పశువులవలె ఆడిస్తాడు.

Ride, ride, *n. s.* సవారి, వాహనమెక్కిపోవడము. there is a * round the hill ఆ కొండచుట్టూ గుర్రమెక్కి పోవడానికి దారి వున్నది. he took a * వాహనమెక్కి పోయినాడు.

Rider, *n. s.* రౌతు, గుర్రమెక్కి పొయ్యేవాడు, వాహనమెక్కి పొయ్యేవాడు. a rough * (he who breaks or teaches a horse) గుర్రమును తిప్పేవాడు, చబుకు సవారు. a supplement, additional paper ఉప గ్రంథము. messenger or traveller between merchants వర్తకులగుమాస్తా. వర్తకులువుంచే ఆయా స్థలములకు పోతూవస్తూవుండే కార్యగాడు.

Ridge, ridge, *n. s.* the top, a long elevation of land శిఖరము, కొన. on the * of the hill కొండ మీద, పర్వత శిఖరమునందు. *s in a field గనిమలు. the ground thrown up by the plough నాగేటిచాలు పక్కగావుండే గనిమ. the * of the house యింటికొప్పు, యింటిమొగడు.

Ridicule, rid'i-cule, *n. s.* ఎగతాళి, పరిహాసము, గేలి. or lady's bag (properly a *reticule*) దారపనులు చేసి తగిలించుకొనే సొగసైన సంచి.

To Ridicule, rid'i-cule, *v. a.* పరిహాసముచేసుట, ఎగతాళిచేసుట, అపహాస్యముచేసుట.

Ridiculous, ri-dic'ū-lus, *adj.* exciting laughter, odd, queer పరిహాసనమైన. ఎగతాళియైన, వికారమైన, వింతైన. a * dress వెర్రివుడుపు. a * excuse పిచ్చి సమాధానము. a * story వెర్రికథ. వెర్రిమాట. it is * to say so నీవు యిట్లా చెప్పడము పనికిరాదు.

Ridiculously, *adv.* పిచ్చిగా. వెర్రిగా.

Riding, rīd'ing, *n. s.* going on horseback &c. సవారిపోవడము, Division of a county తుక్కిడి, తాలూకా.

Rife, rīfe, *adj.* సంపూర్ణమైన, విస్తారమైన, అధికమైన, బహుళమైన., rats are * in the stable లాయములో యెలుకలు విస్తారముగా వున్నవి. the cholera was then * అప్పట్లో వాంతిభ్రాంతి అధికముగా వుండినది. the report was * that he was dead వాడు చచ్చినాడని అంతటా వదంతిగా వుండినది. this book is * with beauties యీ పుస్తకములో దివ్యమైన శ్లోకాలు నిండా వున్నవి. this account is * with mistakes యీ లెక్క తప్పుల తడకగా వున్నది.

Rifeness, *n. s.* fulness, plenty, abundance విస్తారము, ప్రాబల్యము, అధికము.

Riff-raff, *n.s.* (Johnson) అల్లరిమూక, పట్టిపోకిలుగ.

To Rifle, rīfle, *v. a.* to plunder, rob, pillage దోచుకొనుట, కొల్లబెట్టుట, అపహరించుట.

Rifle, rifle, *n. s.* or gun లోనాముగొట్టపు తుపాకి, గాడి తుపాకి, వంకల తుపాకి. a * man వంకల తుపాకివాడు.

Rift, rift, (*past participle* of Rive,) broken, split, torn చీలిన, పగిలిన, చిట్లిన.

Riftings, *n. s.* or chinks, splits కంతలు, బొందలు. బీటలు, పగుళ్లు.

Rig, rig, *n. s.* A *contemptuous* word for things or articles of dress సామాను, ఉడుపు. he never thought when he set out of running such a * వాడు బయలుదేరేటప్పుడు యింతపని సంభవించబోతున్నదని యెంచలేదు. Thus bags and briefs bonds and gowns, and other like *s సంచులు, వ్యాజ్యసారాంశములు, పత్రములు, అంగీలు మొదలైన తుక్కాముక్క.

To Rig, rig, *v. a.* to deck శృంగారించుట, అలంకరించుట, సన్నాహముచేసుట, సిద్ధముచేసుట. to fit with tackling పగ్గాలు చాపలుకట్టి సిద్ధముచేసుట. the ship was completely rigged ఆ వాడకు కావలసిన పగ్గాలు చాపలుకట్టి సిద్ధముగా వుండినది. he rigged a board on the wall as a stage for the painters వర్ణముపూసేవాండ్లు నిలిచేటందుకు మంచెగా వొక పలకను గోడకు తాళ్లతో కట్టినాడు. the tumblers rigged a pole and played on it దొమ్మరివాండ్లు వొకగడకు నాలుగుతట్లా దారాలు కట్టి బిగించి దానిమీద ఆడినారు. a square rigged vessel చౌక చాపలవాడ.

Rigadoon, rig-a-dûn,' *n. s.* a kind of brisk dance తాండవము, నాట్యము.

Rigger, *n. s.* వాడకు తాళ్లు తలుగులు తగిలించేవాడు. outrigger పసనమాను, అనగా పడవ పొర్లకుండా పడవకు కాలెడుదూరములో పక్కన బొంగులువేసి కట్టిన మాను.

Rigging, rig'ging, *n. s.* వాడ తాళ్ళు చాపలు మొదలైనవి. they were perched on the * వాండ్లు వాడ స్తంభముయొక్క తాళ్ళమీద కూర్చుండిరి. he manned the * వాడ స్తంభముయొక్క తాళ్ళమీద వాండ్లను వుండేటట్టు చేసినాడు.

Riggish, rig'gish, *adj.* ధూర్తుడైన. కొంటెైన.

Right, rīt, *adj.* ఒప్పైన, తగిన, మంచి, సరియైన, న్యాయమైన, యుక్తమైన, అర్హమైన. * conduct మంచినడక, న్యాయమైన నడక. this is not * యిది న్యాయము కాదు. this account is not * యీ లెక్క బాగావుండలేదు, సరిగ్గా వుండలేదు. you are * నీవు చెప్పినదే సరి. I do not know if it is * or wrong అది తప్పో వొప్పో నాకు తెలియదు, అది సరో సరికాదో నాకు తెలియదు. this is * యిది న్యాయమే. యిది సరే. as far as is * తగుమాత్రముగా, that is not his * name యిది వాడికి నిజమైన పేరుకాదు. the * way సరియైన దారి, క్రమమైన మార్గము. he does not know the * way to do it దాన్ని చేయడానకు వాడికి సరియైనదారి తెలియదు. he was formerly mad, he is now in his * mind వాడికి మునుపు వుండిన పిచ్చితీరి యిప్పుడు తెలివిగా వున్నాడు. he was sitting clothed and in his * mind (సవస్త్రంన చేతనం A†) చక్కగా బట్టలు తొడుగుకొని పిచ్చికళలులేక తెలివిగలవాడై కూచుకొండివుండెను. not left కుడి. the * hand కుడిచెయ్యి. on the * side కుడిప్రక్కన. he is my * hand man వాడే నాకు మంత్రి, వాడు వుంటేనేగాని నాకు యేమిన్నిని గడ

వదు, వాడు నాకు హస్తకుడు. the * hand caste కుడిచేతి వాండ్లు. he found fault with them all * and left వీడు వాడని చూడక అందరినిన్ని చీవాట్లు పెట్టినాడు. he sold all his books * and left యిది అది అని చూడక పుస్తకాలన్నిటిని అమ్మినాడు a * line చక్కనిగీత, వంకరలేని గీత. * angle or the corner of a square చతురశ్రముగా వుండెదానిలో వొక కోణము, చతురశ్రకోణము. * angle సరిమూల. a square has four * angles నలుచదరమునకు నాలుగు సరిమూలలు వున్నవి.

Right, rīt, *interj*. సరే, న్యాయమే, వాస్తవమే.

Right, rīt, *adv*. సరిగ్గా, చక్కగా, న్యాయముగా, బాగా. set it * దాన్ని సవరించు చక్కగాపెట్టు. as he thinks * వాడికి యుక్తమైనట్టు. you did * నీవు చేసినది సరే, నీవు చేసినది న్యాయమే. it is * యిది విహితమే. this is not * యిది కాదు. యిది మంచిదికాదు. it served you * యిది నీకు కావలశినదే, యిది నీకు తగినశిక్షే.

Right, rīt, *n. s.* Justice న్యాయము, ధర్మము. this is *, that is wrong యిది సరి, అది సరికాదు, యిది సుబద్ధము, అది అబద్ధము, యిది న్యాయము, అది అన్యాయము. just claim, privilege స్వతంత్రము, బాధ్యత, కర్తృత్వము. he claims payment as his * తనకు చేరవలసిన బాధ్యత వున్నదిగనక తనకు చెల్లించవలసిందంటాడు. you have no * to go to his house unless he invites you వాడు పిలిస్తేనేగాని వాడింటికి నీవు పోవడానకు స్వాతంత్ర్యములేదు. you have no * to punish him వాణ్ని దండించేటందుకు నీకేమి బాధ్యత. a child has a * to food and clothing అన్నవస్త్రములు పెట్టించుకోవడమునకు బిడ్డకు స్వాతంత్ర్యము వున్నది. a servant has a * to wages పనివానికి జీతమును అడగడమునకు స్వాతంత్ర్యము వున్నది. a father has a * to the services of a child కావలసిన పనులను బిడ్డచేత చేయించుకొనే బాధ్యత తండ్రికి వున్నది. he proved his * to the property ఆ సొత్తుయొక్క బాధ్యత తనకు వున్నదని నిరూపించినాడు. the *s of hospitality అతిథిధర్మములు. honour is the * of a king అందరివల్ల పూజించబడవలసిన బాధ్యత రాజుకు వున్నది. he who has a * to that house ఆ యింటికి బాధ్యుడు. conjugal *s వివాహధర్మము, పెండ్లివల్ల భార్యాభర్తలకు కలిగిన బాధ్యతలు. power; prerogative స్వత్వము, అధికారము. opposed to left కుడిప్రక్క he turned to the * కుడిప్రక్కకు తిరిగినాడు. I don't understand the *s of the question దాని నిజస్థితి నాకు తెలియదు. he put the books to *s ఆ పుస్తకాలను చక్కగా పెట్టినాడు. he put the house to *s ఆ యింటిని చక్కపెట్టినాడు.

To Right, rīt, *v. a.* to restore a ship to her upright position వొకవాడ మళ్లీ యథాస్థితిని కుదురుగా నిలుచుట. the ship *ed herself or the ship *ed వొరిగినవాడ మళ్లీ యెప్పటివలె సరిగ్గా నిలిచినది. he is *ed వాడు న్యాయమును పొందినాడు.

Righteous, rīt'yus, *adj*. సత్యసంధుడైన, ధర్మాత్ముడైన, న్యాయాకుడైన, న్యాయమైన. a * decision న్యాయమైనతీర్పు. a * judge న్యాయాకుడైన తీర్పరి. in the French Bible * is often translated Debonnaire i. e. merciful దయాళుడైన. thus in Ps. XXXVII. 17 where సాధు. is certainly the sense. ధార్మిక is the word in A† both here and in Prov. X. 16. &c.

Righteously, *adv*. ధర్మముగా, న్యాయముగా.

Righteousness, *n. s.* ధర్మము, న్యాయము, యథార్థము. C† పుణ్యం A† నీతి P† H† F† R† In Rom. VIII. 4. δικαίωμα ధర్మాచారము A†.

Rightful, rīt'fūl, *adj*. బాధ్యతగల, నిజమైన, న్యాయమైన he is the * owner of the house ఆ యింటికి న్యాయమైన బాధ్యుడు వాడు, నిజమైన బాధ్యుడు వాడు.

Rightfully, *adv*. న్యాయముగా, న్యాయతః. he * took the satate ఆ యాస్తిని వాడు న్యాయముగా యెత్తుకొన్నాడు, బాధ్యతకలిగి యెత్తుకొన్నాడు.

Rightly, rīt'ly, *adv*. ధర్మముగా, న్యాయముగా, నిజముగా. they call it is a dog but * it is a fox దాన్ని కుక్క అంటారుగాని అది నిజముగా నక్క.

Rigid, rij'id, *adj*. strict, exact, stiff, stern, severe ఖండితమైన, కఠినమైన, దిడ్డ. this is a * law among them యిది వారిలో వొక కఠినమైన శాసనము. he is very * వాడు నిండా కఠినుడు. as I know your * severity తమరు దిడ్డవారుగనక. * investigation ఖండితమైన విచారణ. a * ruler క్రూర శాసనికుడు. the * puritans విరక్తులు.

Rigidity, ri-jid'i-ty, **Rigidness**, rij'id-ness, *n. s.*

stiffness కాఠిన్యము, వంగకుండా వుండడము.

Rigidly, *adv.* కఠినముగా, క్రూరముగా.

Rigmarole, *n. s.* Nonsense పిచ్చికూతలు, వెర్రి మాటలు, తెలిపోనిమాటలు. Boswell's Johnson, Dec. 1759.

Rigorous, rig'or-us, *adj.* క్రూరమైన, కఠినమైన.

Rigorously, *adv.* క్రూరముగా, కఠినముగా.

Rigour, rig'ur, *n.s.* stiffness క్రౌర్యము, కాఠిన్యము, ఖండితము. a shivering with cold వణకడము. through the * of the season నిండా చలికాలముగా వుండుటవల్ల, పాడు చలికాలముగనుక.

Rill, rill, *n. s.* Small stream కాలువ, చిన్నయేరు.

Rim, rim, *n. s.* అంచు. there was a brass * round the table బల్లకచుట్టూ ఇత్తడికట్టు వేశివుండినది.

To Rince, *v. a.* నీళ్ళుపోశి కుదిలించి కడుగుట. to * the mouth పుక్కిలించుట. he *d the bottle ఆ బుడ్డిలో నీళ్లుపోశి కుదిలించి కడిగినాడు.

Rind, rīnd, *n. s* the skin of a fruit or of a tree పండ్లు ఫలాలమీదితోలు, పట్ట. the * of a green fruit చెక్కు.

Ring, ring, *n. s.* ఉంగరము. a circle మండలము, వలయము. the wedding * పెండ్లి కూతురి యెడమచేతి వుంగరపువేలిలో వేశేవుంగరము. a plain finger * ఐటువు. a toe * చుట్టు, మెట్టె. a nose * ముంగర, నత్తు, ముక్కుపోగు. the * of grass to set a pot upon చుట్టకుదురు. a wasp has *s of yellow round its body కందిరీగమీద పచ్చమళ్లు వుంటవి. a * or circle of people గుండ్రముగా నిలిచినవాండ్లు, వలయాకారముగా నిలిచినవాండ్లు. the * or boxing * జెట్టీల సమూహము. the *s of baked earth in a well వొరలు, a * well వొరలబావి. black *s worn as bracelets నల్లగాజులు. a staple * గొలుసు కొండి. a * or peal of bells సప్తస్వరములు పలికే గంటల జత. I heard a * గంటల యొక్క నాదము విన్నాను. a road that runs round చుట్టూరు వుండే దోవ. the sound of a bell నాదము, ధ్వని. the * finger అనామిక అనేవేలు. *s of hair on a horse' skin సుళ్ళు.

To Ring, ring, *v.a.* వాయించుట, గంటవాయించుట. he rung the bell గంటవాయించినాడు. he rang for a servant పనివాడు రావలసినదని గంటవాయించి నాడు. they rang it in his ears that he has suffered injustice అన్యాయమును పొందినావని వాని చెవిలో యిల్లు కట్టుకొని చెప్పినారు. what is the good of your ringing that in my ears ఆ మాటను నాతో వదేవదే యెందుకు చెప్పతావు.

To Ring, ring, *v. n.* వాగుట, మోగుట, శబ్దించుట, ధ్వనించుట. the whole town *s with this news యీ సమాచారము వూరంతా ఘోరు గొలుగుతున్నది. they laughed till the room rang again యిల్లంతా యెగిరిపొయ్యేటట్టు నవ్వినారు. the bell is ringing for church పూజగంట వాగుతున్నది. I hear the bell but it is not ringing for church గంట వింటున్నదిగాని అది పూజగంట కాదు. while their cries were still ringing in our ears వాండ్లకూతలు అప్పటికి మాకు పూరితె వింటూ వుండగా. my ears rang with astonishment దాన్ని విని నా చెవులు అడుచుకొని పోయినవి, నేను విని ఆశ్చర్యపడ్డది యింతంత కాదు.

Ring-bone, *n. s.* గుర్రపు గొరిసెకింద కట్టేకాయ. యిది గుర్రాలకు వచ్చే వొక రోగము.

Ringdove, ring'duv, *n. s.* కపోతభేదము, వొకవిధమైన పావురాయి.

Ringing, *n. s.* వాగడము, మోగడము, శబ్దించడము, ధ్వని.

Ringing-stone, *n.s.* శివశిల, కట్టితే మోగే నల్లరాయి.

Ringleader, ring'lēd-ĕr; *n. s.* మొనగాడు, దుష్టాగ్రేసరుడు, అనగా దుష్టపనులు చేశేవాండ్లకు అగ్రేసరుడు.

Ringlets, *n. s. plu.* ముంగురులు, కుంతలములు.

Ringstreaked, ring'strēkt, *adj.* చిత్రవర్ణముగల. F †. వట్టెగళుళ్ళవగళు H. † రేఖావిశిష్ట D †.

Ringworm, ring'wurm, *n. s.* చిరుగుడు, తామర.

To Rinse, rinse, *v. a.* నీళ్లుపోశి కుదిలించి కడిగి పోసుట. to * the mouth పుక్కిలించుట.

Rinsings, *n. s.* కడిగి కుమ్మరించిననీళ్ళు. * of the mouth పుక్కిలించి వుమ్మివేసిన నీళ్ళు.

Riot, rī'ot, *n. s.* అల్లరి, కలత, కలహము, రచ్చ. he ran * అల్లరిచేసినాడు, తన మనసు వచ్చినట్టు తుళ్ళి పడ్డాడు. the * act వొక అల్లరిపని జరిగే సమయములో పోలీసువారు చేసే ప్రకటన పత్రిక.

To Riot, rī'ot, *v. n.* అల్లరిపని చేసుట, రచ్చచేసుట.

Rioter, rī'ot-ĕr, *n. s.* కలహము చేసేవాడు, అల్లరిపని చేసేవాడు.

Rioting, *n. s.* అల్లరిపని; (త్రైరదవక్రం C† కశ్శి

తనము P†.)

Riotous, rī'ot-us, *adj.* అల్లరైన, తొందరైన, కల హముగా వుండే.

Riotously, *adv.* అల్లరిగా, ధూర్తతనముగా, రచ్చచేసి.

Riotousness, *n. s.* అల్లరివని, రచ్చ. రావిడి.

To Rip, rip, *v. a.* to cut open with a knife కత్తితో చీల్చుట. he ripped up the pillow తలగడను చించినాడు. they ripped up his belly వాడి పొట్టను చీల్చినారు. what is the good of ripping up old grievances? పోయిన యేడ్పును మళ్లీ యెందుకు కెళ్లగిస్తావు.

Rip, rip, *v. s.* a villain దుష్టుడు.

Ripe, rīpe, *adj.* పక్వమైన, పండిన. when the fruit is * కాయ పండినప్పుడు. a fruit nearly * దోర పండు. * mangoes మామిడిపండ్లు. the boil is * ఆ గడ్డ పండుబారినది. matters were now * for a war యుద్ధము గడియలమీద వున్నది. he is a * scholar పూర్ణాధికారి మంచి పండితుడు. over *, too * మాగిన.

To Ripen, rīpn, *v. n.* పండుట, పరిపక్వమవుట. it began to * పండబారినది.

Ripened, *adj.* పరిపక్వమైన. * wit పరిపక్వమైన బుద్ధి.

Ripeness, rīpe'ness, *n. s.* పరిపక్వము పరిపూర్ణత, పరిపాకము, పరువము, సంపూర్తి, సంపూర్ణత.

Ripening, *n. s.* పరిపక్వమయ్యే కాలము.

Ripple, rip'ple, *n. s.* తరంగములు, సన్నఅలలు. నీళ్ల కదలడము. there was not a * upon the sea గాలి లేనందున అప్పట్లో నీళ్ళు కదలకుండా వుండి నవి.

To Ripple, rip ple, *v. n.* నీళ్ళు జలజలమని పారుట.

To Rise, rīse, *v. n.* లేచుట, మొలుచుట, పుట్టుట, ఉదయమగుట. when the balloon rose పొగగుమ్మటము పైకి పొయ్యేటప్పటికి. the kite does not * ఆ గాలిపటము పైకి యెక్కడి లేదు. when the wind rose గాలి లేచేటప్పటికి. behind the house a hill *s ఆయింటి వెనక వొక కొండ వున్నది. beyond the hills, a wood *s ఆ కొండకు అవతల వొక అడవి వున్నది. the water is rising in the well బావిలో నీళ్ళు వూరుతూవున్నది. the river *s in this hill యీ కొండలో ఆ యేరు పుట్టుతున్నది. the tide is rising పోటు కాలముగా వున్నది. as soon as he rose నిద్రలేవగానే, కూర్చున్నవాడు లేవగానే. the sun rose ప్రొద్దు పొడిచినది. in consequence of this execution the whole country rose యిట్లా వురితీయ్యడమువల్ల దేశములో వుండే ప్రజలంతా తిరగబడ్డారు. when the assembly rose సభ కలిసేటప్పటికి. the price of corn rose very much ధాన్యపు వెల వింతా పొడిగినది. he rose again from the dead మళ్ళీ అవతరించినాడు, చచ్చినవాడు మళ్ళీ పుట్టినాడు. he rose in the service వుద్యోగములో అభివృద్ధి అయినాడు. the people rose against their ruler ప్రజలు రాజుమీదికి తిరగబడ్డారు. this act rose up in judgment against him యీ పనివల్ల వాడు మునుపు చేసిన దుర్మార్గము బైటపడ్డది. Paumben is a rising port పాంబెన అనే వూరు నానాటికి అభివృద్ధి అవుతున్నది. the stench rose కంపెత్తినది. when the bread rose రొట్టెపుళ్ళేటప్పటికి. they rose against us మా మీదికి లేగినారు.

Rise, rīse, *n. s.* beginning, commencement ఆరంభము. after sunrise ప్రొద్దు పొడిచిన తర్వాత. సూర్యోదయమైన తర్వాత. moonrise వెలపొడుపు, చంద్రోదయము. ascent పైకిపోవడము, పైకి యెక్కడము. the house stands on the * of the hill ఆ యిల్లు పర్వత తటమందు వున్నది. the house stands upon a small * ఆ యిల్లు వొక దిబ్బమీద వున్నది. the * of Mars కుజోదయము. increase అభివృద్ధి. the * of that family is all owing to him ఆ కుటుంబము ముందుకు వచ్చినది ఆతని పుణ్యము. from the sudden * of the water అటు క్కున నీళ్లు వుబికినందున. they took their * వాండ్లు లేచిరి. it took it's * పుట్టినది, కలిగినది. the * and fall of prices వెలహెచ్చడము, తగ్గడము. the * and progress of the affair ఆ వ్యవహారము యొక్క పూర్వోత్తరము. this gave * to a quarrel ఇందువల్ల వొక కలహము పుట్టినది. this gave * to the story యిందువల్ల ఆ కథ పుట్టినది.

Risen, *participle*, పుట్టిన, కలిగిన, లేచిన, ఉదయమైన.

Risibility, riz-i-bil'i-ty, *n. s.* నవ్వేగుణము, నవ్వే స్వభావము.

Risible, riz'i-ble, *adj.* నవ్వుటాలైన, నవ్వేటందుకు అనువైన, ఎగతాళిగా వుండే. this excited his * muscles యిందువల్ల నవ్వును పట్టలేక పోయినాడు. he had some difficulty in composing his * muscles వచ్చిన నవ్వును అణుచుకొన్నాడు.

Rising, *n. s.* ఉదయము, లేవడము. elevation of ground తిప్ప. the * of the sun సూర్యోదయము. the * of a river యేరుపుట్టడము, నదియొక్క వుత్పత్తి. * from the dead పునరుత్థానము, చచ్చిన వాడు మళ్ళీ బ్రతకడము. the * as a tumour వుండు, గడ్డ. as an insurrection కలహము. the * in the north ఉత్తర దేశములో పుట్టివుండే కలహము.

Rising, *p*|| లేచే, పుట్టే, కలిగే, ఉదయమయ్యే. a * plant పెరిగేమొక్క. a * gale పుట్టినగాలి, పొడుగుతూ వుండేగాలి. * land మెట్ట, తిప్ప. a horse * six కొంచెము తక్కువ ఆరేండ్ల గుర్రము. he is a * man వాడు కాగలవాడు, ముందుకు వచ్చేవాడు.

Risk, Risque, risk, *n. s.* Hazard; danger; chance of harm అపాయము, అపద, మోసము. he did it at an enormous * ప్రాణానికివొడ్డి దీన్ని చేసినాడు. he ran the * of killing himself వాడికి ప్రాణగండము తప్పినది. he ran the * of quarrelling with his father వాడి తండ్రితో జగడము వచ్చేగతిగా వుండి తప్పినది. In this you run no *; or, there is no * of losing the money యిందులో నీ రూకలకు భయములేదు. I will run the * వోకచెయి చూస్తాను.

To Risk, Risque, risk, *v. a.* సాహసము చేసుట, తెగించుట. he *ed ten rupees upon the dice పాచికెలలో పది రూపాయలు తెగించి పెట్టినాడు. Will you * your veracity on this assertion? యీమాట తప్పితే నీవు అబద్ధికుడవేగదా. If you * your money in the lottery you deserve to lose it లాటరిలో వేస్తే ఆ రూకలు నీది కాదు.

Rite, rīte, *n. s.* క్రియ, కర్మము, ఆగమము, ఆచారము. the marriage * వివాహము. funereal *s ఉత్తరక్రియలు. magic *s మాంత్రిక క్రియలు. sacrificial *s హోమము, యజ్ఞము మొదలైనవి. the *s of Bacchus బలరామ చేష్టలు, అనగా మద్యపానము.

Ritual, rit'ū-al, *adj.* ఆగమసంబంధమైన, ఆచార సంబంధమైన.

Ritual, rit'ū-al, *n. s.* ఆచారకాండ, ఆగమము, ఆగమపుస్తకము.

Ritualist, *n. s.* ఆచారకాండ, ప్రకారముగా నడిచే వాడు, కర్మిష్ఠుడు.

Ritually, *adv.* ఆచారకాండ ప్రకారముగా, యథావిధిగా.

Rival, rī'val, *n. s.* పోటిగా వుండేవాడు, పోటి చేసే వాడు. * wives సవతులు.

Rival, rī'val, *adj.* పోటిగా వుండే, పోటియైన. the * beauties అందములో నేనే హెచ్చంటే నేనే హెచ్చనే పడుచులు.

To Rival, rī'val, *v. a.* పోటిచేసుట, సరితూగుట, సరిపోరుట. her face rivalled the splendour of the moon దాని ముఖము చంద్రుడిన్ని తిరస్కరిస్తున్నది. they * Mars in warlike skill యుద్ధ కౌశల్యములో ద్రోణాచార్యులతో సరితూగుదురు.

Rivalling, *adj.* పోటిగా వుండే, సరితూగే.

Rivalry, rī'val-ry, *n. s.* పోటి, పాటి, ఈడు.

To Rive, rīve, *v. a.* చీల్చుట, బద్దలు చేసుట.

To Rivel, rivl, *v. a.* See Shrivel. Rivelled See Shrivelled.

Riven, *adj.* split, divided, broken చీలిన, బద్దలైన, చీల్చబడ్డ.

River, riv'ĕr, *n. s.* ఏరు, నది. the middle of the * నట్టేరు, నదీగర్భము. the mouth of a * ముఖద్వారము.

River-dragon, riv'ĕr-drag'on, *n. s.* మొసలి, గ్రాహము.

River-god, *n. s.* నదీదేవత.

River-horse, riv'ĕr-hôrse, *n. s.* పటిగుర్రము, నీరుగుర్రము.

Rivet, riv'et, *n. s.* మడగకొట్టినచీల, వెనకతట్టుమడగ కొట్టినచీల, సందులో చొప్పించి అవతలి మొనను వెడల్పుగా కొట్టినచీల.

To Rivet, riv'et, *v. a.* చీలను వెనకతట్టు మడగ కొట్టుట. they *ed the fetters upon his legs వాడు కాళ్ళకు సంకెళ్లు కొట్టినారు. his attention was *ed on this వాడి మనసు దానిమీద లగించి వుండినది, లగ్నమై వుండినది. we were *ed to the spot all day నాడంతా అక్కడనుంచి కదలలేదు, అనగా ఆ వేడుకను చూస్తూ యివతలికి పోయినాము.

Riveted, *adj.* వెనకతట్టుమడగకొట్టిన, యిది చీలను గురించినమాట. Metaphorically, fixed లగ్నమైన.

Rivulet, riv'ū-let, *n. s.* కాలువ, చిన్న యేరు.

Rixdollar, rix'dol-lar, *n. s.* ఒకవిధమైన వరహా, యిది ముక్కాలు రూపాయికి మారుతున్నది.

Roach, rōch, *n. s.* ఒకచేప. he is as sound as a * వాడు బాగా పటుత్వముగా వున్నాడు. చేపవలె వున్నాడు.

Road, rōd, *n. s.* బాట, దోవ, దారి, మార్గము, త్రోవ. on my * I met him నేను పోతూవుండగా దోవలో వాడు అడ్డపడ్డాడు. he took his * దారి పట్టినాడు. he took to the * i. e. he became a highway man దారికట్టి దోచే దొంగ అయినాడు. a *, or *s, for ships సముద్రపు రేవులో వాడలు లంగరుచేసే చోటు.

Roadstead, *n. s.* వాడలు లంగరుచేసే రేవు. Madras is not a port, it is merely an open * చెన్న పట్టణములో వాడలు లంగరుచేసి వుండడానకు వైపైన చోటులేదు, గాలికి మరుగులేక తెరపగా వుండే వాడ రేవు వున్నది.

Roadstar, *n. s.* a horse for travelling దోవ ప్రయాణమునకు అర్హమైన గుర్రము.

To Roam, rōm, *v.n.* చుట్టుట, తిరుగుట, సంచరించుట. the madman was roaming about the village ఆ వెర్రివాడు వూరంతా తిరుగుతూ వుండినాడు.

To Roam, rōm, *v. a.* చుట్టుట, తిరుగుట. he *ed the forest అడవిలో తిరుగుతూ వుండినాడు.

Roaming, *n. s.* తిరగడము, సంచారము, అల్లాడడము.

Roan, rōn, *adj.* bay, sorrel, or black colour, with grey or white spots, interspersed very thick గుర్రము యొక్క పొడవన్నె.

To Roar, rōr, *v. n.* అరుచుట, కూసుట, గర్జించుట, ఘోషించుట, మొరపెట్టుట, బొబ్బలుపెట్టుట. to * with laughter పకపకనవ్వుట. to * in weeping బోరునయేడ్చుట.

Roar, rōr, **Roaring,** *n. s.* అరుపు, కూత, మోత, ఘోష, గర్జనము, బొబ్బలు. the roaring of the sea సముద్రముయొక్క ఘోష, మోత. *s of laughter పకపకలు.

Roarer, *n. s* a horse with a broken chest గుండెలు పగిలిన గుర్రము.

To Roast, rōst, *v. a.* కాల్చిపక్వముచేయుట, వేయించుట, to ridicule గేలిచేయుట, పరిహాసముచేయుట, కోడిగముచేయుట.

Roast, rōst, **Roasted,** *p||* కాల్చిన, కాల్చిపక్వము చేసిన. roasted corn పేలాలు. * meat కాల్చిన మాంసము, it is usually called (H.) కబాబు.

Roast, rōst, *n. s.* కాల్చిపక్వముచేయబడ్డ మాంసము. to rule the * (Johnson) పెత్తనముచేయుట, ప్రభుత్వముచేయుట. సర్వాధికారముచేయుట. the wife rules the * యింట్లో పెత్తనమంతా వాడి పెండ్లాము చేస్తున్నది.

Rob, rob, *n. s.* (Inspissated juice) కాంద్ర.

To Rob, rob, *v. a.* దోచుకొనుట, అపహరించుట. they robbed the house and the garden ఆ యింటిని తోటను కొల్లబెట్టినారు, they robbed him of his clothes వాడి బట్టలను దోచుకొన్నారు. "*They robbed the property, they robbed the cattle, to * money,*" all this is bad English; '*They robbed me of the property, they robbed him of the cattle, they robbed her of the money*' is correct. They robbed him of his character వాడి ఘనిష్ఠ మును పోగొట్టినారు. he robbed me of my time నా కాలమును వృథాగా పోగొట్టినాడు. a fever *s a man of his strength జ్వరము మనిషి యొక్క బలమును పోగొట్టుతున్నది. his pride *s the deed of all merit గర్వముచేత పుణ్యము లేక పోయినది.

Roball, *n. s.* a certain Indian fish మాగచేప, మేవ చేప. This name is Spanish, of South America. The fish is described in Stevenson's South America 1825 Vol. 1, page 121. Also in Lyon's Mexico. 2. 190 where he says it resembles our coal fish.

Robber, rob'bĕr, *n. s.* దొంగ, ముచ్చు, చోరుడు. a highway * దారికట్టి దోచేవాడు. gang *s బందిపోటు దొంగలు.

Robbery, rob'bĕr-y, *n. s.* దోపిడి, దొంగతనము, కొల్లదోచడము. gang * బందిపోటు. highway * దారికట్టి దోచడము. * of the person బలవంతముగా నైనా తెలియకుండానైనా వొంటిమీది సొమ్మును ముచ్చిలించడము, జేబులో వేసుకొన్న దాన్నిగాని కొంగున ముడివేసుకొన్న దాన్నిగాని దొంగిలించడము. a * of jewels నగలదొంగతనము. * of a house యిల్లు దోచుకోవడము.

Robe, rōbe, *n. s.* అంగీ, నిలువుటంగీ, రాజవేషము, గౌరవమైన వుడుపు.

To Robe, rōbe, *v. a.* ఉడుపువేసుట, వేషమువేసుట. the robing chamber బట్టలు తొడుగుకొనే గది.

Robed, *adj.* dressed ఉడుపువేసుకొన్న, వేషమువేసుకొన్న.

Robin, Robin-red-breast, *n. s.* గోరింక వంటి పక్షి.

Robinia mitis, *n. s.* a kind of tree కానుగుచెట్టు. Roxb. 3. 239. కరంజవృక్షము.

Robust, ró-bust', *adj.* బలిష్ఠుడైన, దృఢగాత్రుడుగా వుండే, బలిసిన. he was then in * health వాడు అప్పట్లో దృఢగాత్రుడుగా వుండినాడు. or boisterous అల్లరిచేసే, తుంటరైన.

Robustness, *n. s.* stoutness పుష్టి, కాయపుష్టి. బలుపు, లావు.

Roc, *n. s* a fabulous bird కథలలో వచ్చే గండభేరుండమువంటి వొకపక్షి.

Rochet, *n. s.* పాదిరియొక్క వొకవిధమైన వుడుపు, పాదిరి వేసుకొనే వొకవిధమైన చొక్కాయి.

Rock, rock, *n. s.* రాయి, కొండ, పర్వతము, శిల, బండ. a shoal of *s in the sea నీళ్ళలో వుండే పర్వతము, చట్టు. the living * జీవశిల. the * of our salvation ఆశ్రయము, శరణము, రక్షణము. the * he split on was ambition వాడి ఆశాభంగే వాణ్ని చెరిపినది. the * and spindle రాట్నము తిప్పే కర్ర.

To Rock, rock, *v. a.* ఊచుట. she *ed the child to sleep బిడ్డనువూచి నిద్ర బుచ్చినది.

To Rock, rock, *v. n.* ఊగుట. a rocking horse విలుబద్దవలె అడుగున వేశియుండే కొయ్యగుర్రము. పిల్లకాయలు ముందరికి వెనక్కు వూచే గుర్రము. the trees *ed to the wind గాలికి ఆ చెట్లు వూగులాడినవి.

Rock-pigeon, *n. s.* పోలుగు, పోలికపిట్ట.

Rocksalt, rock'sâlt, *n. s.* రాతివుప్పు

Rock-snake, *n. s.* a great but harmless Indian serpent కొండచిలువ, కొండపాము, తుండుపాము.

Rocket, rock'et, *n. s.* ఆకాశచువ్వ, ఆకాశబాణము. wheel * చక్రబాణము. a large * రాచూరి బాణము. an instrument used in war శతఘ్ని. a plant ఒక కోటకూర.

Rocky, rock'y, *adj.* రాళ్ళమయముగావుండే. * soil చట్టుమన్ను, రాళ్ళమయముగావుండే భూమి.

Rod, rod, *n. s.* Any thing long and slender కర్ర, కోల, దండము. a * of gold కనకశలాక. a * of iron యినపకమ్మి. a * of office వెండి బెత్తము. a twig చువ్వ. an instrument of punishment బడిలో పిల్లకాయలను కొట్టడానకై వాలుగు అయిదు చేర్చికట్టిన చువ్వలు. a stick for measuring కొలిచేకోల. a kind of sceptre శంగోలు, శంగోలము. to kiss the * నాకు చేసిన శిక్ష న్యాయమే నని వొప్పుకొనుట.

Rode, rōde, See Ride.

Rodomontade, rod-ō-mon-tāde', *n.s.* బల్లి, బంకాలు కొట్టడము, బంకాలు నరకడము.

Roe, rōe, *n. s.* అడవిలేడి. fish * (that is) eggs in a fish జెన, చేపగుడ్లు.

Roebuck, *n. s.* మొగలేడి.

Rogue, rōg, *n. s.* దొంగ, మోసగాడు, పోకిరి, కొంటె. a playful word of affection దొంగ ముచ్చు.

Roguery, rōg'ĕr-y, *n. s.* దొంగతనము, కొంటెతనము, మోసము.

Roguish, rōg'ish, *adj.* దొంగైన, దొంగతనమైన, మోసమైన, వంచనైన.

Roguishly, *adv.* దొంగతనముగా, వంచనగా.

Roguishness, *n. s.* దొంగతనము, మోసము.

Roisterer, *n. s.* తొందరమనిషి, అల్లరిచేసేవాడు.

To Rolick, See Frolick.

To Roll, rōll, *v. a.* పొర్లించుట, దొర్లించుట. he *ed up the cloth ఆ గుడ్డను చుట్టగా చుట్టినాడు. he *ed it round his head as a turband దాన్ని తలలో పాగాగా చుట్టుకొన్నాడు. she *ed the thread round the nut ఆ నూలును కాయమీద చుట్టినది. to * between the fingers నులుముట. they *ed the road పోతరమువంటి బ్రహ్మాండమైన రాతిని దొర్లించి బాటను గట్టనచేసినారు. he *ed the lime towards me ఆ నిమ్మపండును నాకై దొర్లించినాడు. the mad man was rolling his eyes ఆ వెర్రివాడు గుడ్లు తిప్పుతూ వుండినాడు, మిణకరిస్తూ వుండినాడు. the baker *ed the flour ఆ పిండిని అప్పడముగా వొత్తినాడు. the ceremony of rolling cocoanuts at a wedding పచ్చికళ్యాణము, టెంకాయలు దొర్లించడము.

To Roll, rōll, *v. n.* పొలుచుట, దొలుచుట. to run as wheels తిరుగుట. the wave was rolling over him అల వాడిమీదికి వచ్చినది, పొర్లినది. the horse *ed on the ground ఆ గుర్రము నేల పొరలాడినది. the ship *ed over వాడ పొర్లినది. his eyes were rolling వాడు గుడ్లను తేలవేస్తూ వుండినాడు. a girl with a rolling eye లోలాక్షి, చంచ

లాక. as years *ed on వంగ్లత్యేయ్యప్పటికి, కొన్ని సంవత్సరములు గడవగా.

Roll, rōll, *n. s.* చుట్ట. a * of silk పట్టుచుట్ట. a turband is a * of cloth పాగా, అనగా చుట్టగా చుట్టినగుడ్డ. he gave a * పొరలాడాడు. a * of tobacco పొగాకుచుట్ట. a * of beetle leaf ఆకు మడుపు a * of cotton for spinning పేకు. a * of cord నులకపిడి. a bead * జపమాలిక. or book గ్రంథము. a list పట్టీ. a * of names పేర్లపట్టీ. a * of bread చిన్నరొట్టె. a * on the drum తంబురమీద వాయించే గుడుగుడుమనే శబ్దము.

Roller, rōll'ĕr, *n. s.* పొత్తరము, దుబ్బుపొత్తరము, గుండ్రాయి. a horse's girth టంగువట్ట. a kind of bird నొకపక్షి. a wave తరంగము, అల. for smoothing a road బాట సమము చేయడమునకై దొర్లించే రాతి పొత్తరము.

To Rollick, See Frolick.

Rolling, *n s.* పొరలిక.

Rolling-pin, rōll'ing-pin, *n. s.* అప్పడాలకోయ్య, కొడుపు.

Rolling-press, *n. s.* అచ్చువేసే నొకవిధమైన యంత్రము.

Rollypoly, *adv.* (Johnson) గిరగిర.

Rolong, *n. s.* (an Indian word; a kind of flour) మూకలు.

Roman, *adj.* రోందేశ సంబంధమైన. * letter నొక విధమైన అచ్చు అక్షరములు. a man with a * nose గరుడ ముక్కు గలవాడు.

Romance, rò-mănce', *n. s.* కల్పనాకథ, కట్టుకథ, చిత్రవిచిత్రమైనకథ. the * of Harischandra హరిశ్చంద్రచరిత్ర. the adventuref of Arjuna, a * విజయ విలాసము. the adventures of Stella and the Genius తారాశశాంక విజయము. "Mr. Brookes's Journal regarding Borneo exemplifies the truth that great things are rarely accomplished in new and strange fields excepting by men *with a strong tendency to* * in their composition." (Edinb. Rev. July, 1848, p. 148.) that is ఉత్సాహపురుషులు.

To Romance, rò-mănce', *v. n.* కథలను కల్పించుట. లేనిపోని కథలు అల్లించుట.

Romancer, rò-mănc'ĕr, *n. s.* చరిత్రలుచెప్పేవాడు.

Romanist, rō'man-ist, *n. s.* రోంమతస్థుడు.

To Romanize, rō'man-īze, *v. a.* i. e. to write Hindi, Telugu, &c. in English characters తెలుగు మొదలైన వాటిని యింగ్లీషు అక్షరము లతో వ్రాసుట. a *d Koran యింగ్లీషు అక్షరము లతో వ్రాసిన కురాను.

Romantic, rò-man'tic, *adj.* చిత్రవిచిత్రమైన. or visionary లేనిపోని, కల్పించిన, కల్పనైన, వట్టి. a * story శృంగారకథ, కల్పనాకథ, కట్టుకథ. a * attachment లేనిపోని మోహము, పిచ్చిభ్రమ. * hopes వృత్త ఆశ.

Romish, rō'mish, *adj.* రోంమత సంబంధమైన.

Romp, romp, *n. s.* a rude girl మోటువడచు, రిమ్మరి. boisterous play అల్లరిఆట, గంతులు మొదలైనవి.

To Romp, romp, *v. n.* to play rudely, or boisterously అల్లరిగా ఆడుట, పిల్లకాయలు అల్లరిగా గంతులువేసుట, మోటుచేష్టలుచేసుట.

Romping, *n. s.* rude noisy play మోటుచేష్టలు, అల్లరివని, పిల్లకాయలు అల్లరిగావేసే గంతులు, దౌష్ట్యము.

Rondeau, ron'dò *or* ron-dō', *n. s.* a kind of poetry in three couplets మూడు శ్లోకాలుగల నొక చిన్న కావ్యము. a piece of music in three strains రాగవిశేషము.

Rood, rŭd, *n. s.* the fourth part of an acre యెకరాలో నాలుగో భాగము. Also, a name for the cross.

Roof, rûf, *n. s.* పైకప్పు, పైపూరి. while I was under his * నేను అతని యింట్లో వుండగా. the * tree వెన్నుబద్ద, వెన్నువట్టె. a flat * దద్దళము. a shelving *, or pent * పెంకు. the pitch of the * ఇంటియొక్క యేటవాలు, వాటము. the * of the mouth అంగిలి, నోటలోపై కట్టు. the * of the cavern గుహయొక్క పైకట్టు.

To Roof, rûf, *v. a.* ఇంటికిపైకప్పువేసుట. they *ed in the house ఆ యింటికిపై కప్పువేసినారు. a flat *ed or terrace *ed house మిద్దెయిల్లు.

Roofless, *adj.* పైకప్పులేని, తెరపగావుండే, కప్పు లేకుండా వుండే.

Rook, rŭk, *n. s.* ఒకవిధమైనకాకి. at chess ఏనుగ.

Rookery, rŭk'ĕr-y, *n. s.* కాకులుయేకముగా గూళ్లు పెట్టివుండే తోపు.

Room, rûm, *n. s.* space స్థలము, ఎడము, జాగా. or

chamber గది, కొట్టు, యిల్లు. put a light in that * ఆ యింట్లో దీపముపెట్టు. a public * చావడి, పదిమందికూడే చోటు. a suit of *s వొకటి వరసగా వుండే గదులు. there was no * for me in the house ఆ యింట్లో నాకు చోటులేదు. there is no * in the chest for the books ఆ పెట్టెలో ఆ పుస్తకాలు పట్టవు. ఆ పుస్తకాలకు యెడములేదు. there is no * to suppose he consented అతను వొప్పుకొన్నాడ నేటందుకు యెడము లేదు. I went in his * అతని మారుగా నేను పోతిని. make * తొలుగు, తొలగు. this gives * for some suspicion యిది అనుమానమునకు ఆస్పదముగా వున్నది, యిందువల్ల అనుమానము కలుగుతున్నది. give *; that is, go away వెళ్ళండి, తొలగిపొండి.

Roominess, *n. s* విశాలత. from the * of that house ఆ యిల్లు విశాలమైనది గనుక.

Roomy, rûm'y, *adj.* విశాలమైన, విశాలముగావుండే.

Roost, rûst, *n. s.* పక్షినిద్రపొయ్యేస్థానము. యీ మాట గూటిని గురించి చెల్లదు.

To Roost, rûst, *v. n.* పక్షినిద్రపోవుట. three birds *ed upon this branch యీ కొమ్మమీద మూడు పక్షులు నిద్రించినవి. (in joke) to sleep or lodge మనిషిని గురించి యెగతాళిగా చెప్పేమాట. where does he *? వాడు యెక్కడ పండుకొంటాడు.

Root, rût, *n. s.* వేరు, మూలము, దుంప. bulbous *s గడ్డలు. esculent *s తినేగడ్డలు. the * of a tooth పంటిగురుసు. the * of a tail తోకయొక్క మొదలు, తోకగురుసు. the * of a word ధాతువు. the *s of a mountain పర్వతముయొక్క అడుగు. the tap * కుంకటివేరు, తల్లివేరు. after the plant takes * ఆ చెట్టుకు వేళ్ళుపారిన తర్వాత. the * of the whole business ఆ వ్యవహారములో వుండే కిటుకు, ప్రారంభము. the love of money is the * of evil రూకలమీది ఆశే పాపములకు కారణము. he is ruined * and branch వాడు సమూలనాశనమైనాడు, దుంపనాశనమైనాడు.

To Root out or Root up, *v. a.* పెళ్ళగించుట, వేళ్ళతో పెళ్ళగించుట.

Rooted, rût'ed, *adj.* వేరుపారిన, పాదుకొన్న. deep * hatred మనసులో నాటివుండే చలము. * aversion బద్ధవైరము. * out, or * up పెళ్ళగించిన, పెళ్ళగించబడ్డ. In Ephes. III. 17. ప్రేమమూలబద్ధ మూలాలా. A†.

Rootedly, *adv.* firmly దృఢముగా, స్థిరముగా.

Rope, rōpe, *n. s.* తాడు, పగ్గము. a thick * మోకు. a straw * వెంటి. a rope's end కొనతాడు, అనగా కొరడా. a * of onions ఉల్లిగడ్డలసరము, తాటిలో గుచ్చిన వుల్లిగడ్డలు.

Rope-dancer, *n. s.* దొమ్మరివాడు.

Rope-ladder, *n. s.* మోకునిచ్చెన.

Rope-walk, rōpe'wâk, *n. s.* తాళ్ళుపేనేచోటు.

Ropiness, rōp'i-ness, *n. s.* బంక, జిగట.

Ropy, rōp'y, *adj.* జిగటగావుండే, బంకగావుండే.

Roquelaure, rok'é-ló, *n. s.* a cloak for men శైత్యవాసము.

Rosary, rō'sa-ry, *n. s.* జపమాలిక.

Rose, rōse, *n. s.* రోజాపువ్వు, సీమపన్నీరుపువ్వు. the dog * నక్కపన్నీరు. white * తెల్లరోజాపువ్వు. the red china * చాపానిపువ్వులవంటి వొక పుష్పము. she who was the * of her sex స్త్రీరత్నము, నారీతిలకము. under the * I believe he stole it వాడు దాన్ని దొంగిలించినాడు, యిది నీ మనసులో వుండని, రహస్యముగా. I suspect he drinks under the * వాడు రహస్యముగా తాగుతాడని తోస్తున్నది. the * of a water engine జల యంత్రపు గొట్టములో వుండే నాళము యొక్క కొనపువ్వు.

Rose, rōse, past of the verb to Rise ఉదయించిన.

Rose-apple, *n. s.* అల్లోనేరేడు పండు.

Roseate, rō'yate, *adj.* రోజాపువ్వువంటి, యెర్రని.

Rose-bay, *n. s.* a kind of tree పాలకొడిసె చెట్టు, కుటజము.

Rose-colour, *n. s.* గులాబివర్ణము, సీమపన్నీరు పువ్వువర్ణము, పాటవర్ణము.

Roselle, *n. s.* నమురతచెట్టు.

Rosemary, rōse'ma-ry, *n. s.* దవనమువంటి వొక చెట్టు.

Rosepattern, *adj.* సీమపన్నీరు పుష్పాకారముగా వుండే, కమలాకారముగా వుండే.

Rosette, *n. s.* గుడ్డతో కుట్టిన పువ్వు.

Rose-water, rōse'wâ-ter, *n. s.* పన్నీరు.

Rose-wood, *n. s.* నూకమాను. This grows luxuriantly in the neighbourhood of Trichinopoly †

† It is the Jaracanda or cabinet wood of Brazil, variegated with black and yellow. A tree of the same name is in Scotland: and is the badge of the Gunn clan. Various trees bear this name: which does not seem to be acknowledged in botany.

Rosin, roś'in, *n. s.* గుగ్గిలము.

To Rosin, roś'in, *v. a.* గుగ్గిలము పూసుట, చరుముట.

Rosinate, *n. s.* దిక్కుమాలిన గుర్రపుకట్టు, యిది నాటకములో వచ్చేమాట.

Rosiness, *n. s.* ఎరుపు పాటలవర్ణము.

Roster, *n. s.* a list పట్టీ.

Rostrum, ros'trum, *n. s.* ప్రసంగము చేసేటప్పుడు నిలిచే వున్నతమైన ఆసనము, సభామధ్యమందు వుండే వేదిక.

Rosy, rōś'y, *adj.* ఎర్రని, పాటలమైన. her * lips దాని యెర్రని పెదవులు. * faced పద్మముఖ. * fingered కమలహస్త. the * nymph పువ్వుబోడి. పద్మగంధి.

To Rot, rot, *v. n.* కుళ్లుట, మురుగుట, పుచ్చుట. పుచ్చిపోవుట, చివికిపోవుట.

Rot, rot, *n. s.* తెవులు, చీడ.

Rotation, ró-tā'shon, *n. s.* తిరగడము, భ్రమణము. వరస, క్రమము, వంతు. the wheel made four *s ఆ చక్రము నాలుగు తిరుగులు తిరిగినది. the judges tried the causes in * న్యాయాధిపతులు వ్యాజ్యములను వాండ్ల వరసక్రమముగా విచారించినారు.

Rotatory, *adj.* తిరిగే, చుట్టే.

Rote, rōte, *n. s.* repetition of words without sense అర్థజ్ఞానము లేకుండా చెప్పినదాన్నే వూరికె చెప్పడము. he repeats the Amaram like a parrot by * అర్థజ్ఞానము లేకుండా వూరికె అమరమును నోటిపాఠముగా చిలుకవలె చెప్పుతాడు. to get by * వల్లించుట. Bramins get the Vedas by * బ్రాహ్మణులు వేదమును అర్థము లేకుండా వూరికె వల్లిస్తారు.

Rotgut, rot'gut, *n.s.* (Johnson) పేగుతెవులు, అనగా పనికిరాని సారాయి.

Rotten, rottn, *adj.* కుళ్లిన, మురిగిపోయిన, పుచ్చిన, పుప్పిపట్టిన. a * nut పుచ్చినవిత్తు. * sheep తెవులు పట్టిన గొర్రెలు. a * argument పనికిమాలిన న్యాయము. పనికిమాలిన సమాధానము. there is something * in the state ఆ వ్యవహారములో యేమో కల్మషము వున్నది. * stone i. e. a particular kind of stone వొకవిధమైన నాపరాయి.

Rottenness, *n. s.* పుప్పి, కుళ్లు, మురుగుడు.

Rotund, ró-tund', *adj.* గుండ్రని, వర్తులమైన.

Rotunda, *n. s.* గిన్నెబోర్లించినట్టు కట్టివుండే యిల్లు.

Rotundity, ró-tund'i-ty, *n.s.* గుండ్రన, వర్తులత్వము.

Rouge, rûzhe, *n. s.* స్త్రీలు పూర్వకాలమందు చంపలకు పట్టించుకొనే వొకవిధమైన గులాలుపొడి, ఎర్రవర్ణము.

Rough, ruf, *adj.* గరుకైన, బిరుసుగా వుండే. * ground మిట్టపల్లముగా వుండే భూమి. the sea was very * yesterday నిన్న అలలు అధికముగా వుండినవి. * weather వానా గాలిగా వుండే కాలము. * beard క్షౌరము చేయని గడ్డము. * rubies కెంపులదశము. a * diamond సానపట్టనిరవ, మూగరవ, స్వయంభూరవ. (metaph.) కోంకము ధూర్తుగా వుండినప్పటికిన్ని మంచివాడుగా వుండేవాడు. or miscellaneous చిల్లర. * words మోటుమాటలు, తిట్లు. the sound made by a saw is * రంపము యొక్క శబ్దము కర్ణకఠోరముగా వుంటున్నది. a * voice రాసినగొంతు. he spoke in a * voice పెద్దగొంతు చేసినాడు, కూకలు పెట్టినాడు. * behaviour, * manners అమర్యాద, దౌర్జన్యము. a man of * temper ధూర్తుడు. a * man మోటుమనిషి. raw mangoes are * to the taste మామిడిపిందెలు నోటికి వొగురుగా వుంటవి. a * draft of a letter చిత్తుగా వ్రాసిన జాబు. a * calculation ఉజ్జాయింపుగా వేసుకొన్న లెక్క. by all means both * and smooth నయాన భయాన, మంచితనాన చెడుతనాన. a * cast wall సున్నము పెట్టని గోడ, ముతక సున్నము పూసిన గోడ.

To Rough, ruf, *v. a.* పడుట, సంకటపడుట. they *ed it దాన్ని పడుకొన్నారు. I have no bed, so I must * it మంచము లేదు గనక, నేను సంకటపడవలసివున్నది. I can * it well enough యెంత సంకటము వచ్చినా నాకు చింతలేదు.

Roughcast, ruf'cāst, *adj.* ముతక సున్నము పూసిన.

To Roughen, *v. a.* నిమ్నోన్నతముగా చేసుట, మిట్టాపల్లముగా చేసుట. the storm *ed the water గాలిచేత నీళ్ళు పుల్లోలకల్లోలమైనది.

To Roughhew, *v. a.* మొదట ఆకృతిగా యేర్పరచుకొనుట. a roughhewn statue మొదట మొద్దుగా యేర్పరచుకొన్న ప్రతిమ.

Roughly, ruf'ly, *adv.* ధూర్తుగా, పరుషముగా, కఠినముగా. * calculated ఉజ్జాయింపుగా లెక్కవేసుకొన్న.

Roughness, ruf'ness, *n. s.* గరుకు, బిరుసు, మిట్ట

పల్లముగా ఉండడము. harshness to the ear కఠో రత్వము, పరుషత్వము. harshness of temper మోటుతనము. harshness to the taste వొగరు. as of skin బరుసు. storminess గాలి కసురుగా వుండడము.

Roughrider, *n. s.* గుర్రమును తిప్పేవాడు. చబుకు సవారు.

Rough-shod, *adj.* గరుకులాడముకొట్టిన. he rode * over their rules and customs వారి శాస్త్రసంప్రదాయములను తొక్కి పారవేసినాడు.

Rouleau, *n. s.* రూకల పొట్లము.

Round, round, *adj* గుండ్రని, బటువుగా వుండే, వర్తులమైన, వట్టువైన. a * pearl అణిముత్యము. * shot పెద్దపిరంగి గుండ్లు. a * assertion స్థిరముగా చెప్పినమాట, గట్టిగా చెప్పినమాట. నిశ్చయముగా చెప్పినమాట. a * sum అధికరూకలు, అధికవెల. a bold * hand ముత్యాలమువంటి మోడి. the boy is now in * hand పిల్లకాయ యిప్పుడు మున్నలు చుట్టుతున్నాడు. he walked at a * pace త్వరగా నడిచినాడు.

Round, round, *n. s.* an orb మండలము, కైవారము, చక్రము. the * of his acquaintances మిత్రమండలము, మిత్రకోటి. స్నేహవర్గము. turning తిరగడము, భ్రమణము. rotation, series పరంపర, క్రమము. a * of visits యింటింటికి దర్శనానకు పోవడము. to go the *s నగరశోధన చేసుట రోందువచ్చుట, గస్తుతిరుగుట. one * or turn, particularly in boxing వొకఆవర్తి. three *s or times, thrice మూడావర్తులు. మూడుమార్లు. they fired three *s మూడావర్తులు కాల్చినారు. dancing in a * మండల నర్తనము. there were twenty *s in the ladder ఆ నిచ్చెనకు యిరువై మెట్లు వున్నవి. a * of beef తొడమాంసము.

Round, round, *adv.* చుట్టు, చుట్టూరు. he went * the hill ఆ కొండను చుట్టుకొని పోయినాడు. he went all * the hill గిరిప్రదక్షిణము చేసినాడు. the wheel goes * ఆ చక్రము తిరుగుతున్నది. the top turns * and * బొంగరము గిరగిర తిరుగుతున్నది. they got * him వాణ్ని చుట్టుకొన్నారు. to search * and * నలుముఖాలా వెతుకుట. his house is * the corner ఆ వీధి తిరిగితే అక్కడ వాడి యిల్లు వున్నది.

To Round, round, *v. a.* చుట్టుకొనుట.

Roundabout, round'a-bout, *adv.* తిరుగుడుగా. he spoke in a very * manner సరిగ్గా మాట్లాడకుండా తిరుగుడుగా మాట్లాడినాడు.

Rounded, *adj.* గుండ్రని, బటువైన.

Roundelay, round'é-lá, *n. s.* a kind of song వొక విధమైన పదము.

Roundhead, *n. s.* a word of scorn for a puritan వొకమతమునకు దూషణగా చెప్పే పేరు.

Roundhouse, round'house, *n. s.* చావడి, కావలా చావడి.

Roundish, *adj.* కొంచెము గుండుగా వుండే, వర్తులమైన.

Roundly, round'ly, *adv.* well, properly చక్కగా, బాగా.

Roundness, *n. s.* గుండ్రన, వర్తులత్వము.

To Rouse, rouse, *v. a.* రేపుట, లేపుట. నిద్రలేపుట. he *d the bees తేనె యీగలను లేపినాడు. to * himself he walked about నిద్రను పోగొట్టడానకై యిటు అటు తిరిగినాడు. the noise *d the guard యీ సందడివల్ల పారావాండ్లు లేచినారు.

Roused, *adj.* రేగిన. మేలుకొన్న. the country was immediately * in search of the thief ఆ కాలూకాలో అంతా ఆ దొంగను వెతికేటట్టు యెచ్చరిక చేయబడ్డది.

Rout, rout, *n. s.* a crowd, or mob అల్లరిమూక, అల్లరిగుంపు. running away, flight పారిపోవడము. he put them to the * వాండ్లను వెళ్ళగొట్టినాడు. the route (course or way) దారి, మార్గము, ప్రయాణము their * was to Guntoor గుంటూరు మీదుగా పోయినారు. a sort of entertainment వొకవిధమైన విందు Route In old days people used to give suppers, or cards, or music, or dancing. When all four were united this was called a Route. We call it a ball. See Johnson's Rambler, No. 107.

To Rout, rout, *v. a.* or put to flight వెళ్ళగొట్టుట, తరముకొట్టుట, విరగ్గొట్టుట.

To Rout, rout, *v. n.* (as a pig or a rat) కోరాడుట.

Route, rout *or* rûte, *n. s.* See Rout.

Routed, *adj.* విరగబడ్డ, తరముకొట్టబడ్డ, వోడిన.

Routine, *n. s.* order, series క్రమము వరస

To Rove, rôve, *v. n.* తిరుగుట, సంచరించుట, విహరించుట.

Rover, rôv'ĕr, *n.s.* దేశము తిరిగేవాడు, దేశదిమ్మరి.

Roving, *n. s.* తిరగడము, పూరిమీద తిరగడము.

Row, rō, *n. s.* వరస, క్రమము, బారు, బారులు. a * of pillars స్తంభాలవరస. a * of beads పేరు, పేట. ఆవమారిక, తావళము. a mean lane దిక్కుమాలిన సందు, సన్నసందు.

Row, rō, *n. s.* a riot, uproar, or disturbance (Wilberforce and Canning use this) అల్లరి, కలవరం, రచ్చ.

To Row, rō, *v. n.* and *v. a.* తెడ్లతో పడవను తోసుట. they *ed to the ship తెడ్లతో పడవను తోసుకొని వాడవద్దికి పోయినారు. they *ed the boat to the ship పడవను వాడవద్దికి తీసుకొని పోయినారు. they *ed me to the ship నన్ను పడవలో యెక్కించి వాడవద్దికి తీసుకొని పోయినారు.

Rowan, *n. s.* a scotch word for a tree వొకవిధమైన అడివిచెట్టు. (Southey, in "The Doctor.")

Rowball, *n. s.* a certain Indian fish మూగచేప, మేవచేప.

Rowels, *n. s.* the little wheels of spurs కప్పెతుముండ్ల యొక్క కొన చక్రములు. గుర్రమెక్కేవాడు మడిమలకు కట్టుకొన్న ముండ్లయొక్క పంట్లుగల చిన్న చక్రములు.

Rower, rō'ĕr, *n. s.* పడవను తెడ్డుతో తోసేవాడు.

Royal, rôy'al, *adj.* belonging to a king or queen రాజసంబంధమైన, శ్రీ శ్రీమత్. those of * blood రాజవంశస్థులు. the blood * రాజకులస్థులు. he ate at the * table or king's board రాజపంక్తిలో భోజనము చేసినాడు, రాజుతోకూడా భోజనముచేసినాడు. a * tiger పెద్దపులి. a * elephant పట్టపు యేనుగ. battle * ప్రచండమైన యుద్ధము. there was a battle * among the women ఆడవాండ్లలో వొక పెద్ద కలహము జరిగినది. his * highness రాజ కుమారుడు.

Royalist, rôy'al-ist, *n. s.* adherent to a king రాజపక్షముగా వుండేవాడు. అనగా రాజ్యభ్రష్టుడైన రాజును మళ్ళీ తీసుకవచ్చి పెట్టవలెననేవాడు. This was the phrase in the South American Revolution, in the French Revolution, in the English Revolution, &c.

Royally, rôy'al-ly, *adv.* ఘనముగా, దివ్యముగా, రాజుకు తగినట్టుగా. రాజాహాజాముగా.

Royalty, rôy'al-ty, *n. s.* రాజత్వము, ప్రభుత్వము.

Rozellie, See Roselle.

To Rub, rub, *v. a.* తోముట, రాచుట, రుద్దుట. to polish తోముట, మెరుగుచేయుట. she was rubbing his feet వాడికి కాళ్ళు పిసుకుతూ వుండినది. she was rubbing the child's head with oil ఆ బిడ్డకు తల అంటుతూ వుండినది. he was rubbing down the horse గుర్రాన్ని తోముతూ వుండినాడు. he rubbed the oil into the leather ఆ తోలుకు నూనె వేసినాడు. he rubbed the paint off his face వాడి ముఖానికి పట్టించిన వర్ణమును తుడిచివేసినాడు. he rubbed out what was written on the slate రాతి పలకమీద వ్రాసినదాన్ని తుడిచివేసినాడు. to * to pieces నలిచిపొడిచేసుట. I will * up your memory నీకు జ్ఞాపకమువచ్చేటట్టు చేస్తాను.

To Rub on, *v. n.* జరుగుట.

Rub, rub, *n. s.* the act of rubbing రాపిడి. difficulty సంకటము, తొందర, ఆటంకము. the *s of life లోకములో సంభవించే అసహ్యములు, బహుకాలములోవుండే సంకటములు.

Rub-a-dub-dub, an imitative ఢకఢక.

Rubbed, *adj.* రాచిన, తోమిన, పిసికిన, మర్దించిన, ఋద్దిన. * to pieces పొడిగా నలిచిన. the word that was * out తుడిచివేసిన మాట.

Rubber, rub'bĕr, *n. s.* he who rubs తుడిచేవాడు, తోమేవాడు. the thing with which one rubs తుడిచేగుడ్డ మొదలైనది. Indian * రబ్బరు. (the English word) this is the juice of a tree: the Hindus imagine that it is ఒంటె పట్టలతోలు, చర్మము. a * at cards కాకితాలు ఆడడములో వొక ఆట.

Rubbing, *n. s.* రాపిడి, సంఘట్టన, ఒరియడము. smearing with sandal paste చందన లేపనము. గంధము పూయడము. * the limbs with fragrant paste నలుగుపెట్టడము.

Rubbish, rub'bish, *n. s.* mingled mass తుక్కాముక్కా, పనికిమాలినది. * in a well పూడిక. the * of a building పడిపోయిన యింటియొక్క పనికిమాలిన సామాను. do you call this a diamond? it is mere * ఇది వజ్రమంటావా, యిది వట్టి పనికిమాలినది. all his excuses are mere * వాడు చెప్పిన సాకులన్ని పనికిమాలినవి. in bird's music పనికిమాలిన కూతలు.

Rubicund, *adj.* Inclining to redness ఎర్రబారినట్టుగా

వుండే.

Rubric, rû'bric, *n. s.* Directions printed in books of law and in prayer books; so termed because they were originally distinguished by being written in red ink చట్ట పుస్తకములోగాని ప్రార్థన పుస్తకములోగాని అంచులో యెర్రయింకితో వ్రాసి వుండే విధి.

Ruby, rû'by, *n. s.* కెంపు. కురువిందము. the fine * పద్మరాగము. redness ఎరుపు.

Ruby, rû'by, *adj.* ఎర్రని. her * lip దాని యెర్రని పెదవి.

Ruck, *n. s.* (i. e. rick) a mass, throng నలగడము. my gown is all in a * నా పావాడ అంతా నలిగి పోయినది. Out of the * i. e. the mass or crowd of dancers వేసగాండ్ల గుంపులో.

Rudder, rud'dĕr, *n. s.* చుక్కాని. the tail is the * of a fish చేపకు తోకే చుక్కాని.

Ruddiness, rud'di-ness, *n. s.* ఎరుపు, కావిసన్నె.

Ruddle, *n. s.* ఎర్రమన్ను.

Ruddy, rud'dy, *adj.* ఎర్రని. * gold కుందనము, * bronze colour నీలలోహిత వర్ణము, మధువర్ణము.

Rude, rûde, *adj.* మోటైన, మూర్ఖమైన, మడ్డియైన, మొరటైన. * behaviour మోటునడక, అమర్యాదైన నడవి. he is in * health రాయివలె వున్నాడు, మొద్దువలె వున్నాడు

Rudely, rûde'ly, *adv.* మోటుతనముగా, మడ్డితనముగా, అమర్యాదగా.

Rudeness, rûde'ness, *n. s.* మోటుతనము, మొరటుతనము, అమర్యాద, మూఢత్వము.

Rudimental, rû'di-men'tal, *adj.* మూలాధారమైన, ప్రాథమికమైన. * instruction బాలశిక్ష.

Rudiments, *n. s.* The first principles; the first elements of a science మూలాధారములు. మూలసూత్రములు. In schools they teach the * of learning పల్లెకూటములో మొదట చదువుకు మూలాధారములను నేర్పుతారు. the * of grammar వ్యాకరణ సూత్రములు.

To Rue, rûe, *v. a.* చింతపడుట, దుఃఖపడుట, తలుచుకొని యేడ్చుట. I * the day that ever I told him this అయ్యో నాడు వానితో దీన్ని యెందుకు చెప్పితిని. you shall * this యిందున గురించి నీవు యేడవబోతావు చూడు. they will * his return వాడు మళ్ళీవస్తే అప్పుడు యేడవబోతారు. you will * your neglect నీ అజాగ్రతను గురించి నీవు యేడవబోతావు సుమీ.

Rue, rûe, *n. s.* సదాపచెట్టు.

Rueful, rûe'fŭl, *adj.* చింతాక్రాంతుడైన, విచారపడే, దుఃఖపడే. * tidings దుఃఖ సమాచారము.

Ruefully, *adv.* వ్యసనముగా, విచారముగా, వ్యాకులముగా.

Ruff, ruff, *n. s.* A puckered linen ornament, formerly worn about the neck మెడకుంచె, అనగా కుచ్చిపెట్టి కుట్టిన మెడగుడ్డ.

Ruffian, ruff'yan, *n. s.* పాతకుడు, చండాలుడు, గొంతుకోసేవాడు, ఘాతకుడు.

Ruffian, ruff'yan, *adj.* దుష్ట, పాపిష్టి, చండాల. * behaviour పాపిష్టినడక.

Ruffianism, *n. s.* పాపిష్టితనము, దుష్టతనము, దౌర్జన్యము.

Ruffianly, *adj.* vile, rude దుష్ట, పాపిష్టి, చండాల.

To Ruffle, ruffle, *v. a.* అల్లరి చేసుట, కలతపెట్టుట, చీకాకుపరచుట. the wind that *s the water అలలను కలకచేసే గాలి, నీళ్లను కలిపేగాలి. I am loath to * the skin of old sores (Pinkert VIII. 410.) మానిపోయిన పుండును మళ్ళీయెందుకు కెళ్లగించేది, యెన్నడోపోయిన యేడుపును మళ్ళీయెత్తేది యెందుకు. this *d her temper యిందువల్ల అది రేగినది.

Ruffle, ruffle, *n. s.* Plaited linen used as an ornament కుచ్చిపట్టినబట్ట disturbance; tumult కలత. A kind of flourish upon a drum గుడుగుడు మని వొకవిధముగా తంబుర వాయించడము. there is a * upon the water నీళ్లు పుల్లోలకల్లోలముగా వున్నది.

Ruffled, *adj.* కలతబడ్డ, చీకాకుబడ్డ, వికాకుబడ్డ.

Rug, rug, *n. s.* కంబళి, గొంగడి. an ornamental * రత్నకంబళి.

Rugged, rug'ged, *adj.* మిట్టాపల్లముగా వుండే, మోటైన, గడుసైన. a * road మిట్టాపల్లముగా వుండే బాట. this is a * task యిది వొకసంకటమైన పని.

Ruggedly, rug'ged-ly, *adv.* మోటుగా, కఠినముగా, మిట్టాపల్లముగా.

Ruggedness, rug'ged-ness, *n. s.* కఠినము, మోటుతనము, మిట్టాపల్లము.

Ruin, rû'in, *n. s.* పాడు, నాశనము, చెరుపు. this

brought him to * యిందువల్ల చెడ్డాడు, యిందువల్ల వాడికి చెరుపు వచ్చినది. the house is a complete * ఆ యిల్లు శుద్ధపాడుఅయి వున్నది. గోడల పాడలయి వున్నది. this prevented his * యిందువల్ల వాడు చెడక తప్పినాడు.

To Ruin, rû'in, *v. a.* చెరుపుట, నాశనము చేసుట, పాడుచేసుట. this *ed his health యిందువల్ల వాడి వొళ్ళు చెడిపోయినది. he *ed her దాన్ని చెరిపినాడు.

Ruination, *n. s.* పాడు, నాశనము, ధ్వంసము, నిపాతము, చెరుపు.

Ruined, *adj.* పాడుగా వుండే, శిథిలమైన, చెడిపోయిన. he is in * health వాడి వొళ్ళు చెడివున్నది. a * man చెడిపోయినవాడు, ఐశ్వర్యమును పోగొట్టుకొన్నవాడు.

Ruinous, rû'in-us, *adj.* పాడువడ్డ, చెడ్డ, చెడిన.

Ruinously, rû'in-us-ly, *adv.* పాడుగా, నాశనముగా.

Rule, rûle, *n. s.* మాత్రము, నిబంధన, అధికారము, దొరతనము. under the Musulman * తురక ప్రభుత్వములో. the * of three త్రయరాశికము. a carpenter's * గజకోల, కొలతకోయ్య.

To Rule, rûle, *v. a.* to govern ఏలుట, పాలించుట. when mirth *d the hour ఉల్లాసపరులై వున్నప్పుడు. he *d the country ten years పదియేండ్లు రాజ్యభారము చేసినాడు. he *d the paper ఆ కాకితముమీద కర్రనుపెట్టి గీతలు వేసినాడు.

Ruler, rûl'ĕr, *n. s.* or governor ఏలేవాడు, పాలించేవాడు, అధికారి, దొర, ప్రభువు. the * of all సర్వేశ్వరుడు. the instrument by which lines are drawn గీతలువేసే కర్ర, రూలుకర్ర.

Ruling, *part.* ఏలే, ప్రభుత్వముచేసే. the * prince యిప్పుడు యేలేరాజు. the * passion తలయెత్తి వుండే గుణము, ముఖ్యమైన గుణము. his * passion is avarice వాడిలో ముఖ్యముగా వుండేది లోభము. the * passion of the Musulmans is pride తురకలలో ముఖ్యముగా వుండేది గర్వము, తురకలకు గర్వమే ప్రధానము. his * passion is for dogs and horses వాడికి ముఖ్యముగా వుండే అభిరుచి కుక్కలమీద, గుర్రాలమీద. their * passion is lust వాండ్లు మోహపాశబద్ధులై వున్నారు. he felt the * passion strong in death వాడు చచ్చేవరకు అదేపట్టుగా వుండినాడు.

Rum, rum, *n. s.* తెల్లపు సారాయి.

Rum, rum, *adj.* queer, odd, strange వింతైన, విచారమైన, చోద్యమైన.

To Rumble, rum'ble, *v. n.* ఉరుముట, గర్జించుట. a rumbling sound గుడుగుడుమనే ధ్వని, గడగడమనేధ్వని.

Rumble, rum'ble, *n. s.* the seat behind a carriage బండి వెనకతట్టు కూర్చుండే చోటు.

Ruminant, rû'mi-nant, *adj.* chewing the cud నెమరువేసే. the cow is a * animal ఆవులు నెమరువేసే జంతువులు.

To Ruminate, rû'mi-nāte, *v. n.* or chew the cud నెమరువేయుట. to muse or think యోచన చేసుట, తలపోసుట.

Rumination, *n. s.* chewing the cud నెమరు వేయడము. meditation ధ్యానము, యోచన.

To Rummage, rum'mȧge, *v. a.* లోడపెట్టుట, గందరగోళముచేసుట. he *d all the boxes for this ring యీ వుంగరము కోసరమై ఆ పెట్టెలంతా లోడపెట్టినాడు. the thieves *d the house దొంగలు ఆ యింటిని గుల్లచేసినారు.

Rummer, rum'mĕr, *n. s.* a large glass పెద్దగిన్నె.

Rumour, rû'mur, *n. s.* ప్రవాదము, వదంతి, వర్తమానము.

Rumoured, *adj.* వదంతిగావుండే. It is * that he is coming వాడు వస్తాడని వదంతిగా వున్నది.

Rump, rump, *n. s.* The end of the back bone నితంబము, పిరుదులు. the * of a bird పక్షియొక్క పిర్రయొముక.

To Rumple, rum'ple, *v. a.* నలుపుట. she *d the cloth ఆ గుడ్డను నలిపివేసినది. he *d the paper ఆ కాకితాన్ని నలిపివేశినాడు.

Rumpled, *adj.* నలిగిన, ముడతలువడ్డ. * paper నలిగిపోయిన కాకితము.

Rumpus, *n. s.* uproar గత్తర గల్లంతు, రచ్చ, అల్లరి.

To Run, run, *v. n.* పరిగెత్తుట. the lines * smoothly ఈ పద్యము లలితముగా వున్నది, సరళముగా పారుతున్నది. when the silver ran వెండి కరిగే టప్పటికి. this paper *s యీ కాకితము పూరుతున్నది. they say madness *s in that family ఆ వంశములో అందరికి కొంచెము పిచ్చి కద్దని అంటారు. the river *s slowly యేట్లో నీళ్ళు తిన్నగా పారుతున్నవి. the river *s westwards యేరు పశ్చిమ వాహినిగా వున్నది. we were running south మా

ఆ వాడ దక్షిణముగా పోతూ వుండినది. this road *s northwards యీ బాట వుత్తరముగా పోతున్నది. the story *s that he conquered them వాండ్లను జయించినాడట, వాండ్లను జయించినాడని మాట కద్దు. I know the story that *s in your head నీకు అప్పుడప్పుడు తోచేమాట నాకు తెలుసును. they ran after the thieves దొంగలను వెంబడించి వెళ్లినారు. the ship ran aground ఆ వాడ దరితట్టినది. the bull ran at him ఆ యెద్దు వాణ్ని పొడవబోయినది. he ran away వాడు పారిపోయినాడు. they have * away with the story that the man is still alive వాడు యింకా బ్రతికి వున్నాడనే పిచ్చికథను నమ్ముకొని వున్నారు. his blood ran cold at hearing this దీన్ని విని వాని గుండె ఝల్లుమన్నది. the sweat * down his face వాడి ముఖములో చెమట వడిసినది, చెమటనీళ్ళు కారినది. he ran from one subject to another వొకసంగతిని విడిచి మరివొకటి చెప్పినాడు. the sea *s high to-day సముద్రములో నేడు అలలు అధికము. words ran very high between them వారిద్దరికి మాటలు నిండా పొడిగినవి. he ran in debt అప్పుల వాడైనాడు. they ran off వాండ్లు పారిపోయిరి. he ran off with it దాన్ని లంకించుకొని పారిపోయినాడు. the work *s on still ఆ పని యింకా జరుగుతున్నది, నడుస్తున్నది. the ship ran on a rock ఆ వాడ కొండకు తగిలినది. as time *s on కాలక్రమేణ, దినాలు పేరట. the water ran out నీళ్ళు వడిసిపోయినది, నీళ్ళు కారిపోయినది. the money ran out very fast రూకలు త్వరలో వ్రయమైపోయినవి. he ran over the paper ఆ కాకితమును పారచూచినాడు. the water ran over the field ఆ పొలము నీళ్ళల్లో మునిగినది. the vine ran over the wall ఆ తీగెలు గోడమీద అల్లినవి. the water ran over the banks నీళ్ళుకట్ట పొర్లిపోయినది. he ran over the different heads of the indictment ఆ ఫిర్యాదును సంగ్రహముగా చెప్పినాడు, టూకీగా చెప్పినాడు. the sand *s slowly through the hour glass యిసుక గడియారములో యిసుక సన్నగా జారుతున్నది. he ran through his whole property within one year వొక సంవత్సరములో ఆస్తినంతా పాడుచేసినాడు. he ran through many dangers వాడికి అనేక గండములు గడిచినవి. these indigo run to seed యీ నీలిచెట్లు విత్తు విడిచినది, అనగా యికను పనికిరాదని భావము. the plantain trees * up fast అరటిచెట్లు వడిగా పెరుగుతవి, శీఘ్రముగా పెరుగుతవి. the monkey ran up the rope ఆ కోతి తాడు పట్టుకొని యెక్కినది. పాకినది. her mind was running upon her child దాని మనసంతా బిడ్డమీద వుండినది.

To Run, run, *v. a.* దూర్చుట, పొడుచుట, గుచ్చుట. he * his head against mine వాడితలను నా తలమీద తాకించినాడు. he ran his horse against mine వాడి గుర్రము నా గుర్రముమీద వచ్చిపడ్డది. (in racing) వాడి గుర్రమును నా గుర్రముతోకూడా పందెమునకు విడిచినాడు. the bull ran his head at me and wounded me ఆ యెద్దు నన్ను పొడిచి గాయము చేసినది. they ran him down or reviled him వాణ్ని దూషించినారు. he ran the gauntlet సాహసముచేసినాడు. he ran a pin into his hand వాడిచేతిలో సూది గుచ్చుకొన్నది, సూదితో పొడుచుకొన్నాడు. he ran the lead into balls ఆ సీసమును గుండ్లుగా పోసినాడు. he ran a splinter into his hand వాడి చేతిలో పేడు గుచ్చుకొన్నది. he ran a muck వెర్రి సాహసముచేసి కత్తియెత్తుకొని ప్రాణమునకు తెగించి బైలుదేరినాడు. యీలాగంటి వాడు అడ్డము వచ్చిన వాండ్లను చంపి తుదకు తానున్ను చంపబడుతాడు. In doing this he ran a risk of killing the child దీన్ని చేయడములో ఆ బిడ్డను చంపక తప్పినాడు. he ran the sword through her heart ఆ కత్తిని దాని రొమ్ములో దూయపొడిచినాడు. he ran the rope through the ring ఆ వలయములో తాటిని దూర్చినాడు. she ran her fingers through her hair and knotted it తలగీరి కొప్పువేసుకొన్నది. he ran up a long account there వాడిమీద నిండా లెక్క మోపినది. he ran up a long account against me నా మీద నిండా లెక్క మోపినాడు. he ran the house up in six months ఆరు నెలలలో యింటిని త్వరగా కట్టి తీర్చినాడు. to * goods or smuggle సుంకము చెల్లించకుండా సరుకును దొంగతనముగా తీసుకొనిపోవుట.

A Run, run, *n. s.* పరుగు, పరిగెత్తడము. this is above the common * ఇది సామాన్యముకాదు. he took a * పరుగెత్తినాడు. in the common * of affairs వ్యవహారధోరణిగా. in the long * తుదకు, మెట్టుకు. If he goes on in this way, in the long

* he must be ruined వాడు యిట్లా ప్రవర్తిస్తే తుదకు చెడుతాడు. they gave him the * of the house ఆ యింట్లో వాడి మనసువచ్చినట్టు నడవనిచ్చినారు. ducks, pigeons and pigs had the * of the house ఆ యింటిలో బాతులు పావురాళ్ళు పందులు యథేచ్ఛగా తిరుగుతూ వుండినవి. It came down by the * లటక్కున వూడిపడ్డది.

A **Runagate**, run'a-gâte, *n. s.* తుచ్ఛుడు, పనికిమాలినవాడు, పతితుడు.

A **Runaway**, run'a-wâ, *n. s.* పారిపొయ్యేవాడు, పారిపొయ్యేటిది.

Runlet, run'let, *n. s.* a small barrel చిన్న పీపాయి.

Runnel, run'nel, *n. s.* a small stream చిన్న కాలువ.

Runner, *n s* He who runs పరుగెత్తేవాడు. a police * పోలీసు బంట్రోతు. of a creeper తీగె. vulgarly, one who carries the mail bag టప్పాలుకరన్నరు.

Runnet, run'net, *n. s.* See Rennet.

Running, *n. s.* కారడము, పరిగెత్తడము. this stopped the * of the blood యిందువల్ల నెత్తురు కారడము నిలిచినది. or pus చీము.

Running, *adj.* పారే, పరిగెత్తే. * water పారేనీరు. the * title of a book గ్రంథము యొక్క ప్రతిపత్రిలో ప్రతిపారటమీద వుండే పుటాక్షరము. * hand గొలుసు అక్షరములు.

Running, *adv.* consecutively వొకటికి తర్వాత వొకటిగా. he wrote five letters * వొకటి వెనక వొకటిగా అయిదు జాబులు వ్రాసినాడు.

Runt, runt, *n. s.* a small cow మట్ట ఆవు.

Rupee, rŭ-pēē', *n. s.* రూపాయి. a * with milled edges బిందీరూపాయి. a gold * మోహరి.

Rupture, rup'ture, *n. s.* breaking విరగడము, పగలడము. after the * of the bone ఎముక విరిగిన తర్వాత. a breach of the peace కలహ. Hernia బుడ్డ, బృహద్బీజము. he has a * వాడికి బుడ్డ దిగినది.

To **Rupture**, rup'ture, *v. a.* విరుచుట, పగలగొట్టుట, చించుట. this *d the skin యిందువల్ల తోలు చినిగినది.

Ruptured, *adj.* పగిలిన, విరిగిన, చినిగిన, బుడ్డదిగిన.

Rural, rŭ'ral, *adj.* పల్లెటూరి, నాటుపురపు, గ్రామ్యమైన, సుందరమైన, సుఖమైన. a * excursion వనవిహారము, నాటుపురానికి పోవడము. * sports వనవిహారము. the * deities క్షుద్రదేవతలు. * produce నాటుపురముతో వుత్పత్తి అయ్యేవరుకు. the * police నాటుపురపు పోలీసు. a * scene అడవిపట్టు, a * bard నాటుపురపుకవి. a * beauty అందముగా వుండే పల్లెటూరిది.

To **Ruralize**, *v. n.* to take an excursion విహరించుట, వనవిహారముచేసుట, ఇది నీచశబ్దము.

Rurally, *adv.* సుందరముగా, సుఖముగా, గ్రామ్యముగా.

Ruse, *n. s.* (Ruse de guerre, French) a trick యుక్తి, కుయుక్తి, తంత్రము, కుతంత్రము, కృత్రిమము.

Rush, rush, *n. s.* violent course జోరపడడము, పారడము. the * of the river యేరుపారే వేగము. In the * I was knocked down వాండ్లు పరుగెత్తేవడిలో నన్ను పడతోసిరి. a plant జమ్ము, రెల్లు, తుంగ. a * bottomed chair తుంగతో అల్లిన కుర్చి. I don't care a * for him వాడు నాకు తృణప్రాయుడు. a * light వొకవిధమైన మయినపువత్తి, నడమనూలుకుండులు రెల్లు పుడకము పెట్టుతారు. she was trembling like a * భయపడి గాలికి రెల్లుగా గడగడ వణుకుతూ వుండినది.

To **Rush**, rush, *v. n.* to pass quickly జోరపడుట, చొచ్చుట, దూరుట. he *ed at me నా మీదికి వచ్చినాడు. he *ed into the house యింట్లోకి జొరబడ్డాడు. he *ed upon the enemy శత్రువులమీద పోయి పడ్డాడు. are you rushing upon destruction? నీకు వినాశకాలము వచ్చినదా.

Rusk, rusk, *n. s.* ఒకవిధమైన రొట్టె.

Russet, rus'set, *n. s.* a reddish brown colour కావిపంచవన్నె, కాషాయవన్నె, యెండిన ఆకువన్నె.

Russia, *n. s.* ఒక దేశ నామము. * leather వాసనగల వొకవిధమైన పదునుచేసిన తోలు.

Rust, rust, *n. s.* తుప్పు, చిలుము.

To **Rust**, rust, *v. n.* తుప్పుపట్టుట. the knife *ed ఆ కత్తికి తుప్పుపట్టినది. his mind *ed వాడి మనసు చెడిపోయినది.

To **Rusticate**, rus'ti-câte, *v. n.* నాటుపురములో వాసముచేసుట.

Rustication, *n. s.* నాటుపురవాసము. as a punishment పాఠశాలలోనుంచి తోసివేసి నాటుపురానికి పంపడము.

Rusticity, rus-tis'i-ty *n. s.* గ్రామ్యము, మోటు

తనము, మడ్డితనము.

Rustick, *adj.* rude, appertaining to the country మోటైన, పల్లెటూరి, నాటుపురపు, గ్రామ్యమైన. a * beauty అందముగా వుండే నాటు పురపుది. * language గ్రామ్యము, మోటుమాటలు.

Rustick, *n. s.* పల్లెటూరివాడు.

To Rustle, rusle, *v. n.* చటచటమనుట. I heard the leaves * ఆకులు చటచటమనగా విన్నాను. I heard the flames * అగ్ని చటత్కారము విన్నాను. చటచటమని నిప్పు మండేది విన్నాను. I heard the wings * రెక్కలు చటచటమని కొట్టుకోగా విన్నాను.

A Rustle, rusle, *n. s.* a sound of leaves, &c. మర్మరధ్వని. చటచటమనే ధ్వని.

Rusty, rust'y, *adj.* తుప్పుపట్టిన. a * shawl చాయ పోయిన శాలువ. a * hat నల్లరంగుపోయినటోపి. a * wall పాతగిలి వర్ణము పోయినగోడ. a * house పాతయిల్లు. a * scholar ఛాందసుడు, అధికముగా చదివి లోకాచార మెరగనివాడు.

Rut, rut, *n. s.* the track of a wheel బండి చక్రము. పూడినందువల్ల పడేపల్లము, తెరుపోయిన దోవన పడే పల్లము. the season of desire in some animals చూలు అయ్యే కాలము. an elephant in * మదముపట్టిన యేనుగ. a stag in * మైథునేచ్ఛ గల జింక. the rutting season యిఱ్ఱి, యేనుగ మొదలైన కొన్ని మృగములు చూలు అయ్యే కాలము.

Ruth, rûth, *n. s.* pity, compassion దయ, కరుణ.

Rath, rûth, *n. s.* the car, on which a god rides రథము, తేరు.

Ruthful, rûth'fûl, *adj.* sorrowful వ్యసనకరమైన, వ్యాకులకరమైన.

Ruthless, rûth'less, *adj.* unmerciful నిర్దయాత్ముడైన, క్రూరుడైన.

Ruttish, rut'tish, *adj.* lewd ఎదగావుండే. యిది పశువు లను గురించినమాట

Rye, rȳe, *n. s.* ఒకవిధమైన కాయ ధాన్యము.

Ryegrass, rȳe'grăss, *n. s.* ఒకవిధమైన గడ్డి.

Ryot, Rayat, *n. s.* (a farmer) కాపు, సేద్యగాడు, సేద్యగాడు.

S or South దక్షిణము. S. E. or South East ఆగ్నేయమూల. S. W. or South West నైరృతిమూల.

Sabaoth, sa-bā'oth *or* sab'ā-oth, *n. s. plu.* సైన్యములు.

Sabbath, sab'bath, *n s.* ఆదివారము. * as meaning Saturday శనివారము. A† says విశ్రామవారం. * as meaning Sunday ఆదివారము. John IX. 16.

Sabbath-breakar, *n. s.* ఆదివారము అక్కరలేదని కొట్టివేసేవాడు.

Sabbath-keeping, *n. s.* ఆదివారమును ఆచరించడము.

Sabbatical, sab-bat'i-cal, *adj.* ఆదివార సంబంధమైన.

Sable, sāble, *n s.* నల్లనక్క యొక్క బొచ్చుగల చర్మము.

Sable, sāble, *adj.* As meaning black నల్లని.

Sable-fish, *n. s.* ఉల్లాకు చేప, ఉల్లంకి.

Sabre, sā'bĕr. *n. s.* ఒక విధమైన కత్తి, పట్టాకత్తి ఖడ్గము.

To Sabe, sā'bĕr, *v. a.* కత్తితో నరుకుట.

Saccharine, sac'ca-rīne, *adj.* తీపైన, శర్కరవంటి.

Sacerdotal, sac-er-dō'tal, *adj.* regarding priests పాదిరి సంబంధమైన. the * character గురుత్వము, ఆచారత్వము. the * thread, or Braminical thread జంధ్యము.

Sack, sack, *n. s.* a bag సంచి, గోనెసంచి. storm of a town, plunder పూరును కొల్లపెట్టడము. a kind of wine వొక విధమైన మద్యము. a robe పూర్వకాలమందు స్త్రీలు వేసుకొన్న వొకవిధమైన వుడుపు.

To Sack, sack, *v. a.* to pillage కొల్లపెట్టుట.

Sackbut, sack'but, *n.s.* తేరి D† A†. స్వరమండలము F† వీణె H† K†.

Sackcloth, sack'cloth. *n. s.* గోనె, గోనెపట్ట, కిత్తాము. worn by hermits నారచీర.

Sacking, *n. s.* plunder కొల్ల, దోపిడి. or canvass కిత్తాను, గోనె.

Sackposset, sack-pos'set, *n. s.* ఒక విధమైన పానకము.

Sacrament, sac'ra-mĕnt, *n. s.* a certain religious rite సంస్కారము, శపథము, దివ్యము. క్రీస్తునిర్దిష్ట ధర్మసంబంధ భోజనము. DZ. జ్ఞానామృతపానము. (Knight.) * of the Lord's Supper సత్ప్రసాదము. In the Bengali prayer book the * of the

Lord's Supper is entitled ప్రాభవిక భోజనము, అధవా పుణ్య సహభాగ విధానానుక్రమము. the seven *s of Popery పోపు సంబంధమైన సంస్కార సప్తకము. the five *s among the Vashnavas are called పంచ సంస్కారము.

Sacramental, sac-ra-men'tal, *adj.* సంస్కార సంబంధమైన. యజ్ఞ సంబంధమైన. * bread యాజ్ఞికాన్నము. (Wilkins.)

Sacred, sā'cred, *adj.* దైవసంబంధమైన, పవిత్రమైన, పుణ్యమైన, పావనమైన. they hold it * అది వారికి నిండా పూజ్యమైనది. a * place పుణ్యక్షేత్రము. the * writings of the Hindus వేదములు, పురాణములు. the * volume or the * writings అనగా బైబిలు. the * book of the Musulmans ఖురాను. the * profession వైదిక వృత్తి. the * fire among the Hidus వైదికాగ్ని. a * promise దేవుడిమీద వొట్టుపెట్టుకొని చెప్పిన మాట. It was a * rule with him to revile none of their customs వారి ఆచారములను దూషించకుండా వుండవలసినది దైవవిధి యని వాడు పెట్టుకొన్నాడు, His * Majesty King George మహారాజరాజశ్రీ. this room is * to study యీగది చదవడానికని నియమించబడియున్నది. this ground is * to Rama యిది రామార్పితమైన భూమి. Wesley. IX. 175.

Sacredness, sā'cred-ness, *n. s.* పవిత్రత, పరిశుద్ధత. from the * of this oath యిది మహత్తైన ప్రమాణము గనక.

To Sacrifice, sac'ri-fize, *v. a.* బలియిచ్చుట, బలిపెట్టుట. to * to a rustick deity గావుయిచ్చుట. they *d him వాణ్ని గొడ్డువలె చంపినారు. he *d his life for his friends వాడి ప్రాణమును స్నేహితులకొరకు వొప్పగించినాడు. why should you * your time to this? నీ కాలమునంతా దీంట్లోనే యెందుకు వృథాగా పోగొట్టుతావు.

Sacrifice, sac'ri-fize, *n. s.* యజ్ఞము, క్రతువు, బలి, bloody * కామనపూజ. unbloody * సాత్విక పూజ. we should preserve peace at any * యేమి పోయినా పోని, నెమ్మదిని పోనియ్యరాదు. he made a * of the house ఆ యింటిని పోయిన మట్టుకు పోనిమ్మనుమని విడిచిపెట్టినాడు. it fell a * అది పాడైపోయినది. she fell a * to his lust వాడి వలలోపడి చెడిపోయినది. the estate fell a * to his avarice వాడి అత్యాశవల్ల ఆ యాస్తి మునిగిపోయినది.

Sacrificed, *adj.* బలిపెట్టిన, బలియిచ్చిన, యజ్ఞము చేయబడ్డ, చెడిపోయిన. the goats that were * to the god దేవుడికి గావుయివ్వబడ్డ మేకలు. the property was completely * ఆ సొమ్ము శుద్ధముగా పాడైపోయినది.

Sacrificial, sac-ri-fish'al, *adj.* యజ్ఞ సంబంధమైన.

Sacrilege, sac'ri-leje, *n. s.* దైవస్వాపహారము. దైవద్రోహము, దత్తాపహారము. In Romans. II. 22. మందిరద్రవ్యహారణము. A†.

Sacrilegious, sac-ri-lē'jus, *adj.* దైవ స్వాపహార సంబంధమైన, దైవద్రోహమైన.

Sacrilegiously, sac-ri-lē'jus-ly, *adv.* దైవద్రోహముగా.

Sacristan, *n. s.* గుడిలో వుండే పరిచారకుడు.

Sacristy, sac'ris-ty, *n. s.* గుడిలో పాత్రసామగ్రి పెట్టే కొట్టు.

Sad, sad, *adj.* sorrowful వ్యసనమైన, దుఃఖమైన, చెడ్డ, పాపిష్టి. their hearts were * వాండ్ల మనసు నిండావ్యాకులముగా వుండినది. he looked * వాడి ముఖము వ్యాకులముగా వుండినది. * news చెడ్డ సమాచారము. this is a * business యిది పాడుపని, చెడ్డపని. the house was in * condition ఆ యిల్లు నిండా తారుమారుగా వుండినది. * work పాడుపని, దిక్కుమాలినపని. this is * stuff యిది పిచ్చి పనికిమాలిన సొమ్ము. you are a * fellow నీవు చెడ్డవాడవు. a * whore చెడ్డలంజ. he was in * plight దుర్దశను పొంది వుండినాడు.

To Sadden, sad'dn, *v. a.* to grieve దుఃఖపెట్టుట, వ్యాకులపెట్టుట, క్లేశమును పొందించుట.

Saddle, sad'dle, *n. s.* పల్లము, జీని. or loins, as, a * of mutton గొర్రెయొక్క పిర్ర. a pack * గంత. a side * ఆడవాండ్లు యెక్కే గుర్రముమీది జీని. *bags పల్లానికి రెండు పక్కలా వుండే సంచులు.

To Saddle, sad'dle, *v. a.* పల్లముకట్టుట, గుర్రానికి జీనివేసుట, he *d the horse గుర్రానికి జీని కట్టినాడు. they *d him with the expenses యీ శెల్లును వాడిమీద మోపినారు. he has *d himself with his brother's family అన్న సంసారాన్ని నెత్తికి కట్టుకొన్నాడు.

Saddle-cloth, *n. s.* జీనికింద వేసే చౌకటుంటు.

Saddled, *adj.* పల్లముకట్టిన, జీనివేసిన.

Saddle-tree, *n. s.* పల్లములో పెట్టె కుట్టే కొయ్య.

Saddler, sad'dlĕr, *n.s.* జీనులు కుట్టించి అమ్మేవాడు.

Sadducee, *n. s.* ఒక లోకమతము పేరు.

Sadly, sad'ly, *adv.* దుఃఖముగా, వ్యసనముగా, చెరుపుగా. he was * hurt వాడికి చెడ్డగాయము తగిలినది. the child has been * neglected ఆ బిడ్డను నిండా అశ్రద్ధ చేసినారు.

Sadness, sad'ness, *n. s.* దుఃఖము, వ్యాకులము, ఖేదము. from the * of his face వాడి ముఖము వ్యాకులముగా వుండేటందువల్ల. in sober * I believe this యిది యెగతాళిమాటకాదు, యథార్థమే.

Safe, sāfe, *adj.* భద్రముగా వుండే, సురక్షితముగా వుండే. the child is * ఆ బిడ్డ కేమి అపాయము లేదు. తొందరలేదు. the money is * ఆ రూకలకు భయములేదు. the ladder is not * యీ నిచ్చెన అపాయమైనదిగా వున్నది. this plan is a * one యిది మంచిమార్గమే, యిందుకు చింతలేదు this is not a * medicine యిది అపాయమైన మందు. he put the money in a * place ఆ రూకలను భద్రమైన స్థలములో పెట్టినాడు. a woman's * delivery సుఖప్రసవము the child arrived * ఆ బిడ్డ సుఖముగా వచ్చి చేరినది. that idiot is not * ఆ పిచ్చివాణ్ని నమ్మరాదు. he is quite *, you may tell him వాడికి చింతలేదని వాడితో చెప్పు. that horse is not * don't go near him అది నమ్మరాని గుర్రము. దాని దగ్గరికి పోక. we have got the prisoner * ఆ ఖైదీని గురించి చింతలేదు.

Safe, sāfe, *n. s.* a buttery; a pantry. A moveable larder భక్ష్యభోజ్యములను వుంచే కొట్టు, యెక్కడికి కంటే అక్కడికి తీసుకొని పోకూడిన భక్ష్యభోజ్యములు పెట్టే పెట్టె. a * for money ఖజానా, బొక్కసము.

Safeconduct, sāfe-con'duct, *n.s.* రహదారి, అభయపత్రిక.

Safeguard, sāfe'gārd, *n. s.* అంపుబోడు, కావలి.

Safely, sāfe'ly, *adv.* భద్రముగా, సురక్షితముగా, సుఖముగా. you may * say that he is an excellent doctor వాడు ఘనమైన వైద్యుడని నీవు చెప్పితే చింతలేదు, నీవు సుఖముగా చెప్పవచ్చును.

Safety, sāfe'ty, *n. s.* క్షేమము, నిర్భయము, నిరుపద్రవము. they lived in * వాండ్లు క్షేమముగా వుండినారు, వాండ్లు నిరుపద్రవముగా వుండినారు, నిర్భయముగా వుండినారు. a place of * భద్రమైన స్థలము.

Safflower, *n. s.* కుసుంబా పుష్పము.

Saffron, saf'furn, *n. s.* కుంకుమపువ్వు. the * of the Indies, or Indian * పసుపు, హరిద్ర. * coloured అరుణమైన ఎర్రని. the * vested god పీతాంబరుడు.

Sagacious, sa-gā'shus, *adj.* సూక్ష్మబుద్ధిగల, చురుకు బుద్ధిగల, చతురమైన, వివేకముగల.

Sagacity, sa-gas'i-ty, *n. s.* సూక్ష్మబుద్ధి చురుకుబుద్ధి, చతురత, వివేకము.

Sage, sāge, *adj.* wise వివేకశాలియైన, బుద్ధిమంతుడైన. * advice మంచిబుద్ధి.

Sage, sāge, *n. s.* a wise man పండితుడు, మహా తెలిసినవాడు, ముని. a certain plant ఒక విధమైన చెట్టు.

Sagely, sāge'ly. *adv.* wisely తెలివిగలవాడై, వివేకిగా.

Sagittal, *n. s.* suture బ్రహ్మనాడి, బ్రహ్మరంధ్రము.

Sagittarius, *n. s.* ధనుర్రాశి.

Sago, sā'gō, *n. s.* (A Malay word) సగ్గుబియ్యము.

Said, sed, *p*|| చెప్పిన, చెప్పబడ్డ. the papers * to be written by him అతను వ్రాసినాడన్న కాకితాలు. It is * he arrived yesterday నిన్న వచ్చి చేరినాడట. in the * house పైన చెప్పినయింట్లో.

Sail, sāl, *n. s.* వాడచాప. the main * వాడచాపలలో పెద్దది, మొదటిచాప. the top * దానికి పైదిగా వుండే రెండోచాప. a *, that is a ship వాడ. we met ten * పది వాడలు యెదురుపడ్డవి. In this sense the plural is not *s but *; when a ship is under * వాడ పోతూవుండగా. the vessel set * or made * ఆ వాడ తరలిపోయినది. to strike * చాపలను దించుట. we took a * నీళ్ళమీద కొంతదూరము పోయినాము. we took ten * of the enemy పది శత్రువాడలను పట్టుకొన్నాము.

To Sail, sāl, *v. n.* నడుచుట, తెప్పుట, ఇది వాడను గురించిన మాట. the ship *s well ఆ వాడ వేగముగా పోతూవున్నది. this is mere plain sailing ఇది ఒక అతిశయముకాదు, యిది సామాన్యమే, సాధారణమే, యిందులో వొక చిక్కులేదు.

Sailcloth, *n. s.* వాడచాపలు కట్టే కిత్తాను.

Sailer, sāi'ĕr, *n. s.* వాడ, అనగా she is a good

* ఇది పడిగా పొయ్యేవాడ. she is a bad * ఇది పడిగా పోనివాడ.

Sailing, *n. s.* వాడపోవడము.

Sailor, sāl'or, *n. s.* వాడవాడు. in this ship, besides the captain and four officers there are thirty *s ఈవాడలో వొక కప్తాను, నలుగురు దొరలు, ముప్పైయ్యమంది వాడవాండ్లు వున్నారు.

Sailyard, sāl'yārd *n. s.* వాడచాపలుకట్టే అడ్డకర్ర.

Saint, sānt, *n. s.* సత్పురుషుడు సాధువు. or angel దేవదూత. or hermit ఋషి, ముని. a Musulman * ఫకీరు. a Bramin * సన్యాసి. a patron * ఇష్టదేవత. * Paul శ్రీపౌలుడు, శ్రీమత్పౌలుడు. * Rama శ్రీరాములు. * Hanuman i. e. * Simia ఆంజనేయస్వామి. in Philipp. IV. 21. పవిత్రజనం. A† పవిత్రమైనవారు. D† పరిశుద్ధ జంతులు. P†. The *s in Hebr. VI. 10. పవిత్రలోకులు. A†. * Thome (a division of the town of Madras) మైలాపూరు. a female* అమ్మవారు, సాధ్వి. * Sītā సీతమ్మ, సీతాదేవి.

Sainted, sānt'ed, *adj.* శ్రీ, శ్రీమత్. your * father స్వర్గస్థులైన మీ తండ్రిగారు.

Saintly, sānt'ly, or **Saintlike**, sānt'līke, *adj.* That is holy, pure పరిశుద్ధమైన, పావనమైన. * purity సదాచారము.

Sake, sāke, *n. s.* నిమిత్తము, కోసము. for your * నీ నిమిత్తము. for your own * you should pay the money నీ క్షేమమును గురించి నీ రూకలను చెల్లించవలసి యున్నది. for the * of your father మీ తండ్రిని చూచి. for God's * don't kill him దేవుడిమీద వొట్టు వున్నది నీవు వాణ్ని చంపక. for God's * tell me నీవు చెప్పకపోతే దేవుడిమీద వొట్టువున్నది. I pray that for the * of St. Rama you will relieve me శ్రీరాములకు ప్రీతిగా నీవు నన్ను రక్షించవలసినది. for decency's * give him a little money కొంచెము రూకలు యిచ్చి మానము దక్కించుకో. I hope you will do this for decency's * దీన్ని చేసి మానము కాపాడుకో. for shame *go away మానము పొయ్యీని వెళ్లిపో. for pity's * give her something కొంచెమైనను దయయుంచి దానికి యేమయినా యియ్యి. for the * of argument I will suppose his story true తర్కించ డమును గురించి వాడు చెప్పినదే నిజముగా పెట్టుకో వలెను. I am his name-sake అతనిపేరు వాడు పెట్టివున్నది.

Sal, sal, *n. s.* ఉప్పు, లవణము, ఇది లాటిన్ శబ్దము. * ammoniac నవాసాగరము.

Sal or Saul, *n. s.* a sort of wood సర్జకము, గుగ్గిలము.

Salacious, sa-lā'shus, *adj.* కామాతురముగల, కామోద్రేకముగల. a * man కామాతురముగల వాడు.

Salaciously, *adv.* కామాతురముగా, కామోద్రేకముగా.

Salad, sal'ad, *n. s* కూర, కూరాకు, శాకము, అపక్వశాకాదిపక్వంజనము. కన్నది కలియచేసి వండినది, పచ్చడి. The true meaning is a hotch-potch, a medly; thus a chicken * కోడికూర.

Salam, *n. s.* సలాము.

Salamander, sal'a-măn-dĕr, *n. s.* The name being now given to a poor harmless insect సల్లికండ్ల పాము. In poems, an animal supposed to live in the fire నిప్పులో వుంటున్నదనే వొక విష జంతువు.

Salampore, *n. s.* (an Indian name) for a kind of cotton cloth సలంపిరిగుడ్డ.

Salary, sal'a-ry, *n. s.* జీతము,

Sale, sāle, *n. s.* అమ్మకము, విక్రయము. * by auction యేలము వేయడము. to offer * అమ్మ చూపుట. to set to * అమ్మడానకు పెట్టుట.

Saleable, sāle'a-ble, *adj.* గిరాకిగల. these goods are not now * యీ సరుకులకు యిప్పుడు గిరాకి లేదు.

Saleableness, *n. s.* గిరాకి from the * of this cloth యీగుడ్డ నిండా గిరాకిగా వున్నందున.

Salep, *n s.* సాలంమిస్రీ అనే మందుదినుసు, Ainslie.

Salesman, sālz'man, *n. s.* అమ్మేవాడు, వర్తకుడు.

Salient, sāl'yent, *adj.* ముఖ్యమైన, ప్రబలమైన, విజృంభించిన.

Saline, sa-līne', *adj.* ఉప్పుగావుండే. * soil ఉప్పు నేల, చూసరక్షేత్రము.

Saliva, sa-lī'va, *n. s.* జొల్లు, చొంగ, లాలాజలము.

Salivary, *adj.* చొంగను కలగచేసే. the * glands చొంగను కలుగచేసేగడ్డలు.

To Salivate, sal'i-vāte, *v. a.* చొంగను పుట్టించుట, నోట్లో నీళ్ళు కారేటట్టు చేసుట, అనగా he was *d రసముతో మందు యిచ్చి వాడికి నోట్లో నీరుకారేటట్టు

చేసినారు.

Salivation, sal-i-vā'shon, *n. s.* రసముతో మందు యిచ్చి నోట్లో నీరుకారేటట్టు చేయడము. moral * మనసుకు చేసే చికిత్స. See (Coleridge's) Southey's Wesley. 2. page 881.

Sallad, *n. s.* తోటకూర, కాయ్యగూర.

Sallow, sal'lō, *adj.* పాలిన, తెల్లపారిన his face is * వాడి ముఖము వివర్ణముగావున్నది.

Sallow, sal'lō, or Sallow-tree, *n. s.* ఊరగవంటి వొకచెట్టు, a tree proverbially worthless.

Sally, sal'ly, *n.s.* an issue from a place నిర్గమనము. they made a * కోటలోనుంచి బయిలుదేరివచ్చి పడ్డారు. wild gayety సరసోక్తి.

To Sally forth, *v. n.* బయిలుదేరుట.

Sallyport, sal'ly-pōrt, *n. s.* దిడ్డివాకిలి.

Salmagundi, sal-ma-gun'di, *n. s.* వొకవిధమైనకూర

Salmon, sam'on, *n.s.* వొక చేపపేరు, మత్స్యభేదము, ఇలుసు చేపవంటిది. Hindus often wear reddish * coloured clothes చెంగావిబట్టలు కట్టుకొంటారు.

Saloon, sa-lūn', *n. s.* A spacious hall, or room మధ్యరంగము, పెద్దకూటము.

Saloop, *n. s.* వొకవిధమైన కూర.

Salt, sâlt, *n. s.* ఉప్పు, ఉప్పుకూర. లవణము. wild * that is naturally produced పర్రవుప్పు, సూగువుప్పు వుప్పుసూగు. Earth * చవిటివుప్పు. rock * రాతి వుప్పు. a * pan ఉప్పళము. వుప్పువంటు పెట్టేచోటు a heap of * గల్లి. * that has lost its savour చవరుప్పు. * or smelling *s నస్యమువలె ఆఘ్రాణించే సీసాలో వుండే వుప్పు. * or purging *s భేది అయ్యే వుప్పు. or wit, as attic * రసము, సరసము, చమత్కారము.

Salt, sâlt, *adj.* ఉప్పుగావుండే. * water వుప్పునీళ్ళు. * fish ఉప్పుచేప. or lewd కాంక్ష అయిన, పోకిరి అయిన.

To Salt, sâlt, *v. a.* ఉప్పువేసుట.

Saltcellar, sâlt'sel-lar, *n. s.* ఉప్పుపెట్టే పాత్ర.

Saltish, sâlt'ish, *adj.* కొంచెము వుప్పుగా వుండే.

Salt-land, *n. s.* ఉప్పుపర్ర.

Saltmakers, *n. s.* ఉప్పుపైరు చేసేవాండ్లు.

Saltmarsh, *n. s.* ఉప్పళము.

Saltmeats, *n. s.* ఉప్పులో పక్వముచేసిపెట్టిన మాంసము.

Saltness, *n. s.* ఉప్పన.

Salt-pan, *n. s.* ఉప్పళము, ఉప్పు పైరుచేసే స్థలము.

Saltpetre, sâlt-pē'tēr, *n. s.* పెట్లుప్పు, సూరేకారము.

Salt-pit, *n. s.* ఉప్పళము, ఉప్పుమడి.

Salt-works, *n. s.* ఉప్పళము.

Salubrious, sa-lū'bri-us, *adj.* ఆరోగ్యకరమైన, దేహమునకు అనుకూలమైన. a * place మంచి దేశము.

Salubrity, sa-lū'bri-ty, *n. s.* ఆరోగ్యత. from the * of this water యీనీళ్ళు వొంటికి మంచిది గనక.

Salutariness, *n. s.* ఆరోగ్యత. from the * of this place యిది ఆరోగ్యకరమైన భూమి గనక. మంచి భూమి గనక.

Salutary, sal'ū-tar-y, *adj.* అనుకూలమైన, హితమైన * advice మంచిబుద్ధి. this produced a * effect యిందువల్ల మంచిగుణము వచ్చినది. * instruction మంచిబుద్ధి. హితోపదేశము.

Salutation, sal-ū-tā'shon, *n. s.* దండము, నమస్కారము. వందనము.

To Salute, sa-lūte', *v. a.* దండము పెట్టుట, నమస్కరించుట, వందనముచేసుట. we * you దీవిస్తిమి, దీవించినారము. or to kiss ముద్దు పెట్టుకొనుట. the ship *d the fort వాడ కోటకు మర్యాదచేసినది అనగా కోటవద్దికి వచ్చి వాడలో వుండే వాండ్లు మర్యాదకుగాను పిరంగులు కాల్చినారు. as soon as his voice *d their ears శ్రవణానందముగా వాడి గొంతును వినగానే.

Salute, sa-lūte', *n. s.* దండము. వందనము, నమస్కారము, మర్యాద. the ship fired a * on leaving the fort కోటదగ్గరనుంచి బయిలుదేరి పొయ్యేటప్పుడు మర్యాదకోసరమై కొన్ని పిరంగులు కాల్చి వాడ పోయినది. a kiss ముద్దు.

Salvage, salv'āge, *n. s.* recompense allowed by the law for saving goods from a wreck మునిగి పొయ్యే వాడ సామానును కాపాడిన వాడికి యివ్వవలసిన బహుమానము.

Salvation, sal-vā'shon, *n.s.* రక్షణము, పరిత్రాణము, మోక్షము, ముక్తి, త్రాణము. A†. In Luke XIX. 9. This day is * come to this house త్రాణ ముపస్థితం A†. The Hindu phrases would be నేడు యీ యిల్లు పావనమైనది. his arrival was their * అతను వచ్చినందున వాండ్లు కడతేరినారు.

Salve, sâlve, *n. s.* మందు, పరిమేమందు. * for boils కురుపులకు పట్టించేమందు. eye * కంటికివేసేమందు. కలికము. in Rev. III. 18. అంజనము A†. he did this as a * to his conscience తన మనసుకు వోదార్పుగా యీ పరిహారము చేసుకొన్నాడు.

To Salve, sâlve, *v. a.* మందుపట్టించుట.

Salver, sal'vĕr, *n. s.* a dish తట్ట, తబుకు, తాంబాళము.

Salvo, sal'vo, *n. s.* a salute with guns మర్యాదకుగాను పిరంగులు కాల్చడము. an exception, or reservation, excuse సాకు.

Salvolatile, *n. s.* వొకవిధమైన వస్తువు, ఆఘ్రాణించే ద్రావకము.

Samaritan, *adj.* a native of Samaria సేమిరియా దేశస్థుడు. a good * రక్షకుడు, దాత, ప్రదాత. in the Bible Luke chapter XXXIII this story is told.

Same, sâme, *adj.* అదే, వొకటే. this is the * ఇది అదే. these are the * ఇవి అవే. in the * year ఆ సంవత్సరమునందే. the * as then అప్పటివలెనే. all of them are of the * tribe వారంతా వొకటే కులము. the * day నాటి దినమే. are these the * men ? వీరు వారేనా. they all arrived at the * time అందరున్ను యేకకాలమందు వచ్చి చేరినారు. this is expressed by the letter (E) being added thus: the * story అదే కథ. the * man అతడే, వాడే. the * woman ఆమే, ఆ బిడే, అదే అదది. th the * house ఆ యింటికే. they all said the * అందరు వొకటే అన్నారు. అందరు అదే అన్నారు. these two are the * ఆ రెండు వొకటే. all these stories are to the same purport యీ కథలకంతా ఫలితార్థము వొకటే. this is one and the * horse యిది ఆ గుర్రమే. It comes to the * thing మెట్టుకు అదే అవుతున్నది. his calling you was the * as if I had called you వాడు పిలిస్తే నేను పిలిచినట్టె. they are Musulmans, the * as all the rest of the army సదముదండంతా యెట్లాగో అట్లా వీండ్లున్ను తురకలే. కదముదండుతోటిపాటు వీండ్లున్ను తురకలే. they were starving the * with all the rest of the country దేశముతోటి పాటు వీండ్లున్ను పస్తులుపడి వుండిరి. we were the * as brothers మేము అన్నదమ్ములవలె వుండినాము. was it your brother that told you ? the * నీతో చెప్పినది నీ తమ్ముడా తమ్ముడే. at the * time, or yet, still, but మెట్టుకు. I will pay the money; at the * time I know it is wrong ఆ రూకలను చెల్లిస్తాను మెట్టుకు అది అన్యాయమని నాకు తెలుసును.

Sameness, sâme'ness, *n. s.* వొకటిగానే వుండడము. from the * of the hand-writing I perceived that he had written the two letters దస్తూరి వొకటే అయినందున యీ రెండు జాబులున్ను వ్రాసినది వాడేనని కనుక్కొన్నాను. from the * of this life the time passed slowly వొకటే వ్యాపారమందు వుండడమువల్ల ప్రొద్దుకొంచాన పోలేదు.

Samorin, *n. s.* title of the (Tâmūri) eldest man of the royal family in Cochin తామూరి రాజా i. e. మానవిక్రమ సముద్రరాజా. In Telugu history the name is spelt సామోరీ Sâmōrī.

Samphire, sam'fir, *n. s.* వొకవిధమైన చెట్టు.

Sample, sâm'ple, *n. s.* మాదిరి, మచ్చు, నమూ. bring me a * of the cloth ఆ గుడ్డకు వొక మాదిరి తీసుకొనిరా. this is a * of his conduct వాడి నడతకు యిదే వుదాహరణము.

Sampler, sâm'plĕr, *n. s.* A piece worked by young girls for improvement ఆడ పడుచులు కుట్టుపని నేర్చుకోవడమునకై కుట్టే వొక తుండుగుడ్డ.

Sanatarium, *n. s.* ఆస్పత్రి.

Sanative, san'a-tive, *adj.* ఆరోగ్యకరమైన, స్వస్థము చేసే, వాసిచేసే. a * process చికిత్స, వైద్యము.

Sanatory, *adj.* ఆరోగ్యకరమైన, స్వస్థముచేసే, వాసిచేసే. The usual spelling is sanitary.

Sanctification, sangc-ti-fi-câ'shon, *n. s.* పరిశుద్ధము చేయడము, పావనముచేయడము. శుద్ధి. (పవిత్రత A†. and Dr. Carey, but ప్రతిష్ఠ is the word used by Dr. Mill) with certain rites అభిమంత్రణము.

Sanctified, *adj.* పవిత్రీకృత A†. పరిశుద్ధముచేయబడ్డ, పావనమైన, ప్రతిష్ఠితమైన, అభిమంత్రించబడ్డ.

To Sanctify, sangc'ti-fy, *v. a.* పరిశుద్ధముచేసుట, పావనముచేసుట, పవిత్రముచేసుట. they sanctified this place to him యీ స్థలము అయనకని ప్రతిష్ఠ చేసి వుంచినారు.

Sanctimonious, sangc-ti-mō'nyus, *adj.* appearing holy చూపుకు పావనమైన.

Sanctimoniousness, *n. s.* pretended holiness దొంగ

ఛక్తి.

Sanction, sangc'shon, *n. s.* permission సెలవు, ఆజ్ఞ, సమ్మతి, అనుమతి, అంగీకారము. you cannot do this without your father's * తండ్రియొక్క అనుమతి లేక నీవు దీన్ని చేయరాదు.

To Sanction, sangc'shon, *v. a.* to permit, to ratify, to confirm స్థిరపరచుట, రూఢిచేసుట.

Sanctitude, sangc'ti-tûde, *n. s.* See Sanctity.

Sanctity, sangc'ti-ty, *n. s.* holiness పవిత్రత, పావనత్వము, శుచిత్వము. a man of great * మహాపరిశుద్ధుడు. he put on an appearance of * వైదిక వేషము వేసుకొన్నాడు.

Sanctuary, sangc'tû-ar-y, *n. s.* the shrine, the interior of the temple మహాపవిత్రస్థానము. A†. గర్భగృహము. he took * in this place వాడు మహత్తైన నేరముచేసి పారిపోయి పుణ్యస్థలములో దాగినాడు, (యెంత నేరముచేసినా పుణ్యస్థలములో దాగిన వాణ్ని పట్టకూడదని శాస్త్రోక్తి అనే సిద్ధాంతము.) they took * with him, or at his feet ఆయనను శరణు జొచ్చినారు.

Sanctum-Sanctorum, *n.s.* the shrine in the temple గర్భగృహము.

Sand, sand, *n. s.* ఇసుక, It is a mere house built upon the * అది నమ్మరానిది, అది అస్థిరమైనది. his *s are run out వాడు చావు బ్రతుకులమీద వున్నాడు, వాడి ప్రాణము యిప్పుడో యింకా గడియకో అని వున్నది. the *s of her life are run out దాని ప్రాణము యిప్పుడో అప్పుడో అని వున్నది (యిది యిసుక గడియారమును పట్టివచ్చినమాట.) a *-glass ఇసుక గడియారము. * in the bladder సిరశా మేహము.

To Sand, sand, *v. a.* ఇసుక చల్లుట, ఇసుకపరుచుట. she *ed the house ఆ యింటిలో యిసుక పరిపించినది, ఆ యింటిలో నన్నగా యిసుక చల్లినది.

Sandal, san'dal, **Sandals**, *n. s. plu.* పావుకోళ్ళు పాదుకలు.

Sandal-tree, *n. s.* చందన వృక్షము.

Sandal-wood, *n. s.* గంధపు చెక్క.

Sandarac, *n. s.* the gum of the juniper తంగేడు బంకవంటిది.

Sand-bank, *n. s.* ఇసుకదిబ్బ, పులినము.

Sand-blind, *adj.* దృష్టిమాంద్యముగావుండే, మాపు మట్టుగావుండే.

Sand-box, *n. s.* నల్లయిసుక డబ్బి.

Sanded, *adj.* ఇసుకపరచిన. a * flour యిసుక పరచిన తళవరస.

Sanders, san'ders, *n. s.* (That is, Sandal) గంధపు చెక్క.

Sand-heads, *n. s.* గంగామహాద్వారముదగ్గిరవుండే యిసుకదిబ్బలు, దీన్ని గంగాసాగర మంటారు.

Sandhill, *n. s.* ఇసుకదిబ్బ, సైకతము, పులినము.

Sand-lark, *n. s.* నొకవిధమైన చిన్న పక్షి.

Sandpiper, *n. s.* నొకవిధమైన పక్షి.

Sandstone, sand'stōne, *n. s.* stone of a loose and friable kind, that easily crumbles into sand అంటితే పొడిపొడిగా రాలే యిసుకచట్టు.

Sandwich, *n. s.* A slice of meat between two slices of bread. రొట్టెముక్కల నడమ పొదిగిన మాంసము దీన్ని ఫలాహారముగా తింటారు.

Sandy, sand'y, *adj.* ఇసుక మయముగా వుండే. on the * shore యిసుక మయముగా వుండే తీరము నందు. * soil ఇసుకనేల.

Sane, sāne, *adj.* In his right senses స్వస్థచిత్తముగల, చలచిత్తము లేని.

Sang, sang, *past tense* of the verb to sing.

Sang froid, *n. s.* (the French word) carelessness, coolness, cold blood అనాయాసముగా, జంకులేకుండా. he did it with perfect * జంకు లేకుండా దాన్ని చేసినాడు, తీర్థప్రాయముగా చేసినాడు. he spoke with * నిర్భయముగా మాట్లాడినాడు.

Sanguinary, sang'güi-nar-y, *adj.* bloody అఘోరమైన. a * battle మహత్తైన యుద్ధము.

Sanguine, sang'güine, *adj.* full of blood, confident ధైర్యముగల, నమ్మకముగల. the * colour of the ruby కెంపుయొక్క యెరుపు. a * temperament వీరరసము, సాహసము, ఉల్లాసము. a man of * temperament సాహసుడు, ఉల్లాస పురుషుడు. he is very * about this ఇందున గురించి వాడు యెంత మాత్రము జడిసేవాడు కాడు. I have * hopes of this ఆందున గురించి నాకు దృఢమైన నమ్మకము వున్నది. I was very * about this యిందున గురించి నిండాధైర్యముగా వుంటిని. ఉల్లాసముగా వుంటిని. I am not very * about this యిందున గురించి నాకు నిండా ధైర్యములేదు.

Sanguined, *adj.* ఎర్రని.

Sanhedrim, san'he-drim, *n. s.* the supreme coun-

cil of the jews యూదియా గురువుల యొక్క పెద్ద సమూహము.

Sanies, sā̆n'yēź, *n. s.* the thin matter that flows from a wound రసిక.

Sanitary, *adj.* వైద్యసంబంధమైన. * rules చికిత్సను గురించిన సూత్రములు.

Sanity, san'i-ty, *n. s.* soundness of mind స్వస్థచిత్తము. I doubt his * వాడు చలచిత్తుడైనట్టు నాకు తోచినది.

Sank, sangk, *past tense of* to sink.

Sans, sanź, *prep.* without (a French word.) Sans-sens తెలివిలేక, తెలివిలేని. Sans-raison నిర్నిమిత్తముగా.

Sanscrit, *n. s.* సంస్కృతము, గీర్వాణము.

Santon, *n. s.* భక్తుడు, విరాగి, సన్యాసి.

Sap, sap, *n. s.* The vital juice of plants రసము, సారము, వూట, తైలము, పసరు. Toddy is the * of the palm tree తాటిచెట్టు యొక్క రసము కల్లు. * green పసరుపచ్చ పన్నె. digging under క్రిందతవ్వడము, సురంగము చేయడము. during the * of the castle ఆ కోట క్రింద వల్లము తవ్వేటప్పుడు.

To Sap, sap, *v. a.* క్రిందతవ్వుట, సురంగము చేసుట. they sapped the wall గోడ పడేటట్టు క్రింద వల్లము తవ్వినారు. the river sapped the rock ఆ కొండ కూలేటట్టు యేరు అడుగున కోసినది. grief *s the strength వ్యసనముచేత బలము కుంగుతున్నది.

To Sap, sap, *v. n.* To study తదేక ధ్యానముగా చదువుట.

Saphire, *n. s.* నీలము, నీలమణి.

Sapience, sā̆'pi-ence, *n. s.* జ్ఞానము, మేధ, ప్రజ్ఞ.

Sapient, sā̆'pi-ent, *adj.* ప్రజ్ఞావంతుడైన, మేధావియైన. the * king కుశాగ్రబుద్ధిగల రాజు.

Sapindus Emarginatus, *n. s.* That is, the soapnut tree కుంకుడుచెట్టు.

Sapless, sap'less, *adj.* నీరసమైన, సారము చచ్చిన, పసలేని, యెండిన, శుష్కమైన. * wood యెండిన కొయ్య.

Sapling, sap'ling, *n. s.* a young tree లేతచెట్టు, చిన్నచెట్టు.

Saponaceous, sap-ō-nā̆'shus, *adj.* resembling soap సబ్బువంటి.

Sappan-wood, *n. s.* వర్తంగిచెక్క, పతంగము, పట్టరంగము. The Penny Cyclop: in "Cæsalpinia" p. 118. says it is the same as Rosewood.

Sapper, *n. s.* తవ్వేవాడు. పెల్లగించేవాడు.

Sapphire, saf'fir, *n. s.* నీలము, నీలమణి. or Corundum (q. v.)

Sapping, *adj.* mischievous, destructive క్షయకరమైన, నాశకరమైన, చెరిపే. కుంగదీసే

Sappy, sap'py, *adj.* full of juicy ఊటగల, రసముగల, రసవంతమైన, చేవగల.

Saraband, sar'a-band, *n. s.* a violent dance తాండవము గంతులు.

Sarcasm, sâ̆r'caśm, *n. s.* gibe, keen reproach దూషణ, తిరస్కారము. he cast several *s upon them వారిని దూషించినాడు, తిట్టినాడు.

Sarcastic, sä̆r-cas'tic, *adj.* దూషించే, తిట్టే. a * man దూషకుడు.

Sarcastically, *adv.* దూషణగా, తిరస్కారముగా. he spoke * దూషణగా మాట్లాడినాడు.

Sarcenet, sâ̆rće'net, *n. s.* ఒకవిధమైన సన్నపట్టు వస్త్రము, దీన్ని తురకలు ముక్తూబట్ట అంటారు.

Sarcocele, *n. s.* enlarged testicle బృహద్బీజము, వాతబీజము

Sarcophagus, sä̆r-cof'a-gus, *n. s.* a stone coffin or monument పీనుగను పెట్టే రాతిపెట్టె గోరి.

Sardine, sâ̆r'dīne, **Sardius**, *n. s.* a sort of stone వొకవిధమైనరాయి. చంద్రకాంతము C† కెంపు P† F† సార్దను P† గోణరత్నము. A†.

Sardinias, *n. s.* a sort of small fish వొకవిధమైన సన్నచేపలు, తొలులు అనేచేపలు, తుకుచేపలు.

Sardonic, *adj* cruel క్రూరమైన. a * smile క్రూరదృష్టి, క్రూరహాస్యము.

Sardonically, *adv.* క్రూరముగా.

Sardonyx, sâ̆r'dō-nyx, *n. s.* కురువిందము, వైడూర్యము. A†. C† గోమేధికము F† సార్డోనిక్ము P†.

Sarsaparilla, sä̆r-sa-pa-rel'la, *n. s.* సుగంధిపాల, మోమెన అనేవిసును. country * పాలచుక్కంచేరు.

Sash, sash, *n. s.* దట్టి, నడికట్టు. of a window కిటికీలకు అడ్డముగా పొలకితలుపులవలె వావలనినప్పుడు తీసేవే తేతడక.

Sassafras, sas'sa-fras, *n. s.* సాస్సప్రాసు అనే మందు దినుసు.

Sat, sat, *past.* of the verb to sit.

Satan, sā̆'tan, *n. s.* సైతాను.

Satanic, sa-tan'ic, **Satanical**, sa-tan'ic-al, *adj.* అతిపాపిష్ఠియైన, దుష్టమైన, క్రూరమైన.

Satanically, *adv.* క్రూరముగా, అతిపాపిష్ఠతనముగా.

To Sate, sāte, *v. a.* తృప్తిచేసుట.

Sated, *adj.* తృప్తిపొందిన, విసుకుపుట్టిన, వెక్కసమైన, when his lust was * మోహాముమీద అసహ్యము పుట్టిన తర్వాత.

Satellite, sat'el-lite, *n. s.* an attendant కింకరుడు. దూత. his *s అతని పరిజనము, అతని పోష్య వర్గము, అతని కింకరులు. or a star పెద్ద నక్షత్రము చుట్టు తిరిగే వొకచిన్న నక్షత్రము. the moon is the * of the earth చంద్రుడు భూమిని చుట్టుకొని తిరిగేవాడు.

To Satiate, sā'shi-āte, *v. a.* తృప్తిచేసుట, తనివి దీర్చుట, సంతుష్టిచేసుట. he could not * his eyes with looking at her దాన్ని చూచి వాడితనివి తీరలేదు.

Satiated, *adj.* తృప్తిపొందిన, తనివితీరిన.

Satiety, sa-tī'e-ty, *n. s.* తృప్తి, తనివి. after they had eaten to * వాండ్లు ముక్కుమోయతిన్న తర్వాత.

Satin, sat'in, *n. s.* వొకవిధమైన సన్నపట్టు, దీన్ని అతలస్ అంటారు. the cow's * coat ఆవుయొక్క నున్నని దేహము.

Satin wood, *n. s.* బిల్లు, బిల్లుమాను.

Satire, sā'tĕr, *n. s.* హాస్యకావ్యము, దూషణగా వుండే కావ్యము. * in the disguise of praise నిందాస్తుతి.

Satiric, sa-tir'ic, **Satirical**, sa-tir'ic-al, *adj.* హాస్యమైన, ఎగతాళియైన, దూషణైన. a * poem హాస్య కావ్యము.

Satirically, *adv.* ఎగతాళిగా, పరిహాసముగా, నిందాస్తుతిగా.

Satirist, sat'ĕr-ist, *n. s.* హాస్యకావ్యములు చెప్పే వాడు, దూషించే కవీశ్వరుడు.

To Satirize, *v. a.* పరిహాసము చేసుట, ఎగతాళి చేసుట, దూషించుట.

Satisfaction, sat-is-fac'shon, *n. s.* తృప్తి, తనివి, సంతుష్టి, సంతోషము, సమాధానము. he made * to the law శిక్షనుపద్దాడు, అనగా వురితీయబడ్డాడు. he did it to their * వాండ్లు వొప్పుకొనేటట్టుగా చేసినాడు he had the * of seeing his children at last కడకు బిడ్డలను చూచి సంతోషించినాడు. to take * ఆగ్రహము తీర్చుకొనుట. will you give me * ? నాకుచెయ్యి చూపావు వస్తావా. * in a religious sense ప్రాయశ్చిత్తము. the priest made * for the people ప్రజలమీద కోపము రాకుండా గురువు దేవుణ్ని శాంతపరిచినాడు.

Satisfactorily, sat-is-fac'tor-i-ly, *adv.* ఒప్పిదముగా, చక్కగా, బాగా, తెన్నగా.

Satisfactory, sat-is-fac'tor-y, *adj.* good, proper, sufficient సమాధానకరమైన, వొప్పిదమైన, మంచి, తగిన, యుక్తమైన. the boy has made a * progress in reading ఆ చిన్నవాడు చదవడములో చక్కగా అభివృద్ధి అయినాడు. this is not a * price యిది తగిన వెల కాదు. this is not a * answer యిది తగిన వుత్తరము కాదు.

Satisfied, *adj.* తృప్తిపొందిన, సంతోషించిన, తనివి తీరిన. after they were * they stopped eating కడుపునిండినందున, తినడము చాలించినారు. I am * he meant no ill వాడు అన్యాయము తలచ లేదని నమ్మివున్నాను. I am * you told me నీవు నాతో చెప్పినట్టు రూఢిగా యెంచుకొని వున్నాను. I am not * of this యిది నాకు రూఢికాదు. he was not satisfied with beating them and he killed them వాండ్లను కొట్టినదిచాలక చంపినాడు. I am quite satisfied నాకు చాలును. నాకు సంతోషమే. he was very well satisfied అతడు సంతోషించినాడు. will he be satisfied with mere excuses ? వట్టిసాకులను వాడు వొప్పుకొనునా.

To Satisfy, sat'is-fȳ, *v.a.* తృప్తిచేసుట, తుష్టిచేసుట. సంతోషపెట్టుట. the money he received satisfied him ఆ రూకలను తీసుకొని సంతోషించినాడు. this food did not * his hunger యీ అన్నముతో వాడి ఆకలి తీరలేదు. I will * you నిన్ను తృప్తి చేస్తాను. all that I could say did not * him నేనెంత చెప్పినా వాడు వొప్పలేదు.

Satrap, *n. s.* (a Persian word sar-i-teep) a ruler. a lord అధికారి.

To Saturate, sat'ū-rāte, *v. a.* తడిముద్దచేసుట, నించుట, ముంచుట. he *d the field with water ఆ పొలమునకు కావలసినంత నీళ్ళుకట్టినాడు. he *d the cloth with water ఆ గుడ్డను తడిముద్ద చేసినాడు.

Saturated, *adj.* తడిముద్దగా వుండే. after the cloth

was * with oil ఆ గుడ్డ నూనెలో బాగా తడిసిన తర్వాత.

Saturday, sat'ur-dā, *n s.* శనివారము, స్థిరవారము, మందవారము.

Saturn, sā'turn, *n. s.* the name of the oldest of the Roman gods బ్రహ్మ పేరు. as a star శని. the age of *, or the golden age కృతయుగము.

Saturnalia, *n. s.* plural, among the slaves of the old Romans మొహరము వంటి వొక పండుగ.

Saturnian, sa-tur'ni-an, *adj.* belonging to the age of gold కృతయుగ సంబంధమైన.

Saturanine, sat'ur-nīne, *adj.* grave, gloomy, severe of temper మందమైన. జడమైన. స్తబ్ధమైన, క్రూరమైన, దారుణమైన. విరస భావముగల. In modern English, instead of Saturnine, the word used is Billous; a man of * disposition పైత్య ప్రకృతి గలవాడు.

Satyr, sā'tĕr, *n. s.* కోంటె, పోకిరిగావుండే వనదేవత a rude and lecherous sylvan god రాక్షసభేదము, మేకవలె కాళ్ళు కొమ్ములుగలిగి కడమ మనుష్యాకృతిగా వుండేటిది. he is a perfect * వాడొక కొంటె కోతి.

To Satyrize, See Satirze.

Sauce, sâce, *n. s.* వ్యంజనము, అనుపానము. he ate the rice with tamarinds for * అన్నానికి చింతపండును వ్యంజనముగా పెట్టుకొని తిన్నాడు.

Sauceboat, *n s.* వ్యంజనములుపెట్టే శంఖాకృతిగా వుండే గిన్నె.

Saucebox, sâce'box, *n. s.* an impudent boy తలకొవ్విన పిల్లకాయ, కొంటె పిల్లకాయ.

Saucepan, sâce'pan, *n. s.* చెయిపిడి గల బోకి.

Saucer, sâ'cĕr, *n. s.* మూకుడు. తట్ట. సిబ్బి. * eyes మిడిగుడ్లు.

Saucily, *adv.* కొంటెతనముగా, తుంటతనముగా, తులవతనముగా. don't speak * తుంటతనముగా, మాట్లాడవద్దు.

Sauciness, sâ'ci-ness, *n. s.* తుంటతనము. తులవతనము, కొంటెతనము.

Saucy, sâ'cy, *adj.* తుంటైన. పోకిరైన. తలకొవ్విన.

Saul, *n. s.* (a kind of timber) (shorea robusta) యేపెమాను, వేగిచెట్టు, సజ వృక్షము = గాలి, అశ్వకర్ణక. Rox. 2.615. called *bahāduri* Gilchr

Saunter, sân'tĕr, *n. s.* పోమరితనముగా నడవడము, తిరగడము, వూరిమీద తిరగడము, అల్లాడడము, విహరించడము.

To Saunter, sân'tĕr, *v. n.* తిరుగుట, వూరిమీద తిరుగుట, అల్లాడుట, విహరించుట. the boy *ed so long on the road that it was night before he arrived ఆ పిల్లకాయ దోవలో బాగా సేపు పోమరితనముగా తిరుగుతూవుండి ఆ సమయానికి వచ్చి చేరినాడు. Krishna was sauntering in the woods with the milk maids కృష్ణుడు గోపికలతోకూడా వనములో విహరిస్తూ వుండినాడు.

Saunterer, *n. s.* వూరిమీద తిరిగేవాడు, విహరించేవాడు.

Sauntering, *n. s.* విహరించడము, వూరిమీద తిరగడము.

Sauros, *n. s.* lizard బల్లి.

Sausage, sâs'āge, *n. s.* వొకవిధమైన మాంసపుకూర Lungiss, లుంగీసు అని అంటారు.

Savage, sav'āge, *adj.* wild, cruel, uncivilized అడవి సంబంధమైన, క్రూరమైన, నిర్దయాత్మకమైన మోటైన. a * dialect చెంచుభాష. * customs రాక్షసనడకలు. It was a very * prospect ఆ ప్రాంతమంతా వట్టి అడవి. * beasts క్రూర జంతువులు. a * speech క్రూరమైనమాట.

Savage, sav'āge, *n. s.* అడవి మనిషి, చండాలుడు, చెంచువాడు, బోయవాడు, ఏనాదివాడు మొదలైన వాండ్లు. he is a perfect * వాడు శుద్ధమృగము, వాడు అతి క్రూరుడు.

Savagely, sav'āge-ly, *adv.* క్రూరముగా, చండాలత్వముగా.

Savageness, *n. s.* క్రూరత్వము. చండాలత్వము.

Savanna, sa-van'na, *n. s.* a word used in America పసిరికబయలు.

Savant, *n. s.* (a French word) a learned man, one who knows శాస్త్రి. పండితుడు. వ్యుత్పన్నుడు, తెలిసినవాడు.

To Save, sāve, *v. a.* to preserve from danger or destruction రక్షించుట, కాపాడుట. తప్పించుట. the doctor lost two patients but he *d four ఆ వైద్యుడు వైద్యముచేసిన వాండ్లలో యిద్దరు చచ్చినారు, నలుగురు బ్రతికినారు. he was in great trouble but God *d him వాడు నిండా సంకటపడుతూవుండగా దేవుడు రక్షించినాడు. he *d his character మానము దక్కించుకొన్నాడు. he *d

his life but lost his estate ఆ స్తిని పోగొట్టుకొన్నాడు మెట్టకు ప్రాణము దక్కినది. he would not do it to * his life వాడు చచ్చినా చేయడు. he *d their lives or he *d them alive వాండ్లను ప్రతికించినాడు. the baggage was lost but the guns were *d మూటలు పోయినవి గాని పిరంగులు తప్పినవి. four died and three were *d నలుగురు చచ్చినారు ముగ్గురు తప్పినారు. he punished all the other boys but I *d my brother కడమ పిల్లకాయ లందరికిన్ని దెబ్బలు తగిలినవి అయితే నా తమ్ముడిన్ని నేను తప్పించినాను. I *d him the shame of going there అక్కడికి పోవడమనే సిగ్గును వాడికి తప్పించినాను. to preserve finally from eternal death కడతేర్చుట. God * the king దేవుడు రాజును చిరంజీవి చేయుగాక. D† రాజును దేవుడు రక్షించుగాక. రాజుకు శుభము శుభము. they imagine that if they die here they will be *d యిక్కడ చస్తే మోక్షమట. not to spend or lose వ్యయము కాకుండా నిలుపుకొనుట, మిగిలించుకొనుట, దక్కించుకొనుట. he lost much money but he *d a little వాడు పోగొట్టు కొన్నది నిండా నిలిచినది కొంచెము. you ought to * time నీవు కాలమును వృథాగా పోగొట్టరాదు. if I can * time I will do this to-day నాకు సావకాశము చిక్కితే యీవేళ చేస్తాను. he *d himself by running away పారిపోయి ప్రాణము తప్పించుకున్నాడు. to * appearances he consented వొప్పుకొని మానము దక్కించుకొన్నాడు. what is the use of asking him? you will not * yourself any trouble by asking him వాణ్ని అడగడము దేమి ప్రయోజనము, వాణ్ని అడగడమువల్ల నీకు ... this will * you the trouble యిందువల్ల నీకు ఆ తొందర లేదు. he got there in time to * his passage వాడు ... పోయిచేరినాడు.

Save, sāve, *prep.* తప్ప ... they study * on Sundays ఆదివారము తప్ప ... చదువుతారు. he sold all * this యిది తప్ప కడమ అంతా అమ్మినాడు.

Saveall, sāve'âll, *n. s.* ... టట్టుగా అడుగున ... చేటిది.

Saved, *adj.* రక్షించబడ్డ, కాపాడబడ్డ, కడతేర్చబడ్డ, నిలిచిన, దక్కిన, మిగిలిన, తప్పిన. all those who were * కడతేరిన వాండ్లు సంరక్షించబడ్డ వాండ్లు.

Saver, *n. s.* కూడబెట్టేవాడు. a money * రూకలు కూడబెట్టేవాడు.

Savin, *n. s.* ఒకవిధమైన కూరాకు.

Saving, sāv'ing, *adj.* కూడబెట్టే. the * bank రూకలు కూడబెట్టే కొఠి.

Saving, sāv'ing, *adv.* మినహా, కాక, తప్ప. there was none * him అతడుతప్ప మరెవరు లేదు. * and except వినాగా, కాక. * and except for this reason యీ హేతువువల్ల తప్ప. * your presence she is a big whore తమ ముందర యీ మాట అనరాదు గాని అది వొక దొడ్డలంజ.

Savingly, *adv.* మోక్షము దొరికేటట్టుగా.

Savings, *n. s. plu.* కూడబెట్టిన ద్రవ్యము. he paid the money out of his * తనకు చిక్కినదాన్ని ... petty * చిల్లరగా కూడబెట్టిన ద్రవ్యము.

Saviour, sa'vi-ur, *n. s.* రక్షకుడు, ఉద్ధారకుడు. they looked upon him as their * వాణ్ని ఉద్ధారకుడిగా ఎంచినారు. A title of our blessed Lord. (Hill says ... A† C† ... P† K†. Najat ... martyn.

Savour, sā'vur, *n. s.* taste రుచి, ... it that has lost its * ... Ill * ... దుర్గంధము ...

To Savour, sā'vur, *v. n.* to taste రుచిగా వుండుట, ... this * of fraud ... this * of roguery ...

Savoury, sā'vur-y, *adj.* agreeable to taste రుచిగా ... a * curry రుచిగా వుండే కూర.

Saw, sâ, *past* of the verb to See చూచినాను. I * him వాణ్ని చూచినాను.

Saw, sâ, *n. s.* రంపము. or saying సామిత.

To Saw, sâ, *v. a.* రంపముతో కోసుట. he *ed his hand up and down in speaking చామరము వేసి ... ఊపుతూ మాట్లాడినాడు.

Sawdust, sâ'dust, *n. s.* రంపపుపొడి.

Sawfish, *n. s.* రెక్కచేప.

Sawn, *adj.* రంపముతో కోసిన. * slates రంపముతో కోసిన పలకలు.

Sawpit, sâ'pit, *n. s.* పలకలు కోయడమునకై తవ్వు

కొన్న వల్లము.

Sawyer, sâ'yĕr, *n. s.* రంపగాడు.

To Say, sā, *v. a.* చెప్పుట, అనుట, పలుకుట, ఉచ్చరించుట. all I could * was of no use నేను యెంత చెప్పినా వ్యర్థమైనది. to * a lesson పాఠమును వొప్పగించుట. If he pays them some money, * ten rupees వాడు కొన్ని రూకలు చెల్లిస్తే, అనగా పది రూపాయీలు యిచ్చినట్టయితే. he has a great deal to * to the prince వాడికి రాజు దగ్గిర నిండా చొరవ కలిగివున్నది. వాడి మాట నిండా సాగుతున్నది. I can * that poem throughout ఆ కావ్యమును కడవెళ్ళా వాచోవిధేయముగా చెప్పగలను. వ్రశ్నను చూడకుండా చెప్పగలను. "He said &c." in English comes at the *beginning* of a speech: in common Telugu prose at the *end*: but in verse the words are arranged as in English: thus అనిచెట్టిని జూచి యిట్లనె Somavara Mahat. Dwip. p. 52. He said: and the woman looking at the merchant spoke thus.

To Say, sā, *v. n.* చెప్పుట, పలుకుట. I have nothing to * to that business అది నా జోలి కాదు. అది నా పనికాదు. that's to * he won't come అనగా వాడు రాడు. Parvatam, that is to * a hill పర్వతము, అనగా కొండ. he said he would go పోతానన్నాడు. they * he is dead వాడు చచ్చినాడట. they * he is here యిక్కడ వున్నాడట. so they * అట్లా చెప్పుకొంటున్నారు. If any man, * your brother, was to do so యెవడైనా అట్లా చేస్తే, నీ తమ్ముడైనా అట్లా చేస్తే. don't do it I * ! అట్లా చేయవద్దంటే. I dare * he is gone పోయినాడేమో. I dare * he thought so వాడికి అట్లా తోచినదేమో.

Say, sā, *n. s.* సామెత. this book is full of old *s యీ పుస్తకము నిండా పురాతనపు సామెతలే. he has had his * తానచెప్పదలచినంత మాట్లాడినాడు. తనివి తీర మాట్లాడినాడు.

Saying, sā'ing, *n. s.* సామెత, మాట, పలుకు, వాక్యము, శబ్దము. there is an old * పురాతనముగా వొక సామెత కద్దు. as the * is వొకవచనము కద్దు గదా, వొక సామెత కద్దు గదా.

Scab, scab, *n. s.* పక్కు. as a disease తెవులు. the itch or mange of horses గుర్రములకు వచ్చే గజ్జి.

Scabbard, scab'bard, *n. s.* వర, ఖడ్గకోశము.

Scabby, scab'by, *adj.* గజ్జిపట్టిన, పక్కుకట్టిన. a * sheep తెవులుపట్టిన గొర్రె. this is the same as shabby.

Scaffold, scaf'fōld, *n. s.* సారువ, పరంజా. or stand in a field మంచె. or gallows వురితీసేమాను. he expiated his crimes on the * వాడు చేసుకొన్న పాపము వురితో తీరినది. his deeds brought him to the * వాడు చేసినపని వాణ్ని వురితీసేంతమట్టుకు వచ్చినది. they were brought to the * వాండ్లను వురితీసినారు. he sent them to the * వాండ్లను వురితీయించినాడు.

Scaffolding, scaf'fōld-ing, *n. s.* సారువ, పరంజా. he erected a * to paint upon చిత్రము వ్రాయడానికి సారువ కట్టినాడు.

To Scald, scâld, *v. a.* వేణ్నీళ్ళు పోసి బొబ్బలుచేసుట. she *ed her hand దాని చేతిమీద వేణ్నీళ్ళు తగిలి బొబ్బలెక్కినవి. you will * yourself if you touch this rice యీ అన్నము ముట్టితే అంటుకొంటుంది. I have *ed my mouth అతివేడివల్ల అయినందున నోరు బొబ్బలెక్కినది. tears have *ed her cheeks కన్నీళ్ళ వేడికి దాని చెక్కిళ్లు బొబ్బలు పోయినవి. they killed the hog and *ed it పందిని చంపి వానికి వెంట్రుకలు పొయ్యేటట్టు మసల కాగిన నీళ్లుపోసినారు. she *ed the pot ఆ కుండలో వుడుకు నీళ్ళు పోసి కడిగినది. to * paddy వుప్పుడుచేసుట. *ed rice వుప్పుడు బియ్యము.

Scald, scâld, *n. s.* వేణ్నీళ్ళబొబ్బలు. వేణ్నీళ్ళుతగిలి అయిన పుండు.

Scald-head, *n. s.* మాడ, బిడ్డలతలకు వచ్చే పుండ్ల రోగము.

Scale, scāle, *n. s.* gradation మెట్టు వరస. క్రమము. one cup of a balance త్రాసు, తట్టు. of a fish చేప పొలుసు. the fish was so big that every * was the size of your nail ఆ చేప యెంతలావాటిదంటే దాని పొలుసు నీ గోరంతేసిదిగా వుండినది. *s on a sore పుండుపొక్కులు. or filament పొర. at last the *s fell from his eyes తుదకు వాడి కంటిపొరలు వీడినవి అనగా వాడికి తెలివి వచ్చినది. in the * this will out-weigh that తూస్తే దాని కంటే యిది మొగ్గుగా వుండును. ఘనముగా వుండును. * meaning rate or plan పరిమాణము, ప్రమాణము, క్రమము, రీతి. the house is on

a large * ఆ యిల్లు బ్రహ్మాండముగా వున్నది. she is a pretty woman on a small * ఆకారము కొద్దియైనా అది అందముగా వున్నది. that school is on a large * ఆ పల్లెకూటము నిండా పెద్దదిగా వున్నది. the two houses are alike but on different *s ఆ రెండు యిండ్లు వొకటే మచ్చుగా వున్నవి అయితే చిన్నది పెద్దదిగా వున్నది. he traded on a large * దండిగా వర్తకము చేసినాడు. the tiger is a cat on a large * ఆకారము వొకటి పెద్దదే గాని పులి అంతా పిల్లివలెనే వున్నది. * of musical notes స్వరక్రమము, స్వరగ్రామము. Mathematical * కొల, ప్రమాణము.

To Scale, scāle, *v. a.* (with ladders) ఎక్కెక్కుట. scaling ladder ఎక్కెక్క నిచ్చెన. దీన్ని canger అంటారు. he *d the wall గోడ యెక్కి దుమికినాడు. to * fish చేప పొలుసును కడుగుట.

To Scale off, *v. n.* పొట్టుగా రాలిపోవుట. పక్కుకట్టి రాలిపోవుట. when the skin *d off పక్కుకట్టి రాలినప్పుడు.

Scaled, scāl'ed, *adj.* having scales like a serpent పొలుసుగల.

Scalene, *adj.* in geometry, a triangle that has three sides unequal to each other మహాగణిత ములో అసమత్రికోణమైన.

Scales, *n. s. plu.* of a balance త్రాసు, తక్కెడ. a pair of scales త్రాసు. two pair of scales రెండు త్రాసులు. large scales for weighing large goods కాటా. bring me the scales త్రాసు తీసుకొనిరా. the sign in the zodiac తులారాశి.

Scaliness, scāl'i-ness, *n. s.* పొలుసుగా వుండడము. from the * of this fish యీ చేపలకు పొలుసు విస్తారము గనక.

Scall, scâll, *n. s.* లొట్టిపుండ్లు, కుష్ఠవ్యాధి D† గజ్జి F†.

Scallion, scall'yon, *n.s.* a kind of onion నీరుల్లిగడ్డ.

Scallop, scăl'lop, *n. s.* కాకిచిప్ప.

Scalloped, *adj.* కాకిచిప్ప ఆకారముగా తోడబడ్డ.

Scalp, scalp, *n. s.* పుర్రెమీది చర్మము, మాడుమీది తోలు. hairy * ఉచ్చి, మాడు.

To Scalp, scalp, *v. a.* నెత్తి తిచర్మమును కోసుట.

Scalpel, *n. s.* an instrument used by chirurgeons రణవైద్యుడికత్తి.

Scaly, scāl'y, *adj.* పొలుసుగల.

To Scamble, scam'ble, or Scramble, scram'ble, *v. n.* పొర్లాడుట, పీకులాడుట.

Scammony, scam'mo-ny, *n. s.* వొకవిధమైనబంక.

Scamp, *n. s.* పోకిరి, తుంట, ఆకతాయి. this is originally Italian, *scampa-forca* being one who has escaped the gallows. *scampo* is a piratical vessel in the Mediterranean. As a verb, to scamp is to plunder: to rob on the highway.

To Scamper, scam'pĕr, *v.n.* పారిపోవుట. వురుకుట. the boys *ed away పిల్లకాయలు వురికినారు, పారిపోయినారు.

Scamper, scam'pĕr, *n.s.* పారిపోవడము, వురకడము.

Scampish, *adj.* పోకిరి, తుంట.

To Scan, scan, *v. a.* to measure verse పద్యములో గణములు సరిగ్గా వున్నవా అని చూచుట, పరిశోధించుట. on scanning the verse I found it was archilochian గణములు కట్టిచూస్తే ఆ పద్యము ఇంద్రవజ్రమైనట్టు తెలిసినది.

Scandal, scan'dal, *n. s.* అపవాదము, దూరు, దూషణ, అపనింద, దోషము, కళంకము. he did not fear the sin but he feared the * వాడు పాపమునకు భయపడలేదు గాని అపవాదమునకు భయపడ్డాడు. those women delight in * ఆ యాడవాండ్లకు పరులను దూషించడమే వొక ఆనందము, వాండ్లిట్లా వీండ్లిట్లా అని ఆడిపోసుకోవడమే వొక వుల్లాసము. you should not listen to * దూషణను నీవు చెవినిబెట్టక. they consider it no * if a man is drunk వొకడు తాగుబోతుగా వుండడము వాండ్లలో దోషముకాదు. illegality నిషిద్ధము.

To Scandalize, scan'dal-īze, *v. a.* to offend by some action supposed criminal, to shock, to disgust అసహ్యమును కలగచేసుట, చీదరచేసుట. his behaviour *d all his neighbours వాడి నడత వల్ల అక్కడి వాండ్లకంతా వాడిమీద అసహ్యము పుట్టినది.

Scandalized, *adj.* shocked, disgusted అసహ్యమును పుట్టించిన, చీదర పుట్టించబడ్డ. he was * at seeing this దీన్ని చూచి అసహ్యపడ్డాడు.

Scandalous, scan'dal-us, *adj.* abominable, vile, disgraceful అవమానమైన, మానహీనమైన, దుష్ట. చెడ్డ. this is * conduct యిది అవమానమైన పని.

Scandalously, *adv.* అవమానముగా, మానహీనముగా, they are * extravagant వాండ్లు దూబరదండిగా

ముమ వింటే మానముపోను, వాండ్ల దూఐరదండి తనమును వింటే అందరు దూషిస్తారు.

Scandalousness, *n. s.* అవమానము, సిగ్గుమాలిన తనము.

Scandalum Magnatum, *n. s.* Defamation of a person of dignity అధికారులను దూషించినాడనే నేరము, గొప్పవాండ్లమీద తప్పుమాట చెప్పినాడనే నేరము. he who commits * పెద్దలను దూషించడమనే నేరము చేసినవాడు, గొప్పవాండ్లను దూషించడమనే నేరము చేసినవాడు.

Scanning, *n. s.* పద్యములో గణములు కట్టడము.

Scansion, scan'shon, *n s.* పద్యములో గణములుకట్టి చూడడము.

Scant, scant, *adj.* తక్కువగావుండే, మట్టుగావుండే. కురచైన, మితమైన. when money is * రూకలు అరుదుగా వుండే కాలములో. good rice is * now యిప్పుడు మంచిబియ్యము దొరకడము కష్టము. the cloth was cut as * as possible ఆ గుడ్డను నిండా కురచగా కత్తిరించినారు.

Scantily, *adv.* మట్టుగా, కొంచెముగా. to give * పుడికిపుడికి యిచ్చుట. they are * provided with clothes వాండ్లకు బట్టలు కరువు.

Scantiness, *n. s.* తక్కువ, మట్టు, కురచ, కొంచెము. from the * of the rice at present యిప్పట్లో బియ్యము అపరూపముగా వున్నది గనక.

Scantling, scant'ling, *n.s.* a sample మాదిరి, మచ్చు. a small quantity రవంత. narrow pieces of timber సన్నదూలములు, సన్నవాసములు. this originally meant measure కొల, ప్రమాణము. he is within a * of the truth కొంచెము తక్కువ దానినిజము వాడికి తెలిసినది. దీనినిజము వాడికి కానామట్టుకు తెలిసినది. బహుదూరము నిజానికి వచ్చినాడు. The name of the Marquis of Worcester's book is 'The *s of one hundred inventions.'

Scantness, *n. s.* తక్కువ, మట్టు, అల్పము, స్వల్పము. from the * of water in this place యిక్కడ నీళ్లు అరుదు గనక.

Scanty, scant'y, *adj.* narrow, sparing కురచైన, కొద్ది, చిన్న, కొంచెమైన. here water is * యిక్కడ నీళ్లకు కరువుగా వున్నది. when money is * రూకలు అరుదుగా వుండేటప్పుడు. * diet చాలీ చాలనికూడు, కడుపునిండనికూడు. this is but a * reward యిది నిండా స్వల్పమైన బహుమానము. the monkey has a * chin కోతికి వుండేది రవంత గడ్డము.

To Scape, scāpe, *v. a.* See Escape.

Scape, scāpe, *n. s.* See Escape.

Scape-goat, *n. s.* the goat set at liberty by the jews on the day of solemn expiation యూదియా వాండ్లు బలియిచ్చి పావనివారణము చేసుకొనేవాడు అబోతువలె విడిచిపెట్టిన మేకపోతు. they made me the * తాము తప్పుచేసి శిక్షను వడకానకు నన్ను చూపినారు, తాము తప్పించుకొని నన్ను ముందర తోసినారు. I look upon him as a * చేసినవాండ్లు చేసిపోగా నడమ వీడికి వచ్చినవద్దది.

Scape-grace, *n. s.* a wicked boy తలకొట్లమారి, తుంట పిల్లకాయ.

Scapula, scap'ū-la, *n. s.* the shoulder blade రెక్కయెముక.

Scapular, *adj.* belonging to the shoulder భుజసంబంధమైన.

Scapular, or Scapulary, *n. s.* part of the habit of a friar, consisting of two narrow slips of cloth covering the back and the breast పాదుర్లు వేసుకొనే పొక వుడుపు.

Scar, scâr, *n. s.* పుంటిమచ్చ, గాయపుమచ్చ. the *s of small pox అమ్మవారి మచ్చలు.

Scarabæus, *n. s.* a beetle, a may-bug, a chaffer పేడపురుగు.

Scaramouch, scar'a-mŏūch, *n. s.* హాస్యగాడు, బఫూని వేషగాడు.

Scarce, scārce, *adj.* అరుదైన, అపరూపమైన.

Scarce, scārce, *adv.* అరుదుగా. See Scarcely.

Scarcely, scārce'ly, *adv.* అరుదుగా. he is * ten years old వాడికి పదియేండ్లు అయ్యీకాక వున్నది. he is * alive కొనప్రాణముతో వున్నాడు. this is * correct దీన్ని న్యాయమనడము కష్టము. this is * enough యిది చాలీచాలకుండా వున్నది. this is * right దీన్ని న్యాయమనరాదు, you will * get ten rupees for this దీనికి నీకు పదిరూపాయలు దొరకడము కష్టము. he * knows his alphabet వాడికి వోనమాలలోనే సందేహముగా వున్నది. to-day the sun * appeared నేడు సూర్యుడు అగుపడ్డాడనరాదు. he can * deny her any thing ఆమె అడిగితే వాడు లేదనడము కష్టము. there are

* any trees in that garden ఆ తోటలో చెట్లనేది అపరూపము. they can * be called merchants వాండ్లను వర్తకులనడము కష్టము.

Scarceness, scârce'ness, **Scarcity,** scârc'i-ty, *n. s.* కరువు, దుర్భిక్షము, అపరూపము, అరుదు. last year there was a * పోయిన సంవత్సరము కరువుగా వుండినది. from the * of shawls at present యిప్పుడు శాలువలు అరుదు గనక. there was a great * of vegetables అక్కడ కూరగాయలు దొరకడము ప్రయాస.

To Scare, scâre, *v. a.* భయపెట్టుట, బెదిరించుట. he *d away the birds ఆ పక్షులను బెదిరించినాడు. he put up a figure to * the birds పక్షులు బెదిరేలాగు అక్కడ వొక బొమ్మను పెట్టినాడు.

Scarecrow, scâre'crō, *n. s.* బెదురుబొమ్మ, దృష్టిబొమ్మ.

Scared, *adj.* బెదిరిన, బెదిరింపబడ్డ, భయపడ్డ.

Scarer, *n. s.* he who frighens బెదరించేవాడు, భయపెట్టేవాడు.

Scarf, scârf, *n. s.* of men ఉత్తరీయము, అంగవస్త్రము. a woman's * పైట.

Scarfskin, scârf'skin, *n. s.* the outside skin పైతోలు.

To Scarify, scar'i-fy̆, *v. a.* కత్తిగాటు వేసుట.

Scarlet, scâr'let, *n. s.* సిందూరవర్ణము, యెరుపు.

Scarlet, scâr'let, *adj.* సిందూరవర్ణమైన, ఎర్రని, రక్తవర్ణమైన. చిలకముక్కువన్నె, దాడిమపుష్ప వన్నె. crimes of a * dye అతిపాపిష్ఠమైన. she blushed quite * సిగ్గువల్ల దాని ముఖము యెర్రగా పోయినది.

Scarp, scârp, *n. s.* the slope on that side of a ditch which is next to a fortified place, and looks towards the fields కోటగోడకు పైటెంట్లు వుండే వాలు. the * of a hill కొండ యొక్క నెట్టము.

Scarped, *adj.* steep, hard to climb నెట్టముగా వుండే, యెక్కకూడని. a * hill నెట్టముగావుండే కొండ.

Scarred, *adj.* marked with wounds మచ్చలుగల, పుంటిమచ్చలు గల.

Scate, scâte, *n. s.* a kind of fish టేకిచేప, నేలడ కాయి, చెంబడకాయ. a kind of wooden shoe, a pair of scates, or skaits, with a steel plate underneath, on which they slide over the ice కత్తిపావుకోళ్లు, దీన్ని వేసుకొని శీమలో పేరిన మంచుమీద జరుగుతూ వెళ్లుతారు.

To Scate, scâte, *v. n.* కత్తిపావుకోళ్లు వేసుకొని జరుగుట. a scater కత్తిపావుకోళ్లు తొడుగుకొని పేరిన మంచుమీద జరిగేవాడు. scating కత్తిపావుకోళ్లు వేసుకొని పేరిన మంచుమీద జరగడము.

To Scath, *v. a.* చెరుపుట, ధ్వంసము చేసుట, పాడుచేసుట.

Scath, *n. s.* చెరుపు, ధ్వంసము, నాశనము.

Scathed, *adj.* ధ్వంసము చేయబడ్డ, నాశనము చేయబడ్డ, పాడైన చేయబడ్డ. a tree that is * by lightning పిడుగుపడి పాడైపోయినచెట్టు.

Scathless, *adj.* uninjured, unhurt నిరుపద్రవముగా వుండే, కొదవలేని. he came off * వాడికి యేమిన్ని తొందరలేకుండాపోయినది.

To Scatter, scat'ter, *v. a.* to throw loosely about; to sprinkle చల్లుట, చెదరచల్లుట. to dissipate or disperse పారగొట్టుట, వెళ్లగొట్టుట, పారదోలుట. this * d the thieves ఇందున దొంగలు ముకలు కొట్టుకొని పారిపోయినారు.

Scatterbrain, *n. s.* చలచిత్తుడు, పిచ్చివాడు.

Scattered, *adj.* చల్లబడ్డ, చెదరగొట్టబడ్డ, చెదిరిన. a few villages are * here and there చెదరచెదురుగా అక్కడక్కడ వొకటి వొకటి వున్నవి.

Scatteredly, *adv.* చెదరచెదురుగా, చెదిరిపోయినట్టుగా, యిక్కడొకటి అక్కడొకటిగా.

Scattering, *n. s.* చల్లడము, చెదరచల్లడము.

Scavenger, scav'en-jĕr, *n. s.* కసువువాడు, కసవు ఎత్తేవాడు, వీధులు వూడ్చేవాడు. a *'s cart కసవుబండి. the pigs and crows perform the part of *s పందులు కాకులే కసవువాండ్లు చేయవలసిన పనిని చేస్తవి.

Scene, sēne, *n. s.* the stage నాటకశాల. a screen తెర, యవనిక. the *s were made of cloth and paper stretched upon wood యీ తెరలు పలకమీద చిత్రవిచిత్రమైన గుడ్డనున్ను కాకితమున్ను అంటించి చేయబడ్డవి. he who is behind the *s, that is he who plays the puppets సూత్రధారుడు, బొమ్మలను ఆడించేవాడు. on the * there was a garden painted ఆ తెరమీద వొకతోటను వ్రాసి వుండినది. spectators cannot see behind the *s బైటవుండేవాండ్లకు లోపలిమర్మము యెట్లా తెలుసును. he has been behind the *s, he knows every

thing వాడు అంతరంగుడు, వాడికి అంతా తెలుసును. place, situation స్థలము, ప్రదేశము. a forest * అడవిపట్టు, అడవిసీమ, అడవిప్రదేశము. this country was the * of war for six years ఆరేండ్లదాకా యీ దేశము యుద్ధరంగముగా వుండినది. this street was the * of the murder యీ వీధిలో ఆ ఖూనిపని జరిగినది. it was a * of desolation దాన్ని చూస్తే అంతా పాడుగావుండినది. in a theatre జరిగిన నాటకి. the * opened with a speech made by the king మొదటి ఆరంభము రాజు మాట్లాడడము. In this play there are five acts and in the first act there are three *s యీ నాటకములో అయిదు అంకములు వున్నవి. మొదటి అంకములో మూడు ప్రకరణము లున్నవి. In that play the first * showed the king talking with a minister; in the second * the minister killed the king, after some other *s the minister was put to death ఆ యాటలో మొదట రాజు మంత్రితో మాట్లాడడము రెండో సంగతి ఆ మంత్రి ఆ రాజును చంపినాడు. యింకా కొన్ని సంగతులు అయిన తర్వాత ఆ మంత్రి చంపబడ్డాడు. the general appearance of any action కండ్లకు కనబడడము, కనుపించే దృశ్యము. I was present at the marriage, it was quite a * ఆ పెండ్లికి పోయి వుంటిని [illegible] వుండినది. on the walls there were battle *s painted regarding Rama గోడలమీద రామరావణ యుద్ధము వ్రాసివుండినది. from the top of the mountain I saw a beautiful * కొండమీదనుంచి వొక చక్కని ప్రదేశమును చూచినాను. (but the word * is also needless; for, in the battle * is the same as in the battle) What a beautiful * కండ్లకు యెంత శోభకరంగా వున్నది. It was a horrible * అది చూచేటందుకు అఘోరముగా వుండినది. it was a laughable * చూస్తే నవ్వు వచ్చేదిగా వుండెను. we were present at this * యీ పని జరగగా మేము వుంటిమి. he beheld this * with astonishment యీ జరిగినపనిని ఆశ్చర్యముగా చూచినాడు. through all the *s of life we see the hand of God మనిషికి వచ్చే ఆపత్సంపదలు యీశ్వరకర్తృకములని తెలుస్తున్నది. *s of infancy బాల్యములో జరిగినపనులు. this was a very trying * యిది మహా అఘోరమైన పని. it was a very amusing * యిది చూచేటందుకు వింతా వేడుకైనపని it was a strange * యిది చూస్తే వొకవింతపనిగా వుండినది. the same * was repeated every day for a month నెల్లాండ్లదాకా ప్రతిదినము వొకరీతిగా జరిగినది. a solemn * భయభక్తితో జరిగించేపని. all the other *s originated in this అన్నిటికి యిదే మూలము. the * became animated in the extreme కడాపట మరీ వేడుకగా వుండినది. all day the market place was filled with troops coming and going until the shades of evening closed over the * చీకటిపడే దాకా పగలంతా దండువాళ్లు పోవడము రావడమువల్ల అంగడివీధి నిండి వుండినది. through all the varying *s of life యీ లోకములో పుట్టి పడే సుఖదుఃఖములు. wishing to avoid a * I went home యిక్కడ వొకజగడము జరగ పోతున్నదని తెలిసి నేను యింటికి పోయినాను. I the battle * యుద్ధకాండలో, యుద్ధవర్ణనలో.

Scenery, sē'ner-y, *n. s.* that which appears to the eye కండ్లకు అగుపడేటిది, ప్రదేశము. mountain * కొండల ప్రదేశము. the * in the jungle is very beautiful యీ అడవిప్రదేశము మిక్కిలి రమణీయముగా వున్నది. the * represented a forest ఆ పటములో అడవిని వ్రాసివుండినది.

Scenic, sen'ic, *adj.* నాటక సంబంధమైన. * entertainments నాటకము, ఆట.

Scent, sent, *n. s.* వాసన, సుగంధము. as soon as he got * of this వాడికి యీ సంగతి తెలియగానే, యీ జాడ తెలిసిన వెంటనే.

To Scent, sent, *v. a.* to know by the smell వాసన చేత కనుక్కొను. the dog soon *ed the fox కుక్క నక్కవాసన తెలుసుకొన్నది. the police soon *ed him out వెంటనే పోలీసువారు వాడిజాడ పట్టినారు. to perfume వాసనవేసుట. వాసన కలగ చేసుట. she *ed her handkerchief with ottar అత్తరువేసి రుమాలుకు వాసన కలగచేసినది.

Scented, *adj* perfumed వాసనవేసిన, వాసనకట్టిన. a * handkerchief వాసనవేసిన రుమాలు.

Scentless, *adj.* వాసనలేని, నిర్గంధమైన.

Sceptic, skep'tic, *n. s.* he who doubts సందేహించే వాడు, సంశయాళువు. they are *s regarding the use of this medicine యీ మందు పనికిరాదని అంటారు. an atheist or free-thinker వొక విధమైన నాస్తికుడు.

Sceptical, skep'tic-al, *adj.* సంతేహించే, విశ్వాసము లేని. he is very * about the payment అరూకలు చెల్లించినారని వాడు నమ్మనేలేదు.

Scepticism, skep'ti-cism, *n. s.* సందేహించే మతము నాస్తికభావము.

Sceptre, sep-ter, *n. s.* రాజదండము, శంగోళము. స్వర్ణమయ రాజదండము. D†. A†. he held the * వాడు రాజ్యాధిపత్యము చేస్తూవుండినాడు.

Sceptred, *adj.* రాజదండముగల, ప్రభుత్వముగల.

Schedule, sed'ule, *n. s.* పట్టీ. a bankrupt's * దివాలె త్తినవాడు వ్రాసియిచ్చే అప్పులవాండ్లజాబితా.

To Schedule, sed'ule, *v. a.* అప్పులవాండ్ల పట్టీలో పేరు వ్రాసుట.

To Scheme, skēme *v. a.* యోచించుట, కల్పించుట, యుక్తిచేసుట. he is always scheming something or other వాడు యేదైనా కొత్తకొత్త యుక్తులు చేస్తూవస్తాడు.

Scheme, skēme, *n. s.* యోచన, యుక్తి, ఉపాయము a wicked * కుయుక్తి, దురాలోచన.

Schemer, *n. s.* తంత్రవాది, యుక్తులు పన్నేవాడు.

Scheming, *n. s.* యుక్తి, తంత్రము, ఉపాయము.

Schism, sism, *n. s.* a split in evidence &c. విరోధము, వ్యత్యాసము. a division in religion అవాంతర భేదము, అవాంతరమతము, సమయ వ్యత్యయము, భిన్నసిద్ధాంతము, ఆచార్యవ్యత్యాసము. among the Vaishnava bramins there is a great *, some being Tengalas and others being Vadagalas వైష్ణవులలో కొందరు తెంగల, కొందరు వడఘలగా వుండడమువల్ల వైష్ణవములో నిండా భేదములు కలదు. In 1 Cor. XII. 25 భిన్నభావము. A†.

Schismatical, sis-mat'ic-al, *adj.* అవాంతరమతమైన, సమయభేదమైన, మతభ్రష్టుడైన, భిన్నమతమును అవలంబించిన.

Schismatically, *adv.* nonsensically వెర్రివెర్రిగా, తెలిసిపోనిరీతిగా.

Schismatick, *n. s.* అవాంతర మతమును కల్పించినవాడు, అవలంబించినవాడు, స్వమతములోనే కొత్త మార్గమును కలగచేసినవాడు. the Catholicks consider the Protestants as being *s కాథోలిక్కువాండ్లు ప్రోటెస్టాంటువాండ్లను తమలోనుంచి చీలిన భిన్నమతస్థులని అంటారు.

Scholar, scol'ar, *n. s* one who learns విద్యార్థి, చదువుకొనేవాడు a learned man పండితుడు. he is but a poor * వాడు నిండా చదివినవాడు కాడు. are you a Tamil *? నీకు అరవము వచ్చునా.

Scholarlike, *adj.* learned పండితుడైన, వ్యుత్పన్నుడైన.

Scholarship, scol'ar-ship, *n. s.* learning; literature; knowledge పాండిత్యము, జ్ఞానము, చదువు. this man has attained no great * వాడికి నిండా పాండిత్యము లేదు, ప్రవీణత లేదు. maintenance for a * విద్యార్థికి జీవనానికి యిచ్చే రూకలు.

Scholastic, scó-las'tic, **Scholastical,** *adj.* పాండిత్య సంబంధమైన, శాస్త్రసంబంధమైన. his * attainments are very small వాడు నిండా చదివినవాడు కాడు. * learning వేదాంతము. as opposed to classical learning, that of humanists, viz. సాహిత్యజ్ఞానము. * theology మీమాంస.

Scholiast, *n. s.* టీకచెప్పినవాడు, వ్యాఖ్యానము చెప్పినవాడు, వ్యాఖ్యాత, భాష్యము చెప్పినవాడు.

Scholium, scō'li-um, *n. s.* టీక, వ్యాఖ్యానము, భాష్యము.

School, scûl, *n. s.* a place of education బడి, పల్లెకూటము, పాఠశాల, విద్యాలయము. a fencing * గరిడీశాల. a dancing * నట్టువచావిడి. to-morrow * begins at eight, and is over at twelve రేపు యెనిమిది గంటలు మొదలుకొని పండ్రెండు గంటలదాకా పల్లెకూటము వుంటున్నది. or doctrine మతము. they are of his * వాండ్లు ఆయన మతమును అవలంబించియున్నారు. they were brought up in the * of adversity వాండ్లు దరిద్రమనే బడిలో సంశిక్షితులైనారు. అనగా దరిద్రులైనందువల్ల కష్టపడి బుద్ధిమంతులైనారు, దోవకు వచ్చినారు. a * for scandal దూషణశిక్షా నాటకము, యీ నాటకములో దూషణ కారాదనే దాన్ని ప్రతిపాదించియున్నది. a * for husbands భర్తృశిక్షా నాటకము, యిందులో మొగడుగా వుండేవాడు యీయీపని చేయకూడదని నిషేధించియున్నది.

To School, scûl, *v. a.* to reprove బుద్ధిచెప్పుట, చీవాట్లుపెట్టుట. he was *ed by adversity దౌర్భాగ్యమువల్ల వాడికి బుద్ధి వచ్చినది.

Schoolboy, *n. s.* పల్లెకూటపు పిల్లకాయ, బడిలో చదువుకొనే చిన్నవాడు.

Schoolfellow, scûl'fel-lō, *n. s.* కూడాచదువుకొనే

పిల్లకాయ, పడుచు. these four men were *s of mine వీండ్లు నలుగురు నాతోకూడా చదువుకొన్న వాండ్లు. she and her *s అదిన్ని దానితోకూడా చదువుకొనే పడుచులున్ను.

Schoolgirl, n. s. బడిలో చదువుకొనే పడుచు.

Schoolhouse or Schoolroom, n.s. బడి, పల్లెకూటము.

Schooling, n. s. that is, reproof చీవాట్లు. money paid for education ఉపాధ్యాయులకు యిచ్చే జీతము. they paid for his * వాడు చదువుకొన్న దానికి వుపాధ్యాయులవారికి జీతము చెల్లించినారు.

Schoolman, scûl'man, n. s. one learned in certain doctrines పండితుడు, శాస్త్రి, వేదాంతి. this was a question among the old schoolmen పూర్వీకులైన పండితులకు యిది వొక సంశయము వుండెను.

Schoolmaster, scûl'mäs-tĕr, n. s. ఉపాధ్యాయుడు, అయ్యవారు, చదువులయ్యవారు.

Schoolmistress, scûl'mis-tress n. s. చదువుచెప్పే ఆపె, ఉపాధ్యాయురాలు.

Schooner, scûn'ĕr, n. s. ఒకవిధమైనవాడ.

Sciatica, sī-at'ic-a, n. s. hip gout నడుమునొప్పి.

Science, sī'ence, n. s. శాస్త్రము, విద్య. the * of medicine వైద్యశాస్త్రము. the * of logic తర్కశాస్త్రము. he is skilled in the *s వాడు శాస్త్రములలో వ్యక్తుడుగా వున్నాడు.

Scientific, sī-en-tif'ic. adj. శాస్త్రీయమైన, శాస్త్రోక్తమైన, విద్యుక్తమైన. a * man శాస్త్రి. శాస్త్రజ్ఞుడు. * knowledge శాస్త్రజ్ఞానము.

Scientifically, adv. శాస్త్రీయముగా, శాస్త్రోక్త ప్రకారముగా, యథావిధిగా.

Scimitar, sim'é-tar, n. s. ఖడ్గము, కృపాణిక, కత్తి.

To Scintillate, v. n. to sparkle; to emit sparks ప్రకాశించుట.

Scintillation, sin-til-lā'shon, n. s. a sparkling, or sparkle మిణుగురులు. there is not the slightest * of sense in this యిందులో రవంతైనా తెలివి లేదు.

Sciolism, n. s. slight knowledge తెలిసీ తెలియని తనము, అల్ప విద్య.

Sciolist, sī'ō-list, n. s. తెలిసీతెలియనివాడు, అల్ప విద్య గలవాడు.

Sciomachy, sī-om'a-ky, n. s. a battle with a shadow పిచ్చికమీద బ్రహ్మాస్త్రము వేయడము.

Scion, sī'un, n.s. a small twig or shoot పల్లవము, చిగురు. a small twig taken from one tree to be engrafted into another వొకచెట్టులోనుంచి మరి వొక చెట్టుకు అంటుపెట్టేకొమ్మ.

Scire facias, n. s. ప్రకటన, చాటింపు.

Scirrhous, adj. having a gland indurated కాయగా వుండే. గ్రంథిగావుండే.

Scirrhus, skir'rus, n. s. గ్రంథి, కాయ, కణితి.

Scissars, Scissors, siz'zorz, n. s. కత్తెర. * for cutting beetle nut అడకొత్తు, పోకొత్తు.

Scite, n. s. a situation స్థలము, ప్రదేశము, చోటు, నివేశనము.

Sclerotic, sclé-rot'ic, adj. hard: an epithet of one of the coats of the eye గట్టియైన, దృఢమైన.

To Scoff, scoff, v. n. తిరస్కరించుట, వెక్కిరించుట, పరిహాసముచేసుట. they *ed at him వాడ్ని వెక్కిరించినారు. they * at decency వాండ్లు మానమును తోసిపారవేస్తారు.

Scoff, scoff, n. s. derision ఎగతాళి, పరిహాసము, తిరస్కారము.

Scoffer, n. s. ఎగతాళి చేసేవాడు.

Scoffingly, adv. ఎగతాళిగా.

To Scold, scōld, v. n. తిట్టుట.

To Scold, scōld, v. a. తిట్టుట, గద్దించుట, చీవాట్లు పెట్టుట. his wife *ed him about this ఇందును గురించి వాడి పెండ్లాము వాడ్ని కూతలు పెట్టినది. cannot you be angry without scolding? కోపము వస్తే అట్లా తిట్టేది యెందుకు.

Scold, scōld, n. s. తిట్టుబోతు, పెద్దనోరుగలది. a common * అందరినీ తిట్టే ఆడది.

Scolding, n. s. తిట్లు, చీవాట్లు she gave him a good * వాడ్ని బాగా తిట్టినది.

Scollop, scol'lop, n. s. a shell గుల్ల, అంచులో పండ్లవలె వుండేగుల్ల.

Scolloped, adj. గుల్లచిప్పరీతిగా చేసిన.

Scolopendra, n. s. a centipede జెర్రి.

Sconce, sconce, n. s. meaning the head, in contempt తలకాయ, పుర్రె, ఇది తిరస్కారమైన మాట.

Scoop, scûp, n. s. a spoon తోడే గరిటె.

To Scoop, scûp, v. a. తోడుట, పల్లముగా తోడుట, తొలుచుట, వెటచల్లుట. he *ed out the kernel of the cocoanut టెంకాయలోని కొబ్బెరను తొలిచి తినినాడు. they *ed his eyes out వాడిగుడ్లను

కొరడి చేసినారు. to * up water పల్లములోని నీళ్ళను చేతితో పైకి చల్లుట.

Scope, scōpe, *n.s.* distance, దూరము. ships sometimes part anchor by riding with too short a * of cable లంగరుతాడు కురుచగా వుండేటందువల్ల అప్పుడప్పుడు తెగిపోతున్నది. extent of intellectual view బుద్ధియొక్క వ్యాపకత్వము. drift, aim, తాత్పర్యము. అభిప్రాయము. ఆశయము. the meaning of this is quite beyond my * దీని తాత్పర్యము నాకు అగోచరముగా వున్నది. నా బుద్ధికి తెలియలేదు. she could attend to her husband, and her children, and such matters as were not beyond her * దాని మొగుణ్ని బిడ్డలను యింకా దానికి సాధ్యమైన పనులను విచారించుకో గలదు. this book is within the * of children యీ పుస్తకము బిడ్డలకు గ్రాహ్యమవుతున్నది.

Scorbutic, scor-bū'tic, *adj.* diseased with the scurvy ఒకవిధమైన రోగము. See Scurvy.

To Scorch, scôrch, *v. a.* కందేటట్టుచేసుట కమిలేటట్టుచేసుట, కాల్చుట, దహించుట the fire *ed the walls నిప్పుశెగకు గోడలు కాలినవి. the sun *ed my face యెండకు నా ముఖము కందినది. I saved the child from the fire, but my hands were much *ed ఆబిడ్డను నిప్పులో నుండి యెత్తినాను అయితే నా చేతులు నిప్పుశెగకు కమిలిపోయినవి.

Scorched, *adj.* కందిన. కమిలిన, కాలిన, దహించబడ్డ. * land కసువుగ్రుడలే మాడిపోయి వున్న భూమి.

Scorching, *n. s.* కాలడము.

Scorching, *adj.* కాల్చే. దహించే. * heat or sunshine మలమలమాడే యెండ.

Score, scōre, *n. s.* a mark గుర్తు, గీత. he made a * on the board ఆపలకమీద వొక గురుతుచేసినాడు. వొకగీత గీచినాడు. reason, account కారణము, హేతువు. on the * of being a relation బంధువైన హేతువువల్ల. on this *యీ హేతువు చేత. reckoning లెక్క. to run up a * అప్పుపడుట, అప్పుచేసుట. he run up a * at these shops వీండ్లకు బాకీపడ్డాడు. to quit a * లెక్క తీర్చు చేసుట. * or twenty యిరువై three అరువై. four * యెనభై. I have told you *s of times నీకు అనేకమార్లు చెప్పినాను. in *s of places నూరు స్థలములందు.

To Score, scōre, *v. a.* to make a mark గీతగీచుట. గురుతుచేసుట. he *d the board all over ఆపలక మీద యేకముగా గీచినాడు. they *d it off దాన్ని పాటా కొట్టినారు. they *d his back వాడివీపులో గురుతు చేసినారు. అనగా దెబ్బలు కొట్టినారు. they *d up this against him యీ పద్దును వాడిమీద వ్రాసినారు. వాడిపేర కర్చు వ్రాసినారు.

Scoriæ, *n. s.* dross చిట్టెము.

To Scorn, scôrn. *v. a* తిరస్కరించుట. నిరాకరించుట, అలక్ష్యముచేసుట, ఛీ అనుట. the wife *ed her husband's commands మొగనివుత్తరువులను నిరాకరించినది, అలక్ష్యము చేసినది. he *s telling lies వాడికి అబద్ధము చెప్పడము గిట్టదు. all men * a thief దొంగను అందరు ఛీ అంటారు.

Scorn, scôrn, *n. s* తిరస్కారము. అలక్ష్యము. they treated him with * అలక్ష్యము చేసినారు. they held his commands in * వాడి వుత్తరువును అలక్ష్యము చేసినారు. to laugh to * యెగతాళి పట్టించుట.

Scorned, *adj.* తిరస్కరించబడ్డ. అలక్ష్యము చేయబడ్డ.

Scorner, *n. s* తిరస్కరించేవాడు. అలక్ష్యము చేసేవాడు. ఎగతాళి చేసేవాడు. (తుచ్ఛుడు. A† in Prov.)

Scornful, scôrn'fŭl, *adj* తిరస్కారమైన. అలక్ష్యమైన. * words తిరస్కారపు మాటలు.

Scornfully, scôrn'fŭl-ly, *adv.* తిరస్కారముగా. అలక్ష్యముగా.

Scorning, *n. s.* తిరస్కరణము. అలక్ష్యము.

Scorpio, *n. s.* వృశ్చికరాశి.

Scorpion, scôr'pi-ŏn, *n. s.* తేలు, వృశ్చికము. the large black * మండ్రగబ్బ. the small * పుల్లతేలు.

Scorzonera, *n. s.* చక్కిలిగడ్డ. శతావరి.

Scot, scot. *n. s.* చందాక. he paid his * వాడికి వేసిన చందాను చెల్లించినాడు.

Scot, scot, *n. s* స్కాట్లండుదేశస్థుడు.

To Scotch, scotch, *v. a.* to chap, to cut slightly రవంత గాయముచేసుట. you have *ed the snake, you have not killed it పామును కొంచెముగాయముచేసి విడిచి పెట్టినావుగాని తీరా చంపక పోయినావు. అనగా రవంత అపేక్షించి విడిచి పెట్టినావు గాని చక్కగా ఖండించక పోయినావు.

Scotch, scotch, *adj.* స్కాట్లండు సంబంధమైన. the * స్కాచిదేశస్థుడు.

Scotchman, *n. s.* స్కాచిదేశస్థుడు.

Scotfree, scot-frēē', *adv.* without payment; untaxed; unhurt రూకలు చెల్లించకుండా, పన్ను లేకుండా, కొంచెమైనా లేకుండా, నిరుపద్రవముగా. they let him go * వాణ్ని వూరికె విడిచి పెట్టినారు. he lodged there for two months * అక్కడ రెండు నెలలు బాడిగె లేకుండా వూరికె కాపురము వుండినాడు. he got off * కొంచెమైనా దెబ్బలేకుండా తప్పించుకొన్నాడు.

Scoundrel, scoun'drel, *n. s.* పోకిరి, హరామ్‌జాదా.

Scoundrel, scoun'drel, *adj.* క్షుద్రమైన, నీచమైన, పోకిరియైన, a debasing * doggerel నీచ దిక్కుమాలిన పాట (Watson's Works. VII. 482.) క్షుద్ర మాటలు బజారుమాటలు, పోకిరిమైన మాటలు, his * train వాడి దగ్గర వుండే దుష్టపరివారము. (Tohomson's Summer, 1019.)

Scoundrelism, *n. s.* rascality నీచత్వము పోకిరితనము పోకిరి మాటలు, దిక్కు. his book is full of *s వాడి పుస్తకము పోకిరి మాటలతో నిండియున్నది.

Scoundrelly, *adj.* base, vile నీచమైన, పోకిరియైన కొంటె.

To Scour, scour, *v. a.* to cleanse, to purge శుద్ధి చేసుట. she *ed the kettle అది గిన్నెను శుద్ధి చేసినది. this medicine *s the belly యీ మందు కడుపును శుద్ధి చేస్తున్నది. after the horse is well *ed ఆ గుర్రానికి బాగా విరేచనమైన తరువాత. the troops *ed the streets ఆ సిపాయీలు వీధులలో వొకరున్నూ వుండకుండా చేసినారు. she *ed the silver వెండిసామానును శుద్ధి చేసినది. they *ed the country ఆ దేశమును దోచుకొనినారు, దోపిడి చేసినారు.

To Scour, scour, *v. n.* to run పరిగెత్తుట. the boys *ed along the street పిల్లకాయలు వీధిలో గుబగుబ పరిగెత్తినారు.

Scourge, scurge, *n. s.* కొరడా, చేరుకోలు, పాశము. a * of scorpions బలమైన శిక్ష. or affliction ఉపద్రవము, బాధ. the cholera is a terrible * at present యిప్పుడు వాంతిభ్రాంతి నిండా వుపద్రవముగా వున్నది. his son's bad conduct is a * to him కొడుకుయొక్క దుర్నడత వాడికి సంకటముగా వున్నది. పీడనముగా వున్నది.

To Scourge, scurge, *v. a.* to whip; to punish కొరడాతో కొట్టుట, శిక్షగా దెబ్బలుకొట్టుట, శిక్షించుట, దండన చేసుట God *s men for thier sins మనుష్యులు చేసే పాపమును గురించి వాండ్లను దేవుడు శిక్షిస్తాడు.

Scourings, *n. s.* దెబ్బలు, శిక్ష.

Scout, scout, *n. s.* a spy వేగుచూచేవాడు. they sent him as a * వేగుచూడడమునకై వాణ్ని పంపినారు.

To Scout, scout, *v. a.* to scorn, to deride తిరస్కరించుట, వెక్కిరించుట, అవహాస్యము చేసుట.

To Scowl, scowl, *v. n.* to frown చిరచిరలాడుట, ముఖము చిట్లించుట, ముడిపడుట.

Scowl, scowl, *n. s.* a frown చిరచిర, చిటచిట, ముఖము చిట్లించడము.

Scowling, *adj.* చిరచిరలాడే ముఖము చిట్లించే, ముండిపడే.

Scrag, scrag, *n. s.* lean బక్కపలచనిది. a * of mutton మాంసపుతునక.

Scragginess, *n. s.* leanness బక్కపలచనిగా వుండడము. from the * of her figure అది బక్కపలచనిది గనుక.

Scraggy, scrag'gy, *adj.* thin, lean బక్కపలచని, బక్కచిక్కిన.

To Scramble, scram'ble, *v. n.* పాకుట, పాకులాడుట. I *d up the hill నేను ఆ కొండమీదికి పాకినాను. the beggars *d for the money which he threw down వాడు వెదచల్లిన రూకలను యెత్తుకోవడమునకై బిచ్చగాండ్లు పాకులాడినారు

Scramble, scram'ble, *n. s.* eager contest for something పోరాటమాట్లాడ్డము, రచ్చ. there was a great * వొక పెద్ద రచ్చఅయినది. as soon as he threw down the money a general * took place వాడు ఆ రూకలను వెదచల్లగానే వొకరిమీద వొకరుపడి వారు కొన్నారు. after his death, as there was no will, there was a * for the money he left వాడు మరణశాసనము వ్రాయకుండా చచ్చినందున వాడి రూకలకై ఘర్షణ జరిగినది.

Scrambling, *adj.* (contemptible) పాకులాడే, దిక్కుమాలిన, క్షుద్ర. a miserable * business తలా తోకాలేని దిక్కుమాలినపని. a * marriage (Craik's Pictorial. 5. 264.) దిక్కుమాలిన పెండ్లి, a

rambling * history దిక్కూదెసాలేని వనికిమాలిన కథ.

Scrannel, scran'nel, *adj*. miserable, wretched దిక్కుమాలిన, పనికిమాలిన, క్షుద్ర.

Scrap, scrap, *n. s.* a bit, a fragment తునక. a * of paper వొక కాగితపుముక్క. a * of cloth గుడ్డతునక. a * of verse రవంత పద్యము. there is not a * of news from him వాణ్ని గురించి రవంత సమాచారమైనా తెలియలేదు. there was not a * of food in the house యింట్లో వొక మెతుకైనా వుండలేదు. a * book చిల్లరసంగతులు వ్రాసుకొనే సంచిక.

To Scrape, scrāpe, *v. a.* గోకివేసుట, గీచివేసుట. she *d the thereshold clean గడపమీది మురికిని గోకి వేసినది. he *d the gold leap off the back of the book ఆ పుస్తకంవెనక తట్టువేశి వుండిన బంగారు రేకును గీచి యెత్తి వేశినాడు. he *d his tongue నాలికెను గీచుకొన్నాడు. he *d acquaintance with me యేదోవొక సాకుపెట్టుకొని నన్ను విహితము చేసుకొన్నాడు. he *d on the fiddle for three hours జాము సేపుదాకా పిడీలు వాయించి నాడు. వికారముగా పిడీలు వాయించడమును గురించి యిది తిరస్కారమైనమాట. he *d the dirt off his hands పరిష్కారముగా చేతుల మురికిని గోకివేసినాడు. he *d the paint off the board ఆ పలకమీది వర్ణమును గోకివేశినాడు. he *d out the kernel of a coconut టెంకాయలోని కొబ్బెరను తురిమినాడు. he *d much money together దుడ్డూకాసుగా సంపాదించి నిండా రూకలు కూడబెట్టినాడు.

To Scrape, scrāpe, *v. n.* to make a harsh noise కిర్రుమనుట. I heard their feet scraping వాండ్లకి అడుగుల చప్పుడు విన్నాను. I heard the fiddles scraping ఆ పిడీళ్ళను గర్రుబుర్రుమని వాయించగా విన్నాను.

Scrape, scrāpe, *n. s.* a sound of rubbing రాచే చప్పుడు. trouble, perplexity తొందర, యిబ్బంది. పీకులాట. If you do this you will get into a * with your master నీవు యిట్లా చేస్తే నీ యజమానుడి వద్ద నీకుతొందర వచ్చును. he brought me into a * నాకు తొందర తెచ్చి పెట్టినాడు. how did you get into this *? నీవు యీ పీకులాటను యెట్లా తెచ్చుకొన్నావు. he made a bow and a * వంగి దండములు పెట్టి కాలిచెప్పును కొంచెము వెనక్కు రాచినాడు. జాతివాండ్లలో సామాన్యులు యిట్లా చేస్తారు.

Scraper, scrāp'ĕr, *n. s.* the iron at the door చెప్పున అంటుకొన్న బురదను గీచివేయడమునకై తలవాకిటి గడపవద్ద పాతివుండే యినపరేకు. instrument with which any thing is scraped గోకుడు కత్తి. తురుమిడి. he took to his *s పారి పోయినాడు.

Scrapings, *n. s.* తురిమినపొడి.

To Scratch, scratch, *v. a.* గోకుట, గీచుట, గీరుట, బరుకుట. the cat *ed his hand పిల్లి వాడి చేతిని బరికినది. to * out గోకి యెత్తివేసుట. he *ed out four letters in one line వొక పంక్తిలో నాలుగు అక్షరములను గీచి యెత్తి వేసినాడు.

Scratch, scratch, *n. s.* గోకుడు, గీకుడు, గోకుడు గాయము. a * or * wig చిన్నకుళ్ళాయి.

Scratching, *n. s.* గోకుడు, గోకినవుండు.

To Scrawl, scrâl; *v. a.* to draw irregularly కొక్కిరి గీతలుగా వ్రాసుట, వంకరటొంకరగా వ్రాసుట.

To Scrawl, scrâl, *v. n.* వంకరటొంకరగా వ్రాసుట. he *ed all over the paper ఆ కాకితమంతా వంకర టొంకరగా వ్రాసినాడు.

Scrawl, scrâl, *n. s.* వికారమైన వ్రాలు, వంకర టొంకరగా వ్రాసినది.

To Screak, scrēk, *v. n.* that is, creak అరుచుట, కీచుమనుట.

To Scream, scrēm, *v. n.* అరుచుట, కేకవేసుట, కూసుట. when she saw the wolf, she *ed తోడేలును చూచి వొకకేక వేసినది. she *ed to her daughter to come కూతురిని రమ్మని వొక కూత వేసినది. I heard the parrot * ఆ చిలక కూసినది విన్నాను.

Scream, scrēm, *n. s.* a cry, a yell కేక, కూత, అరుపు. when she saw the snake the woman gave a * ఆ పామును చూడగానే వొక కేక వేసి నది. వొకకూత వేసినది.

To Screech, scrēch, *v. n.* to scream గీపెట్టుట, కీచు కీచుమనికూసుట. I heard the owl screeching కీచుకీచుమని గుడ్లగూబ కూయగా విన్నాను.

Screech-owl, scrēch'-owl. *n. s.* పెద్ద గుడ్ల గూబ, తీరగపిట్ట.

Screen, scrēn, *n. s.* a curtain తెర, తిరస్కరిణి, మరుగు, చాటు.

To Screen, scrēn, *v. a.* మరుగుకట్టుట, మరుగుచేసుట, దాచుట. she *ed her face with her hands చేతితో మూతిని మూసుకొన్నది. she *ed her face with a fan విసనకర్రను ముఖానికి అడ్డముగా పెట్టుకొన్నది. with a view to * this fraud యీ మోసాన్ని కప్పుదల చేయవలెననే యత్నము చేత. to * wheat in a riddle గోధుములను జల్లించుట.

Screw, scrû, *n.s.* మర, మరచుట్టు, మలుచుట్టు, తిరుగుడు, దీన్ని వాడుకగా యిస్క్రూ అని అంటారు. she fastened her earring with a * దానిలోనిపెట్టె మలుచుట్టు వేసినది.

To Screw, scrû, *v. a.* మరతిప్పుట. he *ed the lock on the door ఆ బీగమును మరచుట్లతో తలుపులో బిగించినాడు. they *ed the cotton ఆ దూదిని అదిమి బిగించి కట్టినారు. to press అదుముట, ఒత్తుట. to deform by contortions వంకరలు చేయుట. to oppress by extortion దండుగలు బట్టుట. he *ed a thousand rupees out of them వాండ్ల దగ్గిర వెయ్యి రూపాయీలు దండగ తీసినాడు. they tried to * ten rupees out of me నా దగ్గిర పది రూపాయీలను పూడపీక వలెనని చూచినారు. she *ed up her mouth to keep from laughing నవ్వు రాకుండా నోటిని బిగబట్టుకొని వుండినది. he *ed himself into the box దేహమును ముడిచి ఆపెట్టెలో యిముడ్చుకొన్నాడు.

To Scribble, scrib'ble, *v.a.* to write badly వంకర టొంకరగా వ్రాసుట. he *d a letter కొక్కిరి బిక్కిరిగా వొక జాబు వ్రాసినాడు. he *d a poem వొక చిన్న కావ్యమును చెప్పినాడు.

Scribbler, scrib'blĕr, *n. s.* వ్రాసేవాడు, స్వల్ప కావ్యమును చెప్పినవాడు. Vemana and such *s వేమన మొదలైన స్వల్ప కవులు.

Scribe, scrībe, *n. s.* one who writes లేఖరి, వ్రాసేవాడు. his wife is an excellent * వాడిపెండ్లాము వ్రాయడములో నింజాశక్తి కలది. among the jews a kind of doctor శాస్త్రి, పండితుడు, తర్కవ్యాకరణవేత్త. లేఖకుడు. J†. అధ్యాపకః C†. వేదోపదేశకుడు P† G†. వేదపారంగతుడు. D†.

Scrimp, *adj.* small, stinted, miserable చిన్న, తక్కువైన, స్వల్పమైన. he gave them but * allowance వాండ్లకు కూటికి చాలీ చాలక యిచ్చినాడు.

Scrip, scrip, *n. s.* a small bag సంచి, సంచా, జట్వాసంచి.

Script, *n. s.* written hand, writing, manuscript చేతితో వ్రాసినది, అనగా అచ్చువేసినది కానిది.

Scriptural, scrip'tûr-al, *adj.* according to the scriptures శాస్త్ర సమ్మతమైన, శాస్త్రానుసారియైన, శాస్త్ర సిద్ధమైన.

Scripturally, *adj.* according to the scriptures శాస్త్రసిద్ధముగా, శాస్త్రీయముగా.

Scripture, scrip'ture, **Scriptures,** *n. s.* the Bible బైబిలు అనే గ్రంథము. In 2 Tim. III. 16. లిఖితం C† శాస్త్రము A†. the Hindu * వేదము. but P† says వ్రాసుట.

Scrivener, scriv'nĕr, *n. s.* one who draws contracts, one whose business is to place money at interest దస్తావేజులు వ్రాసేవాడు, రూకలను వడ్డికి యిచ్చేవాడు.

Scrofula, scrof'û-la, *n. s.* కంఠమాల, గండమాల, మందులేని వొక విధమైన కుష్ఠరోగము.

Scrofulous, scrof'û-lus, *adj.* కుష్ఠరోగ సంబంధమైన, గండమాల సంబంధమైన.

Scroll, scrōll, *n. s.* a writing wrapped up వ్రాసి చుట్టగా చుట్టిన కాకితము మొదలైనది. a * of names పేర్లపట్టీ. flourishing in writing &c. శ్రీకారము. మొదలయిన అక్షరాలకు శృంగారముగా వ్రాసే పూలు మొదలైనవి. in poetry it means a letter, a writing జాబు, కాకితము.

Scrotum, *n. s.* అండకోశము.

To Scrub, scrub, *v. a.* తోముట, రాచుట. he scrubbed the elephant with a piece of stone యేనుగను వొక రాతితో తోమి కడిగినాడు.

Scrub, scrub, *n.s.* a mean fellow నీచుడు, అల్పుడు. a jungle or forest అడవి, అరణ్యము.

Scrubbing, *n. s.* తోమడము, నలుగు పెట్టడము.

Scrubby, scrub'by, *adj.* base, miserable దిక్కుమాలిన, నీచమైన, క్షుద్రమైన.

Scruff, scruff, *n. s.* or cuff మెడ. he got the boy by the * of the neck ఆ పిల్లకాయ మెడను పట్టుకొన్నాడు.

Scruple, scrû'ple, *n. s.* a doubt సందేహము, సంశయము, అనుమానము, శంక. without * శంకలేక. he used the money without * జంకు లేకుండా

ఆ రూకలను తలవు చేసుకొన్నాడు. a weight of twenty grains యిరువై గరుటు. he has not a * of sense వానికి గవంతైనా తెలివి లేదు.

To Scruple, scrû'ple, *v. n.* to doubt ; to hesitate సందేహించుట, శంకించుట, అనుమానించుట. I *d to tell him అతనితో చెప్పడానకు వెనక్కు తీశినాను. the Musulmans have not *d to borrow some customs from the Hindus తురకవాండ్లు రవంతైనా జంకు లేకుండా హిందువుల యొక్క ఆచారములలో కొన్నిటిని అనుసరించినారు.

Scrupulosity, scrŭ-pū-los'i-ty, *n. s.* జంకు శంక. "Age looks with anger on the temerity of youth, and youth with contempt on the * of age" (Johnson, Rasselas, chap. 26) "Scrupulosity is a degeneration of the moral sense,—arising from an erroneous method of reasoning" Hartley on Man, Part I Sect 6.

Scrupulous, scrû'pū-lus, *adj.* doubtful శంకించే, అనుమానించే, జంకే. the Bramins are very * in cleanliness బ్రాహ్మణులు పరిశుద్ధమునందు నిండా యెచ్చువాండ్లు. careful జాగ్రత గల, సొక్కుతోకించే. the witness was * in describing what happened జరిగినదాన్ని ఆ సాక్షి తు. చ. తప్పక చెప్పినాడు. * purity నిష్కళంకత్వము from the * purity of his style తు. చ. తప్పక వ్రాసే వాడు. you cannot be too * in choosing a teacher వొక వుపాధ్యాయుడిని యేర్పరచుకోవడమునకు యెంత పరిశోధించినా చాలదు. యెంత పరిశీలన చేసినా మంచిదే.

Scrupulously, *adv.* carefully : nicely ; anxiously జాగ్రతగా, ఎచ్చరికగా, మెళుకువగా. he was * delicate in his language బహు పరిణముగా మాట్లాడినాడు. he was * exact వాడు సరిగ్గా చేశినాడు.

Scrupulousness, *n. s.* care, exactness జాగ్రత, యెచ్చరిక.

Scrutineer, scrŭ-ti-nēr', *n. s.* పరిశోధించేవాడు శోధకుడు.

To Scrutinize, scrû'ti-nīze, *v. a.* పరిశోధించుట, పరిశీలన చేసుట.

Scrutiny, scrû'ti-ny, *n. s.* inquiry పరిశీలన, పరిశోధన, నిశితపరీక్ష.

Scrutoire, scrŭ-tōr', *n. s.* A case of drawers for writing వ్రాతపెట్టె. commonly called దస్తుపెట్టె. (Desk)

To Scud, scud, *v. n.* పారిపోవుట, ఉరుకుట. the ship was scudding along వాడ బహువడిగా పోతూవుండెను.

Scud, scud, *n. s.* a cloud driven by the wind ప్రచండ వాయువులో బహువడిగా పొయ్యే మేఘము.

Scuffle, scuf'fle, *n.s.* a confused quarrel కలహము, జగడము, కొట్లాట. they *d with him వానితో పోట్లాడినారు.

To Scuffle, scuf'fle, *v n.* పోట్లాడుట జగడమాడుట. The same as to struggle ; thus; "poor creatures who manage to scuffle through the week in hopes of a dinner on Sunday." See Johnson's quotation from King Charles.

To Sculk, sculk, *v. n.* దాగుట, నక్కుట.

Sculker, *n. s.* దాగేవాడు, నక్కేవాడు, చక్కగా పోకుండా దాక్కొనేవాడు.

Scull, scull, *n. s.* పుర్రె, కపాలము. he has a thick * వాడు మట్టి మూఢుడు. a paper * పిచ్చివాడు. a small boat చిన్నపడవ. an oar in a boat [illegible]

Scullcap, *n. s.* [illegible] an iron * or helmet [illegible]

Sculler, scul'lĕr, *n. s.* a cockboat; a boat in which there is but one rower, one that rows a cockboat [illegible] పడవ, [illegible] వాడు.

Scullery, scul'lĕr-y, *n. s.* a place where dishes are washed and kept పాత్రలు [illegible] కుండ [illegible].

Scullion, scull'yon, *n. s.* పాత్రలు కడిగి పెట్టేవాడు, [illegible] వాడు.

Sculptor, sculp'tor, *n. s.* A carver; one who cuts wood or stone into images రాతి విగ్రహాలు కొయ్యబొమ్మలు చెక్కేశిల్పి. he who engraves a picture upon a plate of copper or upon wood, for the purpose of printing అచ్చు వేయడమును గురించి రాగిరేకుమీదగాని పలకమీదగాని రూపము లను చెక్కేవాడు.

Sculpture, sculp'ture, *n. s.* the art of engraving.

carving, or hewing wood, stone, copper, gold, or silver, into images విగ్రహాలు కొయ్యబొమ్మలు చెక్కేపని. a status బొమ్మ. విగ్రహము, ప్రతిమ. a picture అచ్చువేసిన పటము.

Sculptured, *adj.* adorned with figures చిత్రవిచిత్రముగా రాతిలో మలిచిన విగ్రహములుగల.

Scum, scum, *n. s* that which rises to the top of any liquor, that part which is to be thrown away పైన తేలే మష్టు. these fellows are the * of the people వీరు వాండ్లలో కుచ్చులు పనికి మాలిన వాండ్లు. they are the the very * of the earth లోకానికంతా వీరే కుచ్చులు. నీచులు.

To Scum, scum, *v. a.* See To Skim.

Scummer, *n. s.* పైమష్టును తోసే గరిటె.

Scupper-holes, *n. s.* that is, drains తూము. జల దారి.

Scurf, scurf, *n. s.* (on the head) చుండు.

Scurfy, scurf'y, *adj.* చుండు పట్టిన.

Scurrility, scur-ril'i-ty, *n. s.* తిట్లు, దూషణ, బండ మాటలు, బండుబూతులు

Scurrilous, scur'ri-lus, *adj* బండబూతులుగా వుండే.

Scurrilously, *adv.* బండబూతులుగా.

Scurrilousness, *n. s* పోకిరితనము, బండతనము. from the * of his language వాడు బండ బూతులుగా ఆడే మాటలను బట్టి.

Scurvily, scur'vi-ly, *adj* wretchedly, miserably నీచముగా, క్షుద్రముగా.

Scurvy, scur'vy, *n. s.* a disease characterized by debility, a pale bloated face, bleeding gums, and livid tumors పాలిపోయి ముఖము పొంగుగా వుండడము, చిగుళ్లలో నెత్తురు కారడము, దేహము మీద మచ్చలు పుట్టుకొని వుండడము వీటిన్నిటిని యోజలుగల రోగము. యిది ముఖ్యముగా వాడలో నిండాకాలము వుండే వాండ్లకు వచ్చును.

Scurvy, scur'vy, *adj* base, miserable, contemptible క్షుద్రమైన, నీచమైన, దిక్కుమాలిన. a *. law suit దిక్కుమాలిన వ్యాజ్యము. పనికిమాలిన వ్యవహారము.

Scurvy-grass, scur'vy-grăss, *n. s.* మందుకు పనికి వచ్చే పొకగడ్డి.

Scut, scut, *n. s.* the tail of a deer or of a hare జింకతోక, కుందేలుతోక. they followed the * జాడలు పట్టుకొని పోయినారు.

Scutcheon, scutch'on, *n. s.* a painting of heraldick achievements వంశచిహ్నము, అనగా వంశాపళి పటము, యెవడైనా గొప్ప వాడు చనిపోయిన తరువాత వడమ వాడి చిహ్నమున్ను చుట్టూరు వాని పూర్వీకుల చిహ్నములున్ను వ్రాసి వలక మీద వ్రాసి సంవత్సరము వాని తలవాకిట కట్టిపెట్టు తారు.

Scutiform, *adj.* Shaped like a shield డాలు ఆకారముగా వుండే. డేగమ వలె వుండే.

Scuttle, scut'tle, *n. s.* a small door ద్దిడ్డితలుపు, చిన్నతలుపు. a certain pace in walking పొంచ గమనము.

To Scuttle, scut'tle, *v. a.* to cut a small hole వాడలో బొక్క చేసుట. they *d the ship and sunk it వాడలో బొక్కచేసి ముంచినారు.

To Scuttle, scut'tle, *v. n.* గురుగున నడుచుట.

Scymitar, *n. s.* ఖడ్గము, కత్తి.

Scythe, sythe, or Sithe, sithe, *n. s.* గడ్డికోసే కొడవలి [illegible] యిది భూమిని గొరిగినట్టు వంయి [illegible] గడ్డిని మొదలుమట్టముగా కోసుస్తది గాని మన్ను రాదు.

Sea, sē, *n. s.* సముద్రము. the ship was at * వాడలో సముద్రములో వుండెను. he is quite at *, that is he is at a loss తోచక తొందరపడుతాడు. in a * of troubles పడిదెబ్బ తొందరలలో. they went by * వాడ యెక్కిపోయినారు. a wave తరంగము. అల యిది వాడవాండ్లమాట. the * broke over us అల వాడలోకి దుమికినది. half seas-over [illegible] వాడ మయిక మెక్కి [illegible]. the goddess who sprung from the *, that is Venus లక్ష్మీదేవి, యీమె సముద్రములో పుట్టినట్టు అన్యమతమువారు అంటారు. Note—The word * meaning foreign is generally expressed by వాడ ship. Thus, * cocoanuts వాడ కొబ్బరికాయలు. * stores వాడ ప్రయోగానికి కావల సిన సామగ్రిలు.

Sea-beach, *n. s* సముద్రతీరము.

Sea-board, *n. s.* the coast సముద్రతీరము. those who dwell in sea-board towns సముద్ర తీరపు పట్టణములలో వుండేవాండ్లు.

Sea-boat, *n. s.* పెద్దపడవ.

Sea-born, sē'bôrn, *adj.* సముద్రములో పుట్టిన.

Sea-borne, *adj.* వాడమీదవచ్చిన. * salt వాడమీద

వచ్చిన పువ్వు.

Sea-boy, sē'bo͡y, *n. s.* వాడవాడు, వాడపనివాడు.

Sea-breeze, *n. s.* సముద్రపుగాలి, ఉప్పుగాలి.

Sea-calf, sē'câf, *n. s.* సముద్రపుదూడ, అనగా ఉడుమురూపుగా వుండే బ్రహ్మాండమైన వొక జంతువు, a blockhead జడుడు.

Sea-coal, sē'cōl, *n. s.* వాడబొగ్గు.

Sea-coast, *n. s.* సముద్రతీరము.

Sea-cunny, *n. s.* error for Sookāni (a helmsman) చుక్కాని తిప్పేవాడు.

Sea-fare, *n. s.* వాడలోవుండే భోజనసామగ్రి.

Sea-farer, *n. s.* or **Sea-faring man,** a traveller by sea; a mariner వాడమీద యెక్కి దేశాలు తిరిగేవాడు, వాడవాడు, వాడసంబంధమైనవాడు.

Sea-fight, *n. s.* వాడలజగడము.

Sea-fowl, *n. s.* సముద్రపుపక్షి.

Sea-girt, sē-gert', *adj.* సముద్రముచేత చుట్టబడ్డ. an island is * వొక దీవిని సముద్రము చుట్టుకొని వున్నది.

Sea-green, *adj.* సముద్రమువలె పచ్చగా వుండే,

Sea-Gull, sē-gull', *n. s.* sea-crow సముద్రపుకాకి.

Sea-language, *n. s.* sea phrases వాడవాండ్ల భాష

Sea-man, sē'man, *n. s.* a sailor వాడవాడు, వాడంగి, వాడలో వుండే పనివాడు.

Sea-mark, *n. s.* point or conspicuous place distinguished at sea, and serving the mariners as directions of rheir course సముద్రములో పొయ్యేవాండ్లకు నగరికొండవలె భూమిమీద అగుపడే గురుతు.

Sea-piece, sē'pēċe, *n. s.* సముద్రపటము.

Sea-port, sē'pórt, *n. s.* రేవు, వాడ రేవు.

Sea-room, sē'rûm, *n. s.* సముద్రములో వాడ తిరిగే టందుకు విశాలముగా వుండే యెడము.

Sea-service, sē'ser-viċe, *n. s.* వాడ కొలువు. naval war వాడ యుద్ధము. a naval force యుద్ధవాడలు.

Sea-shore, sē shōre', *n. s.* వాడరేవు, వాగర్ర.

Sea-sick, sē-sick', *adj.* వాడమీదయెక్కే వాడుక లేనందున వాంతులయ్యే. being unused to the sea they were soon * వాండ్లకు వాడమీద యెక్కే వాడుక లేనందున వాంతులైనవి. she became * by sitting in the swing వుయ్యాలలో వూగి నందున దానికి వాంతులైనవి.

Sea-sickness, *n. s.* వాడమీద పోవడమువల్ల కల కిరిగి కలిగే వాంతులు.

Sea-side, *n. s.* సముద్రతీరము.

Sea-term, *n. s.* వాడభాష. a birth (or berth) is the * for a chamber గదిని వాడభాషలో birth అంటారు.

Sea-weed, *n. s.* శైవలము, సముద్రపుపాచి.

Sea-worthy, *adj.* that is, strong, fit to go to sea బలిష్ఠమైన, యిది వాడను గురించినమాట. this ship is not * బలిష్ఠమైనది గనుక యీ వాడలో సముద్రమునకు తీసికొనిపోవడమునకు తగినదికాదు.

Seal, sēl, *n. s.* the sea-calf సముద్రములో వుండే వొక జంతువు, శృంగివంటిది. sealskin యీజంతువు యొక్క చర్మము, యిది వుడుము చర్మమువలె నిండా బిరుసుగా వుంటున్నది.

Seal, sēl, *n. s.* (stamp) ముద్ర. the great * రాజముద్ర. the lord privy * చిన్నమంత్రి, రెండో మంత్రి. his father at that time held the *s అప్పట్లో వీడితండ్రి మంత్రిగా వుండెను. a clay * placed on heaps of grain వడ్ల అంబారముమీద వేసిన మంటి అచ్చు, అనగా మంటిముద్ర. he told them this under the * of secrecy దీన్ని గుప్తముగా వుంచుమని ఆ రహస్యము వాండ్లతో చెప్పినాడు. the priest learned this under the * of confession దీన్ని గుప్తముగా వుంచుతానని గురువు వాండ్లవద్ద ఆ రహస్యమును తెలుసుకొన్నాడు.

To Seal, sēl, *v. a.* ముద్రవేసుట. he *ed the bond ఆ పత్రముమీద ముద్ర వేసినాడు. he *ed the letter ఆ జాబును మడచి ముద్ర వేసినాడు.

Sealed, *adj.* ముద్రవేసిన. signed, *, and delivered చేవ్రాలు ముద్రవేసి యివ్వబడ్డది. a * volume రహస్యమైన గ్రంథము, చదవరాని అక్షరము. his fate is * వాడి పని ముగిసినది, వాడి కొంప మునిగినది. his pardon is * వాడికి విమోచనమైనది. వాడికి మోక్షమైనది. my lips are * నేను నోరు తెరవను.

Sealing-wax, sēl'ing-wax, *n. s.* ముద్రవేసే లక్క. red sealing-wax యెర్రలక్క. black sealing-wax నల్ల లక్క.

Seam, sēm, *n. s.* the joining of two edges నడిమి కుట్టు, అతుకు. the *s of the scull కపాలముల యొక్క సంధి. * of planks కూర్పు. the * of the leaf ఆకుమీది నరము. In tin work గొందు, కూరు. he joined the brass plate so that the

* was hardly visible యీ తపిలెను అతుకు తెలియకుండా అతికినాడు.

Seamed, *adj.* అతుకులు గల. his face was * over with scars వాడి ముఖమంతా పుండ్ల మచ్చలుగా వుండినది.

Seamless, sēm'less, *adj.* కుట్లులేని, అతుకులేని.

Seamstress, sems'tress. *n. s.* కుట్టువుది.

Seamy, *adj.* కుట్లుగల, అతుకుగల.

Seapoy, *n. s.* (an Indian word for a native soldier) సిపాయి.

Sear, sēr, *adj.* dry, old యెండిన, పండిన. * leaves పండినాకులు.

To Sear, sēr, *v. a.* కాల్చుట. they cut off his leg and then *ed the stump వాడికాలును కోసి నెత్తురు కారకుండా ఆ మొండెమును కాల్చినారు or else, they dipped it in boiling oil to * it నెత్తురు కారకుండా దాని మండేనూనెలో అద్దినారు they *ed his eyes వాడి కండ్లను కాలిన యినుము తో కాల్చి పోగొట్టినారు. pride *s the heart గర్వము వల్ల మనసు రాయి అయిపోతున్నది. a *ed conscience రాతి మనసు, చెడుమనస్సు, కఠిన హృదయము. his conscience appears to be *ed వాడి మనసు రాయి అయిపోయినట్టు వున్నది.

Searce, serce, *n. s.* (a sieve) జల్లెడ.

To Search, serch, *v. a.* వెతుకుట, పరిశోధించుట. I *ed the dictionary for this word నిఘంటువులో యీ మాటను వెతికినాను. they *ed the house for him వాణ్ని ఆ యింట్లోనే వెతికినారు. they *ed the river for his body, or, they *ed for his body in the river ఆ పీనుగకోసమై యేట్లో దేవులాడినారు. the police *ed the thief ఆరోగ వద్ద యేదైనా వున్నదా అని వెతికి చూచినారు. they *ed for the thief ఆ దొంగను వెతికినారు. he *ed into the matter ఆ వ్యవహారమును పరిశోధించినాడు. they *ed out a proper man తగిన మనిషి కావలెనని వెతికినారు.

Search, search, *n. s.* enquiry, seeking, విచారణ. విమర్శ, పరిశోధన, వెతకడము.

Searcher, *n. s.* శోధకుడు, శోధించేవాడు, పరిశీలన చేసేవాడు, విచారించేవాడు. God who is the * of hearts మనసును శోధించే దేవుడు.

Searching, p|| నిశితమైన, ఖండితమైన, మరువైన. a * enquiry నిశితపరీక్ష, ఖండితమైన విమర్శ, సన్న కట్ల పరీక్ష. a * medicine జర్ఘుఁ రీభూతమైన ఔషధము, రోగమును పట్టే మందు. a * question మర్మమును బయిలువెళ్ళదీసే ప్రశ్న.

Searching, *n. s.* పరిశీలన, విమర్శ, చూడడము.

Searchingly, *adv.* గురుతుగా, చక్కగా, పరిష్కారముగా. she looked * in each face. ప్రతి ముఖమును నన్ను గురుతుగా చూచినది.

Season, sēzn, *n. s.* one of the four parts of the year ఋతువు, కాలము, తరుణము, తరి. The English reckon four *s in the year, which are, spring, summer, autumn, and winter. The Hindus say there are six *s (See the word ఋతువు.) the hot * ఎండకాలము. at the at * or time ఆ సమయమునందు. they remained for a short * కొన్నాళ్ళు వుండిరి. at this * ఇప్పట్లో, యిట్టి తరుణములో, ప్రస్తుతమందు. mangoes are now out of * మామిడికాయల కాలము తీరినది. mangoes are now in * మామిడికాయలు తల బడ్డది. oranges are not now in * ఇది కిచ్చిలి కాయలు కాచే కాలము కాదు. a bitch that is in * వెదగా వుండేకుక్క, అనగా చూలు కావడమునకు యత్నముగా వుండేటిది. an elephant that is in * మదమెక్కిన యేనుగ. plantains are always in * అరటికి యెప్పుడున్ను కాలమే. flowers which are always in * సమస్త ఋతువులలోనున్ను పూచే పుష్పములు. the toddy * కల్లు దించే దినాలు, కల్లు పంటకాలము.

To Season, sēzn, *v.a.* కాలింపుచేసుట, తిరగబోసుట, మసాలాపెట్టుట, మసాలా కట్టుట. she *ed it with salt and pepper అందులో వుప్పుకారము వేసినది. to * timber మానుకు యెండటికి వుప్పి పట్ట కుండా మసాలాకట్టుట.

Seasonable, sēzn'able, *adj.* happening at a proper time సమయోచితమైన. this was a * assistance యిది సమయోచితమైన సహాయము, అదునుకు వాదిగిన సహాయము.

Seasonableness, *n. s.* సమయోచితత్వము, from the * of his aid వాడి సహాయము సమయోచితముగా వుండినందున.

Seasonably, sēzn'ab-ly, *adj.* in proper time సమయోచితముగా.

Seasoned, *adj.* having a taste prepared మసాలా వేసిన, తిరగబోయబడ్డ, పక్వముచేయబడ్డ. * with

salt and prepper వుప్పుకారము వేసిన. mirth * with wisdom తెలివితో గూడుకొన్న వుల్లాసము. a treat * with friendly talk విశ్వాసోక్తి సహిత మైన అతిథిపూజ. his reproofs were * with kindness విశ్వాసమిశ్రితమైన చీవాట్లు, అనగా వాడు చీవాట్లు పెట్టడములో నడమనడమ విశ్వాసము మున్ను అగుపరిచినాడు. * wood మసాలాకట్టిన మాను. a well * scholar ఆరితేరిన పండితుడు. a well * word సమయోచితమైన మాట. he is * to the climate ఆ నీళ్లు వాడికి వొంటిపోయినది.

Seasoning, sēā'ing, *n. s.* spicery మసాలా, సంబారము.

Seat, sēt, *n. s.* place for setting పీఠము, ఆసనము. situation స్థానము, చోటు. he took his * upon a tree చెట్టుమీద కూచున్నాడు. when the king took his * on the throne రాజు సింహాసనము మీద కూర్చున్నప్పుడు. రాజు సింహాసనాసీనుడై వుండినప్పుడు. Cāsi was the great * of Hindu learning కాశి విద్యకు పుట్టినిల్లుగా వుండినది. Seringapatam was the * of war ఆ యుద్ధము జరిగిన ప్రదేశము శ్రీరంగపట్టణము. Bombay is the great * of trade బొంబాయి వర్తకము ముఖ్యముగా జరిగేచోటుగా వున్నది. the head is the * of intellect జ్ఞానము వుండేస్థానము శిరస్సు. the stomach was the * of this disease ఈ రోగానికి ఆధారము కడుపు. a gentleman * or country * వూరికి బయిట వుండే వొక వుద్యానవనము. at Madras the governor's country * is at Guindy చెన్నపట్నపు గౌనరు వారి వుద్యానవనము గిండిలో వున్నది. he has a good * on horseback వాడు గుర్రమెక్కడములో జతపడ్డవాడు.

To Seat, sēt, *v. a.* కూర్చుండ పెట్టుట. he *ed himself కూర్చున్నాడు.

Seated, *adj.* కూర్చున్న, ఆసీనుడైన. when the king was * on the throne రాజు సింహాసనము మీద కూర్చున్నప్పుడు, సింహాసనాసీనుడైనప్పుడు. a house * on a hill పర్వతముమీద వుండేయిల్లు. a deep * disease అస్థిగతమైన రోగము. deep * hatred మహత్తైన వైరము, మనసులో నాటివుండే వైరము. deep * love మనసులో పాదుకొనివుండే విశ్వాసము.

To Secede, sē-cēde', *v. n.* చీలిపోవుట, వొకమతము లోనే కొత్తమార్గమును అవలంబించుట. the Jangams *ed from the Bramins బ్రాహ్మణులలో నుంచి జంగాలు చీలిపోయినారు. they *ed from the Hindu religion హిందువుల మతములో నుంచి చీలి వేరే మతస్థులైనారు.

Seceder, *n. s.* he who leaves his religion మతత్యాగి, స్వమతత్యాగి, తనమతమును విడిచి వేరే మతములో బడ్డవాడు.

Secession, sē-cesh'on, *n. s.* స్వమతత్యాగము, తన మతమును విడిచి వేరే మతమును అవలంబించడము.

To Seclude, sē-clūde', *v. a.* to set apart ప్రత్యేకముగా వుంచుట. ఏకాంతముగా వుంచుట. దాచుట. the Musulmans * their wives తురకలు పెండ్లాలను రాణివాసములో పెట్టుతారు. he *d himself ఏకాంతవాసిగా వుండినాడు. he *d his children తనపిల్లకాయలను పరులతో సహవాసము లేకుండా పెట్టిపెట్టినాడు.

Secluded, *adj.* solitary ఏకాంతముగా వుండే, ప్రత్యేకముగా వుంచబడ్డ. a village * in the hills కొండలనడమ దాగివుండే వొకపల్లె.

Seclusion, sē-clū'zhon, *n. s* ఏకాంతముగా వుండడము, ప్రత్యేకముగా వుండడము. వొకరికండ్ల పడకుండా వుండడము. the Musulman women live in * తురకస్త్రీలు రాణివాసముగా వుంటారు. the Bramins do not keep their women in * బ్రాహ్మణులు స్త్రీలను రాణివాసములో పెట్టరు.

Second, sec'ond, *adj.* రెండో, ద్వితీయమైన. a * trial పునర్విమర్శ. he is * to none వాడు అసమానుడు, వాడు సర్వశ్రేష్ఠుడు. on * thoughts I will pay the money మళ్ళీ ఆలోచించేటప్పటికి ఆ రూకలను నాకు యివ్వవలెనని తోచినది. * thoughts are best మళ్ళీ ఆలోచించడము మంచిది. the * part of the book ఉత్తరభాగము. the day of the Hindu fortnight ద్వితీయతిథి, విదియ. he came off * best వోడినాడు, అపజయమును పొందినాడు. habit is * nature అభ్యాసము సహజమై పోతున్నది. అభ్యాసము ప్రకృతి సిద్ధమవుతున్నది. the * person in grammar మధ్యమపురుష. a woman's * marriage మారుమనువు.

Second, sec'ond, *n. s.* the sixtieth part of a minute నిమిషము. the * hand గడియారములో వుండే నిమిషములను తెలియచేసే ముల్లు. a * or assistant, a friend సహాయి, ఆప్తుడు.

To Second, sec'ond, *v. a.* to assist సహాయపడుట,

సహాయము చేయుట.

Secondarily, *adv.* in the second place రెండోవక ముగా, గౌణవక ముగా.

Secondary, sec'ond-ar-y, *adj.* inferior, not the best రెండో, అధమమైన, విముఖ్యమైన, సామాన్య మైన. the * crop వెలిపైరు. the * sense of a word రెండో అర్థము, విశేషార్థము. the * symptoms of disease మరకపాటు.

Secondary, sec'ond-ar-y, *n. s.* a minister, an assistant మంత్రి, సహాయుడు.

Second-hand, sec'ond-hand, *adv.* or *adj.* not new అనుభవించిన, వాడిన. he bought the carriage * వొకడు తన బండిని అమ్మివేస్తే వీడు కొనుక్కొన్నాడు. * clothes కట్టినగుడ్డలు.

Secondly, *adj.* మరిన్ని, పైగా.

Second-rate, sec'ond-rāte, *adj.* రెండోతరమైన, సామాన్యమైన, విముఖ్యమైన.

Second-sight, *n. s.* జ్ఞానదృష్టి, దివ్యదృష్టి. See. KP. 2. 186. and BPD. Book 2. line 1085.

Second-sort, *adj.* రెండోతరమైన, మట్టమైన, విముఖ్యమైన.

Secrecy, sē'cré-cy, **Secresy**, *n. s.* రహస్యము, అంతరంగము. ఏకాంతము.

Secret, sē'cret, *adj.* అంతరంగమైన, రహస్యమైన, మర్మమైన, ఏకాంతమైన.

Secret, sē'cret, *n. s.* రహస్యము, గుట్టు, మర్మము, ఏకాంతము, అంతరంగము, గోప్యము. he was in the * వాడికి ఆ మర్మము తెలుసును. the main point, the great object ముఖ్యము. he learned the language in two years, but he worked night and day; that is the * వా భాషను రెండు సంవత్సరములలో నేర్చుకొన్నాడు, అయితే రాత్రి పగలు చదివినాడు. ఇందులో అదే ముఖ్యము. the * of his success was, that he was connected with the minister వాడికి అనుకూలమైన దానికి కారణమేమంటే వాడు మంత్రికి చుట్టము వాడు, the *s or pudenda మానము. Bacon in his Essays, "Regimen of health" says "It is a secret, both in nature and state, that it is safer to change many things than one.

Secretariat, *n. s.* the office of a Secretary రాయసముపని, మునిషీపని, మంత్రిత్వము.

Secretary, sec'ré-tar-y, *n. s.* one who writes for another రాయసగాడు, జవాబునివీసు. phrase for a minister మంత్రి. in writing this letter he made his wife his * యీ జాబును తన పెండ్లాముచేత వ్రాయించినాడు.

Secretaryship, sec'ré-tar-y-ship, *n. s.* రాయసము, మునిషీగిరి, ఉత్తర ప్రత్యుత్తరములు వ్రాసేపని or ministry మంత్రిత్వము.

To Secrete, sé-crēte', *v. a.* to keep private దాచుట. he *d the letter జాబును మరుగు పరిచినాడు. he *d himself వాడు దాగినాడు. to secern or separate పరిణమింపచేయుట, కలగచేయుట, ప్రత్యేకము చేయుట, తినే ఆహారము రక్తమాంసమల మూత్రకఫస్వేదోర్ధ నిర్యాసాదులుగా పరిణమించేటట్టు చేయుట. serpents * venom out of food పాము తినే ఆహారములోనుంచి దాని విషము కలుగుతున్నది. the udder *s milk పొదుగులో పాలు పుట్టవిస్తున్నది.

Secreted, *adj.* పరిణమించిన ఉద్భవించిన. milk that is * in the udder పొదుగులో చేపిన పాలు. matter that is * in a wound పుంటిలో కూర్చినచీము. the money * by him అతడు అపహరించిన రూకలు.

Secretion, sé-crē'shon, *n. s.* పరిణమించినది, ఉద్భవించినది, తినిన ఆహారము పృథక్పృథక్కుగా పరిణమించిన శరీర వృక్షాది వినిర్గత మలమూత్ర దుగ్ధ స్వేదఃఫనిర్యాసోర్ణాదులు. silk is the * of a caterpillar పట్టుకాయ పురుగులో నుంచి పుట్టినది. gum is a * బంకచెట్టులోనుంచి పుట్టినది.

Secretly, sē'cret-ly, *adv.* రహస్యముగా, మరుగుగా, మర్మముగా. he * approved their conduct వాడు బయటికి అనకపోయినా వాండ్లు చేసినది న్యాయమని మనసులో అనుకొన్నాడు.

Secretory, sé-crē'tor-y, *adj.* పరిణమించే. the * ducts రసము దిగే నరములు.

Sect, sect, *n. s.* a division in religion or opinion మతము, సమయము. there are *s in every religion ప్రతిమతములోనున్ను అవాంతరమతములు కలవు, భిన్నమార్గములు కలవు. the Vaishnava bramins are divided into two *s called Tengala and Vadagala వైష్ణవులలో తెంగల వడగల అని రెండు మతములు కలవు.

Sectarian, *n. s.* మతస్థుడు. స్వమతములోనే భిన్నమార్గము అవలంబించినవాడు. * expressions పరిభాషలు. Milton in his Eikonoclastes § 18

says, "I never knew that time in England when men of truest religion were not counted sectarians." To this Mr. St. John adds in a note ; "Wickliffe was a sectarian ; the reformers, when they appeared, were all sectarians ; Milton, Newton, Locke, were the same ; so were Owen, Boxter, Leighton, &c. and some of the noblest ornaments of Christianity, in all ages, have been insulted with his name."

Sectary, sec'ta-ry, *n. s.* మతస్థుడు, స్వమతములో నే భిన్నమార్గము అవలంబించినవాడు.

Section, sec'shon, *n. s.* cutting విభజనము, నరకడము. after *, that is after cutting కోసిన తర్వాత. of a fruit బద్ద. of a book ప్రకరణము, సర్గ, అధ్యాయము, కాండ, పరిచ్ఛేదము. of paper సంచిక. of a regiment తుక్కిడి. దళము. of a country భాగము. of a town పేట.

Sectioner, *n. s.* a transcribing clerk (Indian phrase) కూలికి వ్రాసేవాడు.

Sector, sec'tor, *n. s.* a certain instrument మహా గణితములో కొలిచే వొక ఆయుధము పేరు.

Secular, sec'û-lar, *adj.* belonging to this world, not spiritual ఐహికమైన, లౌకికమైన. a * priest పురోహితుడు. a bramin who is in * employment లౌకికుడు.

Secular, sec'û-lar, *n. s.* లౌకికపు పనిలో వుండే బ్రాహ్మణుడు.

Secularity, *n. s.* worldliness లౌకికత్వము.

To Secularize, sec'û-lar-ïze, *v. a.* to convert from spiritual appropriations to common use, to make wolrdly లౌకికముగా చేసుట.

Secularized, *adj.* లౌకికములో బడ్డ.

Secundines, *n. s.* the after birth మావి.

Secundum artem, *adv.* యథావిధిగా, యథాశాస్త్రముగా.

Secure, sè-cūre', *adj.* భద్రమైన, నిర్భయమైన, సురక్షితమైన. his health is now * ఇక వాడి వొంటినిగురించి భయములేదు. his victory is now * వాడికి జయము కలిగేటందున గురించి యిప్పట్లో సంశయములేదు. వాడికి జయముకలిగేది సిద్ధము. he thought himself * of this దీన్ని గురించి భయము లేదనుకొన్నాడు, యిది తనకు సిద్ధముగా దొరుకుతున్న దనుకొన్నాడు. do not be too * of this ఇది నీకు చిక్కేది సిద్ధముకాదు.

To Secure, sè-cūre', *v. a.* భద్రము చేసుట. భద్రపరచుట, జాగ్రతచేసుట, సంపాదించుట. they *d the thief దొంగను పట్టుకొన్నారు, వాండ్లకు దొంగ చిక్కినాడు. he *d the money వాడా రూకలను జాగ్రతచేసుకొన్నాడు. వానికి రూకలు చిక్కినవి. this *s his salvation ఇందువల్ల వాడికి మోక్షము సిద్ధము.

Secured, *p*|| భద్రముగా వుండే. well * మిక్కిలి భద్రముగా వుండే an ill * house అజాగ్రతగా వుండే యిల్లు.

Securely, sè-cūre'ly, *adv.* భద్రముగా, సురక్షితముగా, నిశ్చింతగా.

Security, sè-cūr'i-ty, *n. s.* safety రక్షణము. a place of * భద్రమైన స్థలము. they placed themselves in * దాగినారు. carelessness అజాగ్రత. his foolish * ruined him వాడివిచ్చిఅజాగ్రతే వాణ్ని చెరిపినది. Bail &c. in law జామీను, పూట, కాట్టు. what * have you that he will do this వాడు దీన్ని చేస్తాడని నీ కేమి నమ్మకము? He has no * beyond their word వారి మాట తప్ప వాడికి వేరే ఆకరము లేదు. I shall be * for his appearance వాడు సిద్ధముగా వచ్చేటట్టు నేను పూట బడుతాను. he was my *, or he gave * for me వాడు నాకయి పూటబడ్డాడు. monied * రొక్కజామీను. personal * హాజరుజామీను. Securities *plu.* meaning bonds పత్రములు.

Sedan, sè-dan', *n. s.* నాల్కి, టాంజాం, కుర్చీవంటి పల్లకీ.

Sedate, sè-dāte', *adj.* తిన్నని, శాంతమైన, అమరికగల. she is young but she is very * అది పసిదైనా నిండా అమరిక గలది, నిండా పెద్దమనిషి.

Sedately, sè-dāte'ly, *adv.* అమరికగా, తిన్నగా.

Sedateness, sè-dāte'ness, *n. s* అమరిక, తిన్నదనము, పెద్దమనిషి తనము.

Sedative, *adj.* శాంతపరచే. a * medicine నిద్రవచ్చేటట్టు చేసేమందు.

Sedentariness, *n. s.* పనేళా కూర్చుండి వుండడము. from the * of their lives వాండ్లే వేళా కూర్చుండి వుండే వారు గనక.

Sedentary, sed'en-tar-y, *adj.* కూర్చుండే. * employment కూర్చున్నట్టు చేసేపని. in England almost many * employments are given to

women ఇంగ్లండులో కూర్చున్నట్టు చేసే పనులను బహుళః ఆడవాండ్లకు యిస్తారు.

Sedge, sedge, *n. s.* తుంగ, జమ్ము.

Sedgy, sedg'y, *adj.* తుంగమయముగా వుండే.

Sediment, sed'i-ment, *n. s.* మష్టు, పుచ్చు, గసి.

Sedition, sè-dish'on, *n. s.* రాజద్రోహము, రాజు మీద కుట్రచేయడము, కలహము.

Seditious, sè-dish'us, *adj.* రాజద్రోహియైన, ద్రోహియైన, కలహమైన. * language ద్రోహమైన మాటలు.

Seditiously, *adv.* ద్రోహముగా.

To Seduce, sè-dūce', *v. a.* చెరుపుట. he *d her దాన్ని చెరిపినాడు. have I *d her husband? దాని మొగుణ్ని నేను వలలో వేసుకొన్నదానవా? the gods sent a fairy to * the hermit ఆ ముని యొక్క వ్రతమును చెరపడానకు రంభను పంపిరి. he *d all my servants నా పనివాండ్ల నందరిని బుద్ధి చెరిపి చీల దీసినాడు. he *d my witnesses నా సాక్షులను చెరిపి తనపక్షము చేసుకొన్నాడు.

Seduced, *adj.* చెరపబడ్డ, చెరచబడ్డ, వలలో వేసుకోబడ్డ. he was * to do this దీన్ని చేయవలెనని నే దుర్బుద్ధివానికి పుట్టినది. they were * from their allegiance వాండ్ల దుర్బుద్ధివల్ల వాండ్లు అతని నడుచుకోక పోయినారు.

Seducer, *n. s.* చెరిపేవాడు, వ్రతమును చెరిపేవాడు.

Seducing, *adj.* చెరిచే, దుర్బుద్ధి పుట్టించే, దుర్మార్గమునకు లోపరచే. music is a very * pursuit సంగీతము బుద్ధిని చెరుస్తున్నది.

Seduction, sè-duc'shon, *n. s.* చెరపడము, బుద్ధిని చెరపడము, దుర్బుద్ధిని పుట్టించడము, దుర్మార్గమునకు లోపరచడము.

Seductive, sè-duc'tive, *adj.* దుర్బుద్ధిని కలగచేసే, దుర్మార్గమునకు లోపరచే. this is a very * poem యిది మిక్కిలి మనోహరమైన కావ్యము.

Seduisante, *adj.* beautiful, handsome మనోహరమైన.

Sedulous, sed'ū-lus, *adj.* జాగ్రతగల.

Sedulously, *adv.* మిక్కిలి జాగ్రతగా.

Sedulousness, *n. s.* జాగ్రత.

See, sēe, *n. s.* (Jurisdiction of the Pope or a Bishop) అధికారము. అనగా బిషపు యొక్క అధికారము, అధికారము చెల్లించే రాజ్యము. the Pope made this rule throughout all his * that no priest should be married పాదుర్లు పెండ్లి చేసుకో కూడదని తన రాజ్యములో ఈ శాసనము చేసినాడు.

To See, sēe, *v. a.* చూచుట, దర్శించుట, కనుగొనుట, విచారించుట, జాగ్రతచేసుట. a cat can * in the dark పిల్లికి చీకట్లో కండ్లు తెలుస్తున్నది. he cannot * with his eyes వాడికి కండ్లు తెలియవు. will you let me * the letter? ఆ జాబును నన్ను చదవనిస్తావా. Do you *? D'ye *? చూస్తివి గదా, సుమీ. these men were relations, you * వీండ్లు బంధువులుగారా. they are gone I * వాండ్లు వెళ్ళినారు సుమీ. I * it is broken విరిగిందితే, తెగిందండి. look and you will * చూస్తే తెలుసును. I looked but I saw nothing చూస్తినిగాని వొకటి కండ్లబడలేదు. The governor *s people on Saturdays గౌనరు ప్రతి శనివారము దర్శనమిస్తాడు. he cannot * you to-day యీ వేళ నీకు అయనదర్శనము కాదు. can you * it? అది నీకు తెలుస్తున్నదా. అది నీకు అగుపడుతున్నదా. No తెలియలేదు. If you * it, tell me మీకు తెలిస్తే చెప్పండి. you must * this done దీన్ని జాగ్రత చేయించు. I will * it done జాగ్రత చేయిస్తాను. I will * him paid వానికి రూకలు ముట్టేటట్టు జాగ్రత చేయిస్తాను. I first saw the light at Masulipatam నేను పుట్టినది బందరులో. I will * you down stairs మెట్లుదిగే దాకా కూడావచ్చి సాగనంపుతాను. I saw him out of the garden తోటబయిటిదాకా అతణ్ని సాగనంపిస్తిని. I saw him through the town అతణ్ని వూరిబయిటిదాకా సాగనంపితిని. this regiment has never seen service ఈ పటాలము యెప్పుడు యుద్ధమునకు పోలేదు. He is young but he has seen service వాడు పశివాడైనా యుద్ధానికి పోయివున్నాడు. this knife has seen service యీ కత్తి పాతగిలినది.

To See, sēe, *v. n.* అగుపడుట, కండ్లబడుట. cannot you *? నీకు కండ్ల కగుపడదా. O ho! now I *! ఆహా నాకు యిప్పుడు తెలిసినది. I will * to it నేను దాన్ని జాగ్రతచేస్తాను. I See! సరే!

Seed, sēd, *n. s.* విత్తు, విత్తనము, విత్తనాలు. he bought * to sow చల్లడానికి విత్తనాలు కొన్నాడు. she bought *s to feed the bird ఆ పక్షికి మేతకై గింజలు కొన్నది. or offspring సంతా

నము. these blessings were granted to him and to his * ఈ ఆశీర్వాదము వాడికిన్ని వాడి సంతతి వారికిన్ని చేయబడ్డది. or seminal రేతస్సు. this was the * or origin of the quarrel ఆ జగడానికి యిది కారణము, యిది మూలము. the herbs ran to * ఆ కూరాకు విత్తనము పట్టినది, అనగా కూరకు పనికి రాదు. a seedsman విత్తనాలు అమ్మేవాడు.

Seedcake, sēd'cāke, *n. s.* ఒకవిధమైన రొట్టె.

Seedcorn, *n. s.* విత్తనాలు.

Seeder, *n.s.* a plant that has grown old విత్తనము పట్టినచెట్టు, ముదిరి పనికిమాలిపోయిన చెట్టు.

Seed-lac, *n. s.* లక్క బియ్యము.

Seedling, sēd'ling, *n. s.* a young plant just risen from the seed మొలక. a * oak లేతచెట్టు.

Seedpearl, sēd-perl', *n. s.* small pearls సన్న ముత్యాలు, పొడి ముత్యాలు.

Seedplot, *n. s.* నారు విడిచే మడి.

Seedtime, sēd'tīme, *n. s.* విత్తేదినాలు, విత్తనము వేసే కాలము.

Seed-vessel, *n. s.* ఉమక, ముళ్లె, పెంకు.

Seedy, sēd'y, *adj.* విత్తులుపట్టిన, విత్తులుపట్టి ముదిరి చెడిపోయిన.

Seeing, sēe'ing, *n. s.* చూపు, దృష్టి, దర్శనము.

Seeing, sēe'ing, *part.* చూచే. all * సర్వసాక్షియైన.

Seeing that, *adv.* గనక, కాబట్టి. seeing that he consented అతడు ఒప్పినందున.

To Seek, sēk, *v. a.* and *v. n.* to solicit వెతుకుట. బతిమాలుకొనుట. వేడుకొనుట. he sought the king's favour రాజానుగ్రహము కోరినాడు. he sought comfort in drinking ఆ తొందర తీరడము నకై వాడు తాగినాడు. he sought relief in bathing ఆరోగ్యము కావడమునకై వాడు స్నానము చేసినాడు. he sought forgiveness మన్నించుమని బతిమాలు కొన్నాడు. he sought a way to escape తప్పించుకొని పోవడానకు వొక దోవ వెతుక్కొన్నాడు. when he sought his home తిరిగీ యిల్లు చేరేటప్పటికి. he sought an opportunity for going పోవడానకు సమయము చూస్తూ వుండి నాడు. he sought a wife there అక్కడ వొక పెండ్లాన్ని సంపాదించుకోవలెనని యత్నముచేసి నాడు. he sought refuge on the hill పర్వత మును ఆశ్రయించినాడు. he sought God in prayer పూజ చేసినాడు, వేడుకొన్నాడు. he sought for the book ఆ పుస్తకమును వెతికినాడు. they sought for the thief ఆ దొంగను వెతికినారు. he sought out a horse వొక గుర్రమును సంపాదించు కొన్నాడు. he is much to *, that is, he is a fool వాడు వట్టి పిచ్చివాడు. he is to * దిక్కుమాలిన వాడై వున్నాడు. in these qualities he is still to * ఈగుణములు యిప్పటికి వానివద్ద లేవు.

Seeker, *n. s.* వెతికేవాడు. a self * అహంకారి.

Seeking, *n. s.* విచారణ, విమర్శ, వెతకడము. self * or selfishness, self interestedness స్వలాభమును విచారించడము. తన మేలునే విచారించడము.

To Seel, sēl, *v. a.* to close the eyes: of a hawk with stitches డేగ మొదలైన వాటి కంటిరెప్పలు మూసి కుట్టుట.

Seely, *adj.* lucky, happy, silly, foolish, simple,, inoffensive సుఖజీవిగా వుండే.

To Seem, sēm, *v n.* అగుపడుట, కనుపడుట, తోచుట. It *s he went there పోయినాడట, పోయినట్టు న్నది. so it *s అట్లాతోస్తున్నది, అలాగే వుండును, అట్లా వుండగలదు. if it *s good to you you may remain here మీకు యుక్తమని తోస్తే మీరు యిక్కడ వుండవచ్చును. it *s they are brothers పెద్దన్న తమ్ములవలె వున్నది. it *ed like a stone చూస్తే రాయివలె కనబడ్డది. he *ed to be their friend but he was their enemy చూడ డానికి హితుడివలె వుండినాడుగాని వాడు వారికి శత్రువు. he *ed to be angry వాడికి కోపమువచ్చి నట్టు తోచినది. he *s to be in a fever వాడికి జ్వరము వచ్చినట్టు వున్నది. it does not * to be right అది న్యాయమని తోచలేదు.

Seeming, sēm'ing, *n. s.* appearance అగుపడడము, తోచడము. all his piety is mere * వాడి భక్తి అంతా వట్టి బూటకము.

Seeming, sēm'ing, *adj.* కపటమైన. a * saint కపట సన్యాసి. * sorrow నీలియేడ్పు.

Seemingly, sēm'ing-ly, *adv.* బయిటికి, చూపుకు. * they are friends వాండ్లు చూపుకు స్నేహితులు.

Seemliness, sēm'li-ness, *n.s.* beauty పొంపు, సొగసు.

Seemly, sēm'ly, *adj.* యుక్తమైన, తగిన, సొగసైన, సరసమైన. is this *? ఇది తగునా, యిదిఒప్పునా, యిది సరసమా.

Seen, sēn, (*past participle* of the verb to see) చూడ బడ్డ, దృష్టమైన. they were * at her house దాని

యుంట్లో అగుపడ్డారు.

Seer, sēr, *n. s.* one who sees చూచేవాడు. a prophet దీర్ఘదర్శి, జ్ఞానదృష్టిగలవాడు. In I Sam. IX 9. ప్రవక్తకుడు D†. దీర్ఘదర్శి H†.

Seer, sēr, *n. s.* an Indian measure about two pounds శేరు. a * of grain శేరెడు బియ్యము. శేరెడు ధాన్యము.

Seerfish, *n. s.* వఙ్జిరమనే చేప.

Seesaw, sēe'sâ, *n. s.* ముందుకు వెనక్కు వూగులాడడము. there is a * in the garden ఆ తోనను వొకడు ఆ కొనను వొకడు కూర్చుండి కిందికిపైకి వూగే వొకమీట ఆ తోటలో వున్నది.

Seesaw, sēe'sâ, *adv.* ముందుకు వెనక్కు. to move * ముందుకు వెనక్కు వూగులాడుట.

Seesaw, sēe'sâ, *adj.* ముందుకు వెనక్కు వూగులాడే. a * motion ముందుకు వెనక్కు వూగులాడడము. his mind was in a *state వాడి మనసు డోలాయమానముగా వుండెను.

To Seeth, sēth, *v. a.* to boil వండుట, ఉడకవేసుట.

To Seeth, sēth, *v.n.* to boil ఉడుకుట, పచనమవుట. when the water was seething నీళ్లు మసులుతూ వుండగా.

Segar or cigar, *n. s.* of tobacco పొగచుట్ట.

Segment, seg'ment, *n. s.* a portion ఖండము, అంశము, భాగము. a * of a circle మండలములో వొకఅంశము. the half moon is called a * of the moon అర్ధచంద్రుడు చంద్రుడిలో వొకభాగము. the moon in the first quarter shews only a * of the circle; on the third day of the moon we only see a * of the moon's disk తృతీయ్యనాడు చంద్రబింబములో వొకభాగము మాత్రము తెలుస్తున్నది. these books are read by a small * of the people ఈ పుస్తకము చదివేవాండ్లు కొద్దిమంది.

Segregation, seg-rè-gā'shon, *n. s.* separation ఏకాంతవాసము, ఏకాంతముగా వుండడము. herding alone: keeping himself to himself, the opposite of sociability ఏకాంతవాసము, ఏకాంతముగా వుండడము, ఒంటిగా వుండడము.

Seignior, sēn'yor, *n. s.* (Italian word for a lord) ప్రభువు. దొర.

Seigniorage, *n. s.* taxes paid on coining money ముద్రవట్టము, యిది దివాణానికి చేరుతున్నది.

Seigniory, sēn'yō.ry, *n. s.* a lordship రాజ్యము. ప్రభుత్వము, దొరతనము.

Seine, sēne, *n.s.* (a great net) సముద్రములో వేసే బహుగ్గొండమైన వల.

Seisin, *n. s.* (a law word) possession యాజమాన్యము.

To Seize, sēze, *v. a.* పట్టుకొనుట, చిక్కించుకొనుట, దొరికించుకొనుట. he *d my hand నాచెయి పట్టుకొన్నాడు. they *d my goods నా సరుకులను పట్టుకొన్నారు. when fever *s a man వొకడికి జ్వరము తగిలేటప్పుడు. he *d an opportunity to speak to them సమయము చూచి వాండ్లతో మాట్లాడినాడు. to take possession of స్వాధీనము చేసుకొనుట. they *d his land వాడి నేలను ఆక్రమించుకొన్నారు. he *d the meaning in a moment ఆ అర్థమును నిమిషములో గ్రహించుకొన్నాడు. in seamen's language it means to bind కట్టుట.

Seized, *adj.* పట్టుకొన్న, పట్టుకోబడ్డ, చిక్కిన, చిక్కించుకోబడ్డ. * by fever జ్వరము తగిలిన. those who are * by disease వ్యాధిగ్రస్తులు.

Seizin, sē'zin, *n.s.* (a law word) possession యాజమాన్యము.

Seizure, sē'zhūre, *n. s.* పట్టుకోవడము. after the * of the bonds ఆ పత్రములను పట్టుకొన్న తర్వాత.

Seldom, sel'dom, *adv.* అరుదుగా. that fruit is * found in this country ఈ దేశములో ఆ పండు చిక్కడ మరుదు. it * rains in this month ఈ నెలలో వాన కురియడ మరుదు.

To Select, sè-lect', *v. a.* ఏర్పరచుకొనుట. యుక్తాయుక్తములు విచారించి యేర్పరచి యెత్తుకొనుట, యేరియెత్తుకొనుట, వరించుట, పసందుచేసుట. he examined twenty horses and at last *ed two ఇరువై గుర్రాలలో యేర్పరచి రెంటిని యెత్తినాడు. I did not * this horse, I could get no other యిది నేను యేర్పరచి యెత్తుకొన్న గుర్రము కాదు, అయితే దీన్ని విడిస్తే వేరేచిక్కదు. he *ed one fruit ఆ పండ్లలో యేర్పరచి వొకటిని యెత్తుకొన్నాడు. to * an auspicious hour ముహూర్తము పెట్టుట.

Select, sè-lect', *adj.* ఏర్పరచిన, శ్రేష్ఠమైన, ముఖ్యమైన. * pearls శ్రేష్ఠమైన ముత్యాలు. * expressions ముఖ్యమైనమాటలు, విశేషోక్తులు. * men

ఘనులు.

Selected, *adj.* ఏర్పరచబడ్డ, ఘనమైన, నికరమైన, వరించబడ్డ. the horses were well * for the purpose ఆ గుర్రాలు ఆ పనికి తగుబాటివిగా చూచి యేర్పరచబడ్డవి.

Selection, sé-lec'shon, *n. s* the act of choosing ఏర్పరచి యెత్తడము. in employing that man he made a very bad * అన్ని మందిలోనుంచి యేర్పరచి వొక పనికిమాలినవాణ్ని పెట్టుకొన్నాడు. in marrying her he made an excellent * వెతికి వెతికి దీన్ని పెండ్లాడినాడు, యీ పని మంచిదే. in buying this you have made a foolish * వెతికి వెతికి వొకపనికిమాలిన దాన్ని పోయికొన్నావు. a * of verses ఆయా గ్రంథములలోనుంచి యేర్పరచి యెత్తిన దివ్యమైన శ్లోకముల గ్రంథము, ప్రసంగ రత్నావళి అనవచ్చును. without * వివేచనలేకుండా, మంచిచెడు విచారించకుండా. he bought them all without * మంచిచెడు విచారించకుండా అన్ని కొనుక్కొన్నాడు.

Self, self, *pron.* is expressed by adding the emphatick *ē*; as, I నేను. I myself నేనే. He అతడు. He himself అతడే. Or *ai*; as, He తాను. He himself తానయి. he hanged himself ఉరిబోసుకొని చచ్చినాడు. he came himself తానే వచ్చినాడు. he grieves himself about this మనసులో కుళ్లుకొంటున్నాడు. the Hindu women are modesty itself అణుకువే హిందుస్త్రీలుగా వచ్చి పుట్టినది. I am not myself to-day ఈ వేళ నాకు వొళ్లు యిదిగా వున్నది, అనగా నాకు వొళ్లు కుదురులేదు. he learned to conquer himself ఇంద్రియ నిగ్రహము చేసినాడు. he covered himself with paint వొళ్ళంతా వర్ణము పూసుకొన్నాడు. he hurt himself గాయము చేసుకొన్నాడు, దేహానికి తొందర తెచ్చుకొన్నాడు. he killed himself తన్ను తానే చంపుకొన్నాడు. హత్య చేసుకొన్నాడు. he kept himself to himself యే జోలికి పోక వుండినాడు. he saw himself in the glass అద్దములో తన్ను చూచుకొన్నాడు. the river separates itself into two streams in this place ఆ యేరు యిక్కడ రెండుగా చీలుతున్నది. he thinks himself handsome తానే అందగాడనుకొన్నాడు. they said among themselves, what will he do? వాడు యేమి చేయబో తాడో అని తమలో తాము అనుకొన్నారు. we among ourselves మాలో మేము. he was beside himself చలచిత్తుడుగా వుండినాడు. this house stands by itself ఈ యిల్లు కడగా వున్నది, విడిదిగా నట్టు వున్నది. when he was by himself he counted the money తాను వొంటిగా వుండేటప్పుడు రూకలను యెంచుకొన్నాడు. he bought it for himself దాన్ని స్వంతానికి కొనుక్కొన్నాడు. he made a coat for himself తనకు వొక చొక్కాయిని కుట్టుకొన్నాడు. he thinks for himself పరాపేక్ష లేకుండా తానే స్వతః ఆలోచిస్తాడు. for myself నాకై తే. in itself స్వతః, స్వయం, తనకుతానే. fruit is in itself wholesome, but if raw or rotten it is pernicious పండ్లు స్వతః ఆరోగ్యకరములే గాని పండకనైనా కుళ్ళిపోయి అయినా వున్నట్టు అయితే దేహానికి విరోధము. your reading this book is in itself a fault యీ పుస్తకమును నీవు చదవడమే నీకు పాపము. the food in itself is good, but the butter spoils it మొదలు అన్నము మంచిదే గాని ఆ నెయ్యి దాన్ని చెరిపివేసినది. this regulation is wrong in itself ఈ చట్టమే మొదలు తప్పు. the law is right in itself, but your comments ruin it యీ చట్టము స్వతః బాగానే వున్నది గాని నీవు చేసుకొన్న అర్థముచేత అది చెడిపోయినది. the verse is clear in itself but the comment spoils it ఆ శ్లోకము స్వతః బాగానే వున్నదిగాని ఆ వ్యాఖ్యానము దాన్ని చెడగొట్టినది. the shape of the dress is in itself unimportant మొదలు ఆ వేషముయొక్క రీతే విముఖ్యము. in himself man is powerless స్వతః మనుష్యులు అశక్తులు, ఈశ్వర సహాయములేకుంటే యేది చేయలేరని భావము. vile in itself the monkey spoils the grove తా చెడ్డ కోతి వనమెల్లా చెరుచును. it fell of itself తనకు తానే పడ్డది. it broke of itself తనకు తానే పగిలినది. he came of himself తనకుతానే వచ్చినాడు, వొకరి ప్రేరేపణ లేకుండా తనకు తానే వచ్చినాడు. when he came to himself వాడికి తెక్కు తెలిసిన తర్వాత వాడికి తెలివి వచ్చినతర్వాత. he read the letter to himself ఆ జాబును చదువుకొన్నాడు. * abasement ఆత్మ దీనత్వము. * *admiration*, * *conceit*, * *consequence*, all of them denote pride అహంకారము. * praise ఆత్మస్తుతి. * command స్థిరబుద్ధి. * control జితేంద్రియత్వము, ధైర్యము.

* confidence ధైర్యము. * contradiction తాను చెప్పినదానికి విరుద్ధముగా చెప్పడము. * dedication ఆత్మార్పణము, ప్రాణదానము. * delusion భ్రమ. మాయ. * deception భ్రమ. he exercised * denial ఇంద్రియ నిగ్రహము చేసినాడు. * denying వైరాగ్యముగా వుండే. * denial వైరాగ్యము. * devotion తన ప్రాణమును యివ్వడము. * driven తనకు తానే యెగిరిన. * evident ప్రత్యక్షమైన. స్పష్టమైన. * existent స్వయంభువుగా వుండే * importance అహంకారము. * indulgence విషయ లోలుపత. పంచేంద్రియ బద్ధత్వము. * knowledge ఆత్మజ్ఞానము. * mortification తపస్సు. * murder ఆత్మహత్య. * murderer తన్నుతానే చంపుకొన్న పాపి. * pollution తన్నుతానే యింద్రియ స్ఖలనమయ్యేటట్టు చేసుకోవడము. ముష్టి మైదునము. * possession నిబ్బరముగా వుండడము. చలించకుండా వుండడము. * reproach ఆత్మ దూషణ. it is the * same thing ఇది అదే. యిది యెంతో అది అంతే. these two books are the work of the * same poet యీ రెండు కావ్యములు చెప్పినది వొకడే. on the * same day ఆ దినమందే. the * same horse అదే గుర్రము. * seeking అహంకారము. * sufficiency అహంకారము. * will దుడుకు. దౌష్ట్యము. అహంకారము. * willed దుడుకైన. దుష్టుడైన. * taught తనకు తానే నేర్చుకొన్న. గురువులేక తానే నేర్చుకొన్న. In James Ferguson's biography of himself he says of Cautley 'He was what is generally called selftaught: but I think he might with much more propriety have beeen termed God Almighty's scholar పరమేశ్వరునివల్ల నేర్పబడ్డవాడు.

Self-acting, *adj.* తనకుతానే తిరిగే, తనకుతానే ఆడే. A self-acting spinning wheel తనకు తానే వడికే రాట్నము.

Self-command, *n. s.* నిబ్బరము, ధైర్యము. he has great * జితేంద్రియుడు. వాడు యెందుకు చలించే వాడు కాడు.

Selfish, self'ish, *adj.* స్వసుఖమునే విచారించే. స్వకార్య ధురంధరుడైన. పరుల సుఖమును విచారించని. he is * స్వసుఖమునే విచారించేవాడు. తనమేలే కోరేవాడు. a * man పరుల సుఖమును యెంతమాత్రము విచారించనివాడు. స్వార్థ పరాయణుడు.

Selfishly, *adv.* with regard only to his own interest, without love of others స్వసుఖమునే విచారించి పరుల సుఖమును విచారించక. he * ate all the fruit himself కేవలము తన సుఖమును విచారించి ఆ పండ్లనంతా తానే తిన్నాడు. he acted * in this business ఈ పనిలో పరుల సుఖమును విచారించకుండా స్వసుఖమునే విచారించినాడు.

Selfishness, *n. s.* స్వకార్య ధురంధరత్వము. తన మేలునే చూచుకోవడము.

Self-moving (as a title of the deity) స్వయంభువు.

The Self-planting leaf, (a certain plant) కట్టిపావర, ఆకు మొలాకు చెట్టు, సీమ జిల్లేడు, పాముమోదుమొక్క. M. M says పర్ణబీజము.

Self-rihgteous, *adj.* అహంకారియైన. గర్వియైన.

Self-righteousness, *n. s.* అహంకారము. గర్వము.

Self-working, *adj* స్వతంత్రుడైన.

To Sell, sell, *v. a.* అమ్ముట. విక్రయించుట. he sold himself to do evil పాపబద్ధుడై వున్నాడు. పాపమునకు దాసుడై వున్నాడు.

To Sell, sell, *v. n.* విక్రయమవుట. వెలపోవుట. rice *s very well just now బియ్యము యిప్పట్లో బాగా విక్రయ మవుతున్నది.

Seller, sell'ĕr, *n. s.* విక్రయించేవాడు. a book * పుస్తకాలమ్మేవాడు. a cloth * బట్టలమ్మేవాడు. బట్టల వర్తకుడు.

Selling, *n. s.* విక్రయించడము. అమ్మకము. * and buying క్రయవిక్రయములు. అమ్మడము. కొనడము.

Selvage, sel'vaǵe, **Selvedge,** *n. s.* అద్దె.

Selves, selvś, the plural of Self.

Semaphore, *n. s.* a light house రాత్రి దీప స్తంభము అనగా వాడలో వచ్చేవాండ్లకు గురుతు తెలియడము నకై యెత్తుగా కట్టిన దీపములగల రాతి స్తంభము. to * (to make signs) పగట్లో ఆ రాతి దీపపు గూటిమట్టావుండే కమ్ములను పంకేత ప్రకారముగా తిప్పడముచేత సంజ్ఞలుచేసుట.

Semblance, sem'blanće, *n. s.* పోలిక, ఆకారము. రూపము, under the * of friendship స్నేహమునే వేషము వేసుకొని. there was not even the * of a reply ప్రత్యుత్తరమునే పొడుకువ లేదు.

Semen, *n. s.* రేతస్సు. వీర్యము. శుక్లము.

Semi, sem'i, *adj.* అర్ధమైన. * barbarous అర్ధకిరాతు

లైన. కిరాత ప్రాయులైన. బోయవాండ్ల రీతిగా వుండే. * human మనుష్యప్రాయులైన.

Semicircle, sem'i-cer-cle, *n. s.* అర్ధమండలము, అర్ధచంద్రాకృతి.

Semicircular, sem-i-cer'cu-lar, *adj.* అర్ధచంద్రముగా వుండే, అర్ధమండలాకారముగా వుండే.

Semicolon, sem-i-cō'lon, *n. s.* చదవడములో నాలుగు నిముషములు నిలిపేదనే (;) యిటువంటి సంజ్ఞ.

Semilunar, sem-i-lū'nar. *adj.* అర్ధ చంద్రాకారమైన.

Semimetal, *n. s.* half metal, imperfect metal లోహప్రాయముగా వుండే నత్తుతుత్తినాగము మొదలైనది.

Seminal, sem'i-nal, *adj.* వీర్యసంబంధమైన. the * vessels శుక్లస్థానములు. the * fluid రేతస్సు.

Seminary, sem'i-nar-y, *n. s.* seed-plot నారు విడిచేమడి. place of education బడి.

Semination, *n. s.* విత్తడము.

Semitone, sem'i-tōne, *n. s.* అర్ధస్వనము.

Semitransparent, *adj.* అరవాని తేటగావుండే. glass is transparent but paper is * అద్దములోగుండా చూస్తే స్వచ్ఛముగా కనబడుతున్నది. కాకితములోగుండా చూస్తే దానిలో సగంవాని తెలుస్తున్నది.

Semivowel, sem'i-vow-el, *n. s.* a consonant which makes an imperfect sound, or does not demand a total occulsion of the mouth B. P. మొదలైన అర్ధస్వనముగల హల్లు.

Sempt ternal, see-pi-ter'nal, *adj.* Eternal.

Sempstress, sem'stress, Semstress, *n. s.* బట్టలు కుట్టే బతికే ఆడది.

Sen, *adv.* that is, Senior.

Senate, sen'āte, *v. s.* ఆలోచన సభ. a member of the * సభికుడు. ఆలోచన సభలో వొకడు.

Senator, sen'a-tor, *n. s.* a member of the senate ఆలోచన సభవారిలో వొకడు. when the senateme, సభ కూడినప్పుడు.

To Send, send, *v. a.* పంపుట he went word that he would come వస్తున్నాననిచెప్పి పంపినాడు. they sent him a message వాడికి వర్తమానము పంపినారు. If God * life దేవుడు ఆయుస్సు యిస్తే. he sent a bullet at me నామీద వొకగుండును విడిచినాడు. I sent a spear at him వాడిమీద బల్లెమును వేశినాను. he sent an arrow at me నామీద వొక బాణమును విడిచినాడు. they sent him away వాణ్ని పంపివేసినారు. వెళ్ళగొట్టినారు. they sent me away నన్ను పొమ్మన్నారు. నన్ను పంపించి వేసినారు. the flowers * forth smells పుష్పములు వాసనకొట్టుతున్నవి. the sea *s forth a sound సముద్రము ఘోషిస్తున్నది. the plant sent forth leaves ఆ చెట్టు ఆకులు విడిచినది. she sent a devil into him వాడిమీద పంపుచేసినది. they sent him to Coventry వాడితో యెవరున్ను మాట్లాడకూడదని సమాఖ్య చేసుకొన్నారు.

To Send, send, *v. n.* వర్తమానముపంపుట, చెప్పిపంపుట. they sent for me నన్ను పిలవనంపినారు. they sent for the book వాండ్లు ఆ పుస్తకమును తెప్పించినారు. he sent out to know who I was నేను యెవడో తెలుసుకొని రమ్మని బయిటికి మనిషిని పంపినాడు. I sent to him for the horse గుర్రాన్ని కోసరము వాని వద్దికి మనిషిని పంపినాను.

Sender, *n. s.* పంపేవాడు.

Sending, *n. s.* అంపకము. అంపడము. పంపడము.

Seneschal, sen'es-cal, *n. s.* or manager కార్య నిర్వాహకుడు.

Senility, *n. s* వృద్ధాప్యము. when he fell into * ముసలివాడైనప్పుడు.

Senior, sēn'yor, *n. s.* పెద్దవాడు. the *s in a school పల్లెకూటములో పెద్దవాండ్లుగా వుండే వాండ్లు.

Senior, sēn'yor, *adj.* పెద్దవాడైన. * officer పెద్ద దొర. he is much your * వాడు నీకంటె నిండా పెద్దవాడు. To Mr. Wilson * పెద్దవిల్సను దొరవారికి యిప్పించవలసినది.

Seniority, sē-ni-or'i-ty, *n.s.* (in birth) జ్యేష్ఠత్వము. in rank పెత్తనము, పెద్దరికము.

Senna, *n. s.* నేలతంగేడు ఆకు. దీన్ని తేదికియిచ్చే కషాయములో వేస్తారు.

Sennight, *adv.* వారందినాలకు. Saturday * వచ్చే శనివారముగాక అవతలి శనివారము, పోయిన శనివారముగాక అంతకు ముందు శనివారము. he arrived here Thursday * పోయిన గురువారముగాక అంతకు ముందు గురువారమునాడు వచ్చి చేరినాడు. If mention is made, on Monday, of Thursday sennight, the Thursday that follows the next Thursday, is meant (Johnson.)

Sensation, sen-sā'shon, *n. s.* తెలివి, సోచడము.

స్మరణ, స్మారకము. the hand when torpid has no * చేయి తిమురుపట్టినప్పుడు గిల్లితే తెలియదు. he was so ill that he had no * remaining వాడు స్మరణలేకుండా పడి వుండినాడు. a * of grief కొంచెము వ్యాకులము తెలియడము. a * of hunger ఆకలి తెలియడము. a * of pleasure రవంత సంతోషము తెలియడము. his departure made a great * in the village వాడు వెళ్ళడము వల్ల వూరంతా నిండా దిగులుగా వుండినది.

Sense, sense, *s. s.* ఇంద్రియము, జ్ఞానము, తెలివి, బుద్ధి. the * of hearing శ్రోత్రేంద్రియము, వినడము. the * of seeing దృగింద్రియము, చూడడము. the five *s పంచేంద్రియములు. he denied the *s ఇంద్రియ నిగ్రహము చేసినాడు. he lost his *s వానికి తెలివి తప్పినది, స్మారకము తప్పినది, వాడికి వొళ్లు తెలియలేదు. when he recovered his *s వాడికి మళ్ళీ స్మారకము వచ్చేటప్పటికి. he is out of his *s వాడికి స్మారకము తప్పినది, తెలివి తప్పినది. an object of * విషయము, అనగా ఇంద్రియ గోచరమైనది. the organs of * ఇంద్రియములు. a pleasant odour saluted his *s మంచివాసన కొట్టినది. Meaning అర్థము. what is the * of this word? ఈ మాట యొక్క అర్థమేమి. I took the words in another * ఆ మాటలకు నేను వేరే భావము చేసుకొన్నాను. the literal * శబ్దార్థము, సామాన్యమైన అర్థము. the spiritual * విశేషార్థము. in every * అన్ని విధాలా. in some *s కొన్ని విషయములందు. purport, bearing భావము. is that the right * of the law? ఆ చట్టము యొక్క భావము యిదేనా. he was a poet in the highest * of the word కవి అంటే వాడే. a man of * బుద్ధిమంతుడు, వివేకి. have you no * of shame? నీకు యించుకైనా సిగ్గులేదా. a man of good * సద్బుద్ధిగలవాడు. he had the good * to pay the money తెలివిగలవాడై ఆ రూకలను చెల్లించినాడు. common *+ వివేకము.

Senseless, sense'less, *adj.* without perception తెలివిలేని, వివేకములేని. wanting life అచేతనమైన. wood and stone and other * things కొయ్యరాయి మొదలైన అచేతనములు. * things అచేతనమైన వస్తువులు. why should you beat the table while it is *? బల్లను కొట్టితే దానికి నొప్పికద్దా, దాన్ని యేల కొట్టుతావు. a corpse is * పీనుగకు నొకటీ తెలియదు. a * judge బుద్ధివిహీనుడైన న్యాయాధిపతి, అవివేకియైన న్యాయాధిపతి. silly పిచ్చి. stupid స్మారకము తప్పిన. he was drunk and they carried him away while he was * వాడు తాగి వొళ్ళు తెలియకుండా పడివుండగా వాణ్ని యెత్తుకొని పోయినారు. this is a * rule ఇది తెలివిమాలిన సూత్రము. a * fool తెలివిమాలిన పిచ్చిగాడు. this is a * reason యిది వొక పిచ్చి సమాధానము. this is a * custom యిది వొక పిచ్చివాడుక. a * letter పిచ్చిజాబు.

Senselessly, *adv.* అవివేకముగా, పిచ్చిగా, తెలివిమాలి.

Senselessness, *s. s.* తెలివిమాలినతనము, అవివేకము, బుద్ధిలేమి.

Sensibility, sens-i-bil'i-ty, *s. s.* kindness, feeling, tenderness, mercy దయారసము, కరుణ. a woman of great * నిండా మెత్తని మనసుగలది, అనగా రవంతలో సంతోషపడి రవంతలో వ్యాకులపడే గుణము గలది. the heel has little * యేమి చేసినా మడిమెకు నొప్పి తెలియదు.

Sensible, sens'i-ble, *adj.* having understanding తెలివిగల, వివేకముగల. a * man తెలివిగలవాడు, వివేకి, జ్ఞాని. he is a * boy వాడు తెలివిగల పిల్లవాయ, వాడు బుద్ధిశాలి. having feeling గోచరమైన, యింద్రియములకు గ్రాహ్యమైన. he was so ill that his skin was not * వాడికి వుండిన రోగము వాడి వొంటిమీద యేమి తాకినా వాడికి తెలియలేదు. I am very * of your kindness తమరు చేసిన వుపకారము నాకు బాగా తెలిసివున్నది. living bodies are * of pain; the dead are not సజీవిగా వుండే వాడికి నొప్పి తెలుస్తున్నది పీనుగకు తెలియదు. perceptible; as, the difference is * to the eye ఈ భేదము కండ్లకు అగుపడేటిదిగా

+ Common sense: "The aptitude to profit by occasions to speak or act. Presence of mind." See Rev. Dan. Wilson's Prize Essay on Common sense in Christion Observer 1820, p. 235 and 307. Doddridge 4. 214 says, "For human nature is so formed, thatsome manners of thinking and speaking are universally agreeable and delightful. It is the perfection of eloquence to be master of these, and should, I think, be the care of every one, that speaks in public, to pursue them as far as genius and opportunity will allow. This is that regard to the Sensus Communis, which Tully things so necessary.

వున్నది, దృష్టి గోచరముగా వున్నది. there is no *difference between these two ఈ రెంటికి వుండే భేదము తెలుసుకోతగ్గదికాదు. his pulse is not now * వాడికి ధాతువు యిప్పుడు అణిగి పోయినది, తెలియలేదు. he is *of his error వాడి తప్పువాడికి తెలిసివున్నది. are you * of any difference these between two? ఈ రెంటిలో భేదము కద్దని నీకేమైనా తెలుస్తున్నదా. * peril ముఖ్యమైన అపాయము.

Sensibly, sens'i-bly, *adv.* with discrimination వివేకముగా, తెలివిగా. he spoke * about this ఇందున గురించి తెలివిగా మాట్లాడినాడు. (as meaning) evidently స్పష్టముగా. this is * the largest యిది స్పష్టముగా దానికంటే పెద్దది. he was * affected at these words యీ మాటలకు నిండా ఆహోరించినాడు. I was * obliged to him వాడికి నేను నిండా బద్ధుడనై వున్నాను. Doddr. Comm. 2. 808.

Sensitive, sens'i-tive, *adj.* having quick feeling నొప్పితెలిసే. నిండా సున్నితమైన, కంమపడుమగా వుండే. she is very * అది నిండా సున్నితమైనది. రవంత హెచ్చునూ కూడదు, తగ్గనూకూడదు. the eye is very * కంటికి యెంత కొంచెము తొందర తగిలినా వోర్వదు. a cow's horn is not * ఆవుల కొమ్ముకు నొప్పి తెలియదు. you should not be so * కాస్తకుకూస్తకు నీవు రేగరాదు. they are not very * regarding conjugal infidelity వాండ్లు వ్యభిచారమును అంతగా విచారించే వాండ్లు కారు. the * plant అత్తపత్తి చెట్టు.

Sensitiveness, *n. s.* సున్నితము, కంమపడుము. from his great * regarding honour వాడిది మహా కంమపడుము, మర్యాదలో కొంచెమైనా హెచ్చు తగ్గులు రాకూడదు గనక. he should not shew such over * regarding his wife's behaviour పెండ్లాముమీద వాడు కాస్తకుకూస్తకు రేగరాదు.

Sensory, sen'sō-ry, or **Sensorium**, sen-sō'ri-um, *n. s.* The mind, the memory మనసు, జ్ఞానేంద్రియము, బుద్ధి. Rambler 78. p. 1.

Sensual, sen'shŭ-al, *adj.* విషయాశక్తిగల, ఇంద్రియ దోష సంబంధమైన, ఇంద్రియ సుఖాసక్తమైన, శారీరక, పంచేంద్రియ పరితోషకమైన, కామాతురమైన. a * man పంచేంద్రియ బద్ధుడు, కాముకుడు. * appetite విషయేచ్ఛ, కామము, ఇంద్రియ వ్యాపారము. * pleasures విషయ సుఖములు. in James III. 15. శారీరకం A† in Jude 19. సాంసారిక. A†.

Sensualist, *n. s.* పంచేంద్రియ బద్ధుడు, కాముకుడు, విషయాసక్తుడు.

Sensuality, sen-shŭ-al'i-ty, *n. s.* విషయాసక్తి, కామము, ఇంద్రియ వ్యాపారము, లాంపట్యము, శారీరక సుఖాభిలాష, ఐహిక సుఖలోలత్వ.

Sensually, sen'shŭ-al-ly, *adv.* విషయాసక్తిగా, కాముకత్వముగా, శారీరక సుఖాభిలాషగా.

Sent, sent, *past participle* of the verb to send పంప బడ్డ. he who is * ప్రేరితుడు, పంపబడ్డవాడు.

Sentence, sen'tence, *n. s.* a judgment pronounced చెప్పినతీర్పు. the * was reversed ఆ తీర్పు మార్చబడ్డది. a period in writing వాక్యము. in this * there are ten words యీ వాక్యములో పదిశబ్దము లున్నవి. a maxim సూత్రము, విధి.

To Sentence, sen'tence, *v. a.* to contempt, to judge తీర్పుచెప్పుట, తీర్పు విధించుట. he *d them to death వాండ్లను చంపవలసినదని తీర్పు చెప్పి నాడు.

Sententious, sen-ten'shus, *adj.* short and pithy; energetic సంక్షిప్తమైన, సంగ్రహముగా చెప్పబడ్డ. he is very * వాడు నూరుమాటలకు వొకమాట చెప్పుతాడు.

Sententiously, sen-ten'shus-ly, *adv.* with striking brevity మిక్కిలి సంగ్రహముగా.

Sententiousness, *n. s.* మాటకు వొకమాటగా చెప్ప డము. from his * I saw he was very proud వాడు మాటకి వొకమాట చెప్పడమువల్ల వాడు గర్వియని కనుక్కొన్నాను.

Sentient, sen'shent, *adj.* having the faculty of perception జ్ఞానముగల, తెలివిగల, వివేకముగల. worms are the lowest of * creatures జ్ఞానము గల జంతువులలో పురుగులు నిండా అధమమైనవి.

Sentiment, sen'ti-ment, *n. s.* భావము, అభిప్రాయము, తాత్పర్యము. *s of friendship స్నేహ భావము. or love మోహము. Modern writers use it for delicacy, or respectful love. Thus "in her intercourse and ultimate union with him there was passion, but not sentiment; for how could sentiment exist where trust and property were violated?" Sheridan Knowles's Fortescue, Chap. XLII.

Sentimental, sen-ti-ment'al, *adj.* భావగర్భితమైన, కరుణాదిరసము గల. శృంగార భావముగల. the * journey శృంగార యాత్ర, యిది వొక గ్రంథము పేరు.

Sentimentalist, *n. s.* విరహి.

Sentimentality, *n. s.* విరహాభావము. శృంగార భావము.

Sentinel, sen'ti-nel, or **Sentry,** sen'try, *n. s.* కావలివాడు, పారావాడు, ద్వారపాలకుడు. I stood sentry for three hours నేను మూడు గంటలు పారా యిస్తిని.

Separable, sep'ar-able, *adj.* ప్రత్యేకము చేయగూడిన, విడతీయ్యగూడిన. the word and its meaning are not * శబ్దము అర్థము వొకనాటికీ విడేదికాదు. భిన్నమయ్యేదికాదు.

To Separate, sep'ar-āte, *v. a.* భిన్నపరచుట, ప్రత్యేకముచేసుట, విభాగించుట. they *d man and wife ఆలును మొగుణ్ని యెడబాపినారు. in writing, the English * the words, the Telugus do not ఇంగ్లిషువారు వ్రాయడములో మాటలను విడవిడ వ్రాస్తారు తెలుగువాండ్లు తెలుగును అట్లా వ్రాయరు. a wall *s his garden from mine వాడి తోటను నా తోటను ప్రత్యేకము చేయడానకు నడమ వొక గోడ వున్నది. she *d the cotton into thread ఆ పత్తిని నూలుగా వడికినది. he *d the diamonds into large and small ఆ వజ్రములను చిన్నదివేరే పెద్దదివేరే యేర్పరచినాడు. they did not * the prisoners from the witnesses సాక్షులను వేరే కయిదీలను వేరే పెట్టలేదు. nothing but death shall * her and me చావడము తప్ప మరి దేనివల్లనున్ను అదీ నేను యెడబాయడమనేది లేదు. he *d himself from his family వాడు వేరుపోయినాడు.

To Separate, sep'ar-āte, *v. n.* వేరుపోవుట, ప్రత్యేకమవుట, ఎడబాయుట. the branches of this tree * ten feet from the earth భూమికి పదియడుగుల పొడుగున యీ చెట్టు కొమ్మలు విడుస్తున్నది. the court sat till twelve, and after they *d I spoke to him పన్నెండు గంటలదాకా సభకూడివుండినది వాండ్లు కలిసిపోయిన తరువాత ఆయనతో మాట్లాడినాను. they did not * till midnight అర్ధరాత్రిదాకా వారు వొకరిని వొకరు యెడబాయలేదు. the stream *s here ఆ యేరు యిక్కడ చీలుతున్నది. they have *d వాండ్లు యెడబాసినారు, వేరేవేరే దోవను పోయినారు. when we three *d మేము ముగ్గురున్ను ప్రత్యేకపడేటప్పటికి, ముగ్గురు మూడు దోవలు అయ్యేటప్పటికి. the two brothers have now *d వాండ్లన్నదమ్ము లిద్దరున్ను వేరు పోయినారు, విభాగాలైనారు, యిద్దరూ రెండు దోవల పోయినారు. the party from whom I had *d at Vellore went to Seringapatam నాతో కూడా వచ్చిన వాండ్లను నేను వేలూర్లో వదిలినాను వాండ్లు శ్రీరంగపట్టణమునకు పోయినారు.

Separate, sep'ar-āte, *adj.* ప్రత్యేకమైన, వేరైన, భిన్నమైన, పృథక్కైన. the name is the same but the two families are * పేరు వొకటేగాని వంశములు వేరు. keep this * దీన్ని వేరే పెట్టు, ప్రత్యేకముగా పెట్టు. he kept the witnesses * ఆ సాక్షులను వేరేవేరే పెట్టినాడు, ప్రత్యేకముగా వుంచినాడు.

Separated, *adj.* వేరుపోయిన, ప్రత్యేకబడ్డ, విభజించబడ్డ, విభాగించబడ్డ. a * family వేరుపోయిన వాండ్లు, విభాగాలైనవాండ్లు, పృథగ్భాండాశనములుగా వుండేవాండ్లు.

Separately, sep'ar-āte-ly, *adv.* పృథక్కుగా, భిన్నముగా, వేరేవేరే. he questioned all the servants * పనివాండ్లనంతా వేరేవేరే అడిగినాడు.

Separation, sep-ar-ā'shen, *n. s.* విభజనము, విభాగము, ప్రత్యేకము కావడము, ఎడబాయడము, ఎడబాపడము. the * of the hair on the forehead పాపట, సీమంతము. the * of a monk విరాగ్యవృత్తి. they live in * వేరేవేరే వున్నారు, ప్రత్యేకముగా వున్నారు. * of lovers వియోగము, విరహము.

Sepoy, *n. s.* (an Indian word for a native soldier) సిపాయివాడు.

Sept, sept, *n. s.* at dice సత.

September, sep-tem'bĕr, *n. s.* తొమ్మిదో నెల.

Septennial, sep-tenn'yal, *adj.* ఏడేండ్లుజరిగే. * parliament ఏడేండ్లదాకా కూడివుండే మహాసభ.

Septentrional, sep-ten'tri-on-al, *adj.* northern.

Septuagenarian, *n. s.* డెబ్బైయేండ్లవాడు.

Septuagint, sep'tū-a-ǧint, *n. s.* బైబిలు యొక్క ప్రాచీన భాషాంతరము.

Sepulchral, sē-pul'cral, *adj.* సమాధిసంబంధమైన. he spoke in a * tone of voice చావుగొంతుతో

మాట్లాడివాడు. * rites ఉత్తర క్రియలు.

Sepulchre, sep'ul-kĕr, *n. s.* సమాధి. పాతేగొయ్యి. శవమందిరము.

To Sepulchre, sé-pul'kĕr, *v. a.* సమాధిలో పెట్టుట, గుంటలో పెట్టుట.

Sepulture, sep'ul-túre, *n. s.* burying సమాధిలో పెట్టడము, గోయిలో పెట్టడము.

Sequel, sē'qŭel, *n. s.* శేషము, శేషభాగము, కడమకథ. in the * కడాపటి, తుదను, తర్వాత. you will see what happened in the * తుదకు యేమైనదో నీకు తెలుస్తున్నది. in the * he really bought the house తుదకు వాడు ఆ యింటిని కొన్నాడు.

Sequence, sē'qŭencé, *n. s.* క్రమము, అనుక్రమము-పరంపర.

To Sequester, sé-qŭes'tĕr, *v. a.* that is, to conceal దాచుట. to seize by warrant &c. ఆక్రమించుకొనుట, జప్తీచేసుట.

Sequestered, *adj.* hidden, separate, concealed దాచిన, దాగిన, యేకాంతముగా వుండే. in a * village యేకాంతముగా వుండే వూళ్లో. a * spot రహస్యమైన స్థలము, నిర్జనప్రదేశము.

To Sequestrate, *v. a.* to seize by warrant &c. ఆక్రమించుకొనుట. they *d the lands ఆ భూములను కట్టివేసినారు, నగర కలుపుకొన్నారు, జప్తీచేసుకొన్నారు. the property that was *d ఆక్రమించుకోబడ్డసొత్తు, జప్తీచేసుకోబడ్డసొత్తు.

Sequestration, seq-ŭes-trā'shon, *n. s.* a separation or setting apart ప్రత్యేకముగా వుంచడము, వేరేపెట్టడము. the act of seizing ఆక్రమించుకోవడము. జప్తీచేయడము. after the * of the estate ఆ సొత్తును గుంజుకొన్న తర్వాత. ఆ యాస్తిని జప్తీ చేసుకొన్న తర్వాత.

Sequestred, *adj.* hidden, separate, concealed దాచిన, దాగిన, ఏకాంతముగా వుండే. in a * village యేకాంతముగా వుండే వూళ్లో, a * spot రహస్యమైన స్థలము, నిర్జన ప్రదేశము. he was * from parliament, i. e. dismissed, put aside, removed తోసివేయబడ్డాడు.

Sequin, *n. s.* a certain gold coin సొకబంగారునాణెము. this is usually called *chicken* ; it is worth from Rs. 8-12-0 to Rs. 4-4-0.

Seraglio, sé-ral'yō, *n. s* అంతఃపురము, రాణివాసము, రాణివాసపు స్త్రీలు. an expression in history for the council of Turkey తురకల సభ.

Seraph, ser'af, *n. s.* దేవదూత.

Seraphic, sé-raf'ic, *adj.* దివ్యమైన.

Seraphim, ser'a-fim, **Seraphin,** *n. s.* దేవదూతలలో భేదము.

Sere, sēre, *adj.* dry as a leaf &c. యెండిపోయిన, శుష్కించిన.

Serenade, ser-é-nāde,' *n. s.* "A musical performance at night by a lover to his mistress" రాత్రికాలమందు నాయకుడు నాయకి వినడము నకై వాద్యమును వాయించడము.

To Serenade, ser-é-nāde', *v. a.* to entertain with nocturnal musick రాత్రికాలములో సంగీతము వాయించి నాయకిని బుజ్జగించుట.

Serene, sé-rēne,' *adj.* నిర్మలమైన, ప్రసన్నమైన, తిన్నని. his countenance was * వాడి ముఖము శాంతముగా వుండినది, సౌమ్యముగా వుండినది.

Serenely, sé-rēne'ly, *adv.* శాంతముగా, నిమ్మళముగా.

Serenity, sé-ren'i-ty, *n. s* calmness శాంతము, నిమ్మళము, నైర్మల్యము, నెమ్మది.

Serf, *n. s.* a slave దాసుడు, కింకరుడు, కమతగాడు, మాలవాడు.

Serge, sergé, *n. s.* a kind of woollen cltoh వొకవిధమైన సెకలాతు. దీన్ని శార్జి అంటారు.

Sergeant, sâr'ĝant' *n. s.* in the army హావల్దారుడు. a servant దండులో పదిమంది సోజలకు పెద్దగా వుండేవాడు. (in the courts) a bailiff తలారి, బంట్రోతు. or Lawyer లాయరు, వకీలు. or Judge న్యాయాధిపతి, ధర్మాధిపతి.

Series, sēr'yēś, *n. s.* క్రమము, వరస, వరుస. he went through a * of misfortunes వాడు నానా కడగండ్లు పడ్డాడు. in unbroken * దంటాయమానముగా.

Serious, sē'ri-us, *adj.* important ముఖ్యమైన. solemn పెద్దమనిషిగా వుండే. a *person భక్తుడు. she is not at all * అది భక్తురాలు కాదు. grave గంభీరమైన. he looked very * వాడు మూతి ముడుచుకొని వుండినాడు. when the disease assumed a * aspect రోగము ముదిరినప్పుడు, ముమ్మరించినప్పుడు. a * matter ముఖ్యమైన పని. earnest అతి ధృఢమైన. are you * ? యిది నవ్వేమాటకాదు

గా. * impressions ఛ_క్తి, విశ్వాసము. to be * you must pay the money నవ్వులు కట్టిపెట్టి రూకలను చెల్లించవలసినది.

Seriously, sē'ri-us-ly, *adv.* ముఖ్యముగా. she was * inclined అది భక్తురాలుగా వుండెను. she was * inclined to marry him వాణ్ని పెండ్లాడవలె నని దానికి ముఖ్యముగా వుండినది. this terminated * అది నిండా ప్రమాదమైనది. this did not terminate * యిది నిండా ప్రమాదము కాలేదు.

Seriousness, *n. s.* ముఖ్యము, గంభీరము. from the * of the charge యిది ముఖ్యమైన ఫిర్యాదు గనుక. from his * అతడు గంభీరముగా వుండి నందున.

Sermon, ser'mon, *n. s.* a discourse on a religious subject ప్రసంగము, మత విషయమైన ప్రసంగము, జ్ఞానోపదేశము.

Serous, sē'rus; *adj.* రస సంబంధమైన. See Serum.

Serpent, ser'pent, *n. s.* పాము, సర్పము. a fiery * నాగుపాము, కాలసూటము. a deceiver కపటి, మోసగాడు. a kind of firework తారాజువ్వలు, అది వొకవిధమైన ఆకాశ బాణములు. or trumpet వొక విధమైనబూరగ.

Serpentine, ser'pen-tine, *adj.* winding like a serpent పామువలె వంకరవంకరగా వుండే.

Serpentine, ser'pen-tīne, *n. s.* a kind of green marble వొక విధమైన నల్లరాయి.

Serpigo, *n. s.* a kind of itch వొకవిధమైన గజ్జి.

Serrated, ser'rāt-ed, *adj.* jagged like a saw రంపమువలె వుండే, రంపమువలె పండ్లు పండ్లుగా వుండే. the *Margosa* leaf is * వేపాకు అంచులు రంపమువలె పెద్దుపండ్లుగా వుంటున్నది.

Serried, ser'rēd, *adj.* దట్టముగావుండే.

Serum, sē'rum, *n. s.* juice రసము.

Serval, *n. s.* a kind of wild cat అంగుపిల్లి.

Servant, ser'vant, *n. s.* సేవకుడు, భృత్యుడు, దాసుడు, పనివాడు. a female * దానిసె పనికత్తె దాసి. a * girl దానిసె. meaning a king's minister మంత్రి. a * of God భగవద్దాసుడు. an eye * యజమానుడు యెదుట వున్నప్పుడు అక్కరగా పాటు పడనివాడు. your * sir నీకు వొకదండము అంతమట్టుకు చాలును పో.

To Serve, serve, *v. a.* కొలుచుట, ఊడిగము చేసుట, పరిచర్య చేసుట, ఉపయోగించుట. they *d him వాడివద్ద కొలువుగా వుండినారు, వాడి కొలువులో వుండినారు. those who * God దేవుణ్ని కొలిచే వాండ్లు, భక్తులు. those who * the temple గుడి పనివాండ్లు. they bought salt to * them on the journey వాండ్లు దోవకు వుప్పు కొనుక్కున్నారు. he *d them cruelly వాడియెడల క్రౌర్యము చేసి నాడు. do you know how *d he them? వాండ్లకు వాడు చేసినది చూస్తివా. the cave *d him for a house ఆ గుహ వాడికి యిల్లుగా వుపయోగపడ్డది. his hand *d him for a cup వాడికి చెయ్యి గిన్నె అయినది. to * out పంచిపెట్టుట, వినియోగము చేసుట. they *d out the rice that was wanted for the troops దండువాండ్లకు బియ్యము పంచి పెట్టినారు. this *d him right అది వానికి తగిన శిక్ష. what? you have caught a fever? it *s you right వోహో నీకు జ్వరమువచ్చినదా, అది నీకు కావలసినదే. he *d them very well వాండ్లకు లెస్సగా వుపచరించినాడు, వాండ్లకు తగినబుద్ధి చెప్పినాడు. to * up a meal వడ్డించుట. dinner was *d at noon మధ్యాహ్న మన్నము వడ్డించ బడ్డది. to * a gun పిరంగిని కాలుచేసుట, మందువేసి గట్టించుట.

To Serve, serve. *v. n.* to suffice, be nough చాలుట, కొలుచుట, ఉపయోగించుట. the tide *d at noon మధ్యాహ్నానికి పోటు వచ్చినది. this *d as a screen అది తెరగా వుండినది. this will * for a seat ఇది కూర్చుండడానికి పనికివచ్చును. this *s to shew his carelessness ఇందువల్ల వాడు జాగ్రత లేనివాడని తెలుస్తున్నది. this will * for a table ఇది బాయానికి వుపయోగించును. this board will * for a door ఈ పలక తలుపుకు అవును, తలుపుకు పనికివచ్చును. the dinner was *d in silver or he *d in silver వాడికి వెండిపాత్రలలో వడ్డించినారు. this money will * to support him for a month ఈ రూకలు వాడికి నెల దినాల కూటికి చాలును. this grain will * to support them for a year ఈ ధాన్యము వాండ్లకు సంవత్సరానికి కూటికి చాలును. this *s to prove what I said నేను చెప్పినదానికి యిది దృష్టాంతమైనది. to be employed in the army; his father *d for ten years వాడి తండ్రి పదియేండ్లు దండులో కొలిచినాడు. he *d in China చీనాదేశములో కొలిచినాడు. అనగా చీనాకు పోయిన దండులో

కొలువు వుండినాడు.

Service, ser'vice, *n. s.* పని, కార్యము, ఉద్యోగము ఊడిగము, ఉపయోగము, ప్రయోజనము. what * has he done me? వాడు నాకేమి వుపకారము చేసినాడు. her parents were in * దాని తలి తండ్రులు పనివాండ్లుగా వుండినారు. he is not in the * వాడికి సర్కారుకొలువు లేకుండావున్నది. three ships were sent upon this * యీ పనికి మూడు వాడలు పంపబడ్డవి. he has seen * వాడు అనేక యుద్ధములకు పోయి అరితేరి వున్నాడు. this knife has seen * ఇది పాతకత్తి. officers of both *s i. e. both soldiers and sailors దండు వాండ్లున్ను వాడవాండ్లున్ను. I am now out of * నేను యిప్పుడు కొలువులేకుండా వున్నాను. this did him no * యిందువల్ల వాడికి వొక ఫలములేదు, యిది వాడికి నిష్ఫలమైనది. it would do you * to go there నీవు అక్కడికిపోతే సఫలమవును, అక్కడికి పోతివంటే నీకు మంచిది. public office of devotion ఆరాధన. * is held in this temple ఈగుడిలో పూజ జరిగినది. series, or set, of dishes or plates పాత్రసామగ్రి. my * to you మీకు దండము, నీకు వొక దండము, ఇది తిరస్కారమైన మాట. the horse is at your * నీకు కావలిస్తే యీ గుర్రాన్ని యెక్కపో. he placed his carriage at my * వాడి బండిని నాకు యిచ్చిపెట్టినాడు. I have a room at your * మీకని వొకగదిని వుంచిపెట్టినాను. I am at your * తమ మనసు ప్రకారము చేస్తాను. stop till I have finished this, and then I shall be at your * యీ పనిని ముగించేదాకా కాకు తరువాత నీవు యేమిచేయమంటే దాన్ని చేస్తాను.

Serviceable, ser'vice-able, *adj.* ఉపయోగమైన, పనికివచ్చే, ఫలకరమైన.

Serviceableness, *n. s.* ఉపయోగము, ఫలము, ప్రయోజనము.

Servile, ser'vile, *adj.* దాసుమైన, నీచమైన, the * classes దాసులు, నీచులు.

Servilely, ser'vile-ly, *adv.* basely అతి నీచముగా, దాస్యముగా.

Servility, ser-vil'i-ty, *n. s.* దాసత్వము, అతి నీచత్వము.

Serving, *n. s.* వడ్డన.

A Serving-man, serv'ing-man, *n. s.* పనివాడు.

Servitor, ser'vi-tor, *n. s.* భృత్యుడు.

Servitude, serv'i-tude, *n. s.* దాసత్వము, దాస్యము.

Sesamum, *n. s.* నువ్వులు, తిలలు. * flour నూపిండి. * seed నువ్వులు. * oil మంచినూనె.

Sesquipedalian, *adj.* very long అతిదీర్ఘమైన.

Session, sesh'on, or **Sessions**, *n. s.* సభ. the * took place last week పోయిన వారములో దొంగల విచారణము గురించి న్యాయాధిపతులు కూడినారు. while the gods sat in * దేవతలు సభకూడి నప్పుడు.

To Set, set, *v. a.* ఉంచుట, పెట్టుట, నిలుపుట. to * a broken bone విరిగిన యెముకను సరిగ్గా పెట్టి కట్టుట. to * a joint తొలిగిన కీలును సరిగ్గా పెట్టుట. to * gems రత్నములు చెక్కుట. he * the ruby in gold ఆ కెంపును కుందనములో చెక్కినాడు. she * her heart upon this ఆపె మనస్సంతా దాని మీద పెట్టినది, దానిమీదనే ఆశగా వుండినది. to * a pattern మేలుబంతిపెట్టుట, మాదిరిచూపుట. he * them the pattern and they all became drunkards వాడు తాగుబోతైనాను గనక వాణ్ని చూచి అందరు తాగుబోతులైనారు. I * him the pattern and he wove the cloth వాడికి మాదిరి చూపినాను, ఆ ప్రకారము వాడు ఆ గుడ్డ నేసినాడు. he * them a good example తాను చక్కగా నడిచి వాండ్లున్ను అట్లా నడిచేటట్టు చేసినాడు. to * a picture or frame it పటమునకు చట్టము వేసుట. to * a plant చెట్టుపెట్టుట. he * the plants thick ఆ చెట్లను దట్టముగా నాటినాడు. he * a post at the door వాకిటి దగ్గర స్తంభము నాటినాడు. to * a price వెలకట్టుట, వెలవేసుట. they * a high price on that rice ఆ బియ్యానికి అధిక వెల కట్టినారు. to * a razor మంగకత్తిని సానపెట్టుట. to * a saw రంపమునకు కక్కుపెట్టుట. he * a snare వలవొడ్డినాడు. he * the troops in battle array ఆ దండునుయుద్ధానకై సిద్ధముగా నిలిపినాడు. he * himself to search for the dagger ఆ కటారిని వెతక నారంభించినాడు. he * himself to reconcile them వాండ్లను సమాధానము చెయ్యడానకు పూనుకొన్నాడు. he * his face against them వాండ్లకు వాడు ప్రతికూలము చేసినాడు. (This verb is often joined with various words, particularly prepositions, which will now be given in alphabetical order.) he

* about building a house ఇల్లు కట్టడానికి మొదలు పెట్టినాడు. he * the ree afloat ఆ చెట్టును నీళ్ళలో కొట్టుకొనిపొయ్యేటట్టు వేసినాడు. they * him against me వాడికి నా మీద ద్వేషము పుట్టేటట్టుచేసినారు, పగపుట్టించినారు. she * him against me అది వాణ్ని నా మీద రేగేటట్టు చేసినది, వాడికి నా మీద విరోధము పుట్టేటట్టు చేసినది. he * himself against them వాండ్లమీద తిరగబడ్డాడు, వాండ్లకు విరుద్ధముగా వుండినాడు. he *s the rent of the house against the debt ఆ యింటి అద్దెను అప్పుకు చెల్లుపెట్టినాడు. he * the business agoing ఆ పనికి మొదలు పెట్టినాడు. he * the clock a-going ఆ గడియారాన్ని తిరిగేటట్టు చేసినాడు. to * apart or to * aside యెత్తిపెట్టుట, నిలిపిపెట్టుట. he * apart ten rupees for this business యీ పనికని పది రూపాయలు యెత్తిపెట్టినాడు. they * apart Sunday for worship ఆదివారాన్ని పూజకని నియమించినారు. they * the suit a side ఆ వ్యాజ్యమును తోసివేసినారు. can you * aside the law? చట్టమును తోసివేయగలవా. they * his commands at nought వాడి ఆజ్ఞను తిరస్కరించినారు. this *s the question at rest యిందువల్ల ఆ సందేహము తీరుతున్నది. this letter * me at ease యీ జాబు వచ్చినందున నాకు నెమ్మది అయినది, నా వ్యాకులము తీరినది. he not setting God before his eyes committed this crime తలమీద దేవుడు వున్నాడని యెంచక యీ నేరమును చేసినాడు. he * the money by రూకలను దాచినాడు. to * by దాచుట. he * them by the ears వాండ్లకు కలహము పెట్టినాడు. he * the load down తలమూటను దించుకొన్నాడు. he * this down in his account యీ పద్దును తన లెక్కలో వ్రాసుకొన్నాడు. they * down this as false దీన్ని అబద్ధముకింద కట్టినారు. they * him down as a fool వాణ్ని వెర్రి వాండ్లలో చేర్చినారు. I * him down properly వాణ్ని బాగా ఝూడించినాను. to * forth ప్రకటనచేయుట. they * him forward on his journey వాణ్ని దోవ సాగనంపినారు. they * him free or, they * him at liberty వాణ్ని విడుదల చేసినారు. to * in order సవరించుట, దిద్దుట. he * the books in order ఆ పుస్తకములను వరసగా పెట్టినాడు, క్రమముగా పెట్టినాడు. to * off శృంగారించుట. he * the house off with pictures ఆ యింట్లో పటములు కట్టి శృంగారించినాడు. he * her off with jewels దానికి సొమ్ములుపెట్టి శృంగారించినాడు. he * the dogs on or upon కుక్కలను పుసిగొలిపినాడు. this news * her all on fire ఆ సమాచారము విని దాని మనసు భగ్గుమన్నది. he * the jungle on fire ఆ యడవిని తగలబెట్టినాడు. he * an expedition on foot దండును పంపినాడు. he * the business on foot ఆ పనికి మొదలు పెట్టించినాడు. he has * his heart upon her దానిమీద ప్రాణములు విడుస్తూ వుండినాడు, వాడి మనసంతా దానిమీద వుండినది. he has * his heart upon victory గెలవపోతామా అని అదే మనసుగా వుండినాడు. these sour oranges * the teeth on edge యీ పుల్లనికిచ్చిలిపండ్లు తిని నాపండ్లు పులిసిపోయినది. the sound of the saw *s one's teeth on edge యీ రంపముయొక్క ధ్వని వింటే పండ్లకు తొందరగా వుంటున్నది. they * a high value upon chastity పాతివ్రత్యమును ఘనముగా విచారిస్తారు. they * no value upon cleanliness వాండ్లకు పారిశుద్ధ్యము పౌకల్యము లేదు. he * ten guineas upon the dice నూరు రూపాయలు వొడ్డినాడు, పెట్టినాడు. when he * his eyes upon her దానిమీద కన్నువేసినప్పుడు. I have not * eyes upon him this month నెల్లాండ్లుగా వాణ్ని కానము, నెల్లాండ్లుగా వాడు కండ్లబడలేదు. he * the door open తలుపు తెరిచి పెట్టినాడు. he * the watch out of view ఆ గడియారమును కడగా పెట్టినాడు. దాచినాడు. he * these accounts out of view యీ లెక్కలను బయటపెట్టలేదు. setting his relations out of view వాడి బంధుత్వమును విచారించకుండా. he * me right నేనుపడ్డ భ్రమను పోగొట్టినాడు. he * the house to rights ఆ యింటిని చక్కపెట్టినాడు, దిద్దుబాటుచేసినాడు. he * the books to rights ఆ పుస్తకములను క్రమముగా పెట్టినాడు. that medicine * him to rights ఆ మందువల్ల వాడి వొళ్ళు కుదిరినది. to * sail వాడ చాపలను యెత్తుట, అంకారించుట. the ship * sail or I * sail వాడ బయలుదేరినది, నేను వాడయెక్కి పోయినాను. they * great store by this medicine యీ మందును నిండా శ్లాఘిస్తారు, కొనియాడుతారు. they * no store by him వాణ్ని లక్ష్యపెట్టరు. he * the song to

music యీ పద్యమును పాటగా పాడేటట్టు యేర్పరచినాడు. he * up an image వొక విగ్రహాన్ని పెట్టినాడు, ప్రతిష్ఠచేసినాడు. he * up a shop కొత్తగా అంగడి పెట్టినాడు. they * him up as the heir వాణ్ని వారసుణ్నిగా నిర్ణయించినారు. they * him up as a creditor వాడు వొక అప్పుల వాడని కృత్రిమముగా యేర్పరచినారు. he * up a claim to the money ఆ రూకలు తనకు రావలసినవని వ్యాజ్యము తెచ్చినాడు. last year he * up a carriage పోయిన సంవత్సరము వొకబండి పెట్టుకొన్నాడు. he * up a loud cry బిగ్గరగా అరిచినాడు. they * up a laugh పకపక నవ్వినారు.

To Set, set, *v. n.* అస్తమించుట, అస్తమానమవుట. ప్రొద్దుగూకుట. when the star * ఆ నక్షత్రము అస్తమించినప్పుడు. when the curd *s పెరుగు పేరేటప్పుడు. when the fruit *s పిందెపట్టేటప్పుడు. when the wind *s from the East తూర్పు గాలి తిరిగినప్పుడు. the rains * in ten days ago పది దినాలకు ముందర వాన పట్టినది. he * off very fast but he soon slackened his pace బయలుదేరగానే వడిగా నడిచినాడు గాని అవతల నడజబ్బు పడ్డది. he * out in the morning తెల్లవారి బయలుదేరినాడు. they * to work ఆ పనికి మొదలు పెట్టినారు, ఆరంభించినారు. they * to and fought for an hour ఆరంభించి గడియసేపు దాకా పోట్లాడినారు. there was a set to last night రాత్రి వొక జగడము జరిగినది. he *s up for a poet తాను వొక కవియని బయలుదేరినాడు. he * up as a cloth dealer బట్టల వర్తకము చేయ నారంభించినాడు. he * up as a doctor వైద్యము చేయడానికి మొదలు పెట్టినాడు. they all set upon him అందరు వాడిమీద పడ్డారు, వాడిమీదికి దూకినారు.

Set, set, *part. adj.* ఉంచబడ్డ, పెట్టబడ్డ, నాటబడ్డ, చెక్కిన. the fruit is * పిందెపట్టినది. his eyes are * i. e. in death వాడికి నిలువుగుడ్లు పడ్డవి. a regulation that is * aside కొట్టివేయబడ్డ చట్టము. rubies* in gold కుందనములో చెక్కిన కెంపులు. spectacles that are * in gold బంగారులో కట్టిన ముక్కద్దము. a post * in the earth నేలపాతిన స్తంభము. her mind is * upon going there అక్కడికి పోవలెనని మనసులో నిశ్చయము చేసుకొన్నది. a city * upon a hill కొండమీద కట్టిన వూరు.

Set, set, *n. s.* జత a * of palanqueen bearers వొక జత బోయీలు. a * of jewels వొకజత సొమ్ములు. a * of clothes వొకజత బట్టలు. a * of dancers వొకజత మేళము. she has a fine * of teeth దాని పండ్లవరస అందముగా వున్నది. they are a strange * of people వాండ్లు వొక విధమైన మనుష్యులు. a * of verses శతకము. at sunset సూర్యాస్తమానమైనప్పుడు.

Set off or equivalent, *n. s.* as a compensation ఈడు, బదులు, చెల్లు. he took the house at a high price, but as a set off, he got the garden for nothing ఆ యింటిని అధిక వెలపెట్టి కొన్నాడు అయితే దానికి చెల్లుగా ఆ తోట వాడికి పూరికె వచ్చినది. he is very learned but as a set off to this, he is very proud వాడు నిండా విద్వాంసుడు అయితే దీనికి ప్రతివాడు నిండా గర్వి.

Seton, sētn, *n. s.* నారపువత్తి.

Settee, set-tēē', *n. s.* a couch కోచి.

Setter, set'tĕr, *n. s.* a kind of dog ఒకవిధమైన కుక్క.

Setting, *n. s.* అస్తమానము, పొద్దుగూకడము. the * of a gem చెక్కడము, జవ. the price of spectacles depends on the * ముక్కద్దముయొక్క వెల కట్టడములో వున్నది. the * in of the rains వర్షాకాలము ఆరంభము కావడము. I was there at their * off వాండ్లు బయలుదేరేటప్పుడు నేను వుంటిని. a * or young plant నారు. the * of this current is northwards యీ ప్రవాహము ఉత్తరముగా పారుతున్నది.

Settle, set'tle, *n. s* a seat ఆసనము. he sat down upon the * తిన్నెమీద కూర్చున్నాడు.

To Settle, set'tle, *v. a.* తీర్చుట, పరిష్కారముచేసుట. he *d the dispute ఆ వ్యాజ్యమును తీర్చినాడు. he *d this money upon his wife యీరూకలను పెండ్లానికి ఆస్తిగా పెట్టినాడు.

To Settle, set'tle, *v. n.* తీరుట, పరిష్కారమవుట, కుదురుట. I have not yet *d what to do యేటు చేసేదో నేను యింకా నిశ్చయించుకోలేదు. he *d in his mind to do this మనసులో దీన్ని చేయవలెనని నిశ్చయించుకొన్నాడు. I *d with him వాడికి నాకు తీరినది, వాడికి నాకు లెక్క పరిష్కారమైనది. after settling with his credi-

tors అవ్వుల వాండ్ల శెక్కలు పరిష్కారము చేసుకొన్న తర్వాత. at last they *d upon a plan కడాపట వారికి వొక యుక్తి కుదిరినది. the bee *d upon the flower యీగె పుష్పముమీద వాలినది. she wiped away the dust that had *d upon the box ఆ పెట్టెమీద మూసుకొనివున్న దుమ్మును తుడిచి వేసినది. the dust *d on the trees ఆ చెట్ల మీద దుమ్ము కమ్ముకొన్నది. after the metal *d in the mould అచ్చులో లోహము పారిన తర్వాత. when the birds *d on the trees ఆ పక్షులు చెట్ల మీద దిగగానే, వాలగానే. after he *d in life వాడికి వివాహమైన తర్వాత. they *d in this place and built a village యిక్కడికివచ్చి కుదిరి వొకవూరు కట్టుకొన్నారు. he arrived there, but he did not * there వాడు అక్కడికి వచ్చి చేరి నాడు గాని వాడు అక్కడ నిలకడగా వుండలేదు. as dregs అడుక్కుదిగుట. at last the dirt *d and the water became clear తుదకు ఆ బురద అడుగుకు దిగి నీళ్ళు తేటబడ్డది.

Settled, *adj.* తీరిన, పరిష్కారమైన, కుదిరిన. we will consider this * యిది పరిష్కారమైనదని అనవచ్చును. he has no * habitation వాడికి నిలకడగా వొకయిల్లు లేదు. a * handwriting కుదిరిన అక్షరము. this is my * opinion యిదే నాకు రూఢిగా వుండే భావము. a * district శాశ్వత తీర్వ యేర్పరచబడ్డ దేశము.

Settledness, *n. s.* స్థిమితము, స్థిరభావము.

Settlement, set'tle-ment, *n.s.* తీర్పు, పరిష్కారము. after the * of this business ఈ వ్యవహారము తీరిన తర్వాత. a marriage * మొగుడు చనిపోయిన తర్వాత పెండ్లానికి యీ యీ సొత్తు చేరవలసినదని పెండ్లిలో చేసే నిర్ణయము. or town as the * of Madras చెన్నపట్టణమువంటి పట్టణము. after the establishment of our *s మేము అక్కడ పోయి చేరి వూళ్ళు కట్టుకొన్న తర్వాత. revenue * of a district జమాబంది.

Settler, *n.s.* a foreigner కొత్తగా వచ్చి చేరినవాడు. a decision తీర్పు, పరిష్కారము ఇది నీచమాట.

Seven, seven, *n. s.* ఏడు, ఆరున్నొక్కటి.

Sevenfold, seven'fold, *adj.* ఏడింతలు. as an adverb ఏడింతలుగా.

Sevennight, sen'nit, *n. s.* a week వారం దినాలు.

Seventeen, sevn'tēn, *adj.* పదిహేడు.

Seventeenth, *adj.* పదిహేడో. on the * of February ఫిబ్రవరి నెలలో పదిహేడో తేది.

Seventh, *adj.* ఏడో. on the * of January జనవరి నెల యేడో తేది.

Seventhly seventh'ly, *adv.* ఏడోదిగా.

Seventy, sev'nty, *adj.* డెబ్బై.

To Sever, sev'ěr, *v. a.* తెంచుట, చించుట, వించుట, ఖండించుట, చీల్చుట, విడదీయుట. he *ed the branch from the tree ఆ చెట్టులో ఆ మండను చీల్చినాడు. a quarrel *ed him from his parents వొక జగడమువల్ల వాడు తలిదండ్రులను విడిచి వేరు పోయినాడు.

Several, sev'er-al, *adj* కొన్ని, కొందరు, వేరేవేరే. on three * occasions అప్పుడప్పుడు మూడు తరుణములలో. * points in this case ఈ వ్యాజ్యములో కొన్ని విషయములు. she washed the rice in * waters ఆ బియ్యమును వేరేవేరే నీళ్ళు పోసి కానామూట్లు కడిగినది. * kinds of cloth నానావిధమైన గుడ్డలు. * people believe this దీన్ని కొందరు నమ్ముతారు. the * points in this case ఈ వ్యాజ్యములో ఆ విషయములు. this book gives the words with the * meanings యీ పుస్తకములో ఆయా శబ్దములున్ను వాటివాటికి వుండే అర్థములున్ను వున్నవి. he lived in a * house ప్రత్యేకమైన వొకయింట్లో వుండినాడు. (ఇది పురాతన ప్రయోగము.)

Severally, sev'er-al-ly, *adv.* ప్రత్యేకముగా, వేరే వేరే. they * gave their opinions వారివారి అభిప్రాయములను చెప్పినారు. they * signed the paper వారువారు చేవ్రాలు చేసినారు. they * must be present వారువారు వచ్చి వుండవలసినది. they * assented వారువారు వొప్పుకొన్నారు.

Severe, sē-vēre', *adj.* పెద్ద, క్రూరమైన, అఘోరమైన, ఉగ్రమైన. by gentle and * methods నయాన భయాన. a * blow మంచి దెబ్బ, పెద్ద దెబ్బ. a * storm పెద్ద గాలివాన. a * fever మహత్తైన జ్వరము, మంచి జ్వరము, పెద్దజ్వరము. the fever became * జ్వరము ముమ్మరించినది. బలమైనది. the weather was * గాలివాన కొట్టినది.

Severed, *adj.* తెగిన వేరుబడ్డ, భిన్నమైన. the * boughs విరిగినకొమ్మలు. నరికినకొమ్మలు.

Severely, sē-vēre'ly, *adv.* క్రూరముగా, ఉగ్రముగా

Severity, sé-ver'i-ty, *n. s.* క్రౌర్యము, క్రూరత్వము, ఉగ్రత. by gentleness and by * నయాన భయాన. from the * of the fever జ్వరము యొక్క వుగ్రమువల్ల. from the * of the season అది క్రూరమైన కాలము గనక, అనగా మహత్తైన చలికాలము గనక. through the * of the famine అఘోరమైన కరువుగనక. from the * of the weather గాలివానగా వుండినందున. the hermit passed his days in great severities ఆ ఋషి యిన్నాళ్లు అఘోరమైన తపస్సు చేస్తూవుండినాడు.

To Sew, sō, *v. a.* to work with a needle కుట్టుట. she *ed the cotton up in the pillow ఆ దూదిని తలగడలో వేసి కుట్టినది.

Sewer, sō'ĕr, *n. s.* she who sews కుట్టేటిది. a butler యింటి విచారణకర్త. a drain జలదారి. the common * వూళ్ళోని కశ్మలమంతా చేరి పొయ్యే కాలవ.

Sewn, *adj.* కుట్టబడ్డ, స్యూతమైన.

Sex, sex, *n. s.* జాతి. the population of both *es అక్కడి ఆడవాండ్లు మొగవాండ్లు. the petitioners were admitted * by *, to his court మనవిచేసుకొన్న వాండ్లలో స్త్రీలు వేరే పురుషులు వేరేగా లోనికి వచ్చినారు. in the dress of these people the * is not distinguished; both *es dress alike వీండ్లలో ఆడవాండ్లకు మొగవాండ్లకు వొకటే వుడుపు. in birds the * is known by the colour వర్ణముచేత ఆడపక్షి మొగపక్షి తెలుస్తున్నది. the * of a palm tree is known by the leaf తాటిచెట్టు పోతో పెంటో దాని ఆకువల్ల తెలుస్తున్నది. the parts that mark the * లింగము, మానస్థానము. the queen replied "Those of our * must submit" మనలోటి స్త్రీలు లోబడవలసినదని రాణి అన్నది. the * స్త్రీలు. the female * స్త్రీజాతి, స్త్రీలు. in this school there are pupils of both *es ఈ పల్లెకూటములో ఆడవాండ్లు మొగవాండ్లు కూడా చదువు కుంటూ వున్నారు. the ruder * or stronger * మొగవాండ్లు. the weaker * అబలలు, అనగా స్త్రీలు the fair * స్త్రీలు. she is disgrace to her * దానివల్ల ఆడవాండ్లకంతా అవమానము వచ్చినది. she was endowed with courage beyond her * or she outwent her * in resolution దానిధైర్యము యేఆడదానికిన్ని లేదు. she was flower or crown of her * అది స్త్రీరత్నము, కాంతా తిలకము. he slew them all without any regard to * or age ఆడది అనక మొగవాడనక చిన్న అనక పెద్ద అనక అందరినిన్ని చంపినాడు. in that country both *es are great equestrians ఆ దేశములో ఆడదైనా సరే మొగవాడైనా సరే బాగా గుర్రమెక్కి సవారిచేస్తారు. the Musulmans forbid all conversation between the *es తురకవాండ్లు మొగవాండ్లతో ఆడవాండ్లను సంభాషించ నియ్యరు. the softer * స్త్రీలు. the braver * పురుషులు she hates the whole * దానికి మొగవాడంటే గిట్టదు. of servants she had one of each * వొక ఆడదాన్నిన్ని వొక మొగవాణ్నిన్ని పనివాండ్లనుగా పెట్టుకొని వుండినది. the gods of both *es దేవతలున్ను దేవతాస్త్రీలున్ను. people of neither * were allowed to see the queen రాణిని మొగవాండ్లున్ను చూడకూడదు ఆడవాండ్లున్ను చూడకూడదు. Musulman women are never allowed to speak with the other * తురకలు స్త్రీలను మొగవాండ్లతో మాట్లాడ నియ్యరు. they had no servants of either * వాండ్లవద్ద పనివాడూ లేదు పనికత్తె లేదు.

Sexagenarian, *n s.* షష్టిపూర్తి అయినవాడు. అరవై యేండ్లవాడు.

Sexagenary, sex-aǵ'é-nar-y, *adj.* అరవై యేండ్ల సంబంధమైన.

Sexagesima, sex-a-ǵes'i-ma, *n. s.* a certain feast ఒక పండుగ పేరు.

Sexagesimal, sex-a-ǵes'i-mal, *adj.* sixtieth అరవైయోది. వొక పండుగ పేరు.

Sexangular, *adj.* షట్కోణములుగల. ఆరుమూలలు గల.

Sextant, sex'tant, *n. s.* నక్షత్రములుచూచే వొక యంత్రము.

Sextile, sex'tile, *n. s.* జ్యోతిషమందువచ్చే వొక శబ్దము.

Sexton, *n. s.* గుడిలో వుండే వొక పనివాడు, పీనుగ లనుపెట్టే గొయ్యి తవ్వడము వీడికి ముఖ్యమైనపని.

Sexual, *adj.* లింగమును గురించిన, స్త్రీజాతి పురుషజాతి సంబంధమైన. the * distinctions of plants చెట్లలో ఆడది మొగది యని తెలిసే గురుతులు. * intercourse రతి, సంభోగము. * desires or passions వ్యామోహము, కామము.

Shabbily, shab'bi-ly, *adv.* నీచముగా, హీనముగా, తుచ్ఛముగా, వికారముగా.

Shabbiness, shab'bi-ness, *n. s.* నీచత్వము, హీనత్వము, తుచ్ఛత, వికారము.

Shabby, shab'by, *adj.* నీచమైన, హీనమైన, తుచ్ఛమైన. a * beard వికారమైన గాడి. (this is the same as scabby) the * conduct తుచ్ఛనడత.

To Shackle, shackle, *v. a.* సంకెళ్ళువేసుట.

Shackles, shackls, *n. s.* సంకెళ్ళు.

Shad, shad, *n. s.* a kind of fish ఒక విధమైనచేప.

Shaddock, *n. s.* the fruit called pomelos or pumplemoose పంపరమాసపండు.

Shade, shāde, *n. s.* నీడ, ఛాయ. darkness చీకటి, చాటు, మరుగు. in colours కప్పు, కళ, కారు. ఛాయ. the dark part of a picture పటములో వ్రాసేనీడ. in this picture the man's right hand is in the light; the other hand is in the * ఈ పటములో ఆ మనిషి యొక్క కుడి చెయ్యి తెలుపున్నది యెడమ చెయ్యి మరుగులో వున్నది. there is a * of distinction between these two ఈ రెంటికీ రవంత భేదము వున్నది. this cloth is a * dearer than the other దానికంటే యీ గుడ్డ కొంచెము వెల అధికము. a * or ghost దయ్యము.

To Shade, shāde, *v. a.* కప్పుట, అడ్డముగా పెట్టుట, she *d her eyes with her hand కండ్లకు చేతిని అడ్డము పెట్టుకొన్నది. this tree *s us from the head యీ చెట్టు మనకు యెండకు మరుగుగా వున్నది.

Shadiness, *n. s.* నీడగా వుండడము, మరుగుగా వుండడము. from the * of this valley యీ కోనలో నీడగా వుండేటందువల్ల.

Shadow, shad'ō, *n. s.* నీడ, ఛాయ. or dark part of a picture వైల్యము. there is not a * of doubt about this యిందున గురించి రవంతైనా సంశయము లేదు. there is not a * of proof regarding this దీనికి రవంతైనా దృష్టాంతములేదు. without a * of change రవంతైనా భేదము లేక. any imperfect and faint representation opposed to substance ఛాయ, జాడ. we dwell under his * ఆయన నీడలో వున్నాము, అతని సంరక్షణలో వున్నాము. that man is quite my * వాడు నా నీడ వంటివాడు, అనగా నాతొంట యెవేళా కూడా వుండేవాడు. she is now a mere * అది యిప్పుడు పుల్లవలె చిక్కిపోయివున్నది. those who live in darkness and the * of death చావను అయత్తముగా వుండేవాండ్లు. in Herb. X. 1. మూ 8 A†.

To Shadow, shad'ō, *v. a.* మరుగుచేసుట, సంరక్షించుట. to * out లీలగా తెలియచేసుట, అస్పష్టముగా అగపరచుట, జాడగా కనపరచుట.

Shadowy, shad'ō-y, *adj.* లీలగావుండే, జాడగావుండే. a ghost is a * form దయ్యము లీలగా వుండే వొక ఆకారము.

Shady, shād'y, *adj.* నీడగావుండే, చీకటిగావుండే. they halted in a * spot నీడగా వుండేచోట నిలిచినారు.

Shaft, shăft, *n. s.* an arrow అమ్ము, బాణము. a straight piece of wood, a pole పొడుగాటి కర్ర. the *s of a plough మడికోల. the * of a pillar స్తంభముయొక్క నడిమిభాగము, ప్రకాండము. this pillar had a base one foot high; the capital was two feet high; and the * was thirty feet in height యీ స్తంభము అడుగు పీఠము వొక అడుగు యెత్తున్న బోదె రెండడుగుల యెత్తున్న నడిమి భాగము ముప్పై అడుగుల పొడుగున్న వున్నది. the *s of a carriage బండిని యీడ్చేటందుకై గుర్రమునకు రెండు పక్కల వచ్చే కర్రలు. a * in a mine గనిలోకి దిగే బొక్క.

Shag, shag, *n. s.* hair బొచ్చు, చింపిరి వెంట్రుకలు.

Shagged, shag'ged, *adj.* hairy బొచ్చుగల, బొచ్చుమయముగా వుండే. See Shaggy.

Shagginess, *n. s.* బొచ్చు, బొచ్చు మయముగా వుండడము.

Shaggy, shag'gy, *adj.* hairy బొచ్చుగల, బొచ్చు మయముగా వుండే. his * face యేకముగా బొచ్చు మూసుకొన్న వికారమైన వాని ముఖము. the lion has a * neck సింహముయొక్క మెడ అంతా బొచ్చుమయముగా వుంటున్నది.

Shagreen, sha-grēn', *n. s.* the skin of a fish used in polishing వొక చేపతోలు, ఇది గరుకుగా వుంటున్నది, దీనితో కొయ్య నున్నగా వుండేటట్టు మెరుగు చేస్తారు.

Shakal, *n. s.* or jackal నక్క.

To Shake, shāke, *v. a.* కదిలించుట, కుదిలించుట, ఆడించుట. the fever shook him very much ఆ జ్వరము వాణ్ని కుంగగొట్టినది. the earthquake

shook down the house భూకంపముచేత యిల్లు పడ్డది. he shook down the tamarinds from the boughs చింతపండ్లను రాలగొట్టినాడు, రాల్చి నాడు. they shook hands వొకరి చెయ్యి వొకరు పట్టుకొని మర్యాద చేసుకొన్నారు, ఇది ఇంగ్లీషు వారిలో వాడుక. he shook off the dog నోటితో పట్టుకొన్న కుక్కను విదిలించి వేశినాడు. he shook the cotton out of the bag ఆ గోనెలో వుండే దూదిని బయిటికి విదిలించినాడు. he shook it to pieces దాన్ని ఆడించి తుత్తుమురు చేసినాడు. బద్దలు చేసినాడు. she shook up the bed పరుపను దులిపి వేసినది.

To Shake, shāke, *v. n.* కదులుట, అల్లాడుట, ఆడుట, వణుకుట.

Shake, shāke, *n. s.* motion కదలడము, ఆడడము. he gave a * with his head తల వూచినాడు. by the * of his head I saw that he was ill వాడి తల ఆడడము చూచివాడికి జ్వరము వచ్చినట్టు నాకు తోచినది. a * in music మూర్ఛన.

Shaken, *adj.* కదిలిన. or relaxed శిథిలమైన. he is * in intellect వాడు చలచిత్తుడుగా వున్నాడు.

Shaking, *n. s.* కంపనము, ఆడడము, వణుకు.

Shako, or chaco, *n. s.* దండువాండ్ల వుడుపులో వొక భాగము, ఇది వొకటోలు నంచి.

Shale, *n. s.* a husk పొట్టు.

Shall, shall, *verb.* defective వలెను. who ever doth it * die దీన్ని యెవడు చేస్తాడో వాడు చావవలసి వదే. I * send you the horse గుర్రమును మీ వద్దికి పంపిస్తాను. he that * come will come రావలసిన వాడు వచ్చును. రావలసిన వాడు రాక మానడు. they * not do this వాండ్లు దీన్ని చేయ రాదు.

Shalloon, shal-lūn', *n. s.* a slight woollen stuff సన్నబొంత.

Shallop, shal'lop, *n. s.* చిన్నపడవ.

Shallow, shal'lō, *adj.* not deep లోతులేని. this pond is * ఈ గుంటలో నీళ్ళు లోతు లేదు. a * stream లోతులేనియేరు. silly తెలివిలేని. a * fool తెలివిలేనివాడు. a * plot పిచ్చికుట్ర. పిచ్చియుక్తి. పిచ్చికల్పన.

Shallowbrained, *adj.* foolish తెలివిలేని, పిచ్చి.

Shallowness, shal'lō-ness, *n. s.* want of depth లోతులేక వుండడము. from the * of the water నిండా లోతులేక వుండేటందువల్ల. from the * of his brain వాడి అవివేకమువల్ల.

Shallows, *n. s. plu.* లోతులేని స్థలము.

Shalm, shām, *n.s.* a kind of trumpet వొకతుత్తార.

Shalot, *n. s.* a kind of small onion ఒక విధమైన తెల్లగడ్డలు.

Shalt, shalt, (*verb.*) thou * go నీవు పోవలసినది. thou * see చూతువు. thou * not steal దొంగ తనము చేయరాదు. thou * live one hundred years నీవు నూరుయేండ్లు బ్రతుకుదువుగాక.

To Sham, sham, *v. a.* to trick మోసము చేసుట. కపటముచేసుట.

To Sham, sham, *v. n.* to pretend, to appear నటించుట. he shammed fever జ్వరమువచ్చివుండి నట్టు నటించినాడు. he said he was my friend but he was merely shamming నాతో స్నేహముగా వుండేటట్టు అన్నాడుగాని వూరికే అట్లా నటించినాడు.

Sham, sham, *n s.* pretence వట్టిమాయ.

Sham, sham, *adj.* మాయమైన, కపటమైన, పితలాటకమైన. * friendship కపటస్నేహము. a * priest ఆచార్యవేషము వేసుకొని వుండేవాడు. * gems మాయ రత్నములు. a * fight వేడుకకు వూరికె చేసే యుద్ధము.

Shambles, shamblz, *n. s.* the place where butchers kill or sell their meat; a butchery కసాయి వాని అంగడి, కటికెవాని అంగడి.

Shambling, sham'bling, *n. s* వికారముగా నడ వడము.

Shame, shāme, *n s.* సిగ్గు, లజ్జ. అవమానము, నింద, దూషణ. he put them to * వాండ్లమీద సొడ్డు వేశినాడు. జయించినాడు. in learning he put them all to * పాండిత్యములో వాడు అందరినిన్ని మించినాడు. they were naked, they had nothing to cover their * వాండ్లు దిసమొలగా వుండి నారు. మానమును ముయ్యడానికి యేమిన్నిలేక వుండినది. he cried * on them వాండ్లను ఛీ ఛీయన్నాడు. what a *! అయ్యో పాపము, యేమి అన్యాయము. If you do this all will cry * upon you నీవు యిట్లాచేస్తే నలుగురు ఛీ అందురు. for shame! or fie for *! ఛీ ఛీ, అయ్యో పాపము. for *don't beat her అయ్యో దాన్ని కొట్టక, పాపము దాన్నికొట్టక. shame!

shame! అయ్యోయ్యో, పాపం పాపం.

To Shame, shāme, *v. a.* సిగ్గుపడేటట్టుచేసుట అవమానము చేసుట. they *ed him into paying the money వాణ్ని ఆ రూకలు చెల్లించేటట్టు అవమానము చేసినారు.

Shamed, *adj.* సిగ్గుపడ్డ, అవమానపడ్డ.

Shamefaced, shāme'fāst, *adj.* that is, modest, timid, fearful భయస్థురాలైన, సిగ్గుగల.

Shamefacedly, *adv.* timidly భయపడి, బిడియముగా.

Shamefacedness, *n. s.* బిడియము, భయము.

Shameful, shāme'fŭl *adj.* disgraceful అవమానమైన, పాపిష్ఠి, పాడైన. a * act దుష్టపని, అన్యాయము.

Shamefully, shāme'fŭl-ly, *adv.* అన్యాయముగా.

Shameless, shāme'less, *adj.* సిగ్గుమాలిన, పోకిరి, కొంటె.

Shamelessly, *adj.* సిగ్గుమాలిన.

Shamelessness, *n. s.* సిగ్గుమాలినతనము. from the * of these friars యీ సన్యాసులు సిగ్గుమాలినవాండ్లు గనక.

Shamming, *n. s.* మాయ, పితలాటకము కొంకించడము.

To Shampoo, *v. a.* an Indian word meaning to rub the limbs (to clap is the word in old English) కాళ్లుపిసుకుట, వొళ్లుపట్టుట.

Shampooing, *n. s.* అంగమర్దనము, వొళ్లుపిసకడము.

Shamrock, sham'rock, *n. s.* త్రిపత్రకమనే వొకవిధమైన గరిక.

Shank, shangk, *n. s.* the bone of the leg గుర్రపుముఖమనే కాలియెముక. he has long *s వాడు జంఘాలుడు, వాను పొడుగాటి కాళ్ళు గలవాడు. the long part of a tool పులిమొదలైన ఆయుధము యొక్కకొనకున్ను పిడికిన్ని నడిమి భాగము. the *s of an anchor లంగరుయొక్క చేతులు. a * of thread నూలుపోకయారా. పిండె. చిడు.

Shanker, *n. s.* a sore పుండు, పొక్కు.

To Shape, shāpe, *v. a.* ఆకారముగా చేసుట, ఆకారమేర్పరచుట. he *d it like a wheel దాన్ని చక్రాకారముగా చేసినాడు. he *d it like a bird పక్షి ఆకారముగా చేసినాడు. he *d his conduct according to their pleasure వారి యిష్టప్రకారం ప్రవర్తించినాడు. he *d his course towards the hill కొండతట్టుకై వెళ్ళినాడు.

Shape, shāpe, *n. s.* form రూపము, ఆకారము. he made it in the * of a tree చెట్టు ఆకారముగా చేసినాడు. there was nothing in the * of an account లెక్క అనతగ్గదిగా వొకటిన్ని వుండలేదు. they have nothing in the * of a dictionary వాండ్లదగ్గిర నిఘంటువు అనతగ్గది వొకటిన్నిలేదు.

Shapeless, shāpe'less, *adj.* వికారమైన. the body was mangled; it was a * mass ఆ పీనుగ ఛిన్నాభిన్నమై ఆకారముచెడి కుప్పగా పడి వుండినది. the house was burned down and there was only a * mass of ruins ఆ యిల్లు కాలి కుప్పగా పాడుబడి యుండినది.

Shapeliness, shāpe'li-ness, *n. s.* అందము, సౌందర్యము.

Shapely, shāpe'ly, *adj.* చక్కని, కుదురైన, సొగసైన, సౌందర్యముగల.

Shard, shārd, *n. s.* a fragment of an earthen vessel, or of any egg or a snail పెంకు, చిల్లపెంకు, బొచ్చె, గుల్ల.

To Share, shāre, *v. a.* పంచిపెట్టుట, విభాగించుట, పాళ్ళుపెట్టుట, అనుభవించుట. he *d out the work ఆ పనిని అందరికీ పంచి పాళ్లువేసినాడు. I *d his fate వాడికీ నాకీ వొకటే గతి అయినది. he was murdered and she *d his fate ఆయనతోటి పాటుగా ఆమె చచ్చినది.

Share, shāre, *n. s.* a part భాగము, పాలు, వంతు. they took equal *s సరిసమానముగా పంచుకొన్నారు. It fell to his * ఇది వాడి పాలికివచ్చినది, యిది వాడి పాలబడ్డది that which fell to his * భాగగలబ్ధమైనది. they had a * in doing this యీ పనిలో వాండ్లుకూడా కలిసినారు. I for my * have consented నేనైతే వొప్పినాను. he has had his * వాడిపాలు వాడికి వచ్చినది, అనగా. he has had his * of bad luck వాడు పడవలసిన దంతా పడ్డాడు. he has had his * of good luck వాడికి రావలసిన భాగ్యము వచ్చినది. the * of a plough నాగేటికర్రు.

Shareholder, *n. s.* భాగరి, పాలికాపు.

Sharer, *n. s* he who enjoys or receives పొందేవాడు, అనుభవించేవాడు, పాలికాపు.

Sharing, *n. s.* పంచడము, పంపకము.

Shark, shārk, *n. s.* మనుష్యులను మింగే పెద్దచేప, మరచేప, సొరమీను. white * పాలసొర. the

angel * సొర్లమురమీను. a cruel wretch వర్శ భకకుడు. యీ మాటలను లాయలా గురించి అంటారు. In merchandize shark's fins are called సొరచేపల రెక్కలు.

Sharp, shârp, *adj.* తీక్షణమైన, పదునుగల, చురుకైన పదిగల, వాడిగావుండే. a * set razor నిండా వాడిగావుండే కత్తి. a * stone వాడిగావుండేరాయి, గనికరాయి. she has * earsదానికి పాముచెవులు. the hawk has a * sight డేగ దూరదృష్టి కలది. a * boy మంచి చురుకుగల పిల్లవాయి. a * sound కీచుమనే ధ్వని. * words క్రూరమైన మాటలు. or clever తీక్ష్ణబుద్ధిగల, ప్రజ్ఞగల. * acid చెడు పులుసు. this wine is * యీ సారాయి నిండా పుల్లగా వున్నది. a * set appetite చెడు ఆకలి. I see they are * set వాండ్లకు నిండా ఆకలిగా వున్నట్టు తెలుస్తున్నది.

Sharp, shârp, *n. s.* in music పంచమ స్వరము.

To Sharp, shârp, *v. n.* చమత్కారము చేసుట, దొంగయుక్తులు చేసుట, కుయుక్తులుచేసుట (Cowper Task. 3. 86. i. e. play the rogue.)

To Sharpen, shârpn, *v. a.* పదునుపెట్టుట, నూరుట. కక్కుచేసుట. to * their wits they read logic బుద్ధి కౌశల్యతను గురించి తర్కము చదువుతారు. cold wind *s the appetite చలిగాలివల్ల ఆకలి చురుకు పుట్టుతున్నది.

Sharpened, *adj.* పదునుపెట్టిన, తీక్ష్ణమైన, చురుకుగల.

Sharper, shârp'ĕr, *n s.* టక్కులమారి, వచ్చెపుదొంగ.

Sharply, shârp'ly, *adv.* తీక్ష్ణముగా, చురుకుగా, the air bites * గాలి కొరుకుతున్నది. అనగా చలి వ్యధ పెట్టుతున్నది.

Sharpness, shârp'ness, *n. s.* వాడిమి, చురుకు. from the * of the razor కత్తి చురుకుగా వుండినందున. from the * of the wind నిండా చలిగా వుండినందువల్ల. from the * of his language వాడి మాటల క్రౌర్యమువల్ల. from the * of his wit వాడి బుద్ధి సూక్ష్మతవల్ల. from the * of the taste చెడు పులుసైనందున.

Sharp-sighted, shârp-sīt'ed, *adj.* దూర దృష్టిగల, వివేకియైన.

Sharp-visaged, *adj.* డేగ ముఖముగల.

Sharp-witted, *adj.* తీక్ష్ణబుద్ధిగల.

Shaster, shâs'tĕr, *n. s.* a learned book of the Hindus శాస్త్రము.

To Shatter, shat'tĕr, *v. a.* పగలగొట్టుట, పద గొట్టుట. ఇడియగొట్టుట, బద్దలుచేసుట.

Shatter-brained, shat'tĕr-brānd, *adj.* చలచిత్తుడైన, పిచ్చి.

Shattered, *adj.* బద్దలైన, తుత్తుమురైన, తునకతునకలైన, శిథిలమైన. a * bit పెంకు, పెళ్ళు. his nerves were much * వాడి పేగులు తెగినవి, అనగా వాడి ధైర్యము చెడినది.

Shatters, *n. s.* fragments, bits వక్కలు. ముక్కలు. బద్దలు పెంకులు. తునకలు. it was broken to * తుత్తుమురైనది.

To Shave, shāve, *v. a.* గొరుగుట, క్షౌరముచేసుట. he *d me నాకు క్షౌరము చేసినాడు. I *d myself నేను గొరుక్కొన్నాను. I got myself *d క్షౌరము చేయించుకొన్నాను. he *d the wood ఆ కొయ్యను చివ్వినాడు, చెక్కినాడు. he *d the grass with a sickle కసువుకోశినాడు. he *d the ground with a spade దోకుడు పారతో కసువును దోకినాడు. చెక్కినాడు. the ship *d the rock ఆ వాడ కొండ మీద వొరుసుకొని పోయినది. రాచుకొని పోయినది.

To shave, shāve, *v. n.* గొరుక్కొనుట. he *s every day నిత్యము గొరుక్కొంటాడు, నిత్యము గొరిగించుకొంటాడు. they never * గడ్డము పెంచుతారు.

Shaven, *adj.* గొరగబడ్డ, గొరుక్కొబడ్డ. a * head బోడితల.

Shaver, *n. s.* మంగలవాడు. a robber, plunderer, rogue వంచకుడు, దొంగ, దోపిడిచేసేవాడు. a close * గొరిగిన తలను కత్తిరించేవాడు, అనగా నిండా లోభి.

Shaving, shāv'ing, *n. s.* (the beard &c.) వపనము, క్షౌరము.

Shaving, shāv'ing, or **Shavings**, *n. s.* పేళ్లు, చిత్రికె పొట్టు.

Shaw, *n. s.* a small shady wood in a valley లోయ కోనలో వుండే దట్టమైన అడవి.

Shawl, shâl, *n. s.* శాలువ. ఉత్తరీయము, అంగవస్త్రము, పైట.

Shawled, *adj.* పైటవేసుకొన్న.

Shawm, *n s.* a hautboy ఒక విధమైన సన్నాయి.

She, shē, *pronoun* అది, ఆపె, ఆమె, ఆడిది, ఇది ఈపె. ఈమెది. or female animal పెంటి. a * elephant ఆడయేనుగ. a * bear ఆడ ఎలుగ్గొడ్డు. a * goat

పెంటి మేక. a * devil గయ్యాళి. a * gallant విటకత్తె.

Sheaf, shēf, *n. s.* పన.

To Shear, shēr, *v. a.* బొచ్చుతేకుండా పొయ్యేటట్టు కత్తిరించుట. he *ed the sheep ఆ గొర్రెయొక్క బొచ్చును కత్తిరించినాడు. the lawyer *ed them ఆ లాయరు వాండ్లను క్షౌరముచేసినాడు, అనగా వాండ్లను దోచుకొన్నాడు. he went out shearing and came home shorn గొరగబోయి గొరిగించుకొని వచ్చినాడు, అనగా గెలువబోయి గెలువబడి వచ్చినాడు.

Shearer, *n. s.* గొర్రెలబొచ్చు కత్తిరించేవాడు.

Shears, shērs, *n. s.* పెద్దకత్తెర. గొర్రెలబొచ్చును కత్తిరించే కత్తెర.

Sheath, shēth, *n. s.* ఒర, కోశము. when the sword is out of the * యుద్ధము ఆరంభమైనప్పుడు, కత్తులు దూసుకొన్నప్పుడు.

To Sheathe, shēthe, *v. a.* ఒరలోవేసుట. to cover or conceal కప్పుట. దాచుట. when the sword is *d సమాధానపడ్డప్పుడు.

Sheathed, *adj.* ఒరలోవేసిన, దాచిన, కప్పిన.

Sheathing, *n. s.* thin plank which is placed as a covering on a ship's bottom మూతబల్ల, పైకప్పు.

Sheave, *n. s.* the wheel in a pulley కప్పి నడిమి చక్రము.

To Shed, shed, *v. a.* కార్చుట, రాల్చుట. the clouds * rain మేఘము వర్షిస్తున్నది. they * his blood వాణ్ని చంపినారు. she * tears కన్నీళ్లు విడిచినది, కన్నీళ్ళు కార్చుకొన్నది. the horse * his teeth ఆ గుర్రానికి పండ్లుపడి గెలుస్తున్నవి. after the child * his teeth ఆ బిడ్డకు పండ్లుపడ్డ తర్వాత. the antelope *s it's horns every year దుప్పులకు ప్రతి సంవత్సరము కొమ్ములు రాలుతవి. the bird * it's feathers ఆ పక్షికి రెక్కలు రాలినవి the shedder of blood ఘాతకుడు బ్రహ్మహత్యగాడు.

Shed, shed, *past p.* కారిన, చిందిన. all the blood that was * was of no use కారిన నెత్తురంతా వ్యర్థమైనది, అనగా యిన్ని మంది చచ్చిన్ని నిరర్థకమైనది.

Shed, shed, *n. s.* a small house పందిరి, కొట్టాయి, గుడిశ.

Sheen, shēn, *adj.* bright ప్రకాశమానమైన.

Sheen, shēn, *n. s.* (that is) shine, brilliancy కాంతి.

Sheep, shēp, *n. s.* singular and plural గొర్రె. గొర్రెలు. fifty * యాభై గొర్రెలు. he slew them like * వాండ్లను పశుప్రాయముగా చంపినాడు. he gave them a rupee to buy a * వేటను కొనమని వొక రూపాయి యిచ్చినాడు. this book is bound in * ఈ పుస్తకమునకు గొర్రెతోలుతో జిల్దు కట్టివున్నది. in theology, the people పశుప్రాయులైన జనులు. he distinguished between the * and the goats సజ్జనులను దుర్జనులను వేరే వేరే యేర్పరచి నిలిపినాడు. a wolf in *'s clothing కపట సన్యాసి. a black * (which properly means a goat) భ్రష్టుడు, దుష్టుడు, పాపజీవి, దోకి. one sickly * infects the flock పదిమందిని వారెరచడానకు వొక దుష్టుడు చాలును, వొకని దుర్మార్గము అందరికీ ప్రసరిస్తున్నది.

Sheepcote, Sheepfold, *n. s.* గొర్రెలదొడ్డి.

Sheephook, shēp'hŭk, *n. s.* దోటి.

Sheepish, shēp'ish, *adj.* bashful, shamefaced సిగ్గైయిన, వెర్రిముఖమైన, బేల అయిన.

Sheepishness, *n. s.* బేలతనము, బేలతనము, అతైర్యము. సంకోచము.

Sheepseye, shēps'ȳ, *n. s.* a timid glance భయపడి చూచే చూపు, వ్యామోహముగా చూచేచూపు. he was casting * at her దాన్ని ఆశగా చూస్తూ వుండినాడు. Massinger's Maid of Honour Act 4 scene 5 speech 5.

Sheepshearing, shēp'shēr-ing. *n. s.* గొర్రెలబొచ్చు కత్తిరించడము.

Sheepstealer, *n. s.* గొర్రెలను దొంగిలించేవాడు.

Sheepwalk, shēp'wâk, *n. s.* పోళ్లు, అడివిపట్టు.

Sheer, shēr, *adj.* Utter, total శుద్ధ, వట్టి, వచ్చి. this is * imposition ఇది వట్టి మోసము. a * falsehood వట్టి అబద్ధము.

Sheer, shēr, *adv.* తొత్తిగా. శుద్ధముగా.

To Sheer off, *v. n.* to retreat, to steal away తొలిగిపోవుట, మరుగైపోవుట, పారిపోవుట.

Sheet, shēt, *n. s.* దుప్పటి. a cloth for a bed మంచముమీది దుప్పటి. a * of paper వొక తావు కాకితము. a book in *s జిల్దుకట్టకుండావుండే పుస్తకము. the following *s ఈ కింద వ్రాసే గ్రంథము. the balance * లెక్కలలో తీర్పు కాకితము, ఫయిసల్ నామా. a * of copper రాగి తగుడు, రేకు. there was a great * of rain అడి

వాన కురిసినది. there was a * of snow all over the country ఆ దేశమంతా మంచు మూసుకొన్నది. a * of water నీళ్ళమడుగు. a * of flame పెనుమంట, ప్రచండమైన జ్వాల. there was a great * of cultivation యిక్కడ నేల బహుదూరము సాగుబడి అయివున్నది. * lead దాపగాచుట్టిన సీసపు రేకు. * glass, a * of glass పెద్ద అద్దపు బిళ్ళ in sea language, a sheet means a rope తాడు, పగ్గము.

Sheet-anchor, shēt'ang-cor, *n. s.* the chief anchor వాడలో వుండే పెద్దలంగరు. దీన్ని జీను అంటారు. chief support ముఖ్యమైన ఆధారము. their son was their * వాండ్లకంతా ఆ కొడుకు జీవాధారముగా వుండినాడు.

Sheeted, *adj.* covered as with a sheet దుప్పటి కప్పుకొన్న. a * ghost ప్రేతవస్త్రము కప్పుకొన్న పిశాచము. the roads which were * with ice మంచు మూసుకొన్న బాటలు.

Shekel, shēkl, *n. s.* లెక్కలలో వొకసంఖ్య.

Shelf, shelf, *n. s.* a board in a press &c. అటక, అట్టువ, మచ్చు. he placed the books upon the shelves ఆ పుస్తకాలను అలమారు బల్లలమీద పెట్టినాడు. a set of shelves అల్మారా. a rock or sand bank in the sea సముద్రములో వుండేచట్టు, కొండ. the eagle built its nest in a * on the hill కొండమీదపడి కట్టువలె వుండిన వొక చోట గూళిగూడుకట్టినది. that business is now laid on the * ఆ వ్యవహారమును యిప్పుడు మానుకొన్నారు. It was laid on the * or it was neglected అది యిప్పుడు మూలబడ్డది.

Shell, shell, *n. s.* the hard covering of any thing పెంకు, చిప్ప. the * of the cocoanut టెంకాయ బుర్ర, టెంకాయచిప్ప. the * of the tamarind చింతగుల్ల. a ladle formed of a cocoanut * దోసిపిడత, అబక. * of certain seeds పొట్టు. the * of the tortoise తాబేలు పెంకు, చిప్ప. the * of an oyster ముత్యపుచిప్ప. a bivalve * కప్పచిప్ప. a * used as a trumpet వూదే శంఖము. a cowry, less than a farthing గవ్వ. a large cowry సోకుగవ్వ. egg * గుడ్డుమీది పెంకు. the * of a snail &c. నత్తయొక్కగుల్ల. a live * (cochlea viva) పురుగుగలగుల్ల. * or bomb బొంబాను. a live * (bomb *) మందుకూరిన బొంబాను గుండు. in poetry, a lyre వీణె. తంబుర. the house was burnt; nothing was left but the * ఆ యిల్లు కాలి మొండి గోడలుగా నిలిచినది.

To Shell, shell, *v. a.* ఒలుచుట, పొట్టుతీసుట to * almonds బాదాంగింజలను నలగగొట్టి పప్పుతీసుట they *ed the town all night రాత్రి అంతా ఆ వూరిమీద బొంబాను గుండ్లను కాల్చినారు.

Shell-eater, *n. s.* a kind of stork గుల్లకొంగ. లొత్తగొట్టిగాడు.

Shelled, *adj.* ఒలిచిన తోలుతీసిన. * almonds ఒలిచిన బాదముపప్పు.

Shellfish, shell'fish', *n. s.* గుల్లలుగల పురుగులు, గుల్లలుగల జలజంతువులు.

Shell-lac, *n. s.* అటుకుల లక్క.

Shelly, shell'y, *adj.* గుల్లలుగల. the * beach గుల్లలమయముగా వుండే సముద్రతీరము.

Shelter, shel'tĕr, *n. s.* a covering, protection మరుగు శరణము, రక్షణము, ఆదరువు. he gave them * in his house వాండ్లను తనయింట్లో దాచినాడు. as it is raining will you give me * in your tent? వాన కురుస్తున్నది గనక నీ డేరాలో చోటు యిస్తావా? they have no * from the rain ఆ వానకు నిలవడమునకు చోటు లేక పోయినది. to seek * దాగుట. they sought * in the cave గుహలో దాగుకొన్నారు. they sought * with him అతణ్ని శరణుకొచ్చినారు. in this heat they sought * under the trees యీ యెండకు చెట్లకింద వుండినారు. he took * behind the wall from the rain ఆ వానకు గోడ చాటున నిలిచినాడు.

To Shelter, shel'tĕr, *v. a.* to cover from external violence రక్షించుట, కాచుట. he *ed the thieves దొంగలను దాచినాడు, దొంగలకు చోటు యిచ్చినాడు. the tree that *s me నాకు మరుగ్గా వుండే చెట్టు. he had no place to * himself in from the storm ఆ గాలివానకు దాగ చోటు లేక పోయినది

Sheltered, *adj.* that is kept in safety కాపాడబడ్డ, పోషించబడ్డ.

Shelterless, *adj.* unprotected దిక్కులేని, ఆదరువు లేని.

Shelving, shelv'ing, *adj.* sloping వంపుగా వుండే, వాటముగా వుండే. a * roof వాటముగా వుండే

కై కవ్వు, జాల్వారము. a * rock యేటివాలుగా వుండేబండ, వాటముగా వుండే కొండ.

Shent, *adj.* ruined, spoiled చెడిపోయిన, నశించిన.

Shepherd, shep'ĕrd, *n. s.* గొర్రెలు కాచేవాడు, గొల్లవాడు. or lover విరహతాపము గలవాడు.

Shepherdess, shep'ĕrd-ess, *n. s.* గొల్లది. or lover విరహతాపము గలది.

Sherbet, sher-bet', *n. s.* (an Indian word for a beverage) పానకము, పంచదార నిమ్మపండ్ల రసము కలిపిచేసిన పానకము.

Sherd, *n. s.* a pot shard పెంకు, చిల్ల పెంకు.

Sheriff, sher'iff, *n. s.* a certain officer అధికారి.

Sheriffdom, *n. s.* (the authority of a sheriff,) అధికారము.

Sherry, sher'ry, *n. s.* ఒకవిధమైన వైను సారాయి.

Shew, See Show.

Shew-bread, shō'bred, *n. s.* bread offered as sacrifice దర్శనీయాపూపము. A†. దివ్యసముఖ అప్పము. G†.

Shibboleth, *n. s.* అనరానిమాట, ఉచ్చరించరాని శబ్దము. this is their * వాండ్లలో వుండే పెద్ద మాట యిదే.

Shield, shēld, *n. s.* డాలు, కేడెము.

To Shield, shēld, *v. a.* రక్షించుట, కాచుట, కాపాడుట. to * off కాపుట, అడ్డగించుట.

To Shift, shift, *v. n.* మారుట, తిరుగుట. I *ed to that house వుండిన యిల్లు విడిచి వేరే యింటికి కాపురము పోయినాను. I *ed from that house ఆ యింట్లో కాపురము చాలించుకొని లేచి వచ్చినాను. the wind *ed గాలి తిరిగినది. I cannot * without this ఇది లేకుంటే నాకు గడవదు. I must * for myself నా గతి నేను విచారించుకోవలసినది. they *ed for themselves తమ కూటికి తాము సంపాదించుకొన్నారు, వేరేదిక్కులేక తమంతట తాము జీవించినారు. the boy is now old enough to * for himself వాడు పెద్దవాడైనాడు, వాడి పొట్ట వాడు పోసుకోగలడు. I cannot assist you, you must * for yourself నే నేమి సహాయము చేయలేను నీ గతి నీవు విచారించుకోవలసినది. an infant cannot * for itself పసుల పోషణ లేక వొకబిడ్డ తనకు తానే బ్రతకనేరదు. a dog can always * for itself వొక కుక్క పసుల సహాయము లేక తనకుతానే బ్రతుక గలదు.

To Shift, shift, *v. a.* మార్చుట, తిప్పుట. he *ed his feet నిలవడములో కాళ్ళను మార్చుకొంటూ వుండినాడు, అనగా వొక కాలిమీద కొంతసేపు మరి వొక కాలిమీద కొంతసేపు నిలిచినాడు. he *ed his clothes బట్టలను విడిచి వేరేబట్టలను తొడుక్కొన్నాడు. he *ed his property out of this house ఆ యింట్లోనుంచి సామానులను యెత్తివేసినాడు. he *ed his place ఆ స్థలము విడిచి మరివొక స్థలానికి పోయినాడు. he *ed his story ఆ కథను విడిచి వేరే వొకకథను యెత్తుకొన్నాడు. he often *s his opinion వాడికి గడియకు వొక అభిప్రాయము. here the poet *s the scene from India to England యిక్కడ కవి ఇండియాలో జరిగిన పనులను విడిచి ఇంగ్లండలో జరిగే పనులను చెప్ప నారంభించినాడు.

Shift, shift, *n. s.* an evasion ఉపాయము, యుక్తి. I did not believe him, I thought his story was a mere * వాడ్ని నేను నమ్మను వాడు చెప్పినది వట్టి కుయుక్తియని తలచినాను. they had no * but this యిదితప్ప వాండ్లకు వేరేగతి లేదు. he was put to his *s గతిలేక వుండినాడు, నానా కడగండ్లు బడ్డాడు. he made * to do it ప్రయాసపడి యీపని చేసినాడు. he makes * with small wages కొద్ది జీతముతో గడుపుకొంటున్నాడు. a woman's under garment స్త్రీలు తొడుక్కొనే లోనివుడుపు, దీన్ని కంజు అని అంటారు.

Shifting, *adj.* చంచలమైన, చపలమైన, నిలకడలేని. on account of the * sands in this river యీ యేట్లో యిసుక నిలిచినచోట నిలవదు గనక.

Shiftless, shift'less, *adj.* without resource గతిలేని, నిరాధారమైన, దౌర్భాగ్యమైన. (See Crabbe. Tale. XXI. in Vol 5. page 248. In vain he tried the shiftless lad ta guide.)

Shilling, shil'ling, *n. s.* a coin worth about half a rupee అరరూపాయికి కొంచెము తక్కువైన వొక నాణ్యము. twenty *s make a pound యిరువై షిల్లింగులు వొక పౌను, పదిరూపాయలు అన వచ్చును. ముఖ్యముగా యీ shilling అనే మాట చెప్పక విడిచిపెట్టుతారు, యేలాగంటే £ 12..10..0 అనగా twelve pound ten అని అంటారుగాని ten shillings అని అనరు. £ 0..4..6 అనగా four and six pence అంటారుగాని four shillings and six pence అని అనరు.

To Shill-i-shall-i, shill'i-shall'i, *v. n.* డోలాయమానపడుట.

Shimmer, *n. s.* light, brightness, gleam నిగనిగ, తళతళ.

To Shimmer, *v. n.* to shine, to gleam ప్రకాశించుట, తళతళమనుట, నిగనిగలాడుట.

Shin, shin, *n. s.* గుర్రపుముఖమనే యెముక. he broke his * వాడి కాలి గుర్రపుముఖముమీద గాయము తగిలినది, దెబ్బ్కని పోయినది.

To Shine, shīne, *v. n.* ప్రకాశించుట, మెరయుట, వెలుగుట. to * forth or be manifested విలసిల్లుట, సాక్షాత్కరించుట. the sun *s యెండ కాస్తున్నది. the moon *s వెన్నెల కాస్తున్నది. the stars * నక్షత్రాలు తెలుస్తవి, ప్రకాశిస్తున్నవి. to * into (irradiate, to enlighten) ప్రకాశింపచేసుట, వెలిగేటట్టు చేసుట.

Shine, shīne, *n. s.* brightness, lustre ప్రకాశము, కాంతి, వెలుగు.

Shingles, shing'gls, *n. s.* pebbles, small stones గులకరాళ్ళు, మరపరాళ్ళు. or scab పుండ్లు.

Shining, *adj.* bright, lucid ప్రకాశమైన, మెరిసే, వెలిగే.

Shiny, shīn'y, *adj.* bright, luminous ప్రకాశమానమైన, వెలుతురుగా వుండే. a * night వెలుతురుగా వుండే రాత్రి.

Ship, ship, *n. s.* a vessel వాడ. he went on board * వాడ మీదికి యెక్కినాడు.

To Ship, ship, *v. a.* వాడ మీదికి యెక్కించుట. he shipped the rice బియ్యాన్ని యెగుమతి చేసినాడు.

Ship, ship, (as an affix) thus used, Lordship దొరతనము. mastership ప్రభుత్వము. his Lordship దొరగారు. her ladyship దొరసానిగారు.

On Ship-board, ship'bōrd, *adv.* వాడమీద, వాడలో. he went on ship-board వాడమీద యెక్కినాడు.

Shipment, *n. s.* the putting things on board-ship వాడమీద యెక్కించడము, యెగుమతి చేయడము. after the * of the troops దండును వాడమీద యెక్కించిన తర్వాత.

Shipper, *n. s.* వాడవాడు, అనగా వాడకస్తాము, వాడ మీదికి సరుకు యెక్కించే వర్తకుడు.

Shipping, ship'ping, *n. s.* (a number of ships వాడలు. there is much * there అక్కడ నిండా వాడలు వున్నవి. they took * and went away వాడ యెక్కిపోయినారు.

Shippon, *n. s.* that is, an outhouse, or shed పశువులదొడ్డి, పశువులకొట్టము.

Shipwreck, ship'reck, *n. s.* వాడ ముణిగిపోవడము, పగిలిపోవడము, నష్టము, ధ్వంసము. a * took place at Madras last year పోయిన సంవత్సరము చెన్నపట్టణపు రేవులో వొక వాడ పగిలిపోయినది. after the * of my hopes నా ఆశ భంగమైపోయిన తర్వాత. he made * of all his former piety వాడి ప్రతభంగమైనది. (Manu. 6. 42.)

Shipwrecked, *adj.* వాడముణిగిన, నష్టమైన, చెడ్డ. a * man ముణిగినవాడు, సర్వవ్యాపారము కోలుపుచ్చుకొన్నవాడు.

Shipwright, ship'rīt, *n. s.* వాడలుచేసే వడ్లవాడు.

Shire, shīre *or* shēre, *n. s.* దేశము సీమ. in England there are fifty-two *s ఇంగ్లండులో యాభై రెండుసీమ లున్నవి, అనగా యాభై రెండు జిల్లాలు వున్నవి.

Shirt, shĕrt, *n. s.* a man's garment worn next the body మొగవాండ్లు వేసుకొనే లోపొవుసువు. the robbers stripped him to his * దొంగలు వాణ్ని గోచితో విడిచినారు. they brought him in his * వాణ్ని మొలబట్టలతో పట్టుకొనివచ్చినారు. a habit * స్త్రీలు అలంకారముగా తొడుక్కొనే వస్త్రవిశేషము.

Shirtless, shĕrt'less, *adj.* దిగంబరమైన.

Shittim, *n. s.* that is, Cassia Lignea తుమ్మచెక్క వంటి వొక కొయ్య, వొక విధమైన పాలచెక్క. (Kitto.) but Royle Sissoo wood ఇరుగుడుచెక్క. D† and A† use the word untranslated.

Shiver, shiv'ĕr, *n. s.* a bit, a fragment తునక, పెళ్ళ, ప్రయ్య.

To Shiver, shiv'ĕr, *v. n.* వణుకుట. I am shivering నాకు చలి వణుకుతున్నది.

To Shiver, shiv'ĕr, *v. a.* పగలకొట్టుట, తునకలు చేసుట, బద్దలుచేసుట.

Shivered, *adj.* తునకలైన, తుత్తుమురైన, పగిలిన, ప్రయ్యలైన.

Shoal, shōl, *n. s.* (a crowd of fish &c.) గుంపు, సమూహము, పోగు. a * in the sea కొండ, దిబ్బ. * water సముద్రములో నిండా లోతులేని చోటు, దిట్టగలచోటు.

To Shol, shōal, *v. n.* to become shallow లోతు

తగ్గుట. in this place the water *s rapidly యిక్కడ అడుగుకు అడుగు నీళ్ళు తక్కువవుతున్నది.

Shock, shock, *n. s.* a sudden snake అఘాతము. దెబ్బ, తాకు, అదురు. the horse touched me and the * threw me down గుర్రము నా మీద తాకి ఆ పురవడికి నేను పడిపోయినాను. an earthquake happened and there were three *s భూకంపము సంభవించి అందులో మూడుమాట్లు భూమి అదిరినది. she heard of his death and she never recovered from the * వాడు చచ్చినాడని విని ఆ యదురు దానికి తీరనేలేదు. he had several *s of fever వాడికి రెండు మూడుమాట్లు మంచి జ్వరము తగిలినది. they could not resist the * of the enemy's troops శత్రుసేన యొక్క దెబ్బకు నిలవలేక పోయినారు. a * of corn కోతకోసికట్టిన మోపు. he cut off the * of his hair వాడి తల వెంట్రుకలను కోసివేసినాడు. * headed తలపెంచుకొన్న. a * dog కుచ్చుకుక్క, వొళ్ళంతా బొచ్చుమయముగా వుండేకుక్క.

To Shock, shock, *v. a.* అదరగొట్టుట. అదిరేటట్టు చేసుట, అయాసపెట్టుట. this news *ed him యీ సమాచారమును విని అదిరిపడ్డాడు.

Shocked, *past part*, అదరిన, అయాసమును పొందిన. I was * at hearing this దీన్ని విని అహోరించినాను. I am quite * at you ఛీ అదేమిపని, ఇది స్త్రీలు గద్దింపుగా చెప్పేమాట

Shocking, *adj.* అఘోరమైన, చెడ్డ. పాపిష్టి. అయాసకరమైన. shocking !! అయ్యయ్యో. అబ్బబ్బా. it is a * sight యిది చూడడానికి అహోరముగా వున్నది.

Shockingly, *adv.* అహోరముగా.

Shod, shod, *adj.* wearing shoes లాడముకట్టిన. the horse is * ఆ గుర్రమునకు లాడము కట్టివున్నది. his horses were * with silver వాడి గుర్రాలకు వెండిలాడములు కట్టివుండినవి. a staff * with iron యినుపపొన్ను వేసినకర్ర. his spear was * with brass వాడి యీటె అడుగుకు యిత్తడికుప్పె వేసివుండినది, పొన్నువేసి వుండినది. he arrived there dry * కాళ్ళకు నీళ్ళు తగలకుండా వచ్చి చేరినాడు.

Shoe, shûe, *n. s.* చెప్పు, పాదరక్ష. పైజారు, జోడు. a pair of *s పాదరక్షలు, జోళ్ళు. a horse * లాడము. my horse has lost two *s నా గుర్రానికి రెండుకాళ్ళ లాడములు పోయినవి. you now stand in his *s వాడి స్థానములో నీవు వున్నావు. వాడి మారుగా నీవు వున్నావు. what is the good of standing in other men's *s? పరుల పనిని తాను చూడడములో యేమి ప్రయోజనము. "In the absence of Rama; the hero Bharata as his representative was installed with his *s" See Ramay : book 2 at the end.

To Shoe, shûe, *v. a.* లాడము కట్టుట.

Shoeboy, shûe'boy, *n. s.* చెప్పులు తుడిచేవాడు.

Shoe flower, *n. s.* the China rose or Hibiscus దాసానిపువ్వు.

Shoeing-horn, shûe'ing-hôrn, *n. s.* a horn used to facilitate the admission of the foot into a narro shoe శప్పాతును సులభముగా తొడుక్కొనడానకు సాధనముగా వుండే కొమ్ము. any thing by which a transaction is facilitated; any thing used as a medium: in contempt సాధనము, అడ్డముగా పెట్టుకొన్నది.

Shoemaker, shûe'māk-ĕr, *n. s.* చెప్పులు కుట్టేవాడు, మాదిగెవాడు. a man of that caste మాదిగెవాడు a woman of the * caste మాదిగెది.

Shoetye, *n. s.* శప్పాతుమీద కట్టే నాడా.

Shone, shone, *past p||* of the verb to Shine ప్రకాశించే.

Shoodra, *n. s.* (an Indian word) శూద్రుడు.

Shook, shŭk, *past*, of the verb to Shake కదిలిన.

To Shoot, shût, *v. a.* వేసుట, విడుచుట. he shot an arrow వొక బాణము విడిచినాడు. they shot him dead వాడిమీద వేటువేసి చంపినారు. he shot me by accident వాడు పరాకున వేసినవేటు నా మీద తగిలినది. he shot me in the arm వాడు వేసిన వేటు నా చేతికి తగిలినది. before the sun shot forth his rays సూర్యుడు కిరణములను ప్రసరింప చేయడానకు మునుపు, వ్యాపింప చేయడానకు మునుపు. after the tree short forth branches ఆ చెట్టు కొమ్మలు విడిచిన తర్వాత. the snake shout out its tongue పాము నాలికెను వెళ్ళబెట్టినది. to * a bolt గడియ వేసుట.

To Shoot, shût, *v. n.* వేసుట, విడుచుట. to germinate చిగుర్చుట. does your brother *? నీ తమ్ముడు వేటకు పోతాడా. after the tree *s చెట్టు చిగురు యెత్తిన తర్వాత. he shot at me but

did not hit me నామీద దెబ్బ వేసినాడు గాని నాకు తగులలేదు. he shot the gun తుపాకి కాల్చినాడు. she has shot up into a woman నిన్న యింతపిల్లగా వుండి నేడు పెద్ద ఆడది అయిపోయినది. the branch shot into three ఆ కొమ్మ మూడు పంగలై పోయినది. the boat shot past him ఆ పడవ నిముషములో వాణ్ని దాటిపోయినది. the dog shot across the garden i. e. ran across ఆ కుక్క తోటలో అడ్డముగా పరిగినది. to * or throb సలపరించుట. the boil *s very muc' to-day ఆ పుండు నేడు నిండా పోట్లు పొడుస్తున్నది.

Shoot, shût, *n. s.* branches issuing from the main stock చిగురు, మొలక, కొమ్మ. మోవి. మోసు. she brought some young *s out of the garden అది కొంచెము మొలకూర తెచ్చినది.

Shooting, *adj.* పడే, పోట్లు పొడిచే. a * star పడే చుక్క, పడే నక్షత్రము. a * pain శూలనొప్పి, పోట్లు.

Shop, shop, *n. s.* అంగడి, a carpenter's * వడ్లవాని శాల. a smith's * కరమలవాడు పనిచేసే స్థలము. a range of *s అంగడివీధి. a wholesale * మండి, మళిగె.

Shopboard, shop'bōrd, *n. s.* అంగడిబల్ల.

Shopkeeper, shop'kēp-ĕr, *n. s.* అంగడివాడు, వర్తకుడు.

Shoplifter, *n. s.* ఉతకరయెత్తి అంగట్లో చొరబడే దొంగ.

Shopman, shop'man, *n. s.* అంగడివాని చేతికింద వుండే పనివాడు

Shopping, *n. s* అంగడికి పోయి బేరమాడడము she passed all the morning in * తెల్లవారి అంతా అంగడంగడికి పోయి బేరమాడడములో దానికి సరిపోయినది. to go a * బేరమాడడమునకై అంగడంగడికి పోయి బేరమాడడము.

Shopwoman, *n. s.* అంగడి పెట్టుకొని వుండేటిది.

Shore, shōre, *n s.* తీరము, దరి, గట్టు, వొడ్డు, కట్టు the ship got on * ఆవాడ గట్టు కట్టినది. or common "Sewer" బహిర్భూమి, ఊలబారి. to go to the common * (Memorirs of Sully. English I. 85.) బహిర్దేశమునకు పోవుట. *s (plural) or props స్తంభములు, వాసములు.

To Shore or prop, *v. a* పోటుపెట్టుట, ముట్టుయిచ్చుట. a *d tree కొమ్మలకు పోట్లు యివ్వబడ్డ చెట్టు.

Shoreless, shōre'less, *adj.* అపారమైన, దరిలేని, దురంతమైన.

Shorn, shōrn, *adj.* కత్తిరించబడ్డ. some are shaven and some are * కొందరు గొరగబడ్డారు, కొందరు కత్తిరించబడ్డారు. after he was * of his locks వాడి వెంట్రుకలను కత్తిరించివేసిన తర్వాత. the morning was cloudy and the sun was * of his beams తెల్లవారి మబ్బుగా వుండినందున కిరణములు లేక సూర్యబింబము మాత్రము అగుపడ్డది.

Short, shôrt, *adj.* not long పొట్టి, కురచ. a * story చిన్నకథ. a * rope కురుచైన దారము. a * stick తుండుకర్ర. a * life అల్పాయువు. a * man పొట్టివాడు. a * syllable లఘ్వక్షరము, హ్రస్వాక్షరము. they went round while I went the shortest way వాండ్లు చుట్టుకొని వచ్చినారు నేను అడ్డదోవను పోయినాను. in a * time కొంచెము కాలములో, కొంచెము కాలములో. in * మెట్టుకు, వెయ్యి మాటలేల. in * they are coming మెట్టుకు వస్తున్నారులే. in * you must pay the money నీవు రూకలు చెల్లించి తీరవలెను. to cut the affair * he sold the horse యీ పీకులాట యెందుకని గుర్రాన్ని అమ్మివేసినాడు. when the water fell * నీళ్ళు లేక పొయ్యేటప్పటికి. he gave me * weight తక్కువగా తూచి యిచ్చినాడు. he gave me * measure అన్యాయపు కొలకొలిచినాడు.

Short, shôrt, *n. s.* in prosody లఘువు హ్రస్వము. the word తిరిగి there are three *s తిరిగి అనే శబ్దములో మూడు లఘువులు వున్నవి. the * and the long of it is that he will not come మెట్టుకు వాడు రాడు. వెయి మాటలు యెందుకు వాడు రాడు. *s (in plural, meaning breeches) చల్లడము.

Shortcomings, *n s.* failures, faults తప్పులు, నేరములు, అపరాధములు. చేయక మానుకొన్నందున వచ్చే దోషములు. అకరణప్రత్యవాయము.

To Shorten, shôrtn, *v. a.* తక్కువచేసుట, కొంచెము చేసుట, సంక్షేపించుట. this *ed his days యిందువల్ల వాడి ఆయుస్సు తగ్గిపోయినది, అనగా వాడు చచ్చిపోయినాడు.

Shorthand, shôrt'hand, *n. s.* సంక్షేపలిపి, అనగా

సంగతులు తెలిసేలాగు ప్రాంతి సాంకేతికమైన గురుతులు.

Short-lived, shŏrt-līvd', *adj.* అల్పాయుష్కగల, కొన్నాళ్లు బ్రతికిన.

Shortly, shŏrt'ly, *adv.* in a little time కొంచెములో. కొంచెము కాలములో. కొన్నాళ్ళలో. * after his marriage పెండ్లి అయిన కొన్నాళ్ళకు

Shortness, *n. s.* పొట్టితనము, కురుచతనము. from the * of the time కాలము కొంచెము గనక. from the * of his stature వాడి ఆకారము పొట్టిది గనక.

Shortribs, *n. s.* పక్కయెముకల క్రింది చిన్న యెముకలు.

Shortsighted, shŏrt-sīt'ed, *adj.* దూరదృష్టిలేని దూరాలోచనలేని. he is * వానికి దూరదృష్టి లేదు. వాడిదృష్టి కావా దూరము పారదు. from * pride అవివేకమైన గర్వముచేత.

Shortsightedness, *n. s.* దూరదృష్టిలేమి. or folly అవివేకము.

Shortspoken, *adj.* that is, rude ధూర్తుడైన. a * man ధూర్తుడు, అమర్యాదస్థుడు.

Shortwinded, *adj.* ఊపిరిపట్టిలేని. కొంచెములో యెగరోతే. he is so * that he cannot walk a mile వాడికి కొంచెములో యెగరోపు వస్తున్నది గనక వాడు గడియదూరము నడవలేడు.

Shot, shot, *past* of the verb to Shoot. He * the tiger పులిని కాల్చినాడు. పులిని వేసినాడు.

Shot, shot, *n. s.* వేటు small bullets రవలు. they fired ten *s పదివేట్లు వేసినారు. to fire a * వొకవేటువేసుట. he is a good * గురితప్పకుండా కాల్చేవాడు. five *s lodged in his hand వాడి చేతిలో అయిదు రవలు తగిలినవి. powder and * మందుగుండు. reckoning, or money to be paid చెల్లించవలసిన లెక్క, చందాదూకలు.

Shot-free, shot'frēe, *adv.* not obliged to pay any thing దుడ్డు ప్రయము లేకుండా. he lived there for one month * అక్కడ నెల్లాండ్లు పుణ్యానికి జీవించినాడు, దుడ్డుప్రయములేకుండా కాలము జరిపినాడు.

Shot-silk, *n. s.* ఒకవిధమైన పట్టుగుడ్డ దమాసు.

Should, shŭd, *verb.* వలసినది. you * do this నీవు దీన్ని చేయవలసినది. * we swallow poison? మనము విషము తాగవలసినదా. you * not do so నీవు అట్లా చేయరాదు, నీవు అట్లా చేయవలసినది కాదు. * he say so అతడు అట్లా చెప్పినట్టయితే. * he live thirty years longer వాడు యింకా ముప్పై యేండ్లు బ్రతికితే. if he * not come వాడు రాకపోతే. * it not prove to be true నిజము కానట్టయితే. we * not give up hope మనము ఆశను విడిచిపెట్టరాదు, నిరాశ చేసుకో రాదు. * it not be so? అట్లా కానట్టయితే. * he not be at home వాడు యింట్లో లేకుంటే. how * I know? నాకు యెట్లా తెలియవలసినది. had I known he was ther[e I should] have gone to him వాడు అక్కడ వుండేది తెలిసివుంటే నేను అక్కడికి పోయివుందును.

Shoulder, shōl'dĕr, *n. s* భుజము, స్కంధము. the palanqueen bearers carry the pole on their *s బోయీలు దండెను భుజముమీద పెట్టుకొని పోతారు. the braminical thread is worn on the * (literally on the neck) జంధ్యమును మెళ్ళో వేసుకొంటారు. he wore the badge on his * బిళ్ళను మెళ్ళో వేసుకొన్నాడు. his * is dislocated వానికి రెట్ట వదిలినది, తొలిగినది. a * of mutton మేకరెట్ట, అనగా భుజము. a * of mutton sail మోచేతి వంపుగా వుండే వాడచాప. he thrust me out by the head and *s నన్ను మెడబట్టి బయటికి గెంటినాడు. he hauled in that story by the head and *s ఆ కథను నడుమ అసందర్భముగా తెచ్చి వేసినాడు. you must put your * to the wheel నీ చేతనైనమట్టుకు నీవు యత్నము చేసి చూడ వలసినది.

To Shoulder, shōl'dĕr, *v. a.* to put upon the * భుజముమీద పెట్టుకొనుట. they *ed their arms తుపాకులను భుజముమీద పెట్టుకొన్నారు. he *ed me నన్ను భుజముతో తోసినాడు.

Shoulderbelt, shōl'dĕr-belt, *n. s.* దవాలీ, అనగా బంట్రౌతులు మెళ్ళో వేసుకొనేవారు.

Shoulderblade, *n. s.* రెక్క.

Shoulderknot, shōl'dĕr-not, *n. s.* ఒకవిధమైన పనివాండ్లు అలంకారార్థముగా భుజముమీద పెట్టుకొనే సరిగెతోగాని నాడాతోగాని వేసిన ముడి.

To Shout, shout, *v. n.* అరచుట. కేకలువేసుట, బొబ్బలుపెట్టుట. the people *ed for joy జయం జయమని అరిచినారు.

Shout, shout, *n. s.* అరుపు, కేక, బొబ్బలు.

To Shove, shuv, *v. a.* తోసుట, నూకుట, గెంటుట.

Shove, shuv, *n. s* తోపు, గెంటు, నూకు.

Shovel, shuvl, *n. s.* for fire నిప్పు తోడే గరిటె. for earth నాగవిధమైన పార. a * hat నాగవిధమైన టోపి.

To Shovel, shuvl, *v. a.* గరిటెతో యెత్తుట.

Shovelboard, shuvl'bōrd, *n. s.* పాచికలవంటి నాగ ఆట ఆడే బల్ల.

To Show, shō, *v. a.* చూపుట, అగపరచుట, కనపరచుట, ఎరుకచేసుట, తెలియచేసుట. he *ed his strength తన బలమును చూపినాడు. he *ed favour to them వాండ్లయెందు దయచేసినాడు, అనుగ్రహము చేసినాడు. he *ed them politeness వాండ్లను సన్మానించినాడు, మర్యాదచేసినాడు. he *ed his prudence in staying quiet తెలిసినవాడై వూరికె వుండినాడు he *ed himself a fool in this యిందులో పిచ్చివాడై పోయినాడు. the heavens * forth the glory of God దేవుడి మహిమ ఆకాశములో తెలుస్తున్నది. they * themselves his friends వాడికి స్నేహితులుగా ప్రవర్తించినారు. he *ed himself to be my enemy నాకు శత్రువు అయినట్టు అగుపడ్డాడు. next day fever *ed itself మర్నాడు జ్వరము కనుపించినది. they did not * themselves అగుపడ్డారు కారు, దాగినారు.

To Show, shō, *v. n.* అగుపడుట, కనపడుట. they *ed as if they would attack him వాని మీద పోయి పడబోయ్యేటట్టు అగుపడ్డారు. the bird's neck *s like red silk ఆ పక్షియొక్క గొంతు యెర్రపట్టువలె అగుపడుతున్నది.

Show, shō, *n s.* a spectacle వేడుక, తమాషా, ఆట, బూటకము, కల్ల, మాయ. appearance రూపము, ఆకారము. the outward * is very good బయిట రూపు బాగానే వున్నది. his friendship is all mere * వాడి స్నేహము వట్టి బూటకము. his piety is all empty * వాడి భక్తి అంతా వట్టి బూటకము. this world is all an empty * యీ ప్రపంచమంతా వట్టిమాయ. in * he was a friend of mine వాడు నాకు బయిటికి స్నేహితుడుగా వుండినాడు. dumb * నోరు తెరవకుండా వూరికె అభినయించి ఆడే ఆట. a puppet * బొమ్మలాట. there was a cattle * here last week పోయిన వారములో యిక్కడ అమ్మకానపశువులకై గొడ్లు పసువు లను తీసుకొని వచ్చినారు.

Showbread, or Shewbread, shō'bred, *n. s.* నైవేద్యము చేసిన అప్పము, ప్రసాదము.

Shower, show'ěr, *n. s.* of rain జల్లు, వర్షము. there were three *s this morning నేడు తెల్లవారి వాన మూడుమాట్లు వచ్చినది. a slight * చినుకులు. during the * వాన కురుస్తూ వుండగా. between the *s వాన విడిచి వుండినప్పుడు. a * of tears మహత్తైన యేడ్పు. a * of pearls ముత్యాల వర్షము. a * of kisses అనేక ముద్దులు. a * of blows లెక్క దెబ్బలు. when the smith struck the hot iron the sparks flew in *s కరుమలవాడు యినుమును కాల్చి కొట్టేటప్పటికి నిప్పులు యేకముగా చెదిరినవి. a * of stones was flung at him వాని మీద వూరికె రాళ్ళు రువ్వినారు.

To Shower, show'ěr, *v. a.* కురిపించుట. God *ed blessings upon them దేవుడు వాండ్లకు అనేక క్షేమములను కలగచేసినాడు. they *ed darts against us మామీద అనేక బాణములు వేసినారు. to * blows అనేక దెబ్బలు కొట్టుట.

Shower bath, *n s.* వర్షమజ్జనశాల, అనగా వర్షము కురిసేటట్టుగా నీళ్లు పడేటట్టు యుక్తి చేసి వట్టినస్నానాటిక.

Showery, show'ěr-y, *adj.* వర్షించే. * weather వాన కాలము. the * bow ఇంద్ర ధనస్సు

Showing, *n. s.* చూపడము. by his own * he is wrong తాను చెప్పినమాటవల్లనే తాను తప్పినట్టు తోస్తున్నది.

Showman, *n. s.* he who exhibits బొమ్మలాటగాడు.

Shown, *past. p*‖ అగపడ్డ, అగపరచబడ్డ. the glory of God was * forth in this యిందులో దేవుని మహిమ తెలిసినది.

Showy, shō'y, *adj.* handsome outwardly పైకి సొగసుగా వుండే, చూపుకు అందముగా వుండే. a * woman సొగసుకత్తె.

Shrank, shrangk, *past tense* of the verb to Shrink.

To Shred, shred, *v. a.* నజ్జనజ్జుగా కోసుట, తరుగుట.

Shred, shred,*past p*‖ తరిగిన, నజ్జనజ్జుగా కోసిన.

Shred, shred, *n. s.* తునక, ఖద్ద, కత్తిరించగా పడే తునక, యిది కోలుకాతముగుడ్డ పీలిని గురించిన మాట. a mere * of cloth రవంతగుడ్డ. *s of paper కాకితపు తునకలు.

Shrew, shrû, *n. s.* గయ్యాళి, దగ్గుబి.

Shrewd, shrûd, *adj.* గట్టి, చెడ్డ, వివేకమైన, చమత్కారమైన, చిలిపివైన, యుక్తిగల. he is a very * boy వీడు గట్టి పిల్లవాడు. a * woman గయ్యాళి. a * turn అపకారము, కుయుక్తి. he hit me a * blow నన్ను చెడ్డదెబ్బ కొట్టినాడు. this was a * objection యిది చెడ్డ ఆక్షేపణ. I have a * suspicion that the two accounts are the same యీ రెండు లెక్కలు వొకటే అయినట్టు నాకు నిండా అనుమానముగా వున్నది.

Shrewdly, shrûd'ly, *adj.* గట్టిగా, నిండా, వివేకముగా, యుక్తిగా.

Shrewdness, *n. s.* చమత్కారము, యుక్తి, వివేకము.

Shrewish, *adj.* గయ్యాళిగా వుండే.

Shrewmouse, *n s.* ఒకవిధమైన చిట్టెలుక.

To Shriek, shriek, *v. n.* కీచుమని అరుచుట. కేక వేయుట.

Shriek, shriēk, *n. s.* కూత, కీచుమనే కూత.

Shrievalty, *n. s.* షరీపు వుద్యోగము. during his * వాడు షరీపుగా వుండగా.

Shrift, shrift, *n. s.* గురువు చేసే మన్నన.

Shrike, *n. s.* ఒక విధమైన పక్షి. or king crow తెముడుకాకి. See Dr. Wight in Madras Journal Oct. 1889 page 288. As a night bird పైడికంటి. The Jocose * or Bulbul పిగిలాడు. పిగిలిపిట్ట. (See As. Soc. Journal Vol. X. 640)

Shrill, shrill, *adj.* కీచుమనే. a * voice కీచుగొంతు. crikets make a * sound యిలకోళ్లు కీచుమని కూస్తవి.

Shrilly, *adj.* కీచుమని, ఘంగుమని. the cock crowed * కోడి ఘంగుమని అరిచినది.

Shrimp, shrimp, *n. s.* రొయ్య. a drawarfish creature మరుగుజ్జు, పొట్టివాడు.

Shrine, shrīne, *n. s.* a place of worship పుణ్యస్థలము, పూజచేసే స్థలము. or temple గుడి, or holy place in a temple గర్భగృహము. or small silver case వెండి సంపుటము. they sacrificed at the * of pride వాండ్లు గర్వమునకు పాలైనారు. they sacrificed at the * of Cupid రతికి పాలైనారు, అనగా రతికోలులైనారు. they sacrifice at the * of Venus యోని. they sacrifice at the * of Bacchus వాండ్లు బలరాము పూజ చేసినారు, అనగా తాగుబోతులైనారు. he sacrficed his ease at the * of ambition ఆశాగ్రహవల్ల చెడిపోయినాడు.

Shrink, shringk, *v. n.* ముడుచుకొనుట. the river shrunk into a small stream ఆ యేరు ప్రవాహము తీసిపోయి చిన్న కాలవగా పారుతున్నది. the heat made the wood * యెండకు యీ కొయ్య కుప్కించి పోయినది. to withdraw as from danger వెనక్కు తీసుట, సంకోచించుట, జంకుట. he shrunk from doing his duty తన పనిని చేయడమునకు తానే వెనక్కు తీసినాడు.

To Shrive, shrīve, *v. a.* గురువు మన్నించుట.

To Shrivel, shrivl, *v. n.* ముడుచుకొని పోవుట, కుప్కించుట. **To Shrivel,** shrivl, *v. a.* to contract into wrinkles; the heat shrivelled the leaves ఆ యెండకు ఆకులు ముడుచుకొనిపోయినవి.

Shrivelled, *adj.* ముడుచుకొని పోయిన, కుప్కించిన. a * leg యీడుచుకొనిపోయిన కాలు. a * leaf యెండిన ఆకు.

Shriven, *past p.* Pardoned by the priest గురువు చేత మన్నించబడ్డ.

Shroff, *n. s.* an Indian word for a money changer సరాబు.

To Shroff, *v. a.* to garble నాణ్యముచూచుట, పరఖావణి చేసుట.

Shroud, shroŭd, *n. s.* a vest in which a corpse is dressed ప్రేత వస్త్రము. It was all hidden in a * of smoke ఏకముగా పొగ మూసుకొన్నది. the *s of a ship వాద స్తంభానికి కట్టే మోకులు విచ్చిన.

To Shroud, shroŭd, *v. a.* to cover కప్పుట, మూసుట.

Shrouded, *past. p.* covered, concealed, veiled కప్పుకొన్న, కమ్ముకొన్న, మూసుకొన్న. * in darkness చీకటి మూసుకొన్న.

Shrovetide, shrōve'tīde or Shrove-tuesday, *n. s.* ఒక విధ పండుగ పేరు. Shroving time (See Milton's prose Wks. 120. Vol. 2. 886.) *carnival* యిది వొక పండుగ పేరు.

Shrub, shrub, *n. s.* a bush; a small tree పొద. చెట్టు. a kind of wine వొక విధమైన సారాయి.

Shrubbery, *n. s.* చిన్న చెట్లు వుండే స్థలము, తోట.

Shrubby, shrub'by, *adj.* చిన్న చెట్లుగల, పొదలుగల. a * wilderness గుట్టగుట్ట పొదలుగల అడవి.

To Shrug the Shoulders, *v. a.* కోపివలె భుజములను యెగబెట్టుకొనుట. ఇది దీనత్వమునకు గాని వ్యసనమునకు గాని సూచకమైన అభినయము. at seeing them he shrugged his shoulders వాండ్లను చూడగానే భేదపడ్డట్టు భుజములను యెగబెట్టుకొన్నాడు.

A Shrug, shrug, *n. s.* or a * of the shoulders భుజములను యెగబెట్టుకోవడము.

Shrunk, shrungk, *past tense* of the verb To Shrink.

Shrunken, shrungkn, *past p*|| కుప్పించిన, ఈడచకోయిన, ముడుచుకొన్న, యెండిన. a * leaf యెండి ముడుచుకొన్న ఆకు. there were * with cold చలిచే ముడుచుకొని వుండినారు. his * hands and legs వాడి వూచకాళ్లు చేతులు.

To Shudder, shud'dĕr, *v. n.* వణుకుట, కంపించుట. he *ed with horror భయమువల్ల వణికినాడు. వాడి వొళ్లు జలదరించినది.

Shudder, shud'dĕr, *n. s.* వణుకు కంపము.

Shudderingly, *adj.* ఝల్లుమని. వడవడవణికి.

Shuffle, shuf'fle, *n. s.* the act of disordering things గందరగోళము చేయడము. a trick, an artifice మోసము, వంచన.

To Shuffle, shuf'fle, *v. n.* to mix కలుపుట. he *d the cards ఆడే కాకితాలను కలిపినాడు. she *d her feet అది ఆటలో అడుగు వేసినది. to * off విడిచిపెట్టుట. he did to * off (i. e. to evade) my demand నేను అడిగినదాన్ని యివ్వకుండా వులిమి పుచ్చడమునకై దీన్ని చేసినాడు. he *d off his shoes కాళ్ళ జోళ్ళను విడిచిపెట్టినాడు. when the snake *d off it's skin పాము కుసుము విడిచినప్పుడు.

To Shuffle, shuf'fle, *v. n.* to play mean tricks మోసముచేసుట, వంచనచేసుట, కుయుక్తులుచేసుట. she *d with her feet అది ఆటలో అడుగులు వేసినది.

Shuffler, shuf'flĕr, *n. s.* a cheat మోసగాడు, వంచకుడు. ప్రతారకుడు.

Shuffling, *n. s.* motion with the feet ఆటలో అడుగులు వేయడము. * the cards ఆడే కాకితములను కలపడము. trickery, roguery మోసము, వంచన, పితలాటకము.

Shuffling, *adj.* cheating మోసముచేసే, వంచనచేసే, * foot steps తారుమారుగా నడవడము.

Shufflingly, *adv.* with an irregular motion తారుమారుగా. with fraud మోసముగా, వంచనగా, పితలాటకముగా.

To Shun, shun, *v. a.* to avoid మానుట. తప్పించుట, వర్జించుట. he shunned the blow ఆ దెబ్బను తప్పించుకొన్నాడు. he went the other road to * the police పోలీసు వాండ్లను తప్పించుకోవడమునకై వేరే దారిన పోయినాడు. believing him a rogue she shunned him వాడు దొంగ అని వాడి తెరువుకు పోలేదు. women * adulterers ఆడవాండ్లు జారులను వర్జిస్తారు. they * wine సారాయిని వర్జిస్తారు. I have not shunned to declare the whole truth నిజస్థితి యావత్తు నేను చెప్పక మానలేదు.

To Shut, shut, *v. a.* మూసుట, వేసుట. * the door ఆ తలుపు వెయ్యి. he * the knife ఆ కత్తిని మడిచినాడు. he * his hand చేతిని ముడుచుకొన్నాడు. he * the purse ఆ సంచి మూతిని బిగ్గట్టినాడు. * your mouth నోరుమూయి. he * them in వాండ్లను లోగావేసి తలుపు మూసినాడు. he * them out వాండ్లను లోనికి రానియ్యకుండా తలుపు మూసుకొన్నాడు. he * his eyes to this truth వాడు చూచీచూడక వుండినాడు. ఉపేక్షగా వుండినాడు. he * up shop వాడు అంగడి విడిచిపెట్టినాడు, వర్తకమును చాలించుకొన్నాడు. he * up the shop అంగడి మూసినాడు. అంగడి యెత్తినాడు. they * up the road వాండ్లు ఆ దోవను మూసివేసినారు, కట్టివేసినారు. he * himself up యింట్లో కూర్చుండి తలుపు వేసుకొన్నాడు, దాచుకొన్నాడు. they * him up in a house వాణ్ని వొక యింట్లోవేసి మూసిపెట్టినారు.

To Shut, shut, *v. n.* మూసుకొనుట, ముకుళించుట. when the flowers * పుష్పములు ముకుళించుకొనేటప్పుడు. a knife that *s మడుపుకత్తి. this knife does not * యిది మడుపుకత్తి కాదు.

Shut, shut, *past p*|| closed మూసుకొన్న. ముకుళించిన. the door was * to, but was not locked ఆ తలుపు వూరికె మూసి వుండినదిగాని గడియవేయలేదు. the Turks keep their women * up తురకలు ఆడవాండ్లను రాణివాసములో వుంచుతారు. the heavens were * up వాన బిగ్గట్టినది.

Shutter, shut'tĕr, *n. s.* తలుపు, కిటికితలుపు the man was put on a * and carried home వాణ్ని

పోగ తలుపుమీద వేశి యింటికి యెత్తుకొని పోయి నారు.

Shuttle, shut'tle, *n. s.* a weaver's instrument to carry thread నాడె, వేమ, దీన్ని లాడి అని అంటారు.

Shuttle-cock, shut'tle-cock, *n. s.* రెక్కలబెండు, అనగా కలబంద చెట్టు ఆకారముగా వక్షి యీకలు దోపిన బెండుబిండు, దీన్ని దిగువపడకుండా పిల్ల కాయలు కోలుకర్రతో కట్టుతారు. రెక్కలబెండు ఆట అనవచ్చును. he is a mere * in his judgment వాడికి బుద్ధి నిలకడలేదు, చపలుడు. they made a mere * of him వాణ్ని పిచ్చివాణ్నిగా ఆడించినారు. he has made a mere * of the money ఆ రూకలను ఛిన్నాభిన్నము చేసినాడు.

Shy, shȳ, *adj.* జంకుగల, సంకోచముగల. the crow is impudent but the cuckoo is * కాకి గండా గుండిగాని కోకిల నిండా పిరికిది. one who is * సంకోచపడేవాడు. he was * జంకినాడు, సంకోచించినాడు. the females were * and withdrew ఆడవాండ్లు జంకి వెనక్కు పోయినారు. the child is * ఆ బిడ్డ యెవరి దగ్గరికీ పోదు. to fight * of (that is, to shun) మానుకొనుట, తప్పించుట, తొలగిపోవుట. they fought * of him వాణ్ని చూచి జంకి తొలిగిపోయినారు. he fought * of the police పోలీసువాండ్లకు జంకి తొలిగి పోయినాడు. See Joseph Andrews, Bk. 2. Chap 10, *ult*.

To Shy, shȳ, *v. n.* to start బెదరుట. his horse shied at a dog and threw him గుర్రము కుక్కను చూచి బెదిరి వాణ్ని కింద తోసినది.

Shyness, *n. s.* జంకు, సంకోచము.

Sibilant, sib'i-lant, *adj.* hissing ఊష్మమైన. the letters శషస are called * ఊష్మలు.

Sibyl, *n. s* a prophetess సోదె చెప్పేటిది. or old woman ముసలమ్మ.

Sibylline, *adj.* సోదె సంబంధమైన. the * books అల రుక్కులు.

Sicamore, sic'a-more, (See Sycamore.)

A Sica-rupee, *n. s.* సిక్కారూపాయి.

Sick, sick, *adj.* అస్వస్థముగావుండే, రోగముగావుండే నలుకువగావుండే. the * require the doctor రోగులకు వైద్యులు కావలెను. the * man రోగి, అస్వస్థుడు. he is * వాడు అస్వస్థముగా వున్నాడు. I am * of this business యీ పని అంటే నాకు చీదర. I am * of him వాడంటే నాకు అసహ్యము. he is * of life వాడికి ప్రాణముమీద విసికినది. * of love విరహతాపముగల. those who are * of the palsy చలి జ్వరముగల వాండ్లు. to be *; that is, to vomit కక్కుట, వమనముచేసుట. the child was * all over the cloth బిడ్డ ఆ గుడ్డ మీదంతా కక్కినది.

To Sicken, sickn, *v. a.* to disgust చీదరచేసుట, అసహ్యమును పుట్టించుట. his behaviour *ed me వాడి నడతవల్ల నాకు అసహ్యము వచ్చినది.

To Sicken, sickn, *v. n.* to fall into disease అస్వస్థపడుట. he caught the disease on the Sunday, he *ed on the Tuesday, and he died on the Wednesday ఆదివారమునాడు నలుకువ తగిలి లోగా అణిగివుండి మంగళవారము నాడు బయిట కనిపించి బుధవారమునాడు చచ్చినాడు.

Sickening, *p||* చీదరచేసే, అసహ్యమును కలగచేసే. a * smell వాంతివచ్చే కంపు. this is a * business ఇది అసహ్యమైన పని.

Sickening, *n. s.* రోత, అసహ్యము. this gave him a * యిందువల్ల వాడికి అసహ్యము వచ్చినది.

Sickish, *adj.* likely to vomit వాంతి వచ్చేటట్టు వుండే. I feel * నాకు వాంతివచ్చేటట్టు వున్నది.

Sickishness, *n. s.* nausea డోకు, వాంతివచ్చేటట్టుగా వుండడము.

Sickle, sick'le, *n. s.* కొడవలి. the corn is ripe for the * పంట కోతకు వచ్చినది.

Sicklied, *adj.* pale పాలిన, వివర్ణముగావుండే.

Sickliness, *n. s.* weakness, illness అస్వస్థము, మాద్యము, నలుకువ. from the * of the season ఇది రోగము తగిలే కాలము గనక.

Sickly, sick'ly, *adj.* weak, miserable దుర్బలముగా వుండే, అస్వస్థముగావుండే, నిస్త్రాణగావుండే. a * child నలుకువగావుండేపిల్ల. a * tree ఎదగ పెరిగే చెట్టు.

Sickness, sick'ness, *n. s.* వ్యాధి, రోగము, అస్వస్థత. during his * వాడు అస్వస్థపడి వుండేటప్పుడు.

Side, sīde, *n. s.* పక్క, పార్శ్వము, పక్షము, తట్టు, వైపు, వోర. on that * ఆ పక్కన. go on one * వారగాపో. on the * of the hill కొండపక్కన, కొండ అడుగున. on the north * ఉత్తరపు దిక్కున. * of a leaf, being one page పొరట a * of bacon అరపంది. * of a river, one bank

తీరము. a side-saddle పక్కజీని. అనగా ఆడ వాండ్లు యెక్కే గుర్రముమీద వేసే పల్లము. side-arms, that is, sword and pistols పార్శ్వగ ఆయుధములు, అనగా కత్తిపిస్తోలు. they spoke on his * అతని పక్షముగా మాట్లాడినారు. a witness on my * నా పక్షమైన సాక్షి. It is an error on the safe * తప్పు నా పక్షమే మెట్టుకు యిది కావడము శుభం, యిది అన్యాయము సరే మెట్టుకు యిందుచేత ఫలము కద్దు. గుడ్డిలో మెల్ల శ్రేష్ఠము. to lie on one * ఓరిగిల పండుకొనుట. God who was on my * నా పాలిటి దైవము. God is on their * దేవుడు వాండ్ల పక్షముగా వున్నాడు. youth is on his * వీడు వయసు వాడనేది వీడి యందు విశేషము. On both *s ఉభయత్ర యిరుగడల. on all *s నల్దిక్కుల. relations on the mother's * తల్లివంక వాండ్లు, మాతృవర్గము. from * to * యీ పక్కనుంచి ఆ పక్కదాకా. he nearly split his *s with laughing పక్కలు పగల నవ్వినాడు. In the Amaram the Sanscrit and the Telugu are printed * by * అమరములో సంస్కృతము వొక పక్క తెలుగు వొక పక్కగా అచ్చువేసినారు. In the line the soldiers stood * by * సిపాయీలు వరసగా నిలిచినారు. the books were placed * by * ఆ పుస్తకములను వరసగా పెట్టినారు. they were buried * by * వాండ్లిద్దరినిన్ని జోడుగా పూడ్చినారు.

To Side, side, *v. n.* పక్షమవుట. they *d with him అతని పక్షమైనారు.

Sideboard, side'bōrd, *n. s.* a sort of table ఒక విధమైన మేజ. a fine * of plate వెండి పాత్ర సామగ్రి.

Sided, *adj.* having sides పక్కలుగల. three * మూడుపక్కలుగల an eight * pillar యెనిమిది పట్టెలు గల స్తంభము. one * (that is,) partial పక్షపాతముగల.

Sideface, *n. s.* పక్కరూపుగా వుండే ముఖము. the * is like his father's but the full face is different పక్కన చూస్తే తండ్రి ముఖమువలె వున్నది, యెదట చూస్తే అట్లా లేదు.

Sidelong, side'long, *adv.* and *adj.* పక్క, వోర. * glances పక్కచూపులు. she looked at me * అది నన్ను కడకంట చూచినది.

Sidelook, *s. s.* ఓరచూపు, పక్కచూపు, పార్శ్వదృష్టి.

Sidereal, si-dē'rē-al, *adj.* నక్షత్ర సంబంధమైన.

Sidesman, sīdz'man, *n. s.* he who assists సహాయ పడేవాడు, ఆప్తుడు, హితుడు.

Sideview, *n. s* పక్కచూపు. the * of the house is not handsome పక్కనుంచి చూస్తే ఆ యిల్లు అందముగా వుండలేదు.

Sideways, side'wāz, *adv.* పక్కవాటుగా, వోరగా.

Side-wind, *n. s.* పక్కవాటుగా కొట్టేగాలి, కుయుక్తి, అడ్డదోవ.

To Sidle, sidle, *v. n.* పక్కవాటుగా పోవుట. the snake *s it's crest పాము పడగెను పక్కవాటుగా పెట్టుకొని పోతున్నది.

Siege, sēge, *n. s.* the act of surrounding a fort ముట్టడి. or attempt ప్రయత్నము.

Siesta, si-yes-ta, *n. s.* పగులు భోజనముచేసి నిద్ర పోవడము. he took a * పగట్లో నిద్ర పోయినాడు.

Sieve, sive, *n. s.* జల్లెడ, చాలిని. a kind of basket ఒక విధమైన గంప.

To Sift, sift, *v. a.* జల్లించుట, తూర్పారబెట్టుట, చేరుట, గాలించుట. or examine well చక్కగా పరిశోధించుట, బాగా విమర్శించుట.

Sifting, *n. s.* (trial) విమర్శ, పరిశోధన.

To Sigh, sī, *v. n.* నిట్టూర్పు విడుచుట, పెద్దవూపిరి విడుచుట. he *ed for it అది కావలెనని పెద్ద వూపిరులు విడుస్తూ వుండినాడు. he *ed for her return అదెప్పుడు రాబోతున్నదని పెద్ద వూపిరులు విడుస్తూ వుండినాడు. In London, and on the stage, this is pronounced *sithe* Lit. Pan. 1811: p. 687.

Sigh, sī, *n. s.* నిట్టూర్పు, పెద్దవూపిరి, ఉచ్ఛ్వాసము. she heaved a deep * అది వొక పెద్ద వూపిరి విడిచినది.

Sight, sīt, *n. s.* the sense of seeing దృష్టి. at first * చూడగానే. he has lost his * వాడికి దృష్టి తప్పినది. I have not had a * of him to-day నేను వాణ్ని చూడలేదు. as long as the ship was in * ఆ వాడ కండ్లబడుతూ వుండేదాకా. this happened in their * యిది వాండ్లకండ్లెదుట జరిగినది. in his * she is a beauty వాడి కంటికి అది అందము. I trust that you will give such a decision as may be right in the * of God తమ తీర్పు దైవసమ్మతిగా వుండవలసినది. In their * this is wrong వారి బుద్ధికి యిది తప్పు. teh

thieves kept out of his * దొంగలు అతనికి కంట్ల బడకుండా వుండినారు. చిక్కకుండా వుండినారు. this is out of all * superior to the other ఇది యెక్కడ అది యెక్కడ, దానికంటే యిది లకం తలు అధికము. when the bird went out of * in the sky ఆకాశములో పక్షికండ్లకు అగుపడ కుండా పొయ్యేటప్పటికి. or thing seen చూడబడ్డది. the marriage was a fine * ఆ పెండ్లి నిండా చూడ వేడుకగా వుండినది. or wonder చోద్యము, వింత. he visited the tigers and the pagodas and all the other *s పులులు గుళ్ళు యింకావుండే వేడుకలన్ని పోయి చూచినాడు. If you will come here I will show you a * యిక్కడికి వస్తే నీకు వొక వింత చూపిస్తాను. act of seeing or beholding చూడడము, దర్శించడము. will you favour me with a * of the letter? ఆ జాబును నాకు చూపిస్తావా. at last I caught * of him తుదకు వాణ్ని కనిపెట్టినాను. I lost * of it అది నాకు దాగినది, అది నాకు చిక్కలేదు. this is not to be lost * of ఇది వుపేక్ష చేయతగ్గదికాదు. you must not lose * of this దీన్ని నీవు వుపేక్ష చేయరాదు. I do not know him by * వాణ్ని చూస్తే ఫలాని వాడని నాకు తెలియదు. I know him by * వాణ్ని చూస్తే నాకు తెలుసును. prophetic or second * జ్ఞానదృష్టి. దివ్యదృష్టి. యోగదృష్టి. a bill payable at * దర్శనహుండి. వాయిదాలేని హుండి. a bill payable at ten days' * పది దినాల వాయిదా మీద చెల్లించేహుండి.

Sighted, *adj.* దృష్టిగల. far * దూరదృష్టిగల, సూక్ష్మబుద్ధిగల. short * దూరదృష్టిలేని. దురా లోచనలేని. అవివేకియైన.

Sightless, sīt'less, *adj.* blind అంధుడైన, గుడ్డిగా వుండే.

Sightly, sīt'ly, *adj.* handsome కంటికి యింపైన, సొగసైన, అందమైన.

Sigil, sik'il, *n. s.* a seal ముద్ర. ఇది మంత్రశాస్త్ర ములో వచ్చే వాక్యము.

Sign, sīn, *n. s.* సంజ్ఞ, గురుతు, చిహ్న, సైగ, జాడ, లక్షణము, ఆనవాలు, సూచన. there is no * of their coming వాండ్లు వచ్చే జాడ కానము. a favourable * or omen మంచి శకునము. a bad * అవలక్షణము, అపశకునము. he made a * for me to come నన్ను రమ్మని సైగ చేసినాడు. I took or understood his * వాడు చేసిన సైగను కనుక్కొన్నాను, తెలుసుకొన్నాను. *s of the zodiac రాసులు. while the sun was in the * Virgo సూర్యుడు కన్యరాశిలో వుండేటప్పుడు. the * manual రాజచేవ్రాలు. the * of an inn సత్రము వాకిట యిది సత్రమని తెలిసేటట్టుగా వొకపలక మీద వ్రాసిన గురుతు.

To Sign, sīn, *v. a.* చేవ్రాలుచేయుట. he *ed the paper ఆ కాకితములో చేవ్రాలు చేసినాడు. he *ed them with the cross వాండ్లకు సిలువ ముద్ర వేసినాడు. *ed Rama Chandra Rao రామచంద్ర రావు అని చేవ్రాలు చేసివున్నది.

Signal, sig'nal, *n. s.* జాడ, సైగ, లక్షణము, గురుతు. he fired a gun as a * సంజ్ఞగా వొకగుండు వేసి నాడు. when he came near the town they hoisted a * వాడు వూరిదగ్గిరికి వచ్చేటప్పటికి జెండా వేసినారు. his entrance was the * for a great uproar వాడు ప్రవేశించగానే దడదడలు అయినది. his coming was the * for their ruin వీడు రావడము వాండ్లకు చేటైనది. his entrance was the * for a general silence వాడు రాగానే అందరు నోరు మూసుకొన్నారు.

Signal, sig'nal, *adj.* principal, great ఘనమైన, గొప్ప, దొడ్డ. a * victory మహత్తైన జయము. a * discomfiture దెడ్డనాశనము.

To Signalize, sig'nal-īze, *v. a.* ప్రసిద్ధిపరచుట. he *d himself ప్రసిద్ధుడైనాడు, పేరెత్తినాడు.

Signally, sig'nal-ly, *adv.* ఘనముగా, విశేషముగా.

Signature, sig'na-türe, *n. s.* చేవ్రాలు. or Johnson's No. 2 లక్షణము, ఆనవాలు.

Signet, sig'net, *n. s* a seal ముద్ర, రాజముద్ర.

Significance, Significancy, sig-nif'i-can-sy, *n. s* force, energy, meaning స్వారస్యము, భావము. importance విశేషము, ముఖ్యము.

Significant, sig-nif'i-cant, *adj.* అర్థముగల. భావము గల. భావగర్భితమైన, సూచకమైన, భావసూచక మైన. important; momentous విశేషమైన, ముఖ్య మైన. he reviled them in a * manner వాండ్లకు తగిలేటట్టు తిట్టినాడు. he maintained a * silence వాడు నోరుతెరవకుండా వుండడములో యేమో విశేషము వున్నది.

Significantly, sig-nif'i-cant-ly, *adv.* భావసూచక ముగా, అభిప్రాయ సూచకముగా.

Signification, sig-ni-fi-cā'shon, *n. s.* meaning అర్థము, ఆశయము, అభిప్రాయము, భావము. a false or erroneous * అపార్థము.

Significative, sig-nif'i-ca-tive, *adj.* అర్థముగల, భావముగల.

Significatory, *n. s.* తెలియచేయడము. he wrote a letter * of his intentions వాడి అభిప్రాయము తెలియచేశేటట్టుగా వొక జాబును వ్రాశినాడు.

To Signify, sig'ni-fy, *v. a.* to declare by some token or sign సూచనగా తెలియచేసుట. to mean; to express అర్థమిచ్చుట, అర్థమవుట. this ague signifies fever యీ చలిని చూస్తే జ్వరానికి సూచక ముగా వున్నది. I will tell you what it signifies అందుకు అర్థమేమంటే, దాని అర్థము నీకు చెప్పుతాను. sometimes simply to declare తెలియ చేసుట, ఎరుకచేసుట. the word Achalam signifies a mountain అచల మంటే పర్వతమని అర్థమవు తున్నది. It does not * చింతలేదు, అక్కరలేదు, భయములేదు. It signifies nothing whether he comes or stays away వాడు వచ్చినా రాకున్నా చింతలేదు. It signifies nothing your putting yourself in a passion నీవు కోపముచేయడము వ్యర్థము. the rain signifies nothing: you must go వాన లక్ష్యము లేదు నీవు పోవలసినది. weeping signifies nothing యేడవడము నిష్ఫలము.

Signifying, *adj.* అర్థమయ్యే. Achalam * a mountain అచలము అనగా పర్వతము.

Signior, *n. s.* దొరగారు, సాహేబులవారు.

Signiory, sēn'yō-ry, *n. s.* dominion జమీందారి, జమీందారుడి యొక్క రాజ్యము.

Signor, *n.s.* దొరగారు, సాహేబులవారు. the Grand * or the Emperor of Constantinople కన్ స్టాంటు నోపిల్ అనే దేశముయొక్క చక్రవర్తి.

Signora, *n. s.* దొరసాని, నాయిక.

Signpost, sīn'pōst, *n. s.* గురుతు స్తంభము, అనగా సత్రము సారాయి అంగడి వీటి దోవలు తెలిసేటట్టు వ్రాసిన పలకలు తగిలించే స్తంభము.

Silence, sī'lence, *n. s.* మౌనము, నిశ్శబ్దము, చప్పుడు లేకుండా వుండడము. they kept * మాట్లాడ కుండా వుండినారు, నిశ్శబ్దముగా వుండినారు. I kept * నేను వొకటి అనలేదు, నేను నోరు తెరవ లేదు. at last he broke * తుదకు నోరు తెరచి నాడు, మాట్లాడినాడు. from the * of the town at night రాత్రిళ్ళు ఆ వూళ్ళో మాటుమణగి వుండ డమువల్ల. he obeyed in * యేమనకుండా వొప్పు కొన్నాడు. he passed by this objection in * ఈ ఆక్షేపణకు వొకటి ఉత్తరము చెప్పకుండా వూరికె పోనిచ్చినాడు, యీ ఆక్షేపణకు యేమి అన కుండా వూరికె వుండినాడు. * that speaks and eloquence of eyes మాటలులేని సంభాషణ, అనగా అభినయము. I wrote him four letters but he maintained a long * వాడికి నాలుగు జాబులు వ్రాసినప్పటికిన్ని వాడు ప్రత్యుత్తరము వ్రాయ లేదు. *! సద్దు.

To Silence, sī'lence, *v. a.* నోరు మూయించుట, నోరెత్తకుండా చేసుట. this *d his enemies యిందువల్ల వాడి శత్రువులు నోరెత్త లేకుండా వుండినారు. he *d them వాండ్ల నోరు మూయించి నాడు, వాండ్లను నోరెత్తకుండా చేసినాడు. he *d their objections వాండ్ల ఆక్షేపణలను అణిచి వేసి నాడు.

Silent, sī'lent, *adj.* నోరెత్తని, మాట్లాడని, మౌన ముగావుండే. he is a very * man వాడు యెక్కువ మాట్లాడేవాడు కాడు a * meeting నిశబ్దముగా వుండే సభ. I spoke to him but he was * about this వాడితో మాట్లాడితే యిందున గురించి వాడే మిన్నా అనలేదు. the * forest నిశబ్దముగా వుండే అడివి. a * consonant అర్ధాక్షరము. as in the words అవశాత్, కస్మిన్, పృథక్.

Silently, sī'lent-ly, *adv.* without speaking మౌన ముగా, మాట్లాడకుండా, నోరెత్తక, ఊరికె, నిశ్శబ్ద ముగా. she * looked at me మాట్లాడకుండా వూరికె అది నన్ను చూచినది. he * submitted నోరెత్తకుండా వొప్పుకున్నాడు.

Silk, silk, *n. s.* పట్టు. raw * or floss పదకని పట్టు soft as * మిక్కిలిమన్నని. the Musulmans are forbidden to wear * పట్టు వస్త్రము కట్టుకోవడము తురకలకు నిషేధము. * thread పట్టునూలు. the * cotten tree శాల్మలివృక్షము, బూరగచెట్టు.

Silken, silkn, *adj.* made of silk పట్టు. a * vest పట్టువస్త్రము. her * fingers దాని మెత్తనివేళ్ళు. మృదువైన వేళ్ళు. the * threads which are made by the spider సాలెపురుగుచేసే మన్నని పోగులు.

Silkworm, silk'wurm, *n. s.* పట్టునూలు పురుగు,

దీన్ని పసిరికాయ పురుగు అంటారు.

Silky, silk'y, *adj.* soft, fine మృదువైన, మెత్తని.

Sill, sill, *n. s.* the timber or stone at the foot of a door గడప, ద్వారబంధముయొక్క అడుగుపెట్టె పొడికట్టు. the lintel and the * ఉత్తరాసులు.

Sillabub, sil'la-bub, *n. s.* a liquor made of milk and wine or cider పాలుతో కలిపిన వైను సారాయి.

Silliness, sil'li-ness, *n. s.* అవివేకము, పిచ్చితనము, వెర్రితనము, వెంగళితనము.

Silly, sil'ly, *adj.* అవివేకియైన, పిచ్చి, వెర్రి, వెంగళి యైన.

Silt, silt, *n. s.* mud, slime బురద, అడుసు రొంపి.

To Silt, silt, *v. n.* or become filled with silt రొంపియవుట, అడుసవుట. the river *ed యేరంతా యేక బురద అయినది. a silting process took place in the river i. e. it became full of mud యేరంతా యేకబురదగా వుండినది.

Silvan, sil'van, *adj.* See Sylvan.

Silver, sil'vĕr, *n. s.* వెండి, రజితము, రూప్యము. or money రూకలు, రొక్కము. German * వెండి వలె వుండే వొక లోహము, కృత్రిమ రజితము.

Silver, sil'vĕr, *adj.* made of silver వెండి, వెండితో చేసిన. a * chain వెండిగొలుసు. the * moon వెలుగుతూవుండే చంద్రుడు, ప్రకాశిస్తూ వుండే చంద్రుడు. his * tresses నెరిసిన వెంట్రుకలు. her * voice దాని మధురస్వనము. * paper ఉల్లిపొర వంటి సన్నకాకితము. a * fish వెండివలె మెరిసే చేప. దీన్ని పాశీనము, తేడిచేప అంటారు. the * age ద్వాపర యుగము. the * stream తళతళమని మెరిసేయేరు.

To Silver, sil'vĕr, *v. a.* వెండి ములామా చేయుట, రసము వేయుట. he *ed the glass ఆ అద్దానికి రసము వేసినాడు. when age *ed his head ముదిమిచేత వాడితల నెరిసినప్పుడు.

Silvered, *adj* వెండిములామా చేసిన, నెరిసిన.

Silversmith, sil'vĕr-smith, *n. s.* కంసాలివాడు, రజితకారుడు.

Silvery, sil'vĕr-y, *adj.* white, brilliant తెల్లని, ప్రకాశమానమైన. her * voice దాని మధుర స్వనము. the * light of the moon పండు వెన్నెల.

Simar, si-măr', *n. s.* a robe కోక.

Similar, sim'i-lar, *adj.* సమానమైన, సరియైన, ఈడైన, వంటి. there is a house * to this one దీనివంటి యిల్లు వొకటి వున్నది. * to it అటువంటి. * to this యిటువంటి, దీనికి తుల్యమైనది.

Similarity, sim-i-lar'i-ty, *n. s.* సాదృశ్యము, సామ్యము, పోలిక. from the * of these two houses యీ రెండు యిండ్లు వొకటే మాదిరిగా వుండుటవల్ల. from the * of their faces వాండ్ల ముఖాలు వొకటేపోలికగా వున్నందున.

Simile, sim'i-lé, *n. s.* ఉపమానము, ఉపమ. he fell upon them like a tiger వాండ్లమీద పెద్దపులివలె పడ్డాడు. ఈ వాక్యములో like a tiger పులివలె అనేమాట ఉపమాన మవుతున్నది.

Similitude, si-mil'i-túde, *n. s.* likeness; resemblance ఉపమ, ఉపమానము, పోలిక, దృష్టాంతము. Vema. 2. 7. యిచ్చువానివద్ద నీనివాడుండిన చచ్చుగాని యీవి సాగనీడు, కల్పతరువుకింద గచ్చ చెట్టున్నట్టు. ఈ పద్యములో కల్పతరువుకింద అనే వాక్యము similitude అనగా ఉపమానము.

To Simmer, sim'mĕr, *v. n.* to boil gently; to boil with a gentle hissing తిన్నగా కాగుట, తుక తుకమని వుడుకుట. Johnson shews that this is the same as Simper; and Swift uses it thus; Wks. XI. 856.

Simoniac, *n. s.* one who buys or sells preferment in the church పాదిరి వుద్యోగమును క్రయవిక్రయములు చేసేవాడు.

Simony, sim'on-y, *n. s.* the crime of buying or selling church preferment పాదిరి వుద్యోగమును క్రయవిక్రయములు చేసేపాపము. he was guilty of * పాదిరి వుద్యోగమును క్రయవిక్రయములు చేసిన నేరస్థుడైనాడు.

Simoom, *n. s.* అరబ్బీదేశములో కొట్టే చెడ్డ వడ గాడ్పు. దీనివల్ల నిండా జీవచ్ఛేద మవుతున్నది.

To Simper, sim'pĕr, *v. n.* to smile; generally to smile foolishly చిరునవ్వు నవ్వుట.

Simper, sim'pĕr, *n. s.* చిరినవ్వు. Same as Simmer: See Johnson's remark on this.

Simpering, *adj.* చిరినవ్వునవ్వే.

Simple, sim'ple, *adj.* plain, without art సరళమైన సాధువైన, నిష్కపటియైన, వట్టి, ఉత్త. they drink * water వాండ్లు వుత్తనీళ్లు తాగుతారు. he ate * food వాడు వట్టి అన్నము తిన్నాడు. the

letter was written, in a * style ఆ జాబు సరళముగా వ్రాయబడ్డది. a * believer మూఢభక్తుడు. a * hearted man నిష్కపటి, సరళమైనవాడు. a * loan చెయిబదులుగా తీసుకొన్న అప్పు. the * sense సరళమైన అర్థము, సహజమైన అర్థము. stupid, foolish, silly పిచ్చి, బేల, వెర్రి. you were very * to do this నీవు పిచ్చిపట్టి యీ పని చేసినావు. you were very * to believe him పిచ్చిపట్టి వాడు చెప్పినదాన్ని నీవు నమ్మినావు. a * fellow పిచ్చివాడు. as I was a * woman he deceived me నేను యేమీ యెరగని బేలను గనుక నన్ను మోసము చేసినాడు. a * maid ముగ్ధ, ముగ్ధరాలు. copper is a * metal but brass is a compound metal రాగి స్వయంభూలోహము గాని యిత్తడి కొన్నిలోహములు కలిసి అయిన లోహము. he held the lands in fee * ఆ నేలకు స్వతంత్రుడుగా వుండినాడు.

Simpleness, *n. s.* సరళత. from the * of this rule యీ సూత్రము సరళమైనది గనక, చిక్కులేనిది గనక.

Simples, *n. s.* తోటకూరలు, ఓషధులు.

Simpleton, sim'ple-ton, *n. s.* a fool తెలివిమాలిన వాడు. అవివేకి.

Simplicity, sim-plič'i-ty, *n. s.* నిష్కాపట్యము, మూఢత్వము, సరళత. in her * she believed him వాడు చెప్పినదాన్ని పిచ్చిపట్టి నమ్మినది. from the * of diet వాండ్లు పట్టుకూడు తింటారుగనక. from the * of his style వాడిది సరళమైన పాకముగనక.

Simplify, sim'pli-fȳ; *v. a.* to render plain తేటపరుచుట, విశదపరుచుట.

Simply, sim'ply, *adv.* without art నిష్కపటముగా, మాయలులేక. this is * ruin ఇది వుత్త నష్టము. foolishly బేలగా, వెర్రిగా, పిచ్చిగా, అవివేకముగా. without addition కేవలము, విశేషములు లేకుండా. he told me * the truth వాడు చెప్పినది నిజమేగాని మరేమిలేదు. merely పూరికె. I * want this నాకు యిదే కావలసినది. solely మాత్రము. naturally సహజముగా.

Simultaneous, sim-ul-tān'yus, *adj.* acting together; existing at the same time ఏకకాలమందే జరిగిన, సంభవించిన, సమకాలీనమైన, కూడా జరిగిన, కూడా కలిగిన, యౌగపద్యమైన. there were two * decisions regarding this in two separate courts యిదే సంగతిని గురించి ప్రత్యేకముగా రెండు కోర్టులలో యేకకాలమందు రెండు తీర్పులు అయినవి. by one * effort they succeeded ఉభయులు యేకకాలమందు చేసిన వొకటే ప్రయత్నమువల్ల సాధించినారు. his arrival was * with mine వాడు నేను యేకకాలమందు వచ్చి చేరినాము.

Simultaneously, *adv.* ఏకకాలమందు, యౌగపద్యేన. we arrived * with him వాడు మేము యేకకాలమందువచ్చి చేరినాము. he is * a master and a servant అప్పట్లో తానే యజమానుడుగానున్ను తానే బంటుగానున్ను వుండినాడు. he was * praised and blamed వాడికి దూషణ భూషణలు కూడా యేకకాలమందే కలిగి వుండినవి. the crocodile is * a fish and a quadruped మొసలి జలజంతువుగానున్ను చతుష్పాజ్జంతువుగానున్ను వున్నది. how can you be * a friend and a foe? శత్రువుగా నున్ను మిత్రుడుగా నున్ను కూడా యెట్లా వుండగలవు. he was * poor and rich వాడు యేకకాలమందే దరిద్రుడుగానున్ను మహారాజుగా నున్ను కూడా వుండినాడు. he studied Telugu and Tamil * తెలుగు అరవము కూడా యేకకాలమందే చదివినాడు.

Simultaneousness, *n. s.* ఏకకాలమందు సంభవించడము. from the * of their arrival వాండ్లిద్దరు వొక ముహూర్తమునందు వచ్చి చేరినారు గనక.

Sin, sin, *n. s.* పాపము, దోషము, తప్పు, I John III. 4. పాపం A†. The original sense is తప్పు. For the Hebrew word '*hatta*' is interpreted 'frustrari, carere.'

To Sin, sin, *v. n.* పాపముచేసుట, తప్పుట.

Sinapism, *n.s.* నూరి గుడ్డకు పట్టించిన ఆవాలపిష్టము, దీన్ని పొక్కడమునకై వేస్తారు.

Since, since, *adv. conj.* 'because that' గనక, కాబట్టి. * they are my relations వాండ్లు నా చుట్టాలు గనక. * he consented అతడు సమ్మతించినందున, అతడు సమ్మతించిన నాటనుంచి. * these things are so ఇట్లా వున్నవి గనక, కాబట్టి. he arrived a year * సంవత్సరము కిందట వచ్చినాడు. he arrived ten years * పదియేండ్లకు ముందర వచ్చినాడు, వాడు వచ్చి పది సంవత్సరము లాయెను. I told him long * వాడికి కాగా దినాల కిందటనే

చెప్పినాను. ten days * పదిదినములు కిందట, పది దినముల ముందర. I have not been there * నాటినుంచి నేను అక్కడికి పోలేదు. a few days * or not long * కొన్నాళ్ళనుంచి. how long * ? యెన్నాళ్ళనుంచి. ever * you have been here నీవిక్కడికి వచ్చినప్పటినుంచి. ever * నాటనుంచి. he has never come here * నాటినుంచి వాడు రానేలేదు.

Since, since, *prep.* నుంచి, మొదలు, మొదలుకొని. I have not seen him * his marriage పెండ్లి అయిన నాటినుంచి వాణ్ని నేను చూడలేదు. * last month పోయిన నెల మొదలుకొని.

Sincere, sin-cēre', *adj.* అచ్చమైన, మంచి, నిష్కపటమైన, నిష్కళంకమైన, మనఃపూర్వకమైన, సద్భావముగల, నరళమైన (A† in Phil. I. 10.) he is a * friend వాడు నిజమైన స్నేహితుడు. a * heart సద్భావము. he said this but he was not * వాడు అట్లా అన్నాడుగాని మనఃపూర్వకముగా చెప్పినదికాదు.

Sincerely, sin-cēre'ly, *adv.* నిజముగా, నిష్కపటముగా, సద్భావముగా, త్రికరణశుద్ధిగా.

Sincereness, Sincerity, sin-cer'i-ty, *n. s.* త్రికరణశుద్ధి, నిజము, నిష్కపటము, సద్భావము. I Cor. V. 8. సరళత. A†. his * is judged by his acts వాడి నడతవల్ల వాడి నిజము తెలుస్తున్నది, వాడి సద్భావము తెలుస్తున్నది.

Sine, sīne, *n. s.* In Mathematics a right sine ద్విజ్య, త్రాంతిజ్యా, శుద్ధకోటి.

Sinecure, sī'ne-cūre, *n. s.* a paid employment without duty పనిలేకుండా జీతము తీసుకొని వుండే వుద్యోగము. he enjoyed a * పని యేమిన్ని లేకుండా జీతము తీసుకొని తింటూవుండినాడు. you will find the business a * ఆ వుద్యోగములో చేయవలసినవని యేమిన్నిలేదు జీతము మాత్రము వచ్చును. he was ill for three months and his horses enjoyed a * వాడు మూడు నెలలు వొళ్లు కుదురు లేకుండా పడి వుండినాడు గనక వాడి గుర్రాలు పనిలేక వూరికే తింటూ వుండినవి.

Sine-die, *adv.* without a fixed date ఇట్టి దినమని నిర్ణయము లేకుండా. the Court was adjourned * ఫలానివాడు మళ్లీ కూడేదనే నిర్ణయము లేకుండా సభ కలిసిపోయినది.

Sine-qua-non, *n. s.* that which is necessary or requisite ముఖ్యము. the teachers in the College must know English, this is a * కాలేజీలో వుండే మునిషీలకు ఇంగ్లీషు తెలిసి వుండవలసినది, యిది ముఖ్యము.

Sinew, sin'ū, *n. s.* నరము, నాడి, సిరా the back * of the neck మెడతీవులు, మెడనరములు. or strength బలము, త్రాణ, సామర్థ్యము. money is the *s of war యుద్ధమునకు రూకలు జీవాతువు. the *s of war are wanting దుడ్డులేదు, రూకలు లేవు.

Sinew-shrunk, *adj.* కుష్కించిన, బక్కచిక్కిన.

Sinewy, sin'ū-y, *adj.* నరములుగల, ధాతుపుష్టిగల, బలిష్ఠమైన.

Sinful, sin'fŭl, *adj.* పాపమైన, పాపిష్ఠియైన.

Sinfully, sin'fŭl-ly, *adv.* పాపముగా.

Sinfulness, *n. s.* అపవిత్రత, పాపిష్ఠితనము, పాపిత్వము.

To Sing, sing, *v. n.* పాడుట, గానముచేసుట. as birds or crickets కూయుట. I heard the crickets singing యిలకోళ్ళు కూస్తూవుండగా విన్నాను. the kettle was singing on the hearth పొయిమీద కుండ తుకతుకమని వుడుకుతూ వుండినది. to * out (or roar, shout) కేకలువేసుట, బొబ్బలుపెట్టుట. to * small i. e. to submit or be timid హీనస్వరమువుట. అనగా కుంగిపోవుట, దీనత్వమును పొందుట. a singing bird సుస్వరముగల పక్షి.

To Sing, sing, *v. a.* కొనియాడుట, వర్ణించుట. they sang his praise వాణ్ని కొనియాడినారు, శ్లాఘించినారు. he sang her beauty దాని అందమును వర్ణించినాడు.

To Singe, singe, *v. a.* to scorch; to burn slightly or superficially నిప్పున కాల్చుట. they *d the pig పందిని చంపి దానిమీది వెంట్రుకలు పోయేట్టుగా నిప్పున కాల్చినారు, లేక వుడుకునీళ్ళు పోసినారు. they *d the sheep మేకపోతులమీది వెంట్రుకలు పొయ్యేటట్టు నిప్పున కాల్చినారు.

Singed, *adj.* కాలిన, కమిలిన. his hands were * నిప్పు తగిలి వాడి చేతులు కొంచెము కమిలినవి.

Singer, sing'er, *n. s.* he or she that sings పాడేవాడు, గాయకుడు, పాడేటిది.

Singing, *n. s.* గానము, సంగీతము. a * master సంగీతము చెప్పేవాడు.

Single, sing'gle, *adj.* ఒంటి, ఒక. a man with a

* eye; that is, a faithful simple good man సత్పురుషుడు, నిష్కపటి. at a * blow he cut the snake in half వొకదెబ్బన ఆ పామును రెండు తునకలుగా చేసినాడు. he who learns a lesson at a * reading ఏకసంతగ్రాహి. he has not a * horse వాడికి వొక గుర్రమైనా లేదు. not a * man went there అక్కడికి వొకడున్ను పోలేదు. he came not a * time వాడు వొకమారైనా రాలేదు. a * hearted man నిష్కపటియైనవాడు. or not married పెండ్లి కాని. his sister is a * woman వాడి తోడబుట్టిన దానికి పెండ్లి కాలేదు. * combat వొకడితో వొకడు కత్తులు దూసుకొనిచేసే జగడము, ద్వంద్వయుద్ధము. Vāli met Sugriva in * combat వాలిసుగ్రీవులు వొంటిగాండ్లు యుద్ధము చేసినారు. he has a * diamond worth ten thousand rupees వొకటే వజ్రము పదివేల రూపాయలు వెలచేసేది వానివద్ద వున్నది.

Single-handed, *adj.* అసహాయుడై.

To Single out, *v. a.* that is, to choose, select, pick out యేర్పరచుట. he *d out one sword వెయ్యింటికి వొకటిగా వొకకత్తిని యేర్పరచి యెత్తుకొన్నాడు.

Singleness, *n. s.* ఒంటితనము. * of heart నిష్కాపట్యము. from the * of his views వాడు నిష్కపటి గనక.

Singlestick, *n. s.* కట్టెలు తీసుకొనిచేసే సాము. they played at *s కట్టెలు తీసుకొని సాము చేసినారు.

Singly, sing'gly, *adv.* ఒంటిరిగా, ఏకాకిగా. ఏకముగా. he is * bent upon this వాడికి యిది వొకటే ధ్యానము.

Singular, sing'gū-lar, *adj.* particular, remarkable అద్వితీయమైన, అసమానమైన, విశేషమైన, విపరీతమైన, వింతైన. by the * goodness of God దేవునియొక్క విశేష కటాక్షముచేత. from her * beauty దాని అద్వితీయమైన సౌందర్యమువల్ల. he is a very * man వాడు నిండా విపరీతుడు, విచిత్రమైన మనిషి. in Grammar the * number ఏకవచనము.

Singularity, sing-gū-lar'i-ty, *n. s.* particularity, oddness అతిశయము, విశేషము, విపరీతము, విచిత్రము, వింత. there is a * in this bird యీ పక్షిలో వొక విశేషము వున్నది. from the * of his dress వాడిది వింత వుడుపులు గనక.

Singularly, sing'gū-lar-ly, *adv.* అతిశయముగా, విశేషముగా. a girl who is * beautiful అతి సుందరవతి.

Sinister, sin'is-tĕr, *adj.* on the left hand ఎడమ చేతి, అపసవ్యమైన. unlucky, unfortunate కాని, దుష్ట, చెడ్డ. his being delirious in the fever is a * symptom జ్వరములో చిత్తభ్రమగా వుండడము వొక దుర్లక్షణము. he gave me a * look నన్ను క్రూరముగా చూచినాడు.

To Sink, singk, *v. n.* మునుగుట, ముణిగిపోవుట. when the river sunk యేట్లో నీళ్ళు తీసిపోయినప్పుడు. his pulse is sinking వాడి ధాతువు అణిగిపోతున్నది, వెనక్కుతీస్తున్నది. his heart sunk వాడి మనసు కుంగిపోయినది. the tree sunk into the water ఆ చెట్టు నీళ్ళలో ముణిగిపోయినది. here the earth sunk యిక్కడభూమి కుంగినది. here the earth *s యిక్కడ భూమి పల్లముగా వున్నది. as price తగ్గుట. the price of rice has sunk బియ్యము వెలతగ్గినది. this paper *s, that is the ink *s in this paper యీ కాకితము పూరుతున్నది. he sunk down కూలినాడు, పడ్డాడు. she sunk in sleep అది నిద్రపోయినది. the stone sunk in the water ఆ రాయి నీళ్ళలో ముణిగిపోయినది, అడుక్కుపోయినది. these words sunk into his mind యీ మాటలు వాడి మనసులో నాటినవి. she sunk upon her knees మోకారించినది, మోకారించుకొని పడ్డది, మండివేసుకొన్నది, మండివేసుకొని పడ్డది. sunken eyes గుంటకండ్లు.

To Sink, singk, *v.a.* to put under water ముంచుట, ముంచివేసుట. to depress కుంగగొట్టుట. this news sunk his heart యీ సమాచారము వాడి మనసును కుంగగొట్టినది. there was a great abundance of rice and this sunk the price బియ్యము విస్తారముగా వచ్చినందున నయమైనది. in his account he sunk the interest వాడి లెక్కలో వడ్డిని దాచినాడు. to * a well బావి తవ్వుట.

Sink, singk, *n. s.* జలదారి, మురికినీళ్ళు నిలిచేతొట్టి. this street is a * of wickedness యీ వీధి దుమార్గులకు ఆలయము, పుట్టిల్లు. a theatre is a * of all profaneness and debauchery (Wesley 7. 84.) వొక నాటకశాల పాపమునకున్ను పోకిరితనమునకున్ను పుట్టినిల్లుగా వున్నది. Benares is described as a regular * of iniquity కాశీ పతి

ప్కారముగా పాపమునకు పుట్టినిల్లని అంటారు.

Sinking, *n. s.* మునిగిపోవడము, కుంగిపోవడము, తగ్గడము.

Sinless, sin'less, *adj.* పాపవిహీనమైన, నిర్దోషమైన. in * infancy నిష్కల్మషమైన బాల్యములో.

Sinlessness, *n. s.* నిర్దోషత్వము, పాపరాహిత్యము, పవిత్రత.

Sinner, sin'nĕr, *n. s.* పాపి, పాపాత్ముడు, దుర్మార్గుడు (పాపి A†.)

Sinoffering, sin'of-fĕr-ing, *n. s.* పాపప్రాయశ్చిత్త బలి, అపరాధఘ్నబలి. Psal. XL. 6. (Sanscrit metrical version.)

Sinuosity, *n. s.* వంకర టొంకర.

Sinuous, sin'ū-us, *adj.* bending in and out వంకర టొంకరగా వుండే.

Sinus, sī'nus, *n. s.* an opening, a hollow బొంద, సందు, రంధ్రము, బిలక.

To Sip, sip, *v. a.* కొంచెము కొంచెముగా తాగుట. the bee that *s honey from the flower పువ్వులోనుంచి తేనెను కొంచెము కొంచెముగా పోట్లోకి తీసుకొనే తేనె యీగ.

Sip, sip, *n. s.* గుక్కెడు.

Siphon, sī'fon, *n. s.* నీళ్ళను యీడవడానకై చేసి వుండే వొక యంత్రము.

Sippet, sip'pet, *n. s.* a small bit of bread రొట్టె ముక్క.

Sipping, *n. s.* కొంచెము కొంచెముగా తాగడము, ఆచమనము.

Sir, sĕr, *n. s.* అయ్యా. he is gone * వెళ్ళినారండి. he is come * వచ్చినాడయ్యా. as Mighty * మహా రాజా. Sirs అయ్యలారా. as a word of scorn ఒరే. వోయి. take care *, or I shall punish you చూడరా నీకు శిక్ష చేస్తాను. The king addresses his noblemen as My lords; they address him as Sir, or your majesty అయ్యా అని అంటారు.

Sircar, *n. s.* (Indian word for Government సర్కారు, దివాణము. (Bengal word for an accountant) లెక్కలు వ్రాసేవాడు.

Sire, sīre. *n. s.* a father తండ్రి. do you know this horse's * ? యీ గుర్రము యే గుర్రానికి పుట్టినదో నీకు తెలుసా. he is the * of the poets యీయన కవుల పితామహుడు. his royal * యీయన యొక్క తండ్రియైన రాజు. grand * తాత. great grand * ముత్తాత. మరిన్ని రాజు వారిదగ్గిర మనవి చేయడములో Sir అనకుండా Sire అంటారు.

Siren, sī'ren, *n. s.* a goddess who enticed men by singing, and devoured them; any mischievous alluring woman కవికల్పిత రాక్షసి గణ విశేషము. నిండా యింపుగా పాడడముచేత మనుష్యులను ఆకర్షించి మింగేటిది, దీన్ని మోహిని అన వచ్చును. his wife is a perfect * వాడి పెండ్లాము దివ్యముగా పాడేటిది. he listened to the * song మోహముగ్ధుడై చెడిపోయినాడు.

Sirius, sir'i-us, *n. s.* the dog-star అగ్నినక్షత్రము, దీన్ని కర్తెర అంటారు. now the * rages యిప్పుడు యెండలు ముదురుతున్నవి.

Sirloin, sĕr'lōin, *n. s.* the loin of beef రొండి, గొడ్డు యొక్క రొండి.

Sirname, *n. s.* the family name యింటి పేరు.

Sirocco, si-roc'cō, *n. s.* the south-east or Syrian wind వడగాడ్పు, అత్యుష్ణమైనగాలి, జంతువులు మడిసిపడే గాలి.

Sirop, Sirup, sĕr'up, or **Syrup,** *n. s.* చిక్కనిపానకము.

Sirrah, sar'ra, *n. s.* a term of reproach or contempt ఒరే. go along * పోరా ఒరే.

Siskin, *n. s.* a bird; the green finch పక్షి విశేషము.

Sissoo, *n. s.* (an Indian word, a kind of wood) ఇరుగుడుమాను.

Sister, sis'tĕr, *n. s.* తోడబుట్టినది, సహోదరి. elder * అక్క, అప్ప younger * చెల్లెలు. *s both elder and younger అక్కచెల్లెండ్లు. husband's * ఆడబిడ్డ. wife's * మరదలు. father's * మేనత్త. * in-law వదినె. joint * in-law తోడికోడలు. Mother's younger *' పినతల్లి. Mother's elder * పెత్తల్లి. these two ships are *s or they are * vessels యీ రెండు వాడలు వొకచోటనే చేయబడ్డవి. Canarese and Telugu are * languages కన్నడి తెలుగు యీ రెండు అక్కచెల్లెండ్లుగా వుండే భాషలు.

Sis'erhood, sis'tĕr-hŭd, *n. s.* a number of women of the same order స్త్రీలు. the holy * సన్యసించిన స్త్రీలు, కొత్తెమ్మలు. the frail * భోగముకాండ్లు, జారిలు.

Sisterly, sis'tĕr-ly, *adj.* సహోదర న్యాయమైన.

she treated them with * kindness వాండ్లను తోడబుట్టిన వాండ్లుగా విచారించినది.

Sistrum, *n. s.* శస్త్రము.

To Sit, sit. *v. n.* కూర్చుండుట. the court sat సభ కూడినది. this bird *s for ten days యీ పక్షి గుడ్లను పది దినాలు పొదుగుతున్నది. in what quarter does the wind * గాలియే తట్టునుంచి వస్తున్నది, యే గాలి వస్తున్నది. * down కూర్చో. they made him * down కూర్చుండబెట్టినారు. when the enemy sat down before the town శత్రువులు పట్నాన్ని ముట్టడి వేసుకొన్నప్పుడు. when the wind *s fair మంచిగాలి తిరిగినప్పుడు. to * on the hams గొంతు కూర్చుండుట. they sat up all night రాత్రి అంతా పండుకోలేదు. she sat up in bed అది పడకలోనుంచి లేచి కూర్చుండి వుండినది. while he spoke I was sitting upon thorns lest he should discover me వాడు మాట్లాడుతూ వుండగా నన్ను కనుక్కొంటాడని నేను పిడికట ప్రాణములు పెట్టుకొని వుంటిని. the medicine did not * upon his stomach ఆ మందు వాడి కడుపులో యుండలేదు. he that sitteth upon the throne సింహాసనాసీనుడై నవాడు.

To Sit, sit, *v. a.* కూర్చుండబెట్టుట. she *s the horse very well అది గుర్రపు సవారి బాగా చేస్తున్నది.

Site, site, *n. s.* చోటు, స్థలము, ఇల్లువుండేచోటు. the * of the house is high ఆ యిల్లువుండేచోటు మిట్టగా వున్నది. the * on which the camp stood దండువిడిసి వుండినచోటు. the * of a house in Madras is usually called నివేశనము.

Sith, sith, *n. s.* అనగా since, ఇది ప్రాచీన శబ్దము. This is used in the table of contents Rom. 5.

Sithe, sithe, or Scythe, *n.s* పైరులో గడ్డికోసే వొక విధమైన పెద్ద కొడవలి.

Sitter, *n. s.* కూర్చున్నవాడు, అనగా తన్ను చూచి చిత్రములో వ్రాయడానకై చిత్రకారుని యెదట కూర్చున్నవాడు. the * upon the mountain, పర్వతాసీనుడు. a bird that broods గుడ్లను పొదుగుతూ వుండే పక్షి.

Sitting, sit'ting, *n. s.* కూర్చోవడము, కూడడము. the court was employed on this business during three *s మూడు దినములు విచారించినారు. he finished my portrait in three *s మూడు దినములు నన్ను కూర్చుండబెట్టుకొని చూచినా పటము వ్రాసి తీర్చినాడు. he finished the poem at one * ఆ కావ్యమును వొకదినములోనే కడ వెళ్ళ చెప్పి తేల్చినాడు.

Situated, *adj.* ఉండే. a town * on a hill పర్వతము మీదవుండే వూరు. ground * near a village వూరితో చేరినట్టువుండే భూమి.

Situation, sit-u-a'shon, *n. s.* స్థలము, స్థానము, చోటు. from the * of this town it is very cold యీవూరువుండే సన్నివేశమువల్ల నిండాచలిగా వున్నది. state, condition స్థితి, గతి, అవస్థ. he is in a miserable * దుర్దశలో వున్నాడు. he is in a very strange * వాడు విచిత్రమైన దశలో వున్నాడు, వాడు విచిత్రమైన అవస్థలో వున్నాడు. a rural * అడవి ప్రదేశము. a * or employment ఉద్యోగము, వృత్తి, వ్యాపారము. he filled the * of a teacher వాడికి వుపాధ్యాయుల వుద్యోగము అయినది. they are in the relative *s of master and servant వాండ్లు స్వామిభృత్యన్యాయముగా వున్నారు.

Six, six, *n. s.* ఆరు. during * days of the week they work at this ఆది వారము తప్ప కడమ ఆరు దినాలు యీ పనిలో వుంటారు. a coach and six ఆరు గుర్రముల బండి. the business is all at sixes and sevens (Shakespeare, Johnson) అపని ఆరు మూడు తెరువులయి పోయినది. * and * pence అనగా. * shillings and a half ఆరున్నర షిల్లింగు.

Sixpence, six'pence, *n. s.* అనగా అరషిల్లింగు, దీన్ని నాలు రూపాయి అనవచ్చును. the taking of a * more than the just and known salary of your employment, under any pretence whatever, is corruption (Chesterfield.) ఒక కాసైనా.

Sixscore, *n. s* ఆరు యిరువైలు, అనగా నూట యిరవై.

Sixteen, six'tēn, *adj.* పదహారు, షోడశము. * attacked him వాడిమీద పదహారుమంది వచ్చారు.

Sixteenth, *adj.* పదహారో. one * of a rupee అణా, వీసము రూపాయి. one * వీసము. he arrived on the * పదహారో తేది వచ్చి చేరినాడు.

Sixth, sixth, *adj.* ఆరో. he arrived on the * ఆరో తేది వచ్చిచేరినాడు.

Sixthly, sixth'ly, *adv.* ఆరోది.

Sixtieth, six'ti-eth, *adj.* అరవయ్యో.

Sixty, six'ty, *adj.* అరవై.

Sizable, sīz'a-ble, *adj.* తగుమాత్రమైన.

Size, sīze, *n. s.* ప్రమాణము, మట్టు. a horse of a large * పెద్దగుర్రము. a house of a small * చిన్న యిల్లు. do you know the * of the house? ఆ యిల్లు యేపాటిదో నీకు తెలుసునా. a book of this * యీ మాత్రపు పుస్తకము. of what *? యే మాత్రము, యేపాటి. a house of this * యింత యిల్లు. a stone of that * అంతరాయి. or liquid బంకవంటి వొక ద్రవ్యము. అనగా కాయ్యకు వేసే వజ్రముపరె కోలుకొన్నుల వీటితో చేసేటిది.

Sizeable, *adj.* reasonably bulky తగుమాత్రమైన, తగుపాటిగా వుండే.

Sized, *adj.* or having largeness పరిమాణముగల. large * పెద్ద, small * చిన్న. middle * నడి తరముగా వుండే. fair * తగు మాత్రమైన. wetted with liquid బంక చరిమిన.

Sizer, sīz'ĕr, *n. s.* a certain rank of students in the universities పాఠశాలలలో చదివే విశేషమైన వొక తరగతి చిన్నవాండ్లకు యీ పేరు కలిగి యున్నది.

Skain, *n. s.* See Skein చిడు, కంటె.

Skate, skāte, *n. s.* a kind of fish టేకిచేప. పెంద కాకియి, కెంపదకాకియ. irons for skating పేరిన మంచుమీద జరగడమునకై తప్పాకు కింద వేసే యినుము.

Skein, skān, *n. s.* చిడు, కంటె. a * of thread నూలుకంటె.

Skeleton, skel'ē-ton, *n. s.* కంకాళము, యెముకల వర్గు, మాంసము లేకుండా వుండే వట్టి ఎముకల గూడు. that horse is a mere * ఆ గుర్రము వట్టి యెముకలగూడుగా వున్నది. I am now a mere * నేను నిండా కుప్పించి వున్నాను. a walking * or lean man నడపీనుగ, అనగా బక్కచిక్కినవాడు he is reduced to a mere * వాడు సన్నమూలు వడినాడు. a * of a grammar వ్యాకరణ సంక్షేపము. the * of a regiment పటాలము యొక్క మూలాధారము, అనగా బంట్లు లేకుండా నిలిచిన సరదార్లు. a *key తాళంచేవితో తాకుండా తీగము తీసే యినపకమ్మి.

Skeptic, See Sceptic.

Skeptical, See Sceptical.

Sketch, sketch, *n. s.* an outline; a rough draught చిత్రము వ్రాయడములో మొదట వేసుకొనే కట్టు గీత, చిత్తుగా వ్రాసుకొన్న రూపు. he made a * of the hill ఆ కొండను చూచాయగా వ్రాసు కొన్నాడు. he prepared a * of the account ఆ లెక్కకు వొక నమూనా యేర్పరచినాడు. I will give you a * of the business ఆ వ్యవహారమును సంగ్రహముగా చెప్పుతాను.

To Sketch, sketch, *v. a.* to trace the outline చూచాయగా వ్రాసుకొనుట.

Skewer, skū'ĕr, *n. s.* a pin శలాక, ముల్లు, పుడక.

To Skewer, skū'ĕr, *v. a.* to fasten with pins ముల్లుతో గుచ్చుట, పుడకతో గుచ్చి పెట్టుట.

Skiff, skiff, *n. s.* a small light boat చిన్న పడవ.

Skilful, skil'fŭl, *adj.* సామర్థ్యముగల, చాతుర్యము గల, నేర్పుగల, నిపుణతగల, తెలిసినవాడైన. a * cook గట్టివాడుగా వుండే వంటవాడు. a *person తెలిసినవాడు, ఉపమరి, వ్యుత్పన్నుడు, సమర్థుడు. those who are * in painting చిత్రపనిలో గట్టివాండ్లుగా వుండేవాండ్లు. చిత్రపనిలో నిపుణులు.

Skilfully, skil'fŭl-ly, *adv.* ఉపమగా, నేరుగా, సామర్థ్యముగా. the doctor did this very * ఆ వైద్యుడు దీన్ని నిండా నేర్పుగా చేసినాడు.

Skilfulness, *n. s.* నేర్పు, నిపుణత, సామర్థ్యము.

Skill, skill, *n. s.* సామర్థ్యము, కుశలత, నేర్పు, ప్రజ్ఞ. from their * in painting చిత్రపనిలో వాండ్లకు వుండే సామర్థ్యమువల్ల.

Skilled, skilld, *adj.* సామర్థ్యముగల, నేర్పుగల, నిపుణతగల. * in theology వేదాంతవేత్త అయిన, వేదాంతమందు ప్రవీణతగల. * in business కార్యదక్షుడైన. those who are * in music సంగీతములో నిపుణులుగా వుండే వాండ్లు those who are*in arithmetic లెక్కలలో గట్టివాండ్లుగా వుండేవాండ్లు.

Skillet, skil'let, *n. s.* a small kettle or boiler చట్టి, ఛోగుని.

Skilling (or shed,) *n. s.* (a German word) గుడిసె, పందిరి.

To Skim, skim, *v. a.* and *v. n.* to take off the scum, or cream పయిపయిగా యెత్తివేసుట, పొంగిన నీళ్ళనుగాని మీగడనుగాని పయిపయిగా యెత్తివేసుట. she skimmed the milk పాలమీది మీగడను పయిపయిగా యెత్తివేసినది. the barge skimmed the lake ఆ పడవ త్వరగా పోయినది. the

martins * along the waves పక్షులు నీళ్ళను అంటుకొన్నట్టు యెగురుతవి. I merely skimmed the book ఆ పుస్తకమును పయిపయిగా చదివినాను. కచ్చితముగా చదివినాను.

Skimmer, skim'mĕr, *n. s.* మీగడయెత్తే గరిటె.

Skimmilk, skim-milk', *n. s.* మీగడ యెత్తి వేసిన పాలు.

Skin, skin, *n. s.* తోలు, చర్మము. the * that forms over boiled milk మీగడ. he was wetted to the * వానలో వాడు దొప్పదోగినాడు. వాడు నిండా తడసినాడు. they stripped him to the * దేహముతో విడిచిపెట్టినారు. వాణ్ని దిగంబరిగా దోచుకొన్నారు. he came out with a whole * గాయము లేకుండా తప్పివచ్చినాడు. a * bottle for oil సిద్దె, స్నేహపాత్రము. the feeling called goose * గగుర్పు రోమాంచము. he is nothing but * and bone వాడు నిండా కృశించిపున్నాడు.

To Skin, skin, *v. a.* to flay తోలొలుచుట. they skinned the deer లేడి తోలు వొలిచినారు.

To Skin, skin, *v. n.* పుండుమాని చర్మము వచ్చుట. పక్కు కట్టుట. before the wound skinned over ఆ పుండు మాని తోలువచ్చేటందుకు మునుపే.

Skindeep, *adj.* slight; superficial పయిపయిగా వుండే. his repentance is only * వాడిది పట్టి పై యేడ్పు.

Skinflint, *n. s.* a miser రాతిలో నారతీసేవాడు, అనగా పిసినిగొట్టు.

Skink or Skunk, *n. s.* an animal like the guana ఒక విధమైన పుడుము.

Skinned, *adj.* తోలుగల, చర్మముగల, తోలువొలిచిన, పొట్టులేని. a * sheep తోలు తీసినగొర్రె, తోలు వొలిచిన గొర్రె. split grain that has been * పొట్టులేని పప్పు. thick * దళమైన తోలుగల. thin * సన్నతోలుగల. he is very thin * about this యిందునుగురించి వాడు కొంచెములో రేగుతాడు.

Skinner, skin'nĕr, *n. s.* a dealer in skins చర్మముల వర్తకుడు, తోలు వర్తకము చేసేవాడు.

Skinny, skin'ny, *adj.* lean బక్కపలచని, బక్క చిక్కిన, కృశించిన.

To Skip, skip, *v. n.* గంతులువేసుట, దుముకుట, తుళ్ళుట. the skipping lambs గంతులు వేసే గొర్రెపిల్లలు.

To skip, skip, *v. a.* to omit మానుకొనుట, విడిచిపెట్టుట. in reading the letter he skipped some words ఆ జాబును చదవములో కొన్ని మాటలను విడిచిపెట్టినాడు.

Skip, skip, *n. s.* a light leap గంతు, దుముకు. *s and leaps గంతులు. the flea gave a * మిణ్ని మిడిసిపడ్డది.

Skipper, skip'pĕr, *n. s.* commander of a ship నావ యజమానుడు, మరకాడు.

Skirmish, sker'mish, *n. s.* a slight battle, or combat కొంచెము జగడము, స్వల్ప యుద్ధము. a contention వివాదము, కలహ.

To Skirmish, sker'mish, *v. n.* to fight loosely; to fight in parties before or after the shock of the main battle జగడానికి కొంచెము కొంచెము ఆరంభించుట.

Skirt, skert, *n. s.* the border of the vest అంచు, వస్త్రముయొక్క అంచు, కొన, చివర. the *s of the clouds మేఘములయొక్క అంచులు. in the *s of the country ఆ దేశముయొక్క అంతమునందు, పొలిమేరలయందు. in the *s of the forest వన ప్రాంతములందు, అడవిసమీపమందు.

To Skirt, skert, *v. a.* అనుకొని వుండుట, చేరినట్టు వుండుట. the fields that * this mountain యీ పర్వత ప్రాంతములయందు వుండే భూములు, యీ పర్వతమును అనుకొనివుండే భూములు.

Skit, skit, *n. s.* (a jest, taunt, gibe) ఎగతాళిమాట, యెత్తిపొడుపుమాట.

Skittish, skit'tish, *adj.* shy; easily frighted బెంకె, బెదిరే. a * horse బెంకె గుర్రము, నమ్మరాని గుర్రము, this horse is * you must be careful అది నమ్మరాని గుర్రము, పదిలముగావుండు. wanton; volatile చంచలమైన, చపలమైన. a * girl చపలురాలు.

Skittles, *n. s.* the game of nine pins తొమ్మిది మేకులునాటి చెండుతోవేసి ఆడేఆట.

Skreen, skrēn, See Screen.

Skue, skūe, *adj.* (askew, so written in Johnson and in Bentley) ఐమూలగావుండే, వంకరగావుండే, హూతకూలమైన.

To Skulk, skulk, *v. n.* దాగుట, నక్కుట, జంకుట. he *s like a fox నక్కవలెనే దాగుతాడు.

A Skulker, *n. s.* he who avoids what he must do పనిలో వొళ్ళు దాచేవాడు, వొళ్ళుదొంగని వాడు.

Skull, skull, *n. s.* పుర్రె, పుచ్చె, కపాలము. a thick * or blockhead మందమతి, జడుడు. the place of *s శ్మశానము, రుద్రభూమి. * cap కోడి కుళ్లాయి.

Skuttle, See Scuttle.

Sky, skȳ *or* skyī, *n. s.* ఆకాశము, గగనము, అంతరిక్షము, మిన్ను. the birds that pass through the * ఆకాశములో పారే పక్షులు. * high ఆకాశానికి. they applauded him to the skies వాణ్ని దేవుడుగా స్తోత్రము చేసినారు. * blue ఆకాశ నీల వర్ణము. fun, game, sport వేడుక, ఉల్లాసము.

Skylark, skȳ'lārk, *n. s.* ఆకాశానికి యెగిరి చెవులకు యింపుగా కూసేపక్షి.

Skylight, skȳ'līt, *n. s.* a window in the ceiling of a room యింటిపైనుంచి వెలుతురు వచ్చేటట్టుగా పెట్టేకిటికీ.

Skyrocket, skȳ'rock-et, *n. s.* ఆకాశ బాణము.

Slab, slab, *n. s.* a plane of stone: as, a marble slab పలకవలె వుండే నల్లరాయి, చాపరాయి. he cut the * of cork into squares ఆ బెండు యొక్క తుండును చదరము చదరముగా కోసినాడు.

To Slabber, slab'bĕr, or **Slobber**, slob'bĕr, *v. n.* to let the spittle fall from the mouth; to drivel చొంగకార్చుట. the child *ed all over the cloth ఆ బిడ్డ చొంగకార్చి ఆ గుడ్డనంతా తెడిపినది.

Slack, slack, *adj.* loose వదులుగా వుండే, సళ్లువుండే, జబ్బుగావుండే. the tide is now * యిప్పుడు యేటిపోటు అణిగినది. because the bowels are * కడుపు వెళ్ళుతున్నది గనక. if your attention is * you cannot learn నీకు శ్రద్ధమట్టయితే నేర్వలేవు. when appetite is * ఆకలిమట్టుబడ్డప్పుడు * lime విరియబోసిన సున్నము.

To Slack, slack. *v. a.* వదలించుట, సళ్లించుట, వదులుచేసుట, మట్టుపరచుట. he *ed the rope దారమును సళ్ళించినాడు. he *ed the fire నిప్పును కొంచెము చల్లార్చినాడు. to * lime సున్నమును విరియబోసుట.

Slacked, or **Slackened**, *adj.* వదలిన, సళ్లిన, మట్టుపడ్డ.

To Slacken, slackn, *v. a.* వదలించుట, సళ్ళించుట, వదులుచేసుట, మట్టుపరచుట. he *ed the cord దారమును సళ్ళించినాడు. he *ed the fire నిప్పును కొంచెము ఆర్పినాడు. they *ed not their hand వాండ్లు వెనకతీయలేదు, వాండ్లు తక్కువగా పాటుపడలేదు, వాండ్లు అశ్రద్ధచేయలేదు. to * lime సున్నము విరియబోయుట.

To Slacken, slackn, *v. n.* సళ్ళుట, వదులుట, అణుగుట, మట్టుపడుట. when the fire *ed నిప్పుమంట కొంచెము అణిగినప్పుడు. his attention never *ed వాడి ఆసక్తి యెప్పుడున్ను తగ్గలేదు. when the storm *ed గాలి మట్టుబడ్డప్పుడు.

Slackness, slack'ness, *n. s.* looseness వదులు. negligence అశ్రద్ధ, ఉపేక్ష. tardiness జబ్బు, మందము. from the * of trade just now యిప్పట్లో వర్తకము జబ్బుగా వున్నందున. from the * of the tide యేట్లో నీళ్ళు పారడము జబ్బుగా వున్నందున. from the * of the bowels ప్రవృత్తులు అవుతున్నవి గనక.

Slag, slag, *n. s.* the dross of metals చిట్టెము.

Slain, slān, *past p*|| killed చంపబడ్డ, హతమైన. those who were not * హతశేషులు.

To Slake, slāke, *v. a.* మట్టుచేసుట, అణచుట. he *d his thirst with water నీళ్ళతో వాడి దాహమును అణచినాడు. he *d the fire ఆ మంటను కొంచెము ఆర్పినాడు. to * lime సున్నమును విరియబోసుట.

To Slake, slāke, *v. n.* మట్టుపడుట, తగ్గుట. when the fire *d మంట అణిగినప్పుడు.

To Slam, slam, *v. a.* to shut a door &c. violently దఢాలుమని కొట్టుట.

Slammerkin, *n. s.* a dirty woman అసహ్యముగా వుండే స్త్రీ, యేబ్రాసి.

To Slander, slan'dĕr, *v. a.* దూరుట, అపదూరు చేసుట, అభాండము చేసుట. he *ed them వాండ్ల మీద లేని అపవాదమును పెట్టినాడు. they *ed him to the king రాజువద్ద వీడిమీద అపవాదములు చెప్పినారు, అభాండములు పెట్టినారు.

Slander, slan'dĕr, *n. s.* అపవాదము, అపనింద, అపదూరు, కొండెము, చాడి, అభాండము, అపోహము, దూషణ. he says that they drink, but this is a mere * వాండ్లు తాగుతారంటాడు గాని యిదికట్టి అపవాదము, అపనింద.

Slandered, *adj.* దూషించబడ్డ, రవ్వలపాలయిన.

Slanderer, slan'dĕr-ĕr, *n. s.* అపోహములు చెప్పేవాడు, దూరుపెట్టేవాడు.

Slanderous, slan'dĕr-us, *adj.* అపవాదమైన, అపోహ

మైన, అఖాండమైన. a * story అపవాదమైన సంగతి.

Slang, slang, *n. s.* base language, cant తప్పు కూతలు, నీచమాటలు. or abuse తిట్లు, దూషణ. a metaphorical and figurative language బందు కట్టుమాటలు, సాంకేతికమైన మాటలు. (nearly the same as cant) a * name సాంకేతిక నామము, క్షుద్రనామము. a * word నీచమాట, తిట్టు.

Slang, slang, *past tense* of the verb To Sling వడిశెలతో వేసినది. గొండుతో వేసినది.

Slant, slănt, *adj.* పటవాలుగా వుండే. a * roof పటవాలుగా వుండే యింటిపై కప్పు.

To Slant, slănt, *v. n.* పటవాలుగా వుండుట. because the roof *s యింటిపై కప్పు యేటవాలుగా వుండడమువల్ల.

Slanting, slănt'ing, *adj.* పటవాలుగా వుండే.

Slantingly, *adv.* పటవాలుగా.

Slap, slap, *n. s.* చెంపకాయ, చెంపపెట్టు, దూషణ.

Slap, slap, *adv.* with a sudden and violent blow దఢాలున, దఢీలుమని.

To Slap, slap, *v. a.* చేతితో కొట్టుట. he slapped her on the shoulder దాని భుజముమీద చేతితో తట్టినాడు, కొట్టినాడు.

Slapdash, slap'dash, *adv.* దఢాలున, అటక్కున.

Slapping, *adj.* (a low word) grand, fine దొడ్డ, ఘనమైన. he came along at a * pace బిరబిర వచ్చినాడు.

To Slash, slash, *v. a.* నరుకుట, ఛేదించుట.

Slash, slash, *n. s.* నరుకు. గాయము.

Slashed, *adj.* నరకబడ్డ. ఛేదితమైన. * breeches లోగా వొక వన్నెగుడ్డపైన మరివొక వన్నెగుడ్డ జమిలిగా కుట్టి పైగుడ్డను నిడుదలు నిడుదలుగా కత్తిరించి అంచులు కుట్టినందున యెర్రమన్ను సున్నపు పట్టెలు వేసినట్టు కనపడే యిజారు.

Slate, slate, *n. s.* a kind of stone ఒక విధమైన రాయి, దీన్ని యింటి పై కప్పుకు పెంకులవలె వేస్తారు, మరిన్ని వ్రాసేరాతిపలక. * pencil యీ పలకమీద బలపమువలె వ్రాసే అదే రాతితో చేసిన కడ్డి.

Slate-colour or ash colour, *n. s.* బూడిదెవర్ణము.

Slater, slāt'ĕr, *n. s.* a workman whose business it is to cover the roofs of houses with slates యింటిపై కప్పుకు పెంకులవలె రాతి పలకలను సంతిన చేసేవాడు.

Slattern, slat'tĕrn, *n. s.* a woman negligent, not elegant or nice, a dirty woman వ్రకాసి, అసహ్యముగా వుండే స్త్రీ, మురికిది, మోటది, నాగరికము లేనిది.

Slaughter, slâ'tĕr, *n. s.* హత్య, సంహారము, మారణము. he made a great * among the birds పక్షులను నిండా సంహరించినాడు, బహుపక్షులను చంపినాడు. an animal bought for * కొట్టుకొని తినడమునకుగాని బలి యివ్వడమునకుగాని కొన్న గొర్రె తింక మొదలైన పశువు.

To Slaughter, slâ'tĕr, *v. a.* to kill సంహరించుట, వధించుట. పశుప్రాయముగా చంపుట.

Slaughter-house, slâ'tĕr-hoŭse, *n. s.* a butcher's shop కటికవాని అంగడి.

Slaughterman, slâ'tĕr-man, *n. s.* కటికవాడు.

Slave, slāve, *n. s.* అడిమె, దాసుడు, ఊడిగపువాడు, ఘాసా. a village * (ascriptus glebæ) వెట్టివాడు. a female * or a * girl తొత్తు, దాసిపె, తోసకత్తె, పనికత్తె, దాసీది. he is a * to his passions వాడు పంచేంద్రియబద్ధుడై వున్నాడు.

Slave-trade, *n. s.* బొట్టెలబేరము, పిల్లకాయలను గాని మనుష్యులనుగాని దొంగిలించుకొనిపోయి అమ్మే బేరము.

Slaver, slav'ĕr, *n. s.* a ship in which slaves are carried అడిమెగా వుండే వాండ్లను కొని యెక్కించుకొని పొయ్యేవాడ.

Slaver, slav'ĕr, *n. s.* spittle జొల్లు, చొంగ, లాల.

Slavering, or idiotic, *adj.* వెర్రి, పిచ్చి.

Slavery, slāv'ĕr-y, *n. s.* దాసత్వము, దాస్యము, అడిమె తనము.

Slaving, *n. s* or labour పని, పాట్లు.

Slavish, slāv'ish, *adj.* base, miserable దిక్కుమాలిన, దీనమైన, క్షుద్రమైన.

Slavishly, *adv.* basely, miserably దీనత్వముగా, దిక్కుమాలినరీతిగా, క్షుద్రముగా.

Slavishness, *n. s.* baseness నీచత్వము, దీనత్వము.

To Slay, slā, *v. a.* చంపుట, సంహరించుట.

Slayer, *n. s.* చంపేవాడు, సంహరించేవాడు. a child * బాలఘాతకుడు. a man * నరహత్య చేసేవాడు. Vishnu as the * of Mura మురారి.

Sledge, sledge, *n. s.* a kind of carriage ఎద్దు యీడ్చుకొని పొయ్యేకొయ్య మొద్దు, దీనిమీద

మనుష్యులు కూర్చుండిపోతారు. దీన్ని చొరవడి. నముగడు నరవడి, నరవండ్లు అని అంటారు.

Sledge, sledge, or **Sledge-hammer,** *n. s.* సమ్మెట.

Sleek, slēk, *adj.* మనుపుగావుండే. నన్నని. పుష్టిగా వుండే. * headed మన్నని వెంట్రుకలుగల.

Sleekness, *n. s.* నున్నన. మసృణము. from the * of the horse గుఱ్ఱము మన్నగా వున్నది గనక, గుఱ్ఱము పుష్టిగా వున్నది గనక.

To Sleep, slēp, *v. n.* నిద్రపోవుట. నిద్రించుట. the business than slept for three years ఆ పని మూడేండ్లదాకా నిద్రపోతూ వుండినది. అనగా వూరికె పడివుండినది.

Sleep, slēp, *n. s.* నిద్ర. స్వాపము. to go to * నిద్ర పోవుట. she put the child to * ఆ బిడ్డను నిద్ర పుచ్చినది. when he rose from * వాడు మేలుకొన్నప్పుడు. to talk in * కలవరించుట. the * of death మరణము. he slept his last * చచ్చినాడు. the long * దీర్ఘనిద్ర. చావు.

Sleeper, *n. s.* one who sleeps నిద్రపొయ్యేవాడు. a rafter వాసము. దూలి.

Sleepily, *adv.* drowsily నిద్రమబ్బుగా, మబ్బుగా. పోమారిగా. he spoke * తూగిపడుతూ మాట్లాడినాడు.

Sleepiness, slēp'i ness, *n. s.* నిద్రమబ్బు.

Sleeping, *adj.* నిద్రపొయ్యే. the top was * ఆ బొంగరము నిద్రపోతూ వుండినది. a * partner in trade వూరికె వుండే వాడు. అనగా వర్తకమును గురించి తనవంతు రూకలు మాత్రము యిచ్చివేసి. ఆ వ్యవహారము చూడకుండా వుండే పాలివాడు

Sleepless, slēp'less, *adj.* నిద్రలేని. he had a * night వాడు రాత్రి అంతా నిద్రపోలేదు.

Sleeplessness, *n. s.* నిద్రలేమి.

Sleepy, slēp'y, *adj.* నిద్రమబ్బుగావుండే, మబ్బుగా వుండే. she is * దానికి నిద్ర వస్తున్నది.

Sleet, slēt, *n. s.* smooth small snow, not falling in flakes, but single particles మంచుతోకూడా కురిసేవాన. iron * చాయవర్షము.

To Sleet, slēt, *v. n.* మంచుతో కలిసినట్టుగా వాన కురుసుట.

Sleety, slēt'y, *adj.* మంచు సంబంధమైన.

Sleeve, slēve, *n. s.* చొక్కాయచెయ్యి. రవికచెయ్యి. hanging * చేతిమీంచి నిండా పొడుగుగా వేలాడే చొక్కాయచేతులు. a * of silk పట్టునూలు పుండ-

he laughed in his * లోలోగా నవ్వుకొన్నాడు. those who pin their faith upon his * అతణ్ని గురువుగా యెంచేవాండ్లు.

Sleeved, *adj.* చేతులుగల. ఇది చొక్కాయిని రవికను గురించినమాట.

Sleeveless, slēve'less, *adj.* foolish, miserable దిక్కుమాలిన, పిచ్చి.

Sleight, slīt, *n. s.* a trick చమత్కారము. పితలాటకము. * of hand హస్తలాఘవము. * of hand players గారడివిద్య చేసే వాండ్లు.

Slender, slen'dĕr, *adj.* సన్నమైన. సూక్ష్మమైన. a * waist తను మధ్యము. సన్ననడుము. a * nymph తన్వి. * or invisible ancles గూఢగుల్ఫము. a * man పలుచటివాడు. I have * hopes of his coming వాడు వచ్చేది నాకు రూఢి. లేదు a * estate స్వల్ప ఆస్తి. * means కొంచెము రూకలు. a man of * wit అల్పబుద్ధి గలవాడు.

Slenderly, *adv.* కొంచెముగా, స్వల్పముగా. they are * provided with food వాండ్లకు తిండికి చాలదు. they are * provided with clothes వాండ్లకు బట్టలు చాలకుండా వున్నవి.

Slenderness, *n. s.* సన్నము. from the * of the crane's legs కొంగకాళ్ళు నిండా సన్నముగా వుంటవి గనక.

Slept, slept, (*past* and *p||* of the verb To Sleep.) she * అది నిద్రపోయినది.

Slew, slū, *past tens* of the verb To Slay. He * them వాండ్లను చంపినాడు.

To Slice, slīce, *v. a.* బద్దలుగా కోసుట, తునకలుగా కోసుట. the sword *d off his ear ఆ కత్తి వాడి చెవిని కోసివేసినది.

Slice, slīce, *n. s.* బద్ద. చీలిక. చెక్క. ముక్క. a * of bread రొట్టెముక్క. a paper * కాకితాలు కోసే కత్తి.

Slick, slick, *adj.* utter, entire, total; also *adv.* entirely, totally (this is a low word) శుద్ధ. తొత్తిగా.

Slick, slick, See Sleek (See in proof Catlin's North American Indians 1. 27.)

Slid, *past tense* of the verb To Slide. The boys * on the ice ఆ పిల్లకాయలు మంచుమీద జరిగినారు.

Slidden, *past p||* of the verb To Slide.

To Slide, slīde, *v. n.* జారుట, జరుగుట. when her veil slid off దానిపైట జారేటప్పటికి. she slid into the house యింటిలోనికి జరిగినది. ten years slid away యింతలో పదియేండ్లు అయిపోయినవి. they passed the day in sliding నాడంతా మంచు మీద జారుతూ ప్రొద్దు బుచ్చినారు. a table with sliding drawers యీడ్పుగల మేజా, అరలుగల మేజా.

To Slide, slīde, *v. a.* జార్చుట, జారవిడుచుట. he could not * in a word వొకమాట చెప్పడానకు యెడము చిక్కలేదు, సందర్భముగా వుండలేదు. he *d the book into the bag ఆ పుస్తకాన్ని సంచిలో జార విడిచినాడు.

Slide, slīde, *n. s.* జారేటిది. a * in a telescope దుర్భిణిలో ముందుకు వెనక్కు యీడ్చేదిగా వుండేటిది.

Slider, *n. s.* జారేటిది.

Slight, slīt, *adj.* small స్వల్పమైన, కొంచెమైన సామాన్యమైన, కొద్ది, బలహీనమైన. a * fever రవంత జ్వరము. a * smile చిరునవ్వు. a * difference కొంచెము భేదము. a * wound అనిగాయము. a * girl పీలగావుండే పడుచు. a * man or foolish fellow అల్పుడు స్వల్పుడు.

Slight, slīt, *n. s.* a contempt అలక్ష్యము, అగౌరవము, ఉపేక్ష. he considers this as a * యిది తనకు అగౌరవమని అనుకొన్నాడు. they made * of him వాణ్ని అగౌరవము చేసినారు * of hand, See Sleight.

To Slight, slīt, *v. a.* to scorn ఉపేక్షచేసుట, అగౌరవముచేసుట. he *ed my advice నా మాటను అలక్ష్యము చేసినాడు.

Slighted, *adj.* అలక్ష్యముచేయబడ్డ, తిరస్కరించబడ్డ. a * friend అగౌరవముచేయబడ్డ స్నేహితుడు.

Slightingly, slīt'ing-ly, *adv.* అలక్ష్యముగా, ఉపేక్షగా, తిరస్కారముగా.

Slightly, slīt'ly, *adv.* స్వల్పముగా, అల్పముగా, కొంచెముగా.

Slightness, slīt'ness, *n. s.* weakness దౌర్బల్యము. from the * of the house ఆ యిల్లు దృఢమైనది కాదు గనక. from the * of the wound అది అనిగాయము గనక.

Slily, *adv.* cunningly నంగనాచి తనముగా, నాలి ముచ్చుతనముగా, కుత్సితముగా, ఉపాయముగా.

Slim, slim, *adj.* సన్నమైన. a * girl తన్వి, కృశాంగి, పలాచటిది. a * waist సన్ననడుము, తీగనడుము.

Slime, slīme, *n. s.* viscous mire బంక, జిగట, బంధన his foot slipped in the * బంకమట్టిలో వాడి కాలు జారినది. as the fish was covered with * it slipped from his hand ఆ చేపపైన అంతా జిగటగా వుండినందున చేతిలోనుంచి జారిపోయినది. in Gen. XI. 3. పిచిగా. F†. శిలాజిత్తు D†. Adam Clarke in Gen. 7 says, Bitumen, asphaltus.

Slimeness, *n. s.* బంక, జిగట, బంధన.

Slimy, slīm'y, *adj.* బంకగా వుండే, జిగటగా వుండే.

Sliness, slī'ness, *n. s.* ఉపాయము, కుయుక్తి, నంగనాచితనము, నాలిముచ్చుతనము.

Sling, sling, *n. s.* వడిశెల. he wore his arm in a *రుమాలుగుడ్డను నిలితముగా కట్టి అందులో నొప్పిగా వుండే చేతిని దూర్చుకొని వుండినాడు. or bag to hang pots in వుట్టి. the * at the end of a (కావడి) or yoke to hold pots or bundles కావడి వుట్టి మట్టు.

To Sling, sling, *v. a.* వడిశెలతో వేసుట, వడిశెలతో రువ్వుట. they slung him up on a pole and carried him along వాణ్ని దుప్పట్లో వేసి బొంగుకు కట్టి యిద్దరుగా మోసుకొని పోయినారు, వచ్చినారు.

To Slink, slingk, *v. n.* నక్కుట, జంకుట, దాగుట. he slunk into the house రెండోమనిషికి తెలియకుండా యింటిలోనికి జరిగినాడు. the snake slunk into the bush పాము పొదలోకి జరిగినది.

To Slip, slip, *v. n.* జారుట, జారిపడుట, జరుగుట. his foot slipped వాడికాలు జారినది. his knee is slipped వాడి మోకాలు బెణికినది. his ankle joint slipped వాడి చీలమండ తొలిగినది. the knot slipped ఆ ముడి జారిపోయినది, వూడిపోయినది. he let the opportunity * సమయాన్ని పోగొట్టుకొన్నాడు the time slipped away very fast కాలము తెలియకుండా జరిగిపోయినది. I slipped down జారిపడ్డాను. she slipped out of the house ఆ యింటిని విడిచి వుపాయముగా అవతలికి పారిపోయినది. the hook slipped out of the fish's mouth గాలము చేప నోట్లోనుంచి జారివచ్చినది. the fish slipped out of his hand చేప వాడిచేతిలోనుంచి జరిగిపోయినది. you have let the business * through your fingers ఆ వుద్యోగము నీకు అందకుండా పోగొట్టుకొన్నావు. this slipped out of

his memory తీన్ని వాడు మరచినాడు. the bolt slipped back గడియ వూడిపోయినది.

To Slip, slip, *v. a.* జార్చుట, జారవిడుచుట. he slipped a dog at the fox నక్కమీదికి కుక్కను విడిచినాడు. he slipped the handkerchief into his pocket రుమాలను చేతిలోకి జారవిడిచినాడు. she slipped the ring off her finger వేలి వుంగరమును తీసినది. he slipped out some words by which I perceived the truth వాడికే తెలియకుండా నోరుతప్పి వచ్చిన మాటలవల్ల నిజమును కనుక్కొన్నాను. she slipped the ring upon her finger వేలికి వుంగరము పెట్టుకొన్నది.

Slip, slip, *n. s.* the act of slipping జారడము, జరగడము. a long narrow piece సన్నగా వుండేటిది. there is a * of land between the two lakes ఆ మడుగుల నడమ సన్నగా కొంతభూమి వున్నది. a * of ivory సన్నదంతపు వలక. a * of cloth పేలిక, గుడ్డతునక. a * of wood కొయ్యతునక. a * of paper కాకితపు ముక్క. by a * of memory జ్ఞాపకము తప్పినందున. a * of the tongue నోరుజారి వచ్చినమాట. he did not mean this, it was a mere * of the pen ఇది వాడు కావలెనని వ్రాసినది కాదు, యిది వట్టి చెయితప్పు. a * set for a plant చెట్టు కావడానకై నాటిన కొమ్మ. when she was a young * అది పసిదిగా వుండినప్పుడు. as part of a woman's dress పావడ. a leash, or string in which a dog is held కుక్కను కట్టేపలుపు.

Slipknot, slip'not, *n. s.* a bowknot; a knot easily untied దుముడి.

Slipper, slip'pĕr, *n. s.* a shoe without leather behind, into which the foot slips easily పాదరకులు, చెప్పులు, జోళ్లు. the English wear shoes but the natives wear *s ఇంగ్లీషువాండ్లు కప్పాతులు వేసుకొంటారు నల్లవాండ్లు చెప్పులు జోళ్లు వేసుకొంటారు, ఇంగ్లీషువాండ్లు వేసుకొనేదానికి మడిమెకు అడ్డముగా చర్మము వుంటున్నది నల్లవాండ్లు వేసుకొనేశాటికి అట్లాలేదు.

Slippery, slip'pĕr-y, *adj.* not affording firm footing, hard to hold జరిగే. జారే, జారిపొయ్యే. uncertain; changeable అనిశ్చయమైన, చంచలమైన, చపలమైన, నమ్మరాని. the ground was * and he fell నేల జారుతూ వుండినది గనక వాడు పడ్డాడు. a * rogue నమ్మరానివాడు. a * witness నిలకడలేని సాక్షి.

Slipshod, slip'shod, *adj.* మడిమెకు అడ్డముగా వుండే కప్పాతు చర్మము కిందికి తొక్కుకొన్న. the English say all the natives who wear shoes go *జోళ్లు వేసుకొనే నల్లవాండ్లందరున్ను కాలు జారకుండా మడిమెకు అడ్డముగా చర్మము లేకనే నడుస్తారని ఇంగ్లీషు వాండ్లు అంటారు. that book is written in a * style ఆ పుస్తకము జబ్బుపాకముగా రచించబడి యున్నది.

Slipslop, slip'slop, *adj.* foolish, idle పిచ్చి, జబ్బు.

Slipslop, slip'slop, *n. s.* పిచ్చితనము, జబ్బుపాకము.

To Slit, slit, *v. a.* చీల్చుట, కోసుట, నిడువుగా కోసుట, నిడువుగా కత్తితో గీచుట, కత్తివాటు వేసుట. he * the pen కలమునకు పాళీవిడిచినాడు. they * his nose వాడిముక్కు బొందలో కత్తిని దూర్చి రెండు బద్దలుగా కోసినారు. he *the drum ఆ తంబుర చర్మమును నడమ నిడువుగా కోసినాడు. the doctor * the skin over the boil వైద్యుడు ఆ వుంటిని నిడువుగా కోశినాడు.

Slit, slit, *n. s.* a long cut చీలికె, చీలికెగా తెగినది, నిడువుగా కోసిన గాయము.

To Sliver, slī'vĕr, *v. a.* చీల్చుట, చించుట,

Sliver, slī'vĕr, *n. s.* పేడు, చీలికె.

Slobber, slob'bĕr, *n. s.* చొంగ, జొల్లు, లాల.

Slobberer, *n. s.* an idiot, a fool, a flatterer: also a jobbing tailor, జొల్లు కార్చుకొనేవాడు, యెంబన్న, పొగడేవాడు, వెర్రిస్తోత్రములు చేసేవాడు.

Slobbering, *adj.* Idiotical, flattering జొల్లుకార్చుకొనే, పిచ్చిగాడైన, వెర్రిస్తోత్రములు చేసే.

Sloe, slōe, *n. s.* ఒక విధమైన నల్లని అడవిపండు.

Sloe-black. *adj.* కాటుకవలె నల్లగా వుండే.

Sloop, slûp, *n. s.* a small ship ఒంటి స్తంభపుచిన్న వాడ, దీన్ని స్లూపు అంటారు.

To Slop, slop, *v. a.* నీళ్లు కుమ్మరించి తడిచేసుట. she slopped herself నీళ్ళు వొలకపోసుకొని బట్ట అంతా తడిపి అభ్యాన్నము చేసుకొన్నది.

Slop, slop, *n.s.* గంజి. గట్టి. or spilt liquid చిందిన నీళ్ళు, వొలకబోసుకొన్న నీళ్ళు. she made a * నీళ్ళను వొలకబోసుకొన్నది.

Slope, slōpe, *adj.* ఏటవాలుగా వుండే, అడ్డపాటుగావుండే, చేటుచేరువుగా వుండే.

Slope, slōpe, *n. s.* పటవాలు, పటవాలుగావుండేభూమి in a hill or pass దిగుడు. there is a house on the * of the hill ఆ కొండయొక్క దిగుడులో వొక యిల్లు వున్నది.

To Slope, slōpe, *v. n.* పటవాలుగా వుండుట. అదోక పాటుగా వుండుట. the land *s down from the house to the river ఆ యింటి దగ్గరనుంచి యేటి దాకా భూమి అదోకపాటుగా వున్నది. the elephant's back *s down towards the tail యేనుగ వీపు తోకవైపుకు యేటవాలుగా వున్నది.

Sloping, *adj.* పటవాలుగా వుండే. అదోకపాటుగా వుండే. the * beams of the setting sun అస్తమాన కాలములో అదోకపాటుగా వుండే సూర్యకిరణములు.

Slopingly, slōp'ing-ly, *adv.* పటవాలుగా, అదోకపాటుగా.

Sloppy, slop'py, *adj.* చిత్తడిగావుండే. చితచితలాడే. a * place నీళ్ళు మడుగులుగా వుండే స్థలము. when the child came to the * place in the road, it stopped ఆ బిడ్డ దోవన పోతూ నీళ్లు చిలచిలలుగా వుండే చోటికి వచ్చి అక్కడ నిలిచి పోయినది.

Slops, *n. s.* గుడ్డాగుడుసులు. ఇది వుడుపును గురించిన నీచమాట, యిది ముఖ్యముగా యిజారుకు పేరు. he did not eat proper food. he merely lived upon * కడుపుకు చక్కగా తినకుండా గంజీ గట్రా తాగి గడిపినాడు.

Slopseller, *n. s.* కుట్టినవుడుపులు అమ్మేవాడు.

Slopshop, *n. s.* కుట్టినవుడుపులు అమ్మే అంగడి.

Sloth, slōth, *n. s.* సోమారితనము, అలసత, జడత, బద్ధకము. the animal called a * యేవేళా నిద్రపొయ్యే వొక జంతువు. It is also said to be called దేవాంగపిల్లి.

Slothful, slōth'fŭl, *adj.* సోమారియైన, అలసుడైన, మందుడైన,

Slothfully, slōth'fŭl-ly, *adj.* lazily సోమారితనముగా.

Slothfulness, *n. s.* సోమారితనము.

Slouch, slouch, *n. s.* a down cast look అధోదృష్టి. అధోముఖము. కిందిచూపు. a depressi on of the head తల నేల వేసుకోవడము.

To Slouch, slouch, *v. a.* వికారముగా వేసుకొనుట. he *ed his hat మూతి మూసుకొని పొయ్యేటట్టు టోపిని వికారముగా వేసుకొన్నాడు.

Slouching, *adj.* అధోముఖముగా వుండే. తలవేలవేసుకొనివుండే. the buffalo has a very * look యెనుము తలను నేలకు వంచుకొని పోతున్నది. a * gait తలవేలవేసుకొని గాడిదెవలె పోవడము.

Slough, slou, *n. s.* a deep miry place ఆళ్ళాడుగా వుండేచోటు. బురదగా వుండేచోటు. they left him in the * of despond వాణ్ని నిరాశయనే బురదలో చేయి విడిచినారు.

Slough, sluf, *n. s.* the skin of a snake పాము కుబుసము.

To Slough, sluf, *v. n.* to part from the sound flesh కుళ్ళుట, అవిసిపోవుట. the wound *ed away and at last the bullet came out ఆ వుండు చీము పోసిన మీదట గుండు బయట వచ్చినది. a sloughing sore కుళ్ళేవుండు, లొట్టవుండు.

Sloven, sluv'en, *n. s.* మురికిముండ, అసహ్యురాలు, యెడ్డమనిషి, రోతగా వుండేటిది.

Slovenliness, *n. s.* ఎడ్డెతనము, ప్రబానితనము, అసహ్యత. from the * of the house ఆ యిల్లు నిండా రోతగా వున్నది గనక.

Slovenly, sluv'en-ly, *adj* రోతైన. మురికియైన, అసహ్యమైన.

Slow, slō, *adj.* not fast జబ్బైన, మందమైన, మాద్యమైన. a * scholar మందుడు, జడుడు. మందబుద్ధిగలవాడు. a man of * heart బుద్ధిమాంద్యము గలవాడు. a plant of * growth సావకాశముగా పెరిగేచెట్టు. a * paced horse జబ్బునడగల గుర్రము. a * fellow జడుడు. * time in music జంపె తాళము. a * fire మండని నిప్పు. a * match తానకితాడు. he who is * of hearing చెవులు మందముగా వుండేవాడు. he who is * of speech జబ్బుగా మాట్లాడేవాడు.

Slowly, *adv.* తిన్నగా, మందముగా, ఆలస్యముగా, జబ్బుగా. you must let it boil * దాన్ని సావకాశముగా కాచవలసినది.

Slowness, *n. s.* మాంద్యము, ఆలస్యము, తామసము, జడత్వము. from the * of the cure దివాల పేరట స్వస్థము కావడమువల్ల, సావకాశముమీద స్వస్థమయినది గనక. from the boy's * ఆ పిల్లకాయ యొక్క జడత్వమువల్ల, మందబుద్ధివల్ల.

Slow-worm, slō'wurm, *n. s.* మొండి పురుగు అనే సర్పము.

Sludge, sludge, *n. s.* mire; dirt mixed with water

బురద, రొంపి.

Slug, slug, *n. s.* a slow worm జిమిడి జలగ పురుగు. a lazy wretch సోమారి. leaden *s తుపాకిలో వేసే పెద్దరవలు, సీసపు తునకలు.

Sluggard, slug'gard, *n. s.* సోమారి, జడుడు, మందుడు.

Sluggish, slug'gish, *adj.* lazy, dull సోమారియైన, మందుడైన, జడుడైన.

Sluggishly, *adj* lazily సోమారిగా, సోమారితనముగా.

Sluggishness, *n. s.* సోమారితనము.

Sluice, slūce, *n. s* తూము. to open a * అలు గెత్తుట.

To Sluice, slūce, *v. a.* or flood తూమెత్తి నీళ్ళు పారించుట. he *d the land ఆ నేలకు తూమెత్తి నీళ్ళు పారించినాడు.

To Slumber, slum'bĕr, *v. n.* తూగిపడుట.

Slumber, slum'bĕr, *n. s.* తూగు, నిద్రమబ్బు.

Slumberer, *n. s.* తూగిపడేవాడు, సోమారి.

Slums, *n. s.* the backyard పెరడు, రోతగావుండే స్థలము.

Slunk, slungk, *past tense* of the verb To Slink.

To Slur, slur, *v. a.* to pass over with neglect మబ్బుతాళము వేయుట. ఉపాయముగా దాటవేయుట. he slurred the note పాడడములో ఆ స్వరమును చక్కగా పాడక వుపాయముగా దాటవేసినాడు.

Slur, slur, *n. s.* slight disgrace నింద, అపనింద. trick, in musick మబ్బుతాళము వేయడము, ఒక స్వరమును తెలిసీ తెలియక జారగా దాటవేయడము.

Slurred, *adj.* passed over with neglect మబ్బుతాళము వేసిన, ఉపాయముగా దాటవేసిన.

Slush, *n. s.* filthy water మురికినీళ్ళు.

Slut, slut, *n. s.* a mean woman తొత్తు స్త్రీ, అసహ్యముగా వుండేటిది, రోతగా వుండేటిది. (See Southey's Wesley 2. 220. and Fielding's Joseph Andr. 2. XIII.)

Sluttish, slut'tish, *adj.* రోతగావుండే, అసహ్యముగా వుండే.

Sluttishness, *n. s.* రోత, మురికితనము. from the * of their customs వాండ్ల నడక రోతగా వుండేటందువల్ల.

Sly, slȳ, *adj.* నాలిముచ్చుగావుండే, కపటమైన, కృత్రిమమైన, కుత్సితమైన. the cat is very * పిల్లి నిండా కపటి. this girl is very * యీ పడుచు నిండా నంగనాచి. he is as * as a fox వాడు నక్క జిత్తులమారి. a * fellow జిత్తులమారి. he made a * remark వాడు సరసముగా వొకమాట చెప్పినాడు. చోద్యముగా వొకమాట చెప్పినాడు.

Slyboots, *n. s.* (Goldsmith) పెద్దదొంగ, యిది యెగతాళి మాట.

Slyly, slȳ'ly, *adv.* See slily.

Slyness, *n. s.* See Sliness.

To Smack, smack, *v. n.* to taste రుచిగా వుండుట, రుచించుట. this *s of honey యిందులో తేనె రుచి వున్నది. this *s of enmity యిందులో చలము వుండే జాడగా వున్నది.

To Smack, smack, *v. a.* to strike కొట్టుట. she *ed or slapped his face వాడిన్ని చెంపమీద కొట్టినది.

Smack, smack, *adv.* లటక్కున, దఢాలున.

Smack, smack, *n. s. a* blow, a kiss దెబ్బ, ముద్దు. a taste రుచి. a small vessel చిన్నవాడ, దోనె.

Small, smâll, *adj.* చిన్న, కొద్ది, కొంచెము, కాస్త. there is but a * difference between these two యీ రెంటికి వుండే భేదముకొంచెము. a * box డెబ్బిపెట్టె. a * knife మూరకత్తి. a * basket పుటిక. he ground it * దాన్ని సన్నగా నూరినాడు. a * fault స్వల్పదోషము. * and great పిన్నా పెద్దలు. * or seed pearls పొడి ముత్యాలు. * stones పొడిరాళ్ళు. * shot తుపాకి రవలు. he has a * voice వాడిది సన్నగొంతు. * talk ముచ్చట. * change చిల్లరదుడ్లు, కాసులు. * beer పాయసము. the * of the back వీపు నడిమి భాగము, రొండి. the * of the leg పిక్కకు కింది భాగము.

Smallclothes, *n. s.* breeches ఇజారు.

Smallcoal, smâll'cōl, *n. s.* little wood coals used to light fires వంట చెరుకు.

Smallcraft, smâll'crăft, *n. s. plu.* small vessels చిన్నవాడలు, దోనెలు. in this storm much * was destroyed యీ గాలివానకు చిన్నవాడలు బహుశా ముడిగిపోయినవి.

Smaller, *adj.* చిన్న. the * houses are built of wood కొద్దిపాటి యిండ్లను కొయ్యతో కట్టుతారు.

Smallest, *adj.* అన్నిటికిచిన్న. give me the * అన్నిటిలో చిన్నదిగా చూచి యియ్యి. there is not the * reason for fearing this దీన్ని గురించి సందే

హించడమునకు రవంతైనా హేతువు లేదు.

Smallness, smâll'ness, *n. s.* పొట్టితనము, కురచతనము, సన్నన, పలచన. from the * of his handwriting వాడి అక్షరాలు నిండా సన్నము గనక.

Smallpox, smâll'pox, *n.s.* మశూచికము, స్ఫోటకము. (the vulgar name is అమ్మవారు meaning 'Our Lady,') he has got the small pox వాడికి అమ్మవారు పోసినది. the confluent small pox తట్టు.

Smallwares, *n. s. plu.* చిల్లర సామగ్రీలు.

Smalt, smâlt, *n. s. a* kind of blue ఒకవిధమైన నీలవర్ణము.

Smaragdine, sma-rag'dine, *adj.* made of emerald; resembling emerald పచ్చలతోచేసిన, గారుత్మతమయమైన, పచ్చలవలెవుండే.

Smart, smârt, *n.s.* quick, pungent or lively pain మంట, నొప్పి. the * of the wound గాయము యొక్క నొప్పి.

To Smart, smârt, *v. n.* మండుట, నొచ్చుట, జలదరించుట. while he was yet smarting under the king's displeasure రాజానుగ్రహము తప్పి వాడు యింకా బాధపడుతూ వుండగా. the wound *s (or) it *s ఆ పుండు మండుతున్నది, జలదరిస్తున్నది.

Smart, smârt, *adj.* (pungent) కారమైన. handsome అందమైన. a * dress అందమైన వుడుపు. a * house అందమైన యిల్లు. sharp చురుకైన, తీక్షణమైన. pepper has a * taste మిరియాలు కారముగా వుంటవి. a * boy చురుకుగల పిల్లకాయ. a * fight మంచి యుద్ధము. quick వడిగల, వేగమైన. a * blow మంచిదెబ్బ, చెడుదెబ్బ. a * horse వడిగల గుర్రము, చురుకుగల గుర్రము. a * pace వడిగా నడిచేనడ. they went on at a * rate బహువేగముగా వెళ్ళినారు. active జాగ్రతగల, చురుకుగల. a * remark చమత్కారముగా చెప్పిన మాట.

Smarting, *adj.* నొచ్చే. జలదరించే. * pain మంట, జలదరింపు.

Smartingly, *adv.* మంటగా, నొప్పిగా.

Smartly, smârt'ly, *adv.* quickly చురుకుగా, వడిగా, చాతుర్యముగా.

Smartness, smârt'ness, *n. s.* quickness చురుకు, వడి. wittiness చాతుర్యము.

Smash, *n. s.* దభాలునపడ్డది. there was a great * అన్నీ దభీలుమని పడ్డవి. after the * of his estate వాడి ఆస్తిఅంతా చెదిరిపోయిన తర్వాత.

To Smash, *v. a.* to break in pieces ఛిన్నాభిన్నము చేసుట. he *ed his arm వాడి చెయ్యి విరిగినది. I will * your head నీతల పగలగొట్టుతాను, నీతల బద్దలు చేస్తాను.

Smash, *adv.* దభాలున, ఫెళ్ళని.

Smashed, *adj.* పగిలిన, బద్దలైన, ఛిన్నాభిన్నమైన.

A Smatch or a Smattering, *n. s.* వాసన. a * of garlic ఉల్లిగడ్డకంపు. he has a * of knowledge వాడికి రవంతజ్ఞానము వున్నది. a * of Greek (See Cowper's Progress of Error line 367) రవంత చదువు, శాస్త్రపాండిత్యము.

Smatterer, *n. s.* one who has a slight or superficial knowledge అల్పజ్ఞాని, పరిజ్ఞానము లేనివాడు, అల్పవిద్య గలవాడు.

Smattering, smat'tĕr-ing, *n. s.* a very slight knowledge అల్పజ్ఞానము. he has a mere * of Sanscrit వాడికి గీర్వాణము తెలిసినట్టు అనరాదు, వానికి తెలిసీ తెలియకుండా వున్నది.

To Smear, smēr, *v. a.* చరుముట, పూయుట, అలుకుట. some Hindus * their foreheads with ashes హిందువులలో కొందరు నొసట బూదిదె పూసుకొంటారు. they * the floors with cow-dung to keep away insects పురుగులు రాకుండా వుండడమునకై పేడవేసి అలుకుతారు. he *ed the wall with red paint గోడకు యెర్రవర్ణము పూశినాడు. she *ed her face with yellow paint అది ముఖానికి అరిదళము పూసుకొన్నది. he *ed the oil all over the table బల్లమీద నూనె పూశినాడు, చరిమినాడు.

Smeared, *adj.* అలికిన, పూసిన, చరిమిన, పట్టించిన. clothes * with blood నెత్తురుతో తడిసిన గుడ్డలు.

Smearing, *n. s.* పూయడము, చరమడము, పట్టించడము, లేపనము.

To Smell, smell, *v. a.* వాసనచూచుట, ఆఘ్రాణించుట. she *ed the flower ఆ పుష్పము వాసన చూచినది. the dog *s a rat కుక్కకు యెలుక వాసన తెలుస్తున్నది. I * a rat నాకు వొక అనుమానము కలిగినది. I *ed a corpse పీనుగ కంపు వచ్చినది. I *ed out his design వాడి యత్నమును కనిపెట్టినాను. I *ed out the truth తుదకు నిజమును కనిపెట్టినాను.

To Smell, smell, *v. n.* వాసనకొట్టుట, కంపుకొట్టుట, పరిమళించుట. this *s musty ఇది మగ్గు కంపు కొట్టుతున్నది, బూజు కంపుకొట్టుతున్నది. this *s of musk ఇది కస్తూరివాసన కొట్టుతున్నది. this *s of honey ఇది తేనెవాసన కొట్టుతున్నది.

Smell, smell, *n. s.* వాసన, గంధము. a sweet * పరిమళము, సుగంధము. a bad * కంపు, దుర్గంధము.

Smelling-bottle, *n. s.* ఆఘ్రాణించే వుప్పువేశేబుడ్డి.

Smelling-salts, *n. s.* ఆఘ్రాణించే వుప్పు.

Smelt, smelt, *past participle* of the verb To Smell వాసన చూచిన. ఆఘ్రాణించిన.

Smelt, smelt, *n. s.* a small fish ఒకవిధమైన చిన్న చేప.

To Smelt, smelt, *v. a.* to extract metal from ore మంటితో కలుసుకొన్న లోహమును కరిగి శుద్ధము చేసుట. he *ed the copper ore మట్టితో కలుసుకొన్న రాగిని కరిగి శుద్ధము చేసినాడు. a smelting furnace ముద్దకొలిమి an iron smelter ముద్ద కమ్మరవాడు.

Smelting, *n. s.* ముద్దకొలిమి పని, మట్టితో కలిసిన లోహమును కరిగి శుద్ధము చేయడము.

To Smile, smīle, *v.n.* చిరునవ్వునవ్వుట. మందహాసము చేసుట. the child *d on seeing her దాన్ని చూచి బిడ్డ చిరునవ్వు నవ్వినది. heaven *d on his efforts వాడి యత్నమునకు దేవుడు అనుకూలించినాడు. fortune *d upon him వాణ్ని లక్ష్మి పొందినది.

Smile, smile, *n. s.* చిరునవ్వు, మందహాసము, పొడినవ్వు, మొలకనవ్వు.

Smiling, *part.* నవ్వే. a * countenance నవ్వుముఖము. a * face చిరునవ్వుగల ముఖము. * seasons మంచికాలము. * scenery రమ్యమైన ప్రదేశము. * prospects or good hopes మంచిఆశ, సఫలముకాగల ఆశ. * fortune మంచి అదృష్టము. a * harvest కలకలమని వుండే పంట. a * city పాలు పొంగుతూ వుండే పట్టణము.

Smilingly, smīl'ing-ly, *adv.* సరసముగా.

To Smirch, *v. a.* మాసిపొయ్యేటట్టు చేసుట, మలిన చేసుట.

Smirched, *adj.* మాసిన, ప్రకాశము తప్పిన.

To Smirk, smerk, *v. n.* వికారముగా నవ్వుట. he *s like a monkey కోతివలె పండ్లగిలిస్తాడు.

Smirk, smerk, *n. s.* వికారమైన నవ్వు.

To Smite, smīte, *v. a.* కొట్టుట, మొత్తుట. these words smote his heart యీ మాటలు వాడి గుండెలలో గాలముగా తగిలినవి. he smote him under the fifth rib (a proverbial expression) వాణ్ని డొక్కలో పొడిచినాడు. she smote him. i. e. he became amorous of her వాడు దాన్ని మోహించినాడు, వాడు దాని మోహములో పడ్డాడు. a very smiting woman మనోహరమైన స్త్రీ. to kill చంపుట. God smote him దేవుడు వాణ్ని హతము చేసినాడు. the disease smote him వాడికి ఆ రోగము తగిలినది. the lightning smoke the tree ఆ చెట్టుమీద పిడుగుపడ్డది. his heart smote him, or his conscience smote him పరితాప పడ్డాడు. వెనక చింతించినాడు.

Smith, smith, *n. s.* బత్తుడు. an iron * or blacksmith కమ్మరవాడు. coppersmith కంచరవాడు. goldsmith or silversmith బంగారుపని చేశేవాడు, వెండిపని చేశేవాడు, కంసలవాడు. a gun * ఫిరంగీలు చేసేవాడు.

Smithery, smith'ĕr-y, *n. s.* a smith's work shop కమ్మరవాని పట్టడ, యినుము పనిచేసే స్థలము.

Smithfield, *n. s.* the name of a certain market in London లండను పట్టణములో అమ్మేడు పశువులు నిలిచే వొక బయలు పేరు. Formerly persons were burnt alive in this place on account of religion మునుపు యిక్కడ కొందరిని మతద్వేషము చేత ప్రాణముతో కాల్చినారు గనక. దీన్ని శ్మశానము. రుద్రభూమి అనవచ్చును.

Smithy, smith'y, *n. s.* ఇనపపని చేసే స్థలము.

Smitten, smittn, *past p*|| of the verb To Smite కొట్టబడ్డ, చంపబడ్డ, హతము చేయబడ్డ, చంపిన. those who are * with love మోహపరవశులైన వాండ్లు. those who are * with disease వ్యాధిగ్రస్తులు.

Smock, smock, *n. s.* a woman's garment కోక, పావడ. ఇది అదరానిమాట. (Spenser F. Q. 3. 1. 63. and 65.)

Smockfaced, smock'fāst, *adj.* effeminate, girlish ఆడంగిరేకు అయిన.

Smock-frock, *n. s.* కూలివాండ్లు వేసుకొనే ముతక చొక్కాయి.

Smoke, smōke, *n. s.* పొగ, ధూమము. the whole business ended in * ఆ పని తుదకు యేమీ లే

పోయినది.

To Smoke, smōke, *v. n.* పొగసుట, పొగరాజుట, పొగవచ్చుట. the house was burnt and I saw it smoking the next day ఆ యిల్లు కాలి మరునాడు పొగుస్తూవుండగా నేను చూస్తిని. a pot of smoking milk కాగి పొగలు లేస్తూవుండే కుండెడు పాలు. supper soon *d upon the board యింతలో వడ్డించినారు. or inhale చుట్టకాగుట or be suspicious సందేహించుట, అనుమానించుట. I *d that there was something wrong అక్కడయేమో కొంచెము తప్పువుండినట్టు అనుమానించినాను.

To Smoke, smōke, *v. a.* పొగవేసుట. పొగలో కట్టుట they *d the house to rid it of gnats దోమలు పోవడానికై ఆ యింట్లో పొగవేసినారు. they killed a wild hog and *d it's flesh పందిని కొట్టి దాని మాంసమును పొగలోకట్టి పక్వము చేసినారు. they *d the milk in boiling it ఆపాలును కాచడములో పొగచూరగొట్టినారు. to * tobacco చుట్టపట్టుట. గుడుగుడు కాగుట. they * opium వాండ్లు నల్లమందును వేశి హుక్కా కాగుతారు. they * ganja గంజాయి కాగుతారు. I *d a lie అబద్ధము వున్నదని అనుమానించినాను, సందేహించినాను. * the doctor! (Addison's Drummer) అహా యేమిశాస్త్రి.

Smoked, *adj.* పొగవేయబడ్డ, పొగలోకట్టి పక్వము చేయబడ్డ, పొగచూరిన. * milk పొగచూరినపాలు. * herrings పొగలోకట్టి పక్వముచేసి వుంచిన చేపలు.

Smoker, *n. s.* చుట్ట కాగేవాడు.

Smokiness, *n. s.* పొగగా వుండడము. from the * of this house there are no musquitoes in it యీ యింట్లో పొగచుట్టుకొంటున్నది గనక దోమలు లేవు.

Smoking, *n. s.* పొగియడము, పొగరాజడము, చుట్ట కాగడము.

Smoky, smōk'y, *adj.* పొగనే. పొగగా వుండే. or blackened with smoke పొగచూరి నల్లగా వుండే. * tasted పొగచూరిన, కంపుకొట్టే.

Smooth, smûth, *adj.* నున్నని, మెత్తని, మృదువైన. * words మృదు వచనములు, చల్లని మాటలు. * ground సమముగా వుండే భూమి, మిట్టాపల్లము లేకుండా వుండే భూమి. the * passage of the hawk in the sky డేగ ఆకాశములో తిన్నగా పోవడము. by all means rough and * నయాన భయాన.

To Smooth, smûth, *v. a.* నున్నగా చేసుట. the carpenter *ed the wood వడ్లవాడు కొయ్యను నున్నగా చేసినాడు. to make easy సులభముచేసుట. to soften శాంతపరచుట. these words *ed the difficulty యీ మాటలవల్ల ఆ తొందర తీరినది. his assistance *ed the task అతడి సహాయమువల్ల ఆ పని సులభమైనది.

Smooth-faced, *adj.* mild looking; cunning నంగనాచివలె వుండే, పిల్లివలె వుండే.

Smooth handed, *adj.* మెత్తని చేతులుగల, మృదువైన చేతులుగల.

Smoothly, smûth'ly, *adj.* with even glide నున్నగా, తిన్నగా, సరాళముగా. the hawk came down * డేగ తిన్నగా దిగినది.

Smoothness, smûth'ness, *n. s.* నున్నన, నునుపు, మృదుత్వము. gentleness of speech మాధుర్యము. * of behaviour నమ్రత, సరసత.

Smote, smōte, *past tense* of the verb To Smite.

To Smother, smuth'ĕr, *v. a.* ఉడ్డుకుడుచు కొనేటట్టు చేసుట. the dust and smoke are enough to * us మనమున వూపిరి తిప్పనియ్యకుండా చేయడమునకు యీ దుమ్ము పొగ చాలును. she *ed the child ఆ బిడ్డకు గుక్కతిరగకుండా చేసి చంపినది. he *ed the bird in the box ఆ పక్షిని పెట్టెలోవేశి మూశినాడు అది గుక్క తిప్పలేకుండా చచ్చినది. to suppress అణచివేసుట. they *ed the evidence ఆ సాక్షులను పలకకుండా చేసినారు. they *ed the intelligence యీ సమాచారమును అణచివేసినారు.

Smother, smuth'ĕr, *n. s.* ఊపిరి తిప్పకుండా చేయడము. there was a * of dust ఊపిరి గూడాతిప్పకుండా దుమ్ము మూసుకొన్నది.

Smothered, *adj.* గుక్క తిరగకుండా చేసి చంపబడ్డ. I am quite * with smoke యీ పొగలో నాకు గుక్క తిప్పలో కూడలేదు. నేను చస్తాను. a * laugh అణచుకోబడ్డ నవ్వు. suppressed అణచివేయబడ్డ. * fury అణుచుకోబడ్డ కోపము. a * report మర్మముగా వుండే వొక సమాచారము, అణచివేయబడ్డ సమాచారము.

To Smoulder, *v. n.* గనగనలాడుతూ వుండుట. జ్వాల లేకుండా నిగురుగా వుండుట. the fire *ed for three days ఆ నిప్పు మూడు దినములదాకా గన

గనలాడుతూ వుండినది. Smoulder and Smother are the same word "They smouldered the princes between two feather beds." Lord Orford's Historic Doubts.

Smouldering, smōl'dĕr-ing, *adj.* గనగనలాడే. * fire గనగనలాడే నిప్పు. అంగారము.

Smug, smug, *adj.* trim, neat, pretty ముద్దుగా వుండే, సొగసుగావుండే, ఇది యెగతాళి మాట.

To Smuggle, smug'gle, *v. a.* to import or export goods without paying the customs, సుంకము చెల్లించకుండా దొంగతనముగా సరుకును తీసుకొని పోవుట. To manage or convey secretly. They *d these things into the country ఈ సరుకులకు సుంకము చెల్లించకుండా దొంగతనముగా వూళ్ళో మీద తీసుకొని పోయినారు. they *d the woman into the house దాన్ని దొంగతనముగా ఇంటిలోకి తీసుకొని వచ్చినారు.

Smuggled, *adj.* సుంక మివ్వకుండా దొంగతనముగా తీసుకొనిరాబడ్డ.

Smuggled goods, *n. s.* సుంకము చెల్లించని దొంగ సరుకులు.

Smuggler, smug'glĕr, *n. s.* సుంకము చెల్లించకుండా దొంగ సరుకులు తీసుకొని పొయ్యేవాడు.

Smuggling, *n. s.* సుంకము చెల్లించకుండా దొంగ సరుకును తీసుకొని పోవడము.

Smut, smut, *n. s.* dirt మురికి, బూజు. మసి. in corn పంటకు తగిలే కాటుక. or obscenity బూతులు, పోకిరిమాటలు.

To Smut, smut, *v. a.* to dirt మురికిచేసుట, మయిల చేసుట.

To Smutch, smutch, *v. a.* to dirty మురికి చేసుట.

Smutted, *adj.* మురికియైన.

Smuttiness, *n. s.* dirtiness మురికి. obscenity పోకిరి తనము. కొంటెతనము.

Smutty, smut'ty, *adj.* dirty మురికియైన. obscene కొంటె. పోకిరి.

Snack, snack, *n. s.* a share భాగము. a little food రవంత భోజనము. ఫలహారము. I went * with mhi చిక్కినదాన్ని చెరిసగము పంచుకొన్నాము.

Snaffle, snaf'fle, *n. s.* చిల్లకళ్ళెము.

Snag, snag, *n. s.* ఒంటిగా వుండే పల్లు. or tooth (in contempt) పండ్లకు యెగతాళి పేరు. the part that sticks విరిగి మిట్టగా నిక్కేటిది.

Snail, snāl, *n. s.* ఒక పురుగు, గుల్లపురుగు, నత్తగుల్ల, రెండు కొమ్ములున్ను పైన గుల్లయున్ను గలిగి గోడలమీద పాకే జంతువు. he went on at a *'s pace తారాడుతూ పోయినాడు. పోమరితనముగా పోయినాడు.

Snake, snāke. *n. s.* పాము, సర్పము. the * called boa కొండచిలువ. the rock * కొండ చిలువ, కొండపలుగు పాము. the cobra de capello; the male of this is called త్రాచుపోతు, నాగుపాము. the female is మంచి పాము, తాచుపాము. నాగు పాము. the water * నీళ్లపాము, నీరుకట్టె, వాన కోవిల. * doctor పాములవాడు. the * pipe పాము నాగసరము. A *'s skin when cast off కుబుసము. a hooka * హుక్కా తాగేనాళము. తిగ.

Snake-gourd, *n. s.* పొట్లకాయ. Ainslie. 2. 391.

Snaky, snāk'y, *adj*, పాముపలెవుండే, పాము సంబంధమైన.

To Snap, snap, *v. a.* to break at once ఫెటుక్కు మనివిరుచుట, పుటుక్కుమని తెంచుట. he snapped the rope ఆ దారమును పుటుక్కుమని తెంచివాడు. she snapped her knuckels at him వాడిన్ని చూచి మెటికలు విరిచినది. he snapped the lock చట క్కుని బిగము వేసినాడు. to * up అంటించుకొనుట. the dog snapped up the bone and ran away ఆ కుక్క యెముకను అంటించుకొని పారిపోయినది.

To Snap, snap, *v. n.* to break short పుటుక్కున తెగుట, పెటుక్కుమని విరుగుట. they pulled the rope till it snapped వాండ్లు యీడ్చేటప్పటికి ఆ తాడు పుటుక్కున తెగినది. to attempt to bite కరవవచ్చుట, కరవబోవుట. the dog snapped at me ఆ కుక్క నన్ను కరవవచ్చినది.

Snap, snap, *n. s.* an attempt to catch కరవ బోవడము, కరవరావడము. the dog made a * at me ఆ కుక్క నన్ను కరవవచ్చినది.

Snapdragon, snap'drag-on, *n. s.* ఒక విధమైన పిల్లకాయల ఆట.

Snappish, snap'pish, *adj.* cross, peevish మండిపడే. when a man is in a fever he often is * జ్వరము వచ్చినప్పుడు మనిషికి చీదరగా వుంటున్నది.

Snappishly, snap'pish-ly, *adv.* peevishly మండిపడుతూ, చీదరపడుతూ, మంటగా.

Snappishness, snap'pish-ness, *n. s.* చీదర, మంట,

అనర్థ్యము.

Snare, snāres, *n. s.* to catch an animal with వల, వుచ్చు, బోను, ఉపాయము, యుక్తి, వాగురా, మృగబంధినీ. they set a * for the tiger పులిని పట్టడానికి బోనుబోను పెట్టినారు. youth is surrounded by *s యౌవనమునకు యెటుచూచినా గండముగా వున్నది, సంకటముగా వున్నది. they laid a * to ruin him వాణ్ని చెరపడానకు పొక యుక్తి పన్నినారు. he fell into her *s దాన్ని మోసములో చిక్కుపడ్డాడు.

To Snare, snāre, *v. a.* to entrap వలలో చిక్కించుకొనుట, వలలో వేసుకొనుట.

Snared, *adj.* వలలోచిక్కిన, మాయలోబడ్డ.

To Snarl, snārl, *v. n.* (as a dog) గుర్రుమనుట, ఉర్రుమనుట. he may * at you but he cannot injure you వాడు యెంత రేగినా నీకు హాని లేదు.

Snarler, snārl'ĕr, *n. s.* రేగేవాడు, చిరచిరలాడేవాడు, ముండిపడేవాడు.

Snarling, *n. s.* చిరచిర, మంట, ఆగ్రహము.

To Snatch, snatch, *v. a.* పెరుక్కొనుట, పీక్కొనుట the monkey *ed the bread out of my hand. ఆ కోతి నా చేతి రొట్టెను పెరుక్కొని పోయినది. he *ed an opportunity to tell me the truth సమయము చూచుకొని నాతో నిజము చెప్పినాడు. If I can * a moment to-morrow I will write to you రేపు నాకు రవంత సావకాశము చిక్కితే తమకు వ్రాస్తాను. to * a kiss యేమారచూచి ముద్దుపెట్టుకొనుట. when a fever *ed away his mother తల్లిని జ్వరము తుంచుకపోయినప్పుడు.

To Snatch at, *v. n.* పెరుక్కోపోవుట, పెరుక్కోవచ్చుట.

Snatch, snatch, *n. s.* a hasty catch ఒటుక్కున పెరుక్కోవడము.

Snatcher, *n. s.* పెరుక్కొనేవాడు, దొంగ.

To Sneak, snēk, *v. n.* నక్కుట. he was ashamed and *ed away అతడు సిగ్గుపడి మెల్లిగా అవతలికి పోయినాడు. he *ed into the house ఆ యింట్లోకి దొంగతనముగా దొరబడ్డాడు.

Sneak, snēk, *n. s.* a mean wretch పిరికి, పంద, దొంగ.

Sneaker, snēk'ĕr, a large bowl బోగోణి, బోగణి, డబర.

Sneaking, snēk'ing, *adj.* base, mean నీచమైన, క్షుద్రమైన. * tricks కుయుక్తులు.

Sneaking, snēk'ing, *n. s.* క్షుద్రనడక, పందతనము, పిరికితనము.

Sneakingly, *adv.* basely, meanly నీచముగా, అల్పముగా.

To Sneer, snēr, *v. n.* నవ్వుట, పరిహాసముచేసుట. they *ed at his letter వాడి జాబును చూచి నవ్వి యెగతాళిలో పెట్టినారు.

Sneer, snēr, *n. s.* ఎగతాళి, అపహాస్యము. a covert * నోరు మూట్లాడడము, నొసలు వెక్కిరించడము.

Sneerer, *n. s.* నవ్వేవాడు, వెక్కిరించేవాడు.

Sneering, *n. s.* నవ్వడము, వెక్కిరించడము.

To Sneeze, snēze, *v. n.* తుమ్ముట.

Sneeze, snēze *n. s.* తుమ్ము.

To Sniff, sniff, *v. n.* to draw breath audibly up the nose ఆఘ్రాణించుట.

To Snip, snip, *v. a.* కత్తిరించుట.

Snip, snip, *n. s.* కత్తిరించినది, తునక, తుండు.

Snip-snap, *n. s.* tart dialogue తిట్లు, తిమ్ములు.

Snipe, snīpe, *n. s.* ముక్కు పురుడిపిట్ట, ఉల్లంకిపిట్ట, ఉల్లాం, కనవుకోడి, యేల్చె, బొగ్గెల్చె, ముక్కిడి. These names are used in various parts of the country and perhaps belong to birds of different kinds. There are nine species described as Indian birds. The Hindustani name పన్మారి *panmari*, and the English word, pronounced *snuff* or *Isnap*, is in general use. The painted snipe కనవుకోడి, కనవుగువ్వ. Ainslie I. 898. Jerdon's Catalogue.

To Snipe, snīpe, *v. a.* పిట్టలవేటాడుట. we heard a few sniping shots టుప్పుటుప్పుమని కాల్చడమును విన్నాము they were exposed to a sniping fire వాండ్లు అప్పుడప్పుడు టుప్పుటుప్పుమని కాల్చబడ్డారు.

Snivel, snivl, *n. s.* the running of the nose చీమిడి.

To Snivel, snivl, *v. n.* to cry as children బిడ్డలవలె యేడ్చుట, ఇది యెగతాళిమాట. a snivelling hypocrite నీలి యేడుపులు యేడ్చేవాడు.

Sniveller, *n. s.* నీలి యేడుపులు యేడ్చేవాడు.

Snob, *n. s.* a contemptible wretch పనికిమాలిన గొడ్డు.

Snooze, *n. s.* (a dutch word) spelt Snudge by Johnson నిద్ర, ఇది నీచమాట.

To Snooze, *v. n.* that is, to sleep నిద్రపోవుట, ఇది నీచ శబ్దము.

To Snore, snōre, *v. n.* గురక పెట్టుట.

Snore, snōre, *n. s.* గురక.

To Snort, snôrt, *v. n.* as a horse బుసకొట్టుట. the horse *ed with pride గుర్రము ఉల్లాసముగా బుసలు పెట్టినది. he *ed with rage కోపముచేత బుసలు కొట్టినాడు.

Snort, snôrt, *n. s.* బుస, హుంకారము.

Snot, *n. s.* the ooze of the nose చీమిడి.

Snottiness, *n. s.* చీమిడిగా వుండడము.

Snotty, *adj.* చీమిడిగావుండే. * nosed చీమిడికారే ముక్కుగల.

Snout, snoŭt, *n. s.* the nose of a pig or beast పందిముక్కు, పోత్రము, ముట్టె, బర్రెముక్కు. the nose of a man, (in contempt) మూతి, ఇది తిరస్కారమైన శబ్దము.

Snouted, *adj.* మూతిగల, ముట్టెగల. a long * boar నిడుపు మూతిగల పంది.

Snow, snō, *n. s.* మంచు, హిమము. white as * హిమధావళ్యమైన, మిక్కిలి తెల్లని.

To Snow, snō, *v. n.* మంచు కురుసుట. it *ed very hard last night రాత్రినిండా మంచు కురిసినది.

Snow-ball, snō'bâll, *n. s.* మంచుగడ్డ. as it went along, the crowd gathered weight like a * ఆ గుంపు పోతూవుండగా దోవలో వాండ్లువిండ్లుచేరి బ్రహ్మాండమైన గుంపైనది. సీమలో మంచుగడ్డను చేరివుంటే మంచుమీద దుర్చితే ఆ గడ్డపోతూ వుండగా తింది మంచు అంటుకొని మరిమరి పెద్దది అవుతున్నది గనక ఆ దృష్టాంతమునుపట్టి యీ ప్రయోగము వచ్చినది. It goes on increasing like a * in snow (Duke of Willington's Despatches June 1800) మంచులో మంచుగడ్డవలెనే క్రమేణా అభివృద్ధి అయినది.

Snow-broth, *n. s.* మంచునీళ్ళు, మంచుగడ్డ కరిగిన నీళ్ళు. అతి శీతలమైన నీళ్ళను గురించినమాట.

Snow-drop, snō'drop, *n. s.* a kind of flower ఒక విధమైన తెల్లని అడవి పుష్పము.

Snow-white, *adj.* అతి ధావళ్యమైన.

Snowy, snō'y, *adj.* మంచుగావుండే. a * night బహు మంచుగా వుండే రాత్రి. *weather మంచుకాలము. pure, white అతి ధావళ్యమైన. her * arms దాని తెల్లటి భుజములు. a * robe శుభ్రవస్త్రము, అతి ధావళ్యమైన వస్త్రము.

Snub, snub, *n. s.* rebuff, rebuke చీవాట్లు, గద్దింపులు. a * nose చప్పిడి ముక్కు.

To Snub, snub, *v. a.* to rebuke చీవాట్లుపెట్టుట, కూకలుపెట్టుట. (Chaucer uses this verb, in Prologue to Tales, line 525 spelt snibbe.)

Snub-nosed, *adj.* చప్పిడిముక్కు గల.

Snuff, snuff, *n. s.* smell ముక్కుతో పీల్చడము, ఆఘ్రాణించడము. for the nose పొడుము, ముక్కుపొడి, నశ్యము. the * of a candle కొడి, కత్తిరించివేసిన మండే దీపపు వత్తికొనను కట్టినచిట్టెము.

To Snuff, *v. a.* to draw in with the breath ఆఘ్రాణించుట, ముక్కుతో పీల్చుట. the vulture *ed the smell of a corpse ఆ గూళి పీనుగకంపును పట్టినది. to crop a candle దీపపు కొడి కత్తిరించుట.

To Snuff, snuff, *v. n.* or snort బుసకొట్టుట.

Snuff-box, snuff'box, *n. s.* పొడిడబ్బి, పొడిబుర్ర.

Snuffers, snuf'fĕrz, *n.s.* దీపపుకొడిని కత్తిరించే కత్తెర.

To Snuffle, snuf'fle, *v. n.* to speak through the nose ముక్కుతో మాట్లాడుట. snuffling words ముక్కుతో మాట్లాడే మాటలు.

Snug, snug, *adj.* హాయిగావుండే, సుఖముగావుండే, పొందికగావుండే, భద్రముగావుండే. every thing is very * here యిక్కడ అంతా హాయిగా వున్నది, యిక్కడ అంతా పొందికగా వున్నది. the children lie very * there బిడ్డలు అక్కడ హాయిగా పండుకొన్నారు, భద్రముగా పండుకొన్నారు. the fox lay very * in the bush ఆ నక్క పొదలో నిండా హాయిగా పండుకొని వుండినది. he kept it * దాన్ని భద్రముగా దాచినాడు. *'s the word! (Smollett) భద్రంభద్రం. నోరు తెరిచేవు సుమీ. బయిట విడవకొట్టేవు సుమీ.

Snugly, *adv.* హాయిగా, సుఖముగా, భద్రముగా, నిమ్మళముగా.

Snugness, *n.s.* హాయి, సుఖము, భద్రము, నిమ్మళము. from the * of this house యీ యిల్లు భద్రమైనది గనక.

So, sō, *adv.* in like manner అట్లా, ఇట్లా, ఈ రీతిగా, వలె. let it be so అట్లా వుండనీ. be it so కానీ, చింతలేదు. so be it కానీ, ఔగాక. you may come early so as I may meet you నిన్ను నేను చూచేటట్టు ప్రొద్దుగలగ రా. he struck so as to break the sword కత్తి విరిగేటట్టుగా కొట్టినాడు. therefore గనక. for this reason; in consequence of this అందువల్ల, యిందువల్ల. and so forth

మొదలైన. **so long** అంతపొడుగు, అంతమట్టుకు. **so many** అంతమంది, ఇంతమంది, అన్ని, ఇన్ని. **so many days** అన్నాళ్ళు, ఇన్నాళ్లు. **so much the more * that** యెందుచేతనంటే, యెంతమట్టుకంటే, ముఖ్యముగా. * **that the blood flowed** నెత్తురు కారేలాగు. * **that the letter may reach me** నాకు జాబు అందేలాగు. **he is * weak that he cannot rise** వాడు యెంత అశక్తిగా వున్నాడంటే కూర్చున్నచోటనుంచి లేవలేడు. * **then** గనక, అట్లావుండగా, సరేగదా. **one or so** వొకటి, అర, కొన్ని. **so and so** ఫలానివాడు. **he consented to go if * and * would accompany him** ఫలాని ఫలాని వాండ్లు తనతోకూడావస్తే పోతానన్నాడు. **Mr. so and *** ఫలానిదొర. యిన్నో వొకదొర. **I am very so so to-day** యీ వేళ నాకు యిదిగా వున్నది. **this translation is very so so** యీ భాషాంతరము అంతంతలుగా వున్నది, అనగా మంచిది కాదు. **his English is but so so** వాడికి వచ్చిన యింగ్లీషు అంతంతమట్టుకుగా వున్నది. **his reasons are but so so** వాడు చెప్పిన సమాధానములు అంతంతమట్టుకుగా వున్నది, పనికి రానివిగా వున్నవి.

To Soak, sōk, *v. n.* నానుట.

To Soak, sōk, *v. a.* నానబెట్టుట, తడిపిపెట్టుట. **she *ed the bread in milk** రొట్టెను పాలల్లో నాన వేసినది. **I was *ed in the rain** వానలో తడిసినాను.

Soaked, *adj.* నానిన నానవేసిన, నానబెట్టిన, తడిపిపెట్టిన.

Soaking, *adj.* తడిపే, **a * rain** తడిపేవాన, మంచి వాన.

Soap, sōp, *n. s.* సబ్బు, **fuller's earth used for *** చవటిమన్ను. **the paste used instead of *** వొళ్లు తోముకొనే పిండి. * **suds** నురుగు.

Soap-boiler, sōp'bôil-ĕr, *n. s.* సబ్బు కాచి అమ్మే వాడు.

Soap-nut, *n. s.* కుంకుడుకాయ.

Soap-stone, *n. s.* **a stone like slate** బలపపురాయి, మరిగరాయి. **a pencil made of this stone** బలపము, బలపపుకోపు.

Soapy, *adj.* సబ్బువలె వుండే.

To Soar, sōr, *v. n.* పైకి యెగురుట, ఆకాశానికి యెగురుట. **the eagle *ed over the cliff** గూళి పర్వతమునకు పైగా యెగిరినది. **a liberality that *s above all praise** పొగడ నలవిగాని దాతృత్వము. **in these verses the poet *s very high** యీ పద్యములవల్ల ఆ కవి నిండా ఘనత కెక్కినాడు.

Soaring, *adj.* ఆకాశానికి యెగిరే.

To Sob, sob, *v. n.* వెక్కివెక్కి యేడ్చుట. **she wept much, but I did not hear her *** అది యేడ్చినది గాని అది వెక్కివెక్కి యేడవడము నేను వినలేదు.

Sob, sob, *n. s.* ఏడవడములో వచ్చేవెక్కు. **I heard three *s** అది యేడవడములో మూడు వెక్కులు విన్నాను.

Sober, sō'bĕr, *adj.* స్థిరబుద్ధిగల, నెమ్మదిగా వుండే, తెలివిగల, వివేకశాలియైన. **he is a * man, you may take his advice** వాడు తెలివిగలవాడు, వాడు చెప్పేబుద్ధి విను. **a very * child** మంచి తెలివిగల బిడ్డ. **not drunk** మైకము లేని. **he makes many promises when he is drunk, but he forgets them all when he is *** తాగి వొళ్ళు తెలియకుండా వుండేటప్పుడు యిది చేస్తాను అది చేస్తాను అంటాడుగాని వొళ్ళుతెలిసేటప్పటికి అది అంతా మరిచిపోతాడు. **I wish I could persuade you to be *** అయ్యో నీకు శాంతము లేకపోయెనే. A† **says** ఉపయుక్త.

To Sober, sō'bĕr, *v. a.* **to make calm, to bring him to his senses** శాంతపరచుట, స్మారకము వచ్చేటట్టు చేసుట. **the shock *ed him** యీ భయము చేత వాడికి స్మారకము వచ్చినది.

Soberly, sō'bĕr-ly, *adv.* శాంతముగా, నిమ్మళముగా, తెలివిగా, మైకము లేకుండా. **In Titus. 2. 12** ఉపయుక్తముగా. A†.

Soberness, or Sobriety, sŏ-brī'ĕ-ty, *n. s.* శాంతము. నిమ్మళము, నెమ్మది. మైకము లేకుండా వుండడము. **the Hindus are remarkable for their sobriety** హిందువులు తాగేవాండ్లు కారు.

Soccage, soc'cāge, *n. s.* పాళెగాడితనము.

Soccager, *n. s.* పాళెగాడు. **(vulgarly) a poligar.**

Sociable, sō'shable, *adj.* సరసులైన, సహవాస యోగ్యులైన, కలియగలుపుగా వుండే. **the Hindus are very *** హిందువులు నిండా సరసులు, సహవాస యోగ్యులు. **the dog is a * animal** కుక్క మనుష్యులతో కలియగలుపుగా వుండేటిది. **the parrot is a * creature but the crow is not *** చిలక మనుష్యులతో యిమిడివున్నదిగాని కాకి అట్లా కాదు.

Sociableness, *n. s.* సరసత, కలియగలుపు, అన్యోన్యము. from the * of these people వీండ్లు సరసులు గనక, వీండ్లు క్రూరులు కారు గనక.

Sociably, sō'shab-ly, *adv.* సరసముగా, కలియగలుపుగా, అన్యోన్యముగా.

Social, sō'shal, *adj.* సరసమైన, కలియగలుపుగా వుండే. * beings కలియగలుపుగా వుండే వాండ్లు, అన్యోన్యముగా వుండే వాండ్లు. monks are not * beings సన్యాసులు కలియగలుపు లేనివాండ్లు, లౌకికతో చేరిక లేకుండా వొదిగి యుండే వాండ్లు. * worship పదిమందితో కూడా చేసే పూజ. * meals పదిమందితో కూడా భోజనము చేయడము. * duties అన్యోన్య మర్యాదలు. they look upon debt has a * crime అప్పును పరస్పర విరోధముగా యెంచుతారు, స్నేహభంగముగా యెంచుతారు.

Society, sō-sī'ē-ty, *n. s.* community or company సభ, సంఘము, ప్రజలు. those who live in the * of the wise వివేకులతో సహవాసముగా వుండే వాండ్లు. the rules of * లోకమర్యాదలు, లోకాచారములు. in mixed * చిల్లర వాండ్లతో. agreeable * యిష్టాగోష్టిగా వుండేవాండ్లు. civilized * నాగరికులు. uncivilized * మోటమనుష్యులు. the well being of * ప్రజాక్షేమము. he lives in * లోకులతో సహవాసముగా వున్నాడు. these people are not in * వాండ్లు లోకులతో సహవాసముగా వుండే వాండ్లు కారు. he lived in this woman's * for a year సంవత్సరముదాకా దానితో సహవాసముగా వుండినాడు. he lived out of * లోకులను విడిచి యేకాంతముగా వుండినాడు. polished * రసికులు, నాగరికులు. unpolished * నాగరికము లేనివాండ్లు. a religious * భక్తులు, మతమును గురించి కూడినసభ. a mercantile * వర్తకుల సంఘము, వర్తకులు. a Literary * విద్వత్సభ. (In the title page of the Persian Bible, the name "Bible Society" remains untranslated.)

Sock, sock, *n. s.* మేజోడు, వత్తి, పట్టు, తేలె బొమ్మ గుడ్డలతో కుట్టి చీలమండలదాకా వేసుకొనేటిది. or comic shoe నాటకములో వేసుకొనే వొకవిధమైన పాదరక్ష.

Socket, sock'et, *n. s.* any hollow that receives something inserted దేనైనా దోపే గూడు. the bone turns easily in the * ఆ యెముక దాని పాదులో సుళువుగా తిరుగుతూ వుంటున్నది. the * of the eye కంటిగుంట. his eyes are sunk in the *s వాని కండ్లు గుంటలు బడ్డవి. the hollow of a candlestick మైనపువత్తి కొమ్మలో వుండే బొక్క.

Sod, sod, *n. s.* turf, clod. పచ్చికకరుడు, గరిక మోడి చెక్క, పచ్చిక పెళ్ళ, మంటిపెళ్ళ, మంటిగడ్డ. he faced the pond with green *s గుంట కట్టకు పచ్చిక పెళ్ళలు వేసినాడు, కరుండ్లు వేసినాడు. when he lies under the green * మంటగలిసినప్పుడు.

Soda, *n. s.* సోడ అనే వొకదినుసు. Alkali, borate of * క్షారము, చవిటిమన్ను, చవిటిసారము. * water యీ క్షారము కలిపిన నీళ్ళు.

Sodden, *past p*|| boiled వండిన, పక్వమైన. the ground was quite * by the rain వానచేత నేల నిండా పదునై వుండినది.

Soever, *adv.* ఐనా. whatsoever యేదైనా. whosoever యెవరైనా. whensoever యెప్పుడైనా. wheresoever యెక్కడనైనా.

Sofa, sō'fa, *n. s.* మెత్త తలగడగల నిడుపాటి వొరుగు పీట, దివ్వాను, సోఫా, కౌచీ అంటారు.

Soffit, *n. s.* the top of a door గడప పైభాగము.

Soft, soft, *adj.* మెత్తని, మృదువైన. smooth నున్నని. * marble మెతకరాయి. * stone పిండిరాయి. * accents మృదూక్తులు. a * eyed maid లోలాక్షి, చంచలాక్షి. soft-eyed దయార్ద్రదృష్టిగల. silly, flexible, obedient విధేయమైన, సాధువైన. * water మంచినీళ్ళు. he is a very * man వాడు యెట్లా అడిస్తే అట్లా ఆడేవాడు.

Soft, soft, *(interj.)* తాళుతాళు.

To Soften, sofn, *v. a.* మెత్తగా చేసుట, మెరుపుట, మెత్తపడేటట్టు చేసుట. these words *ed his heart యీ మాటలవల్ల వాడి మనసు కుదుటపడ్డది. all that cheers or *s life ప్రాణానికి సుఖముగాను న్ను నెమ్మదిగానున్ను వుండేటివియెల్లా. wishing to * these bitter tidings చావుమాట చెప్పవలెనని. you must * your language నీవు యింత క్రూరముగా మాట్లాడరాదు. this *ed the pain యిందువల్ల ఆ నొప్పి మట్టుబడ్డది. milk and sugar * tea తేయాకుయొక్క వెగటును బెల్లమున్ను పాలున్ను అణుస్తున్నది. fire *s iron నిప్పు యినుమును మెత్తనిదిగా చేస్తున్నది, అనగా నిప్పున కాగిన యినుము యెట్లా కొట్టితే అట్లా సాగుతున్నది.

To Soften, sofn, *v. n.* మెత్తపడుట. శాంతపడుట. కరుగుట. wax *s in the sun మైనము యెండకు కరుగుతున్నది.

Softly, soft'ly, *adv.* మెల్లిగా, తిన్నగా, చల్లగా. fair and * ! అల్లతపడక, మెల్లిమెల్లిగా. he spoke * తగ్గి మాట్లాడినాడు.

Softner, *n. s.* that which makes soft శాంతపరిచేటిది. time is a * of grief దినదినానికి వ్యసనము మట్టుపడుతున్నది.

Softness, *n. s.* మెత్తన. మృదుత్వము, మార్దవము, నునుపు, సౌమ్యము. * undermines wealth దాతృత్వంధన నాశనం. easiness to be effected దాతృత్వము. from the * of their nature, women weep easily ఆడవాండ్లు మెత్తనివాండ్లు గనక శాస్తకు కూస్తకు యేడుస్తారు. timidity పిరికితనము, పందతనము.

Soho, sō-hō', *interj.* calling from a distant place ఓహే. stop నిలువు, కాకు.

Soi-disant, *p*‖ (French.) తమకు తామే చెప్పుకొనే. his * friends తమకు తామే చుట్టాలమని చెప్పుకొని వానివద్దికి వచ్చినవాండ్లు. a * doctor; that is, one who calls himself a doctor తనకు తానే వైద్యుడని చెప్పుకొని తిరిగేవాడు.

To Soil, sôil, *v. a.* మురికిచేసుట, మాపుట. I will not * my hands with this business నేను ఆ పీడ పనికి పోను.

Soil, sôil, *n. s.* dirt మురికి, మాలిన్యము, కుప్ప. పెంట. red sandy * గరపనేల. stony * గరువు నేల, రాళ్ళభూమి. that * which is clay under sand పాలగరువు. black * రేగడభూమి, రేగటమన్ను. or land నేల, భూమి, మన్ను. his native * వాడి జన్మభూమి. those who till the * భూమిని దున్నే వాండ్లు. sons of the * సేద్యలు. goddess of the * భూదేవత. (W.) garden * మంచిసత్తువగల మన్ను. every morning they carry away the * in carts ప్రతిదినము తెల్లవారి కుప్పను బండ్లమీదవేసి తీసుకొనిపోతారు.

Soiled, *adj.* మురికిగావుండే, మాసిన, మురికిచేయబడ్డ. * clothes మురికిబట్టలు. a * plate యెంగిలిగిన్నె. * silver మయిలగావుండే వెండిపాత్రలు.

To Sojourn, sō'jurn, *v. n.* ఉండుట, నివాసముచేసుట, నివసించుట.

Sojourn, sō'jurn, *n. s.* విదేశవాసము, నివాసము చేయడము, దిగివుండడము. during his * there వాడక్కడ వుండిన దినాలలో.

Sojourner, sō'jurn-ěr, *n. s.* విదేశవాసి, కొన్నాళ్లుగా వచ్చి వుండే వాడు.

Sol, *n. s.* (poetical name of the God of the sun, భాస్కరుడు, సూర్యుడు. * soon hid his beams సూర్యుడు యింతలో కనుమరుగైనాడు.

Sola, *n. s.* (the Bengali word for white pith) బెండు.

To Solace, sol'ăce, *v. a.* to comfort ఓదార్చుట, ఊరడించుట, ఉపరార్చుట. he *d himself with a pipe అట్లాచుట్ట తాగుతూ ప్రొద్దుబుచ్చినాడు.

Solace, sol'ăce, *n. s.* comfort ఓదార్పు, సాంత్వనము. as a * in his trouble he wrote a letter to me వాడు పడే సంకటమునకు వుపశాంతిగా నా పేరట వొక వుత్తరము వ్రాసుకొన్నాడు.

Solar, sō'lar, *adj.* belonging to the sun సూర్యసంబంధమైన. the * rays సూర్యకిరణములు. * heat యెండ, సూర్యుని వేండ్రము. the * system సూర్యసిద్ధాంతము. the * year సౌరమాన సంవత్సరము.

Sold, sōld, *participle* of the verb To Sell అమ్మిన, అమ్మబడ్డ.

To Solder, sol'děr, *v. a.* పొడిపెట్టి అతుకుట. it booteth not them to * up a broken cause (Hooker) వాండ్లు యెన్నిపాట్లుబడ్డా చెడిపోయిన పనివాండ్లకు కలిసిరాలేదు.

Solder, sol'děr, *n. s.* metallick cement లోహామును అతికేపొడి.

Soldier, sōl'jěr, *n. s.* బంటు, బంట్రోతు, శిపాయి, శూరుడు. he was an eminent * వాడు మహాశూరుడు.

Soldierlike, Soldierly, *adj.* శిపాయీతగిన, శౌర్యమైన. soldierly conduct శూరత్వమైన నడత.

Soldiery, sōl'jěr-y, *n. s.* a body of military men బంట్లు, దండువాండ్లు, శిపాయీలు, శూరులు, దండు, సైన్యము.

Sole, sōle, *n. s.* of the foot అరకాలు, అడుగు. the bottom of the shoe చెప్పుయొక్క అట్ట. a certain fish వాలుకచేప, తెల్లిపోతు. See Russell on Fishes No. 2. XXIII.

To Sole, sōle, *v. a.* అట్టవేసుట. thin *d shoes పాదరకులు, వొకటిరెండు అట్టలు వేసిన తేలికైన జోడు.

Sole, sōle, *adj.* ఏకమైన, ఒక్కటైన. this was my * reason నాకు వుండే న్యాయము యిది వొకటే. not married వివాహము కాని.

Solecism, sol'ē-ċism, *n. s.* impropriety in language అన్వయము, విపరీతము, వైపరీత్యము. వ్యతిరేకము. అనుచిత ప్రమేయము, రసాభాసము, ఘాతకాలము, వికారమైనపని. వికారమైనమాట. వ్యంగ్యము. a blunder అనన్వయము, వ్యాకరణ భంగము. అసంగతము.

Solely, sōle'ly, *adv.* మాత్రము, కేవలము. * for that అందుకే. అందున గురించి మాత్రము. they paid the money * to him ఆ రూకలు అతనికే యిచ్చినారు. they live * on rice వాండ్లు అన్నము తప్ప మరేమి తినేదిలేదు.

Solemn, sol'em, *adj.* religiously grave గంభీరమైన, భయభక్తియైన. * sound గంభీరమైన ధ్వని. there was no * decision in this case యిందున గురించి క్రమమైన తీర్పు కాలేదు. awful భయంకరమైన. when the church is full, it is a * sight జనము గుడినిండి వుండేటప్పుడు చూచేవాండ్లకు నిండా భయముగా వుంటున్నది. a * grove భయంకరముగావుండే వనము. he assumed a * air గంభీరముగా వుండినాడు. there was a * silence సద్దు చప్పుడులేక భయంకరముగా వుండినది. a * place మహాస్థలము, పుణ్యస్థలము. formal యథావిధియైన, క్రమమైన. he made a * declaration వాడు రూఢముగా చెప్పినాడు, గట్టిగా చెప్పినాడు. * rites శాస్త్రీయమైన ఆచారములు. they held a * examination regarding this దీన్ని గురించి యథావిధిగా విచారించినారు. he made a * promise స్థిరముగా చెప్పినాడు. గట్టిగా చెప్పినాడు, a * oath యథావిధియైన ప్రమాణము. a * fool గంభీరముగా వుండే పిచ్చివాడు. still నిశ్శబ్దముగా వుండే. "sound" In Ps. 92. 3. గంభీరమైన. A†. a * day పుణ్యదినము. పండుగదినము F†. ఉత్సవ దినము D†. See on Still *adj.*

Solemnity, sō-lem'ni-ty, *n. s.* religious ceremony పండగ. ఉత్సవము. religious rite శుభాశుభ కర్మములు. the marriage was performed without any * ఆ పెండ్లి యథావిధిగా చేయబడలేదు క్రమముగా చేయబడలేదు. awful grandeur భయంకరముగా వుండడము. stillness నిశ్శబ్దముగా వుండడము.

Solemnization, sol-em-ni-zā'shon, *n. s.* celebration ఆచరించడము, కొనియాడడము, యథావిధిగా చేయడము. * of a marriage పెండ్లిని యథావిధిగా జరిగించడము. after the * of this feast ఆ పండగను కొనియాడిన తర్వాత, చేసిన తర్వాత.

To Solemnize, sol'em-nīze, *v. a.* to celebrate, to perform religiously యథావిధిగా జరిగించుట, ఆచరించుట, కొనియాడుట, చేసుట. to * a marriage యథావిధిగా పెండ్లి చేసుట.

Solemnly, sol'em-ly, *adv.* భయభక్తిగా, యథావిధిగా, రూఢిగా, గట్టిగా. they were * married వారికి యథావిధిగా పెండ్లి అయినది. I * tell you that if you do this I will never speak to you again నేను స్థిరముగా చెప్పేది యేమంటే నీవు దీన్ని చేస్తివా నీతో మళ్లీ యెన్నటికి మాట్లాడను. I * declare I will do as he said వాడు చెప్పినట్టే నేను సిద్ధముగా చేస్తాను. In Gen. 43. 3. దృఢముగా A†. H†. and F†.

To Solicit, sō-liċ'it, *v. a.* to entreat ప్రార్థించుట, వేడుకొనుట, బతిమాలుకొనుట. he *ed my aid నన్ను సహాయపడుమని బతిమాలుకొన్నాడు. I * your attention to this matter యీ సంగతిని తమరు విచారించవలెనని కోరుకున్నాను. he *ed their favour వారి దయను కోరినాడు. temptations * men దురాశలు మనుష్యులను చెడుదోవ కీడ్చే యత్నములోనే వుంటవి.

Solicitation, sō-liċ-i-tā'shon, *n. s.* ప్రార్థన, మనవి, యాచన, వేడుకోవడము. all his *s were of no use వాడు యెంతమనివి చేసుకొన్నా పనికిరాక పోయినది.

Solicitor, sō-liċ'it-or, *n. s.* he who requests మనవి చేసేవాడు. a lawyer వకీలు.

Solicitous, sō-liċ'it-us, *adj.* eager, anxious విచారపడే చింతించే. they are not * to please him వాణ్ని సంతోష పెట్టవలెననే చింత వాండ్లకు లేదు. he was very * to explain this దీనికి సమాధానము చెప్పడానకు నిండా బాధపడ్డాడు. why should you be * about him వాడి కోసరము యెందుకు బాధపడుతావు.

Solicitously, *adv.* విచారముగా, వ్యాకులముగా.

Solicitude, sō-liċ'i-tūde, *n. s.* anxiety విచారము, వ్యాకులము, చింత.

Solid, sol'id, *adj.* గట్టియైన, దృఢమైన. wax is *

but when melted it is fluid మయినము గట్టిగా వుంటున్నది కరిగితే నీరుగా వుంటున్నది. he took no food either * or liquid వాడు అన్నము తినలేదు నీళ్లు తాగలేదు. a * rock చట్రాయి. * ivory బోలుగా వుండని గట్టిదంతము. the bracelet which was made of * gold బంగారు గట్టిగాజు. the sword was steel but the haft was * silver ఆ కత్తివుక్కు అయితే దాని పిడివుత్త వెండితో చేయబడి వున్నది. the whole river is * ice యేరంతా మంచుగడ్డగా పేరుకొని యున్నది. the well is dug in * stone ఆ బావి శుద్ధబండలో తవ్వబడి యున్నది. he has taken no * food to day వాడు నేడు అన్నముగా యేమీ తినుకోలేదు. nourishment is divided into *s and fluids ఆహారము అన్నమూ నీళ్ళుగా వున్నది. not hollow బోలుకాని. these insects have destroyed the * wood గట్టికొయ్యను ఆ పురుగులు పాడుచేసినవి. the bamboos that are nearly * are called గట్టివెదుళ్ళు. * sense దృఢబుద్ధి. he looked very * చూపుకు గట్టివాడుగా వుండినాడు. a * book సారవత్తైన గ్రంథము. this is not a reason యిది మంచి సమాధానము కాదు.

Solidity, sō-lid'i ty, *n. s.* గట్టి, గట్టితనము. from the * of the wood యిది గట్టి కొయ్య గనక. from the * of this reason యిది మంచి హేతువు గనక. * of wit దృఢ బుద్ధి. బుద్ధి దారుఢ్యము.

Solidly, *adv.* గట్టిగా, దృఢముగా.

Solidness, *n. s.* See Solidity.

Solifidian, *n. s.* భక్తుడు, కేవలము భక్తిమార్గమును అవలంబించి కర్మకాండను వుపేక్షచేసేవాడు.

To Soliloquize, *v.n.* తనలో తాను మాట్లాడుకొనుట.

Soliloquy, sō-lil'ō-quy, *n.s.* తనలో తాను మాట్లాడుకోవడము, తనకుతానే తలపోసుకోవడము.

Solitaire, sol-i-târe', *n. s.* a recluse: a hermit ముని, సన్యాసి. వైరాగి. an ornament for the neck కంఠభూషణము, మాలిక.

Solitarily, *adv.* ఒంటిగా, ఏకాంతముగా.

Solitariness, *n. s.* ఏకాంతము. from the * of his life వాడు ఏకాంతవాసిగా వున్నాడు గనక.

Solitary, sol'i-tar-y, *adj.* ఏకాంతమైన, ఒంటి. a * place ఏకాంతస్థలము, నిర్జనప్రదేశము. he leads a * life ఏకాంతవాసిగా వున్నాడు. he did not follow my advice in a * instance నేను చెప్పిన బుద్ధిని వొకమాటైనా వినలేదు. a * instance proves nothing వొక దృష్టాంతముచేత వొకటిన్నీ రూఢికాదు.

Solitary, sol'i-tar-y, *n. s.* ముని, సన్యాసి. ఏకాంతవాసి.

Solitude, sol'i-tūde, *n. s.* ఏకాంతముగా వుండడము ఏకాంతవాసము. this island is a vast * ఈదీవి శుద్ధ నిర్జన ప్రదేశముగా వున్నది. those who live in * ఏకాంతవాసులుగా వుండేవాండ్లు.

Solo, sō'lō, *n. s.* a tune played by a single instrument; an air sung by a single voice ఒంటి గొంతుగా పాడేపాట, ఒంటి వాయిద్యము, ఒంటిగా వాయించే వాయిద్యము.

Solomon's seal, *n. s.* a species of convallaria ఇది వొక చెట్టు పేరు.

Solon, *n. s.* proper name of a Greek lawgiver గ్రీక్కుదేశములో వుండిన వొక స్మృతికర్త. he is thought a perfect * ఆయనను ఋషిగా యెంచుతారు.

Solstice, sol' stice, *n. s.* The point beyond which the sun does not go: the tropical point; the point at which the day is longest in Summer or shortest in Winter. It is taken of itself commonly for the Summer solstice ఐనము. the summer * (is on the 22d of June) ఉత్తరాయణము. the winter * (is on the 22d of December) దక్షిణాయనము. the * as meaning hot weather or summer ఎండకాలము.

Solstitial, sol-stish'al, *adj.* ఎండకాల సంబంధమైన * storms యెండకాలములో కొట్టే గాలివాన.

Solubility, sol-ū-bil'i-ty, *n. s.* capability of melting కరిగే గుణము. from the * of wax మయినము కరిగేటిది గనక.

Soluble, sol'ū-ble, *adj.* కరిగే. wax is easily * మయినము సులభముగా కరిగేటిది. this question is easily * యీ సంశయము సులభముగా తీరేటిది.

Solution, sō-lū'shon, *n. s.* matter dissolved కరిగినది. a * of salt ఉప్పు కలిపిన నీళ్ళు. a * of Sugar బెల్లపు నీళ్ళు, a * of lime సున్నపు నీళ్ళు a * of gold ద్రావకములో కరిగి మిశ్రితముగా వుండే బంగారు. resolution of a doubt సందేహనివారణము, పరిహారము, వివేచనము. the * of a question సందేహ నివారణము, పరిష్కారము.

To Solve, solve, *v. a.* to explain తీర్చుట, విడ్చుట, పోగొట్టుట, నివారణము చేసుట, పరిష్కరించుట. this *s the difficulty యిందువల్ల ఆ సంకటము తీర్చుకున్నది. he *d the riddle ఆ విడి కథను విడిచినాడు.

Solved, *adj.* తీరిన, పరిష్కృతమైన, విడిన.

Solvency, sol'en-cy, *n. s.* ability to pay అప్పులు చెల్లించే శక్తి కలిగి వుండడము. I doubt his * అప్పులను చెల్లించేశక్తి వానికి వున్నట్టు వుండలేదు. this proves his * అప్పులను చెల్లించేశక్తి వానికి వున్నట్టు యిందువల్ల రూఢమవుతున్నది.

Solvent, solv'ent, *adj.* able to pay debts contracted పడిన అప్పులను చెల్లించగల. in a Chemistry లోహమును కరిగించే ద్రావకము.

Sombre, *adj.* sad, gloomy మసకమసకలాడే. మసిలగా వుండే. he looked very * వాడు వ్యాకులముగా వుండినాడు, మూతి ముడుచుకొని వుండినాడు. this picture is very * యీ పటము నిండా నల్లగా వున్నది. * intelligence చెడు సమాచారము.

Some, sum, *adj.* కొన్ని, కొంత, కొంచెము, కాస్త. gave him * food వానికి కాస్త ఆహారము యిచ్చినారు. * distance off కొంచెము దూరములో. * of these books యీ పుస్తకములలో కొన్ని. * of them వాండ్లలో కొందరు. he bought * land వాడు కొంతభూమిని కొన్నాడు. he kept * and sold * కొన్ని పెట్టుకొన్నాడు, కొన్ని అమ్మివేసినాడు. * two hundred years ago యిన్నూరు మున్నూరు యేండ్లకు మునుపు. * ten miles నాలుగైదు కోసులు. give me * water కొంచెము నీళ్లు యియ్యి. somebody may have said so యెవరైనా అట్లా చెప్పివుండురు. he thinks himself somebody తానే గొప్ప అనుకొన్నాడు, హెచ్చును కొన్నాడు. * one told him వానితో యెవడో వొకడు చెప్పినాడు. he is a man of * learning వాడు కొంతమట్టుకు విద్యగలవాడు. * persons కొందరు. * went and * remain కొందరు పోయినారు, కొందరు వున్నారు. a town of * size కొంచెము పెద్దదిగా వుండేవూరు. sometime after కొన్నాళ్ళకు తర్వాత. కొంతసేపటికి తర్వాత. * person or other, * one or other, somebody or other యెవడో, యెవరో, యెవతో. in * book or other యేదో వొక పుస్తకములో. there is * mischief or other brewing యేదో వొక కిల్బిషము వున్నది. in * way or other యెట్లాగైనా. in * place or other యెక్కడనో వొక చోట.

Somehow, *adv.* ఎట్లాగో, ఏ విధానన్నా.

Somerset, sum'er-set, *n. s.* a leap లాగు.

Something, sum'thing, *n. s.* ఏదో, ఏదైనా, ఏదో వొకటి. they gave him * వానికి యేమో యిచ్చినారు. * will happen from this యిందువల్ల యేదో వొకటి సంభవించబోతున్నది. I am * better to-day నేడు నాకు కొంచెము వాసిగా వున్నది. they have a * in their looks that please the eye వాండ్లు చూడడములో వొక విశేషము వున్నది. అది చూడ వేడుకగా వున్నది.

Sometime, sum'tīme, *adv.* once పూర్వము. at one time or other hereafter కొంత కాలమునకు, యెన్నటికో. he died * last year పోయిన సంవత్సరములో యేదో వొక నెలలో వాడు చచ్చినాడు. I bought that horse * before అంతకు ముందు వొకప్పుడు ఆ గుర్రమును కొనియుంటిని. * after dinner భోజనము చేసిన మరికొంత సేపటికి. * or other యెప్పుడో.

Sometimes, sum'tīmz, *adv.* అప్పుటప్పుటికి. they * go there వాండ్లు అప్పుటప్పుటికి అక్కడికి పోతారు. I * see him నేను అప్పుటప్పుటికి వాణ్ని చూస్తాను. it * rains in this month అప్పుడప్పుడు యీ నెలలో వాన కురియడము కద్దు.

Somewhat, sum'hwŏt, *adv.* కొంచెము, కొంత, కించిత్. this house is * larger than that one ఆ యింటికంటె యిది కొంచెము పెద్దది.

Somewhere, sum'hwâre, *adv.* ఎక్కడనో, ఎక్కడనైనా.

Somnambulism, *n. s.* walking in sleep నిద్రలో నడవడము, తూగిపడుతూ నడవడము.

Somnambulist, *n. s.* one who walks in his sleep నిద్రలో నడిచేవాడు.

Somniferous, som-nif'er-us, *adj.* నిద్రను కలగచేసే. నిద్రపట్టేటట్టుచేసే.

Somnolency, som'nō-len-cy, *n. s.* sleepiness; inclination to sleep తూగు. నిద్రమబ్బు. brutish stupid neglect అజాగ్రత.

Somnus, *n. s.* నిద్రాధి దేవతయొక్క పేరు. they are in the arms of * వాండ్లు నిద్రపోతున్నారు.

Son, sun, *n. s.* కొడుకు, కొమారుడు, పుత్రుడు. a * of Adam మనిషి, నరుడు. all men are *s

of Adam అందరున్ను ఆదిమ పురుషుడి వంశస్థులు a * of Apelles (అతి ప్రసిద్ధుడైన ఆ పెల్లిసు అనే చిత్రకారుని కొడుకు, అనగా) చిత్రకారుడు. a * of Mars సేనానాయకుడైన కుమారస్వామి కొడుకు, అనగా సిపాయి, శూరుడు. *s of England ఇంగ్లిషువాండ్లు. a * of the church పాదిరి. a spiritual * or disciple విద్యార్థి. శిష్యుడు. *s of God భక్తులు. the * of God A†, says ఈశ్వర తన్యుతః. * (in scripture language) వాడి. *s of pride గర్విష్ఠులు. of *s light జ్ఞానవంతులు. *s of darkness అజ్ఞానులు, పాపమూర్తులు. *s of peace శాంతుడు. *s of men మనుష్యులు, మానవులు. but the * of man అనగా జీసస్సు క్రీస్తువు. son-in-law అల్లుడు.

Sonata, só-nā'ta, *n. s.* a tune ఒక విధమైన పదము.

Song, song, *n. s.* పాట. పదము, కీర్తన, సంగీతము, గానము. a * for lulling infants asleep జోల పాట. of birds పక్షులయొక్క సుస్వనము. or poetry కావ్యము. the house was sold for a mere * ఆ యిల్లు అతి స్వల్ప వెలకు అమ్ముడు పోయినది. I sold it for a mere * దాన్ని అన్యాయానికి అమ్మినాను. they are all in one * అందరు వొకటేమాటగా వున్నారు. sing * or non sense పిచ్చి సుద్దులు, వట్టిసుద్దులు.

Songster, song'stĕr, *n. s.* సంగీతగాడు. గాయకుడు సుస్వరముగా కూసే కోకిల మొదలైన పక్షి.

Songstress, song'stress, *n. s.* సంగీతకత్తె, గాయకురాలు, సుస్వరముగా కూసే కోకిల మొదలైన పక్షి.

Sonnet, son'net, *n. s.* పద్యము, పదము. a set of *s శతకము.

Sonnetteer, son-net-tēr', *n. s.* a small poet, (in contempt) దిక్కుమాలిన కవి.

Sonorous, só-nō'rus, *adj.* ధ్వనిగల, నాదముగల, మోగే, ఘణీలుమనే ఖంగుమనే.

Sonorously, *adv.* ఘణీలుమని.

Sonorousness, *n. s.* ఘణీలు మనడము. from the * of brass ఆ తడి వాయిస్తే ఘణీలుమనేది గనక.

Sonship, *n. s.* the being a son పుత్రత్వము, ఇది క్రీస్తువును గురించినమాట.

Soodra, *n. s.* (name of a caste) శూద్ర. the *s శూద్రులు. a * woman శూద్రది.

Soogie, *n. s.* (Indian word for grits) నూకలు. In Madras called సుజ్జి.

Soon, sūn, *adv.* త్వరగా. శీఘ్రముగా. you have come * to-day నేడు పెందలకాడే వచ్చినావు. I wish you to come * to-morrow రేపు యెప్పటి కంటే త్వరగా రా. * after they arrived వాండ్లు వచ్చి చేరిన కొంచెము సేపటికి. or presently మరి కొంచెము సేపటికి, యింతలో. as * as he came వాడు రాగానే.

Sooner, Comparative of soon మిక్కిలి త్వరగా. * or later కొంచెము ముందో వెనకో, I had * die than do so నేను చచ్చినా చేయను.

Soot, sŭt, *n. s.* కరదూపము, దీపకట్టము. పొగమసి.

Sooth, sūth, *n s.* truth; reality నిజము, యథార్థము in * మెట్టుకు. * to say I am not very sorry for it మెట్టుకు అందువల్ల నాకు వొక వ్యసనము లేదు.

To Soothe, sūthe, *v. a.* to calm ఉపశాంతి చేసుట, ఉపశమనము చేసుట, ఓదార్చుట, ఊరార్చుట. she did this to the * pain ఆ నొప్పి ఉపశాంతి కావడమునకై యిట్లా చేసినది. to * the child she gave it some milk ఆ బిడ్డను వోదార్చడమునకై కొంచెము పాలు యిచ్చినది. they flattered him to * his pride వాని గర్వభంగమునకు వోదార్పుగా వాణ్ని పొగడినారు.

Soothed, *adj.* ఉపశాంతి చేయబడ్డ, ఊరార్చబడ్డ.

Soothing, *adj.* ఉపశాంతియైన, ఓదార్పుగావుండే.

Soothsayer, sūth'sā-ĕr, *n. s.* he who foretells సోదె చెప్పేవాడు, సోదె చెప్పేటిది.

Soothsaying, *n. s.* foretelling సోదెచెప్పడము.

Sootiness, *n. s.* పొగచూరడము. from the * of the walls గోడలు పొగచూరి వున్నవి గనక.

Sooty, sŭt'y, *adj.* పొగచూరిన. the * Indians నల్లవాండ్లుగా వుండే హిందువులు.

Sop, *n. s.* (any thing steeped in liquor) నానవేసినది. or bribe లంచము, బహుమానము. this was a mere * to cerberus మింగవచ్చిన దానికి అడ్డముగా వేసిన కడి.. soursop యిది వొక విధమైన రామా ఫలము.

To Sop, *v. a.* to steep in liquor నానవేయుట.

Soph, sof, *n. s.* విద్యార్థి.

Sophi, sō'fi, *n. s.* the emperor of Persia పార్శీ దేశపు రాజు.

Sophism, sof'ism, *n. s.* a fallacious argument; an unsound subtilty; a fallacy కుతర్కము. In 2 Peter. 1, 16. *Sesophismenois mythois* కల్పితో

వశాగ్రవము. A†. "He silenced him with this sophism. There are some degrees of fever in which cold water is good for a man: every man who has a fever has it in some degree: and therefore water is good for every man in a fever."—Again, Do you know your father? yes. Do you know this man who is veiled? No. Then you do not know your father: for it is he that is veiled. (Penny Cyclop.)

Sophist, sof'ist, *n. s.* కుతర్కము చెప్పేవాడు, తాంత్రికుడు.

Sophistical, so-fis'tic-al, *adj.* కుతర్కముగా వుండే.

Sophistically, so-fis'tic-al-ly, *adv.* కుతర్కముగా.

To Sohisticate, *v. a.* కుతర్కములు చెప్పి చెరుపుట.

Sophisticated, *adj.* కుతర్కమైన.

Sophistication, *n. s.* కుతర్కము. his reply is mere * వాడి ప్రత్యుత్తరమంతా వట్టికుతర్కము. In Italian, Cosa serve sofisticare cosi—what signifies all this *minuteness* of enquiry.

Sophistry, sof'ist-ry, *n. s.* కుతర్కము.

Soporiferous, sop-o-rif'er-us, **Soporifick,** *adj.* నిద్రవచ్చేటట్టుచేసే నిద్రకారియైన. opium is * నల్లమందు నిద్ర వచ్చేటట్టు చేసేటిది.

Sopped, *adj.* wet, wetted నానిన, నానవేయబడ్డ.

Sorcerer, sôr'cer-ĕr, *n. s.* కూన్యగాడు. తోడు బోతులమారి, మాయావి. A†.

Sorceress, sôr'cer-ess, *n. s.* కూన్యకత్తె.

Sorcery, sôr'cer-y, *n. s.* కూన్యము, వంపు. In Rev. XVIII. 28. (Gr. pharmacia) మాయ. A†.

Sordes, *n. s.* dirt మలినము. పాచి.

Sordid, sôr'did, *adj.* base, mean నీచమైన, క్షుద్రమైన, భ్రష్టమైన, దిక్కుమాలిన. * lucre పాడు రూకలు, అనగా నీచవృత్తివల్ల కూడబెట్టిన రూకలు.

Sordidly, sôr'did-ly, *adv.* నీచత్వముగా, క్షుద్రత్వముగా, దిక్కుమాలిన రీతిగా.

Sordidness, *n. s.* baseness నీచత్వము, నికృష్టత, క్షుద్రత.

Sore, sôre, *n. s.* పుండు. the burning produced a * కాలిపుండు అయినది. a sinus or hollow * లొట్టపుండు.

Sore, sôre, *adj.* పచ్చి పుండుగా వుండే, నొచ్చే, నొప్పిగావుండే. when the tongue is * నాలుక పచ్చి పుండుగా వుండేటప్పుడు. he has got a * throat వాని గొంతు రాసి వున్నది. * eyes (the Indian disease so called) కంటికలక, కండ్ల నొప్పి. she has got * eyes దానికి కండ్ల నొప్పిగా వున్నది. foot-sore నడిచి కాళ్లు పుండుగావుండే. when they are weary and foot-sore వాండ్లు అలిసి కాళ్ళు నొప్పులతో వుండేటప్పుడు. he is very * about that business అందున గురించి వాడి మనసు పుండుగా వున్నది. why did you speak to him while he was * about this? యిందున గురించి వాని మనసు పుండుగా వుండేటప్పుడు నీ వెందుకు వాడితో మాట్లాడినావు. this is a * subject with him యీ మాట వాడితో యెత్తితే వానికి పుంటిలో కోల పెట్టినట్టు వుండును

Sore, sôre, **Sorely,** sôre'ly, *adv.* నిండా, మిక్కిలి. I was sorely afraid నిండా భయపడి వుంటిని. the famine was then * in the land అప్పుడుమహత్తైన క్షామముగా వుండెను.

Soreness, *n. s.* నొప్పి, సలుపు. from the * of the wound పుండు నొప్పిగా వుండినందున. there is some * between them వాండ్లిద్దరికి కొంచెము ద్వేషముగా వున్నది.

Sorrel, sor'rel, *n. s.* a plant having an acid taste పులిచింతాకు, పుల్లగావుండే వొక విధమైన కూరాకు.

Sorrel, sor'rel, *adj.* a colour in horses వొక విధమైన యెర్రని వర్ణముగల, యిది గుర్రములను గురించిన మాట.

Sorrily, sor'ri-ly, *adv.* basely, meanly, poorly హీనముగా, నీచముగా, క్షుద్రముగా. he was * dressed దిక్కుమాలిన గుడ్డలను కట్టుకొని వుండినాడు. he is but * prepared for the examination ఆ పరీక్షను గురించి సిద్ధమయ్యీ కాకవున్నాడు.

Sorriness, *n. s.* meanness; wretchedness దిక్కుమాలినతనము, చెడగిలిన తనము. from the * of the horses గుర్రాలు చెడగిలి యున్నవి గనక.

Sorrow, sor'ro, *n. s.* చింత, వ్యాకులము, దుఃఖము, వ్యసనము, విచారము, ఖేదము, జాలి.

To Sorrow, sor'ro, *v. n.* చింతపడుట, వ్యసనపడుట, జాలిపడుట, పొక్కుట.

Sorrowful, sor'ro-ful, *adv.* వ్యసనమైన, వ్యాకులముగా వుండే. * intelligence దుఃఖసమాచారము. a * face యేడుపు ముఖము.

Sorry, sor'ry, *adj.* base, miserable, useless పనికి

మాలిన, దిక్కుమాలిన, తుచ్ఛమైన. నీచమైన. a * excuse పనికిమాలిన సాకు. a * steed దిక్కుమాలిన గుఱ్ఱము. or suffering grief విచారపడే. దుఃఖపడే. I am * for him వాడిన్ని గురించి నాకు చింతగా ఉన్నది. I am * I gave it him అయ్యో దాన్ని వాడికి యెందుకు యిస్తిని. I am not * to hear this యిది మంచి సమాచారమే. I was * to see him so ill వాడికి అంత వొళ్లు అశక్తముగా వుండిన దాన్ని చూచి నాకు నిండా వ్యాకులముగా వుండెను. I am * to say he did not receive the letter అయ్యో వాడికి జాబు చేరక పోయినదే. I am * to say he is ill పాపము వాడికి వొళ్లు కుదురుగా ఉండలేదు.

Sort, sôrt, *n.s.* kind, quality విధము, జాతి, దినుసు. all these are of the same * యివి అంతా వొక మచ్చే. అంతా వొక విధమే. what * of wood is this? యిది యే జాతి కొయ్య. what * of a house is this? యిది యే విధమైన యిల్లు. అనగా పనికిమాలిన యిల్లు. in some * this is a compensation దీన్ని వొక బహుమానముగా పెట్టుకోవచ్చును, అనుకోవచ్చును. a * of dress, merely means a dress వొక విధమైన వుడుపు అంటే వూరికే వుడుపు అనే అర్థమే అవుతున్నది. a * of answer means an answer వొక విధమైన వుత్తరము. అనగా ఉత్తరమనే అర్థమవుతున్నది. you have brought the wrong * of seed కావలసినదాన్ని విడిచిపెట్టి వేరే మరి వొక విధమైన విత్తులను తీసుకొని వచ్చినావు. this is the right * of cloth కావలసిన గుడ్డ యిదే. of what *? యెటువంటి. of this * యిటువంటి. of that * అటువంటి. they make a curious * of cloth here యిక్కడ వొకవిధమైన వింత గుడ్డలు నేస్తారు. there were fruits of six *s ఆరు విధములైన పండ్లు వుండినవి. flowers of all *s నానా విధములైన పుష్పములు. he rides out in all *s of weather యీ కాలము ఆ కాలమని చూడకుండా వాడు అన్ని కాలములలోనున్ను గుఱ్ఱమెక్కి పోతాడు. people of a better * గొప్పవాండ్లు, ఘనులు. people of the baser * నీచులు, తుచ్ఛులు. people of the middle * సామాన్యులు. he is out of *s to-day యీ వేళ వాడికి వొళ్ళు యిదిగా వున్నది

To Sort, sôrt, *v. a.* తరగతులుగా యేర్పరచుట, క్రమముగా యేర్పరచుట, విభజించుట. he *ed the cloth ఆయా ముప్పుగుడ్డలను వేరేవేరే పెట్టినాడు. they *ed the goods ఆయా సరుకులను యేర్పరచి వేరేవేరేగా పెట్టినారు. this was an ill *ed marriage ఇది వికారమైన పెండ్లి, అనగా యీ ఆలు మొగుడికి సయోధ్యగా వుండలేదు.

To Sort, sôrt, *v. n.* to agree తగివుండుట, సరిపడి వుండుట, యిమిడికగా వుండుట. this pride does not * with his condition వాడు వుండే గతికి యీ గర్వము బాగా వుండలేదు.

Sortie, *n. s.* (a French word) to sally out కోటలో వుండేసందు బైలుదేరి కోట చుట్టుకొనివుండే శత్రుదళముమీద వచ్చి పడడము. they made a * upon us కోటలోవుండిన వాండ్లు కోటను చుట్టుకొనివుండే మామీద వచ్చి పడ్డారు.

Sot, sot, *n. s.* a fool, a drunken wretch పిచ్చిగాడు, చెడు తాగుబోతు.

Sottish, sot'tish, *adj.* పిచ్చి. మూర్ఖమైన, మొండియైన, మడ్డియైన.

Sottishly, *adj.* అవివేకముగా, పిచ్చితనముగా, మోటుతనముగా.

Sottishness, *n. s* drunkenness తాగుబోతుతనము. మోటతనము.

Soubriquet, *n. s.* nickname ఎగతాళి పేరు.

Sough, *n. s.* a drain కాలవ. a * tile రోపెపెంకు.

Sought, sôt, *past* and *participle* of the verb To Seek వెతికిన, వెతకబడ్డ. this is a medicine much * after యిది అందరికీ కావలసిన మందు.

Soul, sōl, *n. s.* the immortal spirit ఆత్మ, జీవుడు. he will save their *s alive వాండ్లను రక్షించును. In Matt. 10. 28. ఆత్మ A†. In the Sanscrit philosophy (See Sankhya Karica page 12† &c. &c.) * or spirit is called పురుషు. a living * ప్రాణి. they had nothing to keep body and * together వాండ్లకు జీవనోపాయము లేకుండా వుండెను, వాండ్లకు అన్నానికి లేకుండా వుండెను. there was not a * in the house యింట్లో వొక ప్రాణిన్ని లేదు. in the house there were more than twenty *s ఆ యింట్లో యిరువైమంది దాకా వుండినారు. every * of them ప్రతిమనిషిన్ని. he is a simple * వాడు వట్టి వెర్రి ముఖము. he is a kind * వాడు మంచివాడు, దయాళువు. she is a dear * అది మంచి మనిషి. she is a good * అది దయారసము కలది. poor * he is very

ill ప్రాణము వాడికి వొళ్లు కుదురులేదు. with heart and * సర్వాత్మనా. discipline is the * of war యుద్ధమునకు శిక్ష ప్రాణము. she was the * of the assembly ఆదే ఆ సభకు జీవాతువుగా వుండెను, ప్రాణాధారముగా వుండెను. obedience is the * of an army విధేయత దండుకు ముఖ్యము. the * of a promise is truth మాటకు ప్రాణము సత్యము.

Soulless, *adj.* mean; low మూర్ఖమైన, పశుప్రాయమైన.

Sound, soŭnd, *adj.* దృఢమైన, గట్టియైన, దారుఢ్యముగల, పటుత్వమైన, ఆరోగ్యమైన. he is in * health వాడు దృఢగాత్రుడుగా వున్నాడు. a man of * sense స్థిరబుద్ధిగలవాడు. one bottle is broken but the other one is * వొకబుడ్డి పగిలిపోయినది, వొకటి బాగా వున్నది. this horse is not * యీ గుర్రము పనికిమాలి పోయినది. a man of * judgment మంచి వివేకము గలవాడు. he is in a * sleep వాడికి యిప్పుడు మంచినిద్ర. * doctrine మంచి వుపదేశము. they arrived safe and * వాండ్లు సుఖముగా వచ్చి చేరినారు. this argument is not * యీ న్యాయము పనికిరాదు.

Sound, soŭnd, *adv.* బాగా. he was sleeping * వాడు బాగా నిద్రపోతూ వుండినాడు.

Sound, soŭnd, *n. s.* that which is heard, noise శబ్దము, ధ్వని, చప్పుడు, సద్దు. I heard the * of drums తంబుర శబ్దము విన్నాను. to make a * మ్రోయుట, ధ్వనించుట, వాగుట. the drums made a * like thunder తంబురలు మేఘములు గర్జించినట్టు వాగినవి. a * in the sea, that is, a Bay సముద్రములో ప్రత్యేకమయిన వొకభాగము.

The voices of various animals, and the sounds emitted by some inanimate things are in English conveyed by numerous words. Such of these as are marked with stars are also used regarding men. In Telugu most of these are expressed by అరుచుట, కూయుట. Doors and guns *Bang*. Dogs and foxes *Bark*. Bulls, cows, boys, *Bellow* *. Sheep, calves and goats *Bleat*. Asses, stags, chariots, wheels *Bray*. Flies, bees *Buzz*.* Geese *Cackle*.* Rooks and crows *Caw*. Sparrows, parrots, monkies *Chatter*.* Money *Chinks*. Sparrows, crickets, mice, lizards *Chirp*. Chains and bars of iron *Clank*. Hammers *Clink*. Watches *Click*. Hens and chickens *Cluck*. Doves *Coo*.* Fire, branches *Crackle*. Chairs, doors, beds, shoes *Creak*. Frogs, toads, ravens *Croak*. Cocks *Crow*.* Caves, empty rooms, hills, walls (resound or) *Echo*.* Geese and turkeys *Gobble*. Tables, forests *Groan*.* Bears, dogs *Growl** A bear, the belly *Grumbles*.* Hogs *Grunt*.* Snakes, fires *Hiss*. * Owls *Hoot**. Dogs, jackals, wolves *Howl* Bees *Hum*.* Monkeys *Jubber*.* Cows *Low*. Cats *Mew*. Doves, streams *Murmur*.* Thunders *Mutter*.* Horses *Neigh*. Hail and rain *Patter*.* Thunder, bells, guns *Peal*. Cats *Purr*.* Ducks *Quack*. Doors, chains, wheels, bullets, tongues *Rattle*. Bells and silver or brass vessels *Ring*. Streams *Ripple*. Thunder, cannon, storms, fires, rivers, winds, waves, lions, bulls, elephants *Roar*.* Branches, snakes, clothes *Rustle*. Thunder, carts *Rumble*. Peacocks, parrots *Scream*.* Winds, birds, arrows, swans *Sing* * Pigs, mice, rats, bats, wheels, hares *Squeak*. Pigs *Squeal*. Parrots *Talk*.* Clocks *Tick*. Bells, drops of rain *Tinkle*. Breezes, streams *Whisper*.* Birds, bullets, winds *Whistle*.* Arrows, stones, cannonballs, bullets *Whiz*. Dogs, jackals, wolves, tigers *Yell*.*

Sound, soŭnd, *n.s.* a small sea కొద్దిపాటి సముద్రము. the *s of a fish చేపయొక్క గర్భము. or a probe శలాక.

To Sound, soŭnd, *v. a.* to make a noise ధ్వనిచేసుట, వాయించుట. he *ed the trumpet తుత్తార వూదినాడు. they *ed the drums తంబురలు కొట్టినారు. they *ed the cymbals తాళములు వాయించినారు. he *ed the harp వీణె వాయించినాడు. they *ed his praise వాణ్ని శ్లాఘించినారు. to try the depth with a plummet సీసపు కడ్డిని దారానికి కట్టి నీళ్లలో విడిచి లోతును చూచుట. I *ed him about this వాడి అభిప్రాయమును యుక్తిగా పరిశోధించినాను. he tried to * me about this యిందున గురించి నా అభిప్రాయమును కనుక్కో చూచినాడు.

To Sound, soŭnd, *v. n.* to make a noise అరుచుట, వాగుట, మోగుట, ధ్వనించుట, శబ్దించుట. when the trumpet *s తుత్తారలు మోగేటప్పటికి. the

seas *ed సముద్రములు ఘోషించినవి. to * as a rattle గిలకవలె చటచటమనుట.

Sounding, *adj.* మోగే, వాగే, ధ్వనించే.

Sounding board, *n. s.* కిన్నెరపెట్టెవంటి వొక పలక.

Soundings, *n. s.* సముద్రములో లోతు కనుక్కొతగ్గ చోటు.

Soundly, sou̇nd'ly, *adv.* well, properly చక్కగా, బాగా, లెస్సగా. they beat him * వాణ్ని బాగా కొట్టినారు.

Soundness, *n. s.* ఆరోగ్యము, దారుఢ్యము. from the * of the wall ఆ గోడ గట్టిగా వున్నది గనక. from the * of this reason యిది మంచి హేతువు గనక. * of judgment స్థిరబుద్ధి, మంచిబుద్ధి, వివేకము.

Soup, sûp; *n. s.* strong decoction of flesh for the table చారు, మాంసము వేసి కాచినచారు. a * kitchen బీదవాండ్లకు గంజిపోసే సత్రము.

Soup plate, *n. s.* కొంచెము లోతుగా వుండేతట్ట, తాంబాళము.

Sour, sou̇r, *adj.* పుల్లని. tamarinds are * చింతపండు పుల్లనిది. ripe mangoes are sweet and unripe mangoes are * మామిడిపండ్లు తీపుకాయలు పులుసు. * gruel కూటినీళ్ళు. to turn * పులిసిపోవుట. to make * పులియబెట్టుట. * looks క్రూరదృష్టి. the sweets and the *s of life మనిషికి వుండే సుఖదుఃఖములు. nasty, dirty మురికిగా వుండే, కశ్మలముగా వుండే. the grapes are * ద్రాక్ష దొరకాయలుగా వున్నవి. but as a proverb దొరకనిది వనికిరాదు అన్నట్టు, అభావే విరక్తిః అన్నట్టు.

Sour-sop, *n. s.* a certain tree ఉప్పిచెట్టు.

Source, sŏrce, *n. s.* మూలము, మూలాధారము, జన్మస్థానము. * of a river నదిమూలము, యేరు పుట్టినస్థలము. this story was a great * of entertainment యీ కథ అందరికీ వేడుకగా వుండెను. I found out the * of the disease యీ వ్యాధియొక్క కారణము కనుక్కొన్నాను, మూలము కనుక్కొన్నాను.

Sourish, sou̇r'ish, *adj.* slightly sour కొంచెము పుల్లగా వుండే.

Sourness, *n. s.* పుల్లతనము, పులుసు. asperity క్రౌర్యము. from the * of this యీ పండ్లు పుల్లనివి గనక.

Sous, sû, *n. s.* (French word for a penny; pronounced సూ) దూక.

Souse, sou̇se, *n. s* pickle made with salt ఉప్పున వూరవేసిన వూరుగాయ, ఊరగాయవూట.

To Souse, sou̇se, *v. a.* to dip, to plunge, (a low word) ముంచుట, నీళ్ళలో ముంచుట.

Souse, sou̇se, *adv.* suddenly ఒటక్కున, దఢాలున.

South, sou̇th, *n. s.* దక్షిణము, దక్షిణపుదిక్కు. the * wind which the English at Madras call the long shore wind దక్షిణపు వడగాడ్పు.

Southeast, *n. s.* ఆగ్నేయదిక్కు.

Southerly, *adj.* దక్షిణపు. a * breeze దక్షిణపు గాలి.

Southern, sou̇th'ĕrn *or* suth'ĕrn, *adj.* దక్షిణపు. * India ద్రవిడాంధ్ర కర్నాటక దేశములు.

Southernwood, suth'ern-wu̇d, *n.s.* a plant దవనము వంటి వొకచెట్టు.

Southward, sou̇th'wărd, *or* suth'ard, **Southwards** *adj.* and *adv.* దక్షిణపు తట్టుకై. the wind is southward to-day నేడు దక్షిణపు గాలి తిరిగినది. they travelled southwards దక్షిణముగా పోయినారు.

Southwest, *n. s.* నైరృతిమూల.

Souvenir, *n. s.* (French word meaning remembrance,) a keepsake జ్ఞాపకము, జ్ఞాపకార్థముగా యిచ్చినది.

Sovereign, suv'er-in, *adj.* supreme in power శ్రేష్ఠమైన, ముఖ్యమైన, శ్రేష్ఠుడైన, ముఖ్యుడైన. he is a * ruler వాడే సర్వాధికారి. * power సర్వాధికారము, ముఖ్యమైన అధికారము. this is a * remedy for cough యిది దగ్గుకు దివ్యమైన మందు. * contempt మహత్తైన అలక్ష్యము.

Sovereign, suv'er-in, *n. s.* రాజు, ప్రభువు, చక్రవర్తి, అధిపతి, కర్త. the * of the corporation (Smollett) గ్రామాధిపతి a gold coin పదిపదకొండు రూపాయీలకు మారే వొక బంగారు నాణెము.

Sovereignty, suv'er-in-ty, *n. s.* ప్రభుత్వము, దొరతనము, సర్వాధికారము. when he obtained the * వాడు దొరయైనప్పుడు.

Sovreign, *n. s.* రాజు, ప్రభువు, చక్రవర్తి, అధిపతి, కర్త. the * of the corporation (Smollett) గ్రామాధిపతి. a gold coin పదిపదకొండు రూపాయీలకు మారే వొక బంగారు నాణెము.

Sow, sow, *n. s.* the animal ఆడపంది. the * and pigs పందిన్ని పంది పిల్లలున్ను.

To Sow, sō, *v.a.* to scatter seed విత్తుట, విత్తనాలు చల్లుట. before you * the seed విత్తడానకు ముందు. when he *ed the field చేమను విత్తి నప్పుడు. he *ed dissensions among them వాండ్లకు కలహము పెట్టినాడు.

Sower, *n.s.* విత్తేవాడు a * of discord కలహములు పెట్టేవాడు.

Sowgelder, *n. s.* he that spays పందులకు విత్తులు కొట్టేవాడు.

Sowing, *n. s.* scattering seed విత్తడము, విత్తనము వేయడము. the * of seed విత్తులు విత్తడము. * time విత్తనము వేశే కాలము విత్తే కాలము.

Sown, sōn, *past participle* of the verb To Sow విత్తిన. the seed that was * చల్లిన విత్తనాలు, విత్తిన విత్తనాలు. the field that was * విత్తిన పొలము. in this book the beauties are thickly * యీ కాండ శృంగారజటిలముగా వున్నది. he has * his wild oats శాగి చల్లారిన పాలుగా వున్నాడు, అరితీరిన వాడుగా వున్నాడు.

Spa, *n. s.* a medicinal well ఆరోగ్యమైన నీళ్ళుగల బావి, రోగములను పోగొట్టే వుదకముగల కూపము.

Space, spāce, *n. s.* room ఎడము, స్థలము, అవకాశము. empty * ఆకాశము. the * occupied by this house యీ యిల్లు వుండే స్థలము. in the * of ten miles ఆమడ దూరములో. for a long * of time they remained here వాండ్లిక్కడ నానా దినాలు వుండిరి. he tarried for a * కొంచెము సేపు వుండినాడు. he remained there for a *, or for a * of time కొంచెము సేపు వుండినాడు. he remained there for the * of an hour గడియ సేపు వుండినాడు.

Spacious, spā'shus, *adj* విశాలమైన, విస్తారమైన, పెద్ద.

Spaciously, *adv.* విశాలముగా.

Spaciousness, *n. s.* విశాలత. from the * of this house యీ యిల్లు విశాలమైనది గనక, పెద్దదిగనక.

Spade, spāde, *n. s.* పార, నలకపార. the English * is of one shape and the Indian * is of another shape ఇంగ్లీషు పార వొకవిధముగా వుంటున్నది, యీ దేశపు పార వొకవిధముగా వుంటున్నది. a * at cards ఆటే కాశీకాలలో యిస్పేటు.

Spadebone, *n. s.* రెక్క, యెముక.

Spadille, spa-dille', *n. s.* కాశీకాలాటలో వొక భేదము.

Spake, spāke, *past tense* of the verb To Speak.

Span, span, *n. s.* జేన, ప్రాదేశము, a long జేన్నెడు. the * of life ఆయుః ప్రమాణము. a bridge of fifty feet * యాభై అడుగుల వెడల్పు కన్నుగల వంతెన.

To Span, span, *v. a.* జేనవేసుట, జేనతో కొలుచుట. he spanned the silk ఆ పట్టును జేనతో కొలిచినాడు. the bridge that *s the stream యేటికి కట్టి వుండే వంతెన.

Spangle, spang'gle, *n. s.* any thing sparkling and shining తళతళమని మెరిసేటిది, తళుకుతళుకుమనే బంగారు రేకు. her dress was ornamented with *s దాని వుడుపుమీద తళతళమని మెరిసేటట్టు రవంతేసి బంగారు రేకులు పెట్టి కుట్టి వుండినది. a gold * worn in the forehead తళతళమని మెరిసే బంగారుబొట్టు. the grass was covered with *s of dew కసువంతా మంచి బిందువులచేత తళతళమని మెరుస్తూ వుండినది.

Spangled, *adj.* చుక్కలవలె తళతళమని మెరిసే. a * jacket చుక్కలవలె వుండే అద్దపు బిళ్ళలు రేక అభ్రకపు పొడిచేత తళతళమని మెరిసే రవిక. the * heavens చుక్కలచేత తళతళమని మెరిసే ఆకాశము.

Spaniard, *n. s.* స్పేను దేశస్థుడు.

Spaniel, span'yel, *n. s.* చిన్నకుక్క, కుచ్చుకుక్కవంటి వొకకుక్క. a servile person దాసుడు, బద్ధుడుగా వుండేవాడు.

Spanish, span'ish, *adj.* స్పేను దేశ సంబంధమైన.

Spanish, fly, *n.s.* జోరీగవంటి వొకవిధమైన యీగెలు, వీటిని చూర్ణముచేసి చిత్రమూలమువలె వొళ్ళు పొక్కడానకు వట్టిస్తారు.

Spanker, spang'kĕr, *n. s.* the back sail of a ship వాడకు వెనకతట్టు కట్టేదాప. a rough rude large woman స్థూలకాయముగల ఆడది. the child is a * ఆ బిడ్డ బాగా మొద్దువలె వున్నది.

Spanking, *adj.* large, big స్థూలముగా వుండే.

Spar, spăr, *n. s.* a kind of stone ఒక విధమైన స్ఫటిక రాయి. a bar of wood వట్టె. a palmira * తాటివట్టె. a teak * టేకువట్టె. See Corundum Spar. (Ainsw. says Cortex rudis metalli.)

To Spar, spăr, *v. n.* to fight with preluaive

strokes దెబ్బ తాకకుండా సాములో గుద్దులాడుట. to contend in words, to wrangle, squabble వాదులాడుట.

To Spare, spāre, *v. a.* to use frugally పట్టిచూచుట, మన్నించుట, తప్పించుట, తప్పవిడుచుట, శిక్షించక విడుచుట, చంపకవిడుచుట, రక్షించుట. కాపాడుట. if you * your money you will ruin the business నీవు రూకలను పట్టి చూస్తే ఆ పని చెడిపోను. he *d no money in building the house యీ యింటిని కట్టడములో వాడు రూకలను పట్టి చూడలేదు. he did not * a single soul వొక ప్రాణినైనా విడవలేదు. he always *s his servants but he never *s his wife పనివాండ్లకు దయగా నడిపిస్తాడుగాని పెండ్లాన్ని వేయించి బొక్కలాడుతాడు. he never *s me నా మీద యెప్పుడు దయలేదు. can you * me that book? ఆ పుస్తకమును నాకు యివ్వడములో తమకేమి తొందరలేదుగదా. ఆ పుస్తకాన్ని యివ్వడములో తమకు యిబ్బంది లేకుండా వుంటే నాకు యివ్వండి. I could ill * the money but I gave it to him ఆ రూకలను వాడికి యివ్వడమువల్ల నాకు నిండా సంకటమైనప్పటికిన్ని యిచ్చినాను. I have three horses I can easily * one నాకు మూడు గుర్రాలు వున్నవి వొకటిని యిస్తే నా కేమి తొందరలేదు. the king *d him రాజు వాణ్ని చంపక విడిచినాడు. the king *d his life but seized his wealth రాజు వాడి ప్రాణాన్ని మన్నించి వాడి ధనమును గుంజుకొన్నాడు. he used my horse and *d his own నా గుర్రాన్ని సవారిచేసి తన గుర్రాన్ని వూరికే వుంచినాడు. to * my horse I went two miles on foot నా గుర్రానికి తొందరలేకుండా నేను రెండు గడియల దూరము నడిచి పోయినాను. you ought to punish the boy; why do you * him? వాణ్ని శిక్షించక యేల వూరికె విడిచిపెట్టుతావు. I will * you the trouble of doing it; I will do it myself తమ కెందుకు యీ తొందర నేనే చేస్తాను. God *d my life దేవుడు నా ప్రాణాన్ని మన్నించినాడు. I cannot * him to-morrow వాడు లేకుండా రేపు నాకు గడవదు. if you will * me an hour I will explain the account to you తమరు గడియసేపు తీరికచేసుకొంటే ఆ లెక్కను తమకు తెలియచేస్తాను. if you will * me for an hour I will go నన్ను గడియసేపు విడిస్తే నేను పోతాను. నాకు గడియసేపు శెలవిస్తే పోతాను. I cannot * a moment to-day నేడు నాకు నిమిషమైనా తీరదు. the post *s us a great deal of trouble యీ తపాలువల్ల మాకు అనేక తొందరలు లేకుండా పోతున్నవి. he that *s the rod spoils the child యెవడైతే శిక్షించడో వాడు బిడ్డను చెరుపుతాడు. he *d neither trouble nor time in doing this దీన్ని చేయడములో యెంత తొందరగా వుండినా యెంత సావకాశము అయినా కానియ్యని వుండినాడు. * my blushes I cannot tell that story ఆ సంగతిని చెప్పడానకు నాకు సిగ్గుగా వున్నది wishing to * him I did not tell the story పడి వుంటాడని నేనా సంగతిని చెప్పలేదు. if God *s me another year దేవుడు యింకొక సంవత్సరము భూమిలో నన్ను వుండనిస్తే. I wish to * you in this business తమకు యీ తొందర యెందుకో. he *s no one వాడు వొకరిని విడవడు. O * me this sad story ఆ పాడు కథను నాతో చెప్పవద్దు. I wished to * her feelings and therefore I did not tell this story అది దుఃఖపడబోతున్నదని యీ సంగతిని దానితో చెప్పలేదు. you may * your censures he is dead నీ చీవాట్లు యెందుకు వాడు చచ్చినాడే. వాడు చచ్చినాడు యిక నీ చీవాట్లు మానుకో. God has *d him దేవుడు వాణ్ని రక్షించినాడు, ప్రతిక్షించినాడు. * your jokes నీ యెగతాళి చాలించు. to have unemployed అధికముగా వుండుట. I *d the horse because I wanted him next day రేపటికి కావలసి వున్నది గనక నేడు గుర్రానికి నిండా తొందర యివ్వలేదు. he lent me all the money he could * వాడికి వుపయోగము లేకుండా వుండే రూకలనంతా నాకు యిచ్చి పెట్టినాడు. he did not * *himself* in this business యిందులో వంచన లేకుండా పాటుబడ్డాడు. his coming *d me the trouble of going ఆయన రావడమువల్ల నేను పోవలసిన తొందర తప్పినది. we might have *d our coming మనము వచ్చిన్ని వ్యర్థము. I have no horse to * నాదగ్గిర గుర్రము అధికముగా లేదు. if you have pens to * give them to me నీ దగ్గిర పేనాలు అధికముగావుంటే నాకు యియ్యి. if you have ten rupees to * lend it me మీ దగ్గిర మిగతగా పదిరూపాయీలు వుంటే నాకు యియ్యండి. I have a room to * నాకు అధిక

ముగా వొక గక్షివున్నది. there is cloth enough but there is none to *గుడ్డలు యెన్ని కావలసినవో అన్నీ వున్నవి గాని అధికముగా లేవు. to * his eyes he used green glasses కంటికి కొందర లేకుండా వుండడానకై పచ్చ అద్దములు వేసుకొన్నాడు. to * my horses' feet I shod them గుర్రాలకాళ్ళకు కొందర లేకుండా వుండడానకై లాడములు కట్టించినాను. by saving and sparing he collected much money కడుపుకట్టి దుడ్డుదుడ్డుగా నిండా రూకలు చేర్చినాడు.

Spare, spāre, *adj.* thin, lean సన్నపాటి, బక్కచిక్కిన, బక్కపలచని, కృశించిన. a * person బక్కచిక్కినవాడు, పలాచటివాడు. * diet మితాహారము. Scanty; not abundant మితమైన, మట్టైన. he was * of speech వాడు మితభాషిగా వుండినాడు. superfluous, unwanted మిగతగా వుండే. అధికముగావుండే. he gives all his * money to his brother తనకు మించివుండే రూకలను తన తమ్ముడికి యిస్తాడు. each is mounted on a horse and has a * horse at his side తలావొక గుర్రముమీద యెక్కుకొని పక్కన వొకొక్క విడి గుర్రమును పెట్టుకొని యుండినారు.

Spare-rib, spāre'rib', *n. s.* ribs cut away from the body, and having on them spare or little flesh: as, a spare-rib of pork ఎముక తునక.

Spareness, *n. s.* కార్శ్యము, కృశత్వము, పలచన.

Sparing, spār'ing, *adj.* little కొద్ది, కొంచెము. scanty; not plentiful మితమైన, మట్టైన. parsimonious; not liberal పట్టిచూచే. he who is * of his words మితభాషిగా వుండేవాడు. he who is * in his diet మితాహారము చేసేవాడు.

Sparingly, *adv.* మితముగా, మట్టుగా.

Spark, spārk, *n. s.* మిణుగురు, కణము. a * of fire అగ్నికణము, స్ఫులింగము he has not a * of sense వాడికి రవంతైనా తెలివిలేదు. there is not a * of life remaining రవంతైనా ప్రాణము లేదు. the vital * ప్రాణము. the divine * * ప్రాణము, అంతరాత్మ, జ్ఞానము. a fop or beau నీటుగాడు, సొగసుగాడు, విటుడు.

Sparkish, *adj.* gay, showy, fine సొగసైన.

Sparkle, spār'kle, *n. s.* a spark; a small particle of fire మిణుగురు, అగ్నికణము. lustre తళుకు, నిగనిగలు ధగధగలు, మిసుకు, కాకచక్యము.

To Sparkle, spār'kle, *v. n.* to emit sparks నిప్పులు రాలుట to shine; to glitter ధగధగలాడుట, మినమినలాడుట, తళతళమని మెరుసుట. with eyes sparkling with fury కోపముచేత కండ్లలో నిప్పులు రాలుచు.

Sparring, *n.s.* boxing, using the fists మల్లయుద్ధము. they take great pleasure in * వాండ్లకు మల్లయుద్ధములో నిండా యిష్టము or mere contention వాగ్వాదము, ఘర్షణ.

Sparrow, spar'rō, *n. s.* పిచ్చిక, ఊరపిచ్చుక.

Sparrowhawk, spar'rō-hāk, *n. s.* the female of the musket hawk పెంటిడేగ.

Sparry, *adj.* consisting of spar స్ఫటికమయముగా వుండే, స్ఫటిక శిలామయమైన.

Spasm, spaśm, *n. s.* convulsion ఈడ్పు.

Spasmodic, spaś-mod'ic, *adj.* convulsive ఈడ్పులు యీడ్చే, కాళ్ళుచేతులు యీడ్పులుయీడ్చే, అనిశ్చయమైన.

Spat, spat, *n. s.* the spawn of shell-fish గుల్లపురుగుల జెన.

Spat, spat, the *past tense* of the verb To Spit ఉమ్మివేసినాడు, ఇది ప్రాచీన శబ్దము.

To Spatter, spat'tër, *v. a.* to sprinkle with dirt మురికిచేసుట, బురదచేసుట. as the carriage passed by, it *ed us బండిపోతూ వుండగా బురద మా మీద చిదిరినది. they *ed his character with many stories కొన్ని కథలు చెప్పి వాడి పేరును చెరిపి నారు.

Spatterdashes, spat'tër-dash-ëś, *n. s.* coverings for the legs, by which the wet is kept off కాళ్ళు బురద కాకుండా మడిమెలు మొదలుకొని మోకాళ్ళదాకా బొత్తాములతో కాళ్ళకు తగిలించుకొనే గుడ్డ.

Spattered, *adj.* బురదైన, మురికైన, చిదిరిన. the place was all * with blood ఆ స్థలమంతా నెత్తురు మరకలు కట్టివుండినది, ఆ స్థలమంతా నెత్తురుతో తడిసి వుండినది.

Spatterings, *n. s.* చినుకులు, మరకలు.

Spatula, spat'ū-la, *n.s* పెళాస్త్రిచరిమేలడ్డ, పెళాస్త్రిచరిమే కత్తి.

Spavin, spav'in, *n. s.* this disease in horses is a bony excrescence, or crust as hard as a bone,

that grows on the inside of the hough గుర్రానికి వచ్చే వొక రోగము, ఇందుచేత గుర్రములు కుంటివై పోతవి.

Spawn, spân, *n. s.* the eggs of fishes and frogs తెన, అనగా చేప, కప్ప, పిటిగుడ్లు.

To Spawn, spân, *v. n.* గుడ్లుపెట్టుట, ఇది చేపలను కప్పలను గురించినమాట. these fishes * in spring యీ చేపలు వసంత రుతువులో గుడ్లు పెడుతవి. wretches *ed nobody knows where గోత్ర మాత్రములేని నీచులు. follies *ed by idleness సోమారితనముచేత కలిగిన పిచ్చితనములు.

To Spay, spā, *v. a.* to castrate female animals ఆవులు, ఆడ పందులు మొదలైనవి చూలుకాకుండా వుండేటట్టు గర్భకోశమును తీసేసుట.

To Speak, spēk, *v. n.* చెప్పుట, అడుట, మాట్లాడుట. he *s fair వాడి మాటలు బాగా వున్నవి. this act *s for itself యీ పని తనకుతానే దాని కార్యమును తెలియ చేస్తున్నది. his superiority *s for itself అతని ఘనతే పదివేలు. this *s well for him వాడియందు యిదొక సద్గుణము వున్నది. to * in sleep కలవరించుట. he and she do not * అతనికి ఆమెకు మాటలు లేవు. I can * to his having been there వాడు అక్కడ వుండినాడని నేను చెప్పగలను, అందుకు నేను సాక్షి.

To Speak, spēk, *v. a.* చెప్పుట, అనుట, అడుట. he *s Telugu వాడు తెలుగు మాట్లాడుతాడు. they spoke his praise వాణ్ని స్తోత్రము చేసినారు. he spoke his mind తనమనసులో వుండే మాటను చెప్పినాడు. he spoke his creditors fair అప్పుల వాండ్లను మంచి మాటాడుకొన్నాడు. to manifest, to shew తెలియచేసుట. all things * the glory of God యావద్వస్తువులున్ను యీశ్వర మహిమను తెలియచేస్తవి. the fact *s volumes యిదే పదివేల సాక్షులు.

Speaker, *n. s.* మాట్లాడేవాడు, వక్త. a public * పదిమందిలో జంకులేకుండా మాట్లాడేవాడు. the * of the house of Commons సభానాయకుడు. But కథికుడు. is the word in Ward 3.299.

Speaking, *p*|| మాట్లాడే, చెప్పే. strictly * or properly * న్యాయముగా, ముఖ్యముగా, విశేషముగా. properly * this is the third part యిది న్యాయముగా మూడోభాగము. generally * ముఖ్యముగా. a vivid or * (eloquent) eye మనసులో వుండే భావమును తెలియచేసేచూపు. * trumpet మాట్లాడేగొట్టము, అనగా దూరములో వుండే వాండ్లకు వినేటందుకై నోటికి అనించుకొని మాట్లాడే పెద్దగొట్టము.

Speaking, *n. s.* మాట, వచనము, మాట్లాడడము. * in sleep కలవరింపు.

Spear, spēr, *n s.* బల్లెము, ఈటె, బర్చి. కుంతము. short * తోమరము, నేజా. a * without point బరికట్టె. a fish * పంటె. a broad bladed * ముకుందబల్లెము. I broke a * with him వాడికి నాకు జగడమైనది.

To Spear, spēr, *v.a.* ఈటెతో పొడుచుట, బల్లెముతో పొడుచుట.

Speargrass, *n. s.* దర్భసిగడ్డి, చిగిరింతగడ్డి.

Spearman, *n s.* ఈటెవాడు.

Spearmint, spēr'mint, *n. s.* ఒక చెట్టు.

Special, spesh'al, *adj.* విశేషమైన, ముఖ్యమైన, ప్రధానమైన, ఘనమైన, ఉత్తమమైన. by a * providence విశేషమైన వొక యీశ్వర సహాయముచేత.

Special-pleading, *n s* కుతర్కము, యుక్తులు పన్నడము. he used * హేతువులకు హేతువులు చెప్పి నేర్పినేర్పి మాట్లాడినాడు, యుక్తులు పన్ని మాట్లాడినాడు.

Speciality, *n. s.* విశేషము, అధికారము, ప్రభావము.

Specially, *adv.* విశేషముగా, ముఖ్యముగా.

Specialty, *n. s.* the province wherein a man excels విశేషము, అధికారము.

Specie, రూకలు. **In Specie**, *adv.* రొక్కముగా, నగదుగా. they paid one thousand rupees in specie and one thousand in paper వెయ్యి రూపాయీలు రొక్కముగానున్ను వెయ్యి రూపాయీలు నోట్లుగానున్ను చెల్లించినారు.

Species, spē'shēz, *n. s.* భేదము, జాతి, విధము. he rails at his * (Addison) తాను మనిషిగా వుండి మానవులనే దూషిస్తున్నాడు.

Specific, spē-sif'ic, *adj.* విశేషమైన, ముఖ్యమైన. there is a * rule regarding this యిందున గురించి విశేషమైన వొక సూత్రమున్నది, వేరే వొక సూత్రము వున్నది.

Specific, spē-sif'ic, *n. s.* చెయ్యేరిగినమందు, ప్రసిద్ధమైనమందు. a * against fevers జ్వరాంకుశము.

Specifically, spē-sif'ic-al-ly, *adv.* విశేషించి, విశేష.

ముగా, ముఖ్యముగా.

Specification, spe̍c-i-fi-cā'shon, *n. s.* వివరణము. వివరము.

Specified, *adj.* విశేషమైన. ఉదాహరించిన. నిర్దేశించి చెప్పిన.

To Specify, spe̍c'i-fȳ, *v. a.* వివరముగా తెలియ చేసుట, వయనముగాచెప్పుట, స్పష్టముగా విశద పరచుట.

Specimen, spe̍c'i-men, *n. s.* మచ్చు, మాదిరి, నమూనా, దృష్టాంతము. a fine * of needlework యిది కుట్టుపనిలో శ్రేష్ఠమైనమాదిరి. I will bring you a * of the stone ఆ రాయిన్ మాదిరి తీసుకొని వస్తాను. this is a * of his hand-writing యిది వాని అక్షరాల మాదిరి, యిది వాడి వ్రాలు. he brought this as a * of the leaves ఆ ఆకులకు మాదిరిగా దీన్ని తీసుకొని వచ్చినాడు.

Specious, spē'shus, *adj.* చూపుకు బాగావుండే, పైటిన్ సొగసుగా వుండే, బూటకమైన. పైన్ మినుకుగా వుండే. a * hypocrite పైటిన్ మంచివాడుగా వుండే మోసగాడు. a * excuse పైటిన్ సొగసుగా వుండే సాకు, పనికిమాలిన సాకు.

Speciously, *adv.* పైటిన్ న్యాయముగా, చూపుకు బాగుగా.

Speciousness, *n. s.* పైటిన్ బాగావుండడము, చూపుకు బాగా వుండడము, పై మినుకు. from the * of his conduct వాడి నడక పైటిన్ బాగా వున్నది గనక.

Speck, speck, *n. s.* పొడ, మచ్చ, మరక. the country is a mere wilderness with a few *s here and there inhabited ఆ దేశమంతా వట్టి అడవి, అయితే చెదిరినట్టు అక్కడక్కడా వొక వూరు వున్నది.

Specked, *adj.* పొడలుగల, మచ్చలుగల.

Speckle, spec'kle, *n.s.* చిత్రవిచిత్రము, పొడ, మచ్చ.

Speckled, *adj.* చిత్రవిచిత్రమైన, మచ్చలుగల.

Spectacle, spec'ta-cle, *n. s.* a show వేడుక, వింత, తమాషా, వేడుకగా వుండేటిది, వింతగా వుండేటిది. a pair of *s సులోచనము, ముక్కద్దము.

Spectator, spec-tā'tor, *n. s.* చూచేవాడు, చూస్తూ వుండినవాడు, సాక్షి.

Spetre, spec'tẽr, *n. s.* appearance of persons dead భూతము, దయ్యము, పిశాచము.

Spectrum, *n. s.* an image; a visible form ప్రతిమ, ప్రతిచ్ఛాయ.

To Speculate, spec'ū-lāte, *v. a.* to meditate; to contemplate యోచించుట, ఆలోచించుట, ఎన్నికలుపెట్టుట. in merchandize వొకవొడ్డువొడ్డుట, తెగించి వొక వర్తకము చేసి చూచుట.

Speculation, spec-ū-lā'shon, *n. s.* mental view; యోచన, ఎన్నిక. a buying in expectation of a rise in price క్రియలేనియోచన, వట్టియెన్నిక, మంచిధెల వచ్చునని తెగించికొనడము.

Speculative, spec'ū-lāt-ive, *adj.* that which rests in thought or idea నిరాధారమైన, నిరర్థకమైన, క్రియలేని. భ్రామికమైన, ఎన్నికలుపెట్టే. a mere * point వట్టి అనుమానము. a * belief నిరాధార మైన నమ్మిక. a * philosopher నిరాధారమైన ఆలోచనలు చేసే జ్ఞాని.

Speculatively, *adv.* భ్రామికముగా, అనుమానముగా, ఎన్నికలుపెట్టుతూ.

Speculator, spec'ū-lāt-or, *n. s.* యోచనలుచేసే వాడు, ఎన్నికలుపెట్టుతూ వుండేవాడు, యుక్తా యుక్తము విచారించక యెట్లా తోస్తే అట్లా చేసే వాడు. *s in Indigo నీలి మందులో నిండా వారుకో వచ్చునని రూకలు వేసేవాండ్లు. he is no * వాడు కండ్లు మూసుకొనిపోయి పడేవాడు కాడు, గట్టి విమర్శచేసేవాడు.

Speculum, spec'ū-lum, *n.s.* a mirror అద్దము, దర్పణము. * in the eye కనుపాపవుండే అద్దము.

Sped, sped, *past part.* of Speed తీరిన. he is well * వానిపని సుఖముగా తీరినది. he is foully * వానిపని చెడినది. చంపబడ్డాడు.

Speech, spēch, *n. s.* వాక్కు, మాట. men are gifted with * దేవుడు మనుష్యులకు మాట్లాడే శక్తిని యిచ్చినాడు. he made a long * about this యిందున గురించి బహుదూరము మాట్లాడి నాడు. all his * is of no use వాడి మాటలు పనికిరావు. I had not the power of * వాక్కు నోరాడక పోయినది, నాకు నోటిమాట రాక పోయి నది. fluency of * వాగ్ధాటి. the parts of * భాషాభాగములు, అనగా noun, adjective, verb మొదలైనవి.

Speechless, spēch'less, *adj.* నోరుపడ్డ. he was * వాడికి నోరుపడ్డది, అనగా మాట్లాడేశక్తి పోయి నది.

To Speed, spēd, *v. n.* త్వరగాపోవుట, త్వరగా నడు

చుట, త్వరగా జరుగుట. he *ed away పారిపోయి వాడు. it *ed very well అది చక్కగా జరిగినది సఫలమైనది. this can never * అది యెన్నటికి ముందుకు రానేరదు. he *ed ill in this business యీ పనిలో వానికి జయము కాలేదు. how can the work * without attention? జాగ్రత లేకుండా ఆ పని యెట్లా చక్కపడును.

To Speed, spēd, *v. a.* త్వరచేసుట, జాగ్రతచేసుట.

Speed, spēd, *n. s.* త్వర, వేగము, చురుకు. a horse that has * వడిగల గుర్రము. with all * అతి త్వరగా. they went at full * అతి త్వరగా వెళ్ళినారు. they wished him *good* * (or, *God* *) వాడికి శుభం కలుగుగాక అని దీవించిరి.

Speedily, spēd'i-ly, *adv.* త్వరగా, శీఘ్రముగా.

Speedy, spēd'y, *adj.* త్వరగల, వడిగల, వేగముగల.

Spell, spell, *n. s.* charm మంత్రము. she cast a * over him వాడిమీద మంత్రోచ్చాటన చేసినది. a task, a job, a turn of work వొకపూట పని.

To Spell, spell, *v. a.* and *v. n.* ఆయా శబ్దములకు వుండవలసిన అక్షరములను వ్రాసుట, చెప్పుట, అక్షరాలు కూర్చుట. he writes English but he cannot * వాడు ఇంగ్లీషు వ్రాస్తాడుగాని ఆయా శబ్దములకు వుండవలసిన అక్షరములు యెరిగి సుబద్ధముగా వ్రాయలేడు. you have spelt this word wrong యీ మాటలో అక్షరాలు తప్పుగా వ్రాసినావు. how can he * when he does not know his letters? వాడికి అక్షరాలే తెలియకుండా వుండేటప్పుడు వాడు యెట్లా అక్షరాలు కూర్చును. how do you * his name? వాని పేరుకు అక్షరాలు యేవి. వాని పేరును యేయే అక్షరాలతో వ్రాస్తావు. can the child *? ఆ బిడ్డకు అక్షరాలు కూర్చనేరకు వచ్చునా. words spelt with a K కకారముగల శబ్దములు.

Spelling, *n. s.* అక్షరాలు కూర్చడము, గుణింతము.

Spelter, spel'tĕr, *n. s.* తుత్తినాగము.

Spencer, *n. s.* a coat without tails ఆడవాండ్లు తొడుక్కునే వొకవిధమైనబట్ట.

To Spend, spend, *v. a.* వ్రయముచేసుట, చెలవుచేసుట. he spent half the money సగము రూకలను కాజేసినాడు, పాడుచేసినాడు. he spent his money in good deeds వాడు తన రూకలను సత్కార్యములో వినియోగపరచినాడు, సద్వ్యయము చేసినాడు. he spent his labour in vain వృథా ఆయాసపడ్డాడు, వృథా తొందరపడ్డాడు. he spent all his strength in this task తన బలమునంతా యీ పనికి వొప్పగించినాడు. when he had spent all his fury వాని కోపమంతా తీరిన తర్వాత, వాని చలమంతా తీరిన తర్వాత. we spent two days there అక్కడ రెండునాళ్ళు గడిపినాము.

Spendthrift, spend'thrift, *n. s.* దూబరదిండి.

Spent, *past participle* of the verb To spend వ్రయము చేయబడ్డ. he walked ten miles and then was quite * ఆమడ దూరము నడిచి వాడి ప్రాణము వినికినది.

Sperm, sperm, *n. s.* or seed రేతస్సు. a substance called spermaceti which is like wax మైనము వంటిది వొకవస్తువు. చేపకొవ్వు. ప్రొంరెట్ట. దీనితో వత్తులు చేస్తారు. These are the expressions in the Tariff.

Spermatic, sper-mat'ic, *adj.* రేతస్సంబంధమైన. the * vessels కోశస్థానములు, కోశలు.

To Spew, *v. a.* కక్కుట, వమనముచేసుట, వాంతిచేసుట.

Spewing, *n. s.* వమనము, వాంతి.

To Sphacelate, *v. n.* to mortify; to suffer the gangrene శరీరములో వొకభాగము కుళ్ళుట, ముదుగుట.

Sphacelus, sfas'ē-lus, *n. s.* a gangrene; a mortification శరీరములో వొక భాగము కుళ్ళడము, ముదిగి పోవడము.

Sphere, sfēre, *n. s.* a globe, orb గోళము, ఉండ, మండలము, చక్రము. the * of the universe బ్రహ్మాండము. the * of the earth భూగోళము, భూచక్రము, భూవలయము. the * of the eye కనుగుడ్డు. the celestial * ఖగోళము. the terrestrial * భూగోళము. at dawn the lamps contract the * of their radiance ఉదయకాలములో దీపము యొక్క ప్రకాశము సంకోచిస్తున్నది. Raghuvams. 5. 74. స్వకిరణ పరివేషోద్భేదశూన్యాః ప్రదీపాః. province; compass of knowledge or action శక్తి, అధికారము. he is out of his proper * వాడు తాను వుండవలసిన స్థానము తప్పి వున్నాడు. how can you teach this art to a child? it is quite out of his * యీ శాస్త్రమును నీవు బిడ్డకు యెట్లా నేర్పబోతున్నావు యిది వాని శక్తిని మించి యున్నది. a child recollects all

that is within the * of his observation చిన్నకు తెలుసుకొనే శక్తికి లోబడ్డ వాటినంతా జ్ఞాపకము పెట్టుకొంటున్నది. mathematicks is quite beyond their * మహాగణితము వారి శక్తిని మించి వున్నది, వారికి గ్రాహ్యమయ్యేది కాదు. that affair is out of my * ఆ కార్యము నా శక్తిని మించి వున్నది, ఆ కార్యమును చేసే శక్తి నాకు లేదు. thefts and murders are within the Magistrate's *, but suits for land or debt are beyond his * దొంగతనములు హత్యలు విచారించే అధికారము మేజిస్ట్రేటు వారికి వున్నదిగాని నేలలు అప్పులు వీటిని విచారించే అధికారము వారికి లేదు. the music of the *s దేవగానము.

Spherical, sfer'ic-al, *adj.* గుండ్రనైన, వట్టువైన, వర్తులమైన, బటువైన.

Spherically, *adv.* వర్తులముగా, బటువుగా, గుండుగా.

Sphericity, sfe-ric'i-ty, *n. s.* గుండ్రన, వర్తులత్వము.

Spheroid, sfē'r'ōid, *n. s* అండాకారము, అండాకారముగా వుండే గోళము.

Sphinx, sfingx, *n. s.* a famous monster in Egypt, having the face of a virgin and the body of a lion ముఖము ఆడదానివలె నున్ను శరీరము సింహమువలెనున్ను వుండేటిది. యిది కష్టమైన విడికథలు అడిగి వాటిని విప్పని వారిని చంపివేసే దానని.

Spice, spīce, *n. s* సంబారము, మసాలా. without the least * of anger కోపమనేదున్న లేకుండా, కోపమనే పొడకుడ లేకుండా. he has not a * of sense వాడికి రవంతైన తెలివి లేదు.

To Spice, spīce, *v. a.* సంబారము చేర్చుట, మసాలా వేసుట.

Spiced, *adj.* సంబారము చేర్చిన, మసాలా వేసిన.

Spicery, spīc'ĕr-y, *n. s.* సంబారము, మసాలా.

Spiciness, *n. s.* flavour సంబారపురుచి, from the * of the taste అది సంబారపు రుచిగా వున్నది గనక.

Spick-and-Span-new, *adj.* quite new; now first used (Johnson) కొత్తకొత్తగా వుండే. యిదివరకు ఎవరున్ను అంటని, వాడని.

Spicy, spīc'y, *adj.* సంబార సంబంధమైన. a * taste సంబారపు వాసన, మసాలా వాసన. a * jest నరసమైన యెగతాళి.

Spider, spī'dĕr, సాలెపురుగు, యాశ, the large venomous * పులిసాలె. In Prov. XXX. 28 the animal meant is the lizard బల్లి, or perhaps నలికెపాము.

Spider-ant, *n. s.* కస్తూరిచీమ.

Spigot, spig'ot, *n. s.* a pin or peg put into the faucet to keep in the liquor బిరడా.

Spike, spīke, *n. s.* of iron ఆణి, శలాక, సారసము, కొనన వాడిగా వుండే నిడుపాటి యినపశలాక, శేకు కర్ర.

Spike, spīke, *n. s.* (lavender) వాసనగల పోక పుష్పము.

To Spike, spīke, *v. a.* చీలగొట్టుట. to * a gun ఫిరంగి చెవిలో మేకుకొట్టి ఫిరంగిని పనికిరానిదిగా చేసుట.

Spikenard, spīke'nard, *n. s.* జటామాంసి అనే వృక్షము.

Spill, spill, *n. s.* a small shiver of wood, or thin bar of iron పుడక, శలాక.

To Spill, spill, *v. a.* to shed; to lose by shedding ఒలకబోయుట, చిందబోయుట. she *ed the milk అది ఆ పాలును వొలకబోసినది, చిందబోసినది. you must * none of this dose యీ మందలో రవంతైనా చిందబోయరాదు. he *ed their blood వాండ్లను చంపినాడు.

Spillikin, *n. s.* పుల్ల, పుడక.

Spilt, *adj.* ఒలకబోసిన, చిందిన. she wiped up the milk that was * వొలకబోసిన పాలును తుడిచివేసినది. there was much blood * in this battle యీ యుద్ధములో బహుమంది చచ్చినారు.

To Spin, spin. *v. a.* వడుకుట she spun all this thread యిది అంతా అది వడికినదారము. he spun a top వాడు బొంగరమును ఆడించినాడు. he spun out the story ఆ కథను పెంచి చెప్పినాడు. he spun out his days here యిక్కడ కాలాదినాలు గడిపినాడు.

To Spin, spin, *v. n.* రాట్నము వడుకుట, గిరగిర తిరుగుట. she passed the day in spining నాడంతా వడుకుతూ వుండినది. the blood spun out of the wound ఆ గాయములోనుంచి చిమ్ముకొన్న నెత్తురు తైలుదేరినది. he spun round గిర్రని తిరిగినాడు. while the top *s బొంగరము గిరగిర తిరిగేటప్పుడు.

Spinach, **Spinage,** spin'āge, *n. s.* బచ్చలికూర.

ఉపోదక.

Spinal, *adj.* వెన్నుయెముక సంబంధమైన, పృష్ఠాస్థి సంబంధమైన. the * marrow వెన్నుయెముకలో వుండే గిజురు. in mystical books this is called సుషుమ్నా నాడి.

Spindle, spin'dle, *n. s.* కదురు. spindle-shanks గెడ కాళ్ళు. spindle-shanked గెడ కాళ్ళుగల.

Spine, spīne, *n. s.* the back bone వెన్నెముక, పృష్ఠాస్థి.

Spinel, *n. s.* మణి, కెంపు.

Spinet, spin'et, *n. s.* a small harpsichord; an instrument with keys ఒకవిధమైన సంగీతపెట్టె, వాద్య యంత్ర విశేషము.

Spinner, spin'nĕr, *n. s.* వడికేవాడు.

Spinning, *n. s* వడకడము. గిరగిర తిరగడము * out a story కథను పెంచి చెప్పడము.

Spinning wheel, *n. s.* రాట్నము, రాట్టము.

Spinny, *n. s.* డొంక. Ann Reg. 1844. p. 57.

Spinster, spin'stĕr, *n. s.* కన్యపడుచు, పెండ్లికాని చిన్నది.

Spiny, spī'ny, *adj.* full of small thorns కంటకితమైన, సన్న ముండ్లుగల.

Spiral, spīr'al, *adj.* like a screw, or a tendril ఆవర్తములుగల, సుళ్ళుగల, మలుచుట్టువలెవుండే, సుళ్ళుసుళ్ళుగావుండే. మెలికెలుగల. * flames యిర్రికొమ్ములవలె చుట్టలుచుట్టలుగా వుండే జ్వాలలు. the * shoots of a creeper తీగెలోనుంచి సుళ్ళు సుళ్ళుగా లేచిన మొలకలు. the horns of the antelope are * ఇర్రియొక్క కొమ్ములు మెలికెలుగా వుంటవి, తిరుగుళ్ళుగా వుంటవి.

Spirally, spīr'al-ly, *adv.* మెలికెలు మెలికెలుగా, మలుచుట్టువలె తిరుగుళ్లుగా.

Spire, spīre, *n. s.* a steeple క్రీస్తుమతస్థుల గుడిమీద కూచిగావుండే గోపురము.

Spirit, spir'it, *n. s.* the breath, the soul జీవము, ప్రాణము, జీవాత్మ, ఆత్మ, ఊపిరి, ఉసురు. the * of love, or kindness దయారసము. a woman of * ధైర్యవంతురాలు. a man of * ధైర్యవంతుడు. a noble *, or resolution ధైర్యము. a noble * ధీరుడు, ధైర్యశాలి a gifted * అంశపురుషుడు. fasting brings down the * ఉపవాసము ధైర్యము కలుగుతున్నది. a broken * భగ్నమనస్సు. A†. God is (pneuma) a * (John IV. 24.) ఈశ్వర ఆత్మ స్వరూపః A†. ఈశ్వరో ప్రాణ్యాత్మా C†. P†. an apparition భూతము, దయ్యము, పిశాచము, గ్రహము. the * or demon that haunts this place యిక్కడ తిరిగే దేవత, తిరిగే రాక్షసుడు. an embodied * దేహి. a disembodied * విదేహి. In Job IV. మూర్తి D†. ardour, vigour తేజస్సు, బలము, శక్తి, ధైర్యము. import తాత్పర్యము. I do not understand the * of his letter వాడి జాబు యొక్క తాత్పర్యము నాకు తెలియలేదు. essence సత్తువ, సారము. this letter is written in a bad * యిది దుర్బుద్ధితో వ్రాసిన జాబు. a * of contradiction వితండవాదము చేసే గుణము. evil * మనుష్యులకు దుర్బుద్ధి పుట్టించే భూతము. In Luke XI. 24. the unclean * అమేధ్యభూతః A†. The word (psyche) is thus rendered in 1. Thes. V. 23. (pneuma, psyche, sōma) ఆత్మ, ప్రాణము, శరీరము. A†. In Roman Catholic books, the Latin word 'Spiritus' is retained; and Holy Spirit is written Sancta Spirita సాంక్తస్పిరిత.

To Spirit away, *v. a.* మాయముచేసుట. they *ed the girl away ఆ పడుచును మాయముచేసినారు.

Spirited, spir'it-ed, *adj.* lively ఉల్లాసముగల. full of fire ఉద్రేకముగల. vivacious వేగముగల, వడిగల. a mean * man క్షుద్రుడు, పెద్దమనిషి కానివాడు. soft * పిరికియైన. మంద అయిన. public * లోకోపకార బుద్ధిగల.

Spiritedly, *adv.* ధైర్యముగా, ఉల్లాసముగా. mean * పిరికిగా, అల్పముగా.

Spiritedness, *n. s.* బుద్ధి. public * లోకోపకార బుద్ధి. narrow * అల్పబుద్ధి.

Spiritless, spir'it-less, *adj.* dejected కుంగిన. deprived of vigour బలహీనమైన. wanting courage అధైర్యమైన. a * poem నిస్సారమైన కావ్యము.

Spiritous, spir'it-us, *adj.* సారాయి సంబంధమైన * liquor సారాయి.

Spirits, *n s. plu.* inflammable liquors, as brandy, rum &c. మదిరా, సారాయి. liveliness, gayety ఉల్లాసము, ఉత్సాహము. she is in good * అది వుల్లాసముగా వున్నది. they are in low, or bad * వాండ్లు వ్యాకులముగా వున్నారు. essence ద్రావకము.

Spiritual, spir'it-ū-al, *adj.* immaterial, not bodily

అశరీరులైన. విదేహులైన. నిరాకారమైన. a * being దివ్య పురుషుడు. పరమ పురుషుడు. * intelligences దేవతలు మొదలైన వాండ్లు. * body సూక్ష్మశరీరము. he appeared in a * form అశరీరులై అగుపడ్డాడు. the * affections జ్ఞానేంద్రియములు. mental మానసికమైన. * exercises మానసిక వ్యాపారములు, అనగా జపము, చింతన మొదలైనవి. * instruction ఆత్మబోధ. * enjoyment జ్ఞానానందము. పరమానందము. * blindness అవివేకము, బుద్ధి జాడ్యము, మాయ, అజ్ఞానము. * gifts యీశ్వర కటాక్షమువల్ల కలిగిన సద్గుణములు. * teacher or adviser జ్ఞాన మార్గమును బోధించే గురువు. * knowledge పరమాత్మ జ్ఞానము, వైదికజ్ఞానము పరలోక సాధకమైన జ్ఞానము. the * eye దివ్య చక్షుస్సు. (Bhagavad Gîta. XI 8.) జ్ఞానదృష్టి. not temporal ఐహికము కాని. (Droz.) పారమార్థికమైన, ఆత్మస్వరూపమైన. the * power is separate from the temporal power గురువుయొక్క అధికారము వేరు రాజాధికారము వేరు. * persons; that is, monks, friars &c. గురువులు, సన్యాసులు, బైరాగులు. a * guide or father confessor గురువు.

Spirituality, spir-it-û-al'i-ty, *n. s.* incorporeity; immateriality అశరీరత్వము. ఆత్మస్వరూపత్వము. pure acts of the soul ధర్మ విషయమైన కార్యము; పరలోక సాధనమైన కార్యము.

Spiritualization, spir-it-û-al-i-zā'shon, *n. s* మనశ్శుద్ధి కరణము, భక్తిని కలగచేయడము. సత్కార్యమందు మనస్సును లగింప చేయడము, జ్ఞానవంతుడ్నిగా చేయడము.

To Spiritualize, spir'it-û-al-ïze, *v. a.* మనశ్శుద్ధి చేసుట, సన్నిష్ఠను కలగచేసుట, పరమార్థమందు మనస్సును లగింపచేసుట. జ్ఞానమును కలగచేసుట.

Spiritually, *adv.* జ్ఞానముగా, వైదికముగా, జ్ఞానమార్గముగా.

Spirituous, spir'it-û-us, *adj.* ఘాటుగావుండే, మత్తుగావుండే. * liquor ఘాటుగా వుండే ద్రవద్రవ్యము, అనగా సారాయి.

To Spirt, spërt, *v. n.* ఝరీలుమని బైలుదేలుట, చిమ్మన గొట్టముతో చిమ్మినట్టు ఝరీలుమని బైలుదేలుట. the milk *ed out చంటినుంచి పాలు చిమ్మినట్టుగా బైలుదేలినది. the blood *ed out of the wound ఆ గాయములోనుంచి నెత్తురు ఝరీలుమని వచ్చినది.

To Spirt, spërt, *v. a.* చిమ్ముట.

Spirt, spërt, *n s.* sudden ejection ఝరీలుమని బైలుదేలడము. ఝరీలుమని రావడము. a * of blood చెదిరిన నెత్తురు

Spiry, spîr'y, *adj.* కూచిగావుండే.

Spissitude, spis'si-tûde, *n. s.* thickness సాంద్రత, చిక్కన. from the * of honey తేనె చిక్కగా వుండేటది గనక. from the * of the smoke ఆ పొగ దట్టముగా వుండినందున.

Spit, spit, *n. s.* an iron spear శలా. a * of sand in a river యేటిలో నిడువుగా వుండే యిసుకదిబ్బ. for roasting flesh మాంసమును నిప్పున వాడ్చే యినపకడ్డి. or spittle ఉమ్మి, ఉమ్మినీరు.

To Spit, spit, *v. a.* to pierce or put upon a spit శలాకతో గుచ్చుట. he spitted the flesh and roasted it ఆ మాంసమును శలాకతో పొడిచి యెత్తి నిప్పున వాడ్చినాడు. the bird spitted the worm upon the thorn పక్షి ఆ పురుగును ముంటిలో గుచ్చినది. the serpent *s venom పాము విషమును కక్కుతున్నది. in this disease they * blood యీ రోగులకు వుమ్మితో నెత్తురు పడుతున్నది.

To Spit, spit, *v. n.* ఉమ్మివేసుట. the cat * at him in a rage పిల్లి కోపముగా హుస్సుమని దాని యెంగిలిని వాడిమీద పడేటట్టు చేసినది. the woman * at him అది వాడిమీద వుమ్మి వేసినది.

Spital or Spittal, *n. s.* hospital ఆతివస్త్రి.

To Spitchcock, spitch'cock, *v. a.* to roast మాంసమును నిప్పున వాడ్చుట.

Spite, spîte, *n. s.* malice; rancour; hate ద్వేషము, చలము, పగ, ఈర్ష్య. కసి. కంటు. through * towards me he did this నా మీద కాక యీ పని చేసినాడు. * of the law he did as he pleased చట్టమును కట్టిపెట్టి తన మనసు వచ్చినట్టు చేసినాడు. in * of the rain he came వాన కురుస్తూ వుండినప్పటికిన్ని వచ్చినాడు. he did it in * of me నేను యెంత వద్దన్నా వినక చేసినాడు. he sold the house in * of them వాండ్లు యెంత విరోధము చేసినప్పటికిన్ని ఆ యింటిని అమ్మివేసినాడు. he came there in * of the fever జ్వరాన్ని కూడా తోసుకొని అక్కడికి వచ్చినాడు. in * of herself she wept తనకు పట్టకూడక యేడ్చినది. he paid the money in * of his teeth ఆ రూకలను

విధిలేక చెల్లించినాడు. in * of his learning he is a fool యెంత చదువుకొన్నా వాడు వట్టి పిచ్చి వాడు. in * of it's beauty all men hate the snake యెంత అందమైన దైనా పాముంటే యెవరి కిన్ని గిట్టదు.

To Spite, spīte, v. a. to treat maliciously విరోధముగా వుండుట, చలపట్టి వుండుట. he did it to * me నా మీద చలముచేత దీన్ని చేసినాడు. he *s me నామీద విరోధముగా వున్నాడు. the mungoose *s the snake ముంగిసకు పాముకు విరోధము every wife *s rival అదవాండ్లకు చవితిపోరు సహజమేకదా. he will * you if he catches you నీవు చిక్కితే వాడికి నీమీద వుండే చలము తీర్చుకొనును.

Spiteful, spite'fŭl, adj. పగబట్టిన, మాత్సర్యముగల చలముగల, విరోధముగల.

Spitefully, spīte'fŭl-ly, adv. చలముగా, కసిగా, విరోధముగా, ఈర్ష్యగా.

Spitefulness, n. s. చలము, కసి, పగ.

Spitfire, n. s. మంటలమారి, మండిపడేటిది, గయ్యాళి.

Spitted, adj. పొడిచిన, గుచ్చిన. insects that are * on thorns ముండ్లలో గుచ్చిపెట్టిన పురుగులు. two of our men were * by the Seiks మాలో యిద్దరు వాండ్లవల్ల పొడిచి చంపబడ్డారు.

Spitting pot, n. s. తమ్మపడిగ.

Spittle, spit'tle, n. s. ఉమ్మి, ఎంగిలి.

Spittoon, n. s. a spitting pot తమ్మపడిగ.

Splash, splash, n. s. wet or dirt thrown up from a puddle చెదిరిన బురదనీళ్ళు మొదలైనవి.

To Splash, splash, v. n. and v. a. చెదురుట, చెదిరేటట్టు చేసుట. the dog was splashing about in the water ఆ కుక్క నీళ్ళలో ఆట్లాడుతూ వుండినది. he *ed me with mud నా మీద బురదనీళ్ళు చెదిరేటట్టు చేసినాడు.

Splashy, splash'y, adj. అడుగునీళ్ళుగా వుండే. a * road అడుసు నీళ్లుగా వుండే బాట.

Splay-footed, adj. వికారమైన పాదములుగల.

Spleen, splēn, n. s. the milt ప్లీహ, కడుపులో వొక భాగము. as a disease గుల్మవ్యాధి. spite ద్వేషము, ఆక్రోశము. melancholy వ్యాకులము, విషాదము, వికారమయిన గుణము. immoderate merriment అత్యుల్లాసము. changeability చాంచల్యము, చిత్తచాంచల్యము, విపరీతభావము.

Splendid, splen'did, adj. దివ్యమైన, జంభమైన, ప్రకాశమైన, ఘనమైన, దొడ్డ.

Splendidly, splen'did-ly, adv. దివ్యముగా, ప్రకాశమానముగా, ఘనముగా, జంభముగా.

Splendour, splen'dur, n. s. ప్రకాశము, కాంతి, తేజస్సు, శోభ, దీప్తి. from the * of the morning నాటిదినం ప్రాతఃకాలము అతిదివ్యమైనదిగా వుండినందున. magnificence డంభము, జంభము.

Splenetick, adj. peevish మండిపడే, చిదరపడే. whimsical చిత్తచాంచల్యము గల.

To Splice, splīce, v. a. to join the two ends of a rope without a knot అతకపెట్టుట, రెండు పగ్గముల మొనను ముడివేయకుండా వొకటితో వొకటిని అతకపెట్టుట.

Splint, splint, n. s. బద్ద, కట్టుకట్టేబద్ద.

Splinter, splint'ĕr, n. s. పేడు, చెక్క, బద్ద, తునక.

To Splinter, splint'ĕr, v. a. బద్దలుచేసుట, తునకలు తునకలు చేసుట.

To Splinter, splint'ĕr, v. n. బద్దలవుట, తునకలు తునకలవుట.

To Split, split, v. a. బద్దలుచేసుట, చీలగొట్టుట, చీల్చుట, వక్కలుచేసుట, పగలగొట్టుట. he was ready to * his sides with laughing వక్కలు పగల పకాపక నవ్వినాడు. the noise was enough to * the head ఆ ధ్వనివింటే తల రెండు వక్కలవును. all that he says is merely splitting hairs; or hair-splitting వాడు యింత ప్రయాసపడిచేసే వుపన్యాసమంతా కొండను తవ్వి యెలుకను పట్టినట్టు వున్నది. he ran full * దబదబమని పరుగెత్తినాడు. a splitting headache తల బద్దలయ్యే తల నొప్పి.

To Split, split, v. n. బద్దలవుట, వక్కలవుట, చీలుట. the rock he * on was pride వాణ్ని చెరిపేది గర్వము.

Split, split, p|| పగిలిన, చీలిన, బద్దలైన, విరిగిన, ప్రక్కలైన. * pulse పప్పు.

A Split, split, n. s. చెరియ, బీటిక, పగులు. there is a * in the wall ఆ గోడలో వొక బీటిక వున్నది. there was a * in the evidence ఆ సాక్ష్యములో ద్వైవిధ్యము వచ్చి చెడిపోయినది.

To Splutter, splut'tĕr, v.n. తొందరపడుట, ఆయాసపడుట, అల్లరిపడుట, గడబడుట.

Splutter, splut'tĕr, n.s. కీకులాట, తొందర, గత్తర,

అల్లరి. కలత.

To Spoil, spôil, *v. a.* to seize by robbery; to take away by force దోచుకొనుట. కొల్లబెట్టుట. they *ed him of his wealth వాడి రూకలను కొల్లబెట్టుకొని పోయినారు. to corrupt; to mar; to make useless చెరుపుట. చెడగొట్టుట. why do you * the child? యీ పిల్లకాయ బుద్ధిని యేల చెరుపుతావు. he *ed my market నా బేరమును చెరిపినాడు.

To Spoil, spôil, *v. n.* చెడుట. చెడిపోవుట. if you keep it so long the fruit will * నిండా దినాలు పెట్టిపెట్టితే ఆ పండ్లు చెడిపోను.

Spoil, spôil, *n. s.* that which is taken by violence లూటి. plunder దోచుకొన్న వస్తువులు. కొల్లపెట్టబడ్డ వస్తువులు.

Spoiled, *adj.* చెడిపోయిన. or plundered దోచుకోబడ్డ. the fruits that were * కుళ్ళిపోయిన ఫలములు. half * ముక్కిపోయిన. wood that is * by damp చివికిపోయిన కొయ్య.

Spoiling, *n. s.* or plunder దోపిడి. కొల్ల.

Spoilt, *adj.* చెడిపోయిన.

Spoke, spōke, *n.s.* part of a wheel చక్రముయొక్క ఆకు. they put a * in his wheel వాడి పనికి అడ్డకర్ర వేసినారు. వాని పనికి అడ్డపాటు వేసినారు. భంగము చేసినారు.

Spoke, spōke, *past tense* of the verb To Speak. he * about this యిందును గురించి మాట్లాడినాడు.

Spoken, spōkn, *past p||* చెప్పిన. అనిన. this is * of in that book యిందున గురించి ఆ పుస్తకములో చెప్పి వున్నది. the rules * of యివ్వుడు చెప్పిన మాత్రములు. he is a fair * man వాడు మంచి మర్యాదస్థుడు.

Spokesman, spōks'man, *n. s.* one who speaks for another ఒకనికి ప్రత్యామ్నాయముగా మాట్లాడే వాడు. ముఖ్యుడు. అందరికీ ముఖ్యుడుగా వుండి మాట్లాడేవాడు. I will be your * నీకై నేను మాట్లాడుతాను.

To Spoliate, *v. a.* కొల్లబెట్టుట.

Spoliation, *n. s.* కొల్ల. దోపుడు.

Spondee, spon'dée, *n. s.* a foot containing two long syllables as రారా. దీన్ని ఛందస్సులో గగం అంటారు.

Sponge, spunǵe, *n.s.* నీళ్ళను పీల్చే వొకవిధమైన నము ద్రపు పాచి. In some versions of the Bible this is (as in the English) left untranslated. A sort of sweet cake వొక విధమైన ఫలహారము. A sycophant సాపాటు రాముడుగా వుండేవాడు. ఇచ్చకాలమారి.

To Sponge, spunǵe, *v. a.* తుడుచుట. పరిశుద్ధము చేసుట. he *d the gun సముద్రపు పాచివేసి ఆ తుపాకి గొట్టములో బాగా తుడిచినాడు.

To Sponge, spunǵe, *v. n.* to live by mean arts సాపాటురాముడుగా వుండుట. they *d upon him వాడింట్లో సాపాటు రాములుగా కూర్చుండి తింటూ వుండినారు.

To Sponge out, *v. a.* తుడిచివేసుట.

Sponger, *n. s.* సాపాటురాముడు.

Spongy, spunǵ'y, *adj.* మెత్తని. the bone is * ఆ యెముక మెత్తగా వున్నది.

Sponsor, spon'sor, *n. s.* a surety; one who makes a promise or gives security for another ఉత్తరవాది. జవాబుదారుడు.

Spontaneity, spon-ta-nē'i-ty, *n.s.* స్వేచ్ఛ. యదృచ్ఛ.

Spontaneous, spon-tān'yus, *adj.* voluntary; acting of its own accord స్వేచ్ఛయైన. యదృచ్ఛయైన. తనకుతానే. * lassitude denotes disease (Hippocrates) నిష్కారణముగా వొక అయాసము కలిగితే యిది వాడికి యేమో రోగము వచ్చినదనే దానికి గురుతు. * combustion నిప్పులేక తనకు తానే అంటుకోవడము. * herbs తనకుతానే పెరిగేచెట్లు. * salt తనకు తానే పూచినవుప్పు. a * forest తనకు తానే పెరిగిన అడవి.

Spontaneously, spon-tān'yus-ly, *adv.* తనకుతానే. స్వేచ్ఛగా. he came * తనకు తానే వచ్చినాడు. స్వేచ్ఛగా వచ్చినాడు. the creeper * seized the branch ఆ తీగె తనకు తానే కొమ్మను పట్టుకొన్నది.

Spontaneousness, *n. s.* స్వేచ్ఛ. యదృచ్ఛ. from the * of his consent తనకు తానే వొప్పుకొన్నాడు గనక.

Spool, spûl, *n. s.* నూలుచుట్టే పుడక.

Spoon, spûn, *n. s.* గరిటె. a very small * మిళ్ళె గరిటె.

Spoonbill, *n. s.* ఒకపక్షి. తెడ్డుమూతికొంగ. Jerdon No. 812.

Spoonful, spûn'fûl, *adj.* గరిటెడు. a small * మిళ్ళెడు. a tea * గాలుమిళ్ళెడు. a desert *

రెండు మిళ్ళులంత, అరగరిటెడు. a table * నాలుగు మిళ్ళులంత. a tea * is about sixty drops. A dessert * is about 120 drops. A table * is a ½ fluid oz.

Spoonmeat, *n. s.* గరిటెతో యెత్తుకొని తినడానకై వల్లగావుండే ఆహారము, పులుసు చారుమొదలైనవి.

Sporadic, *adj.* That is, scattered here and there, చెదిరినట్టుగా వుండే. యిక్కడ వొకటి అక్కడ వొకటిగా వుండే.

Sport, spōrt, *n. s.* ఆట, ఆట్లాట, లీల, కేరడము, క్రీడ, వేడుక, వినోదము. he made us good * మేము పకాపక నవ్వేటట్టు చేసినాడు. *s of the field వేట. the jester came there to make * నవ్వించడానికి హాస్యగాడు వచ్చినాడు. mockery ఎగతాళి, పరిహాసము. he told it me in * but I believed him వాడు ఎగతాళిగా చెప్పిన దాన్ని నేను నమ్మినాను.

To Sport, spōrt, *v. n.* ఆట్లాడుట. గంతులు వేసుట, ఉల్లసించుట. this was his sporting, name (or alias) యిది వాడికి ముద్దుపేరు. meaning to hunt or shoot వేడుటాట.

Sportful, spōrt'fŭl, *adj.* సరసమైన.

Sportfully, *adv.* వినోదముగా.

Sportfulness, *n. s.* ఉల్లాసము, లీల, సరసత, సరసము

Sportive, spōrt'ive, *adj.* సరసమైన. శృంగారమైన, రసికతగల. విలాసముగల. a * girl విలాసవతి. a * kid వేడుకగా గంతులువేసే మేకపిల్ల.

Sportively, *adj.* సరసముగా, వేడుకగా, విలాసముగా, వినోదముగా.

Sportsman, spōrts'man, *n. s.* he who delights in hunting వేటదేవాడు.

Sportsmanship, *n. s.* వేటాడే భావము.

Spot, spot, *n. s.* a blot మరక, బొట్టు. a natural * మచ్చ, పొడ. a mark made by discoloration మరక, కర. a disgrace కళంకము, అవమానము. a place స్థలము, ప్రదేశము. a * of land కొంత భూమి. an empty * బయలు. the fatal * చావవలసిన స్థలము. చచ్చినస్థలము. on the * తక్షణమే, అప్పుడే.

Spotless, spot'less, *adj.* నిష్కళంకమైన, నిర్మలమైన, పవిత్రమైన.

Soptlessness, *n. s.* నిష్కళంకత్వము, పవిత్రత.

Spotted, *adj.* మచ్చలుగల, మరకలుగల. a * deer పొడలుగలజింక. the leopard is * with white తెల్ల మచ్చలుగలది చిరతపులి. the wall is * with damp తేమచేత ఆ గోడ మచ్చలు మచ్చలుగా వున్నది. he is * with crime వానిమీద నేరమనే దోషము వచ్చినది, వాని నిలువెల్లా విషము.

Spotty, spot'ty, *adj.* మచ్చలుగల.

Spousal, spoŭz'al, *adj.* వివాహసంబంధమైన. the * rite వివాహ ప్రస్తుతము, వివాహ కార్యము.

Spousal, spoŭz'al, *or* **Spousals,** *n. s.* వివాహము, పెండ్లి.

Spouse, spoŭze, *n. s.* a wife భార్య, or a husband భర్త. his * వాని భార్య. her * దాని భర్త.

Spout, spoŭt, *n. s.* a pipe గొట్టము. there were *s on the house roof to carry of the water వాననీళ్ళు బైటపడడానకు మిద్దెమీద అక్కడక్కడా గొట్టములు పెట్టివున్నవి. the * of a fire-engine జల యంత్రములోనుంచి నీళ్ళువచ్చే గొట్టము. the * of a tea pot &c. గండి. a * of water ఏమగ కొండమునకె పడే జలము. a * of blood రక్తధార. a water * ఆకాశగంగ, ఆకాశమునుంచి పడే జలధార. a vessel that has a * గండిచెంబు.

To Spout, spoŭt. *v. a.* ఝుకిలుమని చిమ్ముట. the vein *ed blood ఆ నరములోనుంచి ఝుకిలు మని నెత్తురు బైలుదేరినది.

To Spout, spoŭt, *v. n.* చివుక్కుమని బయిలుదేరుట. ఝుకిలుమని బయిలుదేరుట, యిది నీళ్ళుపాలు, నెత్తురు, వీటినిగురించిన మాట. the blood *ed from the wound గాయములోనుంచి ఝుకిలుమని నెత్తురు బైలుదేరినది. to speak as an orator ఝుకిగ మాట్లాడుట.

To Sprain, sprān, *v. a.* ఖలుకుపట్టేటట్టు చేసుట, బెణికించుట. I *ed my hand నా చెయ్యి బెణికినది. నా చెయ్యి యిలుకుపట్టినది.

Sprain, sprān, *n. s.* ఖలుకు, బెణుకు.

Sprained, *adj* ఖలుకుపట్టిన, బెణికిన.

Sprang, sprang, *past tense* of the verb To Spring. The monkey * at him కోతి వానిమీద దుమికినది.

Sprats, *n s.* చిన్నచేపల పేరు, నెత్తాళ్ళు చందమామ. పక్కెలు. మట్టలు, మసిచేపలు, మెత్తడచేపలు.

To Sprawl, sprâl, *v. n.* కాళ్లు చేతులు పారజాపుకొని పడివుండుట. the child was asleep, sprawling on the ground కాళ్ళు చేతులు పోయినది బిడ

యగ ఆ బిడ్డ పండుకొని నిద్రపోతూ వుంటెను. there was a frog sprawling on the bank కప్ప చేతులు కాళ్లు చాపుకొని పడివుండినది.

Spray, sprā, *n. s.* the extremity of a branch కొమ్మయొక్క కొన. the foam of the sea నురుగు, సముద్రములోనుంచి పైకి చెదిరే నీళ్ళు.

To Spread, spred, *v. a.* పరచుట, చాచుట. he * the paper before me ఆ కాకితాన్ని విచ్చి నాకు చూపినాడు. the bird * it's wings పక్షి రెక్కలను విచ్చినది. he * his arms చేతులు బారచాచినాడు. he * his hand or his fingers ముడుచుకొన్న చేతిని తెరిచినాడు. he * the cloth గుడ్డ పరచినాడు. he * the mat చాప వేసినాడు. he * the umbrella వాడు ఆ గొడుగును విచ్చినాడు. after the flower * its bosom పుష్పము వికసించిన తర్వాత. she * the butter on the bread రొట్టెమీద వెన్న చరిమినది. he * the earth over the rock ఆ రాతిమీద మన్ను పరచినాడు, నెరపినాడు. he * the plaister on the cloth గుడ్డకు ప్లాస్త్రి చరిమినాడు. the cobra snake * it's crest పాము పడగ యెత్తినది. this * the disease యిందువల్ల యీ రోగము వ్యాపించినది. she * (or * out) the corn on the floor అది ధాన్యమును నేలపోసి నెరపినది. he * the table మేజ వేసినాడు, భోజనము వడ్డించినాడు. they * the news ఆ సంగతిని ప్రచురము చేసినారు.

To Spread, spred, *v. n.* to extend or extend itself వ్యాపించుట, ప్రసరించుట, నెగడుట. కప్పుకొనుట, కమ్ముకొనుట. the clouds * over the heaven ఆకాశమును మబ్బు మూసుకొన్నది. the smoke * over the town ఆ పొగ వూరంతా చుట్టుకొన్నది, వూరంతా వ్యాపించినది. this news * throughout the country యీ సమాచారము దేశములో అందరికిన్నీ తెలిసినది. యీ సమాచారము అగత్తంతా వ్యాపించినది. the creepers * over wall తీగలు గోడమీద అల్లుకొన్నది. the ants * through the house చీమలు యిల్లంతా వ్యాపించినది.

Spread, spred, *adj.* వ్యాపించిన, చాచిన, మూసుకొన్న. the disease * by this wind యీ గాలివల్ల వ్యాపించిన రోగము. the news * by these papers యీ కాకితమువల్ల ప్రచురమైన సమాచారము. Lord Bacon in his Essay On Seditions, § 10 says Money is like muck, no good unless it be * రూకలమున్ను పేడమున్ను వ్యాపింపచేస్తే గాని పనికిరావు.

Spread, spred, *n. s.* extent; compass వ్యాపకత్వము. విరివి. this prevented the * of the disease యిందువల్ల ఆ రోగముయొక్క వ్యాపకత్వము అణిగిపోయినది. this promoted the * of his opinions యిందువల్ల వాని మతము ప్రచురమైనది.

Spreading, *adj.* విశాలమైన, విస్తారమైన, వ్యాపించే. a * tree నాలుగుతట్లా వ్యాపించిన చెట్టు. a * sore నానాటికి పెద్దదయ్యే పుండు.

Sprig, sprig, *n. s.* a small branch రెమ్మ, మండ, చిగురు, పల్లవము.

Sprigged, *adj.* పూలువేసిన. a cloth * with gold జరిగపూలు వేసిన గుడ్డ.

Spright, sprīt, *or* **Spite,** *n. s.* దయ్యము, పిశాచము.

Sprightliness, sprīt'li-ness, *n. s.* briskness; gayety ఉల్లాసము, చురుకు, వడి. from the * of a squirrel ఉడుత చురుకుగలది గనక.

Sprightly, sprīt'ly, *adj.* ఉల్లాసముగల, చురుకుగల, వడిగల. a * girl ఉల్లాసవతి, విలాసవతి. she was as a squirrel అది వుడతవలె నిండా చురుకుగలది.

To Spring, spring, *v. n.* as a plant మొలుచుట, చిగురుపెట్టుట. when the mine sprung భూమిలో పూడ్చిపెట్టిన తుపాకిమందు భగ్గున పైకిలేచేటప్పటికి. to be born పుట్టుట, ఉద్భవించుట, కలుగుట. those who * from royal families రాజవంశములో పుట్టినవాండ్లు. to bound or leap దుముకుట on seeing the snake he sprung back ఆపామును చూచి వెనక్కు తుళ్లిపడ్డాడు a thought sprung up in his mind వాడికి వొకటి స్ఫురించినది, వాడి మనస్సులో వొకటి తోచినది. a quarrel sprung up వొక కలహము పుట్టినది. a school sprung up there last year పోయిన సంవత్సరము అక్కడ వొక పల్లెకూటము కలిగినది. as he entered the wood four birds sprung up వాడు అడవిలో పొయ్యేటప్పటికి నాలుగు పక్షులు బుర్రుమని యెగిరినవి. the tiger sprung at him పులి వాడిమీద దుమికినది. they sprang forward to assist him వాండ్లు సహాయము చేయడమునకు ముందుపడ్డారు.

To Spring, spring, *v. a.* to start లేపుట. to rouse game దాగివుండే వేట మృగాలను లేపుట. he

sprung a new subject వాడు కొత్త ప్రస్తావనము చేసినాడు, కొత్త సంగతిని యెత్తినాడు. the watchman sprung his rattle తలారి గిలకను ఆడించినాడు. we sprung our main mast మా వాడ నడిమి స్తంభము విరిగినది.

Spring, spring, *n. s.* వసంతఋతువు, పుష్పసమయము. an elastick body బిస, బిర్రు. the * of a carriage బండియొక్క విల్లు. elastick force బిస, బెస. a * knife మడుపుకత్తి. a * gun బిస జారి పడి కాల్చే తుపాకి, అనగా తుపాకి గుర్రమునకు దారముకట్టి ఆ దారమును దోవకు అడ్డముగా కట్టి పెట్టుతారు. ఆ దారము దొంగ కాలికి తగలగానే ఆ తుపాకి వేటు వానికి తగులుతున్నది. a leap or bound దూకు, గంతు. a leak సోడు, వురుపు. a fountain; an issue of water from the earth చలమ, బుగ్గ, ఊట. a source మూలము, కారణము. beginning ఆరంభము. springing water or * water వూటనీళ్ళు.

Springe, springe, *n. s.* a gin, or noose ఉరి, ఉచ్చు.

Springiness, *n. s.* బిస, బిర్రు.

Springing, *n. s.* మొలవడము, అంకురించడము growth; increase పెరగడము.

Springtide, spring'tīde, *n. s.* tide at the new and full moon; high tide పర్వకాలమందు సముద్రములో హెచ్చే నీరు, కొత్తనీరు.

Springy, spring'ỹ, *adj.* బిసగల, బెసగల, బిర్రుగా వుండే.

To Sprinkle, spring'kle, *v. a.* చిలకరించుట, చల్లుట, ప్రోక్షించుట. they *d sand on the floor నేలమీద యిసుకను చల్లినారు. she *d salt over the bread, or she *d the bread with salt రొట్టె మీద వుప్పుపొడి చల్లినది. she *d flowers over the ground or she *d the ground with flowers నేలపై పుష్పములను చల్లినది.

Sprinkle, spring'kle, *n. s.* చినుకు, చినుకులు, తుంపర, తుంపరలు. there was a * of rain to-day నేడు నాలుగు చినుకులు పడ్డవి.

Sprinkled, *adj.* చల్లబడ్డ, చిలకరించబడ్డ. a field * with rain వాన చినుకులు పడ్డ పొలము. a cake * with sugar పైన చక్కెర చల్లిన పలహారము.

Sprinkling, *n. s.* ప్రోక్షణము, చల్లడము, చిలకరించడము.

sprit, *n. s.* a pole దూలము. hence the word bolt * వాడయొక్క ముక్కు దూలము.

Sprite, sprīte, *n. s.* దయ్యము, భూతము, పిశాచము.

Spritely, *adj.* gay, cheerful, merry ఉల్లాసముగల.

Spritsail, sprit'sāl, *n. s.* the sail which belongs to the bow-sprit mast వాడ ముక్కు దూలమునకు కట్టే మూడుమూలల చాప.

To Sprout, sprout, *v. n.* మొలుచుట, చిగిరించుట. after the rice *ed వడ్లు మొలిచిన తర్వాత. sprouting corn మొలకయెత్తే పైరు. sprouting breasts మొలకచన్నులు.

Sprout, sprout, *n. s.* మొలక, అంకురము, మోసు, చిగురు.

Spruce, sprûce, *adj.* nice; trim; neat without elegance ముద్దుగావుండే, శృంగారమైన, ఇది కొంచెము యెగతాళిగా వుండేమాట.

Spruce, sprûce, *n. s.* ఒక చెట్టుపేరు. ఇందులో వొక విధమైన కల్లును దించుతారు. spruce-beer యీ కల్లుతో చేసిన సారాయి.

Sprucely, *adv.* prettily ముద్దుగా, సొగసుగా.

Spruceness, sprûce'ness, *n. s.* సొగసు, శృంగారము. ఇది కొంచెము యెగతాళిగా చెప్పేమాట.

Sprung, sprung, *past tense* of the verb To Spring. The cat * at the mouse పిల్లి యెలుకమీద దుమికినది.

To Sprunt, *v. n.* to spring up; to germinate. To spring forward దుముకుట, గంతులువేసుట, మొలుచుట.

Spry, *adj.* clever, active సమర్థమైన, గట్టి.

Spud, spud, *n. s.* గసిక, తొవ్వక.

Spume, spūme, *n. s.* నురుగు, ఫేనము.

Spun, spun, *past tense* of the verb To Spin. She * the cotton ఆ పత్తిని వడికినది.

Spunge, *n. s.* sponge నీళ్ళుపీల్చే సముద్రపుపాచి.

To Spunge, *v. a.* సముద్రపుపాచితో తుడుచుట. he *d the gun తుపాకి గొట్టములో సముద్రపుపాచి వేసి తుడిచినాడు.

Spunginghouse, spunğ'ing-house, *n. s.* a house to which debtors are taken before commitmen to prison అప్పులవాండ్లను చెరశాలలో పెట్టేటందుకు ముందు పర్యాయికావలిలో పెట్టే చావడి.

Spunk, spungk, *n. s.* a spark అగ్నికణము. bravery ధైర్యము. as a match చెకముకిదూది.

Spur, spur, *n. s.* ముల్లు. spurs ముండ్లు, గుర్రము

కడుపులో తన్నుదానకై మడిమెకు కట్టుకొనే యినప ముల్లు. he set *s and went off గుర్రమును కాలి ముల్లుతో కట్టి సవారి విడిచినాడు. the * of a thorn tree నిడుపాటిముల్లు. the *s of the mountain వొక కొండలోనుంచి చీలిన సన్న తిప్పలు. the * of desire కామోద్రేకము. on the * of the moment I gave this answer but I found afterwards it was wrong ఆ యవసరములో అట్లా చెప్పితిని గాని అది తప్పు అని అవతల నాకు తెలిసినది. necessity is the * to invention అక్కర అన్ని యుక్తులకు కారణముగా వున్నది. అక్కర అనేది వుంటే దాని మీద అన్ని యుక్తులు పుట్టుతవి. the * of necessity drove him to sell this వాడికి వుండిన అక్కర అనేది దాన్ని వాడు అమ్ముకోవలసి వచ్చినది.

Spur-fowl, *n. s.* చిమటకోడి. this is the painted sort, the common sort is యెర్రకోడి.

Spurgalled, *adj.* irritated, incited రేగిన.

Spurge, *n. s.* milk hedge, or Indian tree * జముడు. oleander leaved * ఆకుజముడు.

Spurious, spū'ri-us, *adj.* counterfeit, not legitimate కృత్రిమమైన, కపటమైన. a * child జారజుడైన బిడ్డ, రంకు మొగుడికి పుట్టిన బిడ్డ. a * coin తప్పునాణెము. a * verse గ్రంథకర్త చెప్పినది కాకుండా నడమ వచ్చి పడియుండే శ్లోకము. I suspect this verse is * యిది యీ కవి చెప్పిన శ్లోకము కానట్టు నాకు తోస్తున్నది.

To Spurn, spurn, *v. a.* to kick, to strike or drive with the foot. To reject: to scorn తన్నుట, తన్ని తోసుట, తిరస్కరించుట. the bull *ed the sand ఆ యెద్దు యిసుకదిబ్బను కాళ్ళతో తన్ని తోసినది. he *ed the bribe ఆ లంచము నాకు అక్కర లేదని నిరాకరించినాడు.

Spurn, spurn, *n. s.* a kick తన్ను, తన్నితోసివేయడము. rejection నిరాకరణము.

Spurt, spurt, *n. s.* sudden ejection ఝుఠిలుమని బైలుదేరడము, ఝుఠిలుమని రావడము. a * of blood చిమ్మిన నెత్తురు.

To Sputter, sput'tĕr, *v. n.* to emit moisture in small flying drops మాట్లాడడములో తుంపులుగా రాలుట. he *s in talking వాడు మాట్లాడడములో తుంపులుగా బడుతవి. to speak indistinctly తెలియకుండా తొడతొడమని మాట్లాడుట.

Sputter, sput'tĕr, *n.s.* drops of spittle మాట్లాడడములో పడే తుంపులుగా. fuss, trouble వట్టి తొందర, వృథా ఆయాసము.

Spy, spȳ, *n. s.* వేగువాడు, చారుడు.

To Spy, spȳ, *v. a.* కనుగొనుట. he spied a defect in this యిందులో వొక తప్పు కనుగొన్నాడు. he sent four persons to * out the thieves ఆ దొంగలను కనుగొనవడానకై నలుగురిని పంపినాడు.

Spy-glass, *n. s.* దుర్భిణి, వోకు, అనగా దూరములో వుండే దాన్ని కనుగొనవడమునకై చూచే అద్దపుబిళ్లలేక ఆ బిళ్ళగల గొట్టము.

Squab, sqŭăb, *n. s.* దిండు, తలగడ.

Squab, sqŭăb, *adj.* short and thick పొట్టి. or smooth నున్నని.

To Squabble, sqŭăb'ble, *v.n.* జగడమాడుట, కొట్లాడుట, వాదాడుట.

Squabble, sqŭăb'le, *n.s.* జగడము, కొట్లాట, వాదు.

Squad, *n. s.* a company of armed men: usually applied to those who are learning the military exercise దండులో వొక భాగము, దళము.

Squadron, sqŭâ'dron, *n. s.* a body of men drawn up square, చదరముగా నిలిచే సిపాయీల దళము. part of a fleet; a certain number of ships కొన్ని యుద్ధవాడలు.

To Squail, *v. a.* to fling stones రాళ్ళురువ్వుట. this is a rustick word. Southey says in "The Doctor" 5. 270. You * at us మీరు మా మీద రాళ్లు రువ్వుతారు.

Squalid, sqŭăl'id, *adj.* రోతగావుండే, కశ్మలముగా వుండే.

Squall, sqŭâll, *n. s.* a sudden gust of wind గాలి దెబ్బ. or scream కేక, కూత, అరుపు.

To Squall, sqŭâll, *v. n.* to scream అరుచుట, గీపెట్టుట.

Squally, sqŭâl'ly, *adj.* full of storms, tempestuous గాలి కసురుగా వుండే.

Squalor, *n. s.* dirt, nastiness రోత, కశ్మలము, అసహ్యము.

To Squander, sqŭăn'dĕr, *v.a.* దుర్వ్యయము చేసుట, దూబరదిండి సెలవు చేసుట.

To Squander, sqŭăn'dĕr, *v. n.* to scatter or be scattered చెదిరిపోవుట, ఛిన్నాభిన్నమై పోవుట. squandering glances i. e. hits made at ran-

dom అబుద్ధిపూర్వకముగా చేసినపని.

Squanderer, *n. s.* దూబరదిండి.

Square, squāre, *adj.* చతురస్రమైన, చౌకమైన, చచ్చౌకమైన, చదరమైన. ten * feet పది చదరడుగులు. ten feet * పది అడుగుల నల్చదరము. the * root in arithmetic వర్గమూలము. * dealing, that is, honesty, justice పెద్దమనిషి నడక. this will make all * యిందువల్ల అన్నీ చక్కబడును.

Square, squāre, *n. s.* నలుచదరము, చతురస్రము, చౌకము. the *s in a piece of muslin గుడ్డలో వేశేమళ్ళు. the * in a town or in the middle of the fort బైలు. the open * in a Hindu house ముంగిలి. the sixty-four *s in a chess board చదరంగపు పలకలో వుండే అరవైనాలుగు యిండ్లు. the * formed by our waggons చౌకముగా పెట్టిన మాబండ్ల నడమ వుండే స్థలము. a carpenter's * మూలమట్టపలక. this will break no *s యిందువల్ల వొకచెరువు లేదు, హాని లేదు, తొందర లేదు.

To Square, squāre, *v. a.* చచ్చౌకము చేసుట, చతురస్రము చేసుట, చౌకము చేసుట. to adjust or regulate క్రమపరచుట, దిట్టపరచుట, సరిగ్గా పెట్టుట. this ten rupees will * the accounts యీ పదిరూపాయీలతో ఆలెక్క తీరిపోతున్నది.

To Square, squāre, *v. n.* to suit or fit with సరిపడుట. these accounts do not * యీలెక్కలు వొకటికొకటి సరిపడలేదు. in boxing జెట్టీలు జగడానికి ఆరంభములో వూరికె గుద్దేటట్టు అభినయించి చూపుట.

Squaretoes, *n. s.* ముసలయ్యకు యెగతాళిగా అనే పేరు.

Squash, squăsh, *n. s.* any thing soft and easily crushed మెత్తగా చేతితో నలిచేటందుకు సులభముగా వుండేటిది. the book is now mere * ఆకాకిత పుస్తకము నీళ్ళలో తడిసి ముద్దగా వున్నది.

To Squash, squăsh, *v. a.* నలగ్గొట్టుట, చితగ్గొట్టుట. the eggs were *ed ఆ గుడ్లు నలిగిపోయినవి.

To Squat, squăt, *v. n.* పద్మాసనము వేసుకొని కూర్చుండుట, గొంతుకూర్చుండుట. to sit as a tailor దర్జీరీతిగా కూచుండుట. to * as a toad కప్పవలె కూర్చుండుట.

Squat, squăt, *adj.* short and thick పొట్టి, గిడ్డైన.

Squatter, *n. s.* an American phrase for a settler అడవిలో యేకాంతముగా వొక గుడిసె వేసుకొని వుండేవాడు. squatting, that is settling in the forest అడవిలో యేకాంతముగా వొక గుడిసె వేసుకొని వుండడము.

To Squeak, squēk, *v. n.* కీచుమని అరుచుట, ఇది ఎలుకను పందిపిల్లను గురించినమాట.

Squeak, squēk, *n s.* The cry of a pig or a mouse, కీచుమని అరవడము. he had a narrow * for his life చచ్చిబ్రతికినాడు, వాడికి వచ్చిన గండము తప్పినది.

To Squeal, *v. n.* కీచుమని అరచుట ఇది పందిని గురించిన మాట.

Squeal, *n. s.* కీచుమని కూశినకూత.

Squeamish, squē'mish, *adj.* easily disgusted, apt to take offence without much reason అసహ్యపడే, అరోచకముగా వుండే. when a woman is pregnant she often is * కడుపుతో వుండేదానికి అరోచకముగా వుంటున్నది. he was too * to take the money ఆ రూకలను తీసుకోవడమునకు యిష్టములేక వుండినాడు.

Squeamishly, *adv.* In a fastidious manner చీదరగా, అసహ్యముగా.

Squeamishness, *n. s.* అసహ్యము, చీదర, అరుచి. he showed some * about producing the accounts లెక్కలు చూపడము వాడికి అయిష్టముగా వుండినట్టు వుండెను.

To Squeeze, squēze, *v. a.* to press; to crush between two bodies అదుముట, పిండుట, పిదుముట, చిదుముట, పిసుకుట, నలుపుట, she *d the lime నిమ్మపండును పిండినది. he *d my hands నా చేతులు పట్టుకొన్నాడు. he *d all the clothes into the box బట్టలన్నిటిని పెట్టెలో వేసి అదిమినాడు, కూరినాడు. he *d the cloth dry ఆ గుడ్డలో నీళ్ళు లేకుండా పిడిచివేసినాడు. they *d ten rupees out of him వాడిదగ్గిర పదిరూపాయీలు వెళ్ళపెరికినారు.

To Squeeze, squēze, *v. n.* to force way through close bodies గుంపును తోసుకొని చొరబడుట. I could not * into the room గుంపును తోసుకొని యింట్లోకి పోలేక పోయినాను.

Squeezed, *adj.* పిండిన, పిడిచిన, పిప్పిచేయబడ్డ, అదమబడ్డ, చిదిమిన.

Squelch, squĕlsh, *n. s.* a heavy fall దఢీలుమని పడడము.

Squib, squĭb, *n. s.* పటాసు, టపాసు. a lampoon or story వొకడిమీద కట్టివిడిచిన కథ.

Squills, *n. s.* a plan అడవి తెల్లగడ్డవంటి వొక దినుసు, నక్కనరము వంటిది. or wild onions అడవి తెల్లగడ్డలు. a kind of fish వొకవిధమైన చేప.

Squint, squĭnt, *adj.* మెల్లకన్నుగా వుండే. a * eye మెల్లకన్ను.

To Squint, squĭnt, *v. n.* to look obliquely వోర చూపుగా చూచుట, వక్రచూపుగా చూచుట. he *s వాడికి మెల్లకన్నుగా వున్నది. in this remark I think he *s at the Government యీమాట చెప్పడములో వాడికి దృష్టి గౌనరుమెంటు వారిమీద నని తోస్తున్నది.

Squinting, *adj.* మెల్లకన్నుగా వుండే. a * eye మెల్లకన్ను.

To Squir, *v. a.* రువ్వుట. he squirred stones at me నామీదరాళ్ళు రువ్వినాడు.

Squire, squīre, *n. s* an attendant పనివాడు, పరిచారకుడు, కింకరుడు. a knight's * పనివాడు. a lady's * or beau సొగసుగాడు. he was their * వాడు వాండ్ల పనివాడు. a gentleman వొకదొర, అనగా రాజభృత్యుడు. a country * పల్లెటూరిలో వుండే వొకదొర.

To Squire, squīre, *v. a.* దాసుడుగా కూడావచ్చుట, బంటుగా వెంబడివచ్చుట.

Squirrel, squĕr'rel, *n. s.* ఉడుత, తరుమూషకము.

To Squirt, squĕrt, *v.a.* చిమ్మనగొట్టముతో చిమ్ముట.

Squirt, squĕrt, *n. s.* చిమ్మనగొట్టము, చిమ్మనగ్రోవి. a * of water (meaning a small quick stream) చిమ్మిననీళ్ళు, రవ్వన్ని నీళ్ళు.

St. sint, అనగా Saint. Saint Paul శ్రీమత్పౌలుడు. "Saint Paul's" (a certain church in London) లండను పట్టణము నడమ వుండే పెద్దగుడి.

To Stab, stab, *v. a.* పొడుచుట,

Stab, stab, *n. s.* పోటు, పొడుపు. this was a * to his reputation యిది వాడి పేరుకు చెరుపు.

Stabber, *n. s.* పొడిచేవాడు, ఘాతకుడు, a * of character దూషకుడు, దూషించి వొకడి మానమును తీసివేసేవాడు.

Stability, sta-bil'i.ty, *n. s.* firmness నిలకడ, అచాంచల్యము, స్థిరత, స్థైర్యము.

Stable, stā'ble, *adj.* నిలకడైన, అచంచలమైన, స్థిరమైన.

Stable, stā'ble, *n. s.* గుర్రపులాయము, అశ్వశాల. a * for cattle దొడ్డి. it was a task like that of cleaning the Augean *s భగీరథ ప్రయత్నమైనది.

To Stable, stā'ble, *v. a.* to put in a stall లాయములో కట్టుట.

To Stable, stā'ble, *v. n.* to dwell నివసించుట.

Stabling, *n. s.* లాయానికి యిచ్చే వాడిగె.

To Stablish, *v. a.* to establish నియమించుట, నిర్ణయించుట, కుదురుచుట, నిలుపుట.

Stack, stack, *n. s.* కుప్ప, వామి. a * of straw కసువువామి. a * of firewood కట్టెలరాశి. a * of branches కొమ్మలపోగు, కొమ్మలరాశి. a * of houses గుంపుగా వుండే యిండ్లు.

To Stack, stack, *v. a.* కుప్పవేసుట, వామివేసుట. their arms were *ed i. e. piled వాండ్ల ఆయుధములను పోగువేసినారు.

Stacte, *n. s.* an aromatick; the gum that distils from the tree which produces myrrh ఒక వాసనగల బోళము.

Stadtholder, stat'hōld-ĕr, *n.s.* formerly the chief magistrate of the United Provinces డచ్చి దేశాధిపతి.

Staff, stăff, *n.s.* కట్టె, కర్ర, కోల, కొయ్య, దండము. a hermit's * సన్యాసి చేతిదండము. a police man's * దుడ్డుకర్ర. he is the * of his family ఆ కుటుంబానికి వాడే ఆధారము. churning * కవ్వము. a plough * మేడిపోగ. flag * కొడి కంభము, ధ్వజస్తంభము. bread is the * of life అన్నమే ప్రాణాధారము. the * of the army దండులో వుండే పెద్దదొరలు. a * appointment ముఖ్యమైన వుద్యోగము. a * officer ఆధారముగా వుండే దొర, ముఖ్యమైన దొర. the General and his * సేనాధిపతిన్ని ఆయన చేతికింద వుండే దొరలున్ను. the * of the Supreme Court పెద్ద కోర్టులో వుండే ముఖ్యమైన వుద్యోగస్థులు.

Stag, stag, *n. s.* the male red deer మొగజింక.

Stage, stāge, *n. s.* in the theatre రంగము, రంగస్థలము. a raised floor to be used for a day or two నడవడమునకై సధ్యాయెత్తుగా కట్టిపెట్టిన

పలకలు. any thing publickly transacted or performed రచ్చకూటము. those who appear upon the * నటులు, ఆడేవాండ్లు, ఎదటవచ్చి మాట్లాడే వాండ్లు. a * in a journey మజిలి. they went four *s before they met him నాలుగు మజిలీలు పోయి అతణ్ని కనిపెట్టినారు. at every * కడాకు కడవెళ్ళి. youth is the first * of life బాల్యము మొదటి దశ. * horse తపాలు గుర్రము. in an early * of his studies వాడు కొంతమట్టుకు చదివిన తర్వాత. in the last * of the disease ఆ రోగానికి అంత్యకాలములో, అంత్యదశలో. the * or comic art భరతశాస్త్రము. he went on the * వేషగాడై పోయినాడు. as minister he was on the * twenty years యిరువై యేండ్లదాకా వాడు మంత్రిగా ప్రవర్తించినాడు. a new character now entered on the * కొత్తవేషము వచ్చినది. అనగా కొత్తగా వొకడు ప్రసిద్ధుడై బైలు దేరినాడు.

Stagecoach, stāje'cōch, *n. s.* తపాలుబండి.

Stage-ply, *n. s.* ఆట, నాటకము.

Stage-player, *n. s.* వేషగాడు.

Stager, stāj'ĕr, *n. s.* a player ఆడేవాడు, వేషగాడు, నటి. he is an old * వాడు బాగా తీరిన చెయ్యి. a horse which is kept to run a * తపాలు గుర్రము.

Stagetrick, *n. s.* వేషగాడు చేసే చమత్కారము, యుక్తి, పనికిమాలిన యుక్తి.

To Stagger, stag'gĕr, *v. n.* to reel; not to stand or walk steadily తత్తరపడుట, తడబడుట. he *ed under the load ఆ మూట యెత్తుకొని వాడు తక్కిబిక్కిరిగా నడిచినాడు. to faint సోలుట. to begin to lose courage ధైర్యము తప్పుట. to hesitate అనుమానపడుట, నమ్మకము తప్పుట.

To Stagger, stag'gĕr, *v. a.* to make him reel కాళ్లు చేతులు పడేటట్టు చేసుట. to make him hesitate అనుమానము పుట్టించుట. this *ed me ఇందువల్ల సందేహించినాను, అనుమానించినాను. the blow *ed him ఆ దెబ్బకు వాడి కాళ్లు నేల నిలవడము కష్టమైనది.

Staggered, *adj.* అనుమానించిన. I was * at this అనుమానించినాను.

Staggeringly, *adv.* తడమాటముగా.

Staggers, stag'gĕrz, *n. s.* కాళి చెమ్మలు, కాళి సోమాల, దొమ్మ, మూర్ఛ. యిది గుర్రముకు గురించిన మాట. a horse that has got the * కాళి సోమాల గుర్రము.

Stagnancy, *n. s.* the state of being without motion or ventilation పారకుండా నిలిచిన చోటనే నిలవడము. from the * of the water నీళ్ళు పారకుండా కట్టలో పోకకట్టు వుండడమువల్ల. from the * of trade వర్తకము నిలిచి యున్నందున.

Stagnant, stag'nant, *adj.* motionless; not flowing; not running కదలకుండా వుండే, పారకుండావుండే నడవకుండా వుండే. * water పారకుండా నిలకడగా వుండడముచేత చెడిపోయిన నీళ్ళు. * water is poison చెడిపోయిన నీళ్ళు విషము. when the blood is * నెత్తురు శరీరములో పారకూవుండకుండా ఆ యా చోట నిలిచి పోయినప్పుడు. when trade is * బేరము నిలిచిపోయినప్పుడు. as regards merchandize this is a * part of the year ప్రతి సంవత్సరమున్ను యీ దినాలలో బేరసారములు లేవు.

To Stagnate, stag'nāte, *v. n.* to lie motionless; to have no course or stream పారకుండా నిలుచుట, కదలకుండా వుండుట. when the water *s నీళ్ళు పారకుండా నిలిచి చెడిపోయినప్పుడు.

Stagnate, stag'nāte, *adj.* పారకుండా నిలిచివుండే. * water పారకుండా నిలిచి చెడిపోయిన నీళ్ళు.

Stagnation, stag-nā'shon, *n. s.* stop of course, standing still జలము నిలిచిపోవడము. death causes a * of the blood ప్రాణము పోగానే దేహములో నెత్తురు పారడము నిలిచిపోతున్నది. by the * of trade వర్తకము నడవకుండా నిలిచి పోయినందున.

Stagyrist, *n. s.* అనగా. Stagyra అనే దేశములో పుట్టినవాడు. the * అనగా. Aristotle అనే పేరుగల మహాపండితుడు.

Staid, stād, *adj.* grave; calm, quiet అణుకువగల, తిన్నని, శాంతముగల. she is a very * woman ఆమె నిండా అణుకువ గలది.

Staidness, *n. s.* అణుకువ, సాధుత్వము, పెద్దమనిషితనము.

To Stain, stān, *v. a.* to blot మరకచేసుట. to dye చాయ అద్దుట, అద్దకముచేసుట. she *ed the cloth with red, black, and yellow ఆ గుడ్డకు నలుపు, పసుపుచాయ అద్దినది. some of them *

their faces yellow కొందరు ముఖానికి పసుపు పూసు కొంటారు. this act *ed his name యీ పని చేత వాడి పేరుకు హానివచ్చినది.

Stain, stān, *n. s.* blot మరక, mark మచ్చ. the * of ink యింకి మరక. the *s of blood నెత్తురు మరకలు. *s of guilt పాపముయొక్క కళంకము.

Stained, *adj.* blotted మరకలుగల. or dyed ఛాయ వేసిన, అద్దకము చేసిన, మలినమైన. the flower is * with red ఆ పుష్పములో యెర్రని చారలు వున్నవి.

Stainless, *adj.* నిష్కళంకమైన, నిర్మలమైన.

Stair, stār, or **Stairs,** *n. s.* మెట్టు, మెట్లు. a winding * or winding *s తిరుగుళ్ళుగా వుండే మిద్దె వదిగట్లు. a house with one pair of *s వొకపై మిద్దెగల యిల్లు. a house with two pair of *s రెండు మిద్దెలు గల యిల్లు. he went upstairs మిద్దె మీది కెక్కినాడు. he went downstairs మిద్దెమీది నుంచి దిగినాడు. a well built with *s నడబావి. an upstair house మిద్దెయిల్లు. he is upstairs ఆయన మేడమీద వున్నాడు. he is downstairs ఆయన దిగువయింట్లో వున్నాడు.

Staircase, stār'cāse, *n. s.* సోపానము. మిద్దెవడి గట్లు, మెట్లు.

Stake, stāke, *n. s.* a post or stick of wood గుంజ, గసిక, మేకు. any thing placed as a palisade కటకటాకమ్మి. ప్రాంటికి నిలువుగా వేసే కమ్మి. any thing pledged or wagered పందెము. state of being hazarded అపాయము. his reputation is at * in this business యీ పనిలో వాడి పేరుకు అపాయము వచ్చేటట్టు వున్నది. a * for impaling కొర్రు. he died at the * for this or they brought him to the * for this యిందున గురించి వాణ్ని వొక గుంజకు కట్టి ప్రాణముతో కాల్చివేసినారు.

To Stake, stāke, *v. a.* to wager; to hazard పందెము వొడ్డుట. పందెముపెట్టుట పందెమువేసుట. he *d ten rupees upon this దీనికి పది రూపాయీలు పందెము వేసినాడు. I will * my life upon this యిది తప్పితే నా తల యిస్తాను. the bear *ed himself, or ran on the * ఆ యెలుగొడ్డు తనకుతానే పోయి అకూచిగా వుండే కూచము మీద పొడుచుకొని చచ్చినది. they *ed up the river ఆ యేట్లో అడ్డముగా గసికలు పాతినారు. he *ed the cattle in చుట్టూరు గుంజలు పాతి నడమ పశువులను తోలినాడు. they *ed down the bull ఆ యెద్దు కొమ్ములను గుంజకు కట్టినాడు. they *ed the tent firmly ఆ డేరాను బలముగా మేకు పాతికట్టినారు.

Stalactitis, *n. s.* ఒక విధమైన రాయి, చిత్రవిచిత్రమైన ఆకారములుగా తనకు తానే పెరిగే రాళ్ళు, రాతి పువ్వు, స్ఫటికలింగము మొదలైనవి అన వచ్చును. దీన్ని శిలాజిత్తు అనిన్ని అంటారు.

Stale, stāle, *adj.* not fresh, old దినాలువడ్డ, పాత గిలిన, పాచిన, మగ్గిన, మగ్గిపోయిన. * bread నిన్నా మొన్నా కాల్చినరొట్టె. this is a * objection యిది పాత ఆక్షేపణ, పనికిరాని ఆక్షేపణ. a * story వినివినివుండే కథ. this is a * trick ఇది యిదివరకే చేసి చూసి పనికిరాదన్న యుక్తి. * news ఇది యిదివరకు అందరు విన్న సమాచారమేను. * assafœtida పాతయింగువ. కారు యింగువ, సారము చచ్చిన యింగువ.

Stale, stāle, *n. s.* a lure బోనులో పెట్టే యెర. or trick యుక్తి. or urine మూత్రము.

To Stale, stāle, *v. n.* to piss, to make water ఉచ్చ పోసుట. ఇది గుర్రమును గురించినమాట.

Staleness, stāle'ness, *n. s.* పాతగిలి వుండడము, సారము చచ్చివుండడము. from the * of the smell యిది మగ్గకంపు కొట్టుతున్నది గనక.

To Stalk, stâk, *v. n.* to walk with high and superb steps ఒయ్యారముగా నడుచుట. I saw a crane stalking along వొక కొంగ వొయ్యారముగా నడుస్తూ వుండినది. to walk behind a stalking horse or cover వేటలో జంతువులు బెదరకుండా తనకు మరుగుగా దేన్నైనా పెట్టుకొని నడుచుట.

Stalk, stâk, *n. s.* the stem on which flowers or fruits grow తొడిమె, కాడ, వృంతము. the * of millet జొన్నదంటు. the * of a chimney పొగ గూటి స్తంభము.

Stalkinghorse, stâk'ing-hôrse, *n. s.* వేటకుపొయ్యే వాడు జంతువులు బెదిరి పారిపోకుండా తనకు అడ్డముగా పెట్టుకొని పొయ్యేటిది. he uses religion as a * వైదికమనే వొక వేషము వేసుకొన్నాడు, తన మోసము అగుపడకుండా వైదికాన్ని వొక అడ్డము పెట్టుకొన్నాడు. he used me as his * or understrapper తన మోసములు బైటపడకుండా

· నన్ను అడ్డము పెట్టుకొన్నాడు.

Stall, stâll, *n. s.* for cattle కొట్టము, దొడ్డి. for a horse స్థానము. in this stable there are eight *s యీ లాయములో యెనిమిది గుర్రాలు కట్టేటందుకు యెనిమిది అంకణములు వున్నవి. a bench or form where any thing is set to sale అంగడి. he hired a * in the market అంగడి వీధిలో వాడు వొక అంగడిని బాడిగెకు తీసుకొన్నాడు. a carpenter's * వడ్లవాడిదొడ్డి. a fishmonger's * చేప అంగడి. a book * పుస్తకాలు పెట్టి అమ్మేకొనే చోటు. the seat of a dignified clergyman in the chair గొప్ప పాదిరిగారికి గుడిలో నియతముగా వుండే ఆసనము, యీ ఆసనములుగల వారికి మాన్యములు గలవు. a * for the finger అంగుళి రక్షకము, వేలికి తొందర తేకుండా దూర్చి పెట్టే గొట్టము.

To Stall, stâll, *v. a.* చేతి మేతవేసి కాపాడుట.

Stalled, *adj.* చేతిమేత వేసి పెంచిన.

Stallfed, *adj.* చేతిమేత వేసి పోషించబడ్డ.

Stallion, stall'yon, *n. s.* a horse kept for mares మావి గుర్రము, ఆడ గుర్రాలకు మావి యివ్వడము నకై పెంచి పెట్టుకొని వుండే మొగగుర్రము.

Stalwart, *adj.* stout, brave దార్ఢ్యముగల, శరీర పుష్టిగల.

Stamen, *n. s.* the middle part of a flower కర్ణిక, పుష్పమునడిమి దిమ్మె.

Stamina, stam'in-a, *n. s. plu.* strength, nerves దార్ఢ్యము, శరీరపుష్టి. of a flower కర్ణిక, పుష్పము నడిమిదిమ్మె.

To Stammer, stam'mĕr, *v.n.* నోరు తడబడి మాట్లాడుట, నత్తిగా మాట్లాడుట. when the magistrate questioned him he *ed అధికారి వాణ్ని అడిగే టప్పటికి వాడి నోరు తడబడిపోయినది.

Stammer, stam'mĕr, or **Stammering**, *n. s.* నోరు తడబడి మాట్లాడడము, నత్తిగా మాట్లాడడము. he said he would cure the boy of stammer: (or, of stammering) ఆ పిల్లకాయ నత్తిని పోగొట్టుతానని చెప్పినాడు.

Stammerer, *n.s.* నోరుతడబడి మాట్లాడేవాడు, నత్తిగా మాట్లాడేవాడు.

To Stamp, stamp, *v. a.* to strike by pressing the foot hastily downwards కాలితో నేల తన్నుట. to pound or beat as in a mortar దంచుట. to make by impressing a mark ముద్రవేసుట, అచ్చువేసుట. he *ed the coin with the king's face ఆ నాణ్యములో రాజు ముఖమును ముద్రవేసినాడు. he *ed the king's face upon the coin ఆ నాణ్యముమీద రాజు ముఖమును ముద్రవేసినాడు. he *ed this on my recollection దీన్ని నా మనసులో నాటేటట్టు చేసినాడు.

To Stamp, stamp, *v. n.* నేలదన్నుట. the horse *ed eagerly at seeing the corn వులవలమీది ఆశచేత గుర్రము కాలిని నేలవేసికొట్టినది. the child *ed with rage ఆ బిడ్డ కోపముచేత చిందులు తొక్కినాడు.

Stamp, stamp, *n. s.* any instrument by which a distinct and lasting impression is made ముద్రవేసే సాధనము, ముద్రకోల, అచ్చుబిల్ల. a mark set on any thing ముద్ర, వేసినముద్ర, వేసిన గురుతు. a thing marked or stamped ముద్రవేయబడ్డది. * paper ముద్ర కాకితము. a picture cut in wood or metal పటములు అచ్చువేసే అచ్చు. a picture made by impression అచ్చువేసిన పటము. this book bears the * of truth యీ పుస్తకము నిజమనే దానికి గురుతు వున్నది. an act of this * యిటువంటిపని. a man of that * అటువంటి మనిషి.

To Stanch, stănsh, *v. a.* నిలుపుట. this *ed the blood దీనివల్ల నెత్తురు కారడము నిలిచినది.

Stanch, stănsh, or **Staunch**, *adj.* బలిష్ఠమైన, దృఢమైన, స్థిరమైన, నమ్మతగ్గ, గంభీరమైన, పెద్దమనిషిగా వుండే.

Stanchion, *n s.* a prop; a support పోటు.

To Stand, stand, *v. n* నిలుచుట, నిలవబడుట, వుండుట. the ground on which the trees * ఆ చెట్లువుండే నేల. this will * you in good stead యిది నీకు సహాయమవును, అనుకూలమవును. he *s well with the governor పెద్దయందు గౌనరు వారి దయ నిండా వున్నది. he *s as plaintiff వాడు వాదిగా వున్నాడు. he *s charged with theft వాడిమీద దొంగతనము వచ్చినది. they stood back వెనకకు పోయినారు. if you will * by me I will do this తమ అండ వుంటే నేను దీన్ని చేస్తాను. తమ అదరువు వుంటే దీన్ని చేస్తాను. they use that Dictionary as a * by వాండ్లకు ఆ నిఘంటువే ఆధారము. he is their great * by అతడే వాండ్లకు ఆధారము, పట్టుకొమ్మ. they stood forward ముందరికి వచ్చినారు, సహాయముగా వచ్చి

వారు. this house *s by itself అది వొంటి యిల్లుగా వున్నది. * down sir! పోరా, అవతలపోరా. that pole stood erect గడ నిలవబెట్టి వుండినది. E. I. C. stands for East India Company ఈ. ఐ. సి. అంటే ఈస్టిండియా కంపెనీ అని అర్థము. in this sentence he *s for Rama and she *s for Sītha యీ వాక్యములో వాడు అనగా రాముడు, ఆమె అనగా సీత. త|| stands for తర్వాత, కావేరి రెండు గీట్లు గీస్తే తర్వాత అని అర్థము. this will * for a long time యిది కావా దినాలకు వుండును. they * in awe of him వాడి భయము వీండ్లకు వున్నది. he *s in need of food and clothing వాడికి అన్న వస్త్రములు లేకుండా వున్నవి. the ship stood on and off ఆ వాడ కొంచెములో సముద్రము తట్టుగా నున్న కొంచెము రేవు తట్టుగానున్న పోతూ వస్తూ వుండినది. his hair stood on end వాడి వొళ్ళు జలదరించినది. the ship stood out to sea వాడలో సముద్రానికి పోయినది. they stood out of the way తొలిగినారు. this account must * over యీ లెక్కను నిలిపి పెట్టవలసినది. if you have taken the house it *s to reason that you must pay for it ఆ యింటిని నీవు తీసుకొనివుంటే దానికి నీవు రూకలు చెల్లించవలసినది న్యాయమే. the water stood still నీళ్ళు కదలకుండా వుండినది. he stood up for his wife's relations అతివంక వాండ్లకై పోరాడినాడు, యెదురాడినాడు. he *s upon trifles కొంచానికి పట్టుకొని పోరాడుతాడు. he *s in need of punishment వాడికి శిక్ష కావలెను. the help you * in need of నీకు కావలసి వుండే సహాయము.

To Stand, stand, *v.a.* to endure తాళుట, వోర్చుట, భరించుట. he stood the raillery very well వాండ్లుచేసిన యెగతాళిని నిండాగా సహించుకొని యుండినాడు. I will not * this behaviour యీ నడత నాకు సరిపడదు. this book will not * examination యీ పుస్తకము పరీక్షకు నిలవదు. this business will not * trial యీ పని విచారణలోకి వస్తే తొందర వచ్చును. this house will not * a storm యీ యిల్లు గాలివానకు నిలవదు. do you think your father will * this? దీనికి మీ తండ్రి వూరికె తాళుకొని వుండునా. will you * the loss? ఆ నష్టాన్ని పడుతావా. you will * the blame ఆ తప్పు నీకు వచ్చును. if he becomes bail he will * the consequences వాడు పూటబడితే దానికి వచ్చేగతిని వాడు అనుభవిస్తాడు. will you * security for him? వాడికి పూటబడుతావా. this horse will * fire యీ గుఱ్ఱము తుపాకి వేట్లకు భయపడదు. they stood witnesses వాండ్లు సాక్షులుగా వుండినారు.

Stand, stand, *n. s.* నిలిచేస్థానము. a table with one leg వొంటికాలు మేజ. a frame or table on which vessels are placed గడమంచె. a * for pots యింగ్లీషువారు కుండలను వొకటిమీద వొకటిగా పెట్టే చట్టము. a * for flowers or flower * పుష్పములుపెట్టే పాత్ర. an ink * యింకుబుడ్డి. he is at a * మూసై నిలిచిపోయినాడు. when I read this I was a a * దీన్ని చదివియెటూ తోచక వుండినాను. he came to a * నిలిచిపోయినాడు, యేమిన్ని చేయలేక పోయినాడు. the work came to a * ఆ పని నిలిచిపోయినది. the troops retreated to the wood where they made a * ఆ దండు తిప్పుకొని ఆ యడవికి వచ్చి అక్కడనే నిలిచి వుండినది. he took his * at the end of the street వీధి కొనను అట్టే నిలుచుండి వుండినాడు. 250 * of arms యిన్నూట యాభై మందికి కావలసిన ఆయుధములు. four * of colours నాలుగు జండాలు.

Standard, stand'ard, *n.s.* an ensign ధ్వజము, కొడి, జండా. among the old Rajas the umbrella was the * పూర్వీకపు రాజులలో ఛత్రము రాజచిహ్నముగా వుండినది. he erected the * of rebellion తిరగబడ్డాడు, యెదిరించినాడు. a settled rate నిర్ణయము, నిష్కర్ష, ప్రమాణము, దిట్టము, మట్టు, కొలత. a test or criterion పరీక్ష. as model మచ్చు. the Amaram is the perpetual * of reference regarding Sanscrit words సంస్కృత శబ్దములకు ప్రమాణముగా అమరోదాహరణమును వదేవదే చూచుకొంటారు. this gold is very good but it does not reach the * యిది మంచిబంగారే గాని నిశరమైనది కాదు, మచ్చుకు నిలవలేదు. this piece of gold is the * యిది మచ్చుకడ్డి.

Standard, stand'ard, *adj.* ప్రమాణముగా వుండే. a * book లక్షణ గ్రంథము. * novels లక్షణ కావ్యములు.

Standard-bearer, *n. s.* కొడిపట్టేవాడు, ధ్వజమును పట్టేవాడు, ధ్వజధరుడు.

Standing, stand'ing, *adj.* నిలకడగా వుండే, నిలవర

ముగా వుండే, స్థిరముగా వుండే. * crop or growing-corn కోతకోయని పైరు. * water గుంటగా నిలిచేనీళ్లు. a * order శాశ్వతముగా వుండే శాసనము. a * dish నిత్యటి ఆహారము. a * army యెన్నటికి వుండె దండు.

Standing, stand'ing, *n. s.* ఉండడము. he is a doctor of ten years * పదేండ్లుగా వైద్యము చేస్తూ వుండేవాడు. he is a merchant of some * కొన్ని దినాలనుంచి నిలకడగా వుండే వర్తకుడు. the custom is of some * యిది కొన్నాళ్లుగా వుండే వాడుక. this is a school of some * కొన్ని దినాలనుంచి నిలకడగా వుండే పల్లెకూటము. servants of old * పాతనౌకరులు. a man of your * నీయీడువాడు. it is a disease of long * బహుదినాలుగా వుండే రోగము.

Standish, stand'ish, *n. s.* a case for pen and ink కలందాను.

Stanza, stan'za, *n. s.* పద్యము, శ్లోకము.

Staple, stā'ple, *n. s.* a hook, or loop of iron యినపకొక్కి, వంకె, మొళ, నాగవాసము. he hung the door upon *s ఆ తలుపును మొళలలో తగిలించినాడు. principal productions ప్రధానమైనది. ముఖ్యమైనది, ప్రధానద్రవ్యము. in this market cotton and silk are the *s యిక్కడ పత్తి పట్టు ప్రధానమైన సరుకులు, ముఖ్యమైన సరుకులు. fineness, goodness నాణ్యము. this thread is short in * యీనూలుకు నాణ్యము తక్కువ. this cotton is good in the * but it is not strong యీపత్తిని వడికితే దారాలు దారాలుగా బాగా సాగుతున్నది గాని గట్టిలేదు. the length of the * పత్తి పట్టు కంబళి వీటి పీచుయొక్క నిడివి. Jeremy Taylor p. 268. Can we measure it by weight and measure of the *? ఎత్తు పొడుగు వీటినిపట్టి దాని ప్రమాణమును నిర్ణయించగలమా.

Staple, stā'ple, *adj.* settled వాడుకగా వుండే. * commodities వాడుక సరుకులు, ముఖ్యమైన సరుకులు. this is a * topic among them వాండ్లకు నిత్యము యిదే ప్రస్తావము యిదేమాట.

Stapler, *n. s.* వర్తకుడు అనగా కంబళ్ళ వర్తకుడు. a wool * కంబళిబొచ్చు అమ్మే వర్తకుడు.

Star, stār, *n. s.* చుక్క, నక్షత్రము. the * in the forehead తిలకము, బొట్టు. she is the * of her sex అది స్త్రీ తిలకము. or asterisk * యిటువంటి పువ్వు. * of Bethlehm అది వొక పువ్వుయొక్క పేరు. my *s! అయ్యో కర్మమా.

Starboard, stār'bōrd, *n. s.* the right hand side of the ship, as larboard is the left వాడ కుడితట్టు.

Starch, stārch, *n. s.* చిక్కనిగంజి.

To Starch, stārch, *v. a.* గంజిపెట్టుట. he *ed the cloth ఆగుడ్డకు గంజి పెట్టినాడు. a clear starcher (Pick wick 828) ఇస్త్రీ చేసేవాడు.

Starchamber, *n. s.* లండనులో పూర్వకాలమందు గుప్తముగా వుండే వొక న్యాయసభ యిది రాజువల్ల యేర్పడబడి అతిరహస్యముగా వుండుకొని యెటువంటి వ్యవహారములున్ను రెండు మాటలుగా అడిగి తీర్పుచేసే అతిక్రూరమైన పంచాయతి సభ.

Starched, stārcht, *adj.* stiff బిరుసుగా వుండే, గంజిపెట్టిన.

To Stare, stāre, *v. n.* పెద్దకండ్లు చేసుట, తేరిచూచుట. death now *d him in the face వాడికి చావు ప్రత్యక్షమైనది, తటస్థమైనది. poverty *d him in the face వాడికి దరిద్రము ప్రత్యక్షమైనది, వాడికి దరిద్రము వచ్చేటట్టు వుండినది.

Stare, stāre, *n. s.* a look, a gaze రెప్ప వేయకుండా చూడడము. the bird called a starling పక్షి విశేషము.

Stargazer, stār'gāz-ĕr, *n. s.* a word of scorn for an astronomer జోస్యుడు. ఇది యెగతాళిమాట.

Staring, *adj.* పెద్దకండ్లుచేసే, తేరిచూచే, ప్రత్యక్షమైన. the * owl ఎగాదిగా చూచే గుడ్లగూబ. this is a * error యిది ప్రత్యక్షమైనతప్పు. this picture is a * likeness of him యిది తద్రూపుగా వాడివలెనే వుండే పటము. a * doll తేరిచూచే బొమ్మ. with this * you in the face యిది నీకు ప్రత్యక్షముగా వుండగా. with hell * him in the face నరకము ప్రత్యక్షమై వుండిన్ని. stark * mad పచ్చివెర్రి.

Stark, stārk, *adj.* utter, total శుద్ధ, ఉత్త. * naked శుద్ధదిసమొలగా వుండే. * dead శుద్ధముగా చచ్చిన, బొత్తిగా చచ్చిన. you are * wrong నీవు శుద్ధముగా తప్పినావు. a * falsehood పచ్చి అబద్ధము. * nonsense వట్టిపిచ్చి. these are * naught యివి శుద్ధపుగా పనికిరావు.

Starless, stār'less, *adj.* utterly dark శుద్ధచీకటిగా వుండే. a * night చంద్రుడు లేని రాత్రి.

Starlight, stār'līt, *adj.* నక్షత్ర కాంతిగల.

Starlight, stâr'lît, *n. s.* నక్షత్రముల వెలుగు, నక్షత్ర కాంతి.

Starling, stâr'ling, *n. s.* a bird పెడిసె పిట్టవంటి సొగ పక్షి.

Star-lit, *adj.* తారకితమైన, నక్షత్రమయముగా వుండే, నక్షత్రకాంతిగల.

Starpaved, *adj.* తారకితమైన, నక్షత్రమయముగా వుండే.

Starred, stârrd, *adj.* చుక్కలుగల. నక్షత్రమయమైన. ill *, unfortunate దౌర్భాగ్యుడైన. evil * దౌర్భాగ్యమైన. as a pane of glass బీటికలు బారిన.

Starry, stâr'ry, *adj.* నక్షత్రములుగల. తారకితమైన. the * heavens నక్షత్రమయముగా వుండే ఆకాశము.

To Start, stârt, *v. n.* ఉలికిపడుట, అదిరిపడుట, బెదురుట. to begin a journey బైలుదేరుట, ప్రయాణమవుట. or begin to run పరుగెత్త మొదలు పెట్టుట. when will you *? యెప్పుడు బైలుదేరుతారు. the wood *ed ఆ పలక బీటిక బారినది. the nail *ed ఆచీల వూడివచ్చినది. to begin in a business ఆరంభించుట, ఉపక్రమించుట. to * up ఎటక్కున లేచుట. to grow rapidly రవంతలో నిండా పెరిగిపోవుట. within one year the tree *ed up one cubit ఆ చెట్టు సంవత్సరములో మూరెడు పెరిగినది. within two years he *ed up and was a man చిన్నటి పిల్లకాయ రెండు యేండ్లకంటా పెద్దవాడైనాడు.

To Start, stârt, *v. a.* to make it run from a hiding place దాగి వుండేదాన్ని బైటవెళ్ళేటట్టు చేసుట. the dogs *ed the fox ఆ కుక్కలు దాగి వుండిన నక్కను బైట లేపినవి. he *ed an objection వొక ఆక్షేపణ యెత్తినాడు. to begin మొదలు పెట్టుట. he *ed a new subject కొత్త సంగతిని యెత్తినాడు, ప్రస్తావము చేసినాడు.

Start, stârt, *n. s.* the beginning of running పరుగెత్త నారంభించడము. they got the * of him వాణ్ని ముందు మించిపోయినారు. of pain or fear ఉలికిపాటు, అదురుపాటు.

Startingpost, *n. s.* పందెపు గుర్రములు పరుగెత్త మొదలుపెట్టే చోటు.

To Startle, stâr'tle, *v. n.* ఉలికిపడుట.

To Startle, stâr'tle, *v. a.* ఉలికిపడేటట్టు చేసుట, బెదిరేటట్టు చేసుట.

Startle, stâr'tle, *n. s.* shock, sudden impression of terror ఉలికిపడడము, బెదురు.

Startled, *adj* ఉలికిపడ్డ, బెదిరిన. he was * at seeing this ఉలికిపడ్డాడు, ఆశ్చర్యపడ్డాడు.

Startling, *p*|| surprising, remarkable, wonderful ఆశ్చర్యకరమైన, వింతైన, విపరీతమైన.

Starvation, *n. s.* పస్తు, పస్తుతో చావడము. they were in a state of * కూటికి లేక చస్తూ వుండినారు.

To Starve, stârve, *v. n.* ఆకలితో చచ్చుట, పస్తుతో శ్రమపడుట.

To Starve, stârve, *v. a.* to kill with hunger పస్తు వేసి చంపుట. she *d her children బిడ్డలకు కూడు పెట్టకుండా చంపినది. he *d himself పస్తు చచ్చినాడు, పస్తుతో శ్రమపడుతూ వుండినాడు.

Starved *adj.* ఆకలితోచచ్చిన. the child looks * కూటికి చచ్చే బిడ్డవలె వున్నది.

Starveling, *n. s.* కూటికిచచ్చేవాడు, అన్నానికిలేనివాడు, కుక్కదరిద్రుడు, అన్నములేక కుక్షించినవాడు.

Starving, *n. s.* hunger ఆకలి, క్షుత్తు.

State, state, *n. s* condition స్థితి, గతి, ఉనికి. a * of life దశ, అవస్థ. I have been in this * these two years రెండేండ్లుగా యిట్లా వున్నాను. the * of being a servant దాసత్వము, భృత్యత్వము. the * of being a wife పత్నీత్వము. do you know his present * of health? వాడి దేహము యిప్పుడు యే స్థితిలో వున్నది. in what * is it now? అది యిప్పుడు యేగతిగా వున్నది. he is now brought to this * వాడి పని యీ గతికి వచ్చినది. a country రాజ్యము, దేశము, Church and * వైదికులు, లౌకికులు, పాదులున్ను కరణమువాండ్లున్ను. he had many friends both in church and * వాడికి లౌకికులు వైదికులు బహుమంది హితముగా వుండినారు. the execution of Louis XVI. was a Louis question of *, not of law ఆ రాజును చంపడము రాజకార్యమును పట్టినదే- కాని ధర్మశాస్త్రమును పట్టినది కాదు. to lie in * శృంగారించి పండబెట్టి వుండుట. the royal corpse lay in * for four days రాజు యొక్క శవమును నాలుగు దినములు శృంగారించి పండబెట్టి వుండినది. the united *s అనగా America.

State, state, *adj.* grand, noble ఘనమైన. * affairs

రాచకార్యములు. a * dinner గొప్ప వుద్యోగస్థులకు రాజు చేసే విందు. a * elephant పట్టపు యేనుగ. a * umbrella రాజఛత్రము. a * bed రాజార్హమైన మంచము. * prisoner సర్కారుకయిది అనగా రాజద్రోహము చేసినాడనే నేరము మోపబడ్డవాడు. * trials రాజవిమర్శలు, అనగా రాజద్రోహమును గురించిన విచారణ. a * carriage రాజు వుత్సవకాలమందు యెక్కేరథము.

To State, stāte, *v. a.* to describe చెప్పుట. he *d the facts clearly జరిగిన పనిని విశదముగా చెప్పినాడు.

Stated, *adj.* చెప్పిన, నిర్ణయించిన, నియమించిన. at * times నిర్ణయించబడ్డ ఆ యా కాలములయందు. for a * period నిర్ణయించబడ్డ గడువువరకు.

Statedly, *adv.* regularly; not occasionally క్రమముగా, నియతముగా.

Stateliness, stāte'li-ness, *n. s.* grandeur, pomp డంబము, గంభీరము, జంభము. upon this she assumed a * behaviour అందుమీద అది గంభీరముగా వుండినది

Stately, stāte'ly, *adj.* grand, noble జంభమైన, గంభీరమైన.

Statement, stāte'ment, *n. s.* చెప్పినమాట, వాఙ్మూలము, వివరము, వివరణము. his * proved true వాడు చెప్పినమాట నిజమైనది. what is the good of this * without proof? సాక్ష్యము లేకుండా చెప్పే యీ మాటవల్ల యేమి ప్రయోజనము.

Stateroom, *n. s.* a magnificent room పటశాలకూటము.

Statesman, stātes'man, *n. s.* one who is employed in Government ప్రబుద్ధుడు, అధికారి, ప్రముఖుడు. Confucius is acknowledged to be their great * వాడు వారిలో ప్రముఖుడుగా వుండెను.

Statesmanlike, *adj.* prudent, wise ప్రబుద్ధమైన, ప్రౌఢమైన, తెలివియైన.

Station, stā'shon, *n. s.* a place స్థానము. in the out *s బైటి దేశములలో. a private *, that is privacy దివాణపు సంబంధము లేకుండా వుండే స్థితి. an office ఉద్యోగము, ధర్మము, వృత్తి. he is in a public * దివాణపు కొలువులో వున్నాడు. an exalted * గొప్పస్థితి. a watch house or * house పోలీసు. ఠాణా, చౌకి, చావడి. he took up his * at the end of the street వీధికొనచేరిలు ముండి వుండినాడు.

To Station, stā'shon, *v. a.* ఉంచుట, పెట్టుట. I *ed two men at his gate వాడి యింటి వాకిట యిద్దరిని పెట్టినాను.

Stationary, stā'shon-ar-y, *adj.* fixed, not moving స్థిరముగా వుండే. నిలవరముగా, స్థావరముగా వుండే. నిలకడగా వుండే. his diseases is * ఆ రోగము వాడికి స్థిరిగా వున్నది. the sun is * in cancer దక్షిణాయన కాలమందు వొకటి రెండు దినాలు సూర్యుడు నిలకడగా వుంటాడు.

Stationed, *adj.* fixed, placed ఉంచిన, పెట్టిన. they were * at his bed side వాడి మంచము ప్రక్కన వుంచబడ్డారు.

Stationer, stā'shon-ĕr, *n. s.* a seller of paper కాకితాలు, పేనాలు, పెన్సలులు, వాయి అమ్మేవాడు.

Stationery, stā'shon-ĕr-y, *n. s.* paper, pens &c. కాకితాలు, పెనాలు మొదలైనవి.

Statist, *n. s.* politician రాజ్యకార్యవేత్తగా వుండేవాడు.

Statistical, *adj.* political ప్రజలను గురించిన, లోకులను గురించిన.

Statisticks, *n. s.* a collection of facts respecting the state of the people ప్రజల స్థితిని గురించిన వృత్తాంతము.

In Statu quo, *adv.* యథాస్థితిగా, యథావిధిగా. I found him statu quo వాడు అదేరీతిగా వుండగా నాకు చిక్కినాడు. it is in statu quo అదే రీతిగా వున్నది.

Statuary, stat'ū-ar-y, *n. s.* images విగ్రహములు, బొమ్మలు, ప్రతిమలు. the art of * శిల్పశాస్త్రము a man who makes figures, a carver శిల్పి.

Statue, stat'ūe, *n.s.* an image విగ్రహము, ప్రతిమ, బొమ్మ.

Stature, stat'ūre, *n. s.* height ఎత్తు, పొడుగు. women are not equal to men in * పొడుగులో స్త్రీలు పురుషులకంటె తక్కువగా వుంటారు.

Statutable, stat'ūt-able, *adj.* చట్టప్రకారముగా వుండే.

Statutee, stat'ūte, *n. s.* చట్టము, శాసనము.

Staunch, or Stanch, stănsh, *adj.* బలిష్ఠమైన, దృఢమైన, స్థిరమైన, నమ్మతగ్గ, గంభీరమైన, పెద్దమనిషిగా వుండే.

To Stave, *v. a.* to break పగలగొట్టుట, తునకలు చేసుట, బద్దలుచేసుట. he *ed the cask ఆ పీపాయి తెక్కలను వేరేవేరేగా తీసినాడు. the blow *ed in the boat ఆ దెబ్బచేత పడవ బద్దలైనది. he *d off the objection ఆ యాక్షేపణను తొలగదోసి వేసినాడు. he *d off the blow with his cane చేతులో వుండే బెత్తముతో ఆ దెబ్బ తనమీద తగల కుండా కట్టివేసినాడు.

Stave, stāve, *n. s.* in musick, పాటలో వొక పాదము. a verse పద్యము.

Staved, *adj.* broken బద్దలైన, పక్కలైన, తునియలైన.

Staves, stāvz, or stāvz, *n. s.* the plural of staff కర్రలు, కోలలు. the * of cask పీపాయి పలకలు. long * or stories పెంచి చెప్పిన కథలు.

To Stay, stā, *v. n.* ఉండుట, కాచుకొని వుండుట. తాళుట, నిలుచుట. the medicine did not * on his stomach ఆ మందు వాడి కడుపులో యుండలేదు. they came but they did not * వచ్చినారు గాని వాండ్లు యిక్కడ నిలవలేదు. I *ed for you నీవు వస్తావని కనిపెట్టుకొని వుంటిని. two came but the other three *ed away యిద్దరు వచ్చినారు కడమ ముగ్గురు రాక నిలిచినారు. why do you * away from his house? వాడి యింటికి యెందుకు రాకుండా వున్నావు. they *ed behind వాండ్లు వెనక చిక్కినారు. you should not * up so late నీవు అంత సేపు నిద్ర మేలుకొని వుండరాదు. he *ed up all night రాత్రి అంతా మేలుకొని వుండినాడు.

To Stay, stā, *v. a.* to stop అణచుట, నిలుపుట. he took this to * his stomach దీన్ని ఫలహారముగా పుచ్చుకొన్నాడు. ఆకలికి దీన్ని నోట్లో వేసుకొన్నాడు వమనము కాకుండా వుండడానకై దీన్ని నోట్లో వేసుకొన్నాడు this *ed my journey యిందువల్ల నా ప్రయాణము నిలిచినది. these words *ed her spirit యీ మాటలవల్ల దానికి ధైర్యము వచ్చినది.

Stay, stā, *n. s.* నిలవడము, ఉండడము, ఉనికి. my * there enabled me to see him నేను అక్కడ వుండినందున వాణ్ని చూడడము సంభవించినది. during my * in the town నేను పట్టణములో వుండేటప్పుడు. without stop or * నిరాటంకముగా. he is the main * of the family ఆ కుటుంబానికి వాడు ఆధారముగా వున్నాడు. a woman's * s తోలగా బద్దలుపెట్టి కుట్టి స్త్రీల నడుముకు బిగువుగా కట్టుకొనే వొక విధమైన రవిక. * lace వొక విధమైన తాడు. the * or *s of a ship వాడ స్తంభానికి ఆధారముగా ముందరికట్టుకు యీడ్చి కట్టియుండే పగ్గము.

Stayed, stād, *adj.* See Staid.

Staes, stāz, *n. s.* boddice or waistcoat for a woman ఒక విధమైన రవిక.

Staed, sted, *n. s.* a place or room స్థానము. the home * ఇల్లు, నివాసము. he went in my * నాకు బదులుగా పోయినాడు. in * of a horse he took a bullock గుర్రానికి బదులుగా యెద్దును తీసుకొనిపోయినాడు. this will stand you in good * యిది నీకు నిండా సహాయమవును, సఫలమవును.

Steadfast, sted'făst, *adj.* firm ; fixed, స్థిరమైన, దృఢమైన, నిలకడగా వుండే. he is my * friend వాడు స్థిరమైన స్నేహితుడు.

Steadfastly, sted'făst-ly, *adv.* స్థిరముగా, దృఢముగా, నిలకడగా.

Steadfastness, *n. s.* నిలకడ, నిశ్చయము, దార్ఢ్యము

Steadily, *adv.* నిలకడగా, స్థిరముగా, నిశ్చయముగా.

Steadiness, sted'i-ness, *n. s.* నిలకడ, ధైర్యము, దార్ఢ్యము, నిబ్బరము.

Steady, sted'y, *adj.* స్థిరమైన, నిలకడైన, దృఢమైన, దిట్టమైన. a * servent నిలకడగా వుండే పనివాడు. the horse went on with a * pace ఆ గుర్రము నిబ్బరముగా నడిచెను. the trade is very * వర్తకము నిర్వ్యాకులముగా జరుగుతున్నది.

To Steady, sted'y, *v. a.* కదలకుండాపట్టుట, దృఢపరచుట these misfortunes steadied him యీ ఆపదవల్ల వాడికి స్థిరబుద్ధి వచ్చినది. he put a stone under the box to * it ఆ పెట్టె కదలకుండా వుండేటట్టు అడుగున వొక రాయి పెట్టినాడు.

Steak, stāk, *n. s.* a slice మాంసఖండము.

To Steal, stēl, *v. a.* దొంగిలించుట, ముచ్చిలించుట, అపహరించుట, అంటుకొనిపోవుట, లంకించుకొని పోవుట. to * a glance దొంగచూపులు చూచుట. to * a kiss అదాటున వొక ముద్దు పెట్టుకొనుట. he stole a march upon me నన్ను మోసపుచ్చినాడు, నన్ను ముందు మించి పోయినాడు. If I can * a moment I will come to you నాకు రవంత

సావకాశము చిక్కితే మీ వద్దికి వస్తాను.

To Steal, stēl, *v.n.* తెలియబడకుండావచ్చుట, తెలియబడకుండాపోవుట. he stole away దొంగ తనముగా అవతలికి జరిగినాడు. the day stole away ఆ దినము వొక నిమిషముగా గడిచిపోయినది. years stole away and she became an old woman యింతలో దానికి యెన్నోయేండ్లు గడచి ముసలిదై పోయినది. in these pursuits four years stole away యీ వ్యాపారములో నాలుగేండ్లు అయినది తెలియకుండా గడిచిపోయినది. words that * from the tongue నోరు జారి వచ్చిన మాటలు. they stole into the house దొంగతనముగా ఆ యింట్లోకి పోయినారు. age was now stealing on him వాడికి నానాటికి ముసలితనము వస్తూ వుండినది. he stole up to her దానివద్దికి దొంగతనముగా పోయినాడు. they stole upon him వాడికి తెలియకుండా వాడి దగ్గిరికి పోయినారు. thou shalt not * నీవు ముచ్చిలించరాదు.

Stealer, *n. s.* దొంగ. life * ప్రాణాపహారి. heart * మనోహారి. a sheep * గొర్రెముచ్చు. a horse-stealer గుర్రాలదొంగ.

Stealing, *n. s.* దొంగతనము, ముచ్చుతనము.

Stealingly, *adv.* రహస్యముగా.

Stealth, stelth, *n. s.* దొంగతనము, ముచ్చుతనము. they came by * దొంగతనముగా వచ్చినారు, రెండో మనిషికి తెలియకుండా వచ్చినారు. he eyed her by * దాన్ని దొంగతనముగా చూచినాడు.

Stealthily, *adv.* దొంగతనముగా. age comes * upon us నిమిషములో యేండ్లైపోతవి.

Stealthy, *adj.* దొంగ, తెలియకుండావచ్చే. the * pace of a cat పిల్లియొక్క దొంగనడుపు. the * approaches of old age తెలియకుండా వచ్చే ముదిమి. * glances దొంగచూపులు.

Steam, stēm, *n. s.* ఆవి, ఆవిరి. flour boiled by * ఉప్పినపిండి, పిట్టు. cakes boiled in * వాశన కుడుములు, ఇడ్డెన. a * ship పొగవాడ. a * carriage పొగబండి. a * engine పొగవల్ల ఆడే యంత్రము.

To Steam, stēm, *v. n.* ఆవిరిలేచుట. a steaming dish of rice పొగలు లేస్తూ వుండే అన్నము. in cold weather the lakes * చలికాలములో గుంటలలో ఆవిర్లు లేస్తవి. they *ed from Madras to Calcutta పట్టణములోనుంచి బంగాళాకు పొగ వాడయెక్కిపోయినారు.

To Steam, stēm, *v. a.* to boil in steam వాశన మీద పచనముచేసుట, ఉవ్వుట. *ed rice ఉప్పుడు బియ్యము.

Steamer, *n. s.* పొగవాడ.

Steed, stēd, *n. s.* అశ్వము, గుర్రము, ఇది కావ్య శబ్దము.

Steel, stēl, *n. s.* ఉక్కు. a * for striking fire చెకముకి రాయిని తట్టే వుక్కుబిళ్ళ. flint and * రాయిన్ని యినుమున్ను. a sword ఖడ్గము. a butcher's * కటికవాని ఆకురాయి. medicine so called ఇనపతుప్పుతో చేసే వొక ద్రావకము.

To Steel, stēl, *v. a.* to change into steel ఉక్కుగా చేసుట. to make hard or firm కఠినముగా చేసుట. he *ed the iron ఆ యినుమును వుక్కుచేసినాడు. this *ed his heart యిందువల్ల వాడి మనసు రాయి అయిపోయినది.

Steeled, *adj.* రాయిగావుండే, నిర్దయాత్మకమైన, అతిక్రూరమైన. when a man's heart is * against conviction మనసు రాయి అయిపోయినప్పుడు.

Steely, stēl'y, *adj.* made of steel ఉక్కుమయమైన, ఉక్కుతోచేసిన. hard; firm దృఢమైన, గట్టి. * particles ఉక్కుపొడి.

Steelyard, stēl'yărd, *n.s.* తూనికెకోల, అనగా వొక పక్కన సరుకుపెట్టి గుండ్లు లేకుండా దండెకువేసి యుండే కాటని అయా గీతలమీద జరపడమువల్ల వొక వీశ అరవీశ అయ్యే తూనికెకోల.

Steep, stēp, *adj.* ఒరకాటముగావుండే, నిట్రముగా వుండే. this hill is *: you cannot go up it on horseback యీ కొండ నిట్రముగా వుండేటందువల్ల నీవు గుర్రమెక్కి పైకిపోలేవు. a * descent దిగడానకు నిట్రముగా వుండే స్థలము.

Steep, stēp, *n. s.* నిట్రముగా వుండే కొండ.

To Steep, stēp, *v. a.* నానవేసుట.

To Steep, stēp, *v. n.* నానుట.

Steeped, *adj.* నానిన, నానబెట్టిన. * in blood నెత్తురుతో తడిసిన, నెత్తురు మయముగావుండే. he is * in misery వాడు సంకటములో మునిగియున్నాడు.

Steeple, stē'ple, *n. s.* క్రీస్తుగుడి గోపురము. as tall as a * తాటి చెట్టువలె పొడుగ్గావుండే. a * chase గోపుర పందెము, అనగా పది యిరువై కోసుల దూరముగావుండే వొక గోపురమును గురి పెట్టుకొని యెవడు ముందర ఆ గోపురమువద్దికి పోతాడో

వాడిది గెలుపు అని వేసుకొనే పందెము.

Steepness, *n. s.* ఒరగటము, నిట్రము. from the * of the hill కొండ నిట్రముగా వుండేటందువల్ల.

Steer, stēr, *n. s.* a young bullock కోడె

To Steer, stēr, *v. a.* to direct; to guide in a passage నడిపించుట. to * a ship వాడను నడిపించుట. చుక్కాణిపట్టుట.

To Steer, stēr, *v. n.* to direct a course at sea వెళ్లుట, పోవుట. ఇది వాడలను గురించినమాట.

Steerage, stēr'āje, *n. s.* the act or practice of steering వాడను నడిపించడము. the stern or hinder part of the ship వాడయొక్క వెనకటి భాగము.

Steersman, stērz'man, *n. s.* వాడనడిపించేవాడు. పిలివాడు, నావికుడు, పోతవహుడు, చుక్కాణిపిట్టే వాడు, మాలిమి.

Stellar, stel'lar, *adj.* relating to the stars నక్షత్ర సంబంధమైన.

Stem, stem, *n. s.* the stalk కాడ, కాండము the * of a plantain tree అరిటి స్తంభము. or twig మండ, కొమ్మ. మట్ట. race; generation వంశము. the forepart of a ship వాడయొక్క ముందరి భాగము. from * to stern యావత్తు. కడవెళ్ళా.

To Stem, *v.a* ఎదిరించుట, ఎదురాడుట, విరోధించుట.

Stench, stensh, *n. s.* a stink కంపు. దుర్గంధము, గబ్బు.

Stencilling, *n. s.* painting, colouring on a wall పూయడము. an operation performed by cutting a name or pattern in a piece of tin, and rubbing a brush with paint on it.

Stenography, stē-nog'ra-fē, *n.s.* the art of writing in shorthand సాంకేతికలిపి.

Stentor, *n.s* రాక్షసుడివలె అరిచినాడన్న వొక మనిషి పేరు. a stentorian voice మహత్తైన అరుపు. బ్రహ్మాండమైన గొంతు.

To Step, step, *v. n.* అడుగుపెట్టుట, తొక్కుట. to go పోవుట, నడుచుట. when he stepped ashore గట్టున దిగేటప్పటికి. he stepped aside తొలిగినాడు. he stepped down into the pond గుంటలో దిగినాడు. they stepped forward వాండ్లు ముందరికి వెళ్ళినారు, ముందరికి నడిచినారు. they stepped forward to assist him వాడికి సహాయము చేయ డానకై తెలు చేరినారు. * in లోనికిరా. they stepped into his estate వాడి ఆస్తి పిండ్లకు వచ్చి నది. they stepped out of doors యింట్లోనుంచి బైటికి వెళ్ళినారు. they stepped over the stair మెట్లెక్కి దిగిపోయినారు. when he stepped up to me నా వద్దికి వచ్చేటప్పటికి. they stepped up to him వాడివద్దికి వచ్చినారు.

Step, step, *n. s.* అడుగు. they tread in his *s వాడు పోయినతోవనే వాండ్లు పోతారు, అనగా వాడు యెట్లా చేసినాడో అట్లాగే పిండ్లున్ను చేస్తారు. progress in affairs అభివృద్ధి. this dictionary is one * in teaching English ఇంగ్లీషు నేర్చుకోవడమునకు యీ నిఘంటు వొక మెట్టుగా వున్నది. yesterday he could not eat at all, to-day he has eaten a little, this is one * in recovery నిన్న వాడు శుద్ధముగా తినలేక వుండినాడు నేడు కొంచెము తిన్నాడు స్వస్థము కావడమునకు యిది వొక మెట్టు. last month he could not read at all; he has now learned his letters, this is one * పోయిన నెలలో శుద్ధముగా చదవలేకుండా వుండినాడు యిప్పుడు అక్షరాలు నేర్చుకొన్నాడు. యిది వొక మెట్టు. last year he was a gambler, now he is a drunkard; this is another * towards ruin పోయిన సంవత్సరము జూదరిగా వుండినాడు యిప్పుడు తాగుబోతున్ను అయినాడు చెడిపోవడానకు యిది మరిన్ని వొక దోవ. a stair మెట్టు, పడిగట్టు. one * in a ladder నిచ్చెనమెట్టు. a well with *s down into it నడబావి, దిగుడు బావి. in genealogy పురుషాంతరము. step by step అడుగుమీద అడుగుగా, క్రమేణ. he bent his *s towards the town పట్టణమునకై వెళ్ళినాడు. a * father రెండో తండ్రి, అనగా తండ్రి చని పోయిన తర్వాత తల్లిని పెండ్లాడినవాడు. a * mother చవితితల్లి. a * son చవితి కొడుకు, మొదట పెండ్లాడి చనిపోయిన వాడికి పుట్టిన కొడుకు, రెండోమాటు పెండ్లాడిన మొగుడియొక్క మొదటి పెండ్లానికి పుట్టిన కొడుకు.

Step, step, *n. s.* a Russian word for a plain; less correctly written steppe బైలు, మైదానము. ఇది యింగ్లీషుమాట కాదు.

Stepping board, *n. s.* కాలవ మొదలైన వాటికి అడ్డముగావేసి పైన నడిచే పలక.

Stepping stone, *n. s.* stone laid to catch the foot, and save it from wet or dirt బురదనీళ్ళు కాలికి

తగలకుండా నడవడమునకై యేరు మొదలైన వాటిలో వేశి యుండే రాళ్ళు.

Stercoraceous, *adj.* మలసంబంధమైన. శీతి.

Stereotype, ster' *or* stē'rē-ō-tȳpe, *n. s.* అప్పటప్పటికి తీయకుండా బిగించి యుండే అచ్చు అక్షరములు.

To Stereotype, ster' *or* stē'rē-ō-tȳpe, *v. a.* అటువంటి అచ్చు అక్షరములతో అచ్చువేసుట.

Stereotyped, *adj.* అటువంటి అచ్చు అక్షరములతో అచ్చువేయబడ్డ. metaphorically స్థిరమైన. నిత్యమైన. అచంచలమైన.

Steril, ster'il, *adj.* barren గొడ్డైన. ఫలించని. a * cow గొడ్డావు. * land ఫలించనిభూమి. a * year పంటపండని సంవత్సరము.

Sterility, ster-il'i-ty, *n. s.* నిష్పంతతి. సంతాన విహీనత. by the * of the land ఆ నేల పండేటిది కాదు గనక.

Sterling, ster'ling, *adj.* real స్వచ్ఛమైన. శ్రేష్ఠమైన. అచ్చమైన. చలామణి అయ్యే. * wit మంచి చమత్కారము. * gold అచ్చ బంగారు. * silver మంచి వెండి. this is * praise యిది మంచి స్తుతి. a man of * worth ప్రామాణికుడు. పెద్దమనిషి. a pound * లెక్కముగా చెల్లించిన పది రూపాయీలు. this bill was worth ten pounds * యీ హుండికి లెక్కముగా నూరు రూపాయీలు వచ్చును.

Stern, stern, *adj*, cruel, severe క్రూరమైన. he looked very * నిండా క్రూరముగా చూచినాడు. * chastity పీరపతివ్రతాత్వము.

Stern, stern, *n. s.* the back of a ship వాడయొక్క వెనక తట్టు. the boat was towing a * ఆ పడవ వాడ వెనకతట్టుకు పోక తాడుతో కట్టివస్తూ వుండినది. he is far a * of us వాడు మాకు నిండా దూరము వెనక వచ్చాడు. * chaser వాడ వెనకతట్టుపెట్టి వుండే ఫిరంగి.

Sternly, stern'ly, *adv.* క్రూరముగా.

Sternness, *n. s.* క్రూరత్వము.

Sternum, *n. s.* the breast-bone రొమ్ముయెముక.

To Stew, stū, *v. a.* వెచ్చచేసుట.

To Stew, stū, *v. n.* వెచ్చనవుట. కొంచెము కాగుట.

Stew, stū, *n. s.* meat prepared by boiling నిప్పున వెచ్చచేసిన ఆహారము. he was in a * నిండా దిగులు పడ్డాడు. a bagnio లంజలు వుండే యిల్లు. గుడిసెవేట్లు వుండే యిల్లు. they haunt the *s లంజల యిండ్లవద్ద తారాడుతూ వున్నారు.

Steward, stū'ard, *n. s.* one who manages the affairs of another కార్యకర్త. ఉగ్రాణపువాడు. In 1. Cor IV. 1. భాండాగారాధిపతి A†.

Stewardess, *n. s.* ఉగ్రాణకర్తగా వుండే ఆమె.

Stewardship, stū'ard-ship, *n. s.* ఉగ్రాణ కర్తృత్వము. ఉగ్రాణాధిపత్యము.

Stewpan, *n. s.* వేపుడుచట్టి.

Stick, stick, *n. s.* కర్ర. కోల. కొయ్య. కట్టె. బడిత దండము. a walking * ఊతకోల. a thick * దుడ్డుకర్ర. a * of turmeric పసుపుకొమ్ము. the *s of a fan విసనకర్రలో వేసి కట్టి వుండే బద్దలు. పుడకలు. a bit of *, or a little *, or wand పుడక. పుల్ల. *s for fuel కట్టెపుడకలు. చిదుగులు. a * of sealing wax లక్కకడ్డి. లక్కపుల్ల. a churning * కవ్వము. this is a mere * of a horse యిది శుద్ధముగా పనికిరాని గుర్రము.

To Stick, stick, *v a.* to fasten on so as that it may adhere అంటించుట. అతికించుట. he stuck the fruit upon his knife ఆ పండును కత్తి మొనన దోపినాడు. she stuck a wafer on her forehead తన ముఖములో నొక బొట్టును అతికించుకొన్నది. or to stab పొడుచుట. to * in దోపుట. గుచ్చుట. she stuck flowers in her hair అది కొప్పులో పుష్పములను దోపినది.

To Stick, stick, *v a.* to adhere తగులుకొనివుండుట. చిక్కుకొని వుండుట. అంటుకొని వుండుట. the words stuck in my throat ఆ మాటలు నా గొంతులోనుంచి బైట వెళ్ళరాలేదు. the thorn stuck in his foot వాని కాలిలో ముల్లు నాటినది. ముల్లు కాడినది. the rope stuck in the pulley ఆ తాడు కప్పిలో చిక్కుకొని రాలేదు. he will never * to you వాడు నీ వద్ద నిలకడగా వుండడు. మిమ్ము్న వదలకుండా వుండడు. his shoe stuck in the mud వాడి జోడు బురదలో తగులుకొన్నది. this disease will * by him యిది వాడి ప్రాణముతో పొయ్యే రోగము. he stuck to the work all day వాడంతా అదే పనిగా వుండినాడు. this *s in his thoughts యిది వాడి మనసులో గాఢముగా వున్నది. they who stuck to you మిమ్ము్న వదలకుండా వుండే వాండ్లు. he stuck to his book వాడు పుస్తకమే గతిగా వున్నాడు. to rest upon the memory painfully మనసులో మెరమెర లాడుతూ వుండుట.

he is such a fool nothing will * in his memory వాడు వట్టి పిచ్చివాడు గనక వాడి మనసులో వొకటి నిలవదు. to scruple; to hesitate అనుమానించుట, సందేహించుట, వెనక తీసుట. to be embarrassed కలతపడుట. భ్రమించుట. they do not * to charge him with murder వాని మీద ఖూనీ అనే నేరము మోపడానకు వాండ్లు అజ్జయించరు. he *s at nothing వాడు వొకటికీ వెనక తియ్యడు. జంకడు. he *s at trifles స్వల్పానికి వెనక్కు తీస్తాడు. అజ్జాయిస్తాడు. he stuck out to the last వాడు కడ వెళ్ళా విరోధము చేస్తూనే వచ్చినాడు, తుదముట్టదాకా వెనక తియ్యకుండా వుండినాడు. one of his eyes was sticking out వాడికి వొక కంటి గుడ్డు పిదుక్కొని పైకివచ్చియున్నది. he still stuck out for the money ఆ రూకలకు యింకా పీకులాడుతూ వుండినాడు.

Stickiness, *n. s.* జిగట, బంక. from the * of wax మైనము జిగటగా వుండేటందవల్ల.

To Stickle, stick'le, *v. n.* to contest పోరాడుట, జగడమాడుట. పీకులాడుట. they are always stickling for caste వాండ్లు యేవేళా కులాన్ని గురించి పోరాడుతారు.

The Sticklebackfish, *n. s.* కాగినచేప.

Stickler, stick'lĕr, *n. s.* he who contends పోరాడే వాడు. a * for rank నీవు గొప్పా నేను గొప్పా అని పోరాడేవాడు.

Sticky, stick'y, *adj.* బంకగావుండే, జిగటగా వుండే. gum is * బంక జిగటగా వుంటున్నది. boiled rice is * అన్నము చేతికి అంటుకొంటున్నది.

Stiff, stiff, *adj.* బిరుసుగా వుండే, బిర్రుగా వుండే. a cloth smeared with starch and dried is * గంజి వేసిన గుడ్డ బిర్రుగా వుంటున్నది. the bristles of the hog are * పంది వెంట్రుకలు బిరుసుగా వుంటవి. the child writes a * hand ఆ పిల్లకాయ గోకికోకి వ్రాస్తున్నాడు. a * gale నిండా బలమైన గాలి. the earth is very * here యిక్కడ భూమి రాయివలె వున్నది. he dried the pots until they were * and then he burned them ఆ పచ్చి కుండలు గట్టిపడేదాకా యెండలో పెట్టి ఆవలఆవ కాల్చినాడు. a corpse soon grows * పీనుగ రవంత సేపుతో బిలుక్కొని పోతున్నది. I am quite * with cold చలిచేత నా చేతులు కాళ్ళు బిరుసుగా వున్నవి. a * card వంచ కూడక బిర్రుగా వుండే కాకితపు అట్ట. the dried tiger's skin is very * యెండిన పులి తోలు వంచితే వంగకుండా బిరుసుగా వుంటున్నది. or pertinacious పెడసరమైన, మూర్ఖమైన, ముష్కరమైన. he is so * that I suppose he is angry వాడు బిర్రగుసుకొని వుండేటందువల్ల కోపముగా వుండేటట్టు వున్నది. the father is very easy but the son is very * తండ్రి నిండా సులభుడే గాని కొడుకు నిండా మూర్ఖుడు.

To Stiffen, stiffn, *v. a.* గట్టిపరచుట, బిరుసు చేసుట. she *ed the cloth with starch గంజిపెట్టి ఆ గుడ్డ బిర్రుగా వుండేటట్టు చేసినది. when age *s the limbs ముదిమిచేత అవయవములు కట్టె పారిపోయినప్పుడు.

To Stiffen, stiffn, *v. n.* గట్టిపడుట, బిగుసుకొనిపోవుట. బిరుసు పారుట. when wax is melted and poured out it soon *s మయినమును కాచిపోస్తే నిమిషములో గట్టిపడుతున్నది. sealing wax *s in a moment లక్క నిమిషములో గట్టిపడుతున్నది. before the corpse *ed పీనుగ బిలుక్కొని పొయ్యేటందుకు ముందుగా.

Stiff-hearted, or Stiffnecked, stiff'neckt, *adj.* తలకొవ్విన, తల బిరుసుగా వుండే, ముష్కరమైన.

Stiffly, stiff'ly, *adv* బిర్రుగా, బిగువుగా, గట్టిగా, వంగకుండా.

Stiffness, stiff'ness, *n. s.* బిగువు, బిర్రు, పెడసరము. * of manners మూర్ఖభావము, పెడసరము. from the * of this poet's style ఆ కవిది కఠిన పాకమైనందున.

To Stifle, sti'fle, *v. a.* ఊపిరి బిగబట్టి చంపుట. he *d his prisoners తనవద్ద వుండేకయిదీలను వూపిరి తిప్పుకోనియ్యకుండా చేసి చంపినాడు. by shutting the doors they *d the flame గాలి రాకుండా తలుపులు మూసివేసినందున ఆ మంట అణిగిపోయినది. this stench is enough to * us మనకును వూపిరి తిరగకుండాచేసి చంపడానకు యీ కంపు చాలును. a stifling smell ప్రాణముపొయ్యేకంపు. two children were *d in the smoke యిద్దరు బిడ్డలు పొగలో వుడ్డుగుడుచుకొని చచ్చిరి. ఊపిరి తిరగక చచ్చిరి. to conceal దాచుట. they scattered rose water to * the smell ఆ కంపు అణగడానకై పన్నీరు చల్లినారు he *d the story ఆ సంగతి బైటపడకుండా దాచినాడు. you should not

* conviction చేసిన పాపమును గురించిన పశ్చాత్తాపమును నశింపచేయరాదు. grief *s the appetite వ్యసనమువల్ల ఆకలి తెలియదు. by stifling her sorrow she died దుఃఖమును కడుపులో దించుకొన్నందున చచ్చినది.

Stifled, *adj.* ఊపిరి తిరగక చచ్చిన, ఉడ్డుకుడుచుకొని చచ్చిన, ఊపిరి బిగబట్టి చంపబడ్డ. I am quite * అయ్యో నాకు ఊపిరి తిరగలేదు. * sobs తెలిసీ తెలియకుండా విడిచే నిట్టూర్పులు.

Stigma, stig'ma, *n. s.* a mark of infamy అపవాదము, నింద, కళంకము, ఒచ్చెము. they fixed the * of theft on him దొంగతనమనే అపవాదమును వానికి కట్టిపెట్టినారు. they labour under the * of murder హత్యచేసిన వాండ్లు అనే అపదూరు వాండ్లకు వచ్చి యున్నది.

To Stigmatize, stig'ma-tīze, *v. a.* దూరుపెట్టుట. they * him as a thief వాడు దొంగ అని దూరు పెట్టినారు.

Stile, stīle, *n. s.* a set of steps to pass from one enclosure to another ఎక్కి దిగే మెట్లు, చేలల్లోకి పశువులు పోవడమునకు వల్లకాకుండా మనుష్యులు మాత్రము పోవడమునకై పెట్టియుండే మెట్లు.

Stiletto, sti-let'tō, *n. s.* కటారి, బాకు. in women's cant కుట్టుపోగు.

To Still, still, *v. a.* to silence నోరు మూయించుట అరవకుండా వుండేటట్టు చేసుట. to appease అణిగించుట, శాంతపరచుట. at last she *ed the children పిల్లలను అరవకుండా చేసినది, బిడ్డలను నోరు మూయించినది. this *ed the tumult యిందువల్ల ఆ కలత అణిగినది. to make motionless చలనము లేకుండా చేసుట, స్తబ్ధము చేసుట.

Still, still, *adj.* silent నిశ్శబ్దముగా వుండే * water కదలకుండా వుండే నీళ్ళు. the sea is now * సముద్రము యిప్పుడు నిద్రబోతున్నది. in the * forest నిశ్శబ్దముగా వుండే అడవిలో. a * small voice హీనస్వరము. he stood stock * మానుపట్టాడు.

Still, still, *n. s.* for chemical purposes బట్టి. they put four gallons into the * and drew off two gallons నాలుగు గాలములు బట్టిలో పెట్టి అందులో రెండు గాలములు దించినారు.

Still, still, *adv.* ఇంకా, ఊరికె, మరిన్ని, అయితె, అయినప్పటికిన్ని, మిక్కిలి. cannot you sit *? ఊరికె కూర్చుండలేవా. stand * కదలకుండా వుండు. he * lives there వాడు యింకా అక్కడ వున్నాడు. keep * ఊరికెవుండు. lie * లేవవద్దు. * be it so అట్లా అయినప్పటికిన్ని. * you must go అయినప్పటికి నీవు పోవలసినది. * more మరిన్ని. this is * more difficult than that దానికంటే యిది మరికష్టముగా వున్నది.

Still-born, still'bōrn; *adj.* చచ్చిపుట్టిన, కడుపులో చచ్చి తెలియాడ్చి వేసిన. a * child చావుబిడ్డ. the book was పుట్టిపుట్టనట్టుగా వుండే పుస్తకముగా వున్నది, నిరర్థకమైన పుస్తకముగా వున్నది.

Stillness, still'ness, *n. s.* నిశ్శబ్దము. మౌనము, ఉపశమనము. శాంతి, కదలకుండా వుండడము, తెక్కుముక్కు అడకుండా వుండడము. from the * of the day నేడు గాలి అడుమకొని వుండేటందువల్ల.

Stilly, *adj.* calm నిశ్శబ్దమైన.

Stilts, stilts, *n. s.* మరగాళ్ళు. poetry raised on stilts బూటకమైన కావ్యము. the stilt of a plough మేడిపోటు.

Stimulant, *adj.* ప్రేరేపకమైన, ఉత్తేజకమైన, దీపనకారియైన, కారమైన.

Stimulants, *n. s* ప్రేరేపకము, ఉత్తేజకము, దీపనకారి, కారమైన వస్తువు. pepper, chilly and other * మిరియాలు మిరపకాయలు మొదలైన కారముగల వస్తువులు. in medicine these are called తీకటు

To Stimulate, stim'ū-lāte, *v. a.* ప్రేరేపణ చేసుట, పురికొలుపుట, రేచుట, దీపనము పుట్టించుట. her beauty *d his desires దాని అందము వానికి మరులు కొలిపినది this *d his curiosity యిందువల్ల ఆ సంగతిని విచారించవలెననే బుద్ధి వానికి పుట్టినది. these *d his rage యీ మాటలవల్ల వానికి మరి ఆగ్రహము పుట్టినది.

Stimulating, *adj.* ప్రోత్సాహకమైన, ప్రేరేపకమైన, ఉత్తేజకమైన, రేచే, ఉసికొలిపే, ఉద్దీపకమైన, దీపనకారియైన.

Stimulus, stim'ū-lus, *n. s.* ప్రేరేపకము. the hope of gain is a powerful * to exertion ఆశ అనేది అన్నిపాట్లను పడమంటున్నది.

To Sting, sting, *v. a.* to bite as an ant or a serpent కొరుకుట, కరుచుట. the snake stung him వాణ్ని పాము కరిచినది. the ant stung him వాణ్ని చీమ కుట్టినది. the scorpion or bee stung him తేలు లేక తేనెటీగ వాణ్ని కుట్టినది. this thought

*s his heart చిన్న తలచుకొంటే వాడి మనసుకు నిండా ఖేదముగా వుంటున్నది.

Sting, sting, *n. s.* కొండి. remorse of conscience మనోవ్యాధి, మనోవ్యథ. this thought is a continual * యిది మనసులో గాలముగా వుంటున్నది. the * of death is sin మృత్యోశ్శంకం పాపం A†. the * of an epigram శ్లోకపద్యములో స్వారస్యముగా వుండేమాట.

Stingily, *adv.* లోభత్వముగా. he treated his servants * వాడు పనివాండ్ల విషయములో పట్టి చూస్తాడు.

Stinginess, stin'ji-ness, *n. s* లోభత్వము, పిసినారి తనము.

Stingless, *adj.* కొండిలేని. a * epigram రసములేని పద్యము.

Stinging, *adj.* కుట్టే, సలిపే, అయాసకరమైన. the * nettle నిండామురుకైన దురదగొండి. a * pain సలుపు, నొప్పి. * insects కుట్టేపురుగులు.

Stingy, stin'jy, *adj.* లోభియైన, బింకగా వుండే, పిసినారియైన. perverse, rigid కఠినమైన, క్రూరమైన.

To Stink, stingk, *v. n.* కంపుకొట్టుట.

Stink, stingk, *n. s.* కంపు, దుర్గంధము, గబ్బు.

Stinkard or pole cat, *n. s.* అల్లకోస, పరుగునక్క, గంధిలము, మహత్తైన కంపుకొట్టే వొకమృగము.

Stinking, *adj.* కంపుకొట్టే, దుర్గంధమైన.

To Stint, stint, *v. a.* to bound, to restrain మట్టు యేర్పరచుట, మితమేర్పరచుట. he *ed me to rice నాకు చప్పిడిపథ్యము పెట్టినాడు.

To Stint, stint, *v. a.* (i. e. to pause, or disist) మానుకొనుట. they sung on and would not * నిలవకుండా పూరికె పాడుతూ వుండినారు. stint they cry కుయ్యోక. అరవకోకు.

Stint, stint, *n. s.* limit పొలిమేర, మట్టు. proportion ప్రమాణము, కొలత.

Stinted, *adj.* మట్టైన, మితమైన, చాలని. * food చాలీచాలక పెట్టిన అన్నము. a child of * growth పెరగకుండా వుండే బిడ్డ.

Stipend, sti'pend, *n. s.* wages; settled pay జీతము.

Stipendiary, sti-pend'ya-ry, *adj.* జీతము తీసుకొనే, జీతగాడైన.

To Stipulate, stip'u-lāte, *v. a.* ఏర్పాటు చేసుట, ఒడంబడిక చేసుట.

Stipulation, stip-u-lā'shon, *n. s.* ఏర్పాటు, ఒడంబడిక.

To Stir, stĕr *v. a.* to move కదిలించుట, ఆడించుట, కలుపుట, కదియపెట్టుట, కుళ్ళగించుట. stand still do not * your feet పూరికె నిలుచు అడుగు కదలనియ్యకు. * the fire ఆ నిప్పును కుళ్ళగించు. * the ink యింకిని కలుపు. he stirred up the medicine and drank it ఆ మందును కలిపి తాగినాడు, కుదిలించి తాగినాడు. why did you * this matter? ఆ ప్రస్తావము యెందుకు చేసినావు. they stirred him up to rebellion వాణ్ని కలహానికి రేకొలిపినారు. to incite రేచుట, పురికొలుపుట she was stirring (or rocking) the cradle అది తొట్లను కదిలిస్తూ వుండినది, వూచుతూ వుండినది.

To Stir, stĕr, *v. n.* to move one's self కదులుట, మెదులుట I cannot * నేను కదలమెదలలేను.

Stir, stĕr, *n. s* tumult; bustle అల్లరి, సందడి, కలత. they made a great * about this యిందున గురించి నిండా అల్లరిచేసినారు.

Stirabout, *n. s.* అంబలి, గంజి.

Stirred, *adj.* moved, agitated కదిలిన, మెదిలిన, కలత బడ్డ, రేచబడ్డ. he was much * about this యిందున గురించి నిండా రేగినాడు, ఆయాస పడ్డాడు.

Stirring, *adj.* active, moving పాటుపడే, కలతగా వుండే, రేగే. she is a * woman అది నిండా పని మంతురాలు. these are * times యిది కలతగా వుండే కాలము. when I arrived, not a soul was * నేను వచ్చి చేరేటప్పటికి మాటుమణిగి వుండినది. the Canarese are a * race కన్నడి వాండ్లు నిండా పాటుపడే మనుష్యులు, వొళ్ళుదాచేవాండ్లు కారు. heart * news దుఃఖ సమాచారము, సంతోష సమాచారము.

Stirrup, ster'rup, *n. s.* అంకె, రికాబు, (అంగువడి Tamil). as soon as he was in the *s వాడు గుర్రమెక్కగానే.

To Stitch, stitch, *v. a.* to sew కుట్టుట. he did not finish the dress; he merely *ed it ఆ బట్టను కుట్టకుండా పూరికె పోగుపోసినాడు. some of the books were bound; the others were only *ed కొన్ని పుస్తకములను బిల్డుచేసి కొన్నిటిని పూరికె కుట్టిపెట్టినారు. to join; to unite అంటు చేసుట.

Stitch, stitch, *n. s.* కుట్టు. a * in the side డొక్కకు కుట్టు. he put a few *es to keep the cloth together ఆ గుడ్డను జతచేసి కొన్ని కుట్లు వేసినాడు, కొన్ని టాకాలు వేసినాడు. he had not a * of clothes on వాడికి కట్టుకొనేటందుకు వొక పేలికైనా లేదు.

Stithy, stith'y, *n. s.* an anvil దాగిలి.

Stiver, *n. s.* దుడ్డు, పైసా, కాసు.

Stoat, stōt, *n. s.* ఒక విధమైన అడవి పిల్లి. A sort of Ermine or Weasel, about the size of a large rat.

Stoccade, *n. s.* an enclosure or fence made with pointed stakes అలవ, శత్రువులకు అడ్డముగా కట్టుకొన్న గ్రాది.

Stock, stock, *n. s.* the trunk చెట్టుయొక్క అడుగు మొద్దు, మోడు. those of the royal * రాజవంశీకులు. in speaking a foreign language we first require a * of words అన్యభాషను మాట్లాడే వాడికి నిండా మాటలు వచ్చి వుండవలెను. *s and stones రాయిరప్ప. old * on hand నిలవగా వుండే సరుకు. he is now selling his new * కొత్తగా వచ్చిన సరుకును అమ్ముతున్నాడు. the * of rice at present is but small యిప్పుడు నిలవగా వుండే బియ్యము కొంచెముగా వున్నది. the principal బండాలము, మూలధనము, ఆస్తి. farm *, or live * and dead * కాపువానికి వుండే ధనమే మంటే గొడ్లు, అరకలు మొదలైనవి. ten head of live * పదిగొడ్లు. government * దివాణములో పెట్టివుండే రూకలు. the * of a gun తుపాకికట్టె. they made him their laughing * వాణ్ని యెగతాళి పట్టించినారు. he became a laughing * నవ్వులకు పాత్రుడైనాడు. a scolding * తిట్లమారి * (in cook's cant) means నెయ్యి, ఘృతము. the *s (plural, as meaning government money) దివాణములో పెట్టివుండే రూకలు. the stocks for prisoners కొండకొయ్య. they put him in the *s వాణ్ని కొండకొయ్యలో వేసినారు.

To Stock, stock, *v. a.* to furnish, to store; to fill sufficiently సమృద్ధి చేసుట, నించుట. I have bought farm but I have not *ed it భూమిని కొన్నాను గాని దానికి కావలసిన గొడ్డుగోద జాగ్రత చేయలేదు. I have *ed my library నిండా పుస్తకాలు చేర్చినాను, సంపాదించినాను. he *ed his stables నిండా గుర్రాలను సంపాదించినాడు.

Stockade, *n. s.* గడి, అనగా యుద్ధకాలమందు శత్రువులకు అడ్డముగా కట్టిన వెదురుబొంగులు, మన్ను కోట కట్టనదిన్ని, శత్రువులకు అడ్డముగా కట్టుకొన్న అవరణము.

Stockbroker, *n. s.* one who deals in stock, or the publick funds కుంపినీ పత్రాల తరగరి.

Stockdove, stock'duv, *n. s.* ఒక విధమైన పావురాయి.

Stocked, *adj.* provided నిండిన, నించబడ్డ, సంపూర్ణమైన. his garden is well * with fruit trees వాడి తోటలో నిండా ఫలవృక్షములు వున్నవి. he is well * with clothes వాడికి నిండా బట్టలు వున్నవి. వాడికి నిండా దాపుడు బట్టలు వున్నవి. you are well * with excuses నీవద్ద కావలసినన్ని సాకులు వున్నవి.

Stockfish, stock'fish, *n. s.* dried fish ఎండవేసి పెట్టుకొని వుండే చేపలు.

Stockholder, *n. s.* దివాణపు పత్రాలు పెట్టుకొని వుండేవాడు.

Stocking, stock'ing, *n. s.* మేజోడు. a blue * or woman that pretends to learning పండితురాలు, యిది యెగతాళిమాట.

Stockjobber, stock'job-bĕr, *n. s.* a low wretch who gets money by buying and selling shares in the funds కుంపనీ పత్రాల తరగరి.

Stockstill, *adv.* కదలమెదలకుండా. he stood * మానై నిలిచినాడు.

Stoic, stōic, *n. s.* విరాగి, కామక్రోధాదులు లేనివాడు. he is a perfect * సుఖము వచ్చినా దుఃఖము వచ్చినా యేది యెరగక స్తబ్ధుడుగా వుండేవాడు, సుఖమువస్తే సంతోషములేక దుఃఖమువస్తే యేడ్పు లేకుండా వుండేవాడు.

Stoical, *adj.* వైరాగ్యముగల, సుఖదుఃఖములను సమముగా యెంచే. he behaved with * indifference నిశ్చింతగా వుండినాడు, తోచకుండా మృగమువలె వుండినాడు.

Stoically, *adv.* వైరాగ్యముగా, నిశ్చింతభావముగా.

Stoicism, *n. s.* వైరాగ్యము, సమభావము, నిశ్చింతభావము, ఇందున గురించిన కథ యేమంటే. An Irish labourer was last week at work with a waggon, on a rail road: by some unfortunate accident one of his hands was entirely cut off

and fell on the road. He picked it up; and looking at it for a moment, exclaimed, You are of no use to me now! and flung it into the river. He immediately fainted and fell. Madr. Ath. 27th June 1846: p. 807, Col. 6. 3d/4.

Stoker, *n. s.* one who looks after the fire in a steam engine పొగ యంత్రపు నిప్పు చల్లారకుండా కాపాడేవాడు.

Stole, stōle, *n. s.* a long vest ఒక విధమైన వుడుపు.

Stole, stōle, *past tense* of the verb To Steal.

Stolen, stōln, *past participle* of the verb To Steal దొంగిలించబడ్డ. * goods దొంగసొమ్ము. * glances దొంగచూపులు.

Stolid, *adj.* stupid, dull మందమైన, జడమైన, అవివేకమైన.

Stolidity, *n. s.* జడత్వము, మందబుద్ధి, వివేకశూన్యత.

Stolidly, *adv.* జడత్వముగా, అవివేకముగా.

Stomach, stum'ac, *n. s.* కడుపు. అనగా బొడ్డుకు మీదుగా వుండే భాగము, a * ache కడుపు నొప్పి. this wine turned his * యీ సారాయి తాగినందున వాడికి వాంతి అయినది. he ate this to stay his * ఆ వేళకు కడుపుకు దీన్ని వేసుకొన్నాడు. inclination ఇచ్ఛ. యిష్టము, మనసు. this disagreed with his * అది వాడి కడుపులో యిందలేదు. she has a very small * అది మితభోజిగా వున్నది. I see he has no * for the business ఆ పని వాడికి యిష్టములేదు సుమీ. It went against his * to pay the money ఆ రూకలు చెల్లించడము వాడికి యిష్టములేదు, గిట్టలేదు.

To Stomach, stum'ac, *v. a.* తాళుట, సహించుట. he *ed it very ill వాడు దాన్ని సహించలేదు, తాళలేదు.

Stomacher, stum'a-chĕr, *n. s.* రవిక.

Stomachic, stó-mak'ic, *adj.* జీర్ణకారియైన. ఆకలి పుట్టించే.

Stomachic, stó-mak'ic, *n. s.* జీర్ణకారియైన మందు.

Stone, stōne, *n. s.* రాయి, పాషాణము, శిల, కల్లు. he has a heart of * వాడి మనసు రాయి. lithographic * నాపరాయి. precious * రత్నము. testicle వృషణము, బీజాలు. the disease called the * అశ్మరి, మూత్రకృచ్ఛ్రము, శిలామేహము. a certain weight తూనికలో వొక పడికట్టు. a * of wool పధ్నాలుగు సౌనుల గొర్రెబొచ్చు. a * of meat యెనిమిది సౌనుల మాంసము. * in a fruit ముట్టె. the * in a mango మామిడి ముట్టె. a tamarind * చింతగింజ. a hail * వడిగల్లు. a living * జీవరత్నము. corner * మిట్టరాయి. stepping * కాలిలో నీళ్లు బురద తగలకుండా నడవడమునకై యేట్లో అడ్డముగా అక్కడక్కడ వేసి వుండే రాయి. he left no * unturned to effect this దీన్ని సాధించడమునకై వాడు చేయని ప్రయత్నము లేదు.

Stone, stōne, *adj.* రాతి, శిలామయమైన. రాతితో కట్టిన. a * floor రాళ్ళు తళవరస. a * jug or * bottle వొక విధమైన మంటి ముంత, యిది కింద పడితే పగలదు.

To Stone, stōne, *v. a.* to kill by throwing stones వొకనిమీద రాళ్లు రువ్వి చంపుట, గింజలు తీసుట. she *d the raisins అది ద్రాక్షపండ్లలోని విత్తులు తీసివేసినది. she *d the tamarinds ఆ చింతపండు గింజలను తీసివేసినది. the raisins are stoned విత్తులుతీసి ద్రాక్షపండ్లు అమ్ముతారు.

Stoneblind, *n. s.* శుద్ధగుడ్డి.

Stonechatter, *n. s.* గుండుములుపుగాడు అనే పిట్ట.

Stonecutter, stōne'cut-tĕr, *n. s.* కాశెవాడు, శిల్పి, శిలావిగ్రహములు చేసేవాడు.

Stonedead, *adj.* శుద్ధముగా చచ్చిన.

Stonedeaf, *n. s.* పెనుచెవుడు.

Stonefruit, *n. s.* ముట్టెగల పండు.

Stonehorse, stōne'hôrse, *n. s.* విత్తులు తియ్యని గుర్రము.

Stonemason, *n. s.* కాశెవాడు, కొల్లెత్తువాడు.

Stonepit, stōne'pit, *n. s.* రాళ్లు తవ్వి యెత్తే కొండ.

Stonepitch, stōne'pitch, *n. s.* చింతబంధన.

Stoneware, *n. s.* మరిగ.

Stonework, *n. s.* రాతిపని.

Stoniness, *n. s.* కఠినత్వము, క్రౌర్యము. from the * of the ground ఆభూమి రాళ్ళమయముగా వుండేటందువల్ల. from the * of their hearts వాండ్లు క్రూరమనస్కులుగనక.

Stony, stōn'y, *adj.* రాతి, రాళ్ళమయమైన, క్రూరమైన, కఠినమైన. a * road రాళ్ళురవ్వలుగా వుండే బాట. a * soil రాళ్ళమయముగా వుండేభూమి. a * heart రాతిమనసు.

Stood, stŏŏd, *past tense* of the verb To Stand.

Stool, stûl, *n. s.* ఆసనము, పీఠము. foot * పాద పీఠము. to go to * బైటికిపోవుట. శంకానివర్తికి పోవుట, కాలవకు పోవుట, మరుగు పెరటికి పోవుట. he had a bloody * వాడికి నెత్తురు ప్రవర్తి అయినది, నెత్తురుబంక పడ్డది. he had three *s వాడికి మూడుమాట్లు ప్రవర్తులైనవి. he went to * శంకానివర్తికి పోయినాడు. * of repentance (Johnson) శిక్ష, అనగా గాడిదెమీదపెట్టి వూరేగించినట్టు రంకుమ గురించి చేసేశిక్ష. he was then on the * of repentance అప్పుడు వాడికి చీవాట్లు పెట్టుతూ వుండినారు.

To Stoop, stûp, *v. n.* వంగుట. she *ed and looked into the cave ఆగుహాలో తొంగిచూచినది. he made me * and put the palanqueen on my shoulder నన్ను వంగపెట్టి పాలకీదండెను నాభుజముమీద పెట్టినాడు. the hawk *ed on the antelope ఆడేగ లేడిమీద వాలినది. deign, condescend లొంగుట. will the government * to make a bargain with the shopkeeper? యీ అంగటి వానితో బేరము చేయడమునకు గౌనరు మెంటువారు లొంగుదురా. he *ed to ask money for his daughter తన కూతురికై రూకలు వుచ్చుకొనేంత దైన్యము వానికి వచ్చినది. I would not * to do this యింతపని చేయడానికి నేను లొంగను.

To Stoop, stûp, *v. a.* వంచుట, వంగపెట్టుట. he *ed the cask ఆ పీపాయిని వంచినాడు.

Stoop, stûp, *n. s.* వంపు. a man who has a * in the shoulders నడుమువంగినవాడు. a cup చెంబు.

Stooping, *present part.* వంగిన, నమ్రమైన.

To Stop, stop, *v. a.* నిలుపుట, అడ్డగించుట, ఆటంకపరచుట. he stopped the work ఆ పని నిలిపినాడు. he stopped me from speaking నన్ను మాట్లాడనియ్యకుండా నిలిపినాడు. he stopped me from going నన్ను పోకుండా నిలిపినాడు. he stopped the stream పారేనీళ్ళను అడ్డకట్టినాడు. this soon stopped his breath యిందువల్ల చచ్చినాడు. the pain stopped my breath ఆ నొప్పిచేత వూపిరి పట్టుకొన్నది. he stopped the hole with earth ఆ బొందను మన్నువేసి పూడ్చినాడు. he stopped the bottle ఆ బుడ్డికి బిరడా వేసినాడు. he stopped my mouth with his hand నన్ను మాట్లాడవద్దని తన చేతితో నా నోరు మూసినాడు. this remark of mine stopped their mouths నేను యీ మాట చెప్పేటప్పటికి వాండ్లు నోరు మూసినారు. they stopped the road, or they stopped up the way ఆ దోవను కట్టివేసినారు. they stopped the leak సోడును మూసినారు. he stopped his ears చెవులు మూసుకొన్నాడు. why do you * his wages? వాడి జీతమును యెందుకు నిలిపినావు. బిగబట్టినావు. the merchant has stopped payment ఆ వర్తకుడు దివాలెత్తినాడు.

To Stop, stop, *v. n.* తాకుట, నిలుచుట, ఉండుట. stop! stop! నిలునిలు, తాకుతాకు. after the rain stopped వర్షము నిలిచిన తర్వాత. వర్షము వెలిసిన తర్వాత. he stopped with me for a month నాదగ్గర నెల్లాండ్లు వుండినాడు.

Stop, stop, *n. s.* a pause నిలుపు. without * or stay నిరాటంకముగా. వూరికె. they put a * to the business ఆ పనిని నిలిపినారు. the business came to a sudden * వుండేటట్టుగా వుండి ఆ పని నిలిచిపోయినది. a mark in printing గీటు. *s in a musical instrument వీణెమెట్లు. the *s of a flute పిల్లంగోవిలో వుండే రంధ్రములు. they put a * to the sale అమ్మవద్దని నిలిపినారు, అమ్మనియ్యకుండా చేసినారు.

Stopcock, stop'cock, *n. s.* a pipe made to let out liquor పీపాయి మొదలైన వాటికి పెట్టివుండేగిండి.

Stoppage, stop'påge, *n. s.* నిలపడము. అడుచుకోవడము, అడ్డపడడము. * of pay జీతము చెల్లించకుండా నిలపడము. జీతమును పట్టడము. * of breath వూపిరిపట్టుకోవడము. * of urine నీరుకట్టు.

Stopped, *adj.* నిలపబడ్డ, నిలిచిపోయిన, మూసివేయబడ్డ, అడిచివేయబడ్డ. after the hole was * ఆ బొక్కను మూసివేసిన తర్వాత.

Stopper, Stopple, stop'ple, *n. s.* బిరడా.

Storax, stō'rax, *n. s.* గుగ్గిలము.

Store, stōre, *n. s.* plenty విస్తారము, సమృద్ధి. what * of books! ఓయబ్బా యెన్నిపుస్తకాలు. * of ladies (Milton) బహుమంది స్త్రీలు. stock చేర్చిపెట్టినది. a warehouse ఉగ్రాణము. a shop అంగడి, దుకాణము. they did not set * by him అతణ్ని లక్ష్యపెట్టలేదు. he sets great * by this దీన్ని నిండా గొప్పగా విచారిస్తాడు. I have something in * for you నీకోసరము వొకటి పెట్టుకొన్నాను. what fate may have in * for him is uncertain వాణ్ని గురించి యేమి కాబోతున్నదో

తెలియలేదు. he little dreamt what was in * for him వాడ్ని గురించి యేమి సంభవించబోతున్నదో వాడికి యెంతమాత్రము తెలియకుండా వుండినది.

Store, stōre, *n. s.* సామాను, కావలసినద్రవ్యము.

To Store, stōre, *v. a.* కూడబెట్టుట, చేర్చిపెట్టుట, సంగ్రహముచేసి వుంచుట. he *d the town with grain ఆవూళ్ళో నిండా ధాన్యముచేర్చి పెట్టినాడు, సంగ్రహముచేసి వుంచినాడు.

Storehouse, stōre'house, **Storeroom,** *n. s.* ఉగ్రాణము.

Stores, *n. s.* సామాను, కావలసిన ద్రవ్యము.

Storied, stō'réd, *adj.* adorned with pictures పటములతో అలంకరించబడ్డ, అంతస్తుగల. a two * house రెండు అంతస్తులుగల యిల్లు.

Stork, stôrk, *n. s.* ఒక విధమైనకొంగ, బకము, సారసపక్షి, గుడ్డికొక్కరాయి, రాబులుగు.

Storm, stôrm, *n. s.* గాలివాన, తుఫాను, పెద్దగాలి. a * of rage ప్రచండకోపము. a * of abuse అనేకతిట్లు. after the * of the town వూరును కొల్లబెట్టినతర్వాత. he took the town by * ఆవూరును లగ్గలెక్కి పట్టుకొన్నాడు.

To Storm, stôrm, *v. a.* to attack by open force దొమ్మిచేసుట.

To Storm, stôrm, *v. n.* to rage, to rave రేగుట, ఆగ్రహపడుట.

Storming, *adj.* ప్రచండమైన, అఘోరమైన. a * rage అతిప్రచండమైన కోపము.

Stormy, stôrm'y, *adj.* tempestuous గాలి కసురుగా వుండే, గాలిగా వుండే. * weather గాలి వానగా వుండే కాలము. passionate రేగిన, ఉగ్రమైన.

Story, stō'ry, *n. s.* history కథ, చరిత్రము, వృత్తాంతము. according to the * he dwelt there అక్కడ చచ్చినాడంటారు, అక్కడ దిగినాడట. chronicle పురాణము. a flight of rooms అంతస్తు. In a house the first story is that which is reached by a staircase from the ground floor. (Hallam) pretext సాకు. falsehood అబద్ధము. to tell stories కథలు చెప్పుట, బొంకుట, అబద్ధాలాడుట. they are all in one * వాండ్లంతా వొకటేమాటగా వున్నారు.

Story teller, *n. s.* కథలు చెప్పేవాడు, అబద్ధాలాడేవాడు.

Story telling, *n. s.* అబద్ధాలాడడము.

Stoup, *n. s.* a drinking vessel చెంబు.

Stout, stout, *adj.* lusty or firm పుష్టిగావుండే, గట్టి, దృఢమైన, బలమైన, లావాటి. a * person స్థూలకాయి. * paper నిండా దళముగా వుండే కాకితము. brave; bold ధైర్యముగల.

Stout, stout, *n. s.* a cant name for strong beer నిండా మైకముకలగచేసే బీరుసారాయి.

Stout-hearted, *adj.* ధైర్యముగల.

Stoutly, stout'ly, *adv.* lustily పుష్టిగా, స్థూలముగా. boldly ధైర్యముగా. obstinately మూర్ఖముగా.

Stoutness, *n. s.* lustiness స్థౌల్యము, పుష్టి. valour ధైర్యము. obstinacy మూర్ఖము, కావరము.

Stove, stōve, *n. s.* కుంపటి.

To Stow, stō, *v. a.* to lay up చేర్చిపెట్టుట, కూర్చిపెట్టుట, పోగుచేసిపెట్టుట, సంగ్రహించిపెట్టుట.

Stowage, stō'āge, *n. s.* room for laying up ఉగ్రాణము, కొట్టు, గిడ్డంగి.

To Straddle, strad'dle, *v. n.* to stand or walk with the feet removed far from each other to the right and left అంగలు వేసుట. to part the legs wide కాళ్ళు వంగటించుట.

To Straggle, strag'gle, *v. n.* to wander dispersedly చెదిరిపోవుట, చెదిరి మూలకొకటిగా తిరుగుట.

Straggler, *n. s.* a wanderer తిరిగేవాడు, దేశదిమ్మరి, విచ్చలవిడిగా తిరిగేవాడు. the *s who follow an army దండుతోకూడా వచ్చేమూక. one who forsakes his company విడిబడి తిరిగేవాడు, విడిబడి తిరిగేటది.

Straggling, *adj.* scattered చెదిరినట్టుగావుండే a few * drops of rain కొన్ని పొడిచినుకులు. a few * branches of the tree యిటూ అటూ పొయ్యే కొన్ని కొమ్మలు. a large * shrub పెరిగిగావుండే పెద్దపొద.

Straight, strāt, *adj.* not crooked; right సరియైన, చక్కని, ఋజువైన. a * road ఋజుమార్గము, తిరుగుళ్ళు లేకుండా వుండేదోవ. narrow; close యిరుకుగా వుండే, యిరకాటముగా వుండే.

Straight, strāt, *adv.* immediately; directly తక్షణము, చక్కగా, దండాయమానముగా.

To Straighten, strātn, *v. a.* to make not crooked వంకరలు తీర్చుట, చక్కచేసుట, దిద్దుట. can you * a crooked stick? వంకరకొయ్యి చెక్కవంకరలు తీర్చగలవా. to reduce దీనదశకు తెచ్చుట.

this loss *ed his circumstances యీనష్టము వచ్చినందున వాడు బీదవాడై పోయినాడు. he *ed himself to assist me నాకు సహాయము చేయడమునకై నిండా ప్రయాసపడ్డాడు.

Straightforward, *adv.* and *adj.* చక్కగా, సరిగ్గా, ఋజువుగా. he is a * man వాడు పెద్దమనిషి, సరియైనవాడు. he went * సరిగా పోయినాడు.

Straightlaced, *adj.* పెడసరముగావుండే, క్రూరమైన, మూర్ఖమైన.

Straightness, *s.s.* rectitude ఆర్జవము, ఋజుత్వము, చక్కన.

Straightway, Straightways, strāt'wās, *adv.* తక్షణము, తోడుతోనే, సరిగ్గా, చక్కగా, సూటిగా.

To Strain, strān, *v. a.* to purify by filtration వడికట్టుట, వడియకట్టుట, వస్త్రపూతముచేసుట. to * water from impurities నీళ్ళను వడికట్టుట. to * off the water from boiled rice అన్నము వార్చుట. rice that is *ed till dry వడియవేసిన బియ్యము, వార్చిన అన్నము. he *ed the rope till it broke ఆ దారము తెగేటట్టుగా బలముగా పట్టిలాగినాడు. he *ed every nerve to effect this దీన్ని సాధించడమునకై తన యావచ్ఛక్తి చూపినాడు. it *s the eyes to read books written on palm leaves తాటాకు పుస్తకాలు చదవడము కంటికి వుపద్రవముగా వుంటున్నది. we *ed our eyes to see it అది కంటికి అగుపడీ అగుపడకుండా పోయినది. my eyes were *ed in reading this దీన్ని చదవడమువల్ల నా కంటికి వుపద్రవము వచ్చినది. he *ed his hand వాని చెయ్యి బెణికినది. he had *ed his neck వాని మెడ యిరుకు పట్టుకొన్నది. he *ed his voice అరిచినందున వాని గొంతు పగిలినది, వానిగొంతు కమ్మినది, వాని గొంతు రాసినది. he *ed his lungs నిండా అరిచినాడు. the judge should never * the law to gratify himself న్యాయాధిపతిగా వుండేవాడు తన యిష్టప్రకారము చేయడమునకై చట్టమునకు అపార్థము చేయరాదు. this is a *ed meaning of the word యిది సహజమైన అర్థము కాదు, యిది నిండా పీకులాడి చేసిన అర్థము.

To Strain, strān, *v. n.* బలవంతముచేసుట, తొందరపడుట. he *ed to the utmost to get over the difficulty యీ తొందరను సాధించడమునకై తన యావచ్ఛక్తి చూపినాడు. he *ed to speak but he could not వాడు యెంతో తొందరపడి మాట్లాడబోతే వాడికి మాట్లాడ కూడలేదు. to * at stool తినుకుట, ముక్కుట.

Strain, strān, *s. s.* an injury by too much violence బెణుకు, యిలుకు. he spoke in a flattering * స్తోత్ర రసముగా మాట్లాడినాడు. race; generation వంశము. those of the royal * రాజవంశస్థులు. disposition, manner రసము. song; note; sound గానము, స్వరము. turn; tendency భావము.

Strained, *adj.* ఇలుకుబట్టిన, బెణికిన, వడిగట్టిన, వస్త్రపూతముచేసిన, జల్లించిన. his arm is * వాడి చెయి బెణికినది. this is a * interpretation యిది విపరీతార్థము.

Strainer, strān'ĕr, *n. s.* వడికట్టేగుడ్డ, వస్త్రపూతము చేసేగుడ్డ, జల్లెడ

Strait, strāt, *adj.* narrow; close ఇరుకుగావుండే. the door was so * it was difficult to pass గడపనిండా యిరుకుగా వుండినందున దూరబడడానకు నిండా కష్టముగా వుండెను. * waistcoat నిండా బిగువుగా వుండే చొక్కాయ, వెర్రి వాడికి చేతులు స్వాధీనము లేకుండావుండే లాగున బిగుతుగా వుండే చొక్కాయ.

Strait, strāt, **Straits**, *n.s.* a narrow pass ఇరుకుగా వుండే దోవ. a narrow passage in the sea సముద్రములో యిరుకుగా వుండే మార్గము. the *s of Gibraltar జిబ్రాల్టర్ దేశమువద్ద సముద్రములో యిరుకుగా వుండే మార్గము. distress; difficulty శ్రమ, తొందర, యిబ్బంది.

To Straiten, *v. a.* to distress ఇబ్బందిచేసుట, సంకటముచేసుట. this *ed his circumstances యిందువల్ల వాడికి తొందర వచ్చినది.

Straitened, *adj.* distressed ఇబ్బందిగావుండే, సంకటముగావుండే. I am *ed for time నాకు సమయము లేక యిబ్బందిగా వున్నది.

Straitlaced, *adj.* పెడసరమైన, క్రూరమైన. a * woman అతి పతివ్రతగా వుండేటిది.

Straitly, strāt'ly, *adv.* క్రూరముగా, పెడసరముగా, గట్టిగా, బిగుతుగా, బిగువుగా. he charged them * to tell no man యెందో మనిషితో చెప్పవద్దని వాండ్లకు గట్టిగా ఆజ్ఞాపించినాడు. he bound them * వాండ్లను బాగా బిగించికట్టినాడు.

Straitness, *n. s.* distress ఇబ్బంది, సంకటము.

కొంచెం. narrowness ఇరుకు, ఇరకటము. from the * of his circumstances వాడికి కష్టదశగా వున్నందువల్ల. from the * of the pass దారి నిండా కురచగా వున్నందున, ఇరకాటముగా వున్నందున.

Strake, that is Struck. See To Strike.

Straked, that is Streaked, చారలుగల. ring * వలయాకారమైన చారలుగల.

Stramonium, *n. s.* a certain plant, thorn apple ఉమ్మెత్తకాయ.

Strand, strand, *n. s.* of the sea సముద్రతీరము, చెలిలికట్ట, కరవాక. of a cord పిరి. a rope of three *s ముప్పిరి దారము.

To Strand, strand, *v. a.* ఒడ్డుకట్టేటట్టుచేసుట. the storm *ed the ship గాలికి వాడ వొడ్డుకట్టి చెడి పోయినది.

Stranded, *adj.* గట్టుకట్టిన. a * vessel గట్టుకట్టి చెడి పోయినవాడ.

Strange, strānge, *adj.* foreign పరదేశపు. * servants పరులయొక్క పనివాండ్లు. a * language పంభాష. a * country పరదేశము. wonderful వింతైన, అద్భుతమైన, విచిత్రమైన, చోద్యమైన. * news వింత సమాచారము. a * woman పరస్త్రీ. H†. వేశ్య D†. a * man, i. e. not her own husband పరపురుషుడు.

Strange, strānge, *interj.* ఏమివింత. అహా యేమి చోద్యము.

Strangely, strānge'ly, *adv.* వింతగా, అద్భుతముగా, చోద్యముగా.

Strangeness, *n. s.* వింత. విచిత్రము, అద్భుతము. from the * of his language వాడు వింతగా మాట్లాడి వాడు గనక. from the * of this story యిది వింత కథ గనక. from the * of his dress వాడికి వికారమైన వుడుపు గనక.

Stranger, strānge'er, *n.s.* a foreigner పరదేశస్థుడు, విదేశస్థుడు, అన్యుడు, పరుడు. a man not known కొత్తవాడు, గుర్తెరగనివాడు, అపరిచితుడు. I know him well, but his relations are *s to me నేను వాణ్ని బాగా యెరుగుదును గాని వాడి వాండ్లను యెరగను. he and I are *s వాడికి నాకు పరిచయములేదు. I am a * to their counsels వాండ్ల ఆలోచన నాకు తెలియదు. I am no * to his character వాని యోగ్యత నాకు తెలి యక పోలేదు. he is no * to this language వాడికి యీ భాష తెలియకపోలేదు. I am a * to this యిది నే నెరగను. his hands are *s to labour వాడు యెన్నడూ పనిచేసినవాడు కాడు. she is a * to all joy and comfort సంతోష సౌఖ్యము లనేవి యెట్టివో అది యెరగదు. my uncle and I are at present *s అప్పట్లో నేనెవరో మా పిన్నబ్బ యెవరో అని వున్నాము. he took the estate from the daughter and gave it to a * in blood కూతురి సొత్తును యెత్తి పరులకు యిచ్చినాడు.

To Strangle, strang'gle, *v. a.* గొంతుపిసికి చంపుట, ఊపిరి బిగబట్టి చంపుట. to suppress అణిచివేసుట, అణగ్గొట్టుట. these weeds *d the corn యీ కలుపు ఆ పయిరును తలయెత్తనివ్వలేదు. he *d the evidence ఆ సాక్ష్యమును అణిచి వేసినాడు. she was almost *d with laughing పూరికె నవ్వడ ముతో దాని ప్రాణముపొయ్యేటట్టుగా వుండినది.

Strangler, *n. s.* గొంతుపిసికి చంపేవాడు.

Strangles, strang'gls, *n. s.* swellings in a horse's throat గుర్రానికి వచ్చే వొక రోగము.

Strangulation, strang-gū-lā'shon, *n. s.* the act of strangling ఊపిరి తిరగకుండా చేయడము, ఉక్కు గుడుముకొనేటట్టు చేయడము.

Strangury, strang'gū-ry, *n. s.* నీరు కట్టు, మూత్ర కృచ్ఛ్రము.

Strap, strap, *n. s.* వారు తోలువారు.

To Strap, strap, *v. a.* to bind with a strap వారుతో బిగించికట్టుట. to beat with a strap వారుతో కొట్టుట.

Strappado, strap-pā'dō, *n. s.* a kind of military torture formerly practised in drawing up an offender to the top of a beam, and letting him fall; in consequence of which, dislocation of a limb usually happened కోదండము వేయడము.

Strapping, strap'ping, *adj.* big, stout స్థూలముగా వుండే, లావాటి, బలిష్ఠమైన, పుష్టిగా వుండే.

Strata, strā'ta, *n. s.* beds of earth పొరలు, భూమిలో వొకటికింద వొకటిగా వుండే మృత్తు యొక్క అంతస్తులు. under the rock there are * of sand and earth యీ రాతి పొరుకింద యిసుక పొరాలున్ను దానికింద మంటి పొరాలున్ను

వున్నవి.

Stratagem, strat'a-jem, *n. s.* యుక్తి, ఉపాయము, తంత్రము.

Strategetical, *adj.* యుక్తిగా వుండే. తంత్రముగా వుండే. ఇది దండుభాష.

Strategy, *n. s.* యుక్తి, తంత్రము. ఇది దండును గురించినమాట.

Stratified, *adj.* పొరపొరగా వుండే. అంతస్తంతస్తుగా వుండే. ఇదిభూమిని గురించినమాట.

Stratum, strā'tum, *n. s.* పొర. అంతస్తు. there is a * of sand under the rock ఆ పారు కింద యిసుక పొరగా వున్నది.

Straw, strâ, *n. s.* the stalk on which corn grows వూరిపుడక, తృణము. I do not care a * for him వాడు నాకు తృణముతోకూడా సమానుడు కాడు. it is not worth a * అది తృణప్రాయము. a bit of * గడ్డిపరక. millet * చొప్ప. ఒగడు. a heap of * గడ్డివాము. the * yard గడ్డి వామివేసే దొడ్డి. a * hat గడ్డితో అల్లిన టోపి. a man of * పేరుకు మనిషిగా వుండే వాడు. his securities are men of * వాడికి పూటబడ్డవాండ్లు వట్టి అప్రయోజకులు. the woman in the * పురిటింటిలో వుండే స్త్రీ. బాలింతరాలు.

Strawberry, strâ'ber-ry, *n. s.* a sort of fruit ఒక విధమైన యెర్రని పండు.

Strawcolour, *n. s.* చామనిచాయ. పల్లవర్ణము.

To Stray, strā, *v. n.* to wander, to rove తప్పి పోవుట, దారి తప్పిపోవుట. the cattle *ed from the road గొడ్లు దోవ తప్పిపోయినవి. చెదిరిపోయినవి.

Stray, strā, *n. s.* తప్పిపోయిన గొడ్డు.

Stray, strā, *adj.* తప్పిపోయిన. a * sheep తప్పి పోయిన గొర్రె. తప్పిపోయిన స్త్రీ. a * village చెదిరినట్టుగా వుండే వూరు. a * word నోరు జారి వచ్చిన మాట,

Streak, strēk, *n. s.* చార. there are *s of white and red on the walls of the temple ఆ గుడి ప్రాకారానికి యెర్రమన్ను సున్నపు పట్టెలు పెట్టి వుండినది. there are black *s on the tiger's skin పులితోలుమీద నల్లచారలు వున్నవి. the red * of of paint worn on the forehead శ్రీచూర్ణము. the *s on a squirrel ఉడత వీపు మీద వుండే చారలు. *s of blood నెత్తురు చారలు. నెత్తురుమరకలు. there was * of red in the clouds మేఘములో వొక యెర్రచార వుండినది.

To Streak, strēk, *v. a.* చారలు వేసుట, పట్టెలు తీర్చుట, రేఖలు వేసుట.

Streaked, *adj* చారలుగల.

Stream, strēm. *n s.* a running water ప్రవాహము, పారేనీళ్లు. a * of light కిరణము. they turned with the * వరిమందితోటి పాటుగా నడిచినారు. they went against the * ప్రవాహమునకు యెదురొడ్డి పోయినారు, లోక విరుద్ధముగా నడిచినారు, వరిమందితోటి పాటుగా నడిచినారుకారు. the * of time కాలక్రమము.

To Stream, strēm, *v n.* ప్రవహించుట. పారుట. the sweat *ed down his face వాడి ముఖము వెంట చెమటలు కారినవి. the people *ed out of the town ప్రజ పట్టణములో నుంచి ప్రవాహము వలె బైలుదేరినది.

Streamer, strēm'ėr, *n. s.* a long flag నిడుపుగా వుండే ధ్వజపటము, పతాకము.

Streamlet, *n. s* చిన్నయేరు. చిన్న కాలవ.

Street, strēt, *n. s.* వీధి. the troops formed a * దండు వీధివలె రెండు వరసలుగా నిలిచినది.

Street-door, *n. s.* తలవాకిలి, వాకిలి గడప. సింహద్వారము.

Streetwalker, *n. s.* a prostitute వేశ్య. లంజ, తోక ముడి. or rogue దేశదిమ్మరి.

Streight, *n. s.* a narrow pass ఇరుకుగా వుండే దోవ a narrow passage in the sea సముద్రములో యిరుకుగా వుండే మార్గము. the *s of gibraltar జిబ్రాల్టర్ దేశమువద్ద సముద్రములో యిరుకుగా వుండే మార్గము. distress; difficulty శ్రమ, తొందర, ఇబ్బంది.

Strength, strength. *n. s.* force; vigour బలము, శక్తి, త్రాణ, సత్తువ, దార్ఢ్యము, పటుత్వము. or spirit సారము, నిగ్గు. of smell ఘాటు. or army సైన్యము. దండు. he was borne on the * of the regiment ఆ దండులో లావణమై వుండినాడు. on the * of his assertions వాడు చెప్పినాడన్న బలము మీద. on the * of his being her brother దానికి తోడబుట్టినవాడుగా వున్నాడనే బలమును పట్టి.

To Strengthen, strengthn, *v. a.* బలపరచుట, బలము చేసుట, దృఢపరచుట. this *s his claim యిది

వాడి వ్యాజ్యానికి బలముపుట్టుచున్నది.

To Strengthen, strengthn, *v. n.* బలముపుట. the wind is strengthening గాలి మరి మరి బలముపు తున్నది.

Strengthened, *adj.* బలపరచబడ్డ దృఢపరచబడ్డ.

Strengthening, *adj.* బలకరమైన, ప్రోద్బలమైన. * food సత్తువను కలగజేసే ఆహారము.

Strengthless, *adj.* నిస్సారమైన, బలహీనమైన, దుర్బలమైన, నిస్త్రాణగా వుండే.

Strenuous, stren'ū-us, *adj.* brave శౌర్యముగల, శూరత్వముగల, తీమూతమైన. * exertions బహు బలముగా చేసే ప్రయత్నములు. * idleness వృథాయానము, వృథాశ్రమ.

Strenuously, stren'ū-us-ly, *adv.* తీమూతముగా, తదేకనిష్ఠగా. he * opposed them వాడు వాళ్ళకు పట్టుగా వాండ్లతో యెదురాడినాడు.

Stress, stress, *n. s.* importance గురుత్వము. important part సారాంశము, ముఖ్యాంశము, సత్తు. this is the * of the case యిది ఆ వ్యాజ్యము యొక్క సారాంశము. violence వేగము, బలము. the ship was driven into this place by * of weather ఆ గాలి యొక్క వడి చేత ఆ వాడ యిక్కడికి తోసుక రాబడ్డది. I lay no * upon his promise వాడి మాటమీద నేను లక్ష్యము వుంచలేదు. the judge laid no * upon this point న్యాయాధిపతి యీ విషయము మీద లక్ష్యము వుంచలేదు. he laid great * upon being my relation వాడు బంధువుడుగా వున్నాడనే దానిమీద నిండా గురుత్వము వాడు పెట్టుకొని వున్నాడు. accent in pronunciation ఊతము, ఒత్తి పలకడము.

To Stretch, stretch, *v. a.* to extend చాచుట, పరచుట, విస్తరింపచేసుట. he *ed the mat on the floor చాపను పరిచినాడు. he *ed the rope ఆ తాటిని సాగతీసినాడు. he *ed out his arm చెయిచాచినాడు. to * the limbs on awaking ఒళ్ళు విరుచుకొనుట. he walked about to * his legs కాళ్ళు తిమురు తియ్యడానకై నడిచినాడు.

To Stretch, stretch, *v. n.* సాగుట, పోవుట, పెరుగుట. this road *es very far యీ దారి బహుదూరము పోతున్నది. a child cannot * as high as a man మనిషి ఎంతపొడుగు చెయి చాచుతాడో అంత పొడుగు పొడుగు పిల్ల చెయిచాచ లేదు. the branches that * across the road దోవకు అడ్డముగా పెరిగివచ్చే కొమ్మలు. come * along కాళ్ళీడ్చి పెట్టి నడువు. శీఘ్రముగా నడువు. as far as the eye can * కనుపారేంత దూరము. the bridge that stretches across the river యేటికి అడ్డముగా వుండే వంతెన.

Stretch, stretch, *n. s.* extension విశాలత. reach చాచడము. utmost reach of power అధికారమును మీరడము, అతి ప్రాబల్యము.

Stretched, *adj.* చాచబడ్డ, పరచబడ్డ, విస్తరింప చేయబడ్డ, సాగిన.

Stretcher, *n. s.* పలక, a country cot నులకమంచము.

Stretching, *n. s.* సాగడము, నిల్లడము, నీల్గు. this is done to prevent the leather * తోలు సాగకుండా వుండడమునకై యిది చేయబడ్డది.

To Strew, strō, *v. a.* చల్లుట he *ed a carpet రత్నకంబళి పరిచినాడు. she *ed the hall with flowers ఆ కూటములో పుష్పములను చల్లినది the hall was *ed with flowers ఆ కూటములో పుష్పములు చల్లివుండినవి.

Striated, *adj.* streaked చారలుగల.

Stricken, strickn, (the ancient *participle* of Strike కొట్టబడ్డ.) * in years ఏండ్లు చెల్లిన, వయసు చెల్లిన, poverty * దరిద్రుడైన. * by death చావుకి కాళ్ళు చాచిన, like a * deer దిక్కుమాలిన పక్షివలె.

Strict, strict, *adj.* ఖండితమైన, గట్టి. as I knew he was a * master అతడు పెద్దవాడు గనక.

Strictly, strict'ly, *adj.* ఖండితముగా, గట్టిగా, రూఢిగా.

Strictness, *n. s.* ఖండితము, కాఠిన్యము, క్రూరత్వము, ఖండింపు. from the * of this rule యీ సూత్రము నిండా ఖండితమైనది గనక.

Stricture, stric'tūre, *n. s.* objection, criticism ఆక్షేపణ. as a disease మూత్రకృచ్ఛ్రము.

Stride, strīde, *n. s* అంగ. he went with rapid *s కాళ్ళీడ్చి పెట్టినడిచినాడు, అతి త్వరగా నడిచినాడు. the disease made rapid *s ఆ రోగము గతియ గడియకు మరిమరి అతిశయిస్తూ వుండినది.

To Stride, strīde, *v. n.* అంగవేయుట.

Strife, strīfe, *n. s.* జగడము, కలహము, పుసలాటు, కొట్లాట.

To Strike, strīke, *v. a.* కొట్టుట. to * with the

open hand అరిచేతితో చరచుట. to * with the fist గుద్దుట. to * a bell or drum వాయించుట. the mud struck my face బురద నా ముఖము మీద చెదిరినది. he struck ten blows పది దెబ్బలు కొట్టినాడు. it *s me he is gone వాడు వెళ్ళినాడని తోస్తున్నది. does it not * you this is wrong? యిది తప్పు అని మీకు తోచలేదా. this struck me as very strange యిది నాకు వింతగా తోచినది. one thing *s me నాకు వొకటి తోస్తున్నది. it *s seven యేడుగంటలు కొట్టుతున్నవి. to * a balance లెక్కతీర్చుచేసుట. to * a bargain బేరముతట్టుట, బేరముచేసుట. to * coin నాణ్యము వేసుట. the horse's shoes struck fire గుర్రముయొక్క లాడములు తగిలి నిప్పు మిణుగురులు లేచినవి. they struck their flag కొడిని దించినారు. he struck light a చెకముకి వేసి నిప్పును కలగ చేసినాడు. he struck a line గీత గీచినాడు. they struck a peace సమాధానము చేసినారు. to * sail వాత చాపలను దించుట. to * the strings of a lute వీణె వాయించుట, తంబుర మీటుట. to * a tent గుడారమును పడగొట్టుట, గుడారమును పెరుకుట. to * a total వెరశికట్టుట. the labourers struck work పనివాండ్లు పనిచేసేది లేదని తిరగబడ్డారు. the lightning struck him dead పిడుగు పడి చచ్చినాడు. these words struck him dumb యీ మాటలతో వాడి నోరు అణిగినది. to * with fear భయపరచుట. he struck off the item ఆ పద్దును కొట్టివేసినాడు. they struck off his head వాని తలను కొట్టివేసినారు. they struck off 2000 copies of the book ఆ పుస్తకమునకు రెండు వేల ప్రతులు అచ్చు వేయించినారు. he struck out a new rule కొత్త సూత్రమును కనిపెట్టినాడు. the drums * up a march ప్రయాణతంబుర కొట్టినారు. they struck up a new plan కొత్తగా వొక యుక్తి చేసినారు. they struck up a marriage నిమిషములో వొక పెండ్లి చేయించినారు.

To Strike, strīke, *v. n.* కొట్టుట. after the clock *s గంట కొట్టిన తర్వాత. he struck across the fields అడ్డము తొక్కి పొలములో పడిపోయినాడు. the roots of the tree * downwards చెట్టుయొక్క వేళ్ళు అడుక్కుపోతవి. the ship struck and sunk వాడ కొండమీద తగిలి మునిగిపోయినది. all of them struck in with me నా మాట పడి అన్నారు. the road *s through the forest యీ మార్గము అడవిలో పోతున్నది. when the band struck up మేళము వాయించేటప్పుడు.

Strike, strīke, *n. s.* a bushel తూము. or confederation యికను పనిచేసేదిలేదని పనివాండ్లు చేసుకొనే సమయము, సమాఖ్య, కట్టుబాటు.

Striker, *n. s.* కొట్టేవాడు, ఘాతకుడు.

Striking, strīk'ing, *adj.* remarkable, surprising వింతైన, ఆశ్చర్యకరమైన. a * difference మహత్తైన భేదము.

Strikingly, *adv.* surprisingly ఆశ్చర్యముగా, వింతగా, చోద్యముగా, అద్భుతముగా. the price is * high వెల యింత పొడిగినది ఆశ్చర్యముగా వున్నది.

String, string *n.s.* a slender rope దారు, దారము. *s in a mango పీచు. in a tamarind తట్లు. a bow * నారి, అల్లె. the fiddle * పిడీలు యొక్క నరము. a * of beads సరము. a * of flowers పుష్పసరము. a * of stories కథలసరస. this stretched her heart-strings యిది దాని మనసులో గాలముగా నాటినది. his heart *s are breaking వాని గుండెలు పగులుతున్నవి. he is always harping on the same * వాడికి యే వేళా అదేపాట, వాడికి యే వేళా అదే లోకము. the navel * నాభి నాళము. he has two *s to his bow వాడికేమి అది తప్పితే దాని అబ్బగా మరి వొకటి వున్నది, ఆ యుక్తి తప్పితే మరి వొక యుక్తి వున్నది.

To String, string, *v. a.* to prepare a fiddle పిడీలుకు నరాలు వేసుట. to file on a string కూర్చుట, గుచ్చుట. to * pearls ముత్యాలు కూర్చుట he strung several stories together కొన్ని కథలను మాలికగా చేర్చినాడు.

Stringed, stringd, *adj.* తంతులుగల. * instrument పిడీలు మొదలైనది.

Stringency, *n. s.* strictness ఖండితము, దారుణము. from the * of this law యీ చట్టము నిండా ఖండితమైనది గనక, దారుణమైనది గనక.

Stringent, strin'gent, *adj.* దారుణమైన, ఖండితమైన.

Stringently, *adj.* severely క్రూరముగా, దారుణముగా, ఖండితముగా.

Stringhalt, string'hâlt *n. s.* పిచ్చుకకుంటి.

Stringy, *adj.* పీచుగల. a * mango నార మామిడి పండు.

To Strip, strip, *v. a.* to make bare నిర్వాణము చేసుట. they stripped the tree of it's bark ఆ చెట్టుపట్టను వొలిచి వేసినారు. when a storm ✱s the trees గాలికి ఆకులంతా రాలిపోయినప్పుడు. he was stripped to his shirt వాణ్ని గోచితో విడిచి పెట్టినారు. to rob దోచుకొనుట. the thieves stripped him దొంగలు వాణ్ని నిలువు దోపు దోచుకొన్నారు. his creditors stripped him అప్పుల వాండ్లు వాణ్ని గుల్లచేసి విడిచిపెట్టినారు. they stripped him of his goods వాని సొత్తును అపహరించుకొన్నారు.

To Strip, strip, *v. n.* దిగంబరమవుట. దిసమొల అవుట. they stripped and bathed బట్టలు విప్పి వేసి స్నానము చేసినారు.

Strip, strip, *n. s.* a narrow shred పేలిక, ఖండము, తుండు. a ✱ of leather వారు. a ✱ of land గోచివలె వుండే భూమి. he tore the handkerchief into six ✱s రుమాలుగుడ్డను ఆరుపేలికలుగా చించినాడు. a ✱ of paper కాకితపు తునక. ✱s of bamboo వెదురుబద్దలు.

To Stripe, strīpe, *v. a.* గీతలుగీచుట, గీతలువేసుట, పట్టెలువేసుట. he ✱d the wall with red గోడకు యెర్రపట్టెలు వేసినాడు.

Stripe, strīpe, *n. s.* a blow దెబ్బ. as of colour చార.

Striped, *adj.* marked చారలుగల. గీతలువేయబడ్డ. పట్టెలువేసిన. the tiger is ✱ with black పులికి నల్లచారలు వుంటవి.

Stripling, strip'ling, *n. s.* a youth పిల్లకాయ, కుర్రవాడు, చిన్నవాడు.

Stripped, *adj.* దిసమొలగాచేయబడ్డ, గుల్లచేయబడ్డ. కూన్యముచేయబడ్డ. See To Strip.

Stript, See Stripped.

To Strive, strīve, *v. n.* to endeavour యత్నము చేసుట. to struggle పోట్లాడుట. or contend పోరాడుట.

Striving, *n. s.* పోరాటము, మల్లాటము.

Stroke, strōke, *n. s.* a blow దెబ్బ, పెట్టు. the clock is on the ✱ of ten పది గంటలు కొట్టబోతున్నది. a ✱ of the sun యెండగొట్టు, యెండదెబ్బ. a ✱ of rhetoric ఉత్ప్రేక్ష మొదలైన అలంకారము, కవితా చమత్కారము. he put the finishing ✱ to the business యిదివరకు చేసిన దానికంతా శిఖరముపెట్టినట్టుగా దీన్నిన్ని చేసినాడు. he put the finishing ✱ to the business by setting the house on fire ఆ దుర్మార్గములకంతా శిఖరము పెట్టినట్టుగా యింటినిన్ని తగలబెట్టినాడు. యిది అంతా చేసినదిన్ని చాలక యింటిని కూడా తగలబెట్టినాడు. the oars kept an even ✱ పడవను తోసే కోలలు సరిగ్గా పడుతూ వచ్చినవి. they made a great ✱ in trade వాండ్లు వర్తకములో మంచిదెబ్బ కొట్టినారు. వొక అవురు అదిరినారు.

To Stroke, strōke, *v. a.* అవురుట, దువ్వుట.

Stroll, strōll, *n. s.* విహారము. they took a ✱ in the wood అడవిలో మనసువచ్చినట్టు తిరిగినారు.

To Stroll, strōll, *v. n.* to walk idly సోమారిగా తిరుగుట, విహరించుట. he ✱ed into the house అట్లా తిరిగి యింట్లో జొరబడ్డాడు. a strolling beggar వూరు తిరిగే బిచ్చగాడు. strolling players వూళ్ళమీద తిరిగే వేషగాండ్లు.

Stroller, *n. s.* తిరుగుబోతు, దేశదిమ్మరి, వూళ్ళమీద తిరిగే వేషగాడు.

Strong, strong, *adj.* బలమైన, గట్టి, దార్ఢ్యమైన, శక్తిగల, సత్తువగల, వడిగల. a ✱ current వడిగా పారే ప్రవాహము. a man of ✱ constitution దీర్ఘశక్తిగలవాడు. a man of ✱ sight మంచిదృష్టి గలవాడు. a ✱ man బలాఢ్యుడు. a ✱ box, or treasure chest భోషాణము, పెద్దపెట్టె. a ✱ wind బలమైన గాలి, పెద్దగాలి. a ✱ smell అధికవాసన. a ✱ fever మహత్తైన జ్వరము. a ✱ sweat నిండా చెమట. ✱ liquor నిండా మత్తు పుట్టించే సారాయి. ✱ tea, or ✱ coffee నిండా కారమైన తేయాకు, కాఫీ, వీటియొక్క కషాయము. ✱ delusion మటుమాయ. they did it with a strong-hand దాన్ని బలాత్కారముగా చేసినారు. they came a thousand ✱ వెయ్యిమందిగా వచ్చినారు. It smells ✱ వాసనకొట్టుతున్నది. the Bhagavatam takes a ✱ hold of the mind భాగవతము మనోహరమైనది.

Stronghold, *n. s.* a fort దుర్గము, కోట.

Strongly, strong'ly, *adv.* బలముగా, గట్టిగా, నిండా. I am ✱ inclined to go there అక్కడికి పోవలెనని నాకు నిండా యిష్టముగా వున్నది.

Strongwaters, *n. s.* కల్లు సారాయి మొదలైనవి.

Strop, *n. s.* కత్తిని పదునుపెట్టే తోలు.

Strophe, strō'fē, *n. s.* పద్యము, శ్లోకము.

Strove, strōve, *past tense* of the verb To Strive.

To Strow, strō. *v. a.* చల్లుట.

Struck, struck, *past tense* of the verb To Strike. he * me నన్ను కొట్టినాడు. it * me నాకు తోచినది.

Struck, struck, *participle*, (for stricken) కొట్టబడ్డ, తగిలిన. * with astonishment ఆశ్చర్యపడ్డవాడై. fairy * దయ్యము గొట్టిన. he is star * దౌర్భాగ్యుడుగా వున్నాడు. they were panic * and ran away నిర్హేతుకముగా వెఱ్ఱిభయమును పొంది పారిపోయినారు. horror * అఘోరమైన భయమును పొందిన.

Structure, struc'ture, *n. s.* act of building కట్టడము. form, or make ఏర్పాటు, రూపము, క్రమము. I do not understand the * of this sentence యీ వాక్యముయొక్క పొందిక నాకు తెలియలేదు. a house యిల్లు, or body దేహము. the physical * of the Hindus is slight హిందువులు దృఢగాత్రులు కారు.

To Struggle, strug'gle, *v. n.* పోరాడుట, పెనుగులాడుట, గుంజులాడుట, మల్లాడుట, శ్రమపడుట, ప్రయాసపడుట, పాటుబడుట.

Struggle, strug'gle, *n. s.* పోరాటము, పెనుగులాట ప్రయాస, శ్రమ, మల్లాటము. in its *s the horse struck him గుర్రము తన ప్రాణానికై తన్నుకలాడుతూ వుండగా దాని కాలు వాడిమీద తగిలినది.

To Strum, *v. a.* వీణె మీటుట. యిది నీచశబ్దము.

Strumpet, strum'pet, *n. s.* లంజ.

Strumpetocracy, *n. s.* లంజల ప్రభుత్వము. This word occurs in (Dodsley's) Chronicle of the kings of England, edit. 1821. p. 200 regarding Geo. I. "while we are upon the history of the royal * of the English court" యింగ్లీషు సంస్థానములో జరిగిన వేశ్యా ప్రాబల్యమును గురించిన చరిత్రయొక్క ప్రస్తావము వచ్చినది గనక.

Strung, strung. *past* and *participle* of the verb To String.

To Strut, strut, *v. n.* to walk with affected dignity అతిగర్వముగా నడుచుట, అహంకారముగా నడుచుట, నిక్కుతూ నడుచుట. to project పైకి వుబ్బుట.

Strut, strut, *n. s.* pride గర్వము, నిల్గు.

Strutting, *n. s.* గర్వము, నిల్గు.

Strychnos, *n. s.* Nux Vomica ముష్టివిత్తు.

Stub, stub, *n. s.* a thick short stock left when the rest is cut of మోడు మోటు, మొద్దు.

To Stub up, *v. a.* పెళ్ళగించుట, పెరికివేసుట.

Stubble, stub'ble, *n. s.* the stalks of corn left in the field by the reaper దుబ్బు, కోతకోయగా విడిచిన అడుగుదుబ్బు, ఆకు, అలము, చెత్త, చిదుగు. a * field కోతకోసిన పొలము.

Stubborn, stub'born, *adj.* మూర్ఖమైన, మొండియైన. a * soil యెంత పాటుపడ్డా పనికిరాని భూమి.

Stubbornly, stub'born-ly, *adv.* మూర్ఖముగా, మొండిగా.

Stubbornness, *n. s.* మూర్ఖత, మొండితనము.

Stubby, *adj.* short and thick మోడుగా వుండే, మొద్దుగా వుండే.

Stucco, stuc'co, *n. s.* సన్నగార. a stuccoed wall సన్నగారం అడినగోడ.

Stuck, stuck, *past* and *part.* of the verb To Stick. he stood like a * pig మాన్పడ్డాడు, ఆశ్చర్యపడ్డాడు.

Stud, stud, *n. s.* a nail with a large head driven for ornament గుబక, మేకు, గుబ్బమేకు. a * of horses గుర్రములు. he has a large * of horses వాడిదగ్గిర నిండా గుర్రాలు వున్నవి.

To Stud, stud, *v. a.* గుబ్బ మేకులు కొట్టుట. studded with gems రత్నఖచితమైన. heaven is studded with stars ఆకాశము నక్షత్రములచేత అలంకరింపబడి వున్నది. that country is studded with fortresses ఆదేశములో అడుగుకు వొక కోట వున్నది. his face was studded with pimples వాడి ముఖమంతా మొటిమలుగా వుండినది.

Student, stū'dent, *n. s.* విద్యార్థి, చదువుకొనేవాడు a hard * నిండా చదివేవాడు.

Studied, stud'ed, *adj.* learned; versed in any study అభ్యసించబడ్డ, నేర్చుకోబడ్డ. having any particular inclination ఆలోచనపూర్వకమైన, ఆలోచితమైన. a * insult కావలెనని చేసిన అమర్యాద. a * neglect కావలెనని చేసిన ఉపేక్ష.

Studiedly, *adv.* ఆలోచనపూర్వకముగా, ఆలోచనమీద.

Studious, stū'd'yus, *adj.* given to learning శ్రద్ధైన, విద్యాసక్తిగల, ఆసక్తిగల. careful జాగ్రతగల. they were * to please him అతన్ని సంతోష

పెట్టడముతో వాండ్లు శ్రద్ధులుగా వుండినారు.

Studiously, stŭd'yus-ly, *adv.* శ్రద్ధగా, ఆసక్తిగా, విద్యలో ఆసక్తిగలవాడుగా, జాగ్రత్తగా. he * said this to please them వాండ్లను సంతోష పెట్టడమునకై దీన్ని కావలెనని చెప్పినాడు. he * avoided me వాడు కావలెనని నావద్దికి రాకుండా వుండినాడు.

Studiousness, *n. s.* addiction to study విద్యాసక్తి శ్రద్ధ, ఆసక్తి.

Study, stud'y, *n. s.* application to learning విద్యాసక్తి, ఆసక్తి. a chamber for reading చదువుకొనే యిల్లు. he was then in a brown * అప్పుడు పరధ్యానముగా వుండినాడు. to please her child is her one * బిడ్డను సంతోష పెట్టడము వొకటే దానికి వుండే ధ్యానము. (in painting) a sketch చిత్రమును ముందరతూలుగా వ్రాసుకోవడము. (In painter's cant,) a fine instance, a noble pattern చిత్రగాండ్ల పరిభాషలో దివ్యమైన మాదిరి. The oak before my window is a perfect * (Hazlitt.) మా కిటికీవద్ద వుండే వొక చెట్టు దివ్యమైనది, అది అవశ్యం చూడతగ్గది.

To Study, stud'y, *v. a.* to apply the mind to, to consider attentively ఆలోచించుట, విచారించుట. the dog studied the man's face వాని భావమెట్టిదో అని కుక్క వాడి ముఖాన్ని పూరికె చూచినది. she studied the picture a long time ఆ పటాన్ని కానా పేపు గురుతుగా చూచినది, ఆ పటాన్ని అనికగా చూచినది. they * his wishes ఆయన యిష్టమునే విచారిస్తారు. to learn by application చదువుట, అభ్యసించుట, నేర్చుకొనుట. he studied English for two years రెండు యేండ్లు ఇంగ్లీషు చదివినాడు.

Stuff, stuff, *n. s.* వస్తువు, పదార్థము. ద్రవ్యము. సామగ్రి. of what * is this made? యిది దేనితో చేసినది, యిది దేనితో చేసినది. this wood looks well, but the * is gone యిది చూపుకు బాగా వున్నది గాని సారము చచ్చిన కొయ్య. good * ఔషధము. in carpenter's cant * means wood వడ్లవాండ్ల భాషలో కొయ్య, చెక్క. wretched * తుక్కాముక్క. a pack of *, or nonsense పిచ్చి కూతలు. what * ! యేమిపిచ్చి. * ! వెర్రికూత. household * యింటి సామగ్రి. kitchen * వంటకు కావలసిన సామగ్రి. garden * కూరగాయలు. doctor's * మందు, ఔషధములు. lawyer's * లాయరులు చెప్పే వెర్రికూతలు. a kind of cloth వస్త్రవిశేషము. costly *s వెలపొడుగు బట్టలు. woollen * కంబళి, సగలాతు మొదలైనవి. silk *s పట్టుగుడ్డలు. gold or silver *s తగిడి సాదరా మొదలైనవి. bread *s గోధుములు మొదలైనవి.

To Stuff, stuff, *v. a.* to fill నించుట. నింపుట, కూరుట. he *ed twelve handkerchiefs into his pocket తన జేబిలో పన్నెండు రుమాలగుడ్డలను కూరి పెట్టినాడు. the monkey *ed his mouth with rice కోతి నోట్లో బియ్యమును కూరుకొన్నది. he *ed his handkerchief into his mouth to conceal his laughter నవ్వును అణుచుకోవడమునకై నోట్లో రుమాలగుడ్డను కూరుకొన్నాడు. she *ed the pillow with cotton ఆ తలగడలో పత్తిని అదిమినది, కూరినది. he *ed himself కడుపునిండా మెక్కినాడు. if a sick man *s himself how can he live? రోగిగా వుండేవాడు అధికతిండి తింటే యెట్లా బ్రతుకును. she *s her child అది బిడ్డకు అధికతిండి పెట్టుతున్నది. he shot the birds and *ed them పక్షులను తుపాకితో కాల్చి వాటిపొట్టలో వుండే దాన్ని తీసివేసి బొచ్చుతో లేక దూదితో నించినాడు. the channel was *ed with sand ఆ కాలవలో యిసుక కూరుకొన్నది.

To Stuff, stuff, *v. n.* to eat gluttonously అధికముగా తినుట, ముక్కుమోయ తినుట, వెక్కసమయ్యేటట్టుగా తినుట.

Stuffing, stuff'ing, *n. s.* that by which any thing is filled కూరేటిది, నించబడేటిది. eating gluttonously అధికముగా తినడము. * brings on disease అధికతిండిచేత రోగము వస్తున్నది.

Stultification, *n. s.* the act of making him a fool పిచ్చివాణ్ని చేయడము, వ్యర్థముచేయడము. this is a complete * of the rule దీనివల్ల ఆ సూత్రము వ్యర్థమైపోయినది.

Stultified, *adj.* made a fool of వెర్రివాణ్నిగా చేయబడ్డ, వ్యర్థముచేయబడ్డ. the rule is completely * by this order యీ ఆజ్ఞవల్ల ఆ సూత్రము పిచ్చి అయిపోయినది.

To Stultify, *v.a.* to make him a fool వెర్రివాణ్నిగా చేసుట. వ్యర్థముచేసుట. such treachery would * the proceedings of Government యిటువంటి ద్రోహామువల్ల గౌనరుమెంటువారి ఆలోచన నిర

ర్ఖకమైపోను. you have stultified yourself in the business యీ పనిలో గడ్డితిన్నావు.

To Stumble, stum'ble, *v. n.* తడబడుట, తప్పుట, పొరబడుట, this horse *s యీ గుర్రము కాలు జారిపడుతున్నది. I *d and nearly fell కాలుజారి పడక తప్పినాను. he *s in speaking మాట్లాడడ ములో వాడికి నోరు తడబడుతున్నది. I *d upon this passage in the poem ఆ కావ్యములో యీ శ్లోకము అడ్డము వచ్చినది. I *d upon him in the road దారిలో వాడు నాకు అడ్డపడ్డాడు, యెదురు పడ్డాడు. in this town you * on Europeans at every step యీ వూరిలో అడుగడుగుకు యూరోపు దేశస్థులు యెదురుపడుతారు.

Stumble, stum'ble, *n. s.* కాలుజారడము, తడబడ డము. he made a * వాడికి కాలుజారినది.

Stumbling, *adj.* కాలుజారే. a * horse కాలుజారిపడే గుర్రము.

Stumbling block, *n. s.* ఇబ్బంది, సంకటము, అడ్డము. he wished to buy the house, but the price was a great * వాడికి ఆ యింటిని కొనవలెనని వుండినదిగాని దాని వెల వొక యిబ్బందిగా వుండెను. every word in this story is a * to him యీ కథలో ప్రతి శబ్దమున్ను వాడికి సంకటముగా వుండి నది.

Stump, stump, *n. s.* మోడు. the * of a tree చెట్టు యొక్క అడుగు మొద్దు. the * of a hand కోసి వేయగా మిగిలిన చెయ్యి. * of a tooth విరిగి ముక్కగా వుండే పల్లు. *s of corn కోతకోయగా మిగిలిన అడుగు ముక్కలు.

Stumpy, stum'py, *adj.* short and thick మోడుగా వుండే, గిడ్డగావుండే పొట్టిగావుండే. a * figure పొట్టి మనిషి.

To Stun, stun *v. a.* దిమ్ముపట్టేటట్టుచేసుట. the blow stunned him ఆ దెబ్బచేత వాడి తల దిమ్ముపట్టినది. the stench stunned him ఆ కంపు వాడి ప్రాణానికి వచ్చినది.

Stung, stung, *past* and *participle* of the verb To Sting కుట్టిన, పొడిచిన. * with shame అవ మానముచేత రోషము వచ్చి. his pride was * అహంకారముచేత వాడికి నిండా రోషము వచ్చినది.

Stunk, stungk, *past* and *participle* of the verb To Stink.

Stunned, *adj.* దిమ్ముపట్టిన. he was * by the sound ఆ ధ్వనిని విని మూర్ఛపడ్డాడు, యెటూ తోచక వుండి నాడు.

Stunning, *adj.* దిమ్ముపట్టేటట్టుచేసే, మూర్ఛరేటట్టు చేసే, అఘోరించచేసే. * intelligence అఘోరమైన సమాచారము.

Stunningly, *adv.* దిమ్ముపట్టేటట్టుగా, మూర్ఛరచే టట్టుగా, అఘోరించచేసేటట్టుగా.

To Stunt, stunt, *v. a.* గిటకపారేటట్టు చేసుట, పెరగ నియ్యకుండా చేసుట.

Stunted, *adj.* గిటకపారిన, పెరగక మోడుపారిన.

Stupefaction, stū-pē-fac'shon, *n. s.* insensibility; dulness మూర్ఛ, సొక్కు, మైకము. from the * caused by the blow ఆ దెబ్బచేత కలిగినదిమ్ము వల్ల. the * caused by smoking చుట్టపట్టడము వల్ల కలిగిన మైకము. the * of grief వ్యసనము చేత సొక్కు తెలియకపోవడము.

Stupendous, stū-pen'dus, *adj.* wonderful ఆశ్చ ర్యకరమైన, బ్రహ్మాండమైన.

Stupid, stū'pid, *adj.* మూఢుడైన, అవివేకియైన, మందమతియైన, బుద్ధిహీనుడైన, తెలివిమాలిన.

Stupidity, stū-pid'i-ty, *n. s.* అవ్యక్తత, బుద్ధి మాంద్యము, జడత్వము.

Stupidly, *adv.* తెలివిమాలి, అవ్యక్తముగా, అవివేకియై. I * believed him నేను పిచ్చిపట్టి వాణ్ని నమ్మి నాను.

Stupified, *adj.* తెలివితప్పిన, స్మారకముతప్పిన, సొక్కిన, సోమపోయిన.

To Stupify, stū'pi-fy, *v. a* తెలివితప్పించుట, స్మార కము తప్పేటట్టుచేసుట.

Stupor, stū'por, *n. s.* మైకము, విస్మృతి, భ్రమ, సొక్కు. on hearing this news he remained in a state of * all day యీ సమాచారము విని నా దంతా పిచ్చిపట్టినట్టుగా వుండినాడు.

Sturdily, *adv.* బలిష్ఠముగా, దార్ఢ్యముగా.

Sturdy, stur'dy, *adj.* strong; forcible బలిష్ఠమైన, మోటైన. a * boy బలిష్ఠుడైన పిల్లకాయ. a * rogue నిండా బలిష్ఠుడైన దొంగ.

Sturgeon, stur'jun, *n. s* a sea fish ఒక సముద్రపు పెద్దచేప.

To Stutter, stut'tėr, *v. n.* నత్తిగా మాట్లాడుట.

Stuttering, *n. s.* నత్తి.

Sty, sty, *n. s.* పందులగూడు. a dirty place రోతగా వుండే స్థలము. on the eye-lid కంటిరెప్పమీద

తేతేశాయ, పులిపులి.

Stygian, styG'yan, *adj*. hellish; infernal నరక సంబంధమైన.

Style, stÿle, *n. s.* manner of writing with regard to language ధోరణి, పాకము, ఫణితి. * of dress వుడుపుయొక్క మాదిరి, రీతి. mode, way రీతి, విధము. he lived in noble * మహారాజులాగు వుండినాడు. people of * బంధుగాండ్లు. a flowery * కదళీపాకము. a crabbed * నారికేళపాకము. an easy * ద్రాక్షాపాకము. the middle of a flower పుష్పముయొక్క నడిమిదిమ్మె. a * to write with గంటము, తేఖని. appellation, title పై విలాసము వ్రాతేపైఖరి. I know his name, but I do not know his * వాడి పేరు నాకు తెలుసునుగాని వాడికి పై విలాసము వ్రాతేరీతి నాకు తెలియదు. O. S. అనగా old style. N. S. అనగా new style ఇది తిథులు కట్టడమును గురించినమాట. Old style is still used in Russia and accordingly they sometimes write dates in this manner $\frac{17}{29}$ August .. or 17-29 August... ...$\frac{21\ Aug.}{2\ Sept.}$...$\frac{23\ Aug.}{4\ Sept.}$ 1808; here the latest date is English *new* style.

To Style, stÿle, *v. a.* పేరుపెట్టుట. they *d him minister, but he is not such in reality వాడికి మంత్రియని పేరుపెట్టినది మాత్రమేగాని వాడు నిజముగా మంత్రి కాడు.

Styled, *adj*. పేరుపెట్టబడ్డ, పేరుగల. this is * an army దీనికి దండు అని వొక పేరట. he is * their family priest వాడు వాండ్లకు పురోహితుడనే పేరు మాత్రము వున్నది.

Stylish, *adj*. fine, grand ఐంభముగా వుండే. a * house దివ్యముగా వుండే యిల్లు.

Stylishly, *adv*. ఐంభముగా, దివ్యముగా.

Stylishness, *n. s.* డంబము.

Styptick, *adj*. astringent ఒగురుగా వుండే. the juice of betel nut is * తాంబూల రసము వొగురుగా వుంటున్నది.

Styx, *n. s.* వైతరిణీనది.

Suavity, *n. s.* gentleness నరసత, మర్యాద, శాంతము, మంచితనము. తిన్ననితనము. from the * of her manners దాని నన్మరియాదవల్ల. he received me with much * నన్ను నిండా నన్మరియాదగా గైకొన్నాడు.

Sub, in composition అనగా కింది. * assistant రెండోపనివాడు.

Subaltern, sub'al-tern, *n. s.* రెండో వుద్యోగస్థుడు.

To Subdivide, sub-di-vīde, *v. a.* భాగమును భాగించుట.

Subdivision, *n. s.* భాగములో భాగములు యేర్పరచడము

To Subdue, sub-dūe', *v. a.* జయించుట, గెలుచుట, అణచివేసుట.

Subdued, *adj*. జయించబడ్డ, అణచివేయబడ్డ. they were * వాండ్లు వోడిరి. a * voice దీనస్వరము. a * tint నిస్తేజస్కమైన వర్ణము.

Subduer, *n. s.* జయించినవాడు. the * of Mura మురారి.

To Subject, sub-ject', *v. a.* to put under చేతికింద వుంచుట. లోపరచుట. he *ed the account to trial యీ లెక్కను విమర్శించినాడు. he *ed the gold to fire ఆ బంగారును నిప్పులో పెట్టినాడు.

Subject, sub'ject, *adj*. చేతికిందవుండే, లోబడ్డ, స్వాధీనమైన. they were * to him వాని చేతికింద వుండినారు, వానికి లోబడి యుండినారు. man is * to disease మనుష్యులు రోగమునకు పాత్రులై వున్నారు, మనుష్యులకు రోగమువచ్చేదేను. fortune is * to changes ఐశ్వర్యము అస్థిరమైనది. wood is * to corruption కొయ్యకు పుచ్చిపోవచ్చేదేను. all men are * to error భ్రమ అందరికీ కలదు. a verb is * to change క్రియకు నానా రూపములు కలవు.

Subject, sub'ject, *n. s.* a thing పదార్థము. That on which any operation, either mental or material is performed విషయము, ప్రమేయము, సంగతి. on this * యీవిషయమును గురించి, యిందున గురించి. on that * ఆ విషయమును గురించి, అందున గురించి. this war was the * of the poem ఆ కావ్యములో చెప్పిన ప్రమేయము యీ యుద్ధము. the body is the * of medicine వైద్యమునకు దేహమే విషయము. they are *s for wrath, not for mercy వీండ్లు నిగ్రహమునకు పాత్రులేగాని అనుగ్రహమునకు పాత్రులు కారు. one who is under the dominion of another కాపు. the king ruled his *s well రాజు ప్రజలను బాగా యేలినాడు. this may be fitting for a king, but it is not fitting for a * యిది రాజుకు తగును

గాని సామాన్యులకు తగదు. he lives more like a king than a * వాడు లోకులవలె వుండకుండా రాజువలె వున్నాడు. he is a hardened * వీడు విరవనగొయ్య. in surgeon's cant, a corpse వైద్యుల పరిభాషలో పీనుగ. the doctor is glad of a * వైద్యుడిచేత పోకడు తగులుకుంటే వాడికి వుల్లాసము, వైద్యుడిచేత పోక శవము చిక్కుకుంటే వాడికి వుత్సాహము. in the hospital there are two hundred *s యీ ఆశిపత్రిలో యిన్నూరు మంది రోగులు వున్నారు of a verb, the agent కర్త.

Subjection, sub-jec'shon, *n.s.* లోకువ, లోబడడము, లొంగడము. they live in * to him వానికి లోబడి వున్నారు. he held them in * వాండ్లను తనచేతి కింద పెట్టుకొని వుండినాడు. they were held in * వానికి అడిగి వుండినారు. before the * of his enemies శత్రువులు వానికి లోబడక మునుపు.

Subjective, sub-ject'ive, *adj.* విశేష మైన.

To Subjoin, sub-jôin', *v. a.* చేర్చుట, జంటించుట. he wrote a letter to which he *ed an account పోక జాబు వ్రాసి దానితోకూడా పోక లెక్కను జంటించినాడు. I * their declaration వాండ్లు చెప్పిన మాటలను యీ కింద వ్రాస్తున్నాను. the subjoined account యీ కింద వ్రాసిన లెక్క.

Sub judice, *adv.* before the judge; not decided విచారణలో వుండగా. while the matter is still * ఆ సంగతి యింకా విచారణలో వుండగా.

To Subjugate, sub'jŭ-gāte, *v.a.* to conquer జయించుట, గెలుచుట, స్వాధీనము చేసుకొనుట.

Subjugation, sub-jŭ-gā'shon, *n. s.* జయించడము, స్వాధీనము చేసుకోవడము.

Subjunctive mood, *n. s.* చేదర్థకప్రయోగము, సంశయార్థకప్రయోగము. he opened the door that they might enter వాండ్లు పోవడమునకై తలుపు తెరిచినాడు.

Sublapsarian, *n. s.* కలియుగ సంబంధమైనవాడు.

To Sublimate, sub'li-māte, *v. a.* to raise by the force of chemical fire కాల్చుట, పుటము వేసుట, భస్మముచేసుట. he *d the mercury రసమును భస్మము చేసినాడు.

Sublimate, sub'li-māte, *n. s.* పుటము వేయబడ్డది భస్మము, మహౌషధము. corrosive * రసకర్పూరము.

Sublime, sub-līme', *adj.* ఘనమైన, మహత్తైన. a * river మహానది. a verse నిండా వుత్ప్రేక్షలు గల శ్లోకము. this is a * evidence of the truth అది యథార్థమును గురించి నిండా ఘనమైన సాక్ష్యము. the * Porte, that is, the Court of the emperor of Constantinople కాన్‌స్టాంటునోపిల్ రాజసభ. "Longinus uses το ὕψος and τα ὕψη (for the sake of variety) for supernatural, great, noble, grand, wondrous, deep, &c. &c." (Pearce on Longin) మహనీయమైన.

To Sublime, sub·līme', *v. a.* భస్మము చేసుట, నున్నము చేసుట.

Sublimely, sub-līme'ly, *adv.* గొప్పగా, ఘనముగా.

Sublimity, sub-lim'i-ty, *n. s.* excellence మహత్త్వము, ఘనత. from the * of this verse యిది అతి ఘనమైన శ్లోకము గనక.

Sublunar, Sublunary, sub'lŭ-nar-y, *adj.* earthly ఐహికమైన, భూలోక సంబంధమైన.

Submarine, sub-ma-rēne', *adj.* సముద్రములో వుండే. * fire బడబానలము.

Submerged, *adj.* మునిగిపోయిన.

Submersion, sub-mer'shon, *n s.* state of being drowned మునిగి వుండడము.

To Subminister, *v. a.* to supply; to afford ఒదుగుట, ఉపచరించుట, సహాయము చేసుట.

Submiss, sub-miss', *adj.* humble దీనమైన.

Submission, sub-mish'on, *n. s.* obedience నమ్రత, వినయము, విధేయత, అణుకువ.

Submissive, sub-miss'ive, *adj.* humble నమ్రతగల, అణుకువగల, వినయముగల.

Submissively, sub-miss'ive-ly, *adv.* వినయపూర్వకముగా.

Submissiveness, *n. s.* humility వినయము, నమ్రత, విధేయత.

To Submit, sub-mit', *v. a.* అప్పగించిపెట్టుట. they submitted the gold to fire బంగారును నిప్పులో పెట్టినారు. I * it to you whether this can be right యిది న్యాయమో అన్యాయమో మీరే చెప్పండి. I have the honour to * the accounts లెక్కలను తమ సముఖానికి పంపించి వున్నాను.

To Submit, sub-mit', *v. n.* లోబడుట, లొంగుట. I must * నేను పడవలసినదేను, నేను లోబడవలసినదేను. they would not * to this వాండ్లు యిందుకు వొప్పలేదు. before his enemies submit-

ted to him శత్రువులు వాడికి లోబడకముందు.

Subordinate, sub-ôr'di-nâte, *adj.* చేరికింది. you are joined in * co-operation with us మీరుమా చేరికిందివారుగా వున్నారు. * authorities అతని చేరికింది అధికారస్థులు. a * farmer లోపాయకారి.

Subordinates, *n. s. plu.* చేరికిందివాండ్లు.

Subordination, sub-or-di-nā'shon, *n. s* the state of being inferior to another చేరికింద వుండడము, లోకువై వుండడము. in this school there is no * యీ పల్లెకూటములో పిల్లకాయలు అణిగి వుండ డములేదు. what can an army do without * ? వాకడు చెప్పినట్టు పదిమంది విననిదండువల్ల యేమి ప్రయోజనము, ఆజ్ఞ ప్రాజ్ఞ లేనిదండువల్ల యేమి ప్రయోజనము. I will teach them * వాండ్లను అణిగి వుండేటట్టు చేస్తాను.

To Suborn, sub-ôrn', *v. a.* to procure such a false oath as constitutes perjury తప్పుసాక్షి చెప్పడమునకై మనుష్యులను సంపాదించుట. he *ed three witnesses తప్పుసాక్షి చెప్పడమునకై ముగ్గురిని పిలుచుకొని వచ్చినాడు.

Subornation, *n. s.* of perjury తప్పుసాక్షి చెప్పడము నకై మనుష్యులను సంపాదించడము.

Suborned, *adj.* తప్పుసాక్షి చెప్పడమునకై కుదర్చబడ్డ. a * witness తప్పుసాక్ష్యము చెప్పడమునకై తీసుక రాబడ్డసాక్షి.

Suborner, *n. s.* one that procures a bad action to be done దుష్కార్యమును చేయించేవాడు. a * of perjury తప్పుసాక్షి చెప్పించినవాడు.

Subpœna, sub-pē'na, *n. s.* a writ commanding attendance in a court, under a penalty సాక్షి సమ్మనుకు హాజరుకాకుంటే యింతమాత్రం అపరాధ మని విధించబడ్డ సాక్షిసమ్మను.

To Subpœna, sub-pē'na, *v. a.* to serve with a subpœna సాక్షిసమ్మను యిచ్చుట.

Subpœnaed, *adj.* సాక్షి సమ్మను యివ్వబడ్డ. the witnesses who were * సాక్షి సమ్మను యివ్వబడ్డ సాక్షులు.

To Subscribe, sub-scrîbe', *v. a.* to sign చేవ్రాలు చేసుట, వ్రాలుపెట్టుట. they *d the paper ఆ కాకితములో చేవ్రాలు చేసినారు. he *d his name తనవ్రాలు పెట్టినాడు. I do not * to his opinion వాడి అభిప్రాయమును నేను అంగీకరించను. to contribute money చందా వేసుకొని రూకలు యిచ్చుట, చందాపట్టీలో చేవ్రాలు చేసుట. each of them *d ten rupees for this business యీ పనికై తలా పది రూపాయీలు యిచ్చేటట్టు చేవ్రాలు చేసినారు, తలా పది రూపాయీలు యిచ్చినారు. a subscribing witness చేవ్రాలు చేసినందుకు సాక్షి.

Subscribed, *adj.* చేవ్రాలుచేయబడ్డ, వ్రాలుపెట్టబడ్డ. a letter * with his name అతని వ్రాలుగల జాబు. in Greek spelling a letter (as iota) *, is, a letter which is written under another letter కింది అక్షరము, ఒత్తక్షరము.

Subscriber, *n.s.* he who writes his name చేవ్రాలు చేసినవాడు, వ్రాలుపెట్టినవాడు. he who gives money చందా రూకలు యిచ్చేవాడు.

Subscription, sub-scrip'shon, *n. s.* writing his name underneath కింద చేవ్రాలు చేయడము. confession, consent ఒప్పుకోవడము, సమ్మతించడము. contribution పంచివేత, విరాళము.

Subsequent, sub'sē-qûent, *adj.* next, following తర్వాతి, అటుపిమ్మటి, ఇటీవలి. in the * ten years అటుతర్వాత పదియేండ్లలో. his * acts వాడు యిటీవల చేసిన పనులు.

Subsequently, sub'sē-qûent-ly, *adv.* afterwards అటుతర్వాత, ఆ పిమ్మట.

Subservience, *n. s.* assistance, helping సహాయము.

Subservient, sub-ser'vi-ent, *adj.* సహాయమైన, ఉపయోగమైన. music is * to dancing ఆటకు మేళముతోడు. grammar is * to legal studies న్యాయశాస్త్రమునకు వ్యాకరణము సహాయముగా వుంటున్నది.

To Subside, subs-side', *v. n.* అణుగుట, అణిగి పోవుట, తీసిపోవుట, ఉపశమించుట. after the river *d యేట్లో నీళ్ళు తీసిపోయిన తర్వాత. when the tumult *ed ఆ అల్లరి అణిగిన తర్వాత. when the fever *ed జ్వరము తీసిపోయిన తర్వాత.

Subsidiary, sub-sid'ya-ry, *adj.* helping, assisting సహాయముగా వుండే. the * force ఉపబలముగా వుండే దండు. the streams which are * to the Godaveri గోదావరిలో కలిసే యేళ్ళు.

Subsidy, sub'si-dy, *n. s.* an assistance in money or in troops సహాయముగా యిచ్చే రూకలు, సహాయముగా యిచ్చే దండు.

To Subsist, sub-sist', *v. n.* to live జీవించుట, జీవనము చేసుట, బ్రతుకుట. how am I to *? నేను

యెట్లా బ్రతికేది, నేను యెట్లా జీవించేది. they * upon rice వాండ్లకు బియ్యము ఆహారము they *.upon alms వాండ్లు బిచ్చమెత్తుకొని జీవిస్తున్నారు. బిచ్చమెత్తి కాలక్షేపము చేసుకొంటున్నారు.

To Subsist, sub-sist, *v. a.* to support కాపాడుట, సంరక్షించుట, పోషించుట. he *ed his army for five years అయిదేండ్లదాకా తన దండుకు కూటికి యిచ్చి నడిపించినాడు. I cannot * my family there అక్కడ నా సంసారాన్ని కాపాడుకోలేను.

Subsistence, sub-sist'ence, *n. s.* means of supporting life జీవనము, జీవనోపాయము, గ్రాసము. their sole * was bread వాండ్లు కేవలము రొట్టె తిని వుండినారు. they were in want of * గ్రాసమునకు లేకుండా వుండినారు. means of * బ్రతుకు తెరువు. real being ఉండడము, ఉనికి. there is no * in this cloth యిందులో దార్ఢ్యము లేదు. they say that all beings have their * in God. సమస్త జంతువులున్ను యీశ్వరునియందు వున్నవని అంటారు. a * in the Trinity మూడు మూర్తులలో వొకటి.

Subsistent, sub-sist'ent, or Subsisting, *adj.* having real being వుండే. కలిగి వుండే.

Substance, sub'stance, *n. s.* being సత్తు. there is no * in his reasoning వాడు చెప్పేన్యాయములో సారము లేదు. something existing వస్తువు, పదార్థము. the essential part సారాంశము. he told me the * of the story, but not the details ఆ సంగతి యొక్క సారాంశమును చెప్పినాడు గాని వివరమును చెప్పలేదు. the sum and * of the matter is this ఆ సంగతియొక్క సారాంశము యేమంటే. wealth ఐశ్వర్యము. a man of * భాగ్యవంతుడు. vegetable * వృక్ష సంబంధమైన వస్తువులు. metallic * లోహములు. animal * జీవ సంబంధమైనది. అనగా మాంసము, చర్మము, యెముకలు మొదలైనవి. Indian rubber is a vegetable *, but in this country people suppose it is an animal * రబ్బరు చెట్టున పుట్టినది అయితే యీ దేశస్థులు జంతు సంబంధమైనదని అనుకొన్నారు.

Substantial, sub-stan'shal, *adj.* real; actually existing ఉండే, వాస్తవ్యమైన. there is no * reason for this దీనికి వాస్తవ్యమైన హేతువులేదు. glass may look like diamond, but there is a * difference తరువుచూపుకు రవవలె వున్నప్పటికిన్ని అది వేరే వస్తువు, యిది వేరే వస్తువు. solid, strong బలమైన, దృఢమైన, గట్టి. he has eaten nothing * for this week యీ వారందినాలుగా వట్టిధారకమే గాని సత్తువగల ఆహారము వాడు తినలేదు. a * house దృఢమైన యిల్లు. గట్టికట్టడముగా వుండే యిల్లు. bodily, corporeal మూర్తిమత్తైన. a * man భాగ్యవంతుడు.

Substantially, *adv.* strongly దృఢముగా, గట్టిగా. the house is * built ఆ యిల్లు దృఢముగా కట్టబడి వున్నది. in point of fact తత్వతః, ప్రస్తుతః నిజముగా. this statement is * correct యీ చెప్పిన సంగతి కానామట్టుకు సుబద్ధముగా వున్నది. these two accounts are * one యీ రెండు లెక్కలు తత్వతః వొకటే.

Substantials, *n. s.* (in Logic) principal parts ముఖ్యాంశములు, సారాంశములు.

To Substantiate, sub-stan'shi-āte, *v. a.* to prove నిరూపించుట, నిజపరచుట.

Substantiated *adj.* నిరూపించబడ్డ.

Substantiation, *n. s.* proving నిరూపించడము, నిజపరచడము.

Substative, sub'stan-tive, *n. s.* in grammar నామవాచకపదము.

Substantive, sub'stan-tive, *adj.* actual strong, దృఢమైన, దారుఢ్యముగల, గట్టి

To Substitute, sub'sti-tūte, *v. a* to put in the place of another బదులుగా పెట్టుట, ప్రత్యామ్నాయముగా వుంచుట. they *d him for me నాకు బదులుగా వాణ్ని పెట్టినారు, నాకు ప్రత్యామ్నాయముగా వాణ్ని పెట్టినారు. he *d lead for silver వెండికి బదులుగా సీసము వోశినాడు.

Substitute, sub'sti-tūte, *n. s.* ఒకనికి బదులుగా వుండేవాడు. వొకనికి ప్రత్యామ్నాయముగా పెట్టుకోబడ్డవాడు. I went there as his * వాడికి బదులుగా నేను అక్కడికి పోయినాను వానిమారు నేను పోయినాను.

Substituted, *adj.* బదులుగా పెట్టుకోబడ్డ. ప్రత్యామ్నాయముగా పెట్టుకోబడ్డ.

Substitution, *n. s.* బదులుగా వుండడము, ప్రత్యామ్నాయముగా పెట్టడము. the * of his brother is not sufficient వాడికి బదులుగా వాడి అన్న వుండడము పనికిరాదు.

To Substract, sub-stract', *v. a.* to take away part from the whole కొంత తీసి వేసుట, కోసివేసుట. if you * ten from a hundred it leaves ninety నూటిలో పది కోసివేస్తే తొంభై వుంటున్నది. he *ed one paper out of the bundle ఆ కట్టలో వొక కాకితము పెరుక్కొన్నాడు.

Substracted, *adj.* తీసుకోబడ్డ, కోసివేయబడ్డ. the sum * from the hundred was ten నూటిలో కోసివేసినది పది.

Substraction, sub-strac'shon, *n. s.* లెక్కలలో కోసివేయడము, తీసివేయడము, హరణము, భాగారము after the * of this letter యీ కాకితమును అపహరించిన తర్వాత.

Substratum, *n. s.* that which lies underneath అడుగున వుండేటిది, అడుగుకట్టు, అడుగుమట్టు. the * was rock అడుగుకట్టు చట్టుగా వుండినది.

To Substend, sub-tend', *v. a.* to be opposite ఎదురుగా వుండుట.

Subter, (Latin) in composition, signifies *under* కింది.

Subterfuge, sub'ter-fûge, *n. s.* an excuse సాకు.

Subterranean, Subterraneous, sub-ter-rān'yus, *adj.* under the surface of the earth భూమికింది. భూమిలోగా వుండే. a subterraneous passage సురంగము. a subterraneous river అంతర్వాహినిగా వుండే యేరు. a subterraneous chamber నేలమాళిగ. a subterraneous granary పాతర.

Subtile, sub'tile, *adj.* thin; not gross అతి సూక్ష్మమైన, అణుస్వరూపమైన. æther is * ఆకాశము సూక్ష్మవస్తువు a * distinction అతి సూక్ష్మమైన భేదము. cunning కపటమైన. a * man కుత్సితుడు

Subtility, *n. s.* thinness; fineness సూక్ష్మత, సౌక్ష్మ్యము. craftiness కాపట్యము. from the * of æther ఆకాశము సూక్ష్మపదార్థము గనక. from this distinction యీ భేదము అతి సూక్ష్మమైనది గనక.

Subtilization, *n. s.* సూక్ష్మము చేయడము. పొడి చేయడము. పుటము చేయడము.

To Subtilize, *v. a.* to make thin సూక్ష్మము చేసుట, పొడి చేసుట. to refine పుటము వేసుట.

Subtilized, *adj.* సూక్ష్మము చేయబడ్డ, పొడి చేయబడ్డ పుటము వేయబడ్డ.

Subtility, sub'til-ty, *n. s.* thinness, fineness సూక్ష్మత, తంత్రము. from the * of the spider's thread సాలెపురుగు నూలు అతి సూక్ష్మమైనందువల్ల.

Subtle, sutle, *adj.* sly; cunning కపటమైన తంత్రముగల. nice, thin అతి సూక్ష్మమైన, నిండా సన్నని. the spider's thread is very * సాలెపురుగు నూలు అతి సూక్ష్మమైనది.

Subtlety, sutle'ty, *n. s.* See Subtility.

To Subtract, sub-tract', *v. a.* కోసివేసుట, తీసివేసుట, భాగారించుట. if you * ten from a hundred ninety remain నూటిలో పది కోసివేస్తే తొంభై వుంటున్నది.

Subtracted, *adj.* కోసివేయబడ్డ, భాగారించబడ్డ.

Subtraction, sub-trac'shon, *n. s.* భాగారము.

Suburb, *n. s.* పేట, శాఖానగరము. the town is small, but the * is large పట్టణము చిన్నదే గాని దాని చుట్టూ వుండే పేటలు పెద్దవి. he lives in the * పట్టణము బైటిపేటలో వున్నాడు.

Suburban, *adj.* inhabiting the suburb పేటలో కాపురము వుండే, వూరి సమీపములో వుండే.

Subversion, sub-ver'shon, *n. s.* ruin నాశనము, హాని. చెరుపు.

Subversive, sub-ver'sive, *adj.* చెరుపైన, హానికరమైన. this war is * of trade యీ యుద్ధము వర్తకానికి చెరుపుగా వున్నది.

To Subvert, sub-vert, *v. a.* చెరుపుట, నాశనము చేసుట.

Subverted, *adj.* చెడిన, చెరపబడ్డ, నాశనము చేయబడ్డ.

Succedaneous, suc-cē-dān'yus, *adj.* supplying the place of something else బదులుగా వుండే, ప్రత్యామ్నాయముగా వుండే. secondary, not principal ఎదగారుగా వుండే, అంతలమందు కలిగిన.

Succedaneum, suc-cē-dān'yum, *n. s.* ప్రత్యామ్నాయముగా పెట్టుకోబడ్డది, బదులుగా వుంచుకోబడ్డది. this shell is a perfect * for a razor యీ గుల్ల మంగలకత్తికి బదులుగా పెట్టుకోబడ్డది.

To Succeed, suc-cēēd', *v. n.* to obtain one's wish సిద్ధించుట, అనుకూలించుట, నెరవేరుట. I have *ed నా యత్నము సిద్ధించినది. he *ed in this undertaking యీ పని వానికి అనుకూలించినది, సిద్ధించినది. if they * in gaining heaven వాండ్లకు మోక్షము చేకూరినట్టయితే. when we *

in gaining the shore మనము సుఖముగా గట్టుకు చేరినట్టయితే. he *ed in catching them వాటిని పట్టుకోవలెనని చేసిన యత్నము సిద్ధించినది. he did not * in trade వాడు వర్తకములో బాగు పడలేదు, వానికి వర్తకము కూడిరాలేదు. he *ed to his father's estate తండ్రి ఆస్తికి కర్త అయినాడు. did you *? నీకు దొరికినదా, నీకు జయమైనదా నీ పని అనుకూలమైనదా.

To Succeed, suc-ĉēd', *v.a.* వెంబడించుట, వెంబడిగా వచ్చుట. he *ed his father on the throne తండ్రికి తర్వాత వీడికి ఆ సింహాసనము వచ్చినది. the fever *ed the ague చలికి వెంటనే జ్వరము వచ్చినది. he *ed me in the business నా తర్వాత ఆ పనికి వాడు వచ్చినాడు.

Succeeding, *adj.* following వెనకటి, వెంబడిగావచ్చే. in the * chapter దీనికి అవతల వచ్చే అధ్యాయములో, దీనికి వెంబడిగా వచ్చే అధ్యాయములో. the * story యీ కింద చెప్పే కథ. in the * trial దానికి అవతలి విచారణలో. in the * years ఆ తర్వాతి సంవత్సరములలో, ఆవెనకటి సంవత్సరములలో.

Success, suc-ĉess', *n. s.* victory జయము, కార్యసిద్ధి, ఫలము. he had but bad * వాడికి కార్యసిద్ధి కాలేదు, వానికి అపజయమైనది. ill * అపజయము.

Successful, suc-ĉess'fŭl, *adj.* జయప్రదమైన, శ్రేయస్కరమైన, అనుకూలమైన.

Successfully, suc-ĉess'fŭl-ly, *adv.* అనుకూలముగా.

Succession, suc-ĉesh'on, *n. s.* పరంపర, పారంపర్యము, క్రమము. in * పరంపరగా, క్రమముగా. in rapid * పుంఖానుపుంఖముగా, చిచచిచ, బిరబిర. the male * to the priesthood ఆచార్యపుంస్త్వము. after a long * of efforts అనేక ప్రయత్నములు చేసినతర్వాత. after a long * of battles అనేక యుద్ధములు అయిన తర్వాత.

Successive, suc-ĉess'ive, *adj.* పరంపరగా వుండే, వరసగా వుండే, క్రమముగా వుండే. * battles వరసగా చేసిన యుద్ధములు. the * rulers పరంపరగా వచ్చే ప్రభువులు. in the * periods ఆ తర్వాతి కాలములలో. for three * nights వరసగా మూడు రాత్రిళ్ళు. in the * generations ఆతర్వాతి పురుషాంతరములందు, వరసగా.

Successively, suc-ĉess'ive-ly, *adv.* పరంపరగా, ఒకటికి తర్వాత వొకటిగా. వరసగా. the grandfather, the father and the son were * ministers తాత తండ్రి కొడుకు వీండ్లు పరంపరగా మంత్రులుగా వుండిరి, వొకడికి తర్వాత వొకడు మంత్రిగా వుండెను. the disease which attacked them * వాండ్లకు పరంపరగా వచ్చిన రోగము.

Successor, suc'ĉess-or, *n.s.* వెంబడిగా వచ్చినవాడు, తర్వాత వచ్చినవాడు, బదులుగా వచ్చేవాడు. I was his * వానికి తర్వాత నేను వచ్చినాను. who was your *? నీకు తర్వాత వచ్చినవాడు యెవడు. he and his *s in the ministry ఆ మంత్రిత్వమునకు వచ్చిన తానున్ను తన తర్వాతి వాండ్లున్ను. my * నా వుద్యోగానికి వచ్చినవాడు, నా తర్వాత నాయాస్తికి వచ్చేవాడు. he left heavy debts to his *s తన వెనక తన యాస్తికి వచ్చేవాండ్లకు నిండా అప్పులుపెట్టి పోయినాడు. he had no *s వానికి సంతానము లేదు, వానికి తర్వాత వానికి కర్తలు లేరు.

Succinct, suc-ĉingct', short; concise; brief సంక్షేపమైన, సంగ్రహమైన.

Succinctly, suc-ĉingct'ly, *adv.* సంగ్రహముగా, సంక్షేపముగా. రెండు ముక్కలుగా.

Succinctness, *n. s.* సంక్షేపము, సంగ్రహము.

Succory, suc'cor-y, *n. s.* a plant ఒకవిధమైన తోటకూర.

To Succour, suc'cur, *v. a.* to help; to assist in difficulty or distress రక్షించుట, కాపాడుట, ఆదరించుట, సహాయము చేసుట, ఉపకారము చేసుట.

Succour, suc'cur, *n.s.* aid; assistance సహాయము, ఉపకారము.

Succourless, *adj.* సహాయములేని.

Succulent, suc'cū-lent, *adj.* సారముగల, సత్తువగల, ఊటగల.

To Succumb, suc-cumb', *v. n.* లొంగుట, లోబడుట, వోడుట.

Such, such, *adj.* అటువంటి, ఇటువంటి, అంతటి. * a house యిన్నో వొకయిల్లు. * an one యిన్నో వొకమనిషి. * as me నావంటి. take * as you like నీకు యిష్టమైనది యెత్తుకో. * as this యిటువంటి, అటువంటి. * as live there అక్కడ వుండే వాండ్లు. * as trade there అక్కడ వర్తకము చేసే వాండ్లు. * as like go; * as do not remain పోవలెనని వుండేవాండ్లు పోవారు, వుండవలెనే

వాండ్లు వుంటారు. * and * a house యిన్నో వొకయిల్లు. he already has a house * as it is వాడికి యిల్లు అని వొకటి వున్నదిగాని అది అంత మంచిదికాదు. I cannot say the carriage is a good one; it is * as it is ఆ బండి అంత మంచిది అనను వొకమాత్రముగా వున్నది. to * and * a place ఫలానిచోటికి, యిన్నో వొక స్థలానికి.

To Suck, suck, *v. a.* పాలుకుడుచుట, పీల్చుట. the leech *s blood జెలగ రక్తమును పీలుస్తున్నది. a sucking calf పాలుకుడిచేదూడ. a sucking child చంటిబిడ్డ.

Suck, suck, *n. s.* the act of sucking శాగడము. milk given by females చనుబాలు. to give * చన్ను యిచ్చుట. she does not give * to her child అది బిడ్డకు చన్ను యిచ్చేది లేదు. all who give * చంటిబిడ్డ గలవాండ్లు. by her not giving * the fever came on అది బిడ్డకు చన్ను యివ్వ నందున జ్వరము వచ్చినది.

Sucker, suck'ĕr, *n. s.* a shoot చిగురు, పల్లవము. of a pump జలయంత్ర నాళముయొక్క కొనన వాలికెవలె వుండేతోలు.

To Suckle, suck'le, *v. a.* పాలుయిచ్చుట, చన్ను యిచ్చుట.

Suckling, suck'ling, *n. s.* చంటిబిడ్డ.

Sudatory, sū'da-tory-y, *adj.* చెమట సంబంధమైన. a * medicine చెమటను గురించిన మందు.

Sudden, sud'den, *adj.* ఆకస్మికమైన, హఠాత్తుగా సంభవించే. this * question alarmed him ఒట్టుక్కున అడిగినందున భయపడ్డాడు. by their * arrival వాండ్లు హఠాత్తుగా వచ్చి చేరినందున, ఆకస్మికముగా వచ్చి చేరినారు గనక. by a * impulse he went to their house ఒటక్కున అయనకు వొక తలంపు వచ్చి వాండ్ల యింటికి పోయినాడు. * death ఆకస్మికమైన చావు.

Suddenly, sud'den-ly, *adv.* ఆకస్మికముగా, ఒటక్కున, అకస్మాత్తుగా. he died * మిడిసిపడి చచ్చినాడు, వుండేటట్టు వుండి చచ్చినాడు. it * came on to rain ఆకస్మికముగా వొకవాన వచ్చినది.

Suddenness, *n. s.* ఆకస్మికత. from the * of the marriage ఆ పెండ్లి గాలివాన కూడినట్టు కూడినది గనక. from the * of the quarrel ఆ జగడము ఆకస్మికముగా సంభవించి నందున.

Sudorific, sū-dō-rif'ic, *adj.* చెమటను పుట్టించే.

Sudra, *n. s.* name of a tribe శూద్రుడు. a * woman శూద్రది. the *s శూద్రులు. * language, that is low language శూద్రమాటలు.

Suds, sudź, *n. s.* నురుగు, కుంకుడుగాయ మొదలైన వాటి నురుగు. he was left in the * నిండా యిబ్బందిలో వుండినాడు.

To Sue, sūe, *v. a.* to prosecute by law వ్యాజ్యము చేసుట, దావాచేసుట.

To Sue, sūe, *v. n.* వేడుకొనుట, ప్రార్థించుట.

Suet, sū'et, *n. s.* hard fat కొవ్వు, కడుపులో వుండే కొవ్వు.

To Suffer, suf'fĕr, *v. a.* to bear అనుభవించుట, పడుట, సహించుట. to * pain శ్రమపడుట. will you * me to go? నన్ను పోనిస్తారా. this vowel *s elision యీ అచ్చు లోపిస్తున్నది. the hardships he *ed వాడు పడ్డ కష్టములు. he *ed a great loss నిండా నష్టపడ్డాడు, నష్టమును పొందినాడు. he *ed punishment శిక్షను పొందినాడు. will God * them to perish? దేవుడు వాండ్లను చెడిపో నిచ్చునా.

To Suffer, suf'fĕr, *v. n.* to undergo punishment శిక్షను పడుట, శిక్షను పొందుట. you shall * for this దీనికి నీకు శాస్తి అవును. they * from fevers వాండ్లకు జ్వరము తగులుతున్నది. he *ed శిక్షగా చంపబడ్డాడు. he *ed for this murder యీ ఖూనీ పనిని గురించి వాడికి శిక్ష అయినది, శాస్తి అయినది. I was suffering from ague నాకు చలి తగిలి వుండినది.

Sufferable, suf'fĕr-able, *adj.* సహించదగిన, తాళ గూడిన, పడగూడిన. is this *? ఇది సహించ తగ్గదా, తాళగూడినదా, దీన్నెవరు పడుదురు.

Sufferance, suf'fĕr-ance, *n. s.* permission అను మతి. patience క్షమ, సహిష్ణుత.

Suffered, *adj.* endured పడ్డ, పడిన, అనుభవించిన. the punishment * by him వాడు పడ్డ శిక్ష.

Sufferer, *n. s.* పడ్డవాడు. I am one of the *s ఆ శ్రమ పడ్డ వాండ్లలో నే వొకడు. am I to be the * for his folly? వాడి పిచ్చితనమును గురించి నేనా పడేది. we were fellow *s మా కందరికిన్ని ఆ గతి వచ్చినది, మే మందరమున్ను దాన్ని పడ్డ వాండ్లమే.

Suffering, suf-fĕr-ing, *n. s.* pain suffered హింస, బాధ, అవస్థ, శ్రమ. patience సహనము, శాంతి

long * నిండా కోర్పు.

To Suffice, suf-fīze', *v. n.* and *v. a.* to be enough చాలుట. to satisfy తృప్తిచేసుట. to be equal to the want or demand ఒదుగుట. this *d him for a bed యిది వాడికి పడకకు చాలినది, వుప యోగించినది. this *d him యిందువల్ల వాడికి తృప్తి అయినది. * it to say that they are brothers వాండ్లు అన్నదమ్ములు యింతా యేమి చెప్పవలసినది.

Sufficiency, suf.fish'en-ċy, *n. s.* supply equal to want కావలసినంత. he is not called rich, but he has a * వాడు నిండా భాగ్యవంతు డనరాదు, అయితే వాడికి వుండేది వాడికి చాలును. I doubt the * of the security ఆ జామీను చాలునో చాలదో నాకు సందేహముగా వున్నది. qualification for any purpose యోగ్యత. self * గర్వము, అహంకారము.

Sufficient, suf-fish'ent, *adj.* చాలిన, తగిన. self * అహంకారము గల.

Sufficiently, suf-fish'ent-ly, *adv.* కావలసినంత మట్టుకు. this is * boiled యిది అయినమట్టుకు వుడికినది. this house is not large యీ యిల్లు విశాలము చాలదు. this rope is not * long యీ దారము నిడుపు చాలదు.

To Suffocate, suf'fō-ċāte, *v. a.* ఉక్కు గుడుచు కొనే టట్టు చేసుట ఊపిరి తిప్పుకోనియ్యకుండా చేసుట. to *with smoke as a torture ముంత పొగ వేసుట. I am *d with this smoke యీ పొగలో నేను వూపిరి తిప్పుకోలేక పోతిని, ఉక్కుగుడుచు కొంటిని. he was *d with passion ఆగ్రహముచేత బిర్ర బిగుసుకొని యుండినాడు.

Suffocation, suf-fō-cā'shon, *n. s.* ఉక్కుగుడుచు కొనేటట్టు చేయడము, ఊపిరి తిప్పుకోనియ్యకుండా చేయడము. he stayed in the burning house till he feared death by * ఉక్కుగుడుచుకొని చస్తామనే భయము తోచే దాకా ఆ కాలుతో వుండే యింట్లో వుండినాడు. the room was crowded to * ఆ యింట్లో జనము కిక్కిరుసుకొని వూపిరి తిప్పుకో గూడకుండా వుండినది.

Suffragan, suf'fra-gan, *n. s.* an assistant Bishop రెండో బిషపు.

Suffrage, suf-frāģe, *n. s.* vote; voice, approbation సమ్మతి, అంగీకారము. they gave him their *s వాండ్లందరు వాడ్ని సమ్మతించినారు, వొప్పుకొన్నారు. by common * these men are very clever వీండ్లు గట్టివాండ్లని అందరు అంటారు he gained a few *s వాడ్ని కొందరు వొప్పుకొన్నారు. my * is of little value నా మాటను యెవరు అడుగుతారు.

To Suffuse, suf-fūze', *v. a.* to spread వ్యాపింపచేసుట, నించుట. a face *d with tears కన్నీళ్లతో నిండిన ముఖము. a blush *d her face దాని ముఖము యెర్రబారినది.

Suffusion, suf-fū'zhon, *n. s.* the act of overspreading వ్యాప్తి. వ్యాపించడము.

Sugar, shŭg'ar, *n. s.* చక్కెర, పంచదార. soft *, or brown * బెల్లము. loaf * అతి ధావళ్యమైన శర్కర.

To Sugar, shŭg'ar, *v. a.* చక్కెరవేసుట.

Sugarcandy, *n. s.* కలకండ.

Sugar-cane, *n. s.* చెరుకు. wild * వెర్రిచెరుకు.

Sugared, *adj.* తియ్యని. మధురమైన. * phrases తియ్యని మాటలు.

Sugarloaf, *n. s.* పొగటాలకాయ ఆకారముగా వుండే అతిధావళ్యమైన శర్కర గడ్డ. యిది అయిదారు సేరులు వుంటున్నది. a * hill పొగటాల కాయ ఆకారముగా వుండే కొండ.

Sugarmill, *n. s.* చెరుకు గానుగ.

Sugarplum, *n. s.* చక్కెరలో పక్వముచేసిన బాదాం మొదలైన పప్పు.

Sugary, shŭg'ar-y, *adj.* తియ్యని. తీపైన.

To Suggest, sug-ģest, *v. a.* to hint; to intimate జాడచూపుట, తెలియచేసుట, తోపింపచేసుట. he *ed this plan to me నాకు వాడు యీ యుక్తిని చెప్పినాడు. he *ed to me that it would be better to pay the money ఆ రూకలను చెల్లించి వేస్తే మంచిదని నాకు ఆలోచన చెప్పినాడు. I beg to * another plan మరి వొక యుక్తి మనవిచేస్తాను. God *ed this to him వాడికి దీన్ని దేవుడు ప్రేరేపణ చేసినాడు. another thought *s itself వేరే వొక తలంపు వచ్చినది.

Suggestion, sug-ģest'yon, *n. s.* hint; intimation; insinuation: secret notification: secret incitement జాడ. సూచన, జాడగా తెలియచేయడము, తెలియచేయడము, తోపింపచేయడము. at his * అతడు చెప్పినందు మీదట.

Suggestive, *adj.* (a bad word) interesting సరస మైన.

Suggestively, *adv.* (a bad word) interestingly సరసముగా. ఉద్రేకముగా.

Suggestiveness, *n. s.* (a bad word) interest, good taste సరసత.

Suicidal, *adj.* injurious, miserable హానికరమైన, ప్రాణానికివచ్చే. చేటుతెచ్చే. this is * carelessness యిది చేటును తెచ్చే అశ్రద్ధ, యీలాటి వుపేక్ష వల్ల చెరుపు వచ్చును.

Suicide, sū'i-cīde, *n. s.* స్వహత్య. he committed * ప్రాణత్యాగము చేసుకొన్నాడు. this is downright * యిది తన నోట్లో తాను మన్ను వేసుకోవడము. there has lately been a great increase of * యిటీవల చాలామంది ప్రాణత్యాగము చేసుకొంటున్నారు, స్వహత్య చేసుకొంటున్నారు.

Sui-generis, *adj.* peculiar విశేషమైన, విపరీతమైన, విచిత్రమైన.

Suit, sūt, *n. s.* a set జత, జోడు. a * of clothes వొక దుస్తులు, వొక పూటకు కొడుక్కునే వుడుపు. he wore a black * నల్ల వుడుపు వేసుకొన్నాడు. a * at cards ఆడే కాకితాలలో వొక జాతి. a * at law వ్యాజ్యము. వ్యవహారము. తగువు. దావా. a * or request in marriage పెండ్లిని గురించి చేసుకొనే మనవి.

To Suit, sūt, *v. a.* to agree ఇతవడుట, సరిపడుట. such expressions as * the occasion సమయోచితమైన మాటలు. this does not * me యిది నాకు సరిపడలేదు. he wrote so as to * his purposes తనకనుకూలమైనట్టు వ్రాసుకొన్నాడు. such a house as *ed him అతనికి అనుకూలమైన వొక యిల్లు. to * the action to the word అభినయించుట.

To Suit, sūt, *v. n.* to agree సరిపడుట, పొసగుట, ఇముడుట this will never * యిది యెన్నటికి సరిపడదు.

Suitability, *n. s.* పొందిక, ఇమిడిక. I do not see the * of these two orders యీ రెండు వుత్తరువులు పొందికగా వుండలేదు. ఇది వొక దోవ అది వొక దోవగా వున్నది.

Suitable, sūt'a-ble, *adj.* అనుకూలమైన, అనుగుణ్యమైన, తగిన, ఇమిడికైన, ఒప్పిదమైన.

Suitableness, *n. s.* పొందిక, ఇమిడిక. I do not see the * of these two orders యీ రెండు వుత్తరువులు పొందికగా వుండలేదు, యిది వొక దోవ అది వొక దోవ.

Suitably, sūt'a-bly, *adv.* అనుగుణ్యముగా, అనుకూలముగా, ఉచితముగా, ఉపయుక్తముగా, న్యాయముగా.

Suite, sweet, *n. s.* retinue, company పరిజనము, పరివారము, పరివారికజనము. series, regular order వరస, క్రమము. a * of rooms గదుల వరుస he came with a long * నిండా పరిజనముతో కూడా వచ్చినాడు.

Suitor, sūt'or, *n. s.* one that sues వ్యాజ్యగాడు, మనవి చేసుకొనేవాడు.

To Sulk, *v. n.* ముఖము మాడ్చుట, ముండిపడుట చిరచిరలాడుట, కోపముగా వుండుట. to be idle, to be lazy సోమారిగా వుండుట.

Sulkily, *adv.* morosely చిరచిరలాడుతూ, ముండిపడుతూ, he spoke * చిటచిటలాడుతూ మాట్లాడినాడు.

Sulkiness, *n. s.* moroseness ముసురుమూతితనము. చిరచిరలాడే స్వభావము, ముండిపడే గుణము.

Sulky, sulk'y, *adj.* silently sullen ముఖము ముడుచుకొని వుండే. morose చిరచిరలాడే. ముండిపడే. ముసురుమూతిగా వుండే.

Sullen, sul'len, *adj.* gloomy వ్యాకులముగా వుండే, చింతగావుండే. మూతిముడుచుకొని వుండే. why are you * about this? యిందునుగురించి యేల మూతిముడుచుకొని వున్నావు? obstinate మూర్ఖమైన, ముష్కరమైన. she looked * అది మూతి ముడుచుకొని వుండెను. * silence కోపము చేత బిర్రబిగుసుకొని వుండడము.

Sullenly, sul'len-ly, *adv.* malignantly క్రౌర్యముగా. intractably మూర్ఖముగా, ముష్కరముగా.

Sullenness, sul'len-ness, *n. s.* malignity క్రౌర్యము. intractability మూర్ఖము, ముష్కరము మొండితనము.

Sullens, *n. s.* morose temper ముసురుమూతితనము, ఇది యోగ్యతకామాట.

Sullied, *adj.* foul మలినమైన, కల్మషయుక్తమైన. his character is * వాడి పేరుకు వొక కళంకము వచ్చినది, వాడి పేరు చెడిపోయినది.

To Sully, sul'ly, *v. a.* to tarnish; to spot కళంకయుక్తముగా చేసుట. time sullies silver దినాల

పేరట నెండి నల్లబడిపోతున్నది. these stories * his good name యీ మాటలచేత వాడి మంచి పేరుకు వొక కళంకము వచ్చినది.

To Sully, sul'ly, *v. n.* to lose brilliancy మాసి పోవుట, నల్లబడుట.

Sulphate of copper, *n. s.* మైలతుత్తము, తురిశి.

Sulphate of iron, *n. s.* అన్నభేది.

Sulphate of zinc, *n. s.* తుత్తినాగము.

Sulphur, sul'fur, *n. s.* గంధకము.

Sulphureous, sul-fū'rē-us, *adj.* గంధక సంబంధమైన.

Sulphuret of antimony, *n. s.* నీలాంజనము.

Sulphuret of mercury, *n.s.* (vermilion) ఇంగిలీకము. yellow sulphuret of arsenick అరిదళము.

Sultan, sul'tan, *n. s.* a prince సులుతాను.

Sultana, sul-tā'na, *n. s.* a princess సులుతాను భార్య.

Sultriness, *n. s.* ఉక్క.

Sultry, sul'try, *adj.* hot and close ఉక్కగావుండే. it is * to-day నేడు వుక్కగా వున్నది.

Sum, sum, *n. s.* the whole amount మొత్తము, వెరశి రూకలు. compendium సంక్షేపము, సారాంశము. this is the * of the matter ఇది ఫలితార్థము. the * and substance of the book గ్రంథాభిప్రాయము, ఫలితార్థము. a small * కొన్నిరూకలు. a large * నిండా రూకలు. a round * సున్నలుగల మొత్తము, అనగా ౧౦-౧౦౦-౧౦౦౦ మొదలైనవి. he gave me a * to do నన్ను వొక లెక్క వేయుమన్నాడు. they contributed various *s వాండ్లవాండ్లకు తోచినది చందావేసుకొన్నారు. broken *s చిల్లరపద్దులు.

To Sum, sum, *v. a.* to compute కూర్చుట, చేర్చుట. to * up వెరశికట్టుట, సంగ్రహముగా చెప్పుట, ఉటంకించిచెప్పుట. he summed up the story in a few words ఆ కథను నాలుగుమాటలుగా చెప్పినాడు. the judge summed up the case న్యాయాధిపతి ఆ వ్యాజ్యమును సంగ్రహముగా చెప్పినాడు.

Sumach, *n. s.* మామిడిచెట్టువంటి వొక చెట్టు.

Summarily, *adv.* briefly సంక్షేపముగా, సంగ్రహముగా, టూకీగా, ఉటంకించి.

Summary, sum'ma-ry, *adj.* short; brief సంగ్రహమైన, సంక్షేపమైన. * punishment తక్షణము జరిగించినశిక్ష. యీ చేశిక ఆ తెయ్యగా జరిగించిన శిక్ష.

Summary, sum'ma-ry, *n. s.* abridgment సంగ్రహము, సంక్షేపము.

Summer, sum'mĕr, *n.s.* ఎండకాలము, వేసవికాలము, గ్రీష్మకాలము. the * moon శరదిందువు.

To Summer, sum'mĕr, *v. n.* to pass the summer ఎండకాలమును గడుపుట. they *ed there యెండకాలమును అక్కడ గడిపినారు.

Summer-house, sum'mĕr-hoŭse, *n. s.* an apartment in a garden used in the summer ఎండకాలములో తోటలో వుండడానకై కట్టుకొన్న యిల్లు.

Summerset, sum'mĕr-set, *n. s.* a high leap, in which the heels are thrown over the head పిల్లిమిరియము, లాగు, దొమ్మరలాగు. to throw *s లాగులు వేసుట.

Summit, sum'mit, *n.s.* the top శృంగము, శిఖరము, కూటము, కొన.

To Summon, sum'mon, *v.a.* పిలుచుట, పిలిపించుట, పిలవనంపుట. I was *ed home by my mother's illness తల్లిగారికి దేహము అస్వస్థముగా వున్నందున నేను వూరికి పోవలసివచ్చినది.

Summons, sum'mons, *n. s.* a call of authority; admonition to appear రమ్మని వ్రాసినచీటి, ఆజ్ఞాపత్రిక, దీన్ని వాడుకగా సమ్మను అంటారు.

Sumpter-horse, *n. s.* మూటలు మోశే గుర్రము. a sumpter-bullock కంట్లపుయెద్దు.

Sumptuary, sum'tū-ar-y, *adj.* relating to expence వ్రయమును గురించిన.

Sumptuous, sum'tū-us, *adj.* fine, grand, splendid డంభమైన, ఆడంబమైన. a * entertainment అంభమైన విందు.

Sumptuously, sum'tū-us-ly, *adv.* grandly అంభముగా, I faired * మృష్టాన్నముగా భోజనము చేసినాను, రాజాన్నముగా భోజనము చేసినాను.

Sun, sun, *n. s.* సూర్యుడు, పొద్దు. such is the state of things under the * ఇహములో యిట్లా కద్దు. it was the noblest city under the * ప్రపంచములో యిటువంటి పట్టణము వేరే లేదు. or sunshine ఎండ, do not sit in the * యెండలో కూర్చుండక. the * has spoiled the colour యెండ చేత వన్నె చెడిపోయినది.

To Sun, sun, *v. a.* ఎండబెట్టుట. he sunned himself హాయిగా యెండలో తిరిగినాడు.

Sunbeam, sun'bēm, *n. s.* సూర్యకిరణము.

Sunbright, *adj.* సూర్యునివలె ప్రకాశించే.

Sunburnt, sun'burnt, *p*|| ఎండకు కందిన, ఎండకు వాడిన.

Sunday, sun'dā, *n. s.* ఆదివారము, భానువారము. రవివారము. ఆదిత్యవారము, తొలివారము.

To Sunder, sun'dĕr, *v. a.* to part; to separate; to divide ఎడబాపుట పృథక్ చేసుట, విభిన్నము చేసుట, ఖండించుట, తుండించుట. until death *ed them మరణముచేత వాండ్లకు వియోగము వచ్చే వరకు. he *ed the head from the body తలను శరీరమును వేరుచేసినాడు. this blow *ed the branch యీ దెబ్బతో ఆ కొమ్మ రెండు తునకలై పోయినది. he cut it in * తునకలు చేసినాడు.

Sundial, sun'dī-al, *n. s.* నీడగడియారము

Sundown, *n. s.* అస్తమానము. సాయంకాలము.

Sundry, sun'dry, *adj.* నానావిధమైన. నానా ప్రకారమైన, వివిధమైన. he placed them in * houses వాండ్లను వేరేవేరే యిండ్లలో పెట్టినాడు. this is stated in * books యిది అనేక పుస్తకములలో చెప్పబడి వున్నది. it has been translated into * languages అది నానా భాషలలో భాషాంతరము చేయబడ్డది. * articles చిల్లర సామానులు. * goods చిల్లర సరుకులు. at * times అప్పుడప్పుడు. in * places కొన్ని స్థలములలో. all and * పిన్నలు, పెద్దలు. sundries; that is, various articles చిల్లర సామానులు. ఇది నీచమాట.

Sunflower, sun'flow-ĕr, *n. s.* సూర్యముఖ, అర్కపుష్పిక, పొద్దుతిరుగుడు పువ్వు.

Sung, sung, *past* and *participle* of the verb To Sing పాడుట.

Sunk, sungk, *past* and *participle* of the verb To Sink మునుగుట.

Sunken, *adj.* మునిగిన. గుంటలుపడ్డ పల్లముపడ్డ. a * piece of ground పల్లముపడ్డ చోటు. her * heart ఖిన్నముగా వుండే దాని మనసు. his eyes are * వాడికండ్లు గుంటలు పడ్డవి. a * chest, or breast తొక్కురొమ్ము.

Sunn, *n. s.* Indian word for hemp జనుము.

Sunning, *n. s.* ఎండ. ఎండకాక.

Sunny, sun'ny, *adj.* exposed to the sun ఎండగల, ఎండకాస్తూ వుండే. bright తేజరిల్లే, ప్రకాశమానమైన. in a * spot యెండకాసే స్థలములో. * locks బంగారు తీగెలవలె మెరిసే వెంట్రుకలు.

Sunrise, sun'rīse, **Sunrising**, sun'rīs-ing, *n. s.* సూర్యోదయము, ప్రొద్దుపొడుపు. ఉదయకాలము, ప్రాతఃకాలము. it is * ఇది వుదయకాలము.

Sunset, sun'set, *n. s.* సూర్యాస్తమానము, ప్రొద్దుగూకేవేళ. it is * యిది అస్తమాన కాలము.

Sunshine, sun'shīne, *n. s.* ఎండ. the * of hope or joy ఆనందాతిశయము.

Sunshiny, sun'shīn-y, *adj.* bright with the sun ఎండ కాచే. a * spot యెండ కాచే చోటు, హాయిగా వుండేచోటు. a * day యెండ కాచే దినము.

To Sup, sup, *v. a.* to drink by mouthfuls గుక్కెడు గుక్కెడుగా తాగుట. to drink by little at a time; to sip జుర్రుట.

To Sup, sup, *v. n.* రాత్రిభోజనము చేసుట. he supped full of horrors నిండా అఘోరపడ్డాడు.

Sup, sup, *n. s.* a mouthful of liquor గుక్కెడు. he took a * and went on గుక్కెడు తాగి వెళ్ళినాడు.

Super, is in compounds expressed by మహా or శ్రీ.

Superable, sū'per-able, *adj.* conquerable; such as may be overcome సాధ్యమైన, సాధించకూడిన. I think the difficulty * ఆ తొందర సాధించతగ్గదిగా వున్నది.

To Superabound, *v. n.* to be stored with more than enough అధికముగా వుండుట, అపరిమితముగా వుండుట.

Superabounding, *adj.* అతిశయముగా వుండే, అపరిమితముగా వుండే, విస్తారముగా వుండే, మించివుండే.

Superaboundingly, *adv.* అపరిమితముగా, ఎక్కువగా.

Superabundance, sū-per-a-bun'dance, *n. s.* more than enough అధికము. అపరిమితము.

Superabundant, sū-per-a-bun'dant, *adj.* అపరిమితమైన, విస్తారమైన.

Superabundantly, *adj.* అపరిమితముగా, ఎక్కువగా.

To Superadd, sū-per-add', *v. a.* to add over and above అధికముగా చేర్చుట పైగా చేర్చుట. he *ed another injustice వాడు మరిన్ని వొక అన్యాయము చేసినాడు.

Superadded, *adj.* పైగా చేసిన. మరిన్ని చేసిన.

Superannuated, *adj.* disqualified by age వృద్ధాప్యముచేత అశక్తుడై పోయిన. he is now * for

that business మునిగిపోయినందున వాడు యిప్పుడు ఆ పనికి పనికిరాడు.

Superannuation, *n. s.* the state of being too old ఏండ్లు చెల్లినందున అసమర్థుడుగా వుండడము.

Superb, sú-perb′, *adj.* grand; magnificent, splendid దివ్యమైన, ఘనమైన, మహత్తైన, దొడ్డ.

Superbly, *adv.* grandly, magnificently దివ్యముగా, ఘనముగా.

Supercargo, sú-per-câr′gó, *n. s.* an officer in a ship whose business is to manage the trade, or one who has the care of a cargo వాడకరణము, వర్తకుని మనిషిగా వాడలో వుండి వర్తక సరుకును గురించిన వ్యవహారమును చూచుకొనే వాడు.

Supercilious, sú-per-ćil′yus, *adj.* haughty; dogmatical గర్వముగల, అహంకారముగల, తల బిరుసైన, నీల్గుగల, నిక్కుగల.

Superciliously, sú-per-ćil′yus-ly, *adv.* గర్వముగా, అహంకారముగా, తలబిరుసుగా, నిక్కుగా, నీల్గుగా.

Superciliousness, *n. s.* దురహంకారము, గర్వము, బిగువు, నిక్కు, నీల్గు.

Supereminence, sú-per-em′i-nenće, *n. s.* సర్వశ్రేష్ఠత, ఘనత.

Supereminent, sú-per-em′i-nent, *adj.* అతి శ్రేష్ఠమైన, మిక్కిలి ఘనమైన, పరమ.

Supereminently, *adv.* మిక్కిలి ఘనముగా, అతి శ్రేష్ఠముగా.

Supererogation, sú-per-er-ó-gā′shon, *n. s.* doing more than duty కర్తవ్యాతిరిక్త కార్యము, నియమాధిక కార్యము, చేయవలసిన అక్కరలేనిపని, నిర్నిమిత్తమైనపని. works of * అధిక పుణ్యము. he considers it quite a work of * to support his sister తనచెల్లెలిని కాపాడవలసిన ధర్మము కుద్దముగా తనదికాదని యెంచుకున్నాడు, చెల్లెలిని కాపాడవలసిన దానికి నాకేమి పట్టినదని అంటాడు. Telugu bramins value themselves on their skill in Sanscrit poetry and grammar: but a thorough skill in their native Telugu is thought a work of * తెలుగు బ్రాహ్మణులకు సంస్కృత కావ్యవ్యాకరణముల యందు ప్రవీణత విశేషమేగాని వారి స్వభాషయైన తెలుగులో మంచి ప్రజ్ఞ సంపాదించడము కొరగానిపని అని అనుకొంటారు.

Supererogatory, *adj.* performed beyond the strict demands of duty కర్తవ్యాతిరిక్తమైన, నియమాధికమైన, అక్కరలేని.

Superexcellent, sú-per-ex′ćel-lent, *adj.* అతి ఘనమైన.

Superfetation, *n. s.* one conception following another, so that both are in the womb together, but come not to their full time for delivery together ఉపగర్భము. (The first meaning is not in use) * of soil విత్తనముమీద విత్తనము పడడమువల్ల చక్కగా అభివృద్ధి కాకపోవడము. * of intellect అనేక యుక్తులచేత వొకయుక్తిన్ని పనికిరాకపోవడము.

Superficial, sú-per-fish′al, *adj.* పై వెలపటి, పైకి మిసుకుగా వుండే. the * measurement is three feet by six పై కట్టు కొలిస్తే నిడివి అడుగులు మూడు, యెత్తుఅడుగులు ఆరు. * work బూటకమైన పని. his goodness is all * వాడిది వట్టి పైమంచితనము, లోగా యేమి సత్తలేదు. on a * examination పైపైగా విచారించడములో, లఘువిమర్శ చేయడములో. this is a very * grammar యిది పేరుకు వ్యాకరణమే గాని విచారిస్తే సత్తలేదు. he is a * scholar అల్పవిద్యగలవాడు. this is a solid commentary, but the other one is * యిది సారవత్తైన వ్యాఖ్యానము రెండోది నిస్సారమైనది. one of his reasons was solid, the other was * వాడు చెప్పిన హేతువులలో వొకటి సద్ధేతువు వొకటి అసద్ధేతువు. a * observer పైపైగా విచారించేవాడు.

Superficially, *adv.* externally, regarding the outside పైపైగా, పైపైన. he examined the case * ఆ సంగతిని గురించి లఘువిమర్శ చేసినాడు, పైపైగా విచారించినాడు.

Superficies, sú-per-fish′éś, *n. s.* outside, surface పైటికట్టు. I measured the * of the stone, but I do not know it's thickness ఆరాతి పైకట్టును కొలిచినాను గాని దాని మందమును కొలవలేదు.

Superfine, sú-per-fine′, *adj.* very fine నాణ్యమైన, ఇది నీచమాట.

Superfluity, sú-per-flū′i-ty, *n. s.* excess అమితము, అధికము, అపరిమితము

Superfluous, sú-per′flú-us, *adj.* అపరిమితమైన, అమితమైన, అనావశ్యకమైన, నిష్ప్రయోజనమైన.

అక్కరలేని, అగత్యముకాని. reasons for this are quite * ఇందుకు సమాధానము అక్కరలేదు, యిందుకు సమాధానము చెప్పడము నిరర్థకము. he considers a commentary * టీక అక్కర లేదంటాడు. he considers two coats * రెండు చొక్కాయీలు, రెండోది యెందుకు అంటాడు. they keep their faces clean, but they consider paint * వాండ్లు ముఖములు నిర్మలముగా వుంచవి గాని వసువు మొదలైనవి పూసుకోవడము అనావశ్యకమంటారు. these two lines are * యీ రెండు చరణములు అనావశ్యకములు.

Superhuman, *adj.* above the nature or power of man అతిశయమైన, అతిమానుషమైన, అధిదైవికమైన, మనుష్యశక్తికి మించిన. they say the giants had * power మనుష్యులకంటె అధికమైన బలము రాక్షసులకు వుండినదంటారు. the eight * attributes అణిమా మహిమాదులు.

To Superinduce, sù-per-in-dūce', *v. a.* to add పైగా చేర్చుట. this *d fever యిందుచేత జ్వరము కూడా వచ్చినది.

Superinduced, *adj.* పైగావచ్చిన, సంభవించిన. the evils * by this యిందువల్ల సంభవించిన చెరుపులు.

To Superintend, sù-per-in-tend', *v. a.* to oversee, to manage పై విచారణచేసుట. he who *s twenty schools యిరువై పల్లెకూటములకు పై విచారణ చేసేవాడు.

Superintendence, Superintendency, sù-per-in-tend'en-cy, *n. s.* over-seeing, managing పై విచారణ.

Superintendent, sù-per-in-tend'ent, *n s.* an overseer, manager పై విచారణ చేసేవాడు, పై విచారణ కర్త, ప్రవర్తకుడు, అధిపతి, అధ్యక్షుడు.

Superior, sù-pē'ri-or, *n. s.* a master, a ruler తనకు పైవాడు. he obeyed his *s తనపై వాండ్లకు అణిగి నడుచుకొన్నాడు. he behaved well both to his *s and to his inferiors తనపై వాండ్లకు తన కిందివాండ్లకు వుభయులకు చక్కగా నడుచుకొన్నాడు. a head man over priests పెద్దపాదిరి.

Superior, sù-pē'ri-or, *adj.* ఘనమైన, శ్రేష్ఠమైన, దివ్యమైన, ఉత్తమమైన. in learning, the teacher is * to his pupils విద్యలో గురువు శిష్యులకు మించినవాడుగా వుంటాడు. the mango is a * fruit మామిడిపండ్లు శ్రేష్ఠమైనవి. he is a very * man వాడు నిండా ఘనుడు.

Superiority, sù-pè-ri-or'i-ty, *n. s.* the being better ఘనత, శ్రేష్ఠత, ఆధిక్యము. from the * of this indigo యీ నీలిమందు శ్రేష్ఠమైనది గనక.

Superlative, sù-per'la-tive, *adj.* ఉత్కృష్టమైన, సర్వోత్కృష్టమైన from the * qualities of his mind అతని విశేషగుణములవల్ల. this was an act of * mercy యిది మహత్తైన అనుగ్రహము. the * degree in grammar తమ ప్రత్యయము.

Supernal, sù-per'nal, *adj.* placed above; celestial దివ్యమైన.

Supernatural, sù-per-nat'ù-ral, *adj.* అమానుషమైన, అద్భుతమైన, దేవతా సంబంధమైన. * intelligence జ్ఞానదృష్టి, యోగదృష్టి. * weapons దివ్యాస్త్రములు. these were of a * race వీండ్లు దేవతలు.

Supernaturally, *adv.* in a manner above the course or power of nature దైవికముగా, అద్భుతముగా.

Supernumerary, sù-per-nū'mer-ar-y, *adj.* and *n. s.* being above the number లెక్కకు మించిన, లెక్కకు పైగా వుండేవాడు, పై మనిషి, ఉమేదువారు. * troops లెక్కకు పైగా వుండేదండు, చిల్లర దండు. he has twenty servants and four supernumeraries వాడివద్ద యిరువై మంది పని వాండ్లున్ను నలుగురు వుమేదువార్లున్ను వున్నారు.

To Superscribe, sù-per-scrībe', *v. a.* to write on the outside పై విలాసము వ్రాసుట.

Superscribed, *adj.* పై విలాసముగల. the letter was * to him పై విలాసము వాడి పేరిటికి వ్రాసి వుండినది.

Superscription, sù-per-scrip'shon, *n. s* పై విలాసము. or title వక్కణ.

To Supersede, sù-per-sēde', *v. a.* to set aside కొట్టివేసుట, నిషేధించుట. the new rule *s the old one కొత్త సూత్రముచేత పాతసూత్రము కొట్టుబడి పోయినది.

Suyersedeas, *n. s.* a ban దురాయి, ఒట్టు.

Superseded, *adj.* కొట్టుబడ్డ, కొట్టుబడిపోయిన. this order was * యీ ఆజ్ఞ కొట్టుబడి పోయినది. he was * వాడు కొలువులోనుంచి తీసివేయబడ్డాడు.

Supersession, *n. s.* setting aside, dismissal కొట్టి

వేయడము, కొనివేయడము, కొలువులోనుంచి తీసి వేయడము. this is a * of the old law యిది పాతచట్టమును కొట్టివేయడము.

Superstition, sú-per-stish'on, *n. s.* foolish belief పిచ్చి, పిచ్చిభ్రమ, వట్టిభ్రమ, పిచ్చితలంపు, పిచ్చిభక్తి, పిచ్చినమ్మిక. they say that last year the god appeared in this place: but it is a foolish * పోయిన సంవత్సరము యిక్కడ స్వామి ప్రత్యక్షమైనాడని అంటారు, అయితే యిది వట్టిభ్రమ. they believe that milk and sugar will cure the cholera, if drunk here, but this is mere * యిక్కడ పాలు బెల్లము తాగితే వాంతిభ్రాంతి కుదురుతున్నదని అంటారు. అయితే యిది వట్టి పిచ్చి నమ్మిక. they have a * that it is wrong to begin any business on a Friday శుక్రవారము వాడు యే పనిన్ని ఆరంభించరాదంటారు, ఇది వట్టి పిచ్చి.

Superstitious, sú-per-stish'us, *adj.* పిచ్చి భ్రమగా వుండే, వట్టి భ్రమగా వుండే. Acts XVII. 22. అతి భక్తులు. [A† says దేవపూజాయాం అనక్తాః]

Superstitiously, *adv.* పిచ్చితనముగా, పిచ్చిభ్రమగా.

To Supervene, sú-per-vēne', *v. n.* to come as an extraneous addition సంభవించుట, తటస్థించుట. a swelling *d వాపు కనిపించినది. fever *d జ్వరము వచ్చినది.

Supervenient, sú-per-vēn'yent, *adj.* added; additional మరిన్ని సంభవించిన, పైగా వచ్చిన.

Supervening, *adj.* సంభవించే, తటస్థించే.

Supervention, sú-per-ven'shon, *n. s.* సంభవించడము, కలగడము.

To Supervise, sú-per-vīze', *v. a.* to oversee పై విచారణ చేసుకొనుట.

Supervision, *n. s.* పై విచారణ.

Supervisor, sú-per-vī'zor, *n. s.* పై విచారణ చేసుకొనేవాడు, అధికారి.

Supine, sú-pīne', *adj.* Lying with the face upward వెల్లవెలికలగా పండుకొని వుండే. negligent; lazy అశ్రద్ధయైన, సోమరియైన.

Supinely, sú-pīne'ly, *adv.* lazily సోమరిగా.

Supineness, sú-pīne'ness. *n. s.* carelessness అశ్రద్ధ, అజాగ్రత్త.

Supper, sup-pěr, *n. s.* the evening repast రాత్రి భోజనము, కడపటి భోజనము, మూడో భోజనము Dinner కు తర్వాతి భోజనము Supper అనబడుతున్నది. people who dine late eat no * నిండా ప్రొద్దుపోయి పగటి భోజనముచేసిన వాండ్లు రాత్రి భోజనము చేయరు. the dinner of fashionable people would be the * of rustics (Webs) నాగరికుల పగటి భోజనమే మోటువాండ్లకు రాత్రి భోజనము, అనగా వాండ్లు మళ్ళీ కొంచెము భోజనము చేస్తారు వీండ్లు దానితోనే పడివుంటారు. doctors tell you not to eat * వైద్యులు మూడో మాటు భోజనము కారాదంటారు. The Lord's * ప్రభు భోజనము. The (Calcutta printed) Bengali Liturgy uses the phrase ప్రాభవిక భోజనము.

Supperless, sup'pěr-less, *adj.* రాత్రి భోజనములేని. a sick man goes * to bed రోగి రాత్రి భోజనము లేకుండా పండుకొంటాడు.

To Supplant, sup-plant', *n. a.* to trip up the heels కొల్లకొనుట. to displace by stratagem తంత్రములుచేసి స్థానభ్రష్టునిగా చేసుట, కుయుక్తులు చేసి వెళ్ళగొట్టి ఆ భాగ్యమును తాను వాడుకొనుట. he *ed me నామీద కుయుక్తులు చేసి నన్ను పడగొట్టి నా వుద్యోగములో ప్రవేశించినాడు. he *ed me in the king's favour ప్రభువుకు నా మీద విరోధము పుట్టించి తాను మంచివాడైనాడు.

Supple, sup'ple, *adj.* easily bent ఎటువంచితే అటు వంగే. soft మెత్తని. the cane is * పేము యెట్లా వంచితే అట్లా వంగేది. a * rogue నక్క వైచక్రములు గల దొంగ. in youth the mind is * బాల్యమునందు మనసును యెట్లా తిప్పితే అట్లా తిరుగుతున్నది. this sword is * యీ కత్తిని యెట్లా వంచితే అట్లా వంగుతున్నది. not obstinate చెప్పినట్టు వినే.

Supplejack, *n. s.* a rattan పేము. the Indians sew the cloth with split *s ఆ దేశమువాండ్లు బెత్తపు చీలికలతో గుడ్డలు కుట్టుకొంటారు. the woods are over run with *s యీఅడవి పేముల పొదలమయముగా వున్నది.

Supplement, sup'plė-ment, *n. s.* ఉపభాగము. the * to the Amara Cosa శేషామరము. the * to the Ramayanam ఉత్తర రామాయణము. the * to a newspaper ప్రసిద్ధ పత్రికకు ఉపభాగముగా వేసిన కాకితము.

Supplementary, sup-plė-men'ta-ry, *adj.* additional ఉపభాగముగా వుండే. a * description

పైగా చేసిన వర్ణన. a * comment ఉపవ్యాఖ్యాన్య నము.

Suppleness, *n. s.* మెత్తన, ఎట్లా వంచితే అట్లా వంగే గుణము, నమ్రత. from the * of the rattan బెత్తము యెట్లా వంచితే అట్లా వంగుతున్నది గనక.

Suppliant, sup'pli-ant, *adj.* entreating వేడుకొనే, ప్రార్థించే.

Suppliant, sup'pli-ant, or Supplicant, sup'pli-cant, *n. s.* వేడుకొనేవాడు, బతిమాలుకొనేవాడు.

To Supplicate, sup'pli-cāte, *v. a.* వేడుకొనుట, బతిమాలుకొనుట. they *d him for justice న్యాయము జరిగించవలెనని వేడుకొన్నారు.

Supplication, sup-pli-cā'shon, *n. s.* మనవి, విన్నపము, ప్రార్థన.

Supplied, *adj.* అమర్చిన, జాగ్రత చేయబడ్డ, పూర్తి చేయబడ్డ.

To Supply, sup-plȳ', *v. a* to fill up as any deficiencies happen పూర్తిచేసుట. to furnish అమర్చుట, జాగ్రతచేసుట. he supplied the army with provisions దండుకు కావలసిన రస్తు సిద్ధము చేసినాడు. they supplied him with food వాడికి అన్నము పెట్టినారు. the baker who supplies me with bread నాకు రొట్టెలు వేశేవాడు. to afford ఇచ్చుట. you must the ellipse to discover the sense అర్థము తెలిసేటట్టుగా ఆలోపమును పూర్తి చేయవలసినది.

Supply, sup-plȳ', *n. s.* sufficiency for wants జాగ్రతచేసి పెట్టినది, వ్రయము చేసుకోవడమునకై చేర్చి పెట్టినది. పెట్టి పెట్టుకొని వ్రయము చేసుకో తగ్గది. he provided a * of rice for two months రెండు నెలలకు కావలసిన బియ్యమును జాగ్రత చేసినాడు. I sent them a * paper and pens కావలసిన కాకితాలు పేనాలు పంపినాను. the old * of rice was consumed in a month ముందుగా చేర్చి పెట్టిన బియ్యము నెల్లాండ్లలోగా అయిపోయినది. this is sufficient untill fresh supplies arrive కొత్తసామాను వచ్చేదాకా యిది చాలును. supplies (or eatables, provisions) భోజన సామాగ్రి. the army is in want of supplies దండుకు రస్తు లేకుండా వున్నది.

To Support, sup-pōrt', *v. a.* మోసుట, సహించుట, to sustain ఆదరించుట, రక్షించుట, కాపాడుట. he *s his sister వాడు తోడబుట్టినదాన్ని కాపాడువాడు. the pillar that *s the beam ఆ దూలమును ఆదుకొని వుండే స్తంభము, ఆ దూలమునకు పోటు యిచ్చి వుండే స్తంభము. he *ed the weight for four hours నాలుగు గడియలదాకా ఆ బరువును మోసుకొని వుండినాడు. to endure సహించుట, పడుట, ఓర్చుట. I cannot * this torment నేను యీ వుపద్రవమును పడలేను, తాళలేను, సహించలేను.

Support, sup-pōrt', *n. s.* సహాయము, ఆదరువు, ఆదరణ. or prop ఆధారము, ఆదుకొని వుండేటిది.

Supportable, sup-pōrt'a-ble, *adj.* tolerable, endurable తాళగూడిన, పడగూడిన, సహించగూడిన. the pain is not * అది పడగూడని వుపద్రవము. తాళగూడని నొప్పి.

Supporter, sup-pōrt'ĕr, *n. s.* one that supports పోషకుడు, రక్షకుడు, ఉపకారి, మోశేవాడు.

Supposable, *adj.* that may be supposed ఊహించతగ్గ, అనుమేయించతగ్గ, యెంచతగ్గ. there is no * difference between these two యీ రెంటికి భేదము లేదు.

Supposal, *n. s.* imagination ; belief ఊహ, యెంచుకోవడము, అనుకోవడము. on this * యీ పక్షమునందు, యిట్లా సంభవించినట్టయితే.

To Suppose, sup-pōse', *v. a.* and *v. n.* to lay down without proof ఎంచుట, తలచుట, భావించుట, అనుకొనుట, ఊహించుట. I * he did this వాడు అట్లా చేసివుండును. so I * అవునేమో, కాబోలు. I came because I *d they were here వాండ్లు యిక్కడవున్నారని అనుకొన్నాను. I * there are two hundred యిన్నూరు వుండును he *s there are two hundred యిన్నూరు వుండునంటాడు. I * he went there వాడు అక్కడికి పోయినాడని తోస్తున్నది, వాడు అక్కడికి పోయినాడేమో. I * you are going there మీరు అక్కడికి పోతారేమో, మీరు అక్కడికి పోతారనుకొంటిని. I *d he would do so వాడు అట్లా చేసునని యెంచుకొంటిని. you would have *d it to be pearl అది ముత్యమని భ్రమిసి వుందురు. it cannot be *d that they consented వాండ్లు సమాధానపడ్డారనుకోరాదు. well * he omitted it సరే వాడు విడిచిపెట్టినప్పటికిన్ని. * you do so నీవు అట్లా చేసినట్టయితే. * you go and tell him నీవు వాడితో పోయి చెప్పితే యేమి. * there are two

hundred ఒకనూర్రు వుండే పక్షమందు.

Supposed, *adj.* ఎంచిన, అనుకొన్న, ఊహించబడ్డ. the * father ఊహించబడ్డ తండ్రి. this is the * origin of the custom ఇవలాగా యీ వాడుకకు యిది మూలమనుకొన్నారు. this is the * origin of the rain వర్షానికి యిది కారణమైనట్టు అంటారు.

Supposing, *p*|| in the event of పక్షమందు. * the money paid ఆ రూకలను చెల్లించిన పక్షమందు, చెల్లించివుండినట్టయితే. చెల్లించివుంటే. * it true అది నిజముగా వుంటే. * him still alive వాడు యింకా బ్రతికివుంటే.

Supposition, sup-pó-*s*ish'on, *n. s.* belief, fancy తలంపు, ఎన్నిక, భావన, ఊహ. doubt సందేహము సంశయము. a terrible * సింహ స్వప్నము. on this * యీ పక్షమందు. on the other * యిట్లా కాక పోతే. not on any * యెంత మాత్రములేదు, వొక నాటికిన్ని లేదు.

Supposititious, sup-po*s*-i-tish'us, *adj.* not genuine, illegitimate, supposed; imaginary; not real. Bartered, bandied అవాస్తవమైన, అనగా జారజమైన, ఔరసుడుకాని. a * meaning అన్యాయమైన అర్థము, అపార్థము. a * son జారజ పుత్రుడు. he was thought to be * వాడు ఔరస పుత్రుడు కాదంటారు.

To Suppress, sup-press', *v. a.* to conceal అణచుట, అణగగొట్టుట. he *ed his anger కోపమును అణచుకొన్నాడు. suppressing his feelings దుఃఖమును అణుచుకొని. they *ed the evidence ఆ సాక్షిని మరుగుపరచినారు. she *ed her tears కన్నీళ్ళను కడుపులోకి దించుకొన్నది. she *ed her laughter నవ్వు నణచుకొన్నది. they *ed the letter ఆ జాబును బయిటపెట్టలేదు.

Suppressed, *adj.* అణచుకోబడ్డ, అణగగొట్టబడ్డ. here four words are * యిక్కడ నాలుగు శబ్దములు పడిపోయినవి. a month that is * or not reckoned క్షయమాసము. See Jervis. p. 99.

Suppression, sup-presh'on, *n. s.* అణచడము, అణగగొట్టడము, రహస్యముగా వుండడము. in consequence of the * of this letter యీ జాబును దాచివేసినందువల్ల. * of the passions కామ క్రోధాదులను అణగగొట్టడము. after the * of these robberies యీ దొంగతనాన్ని అణగొట్టివేసిన తర్వాత.

To Suppurate, sup'pû-râte, *v. n.* to generate *pus* or matter చీముపట్టుట. చీముపోసుట.

Suppuration, sup-pû-râ'shon, *n. s.* the change of the matter of a tumour into pus చీముపట్టడము, చీముపోయడము. before the * of the wound ఆ పుండు చీముపట్టడానకు ముందు.

Supremacy, sû-prem'a-ċy, *n. s.* highest authority ప్రాధాన్యము, శ్రేష్ఠత్వము. they plead the * of the Pope పోపుగారి మాటే మాకు ముఖ్యమన్నారు.

Supreme, sû-prēme', *adj.* highest, chief, principal ప్రాధాన్యమైన, సర్వశ్రేష్ఠమైన, ముఖ్యమైన, పరమ. God is * దైవమే విభువు. in logic he is * తర్కములో ఆతనికంటె వేరే లేడు. God is the * ruler దేవుడే సర్వారక్షకుడు. the * being పరాత్పరుడు, పరమాత్ముడు. the * Goverment అన్నిటికీ గొప్పగా వుండే ప్రభుత్వము. the * Court పెద్దన్యాయసభ.

Supremely, sû-prēme'ly, *adv.* in the highest degree ముఖ్యముగా, సర్వాపేక్షయా. she is * beautiful సౌందర్యమునందు అది అసమానురాలు, అందములో దానికి మించినవారు లేరు. in this ants are * skilful యిందులో చీమల సామర్థ్యము యెవరికీ లేదు.

To Surcease, sur-*s*ēse', *v. n.* to be at an end; to stop తీరుట, ముగియుట, మానుట.

Surcharge, sur-châ̂rġe', *n. s.* overburthen పై బరువు, అధికబరువు, అధికలెక్క. they look upon this as a * యిది అన్యాయమైన లెక్క అని అంటారు.

Surcharged, *adj.* అధికబరువు యెక్కించబడ్డ, అధిక లెక్కకట్టబడ్డ. a cloud * with water జలపూరితమైన మేఘము. a * account అన్యాయపు లెక్క.

Surcingle, sur'ċing-gle, *n. s.* a girth with which the burthen is bound upon a horse టంగువారు.

Surd, surd, *adj.* బధిరమైన, ఇది మహాగణితములో వచ్చే వొకమాట.

Sure, shûre, *adj.* certain నిశ్చయమైన, యథార్థమైన, నిజమైన. he is * to pay the money వాడు రూకలు చెల్లించడము నిశ్చయము. he is * to find it out వాడు కనుక్కొనేది నిశ్చయము, వాడికి తెలిసేది నిశ్చయము. by long keeping pearls are * to lose their colour నిండా దినాలు వుంచుకుంటే ముత్యాలకాంతి చెడిపోకపోదు. he * to send him

వారిన్ని అగత్యము వచ్చు. to be * నిశ్చయముగా. వాస్తవముగా. you must go to be * నీవు పోవలసినదే. the child to be * is there ఆ బిడ్డ అక్కడ వుండేది నిశ్చయమే. to be * I lost the money నేను రూకలు పోగొట్టుకొన్నది నిజమే Oh to be * (a word of scorn) అహా నిజమే, అనగా శుద్ధ అబద్ధము. to be * I told you నీతో చెప్పినాను గదా I am * it was you who told him వానితో చెప్పినది నీవేనని నాకు నిశ్చయము. I am * I paid the money రూకలు చెల్లించివేసినాను తీరినది. are you * of this? యిది నీకు నిశ్చయమా.

Sure, shûre, *adv.* or *interj.* సుమీ. I told you * చెప్పినానే. చెప్పితినిగదా. * he is dead! అయ్యో చచ్చినాడా.

Surefooted, *adj.* treading firmly; not stumbling నిబ్బరముగా నిలిచే, కాలుజారని. this horse is not * యీ గుర్రము తొట్రుబడుతున్నది. అప్పుడప్పుడు కాలుజారి పడుతున్నది.

Surely, shûre'ly, *adv.* సిద్ధముగా, రూఢిగా, నిజముగా. * that is a snake అది పామేను. అది పాముకదా. * I told you నీతో సిద్ధముగా చెప్పినాను. * it is raining యిదో కురుస్తున్నదే. * he will come వాడు వచ్చేది సిద్ధము. he will * come నిశ్చయముగా వస్తాడు. * not యెంతమాత్రము కాదు.

Sureness, *n.s.* certainty నిజము, రూఢి, వాస్తవము.

Surety, shûre'ty, *n.s.* a bondsman, one who gives bail పూటబడ్డవాడు, వుత్తరవాది, జామీనుదారుడు.

Suretyship, *n. s.* పూటపడడము.

Surf, *n. s.* the swell or dashing of the sea that beats against rocks or the shore కట్టుమీద కొట్టే అల, తరంగము. the heavier * పోటుకరుడు, ముగఅల. the lesser * పెంటికరుడు, అడఅల.

Surface, surf'fâce, *n.s.* outside పైకట్టు, మీదికట్టు, the * of the coin is corroded రూపాయిపైకట్టు అరిగిపోయినది. the proofs of this fact lie on the * ఇది వాస్తవమే. యిది ప్రత్యక్షమే. causes that lie beneath the * అప్రసిద్ధమైన హేతువులు.

To Surfeit, sur'fit, *v. a.* to make sick with eating, &c. ముఖముకొట్టుట, వెక్కసము చేసుట, వెగటు చేసుట. pleasures that never * తనివిదీరని సుఖములు. he first *ed himself with pleasure and then became a monk మొదట యావత్తు సుఖములను అనుభవించి విసుకు పుట్టిన తర్వాత సన్యసించినాడు. why should you * yourself with pleasure? విసుకుపుట్టేటట్టు పూరికె నీకు యిన్ని సుఖము లెందుకు. he went on eating till he *ed himself వెక్కసము పుట్టేదాకా తిన్నాడు, ముక్కుమోయ తిన్నాడు.

To Surfeit, sur'fit, *v. n.* to be fed to satiety and sickness వెక్కసమవుట. అజీర్ణమవుట, వెగటవుట. they eat until they * వెక్కసమయ్యేటట్టు తింటారు.

Surfeit, sur'fit, *v. s.* sickness or satiety caused by overfulness వెక్కసము, అజీర్ణము, వెగటు. I have got a * of these stories యీ కథలను విని విని నాకు విసుకు పుట్టినది. he died of a * వాడు అజీర్ణముచేత చచ్చినాడు.

Surfeited, *adj.* వెక్కసమును పొందిన, అజీర్ణమైన. ముఖము కొట్టిన. he was * వానికి వెక్కసమైనది, వానికి ముఖము కొట్టినది. he was * with applause వాండ్లు చేసిన స్తోత్రము వానికి వెక్కసమైనది.

Surge, surge, *n. s.* అల, తరంగము, కరుడు.

To Surge, surge, *v. n.* to swell; to rise high అలలు వచ్చుట, కల్లోలకల్లోలముగా వుండుట.

Surgeon, sur'jun, *n. s.* శస్త్రవైద్యుడు, వ్రణవైద్యుడు, వైద్యుడు.

Surgery, sur'jer-y, *n. s.* శస్త్రవైద్యము, వ్రణచికిత్స. a place for the sick ఆశుపత్రి.

Surgical, *adj.* శస్త్రవైద్య సంబంధమైన, a * operation శస్త్రము చేయడము.

Surlily, *adv.* angrily చిరచిరలాడుతూ, మండిపడుతూ. he spoke * ఆగ్రహముగా మాట్లాడినాడు.

Surliness, *n. s.* చిరచిర, మంట, ఆగ్రహము.

Surloin, *n. s.* రొండి, గొడ్డుయొక్క రొండి

Surly, sur'ly, *adj.* angry చిరచిరలాడే, మండిపడే, దుష్టుడైన.

To Surmise, sur-mize', *v. a.* and *v. n.* to suspect సందేహించుట. సంశయించుట. I * that this is false యిది అబద్ధమని తోస్తున్నది.

Surmise, sur-mize', *n. s.* supposal సందేహము, అనుమానము, సంశయము.

To Surmount, sur-mount', *v. a.* సాధించుట. all the difficulties that he *ed వాడు సాధించిన కష్టమైన పనులు.

Surname, sur'nāme, *n. s.* the name of the family ఇంటిపేరు, వంశనామము. his name was Samuel, his * was Johnson వాడిపేరు సామియలు, వాడి యింటిపేరు జానుసను.

To Surname, sur'nāme, *v. a.* విశేషనామమును యిచ్చుట. and Simon he *d Peter మరిన్ని సైమోను అనే వానికి పేతరు అనే పేరు పెట్టినారు. సీమోనె పితర యిత్యుపనామ దదౌ. A†.

Surnamed, *adj.* విశేషనామముగల. Wm. * Rūfus రూఫస్ అనే శేషనామముగల విల్లియము. Simon * Peter పేతరనే విశేషనామముగల సీమను. పితర నామ్నా విఖ్యాతోయః సీమోను. A†.

To Surpass, sur-păss', *v. a.* మించుట, అతిశయించుట. he *ed them in learning చదువులో వాండ్లను మించినాడు. he *ed them in glory వాండ్లకంటె మించిన కీర్తిని పొందినాడు.

Surpassing, *adj.* అతిశయమైన, ఉత్కృష్టమైన. * glory అధికమైన కీర్తి.

Surpassingly, *adv.* greatly, vastly అతిశయముగా, విశేషముగా.

Surplice, sur'pliċe, *n.s.* the white garment which a clergyman wears over his black gown గుడిలో ప్రసంగించేటప్పుడు పాదిరి తన నల్లవుడుపు మీదవేసుకొనే తెల్లవుడుపు.

Surplus, sur'plus, *n. s.* మిగత, హెచ్చు విశేషము. he kept as much as he wanted and sold the * కావలసినది పెట్టుకొని మిగత అమ్మివేసినాడు.

Surprisal, *n. s.* the act of taking unawares యేమరిపాటుగా వచ్చి పట్టుకోవడము.

Surprise, sur-prīẑe', *n. s.* wonder suddenly excited అద్భుతము, ఆశ్చర్యము, వెరగు. this was a complete * ఇది అతిచోద్యము. to the * of all అందరికీ వింతగా, అందరు ఆశ్చర్యపడేటట్టుగా.

To Surprise, sur-prīẑe', *v. a.* to astonish ఆశ్చర్యపరచుట భ్రమింపచేసుట. this *d them యిది వాండ్లకు ఆశ్చర్యమైనది. I *d him వానికి ఆశ్చర్యమయ్యేటట్టు చేసినాను. వాణ్ని లటక్కున పట్టుకొన్నాము. you * me! హా! హా! to take unawares యేమరిపాటుగా వచ్చి పట్టుకొనుట. they *d him at his brother's house అన్నయింట్లో వాడు వాండ్లకు చిక్కినాడు. దొరికినాడు.

Surprised, *adj.* ఆశ్చర్యపడ్డ, ఆకస్మికముగా వచ్చి పట్టుకోబడ్డ. they were * by the enemy శత్రువులు ఆకస్మికముగా వచ్చి వాండ్లను పట్టుకొన్నారు. on the road I was * by a shower దోవలో ఆకస్మికముగా వొక వాన వచ్చినది.

Surprising, *adj.* ఆశ్చర్యకరమైన, విచిత్రమైన. this is not * యిది వొక వింత కాదు, యిది సామాన్యమే.

Surprisingly, *adv.* అద్భుతముగా, ఆశ్చర్యముగా, వింతగా, ఆకస్మికముగా.

To Surrender, sur-ren'dĕr, *v. a.* to yield, to give up అప్పగించుట, యిచ్చివేసుట. he *ed the fort కోటను శత్రువులచేతికి అప్పగించినాడు. he *ed his life తన ప్రాణమును అప్పగించినాడు, చంపితే చంపండని వుండినాడు.

To Surrender, sur-ren'dĕr, *v. n.* to yield, to give one's self up లోబడుట, లొంగుట. he *ed to his creditors తనసొత్తు యావత్తున్ను అప్పులవాండ్లకు అప్పగింత పెట్టినాడు.

Surrender, sur'ren'dĕr, *n. s.* the act of resigning or giving up to another అప్పగింత పెట్టడము. next Monday is the day of * వచ్చే సోమవారము నాటికి తన ఆస్తిని అప్పగింత పెట్టబోతున్నాడు. after his * తానుగా శత్రువులకు లోబడ్డ తర్వాత.

Surreptitious, sur-rep-tish'us, *adj.* done by stealth దొంగతనముగా చేసిన, విశ్వామిత్రమైన, కృత్రిమమైన. a * letter విశ్వామిత్రమైన జాబు. a * verse in a poem దొంగలించి తెచ్చుకొన్న శ్లోకము.

Surreptitiously, *adv.* దొంగతనముగా, విశ్వామిత్రముగా, మోసముగా.

Surrogate, sur'rō-gāte, *n. s.* a kind of judge ఒక విధమైన న్యాయాధిపతి.

To Surround, sur-roŭnd', *v. a.* చుట్టుకొనుట, ఆవరించుకొనుట, పరివేష్టించుకొనుట. the enemy *ed him శత్రువులు వచ్చి వాణ్ని చుట్టుకొన్నారు. when difficulty *s us మనకు నానాంచాలా కష్టము వచ్చినప్పుడు.

Surrounded, *adj.* చుట్టుకోబడ్డ, పరివేష్టించబడ్డ. a town * by forests నాలుగుతట్లా అడవి మూసుకొని వుండే పట్టణము, అడివి నడమ వుండే పట్టణము.

Surrounding, *adj.* చుట్టుకొని వుండే, నాలుగుతట్లా వుండే.

Surtout, sur'tūt *or* sur'tū, *n. s,* a great coat శైత్యానము, అనగా చలికాలములో తల మొదలుకొని కాళ్ళదాకా వేసుకొనే గొగ్గి.

Surveillance, *n. s.* watch, gurd, care కావుదారి, వశము.

To Survey, sur-vā', *v.a.* to view, look at చూచుట, విచారించుట, ఆద్యంతముగా చూచుట. he *ed the garden and admired it ఆ తోటను చూచి ఆశ్చర్యపడ్డాడు. he *ed me with astonishment నన్ను యెగాదిగా చూచినాడు. to measure and estimate land or buildings కొలుచుట, భూములను కొలుచుట. he *ed the district ఆ తాలూకా భూములను కొలిచి లెక్క యేర్పరచినాడు.

Survey, sur'vā, *n. s.* view చూడడము, అవలోకనము, విచారణ. or measurement కొలవడము, భూమిని కొలవడము.

Surveying, *n. s.* the act of measuring lands భూములు కొలవడము.

Surveyor, sur-vā'or, *n. s.* an overseer పై విచారణ చేసేవాడు. a measurer of land భూములు కొలిచేవాడు.

Surveyorship, *n. s.* భూములు కొలిచే వుద్యోగము.

To Survive, sur-vīve', *v. a.* చావక మిగిలి వుండుట. he *ed his brother three years అన్న చచ్చిన మూడేండ్లకు వాడు చచ్చినాడు. Alas! I shall never * her loss అయ్యో ఆమె చచ్చి నేను బ్రతికి వుండరాదు. he is very ill, but I think he will * it నిండా అశక్తముగా వున్నప్పటికిన్ని యిందువల్ల వాడు చావడని తోస్తున్నది. he will not * this punishment యీ శిక్ష చేస్తే వాడు బ్రతకడు, ఆ శిక్షతో వాడు చచ్చును. he did not * the blow ఆ దెబ్బతో చచ్చినాడు.

To Survive, sur-vīve', *v. n.* బ్రతుకుట. he still *s యింకా బ్రతికి వున్నాడు. do you think he will *? వాడు చావక బ్రతుకునని తోస్తున్నదా, వాడి దేహము నిలుచునని తోస్తున్నదా. of all his poems one alone *d him వాడు చెప్పిన కావ్యము లంతా వాడితో కూడానే పోయినవి, యిది వొకటి మాత్రము నిలిచినది. I have alone *d పోయినవాండ్లు పోగా నేను మిగిలి వున్నాను.

Surviver, (Survivors,) *n. s.* బ్రతికినవాడు, చచ్చినవాండ్లు చావగా మిగిలివుండేవాడు. three died of hunger and the *s fled ఆకలికి ముగ్గురు చచ్చినారు మిగిలినవాండ్లు పారిపోయినారు. the *s హతశేషులు.

Survivership, *n. s.* the state of outliving another చచ్చినవాండ్లు చావగా మిగిలి వుండడము. this proves his * యిందువల్ల అందరు చచ్చి వీడు మాత్రము బ్రతికి వుండినాడని తెలుస్తున్నది.

Susceptibility, sus-ĉep-ti-bil'i-ty, *n. s.* the quality of receiving impressions, quality of admitting; tendency to admit ఎటువడితే అటు తిరిగే గుణము, ఎట్లా యీడిస్తే అట్లా వంగే గుణము. from the * of women స్త్రీలు యెట్లా యీడిస్తే అట్లా వచ్చే వాండ్లుగనక. from the * of these scales యీ త్రాసు నిండా సున్నితమైనది గనక. from their * women are easily moved by pleasure or pain ఆడవారి మనసు అల్పము గనక రవంతలో నవ్వుతారు రవంతలో యేడుస్తారు. this is used for love కామము. She is out of her teens, but certainly is not past * దానికి యౌవనము పోయినప్పటికిన్ని కామము పోలేదు. In Ephes. IV. 19 feeling, చైతన్యకూన్యాశ్చ A†.

Susceptible, sus-ĉep'ti-ble, *adj.* apt to take an impression, capable of admitting వల్లగా వుండే, ఎటువడితే అటు తిరిగే. this house is * of improvements యీ యిల్లు యెట్లాగంటే అట్లా కట్టుకోవడానకు వల్లగా వున్నది. the Hindus are very * of instruction హిందువులకు చెప్పితే సులభముగా నేర్చుకొంటారు. a man of * heart సులభుడు, యెట్లా యీడిస్తే అట్లా వచ్చేవాడు. a house that is not * of improvement చక్క పెట్టుకోవడానకు వల్లగాకుండా వుండేయిల్లు.

To Suspect, sus-pect', *v. a.* to fear, to doubt; think guilty అనుమానపడుట, సందేహపడుట, సంశయించుట, సంశయపడుట. I * he is gone వెళ్ళినాడేమో. I * నాకు అనుమానముగా వున్నది. I * this is wrong యిది తప్పు అని తోస్తున్నది. you should not * him అతణ్ని గురించి సందేహించరాదు, వాడు దొంగ అని తలచరాదు.

To Suspend, sus-pend', *v. a.* to hang వేలవేసుట, వేలాడవేసుట. they *ed a light over the gate గడపలో వొక దీపమును వేలాడకట్టినారు. to make to stop for a time నిలిపిపెట్టుట. they *ed him for a month వాణ్ని వుద్యోగములోనుంచి నెల్లాండ్లు తోసిపెట్టినారు

Suspended, *adj.* వేలాడవేయబడ్డ, వేలాడకట్టబడ్డ, నిలిపిపెట్టబడ్డ. he was * from the office వాడు పనిచూడకుండా నిలిపిపెట్టబడ్డాడు.

Suspender, *n. s.* or langoti కౌపీనము, గోచి.

Suspense, sus-pense', *n. s.* uncertainty, doubt సందేహము, అనుమానము. matters are still in * ఆ సంగతి యింకా డోలాయమానముగా వున్నది.

Suspension, sus-pen'shon, *n. s.* the act of hanging up వేలాడవేయడము, వేలాడకట్టడము. a * bridge గొలుసువంతెన, అనగా యినప గొలుసులను ఆ ధారముచేసికట్టి వుండే వారధి. cessation for a time నిలిపిపెట్టడము, ఆటంకపరచడము. during the * of hostilities యుద్ధము నిలిచివుండే టప్పుడు.

Suspensory, *adj.* that suspends వేలాడే.

Suspicion, sus-pish'on, *n. s.* mistrust సందేహము, అనుమానము, శంక, యిది యెప్పుడున్ను దుష్కార్యమును గురించిన సందేహము, యిది దొంగతనమును గురించే చెల్లుతున్నది. I entertained some *s of him వాడి మీద నాకు అనుమానము వుండినది. I had no * of this యిందున గురించి నాకు అనుమానము వుండలేదు.

Suspicious, sus-pish'us, *adj.* అనుమానపడే, అనుమానించే, అనుమానించతగ్గ, సందేహాస్పదమైన. a * man అనుమానపడేవాడు. this is a very * proceeding యిది సందేహాస్పదమైనపని. his selling the horse is very * వాడు గుర్రాన్ని అమ్మడము అనుమానానికి యెడముగా వున్నది.

Suspiciously, *adv.* అనుమానానికి యెడముగా, సందేహాస్పదముగా. he behaved very * వాడి నడక అనుమానానికి యెడమైనదిగా వున్నది.

Suspiciousness, *n. s.* సందేహము, అనుమానము. his * makes him miserable వాడి సందేహమే వాణ్ని చెరుపుతున్నది, సంశయాత్మావినశ్యతి.

Suspiration, sus-pi-rā'shon, *n. s.* a sigh పెద్ద వూపిరి, నిట్టూర్పు.

To Suspire, sus-pīre', *v. n.* పెద్దవూపిరి విడుచుట.

To Sustain, sus-tān', *v. a.* to bear ధరించుట, మోసుట, ఆదుకొనుట. the pillars which * the beam దూలమును ఆదుకొని వుండే స్తంభములు. God *s the world దేవుడు లోకమును సంరక్షిస్తున్నాడు. this wall is not strong enough to * the flood యీ గోడ ఆ ప్రవాహమునకు తాళేంత బలముగలది కాదు. they *ed the weight on their shoulders ఆ బరువును భుజాన మోసుకొన్నారు. I cannot * this weight any longer యీ బరువు నిక మోయలేను. God *ed us in need దారిద్ర్యములో దేవుడు చెయ్యిచ్చినాడు. he *ed the office of minister for ten years పది సంవత్సరములు మంత్రిగా వుండి నిర్వహించినాడు. support, maintain, help సంరక్షించుట, కాపాడుట, నిర్వహించుట. he *ed all the family ఆ కుటుంబము నంతా రక్షించినాడు. to endure సహించుట, తాళుట, ఓర్చుకొనుట. he *ed much persecution for this యిందు నిమిత్తము నానా పాట్లు బడ్డాడు. the poor * many difficulties బీదలు బహు సంకటపడుతారు. I could not * the sight of her misery దాని కష్టమును చూచి ధరించలేను. he *ed a loss in this యిందులో వాడు నష్టపడ్డాడు.

Sustainable, *adj.* ధరించతగ్గ, మోయతగ్గ. a weight * by a man మనిషి మోయతగ్గ బరువు. an action is * regarding this ఇది ఫిరియాదు చేయడమునకు అర్హమైనపని.

Sustainedly, *adv.* నిబ్బరముగా, దృఢముగా.

Sustainer, *n. s.* one that supports ధరించేవాడు, నిర్వాహకుడు, ఆదరించేవాడు.

Sustenance, sus'tė-nance, *n. s.* support; maintenance ఆహారము, అన్నపానము, జీవనము, జీవనోపాయము. he allowed them a rupee a day for * వాండ్లకు కూటికి దినానికి వొక రూపాయి యిస్తూ వచ్చినాడు. this trade is their sole * వాండ్లకు జీవనానికి యిదే వృత్తి.

Sutler, sut'lĕr, *n. s.* a man that sells provisions and liquor in a camp ప్రయాణములో దండుకు భోజన సామగ్రి సారాయి అమ్మేవాడు.

Suttee, *n. s.* (Indian word for burning a widow alive) సహగమనము.

Suture, sū'túre, *n. s.* a manner of sewing or stitching, particularly of stitching wounds కుట్టు, ముఖ్యముగా గాయకుట్టు, తెగిన చెవులు మొదలైనవాటిని చేర్చి కుట్టినకుట్టు. the sagittal * బ్రహ్మరంధ్రము.

Suzerain, *n. s.* a Lord paramount ప్రభువు, అధిపతి.

Swab, swŏb, *n. s.* a kind of mop to clean floors వాడలో తట్టును నీళ్ళుపోసి కడిగి శుద్ధిచేసే నారకట్ట.

To Swab, swŏb, *v. a.* నారకట్టతో వాడలోతట్టును నీళ్ళుపోసి కడిగి శుద్ధిచేసుట.

To Swaddle, swŏd'dle, *v. a.* to swathe అప్పుడు

పుట్టిన బిడ్డలకు చేతులు కాళ్ళుకదలకుండా బట్టలు చుట్టుట. యిది యిప్పటి మర్యాద కాదు.

Swaddling clothes, *n. s.* అప్పుడు పుట్టిన బిడ్డలకు చుట్టేగుడ్డలు. పొత్తిగుడ్డలు.

To Swag, *v.n.* swag, వేలాడుట. a * belly వేలాడే పొట్ట. Ganēsa has a * belly పిళ్ళారి వేలాడే పొట్టగల వాడు.

To Swagger, swag'gĕr, *v. n.* గప్పాలుకొట్టుట. జంభాలుకొట్టుట. జల్లికొట్టుట.

Swaggerer, *n. s.* జంభాలుకొట్టేవాడు.

Swaggering, *n. s.* జంభాలు, జల్లి.

Swain, swān, *n. s.* a young man బాలుడు. a country servant employed in husbandry బత్తెగాడు. a pastoral youth పశువులు మేపే వయసువాడు, నాయకుడు, విటగాడు.

Swallow, swŏl'lō, *n. s.* a small bird of passage ఒకవిధమైన పిచుకపక్షి, వసంతకాలములో వచ్చి వానకాలములో కానక పొయ్యేపక్షి. the sea * రామదాసు అనే పక్షి.

To Swallow, swŏl'lō, *v. a.* మింగుట, భక్షించుట. to engross అపహరించుట. నోట్లో వేసుకొనుట. this business *ed up all his wealth యీ పని వాని రూకలంతా అకర్షించి వేసినది. the waters *ed him up నీళ్ళు వాణ్ని లోనికి యీడ్చుకొని పోయినది.

Swallow-tailed, *adj.* పత్రింతతోక ఆకారముగా వుండే. a swallow-tailed flag విడుపుగా కొనన రెండు పాయలుగా వుండే జండా.

Swallow-wort, *n. s.* జిల్లేడు, జిల్లేడుచెట్టు.

Swam, swam, *past tense* of the verb To Swim ఈదుట.

Swamp, swŏmp, *n. s.* చిత్తచిత్తమనివుండేనేల, వ్రర, బాదవ పొలము.

To Swamp, swŏmp, *v. a.* to whelm or sink as in a swamp ముంచుట. the rain *ed the field ఆ పొలము వాననీళ్ళలో మునిగి పోయినది. ఆ పొలముమీద వాననీళ్ళు నిలిచి వుండినది.

Swamped, *adj.* నీళ్ళలో మునిగిన. a * field నీళ్ళలో మునిగిన పొలము. the estate was * with debts ఆ యాస్తి అప్పులతో మునిగిపోయినది.

Swampy, swŏmp'y, *adj.* చిత్తడిగావుండే. చిత్తచిత్తలాడే. తొక్కుగావుండే.

Swan, swŏn, *n. s.* ఒకవిధమైన హంస. the braminy * or duck రాయంచ, రాజహంస. as white as a * అతి ధావళ్యముగా వుండే.

Swanshot, *n. s.* తుపాకిలో వేసే లావాటిరవలు.

To Swap, swŏp, *v. a.* మార్చుట, మార్చుకొనుట, పరివర్తనచేసుకొనుట, ఇది నీచశబ్దము. (Redgauntlet Letter 4, page 59.)

Swape, *n s.* ఏతాము.

Sward, swârd, *n. s.* పసరికబయిలు.

Sware, swāre, *past tense* of the verb To Swear సత్యముచేసుట, ప్రమాణముచేసుట.

Swarm, swârm, *n. s.* a great body or number of bees or other small animals గుంపు, సమూహము, ఇది యీగలు, చీమలు, చెదలు మొదలైనవాటిని గురించినమాట. a * of beggars బిచ్చగాండ్ళగుంపు. a * of children అనేకమంది పిల్లకాయలు.

To Swarm, swârm, *v n.* to collect and depart from a hive by flight in a body, as bees, ముసురుకొనుట. Bees * in warm clear days in summer తేనీగలు వలసపోతవి. the children *ed around him బిడ్డలు వాణ్ని చుట్టుకొన్నారు. lice * there అక్కడ పేలమయముగా వున్నది. the town *s with beggars, or beggars * in this town యీ పట్టణము బిచ్చగాండ్ల మయముగా వున్నది. his body *ed with lice, or lice *ed on his, body వాడి వొంటిని పేలు ముసురుకొని వున్నది. this book *s with errors or erros * in this book యీ పుస్తకము అబద్ధాలపుట్టగా వున్నది. * to up a tree, or to climb up a tree చెట్టు యెక్కుట.

Swarming, *adj.* ముసురుకొన్న. * beggars తండోపతండములుగా వచ్చి ముసురుకొనే బిచ్చగాండ్లు.

Swart, *adj.* black, darkly brown నల్లని, కపిల వర్ణమైన, ధూమ్రవర్ణమైన.

Swarthiness, *n. s.* కపిల వర్ణము, ధూమ్రవర్ణము, చామనిచాయ.

Swarthy, swâr'thy, *adj.* చామనిచాయగా వుండే, కపిలవర్ణముగా వుండే. ధూమ్రవర్ణముగా వుండే. the natives of India are either * or black కొందరు చామన చాయగా వుంటారు, కొందరు నల్లగా వుంటారు.

Swashing, *adj.* bullying, rude గడుసైన, మోటు.

Swath, or Swathe, swāthe, *n. s.* a band ; a fillet చుట్టిన గుడ్డ, కట్టుకట్టిన గుడ్డ. a * of grass or corn మోపు.

To Swathe, swāthe, *v. a.* to bind కట్టుకట్టుట, గాయము కట్టుట.

To Sway, swā, *v. a.* to wave in the hand విసురుట, తిప్పుట, ఆడించుట. to manage నిర్వహించుట. to * the sceptre అధికారము చేసుట, పరిపాలనము చేసుట, యేలుట. a man who is *ed by passion కామక్రోధవశ్యుడు, పంచేంద్రియబద్ధుడు.

Sway, swā, *n. s.* power; rule: dominion అధికారము, ప్రభుత్వము, దొరతనము. they were many years under the Musulman * వాండ్లు బహుదినాలు తురకల ప్రభుత్వముకింద వుండిరి. he is under the * of his lusts పంచేంద్రియబద్ధుడై వున్నాడు.

To Swear, swār, *v. n.* ప్రమాణము చేసుట, బాస చేసుట, he swore by Rama రాముడిమీద వొట్టు పెట్టుకొన్నాడు. he swore that it was true యిది నిజమని ప్రమాణముగా చెప్పినాడు. he swore at them వాండ్లను తిట్టినాడు, దూషించినాడు.

To Swear, swār, *v. a.* ప్రమాణము చేయించుట. he swore the witness సాక్షిచేత ప్రమాణము చేయించినాడు. a sworn witness సత్యము చేయించబడ్డ సాక్షి. after the witness is sworn సాక్షిచేత ప్రమాణము చేయించిన తర్వాత. he is a sworn foe to them వాండ్లకు వాడు జన్మవైరి. he is a sworn foe to translations భాషాంతరముల చేవాడికి కూడదు, గిట్టదు. the doctor is a sworn foe to gluttony వైద్యుడు అధిక భోజనము కూడదంటాడు. they are sworn enemies వాండ్లు బద్ధవైరులు.

Swearer, *n. s.* తిట్టేవాడు, దూషించేవాడు. a profane * తిట్లమారి, చెడ్డనోరుగలవాడు. he who administers the oath సత్యము చేయించేవాడు.

Sweat, swet, *n. s* చెమట, స్వేదము. we live by the * of our brow మేము చెమట తీశేటి బ్రతికే వారము.

To Sweat, swet, *v. n.* చెమర్చుట, చెమటపట్టుట. his head *ed వాడి తల చెమట పట్టినది. the marble *ed ఆ రాయి చెమర్చినది. the gum that *ed out బయట బయలుదేరిన బంక. the salt that *s out of the ground నేలమీద పూచేవుప్పు. the sweating sickness వాంతిభ్రాంతివంటి రోగము.

To Sweat, swet, *v. a.* to make it sweat చెమట పట్టేటట్టు చేసుట. he *ed the horse గుర్రమునకు చెమట పట్టేటట్టు చేసినాడు. this job *ed him యీ పని అతనికి నిండా ఆయాసము చేసినది, యీ పని చేయడములో వానికి నిండా తొందరైనది. he *ed the rupee ఆ రూపాయలను వొరసి వెండిని దొంగిలించుకొన్నాడు.

Sweaty, swet'y, *adj.* చెమటపట్టిన, చెమటతో తడిసిన.

Swede, *n. s.* a native of Sweden స్వీడన దేశస్థుడు.

To Sweep, swēp, *v. a.* ఊడ్చుట. to * and trim a house యింటిని వూడ్చి చక్కబెట్టుట. tresses that * the ground గుదికాళ్ళదాకావచ్చే వెంట్రుకలు. the sow's belly *s the ground పంది కడుపు నేలజీరాడుతున్నది. boats that * the water నీళ్ళమీద వడిగా పొయ్యే పడవలు. they swept the waters with their oars అల్లిను కర్రలతో నీళ్లను చిదచిద తోసినారు. to * a chimney పొగగూటిని తుడుచుట. పొగగూటిలో కరదూవమును తుడిచి శుభ్రము చేసుట. the guns swept the walls గుండ్లు గోడలమీద పారినవి. the eye *s the country దృష్టి ఆ దేశముమీద పారుతున్నది, ఆ దేశమంతా కంటికి తెలుస్తున్నది. she swept away the dust దుమ్మును వూడ్చివేసినది. the flood swept away several trees ప్రవాహము నానా చెట్లను వూడ్చుకొని పోయినది the cholera swept off one thousand people వాంతిభ్రాంతి వెయ్యిమందిని కొంచబోయినది. she swept out the house యింటిని వూడ్చి శుద్ధిచేసినది.

To Sweep, swēp, *v. n.* to pass with violence వడిగా పోవుట. the army swept along దండు వడిగా పోయినది. the breeze that *s along the hill కొండమీదికి కొట్టే గాలి. the meadow that *s down to the edge of the lake ఆ మడుగుదాకా పొయ్యే పసిరికబయలు.

Sweep, swēp, *n. s.* ఊడ్వడము, ప్రవేశము, ప్రదేశము. here the eye takes in a great * of country యిక్కడ దేశము బహుదూరము తెలుస్తున్నది. a boy who cleans chimney పొగగూటిలో దూరి కరదూవము తుడిచే పిల్లకాయ. a large oar నలుగురు పట్టి తోసే పెద్ద అల్లినుకర్ర. they took a great * before they reached the town ఆ వూరికి చేరేటందుకు మునుపు బహుదూరము చుట్టినారు. here the road makes a * యిక్కడ దోవ చుట్టుగా వున్నది. here the mountains take a * to the north యిక్కడనుంచి ఆ కొండలు వుత్తర

ముగా పోతవి.

Sweeping, *p||* తుడిచే, తుడుముకొనిపోయే. general మొత్తమైన, సగటుగా వుండే. peremptory ఖండిత మైన. excessive, unjust మిక్కుటమైన. * censures గోనెలో వాక్యావేసి కొట్టడము, సగటుమీద దూషించడము. a * storm తుడుముకొని పొయ్యే అధికమైన గాలివాన. a * clause in a law సము దాయముగా విధించే సూత్రము. why should you pass a * condemnation? [Scott's Napoleon 808, § 8] మొత్తముగా యెందుకు దూషిస్తావు "I call *corruption* the taking of a six pence more than the just and known salary of your employment *under any pretence whatever*— Observe—he adds the * clause *under any pretence whatever*." (Chesterfield).

Sweepingly, *adv.* వడిగా, ఝురీలున, ఝురాలున.

Sweepings, swēp'ing*s*, *n. s. plu* కుప్ప, పెంట.

Sweepstakes, *n. s.* a kind of bet మొత్తపందెము, సగటు పందెము.

Sweepy, swēp'y, *adj.* passing with great speed and violence over a great compass at once వడిగా పొయ్యే, ఝురీలు మని పొయ్యే.

Sweet, swēt, *adj.* తియ్యని, మధురమైన, రుచియైన, యింపైన. a * smell సువాసన. a * sound మధుర స్వనము. * words తియ్యని మాటలు. her * face దాని చెమొగ్గము. her * lip దాని కెమొగ్గవి. a * temper సౌజన్యము, శాంతగుణము. revenge is * చలము తీరడము మనసుకు వుల్లా సము. the house is not * యీ యిల్లు రోతగా వున్నది. the * and the bitter together సుఖ దుఃఖములు. how * she looks! దాని ముఖము పాలు కారుతున్నది. my * lord నా బంగారుదొర. he was very * upon her దానిమీద నిండా వ్యామోహముగా వున్నాడు. * water మంచినీళ్ళు * oil (meaning Olive oil) ఆలివా వంట్లనూనె

Sweet, swēt, *n. s.* sweetness మాధుర్యము, తీపు. something pleasing యింపు. the bitter must come before the * ముందర కష్టమనుభవించి అవ తల సుఖము అనుభవించవలసినది. liquid *s తేనె, అమృతము. the *s and the sours of life సుఖ దుఃఖములు.

Sweetbread, swēt'bred, *n. s.* the pancreas of the calf దూడ కొవ్వు. in Tyndale's English Bible this word is used for unleavened bread.

Sweetbriar, swēt'brī-ĕr, *n. s.* పుష్పవిశేషము.

Sweetcane, *n. s.* (in Isaiah 48. 24.) or calamus సుగంధివస. D†.

Sweet flag, *n. s.* వస.

To Sweeten, swētn, *v. a.* తీపు చేసుట, యింపు చేసుట, ప్రియము చేసుట. she *ed the milk పాలలో శర్కర వేసినది.

Sweetener, *n. s.* ఉల్లాసము చేసేటిది. friendship is a great * of life లోకములో స్నేహమే అన్నిటికి సౌఖ్యాగా వుండేటిది. pleasure is the * of life మనుష్యులకు వుల్లాసము చేసేటిది సంతోషము. a * for the breath నోటికంపును పోగొట్టేటిది.

Sweetheart, swēt'hărt, *n. s.* favourite ప్రియు రాలు, ప్రియుడు. In old days it was merely a phrase of kindness like *my dear* addressed by a woman to a woman.

Sweetly, swēt'ly, *adv.* రమ్యముగా, సరసముగా.

Sweetmeat, swēt'mēt, *n. s.* మిఠాయి, ఫలాహా రము.

Sweetness, *n. s.* తీపు, మాధుర్యము, కమ్మదనము, రుచి. from the * of this milk యీ పాలు యొక్క మాధుర్యమువల్ల. from the * of this fruit యీ పండు యొక్క తీపువల్ల. from the * of her temper ఆమె శాంతురాలు గనక. from the * of the smell సువాసనైనందువల్ల. cloying * అతిమాధుర్యము.

Sweetpotatoes, *n. s.* చిలగడదుంప, గెనుసుగడ్డ. Ainslie says చక్కెర వెల్లిగడ్డ.

Sweetwilliam, swēt-will'yam, *n. s.* a plant కమ్మ నంగెర పువ్వువంటి వొక పుష్పచెట్టు.

To Swell, swell, *v. n.* వాచుట, ఉబ్బుట, పూదు కొనుట, అధికమవుట, హెచ్చుట. when the flood *ed its height వెల్లువ నిండా అతిశయించేటప్పటికి. the ditches *ed with the rain వానచేత అగడ్త లలో నీళ్ళు పుబికినవి. his debts *ed to a large amount వాడికి అప్పు నిండా పెరిగినది.

To Swell, swell, *v. a.* ఉబికించుట, ఉబ్బించుట, పెద్ద దిగా చేసుట, పెంపుచేసుట. the disease that *ed his belly వాడి కడుపును వుబ్బేటట్టు చేసిన రోగము. items that * an account లెక్కను పెద్దదిగా చేసిన పద్దులు. the Cokila *s it's note కోకిల స్వరము స్థాయిని అంటుతున్నది. రాగాలాగా

హెచ్చుతున్నది.

Swell, swell, *n. s.* ఉబ్బు, ఉబుకు, పెంపు,వృద్ధి. the * of the sea సముద్రపు నీటి వుబ్బు. from the * of the ground భూమి మిట్టగా వున్నది గనక, మిర్రుగా వున్నది గనక. he is a great * వాడు నిండా గర్విష్ఠి. the * mob గర్విష్ఠులు. అనగా వచ్చేపు దొంగలు, కేపుమారివాండ్లు.

Swelled, *adj.* ఉబ్బిన, పెరిగిన. a body * with disease రోగముచేత వాచిన దేహము. an account * with false items లేనిపోని పద్దులు కట్టి పెంచిన లెక్క. the disease called * leg పుట్టకాలు. * testicle ఒరిబీజము.

Swelling, swell'ing, *adj.* ఉబ్బిన, అధికమైన. a * note in music ఆరోహణము. * pride అధిక గర్వము.

Swelling, swell'ing, *n. s.* వాపు, ఉబ్బు. they put this medicine to cure the * వాపు తియ్యడము నకై యీ మందు వేసినారు. the *s of a river వెల్లువ, ప్రవాహము. an indolent * గ్రంథి, గంతి. a sympathetic * వెరి. the * of Jordan, (a flood, inundation) Jerem. XII. 5 వెల్లువ.

To Swelter, swel'tĕr, *v. n.* that is, To Sweat చెమటబట్టుట, చెమర్చుట.

Swept, swept, *adj.* and *past tense* of the verb To Sweep.

To Swerve, swerve, *v. n.* to depart, to bend, to incline తప్పుట, వంగుట. the line of troops *d towards the hills వరసగా పొయ్యే దండు కొంచెము కొండల తట్టుకై పోయినది. they never * from this rule యీ సూత్రమునకు విరుద్ధముగా నడవరు. you must not * from this rule నీవు యీ సూత్ర భంగము చేయరాదు. In 1 Tim. I. 6. αστοχησαντες దీని తప్పురాబట్టెఖాఖాశాస్త్ర A†.

Swift, swift, *adj.* quick వడిగల, త్వరగల, చురుకుగల. ready; prompt శీఘ్రమైన. they gave him * assistance తక్షణము సహాయము చేసినారు.

Swift, swift, *n. s.* ఒకవిధమైన ఆకుముకి పక్షి.

Swiftly, swift'ly, *adv.* వడిగా, శీఘ్రముగా, త్వరగా.

Swiftness, *n. s.* త్వర. వేగము, వడి.

To Swig, swig, or **To Swill,** swill, *v. a.* తాగుట, జుర్రుట, ఇది నీచమాట.

To Swim, swim, *v. n.* ఈదుట. or float తేలుట. the bottle was swimming ఆ బుడ్డి తేలుతూ వుండినది. to be dizzy తిరుగుట, తిప్పుట. to * as the eyes కండ్లు తేలుకొని పోవుట. చెక్కుకొని పోవుట. my eyes were swimming నాకు కండ్లు చెక్కుకొని పోయినవి. my head *s నాతల తిరుగుతున్నది. she came swimming along అది కులుకుతూ వచ్చినది.

To Swim, swim, *v. a.* ఈది దాటుట, ఈతగొట్టి దాటుట. he swam the river యేరు యీది దాటినాడు. every fish that *s the sea సముద్రములో సంచరించే ప్రతిమత్స్యము.

Swimmer, *n. s.* ఈదేవాడు, ఈతగొట్టేవాడు.

Swimming, *n. s.* ఈత. he was taught * వాడికి యీత నేర్పినారు. a * in the head తలతిరగడము, తలతిప్పడము.

Swimming, *p||* ఈదే, తేలే. a * gait కులుకునడ, a *eye తేలవేసే కన్ను, అందోళిత లోచనము.

Swimmingly, *adv.* smoothly; without obstruction నిరాయాసముగా, నిరర్గళముగా.

To Swindle, swin'dle, *v. a.* మాయచేయుట వచ్చేపు పని చేయుట. he *d me out of the money నన్ను మాయచేసి ఆ రూకలను అపహరించినాడు.

Swindler, *n. s.* వచ్చేపుదొంగ, కేపుమారి, మాయలమారి, ప్రపంచకుడు.

Swindling, *n.s.* వచ్చేపుపని, కేపుమారితనము, ప్రపంచన.

Swine, swīne, *n. s.* Singular and plural, a hog, a pig పంది, వరాహము, పందులు, వరాహములు. Strictly it means sows, not boars; thus "the * are white but the boars are black" ఆడ పందులు తెల్లగా వుంటవి అయితే మొగపందులు నల్లగా వుంటవి.

Swineherd, swīne'hĕrd, *n. s.* a keeper of hogs పందులు మేపేవాడు.

To Swing, swing, *v. n.* ఊగుట, ఊగులాడుట, ఉర్రూటలూగుట. the branch swung in the storm కొమ్మ గాలికి వూగులాడుతూ వుండినది. at this Hindu feast some people *; that is, they are swung by hooks in their backs యీ తిరునాళ్ళలో కొంద రుశిళ్లు ఆడుతారు.

To Swing, swing, *v. a.* ఊచుట. to whirl round in the air గిరగిరతిప్పుట. he swung the club round his head ఆశ్రమ తలచుట్టూ విసిరినాడు. there he comes swinging his arms చేతులు వూచుకుంటూ వస్తున్నాడు.

Swing, swing, *n. s.* motion of any thing hanging

loosely ఊగులాడడము, వేలాడడము, ఉయ్యెల, డోల, డోలిక. what regulates the * of the pendulum? ఆ వేలాడుతూ వుండే బిస వూగడము యెందువల్ల. a * cradle వూగేతొట్ల. the * feast సిడిబండి, సిళ్లు. full * అతిత్వరగా. మిక్కిలివడిగా. దఢాలున. he ran full * against me దఢీలుమని నామీదికి దూకినాడు. he took his * తన యిష్ట ప్రకారము చేసినాడు. తన కడుపునిండ చేసినాడు.

To Swinge, swinje, *v. a.* to whip; to punish గొరడాతో కొట్టుట. శిక్షచేసుట. the serpent *d his tail పాము తోకను ఆడించినది.

Swingebuckler, *n. s.* a bully గద్దించేవాడు, బెదిరించేవాడు ధాంధూము చేసేవాడు.

Swinging, *adj.* great; huge పెద్దదైన. బ్రహ్మాండమైన, లావాటి. * is used in good writers Thus Walter Scott, Lr. of 28. Feb. 1808 in Lockhart's Memoir of his Life Vol. 2.

Swingingly, *adv.* బ్రహ్మాండముగా. అతిబ్రహ్మాండముగా.

Swinish, swīn'ish, *adj.* filthy, beastly రోతైన. కశ్మలమైన.

To Swink, *v. n.* to labour: to toil పాట్లుబడుట. కష్టపడుట.

Swipe, or Swape, *n. s.* (that is, Sweep) యేతాము

Swipes, a low word for drink, beer సారాయి. కల్లు.

Swirl, *n. s.* that is, whirl, course, rush, swing విసురు. In the * and roar of the living tide నది ప్రవహిస్తున్నప్పుడు.

Swish, *n. s.* that is, Switch, which see. a * tailed horse అల్లితోకగల గుర్రము.

Swiss, *adj.* of or belonging to Switzerland స్విట్జర్లాండు దేశ సంబంధమైన. a * girl ఆదేశపు పడుచు.

Swiss, *n. s.* a native of Switzerland స్విట్జర్లాండు దేశస్థుడు. a * ఆదేశస్థుడు. the * ఆ దేశస్థులు.

Switch, switch, *n. s.* a slender stick చువ్వ, బరికె, బెత్తము.

To Switch, switch, *v. a.* బరికెతో కొట్టుట, కొయ్యతో కొట్టుట. the horse *ed his tail about గుర్రము తోకను యిటుఅటు విసిరినది.

Swivel, swivl, *n. s.* something fixed in another body so as to turn round in it చీలకు తగిలించబడి యెటుబడితే అటు తిరుగుతూ వుండేటిది. a small cannon, which turns on a * మేకుకు తగిలించబడి యెటుబడితే అటు తిరిగే చిన్న ఫిరంగి. a watch key turns upon a * గడియారము తిప్పే చెవి వొక చీల బిగువుమీద యెటుబడితే అటు తిరుగుతున్నది. తిరగటి నడిమి అచ్చుము swivel అనవచ్చును. a * seal తిరుగుడుముద్ర, అనగా వొక చీలతో తగిలించబడి యెటుబడితే అటు తిరిగే ముద్ర.

Swollen, Swoln, swōln, *adj.* వాచిన, ఉబ్బిన, బలిసిన. a * face వాచిన ముఖము, వూదుకొని వుండే ముఖము.

To Swoon, swûn, *v. n.* మూర్ఛపోవుట.

Swoon, swûn, *n. s.* మూర్ఛ. he is in a * వాడు మూర్ఛపోయివున్నాడు, స్మారకముతప్పి వున్నాడు.

To Swoop, swûp, *v. n.* to seize by falling at once as a hawk upon his prey దూకుట. తన్నుకొనిపోవుట. the hawk *ed and carried off the chicken డేగ అటక్కున కోడిపిల్లమీద పడి తన్నుకొని పోయినది.

Swoop, swûp, *n. s.* fall of a bird of prey upon his quarry డేగ మొదలైనవి యెరమీదికి దూరడము, పారడము, తన్నుకొని పోవడము. at one fell * he destroyed them all వొక దెబ్బన వాటినన్నిటినీ చంపినాడు.

To Swop, swop, or **To Swap**, swŏp, *v. a.* to change or give a thing in exchange మార్చుకొనుట. I swopped a horse with him నా గుర్రము యిచ్చి వాడి గుర్రమును తీసుకొన్నాను, ఇది నీచమాట.

Swop, swop, or **Swap**, swŏp, *n. s.* exchange మార్చుకోవడము. Addison's Spectator, No. 559. § 6.

Sword, sōrd, *n. s.* కత్తి, ఖడ్గము. a broad * పట్టాకత్తి. a small or straight * వంపులేనికత్తి. he came out * in hand కత్తి యెత్తుకొని బయిట వచ్చినాడు. a wooden * మానికత్తి.

Sword-cutler, *n. s.* కత్తులు చేసేవాడు.

Sworded, *adj.* కత్తిగల.

Swordfish, *n. s.* కొమ్ముపార, కొంతచేప. These names with others regarding fish I obtained from fishermen.

Swordknot, *n. s.* riband tied to the hilt of the sword కత్తిపిడిదారు, కత్తిపిడిపట్టు.

Swordlaw, sōrd'lâ, *n. s.* violence దౌర్జన్యము.

Swordplay, *n. s.* కత్తిసాము.

Swordplayer, sōrd'plā-ĕr, *n. s.* కత్తిసాము నేర్చిన వాడు.

Swordsman, sōrds'man, *n. s.* కత్తిసాము నేర్చిన వాడు. he is a good * కత్తిసాము బాగా తెలిసిన వాడు.

Swordsmanship, *n. s.* కత్తిసాము.

Swore, swōre, *past tense* of the verb To Swear ప్రమాణముచేసుటి.

Sworn, swōrn, (*past participle* of the verb To Swear) ప్రమాణము చేయించబడ్డ, ప్రమాణము చేసిన. a * witness ప్రమాణము చేయించబడ్డ సాక్షి. a * statement సత్యము చేసి వ్రాయించబడ్డది. * enemies బద్ధవైరులు. I am a * enemy to such practices ఆ పనులంటే నాకు శుద్ధముగా గిట్టవు. the judge was * in to-day న్యాయాధిపతి నేడు వుద్యోగములో ప్రవేశించినాడు. he was * secretary రాయసపు వుద్యోగములో ప్రవేశించినాడు.

Swum, swum, (*past p||* of the verb To Swim) ఈదిన, తేలిన.

Swung, swung, (*past p||* of the verb To Swing) ఊచబడ్డ, ఊగిన.

Sybarite, *n. s.* సిబరిదేశస్థుడు. అనగా నిండా సుఖజీవిగా వుండేవాడు, వెలుతురును చూస్తే కాళ్లు చేస్తున్నదనేవాడు.

Sycamine, Sycamore, syc'ă-mòre, *n. s.* a tree రావిచెట్టు, అశ్వత్థవృక్షము, పిప్పలము. C uses the Greek word. P says రావి. G says బొడ్డచెట్టు. RH. say అడవిమేడి.

Syce, Syse or Sais, *n. s.* a horsekeeper గుర్రపు వాడు.

Sycophancy, *n. s.* ఇచ్చకాలమారితనము, ఉల్లామల్లితనము.

Sycophant, syc'ō-fant, *n. s.* a talebearer; a makebate కలహము పెట్టేవాడు, ఇల్లామల్లి, ఇచ్చకాల మారి.

Syllabic, syl'lab'ic, *adj.* regarding syllables అక్షరములను గురించిన.

Syllabication, *n. s.* అక్షరాలు కూర్చడము. అక్షరముతో అక్షరము చేర్చడము.

Syllable, syl'la-ble, *n. s.* అక్షరము. a short * హ్రస్వాక్షరము. a long * దీర్ఘాక్షరము. గురువు. every * మాటకుమాట, ప్రతిశబ్దము. I do not know a * about it అందున గురించి నాకు వొక మాటా తెలియదు. లవలేశమైనా తెలియదు. there was not a * of evidence యిందున గురించి యించుకైనా సాక్ష్యములేదు.

Syllabub, *n. s.* milk with acids పెరుగైనా కొంచెము పుల్లని వస్తువున్ను పంచదారయున్ను కలిసిన ధారోష్ణము. whipt * ధారోష్ణపు నురుగు. whipt * or nonsense పిచ్చికూతలు, నిరర్థకమైన మాటలు.

Syllabus, sylla-bus, *n. s.* an abstract సంగ్రహము, సంక్షేపము.

Syllogism, syl'lō-ġism, *n. s.* an argument composed of three propositions లక్షణముచుపట్టి లక్ష్యమును నిర్ణయించడము, హేతుపక్ష సాధ్యము చేత నిర్ణయించడము, ఇది తర్కములో చెప్పే వొక యుక్తి.

Syllogistic, *adj* హేతుపక్ష సాధ్యములచేత నిర్ణయించబడ్డ

Sylph, sylf, *n. s.* a kind of fairy nymph గంధర్వస్త్రీ, వొకవిధమైన దేవతాస్త్రీ. (Parnell in Rape of the Lock translates it Lemures.)

Sylvan, syl'van, *adj.* woody; shady; relating to woods వన సంబంధమైన, అడవి సంబంధమైన. a * scene అడవి ప్రదేశము. a * nymph వనదేవత.

Sylvan, syl'van, *n s.* a wood-god వనదేవుడు. also a rustick రాతకుడు, చెంచువాడు.

Symbol, sym'bol, *n. s.* type, emblem చిహ్నము. లాంఛనము. the different marks worn in the forehead are the *s of the different religions నొసట పెట్టుకొనే నామము విభూతి మొదలైన ఆయా గురుతులు ఆయా మతములకు చిహ్నములు. an abstract, a compendium of a creed ఆయా మతములకు సారాంశముగా వుండే గాయత్రీ పంచాక్షరి మొదలైన మంత్రము.

Symbolical, sym-bol'i-cal, *adj.* చిహ్నముగావుండే, లాంఛనముగావుండే. baptism is * of regeneration పునర్జన్మమునకు జ్ఞానస్నానము గురుతు. the Trisūla is * of Siva శూలము శివుడి యొక్క చిహ్నము.

To Symbolize, sym'bō-līze, *v. n.* to represent, to resemble దృష్టాంతద్వారా యెరుకచేసుట, ఉపమానముచేత తెలియచేసుట, తుల్యమవుట, సాదృశ్యమవుట. the Canarese and the Telugu langua-

ges * తెలుగు కన్నడికి సంబంధము వున్నది.

Symmetrical, sym-met'ri-cal, *adj.* proportionate; having parts well adapted to each other సమ విభక్తాంగముగల, పొంకముగావుండే. this statue is not * యీ విగ్రహమునకు అవయవములు పొంకాయింపుగా వుండలేదు.

Symmetry, sym'me-try, *n. s.* adaptation of parts to each other సమవిభక్తాంగత్వము, అవయవములు పొంకముగా వుండడము. the * of this statue is beautiful యీ బొమ్మకు అవయవములు వొకటికొకటి పొందికగా వున్నది, పొంకాయింపుగా వున్నది.

Sympathetic, sym-pa-thet'ic, **Sympathetical**, *adj.* feeling in consequence of what another feels ఏడ్చేవాండ్లతో యేడ్చే, నవ్వేవాండ్లతో నవ్వే. * joy వొకడు సంతోషపడితే వానితోటిపాటుగా తానున్ను సంతోషపడడము. yawning is * (or catching) వొకడికి ఆవలింతవస్తే పదిమందికిన్ని ఆవలింత వస్తున్నది. a * swelling వొకచోట వాచినదానికి జతగా వాచినవాపు.

Sympathetically, *adv.* అనుతాపముగా, పరితాపముగా, కరుణగా. when he saw them weeping his eyes became *moist వాండ్లు యేడ్చేది చూచి వీడి మనసు కరిగి వీడి కండ్లోమున్ను నీళ్ళు వచ్చినవి.

To Sympathize, sym'pa-thīze, *v. n.* to feel with another దుఃఖపడే వాణ్ని చూచి దుఃఖపడుట, నవ్వేవాణ్ని చూచి నవ్వుట, సంతోషపడేవాణ్ని చూచి సంతోషపడుట. I * with you regarding this sad event ఆ దుఃఖము మీ కెంతో మాకు అంతే. they *d with me నేను యేడ్చేదాన్ని చూచి వాండ్లున్ను యేడ్చినారు, నేను సంతోషపడడమును చూచి వాండ్లున్ను సంతోషపడ్డారు.

Sympathizer, *n. s.* he who partakes in the feelings of another దుఃఖపడేవాణ్ని చూచి దుఃఖపడే వాడు, యేడ్చేవాణ్ని చూచి యేడ్చేవాడు.

Sympathizing, *adj.* tender, compassionate ఏడ్చేవాణ్ని చూచి యేడ్చే, నవ్వేవాణ్ని చూచి నవ్వే, కరుణగల, పరితాపముగల.

Sympathy, sym-pa-thy, *n. s.* fellow-feeling నవ్వేవాడితోకూడా నవ్వడము, యేడ్చేవాడితోకూడా యేడవడము, పరితాపము, అనుతాపము, కరుణ. He has no * for the poor దరిద్రులను గురించి వాడి మనసు కరగదు. I have no * for such distress వాండ్లు వెర్రిగా యేడిస్తే వాండ్లతోకూడా నేనున్ను యేడ్చేదా.

Symphonious, sym-fō̆n'yus, *adj.* harmonious సరళమైన, సరసమైన, స్వరమేళనముగల, సుస్రావ్యమైన.

Symphony, sym'fo-ny, *n. s.* harmony స్వరమేళనము. a tune played by a band వొకవిధమైన మేళము.

Symptom, sym'tom, *n. s.* a sign; a token గురుతు, చిహ్నము, ఆనవాలు. *s of fever జ్వర లక్షణములు, జ్వరానికి వుండే గురుతులు. there are no *s of his surviving వాడు బ్రతికే లక్షణము కనిపించ లేదు. a bad * దుర్లక్షణము.

Symptomatic, sym-to mat'ic, *adj.* happening concurrently గురుతుగా వుండే, సూచకముగా వుండే. * fever in pregnancy గర్భమునకు గురుతుగా వుండే జ్వరము. their friendship had of late suffered several * shocks which seemed to prognosticate a total dissolution ఇటీవల వాండ్ల స్నేహము చెడడమునకు సూచకమైన కొన్ని దెబ్బలు వచ్చి అందువల్ల వాండ్లకు శుద్ధవియోగము వచ్చినట్టు వున్నది.

Synagogue, syn'a-gog, *n. s.* an assembly of the Jews to worship పూజను గురించి కూడిన జూది యూవాండ్ల గోష్ఠి. C uses the Greek word భజనభవనము. A† జపాలయము. R† సంఘపుస్థలము P†.

Synchronical, *adj.* ఏక కాలమందు సంభవించే, సమకాలీనమైన.

Synchronism, syng'cro-nism, *n. s.* ఏక కాలమందు సంభవించడము, సమకాలీనత్వము.

Syncope, syng'co-pe, *n. s.* fainting fit మూర్ఛ. contraction of a word సంధి. in spelling లోపము.

Syncrasis, *n. s.* సంభవము.

Syndic, syn'dic, *n. s.* a certain officer of government అధ్యక్షుడు, అధికారి, సంప్రతి.

Synecdoche, sy-nec'do-ke, *n. s.* a figure of rhetoric, by which a part is taken for the whole or the whole for a part ఉపలక్షణము.

Synod, syn'od, *n. s.* a council ధర్మసభ, న్యాయ సభ.

Synodical meetings, *adj.* ధర్మసభా సంబంధమైన.

Synonyme, syn'ó-nyme, *n. s.* పర్యాయ పదము, ప్రతిపదము. these three words are ✱s యీ మూడున్ను యేకార్థ వాచకములు. యీ మూడు మాటలకున్ను వొకటే అర్థము.

Synonymous, sy-non'y-mus. *adj.* ప్రతిపదికముగా వుండే. పర్యాయపదముగా వుండే, సమానార్థక మైన. these four words are ✱ యీ నాలుగున్ను సమానార్థకములు, యీ నాలుగు మాటలుకున్ను వొకటే అర్థము.

Synopsis, sy-nop'sis, *n. s.* all the parts brought under one view కావలసినవన్నిన్ని వొకచోటనే అగుపడేటట్టు వ్రాయబడ్డది.

Syntax, syn'tax, *n. s.* arrangement of words in sentences శబ్ద ప్రయోగలక్షణము. వాక్యవిన్యాసము, కర్మకారాది నిరూపణము. but I prefer the plain word క్రమము, అనగా శబ్దక్రమము.

Synthesis, syn'thé-sis, *n. s.* composition union సంయోగము, సంధి, మేళనము. Tresis, analyesis and ✱ are, the Case, the Trial, and the Decision.

Synthetic, *adj.* conjoining సంయోగముగల, సంధిగా వుండే.

Syphon, sȳ'fon, *n. s.* a tube నీళ్ళను యీడ్చే వొక యంత్రము.

Syren, *n. s.* a goddess who enticed men by singing, and devoured them; any mischievous alluring woman కవి కల్పిత రాక్షసి గణవిశేషము, నిండా సొంపుగా పాడడముచేత మనుష్యులను ఆకర్షించి మింగేటది, దీన్ని మోహిని అనవచ్చును. he listened to the ✱ song మోహముగ్నుడై చెడిపోయినాడు. his wife is a perfect ✱ వాడి పెండ్లాము దివ్యముగా పాడేటది.

Syringe, syr'inge, *n. s.* చిమ్మన గొట్టము, చిమ్మన గ్రోవి, శృంగము.

To Syringe, syr'inge, *v. a.* to wash with a syringe చిమ్మన గొట్టముతో నీళ్ళు చిమ్మి శుభ్రము చేసుట.

Syrop, Sirup or Syrup, *n. s.* చిక్కని పానకము. ✱ of squills &c. ద్రావకము.

System, sys'tem, *n. s.* a method, theory, scheme, సిద్ధాంతము, పద్ధతి, సమయము, సంప్రదాయము. ✱ of religion మతక్రమము. a ✱ of Logic తర్క సంగ్రహము. ✱ of government ప్రభుత్వము యొక్క పద్ధతి. his ✱ or health is deranged వాడి దేహము చెడిపోయినది, వాడి దేహము వారు మారుగా వున్నది. the physical or corporeal ✱ శరీరము, స్థూలశరీరము. the intellectual ✱ సూక్ష్మ శరీరము. the solar ✱ సూర్యసిద్ధాంతము. a ✱ of words శోకముల యొక్క వరస. a ✱ of medicine చికిత్సాసారసంగ్రహము. the six ✱s of religion షట్ దర్శనములు.

Systematic, Systematical, sys-té-mat'i-cal, *adj.* methodical క్రమమైన. this is ✱ villany ఇది కేవల మన్యాయము, దౌర్జన్యము. ✱ fraud శుద్ధ మోసము. ✱ instruction క్రమమైన శిక్ష.

Systematically, *adv.* క్రమముగా.

Systole, sys'tó-lé, *n. s.* the contraction of heart హృత్కోశము యొక్క ముకుళీభావము. ✱ and diastole ముకుళనము, ముకుళీభావము, వికాసము.

Sythe, See Scythe.

Syzygy, *n. s.* conjunction of any two of the heavenly bodies గ్రహయోగము.

T This fitted him to a T కూడా తప్పక యీ మాట వాడికి చెల్లును. He has done it to a T దాన్ని అమ్మనట్టిసట్టుగా చేసినాడు.

Tabasheer, *n. s.* (a certain drug) వెదురుప్పు. (తడీర, seems a fictitious name,)

Tabby, tab'by, *adj.* brindled: brinded చారలు గల, పొడలు గల. a ✱ cat చారలుగల పిల్లి.

Tabby, tab'by, *n. s.* పిల్లి పేరు చిలి అన్నట్టుగా ముద్దు పేరు. an old ✱ పిచ్చిముసలమ్మ.

Tabernacle, tab'er-nacle, *n. s.* a tent, a temporary dwelling, a holy place దేరా, పటమంటపము. దూష్యము. A† గుడారము. H† భజనాలయము. అర్చనాలయము. Droz. the ✱ of the body అస్థిరమైన యీ శరీరము.

Table, táble, *n. s.* మేజా, బల్ల. a dining ✱ వంటశాల బల్ల. a writing ✱ వ్రాతబల్ల. they laid the ✱ భోజనము వడ్డించినారు. while they sat at ✱ వాండ్లు భోజనము చేస్తూవుండగా. when they rose from ✱ భోజనముచేసి లేవగానే. he is at table భోజనము చేస్తూవున్నాడు. he sat at the ✱ మేజా వేసుకొని కూర్చున్నాడు, మేజావద్ద కూర్చున్నాడు. they spent four hours at ✱ విందిలో నాలుగు గడియలు పోగొట్టినారు. a ✱ cloth

మేజా దుప్పటి. he keeps a good * వాడు పుష్కలముగా తింటాడు. వాడు విందులు బాగా చేస్తాడు. these people are never invited to the royal * వీండ్లను రాజు యింటికి భోజనానికి యెప్పుడున్ను పిలిచినది లేదు. eating at the same * సహభోజనము. there is a * hewn in the rock ఆ కొండలో చెక్కిన రాతిబల్ల వున్నది. a well furnished *d మంచి విందు. God furnished his * దేవుడు వాడికి ఆహారము యిస్తూ వచ్చినాడు. or tabular statement వ్రాసిన తఖ్తా. a multiplication * ఎక్కాలు. a chess * చదరంగపుపలక. or index సూచీ. or list పట్టీ. a division of the ten commandments; as, the first and second *s. The first * comprehends our more immediate duties to God: the second * our more immediate duties to each other (Web. No. 21. p. 1124,) he came to reproach me, but I soon turned the *s upon him నామీద చెప్పవచ్చిన దూషణము తిప్పి వాని నెత్తిమీద పెట్టి పంపించినాను. the *s are now turned యిప్పుడు తల్లక్రిందులు అయినవి. బండ్లు ఓడల మీద ఓడలు బండ్లమీద అయినవి. The King as then playing at *s రాజు జూదమాడుతూ వుండినాడు. * land కొండమీద సమము గా వుండేభూమి

Table book, *n. s.* or tablets వద్దులు వ్రాసుకొనే పుస్తకము.

Tablesalt, *n. s* కూరవుప్పు.

Table Spoon, *n. s.* పెద్దగరిటె. Table spoonful పెద్ద గరిటెడు. See Spoon.

Tablet, tab'let. *n. s.* a book for writing in వద్దులు వ్రాసుకొనే పుస్తకము.

Taboo, *n. s.* prohibition, forbidding నిషేధము. they put a * on the house ఆ యింట్లోకి యెవరున్ను పోకూడదని నిషేధము చేసి యున్నారు.

To Taboo, *v. a.* to guard by prohibition నిషేధము చేసుట. they *ed the ground ఆ స్థలమునకు యెవరున్ను పోకూడదని నిషేధించియున్నారు. Hindu custom *s widows హిందువుల మరియాద విధవలను నిషిద్ధము చేస్తున్నది, అనగా యెవరికిన్ని విధవలు కూడదు.

Tabooed, *adj.* నిషేధించబడ్డ. * land నిషేధించబడ్డ భూమి. certain vegetables are * to bramins బ్రాహ్మణులకు కొన్ని కూరగాయలు నిషిద్ధముగా వున్నవి.

Tabour, tā'bur, **Tabret,** *n. s.* a small drum చిన్న తంబుర.

Tabular, tab'ū-lar, *adj.* like a table తఖ్తాకీతిగా వుండే. the accounts were written in a * form ఆ లెక్కలు తఖ్తాగా వ్రాయబడ్డవి.

Tache, tache, or **Tack,** tack, *n. s.* a catch; a loop దోటి. ఉచ్చు. బొత్తాము తగిలించేటిది.

Tacit, tac'it, *adj.* silent; implied, but not expressed. *Tacit* consent is consent by silence, or not interposing an objection. So we say, a * agreement or covenant of men to live under a particular government, when no objection of opposition is made; a * surrender of a part of our natural rights; a * reproach, &c. మానముచేత భావించుకోతగ్గదిగా వుండే. he gave a * consent వాడు పూరకె వుండడము వొప్పుకొన్నట్టయినది. he gave a * refusal వాడు పూరకె వుండడము నిరాకరించినట్టయినది. this is a * admission that you are wrong నీవు పూరకె వుండడమువల్ల నీమీదత నివ్వొప్పుకొన్నట్టయినది. your omitting your brother's name is a * reaproach to him నీవు మీ అన్న పేరు వుదాహరించక పోవడమే వాణ్ని దూషించి నట్టువుతున్నది. your saying nothing is a * assent నీవు యేమిన్ని చెప్పకుండా వుండడమువల్ల నీవు వొప్పుకొన్నట్టయినది.

Tacitly, tac'it-ly, *adv.* భావేన,కంఠరవేణ కాకుండా, వాడా చెప్పకుండా. he * agreed వొప్పుకొన్నాడు గాని వాడా చెప్పలేదు. the person whom they * intend by this వాండ్లు అన్యాపదేశముగా అనే మనిషి. Pen. Cyclo. in Rev. p. 480, line 11.

Taciturn, *adj* silent; saying little మితభాషియైన. he is talkative, but his father is * వీడు వింటా మాట్లాడేవాడు వీని తండ్రి మితభాషి.

Taciturnity, tac-i-tur'ni-ty, *n. s.* మితభాషిత్వము.

To Tack, tack, *v. a.* to join తగిలించుట. పోగుకోసుట, టాకాలువేసుట, చేర్చుట, అంటించుట. she *ed the cloths together రెండు గుడ్డలను చేర్చి టాకాలు వేసినది. the carpenter *ed the boards together వడ్లవాడు పలకలను కోడించినాడు. he *ed on a bit of cloth మరిఒక గుడ్డను అతకబెట్టినాడు. he *ed on another account యింకా

కటి లెక్క చాలక మరి వొక లెక్కను చేర్చినాడు.

To Tack, tack, *v.n.* to turn a ship వాడ తిరుగుట the ship *ed about వాడ తిరిగినది. the lawyer *ed about తాను చెప్పినమాటనే తిప్పుకొని మాట్లాడుతాడు.

Tack, tack, *n. s.* a small nail చిన్న మేకు. the act of turning ships at sea వాడ తిరగడము. వాడ గాలికి యెదురుగా పోవడములో వంకరవంకరగా పోవడము. the ship made three *s వాడమూడు వంకరలుగా పోయినది. or land held on particular terms మిరాశీ నేల.

Tackle, tack'le, *n. s.* an instrument ఉపకరణము, సాధనము, సామాను, సరంజాము. the spider saw that all her * was ruined తన మగ్గము చెడి పోయినట్టు సాలెపురుగు కనుక్కొనెను. fishing * చేపలుపట్టే సాధనములు. shooting * వేటకు కావలసిన సాధనములు. *s, pullies కప్పీలు. weaving * నేసే వాడి సామాను. Cobbett calls cups and saucers Tea tackle గిన్నెలు చిప్పలు తేనీళ్ళ సామాను అంటాడు.

Tackling, tack'ling, *n. s.* furniture, instument of action ఉపకరణము, సాధనము, సామాను, సరంజాము ropes &c. తాళ్లు కప్పీలు మొదలైనవి. they have raised the mast, but the * is not done వాడ స్తంభమును నిలిపినారుగాని దాని తాళ్లు యింకా కట్టలేదు.

Tacksman, *n. s.* మిరాశీదారుడు.

Tact, *n. s.* delicacy, skill, ingenuity, cleverness నాగరీకము, యుక్తి, చమత్కారము, బుద్ధికుశలత, గట్టితనము, వివేకము. a man of * యుక్తివంతుడు.

Tacticks, *n. s.* the art of managing; particularly in war ఎత్తులు, ఎత్తుగడలు, యుక్తులు. he is a master in * వాడు నిండా చమత్కారి. the * of chess resemble those of war చతురంగపు యెత్తులున్ను యుద్ధముయొక్క యెత్తులున్ను సమానముగా వుంటవి.

Tadpole, tad'pole, *n. s.* a young shapeless frog or toad తలకప్ప.

Tael, *n. s.* In *China*, a denomination of money worth nearly seven shillings sterling, or about a dollar and a half; also, a weight of one ounce and a third ఏడు షిల్లింగులకు, లేక వొకటి న్నర దాలరుకు మారే చీనా దేశపు వొక నాణ్యము, వొకటిమున్నొక్కాలు తూనుము.

Taffety, Taffeta, taf'fé-tă, *n.s.* a thin silk తాపితా.

Tag, tag, **Tags,** *n s.* a point of metal put to the end of a string కూర్పడమునకు నునుపుగా వుండడమునకై దారము కొనకు అతికించిన సూదిగా వుండే లోహము, దాలువ మొదలైనవాటి అంచులకు సొగసుగా అతికించే బంగారు వెండి మొదలైనవి. he considered rhyme as the mere *s of verse అంత్యనియమములు పద్యమునకు వృత్త సొగసుగా యెంచినాడు.

To Tag, tag, *v. a.* to fit any thing with an end కొనకు తగిలించుట. he tagged the strings with gold ఆ దారముల యొక్క కొనకు బంగారు రేకులు అతికించినాడు. to * a lace దాటికొనకు లోహమును తగిలించుట. he tagged the verses with rhymes ఆ పద్యములకు అంత్యనియమములు పెట్టినాడు.

Tail, tāl, *n.s.* తోక, వాలము, పుచ్ఛము. a peacock's * నెమలి పింఛము. the plough * మేడితోక. they turned * మళ్లుకొన్నారు, తిరుక్కొని పోయినారు. pig * జుట్టు. * of a coat ఇంగ్లీషువారు వేసుకొనే చొక్కాయిలో వెనకతట్టు వేలాడేటిది. * of a gown నేల జీరాడే గౌను యొక్క అంచు the robber took the rupee out of the * of her smock దొంగదాని కొంగున కట్టిన రూపాయిని విప్పుకొన్నాడు.

Tailor, tā'lor, *n. s.* కుట్టుపువాడు దర్జీవాడు. to sit *-wise కాలికిపెట్టి కూర్చుండుట, పద్మాసనము వేసుకొని కూర్చుండుట.

Tailor bird, *n. s.* టిక్కుటిట్ట.

To Taint, tānt, *v.a.* to poison, to stain, to sully, to corrupt కళంకపరచుట, కళంకయుక్తముగా చేసుట, చెరుపుట, మైలచేసుట. putrid things * the air మురిగిన వస్తువులవల్ల కంపు కలుగుతున్నది.

Taint, tānt, *n. s.* a stain, infection; corruption, poison కళంకము, మరక, కల్మషము, పాసినకంపు, దుర్వాసన. this removed the * యిందువల్ల కంపు పోయినది, యిందువల్ల కల్మషము పోయినది. a * of suspicion రవంత సందేహము. not a * of suspicion remains లవలేశమైనా సందేహము లేదు. free from * నిష్కల్మషముగా వుండే.

Tainted, *adj.* stained, corrupted, sullied, poisoned కళంకముగల, కల్మషయుక్తమైన, పాసిన, కంపు

కొట్టే. this meat is * యీ మాంసము పాసిన కంపు కొట్టుతున్నది. this food is * యీ కూడు పాశినకంపు కొట్టుతున్నది. his breath is * వాడు వూపిరి విడిస్తే కంపు కొట్టుతున్నది. friendship * * with suspicion అనుమానమనే కళంక సహిత మైన స్నేహము, అనుమానగ్రస్తమైన స్నేహము. a mind * with suspicion అనుమానమనే కళం కముగల మనసు. her character is * దాని యోగ్యతకు కళంకము వచ్చినది. * morals దుర్నీతులు I think it is * అది పాసిపోయినట్టు వున్నది. untainted నిష్కళంకమైన, నిర్మలమైన.

To Take, tāke, *v. a.* to receive తీసుకొనుట, పుచ్చుకొనుట. he took a coach-man బండివాణ్ని పెట్టుకొన్నాడు, అనగా కొలువులో పెట్టుకొన్నాడు. he took an impression of the seal ఆ ముద్రతో ముద్రవేసినాడు. I took him along with me నాతోకూడా పిలుచుకొని పోయినాను. he took them aside and gave them this advice వాండ్లను అవతలికి పిలుచుకొనిపోయి యీ బుద్ధి చెప్పినాడు. he took her in marriage దాన్ని పెండ్లాడినాడు. she took the child over the bridge ఆ బిడ్డను వారధి దాటించినది he took me through the wood నన్ను అడివి దాటించినాడు. you may * your own time in paying the money నీ కిష్టమయినప్పుడు చెల్లించవచ్చును. it will * ten days to finish this యిది ముగియడానకు పది దినాలు పట్టును. it will * ten rupees to repair the box ఆ పెట్టెను చక్కపెట్టడానకు పది రూపాయలు పట్టును. it will * much time దీనికి నిండా కాలము పట్టును. they * the *fish* in baskets చేపలను పూతలలో పట్టుతారు. the seize, to catch పట్టుకొనుట, లంకించుకొనుట. they took the *thief* ఆ దొంగను పట్టుకొన్నారు. they took the *fort* ఆ కోటను పట్టుకొన్నారు. he does not think God will * *account* of this దీన్ని దేవుడు విచారించునని వాడు యెంచలేదు. he took their *advice* వాండ్ల బుద్ధి విన్నాడు. he took *aim* and shot the bird వాడు గురిపెట్టి ఆ పక్షిని వేసినాడు. he took an *airing* గాలివవాళి పోయినాడు. he took the *alarm* భయపడ్డాడు. he stopped to * *breath* వూపిరి తిప్పుకోవడమునకై నిలిచినాడు. to * *care* జాగ్రతగా వుండుట. * care భద్రము. he took *care* of his children బిడ్డలను విచారించుకొన్నాడు, బిడ్డలను తన విచారణతో వుంచుకొన్నాడు. she does not * *care* of her children అది తన బిడ్డలను విచారించదు. I will * my *chance* of finding him at home వాడు యింట్లో వుండునేమో చూతాము. he took *cold* వానికి జలుబు చేసినది. he took *counsel* with them వాండ్లతో ఆలోచించినాడు. what *course* did they *? వాండ్లేదోవపట్టి పోయినారు, వాండ్లు యేమని చేసినారు. he took a *dislike* to her వాడికి దానిమీద అసహ్యము పుట్టినది. he took a *drink* of water కొంచెము నీళ్ళు తాగినాడు. the poison did not * *effect* ఆ విష మెక్కలేదు. as the spell did not * *effect* upon him యీ మంత్రము వాడిమీద పారలేదు గనక. he took the *field* యుద్ధానికి బయిలుదేరినాడు. to * *fire* అగులుకొనుట. they took *flight* పారిపోయిరి. the birds took *flight* పక్షులు యెగిరిపోయినవి. he took *fright* at the sight of a snake పామును చూచి భయపడ్డాడు. he took *heart* ధైర్యము తెచ్చుకొన్నాడు. he took *heed* to his conduct జాగ్రతగా నడుచుకొన్నాడు. he took the *hint* I gave and went away నేను చేసిన జాడ తెలుసుకొని పోయినాడు. to * *hold* of పట్టుకొనుట. he took *hold* of her hand దాని చెయి పట్టుకొన్నాడు. he took a *jump* or skip యొక గంతు వేసినాడు he took a *kiss* ముద్దు పెట్టుకొన్నాడు. he took the *law* of me నామీద వ్యాజ్యము తెచ్చినాడు. when he took *leave* తాను సెలవు పుచ్చుకోగానే. may I * the *liberty* to tel you one thing? నేను అమర్యాదగా వొకటి చెప్పుతాను క్షమించవలెను. never * the *liberties* అమర్యాద చేయరాదు. the painter took his *likeness* very well చిత్రకారుడు వాణ్ని సరిగ్గా వ్రాసినాడు. they * their *meals* in this place యీ స్థలములో భోజనము చేస్తారు. he does not * my *meaning* right వాడు నాభావము సరిగ్గా గ్రహించలేదు. do you *? నీకు అర్థమైనదా, నీకు భావము తెలిసినదా. he took the *measure* of the stone ఆ రాయిని కొలిచినాడు. he took *measures* to do this దీన్ని చేయడమునకు వుపాయము యెంచినాడు. he took the *medicine* ఆ మందు తిన్నాడు. he took a *mouthful* కొక్కెడు తిన్నాడు. he took his uncle's *name* మామపేరు పెట్టుకొన్నాడు. he took no *notice* of us అయన మమ్మున కండ్లెత్తి చూడ

లేదు. he took an *oath* ప్రమాణము చేసినాడు. he took *occasion* to say this సమయము చూచుకొని యీ మాట చెప్పినాడు. he took *offence* at this దీనిమీద అసహ్యము వచ్చినది. he took the *opportunity* to say this సమయము చూచుకొని యీ మాట చెప్పినాడు. he took *pains* to master it దాన్ని సాధించడమునకై బహు ప్రయాసపడ్డాడు. he took my *part* నాపక్ష మైనాడు. God took their *part* వాండ్లకు దైవసహాయము వుండినది. you must take *patience* నీకు తాళిమి వుండవలసినది. he took *pity* upon them వాండ్లను గురించి జాలి పడ్డాడు. to * *place* కలుగుట, సంభవించుట. a marriage took *place* పెండ్లి తటస్థమైనది. if elision *s *place* లోపము వస్తే. a suit cannot * *place* వ్యాజ్యము రారాదు. what more took *place?* యింకా యేమి సంభవించినది, యింకా యేమి జరిగినది. he *s a *pride* in doing this యిది చేయడము వాడికి వొకగర్వము. they took a *resolution* వొక నిశ్చయము చేసిరి. to * *revenge* పగదీర్చుకొనుట. the plant did not * *root* ఆ చెట్టుకు యింకా వేళ్లు పారలేదు. these words took *root* in his mind యీ మాటలు వాని మనస్సులో పాదుకొన్నవి or నాటుకొన్నవి. he took a *run* and leapt over the well పరుగెత్తి ఆ బావి దాటినాడు. * a *seat* కూర్చుండున్నండి. to * *shame* సిగ్గుపడుట. the demon took the *shape* of a horse ఆ రాక్షసుడు అశ్వరూపమును వహించినాడు. he took *shelter* there అక్కడ దాగినాడు. he took *ship* వాడ యెక్కినాడు. he took *snuff* పొడి వేసుకొన్నాడు, పొడి పీల్చినాడు why should you * *thought* about this? యిందున గురించి యేల విచారపడుతావు. come and * *turn* in the garden వచ్చి తోటలో తిరుగు. she took the *veil* కాషాయాలు పుచ్చుకొన్నది, సన్యసించినది he took a *view* of the village from the hill ఆ కొండమీద నుంచి ఆ వూరిని బాగా చూచినాడు, ఆ కొండమీద నుండి ఆ వూరివరి కాకితముమీద వ్రాసినాడు. he took a *voyage* వాడ యెక్కి పోయినాడు. the dog took the *water* or took to the *water* కుక్క నీళ్లలో దుమికి యీదినది. he took his *way* దోవ బట్టినాడు, he took a *wife* పెండ్లి చేసుకొన్నాడు. he took her to *wife* దాన్ని పెండ్లాడినాడు. the story took *wind* ఆ కథ బయట పడ్డది. I took his *word* and went there వాడి మాట నమ్మి అక్కడికి పోతిని. he took them at their *word* వాండ్ల మాట పట్టుకొని వాండ్లనే చెరిపినాడు. he took it *ill* యిది అన్యాయముగా యెంచినాడు, I * *it* he is wrong వాడు తప్పినట్టు నాకు తోస్తున్నది. I took *it in* another sense నేను వేరే అర్థము చేసుకొన్నాను. I * *it* he went పోయినాడని తోస్తున్నది. he will * *it* very kindly if you go there నీవు అక్కడికి పోతే వాడికి సంతోషముగా వుండును. he took *it* very unkindly that you should say this నీవు యీ మాట అనడమువల్ల వాడికి నిండా అసహ్యము వచ్చినది. he certainly was angry, but (* *this* along with you) he has reason వాడు కోపము చేసినది నరే దానికి హేతువు వున్నది సుమీ. It is true that he was in debt, but (**this along* with you) he has paid his debts వాడు అప్పులు పడ్డది వాస్తవమేకాని ఆ అప్పులను చెల్లించివేసినాడు సుమీ. he will * *amiss* if you speak to his wife వాడి పెండ్లాముతో నీవు మాట్లాడితే నీమీద వాడికి ఆయాసము వచ్చును. why should you * *this amiss?* దీనికి యెందుకు ఆగ్రహపడుతావు. he took *away* the chair కుర్చీ అవతలికి తీసుకపోయినాడు. to * *away* a man's bread వొకని కూటిలో రాయివేసుట. God took *away* her child దేవుడు దానిబిడ్డను తీసుకొని పోయినాడు, అనగా దానిబిడ్డ చచ్చిపోయినది. the cold or fright or tickling took *away* my breath నాకు వూపిరి తిరగక పోయినది, వుద్దుగుడుచుకొన్నాను. he took her *by* the hand దాన్ని చెయి పట్టుకొన్నాడు. he took it *by* force out of my hands నా చేతులోనుంచి దాన్ని పెరుక్కొన్నాడు. they took *down* the beam ఆ దూలమును దించినారు. he took *down* what they said వాండ్లు చెప్పినదాన్ని వ్రాసుకొన్నాడు. I will * *down* his pride వాడి గొప్పను అణుస్తాను. they took *down* the roof of the house ఆ యింటి పై వూరిని విచ్చివేసినారు. they took *down* the wall ఆ గోడను పడగొట్టినారు. to suppose యెంచుకొనుట, అనుకొనుట. I took the tree *for* a man చెట్టును చూచి మనిషి అనుకొంటిని. I took the wood *for* stone ఆ కొయ్యను చూచి రాయి అనుకొంటిని. I took it *for granted* he would come వాడు వచ్చుననుకొంటిని. you must pay for it ; I

✱ it *for granted* that you have the money వానికి నీవు రూకలు చెల్లించవలసినది నీ దగ్గిర రూకలు వుండవలెను. I was a stranger and he took me *in* నేను పరదేశస్థుణ్ని అయినందున నాకు తన యింట్లో స్థలము యిచ్చినాడు. he took me *in* about this horse యీ గుర్రము విషయములో నన్ను మోస బుచ్చినాడు. after he took the work *in* hand ఆ పనికి మొదలుపెట్టిన తర్వాత. పూనుకొన్న తర్వాత. he ✱s *in* the gazette వాడికి నిత్యము సమాచార పత్రిక వస్తున్నది. he took *in* a piece of ground కొంత నేలను తన నేలతో చేర్చుకొన్నాడు he took *in* sail వాడ చాపను దించినాడు. thou shalt not ✱ God's name *in* vain వృథాగా దేవుడి పేరు యెత్తరాదు. they took this *into* consideration దీన్ని విమర్శించినారు. he took it *into* his head that I was his enemy నేను తనకు శత్రువు అని పిచ్చిగా అనుకొన్నాడు, భ్రమపడ్డాడు. he took her *into* his arms దాన్ని కౌగలించుకొన్నాడు, ఆలింగనము చేసుకొన్నాడు. he took the law *into* his own hands దివాణము మూలకముగా కాకుండా తానే శిక్ష చేసినాడు. to ✱ *off* తీసివేసుట, విడిచి వేసుట, విడుచుట. he took *off* his clothes బట్టలు విడిచివేసినాడు. he took *off* the tiger's skin పులి తోలును దోచినాడు. a fever took him *off* జ్వరము వాణ్ని కొంచపోయినది. the boy took *off* his father's way of walking ఆ పిల్లవాయ తండ్రివలె మొగతాళిగా నడిచినాడు. the school boy took *off* his master's way of talking పల్లెకూటపు పిల్లవాయ వుపాధ్యాయులవలె మొకసక్యముగా మాట్లాడినాడు. ✱ *off* your hands చేతులు అవతలికి తియ్యి. I took it *off* his hands అతనివద్ద కొను క్కొన్నాను. to ✱ *off* an impression అచ్చువేసుట, ముద్రవేసుట. they took *off* a thousand impressions of the book వెయ్యి ప్రతులు అచ్చు వేయించినారు. he took himself *off* i. e. he went away వాడు వెళ్ళినాడు. he took the ring *off* his finger తన వేలి వుంగరమును తీసినాడు. he took *off* his hat తలమీది టోపిని చేత తీసుకొన్నాడు. the surgeon took *off* his leg వయిద్యుడు వాని కాలు కోసివేసినాడు. she took *on* very much about this యిందున గురించి చాలా వ్యసన పడ్డది. he took *out* the nail ఆ చీలను పెరికినాడు, పూడదీసినాడు. he took the loom *to* pieces ఆ మగ్గమును వేరేవేరేగా విడ్చివేసినాడు. this took the pride *out* of them యిందువల్ల వాండ్లకు గర్వభంగమైనది. taking these things *together* I believed the story వీటినంతా యోచించి ఆ మాటను నమ్మినాను. the bearers took *up* the palanqueen బోయీలు పాలకీని యెత్తుకొన్నారు. he took me *up* very angrily నామీద కోపముచేసినాడు, చివాట్లు పెట్టినాడు. they took the matter *up* ఆ సంగతిని విమర్శ చేసినారు. to ✱ *up* quarters దిగుట, బసచేసుట. he took *up* his quarters in the lodge చావట్లో దిగినాడు. he took too much *upon* himself నిండా గర్వించినాడు. I will ✱ *upon* myself to say that they are wrong వాండ్లు తప్పినారు అందుకు నేను వున్నాను. these goods took very *well* here యీ సరుకులు యిక్కడ బాగా అమ్ముడుబోయినవి.

To Take, tāke, *v. n.* ప్రవర్తించుట, పట్టుట. he took *to* the study very kindly నిండా ఆశగా చదివినాడు. he took *to* the church పాదిరి అయినాడు, పాదిరి వుద్యోగములో ప్రవేశించినాడు. he took *to* the court లాయరు వుద్యోగములో ప్రవేశించినాడు he took *to* the sea వాడ వుద్యోగములో ప్రవేశించినాడు. he took *to* the road or he ran away దారికొట్టడోచే దొంగ అయినాడు, పారిపోయినాడు. he took *to* the hill కొండతట్టుకై పారిపోయినాడు, వేటకు పోయినాడు. the child took *to* him ఆ బిడ్డ వానిమీద ఆశగా వున్నది. the boy did not ✱ *to* his book వానికి చదువుమీద ఆశ లేదు. he has taken to the bottle తాగడముతో పడ్డాడు. he took *to* his heels పారిపోయినాడు. పురికినాడు. he took *to* his bed మంచ మెక్కినాడు, రోగమువచ్చి పడుకొన్నాడు. the cat took *to* a tree ఆ పిల్లి చెట్టో దాగుకొన్నది.

Taken, tākn, *adj* పుచ్చుకొన్న. this wood might be ✱ for stone యీ కొయ్యను రాతికి బదులుగా పెట్టుకోవచ్చును. so that you would have ✱ it for a pearl shell దాన్ని చూస్తే ముత్యపు చిప్పవలె వుండును. he was ✱ ill వాడు ఆశక్తపడి వుండినాడు. he was ✱ in by the appearance of the cloth ఆ గుడ్డయొక్క పై మిసుకు చూచి భ్రమించినాడు, the water which was ✱ up by the lime ఆ సున్నము పీల్చిన నీళ్ళు.

Taking, tāk'ing, *n. s.* distress మనోవ్యథ, వ్యాకు

అము.

Taking, tāk'ing, *adj.* alluring, sweet మనోజ్ఞమైన, మనోహరమైన, ముద్దుగావుండే.

Talc, *n. s.* అభ్రకము.

Tale, tāle, *n.s.* కథ. to tell *s కొండెములు చెప్పుట. telling *s కొండెములు చెప్పడము, చాడీలు చెప్పడము. reckoning యెంచడము. Tales (in lawyer's cant) ordinary persons సామాన్యులు.

Talebearer, tāle'bār-ĕr, *n. s.* కొండెములు చెప్పేవాడు, చాడీకోరు.

Talebearing, *n. s.* కొండెము, చాడీమాటలు.

Talent, tal'ent, *n. s.* a weight పరిమాణ విశేషము, తూనికవిశేషము, ఒకతూనిక. a coin నాణ్యము. a * of silver వొక సంచి రూపాయలు. a *of gold వొక సంచి వరహాలు, వొకసంచి మొహరీలు. In Matt. 25 one talent ముద్రాణాం ౫౦౦ A† i. e. 500 rupees. A† in Revel. XVI. says ద్రోణం, but F, P, K use the Greek word. Faculty, gift, skill. ప్రజ్ఞ, శక్తి, సామర్థ్యము, నైపుణ్యము, నిపుణత. he has no *s for music వాడికి సంగీతములో చొరవలేదు. he has great *s in government రాజ్య పరిపాలనములో వాడు నిండా సామర్థ్యవంతుడు. he has *s for speaking, but not for writing వాడికి మాట్లాడే శక్తి శద్దుగాని వ్రాసేశక్తి లేదు. a man of *s సామర్థ్యవంతుడు.

Talented, *adj.* gifted, having powers అంశవంతుడైన, శక్తివంతుడైన, సామర్థ్యవంతుడైన. a * man అంశపురుషుడు.

Talesman, *n. s.* సామాన్యుడు.

Talipot, *n. s.* an Indian word for the palm leaf తాళపత్రము. a * tree తాటిచెట్టు.

Talisman, tal'iz-man, *n. s.* a magical character రక్ష, మంత్రకవచము, యంత్రము, మంత్రాక్షరములు వ్రాసిన రేకుగల తాయెత్తు.

To Talk, tâk, *v. n.* మాట్లాడుట, సంభాషించుట. before the child could * బిడ్డకు మాటలువచ్చేటందుకు మునుపు. he *ed with me about it అందున గురించి నాతో మాట్లాడినాడు, సంభాషించినాడు. to * in sleep కలవరించుట. he *ed very big జంభాలు పలికినాడు, గప్పాట్లు కొట్టినాడు. a talking fool వదురుబోతు. he is *ed of as a thief దొంగ అని పేరుపడ్డాడు.

To Talk, tâk, *v.a.* మాట్లాడుట. does he * Tamil? అరవము మాట్లాడుతాడా. he *ed them over మాట్లాడి వాండ్లను దోవకు తెచ్చినాడు. he tried to * me over నన్ను మాటలచేత సాధించవలెనని చూచినాడు.

Talk, tâk, *n. s.* మాట, సంభాషణ. there is a * of his coming వాడు వస్తాడని వదంతిగా వున్నది. common * వదంతి. table * సంభాషణ, ముచ్చట, సల్లాపము. news వర్తమానము, సమాచారము.

Talk, tâk, or Talc, *n. s.* a certain mineral like glass అభ్రకము.

Talkative, tâk'a-tive, *adj.* prating మాటకారియైన, నిండామాట్లాడే. a * person వాచాలకుడు. a * fool వదురుబోతు. he is very * వాడు నిండా మాట్లాడేవాడు.

Talkativeness, *n. s.* వాచాలత, మాటకారితనము, వదురుబోతుతనము.

Talker, tâk'ĕr, *n. s.* మాట్లాడేవాడు, మాటకారి, వాచాలకుడు.

Tall, tâll, *adj.* ఎత్తుగావుండే, ఉన్నతముగావుండే, పొడుగ్గావుండే, పొడుగాటి. to grow * ఎదుగుట. brave, resolute వీరుడైన, ధీరుడైన.

Tallness, *n. s.* ఔన్నత్యము.

Tallow, tal'lō, *n. s.* the grease or fat of an animal కొవ్వు.

Tallow-chandler, tal'lō-chănd-lĕr, *n. s.* కొవ్వు వత్తులు అమ్మేవాడు.

Tally, tal'ly, *n. s.* a stick notched or cut in conformity to another stick, and used to keep accounts by గురుతులువేసి పెట్టుకొనేకర్ర, అనగా అమ్మేవాండ్లు కొనేవాండ్లు అప్పుడప్పుడు అమ్మిన దాన్ని కొన్నదాన్ని గురుతులువేసి పెట్టుకొనేకర్ర, యిద్దరు లెక్క చూచుకొనేటప్పుడు రెండు గురుతులు సరిపడి యుండవలసినది.

To Tally, tal'ly, *v. n.* to fit; to suit సరిపడుట, జతపడుట, పొసగుట. these two accounts * ఆ లెక్కకు యీ లెక్కకు వ్యత్యాసము లేదు. his evidence does not * with yours వాడు చెప్పినది వొక దోవ నీవు చెప్పినది వొక దోవ.

Talmud, tal'mud, *n. s.* the book containing the Jewish traditions, the rabbinical constitutions and explications of the law యూదియూవాండ్ల ధర్మశాస్త్ర పుస్తకము, పూర్వీక ఐతిహ్యములుగల

గ్రంథము.

Talon, tal'on, *n. s.* the claw of a bird of prey గోరు, నఖము, ఇది డేగ మొదలైన పక్షి గోళ్ళను గురించినమాట.

Tamarind, tam'a-rind, *n. s.* (tree) చింతచెట్టు. the fruit చింతపండు.

Tamarisk, or Tamarix, *n. s.* ఈతచెట్టులో భేదము. ఝావుకః. Wils.

Tambourine, Tambour, Tombor, *n. s.* a kind of little drum గిలకతప్పెట. tambour frame వస్త్రము మీద పూలుబుట్టాలు వేశేటందుకై వలయమువలె కట్టినబద్ద, దీనిమీద వస్త్రమును బిగించికట్టి పూలు వేస్తారు.

Tamboured, *adj.* బుట్టాలువేసిన.

Tame, tāme, *adj.* not wild; domestick సాధువైన, శాంతమైన, మనుష్యులలో మెదిగిన. a * cat వూరపిల్లి. a * hog వూరపంది. * fowls పెంటికోళ్ళు, వూరకోళ్ళు. by nursing it so long the jackal grew * నిండా దినాలు పెంచినందున నక్క మనుష్యులలో వాడుకపడిపోయినది. a * hawk పెంపుడుడేగ. the birds in this desert are so * that they alight almost at the feet of the horses యీ అడవిలో పక్షులు నిర్భయముగా వుండే టివి గనక గుర్రాల కాళ్ళమీద వాలుతవి. this is a * poem యిది నిస్సారమైన కావ్యము.

To Tame, tāme, *v. a.* to reduce from wildness; to make gentle మనుష్యులలో వాడుకచేసుట, మనుష్యులలో అలవాటుచేసుట. affliction *s pride వ్యాకులమును గర్వమును అణుస్తున్నది.

Tamed, *adj.* మరిగిన, వాడుకబడ్డ, మెలిగిన, మెదిగిన. after the elephant was * యేనుగ మనుష్యులలో మెలిగేటట్టుగా చేసిన తర్వాత. parrots are easily * చిలకలు మనుష్యులలో సులభముగా వాడుకపడిపోతవి. he was * by affliction ఆ వ్యాకులముతో వాడి పొంగు అడిగినది. a crow cannot be * కాకి మనుష్యులలో యిమిడి వుండదు. mungoose is very easily * ముంగిన మనుష్యులలో సులభముగా మెదిగి వుంటున్నది.

Tamely, tāme'ly, *adv.* meanly; spiritlessly సాధువుగా, ఊరకగా, నిచత్వముగా. he * submitted వాడు అడ్డమాడకుండా లోబడ్డాడు.

Tameness, tāme'ness, *n. s.* gentleness; mean submission సాధుత్వము, మెత్తాదితనము.

Tamil, *n. s.* అరవము, అరవభాష, ద్రవిడము. the * country అరవదేశము.

Taming, *n. s.* మరగడము. a hawk requires much * డేగ మరగడము నిండా కష్టము. a parrot requires very little * చిలక మరగడము నిండా సులభము.

To Tamper, tam'pĕr, *v. n.* to meddle జోలికిపోవుట, జోలికి వచ్చుట. he *ed with my witnesses నా సాక్షులను చెరపజూచినాడు. he *ed with his watch until he spoiled it యిటూ అటూ యీడ్చి గడియారమును చెరిపినాడు. if you * with the disease it will kill you నీవు ఆ రోగముతో చెల్లాటము చేస్తే అది నిన్ను చంపును. I see they have been tampering with this document యీదస్తా వేజులో వాండ్లు కొంచెము వేలు పెట్టినట్టు వున్నది.

Tampered, *adj.* meddled, జోలికి పోబడ్డ, చెరపబడ్డ, దురోధన చేయబడ్డ. witnesses that have been * with చెరపబడ్డ సాక్షులు.

Tampering, *n. s.* జోలికి పోవడము, దురోధన చేయడము, చెరపడము. his * ruined the witnesses వాడి దురోధనవల్ల సాక్షులు చెడిపోయినారు.

Tamulian, *n. s.* అరవవాడు. * female అరవది.

Tan, tan, *n. s.* the bark of the oak వోకు అనే చెట్టుయొక్క పట్ట, దీనితో చర్మమును పదును చేస్తారు. an inveterate * కొంచానపోని మంచి కందు వన్నె.

To Tan, tan, *v. a.* పదును చేసుట, ఇది చర్మమును గురించిన మాట. the sun tanned her face యెండ చేత దాని ముఖము కందినది.

Tandem, *n. s.* ముందు వెనకగా రెండు గుర్రములు కట్టిన వోక బండి.

Tang, tang, *n. s.* a taste left in the mouth తిన్న వెనక కొంచాన పోకుండా వుండే రుచి.

Tangent, tan'gent, *n. s.* a line touches a circle మండలమును అంటినట్టుగా వుండే నిడువు గీత, వలయస్పర్శ రేఖ. Jour. of Asiat. Soc. 8.514. స్పర్శరేఖ. he went off at a *, or he flew off at a * ఠగ్గున మండిపడ్డాడు. he flew off at a * and began to talk about the quarrel లటక్కున యీ సంగతివిడిచిపెట్టి ఆ జగడపు సంగతిని యెత్తుకొన్నాడు.

Tangible, tan'gi-ble, *adj.* that may be touched స్పర్శనీయమైన, స్పర్శేంద్రియ గ్రాహ్యమైన.

కాకకూడిన, ముట్టకూడిన. air is not * ఆకాశము స్పర్శించకూడనిది. a ghost is not * దయ్యము పట్టబోతే చేతికి తగలదు. In modern English it is a cant word for good, pretty, fair, possible. I see no * benefit in this business యిందులో నిజమైన ఫలములేనట్టు వున్నది.

Tangle, tang'gle, *n. s.* చిక్కు. a sort of sea-weed వొకవిధమైన సముద్రపుపాచి.

Tangled, *adj.* చిక్కుబడ్డ. * silk చిక్కుబడ్డపట్టు.

Tank, tangk, *n. s.* గుంట, తటాకము, చెరువు. the "Spur *" (Egmore tank) at Madras is called యెగుమూరి చెరువు, or, యెకుంబూరి చెరువు. The "Long *" is called కోదండరామ చెరువు. an iron * or reservior in a ship or building తటాకము, అనగా వాడలో నీళ్లుపోసి పెట్టే పెద్ద యినపతొట్టి. the * diggers ఉప్పరవాండ్లు.

Tankard, tangk'ard, *n. s.* a large vessel with a cover, for strong drink పై మూతగలగిండి.

Tanned, *adj.* పదునుచేయబడ్డ. * by the sun కందిన.

Tanner, tan'nĕr, *n. s.* చర్మమును పదునుచేసేవాడు.

Tanpit, tan'pit', *n. s.* చర్మమును పదునుచేయడము నకై నాన వేసే గుంట.

Tansy, tan'sy, *n. s.* a flower ఒక పుష్పము. a pudding వొక ఫలాహారము.

To Tantalize, tan'ta-lĭze, *v. a.* ఏమార్చుట, ఆశాభంగముచేసి ప్రాణము విసికేటట్టుచేసుట. he merely *d me with promises యిదో అదో అని వట్టి ఆశలు పెట్టినాడు.

Tantalizing, *adj.* ఏమార్చే, వట్టిఆశలుపెట్టే. this is very * యిది వట్టి ఆశలు చూపి వ్యాకుల పరిచేటిది.

Tantamount, tan'ta-mount, *adj.* ప్రాయమైన, తుల్యమైన. this is * to paying the money యిది రూకలు చెల్లించినదానితో సమానమే. this is * to a gift యిది బహుమానప్రాయమేను. this is * to a confession యిందువల్ల నేరము వొప్పుకొన్నట్టే అయినది.

Tantivy, tan-tiv'y, *adv.* చివచివ.

Tanyard, *n. s.* తోళ్ళుచక్క పెట్టేచోటు.

To Tap, tap, *v. a.* to strike gentle తట్టుట. the squirrel *s the ground with it's paw ఉడత కాలితో నేలను తట్టుతున్నది. to * a palm tree తాటిచెట్టును గీయుట. they tapped him for the dropsy పాండురోగముచేత వాచివుండే వాడి కడుపులో వొక పక్కగీచి నీళ్లు కారేటట్టు చేసినారు. he tapped the cask పీపాయిలో రంధ్రముచేసి నీళ్లు యివతలికి వచ్చేటట్టు చేసినాడు.

Tap, tap, *n. s.* తట్టు, అనగా తట్టినతట్టు, తాడనము. a pipe at which the liquor of a vessel is let out పీపాయిలోనుంచి నీళ్ళు కారే గొట్టము. the * of an ale house or a * room కల్లంగడి. * root కుంకటివేరు, పెద్దనడిమివేరు.

Tape, tāpe, *n. s.* నాడా. a broad strong * used in lacing beds నవారు.

Taper, tā'pĕr, *n. s.* సన్నమైనవత్తి.

Taper, tā'pĕr, *adj.* conical ఆదోకపాటుగా వుండే. her * fingers ఆదోకపాటుగా వుండే దాని వేళ్ళు. her * waist దాని సన్ననడుము.

To Taper, tā'pĕr, *v. n.* to grow gradually smaller ఆదోకపాటుగా వుండుట, కూచిగా వుండుట. the hill *s to a point ఆ కొండ కూచిగా వున్నది. a bamboo *s towards the top వెదురు అడుగు లావు కొన సన్నగా వుంటున్నది, వెదురు ఆదోకపాటుగా వుంటున్నది.

Tapering, *adj.* కూచిగావుండే, ఆదోకపాటుగా వుండే, కిరీటాకృతిగా వుండే. her * waist దాని సన్నమైన నడుము.

Tapestried, *adj.* చిత్రవిచిత్రమైన.

Tapestry, tap'es-try, *n. s.* cloth woven in regular figures చిత్రవిచిత్రముగా నేసిన వస్త్రము, నానా విధముగా పరిగపూలు మొదలైనవి నేసినవస్త్రము.

Tapeworm, *n. s.* నిండా నిడుపుగా వుండే యేటిక పాము.

Tapis, *n. s.* (A French word; *the carpet*) రత్నకంబళి. the literal sense is not used. This matter was brought upon the * యీ సంగతి ప్రస్తావము వచ్చినది. matters that are not upon the * అప్పుడు ప్రస్తావము చేయని సంగతులు.

Taproot, *n. s.* కుంకటివేరు, తల్లివేరు.

Tapster, tap'stĕr, *n. s.* కల్లు అంగడివాడు.

Tar, târ, *n. s.* కీలు. a word for a sailor వాడవాడు.

To Tar, târ, *v. a.* కీలుచరుముట.

Tarantula, ta-ran'tū-la, *n. s.* నిండా విషముగల వొక చెలిది పురుగు, దీన్ని పురికొన అంటారు, యెవరైనా యీ పురుగు కుట్టగానే వాడు తన ముందర వాయించే పిడిలు మొదలైన వాయిద్యము

నకు సరిగ్గా అడితే దాని విషము దిగిపోతున్నదని అంటారు. surely a * has bitten him (Smollett.) అయ్యో యేమి వెర్రికాండవ మాడుతున్నాడు.

Tardily, târ'di-ly, *adv.* జబ్బుగా, మందముగా, తామసముగా.

Tardiness, *n. s.* జబ్బు, మాంద్యము. from the * of the spring వసంత రుతువు జబ్బుగా వున్నది గనక, అనగా వసంతరుతువు వచ్చిన్ని దాని లక్షణము కానము గనక.

Tardy, târ'dy, *adj* మందమైన, జబ్బైన ఆలస్యమైన. from his * progress in learning వాడికి చదువు జబ్బుగా వున్నది గనక. he gave a * consent వాడు బహుకష్టముమీద వొప్పుకొన్నాడు.

Tare, târe *n. s.* In commerce, deficiency in the weight or quantity of goods by reason of the weight of the cask, bag, or other thing containing the commodity, and which is weighed with it; hence, the allowance or abatement of a certain weight or quantity from the weight or quantity of a commodity sold in a cask, chest, bag, or the like, which the seller makes to the buyer on account of the weight of such cask, chest, or bag; or the abatement may be on the price of the commodity sold. When the tare is deducted, the remainder is called the *net* or *neat* weight. (Webster) తోపుడు, తూనికెలో తోపుడు. దీన్ని తార మంటారు.

Tares, *n. s.* a certain plant పయిరులోపడే వొక కలుపు.

Targe, *n. s.* a shield డాలు.

Target, târ'get, *n. s.* a shield డాలు. also a mark at which arrows are shot నడమ కొట్టువేసిన గురి పలక.

Targum, *n. s.* వ్యాఖ్యానము, భాషాంతరము.

Tariff, tar'iff, *n. s.* నిరకునామా.

To Tarnish, târ'nish, *v. a.* కాంతిని పోగొట్టుట. the fire *ed the silver ఆ మంటచేత వెండియొక్క కాంతి పోయినది. this *ed her good name దీని వల్ల దాని పేరు చెడిపోయినది.

Tarnished, *adj.* కాంతిహీనమైన. మెరుగుమాసిన, కళతప్పిన. * silver మకమకలాడే వెండి. a * reputation చెడిపోయిన పేరు, అపనింద.

Tarpaulin, *n. s.* తెలుదావ.

To Tarry, tar'ry, *v. n.* to stay; to continue in a place ఉండుట, నిలిచివుండుట. they tarried there all night వాండ్లు రాత్రంతా అక్కడ నిలిచినారు.

Tart, târt, *adj.* sour; acid పుల్లని, పుల్లగావుండే. green mangoes are * మామిడికాయలు పులుసుగా వుంటవి. * words క్రూరమైన మాటలు.

Tart, târt, *n. s.* a small pie of fruit పండ్లు వేసి చేసిన పక్వాన్నము, నుగియ.

Tartan, *n. s.* నానావర్ణములుగా నేసిన కంబళి.

Tartar, târ'tar, *n. s.* what sticks to wine casks, like a hard stone, either white or red, as the colour of the wine from whence it comes వొయిను పిపాయిలలో సీమసున్నమువలె గడ్డకట్టిన మష్టు, దీన్ని ఔషధముగా వాడుతారు. the * of the teeth పండ్లకు కట్టినగార. an inhabitant of Tartary టార్టరీ దేశస్థుడు. he is a regular * వాడు దుర్మార్గుడు, వాడు ప్రచండుడు. he has caught a * పుడుము చిక్కుకుంటేమానె తెలు విడిస్తే చాలునని అయినది. he is generally a * at bottom (Smollett &c.) చూస్తే అట్లా వున్నాడు గాని వాడు యముడాయెనే. If you go and meddle with him you will catch a * నీవు పోయి వాడి జోలికి పోతివా అవతల నీపని వున్నది. * emetic వాంతిమందు. cream of * అది వొక మందు.

Tartarus, *n. s* నరకము.

Tartly, târt'ly, *adv.* sharply తీక్షముగా, చిరచిర మని she answered him * కోపముగా చెప్పినది.

Tartness, *n. s.* పులుసు, చురుకు, తీక్షము. చిరచిర.

Task, tăsk, *n.s.* పని, కార్యము, పెట్టినపని, పాఠము. a Herculean * భగీరథ ప్రయత్నము. అసాధ్యమైన పని. to take to * చీవాట్లుపెట్టుట, కూకలుపెట్టుట. he took them to * వాండ్లను చీవాట్లు పెట్టినాడు.

To Task, tăsk, *v. a.* తొందరపెట్టుట. he *ed them severely వాండ్లను నిండా తొందరపెట్టినాడు. It *ed his patience to hear all this nonsense యీ పిచ్చిమాటలు విని వాడి ప్రాణము విసికినది.

Tasked, *adj.* తొందరపడిన. he was severely * to do this దీన్ని చేయడానకు నిండా శ్రమపడ్డాడు.

Tasker, Taskmaster, *n. s.* యజమానుడు.

Tassels, *n. s. plu.* కుచ్చులు.

To Taste, tăste, *v. a.* రుచిచూచుట, చవిచూచుట.

I have not *d food to-day నేడంతా నేను అన్నము తినలేదు. he has *d many afflictions వాడు నానాకడగండ్లు పడ్డాడు. he has *d prosperity వాడు భాగ్య మనుభవించినాడు.

To Taste, tāste, *v. n.* రుచిగా వుండుట. this water *s of salt యీ నీళ్ళు వుప్పుగా వున్నవి. this mango *s of turpentine యీ మామిడిపండు జీడివాసన వస్తున్నది.

Taste, tāste, *n. s.* రుచి, చవి, రసము. in this water there is an earthly * యీ నీళ్ళలో మంటివాసన వస్తున్నది. or judgement వివేకము. a man of * వివేకి, రసికుడు. I have no * for such books ఆ పుస్తకములమీద నాకు యిష్టము లేదు. bad * (that is, erroneous judgement) అవివేకము, రసాభాసము. this verse is in bad * యీ పద్యము రసాభాసముగా వున్నది. his letter is written in very good * వాడి జాబు మహారసముగా వ్రాయబడి వున్నది. they have no * for reading వాండ్లకు చదువుమీద ఆశలేదు.

Tasteful, *adj.* సరసమైన, యింపైన, సొగసైన.

Tastefully, *adv.* సరసముగా.

Tasteless, tāste'less, *adj.* నీరసమైన, విరసమైన, రుచిలేని. perfectly good water should be * శ్రేష్ఠమైన నీళ్ళలో వొకవాసనా వుండకూడదు, వాసనలేని నీళ్ళే మంచినీళ్ళు. this rice is * యీ అన్నము చప్పగా వున్నది. he made a * alteration in the verse ఆ పద్యమును వాడు దిద్దడము విరసము.

Tastelessness, *n. s.* విరసము, నీరసము, చప్పన.

Tasteliness, *n. s.* నాగరీకత. from the * of their dress వాండ్ల బట్టలు నాగరీకముగా వున్నవి గనక.

Tastily, *adv.* సరసముగా, నాగరీకముగా, సొగసుగా.

Tastiness, *n. s.* నాగరీకత, సరసత.

Tasty, *adj.* elegant సరసమైన. a * dress నాగరీకమైన వుడుపు.

Tat, or Tattoo, tat-tû', *n. s.* (a horse) తట్టువాడి గుర్రము.

Tat, or Tatty, *n. s* a kind of screen తడక.

Tatler, *n. s.* one who talks వదిరేవాడు, పేలేవాడు.

Tatterdemalion, tat-tĕr-dé-mal'yon, *n. s.* a miserable wretch దిక్కుమాలినవాడు.

Tattered, *adj.* చినిగిపోయిన, పీలికలైన.

Tatters, *n. s. pls.* bits, fragments తునకలు, చినిగిన గుడ్డలు, పీలికలు.

To Tattle, tat'tle, *v. n.* వదురుట, పేలుట, ముచ్చటలాడుట.

Tattle, tat'tle, *n.s.* ముచ్చట, పేలడము, వదరడము.

Tattler, tat'tlĕr, *n. s.* వదురుబోతు.

Tattling, *n. s.* ముచ్చట, వదరడము, పేలడము.

Tattoo, tat-tû', *n. s.* the beat of drum by which soldiers are warned to their quarters సిపాయీలు వచ్చి చేరేటట్టుగా తంబుర కొట్టడము. also a horse తట్టు. marks on the skin దేహము మీద పొడిచే పచ్చ.

To Tattoo, tat-tû', **or Tattow,** *v. a.* పచ్చ పొడుచుట. his arm was tattooed వాడి చేతిమీద పచ్చ పొడిచి వుండినది.

Tattowed marks, *n. s.* పచ్చ.

Tatty, *n. s.* (Indian word for a screen) తడక. the fragrant root of which these screens are sometimes made of is called వెట్టివేళ్ళు.

Taught, tât, *past* and *participle* of the verb To Teach నేర్పిన, నేర్పబడ్డ.

To Taunt, tânt, *v. a.* to reproach; to insult యెత్తిపొడుచుట, కుత్సితముగా చెప్పుట, ఎగతాళిగా చెప్పుట, ఎగతాళిచేసుట, నిందించుట, తక్కువగా మాట్లాడుట

A Taunt, tânt, *n. s.* ఎత్తిపొడుపుమాట, ఎగతాళి మాట, తక్కువమాట, నింద, కుత్సితముగా చెప్పిన మాట.

Tauntingly, tânt'ing-ly, *adv.* కుత్సితముగా, ఎత్తి పొడిచి, ఎగతాళిగా, నిందగా.

Taurus, *n. s.* the sign of the bull వృషభరాశి.

Tautological, tă-tó-loğ'i-cal, *adj.* చెప్పినదాన్నే చెప్పే. పునరుక్తమైన.

Tautology, tă-tol'ó-ğy, *n. s.* ఆమ్రేడితము, చెప్పిన దాన్నే చెప్పడము, పౌనరుక్త్యము.

Tavern, tav'ern, *n. s.* సత్రము, చావడి. a house where wine is sold, and drinkers are entertained కల్లంగడి, పూటకూళ్ళ యిల్లు.

Tavernkeeper, *n. s.* సారాయి అమ్మేవాడు, పూటకూళ్లు వేసేవాడు.

Taw, tâ, *n.s.* a marble to play with పిల్లకాయలు ఆట్లాడే యెర్రగోలి గుండు.

Tawdry, tâ'dry, *adj.* paltry, contemptible పిచ్చి సొగసుగా వుండే. బుడుబుడుక్కులవాండ్ల వేషము

వశా వుండే. in the Mohurram they wear * dresses మొహరములో పిచ్చిపోగను బట్టలు తొడు క్కొంటారు.

Tawny, tâ'ny, *adj.* a sort of yellow మెరుగు పెట్టిన, తామ్రవర్ణమైన. కపిలమైన. a * tint పింగళ వర్ణము, గోరోచన వర్ణము. a * (salmon coloured) vest కావివస్త్రము.

Tax, tax, *n. s.* పన్ను. property * వాడివాడి ఆస్తికి తగినట్టుగా తీరేపన్ను. a certain * upon trades వీసబడి. this was a great * upon his time యిందువల్ల వాడికి నిండా కాలము వృథాగా పోయినది. this was a great * upon his patience యిందువల్ల వాడి ప్రాణము విసికినది.

To Tax, tax, *v. a.* పన్ను వేసుట. to accuse నింద పెట్టుట. they *ed the land at a hundred rupees a year ఆ నేలకు సంవత్సరానికి నూరు రూపాయలు పన్ను వేసినారు. they *ed him with theft వాడిమీద దొంగతనము పెట్టినారు. he *ed me with this యిందున గురించి నన్ను ఆక్షేపించి నాడు. he *ed me with going there నేను అక్కడికి పోయినానని నా తలమీద పెట్టినాడు. he was obliged to * his ingenuity to devise a means of escape యెట్లా తప్పించుకొని పోతామని యెన్నెన్నో యుక్తులు చేసినాడు. I *ed my recollection in vain for his words నేను యెంత జ్ఞాపకము చేసుకొన్నా వాడు చెప్పిన మాటలు జ్ఞాపకానికి రాలేదు.

A Tax gatherer, *n. s.* పన్ను రూకలు తండేవాడు.

Taxation, tax-â'shon, *n. s.* పన్ను వేయడము, పన్ను కట్టడము.

Tea, tē, *n. s.* as an article of grocery తేయాకు. as a beverage తేనీళ్ళు. green * పచ్చని తేయాకు. black * నల్లని తేయాకు. Hyson *, Pekoe * నానావిధమైన తేయాకులు. as balm *, or lemon grass * నిమ్మగడ్డి వేసి కాచిన నీళ్ళు. ginger * శొంఠికషాయము. * made of penny royal తులసి కషాయము. beef * మాంసము వేసి కాచిన కషాయము. * things తేనీళ్ళకు కావలసిన చిప్పలు గరిటెలు మొదలైన సామానులు. * board, or * tray తేనీళ్ల తట్ట, తేనీళ్ల పింగాణులు పెట్టేతట్ట. * table talk ముచ్చట, వేడుకమాటలు. * time సాయంకాలము. they arrived before * ఆస్తమానము కాకమునుపే వచ్చి చేరినారు.

To Teach, tēch, *v.a.* నేర్పుట, చెప్పియిచ్చుట, చదువు చెప్పుట he taught my son నా కొడుక్కు చదువు చెప్పినాడు. he taught me Telugu నాకు తెలుగు చెప్పినాడు. he *es dancing ఆట నేర్పుతాడు.

Teachable, *adj.* శిక్షార్హమైన. a parrot is *, but a crow is not చిలకకు నేర్పితే నేర్చుకొంటున్నది గాని కాకికి నేర్పితే నేర్చుకోనేరదు.

Teachableness, *n. s.* శిక్షార్హత. from the * of a dog కుక్కకు నేర్పితే నేర్చుకోతగ్గది గనక.

Teacher, *n. s.* నేర్పేవాడు, ఉపాధ్యాయులు, శిక్ష చెప్పేవాడు. a spiritual * గురువు, బోధకుడు.

Teaching, *n. s.* నేర్పడము, శిక్ష.

Teak, *n. s.* టేకు మాను.

Teal, tēl, *n. s.* a wild fowl of the duck kind ఒక విధమైన అడవికాతు. the whistling * చిలువ కాతు.

Team, tēm, *n. s.* a number of horses or oxen drawing at once the same carriage బండికి కట్టే నాలుగు విడికి గుర్రములు, లేక యెద్దులు. a * of eight cattle drew the waggon ఆ బండిని యెనిమిది యెద్లు యీడ్చినవి.

Teapot, *n. s.* తేనీళ్ళు పోసే జాడివంటి పాత్ర.

Teapoy, *n. s.* a little table చిన్నబల్ల.

Tear, tēr, *n. s.* కన్నీరు, బాష్పము, అశ్రువు. she was in *s at this యిందున గురించి కంట నీళ్ళు పెట్టుకొన్నది. to shed *s కన్నీళ్లు కార్చుట. crocodile *s నీలియేడ్పు.

A Tear, târ, *n. s.* (a rent) చింపి, చినుగు, అది నుకబ్బము కాదు. *s of gum చెట్టులోనుంచి కారిన బంక.

To Tear, târ, *v. a.* to rend చించుట, చింపుట, గీచుట, బరుకుట. the tiger tore the goat పులి మేకను చీల్చినది. the cat tore my hand పిల్లి నా చేతిని బరికినది. to take away by violence పెరుక్కొనుట, పూడ గుంజుకొనుట. he tore the child from me నా దగ్గిర వుండిన బిడ్డను పెరుక్కొన్నాడు. the storm tore the trees గాలివాన చెట్లను ఛిన్నాభిన్నము చేసినది. he tore up the tree చెట్టును పెరికినాడు. he tore up the letter జాబును చించి వేసినాడు. they tore down the walls గోడలను పగలగొట్టినారు. they tore out his eyes వాడి గుడ్లు పెరికి వేసినారు.

To Tear, târ, *v. n.* to run, to rush పారిపోవుట.

he tore out of the house యింట్లోనుంచి పారి పోయినాడు. they tore down the street వీధిలో దబదబ పరుగెత్తినారు.

Tearful, tēr'ful, *adj*. ఏడ్చే, కండ్లనీళ్లు పెట్టుకొనే.

To Tease, tēse, *v.a.* పీడించుట, బాధించుట, తొందర పెట్టుట, యేడ్పించుట, పోరుపెట్టుట. or comb wool బొచ్చును దువ్వుట. or rub between the fingers నలుపుట. or mince నజ్జునజ్జుగా నరుకుట.

Teasing, *n. s.* తొందర, పీడనము, బాధ.

Teat, tēt, *n. s.* చన్ను a goat's *s మేకచండ్లు.

Teatotal, *adj*. మద్యద్రవ్యములు తాగని మత సంబంధమైన.

Teatotaler, *n. s.* సారాయిని మానుకొన్నవాడు.

Teatotalism, *n. s.* సారాయి తాగరాదనే మతము.

A Teazle, *n.s.* a comb to teazle wool బొచ్చుచిక్కుతీసే దువ్వెన.

To Teazle, *v. a.* దువ్వెనతో బొచ్చును దువ్వుట.

Technical, tec'ni-cal, *adj* పారిభాషికమైన, సాంకేతికమైన. a * term పారిభాషిక శబ్దము. the business is easy, but the lawyers make * difficulties వ్యవహారము సులభమైనదేగాని అలాయములవారు కొన్ని సాంకేతికమైన సంకటములు పెట్టుతున్నారు. I understand this word, but I do not know the * meaning యీ శబ్దము నాకు తెలుసునుగాని దీని సాంకేతికార్థము నాకు తెలియలేదు. memoria technica జ్ఞాపకార్థముగా చేయబడ్డ సంకేతము.

Technicality, *n. s.* సంకేతము, పరిభాష.

Technically, *adj*. సాంకేతికముగా, పరిభాషగా. one kind of paper is * called foolscap వొకవిధమైన కాకితమును సంకేతముగా పిచ్చిటోపి అని అంటారు.

Techy, tech'y, *adv*. peevish; fretful ముసురుమూతియైన, ముండిపడే.

Tedded, *past p*|| Scattered, spread out పరచిన, పరవబడ్డ.

Te Deum, tē-dē'um, *n. s.* జయించగానే దేవుణ్ని గురించి పాడే వొక మంగళశ్లోకము. after the battle the army sung * యుద్ధము కాగానే సైనికులు టిడియమనే మంగళ శ్లోకమును చదివినారు.

Tedious, tēd'yus, *adj*. slow, wearisome, tiresome విసుకుపుట్టించే, కొంచానతీరని, తామసమైన, తొందరైన, అయాసకరమైన. a * story యెంతసేపటికీ తీరనికథ. writing a Dictionary is a * task నిఘంటువు వ్రాయడము కొంచానతీరేపని కాదు. to travel with bullocks is * యెడ్లను తోలుకొని పోవడవడము తొందరగా వున్నది. this continued rain is very * విడవకుండా కురిసే యీ వానవల్ల నిండా తొందరగా వున్నది.

Tediously, tēd'yus-ly, *adv*. విసుకుగా, చిదరగా అయాసకరముగా.

Tediousness, *n. s.* విసుకు, తొందర, చిదర.

To Teem, tēm *v.n.* to be full నిండి వుండుట, సంపూర్ణముగా వుండుట. this book *s with beauties యీ పుస్తకము దివ్యమైన శ్లోకాలపుట్టగా వున్నది. this commentary *s with blunders యీ వ్యాఖ్యానము అబద్ధాల తడకగా వున్నది.

Teeming, *adj*. నిండిన, సంపూర్ణమైన. a * woman గర్భిణిగా వుండే స్త్రీ. a * flood సంపూర్ణమైన ప్రవాహము. a book * with beauties దివ్యమైన పద్యముల మయముగా వుండే పుస్తకము.

Teens, tēns, *n. s.* the years reckoned by the termination టీను అనే ప్రత్యయము తోనవచ్చే సంవత్సరములు, అనగా thirteen, fourteen, &c She is now in her * దానికి యిప్పుడు వయసుకాలము. she is not yet in her * దానికి యింకా వయసు రాలేదు.

Teeth, tēth, *n.s.* (plural of the word tooth) పండ్లు.

Teetotal, *adj*. మద ద్రవ్యములు తాగని మత సంబంధమైన.

Teetotaler, *n. s* సారాయిని మానుకొన్నవాడు.

Teetotalism, *n. s.* సారాయి తాగరాదనే మతము.

Te-he, *interj*. of scorn ! ఛీపో ! ఛా !

Teil tree, *n. s.* ఒకచెట్టుపేరు.

Telegraph, tel'ē-graf, *n. s.* an instrument that answers the end of writing by conveying intelligence to distance through the means of signals సంజ్ఞాయంత్రము, అనగా దూరమునుంచి సంజ్ఞలచేత మాట్లాడే వొక యంత్రము.

To Telegraph, tel'ē-graf, *v. n.* దూరమునుండి సంకేతముచేత తెలియచేసుట, మాట్లాడుట. he *ed to me to come నన్ను రమ్మని సంజ్ఞాయంత్రముచేత తెలియచేసినాడు.

Telegraphic, *adj*. సంజ్ఞచేత మాట్లాడే యంత్ర సంబంధమైన.

Telescope, tel'ē-scōpe, *n. s.* దుర్భిను, వోకు, దూర

ముని వుండేవాన్ని చూచే కొరకన అద్దముగల గొట్టము.

Telestic, *adj.* తాత్విక మైన.

Telinga, *s. s.* This is a Tamil word, adopted by musulmans but unknown to the Telugus.

To Tell, tell, *v. a.* చెప్పుట, అనుట, తెలియచేసుట, ఎరుక చేసుట. he told me this story యీ కథ నాతో చెప్పినాడు. he told me their names వాండ్ల పేళ్ళను నాకు యెరుక చేసినాడు, తెలియచేసినాడు. I * you he is gone పోయినాడంటానే. when a child can * his letters బిడ్డకు అక్షరాలు చెప్పే శక్తి వచ్చేటప్పటికి. Don't! I * you! వద్దంటే. to * fortunes యెరుక చెప్పుట, గద్దె చెప్పుట సోదె చెప్పుట. to * money రూకలను యెంచుట, లెక్క పెట్టుట. to * off or count యెంచుట, లెక్క పెట్టుట.

Tell, tell, *v. n.* To take effect or to produce some effect సఫలమవుట, సిద్ధించుట, తగులుట, తట్టుట, తాకుట. every shot *s ప్రతి గుండు సఫలమవుతున్నది, తగులుతున్నది. this will never * యిది యెన్నటికీ పనికిరాదు. every little *s upon his constitution వాడి శరీరము నిండా సున్నితమైనది గనక కొంచెము హెచ్చినా తగ్గినా నిండా విరోధముగా వున్నది. every word he said told వాడు చెప్పినది యేకైనా నిష్ఫలము కాలేదు. this does not * in his favour యిది వాడికి మంచిదికాదు. this *s in his favour యిది వాడికి యేక సద్గుణము. this disease *s upon him యీ రోగము వాణ్ని కుంగగొట్టుతున్నది. the heat of this climate *s upon us in time కొన్నాళ్ళు వున్నందు మీదట యీ దేశము యొక్క యెండ కాక మమ్మున కుంగగొట్టుతున్నది. the hot weather *s severely on the constitution యీ యెండ దేహానికి నిండా విరోధముగా వున్నది. యీవడ కళలన్నీ పీలుస్తవి. the fever did not * upom him ఆ జ్వరము వాణ్ని నిండా పీడించలేదు. this plan *s very well యీ వుపాయము సఫలమవుతున్నది. the story *s well but it is false యీ కథ పొందికగా వున్నది అయితే అబద్ధము. he is a foolish fellow, but he takes care of his relations, this *s well for him వాడు యేక వెర్రివాడు, అయితే తల్లిదండ్రాదులను పోషిస్తాడు, వాడియందు యిది యేక మంచి గుణము వున్నది.

Teller, *s. s.* చెప్పేవాడు, లెక్క పెట్టేవాడు, యెంచుకొనేవాడు. fortune * సోదె చెప్పేవాడు. tale * చాడీలు చెప్పేవాడు.

Telling, *s. s.* చెప్పడము, కథనము. a story never loses by * వాడి నోట్లో పిడినోట్లో పడి గోరంత సంగతి కొండంతగా పెరిగినది.

Telling, *adj.* severe, effective మంచి, సరిగ్గా తాకే, చెడు, చెడ్డ. this is a very * argument యిది నిండా మంచి న్యాయము a * blow లెస్సగా తాకిన దెబ్బ.

Telltale, tell'tāle, *s. s.* చాడీ చెప్పేవాడు, her * eyes భావసూచకమైన దాని చూపులు, భావమును తెలియచేసే దానిచూపులు.

Temerity, te-mer'i-ty, *s. s.* rashness; unreasonable contempt of danger సాహసము, వెర్రి ధైర్యము. he had the * to go there సాహసము చేసి అక్కడికి పోయినాడు. he had the * to tell this story to the king పిచ్చిపట్టి రాజుతో పోయి యీ సంగతిని చెప్పినాడు.

To Temper, tem'pĕr, *v. a.* to mix so as that one part qualifies the other కలిపి మట్టుపడేటట్టు చేసుట. to mingle కలుపుట. to * mortar సున్నమును మెదుపుట. he *ed his advice with kindness తాను బుద్ధి చెప్పడములో నిండా దయారసమును అగుపరుస్తూ వచ్చినాడు. to beat together to a proper consistence మెదిగేటట్టు దంచుట. to * metal లోహమును పదునుచేసుట. to modify మట్టు పరచుట, మట్టుచేసుట.

Temper, tem'pĕr, *s. s.* disposition of mind గుణము, స్వభావము, ప్రకృతి. the * of iron &c. పదును. when the metal is of a proper * లోహము మంచి పదునుకు వచ్చేటప్పటికి. patience సహనము, ఓర్పు. a man of good * మంచి గుణము గలవాడు, మంచివాడు, సరసుడు. a man of bad * విరసుడు, క్రూరుడు. he lost his * వాడికి కోపము వచ్చినది. he keeps his * రేగడు, ఆగ్రహపడడు. his * gave way వాడి ప్రాణము విసికినది, రేగినాడు. keep your * కోపము వద్దు. constitution of body దేహప్రకృతి.

Temperament, tem'per-a-ment, *s. s.* constitution ప్రకృతి, స్వభావము. * of the body దేహప్రకృతి. the choleric * శ్లేష్మ ప్రకృతి. a cool * శీతల ప్రకృతి, శీతల శరీరము. a man of luxurious * సుఖభోగిగా వుండేవాడు. he is a victim to

his *, or passions (a French phrase) పంచేంద్రియ బద్ధుడు. I have made some *s and explanations in this new edition (Burke.) యీ మాటు అచ్చు వేయడములో కొన్ని దిద్దుబాట్లున్ను పరిష్కారములున్ను చేసి యున్నాను.

Temperance, tem'per-ance, *n. s.* moderation; opposed to gluttony and drunkenness మితభోజనము, మితముగా తాగడము, యింద్రియ దమనము. a * man సారాయి తాగకుండా అంటకుండా నీళ్ళు తాగేవాడు. * society తాగడము నిషేధించడమును గురించి కూడే సభ. patience సహనము, తాలిమి, ఓర్పు.

Temperate, tem'per-ate, *adj.* not excessive; moderate మితమైన. sober తాగని mild శాంతమైన. a * region or zone సమశీతోష్ణమైన భూమి, ప్రదేశము.

Temperately, tem'per-ate-ly, *adv.* moderately మట్టుగా, మితముగా, తగుమాత్రముగా.

Temperature, tem'per-a-ture, *n. s.* state with regard to heat and cold సమశీతోష్ణత. a high * ఉష్ణము. the * of the river was high ఆ యేటి నీళ్ళు వేడిగా వుండినది. a low * చలవ. being in so elevated a situation this place enjoys a low * యిది వున్నతమైన స్థలము గనక యిక్కడ చల్లగా వున్నది.

Tempered, *adj.* disposed with regard to the passions గుణముగల. zeal * with discretion వివేక మిశితమైన భక్తి. good * సద్గుణముగల, మంచి భావముగల. bad * దుర్గుణముగల, చెడు గుణముగల, మండిపడే.

Tempest, tem'pest *n. s.* గాలివాన. a * of tears ప్రచండమైన యేడ్పు.

Tempestuous, tem'pes'tu-us, *adj.* ప్రచండమైన. a * wind ప్రచండ వాయువు.

Templar, tem'plar, *n. s.* a student of law, or in the temple, స్మృతి శాస్త్రాధ్యయన కర్త. The same as an Abbé మిండజంగము.

Temple, tem'ple, *n. s.* గుడి, ఆలయము, మందిరము A† B†. his house is indeed a * of dissipation వాడి యిల్లు వొక బొమ్మరికొంప. the *s of the head కణతలు.

Temporal, tem'po-ral, *adj.* not eternal, belonging to this world అనిత్యమైన, నశ్వరమైన, ఐహికమైన. * happiness ఐహిక సుఖము. the * artery కణతలలో వుండే నరము. the * augment in Sanscrit spelling వృద్ధి.

Temporalities, Temporals, *n. s.* ఐహిక ధనము మొదలైనది.

Temporally, tem'po-ral-ly, *adv.* not eternally, for a short time తత్కాలమునకు, ఆవేళకు. the treasure is * kept here ఖజానా తత్కాలమునకు యిక్కడ వుంచినారు.

Temporarily, *adv.* తత్కాలమునకు, ఆవేళకు, యీ వేళకు.

Temporary, tem'po-rar-y, *adj.* అనిత్యమైన, నిలకడలేని, కొన్నాళ్ళు జరిగే. this life is * ప్రాణము నిత్యము. a * appointment కొన్నాళ్ళకు వుండిపోయ్యే వుద్యోగము. a * abode కొన్నాళ్ళు వుండడము. the * difficulties కొద్దిదినములకు తీరిపొయ్యే తొందరలు.

To Temporize, tem'po-rize, *v. n.* to act according to circumstances కాలానుసారముగా నడుచుట. to procrastinate నేడు రేపని జరుపుట. he *d with his creditors అప్పులవాండ్లకు నేడు రేపు అని కాలహరణము చేస్తూ వచ్చినాడు.

Temporizer, *n. s.* కాలానుసారముగా నడిచేవాడు, ఇచ్ఛాకాలమారి.

Temporizing, *n. s.* కాలానుసారముగా నడవడము, పట్టికాలప్రవయము.

To Tempt, temt, *v. a.* to try పరీక్షించుట. to entice to ill, to allure ఆశచూపి తప్పుదోవకు యీడ్చుట. the fine weather *ed us to go out వానాగాలి యిటువంటిది యేమిన్ని లేక హాయిగా వుండినందున మాకు బయట పోవలెననే బుద్ధి పుట్టినది. he saw her pass and this *ed him to follow her అది పోతూవుండగా చూచి దాన్ని వెంబడించవలెననే బుద్ధి వాడికి పుట్టినది. the devil *ed him to commit this crime వాణ్ని ఆ నేరము చేయుమని సైతాను పురికొలిపినాడు. వాడి గ్రహచారము వాణ్ని ఆ నేరము చేయుమన్నది. they *ed her to run away దాన్ని పారిపొమ్మని యెక్కాలిపినారు. her beauty *ed him to go there దాని అందము వాణ్ని అక్కడికి యీడ్చినది. to provoke రేచుట, ఎక్కాలుపుట, ఉశికొలుపుట. why should he * the precipice? ఆ పాడిదుడుకైన కొండ యెక్కవలెనని వాడి కేల బుద్ధి పుట్టినది. thou shalt

not a God దేవుణ్ని పరీక్ష చేయరాదు.

Temptation, tem-tā'shon, *n. s.* enticement, allurement, trial శిపి, చూపినరుచి, పెట్టిన ఆశ, దుష్కర్మములో ప్రవర్తింప చేయడమునకై యత్నపడడము, బులుపు, ఉశిగొలపడము, పరీక్ష. A† శోధన. the beauty of the style is a great * to the student అతిసుందరమైన ఆ గ్రంథము యొక్క శయ్య విద్యార్థులయొక్క మనసును ఆకర్షిస్తున్నది. the cheapness of the ring was one * and he like a fool bought it ఆ వుంగరము నయముగా వున్నదని వెర్రివట్టి దాన్ని కొనుక్కొన్నాడు. the cheapness is a great * నయమైతే అందరు వచ్చి పడుతారు. by his * she fell వాడి దుర్బోధవల్ల అది చెడ్డది. she resisted the * అది దుర్బోధనకు లోబడలేదు. this is a mere * యిది వట్టి దుర్బుద్ధి యిది వట్టి బులుపు. Viswamitra underwent many *s రంభాదులను పంపి అనేక పర్యాయములు విశ్వామిత్రుని మనస్సు శోధించబడ్డది. what * could you have to go there? అక్కడికి పోవడానికి నీకేమి పట్టినది. in Hindu morality *s are called *foes*, అరిషడ్వర్గము. the six foes are enumerated as కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములు, that is, lust, anger, covetousness, &c. he listened to the * ఆ దుర్బోధనకు లోబడ్డాడు. by the * of the devil he did this సైతాను యొక్క దుర్బోధనవల్ల దీన్ని చేసినాడు. వానికి వొకదుర్బుద్ధి పుట్టి దీన్ని చేసినాడు. he fell into * మాయకు లోనైనాడు. the whole passage is so curious that I cannot resist the * to transcribe it ఆ పదమంతా నిండా చోద్యముగా వుండినందున దాన్ని యిక్కడ వుదాహరించక నా మనసు నిలవలేదు. the roads were so bad that we had little * to travel దోవ రసాభాసముగా వుండినందువల్ల పోవడమునకు మాకు మనసు లేక పోయినది.

Tempted, *adj.* పరిశీలించబడ్డ, శోధించబడ్డ, బులుపు పెట్టబడ్డ, ఉశిగొలుపబడ్డ, రేచబడ్డ. I should be * to doubt this దానిమీద నాకు అనుమానము తట్టుతున్నది. he was * to quarrel with them వాడికి వాండ్లతో జగడము చేయవలెనని వుండినది. I was * to tell him my mind నా మనసులోని మాట వానితో చెప్పక వుండలేక పోయినాను. I was * to go there అక్కడికి పోవలెనని నాకు వొక బుద్ధి పుట్టినది.

Tempter, *n. s.* an enticer దుర్బోధన చేసేవాడు, దుర్బుద్ధి పుట్టించేవాడు, దుర్మార్గమును చేసేటట్టు బుద్ధిపుట్టించేవాడు, సైతాను. In I Thes. III. 5. పరీక్షించేవాడు. A† In Hindu morals tempters are called Foes ΕΧΘΡΟΙ అరిషడ్వర్గము. Thus love, lust, avarice, &c. కామక్రోధ మద మాత్సర్యములు.

Tempting, *adj.* alluring దుర్బుద్ధిపుట్టించే, ఆశపుట్టించే, మనోహరమైన, మనసును ఆకర్షించే, మరులుకొలిపే. a * fruit ఆశలి పుట్టించే పండ్లు, దీపనకారియైన పండ్లు. a * prospect మనసుకొట్టుకొనే ఆశ. her * beauty మనసును ఆకర్షించే దాని అందము. a * woman మరులు కొలిపే స్త్రీ. this is very * యిది నిండా మనోహరమైనది. a * dish ఇష్టమైన ఆహారము. this is not very * ఇది అంత మంచిది కాదు. the dinner was not at all * అక్కడ పెట్టివుండిన ఆహారములు యెంత మాత్రం యిష్టములైనవి కావు. It is * but I will not do it దాని మీద నాకు ఆశేగాని దాన్ని నేను చేయను.

Temse bread, *n. s.* నూకలపిండితో చేసిన రొట్టె.

Ten, ten, *adj.* పది, దశము. I shall be there by * పది గంటలకు అక్కడికి వస్తాను.

Tenable, ten'a-ble, *adj.* that can be held or maintained రక్షణీయమైన, దార్ఢ్యమైన, గట్టి. that fortress is not now * ఆ కోట యిప్పుడు గట్టిగా వుండలేదు. that assertion is not * అది దృఢమైన మాటకాదు.

Tenacious, te-nā'shus, *adj.* జిగటువలె పట్టుకొనే, లేక, వదలని, పట్టుకొని పోరాడే, పిడివాదముగా వుండే. as sticky జిగటగావుండే. this gum is not * యీ బంక బిగిగా పట్టుకొనేది కాదు. a * memory మంచి జ్ఞాపకము. a * creditor జిగటువలె పట్టుకొన్న అప్పులవాడు. * of life మొండి ప్రాణము గల. he is * of this theory యిదే మాటను పట్టుకొని వదలక పోరాడుతాడు. he is very * of money వాడు నిండా బంక, వాడు నిండా లోభి. the prince was * of ceremony ఆ రాజు మర్యాదలకు పీకులాడేవాడు. he was * of feeding the horses himself గుర్రాలకు దాణా తానే పెట్టవలెనని పీకులాడేవాడు. they are * of being seen, i. e. they avoid spectators [a bad use of the word] తమ్ముని యెవరున్ను చూడరాదని తేడు

స్తారు.

Tenaciously, *adv.* పిడివాదముగా, ముష్కరముగా. he maintained this * దీన్ని గురించి ముష్కరముగా మాట్లాడినాడు.

Tenaciousness, Tenacity, té-naĉ'i-ty, *n. s.* పిడివాదము, ముష్కరము. కోతిపట్టు. మొండిపట్టు. from the * of this gum యీజిగట గట్టిగా పట్టుకొంటున్నది గనక.

Tenancy, *n. s.* temporary possession of what belongs to another అనుభవము, అనగా బాడిగె యిచ్చి అనుభవించడము. స్వామి, భోగము యిచ్చి అనుభవించడము. during his * వాడి అనుభవములో వున్నప్పుడు.

Tenant, ten'ant, *n. s.* బాడిగె యిచ్చి అనుభవించేవాడు. స్వామిభోగముయిచ్చి అనుభవించేవాడు, బాడిగెకు వుండేవాడు, కాపురము వుండేవాడు. an under * లోపాయకారి. a * of the holy place or shrine తీర్థవాసి, పుణ్యక్షేత్రవాసి. the *s of the deep జలచరములు. the *s of the grove వనవాసులు, అనగా పక్షులు. the soul as a * of the body క్షేత్రజ్ఞుడు.

To Tenant, ten'ant, *v. a.* కాపురముచేయుట. కాపురముచేసుట. I *ed his house వాడి యింట్లో బాడిగెకు వుండినాను. foxes * the pagoda ఆ గుడిలో నక్కలు కాపురము చేస్తున్నవి.

Tenantless, ten'ant-less, *adj.* కాపురములేని, విడిగా వుండే, పూరికెవుండే

Tench, tensh, *n. s.* a certain fish ఒకవిధమైన జల్ల చేప.

To Tend, tend, *v. a.* to watch; to guard కాచుట. కాపాడుట పోషించుట, సంరక్షించుట, మేపుట.

To Tend, tend, *v. n.* to incline, to move towards a certain point or place పోవుట. the coast *s northwards ఆ భూమి వుత్తరముగా సముద్రములోకి పోతున్నది. this *s to mischief ఇది చెరుపుకు హేతువవుతున్నది. this *s to show that he is your friend యిందువల్ల వాడు నీకు హితుడైనట్టు పర్యవసానమవుతున్నది. this *s to strengthen the crop ఇది పంటకు బలమవుతున్నది. this *ed to heal the quarrel ఆ జగడము అణిగేటందుకు యిది సహాయమైనది. all these facts * to prove what I said ఇవన్నీ నేను చెప్పిన దానికి అనుకూలమవుతున్నవి. this *s to make them allies యిందువల్ల వాండ్లు విహితులు కావడమునకు కారణమైనది. customs tending to crush the poor పేదలను కిందికి అణగదొక్కడమునకు ఉపబలముగా వుండే నడవడికలు.

Tendance, tend'anĉe, *n. s.* attendance కాచుకొని వుండడము, యెదురుచూస్తూ వుండడము. care; act of tending రక్షణము, పరిపాలనము, ప్రాపు.

Tendency, tend'en-ĉy, *n. s.* course; drift ఆశయము, అభిప్రాయము, భావము. పర్యవసానము. I do not see the * of this regulation యీ చట్టము యెట్లా పర్యవసానము కాబోతున్నదో నాకు తెలియలేదు. this has a * to do evil యిది చెరుపుగా పర్యవసానమయ్యేటట్టు వున్నది. యిందువల్ల చెరుపు వచ్చేటట్టుగా వున్నది. from the * of fire to spread నలుదిక్కుల వ్యాపించేది నిప్పుయొక్క గుణము గనక. from the * of milk to turn sour పెట్టిపెట్టితే పులిసి పోవడము పాలయొక్క గుణము గనక.

Tender, ten'dėr, *adj.* soft; not hard మృదువైన, లేతైన, పసి. delicate సుకుమారమైన, సున్నితమైన. from a * age చిన్నప్పటినుంచి. the skin of the foot is not * కాలిలోలు కఠినము, నొప్పి తెలియదు. the part that you cut off the nail is not *; but the root is very * గోరుకొనకొట తగిలితే నొప్పిలేదుగాని గోటికంటలో తగిలితే నిండా నొప్పి. the boil was very * ఆ పుంటిని తాకితే ప్రాణము పొయ్యేటట్టు వున్నది. when the lips are * పెదవులు పచ్చివుండుగా వున్నప్పుడు. when the eye is * కండ్లు వచ్చి వుండుగా వుండేటప్పుడు. when the fruit became * పండు మెత్తపడ్డప్పుడు. a * child లేతబిడ్డ. compassionate దయాళువైన. her heart is * దానిది మెత్తని మనసు. she was * eyed దానికిచూపు మస్తకముగా వుండినది. మట్టుగా వుండినది. the * passion శృంగారభావము, మోహము. he is not at all * about his children వాడికి బిడ్డలమీద పాశము లేదు. God is * towards us ఈశ్వరుడు మనయందు దయగా వుంటాడు. a * mother విశ్వాసముగా వుండే తల్లి. you are touching on * ground నీవు అనరాని మాట అంటావు. every man is * in speaking of his mother యెవడున్నా తల్లిని గురించి మెలుకువగా మాట్లాడుతాడు. the Law is always * of allowing a wife to sue her husband మొగుని

మీద పెండ్లాము స్వాతంత్ర్యము చేయడమునకు చట్టములు కొంచాన అనుకూలించవు. the Law is very * concerning the rights of husbands భర్తృ స్వతంత్రములను గురించి చట్టములు నిండా సున్నితములుగా వున్నవి.

To Tender, ten'dĕr, *v. a.* to offer ఇవ్వవచ్చుట, యివ్వడమునకు చెయిచాచుట. they *ed him the money చెయిచాచి రూకలు యివ్వవచ్చినారు. I *ed them your apology నీవడగవలసిన మన్నింపును నేను వాండ్లవద్ద మనవిచేసినాను, నీవు బతిమాలుకొన్నట్టు వాండ్లతో చెప్పినాను. he *ed his resignation రాజీనామా యిచ్చినాడు, ఉద్యోగము అక్కరలేదని మనవిచేసినాడు. he *ed his services in the business యీ పనికి తానున్ను సహాయపడుతానన్నాడు. they *ed him this oath నీవు యీ సత్యము చేస్తావా అని అడిగినారు. I *ed him my hand but he refused it నేను చెయ్యియివ్వబోతే వాడు పట్టుకోలేదు. I *ed him the house ఆ యింటిని వానికి యిస్తానన్నాను. he *ed the shawl for sale ఆ శాలువను అమ్మ జూపినాడు.

Tender, ten'dĕr, *n.s.* an offer; proposal to acceptance ఇస్తాననడము, ఇవ్వరావడము. I rejected his * వాడు యిస్తానంటే అక్కరలేదన్నాడు. he made a * of peace సంధి మాట్లాడినాడు. he accepted the * యిస్తానంటే మంచిది అన్నాడు. she accepted his * వాడు అడిగిన దానికి పెండ్లి చేసుకొంటానని చెప్పినది. they gave a * to supply grain to the army దండుకు బియ్యము వేస్తామని మనవి యిచ్చుకొన్నారు. gold coin was not a legal * in 1846 ౧౮౪౬ రో సంవత్సరములో బంగారు నాణ్యము దివాణ మెరిగి చెలామణిలేదు.

Tender, ten'dĕr, *n. s.* a kind of ship ఒకవిధమైన వాడ.

Tender-hearted, ten'dĕr-hârt'ed, *adj* మెత్తని మనసుగల, దయాళువైన.

Tenderly, tĕn'der-ly, *adv.* మృదువుగా, మెత్తగా, దయగా, కృపగా.

Tenderness, *n. s.* mercy దయ, కరుణ, దాక్షిణ్యము, శీతతనము, సౌకుమార్యము, శాల్యము. the dues of * సాత్విక గుణధర్మములు. (Goldsmith Citizen of the world LIX.) from the * of the boil ఆ వుండు తాకితే ప్రాణము పోతున్నది గనక. from the * of the plant చెట్టు లేతది గనక. from its * the eye is easily hurt కన్ను నిండా సున్నితమైనది గనక యెంత తగిలినా మోసమే. from the * of the style of Kalidāsa కాళిదాసు యొక్క కయ్య శృంగారరసము కలది గనక.

Tending, *n. s.* care, charge సంరక్షణ, పెంపు.

Tendon, ten'don, *n. s.* a nerve నరము, సిరా.

Tendril, ten'dril, *n. s.* తీగె. the * of the bean seized the branch ఆ చిక్కుడుతీగె కొమ్మను చుట్టుకొన్నది.

Tenement, ten'é-ment, *n. s.* ఇల్లు, గృహము.

Tenesmus, té-nes'mus, *n. s.* కడుపు మలిపెట్టి యిరికినట్టు మాటిమాటికి ప్రవర్తికావడము, శీతభేది. he is labouring under * వానికి బంక పడుతున్నది.

Tenet, ten'et, *or* tē'net, *n. s.* principle; opinion సిద్ధాంతము, సంకల్పము, విధి.

Tenfold, *adj.* పదింతలు. you are * worse than him నీవు వానికంటె పదింతలు దుష్టుడవు.

Tennis, ten'nis, *n. s* ఒకవిధమైన పుట్టచెండ్లాట.

Tenon, ten'on, *n. s.* or dovetail, the end of a timber cut to be fitted into another timber కుసి, తొలి, కూరు (ఇది వడ్రాంగమును గురించిన మాట.)

Tenor, ten'or, *n. s.* క్రమము, భావము, అభిప్రాయము. from the * of his letter అతని జాబు యొక్క భావమువల్ల. they kept the even * of their way క్రమముగా నడిచినారు, వెళ్ళినారు. in music సప్తమస్వరము.

Tense, tense, *adj.* stretched బిగువుగా వుండే, బిగుతుగా వుండే. the belly was * కడుపు బిగుసుకొని వుండినది, వుబ్బరించుకొని వుండినది.

Tense, tense, *n. s.* forms of a verb expressing time కాలము. the present * వర్తమానకాలము. the past * భూతకాలము.

Tenseness, tense'ness, *n. s.* tightness బిగువు.

Tension, ten'shon, *n. s.* stretching బిగువు.

Tent, tent, *n. s.* to live in డేరా, గుడారము. a roll of lint వత్తి, కాగపువత్తి. a kind of wine వొకవిధమైన సారాయి.

Tentative, ten'ta-tive, *adj.* పరిశీలనచేసే.

Tented, tent'ed, *adj.* గుడారములుగల. in the * field రణరంగమందు, యుద్ధభూమియందు.

To Tenter, ten'tĕr, *v. a.* to twist మెలిపెట్టుట. learned men can * any thing into any thing (Prideaux Connect. 8. 80.) విద్వాంసులు తృణ

ముకు మేరువుగాను మేరువుకు తృణముగాను చేయగలరు.

Tenterhooks, *n. s.* సిల్లు. I was on the * of anxiety about this ఇందున గురించి నేను పడిన వ్యసనము యింతంతకాదు, కొనప్రాణముతో వుంటిని.

Tenth, tenth, *adj.* పదో. on the * పదో తేదిని.

Tenth, tenth, *n. s.* పదో భాగము. eight is one * of eighty యెనభైలో యెనిమిది పదో భాగము.

Tenuity, te-nū'i-ty, *n. s.* thinness పలచన, కృశత, సూక్ష్మత. from the * of a fly's wing ఈగ యొక్క రెక్క నిండా పలచనిది గనక.

Tenure, tĕ'nūre, *n. s.* condition ఒడంబడిక, నిబంధన, నియమము. these people hold their lands on various *s వారువారు ఆయా నేలలను వేరే వేరే వొడంబడికలమీద అనుభవిస్తున్నారు he holds the land on a * of producing one hundred troops every year ప్రతి సంవత్సరమున్ను నూరు మంది సిపాయీలను యిస్తామనే వొడంబడికమీద ఆ నేలను వాడు అనుభవిస్తున్నాడు. land held on feudal * కట్టుబడిభూమి. he holds his land on an uncertain * ఆ నేలను వాడు అనుభవించడము నకై వుండే నిబంధన అస్థిరమైనది. the * of life is uncertain ప్రాణము యిన్నాళ్ళు వుంటున్నదని నిశ్చయము లేదు.

Tepid, tep'id, *adj.* నులివెచ్చగా వుండే. గోరు వెచ్చగా వుండే. they bathe in * water వాండ్లు నులివెచ్చని నీళ్ళు పోసుకొంటారు.

Tergiversation, ter-gi-ver-sā'shon, *n. s.* పారిపోవడము.

Term, term, *n. s* word మాట, పదము. or phrase ప్రతివాదము. పరిభాష. a vulgar * నీచమాట. ప్రసాదము is a * for rice ప్రసాదమనే శబ్దము అన్నమనే దానికి పరిభాష. this is an abuse of *s ఇది దుష్ప్రయోగము. or end అంత్యము. on the * of his lease వాడిగుత్త తీరగానే. a limit అవధి, పర్యంతము. గడువు. the * of life was sixty years మనుష్యులకు ఆయుఃప్రమాణము అరువై యేండ్లుగా వుండెను. for a long * నిండా కాలము దాకా. for a short * కొంతకాలము వరకు. for the * of four years నాలుగుయేండ్ల కాలము వరకు. or time of sessions నియమితకాలము, ఇది కోరట్టును గురించినమాట.

To Term, term, *v. a.* పేరుపెట్టుట, అనుట. they * this a marriage దీన్ని పెండ్లి అంటారు. do you * this an explanation? దీన్ని వ్యాఖ్యానమంటావా.

Termagant, ter'ma-gant, *n. s.* ధూర్తస్త్రీ, గయ్యాళి, రాకసి.

To Terminate, ter'mi-nāte, *v. a.* ముగించుట, సమాప్తి చేసుట.

To Terminate, ter'mi-nāte, *v. n.* ముగియుట, సమాప్త మవుట.

Terminated, *adj.* సమాప్తమైన. ముగిసిన.

Termination, ter-mi-nā'shon, *n. s.* the end సమాప్తి, ముగింపు. the * of a word శబ్దము యొక్క అంతము. words that have similar *s సమానమైన అంతములుగల శబ్దములు. masculine nouns of which the * is డు, belong to the first declension డు అనే వర్ణమును అంతమందు గల పుల్లింగ శబ్దములు మొదటి విభక్తిలో చేరుతవి. result ఫలము. at the * of the month నెలసరికి, మాసాంతమునందు.

Terminolity, *n. s.* i. e. Termination.

Terminology, *n. s.* అంత్యప్రత్యయము. Sanscrit words which have the Telugu * తెలుగు అంత్యప్రత్యయములుగల సంస్కృత శబ్దములు, తెనుగు ప్రత్యయములను కొలుకులయందు గల సంస్కృత శబ్దములు.

Terminus, *n. s.* a halting place దిగేస్థలము.

Terms, *n. s.* or bargain వొడంబడిక. they proposed * సమాధానము మాట్లాడినారు. they are on good * వాండ్లు విహితముగా వున్నారు. they are on bad * విరోధముగా వున్నారు. they are not on speaking * వాండ్లకు మాటలు లేవు. they are on bad * with us వారికీ మాకు విరోధముగా వున్నది, సరిపడక వున్నది. they are on bad * with one another వాండ్లు వొకరికొకరు సరిపడక వున్నారు. those who are on bad * with him వాడికి విరోధులైన వాండ్లు, వాడికి సరిపడని వాండ్లు. in plain * he won't come వెయిమాట లేల వాడు రాడు. they came to * సమ్మతిపడ్డారు. they would not come to * తిరగబడ్డారు. at last they came to * తుదకు సమాధానపడ్డారు. I brought them to * వాండ్లు సమాధాన పడేటట్టు చేసినాను. they reduced him to * వాణ్ని దోవకు తెచ్చినారు.

Ternary, *adj.* proceeding by threes; consisting of three మూడుమూడైన. in a * series మూడేసి

మూడేసిగా.

Terra, *n. s.* భూమి. terra firma స్థిరము, ఒడ్డు.

Terra japonica, or Catechu, *n. s.* కాచు.

Terrace, ter'răce, *n. s.* a mount of earth covered with grass, or gravel తిన్నె, దిన్నె, తిన్నె. there were *s on the hill ఆ కొండమీద తిన్నెలు తిన్నెలుగా వుండినవి. a balcony; an open gallery మిద్దెమీద తెరపగా వుండే వాకాండ్రము. a * roofed house మిద్దెయిల్లు.

Terraqueous, ter-rā'qŭĕ-us, *adj.* composed of land and water జల స్థలమయమైన, మన్ను నీళ్లుగా వుండే. the * globe జగము. భూగోళము.

Terrene, ter-rēne', *adj.* earthly భూసంబంధమైన, మృణ్మయమైన. the * పృథ్వి. భూమి.

Terrestrial, ter-res'tri-al, *adj.* earthly; not celestial భూసంబంధమైన, సాంసారిక, పార్థివమైన. the * globe భూగోళము.

Terrestriality, *n. s.* గరిమ, పృథ్వీత్వము.

Terrible, ter'ri-ble, *adj.* భయంకరమైన, అఘోరమైన, భీకరమైన.

Terribly, ter'ri-bly, *adv.* భయంకరముగా, ప్రచండముగా.

Terrier, ter'ri-ĕr, *n. s.* a dog ఒకవిధమైన కుక్క.

Terrific, ter-rif'ic, *adj.* భయంకరమైన, అఘోరమైన, భీకరమైన.

Terrified, *adj.* భయపడ్డ, దిగులుపడ్డ, బెదరిన, చకితమైన. she was * at seeing this దీన్ని చూచి దిగులుపడ్డది.

To Terrify, ter'ri-fy, *v. a.* బెదిరించుట, బెదరించుట.

Terrifying, *adj.* భయంకరమైన.

Territorial, ter-ri-tō'ri-al, *adj.* రాజ్యసంబంధమైన. * acquisitions సంపాదించిన భూములు.

Territory, ter'ri-tor-y, *n. s.* రాజ్యము, దేశము, సీమ.

Terror, ter'ror, *n. s.* భయము, భీతి, దిగులు.

Terse, terse, *adj.* short and elegant సురచితమైన, సుందరమైన, చక్కని. a * expression సొంపైన శబ్దము, సొంకముగా వుండే శబ్దము.

Tersely, *adv.* చిక్కగా, సొంకముగా.

Terseness, *n. s.* neatness of style సొంకము, సొగసైక, సంగ్రహత. from the * of his style వాడి వాక్యరీతిగా సంగ్రహమైనది గనక, వొకమాటిక్కొక్కటో అన్ని అంగీకట్టు బిగ్గరుకున్నాడు గనక.

Tertian, ter'shan, *n. s.* an ague intermitting but one day. దినము మార్చి దినము వచ్చేజ్వరము.

Tesselated, *adj.* variegated by squares, like a chess board, or a fish's scales పచ్చీ. * pavement నానావర్ణములు గల రాళ్ళతో చేర్చిన కుట్టిమము, నేల.

Test, test, *n. s.* trial, examination పరీక్ష, శోధన. this will stand the severest * ఇది యెంతపరీక్షకైనా నిలుచును. this is the * for gold ఇది బంగారుకు పరీక్ష. they put his knowledge of English to the * by desiring him to read Milton మిల్టను చదవమని వాడికి ఇంగ్లీషుతో వుండే జ్ఞానమును పరీక్షించినారు. this put his patience to the * ఇందుచేత వాడిప్రాణము విసిగినది. I will put your friendship to the * నీ స్నేహము చూచాను. as a Protestant * ప్రమాణము.

To Test, test, *v. a.* పరీక్షించుట, శోధించుట.

Testaceous, tes-tā'shus, *adj.* having a shell గల్లగల. * animals గుల్లగల జంతువులు, చిప్పగల జంతువులు, చిప్పగల జంతువులు.

Testament, tes'ta-ment, *n. s.* a will శాసనము, మరణ శాసనము. the Old * ప్రాచీన నిబంధన. the New * క్రొత్త నిబంధన. but A† says ధర్మ పుస్తకం. ఉత్తరకాండ. F† says శాసనము. The word * by itself means The New *. Thus He sells Bibles and * s బైబిలు పుస్తకములున్ను ఉత్తర కాండలున్ను అమ్ముతాడు. In the title page ధర్మపుస్తకస్య శేషాంశః. A. నవీన శాస్త్రం. నూతన నిర్ణయం. P. Erasmus uses the phrase Novum Instrumentum.

Testamentary, tes-ta-men'ta-ry, *adj.* మరణ శాసన సంబంధమైన. * arrangements మరణ శాసనముతో చేసిన ఏర్పాట్లు.

Testator, tes-tā'tor, *n. s.* one who writes a will at his death మరణ శాసనము వ్రాసి చచ్చేవాడు.

Testatrix, tes-tā'trix, *n. s.* she who writes a will మరణ శాసనము వ్రాసి చచ్చే స్త్రీ.

Tested, test'ed *adj.* tried, examined పరీక్షించబడ్డ, పరిశోధించబడ్డ.

Tester, tes'tĕr, *n. s.* a sixpence పావులాకు సరిగ్గా వుండే వొక నాణ్యము. the cover of a bed మంచముమీది మేలకట్టు.

Testicles. *n. s.* వృషణములు, వట్టకాయలు. swelled testicle వరిబీజము, బుడ్డ.

To Testify, tes'ti-fy̆, *v. n.* to witness; to give evidence సాక్షిచెప్పుట, సాక్షిపలుకుట. they testified that he was gone వాడు పోయినాడని సాక్షి చెప్పినారు. this testifies great diligence దీనివల్ల అత్యంత శ్రద్ధ వున్నట్టు తెలుస్తున్నది. they testified to the marriage ఆ పెండ్లి జరిగినట్టు సాక్షి చెప్పినారు. I can * to that అది సంభవించినట్టు నేను యెరుగుదును, దానికి నేను సాక్షి. I can * to his going there వాడు అక్కడికి పోయిన దానికి నేను సాక్షి చెప్పుతాను.

Testily, tes'ti-ly, *adv.* angrily చలముగా, కోపముగా, ఆగ్రహముగా, చిరచిర.

Testimonial, tes-ti-mō̆n'yal, *n. s.* సాధకము, దస్తావేజు, యోగ్యతాపత్రిక. he produced several *s regarding his character తన నడతను గురించి కొన్ని యోగ్యతా పత్రికలు తెచ్చి యిచ్చినాడు. this reward is a * of his merit యీ బహుమానమే వాని యోగ్యతకు గురుతు. this cure is a * of his skill ఇట్లా స్వస్థము కావడము వాని సామర్థ్యమునకు గురుతు.

Testimony, tes'ti-mon-y, *n. s.* evidence given సాక్షి, దృష్టాంతము, ప్రమాణము.

Testiness, tes'ti-ness, *n. s.* peevishness కోపము, చిరచిర, మంట.

Testy, tes'ty, *adj.* peevish చిరచిరలాడే, మండిపడే.

Tetanus, *n.s.* ఈడ్పువాయువు, పండ్లుగిట్టుకొని పొయ్యే జన్ని.

Tetchy, *adj.* peevish చిరచిరలాడే, మండిపడే. ఆగ్రహముగల

Tête, à tête, *n. s.* pronounced tate-a-tate, a quiet chat ముచ్చట, ఇష్టాలాపము, ఇష్టగోష్ఠి దీర్ఘసంభాషణ, మరుగుగా జరిగిన ముచ్చట. they had a tête a tête అది వాడు ఇష్టాలాపముగా వుండిరి.

Tether, teth'ĕr, *n.s* పగ్గము, తాడు, అనగా గుర్రము పశువు వీటినికట్టి మేయవిడిచే నిడుపాటిపగ్గము. he cut the cow's * ఆ యావును కట్టి మేయవిడిచిన పగ్గము కోశినాడు. he does not know the length of his * వాడికి కోశ యెంతమట్టుకో అంతమట్టుకు విసరవలెను.

To Tether, teth'ĕr, *v. a.* మేయడానకై నిడుపుగా తాడుకట్టి విడుచుట.

Tetotaler, *n. s.* సారాయి తాగరాదనేవాడు. they are *s వాండ్లు యెంతమాత్రము సారాయితాగే వాండ్లు కారు.

Tetrarch, tē̆'trărc, *n. s.* అధిపతి A†. a Roman governor of the fourth part of a province రాజ్యములో నాలుగింట్లో వొక భాగమును యేలే వాడు.

Tetrastick, *n.s.* పద్యము, శ్లోకము, (Sir W. Jones.)

Tetter, tet'tĕr, *n. s* పుండు, ఎంగిలిచిడుము, చిడుగుడు, తామర.

Text, text, *n. s.* that on which a comment is written మూలము. the * is short, but the commentary is long మూలము కొంచెము, వ్యాఖ్యానము నిండా. a verse out of the Bible బైబిలు లోని వాక్యము, మూలవాక్యము. * book మూల గ్రంథము.

Text-hand, *n s.* పెద్ద అక్షరము, పిల్లకాయలు వ్రాసే పెద్దలిపి.

Textile, tex'tile, *adj.* నేత సంబంధమైన. * manufactures నేతపని.

Texture, tex'túre, *n. s.* నేత, అల్లిక. silk of fine * నాణ్యమైన పట్టువస్త్రము. cloth of open * పలుచగా వుండేబట్ట. cloth of close * తరుచుగా వుండే గుడ్డ.

Than, than, *adv.* కంటె, కన్న. more * ten rupees పదిరూపాయలకంటె, పైగా. less * a mile అర కోసుకు తక్కువ not less * three nor more * ten months మూడు నెలలకు తగ్గకుండా పది నెలలకు హెచ్చకుండా.

Thane, thāne, *n. s.* రాజు, పాళెగాడు.

To Thank, thangk, *v. a.* ఉపకార స్వీకారము చేసుట, చేశినమేలును యెంచుట, వందనముచేసుట. we have come to * you for our new dresses మేము కొత్తబట్టలను కట్టుకొని మీకు దండము పెట్టవచ్చినాము. * you తమదయ తమ పుణ్యము. * God I succeeded దైవాధీనము నాకు అనుకూలమైనది.

Thankful, thangk'fŭl, *adj.* ఉపకారస్మృతిగల, కృతజ్ఞతగల చేసిన వుపకారము యెరిగిన. Valpy on Coloss 3. 15. says ευχαριστοι is interpreted variously "blandi, et comes"—"benefici et liberales" "grati et accepti Deo" "gratias

agite Deo" తత్ఫాయూయంత్కృతజ్ఞతాభవత. A†.

Thankfully, *adv.* ఉపకార స్మృతిగలవాడై, కృతజ్ఞత గలవాడై.

Thankfulness, *n. s.* కృతజ్ఞత, ఉపకారస్మృతి. చేసిన మేలును యెరగడము.

Thankless, thank'less, *adj.* కృతజ్ఞతలేని, కృతఘ్నుడైన. a * task నిష్ఫలమైనపని.

Thanklessness, *n. s.* కృతఘ్నత.

Thankoffering, *n. s.* offering paid in acknowledgment of mercy కృప చేసినందుకై చేసిన ఆహుతి.

Thanks, thangks, *n. s.* ఉపకారస్మృతి. దండము. thanks to him I got well at last ఉడకు నాకు వొళ్ళు కుదిరినది ఆయన పుణ్యము. thanks to him I lost the money నాకు ఆ రూకలు నష్టము వచ్చినది వాడి పుణ్యము. this is all thanks to you ఇది అంతా మీ పుణ్యమే, ఇది అంతా మీ దయే. ఇది అంతా మీ కటాక్షమే. thanks to your good wishes తమ ఆశీర్వచనమువల్ల. before eating he offered thanks యీ అన్నం తమ పుణ్యమని దేవుడికి దండము పెట్టినాడు. this is no thanks to you ఇందులో నీవుపకారము మరేమి లేదు. thanks be to God for his unspeakable gift ఈశ్వరస్య నివచనీయదానాత్ తస్య ధన్యవాదో భవతు A† యింతంతనరాని దేవుడు చేసిన బహుమానమును గురించి ఆయనకు దండము. See Shore on Indian Affairs, vol. 1. p. 521. Note.

Thanksgiving, thangks'giv-ing. *n. s.* మహోపకారము చేసినారని అనడము, స్తుతించడము. In 2 Cor. IX. 11. ధన్యవాదము. A†.

Thankworthy, *adj.* వందనీయమైన, మహోపకారము చేసినావని దండము పెట్టతగ్గ. కర్మగ్రాహ్యము. A†.

That, that, (*pron*) అది, ఆ. I don't know * అది నేను యెరగను. he * said so అట్లా చెప్పినవాడు. * will do అది సరే. * house ఆ యిల్లు. in * place అక్కడ. on * day నాడు. * man వాడు. by * అందువల్ల. for * అందున గురించి. in * గనక. కాబట్టి. in * he is a relation బంధువుడైనందున. upon * అందుమీదట, ఆ మీదట. * is అనగా, యేమంటే. that's all అంతే. besides * అదిగాక.

That, that, (*conjunction*) అని. he told me * it happened so అట్లా జరిగిన దన్నాడు. knowing * she would return తిరిగీ వస్తున్నదని తెలిసి. it is true * he bought it వాడు దాన్ని కొన్నమాట రూఢి. I have settled * he shall go the journey on horseback యీ ప్రయాణము వాడు గుర్రము మీద పోవలసినదని నిశ్చయించినాను. it is fit * you visit them నీవు వారి దర్శనానికి పోవలసినది యుక్తమే. the horse was so dear * I did not buy it ఆ గుర్రము నిండా ప్రియమైనందున నేను కొనుక్కో లేదు. so * it be effected అయ్యేలాగున, అయ్యేటట్టుగా. so * the blood flowed రక్తము కారేలాగున. aid me * I may gain it అది నాకు చెందేటట్టు సహాయము చేయండి. seeing * కాబట్టి. seeing * they are gone వాండ్లు పోయినారు కాబట్టి.

Thatch, thatch, *n. s.* పూరి, యింటికప్పు, పైకప్పు. ఇంటికి గడ్డి వేయడము.

To Thatch, thatch, *v. a.* ఇంటికి పూరివేసుట, పైకప్పువేసుట. ఇంటికి గడ్డివేసుట. they *ed the rick ఆ కసువు వామికి పైన గుడిసె వేసినారు. in that village half of the houses are tiled, and half are *ed ఆ వూళ్ళో సగము పెంకుటిండ్లు సగము పూరిండ్లు.

Thatcher, thatch'ĕr, *n. s.* ఇంటికి విడవటి నేసేవాడు.

To Thaw, thâ, *v. n.* కరిగిపోవుట, అనగా రాయిగా పేరిన నీళ్ళు కరుగుట.

To Thaw, thâ, *v. a.* కరగ్గొట్టుట, రాయిగా పేరిన నీళ్ళను కరగ్గొట్టుట.

Thaw, thâ, *n. s.* మంచుగడ్డలు కరిగే కాలము, రాయిగా పేరుకొన్న నీళ్లు కరిగే కాలము.

The, the, (*definite article*) ఆ, ఈ. where is the book? ఆ పుస్తకము యెక్కడ, పుస్తక మెక్కడ. where is the man? అతడు యెక్కడ, ఆ మనిషి యెక్కడ. వాడు యెక్కడ. where is the woman? ఆమె యెక్కడ, ఆ ఆడది యెక్కడ. while he was in office వాడు వుద్యోగములో వున్నప్పుడు. while he was in *the* office కచేరిలో వున్నప్పుడు. he went to bed పండుకొన్నాడు. he went to the bed మంచము దగ్గిరికి పోయినాడు the Ganges గంగ. the Cavery కావేరి అనే నది. the Ramayanam రామాయణమనే గ్రంథము. the Munro మంరో అనే వాడ. the Madras మద్రాస్ అనేవాడ. the Calcutta కల్కత్తా అనేవాడ. the Indus సింధునది. మరిన్ని ఆ

పేరుగలవాడ. the Himalaya Mountains హిమ పర్వతము.

Theatre, thē'a-tĕr, *n. s.* రంగము, నాట్యరంగము, నాటకశాల. the * of battle రణరంగము. yesterday the village was a * of disturbance నిన్న ఆ వూళ్లో అల్లరిగా వుండినది. this street was a * of the quarrel ఆ జగడము జరిగినది యీ వీధిలోనే. In Oxford this means Public Hall. the * of modern history ఆధునిక చరిత్రార్ణవము. the * of wit శృంగార రత్నాకరము, చమత్కార చంద్రిక. the * of love or Cupid అనంగరంగము.

Theatric, thē-at'ric, **Theatrical,** thē-at'ric-al, *adj.* నాట్యరంగ సంబంధమైన. the theatrical books నాటకములు. a theatrical hero నాటకమందు నాయకుడు. theatrical representation నాట్యము. he used theatrical action వేషగాడివలె మాట్లాడినాడు.

Theatrically, *adv.* వేషగాడివలె.

Thee, thēe, *pron.* నిన్ను.

Theft, theft, *n. s.* దొంగతనము.

Their, thār *or* ther, (*pronoun*) వారియొక్క, వాటియొక్క.

Theist, *n. s.* a man who follows no particular religion, but only acknowledges the existence of God ఒక మతమని లేక దేవుడు మాత్రము కద్దనేవాడు. Colebrooke says, The school of Patanjali is denominated సేశ్వరసాంఖ్య. (Sa-iswara-Sankhya) Seshwara Sānkhya or Theistical; that of Capila is Nir-īswara-sankhya నిరీశ్వర సాంఖ్య or Atheistical.

Them, (pronoun) వారిని, వాండ్లను, వాటిని, వీరిని, వీటిని.

Theme, thēme, *n. s.* a subject on which one speaks or writes సంగతి, విషయము, ప్రసంగము, ప్రస్తావము. he spoke two hours on this * యీ సంగతిని గురించి రెండు గడియలు మాట్లాడినాడు. a short dissertation written by boys on any topick పిల్లకాయలను వ్రాయమని ఉపాధ్యాయులు చెప్పిన సంగతి. he became the * of their discourse వాండ్లు యితణ్ని గురించి మాట్లాడినారు. The original word, whence others are derived ధాతువు.

Themselves, them-selvś', *pron. plu.* వారే, వారికి తాము తాము. వారందరువారే. they settled it between * తమలో తామే పరిష్కారము చేసుకొన్నారు.

Then, then, *adv.* అప్పుడు, అంతట, తర్వాత, అట్లా వుండగా. he * stopped అంతట నిలిచినాడు. * why did you go? అట్లా వుండగా యేల పోతివి, అయితే యెందుకు పోతివి. * there is the horse to be paid for పైగా గుర్రానికి కూడా క్రయము యివ్వవలసినది. * he has three children అయితే వాడికి ముగ్గురు బిడ్డలు వున్నారు. true it is old but * అది పాతది సరే గాని. go along * సరేపో. how * will you do it? అట్లాగైతే యెట్లా చేస్తావు. he, * is your brother? అట్లాగైతే వాడు నీ తమ్ముడా. every now and * అప్పుడప్పుడు. the * rulers నాటి దొరలు. the * judge అప్పుడు వుండిన న్యాయాధిపతి.

Thence, thenće, *adv.* from that place or time అక్కడినుంచి, అప్పటినుంచి. they went * అక్కడి నుంచి వెళ్ళినారు. for that reason అందువల్ల.

Thenceforth, thenće'fōrth, **Thenceforward,** thenće-fōr'wurd, *adv.* అది మొదలుకొని, అప్పటినుంచి.

Theocracy, thē-oc'ra-ćy, *n. s.* Government immediately superintended by God దేవుని ప్రభుత్వము, దేవాధిపత్యము.

Theodolite, thē-od'ō-līte, *n. s.* a mathematical instrument for taking heights and distances దృష్టి సహాయుడు, అనగా పొడుగును కొలిచే సాధయంత్ర విశేషము.

Theogony, thē-og'ō-ny, *n. s.* the generation of the gods దేవతల సంతానము.

Theologian, thē-ō-lō'ǵi-an, *n. s.* a professor of divinity వేదాంతి.

Theological, thē-ō-loǵ'i-cal, *adj.* వేదాంత విషయమైన. odium theologicum తమవైరము

Theologically, *adv.* వేదాంత విషయముగా.

Theologist, thē-ol'ō-ǵist, *n. s.* వేదాంతి.

Theology, thē-ol'ō-ǵy, *n. s.* వేదాంతము. Dz. says పరమార్థ విద్య, ధర్మజ్ఞానము, ఈశ్వరవిషయక విద్య. Knight says జ్ఞానశాస్త్రము, దైవిక శాస్త్రము. Reeve says వేదశాస్త్రము, దేవవిద్య. But వేదాంతము expresses the bramanical notion: quite separate from the European meaning.

Theophilanthropist, *n. s.* a kind of deist ఒకవిధమైన జ్ఞాని, శాంత్రికుడు అనవచ్చును.

Theorem, thē'ō-rem, *n. s.* ఒకవిధమైన పెద్ద వల.

Theorem, thē'ō-rem, *n. s.* a proposition to be proved కోటి, పక్షము, ప్రసంగము (ఇది గణిత శాస్త్రములో వచ్చే మాట.)

Theoretic, thē-ō-ret'ic, **Theoretical,** thē-ō-ret'ic-al. *adj* speculative; not practical అనిశ్చయమైన, అనుమానితమైన, అనుమాన మూలకమైన.

Theorist, thē'ō-rist, *n. s.* he who forms a speculation యుక్తి చేసేవాడు, ఊహించేవాడు. he is a mere * వాడు పూర్తిగా వూహాపోహాలు చేసేవాడు.

Theory, thē'ō-ry, *n. s.* a speculation; a scheme; a system అనుమానము, కల్పన, నూతన ప్రసంగము, ఊహ. In * this is right but practically it is unjust మాటలకు యిది న్యాయమేగాని పనికి చూస్తే న్యాయము కాదు. this is the * they frame ఇది వాండ్లు చేసినయుక్తి. this is mere * ఇది లేని పోని యుక్తి. See note on Hypothesis.

Therapeutic, ther-a-pū'tic, *adj.* వైద్యశాస్త్రమును గురించిన. the * act వైద్యము.

There, thāre *or* ther, *adv.* అక్కడ. here and * అక్కడక్కడ, నానాకోట్ల. behold అదుగో. * was a famine last year పోయిన సంవత్సరము కరువు సంభవించినది. * was a king ఒకానొక రాజు కలడు. * was a man whose name was John యోహానువేవాడు ఒకడు వుండెను. * is a book called the *Kādambari* కాదంబరి అనే పుస్తకము ఒకటి వున్నది, ఒకటికద్దు. * were fifty people to be fed యాభై మందికి అన్నము పెట్టవలసి వుండినది. * is no end to these troubles యీ తొందరలకు అంతములేదు. * is no fear regarding him వాణ్ని గురించి భయములేదు, చింతలేదు.

Thereabout, thāre'a-bout. **Thereabouts,** *adv.* near that place ఆ సమీపాన, ఆ ప్రాంతములో. he lives thereabouts ఆ ప్రాంతములో వున్నాడు, ఆ సమీపములో వున్నాడు. nearly దగ్గర. he was aged fifty or thereabouts వాడికి దగ్గర దగ్గర యాభై యేండ్లు అయినవి. In January or thereabouts జనవరి నెల ఆ సందున. ten miles or thereabouts కొంచెము హెచ్చు తక్కువ ఆమడ దూరము.

Thereafter, *adv.* after that అటుతరువాత. according to that ఆ ప్రకారముగా.

Thereat, *adv.* at that place, then, on that account అక్కడ, అందున గురించి. he was offended * అందున గురించి రేగినాడు.

Thereby, thāre-bȳ', *adv.* by that అందువల్ల. by means of that దానిమూలకముగా.

Therefore, ther'fōr, *adv.* గనక, కాబట్టి, అందున గురించి. in some places this word may be omitted. See Rom. VIII. 1.

Therefrom, thāre-from'. *adv.* అక్కడినుంచి

Therein, thāre-in', *adv.* అందులో.

Thereof, thāre-of', *adv.* of that దాని, దానియొక్క.

Thereon, thāre-on', *adv.* అందుమీద, అందున గురించి.

Thereto, thāre-tū', *adv.* అందుకు, అందుకై, దానికి, అందునిమిత్తము.

Thereunto, thāre-un-tū'. *adv.* అందుకు.

Thereupon, thāre-up-on', *adv.* దానిమీద, అందుమీదట, అటుపిమ్మట.

Therewith, *adv.* అందుతో, దానితో.

Therewithal, *adv.* పైగా, అధికముగా.

Thermantidote, *n. s.* వంకాకు బదులుగా చేసిన వొక యంత్రము.

Thermometer, ther-mom'ē-tēr. *n. s.* an instrument to measure heat గ్రీష్మగ్రీష్మ పరిమాపక యంత్రవిశేషము, గ్రీష్మముయొక్క హెచ్చుతగ్గులను తెలియచేసే యంత్రము. the press, that * of liberty, has proved this స్వతంత్రమునకు పరిమాపకమైన ప్రసిద్ధపత్రికవల్ల యిది నిరూపించబడ్డది.

These, thēse, *plu.* of this ఇవి. * people వీరు, వీండ్లు. * things యీ వస్తువులు.

Thesis, thē'sis, *n. s.* కోటి, పక్షము, వితర్కణీయ విషయము. he gave the boys a * వొక సంగతి చెప్పి దీనిమీద మీకు తోచేదాన్ని వ్రాసుకొనిరమ్మని పిల్లకాయలకు చెప్పినాడు.

Thews, *n. s.* sinews నరములు, దారుఢ్యము, ప్రాణ.

They, thā. *pronoun* వారు, వాండ్లు, వీరు, వీండ్లు, అవి, ఇవి. * say he is gone వాడు పోయినాడట.

Thick, thick, *adj.* not thin, dense చిక్కని, దళసరియైన, దప్పమైన, దట్టమైన, నిరంధ్రమైన, నిబిడమైన. a * plank మందముగా వుండే పలక.

a plank of four inches * నాలుగు అంగుళములు మందముగల పలక. a * gold chain లావాటి బంగారు గొలుసు, పెద్దగొలుసు. in the very * of the battle యుద్ధముయొక్క ముమ్మరములో. the leaves fall * ఆకులు నిండారాలుతవి. a * forest గొండారణ్యము. చీకారణ్యము, ఈగ దోమ చొరరాని అడివి. * milk చిక్కనిపాలు. * as flames సాంద్రమైన. * as a mob వొత్తుడుగా వుండే. * as trees గుబురుగా వుండే. the children came as * as hops తవుడు చల్లినట్టుగా పిల్లలు వచ్చినారు. they came very * నిండా గుంపుగా వచ్చినారు. a cloth of * texture ముతకబట్ట, చేత వొత్తుగా వుండే బట్ట. * darkness గాఢాంధకారము. thick or stupid జడమైన, మందమైన. he speaks * కొళకొళమని మాట్లాడుతాడు. a * head మందమతి, జడుడు. the people stood very * గుంపు కిక్కిరించుకొని వుండినది, గుంపు తరుచుగా వుండినది. they are very * or intimate నిండా సయోధ్యగా వున్నారు. వొద్దికగా వున్నారు. he went on through * and thin ముక్కుకు సరిగ్గా పోయినాడు, మంచో చెడో వొకటీ విచారించక పోయినాడు. a chariot thick-set with gems సాంద్రరత్న విమానము.

To Thicken, thickn, *v. a.* చిక్కగా వుండేటట్టు చేసుట. she *ed the milk ఆ పాలును చిక్కగా చేసినది. to * hedge he planted more trees బెలుగు దట్టముగా వుండడానకై కొన్నిచెట్లు నాటినాడు. water thickened with sugar బెల్లము కలిపినందున చిక్కగా వుండే నీళ్లు.

To Thicken, thickn, *v. n.* చిక్కనవుట, పేరుట, ఘనీభవించుట. the crowd is thickening గుంపు మరీ మరీ కిక్కిరిస్తున్నది. the plot is thickening కలహము ముదురుతున్నది, నిండా దడదడలుగా వున్నది.

Thicket, thick'et, *n. s.* పొద, అడివి.

Thickly, *adv.* దట్టముగా, సాంద్రముగా, తరుచుగా. the blows fell * దెబ్బలు మోపుగా పడ్డవి. the arrows flew * బాణములు పుంఖానుపుంఖములుగా వచ్చినవి. this town is * peopled యీ వూళ్ళో జనము తరుచుగా వున్నది.

Thickness, *n. s.* దళసరి, దట్టము, తరుచు, సాంద్రత్వము. from the * of the wood కర్ర దళసరియైనది గనక. from the * of the darkness చీకటి గాఢముగా వున్నందున. from the * of his speech వాడు కొళకొళమని మాట్లాడేటందువల్ల. from the * of the leaves ఆకులు గుబురుగా వుండేటందువల్ల.

Thicksculled, *adj.* మందబుద్ధిగల, జడుడైన.

Thickset, thĭck'set, *adj.* సాంద్రమైన, దట్టముగా, వుండే, దగ్గిరదగ్గిరగా వుండే, నిబిడముగా వుండే. the houses were * ఇండ్లు కిక్కిరుసుకొని వుండినవి.

Thickskinned, *adj.* stupid, dull, unfeeling మోటైన, ముతకైన.

Thief, thēf, *n. s.* దొంగ, ముచ్చు, చోరుడు. set a *. to catch a * దొంగనుకొని దొంగను పట్టు. procrastination is the * of time నేడూ రేపు అని దినాలు తోయడము పట్టి కాలహరణము. the * in a candle వంగినకొడి, అనగా మైనపు వత్తి మించి పొడుగ్గావుండి మైనముమీదపడి కరిగి కాలవ కట్టేటట్టు చేసే కొడి.

Thiefcatcher, thēf'catch-ĕr, **Thieftaker,** *n. s.* తలారివాడు.

To Thieve, thēve, *v. n.* దొంగపని చేసుట, దొంగిలించుట, కొల్లబెట్టుట.

Thievery, thēv'ĕr-y, *n. s.* దొంగతనము, చోరత్వము, చౌర్యము.

Thieving, *adj.* దొంగిలించే, ముచ్చిలించే. the * propensities of the cat పిల్లియొక్క దొంగగుణము. the * bazar (a division of Madras—town) గుజిలి.

Thievish, thēv'ish, *adj.* దొంగైన, ముచ్చైన. he is as * as a crow వీడు కాకివన్న ముచ్చు. rats and such * creatures యెలుకలు మొదలైన దొంగజంతువులు.

Thievishly, *adv.* దొంగతనముగా.

Thievishness, *n. s.* దొంగతనము, దొంగగుణము.

Thigh, thī, *n. s.* తొడ, ఊరువు. the upper * పెందొడ. the * joints సదుగులు.

Thill, thill, *n. s.* the shafts of a waggon బండికాడి, మేడి. the * cattle మేటి పశువులు, అనగా కలపకు ముందరకట్టే గట్టిపశువులు.

Thimble, thim'ble, *n. s.* కొడువు, తొడువు అంగుస్తానము, కుట్టుపువాడు వేలికి వేసుకొనేటిది. the English * is a little cup ఇంగ్లీషువారు వేసుకొనే అంగుస్తానము చిన్నగిన్నె. a * full మిళ్లెడు.

Thimble-rigging, *n. s.* ఒకవిధమైన జూదము.

Thin, thin, *adj.* సన్నని, పలచని, అక్కడక్కడ, కృశమైన, చిక్కిన. a * cloth సన్నపుగుడ్డ. the crowd is now becoming * గుంపు తీసిపోతున్నది. it was a * meeting కూడిన జనము కొంచెముగా వుండినది a * regiment జనము తక్కువగా వుండే పటాళము. he is very * వాడు నిండా చిక్కి వున్నాడు, కృశించి వున్నాడు. * skinned అనగా touchy, irritable ముంగోపియైన, ముండిపడే. he is very * skinned వాడు నిండా ముంగోపి. he went through thick and * to serve them వాండ్లను కాపాడడానకు నానాపాట్లు బడ్డాడు.

To Thin, thin, *v. a.* పలిచేసుట, తగ్గించుట. he thinned the trees అక్కడక్కడా వొక చెట్టును కొట్టి పలిచేసినాడు. when age had thinned his locks వృద్ధాప్యముచేత జుట్టూ వెంట్రుకలు రాలిపోయినప్పుడు. this disease thinned the people యీ రోగమువల్ల జనము తగ్గిపోయినది.

Thine, thīne, *pronoun* నీ, నీదైన.

Thing, thing. *n. s.* వస్తువు, ద్రవ్యము, పదార్థము, విషయము, సంగతి. the * I went నాకు కావలసినది. whether you go or stay it comes to the same * నీవు వున్నా సరే పోయినా సరే. as meaning the world ప్రపంచము. the vicissitudes of *s కాల వైపరీత్యము. this is quite another * ఇది వేరే సంగతి. she is a young * అది పసిపిల్ల. a little *, that is, a trifle కొంచెము, స్వల్పము. a little *, that is a child బిడ్డ. all things సమస్తము. అన్ని. all things are his సమస్త వస్తువులు ఆయనవి. the good things, that is (eatables) భోజ్యములు, తినుబండములు, ఆహారములు. I will tell you one * నేను వొక సంగతి చెప్పుతాను, వొకమాట చెప్పుతాను. this is a good * ఇది మంచిది. I will tell you a good * వొక వింతవింటివా. It is a good * to sing praises unto the Lord దేవుణ్ని స్తుతించడము వుత్తమం A†. this is a bad * ఇది మంచిదికాదు. a few things remain to be explained ఇంకా కొన్ని సంగతులు చెప్పవలసి వున్నవి. in some he is right కొన్ని విషయములందు వాడు చెప్పినది న్యాయమే. he sold some things of mine నాది కొన్ని సామానులు అమ్మినాడు. she is a poor * అది పరాచనిది. this commentary is a poor * ఇది దిక్కుమాలిన వ్యాఖ్యానము. poor * ! her father's gone away పాపము ఆమె తండ్రి వెళ్ళినాడు. poor * do not beat her పాపము దాన్ని కొట్టక. a poor old * పాపము వొక ముసలిది. the house is no great things ఆ యిల్లు వొక గొప్పకాదు. good things (meaning jests) సరసోక్తులు, చమత్కారములు. tea things తేనీళ్ళసామాను. dinner things భోజన పాత్రలు. it was one * for him to tell me, and another for him to go and tell my father నాతో చెప్పడము సరేగాని మాతండ్రితో చెప్పడము యెట్టిది. he was the next * to dead వాడు కొన ప్రాణముతో వుండినాడు. what with one * and another, he is now ruined తుదకు వాడు చెడ్డాడు. no such * అట్లా యెంత మాత్రము కాదు.

To Think, thingk, *v. n.* తలచుట, అనుకొనుట, ఎంచుకొనుట, ఆలోచించుట, తలపోసుకొనుట. I came thinking you were there అక్కడ నీవు వున్నావని వచ్చినాను. you would have thought it was pearl ముత్యమని అనుకొన్నావేమో. I do not * so నాకు అట్లా తోచలేదు. I * so నాకు అట్లా తోస్తున్నది. nothing took place that could be thought injustice అన్యాయమన్నది లేశమైనా సంభవించలేదు. what are you thinking about? యేమి ఆలోచన చేస్తున్నావు. he thought better of the matter next day అందున గురించి మర్నాడు వాడికి వివేకము వచ్చినది. his wife thought proper to tell him he was a fool అది అధిక ప్రసంగి మొగుణ్ని పోయి నీవు పిచ్చివాడవన్నది. not thinking of doing so అట్లా చేయవలెనని యెంచకుండా. I am thinking of going there అక్కడ పోవలెనని యోచిస్తున్నాను. I was thinking of some thing else నేను పరధ్యానముగా వుంటిని. he gave them all the abuse he could * of నోటికి వచ్చినట్టంతా తిట్టినాడు. she was thinking on her child అది బిడ్డను గురించి తలపోసుకొంటూ వుండినది. he *s for himself వాడు స్వతంత్రుడు. he thought it much (i. e. he grudged, Johnson) అసహ్యపడ్డాడు. thinks I to myself, "this is false" ఇది అబద్ధమని నాలో అనుకొన్నాను.

To Think, thingk, *v. a.* ఎంచుట, విచారించుట, యోచించుట. he does whatever he *s fit వాడికి యుక్తమైనట్టు చేస్తాడు. as you * proper నీకు యుక్తమైనట్టు. If you * proper you may come

నీకు యుక్తమైతే రా. why did she * proper to abuse me? నన్ను తిట్టడానకు దానికేమి పట్టినది.

Thinker, *n. s.* a sage యోచించేవాడు. విచారించేవాడు. or philosopher జ్ఞాని, బుధుడు.

Thinking, thingk'ing, *n s.* యోచన, తలంపు, యెన్నిక.

Thinly, thin'ly, *adv.* పలచగా, మట్టుగా, విరళముగా. he is * clad వాడు నిండా బట్టలు తొడగడు. the country is but * peopled ఆ దేశములో జనము తక్కువ. the church was * attended గుడికి నిండా జనము రాలేదు

Thinned, *adj.* పలచన చేయబడ్డ. తక్కువచేయబడ్డ. a country * by war యుద్ధముచేత ప్రజాక్షయమైన దేశము.

Thinness, *n. s.* పలచన, పలచతనము, సన్నన. from the * of the people జనము తరుచుగా వుండనందున.

Third, thĕrd, *adj.* మూడో. on the * of this month యీ నెల మూడో తేదిన. the * person in grammar ప్రథమపురుష. వాడు, వాండ్లు, ఆమె మొదలైనవి. a * person or bystander పరుడు, అన్యుడు, తటస్థుడు. do either that or this, there is no * way అట్లాగైనా చెయ్యి యిట్లాగైనా చెయ్యి మూడో విధము లేదు. the * (or, ring) finger పవిత్రపు వేలు. అనామిక.

Third, thĕrd, *n.s.* the third part మూడో భాగము, మూడింట్లో వొక పాలు.

Thirdly, thĕrd'ly, *adv.* in the third place మూడోది.

Thirst, thĕrst, *n, s.* దాహము, దప్పిక, నీరువట్టు. or eagerness ఆశ, ఉత్సాహము, ఆతురము. they have a great * for knowledge వాండ్లకు చదువు మీద నిండా ఆశవున్నది.

To Thirst, thĕrst, *v. n.* దాహమెత్తుట. I * నాకు దాహమవుతున్నది. to be eager ఆశపడుట. they * for his blood చంపవలెనని నిండా ఆతురముగా వున్నారు.

Thirstiness, *n. s.* దాహము, దప్పిక, ఆశ, అత్యాశ,

Thirsty, thĕrst'y, *adj.* దప్పికగొన్న, దాహమెత్తిన. I am * నాకు దాహముగా వున్నది.

Thirteen, thĕr'tēn, *adj.* పదమూడు.

Thirteenth, thĕr'tēnth, *adj.* పదమూడో. on the * of this month యీ నెల పదమూడో తేదిన.

on the * day of the moon త్రయోదశినాడు.

Thirtieth, *adj.* ముప్పైయో.

Thirty, thĕr'ty, *adj.* ముప్పయి.

This, this, *(pronoun)* ఇది, ఈ. do you know *? ఇది నీకు తెలుసునా. during * ఇట్లా వుండగా. * fellow వీడు. * woman ఈపె. I shall leave * to-morrow యిక్కడనుంచి రేపు వెళ్ళుతాను. like * ఇటువంటి.

Thistle, thisle, *n. s.* కుసుమచెట్టు, అనగా నిండా ముండ్లుగల వొకచెట్టు. Reeve says బ్రహ్మదండి. దీని పూలు పచ్చగానున్ను పెద్దవిగానున్ను వుంటున్నవి. H. says దుత్తూరము,

Thither, thith'ĕr, *adv.* అక్కడికి. hither and * యిక్కడికి అక్కడికి.

Thitherto, thith'ĕr-tû, *adv.* అక్కడికి.

Thitherward, thith'ĕr-wurd, *adv.* అక్కడికి, అతట్టుకు.

Tho, abbreviation for though, *adv.* అయినప్పటికిన్ని. tho' they went వాండ్లు పోయినప్పటికిన్ని.

Thong, thong, *n. s.* వారు, *s వార్లు.

Thoracic, thō-rac'ic, *adj.* రొమ్ములో చేరిన, వాక్షము.

Thorax, thō'rax, *n. s.* the breast, the chest రొమ్ము, ఎద, వక్షస్సు.

Thorn, thōrn, *n. s.* ముల్లు. *s ముండ్లు. he is on *s with anxiety వ్యాకులముచేత యెటూతోచక వున్నాడు. lying upon *s i. e. being in trouble కళవెళపాటు, తొందర. he is a * in their side వాండ్లకు వీడు పక్కలో బల్లెముగా వున్నాడు. this business is a * in his side ఇది వాడికి పక్కలో బల్లెముగా వున్నది. he is nourishing a * in his side పాముకు పాలుపోశి పెంచుతున్నాడు.

Thornapple, *n. s.* a certain fruit (Datura Stramonium) దుత్తూరము. ఉమ్మెత్తకాయ.

Thornback, thōrn'back, *n. s.* ఒక చేపపేరు.

Thorny, thōrn'y, *adj.* difficult; perplexing ముండ్లుగల, కష్టమైన, సంకటమైన. a * plant ముండ్ల చెట్టు.

Thorough, thur'ō, *adj.* గట్టి, పూర్ణమైన, శుద్ధ. he is a * scholar వాడు పూర్ణపండితుడు. he is a * rogue వాడు శుద్ధదొంగ. this made a * change ఇందుచేత నిండా వ్యత్యాసము వచ్చినది.

Thoroughfare, thur'ō-fāre, *n. s.* అడకల పొయ్యే

టందుకు దోవ వుండే నందు. there is no * at the end of this street యీ వీధి కొనకు పోతే అవతల పొయ్యేటందుకు దోవ లేదు.

Thoroughgoing, *adj*. కొంకని, జంకని, సందేహించని, గట్టి, దృఢమైన.

Thoroughly, thur'ó-ly, *adv*. గట్టిగా, బాగా, చక్కగా, పూర్ణముగా.

Thoroughpaced, thur'ó-pāst, *adj* పూర్ణమైన. a * horse అన్ని నడకలు నడిచే గుర్రము. a * rogue మంచిదొంగ. a * scholar పూర్ణ పండితుడు.

Thoroughsped, *adj*. dexterous తేరిన, పనుపడ్డ.

Thoroughstitch, thŭr'ó-stitch, *adv*. completely; fully సంపూర్ణముగా, చక్కగా, బాగా.

Those, thōse, *(pronoun)* అవి, వాండ్లు.

Thou, thoŭ, *(pronoun)* నీవు. who art * ? నీవెవరు.

To Thou, thoŭ, *v. a*. నీవు నీవు అని అమర్యాదగా చెప్పుట.

Though, thō, *(conjunction)* అయినప్పటికిన్ని. * he slay me వాడు నన్ను చంపి నప్పటికిన్ని he, *, came అతడైతే వచ్చినాడు. the child, *, is already sent బిడ్డను మట్టుకు ముందుగానే పంపించి వున్నది. this money * is not enough, or this money is not enough * యీ రూకలైతే చాలవు. as * వలె, అట్టు, అట్టుగా. he appeared as * he was deaf చెవిటివాడివలె అగుపడ్డాడు. he seemed as * he would consent వాడు సమ్మతించేటట్టుగా వుండినది. as * she had, waking, beheld a vision మేలుకొని వుండగానే కలగన్నట్టు వుండినది.

Thought, thôt, *past tense* of the verb To Think ఎంచిన, తలచిన. he is * to have written this poem యీ కావ్యము అతడు చెప్పినాడట.

Thought, thôt, *n. s*. తలంపు, ఎన్నిక, అభిప్రాయము, ఆలోచన. the * of the heart మనోభావము. to take * చింతపడుట. a killing * నిండా స్వప్నము. In * (mentally) మనసా. in *, word, and deed మనోవాక్కర్మములచేత, కరణత్రయముచేత, త్రికరణముగ. as quick as * or with a * మనోవేగముగా, తక్షణము, వెంటనే. on second *s పునర్విమర్శచేయగా, తిరిగీ ఆలోచిస్తే. the least * or a very little, a trifle రవంత. you must put the least * of butter in it దాంట్లో రవంత వెన్న వెయ్యి.

Thoughtful, thôt'fŭl, *adj*. యోచనగల, ఆలోచనగల, చింతించే. why are you * about this? ఇందున గురించి యేల వ్యాకులముగా వున్నావు.

Thoughtfully, *adv*. చింతగా, వ్యాకులముగా, ఆలోచించి.

Thoughtfulness, *n. s*. that is, prudence ఆలోచన, వివేకము, తెలివి.

Thoughtless, thôt'less, *adj*. ఆలోచనలేని, అవివేకియైన.

Thoughtlessness, *n. s*. అవివేకము, పిచ్చితనము.

Thousand, thoŭ'sand, *n. s*. and *adj*. వెయ్యి, సహస్రము. ten * పదివేలు. 100,000 లక్ష.

Thraldom, thrâl'dom, *n. s*. slavery; servitude దాసత్వము, వశీభూతత.

Thrall, thrâll, *n.s*. (a captive; captivity) దాసుడు, దాస్యము, దాసత్వము.

To Thrash, thrash. *v.a*. నూర్చుట. to beat కొట్టుట, దెబ్బలుకొట్టుట.

Thrashed, *adj*. నూర్చిన. grain unthrashed నూర్చని ధాన్యము.

Thrasher, thrash'ĕr, *n. s*. నూర్చేవాడు. a kind of fish వొక పెద్ద చేప.

Thrashing, *n. s*. నూర్చడము. beating కొట్టడము, బాదడము.

Thrashing floor, *n.s*. కళ్ళము, పంటకళ్ళము. threshing instrument నూర్చే కొయ్య.

Thread, thred, *n. s*. దారము, నూలు, తంతువు, పోగు. gold or silver * జరిగె. red * తొగరు. a ball of * నూలుకండె. silk * పట్టు నూలు. the sacred * worn by bramins &c. జంధ్యము. connection of a tale సరణి, క్రమము. I lost the * of his discourse వాడు మాట్లాడే క్రమము యేదో నాకు తప్పిపోయినది. a cloth woven with a double * గంటెన, గింటెన, జమిలిపోగున నేసిన గుడ్డ. a * paper నూలుచుట్టిపెట్టే కాకితము. she is a mere * paper బక్కపలచటి పడుచు. he has become a mere * paper సన్ననూలు వడికినాడు. his fortune hangs by a * వాడి ఐశ్వర్యము పురట్లూగుతున్నది.

To Thread, thred, *v. a*. గుచ్చుట, చొప్పించుట. she *ed the needle సూదిలో దారము గుచ్చినది, సూదిలో దారమును చొప్పించినది. I *ed the crowd ఆ గుంపును తోసుకొని పోయినాను.

Threadbare, thred'bâre, *adj*. worn to the naked

threads, worn out పాతగిలిన, శిథిలముగావుండే. a * story అందరు యెరిగిన కథ.

Threaden, *adj.* made of thread దారముతో చేసిన.

To Threap, *v. a.* (to affirm or urge; an old word, Wesley) రూఢిగాచెప్పుట, స్థిరముగాచెప్పుట.

Threat, thret, *n. s.* బెదిరింపు, బెదురు, అదురు, భయము. by persuasion and by *s నయాన భయాన.

To Threaten, thretn, *v. a.* బెదిరించుట, గదమాయించుట, గద్దించుట. the cholera was then threatening the town అప్పుడు ఆ వూళ్ళో వాంతి భ్రాంతి సంభవించేటట్టుగా వుండినది. a *ing letter బెదిరించేజాబు. *ing weather వాన వచ్చేటట్టుగా వుండే కాలము. it looks *ing వర్షమువచ్చేటట్టుగా వున్నది. a *ing night వాన వచ్చేటట్టువుండే రాత్రి.

Three, three, *adj.* and *n. s.* మూడు, ముగ్గురు. * cornered త్రికోణమైన, మూడేతివంపుగా వుండే, మూడుమూలలుగల. * fold మూడింతలు. * quarters ముప్పాతిక. In * words, they will never pay the money వెయిమాట లేల వాండ్లు ఆ రూకలు చెల్లించరు.

Three decker, *n. s.* పెద్దవాడ, మూరుపిరంగులుగల పెద్దవాడ.

Threepence, thrip'ence, *n. s.* కాలుషిల్లింగు.

Threescore, three'score, *adj.* మూడు యిరువయిలు, అనగా అరవై.

To Thresh, (See Thrash) నూర్చుట.

Threshing, (See Thrashing) నూర్పడము, నూర్పిడి.

Threshold, thresh'old, *n. s.* గడప, గడపకమ్మి, వాకిలి. at the very * of the business ఆ పని యొక్క ప్రారంభములోనే.

Threw, thrû, *past tense* of To throw.

Thrice, thrice, *adj.* మూడుమాట్లు, ముమ్మాటికి. * as mush మూడింతలు. * five is fifteen మూడు అయిదులు పదిహేను. * blessed అతి దివ్యమైన.

Thrift, thrift, *n. s.* parsimony; frugality మితవ్రయము, పోడిమి, పొదుపు. she showed good * in the management of her family అది సంసారమునిండా పోడిమిగా జరిపించు కొంటున్నది. they have no * వాండ్లు రూకలను పట్టచూడరు వాండ్లు దూబరదిండితనము చేస్తారు.

Thriftily, thrift'i-ly, *adv.* carefully పదిలముగా, పోడిమిగా.

Thriftiness, *n. s.* frugality, parsimony మితవ్రయము పోడిమి, పొదుపు.

Thriftless, thrift'less, *adj.* extravagant దూబరదిండియైన, దుగారుబగారుచేసే.

Thrifty, thrift'y, *adj.* frugal మితవ్రయముచేసే, పోడిమిగల, పొదుపుగల.

To Thrill, thrill, *v. a.* to pierce; to drill రంధ్రము చేసుట, ఈ అర్థము యిప్పట్లో చెల్లదు. the cold *ed them చలి వాండ్లను కొరికినది. అనగా వాండ్ల ప్రాణమును కుంగ తీసినది. the sound *ed through the hills ఆ ధ్వని కొండలు దూసుకొని పోయినది. when joy *s the heart మనసు ఆనందపరవశమైనప్పుడు. when grief *s the heart వ్యసనము మనసులో ఘూలముగా నాటినప్పుడు. these words *ed his soul యీ మాటలు వాడి గుండెల్లో గాలముగా నాటినవి.

Thrill, thrill, *n. s.* piercing sound చెవులు అదుముకొని పొయ్యేధ్వని. a * of joy ఆనందము యొక్క వెల్ల. when he said these words a * of horror went through the room యీ మాటలు చెప్పేటప్పటికి అందరి గుండెలు ఝల్లుమన్నవి.

Thrilling, *adj.* piercing పొడిచే, దూరే. * cold ప్రాణమును కుంగతీసే చలి * news గుండెలు పగిలే సమాచారము.

To Thrive, thrive, *v. n.* to prosper; to grow rich బాగుపడుట, వర్ధిల్లుట. the child *s well బిడ్డ బాగా పెరుగుతున్నది. the work does not * పనిబాగా సాగలేదు these plants do not * here యీ చెట్లు యిక్కడ పెరగలేదు. (The past tense of this verb is Thrived, or, Throve. Sir Joshua Reynolds says, *Thrived*.)

Thriving, *adj.* పెరిగే, అభివృద్ధి అయ్యే, వర్ధిల్లే. a * family అభివృద్ధి అయ్యే సంసారము, బాగా పెరిగే బిడ్డలు. they are in a * state వాండ్లు శ్రేయస్సుగా వున్నారు. I saw that she was in a * way అది గర్భముగా వుండినదని కనుక్కొన్నాను.

Thriving, *n. s.* growth అభివృద్ధి, పెంపు.

Thro' contraction of Through.

Throat, throt, *n. s* గొంతు, కుత్తిక, కంఠము, గళము. he set up his * అరిచినాడు. or voice కంఠస్వరము. a fine * దివ్యమైన శారీరము. he has got a sore * వాడి గొంతు రాచినది, వాడి గొంతు నొప్పివుండుగా వున్నది.

To Throb, throb, *v. n.* to heave అదరుట. కొట్టుకొనుట, నకునుట. when the pulse ∗s ధాతువు అదేటప్పుడు. at these words her heart throbbed ఆ మాటలకు దాని గుండెలు పదికినవి. this boil ∗s యీ పుండు నకునుకున్నది.

Throb, throb, *n. s.* heave కొట్టుకోవడము, నకువు, తీపు.

Throbbing, *adj.* నతిపే. అట్లుపోట్లుగా వుండే. ∗ of the head తలపోట్లు. ∗ of the heart through fear భయముచేత గుండెలు పలకడము.

Throe, thrōe, *n.s.* the pain of travail ప్రసవవేదన, నొప్పులు.

Throne, thrōne, *n. s.* సింహాసనము. గద్దె. the prince now on the ∗ ఇప్పుడు రాజ్యమేలు తుండే రాజు.

Throng, throng, *n. s.* గుంపు. ఒత్తుడు.

To Throng, throng, *v.n.* to crowd గుంపులై వచ్చుట. the people who ∗ed the market అంగడి వీధిలో గుంపులు గుంపులుగా వచ్చిన ప్రజ.

Thronged, *adj.* ఒత్తుడుగావుండే. నిండా గుంపుగా వుండే.

Throstle, throsle, *n. s.* a singing bird కోకిలవంటి నొకపక్షి.

Throttle, throt'tle, *n. s.* the windpipe గొంతుపీక.

To Throttle, throt'tle, *v. a.* to kill by stopping the breath ఊపిరి బిగబట్టి చంపుట. కుతికె పిసికి చంపుట.

Through, thrû, (*prep*) గుండా. మూలముగా. ద్వారా. నుంచి. పూర్వకముగా. కడవెళ్ళా. అంతా. ∗ error భ్రమిత. ∗ design ఆలోచన పూర్వకముగా. he did this ∗ want అన్నానికి గడవక యిది చేసినాడు. we settled the dispute ∗ him ఆ వ్యాజ్యము అతని గుండా తీర్చుకొన్నాము. the king did this ∗ his minister రాజు దీన్ని మంత్రిగుండా చేసినాడు. he put a ring ∗ her ear దాని చెవిలో కమ్మి దూర్చినాడు. all ∗ the country they believed this దేశమంతా దీన్ని నమ్మినారు. he entered ∗ the window గవాక్షి గుండా వచ్చినాడు. we came ∗ the village ఆ వూరిగుండా వచ్చినాము. ఆ వూరిమీదుగా వచ్చినాము. as they came ∗ the pass కనమగుండారాగా, కనమదాటగా. he went ∗ the river యేట్లోదిగి నడిచి ఆ గట్టుకు పోయినాడు. the dog bit ∗ the rope ఆ కుక్క దారమును తీరా కొరికి వేసినది. the rat made a hole ∗ the wall పందికొక్కు గోడలో యీ తట్టునుంచి ఆ తట్టుకు తొర్ర చేసినది. a river runs ∗ the forest యేరు అడివి నడమ పారుతున్నది. ∗ the day దినమంతా. ∗ the night రాత్రి అంతా. ∗ the month నెల అంతా. to look ∗ పార చూచుట. కడవెళ్ళా చూచుట. he carried the business ∗ ఆ పనిని నెరవేర్చినాడు. he got ∗ his troubles వాడి తొందరలు విముక్తి అయినవి. he did this ∗ ill will ద్వేషముచేత చేసినాడు. ∗ fear భయముచేత. ∗ cold చలిచేత. ∗ and ∗ కూలంకషముగా, సమమగ్రముగా. he studied Sanscrit ∗ and ∗ సంస్కృతము సమగ్రముగా చదివినాడు. he looked ∗ and ∗ the account ఆలెక్కను ఆ మూలాగ్రముగా విచారించినాడు, పద్దుకు పద్దు విచారించినాడు. ∗ all generations పుత్రపౌత్ర పారంపర్యముగా. NOTE: 'Through' is derived from the Sanscrit root Trū తౄ See Wilson's Sanscrit Grammar § 208.

Throughout, thrū-out', *adv.* అంతా. అంతటా. ∗ the year సంవత్సరము పొడుగున. ∗ the world ప్రపంచమంతటా. ∗ the day దినమెల్లా, సాయంకాలముదాకా.

Throve, thrōve, *past tense* of the verb To Thrive.

To Throw, thrō, *v. a.* to fling వేసుట, రువ్వుట, విసిరివేసుట. in wrestling పడగోసుట. this threw light on the subject ఇందువల్ల అది విశదమైనది. he threw it aside దాన్ని మూలపడవేసినాడు. to ∗ away పారవేసుట. he threw away his time కాలమును వ్యర్థముగా పోగొట్టినాడు. he threw away his money రూకలను దుర్వ్యయము చేసినాడు. he threw the work by ఆ పనిని నొక మూల పడవేసినాడు. he threw down the wall గోడను పడగొట్టినాడు. he threw himself into the river యేట్లో దుమికినాడు. he threw himself into the crowd గుంపులో పోయిపడ్డాడు. the troops threw themselves into the fort దండు కోటలోకి దుమికినది. he threw off his clothes తన బట్టలను తీసి పారవేసినాడు. he threw off the mask మారువేషమును తీసివేసినాడు, నిజస్వరూపమును చూపినాడు. I ∗ myself on your kindness మిమ్మునే శరణుజొచ్చినాను. he threw himself on the enemy శత్రువుల మీదికి దుమికి

వాడు. they threw the door open తలుపు తెరిచి పెట్టినారు. she threw a veil over her head ముసుకు వేసుకొన్నది. he threw out a hint that his father would consent తనతండ్రి సమ్మతించునని జాడగా తెలియచేసినాడు. this threw out the dogs అందువల్ల కుక్కలు పట్టుకొని పోతూవుండిన జాడ తప్పిపోయినది. this letter completely threw me out యీ జాబువల్ల నాకు యెటూ తోచకపోయినది. the tree threw out shoots ఆ చెట్టు చిగురెత్తినది, ఆకులు విడిచినది. he threw himself under the tree చెట్టు కింద పండుకొన్నాడు. to * up or vomit వమనముచేసుట, కక్కుట. to * up a bank కట్టపోసుట. to * up an employment ఉద్యోగమును మానుకొనుట.

Throw, thrō, *n. s.* a cast వేత, వేయడము. or throes ప్రసవవేదన, నొప్పులు.

Thrown, thrōn, *past participle* of the verb To Throw వేసిన, వేయబడ్డ, పారవేయబడ్డ. * silk వొకవిధమైన పట్టువస్త్రము. labour * away వ్యర్థమైన తొందర, వృథాయాసము. the time was * away కాలము వృథాగా పోయినది. he was * off his guard భ్రమపడ్డాడు, భ్రమిసినాడు. the dogs were * out in the chase కుక్కలు తరుముకొనిపోతూ వుండగా వాటికి జాడ తప్పినది.

Throwster, thrō'stĕr, *n. s.* one whose business is to prepare the materials for the weaver నేసేవాడికి పడుగు జాగ్రతచేసి యిచ్చేవాడు.

Thrum, thrum, *n. s.* బద్దె.

To Thrum, thrum, *v. a.* to play coarsely తెలిసీ తెలియక వికారముగా వీణె వాయించుట.

Thrush, thrush, *n.s.* a small singing bird ఒకపిట్ట. name of a certain disease గొంతులో లేచే చెడ్డ పుండ్లు, దీనివల్ల చావడము కూడా కద్దు.

To Thrust, thrust, *v. a.* తోసుట, పొడుచుట, గెంటుట. they * him in వాణ్ని లోగా తోసినారు. he * his hand into the bag సంచిలో చెయి వేసినాడు. he * himself into the business ఆ పనిని తానుగా యెత్తి పైనవేసుకొన్నాడు. to * out the tongue నాలికె చాచుట. they * him out వాణ్ని బైటికి గెంటినారు.

To Thrust, thrust, *v.n.* తోసుట, పొడుచుట, తాకుట. he * at me కత్తితో నరకవచ్చినాడు. he * at me and wounded me in the arm కత్తిని నా మీదికి చాచి నా చేతిలో గాయము చేసినాడు. the bull * at me యెద్దు నన్ను పొడవవచ్చినది.

A **Thrust**, thrust, *n. s.* పోటు, తాకు, పొడుపు, గెంటు. he made four thrusts with his sword నాలుగుమాట్లు పొడవవచ్చినాడు. at a single thrust the deer killed him ఆ జింక వొకే పోటున చంపినది.

Thug, *n. s.* (Indian word for an assassin) తగ్గువాడు, టక్కుమనిషి, పచ్చెపువాడు, ఫాసీగరు, ఫాటసార్లను గొంతు పిసికిచంపే దొంగ. These Telugu words are probable enough, and are specified in Sleeman's book on Thugs, but I never met with any Telugu man who had ever heard of Thugs.

Thuggist, *n.s.* (an Assassin) తగ్గువాడు, టక్కుమనిషి, పచ్చెపువాడు, ఫాసీగరు. Quarterly Review Dec. 1840, p. 158.

Thumb, thum, *n. s.* అంగుష్ఠము, చేతి బొటనవ్రేలు. he has them under his * వాండ్లను తన చేతికింద అదిచిపెట్టుకొని వున్నాడు. he has it under his * అది వాడి స్వాధీనములో వున్నది.

To Thumb, thum, *v. a.* చేతితో పట్టిపట్టి మాపుట. a book spoilt by thumbing చేతితో పట్టిపట్టి చెరిపిన పుస్తకము.

Thumbed, *adj.* చేతనలిగిన. a well * book నిండా వాడడముచేత నలిగిన పుస్తకము. (Quarterly Review. clxi. 169.)

Thumbscrew, *n.s.* కట్టకోళ్ళవలె చేతికి తగిలించి హింసపెట్టేటది.

Thumbstal, thum'stâl, *n. s.* a thimble; a sheath of leather to put on the thumb అంగుళత్రాణము, విల్లు వేసేవాడు వేలికి కట్టుకొనే తోలు.

Thump, thump, *n. s.* a blow with the fist &c. అడుపు, దెబ్బ, గుద్దు. a slight * మొట్టికాయ.

To Thump, thump, *v.a.* కొట్టుట, అడుచుట, గుద్దుట.

Thumper, *n. s.* కొట్టేవాడు. any thing huge బ్రహ్మాండమైనది. the child is a * ఆ బిడ్డ ముద్దువలె వున్నది.

Thumping, *adj.* huge బ్రహ్మాండమైన. a * lie పెద్ద అబద్ధము.

Thunder, thun'dĕr, *n. s.* ఉరుము. a loud noise గర్జన, అరుపు. they trembled at the * of his voice వాడు వురుమువలె అరిచినందుకు వాండ్లు

దబదబలాడు. it came upon him like a clap of * ఇది వానిమీదికి పిడుగుపడలె వచ్చినది. the *s of the Vatican గురువు చేసిన గద్దింపు మాటలు.

To Thunder, thun'dĕr, *v. n.* ఉరుముట, గర్జించుట. when it *ed ఉరిమినప్పుడు. he *ed at them వాండ్లను నిండా తిట్టినాడు.

Thunderbolt, thun'dĕr-bōlt, *n. s.* పిడుగు.

Thunderclap, thun'dĕr-clap, *n. s.* పిడుగు యొక్క ధ్వని.

Thunderer, *n.s.* the power that thunders ఇంద్రుడు.

Thundering, *adj.* vast, huge, great ప్రచండమైన. the alarm set off with a * noise ప్రచండముగా ధ్వనించినది. Wesley 4. 292. "In two * large folios" ప్రచండమైన రెండు పుస్తకములుగా. (Dibdin's Libr. Companion.) They made a * attack పిడుగువలె పడియున్నారు.

Thundering, *n. s.* అరవడము, ధ్వని.

Thunderingly, *adv.* అతి ప్రచండముగా.

Thunderplump, Thundershower, *n. s.* జడివాన.

Thunderstone, *n. s.* a stone fabulously supposed to be emitted by thunder మేఘములో నుంచి పడ్డ నల్లటిరాయి.

Thunderstruck, *adj.* భయభ్రాంతమైన, మూనుపడ్డ, విభ్రాంతుపడ్డ. he was * at this ఇందుకు ఆశ్చర్యపడ్డాడు.

Thursday, thurs'dā, *n. s.* గురువారము, బృహస్పతి వారము, లక్ష్మీవారము.

Thus, thus, *adv.* ఇట్లా, అట్లా, ఇవ్విధముగా, అవ్విధముగా, ఈలాగున, ఆలాగున, ఈ ప్రకారముగా, ఆ ప్రకారముగా. * far ఇంతదూరము, అంతదూరము, ఈ మట్టుకు, ఆ మట్టుకు. I know thus much నాకు తెలిసినది యింతే, ఇంతమట్టుకు నేను యెరుగుదును.

To Thwack, thwack, *v. a.* కొట్టుట, బాదుట, పులుముట.

Thwack, thwack, *n. s.* దెబ్బ, (ఇది నీచమాట.)

Thwart, thwârt, *n. s.* a cross beam అడ్డదూలము

To Thwart, thwârt, *v.a.* to cross చిక్కాట్లు పెట్టుట, విఘాతము చేసుట, భంగపరచుట, పని చెరుపుట విచ్ఛిత్తి చేసుట, అడ్డంకి చేసుట.

Thwarting, *n. s.* విఘాతము, విఘ్నము.

Thwartingly, thwârt'ing-ly, *adv.* విఘాతముగా, అడ్డంకిగా.

Thy, thȳ, *pronoun* నీ, నీ యొక్క.

Thyine-wood, thȳ'ine-wŭd, *n. s.* సుగంధమైనకొయ్య.

Thyme, tȳme, *n. s.* a plant మరువమువంటి ఒక చెట్టు.

Thyself, thȳ-self', (*pronoun*) నిన్నే.

Tiar, tī'ar, **Tiara**, tī-ā'ra, *n. s.* ముకుటము, కిరీటము, మస్తకాభరణము, శిరోభూషణము.

Tical, *n. s.* టంకమనే తోలము.

Ticca, *adj.* (Indian word for serving for hire) కూలి. * bearers కూలిబోయీలు.

Tick, tick, *n. s.* the louse of dogs or sheep పిడులు, గడువుకు యివ్వడము. the sound of a watch or clock నిమిషానికి వొకమాటు టిక్కు టిక్కుమనే గడియారము యొక్క ధ్వని. the cloth of which a bed is made మెత్తకుచేసే వొక ముతకగుడ్డ. he bought these goods on * యీ సరుకులను చెయ్యప్పుగా కొనుక్కొన్నాడు. he will give no * వాడు గడువుకు యివ్వడు.

To Tick, tick, *v. n.* గడియారము టిక్కుటిక్కుమనుట.

Ticken, tick'en, **Ticking**, *n. s.* మెత్తగుడ్డ, మెత్తలు కుట్టేగుడ్డ.

Ticket, tick'et, *n. s.* చీటి. * in a lottery లాటరి చీటి.

To Tickle, tickle, *v. a.* చక్కిలిగింతలు పెట్టుట. or to please సంతోషపెట్టుట.

Tickling, *n. s* చక్కిలిగింత. pleasing సంతోషపెట్టడము.

Ticklish, tick'lish, *adj.* చక్కిలిగింతగా వుండే. tottering; uncertain అస్థిరమైన, నిలకడలేని. her health is in a * state దాని వొళ్ళు వొక విధముగా వుండలేదు. nice సున్నితమైన. In these * times యీ విషమ సంధిగా వుండే కాలములో. this is a very * affair ఇది నిండా సున్నితమైన పని, యెటుపోయినా మోసము వచ్చే పని. this bridge is in a * state యీ వంతెన నమ్మరాని దిగా వున్నది, ఊరట్లాగుతున్నది. the * parts of the body చక్కిలిగింతగా వుండే చోట్లు, కక్షలు యిక్కువలు. she is not * దానికి చక్కిలిగింత లేదు.

Ticklishness, *n. s.* చక్కిలిగింతగా వుండడము, సూక్ష్మము, సున్నితము, మెళకువ. from the * of his circumstances వాడి పని వుర్రట్లాగు

తున్నది గనక. పోకనిలకడ లేకుండా వున్నదిగనక. Paley on Col. IV. 5. says, Suiting yourselves to the difficulty and * of the times కాలోచితముగా.

Tidbit, *n. s.* a dainty పొరము, మెరికె, మంచి పదార్థము.

Tide, tīde, *n. s.* time కాలము, సమయము, వేళ. the * (as meaning a stream, a river) యేరు, ప్రవాహము, నది. the * in a river పోటు, పాటు. at high * పోటువేళ. at low * పాటు వేళ. against the * ప్రవాహమునకు యెదురుగా. * up the river పోటు. * down the river పాటు. it is now full * యిప్పుడు యేరు నిండా పారుతున్నది. the freshes in spring *s కొత్తనీరు. at noon * మధ్యాహ్న వేళ. at evening * సంధ్య వేళ. he worked double *s రాత్రింబగలు ప్రయాసపడ్డాడు.

Tidewaiter, tīde'wāt·ĕr, *n. s.* an officer who watches the landing of goods at the custom-house సరుకులు దిగుమతి అయ్యేటప్పుడు కావలి వుండే బంట్రోతు.

Tidily, *adv.* neatly, prettily ముద్దుగా, సొంపుగా, సొగసుగా, నగాగరికగా, బాగా, పరిష్కారముగా.

Tidiness, tīd'i-ness, *n. s.* నగాగరిక, పరిష్కారము. from the * of her house దాని యిల్లు సొంకముగా వున్నది గనక.

Tidings, tīd'ings, *n. s.* news సమాచారము, వర్తమానము వదంతి. there are no * of his coming ఆయన వస్తాడనే మాటలేదు.

Tidy, tīd'y, *adj.* ముద్దుగా వుండే, సొంపుగా వుండే, సొగసుగా వుండే, పరిష్కారముగా వుండే.

To Tie, tīe, *v. a.* కట్టుట, బంధించుట, ముడివేసుట. this ties his hands ఇందువల్ల వాడు కాలుచెయి ఆడించేటందుకు లేదు. అనగా వాడికి యేమిన్ని పొగదు. he *d him down to pay the money in three days మూడు దినములలో ఆ రూకలను చెల్లించుమని వాణ్ని నిబంధము చేసినాడు. he *d himself down to pay the money ఆ రూకలకు తాను పూట బడ్డాడు to * on a turband పాగా చుట్టుట. he *d two cows together రెండావులను పెనవేశినాడు. he *d up the cow ఆవును కట్టినాడు.

Tie, tīe, *n. s.* కట్టు, ముడి, బంధము. the * of a girdle నీవి, పోకముడి. the * of a jacket కొంకి. the marriage * వివాహముకనే బంధము. family *s సంసార బంధకములు. he had formed many *s there వాడికి అక్కడ నిండా నిర్బంధములు వున్నవి. death severs all *s చావుతో అన్ని నిర్బంధములున్ను పోతవి. freed from all earthly *s ఐహికపాశవిముక్తుడైన.

Tied, *adj.* కట్టిన, కట్టబడ్డ. I would willingly do it, but my hands are * నాకు చేయవలెనని వున్నది సరేగాని నాకేమిన్ని అధికారములేకుండా చేయబడియున్నది. the estate was * up ఆ యాస్తి బందు చేయబడి యుండినది.

Tier, tēr, *n. s.* a row; a rank వరస, సరుస, శ్రేణి. * upon * దొంతులుగా.

Tierce, terće, *n. s.* చిన్నపీపాయి.

Tiff, tiff, *n. s.* (a low word) a fit of peevishness or sullenness చిరాకు, కోపము. to take * మండిపడుట ఇది అడంగులమాట.

To Tiff, tiff, *v. n.* (an Indian word) to lunch or take a slight meal ఫలాహారముచేసుట.

Tiffany, tif'fa-ny, *n. s.* very thin silk నిండా సన్నమైనపట్టు, నాణ్యమైనపట్టు.

Tiffin, *n. s.* (an Indian word) ఫలాహారము.

Tift, *n. s.* (or tantrum) sudden anger, అలక, కోపము. (Smollett. 8. 207.)

Tiger, tī'gĕr, *n. s.* పులి. వ్యాఘ్రము. a royal * పెద్దపులి. a hunting * చిరతపులి.

Tight, tīt, *adj.* బిగువైన. air * గాలి చొరడానకు రంధ్రము లేకుండావుండే. that box is air * ఆ పెట్టెలో గాలిదూరదు. water * నీళ్ళు కారకుండా బిగువుగావుండే. this boat is not water * యీ పడవలో నీళ్లు వూరుతున్నది. this roof is not water * యీ పైకప్పు వురుస్తున్నది. *s or breeches చల్లడము.

To Tighten, tītn, *v. a.* బిగించుట.

Tightened, *adj* బిగువుగావుండే.

Tightly, tīt'ly, *adv.* బిగువుగా, గట్టిగా.

Tightness, *n. s.* బిగువు.

Tigress, tī'gress, *n. s.* ఆడపులి.

Tile, tīle, *n. s.* పెంకు. the house was roofed with *s ఆ యింటికి పెంకులు కప్పి వుండినది.

To Tile, tīle, *v. a.* పెంకులుమూసుట. they *d the house ఆ యింటికి పెంకులు కప్పినారు.

Tiled, *adj.* పెంకులుమూసిన. a * house పెంకుటిల్లు.

Tiler, tīl'ĕr, *n. s.* పెంకులు మూసేవాడు.

Tiling, tīl'ing, *n. s.* the roof covered with tiles పెంకులు, పెంకులపైకప్పు.

Till, till, *n. s.* a money box in a shop అంగళ్లలో రూకలు పెట్టుకొనే పెట్టె. a small shelf with a lid inside a chest పైన మూతవుండే పెట్టెలోని చిన్న అర.

Till, till, *prep.* వరకు, గనక, పర్యంతము, మట్టుకు. till now యింతాక. till then అంతాక.

To Till, till, *v. a.* దున్నుట.

Tillable, *adj.* దున్నడానకు అర్హమైన.

Tillage, till'āje, *n. s* దుక్కి, కృషి, వ్యవసాయము, సాగుబడి. these fields are under * యీ పొలములు దుక్కి అవుతున్నవి. a field for * సాగుబడి అయ్యే పొలము.

Tiller, till'ĕr, *n. s.* దున్నేవాడు. వయిరుచేసేవాడు. the * of a boat చుక్కాణి.

Tilt, tilt, *n. s.* over a common cart నాటుపురవు బండిమీద మరుగుగా కట్టేగుడ్డ. over a native palanqueen వహ్నాగము. over a boat మేలుకట్టు. a military game at which the combatants run against each other with lances on horseback వొక విధమైన సాము. గుర్రముమీదయెక్కి చేతబల్లెములు పట్టుకొని వొకనిమీది కొకడు దూరే వొక విధమైన దండు వాండ్ల ఆట. Inclination forward ముందుకు వంగడము. he set the barrel a-tilt that the liquor might run out ఆ పీపాయిలోని సారాయి కారేటట్టు వొక తట్టు వంచినాడు. a thrust ఒక పోటు. he ran at me full * నా మీద వచ్చి దభాలుమని పడ్డాడు.

To Tilt, tilt, *v. a.* to set it leaning forward వంచుట he *ed the barrel ఆ పీపాయిని వొక తట్టు వంచిపెట్టినాడు.

To Tilt, tilt, *v. n.* to run in tilts or tournaments సాముచేసుట, ఈటెలతో సాముచేసుట. to fall on one side పొల్లుట, వొరుగుట. the carriage *ed over బండి పొలిపోనది.

Tilter, *n. s.* one who tilts; or fights సాముచేసేవాడు.

Tilth, tilth, *n. s.* husbandry కృషి, వ్యవసాయము, దున్నుకోవడము.

Timber, tim'bĕr, *n. s.* మాను, ఇండ్లువాడలు మొదలైన వాటికి పనికివచ్చే మాను. (a Madras phrase) మాదిరి, సింహాసలక. the main trunk of a tree చెట్టుయొక్క అడుగుమొద్దు. the main beams of a fabric దూలములు. the beech is not a * tree being soft and liable to worms బీచు అనే చెట్టు మెత్తటిదిన్ని పురుగులువచ్చేటిదిన్ని గనుక యిండ్లు మొదలైన వాటికి పనికివచ్చే మాను కాదు.

Timbrel, tim'brel, *n. s.* a kind of musical instrument వొకవిధమైన తప్పెట.

Time, tīme, *n.s.* కాలము, వేళ, సేపు, పొద్దు, మాటు, మారు, విడుత, సారి, తూరి, పర్యాయము. in the night * రాత్రిపూట. at this * to-morrow రేపు యీ వేళకు. at or by this * ఆ మధ్య, యింతలో. up to the present * he has four sons యీ వేళకు వాడికి నలుగురు కొడుకులు వున్నారు. in my grandfather's * మా తాతలనాడు. after a * కొంతెము సేపుకాక, కొన్నాళ్ళకు తర్వాత. at one * వొకప్పుడు. another * మరివొకప్పుడు. he came another * మరివొకసారి వచ్చినాడు. at any * యెప్పుడైనా. they have held this land * out of mind ఆ నేలను అనాదిగా అనుభవిస్తున్నారు. In old *s పూర్వకాలమందు. seed time విత్తేకరి. Time, as opposed to eternity ఇహము. both in * and in eternity ఇహమందు, పరమందు, ఉభయత్ర. the enjoyments of * ఐహిక సుఖములు. I was not in * for the post నేను తపాలు వేళకు రాకపోతిని. నాకు తపాలు సమయము తప్పినది. he built the house in no * ఆ యింటిని అవలీలగా కట్టినాడు. in * you may be rich క్రమేణ నీవు భాగ్యవంతుడవు కావచ్చును. from * to * అప్పుడప్పుడు. have you * now? మీకు యిప్పుడు తీరునా. I have not * నాకు తీరదు. from that * తత్కాలత్వ. అది మొదలు. he came in due * or in proper * సమయానికి వచ్చినాడు. you must lose no * in going ఆలస్యము చేయక వెళ్ళు. *in music తాళము, లయ. beating * in music తాళము కొట్టడము. Times ఇది వొక సమాచార పత్రిక యొక్క పేరు. at *s అప్పుడప్పుడు. at all *s యెల్లప్పుడున్ను. సర్వదా. he accommodates himself to the *s కాలానికి తగినట్టు వున్నాడు. at any * యెప్పుడైనా. four at a * తడవకు నాలుగేసి. four *s నాలుగు మాట్లు. four *s ten is forty నాలుగు పదులు

నలదైన. three *s as large మూడింతలు పెద్దదైన. you are ten *s as bad as he వాడికంటె నీవు పదింతలు చెడ్డవాడవు, యేడాకులు యెగవేసిన వాడవు. once upon a * there was a king వొక రాజు కలడు. you should read these books one at a * యీ పుస్తకములను వొక టొకటిగా చదవ వలసినది. send for them two at a * ఇద్దరిద్దరినిగా రమ్మనుము. speak one at a * వొకడొకడుగా మాట్లాడండి. the magistrates here sit * and * about ఇక్కడ పోలీసు దొరలు పూటకు వొకరువచ్చి కూర్చుంటారు. she is near her * ఆమెకు యిప్పుడు కన పొద్దులు. at the same * మెట్టుకు, అయినప్పటికిన్ని. in the mean * అంతట, యింతలో.

To Time, time, *v. a.* కాలమేర్పరచుట, కాలాను సారముగాచేసుట. he *d his visit very properly సమయానికి వచ్చినాడు. you *d your letter very ill నీ జాబు ఆ సమయములో వ్రాయరాదు.

Timed, *adj.* as well-timed కాలోచితమైన, సమయోచితమైన. ill-* అసమయమైన, సమయోచితము కాని.

Timekeeper, *n. s.* a watch or clock that keeps good time సరిగ్గా కాలము తప్పకుండా తిరిగే గడియారము.

Timely, time'ly, *adj.* seasonable సమయోచితమైన. they gave him * notice వానికి తగుబాటి సావకాశము వుండేటట్టుగా తెలియచేసినారు. * assistance saved his life సమయానికి అదుకొన్నందున వాడి ప్రాణము తప్పినది. a * birth సంపూర్ణ గర్భముగా వుండి ప్రసవించడము.

Timeous, *adj.* this is timely, reasonable సమయోచితమైన, కాలానుగుణ్యమైన.

Timeously, *adv.* (a bad word for seasonably) సమయానికి, అదుమునకు.

Timepiece, *n. s.* an excellent watch దివ్యమైన గడియారము.

Timepleaser, *n. s.* one who complies with prevailing opinions whatever they be మా కాగంటే మా కాగ నేవాడు.

Timeserver, *n. s.* one who meanly complies with present power సమయోచితముగా నడిచేవాడు, ఇచ్చకాలమారి.

Timeserving, time'serv-ing, *n. s.* mean compliance with present power సమయోచితముగా నడవడము, ఇచ్చకాలమారితనము.

Timid, tim'id, *adj.* పిరికిదైన, భయస్థుడైన. she is not at all * దానికి జంకులేదు. * glances చకితేక్షణములు.

Timidity, ti-mid'i-ty, *n. s.* జంకు, పిరికితనము, సంకోచము.

Timorous, tim'or-us, *adj.* పిరికిగా వుండే, సంకోచపడే.

Timorously, *adv.* భయముగా, పిరికితనముగా, జంకుగా.

Timorousness, *n. s.* పిరికితనము.

Tin, tin, *n. s.* తగరము, సత్తు. articles made of * are called at Madras చీనాసామాను as యెట్లాగంటే. a * box చీనాపెట్టె. a * mug చీనాలోడు తపెల. a * dish చీనా రేకుతో చేసిన తట్ట. * plate చీనారేకు, కళాయి చేసిన యినపరేకు. a * of water జీనా లో ద్దపిలెడు నీళ్లు. a * of biscuits మిఠాయీల చీనా డబ్బి.

To Tin, tin, *v. a.* కళాయిచేసుట, సీసము పూసుట. he tinned the kettle ఆ తపెలెకు కళాయి పూసినాడు.

Tincal or Borax, *n. s.* వెలిగారము టంకణము.

Tincture, tingc'ture, *n. s.* colour or taste superadded by something మరివొక వస్తువు యొక్క సంసర్గముచేత కలిగిన వర్ణము, లేశ, రసము, రుచి, కషాయము, ద్రావకము. there is a * of malice in his letter వాని జాబులో కొంచెము ద్వేషరసము వున్నది. * of cloves లవంగ ద్రావకము, లవంగ కషాయము. * of pepper మిరియాల ద్రావకము, మిరియాల కషాయము.

To Tincture, tingc'ture, *v. a.* to imbue వర్ణమును వ్యాపింపచేసుట, రసమును వ్యాపింపచేసుట. this spite *d all his letters యీ చలము వాని జాబులలో నంతా వ్యాపించియున్నది, ప్రసరించి వున్నది.

Tinctured, *adj.* imbued వ్యాపించిన, ప్రసరించిన, ఎక్కిన. water * with saffron పసుపు వర్ణముగల నీళ్లు. remarks * with malice చలముయొక్క వాసనగల మాటలు, అనగా చలము అగుపడే మాటలు. the manners of the pupils were soon * by the discipline of the teachers ఉపాధ్యాయుల గుణములు పిల్లకాయలకు ప్రసరించినవి.

Tindal, *n. s.* (Indian word for a boatswain)

కంచేలు. అనగా పదవలవాండ్ల మేస్త్రి.

Tinder, tin'dẽr, *n. s.* చెకుముకి దూది. burnt cloth కాలి చెక్కు చెదరకుండా వుండేగుడ్డ. China paper is a mere * చీనాకాకితము యేమియును లేక వుల్లి పొరవలె వుండేటిది. the cloth was burnt to * ఆగుడ్డ కాలి గుడ్డ రీతిగానే వుండినది. the book was burnt to * ఆ పుస్తకము కాలిపోయినది.

Tinderbox, *n. s.* చెకిముకి దూదిబుర్ర.

To Tinge, tinge, *v. a.* to colour కొంచెము వర్ణమెక్కించుట. he *d the cloth red ఆ గుడ్డకు చెంగావి చేసినాడు. the dier *d the clothes blue బట్టలకు కొంచెము నీలి వేసినాడు.

Tinge, tinge, *n. s.* రవంతఛాయ, లేఛాయ, ఈషద్వర్ణము. these mangoes have a red * యీ మామిడిపండ్లు కొంచెము యెర్రగా వుంటవి. at night there was a * of red in the west రాత్రి పడమట కొంచెము యెర్రదాళువుగా వుండినది.

To Tingle, ting'gle, *v. n.* గల్లుగల్లుమనుట. దిమ్ముపట్టుట, జలదరించుట. I heard the bell * ఆ గంట గణగణమనగా విన్నాను. while his ears *ed with the sound of the thunder ఆ వురుము చేత వాని చెవులు దిమ్ముపట్టినప్పుడు. this news made ears * యీ మాటలు వాని చెవులలో శూలములై నాటినవి.

Tingling, *n. s.* గంగలమనే ధ్వని. జలదరించడము. కింకిణీ స్వనము. they heard the * of bells గంటలు గణగణమనగా విన్నారు. the * of the ears చెవుల దిమ్ము. the * of the skin వొళ్లు జలదరించడము, గగుర్పాటడము.

Tinker, ting'kẽr, *n. s.* తపిలె చెంబులు మాట్లు వేసే కంచరవాడు.

To Tinker, ting'kẽr, *v. a.* తపిల చెంబులకు మాట్లు వేయుట. a patch of metal in tinkering మాటు. అతుకు. to alter a letter or poem &c. వొక జాబునుగాని కావ్యమునుగాని దిద్దుట. Hannah Moe says "I needs must go a-tinkering the poem till I spoilt it" ఆ కావ్యమును యిటుఅటు దిద్ది చెరిపినాను.

Tinkering, *adj.* mean, pitiful, paltry, wretched నీచమైన, క్షుద్రమైన, ఓక్కుమాలిన, దిక్కుమాలిన.

Tinkering, *n. s.* మాటువేయడము, దిద్దడము.

To Tinkle, ting'kle, *v. n.* గంగలమనుట, గణగణమనుట.

Tinkle, ting'kle, *n. s.* or tinkling గణగణ, గణగణ, కింకిణము.

Tinman, tin'man, *n. s.* తగరపిరెలు చేసేవాడు, చీనాతపిలెలు చేసేవాడు చీనా రేకుల పని చేసేవాడు.

Tinning, *n. s.* సీసము పూయడము. by * the kettles he made them as good as new ఆ తపిలెలకు కళాయి పూసి కొత్తదిగా చేసినాడు.

Tinsel, tin'sel, *n. s.* కాకి బంగారు. this is mere * ఇది వట్టి పై బంగరు. in poetry పిచ్చి ఉత్ప్రేక్ష.

Tint, tint, *n. s.* వర్ణము, ఛాయ, రంగు. a reddish * చెంగావి, నీరుకావి. a changing blue * దూర్వవర్ణము. పిల్లిగుడ్డు వర్ణము. a bluish * ఆకాశవర్ణము. a dark * కప్పు, మేఘవర్ణము. a lighter * లేఛాయ.

Tiny, tīn'y, *adj.* little; small చిన్న, స్వల్పమైన. కొద్ది, రవంత, యిసుమంత. a * bird రవంత పిట్ట the muskito (that * wolf) preys on man at pleasure మిక్కిలి స్వల్పాకారము గల దోమ అనే తోడేలు మనుష్యులను పెరుక్కొని తింటున్నది.

Tip, tip, *n. s.* top; end; point కొన, మొన. చివర, అగ్రము. the * of the nose నాసాగ్రము. the * of the tongue కొననాలుక. the * of the ear కొనచెవి. the lower * of the ear చెవిమొదలు. deer's horns' *s జింకకొమ్ముల మొనలు. I have it at the * of my tongue ఆ మాట నోట్లో ఆడుతున్నది గాని చెప్పరానకు రాలేదు. a ferrule on a stick కర్రకువేసినపొన్ను.

To Tip, tip, *v. a.* కొనకువేసుట, కొనకు తగిలించుట. a staff tipped with iron ఇనప పొన్ను వేసిన కర్ర. he tipped the staff with silver ఆ కర్రకు వెండి పొన్ను వేసినాడు. she tipped the string with tin ఆ దారము కొనకు సీసము తగిలించినది.

Tippet, tip'pet, *n. s.* something worn about the neck మెడకు కట్టుకొనేటిది. మెడమీద కప్పుకొనే వస్త్రము, జాతిస్త్రీలు భుజముమీద వేసుకొనే వస్త్రము, సుప్రీంకోర్టు జడ్జీలు, లివప్పులు ధరించుకొనే వస్త్రము.

To Tipple, tip'ple, *v. n.* తాగుట, లొట్టతాగుట, కల్లుతాగుట. మధుపానముచేసుట.

Tippler, tip'plẽr, *n. s.* తాగుబోతు, కల్లుతాగేవాడు. సురాపాయి.

Tipsiness, *n. s.* పొక్కు, మత్తు, మయికము.

Tipstaff, tip'stăff, *n. s.* an officer బంట్రోతు.

Tipsy, tip'sy, *adj.* మత్తెక్కిన, తాగిమైకముగావుండే.

Tiptoe, tip'tōe, *n. s.* the end of the toe కాలివేలి మొన. to stand on * కాలికొనవేలిమీద నిలుచుట. to walk on * కాలికొనవేలిమీద నడుచుట. they were all on * with delight వారందరు వుల్లాసముగా యెదురు చూస్తూ వుండినారు.

Tirade, *n. s.* a discharge of guns చిటచిటలేచేవేట్లు, శరపరంపరలు. a * of abuse శరపరంపరలుగా తిట్టేతిట్లు.

Tire, tīre, *n. s.* (head dress) శిరోభూషణము, అవతంసము.

To Tire, tīre, *v. a.* to fatigue అలసటపెట్టుట, విసికించుట, డస్సేటట్టుచేసుట. this *d him soon ఇందువల్ల వానికి కొంచెములో అలుపుపుట్టినది.

To Tire, tīre, *v. n.* అలయుట, డస్సుట, విసుకుట, వేసారుట.

Tired, *adj.* డస్సిన, విసికిన, అలిసిన, వేసారిన. being * of this business యీ పనిమీద నాకు విసుకు పుట్టినది గనక.

Tireless, *adj.* విసకని.

Tiresome, tīre'sum, *adj.* wearisome; fatiguing విసుకుపుట్టించే, అలసటపుట్టించే, తొందరైన, సంకటమైన. a * task కికలాటపని. a * hussey తుంటగొడ్డు.

Tiresomeness, *n. s* act or quality of being tiresome ప్రాణమును విసికించే గుణము. from the * of the business అది ప్రాణము విసికే పని గనక.

Tirewoman, tīre'wŭm-an, *n. s.* a woman whose business is to make dresses for the head సైరంధ్రి, దొరసాని తలదువ్వి శృంగారించే పనికత్తె.

'Tis, (contraction of *it is*) 'Tis wrong తప్పిది, 'tis his అతనిది.

Tisan, *n.s.* కాగేనీళ్ళు, వేన్నీళ్ళు, గంజి, కషాయము, పానకము.

Tissue, tish'ūe, *n. s.* cloth interwoven with gold or silver, or figured with colours సారిగా, తగిడి, జరీబట్ట. It is a * of blunders ఇది వట్టి తప్పుల తడక.

Tissued, *adj.* చిత్రవిచిత్రమైన.

Tit, tit, *n. s.* a small horse చిన్న గుర్రము. a small bird చిన్నపిట్ట. * for tat సరికిసరి, యీడుకు యీడు, ప్రతికిప్రతి.

Titan, *n. s.* రాక్షసుడు.

Titania, *n. s.* తిలోత్తమ (Says Gilchrist) చిత్రరేఖ.

Titbit, tit'bit, *n. s.* nice food సుభోజ్యము. ఉత్తమ భోజ్యము, మంచిపదార్థము.

Tithe, tīthe, **Tithes,** *n. s.* దశమాంశము. పదో భాగము. దశబంధము. అనగా వాడివాడికి వుండే జంగమ సొత్తులలో గురువుకు యివ్వవలసిన పదో భాగము, కాపులు గురువుకు యిచ్చే సర్వాదాయ దశమ భాగము.

Tithing, tīth'ing, *n. s.* తుకిడి, తాలూకా.

Tithingman, tīth'ing-man, *n.s.* కరణమువంటి వొక విధమైన వుద్యోగస్థుడు.

Titillation, tit-il-lā'shon, *n. s.* tickling చక్కిలిగింత. the snuff caused a * in his nose పొడివల్ల వాడి ముక్కులో గురుగురుమని వుండినది.

Titlark, *n. s.* a bird చిన్న వొక పిట్ట పేరు.

Title, tī'tle, *n. s.* a name పేరు, నామము, ఆఖ్య. * of honour పట్టపుపేరు, కితాబు. what is the * of this book? యీ పుస్తకము పేరు యేమి. how do they write his *? వాడికి పై విలాసము యెట్లా వ్రాస్తారు. the king gave him this * రాజు వాడికి యీ పేరు యిచ్చినాడు. Hyder was his name, Bahadur was his * వాడికి పేరు హైదరు, బహదరు అనేది కితాబు, బిరుదు. to confer a * అధికార పత్రిక యిచ్చుట, పట్టము కట్టుట. a claim of right బాధ్యత, స్వతంత్రము. he has no * to the land ఆ నేలకు వాడికి బాధ్యత లేదు. an inscription పీఠిక.

Title-page, tī'tle-pāge, *n. s.* ముఖపత్రిక, పుస్తకము యొక్క నామాది సూచక ప్రథమపత్రిక. the * of this book is gone యీ గ్రంథముయొక్క పేరు మొదలైనవి తెలిసే మొదటి కాకితము పోయినది. at this time the Hindus do not use *s ఇప్పట్లో హిందువులు గ్రంథములకు నామాది సూచక ప్రథమ పత్రికలు పెట్టరిలేదు.

Titled, *adj.* పేరుగల.

Titmouse, tit'mouse, *n. s.* a small bird పికిలిపిట్ట, గిజిగాడువంటి వొక చిన్న పక్షి.

To Titter, tit'tĕr, *v. n.* to laugh with restraint ముసిముసి నవ్వులు నవ్వుట. See Giggle.

Titter, tit'tĕr, *n. s.* a restrained laugh ముసిముసి నవ్వులు.

Tittle, tit'tle, *n. s.* పొట్టు, స్వల్పగురుతు, రవంత

గురుకు. there was not a * of evidence సాక్ష్యము రవంతైనా లేదు. he performed it to a * తూచాతప్పక చేసినాడు, అరకొరలేకుండా నెర వేర్చినాడు. In Matt. V. 18. పొశామాత్రామింటు లేకళ్ళ. A†.

Tittle-tattle, tit'tle-tat-tle, *n. s.* idle talk పిచ్చి మద్దులు.

To Tittle-tattle, tit'tle-tat-tle, *v. n.* వదురుట, పిచ్చి మద్దులు పలుకుట.

Titular, tit'ú-lar, **Titulary,** *adj.* nominal పేరుకు మాత్రము గా వుండే. a * bishop పేరుకు బిషపుగా వుండేవాడు. he is the * baron పేరుకు మాత్రము జమీందారుడుగా వున్నాడు.

To, tŭ *or* tû, *preposition* కు. కి. he was kind to them వాండ్లయందు విశ్వాసముగా వుండినాడు. to me నాకు. I went to him వానివద్దికి పోతిని. a letter to his direction అతని పేరిటి జాబు. I wrote to him అతనికి వ్రాసినాను, అతని పేరిట వ్రాసినాను. he reported it to me నాకు తెలియ చేసినాడు. he represented it to them వారితో మనవి చేసినాడు. he prayed to God దేవుణ్ని గూర్చి ప్రార్థించినాడు. he put his signature to the account లెక్కలో చేవ్రాలు చేసినాడు. love to them వారి మీది ప్రేమ. he dedicated the poem to the king రాజుమీద అంకితము చేసి నాడు. at a quarter to twelve పావుగంట తక్కువ పన్నెండు గంటలకు. twenty minutes to four యిరువై నిమిషములు తక్కువ నాలుగు గంటలకు. don't speak to them వాండ్లతో మాట్లాడక. to the number of fifty యాభైదాకా. what did he say to the contrary? దానికి అడ్డము వాదేమి చెప్పినాడు. to the end కొనదాకా. he told these lies to my face నా యెదట యీ అబద్ధాలాడి నాడు. he was walking to and fro వాడు ముందుకు వెనక్కు తిరుగుతూ వుండినాడు. face to face ముఖాముఖిగా, ఎదురెదురుగా. to-day నేడు. to-morrow రేపు. to-night నేడు రాత్రి. according to your desire తమ ఆజ్ఞ చొప్పున. they beat him to death వాణ్ని చావ గొట్టినారు. he paid the money to the uttermost farthing గవ్వకుగవ్వ చెల్లించినాడు. he broke it to pieces ముక్కలు చేసినాడు.

To, tŭ *or* tû, (a particle prefixed to verbs; as to write, to go, to come) I went to visit him అతని దర్శనము నిమిత్తమై వెళ్ళినాను. he went there to sell it దాన్ని అమ్మడానికి అక్కడికి పోయి నాడు. there is no occasion to go there అక్కడికి పోవలసినది లేదు. they have nothing to do వాండ్లకు చేసేటందుకు యేమిలేదు. he told me to desire you to come to his house తన యింటికి రమ్మని నీతో చెప్పమన్నాడు. the box said to contain jewels నగలు వున్నదన్న పెట్టె. with a view to screening his roguery తన దొంగతని కమ్ముదల చేయవలెనని. he sunk to rise no more తిరిగీ లేవకుండా మునిగి పోయినాడు. am I not to light the torch? నేను దివిటీ వేయవద్దా.

Toad, tōd, *n. s.* గోదురు కప్ప, మండూకము. తిట్ల దములో గాడ్దు, పారంజూదా.

Toadeater, *n. s.* a mountebank's zany, who at his bidding, pretends to swallow toads; hence, a mean sycophant రోసుబడి.

Toadstool, tōd'stûl, *n. s.* కుక్క గొడుగు.

Toady, *n. s.* sycophant రోసుబడి.

Toadying, *adj.* రోసుబడియైన, క్షుద్రుడైన.

Toadyism, *n. s.* sycophancy రోసుబడితనము.

To Toast, tōst, *v. a.* నిప్పున వాడ్చుట, సెగచూపుట. he *ed the bread ఆ రొట్టెను నిప్పుమీద వేసి పొల్లించినాడు. they * the roots and then reduce them to powder వాండ్లు ఆ వేళ్ళను గ్రాహి చేశి పొడిచేస్తారు. to name when a health is drunk, they *ed her దానికి మంగళమవుగాక అని చెప్పి సారాయిను తాగినారు.

Toast, tōst, *n. s.* నిప్పున వాడ్చిన రొట్టె. * and water బొగ్గులాగు కాల్చిన రొట్టె నాన వేసిన నీళ్లు, దీన్ని రోగులకు యిస్తారు.

Tobacco, tō-bac'cō, *n. s.* పొగాకు. * cake గుడాకు.

Tobacconist, tō-bac'cō-nist, *n. s.* పొగాకు, పొడి, చుట్టలు మొదలైనవి అమ్మేవాడు.

Tocsin, *n. s.* [Cumming Apoc Sk. 70] An alarm bell: the ringing of a bell for the purpose of alarm (Webster) యేదైనా ఆపద సంభవించినప్పుడు అందరు భయపడి పరుగెత్తేటట్టు వాయించే గంట, గంటవాయించడమున్ను.

To-day, tŭ-dā', *s.* *n.* *adv.* నేడు.

To Toddle, *v. n.* నడుచుట, తప్పటడుగులు వేసుట, అది తుప్రదమూట. he *ed home again వాడు మళ్ళీ

యింటికి పోయినాడు. after they *d వాండ్లు వెళ్ళిన తర్వాత. I should like to come, and have a cottage in your park, toddle about &c (Johnson in Boswell, May. 1788.) యిటు అటు తిరుగుట.

Toddler, *n. s.* నడిచేవాడు. తప్పటడుగులు వేసేబిడ్డ. ఇది క్షుద్రమాట. Memoirs of Wilberforce, Vol. 5. 829.

Toddy, *n. s.* కల్లు, మద్యము, సారాయి. to draw * కల్లుగీచుట. a * drawer ఈండ్రవాడు. the toddy-bird గీతవాడు. (See proof in Encycl. Brit.)

Toe, tōe, కాలివేలు. the great * కాలి పెద్దవేలు, బొటనవ్రేలు. the little * కాలి చిటికెన వేలు. from top to * ఆపాదమస్తకము, నిలువెల్లా. * rings మట్లు, పిల్లాండ్లు, బొబ్బిలికాయలు.

Together, tŭ-geth'ĕr, or **Togetherwith,** *adv.* కూడా, సహితముగా, సమేతముగా, ఒకగా. they went * వాండ్లు ఒకగా పోయినారు. to pound * కలియనూరుట. to tie * ఒంటుగట్టుట. this boy gave him more trouble than all the rest * కడమ అందరి తొందర నొకయెత్తు వీడి తొందర నొక యెత్తుగా వుండినది.

To Toil, tŏil, *v. n.* శ్రమపడుట, కష్టపడుట, పాటుపడుట.

Toil, tŏil, *n. s.* శ్రమ, కష్టము, తొందర, పాటు, గాసి. one who lives by * కష్టము చేసుకొని బ్రతికేవాడు. *s or nets వల, వాగుర. or trap బోను.

Toilĕt, tŏil'et, *n. s.* a dressing-table బట్టలు తొడుక్కొనే బల్ల. the * of the mouth (a French phrase) ముఖప్రక్షాళనము. the duties of the * బట్టలు తొడుక్కొనడము, శృంగారించుకోవడము.

Toilsome, tŏil'sum, *adj.* laborious శ్రమమైన, కష్టమైన, తొందరైన.

Token, tōkn, *n. s.* a sign గురుతు, ఆనవాలు, చిహ్నము. by this * this boy will certainly die యీ గురుతువల్ల ఆ పిల్లకాయ సిద్ధముగా చస్తాడు. a piece of money current by sufferance, not coined by authority; this was formerly of very small value; but in modern times, for the convenience of change, it is of higher value. సాధారణముగా వర్తకులు ముద్రలైన వాండ్లు నొక రూపాయికి మారేటట్టుగా యిచ్చే నోటువంటి నొక వస్తువు, ఇప్పట్లో యీ వాడుక లేదు.

Tolah, *n. s.* (the weight of one rupee) రూపాయియెత్తు.

Told, tōld, *past tense* of the verb To Tell చెప్పబడ్డ. these stories are * in the Bharata యీ కథలు భారతములో చెప్పబడి యున్నవి. I was * by him వాడు నాతో చెప్పినాడు. I am told that he went there వాడు అక్కడికి పోయినాడట

Toledo, *n. s.* ఇది నొక పూరి పేరు, యీ పూరిలో చేసే ఖడ్గములు మహాశ్రేష్ఠమైనవి గనక. a *, అనగా ఖడ్గము.

Tolerable, tol'ĕr-able, *adj.* that may be endured or borne తాళగూడిన, సహ్యమైన, పడగూడిన. not excellent పరిపాటిగా వుండే, మధ్యస్థమైన, సామాన్యముగా వుండే. this is a * horse యీ గుర్రము కొంచెము వాసి. his hand-writing is * వాడి చేవ్రాలు అంత చెడ్డది కాదు. he is in * health వాడికి వొళ్ళు కొంచెము వాసి. there is a * supply of water నీళ్ళు చాలీచాలములుగా వున్నవి.

Tolerably, tol'ĕr-ab-ly, *adv.* మట్టుగా, ఒబ్బుగా, కొద్దిగా, పరిపాటిగా. he is * skilful వాడు అయినమట్టుకు గట్టివాడు. this old fort is * complete యీ పాతకోట అంత శిథిలమైనది కాదు, అంత ఒబ్బుగా వుండలేదు. this house is * large యీ యిల్లు అంత పెద్దది కాదు. she is * fat అది అంత చిక్కి వుండలేదు, అది అంత లావాటిది కాదు. he is but * skilled in Sanscrit వానికి సంస్కృతములో పాండిత్యముమట్టు, వానికి సంస్కృతము వచ్చీరానట్టుగా వున్నది.

Tolerance, tol'ĕr-ance. *n. s.* act of enduring అన్యమత ద్వేషము లేమి, సహిష్ణుత, సహనము, శాంతము, వోర్పు, క్షమ.

Tolerant, *adj.* enduring, indulgent పరమతద్వేషము లేని, అన్య మత ద్వేషములేని, సహిష్ణువైన, వోర్పుగల, శాంతమైన, సహించే, తాళే. the Musulmans were not * the English are * తురకలకు పరమత ద్వేషము కలదు. ఇంగ్లీషు వారికి పర మత ద్వేషము లేదు.

To Tolerate, tol'ĕr-āte, *v. a.* సహించుట, తాళుట, పడుట. the Musulmans would not * any

other religion తురకలకు వేరే మతమంటే గిట్టదు. they will not * the sight వాండ్లు దీన్ని చూచి తాళలేరు, సహించరు. Will the British Government * infanticide? బ్రిటీషు గౌనరుమెంటు వారు శిశుహత్యను సహింతురా. killing children is not *d in the country యీ దేశములో శిశుహత్యను సహించరు. customs which are not *d among them వాండ్లకు నిషేధమైన నడవడికలు. In Madras all religions are *d చెన్నపట్టణములో యేమతమునకున్ను అడ్డము చెప్పేవాండ్లు లేరు.

Toleration, tol-ěr-ā'shon, *n. s.* సహనము, ఓరిమి, ఓర్పు, మతద్వేషము లేమి. he showed no * క్రూరుడై ప్రవర్తించినాడు. "Error in religion is the very ground and subject of * " మత విషయమందు వచ్చే పొరబాటే మతద్వేషము లేమికి కారణముగానున్ను విషయముగానున్ను, వున్నది అనగా మతవిషయమందు పొరబాటువస్తే కాకుం వడమే మతద్వేషము లేమి అవుతున్నది. (Dr. Shipley in House of Lords 1776.)

Toll, tōll, *n. s.* an excise of goods; సుంకము, సాపీలు, తీరువ. a seizure of some part, for permission of the rest రుసుము, తరుగు. a * station or * gate సుంకపుచావడి. a particular sounding of a bell వొకవిధమైన గంటానాదము, ధ్వని.

To Toll, tōll, *v. n.* గంట వాయించుట.

Tollbooth, tōll'bûth, **Tolbooth**, *n. s.* a place where goods are weighed to ascertain the duties సుంకము నిర్ణయించేటందుకై సరుకులు తూచే చావడి.

Tollgatherer, *n. s.* the officer that takes toll సుంకము తీసే ఒంట్రోతు.

Tomahawk, tom'a-hăk, *n. s.* (an Indian hatchet) గండ్రగొడ్డలి.

Toman, *n. s.* a coin worth ten rupees, used in Persia పది రూపాయలకు మారే పెరిషియా దేశపు వొక నాణెము.

Tomato, *n. s.* a plant and its fruit, it is sometimes called the Loveapple సీమబుడ్డ బూసర కాయ, మొలకాకాయ. దీన్ని కర్పూరపు వంకాయ అనిన్ని సీమతక్కాళి అనిన్ని అంటారు.

Tomb, tûm, *n. s.* గోరి, సమాధి, ప్రేతగృహము.

Tomboy, tom'bŏy, *n. s.* a wild coarse girl మోటది, తుంటరిదన్నది, దుర్మార్గురాలు.

Tombstone, tûm'stōne, *n. s.* సమాధిమీద పాతిన రాయి.

Tomcat, *n. s.* గండుపిల్లి.

Tome, tōme, *n. s.* one volume of a book ఒక గ్రంథములో వొకసంపుటము, పుస్తకము, గ్రంథము.

Tomfool, *n. s.* హాస్యగాడు.

Tomfoolery, *n. s.* హాస్యము. this is mere * ఇది వట్టి వెర్రి, పిచ్చితనము. by this piece of * he quarrelled with his father యీ వెర్రి వనిచేత తండ్రికి వాడికి కాకపోయినది. the tomfooleries of the Moharram అల్లావండుగలో చేసే కోణంగి చేష్టలు.

To-morrow, tŭ-mor'rō, *adv.* రేపు the day after * యెల్లుండి.

Tomtit, tom'tit, *n. s.* a small bird పిచ్చికవంటి వొక చిన్నపిట్ట.

Tomtom, *n. s.* (an Indian word for a drum) తుడుము, తప్పెట మేళము.

Ton, tun, *n. s.* the weight of 2240 pounds ౨౨౪౦ రాతులయెత్తు. a ship of six hundred *s ఆర్నూరు టన్నుల బరువు మోసేవాడ. the prevailing fashion వాడిక, వాడి, వరవత, వాడకీకము. people of the * వరసులు.

Tone, tōne, *n. s.* note; sound స్వరము, నాదము, ధ్వని, స్వనము. manner రీతి, క్రమము. then they changed their * వేరేభావముగా మాట్లాడినారు, విరసముగా మాట్లాడినారు. his stomach has lost it's * వానికి ఆకలి మందగించి వున్నది. the medicine restored the * of the stomach యీ మందు చేత యెప్పటివలె ఆకలి పుట్టినది.

Toned, *adj.* స్వనముగల, ధ్వనిగల. deep * గంభీర రవముగల. high * or noble ఘనమైన.

Tongs, tongz, *n. s.* పటకారు, నిరుకారు, గ్రావణము.

Tongue, tung, *n. s.* నాలుక, జిహ్వ. the * of a bell గంటనాలికె. he held his * వోరుమూశాడు, వొకటి చెప్పలేదు. hold your * నోరు ముయ్యి. to give * నోరు చేసుకొనుట, నిండా అరుచుట, నిండా కూసుట. a trip of the * నాతప్పు. a language భాష. speech మాట. mother * స్వభాష. a foreign * అన్యభాష. double tongued ద్విజిహ్వుడైన, కొంతసేపు యిట్లా కొంతసేపు అట్లా మాట్లాడే, నిలకడలేని, కపటమైన. smooth ton-

gued కపటమైన.

Tonguetied, tung'tīd, *adj.* అడుగున అంటుకొన్న కొనసాలుకగల, అట్లా అంటుకొన్నదాన్ని కోసి వేస్తే బాగా మాట్లాడుతారు.

Tonic, ton'ic, or stomachic, *n. s.* అజీర్ణమును కొట్టేమందు, ఆకలిపుట్టించేమందు.

To-night, *adv* నేటిరాత్రి.

Tonjon, *n. s.* a kind of litter borne by men సాలకీ.

Tonnage, tun'nāge, *n. s.* the weight of goods carried in a ship వాడసరుకు యొక్క బరువు. వొకవాడ పట్టేబరువు. ఎక్కించే సరుకుకు యిచ్చే వాడ కూలి, కేవు. a duty payable on goods per ton సుంకము, పాసీలు, టన్నుల యెత్తుమీద వాడ సరుకులకు తీసేసుంకము. vessels of small * కొద్ది వాడలు.

Tonsil, Tonsils, ton'sils, *n. s.* (or almonds) are two round glands, placed on the sides of the basis of the tongue, under the common membranes of the fauces జిహ్వా మూలమందు వుండే వొకవిధమైన రెండు మాంస గ్రంథులు.

Tonsor, ton'sor, *n s.* a barber మంగలివాడు. (ఇది యొగతాళిగా చెప్పే లాటిన్ శబ్దము.)

Tonsure, ton'shūre, *n. s.* చూడా ముండనము, నెత్తి గొరిగించుకోవడము, ఇది కాతోలిక్కు పాదిరీల ఆచారము. he assumed the * పాదిరి యైనాడు. a tonsured monk నడినెత్తి గొరుక్కొన్న కాతోలిక్కు సన్యాసి.

Too, tū, *adv.* కూడా, సహితము, నిండా, అధికముగా, అతి, బహు, విస్తారముగా. he * went వాడున్ను పోయినాడు. he is * small to play with them వాండ్లతో ఆట్లాడేటందుకు వీడికి యీడు చాలదు. he is * wise a man to say so అంత బుద్ధిమంతుడు యిట్లా అనునా. the child is * young to learn figures లెక్కలు నేర్చుకొనేటందుకు యీ బిడ్డకు యీడుతేదు. we are * poor to buy it అది యెక్కడ మన మెక్కడ, దాన్ని మనము కొనలేము. you are * good to them నీవు అంత దయ చేయరాదు. it is * little అది నిండా కొంచెముగా వున్నది. he eats * much వాడు అమితముగా తింటాడు, అతిభోజనము చేస్తాడు. he sleeps * much అంతనిద్ర వాడికి మంచిదికాదు. he speaks with * much confidence వాడు అతి ధైర్యముతో మాట్లాడుతాడు. వాడు యింత సాహసముగా మాట్లాడరాదు. he came * late to see the play ఆట మించిపోయిన తర్వాత వచ్చినాడు. it is * late సమయము మించిపోయినది. he went away * soon to finish this యిది ముగితేంతలో పోయినాడు, యిది ముగియకమునుపే పోయినాడు. he died * soon to get the money ఆ రూకలు వచ్చేంతలో చచ్చినాడు. it is * soon యింకా సమయము కాలేదు, యింకా సావకాశమున్నది. * soon he died వాడికి అకాలమరణము సంభవించినది.

Took, tûk, *past tense* of the verb To Take, he * his dinner భోజనము చేసినాడు. he * leave సెలవు తీసుకొన్నాడు. See to Take.

Tool, tûl, *n. s.* an instrument ఆయుధము. కొరముట్టు. carpenter's *s వడ్లవాని ఆయుధములు. he is a mere * of the lawyers వీడు లాయరుల బంటు, లాయరుల భృత్యుడు. am I a * of his నేను వాడు యెట్లా చెప్పితే అట్లా ఆడేవాడనా?

Toon, *n. s* (an Indian timber tree) దూలములకు వుపయోగమయ్యే వొకచెట్టు. Haughton says నందివృక్షము which SC. says is వటము.

Tooth, tûth, *n. s.* పల్లు, రదనము, దంతము. plu. Teeth పండ్లు. eye teeth కోరలు. the double teeth or jaw teeth దవడపండ్లు, పక్కపండ్లు. the first teeth or milk teeth పాలపండ్లు. to speak between the teeth నోరు బాగా తెరవకుండా పండ్ల సందున కనిపిసుమని మాట్లాడుట. he is one who would steal the very teeth out of your head యెటువంటి వాణ్నైన్ని నిమిషములో తన వలలో వేసుకొనేవాడు can't you keep your tongue between your teeth? నోరు మూసుకొని వూరికె వుండలేవా. the teeth of a saw రంపము యొక్క పండ్లు. teeth of a key బీగము చెవి యొక్క కక్కులు. teeth af a wheel in a watch &c. గడియారము మొదలైన వాటిలో వుండే చక్రముమీది నొక్కులు, కక్కులు, పండ్లు. he did his teeth వాడు గోముఖ వ్యాఘ్రముగా వున్నాడు. at last he shewed his * తుదకు తన నిజస్వరూపమును బైటపెట్టినాడు. they flung this story in his teeth యీ సంగతి వాని ముఖము ముందర తాకనాడినారు. I had the rain in my teeth the whole way దోవకడాకు నాకు యెదురు వానే కొట్టినది. they cast this business in his teeth

యీ పనిని గురించి వాణ్ని చెప్పినారు. యెత్తి పొడిచినారు. in the teeth of విరుద్ధముగా, అడ్డముగా, యెదురుగా. in the teeth of the wind గాలికి యెదురుగా. in the teeth of the law శాస్త్ర విరుద్ధముగా. he gave them the lie in their teeth మీరు చెప్పినది అబద్ధమని వాండ్ల ముఖము ముందర అన్నాడు. he paid it in spite of his teeth యెంత మనసు లేకపోయిన తుదకు చెల్లించినాడు. he sold the house in spite of his teeth వానికి యెంత మనసు లేకపోయినా తుదకు ఆ యిల్లు అమ్మినాడు. they fell upon him * and nail సర్వప్రయత్నముతో వాడిమీద పడ్డారు. he tried * and nail to find out the secret ఆ మర్మమును కనుక్కోవలెనని తన హారణకరణశక్తి చూచినాడు. he was armed to the teeth సర్వాయుధ సన్నద్ధుడైనాడు. she had a sweet * for this ఆమె మనసు దానిమీద పారినది, ఆ పెకు దానిమీద మనసు పోయినది.

Toothache, tûth'āc, *n. s.* పండ్లనొప్పి.

Toothdrawer, *n. s.* a dentist దంత వైద్యుడు.

Toothed, *adj.* పండ్లుగల.

Toothless, tûth'less, *adj.* బొక్కియైన, బోసిగావుండే. a * mouth బొక్కినోరు.

Toothpick, *n. s.* పల్లుకుట్టుకొనే పుల్ల. a * case డబ్బి, బరిణె.

Toothsome, tûth'sum, *adj.* pleasing to the taste మధురమైన, మాధుర్యమైన.

Top, top, *n. s.* the highest part of any thing కొన, శిఖరము. the * of the tree వృక్షాగ్రము, చెట్టుయొక్క కొన. the * of the box పెట్టెమూత. the * of the head నడినెత్తి, మాడు, మాడు పట్టు. the * of a hill పర్వత శిఖరము. the * of a bed మంచముమీది పందిలి. the * of a carriage బండి యొక్క పయిమూత. the * of a native palan. queen పల్లాగము. the * of a roof ఇంటి కొప్పు. the * stone మీది రాయి. they filled it to the * దాన్ని పై దాకా నిండించినారు. she looked at him from * to toe వాణ్ని యెగాదిగా చూచినది. they talked at the * of their voice పెద్ద గొంతు యెత్తి మాట్లాడినారు. on the * మీద, పైన. a toy బొంగరము.

Topaz, tō'paz, *n. s.* a precious stone గోమేధికము, పీతాశ్మ, పుష్యరాగము.

To Tope, tōpe, *v. n.* to drink, or to become drunk తాగుట, తాగుబోతవుట.

Toper, tōp'ĕr, *n. s.* a drinker తాగుబోతు.

Topful, top'fŭl, *adv.* నిండా.

Topgallant, top-gal'lant, *n. s.* వాడ స్తంభమునకు కట్టే మూడోచాప, వాడ స్తంభమునకు కట్టే మొదటిది రెండోదిగాక మూడోచాప. the * mast వాడ స్తంభముయొక్క మూడోఅతుకు. the mainmast మొదటి స్తంభము, అడుగు స్తంభము. the top mast రెండో స్తంభము, మొదటిదానికి పై స్తంభము, పై అతుకు. the * mast మూడో స్తంభము, మూడో అతుకు.

Top-heavy, top-hev'y, *adj.* having the upper part too weighty for the lower అడుగు దానికంటె పైది బరువుగా వుండే, తల బరువుగా వుండే. the cart is * it will topple over యీ బండికి కొనబరువు అధికముగా వున్నది గనక దొర్లిపోను.

Tophet, tō'fet, *n. s.* place of burning శ్మశానము, శిశుదహన పీఠము. hell నరకము.

Topic, top'ic, *n. s.* సంగతి, విషయము, కార్యము, ప్రమేయము. they spoke on this * for a long time యీ విషయమును గురించి నిండా సేపు మాట్లాడినారు. he entered on this * యీ సంగతిని ప్రస్తావము చేసినాడు. he changed the * వేరే ప్రస్తావము యెత్తినాడు. this became the * యీ ప్రస్తావము వచ్చినది. this became the general * అందరు యిదే సంగతి మాట్లాడినారు.

Topical, top'ic-al, *adj.* In surgical cant, local, not all over the body స్థానికమైన, ఒక ప్రదేశ సంబంధమైన. a * disease వొక అంగమందు వ్యాపించియుండే రోగము, దేహములో వొక ప్రదేశమందువుండే రోగము. * applications అయా చోటపెట్టే కట్టనముందు. by means of * friction తదంగ మర్దనముచేత, యెక్కడ నొప్పో అక్కడ రాచడముచేత.

Topically, *adv.* with application to some particular part యెక్కడ నొప్పో అక్కడ, యెక్కడ రోగమో అక్కడ, ఆయా అవయవమందు.

Topknot, top'not, *n. s.* శిఖ, కొప్పు.

Topmast, *n. s.* వాడ స్తంభములో రెండో అతుకు; వాడ స్తంభములో అడుగు స్తంభము. the main mast అనబడుతున్నది, దానికిపైది the * అనబడుతున్నది.

Topmost, top'mōst, *adj.* the highest అన్నిటికంటె

పై గావుండే, మీదుగావుండే.

Topographer, *n.s.* స్థలవర్ణనచేసేవాడు, ఆయా దేశము లను వర్ణించేవాడు.

Topography, tö-pög'ra-fé, *n. s.* దేశ॰ దేశముల యొక్క వివరణము స్థలవర్ణనము, ప్రదేశ వృత్తాంతము.

Topped, *adj.* కొనగల, శిఖరముగల.

Topping, top'ping, *adj.* fine; noble ఘనమైన, దొడ్డ (ఇప్పుడు యిది నీచ శబ్దమై పోయినది.)

To Topple, top'ple, *v. n.* దొల్లుట, జారిపడుట, పొల్లుట.

Topsail, top'sāl, *n. s.* రెండోచాప, వాడ స్తంభము నకు కట్టే రెండోచాప.

Top sawyer, *n. s.* కోయడములో రంపమును పైకి యీడ్చేవాడు వీడు మానులు కోసేపనిలో నిండా తెలివిగలవాడుగా వుంటాడు గనక దీన్ని పట్టి, వ్యక్తుడు, నిపుణుడు, గట్టివాడు మేస్త్రీ అనే అర్థము వచ్చున్నది.

Topsyturvy, top-sy-tur'vy, *adv.* తలకిందులుగా, అకటవికటముగా.

Torch, tŏrch, *n. s.* దివిటీ, కాగడా, పంజు.

Torch-bearer, *n. s.* దివిటీవాడు.

Torchlight, *n. s.* దివిటీ వెలుతురు. this was performed by * ఇది దివిటీ వెలుతురులో జరిగినది.

Tore, *past tense* of the verb To Tear, he * the letter up ఆ కాకితాన్ని చించి వేసినాడు.

To Torment, tor-ment', *v. a.* to put to pain బాధించుట, వేధించుట, ఆయాసపెట్టుట, నొప్పించుట. why should you * yourself about it? దానికి యెందుకు బాధపడుతావు.

Torment, tŏr'ment, *n. s.* pain, torture బాధ, హింస, వేధ, ఉపద్రవము.

Tormented, *adj.* ఉపద్రవించబడ్డ, బాధించబడ్డ, వేధించబడ్డ.

Tormenting, *adj.* వేధించే, బాధించే నొప్పించే, ఆయాసపెట్టే.

Tormentor, tor-ment'or, *n. s.* బాధపెట్టేవాడు, వేధించేవాడు, నొప్పించేవాడు.

Torn, tōrn, *past participle* of the verb to Tear చించిన, చినిగిన. a * garment చినిగినగుడ్డ.

Tornado, tor-nā'dō, *n. s.* గాలివాన, గాలిదుమారు, ప్రచండమారుతము.

Torpedo, tor-pē'dō, *n. s.* a fish that benumbs the hand by touch తాకితే చేతులకు తిమురుపట్టే వొకచేప. యీ చేపను తాకితే చేతులు మొద్దై పోతవి.

Torpid, tŏr'pid, *adj.* numbed; not active, dull తిమురుబట్టిన, స్తబ్ధమైన, మందమైన. he is so * nothing can wake him వాడికి అంత మబ్బుగా వున్నందున దేనికిన్ని వాడికి మెలుకువ రాలేదు. the leg is * కాలు తిమురుగా వున్నది.

Torpidity, Torpor, tŏr'por, *n. s.* numbness, dullness తిమురు, మాంద్యము, స్తబ్ధత, మబ్బు.

Torrent, tor'rent, *n. s* ప్రవాహము, వరద. a * of rain జడివాన. the rain fell in *s కుంభ వర్షముగా కురిసినది. to weep in *s కన్నీరు మున్నీరుగా యేడ్చుట. a * of abuse శరపరంపరగలుగా తిట్టిన తిట్లు లక్షతిట్లు. the blood flowed in *s నెత్తురు వెల్లువలై నది.

Torrid, tor'rid, *adj.* burning; violently hot ఉష్ణమైన, నిండా యెండగల. * heat మహత్తైన యెండ, చిర్రెండ, తీక్ష్ణమైనయెండ. * zone అధిక యెండగల భూమి.

Torso, *n. s.* తల కాళ్ళు మొదలైనవి లేక భిన్నముగా వుండే విగ్రహము.

Tortoise, tŏr'tise, *n. s.* తాబేలు, కచ్ఛపము, కూర్మము. a land * దానరి తాబేలు.

Tortoiseshell, *n s.* తాబేటి పెంకు. దీన్ని కచ్చుకడా అనిన్ని అంటారు.

A Tortoiseshell cat, *n. s.* తాబేటి పెంకు వర్ణముగల పిల్లి.

Tortuosity, tor-tū-os'i-ty, *n. s.* crookedness వంకర, మెలిక.

Tortuous, tŏr'tū-us, *adj.* twisted; winding వంకరగా వుండే. మెలికగా వుండే. mischievous కుటిలమైన.

Torture, tŏr'tūre, *n.s.* బాధ, హింస, వ్యథ, యాతన.

To Torture, tŏr'tūre, *v. a.* బాధపెట్టుట, హింసించుట he *d out a meaning అట్లాయిట్లా వొక అర్థము వెళ్ళదీసినాడు.

Torturing, *adj.* బాధించే, హింసపెట్టే, ఉపద్రవించే.

Tory, tō'ry, *n. s.* one who adheres to the ancient constitution of the state and the apostolical hierarchy of the Church of England: opposed to a whig. An advocate for royal power రాజపక్షపాతి పెద్దలదారే సరి అనేవాడు, పూర్వ సంప్రదాయము తప్పరాదనేవాడు. కొత్తవాటికి

తప్పరాదు పోత కాలవ పూర్వ కాదనేవాడు.

To Toss, toss, *v.a.* to throw with the hand వేసుట, యెగరవేసుట, యెగరగొట్టుట. to throw with violence రువ్వుట. to agitate అల్లరి చేసుట, కళ వెళ పెట్టుట. to * away చిమ్మివేసుట, పారవేసుట, తోశివేసుట. to * up కెరుగుట. to * about కుదిలించుట. she *ed up her head తల యెగర వేసినది.

To Toss, toss, *v. n.* to be in violent commotion అల్లాడుట, డోలాయమానముగా వుండుట. he *ed about all night రాత్రి అంతా పొర్లి గింతలు పెట్టుతూ వుండినాడు. the ship *ed about for a week ఆ వాడ వారం దినాలు యిటు అటుపొల్లుతూ వుండినది. they *ed up for the horse తలంపుదే వక్క పడితే ఆ గుర్రము వాడి అట్లా పడకపోతే ఆ గుర్రము నీదని ఆ రూపాయి యెగర వేసినారు. It it a mere * up అది యెటు అవునో తెలియదు.

A Toss, toss, *n. s.* the act of tossing ఎగరవేయడము, రువ్వడము, పైకితట్టడము.

Tossed, or Tost, *adj.* వేయబడ్డ, యెగరవేయబడ్డ, రువ్వబడ్డ. * about కలగూరగంపగావుండే. tempest tost గాలిచే కొట్టుకపోయిన.

Tosspot, toss'pot, *n. s.* తాగుబోతు.

Total, tō'tal, *adj.* యావత్తు, సమస్తమైన, శుద్ధ, కటిక. the * expense మొత్తవ్రయము. the sum * మొత్తము, వెరసి. * darkness నిండా చీకటి, శుద్ధ చీకటి. * eclipse పూర్ణగ్రహణము. * blindness వట్టిగుడ్డితనము.

Total, tō'tal, *n. s.* అంతు, మొత్తము, వెరసి. grand * పొట్టువెరసి.

Totally, tō'tal-ly, *adv.* శుద్ధముగా, తోత్తిగా, వద పారముగా, వహారముగా, వెరియా. this is * wrong యిది అంతా తప్పు. these are * different తోత్తిగా యిది వేరు అది వేరు. it is * insufficient యిది యెంత మాత్రము చాలదు.

In Toto, *adv.* that is, totally శుద్ధముగా.

To Totter, tot'tĕr, *v.n.* గెంటునలాడుట, అల్లాడుట, కదులుట. a child that *s along తప్పటడుగులు పెట్టుతూ వచ్చే బిడ్డ. this table *s యీ మేజా కదులుతున్నది. when health *s పొళ్ళు బబ్బుగా వుండేటప్పుడు, అస్థిరముగా వుండేటప్పుడు.

Tottering, *adj.* కదిలే, గెంటునలాడే, అల్లాడే, నిలకడ లేకుండా వుండే. his health is in a * state వాడి పొళ్ళు పొక విధముగా వుండలేదు.

Tottering, *n. s.* గెంటునలాడడము.

Toty, *n. s.* (an Indian word for a scavenger) పెరటివాడు.

Toucan, *n. s.* a bird రెండుముక్కులపిట్ట.

To Touch, tuch, *v. a.* తాకుట, ముట్టుట, అంటుట, స్పర్శించుట, ముట్టుకొనుట. the borders of Madras * here those of Nagapoor చెన్నపట్టణపు రాజ్యముయొక్క పొలిమేరానున్ను నాగపూరు దేశముయొక్క పొలిమేరానున్ను యిక్కడ కలుస్తున్నది. his land does not * mine వాడినేలా నా నేలా కలియలేదు, చేరివుండలేదు. It is so hard that a file will not * it యిది నిండా గట్టియైన వస్తువు గనక అకురాయికూడా పట్టదు, అకురాయికి కూడా తెగదు. to try as gold with a stone ఒరయుట. to * a harp వీణె మీటుట, వీణె వాయించుట. this *ed his heart యిది వాడి మనసున తాకినది. it *ed his conscience యిది వాడి మనసుకే వుండుగా వుండినది. this will * his life యిందువల్ల వాడి ప్రాణానికి వచ్చును. to * up (finish) చక్కపెట్టుట, సాగుచేసుట, తీర్చుట. he *ed up the carriage ఆ బండిని చక్కపెట్టినాడు, సాగుచేసినాడు. * me not నన్ను తాకబోకు, నన్ను అంటవద్దు.

To Touch, tuch, *v. n.* to be in contact అంటుకొని వుండుట, పట్టుకొనివుండుట, చేరివుండుట, కలిసి వుండుట. our houses * వాడి యిల్లు నా యిల్లు పొకటితో పొకటి కలిసినట్టు వున్నది. In coming to Madras the ship *ed at Vizagapatam పట్నానికి రావడములో వాడ విశాఖపట్టణపు రేవులో కొంచెము నిలిచినది. before the ships *ed వాడ మీద వాడ తాకక మునుపు. he *ed on the subject ఆ సంగతిని మాచనగా చెప్పినాడు.

Touch, tuch, *n. s.* స్పర్శ, తాకు. the act of touching తాకడము, ముట్టడము, అంటడము. soft to the * చేతికి మెత్తగా వుండే. he tried the gold by * ఆ బంగారును ఒరసి చూచినాడు. * of gold వన్నె. gold of five *es అయిదువన్నె బంగారు. he put the last *es to the statue ఆ విగ్రహానికి జీవరేఖలు తీర్చినాడు. before he put the last *es to this picture యీ పటానికి జీవరేఖలు కట్టక మునుపే. at a single * he broke the glass పొకమాటు తాకడముతో ఆ చిప్పను పగలగొట్టి

వాడు he has a * of insanity వాడికి రవంత వెఱ్ఱి పట్టివున్నది. వాడికి కొంచెము వెఱ్ఱికళ లున్నవి. a * of nature ఈషద్వ్యాంఛ, రవంత ఆశ.

Touched, *adj.* తాకిన, అంటిన, స్పర్శించిన. * with sorrow దుఃఖపడే.

Touch-hole, tuch'hōle, *n.s.* తుపాకి చెవి, పిరంగి చెవి.

Touchiness, *n. s.* peevishness ముంగోపము, చిరచిర, మండిపడడము, ముసురు మూతితనము.

Touching, *prep* regarding, concerning గురించి. * that matter ఆ సంగతిని గురించి. * his having said this అతడు దీన్ని చెప్పిన దాన్ని గురించి.

Touching, *adj.* affecting; moving వ్యసనకరమైన. a * story వ్యసనకరమైనకథ. యేడ్పువచ్చేకథ.

Touching, *n. s.* తగలడము, తాకడము. to prevent their * వొకటిమీద వొకటి తగలకుండా వుండడము నకై.

Touchingly, *adv.* movingly వ్యసనకరముగా. he spoke very * regarding their misery వాండ్ల కడగండ్లను చెప్పడములో గుండెలు అవిశిపోయినవి.

Touchstone, tuch'stōne, *n. s.* ఒరగల్లు, కషదో పలము. this grammar is the * of their learning యీ వ్యాకరణమువల్ల వాండ్ల విద్యాప్రౌఢిమ తెలుసున్నది.

Touchwood, tuch'wŭd, *n. s.* చెకుముకిదూదివలె చూపిస్తే రగులుకొనే కొయ్య, పుచ్చిపట్టినకొయ్య. the tree is mere * ఆ చెట్టు కొత్తిగా పుచ్చిపట్టి చెడిపోయినది.

Touchy, tuch'y, *adj.* easily hurt, peevish, irritable ముంగోపియైన, మండిపడే, రవంతలో రేగే. why should you be so *? తానునకు కూనకు యెందుకు రేగుతావు.

Tough, tuf, *adj.* దృఢమైన, శక్తిగల, బిఱ్ఱుగావుండే, కష్టమైన. a * bow వంచితే వంగని ధనుస్సు. copper is more * than lead సీసానికంటె రాగి గట్టి. steel is more * than iron ఇనుము కంటె వుక్కు గట్టి. the bambu is * వెదురును వంచితే కొంచెములో వంగదు. a * job కష్టమైనపని. a * word కఠినమైన శబ్దము. the stone was so * that he could not break it ఆ రాయి నిండా గట్టిది గనక వాడు పగలగొట్టలేక పోయినాడు. she is very *; she won't die this twenty years దానిది గట్టి శరీరము యిరువై యేండ్లకు అది చావదు.

To Toughen, tufn, *v. a.* గట్టిపరచుట. they * the skins by soaking them నానపెట్టడముచేత తోలుకు బిరుసును కలగచేస్తారు.

Toughness, *n. s* బిఱ్ఱు, బిరుసు. from the * of the bambu వెదురుకఱ్ఱ కొంచెములో వంగదు గనక.

Toupet, or Toupee, tŭ-pē', *n. s.* అందానికి అంటించుకొనే వెంట్రుకలు (యీ వాడుక యిప్పట్లో లేదు.)

Tour, tûr, *n. s.* ramble సంచారము, తిరగడము, పరిభ్రమణము, ప్రయాణము. to make a * వేడుకగా అట్లా పోయి తిరిగి రావడము. I took a * to Canjeveram వేడుకగా కంచికి పోయివచ్చినాను.

Tourist, *n. s.* వేడుకగా దేశము తిరగపోయినవాడు, దేశసంచారి.

Tourmaline, *n. s.* (a sort of gem) తొవరమల్లి.

Tournament, tûr'na-ment, *n. s.* మృషామృధము, వేడుకకు చేసే యుద్ధము.

Tourney, See Tournament.

Tourniquet, tur'ni-quĕt, *n. s.* a bandage కట్టు, గాయముమీద కట్టే కట్టు.

To Touse, toŭse, **or To Touzle,** *v. a.* to pull about, to disorder the hair గొఱ్ఱె బొచ్చును పీకుట. to tear ఐరుకుట. after touselling the wool they spin it ఆ బొచ్చు పీకిన తర్వాత వడుకుతారు.

Tow, tō, *n s.* flax or hemp beaten and combed into a filamentous substance పీచు. జనపనార పీచు. we took her in * మా వాడకు ఆ వాడకు పగ్గముకట్టి మా వెంటనే యీడ్చుకొని వెళ్ళినాము.

To Tow, tō, *v.a.* to draw by a rope తాటితో కట్టి నీళ్ళలో యీడ్చుకొని పోవుట.

Toward, tō'ard, **Towards,** tō'ards, *prep.* తట్టుకై, పక్కగా, దిక్కుగా, కూర్చి. reverence *s his teacher గురువుపట్లభక్తి. love *s her దానిమీది మోహము. draw the board *s you ఆ బల్లను నీ తట్టుకై యీడ్చుకో. *s the river యేటివైపుకు. look *s me నా పక్కగా చూడు. *s the north ఉత్తరముగా, ఉత్తరపుతట్టుకై. he went *s the right కుడితట్టుగా వెళ్ళినాడు. *s morning తెల్లవారగట్ల. తెల్లవార వచ్చేటప్పటికి. he paid ten rupees *s that account ఆ లెక్కకు చెల్లుగా పది రూపాయలు చెల్లించినాడు. *s the thousand rupees three of his friends contributed six hundred వెయ్యి రూపాయలు కావడానకై వాని విహితులు ఆర్నూరు రూపాయలు యిచ్చినారు. *s

me నా పక్షంగా, నా పట్ల. they shewed favour *s me నా పట్ల దయచేసినారు. *s the end of the month నెల అయ్యేటప్పటికి. *s understanding this ఇది తెలిసేటందుకు. with a view *s doing this యిది చేయడానికై. *s noon మధ్యాహ్నము కావచ్చేటప్పటికి.

Toward tō'wărd, *adj.* ready to do or learn, clever సమర్థమైన, పనికివచ్చే. పనువడతగ్గ. docile విధేయమైన. a * child కాగలబిడ్డ, ముందుకు రాగలబిడ్డ.

Towardliness, *n. s.* docility ; compliance విధేయత. నమ్రత.

Towardly, *adj.* ready to do or learn కాగల, ముందుకు వచ్చే పనికిరాతగ్గ.

Towardness, *n. s.* docility విధేయత, నమ్రత

Towel, tow'el, *n s* తుడుచుము తుండుగుడ్డ. (the word used is touaille pronounced తువాలు.) he rubbed them down with an oaken * వాండ్లను దుడ్డుకర్రతో కొట్టినాడు.

Towelling, *n. s.* ముతకరేకు.

Tower, tow'ĕr, *n.s.* a high edifice, citadel బురుజు, కోట. the * of a pagoda గోపురము. a certain prison in London లండను పట్టణములో వుండే వొక చెరశాల.

To Tower, tow'ĕr, *v. n.* ఎత్తుగా వుండుట, పొడుగుగా వుండుట. ఆకాశమంటుట. mountains that * to the clouds మేఘమండలమును అంటివుండే కొండలు. she *s above her sex అది స్త్రీలలో తిలకముగా వున్నది.

Towering, *adj.* lofty ఉన్నతమైన, పొడుగైన. a * imagination అత్యుత్ప్రేక్ష. he is a * character అతడు నిండా ఘనుడు. she was in a * fury దానికి అత్యాగ్రహము వచ్చినది. దానికి కోపము కొండలు గోపురాలుగా వచ్చినది.

Towery, tow'ĕr-y, *adj.* బురుజులుగల.

Towline, *n. s.* a rope for pulling పడవను కట్టి యీడ్చేదారము.

Town, town, *n. s* పట్టణము, వూరు, గ్రామము. all the * know it వూరంతా యెరుగుదురు. a woman of the * లోకగమిడి. she is on the * అది పడుచు కొని తింటున్నది.

Townbred, *adj.* నాగరికముగల.

Townclerk, town'clărk', *n. s.* గ్రామకరణము.

Townhall, *n. s.* చావడి, రచ్చకూటము.

Townhouse, town'house, *n. s.* చావడి, రచ్చకూటము.

Townly, *adj.* నాగరికమైన.

Town-major, *n. s.* కోటఅధికారి, కిల్లేదారుడు.

Townsfolk, *n. s.* గ్రామస్థులు, వూరివాండ్లు.

Township, *n. s* the district belonging to a town గ్రామకంఠము, అనగా ఆ వూరికింద చెందే పొలము లు, ఆయకట్టు

Townsman, † towns'man, *n. s.* వూరివాడు. he is a * of mine, or we are townsmen వాడు మా వూరివాడు, నేను వాడు వొక వూరు.

Towntalk, *n. s.* వూళ్ళో వుండే వదంతి, వూళ్ళో వాడుకొనే మాటలు.

Towrope, *n. s.* దేవెన్నానాకట్టి నీళ్ళలో యీడ్చేదారు.

To Towzle, or To Touse, touse, *v. a.* to pull about, to disorder the hair గొరెకొచ్చును పీకుట, to tear బరుకుట. after towzling the wool they spin it ఆ బొచ్చు పీకిన తర్వాత వడుకుతారు.

Toy, tôy, *n. s.* ఆట్లాడుకొనే వస్తువు. tops, balls, dolls and other *s బొంగరములు చెండ్లు బొమ్మలు మొదలైన ఆట్లాడుకొనే వస్తువులు. a trifle, or trinket పిచ్చిసొమ్ము. గుల్లాగుట. he wasted his money in mere *s పనికిమాలిన పిచ్చి సొమ్ములు కొని తన ద్రవ్యము పాడుచేసినాడు. or jewel నగ, సొమ్ము.

To Toy, tôy, *v. n.* to trifle, to play ఆట్లాడుట.

Toying, *n. s.* ఆట్లాట.

Toyish, *adj.* trifling, wanton, idle, empty [Baxter on Catechising, Chap. XLVI.] వ్యర్థమైన. నిరర్థకమైన, అల్పమైన.

† In Asiatic Journal April 1816, Vol. 1. page 362, in a review of Paul's Letters to his Kinsfolk; "We observe that Scott uses *civilian* in the sense of *citizen* or *townsman*; a barbarous Scotticism as we suppose, which is at least in general use in our colonies. A *civilian*, is a professor of *civil law*: while the opposition between the terms *soldier* and *citizen* is never mistaken in English. We have it thus even in Colman's modern ballad;

Little thinks the townsman's wife,
While at home she tarries,
What must be the lass's life
Who a soldier marries."

Probably the term *civilian*, originally meaning Lawyer, is now misapplied to one in the un military service, just as the words శాస్త్రి and ఆచారి formerly limited, like *Doctor*, to men of learning, are now used at random for men who read.

Toyman, *n. s.* నగలు అమ్మేవాడు.

Toyshop, tôy'shop, *n. s.* నగల అంగడి.

Trace, trāce, *n. s.* mark, vestige జాడ, గురుతు, ఆనవాలు. *s of a carriage &c బండి మొదలైన వాటికి కట్టి గుర్రానికి రెండు పక్కలా తగిలించే వారు, పలుపు.

To Trace, trāce, *v. a.* జాడతీయుట, జాడలుపట్టుకొని పోవుట, గురుతులు పట్టుట. they *d the thief to the mountain ఆ దొంగ కొండ మీదికి పోయినట్టుగా జాడలు పట్టినారు.

Tracery, *n. s.* ornamental stone work చిత్రవిచిత్రమైన పని.

Tracings, *n. s.* rafters వాసములు.

Track, track, *n. s.* mark left upon the way by the foot or otherwise జాడ. he followed the * of their footsteps వాండ్ల డుగుల జాడ పట్టుకొని పోయినాడు.

To Track, track. *v. a.* జాడలుపట్టి వెంబడించుట. he *ed them home జాడ పట్టుకొని వాండ్ల యింటికి పోయినాడు.

Trackless, track'less, *adj.* జాడ మాడలేని. a * forest దోవ డొంక లేని అడవి, అధ్వాన్నపు అడవి.

Tract, tract, *n. s.* a small book చిన్నపుస్తకము. a religious book మత విషయమైన చిన్న గ్రంథము. a * of arable land కృషిచేసే పొలము. a * of country దేశము, కొంతభూమి, కొంతెక్కభూమి.

Tractable, tract'a-ble, *adj.* manageable; docile సాధువైన, విధేయమైన. this child is * ఇది నిండా విధేయమైనబిడ్డ, చెప్పినట్టు వినేబిడ్డ. a mad man is not * వెర్రివాడు చెప్పినట్టు వినడు, అస్వాధీనుడు.

Tractableness, *n. s.* సాధుత్వము, సాధుభావము.

Trade, trāde, *n. s.* traffick వర్తకము, వ్యాపారము, బేరము, కులకాయకము, వృత్తి. the people of the * ఆ వ్యాపారములో వుండేవాండ్లు. all the * resent this as an injustice పంచాణము వాండ్లందరున్ను దీన్ని అన్యాయమంటారు. the poet's * కవివృత్తి. the * of prostitution వేశ్యావృత్తి. he carried on the * of carousal and riot తాగితుళ్లి దుమికి నానారచ్చలు చేసే వ్యాపారములో వుండి నాడు. or, bookseller's business పుస్తకాలమ్మే వ్యాపారము. the * of compliments స్తోత్రము చేసే వ్యాపారము. a jack of all *s పాట్లమారి.

To Trade, trāde, *v. n.* వర్తకము చేసుట, వ్యాపారము చేసుట, బేరము చేసుట. he went to * in grain ధాన్యపు బేరము చేయబోయినాడు.

Trader, trād'ĕr, *n. s.* వర్తకుడు, వ్యాపారము చేసే వాడు.

Tradesfolk, *n s.* వర్తకులు.

Tradesman, tradś'man, *n. s.* వర్తకుడు.

Trade-wind, trāde'wind, *n. s.* the monsoon; the periodical wind between the tropicks వాడికోళ్ళ పశాతి వాయువు. భూమధ్యమందు కొట్టే వాయువు. ఆరేసి నెలలు వొకతట్టుగా కొట్టేగాలి, అయన వాయువు.

Tradition, tra-dish'on, *n. s.* any thing delivered orally from age to age ఐతిహ్యము, పరంపరగా చెప్పుతూ వచ్చేసంగతి. Droz says ధారగా వచ్చే వ్యవహారము, మతము. రీతి. పరంపరాశ్రుతేతిహాసాదులు, పరంపరాగతధార, పారంపర్యము. * of pupils i. e. series of informants, Wilson Sankhya page 191. శిష్యపరంపర. In 2 Thes. II. 15. ఉపదేశము A†. In Mark VII. 13. παράδοσις స్వప్రచారిత పరంపరాగత వాక్యము. A†.

Traditional, tra-dish'on-al, **Traditionary,** tra-dish'on-ar-y, *adj.* delivered orally from father to son పెద్దలుచెప్పే, పరంపరాగతమైన, ఐతిహాసముగా వుండే. పరంపరాశ్రుతమైన, ప్రాచీనోక్తమైన, పురాణోక్తమైన.

Traditionally, *adv.* according to old stories పరంపరగా, ఐతిహ్యముగా. the Arabs are * robbers అరబ్బీ దేశస్థులు అనాదిగా దొంగలు, పరంపరగా దొంగలు.

To Traduce, tra-dūce', *v.a.* to censure నిందించుట, దూరుపెట్టుట, దూషించుట, అపవాదము చెప్పుట.

Traducer, *n. s.* నిందకుడు, దూషకుడు, కొండెములు చెప్పేవాడు.

Traffick, traf'fic, *n. s.* trade వర్తకము, వ్యాపారము, బేరము.

To Traffick, traf'fic, *v.n.* వర్తకము చేసుట, వ్యాపారముచేసుట. she *ed in her charms అది వేశ్యావృత్తిలో వుండినది.

Tragacanth, *n. s.* a gum ఒకబంక, నిర్యాసభేదము.

Tragedian, tra-ǵēd'yan, *n. s.* శోకరస భరితమైన నాటకమాడేవాడు, వేషగాడు.

Tragedy, traġ'ĕ-dy, *n. s.* a dramatick representation of a serious action వ్యసనకరమైన నాటకము, శోకరసభరితమైన నాటకము. a dreadful act or event అఘోరమైనపని, మహోత్పాతము Droz says కరుణా జనక నాటకము, భీదజనక యాత్ర. "Without...a God regulating...destiny, the history of the world would be...a mighty tragedy" (Schlegel, in Elliot's Horæ Apocalypt. 4. 267.) అఘోరకర్మము.

Tragic, traġ'ic, **Tragical,** traġ'ic-al, *adj.* mournful దుఃఖకరమైన, ప్రాణాపాయకమైన, అఘోరమైన. a * event నిండా అఘోరమైన పని. a * end దుర్గతి, దుర్మరణము. he came to a * end i. e. he was murdered ఉరిదీయబడ్డాడు. a * poet వ్యసన రసముగల నాటకమును చెప్పిన కవి.

Tragically, *adv.* sorrowfully, miserably దుఃఖముగా, దౌర్భాగ్యముగా.

Tragi-comedy, traġ-i-com'ĕ-dy, *n. s.* a drama compounded of merry and serious events శోక రస శృంగార రసములుగల నాటకము. this business was quite a * ఇందులో యేడ్పుపని వున్నది, నవ్వేపని వున్నది.

Tragi-comical, traġ-i-com'i-cal, *adj.* శోక రస శృంగార రసములు గల.

To Trail, trāl, *v. a.* to hunt by the track వాసన పట్టి పోవుట, జాడలుపట్టి పోవుట. she was trailing her dress along దాని బట్టలు యీడ్చుతూ వుండినది.

Trail, trāl, *n. s.* track followed by the hunter జాడ, పోయినజాడ, గురుతు.

To Train, trān, *v. a.* to educate నేర్పుట, మరుపుట, అలవరుచుట.

Train, trān, *n. s.* the tail of a bird, or of a gown తోక, యీడ్చే వస్త్రము. retinue పరిజనము, పరివారము. * of artillery or * of guns పిరంగుల వరస. series క్రమము, వరస, శ్రేణి. matters are now in * ఇప్పుడు అంతా సిద్ధముగా వున్నది.

Trainbands, trān'bands, *n. s.* the militia కట్టుబడి వాండ్లు.

Trainbearer, *n. s.* అనుచరుడు, సహచరుడు, వెంటవచ్చేవాడు.

Trained, *adj.* మరపబడ్డ, అలవరచబడ్డ, మరిగిన, మరిగినట్టైన. the horse is well * యీ గుర్రము బాగా మరపబడ్డది.

Train-oil, trān'ŏil, *n. s.* చేప కొవ్వుతో చేసిన నూనె.

To Traipse, trāpse, *v. n.* to run idly and sluttishly about దిక్కుమాలిన తొత్తుగా తిరుగుట.

Trait, trāt *or* trā, *n. s.* a stroke; a touch గురుతు, చిహ్నము. this was a * of friendship ఇది స్నేహమునకు గురుతుగా వుండెను. this was a * of character ఇది వాని గుణమునకు గురుతుగా వుండెను, యిందువల్ల వాని గుణము తెలుస్తున్నది. this was a pleasing * ఇది సల్లక్షణము. In his letter I see no *s of anger వాని జాబులో కోప సూచకములు వొకటీ కానము.

Traitor, trā'tor, *n. s.* one who being trusted betrays ద్రోహి, విశ్వాసఘాతకుడు, మోసగాడు.

Traitorous, trā'tor-us, *adj.* treacherous; perfidious ద్రోహియైన, మోసగాడైన, వంచకుడైన.

Traitorously, *adv.* ద్రోహముగా, వంచనగా.

Traitress, trā'tress. *n. s.* ద్రోహియైన స్త్రీ.

Tram, *n. s* a kind of cart ఒక విధమైన బండి. a * road or * way యీ బండ్లు పోవడానకై కట్టిన యినప దారి.

To Trammel, tram'mel, *v. a.* to confine, hamper, shackle చిక్కులపెట్టుట. to confine by cords బంధాలు వేసుట, చిక్కుల బెట్టుట, ఇబ్బంది చేసుట.

Trammelled, *adj.* surrounded by difficulties చిక్కులో బడ్డ, ఇబ్బందిలో చిక్కుకొన్న. those who are * by debt అప్పులచేత సంకటపడే వాండ్లు.

Trammels, *n. s.* a kind of shackles in which horses are taught to pace గుర్రానికి నడనేర్పడమునకై ముందుకాలికి వెనకకాలికి కట్టే బంధము, చిక్కు, సంకటము, తొందర. used while milking a cow ఉరికాడు. he broke from the * of a clerical life వైదిక మనే పీకులాటను వదిలించుకొన్నాడు. It anciently was used for housings or horse cloths గుర్రము మీద శృంగారముగా వలవలె అల్లి కుచ్చులుకట్టి వేసే గుడ్డ.

To Tramp, *v. n.* to travel, to wander or stroll వలసపోవుట, తిరుగుట, తొక్కుట.

To Trample, tram'ple, *v. a.* and *v. n.* to tread with contempt తొక్కుట, అణగతొక్కుట. they *d upon him వాణ్ని అణగ దొక్కినారు. it was destroyed by trampling కాళ్ళతో తొక్కి చెరపబడ్డది.

Trance, trănce, *n. s.* an ecstasy; a state in which the soul seems to have passed out of the body into celestial regions; or to be rapt into visions పరవశత. ఆశ్చర్యముచేత గాని జ్ఞాన నిద్రచేత గాని సంభవించే విశాకు. in a * పరవశుడై.

Tranquil, trang'qŭil, *adj.* శాంతమైన, నెమ్మదియైన.

Tranquillity, tran-qŭil'li-ty, *n. s.* నెమ్మది. శాంతము. ఉపశాంతము.

To Transact, trans-act', *v. a.* చేసుట. నడిపించుట, జరిపించుట.

Transaction, trans-ac'shon, *n. s.* negotiation; dealing between man and man పని. కార్యము. వ్యవహారము, వ్యాపారము.

Transalpine, *adj.* lying or being beyond the Alps. ఆల్పను అనే కొండలకు అవతలి. * Gaul ఆ కొండలకు అవల వుండే వొక దేశము పేరు.

To Transcend, trans-cend', *v. a.* to raise above; to surmount; to surpass; to excel మించుట, అతిశయించుట, మీరుట.

Transcendent, trans-cend'ent, *adj.* supremely excellent అతిశయమైన. సర్వోత్కృష్టమైన. మహనీయమైన.

Transcendental, *adj.* supereminent శ్రేష్ఠమైన, సర్వోత్కృష్టమైన. the * system సాంసిద్ధికము. (See proofs in Wilson on Sankhya p. 141) and Asiatic Journal September 1883 p. 42.

Transcendently, trans-cend'ent-ly, *adv.* అతిశయముగా. సర్వోత్కృష్టముగా. మహనీయముగా.

To Transcribe, trans-crībe', *v. a.* to copy ఎత్తి వ్రాసుట. ప్రతి వ్రాసుట. he *d the letter ఆ జాబుకు వొక ప్రతి వ్రాసినాడు.

Transcriber, *n. s.* ఒకటిని చూచి యెత్తి వ్రాసేవాడు. ప్రతి వ్రాసేవాడు.

Transcript, trans'cript, *n. s.* ప్రతి, పుత్రిక.

Transcription, *n. s.* ఎత్తివ్రాయడము. ప్రతివ్రాయడము, పుత్రిక వ్రాయడము.

To Transfer, trans'fer, *v. a.* to make over from one to another మరి వొకని పరము చేసుట. మరి వొకని పేరిట చేసుట. he transferred the picture to his book ఆ పటమునుచూచి దానిప్రకారముగా తన పుస్తకములో వ్రాసుకొన్నాడు.

Transfer, trans-fĕr', *n. s.* a delivery of property to another మరి వొకనిపరము చేయడము. మరి వొకని పేరిట చేయడము. after this * యీ సొత్తును అతని పేరిట చేసినతర్వాత.

Transfiguration, trans-fig-ū-rā'shon, *n. s.* change of form మారురూపు. వేషముమారడము, రూపాంతరము. C†. అవతారము. A† says మూర్త్యంతరము.

To Transfigure, trans-fig'ure, *v. a.* to transform, to change with respect to outward appearance మారురూపు చేసుట.

Transfigured, *adj.* మారు రూపును ధరించిన, రూపాంతరమును వహించిన. C†. A† says మూర్త్యంతర ధృతవాన్.

To Transfix, trans-fix', *v. a.* to pierce through ఈ తట్టు నుంచి ఆ తట్టుకు దూయగుచ్చుట, పొడుచుట.

Transfixed, *adj.* literally, pierced through ఈ తట్టునుంచి ఆ తట్టుకు దూసిన. horror-struck ఆశ్చర్యపడ్డ. విశాకుపడ్డ. మాన్పడ్డ. * with amazement ఆశ్చర్యముచేత మాన్పై నిలచిన. she stood * నిశ్చేష్టితురాలై వుండెను.

To Transform, trans-fôrm', *v. a.* to metamorphose మారురూపుచేసుట, మారువేషముచేసుట. రూపాంతరము చేసుట.

Transformation, trans-for-mā'shon, *n. s.* change of shape మారురూపు. రూపాంతరము.

Transformed, *adj.* మారురూపు అయిన, రూపాంతరముగల. Ravana was * into the shape of a hermit రావణుడు ఋషి ఆకారమును ధరించినాడు.

To Transfuse, trans-fūse', *v. a.* to pour out of one into another పాత్రాంతరముచేసుట. పోసుట, వొకటిలోనుంచి మరి వొకట్లో పోసుట. in this translation he has completely *d the spirit of the original యీ భాషాంతరములో మూలము యొక్క యాశయమునిగ్గును తినుకొనివచ్చి పెట్టినాడు.

Transfused, *adj.* పోసిన. వొకట్లోనుంచి వొకట్లో పోసిన, పాత్రాంతరముచేయబడ్డ.

Transfusion, *n. s.* పాత్రాంతరముచేయడము, వొకట్లోనుంచి మరి వొకట్లో పోయడము.

To Transgress, trans-gress', *v. a.* to pass over or beyond any limit; to surpass మించుట, అతిక్రమించుట. మేరమీరుట, క్రమముతప్పుట. to break, or violate a law శాస్త్రోల్లంఘనముచేసుట. they *ed his law ఆయన చేసిన విధిని తప్పినారు.

To Transgress, trans-gress', *v. n.* అపరాధియవుట,

పాపియవుట.

Transgression, trans-gresh'on, *n. s.* violation of a law తప్పు. ద్రోహము, నేరము, దోషము, ఉల్లంఘనము. (A†.) అతిక్రమము, అతిక్రమము.

Transgressor, trans-gress'or, *n. s.* an offender నేరస్థుడు, ద్రోహి, అతిక్రమము చేసినవాడు. In James II. 11. ఆజ్ఞోల్లంఘి. A†.

To Tranship, *v. a.* ఒక వాడలో నుంచి మరి వొక వాడలోకి యెక్కించుట.

Transient, tran'shent, *adj.* momentary; not lasting నిలకడలేని, అస్థిరమైన, అశాశ్వతమైన, క్షణభంగురమైన.

Transiently, *adv.* అశాశ్వతముగా, అస్థిరముగా. he was * grieved at this ఇందున గురించి రవంతసేపు దుఃఖపడ్డాడు.

Transit, trans'it, *n. s.* passage, passing పోవడము, దాటిపోవడము. during the * of these goods యీ సరుకులు దాటిపోతూ వుండగా. * duties దాటిపొయ్యే సరుకులకు కట్టే సుంకము. during their * through Egypt వాండ్లు ఐగిప్టు దేశమును దాటగా. the * of a planet across the sun's disk వొక గ్రహము సూర్య బింబమును దాటడము. the time of * సంక్రమణ కాలము.

Transition, trans-ish'on *or* trans-izh'on, *n. s.* passing మారడము అవస్థాంతరమును పొందడము. rust is the * state between metal and earth తప్పు లోహమునకున్ను మృత్తుకున్ను మధ్యావస్థగా వుంటున్నది. Sanscrit words by an easy * become Hindustani సంస్కృత శబ్దములను కొంచెము మార్చడమువల్ల సులభముగా హిందుస్తాని శబ్దములు అయిపోతవి. after his * into a merchant వాడు వర్తకుడు అయిన తర్వాత.

Transitive, trans'i-tive, *adj.* సకర్మకమైన. a * verb సకర్మకక్రియ.

Transitorily, *adv.* with short continuance అస్థిరముగా. he was * pleased at this ఇందున గురించి రవంతసేపు సంతోషముగా వుండినాడు.

Transitory, trans'i-tor-y, *adj.* speedily vanishing అస్థిరమైన, అశాశ్వతమైన, చంచలమైన, నిలకడలేని. here every thing is * and imperfect ఇహమందు అన్నిన్ని అశాశ్వతములు, అపూర్ణములు.

To Translate, trans-lāte', *v. a.* భాషాంతరము చేసుట. to * into Telugu తెనిగించుట. to * into English ఇంగ్లీషు చేసుట. * this word యీ మాటకు అర్థము చెప్పు. a translated poem భాషాంతరము చేయబడ్డ కావ్యము. he did not die but was translated వాడు చావలేదు గాని సశరీర స్వర్గమును పొందినాడు, జీవన్ముక్తుడైనాడు.

Translateable, *adj.* భాషాంతరము చేయగూడిన.

Translation, trans-lā'shon, *n. s.* భాషాంతరము. what is the * of this word? యీ మాటకు అర్థమేమి. I want the English * of this word ఇందుకు ఇంగ్లీషు యేమి. or decease; as of Enoch అంతర్ధానము, అంతర్ధానమై పోవడము. A†. జీవన్ముక్తుడు కావడము, సశరీరస్వర్గ కావడము.

Translator, *n. s.* భాషాంతరము చేసేవాడు.

Translucency, trans-lū'cen-cy, *n. s.* స్ఫటికాదుల యందలి స్వచ్ఛత. from the * of glass అద్దమును అడ్డముగా పట్టితే అవతలి వస్తువు తెలుస్తున్నది గనక.

Translucent, trans-lū'cent, *adj.* transparent స్ఫటికమువలె స్వచ్ఛమైన.

Transmarine, trans-ma-rēne', *adj.* సముద్రమునకు అవతలిగట్టునవుండే దేశాంతరముందుండే. * goods వాడ సరుకులు.

To Transmigrate, trans'mi-grāte, *v. n.* to pass from one place or country into another దేశాంతరమునకుపోవుట, రూపాంతరమును పొందుట, మారు దేహమును యెత్తుట he *d into the form of a bird వాడు పక్షి శరీరమును యెత్తినాడు.

Transmigration, trans-mi-grā'shon, *n. s.* వేరే జన్మ మెత్తడము, దేశాంతరమునకు పోవడము.

Transmission, trans-mish'on, *n. s.* sending పంపడము. after the * of these letters యీ జాబులను పంపిన తర్వాత.

To Transmit, trans-mit', *v. a.* to send పంపుట, పంపించుట. glass *s light అద్దము వెలుతురును రానిస్తున్నది, అద్దము వెలుతురుకు అడ్డముకాదు.

Transmogrified, *adj.* changed in appearance మారు రూపును ధరించిన, వికారమైన. (ఇది నీచ శబ్దము.)

Transmutation, trans-mū-tā'shon, *n. s.* change మారడము. * of metals రసవాదము.

To Transmute, trans-mūte', *v. a.* to change

మార్చుట. he tried to * metals into gold లోహములను బంగారు చేయవలెనని చూచినాడు.

Transmuted, *adj.* changed మార్చబడ్డ, మారు రూపైన.

Transom, *n. s.* beam over a door గడపపై అడ్డ కమ్మి.

Transparency, trans-pā'ren-cy, *n. s.* clearness స్ఫటికాదుల యందలి స్వచ్ఛత. from the * of the water ఆ జలము నిర్మలమైనది గనక.

Transparent, trans-pā'rent, **Transparently,** *adj.* స్వచ్ఛమైన. నిర్మలమైన, అనగా స్ఫటికాదుల వలె స్వచ్ఛమైన. glass is * అద్దాన్ని అడ్డము పెట్టుకొని చూస్తే అవతలి వస్తువు తెలుస్తున్నది. the wings of the dragon fly are * తూనీగల రెక్కలు అద్దాలవలె వుంటవి. a * petticoat అవయవాంగములు తెలిసే బట్ట. he thinks the device a cunning one, but it is quite * యిదేమో మహా మర్మమైన యుక్తియని అనుకొన్నాడు గాని బాగా బట్టబయిలుగానే వున్నది. he is a * man వాడు నిష్కల్మషమైనవాడు. a ruby set transparently యీ తట్టు చూస్తే ఆ తట్టు కండ్లబడేటట్లుగా కట్టిన కెంపు.

To Transpierce, trans-pērce', *v. a.* to pierce through పొడుచుట, దూయపొడుచుట.

Transpierced, *adj.* దూసిన. his heart was * at these words యీ మాటలతో వాడి గుండెలు పగిలినవి.

To Transpire, trans-pīre', *v. n.* to become known బయలు పడుట, తెలిసి పోవుట. also (a wrong sense) to happen సంభవించుట, జరుగుట.

To Transplant, trans-plant', *v. a.* to remove a tree or plant నారు పీకి అవతల నాటుట, పెళ్ళగించి నాటుట. he *ed himself ఆ దేశము విడిచి మరి వొక దేశానికి పోయినాడు.

Transplantation, *n. s.* removal of a tree or plant నాటడము, పీకి నాటడము. of corn వూడుపు. నాట్లు.

To Transport, trans-pōrt', *v. a.* to convey by carriage from place to place తీసికొని పోవుట. he *ed the cattle into another town ఆ పశువులను యింకొక వూరికి తోలుకొని పోయినాడు. to put into extasy పరవశమును పొందించుట. this news *ed him యీమాటలు విని పరమానందమును పొందినాడు. as a convict దేశాంతరమునకు తీసుకొని పోవుట. they *ed him for life వాణ్ని అయుస్సు వరకు పరదేశమునకు పంపినారు. to sentence as a felon to banishment దేశాంతరమునకు పంపేటట్టుగా తీర్పుచేసుట.

Transport, trans'pōrt, *n. s.* extasy ఆనందము, పరవశత. also a criminal దేశాంతరమునకు పంపబడ్డ కయిది. (Johnson) a ship for carrying troops &c. వాడ. a sort of carriage బండి.

Transportation, trans-pōrt-ā'shon, *n. s.* carrying తీసుకొనిపోవడము. before the * of these goods యీ సరుకులను తీసుకొని పోవడానకు ముందు. as a felon దేశాంతరమునకు తీసుకొని పోవడము. a sentence of * దేశాంతరమునకు పంపేటట్టుగా చేసిన తీర్పు.

Transported, *adj.* తీసుకొనిపోబడ్డ. * convicts దేశాంతరికి పంపబడ్డ ఖైదీలు. * with joy or sorrow ఆనందభరితుడైన, పరవశుడైన, మెయిమరచిన. he was * with astonishment ఆశ్చర్యముచేత మెయిమరచినాడు.

Transporting, *adj.* astonishing ఆశ్చర్యకరమైన, ఆనందకరమైన. * joy మెయిమరచేటట్టు చేసే ఆనందము.

To Transpose, trans-pōse', *v. a* to put each in the place of other ఇక్కడిది తీసి అక్కడ అక్కడిది తీసి యిక్కడ పెట్టుట, మార్చుట. he *d the words అక్కడి మాటను యిక్కడ, యిక్కడి మాటను అక్కడ పెట్టినాడు.

Transposition, trans-pō-sishon', *n. s.* ఇక్కడిది తీసి అక్కడ అక్కడిది తీసి యిక్కడ పెట్టడము, మార్చడము. by * of the letters instead of form they printed from అక్షరాలు ముందు వెనక పడడమువల్ల యీ మాటకు ఆమాటపెట్టినారు.

Transubstantitaion, trans-ub-stan-shi-ā'shon, *n. s.* change of substance ఒక వస్తువు వేరే వస్తువు కావడము. *In the Roman Catholic theology,* the supposed conversion of the bread and wine in the eucharist into the body and blood of Christ కాతలిక్కు మతప్రకారము రొట్టెమాంసము కావడము. See Gibbon (IX. 112 note) "The learned Selden has given the history of * in a comprehensive and pithy sentence....This opinion is only rhetoric turned into logic.—"

Selden's Table Talk.

Transverse, trans-verse', *adj.* being in a cross direction అడ్డముగా వుండే. the viper is marked with * black lines ఆ కట్లపాముకు నల్లని అడ్డగీట్లు వుంటవి. the elephant's trunk has * wrinkles యేనుగ తొండములో అడ్డముడతలు వున్నవి.

Trap, trap, *s. s.* బోను. an elephant * వారి. tiger * పెద్దపులిమీటు. he fell into her * దాని మాయలో బడ్డాడు. *s or kit (a vulgar word much used at present) సామాను. Trap, a species of rock నాపరాతి భేదము.

To Trap, trap, *v. a.* to catch in a snare బోనులో చిక్కించుకొనుట. he trapped the tiger ఆ పులిని బోనులో చిక్కించుకొన్నాడు.

Trapdoor, trap dōr, *s. s.* a door in a floor, which shuts close like a valve నేలతలుపు, అనగా నేల మాళిగతలుపు. గోపురములో వొక అంతస్తులో నుంచి మరియొక అంతస్తుకు పొయ్యేదారికి మూత వలె వేశేతలుపు. వీధులలో ఒలచారలు మొదలైన వాటి మూత.

Trapes, trāps, *s. s.* a slut తొత్తు.

Trapped, *adj.* caught in a trap బోనులోపడ్డ. బోనులో చిక్కిన. ornamented శృంగారించిన.

Trappings, trap'pings, *s. s.* ornament of horses or elephants గుఱ్ఱములు యేనుగలు వీటిమీద వేశే శృంగారమైనబట్ట. పూరేగింపుకు ముందర వచ్చే గుఱ్ఱాలమీద వలవలె అళ్ళికుచ్చులు కట్టి శృంగారముగా వేశేగుడ్డ.

Trapstick, trap'stick, *s. s.* a stick used by boys at some games పిల్లకాయలు వొక ఆటలో వుప యోగించే కొయ్య.

Trash, trash, *s. s.* any thing worthless పనికిమాలిన వస్తువు, కుప్పాకూళము, కుక్కా ముక్క. these books are mere * ఇవి వట్టి పనికిమాలిన పుస్తకములు. don't eat green * పనికిమాలిన కాయా గడుము తినకొకు. indigo * నీలిఆకు పిప్పి. sugar cane * చెరుకు పిప్పి.

Trashy, *adj.* worthless; useless పనికిమాలిన, కుప్పా కూళముగా వుండే, కుక్కాముక్కగా వుండే.

To Travail, trav'il, *v.n.* to labour ప్రయాసపడుట, శ్రమపడుట, బాధపడుట. while she was travailing in labour ప్రసవవేదన పడుతూ వుండగా.

Travail, trav'il. *s. s.* ప్రసవవేదన.

Travancore, *s. s.* (Quilon) name of a country కొల్లము, మలయాళము.

To Travel, trav'el', *v. n.* పోవుట, ప్రయాణముగా పోవుట, వెళ్లుట.

To Travel, trav'el, *v. a.* పోవుట. he travelled ten miles ఆమడ దూరము పోయినాడు. those who travelled this road యీ దోవన పొయ్యేవాండ్లు.

Travel, trav'el, *s. s.* దుఃఖము, శ్రమము. Travels, plural దేశాంతరము పోవడము, యాత్ర, యాత్ర సంగతులు. Bruce's *s బ్రూసనేవాడు వెళ్ళి అయాదేశములను చూచి వ్రాశిన చరిత్ర. *s to Benares కాశీయాత్ర.

Traveller, *s. s.* దేశాంతరము పొయ్యేవాడు, బాట సారి, పథికుడు, దేశము తిరిగేవాడు. he is a great * వాడు బహుదేశములు తిరిగినవాడు. or merchant's servant వర్తకుల మనిషిగా దేశము తిరిగే వాడు.

Travelling, *adj.* దేశము తిరిగే, వూరూరు తిరిగే, సంచారము చేసే. a * tinker బయిటి కమ్మరవాడు.

Traverse, trav'erse, *adv.* crosswise అడ్డముగా.

To Traverse, trav'erse, *v. a.* to cross దాటుట, అడ్డముగా పోవుట, అడ్డమవుట. those who * the sea సముద్రములో సంచరించేవాండ్లు.

Travesty, trav'es-ty, *s. s.* a burlesque performance హాస్యకావ్యము, వొకగొప్ప కావ్యమునకు పటాంతరముగా హాస్యముగా చెప్పిన కావ్యము.

Tray, trā, *s. s.* తట్ట, తబుకు. name of a dog కుక్కకు వొక పేరు.

Teacherous, trech'er-us, *adj.* ద్రోహియైన, నమ్మ రాని, వంచనగల. the * soil కాలుజారే భూమి.

Treacherously, *adv.* ద్రోహముగా, వంచనగా.

Treacherousness, *s. s.* ద్రోహము, వంచన.

Treachery, trech'er-y, *s. s.* ద్రోహము, విశ్వాస ఘాతకము, మోసము.

Teacle, trē'cle, *s. s.* పాగు, బెల్లపుపాగు.

To Tread, tred, *v. a.* తొక్కుట, అడుగుపెట్టుట, నడుచుట. they trod his laws under foot ఆయన ఆజ్ఞను తొక్కి పారవేసినారు. those who * the stage నాటకమాడేవాండ్లు, వేషగాండ్లు. they trod in the manure ఎరువుకు ఆకుఅలము వేసి అణగ దొక్కినారు. he trod out the spark నిప్పుకణికను కాలితో తొక్కి ఆర్పివేసినాడు. to * out grain ధాన్యము నూర్చుట, ఒప్పిడి చేసుట. to * as

fowls మొగపక్షి ఆడపక్షి కలియుట, సంగమము చేసుట.

To Tread, tred, *v. n.* అడుగుపెట్టుట, నడుచుట. they * in his steps వాని మార్గమును పట్టినారు, వాణ్ని అనుసరించినారు. look lest you * away తప్పిపోయేవు, పొరబాటు వచ్చీనీవు, తప్పుదారిన పడబోయేవు.

Tread, tred, *n. s.* footing అడుగు. walking నడ. I heard the * of soldiers సిపాయీలు వేసే అడుగుల చప్పుడు విన్నాను. she who has the graceful * of an elephant గజగామిని.

Treadle, tredle, **Treadles,** *n. s.* a part of an engine on which the feet act to put it in motion గుడ్డలు నేసేవాడు కాలితో అదిమేటిది.

Treadmill, *n. s.* a mill worked by persons treading on steps upon the periphery of a wide horizontal wheel. It is used chiefly as a means of prison discipline కొక్కడమువల్ల తిరిగే యంత్ర విశేషము, చెరశాలలో దొంగలకు యిట్లా కొక్కి ప్రాణసంకటమైన పని పెట్టుతారు, దీన్ని యాతనాచక్ర మనవచ్చును.

Treason, trēzn, *n. s* the highest crime against a state; violation of allegiance ద్రోహము, రాజద్రోహము, స్వామిద్రోహము. high * రాజును చంపేటందుకు చేసే యత్నము. petit * భర్తృ ద్రోహము, యజమాన ద్రోహము. "If a British subject "is found in arms or in a hostile manner "aiding and assisting a foreign power against his "own country he can be brought to trial for "High Treason" Lord John Russell's Letter of 18th Dec. 1846.

Treasonable, trēzn'able, *adj.* ద్రోహమైన he wrote a * letter రాజ్యానికి విరోధమైన జాబు వ్రాసినాడు.

Treasure, trezh'ūre, *n. s.* wealth accumulated, riches: something valued ధనము, ద్రవ్యము. కూడబెట్టిన ధనము, ఐశ్వర్యము, or store, treasury కోశము, భాండాగారము, బొక్కసము. In Mw. XII. 85. A† says భాండాగారము. * chest పెట్టె.

To Treasure, trezh'ūre, *v. a.* to hoard; to lay up కూడబెట్టుట, పోగుచేసుట. he *d these words up in his mind యీ మాటలను తన మనసులో దాచిపెట్టినాడు.

Treasurer, trezh'ūr-ĕr, *n. s.* కోశాధ్యక్షుడు, బొక్కసగాడు.

Treasury, trezh'ūr-y, *n. s* కోశము, భాండాగారము, బొక్కసము. a book called the * of wit చమత్కారమంజరి. that commentary is a * of learning ఆ వ్యాఖ్యానము విద్యానిధిగా వున్నది. first lord of the * రాజ మంత్రులలో పెద్ద, ప్రధాని.

To Treat, trēt, *v. a.* to handle; to manage, to use నడిపించుట, జరిపించుట, విచారించుట. he *ed them alike అందరిని సమముగా విచారించినాడు. he *ed them lightly వాండ్లను చులకనగా విచారించినాడు, అలక్ష్యము చేసినాడు. he *ed them honorably వాండ్లకు గౌరవముగా నడిపించినాడు. he *ed me as a son నన్ను కొమారుణ్నిగా విచారించినాడు. he *ed me as an enemy నన్ను శత్రువుగా విచారించినాడు. they *ed him ill వాని విషయమై అన్యాయముగా జరిగించినారు. he *s the prisoners ill ఖయిదీలను హింసపెట్టుతున్నాడు. they *ed him well వాణ్ని చక్కగా విచారించినారు. they *ed him kindly వాని యందు విశ్వాసముగా నడిపించినారు. to give food or drink విందు చేసుట. he *ed us with fruit మాకు తినడానికి కొన్ని పండ్లు యిచ్చినాడు. he took away the workmen and *ed them పని వాండ్లను పిలుచుకొనిపోయి వాండ్లకు విందు చేసినాడు. this is the room where he *ed his friends ఇది వాడు స్నేహితులకు విందు చేసిన గది.

To Treat, trēt, *v. n.* to discourse; to make discussions చెప్పుట, ఉపన్యసించుట. he in his work *s of old age and of duties వాడు తన గ్రంథములో వృద్ధాప్యమును గురించిన్ని ఆయా ధర్మములను గురించిన్ని చెప్పుతాడు. what does the author * of in this book; యీ గ్రంథకర్త యే విషయమును గురించి చెప్పుతాడు. in this chapter he *s of elision యీ పరిచ్ఛేదములో సంధిని గురించి చెప్పుతున్నాడు. to come to terms of accommodation సమాధానమునకు వచ్చుట. he refused to * సమాధాన మక్కరలేదన్నాడు. he *ed with them వాండ్లతో సంధి మాట్లాడినాడు.

Treat, trēt, *n. s.* an entertainment విందు. this was a great * to them ఇది వాండ్లకు నిండా

ఆనందముగా వుండినది.

Treated, *adj.* నడిపించబడ్డ, విచారించబడ్డ, జరిగించబడ్డ. those who are * by the king రాజుతో సమత్వముగా భోజనము చేశేవాండ్లు. those who are * ill అవమానమును పొందినవాండ్లు. those who are * well సన్మానమును పొందినవాండ్లు. those who were * to cakes ఫలాహారము దొరికినవాండ్లు. he who was * to a kiss ముద్దు చిక్కినవాడు.

Treatise, trē'tise, *n. s.* a tract; a written composition on a particular subject చిన్నపుస్తకము, గ్రంథము, ప్రబంధము. scientific * శాస్త్రగ్రంథము. a * on music సంగీత రత్నాకరము. a * on prosody వృత్తరత్నాకరము. a medical * వైద్య గ్రంథము.

Treatment, trēt'ment, *n. s* manner of using; good or bad behaviour toward నడిపించడము, జరిగించడము, విచారణ, విచారించడము, వ్యవహారము. favourable * ఉపచరణ, ఆదరణ. gentle * తిన్నగా నడిపించడము cruel * క్రౌర్యముగా నడిపించడము. his * of his servants is shameful వాడు తన సేవకులను గురించి నడిపించేది నిండా అన్యాయముగా వున్నది. from his * of this question I see that he is a logician యీ విషయమును గురించి వాడు వ్రాశినదాన్ని చూస్తే తార్కికుడువలె అగుపడుతున్నది. manner of applying medicine చికిత్స, వైద్యము. he described the doctor's * of this case యీ విషయములో వైద్యుడు చేసిన చికిత్సను వివరించి చెప్పినాడు.

Treaty, trēt'y, *n. s.* negotiation సంధి సమాధానము, సమాధాన పత్రిక, ఒడంబడిక.

Treble, treble, *adj.* sharp of sound. (A musical term) అనుదాత్తస్వరము, పంచమస్వరము. threefold మూడింతలు. * gilt బంగారు మూడు పూతలు పూసిన.

To Treble, treble, *v. a.* మూడింతలు చేసుట.

Trebled, *adj.* మూడింతలైన.

Trebly, *adv.* మూడింతలుగా, అతిశయముగా.

Tree, trē, *n. s.* చెట్టు, మాను, వృక్షము.

Trefoil, trē'foil, *n. s.* ఒక విధమైనగడ్డి, యిది మూడాకులు కలిసి బంగి జతిరీతిగా వుంటున్నది.

Treillice, Trellis, trel'lis, *n. s.* పాకుడు, పందిరి, తీగెలు పారడానకు కట్టే తడక.

To Tremble, trem'ble, *v. n.* to shake వణుకుట, అదురుట, కంపించుట, కదులుట.

Trembling, *adj.* వణికే, చలించే, కదిలే, అదిరే. a * voice గద్గద స్వరము.

Trembling, *n. s.* కంపనము, వణకడము, కదలడము, చలించడము.

Tremblingly, *adv.* గడగడ, దడదడ, వణుకుతూ.

Tremendous, trē-men'dus, *adj.* ఘోరమైన, భయంకరమైన, బ్రహ్మాండమైన, అతిశయమైన.

Tremor, trē'mor, **Tremour,** *n.s.* trembling వణుకు, దడ, కంపనము.

Tremulous, trem'ū-lus, *adj.* trembling వణికే, కదిలే.

Tremulously, *adv.* గడగడ, దడదడ, వణుకుతూ.

Tremulousness, *n. s.* వణుకు, దడ, కంపనము.

To Trench, trensh, *v a.* to cut a ditch గాడిగా తవ్వుట, అగడ్తగా తొవ్వుట, కాలవగా తొవ్వుట. this *es upon his privileges అది వానికి హాని చేస్తున్నది.

Trench, trensh, *n. s.* కందకము, అగడ్త, కాలవ. *es, in battle ఉక్కడము, దండుకు చుట్టూరు చేసిన కాట్టగడ. they opened the *es యుద్ధానికి ఆరంభము చేసినారు. our troops lay in the *es four months మా దండు నాలుగు నెలలు అక్కడ నిలిచి యుండినది.

Trenchant, trensh'ant, *adj.* sharp; cutting తీక్ష్ణమైన, వాడియైన.

Trencher, trensh'ĕr, *n. s.* కొయ్యతట్ట, కప్పెర, కంచము.

Trencherman, *n. s.* a great eater తిండిబోతు.

To Trend, *v. n.* to extend పోవుట. from Madras the coast *s southwards చెన్నపట్టణము దగ్గర నుంచి వాగర దక్షిణముగా పోతున్నది. we *ed along the coast సముద్రతీరము వెంబడిగా పోయినాము.

Trepan, trē-pan', *n. s.* a circular saw for perforating the skull కపాలము కోశే గుండ్రని రంపము.

To Trepan, trē-pan', *v. a.* to saw the skull అపాయము వచ్చిన కపాలమును వైద్యుడుకోశి కుదురుగా పెట్టుట. to seize, catch మనిషిని చిక్కించుకొనుట.

Trepidation, trep-i-dā'shon, *n. s.* trembling దడ, వణుకు, కంపనము.

To Trespass, tres'pass, *v. n.* to transgress; to

offend అతిక్రమించుట, ఉల్లంఘనము చేసుట. మీరుట. to enter unlawfully on another's ground అతిక్రమించుకొనుట, తప్పుట, నేరము చేసుట.

Trespass, tres'pass, *n. s.* తప్పు, నేరము, అతిక్రమము. unlawful entrance on another's ground అతిక్రమణము. in the Lord's prayer, debts ఋణములు, అప్పులు.

Trespasser, *n. s.* he who offends నేరము చేసే వాడు, అపరాధి, తప్పేవాడు. అతిక్రమించేవాడు.

Tress, *n. s. plu.* Tresses, tres'ses, *n. s.* వెంట్రుకలు, కురులు.

Tressed, *adj.* వెంట్రుకలుగల. dark * నీలకేశియైన. fair * దివ్యమైన వెంట్రుకలుగల.

Trestle, or Tressel, *n.s.* the frame of a table బల్ల కింది చట్టము.

Tret, tret, *n. s.* an allowance to purchasers, for waste or refuse matter, of four pounds on the hundred of suttle weight ఇట్టిన సరుకులు చిల్లర వస్తువులకు నరుకులో చెడుపడు వాటికి చెల్లుగా ౧౦౪ పౌనులకు నాలుగు పౌనుల వంతున కోసియిచ్చేటిది.

Trevet, trev'et, *n. s.* any thing that stands on three legs మూడు కాళ్లుగల ముక్కాలిపీట మొదలైనది.

Trey, trā, *n. s.* three, at dice తిగ. trey-ace తిగవంద.

Triad, trī'ad, *n. s.* (A Platonic phrase) three united, the union of three త్రయము. the * of deities మూర్తిత్రయము.

Trial, trī'al, *n. s.* test; examination పరీక్ష, శోధన, విమర్శ, విచారణ. difficulty తొందర, ఇబ్బంది, సంకటము. you must give the medicine a fair * ఆ మందు తీసుకొని అపథ్యము చేయరాదు. this was a great * to him యిది వాడికి నిండా యిబ్బందిగా వుండెను.

Triangle, trī'ang-gle, *n. s.* a figure of three angles త్రికోణము, ముక్కోణము, మూలేతివంపు. a musical instrument వాకముపలె వాయించదగిన వస్తువు. ముక్కోణము మూలేతి వంపుగా చేసి వుండేటిది. the triangles, plu. or a whipping post దొంగలను కట్టి కొట్టే ముక్కోణము.

Triangular, trī-ang'gū-lar, *adj.* త్రికోణముగా వుండే, ముక్కోణముగా వుండే, మూలేతి వంపుగా వుండే.

Tribe, trībe, *n. s.* కులము, జాతి, వర్గము, వంశము, గోత్రము. the feathered *s పక్షులు. the finny *s చేపలు. Note —Tribe in the Bible means గోత్రము. but in common life it means వృత్తి.

Tribulation, trib-ū-lā'shon, *n. s.* distress ఉపద్రవము, బాధ, సంకటము, ఇబ్బంది, దురవస్థ.

Tribunal, tri-bū'nal, *n. s.* a court of justice ధర్మాసనము, న్యాయాసనము, న్యాయస్థలము. they brought him before the * వాడ్ని న్యాయాధిపతి యెదుటికి తెచ్చినారు.

Tribune, trib'ūne, *n.s.* a certain Roman officer రోమను దేశములో వొక అధికారి.

Tributary, trib'ū-tar-y, *adj* paying tribute పన్ను కట్టే, కప్పముకట్టే. or subject కింది వాండ్లుగా వుండే. * princes పన్నుకట్టే రాజులు, పన్ను చెల్లించే రాజులు, స్వల్పరాజులు. the streams which are * to the Ganges గంగలో వచ్చి కలిసే చిన్న నదులు.

Tributary, trib'ū-tary, *n.s.* one who pays tribute కప్పము కట్టేవాడు, పన్ను చెల్లించే కొద్దిరాజు. this river has several tributaries యీ యేట్లో నానా చిన్న నదులు వచ్చి కలుస్తున్నవి.

Tribute, trib'ūte, *n. s.* పన్ను, కప్పము, కరము. praise is a just * to merit గుణవంతుడికి మెప్పులు కలగడము సహజ ధర్మమే. they paid him the * of their tears వాడ్ని గురించి వీండ్లు యేడవడము సహజ ధర్మమే.

Trice, trīce, *n. s.* an instant; a moment క్షణము, నిమిషము. in a * ఆటక్కున, తక్షణము, నిమిషములో.

Trick, trick, *n. s.* యుక్తి, కుయుక్తి, చమత్కారము. or evil device మోసము, వంచన. or ill habit దుర్గుణము, పికలాటకము. this horse has a bad * of biting యీ గుర్రానికి కొరికే దుర్గుణము వున్నది. a * at cards meaning one time కాకితాల ఆడడములో వొక పట్టు.

To Trick, trick, *v. a.* మోసపుచ్చుట, వంచించుట. to trick out; to dress; to adorn దిద్దుట, శృంగారించుట.

Tricked, *adj.* defrauded మోసపోయిన, వంచింపబడ్డ. * out శృంగారించబడ్డ.

Trickery, *n. s.* fraud, guile మోసము, వంచన పికలాటకము, టక్కు.

To Trickle, trickle. *v. n.* to fall in drops బొట్లు బొట్లుగా కారుట. trickling tears బొట్లుబొట్లుగా కారే కన్నీళ్ళు.

Trickling, *n. s.* బొట్లు బొట్లుగా కారడము.

Tricksiness, *n. s.* or prettiness, చమత్కారము.

Tricksome, *adj.* చమత్కారియైన.

Tricksy, *adj.* చమత్కారియైన.

Tricolor, *n. s.* త్రివర్ణము. అనగా the flag of the French republic ప్రెంచి దేశపు ప్రజా ప్రభుత్వము చేసేవారి ధ్వజము, మువ్వన్నె కొడి.

Trident, trī'dent, *n. s.* a three forked sceptre of Neptune వరుణుడి చేతి త్రిశూలము, శూలము, మూడువంగలు గల యీటె.

Tried, *past part.* పరిక్షించబడ్డ, విమర్శించబడ్డ, విచారణ చేయబడ్డ, పరీక్షకు నిలిచిన. * in the furnace పుటాలకు తీరిన.

Triennial, trī-enn'yal, *adj.* మూడేండ్లకు వొక మాటు వచ్చే.

Triennially, *adv.* మూడేండ్లకు వొకమాటుగా.

Trier, *n. s.* పరిక్షించేవాడు. న్యాయాధిపతి, తగవరి.

To Trifle, trī'fle, *v. n.* to act or talk with levity వ్యర్థముగా ప్రవర్తించుట, నిరర్థకముగా మాట్లాడుట. to indulge in light amusements వృథాగా పొద్దుపుచ్చుట. do not * with me, give me a plain answer నా దగ్గిర పనికిమాలిన మాటలు లేకుండా పరిష్కారము చెప్పు. he is trifling with us మా దగ్గిర పనికిమాలిన మాటలాడుతున్నాడు. he ed away his time కాలమంతా వ్యర్థముగా పోగొట్టినాడు.

Trifle, trī'fle, *n. s.* a slight thing, nonsense అల్పము, స్వల్పము, కొంచెము, కాస్త. lend me a * నాకు కొంచెమియ్యి. he spent all his time in es వాడి కాలమునంతా వృథాగా పోగొట్టినాడు. is this a *? ఇది స్వల్పమా, ఇది సామాన్యమా. it is no * ఇది స్వల్పము కాదు. for such a * ఇంత కొంచెమునకు, యింత స్వల్పమునకు. he paid but a * for the cloth ఆ గుడ్డకు వాడు యిచ్చినది కొంచెమే. this house is a mere elegant * యీ యిల్లు చక్కని సొగసేగాని పనికిమాలినది. a kind of food ఆహారభేదము.

Trifler, trī'fler, *n. s.* పనికిమాలిన మాటలాడేవాడు, వ్యర్థముగా ప్రొద్దుపుచ్చేవాడు.

Trifling, trī'fling, *adj.* అల్పమైన, స్వల్పమైన, పనికిమాలిన, నిష్ప్రయోజకమైన.

Trifling, trī'fling, *n. s.* పనికిమాలినమాట, తెలివిలేని పని, నిరర్థకమైన పని.

Trigger, trig'ger, *n. s.* of a gun తుపాకి గుర్రము పడేటట్టుగా అదిమే తుపాకి కట్టె కింది బిళ్ల.

Triglott, *n. s.* a book written in three languages త్రిభాషాగ్రంథము.

Trigon, *n. s.* a triangle త్రికోణము.

Trigonometrical, trig-ō-nō-met'ri-cal, *adj.* త్రికోణవస్తువులను కొలిచే శాస్త్ర సంబంధమైన.

Trigonometry, trig-ō-nom,ē-try, *n. s.* the measuring of triangles మహాగణితములో వొక భాగము. Drz. says త్రికోణవస్తు పరిమాణ విద్య. త్రికోణములను కొలిచే శాస్త్రము.

Trilateral, trī-lat'er-al, *adj.* having three sides మూడుపక్కలు గల.

Trill, trill, *n. s.* a quaver, a shake of the voice in singing or of the sound of an instrument కంపస్వనము, స్వరముయొక్క కంపనము, రవ, కులుకు.

To Trill, trill, *v. a.* కంపస్వనముగాపాడుట, రవలు పలుకుట. or flow పారుట, కారుట. In Chaucer. 1.285 foot, *to trill a pin* is, to turn a peg బిరడాను తిప్పుట.

Trilling, *part* uttering with a quaver or shake కంపస్వనముయిచ్చే, రవలు పలికే. * notes కంపస్వనములు, మధుర స్వనములు. రవలుపలికే స్వరములు

Trillion, trill'yon, *n. s.* వెయ్యిలక్షలు.

Trim, trim, *adj.* neat, nice; dressed up ముద్దుగా వుండే, సుందరమైన, సొగసైన, వొప్పుగా వుండే, పరిపాటిగా వుండే, సిద్ధముగా వుండే, ఆయత్తముగా వుండే. See Boswell (12th Apr. 1778.)

To Trim, trim, *v. a.* to put in due order దిద్దుట, సవరించుట. to dress శృంగారించుట, పరిష్కరించుట. to clip or to shave కత్తిరించుట, గొరుగుట. to * the beard గడ్డమును కత్తిరించి బాగుచేసుట. to * a hedge వెలుగుయొక్క కొమ్మలను కత్తిరించి బాగుచేసుట. he trimmed the board ఆ పలకను చెక్కి సవరించినాడు. to lop off as superfluous branches అధికముగా పెరిగిన కొమ్మలను నరికివేసుట. to decorate with extra ornaments అట్టకు నరిగె గోటుమున్ను కాలువకు కుట్లారుమున్ను అంచులు మొదలైనవాటితో అలంకార్త

ముగా పెట్టి కుట్టుట. she trimmed the gown with lace అది పావడకు సరిగె గోటుపెట్టి కుట్టినది. he trimmed her well దాన్ని బాగా శిక్షించినాడు, గద్దించినాడు.

To Trim, trim, *v. n.* to balance; to fluctuate; to be of two minds డోలాయమానపడుట, ఇటూగాక అటూగాక వుండుట, ఉభయ భ్రష్టత్వముగా వుండుట, యీ మతమున్నుగాక ఆ మతమున్నుగాక వుండుట.

Trim, trim, *n. s.* dress, state, condition వేషము, అలంకారము, స్థితి, అవస్థ, దశ.

Trimly, *adv.* nicely, properly ఒప్పుగా, ముద్దుగా, సిద్ధముగా.

Trimmed, *adj.* put in good order; dressed; ornament; clipped; shaved: balanced; rebuked సవరించబడ్డ, దిద్దబడ్డ, అలంకరించబడ్డ, కత్తిరించబడ్డ, గొరగబడ్డ, డోలాయమానపడే, ఉభయాట్లు పెట్టబడ్డ, గదమాయయించబడ్డ.

Trimmer, trim'mĕr, *n. s.* ఈ మతమున్ను గాక ఆ మతమున్నుగాక వుభయ భ్రష్టత్వముగా వుండే వాడు.

Trimming, trim'ming, *n. s.* ornamental appendages to a garment, as lace ribbons, and the like వస్త్రానికి అలంకారార్థముగా పెట్టి కుట్టే సరిగె గోటునాడా మొదలైనది. he gave them a handsome * వాండ్లను బాగా చీవాట్లుపెట్టినాడు, గద్దించినాడు.

Trimness, *n. s.* neatness విలక్షణము, గరాగరిక, the state of being close and in good order క్రమము, యేర్పాటు, సన్నాహము.

Trine, trīne, *n. s.* an aspect of plants placed in three angles of a trigon, in which they are supposed by astrologers to be eminently benign త్రికోణముగా వుండే నక్షత్ర త్రయము, ఇది జ్యోతిశ్శాస్త్రములో వచ్చేమాట.

Trinity, trin'i-ty, *n. s.* త్రిత్వము, మూర్తిత్రయము the Hindu * త్రిమూర్తులు. Drz. says ఈశ్వర త్రిత్వభావము, త్రైకత్వము. the Bangali prayer book says త్రిత్వము.

Trinity-house, *n. s.* an institution in London వర్తకము అభివృద్ధిచేసేవొక కార్ఖానా, యిందులో వాడ కాండ్ల వ్యాజ్యములను విచారించే న్యాయాధిపతులు విచారణను జరిగిస్తారు.

Trinket, tring'ket, *n. s.* a jewel; a toy, a thing, or furniture of little value నగ, పిల్లలు ఆట్లాడుకొనే సామాను, అల్పవస్తువు. It is a mere * అది వట్టి పనికిమాలిన వస్తువు. *s worth of a thousand rupees వెయ్యి రూపాయల నగలు. a conjure's *s మంత్రగాడు పెట్టుకొనే సామాను. *s నగానట్రా, గుల్లాగుట్ర. worthless *s పనికి మాలిన బొమ్మలు.

Trio, *n. s.* three; a piece of music requiring three performers మూడు, ముగ్గురుకూడి పాడేటి a * of fools ముగురు పిచ్చివాండ్లు. the * ఆ ముగ్గురు, ఇది యెగతాళిమాట.

To Trip, trip, *v. n.* to err or fail; to stumble తప్పుట, జారుట. he tripped and fell జారిపడ్డాడు. my horse tripped and fell నా గుర్రము కాలు జారి పడ్డది. he tripped in saying these words యీ మాటలు చెప్పడములో తప్పినాడు. she was tripping along అది బిరబిర వస్తూ వుండినది.

To Trip up, *v. a.* to make him fall కాలు జారి పడేటట్టు చేసుట. he ran away but I tripped him up వాడు పరుగెత్తగా నే వాణ్ని కాలు జారి పడేటట్టు చేసినాను.

Trip, trip, *n. s.* a stumble కాలుజారడము, స్ఖలనము, తప్పడము, జారడము, జరగడము. this was a * of the tongue యిది నోరుజారి వచ్చిన మాట there is a * in this account యీ లెక్కలో వొక తప్పు వున్నది. a short journey స్వల్ప ప్రయాణము, నడ, తడవ. the cart made four *s ఆ బండి నాలుగు తడవలు పోయివచ్చినది. the boat made three *s ఆ పడవ మూడు తడవలు పోయివచ్చినది. he took a * to Conjeveram కంచికి వొక ప్రయాణము పోయివచ్చినాడు.

Tripartite, trip'ar-tīte. *adj.* having three corresponding parts or copies మూడు ప్రతులుగా వుండే, పరస్పరం వ్రాసుకోబడ్డ. indentures * మూడు ప్రతులుగా వ్రాసి ముచ్చికాలు.

Tripe, trīpe, *n. s.* the intestines; the guts పేగులు.

Triphthong, trip'thong, *n. s.* a coalition of three vowels to form one sound; as, *eye* (sounded as I:) or in French *eau*; which three are sounded as one letter O మూడు అచ్చులు కలిసి పుట్టే వొక శబ్దము.

Triple, triple, *adj.* threefold; consisting of three conjoined మూడింతలైన, మూడు విధములైన. * headed త్రిశిరస్కుడైన. this was a * reward యిది మూడు విధములుగా వుండే బహుమానము. a * crown పొరటిమీద పొరటి మూడుగా వుండే కిరీటము. his relations, his religion, and his trade formed a * tie వాని చుట్టములు వాని మతము వానివృత్తి అనే త్రివిధ సంబంధము కలిగినది.

To Triple, triple, *v. a.* మూడింతలుచేసుట, ముమ్మడించుట.

Triplet, trip'let, *n. s.* three verses rhyming together మూడు చరణములుగల శ్లోకము, మూడు పాదములుగల పద్యము.

Triplicane, *n. s.* (a part of Madras so called by the English) తిరువల్లికేణి.

Triplicate, trip'li-cāte, *adj.* ఒకటే సంగతిని గురించి పేర్చు మాత్రము మార్చి ముగ్గురిపేరిట మూడు ప్రతులు వ్రాసిన. a document written in * ఒకటే సంగతిని గురించి ముగ్గురిపేరిట మూడుగా వ్రాసిన దస్తావేజు.

Triply, *adv.* త్రివిధములుగా, ముమ్మారుగా. this is * unlawful ఇది ముమ్మాటికి అన్యాయము. * fertile ముక్కారులు పండే.

Tripod, trī'pod, *n. s.* a seat with three feet ముక్కాలిపీట.

Tripoly, *n. s.* a sharp cutting sand మెరుగు యిసుక.

Tripos, *n. s.* ప్రశ్న, సమస్య.

Tripping, trip'ping, *adj.* quick; nimble వడిగల, త్వరితమైన. * accents రవలు, కులుకు. * steps వడిగాపెట్టే అడుగులు, త్వరగా నడిచేనడ.

Trippingly, *adv.* వరవర, చిరచిర, వడిగా, త్వరగా.

Trireme, *n. s.* a galley or vessel with three benches or ranks of oars on a side ఒక విధమైన పెద్ద పడవ.

Trisyllable, tris'yl-lable, *n. s.* మూడు అక్షరములు గల శబ్దము.

Trite, trīte, *adj* worn out; common; not new పాతగిలిన, అబ్బురపడ్డ, లోకరూఢియైన, వింతకాని. a * story అందరు యెరిగిన కథ, అనగా వింత లేనిది. that is a * saying అది కొత్త మాట కాదు. it is a * observation అది వాడుకగా అనే మాట, లోకరూఢిగా వుండేమాట.

Triteness, *n. s.* staleness; commonness పాతతనము, వింతలేనిది, సామాన్యత. from the * of this saying ఇది లోకరూఢిగా చెప్పేమాట గనక, యిది వినివినివుండే మాటగనక.

Tritheism, *n. s.* the opinion which holds three distinct gods ముగ్గురు దేవుండ్లు కద్దనే మతము.

Triton, *n. s.* a sea god; half man and half fish సగము మనిషి సగము చేపగా వుండే సముద్ర దేవత.

To Triturate, *v. a.* to thrash, to pound నూర్చుట, నూరుట.

Triturated, *adj.* నూరిన, నూర్చిన.

Trituration, trit ū-rā'shon, *n. s.* నూరడము.

Triumph, trī'umf, *n. s.* pomp for success, pomp with which a victory is publickly celebrated జయము, గెలుపు, జయోత్సవము, జయోల్లాసము, జయించినవాడు వూర్గోలగముగా వూరేగడము. the * of Adonis శరాంక విజయము. this was a great * over their pride దీనివల్ల వాండ్లకు గర్వ భంగమైనది. patience is a * over passions శమనము పంచేంద్రియములకు భగ్నకారి.

To Triumph, trī'umf, *v. n.* to obtain victory జయము పొందుట. at last he *ed తుదకు జయమును పొందినాడు.

Triumphal, trī-umf'al, *adj.* జయమును గురించిన, జయ సంబంధమైన. a * procession జయోత్సవము. a * arch జయోత్సవములో కట్టిన తోరణము.

Triumphant, trī-umf'ant, *adj* victorious జయించిన, గెలిచిన. he rode * through the city జయమును పొంది వూర్గోలగముగా ఆ వూరిగుండా పోయినాడు. this was a * proof యిది దివ్యమైన పురావారణ.

Triumphantly, *adv.* జయోల్లాసముగలవాడై దివ్యముగా. he sat * in public వాడు వూర్గోలగముగా కూర్చున్నాడు.

Triumvirate, trī-um'vi-rāte, *n. s.* a coalition or concurrence of three men ముగ్గురు కూరులుగా కూడి చేసిన ప్రభుత్వము.

Triune, trī-ūne', *adj.* త్రైకమైన.

Trivet, triv'et, *n. s.* any thing supported by three feet ముక్కాలుపీట. right as a * స్థిరమైనది, దృఢమైనది, కదలనిది, చలనములేనిది, ముక్కాలిపీట వలె నిబ్బరముగా వుంటేటిది.

Trivial, triv'yal, *adj.* trifling, small, inconsidera-

ble స్వల్పమైన, కొద్ది, కొంచెపాటి, విముఖ్యమైన. the * or vulgar name of a herb ఒక మొక్కకు గ్రామ్యమైన పేరు.

Trochee, trō'kée, *n. s.* ఛందస్సులోగణం. అనగా ఒక గురువు ఒక లఘువుగల గణము.

Trod, Trodden, troddn, *past participle* of the verb To Tread తొక్కిన. the new road is not yet trodden smooth యీ కొత్త మార్గము యింకా నడిచి అరగలేదు.

Trode, trode, *past tense* of To Tread.

Troglodyte, trog'lò-dýte, *n. s.* ఒక దేశస్థుల నామము. వీండ్లు భూమిలో తొవ్విన గుహలలో నివాసము చేసేది.

To Troll, trōll, *v. a.* to play, to roll ఆడించుట, త్రిప్పుట.

To Troll, trōll, *v. n.* to play, to roll ఆడుట, నడుచుట, తిరుగుట.

Trollop, trol'lop, *n. s.* a dirty vile woman తొత్తు, ముండాసిలంజ.

Trollopping, *adj.* base, mean, nasty, contemptible దిక్కుమాలిన, తుచ్ఛమైన, వ్యర్థమైన. (This word is used by Jonathan Oldbuck in his first speech.)

Trombone, *n. s.* a trumpet పెద్దతుత్తార. like a death trumpet మారవంటి ఒక తుత్తార.

Troop, trûp, **Troops,** *n. s.* a company గుంపు, దళము, సైన్యము. a * of horse గుర్రపు స్తోమము. *s of friends బంధు సమూహము.

To Troop, trûp, *v. n.* to go or run hastely దళదళ పరుగెత్తుట. the beggars came trooping to his door బిచ్చగాండ్లు వాడింటి ముందరికి గుంపులు గుంపులుగా వచ్చినారు.

Trooper, trûp'ĕr, *n. s.* a horse soldier గుర్రపు రవుతు, తురుపు సవారు.

Trope, trōpe, *n. s.* a figure of rhetoric గౌణవృత్తి. change of a word from its original signification: as "the clouds *foretell* rain, instead of *foreshew* rain." (Johnson) చిత్రప్రయోగము, భావాంతరము, గభీరార్థము.

Trophied, trō'féd, *adj.* adorned with trophies శృంగారించిన, జయప్రకాశక చిహ్నవిశిష్టమైన. యుద్ధ జయ చిహ్నవిభూషితమైన.

Trophy, trō'fé, *n. s.* something shewn or treasured up in proof of victory జయసూచక చిహ్నము, బలముచేత శత్రువువద్దనుంచి పెరుక్కొన్న వస్తువు.

Tropic, trop'ic, *n. s.* the line at which the sun turns back, of which the north has the * of Cancer, and the south the * of Capricorn ఉత్తర దక్షిణాయన సీమ, కర్కాటక రేఖ, యెండ మెండుగా వుండే దేశము. those who live within the *s ఉష్ణదేశస్థులు.

Tropical, trop'ic-al, *adj.* placed near the tropic ఉత్తర దక్షిణాయన సీమాస్థితమైన, ఉష్ణదేశోత్పన్నమైన. * countries యెండ మెండుగా వుండే దేశములు. under a * sun యెండ అధికముగా వుండే ప్రదేశములో. * fruits ఉష్ణదేశములో పండే పండ్లు. * diseases ఉష్ణప్రదేశములో కలిగే వ్యాధులు.

Tropical, trop'ic-al, *adj.* rhetorically changed from the original meaning రూపకమైన, సాలంకార దృష్టాంతార్థకమైన. this is a * sense of the word ఆ శబ్దమునకు యిది వుత్తరార్థము, గూఢార్థము, శ్లేషార్థము.

Tropology, *n. s.* రూపకాలంకారము.

To Trot, trot, *v. n.* to move with a high jolting pace కాళ్లువేసుకొంటూ పరుగెత్తుట, యిది బండి గుర్రపు పరుగును గురించినమాట. she was always trotting about అది యిటూ అటు తిరుగుతూ వుండినది. a hard trotting horse అధికముగా కుదిలిస్తూ పరుగెత్తే గుర్రము.

To Trot, trot, *v. a.* కాళ్లువేస్తూ పరిగెత్తేటట్టు చేయుట. he trotted out the horse ఆ గుర్రము యొక్క నడను చూపినాడు.

Troth, troth, *n. s.* fidelity సత్యము, ప్రతిజ్ఞ. thereto I plight thee my * వివాహకాలములో స్త్రీపురుషులు యిది సత్యము అనే మాట. also Troth! అనగా సుమీ, సుండి, సెండి.

Trotter, *n. s.* పరుగెత్తే గుర్రము.

Trotters, *n. s.* గొర్రెకాళ్ళగిట్టలు.

To Trouble, truble, *v. a.* తొందరపెట్టుట, శ్రమపెట్టుట, హింసించుట. he *d the water నీళ్ళను కలచినాడు. I will * you for the book ఆ పుస్తకము దయచేయుండి. I will * you for the money ఆ రూకలు చెల్లించవలెను, ఆ రూకలు యియ్యవలెను. I am sorry to * you for the money ఆ రూకలు నీకు యివ్వవలసివది. I will *

you for a reason దానికి సమాధానము చెప్పలేను.

Trouble, truble, *n. s.* తొందర, శ్రమ, సంకటము, కష్టము, బాధ. he is in * వాడు శ్రమపడుచున్నాడు. my *s are over నా తొందర తీరినది. will you take the * to come to his house? వాని యింటిదాకా వచ్చే శ్రమను యెత్తుకొంటారా.

Troubled, *adj.* శ్రమపడ్డ, తొందరపడ్డ. at these words he was * యీ మాటలకు నిండా వ్యాకులపడ్డాడు, యీ మాటలకు నిండా ఆశ్చర్యపడ్డాడు. * water కలిసిన నీళ్లు. being * with headache she laid down తలనొప్పి తొందరచేత పండుకొన్నది.

Troubledly, *adv.* వ్యాకులముగా, తొందరగా.

Troubler, *n. s.* తొందరపెట్టేవాడు, శ్రమపెట్టేవాడు.

Troublesome, truble'sum, *adj.* తొందరైన, శ్రమయైన, కష్టమైన. a * boy దుష్టపిల్లకాయ.

Troublesomeness, *n.s.* తొందర, ఇబ్బంది, సంకటము.

Troublous, *adj.* అయోసకరమైన, తొందరైన, వ్యాకులకరమైన.

Trough, trof, *n. s.* any thing hollowed and open longitudinally on the upper side గాడి, దోనె. in the * of the sea యీ అలకు ఆ అలకు నడమ గాడివలె వుండే పల్లములో.

To Troul, trōl, *v. a* to play, to roll ఆడించుట, తిప్పుట.

To Trounce, troŭnce, *v. a.* to punish శిక్షించుట, దండించుట, గద్దించుట.

Trousers, troŭ'sĕrs, *n. s.* ఇజారు, చల్లడము, పైజామా.

Trousseau, *n. s.* (French) the bride's wardrobe &c. పెండ్లి కూతురికి యిచ్చే వస్త్ర భూషణములు.

Trout, troŭt, *n. s.* a kind of fish ఒక చేప, లేక తేడిన, చేపవంటి వొక మత్స్యము.

Trover, *n. s.* an action for goods found ఒకనివద్ద అగుపడ్డ సొత్తును గురించి తెచ్చే వ్యాజ్యము.

To Trow, trō, *v. n.* to know, to suppose (this is an old word) ఎంచుట, తలచుట, ఎరుగుట, తెలుసుకొనుట. what then, you get the ring and I am to pay the money: I * వుంగరాన్ని నీవు అంటుకొనిపొయ్యేది డూకలు నేను అచ్చుకొనేది గదా. I * not నే నెరగను, కాదునుమీ. * you what she did అది చేసిన పని చూస్తివా. you * what! (the thing I won't mention) అల్లా అది, నీ కెరిగిన ఆ సంగతి. * you? నీకు తెలుసునా. నీవు యెరుగుదువా. Sometimes *you* is omitted, who is that was drowned *? (as in Spectator No. 152.) అక్కడ మునిగిపోయినది యెవరో తెలుసునా.

Trowel, trow'el, *n. s.* కొల్లెరు. he spread the mortar with a * కొల్లెరుతో గచ్చును పరిచినాడు.

Trowsers, *n. s.* ఇజారు, పైజామా.

Troy-weight, trŏy'wāt, *n. s.* the weight by which gold and silver, medicines, bread are weighed మందులు బంగారు వెండిరొట్టెలు వీటిని తూచడమును గురించిన వొక లెక్క. In this weight, 20 grains = a scruple, 8 scruples = a dram, 8 drams—an ounce, and 12 ounces = one pound. (Johnson.)

Truant, trû'ant, *adj.* idle, lazy; loitering సోమరియైన, వూరుతిరిగే. a * boy పల్లెకూటానికి పోకుండా వూరిమీద తిరిగే దుష్టపిల్లకాయ.

Truant, trû'ant, *n. s.* an idler; one who wanders idly about, neglecting his duty సోమరి, వొళ్లు వంగనివాడు, పని విడిచిపెట్టి సోమరిగా వూరిమీద తిరిగేవాడు. to play * దేశదిమ్మరిగా తిరుగుట, పనిచెడి తిరుగుట, పల్లెకూటానికి పోకుండా దుర్మార్గముగా వూరిమీద తిరుగుట.

Truce, trûce, *n. s.* a cessation of hostilities సంధి, యుద్ధము లేకుండా నిలిచివుండడము, కొంతకాలము వరకు యుద్ధము చేయకుండా వుండాలని చేసుకొన్న నియమము. they made a * for ten days యుద్ధాన్ని పది దినాలు నిలిపిపెట్టినారు. they quarrelled for sometime but at present there is a * కొన్నాళ్లు పోట్లాడుతూ వుండినారు గాని యిప్పట్లో కొంచెము నిమ్మళించి యున్నారు. a * to these reflections! యీ ఆలోచనలు యింతమట్టుకు చాలును.

Truce-breaker, *n. s.* నియమోల్లంఘనము చేసినవాడు, A† సొటి తప్పేవాడు.

To Truck, truck, *v. a.* to give in exchange సాటాకోటిబేరము చేసుట, వొక వరుకును యిచ్చి దానికి ప్రతిగా మరివొక వరుకును తీసుకొనుట. he *ed the cloth for rice గుడ్డను యిచ్చి దానికి ప్రతి బియ్యము తీసుకొన్నాడు.

Truck, truck, *n. s.* సాటాకోటిబేరము, వొక వరుకును యిచ్చి దానికి ప్రతి మరివొక వరుకును తీసుకోవడము. a little carriage సామాను తీసుకొని

పొడ్యో పొకవిధమైన బండి.

To Truckle, truckle, *v. n.* to act meanly లోబడి యుండుట. లోనై యుండుట.

Trucklebed, *n. s.* a little bed చిన్న మంచము.

Truculent, trû'cû-lent, *adj.* cruel క్రూరమైన, నిర్దయాత్మకుడైన.

To Trudge, trudge, *v. n.* to jog on heavily, to labour నడుచుట, ఇది నడవడమును గురించి తిరస్కారమైనమాట. you must * నీవు లేచిపో.

True, trûe, *adj.* నిజమైన, సత్యమైన, యథార్థమైన, నిబద్ధియైన, నిశ్చయమైన, వాస్తవ్యమైన. he is a * poet వాడు సాక్షాత్ కవి. those of the * faith సన్మతస్థులైన. this is a * saying ఇది సత్యవాక్యము. this is a * pearl, the other is false ఇది మంచి ముత్యము అది చిప్ప ముత్యము. this is * gold, the other is not ఇది అచ్చమైన బంగారు అది కాకిబంగారు. this was * generosity, the other was mere waste ఇది నిజమైన దాతృత్వము అది పాడులో వేయడము, ఇది సద్వినియోగము అది దుర్వినియోగము honest పెద్దమనిషియైన. these are the * men and those are the rogues వీండ్లు పెద్దమనుష్యులు వాండ్లు దొంగలు. she was ever * to him అది ఆయనవద్ద యెప్పుడున్ను సత్యముగా నడుచుకొంటున్నది, అనగా అది పతివ్రతగా వున్నది. exact సరియైన. this level is not * యీ నీరు మట్టపలక కరారైనది కాదు, దీనిలో నీరు మట్టము కట్టితే సరిగ్గా వుండేదిలేదు. these scales are not * యీ త్రాసు సరిగ్గా వుండలేదు, అనగా యీ త్రాసులో వారది వున్నది his words were made * వాడి మాటలు నిజమైనవి. he has spoken to them ; * ! but they will not hear వాడు వాండ్లతో మాట్లాడినది వాస్తవ్యమేగాని వాండ్లు వొప్పరు. they are his brothers, * ! but will they help him ? వాండ్లు వానితోడ బుట్టినవాండ్లయినది నిజమే గాని వానికి వాండ్లు సహాయము చేతురా. a * copy యథామాతృకగా వ్రాసిన ప్రతి. he is a * born Englishman వాడు నిజమైన ఇంగ్లిషువాడు. In astronomy the * place of a planet స్ఫుటగ్రహము.

Truebred, *adj.* of a right breed సంకరజాతి కాని, అచ్చమైన.

Truehearted, trûe-härt'ed, *adj.* honest ; faithful ధీరుడైన, ధైర్యశాలియైన, నిష్కపటమైన.

Truelove, *n. s.* a sweetheart ప్రాణనాయకి, ప్రాణనాయకుడు, ఇది నీచమాట. she is his * అది వాని ప్రాణనాయకి.

Trueloveknot, *n. s.* lines drawn through each other with many involutions, considered as the emblem of interwoven affection యంత్రభేదము.

Truest, *adj.* అతి నిశ్చయమైన, మిక్కిలి నిజమైన. they are your * friends who show you your errors నీ తప్పులను నీకు తెలియచేసే వారే నీస్నేహితులు.

Truffle, trûffle, *n. s.* a subterraneous vegetable production, a kind of mushroom, of a fleshy, fungous structure and roundish figure ; an esculent substance, much esteemed మంటిలోపుట్టే వొకకాకభేదము.

Truism, trû'ism, *n.s.* a self-evident and undeniable truth సర్వసమ్మతమైన వాక్యము, అందరున్ను వొప్పుకోతగ్గమాట, లోకప్రసిద్ధము. it is a mere * that a man must pay his debts ప్రతిమనిషిన్ని తన రుణమును చెల్లించవలె నవేది అందరున్ను వొప్పుకోతగ్గమాటేను. "Qnly. Rev. Oct. 1844 page 491 says" Dr. Arnold had greatly modified the truism (Or FALSISM) about (history) philosophy teaching by example" Here it implies *vulgar notion,* i. e. లోకప్రతీతి.—It is a * that all women are curious, talkative and fickle ; whereas it is *not true* సిద్ధాంతము సరేగాని వాస్తవ్యముకాదు = లోక ప్రతీతి = వదంతి, అందరు చెప్పేది.

Trull, trull, *n. s.* తొత్తు, లంజ.

Truly, trû'ly, *adv.* నిజముగా, వాస్తవ్యముగా. he is * a poet వాడు కవీశ్వరుడే. * I don't care నాకు చింతలేదుసుమీ. your's very * అంతర్యామికి తేవలెను, మనమకు తేవలెను, ఇది జాబులో కడాపట వ్రాసేమాట.

Trump, trump, *n. s.* తుత్తార, వూదేకొమ్ము. a winning card కాకితాల ఆటలో త్రుంపు అనే కాకితము.

Uncircumspect, un-cer'cum-spect', *adj.* not cautious జాగ్రతలేని.

Uncivil, un-civ'il, *adj.* unpolite మర్యాదయెరగని, నాగరికములేని, మోటు.

Uncivilized, un-civ'il-īzd, *adj.* నాగరికము లేని, మొండి.

Uncivilly, un-civ'il-ly, *adv.* అమర్యాదగా, మోటుగా.

Unclarified, un-clar'i-fīd, *adj.* not purified నిర్మలము చేయబడని. * sugar శాగుచేయబడని బెల్లము.

Unclassical, *adj.* ప్రాకృతమైన, పామర. classical language సంస్కృతము. * language ప్రాకృతము.

Uncle, ung'cle, *n.s.* తల్లి దండ్రులకు తోడబుట్టినవాడు paternal * తండ్రి తోడబుట్టినవాడు. maternal * మేనమామ.

Unclean, un-clēn', *adj.* foul; dirty; filthy అపరిశుద్ధమైన, మలినమైన, రోతైన. the * spirit అమేధ్యభూతము. Luke XI. 24. A†. G†. says అశుద్ధశక్తి. B† says అపవిత్రభూతము. while she was * ఆది కడగా వుండేటప్పుడు.

Uncleaned rice, *n. s.* వడ్లు.

Uncleanliness, un-clen'li-ness, *n. s.* మాలిన్యము, మురికి, రోత, అశుచి. In 1 Thes. IV. 7. అశుచిక్రియ.

Uncleanly, un-clen'ly, *adj.* foul, dirty అపరిశుద్ధమైన, రోతైన, మలినమైన.

Uncleanness, *n. s.* nastiness అశుచి, మాలిన్యము. or lewdness; wickedness కొంటెతనము, పోకిరితనము, దుర్మార్గము. from the * of their lives వాండ్లు అనాచారులు గనక, వాండ్లు భ్రష్టులు గనక.

To Unclench, un-clensh', *v. a.* పిడికిలించిన చేతిని విచ్చుట, విడిపించుట.

Unclerical, *adj.* not fitting a clergyman పాదులకు నిషిద్ధమైన. they accused him of * conduct పాదులకు తగని నడత నడచినా డన్నారు.

Unclipped, *adj.* కత్తిరించబడని, గొరగబడని. * coins అంచులు కత్తిరించబడని నాణ్యము, చెల్లే నాణ్యము.

Unclogged, *adj.* set free నిర్బంధము లేకుండా వుండే, విచ్చలవిడిగా వుండే.

Uncloistered, *adj.* set at large విడుదల చేయబడ్డ, విడుకులైన.

To Unclose, un-clōze'. *v. a.* to open తెరుచుట.

Unclosed, *adj.* తెరిచియుండే, మూయని వికసించియుండే, ముగియని తీరని. an * door తెరిచి వుండే తలుపు. an * account తీరనిలెక్క, పరిష్కారము కాని లెక్క.

Unclothed, *adj.* బట్టలను విప్పివేయబడ్డ, దిగంబరమైన, దిసమొలగా వుండే.

Unclouded, un-cloud'ed, *adj.* మబ్బులేని, మబ్బు విచ్చిన. the * sky నిర్మలముగా వుండే ఆకాశము. an * face వ్యసనములేని ముఖము.

Uncoated, *adj.* తోలు తీయబడ్డ, మట్టలు వొలువబడ్డ. an * gem సానపెట్టిన రెంపు.

Uncoerced, *adj.* not forced నిర్బంధము చేయబడని, బలాత్కారము చేయబడని, బలవంతము చేయబడని. * by law he would never pay the money కోర్టులో వేసి నిర్బంధము చేస్తేగాని వాడు ఆరూకలు యివ్వడు.

To Uncoil, un-côil', *v. a.* చుట్టవిప్పుట. he *ed the rope ఆ తాడుచుట్టను విచ్చినాడు. when the snake *ed itself పాము చుట్టవిచ్చి బయలుదేరగానే.

Uncoined, *adj.* నాణ్యముగా చేయబడని. * silver యింకా రూపాయిలుగా వేయని వెండి.

Uncollected, un-col-lect'ed, *adj.* రాబట్టని, పోగు చేయబడని, తండబడని. * debts యింకా తండని అప్పులు.

Uncoloured, *adj.* వర్ణము వేయని.

Uncombed, un-cōmd', *adj.* దువ్వని, దువ్వి చక్కపెట్టబడని.

Uncomeliness, *n. s.* వికారము. from the * of their dress వాండ్ల వుడుపు వికారమైనది గనక.

Uncomfortable, un-cum'fort-able, *adj.* not pleasant, disagreeable హాయిగా వుండని, సుఖకరము కాని, సౌఖ్యములేని.

Uncomfortably, *adv.* సౌఖ్యము లేకుండా, హాయి లేకుండా.

Uncommon, un-com'mon, *adj.* వింతైన, విచిత్రమైన. from the * beauty of the flower యీ పుష్పము యొక్క సౌందర్యము యొక్కటా లేదు గనక.

Uncommonly, *adv.* వింతగా, విచిత్రముగా, మిక్కిలి, బహు, నిండా, అతిశయముగా. it is * cold this morning నేటి చలి యెన్నడూ లేదు.

Uncommunicated, un-com-mū'ni-cāt-ed, *adj.* తెలియచేయబడని, యెరుక చేయబడని. this news being * to them యీ సమాచారము వాండ్లకు తెలియ చేయనందున.

Uncommunicative, *adj.* not easy in talking, reserved మర్మి అయిన, తోటాకాని.

Uncompelled, un-com-pelld', *adj.* బలాత్కారము చేయబడని.

Uncomplete, *adj.* not perfect అసమగ్రమైన.

Uncompounded of, *adj.* విశిష్టముకాని, కూటము కాని. * of earth and air మృద్వాయువిశిష్టము కాని.

Uncompromising, *adj.* not yielding లోబడరాని, సమాధానానికిరాని. an * honesty నిశ్చయమైన

పెద్దమనిషితనము.

Unconcealed, *adj.* దాచని, స్పష్టమైన, విశదమైన. * hatred ప్రత్యక్షమైన విరోధము, బాహాటమైన విరోధము.

Unconcern, un-con-cern', *n. s.* carelessness, heedlessness, negligence ఉపేక్ష, అజాగ్రత, నిశ్చింత.

Unconcerned, un-con-cernd', *adj.* not having any care అక్కరలేని, శ్రద్ధలేని. I am * in this business యీ పని నాకు అంత అక్కరలేదు. they are * for him వాని చింత వీండ్లకు అక్కరలేదు. * at this sight దీన్ని చూచి చింతపడని వాండ్లై.

Unconcernedly, *adv.* నిశ్చింతగా, విచారములేక.

Unconcocted, *adj.* raw, not dressed, not cooked వండని, పచనముకాని. a mere * letter ఆలోచన లేకుండా వ్రాసినజాబు.

Uncondemned, *adj.* నేరములేని, నిరపరాధులైన. those who are * నేరము నిరూపించబడని వాండ్లు.

Unconditional, *adj.* absolute నియమములేని, నొడంబడికలేని, నిరుపాధికముకాని. he received an * pardon నిరుపాధికముగా చేసిన మన్నింపును పొందినాడు.

Unconditionally, *adv.* absolutely ఒడంబడికలేకుండా, నిరుపాధికముగా.

Unconfined, *adj.* యథేచ్ఛగావుండే విడిగావుండే, విడుదలగావుండే.

Unconfirmed, *adj.* రూఢిపడని, స్థిరపడని. a statement * by evidence సాక్షులచేత రూఢికాని మాట. రూఢిచేయ పడనిమాట.

Unconfused, *adj.* కలవరపడని, చీకాకుపడని, భ్రమపడని.

Unconfuted, *adj.* కొట్టివేయబడని, ఖండించబడని.

Uncongealed, *adj.* పేరని, పేరుకొనిపోని, ఘనీభవించని, గడ్డకట్టుకోని.

Uncongenial, *adj.* గిట్టని, యిమడని, అనుకూలముకాని, విరోధమైన. an * climate వొంటికి గిట్టని దేశము.

Uncongeniality, *n. s.* గిట్టమి, విరోధము. from the * of the climate ఆ దేశము శరీరానికి గిట్టదు గనక.

Unconnected, *adj.* అసంగతమైన. a few * words కొన్ని పూర్వోత్తర సందర్భములేని మాటలు.

Unconquerable, *adj.* not to be mastered అసాధ్యమైన, జయించగూడని. from an * hatred towards them వాండ్ల యందుండే తీరని ద్వేషమువల్ల.

Unconquered, *adj.* ఓడని, జయించబడని.

Unconscientious, *adj.* అన్యాయమైన, అధికమైన. an * price అధికవెల, అన్యాయమైన వెల.

Unconscientiously, *adv.* అన్యాయముగా, అధికముగా.

Unconscientiousness, *n. s.* అన్యాయము, అతిశయము, అధికము.

Unconscionable, *adj.* vast, prodigious, horrible నిండా, ప్రచండమైన, అన్యాయమైన. this is an * price యిది నిండా అన్యాయమైన వెల.

Unconscionably, *adv.* నిండా, మిక్కిలి.

Unconscious, *adj.* ignorant తెలియని, యెరగని. she fainted; and while she was * they carried her away అది మూర్ఛపోయి వొళ్ళు తెలియకుండా పడి వుండేటప్పుడు దాన్ని యెత్తుకొని పోయినారు. an infant is * బిడ్డకు వొకటీ తెలియదు.

Unconsciously, *adv.* తెలియక, అజ్ఞానత, అబుద్ధిపూర్వకముగా. he * opened his hand తెలియక చెయి విచ్చినాడు. he * favoured the plaintiff అబుద్ధి పూర్వకముగా ఫిర్యాది విషయములో దయగా నడిపించినాడు.

Unconsciousness, *n. s.* తెలియమి, యెరగమి, అజ్ఞానము. from my * of his intention వాడి యత్నము నాకు తెలియనందున.

Unconsecrated, *adj.* నైవేద్యము చేయబడని, ఈశ్వరార్పణము చేయబడని.

Unconsidered, *adj.* ఆలోచించని, ఆలోచనలేని.

Unconstant, *adj.* not study నిలకడలేని, అస్థిరమైన.

Unconstitutional, *adj.* విరుద్ధమైన, విపరీతమైన.

Unconstrained, *adj.* natural, easy, plain నిర్బంధములేని, అడ్డములేని, నిరంకుశమైన, సహజమైన. this letter is written in an * style యీ జాబు సరళముగా వ్రాయబడి యున్నది.

Unconstrainedly, *adv.* దండాయమానముగా, పరవశముగా.

Unconsumed, *adj.* not wasted తీరిపోని, మిగిలిపోని, అయిపోని, దగ్ధముకాని.

Uncontested, *adj.* not disputed, evident, plain నిర్వివాదమైన, నిరాక్షేపముగా వుండే, స్పష్టమైన.

Uncontrite, *adj.* not penitent పశ్చాత్తాపము లేని, అనుతాపములేని.

Uncontrollable, *adj.* ungovernable అనర్గళమైన,

అడచగూడని, సాధ్యముకాని. an * excess of fury పట్టగూడని మహత్తైన కోపము.

Uncontrollably, *adv.* యథేచ్ఛగా, విచ్చలవిడిగా, ప్రచండముగా.

Uncontrolled, *adj.* not restrained అస్వాధీనమైన, వశ్యముకాని, అణగని, నిరంకుశమైన, ప్రచండమైన. this is an * truth (Swift) ఇది రూఢి, దీనికి వొక ఆక్షేపములేదు. The words of Swift are "It is an * truth that no man ever made an ill figure, who understood his own talents, nor a good one, who mistook them."

Uncontrolledly, *adv.* యథేచ్ఛగా, విచ్చలవిడిగా, ప్రచండముగా.

Uncontroverted, *adj.* not disputed నిర్వివాదమైన, నిస్సందేహమైన, నిరాక్షేపమైన.

Unconverted, *adj.* not changed in opinion ; not turned from one faith to another మారని, నిష్ప్రయోజనమైన, మతము విడిచి మరివొక మతములో ప్రవేశించని.

Unconvinced, *adj.* not persuaded ఒప్పుకోని, నమ్మని, యెరగని. those who are * నమ్మనివాండ్లు, వొప్పుకోనివాండ్లు.

To Uncord, *v. a.* to unbind విప్పుట, కట్లువిప్పుట.

Uncorrected, *adj.* దిద్దని.

Uncorrupt, *adj.* not spoiled, not tainted with wickedness చెడిపోని, సత్యసంధుడైన, సన్మార్గుడైన, లంచగొట్టుకాని.

Uncorrupted, *adj.* చెడిపోని, మురిగిపోని, ఆభాసము కాని, దుర్నీతి యెరగని.

Uncorruptness, *n. s.* సన్మార్గము, సత్స్వభావము, సునీతి. in Titus II. 6. అవికారిత్వము C†. నిష్కళంకము P†.

To Uncouple, un-cuple', *v. a.* to loose dogs from their couples, to set loose పెనవిప్పుట, విడిచిపెట్టుట, విప్పి విడిచిపెట్టుట.

Uncourteous, un-curt'yus, *adj.* uncivil ; unpolite అమర్యాదస్థుడైన, విరసుడైన. he was * to them వాడువాండ్లకు సన్మానము చేయలేదు.

Uncourteously, *adv.* అమర్యాదగా, విరసముగా.

Uncourteousness, *n. s.* incivility అమర్యాద.

Uncourtly, un-cōrt'ly, *adj.* not elegant, rude అమర్యాదస్థులైనా, మొండి, మోటువాండ్లైన, మూర్ఖులైన.

Uncouth, un-cŏŏth, *adj.* odd ; strange మొండిదైన, మూర్ఖమైన, వికారమైన. their manners are * వాండ్లది మోటరీతి.

Uncouthly, *adv.* oddly ; strangely మోటతనముగా, పల్లెప్రాయముగా.

Uncouthness, *n. s.* oddness ; strangeness మోటతనము, గ్రామ్యత్వము. from the * of his language వాడు మోటతనముగా మాట్లాడడమువల్ల.

Uncovenanted, *adj.* not promised by covenant ఒడంబడికె యివ్వని, ముచ్చిలికా యివ్వని, వొడంబడికె తీసుకోబడని. * mercies నిరుపాధికమైన కృప. an * servant వొడంబడికె యివ్వని వుద్యోగస్థుడు.

To Uncover, *v. a.* to strip, to make naked, to remove any covering from, బట్టలు విప్పివేసుట, దిసమొలచేసుట, మూతతీసుట, తెరుచుట, మునుకు తీసుట. when he *ed the dish మూత తియ్యగానే. when he *ed her breast దానిపై కొంగ తీయగా.

To Uncover, *v. n.* to take off his hat తలమీది టోపినిచేత తీసుకొనుట. they *ed to him అయనను చూచి టోపిని చేతికి తీసుకొని మర్యాదచేసినారు.

Uncovered, *adj.* మూతలేని, కప్పని, మూయబడని, ఉత్తతలతో, బోడితలతో. he walked in the procession * వూరేగింపులో బోడితలతో పోయినాడు.

To Uncreate, *v. a.* వినాశనము చేసుట.

Uncreated, un-crē-āt'ed, *adj* not yet created సృష్టించబడని, అనాదియైన, శాశ్వతమైన.

To Uncrown, un-crown', *v. a.* to dethrone రాజ్యభ్రష్టుణ్ని చేసుట. they *ed their king రాజుకు ప్రభుత్వము లేకుండా వెళ్లగొట్టినారు.

Unction, ungc'shon, *n. s.* anointing అభ్యంజనము. extreme * మరణావస్థయందుచేసే లేపనము. ఇది కాతోలిక్కు వాండ్లలో చరమదశలో చేసే వొక కర్మము. spirit, force తేజస్సు, ఉద్రేకము, శక్తి.

Unctuosity, *n. s.* oiliness ; fatness ; greasiness జిడ్డు.

Unctuous, ungc'tū-us, *adj.* oily ; fat ; greasy జిడ్డుగా వుండే. an * fluid తైలము, నెయ్యి.

Unctuousness, *n. s.* oiliness ; greasiness జిడ్డు.

Uncultivated, un-cul'ti-vāt'ed, *adj.* not tilled ; not instructed ; rude ; rough in manners దున్నని, అశిక్షితుడైన, ప్రాకృతుడైన, పామరుడైనా, మోటువాడైన.

Uncumbered, *adj.* not burdened ఇబ్బందిలేని, పీకు

లాటలేని. సంకటములేని.

Uncurable, *adj.* స్వస్థముకాని, అసాధ్యమైన.

Uncurbed, un-curbd', *adj.* అణగని.

Uncured, *adj.* కుదరని, స్వస్థముకాని.

Uncrust, *adj.* not execrated శపించబడని, శాపగ్రస్తముకాని. they are * with debts అప్పులచే పీడనము లేని వాండ్లు.

Uncustomed goods, *s. s.* సుంకము తీరని సరుకులు.

Uncut, un-cut', *adj.* కోయబడని, నరకబడని, సాన పెట్టబడని. an * ruby దళముగా వుండే కెంపు, యింకా సానపెట్టని కెంపు. the book was sold * ఆ పుస్తకము కాకితాలంచులు కోయకనే అమ్మివేసినారు.

To Undam, un-dam', *v. a.* మడవవెత్తుట. afte they *ed the pond ఆ గుంట కట్టను తొవ్వియెత్తి వేసిన తర్వాత.

Undamaged, *adj.* not spoiled చెడిపోని. cloth which is * by rain వర్షముచేత చెడిపోని గుడ్డలు. a reputation * by scandal దూషణచేత చెడిపోని కీర్తి.

Undammed, *adj.* అడ్డకట్టలేని, మడవలేని. an * stream అడ్డముగా మడవలు లేకుండా పొయ్యే ప్రవాహము.

Undaunted, un-dânt'ed, *adj.* not frightened భయపడని. * heroes నిర్భీతులైన శూరులు.

Undauntedly, un-dânt'ed-ly, *adv.* నిర్భీతిగా, ధైర్యముగా.

Undauntedness, *n. s.* నిర్భీతి, ధైర్యము.

Undazzled, un-dazzld', *adj.* not confused by splendor మిరుమిట్లుగొనని, ఆశ్చర్యపడని. భ్రమపడని.

Undebauched, un-dè-bâcht', *adj.* not corrupted; pure చెడని, స్వచ్ఛమైన he who is * by prosperity ఐశ్వర్యము పొందినప్పటికిన్ని చెడనివాడు.

Undecayed, un-dè-câd', *adj.* not impaired by age or accident నశించని, క్షీణించని, యథాస్థితిగా వుండే, శిథిలమైపోని. the tree though old is * యీ చెట్టు బహు దినాల దైనప్పటికిన్ని క్షీణించిపోలేదు.

Undecaying, *adj.* క్షీణించని, శిథిలముకాని, చెడిపోని, యథాస్థితిగా వుండే.

Undeceivable, un-dè-cēv'able, *adj.* not subject to deception మోసపోని.

To Undeceive, un-dè-cēve', *v. a.* to free from mistake భ్రమ నివారణము చేసుట, కల స్థితిని తెలియచేసుట. at last he *d them తుదకు వుండే నిజస్థితిని తెలియచేసినాడు. he *d me నిజస్థితిని తెలియచేసి నాకు వుండిన భ్రమనివారణము చేసినాడు. let me * you వుండే వైఖరిని నీతో చెప్పుతున్నాను. this letter *d me యీ జాబుచేత నాకు కల స్థితి తెలిసినది.

Undeceived, *adj.* మోసపోని, భ్రమనివారణమును పొందిన. they are * by his tricks వాడి పితలాటకానికి వాండ్లు లోబడలేదు. at last I was * తుదకు నాకు వుండిన భ్రమ తీరినది.

Undecided, un-dè-cīd'ed, *adj.* not settled తీరని, తీర్పుకాని, డోలాయమానముగా వుండే. a cause that is yet * యింకా తీర్పుకాకుండా వుండే వ్యాజ్యము. I am as yet * to go or stay నేను పోదునో వుందునో యింకా నిశ్చయము లేదు.

Undecisive, *adj.* not conclusive తీర్పుకాని, పరిష్కారముకాని, నిశ్చయముకాని. this was an * experiment యీ యత్నముచేత పొకటి తీరలేదు. this proof is * యీ సాక్ష్యమువల్ల పొకటి తీరలేదు.

Undeclinable, *adj.* రూప భేదము లేని an * noun అవ్యయము.

Undeclined, *adj.* రూప భేదము చేయబడని, రూప భేదము లేని. an * noun రూప భేదము చేయబడని శబ్దము.

Undedicated, *adj.* not consecrated అంకితము చేయబడని, ఈశ్వరార్పితము చేయబడని. land * to any charity ధర్మానికి యివ్వబడని భూమి.

Undefaced, un-dè-fāst', *adj.* not disfigured రూపము చెడగొట్టబడని, యథాస్థితిగా వుండే. a few letters remained * కొన్ని అక్షరాలు చెడకుండా వుండినవి.

Undefeasible, un-dè-fez'i-ble, *adj.* that which cannot be taken away అనివార్యమైన, నిరంకుశమైన, సర్వసమ్మతమైన, స్వతంత్రమైన. these are the * rights of a father యివి తండ్రికి సహజమైన ధర్మములు.

Undefiled, un-dè-fīld', *adj.* not polluted అంటుబడని, అశుచికాని, పవిత్రమైన, నిష్కల్మషమైన. In Ps. CXXIX. 1. సరళం. A†. D†.

Undefinable, un-dè-fīn'a.ble, *adj.* which cannot

be shewn విచారించ గూడని, నిర్ణయించగూడని. స్పష్టముకాని.

Undefined, un-dē-fīnd', *adj*. not described వివరించబడని, వివర పరచబడని, అస్పష్టమైన, గూఢమైన.

To Undeify, *v. a.* to reduce from the state of deity దేవత్వము లేకుండా చేసుట, పూజ్యత లేకుండా చేసుట, అగౌరవము చేసుట.

Undemonstrable, *adj.* not capable of fuller evidence అనుమేయించ కూడని, రూఢి పరచకూడని, సిద్ధాంతము చేయతగని. his claim is * వాడి వ్యాజ్యమురూఢి పరచకూడనిదిగా వున్నది.

Undeniable, un-dē-nī'a-ble, *adj*. that cannot be denied కాదనికూడని, త్రోయగూడని, లేదన వల్లగానటువంటి, సిద్ధమైన, నిశ్చయమైన.

Undeniably, *adv*. స్పష్టముగా, ప్రత్యక్షముగా, సాక్షాత్తుగా, నిశ్చయముగా.

Under, un'dĕr, *preposition* కింద, అడుగున. he put the stick * his arm కర్రను చంకపెట్టుకొన్నాడు. this cannot be finished * three days యిది మూడు దినాలలో కాదు. I studied * him for one year వాని వద్ద వొక సంవత్సరము చదువుతూవుంటిని. I held a situation * him అతని దగ్గర వొక పని చూస్తూ వుంటిని. the distance is * ten miles ఆ వూరు ఆమడ దూరానికి తక్కువగా వున్నది. * these circumstances ఇట్లా వుండగా. the matter * consideration ఇప్పుడు విచారణలో వుండే సంగతి. a letter * date 20th June జూన్ నెల యిరువయ్యో తేదిని వేశిన జాబు. he gave me this declaration * his own hand యీ వాఙ్మూలమును తన చేవ్రాలు సహితముగా నాచేతికి యిచ్చినాడు. I have this * his hand యిది వాని చేవ్రాలు గలదిగా నావద్ద వున్నది. he paid ten rupees * the head of interest వడ్డీ కింద పది రూపాయలు చెల్లించినాడు. * the orders received ఆజ్ఞాప్రకారముగా. he cheated me * the name of friendship స్నేహమనే పేరు పెట్టుకొని నన్ను మోసము చేసినాడు. this is known * the name of Persian silk దీన్ని పార్శీపట్టు అంటారు. there is a road * the hill ఆ కొండ కిందుగా వొక బాట వున్నది. he stood * the wall గోడ వద్ద నిలిచినాడు. you cannot get it * that price దీని ఆ వెలకు తక్కువగా అది చిక్కదు. he is * my protection నా సంరక్షణలో వున్నాడు. the road is * repairs యీ త్రోవను బాగుచేస్తున్నారు. he told me this * the rose దీన్ని నాతో రహస్యముగా చెప్పినాడు. the ship is now * sail వాడ చాపలు విప్పి నడుస్తున్నది. they kept him * వాణ్ని అడిచిపెట్టినారు. they drain the land to keep the water * నీళ్ళు లేకుండా చేసేటందుకు గనిములు తీస్తారు. one who is * age అప్రాప్త వ్యవహార వయస్కుడు, వ్యవహార యోగ్యమైన వయస్సు రానివాడు. children * two years old రెండేండ్లకు తక్కువ వయస్సుగల బిడ్డలు. he is now * a cloud వానికి యిప్పుడు వొక కళంకము వచ్చి యున్నది. an * farmer or undertenant లోపాయికారి, వొక కాపు కింద నేల తీసుకొని పయిరుపెట్టే కాపు. underclerk కరణము చేతికింది కరణము, గుమస్తా చేతికింది గుమస్తా. an * garment అడుగు వస్త్రము. he spoke in an * tone హీనస్వరముగా మాట్లాడినాడు. I smote him * the fifth rib వాణ్ని డొక్కలో పొడిచినాను.

Under-current, *n. s.* the imperceptible stream: which sometimes flows contrary to the upper water లోనినది, అంతఃప్రవాహము, లోనిఛాయము.

Under-done, *adj*. not fully boiled బాగా పక్వము కాని. meat that is * తెన్నగా పచనము కాని మాంసము.

Underfoot, *adv*. కింద. they trod it * దాన్ని కింద కాలి త్రొక్కినారు.

To Undergird, *v. a.* to tie round the bottom అడుగున కట్టుట. they *ed the ship ఆ వాడకు మొలకాడువలె వొక దారము వేసి కట్టినారు.

To Undergo, un-dĕr-gō', *v. a.* to endure; to suffer సహించుట, పడుట. he under-went great afflictions నిండా కడగండ్లు పడ్డాడు the silk worm *es three changes పట్టుపురుగు మూడు అవస్థలను పొందుతున్నది. the house is undergoing repairs ఆ యిల్లు మరమ్మతులో వున్నది.

Undergraduate, *n. s.* a student or member of a University or College విద్యార్థి.

Underground, un'dĕr-ground, *adv*. నేలకింద. a house built * నేలమాళిగ, భూమి కింద కట్టిన యిల్లు.

Undergrowth, un'dĕr-grōth, *n. s.* shrubs or small trees growing amoung large ones అడుగుపొదలు.

అడుగు చెట్లు.

Underhand, un'dĕr-hand, *adv.* by secret means; by fraudulent means రహస్యముగా, మరుగుగా, మోసముగా. this payment was made * యీ రూకలు దొంగతనముగా యివ్వబడ్డవి.

Underhand, un'dĕr-hand, *adj.* secret, fraudulent రహస్యమైన, మోసమైన. this is an * transaction యిది వట్టికుట్ర, యిది దొంగతనముగా జరిగే పని. * transactions కుట్రలు. he obtained the place by * practices కృత్రిమము చేసి ఆ ఉద్యోగము సంపాదించుకొన్నాడు.

Underhung, *adj.* కింది పలువరస పై పలువరస మీదికి వచ్చే. that man is * వాడి కింది పలువరస పై పలువరస మీదికి వచ్చున్నది.

To Underline, *v. a.* to mark with a line below the words మాటల కింద గీతగీయుట. యీ మాటలను వొత్తి పలుకుతారు.

Underling, un'dĕr-ling, *n.s.* a base fellow నీచుడు, క్షుద్రుడు. కింకరుడు.

To Undermine, un-dĕr-mīne', *v. a.* to sap; to excavate beneath కింద తొవ్వుట, సురంగము చేసుట. they *d the wall ఆ గోడ పడేటట్టుగా కింద నల్లము తొవ్వినారు. the river *d the rock ఆ కొండ కూలేటట్టు ఆ యేరు కింద కోసివేసినది. grief *s the strength వ్యసనముచేత బలము కుంగుతున్నది.

Undermined, *adj.* కుంగిన, కూలిన. his health is * వాని వొళ్ళు చెడిపోయినది.

Undermost, un'dĕr-mōst, *adj.* lowest in place కింది. though he was * వాడు అందరికి కడపటివాడై నప్పటికిన్ని, కిందివాడై నప్పటికిన్ని.

Underneath, un-dĕr-nēth', *adv.* కింద, అడుగున.

Underpetticoat, *n. s.* లోని పుడువు. ఇది ఇంగ్లీషు స్త్రీల పుడువును గురించినమాట.

Underplot, un'dĕrplot, *n. s.* ఉత్తరాలోచన, ఉత్తరాభిప్రాయము. ఉపకథ. రహస్యమైన ఆలోచన.

To Underrate, un-dĕr-rāte', *v. a.* to value very low తక్కువ వెలకట్టుట. అల్పముగా విచారించుట. they *d his power వానికి యింత బలము వుండి వది వాండ్లకు తెలియక వుండినది. he *d the difficulties of the task ఆ పని యింత కష్టముగా వుండబోతున్నదని వాడికి తోచకుండా వుండినది.

To Underscore, *v. a.* to underline, to draw a mark under అడుగున గురుతుచేసుట. అడుగున గీత గీయుట.

Underscored, *adj.* marked underneath అడుగున గురుతుచేసిన. అడుగున గీత గీయబడ్డ.

Undersecretary, *n. s.* రెండో రాయసగాడు.

To Undersell, un-dĕr-sell', *v. a.* to sell the same articles at a lower price than another merchant ఒకడిమీద పోటికి వెలతగ్గించి అమ్ముట. పూరి వెలకు నిండా తక్కువగా అమ్ముట.

Underservant, *n. s.* దాసానుదాసుడు.

Undersheriff, *n. s.* చిన్న షెరీఫు.

Undershot, *adj.* moved by water passing under the wheel; (opposed to *Overshot*:) as, an *undershot* mill or mill-wheel జలయంత్రపు చక్రము కింద నీళ్ళు పారడముచేత తిరిగే. an * wheel కింద నీళ్లు పారడముచేత తిరిగే చక్రము.

Undersigned, *adj.* అడుగున చేవ్రాలు చేసిన. the *, inhabitants of this village యీ అడుగున చేవ్రాలు చేసిన పూరివాళ్లు. the * యీ అడుగున చేవ్రాలు చేసిన నేను. he received the money from the * నా వద్ద రూకలు పుచ్చుకొన్నాడు.

To Understand, un-dĕr-stand', *v. a.* తెలుసుకొనుట, గ్రహించుట. he *s English వానికి ఇంగ్లీషు వచ్చును. he does not * accounts వానికి లెక్కలు రావు. I do not * this business ఆ పని నాకు తెలియదు, అది యెట్టిదో నాకు తెలియదు. by this I * that he will not come యిందువల్ల వాడు రాడని తోచినది. do you *? yes నీకు అర్థమైనదా, అర్థమైనది. do you * me? నేను చెప్పినది నీకు తెలిసినదా, నా మాటకు నీకు అర్థమైనదా. I do not * your going there without permission నా సెలవు లేక నీవు అక్కడికి పోవడము యెటువంటిది. I * that he is gone వాడు వెళ్ళినాడట. he gave them to * that he would complain against them మీమీద ఫిరియాదు చేయబోతానని వాండ్లకు యెరుకచేసినాడు. in this verse we must * the word king యీ శ్లోకములో రాజు అనే పేరును అధ్యాహారము చేసుకోవలసినది. here we must * the nominative case యిక్కడ కర్తను తెచ్చుకోవలసినది. యిక్కడ కర్త ఛావిస్తున్నది. that word is understood, not expressed యిక్కడ ఆ శబ్దము ఛావిస్తున్నది గాని కంఠరవేణ చెప్పబడలేదు. By "Relations" I do not *

his brothers బంధువులు అనే శబ్దము వున్న గాని అన్నదమ్ములని వాకు భావము కాలేదు. on understanding that he would pay the money I went away వాడు ఆ రూకలు చెల్లిస్తాడని తెలిసినందు మీదట వెళ్ళిపోయినాను.

Understanding, un-dĕr-stand'ing *n. s.* sense తెలివి, జ్ఞానము. a man of * తెలిసినవాడు, తెలివి గల వాడు, బుద్ధిమంతుడు. a man of no * తెలివిలేని వాడు, తెలివిమాలినవాడు, అవివేకి. or stipulation నిబంధన. they came to an * సమాధానపడ్డారు. a secret * లోమాట. లోలోనిమాట. In 1. Cor. XIV 15. మనసా జ్ఞాత్వా A†.

To Understate, *v. a.* to state or represent less strongly than the truth will bear నిజముగా వుండే బలాన్ని తగ్గించి చెప్పుట.

Understated, *adj.* నిజముగా వుండే బలాన్ని తగ్గించి మట్టుగా చెప్పబడ్డ.

Understood, un-dĕr-stŭd', *adj.* అర్థమైన, భావించుకోవలసిన. a language * by them వాండ్లకు తెలిసిన భాష. a word * not expressed కంఠత వేల చెప్పబడకుండా భావించుకోవలసిన శబ్దము.

Understapper, un'dĕr-strap-pĕr, *n. s.* a base servant నీచుడు, దాసానుదాసుడు, కూలివాడు, కామాటివాడు.

Understrapping, *adj.* నీచమైన. తుచ్ఛమైన. కామాటి.

To Undertake, un-dĕr-tāke', *v. a.* to engage in పూనుకొనుట, ఉద్యోగించుట, పైనవేసుకొనుట. soon after he undertook the study of law వాడు ధర్మశాస్త్రము చదువుకోవడానకు పూనుకోగానే.

Undertaken, *adj.* ఉద్యోగించబడ్డ. పూనుకోబడ్డ. this work was * by him without his order అయన సెలవు లేకుండా యీ పనికి పూనుకొన్నాడు.

Undertaker, un-dĕr-tāk'ĕr, *n. s.* one who manages funerals శవమును సాగవేయుడమునకు కావలసిన వాటిని జాగ్రతచేసేవాడు. he who engages in any business పూనుకొన్నవాడు. యీ అర్థము యిప్పుడు చెల్లదు.

Undertaking, un-dĕr-tāk'ing, *n. s.* engaging in in పూనుకోవడము, ఉద్యోగించడము. యత్నము.

Undertenant, un-dĕr-ten'ant, *n. s.* లోపాయికారి.

Undertook, un-dĕr-tŭk', *past tense* of the verb To Undertake. he * the business ఆ పనికి పూనుకొన్నాడు.

Undervaluation, *n. s.* rate not equal to the worth తక్కువవెలకట్టడము, స్వల్పముగింపు చేయడము.

To Undervalue, un-dĕr-val'ūe, *v. a.* to rate, or estimate below the real worth, to esteem lightly, to despise తక్కువ వెలకట్టుట స్వల్పముగింపు చేయుట. అలక్ష్యపెట్టుట.

Underwood, un'dĕr-wŭd, *n. s.* small trees that grow among large trees చెట్లకింది చిన్నచెట్లు, కిందిపొద.

Underworked, *adj.* పని తక్కువగా వుండే. the horses are overfed and * గుర్రములకు తిండి యెక్కువ, పని తక్కువ.

To Underwrite, *v. a.* పూటబడుట. అనగా వాడకు నూటికి యింత అని తీసుకొని దానికి మోసమువస్తే ఆ నష్టమును యిస్తానని పూటబడేవాడు.

Underwriter, un-dĕr-rīt'ĕr, *n. s.* one who insures; an insurer పూటబడ్డ వర్తకుడు, ఉత్తర వాది.

Undescribable, *adj.* వర్ణించశక్యముకాని, వివరించ గూడని, యింతంతనరాని.

Undescribed, un-dè-scrībd', *adj.* వివరించబడని, వర్ణించబడని, తెలియచేయబడని.

Undescried, un-dè-scrīd', *adj.* not discovered; not seen చూడబడని, కనుకోబడని, అదృశ్యమైన.

Undeserved, un-dè-servd', *adj.* not merited తగని, అన్యాయమైన, అపాత్రమైన, అనర్హమైన.

Undeservedly, un-dè-serv'ed-ly, *adv.* అన్యాయముగా. నిర్హేతుకముగా.

Undeserving, un-dè-serv'ing, *adj.* అయోగ్యమైన, అపాత్రమైన, అనర్హమైన. he is * of these praises యీ శ్లాఘనకు వాడు అర్హుడు కాడు.

Undesigned, un-dè-sīnd', *adj.* not intended అబుద్ధిపూర్వకమైన, యోచించిచేయని, ప్రయత్నపూర్వకాని.

Undesignedly, *adv.* without intention అబుద్ధిపూర్వకముగా, తోచక.

Undesigning, un-dè-sīn'ing, *adj.* sincere నిష్కపటమైన, నిష్కళంకమైన, సాధువైన.

Undesired, *adj.* not solicited కోరని అపేంచని.

Undeterminable, Undeterminate, Undetermined, un-dè-ter'mind, *adj.* not settled, not certain

తీరని, నిశ్చయించగూడని, నిర్ధారణ చేయగూడని, అనిశ్చయమైన. matters are as yet undetermined ఆ సంగతి యింకా తీరలేదు. he is as yet undetermined to go or stay పొయ్యేదో వుండేదో వాడు యింకా నిష్కర్ష చేసుకోలేదు.

Undeviating, *adj.* regular నిర్వ్యత్యాసమైన, నిర్భిన్నమైన, ఏకరీతిగా వుండే.

Undevout, *adj.* having no piety భక్తిలేని, విశ్వాసము లేని.

Undid, un-did', *past tense* of the verb To Undo చెడ్డ, విచ్చబడ్డ. this * him ఇందుచేత చెడిపోయినాడు. she * the knot అది ఆ ముడిని విప్పినది.

Undigested, un-di-gest'ed, *adj.* జీర్ణముకాని, అరగని. an * plan చక్కగా కుదరని యుక్తి.

Undignified, *adj.* mean, base క్షుద్రమైన, నీచమైన.

Undiminished, un-di-min'isht, *adj.* not lessened తగ్గని, సంపూర్ణమైన.

Undirected, un-di-rect'ed, *adj.* left without direction గురిపెట్టబడని, ఆజ్ఞాపించబడని, పై విలాసము వేయబడని. an * letter పై విలాసము వ్రాయని జాబు.

Undiscerned, un-di-zernd', **Undiscernible,** un-di-zern'i-ble, *adj.* not seen అగుపడని, అగోచరమైన, గూఢమైన, గుప్తమైన.

Undiscerning, un-di-zern'ing, *n. s.* అవివేకి.

Undischarged, *adj.* నెరవేరని, తీరని. duties which he left * వాడు నెరవేర్చకుండా విడిచిన పనులు. a debt yet * యింకా తీరని అప్పు.

Undisciplined, un-dis'si-plind, *adj.* not duly exercised సుశిక్షితుడు కాని, వమలబడని.

Undiscoverable, un-dis-cuv'er-able, **Undiscovered,** un-dis-cuv'erd, *adj.* తెలియని, బయలుపడని, కనుక్కోబడని.

Undiscreet, *adj.* not prudent బుద్ధిలేని, తెలివిలేని, వివేకికాని.

Undisguised, un-dis-gizd', *adj.* plain; evident, clear, confessed స్పష్టమైన, మరుగు చేయలేని, మాయలులేని.

Undisguisedly, *adv.* clearly తేటగా.

Undishonoured, *adj.* అగౌరవము చేయబడని.

Undismayed, *adj.* not alarmed భయము లేని, ధైర్యముగా వుండే.

Undisposed, *adj.* not inclined ఇష్టములేని, అసమ్మతమైన, వ్రయము కాని. as he was * to go పోవటానికి వాడికి యిష్టము లేనందున. the money that is yet * of యింకా వ్రయముకాని రూకలు.

Undisputed, *adj.* not questioned నిస్సందేహమైన, నిర్వివాదమైన.

Undissembled, *adj.* open స్పష్టమైన, తేటయైన, నిష్కపటమైన, వేషములేని.

Undissipated, *adj.* not scattered వ్రయము చేయబడని, చెదిరిపోని. the money hitherto * యిది వరకు వ్రయము చేయబడని రూకలు.

Undistempered, *adj.* free from malady రోగములేని, ఆరోగ్యముగా వుండే.

Undistinguishable, *adj.* that cannot be clearly seen స్పష్టముగా అగుపడని. there is an * difference between these two యీ రెంటికి వుండే భేదము అగుపడేది కాదు.

Undistinguished, *adj.* having no mark భేదము లేని. the houses are * unless by numbers లెక్కల వల్లనే తప్ప ఆ యిండ్లు వొకటికొకటి భేదము లేకుండా వున్నవి.

Undistinguishing, *adj.* making no difference వివేకములేని, విభజనలేక. what is the use of * censure యుక్తాయుక్త వివేకములేని చీవాట్లవల్ల యేమి ప్రయోజనము.

Undistracted, *adj.* not perplexed కలవరము లేని, తబ్బిబ్బులేని.

Undistractedly, *adv.* కలవరములేకుండా, తబ్బిబ్బు లేకుండా.

Undisturbed, *adj.* not troubled కలతలేని, తొందర లేని. a mind * by fear భయమునే తొందరలేని మనసు.

Undivided, *adj.* unbroken; whole అవిచ్ఛిన్నమైన, అవిభక్తమైన. the * stream of the Godavari అఖండ గోదావరి. the * stream of the Cavari అఖండ కావేరి. he paid * attention to this దానిమీద తదేక ధ్యానముగా వుండినాడు. * affection సాంద్రమోహము. an * estate విభజించబడని ఆస్తి. those who hold an * estate are called in Hindu law అవిభక్తులు. యేకభాండా కములుగా వుండే వాండ్లు.

Undivulged, *adj.* not revealed; secret రహస్యమైన.

To Undo, un-dû', *v. a.* to loose or open విప్పుట. she undid the knot ఆ ముడిని విప్పినది. to ruin

చెరుచుట. this undid him ఇది వాణ్ని చెరిచినది.

Undoing, *n. s.* ruining, spoiling చెరపడము.

Undone, un-dun', *past participle* of the verb To Undo, loosened విచ్చబడ్డ. after the knots were * ముళ్ళు విడువబడ్డ తర్వాత. ruined చెడిపోయిన. they were * by him వాడివల్ల వాండ్లు చెడిపోయినారు. In Luke XI. 42. ఇది చేయవలసినది అది చేయక మానరాదు.

Undoubted, *adj.* certain నిశ్చయమైన, నిస్సందేహమైన, రూఢియైన.

Undoubtedly, *adv.* నిస్సందేహముగా.

Undoubting, *adj.* sure, simple సందేహములేని, నిస్సందేహమైన. * faith స్థిరమైన భక్తి.

Undrawn, *adj.* దూయని, యెత్తని, వ్రాయని. the * sword దూయని కత్తి. an * ticket లాటరిలో యింకా యెత్తని చీటి.

Undreaded, *adj.* not feared సందేహించని. a fate * by them అకస్మాత్తుగా వచ్చిన ఆపద.

Undreamed, Undreamt of, *adj.* తోచని, స్వప్నమందైనా తలచని.

To Undress, *v. a.* బట్టలను విప్పివేసుట. Hughes says, in Spectator 91, end, The ladies *undressed* to go out. Perhaps this is a comic use of the word.

Undress, *n. s.* plain clothes సాధారణమైన బట్టలు. some of them came in dress, some of them came in * కొందరు శృంగారించుకొని వచ్చినారు, కొందరు సాధారణమైన వుడుపుతోనే వచ్చినారు. he wore the * of a naval captain వాడు వొక వాడదొరయొక్క సాధారణమైన వుడుపును వేసుకొని వచ్చినాడు. In old days undress signified the plain dress worn at home in private. See Smollett's Lancelot Greaves. Chap XXIV. She burst upon him in an elegant white undress.

Undressed, *adj.* not clothed బట్టలు కట్టుకోని, దిగంబరమైన. not cooked వండని, పచ్చి, పక్వముకాని.

Undried, *adj.* moist యెండని, పచ్చి, తడిగా వుండే.

Undriven, *adj.* not impelled తోలబడని. horses that are * బండికి పనుపరచని గుర్రములు, బండికి కట్టని గుర్రములు.

Undubitable, *adj.* not to be doubted నిస్సందేహమైన.

Undue, un-dūe', *adj.* not right, improper అన్యాయమైన, అయుక్తమైన, తగని.

To Undulate, un'dū-lāte' *v. a.* to move up and down; to wave అలలవలె కదులుట.

Undulating, *adj.* waving; vibrating కదిలే, తూగులాడే. raising and falling కొంత దూరము మిట్టకొంతదూరము పల్లముగా వుండే.

Undulation, un-dū-lā'shon, *n. s.* waving motion or vibration అలలవలె కదలడము, ఆందోళనము.

Unduly, *adv.* not properly అయుక్తముగా, అన్యాయముగా. excessively అధికముగా, అతిగా.

Unduteous, *adj.* disobedient అవిధేయుడైన, భక్తివిహీనుడైన.

Undutiful, *adj.* disobedient అవిధేయుడైన, తలిదండ్రులకు అణగని.

Undutifully, *adv.* అవిధేయుడుగా, తలిదండ్రులయందు భక్తి లేకుండా.

Undutifulness, *n. s.* want of respect, disobedience అవిధేయత.

Undying, *adj.* not perishing, immortal నిత్యమైన, అనశ్వరమైన, శాశ్వతమైన, మొండి ప్రాణముగల, చావని.

Unearned, *adj.* not obtained by labour or merit సంపాదించని, గడించని ఆర్జించబడని. money * by labour కష్టపడి సంపాదించని రూకలు.

To Unearth, *v. a.* to drive from the earth పెళ్ళగించుట.

Unearthed, *adj.* పెళ్ళగించబడ్డ, తవ్వియెత్తబడ్డ.

Unearthly, *adj.* wonderful అద్భుతమైన, ఆశ్చర్యకరమైన.

Uneasily, *adv.* with pain శ్రమపడి, కష్టపడి.

Uneasiness, un-ēz'i-ness, *n. s.* pain ఆయాసము, దుఃఖము.

Uneasy, un-ēz'y, *adj.* feeling pain, anxious వ్యాకులపడే, చింతపడే. I am very * about him అతణ్ని గురించి నాకు నిండా విచారముగా వున్నది.

Uneaten, un-ētn', *adj.* not devoured తినని.

Unedified, *adj.* not improved బాగుపడని. they were * by his words వారు అతని మాటలు విన్నారు కారు.

Unedifying, un-ed'i-fȳ-ing, *adj.* not improving నిష్ఫలమైన.

Unedited, *adj.* దిద్ది అచ్చు వేయించబడని.

Uneducated, *adj.* not taught అశిక్షితుడైన, పామరు

కైన, చదవని. an * man అక్షరము తెలియని వాడు.

Uneligible, un-el'i-gible, *adj*. not agreeable అనర్హమైన. తగని.

Unembarrassed, *adj*. not perplexed తొందరలేని, ఇబ్బందిలేని. those who are * with families సంసారమనే ఆటంకములేని వాండ్లు. he spoke in an * manner ధారాళముగా మాట్లాడినాడు. a decision * with doubts సంశయములేని తీర్పు.

Unempassioned, *adj*. not agitated కలవరములేని.

Unemployed, un-em-ploÿd', *adj* నిరుద్యోగముగా వుండే, పనిలేకుండా వుండే, పూరికేవుండే. he kept the money * ఆ రూకలను పూరికె వేసిపెట్టినాడు.

Unempowered, *adj*. అధికార మివ్వబడని. * by the law they can do nothing చట్టముయొక్క బలము లేకుంటే వాండ్లు వొకటి చేయలేరు.

Unendeared, *adj*. without fondness విశ్వాసములేని, ప్రీతిలేని.

Unendowed, un-en-dowd', *adj*. మాన్యములేని.

Unenduring, *adj*. not lasting అశాశ్వతమైన, నిలకడలేని.

Unengaged, *adj*. not bound by promise పూనుకోని. ప్రవర్తించని, మాట్లాడుకోబడని విడిగావుండే. a house that is * యింకా యెవరికీ బాడిగెకు విడవబడని యిల్లు. a girl who is * పెండ్లి చేసుకొంటానని యింకా యెవరికీ మాట యివ్వని పడుచు.

Unenglish, *adj*. abominable, hateful, unnatural అసహ్యమైన, దిక్కుమాలిన, పాపిష్టి. this was very * conduct ఇది నిండా అన్యాయమైన నడత.

Unenjoyed, un-en-jôyd', *adj*. not possessed అనుభవించని, అనుభవించబడని. the estate was * by his sons ఆ యాస్తి వాని కొడుకులవల్ల అనుభవించబడలేదు.

Unenlarged, un-en-lä̂rjd', *adj*. narrow; contracted సంకుచితమైన కొంచెమైన, అల్పమైన. men of * minds పామరులు. అజ్ఞానులు.

Unenlightened, *adj*. not illuminated వివేకములేని, తెలివిమాలిన.

Unenslaved, *adj*. free స్వతంత్రుడుగా వుండే, పరాధీనము లేకుండా వుండే, నిర్బంధములేని, విచ్చలవిడిగా వుండే.

Unentertaining, un-en-ter-tān'ing, *adj*. giving no delight విరసమైన, ఇబ్బుగావుండే.

Unenviable, *adj*. abominable అసహ్యమైన, రోతగా వుండే, చెడ్డ.

Unenvied, un-en'vēd, *adj*. exempt from envy ఎవరున్ను కోరని, యెవరికీ అక్కరలేని, అంతవిశేషమైనది కాని. * wealth యెవరున్ను కోరని ధనము, భాగ్యము. Camsa has gained the * distinction of having been slain by Krishna కృష్ణుడిచేత చావడమనే లోకగర్హితమైన మహిమ కంసుడికి వచ్చినది.

Unequal, un-ē'qŭal, *adj*. సమానముకాని, సరికాని. an * contest సరి వుద్దులుగా వుండని వాండ్ల యుద్ధము. as a writer, he is very * వాని రచన కొన్నిచోట్ల బాగా వున్నది కొన్నిచోట్ల బాగులేదు. the walls are * in height వొక గోడ హెచ్చు వొక గోడ తక్కువగా వున్నది.

Unequalled, *adj*. అసమానమైన, సరిలేని.

Unequivocal, un-ē-qŭiv'ō-cal, *adj*. not doubtful; clear; evident రూఢమైన, నిశ్చయమైన, సిద్ధమైన, పరిష్కారమైన.

Unequivocally, *adv*. without doubt; plainly పరిష్కారముగా, స్పష్టముగా, నిశ్చయముగా, రూఢిగా.

Unerring, un-err'ing, *adj*. incapable of mistake అభ్రాంతమైన, భ్రమలేని, తప్పని.

Unerringly, *adv*. భ్రమలేకుండా, భ్రాంతిలేకుండా తప్పకుండా.

Unespied, *adj*. not discovered; not seen అగుపడని, తెలియని, కానబడని.

Unessential, un-es-sen'shal, *adj*. not absolutely necessary అనావశ్యకమైన, అంత అగత్యము కాని.

Unestablished, un-ē-stab'lisht, *adj*. not permanently fixed స్థిరముకాని, శాశ్వతముకాని.

Uneven, un-ēvn', *adj*. not level మిట్టాపల్లముగా వుండే, విషమమైన, బేసియైన. * ground మిట్టాపల్లముగా వుండే భూమి. * teeth వంకర టొంకరగా వుండే పండ్లు. * numerals బేసిగా వుండే అంకెలు.

Unevenness, un-ēvn'ness, *n. s.* surface not level మిట్టాపల్లముగా వుండడము. turbulence వ్యత్యాసముగా వుండడము, కలతగా వుండడము.

Unevitable, *adj*. unavoidable నివర్తించగూడని, తప్పించరాని, అపరిహార్యమైన.

Unexacted, un-egz-act'ed, *adj*. not taken by

force దండుగకట్టని, నిర్బంధించి తీయబడని, కక్కించి తీయబడని.

Unexamined, un-egz-am'ind, *adj.* not investigated విమర్శింపబడని, విచారణచేయబడని.

Unexampled, un-egz-ampld', *adj.* unparalleled అసమానమైన, అతులమైన, అపూర్వమైన, వింతైన.

Unexceptionable, un-ex-ĉep'shon-able, *adj.* unobjectionable నిర్దోషమైన, యోగ్యమైన, దూష్యముకాని, నిరాక్షేపమైన, లోపములేని.

Unexcised, *adj.* not charged with the duty of excise సుంకము వేయబడని, పాసీలుకట్టబడని.

Unexcited, *adj.* not roused రేచబడని. he wrote this * by anger కోపములేనివాడై దీన్ని వ్రాశినాడు.

Unexecuted, un-ex'é-cūt-ed, *adj.* not done జరగని, నెరవేరని, చేయని, తీరని. he left his will * మరణశాసనములో చెప్పినవాటిని చేయకుండా చచ్చినాడు.

Unexemplified, *adj.* not illustrated by example దృష్టాంతములేని, నిదర్శనములేని, ఉదాహరణలేని. these rules are * యీ సూత్రములకు వుదాహరణలు లేవు.

Unexempt, un-egz-emt', *adj.* not free by privilege వినాయింపులేని, వినాయించబడని. they are * from punishment వాండ్లకు శిక్షలేదనేది లేదు.

Unexercised, un-ex'er-cīzd, *adj* not practised; not disciplined అలవరచబడని, పనుబడని, వాడుకబడని, అశిక్షితమైన. those who are * in logic తర్కమందు పరిశ్రమలేని వాండ్లు.

Unexhausted, un-egz-hâst'ed, *adj.* not spent అయిపోని, వ్యయమైపోని, తరగని, క్షీణించని, కోసించని. how long will this wealth remain *? యీ ఐశ్వర్యము తరగకుండా యెన్నాళ్ళకు వుండబోతున్నది?

Unexpanded, un-ex-pănd'ed, *adj.* not spread out, not laid out వికసించని, విచ్చని, అవిస్తృతమైన.

Unexpected, un-ex-pect'ed, *adj.* sudden ఆకస్మాత్తైన, హఠాత్తుగా వచ్చిన.

Unexpectedly, *adv.* suddenly అకస్మాత్తుగా, హఠాత్తుగా.

Unexperienced, un-ex-pē'ri-enst, *adj.* not versed అనుభవములేని, ప్రాథమికపడని. a man * in trade వర్తకములో వాడుకపడని వాడు.

Unexpert, un-ex-pert', *adj.* wanting skill వాడుకపడని, పనుపడని, నిపుణతలేని. they are very * in accounts వాండ్లకు లెక్కలలో యెంత మాత్రము నిపుణత లేదు.

Unexpired, *adj.* not ended తీరని, ముగియని. the * period of the lease యింకా తీరకుండా వుండే గుత్తయొక్క గడువు.

Unexplored, un-ex-plōrd', *adj.* not searched వెతకబడని. caverns hitherto * ఇది వరకు యెవరున్ను చూడని గుహలు. a question * by physicians వైద్యులచేత విమర్శింపబడని ప్రశ్న.

Unexposed, *adj.* not laid open తెరవబడని, అనుభవించని. children who are * to trouble కష్టమెరగని బిడ్డలు. a garden * to storms గాలివానయొక్క తొందర యెరగని తోట. goods hitherto * for sale యింకా అమ్మకానికి చూపని సరుకులు. those who are yet * to judicial censure నిరపరాధులు.

Unexpressed, *adj.* not mentioned; not exhibited చెప్పబడని, అగుపరచబడని. Thus used in "The Monks and the Giants" 3. 52.

> Or mark the jetty glossy tribes that glance
> Upon the water's firm unruffled breast;
> Tracing their ancient labyrinthic dance
> In mute mysterious cadence unexpressed.

Unexpressive, *adj.* భావశూన్యమైన, ఒకటి తెలియకుండా వుండే. an * face ఒక భావమున్ను అగుపడకుండా వుండే ముఖము.

Unextinguishable, un-ex-ting'güish-able, *adj.* that cannot be quenched ఆర్పగూడని. * fury ఆణచగూడని ఆగ్రహము.

Unextinguished, un-ex-ting'güisht, *adj.* ఆర్పబడని.

Unfaded, un-fād'ed, *adj.* unwithered వాడని, అమ్లానమైన.

Unfading, un-fād'ing, *adj.* not liable to wither వాడని, అమ్లానమైన. * laurels శాశ్వతమైనకీర్తి.

Unfailing, *adj.* without fear of change తప్పని, భయములేని. this is an * promise యిది తప్పని మాట, యిది నిశ్చయము. an * spring యెన్నటికీ పారేబుగ్గ, సంతత ధారగా వుండే బుగ్గ.

Unfailingly, *adv.* తప్పకుండా.

Unfair, un-fār', *adj.* not honest, unjust అన్యాయమైన. this is * యిది న్యాయము, యిది కూడదు.

Unfairly, *adv.* అన్యాయముగా.

Unfairness, *n. s.* dishonesty, injustice అన్యాయము. పక్షపాతము.

Unfaithful, un-fāth'fŭl, *adj.* not true, not honest నిజముకాని, శాశ్వతముకాని. this is an * account యిది యథార్థమైన వృత్తాంతము కాదు. an * servant సత్యముగా నడవని పనివాడు, వంచకుడుగా వుండే పనివాడు, ద్రోహిగా వుండే వాడు.

Unfaithfully, *adv.* కృత్రిమముగా, తప్పుగా.

Unfaithfulness, *n. s.* ద్రోహము. from their * వాండ్లు సత్యముగా నడవనందున, వాండ్లు ద్రోహులు గనక.

Unfashionable, un-fash'on-able, *adj.* నాగరికము కాని, వింతైన, వికారమైన, విపరీతమైన. he wears an * dress వాడు వికారమైన వుడుపు వేసుకొంటాడు. he keeps * company వాడు నీచులతో సహవాసము చేస్తున్నాడు, తగని సహవాసము చేస్తాడు. he lives in an * part of the town వాడు ఆ పట్టణములో తగనిచోట కాపురము వున్నాడు. * manners మోటుతనము. an * man విపరీతుడు. it is * to get drunk తాగడము మరియాద కాదు, సరసము కాదు.

Unfashionableness, *n. s.* విపరీతము, వికారము, వింత.

Unfashionably, *adv.* వింతగా, వికారముగా. he was dressed * వాడు వికారమైన వుడుపు వేసుకొన్నాడు.

Unfashioned, *adj.* not well formed వికారమైన, ఆకారముగా యేర్పడని. a dwelling * by man in the rock కొండలో మనుష్యకృత్యము కాకుండా వుండే వొక నివాసము.

To Unfasten, un-făsn', *v. a.* to loose విప్పుట.

Unfastened, *adj.* loosened విడిన, వదిలిన, విచ్చబడ్డ.

Unfathered, *adj.* without a parent తాతుడులేని. అనాథగా వుండే. at present this book is * యీ గ్రంథకర్త యెవడో యిప్పట్లో తెలియకుండా వున్నది.

Unfathomable, un-fath'om-able, *adj.* deep అగాధమైన. these mysteries are * యివి నిండా గూఢముగా వుండే రహస్యములు, యివి తెలుసుకో కూడని మర్మములు.

Unfathomably, *adv.* deeply అగాధముగా. this is * mysterious యిది అతిరహస్యము.

Unfathomed, un-fath'omd, *adj.* deep, not sounded అగాధమైన, లోతుగా వుండే. this is an * question యిది తీరని సందేహము.

Unfatigued, un-fa-tēgd', *adv.* not wearied అలియని. * with this journey, he again set out యీ ప్రయాణము పోయిరావడముచేత అలుపులేనివాడై మళ్లీ బయలుదేరినాడు.

Unfavourable, *adj.* not agreeable ప్రతికూలమైన, విరుద్ధమైన, కాని. they heard an * account of the country ఆ దేశమును గురించి వొక చెడు సమాచారమును విన్నారు.

Unfavourably, *adv.* unkindly ప్రతికూలముగా, విరుద్ధముగా. the year began * యీ సంవత్సరము ఆరంభములోనే చెడుగా వున్నది.

Unfeared, *adj.* not dreaded అనుమానించని, పిట్టపిడుగుగా వచ్చిన. a result * by them వాండ్లకు అకస్మాత్తుగా వచ్చిపడ్డ పిడుగు.

Unfeathered, un-feth'ērd, *adj.* రెక్కలులేని.

Unfeatured, un-fē'tūrd, *adj.* deformed వికారమైన.

Unfed, un-fed', *adj.* not supplied with food పోషించబడని, పాలించబడని, అనాహారియైన, నిరాహారియైన. the beasts are yet * యింకా పశువులకు మేత పెట్టలేదు. the fire was * four hours ఆ నిప్పులో నాలుగు గడియలదాకా కట్టెలు వేయలేదు.

Unfeed, *adj.* unpaid రూకలు తీసుకోని, వర్తనము తీసుకోని. an * lawyer వర్తనము తీసుకోని వకీలు.

Unfeeling, un-fēl'ing, *adj.* cruel; hard క్రూరుడైన, కఠినుడైన. he is utterly * వాడికి దయాదాక్షిణ్యములేదు, అతడు నిర్దయాత్ముకుడు, క్రూరుడు.

Unfeelingness, *n. s.* hardness of heart; cruelty నిర్దయాత్మకత, క్రూరత్వము.

Unfeigned, un-fānd', *adj.* not counterfeit, real; sincere నిష్కపటమైన, మాయలులేని, నిశ్చయమైన.

Unfeignedly, *adv.* really; sincerely నిజముగా, నిండా.

Unfelt, un-felt', *adj.* not perceived తెలియని. there was a slight earthquake * by those who were asleep స్వల్పమైన భూకంపము సంభవించినందున నిద్రపోతూ వుండిన వాండ్లకు తెలియలేదు.

Unfenced, *adj.* not protected by a hedge కంచెలేని. the cattle was left in an * field పశువులు

తెలుగులేని పొలములో వుండినవి.

To Unfetter, un-fet'tĕr, *v. a.* to free from bonds సంకెళ్ళు తీసివేయుట they *ed him వాని సంకెళ్లు తీసివేసినారు.

Unfettered, *adj.* free స్వతంత్రుడైన, నిరంకుశమైన. an estate * with debts అప్పులనే పీకులాట లేని ఆస్తి.

Unfigured, *adj.* not having images ఆకారములేని. it is a creature * in any book యీ జంతువు యొక్క ఆకారము యే పుస్తకములోనున్ను లేదు.

Unfilial, un-fil'yal, *adj.* not suitable to a child, undutiful పుత్రుడికి తగని. you ought not to act so towards your father; it is very * conduct తండ్రి విషయములో నీవు అట్లా నడుచుకోరాదు, యిది పుత్రునికి తగినరీతి కాదు.

Unfilially, *adv.* in a manner not proper for a child పుత్రుడుకి తగనిరీతిగా. he acted very * towards his mother పుత్రుడు తల్లి విషయములో నడవతగనిరీతిగా నడుచుకొన్నాడు.

Unfilled, un-fild', *adj.* not filled నించబడని, సంపూర్ణము చేయబడని.

Unfinished, un-fin'isht, *adj.* not complete, imperfect కొరగా వుండే, అసమగ్రముగా వుండే, ముగియకుండా వుండే, తీరకుండా వుండే. an * picture యింకా వ్రాత తీరకుండా వుండే పఠము.

Unfit, un-fit', *adj.* improper తగని, అనర్హమైన, అయోగ్యమైన. this is a very * answer యిది తగని వుత్తరము, యిది సరియైన వుత్తరము కాదు. he is * to be trusted వాడు నమ్మడానికి అర్హుడు కాడు. this food is * to eat యిది తినడానికి అయోగ్యమైన ఆహారము.

To Unfit, un-fit', *v. a.* to disable అనర్హుడ్నిగా చేసుట, అయోగ్యుడ్నిగా చేసుట. his pride unfitted him for the duty వాడి గర్వము ఆ పనికి వాడ్ని అనర్హుడ్నిగా చేసినది.

Unfitly, *adv.* unsuitably అయోగ్యముగా, అనర్హముగా, తగనిరీతిగా. a letter * expressed అయోగ్యముగా వ్రాసిన జాబు.

Unfitness, *n. s.* not being suitable అయోగ్యత, అనర్హత. this shows his * for the duty యీ పనికి వాడు అర్హుడు కాడని యిందువల్ల తెలుస్తున్నది.

Unfitted, *adj.* not suitable తగని, అనర్హమైన, అయోగ్యమైన. a house * for a school పళ్లెకూటానికి తగని యిల్లు.

Unfitting, *adj.* improper తగని, అర్హముకాని, యోగ్యముకాని. this is a very * reward యిది యెంతమాత్రము తగిన బహుమానము కాదు.

To Unfix, un-fix', *v. a.* to loosen వూడదీయుట, విప్పుట, పెళ్ళగించుట. he *ed the post ఆ గుంజను పెళ్ళగించినాడు.

Unfixed, un-fixt', *adj.* not firm, not certain అనిశ్చయమైన, నిలకడ కాని.

Unflagging, *adj.* not wearied అలియని, అశ్రాంతమైన. the * wing of the eagle అలుపనేది లేని గరుడుని యొక్క రెక్క.

Unfledged, un-fledzd', *adj.* implumous రెక్కలు రాని, రెక్కలు మొలవని. an * bird యింకా రెక్కలు రాని పక్షి.

Unflinching, *adj.* not shrinking; determined సంకోచించని, జంకని, దృఢమైన. * language నిష్ఠురోక్తులు. he is an * witness వాడు యెంతమాత్రము వెనకతీయని సాక్షి.

Unflinchingly, *adv.* without shrinking జంకులేకుండా, వెనక్కు తీయకుండా.

Unfloored, *adj.* not having a floor తళవరస వేయబడని. an * room తళవరస వేయని గది.

Unfluctuating, *adj.* స్థిరమైన, నిబ్బరమైన.

To Unfold, un-fōld', *v. a.* to expand; to spread out, to disclose విప్పుట, వికసింపచేసుట, తెరుచుట, విశదపరుచుట, తెలియచేసుట.

Unfolded, un-fōld'ed, *adj* opened; expanded; revealed తెరవబడ్డ, వికసింపచేయబడ్డ, విశదపరచబడ్డ.

Unforbidden, un-for-biddn', *adj.* permitted; allowed; legal నిషేధము కాని. these are * delights యివి సహజమైన సుఖములు.

Unforced, un-fōrst,' *adj.* not disturbed, easy, natural సహజమైన, సాధారణమైన. this is an * meaning of the verse యీ శ్లోకమునకు యిది సహజమైన అర్థము.

Unforeknown, *adj.* not seen before hand ముందుగా తెలియని.

Unforeseen, un-fōre-sēn, *adj.* not known before ముందుగా తెలియని. an * claim ఆకస్మికముగా వచ్చిన అప్పు.

Unforgiving, un-for-giv'ing, *adj.* relentless; implicable క్రూరుడైన మూర్ఖుడైన, మొండియైన.

Unformal, *adj.* not ceremonious అమర్యాదైన. అక్రమమైన.

Unformed, un-fôrmd', *adj.* not shaped వికారమైన, మొండియైన.

Unfortified, un-fôr'ti-fīd, *adj.* not defended గోడలు లేని, బురుజులు లేని. బలము లేని. an * town చుట్టూ గోడలు లేని వూరు.

Unfortunate, un-fôr'tū-nāte, *adj.* not prosperous not lucky దురదృష్టమైన, దౌర్భాగ్యమైన. these * people యీ దౌర్భాగ్యులు, యీ దిక్కుమాలిన వాండ్లు.

Unfortunately, un-fôr'tū-nāte-ly, *adv.* without success; unhappily దౌర్భాగ్యముగా, దురదృష్టముగా. * he fell down పడిపోయినాడు పాపం! * for him అతని దౌర్భాగ్యముచేత.

Unfought, un-fôt', *adj.* యింకా జగడమాడని. the battle is yet * ఆ యుద్ధము యింకా సంభవించలేదు.

Unfouled, *adj.* not polluted; pure శుచిభూతమైన, నిర్మలమైన, పరిశుద్ధమైన.

Unfound, un-found', *adj.* not met with, not supplied చిక్కని, దొరకని, జాగ్రత చేయబడని. the ship was * in stores ఆ వాడకు కావలసిన జాబ్బు మొదలైనవి జాగ్రత చేయబడలేదు.

Unfounded, *adj.* not established, vain; idle నిరర్థకమైన, నిష్ప్రయోజకమైన, వట్టి.

Unframed, un-frāmd'. *adj.* not formed; not fashioned యేర్పరచబడని, కుదరని, కుదిరించబడని, చట్టము వేయబడని. an * picture యింకా చట్టము వేయని పటము.

Unfrequency, *n. s.* rareness అపరూపము, అరుదు, వింత. from the * of this disease యిది వింతైన రోగము గనక.

Unfrequent, un-frē'quent, *adj.* not common అపరూపమైన, అరుదైన, వింతైన.

Unfrequented, un-frē-quent'ed, *adj.* rarely visited మనుష్య సంచారము లేని. an * forest యెవరున్ను యెన్నడూ పోని అడివి. an * road మనుష్యులు నింకా నడవని దారి, యెడారిమార్గము.

Unfrequently, *adv.* seldom అరుదుగా. this is not * the termination ఇది ప్రాయికముగా యిట్లా పర్యవసిస్తున్నది.

Unfriended, un-frend'ed, *adj.* not protected, దిక్కుమాలిన. he was at that time * by the great అప్పట్లో పెద్దలు వాణ్ని ఆదుకోక పోయినారు.

Unfriendedness, *n. s.* misery దిక్కుమాలిన స్థితి, నిరాధరువుగా వుండడము.

Unfriendliness, *n.s.* disfavour విరోధము, ద్రోహము. their * made him do this వాండ్ల విరోధము వీణ్ని యీపని చేయించినది.

Unfriendly, un-frend'ly, *adj.* not favourably విరుద్ధమైన, విరోధమైన, అనుకూలము కాని, ప్రతికూలమైన. this tree grows in an * soil యీ చెట్టు వొక పనికిమాలిన భూమిలో పెరుగుతున్నది.

Unfrozen, un-frōzn', *adj.* not congealed పేరని, ఘనీభవించని.

Unfruitful, un-frût'fûl, *adj.* barren ఫలప్రదము కాని, గొడ్డుగా వుండే, నిరర్థకమైన, నిష్ఫలమైన.

Unfulfilled, *adj.* not accomplished నెరవేరని, తీరని, ముగియని. his promise is * వాడు చెప్పిన ప్రకారము యింకా నడవలేదు.

To Unfurl, un-furl', *v. a.* to unfold; to expand; to open తెరుచుట, విప్పుట.

Unfurled, *adj.* expanded; unfolded విచ్చబడ్డ, తెరవబడ్డ.

Unfurnished, un-fur'nisht, *adj.* not supplied with furniture ఉత్త, వట్టి. వూరికె వుండే. those who are * with money రూకలు లేనివాండ్లు. an * room కుర్చీలు బల్లలు వేయకుండా వూరికె వుండే గది.

Ungain, *adj.* stubborn, obstinate మూర్ఖమైన, మొండియైన. an * horse మొండి గుర్రము. (See Walpole's Letters, 1840 Vol. VI. 16. foot.)

Ungainly, un-gān'ly, *adj.* clumsy: awkward; uncouth మొండియైన, మూర్ఖమైన, జడమైన. వికారమైన.

Ungallant, *adj.* not elegant నీచమైన, క్షుద్రమైన. మొండియైన, అమర్యాదగా వుండే. an * letter అమర్యాదగా వ్రాసిన జాబు.

Ungarrisoned, *adj.* not furnished with troops for defence సంరక్షక సేన లేకుండా వుండే.

Ungathered, un-gath'ērd, *adj.* not cropped; not picked కోసుకోయబడని, కోయబడని. fruit yet *

యుంకా కోయనివండ్లు.

Ungenerous, un-ĝen'er-us, *adj.* not noble; not liberal నీచమైన, క్షుద్రమైన, అల్పమైన. an * act క్షుద్రపని, అల్పకార్యము, పనికిమాలిన పని.

Ungenial, un-ĝēn'yal, *adj.* disagreeable విరసమైన, ఆరోగ్యముకాని. an * soil పనికిమాలిన భూమి, ఆరోగ్యముకాని భూమి.

Ungenteel, *adj.* మూర్ఖమైన, మోటైన, అమర్యాదైన. they thought plain English * (Maria Edgeworth) సాధారణముగా మాట్లాడడము సరసము కాదన్నారు.

Ungentle, un-ĝentl', *adj.* harsh; rude క్రూరమైన, నిర్దయాత్మకమైన.

Ungentlemanly, un-ĝentle'man-ly, *adj.* rude, vulgar మోటతనమైన, అమర్యాదైన.

Ungentleness, un-ĝentle'ness, *n. s.* rudeness, unkindness; incivility అమర్యాద, క్రూరత్వము.

Ungently, un-ĝent'ly, *adv.* harshly; rudely క్రౌర్యముగా, మోటతనముగా.

Ungilded, un-gild'ed, *adj.* not ornamented శృంగారించబడని, అలంకారము లేని.

To Ungird, un-gerd', *v.a.* to loose the waist band నడికట్టు విప్పుట. then they *ed తరువాత వాండ్లు నడికట్లు విప్పినారు, బట్టలు శిథిలపేశినారు.

Ungirt, un-gert', *adj.* loosely dressed నడుము కట్టని సాధారణమైన వుడుపుము వేసుకొని వుండే.

Ungiving, *adj.* ఇవ్వని, దానముచేయని.

Ungloved, *adj.* having the hand naked చెయిజోళ్లు వేసుకోని.

To Unglue, *v. a.* బంకతో అంటించిన దాన్ని పీడ్చుట.

Ungodlily, un-god'li-ly, *adv.* impiously; wickedly భక్తిహీనముగా, దుర్మార్గముగా, పాపిష్ఠితనముగా.

Ungodliness, un-god'li-ness, *n. s.* impiety; wickedness ద్రోహము, దౌష్ట్యము, పాపిష్ఠితనము, అపచారము.

Ungodly, un-god'ly, *adj.* impious పాపిష్ఠియైన, అపచారమైన, ద్రోహమైన, దుష్ట.

Ungovernable, un-guv'ẽrn-able, *adj.* violent, wild అసాధ్యమైన, అణగని.

Ungoverned, un-guv'ẽrnd, *adj.* not regulated, not ruled యేలబడని, అణగని. a country * by kings రాజులచేత యేలబడని భూమి.

Ungraceful, un-grāce'fŭl, *adj.* not elegant వికారమైన, విరసమైన, మోటుగావుండే.

Ungracefulness, *n. s.* want of elegance వికార:

Ungracious, un-grā'shus, *adj.* wicked; hat[e]ful కొంటెయైన, పాపిష్ఠియైన, క్రూరుడైన, క్రూ[ర]మైన.

Ungraciously, *adv.* with disfavor, not in a ple[as]ing manner వికారముగా, మొండిగా, క్రూ[ర]ముగా.

Ungrammatical, *adj.* not according to rule [of grammar] అక్రియమైన, గ్రామ్యమైన. an * sentence [వ్యాకరణ] విరుద్ధమైన వాక్యము. an * word అపశబ్దము.

Ungranted, *adj.* not bestowed ఇవ్వబడని.

Ungrateful, un-grāte'fŭl, *adj.* not thankful కారమెరగని, మేలెరగని, కృతజ్ఞతలేని, కృత[ఘ్న]మైన. an * wretch కృతఘ్నుడు. or disagr[ee]able విరసమైన, వికారమైన.

Ungratefully, un-grāte'fŭl-ly, *adv.* చేసిన మే[లు ఎరు]గక, కృతజ్ఞతలేక.

Ungrounded, un-groŭnd'ed, *adj.* having no fo[un]dation or support నిరాధారమైన. an * co[m]plaint పనికిమాలిన ఫిర్యాదు.

Ungrudging, *adj.* kind, freely giving ధారాళమై[న], లోభత్వములేని.

Ungrudgingly, *adv.* freely ధారాళముగా, లో[భ]త్వము లేకుండా.

Unguarded, un-gărd'ed, *adj.* not watched, [un]defended, careless జాగ్రతలేని, కావలి[లేని], భద్రములేని. these were * expressions ము[ందు] ఆలోచన లేకుండా చెప్పిన మాటలు.

Unguardedly, *adv.* without caution ముందు జా[గ్ర]తలేకుండా. he wrote * ఆలోచన లేకుండా [వ్రా]శాడు.

Unguent, ung'gŭent, *n. s.* ointment తైలము.

Unguided, *adj.* not directed; not regulated గ[మ్య]ముఖముగా పనుపబడని, సుశిక్షితుడుకాని. an * youth సుశిక్షితుడుకాని పిల్లవాడు, దుష్టపిల్లవా[డు], తుంటకుర్రవాడు.

Unhallowed, un-hal'lōd, *adj.* wicked, prof[ane] దుష్టుడైన, పాపిష్ఠియైన, తుంటయైన, పోకిరియై[న]. this * act యీ దుష్టపని.

To Unhand, un-hand', *v. a.* to let go విడిచిపెట్టు, పోనిచ్చుట. See To Release.

Unhandsome, un-han'sum, *adj.* not proper అ[?]

క్రమైన, అయోగ్యమైన. * conduct దుష్టపని, దురాచారము. అన్యాయమైన పని.

Unhandsomeness, *n. s.* unfairness అన్యాయము.

Unhandy, un-hand'y, *adj.* not convenient, not skilful చేతగాని. అరవరాని.

To Unhang, *v. a.* (to disfurnish) ఉత్తరిగా చేసుట. they unhung the house ఆ యింట్లో వుండే పటాల నంతా తీసి వుత్తరిగా చేసినారు.

Unhappily, *adv.* not fortunately దురదృష్టముగా, దౌర్భాగ్యముగా. this marriage ended * తుదకు యీ పెండ్లి పెడాకులైపోయినది. * they quarrelled వాండ్లకు కలహము సంభవించినది పాపం. * for him they did not consent to this వాడి గ్రహచారము వాండ్లు దీనికి వొప్పకపోయినారు.

Unhappiness, *n. s.* misfortune; ill luck దౌర్భాగ్యము, దురదృష్టము. he had the * to quarrel with his father వాడి దౌర్భాగ్యమువల్ల తండ్రితో పోట్లాడినాడు.

Unhappy, un-hap'py, *adj.* unfortunate, unlucky దౌర్భాగ్యమైన, దురదృష్టమైన. an * business దౌర్భాగ్యమైనపని. she was * about this యిందున గురించి దుఃఖురాలుగా వుండినది.

Unharboured, *adj.* not sheltered సురక్షితముగాని, దిక్కుమాలిన.

Unhardened, *adj.* not rendered hard గట్టి చేయబడని. iron that is * by art సంస్కారముచేత గట్టిపరచబడని యినుము.

Unharmed, un-hârmd', *adj.* not hurt, not injured నిరుపద్రవమైన, అనాయాసమైన. he bore me * through the business ఆ పనిలో నాకేమిన్ని తొందరలేకుండా నడిపించినాడు.

Unharmonious, un-hâr-mō'nyus, *adj.* discordant, unmusical కర్ణకఠోరముగా వుండే.

Unharnessed, *adj.* divested of trappings కళ్లెము మొదలైన సామానులను తీసివేయబడ్డ. after the horses were * బండి గుర్రాల కళ్లెము మొదలైన సామానులను విప్పివేసిన తరువాత.

Unhatched, un-hatcht', *adj.* not having left the egg, not matured and brought to light చితికి గుడ్లు చేయబడని, యింకా బాగా కుదరని. in the nest there were three eggs * గూట్లో యింకా చితికి పిల్లలు చేయబడని గుడ్లు మూడు వుండినవి. a plan yet * యింకా బాగా కుదరని యుక్తి.

Unhealthful, un-helth'fŭl, *adj.* insalubrious; unwholesome ఆరోగ్యముగాని, వొంటికి గిట్టని.

Unhealthy, un-helth'y, *adj.* sickly ఆరోగ్యముగాని, వొంటికిగిట్టని. an * place దేహానికి గిట్టని స్థలము. I found that place * అక్కడి నీళ్ళు నా వొంటికి సరిపడవు. * food దేహానికి గాని ఆహారము.

Unheard, un-herd', *adj.* వినబడని.

Unheard of, *adj.* strange వింతైనది, చోద్యమైన. this is an * of price యీ వెల యెక్కడనైనా కద్దా. this is * of injustice యిది మహత్తైన అన్యాయము. a man * of in the world లోకములో యెన్నడున్ను వినబడనివాడు, అప్రసిద్ధుడు.

Unheeded, un-hēd'ed, *adj.* not marked, disregarded అలక్ష్యము చేయబడ్డ. his advice was * వాడు చెప్పిన మాటలను లక్ష్యము చేయలేదు. his cries were * వాని మొరను అలక్ష్య పెట్టినారు, అలక్షించినారు గారు.

Unheedful, *adj.* careless అలక్ష్యమైన, నిర్లక్ష్యమైన. he is * of the consequences యెట్లైనా కానిమ్మని అలక్ష్యముగా వుండినాడు.

Unheeding, *adj.* careless, negligent అజాగ్రతగా వుండే, తాత్సారముగా వుండే. an * pupil శ్రద్ధ లేని శిష్యుడు.

Unhelped, *adj.* not assisted అసహాయుడైన, సహాయములేని. he cannot do this * by you తమ సహాయము లేకుండా దీన్ని చేయలేడు.

Unhesitating, *adj.* prompt. ready సందేహించని, అనుమానించని. he gave an * answer వాడు సందేహించకుండా వుత్తరము చెప్పినాడు.

Unhesitatingly, *adv.* సందేహించక, అనుమానించక.

Unhewn, un-hūn', *adj.* rough యింకా చక్కపెట్టని. he built the wall with * stone and mud చక్కపెట్టని గుండురాళ్ళు బురదతో ఆ గోడను కట్టినాడు. * timber యింకా చెక్కిచెక్కి పెట్టబడని మాను.

To Unhinge, un-hinje', *v. a.* to make useless భంగము చేసుట. this news completely *d his plans యీ సమాచారమువల్ల వాని యత్నము భంగమైపోయినది. I feel quite *d at present ప్రస్తుతము నాకు యేటూ తోచక యున్నది.

Unholiness, un-hō'li-ness. *n. s.* wickedness; impiety దౌష్ట్యము, దుర్మార్గము, అపవిత్రత,

పాపిష్ఠితనము.

Unholy, un-hō'ly, *adj.* vile, abominable పాపిష్ఠితనమైన, దుష్ట, దుర్మార్గమైన, కాని, అపవిత్రమైన. A†. in 2 Tim. III. 8 * thoughts దురాలోచన.

Unhonoured, un-on'urd, *adj.* not regarded with respect అగౌరవమైన, పూజ్యముకాని. the cheque remains * ఆ హుండికి యింకా సంతకము చేయలేదు.

To Unhook, *v. a.* to loose కొంకికీసుట, గొళ్ళెము తీసుట.

Unhoped, *adj.* not expected ఎంచబడని, యెదురు చూడబడని. an * for decision యిట్లా తీరపోతున్నదని పోకవాడు యెంచనితీర్పు. this * for news delighted us యెంతమాత్రం యెదురు చూడని యీ సమాచారము వచ్చినందున మాకు నిండా సంతోషమైనది.

To Unhorse, un-hôrse', *v. a.* గుర్రము మీదనుంచి పడదోసుట. this blow *d him యీ దెబ్బ వాణ్ని ఆ గుర్రము మీదనుంచి తోసినది.

Unhospitable, *adj.* not kind to strangers అతిథిసత్కారములేని, వచ్చిన వాండ్లను ఆదరించని, క్రూరుడైన, ఆదరణలేని.

Unhoused, un-hoŭsd', *adj.* homeless ఇల్లు వాకిలి లేని.

Unhouseled, un-hoŭsld', *adj.* not having received the sacrament ఉత్తరక్రియలు చేయబడని, చరమదశలో చేయవలసిన కర్మములు చేయబడని.

Unhumbled, un-umbld', *adj.* not made submissive అణగని, గర్విష్ఠియైన. he is * by punishment ఆ శిక్షచేత యింకా వానికి కొవ్వు అణగలేదు.

Unhurt, un-hurt', *adj.* not harmed గాయము తగలని. many were wounded, some were killed, but I was * నానామందికి గాయములు తగిలినవి, కొందరు చచ్చినారు, నాకుమాత్రం యేమీతగలలేదు.

Unhurtful, un-hurt'fŭl, *adj.* harmless; innoxious నిరుపద్రవమైన, అనవద్యమైన. this food is * ఇది దేహానికి తొందరచేసే ఆహారము కాదు.

Unicorn, ū'ni-corn, *n. s.* an animal with one horn నొసట వొంటికొమ్ముగల మృగము. Droz. says అశ్వపదాకృతి శృంగధారి జంతువిశేషము, ఖడ్గమృగము.

Unidiomatical, *adj.* భాషీయముకాని, జాతీయము కాని. this sentence is * యీ వాక్యము జాతీయముగా వుండక అకటవికటముగా వున్నది.

Uniform, ū'ni-form, *adj.* not different, alike సమాన రూపముగా వుండే, వొకటే మచ్చుగా వుండే సమానాకారముగల. the two houses are * ఆ రెండు యిండ్లు వొకటే మచ్చుగా వున్నవి. these six verbs are * యీ ఆరు క్రియలకున్ను రూపము వొకటే.

Uniform, ū'ni-form, *n. s.* a dress ఉడుపు, దండు వుడుపు. they wore the English * ఇంగ్లీషు వారి దండు వుడుపును వేసుకొన్నారు. he changed their * వాండ్ల వుడుపులను మార్చినాడు.

Uniformity, ū-ni-fôr'mi-ty, *n. s.* resemblance without difference, sameness సమభావము, ఏకాకృతి, తుల్యత, వైలక్షణ్యాభావము. from the * of their customs వాండ్లందరి నడత వొకటే గనక. from the * of my work every year appears the same నాకు వుండేపని వొకటే గనక, ప్రతి సంవత్సరమున్ను వొకటే విధముగా వున్నది.†

Uniformly, ū'ni-form-ly, *adv.* without variation నిత్యము, అనవరతము యేకాకారముగా. the troops were not * English ఆ దండులో అందరు ఇంగ్లీషువాండ్లు కారు. they * feed on rice వాండ్లకు నిత్యము అన్నమే ఆహారము, వాండ్లందరున్ను తినేది బియ్యమే. they are * cowards వాండ్లందరు పిరికివాండ్లు.

Unimaginable, un-im-aġ'in-able, *adj.* not to be conceived ఎంచగూడని, తలచగూడని, భావించగూడని, బుద్ధికిదూరమైన, అగోచరమైన. his motive is * వాని ఆలోచన యెట్టిదో తెలుసుకోకూడ లేదు.

Unimaginably, *adv.* exceedingly అతిశయముగా.

Unimaginative, *adj.* not having power of thought, common, base, coarse బుద్ధికుశలతలేని.

Unimagined, *adj.* not conceived ఎంచని, తలచని, అగోచరమైన.

Unimpaired, *adj.* not diminished దృఢమైన, గట్టిగా వుండే, పాతగిలని.

Unimpassioned, *adj.* calm; not violent శాంతమైన.

Unimpeachable, *adj.* that cannot be accused, free from suspicion నిరపరాధమైన, నిష్కళంక

† Gibbon, Chapter 50 No. 72 says Conversation enriches the understanding, but solitude is the school of genius: and the uniformity of a work denotes the hand of a single artist.

మైన, నిరాక్షేపమైన.

Unimpeached, *adj.* 'not accused అనిందితమైన, నిష్కళంకమైన, నిరాక్షేపమైన.

Unimpeded, *adj.* not hindered నిరంకుశమైన, అనర్గళమైన, అడ్డంకిలేని.

Unimportant, un-im-pôr'tant, *adj.* not great స్వల్పమైన, అల్పమైన, విముఖ్యమైన, కొద్ది.

Unimprovable land, *adj.* incapable of being cultivated or tilled కృషికి అనర్హమైన, దున్నడానికి వల్లకాని.

Unimproved, un-im-prûvd', *adj.* not tended, not made better, not tilled పదునుపరచబడని, బాగుచేయబడని, చక్కపెట్టబడని, దున్నబడని. they are * by his instructions వాని శిక్షవల్ల వాండ్లు అభివృద్ధి కాలేదు.

Unincumbered, *adj.* not burdened జంజాటములేని, పీకులాటలేని, తొందరలేని, ఇబ్బందిలేని. those who were * with debts అప్పులచే తొందరలేనివాండ్లు. as they were * with baskets they crossed the mountain soon గంపలు లేనందున వాండ్లు కొండలను శీఘ్రముగా దాటినారు.

Uninfluenced, *adj.* not prejudiced పక్షపాతములేని. those who were * by avarice ఆశాబద్ధులేని వాండ్లు.

Uninformed, un-in-fôrmd', *adj.* not taught అశిక్షితుడైన, పామరుడైన, ప్రాకృతుడైన.

Uninhabitable, un-in-hab'it-able, *adj.* not fit to live in కాపురము వుండడమునకు తగని. from the * condition of the house ఆ యిల్లు పాడుగా వున్నందున.

Uninhabited, un-in-hab'it-ed, *adj.* having no dwellers కాపురములేని, పూరికెవ్వండే. an * house కాపురములేని యిల్లు.

Uninitiated, *adj.* not taught, not instructed అభ్యసించబడని, ఉపదేశించబడని, నేర్పబడని. those who are * in this business యీ పనిలో పనుపడని వాండ్లు. the *, (that is the common folk;) the ignorant సామాన్యులు, మూఢులు, జడులు. while he was yet * in law వాడికి యింకా ధర్మశాస్త్రాభ్యాసము కాక మునుపే among Bramins, those who are * are called పశుజనము, or the brute folk.

Uninjured, un-in'jŭrd, *adj.* not hurt చెక్కుచెదరని, అక్షతమైన. he arrived * వాడు నోక అపాయము మున్నలేకుండా వచ్చిచేరినాడు.

Uninquiring, *adj.* devoid of curiosity తెలుసుకోవలెననే యిచ్ఛలేని. an * faith మూఢభక్తి.

Uninscribed, *adj* అంకితములేని. a poem * to any king ఏ రాజుమీద అంకితము చేయని గ్రంథము. an * stone అక్షరాలు వ్రాయనిరాయి.

Uninspired, un-in-spīrd', *adj.* ప్రేరేపించబడని, ఆవేశములేని among the poets some are inspired and some are * కవులలో కొందరు అంశపురుషులు కొందరు సామాన్యులు.

Uninstructed, un-in-struct'ed, *adj.* not taught శిక్షించబడని, అశిక్షితుడైన. I am as yet * as to his intentions ఆయన తాత్పర్యమెట్టిదో నాకు యిది వరకు తెలియదు.

Uninstructive, *adj.* not conferring any improvement నిష్ప్రయోజకమైన, నిష్ఫలమైన, ఫలములేని.

Unintellectual, *adj.* dull, stupid జడుడైన, మందుడైన, మూఢుడైన.

Unintelligent, un-in-tel'li-ġent, *adj.* not clever తెలివిలేని, అవివేకియైన.

Unintelligible, un-in-tel'li-ġible, *adj* that cannot be understood అర్థముకాని Gilbert Stuart's view of Society, page 261 says among barbarians such inaccuracy is not surprizing. But at this day a British Act of Parliament is often unintelligible even to the very wiseacres who have drawn it up. Of late years in particular our records have been crowded with statutes of *Explanation*. But unluckily *barbarians* are always quite clear and intelligible. They are by no means inaccurate.

Unintelligibly, *adv.* in a manner not to be understood అర్థముకాకుండా. he spoke * వాడి మాటలకు అర్థముకాలేదు.

Unintentional, un-in-ten'shon-al, *adj.* not designed అనాలోచితమైన, అప్రయత్నపూర్వకమైన, అబుద్ధిపూర్వకమైన.

Unintetnionally, *adv.* without design అప్రయత్నపూర్వకముగా, ఆలోచించక, పరాకున. words * uttered నోరు జారివచ్చిన మాటలు.

Uninterested, un-in'ter-est-ed, *adj.* not caring, careless అక్కరపట్టని, శ్రద్ధలేని. * witnesses

పక్షపాతములేని సాక్షులు. I was * in this business యీ పనిలో నాకు అంత అక్కర పట్టలేదు. those who are * in these enquiries think us fools యీ పనిలో అక్కరలేని వాండ్లకు మేము పిచ్చి వాండ్లు.

Uninteresting, *adj.* without gratification, without care నీరసమైన, జబ్బుగావుండే. an * poem జబ్బుగా వుండే కావ్యము.

Unintermitted, un-in-ter-mit'ted, *adj.* continual, constant నిరంతరమైన, యెడతెగని.

Unintermittent, Unintermitting, *adj.* continuing యెడతెగని, నిరంతరమైన. an * fever విడవని జ్వరము.

Uninterrupted, un-in-ter-rupt'ed, *adj.* not broken. without interval యెడతెగని. he had * sleep until morning తెల్లవారినదాకా వొకటే నిద్రగా వుండినాడు.

Uninterruptedly, *adv.* without interval, having no check విఘాతములేకుండా, యేకరీతిగా, అడ్డంకి లేకుండా. this went on * for ten years యిది పదేండ్లదాకా అత్యంతరము లేకుండా జరిగినది. అడ్డంకి లేకుండా జరిగినది.

Uninvited, un-in-vī't'ed, *adj.* not being called పిలవబడని. they came * పిలవని పేరంటముగా వచ్చినారు.

Uninviting, *adj.* disgusting, not pleasing అసహ్యమైన, చీదరైన. this food is * యీ ఆహారము అసహ్యముగా వున్నది, కంటికి యింపుగా వుండలేదు.

Union, ū'n'yon, *n. s.* joining, junction సంయోగము, సంగమము, కూడడము, కలియడము, ఐకమత్యము. after the * of these two streams యీ రెండు ప్రవాహములు కలిసిన తర్వాత. this prevented their * యిందువల్ల వాండ్లయొక్క ఐకమత్యమునకు భంగమైనది, వాండ్లు కలుసుకోవడమునకు భంగమైనది. * with the deity సాయుజ్యము.

Union jack, *n. s.* ఒకవిధమైన ధ్వజపటము.

Unique, ūnēk, *adj.* singular, sole అసమానమైన, ఏకమైన. this ruby is * దీనివంటి రత్నము భూలోకములో లేదు.

Unison, ū'ni-son, *n. s.* accord, harmony సముశ్రుతి. when these lutes were in * యీ వీణెలు సమశ్రుతిగా వుండేటప్పుడు. they acted in *, వాండ్లిద్దరు వొకటెయిగా ప్రవర్తించినారు, ఏకగ్రీవముగా నడిచినారు. this is in * with his design యిది వాని యత్నమునకు అనుకూలముగా వున్నది, యిమిడికగా వున్నది.

Unit, ū'nit, *n. s.* ఏకము usually ఎక్కము. in arithmetic they count thus; units, tens, hundreds, thousands &c. గణిత శాస్త్రములో యేకము. the yard is the * of measures among the English ఇంగ్లీషు వారిలో కొలతలో మొదటిది గజము, అనగా దానిలోనుంచి కడమ కొలతలు పుట్టుతవని భావము. he is a mere * కేవలం, యేకడే. he makes but one * in the general account వాడు పదిమందిలో వొకడు.

Unitarian, *n. s.* A Christian sectary, who, as opposed to the Trinitarians, believes in and worships one God in one person, and hence denies the divinity of Christ. (Craig's Dict.)

To Unite, ū-nīte', *v. a.* to put together, to join సంధించుట, చేర్చుట, కలుపుట. he *d his army with theirs తన దండును వాండ్ల దండుతో కూడా కలిపినాడు. when they *d their strength they succeeded వాండ్ల బలమునంతా కూడా చేర్చేటప్పటికి గెలిచినారు.

To Unite, ū-nīte', *v. n.* కూడుట, కలియుట. the two streams * at this place ఆ రెండు నదులు యిక్కడ కలుస్తున్నవి.

United, *adj.* కలిసిన, కూడిచేసిన. by their * efforts అందరు కూడిచేసిన యత్నముచేత. the * kingdom ఇంగ్లండు, స్కాట్లెండు, ఐర్లండు యీ మూడు దేశములకు మొత్తపేరు. "The * Provinces" is a name for Holland డచ్చి దేశము. the * states is a name for America అమెరికా దేశము

Unitedly, ū-nī't'ed-ly, *adv.* together కూడి, కలిసి సమష్టిగా, ఏకముగా. they * produced ten thousand pounds వాండ్లందరు కూడి పదివేల వరహాలు జాగ్రత చేసినారు.

Unitedness, *n. s.* union, oneness ఐకమత్యము.

Unity, ū'ni-ty, *n. s.* oneness ఏకత, వొకటిగా వుండడము, ఐక్యము, సంయోగము, మేళనము. from the * of their origin వాండ్ల వుత్పత్తి మూలము వొకటే గనక. from the * of their opinions వాండ్ల అభిప్రాయములు వొకటిగా వున్నవి గనక. the Musulmans assert the * of the deity తుర

కలు మూర్తిత్రయము లేదు, ఏకమూర్తే నంటారు.

Universal, ū-ni-ver'sal, *adj.* general, common సముదాయమైన, సాధారణమైన, ముఖ్యమైన. rice is their * food వాండ్లందరికీ సాధారణమైన ఆహారము బియ్యము. the * belief is that he is dead వాడు గతించినాడని అందరు అంటారు. this is the * belief ఇది అందరికీ వుండే భావము. * empire or sway ఏకఛత్రాధిపత్యము. * renown దిగంత విశ్రాంతమైన కీర్తి. the * Church యావద్భక్తులు, భక్తులందరు.

Universality, ū-ni-ver-sal'i-ty, *n. s.* commonness సాధారణత. from the * of this opinion యీ అభిప్రాయము సర్వసాధారణమైనందున, యిది అందరికలంపుగా వుండినందున.

Universally, ū-ni-ver'sal-ly, *adv.* in all places, every where సర్వత్ర, అంతట, అన్నిచోట్ల, సర్వ సాధారణముగా. they are * detested వాండ్లు లోకద్వేషులు, వారిని అందరు నిందిస్తున్నారు. * beloved లోకహితులైన. * known లోకఖ్యాతి యైన.

Universe, ū'ni-verse, *n. s.* the world విశ్వము, జగత్తు, ప్రపంచము, త్రిలోకము, త్రిభువనము.

University, ū-ni-ver'si-ty, *n. s.* a collection of Colleges సమస్త శాస్త్రములు నేర్పే విద్యాలయము.

Unjaundiced, un-jän'dist, *adj.* not envious అసూయలేని, సరసమైన. I hope he will examine the matter with an * eye ఆయన యీ సంగతిని విచారించడములో సమదృష్టి వుంచవలెను.

Unjointed, *adj.* broken, separated, భిన్నమైన, శిథిలమైన. పొందికలేని. * chat తలాతోకలేని మాటలు.

Unjudged, *adj.* not determined తీర్పుచేయబడని, విచారించబడని.

Unjust, un-just', *adj.* wrongful అన్యాయమైన. it is * for you to do this నీవు యిట్లా చేయడము తగదు.

Unjustifiable, un-just'i-fī-a-ble, *adj.* not to be defended సమాధానము చెప్పకూడని, దూష్యమైన. అన్యాయమైన, శాస్త్రవిరుద్ధమైన. this is a most * act ఇది శాస్త్రవిరుద్ధమైన పని.

Unjustifiably, *adv.* శాస్త్రవిరుద్ధముగా, అన్యాయముగా.

Unjustified, *adj.* not cleared from guilt పాపవిముక్తుడుకాని, నిర్దోషికాని.

Unjustly, *adv.* wrongfully అన్యాయముగా.

Unked, *adj.* strange, unusual వింతైన, చోద్యమైన.

To Unkennel, un-ken'nel, *v. a.* to drive from his hiding place దాగిన స్థలములోనుంచి బైటికి వెళ్ళగొట్టుట. they unkennelled the fox నక్క దాగివుండిన స్థలములోనుంచి వెళ్ళగొట్టినారు.

Unkennelled, *adj.* దాగిన స్థలములోనుంచి వెళ్ళగొట్టబడ్డ.

Unkept, un-kept', *adj.* not preserved, not tended కాపాడబడని. the garden is * ఆ తోట విచారణ లేకుండా పడివున్నది.

Unkilled, *adj.* (Dryden) చంపబడని.

Unkind, un-kīnd', *adj.* cruel, not favourable క్రూరుడైన, నిర్దయాత్ముడైన.

Unkindliness, *adj.* unfavorableness క్రూరత. from the * of the soil అది పనికిరాని భూమి గనక.

Unkindly, un-kīnd'ly, *adj.* improper, not agreeable క్రూరమైన, నిర్దయాత్ముడైన. that is an * climate అది మంచిదేశము కాదు. * childbed or a difficult delivery కష్టప్రసవము.

Unkindly, un-kīnd'ly. *adv.* క్రూరముగా, దయలేక. he spoke * to them వాండ్లతో క్రూరముగా మాట్లాడినాడు. he took it very * that they went away వాండ్లు పోయినది వాడికి నిండా విరోధమైనది.

Unkindness, *n. s.* cruelty క్రౌర్యము, ద్వేషము.

To Unknit, un-nit', *v. a.* to open, to loose విప్పుట, విప్పుట.

Unknowing, un-nō'ing, *adj.* ignorant తెలియని, యెరగని, అప్రసిద్ధమైన.

Unknowingly, *adv.* ఎరగక, తెలియక, అజ్ఞానత.

Unknown, un-nōn', *adj.* not ascertained తెలియని. a book in an * language యెవరు యెరగని భాషలో వ్రాసిన గ్రంథము. they say that earthquakes are * in India ఇండియాదేశములో భూకంపము లేతిగా లేవంటారు. the author of this book is * యీ గ్రంథము యెవరు చెప్పినదో తెలియదు. for some reason * to me నేను యెరగని యేదో కారణమువల్ల.

Unlaboured, un-lā'burd, *adj.* produced without trouble అనాయాసముగా వచ్చిన. this peom is written in an * style యీ కావ్యము సరళముగా వున్నది.

To Unlace, un-lāce', *v. a.* to loosen విప్పుట, పిడదీసుట.

To Unlade, un-lāde', *v. a.* to make empty సాదసామాను దించి వృత్తదిగా చేసుట, ఖాళీచేసుట.

Unladen, *adj.* unloaded దిగుమతి చేయబడిన, సామానులు దించబడిన, ఖాళీచేయబడ్డ.

Unladylike, *adj.* మోటుతనముగా వుండే. నీచమైన. this was * language యిది దొరసానికి తగని మాటలు, యిది దొరసాని అనరానిమాటలు.

Unlaid, *adj.* not placed ; not pacified ; not suppressed పెట్టబడని, వుంచబడని, అణచబడని. an * ghost యథేచ్ఛగా తిరిగే దయ్యము. అడ్డంకిలేక తిరిగే దయ్యము.

Unlamented, un-la-ment'ed, *adj.* not deplored యేడవని, చింతపడని. he died * అతను చచ్చినందుకు యెవరు యేడవలేదు.

Unlawful, un-lâ'fûl, *adj.* not correct, not proper అన్యాయమైన, అశాస్త్రీయమైన. it is * for him to do so వాడు అట్లా చేయకూడదు.

Unlawfully, un-lâ'fûl-ly, *adv.* illegally అన్యాయముగా, శాస్త్రవిరుద్ధముగా.

Unlawfulness, *n. s.* illegality అన్యాయము, శాస్త్రవిరుద్ధత. on the * of this act యీపని అన్యాయమైనందున గురించి.

To Unlearn, un-lern', *v. a* to forsake విడిచిపెట్టుట you must * those customs ఆ మర్యాదలను మానుకోవలసినది.

Unlearned, un-lern'ed, *adj.* illiterate చదువుకోని, నిరక్షరకుక్షియైన, అక్షరస్థుడుకాని. the * speak thus సామాన్యులు యీ రీతిగా చెప్పుతున్నారు.

Unleavened, un-lev'end, *adj.* not mixed with leaven పులిసిన పిండి పెట్టబడని, పులుసుపెట్టబడని. * bread పులియదమునకై పిండి పెట్టబడనిరొట్టె, పులుసులేక వట్టిపిండితో చేసిన రొట్టె. A† says కిణ్వహీనపూపం. In ancient English it was called sweet-bread ; see Tyndale's version of Mark XIV, and Christian Observer 1824. p. 278.

Unless, un-less', *conj.* except తప్ప, వినహాగా, గాని, గాక. * you go there నీవు అక్కడికి పోతేనే గాని. * you see him నీవు అతణ్ని చూస్తేనే తప్ప * I see it నేను దాన్ని చూస్తేనేగాని.

Unlettered, un-let'tērd, *adj.* untaught, ignorant అక్షరస్థుడుకాని, చదవని, తెలివిలేని.

Unlevelled, *adj.* not laid even సమము చేయబడని, మిట్టపల్లము లేకుండా సరదబడని, మెరకపల్లముగా వుండే.

Unlicensed, un-lī'censt, *adj.* not having permission by authority సెలవుచీటిలేని, శెలవులేని. this is * language హద్దుమీరిన మాటలు, మర్యాదతప్పినమాటలు.

Unlicked, un-lickt', *adj.* not set straight మూఢుడైన. an * cub కుంకుడు, వట్టిగొడ్డు.

Unlighted, *adj.* not shown by lights దీపాలు పెట్టబడని. not set on fire తగలపెట్టబడని, ముట్టించబడని.

Unlike, un-līke', *adj.* dissimilar ; having no resemblance అసదృశ్యమైన. సరిగ్గావుండని. this picture is * him యీ పఠము వాడివలె వుండలేదు. to do so * him వాడు అట్లా చేశివుండడు. these two houses are * యీ రెండిండ్లకు భేదము వున్నది. ఆ యిల్లు వొక విధముగా వున్నది. యీ యిల్లు వొకవిధముగా వున్నది. the English, * the Musulmans, encourage braminical learning తురకలవలె కాకుండా ఇంగ్లీషువారు బ్రాహ్మణవిద్యకు ప్రోత్సాహము చేస్తున్నారు. అనగా తురకలవలె బ్రాహ్మణవిద్యకు చెరుపుచేయరు.

Unlikelihood, un-līke'li-hŭd, **Unlikeliness**, *n. s.* improbability అసంభావితము.

Unlikely, un-līke'ly, *adj.* not probable అసంభావితమైన. in such a business profit is * యిటువంటి పనులలో లాభము వస్తున్నదని యెంచరాదు. It is * that they will come వాండ్లు వచ్చేది సందేహము.

Unlimited, un-lim'it-ed, *adj.* boundless అమితమైన. అపారమైన. * expense అమితమైన వ్రయము.

To Unlink, un-lingk', *v. a.* to loose; to unfasten విడదీసుట, విప్పుట.

Unliquidated, *adj.* not settled: not having the exact amount ascertained తీరని, పరిష్కరించబడని. చెల్లని. * accounts యింకా చెల్లని లెక్కలు.

Unliquified, *adj.* not dissolved; unmelted కరగని.

To Unload, un-lōd', *v. a.* to empty సరుకులు దించి ఖాళీ చేసుట. when they *ed the cart బండిమీది సామానును దించేటప్పటికి he *ed his grief to me in these words యీ మాటలు చెప్పి వాడి

దుఃఖమును వాతో వెళ్లబోసుకొన్నాడు.

Unloaded, *adj.* disburdened విడిగావుండే. an * ship సరుకులుదించి ఖాళీగావుండేవాడ. వృత్తవాడ.

To Unlock, un-lock', *v. a.* to lay open తాళము తీసుట. he *ed the box పెట్టె తెరిచినాడు.

Unlocked, *adj.* opened తాళముచేయబడని, తెరిచి వుండిన.

Unlooked-for, un-lŏŏkt'for, *adj.* అకస్మాత్తుముగా వచ్చిన. this was an * for decision యిట్లా తీర్పు కాబోతున్నదని యెవరు తలచలేదు.

To Unloose, un-lûse', *v. a.* to open; to set free విప్పుట. when he *d the cord దారమును విప్పగానే. when he *d his tongue వాడు నోరు తెరిచి మాట్లాడే టప్పటికి.

Unloosed, *adj.* విడవబడిన.

Unlovd, *adj.* without friends ఆప్తులులేని, హితులులేని.

Unloveliness, *n. s.* ugliness వికారము.

Unlovely, un-luv'ly, *adj.* ugly వికారమైన.

Unloving, *adj.* not fond మోహములేని, విశ్వాసము లేని.

Unluckily, un-luck'i-ly, *adv.* by ill fortune దౌర్భాగ్యముగా, దురదృష్టము చొప్పున. * for him we knew this story was false వాని దౌర్భాగ్యమువల్ల యీ మాట అబద్ధమని మాకు తెలిసినది.

Unlucky, un-luck'y, *adj.* not successful, unfortunate కాని, చెడ్డ, దౌర్భాగ్యమైన. an * omen దుశ్శకునము. he is an * man వాడు దౌర్భాగ్యుడు. this is an * business యిది దిక్కుమాలిన పని, పాడుపని. they arrived in an * hour చెడ్డవేళలో వచ్చి చేరినారు. the * witness told the truth ఆ పాడు సాక్షి నిజము చెప్పినాడు. an * boy కొంటె పిల్లకాయ.

To Unlute, *v. a.* to open; to loose; to separate విప్పుట.

Unmade, un-māde', *adj.* not yet formed చక్కపెట్టబడని. the bed is * ఆ పరుపు పరవలేదు.

Unmaimed, un-māmd', *adj.* sound; entire బాగుగా వుండే, అంగవైకల్యములేని. those who were * అవయవములకు అపాయములేని వాండ్లు.

To Unmake, un-māke', *v. a.* to destroy నాశము చేసుట, పాడుచేసుట, చెరుపుట. he hath unmade himself by this act యీ పనిచేసినందున తనకు తానే చెడ్డాడు.

To Unman, un-man', *v. a.* to take away his courage ధైర్యమును పోగొట్టుట. this news quite unmanned him యీ సమాచారమువల్ల వాడిధైర్యము పోయినది.

Unmanageable, un-man'āge-able, *adj.* not governed; not controllable అసాధ్యమైన, అరచరాని, లోబడరాని, మొండి. this is an * horse యిది లోబడరాని గుర్రము.

Unmanly, un-man'ly, *adj.* not proper; not respectable; base నీచమైన, క్షుద్రమైన. this is an * conduct యిదినీచపని, తగని నడత.

Unmanned, *adj.* ధైర్యముతప్పిన, గతధైర్యుడైన. he was quite * by this news యీ మాటవినగానే కుంగిపోయినాడు.

Unmannered, un-man'nĕrd, **Umannerly,** un-man'nĕr-ly, *adj.* rude; coarse అమర్యాదైన, మోటైన, అసాంప్రదాయకమైన.

Unmanufactured, *adj.* not prepared by art, not wrought into the proper form for use పని చేయని. *cotton పత్తి. * wool బొచ్చు. * gold పనిచేయని బంగారుకడ్డి.

Unmanured, un-ma-nūrd', *adj.* not prepared with manure యెరువు వేయబడని.

Unmarked, un-mârkt', *adj.* without a sign, undistinguished గురుతులేని, అప్రసిద్ధమైన. some of the sheep were marked, some were * కొన్ని గొర్రెలకు గురుతు వేసినారు, కొన్నిటికి వేయలేదు. he passed * among the throng ఆ గుంపులో తెలియకుండా జరిగినాడు.

Unmarketable, *adj.* which cannot be sold అమ్ముడుపోని

Unmarried, un-mar'rĕd, *adj* పెండ్లికాని.

To Unmask, un-măsk', *v. a.* to lay open what is concealed బయటపెట్టుట. కముపరుసుట. అగుపరుసుట. చూపుట. at last he *ed himself తుదకు నిజరూపమును అగుపరచినాడు. he *ed their plot వాండ్ల కుట్రను బయటపెట్టినాడు.

Unmasked, un-măskt', *adj.* open; exposed to view బయటపడ్డ, ప్రకటితమైన.

Unmastered, un-măs'tĕrd, *adj.* not subdued సాధించబడని. a task * by his father తండ్రివల్ల సాధించబడని పని.

Unmatched, un-matcht', *adj*. not equalled అసమానమైన, యీడులేని, దీటులేని.

Unmeaning, un-mēn'ing, *adj*. not having an intention నిరర్థకమైన, అర్థవిహీనమైన. a few * words కొన్ని దిక్కుమాలిన శబ్దములు. the titles of several Telugu poems are quite * కొన్ని తెలుగు కావ్యములకువుండే పేళ్ళు అసంబంధముగా వున్నవి, అనగా ఆ పేరుకున్ను దానిలోవుండే కథకున్ను సంబంధము లేకుండా వున్నది.

Unmeant, *adj*. not intended అనాలోచితమైన, తలచిచేయని అబుద్ధిపూర్వకమైన. why should you be angry at an * insult? అబుద్ధిపూర్వకమైన అపచారమునకు తమరేల కోపము చేస్తారు.

Unmeasurable, un-mezh'ūr-able, *adj*. great, vast అమితమైన, అపారమైన.

Unmeasured, un-mezh'ūrd, *adj*. not limited అమితమైన, అపారమైన.

Unmeddled with, *adj*. not touched; not altered యెవరున్ను అంటని. the money is * with ఆ రూకలు పెట్టినది పెట్టినట్టుగానే వున్నవి.

Unmeditated, *adj*. not planned; not prepared అనాలోచితమైన, అబుద్ధిపూర్వకమైన.

Unmeet, un-mēt', *adj* not fit; not proper తగని. అయుక్తమైన, కూడని, కాని. such words were * అటువంటి మాటలు ఆడరాదు.

Unmellowed, *adj*. not fully matured పక్వముకాని, అపక్వమైన, మాగని.

Unmelted, un-melt'ed, *adj*. not dissolved కరగని, నీరైపోని. where is the heart that would be * at these prayers? యిట్లా బతిమాలుకొంటే యెవడి మనస్సు నీరైపోదు?

Unmentionable, *adj*. not fit to be told చెప్పరాని, అనరాని.

Unmentioned, *adj*. not named చెప్పబడని.

Unmerchantable, *adj*. that which cannot be sold అమ్ముడుబోని.

Unmerciful, un-mer'ċi-fŭl, *adj*. cruel; inhuman క్రూరుడైన, నిర్దయాత్మకుడైన. he got an * beating వాడిన్ని దయాదాక్షిణ్యము లేకుండా కొట్టి విడిచిపెట్టినాడు.

Unmercifully, un-mer'ċi-fŭl-ly, *adv*. cruelly క్రూరముగా, దయాదాక్షిణ్యము లేక.

Unmerited, un-mer'it-ed, *adj*. not deserved అనర్హమైన, అన్యాయమైన. an * punishment అన్యాయమైన శిక్ష.

Unmetalled, *adj*. made of earth without brick or stone రాళ్లుపరవని, జల్లి వేయని. an * road రాళ్ళు పరవకుండా మట్టితో వేసినబాట.

Unmilked, *adj*. పిండని, పితకని.

Unmndied, un-mīnd'ed, *adj*. not heeded విచారించబడని, దిక్కుమాలివుండే, అశ్రద్ధచేయబడ్డ. a poor * outcaste వొక దిక్కుమాలిన పక్షి.

Unmindful, un-mīnd'fŭl, *adj*. careless; regardless అక్కరలేని, శ్రద్ధలేని. he is quite * about his family వాడికి సంసారము మీద జ్ఞాపకమేలేదు.

Unmingled, un-ming'gld, *adj*. not mixed; not combined; pure కలియని, మిశ్రితముకాని, స్వచ్ఛమైన. this paper is written in Telugu * with Hindustani యీ కాకితము తురకమాటలు కలియకుండా వ్రాయబడియున్నది. milk * with water నీళ్ళు కలియని పాలు. he gazed at them with * astonishment మహత్తైన ఆశ్చర్యముతో వాండ్లను చూచినాడు.

Unmistakeable, *adj*. clear; certain స్పష్టమైన. పరిష్కారమైన. ఘనమైన. (this is a bad word)

Unmistakeably, *adv*. clearly; certainly పరిష్కారముగా, ఘనముగా. (this is a bad word)

Unmitigated, *adj*. full; entire, complete తగ్గించబడని, సంపూర్ణమైన. punishment * by mercy దయచేత తక్కువచేయని శిక్ష.

Unmixed, un-mixt', *adj*. not mingled; pure కలియని, స్వచ్ఛమైన, అచ్ఛమైన. wine * with water నీళ్లు కలియని సారాయి. Telugu * with Sanscrit సంస్కృతపు మాటలు కలియని అచ్ఛ తెలుగు.

Unmoistened, *adj*. not wetted తడవని. తడపబడని. the earth while * with rain is barren వాన నీళ్లచేత తడవని భూమి పండదు.

Unmolested, un-mō-lest'ed, *adj*. not disturbed ఇబ్బందిలేని, సంకటములేని తొందరలేని. హాయిగా వుండే. he left them * వాడు వాండ్లను తొందర పెట్టలేదు. he lived there * for ten years పది యేండ్లవరకు యెవరివల్ల వొక వుపద్రవము లేకుండా అక్కడ వుండినాడు.

To Unmoor, un-mûr', *v. a.* to loose a ship లంగరు తీసుట. they *ed the ship వాడ లంగరు తీసినారు.

Unmortgaged, un-mōr'gāġd, *adj*. not pledged

కుదవ పెట్టబడని, తాకట్టు పెట్టబడని. his house is as yet * నేటివరకు వాడి యిల్లు కుదవపెట్టబడనే లేదు.

Unmortified, *adj.* not subdued by sorrow అణచ బడని, భంగము చేయబడని. * lusts అణచ బడని మోహములు.

Unmourned, un-mōrnd', *adj.* not lamented యేడ్వ బడని. దుఃఖపడని. he was * by his sons వాడి చావుకు వాని కొడుకులు యేడవలేదు.

Unmovable, un-mûv'a-ble, *adj.* firm; fixed స్థిర మైన. కదలని.

Unmoved, un-mûvd', *adj.* not affected కఠినమైన కదలని. he was * at their words వాండ్ల మాట లకు వాడు కదలలేదు.

To Unmuffle, un-muffle', *v. a.* to take a covering from the face మూత తీసుట. ముసుకు తీసుట, గవిసెన తీసుట.

Unmusical, un-mū'si-cal, *adj.* not harmonious కర్ణకఠోరమైన. శ్రావ్యముకాని. చెవులకు యింపు కాని.

To Unmuzzle, un-muzzle', *v. a.* to set the mouth free మూతి చిక్కము తీసివేసుట. when he *d the dogs కుక్కల మూతి చిక్కములు తీసివేసి నప్పుడు.

Unmuzzled, *adj.* freed మూతి చిక్కము తీయబడ్డ

Unnamed, un-nāmd', *adj.* not mentioned చెప్ప బడని. he is * in that book ఆ పుస్తకములో వాని పేరు యెత్తలేదు.

Unnatural, un-nat'ū-ral, *adj.* strange; forced prodigious విపరీతమైన, అన్యాయమైన. పాపిష్టి, క్రూరమైన. an * son తల్లిదండ్రుల విషయములో క్రూరుడుగా వుండే కొడుకు. * parents బిడ్డల విష యమై క్రూరులుగా వుండే తలిదండ్రులు. the hand was swollen to an * size చెయి విపరీతముగా వాచినది. Bonaparte was the * and implacable enemy of England బోనేపార్టి అనేవాడు ఇంగ్లం డుకు అతిక్రూరుడున్ను అనివార్యుడున్ను అయిన శత్రువుగా వుండెను. this is a very * meaning of the word యిది ఆ మాటకు నిండా అసంబంధ మైన అర్థము. an * murder అతిక్రూరమైన ఖూని పని. this caused an * diminution in the trade యిందువల్ల యీ వర్తకములో వచ్చిన నష్టము యింతంత కాదు. in that picture the hand looks quite * ఆ పటములో చెయి నిండా వికారముగా వున్నది. పొందికగా వుండలేదు.

Unnaturally, un-nat'ū-ral-ly, *adv.* cruelly, improperly, vilely, abominably పాపిష్టితనముగా, అన్యాయముగా, విపరీతముగా.

Unnavigable, un-nav'i-gable, *adj.* not to be passed by ships వాడలు పోగూడని. as the river was * యేట్లో వాడలు పోగూడదు గనక.

Unnecessarily, un-nec'es-sar-i-ly, *adv.* needlessly అక్కరలేనిదై, అగత్యములేనిదై. నిర్నిమిత్త ముగా. he was appointed to this business * యీ పనికి వాణ్ని నిర్నిమిత్తముగా పెట్టినారు. he was * punished వాణ్ని శిక్షించవలసిన అక్కర లేకుండా వుండగా శిక్షించినారు. the tree was * cut down ఆ చెట్టును నరకవలసిన అక్కరలేకుండా వుండగా నరికినారు.

Unnecessary, un-nec'es-sar-y, *adj.* needless అక్కర లేని, నిమిత్తములేని, నిర్నిమిత్తమైన. this payment is * యీ రూకలు చెల్లించవలసిన అక్కరలేదు.

Unnecessitated, *adj* not required అగత్యములేని, అక్కరలేని.

Unneighbourly, un-nā'bur-ly, *adj.* not friendly, not kind, rude క్రూరమైన, విరసమైన, దయా దాక్షిణ్యములేని.

To Unnerve, un-nerve', *v. a.* to weaken; to enfeeble దుర్బలము చేసుట. this news completely *d him యీ సమాచారము విని కుంగిపోయినాడు.

Unnerved, un-nervd', *adj.* weak; feeble దుర్బల మైన. సత్తువలేని. కుంగిన. నిస్త్రాణగా వుండే.

Unnoted, *adj.* not observed; not heeded విచారించ బడని. లక్ష్యపెట్టబడని.

Unnoticed, *adj.* not marked విముఖ్యమైన.

Unnumbered, un-num'bērd, *adj.* which cannot be counted అసంఖ్యయమైన. లెక్కపెట్టకూడని. అమితమైన.

Unobeyed, un-ō-bād', *adj.* not attended to తిరస్క రించబడ్డ. this order remained * యీ వుత్తరువు ప్రకారము నడవకుండా అట్లే వుండినది. he was * వాని ఆజ్ఞను విన్నారుకారు, వాణ్ని తిరస్కారము చేసినారు.

Unobjected to, *adj.* not found fault with ఆక్షే పించబడని. the accounts were * to ఆ లెక్కలకు ఆక్షేపణ చేయలేదు.

Unobjectionable, *adj.* without cavil; without fault ఆక్షేపణలేని. నిర్దోషమైన. his conduct was * వాడు చేసిన దానికి ఆక్షేపణలేదు. తప్పులేదు.

Unobliterated, *adj.* not blotted out తుడిచివేయబడని. these words remained *, all the rest was gone యీ అక్షరాలు మాసిపోకుండా వుండినవి కడమ అక్షరాలు మాసిపోయినవి.

Unobnoxious, un-ob-noksh'us, *adj.* not liable; not exposed to harm నిర్దుష్టమైన. దోషవిహీనమైన. their conduct was * వాండ్ల నడవడి నిర్దుష్టముగా వుండినది.

Unobscured, *adj.* not darkened చీకటి కమ్మని. I saw the moon * by clouds మబ్బులో మరుగుపడని చంద్రుణ్ని చూచినాను.

Unobservable, un-ob-zerv'a-ble, *adj.* that cannot be seen అగుపడని. దృష్టి గోచరముకాని. యోచనకు తగని. the distinction between these two is * యీ రెంటికీ భేదము అగుపడలేదు.

Unobservance, *s. s.* inattention అలక్ష్యము.

Unobservant, un-ob-zerv'ant, *adj.* heedless; not attentive అజాగ్రతగా వుండే. అలక్ష్యముగా వుండే.

Unobserved, un-ob-zervd', *adj.* not heeded; not noticed చూడబడని. అగుపడని. he passed * through the garden ఆ తోట దాటిపోగా వాడు యెవరికిన్ని అగుపడలేదు. he followed them * వాండ్లకు అగుపడకుండా వాండ్ల వెంట పోయినాడు.

Unobserving, un-ob-zerv'ing, *adj.* inattentive; heedless శ్రద్ధలేని. అక్కరలేని. అవివేకియైన. an * man learns nothing శ్రద్ధ లేనివాడికి వొకటి రాదు.

Unobstructed, un-ob-struct'ed, *adj.* not hindered ఆటంకములేని. అడ్డులేని.

Unobstructedly, *adv.* నిరాటంకముగా. అడ్డిలేకుండా.

Unobtainable, *adj.* not within reach పొందకూడని. అసాధ్యమైన.

Unobtained, un-ob-tānd', *adj.* not got; not gained పొందబడని. అప్రాప్తమైన. దొరకని.

Unobtrusive, *adj.* modest, humble అణుకువగల, నమ్రతగల. their manners are very * వాండ్లు నిండా మేదకులు.

Unobtrusively, *adv.* humbly అణుకువగా, నమ్రతగా, దీనత్వముగా.

Unobvious, *adj.* not evident స్పష్టముకాని. తేట కాని. విశదముకాని.

Unoccupied, un-oc'cū-pȳd, *adj* not filled పూరికే వుండే, పనిలేక వుండే. the house is still * ఆ యింటికి కాపురముకాలేదు, యింకా పూరికే వున్నది. he was * all day ఆ దినమంతా పనిలేకుండా పూరికే వుండినాడు. those who are * with their own troubles స్వతః తొందరలు లేనివాండ్లు.

Unoffending, un-of-fend'ing, *adj.* harmless, sinless నిరపరాధియైన, నిరుపద్రవకారియైన. he cursed his * wife for this ఇందున గురించి నిరపరాధియైన తన పెండ్లాన్ని తిట్టినాడు.

Unoffensive, *adj.* harmless నిరుపద్రవకారియైన. సాధువైన. they are an * race వాండ్లు యెవరికి వుపద్రవము చేసేవాండ్లు కారు.

Unoffered, *adj.* not given ఇవ్వని.

Unofficered, *adj.* not having officers అధికారులు లేని. the ship is * ఆ వాడలో అధికారులు లేరు.

Unofficerlike, *adj.* improper for an officer to do వొక వుద్యోగస్థుడు చేయరాని. this was * conduct యిది వొక వుద్యోగస్థుడు చేయరాని పని.

Unofficial, *adj.* not according to rule వుద్యోగధర్మమును బట్టని. one letter was official, the other was * వొక జాబు వుద్యోగధర్మముకుబట్టి వ్రాసినది మరివొకటి అట్లాకాదు.

Unopened, *adj.* closed విచ్చని, వికసించని, తెరవని. an * letter విచ్చని జాబు. an * flower వికసించని పుష్పము.

Unopposed, un-op-pōzd', *adj.* not resisted, నిరాటంకమైన, అడ్డములేని. he entered the house * ఆ యింట్లో నిరాటంకముగా దూరినాడు. his appointment was * వాణ్ని వుద్యోగములో పెట్టడానకు యెవరున్ను అడ్డము చెప్పలేదు.

To Unorder, *v. a.* (an American word) to forbid, countermand, to decline వద్దనుట, అక్కరలేదనుట.

Unordered, *adj.* not commanded ఆజ్ఞాపించబడని. the goods that are * యెవరూ కోరని సరుకులు.

Unorderly, *adj.* rude, ill-behaved అమర్యాదస్థులైన. a few * boys కొందరు కొంటె పిల్లకాయలు.

Unorganized, un-ōr'gan-ȳzd, *adj.* not regularly arranged ఛిన్నాభిన్నముగా వుండే. అల్లరిగావుండే, తారుమారుగా వుండే, నియమితము కాని, అవ్య

వ్యస్తమైన, the army is * ఆ సైన్యము అల్లరిగా వున్నది చెదిరివున్నది. when a kingdom is * రాజ్యము కల్లోలముగా వుండేటప్పుడు, తారుమారుగా వుండేటప్పుడు.

Unornamented, *adj.* plain శృంగారములేని, సాదాగా వుండే.

Unostentatious, *adj.* not boastful; modest డంభము లేని.

Unowned, *adj.* not claimed, having no owner వాడి అనేవాడు లేని, దిక్కు లేని, నాథుడులేని. the horse is * యీ గుర్రము నాదని యెవరు రాలేదు.

To Unpack, un-pack', *v. a.* to open విచ్చుట, విప్పుట, మూటవిప్పుట.

Unpacked, un-packt', *adj.* opened, as goods విచ్చిన, విప్పబడ్డ.

Unpaid, un-pād', *adj.* not given; not discharged చెల్లించబడని తీర్చబడని, తీరని. there is much money hitherto * ఇదివరకు యింకా చెల్లనిరూకలు చాలా వున్నవి. he left his servants * వాడు కొలువుడుగాండ్లకు జీతము యివ్వలేదు. * servants జీతములేని కొలువుడుగాండ్లు. all their trouble is * వాండ్లు పడ్డ శ్రమ కంతా చెల్లుబాలేదు.

Unpainted, *adj.* not coloured వర్ణము పూయబడని. he left the rooms * ఆ యిండ్లకు వర్ణము పూయకుండా వుంచినాడు.

Unpalatable, un-pal'āt-able, *adj.* not agreeable అనిష్టమైన. this advice was very * to him, యీ మాటలు వాడికి నిండా చేదరగా వుండినవి, వెగటుగా వుండినవి.

Unparagoned, un-par'a-gond, *adj.* not equalled అసమానమైన. this is * injustice యింత అన్యాయము భూలోకములో లేదు.

Unparalleled, un-par'al-leld, *adj.* not equalled అసమానమైన, యీడుజోడులేని. the country was ruined to an * extent ఆ దేశము పాడైనది యింతంత కాదు.

Unpardonable, un-pār̂dn'able, *adj.* not to be forgiven మన్నించగూడని, క్షమించగూడని. such negligence is * యిటువంటి వుపేక్ష క్షమించరాదు, యిట్లా వుపేక్ష చేసినందుకు వాణ్ని మన్నించరాదు.

Unpardonably, un-pār̂dn'ab-ly, *adv.* exceedingly నిండా, మిక్కిలి, he was * prodigal వాడి దుబారదిండితనము యింతంత కాదు.

Unpardoned, un-pār̂rdnd', *adj.* not forgiven క్షమించబడని. those whose sins are * ముక్తిలేనివాండ్లు, అక్షమితపాపవంతః.

Unparliamentary, un-pār̂r-li-menta-ry, *adj.* not proper అమర్యాదగా వుండే, అన్యాయమైన, అక్రమమైన.

Unparted, *adj.* not divided; not separated విభజించబడని. they wear hair * on the forehead వాండ్లు పాపటతీయరు.

Unpatronized, *adj.* not protected by friends ప్రాపకములేని, ఆదరువులేని. this school is * యీబడికి సంరక్షకులు లేరు. how can you do this * by government? రాజుల ప్రాపకము లేకపోతే నీవు దీన్ని యెట్లా చేయగలవు. at that time he was entirely * అప్పట్లో వాడికి యెవరు ప్రాపకులు లేరు.

Unpawned, un-pānd', *adj.* not pledged కుదవ పెట్టబడని, తాకట్టు పెట్టబడని.

Unpensioned, un-pen'shond, adj. not receiving a subsistence భరణము యివ్వబడని. జీవనమునకు యివ్వబడని some of them though old servants are * అందులో కొందరు పాతనవుకరులు అయినప్పటికిన్ని వాండ్లకు వషాశనము చిక్కలేదు.

To Unpeople, un-pēple', *v. a.* to ruin నిర్జనము చేసుట, నిర్మానుష్యము చేసుట.

Unpeopled, *adj* without inhabitants, depopulated కాపులులేని. all these towns were * యీ వూళ్ళంతా నిర్మానుష్యముగా వుండినవి, పాడుగా వుండినవి.

Unperceived, un-per-sēvd', *adj.* not seen అగుపడని, కంద్లబడని. when you stand at a little distance the difference is * నీవు కొంచెము దూరములో వుంటే ఆ భేదము కనుపడదు.

Unperformed, not *adj.* done చేయని, చేయబడని. they left their tasks * వాండ్ల పనులను వాండ్లు నెరవేర్చకపోయినారు.

Unperishable, *adj.* lasting నిరంతరమైన అక్షయమైన. this glory is * యీ కీర్తికి యెన్నటికి నాశములేదు.

Unphilosophical, un-fil-ō-sof'i-cal, *adj.* అశాస్త్రీయమైన, అనుభవయుక్తమైన, అజ్ఞానమైన, మూర్ఖమైన, మూఢమైన, I thought his conduct * వాడు

చేసినది పిచ్చి పని అని వాడు తోచినది. this is a very * explanation ఇది అబద్ధ సమాధానము.

Unphilosophically, *adv.* ignorantly, foolishly అవివేకముగా, పిచ్చిగా. he very * was angry at this వాడు యిందుకు కోపము చేయడము వట్టి వెర్రితనము.

Unpierced, un-pērst', *adj.* not penetrated దూయని, దూరని. darkness * by a single star గాఢాంధకారము.

To Unpile, *v. a.* to take down దించుట. they piled the shot, and then they *d it పిరంగి గుండ్లను పోగుగా పేర్చి మళ్ళీ ఆ పోగును విడదీశారు.

To Unpin, un-pin', *v. a.* to loose గుండు సూదులను తీసివేసుట, విప్పుట. she unpinned her dress తన వుడుపుకు గుచ్చియుండిన గుండు సూదులను తీసివేసినది.

Unpinned, *adj.* loosed విప్పిన, విచ్చబడ్డ.

Unpitied, un-pit'ēd, *adj.* not lamented అయ్యో అనబడని. he died * వాడు చచ్చినదానికి యెవరున్ను అయ్యో అనలేదు.

Unpitying, un-pit'y-ing, *adj.* cruel నిర్దయాత్మకమైన, క్రూరమైన.

Unplaced, *adj.* not located, not appointed, not fixed ఉంచబడని.

Unplagued, *adj.* not tormented ఉపద్రవించబడని, తొందర పెట్టబడని. those who are * with debts అప్పుల తొందర లేనివాండ్లు.

Unplanted, *adj.* not set పెట్టబడని, నాటబడని. there are still some fields * యింకా కొంత పొలము నాట్నము కాలేదు.

Unpleasant, un-plez'ant, *adj.* not agreeable అసహ్యమైన, చెడు, చెడ్డ. this is very * యిది నిండా తొందర. this water has an * taste యీ నీళ్ళు నోటికి అరుచిగా వున్నది. her voice is * దానిది మంచికంఠము కాదు. this wind is very * యీ గాలి తొందర చేస్తున్నది. it is * to see such behaviour యీ లాగంటి నడతను చూడడము మనసుకు నిండా సంకటముగా వున్నది. his look is * వాని చూపు వికారముగా వున్నది.

Unpleasantly, un-plez'ant-ly, *adv* not agreeably అసహ్యముగా, తొందరగా.

Unpleasantness, *n. s.* అసహ్యము, రోత.

Unpleasing, un-plēz'ing, *adj.* disagreeable అసహ్యమైన, విరసమైన.

Unpliant, un-plī'ant. *adj.* not easily bent, stiff వంగని, బిరుసుగా వుండే. he is very * వాడు నిండా గడుసు మనిషి, వంగనివాడు, క్రూరుడు.

Unplowed, *adj.* not cultivated దున్నని, దున్నబడని, సాగుబడి కాని. half the fields there are * సగము నేలను దున్నలేదు.

Unpoetical, un-pō-et'i-cal *adj.* not having the beauties of verse కావ్యరస విహీనమైన, గ్రామ్యమైన, సాధారణమైన, పామరమైన. these expressions are * ఇవి వట్టి గ్రామ్యమైన మాటలు.

Unpoetically, *adv.* not elegantly గ్రామ్యముగా, విరసముగా.

Unpointed, *adj.* having no sting కొనలేని. మొనలేని. this epigram is * యీ పద్యమందు చమత్కారములేదు.

Unpolished, un-pol'isht, *adj.* not made bright మెరుగు పెట్టబడని. an * diamond సానవట్టబడని వజ్రము. a man of * manners మోటుమనిషి. అసంస్కృతుడు. a poem written in an * style మోటువాక్కుగా వుండే కావ్యము. * folks పామరులు.

Unpolite, un-pō-līte', *adj.* not refined నాగరీకము కాని. * expressions మద్దిమాటలు, మోటు కూతలు.

Unpoliteness, *n. s.* rudeness మోటుతనము.

Unpolluted, un-pol-lūt'ed, *adj.* not soiled పవిత్రమైన, శుచిగావుండే, అంటుబడని, భ్రష్టుకాని, చెరపబడని. there is not a single house there * with murder అక్కడ ఖూనియనే దోషగ్రస్తము కాని యిల్లు లేదు, అనగా ఖూని జరగని యిల్లులేదు.

Unpopular, un-pop'ū-lar, *adj.* not generally agreeable జనసమ్మతము కాని, జనరంజకము కాని. సర్వ సమ్మతము కాని. this new law is * యీ కొత్త చట్టము లోకులకు యిష్టముకాదు. they say he is very * వాడు జనకంటకుడట, వాని పేరంటే యెవరికి కాదు.

Unpopularity, *n. s.* a bad name లోక విరోధము, జన కంటకత్వము. from the * of this new regulation యీ కొత్త చట్టము యెవరికి యిష్టము కాదు గనక.

Unportioned, *adj.* not having a dowry అరణములేని, స్త్రీ ధనము లేని. he had three * daughters

వాని ముగ్గురు కూతుండ్లకున్ను పుంకువలేదు.

Unpowdered, *adj.* not sprinkled with powder పొడిచల్లులేని four of them were powdered and the other four were * నలుగురు తలకు పొడిచల్లు గాని యుండెను నలుగురు అట్లాచల్లులేక వుండెను.

Unpractised, un-prac'tist, *adj.* not trained, not skilled వాడుకపడని, అలవాటులేని. if he is * how can he carry on the business? వాడుక పడనివాడైతే పని యెట్లా జరుగును.

Unprecedented, un-prĕć'é-dent-ed, *adj.* అపూర్వమైన, విపరీతమైన, అభూతపూర్వమైన. the conduct is quite * యిట్లా యెవరున్ను చేసినదిలేదు.

Unpreferred, un-pré-ferrd', *adj.* not advanced ఉద్యోగము దొరకని. an * priest ఉద్యోగము దొరకకుండా వుండే పాదిరి.

Unprejudiced, un-prej'ū-dist, *adj.* impartial అభిమానములేని, పక్షపాతములేని. he was * in my favour వాడు యందు అభిమానము లేకుండా వుండినాడు.

Unpremeditated, un-pré-med'i-tāt-ed, *adj.* not thought of before అనాలోచితమైన, ముందుగా ఆలోచించబడని. an * poem ఆశుకవనముగా చెప్పిన కావ్యము.

Unpremeditatedly, *adv.* without being thought of before అయత్నముగా, ముందుగా ఆలోచించక.

Unprepared, un-pré-pārd', *adj.* not trained, not ready అలవరించబడని, సిద్ధముకాని. at that time the army was * for war అప్పట్లో ఆ దండు యుద్ధానికి పనుబడి యుండలేదు. he was * to answer this question యీ ప్రశ్నకు ఉత్తరము చెప్పడానకు వాడు అయత్తపడి యుండలేదు. I was quite * for this ఇది నిండా ఆశ్చర్యముమ కలగచేసినది.

Unprepossessed, un-pré-poš-šest', *adj.* not partial నిష్పక్షపాతమైన, పక్షపాతములేని.

Unprepossessing, *adj.* not having a pleasing appearance అసహ్యమైన, వికారమైన, విరసమైన.

Unpretending, un-pré-tend'ing, *adj.* humble, modest సామాన్యమైన, అణుకువగల. he lived in an * house సామాన్యమైన వొక యింట్లో కాపురము వుండినాడు.

Unprevented, *adj.* not hindered అడ్డములేని, నిరాటంకమైన. he entered the house * ఆ యింట్లో ధారాళముగా ప్రవేశించాడు.

Unprincipled, un-prin'ćé-pld, *adj.* destitute of virtue నీతి నిర్ణయములేని, దుర్బుద్ధిగల, అన్యాయకుడైన. an * act దుర్మార్గము. an * man అన్యాయకుడు.

Unprinted, un-print'ed, *adj.* not committed to types అచ్చువేయబడని. the book is yet * ఆ పుస్తకము యింకా అచ్చు వేయలేదు.

Unprized, *adj.* not valued లక్ష్యపెట్టబడని.

Unproclaimed, *adj.* not notified ప్రకటనచేయబడని, చాటించబడని.

Unproductive, *adj.* barren ఫలించని, పాడుగావుండే.

Unprofitable, un-prof'it-able, *adj.* bringing no advantage నిష్ఫలమైన, క్రియావిహీనమైన, వ్యర్థమైన, పనికిమాలిన.

Unprofitably, un-prof'it-ab-ly, *adv.* నిరర్థకముగా, నిష్ఫలముగా.

Unprofitional, *adj.* not correct (this is a bad word) అశాస్త్రీయమైన, అన్యాయమైన, విపరీతమైన.

Unpromising, un-prom'is-ing, *adj.* without hope of advantage ముందుకు వచ్చేటట్టుగా వుండని, బాగుపడనికాని. this year is * యీ సంవత్సరము సుభిక్షముగా వుండేటట్టు వుండలేదు. this business looks * యీ పని సఫలమయ్యేటట్టు తోచలేదు.

Unpronounceable, *adj.* that cannot be uttered ఉచ్చరించగూడని, అనిర్వచనీయమైన.

Unpronounced, un-pró-noŭnst', *adj.* not uttered, not spoken ఉచ్చరించబడని, చెప్పబడని.

Unpropitious, un-pró-pish'us, *adj.* not favorable ప్రతికూలమైన, విరుద్ధమైన, కాని. the weather was * కాలము బాగా వుండలేదు, అనగా వానా గాలి అతి యెండ చెడుమంచు వీటిలో యేదైనా వొకటి వుంటూనే వుండినది.

Unproportioned, un-pró-pōr'shond, *adj.* not suited to something else తగని, పొసగముకాని, పొందికకాని, విపరీతమైన. the expense is * to his means వాడికి వరవు కొంచెము సెలవు అధికము.

Unpropped, un-proppt', *adj.* not supported, not upheld నిరాధారముగా వుండే, ప్రోద్బలము లేకుండా వుండే.

Unprosperous, un-pros'pĕr-us, *adj.* unfortunate శ్రేయస్కరముకాని, దిక్కుమాలిన. the business was * ఆ పని సఫలముకాలేదు.

Unprosperously, *adv.* unsuccessfully విరుద్ధముగా, ప్రతికూలముగా, నిష్ఫలముగా. the business ended * ఆ పని తుదకు చెడిపోయినది.

Unprotected, un-prō-tect'ed, *adj.* not supported; not defended దిక్కుమాలిన, నిరాశ్రయముగా వుండే, నిరాధరువుగా వుండే a village * by hills కొండలు మరుగు లేకుండా వుండే గ్రామము.

Unprovided, un-prō-vīd'ed, *adj.* not supplied, not got జాగ్రత కాని, సిద్ధముచేయబడని. the money is as yet * రూకలు యింకా జాగ్రతకాలేదు. those who are * with horses గుర్రములులేని వాండ్లు. they are miserably * వాండ్లు దిక్కుచెన లేకుండా వున్నారు.

Unprovoked, un-prō-vōkt', *adj.* not excited నిర్నిమిత్తమైన, నిష్కారణమైన. * anger నిష్కారణమైన కోపము.

Unpruned, *adj.* not cut; not lopped కోయబడని, నరకబడని. the trees are * అధికముగా పెరిగిన కొమ్మలను నరికి ఆ చెట్లు సవరించబడలేదు.

Unpublished, un-pub'lisht, *adj.* not made known ప్రకటనచేయబడని. a book that is yet * యింకా ప్రచురము కాని పుస్తకము. the book is printed, but it is yet * ఆ పుస్తకము అచ్చువేయబడ్డది గాని యింకా ప్రసిద్ధముకాలేదు. an * piece of scandal యింకా ప్రచురము చేయబడని అపవాదము.

Unpunctual, *adj.* not exact in time &c. నిష్కర్షలేని, ఖండితములేని. he is very * వాడ క్రమస్థుడు, వాడు చెప్పేది వొకటి చేసేది వొకటి.

Unpunished, un-pun'isht, *adj.* not chastised శిక్షించబడని, దండించబడని. these crimes did not go * యీ తప్పులకు శిక్ష లేకపోలేదు.

Unpurchased, *adj.* not bought కొనబడని.

Unpurged, *adj.* not cleansed పరిశుద్ధముచేయబడని, శుభ్రముచేయబడని.

Unpurified, un-pū'ri-fīd, *adj.* not cleansed నిర్మలముచేయబడని. silver that is * శుద్ధని వెండి, కందు వెండి.

Unpursued, un-pur-sūd', *adj.* not followed వెంబడించబడని.

Unputrified, *adj.* not corrupted కుళ్ళిపోని.

Unqualified, un-quŏl'i-fīd, *adj.* not fit తగని, పనువని. he is * for that duty ఆ పనికి వాడు అర్హుడు కాడు. he gave an * assent వాడు యేమంత మాత్రము సందేహించ కుండా వొప్పుకొన్నాడు, నిరాక్షేపముగా వొప్పుకొన్నాడు.

To Unqualify, un-quŏl'i-fȳ, *v. a.* అనర్హునిగా చేసుట. his passioned temper unqualifies him for the duty of a magistrate వాడు కోపిష్ఠి గనక ఆ పనికి అర్హుడు కాడు.

Unquenchable, un-quĕnsh'a-ble, *adj.* that cannot be put out ఆర్పగూడని * fire ఆర్పగూడని నిప్పు.

Unquenchably, *adv.* without being extinguished ఆర్పగూడకుండా.

Unquenched, un-quĕnsht', *adj.* not extinguished ఆర్పబడని.

Unquestionable, un-quĕst'yon-able, *adj.* that cannot be doubted నిస్సందేహమైన.

Unquestionably, un-quĕst'yon-ab-ly, *adv.* certainly నిస్సందేహముగా.

Unquestioned, un-quĕst'yond, *adj.* not doubted నిస్సందేహమైన, నిరాక్షేపమైన. he sold the estate * వాడు యీ ఆస్తిని అమ్మిన దానికి యెవరు ఆక్షేపించలేదు. his authority is * వాని మాటకు తిరుగులేదు.

Unquickened, *adj.* not animated జీవము పోయబడని, ప్రాణములేని. the * foetus యింకా జీవము పోయబడని పిండము.

Unquiet, un-quī'et, *adj.* not still చపలమైన, చంచలమైన, అశాంతమైన. the child was * all night ఆ బిడ్డ రాత్రంతా నిమ్మళముగా వుండలేదు. his * eye showed that he was a little mad వాడు కండ్లు తిప్పడము చూస్తే కొంచెము వెర్రివానివలె వుండినది.

Unquietness, *s. s.* want of tranquillity నెమ్మదిలేమి, నిమ్మళములేమి ఖేదము, వ్యాకులము, తొందర, అల్లరి. this advice relieved the * of his mind యీ మాటవల్ల వాడి వ్యాకులము తీరినది. from the * of this street యీ వీధిలో యేమేశా సందడి గనక.

To Unravel, un-ravl', *v. a.* to extricate; to clear విడుచుట, విడదీయుట, విప్పుట. she unravelled the cloth ఆ బట్టను పోగుపోగుగా విడదీసినది. she unravelled the thread ఆ దారము చిక్కు తీసినది. he unravelled the difficulty or the secret ఆ

చిక్కును. లేక, మర్మమును విడదీసినాడు.

Unravelled, *adj.* loosened, opened విచ్చబడ్డ. విచ్చబడ్డ. the puzzle is at last * తుదకు ఆ కలవరము తీరినది.

Unread, un-red', *adj.* not perused చదవబడని. untaught చదువులేని, విద్యావిహీనుడైన.

Unreadiness, *n. s.* want of skill అసమర్థత. from his * in arithmetic వాడికి లెక్కలో సామర్థ్యము లేనందున.

Unready, un-red'y, *adj.* not quick అసమర్థుడైన. they are * in trade వాండ్లకు వర్తకములో సామర్థ్యములేదు. (See the Homily on Gluttony page 1.)

Unreal, un-rē'al, *adj.* not substantial; having appearance only మాయగా వుండే, కృత్రిమమైన, అసారమైన. they say that this world is * యీ ప్రపంచము వట్టిమాయ అంటారు. these are * gratifications యివి నిజమైన సుఖములుకావు. See Ideal.

Unreality, *n. s.* nonentity అభావము, శూన్యత, మాయ. all acknowledge the * of his claim అందరు వాడికి వ్యర్థత లేదంటారు.

Unreasonable, un-rēzn'able, *adj.* without proper cause, without sense అన్యాయమైన, వివేకము లేని, తెలివిలేని. this is an * claim ఇది అన్యాయమైన వ్యాజ్యము. you are very * if you expect that your father will consent to this దీనికి నీ తండ్రి వొప్పుకొంటాడనేది వట్టివెర్రి. you are * నీవు చెప్పేది అన్యాయము. In 2 Thess. III. 2. అవివేకులు. A†.

Unreasonableness, *n. s* injustice అన్యాయము. from the * of his claim వాడి వ్యాజ్యము అన్యాయమైనది గనక.

Unreasonably, un-rēzn'ab-ly, *adv.* without proper cause అన్యాయముగా. he was * angry at this దీనికి వృథాగా కోపము చేసినాడు.

Unreasoning, *adj.* not having judgement వివేకము లేని, తెలివిలేని.

Unreclaimable, *adj.* that cannot be brought under cultivation సాగుబడి చేయడానకు అనర్హమైన, తిరిగీ చక్కబడని, కొత్తిగా చెడిపోయిన, మళ్ళీ పోనగూడని.

Unreclaimably, *adv.* irreclaimably తిరిగీ చక్కబడక, మళ్ళీ పోనగూడక.

Unreclaimed, un-rē-clāmd'. *adj.* not cultivated పనుపరచబడని. this land is all * యీ నేలంతా బీడుగా వున్నది. an * savage or heretic అతి మూర్ఖుడు.

Unrecognized, *adj.* not owned, not known వాడి అనబడని, ఎరగని, అనవాలుపట్టబడని. when he came home he was * by his brothers వాడు యింటికి వచ్చేటప్పటికి వానితోడ బుట్టిన వాండ్లు వాడ్ని గురుతుపట్టలేక పోయినారు. the distinction between these two is * in law ధర్మశాస్త్రమందు యీ రెంటికి భేదము లేదు.

Unreconciled, un-rec'on-sīld. *adj.* not appeased రోషకుదాని, సమాధానానికిరాని. they were * for ten years వాండ్లు పదేండ్లదాకా సమాధానానికి రాకుండా వుండినారు.

Unrecorded, un-rē-cōrd'ed, *adj.* not registered వ్రాసుకోబడని, గ్రంథములో యెక్కించబడని. this event is * in their books యీ పనివారి గ్రంథములలో వ్రాయబడి యుండలేదు.

Unredeemed, *adj.* not ransomed, not paid విడిపించబడని, విడుదలచేయబడని, విమోచనము చేయబడని, కడతేర్చబడని. the bond is * to this day ఆ పత్రానికి నేటివరకు చెల్లుకాలేదు. * souls ముక్తులుకాని ఆత్మలు. the difficulty of the book was * even by its utility ఆ గ్రంథము యెంతవుపయోగమైనదిగా వున్నప్పటికిన్ని దాని కాఠిన్యతవల్ల పనికిరాకపోయినది. ఆ గ్రంథములో ప్రయాస అధికము, ప్రయోజనము కొంచెము. the goods that were pawned remain * కుదువపెట్టబడిన పరుకులు యింకా విడిపించబడలేదు.

Unreduced, un-rē-dūst', *adj.* not lessened in size తగ్గని, మట్టుబడని, అణగని, లోబడని. the debt is as yet * ఆ అప్పు యింకా తగ్గలేదు.

Unrefined, *adj.* not purified శుద్ధిచేయబడని. పరిష్కృతముకాని. * silver కందువెండి. * sugar మడ్డిబెల్లము. people of * manners మోటువాండ్లు.

Unreflected, *adj.* not turned back ప్రతిఫలించని. the next ray * shone on grey stone రెండో కిరణము బూడిదెవర్ణముగా వుండే రాతిమీద ప్రతిఫలించకుండా వుండెను. (Scott's Lady of the Lake, V. 10.)

Unreformed, *adj.* not reclaimed from vice పాడుగా

వుండే, పరిష్కరించబడని, చక్కపెట్టబడని.

Unrefreshed, un-rē-fresht', *adj*. not relieved from fatigue విశ్రాంతిపొందని, ఆయాసముతీరని, అలసటతీరని. he rose * by sleep నిద్రచేత అలసట తీరకముసుపే లేచినాడు.

Unrefuted, *adj*. not proved to be false ఖండించబడని. his argument is as yet * వాడు చెప్పిన న్యాయము యింకా ఖండించబడలేదు.

Unregarded, un-rē-gârd'ed, *adj* లక్ష్యపెట్టని. among them learning is * వాండ్లకు విద్యమీద గౌరవములేదు. లక్ష్యములేదు.

Unregenerate, un-rē-ǰen'er-āte, *adj*. పునర్జన్మములేని, అనగా జ్ఞానమార్గమును అవలంబించని the * పామరులు, అజ్ఞులు.

Unregistered, *adj*. కవిలెలో వ్రాయబడని, పుస్తకములో యెక్కించబడని.

Unregretted, *adj*. not lamented ఏడవబడని, దుఃఖించబడని. he died * by his relations వాడు చచ్చినదానికి వాడివాండ్లు యేడవలేదు.

Unregulated, *adj*. not reduced to order క్రమపరచబడని, * expenses దోవా దొంకలేని సెలవు. an * heart నీతినిలకడలేని మనసు.

Unreined, un-rānd', *adj*. free, not constrained నిరర్గళమైన, నిరంకుశమైన, యథేచ్ఛగా వుండే.

Unrelenting, un-rē-lent'ing, *adj*. cruel నిర్దయాత్మకుడైన, క్రూరుడైన.

Unrelieved, un-rē-lēvd', *adj*. not eased, not delivered from pain ఉపశమించబడని, నివారణముచేయబడని, నివృత్తిచేయబడని. కావలి మార్చుకోబడని. his distress is as yet * వాడి తొందర యింకా తీరలేదు. the sentry remained * until nightfall సాయంకాలముదాకా పారామార్చకుండా వాడే వుండినాడు.

Unremediable, un-rē-mēd'yable, *adj*. that cannot be cured స్వస్థముకాని, కుదరని, తీరని.

Unremedied, *adj*. not cured స్వస్థము చేయబడని, నివృత్తిచేయబడని. many evils are as yet * అనేక చెరుపులు యింకా నివృత్తి చేయబడలేదు.

Unremembered, *adj*. not recollected మరిచిపోయిన. their names are * in history చరిత్రలలో వాండ్ల పేళ్లు యెత్తలేదు.

Unremitting, *adj*. not abating మట్టుపడని. he was * in his exertions వాడు చేసే ప్రయత్నములలో తక్కువలేదు.

Unremittingly, *adv*. without cessation ఎడతెగకుండా, తీయకుండా.

Unremovably, *adv*. firmly నిబ్బరముగా, స్థిమితముగా, దృఢముగా.

Unremoved, *adj*. firm దృఢమైన, సుస్థిరమైన. the pain is as yet * నొప్పి యింకా పోలేదు.

Unremunerative, *adj*. which does not re-pay చెల్లుకాని, యీడు కాని. this price is * యిది దానికి చెల్లదు.

Unrenewed, *adj*. not made a new మళ్లీ చేసుకోబడని the bond was * ఆ పత్రము మళ్లీ పుట్టలేదు. the lease is * మళ్లీ గుత్త చేసుకోలేదు. in the * heart పామరబుద్ధిలో. పాపగ్రస్తముగా వుండే మనసులో.

Unrepealed, *adj*. not annulled కొట్టివేయబడని. those laws are hitherto * ఆ చట్టములు యిదివరకు కొట్టివేయబడలేదు.

Unrepentant, Unrepenting, un-rē-pent'ing, *adj*. not penitent పశ్చాత్తాపపడని, యింత పాపము చేస్తిమే అని దుఃఖించని.

Unrepented, un-rē-pent'ed, *adj*. not expiated by penitential sorrow పశ్చాత్తాపముచేత పరిహరించబడని. those sins which are yet * పశ్చాత్తాపముచేత పరిహరించబడని పాపములు.

Unrepining, *adj*. not complaining మొరపెట్టని. యేడవని. she suffered these misfortunes with * patience యిన్ని కడగండ్లనున్ను కుయ్యో మొర్రో అనకుండా సహనముతో అనుభవించినది.

Unrepiningly, *adv*. కుయ్యో మొర్రో అనకుండా, సహనముగా.

Unreplenished, un-rē-plen'isht, *adj*. not filled నించబడని. నిండని. the ponds remained * for six months ఆరుసెలలదాకా గుంటలు నిండకుండా వుండినవి. his pocket is still * వాడికి యింకా నోరు కాసైనా దొరకలేదు.

Unreported, *adj*. not written, not told వ్రాయబడని, గ్రంథములో యెక్కని, తెలియచేయబడని. that trial is * ఆ విచారణ జరిగినది గాని, దాన్ని ఆ గ్రంథములో వ్రాయలేదు. an * case గ్రంథములో వ్రాసుకోబడని విమర్శ. the trials in magistrate's offices are generally * మేజస్ట్రీటు విచారణలను బహుశా గ్రంథములో వ్రాయడము లేదు.

Unrepresented, *adj* not shewn చూపబడని. గుమస్తాను పంపించబడని. offences which are yet * to government గౌనరుమెంటువారికి యింకా తెలియచేయబడని నేరములు. a town which is * in parliament పాలేమెంటుకు తమతట్టునుంచి గుమస్తాను పంపకుండా వుండే పట్టణము.

Unrepressed, *adj.* not crushed అణచబడని.

Unrepressible, *adj.* that cannot be checked అణచ గూడని.

Unreprieved, *adj.* not respited తల తీయబడినది అక్కరలేదనే ఆజ్ఞరాని వురితీయక నిలిపి పెట్టవలసినదనే ఆజ్ఞరాని. three are hanged, three are reprieved and three are * ముగ్గురు వురితీయబడ్డారు, ముగ్గురిని వురితీయక నిలిపిపెట్టవలసినదని ఆజ్ఞ వచ్చినది, ముగ్గురినిగురించి తలతీయక నిలిపిపెట్టవలసినదనే ఆజ్ఞరాలేదు.

Unreproachable, *adj.* not blamable నింద్యము కాని.

Unreproached, un-rė-prōcht', *adj.* not upbraided దూష్యము కాని.

Unreproveable, *adj.* not deserving blame అనింద్యమైన, దూషించతగని.

Unreproved, un-rė-prûvd', *adj.* censured దూషించబడని. నిందించబడని. చీవాట్లుబడని.

Unrequested, un-rė-qŭest'ed, *adj.* not asked అడగబడని. కోరబడని. అయాచితమైన.

Unrequited, *adj.* not recompensed ఈడుకాని, చెల్లుకాని, ప్రతిలేని. she died by reason of * love దాని మోహమునకు సరియైన మోహము గలవాడు లేదన్న హేతువుచేత అది చచ్చినది. what avails an * passion? యిద్దరిలో వొకరికి మాత్రము మోహము వుండడమువల్ల యేమి ప్రయోజనము. his trouble was * వాడి శ్రమకు యీడుకాలేదు, వాడి ప్రయాస నిష్ఫలమైనది.

Unresented, un-rė-zent'ed, *adj.* not taken ill తప్పుగా యెంచబడని. నేరముగా యెంచబడని. his injustice was * వాడుచేసిన అన్యాయమును వాండ్లు తప్పుగా యెంచలేదు, వాడు చేసిన అన్యాయమునకు వాండ్లు ఆగ్రహపడలేదు.

Unreserved, un-rė-zervd', full; entire పూర్ణమైన, సంపూర్ణమైన. యావత్తు. he gave them his * confidence వాండ్లయందు పూర్ణమైన నమ్మకమును వుంచినాడు.

Unreservedly, *adv.* freely, without concealment దాచకుండా, సవిస్తారముగా. he wrote to me * about this ఇందునగురించి వాడు వొకటిన్ని దాచకుండా నాకేర వ్రాసినాడు.

Unreservedness, *n. s.* frankness: openness నిష్కాపట్యము. from the * of his language అతడు దాపరికము గా చెప్పినందున, నిష్కాపట్యముగా మాట్లాడినందున. or impudence కొంటెతనము.

Unresisted, un-rė-zist'ed, *adj.* not opposed అటంకములేని, నిరాటంకమైన, ప్రతిరోధములేని, నిరంకుశమైన he passed * through the country అతడు నిరాటంకముగా ఆ దేశముగుండా వెళ్ళినాడు. among them Sancara Chari's doctrines have * sway వారిలో శంకరాచార్యులవారి మతము నిరంకుశముగా చెల్లుతున్నది.

Unresisting, un-rė-zist'ing, *adj* patient, tame దీనమైన, సాత్వికమైన, మేదకుడైన. అడ్డమాడని. their * patience excited his pity వాండ్లు యేమి అడ్డమాడకుండా తాళుకోవడమువల్ల వాడికి కరుణ వచ్చినది, వాండ్లు వెన్నలో వెంట్రుక తీసినట్టుగా వుండడమువల్ల వాడికి దయవచ్చినది. the mud was as * as butter ఆ బురదలో వెన్నలోవలె దిగిపోయినది.

Unresistingly, *adv.* without opposition నిరాటంకముగా. అడ్డము లేకుండా. she was carried away * ఆమెను తీసికొనిపోయిరి దానికి ఆమె యేమి అడ్డమాడలేదు.

Unresolvable, *adj.* that cannot be opened or settled అసాధ్యమైన తీర్చగూడని. this question is by any rule in arithmetic గణితములో వుండే యేసూత్రమువల్లనున్ను యీ సంశయము తీరదు.

Unresolved, un-rė-zolvd', *adj.* not settled, not determined తీరని. that doubt is still * ఆ సంశయము యింకా తీరకవున్నది.

Unrespective, un-rė-spect'ive, *adj.* careless అగ్రతలేని not connected సంబంధములేని. this payment is * of the others దీన్ని చెల్లించడమునకున్ను కడమ వాటికిన్ని యెంత మాత్రమున్ను సంబంధములేదు.

Unrest, un-rest', *n. s.* want of sleep or ease, distress, trouble అయాసము, తొందర. జాగరము.

Unrestored, un-rė-stōrd', *adj.* not repaired, not given back కుదరని, కుదటబడని. the money was * అరూకలు మళ్ళీరాలేదు, ఆ రూకలు చెల్లలేదు.

Unrestrained, un-rē-strānd', *adj.* not checked ఆగని, అడచబడని నిరంకుశమైన, నిరర్గళమైన, విచ్చలవిడిగా వుండే. * rage ఆగనికోపము. * love మహత్తైన మోహము.

Unrestrainedly, *adj.* నిరాటంకముగా, అడ్డిలేకుండా.

Unrestricted, *adj.* not bound, not limited నిరంకుశమైన, యథేష్టమైన, నిరర్గళమైన. నిరాటంకమైన, అడ్డములేని. waste * by fear of want లేమిడియనే భయముచేత కట్టుబడని దాతృత్వము.

Unrestrictedly, *adv.* నిరాటంకముగా, అడ్డిలేకుండా.

Unretracted, *adj.* not recalled తిప్పుకోబడని. their first statement is * తాము మొదటచెప్పిన దానికి తిరుగులేదంటారు, తాము మొదట చెప్పినమాటే మాట అంటారు.

Unrevealed, un-rē-vēld', *adj.* not shown forth తెలియని, అగుపడని, బైటపడని. his future life is * to man మనుష్యులకు ముందు సంభవించబొయ్యేది తెలియదు. the cause of this * is దీని కారణమేమో తెలియలేదు.

Unrevenged, un-rē-venjd', *adj.* not vindicated or settled కసితీర్చబడని, చలముతీర్చబడని. their death is * to this day వాండ్లను చంపిన దానికి నేటివరకు కాస్తికాలేదు.

Unreverently, *adv.* without care, without fear భయభక్తి లేకుండా.

Unreversed, un-rē-verst', *adj.* not annulled కొట్టివేయబడని. that sentence is as yet * ఆ తీర్పు యింకా కొట్టివేయబడలేదు.

Unrevoked, un-rē-vōkt', *adj.* not annulled కొట్టివేయబడని.

Unrewarded, un-rē-wārd'ed, *adj.* not compensated బహుమానము చేయబడని. his good deeds are as yet * వాని సత్కార్యములకు యింకా బహుమానము కాలేదు.

To Unriddle, un-riddle', *v. a.* to solve or explain విడికథను విప్పుట, వివరించుట, విశదపరచుట, మర్మమును భేదించుట.

To Unrig, un-rig', *v. a.* to strip of both standing and running rigging వాడ తాళ్ళు మొదలైన వాటిని విప్పి తోడిచేసుట. they unrigged the ship వాడ తాళ్ళు మొదలైన వాటిని విప్పి తోడిచేసినారు.

Unrighteous, un-rīt'yus, *adj.* not holy, not just ధర్మ విహీనమైన, అన్యాయమైన, అధర్మమైన, దుష్టమైన.

Unrighteously, *adv.* unjustly; wickedly: sinfully అధర్మముగా, అన్యాయముగా, పాపముగా.

Unrighteousness, *s. s.* injustice, iniquity అన్యాయము, అధర్మము.

To Unrip, un-rip', *v. a* to open by cutting కోసి తెరుచుట. he unripped the bed and found the jewel in it ఆ మెత్తనుకోస్తే దాంట్లో నగలు చిక్కినవి.

Unripe, un-rīpe', *adj.* not mellow పండని. * mangoes మామిడికాయలు. an * fruit కాయ. * plantains అరటికాయలు. an * girl పసిబిడ్డ. an * judgement లేతబుద్ధి. పసిబుద్ధి.

Unripened, *adj.* not matured పక్వముకాని, పండని.

Unrivalled, *adj.* having no equal అసమానమైన.

To Unrivet, *v. a.* to loose from nails చీలలు వూడగొట్టి విప్పుట.

To Unrobe, *v. a.* to strip బట్టలను విప్పుట. when they *d the king రాజు వుడుపులను విప్పివేసేటప్పటికి.

Unrobed, *past p*|| stripped ఉడుపులు విప్పివేయబడ్డ. when * he looked very mean బట్టలువిప్పివేసేటప్పటికి క్షుద్రుడివలె అగుపడ్డాడు.

To Unrol, un-rōl', *v. a.* to open; to display చుట్టవిప్పుట. when they unrolled the turban పాగా విచ్చేటప్పటికి.

Unrolled, *adj.* opened; displayed విప్పబడ్డ, తెరవబడ్డ.

Unromantic, un-rō-man'tic, *adj.* not fanciful సాధువైన, పిచ్చిబుద్ధులులేని, లేనిపోని తలంపులులేని. an * youth పిచ్చిబుద్ధులులేని పిల్లవాడు, స్థిరబుద్ధి గలవాడు. merchants are an * race వర్తకులకు లేనిపోని భ్రమలు లేవు.

To Unroof, un-rûf', *v. a.* to take off the covering of a house ఇంటి పైకప్పును విప్పుట.

To Unroot, un-rût', *v. a.* to tear up by the roots పెళ్ళగించుట, వేరుతో పెరుకుట.

Unruffled, un-ruffld', adj. calm; tranquil; not agitated నిమ్మళముగా వుండే, నెమ్మదిగా వుండే. the sea was * సముద్రము అలలు లేకుండా వుండినది.

Unruliness, *s. s.* licentiousness పోకిరితనము, దొడ్డ

వ్వము, శాంతితనము from the * of these boys యీ పిల్లకాయలు అణగని వాండ్లు గనక.

Unruly, un-rū'ly, *adj.* licentious పోకిరియైన. తుంటరియైన. దుష్ట.

Unsaddled, *adj.* not having a saddle on జీనికట్టని. an * horse బడిగుర్రము. * with a wife భార్య అనే పీకులాటలేని. an estate * with debts రుణమనే తొందరలేని ఆస్తి.

Unsafe, un-sāfe', *adj.* not secure భద్రములేని. these stairs are * యీ మెట్లు భద్రములేవు. this house is * యీ యిల్లు గట్టిది కాదు.

Unsafeness, *n. s.* want of security భద్రములేమి. from the * of these stairs యీ మెట్లు భద్రములేనందున.

Unsaid, un-sed', *adj.* not uttered చెప్పని. he left the rest of the tale * కథమ కథను చెప్పక విడిచినాడు.

Unsainted, *adj.* not holy పాపిష్టి, దిక్కుమాలిన.

Unsaleable, *adj.* not in demand; without a purchaser అమ్ముడుపోని.

Unsalted, un-sâlt'ed, *adj.* fresh, without salt ఉప్పు వేయని.

Unsanctified, un-sangc'ti-fīd, *adj.* unholy పాపిష్టి. this was an * marriage ఇది అన్యాయమైన పెండ్లి.

Unsanctioned, *adj.* not ratified, not permitted ఉత్తరువు యివ్వబడని. this charge is * by government ఇది గౌరుమెంటు వారి సెలవు లేకుండా చేసిన వ్రయము.

Unsated, *adj.* not satisfied తృప్తిపొందని. he burnt the village and still his cruelty was * ఆ వూరిని తగలబెట్టిన్ని వాడి క్రౌర్యమునకు తృప్తి కాలేదు.

Unsatiated, *adj.* not satisfied తృప్తిపొందని, అమితమైన.

Unsatisfactorily, *adv.* so as not to be enough తృప్తికానట్టుగా. he answered my questions * నే నడిగినదానికి వాడు సరిగ్గా సమాధానము చెప్పలేదు.

Unsatisfactoriness, *n. s.* insufficiency తృప్తిలేమి, చాలమి. from the * of his statement వాడు చెప్పినదానివల్ల నా మనసుకు తృప్తికానందున.

Unsatisfactory, un-sat-is-factor-y, *adj.* insufficient, not giving content తృప్తిలేని, చాలని. an * compensation తృప్తిలేని బహుమానము, చాలని బహుమానము.

Unsatisfied, un-sat'is-fīd, *adj.* not gratified తృప్తిపొందని, చాలని. * with this gain he laid another plan యీ లాభముతో తృప్తిపొందక మరియొకయుక్తి చేసినాడు.

Unsatisfying, *adj.* not affording full gratification తృప్తికరముకాని.

Unsavouriness, *n. s.* bad taste అరుచి, విరసము. from the * of his advice వాని మాటలు విరసముగా వుండినందున.

Unsavoury, un-sā'vur-y, *adj.* not pleasant అరుచియైన, అసహ్యమైన. * food రుచిగా వుండే ఆహారము.

To Unsay, un-sā', *v. a.* to retract, to deny what he said మళ్లీ తిప్పుకొనుట, చెప్పినదాన్ని లేదనుట.

Unscared, *adj.* not frightened away భయపెట్టబడని. * at these reports యీ మాటలకు భయపడక.

Unscarred, *adj.* not marked with a wound గాయముపడని.

Unscathed, *adj.* uninjured నిరుపద్రవముగా వుండే, సురక్షితముగా వుండే.

Unschooled, un-scûld', *adj.* not educated; not taught శిక్షితముకాని, అశిక్షితుడైన. those who are * by adversity కష్టనిష్ఠురములు యెరగని వాండ్లు.

Unscorched, un-scôrcht', *adj.* not touched by fire నిప్పు తగలని, నిప్పుచేత పొక్కని. the cloth is * ఆ గుడ్డకు నిప్పు తగలనేలేదు.

Unscoured, *adj.* not cleansed by rubbing తోమి కడగబడని. how can you boil it in an * pot? శుద్ధిచేయని కుండలో దాన్ని నీవు యెట్లా వండుతావు

Unscratched, *adj.* not torn బరకబడని, గీచబడని. he came off * నిరాయాసముగా బయటవచ్చినాడు.

Unscreened, un-scrēnd', *adj.* not covered తెరలేని, మూయబడని. not put though a sieve జల్లించబడని. * lime జల్లించని సున్నము.

To Unscrew, *v. a.* to unfasten by turning the screws ఇనుపుకాండ్లను తీసివిప్పుట, మలుపుమట్లను తీసివిప్పుట.

Unscriptural, *adj.* not according to the Bible మతవిరుద్ధమైన, అధార్మికమైన, విపరీతమైన, శాస్త్ర విరుద్ధమైన. these are * doctrines యివి మత విరుద్ధములైన ఆచారములు.

Unscripturally, *adv.* not according to the Bible శాస్త్రవిరుద్ధముగా, మతవిరుద్ధముగా.

Unscrupulous, *adj.* bold, daring, heedless సాహస మైన, అన్యాయమునకు వెరవని, జంకని. he is an * man వాడు భయభక్తిలేనివాడు.

Unscrupulously, *adv.* జంకక, కొంకక.

Unscrupulousness, *n. s.* rashness సాహసము, జంకు లేమి.

To Unseal, un-sēl', *v. a.* to open what is sealed ముద్రతీసివిప్పుట. a bribe *ed his lips లంచము యిచ్చినందున బయిట పలికినాడు.

Unsealed, un-sēld'. *adj.* ముద్రతీసివిప్పబడ్డ.

To Unseam, un-sēm', *v. a.* to open కుట్లువిప్పుట.

Unseamed, *adj.* కుట్లువిప్పబడ్డ. కుట్లువీడిన.

Unsearchable, *adj.* hidden, secret అనన్వేషణీయ మైన, ఎరగకూడని, తెలియకూడని, రహస్యమైన. this happened by the * will of God ఎరగ కూడని యీశ్వర సంకల్పమువల్ల యిది సంభవించి నది. See Incomprehensible. Rasselas. Chap. XI. In Rom. XI. 33. అప్రావ్య. A†.

Unsearchableness, *n. s.* secrecy రహస్యము. from the * of God's providence ఈశ్వర యత్నము యెట్టిదో తెలియకూడనిది గనక.

Unseasonable, un-sēzn'able, *adj.* out of proper time అకాలమైన, అసమయమైన. what is the good of * advice? సమయము తప్పిన తరువాత చెప్పేబుద్ధివల్ల యేమి ప్రయోజనము.

Unseasonableness, *n. s.* happening out of proper time అకాలమందు సంభవించడము. from the * of this rain అకాలవర్షమైనందున.

Unseasonably, un-sēzn'ab-ly, *adv.* not in due time అకాలములో, అసమయములో.

Unseasoned, un-sēznd', *adj.* not salted; not sprinkled ఉప్పువేయని, సంబారమువేయని, తిరగ బోతలేని. advice * with kindness ప్రియముతో చెప్పని మాటలు. not inured: not accustomed వసముబడని. as the troops were * to the climate ఆ దండు వాండ్లకు ఆదేశము గిట్టనందున.

Unseconded, un-sec'ond-ed, *adj.* not supported ప్రోత్సాహముచేయబడని, ఉపబలముచేయబడని. the attempt was * ఆ ప్రయత్నమునకు ప్రోత్సాహము కాలేదు.

Unsecure, un-sē-cūre', *adj.* not safe భద్రముకాని. this road was * ఆ బాటలో భయము కద్దు.

Unseduced, *adj.* not drawn to ill దుర్మార్గమునకు లోబడని. తప్పుదోవనుబడని, నీతిపరులైన.

Unseeming, *adj.* indecent అమర్యాదైన, అగౌరవ మైన.

Unseemliness, *n. s.* indecency, impropriety అమ ర్యాద.

Unseemly, un-sēm'ly, *adj.* indecent, improper అమర్యాదైన, తగని. this is very * conduct యిది నిండా తగనిపని. యిది మంచినడత కాదు.

Unseemly, un-sēm'ly, *adv.* improperly, unbe-comingly అమర్యాదగా. తగనిరీతిగా, అయోగ్య ముగా.

Unseen, un-sēn', *adj.* not discovered అగుపడని. the cause of this is * దీని కారణము తెలియలేదు. he passed * కండ్లబడకుండా దాటిపోయినాడు.

Unselfish, *adj.* generous, bountiful దాతైన, దయా ళువైన.

Unselfishness, *n. s.* generosity దాతృత్వము.

Unsent, *adj.* not dispatched పంపబడని four let-ters remain * నాలుగు జాబులు పంపలేదు. * for పిలుపించబడని, తెప్పించబడని. the horses were * for all day నాడంతా ఆ గుర్రములు తెప్పించ బడలేదు.

Unsentimental, *adj.* course, rude విరసమైన, మోటైన, శృంగారరసములేని.

Unseparable, *adj.* that cannot be parted విడని, విడదీయగూడని, ఎడబాయని, ఎడబాపగూడని. they are * వాండ్లు యెడబాయరు.

Unseparated, *adj.* not parted విడదీయబడని, ఎడ బాపబడని. in Telugu writing, the words are * తెలుగు వ్రాయడములో మాటలను వేరేవేరే వ్రాయకుండా కలిపి వ్రాస్తారు. an * family అవి భక్తులు. (This is a phrase in Hindu law.)

Unsepulchered, *adj.* unburied భూస్థాపితము చేయ బడని, పూడ్చబడని. an * corpse పూడ్చబడని శవము.

Unserviceable, un-ser'vice-able, *adj.* useless పనికి

మూలిన, వనికిరాని.

Unset, *adj.* not set, loose చెక్కబడని. * diamonds విడిరవలు.

To Unsettle, un-settle′, *v. a.* to disturb అల్లరి చేసుట. తొందరపెట్టుట, కలవరపెట్టుట. this *ed him entirely యిందువల్ల వాడు బెదుకలవరములో బడ్డాడు.

Unsettled, un-settld′, *adj.* in disorder, not regulated కలవరముగా వుండే. * weather వానా గాలి మబ్బు మందారముగా వుండే కాలము. the weather has become decidedly * మబ్బు మందారముగా వున్నది. * notions పిచ్చితలంపులు. an * district (a revenue phrase) పట్టాలు కాకుండా అమానిగా వుండే తాలూకా.

Unsettledness, *n. s.* undetermined state of mind, uncertainty, fluctuation డోలాయమానము కలవరము.

Unsevered, un-sev′ērd, *adj.* not parted ; not divided విడదీయబడని, విభజించబడని.

To Unsex, *v. a.* to change the sex స్త్రీత్వమును పోగొట్టి పుంస్త్వమును కలగచేసుట, మగటిమిని కలగ చేయుట.

Unsexed, *adj.* having the sex changed స్త్రీత్వమును పోగొట్టి పుంస్త్వమును కలగచేయబడ్డ. the * females మగటిమిగల ఆడవాండ్లు. an * woman మొగధీరుడుగా వుండేటిది.

To Unshackle, un-shackle′, *v. a.* to unfetter ; to set free from restraint సంకెళ్లను తీసివేయుట, విడుదల చేయుట.

Unshackled, *adj.* loosed from fetters or restraint సంకెళ్ళు తీసివేయబడ్డ, విడుదల చేయబడ్డ, విముక్తుడైన. he was entirely * from prejudice వాడు అజ్ఞాన నివృత్తుడైనాడు.

Unshaken, un-shākn′, *adj.* not agitated ; firm; fixed నిశ్చలమైన, నిబ్బరమైన, కదలని, స్థిరమైన. * evidence దృఢమైన సాక్ష్యము. he was * by these arguments యీ యుక్తులకు వాడు కదలలేదు.

Unshamed, *adj.* not abashed అవమానపడని.

Unshapened, *adj.* ugly వికారమైన.

Unshared, *adj.* not partaken అవిభక్తమైన.

Unshaven, *adj.* గొరగబడని. an * monk తల పెంచుకొన్న సన్యాసి.

To Unsheath, un-shēth, *v. a.* to draw from the scabbard దూసుకొనుట, ఒరలోనుంచి బైటతీయుట. the sword was *ed కత్తి దూయబడి వుండినది, ఆ యుద్ధము ఆరంభమై వుండినది.

Unshed, *adj.* not spilt కారని, పొలకని, చిందని.

Unsheltered, un-shel′tērd, *adj.* not screened ; not defended from danger మరుగులేని, దిక్కుమాలిన, ఆదరువులేని.

Unshielded, *adj.* not protected ; exposed రక్షించబడని, కాపాడబడని, రక్షణలేని.

To Unship, un-ship′, *v. a.* to take out of a ship వాడలోనుంచి దించుట, దిగుమతి చేయుట. this unshipped the rudder యిందువల్ల చుక్కాణి వూడిపోయినది.

Unshipped, *adj.* removed from a ship or from its place దించబడ్డ, దిగుమతిచేయబడ్డ, వాడలోనుంచి వూడివచ్చిన. the mast was * వాడ స్తంభము వూడి వచ్చినది.

Unshod, un-shod′, *adj.* having no shoes పాదరక్షలులేని, చెప్పులులేని, లాడములుకట్టని. they came * ఉత్తకాళ్ళతో వచ్చినారు. an * horse లాడము కట్టని గుర్రము.

Unshorn, un-shōrn′, *adj.* not shaven గొరగబడని, కత్తిరించబడని. an * sheep-skin బొచ్చుకలతో వుండే గొర్రెతోలు.

Unshrinking, *adj.* not alarmed జంకని, సంకోచించని, వెనకతీయని ధీరుడైన

Unshrinkingly, *adv.* without hesitating జంకకుండా, ధైర్యముగా.

Unshriven, *past p.* ప్రాయశ్చిత్తము చేయబడని, అనగా అవసానకాలములో గురువుచేత ప్రాయశ్చిత్తము చేయబడని. he died * అవసాన కాలములో ప్రాయశ్చిత్తాదులు లేకుండా చచ్చినాడు.

Unsifted, un-sift′ed, *adj.* not cleaned by a sieve జల్లించబడని. ముతకగా వుండే.

Unsight-unseen, *adv.* (a vulgar phrase) చూడకనే. he bought it unsight-unseen (that is, without seeing it) దాన్ని చూడకనే కొన్నాడు.

Unsightliness, un-sīt′li-ness, *n. s.* ugliness వికారము కురూపము.

Unsightly, un-sīt′ly, *adj.* ugly ; deformed వికారమైన, కురూపమైన

Unsincere, *adj.* hypocritical మోసమైన, కపటమైన.

Unsincerity, *n. s.* falseness కపటము, మోసము, కృత్రిమము.

Unsinged, *adj.* not scorched నిప్పుతగలని, నిప్పు అంటని మాడని.

Unsisterly, *adj.* not kind క్రూరమైన, నిర్దయాత్మకమైన.

Unsizable, *adj.* coarse, large, unfit మోటైన, విపరీతమైన, తగని.

Unsized paper, *n. s.* గంజి పెట్టబడని కాకితము, గంజి పెట్టక చేసినది చేసినట్టే వుండే పూరుము. books are generally printed on * పుస్తకములను బహుశా గంజి పెట్టబడని కాకితములలో అచ్చు వేస్తారు.

Unskilful, un-skil'fŭl, *adj.* rude, untaught, coarse మోటైన, అవ్యక్తుడైన, చేతకాని, అకార్త్రియమైన. they are * goldsmiths వాండ్లు చేతకాని కంసలవాండ్లు.

Unskilfully, *adv.* rudely, ignorantly, without dexterity మోటుగా, అవ్యక్తముగా, చేతగానితనముగా, అకార్త్రియముగా.

Unskilfulness, un-skil'fŭl-ness, *n. s.* ignorance, rudeness అవజ్ఞత, చేతకానితనము, అవ్యక్తత. from the * of the painter చిత్రగాడి చేతకానితనముచేత.

Unskilled, un-skilld', *adj.* rude, not properly taught అవ్యక్తుడైన, చేతకాని. * labour మోటపని. an * labourer వట్టిమోటపనివాడు.

To Unskin, *v. a.* to flay తోలు దోచుట. they *ed the tiger ఆ పులి తోలును దోచినారు.

Unslain, *adj.* not killed చంపబడని.

Unslaked, un-slākt', *adj.* unquenched అణగని. * thirst తీరని దాహము.

Unsleeping, *adj.* watchful, careful జాగరూకతగల.

Unsmirched, *adj.* not stained మురికి చేయబడని, మరక చేయబడని, నిష్కళంకమైన, ప్రకాశమైన. * silver నిష్కళంకముగా వుండే వెండి.

Unsociable, un-sō'shi-able, *adj.* not friendly కలియగలుపుగా వుండని, వెరుకువగా వుండే, సహవాసయోగ్యముకాని. an * temper వెరుకువ. the cat is an * creature పిల్లి పొకటితో చేరేది కాదు.

Unsociably, *adv.* వెరుకువగా, పొకటితో చేరక, సహవాసయోగ్యము కాకుండా.

Unsocial, *adj.* వెరుకువగా వుండే, వేరుబంధముగా వుండే, కలియగలుపుగా వుండని, వొకరితో చేరని.

Unsoiled, un-sŏild', *adj.* not stained, clean, pure నిర్మలమైన, పరిశుద్ధమైన.

Unsold, un-sōld', *adj.* అమ్మబడని.

Unsoldierlike, un-sōl-jĕr-lїke, **Unsoldierly,** *adj.* base, vile, unbecoming a soldier సిపాయికి తగని, తుంట, నీచమైన.

Unsolicited, *adj.* not requested అడగబడని, అయాచితమైన.

Unsolved, *adj.* not explained వివరించబడని, తీరని, పరిష్కరించబడని.

Unsophisticated, un-sō-fis'it-cāt-ed, *adj.* simple, ignorant, honest నిష్కపటియైన, సాధువైన, సాత్వికుడైన. they are * folk వాండ్లు మొదకులు, సాత్వికులు, నిష్కపటమైన వాండ్లు.

Unsorted, un-sŏrt'ed, *adj.* not arranged తరగతి ప్రకారముగా యేర్పరచబడని, క్రమపరచబడని, విభజించబడని.

Unsought, un-sôt', *adj.* not searched for వెతకబడని, అయాచితమైన, కోరని, అప్రార్థితమైన.

Unsound, un-sound', *adj.* infirm, sickly, defective, not solid అశక్తముగా వుండే, బలహీనముగా వుండే, దుర్బలముగా వుండే. his title to the property is * ఆ సొత్తును గురించి వాడికి వుండే బాధ్యత బలహీనముగా వున్నది. the floor is * తళవరిక దుర్బలముగా వున్నది. the flour is * పిండి బాగా వుండలేదు, చెడిపోయి వున్నది.

Unsounded, *adj.* not measured regarding the depth లోతును గుండు విడిచి శోధించబడని, అగాధమైన.

Unsoundness, *n. s.* defectiveness, infirmity; weakness దుర్బలము, అశక్తత. from the * of the timber ఆ మానుసారము చచ్చిపోయినది గనక. from the * of their faith వాండ్ల భక్తి బలహీనపడ్డది గనక.

Unsoured, un-sourd', *adj.* not spoiled పులిసిపోని, చెడిపోని. a mind * by pride గర్వముచేత చెడని మనసు.

Unsown, un-sōn', *adj.* not scattered on land for seed విత్తబడని.

Unsparing, *adj.* liberal; profuse, not merciful ఔదార్యముగల, అమితమైన, క్రూరుడైన, నిర్దయాత్ముడైన.

Unsparingly, *adv.* in abundance; lavishly అమిత

ముగా, అధిగా.

Unspeakable, un-spēk'a,-ble *adj.* unutterable ఉచ్చరించగూడని, చెప్పనలవిగాని, అనిర్వచనీయమైన.

Unspeakably, un-spēk'a-bly, *adv.* inexpressibly అనిర్వచనీయముగా, మిక్కిలి, మహా, మహానీయమైన. this was * terrible to him యిది వానికి యింతంత భయము కాదు.

Unspecified, *adj.* not particularly mentioned నిర్ధారించి చెప్పబడని.

Unsped, un-sped', *adj.* not performed; not dispatched తీరని, ముగియని, నెరవేరని. the work is * పని తీరలేదు. the letter is * జాబు పంపించబడలేదు.

Unspedt, un-spent' *adj.* not used or wasted వ్యయము చేయబడని, సెలవు చేయబడని. he had still one hundred rupees * యింకా నూరు రూపాయలు సెలవు చేయకుండా పెట్టుకొని యున్నాడు.

To Unsphere, un-sfēre'. *v. a.* to release విడిచి పెట్టుట, విడదల చేసుట.

Unspied, *adj.* not seen అగుపడని, కండ్లబడని.

Unspilt, un-spilt', *adj.* not shed ఒలకని, కారని, చిందని.

Unspoiled, un-spôild', *adj.* not corrupted చెడని, చెడిపోని, బాగుగా వుండే.

Unspoken, *adj,* not uttered చెప్పబడని.

Unspotted, un-spot'ted, *adj.* not stained మురికి లేని, నిర్మలమైన, నిష్కళంకమైన.

Unsquared, *adj.* not prepared, not settled చెక్కి చెదరము చేయబడని, పరిష్కరించబడని. * timber చెక్కి చెదరము చేయబడని మానులు. the accounts are * లెక్కలు యింకా పరిష్కారము కాలేదు. * stones గుండురాళ్లు, మలిచి చక్కచేయబడనిరాళ్లు.

Unstable, un-stāble', *adj.* not fixed, not steady అస్థిరమైన, చంచలమైన, నిలకడలేని.

Unstaid, un-stād', *adj.* not sober నిలకడలేని, చపలమైన, చంచలమైన.

Unstained, un-stānd', *adj.* pure, not soiled నిష్కళంకమైన, శుభ్రమైన. a life * by crime పాపమనే మాలిన్యములేక జీవించడము.

Unstaunched, un-stānsht', *adj.* not stopped నిలవని.

Unsteadily, un-sted'i-ly, *adv.* uncertainly, loosely అస్థిరముగా, చపలముగా, చంచలముగా, he walked * తడబడుతూ నడిచినాడు.

Unsteadiness, *n. s.* inconstancy, shaking అస్థిరత. చపలత, కదలడము. from the * of the ladder he could not go up నిచ్చెన కదలకుండా వుండనందున వాడు పైకి యెక్కలేకపోయినాడు.

Unsteady, un-sted'y, *adj.* not firm నిలకడలేని, చపలమైన, చంచలమైన. the table is * యీబల్ల ఆడుతున్నది. * glances చపలదృష్టి. this boy is very * వాడు నిండా చపలుడు. వానికి బుద్ధి నిలకడ లేదు. a man of * character సమయము కొద్దీ మనిషి.

Unsteepled, *adj.* without a church గుడిలేని.

Unstinted, un-stint'ed, *adj.* not checked మితిమేరలేని. they are * in food వాండ్లతిండికి మితిమేర లేదు.

Unstirred, un-stěrrd', *adj.* not agitated కలపబడని

To Unstitch, *v. a.* to open the stitches కుట్లు విప్పుట.

To Unstop, *v. a.* to open తెరవా తీసుట.

Unstopped, *adj.* opedned తెరవాతీసిన.

Unstained, *adj,* easy, natural సహజమైన. this is an * derivation యిది సహజమైన వ్యుత్పత్తి.

To Unstring, un-stiring', *v. a.* to loose విప్పుట. to * a bow విల్లెయెక్కు దించుట. this unsrtung his nerves యిందువల్ల వాడి ధైర్యము కుంగినది.

Unstruck, *adj* not moved కదలని. he was * with pity at this దీనికి వాడి మనసు కరిగిదయరాలేదు.

Unstudied, un-stud'ed, *adj.* not premedtated, simple సహజమైన, సరళమైన. the letter was written in * language ఆ జాబు సరళముగా వ్రాయబడి యున్నది. సాధారణముగా వ్రాయబడి యున్నది.

Unsubstantial, un-sub-stan'shal, *adj.* not real, not solid, not firm అస్థిరమైన, మాయగా వుండే. బూటకముగా వుండే. the * pleasures of this life ఐహికములైన అల్పసుఖములు.

Unsuccessful, un-suc-cess'fŭl, *adj.* failing, disappointing నిష్ఫలమైన, వ్యర్థమైన. in this business he was * యీ పని వానికి సఫలముకాలేదు an * affair నిష్ఫలమైనపని.

Unsuccessfully, *adj* vainly, emptily నిష్ఫలముగా

వ్యర్థముగా. he * tried to get back the money ఆరూకలను రాబట్టుకోవలెనని చూచినాడు గాని నిరర్థకమైనది.

Unsufferable, *adj.* intolerable తాళగూడని, పడ గూడని, సహించగూడని.

Unsuitable, un-sūt'a-ble, *adj.* not fit, not proper తగని, అయోగ్యమైన, అన్యాయమైన.

Unsuitably, *adv.* not fitly, not rightly అన్యాయముగా, తగనిరీతిగా.

Unsullied, un-sul'lėd, *adj.* not spotted, not stained నిష్కళంకమైన, నిర్మలమైన. స్వచ్ఛమైన.

Unsung, un-sung', *adj.* not celebrated in verse పద్యములుగా చెప్పి శ్లాఘించబడని, కొనియాడ బడని. that deed remains * ఆవ్యవహారము పద్యములుగా రచించబడక యున్నది.

Unsunned, un-sennd' *adj.* not exposed, hidden దాచిపెట్టబడ్డ. * silver దాచిపెట్టబడ్డ వెండి.

Unsupplied, *adj.* not provided జాగ్రత చేయబడని, సిద్ధము చేయబడని. a cart is as yet * యింకా వొక బండి కుదరలేదు. I am as yet * with a cart నాకు యింకా వొక బండి కుదరలేదు.

Unsupportable, *adj.* that cannot be born పడ గూడని, తాళగూడని, సహించగూడని.

Unsupportably, *adv.* intolerably పడగూడక, తాళ గూడక వుండేటట్టు.

Unsupported, un-sup-pōrt'ed, *adj.* not sustained సహాయము చేయబడని, సహాయ విహీనమైన.

Unsure, adj. not fixed ; not certain అస్థిరమైన. అనిశ్చయమైన, నమ్మరాని.

Unsurmountable, *adj.* that cannot be mastered అసాధ్యమైన.

Unsurmountably, *adv.* vastly, hugely అతిశయించి, అసాధ్యముగా

Unsurpassed, *adj.* not exceeded అసమానమైన.

Unsusceptible, un-sus-ċep'ti-ble, *adj.* incapable వల్లకాని. వల్లగావుండని. they are very * వాండ్లు వట్టి మొద్దులు. this house is * of improvement యీ యిల్లు చక్కపెట్టడమునకు వల్ల లేకుండా వున్నది.

Unsuspected, un-sus-pect'ed, *adj.* not supposed అనుమానించబడని. this writer of this letter is * by any one యీ జాబు వ్రాసినవాడు యిట్టి వాడని యెవరికిన్ని తగలలేదు.

Unsuspecting, un-sus-pect'ing, **Unsuspicious,** un-sus-pish'us, *adj.* not doubting అనుమానపడని, సందేహించని. సంశయపడని.

Unsustained, un-sus-tānd', *adj.* not supported నిరాధారమైన. పెంచబడని, పోషించబడని, ప్రోద్బలము చేయబడని.

To Unswathe, *v. a.* to relieve from a bandage గాయముయొక్క కట్టు విప్పుట. they *d the broken arm విరిగిన చేతికి కట్టిన కట్టును విప్పినారు.

Unswayed, un-swād', adj. not moved, not yielding లోబడని. * by partiality he made this decision పక్షపాతమునకు లోబడక యీ తీర్పుచేసి నాడు.

Unswept, *adj.* not cleansed by the broom or brush వూడ్చబడని, తుడవబడని.

Unswerving, *adj.* not changing నిశ్చలమైన, దృఢమైన, నిబ్బరమైన. he went on with * rectitude in this business యీ పనిలో నిబ్బరముగా నిలకడగలవాడై జరిగించినాడు.

Unswervingness, *n. s.* దార్ఢ్యము, నిబ్బరము.

Unsworn, un-swōrn', adj. not having taken an oath ప్రమాణము చేయబడని, ప్రమాణముచేయించబడని. an * witness ప్రమాణము చేయకుండా సాక్షి చెప్పినవాడు.

Untainted, un-tānt'ed, *adj.* not stained, pure నిర్మలమైన, నిష్కళంకమైన.

Untaken, *adj.* not seized పట్టబడని.

Untalked of, adj. not mentioned అప్రసిద్ధమైన, పదిమంది నోటబడని.

Untameable, Untamed, un-tāmd', *adj.* అణగని, వశపడని. పమపరచకూడని, అస్వాధీనమైన, గడుసైన. he shewed * pride వాని గర్వము యింతంత కాదు.

Untasted, *adj.* not touched, not enjoyed రుచి చూడబడని, చవిచూడబడని, అననుభూతమైన, అంటబడని. he left his dinner * వొకమెతుకైనా నోటబెట్టుకోక లేచిపోయినాడు.

Untaught, un-tât', *adj.* not instructed నేర్పబడని, అశిక్షితమైన, చదవని. an * poet చదువలేకనే కవనధారగలవాడు, పుట్టుకవి. an * mathematician గురువు లేకనే మహాగణితము తెలుసుకొన్నవాడు.

Unteachable, *adj.* who cannot be instructed శిక్షకు

అనవాలుగా దైన. he is * by adversity యింత దరిద్రము వచ్చిన్ని వాడికి తెలివిరాలేదు.

Untempered, un-tem'pērd, *adj.* not properly prepared పక్వముకాని, మిశ్రితముకాని. * mortar పక్వముగా వుండని సున్నము. words * with discretion వివేకమిశ్రితము కానిమాటలు, అనగా తెలివితేని మాటలు.

Untempted, *adj.* లోబడని. he was * by all their promises వాండ్ల మాటలకు వాడు లోబడలేదు.

Untenable, un-ten'a-ble, *adj.* which cannot be kept, indefensible రక్షణీయముకాని, భద్రము కాని, నిలుపుకోశక్యముకాని. this rendered the post * యిందువల్ల అక్కడ నిలిచేటందుకు లేక పోయినది. your position is * నీవు వుండే స్థానము భద్రముకాదు అనగా నీవు చెప్పినమాట నిలుపరచ కూడదు.

Untenanted, un-ten'ant-ed, *adj.* empty కాపురము లేని, పూరికె వుండే. the house is at present * ఆ యిల్లు యిప్పుడు పూరికె వున్నది. ఆ యింట్లో యెవరున్ను కాపురము లేదు. as I could not afford to let the house remain * so long అన్నాళ్ళు దాకా ఆ యింటిని కాపురము లేకుండా పూరికె వుండనియ్యడము నాకు వసదుగనుక.

Untended, un-tend'ed, *adj.* not cared for కాచ బడని, కాపాడబడని, పోషించబడని, సంరక్షించ బడని. the children being * ran wild ఆ బిడ్డలు హద్దు అజ్ఞలో వుంచబడనందున దుండగాయలై పోయినారు. ఆశిక్షితులైనందున వ్యర్థులైపోయి నారు.

Unterrified, un-ter'rif-ĭd, *adj.* not frightened, not alarmed నిర్భయులై, భయపెట్టబడనివారై.

Unthankful, un-thangk'fŭl, *adj.* not grateful కృతజ్ఞతలేని. they were * for all he did వాడు చేసిన మేలును యెరగక పోయినారు.

Unthankfulness, *n. s.* ingratitude కృతఘ్నత, చేసిన మేలును మరవడము. this showed great * చేసిన మేలును మరిచినారని యిందువల్ల తెలిసినది.

Unthawed, un-thăd', *adj.* not melted కరగని. the ice is still * మంచుగడ్డ యింకా కరగలేదు. I said all I could but he remained * నేనెంత చెప్పినా వాడి మనసు కరగలేదు.

Unthinking, un-thingk'ing, *adj.* inconsiderate, careless అజాగ్రతగా వుండే, అవివేకియైన, చపలు డైన, అవధానములేని.

Unthinkingly, *adv* thoughtlessly, carelessly అజా గ్రతగా, లోచక.

Unthought of, un-thôt'of, *adj.* not considered, not heeded తలచని, మరచిన, ఎంచని. the expense of this is unthought of దీని వ్రయము వొక లక్ష్యము కాదు. this was unthought of దీన్ని తలచినారు కారు.

Unthrashed, *adj.* not cleansed from the straw నూర్చబడని. they sold the crop * ఆ పయిరును నూర్చకుండానే అమ్మివేసినారు.

Unthreaded pearls, *n. s.* విడి ముత్యములు.

Unthreatened, un-thretnd', *adj.* not menaced, not frightened బెదిరించబడని. at present they are * with ill వాండ్లకు యిప్పట్లో చెరుపుయొక్క భయములేదు.

Unthrift, un-thrift', *n. s.* దూబరదండితనము, అజా గ్రత. * ruined him దూబరదండితనము వల్ల చెడ్డాడు.

Unthriftily, *adv.* carelessly అజాగ్రతగా, దూబర దండితనముగా.

Unthriftiness, *n. s.* imprudence, waste అజాగ్రత, దూబరదండితనము.

Unthrifty, un-thrift'y, *adj.* wasteful దూబరదండి యైన.

To Unthrone, *v. a.* to cast down పదదోసుట, రాజ్య భ్రష్టుణ్నిగా చేసుట.

Unthroned, *adj.* deposed పదదోయబడ్డ, రాజ్యభ్రష్టు ణ్నిగా చేయబడ్డ.

Untidily, *adv.* not in good order వికారముగా.

Untidiness, *n. s.* want of neatness వికారము.

Untidy, *adj.* not neatly dressed వికారమైన.

To Untie, un-tī', *v. a.* to loosen విచ్చుట, విప్పుట.

Untied, un-tīd', *adj.* loosened విచ్చబడ్డ, విడిగా వుండే.

Until, un-til', *adv.* as far as దాకా, వరకు, పరి యంతము, మట్టుకు. he remained * the end of the year ఆ సంవత్సరము ముగిసేవరకు కనిపెట్టు కొని యుండినాడు. I waited * winter శీతకాలము దాకా కనిపెట్టుకొని యుంటిని. I waited * he could come అతడు వచ్చేపరియంతము కాచుకొని వుండినాము. * now యింతదాకా.

To Untile, *v. a.* to remove the tiles from పెంకులు

విప్పుట, పై కప్పును తీసుట. they *ed the house ఆ యింటి పెంకులు తీసినారు.

Untilled, un-tilld', *adj*. not cultivated దున్నని. the fields remained * for four years ఆ చేల దున్నక నాలుగేండ్లు పాడుగా వుండినది.

Untimely, un-tīme'ly, *adj*. unreasonable, happening before the usual time ఆ కాలములో సంభవించిన, కాలము కాని కాలములో తటస్థించిన. * death అకాలమరణము. in an * hour అకాలములో, చెడువేళలో.

Untinctured with, *adj*. devoid of విహీనమైన.

Untired, *adj*. not exhausted by labour అలియని, బడలని.

Untitled, un-tītld', *adj*. having no title విశేషనామము లేని.

Unto, un'tō͝o, To, కి కు. unto him అతనికి.

Untold, un-tōld', *adj*. not described చెప్పబడని. ఉదాహరించబడని. some circumstances remain * కొన్ని సంగతులు చెప్పక విడిచివున్నవి. in numbers * that is, countlessly అసంఖ్యేయముగా, యెన్నికలేక.

Untouched, un-tucht', *adj*. not hit తాకని, తగలని. he was * by the dart ఆ బాణము వాడిమీద తగలలేదు. he was * at their grief వాండ్ల దుఃఖము వీడికి తగలలేదు, వాండ్లు దుఃఖపడిన దాన్ని చూచి వీడు దుఃఖపడలేదు. the money is * until now ఆ రూకలు యిదివరకు తాకబడకుండా వుండినది, చెక్కుచెదరకుండా వుండినది.

Untowards, un-tō'wărd, *adj*. awkward; ungraceful వికారమైన, అవలక్షణమైన. this is an * event యిది విపరీతమైనపని. * intelligence చెడు సమాచారము. an *boy అణగని పిల్లకాయ, దుష్టపిల్లకాయ. he is an * solicitor చేతకాని మంత్రి. the times are * కాలము బాగా వుండలేదు.

Untowardsly, *adj*. awkward; pervese; froward చెడు. చెడ్డ, దుష్ట, కాని, చేతకాని. this was an * circumstance యిది కాని సంగతి, చెడు పని. * omens దుశ్శకునములు.

Untractable, *adj*. obstinate, rude లోబడరాని, మొండియైన, మూర్ఖమైన.

Untractableness, *n. s.* stubbornness మొండితనము, మూర్ఖత్వము.

Untrained, un-trānd', *adj*. not disciplined పనుపరచబడని, అశిక్షితులైన. what is the good of * troops? అశిక్షితులైన బంట్లవల్ల యేమి ప్రయోజనము.

Untrammelled, *adj*. free, not burdened చిక్కులేని, ఇబ్బందిలేని. he is quite * వాడికి వొక జంజాటము లేదు, చిక్కులేదు. as he is * with a family సంసారమనే యిబ్బంది లేనివాడుగా వున్నాడుగనుక. those who are * with debts ఋణములనే పీకులాట లేని వాండ్లు.

Untranslateable, *adj*. which cannot be rendered భాషాంతరము చేయడమునకు వల్లకాని. the word freeholder is * into Telugu. The word సపిండులు is * into English యీ రెండు మాటలు భాషాంతరము చేయకూడనివి.

Untravelled, *adj*. home-staying, ignorant యిల్లు విడిచి బైట కదలని, యేమీయెరగని, ప్రపంచ మిట్టిదని యెరగని. not trodden by passengers మనుష్య సంచారము లేని. the * wilderness మనుష్య సంచారము లేని అడవి.

Untried, un-trīd', *adj*. not attempted, not experienced, not examined ప్రయత్నము చేయబడని, అనుభవము లేని, విమర్శించబడని. ten prisoners remain * యింకా పదిమంది కయిదీలు విచారించబడక యున్నారు.

Untrimmed, *adj*. not dressed, not set right, not pruned దిద్దబడని, క్రమపరచబడని, బాగు చేయబడని, కత్తిరించబడని, కోయబడని. their beards were * for six months వాండ్ల దాడీలు ఆరునెలలదాకా దిద్దబడలేదు, కత్తిరించి బాగు చేయబడలేదు. the trees are all * ఆ చెట్లు అధిక కొమ్మలు నరికి బాగుచేయబడ లేదు. he wore his head * for a year వొక సంవత్సరముదాకా తల పెంచుకొని వుండినాడు. the light remained * until morning తెల్లవారేదాకా ఆ దీపపుకొడి కత్తిరించి చక్కపెట్టబడలేదు.

Untrod, un-trod', **Untrodden**, un-troddn', *adj*. not pressed with the foot తొక్కబడని, సంచరించబడని.

Untroubled, un-trubld', *adj*. not grieved, not agitated తొందర పెట్టబడని, నిరాయాసముగా వుండే, హాయిగా వుండే, కలవబడకుండా వుండే. the water is * నీళ్లు కలవబడకుండా వున్నది. he is *

with visitors దర్శనమునకు వచ్చేవాండ్ల తొందర లేకుండా వున్నాడు.

Untrue, un-trûe', *adj.* false అబద్ధమైన. they consider these stories * యీ కథలను అబద్ధమని యెంచుతారు.

Untrustworthy, *adj.* not deserving of confidence నమ్మరాని, అవిశ్వసనీయమైన.

Untruth, un-trûth', *n. s.* falsehood అబద్ధము, అనృతము, కల్ల.

To Untuck, *v. a.* to loosen విప్పుట.

Untuned, *adj.* without pleasing sound చెవులకు యింపులేని.

Unturned, un-turnd', *adj.* not changed తిప్పని, తిరగవేయ్యని. he left no stone * to effect this దీన్ని సాధించడానికి వాడు చేయని ప్రయత్నము లేదు, వాడు పడనిపాటు లేదు.

Untutored, un-tū'tord, *adj.* not instructed శిక్షించబడని, నయపరచబడని. he is an * painter శిక్షలేక చిత్రపని నేర్చుకొన్నవాడు.

To Untwine, un-twīne, **To Untwist,** un-twist', *v. a.* to loosen విప్పుట, మెలివిప్పుట.

Untwined, Untwisted, *adj.* loosened విచ్చిన, మెలి విచ్చిన.

Unused, un-ūsd', *adj.* lying idle వూరికె వుండే. the horses were * for ten days గుర్రాలకు పది దినాలదాకా పనిలేక వుండినది. not accustomed పనుపరచబడని, అలవరచ బడని. they are * to swimming వాండ్లకు యీదడము అలవాటులేదు.

Unusual, un-ū'zhū-al, *adj.* not common అపూర్వమైన. such behaviour is * యిట్లా చేయడము విపరీతము, యిట్లా యెక్కడనైనా కద్దా.

Unutterable, un-ut'tĕr-able, *adj.* not to be spoken అనరాని, చెప్పనలవిగాని, అనిర్వచనీయమైన. the * name of God చెప్పనలవిగాని దేవుని పేరు.

Unvalued, *adj.* not prized; neglected అలక్ష్యము చేయబడ్డ.

Unvanquished, un-vang'qūisht, *adj.* not conquered జయించబడని.

Unvariable, *adj.* perpetual నిత్యమైన, మారని, నిర్వ్యాఘాతమైన. this is an * rule యిది తిరగని నిబంధన.

Unvaried, un-vā'rĕd, *adj.* constant అవిచ్ఛిన్నమైన, నిర్వ్యాఘాతమైన. from his * attention to business వాడు పనిలో శ్రమూతముగా వున్నందున.

Unvarnished, un-vâr'nisht, *adj.* not adorned శృంగారించబడని. he told me an * tale జరిగిన పని శృంగారించకుండా నాతో చెప్పినాడు, అనగా వున్నది వున్నట్టు చెప్పినాడు.

Unvarying, *adj.* not changeable, constant మారని, నిర్వ్యాఘాతమైన. this is the * custom యిది యెప్పుడూ నడిచే మర్యాద.

To Unveil, un-vāl', *v. a.* to display, to show openly అగుపరచుట, బాహాటముగా తెలియచేసుట. when the clouds *ed the moon మబ్బు విచ్చి చంద్రుడు అగుపడే టప్పటికి.

Unveiled, *adj.* displayed, showed openly తెలియ చేయబడ్డ, విశదముగా అగుపరచబడ్డ, స్పష్టమైన, విశదమైన.

Unventilated, *adj* not fanned by the wind గాలి ఆడని, గాలి చొరరాని.

Unversed, un-verst', *adj.* not skilled అసమర్థుడైన. as they are * in trade వాండ్లు వర్తకములో వక్కనులు కారు గనక.

Unvexed, *adj.* not tormented నిరాయాసమైన, తొందరలేని. they who are * with law-suits వ్యాజ్యములంటే పీకులాట లేనివాండ్లు.

Unviolable, *adj.* Sacred ఘనమైన, తప్పరాని. an * oath మహత్తైన ప్రమాణము.

Unviolated, un-vī'ō-lā'-ed, *adj.* not injured, not broken అబాధితమైన, బాధింపబడని, చెరప బడని. their honor is * వాండ్ల గౌరవానికి హానిలేదు. no temple remained * చెరపబడని గుడిలేదు.

Unwalled, un-wâlld', *adj.* not fortified by wall గోడలులేని.

Unwarily, un-wā'ri-ly, *adv.* heedlessly అజాగ్రతగా, పరాకున.

Unwarlike, un-wâr'līke, *adj.* not able to fight యుద్ధానకు అశక్తమయిన.

Unwarned, un-wârnd', *adj.* not informed ఎరుక చేయబడని, ఎచ్చరిక చేయబడని. I was * of this దీన్ని గురించి నాకు యెచ్చరిక చేయలేదు.

Unwarrantable, un-wâr'rant-able, *adj.* not just అన్యాయమైన, అక్రమమైన.

Unwarrantably, *adj.* unjustly అన్యాయముగా, he is * angry వాడు యింతకోపము చేయరాదు.

Unwarranted, un-wŏr'rant-ed, *adj.* not authorised అధికారములేని, ఆదరువులేని, సాధకములేని. his acts are * అతను చేసినది వట్టి అన్యాయము. this interpretation is * యీ అర్థమునకు సాధకము లేదు.

Unwary, un-wā'ry, *adj.* not cautious జాగ్రతలేని.

Unwashed, un-wŏsht', *adj.* not cleansed by water కడగబడని.

Unwasted, un-wāst'ed, *adj.* not lavished away వ్రయమైపోని, తయించని, కరిగిపోని.

Unwasting, *adj.* not growing less తయించని, కరిగిపోని.

Unweakened, *adj.* not enfeebled దుర్బలము కాని. those who are * by disease రోగము చేత దుర్బలులైపోని వాండ్లు. his statements are * by their reply వాండ్ల వుత్తరమువల్ల వీడు చెప్పినది దుర్బలమైపోలేదు.

Unwearied, un-wē'red, *adj.* not fatigued అలియని, అలసటలేని. he paid an * attention to this వాడి మనసంతా వీడిమీదనే వుంచినాడు. he answered them with * patience విసుకులేక సహనముగా వుత్తరము చెప్పినాడు.

Unweariedly, *adv.* without ceasing విసుకులేకుండా, తీవ్రమానముగా, ఏకదీక్షగా. he served them * for ten years పది యేండ్లదాకా విసుకులేకుండా వారివద్ద కొలిచినాడు. he bore her bad temper * for five years అయిదు యేండ్లదాకా మనసు కాకుకొని దానిదుర్గుణమును సహించుకొన్నాడు.

Unwed, *adj.* unmarried పెండ్లాడని. పెండ్లిచేసుకోని

Unweeting, un-wēt'ing, *adj.* ignorant ఎరగని, తెలియని.

Unweighed, un-wād', *adj.* not examined by the balance తూచబడని, విచారించబడని.

Unweighing, *adj.* inconsiderate; thoughtless ఆలోచనలేని.

Unwelcome, un-wel'cum, *adj.* not pleasing అశుభమైన, అప్రియమైన, దుఃఖకరమైన.

Unwell, *adj.* not in good health ఒళ్లుకుదురులేని. he is * వాడు అస్వస్థముగా వున్నాడు.

Unwept, un-wept', *adj.* not lamented ఏడవబడని, చింతించబడని. they died * వాండ్లు చచ్చిన దానికి యెవరూ యేడవలేదు.

Unwhipt, un-hwipt', *adj.* not punished శిక్షించబడని.

Unwholesome, un-hōle'sum, *adj.* not healthy ఆరోగ్యముకాని, రోగకారియైన. this rice is * యీ బియ్యము వొంటికికాదు.

Unwholesomeness, *n. s.* unhealthiness రోగకారిత్వము. from the * of green fruit పచ్చికాయలు వొంటికి గిట్టవు గనక. from the * of this place యిక్కడి నీళ్లు వొంటికి పట్టనందున.

Unwieldily, *adv.* inconveniently, awkwardly, heavily, with difficulty భారముగా, అలవి కాకుండా, వల్లకాకుండా, సంకటముగా. he walked * తన వొళ్ళును తాను మోయలేకుండా నడిచినాడు.

Unwieldiness, *n. s.* heaviness; difficulty of being moved బరువు, అసాధ్యత. from the * of the statue ఆ ప్రతిమ నిండా బరువైనందున. ఆ విగ్రహము యెత్తడమునకు పట్టడమునకు వల్లకానిదిగా వుండినందున. from the * of the commentary ఆ వ్యాఖ్యానము అతిప్రబంధమైనది గనక.

Unwieldy, un-wēld'y, *adj.* difficult to manage, clumsy అసాధ్యమైన, అరవరాని, బరువైన. an * gun నిండా బరువుగా వుండే తుపాకి. యెత్తను పట్టను వల్లగాని తుపాకి. an * sword నుకువుగా తిప్పడానికి వల్లగా వుండని కత్తి.

Unwilling, un-will'ing, *adj.* disinclined ఇష్టములేని, సమ్మతిలేని. I was * to do this దీన్ని చేయడానకు నేను సమ్మతి లేకుండా వుంటిని.

Unwillingly, *adv.* reluctantly అసమ్మతముగా, అయిష్టముగా. he paid the money * ఆ రూకలను అసమ్మతముగా చెల్లించినాడు.

Unwillingness, *n. s.* disinclination అసమ్మతము, వొల్లమి.

To Unwind, un-wind', *v. a.* to loose విప్పుట. she unwound the thread off the ball నూలుచుట్ట విప్పినది.

To Unwind, un-wīnd', *v. n.* to loosen చుట్టవిడుట. when the cord unwound ఆ తాడుచుట్ట విడివచ్చుడు.

Unwise, un-wīze', *adj* foolish తెలివిమాలిన, అవివేకియైన, వెర్రి. it was * in you to tell him this దీన్ని వాడితో చెప్పినది పిచ్చి.

Unwisely, *adv.* foolishly అవివేకముగా, తెలివిలేకుండా, పిచ్చితనముగా.

Unwished, *adj.* undesired కోరని, అనపేక్షితమైన.

Unwitnessed, *adj.* without testimonial సాక్షిలేని. an * bond సాక్షిలేని పత్రము.

Unwitting, *adj.* not knowing ఎరగని, తెలియని.

Unwittingly, un-wit'ting-ly, *adv.* ignorantly తెలియక, ఎరగక.

Unwonted, un-wunt'ed, *adj.* not accustomed, not common వింతైన, విపరీతమైన, అపూర్వమైన, చోద్యమైన.

Unworldliness, *n. s.* freedom from passion వైరాగ్యము, కామక్రోధాదిరాహిత్యము.

Unworshipped, *adj.* not honoured పూజించబడని.

Unworthily, *adv.* not properly, not correctly అయోగ్యముగా. they treated him *, or they acted * to him వాడి విషయములో అయోగ్యముగా నడిచినారు, దుర్మార్గముగా నడిచినారు.

Unworthiness, *n. s.* baseness, meanness అపాత్రత, అయోగ్యత. from the * of his conduct వాని దుర్నడతవల్ల.

Unworthy, un-wur'thy, *adj.* unfit, improper అయోగ్యమైన, అనర్హమైన, తగని. this is * conduct యిది తగనిపని. he is an * wretch వాడు అప్రయోజకుడు. this was * of you యిది నీకు తగదు.

Unwound, *adj.* opened, loosened విచ్చబడ్డ. after the cord was * ఆ దారపుముట్ట విచ్చిన తర్వాత.

Unwounded, *adj.* not hurt గాయము తగలని. they escaped * గాయము తగలకుండా తప్పించుకొన్నారు.

To Unwrap, *v. a.* to open by taking off the covers కప్పినదాన్ని తీసుట. when she unwrapped the child బిడ్డమీద కప్పిన గుడ్డలు తీసేటప్పటికి.

Unwritten, un-rittn', *adj.* not recorded వ్రాయబడని. the * law గ్రంథస్థముకాని విధి, శాస్త్రచోదితముకాని నిబంధన, అనగా లోకసాధారణమైన విధి.

Unwrought, un-rôt', *adj.* not manufactured పని చేయబడని. * silk చక్కపెట్టబడని పట్టుమాలు. * timber చెక్కి చక్కపెట్టబడని మానులు.

Unwrung, un-rung', *adj.* not pinched మెలిపెట్టబడని, క్లేశపెట్టబడని. those who are * with poverty దరిద్రముచేత క్లేశపడనివాండ్లు.

Unyielding, *adj.* tough, stiff బిరుసుగావుండే, వంగని. an * bow వంగనివిల్లు. * pride నిక్కినిల్చితము. an * temper క్రౌర్యము.

Unyieldingly, *adv.* stiffly బిర్రుగా, బిరుసుగా, వంగక, లొంగక.

To Unyoke, un-yōke', *v. a.* to set loose from a yoke కాడిలోనుంచి యెద్దును విప్పుట. to part; to disjoin వియోగము చేసుట.

Unyoked, *adj.* freed from the yoke కాడికి కట్టబడని, విడిచిపెట్టిన.

Unzoned, *adj.* having no girdle నడికట్టులేని.

Up, up, *interj.* లే, లెమ్ము, లెండి. * ! and be going లేచిరండి.

Up, up, *adv.* and *prepo.* పైన, మీద, మీదికి, పైకి, నిండా, తీరా. the porcupine bristled * ముండ్లపంది తన శరీరము యొక్క ముండ్లనంతా ఉబ్బరించుకొన్నది, నిక్కబొడుచుకొన్నది. before the sun was * సూర్యోదయాత్పూర్వము. these plants are quickly * యీ చెట్లు శీఘ్రములో పెరుగుతవి. from his youth * చిన్నినాటనుంచి, బాల్యప్రభృతి. when his blood was * వాడికి కోపము వచ్చినప్పుడు, వాడు రేగినప్పుడు. his credit is * వాడియందు నమ్మకము తప్పినది. he is awake but he is not yet * నిద్రమేలుకొన్నాడు గాని యింకా పడక విడిచి లేవలేదు. he is * పడక విడిచి లేచియున్నాడు. he was * all night వాడు రాత్రి అంతా పండుకోలేదు. the game is * with him వాడి పని తీరినది, వాడు చెడిపోయినాడు. they are always * early వాండ్లు యెప్పుడూ పెందలకాడే లేస్తారు. is your father * ? నీ తండ్రి లేచినాడా, పడక విడిచి యివతలికి వచ్చినాడా. the water was * to the waist మొలమట్టు నీళ్లుగా వుండినది. he is * to any thing పొట్లమారిగా వున్నాడు, కడగండ్లపడ్డవాడుగా వున్నాడు. * to that day ఆ దినము వరకు. * to this time యిదివరకు. he is * stairs మిద్దెమీద వున్నాడు. * with the tent డేరా వేయండి. * with the flag జండా వేయి. * with it దాన్ని పైకి త్రొయ్యి. he came * to the door యింటి వద్దికి వచ్చినాడు, యిల్లు చేరినాడు. come * పైకిరా. to eat * తినివేసుట. he drew * an account వొకలెక్క సిద్ధపరచినాడు. fill the jar * ఆ జాడిని నించు. when he got * వాడు లేచేటప్పటికి. he gave * the business ఆ పనిని మానుకొన్నాడు. he is gone * the country నాటుపురానికి పోయి

వున్నాడు. he is gone * పైకి పోయి వున్నాడు. he went * the hill కొండమీదికి యెక్కినాడు. he went * to them వాండ్ల దగ్గిరికి పోయినాడు. he laid * the corn ధాన్యమును కట్టిపెట్టినాడు, చేర్చి పెట్టినాడు. they made * a story లోకకథను కట్టి విడిచినారు, కల్పించినారు. they made * the quarrel సమాధానపడ్డారు, రాజీఅయినారు. I added some wood to make * a load వొకమోపు కావ డానికి కొన్ని కట్టెలను చేర్చినాను. at last they made * the affair తుదకు రాజీ అయినారు. pack them * వాటిని మూటలుగా కట్టు. to pluck * or pull * పీకివేసుట, పెరుకుట. they plucked * courage and came forward ధైర్యము తెచ్చుకొని బయలుదేరినారు. to shut * మూసివేసుట. he shut * the gate ఆ వాకిలికి అడ్డముగా గోడపెట్టి వేసినాడు. he shut * the shop అంగడి యెత్తి వేసినాడు. the water coming from the river shut * the road ఆ యేట్లో నీళ్ళు వచ్చినందున ఆ దారి మూత పడిపోయినది. to sum * వెరశికట్టుట. speak * బిగ్గరగా మాట్లాడు. to tear * చించివేసుట, పీకివేసుట. she threw * అది వమనము చేసినది, అది వాంతి చేసినది. he threw the ball * or tossed it * ఆ చెండు యెగర వేసినాడు. he tied * the cow ఆవును కట్టినాడు. he vomited * కక్కినాడు, వమనము చేసినాడు. he was walking * and down ఇటుఅటు తిరుగుతూ వుండినాడు. the garden is all * and down ఆ తోట అంతా మిట్టలు పల్లాలుగా వున్నది. his writing is all * and down వాడు కొక్కిరి బిక్కిరిగా వ్రాస్తాడు. the ups and downs of life హానివృద్ధులు, మంచిచెడు, కీడుమేలు.

Upas, *n. s.* విషవృక్షము, చావుచెట్టు, యీ చెట్టును తాకే వాండ్లు చస్తారు.

To Upbear, *v. a.* to lift పైకియెత్తుట, మోసుట.

To Upbraid, up-brād′, *v. a.* to reproach, to chide దూషించుట, గద్దించుట, కసురుకొనుట.

Upcast, *adj.* thrown upwards పైకియెత్తబడ్డ. they viewed him with * eyes కండ్లు పైకెత్తి చూచినారు.

Upcountry, *n. s.* నాటుపురము.

Upheld, up-held′, *past p.* sustained; supported పైకియెత్తబడ్డ, ఆదుకోబడ్డ.

Uphill, up′hil, *adj.* difficult కొండరైన, సంకటమైన, అసాధ్యమైన. it is very * work అది నిండా కష్టమైనపని, అసాధ్యమైనపని.

To Uphold, up-hōld′, *v. a.* to elevate, to support పైకియెత్తుట, ఆదుకొనుట, సంరక్షించుట.

Upholder, up-hōld′ĕr, *n. s.* a supporter రక్షించేవాడు, ఆదుకొనేవాడు.

Upholsterer, up-hōl′stĕr-ĕr, *n. s.* one who furnishes houses with beds, curtains, and the like యింటికి కావలసిన మంచములు తెరలు కుర్చీలు మొదలైన సొయ్యి సామానులు జాగ్రతచేసేవాడు.

Upholstery, *n. s.* furniture కుర్చీలు బల్లలు మొదలైన యింటికి కావలసిన సామానులు.

Uplands, *n. s.* hill countries కొండలమీద వుండే దేశములు

To Uplift, up-lift′, *v. a.* to lift పైకియెత్తుట.

Upon, up-on′, *prep.* మీద. See On.

Upper, up′pĕr, *adj.* మీది, పై. the * arm రెట్ట, సందిలి. the * classes ఘనులు, పెద్దలు. at the * end of the hall ఆ కూటాములో పైకట్టు. * garment ఉత్తరీయము. they got the * hand of him వాణ్ని సాధించినారు. * room మైమిద్దె. the wine got into his * story మైకము తలకెక్కినది.

Uppermost, up′pĕr-mōst, *adj.* and *adv.* మీదిది, ముఖ్యమైనది. they have got * పైనయెక్కినారు, అనగా గెలిచినారు. this was * in his mind వాడి మనసులో యిది ముఖ్యముగా వుండినది. how to take care of his family was * in his thoughts వాడికి సంసారాన్ని గురించిన చింతే చింతగా వుండినది. in his mind revenge was the * feeling వాడి మనసులో చలము తీర్చడమే ముఖ్యముగా వుండినది. he made no choice: he took which ever came * యిది అది యని విచారించక చేతికి చిక్కినదాన్ని యెత్తుకొన్నాడు. we struggled together and when we fell he was * మేమిద్దరము గంట్లాడి కిందపడే టప్పటికి వాడు పై వాడుగా వుండినాడు.

Uppish, up′pish, *adj.* insolent, arrogant గర్వముగల, పొగరుగల.

Uppishness, *n. s.* insolence, arrogance గర్వము, పొగరుబోతుతనము.

To Upraise, up-rāze′, *v. a.* to lift పైకియెత్తుట.

To Uprear, *v. a.* to raise పైకియెత్తుట.

Upright, up′rīt, *adj.* and *adv.* erect; perpendi-

cular నిలువుగావుండే, నిక్కి కొడుకుకొని వుండే. సరిగ్గా వుండే. the * lines on the forehead నిలువు బొట్టు. written on an * stone నిలువు రాతిమీద వ్రాయబడ్డ. honest, just న్యాయమైన, నీతియైన. an * man సత్య సంధుడు, ప్రామాణికుడు. the soldiers stood bolt * సిపాయీలు నిక్కి బొడుచుకొని నిలుచుండిరి. he held the sword * ఆ కత్తిని నిలవబట్టినాడు. he stood * యిటు అటు వంగక నిక్కి బొడుచుకొని వుండినాడు. he fixed the pole * ఆ స్తంభమును నిలవపాతినాడు.

Uprightly, *adv.* justly, honestly, equitably న్యాయముగా, నీతిగా, సరిగా.

Uprightness, *n. s.* honesty న్యాయము, నీతి.

To Uprise, up-rīse', *v. n.* to rise from bed or from a seat లేచుట. at last uprose the sun తుదకు సూర్యుడు వుదయించెను.

Uprising, *n. s.* rising ఉదయము. from the * of the sun సూర్యోదయము నుంచి.

Uproar, up'rór, *n. s.* noise, trouble, bustle and clamour కూతలు, సందడి, కలహము, జగడము, రచ్చ, ఆర్భాటము. he made an * రచ్చచేసినాడు. what is the good of your making such an * about this? యీ పిచ్చి తాండవమువల్ల యేమి ప్రయోజనము. the whole town was in an * about this యిందున గురించి వూరంతా అల్లరిగా వుండినది, గలగులుగా వుండినది. an * of feelings మనసులోని కలవరము, తత్తరపాటు.

Uproarious, *adj.* making a great noise and tumult రచ్చపెట్టే, బొబ్బలుపెట్టే. an * child పోరుపెట్టే బిడ్డ.

Uproariously, *adv.* with great noise and tumult రచ్చగా, బొబ్బలుగా, కూతలుగా, అల్లరిగా.

To Uproot, *v. a.* to tear up by the roots పెళ్ళగించుట, పెరుగుట.

Uprooted, *adj.* torn up by the roots కుంకుడు వేళ్ళతో పెరకబడ్డ, నిర్మూలము చేయబడ్డ.

To Uprouse, *v. a.* to awake లేపుట, నిద్రలేపుట.

Uprousing, *n. s.* alarm, start fright భయము, దిగులు.

To Upset, *v.a.* to overthrow తల్లకిందులుగా తోసుట, బోర్లతోసుట, బోర్లించుట, పొర్లించుట.

Upset, *adj.* overthrown బోర్లతోయబడ్డ.

Upset, *n. s.* an overthrow తల్లకిందులు కావడము. the * price సొమ్ముకర్త మొదట చెప్పిన వెల. the * price of the house was ten thousand rupees; but it sold for eight thousand యింటివాడు మొదట చెప్పినది పదివేలు తుదకు అది అమ్ముడు బోయినది యెనిమిది వేలకు.

Upsetting, *n. s.* ruin, destruction నాశనము.

Upshot, up'shot, *n. s* conclusion; end పర్యవసానము, తీర్పు. what was the * of the bussiness? తుదకు ఆ పని యేమిగా తేలినది. తీర్పుయేమి, ఆపని యేమి తీర్పు. in the * తుదకు.

Upside-down, *adv.* తల్లకిందులుగా, బోర్లగా.

Upsides with, *adv.* equal సరిసమానముగా, యీడుజోడుగా. to be upsides with them, he paid the money వాండ్లను జయించవలెనని యీ రూకలు చెల్లించినాడు. I was upsides with him in this యిందులో వాడిపని చెరిపినాను.

Upstairs, *adj.* and *adv.* మిద్దెమీద వుండే. he is * మిద్దెమీద వున్నాడు. he went * మిద్దెమీదికి పోయినాడు. an upstair house మిద్దెయిల్లు, పైమిద్దెగల యిల్లు. the downstairs are plain but the upstair rooms are much ornamented కింద వుండే గదులు శృంగారించి వుండలేదు, మిద్దెమీది గదులు శృంగారించి వున్నవి.

Upstart, up'stärt, *n. s.* a proud fool నడిమంత్రపు కలిమిచేత తుళ్ళపడేవాడు, చిన్న కుప్పనే తాళ్ళుగా వుండేవాడు, చెడి బ్రతికినవాడు, వున్నట్టుగా వుండి ఘనత కెక్కినవాడు.

Upward, up'wärd, **Upwards,** *adv.* పైకి, మీదికి, పైన. from youth upwards చిన్ననాటనుంచి, బాల్యాదారభ్య. from a penny *s రూక దగ్గిర నుంచి. they were sold for ten rupees and upwards కొన్ని పదిరూపాయలకు కొన్ని పదిరూపాయలకుపైగా అమ్ముబడ్డవి. upwards of one hundred నూటికి మీద. upwards of twenty years యిరువై యేండ్లకు పైన. upwards of a month నెలకు మించి.

Urbane, *adj.* gentle, civil, polite సాధువైన, నాగరీకముగల, సన్మర్యాదగల, సరసుడైన. his language was very * వాడు నిండా మర్యాదగా మాట్లాడినాడు, పెద్దమనిషిగా మాట్లాడినాడు.

Urbanity, ur-ban'i-ty, *n. s.* facetiousness సరసత, మర్యాద, నాగరీకము.

Urchin, ur'chin, *n. s.* a name given to the hed-

gehog ముండ్ల పంది. a name of slight anger, of a child దుష్ట పెధవ, తుంట ముండ.

Ureter, *n. s.* a tube conveying the urine from the kidney to the bladder మూత్రనరము.

Urethra, ū-rē'thra, *n. s.* the cannal by which the urine is conducted from the bladder and discharged మూత్రద్వారము. a disease of the * మూత్రద్వారమందు కలిగిన మేహవ్యాధి.

To Urge, urġe, *v. a.* to incite, to provoke, to press ప్రేరేపణ చేసుట, బుద్ధిపుట్టించుట. I *ed him to pay the debt అప్పు చెల్లించమని వాడికి బుద్ధి చెప్పినాను. fear *d him to go back but hunger *d him to go on భయమువల్ల మళ్ళు కోవలెనని తోచినదిగాని ఆకలి అనేది వాణ్ని పొమ్మన్నది. this *d me to tell him the truth యిందువల్ల వాడితో నిజము చెప్పవలసి వచ్చినది. necessity *d him to sell the property అగత్యమువల్ల సొమ్మును అమ్ముకోవలసి వచ్చినది. he *d his way forwards అవతల సాగిపోయినాడు.

Urged, *adj.* forced, constrained ప్రేరేపించబడ్డ. * by necessity he sold the property అగత్యము వచ్చి సొమ్మును అమ్ముకొన్నాడు.

Urgency, urġency, *n. s.* pressure or difficulty అగత్యము, అవసరము. through the * of circumstances నిండా సంకటము వచ్చినందున. from the * of the weather గాలి కసురుగా వుండినందున. through the * of their petitions వాండ్లు నిండా అఘోరించి చెప్పినందున,

Urgent, urġ'ent, *adj.* earnest అగత్యమైన, అవసరమైన. he made an * request that they would go వాండ్లు పోవలెనని నిండా బతిమాలుకొన్నాడు.

Urgently, *adv.* అగత్యముగా, అవసరముగా. he wrote very * about this దీన్ని గురించి నిండా అక్కరగా వ్రాసుకొన్నాడు.

Urging, *adj.* forcing, provoking ప్రేరేపణ చేసే, బుద్ధి పుట్టించే. by the force of * want, he sold the goods అతి దరిద్రము వచ్చి సొత్తులను అమ్ముకొన్నాడు.

Urim and thummim, *n. s.* శమంతకమణి చింతామణి వీటివంటి వొక విశేషమైన ఆభరణము, పూర్వము దీన్ని పెట్టుకొని వుండిన వొక గురువు దీని మాహాత్మ్యముచేత భవిష్యద్వక్తగా వుండినాడట.

Urinal, ū'ri-nal, *n. s.* a bottle in which urine is kept for inspection పరిశీ చూడడమునకై వుచ్చ పోసి పెట్టే బుడ్డి. but in modern days a place for pissing ఉచ్చపోసే చోటు, మరుగుపెరడు.

Urinary, *adj.* pertaining to urine మూత్ర సంబంధమైన. the * vessels మూత్రనరములు.

Urine, ū'rine, *n. s.* మూత్రము, ఉచ్చ. stoppage of * నీరుకట్టు. heat of * నీరు చురుకు.

To Urine, ū'rine, *v. n.* లఘుశంక చేసుట, ఉచ్చ పోసుట. he went to * జలబాధకు పోయినాడు.

Urn, urn, *n. s.* a kind of vase used as an ornament కలశము. a vessel for water కుంభము. a vessel in which ashes of the dead were formerly kept అస్థిపాత్ర. a tea * తేయాకులో పోయడము నకై వేణ్నీళ్ళు వుంచేపాత్ర.

Uropygium, *n. s.* or parson's nose అపానము.

Us, us, *objective case of* We మమ్మును, మనమును. మమ్ముల, మమ్ములను.

Usage, ū'sāġe, *n. s.* custom; practice వాడిక, మర్యాద, ఆచారము, సంప్రదాయము. gentle * or good * మన్నన, దయ. rough * దౌర్జన్యము. ill * అన్యాయము.

Usance, ū'sance, *n. s.* custom, practice, way ఆచారము, ఆచారపద్ధతి, క్రమము, వాడిక.

Use, ūse, *n.s.* the act of employing వినియోగపరచడము, ఉపయోగపరచడము. he bought this for his own * తనకు వుపయోగము కాగలందులకై దీన్ని కొనుక్కొన్నాడు, తన స్వంతానికి దీన్ని కొనుక్కొన్నాడు. advantage, utility ప్రయోజనము, కార్యము. క్రియ, ఫలము. what * will you make of it? దీన్ని దేనికి వుపయోగముచేస్తావు. దీన్ని యేమనికి పెట్టుకొంటావు. it will be of * to do this దీన్ని చేస్తే సఫలమవును. it will be of no * ప్రయోజనము లేదు, ఫలము లేదు, సార్థకము లేదు. what is the * of doing so? అట్లా చేస్తే యేమి ప్రయోజనము. what is the * of this instrument? యీ ఆయుధము యే పనికి వుపయోగమవుతున్నది. I do not understand this * of the word యీ మాటకు యిట్లా ప్రయోగము నే నెరగను. you will always find that a thing turned to a dozen uses is of no * వది పనులకు అయ్యేటిది వొకందుకూ పనికి రాదు. this word is not in * యీ శబ్దమునకు ప్రయోగము లేదు. to make * of వినియోగపరచుట, వాడుట. he

makes no * of the house ఆ యింటిని పూరికె పెట్టివున్నాడు.

To Use, Üse, *v. a.* to employ, to frequent, to treat వాడుట, ఉపయోగించుట, వినియోగ పరచుట, ప్రయోగించుట, సెలవుచేసుట. he *d his hand as a spade వాడిచేతినే పారగా పెట్టుకొన్నాడు. I do not * that room ఆ గదిని నేను వాడుకోవడము లేదు, ఆ యిల్లు విడిగా వున్నది. he *ed this word in that sense యీ పదమును ఆ అర్థములో ప్రయోగించినాడు. he *d the stone as a pilow ఆ రాయిని తలగడగా పెట్టుకొన్నాడు. he *d me as a son నన్ను నాకొడుకుగా విచారించినాడు. he *d up the paper ఆ కాకితాలను కాజేసినాడు.

To Use, Üse, *v. n.* to be accustomed అలవాటు పడుట. he *s to come to my house నా యింటికి వస్తూవున్నాడు. he *d to say so వాడు అప్పుడప్పుడు యిట్లా చెప్పుతూ వచ్చినాడు. he *d to go there వాడు అక్కడికి పోతూ వచ్చినాడు.

Used, *adj.* employed, occupied, treated వాడబడ్డ. వినియోగ పరచబడ్డ. ప్రయోగించ బడ్డ. సెలవు చేయబడ్డ. the babe became * to him ఆ బిడ్డ వాడి దగ్గిర మరిగిపోయినది. a drug * in dying చాయకు అక్కరకు వచ్చే వొక దినుసు. this is * as a spade యిది పారగా వుపయోగించ బడ్డది. he is * to that work ఆ పనిలో పనుబడి వున్నాడు. I am not * to such language అటువంటి మాటలను నేను వినేవాణ్ని కాను. it is * up అది అయిపోయినది, కాజేయబడ్డది. he thought himself ill * తాను అన్యాయమును పొందినట్టు అనుకొన్నాడు the paper you gave me is *up తమరు యిచ్చిన కాకితాలు అయిపోయినవి.

Useful, Üse'fŭl, *adj.* serviceable, profitable ఉపయోగమైన, పనికివచ్చే. ప్రయోజనకరమైన. an * man పనికి వచ్చే మనిషి.

Usefully, *adv.* serviceably సఫలముగా. సప్రయోజకముగా. the money is * employed in trade ఆ రూకలను వర్తకములో పెట్టడము సఫలము.

Usefulness, *n. s.* ప్రయోజనము, ఫలము. from the * of this rule యీ సూత్రము సఫలమైనది గనక. from the * of this book యిది వుపయోగమైన పుస్తకము గనక.

Useless, Üse'less, *adj.* unserviceable పనికిరాని, నిష్ఫలమైన, నిష్ప్రయోజకమైన, నిరర్థకమైన, కొరగాని. the carriage is * ఆ బండి పనికిరాకవున్నది. this man is quite * వీడు నిష్ప్రయోజకుడు. యెందుకూ కొరగానివాడు. it is quite * to tell this యిది వాండ్లతో చెప్పడము నిష్ప్రయోజనము.

Uselessly, *adj.* without profit or advantage వృథాగా, వ్యర్థముగా, నిరర్థకముగా, పనికిమాలి. he passed his time * వృథాగా కాలమును పోగొట్టినాడు.

Usher, ush'ĕr, *n. s.* An officer of a court: who introduces strangers ద్వారపాలకుడు, దర్శనము చేయించేవాడు. an underteacher రెండవ వుపాధ్యాయులు.

To Usher in, *v. a.* to introduce, to bring in ప్రవేశపెట్టుట, దర్శనము చేయించుట. this road *ed us into a garden యీ దోవ మమ్మున వొక తోటలోకి తీసుకొనిపోయి విడిచినది. this wind *ed in rain వానను యీ గాలి తెచ్చినది. he *ed me into the governor's presence గౌనరు యెదటికి నన్ను తీసుకొనిపోయి విడిచినాడు. the morning was *ed in with rain ఉదయ కాలము వానను కూడ పిలుచుకొని వచ్చినది, తెల్లవారగానే వాన వచ్చినది.

Usual, Ü'zhŭ-al, *adj.* customary; common; frequent వాడుకైన, సహజమైన. the meaning రూఢిగా వుండే అర్థము, సంప్రదాయార్థము. the * or daily sacrifice నిత్యహోమము. at the * rate యెప్పుడూ యిచ్చిన వరుసన. less than * యెప్పటిదానికంటె తక్కువగా. the * time యెప్పటి వేళ. more than * యెప్పటిదానికంటె అధికముగా. it is * to walk there అక్కడ నడవడము కలదు. as * యెప్పటివలెనే, యథాప్రకారముగా. he lamented it as * when it was too late మించిపోయిన తరువాత అందుకు వ్యసనపడ్డాడు, ఇది వాడికి సహజమే. he paid the money and as * he took a receipt వాడుక ప్రకారము రూకలు యిచ్చి రసీదు తీసుకొన్నాడు.

Usually, Ü'zhŭ-al-ly, *adv.* customarily, commonly వాడుకగా, సాధారణముగా. we * say so మేము వాడుకగా అట్లా అంటాము, మేము అట్లా చెప్పడము కలదు.

Usufruct, *n. s* the temporary use ; enjoyment of the profits, without power to alienate భోగ్యము,

అనగా దాయాదులకు అధికారము లేకుండా వచ్చే ఫలమును అనుభవించడము.

Usufructuary, *n. s.* one that has the use and temporary profiit అనుభోగి, భోగ్యానికి పెట్టుకొని వుండే వాడు, దాయాదులకు అధికారము లేకుండా వచ్చేఫలాన్ని అనుభవిస్తూ వుండేవాడు.

Usurer, ū'zhŭ-rĕr, *n. s.* one that takes exorbitant interest అధికవడ్డి తీసేవాడు, అన్యాయవడ్డి తీసేవాడు. he is an * వాడు అన్యాయవడ్డి తీసేవాడు.

Usurious, ū-zū ri-us, *adj.* taking exorbitant interest అధికవడ్డి తీసే, అన్యాయవడ్డి తీసే. an * man అన్యాయవడ్డి తీసేవాడు.

To Usurp, ū-zurp', *v. a.* to hold without right ఆక్రమించుకొనుట, అపహరించుట, అన్యాయముగా గుంజుకొనుట. he *ed the kingdom ఆ రాజ్యమును అన్యాయముగా ఆక్రమించుకొన్నాడు.

Usurpation, ū-zur-pā'shon, *n. s.* illegal seizure or possession ఆక్రమించుకోవడము, అపహరించడము, అన్యాయముగా గుంజుకోవడము.

Usurpen, *adj.* seized by violence ఆక్రమించుకోబడ్డ, అపహరించబడ్డ, అన్యాయముగా గుంజుకోబడ్డ.

Usurper, ū-zurpĕr, *n. s.* one who seizes the property of another without right, ఆక్రమించుకొన్న వాడు, అపహరించిన వాడు, అన్యాయముగా గుంజుకొన్న వాడు.

Usury, ū'zhŭ-ry, *n. s.* illegal interest అన్యాయవడ్డి, అధికవడ్డి.

Utensil, ū'ten-sil, *n. s.* an instrument, a tool ఆయుధము, కొరముట్టు, సామగ్రి, తట్టుముట్టు, పనిముట్టు. kitchen *s వంటయింటి సామానులు, పాత్రసామగ్రి, కుండా చట్టి మొదలైనవి. a chamber * మూత్రపాత్ర.

Uterine, ū'ter-ine, *adj.* born of the same mother ఏకగర్భజనితమైన, ఒకతల్లి కడుపులో పుట్టిన. they were * brothers వాండ్లు ఒకతల్లి బిడ్డలు, సయాంతోడబుట్టిన వాండ్లు.

Uterus, ū'te-rus, *n. s.* the womb గర్భము, కడుపు, ఉత్పత్తి స్థానము.

Utilitarian, *n. s.* one who holds that the greatest happiness of the greatest number is the proper foundation of morals విశేషమైన సౌఖ్యములు ప్రజలలో యావన్మందికి కలగడమే ముఖ్యమనే వాడు.

Utility, ū-til'i-ty, *n. s.* usefulness; profit ఉపయోగము, లాభము, ఫలము. it is of no * అది నిష్ఫలము, నిరర్థకము, అందువల్ల సార్థకము లేదు.

Uti possidetis, *n. s.* in *politics*, the basis or principle of a treaty which leaves belligerents mutually in possession of what they have acquired by their arms during the war యథానుభవము, ఎవడిచేత చిక్కినది వాడిది.

Utmost, ut'mōst, *adj.* furthest అత్యంత, సర్వాతిశాయియైన, కడపటి. the * he can claim వాడు కోరవలసినదంతా, వాడు కోరవలసినదెల్లా. with the * humility అత్యంత వినయపూర్వకముగా. to the * అతిశయముగా. he reviled them to the * in his power వాండ్లను శక్తివంచన లేకుండా తిట్టినాడు.

Utopia, *n. s* పరమసుఖదాయియైన వొకలోకమునకు పేరు, ద్వారకవలె లోకములో లేని వొక పట్టణము.

Utopian, ū-tō'pi-an, *adj.* ideal; fanciful వింతైన, విచిత్రమైన, లేనిపోని.

Utter, ut'tĕr, *adj.* extreme, entire వట్టి, శుద్ధ, కేవల, అతి. * darkness కటిక చీకటి. this is * injustice ఇది నిండా అన్యాయము, వట్టి అన్యాయము.

To Utter, ut'tĕr, *v. a.* to speak చెప్పుట, పలుకుట, ఉచ్చరించుట, వచించుట. to * cries బొబ్బలు పెట్టుట. to * bad money తప్పు నాణెమును మార్చుట.

Utterance, ut'tĕr-ance, *n. s.* pronunciation, expression ఉచ్చారణ. he gave * to his thought వాడి భావమును చెప్పినాడు. to give * to such sentiments was wrong ఆ అభిప్రాయమును బైట చెప్పడము తప్పు

Uttered, *adj.* spoken; pronounced; published చెప్పబడ్డ, ఉచ్చరించబడ్డ, ప్రచురము చేయబడ్డ.

Utterer, *n. s.* one who pronounces చెప్పేవాడు. an * of bad money తప్పు నాణ్యమును మార్చే వాడు.

Utterly, ut'tĕr-ly, *adv.* perfectly, completely శుద్ధముగా, బొత్తిగా, తోదారము. * helpless నిరుపేదైన. * spoilt బొత్తిగా చెడిపోయిన. a word * unknown యెంతమాత్రము తెలియనిమాట.

Uttermost, ut'tĕr-mōst, *adj.* furthest, most remote అతి, దూరతమమైన, సీమాస్థితమైన. in the * parts of the earth పృథ్వ్యంతములయందు, దిగంతముల యందు.

Uttermost, ut'tĕr-mōst, *n. s.* excess అతిశయము. to the * అతిశయముగా. the * we can do is to pay half the money మేము సగము చెల్లిస్తే అతిశయము.

Uvula, u'vū-la, *n. s.* what hangs over the tongue కొండనాలుక, చిరునాలుక, ఉపజిహ్వ.

Uxorious, ugz-ō'ri-us, *adj.* submissively fond of a wife. An * man స్త్రీవశ్యుడు, స్త్రీలోలుడు, భార్య యెట్లా అడిస్తే అట్లా ఆడేవాడు. the * king పెండ్లాము చేతిలో బద్ధరాజు.

V. The Telugus are ill able to perceive the difference between V and W. Usually they say whale for veil and vite for white. Yet in their own language the letter వ has in various places the two separate sounds, though V is most usual.

Vacancy, vā'can-ĕy, *n. s.* empty space, a chasm శూన్యము, శూన్యముగా వుండే స్థలము, ఉత్తచోటు, ఖాలీగా వుండే చోటు. he was gazing on * ఆకాశమును చూస్తూ వుండినాడు. he shows great * of mind పిచ్చివాడివలె వున్నాడు. an office not occupied, not filled up ఖాలీగా వుండే వుద్యోగము. there is at present a * in the king's household రాజసంస్థానములో నౌకరవని ఖాలీగా వున్నది.

Vacant, vā'cant, *adj.* empty, free, not occupied శూన్యముగా వుండే, ఖాలీగా వుండే, వట్టి, ఉత్త. at present the house is * ఇప్పుడు ఆ యిల్లు ఖాలీగా వున్నది. is there any place * for me? నాకు చోటు యెక్కడైనా ఖాలీగా వున్నదా. that appointment is now * ఆ వుద్యోగానికి యిప్పుడు యెవరు లేరు. in a * hour ఉత్తప్పుడు, సావకాశమైనప్పుడు. the throne remained * for one year సంవత్సరముదాకా సింహాసనము పూరితే వుండెను. రాజు లేక వుండెను. these acts show a * mind యీ పనులవల్ల వాడు ఒడుకైనట్టు తెలుస్తున్నది. a * face బేలముఖము.

To Vacate, vā'cāte, *v. a.* to quit possession విడిచిపెట్టుట, శూన్యముచేసుట, ఖాలీచేసుట. he *d the house ఆ యిల్లు విడిచి లేచి పోయినాడు. he *d the throne సింహాసనమును విడిచిపెట్టినాడు, రాజ్యభారమును మానుకొన్నాడు.

Vacation, va-cā'shon, *n. s.* intermission of business of study విడుపు, సెలవు. intermission of judicial proceedings కోర్టు మూశివుండే కాలము. after the winter * వర్షాకాలపు సెలవు దినాలు అయిన తర్వాత.

To Vaccinate, *v. a.* to inoculate with vaccine matter అమ్మవారు పోయకుండా వుండడమునకు పాలుతెచ్చి పొడిపించుట. after the child was *d ఆ బిడ్డకు అమ్మవారు పోయకుండా వుండడమునకు పాలుతెచ్చి పొడిపించిన తర్వాత.

Vaccination, vac-ĕi-nā'shon, *n. s.* the act of inoculating with the cow-pox అమ్మవారు పోయకుండా వుండడమునకై పాలుతెచ్చి పొడిపించడము.

Vaccine, vac'ĕīne, *adj.* derived from cows ఆవు నుంచి పుట్టిన, గవ్యమైన. the * disease or cow-pox స్ఫోటకము. * matter అమ్మవారు రాకుండా వుండడమునకు తెచ్చి పొడిచేపాలు, రసిక.

To Vacillate, *v. n.* to waver, to change backwards and forwards ఊగుట, ఆడుట, కదులుట, డోలాయమానపడుట. he *d for two days రెండు దినాలు డోలాయమానముగా వుండినాడు, యెటూ తోచక వుండినాడు.

Vacillating, *adj.* wavering; fluctuating ఊగులాడే, డోలాయమానముగా వుండే, అస్థిరమైన. a * friend నమ్మరాని స్నేహితుడు. he is in * health వాడి వొళ్ళు దినానికి వొక విధముగా వున్నది.

Vacillation, *n. s.* wavering, fluctuation of mind, unsteadiness అస్థిరము, చాంచల్యము, డోలాయమానము. disgrace and ruin will follow * of conduct నడత స్థిరములేని వాడికి అవమానమున్ను నాశనమున్ను వచ్చును.

Vacuity, va-cū'i-ty, *n. s.* emptiness, void శూన్యము, పాడు, బయలు, శూన్యస్థానము, సందు, బిలము.

Vacuum, vac'ū-um, *n. s.* space unoccupied ఆకాశము, బయలు, శూన్యము. this causes a * ఇందువల్ల నడమ సందు కలిగినది, ఖాళీ కలిగినది.

Vade-mecum, vā-dē-mē'cum, *n. s.* ఎవేళా దగ్గర వుంచుకొతగ్గ చిన్న గ్రంథము. the Amaram is the

bramin's * బ్రాహ్మణులు అమరము నిత్యము దగ్గిర వుంచుకొనే గ్రంథముగా వున్నది. Johnson's Dictionary is the * of many English men జాను నమయొక్క నిఘంటు యింగ్లిషు వారు చాలామంది యేవేళా దగ్గిర వుంచుకొనే గ్రంథముగా వున్నది. the poet's * అలంకార శాస్త్ర సంకేతము.

Vagabond, vag'a-bond, *adj.* wandering దేశమ్మ కాకిగా తిరిగే, అకతాయియైన, పోకిరియైన.

Vagabond, vag'a-bond, *n. s.* a vagrant, a stroller పోకిరి, ధూర్తుడు, దేశదిమ్మరిగా వుండేవాడు, అకతాయి.

Vagary, va-gā'ry, *n. s.* a wild freak; a whim చిత్తభ్రమ, చపలచిత్తము, పోకిరిపని. to cut vagaries పోకిరితనాలు చేసుట.

Vagina, *n. s.* the sheath, the cover కత్తిఒర, వాడుకగా భగము.

Vagrancy, *n. s* a state of wandering without a settled home దేశమ్మ కాకిగా తిరగడము, పోకిరిగా తిరగడము. they made a law against * దేశమ్మ కాకిగా తిరిగేవాండ్లను శిక్షించవలసినదని చట్టము చేసినారు.

Vagrant, vā'grant, *n. s.* an idle wanderer, a vagabond దేశమ్మ కాకిగా తిరిగేవాడు, పోకిరి.

Vague, vāg, *adj.* unsettled, indefinite అనిశ్చయమైన, అస్పష్టమైన, అనిదిష్టమైన, నిలకడలేని, అస్థిరమైన he used these words in a * sense యీ శబ్దములను యెటుబడితే అట్లా అర్థమయ్యేటట్టుగా ప్రయోగించినాడు.

Vail, vāl, *n. s.* See Veil.

To Vail, vāl, *v. a.* See To Veil.

Vain, vān, *adj.* fruitless; ineffectual వ్యర్థమైన, నిష్ఫలమైన. all his efforts were * వాడు పడిన పాటంతా వ్యర్థమైపోయినది. in this * world యీ మాయా ప్రపంచములో. it is * to deny that he went there వాడు అక్కడికిపోలేదని అనడము వ్యర్థము. he spoke in * వృథాగా మాట్లాడినాడు. they took God's name in * తప్పసత్యము చేసినారు. proud గర్విష్ఠియైన, అహంకారియైన, పొగరుబోతైన, తలకొవ్విన.

Vainglorious, vān-glō'ri-us, *adj.* proud, boastful, elated to excess గర్విష్ఠియైన.

Vainly, vān'ly, *adv.* without effect నిష్ఫలముగా, వృథాగా, proudly అహంకరించి, గర్వించి.

Valance, val'ance, *n. s.* a piece of drapery hanging round the tester of a bed జాలరు.

Vale, vāle, *n. s.* a valley పల్లము, రెండు కొండల నడుమ వుండే పల్లము. they went over hill and * మిట్టలు పల్లాలు దాటిపోయినారు, కొండలు గుహాంతరములు దాటిపోయినారు. while he was in the gloomy * of affliction వాడు నిండా వ్యాకులమనే అంధకార బంధురమైన లోయలో పడియుండగా. in this * of tears యీ నరక కూపములో, అనగా ఇహమందు. he is now in the * of years నిండా యేండ్లు చెల్లి దీనదశను పొందియున్నాడు. he was now declining into the * of years వృద్ధాప్యముచేత దీనదశను పొందుతూ వుండినాడు.

Valediction, val-ē-dic'shon, *n. s.* a bidding farewell పోయివస్తానని దండము పెట్టడము.

Valedictory, *adj.* regarding a farewell పోయివస్తానని దండము పెట్టడమును గురించిన. he wrote them a * letter పోయివస్తానని వాండ్లకు వందనముగా వొక జాబు వ్రాసినాడు.

Valence, *n. s.* See Valance.

Valentine, val'en-tīne, *n. s.* name of a certain Saint వొక ఋషి పేరు. a letter containing professions of love or affection, sent by one young person to another, on *'s day, which is the fourteenth day of February ఫిబ్రవరి నెల పధ్నాలుగో తేదియందు వొక చిన్నదిగాని చిన్నవాడు గాని తనకు పెండ్లాడవలెననే ఆశ వుండే వారి పేరిటికి తన వ్యామోహమును తెలియచేసే కొన్ని పద్యములు వ్రాసి తన చేవ్రాలు చేయక. your valentine అని చేవ్రాలుచేసి తపాలు ద్వారా పంపించేజాబు. she sent me a * నేను తన్ను పెండ్లాడవలెననే భావము అగుపడేటట్టుగా నాకు వొక జాబు వ్రాసినది.

Valerian, va-lē'ri-an, *n. s.* a medicinal plant జటామాంసి.

Valet, val'et, *n. s.* a servant సేవకుడు, పరిచారకుడు, భృత్యుడు.

Valetudinarian, val-ē-tū-di-nā'ri-an, *n. s.* a weak, sickly person అశక్తుడు, తీపురోగిగా వుండే వాడు. he has been a * of two years రెండేండ్లదాకా నవుస్తూ వుండినాడు.

Valiant, val'yant, *adj.* bold, brave, courageous

సాహసముగల, శూరుడైన, నిర్భయుడైన, విక్రమశాలియైన. pot-valiant మత్తు తాగడముచేతవచ్చిన సాహసముగల. he was merely pot-* వాడికి యిది మత్తుతాగడముచేత వచ్చిన సాహసము.

Valiantly, val'yant-ly, *adv.* bravely, boldly సాహసముగా, శౌర్యముగా, ధైర్యముగా.

Valid, val'id, *adj.* firm, good in law, sound దృఢమైన. ప్రామాణికమైన, బలవత్తైన, ప్రబలమైన. he has no very * pretensions to the name of a pandit వాడు పండితుడనే పేరుకు వీడు నిండా దృఢమైన అధికారమును కలిగి వుండలేదు. a * objection మంచి ఆక్షేపణ.

Validity, va-lid'i-ty, *n. s.* strength, force బలము, గట్టి. దార్ఢ్యము. స్థిరము. he questioned the * of the bond యీ పత్రములో బలము లేదన్నాడు.

Valley, val'lé, *n. s.* a low ground between two hills పల్లము, కొండలసందు.

Valorous, val'or-us, *adj.* brave, courageous శౌర్యముగల, పరాక్రమముగల.

Valorously, *adv.* bravely శౌర్యముగా, పరాక్రమముగా.

Valour, val'ur, *n. s.* bravery, prowess, courage శౌర్యము. పరాక్రమము. ధైర్యము, శూరత్వము. a man of * పరాక్రమవంతుడు.

Valuable, val'ú-able, *adj.* precious, estimable worthy ఘనమైన. మంచి. ఉపయుక్తమైన, అక్కరకువచ్చే, పనికివచ్చే. a * friend ఉపయోగమైన స్నేహితుడు. అక్కరకువచ్చే మనిషి. this is a * horse, but he cost me a mere trifle యిది నిండా ఘనమైన గుర్రము అయితే కొంచెము వెలకు చిక్కినది.

Valuation, val-ú-ā'shon, *n. s.* appraisement, setting a price మతింపు మూల్యము. I bought the house on a * ఆ యింటిని మతింపు మీద కొన్నాను. I wish you to make a * of the house నీవు ఆ యింటికి మతింపు చేయవలసినది.

Value, val'úe, *n. s.* rate, worth, importance, respect వెల, మూల్యము. క్రయము, యోగ్యత, ఘనత. of what * is this gold? యీ బంగారు యొక్క క్రయ మెంత. this is a house of inferior * యిది ఘనమైన యిల్లు కాదు. goods of superior * నిండా వెలగల సరుకు, పొడుగు సరుకు. they do not know the * of this pandit యీ పండితుని యొక్క ఘనతను వాండ్లు యెరగరు. this horse cost me a large sum but he is of no * యీ గుర్రానికి నిండా రూకలుచేశాను యిది పనికి మాలినది. this medicine is of great * in fevers యిది జ్వరానికి నిండా అక్కరకు వచ్చే మందు. this medicine is of no * in fevers యిది జ్వరానికి వుపయోగములేని మందు. they considered this of no * దీన్ని అల్పముగా విచారించినారు. a knife of no * కాను వేయని కత్తి. the * of a bond పత్రార్థము. the * of a bill హుండీ రూకలు. he gave goods to the * of twenty rupees యిరువై రూపాయలుచేసే సరుకు యిచ్చినాడు.

To Value, val'úe, *v. a.* to esteem, to hold in respect గొప్పగా యెంచుట, గణ్యముచేసుట. he does not * the pain వాడు శ్రమను లక్ష్యపెట్టలేదు. he does not * their opinion వాండ్ల మాటను వాడు లక్ష్యపెట్టలేదు. to * highly గొప్పగా యెంచుట. I do not * him a straw వాణ్ని తృణానికి సమానముగా కూడా నేను యెంచలేదు. he *s himself upon this యిందున గురించి నిండా గర్వించి వున్నాడు. to fix a price, to estimate మతింపుచేసుట, వెలకట్టుట.

Valued, *adj.* appraised వెలకట్టబడ్డ. మతింపుచేయబడ్డ. esteemed గణ్యముచేయబడ్డ. గొప్పగా విచారించబడ్డ.

Valueless, *adj.* having no worth కానుచేయని, అల్పమైన, స్వల్పమైన, గణ్యములేని. his assertions are * వాడు చెప్పే మాటలు పనికిరావు నిరర్థకములు.

Valuer, *n. s.* a ppraiser మతింపు చేసేవాడు, వెలకట్టే వాడు.

Valve, valve, *n. s.* a folding door, a lid or cover మరుపు తలుపు, మూత, నీళ్ళు పోగ వీటి గొట్టముల మీది మూత. the * of a bellows is vulgarly called a wind-clap కొలిమితిత్తి యొక్క మూత.

Vamp, vamp, *n. s.* the upper leather of a shoe జోడు పై తోలు.

To Vamp up, *v. a.* to repair బాగుచేసుట, చక్కబెట్టుట. he *ed up the old carriage and sold it పాతబండిని చక్కబెట్టి అమ్మివేసినాడు. he

*ed up a story వొక కథ కట్టి విడిచినాడు.

Vampire, *n. s.* a demon which is fabled to suck the blood of persons during sleep రక్తపానము చేసే దయ్యము, ఢాకిని, రక్తశాల్రేడు. the * bat బుడిపిట్ట, అనగా పెద్ద గబ్బిలము. a cruel wretch ఘాతకుడు, చండి.

Van, van, *n. s.* front of an army సేనా ముఖము, దండు యొక్క ముందరి భాగము. in the * సేనా ముఖము నందు they who are in the * of civilization జ్ఞానాభివృద్ధిచేసే కార్యములో ప్రముఖులుగా వుండే వాండ్లు. a fan for winnowing grain చేట. a cart, or waggon బండి.

Vandyked, *adj.* లాహిరి అంచుగల, పావడమువలె వంకరవంకరగా వుండే అంచుగల.

Vane, vāne, *n. s.* a weather cock గాలి యే తట్టు కొట్టేదిన్ని తెలిసే కొరకై వున్నత స్థలమందు వుంచబడ్డ యెటుగాలికొట్టితే అటు తిరిగే ధ్వజ విశేషము.

Vanguard, van'gârd, *n s.* the troops in front of an army సేనా ముఖము, దండుకు ముందరి తట్టు వుండే దళము.

Vanilla, va-nil'la, *n. s.* a plant of a fragrant smell పరిమళముగల వొక తినుసు, సుగంధముగల వృక్ష విశేషము.

To Vanish, van'ish, *v. n.* to disappear, to pass away అంతర్ధానమైపోవుట, అదృశ్యమైపోవుట. మాయమైపోవుట. they *ed మాయమైపోయిరి, పారిపోయిరి. these difficulties will * యీ తొందరలు యేమీ లేకపోవును. so saying the serpent king *ed యీ మాట అని ఆది శేషుడు అంతర్ధానమైపోయెను. all these doubts *ed యీ సంశయములన్నీ లేకపోయినవి. he bid them * లేచిపొండి అన్నాడు.

Vanishing, *adj.* disappearing మాయమైపోయ్యే, అంతర్ధానమయ్యే. the * fly చీకటిగ.

Vanity, van'i-ty, *n. s* empty pride, self conceit, emptiness అహంకారము, దుర్గర్వము దురభిమానము, మాయ, శూనత, నిరర్థకత. In Psalm IV 2. కద్మార్థం. A† మాయ. K†. In Ps. XIII 2. మిథ్య A† D† అబద్ధము K†. In Rom. VIII 20. అశేకత. A† క్షయ బంధకము. K†. వ్యర్థతము P†. In Ephes. IV. 17. చంచలమతి. A†. అవివేకము, P†. దుర్బల బుద్ధి. K†. In Eccles. అసారము. A‡ D†. The Vanity of Human wishes ముఖామానుషేణ్యా, మానవేణ్యా, విరక్తి, మనుష్యులకోరిక వృథది.

To Vanquish, vang'qŭish. *v. a.* to conquer; to subdue జయించుట, గెలుచుట, సాధించుట.

Vanquished, *adj.* subdued; defeated జయింపబడ్డ, వోడిన.

Vantage, văn'tăge, *n. s.* see advantage లాభము. * ground, or clear unoccupied space బయలు, మైదానము, ఆకాశము.

Vapid, vap'id, *adj.* tasteless రుచిలేని, చవిలేని, నీరసముగా వుండే, చప్పగా వుండే. boiled water is * కాగి చల్లారిన నీళ్ళు నోటికి చప్పగా వుంటున్నది. a * book నీరసముగా వుండే గ్రంథము.

Vapour, vā'pur, *n. s.* fume; steam పొగ, ఆవిరి, ధూమము. the * that hung over the plain in the morning తెల్లవారిపూట ఆ బయలులో మూసుకొని వుండే పొగ మంచు. an appearance in the sun shine like the * యెండమావులు.

To Vapour, vā'pur, *v. n.* to bully; to brag బంభాలు కొట్టుట, గప్పులుకొట్టుట.

Vapouring, *n. s.* boasting బంభాలు నరకడము, అహంకారము.

Vapours, *n. s. plu.* foolish imaginations: idle affections పిచ్చి కళలు, తేనిపోని వికారములు, వెర్రి యెన్నికలు, వట్టితలంపులు. (Droz says pets, whims వాయురోగ విశేషము, విరక్తభావము, చాంచల్యము, ఉద్వేగజనిత రోగము.) she has nothing the matter with her; it is only the vapours దానికి వొళ్ళు యేమీలేదు పూరికె తెచ్చిపెట్టుకొన్న వికారములు. this gave her the vapours ఇందువల్ల దానికేమో వొక చీదర పుట్టి వున్నది, అనగా అది బిగులుపడినది.

Variable, vā'ri-able, *adj.* changeable, fickle అస్థిరమైన, చంచలమైన, అనిత్యమైన. the shapes of the clouds are * మేఘములు నిమిషానికి వొక ఆకారముగలవిగా వుంటవి. a * blue tint నిమిషానికి వొక విధముగా వుండే నల్లవర్ణము.

Variableness, *n. s.* changeableness, unsteadiness అస్థిరత, చాంచల్యము, అనిత్యత్వము.

Variably, vā'ri ab-ly, *adv* changeably అస్థిరముగా, చాంచల్యముగా.

Variance, vā'ri-ance, *n. s.* a quarrel వగ, ద్వేషము, ఘర్షణ. they are now at * వాండ్లు యిప్పుడు

ద్వేషముగా వున్నారు.

Variation, vā-ri-ā'shon, *n. s.* change; difference, turn భేదము, వ్యత్యాసము, మారడము. he told the story without * వాడు ఆ కథను నిర్వ్యత్యాసముగా చెప్పినాడు, మారుతప్పక చెప్పినాడు. he acted thus without * for one year వొక సంవత్సరముదాకా నిర్వ్యత్యాసముగా అట్లా నడుచుకొన్నాడు, తప్పక అదే రీతిగా నడుచుకొన్నాడు. the * of the compass దిక్కులను చూపించే కాంతరాశిముల్లు యొక్క వ్యత్యాసము. a * in music స్వరకల్పనలు.

Varicose veins, *n. s.* ఉబ్బు నరాలు. ముఖ్యముగా పిక్కలమీద వచ్చగా నల్లగా వుబ్బుకొని వుండే నరాలు.

To Variegate, vār'yē-gāte, *v. a.* to diversify with colours చిత్రవిచిత్రములు చేసుట, నానా ప్రకారములు చేసుట.

Variegated, *adj.* diversified with colour చిత్రవిచిత్రములుగా చేయబడ్డ, నానా ప్రకారములుగా చేయబడ్డ. a snake * with black and yellow పసుపు నలుపు మిశ్రితవర్ణముగల పాము.

Variety, va-rī'ē-ty, *n. s.* difference, intermixture, diversity భేదము, వ్యత్యాసము, విశేషము, విధము, చిత్రము. there are many varieties in fever జ్వరములలో నానాభేదములు కద్దు. he was actuated by a * of reasons నానావిధమైన హేతువు లనుపట్టి వాడు అట్లా చేసినాడు, వాడు అట్లా చేసిన దానికి నానా హేతువులు కలవు. this has happened in a * of instances యిట్లా అనేక పర్యాయములు సంభవించినది. this bird is a * of the goose యీ పక్షి బాతులలో వొక భేదము. See Wilson Sankhya page 125.

Various, vā'ri-us, *adj.* different, diverse నానావిధమైన, నానాప్రకారమైన, వివిధమైన, చిత్రవిచిత్రమైన. * people opposed him వారు వారు వానికి విరుద్ధము చేసిరి. a crown adorned with * gems నానావిధ రత్నఖచితమైన కిరీటము. the children are of * ages ఆ బిడ్డలు నానావిధమైన వయసులుగల వాండ్లుగా వున్నారు. the houses are of * prices ఆ యిండ్లు వేరేవేరే వెలలు గలవిగా వున్నవి. the cloths are of * colours ఆ గుడ్డలు వేరేవేరే వర్ణములు గలవిగా వున్నవి. books in * languages నానాభాషలలో వుండే పుస్తకములు. news received from * quarters నాలుగు దిక్కుల నుంచి వచ్చిన సమాచారములు. he gave * rules about religion మతాన్ని గురించి నానావిధమైన సూత్రములు చెప్పినాడు. on * occasions అప్పుడప్పుడు, అనేక పర్యాయములయందు. a * reading or deviation in the text పాఠాంతరము, ప్రతిభేదము.

Variously, *adv.* in different ways నానావిధముగా. they are * employed వారు వారు వేరేవేరే పనులలో పెట్టబడియున్నారు. I was * employed all day నేడంతా వేరేవేరే పనులలో వుంటిని. they were * clothed వాండ్లు నానావిధమైన వుడుపులు వేసుకొని వుండినారు.

Varlet, vâr'let, *n. s.* a scoundrel; a rascal పోకిరి, తుంటకుర్రవాడు.

Varnish, vâr'nish, *n. s.* a glossy liquid మెరుగు మాని. his language was without the * of politeness వాని మాటలలో సన్మరియాద అనే స్నిగ్ధత లేకుండా వుండినది అనగా సరసముగా వుండలేదు. * tree ధూపవృక్షము, గుగ్గిలపు చెట్టు.

To Varnish, vâr'nish, *v. a.* to make bright with oil మెరుగుమాని పూసుట.

Varnished, *adj.* made bright with oil మెరుగుమాని పూయబడ్డ.

To Vary, vā'ry, *v. a.* to make different భేదపరుచుట, మార్చుట. they sometimes * their dress వాండ్లు అప్పుడప్పుడు వేరేవేరే వొక విధమైనవుడుపులు వేసుకొంటారు.

To Vary, vā'ry, *v. n.* to differ భేదపడుట, భిన్నపడుట. the wind soon varied యింతలో గాలి తిరిగినది. he did not * from what he first said వాడు మొదట చెప్పినట్టే యిప్పుడూ చెప్పినాడు, యేమీ భేదములేదు. they * in their story వాండ్లు మనిషికి వొక విధముగా చెప్పుతారు.

Vascular, vas'cū-lar, *adj.* consisting of or full of vessels నాడీ సంబంధమైన.

Vase, vāse, *n. s.* a vessel కుంభము, కలశము. ఘటము, కుండ, చెంబు. a glass * గాజుపాత్ర.

Vassal, vas'sal, *adj.* base, mean చేతికింద వుండే. the * peasantry కట్టుబడికాపులు.

Vassal, vas'sal, *n. s.* a servant, a slave భృత్యుడు. దాసుడు, పనివాడు. the *s or people at large లోకులు, ప్రజలు, కాపులు.

Vassalage, vas'sal-ăĭe, *n. s.* slavery దాసత్వము, అధీనత్వము. the miserable * of debt అప్పు పడడము అనే దిక్కుమాలిన దాసత్వము.

Vast, văst, *adj.* very great విస్తారమైన, బ్రహ్మాండమైన. there is a * difference between these two యీ రెంటికిన్ని నిండా భేదము వున్నది. he paid a * sum for it ఇందున గురించి నిండా రూకలు యిచ్చినాడు. the * scull of the elephant యేనుగ యొక్క పెద్దపుర్రె. a * oak పెద్ద వృక్షము. a * distance నిండా దూరము.

Vastly, văst'ly, *adj.* greatly, much నిండా, విస్తారముగా, బ్రహ్మాండముగా. they were * astonished నిండా ఆశ్చర్యపడ్డారు. * cold నిండాచలి. * well శాబాసు ఇది యెగతాళి మాట.

Vastness, văst'ness *n. s.* greatness బ్రహ్మాండత అధికత, విస్తారత. from the * of the sum demanded అడిగిన రూకల మొత్తము బ్రహ్మాండమైనది గనక.

Vat, vat, *n. s.* a vessel తొట్టి. an indigo * నీలి తొట్టి.

Vatican, *n. s.* the pope's palace రోమనే పట్టణములో పోపనే ప్రధాన గురువువారి నగరు. the thunders of the * పోపు అనే గురువు వారి శాపములు, వారు గద్దించే గద్దింపులు.

To Vaticinate, va-tiĉ'i-nāte, *v. n.* to prophesy; to foretell భవిష్యత్తును చెప్పుట, యికను నడవబొయ్యే దాన్ని చెప్పుట.

Vaticination, *n. s.* prediction; prophecy అనాగతమును చెప్పడము, యికను నడవబొయ్యే దాన్ని చెప్పడము.

Vauneville, *n. s.* a kind of song or tune ఒకవిధమైన పదము, వొకవిధమైన రాగము, ఇది ఫ్రెంచి భాష.

Vault, vâlt; *n. s.* a continued arch, a cellar, a cavern వంపు కట్టడపుయిల్లు. అనగా యిటికెలు సున్నము అతికి విలుబద్దరీతిగా వంపుగావంచి కట్టే నేలమాళిగ, గుహ. the stars that twinkle in the * of heaven ఆకాశములో మిణుకుమిణుకు అనే నక్షత్రములు. the money that was in the *s of the treasury బొక్కసము యొక్క నేలమాళిగలో పెట్టియుండిన రూకలు. a place for corpses శవములను శెపెట్టిలలోవేసి దించివుంచే నేలమాళిగ. a leap or jump గంతు, లాగు.

To Vault, vâlt, *v. n.* to leap గంతులు వేసుట, లాగువేసుట.

Vaulted, vâlt'ed, *adj.* built with an arch వంపు కట్టడముగా కట్టిన, యిటిక సున్నము అతికి వింటిబద్దరీతిగా వంచికట్టిన. a * room వంపుకట్టడముగా కట్టిన గది.

Vaulter, *n. s.* he who leaps గంతులు వేశేవాడు, దొమ్మరవాడు.

To Vaunt, vânt, *v. n.* to boast, to brag బింకాలు నరుకుట, స్వస్తోత్రముచేసుట, తన్నుతానే పొగడుకొనుట. he *ed of his wealth తన భాగ్యమును తానే పొగిడినాడు.

Vaunt, vânt, **Vaunting**, *n. s.* boast, brag స్వస్తోత్రము, బింకాలు, గప్పాలు, బల్లి.

Veal, vēl, *n. s.* the flesh of a calf దూడమాంసము.

Veda, *n. s* (the Indian scriptures) వేదము, శ్రుతి.

To Veer, vēr, *v. n.* to turn తిరుగుట. the ship *ed about వాడ అభిముఖమైనది, యీ తట్టు తిరిగినది. when the ship *ed towards us వాడ మా తట్టుకై తిరిగేటప్పటికి.

To Veer out, *v. a.* to lengthen the cable దారమును విడుచుట. we *ed out fifty fathoms of cable యాభై బారల మోకును విడిచినాము.

Vegetable, veĝ'ė-table, *n. s.* a plant శాకము. vegetables వృక్షాదులు, మానికూరలు. as greens కూరాకులు.

Vegetable, veĝ'ė-table, *adj.* belonging to plants చెట్లసంబంధమైన. the * world కూరాకులు మొదలైనవి.

To Vegetate, veĝ'ė-tāte, *v. n.* to grow as plants మొలుచుట, పెరుగుట. he merely *s there అక్కడ వృథాకాలక్షేపము చేస్తున్నాడు, పనికిమాలి కూర్చున్నాడు.

Vegetation, veĝ-ė-tā'shon, *n. s.* growth as of plants. మొలవడము, పెరగడము, చెట్లూచేమలు.

Vehemence, vē'hė-menĉe, **Vehemency**, *n. s.* violence, strength, force వేగము, బలము, ఉగ్రము, ఉద్రేకము, ముమ్మరము, సాహసము.

Vehement, vē'hė-ment, *adj.* furious, earnest ప్రచండమైన, ఉగ్రమైన, వేగముగల, సాహసముగల. * anger మహత్తైన కోపము. * heat అత్యుష్ణము.

Vehemently, *adv.* urgently; forcibly వేగముగా, బలముగా, అత్యుగ్రముగా.

Vehicle, vē'hi-cle, *n. s.* a carriage, means of conveyance వాహనము, యానము, సవారి, గుర్రము, బండి మొదలైనవి. means సాధకము, సాధనము. a newspaper is a * of intelligence వొక ప్రసిద్ధ పత్రిక సమాచారమును తేవడమునకు సాధకముగా వున్నది. for swallowing medicine అనుపానము. Fielding applies it to a bag (Jos Andr. 2. 2.)

To Veil, vāl, *v. a.* to cover, to conceal, to hide ఆచ్ఛాదనముచేసుట, మరుగుచేసుట, కప్పుట, తెర మరుగుచేసుట, ముసుకువేసుట. he *ed his meaning తన భావమును దాచినాడు.

Veil, vāl, *n. s* a cover to conceal the face; disguise తెర, ముసుకు, వేషము, ముఖాచ్ఛాదనము. she took the * ఆమె సన్యసించినది, కాషాయములు తీసుకొన్నది.

Veiled, *adj.* concealed, covered, hidden ముసుకు వేయబడ్డ, మరుగుచేయబడ్డ, దాచబడ్డ, కప్పబడ్డ.

Vein, vān, *n. s.* a vessel which returns the blood to the heart నరము, నాడి, నెత్తురు నరము. he has royal blood in his *s వాని పెద్దలు రాజులు, అతడు రాజవంశికుడు. a * of gold బంగారు తవ్వే భూమిలో బంగారువుండే దారికి, దార. a streak in a stone or wood దార, దారికె, రేఖ. there was a * of red in the white marble ఆ తెల్ల రాతిలో వొక యెర్ర దార వుండినది tendency or turn of mind ఉల్లాసము. when I saw he was in the * I asked him వాడు వుల్లాసముగా వుండే సమయముచూచి అడిగినాను.

Veined, *adj* streaked దారలుగల. variegated చిత్ర విచిత్రమైన. * marble దారలుగల చలవరాయి.

Velleity, vel-lē'i-ty, *n. s.* (a phrase used by Popish priests) Inclination, desire అభిప్రాయము, ఇచ్ఛ, తలంపు.

Vellum, vel'lum, *n. s.* a species of fine parchment వ్రాయడమునకు వుపయోగించేటట్టుగా శాతముగా చేయబడ్డ పశుచర్మము.

Velocipede, *n. s.* a carriage for one person, having two wheels placed one before the other, in the same line, and connected by a beam, on which the person sits astride, and propels the vehicle by striking the tips of his toes against the earth ఒక బండి, అనగా ముందు వెనకగా రెండే చక్రములు గల వొంటి మనిషి నడపు కూర్చుండి కాలికొనవ వేళ్ళు నేలకు తాకించి తోసుకొని పొయ్యే బండి.

Velocity, vē-loc'i-ty, *n. s.* swiftness; celerity వేగము, త్వర. with * అతి త్వరగా.

Velvet, vel'vet, *n. s.* a silk stuff with a fine nap ముకమలు, ముఖామలు. soft as * మెత్తని, కోమలమైన, మృదువైన.

Velveteen, *n. s.* a cloth worn by farmers రైతువాండ్లు కట్టుకొనే ముకమగుడ్డ.

Venal, vē'nal, *adj.* open to bribery లంచములు తీసే.

Venality, vē-nal'i-ty, *n. s.* readiness to be hired లంచముతీసే భావము. from the * of the judges న్యాయాధిపతులు లంచముతీసే భావము కలవారు గనక.

To Vend, vend, *v.a.* to sell అమ్ముట, విక్రయించుట. hawkers who * books యింటింటికి పుస్తకాలు తెచ్చి అమ్మే వాండ్లు.

Vendee, ven-dēe', *n. s.* he who buys కొనేవాడు.

Vender, vend'ĕr or **Vendor,** *n. s.* he who sells అమ్మేవాడు, విక్రయించేవాడు. I was the * he was the buyer నేను అమ్మేవాడు వాడు కొనేవాడు.

Vendible, vend'i-ble, *adj.* that may be sold అమ్మతగ్గ, విక్రయించతగ్గ. a house not * అమ్మతగ్గదిగా వుండని యిల్లు.

To Veneer, vē-nēr', *v. a.* to inlay [common wood] with thin slices of a better wood లోగా ముతక చెక్క పేకి పైన సన్నపాటి శ్లాఘ్యమైన చెక్కను వేసుట. he *ed the table with ivory ఆ మేజామీది తట్టుకు దంతము వేసినాడు.

Veneer, vē-nēr', *n. s.* శ్లాఘ్యమైన సన్నపాటి చెక్క.

Venerable, ven'er-able, *adj.* worthy of worship పూజ్యమైన, మాన్యమైన, గణ్యమైన. his * mother మాతృశ్రీగారు. a man of * character ఘనుడు పూజ్యుడు. my * father శ్రీమత్ మా తండ్రిగారు. from his * appearance వాన్ని చూస్తే మహాపురుషుడుగా అగుపడ్డందున. a phrase of honour శ్రీమత్. the * Sir Wm. Jones శ్రీమూన్ వుల్లియంజోన్సుగారు.

Venerably, *adv.* ఘనముగా, పూజ్యతగా.

To Venerate, ven'er-āte, *v. a.* to regard with

respect and reverence పూజ్యతచేసుట, గౌరవము చేసుట, సన్మానించుట.

Venerated, *adj.* reverenced; treated with honor and respect గౌరవముచేయబడ్డ, సన్మానించబడ్డ, పూజ్యతచేయబడ్డ. పూజ్యమైన.

Veneration, ven-er-ā'shon, *n. s.* respect, reverence పూజ్యత, గౌరవము, సన్మానము, ఆరాధన, అర్చన, పూజ.

Venereal, vė-nē'rė-al, *adj.* relating to sexual intercourse రతి సంబంధమైన, సంగమమువల్ల పుట్టిన. * congress సంభోగము. the * disease సుఖ సంకటము. స్త్రీ సంయోగమువల్ల పుట్టిన రోగము.

Venery, ven'er-y, *n. s.* the act or exercise of hunting; sexual enjoyment వేట, రతి, సంగమము.

Venesection, vė-nė-sec'shon, *n. s.* act of opening a vein to let blood కత్తివాటు వేయడము, కత్తివాటువేసి నెత్తురు తీయడము.

Venetians, *n. s.* ఒక కర్రకు తగిలించి కావలసినప్పుడు మూసి తెరిచే అకులు. a venetian door అకుల తలుపు. a gold coin ఒక విధమైన బంగారు రూక.

Vengeance, ven'ġance, *n. s.* punishment; penal retribution శాస్తి, శిక్ష, దండన, ప్రతిహింస, కసి తీర్చుకోవడము. In Ps. XCIV. ప్రతిఫలము A† ప్రతిదండన K† ఆజ్ఞ P† శిక్ష G†.

Vengeful, venġe'fŭl, *adj.* retributive క్రూరదండనగా వుండే, శాస్తిగా వుండే. a * act క్రూర దండన.

Venial, vē̆n'yal, *adj.* pardonable, excusable క్షమించ తగిన, మన్నించ తగిన. a * offence క్షమించతగ్గ స్వల్ప నేరము.

Venison, ven'i-zn, *n. s.* the flesh of deer లేడి మాంసము. అరిమాంసము. any thing taken in the chase వేటలో చంపబడ్డ జీవము.

Venom, ven'om, *n. s.* poison విషము, గరళము.

Venomous, ven'om-us, *adj.* poisonous, that which injures by touching the blood, not by the stomach విషమైన, విషముయొక్క. a * snake విషముగల పాము.

Venomously, *adv.* poisonously; spitefully విషముగా, క్రూరముగా.

Venomousness, *n. s.* poisonousness; spitefulness విషము, క్రూరత్వము. from the * of this snake యీ పాము విషముగలది గనక, యీ పాము కరిస్తే చస్తారు గనక. from the * of her tongue దాని విషవాక్కు గనక.

Vent, vent, *n. s.* out-let, utterance? sale సందు, బెజ్జము, దారి, దోవ, ఉక్తి, విక్రయము, అమ్మకము. there was no * for the smoke పొగ పొయ్యేటందుకు దారి లేకుండా వుండినది. the * of a cask పీపాయి బెజ్జము. the * of a bird పక్షియొక్క అసనము. గుదము. of a cannon పిరంగియొక్క చెవి. she gave * to her feelings దాని మనసులో వుండే దాన్ని బయిట చెప్పినది. she gave * to her tears కండ్ల నీళ్లు పెట్టుకొన్నది. యేడ్చినది. he gave * to rage రేగినాడు, ఆగ్రహపడ్డాడు. the sentiments he gave * to వాడు చెప్పిన అభిప్రాయములు. they gave * to cries బొబ్బలు పెట్టినారు, కేకలు వేసినారు. these goods have no * here యిక్కడ విక్రయము లేదు.

To Vent, vent, *v. a.* to publish, emit, let off ప్రచురము చేసుట, బయిట చెప్పుట. he *ed his spleen on me వాడి కడుపుమంటను నా మీద చూపించినాడు.

To Ventilate, vent'i-lāte, *v. a.* to cool or purify by the admission of wind వాయు ద్వారా సీతళము చేసుట, నిర్మలము చేసుట, గాలి కొట్టడము చేత చల్లగా గాని నిర్మలముగా గాని వుండేటట్టు చేసుట. to a room or cellar వొక గదిలో లేక నేల మాళిగలో బాగా గాలికొట్టేటట్టుగా దారిచేసుట. this house is not properly *d యీ యింట్లో గాలి వచ్చేటట్టు దారి బాగా లేదు. or publish ప్రచురము చేసుట. చాటించుట.

Ventilation, vent-i-lā'shon, *n. s.* the state of being fanned గాలి కొట్టేటట్టుగా చేయడము, గాలి ప్రసరించేటట్టుగా చేయడము. this door is merely intended for the purpose of * యీ తలుపు పూరికె గాలి రావడానకై పెట్టివున్నది. for want of * the house is unwholesome గాలి వచ్చేటందుకు దారి లేనందువల్ల యీ యింట్లో ఆరోగ్యము తప్పు.

Ventilator, vent'i-lāt-or, *n. s.* a small window for admitting air గాలి వచ్చేటందుకు పెట్టిన వొక చిన్న కిటికి.

Ventricle, ven'tri-cle, *n. s.* కడుపు. in the heart there are two *s; in the lungs there are two

•s called lobes: in the brain there are two •s చిటికె స్థానం భాగం. కి త్రి. కడుపు అని అర్థ మవుతున్నది.

Ventriloquism, *n. s.* the art of speaking in such a manner that the voice appears to come, not from the person, but from some distant place కడుపులో మాట్లాడడము, అనగా పెదవులు తెరవకుండా కడుపులో మాట్లాడి తనకు యెదట కొంత దూరములో మాట వినేటట్టుచేసే విద్య.

Ventriloquist, ven-tril'ó-qŭist, *n. s.* one who speaks in such a manner that his voice appears to come from some distant place పెదవులు తెరవకుండా మాట్లాడి తనకు యెదట కొంత దూరములో మాట వినేటట్టు చేసేవాడు.

Venture, ven'túre, *n. s.* a risking, chance, thing hazarded సాహసము. అదృష్టము a mercantile • కోస్తా వర్తకములో తెగించివేసిన రూకలు. his • was ten thousand rupees వాడు తెగించి పదివేల రూపాయీలు కోస్తా బేరములో వేశినాడు he lost his • వాడు వర్తకములో తెగించివేసిన రూకలు ముణిగిపోయినవి. at a •; by trying his chance అదృష్టము చూతామని. he spoke at a • యెట్లా అవుతున్నదో అదృష్టము చూతామని తెగించి మాట్లాడినాడు..

To Venture, ven'túre, *v. n.* to dare, to run a hazard, or risk తెగించుట. సాహసము చేసుట. he •d upon the tiger with a spear బల్లె మెత్తుకొని పులిమీదికి తెగించి దూకినాడు. he did not • to go there వాడు అక్కడికి పోవడానికి తెగించలేదు. I •d to tell him the truth తెగించి వాడితో నిజము చెప్పినాను.

To Venture, ven'túre, *v. a.* to place in danger అపాయమైన కార్యమును తెగించి చేసుట. తెగించి చేసుట, తలపెట్టుట. he •d a thousand rupees in this business యీ వర్తకములో తెగించి వెయి రూపాయలు వేశినాడు. he •d ten rupees on every throw of the dice ప్రతిపందెమునకు పది రూపాయలు పెట్టుతూ వచ్చినాడు.

Venturesome, Venturous, ven'túr-us, *adj.* bold; daring సాహసమైన, నిర్భయమైన.

Venus, *n. s.* the star శుక్రుడు. the goddess of beauty మోహిని, సౌందర్య దేవత. as the mother of Cupid మన్మథునితల్లి, అనగా లక్ష్మి. or good fortune శ్రీ. or sexual pleasure రతి.

Veracious, *adj.* true యథార్థమైన, ప్రామాణికమైన. a • man నిజస్థుడు, సత్యవాది.

Veraciously, *adv.* truthfully, with veracity, నిజముగా. యథార్థముగా.

Veracity, vé-ràć'i-ty, *n. s* truth; honesty ప్రామాణికత, సత్యవాదిత్వము. a man of • నిజస్థుడు, సత్యసంధుడు. he is a man of no • వాడికి వాక్శుద్ధి లేదు. వానిమాట నిజము లేదు.

Veranda, *n. s.* an open portico వసారా, తాళ్వారము, వారపాక, పంచపాళి.

Verb, verb, *n. s.* a part of speech క్రియాపదము.

Verb, sap. i. e. Verbum sapienti తెలిసిన వాడికి సొకమాట చాలును.

Verbal, verb'al, *adj.* oral; uttered by the mouth, pertaining to verbs నోట చెప్పిన. నోటిమాటగా వుండే. a • message చెప్పిపంపించిన సమాచారము. I received a • communication from him వాడు నాకు నోటిమాటగా చెప్పి పంపించినాడు. there are some • differences between these two papers యీ రెండు దస్తావేజులకు కొన్ని శబ్దభేదములు వున్నవి. this is a mere • distinction; there is no real difference వూరికె మాటలలో భేదమేకాని కార్యములో భేదము లేదు. a• translation మాటకు మాట సరిగ్గా చేసిన భాషాంతరము. the • nouns క్రియాపదములవల్లనుంచి పుట్టిన నామవాచక పదములు. a • promise నోటిమాటగా చెప్పినది, వాగ్దత్తము.

Verbally, *adv.* orally నోటిమాటలుగా. he • promised to pay the money రూకలు యిస్తానని నోటిమాటగా చెప్పినాడు.

Verbatim, ver-bā'tim, *adv.* word for word (literally) మాటకుమాటగా. నిర్వ్యక్తవ్యాసముగా.

Verbiage, *n. s.* (a French word) use of many words without necessity; nonsense గ్రంథవృష్టి. వాక్చాతుర్యము, అగత్యములేని మాటలను ప్రయోగించడము. పిచ్చికూతలు. all his letter is mere • వాని జాబులో అగత్యములేని పిచ్చికూతలు నిండా వున్నవి. Wordiness, weak poetry శబ్దవృష్టి. • and fine writing are the two great plagues in modern literature. (Colburn's United Serv. Journ. Sep. 1845. p. 18.)

Verbose, ver-bōse', *adj.* abounding in words,

prolix మాటలు పుష్టిగా వుండే, శబ్దపుష్టికల, అధిక మాటలుగా వుండే. a * letter నిండా పెంచి వ్రాసిన జాబు.

Verbosity, *n. s.* prolixity ; waste of words మాటల పుష్టి, అగత్యములేని అధిక మాటలు. from the * of his letter వాడు జాబు నిండా పెంచి వ్రాసినందున. I was weary of his * వాని అతి భాషిత్వముచేత నాకు వినుకు పుట్టినది.

Verdant, ver'dant, *adj.* green ; fresh ; covered with growing plants పసిరికగా వుండే, చెట్లచేత పచ్చగా వుండే. a * spot పసిరిక బయలు. the * hill చెట్లచేత పచ్చగా వుండే కొండ.

Verdict, ver'dict, *n. s.* decision ; judgment తీర్పు. the jury found a * పంచాయతివారు తీర్పు చెప్పినారు.

Verdigris, ver'di-gris, *n.s.* rust of copper చిలుము.

Verditer, *n. s.* a kind of green paint ఒకవిధమైన ఆకుపచ్చ.

Verdure, ver'dûre, *n. s.* greenness, freshness of vegetation పచ్చిక, పచ్చిక యొక్క పశిమి, పచ్చిగా వుండే చెట్లయొక్క పశిమి. from the * of this place యీ చోటు పచ్చికచేత పచ్చగా వుండేటందువల్ల. we observed that under the trees there was no * ఆ చెట్లకింద పసిరికలేనట్టు వున్నది.

Verge, verğe, *n. s.* a rod, a wand దండము. కంగోలము, వేత్రము. border, brink సీమ, పొలిమేర. he stood on the * of the hill కొండ అంచున నిలిచినాడు. he is on the * of ruin చెడిపొయ్యేగతిలో వున్నాడు. when he was on the * of eternity యిప్పుడో యింక నిమిషానికో అని వుండే టప్పుడు, సన్నిహిత కాలమందు.

To Verge, verğe, *v n.* to approach, draw near సమీపించుట. the story now *s to a close కథ ముగియ వస్తున్నది, సమాప్తము కావస్తున్నది. this *s upon treason యిది ద్రోహముతో చేరిక అవుతున్నది. he is verging on sixty వానికి షష్టి పూర్తి కావస్తున్నది.

Verger, verğ'ĕr, *n.s.* a mace bearer in cathedrals గుళ్ళలో గురువు యొక్క కంగోలమును పట్టుకొని పొయ్యేవాడు.

Veriest, *adj.* real, actual, true వట్టి, పిచ్చి, శుద్ధ. the * fool knows this యిది వట్టి పిచ్చి వాడికి కూడా తెలుసును.

Verification, ver-i-fic-ā'shon, *n. s.* the act of proving to be true ; the act of confirming దృఢపరచడము, స్థిరపరచడము, నిశ్చయముచేయడము, నిజమని నిరూపించడము * of powers (i. e. publication of authority, by producing documents) ప్రకటన. after the * of his signature అది వాడి చేవ్రాలని నిరూపించబడ్డ తర్వాత. this was a * of his dream ఇది వాడి స్వప్నఫలము.

Verified, *adj.* confirmed by competent evidence నిరూపించబడ్డ, రూఢిచేయబడ్డ. her dream was * దాని స్వప్నము ఫలించినది, నిజమైనది.

To Verify, ver'i-fȳ, *v. a.* to justify, confirm, prove true నిజపరచుట, నిశ్చయపరుచుట, నిరూపించుట, స్థిరపరచుట. to * accounts లెక్కలను సంప్రతించుట. to test, prove పరీక్షించుట. this verified his words యిందువల్ల వాడి మాటలు నిజమైనది.

Verily, ver'i-ly, *adv.* truly, certainly నిజముగా, సత్యాసత్యం, యథార్థముగా, సత్యముగా, నిశ్చయముగా. * they will come వాండ్లు నిజముగా వత్తురు. The modern Greek changes Amen Amen into bebaia bebaia.

Veritable, ver'i-table, *adj.* real, actual యథార్థమైన, నిజమైన, ఇది యెగతాళిమాట.

Verity, ver'i-ty, *n. s.* truth నిజము, వాస్తవము.

Verjuice, ver'jūĉe, *n. s.* a liquor expressed from wild apples, &c. నిండా పుల్లని పండ్ల రసము. he looked as if he had drunk * or vinegar నిండా అంగహీనముగా వున్నాడు, ఆవ తాగినట్టు వున్నాడు.

Vermicelli, ver-mi-chel'li, *n. s.* a paste spun like threads సేమెలు. the Madras bazar name is Lucksome లక్సాం; and they change * into "Worm jelly."

Vermicular, ver-mic'ū-lar, *adj.* resembling a worm పురుగులవంటి. the * motion of the intestines జీర్ణము కావడమునకై పేగులు పురుగులవలె కదలడము, మెదలడము, అంత్రాణాం క్రిమివచ్చలనము.

Vermiculated, *adj.* formed in the likeness of the motion of a worm పురుగు పాకినట్టుగా వుండే. * work ; rustic work so wrought as to have the appearance of having been eaten into or tracked by worms పురుగు తిన్నట్టుగా అగుపడే

టట్టు చేసినపని. a * stone సాలిగ్రామము.

Vermilion, ver-mil'yon, *n. s.* red colour సిందూర వర్ణము, కుంకుమ వర్ణము, లింగము, ఇంగిలీకము, సిందూరము.

Vermin, ver'min, *n. s.* worms: all noxious little animals or insects, as squirrels, rats, mice, grubs, flies, &c. పురుగులు, క్షుద్రజంతువులు దుష్ట పురుగులు, యెలుకలు, చుంచులు, నల్లులు, పిల్లులు, మిడతలు, ముంగిసలు మొదలైనవి, కీడు బాధలుచేసే జంతువులు. Benares is full of beggars, thieves, imposters and such * కాశీ బిచ్చగాండ్లు. దొంగలు, మోసగాండ్లు మొదలైన క్షుద్రులచేత నిండియున్నది.

Vernacular, ver-nac'ū-lar, *adj.* native; belonging to the country దేశ్యమైన, స్వదేశసంబంధమైన. * languages దేశభాషలు. a book in the * dialect దేశభాషలో వ్రాసిన గ్రంథము. the * name of a plant is different from the scientific name వొకచెట్టుకు గ్రామ్యమైన పేరు వేరే, శాస్త్రీయమైన పేరు వేరే. Thus the sacred fig tree అశ్వత్థము has the * name రావిచెట్టు. Besides; Cāsi is the * name for Benares. The * Education Society in Bengal, retains the name * untranslated, both in the Bengali and the Persian characters.

Vernal, ver'nal, *adj.* produced in spring time వసంతఋతు సంబంధమైన. * airs మలయమారుతము, పయిరగాలి. the * equinox మేషాయనము, ఉత్తరాయణమార్గము. See Equinox.

Versatile, ver'sa-tile, *adj.* cunning, clever, ready చమత్కారముగల, యేపనికిబడితే ఆపనిలో చొరవగల, సర్వతంత్ర స్వతంత్రముగల. they are very * వాండ్లేపనిలోనంటే ఆపనిలో చొరవగల వాండ్లుగా వున్నారు.

Versatility, ver-sa-til'i-ty, *n. s.* cunning, cleverness, readiness చమత్కారము, చాతుర్యము, యేపనిలోబడితే ఆపనిలో చొరవ, సర్వతంత్రస్వతంత్రము. the * of the bramins is remarkable బ్రాహ్మణులు యేపనికంటే ఆపనికి గట్టివాండ్లుగా వున్నారనేది విశేషము. న్రక్రియత్వము (W. in Sankhya, page 55.)

Verse, verse, *n. s.* a line of metre చరణము, పాదము. a couple of lines in Sanscrit metre శ్లోకము. four lines of metre పద్యము. a passage of a few words of prose వాక్యము. both in prose and in * వచనముగానున్ను పద్యములుగానున్ను. he brought chapter and * to prove this దీన్ని నిరూపించడానకు యిన్నో అధ్యాయములో యిన్నో శ్లోకమును తెచ్చినాడు.

Versed in, *adj.* well skilled, knowing నిండా తెలిసిన, వ్యక్తతగల, నిపుణతగల, సమర్థతగల. those who are * in law ధర్మశాస్త్రవేత్తలు.

Versicle, vers'i-cle, *n. s.* half a verse అర్థశ్లోకము.

Versification, vers-i-fi-cā'shon; *n. s.* the art of composing verses శ్లోకరచనము, పద్యములు చెప్పడము. this poem is worthless but it's * is faultless యీ కావ్యము పనికిమాలినదైనప్పటికిన్ని దీని రచన నిర్దోషముగా వున్నది.

Versifier, *n. s.* one who writes verse పద్యము చెప్పగలవాడు.

To Versify, vers'i-fy̆, *v. a.* to write in verse శ్లోకములుగా రచించుట, పద్యములుగా చెప్పుట. this is a common story but he has versified it well ఇది సామాన్యమైన సంగతి దీన్ని బాగా పద్యాలుగా రచించినాడు.

Version, ver'shon, *n. s.* translation భాషాంతరము. this is a new * of the story ఆ కథకు యిది వొక క్రొత్త అవతారము. ఆ కథనే యిప్పుడు మరివొకతీరిగా చెప్పుతున్నారు. his * of the business differs from yours ఆ సంగతిని గురించి నీవు చెప్పేది వొకటి వాడు చెప్పేది వొకటి.

Verst, *n. s.* (a Russian word) about three fourths of an English mile ముక్కాలుమైలు, అరగడియ దూరము.

Versus, (Latin) against మీద. in law cases *Ramiah * Gungia,* or *Smith v. Jones* రామయ్య వాది గంగయ్య ప్రతివాది, స్మిత్తు వాది జోన్సు ప్రతివాది.

Vert, vert, *n. s.* green ఆకుపచ్చ.

Vertebra, vert'ē-brē, *n. s.* joints కీళ్లు. the * of a snake's back పాము వీపుయెముక యొక్కకీళ్లు.

Vertex, ver'tex, *n. s.* the top of a hill పర్వత శిఖరము.

Vertical, ver'ti-cal, *adj.* being in the zenith or over the head తలకుపైగా వుండే, పుచ్చములో వుండే. the * height of this hill is two miles.

but the distance from the foot to the vertex is ten miles యీ కొండ భూమినుంచి ఆకాశమునకు వుండే పొడుగు రెండుమైళ్ళు దూరము వున్నది. అయితే కొండ అడుగునుంచి శిఖరముదాకా పోవడమునకు వుండే దూరము పదిమైళ్ళు వున్నది. they labour under a * sun నడిమధ్యాహ్నములో పని చేస్తున్నారు.

Vertigo, ver-tē'gō, *or* ver-tī'gō, *n. s.* giddiness; dizziness or swimming of the head తలదిమ్ము.

Vertu, or Virtu, *n. s.* (French word) a taste for curiosities కానుచేయని వింతవస్తువుల మీది ఖులుపు. he laid out much money in articles of * వట్టి ఖులుపుచేత కానుచేయని వస్తువులకు నిండా రూకలు వ్రయము చేసినాడు.

Vervain, ver'vin, *n. s.* a plant కొక్కెరాకు. Schlegel uses "verbena" to translate కుశము. Verbena nodiflora కొక్కెరాకు, పొడుదలై, కాసిరం. Rox. 3. 90.

Very, ver'y, *adj.* true; real, identical నిజమైన, సత్యమైన, వాస్తవ్యమైన, అదే. the * man అతడే. in the * house ఆ యింట్లోనే. at the * end చిట్టచివరన. at the * beginning మొట్టమొదట, తొలుదొలుత. the * point చిట్టచివర. in the * middle నట్టనడమ. at the * time అట్టి సమయమునందే. at her * breast దాని రొమ్ముననే. for this * reason యిదే హేతువుమట్టి. that is his * voice అదే వానిగొంతు. Very God సాక్షాదీశ్వరుడు.

Very, ver'y, *adv.* in a great degree నిండా, మహా, అతిశయముగా. this is * wrong యిది నిండా అన్యాయము. he is * ill వాడికి నిండా అస్వస్థముగా వున్నది. * cruel అతిక్రూరమైన. it is not * old యిది అంత పాతది కాదు. * well మంచిది. * well I will come to-morrow మంచిది రేపు వస్తాను. * true అది వాస్తవ్యమే, అది సరే. * likely he did so అట్లా చేసినాడేమో.

To Vesicate, ves'i-cāte, *v. a.* to blister పొక్కు మందువేసి పొక్కెటట్టు చేసుట.

Vesicle, ves'i-cle, *n. s.* a little bladder on the skin బొబ్బ.

Vespers, ves'pĕrz, *n. s.* evening service or prayers సాయంకాల ప్రార్థన, సంధ్యావందనము. the vesper hour సంజవేళ.

Vessel, ves'sel, *n. s.* a kettle, vase pot, a cask, a tube, a ship పాత్ర, కుండ, పీపాయి, నాడి, గొట్టము, వాడ. they are *s of wrath వారు ఆగ్రహామునకు పాత్రులుగా వుండేవాండ్లు, అనగా అనుగ్రహామునకు పాత్రులు కానివాండ్లు, సర్వ క్రోధభాజనాని. A†.

Vest, vest, *n. s.* a garment, a waistcoat ధోవతి, మొలధోవతి. * is the modern word for a shirt or coat అరచొక్కాయి.

To Vest, vest, *v. a.* to place ఉంచుట, వేసుట. he *ed the money in land ఆ రూకలను మంటిమీద వేసివున్నాడు, అనగా ఆ రూకలు వేసి భూస్థితిని కొన్నాడు. he *ed them with authority వాండ్లకు అధికార మిచ్చినాడు.

Vestal, ves'tal, *n. s.* a virgin consecrated to Vesta కన్యపడుచు, పురుషుని ముఖము యెరగని పడుచు, లోకదేవతకు బసివిగా విడవబడ్డ పడుచు. she is a perfect * అది పురుషుని ముఖమెరగదు.

Vestal, ves'tal, *adj.* pure, chaste పురుషుని ముఖము యెరగని.

Vested with, కలిగిన, గల. he was * with full authority వాడు పూర్ణమైన అధికారము గలవాడుగా వుండెను. vested rights లోకరీతియందు వుంచబడ్డ స్వతంత్రము. money * in land భూస్వాస్థ్యము.

Vestibule, ves'ti-bûle, *n. s.* the porch, or entrance into a house ముఖమంటపము, యింటివాకిలి ముందరి వసారా.

Vestige, ves'tiǧe, *n. s.* a mark, a trace జాడ, చిహ్నము, గురుతు. I find no *s of them here వాండ్ల జాడలు యిక్కడ యేమీ అగుపడలేదు.

Vestment, vest'ment, *n. s.* a garment, part o dress వస్త్రము.

Vestry, ves'try, *n.s.* a room attached to a church గుడిలో పాటికి వుండే గది. a committee for carrying on the affairs of a parish ఆ గదిలోనే కూడే గ్రామాధిపతుల సభ.

Vesture, ves'tûre, *n. s.* a garment వస్త్రము, ఉడుపు.

Vetch, vetch, Vetches, *n. s.* a kind of plant ఒక చెట్టు. Bishop Heber observes that the Indigo is a real vetch; having a vetch-shaped leaf with a blossom like a pea.

Veteran, vet'er-an, *n. s.* an old soldier బహు

దిహాల ముతలిలంటు. Wilson is a * in Sanscrit విల్సను దొర సంస్కృతములో నిండా దిహాలుగా పరిశ్రమపడుతూ వుంటేవాడు.

Veterinary, *adj.* regarding the doctrine of horses గుర్రాల వైద్య సంబంధమైన. a * doctor గుర్రాల వైద్యుడు.

Veto, *s. s.* (in Latin means I forbid) a prohibition నిషేధము, కారాదనడము, కూడదనడము. he laid his * upon them మీరు యిట్లా చేయ కూడదని నిషేధించినాడు.

To Vex, vex, *v. a.* to tease, to beset అయాస పెట్టుట, తొందర పెట్టుట, అసహ్య పెట్టుట, వేధించుట, బాధించుట. this *ed him much but he said nothing ఇందువల్ల వాడికి నిండా చీదర వచ్చినది అయితే వాడు ఒకటీ అనలేదు. you have nothing to * you తమకు ఒక తొందరలేదు. he has nothing to * him; he may live for a hundred years అయనకేమి తొందరలేదు అయన నూరేండ్లు బ్రతుకవచ్చును.

Vexation, vex-ā'shon, *s. s.* act of irritating, disquiet తొందర, అయాసము, చీదర, అసహ్యము.

Vexatious, vex-ā'shus, *adj.* troublesome, provoking అయాసకరమైన, తొందరైన, సంకటమైన. this is very * యిది నిండా తొందరైనది. I have got a boil on my hand, this is * నా చేతిమీద వుండు లేచినది యిది ఒక తొందర.

Vexed, *adj.* troubled, grieved తొందరపడ్డ, సంకటపడ్డ, అయాసపడ్డ. I was much * at this యిందును గురించి నాకు నిండా తొందరగా వుండినది. in a sea * with storms గాలి వాన యొక్క తొందరగల ఒక సముద్రములో. this is a much * question యిది నిండా సంకటమైన సంగతి, దీన్ని గురించి బహుమంది నిండా పీకులాడినారు. he was * at the expense of building this house యీ యిల్లు కట్టడములో అయిన వ్రయము గురించి అతని మనసుకు నిండా అయాసమైనది.

Via, *adv.* (Latin word) by way of, through మార్గాన, తోవన. he went to Madras * Nellore నెల్లూరి మార్గాన చెన్నపట్నానికి వెళ్ళినాడు.

Viaduct, *s. s.* a thing like a bridge ఒకవిధమైన వంతెన.

Vial, vī'al, *s. s.* a small bottle చిన్న బుడ్డి.

Viand, vī'and, **Viands,** *s. s.* meat, food ఆహారము, భోజనము.

Viaticum, vĭ-at'i-cum, *s. s.* పాథేయము, దారి బత్తెము, దీన్నిపట్టి కాతోలిక్కు మతస్థులైన వారికి అవసానకాలమందు చేసే ఒక కర్మమునకు అర్థమైనది the priest gave him his * వానికి చరమదశలో పాదిరి ప్రాయశ్చిత్తము పెట్టించినాడు.

To Vibrate, vī'brāte, *v. a.* to brandish; to move to and fro, to swing ఝళిపించుట, ఊచుట. he *d the spear బల్లెమును ఆడించినాడు. the pendulum of this clock *s seconds పెద్ద గడియారము వెనకకట్టు ఆడేటిది నిమిషానికి ఒకమాటు వూగుతున్నది.

To Vibrate, vī'brāte, *v. n.* to swing, to play ఆడుట, కదలుట, ఊగుట, కంపించుట. the thrilling notes *d through the groves కర్ణకఠోరములుగా వుండే ఆ ధ్వని ఆ చెట్లలో దూరి వచ్చినది.

Vibration, vĭ-brā'shon, *s.s.* the act of brandishing, swinging ఝళిపించడము, ఊగడము, కదిలించడము.

Vicar, vic'ar, *s. s.* a substitute, a deputy ప్రతి మనిషి, ప్రత్యామ్నాయముగా వుండేవాడు. a priest గురువు, పాదిరి.

Vicarage, vic'ar-āge, *s. s.* the benefice of a vicar ఒక గురువుకు వుండే అధికారము, గురువుకు విడిచియుండే మాన్యము.

Vicarious, vĭ-cā'ri-us, *adj.* deputed; delegated, suffering for another ప్రత్యామ్నాయముగా వుండే, ప్రతిగా వుండే, ఒకనికి ప్రత్యామ్నాయముగా కాపుపడే. the * sacrifice ఒకరి నిమిత్తమై తాను బలికావడము.

Vicariously, *adv.* in the place of another ఒకరికి ప్రత్యామ్నాయముగా. he suffered * ఒకరు పడవలసినదాన్ని తాను పడ్డాడు.

Vice, vīce, *s. s.* fault, blemish wrong, wickedness దోషము, తప్పు, దుర్మార్గము. an iron * ఇరుకుబాగిలి, పట్టుకట్టె.

Vice, vīce, *adj.* (as Vice-admiral) in composition signifies second in rank రెండో ప్రతిగా వుండే, బదులుగా వుండే. thus; president సభానాయకుడు, * president సభానాయకుడికి ప్రతిగా వుండేవాడు, వాడికి రెండోవాడు. Note Vice president అనకుండా పావము అని యొగకారిగా అర్థము కావలసినప్పుడు vice అని అంటారు.

Vice-admiral, vīce-ad'mi-ral, *n. s.* in *the navy*, the second officer in command వాడ సేనాధి పతికి రెండోవాడు.

Vice-admiralty, *n. s.* the office of a vice-admiral వాడ సేనాధిపతికి రెండోవాని వుద్యోగము. a court వోక న్యాయసభ.

Vice-chancellor, vīce-chan'cel-lor, *n. s.* a sort of judge ఒకవిధమైన న్యాయాధిపతి.

Vicegerency, vīce-gē'ren-cy, *n. s.* Government held in the absence of the ruler, deputed power పతేవాడు లేనప్పుడు వాని ప్రభుత్వమును మరివొకడు చేయడము. in the absence of Rama, the * was held by Bharata రాముడు రాజ్యములో లేనప్పుడు భరతుడు రాజ్యభారము చేసెను.

Vicegerent, vīce-gē'rent, *n. s.* an officer acting in place of another ఒకనికి ప్రత్యామ్నాయముగా వుండి పనిచూచే అధికారి.

Viceroy, vīce'rōy, *n. s.* the substitute of a king రాజుకు ప్రత్యామ్నాయముగా వుండి రాజ్యాధిపత్యము చేసేవాడు. రాజుకు బదులుగా వుండి రాజ్యాధికారము చేసేవాడు.

Viceroyalty, *n. s.* office or jurisdiction of a viceroy రాజుకు బదులుగా వుండిచేసే రాజ్యాధిపత్యము.

Vice-versa, pronounced visee versa వైసీవర్సా. ఇట్లా అయితే అట్లా. అట్లాఅయితే యిట్లా. Thus, the first class reads grammar when the second is at arithmetic and vice-versa రెండో తరగతి వాండ్లు లెక్క వేసేటప్పుడు మొదటి తరగతివాండ్లు వ్యాకరణము చదివేది, మరిన్ని మొదటి తరగతి వాండ్లు లెక్కలు వేసేటప్పుడు రెండో తరగతి వాండ్లు వ్యాకరణము చదివేది. this town takes its name from the river, or vice versa యీ వూరిపేరు ఆ నదికి వచ్చినదో ఆ నదిపేరే యీ వూరికి వచ్చినదో. you must attend the cattle when your brother goes to the town; and vice versa మీఅన్న పట్నానికిపోతే నీవు పశువులు మేపడానికిపో నీవు పట్నానికి పోతే వాడు పశువులను మేప డానికి పోని.

Vicinage, *n.s.* neighbourhood సమీపము, ప్రాంతము.

Vicinity, vi-cin'i-ty, *n.s.* neighbourhood ప్రాంతము, సామీప్యము. in that * ఆ ప్రాంతములో.

Vicious, vish'us, *adj.* immoral, wicked, refractory దుర్మార్గమైన, దుష్ట, చెడ్డ, దౌర్జన్యమైన.

Vicissitude, vi-cis'si-tūde, *n. s.* change, revolution వ్యత్యయము, మారడము, హానివృద్ధులు, సుఖదుఃఖములు he is exposed to continual *s of fortune వాడి పని కొన్నాళ్లు వెన్నెల కొన్నాళ్లు చీకటిగా వున్నది.

Victim, vic'tim, *n. s.* a living being, sacrificed బలి, బలియివ్వబడతగ్గ జంతువు. he way laid his * and murdered him వాడు తాను బలిపెట్ట వలెనని నుకొన్న మనిషి వచ్చేదోవలో పొంచియుండి వాణ్ని చంపినాడు. a hapless wretch దిక్కుమాలినపతి, దౌర్భాగ్యుడు. being a * to passion మోహముపాలబడ్డవాడై. మోహపరవశుడై. the * of tyranny క్రౌర్యమునకు పాలైనవాడు. he is a * to injustice అన్యాయమును పొందినాడు. he made us the *s of his fury మమ్మును తన ఆగ్రమునకు బలి చేసినాడు. the child is a * of parental neglect తలిదండ్రుల వుపేక్షకు యీ బిడ్డ బలి అయినది. అనగా యీ బిడ్డకు యీగతి వచ్చినది. the house fell a * to the devouring element ఆ యిల్లు నిప్పుకు బలియైపోయినది. ఆ యిల్లు వరకు రామ ప్రీతి అయిపోయినది. అనగా కాలిపోయినది.

Victimiser, *n. s.* ఘాతుకుడు, వచ్చపుదొంగ.

To Victimize, *v. a.* to sacrifice or destroy ఘాతచేసుట, హతముచేసుట. వంచించి చంపుట. వచ్చపు పనిచేసి దోచుకొనుట.

Victimized, *adj.* హతము చేయబడ్డ. వంచింపబడ్డ.

Victimizing, *n. s.* కౌర్యము, వచ్చపుపని.

Victor, vic'tor, *n. s.* a conqueror, a vanquisher జయించినవాడు, జయమును పొందినవాడు. in this business which was the *? దీంట్లో గెలిచిన వాడెవరు.

Victorious, vic-tō'ri-us, *adj.* conquering; superior జయమును పొందిన, జయముగల, ఘనమైన. he was * వాడు జయించినాడు.

Victoriously, vic-tō'ri-us-ly, *adv.* triumphantly ఘనముగా.

Victoriousness, *n. s.* జయశాలిత్వము.

Victory, vic'tor-y, *n. s.* conquest జయము.

To Victual, vitl, *v. a.* to provide with food ఆహారము, జాగ్రత చేసుట. భోజనసామగ్రిచేర్చి పెట్టుట. they victualled the fort for one month ఆ కోటలో వుండేవాండ్లకు నెల్లాండ్ల భోజనసామగ్రి జాగ్రత చేసినారు.

Victualler, *n. s.* he who supplies provision భోజన సామగ్రి జాగ్రత చేసేవాడు.

Victuals, vitls, *n. s.* provision of food, meat stores ఆహారము, భోజనసామగ్రి.

Vide, (Latin) "See thou" చూడు. this is used only in books; thus ఆచార్యుడు, vide గురువు. అనగా గురువు అనే పదమును చూడు దీని అర్థము వివరముగా తెలుసును అని భావము.

Videlicet, vi-del'i-cet, *adv.* to wit, namely అనగా. Thus, the proprietor, * my brother యజమానుడు, అనగా నా తమ్ముడు.

To Vie, vie, *v. n.* to contend అర్థములాడుట, తిరస్కరించుట. contest, strive with పోరాడుట, సరిపోరుట in warlike skill he *s with (or rivals) Mars యుద్ధములో ద్రోణాచార్యులతో సరిపోర తగిన సామర్థ్యము గలవాడు. her face *d in brightness with the summer moon దాని ముఖము శరత్చంద్రుడిన్ని తిరస్కరిస్తున్నది

Vi-et-armis, *adv.* (Latin words) by main force బలాత్కారముగా, దౌర్జన్యముగా. బహుపురుష సహాయముచేత.

To View, vū, *v. a.* to survey; to examine, to see చూచుట, పరీక్షచేసుట. విచారించుట he *ed the lands ఆ పొలమునంతా పారచూచినాడు. విమర్శించినాడు. he *ed this business in another light యిందున గురించి వాడికి వేరేభావమైనది.

View, vū, *n. s.* sight, survey, prospect అవలోకనము, చూపు. దర్శనము. there were four hills within * కనుపారేంత దూరములో నాలుగు కొండలు వుండినవి. నాలుగు కొండలు అగుపడ్డవి. from the top of the hill there is a fine * ఆ కొండ మీదినుంచి చూస్తే నానాదూరము తెలుస్తున్నది. at the first * మొదటి విమర్శలో, మొదట చూడగా. he placed the ball full in * ఆ చెండును బాగా తెలిసేటట్టుగా పెట్టినాడు. I do not know his *s in this యిందున గురించి వాడి ఆలోచన యేమో నాకు తెలియలేదు. you must keep this in * దీన్ని ముఖ్యముగా నీ మనసులో పెట్టవలసినది. he sold me a * of Calcutta కలకత్తా పట్టణము యొక్క పటమును నాకు అమ్మినాడు. the lark arose till it went out of * ఆ భరద్వాజము యెగిరి యెగిరి కనుదృష్టిని మించిపోయినది. he set the box out of * ఆ పెట్టెను మరుగుగా పెట్టినాడు, కండ్లబడకుండా పెట్టినాడు. it went out of * అగుపడక పోయినది. it came into * అగుపడ్డది. opinion భావము, ఆలోచన, తాత్పర్యము. what is your * in speaking to him? వాడితో మాట్లాడడానికి నీయత్నమేమి, నీ అభిప్రాయమేమి. this is my * of the case అందున గురించి నా తాత్పర్య మిది. a * of logic తర్కదర్శనము, అనగా తర్కసంగ్రహము in that * of the subject ఆ పక్షమందు. whichever * you take of this యిందున గురించి మీకు యెట్లా భావమైనానరే. the first * of a question in logic అనుమానము. on a full * of the question ఆ సంగతిని బాగా విచారించినందు మీదట. with a * to this యీ తాత్పర్యముమట్టి. with a * to కొరకు. with a * to buying the land ఆ నేలను కొనేకొరకు. with a * to purchasing the house ఆ యింటిని కొనగలందులకు. with a * to screen himself తన యత్నమును కమ్ముదల చేసుకోదలచి. the point in * ఆలోచించినపని. యిప్పుడు వుండే యత్నము. in every point of * this is wrong యిది అన్ని విధాల తప్పు, యిది అన్యాయము.

Viewer, *n. s.* one who surveys చూచి విచారించేవాడు.

Viewless, *adj* unseen, not discernible అగుపడని, కంటికి అగుపడని, అగోచరమైన.

Vigil, vig'il, *n. s.* the evening before a holyday, a fast or service before a holyday, a watch పండగకు పూర్వరాత్రి. ఆ రాత్రిచేసే జాగరము.

Vigilance, vij'il-ance, *n. s.* watchfulness జాగరూకత, మెళుకువ, ఎచ్చరిక, జాగ్రత.

Vigilant, vij'il-ant, *adj.* watchful, circumspect జాగరూకతగల, జాగ్రతగల.

Vigilantly, *adv.* watchfully; attentively; with attention to danger జాగ్రతగా, పదిలముగా.

Vignette, *n. s.* a picture of leaves and flowers పత్రపుష్పముల యొక్క చిత్రము, అక్షాపాంత మందు వేసే పువ్వు.

Vigorous, vig'or-us, *adj.* strong, forcible, stout సత్తువగల, ప్రాణగల, బలముగల, గట్టి. a * appetite మంచి ఆకలి.

Vigorously, *adv.* forcibly సత్తువగా, బలముగా, గట్టిగా.

Vigorousness, *n. s.* force; strength బలము, ప్రాణ.

Vigour, vig'ur, *n. s.* force, strength, energy, efficacy బలము, శక్తి, ప్రాణ, పరాక్రమము, బాహ్యము.

Vile, vīle, *adj.* base, low, worthless, wicked నీచమైన, అధమమైన, క్షుద్రమైన, దుష్ట, పాపిష్ఠి. a * act దుష్టపని. a * wretch దుష్టుడు.

Vilely, vīle'ly, *adv.* basely, shamefully, wickedly నీచముగా, అల్పముగా, అధమముగా, దుర్మార్గముగా.

Vileness, *n. s.* baseness, meanness నీచత, హీనత్వము, అల్పత్వము, తుచ్ఛత్వము.

Villification, *n. s.* the act of defaming నింద, దూషణ, అపఖ్యాతి, అవమానము, రట్టు.

To Villify, vil'i-fȳ, *v. a.* to debase, to defame, to abuse నిందించుట, దూషించుట, అవమానము చేసుట, అన్యాయము చేసుట.

Villa, vil'la, *n. s.* a country seat ఊరిబైట వుండే పెద్దతోట, యిల్లు, నాటువురము.

Village, vil'lādje, *n. s.* ఊరు, గ్రామము.

Village, vil'lādje, *adj.* rustick ఊరి. a * maid పల్లెటూరిది.

Villager, vil'lādj-ĕr, *n. s.* ఊరివాడు, గ్రామస్థుడు.

Villain, vil'lin, *n. s.* దుష్టుడు, క్షుద్రుడు, దొంగ, టోకరి, హరంజాదా. ఆరిబాయ, వంచకుడు.

Villanous, vil'lan-us, See Villainous.

Villanously, vil'lan-us-ly, See Villainously.

Villainous, vil'lan-us, *adj.* base, vile, wicked నీచమైన, తుచ్ఛమైన, పాపిష్ఠి. a * trick దొంగయుక్తి. this was a * shame యిది దిక్కుమాలిన అన్యాయము. a * stink పాపిష్ఠికంపు, చెడుకంపు.

Villainously, vil'lan-us-ly, *adv.* basely నీచముగా, క్షుద్రముగా, పాపిష్ఠితనముగా.

Villany, vil'lan-y, *n. s.* wickedness; basenes, నీచత్వము, దుర్మార్గము, దొంగతనము.

Villein, *n. s.* a slave, a drudge దాసుడు, భృత్యుడు. there were two hundred *s on the estate ఆ సంస్థానముకింద యిన్నూరుమంది దాసులు వుండిరి.

Villous, vil'lus, *adj.* hairy వెంట్రుకలుగా వుండే, బొచ్చుగా వుండే.

Vinaigrette, *n. s.* వాసనబుడ్డి.

To Vindicate, vin'di-cāte, *v. a.* to justify; to clear పుణ్యుడన్నగా చేసుట, నిర్దుష్టుడన్నగా చేసుట, దోషవిమోచనము చేసుట, దోషము లేదని తీర్చుట. they *d him అతనిమీద తప్పులేదని అగుపరచినారు. he *d himself తనమీద తప్పులేదని నిరూపించినాడు. this receipt *d him అతనిమీద తప్పులేదని యీ రశీదుచేత తెలిసినది. the event *d his conduct యిట్లా సంభవించినందువల్ల వాడు చేసినది తప్పు కాదని యేర్పడ్డది.

Vindication, vin-di-cā'shon, *n. s.* justification సమాధానము, దోషనివారణము, విముక్తి, విమోచనము. this is a * of his conduct దానియందు తప్పులేదని యిందువల్ల తెలిసినది. this is no * of your conduct నీవు చేసిన దానికి యిది సమాధానము కాదు. as a * of his conduct he pleaded the orders given him నీవు చేసిన దానికి యేమి సమాధానమని అడిగితే, నాకు వచ్చివుండే ఆజ్ఞనన్నాడు.

Vindicator, *n. s* ప్రోద్బలముగా మాట్లాడేవాడు. are you a * of murder? ఖూనీపనికి ప్రోద్బలముగా మాట్లాడేవాడవా.

Vindictive, vin-dic'tive, *adj.* revengeful, cruel క్రూరమైన, కక్షితీర్చుకోవలెనని వుండే, పగబట్టిన. * language క్రూరమైన మాటలు. you should not be * నీవు క్రౌర్యము చేయరాదు, చలపట్టరాదు.

Vindictiveness, *n. s.* revengefulness క్రౌర్యము, చలము, కసి.

Vine, vīne, *n. s.* ద్రాక్షతీగ the wild * వెర్రి ద్రాక్షచెట్టు. the long pepper * శకల్యము. మూడితీగ. the betel * నాగవల్లి, తమలపాకుతీగ. the melon * పావరచెట్టు.

Vinefretter, *n.s.* a small insect ద్రాక్షచెట్లను కొట్టే పురుగు.

Vinegar, vin'e-gar, *n. s.* sour wine సిర్కా, కాడి, నిమ్మకాడి.

Vinery, *n. s.* ద్రాక్షతోట.

Vineyard, vine'yārd, *n. s.* (simply a garden) తోట, ద్రాక్షతోట. a place where work is done పనిచేసే స్థలము. he sent them into the * వాండ్లకు వుద్యోగాలు యిచ్చినాడు, వాండ్లకు పని చూపినాడు.

Vinous, vīn'us, *adj.* made of wine ద్రాక్ష సారాయితో చేసిన. * intoxication ద్రాక్ష సారాయివల్ల కలిగిన మైకము.

Vintage, vin'tādje, *n. s.* the produce of the vine for the season ఆ సంవత్సరములో ద్రాక్ష కాచిన కాపు. the time of gathering the crop of grapes

ద్రాక్ష పండ్ల కాలము. the wine produced by the crop of grapes of a season ఆ యొక సంవత్సరములో కాచిన ద్రాక్షవల్ల పుట్టిన ద్రాక్షామద్యము. wine of the * of 1850 ౧౮౫౦ సంవత్సరపు ద్రాక్ష కాపువల్ల పుట్టిన ద్రాక్షామద్యము.

Vintner, vint'nĕr, *n. s.* a seller or dealer in wines వైను సారాయి అమ్మేవాడు.

Viol, vī'ol, *n. s.* a stringed musical instrument వీణెవంటి వొక వాద్య విశేషము.

To Violate, vī'ō-lāte, *v. a.* to injure, to infringe, ravish చెరుపుట, భ్రష్టుచేసుట, అతిక్రమముచేసుట, బలాత్కరించుట. he *d the law in doing this దీన్ని చేయడములో శాస్త్ర భంగము చేసినాడు. he *d his oath ప్రమాణ భంగము చేసినాడు. they *d the tomb in which he reposed ఆయనను పూడ్చిన సమాధిని చెరిపినారు.

Violation, vī-ō-lā'shon, *n. s.* a breaking, transgression చెరపడము, ఉల్లంఘనము, అతిక్రమము, భంగము. * of a woman స్త్రీని చెరపడము. * of a tomb సమాధిని చెరపడము. this is a * of decency యిది మానభంగము, అమర్యాద. this is a * of etiquette అది అమర్యాద, యిది ఆచార వ్యతిక్రమము. * of an oath ప్రమాణ భంగము. in * of the law శాస్త్ర విరుద్ధముగా. * of a promise చేస్తానని తప్పడము. in * of his promise he did this మాటతప్పి యిట్లా చేసినాడు.

Violator, *n. s.* he who breaks or spoils చెరిపేవాడు, అతిక్రమించేవాడు. a * of the public peace లోకుల సుఖమునకు భంగము చేసేవాడు. the * of a woman స్త్రీని చెరిపేవాడు.

Violence, vī'ō-lĕnce, *n. s.* force, fury, vehemence, wrong బలము, వేగము, ఉగ్రము, బలాత్కారము, బలవంతము, సాహసము. from the * of the wind గాలియొక్క బలమువల్ల. from the * of his language వాడు చెప్పేవడివల్ల, బలమువల్ల A†. to commit * దౌర్జన్యము చేసుట. in Mw. XI 82.

Violent, vī'ō-lent, *adj.* forcible, outrageous, furious ప్రచండమైన, వడిగల, వేగముగల, సాహస మైన, చెడు, చెడ్డ. a * wind నిండా వడియైనగాలి. you may do it without any * effort నిండా ప్రయాస లేకుండానే దీన్ని నీవు చేయవచ్చును. a * man ధూర్తుడు, సాహసుడు, దుర్జనుడు. * conduct దౌర్జన్యము. a * blow మంచిదెబ్బ, చెడు దెబ్బ. he laid * hands on them వాండ్లమీద దౌర్జన్యము చేసినాడు. he laid * hands on the money ఆ రూకలను గుంజుకొన్నాడు, అపహరించినాడు. he laid * hands on himself తన్ను తానే చంపుకొన్నాడు. a * death దుర్మరణము. a * cold చెడ్డజలుబు.

Violently, *adv.* forcibly బలముగా, వడిగా, బలాత్కారముగా, బలవంతముగా. the wind blows * గాలి వడిగా విసురుతున్నది. to run * వడిగా పరుగెత్తుట. to burn * ధగధగమని మండుట.

Violet, vī'ō-let, *n. s.* a plant and flower అందముగా వుండే వొక పుష్పము, నల్లకలువవంటి వొక పుష్పము.

Violin, vī-ō-lin', *n. s.* a stringed instrument of music, a fiddle ఒకవిధమైన సారంగి, ఫిడేలు.

Violoncello, vī-ō-lon-cel'lō *or* vi-ō-lon-chel'lō, *n. s.* a stringed musical instrument ఒకవిధమైన పెద్దఫిడేలు.

Viper, vī'pĕr, *n. s.* a serpent whose bite is venomous నిండా విషముగల వొకపాము, పెంజెర, యీ పాము గుడ్లను పెట్టకుండా పిల్లలను వేస్తున్నదట. Note, P† C† A†. say సర్పము, కృష్ణసర్పము. a person who is mischievous or maliguant దుష్టుడు, దురాత్ముడు, ద్రోహి.

Viperous, *adj.* malignant ; venomous విషముగల, చెడ్డ, దుష్ట.

Virago, vi-rā'gō, *n. s.* a bold resolute woman ధూర్తురాలు, మొగధీరుడివలె వుండేటిది.

Virgin, ver'ǰin, *n. s.* a maid కన్యకడుచు. the holy * is generally called మాతా, and a chapel to the holy * is called మాతాగుడి. Hence English churches are vulgarly called మాతా కోవిల్.

Virgin, ver'ǰin, *adj.* pure, undefiled పరిశుద్ధముగా వుండే, నిర్మలమైన, స్వచ్ఛమైన. * purity పరిశుద్ధత. * gold అపరంజి. * silver వూడువెండి. * honey తనకు తానే కారేతేనె, జుంటితేనె. * wax మడ్డిమైనము. * soil యెన్నడూ దున్నని భూమి.

Virginals, *n. s.* a certain musical instrument వీణాభేదము.

Virginity, ver-ǰin'i-ty, *n. s.* maidhood కన్యాత్వము.

Virgo, *n. s.* కన్యారాశి.

Virile, vī'rile, *adj.* male పురుష సంబంధమైన.

Virility, vī-ril'i-ty, *n. s.* manhood పుంస్త్వము,

మొగతనము.

Virtu, or Vertu, *n. s.* a love or taste for curiosities వింత, వేడుక, వింత వస్తువులమీది బులుపు, an article of * వింత వస్తువు, చోద్యమైన పదార్థము.

Virtual, ver'tû-al, *adj.* effectual, being in substance వాస్తవికమైన, ప్రకారాంతరమైన, జాడగా వుండే. his letter does not confess the debt in plain words, but it is a * acknowledgement వాని జాబువల్ల కబుతః ఆ అప్పును వొప్పుకోక పోయినప్పటికిన్ని తాత్పర్యతః వొప్పుకొన్నట్టుగానే వున్నది. transportation is * death నిర్వాసితిని పంపడము వురిదీయడమునకు తుల్యమే.

Virtually, ver'tû-al-ly, *adv.* indirectly: not in words భావేన, తాత్పర్యతః, వాస్తవికముగా, ప్రకారాంతరేణ. in this letter he * has given you permission యీ జాబులో వాడు నీకు తాత్పర్యతః సెలవిచ్చియున్నాడు. I was absent, but my pleader was there: so I was * present నేను వుండలేదు, నా వకీలు వుండినది నేను ప్రకారాంతరేణ వున్నట్టేను. this * annuls the bond యిందుచేత భావేన ఆ పత్రము కొట్టుబడిపోతున్నది. he is indeed my brother, but he is * my father వాడు నా అన్న సరేగాని క్రియలో నాకు తండ్రిగా వున్నాడు.

Virtue, ver'tûe, *n. s.* moral goodness. efficacy, strength పుణ్యము, ధర్మము, నీతి, సుచరిత్రము సుశీలత, సద్గుణము, సదాచారము, గుణము, శక్తి, బలము. castor oil has a purging * ఆముదములో భేదిఅయ్యే గుణము వున్నది. by the * of this medicine యీ మందుయొక్క గుణముచేత. by the * of his oath వాడి ప్రమాణముయొక్క బలముచేత. in * of being his heir వానికి కర్త అయిన విశేషము చేత. in * of being a kinsman జ్ఞాతి యనే బలమునుబట్టి, జ్ఞాతియైన విశేషముచేత. you receive this in * of your being a member నీవున్ను వొక అధికారియనే బలమునుబట్టి యిది నీకు వచ్చినది. a woman of * పతివ్రతగా వుండే స్త్రీ. after a woman has forfeited her * ఆది వ్యభిచరించిన తర్వాత, చెడిపోయిన తర్వాత. a woman of easy * వ్యభిచారి. patience is a * ! వోపుక వొక సద్గుణము, శాంతిమి వుండవలసినదేను. as he could get no food he made a * of necessity and fasted all day పాపిక అన్నము దొరకనందున యీ వుపవాస దినము ప్రతికిపోని యను కొన్నాడు. విధిలేక వుండవలసిన వస్తువు సత్క్రియకింద పెట్టుకొన్నాడు. rising early is no * in a hot country యెండ మెండుగా వుండే దేశములో తెల్లవారే లేవడము వొక విశేషముకాదు. the very * of compassion దయారసము. But కీuyα μlg శక్తి. A† F† Mark V. 30. బలము. G† P† ప్రభావము. C† K†. In 2 Pet. కోశము. A† ధర్మము. C† సుకృతము, P† యోగ్యత. K† పుణ్యము G. (Rhen.) and F. See note printed at the food of page 944.

Virtueless, *adj.* destitute of efficacy or operating qualities బలహీనమైన, గుణములేని సత్తలేని, సారము చచ్చిన.

Virtuoso, ver-tû-ō'sō, *n. s.* a man skilled in painting, music, antiquities, and curiosities చిత్రము, సంగీతము, వింతవస్తువులను విచారించడము, వీటిలో సమర్థుడుగా వుండేవాడు. Walter Scott defines it, "one who wishes to know and will know everything" సమస్తమున్ను తెలుసుకోవలెననే యిచ్ఛగలవాడు. "The doctor's house is full of snakes, fossils, turtles, birds, fishes, &c. all thrown together in the greatest confusion. It makes no matter what it is, the doctor is such a confirmed * that everything is fish that comes to his net. (Featherstonhaugh 1. 195.) See Addison's remarks, in Tatler, No. 216.

Virtuous, ver'tû-us, *adj.* morally good, chaste, upright ధర్మమైన, పుణ్యమైన. a * act ధర్మము, పుణ్యము. a * man ధార్మికుడు, పుణ్యవంతుడు, పెద్దమనిషి. a * woman పతివ్రత. the wives of the Lambadis are very * లంబాడీ వాండ్ల పెండ్లాలు నిండా పతివ్రతలు, వాండ్లవద్ద వ్యభిచారము లేదు.

Virtuously, *adv.* ధర్మముగా, నీతిగా, సన్మార్గముగా, వ్యభిచారము లేకుండా. they live * వాండ్లు వ్యభిచారము లేకుండా ప్రవర్తిస్తారు.

Virulence, vir'û-lence, *n. s.* malignity, a wicked temper వైషమ్యము, ద్వేషము, విరోధము.

Virulent, vir'û-lent, *adj.* venomous ఉగ్రమైన, తీక్ష్ణమైన, క్రూరమైన, విషమైన. * language

దూషణ.

Virus, *n. s.* foul matter from ulcers చిమునీరు, రసికె.

Vis, *n. s.* vital force ప్రభావము. * inertiæ జైతన్య ప్రభావము.

Visage, vis'āge, *n. s.* the face ముఖము, మోము.

Viscid, vis'cid, *adj.* glutinous; sticky జిగటగా వుండే, బంకగా వుండే.

Vis-count, vī'count, *n. s.* a title of nobility next below the earl నవాబు, రాజు, యీలాగంటిదక్షా ఎరల్ అనేవానికి రెండో పట్టము గలవాడు. Dz. says జుతినవర్గ కి యొక్క ఉపాధివిశేషము.

Viscountess, vī'count-ess, *n. s.* రాణి. వై కౌంటు యొక్క భార్య.

Vis-cous, vis'cus, *adj*, glutinous, adhesive, clammy బంకలుపాగే, జిగటగా వుండే, పిసపిసలాడే.

Vis-cus, vis'cus, *n. s.* కడుపులో వుండే మాంస విశేషము హృదయము. పేగులు. మూత్ర కోశి మొదలైనవి.

Vishnu, *n. s.* విష్ణువు. This name is equivalent to Jupiter.

Visibility, vis-i-bil'i-ty, *n. s.* the state or quality of being visible దృష్టిగోచరత్వము. దృశ్యత్వము. ప్రత్యక్షత.

Visible, vis'i-ble, *adj.* perceivable by the eye, apparent దృశ్యమైన. అగుపడే. కంటికి తెలిసే. స్పష్టమైన, విశదమైన. when he became * వాడు కండ్లకు అగుపడేటప్పటికి. darkness * కమపడే చీకటి.

Visibly, vis'i-bly, *adv.* so as to be seen, plainly స్పష్టముగా, కంటికి తెలిసేటట్టుగా. this road is * crooked యీ దారి చూస్తే వంకరగా వున్నది.

Vision, vizh'on, *n. s.* act of seeing, faculty of sight; a phantom దర్శనము దృష్టి దర్శనశక్తి, ఛాయ, స్వప్నదర్శనము.

Visionary, vizh'on-ar-y, *adj.* imaginary, not real మాయమైన, మిథ్యయైన, భ్రామికమైన, లేనిపోని.

Visionary, vizh'on-ar-y, *n. s.* a credulous fool లేనిపోనివాటిని నమ్మేవాడు.

To Visit, vis'it, *v. a.* పోయిచూచుట, వచ్చిచూచుట. he *ed the place అక్కడికి పోయి ఆ స్థలమును చూచినాడు. I *ed his house అతని యింటికి పోయి చూచితిని. the doctor *s his patients ఆ వైద్యుడు రోగుల యిండ్లకు పోయి చికిత్స చేస్తున్నాడు. to touch as the breeze does a flower సోకుట, తాకుట. తగులుట. in the theological sense to punish శిక్షించుట, ప్రాయశ్చిత్తము చేసుట. his sins have *ed him, he is severely *ed for those sins వాడి పాపములే వాణ్ని చుట్టుకొన్నవి. వాడు చేసినదే వాణ్ని కట్టి కుడుపుతున్నది. when God *ed them with sickness దేవుడు వాండ్లకు రోగమును కలగచేసినప్పుడు. the town was *ed by a storm ఆ పట్టణమునకు గాలివాన వుపద్రవము తగిలినది. the city was *ed with disease రోగము ఆ వూళ్లో తగిలినది, సంభవించినది. their sorrows shall be *ed on thy head వాండ్ల వుసురు నీకు తాకును. he hath *ed and redeemed his people అయన వాండ్లను చూచి రక్షించినాడు. విలోకించి రక్షించెన్.

To Visit, vis'it, *v. n.* to go or come to see దర్శనమునకు పోవుట. దర్శనమునకు వచ్చుట. we do not * వారికి మాకూ యెప్పటికి దర్శనము లేదు. he lives near me, but we do not * మాయింటి దగ్గిరనే వున్నాడుగాని మేము వొకరినొకరు పోయి చూడడము లేదు. they do not * much వాండ్లు యెక్కువ పరస్పరం దర్శనానికి పోవడము లేదు. these people * a great deal వాండ్లు పరస్పరం వొకరిని వొకరు పోయి చూచుకొంటూనే వుంటారు.

Visit, vis'it, *n. s.* the act of going to see దర్శనమునకు పోవడము, పోయిచూడడము. we paid a * to the mountain ఆ కొండను పోయి చూచినాము. we paid him a * అయనను పోయి చూచినాము, అయన దర్శనము చేసినాము.

Visitant, vis'it-ant, *n. s.* దర్శనమునకు వచ్చేవాడు, దర్శనమునకు పొయ్యేవాడు.

Visitation, vis-it-ā'shon, *n. s.* inspection; infliction of judgments; exhibition of mercy పరీక్ష, విమర్శ, వచ్చిచూడడము, పరిశోధన, దైవఘటన, దైవికము, దయాప్రకాశనము. a bishop's * పెద్ద పాదిరి చేసే శిష్య సంచారము. by the * of God దైవికము చొప్పున, దైవఘటనచేత. this was a severe * యిది దేవుడు చేసిన శాస్తి. In Luke XIX. 44. స్వర్గారోహణ. A†.

Visiter, Visitor, vis'it-or, *n. s.* one who comes or goes to see another దర్శనమునకు వచ్చే

కాడు, దర్శనమునకు పోయ్యేవాడు. an occasional judge అప్పుడప్పుడు నియమించబడే వొక అధికారి, న్యాయాధిపతి.

Visor, vis'or, *n.s.* ముఖానికి వేసుకొనే యినప జీరా, కవచము.

Vista, vis'ta, *n. s.* a long view or prospect between two rows of trees; an avenue తోపు, రెండు పక్కలా వాల్పుగా వుండే చెట్లనడమ అగుపడే దారి.

Visual, vizh'û-al, *adj.* belonging to the sight దర్శనోపయోగియైన, దృష్టి సంబంధమైన, దర్శేంద్రియ సంబంధమైన. this is beyond his * powers అది దృష్టిగోచరము కాదు.

Vital, vī'tal, *adj.* pertaining or contributing to life, containing life, being the seat of life ప్రాణాధారమైన, జీవాధారమైన, ఆయువట్టుగా వుండే. the * frame దేహము, శరీరము. the * moisture కళలు. this hot wind dries up the * moisture యీ వడగాలి కళలన్నిటిని పీలుస్తున్నది. the * spark ప్రాణము. there is a * difference between these two యీ రెంటికి నిండా భేదము వున్నది. * religion విశేషభక్తి. this is a * point యిది అతి ముఖ్యము, యిది పరమ ముఖ్యము. * Christianity స్వచ్ఛమైన భక్తి.

Vitality, vī-tal'i-ty, *n. s.* power of maintaining life సజీవత్వము, ప్రాణధారిత్వము, జీవనోపయోగ్యత్వము. it has an inherent spirit of * అది మొండి ప్రాణము గలదిగా వున్నది

Vitally, *adv.* essentially ప్రాణహానికరముగా, ముఖ్యముగా, అతి. * important అతి ముఖ్యమైన. * prejudicial అతిదుష్ట.

Vitals, vī'tals, *n. s.* parts essential to life మర్మస్థానము, ఆయువట్టు, అపాయస్థలము, ప్రాణముగా వుండే స్థానము. this hot wind dries up the * యీ వడగాడ్పు కళలను పీలుస్తున్నది, ప్రాణమును కుంగదీస్తున్నది.

Vitex Negundo, or Chaste Tree, *n. s.* వావిలిచెట్టు

To Vitiate, vish'i-āte, *v. a.* to deprave, spoil, corrupt చెరుపుట, భ్రష్టుచేసుట, దుర్బలముచేసుట. this *s his evidence యిందువల్ల వాడి సాక్షి దుర్బలమైపోయినది.

Vitiation, vish-i-ā'shon, *n. s.* depravation; corruption చెరపడము, భ్రష్టుచేయడము. a rendering invalid దుర్బలము చేయడము. by the * of the air గాలి కెడిపోయినందున, అనగా దుర్గంధము కలగడమువల్ల. * of language గ్రామ్యము. through the * of their morals వాండ్ల నీతి చెడిపోయినందున.

Vitious, vish'us, *adj.* vicious, corrupt, immoral, wicked, refractory దుర్మార్గమైన, దుష్ట, చెడ్డ, దౌర్జన్యమైన. a * man దుష్టుడు. * acts దుష్కార్యములు. a * horse కొంటె గుర్రము. this is a * meaning of the word యిది ఆ మాటకు అపార్థము.

Vitreous, vit'rē-us, *adj.* glassy; resembling glass కాచమువలె వుండే, స్ఫటికమువలె వుండే.

Vitrification, *n. s.* the act or process of converting into glass గాజు కావడము, కాచముకావడము. after the * of the bricks యిటికెలు చిట్టెము కట్టిన తర్వాత.

Vitrified, *adj.* converted into glass గాజైన, కాచమైన. the bricks were * by the heat of the fire ఆ యిటికెలు చిట్టెము కట్టినవి

To Vitrify, vit'ri-fy̆, *v. n.* to become glass గాజు అవుట. after the bricks vitrified ఆ యిటికెలు చిట్టెము కట్టిన తర్వాత.

Vitriol, vit'ri-ol, *n. s.* copperas, a compound of the acid of sulphur and a metal తుత్తము. మైలతుత్తము. blue * మైలతుత్తము. white * పాలతుత్తము. green * కసీసము.

Vitriolic acid, *n. s.* కాసీస ద్రావకము.

Vitriolized, *adj.* (mixed or burned with vitriol: B. Franklin) భస్మమైన.

Vitry, *n. s.* (a certain mixed metal) కంచు.

To Vituperate, vi- *or* vī-tū'per-āte, *v. a.* to censure, to blame దూషించుట నిందించుట, తిట్టుట.

Vituperative, *adj.* censuring తిట్టే, నిందించే, దూషించే. * language తిట్లు. దూషణ.

Vitus, *n. s.* name of a monk ఒక ఋషి పేరు. St. Vitus's dance వాత యీడ్పులు. he has got St. Vitus's dance వానికి వాయువుచేత వంకర టొంకరగా యీడ్చే యీడ్పు కలిగియున్నది.

Vivacious, vi-vā'shus, *adj.* lively, sprightly, brisk, gay చురుకుగల, చపలం, చాకచక్యముగల.

Vivaciously, *adv.* briskly చురుకుగా, చపలం, చాకచక్యముగా.

Vivaciousness, *n. s.* briskness చురుకు, చపల, చాక

చక్యము.

Vivacity, vi-vaś'i-ty, *n.s.* sprightliness, liveliness చురుకు. వడి, ఉల్లాసము, చాకచక్యము. want of * చురుకులేమి, ప్రాణుమాలిక. with * చురుక్కున, వడిగా.

Viva-Voce, *adj.* నోటిమాటగావుండే. a viva voce examination వ్రాత మూలకముగా కాకుండా నోటి మాటలుగా చేసిన విమర్శ. he was examined partly in written exercises and partly viva voce అతణ్ని కొంత మట్టుకు వ్రాత మూలకముగా నున్ను కొంత మట్టుకు నోటి మాటలుగానున్ను పరిక్షించడమైనది. he was invited to a viva voce discussion మాట్లాడుతూ వుందాము రమ్మని వాణ్ని పిలిచినారు.

Vivid, viv'id, *adj.* lively, bright ప్రకాశమైన. ఉజ్వలమైన, తళతళలాడే. * flashes of lightning తళచ్చు తళచ్చు మనే మెరుపులు. I have a * recollection of this యిది నాకు బాగా జ్ఞప్తి వున్నది. a * resemblance తద్వత్తుగా వ్రాసినది. I have a * remembrance of his Kindness వాడు చేసిన వుపకారము నేను యెంత మాత్రము మరిచిపోలేదు. నా మనమున నాటి వున్నది.

Vividly, *adv.* with strength, with brightness. ప్రకాశముగా. తళతళమని. this is * impressed upon my mind యిది నా మనసులో గట్టిగా నాటి వున్నది.

Vividness, *n. s.* liveliness, brightness తేజస్సు, ప్రకాశము, తళతళ. from the * of the light ఆ వెలుతురు నిండా ప్రకాశముగా వుండినందువల్ల.

Vivification, *n s.* bringing to life, revival ప్రాణము వచ్చేటట్టు చేయడము. after the * of the egg ఆ గుడ్డుకు ప్రాణము వచ్చేటట్టు చేసిన తర్వాత.

To Vivify, viv'i-fý, *v. a.* to make alive, to animate జీవము వచ్చేటట్టుచేసుట, బ్రతికించుట. after the heat vivified the eggs యెండచేత గుడ్లకు ప్రాణము వచ్చిన తర్వాత.

Viviparous, vī-vip'a-rus, *adj.* producing the young without an egg జరాయుజమైన. birds are oviparous; quadrupeds are * పక్షులు అండజములు, చతుష్పాజ్జంతువులు జరాయుజములు.

Vixen, vixn, *n s.* scold గయ్యాళి, తిట్టుబోతు.

Viz. (contraction of Videlicet) అనగా. in the next three months * December, January, February వచ్చే మూడు నెలలలో, అనగా డిశంబరు, జనవరి, ఫిబ్రవరి యీ మూడు నెలలలో.

Vizard, viz'ard, *n. s.* head piece or mask ముఖానికి వేసుకొనే యినప శిరా, కవచము.

Vizier, viz'yér *or* vi-zhēr', *n.s.* a minister మంత్రి, వజీరుడు.

Vocabulary, vó-cab'ú-lar-y, *n. s.* a list of words; a dictionary వాక్యావళి, శబ్దకోశము, నిఘంటువు.

Vocal, vō'cal, *adj* having voice; uttered by the mouth స్వరవిశిష్టమైన, ఉక్తమైన, ఉచ్చరించబడ్డ, నోటచెప్పబడ్డ. * music నోట పాడిన గీతము.

Vocally, vō'cal-ly, *adv.* articulately, in words ఉచ్చారణ పూర్వకముగా, నోటిమాటలుగా.

Vocation, vó-cā'shon, *n. s.* calling, employment, business వృత్తి. వ్యాపారము. ఉద్యోగము. పని.

Vocative, voc'a-tive, *n. s.* the case of nouns in grammar used in calling or speaking to సంబోధన.

To Vociferate, vó-ćif'er-āte, *v. n.* to utter with a loud voice అరుచుట, బిగ్గరమాట్లాడుట, పెద్ద గొంతు పెట్టి అరుచుట.

Vociferation, vó-ćif-er-ā'shon, *n. s.* a violent outcry కేక. అరుపు. పెద్ద గొంతు పెట్టి అరవడము.

Vociferous, vó-ćif'er-us, *adj.* noisy, loud, clamorous అరిచే, కేకలువేసే.

Vogue, vōg, *n. s.* fashion లోకాచారము. వాడుక. this is the public *, i. e. talk, report వదంతి. లోక ప్రతీతి. the books now in * యిప్పట్లో వాడుకలో వుండే గ్రంథములు. * meaning వాడికెగా వుండే అర్థము, సాధారణముగా వుండే అర్థము. English learning is much in * here యిక్కడ యింగ్లీషు చదువు నిండా తరుచుగా వున్నది.

Voice, vôiće, *n. s.* sound uttered by the mouth, a vote కంఠధ్వని, కంఠము, ధ్వని, శబ్దము, కూత, సమ్మతి. she lifted up her * and wept పెద్ద గొంతుపెట్టి యేడ్చినది. a low * హీనస్వరము. a fine body of * శారీరము. deep * గంభీర స్వరముగల. I had no * in the business అందున గురించి నా సమ్మతి అక్కరలేదు. అందులో నాకు అధికారము లేదు. the causal * in verbs నిమంత ప్రయోగము, అనగా చేయించు. వ్రాయించు.

ఇష్టాబ్ది.

Voiceless, *adj.* having no voice కంఠములేని, గొంతు లేని, మూగఅయిన.

Void, vôid; *adj.* empty, unoccupied, destitute, null శూన్యమైన, హీనమైన, ఉత్త, లేని. the house is at present * ఆ యిల్లు యిప్పుడు ఖాళీగా వున్నది. this medicine left the belly * యీ మందువల్ల కడుపు వుత్తదై పోయినది not being signed the bond is * చేవ్రాలు లేనందున, ఆ పత్రము వ్యర్థముగా వున్నది. * of sense తెలివిలేని. * of meaning అర్థములేని.

Void, vôid, *n. s.* an empty space, emptiness శూన్యస్థానము, హీనత. the loss of this business left a * in his mind యీ పని పోవడమువల్ల వాడి మనను శూన్యముగా వున్నది, అనగా యేటూ తోచక వున్నది.

To Void, vôid, *v. a.* to evacuate విసర్జించుట, యేరుగుట. he *ed several worms వాడి కడుపులో నుంచి నానా యేటిక పాములు వడ్డవి.

Vol. *contraction* of volume పుస్తకము. the book is in three vols. ఆ గ్రంథము మూడు పుస్తకములుగా వున్నది, మూడు సంపుటములుగా వున్నది.

Volant, vō'lant, *adj.* flying ఎగిరే.

Volatile, vol'a-tile, *adj.* lively, not steady చపలమైన, చంచలమైన. she is very steady but her sister is * అది నిబ్బరమైన మనిషి, దాని చెల్లెలు చపలురాలు. a man of * disposition చపలుడు, బుద్ధిస్థిరము లేనివాడు.

Volatility, *n. s.* fickleness చలచిత్తము, చిత్తచాంచల్యము.

Volatilized, *adj.* turned into vapour పొగగా యెగిరిపోయిన, ఆవిరిగా యెగిరిపోయిన.

Volcano, vol-cā'nō, or Vulcano, *n. s.* an opening in the earth which emits, flames, stones, &c. a burning mountain అగ్నిపర్వతము, జ్వాలాముఖి, అగ్నిపురము, భూములోనుంచి లేచిన ఘోరమైన మంట, దీని జ్వాలలతో కూడా రాళ్ళు మొదలైనవి యెగురుతవి.

Volition, vō-lish'on, *v. s.* willing, act of will power to will ఇచ్ఛ, స్వేచ్ఛ, స్వసంకల్పము. an infant has no power of * బిడ్డకు స్వబుద్ధి లేదు.

Volley, vol'lē, *n. s.* a number of darts, balls, or words sent together ఒకవరసగా వేసిన అనేక బాణములు, గుండ్లు, తిట్లు. they fired three vollies of guns పిరంగులు మూడు వరసలు కాల్చినారు. a * of arrows వొకదెబ్బన వేసిన అనేక బాణములు. a * of curses అనేకతిట్లు, గంపెడుతిట్లు.

Volubility, vol-ū-bil'i-ty, *n. s.* fluency of speech ఝరి, వాగ్ధాటి, వాచాలత. from the * of his speech వాడు బిరబిర మాట్లాడినందున, వాడి వాగ్ధాటివల్ల.

Voluble, vol'ū-ble, *adj.* fluent in words వాగ్ధాటి గల, వాచాలత.

Volubly, *adv.* in a rolling or fluent manner వడిగా.

Volume, vol'ūme, *n. s.* part of a book సంపుటము, ఖండము. this book is in four *s యీగ్రంథము నాలుగు సంపుటములుగా వున్నవి. or body of water జలసముదాయము. this fact speaks *s for him వాడిన్ని గురించి యిది లక్ష వుదాహరణలకు సమానము. యిది వుండగా వేరే సాక్ష్యమెందుకు. it would take up a * to narrate all the particulars. ఆ వివరములన్ని చెప్పితే వొక గ్రంథమవును *s of abuse గంపెడు తిట్లు. In Heb. X. 7. κεφαλίς చరిత్ర. A† పర్వం. C† B† omits it. మనువు P† which is a blunder fox మడుపు. the * of the water being so great ఆ జలము యొక్క మొత్తము నిండుగా వుండినది గనక. * of sound శబ్దఘనత. *s of smoke ధూమస్తోమము. a * of air వాయుస్తోమము the * of her person filled the door ఆ దడవ దాని వొంటితో నిండిపోయినది.

Voluminous, vō-lū'mi-nus, *adj.* having written much విస్తారమైన, గ్రంథ బాహుళ్యముగా వుండే. the book became * ఆ గ్రంథము నిండా పెరిగినది.

Voluminously, vō-lū'mi-nus ly, *adv.* very copiously విస్తారముగా, గ్రంథబాహుళ్యముగా, గ్రంథము పెంచి.

Voluntrily, vol'un-tar-i-ly, *adv.* spontaneously స్వేచ్ఛగా, స్వబుద్ధిగా, తనకుతానే.

Voluntary, vol'un-tar-y, *adj.* acting by choice స్వేచ్ఛగాచేసే, కావలెనని తనకు తానే చేసే. a * obligation వ్రతము. In Col. II. 17. * humility (here the word * is omitted) నమ్రత. A†.

Voluntary, vol'un-tar-y, *n. s.* a piece of musick played at will ఒక విధమైన సంగీతము.

Volunteer, vol-un-tēr', *n. s.* (a freshman) one

who serves by his own choice తనకు తానే సొంత పనిలో ప్రవేశించి ప్రవర్తించేవాడు. ఉద్యోగము కొరకు జీతము లేకుండా పని చూస్తూ వుండేవాడు.

To Volunteer, vol-un-tēr', *v. a.* to give without beiging asked అడగక వుండగా తామగా చెప్పుట. he *ed an opinion about this తన్ను అడగక వుండగా తనకు తానే దీన్ని గురించి తన అభిప్రాయమును చెప్పినాడు.

To Volunteer, vol-unt-ēr', *v.n.* to enter into any service of one's free will తనకు తానే సొంత పనిలో ప్రవేశించి చూచుట. ఉద్యోగ నిమిత్తమై జీతము లేక తనకు తానై కొలువుచేసుట. nobody *ed for the duty యీ పనికి యెవరూ ముందు పడలేదు.

Voluptuary, vō-lup'tū-ar-y, *n. s.* one given to luxury భోగి, సుఖభోగి, శృంగార పురుషుడు, కాముకుడు, విషయాసక్తుడు.

Voluptuous, vō-lup'tū-us, *adj.* luxurious, sensual సుఖభోగియైన, కాముకుడైన, పంచేంద్రియ బద్ధుడైన, విషయాసక్తుడైన.

Voluptuously, *adv.* luxuriously సుఖభోగిగా, విషయాసక్తుడై, కొంటెగా.

Voluptuousness, *n. s.* luxuriousness విషయాసక్తత, సుఖభోగిత్వము, కొంటెతనము.

Volute, vō-lūte', *n. s.* a kind of spiral scoroll గచ్చుపనిలో పాగా వంటి మడతరూపు.

To Vomit, vom'it, *v. n.* to cast up the contents of the stomach వమనమవుట, వాంతియవుట.

To Vomit, vom'it, *v. a.* to cast out of the stomach వాంతిచేసుట, కక్కుట. they *ed abuse against him వాణ్ని నిండా తిట్లు తిట్టినారు.

Vomited, *adj.* ejected from the stomach through the mouth వమనముచేయబడ్డ, వాంతిచేయబడ్డ, కక్కిన.

Vomiting, *n. s.* the act of ejecting the contents of the stomach through the mouth వాంతి, వమనము. billious * పసరు కక్కడము.

Voracious, vō-rā'shus, *adj.* greedy to eat or devour అతిఖాతురముగల, తిండికి బేబరించే. * animals like the tiger తిండికి దేవులాడే పులివంటి మృగములు.

Voraciously, *adv.* అతిఖాతురముగా, తిండిమీద ఆతురముగా, తిండికి బేబరిస్తూ.

Voracity, vō-ras'i-ty, *n. s.* greediness or appetite అతిఖాతురము, బుభుక్ష.

Vortex, vŏr'tex, *n. s.* a whirlpool; a whirling motion సుడివలె తిరగడము, సుడి, ఆవర్తము, సందడి, అల్లకల్లోలము, కలహము జరిగే స్థానము.

Votary, vō'ta-ry, *n. s.* one devoted by vow to any service or course of life భక్తుడు, దాసుడు, సేవకుడు. a * of Bacchus మద్యపానము చేసే వాడు. a * of Venus లంజ. a * of pleasure సుఖభోగి.

Vote, vōte, *n. s.* suffrage సమ్మతి, అంగీకారము, మాట. by common * these men are very clever వీండ్లు గట్టివాండ్లని అందరున్ను అంటారు. my * is of little value నా మాటను యెవరు అడుగు తారు. they gave him their *s వాండ్లందరు వాణ్ని సమ్మతించినారు. he gained a few *s వాణ్ని కొందరు వొప్పుకొన్నారు. I have no * in the affair ఆ వ్యవహారములో నా మాట చెల్లదు. నా అభిప్రాయము, అడగరు.

To Vote, vōte, *v. a.* and *v. n.* to choose, or give by vote సమ్మతిని తెలియచేయడమువల్ల నిర్ధారణ చేసుట, సమ్మతిని చిహ్నమూలముగా నిర్ధారణ చేసుట, తనమాట చెప్పుట, తన అభిప్రాయమును తెలియచేసుట. I * this wrong యిది తప్పినదని నా అభిప్రాయము. I * for him నేను అతని పక్షముగా చెప్పుతున్నాను, నా అభిప్రాయము అతని పక్షముగా వున్నది. I * for returning మళ్లీపోవడమే వుత్తమమనేది నా మాట.

Voter, vōt'ĕr, *n. s.* one entitled to vote తన అభిప్రాయమును చెప్పడానకు అధికారము గలవాడు.

Votive, vō'tive, *adj.* devoted అర్పించబడ్డ, సమర్పించబడ్డ, మొక్కి తెచ్చిన, నియమించబడ్డ.

To Vouch, vouch, *v. a.* to state as an opinion; to attest, to maintain ప్రమాణముగా చెప్పుట, సాక్షిచెప్పుట, దృఢిగా చెప్పుట. can you * for this? యిందుకు నీవు వుత్తరవాదిగా వుండగలవా. I will * for it, that he paid the money రూకలు చెల్లించినాడని నేను గట్టిగా నమ్మినాను.

Vouchee, *n. s.* మధ్యవర్తి.

Voucher, vouch'ĕr, *n. s.* a paper that confirms any thing దస్తావేజు, సాధకము.

To Vouchsafe, vouch-sāfe', *v. a.* to condescend, to grant దయచేసుట, అనుగ్రహించుట, కృపచేసుట.

Vow, vow, *n. s.* a solemn or religious promise వ్రతము, ప్రార్థన, మొక్కు, సంకల్పము. to perform a * మొక్కు చెల్లించుట.

To Vow, vow, *v. n.* to make solemn promises ప్రార్థనచేసుకొనుట, మొక్కుకొనుట.

Vowed, *adj.* solemnly promised to God ప్రార్థన చేసుకోబడ్డ, మొక్కుకోబడ్డ. the thing * మీదెత్తి కట్టబడ్డది, ముడుపు.

Vowel, vow'el, *n. s.* a letter which can be uttered by itself అచ్చు, స్వరము, ప్రాణము. అనగా a-e-i-o-u-y యీ అక్షరములు. a long * దీర్ఘాచ్చువు. a short * హ్రస్వాచ్చువు.

Voyage, vôy'âje, *n. s.* a passage by water నీళ్ళమీద పోవడము, వాడ యెక్కి పోవడము. his * lasted three months వాడు మూడు నెలలు నీళ్ళమీద పోయి వుండినాడు. the * of life జీవించి వుండే కాలము, ప్రాణముతో వుండే కాలము.

To Voyage, vôy'âje, *v. n.* to go by sea నీళ్ళమీద పోవుట, వాడయెక్కిపోవుట, సముద్రముమీద పోవుట.

Voyager, vôy'âje-ŭr, *n. s.* one who travels by sea సముద్రముమీద పొయ్యేవాడు.

Vraisemblence, *n. s.* probability నిశ్చయము, జాడ. there is no * in this story యీ కథ నిజమైనట్టు తోచలేదు.

Vulcan, *n. s.* the god of fire అగ్నిదేవుడు.

Vulgar, vul'gar, *adj.* common, ordinary, mean సాధారణమైన, నీచమైన, పామరమైన, తుచ్ఛమైన, క్షుద్రమైన, భ్రష్టమైన. the * tongue గ్రామ్యభాష, పామరుల మాటలు. a * word గ్రామ్యశబ్దము, శూద్రమాట. a * person అల్పుడు, నీచుడు. * pronunciation యీసగా వుచ్చరించడము. * talk లోక వదంతి. the * sense of a word రూఢ్యర్థము. a * error పదిమంది పడే భ్రమ, అందరికీ వచ్చే తప్పు. *fractions బిన గుణింతము.

Vulgar, vul'gar, *n. s.* సామాన్యులు, పామరులు, తుచ్ఛులు, అల్పులు. the * often confound these words సామాన్యులు పదేపదే యీ శబ్దములను కలిపివేస్తారు.

Vulgarism, *n. s.* గ్రామ్యము, గ్రామ్యోక్తి. Some *s are ancient phrases, laid aside by men of more elegant education. Thus Holinshed, (concerning anno 1869,) writing in 1570 says (p. 888) "he up with his fist and took the man a blow on the ear."

Vulgarity, vul-gar'i-ty, *n. s.* baseness, rudeness, grossness of manners, clownishness నీచత్వము, తుచ్ఛత, అల్పత్వము. from the * of their manners వాండ్ల మర్యాద నీచముగా వున్నది గనక. A thing may be uncommon and still vulgar—as a Lord Mayor's coach. Vulgarity is poor imitation, or affectation. If successful it is not vulgarity but fashion. Real politeness is ease; neither coarse selfish nor affected. A man may be, like Henry VIII, coarse and brutal, yet not vulgar. A woman may be handsome and clever: and still vulgar. Abstracted from a modern essay 1849. Qualy. Rev. No. 172 of 1850. page 455.

Vulgarly, *adv.* commonly సాధారణముగా. money is * called cash రూకలను సాధారణముగా పైకమంటారు.

Vulgate, vul'gâte, *n. s.* a Latin version of the Bible బైబిలుకు ప్రాచీనముగా వుండే లాటిన భాషాంతరము.

Vulnerable, vul'ner-able, *adj.* that may be wounded హననీయమైన, వధార్హమైన, గాయము తగల తగిన. he is not * వాడి మీద యెవరి బాణము నాటదు.

Vulnerary, vul'ner-ar-y, *adj.* healing గాయము లను మాన్పతగ్గ. * herbs ఓషధులు.

Vulture, vul'ture, *n. s.* a bird పక్షి విశేషము, రాబందు, గూబ. పంతగద్ద, పిల్లిగద్ద, బోరువ గద్ద, బద్ధపక్షి.

Vulva, *n. s.* the womb యోని.

To Vye, *v. n.* to contend, to emulate పోటిచేసుట, పైబడుట, పోరాడుట. they *d with him వానితో పరిపోరినారు. the stags * with the wind in speed తెక్కువడిలో గాలికి సరిమాగవలెనని చూ స్తవి. no person can * with him in wealth భాగ్యముతో వానికి యెవరూ సరిమాగరు.

Vying, *n. s.* competition, పోటీ చేయడము, పోరాడడము, ఘర్షణ.

Vying with, *adj.* competing with, rivalling with ఈడైన, సరియైన, పోటాపోటి. speed * with that

of the stag జింక యొక్క వేగముతో సమానమైన వేగము.

W Contraction of the word West పడమర, పశ్చిమము. S. W. that is, South-west నైరృతిమూల. N. W. that is, North-west వాయవ్యమూల.

Wad, wăd, *n. s.* paper, tow, &c. to stop the charge of a gun, a little bundle బిళ్ళ, అనగా మందుగుండు వేసిన తర్వాత గెట్టించడమునకై వేసే కాకితము, చింపి గుడ్డ మొదలైనది.

Wadding, wăd'ding, *n. s.* a wad, a soft stuffing బిండు, అనగా మందుగుండు వేసిన మీదట తుపాకిలో వేసే చింపికాకితము మొదలైనది. I used a little cotton for * మందు గుండు తుపాకిలో వేసి పైకి బిండు కొరకై రవంత దూది వేసినాను.

To Waddle, wăddle, *v. n.* to walk like a duck బాతు కాతువలె వికారముగా నడుచుట.

To Wade, wāde, *v. n.* to walk through water &c. నీళ్ళలో నడుచుట. I *d through the papers నిండా కష్టపడి ఆ కాకితాలను చదివినాను. I *d through the book in two months రెండు నెలలలో ఆ పుస్తకమును నిండా కష్టపడి చదివి ముగించినాను.

Wafer, wā'fĕr, *n. s.* a thin cake, a thin leaf or dried paste for sealing papers నిండా పలచని నిప్పటి, జాబులకు ముద్రవేసే గోధుమ పిండి బిళ్ళ.

To Waft, wăft, *v. a.* to carry through the air, or on the water కొట్టుకొనిపోవుట, ఆకాశముతో కొట్టుకొనిపోవుట, నీళ్ళమీద కొట్టుకొనిపోవుట. the breeze that *ed us to Madras మమ్మును చెన్నపట్నానికి తీసుకొని పోయిన గాలి. the wind *ed the clouds eastward గాలి మేఘములను తూర్పు తట్టుకై కొట్టుకొని పోయినది. the wind that *ed the vessel to the island ఆ వాడను ఆ దీవికి కొట్టుకొని పోయిన గాలి.

Wafted, *adj.* carried away తీసుకొనిపోయిన, కొట్టుకొనివచ్చిన. odours * on the breeze వాయ్యాసీత సుగంధము, గాలి తీసుకొనివచ్చిన పరిమళము.

To Wag, wag, *v. a.* to shake కదిలించుట, ఆడించుట. the dog wagged his tail కుక్క తోకను ఆడించినది. they wagged their heads at him వాండ్లు చూచి వాండ్లు వెక్కిరింపుగా తల ఆడించినారు.

To Wag, wag, *v. n.* to play, to move ఆడుట, కదులుట.

Wag, wag, *n. s.* a jester హాస్యగాడు, ఎగతాళి చేసేవాడు, నవ్వించేవాడు.

To Wage, wāge, *v. a.* to engage in war చేసుట. they *d war against us మాతో యుద్ధము చేసినారు.

Waged, *adj.* carried on చేసిన. a war that was * for ten years పదేండ్ల దాకా చేసిన యుద్ధము.

Wager, wā'jĕr, *n. s.* a bet పందెము. he laid a * of one hundred rupees వాడు నూరు రూపాయల పందెము వేసినాడు.

Wages, wā'jĕs, *n. s.* hire జీతము.

Waggery, wag'gĕr-y, *n. s.* merriment, sport ఎగతాళి, హాస్యము.

Waggish, wag'gish, *adj.* sportive, merry ఎగతాళియైన, హాస్యమైన.

Waggishly, *adv.* sportively ఎగతాళిగా, పరిహాసముగా.

Waggishness, *n. s.* merriment ఎగతాళి, పరిహాసము.

Waggon, wag'gon, **Wagon**, *n. s.* a large cart పెద్ద బండి, సామానులను తీసుకొనిపొయ్యే నాలుగు చక్రాల పెద్ద బండి, సీమలో దీనికి ముఖ్యముగా యెనిమిది గుర్రములు కట్టుతారు.

Waggoner, wag'gon-ĕr, **Wagoner**, *n. s.* పెద్ద బండిని తోలేవాడు, పక్కన నడిచి తోలుకొనిపొయ్యే వాడు.

Wagtail, wag'tāl, *n. s.* a bird దాసరిపిట్ట, కంప జిట్టపిట్ట, జిట్టంగి, లకుముకిపిట్ట.

Waif, wāf, *n. s.* goods having no known owner, goods thrown away, stray దిక్కుమాలిన గొడ్డు, దిక్కుమాలినది, వాదుడు లేని సొత్తు, తనదనేవాడు లేని సొత్తు.

Wail, wāl, *n. s.* రోదనము, యేడ్పు, మొత్తుకోళ్ళు, గోల.

To Wail, wāl, *v. n.* to lament, to grieve ఏడ్చుట, రోదనముచేసుట.

Wailing, wāl'ing, *n. s.* రోదనము, యేడ్పు, మొత్తుకోళ్ళు, గోల.

Wain, wān, *n. s.* a wagon పెద్దబండి, సీమలో ముఖ్యముగా దీనికి నాలుగు లేక యెనిమిది గుర్రాలు కట్టుతారు. Charles's Wain సప్తఋషి నక్షత్రములు.

Wainscot, wens'cot, *s. s.* the lining of rooms ఇంట్లో గోడకుచేసిన పలకకూర్పు. సన్నపలక. a portrait painted on * సన్నపలకమీద వ్రాసిన పటము. a pistol case made of * సన్నపలకతో చేసిన పిస్తోలు వుంచే పెట్టె. Wainscot means Not solid: mere veneer: paltry shew. So in Tomlin's His. of Engl. 2. 61. his wainscot carcase i. e. his rickety weak body వానిగుల్లవంటి శరీరము.

Wainscoted, *adj.* made of thin plank; fitted with thin plank కూర్పువని చేయబడ్డ. సన్నపలకలతో చేసిన. సన్నపలకలతో కూర్పువని చేసిన. the room was * with looking glass ఆ గదిలో నాలుగు తట్లా గోడలకు అద్దాలు కూర్చి వుండినది.

Waist, wāst, *s. s.* the middle నడుము. her slender * దాని సన్ననడుము, కృశోదరము. the * of a ship వాడయొక్క నడిమి భాగము.

Waist-band, *s. s.* a girdle నడికట్టు.

Waist-coat, wes *or* wāst'cōt, *s. s.* covering of the waist అరచొక్కాయ. a woman's * రవిక. a straight * చేతులు నిడుపుగా వుంచే అరచొక్కాయ, వెర్రివానికి యీ చొక్కాయ వేసి చేతులను వెనక్కు కట్టిపెట్టుతారు.

To Wait, wāt, *v. n.* to attend, watch కాచుకొని వుండుట. కనిపెట్టుకొని వుండుట. నిదానించుట. కాచుట. you must * a little కాస్త కాచవలసినది they * ed till next day మర్నాటిదాకా కాచుకొని వుండిరి. to * at table వడ్డించే పనిలో వుండుట. they *ed for him a long time వాని కోసరము చాలాసేపుదాకా కనిపెట్టుకొని వుండిరి. the servants that * on him అతని దగ్గిర కనిపెట్టుకొనివుండే పనివాండ్లు. when they *ed upon him or visited him వాండ్లాయన దర్శనమునకు పోయినప్పుడు. I will * upon you to the court కచ్చేరిదాకా తమతోకూడా వని కొంటాను. I *ed on him to their house వాండ్ల యింటిదాకా వని కొంటిని. Wait, I say, on the Lord పరమేశ్వర మపేక్షన్న. దేవుణ్ని అపేక్షించు. A† to lie in * పొంచి వుండుట.

To Wait, wāt, *v. a.* to expect ఎదురు చూచుట. they *ed his arrival అతనిరాక కెదురుచూస్తూ వుండిరి.

Waiter, wāt'er, *s. s.* an attending servant పని వాడు. a tide * (an officer who watches the landing of goods at the custom house) సరుకులు దిగుమతి అయ్యేటప్పుడు కావలివుండే జంట్రోతు. a dumb * బల్ల.

Waiting, *s. s.* attending, serving కాచుకొని వుండడము, కనిపెట్టుకొని వుండడము. he is in * వాడు కనిపెట్టుకొని వున్నాడు. a gentleman in * పని వాడు.

Waits, *s. s.* those who sing at night క్రీస్తుమను పండుగలో యింటింటికి పోయి పదములు పాడేవాండ్లు.

To Wake, wāke, *v. n.* to get up మేలుకొనుట. when he woke in the morning తెల్లవారి మేలు కొన్నగానే, నిద్రలేవగానే.

To Wake, wāke, *v. a.* to arouse నిద్రలేపుట. the noise woke me ఆ సందడివల్ల మేలుకొన్నాను. I tried but I could not * him నేను యెంత చేసినా వాడు మేలుకోలేదు. to perform funeral rites ఉత్తరక్రియలు చేసుట.

A Wake, wāke, *s. s.* a fair సంత. a funeral ceremony used in Ireland ఐరులాండు దేశస్థులు చేసే శాకపు ఉత్తరక్రియ. the * of a ship వాడ పోతూ వుండగా వెనకకట్టు నీళ్ళతో అగుపడేజాడ. దీనిపేరు (ablōsu) అబులోసు అంటారు. we followed in his wake ఆయనను వెంబడించి పోయినాము. or sitting up all night, vigil జాగరము.

Wakeful, wāke'fūl, *adj.* watchful, without sleep మెలుకువగల, జాగరూకతగల. the dog is very * కుక్క నిండా మెలుకువ గలది, చిటుక్కుమంటే లేచేటిది. the * nightingale రాత్రంతా పాడేపక్షి.

Wakefulness, *s. s.* watchfulness మెలుకువ, జాగరూకత. from the * of the dog కుక్క నిండా మెలుకువగలది గనక.

To Waken, wākn, *v. n.* to rouse మేలుకొనుట, నిద్రలేచుట.

To Waken, wākn, *v. a.* to rouse నిద్రలేపుట, మేలు కొలుపుట.

Waking, *s. s.* rousing, watchfulness మెలుకువ, జాగరూకత. the sleep that knows no * మెలుకువలేనినిద్ర, అనగా చావు.

To Walk, wāk, *v. n.* to go నడుచుట. at first the horse was galloping, but now he is walking ముందర గుర్రము పరుగెత్తుతూ వుండినది, యిప్పుడు నడగా పోతున్నది. they say, that his ghost as

పొందు దయ్యములుగా తిరుగుతున్నారంటారు. to * about తిరుగుట. to * away వెళ్ళుట. Sir, * in అయ్యా లోపలికి దయచేయండి. he *ed out at noon మధ్యాహ్నము బయట తిరగబోయినాడు. he was walking to and fro యిక్కడికి అక్కడికి తిరుగుతూ వుండినాడు.

To Walk, wâk, *v. a.* to carry along నడిపించుట. he *ed his horse గుర్రాన్ని నడమీద విడిచినాడు. he *ed the garden all day పగలంతా తోటలో తిరుగుతూ వుండినాడు. he *ed the journey నడిచి పోయినాడు.

Walk, wâk, *n. s.* act of moving by steps నడక. గమనము. a gait or method of walking నడిచే వైఖరి. నడిచేతీరి. a path దారి. there were three *s in the garden ఆ తోటలో మూడుదారులు వేసి వుండినవి. will you take a * ? నాతోకూడా కొంత దూరము వస్తారా. behaviour or conduct నడత, మర్యాద, నీతి. course of life or pursuit అధికారము, శక్తి. a sheep * (which is high and dry land where sheep are pastured) గొర్రెలు మేసే ప్రదేశము. this is quite out of his * యిది వాని అధికారములో లేదు. అనగా యిది వానికి అసాధ్యము. this is not within the * of the historian యిది ఆ కథకుని యొక్క అధికారములో లేదు.

Walker, *n. s.* one who walks నడిచేవాడు, సంచరించేవాడు. a night *, or street *, that is a whore ఊరు, బోగముది.

Walking, *n. s.* a moving by steps నడవడము, సంచరించడము, తిరగడము.

Walking stick, *n. s.* a staff to walk with ఊతకోల, చేతికర్ర.

Wall, wâll, *n. s.* గోడ. the * of a temple గుడి యొక్క ప్రాకారము. the *s of a tent డేరా యొక్క గుడ్డగోడ, కనాతు. he went to the *, or he was ruined నోడిపోయినాడు, చెడిపోయినాడు. are you going to run your head against a *? నీవు నీకే చేటు తెచ్చుకొంటావా. he took the * of me వాడు నన్ను అవమానము చేసినాడు, అమర్యాద చేసినాడు. the * of a gun ఫిరంగి గొట్టపు మందము. England has wooden *s ఇంగ్లండు కొయ్యగోడలు గలది, అనగా యుద్ధ నావలచేత సంరక్షించబడుచున్నది.

To Wall, wâll, *v. a.* to inclose with a wall ప్రహరి వేసుట, చుట్టూ గోడవేసుట. he *ed the town ఆ పట్నానికి చుట్టూ గోడ వేసినాడు. he *ed in the garden ఆ తోటకు చుట్టూ గోడ వేసినాడు.

Walled, *adj.* having walls గోడలుగల, ప్రహరిగల, ప్రాకారముగల. a * town చుట్టూ ప్రహరి గోడలు గల పట్టణము.

Wallet, wăl'let, *n. s.* a bag, a knapsack *, a double pouch సంచి, అసిమిసంచి, కమపాల, తోలి.

Walleyed, wâll'ĭd, *adj.* కాయకన్నుగల, ఇది గుర్రములను గురించిన మాట.

Wallflower, *n. s.* గోడలమీదపాకే పుష్పచెట్టు.

Wallfruit, wâll'frût, *n. s* గోడమీద పాకిన చెట్లలో పండిన పండు.

To Wallop, wăl'lop, *v. n.* to walk or move coarsely వికారముగా నడుచుట.

Walloping, *adj.* walking awkwardly వికారముగా నడిచే.

To Wallow, wăl'lō, *v. n.* to roll in the mire &c. పొర్లాడుట. he *s in pleasures ఉల్లాసములో మునిగి తేలుతూ వున్నాడు. people who are wallowing in wealth ఐశ్వర్యములో మునిగి తేలుతూ వుండేవాండ్లు.

Wallpiece, *n. s.* a small cannon గోడమీద పెట్టి కాల్చే చిన్న ఫిరంగి.

Walnut, wâl'nut, *n. s.* అక్రోటుకాయ. of a * colour దామునిచాయగల.

Walrus, *n. s.* సముద్రములో వుండే యేనుగవంటి వొక జంతువు.

Waltz, *n. s.* a wild dance తాండవము.

Wampum, *n. s.* small beads made of different colored shells, used by the North American Indians as money, and also wrought into belts, &c. as an ornament పాలపూసలు, శంఖుపూసలు. a belt of * శంఖుపూసలతో అమర్చిన పట్టి.

Wan, wăn, *adj.* pale పాలిపోయిన, తెల్లబారిన, వివర్ణమైన.

Wand, wănd, *n. s.* a small stick, a staff, a rod ముష్టి, బరికె, దండము, శంగోలము. a riding * (in old English) or whip కొరడా, చబుకు.

To Wander, wăn'dĕr, *v. n.* and *v. a.* to rove, ramble తిరుగుట, సంచరించుట. he *ed the town all night రాత్రింతా వూళ్ళో అల్లాడుతూ

పుండినాడు. his thoughts are wandering వానికి తెలివితప్పి వున్నది.

Wanderer, *n. s.* a rambler దేశమ్మ్మ్మ వారిగా తిరిగే వాడు, అల్లాడేవాడు. the *s in the wilderness అడవిలో తిరిగే వాండ్లు, వనములో సంచరించే వాండ్లు.

Wandering, *adj.* roving, rambling తిరిగే, అల్లాడే, అస్థిరమైన, చపలమైన. * thoughts చపలచిత్తము.

Wandering, *n. s.* travelling without a settled course, peregrination తిరగడము, అల్లాడడము.

To Wane, wāne, *v. n.* to diminish, to decrease క్షయించుట, క్షీణమవుట. the waning moon క్షీణ చంద్రుడు. no marriage is performed when the moon is waning క్షీణచంద్రుడుగా వుండేటప్పుడు వివాహము చేయరాదు, అనగా కృష్ణపక్షములో వివాహము చేయరాదు.

Wane, wāne, *n. s.* decrease of the moon చంద్రుడి యొక్క కళాక్షయము. decline; diminution క్షయము, క్షీణగతి. they perceived that his fortune was on the * వాడి ఐశ్వర్యము క్షీణగతిలోకి వస్తున్నదని కనుక్కొన్నారు.

Waned, *adj.* diminished క్షయించని, క్షీణగతిలోకి వచ్చిన.

Wannion, With a wannion, *adv.* (old English word) meaning with a vengeance ప్రచండముగా, ప్రకోపండముగా.

To Want, wănt, *v. a.* to be without, to need కొరతగా వుండుట, లేక వుండుట, అక్కరవుండుట, ఆశించుట, కోరుట. I * it అది నాకు కావలెను. I do not * that అది నాకు అక్కరలేదు, వద్దు. I do not * water నాకు నీళ్ళతో పనిలేదు. I do not * him to sit here వాడు యిక్కడ కూర్చుండ వలెనని నాకు అక్కరలేదు. come here I * you యింటా నీతో పనివున్నది, యిక్కడికిరా, పనివున్నది. he *s manners వానివద్ద మర్యాదలేదు. what do you *? నీ కేమి కావలెను, నీ వేమి పనికి వచ్చినావు. he *s you వాడు నిన్ను పిలుస్తాడు, రమ్మంటాడు. what I * is a light నాకు కావలసినది దీపము. the horse *s an ear ఆ గుర్రానికి వొక చెవి తక్కువ. this house *s width యీ యింటికి వెడల్పు తక్కువ. this beam *s length యీ దూలమునకు నిడుపు చాలదు. she *s the use of her two hands ఆమెకు రెండు చేతులూ స్వాధీనము లేదు. begin this work and you shall not * aid యీ పనిని ఆరంభించు, నీకు కావలసిన సహాయము నేను చేస్తాను. he *s several of his teeth వానికి కొన్ని పండ్లు పోయినవి. this spear *s a head యీ బల్లెము మొనపోయినది. the carriage *s a wheel యీ బండికి వొక చక్రము లేదు. he *s nothing వానికి యేమిన్ని తక్కువలేదు. it *s an hour of noon మధ్యాహ్నము కావడానకు యింకా గంట తక్కువవున్నది. rich men never * flatterers భాగ్యవంతులకు పొగిడేవాండ్లు తక్కువా. the unhappy never * enemies? దౌర్భాగ్యులకు శత్రువులు లేక వుందరు. I * to go to Nellore నెల్లూరికి పోవలెనని వున్నాను. నాకు నెల్లూరికి పోవలెనని వున్నది. the book that is *ed కావలసి వుండే పుస్తకము you have been wanting to yourself in this business యీ పనిలో నీవు అశ్రద్ధచేసినావు.

Want, wănt, *n. s.* need; necessity, deficiency; defect అక్కర, అగత్యము, లేమి, తక్కువ, కొదవ, లోపము, కొరత. poverty దారిద్ర్యము. he supplied all my *s నాకు కావలసినదంతా జాగ్రత చేసినాడు. * of courage అధైర్యము. * of temper ఆతురము. * of appetite or digestion అజీర్ణము. * of strength బలహీనము. * of energy పాలుమాలిక. a man in * బీదవాడు, పేదవాడు. he is not in * వాడు బీదవాడు కాడు. * of money దారిద్ర్యము. * of sense అవివేకము. * of knowledge అజ్ఞానము. * of judgement తెలివి లేమి, అవివేకము. he is in * of money to do this దీన్ని చేయడానకు వానికి రూకలులేదు. I am in * of a guide నాకు దారి చూపేవాడు కావలెను. being in * of money రూకలు కావలసి. for * of sleep నిద్రలేనందున, చాలనందున.

Wanted, *adj.* needed; desired కావలసిన, అగత్యమైన, అక్కరగా వుండే, లేకవుండే. how much will be *? యెంతవట్టును, I am not *! నేను అక్కర లేదుగదా. no answer is * ప్రత్యుత్తరము అక్కరలేదు.

Wanting, *adj.* needing; deficient అక్కరగా వుండే, కావలసి వుండే, తక్కువగా వుండే, లేకవుండే, లోపముగా వుండే, కొరతగా వుండే. the book that is * లేకవుండే పుస్తకము, లేని పుస్తకము. it is * అది లేక వున్నది, కావలసివున్నది. one thing is * వొకటి తక్కువ. he is always * to

go to his mother వాడు యేతీరా తల్లి దగ్గిరికి పోవతెలంటాడు. * to go there అక్కడికి పెళ్ళవలసి. how can you be so * to yourself? నీవు యిట్లా పాలు మాలడము యెటువంటిది.

Wanton, wŏn'ton, *adj.* roving in sport, sportive, playing loosely, licentious పోకిరియైన, కాముకుడైన, తుంటరియైన, కొంటెయైన. * waste of money దూకలము వ్యర్థముగా పెలవు చేయడము. a * falsehood పూరికె చెప్పిన అబద్ధము, అట్లాటకు చెప్పిన అబద్ధము. * frolicks శృంగారచేష్టలు, కొంటె పనులు. * cruelty నిర్హేతుకముగా చేసిన క్రూరమైనపని. * abuse పూరికె తిట్టినతిట్లు, నిర్హేతుకమైన తిట్లు. a * book శృంగార కావ్యము, పోకిరి పుస్తకము.

A Wanton, wŏn'ton, *n. s.* a lascivious woman కాముకురాలు, శృంగారవతి.

To Wanton, wŏn'ton, *v. n.* to play loosely, to rove and ramble without restraint తుంటగా తిరుగుట, అల్లాడుట.

Wantonly, *adv.* in a licentious manner కొంటెతనముగా, పోకిరితనముగా. they talked very * వాండ్లు నిండా కొంటెతనముగా మాట్లాడినారు.

Wantonness, *n. s.* lasciviousness కొంటెతనము, పోకిరితనము. he did this out of pure * వాడు యిది వట్టి కొంటెతనముచేత చేసినది.

Wapentake, wap'en-tāke, *n. s.* (division of a district) తుకుడి, తాలూకా, యీ శబ్దము యిప్పుడు వాడుక లేదు.

War, wăr, *n. s.* contention యుద్ధము, కయ్యము, పోరు, జగడము. a man of * యుద్ధశూర. she is a man of * అది యుద్ధశూర.

To War, wăr, *v. n.* to make or carry on war యుద్ధముచేసుట.

To Warble, wăr'ble, *v. n.* to quaver any sound, to sing కలధ్వని చేసుట. సరళముగా పలుకుట. పాడుట. See Barrow's Works 1. 399. New objects with a gentle touch warble upon the corporeal organs.

Warbler, *n. s.* a singer, a singing bird పాడేటిది, పాడేపక్షి, కోకిల స్వరమువంటి స్వరముగల పక్షి.

Warbling, *adj.* singing సరళమైన, మధురమైన.

Warblingly, *adv.* సరళముగా, మధురముగా, కలకల.

Ward, wărd, *n. s.* watch, guardianship, district; part of a lock or key, a person under a guardian కావు, కావలి, సంరక్షకత్వము, పేట, తాళపు చెవి సందు, బిగవుగంటి, తాళములో నూరు బిగము వట్టకుండా వుండడమునకై అతికివుంచే యినప తునక, సంరక్షణలో వుండే వాడు. they kept watch and * కావలిగా తిరిగినారు. a bear * పెలుగ్గొడ్డును పెంచేవారు. they put him in * కావలి చెరలో పెట్టినారు. he is a * of my father's వాడు మా తండ్రి సంరక్షణలో వుండే పిల్లగాడు.

Ward, wărd, **Wards**, *adv.* వైపుకు, తట్టుకు. heavenward or heavenwards ఆకాశమునకై. homeward or homewards యింటివైపుగా. godward యీశ్వర విషయమునందు, దేవుని యెడల. northwards ఉత్తరముగా. eastwards తూర్పుగా, తూర్పువైపుగా. towards me నావైపు, నా తట్టుకై. they were good towards him వాని యెడల మంచివాండ్లుగా వుండినారు.

To Ward off, *v. a.* to keep off తట్టగొట్టుట, నివారించుట. he *ed off the blow ఆ దెబ్బను తట్ట గొట్టి వేసినాడు.

Warden, wărdn, *n. s.* a superintendent పాలకుడు, రక్షకుడు, అధికారి, పారుపత్తి. the church * గుడి ధర్మకర్త. the * of the poor (an officer in Ireland) భిక్షగాండ్ల సంగతి విచారించే అధికారి.

Warder, *n. s.* a keeper; a guard కావలివాడు, తలారి. a truncheon దండము, వేత్రము, సోటా కర్ర.

Wardrobe, wărd'rōbe, *n. s.* wearing apparel in general ఉడుపు, బట్టలు. he had a good * వాడు మంచి బట్టలు కట్టుకూ వుండినాడు. మంచి వుడుపు వేసుకొంటూ వుండినాడు. a place for apparel బట్టలు వుంచే స్థలము.

Wardship, wărd'ship, *n. s.* guardianship; care సంరక్షకత్వము, పాలనము. pupilage సంరక్షణలో వుండడము.

Ware, wăre, *past tense* of the verb to Wear, more frequently Wore.

Ware! wăre, *interj.* that is *Beware of!* భద్రము, జాగ్రత.

Ware, wăre, *adj.* (for aware) being in expectation of యెదురుచూచే. before I was * of him అతడు వచ్చునని నేను యెంతమాత్రము యెంచక మునుపే.

Ware, wăre, **Wares**, *n. s.* goods; merchandise

నరుకు. china * పింగాణులు. earthen * కుమ్మర స్వరూపాలు, కుండచట్లు. glass * గాజు సామాను, కాచము. pewter * సీసపు పాత్రలు.

To Warehouse, wāre'hoŭse, *v. a.* to deposit in a warehouse కొట్టులోపడవేసుట, భద్రముచేసుట, పెట్టుట.

Warehouse, wāre'hoŭse, *n. s.* a storehouse సరుకులు పెట్టే గిడ్డంగి, మళిగ.

Warfare, wâr'fâre, *n. s.* conflict యుద్ధము.

Warily, wā'ri-ly, *adv.* cautiously, prudently జాగ్రతగా, పదిలముగా, ఎచ్చరికగా.

Wariness, *n. s.* heedfulness ఎచ్చరిక, జాగ్రత.

Warlike, wâr'lı̄ke, *adj.* adapted to war, military యుద్ధసంబంధమైన, యుద్ధార్హమైన, యుద్ధోపయోగమైన, శౌర్యముగల, శూరత్వముగల. * preparations యుద్ధ సన్నాహములు. they are a * people వాండ్లు శూరులు. I heard the * sound of a trumpet యుద్ధ సంబంధమైన కాహళీ స్వనము విన్నాను.

Warlock, *n. s.* (a Scotch word) a wizard కూనష్టిగాడు, తోడుబోతు.

Warm, wârm, *adj.* a little hot వెచ్చని, ఉష్ణమైన. * water వేణ్ణీళ్ళు. * weather యెండ కాలము. before the food was * he removed it యింకా వెచ్చకాక మునుపే దాన్ని తీసివేసినాడు. * climate ఎండ అధికముగా వుండే దేశము. * bath వేణ్ణీళ్ళ స్నానము. zealous శ్రద్ధగల, ఆశగల. a * friend మంచి స్నేహితుడు. he gave me a * reception నన్ను నిండా విశ్వాసముగా సన్మానించినాడు. the battle was * యుద్ధము నిండా ముమ్మరముగా వుండినది. a * engagement ముమ్మరముగా వుండే యుద్ధము. ardent ఉగ్రమైన. * words ఉగ్రమైన మాటలు, కోపముగా చెప్పిన మాటలు. a * temper ముంగోపము. he became * or angry ఆయనకు కోపము వచ్చినది. he grew * ఆయనకు కోపము వచ్చినది. warm hearted, kind, good విశ్వాసముగల, దయగల.

To Warm, wârm, *v. a.* to heat a little తప్తము చేసుట, కాచుట, వెచ్చచేసుట. he *ed his hands చేతులను కాచుకొన్నాడు. it *s my heart to see this దీన్ని చూచి నా మనసు కరిగినది, నాకు దయ వచ్చినది. this *ed his heart యిందువల్ల వాడి మనసు కరిగినది.

Warming, *adj.* making a little hot వెచ్చచేసే.

Warming, *n. s.* వెచ్చన. a house * గృహప్రవేశము నాడు చేసే విందు.

Warming-pan, wârm'ing-pan, *n. s.* a covered copper pan with a long handle, for warming a bed with ignited coals లోపల కట్టె నిప్పులు వెచ్చగా వుండడమునకై మంచముమీద రాచే మూతగల రాగిచట్టి.

Warmly, *adv.* ardently ఉగ్రముగా, దయగా. he spoke * కోపముగా మాట్లాడినాడు, దయగా మాట్లాడినాడు.

Warmth, wârmth, *n. s.* a little heat వెచ్చన, ఉష్ణము. from the * of the room ఆ యింట్లో నిండా కాకగా వుండేటందువల్ల. from the * of the weather నిండా యెండగా వున్నది గనక. eagerness, ardour ఉగ్రము. * of imagination మనోద్రేకము. * of temper, i. e. passionateness ఆగ్రహము. * of constitution (a bad word) lasciviousness కామోద్రేకము. from the * of his language వాడు నిండా కోపముగా మాట్లాడినందువల్ల, వాడు నిండా దయగా మాట్లాడినందువల్ల.

To Warn, wârn, *v. a.* to caution, to give notice, to tell ఎచ్చరికచేసుట, తెలియచేసుట, చెప్పుట, బుద్ధి చెప్పుట, ఎరుకచేసుట. I * you not to do so again తిరిగిచేస్తివా చూడు. this chill *s me of fever యీ చలిని చూస్తే జ్వరమువచ్చేటట్టు వున్నది. I * you that you had better do so నీవు అట్లా చేయక పోవడము మంచిది కాదు సుమీ. they *ed him out of the town వాణ్ని పట్టణములోనుంచి వెళ్ళగొట్టినారు, వెలివేసినారు. they *ed him off the field వాణ్ని అక్కడనుంచి వెళ్ళగొట్టినారు.

Warned, *p*|| cautioned against danger; notified ఎచ్చరికచేయబడ్డ, తెలియచేయబడ్డ, బుద్ధిచెప్పబడ్డ. after they were * out of the town వాండ్లు వూరువెళ్ళగొట్టబడ్డ తర్వాత.

Warning, wârn'ing, *n. s.* caution ఎచ్చరికచేయడము, admonishing బుద్ధిచెప్పడము. giving notice to తెలియచేయడము. my coachman gave me * నేను దాటించు కొంటూను వేరే మనిషిని విచారించు కొమ్మని నా బండి వాడు నాతో చెప్పినాడు.

Warp, wârp, *n. s.* thread that runs lengthwise in a loom పడుగు.

To Warp, wărp, *v. n.* to turn, to contract, to shrivel వంగుట. the plank *ed with the heat యెండకు పలక వంగినది.

To Warp, wărp, *v. a.* వంచుట. anger *ed his mind కోపముచేత వాని మనసు చెడిపోయినది.

Warped, *adj.* వంగిన. a mind * by envy అసూయ చేత చెడిపోయిన మనసు.

To Warrant, wăr'rant, *v. a.* to authorize సెలవిచ్చుట, అనుమతియిచ్చుట, ఉత్తరువుచేసుట, అధికార మిచ్చుట. his Dictionary *s this word యీ మాటకు ఆయన నిఘంటువు ఆధారముగా వున్నది, సాధకముగా వున్నది. the evidence does not * this decision యీ తీర్పుకు ఆ సాక్ష్యము ఆధారము కాలేదు. this will * you in paying the money ఆ రూకలను చెల్లించడానకు నీకు యిది ఆధారముగా వుండును. I do not see any thing that *s this conclusion యీ తీర్పుకు ఆధారముగా వా లేమి అగుపడలేదు. I * you! అనగా of course, naturally సుమీ. he had ten horses and fifty servants I * you! పది గుర్రాలనున్ను యాభై మంది పని వాండ్లనున్ను పెట్టుకొని యుండినాడు సుమీ. I * you he thought I was dead నేను చచ్చినానని కొన్నాడు సుమీ. study these books and I will * your learning the language యీ పుస్తకాలను చదువు నీకు యీ భాష రాకుంటే నన్ను అడుగు. this letter will * you to receive the money ఆ రూకలు తీసుకోవడానకు యీ జాబువల్ల నీకు అధికారము కలుగుతున్నది.

Warrant, wăr'rant, *n. s.* a precept for arresting a person by authority ఒకడ్ని పట్టడమును గురించి అధికారివల్ల యివ్వబడ్డ ఆజ్ఞా పత్రిక. the magistrate gave a * to apprehend the thieves ఆ దొంగలను పట్టడానకు పోలీసు అధికారి వొక అధికార పత్రికను యిచ్చినాడు. voucher దస్తావేజు, సాధకము. this letter is my * యీ జాబు నాకు ఆధారము, సాధకము. right అధికారము. I had his * for paying the money ఆ రూకలను చెల్లించడమునకు అతని సెలవు వున్నది. what * have you for this interpretation? యిట్లా అర్థము చేయడమునకు నీ కేమి ఆధారము. or privilege యినాము. A warrant was granted to him for supplying the palace with firewood నగరికి కట్టెలు సేయడమునకు వానికి వొక కవులు యివ్వబడ్డది.

Warranted, *adj.* authorized అధికారమివ్వబడ్డ, అధికారముగల. The word * is written on several articles, meaning excellent దివ్యమైనది.

Warranty, wăr'rant-y, *n.s.* a guarantee of soundness, &c. a covenant of security యీ గుర్రములో యేదైనా దోషమువుంటే దానికి నేను పూట అని వ్రాసియిచ్చిన పత్రిక.

Warren, wăr'ren, *n. s.* an inclosed place for rabbits కళవనము, పీటిలో కుందేళ్ళను పెట్టి పెంచే తోట, ఇవి యెలుకలవలె బొక్కలు చేసుకొని అందులో వుంటవి.

Warring, *n. s.* battle, conflict జగడము, పోరు.

Warrior, wăr'ri-or, *n.s.* a military man, a brave soldier వీరుడు, శూరుడు, బంటు.

Wart, wărt, *n. s.* a hard excrescence on the flesh పులిపిరి.

Wary, wā'ry, *adj.* cautious, circumspect, prudent జాగ్రతగల, జాగరూకతగల, ఎచ్చరికగల. be *! భద్రము, జాగ్రత.

Was, wŏz, *past tense* of the verb To be. he * there వాడు అక్కడ వుండెను. he * not there వాడు అక్కడలేడు.

To Wash, wŏsh, *v. a.* to cleanse with water కడుగుట, తోలుచుట, ఉతుకుట. he *ed his hands చేతులు కడుక్కొన్నాడు. they * or sift earth for diamonds రవల కోసరము మంటిని జల్లెడుగుతారు. they *ed the wall with whiting గోడకు సున్నము కొట్టినారు. the stream *ed the bridge away ఆ ప్రవాహము వంతెనను కొట్టుకొని పోయినది. he *ed the rice down with milk అన్నము తిని పైన పాలు తాగినాడు. the sea *es three sides of the hill ఆ కొండకు మూడుతట్ల సముద్రము యెక్కి అలలు వచ్చి కొట్టుకున్నవి. the ocean that washes these shores యీ రేవులలో అలలు వచ్చికొట్టే సముద్రము. I *ed my hands of the affair ఆ పనిని మానుకొన్నాను. I * my hands of him వానికి నాకు తీరినది. this will * away thy sins యిందువల్ల నీ పాపము పరిహారమైపోవును. a washing green చాకలిరేవు.

To Wash, wŏsh, *v. n.* to bathe స్నానము చేసుట. * and be clean స్నానముచేసి పరిశుద్ధుడవుగా వుండు.

Wash, wŏsh, *n. s.* cosmetic ముఖము కడుక్కొనే

ఉల విశేషము. she uses a * made of chalk and other things ఆమె సున్నము మొదలైనవి కలిపిన నీళ్ళను ముఖానికి చరుముకొంటున్నది. * or pond మడుగు. clothes sent to the * చాకల వానికి వేసిన గుడ్డలు. hogs * పందులకు పోసే కడుగు, పుల్లనీళ్ళు.

Washball, wăsh'bâll, *n. s.* ball of soap సబ్బు వుండ.

Washed, *adj.* cleansed in water, purified ఉతకబడ్డ, కడగబడ్డ, నిర్మలము చేయబడ్డ. a white * wall సున్నము కొట్టిన గోడ.

Washerman, *n. s.* చాకలవాడు. *'s house చాకలవాని యిల్లు.

Washerwoman, wăsh'ĕr-wŭm-an, *n. s.* చాకలది.

Washing, *adj.* cleansing with water, purifying ఉతికే, కడిగే, పరిశుద్ధము చేసే. washings కడిగిన మురికి నీళ్ళు. washings of rice కడుగు.

Washleather, *n. s.* (soft leather, as that of gloves, that may be washed) మెత్తనితోలు, నీళ్ళలో కడిగితే చెడిపోని చర్మము.

Washpot, *n. s.* a vessel in which any thing is washed కడిగేపాత్ర.

Washy, wăsh'y, *adj.* weak బలహీనమైన, దిక్కుమాలిన. a poor * poem దిక్కుమాలిన కావ్యము.

Wasp, wăsp, *n. s.* an insect with a sting కందిరీగ, ఎక్కుతుమ్మెద. petulant person దురహంకారి, ముండిపడేవాడు. the * builds its nest in our houses with clay కందిరీగ మనయిండ్లలో గూడు కట్టుతున్నది.

Waspish, wăsp'ish, *adj.* peevish, petulant, cross ముండిపడే, చిరచిరలాడే.

Wasphishly, *adv.* peevishly ముండిపడుతూ, చిరచిరలాడుతూ.

Waspishness, *n. s.* peevishness చిరచిర, ముంట, చిటచిట.

Wassail, wăs'sil, *n. s.* drink made of roasted apples, sugar, and ale మదిరా విశేషము, నానావిధమైన సారాయి.

Wassailer, wăs'sil-ĕr, *n. s.* a toper; a drukard తాగుబోతు, తాగేవాడు, అల్లరిచేసేవాడు.

Wastage, *n. s.* తరుగు. loss is making up jewels చేతారము. * in measuring salt ఉప్పు కొలవడములో వచ్చిన నష్టము.

To Waste, wāst, *v. a.* to diminish; dwindle; destroy, squander పాడుచేసుట, దుర్వ్యయము చేసుట. he *s his time కాలమును వృథాగా పోగొట్టుతాడు.

To Waste, wāst, *v. n.* to dwindle; to be diminished; to lose bulk or substance graudally చిక్కిపోవుట, సన్ననూలు వడుకుట. he is wasting away వాడు చిక్కిపోతున్నాడు.

Waste, wāst, *adj.* desolate, wild uncultivated పాడుగా వుండే, బీడుగా వుండే దున్నకుండా పడి వుండే. * land బీటి పొలము, బీడు. * paper పనికిమాలిన కాకితము. he laid the land * ఆ దేశమును పాడుచేసినాడు. the cholera laid the village * వాంతి భ్రాంతి ఆ వూరును పాడుచేసినది. he laid the garden * ఆ తోటను పాడు చేసినాడు, ధ్వంసము చేసినాడు.

Waste, wāst, *n. s.* desolate ground; destruction బీడు, దున్నక పడివుండే నేల, దుర్వ్యయము, వృథాసెలవు, నాశము, చేటు. this is mere * of breath యిది వృథావాగ్వ్యయము. as refuse తోవుడు. immorial * అనాదినాలుగా పాడుపడి వుండేభూమి, అనాది బంజరు. * of time వృథా కాలక్షేపము. it is gone to * అది పాడైపోయినది.

Waste-book, *n. s.* a book in which rough entries of transactions are made దినవహి, దినచర్యగా వ్రాసుకొనే లెక్క పుస్తకము.

Wasted, *adj.* expended without necessity, exhausted, desolated; ruined పాడుచేయబడ్డ, దుర్వ్యయము చేయబడ్డ, నాశముచేయబడ్డ, కృశించిన, పాడైన, హతమైన, వ్యర్థమైన, నిష్ఫలమైన.

Wasteful, wāst'fŭl, *adj.* lavish, destructive పాడుచేసే, దుర్వ్యయముచేసే, దూబరదిండియైన.

Wastefully, *adv.* in a lavish manner; with prodigality; in useless expenses దుర్వ్యయముగా, వ్యర్థముగా, దూబరదిండితనముగా. they live * వాండ్లు దుర్వ్యయముచేస్తారు.

Wastefulness, *n. s.* lavishness; prodigality దుర్వ్యయము, దూబరదిండితనము.

Waster, *n. s.* one who squanders property, సొమ్మును పాడుచేసేవాడు, దుర్వ్యయము చేసేవాడు, దూబరదిండి.

Wasting, *adj.* lavishing prodigally, desolating పాడుచేసే, దుర్వ్యయముచేసే. a * disease

తయింపవచేశే రోగము. నానాటికి కరగడిసే వ్యాధి · a * war నాశకరమైన యుద్ధము.

Watch, wătch, *n. s.* forbearance of sleep ; guard sentinel ; time of guarding ; a pocket time piece, జాగరము, కావలి, కావలివాడు, కావలి వుండవలసిన కాలము, చిన్నగడియారము. there are eight *es in the day దివానికి యెనిమిది ఝాములు. you must keep a strict * after him నీవు వాని విషయములో నిండా జాగ్రతగా వుండ వలసినది. they kept * కావలివుండినారు. keep a * over your tongue నోరు అచి మాట్లాడు. జాగ్ర తగా మాట్లాడు.

To Watch, wătch, *v. n.* to keep guard, not sleep, to look with expectation కావలివుండుట, మేలు కొని వుండుట, జాగరము చేసుట, కనిపెట్టుకొని వుండుట ఎదురు చూచుట. he *ed against wolves తోడేండ్లు రాకుండా కనిపెట్టుకొని వుండినాడు.

To Watch, wătch, *v. a.* to guard, to tend కాపాడుట, కాచుట. he *es the sheep గొర్రెలను కాస్తాడు. he *ed the house ఆ యింటికి కావలి వుండినాడు. they *ed an opportunity సమ యము చూస్తూవుండినారు. I saw I was that he was watching me నామీదనే కన్నుగా వున్నాడని నేను కనుక్కొన్నాను.

Watcher, *n. s.* one who sits up or continues awake ; particularly, one who attends upon the sick during the night మేలుకొనివుండే వాడు, రాత్రిళ్ళు రోగివద్ద వుండి నిద్రకాచేవాడు.

Watchet, wătch'et, *adj.* pale, light blue నీల వర్ణ ముగా వుండే.

Watchful, wătch'fŭl, *adj.* wakeful, observing, attentive జాగరూకతగల, జాగ్రతగల, మెలుకువ గల, ఎచ్చరికగల.

Watchfully, *adv.* vigilantly, heedfully జాగ్రతగా, ఎచ్చరికగా.

Watchfulness, *n. s.* vigilance, heedfulness జాగ్రత, ఎచ్చరిక, మెలుకువ. the being unable to sleep నిద్రపట్టకపోవడము. * causes fever నిద్ర పట్టక పోవడముచేత జ్వరము వస్తున్నది.

Watch-house, wătch,house, *n. s.* a place for a watch-man కావలివాడుగా వుండే చావడి. a small prison కయిదీలను పెట్టే చావడి.

Watching, *n. s.* wakefulness ; inability to sleep నిద్ర పట్టకపోవడము. * ruins the health నిద్ర పట్టకపోవడము వొంటికి చెరుపు.

Watchmaker, wătch'māk-ĕr, *n. s.* గడియారములు చేశేవాడు.

Watchman, wătch'man, *n. s.* కావలివాడు, తల వరి, పారావాడు.

Watchtower, wătch'tow-ĕr, *n. s.* a tower on which a sentinel placed పారావాడు వుండే బురుజు, కావలివాడు నిలిచే బురుజు.

Watchword, wătch'wurd, *n. s.* a sentinel's night-word పారావాడికి చెప్పే సంకేత వాక్యము, తమ వాడనిన్ని పరాయి వాడనిన్ని తెలియడమునకై చెప్పిపెట్టే సంకేత వాక్యము, ముఖ్యమైనమాట. a cant word పరిభాష. among the Hindus caste is their * హిందువులకు కులమే ముఖ్యము, ప్రధా నము. the word *Tiru* is used as a * among the Vishnavas తిరు అనేది వైష్ణవులు చెప్పే పరి భాష.

Watchwork, *n. s.* the wheels &c. inside of a watch గడియారములోని పని, గడియారములోని బిసలు.

Water, wâ'tĕr, *n. s.* fluid నీళ్లు, జలము, ఉదకము, సలిలము. a piece of * మడుగు, తటాకము, కొలను. he travelled by * సముద్రముమీదుగా పోయినాడు, పడవమీద నదిలో పోయినాడు. gloss కాంతి, ప్రకాశము. the * of a diamond వజ్రము యొక్క నీరు, కాంతి. a diamond of the first * ప్రశస్తజాతిరవ. cocoanut * ఎళనీరు. cold * చన్నీళ్ళు. he threw cold * on the business ఆ పనిని వుపేక్ష చేసినాడు, నిరాకరించినాడు. distilled *s ద్రావకము, సారాయి. fresh * మంచినీళ్ళు. hard * చవుటనీళ్ళు. it is high * వరద వరుదు కొనింది, పోటు పారుతున్నది. high * mark పోటు నీళ్ళగురుతు, అనగా పోటు సమయములో నీళ్ళు యింతమట్టుకు వుఱుకుతున్నదనే గురుతు. holy * తీర్థము. hot * వేణ్నీళ్ళు. you will get into hot * with them if you do this నీవు యీ పనిచేస్తివా నీకు వాండ్లకు విరోధము వచ్చును. it is low * పాటు పారుతున్నది. low water mark పాటు సమ యములో నీళ్ళు యింతమట్టుకు తగ్గుతున్నదనే గురుతు. soft * మంచినీళ్ళు, శుద్ధోదకము, ముఖ్య ముగా వర్షోదకము. strong waters ద్రావకము, కల్లు, బ్రాంది, సారాయి. sweet or drinkable *

మంచినీళ్ళు. urine మూత్రము, ఉచ్చ. to make * ఉచ్చపోసుట, లఘుశంకచేసుట. he was like a fish out of * నీళ్ళలోనుంచి వెలుపటికి తీసినచేపవలె వుండినాడు.

To Water, wâ'tĕr, *v. a.* to supply with water; to shed moisture on; to irrigate నీళ్ళుచల్లుట, నీళ్ళు పోసుట, నీళ్ళుతాగించుట, నీళ్ళుచూపించుట. నీళ్ళుకట్టుట. she *s the flower-trees ఆమె పువ్వుచెట్లకు నీళ్ళుపోస్తున్నది. the rain that *s the fields చేనులను తడిపేవాన. five rivers * this country అయిదు నదుల నీళ్లు యీ దేశములో పొలములకు పారుతున్నది. they * their cattle here వాండ్లు గొడ్లకు నీళ్ళు యిక్కడ చూపుతారు they *ed the rum సారాయిలో నీళ్ళు కలిపినారు.

To Water, wâ'tĕr, *v. n.* to shed moisture నీళ్ళు వూరుట, నీళ్ళుకారుట, చెమర్చుట. her eyes *ed at this దీన్ని చూచి కండ్ల నీళ్లు పెట్టుకొన్నది. his mouth *ed at seeing this దీన్ని చూడగా వాడికి నోట్లో నీళ్ళు వూరినవి. the ships * here వాడలకు కావలసిన నీళ్ళు యిక్కడ జాగ్రత చేసుకొంటారు. the horses * here యిక్కడ గుర్రములు నీళ్ళు తాగుతవి.

Waterage, *s. s.* money paid for a journey taken by water or for water carriage రేవు. పడవకూలి.

Waterbearer, Waterman, wâ'tĕr-man, *s. s.* నీళ్లు తెచ్చేవాడు, నీళ్ళవాడు.

Water-butt, *s. s.* ఒకతరహా పెద్ద పీపాయి.

Water-closet, *s. s.* మరుగుపెరడు. to go to the * కంభానివద్దికి పోవుట, పాయిఖానకు పోవుట. an engine for raising * కపిల, ఏతాము.

Water-colours, wâ'tĕr-cul-urs, *s. s.* నీళ్ళవర్ణము, నీళ్ళలో కలిపి పూసిన వర్ణము.

Water-course, *s. s.* a stream of water కాలువ, నీళ్ళకాలవ.

Water-cresses, wâ'tĕr-cres-sĕs, *s. s.* a plant of five species ఒక కూరాకుపేరు. అదేలుకూర అనవచ్చును.

Water-drinker, *s. s.* సారాయిని అంటకుండా నీళ్ళే తాగేవాడు.

Watered, *adj.* irrigated నీళ్ళుపార్చబడ్డ, నీళ్ళుకట్టబడ్డ. a * field నీళ్ళుపారేపొలము. the gardens that are * from the river యేటి నీళ్లు పారే తోటలు. fields that are * by rivers నదీమాతృకములైన పొలములు, యేటినీళ్లు పారేపొలములు.

* silk దమాసు.

Waterfall, wâ'tĕr-fâll, *s. s.* a cascade, a cataract జలపాతము, కొండమీదనుంచి పడే ప్రవాహము, కొండవాలవ.

Waterfowl, wâ'tĕr-fowl, *s. s.* a bird that frequents the water జలపక్షి.

Watergruel, wâ-tĕr-grü'el, *s. s.* food of meal and water గంజినీళ్ళు, మెతుకులనీళ్ళు.

Waterhen, *s. s.* నీరుకోడి, నాముకోడి.

Watering, *s. s.* wetting or making moist నీళ్లు చల్లడము, నీళ్ళుకట్టడము, నీళ్ళుపోయడము. a * place స్నానము చేయడమునకై పోయ్యేస్థలము. అనగా విలాసార్థముగా పట్టణమునకు వెలుపటపోయ్యేస్థలము. Eunore is called a * place యెణ్ణూరు చెన్నపట్టణమునుంచి దొరలు వేడుకగాపోయ్యేస్థలము.

Watering pot, *s. s.* ఇల్లిద కంతల తొండముగల నీళ్లు చల్లేపాత్ర.

Waterlogged, *adj.* lying like a log on the water మొండువలె నీళ్ళమీద తేలే. the ship is * ఆ వాడ సోరువడి లోనికి నీళ్లు వచ్చి మొండువలె కదలకుండా పడివున్నది.

Waterman, wâ'tĕr-man, *s. s.* a boatman; a ferry man పడవవాడు, తెప్పవాడు, పల్లెవాడు. he who gives water to horses గుర్రాలకు నీళ్లు తాగించేవాడు.

Water-mark, wâ'tĕr-mărk, *s. s.* (in writing paper) కాకితపుముద్ర. అనగా కాగితమును వెలుతురుగా పట్టిచూస్తే అగుపడే ముద్ర.

Watermelon, *s. s.* గుమ్మాముపండు, కర్బూజాపండు.

Watermill, wâ'tĕr-mill, *s. s.* a mill driven by water జలయంత్రము. నీళ్ళవల్ల ఆడే యంత్రము.

Water pot, *s. s.* నీళ్ళకుండ.

Water snake, *s. s.* నీళ్ళపాము.

Water spout, *s. s.* a remarkable phenomenon which consists of a dense, black cloud, depending from the sky in a conical from toward the earth. Sometimes it unites with a corresponding portion ascending from the below, thus forming a continuous column from the cloud. This is much observed over the sea నీరుకుండము, అనగా మేఘములోనుంచి పడే జలధార, దట్టముగా వుండే కారు మేఘములోనుంచి భూమితట్టుకు వేళ కిందినుంచి మేఘములతట్టుకు పొయ్యే

ఆధార, దిన్ని అవుడు, నీరుమంచి అని అంటారు.

Waterwork, wā'tĕr-wurk, *s. s.* నీరుమార్గముగా చేసిన జలయంత్రము.

Watery, wā'tĕr-y, or **Watry**, *adj.* నీళ్లమయముగా వుండే, తడిగా వుండే. these potatoes appear very * when drest యీ పురలగడ్డలను వుడకవేస్తే నీళ్లమయముగా వుంటున్నది. a * cloud నీళ్ళమేఘము. the * world సముద్రము.

To Wattle, wăt'tle, *v. a.* to bind or make firm with twigs అల్లుట, మిన్నలతో అల్లుట.

Wattle, wăt'tle, *s. s.* a twig or flexible rod మిల్లె, మిన్న.

Wattled, *adj.* interwoven with twigs అల్లిన, మిల్లెలతో అల్లిన. a * wall తడక.

Wave, wāve, *s. s.* a billow అల, తరుడు, తరంగము.

To Wave, wāve, *v. n.* to move loosely ఆడుట, వూగుట. the branches that * in the wind గాలికి వూగులాడే మంటలు. the plumes that * over his helmet వాడికిరీటముమీద ఆడే పింఛము.

To Wave, wāve, *v. a.* to move, to brandish ఆడించుట, విసురుట, వీచుట, ఝళిపించుట. she *d her hand to me as a sign that I should come తన చావుకు రమ్మని చెయ్యాడించినది. he *d the flag ధ్వజమును వూచినాడు. they ran along waving their torches దివిటీలను విసురుకొంటూ పరిగెత్తినారు. I * this objection at present యీ ఆక్షేపణను యిప్పుడు మానుకొంటాను.

Wave offering, *s. s.* హారతి మంగళహారతి.

To Waver, wāv'ĕr, *v. n.* to move loosely కదులుట, ఆడుట, వూగుట. my hopes began to * నా కోరిక సఫలమవునో కాదో అనే అనుమానము కలిగినది.

Wavering, *adj.* fluctuating డోలాయమానమైన, వూగులాడే, సందిగ్ధమైన. * hopes వూగులాడుతూ వుండే ఆశ. without * నిబ్బరముగా, కదలమెదలకుండా.

Waving, *adj.* moving కదిలే, ఊగులాడే. the * forest ఊగులాడేచెట్లు.

Wavy, wāv'y, *adj.* rising in waves; undulating అలలుగల, మిట్టపల్లముగా వుండే, ఉబ్బెసిదమైన.

Wax, wax, *s. s.* మైనము. * candle మైనపువత్తి. bee's wax మడ్డిమైనము, తెల్లమైనము. * cloth మైనపుగుడ్డ, మైనపుబట్ట. sealing * లక్క. ear * గుబిలి.

To Wax, wax, *v. a.* to smear with wax మైనము పూసుట. he *ed the thread ఆ దారమునకు మైనము పూసినాడు.

To Wax, wax, *v. n.* to grow అవుట, పెరుగుట, వృద్ధియవుట. he *ed mighty ప్రబలుడైనాడు. he *ed weak బలహీనుడైనాడు. it *ed pale తెల్లబారినది. he *ed worth శోభించినాడు. to * old పాతగిల్లుట. the waxing moon వృద్ధిచంద్రుడు.

Waxed, *adj.* smeared with wax. Grown, become మైనము పూసిన, పెరిగిన, వృద్ధిపొందిన, అయిన. a * thread మైనము రాచిన దారము.

Waxen, waxn, *adj.* made of wax, grown, become మైనముతో చేసిన, పెరిగిన, వృద్ధి పొందిన, అయిన. after they are * old వాండ్లు వృద్ధులైన తరువాత.

Wax flower, *s. s.* చంపక పుష్పము.

Waxy, *adj.* మైనమువంటి. మెత్తని.

Way, wā, *s. s.* a road, passage; course of life, means, path మార్గము, త్రోవ, దారి, బాట, ప్రకారము, రీతి, క్రమము, విధము. not knowing which * to turn I spoke to him యేటూ తోచక అతన్ని అడిగినాను. the best * will be to pay the money రూకలు చెల్లించడమే ముఖ్యము, సరసము. one * or another you must pay the money నీవు యేమైనా ఆ రూకలు చెల్లించవలసినదే. in any * it is wrong అది యేటుచూచినా తప్పుగా వున్నది. mark all the *s of a good man మంచి వాని రీతులనంతా గురుతుగాచూచి పెట్టుకో. I do not know the * to do it అది చేసే విధము నాకు తెలియలేదు. there is no * but to submit లోబడితేనేగాని వేరేగతి లేదు. a hollow * సొరంగ. the high * రాజమార్గము. high * robbery దారికొట్టి దోచడము. the ladder gave * నిచ్చెన వంగినది, విరిగిపోయినది. the bridge gave * ఆ వంతెన కుంగినది. he gave * to passion and cursed them వాడికి కోపమువచ్చి వాండ్లను తిట్టినాడు. at last his patience gave * తుదకు వాడి ప్రాణము విసికినది. I gave * to him అతనికి నేను అడ్డము ఆడలేదు. why do you give * to your wife? నీ పెండ్లాన్ని మనసువచ్చినట్టు యెందుకు నడవనిస్తావు. I made * for him నేను వానికి తొలిగినాను, త్రోవ విడిచినాను. to

make * or go on సాగుట. the ship made * వాడ సాగినది. వెళ్ళినది. he made his * there in two days రెండు దినాలలో వాడు అక్కడికి పోయి వాడు. he made the best of his * there వాడు అక్కడికి బహు త్వరలో పోయి చేరినాడు. the thieves made their * into the house దొంగలు యింట్లో చొరబడ్డారు. he went his * వాడు లేచి పోయినాడు. we went every man his * మేము తలా వొక దోవను పోతిమి. వారివారి పనికి వారు వారు పోయిరి. this medicine went a great * to cure the disease యీ మందు ఆ రోగమును బహుశః స్వస్థము చేసినది. he will have his own * వాడు దురహంకారి. వాడు వొకరి మాట వినే వాడు కాడు. take your own * నీకు యెట్లా యుక్తమో అట్లా చెయ్యి. doorway వాకిలి. *Adverbially* గా. by * of rent బాడుగ కింగా. by * of settlement తీర్పుగా. by * of bridle కళ్ళెముగా by the * బకే, మెట్టుకు, వింటివా, చూస్తివా. he was not then in the * వాడు అప్పట్లో యెదట లేకుండా వుండినాడు. it got in the * అది అడ్డపడ్డది. he wishes to do it, but his father was in the * చేసేటందుకు వాడికి యిష్టమేగాని వాడి తండ్రివల్ల అభ్యంతరమైనది. I was not in the * when he came వాడు వచ్చి నప్పుడు నేను వుండలేదు. if nobody else was in the * అప్పుడు మరి యెవరూ లేనట్టయితే. he is a very good man in his * వాడి మట్టుకు వాడు పెద్ద మనిషి. she put this letter in his * ఈ జాబు వాని కండ్లబడేటట్టు పెట్టినది. that doubt was in my * ఆ సందేహము నా పనికి అభ్యంతరమైనది. if the book comes in your * you may buy it ఆ పుస్తకము నీకు కండ్లబడితే కొను. in this * ఇట్లా. in that * అట్లా in what *? యెట్లా, యేలాగు. It is made in the same * as cloth అది గుడ్డ రీతిగా చేయబడుతున్నది. on my * back మళ్ళిరాగా. మళ్ళిపోగా. on my * home నేను యింటికి పోతూవుండగా. on my * here నేను యిక్కడికి వస్తూవుండగా. I wished to speak to him, but he was out of the * నేను మాట్లాడవలెనని వుంటిని గాని వాడు అప్పుడు ముందలలేడు. pray do not put yourself out of the * to do me this favour దీన్ని నాకు చేయ డాన్ని గురించి తమరు నిండా ప్రయాస తీసుకోవద్దు. he put himself out of his * to serve me నా కోసరము అతడు నిండా ప్రయాసపడ్డాడు. get out of the * దోవ విడువు, తొలుగు. he kept out of the * for ten days పది దినాలు తల మరుగుగా వుండినాడు. దాగి వుండినాడు. out of the *, or strange వింతయైన. they are out of the * people వాండ్లు వింత మనుష్యులు. this is an out of the * medicine యిది వొక వింత మందు. he did this when I was out of the * నేను లేనప్పుడు దీన్ని చేసినాడు. in some out of the * place యేదో వొక తప్పు స్థలములో. an out of the * place వొక మూల. యెవరూ యెరగని చోటు. the bird hid the money in an out of the * place ఆ పక్షి ఆ రూకలను యెవరూ యెరగని చోట వేసినది. he put it out of the * దాచి నాడు. he put them out of the * వాండ్లకు దారితప్పేలాగు చేసినాడు, వాండ్లను దాచినాడు, వాండ్లను చంపినాడు. whenever I go to his house he is out of the * నేను యెప్పుడు పోయినా వాడు యింట్లో వుండడు. the ship is now under * వాడ లంగరు యెత్తి సాగుతున్నది. అనగా వాడ బయలుదేరినది. a great * నిండా దూరము. pretty *s or pranks వగలు, టక్కులు. a short * కొంచెము దూరము. the * of the world ప్రపంచ రీతి. a committee of *s and means రూకలబందోబస్తును గురించిన సభ. if you wish to make war you must consider the *s and means యుద్ధము చేయవలెనని నీకు మనసు వుంటే ముందుగా సాధన సంపత్తిని విచారించవలసినది. when the property found it's * into his hands ఆ సొత్తు వాని స్వాధీనములో వచ్చినప్పుడు. characters written the wrong *, as on a seal ముకురలిపి, అనగా అద్దములో చూస్తే సరిగ్గా అగుపడేటట్టు వ్రాసే అక్షరాలు. he is in a prosperous * వాడు శ్రేయోవంతుడుగా వున్నాడు. he is in a bad * వాడు దుర్దశను పొంది వున్నాడు, వాడు చెడిపోయి వున్నాడు.

Wayfarer, wā'fār-ĕr, *n. s.* a traveller, a passenger బాటసారి. పథికుడు, యాత్రపొయ్యేవాడు. అతిథి.

Wayfaring, wā'fār-ing, *adj.* travelling, journeying దోవనడిచే, యాత్రపొయ్యే. a * man పథికుడు, అతిథి, దోవనడిచేవాడు.

To Waylay, wā-lā', *v. a.* to beset by ambush దోవకట్టుట, కాచికట్టుట. they waylaid him wishing to kill him వాణ్ని చంపవలెనని దాగిలో కని పెట్టుకొని వుండినారు.

Wayward, wā'wurd, *adj.* froward, unruly, perverse మూర్ఖుడైన, అవిధేయుడైన, అణగని, చెప్పినట్టు వినని. a * boy తుంటకుర్రవాడు.

Waywardly, *adv.* frowardly; perversely తుంటగా, దుష్టుడుగా, అవిధేయుడుగా.

Waywardness, *n. s.* perverseness అవిధేయత, దౌష్ట్యము.

Way-wiser, *n. s.* an instrument for measuring a road, (Perambulator) దోవను కొలిచే వొక చక్రము.

We, wē, *plural* of the pronoun I మేము, మనము.

Weak, wēk, *adj.* feeble; wanting discernment; soft, not stiff; not powerful; inconclusive దుర్బలమైన, బలహీనమైన, నీరసమైన, మాంద్యమైన. he is very * వాడు నిండా దుర్బలముగా వున్నాడు. అశక్తుడుగా వున్నాడు. I am very * to-day యీ వేళ నాకు నిస్త్రాణగా వున్నది. this regiment is now * యీ పటాలములో యిప్పుడు సిపాయీలు తక్కువగా వున్నారు. the boat had a * crew ఆ పడవకు పడవ వాండ్లు కొంచెముగా వుండినారు. the beer is very * యీ సారాయిలో కారము లేదు, నీరసముగా వున్నది. he spoke in a * voice హీన స్వరముగా మాట్లాడినాడు. the * side దుర్గుణము, బలహీనము, లోపము, దౌర్బల్యము. his * side is avarice వాడికి వుండే దుర్గుణము లోభత్వం. they attacked the fort on it's * side ఆ కోట బలహీనముగా వుండే చోటు చూచి పైబడ్డారు. vanity is their * side వాండ్లలో వుండే తక్కువ యేమంటే గర్వము. or silly, foolish బుద్ధిలేని, తెలివిమాలిన * women act in this manner తెలివిమాలిన స్త్రీలు యిట్లా చేస్తున్నారు. he is a * man వాడు బుద్ధిహీనుడు, యెత్తువారి చేతి బిడ్డ.

To Weaken, wēkn, *v. a.* to enfeeble దుర్బలము చేసుట, బలహీనము చేసుట. this fever *ed him యీ జ్వరము చేత వాడి సత్తువ పోయినది. this document *s your statement యీ దస్తావేజు చేత నీవు చెప్పేది బలహీనమై పోతున్నది.

Weakened, *adj.* enfeebled దుర్బలమైన, అశక్తమైన, బలహీనమైన.

Weakly, wēk'ly, *adj.* not strong, feeble దుర్బలమైన, బలహీనమైన, నిస్త్రాణైన.

Weakly, wēk'ly, *adv.* feebly, faintly దుర్బలముగా, బలహీనముగా, బడ్లుగా.

Weakness, wēk'ness, *n. s.* feebleness, want of strength దుర్బలము, బలహీనము, అశక్తి. he has a * for buying horses వాడికి గుర్రాలు కొనడములో వొక పిచ్చి బలుపు.

Weal, wēl, *n. s.* good condition, happiness క్షేమము, సుఖము.

Weald or **wold,** *n. s.* పోక్కు.

Wealth, welth, *n. s.* riches, prosperity ధనము, భాగ్యము, కలిమి, ఐశ్వర్యము.

Wealthy, welth'y, *adj.* rich, opulent భాగ్యముగల, ఐశ్వర్యముగల. a * man ధనవంతుడు, ఐశ్వర్యవంతుడు.

To Wean, wēn, *v.a.* to put from the breast బిడ్డకు చన్నుమాన్పించుట. two months after she *ed the child ఆది బిడ్డకు చన్ను యివ్వడము విడిచిపెట్టిన రెండు నెలలకు తర్వాత. this punishment *ed him from the world యీ శిక్షతో వానికి యిహముమీద ఆశ విడిచినది. this *ed him from abusing people యిందువల్ల వాడికి జనులను తిట్టే దుర్గుణము మానినది. a weaned child చన్ను మాన్పబడ్డ బిడ్డ.

Weapon, wepn, *n. s.* an instrument of war ఆయుధము అస్త్రము, శస్త్రము.

To Wear, wār, *v. a.* to have on, as clothes or weapons ధరించుట, కట్టుకొనుట, వేసుకొనుట, తొడుక్కొనుట. actors * paint వేషగాండ్లు ముఖానికి అరిదళము పూసుకొంటారు. they * red వాండ్లు యెర్రవుడుపులు వేసుకొంటారు. he *s his beard గడ్డము పెట్టుకొని వున్నాడు. he *s his own hair తల పెంచుకొని వున్నాడు. he *s a cane వేత్రము ధరించుకొని వున్నాడు, బెత్తమును పెట్టుకొని వున్నాడు. one who *s a sword ఖడ్గధరుడు, కత్తిగలవాడు, కత్తికట్టుదొర. he wore a calm countenance నమ్ముఖుడుగా వుండినాడు. to waste అరగతీయుట, అరగ్గొట్టుట. the rain wore the stone వర్షముచేత యీ రాయి అరిగిపోయినది. he wore out the book ఆ పుస్తకమును వాడు చెరిపినాడు. he wore out my patience వాడు చేసిన

బాంట్లో నాకు వుండిన నహానము పోయినది. time wore away the rock బహుకాలమునందున బాయి అరిగిపోయినది. he wore out his shoes in a month వాడి చెప్పులను వొకనెలలో అరగగొట్టి నాడు. he was worn with age వాడికి నిండా యేండ్లు చెల్లినందున వుడిగి వుండినాడు. the sword is much worn ఆ కత్తి నిండా అరిగిపోయినది.

To Wear, wār, *v. n.* to be wasted; to be diminished అయిపోవుట, అరిగిపోవుట. to * off; to pass away by degrees మట్టుపడుట. the follies of youth * off with age యేండ్లు వచ్చేటప్పటికి చిన్ననాటి చేష్టలు పోతవి. at last his patience wore out తుదకు వాడి ప్రాణము విసికినది. it is better to * out than to rust out తుప్పుపట్టి పోవడమునకన్నా వాడి అరిగిపోవడము మేలు. అనగా పూరికె వుండి చెడిపోవడమునకన్నా పనిచేసి పుడుగుట మేలు. the ring is much worn వుంగరము నిండా అరిగిపోయినది. this cloth wears very well యీ బట్ట కట్టు బాగుతున్నది.

Wear, wār, *n. s.* the act of wearing, putting on diminution by fraction ధరించడము, తొడగడము, వేసుకోవడము, అరగడము, పాతగిల్లడము. motley's the only * చిత్రవేషమే వేషము. చిత్ర విచిత్రములుగా వుండే వుడుపే వుడుపు, నానావర్ణములుగల బట్టలే బట్టలు. * and tear అనుభవము, కట్టించడము. the * and tear of this business made him an old man యీ పనిలో నిండా నలిగి శీఘ్రముగా ముసలివాడు అయిపోయినాడు. the house cost ten thousand rupees but you must allow for * and tear ఆ యింటికి పదివేల రూపాయలు పట్టినది గాని యిన్నాళ్ళు అనుభవించిన దానికి నీవు కొంచెము తోసివేయవలసి వున్నది. a dam in a river అడ్డకట్ట, ఆనకట్ట. for catching fish పారే నీళ్ళకు అడ్డముగా కట్టిన అలవ.

Wearer, *n. s.* one who wears ధరించేవాడు.

Wearied, *adj.* tired; fatigued అలసిన, దస్సిన.

Weariness, wē'ri-ness, *n. s.* exhaustion, fatigue అలసట, బడలిక, ఆయాసము.

Wearisome, wē'ri-sum, *adj.* tiresome; fatiguing అలుపును కలగచేసే, ప్రాణమును విసికించే. a * march తొందర ప్రయాణము, కఠినప్రయాణము.

Weary, wē'ry, *adj.* fatigued, tired అలసిన, బడలిన, దస్సిన,

To Weary, wē'ry, *v. a.* to tire; to fatigue; to harass అలియగొట్టుట, ఆయాసపెట్టుట, శ్రమపెట్టుట.

To Weary, wē'ry, *v. n.* to be tired అలిసిపోవుట, బడలుట.

Weasel, wēsl, *n. s.* a small animal నకుల విశేషము, వొక విధమైన ముంగిస.

Weather, weath'ĕr, *n. s.* state of the air కాలము. the house is weather-tight, or weather proof యెంత వానా గాలి వీచినా చలించని యిల్లు. the ship was driven into this port by stress of * ఆ గాలియొక్క వేగముచేత ఆ వాడ యీ రేవులోకి కొట్టుకొని వచ్చినది. he went out in spite of the * వానా గాలి చూడక వెళ్ళినాడు. hot * యెండకాలము. cold * చలికాలము. cloudy * మబ్బు మందారముగా వుండే వేళ. we * వర్షాకాలము. dry * వర్షము లేకుండా వుండే కాలము. calm * అధిక గాలి లేకుండా వుండే కాలము. tempestuous * గాలి కసురుగా వుండే కాలము. violent * గాలి కసురుగా వుండేకాలము. fair * అధిక యెండ గాలి వాన లేక వుండేకాలము. foul * చెడు గాలిగా వుండే వేళ.

To Weather, weth'ĕr, *v. a.* to withstand, to endure, to bear గాలివానకు తాళుట, ఓర్చుట, నిభాయించుట. a ship that has *ed storm గాలివానకు చెడిపోకుండా నిలిచిన వాడ. he *ed the difficulty అన్ని పాట్లుకు వాడు దప్పినాడు వాడు.

Weather-beaten, weth'ĕr-bētn, *adj.* harassed by the weather గాలివాన చేత శిథిలమైన. a * ship గాలికి కొట్టుబడి చెడిపోయిన వాడ, పాతవాడ. * troops పాత సిపాయీలు.

Weather-bound, *adj.* delayed by bad weather చెడుగాలిచేత ఆటంకపడ్డ. the weather bow గాలికి యెదురుగా వుండే తట్టు, గాలికొట్టే తట్టు.

Weather-cock, weth'ĕr-cock, *n. s.* that which shows the direction of the wind, a turning vane on spire గాలిపడగ, గాలి యెటువీచినా అటు తిరుగుతూ ధ్వజాకారముగా వుండేటిది. a fickle man చపలుడు.

Weatherglass, weath'ĕr-glăss, *n. s.* a barometer గాలియొక్క హెచ్చుతగ్గులను తెలియజేసేయంత్రము.

Weatherwise, weth'ĕr-wīse, *adj.* skilful in foreseeing the changes or state of the weather,

కాలజ్ఞానియైన.

To Weave, wēve, *v. a.* నేయుట. అల్లుట. the spider *s its web సాలెపురుగు బూజులో అల్లుతున్నది. to * verse రచించుట.

Weaver, wēvĕr, *n. s.* he who makes cloth నేసే వాడు. a man of the weaving caste or tribe సాలెవాడు. a basket * గంపలు అల్లేవాడు, మేదరి వాడు. a mat * చాపలు అల్లేవాడు.

Weaving, *n. s.* నేత, నేయడము, అల్లిక.

Weazle, *n. s.* a small animal ఒక విధమైన ముంగిస.

Weazon, *n. s.* the throat గొంతు.

Web, web, *n. s.* texture నేత. any thing woven నేసినది. a * of cloth చాపు, తాను, కోక. film పొర. a spider's * బూజు. mere spider's *s పిచ్చియుక్తులు.

Webbed, *adj.* joined by a film నడమ నడమచర్మము గల. the duck has * feet బాతు వేళ్లకు వేళ్లకు నడమ చర్మముగల పాదములను కలిగియున్నది

Webfooted, web'fŭt-ed, *adj.* palmiped వేళ్లకు వేళ్లకు నడమ చర్మముగల. a duck is * బాతు వేళ్ల నడమ బట్టవలె చర్మము వుండే పాదము గలది.

To Wed, wed, *v. a.* to marry పెండ్లాడుట, పెండ్లి చేసుకొనుట. he wedded her దాన్ని పెండ్లాడినాడు, దాన్ని కట్టుకొన్నాడు.

Wedded, *adj.* married పెండ్లాడిన, వివాహము చేసుకొన్న. closely attached or devoted నిండా ఆసక్తిగల. he is * to his books వాడు పుస్తకముల మీద ప్రాణముగా వున్నాడు. he is closely * to that pursuit ఆ పనికి కంకణము కట్టుకొనివున్నాడు, ఆ పనిలో నిండా పట్టుగా వున్నాడు.

Wedding, wed'ding, *n. s.* marriage; nuptials పెండ్లి, వివాహము.

Wedge, wedśe, *n. s.* a piece of metal or wood sloping to an edge for splitting మేకు, గూటము, గసిక, చీల, కీలము. a stone of a * shape గసిక రాయి. a * of gold బంగారు కడ్డీ.

To Wedge, wedśe, *v. a.* to cleave with a wedge మేకులు కొట్టి చీల్చుట. I *ed the stone in * రాతిని నడమ యిరికించి దిగగొట్టినాను. to fasten with a * మేకు కొట్టి బిగించుట. he *ed himself in గుంపును తోసుకొని దూరుకున్నాడు. we were *d in by the crowd గుంపు నడమ యిరుక్కొంటిమి. the people were *ed together in the doorway మనుష్యులు ఆ ద్వారములో కిక్కిరుసుకొన్నట్టుగా కొంటబడిరి.

Wedgwood, *n. s.* ఒక విధమైన పింగాణులు. ఈ పింగాణులను కలుగచేసిన వాని పేరే వీటికి వచ్చినది.

Wedlock, wed'lock, *n. s.* marriage పెండ్లి, వివాహము. *those who are joined in* * దంపతులు, వధూవరులు, ఆలుమొగడు.

Wednesday, wenz'dā, *n. s.* the fourth day of the week బుధవారము, సౌమ్యవాసరము.

Wee, wē, *adj.* small, little చిన్నదైన. సన్నదైన. a * babe తొట్టి తెరుపిల్ల.

Weed, wēd, *n. s.* a useless plant కలుపు. they plough the land up to clear it from *s కలుపు లేకుండా చేయడానకై నేలను దున్నుతారు. * in water నాచు, పాచి, శైవాలము. sea *, or polypus నెగడు, చివర, అనగా సముద్రములో పెరిగే పాచి. Bishop's * వోమము. Note: the plants that produce opium, tobacco and indigo are in English called *s, therefore *the weed, the fragrant weed*, or *the Indian* * (signify tobacco) పొగాకు. will you take a *? చుట్ట తాగుతావా. a widow's *s వెధవరాలు వేసుకొనే దుఃఖ వుడుపు.

To Weed, wēd; *v. a.* to take away, as noxious plants కలుపుతీసుట. he *ed the field ఆ పొలములో వుండిన కలుపుతీసినాడు. this place wants weeding యిక్కడ వుండే కట్టెకంపనుతీసి బాగుచేయవలెను. he *ed the book ఆ పుస్తకములో వుండే తప్పులను దిద్ది పరిష్కరించినాడు.

Weedinghook, *n. s.* కొల్లిక, తొక్కు.

Weedy, wēd'y, *adj.* full of weeds కలుపుగా వుండే.

Week, wēk, *n.s.* the space of seven days వారము, వారం దినములు. come this day * వారం దినములు తాళిరా, నేటికి యెనిమిదో దినమురా. a * ago యెనిమిది దినముల కిందట. once a * యెనిమిది దినములకు వొకమాటు. the first day of the * ఆదివారము.

Weekday, wēk'dā, *n. s.* any day of the week except the sabbath ఆదివారము కానిదినము. they come always on Sundays and frequently on *s వాండ్లు ప్రతి ఆదివారము తప్పకుండా వస్తారు. కడమ దినములలో వచ్చేదిన్ని కద్దు రాకపొయ్యే దిన్ని కద్దు.

Weekly, wēk'ly, *adj.* happening every week ప్రతివారమువచ్చే. *adv.* వారవారము.

To Ween, wēn, *v. n.* to think; to imagine; to fancy ఎంచుట, తలంచుట. I * they are gone వాండ్లు వెళ్ళినారని తోస్తున్నది (ఇది యోగ్యమైన మాట.)

To Weep, wēp, *v. a.* and *v. n.* to shed tears, to lament ఏడ్చుట. wept him, or, they wept for him వానికి యేడ్చినారు. she wept many tears at this ఇందున గురించి నిండా యేడ్చినది.

Weeper, wēp'ĕr, *n. s.* a white border on the sleeve of a mourning coat దుఃఖపుదుస్తు చేతిమీది తెల్లఅంచు.

Weeping, *n. s.* రోదనము, యేడ్పు. the * willow అశోకవృక్షమువంటి వొకచెట్టు.

Weerish, *adj.* weak దుర్బలముగా వుండే. బలహీనముగావుండే. a * child నిస్సత్తువగా వుండే బిడ్డ.

To Weet, *v. a.* to know ఎరుగుట.

Weevil, wēvl, *n. s.* an insect లక్కపురుగు. అందుపురుగు. నంగనాచి. పెంకపురుగు. ముక్కపురుగు.

Weezel, *n. s.* a small animal ఒకవిధమైన ముంగిస.

Weft, weft, *n. s.* the cross thread of the cloth పేక, బట్టకు అడ్డమువేసే నూలు.

To Weigh, wā, *v. a.* to try the weight of any thing తూచుట. he *ed the copper రాగిని తూచినాడు. the fruit that *s down the branches కొమ్మలు వాలేటట్టుచేసే పండ్లు. the ship *ed anchor వాడ లంగరుతీసి వెళ్ళిపోయినది. to consider ఆలోచించుట. after weighing the reasons హేతువులలో యెచ్చుతగ్గులు విచారించిన తరువాత. యేది ఘనమో విచారించి కారణములను పర్యాలోచన చేసిన తరువాత.

To Weigh, wā, *v. n.* తూగుట the copper *s ten pounds ఈ రాగి అయిదుశేర్ల యెత్తు వున్నది. there is something still weighing on his mind యింకా వాడి మనసులో యేమో కలంకము వున్నది.

Weighed, wād, *adj.* తూచబడ్డ, తూగిన, వంగిన. words duly * బాగా పర్యాలోచించబడ్డ శబ్దములు. * down with misery దుఃఖముచేత కుంగిన. hearts * down by grief దుఃఖముచేత కుంగిన మనస్సులు, ఖిన్నమనస్సులు.

A Weighing machine, *n. s.* balance తక్కెడ, త్రాసు.

Weight, wāt, *n. s.* heaviness, burden బరువు, భారము. of what * is this gold? ఈ బంగారు యెంత యెత్తువున్నది. what is the * of this silver? యీ వెండియెత్తు యెంత. the jewels were sold not by * but by valuation యీ నగలను తూనికెమీద అమ్మకుండా మతింపుమీద అమ్మినారు. by the * of grief మహత్తైన దుఃఖము చేత, అధిక దుఃఖముచేత. an argument of great * ఘనమైన హేతువు. matters of no * అల్పసంగతులు men of no * అల్పులు. an objection of great * ప్రబలమైన ఆక్షేపము. I attach no * to this అది ఘనముకాదు, అది గొప్పకాదు. importance గురుత్వము, ప్రామాణికత్వము. a man of * ఘనుడు. గొప్పవాడు. this adds * to his assertions ఇది వాడు చెప్పినదాన్ని బలపరుస్తున్నది, ఘనపరుస్తున్నది. weights, mass by which bodies are weighed గుండ్లు, పడికట్లు. scales and weights త్రాసు, గుండ్లు.

Weightily, wāt'i-ly, *adv.* heavily; ponderously భారముగా, ఘనముగా. he spoke * regarding this దీన్నిగురించి బాగా మనసుకు తాకేటట్టు మాట్లాడినాడు.

Weightiness, wāt'i-ness, *n. s.* gravity; heaviness బరువు, భారము. importance ఘనత. గౌరవము.

Weighty, wāt'y, *adj.* heavy, important ఘనమైన, విశేషమైన. గౌరవమైన. గొప్ప. ప్రబలమైన. * reasons ఘనమైన హేతువులు.

Weird, wērd, *adj.* terrible. అఘోరమైన, భయంకరమైన.

Welaway, *interj.* Alas! అయ్యో, అకటా.

Welchman, *n. s.* he who is born in Wales వేలును దేశమందు పుట్టినవాడు.

Welcome, wel'cum, *adj.* producing gladness in its reception; grateful; pleasing స్వాగతము, సంతోషమైన, ప్రియమైన, ఇష్టమైన, అంగీకారమైన. the coolness of this wind was very * to him ఈ గాలియొక్క చలవవానికి నిండా అనుకూలముగా వుండెను. * news మంచి సమాచారము, క్షేమ సమాచారము, అనుకూల సమాచారము. money is * to every body రూకలు సర్వసంతోషము. * guests; persons by whose coming we are glad వీండ్లు వచ్చినదే పదివేలని యెంచబడ్డ

అతిథులు. to him all guests are * వాడి యింటికి యెవరు పోయినా వాడికి సంతోషమే. you are * మీరు వచ్చిన దానికి నేను సంతోషించినాను. I saw that I was not * నేను వచ్చినది వాండ్లకు సమ్మానముగా లేదని కనుక్కొన్నాను. you are * to lodge in this house నీవు యీ యింట్లో సుఖముగా దిగవచ్చును. you are as * as the flowers in May అంతా నీదే, నీకు వొక అడ్డము లేదు. you are * to do so సుఖముగా అట్లాచెయ్యి. you are * to the horse ఆ గుర్రము కావలిస్తే తీసుకో. you are * to the book ఆ పుస్తకము కావలిస్తే యెత్తుకో. Welcome! Welcome! నీవు వచ్చినది మాబాగు, మాబాగు. they bade him * వానితో నీవు వచ్చినది పరమసంతోష మన్నారు. he made them * to it దాన్ని మహారాజుగా పుచ్చుకొండని అన్నాడు.

Welcome, wel'cum, *n. s.* salutation, kind reception పోయినందుకు చేసే సన్మానము, మరియాద, ఆదరణ, మన్నన. when we went to his house we found a ready * మేము వాని యింటికి పోయిన దానికి నిండా సన్మానించినాడు, నిండా మరియాద చేసినాడు. he gave them a cold * వారు వచ్చినందుకు ముఖము మాడ్చినాడు.

Welcome, wel'cum, *interj.* a form of salute దండము, నమస్కారము, సలాము.

To Welcome, wel'cum, *v. a.* to salute a new comer with kindness; or to receive and entertain hospitably వచ్చినవాణ్ని సన్మానించుట, ఆదరించుట, విచారించుట, మన్ననచేసుట.

Welcomeness, *n. s.* gratefulness; agreeableness ఇంపు, రమ్యత, అనుకూల్యము. from the * of this news యీ సమాచారము ఆనందకరమైనందున.

Welcomer, *n. s.* one who salutes or receives kindly పోయినవాండ్లను సన్మానించేవాడు, మన్నన చేసేవాడు, మర్యాద చేసేవాడు.

To Weld, weld, *v. a.* to beat one mass into another, so as to incorporate them అతికించుట, కాచికొట్టి అతికించుట.

Welded, *adj.* కాచికొట్టి అతికించబడ్డ.

Welfare, wel'fare, *n. s.* happiness, prosperity, health సుఖము, శ్రేయస్సు, క్షేమము, కుశలము.

Welk, or Whelk, *n. s.* a kind of oyster ఒకవిధమైనగుల్ల. a stripe దెబ్బ, దెబ్బచేత కలిగిన కందు.

Welkin, wel'kin, *n. s.* the visible regions of the air; the vault of heaven ఆకాశము. with a sound that made the * ring దశదిశలంతయు నిండేటి నాదముతోడ, ఆకాశము తూటుపొయ్యేశబ్దముతో.

Well, well, *n. s.* a pit of water బావి, కూపము, నుయ్యి. a dry * పాడు బావి. a * with steps దిగుడుబావి, నడబావి. a large * దొరువు. a draw * చేదుడుబావి. the * of a stair case మలుచుట్టువలె వుండే మెట్ల వరసకు నడుమ బావివలె అగుపడే చోటు.

Well, well, *adv.* justly; rightly, properly, skilfully, perfectly, fully సరిగా, న్యాయముగా, క్రమముగా, బాగా, నేర్పుగా, చక్కగా, తిన్నగా. the trees are * watered ఆ చెట్లకు నీళ్ళు బాగా కట్టినారు. I like it * అది నాకు బాగా వున్నది. they speak * of him వాణ్ని శ్లాఘిస్తారు. this house can * hold thirty people ఈ యింట్లో ముప్పైమంది హాయిగా వుండవచ్చును. he knows the language * enough వాడికి యీ భాష యథోచితముగా వచ్చును, అయిన మట్టుకు వచ్చును. I don't * remember నాకు జ్ఞాపకము చాలదు. he is * వాడు క్షేమముగా వున్నాడు. he is pretty * వాడు యథోచితముగా వున్నాడు. he did * to us వాడు మాకు క్షేమము చేసినాడు. you did * in telling him నీవు వాడితో చెప్పినది మంచిది. you said * నీవు చెప్పినది న్యాయమే. it turned out * సఫలమైనది. it did not turn out * చెడినది, విఫలమైనది. it is * that you arrived so soon నీవు అంత శీఘ్రముగా వచ్చి చేరినది మంచిదే, నీవు యింత వేగిరముగా రావడము ముఖ్యమే. * done! బాగాచెయి, శాబాసు. * then సరేగదా, మెట్టుకు. * begone వెళ్ళుమరి, సరే వెళ్ళు. very well సరి, మంచిది. he is very * with the prince వాడిమీద రాజుకు అభిమానము నిండా వున్నది. * nigh కొంచెము తక్కువ. when he was * nigh dead వాడు కొన ప్రాణముతో వుండగా. when the work was * nigh done ఆ పని ముగియవచ్చేటప్పటికి. they are * off వాండ్లు క్షేమముగా వున్నారు. he keeps a strict watch over the orchard *and well he may* ఫలవృక్షముల తోటమీద జాగ్రతగా కాచుకొని వున్నాడు, వాడు అట్లా వుండవలసినదే. I was there as * as they వాండ్లతోటి

పాటు నేను అక్కడ వుండినాను. it will be as * to tell him అతడితో చెప్పితే మంచిది. he as * as you must come నీవున్ను రావలసినది వాడున్ను రావలసినది. you as * as he are wrong వాడూ తప్పినాడు నీవూ తప్పినావు. వాడితోటి పాటు నీవున్ను తప్పినావు. I did it as * as I could నా చేతనైనమట్టుకు చేసినాను. you had as * go నీవు అక్కడికి పోకపోతేనా చూడు. he had as * pay the money వాడు రూకలు చెల్లించకపోతే చూడు. * is him వాడు సుఖముగా వున్నాడు (ఇది పాత ఇంగ్లీషు.)

Well, well, *interj.* మంచిది, సరే. *, now you may go సరే. యికను నీవు పోవచ్చును.

Well-a-day, well'a-dā, *interj.* Alas! అక్కటా, అయ్యో. (ఇది పాత ఇంగ్లీషు.)

Well-behaved, *adj.* చక్కగా నడుచుకొనే, పెద్దమనిషిగా వుండే.

Well-being, *n. s.* welfare, happiness, prosperity సుఖము, క్షేమము, శ్రేయస్సు.

Well-born, well'bōrn, *adj.* born of a respectable family కులీనుడైన, సత్కుల ప్రసూతుడైన, గొప్ప యింట పుట్టిన.

Well-bred, well'bred', *adj.* educated to polished manners; polite సుశిక్షితుడైన, సన్మార్యాదస్థుడైన, పెద్ద మనిషియైన.

Well-doer, *n. s* ఉపకారి.

Well-doing, *n. s.* ఉపకారము. righteousness సదాచారము, మంచి నడక.

Well-favoured, well'fā-vurd, *adj.* handsome, beautiful సుందరమైన, అందమైన, సొగసైన.

To Well forth, *v. n.* to spring, to issue forth ఊట వచ్చుట. welling tears కారే కన్నీళ్ళు.

Well-informed, *adj.* correctly taught సుశిక్షితుడైన. a well informed man బాగా చదువుకొన్న వాడు, వ్యుత్పన్నుడు, తెలిసినవాడు.

Well known, *adj.* ప్రసిద్ధమైన, పేరుబడ్డ.

Well-made, *adj.* handsome, beautiful అవయవ పుష్టి వముగల, అంగుగావుండే, సుందరమైన.

Well-meaning, *adj.* having a good intention సద్భావముగల, మంచి మనసు గల.

Well met, well'met', *interj.* a term of salutation denoting joy at meeting అహా వస్తిరా, చూడగా నిండా సంతోషమాయెను.

Well-natured, *adj.* good natured; kind సత్స్వభావముగల, మంచివాడైన, దయారసముగల.

Well-read, *adj.* that is learned బాగా చదివిన, పండితుడైన.

Well-spent, well'spent', *adj.* passed in virtue సత్కాలక్షేపము చేసిన. her's was a well-spent life సత్కాలక్షేపము చేసి ఆమె దినాలు తోసినది. this is a day well-spent నేడు సత్కాలక్షేపమైనది.

Well-spring, *n. s.* a source of continual supply బుగ్గ, ఊట. God who is the well-spring of happiness సుఖానికి ఆదికారణమైన దేవుడు.

Well-wisher, well'wish-ĕr, *n. s.* a friend స్నేహితుడు.

Welsh, *n. s.* the language of Wales వేలుసు దేశపు భాష. the Welsh వేలుసు దేశస్థులు. a * man వేలుసు దేశస్థుడు.

To Welter, wel'tĕr, *v. n.* to wallow పొర్లాడుట, పొరలుట. he was weltering in his blood నెత్తురులో పడి పొర్లాడుతూ వుండినాడు. weltering waves పొరలే అలలు.

Wen, wen, *n. s.* a fleshy excrescence on animals కణితి. he has a * on his neck వాడికి మెడలో వొక కణితి వున్నది.

Wench, wench, *n. s.* a young woman, a low woman పడుచు, చిన్నది, దాసి, వేశ్య. a kitchen * వంట లక్క.

To Wench, wensh, *v. n.* to frequent loose women విడవకుండా ముండలతో పోవుట, వ్యభిచరించుట.

Wench-pillow, *n. s.* తొడకింద వేసుకొనే చిన్న దిండు.

Wencher, wensh'ĕr, *n. s.* a lewd man ముండలమారి.

To Wend, wend, *v. n.* to go వెళ్లుట, పోవుట, ఇది గ్రామ్యశబ్దము. as he was wending along వాడు పోతూ వుండగా.

Went, went, *past tense* of the verb to Go. he went వెళ్ళినాడు.

Wept, wept, *past tense* of the verb to Weep. she * అది యేడ్చినది.

Were, wer, *past tense* of the verb to Be. they * there వాండ్లు అక్కడ వుండిరి. * he to do so వాడు అట్లా చేస్తే.

Wert, wert, the second person singular of the

subjunctive imperfect tense of Be. If thou * a wise man నీవు బుద్ధిమంతుడవైతే. * thou there నీవు అక్కడ వుంటివా (ఇది ప్రాచీన శాబ్దము.)

West, west, *n. s.* the point or region where the sun sets పడమర, పశ్చిమము. in the * పడమట. the river runs * of this place ఇక్కడికి పడమట యేరు పారుతున్నది. the Telugu spoken in the * పడమటి తెలుగుభాష, పశ్చిమదేశమందు మాట్లాడే ఆంధ్రము.

Westering, west'ĕr-ing, *adj.* passing to the west పడమటితట్టుకై పొయ్యే.

Westerly, west'ĕr-ly, *adj.* పడమటి a * wind పడమటి గాలి.

Western, west'ĕrn, *adj* being in the west పడమటి, పడమట వుండే. the * shore పడమటి గట్టు.

Westward, *adj.* toward the west పడమరగా. they went * పడమరగా పోయిరి.

Wet, wet, *adj.* containing water, rainy తడిగా వుండే, తడిసిన, తేమగా వుండే, వానగా వుండే. he is * తడిసినాడు. don't touch it, it is * అది పచ్చిగా వున్నది. దాన్ని ముట్టుకోకు. as it was * we did not go వానగా వుండినందున మేము పోలేదు. the weather is * వాన కురుస్తున్నది. a * day వాన కురిసే దినము. * weather వర్షాకాలము. * cultivation (this is an indian revenue phrase regarding rice lands) నీరారంభము, మాగాణి. * land produce వరిపంట, మాగాణి పైరు.

Wet, wet, *n. s.* water; humidity; moisture; rainy weather నీళ్ళు, చెమ్మ, తడి, తేమ, వాన. a book spoiled by * తడిసి చెడిపోయిన పుస్తకము.

To Wet, wet, *v. a.* to dip or soak in liquor తడుపుట, నీళ్ళలో ముంచుట. * the cloth ఆ గుడ్డను తడుపు. the child wetted itself, or, wetted the bed బిడ్డ వుచ్చపోసినది.

Wether, weth'ĕr; *n. s.* a male sheep castrated కాలువట్టిన పొట్టేలు. కచ్చి కొట్టిన గొర్రె. విత్తులు తీసిన పొట్టేలు. Bell-wether, a sheep that leads the flock with a bell on his neck మునగాడుగా వుండే పెద్ద పొట్టేలు.

Wetness, *n. s.* state of being wet, moistuer తడి, చెమ్మ, తేమ. from the * of the day వాడు వానగా వుండినందున.

Wetnurse, *n. s.* a nurse who suckles a child చన్నిచ్చే దాది, చన్నిచ్చేది.

Wetting, *n. s* తడపడము. after one * paper is printed ఒకమాటు తడిపి కాకితమును అచ్చువేస్తారు. after one * they boil the rice వడ్లను వొకతడువు తడిపి వుడకవేస్తారు.

Whack, *n. s.* (a vulgar word) a storck దెబ్బ.

Whacking, *adj.* big, huge, (this is a low word) బలిసిన, దొంగ్లామగా వుండే, బ్రహ్మాండముగా వుండే. a * price అధిక వెల.

Whale, hwāle, *n. s.* the largest of all marine animals పొన్నరమీను, కాడిమీను, అన్నిటికీ పెద్దదిగా వుండే సముద్రపు చేప. a whaling voyage బ్రహ్మాండమైన చేపలను పట్టబోవడము. whalebone కాపిమీను యెముక, పొన్నరమీను యెముక. (ఇది బెత్తమువలె వంగుతున్నది.) one * will produce ten casks of oil ఇటువంటి వొక చేప కొవ్వును కాస్తే పది పీపాయీల నూనె అవుతున్నది. a tub thrown to the * పెద్దపులివలె పైకిదూకే బ్రహ్మాండమైన చేపను అవతలికి మళ్ళించడమునకై విసిరివేసే తొట్టి.

A **Whaler**, *n. s.* a ship which goes in search of Whales పెద్ద చేపల వేటకు పొయ్యే వాడ.

Wharf, hwârf, *n. s.* a place to land goods at రేవు, వాడ సరుకులు దిగేటందుకై నీళ్ళలో కొంత మట్టుకు కట్టిన రేవు.

Wharfage, hwârf'âge, *n.s.* fee or duty for using a wharf రేవు సుంకము. అనగా సరుకులను రేవు మీద తీసుకొనిపోయి యెగుమతి దిగుమతి చేసేటందుకై చెల్లించే రుసుము.

Wharfinger, hwârf'in-jĕr, *n. s.* a labourer at a wharf కూలివాడు.

What, hwăt, *pronoun* ఏది, ఏమి, ఏదో అది. what is it? అదేమి. * is it's length? దాని నిడువు యెంత. * have you to do with penance? నీకు యెక్కడ తపమెక్కడ. * have I to do with you? నీ వెక్కడ నే నెక్కడ. * I want is a light నాకు కావలసినది వొక దీపము. I will tell you * faith is విశ్వాస మిట్టిదని చెప్పుతాను. let them tell * they will వాండ్లకు యిష్టమైనది చెప్పకో నియ్యి. tell me * you know about it అందున గురించి నీవు యెరిగినది చెప్పు. * do you mean by calling this silver ఇది యెక్కడి వెండో యి.

* great matter is that అది యెంత గొప్ప పని. * a handsome face ఎంత అందమైన ముఖము. * wonderful beauty ఓరా చక్కదనము. in * manner ఎట్లా. యే రీతిగా. I tell you * నేను వొక మాట చెప్పుతాను విను * with debts, and * with other troubles, he was nearly driven mad వుండే అప్పులేమి, తొందర లేమి, యిదంతా చాలక వాడికి వెర్రివిన్ని తప్పిపోవచ్చినది.

Whatever, hwŏt-ev'ŏr, **Whatsoever,** hwŏt-sŏ-ev'ŏr, *pro.* this or that ఏదైనా. he took whatsoever he wanted తావలశినది యెత్తుకొన్నాడు.

Wheal, hwēl, *n. s.* a pustule దద్దు, బుడిపి, కదుము.

Wheat, hwēt, *n. s.* a species of bread corn గోధుమలు.

Wheatear, *n. s.* a small bird గోధింక అంతగా వుండే వొక పక్షి.

Wheaten, hwētn, *adj.* made of wheat గోధుమ పిండితో చేసిన.

To Wheedle, hwēdle, *v. a.* to entice బుజ్జగించుట, లాలించుట.

Wheedled, *adj.* enticed బుజ్జగించబడ్డ, లాలించబడ్డ, తేలించబడ్డ.

Wheedling, *n. s.* enticing బుజ్జగింపు, లాలింపు, తేలింపు.

Wheel, hwēl, *n. s.* a circular body చక్రము. wheel or spinning wheel రాట్నము a potter's * కుమ్మర చక్రము. the * of a pulley కప్పి నడిమి గిలక. an instrument for torturing criminals నేరస్థులను హింసించడమునకై వుండే యంత్ర విశేషము. to break a criminal on the * నేరస్థుడిన్ని వొక చక్రముమీద కట్టి యెముకలు విరగ గొట్టుట. to break a butterfly upon the * పిచ్చుక మీద బ్రహ్మాస్త్రము వేసుట. on shipboard the * means the rudder, or the helm చుక్కాణి.

To Wheel, hwēl, *v. a.* to move on wheels, to turn round తిప్పుట, దొర్లించుట. *v. n.* to * round తిరుగుట.

Wheelbarrow, hwēl'bar-rŏ, *n. s.* a frame with a box, supported by one wheel, and rolled by a single man ఒంటి చక్రపు చెయి బండి.

Wheeler, *n. s.* the nearest horse in a carriage బండికి వుండే గుర్రములు కట్టడములో బండిదగ్గిర గుర్రము.

Wheelwright, hwēl'rīt, *n. s.* a maker of wheels బండి చక్రములు చేశేవాడు.

To Wheeze, hwēze, *v. n.* to breathe with a noise గుర్రుగుర్రుమని శ్వాసము విడుచుట.

Wheezy, *adj.* breathing with difficulty and noise గుర్రుగుర్రుమని శ్వాసవిడిచే.

Whelk, hwelk, *n. s.* a protuberance, a pustule బొబ్బ, బొప్పి, బుడిపి, కదుము, దద్దు. a fish వొక గుల్ల చేప.

To Whelm, hwelm, *v. a.* to cover completely; to immerse deeply ముంచుకొనుట, కప్పుకొనుట, ముంచుకొనుట. whelmed in ocean సముద్రములో మునిగిన. the ocean *ed them all వాండ్లనంతా సముద్రము వచ్చి కప్పుకొన్నది. this *ed him in sorrows యీ వ్యసనములో మునిగినాడు.

Whelp, hwelp, *n. s.* the young of any beast of prey; a puppy; a cub పిల్ల, కూన, దుష్టమృగము యొక్క పిల్ల, అనగా సింహము, కుక్క, పులి, ఎలుగ్గొడ్డు. వీటి పిల్ల a young man; in contempt దుష్ట పిల్లగాడు.

To Whelp, hwelp, *v. n.* to bring forth young పిల్లలు వేసుట, ఈనుట.

When, hwen, *adv.* at what time, at that time ఎప్పుడు, అప్పుడు. * he comes వాడు వచ్చేటప్పుడు, వాడు వస్తే. * I was a child నేను బిడ్డగా వున్నప్పుడు. * he said this వాడు అట్లా అనే వరకు. * you have done it come here దాన్ని చేయగానే యిక్కడికి రా. * he saw this దీన్ని వాడు చూచినంతలో. * I tell you he is gone వెళ్ళినాడంటే. * that is finished begin this అది కాగానే దీన్ని మొదలు పెట్టు. * I looked నేను చూచేవరకు. when I come నేను వచ్చేటప్పుడు. నేను వచ్చేటప్పటికి. * (or after how long) did he return? అవతల యెంతసేపటికి వచ్చినాడు. how can this be true, * they are sisters? వాండ్లు అక్కచెల్లెండ్లు అయివుండగా యిది యెట్లా నిజము కాగలదు.

Whence, hwence, *adv.* from what place, or source ఎక్కడినుంచి, ఎందువల్ల, ఎందుచేత. * is this? ఇది యెక్కడిది. * hath this man this wisdom? ఇతనికి యీ జ్ఞానము యెట్లా కలిగినది.

Whencesoever, hwence-sŏ-ev'ŏr, *adv.* from whatever place ఎక్కడనుంచైనా.

Whenever, hwen-ev'ĕr, **Whensoever,** *adv.* at whatever time ఎప్పుడైనా, ఎన్నటికైనా. * requisite కావలశినప్పుడంతా, అక్కరబడ్డప్పుడెల్లా. whensoever we behold it యెప్పుడు చూచినా సరే.

Where, hwāre. *adv.* at or in what place ఎక్కడ. ఎన్నట. ఏద. * is he gone? యెక్కడికి పోయి నాడు. a place * there is a large tree పెద్ద చెట్టు వుండే చోటు. * a doubt arises సందేహము వచ్చిన పక్షమునందు

Whereabout, hwāre'a-bout, **Whereabouts,** *adv.* near which place ఎక్కడ, ఏచోట, ఏ స్థానములో.

Whereas, hwāre-as', *adv.* the thing being so that: but: on the contrary కాబట్టి, అట్లా కాకుండా, తద్విపరీతే. he says that they are brothers * they are not even relations వాండ్లు అన్నదమ్ముల్లంటాడు గాని మెట్టుకు వాండ్లు చుట్టాలుకూడా కారు.

Whereat, hwāre-at', *adv.* by reason of this ఇందు చేత, ఇందువల్ల, అందుచేత. the matter * he was displeased అతడు యెందున గురించి కోప గించుకొన్నాడో ఆ సంగతి. అతనికి కోపము వచ్చిన పని * are you astonished? నీవు యెందున గురించి ఆశ్చర్యపడ్డావు * I wak'd (Milton) ఇంతలో మేలుకొన్నాను. ఇందుచేత మేలుకొన్నాను.

Whereby, hwāre-bȳ', *adv.* by which, or by what ఇందుచేత, అందువల్ల, ఎందువల్ల. * we learn one thing ఇందువల్ల మాకు వొకటి తెలిసినది. you take my life when you do take the means * I live నా జీవనము తీసివేయడము, నా జీవము తీసివేయడమే. * shall I know this? ఇది నాకు యెందువల్ల తెలుసును, ఇది నాకు యెట్లా తెలిసేది.

Wherefore, hwāre'fōre, *adv.* why; for what reason ఎందువల్ల, అందువల్ల, ఇందునిమిత్తం, అందు కోసరము, ఎందుకు, ఏలా. or therefore అందుచేత, గనక.

Wherein, hwāre-in', *adv.* in which, or in what ఇందులో, ఎందులో, అందులో.

Whereinto, hwāre-in-tū', *adv.* into which ఇందులోకి, అందులోకి. the house * he went వాడు చొరబడిన యిల్లు.

Whereof, hwāre-of', *adv.* of which, of what దేని యొక్క, వాని యొక్క, ఎందులో, దేనిలో. * was this house built? ఈ యిల్లు దేనితో కట్టినది. the crime * he was accused వాడిమీద మోపబడ్డ నేరము.

Wrereon, *adv.* on which, on what ఎందుమీద, అందు మీద. * he told me అందుమీద వాడు నాతో చెప్పినాడు.

Wheresoever, hwāre-sō-ev'ĕr, *adv.* in whatever place ఎక్కడనైనాసరి.

Whereto, Whereunto, hwāre-un-tū', *adv.* to which, to what ఎందుకు, దేనికి. the place whereto he went వాడు పోయిన చోటు.

Whereupon, hwāre-up-on', *adv.* upon which అందు మీదట, అందుచేత. I offered him the money * he consented రూకలు యిస్తానన్నందు మీదట వాడు వొప్పినాడు.

Wherever, hwāre-ev'ĕr, *adv.* at whatever place ఎక్కడెక్కడ. * he goes he takes his wife వాడు యెక్కడికిపోతే అక్కడికి పెండ్లాన్ని పిలుచు కొని పోతాడు. * they were వాండ్లు వుండిన చోట్ల లోనంతా.

Wherewith, Wherewithal, hwāre-with-âl', *adv.* with which, with what ఎందుచేత, ఎందుతో, అందుచేత, అందుతో. he complained of not having wherewithal to subsist his family తన సంసారమును పోషించడమునకు గతి లేదన్నాడు. he had not the wherewithal, or he had not the means వాడికి దుడ్డులేదు.

Wherry, hwer'ry, *n. s.* a light boat used on rivers చిన్న పడవ.

To Whet, hwet, *v. a.* to sharpen పదును పెట్టుట. this whetted his appetite ఇందువల్ల వాడికి ఆకలి చురుకు పుట్టినది. this whetted his passion ఇందు చేత వాడికి మోహము అధికమైనది. this whetted his curiosity ఇందువల్ల వాడికి మరీవింతైనది.

Whet, hwet, *n. s.* any thing that makes hungry ఆకలి పుట్టించేటిది.

Whether, hweth'ĕr, *pronoun* and *adv.* which of the two ఇదా, అదా, ఏమో. * is better అది మంచిదా, ఇది మంచిదా. I do not know * he consented వాడు వొప్పినాడో లేదో నాకు తెలియదు. I do not know * to go or to stay is the best పోవడమే మంచిదో వుండడమే మంచిదో నాకు తెలియలేదు. * they will, or no వాండ్లు వొప్పినా

నరే మెచ్చుక పోయినా నరే.

Whetstone, hwet'stone, *n. s.* a hone for sharpening పదును పెట్టే రాయి.

Whetted, *adj.* sharpened పదును పెట్టబడ్డ. his appetite was * by this ఇందుచేత వాడికి ఆకలి అధికమైనది.

Whey, hwā, *n. s.* the water part of milk separated from curd మజ్జిగ విరిగిన నీళ్ళు.

Wheyish, *adj.* having the qualities of whey విరిగిన నీళ్ళవంటి. out of the wound there came a * liquor ఆ పుంటిలోనుంచి పులినీళ్ళు కారినది.

Which, hwich, *pronoun relative*, that ఎది, ఏది. * do you want? నీ కేది కావలెను. no matter * ఎదైనా నరే. he does not know which is which ఎది యేదో వాడికి తెలియలేదు. * of the men came? వారిద్దరిలో యెవరు వచ్చినారు. * of the houses is his? ఆ యిండ్లలో యేయిల్లు అతనిది.

Whichever, **Whichsoever**, *adv.* whether one or the other ఏదైనా నరే.

Whiff, hwiff, *n. s.* a blast; a puff, a little smoke a smell గుక్కెడుపొగ, కొంచెముగాలి. a * of smoke గుక్కెడుపొగ, రవంతపొగ I perceived a * of liquor నాకు సారాయికంపు కొట్టినది. just now there is not a * of wind ఇప్పుడు రవంత గాలైనా లేదు.

A Whiffle, hwiffle, *n. s.* a trifle రవంత.

To Whiffle, hwiffle, *v. n.* to brag, to pretend కులుకుట, అహంకరించుట.

A Whiffler, hwiff'lĕr, *n. s.* a herald, an officer who went before processions to clear the way by blowing a horn ఒకదూత, అనగా పూరేగింపు పొయ్యేవాండ్లకు ముందర బరాబరి చేస్తూ పొయ్యే కొమ్ముగాడు.

Whiffling, *n. s.* boasting, bragging బంకాలు నరకడము, బల్లి కొట్టడము, కాడగించడము.

Whig, hwig, *n. s.* a friend to a free government రాజుకు కొద్ది అధికారము వుంచి ప్రజలకు నిండా అధికారము వుండవలెననే పక్షము గలవాడు.

Whiggish, hwig'gish, *adj.* resembling the whigs ఒకవిధమైన మతముగల.

While, hwīle, *n. s.* time కాలము. he read for a * and he played for a * కొంతసేపు చదివినాడు కొంతసేపు ఆట్లాడినాడు. he lived for a long * బహుదినాలు బ్రతికినాడు. in a * it passed away కొంత కాలములో అది అయిపోయినది. what a * you have been నిండాసేపు రాకపోయినావు. what a * you are doing it దాన్ని యెంతసేపు చేస్తావు. for this * I will forgive you యీ మాటు నిన్ను క్షమించినాను. between * s మధ్య మధ్య, అప్పుటప్పటికి. it is worth * to go and see it పోయి చూడడము మంచిది. I would go but I do not think it is worth * నాకు పోవలెనని వున్నది అయితే పోవడము వ్యర్థమని తోస్తున్నది. was it worth * to do this? దీన్ని చేయడము మంచిదా. if you will make it worth his * he will go యేమైనా యిస్తే పోతాడు.

While, hwīle, **Whilst**, hwīlst, *adv.* as long as అప్పట్లో, అట్టి కాలమందు. * he was writing అతడు వ్రాస్తూ వుండగా. to talk whilst travelling పోతూవుండగా మాట్లాడుట. he calls it Cannady whilst it is Telugu తెలుగుగా వుండగా కన్నడి అంటాడు. while he worshipped పూజలో వుండగా.

To While away, *v. a.* to spend ప్రొద్దుపుచ్చుట, గడుపుట. he *d away ten days there అక్కడ పది దినాలు పోగొట్టినాడు, గడిపినాడు.

Whilom, hwī'lom, *adv.* formerly; of old పూర్వము, పూర్వకాలమునందు (ఇది కావ్యశబ్దము, యిప్పుడు చెల్లదు.

Whim, hwim, **Whimsey**, hwim'zē, *n. s.* an idle fancy చలచిత్తము, పిచ్చితలంపు, పిచ్చియుక్తి. why are you going there? it is a mere * నీవు అక్కడికి వెళ్ళడము యెందుకు, అదివట్టి పిచ్చివని, పోకిరి పని. he took a him to paint his house yellow యింటికి పసుపురంగు పూయించవలెనని వాడికి వొక పిచ్చితలంపు పుట్టినది. he has a whim of reading only at night రాత్రిమాత్రమే చదవవలెననేది వాడికి వొకపిచ్చి. he spent all his money in mere whims వాని రూకలనంతా పిచ్చిపనులలో పాడుచేసినాడు.

To Whimper, hwim'pĕr, *v. n.* to cry with a low, whining, broken voice కూనరాగాలు పెట్టి యేడ్చుట, ముక్కుతో యేడ్చుట.

Whimpering, *n. s.* a low, muttering cry, or squeak కూనరాగాలు పెట్టి యేడవడము.

Whimsey, hwim'zē, *n. s.* a freak చపలచిత్తము.

Whimsical, hwim'si-cal, *adj.* freakish; capricious చపలమైన, నిలకడలేని. చలచిత్తమైన, నమ్మరాని, నియమములేని.

Whimsicality, *n. s.* freakishness చపలము, చలచిత్తము పిచ్చి.

Whimsically, *adv.* capriciously చపలముగా, వెర్రిగా, గడియకు వొకగుణముగా.

Whinstone, *n. s.* కత్తిరరాయి, పలుగురాయి. a whin dyke వట్టికత్తిరరాళ్ళతో పేర్చినకట్ట. గోడ.

To Whine, hwīne, *v. n.* to murmur meanly, to cry like a dog కూనరాగాలుపెట్టి యేడ్చుట. ముక్కుతో యేడ్చుట రచ్చపెట్టుట, పోరుపెట్టుట. he *ed about this ఇందును గురించి ముక్కుతో యేడ్చినాడు, గోజాడినాడు.

Whine, hwīne, *n. s.* murmur ముక్కుతో యేడవడము. కూనరాగాలు. రచ్చ పోరు.

Whining, *adj.* crying కూనరాగాలుపెట్టే. ముక్కుతో యేడ్చే, రచ్చపెట్టే, పోరుపెట్టే. a * fool యిది కావలె అది కావలెనని ముక్కుతో యేడ్చేవాడు, పోరు పెట్టేవాడు.

To Whinny, hwin'ny, *v. n.* to murmur meanly మూలుగుట, గోజాడుట, రచ్చపెట్టుట. the horse whinnied ఆ గుర్రము ఆహారమును చూచి మురుమ్రావుంహుం అన్నది.

To Whip, hwip, *v. a.* and *v. n.* to strike with a lash కొట్టుట, కొరడాతో కొట్టుట. to punish శిక్షించుట, దండించుట. he whipped the letter into his pocket ఆ జాబును లటక్కున తన జేబులో వేసుకొన్నాడు. he whipped off the dog's tail కుక్క తోకను పుటుక్కున తెంచినాడు. she whipped a sheet off the bed and threw it over her head మెత్తమీది దుప్పటిని యీడ్చి తలమీద కప్పుకొన్నది. she whipped off her veil ముసుకును దడీలుమని తీసివేసినది. he whipped out his sword కత్తిని నరాలున దూశినాడు. he whipped the letter out ఆ జాబును లటక్కున బైటయెత్తినాడు. he whipped his sword through my arm ఆ కత్తితో యీ తట్టు దూరి ఆ తట్టు బయలుదేలేటట్టు భుజములో పొడిచినాడు. she whipped up the child and ran off with it చిటుక్కున ఆ బిడ్డను యెత్తుకొని పారిపోయినది.

Whip, hwip, *n. s.* a scourge ఛూటి; కొరడా. a cart * పొడుగాటి ఛూటి, బండిమీద కూర్చుండి తోలేఛూటి. a horse * గుర్రపు కొరడా. he came * and spur, that is whipping and spurring నిండా వేగముగా వచ్చినాడు, వడిగా వచ్చినాడు. he is a good * వీడు బండి తోలడములో గట్టివాడు.

Whipcord, hwip'cōrd, *n. s.* ముప్పిరి జనపదారము.

Whiphand, hwip'hand, *n. s.* (Johnson) advantage over పైచెయ్యి he gained the * of them వాండ్లకు పై చెయ్యిగా వుండినాడు, వాండ్లను గెలిచినాడు.

Whiplash, hwip'lash', *n. s.* the tip of a whip కొరడాకొన.

Whipped, *adj.* struck with a whip కొరడాతో కొట్టబడ్డ. punished శిక్షించబడ్డ. * or whipt sillabub ధారోష్ణపుమురుగు, పిచ్చికూతలు, నిరర్థకమైన మాటలున్ను.

Whipper, hwip'pĕr, *n. s.* he who whips కొరడాతో కొట్టేవాడు. the whipper-in కుక్కల నాయకుడు, అనగా దొరలు వేటకు పోయినప్పుడు గుర్రముమీద వుండుకొని కొరడాచేత పట్టుకొని కుక్కల సంగతి విచారించుకొనేవాడు. a manager, or superintendent ఒక కచ్చేరిలో పెద్ద వుద్యోగస్థుడు.

Whipping, *n.s.* lashes, punishment దెబ్బలు, కొరడా దెబ్బలు, శిక్ష.

Whipping post, *n. s.* a pillar to which criminals are bound when they are lashed నేరస్థుణ్ని కట్టి కొట్టే స్తంభము. a miserable victim తిట్లుతినే వాడు. he is a mere whipping post వాడు వనికి మాలినగొడ్డు. అందరిచేత తిట్లుతినేవాడు.

Whipstaff, *n. s.* a bar by which the rudder is turned చుక్కాని తిప్పేపిడి.

Whipster, hwip'stĕr, *n. s.* a nimble fellow తుంటపిల్లవాడు.

Whipt, hwipt, See Whipped.

To Whir, *v. a.* to whirl round or to fling with noise రొంయుమనివేసుట.

To Whir, *v. n.* to turn round rapidly, with noise రింగుమని యెగురుట, బుర్రని, యెగురుట.

To Whirl, hwerl, *v. a.* to turn తిప్పుట గిరగిర తిప్పుట. he *ed his sword కత్తిని గిరగిర తిప్పినాడు.

To Whirl, hwĕrl, *v. n.* to turn round, to spin

తిరుగుట గిరగిర తిరుగుట. as the wheels * చక్రములు తిరుగుతూ వుండగా.

Whirl, hwerl, *n. s.* a turn సుడి, తిరగడము, భ్రమణము, ఘూర్ణనము. in the * of the sword కత్తి తిరగడములో. in the * of time కాలక్రమేణ. a weaver's * సాలెవరట. in the * of trade వ్యవహారము చేస్తూవచ్చే వరసలలో. in the * of events he and his children were separated కాలాలు వచ్చి వా డొక దిక్కున వాని బిడ్డలు వొక దిక్కున అయినారు.

Whirlbat, hwerl'bat', *n.s.* a piece of wood దొంగటా కర్ర.

Whirlbone, *n. s.* the knee-pan మోకాలిచిప్ప.

Whirligig, *n. s.* a toy which children spin round గిరగిర తిప్పే గిలక. in the * of worldly events ప్రపంచములో ఆయా పనులు సంభవిస్తూ వచ్చే వరసలలో. In Tibet they write prayers on a * and spin it తిబెత్లో గిలకమీద ప్రార్థనా శ్లోకము లను వ్రాసి దాన్ని తిప్పుతారు See Lloyd and Gerard's travels Vol. 2. page 72.

Whirling, *adj.* turning తిరిగే, గిరగిరతిరిగే. the * spindles of a cotton machine పత్తి వడికే యంత్రము యొక్క పిక్కు.

Whirlpool, hwerl'pûl, *n.s.* water that turns round in an eddy సుడి. ఆవర్తము. sunk in a * of troubles దుఃఖ సాగరములో మునిగిన. sunk in the * of debts అప్పులలో మునిగిన.

Whirlwind, hwerl'wind, *n. s.* a storm, wind that turns గాలివాన, సుడిగాలి. he was in a * to rage వానికి మహత్తైన అనుగ్రహము వచ్చినది.

Whirring, hwĕr'ring, *n. s.* the sound of wings రెక్కలధ్వని, బుర్రని యెగిరే శబ్దము. the * partridge బుర్రున యెగిరిన పక్షి.

Whisk, hwisk, *n. s.* a small bunch of grass, straw, or hair, used for a brush; a small besom సమ్మార్జని, పొరక, కుంచె. a sudden movement తిరగడము. the peacock gave a * నెమలి ఆటుక్కున తిరిగినది. or chouri to drive off flies కుంచె, చామరము. (an old word for the game called Whist.) కాజ్యా ఆట భేదము.

To Whisk, hwisk, *v. a.* to move lightly and rapidly విసురుట, వీచుట. the horse *s his tail గుర్రము తోకతో విసురుకొంటున్నది.

To Whisk, hwisk, *v. n.* to move ఆడుట, గిరుక్కున తిరుగుట. the cat's tail *s పిల్లి తోక ఆడుతున్నది. she *ed into the house ఆటుక్కున యింట్లోకి దూరబడ్డది. she *ed round గిరుక్కున తిరిగినది, ఆటుక్కున తిరిగినది.

Whisker hwisk'ĕr, *n s.* మీసాలు. a rat's whiskers యెలికె మీసాలు.

To Whisper, hwis'pĕr, *v. a.* and *v. n.* to speak with a low voice గుసగుస మాట్లాడుట. చెవిలో చెప్పుట. he *ed to me to come రమ్మని చెవిలో చెప్పినాడు. he *ed away their character గుసగుసలాడి వాండ్ల పేరును చెరిపినాడు.

Whisper, hwis'pĕr, *n. s.* a low soft voice గుసగుస చెవిలో చెప్పే మాట.

Whisperer, *n. s.* గుసగుసలాడేవాడు, చాడిమాటలు చెప్పేవాడు. a conveyer of intelligence secretly దొంగ సమాచారములు చెప్పేవాడు. a backbiter పరగడ దూషించేవాడు.

Whist, hwist, *interj.* be silent వద్దు.

Whist, hwist, *n.s.* a game at cards కాకితాలాటలో భేదము.

To Whistle, hwisle, *v. n.* and *v. a.* to form a musical modulation of the breath ఈలవేయుట. the ball *d by his head గుండు వాడి తలమీదుగా రొయ్యిమని పోయినది. he *d back his dog యీలవేసి కుక్కను మళ్ళీ తనవద్దికి పిలుచుకొన్నాడు. he *d a tune యీలవేసి వొక రాగమును పాడినాడు.

Whistle, hwisle, *n. s.* a pipe that makes a shrill sound; sound made with the lips ఈలకోవి, ఈల. they are at his * వాడు యెట్లా ఆడిస్తే అట్లా ఆడుతారు.

Whistling wind, *n. s.* బుస్సుబుస్సుమని కొట్టే గాలి, ప్రచండమైన గాలి.

Whit, hwit, *n. s.* a point, a jot, a tittle రవంత, కాస్త. this is in every * correct ఇది అన్ని విధాలా మంచిదిగా వున్నది. not a * రవంతైనా లేదు, లేశమైనా లేదు. not a * dismayed యెంత మాత్రము భయపడక.

White, hwīte, *adj.* తెల్లని, శుక్లమైన. * chalk సీమ సున్నము. * wax కాచి కాగుచేసిన తెల్ల మయిసము. * marble పలుగురాయి. * clay పింగాణిమన్ను; సుద్ద. * vitriol పాలతుత్తము. White-brow-

paper, or whity-brown paper బొట్లముఱకట్టే కాకితము. (Baker's Chronicle page 428, anno 1624) says, Coarse paper, commonly called Whitebrown paper was first made in England in James the first's time.

White, hwīte, *n. s.* తెలుపు, శ్వేతము, ధవళము, తెల్లవర్ణము. the * of the eye తెల్లగుడ్డు the * of an egg గుడ్డులోనిసొన, గిజురు. the blacks in the town rose against the whites నల్లవాండ్లు తెల్లవాండ్లమీదికి తేగినారు. in Africa "the whites" signify Europeans తెల్లవాండ్లు, జాతి వాండ్లు.

White ant, *n. s.* The insects (termes, plu. termites) that do mischief in houses చెద, చెదలు. When they get wings they are called ఉసిళ్లు. A white ant hill పుట్ట, which in Sanscrit is వల్మీకం. The red earth inside the hill, or the nest పుట్టమన్ను. The winged white ant is in Sanscrit called పుత్తిక, the working one వమ్రి, ఉపదెహిక. These three names probably denote three states, or ages. No Sanscrit lexicon hitherto printed explains these words correctly.

White bait, *n. s.* a small and delicate sort of fish ఒక విధమైన చిన్నచేప. (Russell 187.)

Whited, *adj.* సున్నముకొట్టబడ్డ. a * sepulchre సున్నముకొట్టినగోరి, అనగా పైకి అందముగావుండే టిది. a * wall (fair without and foul within) సున్నముకొట్టినగోడ, అనగా పైన ఐటారముతోన లోటారముగా వుండేటిది.

Whitelead, *n. s.* ceruse సీసమును మార్చి చేసిన తెల్ల వర్ణము, దీన్ని నాయుటు లెడ్డు అని అంటారు.

Whitelivered, *adj.* that is cowardly తెల్లగుండెగల. అనగా పిరికిగా వుండే.

Whitemeat, *n. s.* food made of milk, butter, cheese, eggs, and the like పాలు, వెన్న, జున్ను, గుడ్లు, వీటితో చేసిన ఆహారము.

To Whiten, hwītn, *v.a.* and *v. n.* to make or grow white తెలుపుచేయుట, తెల్లబారుట, తెల్లబడుట. when age *ed his head ముసలితనము వచ్చి తల నెరుసు బడ్డ తరువాతను. to * cloth, to bleach చలవ చేయుట.

Whiteness, *n. s.* brightness తెలుపు, ధావళ్యము. from the * of this bird దీనికి తెల్లగా వుండి

నందున.

White-swelling, *n. s.* a disease మోకాళ్ళవాపు, నొకవిధమైన వాయువు రోగము.

Whitethorn, hwīte'thôrn, *n. s.* a tree ఒక చెట్టు.

Whitewash, hwīte'wŏsh, *n. s.* గోడకు కొట్టేదము నకై నీళ్ళతో కలిపిన సున్నము.

To Whitewash, hwīte'wŏsh, *v. a.* సున్నముకొట్టుట. they *ed the house ఆ యింటికి సున్నము కొట్టి నారు. he got himself *ed in the insolvent court అప్పులు చెల్లించవలెనని కలిగిన దివాల ములో నిరూపించి చెరసాల విడిచి వచ్చినాడు, లోన కం పుపెట్టుకొని పైన గంధము పూసుకొని బయలు దేరినాడు.

Whitewine, *n. s.* a name given to Madeira Sherry and other wines of a golden colour made of the white grape బంగారు వర్ణముగా వుండే కొన్ని సారాయీలు, అవి తెల్లని ద్రాక్ష పండ్ల రసము.

Whither, hwith'ĕr, *adv.* to what place ఎక్కడికి. * is he gone? వాడు యెక్కడికి పోయినాడు.

Whithersoever, *adv.* to whatever place ఎక్కడికైనా, ఎక్కడికంటే అక్కడికి. I will go * you lead నీవు యెక్కడికి వెంట బెట్టుకపోతే అక్కడికి వస్తాను.

Whiting, hwī'ting. *n. s.* a fish అరటికాయచేప, సొరంగిచేప (Tamil కెంగమీను) the river * or caboose fish ఇసుకదొంతు. or chalk సీమ సున్నము.

Whitish, hwī'tish, *adj.* somewhat white తెల్లపాటు వుగా వుండే, కొంచెము తెల్లగా వుండే.

Whitishness, *n. s.* రవంత తెలుపు.

Whitleather, hwīte-leth'ĕr, *n. s.* leather dressed with alum, salt, &c. ఉప్పు పటికారము వేసి వండిన తోలు. పదునుచేసిన తోలు.

Whitlow, hwit'lō, *n. s.* a tumor near the finger nail గోరుచుట్టు.

Whitster, hwit'stĕr, *n. s.* a bleacher చలవచేసే వాడు, చాకలివాడు.

Whitsuntide, hwit'sun-tīde, or Whitsunday, *n. s.* the feast of Pentecost ఒక పండుగ, అది వాడు కగా జూన్ నెల ఆరంభములో వస్తున్నది.

Whittle, hwittle, *n. s.* a small pocket knife చిన్న కత్తి, చాకు.

To Whittle, hwittle, *v.a.* to cut with a knife చెక్కుట, చిదుకుట. See Wesley's Works, Vol. 4. 84.

To Whiz, hwiz, *v. n.* to make a loud humming noise, like an arrow or ball; or the sound of wings రొయ్యిమనుట, రింగుమనుట, బుర్రుమనుట. the bullets whizzed by his head వాడి తల పక్కన గుండ్లు రొయ్యిమని పోయినవి.

Whizzing, *adj.* making a humming or hissing sound రొయ్యిమనే. రింగుమనే బుర్రుమనే.

Whizzingly, *adv.* with a humming or hissing sound రొయ్యిమని. బుర్రుమని. రింగుమని.

Who, hû, *pron. relative,* which person ఎవడు. ఎవరు. he who comes వచ్చేవాడు. who are you? నీవు యెవరు. * else? ఇంకా యెవరు.

Whoever, hŭ-ev'ĕr, *pron.* any person ఎవరైనా. * goes must pay the money పొయ్యేవాడు రూకలు చెల్లించవలసినది.

Whole, hōle, *adj.* all, total, entire, sound సకలమైన, సమస్తమైన, నిర్దోషమైన. complete; entire; not imperfect సంపూర్ణమైన, నిండు. a * year సంవత్సరము పొడుగున. whatever clothes you have let them be *: no rag, no tatters (Wesley XII. 282.) నీ దగ్గర వుండే బట్టలలో చింపులు వుండరాదు. some who were wounded and some who were * గాయము తగిలిన వాండ్లు కొందరు గాయము తగలని వాండ్లు కొందరు. he escaped with a * skin గాయము లేక తప్పించుకొన్నాడు. they that be * need not a physician ఆరోగ్యముగా వుండే వాండ్లకు వైద్యుడు అక్కరలేదు. six lame men and twenty who are * ఆరుగురు కుంటి వాండ్లున్ను బాగుగావుండే వాండ్లు యిరువై మందిన్ని. * rice, that is unbroken rice మొదులుసూదులుగా వుండే బియ్యము. విరగని బియ్యము. As a n. s. The entire thing అంతా. యావత్తు. he bought the * యావత్తు కొను క్కొన్నాడు. I read the * కథాకు చదివినాను. on the * మెట్టుకు. ముఖ్యముగా. on the *, he is not a bad boy మెట్టుకు వాడు చెడ్డ పిల్లకాయ కాడు.

Wholely, hōle'ly, See Wholly.

Wholesale, hōle'sāle, *adv.* in large quantities మొత్తముగా, జట్టిగా. he sold the goods * or by * ఆ సరుకులను మొత్తముగా అమ్మివాడు. he bought it * and sold it retail మొత్తముగా కొని చిల్లరగా అమ్మినాడు. he destroyed them * వారిని వొక దెబ్బన హతము చేసినాడు. he devoured them * వాటిని వొక దెబ్బన మింగినాడు. * murders or executions సంహారమరణము, ప్రజాక్షయము. a * shop మండి. on his * condemnation of the plan యీ యుక్తి కొత్తిగా పనికి రాదని వాడు అన్నందు మీదట. he takes snuff by * వాడు పొడిని బుడ్డిబుడ్డిగా వేస్తాడు.

Wholesome, hōle'sum, *adj.* Salubrious, favourable to health ఆరోగ్యమైన, ఒంటికి అనుకూలమైన, స్వస్థకరమైన. good మంచి. this is not * ఇది వొంటికి కారాదు. this rice is * ఇది వొంటికి అనుకూలమైన బియ్యము. * advice అయిన మాట. మంచిబుద్ధి.

Wholesomeness, *n. s.* salubrity ఆరోగ్యత, దేహమున కనుకూలముగా వుండడము. from the * of this place ఇక్కడ నీళ్ళు మంచివి గనక.

Wholly, hōle'ly, *adv* entirely; completely; perfectly కొత్తిగా. తుట్రముర, యావత్తు.

Whom, hûm, *accus.* of who, sing. and plural ఎవరిని. ఎవణ్ని.

Whomsoever, hûm-sō-ev'ĕr, *pron.* any person ఎవరినయినా, ఎవణ్నైనా.

Whoop, hûp, *n. s.* a shout కేక, కూత.

Whore, hûr *or* hōr, *n. s.* a lewd woman లంజ, రంకులాడి. to play the * రంకులాడుట, వడుచుట, లంజరికముచేసుట.

To Whore, hûr *or* hor, *v. n.* to become a prostitute రంకుపోవుట, వ్యభిచరించుట. to frequent prostitutes లంజల యిండ్లకు పోవుట. ముండలయింటికి పోవుట.

Whoredom, hûr'dom, *n. s.* lewdness వ్యభిచారము, లంజరికము. రంకుతనము. in the Bible this denotes idolatry విగ్రహపూజ.

Whoremaster, hûr'măs-ter, **Whoremonger,** *n. s.* a lewd man ముండలమారి.

Whorish, *adj.* unchaste, lewd కొంటెదైన, పోకిరిదైన, వ్యభిచరించే.

Whorishly, *adv.* in a lewd manner పోకిరితనముగా, రంకుతనముగా.

Whorishness, *n. s.* lewdness రంకుతనము. లంజగుణము. దుర్మార్గము.

Whose, hûze, *pron.* of whom ఎవరి. ✱ servant are you? నీవు యెవరి పనివాడవు.

Whoso, Whosoever, hû-sō-ev'ĕr, *pron.* any without exception ఎవరైనా, ఎవరైనా. whosoever will be saved ముక్తి పొందవలసిన వాండ్లు.

Why, hwī, *adv.* wherefore, for what reason ఎందుకు, ఏల, ఏమి నిమిత్తము. ✱ should he not come వాడు యెందుకు రాడు. ✱ not మరి. ✱! he is gone వెళ్ళినాడు సుమీ. ✱ I began it only yesterday నిన్ననే ఆరంభిస్తిని. ✱ I know that already నేను ముందరనే యెరుగుదును. ✱ then సరే. if he comes, ✱ then, you must come too వాడు వస్తే నీవున్ను రావలసినదే.

Wick, wick, *n. s.* the thread or string of a candle or lamp వత్తి.

Wicked, wick'ed, *adj.* mischievous, evil, immoral, sinful దుష్ట, పాపిష్ఠి, చెడ్డ, హాని. a ✱ man దుష్టుడు, దుష్టగొడ్డు, దుర్మార్గుడు, పాపాత్ముడు, క్రూరుడు. the ✱ పాపిష్ఠులు, దుష్టులు, దుర్జనులు. a ✱ cow చలగరముగా వుండే ఆవు. a ✱ glance కొంటెచూపు, దొంగచూపు.

Wickedly, *adv.* mischievously, in a sinful manner కొంటెతనముగా, దౌష్ట్యముగా, పాపిష్ఠితనముగా.

Wickedness, wick'ed-ness, *n. s.* vice crime పాపము, దుర్మార్గము, కొంటెతనము.

Wicker, wick'ĕr, *adj.* made of twigs చువ్వలతో అల్లిన, పేళ్ళతో అల్లిన, పేములతో అల్లిన. a ✱ basket చువ్వలతో అల్లిన గంప. a ✱ work box పేళ్ళతో అల్లిన పెట్టె. a ✱ work chair చువ్వలతో అల్లిన కుర్చీ.

Wicket, wick'et, *n. s.* a small gate దిడ్డిదోవ, దిడ్డి గంత.

Wide, wīde, *adj.* broad, extensive, large, remote వెడల్పైన, విశాలమైన, పెద్దదిగా వుండే. a ✱ chest విశాలముగా వుండే పెట్టె. a ✱ mouth బాడి నోరు, పెద్దనోరు. the trees are ✱ apart ఆ చెట్లు యెడయెడముగా వున్నవి, విరళముగా వున్నవి. there is a ✱ distinction between these two ఈ రెంటికి నిండా భేదము వున్నది. in the ✱ world ఈ మహత్తైన ప్రపంచములో. he was ✱ awake వాడికి రవంతైనా నిద్రలేదు, వానికి లేశమైనా జాగ్రత లేదు. this arrow fell ✱ of the mark యీ బాణము గురితప్పినది. his statement is very ✱ of the truth వీడు చెప్పేది యెక్కడ నిజమెక్కడ, వీడు చెప్పేది నిజానికి నిండా దూరము. the gate stood ✱ open ఆ తలుపు బార్లగా తెరిచి వుండినది. this blow, or argument strikes ✱ యీ దెబ్బ తప్పినది, యీ న్యాయము సరిపడలేదు. this answer is ✱ of the question అడిగినది వొక దోవ చెప్పినది వొక దోవగా వున్నది.

Widely, wīde'ly, *adv.* afar దూరముగా, మిక్కిలి. those two villages are ✱ separated ఆ వూరికి యీ వూరికి నిండా యెడము వున్నది, దూరము వున్నది. that is ✱ different from this అది యెక్కడ ఇదెక్కడ, యిది వేరే అది వేరే.

To Widen, wīdn, *v. a.* to make broad వెడల్పు చేసుట, విశాలముచేసుట. he ✱ed the road బాటను వెడల్పు చేసినాడు. this ✱ed the breach అందువల్ల కలహము పెరిగినది.

To Widen, wīdn, *v. n.* to become broad వెడల్పు అవుట. here the river ✱s ఇక్కడ యేరు వెడల్పు అవుతున్నది.

Wideness, *n. s.* extent వెడల్పు, విశాలము. from the ✱ of the door తలుపు వెడల్పుగా వుండేటందువల్ల.

Widgeon, widge'on, *n. s.* a water-fowl వరదబాతు.

Widow, wid'ō, *n. s.* మొగుడు చచ్చినబిడ్డ, భర్తృవిహీనురాలు. as a term of respect విధంతువు, చనిపోయిన వాని భార్య. as a term of scorn ముండ. to make or institute a Hindu woman as a widow బాడు తెంచుట.

To Widow, wid'ō, *v. a.* to kill the husband మొగుణ్ని చంపుట, ముండ మోయించుట. the war ✱ed them ఆ యుద్ధములో వాండ్ల మొగుండ్లు చచ్చినారు.

Widowed, *adj.* bereaved of a husband by death మృతభర్తృకయైన, భర్తవిహీనురాలైన, మొగుడు చచ్చిన, అనాధగా వుండే. the ✱ or lovelorn nightingale చంద్రవిరహతాపముగల చకోరము.

Widower, wid'ō-ĕr, *n. s.* a man who has lost his wife by death ఆలు చచ్చినవాడు, అపత్నీకుడు.

Widowhood, wid'ō-hŏŏd, *n. s.* the state of a widow విధవాత్వము, విధంతుత్వము, వైధవ్యము, తెంచి వుండడము.

Width, width, *n. s* breadth; wideness వెడల్పు విశాలత

To Wield, wēld, *v. a.* to rule ఏలుట. to use with full power అవలీలగా తిప్పుట, విసురుట he *s the sword వాడు ఆ కత్తిని అవలీలగా తిప్పుతాడు. she *s the sceptre ఆమె ప్రభుత్వము చేస్తున్నది, ఏలుతున్నది.

Wieldy, wēld'y, *adj.* manageable సాధ్యమైన. అవలీలగా తిప్పకూడిన, భారీకాని, ఉలకనగా వుండే. this sword is not * యీ కత్తి తిప్పడానకు అసాధ్యముగా వున్నది, చేతికి వులకనగా వుండలేదు.

Wier, *n. s.* a dam across a stream అడ్డకట్టు. ఆనకట్టు.

Wife, wīfe, *n. s.* spouse పెండ్లాము, ఆలు, భార్య. man and * ఆలుమొగుడు, స్త్రీపురుషులు, దంపతులు. he took her to * దాన్ని పెండ్లాడినాడు. my *'s elder sister or my elder brother's * is my వదినె. my *'s younger sister or my younger brother's * is my మరదలు. plural మరదండ్లు. a fellow * సవతి. they are fellow wives వాండ్లు సవతులు. a fish * వల్లెది, వెంబడిది.

To Wig, wig, *v. a.* to reprimand (a low word) చీవాట్లుపెట్టుట, కూకలుపెట్టుట. గద్దించుట.

Wig, wig, *n. s.* a scolding, reprimand చీవాట్లు. గద్దింపులు.

Wig, wig, *n. s.* a covering of hair మొగవాండ్లు తలకు వేసుకొంటూ వచ్చిన మాయ వెండ్రుకలు. (The wig may be seen in any picture of Dr Johnson.) he is a big-wig వాడు మహాపురుషుడు. అనగా అధికారములో బలిసినవాడు, అహంకారి, దూకల కొవ్వు గలవాడు.

Wight, wīt, *n. s.* a person, a man మనిషి, వ్యక్తి. a lucky * భాగ్యవంతుడు. a wretched * దరిద్రుడు. a luckless * దౌర్భాగ్యుడు.

Wigwam, *n. s.* an Indian hut or cabin in America గుడిసె. (See Scott's Antiquary.)

Wild, wīld, *adj.* not tame, savage, licentious అడవిదైన, వన్యమైన, సాకబడని, దుష్ట. a * cat అడవిపిల్లి. * beasts దుష్టమృగములు. they cried in the wildest manner వెర్రిగా అరిచినారు. * land అడివిపట్టుగా వుండేభూమి, బీడుగా పడి వుండే భూమి. the * vine అడవిద్రాక్ష, పడి మొలిచిన ద్రాక్ష. * people, or savages అడివి మనుష్యులు, చెంచువాండ్లు a * plant అడివిచెట్టు. * corn అడివిధాన్యము. * herbs వనోషధులు, అడివిలో వుండే ఆకులలము. a * cat అడివిపిల్లి. a * duck అడివికాకు. a * buffalo అడివిదున్న, కారుబోతు. an animal sometimes called a * cow అడివి ఆవు. * cattle అడివి పశువులు. * boar అడివి పంది. she talked like a * woman అది పిచ్చి యెత్తుకొన్న దానివలె మాట్లాడినది. a * sheep కొండగొర్రె. the * rose నక్కపన్నీరు. he is * about the business వాడికి ఆ పనిమీద పిచ్చి పట్టుకొన్నది. * sports వేట. the * cucumber నక్కదోసకాయ. * honey అడివితేనె, కొండతేనె. * fire దావాగ్ని, కార్చిచ్చు. the report spread like wildfire ఆ సమాచారము అడవిచిచ్చువలె అంటుకొన్నది. the goods went off like wildfire ఆ సరుకులు నిమిషములో అమ్మకమైపోయినవి. * justice బలాత్కారముగా చేసినశాస్తి, సాహసము చేసి చేసిన శిక్ష. he has sowed his * oats కాకి చల్లారిన పాలుగా వున్నాడు, మునుపటి పొగరుతనము అణిగి శాంతుడుగా వున్నాడు.

Wild, wīld, *n. s.* a desert, a waste, uncultivated region అడివి, అరణ్యము, వనాంతరము, ఎడారి, దిక్కుమాలిన బైలు.

Wildered, *adj.* lost in a pathless tract, puzzled దారితప్పిన, కలవరబడ్డ, చీకాకుబడ్డ.

Wilderness, wil'dĕr-ness, *n. s.* a desert; uninhabited land అడివి, అరణ్యము, నిర్జనప్రదేశము.

Wildgoose, *n. s.* అడవికాకు.

Wildgoosechase, wīld-gûse'chāse, *n. s.* (Johnson) పిచ్చిబులుపులు పట్టుట, అందరానివంటు.

Wilding, wīld'ing, *n s.* a wild crab-apple. A young tree that is wild, or growing without cultivation ఒక అడివిచెట్టు, పడుమొదలు, పడి మొలచిన చిన్నచెట్టు, మొక్క.

Wildly, *adv.* without cultivation, without tameness, without judgment, heedlessly కృషిచేయబడక, అడవిగా, సాహసముగా, ఆలోచనలేకుండా.

Wildness, *n. s.* rudeness, uncultivated state వెర్రితనము, మొండితనము, అడవిగా వుండడము. from the * of these hills యీ కొండలు పట్టి అడవిగా వున్నవి గనక. from the * of the horse ఆది మొండి గుర్రము గనక.

Wile, wīle, *n. s* a trick artifice, stratagem

మోసము, తంత్రము, ఉపాయము, టక్కు.

Wilful, wil'fŭl, *adj.* stubborn, tenacious మూర్ఖమైన, మొండియైన, పెడసరమైన. a * man పిడివాదగాడు.

Wilfully, wil'fŭl-ly, *adv.* with purpose, obstinately కావలెనని, మొండిగా, పెడసరముగా, మూర్ఖముగా, సాహసముగా.

Wiliness, *n. s.* cunning; guile మోసము, మాయ, వంచన, కుత్సితము, కృత్రిమము.

Will, will, *n. s.* disposition; inclination; desire ఇచ్ఛ, తలంపు. choice, pleasure చిత్తము, మనసు, అభీష్టము, బుద్ధి, ఆలోచన. he gave it of his own *, or of free * మనఃపూర్తిగా యిచ్చినాడు, తనకు తానే యిచ్చినాడు. he went there of his own * అక్కడికి స్వేచ్ఛగా పోయినాడు. తనకు తానే పోయినాడు. what's your * ? or what do you want? నీ కేమి యిష్టము. according to the * of God దైవానుగ్రహము చొప్పున. I resigned myself to the * of God దేవునిమీద భారముచేసి వున్నాను. self * అహంకారము. he has a * of his own వాడు తలకొవ్వినవాడు. she has no * of her own ఆమె స్వతంత్రురాలు కాదు. rude * (Laurence's first speech in Romeo) ప్రాకృత భావము, అనాచారము, మొండితనము. ill * పగ, కార్పణ్యము. he had his * of her దాన్ని చెరిపినాడు. Testament మరణశాసనము. the new Tamil NT says స్వచిత్తారాధన. will worship, ἐθελοθρησκεία is precisely ఇష్టపూజ, కాజనపూజ, తన మనసు వచ్చిన ప్రకారముగా చేసే పూజ, విధిని అనుసరించకుండా స్వేచ్ఛగా చేసిన పూజ. Will-with a wisp, or Will o' the Wisp కొరివిదయ్యము.

To Will, will, *v. a.* and *v. n.* ఇచ్ఛయించుట. the sign of the future tense: this in Telugu is generally expressed by the present; thus he * go to-morrow రేపు పోతున్నాడు. or by the aorist పోవును. go if you * నీకు యిచ్ఛవుంటే పో, కావలెనుంటే పో. do as you * నీకు యిష్టమైనట్టు చెయ్యి. I * go if you * నీవు పోతే నేనున్ను పోతాను. God, *ed this దేవుని చిత్తమువల్ల యిది సంభవించినది. I shall come tomorrow if God * దేవుని సంకల్పము వుంటే రేపు వస్తున్నాను. he *ed away all his property తన యావత్తు సొత్తును మరణశాసన పూర్వకముగా యిచ్చినాడు.

